absolutism, n. (Theol.), కేవలవాదము, ముక్తినిచ్చుటకు భగవంతుడే సర్వస్వతంత్రుడనువాదము; (Pol.) నిరంకుశత్వ ప్రభుత్వ సిద్ధాంతము.

absolutist, n. నిరంకుశ ప్రభుత్వవాది, (also adj., as ~ *principles*); అభేదవాది, చూచువాడు, చూడబడునది, ఈ రెండింటి అభేదమును తెల్పు తత్వవేత్త.

absolve, v.t. నేరము చేయలేదని విడుదల చేయు, వాగ్దానమునుండి విముక్తి చేకూర్చు లేదా ప్రకటించు; నింద మొ. వాటినుండి, పాపము నుండి, బాధ్యతనుండి, నేరస్థుడు కాడని తీర్పుచెప్పు.

absonant, a. కటువైన, శ్రుతికలియని, అసంగత.

absorb, v.t. పీల్చుకొను, హరించు, లోనికి గొను, వ్యక్తిత్వమును కోల్పోవు; ద్రవపదార్థమును పీల్చుకొను; (వేడిమిని, కాంతిని) రసాయనికముగ కాని, అణుప్రక్రియవలన కాని లోనికి పీల్చుకొను.

absorb|able, a. సులభముగ లోనికి పీల్చుకొను, లీనము చేసుకొను; ~ aBILITY n.

absorbed, a. లీనమైన, నిమగ్నమైన, పీల్చబడిన. ~ LY[2] adv.

absorbefacient, a. & n. కురుపు మొదలైన వానిని కుమ్మించివేయు, హరించు మందు; ఆ సాధనము.

absorbent, a. & n. 1. పీల్చుకొనెడి (వస్తువు), (ఆహారమునుపీల్చుకొనెడి). 2. ఇటువంటిపదార్థము; ఆహారపదార్థములను పీల్చుకొనెడి, చెట్టు, వేళ్ల కొనలు మొ. నవి.

absorbing, a. ఆకర్షక, ఉత్కంఠను కలిగించు, అత్యంత కుతూహలకరమైన. ~ LY[2] adv.

absorption, n. విలీనమగుట; సహజముగ కాని, మందు వలన కాని tissues తొలగింపు; ద్రవపదార్థము, కాంతి, ఆహారసారము మొ. వానిని పీల్చుకొనుట, గ్రహించుట, అవశోషణము.

absorptive, a. పీల్చుకొను స్వభావముగల, అవశోషణమునకు సంబంధించిన. ~ NESS n.

absquatulate, v.i. పరారీఅగు, డేరా లేదా బిచాణా ఎత్తివేయు.

abstain, v.i. వైదొలగు, వర్జించు, మానుకొను, పాల్గొనకుండు; మద్యాదులు తీసికొనకుండు. ~ ER[1] n., ~ ING[2] a.

abstemious, a. మితాహారి అయిన, మితమైన అలవాట్లు గల. ~ LY[2] adv., ~NESS n.

abstention, n. విముఖత, పాల్గొనకుండుట, సౌఖ్యవర్జనము, ముఖ్యముగా వోటింగు మొదలగువానినుండి తొలగియుండుట.

abstergent, a. & n. శుభ్రపరచునట్టి; శుభ్రము చేయునట్టి వస్తువు.

abstersion, n. శుభ్రపరచుట, శుద్ధిచేయుట.

abstersive, a. శుభ్రపరచు.

abstinence, n. సౌఖ్యమునుండి దూరముగానుండుట, సంయమము అను భావముతో ఉపవసించుట, usu. *total* ~, మద్యాదుల పూర్తి నిషేధము పాటించుట.

abstinency, n. సౌఖ్యములను, ముఖ్యముగా భోగ్యాహారము మొ. వానిని విసర్జించుట.

abstinent, a. సంయమము పాటించునట్టి, ~ LY[2] adv.

abstract[1], a. పదార్థమునుండి భిన్నమైన, అమూర్తమైన(ఆచరణ లేదా కొన్ని ఉదాహరణములు); ఆదర్శమైన, ఆచరణయోగ్యము కాని; నిగూఢ విషయముల సిద్ధాంత రూపమున ఉపలభించునట్టి. ~ LY[2] adv., ~ NESS n.

abstract[2], n. సారాంశము, సంగ్రహము; భావ వాచకపదము

abstract[3], v.t. మినహాయించు, తీసివేయు, (euphem.) అపహరించు ; మూర్తవిషయము నుండి వేరుచేసి పరిశీలించు ; క్లుప్తముచేయు.

abstracted, a. ఒక అంశము నుండి ఆలోచనలను మరల్చునట్టి, ఒక విషయమునెడల శ్రద్ధ లేకుండునట్టి. ~ NESS n.

abstractedly, adv. కేవల భావాత్మకముగ, ఆదర్శముగ; ప్రత్యేకముగ; పరధ్యానముగ.

abstraction, n. తీసివేసికొనుట, ఉపసంహరించుట; (euphem.) దొంగిలించుట; పదైన ఒక అంశమునుండి దానికి సంబంధించిన మూర్తాంశముల తొలగించుట ; ఊహామాత్రమగు అంశము; మనస్సు లగ్నము చేయకుండుట.

abstruse, a. దురవగాహమైన, ప్రగాఢమైన, అతిసూక్ష్మమగు, క్లిష్టమగు. ~ LY[2] adv., ~ NESS n.

absurd, a. అసందర్భమైన, అసంగతమగు, అనుపపన్నమగు, హాస్యాస్పదమైన, తెలివి తక్కువయైన. ~ LY[2] adv.

absurdity, n. మూఢత, అసంగతత్వము; అసందర్భమైన మాటలు లేదా చేతలు.

abundance, n. పుష్కలత్వము, సమృద్ధి; (~ *of the heart*, పొంగిపొరలిన భావోద్రేకము); గొప్పసంపద.

abundant, a. అతి సమృద్ధమైన, అవసరమైన దానికంటె హెచ్చు; విస్తారధనముగల, విస్తారమగు, సుసంపన్నమైన. ~ LY[2] adv.

ab urbe condita, adv. (abbr. A. U. C.). రోమునగరము స్థాపింపబడినప్పటి నుండి (క్రీ. పూ. 753 నుండి) పరిగణించు. [L]

abuse[1], v. t. దుర్వినియోగపరచు, చెడ్డగ ఉపయోగించు; మోసగించు (arch.); అగౌరవించు (arch.); నిందించు.

abus|e[2], n. దుర్వినియోగము, అప్రయోగము; సుస్థాపితమైన అన్యాయము లేదా అవినీతిచర్య, నిందించుట. ~ IVE a., ~ IVELY[2] adv., ~ IVENESS n.

abut, v. t. ఒకే సరిహద్దు కల్గియుండు, ప్రక్కన ఉండు ; ఒక ప్రత్యేక స్థలముతో ముగియు,

అనుకొనియుండు (ఇయ్యది ప్రత్యయము లేకుండ సకర్మక క్రియతో జాగ్రత్తకు, దేశము లకు వాడవచ్చును).

abutment, n. ప్రక్కన ఉంచు ఆసరా; (esp. in architecture) ఒక కమాను కాని వంతెన కాని నిలచియుండు స్థలము; ఈ రెండు నిర్మాణములు కలియు చోటు, ఆధేయము.

abutter, n. (In law) పొరుగుననే యున్న ఆస్తికి యజమాని.

aby(e), v.t. (arch.; past & p.p. *abought*). విమోచనముచేకూర్చు, అపరాధము చెల్లించు.

abysm, n. ABYSS కు ప్రాచీనరూపము (ఇప్పటికిని కావ్య భాషలో వాడుచున్నారు). అగాధము.

abysmal, a. లోతు తెలియని, esp. fig., as ~ *ignorance*, అగాధమైన అజ్ఞానము. ~ LY² adv.

abyss, n. అధోలోకము, పాతాళము, అగాధ గర్తము; లోతు (~ *of light*).

abyssal, n. సముద్రములో 300 నిలువుల కంటె ఎక్కువ లోతైన (నిలువు 6 అడుగులు), అగాధ (water, zone, mud).

ac-, pref., assim. form of AD- before *c-*, *k-*, *qu-*,. occas. for *a-*, as in *acknowledge*.

-ac, suf. విశేషణ రూపమున వచ్చు అంతాగమము. ఈ అంతాగమముతో కూడిన పదములు విశేషణములుగను, నామవాచకములుగను కూడ వాడబడును.

acacia, n. పొద లేదా చెట్టు, ఇది mimosa జాతికి చెందినది. దీనినుండి ఒక జిగురు లభించును; false ~, దీనిని కృత్రిమ రూపమున అలంకారముగ పెంచెదరు; ఒకవిధమైన జిగురు.

academe, n. (Prop.)= Academus (see ACADEMY); విద్యాసంస్థ, కళాశాల, విశ్వవిద్యాలయములను అర్థములు పొరపాటు వలన ఈ పదమునకు ప్రయుక్తము చేయుచున్నారు.

academic, a. & n. **1.** ప్లేటో స్థాపించిన తత్వవిద్యాకేంద్రముతో ఏకీభవించు లేదా సంబంధించియుండు సంస్థ, సంశయవాద సంబంధమైన; ప్లేటో భావములతో ఏకీభవించు ప్రాచీన పండితుడు. **2.** పాండిత్యప్రదర్శక (సైద్ధాంతిక, ఆచరణకు సంబంధించని, కేవల తత్వసంబంధమైన, వాదోపవాదములతో కూడిన); (as sing. noun) విశ్వవిద్యాలయ సభ్యుడు; (as pl. noun) విశ్వవిద్యాలయ నిర్ణీతమైన దుస్తులు. **3.** విద్యాంసునికి సంబంధించిన, విద్యాసంస్థ సంబంధియైన (~ *rank*).

academical, a. ఒక కళాశాలకు కాని, విశ్వవిద్యాలయమునకు గాని చెందిన; (as pl. noun) కళాశాల దుస్తులు.

academically, adv. సైద్ధాంతికముగ, ఆచరణ సాధ్యముకాని.

academician, n. ఒక విద్యాసంస్థ లేదా కళా సంస్థలో సభ్యుడు, ‖ (ముఖ్యముగ Royal Academy of Arts సభ్యుడు.)

Academy, n. **1.** ఏథెన్సువట్టణసమీపమున ప్లేటో తన తత్త్వబోధ కావించిన తోట; ప్లేటో అనుయాయులు, లేదా ఆయన తాత్త్విక సరణి. **2.** (*a*~). విద్యాకేంద్రము (విశ్వవిద్యాలయములతోసహా), ‖ కానీఒక్కొక్కప్పుడు ఆడంబరముగను, అవహేళనముగను పాఠశాల లేదా విశ్వవిద్యాలయ మధ్యస్థమని వర్ణించు సందర్భమున ప్రయుక్తమగుచున్నది. **3.** ఒక ప్రత్యేక కళలో శిక్షణ ఇచ్చు కేంద్రము. (Royal Military~). **4.** సారస్వతమును లేదా ఒక కళను అభివృద్ధిచేయుటకేర్పడిన సంఘము· ఇట్టి సంఘమున సభ్యత్వము గౌరవప్రదముగ భావింపబడును.

Acadian, a. & n. నోవాస్కోషియాకు సంబంధించిన (పౌరుడు).

acajou, n. CASHEW, జీడిమామిడి.

-acal, compd suf. = - AC+ - AL. Adjj.

acaleph, - ephe, n. jellyfish, medusa, sea - nettle జాతికి చెందిన ఒక చేప.

acanthus, n. ముండ్ల ఆకులు గల ఒకవిధమైన మొక్క. ముఖ్యముగా ఇది bear's breech లేదా brank-ursine జాతికి చెందినది; గ్రీకు వాస్తు శిల్పమునందలి ఈ ఆకు సాంప్రదాయిక ప్రతీకాత్మక చిత్రణము.

acarpellous, a. తొనలు లేని.

acarpous, a. (bot.). పండ్లు పండని.

acatalectic, a. & n. అక్షరములుకానిగణములు కాని సమగ్రముగా ఉన్న పద్యపాదము, సంపూర్ణము.

acatalepsy, n. స్పష్టముగా ఎరుగ రాకుండుట, (philos. term) అజ్ఞేయత; బోధకుడు లేదా ముఖ్యుని యందలి నిరీశ్వరతత్వము విద్యార్థి లేదా అముఖ్యుని యందు ప్రతిఫలించుట. **acataleptIC** a.

acaulous, a. (also, -escent, -ine, -ose). (bot.) కాడ లేదేమో అనుకొనునట్లు చాల చిన్న కాడ కలిగియున్న.

Accadian, a. & n. **1.** బైబిలులో ఉదాహృతమైన షినారు ప్రాంతమునన్న అకాడు నగరమునకుసంబంధించిన. **2.** n. శాసనములలోకల లిపిలో దొరకి భద్రపరుపబడిన భాష.

accede, v. i. ఉద్యోగము స్వీకరించు; పార్టీలో చేరు; అభిప్రాయము లేదా విధానమును అంగీకరించు.

accelerando, సంగీతమున ఒనగునట్టి సంకేతము. క్రమముగవేగము హెచ్చించు. [It.]

accelerate, v.t. & i. శీఘ్రము చేయు; ముందుగా అగునట్లు త్వరపరచు, వేగము వృద్ధినొందించు; (గమనముగాని ప్రక్రియ గాని) త్వరితగతి నొందు.

accelerated, a. (phys.). క్రమముగ వేగము హెచ్చించు. ~ LY² adv.

accelerating, a. ప్రతిపదమున వేగము హెచ్చునట్లుచేయు (~ *force*).

acceleration, n. **1.** శీఘ్రతరముచేయుట; శీఘ్రతరము చేయబడుట. **2.** (phys.). నిర్ణీతకాలములో క్రింద పడిపోవుచున్న వస్తువుల గతి వృద్ధి, త్వరణము. **3.** ~ *of stars*, నక్షత్రములు అనుదినము సూర్యుని మించిన వేగముతో పయనించు కాలము; ~ *of planets*, గ్రహముల వేగవృద్ధి, aphelion (రవి ఉచ్చదశ) నుండి perihelion (రవి నీచదశ) వరకు; ~ *of moon*, చంద్రుని సగటు వేగము వృద్ధిచెందుట; ~ *of tides*, గుణించి తెల్పిన నిర్ణీత కాలము కంటె సముద్రపు పోటుపాటులు ముందు వచ్చుటలోని స్థానికమైన కాలభేదము.

accelerative, a. వేగమును వృద్ధిచేయు, శీఘ్రతరము చేయు.

accelerator, n. వేగము చేకూర్చెడి సాధనము, వేగమును పెంచువ్యక్తి లేదా వస్తువు, వేగమును పెంచుటకు మోటారు కారులో కాలితో త్రొక్కు మీట; ఒక రకపు నరము కండరము.

accent¹, n. **1.** ఒక అక్షరమునకు ఉచ్చారణలో ఇచ్చు ప్రాధాన్యము, ఇది ప్రాచీన లాటిను, స్వీడిష్, నార్వే భాషలలో సంగీతముకొరకైన ఉచ్చ స్వరముగాను, పెక్కు ఆధునిక భాషలలో (ఫ్రెంచి మినహాయించి) ఊనికగాను ఉండును. *acute* (´), గుర్తుతోను, *grave* (`) గుర్తుతోను, *circumflex*~, (⌒ or ∧) గుర్తుతోను చూపబడును; ఇది వేర్వేరు ప్రయోజనములకు వాడబడును, గ్రీకుభాషలో మాత్రాగతమైనఉచ్చస్వరమునకును, ఫ్రెంచి భాషలో అచ్చుయొక్క స్వభావమును సూచించుటకును, ఇది ప్రయోగింపబడును. ఛంద స్సంబంధమైన ఊనికకు, మాత్రయొక్క ఊనికకు (నిఘంటువులలో) ఒక అక్షరము అనుచ్చరితము (silent) కాదని సూచించుటకును, రూప సాదృశ్యము

కర్తియు అర్థభేదము గల శబ్దముల భేదమును, ప్రదర్శించుటకును, ఇవివాదకును. 2. వ్యక్తి గతమైన, స్థానికమైన జాతీయమైన ఉచ్చారణ రీతి, భావస్ఫోరకముగ ధ్వని యొక్క హెచ్చు తగ్గింపులు, in pl. భాషణము., (poet.). 3 ఛందస్సులో లయబద్ధమైన ఊనిక. 4. (mus.) నిర్ణీత వ్యవధానములో వచ్చు ఊనిక (క్రమ బద్ధముగను, క్రమబద్ధము గాకను) 5. (fig.) గాఢత, తీవ్రమైన విలక్షణత.

accent², v.t. ఊనికతో ఉచ్చరించు, పదమును కాని, మాత్రను కానీ ఒత్తిపల్కు లేదా అచ్చులో ఊనిక గుర్తులు పెట్టు; స్వరమును హెచ్చించు, ప్రముఖముగా కనపడునట్లు చేయు.

accentor, n. ఒకజాతి పక్షి; కంచెలపై కాన వచ్చు పిచ్చుక (కాని ఈ పదము ప్రస్తుతము విశేషముగ వాడబడుటలేదు).

accentual, a. ఉచ్చారణ స్థాయికి సంబంధించిన! ~ *prosody or verse*, ఛందస్సు లేదా పద్యము నకు సంబంధించిన ఊనిక (ఇచ్చట ముఖ్యమైన అంశము ఊనిక కాని గణములు, పదములు కావు). ~ LY² adv.

accentuate, v.t. = ACCENT², (దీనికి ఊనిక అని అర్థము చెప్పవచ్చును. కాని ఇది ఆలంకా రికమైన అర్థములో విశేషముగ వాడబడు చున్నది), ప్రాముఖ్యమును హెచ్చించు.

accentuation, n. ఒత్తిపల్కుట (ఈ పదము నకు ACCENT పదమునకు గల అన్ని అర్థ ములు గలవు).

accept, v.t. ఒక కానుకను స్వీకరించుటకు అంగీకరించు, సరేఅని సమాధానమిచ్చు, అంగీ కారము తెలియజేయు (దేనినైన స్వీకరించు టలో గాని, ఆహ్వానించినప్పుడు గాని, ప్రియ వరణమువందు గాని); చాలునని అంగీకరించు, నిజమని ఒప్పుకొను, నమ్ము; ఉద్యోగము స్వీక రించు, ఒక ధనపు మొత్తమును చెల్లించుట కంగీకరించు, (ఇందు లాంఛనము కొరకు గాను, దయాధర్మముతోడను అంగీకరించు చున్నట్టి ధ్వని కలదు.). ~ ER¹ n.

accept|able, a. అంగీకారయోగ్యమైన, సంతోషప్రదమైన, ఆమోదదాయకమైన ~ abLY² adv., ~ aBILITY, ~ ableNESS, nn.

acceptance, n. (కానుక చెల్లింపు, సంతో షము, విధ్యుక్త ధర్మము) వీనిని అంగీకరించు టకు ఒప్పుదల; అనుకూలముగ స్వీకరించుట; అంగీకారము, నమ్మిక; ~ *of persons* పక్షపాతము; ఒక బిల్లును చెల్లించుటకు సంసి ద్ధత; అట్లు చెల్లించుట కంగీకరించిన బిల్లు.

acceptation, n. ఒక పదమునకు కాని పద బంధమునకు గాని, ఈయబడిన ప్రత్యేకా ర్థము; సాధారణముగ దాని కంగీకరింపబడిన అర్థము.

accepted, a. సాధారణముగ ఒప్పుకొనబడినది, నమ్మినట్టి ది.

acceptor, n. ఒక బిల్లును (చెల్లింపవలసిన ధనపు మొత్తము) చెల్లించుట కంగీకరించువాడు.

access, n. సమీపింపగలుగుట; అదనము, ఒకరి వద్దకు పోవుటకు హక్కు లేదా సాధనము. సమీపింపబడుట, (*easy of* ~); ముందుకు సాగుట, (~ & *recess*; త్రోవ, మార్గము, ద్వారము; అంటిపెట్టుకొనుట, వృద్ధి (usu. now *accession*); (ఏదైన వ్యాధి, కోపము, భావోద్వేగము యొక్క) విజృంభణము, తీవ్రత.

accessary, n. & pred. a. (see also ACCESSORY). ఏదైనపనిలో సహాయము చేయు వాడు, దానికి రహస్యముగ తోడ్పడువాడు, ఉపాంగము, సహాయకము.

accessi|ble, a. ప్రవేశించుటకు కాని చేరుటకు కాని వీలైన; ప్రభావమునకు లోనగునట్టి, ప్రభావిత మగునట్టి ~ BILITY n., ~ bLY² adv.

accession, n. ఎదురుపడుట, పరిచయ మేర్ప డుట, పదవికివచ్చుట (esp. సింహాసనమునకు), దశ లేదా స్థితికి చేరుకొనుట, (యౌవనము); కలుపబడుట; అంగీకారము; చేర్చబడిన వస్తువు, కూడిక, సంకలనము; (in law) ఆస్తి యొక్క పెంపుదల లేదా సహజమైన వృద్ధి.

accessor|y, a. & n. (see also ACCESSARY). 1. అదనపు, ఆనుషంగికముగఉండియు వస్తువులు మున్నగునవి అందించు, దోహదము చేయు, 2. సమాన లక్షణముగల వస్తువు, esp. in. pl. *the* ~ *ies*.

acciaccatura, n. (mus.). ప్రధానస్వరమునకు ముందు అతివేగముగ పల్కించు ఒయ్యారపు స్వరము. [It.]

accidence, n. ఒక పుస్తకములోకాని వ్యాకర ణములో కాని పదరూపముల మార్పునకు సంబంధించినది; ఏదైన ఒక విషయపు ప్రాథ మికాంశములు.

accident, n. ప్రత్యక్ష కారణము చూపుటకు వీలులేని సంఘటనము, ఊహింపకుండ జరుగు నది (*chapter of* ~ *s*, మనము ఊహింప నట్టి అంశముల పెక్కుసంఘటనలు); ఉద్దేశ్య పూర్వకము కానిపని, అదృష్టము, యాదృ చ్ఛిక సంఘటన, దుస్సంఘటన; నిర్మాణ ములో లోపము; మన ఉద్దేశ్య ప్రకారము ఒక వస్తువులో ఉండ నవసరము లేని లక్ష ణము; కేవల సహాయకము.

accidental, a. & n. 1. యాదృచ్ఛికముగ సంభ వించు, అనుద్దేశపూర్వకముగ, ప్రయత్నము లేకుండ; ఆకస్మికముగ(చూపట్టు) ఒకవస్తువు నకు అముఖ్యపులక్షణము; కేవలసహాయకము. 2. (mus.). సంగీతములో ఒకే ధ్వనికి సంబంధిం చిన; 3. (optics). ~ *colours*, ఊహామాత్ర మగురంగులు, నిజస్థితిలో లేనివి. 4. (In painting) ~ *lights*, & ~ *s*, as n.) సాధారణ మైన పగటి కాంతికన్న విలక్షణమైన కాంతి విశేషము.

accidentally, adv. దైవికముగ, అప్రయత్న ముగ.

accidie, **acedia**, nn. మాంద్యము, సోమరి తనము; నిరాశ.

accipitral, a. డేగవలె; క్రూర; తీక్ష్ణదృష్టి గల.

acclaim¹, v. t. ఉత్సాహముతో గట్టిగ అభినం దించు.

acclaim², n. చప్పట్ల ధ్వని.

acclamation, n. ఏదైన ఒక సూచనను, బిగ్గర గాను, ఉత్సాహము తోడను, అంగీకరించుట, (*voted, carried, by* ~); ఒకవ్యక్తి గౌర వార్థము బిగ్గరగ జయజయ ధ్వానము చేయుట (usu. pl.).

acclimation, n. = acclimatization అనుపద మునకు సమీపమైనది, సహజముగ సంభవించు నట్టి మార్పునకు భిన్నము, జంతువులపై మానవులచే బలవంతముగ విధింపబడినది కాదు.

|| **acclimatize**, -ise, (also, esp. U. S., **acclimate**), v.t. & i. (జంతువులు, మొక్కలు, మానవులను) కొత్త వాతావర ణమునకు అలవాటు పరచు, కాని తనంతట తాను స్వయముగా మార్పు చెందుట ఇందులోకి చేరదు. || **acclimatiz**ATION.

acclivity, n. ఏదైన కొండపై పైవైపునకు వాలు (cf. DECLIVITY).

accolade, n. 1. సర్ బిరుదము నిచ్చునప్పుడు చేయునట్టి ఒక క్రియ లేదా చిహ్నము, కౌగి లింత, ముద్దు, లేదా భుజమును ఖడ్గపు మొండి భాగముతో తాకుట; గౌరవోపచారము, మన్నన. 2. (mus.). సంగీత శాస్త్రమునకు

సంబంధించిన ఒక గుర్తు.

accommodate, v. t. (ఒక వస్తువును కాని, వ్యక్తిని కాని) ఇంకొక వస్తువుతో కాని వ్యక్తితో కాని అనుకూలముగ చేయు, అట్టి అనుకూలతచూపు, సమన్వయపరచు; మైత్రి ఏర్పరుచు;విభేదములు తొలగించు, కలహమును సరిదిద్దు; (వ్యక్తిని) సంసిద్ధునిచేయు,(వ్యక్తికి) లబ్ధి కలిగించు, ఉపకృతి చేయు, ఏదైన అను గ్రహముచూపు; నివాసమునకై ఏర్పాటు చేయు.

accommodating, a. సహాయము చేయునట్టి, వ్యవహరించుటకు సుకరమైన, సులభముగ వంగునట్టి, ~ LY² adv.

accommodation, n. (దృష్టిని) వేర్వేరు దూర ములలోని వస్తువులకు సరిదిద్దుకొనుట, సహజ మగు ఉద్దేశమును, అర్థమును మార్పుదల చేయుటలో ఏదైన వస్తువును అనుకూలముగ మార్చుట, పరిష్కారము; రాజీ, ఉపయోగ పడు వస్తువు, అనుకూలత, నివాసము, భోజన వినోదాదు లేర్పాటు చేయుట, సొమ్ము అప్పి చ్చుట, ~ *unit*, గృహము.

accompaniment, n. 1. అనుబంధకము, ఒక వస్తువుతోకూడి యుండునది. 2. (mus). ఒక వ్యక్తి సంగీతము పాడునప్పుడు సహాయ భూత ముగ ఉండు ఉపాంగము, ప్రక్క వాద్యము, వంతపాట.

accompan|y, v. t. 1. జోడించు, అనుసంధించు, కలసిపోవు, సహాయముగ పోవు, ఇతర వస్తువు లతో కలసియుండు, కొన్ని లక్షణములు కల్గి యుండు. 2. (mus.).పాటగానితో కలసిపాడు, ~ (y) IST n.

accomplice, n. కలిసి పనిచేయువాడు, భాగ స్వామి, సాధారణముగా దుష్కార్యమేదైన చేయునప్పుడు దుష్టుని అజ్ఞాబద్ధుడై పనిచేయు వాడు.

accomplish, v. t. 1. నిర్వర్తించు, చేయు, పూర్తిచేయు, ముగించు, సాధించు. 2. సుందర మైన విజ్ఞానముగల విద్యలలో సంపూర్ణత సంపాదించు, ~ ED¹ a.

accomplishment, n. సమాపనము, పరిపూర్తి; సిద్ధి, ఒక మానవునికి సమాజములో గౌరవ స్థానము వహించుట కర్హత కల్గించు విద్యా దికములు, (derog.) కేవలము పైపై పాండి త్యము.

accompt,-ant, arch. for ACCOUNT, — ANT.

accord¹, v. t. & i. సామరస్యము పాటించు, లేదా అనుగుణముగ ఉండు; కోరిన కోర్కె నిచ్చు,ఆమోదించు (విన్నపము, స్వాగతము, మొ. వానిని).

accord², n. అంగీకారము *(with one~)*,అన్యో న్యాంగీకారము; సంధిఒడంబడిక; రంగు, స్థాయి, కంఠధ్వని, మొ. వాని సమరసమైన అనురూపత; ఇచ్ఛ (*of* one's *own* ~).

accordance, n. పొసగుదల, సంబద్ధత, అంగీ కార్యత, esp. in phr. *in* ~ *with*.

accordant, a. అనుగుణ, అంగీకార్య, ~ LY² adv.

according, adv. ఇప్పుడిది సముచ్చయము ప్రత్యయములతో కలసి పదబంధముగ వాడ బడుచున్నది. ~ *as*: ఇందులకు మూరు విష యము నిజమైన పక్షమున ఇయ్యది సంభ వించును. ~ *to*: ఇతర విషయమున కనుగుణ ముగను దానిస్థాయికి సరిపడునట్లుగను, తదను గుణముగను, తదనుసారముగను.

accordingly, adv. పేర్కొన్న పరిస్థితులు సూచించునట్లు; కాబట్టి.

accordion, n. మోసుకొని పోవుటకు వీలైన సంగీత సాధనము, దీనికి తిత్తులు, లోహపు మెట్లు, మీటలు ఉండును. ~ IST(3) n.

accost¹, v. t. సమీపించి పల్కరించు, సంభాషణ ప్రారంభించు; (కులట) తన మనసు తెలుపు, (పొందుగోరు).

accost², n. అభివాదము, ప్రారంభపు పల్కు.

accouchement, n. ప్రసవము, ప్రసవానంత రము పురిటిమంచమునందుండుట.

accoucheur, n. మంత్రసాని పనులు నెరపు పురుషుడు, (- *euse*) మంత్రసాని.

account¹, v. t. & i. తలచు, వలె పరిగణించు, (వీని తరువాత కర్మ, పూరకము, తుమర్థము వచ్చును. ~ *him a hero, wise, to be guilty*, వానిని వీరునిగా, వివేకవంతునిగా, నేర స్తునిగా పరిగణించు), *Be* ~ *ed of*, పరిగణింప బడు, (దీని తరువాత కొంచెము అధికము వంటివి మాత్రమే వచ్చును); ~ *for*, ధర్మ కర్తృత్వములో ఉన్న ధనమునకు లెక్క చెప్పు, సంజాయిషీచెప్పు; (ప్రవర్తనకు, విధి నిర్వహణకు) ఒకదానికి కారణముచెప్పు, సమాధానముగా ఉపచరించు (*that* ~ *s for it*), దానికది కారణము లేదా సమాధానము; (sport) ఒక జంతువు మృతికి బాధ్యతవహించు, చంపు, సంహరించు.

account², n. 1. లెక్కించుట, గణనము,లెక్క కట్టుట. *cast* ~ *s*, వంటి పదబంధములలో (లెక్కచేల్పు), *money of* ~, ఒక నాణెము నకుగాక డబ్బు మొత్తమునకు వ్యవహారము. ఉదా. గి.ని. 2.డబ్బుయొక్క గాని సేవయొక్క గాని ఆదాయవ్యయ పరిగణనము;ఖాతాలోనికి వచ్చిన డబ్బు, ఖర్చయిన డబ్బు నిలువతో వివరణము; దీనినుండి ఒకనితో ఖాతాతెరుచు, మూసివేయువంటివి, లెక్క వివరించు లేదా పంపు; *send in, pay* or *settle, an* ~, లెక్క పరిష్కారముచేయు; ~ *current*, ఖాతాలో ఒక పద్ధతి (a/c దీనికి గుర్తు), అప్పుడప్పుడు సమోదులతో జారీగా ఉంచబడు ఖాతా, (ఇప్పుడు కర్రెంటుఅకౌంటు అనుచున్నారు); ~ *rendered*, ఒక మాటు పంపబడి డబ్బు చెల్లించని బిల్లును తిరిగి పంపుటకు వాడబడును; *joint* ~ *s*, దీనియందు సాధారణముగ ఇత ర్ఖాతా వాటాదారులు కాని ఇద్దరు వ్యక్తులు ఒక వ్యక్తిగ పరిగణింపబడుదురు; *keep* ~ *s*, రాబడి పద్దులలోను, నిలువలోను పోల్చుటకు ఖర్చు పద్దులన్నిటిని వ్రాసిపెట్టుట; *balance* or *square* ~ *s with person*, రావలసిన లేదా చెల్లించవలసిన నిలువ సొమ్మును పుచ్చు కొను లేదా చెల్లించు; *cash, profit & loss* etc., ~, నగదు లెక్క,లాభనష్టముల లెక్క, లెజరులో ఉపశీర్షికలు; ‖ *sale for the* ~, స్టాక్ ఎక్స్ఛేంజిలో నగదు చెల్లింపు లేదా పద్దులు తరవాత వాయిదాలో సమీకరించు నప్పుడు చెల్లింపదగినది; *A in* ~ *with B*, B తో లావాదేవీలు కల, ఖాతా గల; *for* ~ *of*, ఒకనికై అమ్మబడు; *on* ~, తాత్కాలికపు చెల్లింపుగా; *on* one's ~, వాని సేవలకై; *on* one's *own* ~, తన అవసరమునకు తన బాధ్యతపై (లాభనష్టములు తానే భరించు పద్ధతిపై); *on no* ~, ఏ షరతుల పైనను సుతరాము జరుగనిది, లావాదేవీలు లెక్క చూచుకొనగా లాభము తేలుట; *find* one's ~ *in*, లాభముపొందుట, *turn to* ~, ప్రయో జనకారి చేసికొనుట; ఖాతాదారు కోరికపై సిద్ధము చేయు పరిపాలనానివేదిక; *ask, demand, yield, render, an* ~, ఖాతా వివరములు అడుగు, వానిచే లెక్కవివరములు ఒప్పించు (ధన విషయములనుండి వ్యక్తి ప్రవర్తనకు ఈ శబ్దపరివృత్తి జరుగుచున్నది), *the great* ~, ఈశ్వరుని న్యాయనిర్ణయ దినము, *gone to his* ~, మృతిచెందెను, స్వర్గస్థుడాయెను; *give* ~ *of*, కారణము చెప్పు, సమాధానమిచ్చు; (in sport) *give a good of* ~ one*self*, విజయమును పొందు,

ఒప్పగించి యుండు. 3. అందనా, వస్తువును గాని వ్యక్తిని గురించి గాని, *held in. come or no* ~, ఒకరి దృష్టిలో కొంత గౌరవముతో చూడబడు, బొత్తిగా గౌరవము లేదా సదభిప్రాయము లేకుండు; *make little ~ of*, లెక్కచేయకుండు. లెక్కలోనికి తీసికొనకుండు; *take into. leave out of.* ~, విలువ ఇయ్య కుండు: *take ~ of, lay* one's ~, *with*, ఒకరిని పరిగణనములోనికి తీసికొను, ఆశించు, ఎదురుచూచు. 4. కథనము, నివేదిక, వ్యక్తి లేదా వస్తువును గూర్చిన వర్ణనము.

account|able, a. లెక్క చెప్పవలసిన బాధ్యత కల్గియుండుట, (వస్తువుల సంబంధముగను, వ్యక్తులకును, బాధ్యతవహించి యుండుట; explicable (for) సంజాయిషీ చెప్పవలసి యుండుట, ~ aBILITY, ~ableNESS, nn.

accountant, n. 1. (Law) లెక్క చెల్లుటకు బాధ్యుడు; లెక్కలను గూర్చిన వివాదములో ప్రతివాది. **2.** లెక్కలను పరిచూచియుంచు వాడుగను, వాని పరీక్షకుడుగను ఉండు వృత్తి గలవాడు; ~, *general*, chief ~, అనువారు ప్రభుత్వ కార్యాలయములలో ఉందురు. **accountANCY n.**, అకౌంటెంట్ యొక్క వృత్తి, ~ SHIP n. అకౌంటెంట్ ఉద్యోగ పదవి.

accoutre, v. t. (*-tring, -tred*). దుస్తులు తొడుగు, సామగ్రిని సమకూర్చి సన్నద్ధుని చేయు, ముఖ్యముగా సైనికుని దుస్తులు మొ. వానితో సంసిద్ధము చేయు (chiefly used in p.p).

accoutrement, n. (usu. in pl.). హంగులు, అవసరమగు వస్తువులు; (Mil.). సైనికుల ఆయుధములు, దుస్తులు కాక ఇతర సామగ్రి.

accredit, v.t. ఒక విషయములో పలుకుబడి, విశ్వాసము సంపాదించు, (పలుకుబడి గలవాడుగను, నమ్మకము గలవాడుగను); రాయబారిని అధికార పత్రములు, లాంఛనములతో మరొక ప్రభుత్వమునకు లేదా దర్బారునకు పంపు; ~ thing *to* person, or ~ him *with* it, ఒకనిని బాధ్యునిగా చేయుట.

accredited, a. ప్రభుత్వముచే గుర్తింపు పొందిన (వ్యక్తులు), సాధారణముగా అంగీకరించిన, సంప్రదాయసిద్ధమైన (నమ్మకములు).

accrete¹, v.t. & i. కలిసి పెరుగు లేదా ఒక్కటిగా అగు; ఒక వస్తువు మీద కాని చుట్టును కాని పెరుగు, (కేంద్రకము చుట్టును పెరుగునట్లు); (ఈ విధమైన చేర్పులను) ఆకర్షించు.

accrete², a. (bot). మరొక వస్తువుతో కలిసి ఒకటిగ పెరుగునట్టి.

accretion, n. స్వభావసిద్ధముగా ఒక వస్తువు వృద్ధిచెందుట, వేరువేరు కణములు చేరి ఒక వస్తువుగ పెరుగుట; దీనివలన ఏర్పడు వస్తువు; బయటి పదార్థము మొక వస్తువుతో చేరుట; ఈ విధముగ చేరిన పదార్థము; (Law) = ACCESSION, వారసత్వ రీత్యా ఆస్తి హెచ్చుట, తోటి వారసుడు లేనందువలన ఇట్టి వృద్ధి కలుగవచ్చును.

accru|e, v.i. ఒక వస్తువు కూడుట ద్వారా వేరొక వస్తువునకు సహజముగ అభివృద్ధి చేకూరు, సదుపాయము, ఫలితము సిద్ధించు; ముఖ్యముగా పెట్టుబడి ధనముపై వడ్డీ ప్రోగుపడు.

accumulate, v.t. & i. ప్రోగుచేయు, క్రమముగ పొందు (ధనము, ద్వేషము మున్నగునవి) కూడబెట్టు, ధనము సేకరించు; ‖ విశ్వవిద్యాలయపు డిగ్రీలు కూర్చుకొను, సంఖ్యలో పెరుగు, అభివృద్ధిచెందుచు ఒక కుప్పగ ఏర్పడు (lit. & fig. as *dirt, disasters, had ~d*).

accumulation, n. సంకలనము, కూడబెట్టుట, వృద్ధిచేయుట; ధనము కూర్చుట, వడ్డీ పెరుగుట వలన పెట్టుబడి ధనము వృద్ధియగుట; (మంచు, పత్రములు, సంపద మొ.) ప్రోగు.

accumulative, a. ప్రోగుపడుటచే లభించునది. (~ *proof, evidence*, రుజువు, సాక్ష్యము మొ. వానికి వర్తించును, ఇప్పుడీ పదము *cumulative* అను పదముచే వ్యవహృతమగుచున్నది); ఈ విధమైన అభివృద్ధి చెందునట్లు, ఏర్పరుపబడినది. (sinking fund) కూడబెట్టునట్టి, ప్రోవుచేసి నిలువచేయు స్వభావము గల, ~ LY² adv.

accumulator, n. కూడబెట్టువాడు; ధనము సంపాదించి కూర్చువాడు, ‖ ఒకటి వెనుక నొకటిగా విశ్వవిద్యాలయపు డిగ్రీలను కూర్చుకొనువాడు, ‖ విద్యుత్తును నిలువచేయు ఘటము, బ్యాటరీ.

accur|ate, a. జాగ్రత్త గల, నిర్దుష్టమైన ప్రమాణములకును సత్యమునకును అనుగుణ్యముగల, ~ ACY n., ~ateLY adv.

accursed, accurst, a. శాపోపహత, దురదృష్టపు; దుఃఖపూరిత, హేయమైన, రోత కలిగించు.

accusal, n. ఒక్కొక్క సందర్భమున క్రింది పదమునకు సమానార్థకముగ వాడుక.

accusation, n. నిందారోపణ చేయుట; నిందారోపణకు గురియగుట; ఒక తప్పుకాని నేరము కాని చేసినట్లు ఆరోపణము; నిందారోపణ.

accusative, a & n. ~ *case* (or ~ as n.), వ్యాకరణములో ఒక విభక్తి, ద్వితీయా విభక్తి, గ్రీకు లాటిను భాషలలో పోస్పనట్లు గమ్యము లేదా కర్మను సూచించును; విభక్తి ప్రత్యయములు లేని భాషలలో ఈ పదము ఎట్టి మార్పును లేకుండ యథాతథముగ నుండును. ఈ సందర్భములలో ఆ పదము కర్మగనుండును. ~ LY² adv.

accusatorial, a. ~ *procedure* etc., ప్రాసిక్యూటరు, జడ్జి ఒకే వ్యక్తి కాని విధానము, *inquisitorial* కు ప్రతిపదము.

accusatory, a. *-language, manner*, నిందాపూర్ణమైన భాష, పద్ధతి.

accus|e, v. t. తప్పును ఆరోపించు, నిందించు, తప్పు పట్టు, తప్పును ఆరోపించు విధముగ, (ఈ పదము యొక్క p. p. నామవాచకముగ వాడబడును. *the ~ ed*, నిందితుడు); ఒకరిపై తప్పును వేయు, అభిశంసించు; (~*e as* offender, *of* offence ఒకనిని ఒక నేరము చేసినట్లు నిందించు). **2.** ~ ingLY² adv.

accustom, v. t. తాను కాని, ఇతర వ్యక్తులు కాని ఒక వస్తువుకు కాని పనికి కాని అలవాటుపడు, ఇది passive voice లో తరచు వాడబడును.

accustomed, a. క్రియా రూపములో రూఢా సామాన్యము, అలవాటుపడు అను అర్థములో వాడబడుచున్నది.

ace, n. 1. పాచికలు, చీట్ల పేక మొ.వానిలో ఒక చుక్క గలది, ఆసు. **2.** (Tennis) సర్వీసు బంతి తోనే గెలిచెడి పాయింటు. **3.** అత్యల్పము, రవంత, hair's breadth ,(as *within an ~ of*). **4.** పది లేదా అంతకన్న ఎక్కువ శత్రు విమానములను కూల్చిన ఆకాశ నౌకా యోధుడు; ఒక విద్యలో నేర్పరి, సిద్ధహస్తుడు.

-acea, L suf. జంతువుల సమూహముల నామముల రూపొందించుటలో ఉపయోగించుపదము.

-aceae, L suf. మొక్కల సమూహముల నామముల రూపొందించుటలో ఉపయోగించునట్టి పదము.

-acean, a. & n. suf. adj. = -ACEOUS; n., see -ACEA.

acedia, n. See ACCIDIE.

Aceldama, n. రక్తము దొరిగిన క్షేత్రము, సామూహిక వధ సంభవించిన ప్రదేశము.

-aceous, suf. ప్రకృతి విజ్ఞానమునందలి నామ వాచకములనుండి విశేషణముల సాధించుటకొరకు వాడునట్టి ప్రత్యయము.

acephal-, వృక్ష, జంతు, శాస్త్ర పదముల కూర్పులో ప్రారంభపదము, క్రైస్తవ మత బోధకు సంబంధించిన పదములు కూడ ఈ విధముగ ప్రారంభమగును. శీర్షరహితము.

acephalous, a. శీర్షరహిత; ముఖ్యునిగా ఎవరిని అంగీకరింపనట్టి; (Zool.) శరీరములో ఏ భాగమును శిరస్సుగ ప్రత్యేకము ఏర్పడనిది; (Bot.) పూర్తిగా ఏర్పడని తలతోకూడిన లేదా ఖండితమైన శీర్షముగల; (in prosody) పద్యమునందు మొదటి పదభాగము లోపించినది.

acerbate, v. t. some times used for EXACERBATE· అనగా బాధ కల్గించు, బాధను పెంపుజేయు అను అర్థములో వాడబడును.

acerbity, n. కటువుగ మాట్లాడుట, ప్రవర్తించుట, కటు స్వభావము, చేదైన రుచి.

acervate, a. చిన్న చిన్న గుత్తులుగ పెరుగునట్టి.

acescent, a. పులియునట్టి, పులుపెక్కిన, lit. & fig.

acet-, = ACETO-, అచ్చుముందు వచ్చునట్టి ప్రత్యయము, as ~ *-amide.*

acetabulum, n· **1.** (Rom.Ant.)vinegar పోయు పాత్ర. **2.** (Zool.) చేపలు ఆరగించుటకై ఉపయోగపడు ప్రత్యేక పాత్ర: తొడ ఎముక ఇముడు జఘనాస్థిలోని గిన్నెవంటి అంగము.

acetate, n. acetic ఆమ్లమునుండి ఏర్పడు లవణము.

acetic, a. vinegar వంటి పుల్లని ద్రవమునకు సంబంధించిన; ~ *acid,* vinegar లో ఉండు ఆమ్లము.

aceti|fy, v. t. & i. vinegar గా మార్పు నొందించు; (2) పుల్లగా అగు;~FICATION, ~ fIER¹ nn.

aceto-, chem. in comb., = ACETIC, ACETYL, హల్లునకుముందు (cf. ACET-), as ~ *chloride.*

acetone, n. సేంద్రియ సంయోగ పదార్థము కరిగెడి రంగులేని విలువైన పదార్థము,

acetous, a. vinegar గుణముకల, పుల్లని.

acetyl, n. (chem.). acetic ఆమ్లము యొక్క ప్రాతిపదికము.

acetylene, n. రంగు లేని, ప్రకాశవంతముగా మండెడి ఒక వాయు పదార్థము.

Achaean, a. & n. ప్రాచీన గ్రీసు దేశములోని Achaea అను జిల్లాలో నివసించువాడు; హోమరు కవి ప్రయోగము.

acharnement, n. క్రౌర్యము; ఆడంబరము.

Achates,n.Virgil వ్రాసినAeneidలో*Aeneas*కు ఆప్తమిత్రుడు; విశ్వాసపాత్రుడైన మిత్రుడు.

ache¹, v. i· నలుపు, నొప్పి పుట్టు, తీవ్రముగా బాధపడు.

ache², n. నిరంతరమగు బాధ.

ache³, n. H వర్ణమునకు పేరు.

Acheulian, ఫ్రాన్సులోని St. Acheul వద్ద లభించిన పాతరాతి యుగపు అవశేషములు.

achiev|e, v. t. సాధించు, నిర్వహించు;సిద్ధింపజేసికొను; గమ్యము చేరు. ~ ABLE a.

achievement, n. పూర్తి, సాధించుట; సాధింపబడిన యర్థము; ఒక ఘనకార్యము.

Achilles and Patroclus, phr. గాఢస్నేహము గల మిత్రులు (హోమరు కవి వ్రాసిన *Iliad*లో వీరి ప్రశంస కానవచ్చును).

achilous, a. (bot.). పెదవులు లేని.

achlamydeous, a. (bot.). పుష్పకోశములేని.

achromat|ic a. (opt.). రంగులేని; వస్తుస్థితి చెడిపోకుండగ కాంతిని ప్రసరింపచేయు, ~ ICALLY adv., ~ ICITY, ~ ISM (2), nn., ~ IZE (3) v. t.

acid¹, a. పుల్లని (~ *drops,* kind of sweeties); (Chem.) సహజముగా నుండవలసిన ఆమ్లలక్షణములతో కూడిన ~ **acidITY** n.

acid², n. ఒక పుల్లని పదార్థము; (Chem) ఆమ్లము. ఈ విధమగు పదార్థములకు alkali (క్షారము) విరుగుడుగ పరిణమించును. ఇవ్యవి hydrogen మొదలగు పదార్థములతోను, ఇతరములతోడను సమ్మేళనముచెందును, vegetable blue రంగును ఎర్రరంగుగ మార్చును; ~ *test* ఇది ఆమ్లమునకు ఒక పరీక్ష; (fig.) కఠినమైన నైతిక పరీక్షకు వ్యవహరింతురు. **acid-IC** a. (chem.).

acidi|fy, v. t.& i. పుల్లగ అగు లేదా చేయు, ఆమ్లముగా మార్చు, (2), ~ fIABLE a.,~ FICATION, ~ fIER¹ nn.

acidimeter, n. ఆమ్ల బలమాపకము, ఆమ్లముల బలమును పరీక్షించు ఒక సాధనము, పనిముట్టు.

acidosis, n. (path.).రక్తములో ఆమ్లధర్మము (ముఖ్యముగా అతిమూత్ర వ్యాధి సంబంధముగా).

acidulated, a. పుల్లగా చేయు, పులియబెట్టు.

acinus, n. (pl. *acini*). నల్ల బెర్రీజాతికి చెందిన ఒక బెర్రీ పండు; బెర్రీజాతి పండ్ల సమ్మేళనముచే ఏర్పడిన పండు, ద్రాక్ష బెర్రీ పండ్ల గింజ, గుచ్ఛాకారగ్రంథి.

-acious, suf. forming adjj. (పై పదము నుండి ఏర్పడు విశేషణము); పై బెర్రీ లక్షణములు గల, పై బెర్రీలు విస్తారముగకల అను అర్థము నిచ్చునట్టి.

-acity, suf. పై పదమునుండి ఏర్పడు విశేష నామ వాచకములు. ఈ నామ వాచకములకు విశేషణములతో సంబంధము.

ack-ack, a. (colloq.) విమానధ్వంసక ఫిరంగి.

ack emma, adv. & n. (colloq.). *Ante meridiem*; విమానములు మరమ్మత్తు చేయువాడు.

acknowledge, v.t. ఒక అంశములోని సత్యము సంగీకరించు; ఎరిగినట్లు అంగీకరించు; గుర్తించు, ఏదైన విషయము అధికారికమనియు, హక్కు గలదనియు, న్యాయసమ్మతమైనదనియు అంగీకరించు, ఒక వస్తువును మెచ్చుకొను; ఒక వస్తువు ముట్టినట్లు ఒప్పుకొను; (సేవ మొ. వానికి) బహూకరించు.

acknowledgement, -gment, n. వస్తువునేదైన అంగీకరించుట, ఒకరు ఏదైన సహాయము చేసినప్పుడు దానికి ప్రతిఫలముగ ఈయబడినది, సందేశము.

aclinic, a. ~ *line,* వంగని, వ్రాలని, (నామ) భూమధ్యరేఖ. ఇచ్చట దిక్సూచిలో ముల్లు ఏ ప్రక్కకును వ్రాలదు.

acme, n. శిఖరము, ఉన్నతతమ స్థానము, పరాకాష్ఠ.

acne, n. మొటిమ, మొటిమల వ్యాధి.

acock, adv. వంగిఉండునట్లుగ (టోపికి సంబంధించి).

acolyte, n. ఒక క్రైస్తవ దేవాలయములో చిన్నతరహా ఉద్యోగి; సహాయకుడు, సేవకుడు, పనిని అప్పుడే నేర్చుకొనుచున్నవాడు.

aconite, n. ఒక విషమూలిక, ఈ మూలికనుండి సంపాదింపబడిన రసము, లేదా ఔషధము.

acorn, n. oak (సిందూర చెట్టు) పండు లేదా గింజ. ~ *-shell,* నత్తజాతి సముద్ర జీవి.

acotyledon, n. విస్పష్ట బీజదళములు లేని చెట్టు.

acouchy, n. సీమ ఎలుకను (guinea—pig)

పోలిన ఒక ప్రాంతి.

acoust|ic a. శ్రవణశక్తికి సంబంధించిన; (of a mine) శబ్దతరంగములను సీటిలోనుండి ప్రసారము చేసి ఒక మందుగనిని ప్రేల్చునట్టి ~ICAL a., ~ icalLY² adv., ~ICIAN n., ~ ICS n. pl., ధ్వనితరంగ విజ్ఞానము, ~ ical properties (of room).

acquaint, v.t. తన్నుతాను ఇతరులకు ఎరుక పరచుకొను, పరిస్థితులను గూర్చి తెలిసికొను, స్వయముగా తెలిసికొను.

acquaintance, n. ఒక వ్యక్తిని గూర్చి ఎరుక, ఇది కేవలము గుర్తుపట్టుటయు కాదు గాఢ మైత్రియు కాదు; తనకు పరిచయమున్న ఒక వ్యక్తి లేదా వ్యక్తులు.

acquest, n. సంపాదితమగు వస్తువు; (Law) వారసత్వరీత్యా కాక ఇతరవిధముల సంపాదించిన ఆస్తి.

acquies|ce, v. i. సమ్మతించు. ఏకీభవించు; ~ ENCE n., ~ ENT a.

acquire, v.t. తనకొరకు తాను సంపాదించు, గడించు; ఆర్జించు, (సహజశక్తి మున్నగునవి) అలవరచుకొను (మానసిక శక్తులు మున్నగునవి); *an ~ d taste,* అలవరచుకొన్న అభిరుచి, ~MENT n., ~d mental faculty, అలవరచుకొన్న మానసిక శక్తి. ఈ విధముగ సాధింపబడిన శక్తి సహజము కాదు.

acquisition, n. సంపాదించుట; సంపాదింపబడిన వస్తువు, అభిలషణీయమైన చేర్పు acquisitIVE a., acquisitiveNESS n.

acquit, v.t. అప్పు తీర్చివేయు; ఒకడు నేరస్థుడు కాడని విడుదల చేయు; తన్నుతాను బాధ్యత నుండి విడివరచుకొను.

acquittal, n. అప్పునుండి విడుదల పొందుట; మోపబడిన నేరమునుండి తీర్పు మొ. వాని వలన విడుదల యగుట; విధ్యుక్తధర్మమును నిర్వహించుట.

acquittance, n. అప్పు చెల్లించుట; అప్పు తీర్మానము, ఋణమునుండి విడివడుట; పూర్తిగా సొమ్ము పొందుట.

acre, n. ఎకరము, 4840 చ॥ గజముల భూమి పరిమాణము, దున్నబడిన లేదా ఆవరణ ఏర్పరిచిన భూమి.

acreage, n. ఎకరముల మొత్తము. సామూహికముగ గాని, ఊహాప్రకారము కాని భూమి పరిమితి.

acrid, a. మిక్కిలి కటువైన, వగరైన, బాధాకరమైన, కఠినస్వభావము, నడవడిక గల.

acrimony, n. స్వభావములో కాని నడవడిలో కాని కటుత్వము కాఠిన్యము, పారుష్యము. acrimonIOUS a, acrimoniousLY² adv.

Acrita, n. pl. (zool.). స్పష్టమైన నరముల నిర్మాణము లేని జంతువర్గము.

acro-, in comb. మిక్కిలి ఎత్తైన, అగ్రమందలి; కొట్టకొనయందలి; ఏదైన వస్తువు లేదా నిర్మాణమునకు తుది స్థానము.

acrobat, n. గడిపనులు చేయువాడు, దొమ్మరివాడు; రాజకీయవేత్త, వాదోపవాదములు చేయువాడు, తార్కికుడు, తానున్న స్థితిని అతిత్వరితముగను, లాఘవముతోడను మార్చుకొనగలవాడు; acrobatIC a., acrobat. ICALLY adv., ~ ISM n.

acrogen, n. (bot.). పూలు పూయని ఒక జాతి మొండి మొక్క, acrogenOUS a.

acrolith, n. తల, కాళ్లు మాత్రము రాతితో చేసిన గ్రీకు శిల్పము.

acronyc(h)al, a. రాత్రియందు సంభవించు, ముఖ్యముగ నక్షత్రోదయముతో సంభవించునట్టి, ~ LY² adv.

acronym, n. ఇతర పదముల మొదటి అక్షరముల కలయిక వలన ఏర్పడిన పదము (ఉదాహరణము *Nato, radar*).

acropetal, a. దిగువనుండి పైకి వృద్ధి చెందునట్టి, ~ LY² adv.

acrophobia, n. ఎత్తైన ప్రదేశములనిన విపరీత భయము.

acropolis, n. దుర్గము లేదా ఎత్తైన రాతి కట్టడము గల ప్రదేశము. (గ్రీకు నగరము లలో ముఖ్యముగా ఏథెన్సు నగరము వలె).

across, adv. & prep. అడ్డముగా, ఈ ప్రక్కనుండి ఆ ప్రక్కకు. సిలువ ఆకారముగా, as *with arms ~,* చేతులు అడ్డముగా కట్టుకొని, సిలువ ఆకారము చేయుచు, కోణాకారముగ పట్టుచు(వస్తువుపేర్కొనియు, పేర్కొనకయు), as *a line drawn ~ (the road),* రోడ్డుకు అడ్డముగా వ్రాయబడిన గీత లేదా రేఖ; ఒక దానితో కలియునట్లు, as *came ~ a tiger,* పెద్దపులి అడ్డముగా వచ్చెను లేదా ఎదురుపడెను, *~ an instance,* ఒక ఉదాహరణ తటస్థించెను; ఈ ప్రక్కనుండి ఆ ప్రక్కకు, as *run ~ (the road),* రోడ్డుకు అడ్డముగా పరుగెత్తు; దానికి అవతలి ప్రక్కన, as *by this time he is ~ (the Channel).*ఈపాటికి వాడు అవతలి ఒడ్డు చేరి యుండును, *put it ~* a person (sl.). వానికి తెలియ జెప్పు, ఒకనితో సర్దుకొను, సమాధానపడు, టోపీ వేయు, మోసగించు.

acrostic, n. (*single ~*), పాదముల తొలి అక్షరములు కలిసి మాటలు ఏర్పడునట్లు వ్రాయబడిన కావ్యము లేదా మరియొక రచన: *double ~,* పాదము యొక్క తొలి అక్షరము అంతిమాక్షరము కలిసి రచన ఏర్పడుట, *triple ~,* పాదము యొక్క ఆరంభ, మధ్య, అంతిమాక్షరముల కూడికతో మాటలు ఏర్పడునట్లు వ్రాయుట, అట్టి మాటలతో కూర్చిన ప్రహేళిక, వర్ణములలోని అక్షర క్రమమును బట్టి పాద ప్రథమాక్షరము ఏర్పడు హీబ్రూ కావ్యము, acrostic a., acrostICALLY adv.

act¹, n. చర్య, పని, ఒక స్థితికి బాహ్య చిహ్నముగా చేయబడినది. (*~of faith, contrition ~,* భక్తి చర్య, విశ్వాసచర్య, పశ్చాత్తాప చర్య లేక చిహ్నము); process, ప్రక్రియ, *in the very ~ of,* చర్య జరుగుచుండగనే, *Act of God,* దైవికచర్య, (వశములో ఉండని ప్రకృతి శక్తుల కార్యము); శాసనాధికారముగల సభవారు చేసిన చట్టము మొ. *~ & deed,* శాసన సమ్మతమైన దస్తావేజు, దస్తావేజు సంతకము చేయునప్పుడు వ్రాయునది (*I deliver this as my ~ & deed*), ఇది నా సమ్మతిని వ్రాసిఇచ్చు వంటిది; నాటకములోని అంకము; సర్కసులోగాని వినోద ప్రదర్శనములో గాని చూపబడు లఘు ప్రదర్శనములు (*put on an ~,* sl., బడాయిచూపు, ఆర్భాటముగా ప్రసంగము చేయు); ‖ (పూర్వము విశ్వవిద్యాలయములలో) పట్టము కొరకై అభ్యర్థి సమర్పించు సిద్ధాంత వ్యాసము.

act², v. t. & i. ఒక సన్నివేశమును గాని కథను గాని ఆశుపానుకరణముగా నడిపించు లేదా నిర్వహించు, నటించు; నాటకమును గాని తద్భాగమునుగాని నటించు, ఆడు, నాటక పాత్రను గాని, నిత్యజీవితములో వ్యక్తిని గాని అనుకరించు, as *~ Othello,* ఒథెల్లో పాత్ర నిర్వహించు లేక ఒథెల్లో వలె ప్రవర్తించు, *~ the fool,* మూర్ఖుని పాత్ర నటించు, చర్యలు అనుకరించు, నడుచుకొను, *~ generously,* ఉదారముగ ప్రవర్తించు, నడుచుకొను, ~ (serve) *as interpreter,* దుబాసీగా ఉపచరించు, పనిచేయు, *~ upon* (execute) *a suggestion,* ఒక సూచనపై

అమలు జరుపు, వర్తించు, ~ *upto* (put into practice) *a principle*, ఒక సిద్ధాంతము మేరకు నడుచుకొను, చర్యతీసుకొను, ప్రత్యేక విధులు నిర్వహించు, as *the policeman declined to* ~, రక్షక భటుడు తన విధి నిర్వహించుటకు నిరాకరించెను, *the brake refused to* ~, బ్రేకు (శకటము యొక్క) పడుట మానెను, పనిచేయకుండెను, *alcohol* ~ *s on the brain*, సారాయి మెదడుమీద పనిచేయును, ప్రభావము కలిగించును.

acting, a. & n క్రియార్థములలో esp. తాత్కాలికాధికారములలో ఉన్న *A* ~ *Captain*, స్థానాపన్నుడగు కప్తాను; ఇతరులతో నామ మాత్రముగా పంచుకొనబడిన విధులు తానే నిర్వహించు, *A* ~ *Manager, Trustee*, పని చేయుచున్న, విధులు నిర్వహించుచున్న, కార్యనిర్వాహకుడు, ధర్మకర్త, ~ *copy*, (నటకుల ఉపయోగము కొరకు రంగస్థల నిర్దేశములతో ఇవ్వబడిన ప్రతి).

Actinia, n. (pl-.*ae*,-*as*). Actiniadae కుటుంబమునకు చెందిన పాదపప్రాణిజాతి; (pop.) సముద్రపు ఆనిమోన్‌లు.

actinism, n. ఫోటోగ్రఫి యందువలెనే రాసాయనిక మార్పుల నుత్పాదించగల సూర్యకిరణముల ధర్మము. **actinIC** a.

actinium, n. pitchblende అనబడు ఖనిజమునందలి రేడియో ధార్మిక పదార్థము; ఎండలో నల్లబడు ఒక మూల పదార్థము.

actino-, comb. form. **actinoMETER** n., సూర్యకిరణముల తాప సాంద్రతను కొలుచు ఒక సాధనము; **actinoTHERAPY** n., కాంతి ప్రసారముచే రోగచికిత్సచేయు పద్ధతి.

action, n., & v. t. 1. కార్యము చేయు విధానము, కార్యక్రమము, శక్తిని పలుకుబడిని వినియోగించుట, as *men of* ~, కార్యశూరులు, *put in* ~, ఆచరణలో పెట్టు; ~ *of an acid*, అమ్ల చర్య, అమ్ల కార్యము, చేయబడిన పని, చర్య; (నాటక) ఘటనా పరంపర, నటించు పద్ధతి; అంగవిన్యాసము మొ. as ~ *of a player, horse*, నటకునినటనా పద్ధతి. గుర్రము కదముత్రొక్కు రీతి; పియానో ఇతర సంగీత సాధనములు వాయించు పద్ధతి; వ్యాజ్యము, అభియోగము, సైనిక చర్య, సైనిక దళములు తలపడుట; ~ *committee*, కార్యనిర్వహణ సమితి, ~ *stations*, పటాలములు సంగ్రామములో చొచ్చుటకు ముందు ఆక్రమించు స్థానములు లేదా స్థావరములు. 2. v. t. Bring a legal ~ against, ఒకనిపై దావా వేయు, వ్యాజ్యము నడుపు.

actionab|le, a. వ్యాజ్యము వేయుటకు అవకాశము కలిగించు, దావా వేయదగిన. ~LY² adv.

activate, v. t. చైతన్యవంతముగా చేయు (~ *d carbon*, చైతన్యవంతముగా చేయబడిన కార్బను, esp. బొగ్గు, దాని శోషణ శక్తిని పెంపొందించునట్లు చేయు ప్రక్రియ; ~ *d sludge*, ఆక్సిజనుతో జీవించు సూక్ష్మజీవులు కల ఆక్సీకృతమైన నాచు, బురద - వాహిత మలము); (Phys) రేడియో ధార్మిక శక్తి కలుగునట్లు చేయు.

active; a. 1. బాహ్యక్రియాశీలియైన; పని చేయు, కార్యకారియైన; శక్తిమంతమైన, చురుకైన, శ్రద్ధాళువైన; స్వబుద్ధిచే పని చేయు, తనంతట తాను చలించు, ఇతరులపై ప్రభావము కలిగించు. 2. (gram.). The ~ *voice*, కర్తరి ప్రయోగము, దీనిలో అన్ని విధములైన అకర్మక క్రియలును చేరును, క్రియాకార్యమును లేదా వ్యాపారమును దానికి జన్మస్థానమైన వ్యక్తికని వస్తువునకును ఆరోపించు సకర్మక క్రియారూపములును ఇందులో చేరును, (అనగా సహేతుక లేదా వాస్తవిక కర్త), as *We punished him*, వానిని మేము శిక్షించితిమి; కర్మణిప్రయోగముల వంటిది కాదు. క్రియాఫలమును అనుభవించు వ్యక్తి లేదా వస్తువు కర్తయగుట (సహేతుక లేదా వాస్తవిక) as *He was punished by us*, వాడు మాచే శిక్షింపబడెను. Less correctly, verbs are themselves called ~ . ~ LY² adv.

activity, n. శక్తిని వినియోగించుట; చురుకుదనము, చైతన్యము, కార్యశీలత, కదలిక స్వభావము; (pl.) క్రియాశీలకశక్తులు, క్రియాత్మక శక్తుల కార్యక్షేత్రములు, కార్యరంగములు.

acton, n. కవచము అడుగున ధరించు దూది పొరల అంగి, కవచము కప్పిన తోలు జాకెట్టు.

actor, n. నటకుడు, నటుడు. **actrESS¹** n., నటి, నట్టువకత్తె; (rarely) కార్యకర్త, కార్యము చేయువాడు అనునర్థమున వచ్చును.

actual, a. వాస్తవికమైన, ఘటనాత్మకమైన; ప్రస్తుతమగు, వర్తమానమగు.

actuality, n. వాస్తవికత; యాథార్థ్యము; (pl.) వర్తమాన పరిస్థితులు.

actualiz|e,-ise, v. t. వాస్తవము చేయు, క్రియారూపములో పొందు, వాస్తవికముగా వర్ణించు, కళ్ళకు కట్టినట్లు వర్ణించు. ~ ATION n.

actually, adv. వాస్తవములో, నిజమునకు; ప్రస్తుతమునకు; ఇప్పటికి (అది వింతగా తోచినను).

actuary, n. సాంఖ్యకశాస్త్ర ప్రయోగము నందును సిద్ధాంతమునందును నిపుణుడు, ముఖ్యముగ ఆయుఃప్రమాణమును, వ్యాధులను, ఉద్యోగ విరమణము, నిరుద్యోగమును అంచనా వేయువాడు; (formerly) రిజిస్ట్రారు, కాంట్రాక్టు దస్తావేజులు మున్నగునవి వ్రాయుటకు అధికారము కలవాడు, నోటరీ, **actuariAL** a.

actuate, v.t. (యంత్రమునకు) చలనశక్తి కలిగించు మొ.; (వ్యక్తికి) ప్రేరేపణ కలిగించు. **actuATION** n.

acuity, n. పదునుగా ఉండుట, వాడితనము (సూది, అమ్లము, వ్యాధి, బుద్ధి) వాడిమి, ఇవి తీవ్రత కలిగియుండుట.

aculeate, a. (Zool.) కుట్టెడి కొండి గల; (Bot.) ముళ్లుగల; మొనలు తేలిన, గుచ్చుకొనెడి, వాడి అయిన.

aculeus, n. (pl.-*ei*). (Zool.) కొండి, శల్యకము; (bot.) ముల్లు, కంటకము.

acumen, n. బుద్ధి తీక్ష్ణత, నైశిత్యము, లోనికి చొచ్చుకొనిపోవు శక్తి.

acuminate¹, a. (nat. hist.). మొనతేలిన, సూచ్యగ్రమైన.

acuminate², v.t. మొనతేల్చు, పదునుపట్టు, సూచ్యగ్రముగా చేయు; తీక్ష్ణత లేదా వాడిమి కలిగించు. **acuminATION** n.

|| **acushla;** n. ప్రియుడు, ప్రేయసి.

acute, a. పదునైన, నిశితమైన, కుశాగ్రతగల; (కోణ)సమకోణముకంటె చిన్నదైన కోణము, లఘుకోణము; (వ్యాధి) ప్రమాదస్థితికి తీక్ష్ణముగా వచ్చు, అనుస్యూతమైనదానికి ఎప్పుడు ఒడలినంటియుండుదానికి భిన్నస్థితి;(వాదము, కష్టము) విమర్శాత్మకమైన, తీవ్రమైన; (అనుభూతి, ఇంద్రియములు, బుద్ధి) చురుకైన, గాఢమైన; (ధ్వని) ఉచ్చస్థాయి యగు, కీచు, చెవి చిల్లిపడజేయు; (అక్షరములు) bearing the ~ACCENT. ~LY² adv., ~NESS n.

acuti- in comb. పదునైన, గుచ్చుకొను, మొనతేలిన, as ~ *foliate*, సూది మొన

తమ్మెలు గల, ~ *lobate,* మొనదేలిన పింజ కము.

-acy, branch of the wider suf. -CY, విశాల ప్రయోగము గల -CY అను ప్రత్యయ విభాగము స్థితిని, గుణమును సూచించు నామ వాచకములు దీనితో ఏర్పడును 1. గుణ నామవాచకము, fallacy, తప్పు సిద్ధాంతము వంటిది. 2. స్థితి లేదా గుణనామవాచకము: primacy, సర్వోన్నతత్వము, అట్లే *supremacy,* సార్వభౌమత్వము. 3. స్థితి నామము, advocacy, సమర్థన. *curacy,* సహాయ మతాధికారి ఉద్యోగము. అట్లే *accuracy. obstinacy* నిసలుగా ఉండుట, మొండిపట్టుదల. *conspiracy,* కుట్ర. magistracy, న్యాయాధికారిపదవి. *episcopacy,* మతాధికారి సంస్థ. *lunacy,* ఉన్మాదము. *diplomacy,* రాజదౌత్యము. 4. స్థితినామము, piracy దోపిడీదొంగతనము.

ad, n. (colloq.) ప్రకటన; *adman,* ప్రకటన కర్త, ప్రచారకుడు.

ad-, pref. 1. ఒక వస్తువును గూర్చి గతి, గమనము సూచించును; మార్పు, సంకలనము అనువర్తనము, వృద్ధి, సాంద్రీకరణము సూచించును. 2. *a-*కు బదులు *ad-*(-*ac* etc.) సందర్భమును బట్టి ప్రయోగింపబడును. *advance,* ముందు నడచు. *admiral,* నౌకాధిపతి.

-ad, suf. of nouns, నామ వాచకముల కనుబంధము. 1. సంఖ్యా వాచక సమూహము సూచించును. *monad* ఏకకము, *dyad* ద్వికము, *triad* త్రికము, *chiliad* సహస్రకము, *myriad* అసంఖ్యాకము, దశసహస్రము; దేవతా స్త్రీ వాచకములందు, *Dryad* వనదేవత, *Naiad,* జలదేవత; మొక్కల కుటుంబములకు సంబంధించిన నామములందు (*liliad*), (*Dunciad, Rosciad* సామ్యమున). 2. See the more usual -ADE. 3. suf. invented to form adjj. & advv. in the sense of 'towards', ఉదా. *caudad* తోక వైపునకు.

adage, n. పరంపరోక్తి, సామెత, లోకోక్తి.

adagio, adv., a., n. (mus. & dancing). నెమ్మదిగా; (n.) ~ movement. [It.]

Adam[1], n. ఆదిమ పురుషుడు; *old~,* సంస్కార రహితస్థితిలో మానవుడు, ఆధ్యాత్మికోన్నతి కూన్యుడు. *~'s ale* or *wine* (జలము), *~'s apple,* గొంతుముడి, కృకాగ్రము.

Adam[2], a. (At first in pl.) 18 వ శతాబ్దమునకు చెందిన రాబర్టు, జేమ్స్ ఆదమ్ అను వారు ప్రచలితము చేసిన అలంకరణరీతి.

adamant, n. అభేద్య కాఠిన్యముగల వస్తువు, దుర్భేద్య వస్తువు, (*be ~,* విన్నపములను పట్టుదలతో నిరాకరించు); (formerly) సూదంటురాయి; వజ్రము. **adamantINE**[2] a.

Adamite, n. ఆదము సంతానము, మానవుడు; దిగంబరుడు; (Eccl.).ఆదమును, ఈలంకములో నగ్నత్వమును అనుసరించిన మత శాఖలు;(pl.) ఆదమునుంచి మాత్రమే ప్రత్యేకముగా అవతరించినట్లు కొందరిచే భావింపబడు ఒక తెగ మనుష్యులు.

adapt, v. t. (ఒకదానికొకటి) ఇమిడించు, సరిపోవునట్లు చేయు, ఒక ప్రయోజనమునకు అనుకూలముగ మలచు; సవరణ చేయు, మార్చు (*~ ed for broadcasting*), ఆకాశవాణి ప్రసారమున కనుగుణముగ సవరించు. ~ aBILITY, adaptATION, ~ ER[1], nn., ~ ABLE, ~ IVE, aa.

ad captandum (vulgus), adv. & a. జన సామాన్యపు మెప్పుకొరకు ఉద్దేశించిన.

add, v.t. & i. (ఒకదానికి మరొకటి చేర్చు), as *~ your entreaties to mine,* నా ప్రార్థనలకు లేదా విన్నపములకు నీవి చేర్చుము, *~ insult to injury* హానికి పరాభవమును జతచేయు, *this ~ s to our difficulties,* ఇది మన కష్టములను అధికము చేయును; *he ~ed* వాడు మరియు ఇట్లనెను; *~ up* or *together* (వాని మొత్తము కనిపెట్టుము), *~ correctly,* సంకలనము తప్పు లేకుండ చేయుము, *~ in,* దానిలో కలుపుకొనుము.

addax, n. ఉత్తర ఆఫ్రికాకును అరేబియా దేశమునకును చెందిన మెలికకొమ్ములు గల జింక.

addendum, n. (pl..*da*). అదనముగా చేర్చదగిన అంశము; అనుబంధము, చేర్చినది.

adder, n. చిన్నరకపు విషసర్పము, esp. సాధారణ రకమునకు చెందిన విషపు పురుగు. *puff, death, horned, ~,* విషసర్ప భేదములు. *flying ~,* తూనీగ, *~'s tongue,* ఒక జాతి ముళ్ళమొక్క.

addict, v.t. అలవాటుపడజేయు, అలవరచు, మరగించు (ఒక పనికి అలవాటుగా మరలు). as *his tastes ~ him,* వాని అభిరుచులు వానిని పూర్తిగా అలవాటుపడునట్లు చేయును, *he ~ s himself* or *his mind,* వాడు తన మనస్సును ఒకదానిపై పూర్తిగా వశము చేసెను; *he is ~ ed, to,* వాడు (వ్యసనమునకు) అలవాటుపడినవాడు; (Rom. Law) న్యాయాధికారుని శిక్షావిధిచే అప్పగింతపెట్టు, **addict** n., person ~ed to a habit, అలవాటువల్ల మొ. మత్తుపదార్థములకు వశుడైన వ్యక్తి (*opium ~*) నల్లమందుకు అలవాటు పడినవాడు, **addictION** n.

Addison's disease, n. క్రమముగా వచ్చు రక్తహీనత, నిస్సత్తువ, చర్మము వివర్ణతనొందుట మొదలగువానితో గూడిన ఒక వ్యాధి. [T. *Addison* discoverer, 1855]

addition, n. కూడిక, సంకలనము (*in ~ to,* దీనికి తోడుగా, అదనముగా); చేరిన వస్తువు (*a useful ~,* ఉపయుక్తమైన చేరిక లేదా చేర్పు).

additional, a. సంకలితమైన, అదనపు, అనుబంధమైన. ~ LY[2] adv.

additive, a.& n. చేర్చవలసిన వస్తువు, జోడింపబడెడి వస్తువు; సంకలనాత్మకమైన (*~ process,* మిశ్రణసంబంధమైన).

addle[1], a. *~ egg,* చెడిపోయిన కోడిగ్రుడ్డు, పిల్లపుట్టని గ్రుడ్డు; రిక్తమైన, వ్యర్థమైన; నిర్మలము కాని, స్వచ్ఛముగా ఆలోచింపలేని, అస్థిరమైన, *~ -brained,* అప్రసన్న మనస్కత, *~ -head,* పనిచేయని తల.

addle[2], v.t. & i. అప్రసన్నమైన, కలవరపడు, తికమకపడు; (గ్రుడ్డు) రిక్తమగు, వ్యర్థమగు.

addled, a. వ్యర్థముగా చేయబడిన, చెరుపబడిన,

address[1], v.t. నోటిమాటగా గాని వ్రాతమూలకముగా గాని ఉద్దేశించు, నిర్దేశించు, (*~ remarks, a protest, petition,* etc.), ఒక వ్యక్తికి ఆక్షేపణ తెలుపు, నిరసన ప్రకటించు, విన్నపము అందజేయు; *~ oneself to,* ఒకనితో సంభాషించు, లేదా వానికి వ్రాయు; ఉత్తరము, బంగీ మొదలైనవాటి బట్వాడా కొరకు పైన చిరునామా వ్రాయు; ప్రసంగించు, రచించు, esp. సభను ఉద్దేశించి ఉపన్యాసము చేయు; శ్రమ సాధ్యమైన పనికి అంకితమగు; (Golf) బంతిని కొట్టుటకు ముందు దాని వెనుక club ను అమర్చు.

address[2], n. సంసిద్ధత, కౌశలము, నైపుణ్యము, నేర్పు, చురుకుతనము; ఉత్తరము మీది చిరునామా, లేఖ బట్వాడా చేయవలసిన స్థానము; ~ OGRAPH (2) n. P, చిరునామాలు ముద్రించు యంత్రము; ఓడను పంపుట; ఎదుటివారితో సంభాషణలో ప్రవర్తించు రీతి; సభాముఖమున ఈయబడిన ఉప

న్యాసము; (pl.) అనునయపూర్వకముగా దగ్గర చేరుట, మర్యాదగా సమీపించుట, courtship (*pay* one's ~*es to*), స్త్రీకి తన ప్రణయమును తెలుపుట, వివాహోద్దేశ్యనము చేయుట.

addressee, n. జాబు ఉద్దేశింపబడిన వ్యక్తి, కమ్మ పొందువాడు, చిరునామాదారు.

adduc|e, v. t. రుజువుగా లేదా ఉదాహరణగా చూపించు, దృష్టాంతీకరించు, ~ eABLE, ~ IBLE, aa.

adducent, a. (physiol.). (కండరములు) ఒక సాధారణ కేంద్రమునకు లాగుకొను, అభి కర్షించు.

adduct, v. t. (physiol.). సామాన్య కేంద్రము నకు ఆకర్షించు, అభికర్షించు.

adduction, n. నిదర్శనము చూపుట; కేంద్ర మున కభికర్షించుట, ఆకర్షణము.

-ade, suf. of nouns. 1. నామములకు చేరు ప్రత్యయము లేదా వర్ణకము, జరిగిన చర్య, పాల్గొన్న శరీరావయవము, ప్రక్రియ, చర్య వలన ఫలితము మొ. తెలియజేయు అర్థముల నిచ్చును. *tirade,* నిందావరంపర. *gasconnade,* ప్రగల్భములు. *blockade,* దిగ్బం ధము చేయుట, గిరవీచేయుట. *orangeade,* నారింజ రసము, *ballad* (e లోపము) వీర గీతము. *fusillade,* నిరంతరాయముగ శత ఘ్నులు ప్రేల్చుట. *ambuscade,* ఛద్మగ్రహ ణము, మాటువేసి పట్టుకొనుట, *cavalcade,* ఆశ్విక భటసమూహము. *masquerade,* మారు వేషముతో చరించుట. *lemonade* నిమ్మరసము 2.f. F -*ade*, as *decade*; but in E usu.-AD.3. -*ado* masc.form corresp.to I above,*brocade* జరీనేత లేదా అల్లిక. *renegade* స్వపక్ష లేదా సిద్ధాంత పరిత్యాగము చేయువాడు.

adenoids, n. pl. ముక్కు వెనుకభాగమునకు, గొంతునకు మధ్య ఏర్పడు స్పాంజివంటి ధాతువు, దీనివలన ఊపిరితిత్తులు పనిచేయుట కుంటుపడును. **adenoidAL** a.

adept, n. & a. అత్యంత ప్రవీణుడు, దేని యందైన నిష్ణాతృత్వము కలవాడు; సిద్ధ హస్తుడైన రసవాదనిపుణుడు.

adequ|ate, a. తగిన, అనురూపమైన; చాలి నంత, పర్యాప్తమైన, తృప్తికరమైన; ~ ACY. n., ~ateLY² adv.

adespota, n. pl. అజ్ఞాత కర్తృకములైన రచ నలు, ఏ రచయితయు తనవిగా అంగీకరింపని గ్రంథజాతము.

ad eundem,adv.మరొక విశ్వవిద్యాలయములో అదే పట్టమునకు అంగీకరింపబడిన, చేర్చు చేసికొనబడిన. [L]

a deux. adv. & a. ఇద్దరి, మాత్రమే ఇద్దరి మధ్య. [F]

adhere, v. i. ఒకదానికి గట్టిగా అంటుకొని యుండు, (ఒక పదార్థము, వ్యక్తి, పక్షము, మతము మొ. ని) అంటిపెట్టుకొనియుండు.

adher|ent, a. & n. వస్తువుపు అంటుకొని యుండు; చెందినట్టి, సంబంధించిన; (n.) ఒక పక్షమును అవలంబించినవాడు. ~ ENCE n.

adhesion, n. అంటుకొనియుండుట. (lit. & fig.). ఆసంజనము; (Path.) వాచుటచే అంగ ముల పైభాగము పరస్పరము అంటుకొని పోవుట.

adhesive, a. & n. అంటుకొనిపోవు స్వభావము కల; బంకవలె ఉండు; (n.) ~ substance, జిగురు పదార్థము. ~ LY² adv.

adhibit, v. t. పైన పెట్టు, అతికించు; అంటించు, పైన పూయు, (చికిత్సలు) చేయు, మందులు వాడు; **adhibitION** n.

ad hoc, a. ఒక ప్రయోజనముకొరకు ఏర్పర చిన, ప్రత్యేకమైన. [L]

ad hominem, adv. & a. వైయక్తిక, వ్యక్తి సంబంధమైన. ARGUMENTUM ~.

adiabatic, a. (phys.). వేడిని నిరోధించెడి స్థిరోష్ణక: ఉష్ణము ప్రవేశించుటకును విడిపోవు టకును వీలులేని.

adiantum, n. ఒక జాతి కంచె మొక్క, maidenhair మున్నగు పర్ణాగములు; (pop.) black maidenhair.

adiaphor|ism, n. శైథిల్యవాదము; ~ IST n.

adieu, int. & n. (pl. ~*s*, ~*x*). సెలవు తీసుకొనుట, వీడ్కోలు వేళ పలుకు పరస్పరా భివందనము; *make, take,* one's ~, వీడ్కోలు చెప్పు లేదా తీసికొను.

ad infinitum, adv. నిరవధికముగా, శాశ్వ తముగ [L].

ad interim, adv. & a. ప్రస్తుతమునకు, తాత్కాలికముగ. [L]

adipocere, n. చెమ్మ తగిలిన మృతశరీరములో ఏర్పడు బూడిదరంగు క్రొవ్వు పదార్థము.

adipose, a. n. క్రొవ్వు సంబంధమైన, క్రొవ్వు గల; (n.) జంతువుల క్రొవ్వు. **adiposITY** n.

adit, n సమీపస్థితి; (of mines) క్షితిజ ప్రదే శము, గనిలో తిన్ననైన ముఖద్వారము సమీపించుట, సమీపగమనము.

adja|cent, a. సమీపమున ఉండు, ప్రక్కనుండు, సన్నిహితమైన, పరిసరమున ఉండు, ~ ENCY n.

adjective, a. & n. ఆధారముగా ఉండు, స్వతంత్ర స్థితిలేని, అప్రధాన, పరతంత్ర: ~ *colours,* మూలాధారము లేనప్పుడు అస్థిర మైన రంగులు; *Law A* ~ (న్యాయశాస్త్ర ములో గౌణభాగము, అమలు జరుపు విధాన సూచకము); (Gram.) ~, *noun* ~, గుణ వాచకము. విశేషణము, పదార్థమును విస్పష్ట ముగా వర్ణించుటకు నామమునకు చేర్చబడు నది. adjectivAL a., **adjectivalLY²**, ~ LY² advv.

adjoin, v. t. కలుపు, ఒక దానికి మరొక వస్తువును జతచేయు; దానినంటి యుండు, ప్రక్క ప్రక్కన ఉండు.

adjourn, v. t. & i. వాయిదా వేయు, మరొక తేదీకి మార్చు; తరువాత తిరిగి ప్రారంభించు టకై ఇప్పటికి విరమించు; (intr. సమావేశ మైన వ్యక్తులకు సంబంధించి) సంయుక్త కార్యాచరణమును విరమించి విడిపోవు, సమా వేశ స్థానమును మార్చు. ~ MENT n.

adjudge, v. t. ఒక విషయమును గూర్చి న్యాయ నిర్ణయము ప్రకటించు; న్యాయ సమ్మతముగ తీర్పు చెప్పు; పరిష్కరించు, నిర్ణయించు, శిక్షవిధించు, అభిశంసనము చేయు; చట్ట సమ్మతముగా ఇప్పించు. ~ MENT.

adjudic|ate, v. t. & i. (న్యాయాధికుడు లేదా న్యాయస్థానమునకు సంబంధించి)హక్కు పై తీర్పు చెప్పు; ఒక వ్యక్తి ఇట్టివాడని నిర్ణయము ప్రకటించు; (intr.) న్యాయ విచారణ చేసి శిక్ష విధించు; ~ ATION, atOR, nn., ~ atiVE a.

adjunct, n. ఆనుషంగికము, అధీనము, అను బంధమైన వస్తువు, అనుగతమైనది; (Gram.) ఆఖ్యాతము, కర్త,మొదలైన వానిని విపులీక రించునది; (Logic) అప్రధాన గుణము. **adjunctIVE** a., **adjunctiveLY²** adv.

adjure, v. t. శపథము మీదగాని ఒట్టు మీద గాని ఒక వ్యక్తిని పనిచేయవలసినదిగా ఆజ్ఞా పించు; ప్రాధేయపడు. **adjurATION** n.

adjust, v.t. అమర్చు, సర్దిపెట్టు, సద్దుబాటు చేయు; క్రమపరచు, వ్యత్యాసములను సరి చేయు, సమరసపరచు; (ప్రమాణమునకు, ప్రయోజనమునకు) అనువుగ దిద్దు. ~ ABLE a., ~ MENT n.

adjutage, aj-, n. కల్పితమైన ధారాయంత్రపు

ముఖద్వారము.

adjut|ant, a. & n. **1.** సహాయకుడు. (Mil.) ఆజ్ఞలు అందించి, ఉత్తర ప్రత్యుత్తర పూర్వకమైన పత్రవ్యవహారముల నిర్వహించుచు పై యధికారులకు తోడ్పడు సహాయ సైన్యోద్యోగి. ~ ANCY n. **2.** ఇండియాలోని బృహత్కాయము గల కొంగ.

adjuvant, a. & n. తోడగు, సహాయపడు, అనుబంధమైన; సహాయక వస్తువు లేదా వ్యక్తి.

ad libitum, adv. (abbr. *ad lib.*). ఇచ్ఛవచ్చినట్లు, స్వేచ్ఛగా, యథేచ్ఛగా, నిరవధికముగా, v.i. (colloq.), పూర్వప్రయత్నము లేకుండ ప్రసంగించు. [L]

admass, n. వినోదప్రదర్శనములు, జనాకర్షక ప్రకటనలు మొ. వానిచే సులభముగ ప్రభావితమగు లేదా ప్రభావితమగునని భావింపబడు ప్రాకృతజనము, గొర్రెదాటు మనస్తత్వము గల జనసామాన్యము.

admeasure, v.t. తగినట్లు పంచు, ఉచితరీతిగ విభాగించు, తగిన వాటాలలో ఇచ్చు.

admeasurement, n. ఉచితరీతి పంపకము; సామ్యము, పోలిక; కొలత, పరిమాణములు

adminicle, n. సహాయము; (Law) ఉపోద్బలకమైన సాక్ష్యము, సంగత సాక్ష్యము. **admini-culAR**[1] a.

administer, v. t. & i. వ్యవహారము నిర్వహించు, నడుపు; న్యాయము సమకూర్చు ఆచార విధులు సంపాదించు; ప్రమాణము చేయించు; వస్తువును ఇచ్చు, సమకూర్చు; ఔషధముల వాడు; (intr.) పరిపాలనాధికారిగా, నిర్వాహకుడుగా వ్యవహరించు; ఒకనికి సౌఖ్యమును సమకూర్చు. **administr-ABLE** a.

administration, n. వ్యవహార నిర్వహణము, ప్రభుత్వాధికృత్యముల నిర్వహణము, ప్రభుత్వము; మంత్రి మండలి, ప్రభుత్వము (chiefly U.S.); (Law) మరణించిన వాని ఆస్తి నిర్వహణము; *Letters of A* ~, వీలునామా లేకుండ మృతుడైన వాని ఆస్తి నిర్వహణాధికారము, *probate* కు వ్యతిరిక్తము, న్యాయబద్ధమైనతీర్పు చెప్పుట; ప్రమాణము చేయించుట; ఔషధములు సేవింపజేయుట.

administrative, a. కార్య నిర్వహణకు సంబంధించిన; కార్యనిర్వాహక. ~ LY[2] adv.

administra|tor, n. మేనేజరు; కార్యనిర్వాహకుడు; కార్యజాతమును సమకూర్చుటలో నేర్పరి, (మతము, న్యాయమునకు సంబంధించిన) ధర్మ నిర్వహణాధికారి, సమకూర్చువాడు; వారసుని మైనారిటీ కాలమున ఆస్తి నిర్వహణాధికారము గలవాడు, లేదా కార్యకర్తలను నియమించకుండ మృతుడైన వాని ఆస్తులను నిర్వహించు అధికారము గలవాడు. ~torSHIP n. ~ TRIX n. (pl. ~*trices*).

admirab|le, a. ఆశ్చర్యకరముగ శ్రేష్ఠమైన, శ్లాఘ్యతరమైన; *A~le Crichton,* బాల మేధావి, పెక్కు విషయములలో ప్రజ్ఞా విశేషము కలవాడు. (James Crichton నుండి వ్యవహారము వచ్చినది. ఈయన క్రీ. శ. 1560-85 నడుమ నుండిన స్కాట్లండు దేశపు విద్వాంసుడు, కవి, వ్యాయామక్రీడా విశారదుడు.). ~ LY[2] adv.

admiral, n. ఒక దేశపు నౌకాదళాధిపతి. (ఇంగ్లండులో ఇదివరకు *Lord High* ~); నౌకా సైన్యములో సర్వోన్నతాధికారి, నౌకాదళములో పెద్ద విభాగమునకుగాని చిన్న దళమునకుగాని నాయకుడు; *A* ~ *of the Fleet,* (ముఖ్య నౌకాదళాధిపతి). *A*~, *Vice-A* ~, *Rear A* ~, అనునవి బ్రిటిషు నౌకాధీనములోని నాలుగు ఉద్యోగశ్రేణులు; చేపలుపట్టు నౌకాగణమునకుగాని వ్యాపార నౌకాశ్రేణికి గాని సాధికారమైన అధిపతి, నౌకాధిపతి ప్రయాణము చేయుచున్న ఓడ Flagship అనబడును. *Red A* ~, *White A*~, అనునవి యూరపునకు చెందిన రెండు రకముల సీతాకోకచిలుకలు. ~SHIP n.

admirality, n. నౌకాదళాధిపతి కార్యాలయము, పదవి; నౌకాసైన్య నిర్వహణము చేయు ప్రభుత్వశాఖ. (బ్రిటనులో *Lords Commissioners of A* ~); (Rhet.) సముద్రాధిపత్యము, (esp. *the price of* ~); *Court of A*~, నౌకా న్యాయస్థానము, నౌకాసంబంధ విషయములను నేరములను విచారణచేసి తీర్పుచెప్పు న్యాయనిర్ణయసభ.

admiration, n. సంతోషపూర్వక మననము; (formerly) ఆశ్చర్యము, అద్భుతము; *the* ~ *of,* ఒకనిచే ప్రశంస, మెచ్చుకోలు; *note of* ~ (!) ప్రశంసార్థకము, ఆశ్చర్యార్థకము.

admire, v. t. సంతోషపూర్వక ఆశ్చర్యముతో సంభావించు లేదా పరిగణించు; (also coll-oq.) సమ్మోదము ప్రకటించు, (అభినందనము), (*forgot to* ~ *her cat*); (formerly) అద్భుతపడు, ఆశ్చర్యపడు.

admirer, n. అభిమాని, ప్రశంసకుడు; ప్రేమికుడు.

admissi|ble, a. (ఒక భావము లేదా పథకమును గూర్చి) తలపెట్టదగిన, స్వీకారయోగ్య; ఆచరింపదగిన; (Law) న్యాయస్థానములో సాక్ష్యముగా అంగీకరింపదగిన, అనుమతించుటకు యోగ్యమైన; ఉద్యోగమునకు లేదా పదవికి ప్రవేశార్హతగల. ~ BILITY n.

admission, n. ప్రవేశించుట, (యోగ్య సమాజములోనికి గాని ఎస్తు సముదాయములోనికి గాని) అనుమతింపబడుట; (ఒక విషయము సత్యము, వాస్తవము అని) అంగీకరించుట, ఒప్పుకోలు.

admissive, a. ప్రవేశమునకు ఉన్ముఖమైన, అనుకూలమైన.

admit, v.t. & i. (వ్యక్తిని) చేర్చుకొను, (స్థలము, తరగతి, హక్కులు మొ. వానికి ప్రవేశపెట్టు, ఉపగమనార్హత ఇచ్చు, ప్రవేశింపనిచ్చు, చేర్చుకొను, తావిచ్చు). నిజమని, విశ్వాసార్హమని ఒప్పుకొను. ~ ted-LY[2] adv., అంగీకార యోగ్యముగ; (ఒక వస్తువును, అంశమును వాస్తవమని, అది యట్లే అని) సమ్మతించుట; (abs.) *this, I* ~, *was wrong,* ఇది తప్పని అయథార్థమని నేను ఒప్పుకొనుచున్నాను; ~*of,* (సందేహమునకు, ఇంకను మెరుగు పెట్టుటకు) అవకాశమిచ్చు, తావిచ్చు.

admittable, a. (సాధారణముగా ఒక స్థలమునకు) ప్రవేశపెట్టుటకు యోగ్యమైన, అర్హతగల.

admittance, n. ప్రవేశింపనిచ్చుట, ప్రవేశానుమతి (సాధారణముగా ఒక స్థలమునకు).

admix, v. t. & i. కలుపు, ఒక వస్తువులో అంతర్భాగముగా చేర్చు. ~ TURE n.

admonish, v. t. (ఒక వ్యక్తిని ఆ పని చేయవలెనని)ఆదేశించు, ప్రబోధించు; సలహాఇచ్చు; మందలించు, హెచ్చరిక చేయు; తెలియజేయు, జ్ఞప్తికి తెచ్చు; ~ MENT n.

admonition, n. మందలించుట; హెచ్చరించుట; కేకలువేయుట, కోపపడుట; **admonitORY** a.

ad nauseam, adv. విసుగు పుట్టు పర్యంతము, రోతపుట్టువరకు. [L]

adnominal, a. విశేషణాత్మక, గుణనామవాచకమునకు చెందిన.

adnoun, n. విశేషణము, సత్వప్రధానమైన

నామవాచకమునకు చేర్చబడు పదము—విశేష్యముగా వాడబడు విశేషణము, గుణనామ వాచకము.

ado, n. కార్యము, పని, ఆర్భాటము, క్లేశము; *much ado* prop.=*much to do*,చేయవలసినది అధికము, ఇక్కడ *much* అనునది విశేషణము; *ado* నామవాచకము.

-ado, suf. నామ వాచకములకు చేర్చునది. ఈ ప్రత్యయము ఆంగ్లమునందు ఒక్కొక్కప్పుడు *-ade* గా మారుచున్నది, *renegado* అను మూలరూపమునుంచి *renegade* సిద్ధించినది, స్వపక్షత్యాగము చేయువాడు.

adobe, n. పచ్చిఇటుక, ఎండకు మాత్రము ఎండినది, కాల్చబడనిది.

adolesc|ent, n. & a. పెరుగుచున్న (వ్యక్తి), బాల్యమునకు యౌవనమునకు మధ్య దశలో ఉన్న (పురుషుడు లేదా స్త్రీ). ~ENCE, ~ENCY, nn.

Adonis, n. వీనసు (గ్రీకు దేవత) ప్రేమించిన సుందర యువకుడు, సొగసుకాడు, శృంగారి, అలంకార ప్రియుడు. (Bot.) pheasant's eye మొదలగు వృక్షజాతి; ‖ (Entom.) Clifden Blue అను సీతాకోక చిలుక.

adonize, -ise, v. refl. & i. సింగారించుకొను, అతిగా అలంకరించుకొను, Adonis వలె తయారగు, ముస్తాబగు.

adopt, v. t. ఇది వరలోలేని బాంధవ్యమునకు ఒకవ్యక్తిని గ్రహించు, దత్తత చేసికొను, ఇతరులనుండి అభిప్రాయములు భావములు మొ. స్వీకరించు, ఆమోదించు, ఎంచుకొను. ~ aBILITY, adoptION, nn.,~ABLE a. దత్తతకు అర్హమైన.

adoptive, a. దత్తతకు సంబంధించిన, పెంపకమునకు గూర్చిన; ~ *son, father* దత్తుడైన కుమారుడు, పెంపకము (పెంపుడు) తండ్రి; అన్యభావములను ఆమోదించుటకుద్యుక్తుడైన. ~ LY[2] adv.

ador|e, v.t. చాల గౌరవముతోడను, ప్రేమతోడను భావించు, (poet.) దైవతము వలె పూజించు; (రోమను కేథలిక్కు చర్చి సంబంధిగా, సమ్మానార్హ గౌరవము ప్రకటించు.~ABLE a.,~ abLY[2] adv., adorATION n.

adorer, n. పూజించువాడు; విశేషముగ గౌరవభావము చూపువాడు, ప్రేమికుడు.

adorn, v. t. ఏదైన వస్తువునకు అందము, కాంతి కల్గించు; నగలు మొ. వానిచే అలంకరించు. ~ MENT n.

adown, adv. & prep. (arch., poet.). = DOWN[3].

ad rem, adv. & pred. a. ప్రస్తుతాంశమునకు సంబంధించిన; ప్రస్తుత ప్రయోజనమునకు సంబంధించిన.

adrenalin, n. adrenal వినాళగ్రంథులు ఉత్పత్తి చేయు ద్రవము, జంతువులనుండి తీసిన ఈ ద్రవముతో కలిపిన ఔషధము; ఇది రక్త సంచలనమును, స్నాయువు కారకమును ప్రభావితము చేయును; ఈ ద్రవమును ఔషధముగా వాడుదురు.

adrift, adv. ప్రవాహములో కొట్టుకొనిపోవు, గాలి,ప్రవాహము, పరిస్థితులు దీనికి సంపూర్ణముగ లోబడియుండు; (Naut.) త్రాళ్ళతో కట్టబడని.

adroit, a. నిపుణమైన, చమత్కారమైన. ~ LY[2] adv., ~ NESS n.

adscititious, a. వెలుపలినుండి స్వీకరింపబడిన; సహాయక, అనుబంధక.

adscriptus glebae, a.& n.భూమికి కట్టుబడిన (బానిస). [L]

adsorb, v.t. (ఘన పదార్థములకు సంబంధించి) వాయు లేదా ద్రవ పదార్థముల అణువులను ఉపరితలమునకు ఆకర్షించు. (cf. ABSORB). adsorpTION n.

adsum, v. i. నేను ఇక్కడనే ఉన్నాను.[L]

adul|ate, v. t. మిక్కిలి దిగజారిపోయి ముఖస్తుతి చేయు. ~ ATION, ~ atOR, nn., ~ atORY a.

Adullamite, n. 1866 వ సంవత్సరమున ఇంగ్లండులోని Liberal Party నుండి తెగతెంపులు చేసుకొన్న పార్లమెంటు సభ్యుడు.

adult, a. & n. యుక్తవయస్కుడైన, ఎదిగిన, ఈడు వచ్చిన.

adulterant, a. & n. మరొక వస్తువును కల్తీ చేయుటకు ఉపయోగించిన (వస్తువు).

adulterate[1], a. (నడవడిలో కాని పుట్టుకచే కాని) వ్యభిచారముచే కళంకితమైన; సత్యము లేదా నిజము కానట్టి, (వస్తువులకు సంబంధించి) నిజమైన దానివలె కానవచ్చు.

adulter|ate[2], v. t. తక్కువ మిశ్రమజాతి పదార్థముల ఉపయోగించి ఒక వస్తువునందలి శుద్ధతను చెడగొట్టు. ~ATION, ~ atOR, nn.

adulter|er, n. వ్యభిచార నేరముచే కళంకితుడు, దూషితుడు. ~ ESS[1] n.

adulterine, a. వ్యభిచారమునకు సంబంధించిన, వ్యభిచారము వలన జన్మించిన, కళంకితమైన; కల్పితమైన, యథార్థముకాని, నకిలీ; విరుద్ధమైన, అనుమతి లేని.

adulter|y, n. ఒకని భార్యయు మరొక పురుషుడును, ఇష్టపూర్వకముగ శారీరకసంబంధము కల్పించుకొనుట, వ్యభిచారము. ~OUS a., ~ ousLY[2] adv.

adumbral, a. ఆచ్ఛాదన సంబంధమైన, నీడనిచ్చెడి.

adumbrate, v.t. రేఖామాత్రముగ చూపు, అస్పష్టముగ చూపు; నమూనా చూపు, ముందుగా సూచించు, ఆచ్ఛాదించు. adumbrATION n., adumbratIVE a.

ad unguem (factus), a. బాగుగ మెఱుగు పెట్టిన, నునుపు తేరిన. [L]

adust, a. ఎండిన, కృశించిన, కాలిపోయిన; సూర్యరశ్మిచే తప్తమైన; నల్లపసరు కమ్మిన, విచారపూరిత.

ad valorem, adv. & a. వస్తువుల అంచనా ధరపై నిర్ణయింపబడిన (పన్ను).

advance[1], v.t. & i. **1.** ముందునకు సాగు, ముందు పెట్టు; (వ్యక్తులకు సంబంధించి లేదా ప్రణాళికలను)ఉన్నతస్థితికితెచ్చు; (హక్కులు, సూచనలు) ముందునకు తీసుకొనివచ్చు; (సంఘటనల) వేగము వృద్ధిచేయు; నిర్ణీత సమయమునకు ముందు (సొమ్ము) ఇచ్చు; అప్పుగా ఇచ్చు; (ధర) హెచ్చు. **2.** v.i. ముందునకు సాగిపోవు; అభివృద్ధి సాధించు; ధరలో హెచ్చుదల; అభివృద్ధిలో ముందునకు పోవుట (p.p.) as ~*d studies, ideas,* ఉన్నతస్థాయి విద్యార్జనము, అభివృద్ధిపథములో భావములు; ~ MENT n.

advance[2], n. ముందుకు పోవుట; అభివృద్ధి, స్వయముగా తెలిసికొనుట, స్వీయదృక్పథము, ప్రేమకలాపము ప్రకటించుట; ధర హెచ్చుట; సమయమునకు ముందే సొమ్ము ఇచ్చుట, అప్పు; ~ *copy* of book etc., supplied before publication, ఒక పుస్తకము ప్రకటించుటకు పూర్వమే ఈయబడిన ప్రతి; *in* ~, కాలము, ప్రదేశముల విషయములో ముందుగా సంభవించునది.

advantage[1], n. శ్రేష్ఠతరస్థితి, అగ్రశ్రేణిత్వము, శ్రేష్ఠత్వము, అనుకూల పరిస్థితి; advantageOUS a., advantageousLY[2] adv.; (Tennis) next point or game won after deuce points or games, deuce point లేదా game తరువాత గెలిచిన point లేదా game; *have the* ~ *of,* ఒకరికంటె

ఉత్కృష్టతర స్థితిలో ఉండుట, *gain an* ~ *over*, ఒకరకంటె లాభదాయకమగు స్థితిని సాధించుట, (*you have the* ~ *of me*, esp., you know me & I do not know you), నీవు నన్ను ఎరుగుదువు, నేను నిన్ను ఎరుగను; *take* ~, ఒక పరిస్థితిని తనకు లాభదాయకము చేసికొనుట; *take* ~ *of* (over reach) *a person*, మరొకనికంటె శ్రేష్ఠతర స్థితిలో నుంచుట; *take a person at* ~ (by surprise), (విస్మయాపాదకముగ) ఇంకొకనికంటె శ్రేష్ఠతర స్థానము సాధించుట; *to* ~, తనలో నుండు యోగ్యతల ప్రదర్శించుట (*was seen, heard, to* ~); ~*-ground* (usu. *vantage-*) లాభమును, శ్రేష్ఠత్వమును, ఉన్నతిని ఆపాదించగలుగు పరిస్థితి.

advantage², v.t. లాభదాయకముగా ఉండు; అదనపు సౌకర్యము లభించినట్లుగా అగు, సహాయసంపత్తిగా ఉండు; పురోగమింపచేయు, అభివృద్ధినొందించు.

Advent, n. ఆగమనము, పుట్టుటకు పూర్వము క్రీస్తురాక, అవతరణము; క్రీస్తు రెండవ పర్యాయము రాక; (*a* ~) ముఖ్యమైన రాక. ~ ISM (3) n., ~ IST (2) n., అవతారములో నమ్మకము కలవాడు (tenets of) member of a sect holding millenarian views, వేయి సంవత్సరముల తర్వాత క్రీస్తు పునః అవతరించగలడను బోధలు విశ్వసించునట్టి తెగకు చెందిన వ్యక్తి.

adventitious, a. వెలుపలినుండి వచ్చు; యాదృచ్ఛికము, అనుకోకుండగనే, ఆకస్మికముగ; ‖ న్యాయశాస్త్రములో ఇది ఆస్తి సంక్రమించుటనుగూర్చి సూచించును. ఈ ఆస్తి సూటిగ వారసత్వరీత్యాకాక, జ్ఞాతులు, ఎవరో ఎరుకలేనివారి ద్వారా సంక్రమించినది. ~ LY² adv.

adventure¹, n. ప్రమాదము, అపాయము; సాహసమైన పూనిక, ఊహించని సంఘటన; నట్టా వ్యాపారము; ప్రమాదముతో కూడిన కార్యక్రమము.

adventure², v. t. & i. తనను, ఇతరులను ప్రమాదమునకు లోనగునట్లు చేసికొను; ప్రమాదమునకు గురియగు; ఏదైన ఒక ప్రదేశము, స్థలమునకుపోవు సాహసముచేయు, ఒక ప్రమాదపు పనికి పూనుకొను.

adventurer, n. సాహస కృత్యములకై అన్వేషించువాడు; అదృష్టమును సాధించుటకై సైనికవృత్తి అవలంబించువాడు, ధన సంపాదనకై సైనిక వృత్తిని చేకొనువాడు; నట్టావ్యాపారి, కేవల బుద్ధికుశలతచే జీవనము గడుపువాడు.

adventuresome, a. సాహసకృత్యములు చేయుటలో అలవాటు పడిన.

adventuress, n. సాహసికురాలు; కేవలము తన బుద్ధి కుశలత్వముచే జీవయాత్ర గడుపు స్త్రీ.

adventurous, a. సాహసిక లేదా నిర్భీక ప్రవృత్తిగల, మొండి ధైర్యముగల. ~ LY² adv.

adverb, n. క్రియా విశేషణము, అవ్యయము; ఒక క్రియ, విశేషణము, లేదా మరొక్క క్రియా విశేషణము యొక్క అర్థమును మార్పు కావించు పదము. ఇందు స్థలము, కాలము, పరిస్థితులు, ఇతర విధానముల పదములు తెలియనగును.

adverbial, a. క్రియా విశేషణమునకు సంబంధించిన; క్రియా విశేషణపు లక్షణములుగల. ~ LY² adv.

ad verbum, adv. & a. మాటకుమాటగా, పదమునకు పదముగా, ముక్కకుముక్కగా.

adversary, n. ప్రత్యర్థి, ప్రతిద్వంద్వి, శత్రువు; *the A*~, సైతాను.

adversative, a. (పదములు మొ. సంబంధించు) వైరుధ్యమును లేదా వ్యతిరేకార్థమును సూచించునట్టి. ~ LY² adv.

adverse, a. విరోధము గల, శత్రుత్వము గల; హానికరమైన, నష్టదాయకమగు; విరోధ స్థానమున ఉన్న. ~ LY² adv.

adversity, n. విధిప్రాతికూల్య పరిస్థితి; దురదృష్టము.

advert, v.i. (వ్రాయునప్పుడుకాని, మాట్లాడునప్పుడు కాని) సూచించు, ఉదాహరించు, నిర్దేశించు.

advertise, v.t. & i. (వస్తువును గూర్చి గాని, వ్యక్తిని గూర్చి గాని) ప్రచురించు, తెలియజేయు; (కరపత్రములు, పత్రికల ద్వారా) తెల్పుడు చేయు; ~ *for*, ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి ఏదైన ఒక విషయమును కోరు.

advertisement, n. (usu. అట్టల మీద లేదా పత్రికలలో) బహిరంగముగ చేయు ప్రకటన.

advice, n. తీసికొనవలసిన చర్యను గూర్చి ఇచ్చిన లేదా ఈయజూపిన అభిప్రాయము, సలహా; ఇచ్చిన సమాచారము, వార్త; (pl.) దూరమునుండి వచ్చిన వర్తమానములు; (Commerc.) వ్యవహారములను గురించిన లాంఛనపూర్వకమగు నోటీసు.

advis|able, a. సిఫారసు చేయవలసిన; ఉచితమైన. ~ aBILITY, ~ ableNESS, nn., ~ abLY² adv.

advise, v. t. & i. సలహానివ్వబోవు; సిఫారసు చేయు, *the doctor* ~*s a change of air*, వైద్యుడు గాలిమార్పు అవసరమని సలహా చెప్పెను, (Commerc.) తెలియజేయు, notify చేయు; సలహాతీసికొను. **advisER¹** n. తరచుగ సలహాకొరకు ఎవనివద్దకు పోవుదురో ఆ వ్యక్తి.

advised, a. ఉద్దేశపూర్వమైన, బాగుగ ఆలోచించి నిర్ణయించిన. ~ LY² adv.; ఔచిత్యముతోకూడి; *ill-* ~, అనౌచిత్యముగా.

advisory, a. సలహాఇచ్చునట్టి; సలహాఇచ్చుటలో ఇమిడియున్న.

ad vitam aut culpam, adv. సత్ప్రవర్తన చూపిన కాలములో. [L]

advocacy, n. వకీలుపని; అనుకూలముగ వాదించుట.

advocate¹, n. ఇంకొకరికిగా వాదించువాడు; (ఒక ప్రతిపాదన మొ.) అనుకూలముగ ప్రసంగించువాడు; న్యాయస్థానములలో వాదించుట వృత్తిగా గలవాడు; *Faculty of A* ~*s*, స్కాట్లండ్‌వారి న్యాయవాదుల సంఘము; *Lord A*~, స్కాట్లండ్‌లోని రాజుతరపు వాదించు ప్రధాన న్యాయాధికారి; *Devil's* ~, ఒక అభ్యర్థి canonization కు వ్యతిరేకముగా వాదించువాడు. ~ SHIP n., advocatORY a.

advocate², v. t. అనుకూలముగవాదించు, సమర్థించు, బహిరంగముగ సిఫారసుచేయు.

‖ **advowson**, n. క్రైస్తవ మతసంఘమున ఏదైన ఒక మాన్యము ఇచ్చు హక్కు. (ఈ మాన్యమును అనుభవించువాడు ఒక చిన్న మఠాధికారి).

adynamia, n. జీవశక్తిలోపము, శరీరము సాగిలబడిఉన్నస్థితి, నీరసము, నిస్సత్తువ. **adynamIC** *a*.

adytum, n. (pl.*ta*-). దేవాలయములోని అంతర్భాగము, గర్భగుడి, ఏకాంత మందిరము, పవిత్రమందిరము.

adze, n. & v. t. కర్ర ఉపరితలమును నరుకుటకు, చెక్కివేయుటకు ఉపయోగించు గొడ్డలివంటి పనిముట్టు, దీనికి వాడియైన ఇనుపశక్తి యుండును, ఇది పిడికర్రకు సమకోణములో నుండును; (vb) cut with ~, దీనితో నరుకు.

æ, ae, *a,e,* అను అచ్చులకు మధ్యస్థమైన ధ్వనిని తెలుపునట్టి చిహ్నము; వివిధ కాలములలో, వివిధ పదములలో, ఈ చిహ్నము మార్పులకు లోనయినది.

-æ, ae, pl. suf. of L. nouns of 1st decl. in - a.

aedile, n., ఒక రోమన్ అధికారి, ఇతడు ప్రభుత్వ భవనములు, ప్రదర్శనములు, పోలీసు శాఖ మొ వానిపై పర్యవేక్షకాధికారియైన రోమన్ magistrate. ~ SHIP n.

‖ ***aeger,*** n. విద్యార్థి అనారోగ్యముగ ఉన్నట్లు, ఇంగ్లండ్ విశ్వవిద్యాలయములలో ధ్రువ పరచు పత్రము.

aegis, n. రక్షణ, అభేద్యమైన సంరక్షణ; (Myth.) Zeus లేదా Athene ధరించునట్టి డాలు.

‖ ***aegrotat,*** n. విద్యార్థి చాలా జబ్బుపడియుండి పరీక్షకు హాజరుకాలేని స్థితిలో నున్నాడని (ఇంగ్లీషు విశ్వవిద్యాలయము లిచ్చునట్టి) ధ్రువపత్రము.

Aeolian, a. 1. ప్రాచీనగ్రీకులు వలసప్రాంతముగా చేసుకొన్న ఆసియా మైనరులోని Aeolis అను జిల్లా; (Mus.) ~ *mode,* ప్రాచీనమైన గ్రీకు MODE. **2.** Aeolus సంబంధించిన (god of winds); ~ *harp,* గాలి తాకిడికి సంగీత ధ్వనులు పలుకు తీగలు గల వాద్యము.

Aeolic, a. & n. Aeolian (మాండలికభాష).

aeolipyle, - pile, n. సన్నని రంధ్రముగుండా వెలువడు ఆవిరియొక్క బలమును తెలియ జేసెడి పరికరము.

aeolotropy, n. ఒక వస్తువుయొక్క స్థానము మారుటవలన దాని భౌతిక లక్షణములలో కలుగు మార్పు.

aeon, eon, n. విశ్వచరిత్రలోని ఒక యుగము, లెక్కింపరాని కాలము; అనంతత్వము; (ప్లేటో తత్వశాస్త్రము) అనాదిగా నెలకొనియున్న ఒక శక్తి, పరమాత్మయొక్క ఆవిర్భావము లేదా ఆవిర్భావదశ.

aerate, v.t. వాయువుయొక్క రసాయనిక లేదా mechanical (యంత్రోత్పన్న) శక్తి యొక్క చర్యకు గురిచేయు; carbonic acid gas తో నింపు. **aerATION n.**

aerial, a. & n. **1.** గాలికి సంబంధించిన, వాయురూపమైన; గాలి వలె చాల పల్చని, ether కు సంబంధించిన; అభౌతికమైన, ఊహామాత్రమైన; వాతావరణ సంబంధమైన; గాలిలో ఉండునది, కదులునది; ~ *railway, ropeway,* కార్లు గాని, పెట్టెలు గాని ప్రేలాడుట కనువుగా ఎత్తుగా కేబుల్ లతో ఏర్పాటు చేసిన వ్యవస్థ, విద్యుచ్ఛక్తితో పనిచేయును; ~ *Derby,* ప్రతిసంవత్సరము జరుగు వాయు రంగపు పోటీ. **2.** n. ~, wire or antenna వలె wireless లో వాడునట్టిది; పురుగుల మీసములతో పోల్చదగిన సన్నని ఇనుప తీగలు. ~ ITY n., ~ ILY^2 adv.

aerie, aery, eyrie, eyry, n. రాబందు, గరుడ పక్షివంటి మాంసాహారులు మిక్కిలి ఎత్తైన ప్రదేశములో కట్టుకొను పక్షుల గూడు, ఎత్తైన కొండపై నిర్మింపబడిన మానవ నివాసము; మాంసాహారియైన పక్షిసంతానము.

aeriform, a. గాలి లక్షణము కలది, వాయు సంబంధమైనది; భౌతికలక్షణములు లేని, సత్యము కాని.

aero- in comb. ~ *batics,* విమానములను నడపుటలో చూపు మిక్కిలి నేర్పరితనము; ~*biology,* గాలిలో నడయాడు సూక్ష్మజీవుల లేదా సిద్ధబీజముల అధ్యయనము; ~ *dynamics,* చలద్వాయువుల యాంత్రికచర్యా ఫలితములను, వాని భౌతిక విజ్ఞానమును తెలుపు శాస్త్రము; ~*dyne,* గాలికంటె బరువైన విమానము; ~ *foil,* విమానము యొక్క రెక్క లేదా tailplane లేదా fin; ‖ ~ *gram,* నిస్తంత్రీ సందేశము; ~ *lite,* ~ *lith,* meteorite; ~ *naut,* (గాలికంటె తేలికయైన) విమానమును నడపువాడు; ~*nautic(al) aa.;* ~ *nautics*(విమానయాన శాస్త్ర)ము; ~ *plankton,* ఆకాశములో తేలియాడు అతిసూక్ష్మప్రాణులకు వర్తించు సామూహిక నామము; ~ *stat,* వాయువు కంటె తేలికయైన విమానము; ~ *statics,* సమతాస్థితిలో ఉన్న వాయుపదార్థములకు సంబంధించిన భౌతికశాస్త్రము, ఆకాశములో విమానముల నడపుటకు సంబంధించిన శాస్త్రము.

aerobe, n. గాలిలోని సహజసిద్ధమైన ఆక్సిజన్ వలన జీవించు సూక్ష్మక్రిమి. **aerobiAN, aerobIC, aa.**

‖ **aerodrome, n.** విమానములు నడపించుటకు ఆవశ్యకమైన విశాలమగు పెద్ద దారి గల చదునైన మైదానము; అందలి భవనములును యంత్రసాధనాదులును కలుపుకొని యున్న విమానాశ్రయము.

‖ **aeroplane, n.** యంత్రముచే నడుపబడు విమానము, ఇది గాలికన్న బరువైనది.

aeruginous, a. రాగికి పట్టు త్రుప్పు లక్షణములు లేదా రంగుకు సంబంధించిన.

Aesculap|ius, n. పాశ్చాత్యుల వైద్య విజ్ఞానాధి దేవత, వైద్యుడు. ~ IAN a.

aesthete, n. సౌందర్యపరిశీలకుడు, లేదా పేరొందిన సౌందర్యాభిమాని.

aesthet|ic, a. సుందర వస్తువుల యోగ్యతను నిర్ణయించుటకు సంబంధించిన, సౌందర్య నిర్ణయము కావింపగల యోగ్యతగల, ఉత్తమాభిరుచికి సంబంధించిన సూత్రముల ననుసరించి యున్న. ~ **icAL a.,** ~ **icalLY^2 adv.,** ~ ICISM, ~ ICS nn.

aestho-physiology, n. జ్ఞానేంద్రియముల శాస్త్రీయాధ్యయనము.

aestival, (esp. U. S.) **estival, a.** వేసవి సంబంధించిన, వేసవిలో కానవచ్చు.

aestivate, v. i. వేసవికాలము గడపు, esp. (Zool.) మాంద్యస్థితిలో, జడస్థితిలో.

aestivation, n. (Zool.) వేసవిని జడస్థితిలో గడపుట; (Bot.) మొగ్గ వికసించుటకు పూర్వము దానిలోని రెక్కల అమరిక.

aetatis, aetet., aet. ఒకని వయస్సులో ఆ యొక్క (ఫలాని) సంవత్సరమున. [L]

aetiology, n. కారణమును నిర్ణయించుట; కార్యకారణసంబంధమునుగూర్చిన తత్త్వము; (Med.) రోగకారణముల నిర్ణయించు వైద్య విజ్ఞానము. **aetiologICAL a., aetiological-LY^2** adv.

af-, pref.=AD- before *f.*

afar, adv. ఒక ప్రదేశమునుండి దూరములో ఉన్న (usu. ~*off; from* ~, కొంతదూరము నుండి).

affable, a. సర్వసులభుడైన, సౌమ్య, సర్వ జనాంగీకారయోగ్యత గల. **affaBILITY n., affab-LY^2** adv.

affair, n. చేయవలసిన పని; వ్యవహారము, విషయము, *that is my* ~, అది నా వ్యవహారము; *love* ~, ప్రేమ వ్యవహారము; (pl.) జీవితమునందలి సామాన్య వ్యవహారములు; ~ *of honour,* ద్వంద్వయుద్ధము; (colloq., భౌతిక విషయములకు సంబంధించి) *a gorgeous* etc. ~, ఒక మహత్తరమగు వ్యవహారము.

affaire(de cœur), n. ప్రేమ వ్యవహారము. [F]

affect^1, v.t. ఆచరించు, ఉపయోగించు; as ~ *a costume,* ఒక తరహా దుస్తులకు అలవాటు పడు వాడు; (వస్తువులకు సంబంధించి) రూప రేఖలు, ఆకృతి మొ. వహించు; స్వభావము

వహించు, as ~ *the free thinker*, స్వతంత్రా లోచనా పరునివలె వర్తించు; నిర్లక్ష్యమున్నట్లుగాని, ఆ భావమున్నట్లుగాని ప్రదర్శించు; (చేయుచున్నట్లు) నటించు.

affect[2], v. t. వ్యాధిగ్రస్తుడగు, మనస్సును కదలించు, ప్రభావితముచేయు. ~ingLY[2] adv., చెప్పదగిన లేదా స్పష్టమగు ప్రభావము చూపు, (pass., arch.) ప్రత్యేకకార్యములకు లేదా పనులకు కేటాయింపబడు.

affect[3], n. (psych.). సంవేదన భావము, ఉద్వేగము, కోరిక.

affectation, n. ఏదైన ఒక విషయముయొక్క బుద్ధిపూర్వకమగు ప్రదర్శనము; ప్రవర్తన లోని కృతకత్వము; నటన; (rare) ఉద్యోగము లేదా వినియోగము ఇట్టిదని ప్రకటితముచేయుట (*all ships, whatever their* ~).

affected, a. కృతకముగా వహించిన లేదా ప్రదర్శించిన; నటించిన; (వ్యక్తులకు సంబంధించి) పూర్తి అసహజత్వము, కృతకత్వము. ~ LY[2] adv.; ~ NESS n.; (with adv.) ఆభిముఖ్యముగల, మొగ్గుచూపు, వ్యాధిగ్రస్తమగు; సంవేదనాత్మకముగ చలించు; భౌతికముగ లోబడు.

affection, n. ప్రభావితము చేయుట; మానసిక స్థితి, ఉద్వేగము. ~ AL a.; (ఒక విషయము పట్ల) ఆభిముఖ్యము; సదభిప్రాయము, ప్రేమ; ఏదైన ఒక ప్రభావము వలన ఏర్పడిన దేహస్థితి; వ్యాధి, జబ్బు; జీవనరీతి; ధర్మము లక్షణము, గుణగణము.

affectionate, a. ప్రేమగల; ప్రీతిగల; ప్రేమ లేదా మార్దవము చూపునట్టి. ~ LY[2] adv., ~ NESS n.

affective, a. మానసిక స్థితులకు సంబంధించిన, ప్రేమకు సంబంధించిన, ఉద్వేగపూరితమైన.

afferent, a. లోపలకు తీసికొనివచ్చెడి లేదా వెలుపలకు తీసికొనిపోయెడి, as ~ *nerves*, ~ *vessels*, నాడులు, నాళములు.

affettuoso, adv. (mus.). సంవేదనాత్మకముగా, అనుభూతి కలుగునట్లుగా.

affiance[1], n. విశ్వాసము, నమ్మిక; విశ్వాసము కల్గునట్లు ప్రమాణము చేయుట, ముఖ్యముగా వివాహములో చేయు ప్రమాణము (వివాహమునకు పూర్వపు ఒప్పుదల).

affiance[2], v.t. వివాహములో హృదయ పూర్వకముగా వాగ్దానము చేయు (usu. pass.).

affiche, n. గోడకు అంటించిన నోటీసు పత్రము, ప్రకటన పత్రము.

affidavit, n. వ్రాతమూలకమైన వాఙ్మూలము, దీనిని ప్రమాణము చేసి బలపరతురు. దీనిని న్యాయస్థానములో రుజువుగ పరిగణింతురు. deponent *swears* an ~, వాఙ్మూలము సరియైనదని సాక్షి దైవసాక్షిగ చెప్పుట.

affiliate, v. t. ఒక సంస్థకు వ్యక్తులను సభ్యులుగను, సంస్థలను శాఖలుగను చేసికొను; (వ్యక్తులకు, సంఘములకు) చేర్చు; (Law) అధర్మ సంతానముయొక్క పోషణకై మనోవర్తి కల్పించుటకు ఒకనిని న్యాయసమ్మతుడైన తండ్రిగా నిర్ణయించు, తండ్రికి బిడ్డనుఅప్పగించు, తండ్రిగ ప్రకటించు, సంబంధమేర్పరచు, సంబంధము కన్గొను. affiliATION n.

affined, a. బాంధవ్యముగల, సంబంధించిన.

affinity, n. చుట్టరికము, వివాహ సంబంధముచే ఏర్పడిన బంధువులు; సాధారణముగ బంధువులు, జ్ఞాతులు అయినవారు; (జంతువులు, మొక్కలు, భాషలకు సంబంధించి) సంబంధము నిరూపించు, నిర్మాణములోగల పోలిక; (fig.) బాంధవ్యమును సూచించునట్లుగా లక్షణములతో కన్పడు సమరూపత, కుటుంబపు పోలిక; ఇష్టము; ఆకర్షణ; (Chem.) కొన్ని పదార్థములకు ఇతరములతో కలిసిపోవుట లోని ఉన్ముఖత.

affirm, v. t. & i. నొక్కిచెప్పు, స్థిరముగ చెప్పు; విధ్యుక్తమగు ప్రకటన కావించు, (Law) make AFFIRMATION; (Logic, Gram.) ఔననిచెప్పు; (Law) (తీర్పు) ధ్రువపరచు, అంగీకరించు. ~ ABLE, ~ atORY, aa.

affirmation, n. నొక్కిచెప్పుట, ముఖ్యముగా (Law) ప్రమాణము చేయుట తన అంతరాత్మకు అంగీకారము కానందువల్ల అట్టి వ్యక్తి దైవసన్నిధిని చేయు ప్రకటన.

affirmative, a. & n. నొక్కి చెప్పునట్టి, ఔనని చెప్పుట; (Logic) ఏదైన ఒక ప్రతిజ్ఞా వాక్యములోని రెండు పదముల అన్వయము వ్యక్తము చేయునట్టి; *answer in the* ~, ఔను, ఆ విషయమట్టిదేయని ధ్రువపరచుట. ~ LY[2] adv.

affix[1], v.t. అతికించు, (ముద్ర, తపాలబిళ్ల, జతపరచు), వ్రాతపూర్వకముగ, (వ్రాలు, కాజాకలము) చేర్చు. (అభిశంసన, జీతము) సమకూర్చు, అంటగట్టు.

affix[2], n. చేర్పు, సహాయకము, అనుబంధము; (Gram.) ఒక పదము యొక్క ఆదిమధ్యాంతములలో కాని, లేదా పదమధ్యములో కాని ఏదైన ఒక అంశమును అర్థమును మార్చుటకై కూర్చుట.

affixture, n. అతికించుట, కలిపికట్టుట.

afflatus, n. అతీంద్రియ జ్ఞానము ద్వారా తెలిసికొనుట, తెల్పుడు చేయుట; దైవ ప్రేరణచే కలుగు ఆవేశము (కవిత్వసంబంధము, తదితరము); ఉద్రేకము.

afflict, v.t. దేహమానసిక బాధలచే కష్టము కల్గించు.

afflict|ion, n. దుఃఖము, బాధ; నొప్పి; అపద. ~ IVE a.

afflu|ent[1], a. ధారాళముగ ప్రవహించునట్టి, విస్తారమైన; సమృద్ధమైన (esp. సంపదలలో), ధనవంతమైన. ~ ENCE n., ~ entLY[2] adv.

affluent[2], n. పోషకమగు సెలయేరు, ఉపనది.

afflux, n. ఒక స్థానము వైపుకు సాగు ప్రవాహము, అభిసరణము, ముఖ్యముగా శరీరము లోని రక్తము, ద్రవములకు సంబంధించిన ప్రసరణము.

afford, v.t. (With *can*) ఏదైన ఒక పని చేయుటకు ధనము కలిగియుండు, ఒక పని చేయుటకు సాధనము కలిగియుండు; ఇవ్వగలిగియుండు, అందజేయు, అనుగ్రహించు లేదా ఒసగు; (వస్తువులను) సరఫరా చేయగలిగియుండు.

afforest, v. t. అడవిగమార్చు. (formerly) వేట ప్రదేశముగ మార్చు. ~ ATION n.

affranchise, v. t. బానిసతనము లేదా ఇతర బాధ్యతలనుండి విముక్తికలిగించు.

affray, n. ఒక బహిరంగ ప్రదేశములో కొట్లాటవలన లేదా దొమ్మివలన కలుగు శాంతిభంగము.

affreightment, n. సామాను తీసికొనిపోవుటకు ఒక ఓడకు అధికారమిచ్చుట లేదా అద్దెకు తీసికొనుట, (usu. *contract of* ~) సామాను తీసుకొనిపోవు కంట్రాక్టుకు ఒప్పుదల.

affricate, n. (phonet.). స్పృష్టోష్మము, స్పర్శహల్లు దాని వెంటవచ్చు ఊష్మముల సంయోగము, as G. *pf*, z (=ts). affricatIVE a. & n.

affright[1], v.t. (arch). భయపెట్టు, అదలగొట్టు.

affright[2], n. (arch.). బెదరు, భయము.

affront[1], v. t. బహిరంగముగ అవమానించు; సిగ్గుపరచు, ఒకని మర్యాదకును, ఆత్మగౌర

వమునకును పోనిచేకూర్చు; ఎదుర్కొను, తల పడు.

affront[2], n. బహిరంగముగ జరిగిన అవమానము, *put ~ upon*, అవమానించుట, *offer an ~ to*, అవమానము జరుపుట, *feel an ~*, అవమానముగ భావించుట.

affusion, n. పైన పోయుట, ముఖ్యముగా baptism సంబంధమైన ఒక సంస్కారము నందు దేహముపై నీరు పోయుట; (Med.) నీరుపోయుట, సాధారణముగా జ్వరముతో బాధపడుచున్న రోగులపై 50°—70° Fahr., నీరుపోయుట.

Afghan, n. ఆఫ్ఘనిస్థాన్ దేశీయుడు, అచ్చటి భాష; (*a ~*) అల్లికపని గల ఉన్నిశాలువ.

afield, adv. On or in the field (esp. శరీర పరిశ్రమ లేదా యుద్ధము); పొలము నకు, ఇంటికి దూరముగా, దూరములో, as *far ~*.

afire, adv. & pred. a. నిప్పు అంటుకొన్న (lit. & fig.).

aflame, adv. & pred. a. మండుచున్న, మంటలలో ఉన్న, మంట వెలుగులో, (lit. & fig.).

afloat, adv. & pred. a. తేలుచు ఉన్న; సముద్రములో, (పయనము చేయు) ఒక ఓడలో, నౌకాదళపు ఉద్యోగములో; నీటితో నిండిన; గాలిలో తేలిపోవుచున్న; అప్పులు లేని, తన ప్రయాణపు ఖర్చులు తాను భరించు; బాగుగా చెలామణిలో ఉన్న; (Commerc.) బదలాయింపు పత్రముగ చెలామణిలోఉన్న; నిలుకడ లేని, నిర్బంధము లేని, కట్టుబడి ఉండని.

a fond, adv. సమూలముగ, సంపూర్ణముగ. [F]

afoot, adv. & pred. a. తన కాళ్లపై తాను నిలబడిన, సాగిపోవుచున్న, కదలికలో ఉన్న; పనిలో ఉన్న లేదా ఉద్యోగములో ఉన్న.

afore, adv. & prep. (Naut.) ముందర, ఎదుట, as *~ the mast*, తెరచాప ముందు; (arch.) పూర్వమందు.

afore- in comb. ముందు, ఇదివరలో, as *~ cited*, పూర్వము ఉదాహరించబడిన, *~ going*, ముందు పోవుచున్న, *~ named* ముందు పేర్కొనబడిన, *~ said*, ముందు చెప్పబడిన; *~ thought* ముందుగా ఆలోచించుకొని యున్న, as *malice ~ thought*; *~ time*, నిర్ణీత కాలమునకు పూర్వము, పూర్వమే.

a fortiori, adv. బలవత్తరమగు కారణముతో; ఎక్కువ నిశ్చయముగ, కచ్చితముగ. [L]

afraid, pred. a. జడుసుకొనిన, భయపడిన, (abs. or *of*); ~ (of the consequences, & therefore unwilling) *to do* a thing, పని యొక్క పరిణామములకు భయపడి, దానిని చేయుటకు ఇష్టపడలేదు, *~ of* a thing's *happening*, ఒక పని జరుగగలదని భయపడుట, *~ lest it should happen*, అది సంభవింపగలదేమో యని భయము, ~ (*that*) *it will happen*, అది జరుగగలదని అనుమానము, భయము; *I am ~* (colloq.), నేను విచారములో అంగీకరింపవలసివచ్చు చున్నది (*I'm ~ I'm late*; *I'm ~ there's none left*, నేను ఆలస్యముగా వచ్చినాను, ఇచ్చట మరెవ్వరును మిగిలిలేరని నా అనుమానము).

afreet,-rit,-rite, n. మహమ్మదీయుల పురాణ కథలలో ఒక దుష్టరక్షస్సు.

afresh, adv. మరల, పునఃప్రారంభముతో.

African, a. & n. ఆఫ్రికా (దేశీయుడు). ~ ISM(4) n., ~ IZE (3) v.t.

Afrikaans, n. దక్షిణాఫ్రికా లేదా Cape Dutch నివాసి.

Afrikander, n. దక్షిణాఫ్రికా జాతి పశువులు; (formerly) ఆఫ్రికానివాసి.

Afrikaner, n. యూరోపియన్ (esp. డచ్) వలసవారికి జన్మించిన దక్షిణాఫ్రికా దేశీయుడు.

Afr(o)-, comb. form of *African*, ఆఫ్రికా భాష యొక్క ఒక రూపము.

aft, adv. (naut.) ఓడ వెనుకభాగములో లేదా దాని సమీపములో; వెనుక భాగమువైపు; *fore & ~*, ఓడ ముందునుండి వెనుక భాగము వరకు, పొడుగున (also as adj. *fore-&-~*).

after[1], adv., prep., & conj. 1. adv. ప్రదేశములో వెనుక, కాలము విషయములో తరువాత (*Jill came tumbling ~*; *look before & ~*; ముందు వెనుకలు చూచుట, *soon ~*, ఆతరువాత శీఘ్రముగ, *a week ~*, ఒక వారము తరువాత). 2. prep. ఉద్దేశించి, సాధించుటకొరకు, as *run, inquire, ~ him*, వెంబడి పరుగెత్తు, దర్యాప్తుచేయు; గురించి, సంబంధించి, as *look ~ him*, అతనినిగూర్చి శ్రద్ధవహించు, ఆ వ్యక్తిపై ఒక కన్ను వేసి యుంచు; కొరకు, as *hanker ~*, కాలములో ఒక క్షణము ననుసరించియుండు; తరువాత, (*~ you*, అగ్రస్థానము నిచ్చుటలో అవలంబించు సూత్రము; *~ you with*, colloq. మరొక్క పర్యాయము నీతో కలిసి; *~ six months*, ఆరునెలలు గడచు వెనుక, గడచి పోయిన తరువాత); in view of, దృష్ట్యా, as *~ such behaviour*, ఇట్టి నడవడి దృష్ట్యా, ప్రాముఖ్యములో తరువాత; (ప్రకారము, *~ a* FASHION; ~ one's *own heart*, ఒక పద్ధతిననుసరించి, ఇష్టపడు రీతిగ); (ఒక వ్యక్తిని) అనుకరించి, as *a picture ~ Rubens*, రూబెన్స్ చిత్రించెడి చిత్రశైలిలో; నిర్దేశకముగ, as *named ~*, ఒకరిపేరు పెట్టబడిన; *~ all*, ఇంతవరకు ఏమి జరిగి ఉన్నప్పటికి, ఏమి అనినప్పటికి మొ. (*~ all, what does it matter?*) ఏమినష్టము సంభవించును? ఒకని ప్రయత్నములు, ఆశలు మొ. వానికి సంబంధించిన, (*he tried for an hour & failed ~ all*, అతడు ఒక గంటసేపు ప్రయత్నించి, తుదకు విఫలుడయ్యెను; *so you have come ~ all!* తుట్టతుదకు నీవు వచ్చినావన్నమాట!). 3. conj. చెప్పబడిన కాలమున కాని, దాని తరువాతకాని, ఆ సమయమందు కాని, as *~ he went, goes, has gone, had gone*, అతడు పోయిన తరువాత, పోవునప్పుడు, పోయియున్న తరువాత.

after[2], a. తరువాత, అనుసరించి, as *~ years*, సంవత్సరముల తరువాత; (Naut.) hinder, posterior, as *~ cabin, masts*, ఓడ కప్తాను గది వెనుక భాగమున, తెరచాప కొయ్యల తరువాతి భాగమున.

afterbirth, n. బిడ్డ పుట్టిన పిమ్మట పడు పిండత్వచము లేదా మావి, (బిడ్డ పుట్టిన తరువాత ఈ పదార్థము వెల్వడును కావున దీనికి పేరు వచ్చినది, జరాయువు).

after-care, n. ఒక వ్యక్తి విషయములో కాని ఒక విభాగము విషయములో కాని కొంత కాలము చికిత్స మొ. జరిగిన పిమ్మట వహింపబడు శ్రద్ధ; freq. attrib., as *~ association*, చికిత్సానంతరము శ్రద్ధవహించు సంఘము.

afterdamp, n. కార్బోనిక్ ఆమ్ల వాయువు ప్రేలుడు తరువాత గదిలో మిగులు వాయువు.

after-effect, n. కొంత విరామము తరువాత సంభవించు ఫలితము.

afterglow, n. సూర్యాస్తమయము తరువాత పడమట కన్పించు కాంతి.

after-grass, n. మొదటి పంట కోసిన తరువాత పొలములో పెరుగు గడ్డిగాదము, సాము.

afterlight, n. పని జరిగిపోయిన తరువాత కలుగు వివేకము, పశ్చిమబుద్ధి.

aftermath, n. నాము; (fig.) అనంతర పరిణామములు, ఫలములు, ఫలితములు, as *the* ~ *of war*, యుద్ధానంతర పరిణామములు.

aftermost, a. (naut.). ఓడకు వెనుకభాగము, మిక్కిలి వెనుక.

afternoon, n. మధ్యాహ్నమునుండి సాయంకాలము వరకు గల కాలము, as *in, during, the* ~, మధ్యాహ్న కాలమందు, *on Wednesday* ~, బుధవారము మధ్యాహ్నము; (fig.) *the* ~ *of life*, జీవితపు ఉత్తర భాగము.

afterpiece, n. ఒక నాటకము తరువాత ప్రదర్శించు చిన్న వినోదము లేదా ప్రహసనము.

afters, n. pl. (colloq.) మధ్యాహ్న భోజన సందర్భమున ముఖ్యమైన ఆహార భాగములు ముగిసిన తరువాత వడ్డింపబడు భోజన పదార్థము.

afterthought, n. పని ముగిసిన పిమ్మట కలుగు ఆలోచన, తరువాత తట్టిన ఉపాయము, తరువాత సంజాయిషీ.

afterwards, adv. తరువాత, అనంతరము.

ag-, pref.=AD- before *g*.

aga, n. సైన్యాధ్యక్షుడు, మహమ్మదీయ దేశములలో ముఖ్యాధికారి. (టర్కీ భాషలో *agha* అనగా యజమాని).

again, adv. మరొకమారు, మరల; ~&~, *time* & ~, మరల మరల; *ever* & ~, *now* & ~, అప్పుడప్పుడు; *as much* ~, రెండింతలు; *half as much* ~, ఒకటిన్నర ఇంతలు, మరియు, అదికాక, ఇందులకుమారుగ, as *these* ~ *are more expensive; back* ~ (యథాస్థానమునకు, యథాస్థితికి); ఇందులకు ప్రతిగ, as *answer* ~; ప్రతిగ, as *rock echoed* ~, *glasses rang* ~; తెలుపబడిన పనికి లేదా పరిస్థితికి సరియైన నిష్పత్తిలో, as *the loaded table groaned* ~.

against, prep. & conj. 1. ఇందుకు విరుద్ధముగ, as *fight* ~, విరుద్ధముగా పోరాడు, *I am* ~ *reform*, నేను సంస్కరణలకు ప్రతికూలుడను; భిన్నముగా, as ~*a dark background*; ఒక అంశమును ముందుగానే ఊహించి, as ~*his coming*, ~*a rainy day*; ఒక సంఘటనకు ముందు ప్రయత్నముతో, as *warned* ~ *pickpockets*; ఢీకొనుటకు, as *ran* ~ a *rock*, (colloq.) కలిసికొనుట తటస్థించుట; *to ran* ~ *a friend*, ఒక స్నేహితుని యాదృచ్ఛికముగ కలసికొనుట; ఎదుట, as ~ *the horsepond*, గుఱ్ఱపు కుంటకు ఎదుట (usu. *over* ~). **2.** conj. (arch.). ఆ సమయమునకు *(be ready* ~ *he comes)*.

agama, n. ఆఫ్రికా, ఇండియాలలోని iguana జాతి బల్లి. [Carib]

agami, n. అమెరికా ఉష్ణమండలములోని ఒక పక్షి. (కొంగజాతికి చెందినది). వడ్రంగిపిట్ట, (గయానాలో వాడుకలో ఉన్న పేరు).

agamic, a. (zool.). లైంగిక సంపర్కము లేకుండునట్టి.

agamo|genesis, n. అలైంగిక ప్రత్యుత్పత్తి, లింగసంబంధము లేకుండ ప్రసవించుట, ~ **genetIC** a., ~ **genetICALLY** adv.

agamous, a. (biol.). (గుర్తించుట కనువైన) లైంగికావయవములు లేని.

agape[1], **adv. & pred. a.** నోరు తెరచుకొని ఉన్న; ఆశ్చర్యముతో కాని లేదా ఆశతో కాని.

agape[2], **n.** ఏసుక్రీస్తు తుదివిందు సంస్మరణార్థము తొలి క్రైస్తవులు ఏటేట చేసికొను సౌభ్రాత్రపు విందు; (Theol.) క్రైస్తవ దయాగుణము, ఔదార్యము, దివ్యప్రేమ, (opp. *eros*) ఐహిక లేదా కాముకప్రేమ.

Agapemon|e, n. ప్రణయమందిరము, శృంగార మందిరము, (సాధారణముగా నింద్యమగు అర్థములో). ~ **ITE**[1] **n. & a.**, స్వేచ్ఛాప్రణయము నవలంబించిన సంఘములో (సభ్యుడు); 1850 వ సంవత్సరమున సోమర్సెట్ అను పట్టణమున స్వేచ్ఛాప్రణయపు సమాజము స్థాపింపబడినది.

agar (-agar), n. బాక్టీరియముల సంవర్ధకమును గడ్డకట్టించుటకై కొన్ని రకముల నాచు మొక్కలనుండి తయారుచేసిన పదార్థము. [Malay].

agaric, n. కుక్కగొడుగు; వివిధ శిలీంధ్రముల పేరు.

agate, n. విలువగలయట్టియు, పెక్కురకములలో కానవచ్చునట్టియు ఒక రాయి. agate రాయి కలిగిన కన్నములు కల ఒక కమ్మి, ఆ రాతితో చేసినది కాని పొదిగినది కాని సాధనము; బంగారు తీగ లాగుటకు ఒక కమ్మి; చిన్న సైజు అచ్చు అక్షరములు,*ఇంగ్లండులో వీనిని *ruby* అందురు.

Agave, n. (bot.). అమెరికన్ aloe తో సహా కలుపుకొన్నట్టి ఒక మొక్కజాతి.

agaze, adv. తేరిపార జూచు.

age[1], **n.** జీవితప్రమాణము లేదా ఉనికి పరిమాణము; *moon's* ~, అమావాస్యగడచిన తరువాత కాలము; ఏదైన ప్రయోజనము నెరవేరుటకు కావలసిన కాలము, as *come of* ~, *full* ~ (ఇంగ్లండ్ శాసనముల ప్రకారము 21 ఏండ్లు), ~ *of discretion* యుక్తాయుక్త వివేకపు వయస్సు (14); *over* ~, అవశ్యకమైన వయస్సుకన్న హెచ్చు; జీవితములో ఉత్తరభాగము, as *peevishness of* ~, గొణుగుకొనెడి వయస్సు, ~ *before honesty*, పిన్నలు తమ పెద్దలకు అగ్రస్థానమియ్యవలెను; ఒక తరము; ~ *of* CONSENT; BRAZEN[1] etc.~; (Hist., Geol.) దీర్ఘకాలిక యుగము, as *Patriarchal A*~, Ice A ~; (colloq.)సుదీర్ఘ కాలము, as *waiting for* ~*s*.

age[2], **v.t. & i.** (part. *ing*, *ag*~*ing*). వృద్ధుడగు (నట్లుచేయు).

-age, suf. ఈ ప్రత్యయము (1) వస్తుసముదాయము (*cellarage*, నేలమాళిగలోని అన్ని సారాయపు సీసాలు); (2) విధి, పరిస్థితి, (*baronage*, జమీందారీవర్గము, *bondage*, బానిసతనము); (3) చర్య (*breakage*, పగిలిపోవుట); (4) చెల్లవలసిన రుసుము, ఉపయోగార్థము చెల్లించు సొమ్ము (*cartage*, *demurrage*, బండి కిరాయ లేదా డెమరేజ్) అను అర్థవిశేషములు కల్పించుటకుగా చేరుచున్నది.

aged, a. 1. చాలకాలము జీవించియున్న, ముదుసలి. **2.** వయస్సుగల, Of the age of, ~ *ten* (పది సంవత్సరముల వయస్సు గల); (గుర్రముల విషయములో) ఆరు సంవత్సరములకు మించిన వయస్సు. **aged-NESS n.**

ageless, a. వార్ధక్యములేని, నిత్యయౌవన.

agency, n. చురుకైనచర్య, చర్య, *moral, free*, ~, నైతికచర్య, స్వతంత్ర చర్య; ఉపకరణత్వము, *by the* ~ *of*; మూర్తీభవించిన అను అర్థములో, as *an invisible* ~; (Commerc.) ఏజంట్ (ప్రతినిధి) పదవి, వ్యాపారపు ప్రయోజనములకొరకు ఏర్పడిన ఒక సంస్థ లేదా కార్యస్థానము, *Reuter A*~.

agenda, n. చేయవలసిన పనులు, సమావేశములో ఆలోచింపవలసిన విషయములు (వాటి

పట్టిక), కార్యక్రమము, జ్ఞాపన పుస్తకము, చర్చనీయాంశావళి.

agene, n. నైట్రోజన్ ట్రైక్లోరైడ్, పిండిని తెలుపు చేయుటకు ఉపయోగపడునది.

agent, n. అధికారమును వినియోగించువాడు లేదా ఫలితమును చూపువాడు; (వస్తువుల విషయములో) ప్రబల కారణము; ద్రవ్యముపై చర్య చూపగలయట్టి సహజశక్తి, as *chemical* ~; ఒక పని వాస్తవముగ చేయువాడు, esp. వ్యవహార విషయములలో ఒక వ్యక్తికి కాని ఒక వ్యాపారసంస్థకు కాని ప్రాతినిధ్యము వహించువాడు. (*who is your* ~ *in Paris?*); *estate-, house, land-, -*~). **agentIAL** a.

***agent provocateur*,** n. అనుమానితులగు నేరస్తుల విషయమై ఏదైన ఒక చర్యచే వారు బయటపడునట్లు ఆశ కల్పించి లేదా ప్రేరేపించి వారిని కనిపెట్టుటకు నియమింపబడినవాడు.

agglomer|ate¹, v. t. & i. ఒక ముద్దగ ప్రోవు చేయు. ~ ATION n., ~ atIVE a.

agglomerate², a. & n. ఒక ముద్దగ ప్రోగయినట్టి, (Geol.) పర్వత శకలములు వేడికి కరగి ఏర్పడిన ముద్ద.

agglutinate¹, a. జిగురుతో అంటుకొనిన; రూపము మారుటకాని అర్థము మారుటకాని లేక చిన్నచిన్న పదములు సమస్త పదములుగా రూపొందునట్లు.

agglutin|ate², v. t. & i. జిగురుతో అంటించినట్లుగ కలిపివేయు; సమాసపద ఉద్దేశ్యమును సాధించుటకు చిన్నచిన్న పదములను కలుపు, (t. & i.) బంకవలె మారు. ~ ATION n., ~ atIVE a.

aggrandize, -ise, v. t. (ఒక వ్యక్తియొక్క కాని, రాజ్యముయొక్క గాని) అధికారము, హోదా, ఐశ్వర్యము పెంపుచేయు; అతిశయోక్తులతో ప్రకటించు, అలంకరించు, **aggrandizeMENT, -ise-,** n.

aggrav|ate, v.t. (భారము, నేరము మొ.) తీవ్రతను పెంచు; (colloq.) ఒకని ప్రాణము విసిగించు, రెచ్చగొట్టు, బరువు హెచ్చుచేయు. ~ ATION n.

aggregate¹, a. & n. 1. ఒకటిగా చేర్చిన; సామూహిక, మొత్తము; (Law) సంఘీభవించిన వ్యక్తులతో కూడినది, as *corporation* ~. 2. n. అన్నియు కలిపిన మొత్తము; సమూహము; కాంక్రీటును సిద్ధపరచినప్పుడు అందు చేర్చునట్టి చిన్న రాళ్లు లేదా పగులగొట్టబడిన రాళ్లు; (Phys.) సజాతీయ కణముల సమూహము; *in the* ~, మొత్తము మీద.

aggreg|ate², v. t. & i. ఒకచోట ప్రోగు చేయు; (trans.) (ఒక వ్యక్తిని సమూహములో) చేర్చు; ఒక మొత్తమును ఉద్దిష్టమైన మొత్తమునకు చేర్చు, సమూహముచేయు. ~ atIVE a.

aggress, v.i. (rare). ఒక కొట్లాటను ప్రారంభించు. ~ ION, ~ OR, nn.

aggressive, a. & n. ఎదుర్కొనునట్టి; అవమానము కల్గించునట్టి; ఎదుర్కొనుటకు సిద్ధపడునట్టి; శక్తిమంతమైన; *assume the* ~, పోరాటము మొదలుపెట్టునట్టి; ~ LY² adv., ~ NESS n.

aggrieve, v.t. దుఃఖపెట్టు, బాధకల్గించు, అణగద్రొక్కు (usu. pass.).

aghast, a. భయపడినట్టి; ఆశ్చర్యములో మునుగునట్టి.

agile, a. శీఘ్రముగ చరించునట్టి, హుషారైన, చురుకైన. **agilITY** n., ~ LY² adv.

agio, n. కరెన్సీ నోట్లను నగదులోనికి మార్చుటకుకాని, ఒక కరెన్సీని అంతకంటె విలువైన కరెన్సీలోనికి మార్చుటకుకాని నూటికి కొంత లెక్కన వసూలుచేయు సొమ్ము; వినిమయపు రుసుము; ఒక కరెన్సీకంటె మరొక కరెన్సీకి ఉన్న హెచ్చు విలువ; మారకపు వ్యాపారము.

agiotage, n. మారకపు వ్యాపారము; వాటాలు చౌకగాకొని, ఎక్కువ ధరకు అమ్మి వ్యాపారము; వాటాలలో సట్టా వ్యాపారము.

agist, v. t. పశువులను మేపుటకొరకు తీసికొనివెళ్లు; ఇట్లు పశువుల మేపినందులకై పుల్లరి తీసికొను. ~ MENT n.

agitate, v. t. కలచు, కుదుపు, కలవరపెట్టు, ఉద్రేకపరచు (భావములను, మానవులను); మనస్సులో తిరుగవేయు, చర్చించు, తర్కించు, (పథకములు వగైరా); ఆందోళనను (abs.) కావించు, నిలిపియుంచు.

agitation, n. కదలిక, కుదుపు; సంక్షోభము, ఆందోళనము, కలవరము, (మానసికము, భౌతికము); చర్చ, తర్క వితర్కములు; ఏదైన ఒక విషయమును ప్రజలకట్టెదుట ఎల్లప్పుడు ఉంచుట; ప్రజలలోని ఉద్రేకము.

***agitato*,** adv. (mus.). కలవరపడిన విధముగ. [It.]

agitator, n. ఆందోళనము కావించువాడు(esp. రాజకీయముగ); ఏదైన పదార్థమును కదుపుటకు లేదా కలుపుటకు ఉపయోగించు పరికరము.

Aglaia, n. గ్రీకు సౌందర్యాధిదేవతలలో నొకతె.

aglet, aiglet, n. పట్టుతేసునకు చివర వ్రేలాడు లోహపుతునుక; దుస్తులపై అలంకారమునకు తగిలించుకొను లోహపు గుండీ లేదా ఆభరణము; యూనిఫారమ్ దుస్తులలో భుజము నుండి ఛాతీవరకు వ్యాపించెడి కుట్టు, (usu. *aiguillette*); అల్లిక, అలంకారము.

agley, adv. (Sc.). ఓరగా, వంకరగా.

aglow, adv. & pred. a. మండుచున్న, ప్రకాశవంతమైన.

agnail, n. వ్రేలునకు గట్టిగా అతుకుకొని చాల బాధ కల్గించు గోరు, గోరుచుట్టు.

agnate, n. & a. పురుషసంతతి (లేదా స్త్రీ సంతతి) ద్వారా సంబంధముగల (వారసుడు), (cf. COGNATE), ఒకే మూలపురుషుని నుండి వచ్చిన, అదే తెగకు, జాతికి చెందిన; (fig.) బాంధవ్యముగల, ఒకే స్వభావముగల. **agnatIC** a., **agnaTION** n.

agnomen, n. రోమను పౌరులకు ఇవ్వబడిన నాల్గవ నామము, ఉపనామము (cf. COGNOMEN): (loosely) వెక్కిరింపు పేరు, మారుపేరు, ఎగతాళి పేరు.

agnostic, n. & a. 1. మనకు కానవచ్చెడి భౌతిక దృగ్విషయములకు మించి భగవంతుని అస్తిత్వమును గురించి కాని మరి దేనినిగురించి కాని ఏమియు తెలియదనియు లేదా తెలియుట కవకాశము లేదనియు భావించువాడు. 2. adj. ఈ వాదమునకు సంబంధించిన. ~ ISM n.

Agnus Castus, n. పాతివ్రత్యసంరక్షకమని ఒకప్పుడు భావింపబడిన ఒక వృక్షము.

Agnus Dei, n. *Agnus Dei* అను పదముతో ప్రారంభించు ప్రార్థనాగీత భాగము; సిలువను కాని, ధ్వజమును కాని, వహించునట్టి ఒక గొర్రెపిల్ల బొమ్మ; ఈ బొమ్మ ఆకృతి లక్కపై గాని, మైనముపై కాని ముద్రితమై క్రైస్తవమతాధికారి అయిన పోపు ఆశీర్వచనము పొందుట ఆచారము. [L = దేవుని గొర్రెపిల్ల].

ago, a. & adv. (Adj., ఇది ఎల్లప్పుడును నామవాచకము తరువాత వచ్చును)పూర్వము, జరిగిపోయిన. as *ten years* ~, పది ఏండ్లకు

పూర్వము; (adv.) *long* ~, చాలకాలము నకు పూర్వము.

agog, adv. & pred. a. కదలుటకు సిద్ధముగా నున్న, కుతూహలము గల, ఎదురుతెన్నులు చూచుచున్న.

agonic, a. ఎట్టి కోణమును ఏర్పరుపని; ~ *line*.

agonistic, a. (esp. ప్రాచీనకాలపు గ్రీకు) వ్యాయామపు పోటీలకు సంబంధించిన;(Rhet.) వివరించునట్టి, యుద్ధము చేయునట్టి; అర్థ నిర్బంధము చేయు, ప్రభావించుట నుద్దేశించు నట్టి. ~ AL a., ~ alLY[2] adv.

agoniz|e, -is|e, v. t. & i. చిత్రహింస చేయు; బాధ అనుభవించు, బాధతో గిలగిల లాడు, క్రీడా మైదానములో పోటీపడు, కుస్తీ పట్టు (lit. & fig.); ఏదైన ప్రభావమునుచూపు టకై అపరిమితముగా కృషిచేయు. ~ingLY[2] adv.

agony, n. మానసిక వ్యథ; ~ *column* (colloq.), = PERSONAL *column*; ఆకస్మిక భావోద్వేగము; నరకయాతన, మరణవేదన; విపరీతమగు దేహబాధ; పెనగులాట.

agoraphobia, n. బహిరంగస్థలములనిన కలుగు అకారణభయము.

agouti, -ty, n. గినీపిగ్ కుటుంబమునకు చెందిన Rodent ప్రజాతి, esp. W. Indiesకు చెందిన కుందేలువంటి జంతువు.

agrapha, n. pl. సువార్తలలో లిఖితముకానట్టి క్రీస్తు ప్రవచనములు.

agrarian, a. & n. **1.** భూవసతికి సంబంధించిన; ~ *outrage* (భూస్వాములకు కౌలుదార్ల కును నడుమ తలఎత్తిన వివాదములకు సంబంధించినది); సాగుబడియగుచున్న భూమికి సంబంధించిన. **2.** n. భూసంబంధమైన ఆస్తిని మరల పంచి ఈయవలెనను ఉద్యమమును సమర్థించువాడు. ~ ISM n., ~ IZE v. t. & i.

agree, v. i. & t. (ఒక ప్రతిపాదనకు, ప్రకటనకు, ఏదైన చేయుటకు) అంగీకరించు; ఏదైన ఒక అంశమునుగూర్చి ఒకరితో ఏకీభవించు; (ఒకరితో) ఏకీభావము తోనుండు; (pl.) ~ *together*, ఏకీభావము కల్గియుండు, cannot ~, అంగీకరింపలేకయుండు, కలిసి పనిచేయలేకపోవు; ఒకరి శరీరస్థితికి అనుకూల పడు, as *work, lobster, does not ~ with him*, ఒక పని లేదా ఆహారపదార్థము అతనికి పడదు; (Gram.) వచనము, లింగము, విభక్తి, పురుషలలో దేనికైన అన్వయించు: (trans.) (నిల్వను, ఖాతా పద్దులను) సరిపడునట్లుచేయు, (ప్రతిపాదన షరతులు మొ.) అంగీకరించు లేదా ఆమోదించు.

agreeab|le, a. ప్రీతికల్గించు, అనుకూలముగ ఉండు, ఏకీభావము కల్గియుండు, as ~*le to all experience*, అన్ని అనుభవములకు అనుకూలమైన, ప్రీతిదాయకమైన. ~leNESS n., ~ LY[2] adv.

agreement, n. పరస్పరాంగీకారము, ఒప్పందము, ఒడంబడిక; (Law) ఇరుపక్షములవారిని చట్టసమ్మతముగా బద్ధులనుచేయు కాంట్రాక్టు; అభిప్రాయములో అంగీకారము; (Gram.) లింగ, వచన, విభక్తి, పురుషలలో అన్వయము.

***agrements*,** n. pl. అనుకూల లక్షణములు లేదా పరిసరములు; (Mus.) ముక్తాయింపు స్వరములు, శ్రావ్యమగు సంగతులు. [F]

agrestic, a. జానపద, అనాగరక; అసంస్కృత.

agriculture, n. భూమిసేద్యము, వ్యవసాయము. **agriculturAL** a., **agricultur(al)** IST nn.

agrimony, n. మొక్కలలో రకములు, esp. పసుపుపచ్చని చిన్న పువ్వులుగల. *Agrimonia Eupatoria.*

agrimotor, n. సేద్యమున ఉపయోగించు మోటారు ట్రాక్టరు.

agronom|y, n. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయము. **agronomIC(AL)** aa., **agronom-ICS,** ~ IST, nn.

aground, adv. & pred. a. మెరక నీటికి అడుగున నిలచిన, మెరకపట్టిన, నేలతగిలిన, as *be, run*, ~ (ఓడలు) మెరకపట్టు.

ague, n. మలేరియా జ్వరము, చలిజ్వరము, చలి, ఉష్ణము, చెమటపట్టుట మొదలైన దశలు కలది; వణుకుడు మూర్ఛ; అదురుడు (lit. & fig.); ~ *-cake*, చలిజ్వరము వలన ప్లీహము, కాలేయము వాచుట. **agueED[2]** a.

aguish, a. చలిజ్వరసంబంధమైన; మలేరియాను కొనివచ్చు; చలిజ్వరమునకు అధీనమైన; మలేరియా వంటి, వణకు పుట్టించెడి; ఒక క్రమము లేక వచ్చెడి, ఎప్పుడు పట్టిన అప్పుడు తలయెత్తెడి. ~ LY[2] adv.

ah, int. విచారము, పశ్చాత్తాపము, ఆశ్చర్యము, ఆరాధనపూర్వకమైన ప్రశంస, ప్రతిమాలుట, నిషేధము, అనిష్టము, తిరస్కారము, హేళన సూచించునది.

aha[1], int. ఆశ్చర్యము, విజయము, వెక్కిరింపు, ఆక్షేపగర్భితవాక్యము, అపహాస్య సూచకము

aha[2], n. See HA-HA n.

ahead, adv. & pred. a. అగ్రగామిగా, ముందుగా; ప్రగతిపథములో, as *breakers* ~, కెరటములు ముందున్నవి; తిన్నగా ముందునకు, ఋజుమార్గముగా; వేగగతిలో ముందునకు పోవు, as *go* ~, పురోగమించుము, చొచ్చుకొనిపొమ్ము; ఒకరికి అగ్రగామిగా (lit. & fig.).

ahem, int. ఎదుటివారి దృష్టిని ఆకర్షించుటకు గాని వ్యవధి సంపాదించుటకు గాని చేయు అశబ్దార్థక ధ్వని.

ahimsa, n. అహింస, దౌర్జన్యరాహిత్యము లేదా ప్రాణి వధ మానుట.

ahoy, int. అరచి పిలుచునప్పుడు లేదా పలుకరించుకొనునప్పుడు నావికులు ఉపయోగించు పదము.

Ahriman. see ZOROASTRIAN.

***a huis clos*,** adv. తలుపులు మూసికొని, ఏకాంతము. [F]

ahull, adv. (naut.). తెరచాపలు దించి లేదా ముడిచిఉండి గాలికి చుక్కాని తిరిగిపోవుటగా.

ai, n. పాదమునకు మూడే వ్రేళ్లుగల sloth అను జంతువు, దక్షిణ అమెరికాలోనిది.

aiblins. See ABLINGS.

aid[1], v. t. సహాయముచేయు, తోడ్పడు; (స్వాస్థ్యము మొ.) పెంపొందించు.

aid[2], n. సహాయము, తోడ్పాటు; (Law) ఒక వ్యవహారములో సమాన ప్రమేయము గల వ్యక్తిమండి ప్రతివాదికోరు సహాయము; (hist.) రాజునకు మంజూరుచేయు సహాయభృతి లేదా పన్ను, (తరువాతి కాలమున) రాజ భాండారమునుండి ఇచ్చు అప్పు; సహాయకుడు; వస్తురూప సహాయమూలము(usu. pl.), as ~*s & appliances*, సహాయకములు, ఉపకరణములు; *what's (all) this in ~ of?* (colloq.), నీ ఉద్దేశమేమి?

aide, n. = foll. [abbr.]

aide-de-camp, n. (pl. *aides-de-camp*). సేనాపతికి సహాయకుడుగా పనిచేయు అధికారి.

aide-memoire, n. స్మృతికి తోడ్పడు పుస్తకము, లేదా పత్రము. (esp. దౌత్యపరిభాషలో వాడు పదము).

aigrette, n. తక్కువ తెల్లదనము గల ఒక జాతి పక్షి, (usu. EGRET); కేశములు గాని

ఈకలతో గాని చేసిన గుచ్ఛము, తురాయి; వజ్రములు మొ. గల తురాయి, చూడా భూషణము.

aiguill|e, n. పర్వతముయొక్క సూచ్యగ్రమైన శిఖరము, esp. ఆల్ప్సు పర్వతములలో. ~ *ESQUE* a.

aiguillette, n. See AGLET.

ail, v.t. & i. బాధించు, బాధపడు, పీడించు, as *what ~, him?*, వానిని బాధించునదేమిటి? వాని బాధ యేమి?; వ్యాధిపీడితుడగు. **ail**MENT n.

aileron, n. (usu. pl.). విమానము గతిని నియంత్రించుటకు తోడ్పడు రెక్కల కొన (ల)కు ఉండెడి భాగము—ఇటునటు కదలునది.

aim^1, v.t. & i. ((వేటు, ఆయుధము) ఒకరిపై ప్రయోగించు; తుపాకీ గురిచేయు; చర్య, దావా, ఉద్దేశించి చేయు; (intr.) ప్రహారము చేయు, ఆయుధము లక్ష్యము చేసి విడుచు; లక్ష్యముపెట్టు (abs.); పన్నాగములు నడుపు, (abs.); * ఉద్దేశించు లేదా చేయుటకు యత్నించు.

aim^2, n. లక్ష్యము నుద్దేశించి శస్త్రప్రయోగము చేయు దిశ, as *take ~*, గురిచూచు, లక్ష్యము కుదుర్చుకొను; ఉద్దేశము, ప్రయోజనము, గమ్యము. **aim**LESS a., **aimless**LY^2 adv., **aimless**NESS n.

ain't. See BE.

air^1, n. 1. భూమిని ఆవరించియున్న వాయురూప పదార్థము, ఆక్సిజన్ నైట్రోజన్ల సమ్మేళనముచే ఏర్పడి, భూమిపై నివసించు అన్ని జంతువులును వృక్షములును పీల్చునట్టిది; వాతావరణము; ఆకాశము, ఉపరితలమున ఉండు శూన్యప్రదేశము, as *birds of the ~*, అంతరాళమునందలి పక్షులు; అచ్ఛాదనములేని లేదా హద్దులు లేని ప్రదేశము, as *open ~*; *fresh ~*, స్వచ్ఛమైన గాలి, గాలి, ~ not exhausted of its oxygen, ఆక్సిజన్ తరిగిపోని గాలి; పిల్లగాడ్పు, మలయమారుతము; *take ~*, ప్రసిద్ధివహించు; (పథకములు మొ. వానిని గురించి) *quite in the ~*, అనిశ్చితస్థితిలో ఉండుట; (అభిప్రాయములు, భావములనుగూర్చి) *in the ~*, వ్యాప్తిలో ఉన్నవి; *castles in the ~*, ఊహాజగత్తులో ఉన్న పథకములు, ఆకాశ సౌధములు; **give* person *the ~* (sl.), ఉద్యోగ విహీనుని చేయు, బర్తరఫుచేయు; *on the ~*, ఆకాశవాణి (రేడియో) ద్వారా ప్రసారితము. 2. కన్పించుట, *an ~ of absurdity*, అసంగతముగా కన్పించుట, లేదా తోచుట; ముఖము పెట్టుట, చేష్టలుచేయుట, నటించుట; *with a triumphant ~*, విజయోత్సాహముతో, విజయగర్వముతో; ఆరోపితవర్తనము, నటన (esp. in pl.), *gave himself ~s*, లేని ఘనత నటించి నాడు, *~s & graces*, దాంభికవర్తనతో, కృత్రిమహావములు;(Mus.)మాధుర్యము, శ్రుతి, esp., స్వరసమ్మేళనముతో గూడిన కల్పనలలో. 3. combb. ~ *-ball(oon)*, గాలి నింపిన ఆటవస్తువు; *~-bed*, గాలినింపిన పరుపు, ~ *-bladder*, జంతువులలోగాని చెట్లలోగాని గాలినిండిన తిత్తి; ~ *borne*: విమానములలో చేరవేసిన, వాయుమార్గమున తెచ్చిన; విమానములలో చేరవేతకు సుశిక్షితులైన, as *an ~borne division*, విమానవాహితమైన పటాలము; *the squadron was soon ~ borne*, సేనాసమూహము వెంటనే విమానములలో కొనిరాబడినది; *~-brake*, గాలి ఒత్తిడి వలన పనిచేయుబ్రేకు; *~-brick*, గాలి పారుటకై బెజ్జములు పడునట్లు తయారు చేయబడిన ఇటుక; ~ *-bridge*, విమానయాన సౌకర్యముగల రెండు స్థావరములను కలుపు ఏర్పాటు, సంధిమార్గము; ~ *-chamber*, హైడ్రాలిక్ యంత్రములలో వాయుపీడనమును సమపరచు సాధనము; ~ *-conditioned*, ఎయిర్కండిషన్ -(గది, భవనము మొ. వానిలో) గాలిని శుభ్రపరిచి సప్రమాణమైన తేమ (మరియు ఉష్ణోగ్రత) ఉండునట్లు చేయబడిన; ~ *-cooled*, శీతల పవన ప్రవాహముచే చల్లగా చేయబడినది; ~ *craft*, విమానము(లు), (ఏరోప్లేన్లు; (~ ships) గాలి ఓడలు, బెలూన్లు మొ., *~craft carrier*, విమానములను కొనిపోవుటకును, వాటికి ఆధారస్థానముగాను ఉపయోగించు మహానౌక; ~ *craftman*, See *Air Force;* ~ *craft-woman*, ఆంగ్ల వైమానిక దళమునందు స్త్రీ విభాగములోని కనిష్ఠ శ్రేణి; *~crew*, వైమానిక కార్మికబృందము; ~ *-cushion*, గాలి నింపిన దిండు; * ~ *drome*, aerodrome, విమానాశ్రయము, విమానములు రాకపోకలలో నిలుచు స్థలము లేదా స్టేషను; ~ *engine*, వేడినొందించిన గాలితో చలించు యంత్రము); ~ *field*, ఏరోడ్రోమ్; *Air Force*, వాయు సేన (*the Royal Air Force*, abbr. R.A.F.). వైమానికదళమునకు సైన్యముతోను, నౌకాదళముతోను, సమస్థాయము ఉండును. *Marshal of the R.A.F.* మొదలుకొని *Pilot Officer* వరకు హోదాలుండును; the non-commissioned ranks, ఆ స్థావర వైమానిక ఉద్యోగవర్గము; ~ *craftman*, వైమానిక కార్మికుడు;*~-mechanic*, విమానయంత్రాంగము తెలిసిన పనివాడు; ~ *-frame*, ఇంజను మినహాగా విమాన శరీరము; ~ *graph*, విమాన టప్పా, ఉత్తరములు ఆక్రమించు స్థలమును తగ్గించుటకై వాటికి micro-film తీసి విమానముపై బట్వాడా చేయు పద్ధతి, అట్లు పంపబడినలేఖలు మొ.;*~-gun*, గుండ్లకు విసురుడు శక్తిగా(propelling force) సంపీడిత వాయువును ఉపయోగించుతుపాకి; *~hostess*, విమానము మీద సేవలు చేయు ఉద్యోగిని; ~ *-jacket*, నీటిలో మనిషి తేలునట్లు చేయు గాలి నింపిన అంగరఖా; *~-lift*, వస్తుసామగ్రిని, సైనికులను ఆకాశమార్గమున పంపుట; ~ *line*, ప్రయాణికులు ఉపయోగించు విమానయాన మార్గము; ~ *liner*, ప్రయాణికుల కొరకైన బృహద్విమానము; ~ *-lock*, వాయునిరోధముచే గొట్టము ద్వారా తైలము ప్రవహించకుండుట; ~ *mail*, విమాన బట్వాడా; ~ *man*, విమాన చోదకుడు లేదా విమానచాలకబృందములోని వాడు; ~ *-minded*, విమానయానమునందు ఆసక్తి కలవాడు;*~-pocket*,వాయుశూన్యత ఏర్పడి విమానము క్రిందికి దిగునట్లు చేసెడి వాయుప్రదేశము; ~ *port*, విమానాశ్రయము, అన్ని హంగులు కలిగి సుంకములు వసూలు చేయు ఆఫీసు కలదై, ప్రయాణీకుల రాకపోకలకు ఉద్దేశింపబడినది; ~ *-pump*, విమానమునుండి గాలిని తొలగించు గొట్టము; ~ *raid*, విమాన దాడి, ~ *-raid precautions*, విమానదాడి రక్షకచర్యలు, (*warning*) విమానదాడి హెచ్చరిక; ~ *screw*, విమానమును ముందుకునడిపించు సాధనము;*~speed*, విమానము ప్రయాణము చేయునప్పుడు గాలి వేగమునకు గల సాపేక్ష-నిష్పత్తి; ~ *-stop*, హెలికాప్టరు ప్రయాణీకులు ఎక్కి దిగెడి స్టేషను; *~strip*,విమానక్షేత్రముగా ఉపయోగింపదగిన ప్రదేశము; ~ *thermometer*, పాదరసముతో గాక గాలితో పని చేసెడి (*thermometer*); ~ *-threads*, గాలిలో ఎగురు సాలిగూడు వంటి తేలిక పదార్థము, దారము వలె ఉండునది; *~-tight*, గాలి కూడ దూరరానిది; *~-to-~*, ఒక విమానము

నుండి మరియొక విమానమునకు; ~*umbrella*, పై నిఘచర్య జరుగు చోట రక్షణగా పైన ఏర్పరుపబడిన విమానదళము; ~ *way*: గగనములలో గాలి రాకపోకల మార్గము: విమానములు వాడుకగా అవలంబించు త్రోవ; ~ *worthy*, ఆకాశ యానమునకు అనువైన (విమానమునకు సంబంధించిన); ~ *worthiness* n.

air², v. t. ఆరు బయట గాలికిపెట్టు, గాలి రాకపోకల కేర్పాటుచేయు; నిప్పువద్దకాని గాలి పారు పొరుగులలో కాని ఆరబెట్టు, ఆరనిచ్చు; (refl.) మంచిగాలిలో విహరించు; (గుణములు, కొరతలు, షికాయతులు, సిద్ధాంతములు, మేలిదుస్తులు మొ.) ఆడంబరముగా ప్రదర్శించు లేదా ప్రకటించు.

Airedale, n. బిరుసుబొచ్చుగల పెద్ద జాతి కుక్క.

airless, a. గాలి ఆడని; నిర్వాతమైన, స్తబ్ధమైన, ఆకు కదలని.

airy, a. వాయుసంబంధమైన, ఆకాశగత, ఉన్నతమైన; గాలి పారేడు; అవాస్తవిక; పల్చని నేతగల; తేలికగా సంచరించు; ఉత్సాహశీలమైన; నాజూకైన, సున్నితమైన; సారహీనమైన, పదార్థరహితమైన; పైపై చూపులకైన, అంతస్సారములేని, ఆడంబరములతో గూడిన; ~ *-fairy* (colloq.), దేవకన్యవలె సున్నితమైన, తేలికయిన. **airiLY²** adv., **airiNESS** n.

aisle, n. క్రైస్తవుల చర్చిభవనములో ఒక భాగము, esp. గర్భాలయమునకు సమాంతరముగా ఉండి, స్తంభశ్రేణిచే వేరుచేయబడినది; ఆసనముల వరుస మధ్యదారి. **aisIED²** a.

‖ **ait**, n. చిన్న ద్వీపము, esp. నదిలోనిది.

aitch, n. =ACHE³.

‖ **aitch bone**, n. పశువుల తుంటి ఎముక (దాని మీది కోసిన మాంసము).

ajar¹, adv. కొంచెముగా తెరచుకొని ఉన్న (తలుపులు); ఓరవాకిలిగా ఉన్న.

ajar², adv. అపస్వరముగా, కర్కశముగా.

ajutage. See ADJUTAGE.

akimbo, adv. నడుముపై చేతులు అన్చి, మోచేతులు వెలుపలకు పెట్టినట్లుగా (బాహువుల సంబంధిగా).

akin, pred. a. రక్తసంబంధముగల, సజాతీయమైన, దగ్గర సంబంధముగల; (fig.)సదృశమైన స్వభావముగల, తుల్యశీలముగల.

al-¹, pref. = AD-before *l*.

al-², pref. అరబ్బీ భాషలోని ఉపపదము, ఆంగ్లములో *the* వంటిది, *alcohol* మొ. వానిలోవలె.

-al, suf. 1. Adj. లాటిన్, గ్రీకుపదములకు తరచు చేర్చబడుచున్నది; *cordial*, మైత్రితో కూడిన; *colossal*, బృహదాకారముగల, మిక్కిలి పెద్దదైన; *individual*,వ్యక్తిగతమైన; *comic* paper, నవ్వుపుట్టించు రచన, *comical* story, హాస్యకరమైన కథ, ఇతర ప్రత్యయములును దీనికి చేర్చబడును,as *generality*, జనసామాన్యము, సర్వసాధారణము; *centralize*, కేంద్రీకరించు, కేంద్రమునకుతెచ్చు. 2.Nouns లో; *rival*, ప్రతిద్వంద్వి, పోటీదారు; *animal*, జంతువు; *annals*, చరిత్రలేఖనములు, సాలువారీ వృత్తాంతములు; *Saturnalia*, శనిదేవతాకమైన ఉత్సవము; *cardinal*, ముఖ్యమైన, ప్రధానమైన; *regimentals*, పటాలములోని వారు ధరించు దుస్తులు; *espousal*, వివాహము, అవలంబనము; *reprisal*, ప్రతీకార చర్య; *recital*, బిగ్గరగా చదువుట,పద్యములు ఆలపించుట; *bestowal*,ప్రదానము, సమర్పణ.

a la, prep. ఆ విధముగా, తద్రీతిగా,తదనుగుణమైన.

alabaster, n. & a. 1.చంద్రకాంత శిల, శ్వేత ప్రస్తర విశేషము-సున్నపు రాయితో ఏర్పడిన పెక్కు రకముల కార్బనేట్, సల్ఫేటులకు పేరు; (Min.) సన్న రేణువులతో కూడిన పర్వతసదృశమైన లైమ్‌సల్ఫేటు (*modern, gypseous* ~, ఆధునికమైన, (జిప్సమ్ గూడిన) ప్రాచీనులు విలేపనములు ఉంచుటకు వాడుచుండిన సున్నపు కార్బనేట్లకు భిన్నమైనది; *oriental*, ప్రాచ్యదేశాలకు సంబంధించిన; *calcareous* ~, సున్నపు రాయితో కూడిన; box made of ~, పాలరాయితో చేసిన పెట్టె. 2. adj. of ~, *like* ~, పాలరాయి వలె తెల్లనయి నున్ననైన. **alabastrINE¹ a.**

a la carte, adv. ప్రయాణపు బిల్లు ప్రకారము, తినుబండముల బిల్లును బట్టి.

alack, int. (arch.) విచారము లేదా ఆశ్చర్యమును ప్రకటించునట్టిది. esp. in phr. ~ *-a-day* అయ్యో ఏమి దినము.

alacrity, n. చురుకుదనము. ఉత్సాహముతోడి సంసిద్ధత, చలాకీతనము.

Aladdin's lamp, n. కోరిన వస్తువులన్నిటిని సమకూర్చు అద్భుతదీపము; మంత్రదీపము [అరేబియన్ నైట్స్ కథలలోనిది].

alamode, *ala mode*, adv. & a. ఆ రీతిలో, అట్టి పద్ధతిలో, సొగసుగా ఉన్న; ~ *beef*, సంది మాంసపు ముక్కలు చొప్పించి వండిన గొడ్డు మాంసపు కూర; ~ *silk*, మెరయుచున్న పలుచని రంగుతో పలుచగానుండు సిల్కు. (also n., *alamode*).

alar, a. రెక్కలకు సంబంధించిన; రెక్కవలె ఉన్న, రెక్క ఆకారములో ఉన్న; (Bot. & Physiol.) axillary, చంకకు సంబంధించిన, పంగకు చెందిన.

alarm¹, n. ఆయుధములు పట్టుటకు పిలుపు; ప్రమాదము కలదని హెచ్చరించునాదము; హెచ్చరిక, as *give, take, the*~, ప్రమాదపు హెచ్చరికచేయు, సంభ్రమముతో ఆపదను ఎదురుచూచుట; (Fencing) ముందుకు సాగుచు పాదముతో నేలమీద వేయు ముద్ర; ~ *-post*, ప్రమాదసంకేతము రాగానే సైనికులు సమావేశముకావలసిన స్థానము, అపాయ సూచక నినాదముచేయు యంత్రము (usu. *alarum*); *alarum-clock*, అలారమ్ కొట్టు గడియారము, నియమిత సమయమునకు చప్పుడుచేయు లేదా హెచ్చరికచేయు ఏర్పాటుకలది; *alar(u)ms & excursions* (joc.), చప్పుడు—సందడి. alarum అను రూపము ఇప్పుడు అలారమ్ విషయమునకే వాడబడుచున్నది.

alarm², v. t. విపత్తురానున్నదని సూచనచేయు, ప్రమాద సూచనచేయు; కలవరము గొలుపు; భయము పుట్టించు, భయముచే ఉద్రిక్తముచేయు. ~ **ingLY²** adv.

alarm|ist, n. చిన్న విషయములకు భయోత్పాతము రేకెత్తించువాడు (often attrib. *these* ~ *ist report*) అకారణభీతి కలిగించు ప్రవాదములు లేదా వార్తలు; నిర్హేతుక భయవాది, ప్రమాదము లేనిచోట ప్రమాదమును చూపెట్టువాడు. ~ **ISM** n.

alarum, n. See ALARM n.

alary, a. రెక్కలకు లేదా రెక్కలవంటి యంత్రభాగములకు సంబంధించిన

alas, int. విచారము, కరుణ, ఆందోళన ప్రకటించు ప్రయోగము.

Alastor, n. ప్రాయశ్చిత్త దేవత, ప్రతీకార దేవత (పాపములకు శిక్షవిధించునది).

alate, alated, a. రెక్కలుగాని రెక్కలవంటి అనుబంధావయవములుగాని కలిగియున్న.

alb, n. మతాధికారులు, పవిత్రీకృతులైన మూర్ధాభిషిక్తులైన రాజులు పాదములవరకు

ప్రేలాడునట్లు ధరించు తెల్లని అంగీ.

albacore, n. గొరకజాతి పెద్దరకముచేప, ఆ జాతికిచెందిన ఇతర మత్స్యములు.

Albanian, a. & n. Albania కు చెందిన (దేశీయుడు); Scotland కు చెందిన (దేశీయుడు) (hist.).

albata, n. తెల్లని లోహము, జర్మన్ సిల్వర్.

albatross, n. పసిఫిక్ మహాసముద్రము, దక్షిణ సముద్ర తీరములందు నివసించుచు, petrel జాతి పక్షులకు సన్నిహితమైన పక్షికుటుంబము; esp. *wandering* ~, సంచారశీలమైన సముద్రపు పక్షులలో అన్నిటికంటె పెద్దది.

albeit, conj. అయినప్పటికి, అయినను, as ~ *that he failed*, వాడు ఉత్తీర్ణుడు కాకపోయినను, *he tried~without success*, విజయము సాధింపలేకపోయినను వాడు కృషిచేసెను.

albert, n. (Also *A ~ chain*) ఒక విధమైన చేతి గడియారపు గొలుసు.

Albert Hall, లండన్ నగరములోని కెన్సింగ్టన్ ప్రాంతములో ఉన్న సమావేశ మందిరము, సంగీతసమ్మేళనములకు ఇతర ప్రదర్శనములకును ఉపయోగించునది.

albescent, a. తెల్ల రంగులోనికి దిగు, క్రమముగా తెల్లబడుచున్న.

Albigenses, n. pl. 12-14 శతాబ్దుల మధ్య దక్షిణ ఫ్రాన్సు దేశములో నివసించిన అపధర్మ వాదులు లేదా అపసిద్ధాంతపరులు.

albino, n. (pl.-*os*). పుట్టుకతోనే వర్ణరహిత ప్రాణి, చర్మములోను వెంట్రుకలలోను వర్ణనము లోపించుటవల్ల అవి తెల్లగా ఉండి లేతగులాబి వన్నె కన్నులు కలిగి మామూలు వెలుతురును సహించలేకుండు వ్యక్తి; అట్టి రూపము కలిగి సహజవర్ణము లోపించు ఏదైన జంతువు; సహజవర్ణ విహీనమైన మొక్క. albinESS[1], albinISM, nn.

Albion, n. (poet.). బ్రిటన్ (దేశీయుడు), (గ్రీకుల, రోమనుల వాడుకలో ఉన్న పేరు.)

albite, n. చంద్రకాంత శిలా జాతికి చెందిన సోడియము ఖనిజము.

album, n. సంతకములు, ఫొటోగ్రాఫులు పేర్లు మొ. సేకరించి ఉంచు పుస్తకము.

album|en, n. కోడిగ్రుడ్డులోని తెల్లని పదార్థము, తెల్ల సొన; జంతువులలోని ఘనద్రవ పదార్థములలోని అంశము, అట్లే విత్తనములు, గడ్డ దినుసులు లేదా దుంపల ఉత్పాదక-పోషక పదార్థము, మాంసకృత్తు, గ్రుడ్డు సొనలో ఇది దాదాపు శుద్ధరూపములో ఉండును; (Bot.) పెక్కు విత్తనములలో కవచమునకును పిండమునకును నడుమ ఉండు పదార్థము; usu. తినదగిన భాగము. ~ inOSE, ~ inOUS, aa.

albumenize,-ise, v.t. (photog.). కాగితముపై albuminous ద్రావణమును పూయు.

albuminoid, a. & n. albumen వంటి; (n. pl.) మాంసకృత్తులు, జంతువులలోను వృక్షములలోను అవయవ నిర్మాణమునందును కణజాలము ఉత్పాదనమునందును ముఖ్యపాత్ర వహించు ఆర్గానిక్ సమ్మేళనముల వర్గము. albuminoidAL a.

albuminuria, n. మూత్రమునందు albumen ఉండుట, usu. మూత్రపిండవ్యాధిలక్షణముగా ఇది కనబడును.

alburn|um, n. వృక్షములలో బయటివైపుకు క్రొత్తగా ఏర్పడిన దారువు, రసదారువు. -ous a.

‖ **alcahest.** See ALKAHEST.

Alcaic, a. & n. (క్రీ.పూ. 600 చెందిన గ్రీక్ దేశపు గేయకవి). Alcaeus సంబంధియైన లేదా అతడు నిర్మించిన ఛందోవిశేషము; (n. pl.) ~ strophes.

alcalde, n. స్పెయిన్, పోర్చుగల్, లాటిన్-అమెరికా పట్టణములలోని న్యాయాధికారి లేదా మేయరు, పురపాలక సంఘాధ్యక్షుడు.

alchemic, a. రసవాద సంబంధమైన. ~ AL a., ~ alLY[2] adv.

alchemist, n. రసవాదమును అధ్యయనము చేయువాడు లేదా ఆ విద్యను ఆచరణలో పెట్టువాడు, రసవాది, స్వర్ణయోగి. alchemistIC(AL) aa.

alchemize,-ise, v. t. రసతంత్రముచేత రూపము మార్చివేయు; రూపాంతరమునొందించు.

alchemy, n. మధ్య యుగమునందలి రసాయన శాస్త్రము; esp., క్షుద్రలోహములను బంగారముగా రూపాంతరము పొందించు రసయోగము. (also fig.).

alcohol, n. సారా, మద్యములోని శుద్ధ భాగము; ఇది కలసిన సారా ఏదైనను; (Chem.) మద్యములో చేర్చు పెక్కు ఇతర సమ్మిశ్రణములు.

alcoholic, a. & n. 1. ఆల్కహాలుకు సంబంధించిన, ఆల్కహాలు కలిగిన, దానిచే కల్పింపబడిన. 2. n. ఆల్కహాలు విస్తారముగా ఉపయోగించుటకు అలవాటుపడిన వ్యక్తి, త్రాగుబోతు, మితిమీరి త్రాగువాడు.

alcoholism, n. మనుష్య శరీరముమీద సారా యొక్క ప్రభావము.

alcohol|ize,-ise, v. t. ఆల్కహాలుతో సంతృప్తముచేయు; ఆల్కహాలు ప్రభావమునకు లోబడజేయు. ~ izATION n.

alcoholo|meter, n. సారాయిలోని ఆల్కహాలు మిశ్రణ నిష్పత్తిని కనుగొను సాధనము, మద్యసారమాపకము. ~ METRY n.

Alcoran, n. ఖురాను. ~ IC a.

alcove, n. గదిగోడలోని ఆర్చి, esp. (స్పెయిను దేశములో) పడకకు ఉద్దేశింపబడిన ఖాళీ స్థలము; ఉద్యాన ప్రాకారములో లేదా వనములో ఖాళీప్రదేశము; గ్రీష్మగృహము, వేసవి కుటీరము.

aldehyde, n. ఆల్కహాలు ఆక్సీకరణము చేత ఉత్పత్తి అయి వర్ణరహితమును ఉక్కిరిబిక్కిరి చేయునంతటి దుర్గంధపూరితమును, బాష్పశీలమును (గాలిలో హరించిపోవునది) అయిన ద్రవము; ఇట్టి లక్షణములు గల సంయోగ పదార్థముల వర్గము. aldehydIC a.

alder, n. birch వృక్షమునకు సంబంధించిన చెట్టు; ఈ విధముగా సంబంధించని చెట్లు *black, white, red,* ~.

alderman, n. ఆంగ్ల దేశములోని జిల్లా పాలక మండలికి లేదా పురపాలక మండలికి co-opt అయిన సభ్యుడు; హోదాలో ఇతడు మేయరుకు తరువాతివాడు. ~ IC a., SHIP n.

aldermanry, n. వార్డు, పురపాలక సంఘము కలిగి, తన సభ్యులు గల జిల్లా; alderman హోదా.

Alderney, a. & n. 1. Channel Islands ఆల్డెర్నీలో పెంచబడిన పశు (జాతి) సంబంధమైన; (pop.) ఛానల్ దీవులలో పెంపకము అయిన పశువులు. 2. n. ఈ రెండు జాతులలో ఏదోక జాతికైనను చెందిన పశువు.

Aldershot, n. హాంప్‌షైర్‌లోని ఆల్డర్‌షాట్ వద్ద స్థిరవాసముగల సైనికస్కంధావారము సైనిక శిక్షణ కేంద్రము.

Aldine, a. 16వ శతాబ్దికి చెందిన వెనిస్ నగరవాసి Aldus Manutius ముద్రాపకుడు అచ్చువేసిన; ఇతడు ఇటాలిక్ టైపును ప్రవేశపెట్టెను; ఒకరకము అచ్చుటైపునకు (ముద్రాక్షరములకు) పేరు.

Aldis, a. ~ *lamp* (సంకేతములు చేయుటకు ఉపయోగించు దీపవిశేషము); ~ *lens*, చేతి కెమేరాలకు (ఛాయాగ్రహణ యంత్రము)

వాడు ఒక విధమైన కటకము, లెన్సు; ~ *unit sight* (విమానములకు ఉపయోగించునది). [కనిపెట్టినవాడు A. C. W. *Aldis*]

ale, n. పిండిపదార్థమును పులియబెట్టి తయారుచేయు ఒకరకపు మద్యము; *alecost*, costmary; || అట్టి ఆ మద్యము త్రాగు ఆనందోత్సవము; ~ *-house*, మద్యము చిల్లరగా అమ్మెచోటు; ~ *-wife*, అట్టి మద్యమునుఅమ్మె పానశాలాధికారిణి; herring జాతికి చెందిన అమెరికా మత్స్యజాతి.

aleatory, a. విసరిన పాచికలమీద ఆధారపడిన, అదృష్టమును నమ్మిన, దైవాధీనమైన.

ale-conner, n. (hist.). మద్యమును దానికొలపాత్రలను తనిఖీచేయు అధికారి. (ఇప్పుడిది నామమాత్రమైన పదవి).

alee, adv. & pred. a. ఓడలో గాలితాకిడిలేని భాగమున, ఓరుగాలికి ఎదురుగాలేనిచోట.

alegar, n. పులిసిన సారా, పిండిపదార్థము పులియబెట్టగా వచ్చినది.

alembic, n. పూర్వము స్వేదనక్రియకు ఉపయోగించెడి సాధనము; (fig.) ~ *of fancy*, కాల్పనిక శక్తిని అతిశయముగా వినియోగించుట, వాస్తవము కాదనుట.

alert, a., n., & v. t. **1.** అనిద్రాణమైన, జాగరూకమైన; కనిపెట్టుకొనిఉండు, అప్రమత్తమైన, చురుకైన. **2.** n. హెచ్చరిక కొరకైన పిలుపు, ప్రమాదసూచన; విమానదాడి హెచ్చరిక (సమయము); *on the* ~, సంసిద్ధతతోనుండుట, ఒకదానికై కాచుకొనియుండుట. **3.** v. t. Make ~, జాగరూకముగా ఉంచు, అప్రమత్తునిగా ఉంచు. ~ LY[2] adv., ~ NESS n.

aleuron, aleurone, n. మొక్కల విత్తనములలో కన్పించు ఆల్బుమిన్ (మాంసకృత్తు) పదార్థము, తవుడుపొర.

Alexandrian, a. ఈజిప్ట్‌లోని నగరమైన అలెగ్జాండ్రియాకు చెందిన అర్వాచీన గ్రీకు నాగరకత.

Alexandrine, a. & n. ~ *(verse)*, 6 పాదములు లేక 12 మాత్రలుగల ఇయాంబిక్ (ఛందస్సు పద్యపంక్తి).

alexin, n. శాక్టీరియమ్‌లను సంహరించు శక్తిగలిగి రక్తములోఉండు పదార్థవర్గములో ఒకటి.

alexipharmic, a. & n. విరుగుడుమందు (లక్షణముగల), విషహారి, విరుగుడుగా పనిచేయు లక్షణముగల పదార్థము.

alfalfa, n. బఠాణీజాతికి చెందిన ఒక మొక్క.

alfresco, adv. & a. ఆరు బయట; ఆరుబయలు, as ~ *lunch*, ఆరు బయటి భోజనము.

alg|a, n. (pl. ~ *ae*,) సముద్రపు నాచు లేదా గడ్డి, పాచి, శైవలము. ~ AL, ~ OID, ~ ologicAL, aa., ~ IST, ~ OLOGIST, ~ OLOGY, nn.

algebr|a, n. బీజగణితము, సార్వత్రిక సంకేతముల ద్వారా సంఖ్యలకును పరిమాణములకునుగల ధర్మముల పరిశీలన; *quadruple* ~ *a*, చతుష్కగణితము, quaternions. ~ aIC (AL) aa., ~ aicalLY[2] adv., ~ (a)IST nn.

algid, a. చలి, శీతము, esp. మలేరియా జ్వరములో చలి వణికించు దశ. algidITY n.

algorism, n. అరబ్బుల (దశాంశ) సంకేత పద్ధతి; *cipher in* ~, 0, సున్న, శూన్యాంకము, నామమాత్ర సంఖ్య.

alguazil, n. స్పెయిన్ దేశములో వారంట్ అధికారి లేదా సార్జంట్.

algum, n. బైబిల్‌లో చెప్పబడిన ఒక వృక్షము, మంచిగంధపు జాతికి చెందినది కావచ్చును.

Alhambra, n. స్పెయిన్ దేశపు గ్రెనడా నగరమునందలి మూర్ రాజుల (ఒక తెగ మునల్మానుల) ప్రాసాదము. alhambr-ESQUE a.

alias, adv. & n. (pl. ~ *es*). ఇతర సందర్భములలో (ఒక వ్యక్తిని పిలుచు మరొక పేరు, నామాంతరము), ఉరపు.

alibi, adv. & n. ఒకానొక సంఘటన జరిగినప్పుడు ఒకానొక వ్యక్తి వేరొక చోట నుండెననువాదము. *మిష, వంక, సాకు (colloq.).

alicyclic, a. (chem.). ఏలిఫాటిక్ మరియు సైక్లిక్ సంయోగముల లక్షణములు రెంటిని కలిగిఉండునట్టి.

alidade, -ad, n. astrolabe, quadrant మొ. చూపు సూచిక, ఈ పరికరముల గమనమును గుర్తించు వర్తుల సూచిక, వృత్తచాపము మీద గుర్తింపబడిన డిగ్రీలు, నిమ్నోన్నతములను గుర్తించు సర్వే యంత్రములోని సూచిక లేక పట్టిక, మిట్టపల్లములు కొలుచు దూరదర్శిని, సర్వే పరికరము.

alien[1], a. & n. **1.** సొంతముకాని; విదేశీయమైన, విదేశీయ ప్రభుత్వమునకు వశవర్తియై ఉన్న; విలక్షణమైన, విరుద్ధమైన. **2.** పరాయివాడు; నైసర్గికమైన హక్కులు సంక్రమించని విదేశీయవ్యక్తి, అన్యదేశీయుడు; వేరుచేయబడినవాడు; (Law) ~ *-friend, -enemy*, నివాస దేశమునకు స్నేహితుడైన, శత్రువైన విదేశీయుడు. ~ ISM(2) n., మానసిక వ్యాధుల పరిశీలన-చికిత్స. ~ IST n.

alien[2], v. t. (Poet.) వేరుచేయు; (Law) యాజమాన్యమును ఇతరులకప్పగించు, అన్యాక్రాంతముచేయు. ~ ABLE a., aBILITY n.

alienat|e, v. t. వేరుచేయు, పరాయివానిని చేయు; యాజమాన్యము ఇతరులకు బదిలీ చేయు; త్రిప్పివేయు, మళ్లించు; ~ OR n.

alienation, n. వేర్పాటు వృత్తి, శాత్రవీకరణము; ఆస్తి బదలాయింపు, పరాధీనముచేయుట; ప్రయోజనాంతరమునకు మళ్లించు, ఉద్దిష్ట ప్రయోజనమునుండి మరలించు; (*mental*) ~, ఉన్మాదము, చిత్తవైకల్యము.

alienee, n. ఆస్తి బదలాయింపును పొందినవాడు, ఆస్తి అధీనము చేయబడిన వ్యక్తి.

aliform, a. రెక్క ఆకారములోఉన్న.

alight[1], v.i. (గుర్రము మీదినుండి) దిగు, (వాహనములోనుండి) దిగివచ్చు; కుదుటబడు, ఆకాశమునుండి భూమికి అవరోహణము చేయు.

alight[2], a. ప్రజ్వలింప చేయబడిన; నిప్పంటుకొన్న; మంటల రథీనమైన.

align, aline, v.t. & i. ఒక వరుసలో ఉంచు, పెట్టు; ఏకపంక్తిలోనికి తెచ్చు; esp. మూడు, నాలుగు బిందువులను సమరేఖలోనికి తెచ్చు, as ~ *the sights* (of rifle) & *bull's-eye*, తుపాకీ గురిని లక్ష్యముతో (గవాక్షముతో) సమరేఖలో పెట్టుము; (intr.) ఒక వరుసగా నిలబడు (సైనికులు). ~ MENT n.

alike, pred. a. & adv. సదృశము, ఏకరీతి, తుల్యమైన; (adv.) సదృశముగా, తత్తుల్యముగా.

aliment, n. ఆహారము; (fig.) ఆధారము, మనస్సునకు పుష్టి చేకూర్చునది. alimentAL a., alimentalLY[2] adv.

alimentary, a. పోషకమయిన, పుష్టిదాయకము; ఆహారముగా పనిచేయు, పోషకధర్మములు కలిగియుండు, as ~ *canal*, అన్నవాహిక లేదా ఆహారనాళిక; పోషణము సమకూర్చునట్టి.

alimentation, n. పోషణము; సంరక్షణము, భరణము, మనోవర్తి (మనువృత్తికి).

alimony, n. పోషణము; ఉపజీవిక; కొన్ని కారణములచే భార్యాభర్తలు విడిపోయి

నప్పుడు భర్త ఆస్తిలోనుండి భార్యకు ఇవ్వ వలసిన భరణము, భుక్తిధనము,జీవనాధారము.

aliped, a. & n. **1.** రెక్కలవంటి పాదములు గలది. **2.** n. ~ animal, c. g. గబ్బిలము.

aliphatic, a. (chem.). క్రొవ్వు సంబంధమైన (కొన్ని కర్బన సంయోగపదార్థములకు వాడు విశేషము).

aliquot, a. & n. ~ *(part)*, ఒక పూర్ణాంక ములో సమాకలనీయతగల సంఖ్య లేదా భాగము, నిశ్శేషముగా భాగించు సంఖ్య,సమా కలనీయమైన కారణాంకము.

-ality, compd. noun-suf. = గుణము, లేదా దానికి ఉదాహరణము, as *generality*, జన సామాన్యము, జనత.

alive, adv. & pred. a. సజీవముగా, జీవించు చున్న; ఒకానొక (భావము మొ. వానిని) పూర్తిగా ఎరిగియున్న, ప్రభావమునకు లోనగు; హుషారుగా, చురుకుగా, as(colloq.) *look* ~, చురుకుగా ఉండుము; నిండి ఉండు, as *river~with boats*, పడవల గుంపుతో నది నిండిఉన్నది; *any man~*, బ్రతికి ఉన్నవాడెవ డును, *man~*! (colloq. వాక్యపూరకము.).

alizarin, n. చిరువేరువంటి ఎర్రని పదార్థము, ఎర్రని ద్రవ్యము, మాంజిష్ఠ వర్ణము.

alkahest, n. అన్ని పదార్థములను కరగించు నదిగా రసవాదులు ఊహించిన ద్రావణి.

alkalescent, a. & n. ప్రారంభములో లేదా స్వల్పముగా క్షారముండు (పదార్థము). ~ ENCE, ~ ENCY, nn.

alkali, n. (pl. ~ *s*, ~ *es*). (Chem.) ఇవి కొన్ని మిశ్రమ ద్రవ్యములు. వీనిని క్షారము (bases) అని వ్యవహరింతురు. వీనిలో సోడా (soda), పొటాష్ ((potash), అమోనియా (ammonia) లు చేరియుండును. ఇవి నీటిలో సులభముగా కరుగును. ఇవి చాలా తీవ్రమగు ఘాటైన లక్షణములు కల్గియుండుటచే, ఇతర ద్రవ్యములను మార్చుటయు, కరిగించివేయు టయు కావింపగలవు, బలమైన ఆమ్లములను మార్చివేయగలవు. vegetable yellow ను బూడిద రంగుగాను, ఎరుపును నీలిరంగుగను, గాఢమైన ఎరుపును ఆకుపచ్చగను మార్చ గలవు; (Commerc.) కాస్టిక్ సోడా (caustic soda), కాస్టిక్ పొటాష్ (caustic potash), ఇతర క్షారపదార్థములు.. ~ fIABLE a., ~ FY v.t.

alkalimetry, n. క్షారముల దార్ఢ్యమును కొలుచుట.

alkaline, a. క్షారములకు సంబంధించిన, క్షార లక్షణములు గల; ~ *metals*, వీని యొక్క hydroxide లు క్షారములు.

alkaloid, n. ఆల్కలాయిడ్. **alkaloidAL** a.

alkanet, n. ఎరుపు అద్దకపురంగు (లభించు) వేళ్ళు గల మొక్క.

all, a., n., & adv. **1.** adj. (w. noun etc. expressed or understood). ఏదైన వస్తువు యొక్క మొత్తము, రాశి లేదా విస్తృతి; as ~ *day*, ~ *England*, ~ *his life*, & ~ *that, take it* ~, ~ *whom I saw*, దిన మంతయు, ఇంగ్లండు అంతయు, జీవిత మంతయు, అది అంతయు,అంతా తీసికొనుము, నేను చూచిన వారందరిని;అన్నింటికి హెచ్చైన ~ *speed*, పూర్తి వేగముతో; (w.pl.) మొత్త మందరును లేదా మొత్తమన్నియును, ~ *men*, ~ *the others*, ఇతరులందరు; ~ *kind(s)* of, every kind of, అన్ని రకము లైన, అన్ని విధములైన; ఏదైనను, any whatever, as *renounce* ~ *connexion*, అన్ని సంబంధములు తెంపు చేసుకొనుట; ~ the TIME[1]; ~ *-time high*, (*low*), ఎల్లప్పటికంటె హెచ్చు, (తగ్గు). **2.** n. అంద రును, as ~ *were agreed*, అందరు కూడా ఏకీభావముతో ఉన్నారు; (ఆటలలో జయము సంపాదించునప్పుడు) ఇరు పక్షముల వారికిన్ని, for both sides, (*the score was two* ~; *love* ~, ఇరు పక్షముల వారు రెండు పాయింట్లు సంపాదించినారు, ఏమియులేదు); (w. *of*) మొత్తమందరు, ప్రతి ఒక్కరు, as ~ *of it*, ~ *of us*, అందంతయు, మేమంద రము; అంతయు, everything (*that is* ~; ~ *is lost*), అంతయు నష్టపడినది; సర్వ స్వము, one's whole property, as *he lost his* ~, అతడు తన సొత్తు నంతయు పోగొట్టు కొనినాడు; ~ *along of* (vulg.) ఆ కార ణముచే; ~ *but*, అది ఒక్కటి తక్క (used as adv.), as ~ *but impossible, he was* ~ *but drowned*, ఇంచుమించు అసాధ్యము, అతడు ఇంచుమించు మునిగిపోయినాడు; ~ *in*, అన్నిటిని చేర్చి, as ~ *-in wrestling*, unrestricted style, సంపూర్ణమైన లేదా నిర్బంధములేమీ లేని కుస్తీ; ~ *in* ~, అన్నింటికంటె హెచ్చైన ప్రాముఖ్యము; ~ *one*, అంతా ఒక్కటే, as *it is* ~ *one to me*; ~ *-up*, (విమానమునకు సంబంధించి) ప్రయాణించుచున్నప్పుడు, విమాన యంత్రము యొక్క మొత్తము బరువు, విమాన చోద కులు, ప్రయాణికులు, సామాను వగైరా అన్నియు కలుపుకొని; ~ *very fine* or *well*, colloq. formula of dissatisfacion, వాడుక మాటలలో అసంతృప్తి ప్రకటించు విధము, as ~ *very fine, but I shall stand it no longer*, అది అంతా బాగుగానే ఉన్నది కాని నేను దానిని భరించలేను; *at* ~, in any way, ఏ విధముగాను, as *not at* ~, ఎంత మాత్రమును కాదు, *did you speak at* ~? (విరుద్ధమగు సమాధానము కోరి నప్పుడే ఇట్టి ప్రశ్న వేయబడును) నీవు కొంచ మైన మాట్లాడితివా ?; *in* ~, మొత్తము సంఖ్య; *one &* ~, ~ *& some* (arch.), అందరు, కొందరు (మాత్రము); ~ *& sundry*, అందరు; ~ individually & collectively, అందరు వ్యక్తిగతముగను, సామూహి కముగాను. **3.** adv. Wholly,quite, పూర్తిగ, as *dressed* ~(orig. an adj.) *in white*, పూర్తిగ తెల్లని దుస్తులు ధరించిన; ~ *covered with mud*, ~ *the better*, ~ *at once*, పూర్తిగ మట్టితో కప్పబడి,ఇంకామంచిది, అకస్మాత్తుగ, తలవని తలంపుగ; ~ *too soon*, ఆకస్మికముగ, అతిశీఘ్రముగ; *All Blacks* (colloq.),న్యూజిలాండు రగ్బీ, ఫుట్ బాల్ అంతర్జాతీయ క్రీడాకారుల సంఘము లేదా జట్టు; ~ *-clear*, (ముఖ్యముగా) శత్రు విమానములనుండి ప్రమాదము తొలగి పోయినదని తెల్పుసూచన; * ~ *-fired* (sl.), సంపూర్ణముగ (అలసిపోవుట); ~ *in*, పూర్తిగ అలసిపోవుట; ~ *out*, involving ~ one's strength or resources, తన శక్తి సామర్థ్యములు (వినియోగ పరచుట), as *he was going* ~ *out*, at full speed, తన గరిష్ఠ వేగముతో ముందునకు పోవుట; ~ OVER; ~ *-overish* (colloq.), indisposed ~ over the body, దేహ మంతయు నొప్పులు, అస్వస్థత; ‖ ~ *-red*, (of cable, line etc.) అంతయు బ్రిటిష్ వారికి చెందినది; ~ *right*, (adv.) as desired, satisfactorily, మనము కోరినట్లుగ, సంతృప్తికరముగ, (*that's the man* ~ *right*), (pred. a.) ఆ మనుష్యుడతడే, క్షేమ ముగ, ఆరోగ్యముగ, మంచిస్థితిలో, సంతృప్తి కరముగ ఉన్నాడు; (sent.) I consent, ~ is well (అంతయు క్షేమముగ ఉన్నట్లు నేనం గీకరించుచున్నాను), (also iron. in threats,

వ్యంగ్యార్థమునందును, బెదరింపుగాను, as ~ *right! you shall repent this*, సరే కానిమ్ము. నీవిందులకు పశ్చాత్తాప పడగలవు); ~*-round* adj., అనేక శాఖలలో సామర్థ్యముగల, having ability in many departments, as *an ~-round sportsman*, అన్ని ఆటపాటలలో సమర్థుడు; ~ *-rounder*, n.; ~ *there* (colloq.), సరియైన మానసిక స్థితిలో, తన శక్తులనన్నిటిని స్వాధీనములో నుంచుకొని, sane, in one's senses, as *he is not quite ~there*, అతడు తన సంపూర్ణ స్మృతిలో లేడు; ~ *the same*: అంతా ఒకటే ఏమీ భేదములేదు, just the same, making no difference, (*it's ~ the same to me whether he comes or not*; *if it's ~ the same to you*, if you do not mind), అతడు వచ్చినను రాక పోయినను ఒకటే; నీవు లెక్క చేయకపోయినచో అంతా ఒకటే; in spite of this, notwithstanding, however, (అయినప్పటికి, *he was punished ~ the same*, in spite of extenuating circumstances etc., అతనికి అనుకూలమైన (నేరము యొక్క ఘాతుకతను తగ్గించునట్టి పరిస్థితులున్నను) అతడు శిక్షింపబడెను; ~ *the same, I wish you had not done it*, ఏమయినాసరే నీవు ఆ పని చేయకుండ ఉండవలసినదని నా భావము); 4. combb. *All-father*, Odin, God, సర్వపిత, పరమేశ్వరుడు; *All Fools' Day*, (ఒకటవ ఏప్రిలు); *All Hallows* (arch.), *All Saints' Day*, అందరు Saints గౌరవార్థము ఉత్సవము, (ఒకటవ నవంబరు); *All Souls' Day*, చనిపోయిన యథార్థ క్రైస్తవుల ఆత్మశాంతి కొరకేర్పడిన దివసము, (రెండవ నవంబరు). All అను పదము చాలా విశేషణముల ముందు వాడబడును, as ~ *-bountiful*, ~ *-righteous*, ~ *-sufficient*, మిక్కిలి ఉదారము, మిక్కిలి ధార్మికము, మిక్కిలి సంపూర్ణము, esp. to parti., ~*-sufficing*, ~ *-seeing*, ~ *- knowing*, సర్వసంపూర్ణము, సర్వదర్శకము, సర్వవేత్తృకము.

Allah, n. మహమ్మదీయుల వ్యవహారములో భగవంతుని నామము.

allay, v. t. అణచివేయు; (నొప్పి మొ.) తగ్గించు; (ఆనందము మొ.) మందగింపజేయు.

allegation, n. ఆరోపణ, ఆపాదన (esp. రుజువు కాని సందర్భములో).

alleg|e, v. t. గట్టిగా చెప్పు; ఏదైన ఒక పనికి వాదముగను, హేతువుగాను చూపు. ~ ed a., ~ edLY^2 adv, (ఏదైన ఒక పని చేసిన వాడు తనకందులకు బాధ్యత లేదని వాదించు సందర్భములో వాడుక).

allegiance, n. ఉన్నతాధికారము, లేదా ప్రభుత్వము పట్ల పాలితుడు చూపవలసిన కర్తవ్య పాలనము; విధేయత (lit. & fig.).

allegoric, a. అన్యార్థప్రతిపాదకమైన విషయ వర్ణనకు సంబంధించి, వ్యంగ్యార్థకమగు కథ వంటి, ~AL a., ~ alLY^2 adv.

allegor|ize,-ise, v. t. & i. వ్యంగ్య కథవలె భావించు; అట్టి కథలు కూర్చుట. ~ IST n.

allegory, n. ఏదైన సమాన భావసూచకమగు ఒక విషయమును మనస్సులో పెట్టుకొని, దానిని మరొక విధముగ వర్ణించుట, రెండర్థముల కథ (పంచతంత్ర కథల వంటిది); చిహ్నము, ప్రతీక.

allegretto, adv. (mus.). కొంతవరకు చురుకుగా, ద్రుతగతిలో. [It.]

allegro, a., adv., & n. (mus.). ఉల్లాసముగా, ద్రుతగతి, ఒక విధమైన దరువు.

alleluia, n. భగవంతుని స్తోత్రముచేయు గీతము; కీర్తన.

allemande, n. పెక్కు జర్మను నృత్యముల పేర్లు; గ్రామీణ నాట్యభంగిమ.

allergy, n. (med.). ఒక మందు మొదటిసారి వాడి లేదా మొదటిసారి టీకాలు వేసి అటు తరువాత మరొకసారి అదేమందు వాడినప్పుడు గాని టీకాలు వేసినప్పుడు గాని అన్యవిధముగ సంభవించు ప్రతిచర్య, (ఇంతకంటె ఎక్కువగా వాడుకలో ఉన్న అర్థము) కీటకములు కుట్టుట కాని, ఆహార పదార్థములకు సంబంధించి కాని, పూల పుప్పొడుల సంబంధముగా కాని సరిపడని శరీరతత్వములు. **allergIC** a., సంవేదన శీలతకు సంబంధించిన లేదా సంవేదన శీలముగల, (colloq.) సున్నితమైన, esp. శరీరతత్వమునకు సరిపడని.

allevi|ate, v. t. ఉపశమింపజేయు, తగ్గించు, ~ATION, ~ atOR, nn., ~atIVE, ~ atORY, aa.

alley, n. (pl. ~ *s*). నడవ, త్రోవ. esp. ఒక ఉద్యానములో కాని తోటలో కాని; ఇరుకు వీధి; *blind* ~, రెండవకొన మూసియున్నసందు, Nine pins అను ఆట ఆడు ఆవరణ.

Alleynian, n. Dulwich College సభ్యుడు.

All-hallow(s), n. స్వర్గమందలి Saints అందరు, as *All hallows' day*, *Allhallowmass*, ఆ దివసమునాటి ప్రార్థనా క్రమము.

alliaceous, a. ఉల్లి, వెల్లుల్లితో సహా *Allium* ప్రజాతికి సంబంధించిన; వానియొక్క వాసన, రుచికల్గిన పదార్థములకు సంబంధించిన.

alliance, n. వివాహము వలన ఏర్పడిన సంబంధము, బాంధవ్యము (esp. కొన్ని రాజ్యముల) కలయిక లేదా సమ్మేళన రాజ్యము, రాజ్యకూటమి; స్వభావములో కాని గుణములలో కాని ఏకీభావము; (Bot.) బాంధవ్యము గల కుటుంబముల సమూహము.

alligator, n. అమెరికాలో కానవచ్చునట్టిగు మొసలి కుటుంబమునకు సంబంధించిన saurian సరీసృపముల ప్రజాతి; ఒక సరీసృపము; other large American saurians, బృహత్ప్రమాణము గల ఇతర saurians; ~ *apple, pear*, W. Indian ఫలజాతులు; ~ *tortoise*, టకటకమను ధ్వని చేయు తాబేలు.

alliterat|e, v. i. ఒకే అక్షరముతో కాని ధ్వనితో కాని మొదలగు(పదముల నుపయోగించు). ~ IVE a., ~ IVELY^2 adv.

alliteration, n. వృత్త్యనుప్రాసము, ఒండొంటితో దగ్గర సంబంధముగల అక్షరములతో లేదా ధ్వనులతో ప్రారంభించుట (esp. ట్యూటానిక్ కవితలో, ఊనిక గల అక్షరములు).

allo-, comb. form of GK *allos* other (ఇతర అను అర్థమిచ్చు రూపము).

alloc|ate, v. t. (వ్యక్తికి కాని, వస్తువునకు కాని) ప్రత్యేకించి యుంచు; నిర్దేశించు, కేటాయించు, స్థాన నిర్దేశముచేయు. ~ ABLE a., ~ ATION n.

allocution, n. లాంఛన ప్రాయమైన ప్రబోధోపన్యాసము, ఉద్బోధక ప్రసంగము. (esp. Pope. చే ఒసగబడునట్టిది).

al(l)odi|um, n. సర్వస్వామ్యములు గలభూమి. ఇందు మరెవ్వరిని తన ఉన్నతాధికారిగ అంగీకరింపవలసినవసరము లేదు (opp. to *feudum*). ~AL a., ~alLY^2 adv., ~ alISM, ~ alIST, nn.

allogamy, n. (bot.). పరపరాగ సంపర్కము, పరఫలదీకరణము.

allopath|y, n. రోగ లక్షణమునకు విరుద్ధ లక్షణముగల ఔషధమును వాడి రోగ నివారణము కావించు వైద్యవిధానము (హోమియోపా

పతి విధానమునకు విరుద్ధము).allopathIC a., allopathICALLY adv., ~ IST n.

allophylian, a.&n. ఆర్యన్, సెమిటిక్ భాషలకు చెందని (భాష మాతృభాషగా కలవాడు).

allot, v. t. విభాగించు, పంచు; కేటాయించు.

allotheism, n. విచిత్రమైన దేవతల ఆరాధన.

allotment, n. కేటాయింపు, వంతులు వేయుట; దైవప్రాప్తము, ఒకనికియబడిన వాటా; ‖ ఒకనికి వ్యవసాయము నిమిత్తము ప్రత్యేకింపబడిన భూమిలో చిన్న ఖండము.

allotrop|y, n. మౌలిక పదార్థము మారకుండ జరుగు భౌతిక లక్షణముల మార్పు. **allotropIC(AL)** aa., **allotropicalLY**² adv., ~ ISM n.

allottee, n. (ఆస్తి మొ. వానికి సంబంధించి) భాగమును పొందిన వ్యక్తి.

allow, v. t. & i. అంగీకరించు, అనుమతించు; (refl.) తనకు తానధికార మిచ్చుకొను; (intr.) ఒప్పుకొను; (నిర్ణీత సమయములలో కొంత ధనము) ఇచ్చు, as ~ *him £200 a year*, అతనికి సాలుకు 200 పౌండ్లు ధనమిచ్చు; ఏదైన ఒక కారణము వలన (ఒకని) ఆదాయమును హెచ్చించు, తగ్గించు; ~ *for*, ఒక విషయమును సమాలోచనమునకు గైకొను, ఏదైన ఒక నిష్పత్తిలో హెచ్చుచేయు లేదా తగ్గించు; ~ *me* (సేవా సంసిద్ధతనువ్యక్తము చేయునప్పుడు అనుమతించవలసినదని కోరుట, దీని అర్థము నాకీ జీతము నీయవలసినదని). ~ ABLE a., ~ abLY² adv.; edLY² adv.

allowance¹, n. అనుమతి; సహనము; పరిమితమగు భాగము, ద్రవ్యము, ముఖ్యముగా డబ్బు లేదా ఆహారము; తగ్గింపు, మినహాయింపు, బత్తెము, భరణము; *make ~ for*, ఏదైన ఒక లోపమును భర్తీచేయు లేదా అంగీకరించు.

allowance², v. t. ఒకనికి బత్తెమిచ్చుట, పరిమితముగా ఒక వస్తువును ఇతరులకు సరఫరా చేయుట.

alloy¹, n. ప్రామాణికమైన నాణ్యము (గల బంగారము, వెండి); తక్కువ తరగతి లోహముల మిశ్రము, esp. బంగారము లేదా వెండితో (fig.); లోహముల సమ్మేళనము.

alloy², v. t. తక్కువ తరగతి లోహముతో కలుపు; (లోహములు) మిశ్రముచేయు; హీనపరచు; స్థాయి తగ్గించు, మితపరచు.

allseed, n. బహు బీజముల నుత్పత్తి చేయు పెక్కు మొక్కలు.

allspice, n. Jamaica pepper, ఒకానొక వృక్షము తాలూకు పండ్లు, ఎండు వాటిని ఉపయోగింతురు, పరిమళ భరితములు, వీటి యందు దాల్చిన (చెక్క), లవంగములు, మున్నగు సుగంధ ద్రవ్యముల సువాసన కలిసి ఉండునని చెప్పుదురు; సువాసననిచ్చునట్టి ఇతరములైన మొక్కలు, as *Carolina* ~, *Japan* ~, *wild* ~.

allude, v. i. వ్యంగ్యముగా సూచించు, పరోక్షముగా సూచించు: (improp.) ~*to*, ఉద్దేశించు.

allure, v. t. & n. ఆశగొల్పు, ఆకర్షించు, తనవైపు త్రిప్పుకొను (ఒక మనుష్యుడు, ప్రదేశము, నడవడినుండి); మరులు గొల్పు, ఆకర్షణ గొల్పు; (n.) ఆకర్షణ, మాయ. ~ MENT n.

allusion, n. చాటుగ, పరోక్షముగ, వ్యంగ్యముగ ఉదాహరించుట, పూర్వవృత్తమును సూచించుట.

allusive, a. పూర్వవిషయముల సూచించెడి, పూర్వవిషయములతో నిండియుండు; (Her.) ~ (canting) *arms*, ఏదైన ఒక వంశము వారి ప్రత్యేక గుర్తులు కల. ~ LY² adv., ~ NESS n.

alluvion, n. సముద్రము, నది మున్నగునవి ఒడ్డుకు కొట్టుకొనుట; వరద; వరద వలన దిగబెట్టబడిన భూమి, సంద్రపు వగ్గరా; (Law) నీటి ప్రవాహము వలన ఏర్పడిన క్రొత్త భూమి.

alluvi|um, n. (pl. ~ *a*, ~ *ums*). వరదకు కొట్టుకొనివచ్చిన మట్టి ఇసుక మొదలైనవి. ~ AL a.

ally¹, v.t. కలుపు, ఒక ప్రత్యేకమగు ఉద్దేశముతో జతపరచు (esp. ఇతర రాజ్యములతో వివాహసంబంధము లేర్పరుచుకొను); (వస్తువుల విషయములో) సంబంధముగల, కూడికగల, మిత్రమైన.

ally², n. ఇంకొక వ్యక్తితో సంబంధము గల వ్యక్తి లేదా ఇంకొక సంబంధముగల రాజ్యము మొ.

ally³, ***alley**, n. ఆడుటకు ఉపయోగించునట్టి ఒక ప్రత్యేకపు చలువరాయి.

alma(h), n. ఈజిప్టు దేశపు ఆటకత్తె.

almagest, n. టాలమీచే వ్రాయబడిన విఖ్యాత ఖగోళశాస్త్ర గ్రంథము;జ్యోతిశ్శాస్త్రము,రసవాదమునకు సంబంధించిన ఇతరగ్రంథములు.

Alma Mater, n. విశ్వవిద్యాలయములు, పాఠశాలలు - వీనిని గూర్చి వాడునట్టి పదము.

almanac, -ack, n. సంవత్సరములో నెలలు, దినములు మున్నగునవి సూచించునట్టియు, ఇతర ఖగోళశాస్త్ర విషయములను తెల్పునట్టియు పుస్తకము, పంచాంగము.

almandine, n. వంగపండు రంగు గల కెంపు రాయి; గాఢమైన రంగు గల వజ్రము.

almighty, a. & adv. సర్వశక్తిమంతుడైన, esp. *A~ God*, సర్వశక్తిమంతుడైన పరమేశ్వరుడు, *the A* ~; (sl.) great, (adv.) exceedingly, అత్యధికముగ. **almightiNESS** n.

almirah, n. (Anglo-Ind.).దుస్తులు పెట్టుకొను స్థలము, ఒక చోటినుండి ఒక చోటునకు మార్చుటకు వీలైన బీరువా.

almond, n. బాదముకాయ, బాదముపప్పు (*sweet, bitter*, ~), ఇంగ్లండులో ఈకాయ plum and peach అను పండ్లకు సంబంధించి యుండును; anything ~-shaped, బాదము కాయవలె ఉన్న ఏదైన వస్తువు.

almoner, n. దానములు పంచిఇచ్చునట్టి అధికారి; *Hereditary Grand A~*, *Lord High A~*, (గ్రేట్ బ్రిటన్ రాజభవనమున వీరిద్దరును ఉద్యోగులు); ఏదైన ఒక ఆస్పత్రికి సంబంధించి వైద్య-సాంఘిక విధుల నిర్వర్తించువాడు.

almost, adv. ఇంచుమించు,రమారమి,as *his~ impudence*, పొగరుబోతుదనముతో సమానమైన అతని గుణము.

alms, n. (usu. as sing.). పేదవాండ్రకు దానపూర్వకముగ ఇచ్చు సహాయము, బిచ్చము; ~ *-folk*, *almsman*, దానధర్మములను యాచించి జీవించువారు; ~*-giving*, దానమిచ్చుట; ~ *-house*, ‖ ఇది పేదవాండ్రను ఆదరించుటకై దానధర్మములచే స్థాపింపబడిన గృహము.

almug, see ALGUM.

aloe, n. కలబంద (pl.); దీని పువ్వులు గట్టిగ మేకుల వలె నుండును, దీని రసము మిక్కిలి చేదుగను, విరేచనకారిగను ఉండును; ఇతరములైన మొక్కలు, as *American* ~, Agave.

aloetic, a. & n. (Medicine) కలబందతో కూడిన.

aloft, adv. & pred. a. చాల ఎత్తున, ఎత్తుగా, (lit. & fig.); పైకి.

alone, pred. a. & adv. ఒంటరి; (అభిప్రాయములు మొ. వానికి సంబంధించి) ఒంటిగా

నిలచు, LET, *leave*, ~, కలుగజేసికొనకుండ దానంతట దానిని విడచిపెట్టుట; (adv.) ఒంటరిగ, ఏకాకిగ.

along, adv. & prep. ఒక కొననుండి వేరొక కొనకు; పొడుగున ఏ భాగములోనుండి యైనా; ముందునకు, *get* ~, ముందునకు పోవుట; ~ *with*, ఒకరితో కలసి, ఒకరి సాహచర్యములో; *all*~, ఆకాలమంత పొడుగున; (*all*) ~ *of* (vulg.), ఆ కారణము వలన; ‖ ~ *-ships*, ముందు వెనుకలు అదుపులో ఉంచిన; ~ *-shore*, ~ by the shore, ~ & on the shore; ~ *side*, ఓడ ప్రక్కకు సమీపముగ; ~ *side of*, ప్రక్క ప్రక్కలనే (lit. & fig.).

aloof, adv. & pred. a. దూరముగ, వేరుగ (lit. & fig.), as *stand, keep, hold* ~, దూరముగ నిలువబడి ఉండుట; (Naut.) గాలి వైపు దూరముగ పోవుట, as *spring* ~ (cf. LUFF). ~ NESS n.

alopecia, n. (med.). బట్టతల కల్గియుండుట.

aloud, adv. బిగ్గరగ; గుసగుసలు కాని పద్ధతిగ; (colloq.) కానవచ్చునట్లుగ, as *reeks* ~, బహిరంగముగ దుర్వాసన గల.

alow, adv. (naut.). పడవ యొక్క లోపలి భాగములో, లోపలి భాగములోనికి.

alp, n. పర్వతశిఖరము; (స్విట్జర్లాండ్‌లో) పర్వతపార్శ్వములోని పచ్చని పచ్చిక బయలు; *Alps* (ఆల్ప్స్ పర్వతములు). యూరప్‌లోని ఇటలీని, ఫ్రాన్సును వేరుపరచు పర్వత శ్రేణి.

alpaca, n. పెరూ బొలీవియాలలోని ఒంటెజాతి జంతువు; దాని బొచ్చు; అట్టి బొచ్చుతో నేసిన వస్త్రము.

alpenstock, n. పర్వతారోహణములో వాడు పొడుగైన ముల్లుకర్ర.

alpha, n. గ్రీకువర్ణమాలలోని మొదటి అక్షరము A; *A* ~ *and Omega*, మొదలు, చివర; (Astron.) నక్షత్రరాశిలో ముఖ్యమైనట్టిది; ~*particles, rays*, రేడియోధార్మిక పదార్థములనుండి వెల్వడు helium కేంద్రకములు (ఆదిలో వీనిని కిరణములని భావించిరి); ~ *plus*, అత్యంత శ్రేష్ఠమైన.

alphabet, n. ఒక భాషలో వాడబడు వర్ణసమామ్నాయము; మౌలికాంశములు, వర్ణమాల. alphabetIC a.

alphabetical, a. వర్ణమాలకు సంబంధించిన, as ~ *order*, వర్ణమాలాక్రమము. ~LY² adv.

Alpine, a. & n. ఆల్ప్స్ యొక్క లేదా ఏదైన ఎత్తైన పర్వతములయొక్క; (n.) ~ plant ఈ పర్వతపు మొక్క.

Alpinist, n. పర్వతారోహకుడు, ఆల్ప్స్ పర్వతము ఎక్కువాడు.

already, adv. ముందుగనే; ఇంతకుముందు, ఈపాటికి, ఇంత శీఘ్రముగ.

Alsatia, **Alsace**, nn. రైన్ నదికి పశ్చిమమున నున్న రాష్ట్రము, దీనిని 1919 లో జర్మనీవారు ఫ్రాన్సు దేశమునకు తిరిగి ఇచ్చిరి; లండన్ నగరములోని White Friars అను ఒక పేట, శాసనవిరుద్ధముగ ప్రవర్తించువారికి ఒకప్పుడది కేంద్రము. ~ AN a.; ~ *an* (*wolf-hound*), ఒక జాతి కుక్క.

alsike, n. పశువుల మేతకు పనికివచ్చు ఒక రకపు మొక్క.

also, adv. మరియు, కూడ, సైతము; ~ *-ran* n., పందెములో మొదటి మూడు స్థానములలో గెలువని గుర్రము, విశిష్ట స్థానము సాధింపలేని వ్యక్తి.

alt, n. (Mus.) ఉచ్చస్వరము, తారస్థాయి, esp. *in* ~, ఉచ్చస్వరముతో; (fig.) *in* ~, అమితోత్సాహముతో, పరవశమైన మనస్సుతో; ~ *-horn*, ఇత్తడితో చేసిన sax-horn రకపు ఊదుడు వాద్యము.

altar, n. (చర్చిలో) దేవతలకు సమర్పించు వానిని ఉంచుట కేర్పరచిన పీట; పూజాపీఠము, దైవపీఠము, ఉపదేశ పీఠము; Communion Table; *lead to the* ~, వివాహము చేసికొనుట; ~*-cloth*, (prop.) communion లేదా Mass సందర్భమున దైవపీఠము వద్ద ఉపయోగించునది, (loosely) ముందు భాగమున సిల్కు బట్టయో, అంతకన్న నగిషీ, నాణ్యములు కలదియో యగు వస్త్రము; ~*-piece*, దైవపీఠము వెనుక వ్రేలాడదీయు చిత్తరువుతో కూడిన తెరగుడ్డ.

altarwise, adv. దైవపీఠమువలె.

altazimuth, n. గ్రహనక్షత్రాదుల ఎత్తును, దిగంశను గుర్తించు సాధనము, ఉన్నతి.

alter, v.t. & i. స్వభావము, స్థితి మొ. వానిలో మార్పుతెచ్చు. ~ aBILITY, ~ ATION, nn., ~ ABLE a.

alterative, a. & n. మార్పుచెందు స్వభావము గల; మందు, ఆహారము జీర్ణమై పుష్టిని కల్గించు పద్ధతిలో చికిత్స.

alterc|ate, v.i. తీవ్రముగా వాదించు, జగడమాడు. ~ ATION n.

alter ego, n. బహిఃప్రాణము, ప్రాణమిత్రుడు. [L]

alternant, a. & n. ఒకటి విడచి ఒకటిగా సంభవించెడి, పర్యాయక్రమమున జరుగు; (Min.) గనులలో ఒకటి విడచి ఒకటిగా ఉండెడి పొరలకు సంబంధించిన; (n.) ~ quantity, పర్యాయముగ మారు మొత్తము.

alternate[1], a. & n. 1. (రెండు విధములగు విషయములలో లేదా వస్తువులలో) ఒక దాని గతి దాని తరువాత మరొకటి వచ్చునట్టి; (Biol.) ~ *generation* (by ~ processes, as first by budding, next by sexual reproduction), పర్యాయోత్పాదన, ఒకసారి మొగ్గతొడుగుట ద్వారాను, మరొకసారి లైంగిక ప్రత్యుత్పాదనము ద్వారాను పర్యాయక్రమముగ సాగు ప్రక్రియ, ఏకాంతర జీవిత దశలు; ~ *leaves, angles* (కొమ్మకు లేదా గీతకు ఇరువైపుల పర్యాయముగ నెలకొనుట). 2. n.* సహాయకము, ప్రత్యామ్నాయ వస్తువు. ~ LY² adv.

altern|ate[2], v. t. & i. (రెండు సమూహములను) పర్యాయముగా ఏర్పాటు చేయు, రచించు; రెండు వస్తువులలో ఒక దానిని మరొక దానితో వరుసగా మార్పుచేయు; ఒక దానికొకటి పర్యాయముగా వచ్చు, పర్యాయములు కలిగి సమగ్ర వస్తువు అగు; ఒక దాని గతి వస్తువులు మరియొక దానితో పర్యాయముగా కన్పించు. ~ ATION n.; ~ atOR n., పర్యాయముగా మారుసది, పర్యాయముగా విద్యుత్ప్రవాహమును ఇచ్చు డైనమో (క్రమ వ్యవధానముతో ప్రవాహపు దిశను వెనుకకు మరల్చును).

alternative, a. & n. 1. (రెండు వస్తువుల విషయములో) ఒకదాని కొరకటి ప్రత్యామ్నాయము. 2. n. రెండు వస్తువులలో ఏదైన ఒక దానిని ఎరుకొనుటకు అనుమతి; రెండు మార్గములలో ఏదైన ఒకటి, గత్యంతరము, పక్షాంతరము, as *I had no* (*other*) ~, నాకు మార్గాంతరము లేకపోయెను; సాధ్యమైన రెండు పద్ధతులలో ఒకటి. ~ LY² adv.

although, conj. అయినప్పటికిని.

altimeter, n. సముద్రపు మట్టమునుండి ఎత్తును చూపు వైమానిక పరికరము, ఉన్నతి మాపకము.

altitude, n. ఎత్తు; లోతు; (Geom.) నిలువు కొలత; సముద్ర మట్టము మీదినుండి ఉన్న ఎత్తు; (usu. in pl.) ఎత్తైన ప్రదేశము; (fig.) ఔన్నత్యము.

alto, n. (mus.). పురుష కంఠములోనిఅత్యుచ్చ స్థాయి, దానికి విరుద్ధమైనది; దాని సంగీత భాగము; అదే విధమైన స్థాయిలో ఉన్న స్త్రీ కంఠస్వరము; ~ *-clarinet, -trombone*, వీనిని పోలిన సంగీత వాద్యములు.

altogether, adv. & n. పూర్తిగ; మొత్తము మీద; (n.) *an* ~, మొత్తము; *the* ~, (colloq.), దిసమొల.

alto-relievo, n. (sculp.). ఉబ్బెత్తుగ ఉండు శిల్పము.

altru|ism, n. పరార్థ దృష్టి, నిస్స్వార్థత, పరహితత్వము, తన నడవడిలో ఇతరులయొడ చింత, సానుభూతిని ఒక లక్ష్యముగ ఉంచుకొనుట. ~ IST n., ~ istIC a., ~ istiCALLY adv. నిస్స్వార్థమగు పద్ధతిలో.

alum, n. పటిక, ఆ జాతి లవణము, అల్యూమినియమ్, పొటాషియమ్‌ల double sulphate, దీనిని కూడ కలుపుకొన్న లవణముల శ్రేణి; దీనితో సహా సంయోగపదార్థముల కుటుంబము; (Min.) నిజమైనట్టియు, నకిలీ తరహావియు అగు పటిక యొక్క వివిధమైన దేశీయ ద్రవ్యములు.

alumina, n. One of the earths, ఏకైకమైన అల్యూమినియం oxide.

aluminium, *aluminum, n. గాలికి త్రుప్పు పట్టని ఒక తెల్లని లోహము, ఈ లోహము తేలికగను, సులభముగను వంచుటకు వీలుగ ఉండును. దీనిని వివిధములగు పనిముట్లు చేయుటకును,మిశ్రలోహముగ వాడుదురు. ~ *bronze*, alloy of ~ & copper.

aluminous, a. పటిక వంటి, అల్యూమినము వంటి.

alumn|us, n. (pl. ~ *i*; fem. ~ *a*, pl. ~ *ae*). పూర్వవిద్యార్థి లేదా శిష్యుడు.

alveolate, a. తేనెపట్టు వలె చిన్న గదులు కల.

alveol|us, n. తేనెపట్టులోని గది వంటి చిన్న గూడు; కుహరము, దంతమూలము యొక్క స్థానము లేదా కుదురు. ~ AR[1] a.; conical chamber of a belemnite. ఇప్పుడు పూర్తిగ నశించిన ఒక తరహా చేపల దేహము లోని ఎముక. ఇది సూది వలె వాడి మొన కల్గియుండెడిది. ఈ ఎముక నిలువబడు స్థానము లేదా కుదురుపైన సూచింపబడినది.

always, adv. అన్ని కాలముల యందు, ఎల్ల వేళల యందు, అన్ని సందర్భముల యందును, (~ *excepting*, *provided*, etc., legal formulae). న్యాయసూత్రములలో తెలుపబడిన మినహాయింపులు కాక ఇతర సమయము లందు.

am, See BE.

amadavat, av-, n. భారతదేశమున కనిపించు పాటలు పాడునట్టి ఒక చిన్న పక్షి.

amadou, n. నిప్పు చేయుటకై జర్మనీ దేశమున వాడునట్టి ఒక రంజకము (అగ్గిపుల్ల వంటిది). ఇది కుక్కగొడుగునుండి తయారగును.

amah, n. (దక్షిణభారతమున పూర్వము) పిల్లలకు పాలిచ్చు దాది.

amain, adv. (arch., poet.). తీవ్రముగ; చాల శీఘ్రముగ, చాల తొందరగ.

amalgam, n. ఒక లోహము పాదరసముతో కలసినప్పుడు ఏర్పడిన మిశ్రమము;as *gold*~, రసస్వర్ణ మిశ్రమము; plastic mixture of any substances (also fig.). ఏ పదార్థముతోనైనను కలసియున్న ప్లాస్టిక్ మిశ్రణము.

amalgamate[1], a. సంలీనమైన; esp. భాషా విషయమున.

amalgam|ate[2], v.t. & i. (వర్గములు, సమాజములు, కంపెనీలు, భావములు మున్నగునవి) కలియు; ఏకమగు, ఏకీభవించు; (లోహములు) పాదరసముతో మిశ్రమగు. ~ ATION n., మిశ్రణమగుట, మిశ్రమమైనది. ~ ating or being ~ ated, సంయుక్త, రెండు కాని అంతకంటె ఎక్కువ కాని వ్యాపారసంస్థలు ఒకటిగా కలిసిపోవుట. ~atOR n., ~ atIVE a.

amanuensis, n. (pl. *-nses*). ఒకరు చెప్పుచుండగా విని వ్రాయువాడు లేదా ఒక వ్రాత ప్రతిని చూచి నకలు వ్రాయువాడు.

amarant(h), n. ఎప్పుడును వాడిపోనిదిగా ఊహకల్పితమైన ఒక పువ్వు (నందనవనము లోని పారిజాత పుష్పము వంటిది). Prince's feather & love-lies-bleeding మొ. వాని ప్రజాతి; ఊదావన్నె, నీలము కలసిన ఎరుపు రంగు. amarant(h)INE[1] a.

amaryllis, n. గడ్డ లేదా దుంప కల్గిన మొక్కల జాతులు.

amass, v.t. పోగుచేయు; (esp. సంపదలు) కూడబెట్టు.

amateur, n. ఏదైన ఒక అంశమునందభిరుచి గలవాడు; ఏదైన ఒక కళ మొదలైనవాటిని కాలక్షేపముగ ఆత్మానందము కొరకు అభ్యసించువాడు, ఔత్సాహికుడు. amateurISH a., amateurishLY[2] adv., amateurishNESS, amateurISM nn.

Amati, n. Cremona లోని *Amati* కుటుంబము నకు చెందిన వ్యక్తి నిర్మించిన violin, లేదా violoncello. (వయొలిన్ లేదా వయొలిన్ వంటి సంగీతసాధనము).

amative, a. ప్రణయశీలము గల, విషయాసక్తి గల. ~ NESS n.

amatol, n. అమోనియమ్ నైట్రేట్, TNT లతో తయారుచేసిన అధికశక్తి గల ప్రేలుడు పదార్థము.

amatory, a. ప్రణయమునకు లేదా కాముక ప్రణయమునకు సంబంధించిన. amatorIAL a.

amaur|osis, n. దృష్టిసంబంధమైన నాడికి కలిగిన జబ్బు వలన కొంతవరకు గాని పూర్తిగా కాని చూపు మందగించుట. ~ OTIC a.

amaz|e[1], v.t. ఆశ్చర్యముతో నింపు. ~ edLY[2], ~ ingLY[2], advv., ~ eMENT n.

amaze[2], n. (poet). = AMAZEMENT, ఆశ్చర్యము.

Amazon, n. కట్టుకథలలో కన్పించునట్టి సిథియా దేశమునకు చెందిన వీరనారీజాతి, స్త్రీయోధురాలు (lit. & fig.); మగటిమి గల స్త్రీ. AmazonIAN a.

ambages, n. pl. చుట్టు తిరుగుడు మార్గములు, డొంకతిరుగుడు మార్గములు.

amban, n. టిబెట్ స్థావరముగ దేశములో నుండెడి చీనా ఉద్యోగి.

ambassador, n. సర్వస్వతంత్రమగు ఒక దేశము కాని, రాజు కాని, మరొక దేశమునకు ఒక కార్యముపై పంపిన మంత్రి (usu. *A*~ *Extraordinary*); గొప్ప హోదా కల్గినట్టియు, ఇతర రాజ్యపు ప్రభువు లేదా దర్బారులో తన ప్రభువుకు ప్రాతినిధ్యము వహించునట్టియు ఒక మంత్రి. (*Ordinary*, *Resident*, A~; formerly *A*~ *Leger*); *A*~ *Plenipotentiary* (ఒడంబడికలు మొ వానిపై చేవ్రాలు చేయుటకు సంపూర్ణాధికారము గల) అధికారిక హోదా గల రాయబారి. ambassadorial a.

ambassadress, n. స్త్రీరాయబారి; రాయబారి భార్య.

amber, n. & a. 1. తృణమణి అను పసుపువన్నె రాయి. (ముఖ్యముగా ఇది దక్షిణబాల్టిక్ తీరమున లభించును); ~ *fauna*, *Flora*, దీనియందు లభించిన జంతువులు, వృక్షములు

శిలాజములు; ఎరుపు ఆకుపచ్చలకు మధ్యస్థ ముగ ఉండు రంగుగల రహదారి సంకేతము. 2. adj. తృణమణితో చేయబడిన, తృణమణి వర్ణము గల.

ambergris, n. ఉష్ణమండల ప్రాంత సముద్రములపై తేలుచు కానవచ్చునట్టి మైనము వంటి సుగంధ ద్రవ్యము, ఈ సుగంధ ద్రవ్యము కొన్ని తరహాల తిమింగిలముల ప్రేవులలో కూడ లభించును. దీనిని పూర్వము వంటకములలో కూడ వాడెడివారు. ఇప్పుడు సుగంధ ద్రవ్యములలో మాత్రము దీని నుపయోగించుచున్నారు.

ambidexter, a. & n. రెండు చేతులను సమానముగ ఉపయోగింపగల, రెండు విధములైన (వ్యవహారము). **ambidexterITY** n.

ambidext(e)rous, a. = prec. ~ LY[2] adv., ~ NESS n.

ambient, a. పరివేష్టించియున్న, చుట్టును వ్యాపించియున్న.

ambiguity, n. ద్వంద్వార్థత; ఒకటికి మించిన అర్థముల స్ఫురింపజేయుశక్తి గల పదప్రయోగము.

ambiguous, a. అస్పష్టము, రెండర్థములుగల; అనుమానమునకు తావిచ్చునట్టి, సందేహాత్మకమైన. ~ LY[2] adv., ~ NESS n.

ambit, n. సరిహద్దులు, పరిధి, వ్యాప్తి, విస్తృతి.

ambition, n. ప్రసిద్ధి కావలెనని గాఢమగు కోర్కె; ఇట్టి కోర్కె ఒక లక్ష్యముగ మారుట, దానిని పొందుట.

ambitious, a. కోర్కెతో నిండిన; లక్ష్యము ప్రకారముగ ఉండవలెనని, దానికనుగుణముగ పనిచేయవలెనని గాఢవాంఛ, as *an~ attempt*, గాఢవాంఛతో గూడిన యత్నము. ~ LY[2] adv., ~ NESS n.

ambival|ence, n. ఒకే లక్ష్యమునందు ఒకే కాలమున ఒక వ్యక్తియందు ప్రేమ ద్వేషము వంటి విరుద్ధ భావములు నెలకొనియుండుట. ~ ENT a.

amble[1], v.i. (గుర్రములు మొ. వానికి సంబంధించిన) ఒక ప్రక్కనున్న రెండుకాళ్ల నొకే మారు ఎత్తి నడచు; ఈ విధముగ చేయు గుఱ్ఱముపై స్వారిచేయు, నెమ్మదిగ స్వారి చేయు, మైతరహా గుఱ్ఱముపై (ఒయ్యారముగ) స్వారి చేయుచున్నట్లు కానవచ్చు.

amble[2], n. ఒయ్యారముగ పయనించు గుఱ్ఱపు నడక; నింపాదిగా పోవుట.

amblyl|opia, n. క్షీణించిన, నష్టము పాలైన కంటిచూపు. ~ opIC a. లోపభూయిష్ఠమగు దృష్టిగల.

ambo, n. (pl. ~ *s*, *nes*). ప్రాచీన కాలమున క్రైస్తవ దేవాలయములోని బోధనా పీఠము.

amboyna(wood), n. చక్కని ముద్రలు లేదా, చారలు గల ఆసియా ఖండపు చెట్టు యొక్క కలప.

ambrosia, n.(Myth.) దేవతల ఆహారము; మంచి వాసన గాని రుచి గాని గల ఏదైన పదార్థము; అమృతము; తేనెటీగల ఆహారము.

ambrosial, a. దివ్యమైన పరిమళముగల; దేవతా సంబంధమైన. ~ LY[2] adv.

ambry, aum-, n. (arch.). ఆహార సామగ్రి నిలువ చేయు గది; సామాను అర; క్రైస్తవ దేవాలయములో గోడలో అమర్చిన అలమారా వంటి ప్రదేశము.

ambs-ace, n. రెండు చుక్కలు, పాచికల ఆటలో అన్నిటికంటె చిన్న పందెము; దుర దృష్టము; పనికిమాలిన తనము, నిరర్థకత.

ambulance, n. సైన్యము వెనుక పోవు నట్టి సంచార వైద్యశాల; రోగులు, గాయపడిన వారిని తీసుకొని పోవుటకు ఒక శకటము.

ambulant, a. (path.). రోగులైన వారు ఎప్పుడు ఒకే విధముగ పడకపై పరుండకుండ దేహమును ఒక ప్రక్కనుండి వేరొక ప్రక్కకు మార్చుట, రోగికి ఒక విధమగు శారీరకమగు కదలిక ద్వారా చికిత్స చేయుట.

ambulatory, a. & n. 1. నడకకు సంబంధించిన; నడచుటకు అనుగుణముగ నున్న; కదల్చుటకు వీలైన, స్థావరము కాని. 2. n. నడచుటకు ప్రదేశము; పైకప్పుగల త్రోవ, మఠము (లోభాగము).

ambuscade[1], n. పొంచియుండుట.

ambuscade[2], v.t. & i. పొంచియుండు, దాగు; రహస్యముగనుండు, (శత్రువు కొరకు) వేచియుండుట.

ambush[1], n. సైనికుల దాచియుంచుట, అడవిలో దాగియున్న సైనికులు (సాధారణముగా) పొంచియుండుట; *make, lay, an ~, lie in~*, సైనికవర్గము దాగియుండుట.

ambush[2], v.t. & i. సైనికుల దాచియుంచు, (troops only in p.p.); వేచియుండు; పొంచియున్నవారు శత్రువుల నెదుర్కొను; (intr.) పొంచియుండు.

ame damnee, n. పనిముట్టు, గాఢవిశ్వాసియైన అనుచరుడు.

ameer, amir, n. సింధు, ఆఫ్ఘనిస్థానముల లోని వివిధ మహమ్మదీయ ప్రభువుల బిరుదు.

amelior|ate, v.t. & i. అభివృద్ధిచేయు, బాగుపరచు. ~ ATION, ~ atOR, nn., ~ atiVE a.

amen, int. తథాస్తు (క్రైస్తవులు ప్రార్థన చివర పలుకునట్టి పదము).

amen|able, a. (వ్యక్తులను సంబంధించి) చట్టము మొదలగువానికి లొంగియుండునట్టి; (వస్తువులకు సంబంధించి) పరీక్షకు లొంగి, లోబడియుండునట్టి, వశవర్తిగల, అనుకూలముగు ప్రతిచర్య చూపునట్టి. ~ aBILITY, ~ ableNESS nn., ~abLY[2] adv.

amend, v.i. & t. చెడుమార్గమును విడచి పెట్టు; (arch.) ఆరోగ్యము అభివృద్ధి చెందు; (న్యాయవివాదములకు సంబంధించిన పత్రములు, దస్తావేజు మొ.) లోని తప్పును సవరించు, (పార్లమెంటు ముందున్న ప్రతిపాదిత చట్టములో) ఉద్ఘాటించుచున్న మార్పులను కూర్చుటకై సవరణ రూపమైన ప్రతిపాదనలు ప్రవేశపెట్టు. ~ABLE a., ~MENT n.

amende honorable, n. బహిరంగముగా క్షమార్పణము, నష్టపరిహారము (ఇచ్చుట) [F].

amends, n. నిష్కృతి, పరిహారము, నష్టపరిహారము, as *make* ~; నష్టపరిహారము మొసంగుట, పరిహారము చేయుట.

amenity, n. (ప్రదేశములు, వ్యక్తులకు సంబంధించి ఆహ్లాదకరత్వము); (pl.) ఆహ్లాదకరమైన మార్గములు లేదా పద్ధతులు.

a mensa et toro, adv. సహపాత్ర భోజన పర శయ్యాశయన విధుల నుండి విడుదల, ఒక రకపు విడాకులు. [L]

amentia, n. దౌర్బల్యము, బుద్ధిమాంద్యము.

amentum, ament, n. ఒక రకపు పువ్వుల తీరు. **amentACEOUS, amentIFEROUS, amentIFORM**, aa. [L]

amerce, v. t. జుర్మానా వేయు; (loosely) శిక్షించు. **amercIABLE** a., ~MENT, **amerciaMENT**, nn.

American, a. & n. 1. అమెరికా ఖండము లేదా అమెరికా సంయుక్త రాష్ట్రములకు చెందిన; *~Beauty*, ఒక మిశ్రమ జాతి గులాబీ; ‖ ~ *cloth, leather*, మేజాపై పరచునట్టి తళుకుల బట్ట; ~ *organ*, ఒక వాద్య విశేషము, ఇందు గాలి ఊదుటకు తిత్తులుండవు. అందుకు మారుగా గాలిని

లోపలికి పీల్చుకొనినప్పుడు, తదనుగుణముగ, శబ్దము చేయు వాద్యపు మీటలుండును. 2. n. ఐరోపా జాతులకు చెంది, అమెరికాలో నివాసముగనుండు (వ్యక్తి); అమెరికా సంయుక్త రాష్ట్రముల పౌరుడు.

Americanism, n. పదము, భావము, పద బంధము-ఇవి అమెరికా రాష్ట్రములలో మాత్రము వ్యాప్తిలోనుండి, ఆ ప్రాంతమునకు మాత్రము చెంది యుండును. అమెరికా సంయుక్త రాష్ట్రముల యెడల ప్రేమానుబంధము, సానుభూతి.

Americanize, -ise, v.t. & i. అమెరికా రాష్ట్రపు పౌరునిగ చేయు; లక్షణములు మున్నగువానిలో అమెరికా నివాసి యగు, అమెరికావారి పదజాలము (నుడికారము) ఉపయోగించు.

americium, n. Radio-active transuranic metallic element,పరమాణు కేంద్రకవిచ్ఛిత్తి వలన ఏర్పడు రేడియోధార్మికశక్తి గల ఒక మూలపదార్థము.

ames-ace. See AMBS-ACE.

amethyst, n. ఒక జాతి మణి -ఎరుపు లేదా వంగపండు రంగు మణి, పద్మరాగమణి; *Oriental A~*, విరళముగా దొరకు వంగపండు రంగు మణి. *amethustos* (ఈ మణికి సంబంధించిన). ఈ మణి దగ్గర ఉన్నవారు విశేషము మద్యసేవ చేసి ఒడలుమరచిపోరని భావన. ~ amethystINE[1] a.

Amharic, n. అబిసీనియా దేశపు అధికారిక దర్బారు భాష.

amiable, a. స్నేహయోగ్యము, ప్రీతియోగ్యము. amiaBILITY, ~ NESS nn., amiabLY[2] adv.

amiant(h)us, n. మెత్తని పొడవైన తంతువులు గల గట్టి నార, ఒకరకపు asbestos; ఆకుపచ్చని చారలు గల చంద్రకాంతమణి.

amic|able, a. స్నేహశీల, స్నేహభావముతో కావించిన. ~aBILITY, ~ableNESS nn., ~abLY[2] adv.

amice[1], n. నలుచదరపు వస్త్రము, ప్రార్థనా సమావేశములలో క్రైస్తవ పూజారులు వీనిని తలలపై ధరించెడివారు—ఇప్పుడు భుజములపై ధరించుచున్నారు.

amice[2], n. టోపీ, hood (మూడు లేదా నాల్గు మూలలు గల గట్టి టోపీ), cape, శిరోవేష్టనము—(వీనిని క్రైస్తవ పూజారులు ధరింతురు) ఫ్రాన్సు దేశపు క్రైస్తవ చర్చి ఉద్యోగులు దీనిని ఒక గుర్తుగా తమ ఎడమ భుజముపై badge గ ధరింతురు.

amicus curiae, n. న్యాయస్థానములో మిత్రుడు. తటస్థుడైన స్వార్థరహితుడైన సలహాదారు. [L]

amid, amidst, prep. మధ్య భాగములో, (lit. & fig.); ఒక పని జరుగుచున్నప్పుడు, నడుమ.

amide, n. (chem.). ఒకటి కాని అంతకన్న ఎక్కువ కాని ఉదజని పరమాణువులను acid radical చే తొలగించుట వలన అమోనియా నుండి ఏర్పడు సంయోగ పదార్థము.

amidin, n. ద్రావణీయమైన పిండిపదార్థము; ద్రావణ స్థితిలో ఉన్న పిండిపదార్థము.

amidships, adv. ఓడ మధ్యభాగములో.

amildar, n. భారతదేశమున దేశీయుడైన పన్ను వసూలుచేయు ఉద్యోగి.

amine, n. (chem.). ఇది యొక సంయోగ పదార్థము. అమోనియాలోని హైడ్రోజను అణువులలో ఒకదానిని గాని రెండింటిని గాని అల్కహాలుతో గాని క్షారమూలకములతో గాని మార్పు చేయగా ఏర్పడును.

amir, n. See AMEER.

amiss, adv. & pred. a. ఉండవలసినంత చక్కగ లేని, సరియైన స్థితిలో లేని; తప్పుగా; అపమార్గమున, as *come~*, తప్పుగా సంభవించుట; *take ~*, ఆగ్రహపడుట, *not~*, సరియైన, అనుకూలమైన.

amity, n. స్నేహము, స్నేహసంబంధములు.

ammeter, n. amperes లో విద్యుత్ప్రవాహమును కొలుచు సాధనము.

ammo, n. (sl.). తుపాకీ మందు. [abbr.]

ammonal, n. తీవ్రమైన ప్రేలుడు పదార్థము, ఇది అమోనియా నైట్రేటు, అల్యూమినములతో తయారగును.

ammonia, n. ఇది రంగు లేనట్టియు, మిక్కిలి ఘాటైన వాసనయు గల వాయుపదార్థము, దీనికి క్షారధర్మములుండును. *liquid ~*, (Chem.) liquefied ~; ~ *liquor*, అమోనియాను నీళ్లలో కలుపుటవలన ఏర్పడు ద్రావకము.

ammoniac, a. & n. అమోనియా లక్షణములు గల; *sal~*, ఒక రకపు గుగ్గిలము, ఇది తెల్లని స్ఫాటికమైన బంక పదార్థము. Jupiter Ammon దేవాలయము వద్ద ఉండెడి ఒంటెల పేడనుండి ఇది సిద్ధము చేయబడినట్లు కొందరు చెప్పుదురు; (*gum*)~, ఔషధములలో వాడు నట్టి ఒక gum resin (బంకపదార్థము), ఇది వివిధ పదార్థములు అతుకుకొని ఉండునట్లు చేయును. ammoniacAL a.

ammoniated, a. అమోనియాతో కలసిన.

ammonite, n. Cephalopods కు చెందిన శిలాజ ప్రజాతి. (ముళ్ళతో కూడిన తలతో ఉండి నత్త జాతికి చెందినది).

ammonium, n. అమోనియా లవణములన్నిటిలోను ఉండు ఏకసంయోజక ప్రాతిపదికము (univalent radical); *~chloride*, నవాసారము. (మూర్ఛ వచ్చునప్పుడు వాడు ఘాటైన ద్రావణము) *sal* AMMONIAC; ~ *carbonate*, rock ammonia (see SALVOLATILE).

ammunition, n. సైన్యముల కావశ్యకమగు పదార్థములు, ఆయుధసామగ్రి. (పూర్వము ఈ పదము సమస్త యుద్ధసామగ్రికిని వాడబడుచుండెను, ఇప్పుడు తుపాకీగుండ్లు, చేతి బాంబులు మున్నగువానికి మాత్రము పరిమితము); (fig.). ఇతరులతో వాదించునప్పుడు వారి నెదుర్కొనుటకును, మనలమనము సమర్థించుకొనుటకును ఉపయోగించు వాస్తవికాంశములు, వాదములు.

amnesia, n. మతిమరపు, జ్ఞాపకశక్తి పోవుట.

amnesty, n. & v.t. బుద్ధిపూర్వకముగా నేరమును పరిగణింపకుండు, ఉపేక్షించుట, మన్నింపు, (నేరస్థులను) అందరిని క్షమించుట; (v.t.) give ~to, నేరముల క్షమించు.

amnion, n. (pl. *-ia*) గర్భస్థ శిశువుపైనుండు మావిలోని లోపలి పొర. amnioTIC a.

amoeb|a, n. ఆకృతి తరచు మారుచుండెడి ఒక సూక్ష్మజీవి. ~iFORM, ~OID aa.

amoebaean, a. యుగళగీతము (వంటిది). ఇందిరువురు సంభాషణ సాగించుచు, ఒకరి వెనుక ఒకరు, పద్యము లేదా పాటను పాడుచుందురు; ప్రశ్నోత్తరయుక్త పద్యము లేదా గానము.

amok, See AMUCK.

among(st), prep. సమావేశములో, చుట్టుముట్టబడి; నిర్ణీతమగు సంఖ్యలో; పరిధి సరిహద్దులో (సామూహికముగ లేదా వేర్వేరుగ), as *five shillings ~us*, మాలో మేము 5 షిల్లింగులు (పంచుకొంటిమి), *divided ~ us*, పంపకము చేసికొంటిమి; (పోల్చిచూచుటలో) as *one ~ many*, పెక్కింద్రలో ఒక్కరము; (కలసివ్యవహరించుట)లో as *kill him~you*,

మీరందరు కలిసి దానిని చంపుడు; (అన్యోన్య విషయమున) as *quarrelled ~ themselves,* తమలోతాము కలహించుట.

Amontillado, n. (పూర్వకాలమున) ఒకవిధమైన ప్రత్యేకపు సారాయము (dry sherry); ఇప్పుడు బాగా నిలువఉండి శ్రేష్ఠమైన సారాయము; (fig., attrib.) శుష్కమైన వ్యవహార పద్ధతి లేదా ప్రసంగపద్ధతి.

amoral, a. నీతినియమములతో సంబంధము లేని, నీతినియమముల పరిధికి వెలుపల.

||**amorce,** n. Priming charge; బొమ్మ పిస్తోలులో మందు దట్టించుట; ఈ మందు దట్టింపబడి ఉండునట్టి భాగము.

amorist, n. విషయసంబంధమగు ప్రేమను ప్రకటించువాడు, శృంగారప్రవృత్తి కల వాడు, ఆడంబరముగ వ్యవహరించువాడు.

amorous, a. కాముక, రసిక ప్రవృత్తి గల, ప్రేమికుడైన, ప్రేమకు సంబంధించిన. ~LY² adv., ~NESS n.

amorph|ous, a. ఆకారము; లేనిసక్రమము కాని; (Min., Chem.) ఘనీభవింపని; అవ్యవస్థితమైన. ~ISM, ~ousNESS, nn.

amort|ize, -ise, v.t. తిరిగి రాకుండ కార్పొరేషన్ వంటి సంస్థలకు సంక్రమింపజేయు; (sinking fund -ఉద్ధరణ నిధి- ద్వారా అప్పు తీర్చు. ~izATION n.

amount¹, v.t. జమఅగు (డబ్బువిషయమున); సమానముగ ఉండు, తుల్యమగు.

amount², n. కొన్ని మొత్తములు కలిసి ఏర్పడిన పెద్ద మొత్తము, వెలసివిలువ, పూర్తి ప్రాముఖ్యము; మొత్తము, as *a considerable ~ (of),* పెద్ద మొత్తము.

amour, n. ప్రేమకలాపము; కుట్ర, పన్నాగము (రంకు).

amourette, n. ఒక చిన్న ప్రేమకలాపము.

amour-propre, n. ఆత్మగౌరవము. [F]

amp, n. Ampere. [abbr.]

ampelopsis, n. (పందిళ్లు మొదలైనవానిపై ప్రాకునట్టి) ద్రాక్ష వంటి తీగె.

ampere, n. (electr.). ఒక ohm గుండా ఒక volt పంపగల విద్యుత్ప్రవాహ పరిమాణము. విద్యుత్ప్రవాహపు కొలతలలో ఏకాంకము, ఒక యూనిట్.

ampersand, n. & (*and,* L *et*) అనుసంకేతము.

amphi- in comb. రెండునున్న, రెండువిధములైన, ఇరుపైపుల, చుట్టును (ఉభయతః).

Amphibia, n. pl. పరిణామ క్రమములో చేపలకు సరీసృపములకు మధ్యస్థ దశలో ఏర్పడిన కప్ప, నల్లికండ్ల పాము వంటి ప్రాణివర్గము.

amphibian, a. & n. నీటిలోను, నేలమీదను కూడ జీవించు (జంతువు); (Zool.) Amphibia జాతికి చెందిన ఒక జీవి, జలమునకును స్థలమునకును అనుగుణముగ మెలగు జంతువు, ఉభయచరము; ఉభయ యానము; నేలమీదనుండియు గాని, నీటిమీదనుండియు గాని, పైకి ఎగయుటకు, లేదా నేలమీదకు గాని, నీటిమీదకు గాని దిగుటకు అనువుగా నుండునట్లు తయారుచేసిన విమానము.

amphibiology, n. ఉభయచరములను గూర్చిన ఒక జంతుశాస్త్రశాఖ.

amphibious, a. నీటిలోను, నేలమీదను జీవించునట్టి; భూమి, నీరు -రెండింటితో సంబంధము గలిగిన; (Mil.) దండయాత్రకై ఆయత్తము చేయబడిన స్థలజల సైన్యముల (& occas. వైమానిక దళముల) సహకారముతో కూడిన, (of forces) ఇట్టి యుద్ధములకై సుశిక్షితములైన; రెండు ప్రాణములు గల, రెండు తరగతులతో సంబంధముగల. ~LY² adv.

amphibology, n. సందిగ్ధపదము; అనుమానాస్పద పదజాలము. **amphibologiCAL** a.

amphictyons, n. pl. ఒక సమితిగ ఏర్పడుచుండిన ప్రాచీన గ్రీకు రాష్ట్రముల ప్రతినిధులు. **amphictyonIC,** a.

amphigam, n. (bot.). స్పష్టమగు లైంగిక అవయవములు లేనట్టి మొక్క. **amphigamOUS** a.

amphigouri, amphigory, n. అర్థము లేని రచన.

amphimixis, n. (biol.). ఇద్దరు వ్యక్తుల కలయిక లేదా వారి సంయోగము వలన ఏర్పడిన బీజకణముల కలయిక.

amphioxus; n. ఒక జాతి చేప.

amphipod|a, n. pl. రెండు విధములగు పాదములు గల (ఎండ్రకాయ వంటి జీవులు). **amphipod** n., ~AN, ~OUS, aa.

amphiprostyle, a. రెండు కొనలను పోర్టికో గలిగిన.

amphisbaena, n. రెండు వైపులను తల గల అద్భుత సర్పము, కథలలో వర్ణింపబడు పెనుబాము; (Zool.) పురుగులవలెనుండు బల్లి జాతి.

amphitheatre, n. మధ్యనున్న ఖాళీస్థలము చుట్టును మెట్టుమెట్లుగా బోనుపోను ఎత్తుగా నుండునట్లు ఆసనములు గల వృత్తాకారపు, లేదా అండాకారపు ప్రేక్షకాగారము; వృత్తాకారమున ఉన్న పెద్ద పల్లపు ప్రదేశము; నాటకశాలలోని ఒక భాగము; (fig.) పోటీలు జరుపు చోటు. **amphitheatrICAL** a.

Amphitryon, n. విందు చేయువాడు, అతిథేయి; వినోదము ఏర్పాటు చేయువాడు.

amphora, n. (pl.-*ae*,-*as*). గ్రీకులు, రోమనులు వాడెడి రెండు చెవులు గల పాత్ర.

amphoric, a. (med.) సన్న మూతి గల పెద్ద జాడీలోనికి గాలి ఊదినప్పుడు వచ్చు ధ్వని వంటి.

amphoteric, a. రెండు విధముల పనిచేయునట్టి, esp. (Chem.) ఆమ్లముగాను క్షారముగాను రెండు విధముల విక్రియ పొందునట్టి, లేదా ఎలెక్ట్రో ధనరాశిగాను ఎలెక్ట్రో ఋణరాశిగాను పనిచేయగల.

ample, a. విపులమైన; విశాలమైన; పుష్కలమైన, సమృద్ధమైన; పర్యాప్తమైన; చాలినంత. **ampLY²,** adv., ~NESS n.

ampliative, a. (logic). చిన్న భావమును లేదా ఊహను విస్తరించెడి, విస్తారకరమైన, వ్యాప్తికరమైన.

amplification, n. విశదీకరణము; విస్తరణము, వివరణము, గోరంతలు కొండంతలు చేయుట.

amplif|y, v.t. & i. అధికము చేయు, విస్తరించు; (కథ, లేదా వాక్యజాలమును) విపులీకరించు, పెంపుదలచేయు; ~ IER¹ n., (esp.) ధ్వనిని బిగ్గరగా వినిపించునట్లు చేయు సాధనము, ధ్వనివర్ధక యంత్రము, విస్తంత్రీ సంకేతములను బలపరచు సాధనము.

amplitude, n. వెడల్పు, విస్తృతి; సమృద్ధి; విపులమైన పరిధి; ఉదాత్తత, ఔన్నత్యము; (Astron.) క్షితిజముయొక్క ప్రాక్పశ్చిమ బిందువులనుండి ఖగోళ వస్తువుల ఉదయాస్తమయ సమయములందుండు అంతరము; (Phys.) కంపనవిస్తృతి, లేదా డోలనవిస్తృతి; (Electr.) పర్యాయవిద్యుత్తరంగము, లేదా ప్రవాహము; గతి యొక్క సగటునుండి చలించు గరిష్ఠ వ్యాఖ్యానము.

ampoule, n. (esp.) hypodermic ఇంజెక్షన్ మందు ఉంచి సీలుచేయు చిన్న గాజుబుడ్డి.

ampulla, n. (pl.-*ae*) రోమనులు వాడెడి రెండు చెవులు గల ఒక పాత్ర; పూజాదులందు వినియోగించు పాత్ర; (Biol.) జంతువు శరీరములోని ఉబ్బిన నాళపు కొన.

ampullACEOUS.

amput|ate, v.t. (జంతువు శరీరములోని భాగము మొ. or abs.) ఖండించివేయు, ఛేదించు. ~ATION, ~atOR, ~EE nn.

amuck, amok, adv. *Run~,* రక్తదాహముచే ఇటునటు పరుగెత్తు, గంగవెర్రులెత్తు, (also fig.) ఉన్మాదములో విచ్చలవిడిగా విహరించు.

amulet, n. తాయెత్తు, రక్షరేకు; గాలి ధూళి బాధ తొలగించుకొనుటకై కట్టు మంత్రిత వస్తువు (lit. & fig.).

amus|e, v.t. (అత్యల్ప విషయములతో) గాఢ వ్యాపారమునుండి దృష్టి మరలించు, ఉల్లాస పరచు, వినోదము కలిగించు; ఊహాశక్తికి గిలిగింతలు పెట్టు; *be~ed with, by, at.* ~ABLE, ~IVE aa.

amusement, n. వినోద కాలక్షేపము; హాస్య స్వభావోద్దీపనము, వినోదము, క్రీడ; నవ్వుల గని.

amygdalic, a. బాదముకాయల సంబంధమైన, as *~acid,* బాదము ఆమ్లము.

amygdaloid, a. & n. బాదముకాయ ఆకృతి గల (ఖనిజపు వర్తికలతో కూడిన అగ్నిశిల), (Igneous rock containing mineral nodules) of almond shape.

amyl, n. (chem.). సారాయములన్నిటిలో ఉండు మూలపదార్థము, ఇది ఫ్యూజిల్ తైలములో కలిసిఉండు భాగము.

amylaceous, a. పిండిపదార్థసంబంధమైన, పిండిపదార్థము గల.

amyloid, a. & n. పిండిపదార్థములు గల (ఆహారము).

amylopsin, n. పిండిపదార్థములను చక్కెరగా మార్చు క్లోమము (జీర్ణరసము) యొక్క కిణ్వము (పులిసిన పదార్థము).

an[1], a. see A, adj.

an[2], conj. (arch., colloq., dial.). అయితే, అయినచో.

an-, pref. పెక్కు మూలములనుండి : 1. (ప్రాచీనాంగ్లము) *anon,* వెంటనే. 2. గ్రీకు *anode,* ధనవిద్యుత్ ధ్రువము. 3. (గ్రీకు) *anarchy,* అరాజకము.

-an, suf. విశేషణములకు పరప్రత్యయము. ఇది *-ain* రూపములో : *certain,* నిశ్చయము, *captain* కప్తాను, *chaplain* మొ. పదములలో కనబడుచున్నది; స్థల నామములు, సిద్ధాంతములు, స్థాపకుడు మొదలైన పదములలో కన్పించును: *Chilian,* ఛిలీ దేశమునకు సంబంధించిన, *Anglican; reptilian* సరీసృపసంబంధమైన; *Lutheran* లూథర్ సిద్ధాంతవాదియైన, *Christ-ian, Mohammed-an* శబ్దముల లోను ఈ వర్ణకమే చూడనగును.

ana, n. (with pl. ~s) ఒకవ్యక్తి తాలూకు స్మరణీయములైన సూక్తులు; (collect. pl.) జీవితగాథలు, (lit.) వ్యక్తిని గూర్చిన పుక్కిటి పురాణములు, గాలికబుర్లు.

ana-, pref. = GK *ana,* పైన, వెనుక, మరల, తిరిగి.

-ana, suf. కొన్ని శబ్దములకు చేర్చు పదవర్ణకము. కవి యొక్క గ్రంథములు, అతనిని గూర్చిన కథలు, ఆయనకు సంబంధించిన స్థలములు, వ్యక్తులు వీటితో గూడిన జీవిత వృత్తాంతము. *Shakespeareana,* షేక్స్పియర్ జీవిత సర్వస్వము.

anabaptism, n. క్రైస్తవ మతములో పునర్ జ్ఞాన స్నానము; పునర్ జ్ఞానస్నానవాదుల సిద్ధాంతము.

anabapt|ist, n. క్రైస్తవమతములో పునర్ జ్ఞానస్నానవాది; (నిందార్థకము) = BAPTIST. ~istICAL a.

anabas, n. నీళ్లు విడిచి వచ్చి, చెట్లెక్కు చేపల జాతులు.

anabasis, n. తీరమునుండి లోపలి భాగమునకు జరుపు దండయాత్ర - (esp.) చిన్న సైరసు ఆశియాలోనికి జరిపినట్లు జెనోఫన్ అను చరిత్రకారుడు వర్ణించినట్టిది.

anabatic, a. (meteor.) గాలి ఊర్ధ్వముఖముగ వీచుటచే ఏర్పడిన వాయువులకు సంబంధించిన. cf. KATABATIC.

anabolism, n. (biol.). నిర్మాణాత్మక జీవక్రియ, ప్రాణులలో జీవకణ సృష్టికి సంబంధించిన రాసాయనిక పరిణామము, (opp. KATABOLISM). anabolIC a.

anabranch, n. ఒక నదినుండి చీలిపోయి తిరిగి అదే నదిలో క్రింది భాగమున కలియు ప్రవాహ శాఖ.

anachronic, a. కాలము దృష్ట్యా అనంగతమైన, కాలవైరుధ్యముగల, వర్తమానముతో పొసగని.

anachron|ism, n. కాల పరిగణనములో పొరపాటు; వర్తమాన పరిస్థితితో విరోధించు ఘటన, (esp.) ఒక సన్నివేశము, ఆచారము, పరిస్థితి తద్భిన్న కాలమునకు చెందినదిగా వర్ణించుట, కాలరీత్యా పరిసరములతో సమన్వయించని భవనము మొదలైనవి. ~istIC a.

anaclastic, a. కాంతి వక్రీభవన సంబంధమైన; చప్పుడు చేయుచు పరావర్తనము చెందునట్టి, *~ glasses.*

anacoluthon, n. (pl. *-tha*) వాక్యము, పదములు, వ్యాకరణ భంగముగాఉండుట, వాక్య భంగ దోషము.

anaconda, n. శ్రీలంకలో కనిపించు పెద్ద పాము; దక్షిణ America లోని కొండచిలువ, కబళించిన ప్రాణిని నలిపివేయు పెద్ద సర్పము.

anacreontic, a. & n. (Poem) అనాక్రియాన్ అను గ్రీకు కవి వ్రాసిన భావ గీతముల ఛందస్సు ననుసరించిన (పద్యము); ఉత్సవములకు, వేడుకలకు సంబంధించిన, ప్రేమ సంబంధమైన.

anacrusis, n. (pros.). పద్యారంభము నందలి ఊనికలేని అక్షరము లేదా గణము.

anadromous, a. గ్రుడ్లు పెట్టుటకై సముద్రమునుండి నదుల కెక్కు చేపలకు సంబంధించిన.

anaem|ia, n. (med.). రక్త హీనత, రోగముచే పాలిపోవుట; PERNICIOUS ~, అపాయకరమైన రక్తక్షీణత. ~IC a.

anaerobe, n. ప్రాణవాయువు స్వేచ్ఛాప్రసారము లేకుండ జీవించగల అతిసూక్ష్మజీవి. anaerobIAN, anaerobIC, aa.

appeal[1], v.i. & t. క్రింది కోర్టు నిర్ణయము నుండి విడుదలకు పై న్యాయస్థానమునకు విన్నవించు (also abs.); *~to the country* (i.e. from parliament), పార్లమెంటును రద్దుచేయు; దేశప్రజల నిర్ణయమును అభ్యర్థించు, ఉన్నత న్యాయస్థానమునకు దావాను కొనిపోవు, (సాక్ష్యము) వంకకు దృష్టిమరల్చు, (ఒక వస్తువు కావలెనని, ఒక పని చేయవలెనని ఒక వ్యక్తిని) ప్రార్థనాపూర్వకముగా కోరు; *pictures ~ to the eye*, నేత్ర సంతృప్తి చేయును, *do not ~ to me*, నన్ను ఆకర్షించవు.

appeal[2], n. విజ్ఞాపనము, పై న్యాయస్థానమునకు దావాను నివేదించు హక్కు, అప్పీలు హక్కు; *Court of A~*, అప్పీలు కోర్టు, ఉన్నత న్యాయస్థానము (క్రింది కోర్టులో విచారణ చేయబడిన అభియోగములను పునర్విచారణ చేయు కోర్టు).

appealable, a. పునర్విచారణకు పెట్టుకొనదగిన దావా, పునర్విచారణకు యోగ్యమైన.

appear, v.t. కనిపించు, కనబడు, చూడదగియుండు; హాజరగు, తనను తాను లాంఛనముగా హాజరు పెట్టుకొను, బహిరంగముగ ప్రకటించు; విస్పష్టమగు,-అట్లు కనబడు (ఆభాస దర్శన మనునది గర్భితము).

appearance, n. కనబడుట, కనిపించుట; (*put in an ~*, తనను హాజరు పెట్టుకొను); చూపు, రూపము, ఆకారము; తీరు, పోలిక, సాదృశ్యము; *to all ~*, (కన్పించినంత మట్టుకు, చూడగలిగినంతవరకు); *save, keep up~s*, (అట్లు కనబడుము); భూతము, దయ్యము, భయజనక దృశ్యము.

appeas|e, v.t. (వ్యక్తిని) శాంతినొందించు, సమాధానపరచు, (కలహము, కోపము మొ. వి.) చల్లార్చు; (దురాక్రమణదారుడైన వ్యక్తిని) తన సిద్ధాంతములను త్యాగముచేసి, ప్రత్యేక సౌకర్యము లిచ్చి ఉపశమింపజేయు, దాననీతిచే సమాధానపరచు; ఉపశమింపజేయు, తృప్తిపరచు. ~ABLE a, ~eMENT n.

appellant, a. & n. 1. పునర్విచారణకు అభియోగమును దాఖలు చేయునట్టి; (Law) పునర్విచారణకు వచ్చిన అభియోగములతో ప్రమేయముగల. 2. n. ఉన్నతన్యాయస్థానమునకు పునర్విచారణకై అర్జీ పెట్టుకొనువాడు.

appellate, a. దావాల పునర్విమర్శనమును, అప్పీళ్లను చేపట్టు, as *~ jurisdiction*, పునర్విచారణాధికారపరిధి.

appellation, n. పేరు, బిరుదు; నామపట్టిక, నామవివరములు.

appellative, a. & n. జాతిని నిర్దేశించెడి (పదములకు సంబంధించిన), సామాన్యమైన (as opp. to *proper*); ఒక జాతికి చెందిన ప్రతి వ్యక్తికైనను అన్వయించెడి సామాన్య నామవాచకము; జాతి నామవాచకము, పేరు, అభిధానము. ~LY[2] adv.

append, v.t. అంటి వ్రేలాడు, అనుబంధము చేయు, వ్రాతలో అనుబంధముగా చేయు.

appendage, n. అనుబంధముగా చేయబడిన వస్తువు; చేర్చబడిన పదార్థము; అనుబంధము, సమాహృత వస్తుసముదాయము.

appendant, a. & n. ఆనుషంగిక, అనుబంధ (స్వామ్యము, వస్తువు, వ్యక్తి).

append|ix, n. (pl. *~ices, ~ ixes*). (ఒక గ్రంథమునకు లేదా పత్రమునకు) అదనముగా చేర్చిన భాగము, అనుబంధము; శరీరములో ఏ అవయవము పైనైగాని మొలుచు దుర్మాంసము, esp. *vermiform ~ix* (ప్రేగులకు సంబంధించినది) ఆంత్రపుచ్ఛము. ~iciTIS n.

apperceive, v.t. (psych.). ఇదివరలో ఏర్పడిన భావరాశితో ఒక నూతనానుభూతిని మేళవించి, సమీకృతముచేసి, ఆ విధముగా దానిని అర్థము చేసికొని సమన్వితముచేయు, వివిధ భావముల మధ్య సంబంధమును గుర్తించు.

apperception, n. మనస్సు తననుతాను అనుభూతికి తెచ్చుకొనుట. మానసిక సమన్వయము అను వ్యవసాయము. (Psych.) ఇదివరలో (ఇంద్రియముల ద్వారా) పొందిన అనుభూతిని అనంతరకాలిక సంస్మరణముచేత అవబోధము లోనికి తెచ్చుకొనుట; మనస్సు అట్లు అవబోధము చెందు ప్రక్రియ.

appertain, v. i. సామ్యముగా, హక్కుగా చెంది ఉండు; తగియుండు; ఒప్పియుండు; సంబంధించియుండు.

appetence,-cy, n. గాఢవాంఛ, ఒక వస్తువును గూర్చి తీవ్రమైన అభిలాష, కోరిక; బంధుభావము, సాజాత్యము.

appetent, a. గాఢవాంఛగల, తీవ్రమైన కోరిక గలిగియుండెడి.

appetite, n. కోరిక, ఆభిముఖ్యము, ప్రకృతిసిద్ధమైన అవసరములను తీర్చుకొను కోరిక, esp. ఆకలి; అభిరుచి. **appetitIVE,** a.

appetiz|e,-is|e, v.t. (of things). ఆకలిపుట్టించు (~*ing* కొంత ఆకలి కలిగించు). ~ER[1] (2) n.

applaud, v. i. & t. కరతాళధ్వనులతో ఆమోదమును తెలియజేయు; (v. t.) ఆమోదమును ప్రకటించు, ప్రశంసించు.

applaus|e, n. కరతాళ ధ్వనులతో ప్రకటింపబడిన ఆమోదము; హర్షధ్వానము. ~IVE a., ~iveLY[2] adv.

apple, n. ఆపిల్ పండు; (Bot.) అనేక కోశములు కలిగి, కండగలిగిన ఒక జాతి ఫలము; ~ *of discord,* జ్యూనో, మినెర్వా, వీనసు దేవతలకు కలహకారణమైన బంగారు ఆపిల్ పండు; ~*of Sodom, Dead Sea* ~, భస్మముగా పరిణమించు పండు; ~ *of the eye,* కంటిపాప, కనుగ్రుడ్డు, మిక్కిలి వాంఛనీయమైన పదార్థము; ~ *brandy,* cider వృక్షము నుండి బట్టీ పెట్టబడిన సారాయి; ~ *butter,* ఆపిల్ పండ్ల అంబలిని cider తో చేర్చి వండిన వంటకము; ~*-cart* (*upset* person's ~*-cart,* ఒక వ్యక్తి పథకములను, నిష్ఫలము చేయు, వమ్ముచేయు); ~ *cheese,* ఆపిల్ పండ్ల జున్ను; ~ *dumpling,* ఆపిల్ పండ్ల హల్వా; ~ *green,* ఒక రంగు; ~ *pomace,* ఆపిల్ పండులో రసము తీసివేసిన తరవాత మిగిలెడి గుజ్జు; ~*-jack,* ఆపిల్ పండ్లతో తయారుచేసిన బ్రాందీకి అమెరికనులు పెట్టిన పేరు; ~*-john,* రెండు సంవత్సరములు నిల్వయుంచి, వాడిపోయిన తరువాత శ్రేష్ఠమైనదిగా భావింపబడు ఒకరకపు ఆపిల్ పండు; ~*-pie bed,* కాళ్లు క్రిందికి జారిపోకుండ బొంతలు అమర్చిన శయ్య, పరుపు; ~*-pie order,* అత్యుత్తమమగు క్రమపద్ధతి; *~ *sauce* (sl.) కల్లబొల్లి పొగడ్త (also as int. = nonsense!).

appliance, n. ఉపయోగించుట, వర్తింపజేయుట; ఒక ప్రయోజనమును సాధించుటకు ఉపయోగింపబడిన వస్తువు, ఉపకరణము, పరికరము, సాధనము; ఉపాయము.

applica|ble, a. ఉపయోగించుటకు యోగ్యమైన; (ఒకదానికి) అనువర్తితమైన, సంబంధించిన; తగిన, ఉచితమైన, అనురూపమైన. ~BILITY n.

applicant, n. ఉపయోక్త, దరఖాస్తుదారుడు, అభ్యర్థి.

application, n. (ఒకదానిని మరియొకదానికి) వినియోగించుట, ఉపయోగించుట; సాధన ప్రయోగము; (~ of) ప్లాస్టరు, తైలము మొదలైన వానిని పట్టించుట, రుద్దుట; ప్రత్యేక సంఘటన, లేదా విషయముపై సాధారణ నియమములను అనువర్తింపజేయుట; సందర్భ ఔచిత్యము; పట్టుదల, ఆసక్తి, శ్రద్ధ; అభ్యర్థనమును చేయుట; దరఖాస్తు, అభ్యర్థన.

applique, n. & v.t. ఒకదానినుండి కత్తిరించి మరియొకదానిపై అతికించబడిన అలంకరణ వస్తువు, నగిషీ (ముఖ్యముగ దుస్తుల విషయమున); (vb) అట్లు వస్త్రాదికమును అలంకరించు, అల్లికలను అతికించు.

apply, v t. & i. సన్నిహితముగా ఉంచు, అనుసంధించు; (చికిత్సావస్తువు మొ.ని; lit. & fig.) పట్టించు; శ్రద్ధతో అనుష్ఠించు; ఉపయోగించు; ఒకదానికి అనురూపముగా ప్రయోగించు లేదా వినియోగించు; ఒక లక్ష్యమునకు తనను అంకితము చేసికొను; సంబంధించిఉండు; సన్నిహితముగా అనుసంధించు; సహాయమును అభ్యర్థించు; ఉద్యోగమునకై దరఖాస్తు పెట్టు; *applied,* వాస్తవ ప్రయోజనమునకు ఉపయోగించు (సిద్ధాంతపరమైన ఉపయోగమునకు భిన్నమైనది).

appoggiatura, n. (mus.) గీతములో నిర్దిష్ట స్వరమునకు ముందుచేర్చు అలంకారిక స్వరము, ముఖ్య స్వరమునకు ముందు చేర్చబడి, ఆలాపనమునందు తాత్కాలికముగా దాని స్థానము నాక్రమించు అవాంతర ప్రాపక నాదము. [It.]

appoint, v.t. ఒక ప్రయోజనమునకై కాలము, స్థలము నిర్ణయించు, నిర్దేశించు; అట్లు ఏర్పాటు చేయు; (Law) ఆస్తి (also abs.) చెందవలసిన హక్కుదారును ప్రకటించు; పేర్కొను, as ~ *him governor, to govern, to be governor,* ~ *him*; (p.p.) *well, badly,* ~*ed,* ఉచితముగా లేదా అనుచితముగా నిర్దేశింపబడిన, సన్నద్ధము చేయబడిన, ~EE n.

appointment, n. నిర్దేశించుట; కలిసికొనుటకు సమయము, స్థలము నిర్ణయించుట, ఉద్యోగ నియామకము; కోర్టు డిక్రీ, (ఆజ్ఞ), ప్రభుత్వాదేశము, అర్డినెన్సు, నియుక్తమైన పదవి; (usu. pl.) సరంజామా; *keep, break, an* ~, అనుసంధాన ప్రతిజ్ఞను పాటించు లేదా తప్పు, అతిక్రమించు, కలుసుకొనుటకు చేసిన వాయిదాను పాటించు లేదా మేంమీరు.

apportion, v.t. ఒకనికి అర్హమైన భాగముగా కేటాయించు, పంచు, విభజించు. ~MENT n.

apposite, a. పొందికైన, తగిన, ఉచితమైన. ~LY[2] adv., ~NESS n.

apposition, n. ముద్రవేయుట; ప్రక్కప్రక్కల ఉంచు; (Gram.) ఒక పదమును మరియొక పదముతో అన్వయ సంబంధమున సమాంతరముగా కూర్చుట; ముఖ్యముగా ఒక నామవాచకమును మరియొక నామవాచకమునకు చేర్చుట. ~AL a.

apprais|e, v.t. (esp. అధికారిక ధరల నిర్ణేత) ధర నిర్ణయించు; మదింపువేయు, వెలకట్టు, అంచనావేయు. ~AL, ~eMENT nn., ~ABLE a.

appreciab|le, a. అంచనాకట్టదగిన; చూడగనే తెలిసికొనదగిన; గ్రాహ్యమైన. ~LY[2] adv.

appreci|ate, v.t. & i. విలువ, గుణము, మొత్తము, మొ. ని అంచనాకట్టు; చక్కగా మదింపుచేయు; గుణగ్రహణచేయు; గుణాధికముగా పరిగణించు; విలువ పెంచు; మూల్యము పెరుగు. ~atIVE, ~atORY aa. ~ativeLY[2] adv.

appreciation, n. అంచనా; ప్రశంస, యుక్తాయుక్త పరిజ్ఞానము; నిర్ణయము; పరిగ్రహణము, పరిశీలనము; ఉచిత పరిగణనము; విలువలో పెరుగుదల; గుణాగుణ వివేచనము.

apprehend, v.t. పట్టుకొను, నిర్బంధించు;

(ఇంద్రియముల చేత లేదా బుద్ధిచేత) సందర్శించు; తెలిసికొను, అర్థము చేసికొను, గ్రహించు, భయపడు లేదా శంకించు.

apprehensi|ble, a. (ఇంద్రియములచేత లేదా బుద్ధి చేత) గ్రహణయోగ్యమగు. ~BILITY n.

apprehension, n. పట్టుకొనుట, బలాత్కార గ్రహణము, నిర్బంధము; (భావ)గ్రహణము; ఊహాకల్పనము; అర్థము చేసికొనుట; భయోద్రేకము.

apprehensive, a. ఇంద్రియసంబంధ లేదా మానసిక అనుభూతికి సంబంధించిన; సందర్శించెడి, అనుభూతాత్మక, గ్రాహక; తెలివిగల; కలత నొందెడి, భవిష్యత్తును గూర్చి భయపడెడి, (ఒక వ్యక్తి క్షేమమునకు రాగల ప్రమాదమును గూర్చి) ఆందోళన చెందెడి. ~LY[2] adv., ~NESS n.

apprentice[1], n. శిక్షణ పొందు వ్యక్తి, యజమాని వద్ద నిర్ణీతకాలము వరకు సేవచేయుచు ఒక వృత్తియందు శిక్షణ పొందుట కర్తృత గలవాడు,వృత్తివిద్యార్థి, ప్రారంభ విద్యార్థి, ఉమేదువారు. ~SHIP n.

apprentice[2], v.t. ఉమేదువారుగా చేర్చు, అనుబంధితుని చేయు, నిబంధించు.

apprise, v.t. తెలియజేయు (pass). ఒక విషయమై తెలిసియుండు, పరిజ్ఞానము కలిగియుండు, ఎరిగియుండు.

apprize, v.t. (arch.) వెలకట్టు, ధర నిర్ణయించు, అంచనా వేయు; గుణము గ్రహించు, ప్రశంసించు.

||appro, n. *On* ~, సక్రమమైన స్థితిలో లేకున్నచో వాపసుచేయు పద్ధతిమీద (సరఫరా చేయబడిన సరుకు).

approach[1], v.t. & i. సమీపించు, దగ్గరకు వచ్చు; (Golf) బంతిని పచ్చికతావు వైపునకు కొట్టు; స్వభావము మొ.ని యందు దాదాపుగా ఉండు; సన్నిహితమగు; రమారమిగా లేదా దాదాపుగా ఉండు, దగ్గరదగ్గర యగు; (Commerc.) వ్యాపారము విషయమై మాటలు సాగించు. ~aBILITY n., ~ABLE a.

approach[2], n. ఉపగమనము, ఉపసర్పణము, సన్నిహితత్వము కలిగియుండుట, సామీప్యత, ఉపగమ్యత; చేరగలిగి యుండుట, సందర్శనావకాశము, ప్రవేశమార్గము, (lit. & fig.); (Golf) బంతిని పచ్చికతావు వైపు కొట్టు దెబ్బ.

***approbate**, v.t. లాంఛనముగా ఆమోదించు, మంజూరు చేయు.

approbation, n. మంజూరీ; ఆమోదము, అనుమతి; approbatORY a.

appropriate[1], a. సంబంధించిన, ప్రత్యేకమైన; తగిన, ఉచితమైన. ~LY[2] adv., ~NESS n.

appropri|ate[2], v.t. అధీనము చేసికొను; స్వప్రయోజనమునకు వాడుకొను; ప్రత్యేక ప్రయోజనములకు ఉపయోగించు, -కేటాయించు. ~ATION n., ~atOR n., ~atIVE a.

approval, n. సమ్మతి, ఆమోదము; మంజూరీ.

approve, v.t. & i. గుణనిరూపకమగు సాక్ష్యమిచ్చు; (refl.) తనను ప్రదర్శించుకొను; బలపరచు, ఖాయపరచు, మంజూరుచేయు; ఆమోదించు, అభ్యనుజ్ఞ ఇచ్చు, సమ్మోదము తెలుపు; ~ *of*, యోగ్యమైనదని ప్రకటించు లేదా సంభావించు, పరిగణించు; (p.p.) (of persons, reasons, etc.), తృప్తికరమని ప్రకటింపబడిన, ఆమోదింపబడిన. ~*d school*, బాలనేరస్థుల ప్రభుత్వ పాఠశాల.

approver, n. ఆమోదించు వ్యక్తి, అభ్యనుజ్ఞను ఇచ్చు వ్యక్తి, సమ్మతిదాత; ప్రభుత్వపక్షమునకు తిరిగి సాక్ష్యమిచ్చు ముద్దాయి.

approximate[1], a. సన్నిహితమైన, మిక్కిలి దగ్గరయైన; బాగుగా పోలియుండెడి, ఉజ్జాయింపుగా సరిసమానముగా నుండెడి. ~LY[2] adv.

approxim|ate[2], v.t. & i. దగ్గరకుతెచ్చు, దరిదాపులకు వచ్చు, (esp. గుణము, సంఖ్య మొదలైన వానిలో). ~ATION n. ~atIVE a., ~ativeLY[2] adv.

appui, n, (Mil.) రక్షణసహాయము, రక్షణ ఆధారము; *point of* ~, సైన్యములు బారులు తీర్చుట కనువైన స్థావరములు గల ప్రదేశము, also fig.

appurtenance, n. చిల్లర సామగ్రి, సరంజామా; అనుబంధ వస్తువులు, సహాయపరికరములు.

appurtenant, a. & n. సంబంధించిన (వస్తువు), (ఒకనికి) చెందిన, సందర్భోచితమైన, సంగతమైన.

apricot, n. నారింజరంగు గల నేరేడు జాతి పండు, జల్దరుపండు.

April, n. ఆంగ్లసంవత్సరములో నాల్గవనెల; ~ *-fool*, ఏప్రిల్ 1 వ తేదీని వేడుకకొరకు మూర్ఖుడుగా చేయబడినవాడు, హాస్యమునకై మోసగింపబడిన వ్యక్తి. ~*-fool-day*, ఏప్రిల్ మొదటితేదీ.

a priori, adv. & a. కారణమునుండి కార్యమును ఊహించు తర్కముతో, నిగమన విధానముతో; నమ్మకముమీద ఆధారపడి, ఒకనికి తెలిసినంతలో. a-priorITY n.

apron, n. దుస్తులముందు భాగమును పనివేళ (మురికి కాకుండ) రక్షించుకొనుటకు ధరించు గుడ్డ; ఉద్యోగవేశ (*bishop, dear, freemason* మొదలైనవారు) ధరించు అట్టి ఉపవస్త్రము; పైకప్పులేని బండిలో పోవునపుడు కాళ్లకు తొడిగికొను తోలు అచ్ఛాదనము; కాల్చిన బాతు మొదలైన వానిపై కప్పుతోలు; *tied to* ~ *strings of* (wife, mother etc.), (భార్య, తల్లి, మొదలైనవారి) కొంగు పట్టుకొని వ్రేలాడునట్టి (భార్యావిధేయుడు, మాతృవిధేయుడు); విమానాశ్రయములో విమానములు దిగుటకు, సరకులు దింపుటకు వీలైన గట్టినేల; (Theatr.) రంగాగ్రభూమి, తెరకుముందు రంగములు ప్రదర్శించుట కనువైన ప్రదేశము. ~ED[2] a., ~FUL n.

apropos, adv., a.,n. సందర్భమునకు తగినట్లు, ఉచితమైన, తగిన; పై విషయమునకు సంబంధించిన; సందర్భౌచిత్యము.

apse, n. క్రైస్తవ దేవాలయములో గోళాకారపు కప్పు లేదా కమానుగల పెద్ద గూడు వంటి నిర్మాణము, అర్ధచంద్రాకారముగా కాని నాలుగు కోణములకు మించిన ఆకారములోగాని ఉండునది.

apsidal, a. apse ఆకారములోఉన్న; apsides కు సంబంధించిన.

apsis, n. (pl. *apsides*). (ఒక గ్రహము యొక్క) ఉచ్చ లేదా నీచస్థానము; చంద్రుని ఉచ్చ లేదా నీచస్థానము; *line of apsides*, గ్రహపు ఉచ్చ, నీచస్థానములను కలుపు ఋజురేఖ.

apt, a. తగిన, ఉచితమైన, అనురూపమైన, ఒక పనిచేయు స్వభావముకల, ఒక రీతిగా నుండు అలవాటుకల; చురుకైన, సమయస్ఫూర్తిగల. ~LY[2] adv., ~NESS n.

apterous, a. రెక్కలులేని; (Bot.) చలించుటకు వీలైన రెక్కలవంటి భాగములులేని.

apteryx, n. పచ్చిరాని రెక్కలు కలిగి తోకలేని న్యూజీలాండు దేశపు పక్షి.

aptitude, n. యోగ్యత, సహజమైన అభిముఖ్యత; సామర్థ్యము, అభిరుచి.

aqua, n. (chem.) ద్రవము, ద్రావణము. ~*fortis*, నత్రికామ్లము, ~*regia*, నైట్రిక్ హైడ్రోక్లోరిక్ ఆమ్లముల మిశ్రణము - దీని యందు బంగారము, ప్లాటినమ్ వంటివి కరుగును.

aqualung, n. నీటిలోపలికి మునుగువాడు వీపుపై కట్టుకొనిపోవు శ్వాసోపకరణము - ఇది స్థలాంతర గ్రహణయోగ్యముగా నుండును. దీనిలో బాగుగా దట్టింపబడిన గాలికల సిలిండర్లు ఉండును. వీటినుండి నిమజ్జకుడు గాలి పీల్చుకొనును.

aquamarine, n. నీలమునకు ఆకుపచ్చకు మధ్యస్థమైన వన్నెగల రాయి; నీలి ఆకుపచ్చని (also as adj.).

aquaplane, n. & v.i. యంత్రసహాయమున నడచు పడవ వెనుక భాగమున కట్టబడిన తెప్ప.

aquarelle, n. చైనా సిరాతోను, పల్చని నీటి రంగులతోను వేసిన చిత్రము.

aquarium, n. (pl. *-iums*, *-ia*).నీటిమొక్కలను, నీటి జంతువులను పెంచుటకు వీలైన కల్పిత తటాకము లేదా మడుగు, అటువంటి మడుగులు కల ప్రజావిహారస్థలము, సజీవ జలజంతువుల వృక్షముల ప్రదర్శనశాల. aquarIST n.

Aquarius, n. కుంభరాశి; రాశి చక్రములో పదునొకొండవది, రాశి నక్షత్రగుణము.

aquatic, a. & n. (వృక్షజాతి, జంతుజాతి), నీటిలోగాని నీటిఒడ్డున గాని పెరుగునది లేదా నివసించునది; (ఆటలపోటీలు) నీటిలో లేదా నీటియొడ్డున జరిగెడివి.

aquatint, n. జిగురుగల ద్రావణము, నత్రికామ్లము ఉపయోగించి రాగిమీద చెక్కడము తీర్చు పద్ధతి; అట్టి చెక్కడపు పని.

aqua-vitae, n. ఘాటైన సారా, esp. మొదటి కాపుసారా.

aquaduct, n. కృత్రిమముగా నిర్మించిన కాలువ, మనిషి తీర్చిన వాహిని, esp. నీటి పారుదల కొరకై ఎత్తుగా రాతితో నిర్మించిన కట్టడము; గొట్టము లేదా సొరంగము;(Physiol.) చిన్నకాలువ, esp. క్షీరద జంతువుల తలలోని చిన్న నాళము.

aqueous, a. జలసంబంధమైన, జలమయమైన; (Geol.) జలోత్పన్నమైన, as ~*rocks*, జలముచే ఏర్పడిన శిలలు, జలనిక్షిప్త శిలలు.

aquilegia, n. butter-cup తెగకు చెందిన ఒక జాతి మొక్క, (columbine) ఉద్యానపు పూల మొక్క.

aquiline, a. గ్రద్దసంబంధమైన; గ్రద్దవంటి, ~ *nose*, గ్రద్దపలె కొనదేరిన ముక్కుగల.

aquosity, n. జలస్వభావము, జలమయత.

ar-, pref. = AD- before *r*.

-ar[1], suf. adj. suf. f. L *-aris*.

-ar[2], suf. Occas. repr. L *-arius*, *-arium*.

-ar[3], suf. in *beggar*, *liar*, *pedlar*, బిచ్చపువాడు, అనృతవాది, చిన్న వ్యాపారస్థుడు. on anal. of *scholar*, *pillar*, *vicar*.

Arab, n. & a. సౌదీఅరేబియాలోను, పరిసర దేశములలోను నివసించు సెమెటిక్ జాతి వ్యక్తి; ~ *horse*, అరేబియా గుర్రము; *street arab*, ఇల్లు వాకిలి లేని పిల్లవాడు; adj. అరేబియాకు సంబంధించిన.

arabesque, a. & n. 1. అరేబియా సంబంధమైన; వికృతమైన, వికారమైన. 2. రంగులతో గాని కొంచెము ఉబ్బెత్తుచెక్కడముతో గాని తయారు చేసిన లతలు, అల్లికలు గల చిత్రాలంకరణము; (Mus.) అలంకారములతో గూడి అధికమైన ధ్వని, భావాడంబరము గల గీత విశేషము, అట్టి అలంకారములతో గూడిన రచన; నృత్యములలో ఒంటికాలి మీద ముందుకు వంగి రెండవ కాలిని నిడుపుగా వెనుకకు సాచెడి ఒక భంగిమ.

Arabian, a. & n. 1. అరేబియాకు సంబంధించిన; ~ *Nights*, *Entertainments* (or *The Thousand and one Nights*), అద్భుత వృత్తాంతములు గల కథాగుచ్ఛము; ~ *bird*, ఫానిక్సు అను పక్షిజాతి. 2. n. అరబ్బుజాతి వ్యక్తి.

Arabic, a. & n. 1. అరేబియాకు సంబంధించిన; *gum* ~ (అకేషియా జాతి మొక్కల నుండి స్రవించు జిగురు); ~ *numerals* 1, 2, 3 మొ. అంకెలు. 2. n. అరబ్బుల భాష.

Arabist, n. అరబిక్ భాషావేత్త, అధ్యేత.

arable, a. & n. దున్ని సేద్యము చేయుటకు వీలైన (భూమి).

arachnid, n. (zool.). సాలీడు, తేలు, తవుటిపురుగు జాతికి చెందిన జీవి, (*Archanida*) ఆర్కనిడా జాతి పురుగు.

arachnoid, a. & n. 1. (bot.) సాలెగూడు వంటి దీర్ఘమైన వెంట్రుకలు గల. 2. n. మెదడును వెన్నుపామును ఆవరించి ఉండు రసితో గూడిన పొర.

Aramaic, a. & n. సిరియా లేదా ఆరమ్‌కు సంబంధించిన (భాష); సెమెటిక్ భాషా కుటుంబములో ఉత్తర భాగమునకు చెందిన భాషావిభాగము లేదా శాఖ-దీనిలో సిరియా భాష, చాల్డియా భాష చేరియుండును.

Araneidan, a. & n. సాలీడు జాతికి చెందిన (పురుగు).

arapaima, n. దక్షిణ అమెరికాలో ఆహారముగా ఉపయోగించు పెద్ద మంచినీటి చేప.

Araucaria, n. monkey-puzzle తో కూడిన ఒక రకపు చెట్ల జాతి, genus of trees including monkey-puzzle.

arbalest, arblast, n. మధ్య యుగమునకు చెందిన ఒక విల్లు, crossbow.

arbiter, n. న్యాయాధీశుడు; ఒక వివాదమును పరిష్కారముచేయుట కిరువురిచే నియమింపబడినవాడు, మధ్యవర్తి; సంపూర్ణ నిర్ణయాధికారము కలవాడు; ~ *elegantiarum*, లలితకళల ప్రాశస్త్యమును గూర్చి నిర్ణయించువాడు.

arbitrage, n. భిన్నస్థలములలో ధరలు భిన్నముగా ఉండుట వలన హుండీల ద్వారాను, తదితర వ్యాపార పత్రముల ద్వారాను, సాగించు లాభసాటిబేరము.

arbitral, a. మధ్యవర్తి తీర్పునకు సంబంధించిన.

arbitrament,-ement, n. వివాదములను మధ్యవర్తిచే పరిష్కారము చేయించుట; సాధికార నిర్ణయము.

arbitrar|y, a. కేవలము ఒకరి అభిప్రాయముపై ఆధారపడిన; హేతుబద్ధముకాని; నిరంకుశముగు; నిర్నిరోధమైన; (Law) విచక్షణపై ఆధారపడిన. ~iLY[2] adv., ~iNESS n.

arbitrate, v.t. & i. మధ్యవర్తిత్వముచే పరిష్కారముచేయు.

arbitration, n. మధ్యవర్తి ద్వారా వివాద పరిష్కారము;~ *of exchange*,రెండు ద్రవ్యమానముల మధ్య పరోక్షముగా మారకపు రేటు నిర్ణయము.

arbitrator, n. మధ్యవర్తి, పరిష్కర్త. ~SHIP n.

arbitress, n. (స్త్రీ) మధ్యవర్తిని, పరిష్కర్త; సర్వాధికారిణి.

arbor, n. ఒక యంత్రమునకు ముఖ్యాధారము; చక్రము తిరుగుటకు ఆధారమైన కండె, ఇరుసు.

arboraceous, a. వృక్షముపలెఉన్న, చెట్లతో దట్టమైన.

Arbor Day, n. అమెరికా సంయుక్త రాష్ట్రీ

ములు, దక్షిణ ఆస్ట్రేలియా, ఉత్తర ప్రాంతములలోను సంవత్సరమున కొక పర్యాయము చెట్లు నాటుట కేర్పడిన దినము, వనమహోత్సవ దినము.

arboreal, a. చెట్లపై నివసించెడి, చెట్లకు సంబంధించిన

arboreous, a. దట్టముగా చెట్లుగల, వృక్ష సంబంధమైన, వృక్షసదృశ.

arboresc|ent, a. ఆకృతిలోను, పెరుగుదలలోను చెట్టువలె ఉండు. ~ENCE n., ~entLY^2 adv.

arboretum, n. (pl. *-ta*); పరిశోధన కొరకు పెంచిన ఉపవనము.

arbori|culture, n. చెట్లను, పొదలను పెంచుట. **~culturAL,** a., **~culturIST** n.

arborization, n. చెట్టువలె కాన్పించుట. (Min., Chem.) స్ఫటికముల మొత్తము.

arbor vitae, n. సతతహరిత వృక్షములకు వాడుకలో ఉన్న పేరు.

arbour, n. పొదరిల్లు. ఒక చల్లని విశ్రాంతి స్థానము - దీని పై భాగమందును, ప్రక్కల లోను, పెరుగుచున్న లేదా పాకుచున్న మొక్కలు కానవచ్చును. ~ED^2 a.

Arbutus, n. సతతహరిత వృక్షజాతి- strawberry చెట్టుకూడ ఈ వృక్షజాతికి చెందినది.

arc, n. వృత్తపరిధిలో ఒక ఖండము; *diurnal, nocturnal,* ~, అహశ్చాపము (దిక్చక్రము మీది గ్రహమార్గము) నిశాచాపము, (దిక్చక్రము, క్రింది గ్రహ మార్గము); (Electr.) రెండు ప్రత్యేక ధ్రువములను కలుపు కాంతి సేతువు; ~*-lamp, -light,* ఆ చాపము వలన కల్గిన దీపము.

arcade, n. కమానులు పైన గల మార్గము; పైన కప్పుగల త్రోవ - దీనికొక ప్రక్క గాని రెండు ప్రక్కల గాని అంగళ్లు ఉండును; (Archit.) ఒకే ఎత్తులో వున్న కొన్ని కమానులు. **arcadED^2** a.

Arcades ambo, sent. ఇద్దరు దొంగలే.

Arcadian, a. & n. ఆదర్శప్రాయమైన పల్లె జీవితమునకు సంబంధించిన.

Arcady, Arcadia, n. ఆదర్శప్రాయమగు గ్రామీణ స్వర్గధామము.

arcanum, n. (usu. in pl. *-na*) గ్రాహ్యము కాని విషయము, రహస్యము.

arch^1, n. ఒక వంతెనకు కాని సమతలమునకు కాని ఆధారముగనున్న వంపుగల నిర్మాణము, కేవలము అలంకారముగానుండు నిర్మాణము; వంపు, కమానులోని వంపు,కప్పు, as *fallen* ~ (of foot), మోపబడిన పాదపు వంపు; *Court of Arches,* కాంటర్బరీ రాష్ట్రమునందలి ఉన్నతమత న్యాయస్థానము - ఈ న్యాయస్థానపు వ్యవహారములు St. Mary-le-Bow అను క్రైస్తవ దేవాలయములో జరిగెడివి; ~ *way,* వంగిన కప్పుగల ప్రవేశ ద్వారము, arched entrance. ~WISE adv.

arch^2, v t. & i. కమాను నిర్మించు; కమానువలె చేయు; పైన కమానును ఏర్పాటుచేయు, దాటు, లంఘించు;(intr.)కమానుగఏర్పాటగు.

arch^3, a. (sup. *-est*). ముఖ్యమైన, ప్రధానమైన, as ~*rogue, knave, imposter,* పెద్ద తుంటరి, దుర్మార్గుడు, మోసగాడు, (but now usu. ~ -): పరిహాసముతో కూడిన గాంభీర్యము, దురుద్దేశ్యము లేని తుంటరితనము. ~LY^2 adv., ~NESS n.

arch-, pref. **1.** ప్రధాన, ~*bishop,* మతాధికారి; ~ *butler,* వంటవాడు; *chamberlain,* కంచుకి; ~ *duke,* ఉన్నతవంశ సంజాతుడు. **2.** ప్రముఖ, ~ *antiquary,* ~ *builder,* ~ *prophet.* **3.** (ప్రాచీన పదజాలములో) మొదటి, ఆదిమ, ~ *founder,* ~ *messenger.* **4.** ముఖ్యమైన, ~*diocese.*

Archaean, a. ఆదిమ భౌగోళిక యుగమునకు సంబంధించిన.

archae|ology, n. చరిత్రకు పూర్వపుయుగము నాటి వస్తువులపరిశీలన, పురాతత్వశాస్త్రము. ~ologiC(AL) aa., ~ologicalLY^2 adv., ~ologIST. n.

archaeopteryx, n. మనకు తెలిసినంతవరకు ప్రాచీనతమమగు పక్షి (దాని శిలాజము), పక్షులకును, సరీసృపములకును నడుమ జీవి.

archa|ic, a. మిక్కిలి పురాతనమగు, అతి ప్రాచీన, (ఇప్పుడు వాడుకలో లేకపోయినను కొన్ని ప్రత్యేక కారణముల వలన నిలిపి యుంచబడినవి). ~CALLY adv.

archa|ism, n. ప్రాచీనమైనట్టియు, వాడుకలో లేనట్టియు (భాషను, కళలను) నిలిపియుంచు కొనుట, అనుకరించుట, పాతబడిన పదము లేదా ప్రయోగము. ~IST n., ~istIC a.

archaize,-ise, v.t. & i. ప్రాచీనతను అనుకరించు, నటించు; (trans.) పాతబడునట్లు చేయు.

archangel, n. అత్యున్నత స్థాయిగల దేవత, దురదగొండి జాతిమొక్క; ఒక జాతి పావురము.

archbishop, n. ప్రధాన క్రైస్తవమతాధికారి. **archBISHOPRIC** n.

archdeacon, n. బిషప్పుకంటె తక్కువ హోదా గల మతాధికారి-ఈయన గ్రామీణ ప్రాంతములలోని deans (క్రైస్తవమత సంఘములో అధికారులు) పై తనిఖీ చేయుచుండును. మిక్కిలి చిన్నదగు మతవిషయిక న్యాయస్థానములో ఈతడధికారము పూని, అధికారికముగ ఇతరులను గర్హించవచ్చును. **archdeaconSHIP** n.

archdeaconry, n. ఆర్చ్‌డీకన్ యొక్క అధికార విస్తృతి, హోదా, అధికార నివాసము.

archdiocese, n. archbishop యొక్క అధికార మండలము.

archduchess, n. (hist.) archduke భార్య, ఆస్ట్రియా చక్రవర్తి కుమార్తె.

archduke,n. (hist). ఆస్ట్రియా చక్రవర్తి కుమారుడు. **archDUCAL** a., **archDUCHY** n.

arch-enemy, n. ముఖ్యశత్రువు, సైతాను (Satan.).

arch|er, n. విలుకాడు; మేషాదిరాసులలో (Sagittarius) తొమ్మిదవది (ధనుస్సు). ~ERY n. విలువిద్య.

archetyp|e, n. మూలరూపము, ప్రాతిపదిక రూపము. ~AL a., ~alLY^2 adv.

arch-fiend, n. Satan (సైతాను).

archi-, See ARCH-.

||archibald. See ARCHIE.

archidiaconal, a. archdeacon కు సంబంధించిన.

||archie, -ibald, nn. (sl.). విమానధ్వంసక ఫిరంగి లేదా తుపాకి.

archiepiscopal, a. Archbishop కు సంబంధించిన.

archil, n. (lichen) లైకెన్ మొక్కలనుండి తయారగు (violet) వర్ణకంగు రంజనము. దీనినిచ్చునట్టి పలురకముల లైకెన్ మొక్కలు.

archimandrite, n. గ్రీకు చర్చిలో ఒక మఠము లేదా కాన్వెంట్ యొక్క ఉన్నత మతాధికారి.

Archimedean, a. గ్రీకు గణితశాస్త్రజ్ఞుడు Archimedes కు సంబంధించిన; ~ *screw,* ఒక cylinder చుట్టును screw లవలె చుట్టిన గొట్టము ద్వారా నీటిని పైకి కొనిపోవు పరికరము.

archipelago, n. (pl. ~*s*), ఏజియన్ సముద్రము, పెక్కు ద్వీపములు గల సముద్రము;

ద్వీపముల సమూహము.

architect, n. వాస్తుశిల్పి, స్థపతి - ఈతడు కట్టడములయొక్క స్వరూపమును మొదట చిత్రించి ఆపైన నిర్మాణమును పర్యవేక్షణ కావించును - సంకీర్ణ నిర్మాణముల నూహచే కల్పించును; సృష్టించువాడు, సాధకుడు, as ~ *of his own fortunes*, తన భాగధేయమునకు తానే కర్త, నిర్మాత. ~IVE a.

architecton|ic, a. వాస్తుశిల్పమునకు లేదా శిల్పికి సంబంధించిన; నిర్మాణాత్మకమైన; నియంతృకమైన; విజ్ఞానమును సక్రమపద్ధతులపై వ్యవస్థ కావించుటతో సంబంధించిన. ~ICS n. ~ICAL a.

architecture, n. భవననిర్మాణ కళ లేదా విజ్ఞానము; నిర్మింపబడినది, భవనము; నిర్మాణ శైలి; నిర్మాణము. **architecturAL** a., **architecturalLY**[2] adv.

architrave, n. స్తంభముపై ఆనిఉండు ప్రధానమైన దూలము; ఒక తలుపు, లేదా కిటికీని చుట్టుముట్టి యుండు వివిధ భాగములు; ఒక కమాను పై భాగము చుట్టు కావింపబడిన నగిషీ పని.

archive, n. (usu. pl. ~ *s*). ప్రభుత్వమువారి పత్రములు జాగ్రత్త పెట్టు చోటు; ప్రాచీన పత్రములు పెట్టుచోటు; ఆ విధముగా జాగ్రత్త పెట్టిన ప్రాచీన పత్రములు.

archivist, n. ప్రాచీన పత్రనిలయ పాలకుడు.

archivolt, n. కమానుయొక్క దిగువ భాగమున స్తంభముల కడ్డముగ వేసిన దూలము; దానిమీది చెక్కడము.

archon, n. ప్రాచీన ఏథెన్సు నగరములోని ముఖ్యమగు తొమ్మండుగురు న్యాయపరిపాలకులలో ఒకడు; పాలకుడు, అధ్యక్షుడు. ~ SHIP n.

arctic, a. ఉత్తరధ్రువమునకు సంబంధించిన, ఉత్తర దిశకు సంబంధించిన; *A* ~ *Circle* (భూమి యొక్క), 66°.32' ఉత్తర అక్షాంశము.

Arcturus,n. స్వాతి నక్షత్రపుంజములోని మిక్కిలి కాంతివంతమగు నక్షత్రము.

arcuate, -ated, aa. విల్లువలె వంగిన; వంపుగల.

arcus senilis, n. వార్ధక్యములో కంటిగ్రుడ్డు చుట్టును క్రమముగా ఏర్పడి కనుపాపను చుట్టుకొను లేత పసుపువన్నె వలయము.

-ard, suf. ఇది నామవాచకములు, usu. నింద్యార్థమగువానిని, ఏర్పరుచుటలో ఉపయోగపడును (*sluggard, drunkard*). కాని cf. *standard, placard;* also spelt *-art* (*braggart*).

ardent, a. మండుచున్న, మిక్కిలి వేడియైన; మండునట్లు చేయు; ~*spirits*, తీవ్రమగు రుచి గల మద్యములు; ఉత్సుకమైన, ఉద్రిక్తమగు; ఉత్సాహభరితమగు (వ్యక్తులకు, భావములకు సంబంధించి). **ardENCY** n., ~LY[2] adv.

ardour, n. తీవ్రమగు ఉష్ణత; గాఢమగు భావావేశము; ఉత్సాహము, ఉద్రేకము.

arduous, a. నిటారుగ ఉన్న, ఎక్కుటకు కష్టమగు; సాధించుటకు కష్టమగు, శ్రమసాధ్యమైన; బలముగల. ~LY[2] adv., ~ NESS n.

are[1], n. ఫ్రెంచి మెట్రిక్ మానములో ప్రమాణముగ గ్రహించు 10 మీటర్ల భుజము గల చతురస్రము (119.6 sq. yds.).

are[2]. See BE.

area, n. ఖాళీస్థలము; సమతల ప్రదేశము; కొంచెము లోతుగా ఉండి, కాలిబాట (pavement) నుండి కటకటాలచే వేరుచేయబడిన స్థలము - తరుచుగా ఇంటియొక్క పునాది కట్టడమునకు దీనిలోనుండి పోవచ్చును, as ~ *bell*; విస్తృతి, స్థలము, ప్రదేశము.

areca, n. palm రీతి వృక్షము, పోకచెట్టు; ~-nut, ఒక రకము ~ లోని గింజ.

arena, n. (pl. ~ *s*). (వ్యాయామ ప్రదర్శన శాల, జంతువుల పోరాటములు మొదలగు వినోదములు చూపు ప్రదేశము). ఇందులో ముష్టియుద్ధమునకై ప్రత్యేకింపబడిన ప్రదేశము; (fig.) సంఘర్షణ జరుగుతావు. కార్యరంగము; కుస్తీ మొదలైనవానికొరకు ఇసుక పరచిన ప్రదేశము.

arenaceous, a. ఇసుకవంటి; ఇసుకతోకూడిన. **arenOSE**[1] a.

aren't. See BE.

areol|a, n. (pl. ~ *-ae*). ఆకుయొక్క ఈనెల మధ్యభాగములో నుండునట్లు చాల తక్కువ స్థలము; కణజాలమునందలి ఖాళీప్రదేశము; మానవచూచుకము లేదా చనుమొన చుట్టు ఉండు మచ్చవంటి గుండ్రని భాగము; (Biol.) వృక్షకణ కేంద్రకము. ~ AR[1], ~ ATE[2] aa. ~ATION n.

Areopagite, n. Areopagus అను న్యాయస్థానములో ఒక సభ్యుడు లేక న్యాయాధిపతి.

Areopagus, n. ఏథెన్సు పట్టణములోని ఒక కొండ - ఇచ్చట ఆ పట్టణపు ఉన్నతతమ న్యాయస్థానము సమావేశమయ్యేడిది.

arete, n. నిటారుగ ఉన్న కొండచరియ. [F]

argala, n. కొంగజాతి పక్షి, హిందూదేశ మందలి చాల పెద్దకొంగ.

argali n. ఆసియాఖండములోని అడవి గొర్రె.

argand, n. గుండ్రని వత్తులుగల దీపము; అదే సూత్రము మీద పనిచేయు gas-burner.

argent, n. & a. వెండి (రంగుకల)- పెద్ద కుటుంబములవారు తమవంశపు చిహ్నములుగ చూపునట్టి చిత్రములలో కానవగు ఈరంగు.

argentiferous, a. వెండిని ఇచ్చునట్టి.

argentine, a. & n. రజతసంబంధమైన, వెండి వంటి లేదా వెండి రంగు కల, నకిలీ వెండి, చేపల పొలుసుల మీద తెల్లని పటలిక; (Zool.) చిన్న చేపల రకములు; (Min.) బలపపు రాతి పొర.

argil, n. (కుమ్మరి కుండలు చేయు) మట్టి. ~ IACEOUS, a.

Argive, a. & n. 1. ప్రాచీన గ్రీసులోని Argos పట్టణమునకు సంబంధించిన, గ్రీసు దేశపు. 2. n. Argos పట్టణములో నివసించువాడు, గ్రీకు దేశస్థుడు.

argle-bargle, v.i. & n., (joc.) వాగ్వాదము.

argol, n. పులిసిన ద్రాక్షసారా అడుగున చేరునట్టి మడ్డి. దీనిని శుభ్రపరచినప్పుడు ఇందుండి ఒక విధమగు మీగడ లభించును.

argon, n. ఒక వాయుపదార్థము - ఇది వాతావరణములో ఉండునట్టి ఒక మందకొడి సంఘటనాంశము.

Argonaut, n. 1. (pl.). Jason అను గ్రీకు పురాణ వీరుడు, బంగారు వన్నె ఉన్నిని తెచ్చుటకై బయలుదేరినప్పుడు, ఆతనితో పాటు, అతని పడవ Argo లో బయలుదేరిన వీరులు. 2. ఒక విధమగు నత్త (Genus of cephalopod molluscs including paper nautilus).

argosy, n. (hist., poet.). పెద్ద వాణిజ్య నౌక, esp. రగూసా, వెనిసు పట్టణములకు చెందినది; (poet.) నావ, నౌకాసమూహము, లేదా వారి సాహస ప్రయత్నము.

argot, n. ఒక వర్గమువారు, అందును ముఖ్యముగ దొంగలు వాడుకొనునట్టి భాష.

argue, v.t. & i. ఋజువుచేయు, సూచించు. as *it* ~*s him* (*to be*) *a rogue, that he is a rogue, roguery in him*; సకారణముగ

సమర్థించు, వాదించుట కనువైన హేతువులను ఒక విషయమునకు వర్తింపజేయు, (*that*), arguABLE a.; ~ *it away*, వాదమునొసంగి ఒక అంశమును కొట్టివేయు; ~ (persuade) person *into*, *out of*, కారణములనొసంగి ఒకరిచే ఒక అంశము నొప్పించు, లేదా కారణముల నొసంగి ఒకని మనస్సులోగల భావముల తొలగించు; వాదించు (*with*, *against*, person, *for*, *against*, *about*, thing).

argument, n. ఏదైన ప్రతిపాదనకు అనుకూలముగ కాని ప్రతికూలముగ కాని ఒసగిన హేతువు; (*for*, *against*); (Logic) తర్క వాక్యములోని మధ్య పదము; హేతువుల నొసంగు పద్ధతి, వాగ్వాదము; ఏదైన ఒక పుస్తకములోని విషయము యొక్క సారాంశము; ~ (usu. *argumentum*) *ad hominem*, ఒకానొక ప్రతిస్పర్థియొక్క స్వభావమును లేక పరిస్థితిని అవకాశముగా గ్రహించి చేయు వాదము; *ad crumenam*, వాని దురాశ నవకాశముగ కొని చేయునట్టి వాదము; *ad ignorantiam*, వాని అజ్ఞానము నాధారముగ గ్రహించునట్టిది; *ex silentio*, వాని మౌనము నాధారముగ గ్రహించి వేయునట్టి వాదము.

argumentation, n. సక్రమమగు వాదపద్ధతి; వాగ్వాదము.

argumentative, a. తార్కికమైన; వాగ్వాదము నందిచ్చగల. ~ LY² adv., ~ NESS n.

Argus, n. (పురాణములలో వర్ణింపబడినట్టి) నూరుకండ్లు గల ఒక కల్పితవ్యక్తి; అప్రమత్తతతో రక్షించువాడు; ~*-eyed*, అప్రమత్తతగల, (ఒకదానిని) జాగ్రత్తగ రక్షించు స్వభావముగల; *argus-shell*, oculated porcelain-shell.

argute, a. తీక్ష్ణమైన, సునిశితమైన; కీచు (ధ్వనులకు సంబంధించి).

argyr-, argyro-, in comb. = GK *arguros*, వెండి, as *argyranthous*, వెండిరంగుపూలు గల, *argyrophyllous*, వెండిరంగు ఆకులుగల.

aria, n. (mus.). 18 వ శతాబ్ది సంగీత నాటకములలో ఒక గీత విశేషము - ఈ గీతము మూడు ఘట్టములలో నుండును.

Arian, a. & n. అలెగ్జాండ్రియాలో నాల్గవ శతాబ్దిలో జీవించిన Arius అను విజ్ఞాని ప్రతిపాదించిన సిద్ధాంతము నంగీకరించు (వాడు); consubstantiality of Christ సిద్ధాంతమును Arius నిరాకరించెను. Consubstantiality అనగా (ఏసుక్రీస్తును Holy Trinity లోని ఒక తత్త్వమునకు చెందినట్లు అంగీకరించు వాదము). ~ISM n. ~IZE v.t. & i.

-arian, suf. ఇది adjectives ను nouns ను ఏర్పరచును. f. L *-arius* -ARY¹ + -AN. మొదట 16 వ శ. లో (*disciplin~*, *quinquagen~*, etc.), ఆ తరువాత (17 వ శ.) & ఇప్పుడు ప్రధానముగ ఒక sect (మొ. సభ్యుని) సూచించునది, as *millen~*, *Trinit~*, etc.

arid, a. ఎండిపోయిన, నీరులేని (lit. & fig.); సారములేని, పైరుపచ్చలులేని. aridITY, ~NESS, nn.

ariel, n. పశ్చిమ ఆసియా, ఆఫ్రికాలలోని ఒక జాతిజింక.

Aries, n. పంద్రెండు రాసులలో మొదటిరాశి, మేషము.

aright, adv. సరిగ.

aril, n. కొన్ని మొక్కలలో గింజలపై నుండు అముఖ్యమైన (కేవల సహాయకమైన)ఒకపొర.

-arious, compd. adj. suf. = L *-arius*.

arise, v.i. (arose, arisen). (Arch.) లేచు; (poet.) మరణించినవారిలోనుండి బయటకు వచ్చు; (arch.) వినిపించు (of sounds); ఉత్పత్తిచెందు; జన్మించు; (ఇతరుల) దృష్టిలోనికి వచ్చు; పర్యవసించు; (తన్ను) ప్రవర్తించు.

arista, n. (pl.*-as*).ధాన్యము,గడ్డి, వీనినూగు, ములు.

aristate, a. నూగుముళ్లు కలిగిన.

aristrocracy, n. సర్వశ్రేష్ఠులైన పౌరుల ప్రభుత్వము; ప్రత్యేక హక్కులు గలవారి అధికారము; కొందర (ధనాధికులు, ఉన్నత వంశ సంజాతులు - వీరి కూటమి) పరిపాలన; వీరిచే పాలింపబడెడి రాజ్యము; రాజ్యపాలనము కావించుచున్న ఉన్నత వంశీయుల సంఘము; రాజ్యపరిపాలన కావించువారికి మూలమగు ఒక వర్గము, ఉన్నత వంశీయులు; గొప్ప బుద్ధికుశలత మున్నగు యోగ్యతలు కలవారి ప్రతినిధులు.

aristrocrat, n. పరిపాలకవర్గపు ఉన్నతవర్గము వారిలో నొకడు; ప్రభువర్గములో ఒకడు; aristrocratISM n.

aristrocratic, a. ప్రభువర్గము, వారి పరిపాలన -ఈ రెండింటికిని సంబంధించిన, వీనిని సమర్థించెడి, వైభవోపేత, విన్నాణము గల; అద్భుత. ~AL a., aILY² adv.

Aristotelian, a. & n. గ్రీకు విజ్ఞానియైన అరిస్టాటిలు యొక్క(శిష్యుడు లేక విద్యార్థి).

arithmetic, n. సంఖ్యలకు సంబంధించిన శాస్త్రము; గణితశాస్త్ర విజ్ఞానము, పరిగణనము; గణితశాస్త్ర గ్రంథము. arithmetICIAN n

arithmetical, a. గణితశాస్త్ర సంబంధమైన; ~ *progression*, అంకగణిత శ్రేణి (series of numbers showing) increase, decrease, by a constant quantity (e.g. 1, 2, 3, 4 etc., 9, 7, 5, 3 etc.,). ~ LY² adv.

-arium, noun suf. (= 'place for'). ఉదా. *aquarium* (జలజంతువులను ఉంచు ప్రదేశము లేక ప్రదర్శనశాల).

ark, n. పెట్టె, మందసము; *Ark of the Covenant*, ఇది ఒక కర్రపెట్టె - ఇందు యూదుల ధర్మశాసనముల పట్టిక నిక్షిప్తము కావింపబడెను; *Ark of Testimony*, పైన కప్పు కల్గి నీటిలో తేలుచున్న ఒక పడవ - జలప్రళయము సంభవించినప్పుడు నోవా అను సత్పురుషుడు భగవంతునిచే ఇందు సురక్షితముగ కాపాడబడెను; *Noah's ~*, నోవా యొక్క పడవ, toy ~ with animals, జంతువుల బొమ్మలతో కూడిన ఆటవస్తువు.

arles, n. pl. (dial.). బయానాగా ఇచ్చు డబ్బు లేదా హామీ ఇచ్చు సొమ్ము.

arm¹, n. చేయి,బాహువు; *fore-~*,ముంజేయి; జంతువుల యొక్క ముందరి అవయవము, ఏదైన ఒక చెట్టు యొక్క పెద్ద కొమ్మ; shirt యొక్క చేయి; arm ను పోలిన పదార్థము, as ~ *of the sea*, సముద్రశాఖ; ~*chair*, చేతులు గల కుర్చీ, ~ *of lever, balance*, తులాదండములో శక్తిని గాని, భారమును గాని వహించు స్థానమునుండి ఆధారముదాక ఉండు భాగము; ~*hole*, ఒక అంగీలో మన చేయి దూర్చుటకై చేయబడిన రంధ్రము; ~*pit*, చంక, కక్ష; ~*-in-~*, చెట్టాపట్టాలు వేసుకొని; *infant in ~s*, చంటిబిడ్డ; *with open ~ s*, సాదరముగ; *keep at ~'s length*, చనువు ఈయకుండు; *secular ~*, లౌకిక న్యాయాధికారము. armFUL n., armless¹ a.

arm², n. (usu. pl.). ఆయుధము(లు); *fire-~s* (ప్రేలుడు పదార్థము సహాయముతో పని చేయునవి), శతఘ్నులు; *small ~s*, మోసు కొని పోగల్గిన తుపాకులు -ఇందు రైఫిళ్లు, పిస్తోలులు, తేలికయైన మరఫిరంగులు,

మొ వి. చేరియుండును, *stand of~s*, ఒక సైనికునికి కావలసిన అన్ని ఆయుధములు; (sing.), ఒక విధమగు ప్రత్యేక ఆయుధము; *take up ~s*, ఆయుధములు తీసికొని సిద్ధమగు (often fig.), *bear ~s*, సైనికుడుగ పనిచేయు; *lay down ~s*, పోరాటము మానివేయు; *in ~s*, ఆయుధములు ధరించి; *up in ~s*, ఏదైన తిరుగుబాటులో పాల్గొను (also fig.); *under~s*, యుద్ధసన్నద్ధులై ఉండు; సైనికవృత్తి; (sing. & pl.) ప్రతిసేన, పదాతులు, ఆశ్వికదళము మొ నవి; *coat of ~s*, ఏదైన ఒక గొప్ప వంశము వారి ప్రత్యేక చిహ్నములగు అలంకారములు; *King-of-Arms*, ముఖ్యుడగు ప్రభు సేవకుడు (ఈతడు రాజు లేక గొప్ప వ్యక్తుల రాకను బిగ్గరగ ప్రకటించును).

armless² a.

arm³, v.t. & i. ఆయుధములు సమకూర్చు; *~ed neutrality* (యుద్ధసన్నద్ధులై యుండియు తటస్థముగా వ్యవహరించు జాతులకు సంబంధించి); యుద్ధపరికరములు, ఇతర యుద్ధావసరములు చేకూర్చు; పూతపూయు, ఆయుధముల ధరించు.

armada, n. యుద్ధనౌకల సమూహము, esp. 1588 వ సంవత్సరమున స్పెయినుదేశపు రాజు రెండవ ఫిలిప్ ఇంగ్లండు దేశమును జయించుటకై ఒక బ్రహ్మాండమగు నౌకా సైన్యమును పంపెను- దీనిని (*Invincible*) *A~* అని ఆనాటివారు వర్ణించిరి- అజేయమగు నౌకా సైన్యమని దీని యర్థము.

armadillo, n. అస్థికవచముకల్గి, ఆత్మరక్షణకై బంతివలె కవచములోనికి ముడుచుకొని, కలుగులలో జీవించెడి దక్షిణ అమెరికా జంతువు; పై లక్షణములు గల ఇతర జంతువులు- kinds of small terrestrial Crustacea with same habit, allied to wood-louse.

Armageddon, n. మహత్తరమైన అంతర్జాతీయ యుద్ధము (నకు రంగభూమి).

armament, n. యుద్ధమునకై సిద్ధపడిఉన్న (usu. నౌకా) సేన; యుద్ధపరికరములు; యుద్ధనౌకపై తుపాకులు, యుద్ధముకొరకై సన్నాహములు చేయుట.

armature, n. ఆయుధములు, కవచము; జంతువుల మొక్కల రక్షణ ఆచ్ఛాదనము; అయస్కాంత ధ్రువములతో తాకియుండునట్లు ఉంచు ఇనుపముక్క; dynamo లో ప్రధాన భాగము.

arme blanche, n. ఆశ్విక సేనవారు వాడునట్టి కత్తి లేక ఈటె; ఆశ్వికసేన. [F]

Armenian, a. & n. 1. ఆర్మీనియా దేశమునకు సంబంధించిన; *~ bole*, red ~ earth, ఎర్రని మన్ను-దీనిని మందులలో వాడుదురు; *~ stone*, నీలిరంగులో ఉండు రాగియొక్క కార్బొనేట్. 2. ఆర్మీనియా దేశస్థుడు; ఆర్మీనియా చర్చిని అనుసరించువాడు.

armiger, n. Esquire- తన వంశముయొక్క ప్రత్యేక చిహ్నములచే ముద్రితమగు ఆయుధముల ధరించుటకు అధికారము గలవాడు.

armillary, n. కంకణములకు సంబంధించిన; *~ sphere*, అక్షాంశములు భూమధ్యరేఖ, ఉష్ణమండలముల స్థానమున లోహవలయములు కూర్చిన భూగోళపు నమూనా.

Arminian, a. & n. Ariminus (d. 1609) అను విజ్ఞాని సిద్ధాంతముల నంగీకరించువాడు- Arminius హాలండు దేశపు విజ్ఞాని, ప్రొటెస్టెంటు శాఖీయుడు, Calvin సిద్ధాంతములను (esp. పూర్వాదిష్టత = predestination) ఈతడు తిరస్కరించెను. ~ISM n.

armistice, n. యుద్ధవిరమణము (lit. & fig.); స్వల్పకాలిక సంధి; *A~ Day*, 1918 వ సంవత్సరము 11 వ నవంబరు నాడు 1914-18 నందు ప్రారంభమైన మహాయుద్ధము విరమింపబడెను - ఈ దినము యుద్ధవిరమణకు జ్ఞాపకార్థముగ *Armistice Day* అని మన్నింపబడుచున్నది.

armlet, n. దండపట్టీ, సముద్రశాఖ.

armorial, a. & n. ఉన్నత వంశముల వారి ప్రత్యేక చిహ్నములకు సంబంధించిన (గ్రంథము).

armor|y, n. ఉన్నత వంశములవారి ప్రత్యేక చిహ్నములకు సంబంధించిన విజ్ఞానము. ~IST n.

armour¹, n. 1. దేహమును కాపాడుకొనుటకై యుద్ధకాలమున ధరించు కవచము (*~-bearer*, ఒక వీరుని కవచమును మోయునట్టి వాడు). 2. లోహపు తొడుగు గల యుద్ధనౌక - ఈ తొడుగు కవచమునందు పేర్చబడునట్టి ఉక్కు తునకల వంటి బిళ్ళలతో చేయబడును (*~ -clad* ఇట్టి కవచముచే కప్పబడిన); శత్రువుల ఆయుధములనుండి మోటార్లు, టాంకులు మొదలైన వానిని రక్షించునట్టి ఉక్కుకవచములు; ఉక్కుకవచములు గల వాహనముల సామూహిక నామము. 3. నీటిలో అడుగున సంచరించునప్పటి దుస్తులు. 4. జంతువులు, మొక్కలు మొ. వాని రక్షణ ఆచ్ఛాదనము. 5. ఉన్నత వంశముల ప్రత్యేక చిహ్నములు.

armour², v.t. రక్షణనిచ్చు కవచమును ఏర్పాటుచేయు; *~ed* CRUISER; *~ed car, train*, etc., రక్షణకల్గిన మోటారు *train*, etc. వీని కన్నిటికిని రక్షణకొరకై ఉక్కుఫలకములు, శతఘ్నులు ఏర్పాటై యుండును; *~ed column, corps, division, force*, etc. ఈ సైన్యవిభాగముల కన్నిటికిని ఉక్కు కవచములు గల మోటార్లు, టాంకులు మొదలైనవి లభించియుండును.

armourer, n. ఆయుధములను ఉత్పత్తి చేయువాడు; నౌకల యొక్క, సైన్యముల యొక్క ఆయుధములు తన అధీనములో ఉంచుకొను అధికారి.

armoury, n. ఆయుధములు నిక్షిప్తము కావించు చోటు, యుద్ధపరికరముల కేంద్రము, ఆయుధశాల.

army, n. సైన్యము, యుద్ధమునకు సంసిద్ధులైన సువ్యవస్థిత ఘటనసమూహము; *standing~*, యుద్ధమే వృత్తిగా కల్గి శాశ్వతముగ నిల్చియుండు సైనికులు; *the~*, the military service, యుద్ధశాఖలో కొలువు; పెద్ద జనసమూహము, as *Salvation A~, Church A~, Blue Ribbon A~*; *~ broker, contractor*, సైన్యమునకు సంబంధించిన వ్యాపారము చేయువారు; *~corps*, సైన్యమండలి ముఖ్య ఉపశాఖ. వీరు యుద్ధరంగమున పనిచేయుదురు. ఇందు రెండు లేక మూడు divisions ఉండును- -ఇవి సాంకేతికము, పరిపాలక విభాగము, సరఫరా మొ. వానికి సంబంధించినవి; *~-list* అధికారికమైన, సైన్యాధికారుల జాబితా; *~-worm*, కాటన్ మాత్ యొక్క larva.

arnica, n. కొన్ని తరహాల మొక్కలు-వీనిలో అడవి పొగాకు కూడ చేరియుండును; దీని నుండి తీయబడిన ఔషధము, esp. tincture.

aroint,-oy-, v. or int. (arch.). *~ thee*, తొలగిపొమ్ము.

aroma, n. (pl.-*as*). వాసన, చక్కని సుగంధము; సర్వవ్యాపకమగు సూక్ష్మ లక్షణము.

aromatic, a. సువాసన గల, సుగంధితమైన, ఘాటైన వాసనగల.

arose. See ARISE.

around, adv. & prep. 1. అన్ని దిక్కుల,

అన్ని దిశలలో, *చుట్టు, ప్రదక్షిణముగ, *సమీపములో, అక్కడక్కడ, యథేచ్ఛగ as *fool* ~. 2 మీద, అనుసరించి, చుట్టుముట్టగ, సమీపములో, పరివేష్టించి.

arouse, v.t. (నిద్రనుండి) లేపు; పనిచేయునట్లు ప్రోత్సహించు, ప్రేరేపించు.

arpeggio, n. (pl. *-os*), (mus.). తీగపై వరుసగ స్వరములను (ఆరోహణ క్రమములో) పలికించుట; అట్లు పలికించెడి తీగ. [It]

arquebus, See HARQUEBUS.

arrack, n. తూర్పు దేశమునందలి కాపుసారా- ఇది కొబ్బరి, బియ్యము, చక్కెరనుండి తయారగును.

arrah, int. పాదపూరకమును నిరర్థకము అగు ఆశ్చర్యార్థకము.

arraign, v.t. ఒక న్యాయస్థానమువారి ముందు నేరారోపణ చేయు; నిందించు; తప్పుపట్టు, అధిక్షేపించు (పనిని గాని వాఙ్మూలమును గాని). ~MENT n.

arrange, v.t. & i. సరియైన స్థితిలో ఉంచు, సరిదిద్దు; (సైన్యమును) క్రమపద్ధతిలో ఆయత్తపరచు; (Mus.) ఒక గీతమును వాద్య గాత్రములకై సరిదిద్దు లేక తగుమార్పు చేయు; ఒక నాటకమును రేడియో ప్రసారము కొరకు సంసిద్ధము చేయు; విభేదములను సరిదిద్దు; ఒక పని జరుగవలసిన క్రమము, పద్ధతి -వీనిని ముందే ఏర్పాటుచేయు; (intr.) చర్యగైకొను, కార్యపథకము ఏర్పాటుచేయు, ఆదేశమిచ్చు, (~ *to be there, for the car to be there*; ~ *about it*); ఒకరితో ఒప్పందము చేసికొను (*with* person, *about* thing, *to* do, *that* or abs.).

arrangement, n. ఏర్పాటు చేయుట; ఏర్పాటు చేయబడిన అంశము; వివాదము మొ. వానిని పరిష్కరించుకొనుట; (pl.) పథకములు, పద్ధతులు, as *make your own ~s*.

arrant, a. దుష్కీర్తిగల, నిస్సంశయమైన, అనుమానము లేని, సుస్థిరగమనము గల, as *~knave, dunce, hypocrite, nonsense*. ~LY² adv.

arras, n. ఖరీదైన తెర, గదుల యొక్క గోడలు కనిపించకుండ ఈ తెరలు అలంకారముగ వ్రేలాడగట్టుదురు(కాని ఈ తెరల వెనుక ఎవరైన దాగియుండవచ్చును లేదా వీనిలో నుండి ఎవరైన రావచ్చును). ~ED² (-st) a.

array¹, v.t. క్రమపద్ధతిలో అమర్చు, సైనిక వ్యూహము ఏర్పాటుచేయు; (Law.) జ్యూరీని నియమించు; ఆడంబరముగ దుస్తులు ధరించు; అలంకరించు; (fig.) సద్గుణములు ఆరోపించు.

array², n. క్రమము, శ్రేణి, as *battle* ~; (hist.) యుద్ధవ్యూహశ్రేణి, arming of militia, as *Commission of A~*; సైనిక దళము; చూడ నజరుగ ఉన్న లేదా దర్శనీయమైన మానవుల, వస్తువుల సమూహము; జ్యూరీ సభ్యుల నియామకక్రమము; (poet.) కవచము, దుస్తులు.

arrear, n. (Arch.) ఏదైన ఉత్సవపు గుంపులో వెనుక భాగము; (pl.) మిగిలిఉన్న ఋణములు; చేయవలసిన పనులలో మిగిలిపోయినవి (*~s of work*); *in ~s* or ~, వెనుకబడి యుండుట (ముఖ్యముగా ధనము చెల్లించుట యందు); *in ~ of*, వెనుక.

arrearage, n. వెనుకబడియుండుట, తీర్చకుండ మిగిలిన బాకీ మొత్తము; నిలువలో ఉన్న వస్తువు; (pl.) ఋణములు.

arrect, a. (arch. & poet.) నిక్కపొడుచుకొని ఉన్న (చెవులు); (fig.) జాగరూకతతో ఉన్న.

arrest¹, v.t. ఆపు (ఒక మనుష్యుడు, ఫిరంగి గుండు, క్షీణత); (Law) *~judgement*, తీర్పు ఇచ్చిన తరువాత అందు తప్పులున్నవను కారణముచే ఆ తీర్పును అమలు చేయకుండ నిల్పు; ఒక మనుష్యుని న్యాయశాస్త్ర ప్రకారము నిర్బంధించు; (దృష్టిని) ఆకర్షించు; ఒకరి దృష్టిని తనవైపు త్రిప్పికొను. ~IVE a., ~MENT, ~OR, nn., (*~or hook*, విమానములను తీసికొనిపోయెడి ఓడ పై భాగమున మందు మోకులను పట్టుకొని, ఆపునట్టి కొండి లేక కొక్కెమువంటి సాధనము- విమానములు ఆకాశమునుండి ఓడ పై భాగముపై దిగునప్పుడు ఈ మోకులు విమాన వేగమును నిరోధించును).

arrest², n. ఆపుదల, నిరోధము; *~of judgement*. తీర్పు అమలుకాకుండ ఆపుదల చేయుట; పట్టుకొనుట; న్యాయానుసారము నిర్బంధించుట; ఖైదులో పెట్టుట; *under* ~, నిర్బంధములో ఉంచుట.

arret, n. (hist.) ఫ్రాన్సుదేశపు రాజుయొక్క, లేదా పార్లమెంటు యొక్క సాధికారమగు నిర్ణయము లేదా ఆజ్ఞ; (loosely) తీర్పు. [F]

arride, v.t. (literary.) సంతోషపెట్టు, తృప్తిపరచు.

arriere-ban, n. సామంత ప్రభువులను యుద్ధ సన్నద్ధులు కావలసినదిగా ఫ్రాంక్ రాజు ప్రకటించు ఆజ్ఞ; ఈ విధానమున ఆజ్ఞాపింపబడిన లేదా ఆజ్ఞాపింపబడగల కూటమి; ఉన్నత వర్గములు; సామంత ప్రభుమండలి; (improp) తప్పుగ వాడగతిని చెందిన సామంతుల ఆహ్వానించుట [F]

arriere-pensee (see Ap.) n నీచోద్దేశ్యము మనస్సులో కొన్ని దుష్ట భావముల నుంచుకొని పైకి కల్మషము లేనట్లు మాట్లాడుట. [F]

arris, n. రెండు సమతలములు లేదా వంపు రేఖలు కలుసుకొని ఏర్పడిన వాడి అంచు, ; *~-gutter*, (V-shaped), *~-wise*, అంచు వారిగా.

arrival, n. ప్రయాణము తుది భాగమునకు లేదా గమ్యస్థానమునకు వచ్చుట (lit.& fig.) ఒక ప్రదేశమున కాన్పించుట; వచ్చిన మనుష్యుడు లేదా తదితరములు; (colloq.) క్రొత్తగ పుట్టిన పాప; ఓడరేవుకు వచ్చినప్పుడు ఇతరులకు అందచేయవలసిన సరుకు.

arrive, v.i. గమ్యస్థానమునకు వచ్చు, (lit & fig.) లేదా ప్రయాణపు తుది భాగమునకు వచ్చు (*at* Bath, *in* Paris, *upon* scene, *at* conclusion); తనయొక్క ప్రఖ్యాతి, స్థానమును నిలుపుకొను; పంపబడు (వస్తువులు) వచ్చు (కాలమును గూర్చి); సంభవించు (సంఘటనలు).

arriviste, n. బ్రతుకనేర్చినవాడు, చెడి బ్రతికినవాడు. [F]

arrogant, a. గర్వియైన; అహంభావము గల; పొగరుబోతుదనము గల. ~ANCE, ~ANCY nn., ~antLY² adv.

arrogate, v.t. తనదికాని వస్తువు తనదనిచెప్పు, ప్రకటించు; లేని లక్షణములు ఉన్నట్లు ప్రకటించు, భావించు, ఇతరులకు చెందని వస్తువుల వారికున్నట్లు నటించు, ఉన్నట్లు వాదించు.

arrogation, n. అధర్మముగహక్కు-ప్రకటన (*of* or abs.); హేతువు లేని భావన.

arrondissement, n. ఫ్రాన్సు దేశపుప్రభుత్వ శాఖలో ఉపవిభాగము.

arrow, n. అమ్ము; ఈ ఆకారము గల, ఒక గుర్తు, గుండుసూది, ఏదైన ఆభరణము; ||*broad* ~, బ్రిటిషు ప్రభుత్వము వారి గోదాములను సూచించునట్టి ఒక గుర్తు; ~ *stitch*, త్రికోణాకారముగ ఉండు ఒక కుట్టు- స్త్రీల స్తన వల్కలములలో (bodice) అమర్చబడిన సన్నని ఎముకలను, వాటి స్థానములో ఉంచుటకై ఈ కుట్టు వాడుదురు; *~-headed characters*, శిలాశాసనలిపి లోని అక్షరములు; ~ *root*, పొలగుండ అను

ఆహారపదార్థము ఈ మొక్కనుండి లభించును. ~ Y^2 a.

arse, n. (ఈ పదమిప్పుడు గౌరవనీయులు వాడుటలేదు) పిరుదు, పృష్ఠభాగము.

arsenal, n. ఆయుధములు, మందు సామాను మొదలైనవానిని సిద్ధము చేయుటకును, దాచియుంచుటకును ఉపయోగించునట్టి ప్రదేశము లేదా భవనము, ఆయుధాగారము, ఆయుధముల గిడ్డంగి (also fig.).

arsenic[1], n. పెళుసైన గోధుమ వన్నెగల అర్ధలోహ పదార్థము, పాషాణము అను విషము -దీని వాసన వెల్లుల్లి వలె ఉండును; (pop.) దీని త్రై ఆక్సైడ్, తెల్లని ఖనిజ పదార్థము; *flowers of* ~, అదే ఉత్పతనము చెందినది. arseniCAL a.

arsenic[2], a. పాషాణసంబంధమైన; esp. 1/5 పాలుగ ఇది కలపబడిన సంయోగపదార్థములకు సంబంధించిన.

arsenious, a. పాషాణ విషము గల; esp. 1/3 పాలుగ కలపబడిన సంయోగపదార్థములకు సంబంధించిన.

arsis, n. (pl. *arses*). ఇంగ్లీషు ఛందస్సులో ఊనిక గల అక్షరము (cf. *thesis*).

arson, n. కావలెనని ఇతరుల ఇంటికి గాని అట్టి ఆస్తికి గాని నిప్పు అంటించుట లేదా తన ఆస్తి భీమా యైనచో దానిని కాల్చుకొనుట.* ~IST n. కొంపలకు నిప్పు అంటించువాడు, గృహదాహకుడు.

art[1], v. See BE.

art[2], n. నేర్పు, మానవుల నేర్పు లేదా కౌశలము; ఒక వస్తువును కౌశలముతో సిద్ధము చేయుట -దానికదియే లక్ష్యము; ఇతర వస్తువుల అనుకరణము, వాని స్వరూపమును చిత్రించుట (ముఖ్యముగా అంగడులలో ప్రదర్శించుటకు వాడబడు కుట్టుపని, తివాసీల పని, పరదాల పని మున్నగు కళలు); మన నేర్పరితనమును ప్రదర్శించుటకు ఉపయోగపడు సాధనములు, కొన్ని విద్యాశాఖలు, ఉన్నత విజ్ఞానమును సంపాదించుటకు మానసిక సాధనములుగ ఉపయోగపడును. అవి *Bachelor, Master, of Arts*, వీనియందు ఉత్తీర్ణుడైనవాడు కళల యందు నిష్ణాతుడైనట్లు భావింపవచ్చును; *black* ~, గారడీ విద్య; పరిదైన శాస్త్రవిజ్ఞానమును నిత్యజీవితపు పనులకు వర్తింపజేయుట; పారిశ్రామిక కృషి, చేతిపని, కార్మిక సంఘము, కార్మికుల యొక్క సమావేశము; *fine* ~*s*, లలితకళలు (సంగీత సాహిత్యాదులు)-ఇందు మనస్సును, భావనయు ప్రాధాన్యము వహించును; నేర్పరితనము, టక్కరితనము, కౌశలము, ఉపాయము, తంత్రము; ~ & (or) *part*, పథకము & (or) దాని ఆచరణ స్వరూపము, as *be* ~ & *part in*(పై రెండింటిలోను అనగా పథకములు వేయుట, వాని నాచరణలో పెట్టుటయందు సహాయపడుట).

artefact, arti-, n. మనుష్యుల నేర్పరితనము కళాకౌశలములచే నిర్మింపబడిన వస్తువు; (Archaeol.) చరిత్రకు పూర్వయుగపు కౌశల్యముచే సిద్ధముచేసిన వస్తువు- సహజముగ తయారైనది కాదు.

artel, n. రష్యా దేశములోని వ్యవసాయదారులు, కార్మికులు కలసిమెలసి చేసిన కృషి లేదా యత్నము, సంరంభము.

arterial, a. రక్తనాళములకు సంబంధించిన, రక్తనాళముల ఆకారములో ఉన్న (ఇప్పుడు ముఖ్యముగ రహదారులు, రాకపోకల మార్గములు, ఇట్టివానిని గూర్చి), as ~ *railway, road, traffic*).

arterializ|e, -is|e, v.t. మలిన రక్తమును ఊపిరితిత్తులలోని ప్రాణవాయువు ప్రభావముచే శుద్ధమగు రక్తముగా మార్చు, రక్తమును పరిశుద్ధము చేయు, పర్పాటుకావించు. ~ATION n.

arteriosclerosis, n. వార్ధక్యము వలన రక్తనాళముల ఆవరణ గట్టిపడుట (అను వ్యాధి).

arteriotomy, n. పెద్ద రక్తనాళముకు సంబంధించిన శస్త్రచికిత్స; పెద్ద రక్తనాళమును కోసి నెత్తురోడ్చుట; ఈ నాళమును విడిగా కోసి పరీక్షించుట.

arter|y, n. రక్తమును గుండెకాయనుండి శరీరములోని వివిధ భాగములకు కొనిపోవునట్టి నాళము-ఇది ఒక పెద్ద అమరికలో భాగము. (also fig.). ~ITIS n.

artesian, a. ~ *well*, బుగ్గబావి, గొట్టపు బావి, నిరంతరాయముగ గొట్టమునుండి నీరు పైకివచ్చునట్టి బావి.

artful, a. జిత్తులమారి, టక్కరి, మోసకారి (వ్యక్తులు, వారి చర్యలను గూర్చి). ~LY[2] adv., ~NESS n.

arthr|itis, n. కీళ్లవాపు; gout. ~itIC a.

arthro-, comb. form of Gk *arthron* joint, as in *arthropathy*, కీళ్లసంధికి సంబంధించిన బాధాకరమైన వ్యాధి, *arthrosis*, articulation.

arthropod, n. (zool.). *Arthropoda* కు చెందిన ఒక జాతి జీవి-దీని శరీరము అంగముల అతుకులతో కూడి యుండును.

Arthurian, a. ఆర్థరురాజు లేదా ఆయన అనుచరులైన వీరులకు సంబంధించిన.

artichoke, n. ఒకరకపు దుంపజాతి మొక్క-దీని పూవుల యొక్క రేకుల మొదళ్లు పెచ్చుల మూలములు ఆహారముగా వాడుదురు- శార్పరీ ప్రాంతములో పెరుగు thistle అను మొక్కను ఇది పోలియుండును; *Jerusalem*~, ఇది ఒక విధమగు పొద్దుతిరుగుడు పూజాతి చెట్టు-దీని దుంపలు తినుటకు పనికివచ్చును.

article[1], n. వ్రాసిన దానిలో కొంత భాగము; ఒక ప్రత్యేక షరతు (ఒక ఒప్పందములో), as *Thirty-nine A* ~ *s, A* ~*s of war, Apprenticeship, Association*; పత్రికైన పత్రిక లేదా సంచికలో ఒక వ్యాసము-కాని ఇది స్వతంత్రమైనది; *leading*~ in news-paper, ఇది పత్రికా సంపాదకుని అభిప్రాయములను వ్యక్తపరచును; *the next* ~. ఆ తరువాత వస్తువు; (Gram.) *definite* ~, 'the', *indefinite* ~ 'a, an'; *in the* ~ (moment) *of death*, మరణ సమయమున.

article[2], v.t. ప్రత్యేక కాలములో చేర్చు, లేదా నిబంధనలలో చేర్చు; నేరారోపణచేయు; ఉమేద్వారికి సంబంధించిన షరతులను విధించు.

articular, a. కీళ్లకు సంబంధించిన.

articulate[1], a. & n. కలుపబడిన, కలుపబడినట్లు స్పష్టపడుచున్న; ప్రత్యేకింపదగిన, స్పష్టమైన, as ~ *speech*; (n). ~animal. ~LY[2] adv., ~NESS n.

articulat|e[2], v.t. & i. అతుకుపెట్టు; పదములుగా విడదీయు, స్పష్టముగా ఉచ్చరించు; (intr.) విస్పష్టముగా మాట్లాడు. ~ORY a.

articulation, n. కలుపునట్టి పని, లేదా విధానము; అతుకు; విస్పష్టమగు వాక్కు, మాట; హల్లు.

artifice, n. ఉపాయము, సాధనము; వ్యవహారములలో సమర్థత, నేర్పు.

artificer, n. నేర్పుగల కార్మికుడు; కనిపెట్టువాడు (*of*).

artificial, a. కృత్రిమమైన; సహజముకాని; నిజముకాని, as ~*flowers*: మానవుని నేర్పు వలన సిద్ధము చేయబడిన నిజమైన, as ~*ice*; ~*horizon*, ~*respiration*, కృత్రిమముగు గాలి పీల్చు సంవిధానము- మానవుడు స్వయముగ కాని యంత్రసాధనముల వలన గాని

ఉచ్ఛ్వాసనిశ్వాసములు కల్గించవచ్చును. **artificialITY**, ~NESS nn., ~IZE v.t., ~LY[2] adv.

artillery, n. సైన్యము ఉపయోగించునట్టి విమాన విధ్వంసకములు, టాంక్ విధ్వంసకములు, పెద్ద యుద్ధరంగపు, మధ్యతరగతి, భారీ శతఘ్నులు, కొండలలో వాడునట్టి శతఘ్నులు; ఇట్టి శతఘ్నులను వాడునట్టి సేనయందలి ఒక శాఖ; ~*train*, శతఘ్నులను యుద్ధశకటములపై ఎక్కించి, వానిని రణరంగమునకు గొనిపోవు ఏర్పాటు. **artillerIST**, ~**man** nn.

artisan, n. యంత్రనిర్మాణము తెలిసిన కార్మికుడు, చేతిపనులలో నిపుణుడైన కార్మికుడు.

artist, n. లలితకళలలో ఒకదాని esp. చిత్రలేఖనమునందు పనిచేయు కళాకారుడు; ~*'s proof*, చెక్కడపు పనియొక్క ప్రతి-దీనిని కళాకారుని అంగీకారముకొరకు కాని, ఆతనిచే సరిదిద్దించుటకు కాని సిద్ధముకావించెదరు- ఇది చిత్రముల యొక్క సామాన్యప్రతులకంటె ఎక్కువ తాజా అయినదిగ భావింపబడును; తనయొక్క వృత్తినే ఒక లలితకళగా చేయువాడు (~ *in words* etc.). **artistIC(AL)** aa., **artisticalLY**[2] adv., ~**RY** n.

artiste, n. గానము, నృత్యము మున్నగు లలితకళలు వృత్తిగా కలవాడు. [F]

artless, a. నేర్పులేని, సంస్కారములేని; మొరటు; నిసర్గమగు; మాయమర్మములులేని, అమాయకుడగు. ~LY[2] adv., ~NESS n.

arty, a. (colloq.). ఆడంబరముతో కూడిన కళాభిజ్ఞతకల; కళాప్రపూర్ణమగు వానిని తప్పుడు పద్ధతిలో అనుకరించు (వ్యక్తులకు సంబంధించి); ~-*&-crafty*, ఈ పదములు కర్రసామానును గూర్చి వాడబడును-ఈ సామాను కళాన్వితమగు పద్ధతిలో సిద్ధము చేయబడినది కాని ఇది ఉపయోగమగునట్లు కాని సౌకర్యముగ కాని లేదని భావము.

arum, n. ఒక జాతి మొక్కలు-శివకఠిరంక, బలురక్కసిగడ్డ, పొరకంద మొదలైనవి-ఏకబీజ పత్రముగలవి.

-ary[1], suf. విశేషణములు, విశేష్యములు కల్పించుటలో వినియోగపడునది. adjj. as *arbitrary. contrary, primary*; nn.=-*arius*, *adversary*; =-*arium*, as *dictionary*, -*aria*, as *fritillary*.

ary[2], suf. విశేషణముల నిర్మాణములో అప్పుడప్పుడు ఉపయోగపడునది.

Aryan, a. & n. 1. ఒక భాషాకుటుంబమునకు (ఆర్య భాషాకుటుంబము) కొందరు పెట్టిన పేరు-దీనినే ఇండో యూరోపియన్ అనియు, ఇండో-జెర్మానిక్ అనియు కొందరు వ్యవహరింతురు-దీనిలో చేరు భాషలు: సంస్కృతము, ఇరేనియన్, గ్రీకు, లాటిను, కెల్టిక్కు, జెర్మానిక్, స్లావోనిక్-లును వాని ఆధునిక రూపములైన భాషలును ఈ కుటుంబమునకు చెందిన ఇండో-ఇరేనియన్ భాషలే ఆర్య భాషా కుటుంబమని కొందరు వ్యవహరించుచున్నారు. **2. n.** Member of ~ family, ఆర్యజాతికి చెందిన వ్యక్తి; నాజీ జర్మనీలో సెమైటు జాతికి భిన్నముగా ఆర్యజాతిని పరిగణించిరి.

as[1], adv., conj., rel. pron. **1.** adv. ప్రధాన వాక్యములో ఉపవాక్యారంభమున ఉండును, as *I came as soon as I could, I know that as well as you, you might as well help me, as* FAR[1] *as*. **2.** సంబంధార్థ బోధక అవ్యయముగాను, సముచ్చయముగాను ఉపవాక్యారంభమున కార్యవిధ సూచకముగను, తరతమ భావసూచకముగను వచ్చును: *you are as good as he, it is not so* (or *as*) *easy as you think, quick as thought he jumped out, fair as* (= though) *she is*; (విధము) *do as you like, according as we decide, he looks as if he had seen a ghost, treat him as a stranger, you are as it were* (= as if it were actually so), *compromised, they rose as one man, late as usual, he smiled, as who should say*; (time) *it struck me as I was speaking*; (reason) *as you are not ready, we must go on*; (result) *he so arranged matters as to suit everyone, be so good as to come*; (illustration) *cathedral cities, as Norwich*. **3.** సంబంధబోధక సర్వనామముగా: *I had the same trouble as you, such countries as Spain*; (with antecedent inferred from main sentence) *he was a foreigner as* (which fact) *they perceived from his accent*. **4.** ప్రత్యేక పదబంధములలో: (as *coal will be decontrolled as from 31st March*); దానికి సంబంధించినంత వరకు, as to, as *said nothing as to hours*, గంటల విషయములో (కాల విషయమున) ఏమియును చెప్పలేదు. అత డెప్పుడు వచ్చునో ఆ విషయమున; *as to you, I despise you*, ఇక నీ సంగతికొస్తే నాకు తృణీకారభావమే కలదు; *as yet*, ఇంతవరకును; *I thought as much*, అది యట్లగునని నేను ఊహించియే ఉంటిని. *as well (as)* ఇంతేకాక, దీనికితోడు; *as good as dead*, మృతసదృశుడు. చనిపోయినట్లే. **5.** పదబంధములలో: ఉదాహరణ కాదగిన ఒక జాతి పదార్థముతో పోల్చుటచే తద్గత గుణము సూచింపబడుట. దానితో అనుప్రాస ఏర్పడుట. *bald as a coot*. కూట్ అను పక్షివలె బట్టతల అయిన; పిచ్ వలె (తారునుండి ఏర్పడిన పదార్థము) నల్లనైన; గబ్బిలము గ్రుడ్డియైన; ఇత్తడివలె స్థిరమైన (మొండియైన) పైపై రంగుగల, నిజమైన విలువలేని; సింహమువలె ధైర్యశాలి అయిన; క్రొత్త గుండుసూదివలె కాంతిగల (వాడియైన); బ్రీరీ పండువలె ఎరుపు నలుపు రంగుగల; తుమ్మెదవలె తీరికలేని; దానమువలె చల్లనైన, ఆర్ద్రతలేని; ధూళివలె సర్వసాధారణమైన; కీరదోసకాయవలె చల్లనైన; కోలాటపు కర్రలవలె ఎదురైన; అడ్డమైన; కవాటము మీది మేకువలె నిర్జీవమైన; గొడ్డుమాంసమువలె ప్రాణములేని; స్తంభమువలె చెవులులేని, బధిరమైన; ....ఎముకవలె శుష్కించిన; పడియ నీరువలె కదలికలేని; A,B,C లేదా అ, ఆల వలె సులభమైన; అసత్యమువలె బోలికయైన;...... బంగారమువలె విలువగల (పిల్లలనడతను గూర్చి); నాటకమువలె వినోదకరమైన;...... సీసమువలె బరువైన; వేటకానివలె ఆకలిగొన్న; కూలిపిల్లవానివలె నిర్విచారమైన (కులాసాఅయిన); ఆవాలవలె చురుకైన (ఘాటైన); జీవితమువలె విపులమైన; గాలివలె తేలికైన;......పర్వతమువలె పురాతనమైన;......నెమలివలె గర్వముగల (అందము ప్రదర్శించు); భావమువలె వేగవంతమైన; సమాధివలె నిశ్శబ్దమైన......వెన్నవలె మెత్తనైన;...విధివిధానమువలె అలంఘ్యమైన;... ఉక్కువలె దృఢమైన (విశ్వాసపాత్రమైన); పాపమువలె వికృతమైన; నీళ్లవలె దుర్బలమైన (పల్చనైన).

as[2], n. రోమను రాగినాణెము-మొదట 12 ఔన్సుల బరువు ఉండి తరువాత అర ఔన్సు బరువునకు తగ్గింపబడినది.

as-, pref. = -s ముందు AD-.

asafoetida, n. ఇంగువ, ఘనీభవింపజేయబడిన చెట్టు జిగురు, వెల్లుల్లి వలె ఘాటైన వాసన గలిగి, మందుల యందును వంట యందును

[library stamp]

ఉపయోగింపబడు వస్తువు.

asbestine, a. ఆస్‌బెస్టాస్ వంటి, అగ్నికి గురి కాని, మండని, దహనశీలము కాని (lit. & fig.).

asbest|os, n. నారసాగు ఒక ధాతువు లేదా ఖనిజము, రాతినారం, నిప్పు అంటుకొనిని వస్త్రముగా నేయుటకు వీలైనది. ~IC, ~OID aa.

ascend, v.t. & i. వెళ్లు, పైకి ఎక్కివచ్చు; (వస్తువుల విషయమున) మీదికి ఎక్కు, ఎత్తు మీదికి ఎత్తబడు; మీది భాగమునకు వంగి యుండు, పొడవున పడియుండు; ~ing slope, ఎక్కుడు వాలు; ఆలోచనలో గాని, హోదాలో కాని, గుణస్థాయిలో గాని ఉన్నతికేగు, ఉదాత్తత నందుకొను; (ధ్వని) స్థాయి పెరుగు; వంశవృక్షములో వెనుకకు పోవు; (trans.) ఎక్కు, అధిరోహించు; ~ *a river*, నది ఎగువకు ప్రయాణించు (దాని ఉత్పత్తిస్థానము వైపు); అధిష్ఠించు, as ~*the throne*.

ascendancy, -ency, n. ప్రాబల్యాధికారము, ఆధిపత్యము, ప్రాబల్యము, ప్రాధాన్యము. (*over*).

ascendant, -ent, a. & n. **1.** ఉదయించు, అభ్యుదయము నొందు; (Astron.) క్షితిజము వైపు ఎక్కివచ్చు, ఉచ్చస్థితి నొందు; (Astrol.) తూర్పుక్షితిజము మీద స్వల్పముగా తోచు; భాసించు, ప్రాబల్యము వహించునట్టి. **2.** n. జాతకచక్రము; *house of the* ~, రాశి చక్రము 5 డిగ్రీలనుండి 25 డిగ్రీలకు లోబడినది; *lord of the* ~, ఈ మధ్యస్థానమున ఉన్న గ్రహము; *in the* ~, సార్వభౌమాధికారమున ఉన్న, అధికారము చలాయించు స్థితిలో ఉన్న, (improp.) అభ్యుదయము, ఉచ్చస్థితి, ఆరోహణ స్థితి, సార్వభౌమత్వము; వంశపూర్వికుడు.

ascension, n. అధిరోహణ కార్యము; ఎక్కుట; పునరుత్థానము తరువాత నలుబదవ దినమున ఏసుక్రీస్తు అధిరోహించి వచ్చుట, ఆరోహణము చేయుట; *A* ~*Day*, క్రీస్తు అభ్యుత్థానమును సంస్మరించు పవిత్రమైన గురువారము; *A* ~*tide*, క్రీస్తు అభ్యుత్థితుడైన దినమునుండి విట్సన్ సాయంత్రము వరకు నడుమ గల పది దినములు; గ్రహనక్షత్రాదుల ఉదయము. as *right*~, విషువాంశము. ~AL a.

ascensive, a. పైకి లేచెడి, పురోగమించెడి, అభ్యుదయము నొందు; (Gram.) సాంద్రమైన, పదార్థకము.

ascent, n. అధిరోహణము; ఆరోహణము, ఊర్ధ్వగమనము, ఎక్కుట, అభ్యుదయము (lit. & fig.); పైకి ఎక్కివచ్చు మార్గము, ఏటవాలు దారి, మెట్ల వరుస.

ascertain, v.t. నిశ్చయము తెలిసికొను, రూఢి పరచుకొను. ~ABLE a., ~MENT n.

ascetic, a. & n. భోగపరాఙ్ముఖుడైన, విరక్తుడైన, కఠోర నియమవంతుడైన; n. ఆత్మసంయమనము గాఢముగా అలవరచుకొనువాడు, సన్యాసి, సంయమి; (Eccl. Hist.) ఇంద్రియ వశీకరణమునకై ఏకాంతత నవలంబించువాడు. ~AL a., ~alLY[2] adv., ~ISM n.

ascidium, n. ఒక జాతి సాగరజీవి - దీనికి శరీరము నావరించియుండు తోలు ఉండును; సకశేరుక జీవుల (వెన్నుపూస గలవి) పరిణామములో ఇదియొక దశగా భావింపబడుచున్నది.

Asclepiad, n. (Gk and Lat. Prosody) ఒక విధమైన ఛందస్సు - *Asklepiades* అను గ్రీకు కవి సృష్టించిన ఛందము. ~eAN a.

Ascot, n. Berkshire లో ఆస్కాట్ మైదానములో జరుగు గుర్రపు పందెము; ఆ పందెములు జరుగు చోటు.

ascribe, v.t. ఆరోపించు, ఆపాదించు (*to*); ఒక వ్యక్తికి లేదా వస్తువునకు సంబంధించినదిగా భావించు. **ascribABLE** a., **ascriptION** n. (esp.) క్రైస్తవ మతబోధకుడు తన ఉపన్యాసాంతమున భగవంతుని స్తుతించుచు చెప్పు వాక్యములు.

Asdic, n. జలాంతర్గాములను కనిపెట్టు సాధనము. *'Allied Submarine Detection Investigation Committee'* అను పేరు యొక్క ప్రథమాక్షర సంకేతము.

aseity, n. (metaphys.) అనుత్పన్న స్థితి, సృష్టిపూర్వ స్థితి.

asepsis, n. విషక్రిమి రాహిత్యము, కుళ్లిపోవు పదార్థము లేకుండుట; అపూతి శస్త్రచికిత్స (రక్తము విషము కాకుండ చేయు శస్త్రవైద్యము).

aseptic, a. & n. కుళ్లుడు లేకుండు, రక్తము విషసంయుక్తము గాకుండు; విషక్రిముల సంపర్కములేని; శస్త్రచికిత్సకై పూతిరహితము చేయబడిన; (పుండ్లు, పరికరములు, కట్లు, కట్టు బట్టలు మొ. వాని విషయము) విషక్రిమి సంపర్కము లేకుండ చేయువిధము; విషాక్తమైనప్పుడు చేయు ప్రతి విధానమునకు భిన్నము (cf. *antiseptic*) పూతిసంపర్కరాహిత్యము; (n.) పూతిలక్షణరహితమైన పదార్థము - క్రిములుపుట్టు స్వభావములేనిది.

asexual, a. (biol.) లింగరహిత **asexualITY** n.

ash[1], n. వెండివలె తెల్లనైన బెరడు, పిచ్చాకారపు ఆకులుకల అడవిచెట్టు-అశోకవృక్షమని కొందరు, ప్రఖూర్జమని కొందరు, ఈ చెట్టు కలప; ~*-fly*, ~*-grub*, (~ పైన కనబడును-చేపలు పట్టువారు వీని నుపయోగింతురు); ~*-key* ఎగిరిపోవు లక్షణముగల ఈ చెట్టు విత్తనము; ~*-leaf*, బంగాళాదుంప మొదటి దశ; *mountain* ~, ఒక విధమైన వృక్షము, కొండచెట్టు.

ash[2], n. (usu. pl.). భస్మము, బూడిద, ఏ పదార్థమైనను దహింపబడిన తరువాత ఉండు అవశేషము; (pl.) మానవ శరీరము దహనమైన తరువాత మిగులునది (lit. & fig.); *lay in* ~*es*, నేలమట్టముగ కాల్చివేయుట; *sackcloth &* ~ *es*, (పశ్చాత్తాప సూచకము); || *bring back the* ~*es* (Crick.), ఇంగ్లండు ఆస్ట్రేలియాలమధ్య జరిగిన టెస్ట్ పోటీ ఆటలలో పరాజయము తుడిచివేత; ~*can*, చెత్తవేయు డబ్బా; ~*-fire*, రసాయన ప్రక్రియలలో ఉపయోగించు సన్న సెగ; ~*-furance* (గాజు నిర్మాణమునందు ఉపయోగించు కొలిమి); *Ash Wednesday*, లెంట్ అను క్రైస్తవ ఉపవాస దీక్షాకాలములో మొదటిదినము (రోమను కాథలిక్కుల ఆచారము ప్రకారము ఈనాడు వ్రతదీక్షితుల శిరస్సులపై భస్మరేణువులు చల్లబడును).

ashamed, pred. a. సిగ్గుపడిన, తన దోషమును తెలుసుకొని లజ్జితుడైన; ~*of* (conduct); ~ *for* (on account of) *you*; ~*to do* (ఒక పని చేయుటకు సంకోచించు, వెనుదీయు, అట్టి పనినుండి బొత్తిగా విరమించు భావము లేదు).

ashen[1], a. ash-tree కి సంబంధించిన; భస్మముతో చేయబడిన.

ashen[2], a. భస్మమునకు సంబంధించిన; బూడిద రంగు కల, పాలిపోయిన.

ashet, n. (Sc.) పెద్ద ఫలకము లేదా పళ్లెము. (usu. oval).

Ashkenazim, n. pl. పోలిష్ -జర్మన్ జాతికి చెందిన యూదులు.

ashlar, n. నలుచదరముగా చెక్కిన రాయి; అట్టి రాళ్ళతో కట్టిన కట్టడము.

ashlaring, n. నలుచదరపు చెక్కుడు రాళ్లతో కట్టిన కట్టడము; ఇంటి పై కప్పు వాసముల కును గోడల మీది దూలములకును నడుమ గల ఖాళీ ప్రదేశమును పలకలతో కప్పుట.

ashore, adv. ఒడ్డు మీద(కు), తీరమున(కు).

ashy, a. భస్మసంబంధమైన, బూడిదతో కప్పబడిన బూడిద రంగు కల, పాలిపోయిన, వివర్ణమైన.

Asian, a. & n. ఆసియాఖండ వాసి (*Asiatic* అను పదముకంటె ఇప్పుడు అధికారమును పొందుచున్నది).

Asiatic, a. & n. ఆసియా నివాసి.

aside, adv. & n. 1. ఒకప్రక్కగా, ఓరగా; *~ (apart) *from*; *set~*, (తీర్పును) రద్దు చేయు; *speak~*, వేరుగా మాట్లాడు, రహస్యముగా సంభాషించు. 2. n. వేరుగా పలుకబడిన మాటలు, esp. అపవారితముగా చెప్పబడిన సంభాషణ (రంగస్థలము మీది ఇతర పాత్రలు, వినకుండ (విననట్లు) జనాంతికముగ చేయు సంభాషణ.

asinine, a. గార్దభములకు సంబంధించిన; మూర్ఖపు. **asininiTY** n.

-asis, suf. రోగముల పేర్లు కూర్చుటలో వాడబడు ప్రత్యయము.

ask, v.t. & i. ఒకదానికి సమాధానము అడుగు, ప్రశ్నించు, as *~(him) a question*, *~(him) this*, *(him) who it is*, *~him the time*, *~a question of a person*, *~him about a thing*; అర్థించు, ప్రార్థించు, as *~a favour of him*, *~(him) a favour*, *~(him) for it*, *ask* (abs.), *~him to do it*, *~that it may be done*, *~to have time given one*; (వ్యక్తిని విందుకు మొ. వానికి ఆహ్వానించు; (వస్తువులను) కోరు, అపేక్షించు, as *it ~s (for) attention*, *~the banns*; *be ~ed in church*, చర్చిలో వివాహసంకల్పమును ఉద్ఘోషించు; *~for trouble*, *~for it* (sl.) ఇబ్బందులు తెచ్చిపెట్టుకొను; *if you ~me*, నా అభిప్రాయములో, నా ఉద్దేశప్రకారము.

askance, -ant, adv. ఓరచూపుగా, ప్రక్కచూపుతో; గూఢార్థముతో, వాలుకన్నులతో; *look ~ at*, అనుమానముతో వీక్షించు, పరిగణించు.

askari, n. యూరోపియనులచే శిక్షితుడైన ఆఫ్రికా జాతి సైనికుడు.

askew, adv. & pred. a. వంకరగా; ఎదురు బెదురు కాకుండగా; *look~*, శిల్లచూపులు చూచు, సూటిగా ముఖములోనికి చూడలేక పోవు; (adj) వాలుగా ఉన్న; వంపుగా ఉన్న.

aslant, adv. & prep. ఏటవాలుగా; (prep.) ఓరగా, అడ్డముగా, తిన్నగా లేని.

asleep, adv. & pred. a. నిద్రావస్థలోనికి, నిద్రపోవుచున్న (lit. & fig.); మొద్దుబారిన (అవయవములు), తిమ్మిరి యెక్కిన; (బొంగరము) చలనమున్నట్లు కన్పించకుండ గిరగిర తిరుగు, గుక్కపట్టిన.

aslope, adv. & pred. a. ఏటవాలుగా ఉండు, ఒకదానికి అడ్డముగా.

asp¹, n. (also *aspen*). బూరుగుజాతి అడవి చెట్టు- అతిసులభముగా చలించు లేదా కంపించు పత్రములు కలది.

asp², n. ఈజిప్టులోను, లిబియాలోను కన్పించు పడగ గల చిన్న విషసర్పము; మిన్నాగు; (poet.) విషసర్పమేదైన.

asparagus, n. ఒకరకపు ఆకుకూర - వసంత ఋతువులోని దీని లేతాకులు రుచ్యమైన వంటకములో పనికివచ్చును, కాకపాలాకు.

aspect, n. ఒక వస్తువును చూచు పద్ధతి; చూపు, సందర్శనము, ఒక దిక్కుకు అభిముఖమై యుండుట; అట్లు అభిముఖమైన వైపు; ఒక దశ; దృక్పథము; పలుకుబడి, మనస్సుకు తోచిన విధము; (Gram.) పనిని గాని స్థితిని గాని సూచించు క్రియారూపము, పనియొక్క ఆరంభ వ్యవధి, సమీపనములను నిర్దేశించునట్టిది.

aspen, a. & n. asp. వృక్షసంబంధమైన, బూరుగుచెట్టు వలె; కంపించు; వేపమానమగు.

aspergillum, n. పవిత్రోదకమును ప్రోక్షించు కూర్చ లేదా కుంచె.

asperity, n. మొరటుతనము; నిష్ఠురత్వము. (జంతు శరీరము మీద గాని, వృక్షాదులపై గాని లేచు) కఠినమైన కంతి; వాతావరణ తీవ్రత.

asperse, v.t. (వ్యక్తిని, శీలమును, అపవాదములతో) ముంచెత్తు, తడుపు; బురదపూయు, నిందలకు గురిచేయు (*with*). **asperSION** n.

aspersorium, n. పవిత్రోదకముంచు పాత్ర, తీర్థపాత్ర.

asphalt¹, n. సున్నపై, కఠినమైన ఒక పదార్థము; శిలాజిత్తు వంటిది; శిలాజిత్తు, తారు, ఇసక కలిపి రోడ్డులు మొదలైనవానిపై పరచబడునది; గనిబొగ్గు, తారు, ఇసుక కలిపి అట్లు చేయబడిన మిశ్రమము. **asphaltIC** a.

asphalt², v.t. ఆస్ఫాల్టుతో (రోడ్డు) కప్పు, పరచు.

asphodel, n. లిలుపుష్పజాతి పూల చెట్టు; (poet.) స్వర్గములోనున్న వాడిపోని పుష్పము.

asphyxi|a, -xy, n. ఊపిరితిత్తులలో ఆక్సిజను తక్కువైన అనుభవించే చైతన్యము స్తంభించుట, ఊపిరాడకుండుట, శ్వాసనిరోధము. ~AL a., ~ATE³ v.t., ~ATION n.

aspic¹, n. (poet.) = ASP².

aspic², n. మాంసముతో వండబడిన ఒక రుచ్యమైన భక్ష్యము.

aspidistra, n. సూదిమొనవలె నుండు వెడల్పైన ఆకులు గల తోటలలోని గుబురు మొక్క.

aspirant, a. & n. అతిశయపడువాడు, అభ్యర్థి (*to, after, for*).

aspirate¹, a. & n. (హల్లు అక్షరము) హంకార ధ్వనితో కలిసి ఉచ్చరింపబడు ధ్వని, హంకారము.

aspirate², v.t. ఒత్తి పలుకు, సుస్పష్టముగా సయత్నముతో ఉచ్చరించు; పాత్రనుండి గాలిని వెలువరించు, తీసివేయు.

aspiration, n. శ్వాస తీయుట, ఉచ్ఛ్వాసము; (ఒకదానికై) అభిలాష (*for, after*); ఆశ; ఒత్తి పలుకుట, మహాప్రాణముగా ఉచ్చరించుట.

aspirator, n. గొట్టము ద్వారా గాలిని కాని గ్యాసును గాని తీసివేయు సాధనము; బొబ్బల నుండి రసిని లాగివేయు పరికరము; తూర్పార పట్టు యంత్రము.

aspire, v.t. గాఢముగా వాంఛించు, కోరు (*to, after, at, to do* or abs.); అతిరోహించు (usu. fig.).

aspirin, n. బాధను తొలగించు ఒక (మందు), జ్వరమును తగ్గించు ఔషధము.

asquint, adv. & pred. a. ఓరగా చూచు; వాలుగా తిలకించు, కంటి తుదనుండి చూచు, వరకించు, మెల్ల చూపుతో వీక్షించు.

ass, n. గుఱ్ఱపు జాతికి చెందిన చతుష్పాత్తైన జంతువు- పొడవు చెవులు, తోక చివర కుచ్చు గలది (మూర్ఖత్వమునకు తెలివిలేమికి చిహ్నముగా చెప్పబడునది); *make an ~ of*, తన లేక పరుని బుద్ధిహీనతను ప్రదర్శించు; *asses' bridge (pons asinorum)*, 'సమద్విబాహు త్రిభుజములో భూమి వద్ద ఉండు రెండు కోణములు పరస్పరము సమానములు' అను యూక్లిడ్ సిద్ధాంతము, I, 5.

assagai, -segai, n. దక్షిణాఫ్రికా జాతుల వారు ప్రయోగించు బల్లెము, చేవకట్టెతో

చేయబడి సన్నగా ఉండునది.

assai, adv. (mus.) చాల. [It.]

assail, v.t. ఒకని మీద శత్రుభావముతో దాడి చేయు (lit. & fig.); కార్యమును పట్టుదలతో లేక దీక్షతో అవలంబించు; ప్రశ్నలతో వేధించు (*with*). ~ABLE a., ~ANT n.

assassin, n. మోసముతో సంహరించుటకు ఉద్యుక్తుడు; (hist.) మతయుద్ధముల (Crusades) కాలములో పర్వతముల మీది వృద్ధుడు పంపగా క్రైస్తవులను హత్య చేయుటకు పూనుకొన్న ముస్లిమ్ మతోన్మాది.

assassin|ate, v.t. ఛద్మరూపమైన దౌర్జన్యముతో చంపు; కపటముతో హత్య చేయు. ~ATION, ~atOR nn.

assault[1], n. ద్వేషపూర్వకమైన దాడి (lit. & fig.); ~ *of, at, arms*, ఖడ్గ యుద్ధ ప్రదర్శనలో గతి విశేషము లేదా పోటు; సైనిక విద్యా ప్రదర్శనము; ముట్టడిలో కోటగోడలపై విజృంభించుట, as *carry by*~; (Law) (భయోద్వేగము కలిగించు వాక్య సహితముగా) వ్యక్తి పై అధర్మముగా దాడి చేయుట, మీదబడి కొట్టుట; as~& *battery*; (euphem. for) స్త్రీ మానభంగము.

assault[2], v.t. ఒకనిపై దౌర్జన్య పూర్వకముగ దాడి చేయు, ఎగబడు (lit. & fig.); స్త్రీ మానభంగము చేయు (euphem. for); కోటపై మూక ఉమ్మడిగా విజృంభించు. ~ ABLE a.

assay[1], n. లోహ పరీక్ష, ముఖ్యముగా నాణెములు లేక ముద్ద లోహము వన్నెను పరీక్షించుట; అట్లు శోధింపదగిన లోహము; (arch.) ప్రయత్నము.

assay[2], v.t. & i. విలువైన లోహముల నాణ్యమును పరీక్షించు; ఏదైనను దుష్కరమైన కార్యమును చేయబూను. ~ABLE a.

assemblage, n. సమావేశ పరచుట, సంఘటిత పరచుట; జన సమూహము, సభ, గుంపు, కూటమి.

assemble, v.t. & i. సమావేశపరచు, ప్రోగు చేయు; (Mech.) యంత్రపు విడిభాగములను కూర్చు, (యంత్రమును లేక నిర్మాణమును తయారు చేయు).

assembly, n. సభ, సమావేశము, సమూహము, (esp.) ఆలోచనా సభ, శాసన సభ; ఈల వేసి కాని భేరీ మ్రోగించి కాని సైనికులను పిలచుట; వివిధ భాగములను జతచేసి యంత్రమును రూపొందించుట; ~ *line*, ఒక నిర్మాణము మీద పని చేయు కార్మికులను, యంత్ర సమూహమును సంఘటిత పరచుట, సమావేశ పరచుట; ~*room*, విందులు మొదలైన వానికి ఉపయోగించు సమావేశ మందిరము; ~*shop*, యంత్రభాగము లేదా పూర్తి యంత్రమును కూర్చి పెట్టుట.

assent[1], v.i. ప్రతిపాదనను అంగీకరించు (*to*), ఆమోదించు, ప్రార్థన లేదా కోరికను సమ్మతించు; అభిప్రాయముతో ఏకీభవించు (*to*). ~OR n.

assent[2], n. (అధికారిక లేదా ప్రభుత్వ) అనుమతి, అంగీకారము. మంజూరీ, as *royal* ~, రాజుగారి ఆమోదము (పార్లమెంటు ఆమోదించిన బిల్లుకు ఏలిక యనుమతి); మానసిక సమ్మతి లేదా అంగీకారము.

assentation, n. ప్రాధేయ పూర్వక అంగీకారము, ఒప్పుదల, వినయ పూర్వక ఆమోదము

assentient, a. & n. ఆమోదించు వ్యక్తి, అనుమతి దాత, అంగీకర్త.

assert, v.t. హక్కుల విషయమైన వాదమును సమర్థించుకొను, హక్కు గలదని నొక్కిచెప్పు; ~ one*self*, తన హక్కులకై పోరాడు; కంఠోక్తిగా ప్రకటించు. ~ABLE, ~IVE, aa., ~iveLY[2] adv., ~iveNESS n.

assertion, n. తన హక్కును దృఢముగా ప్రతిపాదించుట; *self*~, తన పట్టునెగ్గించుకొనుట, తనయభిప్రాయమును దృఢముగా సమర్థించుట; స్థిరీకరణము. స్వమతమును నిస్సందేహముగా ప్రకటించుట; నీళ్ళు నమలకుండుట.

assertor, n. దృఢముగా చెప్పువాడు; పరాకాష్ఠతో సమర్థించువాడు, సమర్థకుడు; (సిద్ధాంత) యోధుడు.

assess, v.t. (పన్ను, జుర్మానా మొ. వి) నిర్ణయించు; ఒక వ్యక్తి కాని సంఘముకాని చెల్లింపదగిన మొత్తమును నిష్కర్షచేయు. (*upon* person or community);పన్ను విధించుటకై ఆస్తి మదింపువేయు. ~ABLE a., ~abLY[2] adv., ~MENT n.

assessor, n. న్యాయమూర్తికి గాని, మాజిస్ట్రేటుకు గాని సహాయకుడుగను, సలహాదారుడుగను ఉండువాడు; వేయదగిన పన్నును లెక్కకట్టువాడు, పన్ను విధింపుకై ఆస్తి విలువను అంచనా వేయువాడు, మదింపుదారుడు.

assets, n. pl. (sing. -*et*). (Law) మృతుడైన వీలునామాదారుని అప్పులు తీర్చుటకు వారసునకు లభించిన ఆస్తులు; ఆ విధముగా వినియోగించుటకు యోగ్యమైన ఆస్తి; దివాలాతీసిన అప్పుదారుని ఆస్తులు; ఋణవిముక్తికై కర్చు చేయదగినవ్యక్తి లేదా కంపెనీతాలూకు ఆస్తి; (sing.) ఆదాయవ్యయ పట్టికలో ఆస్తులకు సంబంధించిన శీర్షిక, (loosely) ఏదైన రాబడి అంశము, (colloq.) ఉపయుక్తమైన ఏదో యొక గుణము.

assever|ate, v.t. ప్రతిజ్ఞాపూర్వకముగ ప్రకటించు, చెప్పు. ~ATION n.

assibil|ate, v.t. ఊష్మోచ్చారణచేయు. ~ATION n.

assiduity, n. దీక్ష, పట్టుదల; (pl.) శ్రద్ధతో చేయు ఉపచారములు.

assiduous, a. శ్రద్ధాపూర్వకమైన, పట్టుదలతో చేయు, కుశలమైన. ~LY[2] adv., ~NESS n.

assign[1], v.t. భాగము లేదా వంతుగా ఒకనికి ఇచ్చు (*to*); వ్యక్తిగత ఆస్తిని అప్పగించు (*to*); స్థానమును ఇచ్చు (*to*); ఒక సంఘటన తాలూకు తేదీని నిర్ణయించు (*to*); నిర్వచించు, ఆరోపించు, నిర్దేశించు; ఒక దానికి (*to, for*) కారణమును ఊహించు, వితర్కించు. ~ABLE a., assignOR n.

assign[2], n. ఆస్తిగాని హక్కుగాని న్యాయపూర్వకముగ బదలాయింపు పొందినవాడు.

assignat, n. ఫ్రాన్సుదేశపు విప్లవ ప్రభుత్వము (1790-95) చే జారీచేయబడిన కాగిత ద్రవ్యము (కరెన్సీనోట్లు).

assignation, n. విభజన, ఒక్కొక్కరికి భాగమిచ్చుట; బదలాయింపు; (కాలము, స్థలము) నిర్దేశము చేయుట; *నిషిద్ధప్రేమికుల సమావేశము.

assignee, n. మరియొకరి స్థానములో పని చేయుటకు నియుక్తుడు; ప్రతినిధి; ~*s in bankruptcy*, దివాలా ఆస్తి నిర్వహణము నందు నియోగింపబడిన వ్యక్తులు.

assignment, n. కేటాయింపు; చట్టరీత్యా బదలాయింపు; ఇట్టి బదలాయింపునకు ఆధారమైన దస్తావేజు; ఆరోపణ, అంటగట్టుట; కారణ వివరణ పట్టిక; *ఒక వ్యక్తికి నిర్దేశింపబడిన పని.

assimil|ate, v.t. & i. ఒకదానితో (*to, with*) తుల్యముగ చేయు, దిద్దు;పోలికచేయు; పోల్చు; శరీరములో జీర్ణించుకొను; ఇమిడించుకొను (lit. & fig.); (intr.) అంతగా తన్మయుడగు, అంతర్లీనుడగు. ~ aBILITY., ~ATION, ~atOR nn., ~ ABLE, ~atIVE, ~atORY aa.

assist, v.t. & i. & n. 1. వ్యక్తికి లేదా పద్ధతి

సహాయముచేయు, ~ANT, a. & n., ~ANCE n. 2. v.i. ఒకదానిలో భాగము వహించు (*in*); సన్నిధియగు, హాజరగు (*at*). 3. n. *(Baseball) బంతిని ఆపి తన జట్టులో base కి చేరువగా ఉన్న మరొకని కందించి దానివంక పరుగెత్తు ప్రత్యర్థిని ఔటుచేయించు ఫీల్డర్‌కు ఒసగు స్కోరు.

assize, n. (రొట్టె, మత్తు పానీయము) మొ॥ వాని శాసన విహితమైన ధర; ప్రమాణము తీసికొన్న పంచాయితీదారులు సంఘటనల వాస్తవికతను నిర్ణయించు కోర్టు విచారణ, ||ఇంగ్లండుకు వేల్సుకు చెందిన మండలము లలో సివిలు, క్రిమినలు న్యాయవిచారణకై కోర్టుల నిర్ణీత వ్యవధి సమావేశములు; *great* ~, అంతిమ ఘడియలందలి న్యాయనిర్ణయము, సృష్టి అవసానకాల న్యాయవిచారణము.

associ|able, a. ఆలోచనాసరళిలో ఒకదానితో సంయోజింపదగిన (*with*). ~ABILITY n.

associate[1]. a. & n. సాహచర్యము, ఉద్యోగ విధి, లేదా పదవిస్థాయులతో కలిసిఉండుట, జతగూడుట; మైత్రిసంబంధము గల. 2. n. భాగస్తుడు లేదా భాగస్వామి; సహచరుడు, సహోద్యోగి; ఒక సంస్థ లేదా సమాజము తాలూకు క్రింది శ్రేణి సభ్యుడు; ఒక దానితో సంబంధించిన మరియొక అంశము. ~SHIP n.

associat|e[2], v.t. & i. (వ్యక్తులను వస్తువులను) ఒకదానితో నొకటి జతచేయు; కలుపు (*with*), భావములో ఐక్యము పొందించు; ఒక వ్యాపారములో తనను భాగస్వామిగా చేసికొను (*in*); (intr.) అందరికి చెందిన విషయములో చేయి కలుపు; సర్వసాధారణ ప్రయోజనమునకై జతకూడు; రాకపోకలు చేయు (?) యాతములుచేయు. ~IVE., ~ORY aa., ~OR n.

association, n. కలిసికొనుట; కొంతమంది జనుల యొక్క సువ్యవస్థిత సంఘము; ||*deed of* ~, పరిమితమైన బాధ్యత గల సంఘము తాలూకు నిబంధన పత్రము; కలిసియుండుట, సన్నిహితత్వము; ~ *of ideas*; ఒక వస్తువు యొక్కయు, దానికి సంబంధించిన వస్తువుల తోడను మానసిక సంబంధము; ||~ *football* (abbr. *soccer*), ఫుట్‌బాల్ అను బంతి ఆట. ఇందు బంతిని చేతితో తాకరాదు (cf. RUGBY).

assoil, v.t. (arch.) పాపమునుండి విముక్తి చేయు, క్షమించు, విడచిపుచ్చు, పాపపరిహారము చేయు లేదా చెల్లించు.

asson|ance, n. రెండు అక్షరము (syllable) ల లో ధ్వని విషయమున పోలిక; ఒక పదమునకును, వేరొకదానికిని ధ్వనిసామ్యము -ఊనిక గల అచ్చులోను, దాని తరువాత వచ్చు అచ్చులలోను ఉండును -కాని హల్లుల కిది వర్తింపదు.

assort, v.t. & i. వర్గీకరించు, భాగములుగ ఏర్పాటుచేయు; ఇతర (వస్తువులతో) కలుపు; వస్తువుల సమకూర్చు (ఒక స్టోరు దుకాణము); సమావేశమగు; ఒక తరగతిలో, ఎక్కువగా కాని తక్కువగా కాని సరిపడు.

assortment, n. వర్గీకరణ, ఒక తరగతికి కాని పెక్కు తరగతులకు గాని చెందిన వస్తువులను వర్గీకరణము చేయుట, లేదా వేర్వేరుగ విడదీయుట.

assuage, v.t. శాంతపరచు, ఉపశమనము చేకూర్చు (మానవుడు, భావములు, బాధ మున్నగువానికి); తృప్తి కల్గించు (ఆకలి, కోరిక). ~MENT n.

assum|e, v.t. తనపై వేసికొను (స్వరూపము, అనుకృతి); ~*ing*, తనకు హెచ్చు ప్రాముఖ్యమును ఆరోపించుకొను, అహంభావము గల; ఉద్యోగపు బాధ్యత వహించు; ఇతరుల హక్కును తాను ఆక్రమించు; నటించు, ఒక విషయము సత్యమైనట్లు భావించి వ్యవహరించు. ~ABLE a., ~abLY[2] adv.

assumption, n. ఊహించుకొనుట, భావించుకొనుట; (*A*~) మేరీ కన్యను స్వర్గములోనికి స్వీకరించుట, ఆ సంఘటన జ్ఞాపకార్థము చేసికొను విందు; భావింపబడిన యంశము, అహంభావము.

assumptive, a. ఒక విషయము సత్యము సక్రమము అను దృఢ విశ్వాసముతో వర్తించు; అహంభావ పూరితమైన.

assurance, n. లాంఛనములతో ఇచ్చుహామీ; స్పష్టమైన అనుకూల ప్రకటన; (Law) అధికారమును పొందుట. జీవితము, ఆస్తికి సంబంధించిన భీమా (usu. *life-*, *fire-*~, marine-~, *insurance*); నిశ్చయము (*make* ~*double sure*) ఆత్మవిశ్వాసము; పొగరుబోతుదనము, అవినయము.

assure, v.t. భద్రముగ, క్షేమముగ ఉంచు; ~ *life*; ధ్రువపరచు, ఒక సంఘటనను స్థిరము చేయు; ఒకనికి సత్యాంశముల యెడ నమ్మిక చేకూర్చు; ఒకనితో రహస్యముగ ఒక విషయ మిట్టిదని చెప్పు. assuredLY[2] adv., assuredNESS n.

Assurgent, a. ఉ(?)యించుచున్న; (Bot.) పైకి వాలుగ లేచునట్టి; పైకి పైకి వచ్చునట్టి.

Assyrio|logy, n. అస్సీరియా దేశపు భాష, చరిత్ర, ప్రాచీన సంఘటనలు మున్నగు వాని అధ్యయనము. ~LOGIST n.

astatic, a. ఒక స్థానములో నిలకడగ ఉండక పోవునట్టి; ~ *galvanometer*, ఈ గాల్వనీ మాపకములో భూమి తాలూకు అయస్కాంతిక క్షేత్ర ప్రభావము మిక్కిలి తక్కువగా పడును; ~ *needle* (భూమి [illegible] ఆకర్షణ వల్ల ప్రభావితము కానిది).

aster, n. ఒక విధమగు మొక్క. దీని పుష్పము ఆడంబరముగను ప్రకాశవంతముగను [illegible]: *China*~, పై లక్షణములు గల పుష్పము.

-aster, suf. అల్పార్థక ప్రత్యయము. నీచార్థక ద్యోతకము L and Rom nn. లను చేరును, as *oleaster*, చిన్న olive, *poetaster*, అల్ప ప్రజ్ఞకల కవి.

asterisk, n. & v.t. నక్షత్ర (*)చిహ్నము-దీనిని పదములను సూచించుటకును వానిని ప్రత్యేకముగ చూపుటకును వాడుదురు; (v.t.) mark with~, నక్షత్ర చిహ్నముచే సూచించు.

asterism, n. నక్షత్ర సమూహము; మూడు నక్షత్రములు (⁂)-ఇవి మన దృష్టిని ప్రత్యేకముగ ఆకర్షించుటకు వాడుదురు.

astern, adv. (naut.) ఓడ వెనుక భాగమువద్ద, చాల వెనుక; ~ *of*, ఒక ఓడ లేదా పడవ వెనుక, వెనుక దిక్కుగ.

asteroid, a. & n. 1. నక్షత్రాకారముగల. 2. కుజ గురు గ్రహముల కక్ష్యలమధ్య సూర్యుని చుట్టును పరిభ్రమించు చిన్న గ్రహగోళములు; ఒక విధమైన బాణ సంచా. ~AL a.

asthenia, n. (med.) నిస్సత్తువ, బలహీనత. asthenIC a. & n.

asthma, n. ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధి-ఇందు గాలి పీల్చుటలో కష్టముకల్గును, ఉబ్బసము దగ్గు.

asthmatic, a. & n. ఉబ్బసమునకు సంబంధించిన, ఉబ్బసమువలన బాధ పడుచున్న; ఉబ్బసమును నివారణ చేయు; (n.) ఉబ్బసముచే బాధ పడువాడు. ~AL a., ~alLY adv.

||asthore, n. (voc.) ప్రియతమా!

astigmatism, n. కాంతి కిరణముల సక్రమ కేంద్రీకరణకు అవరోధము కల్గించు నేత్ర లోపము-ఇది నేత్ర నిర్మాణములోనే ఏర్పడి

యుండును. **astigmetIC** a.

astir, adv. & pred. a. కదలుచున్న; పడక నుండి లేచిన; ఉద్రేకముతో కూడిన.

astonish, v.t. విస్మయ పరచు, నివ్వెరపరచు, దిగ్భ్రమ చెందు; నివ్వెరపడు. ~MENT n.

astound, v.t. అత్యాశ్చర్యము కల్గించు, భయము కల్గించు; ఆశ్చర్యము కల్గించు.

astraddle, adv. & pred. a. ఒక కాలు ఒక వైపునకును, రెండవ కాలు మరొక వైపునకును వైచి (గుఱ్ఱము వంటి జంతువుపై కూర్చుండునట్లు).

astragal, n. (Archit.) స్తంభముల దిగువ భాగమందు కాని, పై భాగమందు కాని కానవచ్చు నగిషీ పని; (Gunnery) ఫిరంగిరంధ్రము చుట్టును ఉండు వలయము.

astragalus, n. చీలమండల కీలులోని గోళము; ఒకరకపు కాయధాన్యపు మొక్క-ఇందు millk-vetch అను మొక్కకూడ చేరి యుండును. [L]

astrakhan, n. రష్యా దేశములోని ఆస్ట్రాఖాన్ ప్రాంతపు గొఱ్ఱెపిల్లల చర్మము-దానిమీద ఉన్నివంటి బొచ్చు ఉండును.

astral, a. నక్షత్రములకు సంబంధించిన లేదా వానితో కూడిన; ~ *spirits* (నక్షత్ర) దేవతలు; ~ *body*, మానవుని సూక్ష్మశరీరము, ప్రేతరూపము; ~ hatch, వైమానికుడు ఖగోళ పరిశీలనచేయు గోళాకారపు కిటికీ; ~ *lamp*, క్రింద ఉన్న బల్లపై నీడపడకుండ అమర్చిన దీపము.

astray, adv. or pred. a. సక్రమమార్గము నుండి దూరముగనున్న, దారితప్పిన, న్యాయమగు సరిహద్దుల నుండి బయటకు వెడలిపోవు (lit. & fig.).

astrict, v.t. (rare). గట్టిగ బంధించు, మలబద్ధము కల్గించు; నైతికముగను, న్యాయప్రకారముగను బంధించు; పరిమితము చేయు.

astrictive, a. సేంద్రియ జీవధాతువును సంకోచపరచెడి; (నెత్తురు) గడ్డ కట్టించెడి; రక్త స్రావమును ఆపుచేయు.

astride, adv., pred. a., & prep. గుఱ్ఱపు స్వారి చేయునప్పుడువలె కాళ్లు జంతువునకు రెండువైపుల వేయు; ~*of the road*, రోడ్డుకు అడ్డముగా నిల్చిన; ~ *of*, అడ్డముగ.

astringe, v.t. కలిపికట్టు, అదుము, మలబద్ధము కల్గించు.

astringent, a. & n. సంబంధించునట్టి, రక్త స్రావము నిలుపుచేసెడి; కఠిన; అతి నిర్బంధములతో కూడిన; (n.) ~ medicine. ~LY[2] adv., **astringENCY** n.

astro-, in comb. = GK *astron* నక్షత్రము; ASTRONOMY, ఖగోళశాస్త్రము, *astrogony*, stellar cosmogony, *astro-lithology*, ఉల్కాశాస్త్రము; *astronautics*, వ్యోమ యానశాస్త్రము; *astronaut* వ్యోమయానమును అధ్యయనము చేయువాడు లేదా అందు కుశలుడు; *astrophysics*, ఖగోళశాస్త్రములో ఒక భాగము-ఇందు నక్షత్రములు మున్నగువాని ప్రకృతి విజ్ఞానము, రసాయని కాంశములు వివరింపబడును

astroite, n. ప్రాచీనకాలపు వారికి తెలిసిన ఒక జాతి రత్నము.

astrolabe, n. (గ్రహనక్షత్రాదుల) ఎత్తును, దూరమును కొలుచు ప్రాచీన యంత్రము.

astrology, n. జీవితమునకు వర్తింపబడిన ఖగోళ శాస్త్రము (ప్రాచీనము - దీనినే *natural*~ అనికూడ వర్ణించెడివారు); జ్యోతిశ్శాస్త్రము, మానవ జీవితముపై గ్రహగతుల ప్రభావమును వివరించు శాస్త్రము (*judicial* ~). **astroLOGER** n., **astrologIC(AL)** aa., **astrologicalLY**[2] adv.

astronom|y, n. ఖగోళశాస్త్రము. ~ER[1] (3) n. ఖగోళశాస్త్రాధ్యయనము చేయువాడు; **astronomIC(AL)** aa. (~*ical figures, distances*), ఖగోళ శాస్త్రవేత్తలకు పరిచితమైన చాల పెద్ద సంఖ్యలు, దూరములు. **astronomicalLY**[2] adv.

astute, a. సూక్ష్మబుద్ధి గల, వివేకము గల; చతుర. ~LY[2] adv., ~NESS n.

asunder, adv. (రెండు లేదా ఎక్కువ వస్తువులను గూర్చి) వేరుగ; *tear*~, ముక్కలుగ చించు, లేదా రెండుగ చించు.

asylum, n. ఆశ్రయము, శరణాలయము, esp. నేరస్థులు, బాకీదార్లకు రక్షణస్థానము; రోగులు, నిస్సహాయులు, ప్రత్యేకముగ పిచ్చివారు-వీరి ఆశ్రయము, రక్షణకొరకు ఏర్పడెడి సంస్థ (ఇప్పుడు దీనిని *mental home* అనుచున్నారు).

asymmetry, n. సౌష్ఠవరాహిత్యము.

asymptote, n. అనంత స్పర్శరేఖ - ఒక వంకర గీతకు మిక్కిలి దగ్గరగ సమీపించునట్టి రేఖ-కాని యది ఆ రేఖ నెన్నడును నిర్దిష్ట దూరములో తాకదు.

asyndeton, n. సముచ్చయ లోపము అను అలంకారము - esp. గ్రీకు లాటిన్ భాషలలో వాడబడును - ప్రతి వాక్యము మొదటిలోను వాడబడు particle ఇందు లోపించి యుండును

at[1], prep. 1. నిర్దిష్టమైన, రమారమి, లేక అస్పష్టమగు ఒక ప్రదేశమును సూచించునది (lit. & fig.), as *meet at a point, wait at the corner, at the top, at Bath* (or any town except London and that in which the speaker is, cf. IN[1]), *at school, at sea, at a distance, at arm's length, out at elbows, at work, at dinner, play at fighting, good at repartee, at daggers drawn, at a disadvantage, at his mercy, at a low price, at midday, at first, at least, at all events, annoyed at finding, impatient at delay*; *at 10 High Street* = c/o Mr. A., 10 High Street. 2. ఒక దిశగా చలనమును వ్యక్తీకరించునది (lit. & fig.), as *arrive at a place, get, rush, shoot, laugh, grumble, hint, snatch, aim, at*. 3. *At all* ఎంతమాత్రము (కాదు); *at best, worst*, assuming best, worst, result, etc.; *at one*, ఏకాభిప్రాయముతో (*with*), *at that*, ఆ విలువతో లేక తెలుపబడిన విషయవివరణతో (*will take it at that*), మరియును అదియు గాక (*lost an arm & the right arm at that*).

‖**At**[2], n. (colloq.). Member of the (Women's) Auxiliary Territorial Service (now W.R.A.C.), స్త్రీల సహాయక స్థానిక దళములో సభ్యురాలు.

at-, pref. = AD- before *t*.

ataraxy, -axia, n. Stoic (ప్రాచీన గ్రీకు దేశములోని ఒక తత్త్వజ్ఞుల సమాజము) వేదాంతులలో కానవచ్చు నిర్లిప్తత, ఔదాసీన్యము.

atavism, n. ప్రాచీనులగు పూర్వికులతో పోలిక లేక సాదృశ్యము; ప్రాచీనమగు స్థితికి తిరిగి మరలుట; కొన్ని తరములు గడచిన తరవాత అనువంశికమగు వ్యాధి తిరిగి కనిపించుట. **atavistic** (-IST, -IC) a.

ataxic, a. శారీరక ప్రవృత్తులు సక్రమముగ లేకుండు; ~ *fever*, ప్రమాదకరమైన typhus జ్వరము.

ataxy, n. శారీరక ప్రవృత్తులు క్రమము తప్పుట; *locomotor* ~, రోగమువలన కాలు చేతులు వాడుటలో అస్థిరత యేర్పడుట.

ate. See EAT.

-ate¹, suf. forming nn. (1) nn. of office, as *marquisate, syndicate,* అధికారము, హోదా తెలియజేయు నామవాచకములలో. (2) participial nn., as *legate* one deputed, పంపబడినవాడు, *precipitate* అవక్షేపము చేయబడినది. (3) chem. terms denoting salts formed by action of an acid on a base, as *nitrate, sulphate.*

-ate², suf. forming adjj. (1) as *desolate,* (2) participial adjj. *cordate, ovate,* ఆకృతిని సూచించు అర్థమున ప్రయోగింపబడును.

-ate³, suf. forming vbs to correspond to adjj. *separate, aggravate, isolate.*

atelier, n. కార్ఖానా, స్టూడియో. [F]

atelo-, in comb. = GK *ateles* imperfect, as *-glossia, -gnathia, -stomia,* నాలుక, దవడలు, వీని యొక్క అసంపూర్ణమైన వికాసము.

Athanasian, a. Athanasius అను మత గురువుకు సంబంధించిన (కాన్‌స్టంటైన్ చక్రవర్తి కాలమున ఈ Athanasius అలెగ్జాండ్రియాపట్టణమున Archbishop గా పని చేసెను).

athe|ism, n. భగవంతుని ఉనికి యందు అవిశ్వాసము; నాస్తికత. ~IST n., ~istIC a., ~istICALLY adv.

athenaeum, n. సాంస్కృతిక సంఘము లేదా వైజ్ఞానిక సంఘము. (‖ esp. *the A~*, in London); పఠనాలయము, గ్రంథ భాండాగారము.

athirst, pred. a. దప్పికగొన్న; కుతూహలము గల, ఆత్రతగల (*for*).

athlete, n. శరీర వ్యాయామములలో పోటీ చేయువాడు; బలాఢ్యుడు, దృఢగాత్రుడు అయినవాడు; *~'s foot,* పాదములకు సంబంధించిన అంటువ్యాధి.

athlet|ic, a. & n. బలాఢ్యులు జెట్టీలకు సంబంధించిన; శారీరకముగ చాల శక్తిమంతమైన; (n. pl.) శరీర వ్యాయామ సాధన, సాముగరిడీలు; ~sports, వ్యాయామ క్రీడలు. ~ICALLY adv., ~icISM n.

at-home, n. విందు; అతిథులను ఆదరించి ఆహ్వానించుట -ఈ ఆతిథ్యము నిర్ణీతమైన కొంతకాలము వరకు నడచును -ఈ కాలమున గృహమేధి, లేదా అతని భార్యయు తాము ఇంటిలోనుందుమని ప్రకటించి యుందురు.

athwart, adv. & prep. అడ్డముగా, ఒక ప్రక్కనుండి మరొక ప్రక్కకు; (పంటిగ); పటవాలుగ, మూర్ఖముగ; విరుద్ధముగ, ఎదురుగ; ~ *-hawse,* లంగరు వేసి ఉన్న ఒక ఓడకు అడ్డుగా.

-atic, adj. suf. in many modern formations as *lunatic, lymphatic;* కాని (*dramatic, piratic*) మొ. ఉదాహరణలలో the suf. is *-ic,* & *-at* - part of the stem.

-atile, adj. suf. like -ATIC in orig. & use = *-at-* + -ILE, as *volatile, fluviatile.*

a-tilt, adv. ఒరిగి, ఓరగా వాలి; *run, ride~,* (గుఱ్ఱముపై స్వారి చేయుచు శత్రువు నెదుర్కొన్నప్పుడు గుఱ్ఱమును ముందుకు పరుగెత్తించి, శత్రువుపై ఈటె విసరు సందర్భములో (usu. fig.).

-ation, suf. of nn. meanings: (1) vbl action; (2) an instance of this; (3) resulting state; (4) concrete result (*plantation*), జరుగుచున్న చర్య. దానికి సంబంధించిన ఒక ఉదాహరణము, పర్యవసాన స్థితి, మూర్తఫలితము అను అర్థములలో ప్రయుక్తమగుచున్నది.

-ative, adj. suf. in *affirmative, talkative, qualitative.*

atlantes, n. pl. (archit.). పురుషాకృతిలో చెక్కబడిన స్తంభము.

Atlantic, a. & n. 1. లిబియా దేశములోని అట్లాస్ కొండకు సంబంధించిన; ఈ అట్లాస్ అను పేరు ఆఫ్రికా ఖండమునకు పశ్చిమ భాగమున నున్న సముద్రమునకు వర్తించుచున్నది. క్రమముగ అట్లాంటిక్ మహాసముద్రమను పేరు తూర్పున ఆఫ్రికా ఖండమునుండి పశ్చిమమున అమెరికాఖండము వరకును గల జలరాశికి వాడబడుచున్నది. 2. n. ~ocean.

atlantosaurus, n. (palaeont.). ప్రాచీన కాలమునకు చెందిన పెద్ద పరిమాణము గల సరీసృప శిలాజము.

atlas, n. దేశ పటముల సంపుటము; పటముల గీయుటకై వాడునట్టి పెద్దసైజు డ్రాయింగు కాగితము; (Physiol.) పుఱ్ఱెకు ఆని ఉండు వెన్నుపూస; కంఠర పూస యనెడి ఎముక; [*Atlasantos*] (1) పూర్వపు అంశమునకు చెందిన ఒక గ్రీకు దైవతము-భూమికి ఆధారభూతములగు స్తంభముల నీతడు మోయునని చెప్పుదురు; (2) ఉత్తర ఆఫ్రికాలోని ఒక పర్వతము-ఇది ఆకాశమును ధరించునని భావింపబడెడిది.

atmo-, in comp.=Gk *atmos* vapour ఆవిరి, as *atmology,* నీటిఆవిరిని గూర్చిన శాస్త్రము, *atmolysis,* వివిధములైన ఆవిరులను విడదీయుట, *atmometer* (నీరు ఆవిరి అయి హరించి పోవునప్పుడు దానిని కొలుచుటకు సాధనము).

atmosphere, n. గ్రహ, నక్షత్రాదుల చుట్టు వ్యాపించి యుండు వాయు మండలము; భూమిని చుట్టియుండు వాయుమండలము; ఏదైన ఒక వస్తువు చుట్టు ఉండు వాతావరణము; పరిసరములలోని మానసిక నైతిక పరిస్థితి- ముఖ్యముగ [illegible], భావాత్మక పరిస్థితి; అన్ని ప్రదేశములందలి వాయువును; (w. pl.) ఒక చదరపు అంగుళము భూమిపై 15 lb. ఒత్తిడి కలుగజేయును. **atmospherIC** (AL) aa. **atmosphericalLY²** adv., **atmospherics** n. pl. వాతావరణములో విద్యుత్ సంచలనము లేదా అలజడి వలన నిస్తంత్రీ సందేశములను అందుకొనుటలోను రేడియో ప్రసారములోను కల్గు అవరోధము.

atoll, n. సముద్రపు గుంటను చుట్టు ఉండు వృత్తాకారపు పగడపు దిబ్బ.

atom, n. 1. భౌతికపదార్థములోని ఒక కణము -దీనిని రసాయనికముగ విభజించుటకు వీలు పడదు; *physical~,* పదార్థములోని మూల భూతమైన కణము. ఈ మూలకణమునందు ధనావేశిత విద్యుత్కణము (న్యూక్లియస్) అనునదియు, ఋణావేశిత విద్యుత్కణములును (ఎలెక్ట్రాన్లు) ఉండునని నేటి శాస్త్రజ్ఞులు భావించుచున్నారు. న్యూక్లియస్ నందు ఆటమ్ యొక్క ప్రధాన భారము నిక్షిప్తమై యున్నది. దీని చుట్టును ఎలెక్ట్రాన్‌లు వర్తులాకారమున పరిభ్రమించుచుండును; *chemical ~s,* మిక్కిలి చిన్న కణములు -ఇందు మూల పదార్థములు ఒండొంటితోను, తమలో తామును కలిసికొనిపోవును; ~ *bomb,* అణుబాంబు. 2. చిన్న భాగము; చిన్న వస్తువు.

atomic, a. పరమాణువు లేదా పరమాణువులకు సంబంధించినది; ~ *bomb,* అణ్వస్త్రము (పరమాణు కేంద్రకములు విచ్ఛిన్నమై, అందలి భాగము శక్తిగ మారుటవలన ఈ అణ్వస్త్రమునందలి విధ్వంసక శక్తి ఏర్పడుచున్నది); ~*energy,* అణుశక్తి (యురేని

యమ్ తదితర లోహములలోని పరమాణు కేంద్రకములలో కల్గు మార్పుల వలన ఈ శక్తి ఉత్పన్నమగుచున్నది); *~number*, (of a chemical element) number of unit positive charges carried by the nucleus of its atom; *~philosophy*, అణుతత్త్వము, అన్ని వస్తువులును అవిభాజ్యములగు కణముల వలన ఏర్పడునని చేయబడు వాదము. ఈ కణములలో ఆకర్షణశక్తియు, చలన శక్తియు ఉండును; (Chem.) *~ theory*, రసాయనిక అణుసిద్ధాంతము; *~ warfare*, అణ్వస్త్ర యుద్ధము (ఇందు ఆటంబాంబులు వాడబడును); *~weight*, పరమాణుభారము. ~AL a., ~alLY[2] adv.

atomicity, n. ఒక మూలపదార్థములోని ఒక అణువు (molecule) లో గల పరమాణు సంఖ్య.

atomism, n. పరమాణుశక్తితత్త్వము; ప్రత్యేక అణువుల యొక్క నడవడికకు సంబంధించిన సిద్ధాంతము.

atom|ist, n. అణుశక్తి సిద్ధాంతము లేదా తత్త్వము నందు విశ్వాసము కలవాడు. ~istIC a.

atomiz|e, -is|e, v.t. పరమాణువులుగా విడదీయు. ~ATION n.

atomizer, n. (med.). ద్రవపదార్థములను సన్నని తుంపరులుగ మార్చుటకై ఒక సాధనము లేదా యంత్రము.

atomy[1], n. అస్థిపంజరము; చాల చిక్కిపోయిన దేహము.

atomy[2], n. పరమాణువు, సూక్ష్మజీవి, చిన్న ప్రాణి.

atonal, a. (mus.). అశాస్త్రీయమైన, స్వరబద్ధము కాని, శ్రుతిపక్వము కాని.

atone, v.i. & t. ప్రాయశ్చిత్తము చేసికొను (esp. *~for*, expiate).

atonement, n. పాపపరిహారము చేయుట; ప్రాయశ్చిత్తము చేసికొనుట; చేసిన తప్పు లేదా హానికి నష్టపరిహారమిచ్చుట; మానవునికి భగవంతునికి నడుమ సంధి యేర్పరుచుట; కావించిన పాపమునకు ప్రాయశ్చిత్తము చేసికొని పరమేశ్వరుని సంతృప్తిపరచుట; *Day of A~*, యూదు ప్రజల సంవత్సరములో అతిపవిత్రమును, ముఖ్యమునైన ఉపవాస దినము.

atonic, a. & n. ఊనికలేని, ఒత్తి పలుకని, స్వరహీనమైన; (Path.) స్వరము కొరత; (n), ఒత్తిపలుకలేని పదము.

atop, adv. పై భాగమున.

atrabilious, a. నల్లనిపసరుగల, లేదా వమనము చేసికొనెడి; కృష్ణపిత్త రోగపీడితమైన; విచారపూరితమగు, తీవ్ర లక్షణములు గల. ~ NESS n.

atrip, adv. (లంగరును గూర్చి) ఓడ ఒకచోటు నుండి వేరొక ప్రదేశమునకు పోవునప్పుడు లంగరు ఎత్తగానే.

atrium, n. రోమను గృహములో మధ్య నుండెడి హాలు లేదా చావడి; ఇంటిముందు గల ఖాళీ స్థలము; దీనిపై కప్పు ఉండును. ముఖ్యముగ క్రైస్తవ దేవాలయపు ముఖద్వారమునకు ముందుండు నిర్మాణము లేదా మండపము.

atrocious, a. దారుణమగు క్రౌర్యము గల; చాల చెడ్డ, as *~pun*. ~LY[2] adv., ~ NESS n.

atrocity, n. దారుణమగు క్రూరత్వము; దారుణకృత్యము; గొప్ప తప్పు.

atrophy, n. సరియైన పోషణ లేదా ఆహారము లేక పోవుటచే కృశించుట; కార్శ్యము (lit. & fig.). **atrophy** v.t. & i.

atropine, n. ఉపద్రవకరమైన nightshade అను మొక్కనుండి తీయబడిన విషము.

***attaboy**, int. ఎవరికైన ఉత్సాహపరచుట లేదా అభినందించుటకై వాడు ప్రశంసా పదము.

attach, v.t. & i. ఒక వస్తువును మరొక దానితో బంధించు; తన్నుతాను (ఇతర వ్యక్తి, సంఘము, సాహస యాత్రలలో) చేర్చుకొను; మైత్రిచే బంధించు; భక్తి భావము కల్గించు, (*has the gift of ~ing people to him; is deeply ~ed to her*); (కొన్ని భావములు, ఒక పేరు, బాధ్యత) జోడించుట; (ప్రాముఖ్యము) ఆపాదించు; (Law) శాసనాధికార సహాయముతో (ఒక మనుష్యుని కాని, ఆస్తిని కాని) వశపరచుకొను; చేరియుండు, మీద పడు, ప్రాలు, as *no blame ~es to*, ~ABLE a.

attache, n. రాయబారి పరివారములో ఒక ఉద్యోగి; *~case*, దీర్ఘచతురస్రమైన చిన్న పెట్టె-ఇందులో ముఖ్యమైన కాగితములు, దస్తావేజులు పెట్టి తీసుకొని పోవుదురు.

attachment, n. వశపరచుకొనుట; వశపరచుకొనబడిన వస్తువు; ప్రేమ; న్యాయశాస్త్ర ప్రకారము ఆక్రమించుట, esp. *foreign~* (విదేశీయుల ఆస్తులను వశపరచుకొని, వానితో ఆ విదేశీయుని అప్పు చెల్లించుట).

attack[1], v.t. ఒకరిపై అకస్మాత్తుగ పడు, దాడి చేయు (lit. & fig); ఇతరులను నాశనము చేయు ఉద్దేశ్యముతో ప్రవర్తించు. ~ABLE a.

attack[2], n. దాడి (lit. & fig.); (శత్రువుపై) యుద్ధసంరంభముతో పోవుట.

attain, v.t. & i. వచ్చు, చేరు; పొందు, సాధించు; (intr.) *~to*, వచ్చిచేరు. ~aBILITY n., ~ABLE a., ~ableNESS n.

attainder, n. మరణదండన లేదా ప్రవాసశిక్ష యొక్క పరిణామములు (ఆస్తిని ప్రభుత్వము వశపరచుకొనుట, వర్ణసంకరము కావించుట, పౌరహక్కులు రద్దు చేయుట).

attainment, n. సిద్ధి, సాధించుట; సాధింపబడిన యంశము; esp. తానుస్వయముగసాధించినది.

attaint, v.t. శిక్షా ఫలితములు కలుగజేయు; ప్రభావితము చేయు; అంటువ్యాధులు కలుగజేయు లేదా సంక్రమింపజేయు; కళంకితము చేయు.

attar, n. గులాబిరేకులనుండి లభించు సువాసన గల సారము, గులాబి అత్తరు.

attemper, v.t. మిశ్రమము చేసి మార్పు కల్గించు; ఉష్ణాధిక్యతను తగ్గించు; ఉపశమనము చేయు, సంతుష్టిపరచు; అనుకూలముగ చేయు; ధ్వనిని జతపరచు, (లోహమునకు) గట్టితనము కూర్చు. ~MENT n.

attempt[1], v.t. ప్రయత్నించు; జయించు; *~the life of*, చంపుటకు ప్రయత్నించు. ~ABLE a.

attempt[2], n. ప్రయత్నము; కృషిసల్పుట.

attend, v.t. & i. మనస్సును ఒకదానిపైపు మరల్చు; ఒక పనికి తన్ను అంకితమొనర్చు; ఒకరికి సేవకత్వము చేయు; రక్షకుడుగనుండు; అనుసరించి పోవు, ఒక సందర్భమున హాజరుగ నుండు.

attendance, n. ఒకరివద్ద కాని, ఒక సంఘటన యందు కాని యుండుట; *dance ~on*, ఒకరి అనుకూలత ననుసరించి వర్తించుట; ఒక సందర్భమున హాజరుగా ఉన్నవారు.

attendant, a. & n. 1. ఒకరికి సహాయకుడుగ నుండు; అనుసరించి పోవు, as *~circumstances*; ఉండుట, as *~crowd*. 2. సేవకుడు, ఉపగ్రహము.

attention, n. & int. అవధానము, మనస్సును అభిముఖము చేయుట, as *pay, give~*; అవధానముతో నుండు శక్తిసామర్థ్యము, as

attract, call~; మర్యాద, శ్రద్ధ; (pl.) గౌరవముతో కూడిన శ్రద్ధ. (*pay* one's ~*s to*); *come to, stand at,* ~, సైన్యములో వ్యవహరించు పద్ధతి (శ్రద్ధతో నిటారుగ నిలచుట); *A*~!, పై విధముగ నిలువబడుమని ఆజ్ఞ.

attentive, a. జాగ్రత్తగల, శ్రద్ధగల; మర్యాదగల, అవధానము గల. ~LY² adv., ~NESS n.

attenu|ate¹, v.t. సన్నముగా చేయు; క్షీణింపజేయు; ఆకారమును తగ్గించు, బలము, విలువలో తక్కువ చేయు. ~ATION n.

attenuate², a. సన్నని; నాజూకైన; క్షీణించిన.

attest, v.t. & i. ప్రమాణీకరించు, ధ్రువీకరించు (~*ed cattle*, క్షయవ్యాధి క్రిములు వీని యందు లేవని ధ్రువీకరించు); ఒక మానవుని చే ప్రమాణపూర్వకముగ ఒక ప్రకటన చేయించు, స్వామి భక్తి ప్రమాణము చేయించు; సాక్ష్యమిచ్చు. ~ OR n.

attestation, n. ధ్రువీకరణము చేయుట, ఋజువు; సాక్ష్యము; వ్రాలుచేసి, లేదా ప్రమాణముచేసి ఒక పత్రమును ప్రమాణముగ అంగీకరించుట; ఒకరిచే ప్రమాణము చేయించుట.

Attic, a. & n. ఏథెన్సు లేదా ఆటికాకు చెందిన; ~ (*dialect*), ఏథెన్సు నివాసులు వాడునట్టి గ్రీకుభాష; ~ *salt, wit,* సునంస్కృతమగు చమత్కృతి; ~ *order,* five ORDERS లో చతురస్రాకారపు స్తంభము గలది.

attic², n. ఎత్తైన ఒక నిర్మాణముపై కట్టబడిన ఒక చిన్న కట్టడము; ఒక ఇంటిలో అన్నిటి కంటె పై అంతస్తు; ఇందలి ఒక గది.

attic|ism, n. ఏథెన్సు జనుల శైలి, భాష; సునంస్కృతమును, వినసొంపైనదియు అగు భాష; ఏథెన్సు నగరము ఎడల అనురక్తి. ~IZE (2) v.t.

attire, v.t. & n. దుస్తులు ధరించు, అలంకరణము చేసుకొను, వేషము వేయు; దుస్తులు, వేషము, అలంకరణము.

attitude, n. చిత్తరువులో ఒక స్వరూపపు భంగిమ; దేహపు ఉనికియొక్క స్థితి, as *strike an* ~, (నాట్యములోవలె) ఒక భంగిమను అవలంబించుట; స్థిరపడిన నడవడి-దీనివలన ఒకరి అభిప్రాయములు వ్యక్తపడును; ~ *of mind,* స్థిరపడిన మనోవైఖరి.

attitudinize, -ise, v.i. కొన్ని వైఖరులను అలవరచుకొనుటకై యత్నించు; అసహజముగ మాట్లాడు, వ్రాయు, ప్రవర్తించు.

attorn, v.t. & i. (law). మార్పిడిచేయు; ఒక క్రొత్త భూస్వామియొక్క హక్కును న్యాయప్రకారము అంగీకరించు. ~MENT n.

attorney¹, n. ఒక వ్యవహారములో ఒకరికి బదులుగ పనులు నడపుటకు నియమింపబడినవాడు; బారిష్టరు; సొలిసిటరు; *A*~*General,* (ఇంగ్లండు అమెరికాలలో) న్యాయశాఖలో ఉద్యోగి-ప్రభుత్వమువారు పక్షమైన వ్యవహారములో ఒక పడిగ ఉన్నయెడల, అట్టి వానిలో పనిచేయుటకు అధికారము పొంది యున్నవాడు; *abuse plaintiff's* ~(ఇది వ్యంగ్యార్థము గల సలహా. బలములేని వ్యాజ్యము పట్టిన ఒక న్యాయవాదితో ఇతరులు పరిహాసముగ ఇట్లు అందురు: "వాది పక్షమున వచ్చు న్యాయవాదిని నాల్గు తిట్టుము"- ఈ విధముగ నిన్ను నీవు సమర్థించుకొనవచ్చును).

attorney², n. *Letter, warrant, of* ~ (ఈ పత్రము ద్వారా ఒకడు మరొకరిని తన తరపున వ్యవహరించుటకై నియమించును); *power of* ~, ఈ విధముగ ఈయబడిన అధికారము.

attract, v.t. తనవైపు త్రిప్పుకొను; సంతోషభావములను రేకెత్తించు; ఇతరుల దృష్టిని తనవైపు మరల్చుకొని కేంద్రీకరించుకొను. ~ aBILITY n, ~ABLE a.

attraction, n. ఆకర్షణ శక్తి, ఆకర్షణ, ఆకర్షించుశక్తి, ఆకర్షించునట్టిది, రంజకవస్తువు; ~*of gravity,* గురుత్వాకర్షణ; *magnetic*~, ఇనుమును ఆకర్షించెడి అయస్కాంతశక్తి; *molecular*~, అణ్వాకర్షణ; *capillary* ~, సూక్ష్మనాళికాకర్షణ (తల వెంట్రుకవంటి సన్నని గొట్టములోనికి ద్రవము ఆకర్షింపబడుట).

attractive, a. ఆకర్షించునట్టి, ఆకర్షించుశక్తి గల. ~LY² adv., ~NESS n.

attribute¹, n. ఒకరికి అపాదింపబడిన గుణము; ఒక మనుష్యునికి గాని ఉద్యోగమునకుగాని ఉచితమైనదని అంగీకరింపబడు భౌతికవస్తువు; ప్రత్యేకమగు లక్షణము; (Gram.) విశేషణ పదము.

attribut|e², v.t. ఒక దానికి ఉచితమైనదని కాని, దానికి సంబంధించినదని కాని అపాదించు; ఫలితమును దాని కారణమునకు సంబంధింపజేయు; ఒక సమయమునకుగాని ప్రదేశమునకుగాని, ప్రత్యేకించి చెప్పు. ~ABLE a.

attribution, n. అపాదించుట; ఒక పాలకుడు మున్నగు వారి కొసంగబడిన అధికారము.

attributive, a. & n 1. (Logic.) ఒక విషయమున కొక లక్షణము ప్రతిష్ఠించు; (Gram.) ఒక గుణమును వ్యక్తము చేయు. (e.g. *old* in *the old dog* but not in *the dog is old*). 2. n. ఒక లక్షణమును సూచించునట్టి పదము. ~LY² adv.

attrited, a. రాపిడి వలన అరిగిపోయిన.

attrition, n. రాపిడి లేదా ఒరిపిడి; (*war of* ~, క్షీణింపజేయు యుద్ధము. ఏ పక్షము వారు తుది వరకు నిలువబడగలరు అను అంశముపై ఆధారపడిన యుద్ధము); దేవుని [illegible]; (Theol.) చేసిన పాపమునకు విచారము.

attune, v.t. సామ్యమును శ్రుతిబద్ధము చేయు; గానానుకూలము చేయు.

atypical, a. మాదిరికి సరిపోని.

aubade, n. తెల్లవారుజామున పాడు పాట; మేల్కొలుపు పాట, ప్రభాతగీతము. [F]

auberge, n. పూటకూళ్ళ ఇల్లు, సత్రము. Inn. [F]

aubergine, n. Egg-plant అనబడు మొక్కయొక్క ఎఱ్ఱని పండు.

aubrietia, erron. -ertia, n. వసంతకాలములో పూవులు పూయును పొట్టిదై, అన్ని కాలములలో జీవించెడి ఒక మొక్క.

auburn, a. బంగారు, గోధుమ వర్ణము కలసిన.

au courant, pred. a. ఆప్తుడు; జరుగుచున్న అంశములు ఎరిగిన. [F]

auction, n. & v.t. 1. వస్తువులను బహిరంగముగ వేలములో అమ్ముట — అందరికంటె హెచ్చు వెల ఇవ్వదలచినవారికి అమ్మబడును; *Dutch* ~, వస్తువుల అమ్మకము -ఇందు వస్తువు ధర క్రమముగ తగ్గించి, కొనుగోలుదారు పరిధిలోనికి దిమ్మత్తును తెచ్చుట జరుగును; ~ *bridge,* bridge అను పేకాటలో ఒక విధము. 2. v.t. Sell by~, వేలము పాటలో వస్తువులు అమ్ము.

auctioneer, n. & v.i. వేలమును నడపించు వృత్తిగలవాడు.

audacious, a. సాహసము గల, ధైర్యముగల; పొగరుబోతుదనము కల. ~LY² adv., ~NESS n., audACITY n.

audib|le, a. శ్రుతి గోచరమైన. ~LY² adv., audiBILITY, ~leNESS nn.

audience, n. వినుట; *give* ~, విజ్ఞప్తి వినుట, దర్శన మిచ్చుట, వినుట; లాంఛనముతో కూడిన దర్శనము; ఒక ఉపన్యాసము మొదలైనవి వినువారు; శ్రోతల సంఘము, పుస్తక పాఠకులు.

audile, a. & n. (సాధారణంగా అతిలోక సూక్ష్మరీతిలో) శ్రవణనాడి గ్రహించమైన, సూక్ష్మ శ్రవణగ్రాహి అయిన (వ్యక్తి).

audio-frequency, n. & a. శ్రవణావృత్తి; ధ్వన్యావృత్తితో పోల్చదగిన ఆవృత్తి గల.

audiometer, n. శ్రవణశక్తి మాపకము; వినుకలిని కొలిచే యంత్రము; ఆడియోమీటరు.

audiphone, n. పై వరస దంతపంక్తికి తగిలించినప్పుడు శ్రవణశక్తిని ఎక్కువ చేయు పరికరము; దంతశ్రవణి; ఆడిఫోను.

audit[1], n. అధికారికమైన లెక్కల తనిఖీ; (తుది తీర్పు దినమున జరుగు) నిశిత శోధన; periodical settlement of accounts between land-lord and tenants; ~*ale*, ఒక విశిష్టమైన మద్యము, ప్రాచీనకాలమున ఇంగ్లండులో ఆడిట్టు దినమున సేవించుటకు తయారు చేయబడుచుండెడిది; ~*-house*, ~*-room* (క్రైస్తవాలయమునకు అనుబంధము చేయబడిన కార్యాలయము).

audit[2], v.t. (అధికారికముగా) లెక్కలను తనిఖీ చేయు, ఆడిట్టుచేయు.

audition, n. & v.t. & i. శ్రవణము, శ్రవణశక్తి; వినుట; గాత్రపరీక్ష (ఆడిషను); (vb) give an ~ (to), గాత్రపరీక్ష నిచ్చు.

auditive, a. శ్రవణ సంబంధమైన.

audit|or, n. వినువాడు, శ్రోత; లెక్కలను తనిఖీచేయు వ్యక్తి, ఆడిటరు; ~orSHIP, ~rESS[1] nn.

auditorial, a. లెక్కల తనిఖీకి సంబంధించిన.

auditory, a. & n. **1.** a. చెవిచేత గ్రహింపబడిన. **2.** n. శ్రోతృ సదస్సు, శ్రోతృజనము. (now usu. **auditorium**), శ్రోతృ సభామందిరము.

au fait, pred. a. పరిచయము గల, సుశిక్షితుడైన; *put a person* ~ *with,* సుబోధితుని చేయు. [F]

au fond, adv. అడుగున (cf. *a fond*). [F.]

Augean, a. మిక్కిలి మురికియైన, పరమ కళ్మలమైన (పరమ కళ్మలముగా నున్న Augeas యొక్క అశ్వశాలలను శుభ్రపరచుటకు హెర్క్యులిసు Alpheus నదినే వానిలోనికి మరలించవలసి వచ్చెను).

auger, n. బరమా, తొరపణము; (కొయ్యలోనికి గాని, భూమిలోనికి గాని) రంధ్రము చేయు పరికరము.

aught, n. & adv. ఏదైనను; (adv., arch.) ఎంతైనను, in any degree or respect.

augment[1], n. (ప్రాచీన ఆర్యభాషలలో భూతకాలిక క్రియలకు ఆదిలో చేరు) అచ్చు; vowel prefixed to past tenses (ఉదా. అభవత్‌లోని అకారము).

augment[2], v.t. & i. పెంపొందించు, పెద్దదిగా చేయు; అచ్చును ఆదిలో చేర్చు, prefix the ~ to; (intr.) పెరుగు, వృద్ధియగు.

augmentation, n. పెరుగుదల; అభివృద్ధి; చేర్పు; (Mus.) సాగదీసి పాడుట, repetition of a passage in notes longer than those of the original.

augmentative, a. & n. పెంచెడి, వృద్ధిచేసెడి; (n.) ~ word, ఒక పదముయొక్క అర్థమును గాని, భావమును గాని పెంచుటకు చేర్చు అదనపు పదము (ఉపసర్గ మొ.), భావవర్ధక పదము.

au grand serieux, adv. ఖచ్చితముగా, very seriously, (*take* it, him, etc., ~). [F]

augur[1], n. పక్షులు మొ. వాని శకునములను బట్టి భవిష్యత్తును చెప్పువాడు, soothsayer; ~SHIP n.

augur[2], v.t. & i. భవిష్యత్తును సూచించు, సోదెచెప్పు, ముందుగా తెలుసుకొను, forebode, anticipate; ~ *well, ill,* (*of, for*) మంచిని (లేదా) చెడ్డను సూచించు; *it* ~*s ill,* అది అశుభ సూచన.

augural, a. భవిష్యత్సూచకమైన, జోస్యము చెప్పువారికి సంబంధించిన, pertaining to augurs.

augury, n. శకునము, సోదె; శకునశాస్త్రము, divination by omens; augural ceremony; omen; presentiment, శంక; ఆశతో నిరీక్షించునట్లు చేయునది.

august[1], a. గంభీరమైన, ఘనమైన, ఠీవిగల, గొప్ప, majestic, మహనీయమైన, venerable. ~LY[2] adv., ~NESS n.

August[2], n. ఆంగ్ల సంవత్సరములో 8 వ నెల, రోమను చక్రవర్తియైన అగస్టస్ సీజరు పేరున పెట్టబడినది.

Augustan, a. & n. అగస్టస్ సీజరు పాలనకు సంబంధించిన; (లాటిన్ సాహిత్య పరముగా) అత్యుత్తమమైన, ప్రదేశ భాషా సంబంధముగా నైన, classical ~ age, సాహిత్య చరిత్రలో స్వర్ణయుగము; ~*confession*, అగస్ట్ బర్గు వద్ద మార్టిన్ లూథర్ తయారు చేసిన పశ్చాత్తాప పత్రము; (n.) writer of the ~ age of any literature, సాహిత్య స్వర్ణయుగమునకు చెందిన రచయిత.

Augustine, n. సెయింట్ అగస్టిన్ యొక్క సిద్ధాంతముల ననుసరించు నొక రోమను సన్యాసి, an Augustinian monk.

Augustinian, a. & n. **1.** సెయింట్ అగస్టిన్‌కు సంబంధించిన, ఆయన సంప్రదాయము ననుసరించెడి; **2.** n. అగస్టిన్ సిద్ధాంతానుయాయి. ~ISM (3) n.

auk, n. ఒక జాతి సముద్రపు పక్షి; *Great Auk* అనున దిప్పుడు నశించి పోయినది.

aulic, a. రాజ దర్బారుకు సంబంధించిన, pertaining to a court; *A* ~ *Council* (పూర్వము జర్మను సామ్రాజ్యములో) చక్రవర్తి యొక్క ఆంతరంగిక సలహామండలి; (తరువాత) ఆస్ట్రియను యుద్ధశాఖను నిర్వహించు సమితి.

aumbry, var. of AMBRY.

au naturel, adv. or pred. a. అతి సాదాగా (వండిన), (Cooked) in the simplest way. [F]

aunt, n. పినతల్లి, పెదతల్లి; మేనత్త; *A* ~ *Sally,* ఒక రకపు ఆట (సంతలు మొ. వానిలో ఒక ఆడ కొయ్యబొమ్మ మీదికి కర్రలు విసరుచు ఆడునట్టిది).

au pair, a. పరస్పర సేవా రూపమున చెల్లించిన (రెండు పక్షముల నడుమ డబ్బు చెల్లింపు లేకుండా చేసుకోబడిన ఏర్పాటు వలన), paid for by mutual services. [F]

au pied de la lettre, adv. అక్షరాలా, literally. [F]

aura, n. (పుష్పములు మొ. వానినుండి వెలువడు సౌరభము వంటి) సూక్ష్మ ప్రసరణము; (మహాత్త్వము గల వ్యక్తి నుండి వెలువడు లేదా చుట్టియుండు) కాంతి, తేజస్సు, పరివేషము; (Path.) (మూర్ఛ, హిస్టీరియా వంటి వ్యాధులలో ఏదైన ఒక అవయవము నుండి శిరస్సు వైపు చల్లని గాలి ప్రవహించుచున్నట్టు అనిపించు) సంవేదన, sensation.

aural[1] a.

aural[2], a. శ్రవణ సంబంధమైన, శ్రవణేంద్రియము గ్రహించిన, received by the ear. ~LY[2] adv.

aureate, a. బంగారపు, బంగారు వన్నెగల; ప్రకాశమైన, resplendent.

aurelia, n. కీటకోశము (ముఖ్యముగా సీతాకోకచిలుకకు సంబంధించిన), గొంగళిపురుగు గూడు, chrysalis; (Zool.) స్వయం ప్రకాశము గల ఒక రకపు సముద్రజీవులు.

aurelian, a. & n. aurelia సంబంధమైన; బంగారు వన్నెగల, golden; (n.) కీటకములను సేకరించువాడు, పెంచువాడు.

aureola, n. లౌకిక విషయ వాంఛలపై విజయము సాధించిన వ్యక్తికి లభించు దివ్య కిరీటము, ప్రభాపరివేషము, celestial crown.

aureole, n. ప్రభాపరివేషము; (ప్రాచీన చిత్రములలో కనిపించునట్టి మహాపురుషుల శిరస్సుల చుట్టూ చిత్రింపబడు కాంతి మండలము, గ్రహణ సమయములలో కనిపించు) కాంతి వలయము.

au revoir, adv. (good-bye) till we meet again; (సెలవు) మరల కలుసుకొనువరకు; భద్రం పునర్దర్శనాయ. [F]

auric, a. స్వర్ణ సంబంధమైన; (Chem.) త్రిసంయోజకమైన, in which gold is trivalent.

auricl|e, n. చెవి పై భాగము (జంతువుల); చెవి క్రింది తమ్మెవలె రూపొందించబడిన ఒక ఆకృతిక విశేషము; గుండె పై భాగములోని అరలలో ఒకటి; ~ED² a.

auricula, n. ఒక రకపు పుష్పజాతి, species of primula, bear's-ear; ఒక రకపు నత్తజాతి, genus of molluscs.

auricular, a. చెవికి సంబంధించిన; రహస్యముగా చెవిలో చెప్పబడిన, as ~*confession;* ~*witness;* గుండె కర్ణికకు సంబంధించిన; కర్ణిక ఆకారముగల. ~LY² adv.

auriculate, a. చెవి ఆకారపు బొడిపెలు కల.

auriferous, a. స్వర్ణదాయకమైన.

auriform, a. చెవి ఆకారపు.

Auriga, n. ఉత్తరమున గల (ప్రజాపతి అను) నక్షత్ర సమూహము, northern constellation, the Waggoner.

Aurignacian, a. Pyrenees పర్వతములలోని Aurignac గుహలో దొరికిన అవశేషములు సూచించు ప్రాతరాతి యుగమునకు సంబంధించిన.

aurilave, n. కర్ణక్షాళిని, చెవిని శుభ్రపరచు సాధనము.

aurist, n. కర్ణవైద్య నిపుణుడు, ear specialist.

aurochs, n. ఒక జాతి అడవి ఎద్దు, (ఈ జాతి నశించి పోయినది.); (improp.) యూరపు దున్న, European bison.

aurora, n. ఉత్తర, దక్షిణ ధ్రువ ప్రాంతములయందు కనిపించు కాంతిపుంజము; (~*borealis*) జ్యోతి, ఉత్తర ధ్రువ జ్యోతి; ~*australis*, దక్షిణ ధ్రువ జ్యోతి; ఉషస్సు, dawn; అరుణోదయ రక్తిమ, *A* ~, రోమనుల ఉషోదేవత. **aurorAL** a.

aurous, a. (chem.) in which gold is univalent, స్వర్ణసంయోజకత ఒకటి అయిన.

aurum, n. బంగారము, స్వర్ణము; ~ *fulminans*, స్వర్ణప్రభ, బంగారపు తళుకు కాంతి, ~*mosaicum*, bisulphide of tin, bronze-powder.

auscultation, n. act of listening, esp. (Med.) to movement of heart, lungs, etc., గుండె, ఊపిరితిత్తులు మొ. వాని ధ్వనులను వినుట; పరిశ్రవణము. **auscultatOR** n., **auscultatoRY** a.

Ausgleich, n. (hist.). ఆస్ట్రియా, హంగరీ దేశముల మధ్య కుదిరిన రాజకీయపు ఒడంబడిక (1867). ప్రతి పదియవ సంవత్సరము పునర్నవము చేయబడుచుండును. [G]

auspicate, v.t. & i. ప్రారంభోత్సవము చేయు, ప్రారంభించు, inaugurate, initiate, (intr.) augur, పూర్వసూచన చేయు.

auspice, n. శకునములకొరకు పక్షుల ప్రవర్తనను గమనించుట, శకున పరిశీలన; పూర్వసూచన, prognostic; ప్రాపు; అనుగ్రహము, ఆదరణ, patronage, as *under the* ~*s of*.

auspicious, a. శుభప్రదమైన; అనుకూలమైన, favourable; సంపత్కరమైన, prosperous. ~LY² adv., ~NESS n.

Aussie, n. (sl.) Australia(n). ఆస్ట్రేలియా (దేశీయుడు). [abbr.]

austere, a. కఠినమైన. కఠోరనియమము కల, ఉగ్రమైన, stern, stringently moral; కటువైన, harsh in flavour; ఆడంబరశూన్యమైన, severely simple. ~LY² adv., ~NESS n., **austerITY** n. (also attrib., severely simple).

Austin, a. & n. AUGUSTINE కు సంక్షిప్త రూపము.

austral, a. Southern, దక్షిణపు.

Australasian, a. & n. ఆస్ట్రేలియాకు, ఆ చుట్టు ప్రక్కల గల ఆసియా దీవులకు చెందినవాడు.

Australian, n. & a. ఆస్ట్రేలియా దేశీయుడు; ఆస్ట్రేలియాకు సంబంధించిన.

autarchy, n. నిరంకుశ ప్రభుత్వము, absolute sovereignity. **autarchIC(AL)** aa.

autarky, n. స్వయం సంపూర్ణత, స్వయం సమృద్ధి. ~autarkIC(AL) aa., **autark-IST** n.

authent|ic, a. విశ్వసనీయమైన, నమ్మదగిన, reliable; అధికారికమైన, స్వచ్ఛమైన, ప్రామాణికమైన; genuine. ~ICALLY, adv., ~ICITY n.

authenticate, v.t. సత్యమును స్థాపించు; ధ్రువీకరించు, ప్రమాణీకరించు, establish the truth of; కర్తృత్వ నిరూపణ చేయు, establish the authorship of; make valid, చెల్లునట్లు చేయు. ~ATION, ~atOR nn.

author, n. (ప్రత్యేక ఒక పనికి కాని, సంఘటనకు కాని) మూలమైనవాడు, మూలకర్త, ఆరంభకుడు, గ్రంథకర్త. ~ESS¹ n., **authorIAL** a.

authoritarian, a. & n. (Esp. Pol.) అధికార విధేయతను సమర్థించెడు, favouring obedience to authority as opp. to individual liberty; (n.) అధికార విధేయతావాది, వ్యక్తి స్వాతంత్ర్య వ్యతిరేకి.

authoritative, a. అధికారయుక్తమైన, ఆదేశాత్మకమైన, commanding; ప్రామాణికమైన. ~LY² adv., ~NESS n.

authority, n. అధికారము, power; సంక్రమింప చేయబడిన అధికారము, delegated power; అధికార సంఘము, person or body having authority; వ్యక్తిగత ప్రభావము (పలుకుబడి), personal influence; ప్రమాణము; గ్రంథమును గాని లేదా వాక్యమును గాని ఒక విషయమును సమర్థించుటకు ఉదాహరించుట; ఒక విషయప్రకటనను సమర్థించుటకై చూపునట్టి సాక్ష్యము, ఉద్ఘాటన (ఉదా. *on the* ~*of Plato*); ప్రామాణికుడు, నిపుణుడు, expert in (on) a subject whose opinion is accepted.

authoriz|e, -is|e, v.t. అధికారమిచ్చు, సమర్థించు, justify, (thing); *Authorised Version* (abbr. A.V.), 1611 లో ప్రమాణముగా గ్రహింపబడిన బైబిలు ప్రతి. ~ABLE a., ~ATION n.

authorship, n. గ్రంథకర్తృత్వము; (గ్రంథము యొక్క) మూలము, origin.

autism, n. స్వయంశ్లాఘన; మందుడు తనను తానే మెచ్చుకొనుచు కాలము గడుపుట. absorption in phantasy. **autistIC** a.

auto-, in comp. = GK *auto-* (*autos* self), స్వ, స్వయం, తనంతటతాను, అన్యప్రమేయము లేకుండా అను అర్థములతో; ~ *-carpous*, బీజకోశము మాత్రమే గల; ~ *-gamy*, స్వయంఫలనము, self fertilisation; ~ *-genous*, స్వయం సముత్పాదక, self-producing; ~*-geny*, *-gony*, స్వయంజననము, spontaneous generation; ~ *-phagous*, *-phagy*, స్వయంభక్షణము (ఉపవాస సమయములో తన శరీర ధాతువులనే జీర్ణించుకొని జీవించుట); ~*-plasty*, గాయములను స్వశరీర ధాతువులతోనే మాన్పుట; ~ *-suggestion*, స్వయంసూచన, స్వయంమంత్రణ, hypnotic suggestion proceeding from the subject himself.

autobahn, n. (pl. ~*en*). జర్మనీలోని ముఖ్యమైన రోడ్డు, German arterial road.

autobiographer, n. స్వీయచరిత్ర రచయిత, one who writes his own history.

autobiographic, a. స్వీయచరిత్రసంబంధమైన. ~AL a., ~alLY[2] adv.

autobiography, n. ఆత్మకథ వ్రాసికొనుట; స్వీయచరిత్ర.

autocar, n. స్వయంచాలక శకటము, యంత్రశక్తితో నడచు బండి.

autocephalous, a. స్వయంచోదిత యాజమాన్యము గల, having its own head; (of bishop, church) independent.

autochthon, n. (usu. pl.) ఆదిమవాసులు; aborigines. ~AL, autochthonIC, ~OUS aa., ~ISM, ~Y[1] nn.

autocracy, n. నిరంకుశ ప్రభుత్వము, Absolute government; నియంత్రకశక్తి, controlling influence.

autocrat, n. నిరంకుశ ప్రభువు. autocratIC(AL) aa., autocraticalLY[2] adv.

auto-da-fe n. (pl. *autos-da-fe*). (మతాంతరులను కాల్చి చంపుట వంటి) మతదండన; అట్టి దండనను అమలు జరుపుట.

autodidact, n. స్వయంశిక్షిత వ్యక్తి, self-taught person.

auto-erotism, n. (బాహ్యప్రేరణ లేకుండగనే కలుగు) స్వయంప్రకోపిత కామోద్రేకము.

autogiro, n. ఒక రకపు విమానము, kind of GYROPLANE.

autograph[1], n. స్వహస్తలిఖితప్రతి; స్వదస్తూరీ; సంతకము, autographic(AL) aa., autographicalLY[2] adv.

autograph[2], v.t. స్వయముగా వ్రాయు; సంతకము చేయు, sign.

autography, n. స్వహస్తలేఖన; దాని ఫొటో ప్రతి; reproduction in facsimile of writing or drawing.

autoharp, n. స్వయంచోదక తంత్రిణి, యంత్రముచే నడుపబడుచు తనంతటతానే పాడు ఒక రకపు తంత్రీవాద్యము, యంత్రసితారు, a kind of zither.

autolysis, n. తన రసివల్ల తన శరీరపు జీవకణములే నాశనమగుట, జీవకణ స్వయం వినాశము.

***automat**, n. స్వయంప్రవర్తక యంత్రములతో భోజనము వడ్డించు ఆహారశాల.

automatic, a. & n. 1. స్వయంచాలకమైన, తనంతట తానే పనిచేయు, self-acting; (మందుగుండు ఆయుధాలకు సంబంధించి) నింపుట, కాల్చుట, వెడలద్రోయుట, వాటంతట అవే జరుగు ఏర్పాటు గల; (n.) ~fire-arm. 2. యాంత్రికమైన, అజ్ఞాతమైన, అనాలోచితమైన. 3. (Psych.) అవ్యక్త, లేదా వ్యక్తావ్యక్త మనఃస్థితితో చేయబడిన. ~AL a., ~alLY[2] adv., automaticITY n.

automation, n. స్వయంచలనము, స్వయం నియంత్రణము; వస్తూత్పత్తిపై దశలవారీగా అమలుజరుపబడు స్వయంప్రవర్తక నియంత్రణ, ఆటోమేటిక్ కంట్రోలు, (loosely) శారీరక మానసిక శ్రమశక్తిని పొదుపు చేయుటకు యంత్రములను వాడుట.

automatism, n. అనైచ్ఛిక చర్య, ఆలోచన లేకుండా అలవాటుగా జరుగు పని, unthinking routine; (Psych.) అవ్యక్త, లేదా వ్యక్తావ్యక్త మనఃస్థితితోచేయు పని, సంకల్ప రహిత చర్య.

automat|on, n. (pl. ~*a*, ~*ons*). స్వయంచాలని, ప్రాణి; గూఢమగు చలనశక్తి గల పరికరము; సంకల్పరహితముగా ప్రవర్తించు జీవి. ~OUS a.

***automobile**, n. మోటారుకారు.

autonomous, a. స్వతంత్రమైన; of, possessed of, autonomy; స్వయంపాలనకు చెందిన, స్వయంప్రతిపత్తి (స్వతంత్ర ప్రతిపత్తి) గల.

autonom|y, n. స్వయంపాలనము; వ్యక్తి స్వాతంత్ర్యము; చిత్త స్వాతంత్ర్యము, freedom of the will; స్వయంపాలక జాతి. autonomIC a., ~IST n.

autopsy, n. స్వయముగా పరిశీలించుట, వైద్యశాస్త్రీక పరిశీలన, personal inspection; శవపరీక్ష, post-mortem examination; (fig.) నిశిత పరిశీలన, critical dissection. autoptIC(AL) aa.

autostrad|a, n. (pl. ~*e*). ఇటలీలోని ముఖ్యమైన రోడ్డు, Italian arterial road.

autotox|in, n. స్వశరీరజన్య విషపదార్థము; ~IC a., ~icATION n. స్వశరీరజన్య రోగ పదార్థముచే విషయుక్తమగుట.

autotype, n. నకలు, ప్రతి, facsimile; ఫొటోగ్రఫీ ద్వారా ముద్రించు ఒక ప్రక్రియ; autotype v.t.

autumn, n. (ఆంగ్ల) ఋతువులలో మూడవది, (సెప్టెంబరు, నవంబరు మాసములు); (fig.) క్రమముగా క్షీణించిపోవుట ప్రారంభమగు ఋతువు, శరదృతువు.

autumnal, a. శరదృతుసంబంధమైన; ~*equinox*, n. సూర్యుడు నిరక్షరేఖను దాటి దక్షిణాభిముఖుడగు కాలము (సెప్టెంబరు 23); maturing, blooming in autumn, గత యౌవనవిలాసము.

auxanometer, n. మొక్కల పెరుగుదలను కొలుచు పరికరము.

auxiliar|y, a. & n. సహాయకమైన, helpful; (Mil.) ~*y troops*, ~*ies*, విదేశీయ లేదా సహాయక సైన్యములు, foreign or allied troops in a nation's service; (Gram.) ~*y* (*verb*), సహాయక క్రియ.

auxin, n. శరీరపోషక పదార్థము, growth hormone.

avadavat, n. see AMADAVAT.

avail[1], v.t. & i. పనికివచ్చు, సహాయపడగల, afford help; విలువ లేదా లాభమునిచ్చు, be of value or profit; (trans.) తోడ్పడు, ఫలకారి యగు; ~one*self of*, ఉపయోగించుకొను; ప్రయోజనము పొందు; profit by, take advantage of.

avail[2], n. ఉపయోగము, లాభము, use, profit, only in phrr. *of* ~, *of no* ~, *without* ~, *to little* ~.

availa|ble, a. అందుబాటులోనున్న, దొరికెడు, లభ్యపడు, within one's reach. ~BILITY, ~bleNESS nn., ~bLY adv.

avalanche, n. హిమపాతము; కొండపైనుండి

హఠాత్తుగా దొర్లి పడు బ్రహ్మాండమైన మంచు గడ్డ, మంటిపెళ్ల, రాశిపడు, (also fig.) అనుకోని పెద్ద పడి.

avania, n. (hist.). తురుష్కులు బలవంతముగా వసూలు చేయుచుండిన పన్ను.

avant-courier, n. ముందు పోవువాడు, అగ్రగామి, one who runs, rides before; esp. (pl.) సొల్జర్ల అగ్రగామి దళము, scouts, advance-guard.

avant-garde, n. ఏదేని ఒక యుగములో, ఏ కళలోనైనను ముందుగా దారితీయువారు, మార్గదర్శకులు, వైతాళికులు. [F, = van-guard].

avarice, n. అత్యాశ, పేరాశ, లోభము. **avariciOUS** a., **avariciousLY²** adv.

avast, int. (naut.). ఆగు; ఆపు.

avatar, n. (Hind. Myth.) అవతారము; మూర్తీభావము.

avaunt, int. (arach., joc.). వెళ్లిపో, begone.

ave, int. & n. స్వాగతము; వీడ్కోలు; స్వాగతమును లేదా వీడ్కోలును తెలుపు కేక; *~atque*VALE², hail and farewell; *Ave Maria* (Hail, Mary), కన్య మేరీని గురించిన స్వాగతము, ప్రార్థన; *~ -bell*, ఆ ప్రార్థన చేయునపుడు మ్రోగించబడు గంట. [L]

avenge, v.t. పగ తీర్చుకొను, శాస్తి చేయు, కక్ష సాధించు; *be ~d*, *~*oneself, కక్ష సాధించు.

avens, n. *Wood ~*, ఒక జాతి ఓషధి, herb bennet; *water ~*, అదేజాతికిచెందిన మొక్క.

aventurine, -in, n. తామ్ర స్ఫటికములతో కూడిన బూడిద రంగు గాజు; దీనిని పోలిన ఒకరకపు శిలాస్ఫటికము, variety of quartz.

avenue, n. ఉపాగమన మార్గము (usu. fig.); వృక్షవథము, (ఇరుప్రక్కల వృక్షపంక్తులు కలిగి, పల్లెగృహమును చేర్చు మార్గము); (esp. in U.S.) విశాల వీధి.

aver, v.t. దృఢముగా చెప్పు; (Law) రూఢిపరచు, ఋజువు చేయు. *~*rABLE a.

average¹, n. సర్వసాధారణమైన రేటు, డిగ్రీ లేదా మొత్తము; సాధారణ స్థాయి, సరాసరి, సగటు, as *on the* or *an~*; ఓడకు, సరుకుకు, లేదా రేవుకు ప్రమాదము కలుగుట వలన ఏర్పడిన నష్టమును యజమానుల లేదా భీమాదారుల వడుమ పంచుట; (Cricket) *batting ~*, *bowling ~*.

average², a. సగటు పద్ధతి ద్వారా అంచనా కట్టబడిన; సాధారణ స్థాయికి చెందిన, సగటు *~*LY² adv.

average³, v.t. సరాసరి కట్టు, సగటు వేయు; సగటు స్థాయిని నిర్ణయించు.

averment, n. స్థిరప్రకటన, స్పష్టీకరణ, రూఢీకరణ; (Law) ఒక వాదనకు నిదర్శనమును, ఋజువును సమర్పించుట.

averruncator, n. చెట్ల కొమ్మలను నరుకు పనిముట్టు, కొమ్మ కత్తి.

averse, a. వ్యతిరేకమైన, అనాభిముఖ్యము గల, (*to, from*); ఇష్టపడని, అనపూర్వకల, అనమ్మతమైన, వ్యతిరేకత కల. *~*NESS n.

aversion, n. అనిష్టత, అనహ్యత, వ్యతిరేకత; అనిష్ట వస్తువు లేదా వ్యక్తి, as *pet ~*.

avert, v.t. (కన్నులను, ఆలోచనలను) మరలించు, తప్పించు, వారించు. *~*IBLE *~*ABLE aa.

avian, a. పక్షులకు సంబంధించిన.

aviary, n. పక్షులను ఉంచు చోటు, ఖగశాల.

aviate, v.i. విమానమును నడుపు, విమానములో ఎగురు; pilot an aircraft.

aviat|ion, n. విమానములను నడుపు నేర్పు లేదా అనుభవము. *~*OR n.

avid, a. ఆత్రము గల, అత్యాశ గల (*of, for*). *~*LY² adv.

avidity, n. ఆత్రము, అత్యాశ.

avifauna, n. పక్షిజాతి.

avion, n. విమానము. [F]

aviso, n. టపా నౌక.

avizandum, n. (Sc. Law) వ్యక్తిగతమైన ప్రాధాన్యముతో కూడిన ఆదరణము, ప్రతిఫలము, private consideration. [L]

avocado, n. (pl. *~s*). (also *~pear*) బేరిపండు ఆకారము గల ఒక జాతి ఉష్ణమండలపు పండు, the ALLIGATOR pear.

avocation, n. అన్యవ్యాపృత్తి; లఘువృత్తి; వృత్తి; (loosely) వ్యాపారము.

avocet, -set, n. ముక్కుపైకి వంపుతిరిగి యుండు ఒక జాతి నీటి పక్షి.

avoid, v.t. తప్పించుకొను; వర్జించు, తొలగియుండు, పరిహరించు; (Law) వీగజేయు, కొట్టివేయు. *~*ABLE a.

avoidance, n. తప్పించుకొనుట; (పదవికి, గుడిమాన్యమునకు సంబంధించిన) ఖాళీ.

avoirdupois, a. & n. *~(weight)*, ఇంగ్లీషు మాట్లాడు దేశాలలో విలువైన లోహాలు, రాళ్లు, మందులు తప్ప మిగిలిన అన్ని వస్తువులను తూచుటకు వాడుకలో ఉపయోగించు పద్ధతి; *~ pound* లో 7,000 గ్రెయిను లుండును; బరువు, భారము.

avouch, v.t. & i. రూఢిగా చెప్పు, ఒప్పుకొను, పూచీపడు. *~*MENT n.

avow, v.t. అంగీకరించు, ఒప్పుకొను; (refl. & pass.) *~ed himself the author*, తానే గ్రంథకర్తనని ఒప్పుకొనెను, *the ~ed author*, అంగీకృత గ్రంథకర్త. avowABLE a., avowAL n., avowedLY² adv.

avulsion, n. పెరికివేయుట; (Law) వరద మొదలైనవాని వలన ఆకస్మికముగా ఒకరి భూమి చీలి మరొకరి భూమిలో చేరుట.

avuncular, a. మేనమామకు సంబంధమైన, పోలిక గల.

await, v.t. కొరకు నిరీక్షించు, wait for; కొరకు కనిపెట్టుకొని యుండు.

awake¹, v.t. & i. (past. *awoke*, p.p. *awoke*, *~d*). నిద్ర లేపు; నిద్ర లేచు, మేలుకొను, (fig.) చురుకుదనముపొందు, become active; *~*to, తెలిసికొను, మేల్కొను; నిద్ర నుండి మేల్కొలుపు (lit. & fig.).

awake², pred. a. నిద్ర లేచిన, మెలకువగా నున్న; జాగరూకత గల; *~to*, aware of.

awaken, v.t. & i. = AWAKE¹ (lit. & fig.) esp. (fig.) arouse (*to* a sense of), ప్రేరణ పొందు.

award¹, v.t. తీర్పు చెప్పు; మంజూరు చేయు.

award², n. తీర్పు, న్యాయనిర్ణయము, అట్టి తీర్పు విధించునట్టి చెల్లింపు లేదా దండన.

aware, pred. a. ఎరిగియున్న, తెలిసియున్న (*of, that*). *~*NESS n.

awash, pred. a. (అలలచేత) కొట్టుకొనిపోయబడిన.

away, adv. (సంబంధించిన స్థలము,వ్యక్తి లేదా వస్తువునకు) దూరముగా; (lit. & fig.), as *go ~*, వెళ్లిపోవు, *give ~*, ఇచ్చివేయుము.; *out & ~*, పోలికకు అతీతముగా; *fire ~*, వెంటనే; *~with* (imper.); *get ~ with it* (colloq.); *make ~ with*; quasi-adj. in *~game, match, win*.

awe¹, n. భక్తిపూర్వక భయము లేదా సంభ్రమము; as *stand in ~ of, hold, keep, in ~*; *~ struck*, struck with *~*. *~*LESS, *~*SOME aa.

awe², v.t. భక్తిసంభ్రమమును కలిగించు.

awe³, n. అడుగున తిరుగు నీటిచక్రపు తెడ్డు

పలకలలో ఒకటి.

aweigh, adv. (లంగరుకు సంబంధించి) తూకము కొంచెరు నేలనుండి ఉగుమాత్రము ఎత్తబడిన.

awful, a. భయము గొలిపెడి; భక్తిప్రపత్తులకు తావలమైన; గంభీరమైన; (arch.) గౌరవాస్పదమైన; (sl.) మనస్సుపై తీవ్రమైన ముద్ర వేసెడు, as *~scrawl, bore, relief, something ~*. ~LY² adv., (also, sl.) అత్యంతముగా. ~NESS n.

awhile, adv. కొంచెముసేపు, కొద్దికాలము పాటు.

awkward, a. అసంబద్ధమైన; వికారమైన (వ్యక్తి, వస్తువు); గందరగోళపరిచెడు; చికాకుపరిచెడు; కలవరపరిచెడు; ఇబ్బందికరమైన; విపత్కరమైన. ~ISH¹ (2) a., ~LY² adv., ~NESS n.

awl, n. చెప్పులు కుట్టు పరికరము, ఆరె, చర్మ ఛేదిక.

awn, n. ధాన్యపు ముల్లు, శూకము. ~ed¹, ~LESS aa.

awning, n. చాందిని; ఓడపై కట్టు మీది వితానము; (Naut.) ఓడ వెనుక భాగములోని ఆశ్రయము. awned² a.

awry, adv. & a. వక్రమైన; వంకరగా; *look ~*, (lit. & fig.) అనుచితముగా; *go, run, tread ~*, అక్రమము చేయు; (adj., usu. pred.) క్రమరహితమైన (lit. & fig.).

axe, ax, n. & v.t. గొడ్డలి; *put the ~ in the helve*, చిక్కును విడదీయు, సమస్యను పరిష్కరించు;స్వప్రయోజనపరత,స్వప్రయోజనాపేక్ష, private ends to serve; (orig. U.S. pol.) *an ~ to grind* (vb) (ఖర్చులను, సేవలను) తగ్గించివేయు.

axial, a. అక్షసంబంధమైన, అక్షముగా ఏర్పడిన; అక్షమును చుట్టియున్న. axialITY n., ~LY² adv.

axil, n. అక్షము, వంక; పంగ; కాండమునకు కొమ్మకు, లేదా కొమ్మకు ఆకుకు మధ్య గలుగు ఎగువ కోణము.

axile, a. (bot., physiol.) అక్షసంబంధమైన.

axillary, a. చంకకు సంబంధించిన; (Bot.) చెట్టు పంగలోని, పంగనుండి పెరిగిన.

axiom, n. సిద్ధాంతము; (rare) సూక్తి, maxim; స్వయం స్పష్ట సత్యము, (esp. in geom.).

axiomatic(al), aa. స్వయంస్పష్టమైన; సిద్ధాంతములతో కూడిన; (rare) సూక్తులతో నిండిన. axiomaticalLY² adv.

axis, n. (pl. *axes*), 1. అక్షము, అక్షరేఖ. ఇరుసు. 2. ఒక వస్తువులోని రెండు కొసలను కలుపు సరళరేఖ, as *~ of equator* (భూగోళపు రెండు ధ్రువాలను కలుపు గీత). 3. (bot.) పుష్పగుచ్ఛపు నడిమి రేఖ. 4. (opt.). కటకము లేదా నేత్రముయొక్క మధ్యభాగముగుండా పోవు కిరణము. 5. (Physiol.). అవయవ, అవయవముల నడుమ భాగము. 6. (pol.). అక్ష రాజ్య కూటము; *the Axis* (hist., orig. *The Rome - Berlin Axis*); attrib., as *Axis intrigues, powers, propaganda.*

axle, n. చక్రము దేనిపై ఆధారపడి గుండ్రముగా తిరుగునో అది, ఇరుసు, అక్షము; slender end of *~-tree*, (శకటము యొక్క రెండు చక్రములను కలుపు కొయ్య కడ్డీ), (loosely) *~-tree*; బండి మూను, అడ్డి; *wheel & ~*, యాంత్రిక శక్తి, a MECHANICAL power; *~-box*, ఇరుసు కొసలు తిరుగు గూడుబండి, కుంచము; *~-journal*, బండి కుంచములో తిరుగుచు నునుపు తేలిన ఇరుసు కొస. axlED² a.

Axminster, a. *~carpet*, (పూర్వము ~లో చేతితో నేయబడిన, ఇప్పుడు Wilton లో తయారగుచున్న) ఒక రకపు తివాచీ.

axolotl, n. మెక్సికో దేశపు సరస్సులలో కనిపించు ఒక రకపు నీటి ఉడుము.

axon, n. (zool.) జీవకణమునుంచి సందేశములను తీసుకొనిపోవు నాడీ అనుబంధము, అక్ష వాకము.

ay, int. & n. (pl. *ayes*). yes, అవును; (n.) అనుకూలపు జవాబు; *the ayes have it*, అనుకూలపు వోటర్లు అధిక సంఖ్యలో కలరు అనుట.

ayah, n. ఆయా, దాది.

aye, adv. ఎల్లప్పుడు, సతతము, అన్ని సందర్భములలోను; *for ~*, forever.

aye-aye, n. మడగాస్కరు దేశములో కనిపించు పిల్లి పరిమాణములో నుండు ఉడుత వంటి ఒక జంతువు.

Azalea, n. ఉత్తరార్ధగోళములో పెరుగు ఒక పూలపొదల ప్రజాతి.

Azilian, a. ప్రాత, క్రొత్త రాతి యుగముల సంధి కాలమునకు సంబంధించిన.

azimuth, n. ఆకాశమధ్య బిందువునుండి క్షితిజరేఖ వరకు వ్యాపించియుండు చాపము; *~-circle*, మధ్య, అధోబిందువుల ద్వారా పోవు ఆకాశవృత్తము; *true ~*; *magnetic ~*. azimuthAL a., azimuthalLY² adv.

azoic, a. జీవచిహ్నము లేనట్టి, సృష్టిపూర్వమైనట్టి; (Geol.) జీవావశేషాలు లేనట్టి.

azote, n. నత్రజనికి ఇతఃపూర్వము వాడుకలో ఉన్న పేరు. azotIC a., azotIZE (3) v.t.

Aztec, a. & n. మెక్సికో దేశములోని అజ్టెక్ జాతులలో ఒకటి, అట్టి జాతికి సంబంధించిన.

azure, n. & a., & v.t. 1. ఆకాశనీలము, (Her.) నీలము, నీలిరంగు; నిర్మేఘ రోదసి; స్వచ్ఛమైన నీలవర్ణము; lapis lazuli. 2. adj. ఆకాశ నీలవర్ణము గల; (fig.) మేఘ రహితమైన, నిర్మలమైన. 3. v.t. Make ~.

azygous, a. & n. (Physiol.) జంటగా ఉండని (అవయవము).

B

B, (pl. *Bs*, B's, Bees). ఆంగ్ల భాషలో రెండవ అక్షరము; (Mus.) పాశ్చాత్య సంగీతములో సప్తమ స్వరము; (*B flat*, jocular euphem. for bug, నల్లికి పరిహాస వాచకము). (In argument) రెండవ ఊహావ్యక్తి లేదా వస్తువు; (Alg.) రెండవ జ్ఞాతరాశి.

baa, n. & v.i. (*baaing, baaed* or *baa'd*). = BLEAT; *~-lamb*, చిన్నపిల్లల భాషలో గొర్రెపిల్లకు వ్యవహృతమగు నామము.

Baal, n. (pl. *~im*). Phoenician god; (transf.) కృత్రిమ, అప్రమాణ దేవుడు, a false god. ~ISM (3), ~IST (2), ~ITE (1) nn.

baas, n. (S. Africa). యజమాని (freq. as form of address).

babacoote, n. మెడగాస్కరు దీవిలోని ఒక జాతి lemur.

Babbitt-metal, n. వంగ, తామ్ర, సౌవీరముల మిశ్ర లోహము. [*I. Babbitt*, inventor (d. 1862)]

babble¹, v.i. & t. ముద్దగా మాట్లాడు, నత్తి పలుకులు పలుకు; వదరు; గొణుగు; (of streams etc.) గలగలమను; మూర్ఖముగా చెప్పినదే చెప్పు; రహస్యములు (secrets) జారవిడుచు. ~MENT n.

babble², n. వచ్చీరాని మాటలు, ప్రేలాపన; వాగుడు; నీటి గలగల.

babbler, n. వదరుబోతు; వాగుడుపిట్ట.

babe, n. (poet.) చిన్నబిడ్డ, పసివాడు; అమాయకుడు; (in pl. often *~s & sucklings*,

చిన్నబిడ్డలు, చంటిబిడ్డలు).

babel, n. (*B*~) బైబిలు కాలమునందలి షినారు దేశములోని ఒక గోపురము (ఈ దేశము ఇప్పటి సుమేరు ప్రాంతముగా గుర్తింపబడి, దక్షిణ మెసపొటేమియాలో నున్నది); ఒక ఎత్తైన కట్టడము; ఆకాశ సౌధము; గందరగోళపు గొడవ; జనసమూహపు సంతగోల; అర్థము లేని వాగుడు.

babiroussa,-russa, n. తూర్పు ఆసియాకు చెందిన అడవి (కొమ్ము) పంది.

Babism, n. బాబిజం, పర్షియాలోని బాబీ తెగవారి పవిత్ర దివ్యజీవన సిద్ధాంతము; ఈ బాబి సిద్ధాంతము 1844 ప్రారంభింపబడినది; దీని మూలపురుషుడు బాబ్ బిరుదాంకితుడు.

baboon, n. ఆఫ్రికాలోను, దక్షిణ ఆసియాలోను కనిపించు ఒక జాతి వానరము.

babouche, n. ప్రాచ్యదేశీయమైన ఒక రకపు జోడు, ముచ్చె, స్లిప్పరు.

babu,-boo, n. (As Hindu title) Mr; శ్రీ; హిందూ (ముఖ్యముగా, బెంగాలీ) పెద్ద మనిషి; ఇంగ్లీషు వ్రాయు భారతీయ గుమాస్తా; derog., ~*English*.

babul, n. తుమ్మచెట్టు; ఇండియా, అరేబియా దేశాలలో పెరుగు జిగురు చెట్టు.

baby, n. చిన్నబిడ్డ, చంటిపాప, శిశువు, పసివాడు, అమాయకుడు. ~ISH[1] a., ~ish-NESS, ~ISM (2) nn., *చిన్నది; ప్రియురాలు (sl.); ~*car*, చిన్నకారు; *~*carriage*, తోపుడు బండి; ~*-farmer*, శిశుపోషకుడు; ~ *grand*, చిన్న పియానో; ‖ ~*-jumper*, పిల్లల వ్యాయామ సాధనము; ~*-sitter*, తల్లిదండ్రులు బయటికి వెడలినప్పుడు పిల్లలను కనిపెట్టుకొని యుండు వ్యక్తి; *hold the* ~, *carry the* ~, అనిష్టమైన బాధ్యతను వహించు. ~HOOD n.

Babylon, n. బాల్డియా సామ్రాజ్యపు రాజధాని; ఏ పెద్ద సామ్రాజ్యపు విశిష్ట రాజధానికైనను ఈపేరు సాంకేతికము (రోము, లండను వగైరా). BabylonIAN a. & n.

baccalaureate, n. విశ్వవిద్యాలయమిచ్చు బాచిలర్ పట్టము.

baccara(t), n. జూదపు పేకాట.

baccate, a. (bot.) బెరి కాయలు కాచెడి; బెరి ఆకారము గల.

Bacchanal, a. & n. 1. బేకస్‌కు, లేదా అతని పండుగకు సంబంధించిన (లేదా, అటువంటి); తాగి తందనాలాడెడి, riotous. 2. n. బేకస్ యొక్క పూజారి, పూజారిణి, అనుచరుడు, భక్తుడు; తాగి గోల చేయువాడు బేకస్ దేవత పూజకోసము చేసే నృత్యము లేదా గానము.

Bacchanalia, n. pl. బేకస్ పండుగ; తాగి తందనాలాడుట.

Bacchanalian, a. & n. Bacchanals కు సంబంధించిన; తాగి ఒడలు తెలియని; తాగి తందనాలాడు వ్యక్తి.

Bacchant, n. masc. or fem., & a.; **Bacchante** n. fem. బేకస్ యొక్క పూజారి, పూజారిణి, భక్తుడు; బేకస్‌ను పూజించెడి; మధుపానప్రియమైన. **BacchantIC** a.

Bacchic, a. BACCHANAL (adj. meanings).

Bacchus, n. గ్రీకుల మద్యపానాధి దేవత, మధు దేవత.

bacciferous, bacciform, baccivorous, aa. బెరి (కాయలు) కాచెడి; బెరి ఆకారము గల; బెరి భక్షకుడైన.

‖**baccy,** n. (colloq.). పొగాకు [abbr.]

bachelor, n. (hist.) మరొకరి జండా కింద పనిచేయు యువక యోధుడు; (ఇప్పుడు) *Knight* ~, ఏ యొక్క సంప్రదాయమునకు చెందని యోధుడు; యూనివర్సిటీ పట్టభద్రత స్థాయికి చెందిన డిగ్రీ తీసుకొన్న స్త్రీ, లేదా పురుషుడు; అవివాహితుడు, బ్రహ్మచారి; ~*'s buttons*, ఒక రకపు బొత్తాముల వంటి పువ్వులు, ఊకబంతి; small ratafia biscuits; కుట్టుపని లేకుండనే తగిలించుకొనుటకు వీలైన బొత్తాములు; ~*girl*, (స్వతంత్రముగా జీవించుచున్న) అవివాహిత; ~ (*seal*), జంట లేని మగసీలు చేప. ~HOOD, ~SHIP, ~ISM (4) nn.

bacillary, a. కాడలవంటి; bacilli (జీవాణు) సంబంధమైన (వ్యాధి, పరిశోధన వగైరా).

bacilliform, a. కాడ ఆకారము గల.

bacillus, n. (pl. *-li*). కాడ ఆకారముగల జీవాణువు, జంతువుల శరీర ధాతువులోను, ఇతర జీవకణములలోను ప్రవేశించి అనంతముగా వృద్ధిచెంది వ్యాధిని కలిగించునట్టిది.

back[1], n. & a. 1. వీపు, వెన్ను (*at the* ~*of*, behind in support; BEHIND; one's ~, వెనుకబలముగా నున్న); *give, make, a* ~, కప్పదాటు ఆటలో వీపు వంచు; *turn* one's ~ *upon*, పారిపోవు, వదలిపోవు; *with* one's ~ *to wall*, సంకటస్థితి ఏర్పడినా (~ & *belly*, బట్ట, తిండి); *put, get, set*, person's ~*up*, కోపము తెప్పించు; *break* one's ~, అధికభారము వేయు; on the ~ of, అదనముగా; వెనుకనున్న ఫుట్‌బాల్ ఆటగాడు, foot ball player stationed behind (*full, three-quarter, half* ~); ~*bone*, వెన్నెముక (~ bonED[2], a.; *to the* ~*bone*, సమగ్రముగా); ~*fall*, కుస్తీ మొ. వానిలో చిత్తగు; ~ *sword*, ఒంటివైపు వాడిగల. 2. adj. (no comp., superl. ~*most*), ఎక్కడో వెనుకగల, నాసిమైన; వెనుకటి. పూర్వపు; ‖ ~-bench(er), ఎల్లప్పుడును వెనుకనే యుండువాడు; ~*-chat* (colloq.), చాటుమాటు విమర్శ; ~*door*, lit. & fig. దొడ్డిదారి; (adj.) అక్రమమైన; ~*ground*, పూర్వరంగము; (fig.) వ్యక్తి యొక్క విద్య, సంస్కారము మొ. నవి; ~*hander*, దొంగ దెబ్బ కొట్టువాడు; ~*log*, నెరవేర్చబడని ఉత్తర్వుల తాలూకు నిలవలు, బాకీలు; ~*-marker*, scratch man in race etc., ~*number*, (పత్రిక మొ. వాని) పాత సంచిక; (sl.) పూర్వకాలపు పద్ధతి లేదా వ్యక్తి; ~*-seat driver*, వెనుకఉండి నడిపించువాడు; ~*stage*, adj. & adv., (fig.) తెర వెనుక; ~*water*, నదీసముద్రతీరాల వద్ద వెనుక ఆగియుండు నిలువ నీరు; ~*woods*, n. & a. ~*wood*, a. అడవులలోని లోతట్టుభూమి; ~*woodsman*, ‖ (also, fig.) House of Lords సమావేశాలకు ఎప్పుడైన హాజరగునట్టి లేదా హాజరు కానేకాని సభ్యుడు.

back[2], v.t. & i. బలపరచు, ప్రాపు నొసగు, మద్దతునిచ్చు, సమర్థించు; చేదోడు, లేదా వాదోడు అగు; పందెము కాయు. ~ER[1] n.; పిరినంతకము చేయు; వెనుకకు నడుపు; ~ *out (of)*, ఉపసంహరించు; ~*down*, వదలుకొను.

back[3], adv. వెనుకకు (*push the bolt* ~); *play* ~ (Cricket), step ~ to play a defensive stroke; వాగ్దానమునకు భిన్నముగా (*go* ~ *from* or *upon* one's *word*), మాట తప్పు; బదులుగా, *answer* ~, త్రిప్పి కొట్టు; pay ~); ~*bite*, పరోక్షములో నిందించు, చాడీలు చెప్పు, ~bitER[1] n.; ~ *pedal*, (fig.) పురోగమనమును నిరోధించు, చర్యను రద్దు చేసుకొను; ~ *slide*, తిరిగి పాపపు పనులలో ప్రవేశించు. ~ *slid*ER[1] ~ *slid*ING[1] nn.; ~ *stitch*, n. &

v.t. & i. కుట్టుపై కుట్టు (వేయు).

back⁴, n. సారాకాపు, రంగుల అద్దకము వగైరా పనులలో వాడు తొట్టె.

backgammon, n. ఒక రకము సొరటాలాట.

backing, n. in vbl senses; esp. వెనుక బలము, మద్దత్తు; దేనికైనను ప్రాపుగా, పృష్ఠ భాగముగా ఏర్పడిన వస్తువు, పదార్థము.

backsheesh, see BAKSHEESH.

backward(s), adv. **backward**, a. 1. (తానున్న చోటునుండి) వెనుకకు (చూచు, వంగు); (బైలు దేరిన చోటికి) తిరిగివెళ్లు, ప్రవహించు; వెనుకకు (లెక్కించు). 2. వెనుకకు మళ్లించబడిన, వెనుకబడిన, ముందుకు పోలేని, మందకొడియైన. **backwardNESS** n.

||**backwardation**, n. (St. Exch.) సరుకు సరఫరాలో జరిగే ఆలస్యమునకుగాను విక్రేత చెల్లించవలసిన శాతము (డోకడా).

bacon, n. పంది యొక్క వీపు, పక్కల మాంసము, (*save* one's ~, మృత్యువునుండి లేదా గాయపడుటనుండి తప్పించుకొను); *bring home the* ~ (sl.), కార్యసిద్ధి కలుగుట.

Baconian, a. & n. ఫ్రాన్సిస్ బేకన్‌కు లేదా ఆయన సిద్ధాంతమునకు సంబంధించిన, ప్రయోగాత్మకమైన, ఉపపాదకమైన; (n.) బేకన్ యొక్క అనుచరుడు; షేక్స్పియరు నాటకాలను బేకను వ్రాసినాడను వాదమును నమ్మేవాడు. [*Bacon*, (d. 1626+-IAN)]

bacteri|olysis, n. సూక్ష్మక్రిమిద్వారా వేరుకు పోయిన మురికిని కరిగించుట; సూక్ష్మక్రిమిని (బాక్టీరియాను) ఒక రకపు రసిద్వారా నశింపచేయుట, క్రిమి సంహారము. **~olytic** a. క్రిమి సంహార, సమర్థమైన.

bacteriophage, n. క్రిమి సంహారక జీవాణువు.

bacter|ium, n. (pl. *-ria*). బాక్టీరియా; సూక్ష్మాతిసూక్ష్మ ఏక కణ జీవాణువులు; (ఇవి సర్వత్ర కనిపించును, వీనిలో కొన్ని రకములు వ్యాధికారకములు). **~IAL** a., **~ioLOGY**, **~ioLOGIST** nn.

baculine, a. దండసంబంధమైన, కొరడా దెబ్బలకు సంబంధించిన (esp. *~argument*).

bad, a. (worse, worst), & n. 1. (Negatively) పనికిమాలిన, తక్కువ రకపు, లోపము గల, అసత్యమైన అప్రామాణికమైన, (~ *air*, చెడు వాతావరణము; ~ *coin*, చెల్లని నాణెము; ~ *debt*, వసూలుకాని బాకీ; *go* ~, శిథిలమగు; ~ *shot*, తప్పు అంచనా). 2. (Positively) చెడు, కలుషితమైన, దుష్టమైన, బాధాకరమైన (~ *blood*, ద్వేషబుద్ధి). 3. n. చెడుగు, దురదృష్టము (*take the* ~ *with the good*), నాశనము (*go to the* ~, నాశమగు). **baddISH¹** (2) a.

bade. See BID¹.

badel, n. ఒక భారతీయ వృక్షము, నారింజ పండు వంటి దీని పండు నీళ్ల విరేచనములకు మంచి మందు.

badge, n. పూర్వము యోధులు, ఇప్పుడు కొన్ని రకాల ఉద్యోగులు, సంస్థల సభ్యులు గుర్తుకోసమో, ప్రత్యేక సందర్భాలలోనో తమ దుస్తులపై ధరించు చిహ్నము, బాడ్జి.

badger¹, n. (dial.). సరకులను అమ్ముకొనుచు తిరుగువాడు.

badger², n. నీటికుక్క; దాని వెంట్రుకలతో చేసిన కుంచె; *~-baiting, -drawing*, కుక్కలను ఉసి కొల్పుట ద్వారా దానిని పైకి రప్పించుట; *~-legged*, పొడుగు, పొట్టి కాళ్లు గల, అసమపాదియైన.

badger³, v.t. బాడ్జరు వలె వేధించు, పీడించు.

badinage, n. ఎగతాళి, పరిహాసము. [F]

badly, adv. (worse, worst). పాడుగా, చెడ్డగా, లోపభూయిష్ఠముగా, నిష్ఫలముగా, దుష్టముగా; మిక్కుటముగా, very much (*want a thing* ~, ఒక వస్తువును తీవ్రముగా కోరుట).

badmash, bud-, n. (Anglo-Ind.). బద్మాష్, పోకిరీ, దుష్టుడు.

badminton, n. బాడ్మింటను, ఒకరకమైన బంతి ఆట, ఒకరకపు వేసవి పానీయము.

badness, n. దుర్లక్షణము, దుస్థితి; లోపభూయిష్ఠత; దుష్టత్వము, హేయత, వ్యతిరేకత.

Baedeker, n. Karl *Baedeker* నెలకొల్పిన ఒక సంస్థచే ప్రకటింపబడిన ఒక గైడు; *~raids*, ప్రతీకార చర్య, 1942 లో ఇంగ్లాండులోని నగరాలపై జర్మనీ ప్రతీకార కాంక్షతో జరిపిన విమాన దాడులు.

baffle, v.t. & n. భంగపుచ్చు; కలవరపరచు; నిరోధించు; *baffling winds*, చపలమైన, అస్థిరమైన; (n.) ~ or *~-plate*, ద్రవ లేదా వాయుపదార్థాల గమనాగమనములను నియంత్రించు ఫలకము, (e.g. a damper); *~-board, wall*, ధ్వనివిస్తరణ నియంత్రకము, ~r, n., ~-plate.

baffy, n. గోల్ఫు ఆటలో ఉపయోగించు కొయ్య సాధనము.

bag¹, n. సంచి, గోతాము (as *mail-~*, టపా సంచి, *hand~*, చేతిసంచి, *money-~*, డబ్బు సంచి, *game-~*, వేటసంచి మొ.; *~of bones*, ఎముకలు మాత్రము మిగిలిన మనిషి, బక్కవాడు; *in bottom of~*, చివరి ఆశగా; *let cat out of* ~, రహస్యము వెల్లడిచేయు, ముఖ్యముగా యాదృచ్ఛికముగా; ~ & *baggage*, మొత్తము సామాను). **~gING¹** (3) n.; ఆవు పొదుగు; దేహములో మధువు కాని, విషము కాని కల తిత్తి; ||(sl.) *~s*, trousers; ||*~man*, వ్యాపార యాత్రికుడు, also = ~ fox; ~ *pipe(s)*, గాలి తిత్తి. **~FUL** (2) n.

bag², v.i. & t. ఉబ్బు, ఉబుకు; ||(Naut.) విరమించు; వదులుగా వ్రేలాడు, వశము చేసుకొను; (euphem.) దొంగిలించు; ||(school sl.) కోరుటలో మొదటివాడైన హక్కుతో కోరు, claim on the ground of being first to claim.

bag³, v.t. వరి, గోధుమ మొ. వానిని కోయు.

bagasse, n. చెరకు పిప్పి.

bagatelle, n. ‖ అల్పము, ఉపేక్షింపదగిన మొత్తము; సరళగానము; బిలియర్డ్సు రకపు ఒక చిన్న ఆట.

baggage, n. ప్రయాణపు సామాను (ప్రస్తుతము అమెరికాలో ఇది *luggage* అనబడుచున్నది.); **~car, *~room, *~ tag* etc., luggage కి సంబంధించినవి; పనికిమాలిన స్త్రీ, పెంకెపిల్ల.

bagg|y, a. గాలిపోయిన, ముడుతలు వ్రేలాడుతున్న. ~ **iNESS** n.

bagnio, n. స్నాన గృహము, (ప్రస్తుతము ఇటలీ, టర్కీలలో మాత్రము) ప్రాచ్య కారాగారము; వ్యభిచార గృహము.

baguette, n. (Archit.) అర్ధ వలయాకారపు అచ్చు; దీర్ఘ చతురస్రాకారములో కోయబడిన రత్నము.

bah, int. of contempt; ఛీ, ధిక్కారవాచకము.

Bahadur, n. బహాదూరు, బహద్దరు; ఇండియాలో వ్యక్తి పేరు చివర చేర్చు గౌరవ బిరుద నామము.

baignoire, n. నాటకశాలలో ప్రేక్షకుల ప్రత్యేక స్థానము, బాక్సు. [F]

bail¹, n. (ఖైదీకి ఇచ్చు) జామీను, బెయిలు, (*forfeit* one's ~, *save* one's ~); (joc.) *give leg* ~, పారిపోవు; (*be, become, go,*

~:*go ~ for*, దేని సత్యమునకైనను జామీను ఉండు; magistrate *accepts, admits to, allows, holds to, takes*, ~; prisoner *gives, offers, surrenders to his*, ~; his ~ *surrender, render, bring in, produce*, him).

bail², v.t. **1.** నమ్మి (సరకును) సంఘరా చేయు. **2** పూచీపై విడుదలచేయు; జామీను ఉండు; విడుదల పొందు, (~*out* if already in prison).

bail³, n. **1.** (hist.). కొయ్య దుర్గపు వెలుపలి ప్రాకారము; ప్రభుత్వ భవనము లేదా కోర్టు యొక్క గోడ (cf. BAILEY). **2.** (mod.). గుర్రపు సాలలో గుర్రములను విడదీసెడు అడ్డుకర్ర; *swinging*~, (Cricket)స్టంపుపై అడ్డు ముక్కలలో ఒకటి.

bail⁴, n. బండి మీది గూడుకు ఆధారమైన కడిక; జాల్చీ కొక్కెము; ||(Australia) పాలు పితుకునపుడు ఆవు మెడకు పట్టియుంచు చట్రము.

bail⁵, v.t. (arch.), హద్దులో పెట్టు; ||(Australia.) ~*up*, అదుపులో పెట్టు; (of bush rangers) ఆయుధాలు క్రింద పెట్టించు.

bail⁶, bale, v.t. & i. పడవలోనుంచి నీటిని ఎత్తి పారబోయు (~*water out*; ~ *out boat*; ~ out (of airman), విమానమునుంచి పారాచూటు ద్వారా క్రిందికి దూకు, ముఖ్యముగా పాడైన విమానమునుంచి. **bailer¹** n.

bailable, a. జామీనుపై విడువదగిన.

bailee, n. నమ్మకముపై సరుకు ఉంచబడిన వాడు.

bailer², n. క్రికెట్టులో బెయిల్సుకు తగిలిన బంతి.

bailey, n. వెలుపలి దుర్గప్రాకారము; దాని లోపలి రక్షకశ్రేణులలో ఏదైనను; అట్టి శ్రేణుల నడుమ నుండు ఆవరణములలో నేదైనను; *old B* ~, London Central Criminal Court.

Bailey bridge, n. అత్యవసర పరిస్థితులలో శీఘ్ర నిర్మాణముకొరకు రూపొందింపబడిన తాత్కాలికమగు వంతెన. [Sir D. *Bailey* (b. 1901), designer].

||**bailie**, n. (స్కాట్లాండులో) మునిసిపల్ మేజిస్ట్రేటు; (ఇంగ్లండులో) ఆల్డర్‌మన్, న్యాయాధికారి.

bailiff, n. (Orig.), జిల్లాలో రాజ ప్రతినిధి (మేయరు, షెరీఫు వగైరా); (రిట్‌లు, అరెస్టులు మొ. నిర్వహించు) షెరీఫు క్రింది ఉద్యోగి; అమీను; భూస్వామి కార్యదర్శి, పెత్తందారు.

bailiwick, n. బెయిలిఫ్ యొక్క అధికార పరిధి, జిల్లా; (joc.) కార్యరంగము.

bailment, n. నమ్మకముపై సరకునప్పగించుట; బంధితునికి జామీను ఇచ్చుట.

bailor, n. ఒక ప్రయోజనముకొరకుగా నమ్మకముపై సరుకు నిచ్చువాడు.

bailsman, n. పూచీకత్తు నిచ్చువాడు, జామీను ఉండువాడు.

bain-marie, n. బాణలినుంచు వేడినీటి పాత్ర. [F, transl. med. L *balneum Mariae*, whence earlier (15th c.) *balne, balneum*]

Bairam, n. ముస్లిముల పండగ (twice a year, Lesser & Greater). [Turk. & Pers.]

bairn, n. శిశువు, బిడ్డ (Sc. & N.-Eng.).

bait¹, v.t. & i. (Orig.) cause to bite. **1.** వ్యాకులపరచు, హింసించు (కట్టివేయబడిన జంతువు మీదికి కుక్కలను ఉసిగొల్పి); (*beer, bull* etc.) **-baitING¹ n.**; (అసహాయుడైన వ్యక్తిని వెక్కిరింపులతో) వేధించు. **2.** (ప్రయాణములో గుర్రములకు) తిండి పెట్టు; గుర్రములకు దాణా, విశ్రాంతికోసమని, సత్రములో ఆగు. **3.** ఎరపెట్టు, గాలమునకు ఎర తగిలించు, బోనులో ఎర తిండి నుంచు.

bait², n. ఎర; *live* ~, (గాలమునకు ఎరగా గుచ్చు వానపాములు, చిరుచేపలు మొదలగునవి); (fig.) మచ్చు, ఆకర్షణ, వ్యామోహము; ప్రయాణములో మజిలీ.

bait³. See BATE³.

baize, n. ముతక ఉన్ని సరుకు, గొంగళిగుడ్డ.

bake, v.t. & i. (రొట్టెలు) కాల్చు; అగ్ని సూటిగా తగలకుండా, (పట్టీ వేడిపై) పచనము చేయు; **bakING¹** (5) n.; వేడిచే గట్టి పరచు; వేపుడు చేయు; *half-~d*, అపరిపక్వమైన; (of sun) పక్వమగు; (తోళ్లు) పదును చేయు; (intr.) వేడిచే పచనమగు, గట్టిపడు, పదునగు; ||~*house*, రొట్టెల తయారీశాల, బేకరీ; ~*stone*, రొట్టెలు కాల్చు రాతి, ఇనప పలక, పెనము; *baking-powder*, యీస్టుకు బదులుగా రొట్టెలుబుకుట కుపయోగించు ఒక రకపు పదార్థము.

bakelite, n. ఒక రకపు రెసిను, ప్లాస్టిక్కు.

baker, n. రొట్టెలు చేయుటే వృత్తిగా కలవాడు, బేకరు; *pull devil, pull*~, ఇరుపక్షములకు ప్రోత్సాహమిచ్చుట; ~*'s dozen*, పదమూడు, (13-వది కొసరు); ~*-legged*, (నడిచినపుడు మోకాళ్లు కొట్టుకొనెడి వంకర కాళ్లు గల; (Fishing) స్ప్రాటుచేప ఎర; ~**ESS¹**, **bakERY**(3) nn.

baksheesh, bakhshish, n. బక్షీసు, ఇనాము, tip.

Balaam, n. ఆశాభంగము కలిగించు ప్రవక్త; అక్కరకు రాని మిత్రుడు; (Journalism) వార్తా పత్రికలలో ఖాళీలను పూర్తి చేయుటకు సిద్ధముగా నిలువలో నుంచుకొను ఫిల్లింగ విషయము, పూరణము, ఫిల్లరు.

Balaclava, n. క్రిమియా యుద్ధస్థలము; ~ *helmet*, యుద్ధచర్యల సమయములో సైనికులు తలకును, భుజములకును ధరించు ఉన్ని త్రాణము.

balalaika, n. స్లావ్ దేశములలో వాడునట్టి ముక్కోణాకృతి గల గిటారువంటి సంగీత వాద్యము.

balance¹, n. **1.** త్రాసు, తక్కెడ, తుల; గడియారమును సరి తూకములో నడిపించు గేరు; నక్షత్రమండలములోని తులారాశి (సప్తమ రాశి). **2.** చర్యలు, అభిప్రాయములు, బలిమి లేములు, అవకాశములు మొదలగు వానిని సరితూకములో నుంచుట, (*hold the* ~); వివిధ రాజ్యముల అధికార శక్తుల సరితూకము, తుల్యశక్తిగ, ~ *of power*; (Art) పొందిక, సమన్వయము; స్థిరత్వము, నిలకడ, *lose* one's ~, fall physically or be upset mentally; ~*-wheel* in watch; *the ~ of advantage* etc. **3.** (Accounts) జమా ఖర్చుల వ్యత్యాసము, నిలువ; *strike* a ~, నిలువ తేల్చు; ~*-sheet*, ఆదాయ వ్యయ పట్టిక; ~ *of payments*, దేశము యొక్క రావలసిన, ఇవ్వవలసిన చెల్లింపుల మిగులు; ~ *of trade*, ఎగుమతి దిగుమతుల మధ్య భేదం; ~ *in hand*, రాబడినుంచి ఖర్చు పోగా చేతిలో మిగిలిన మొత్తము; ~ *due*, లోటు; *on* ~, మొత్తముమీద, సారతః; ఏ విషయములో నైనను శేషము.

balance², v.t. & i. **1.** తూచు, సరితూచు; సరిపోల్చు; సరితూగు; లయనిలుపు; match (thing) *with, by, against*, another. **2.** (Accounts) ఆదాయ వ్యయాలను సరిపుచ్చు; లోటు చెల్లించుట ద్వారా లెక్కలు పరిష్కరించు.

balas, n. కెంపు, మాణిక్యము.

Balbriggan, n. అల్లిక పనిచేసిన మేజోడు, ఇజారు, డ్రాయరు.

balcon|y, n. మేడమీది వసారా, బాల్కనీ. ~**IED²** a.

bald, a. బట్టతల గల, వెంట్రుకలు లేని; (sl.) తెగించిన; మొండియైన, బోడి అయిన; నిస్సారమైన, వైవిధ్యములేని; ఆచ్ఛాదన లేని; ~LY[2] adv.; ~*head,* ~*pate,* బట్టతల మనిషి, kinds of duck(*pate* only); ~*ing* adj. బట్టతలయగుట, ~NESS n.

baldachin,-quin, n. (Orig.) చాందినీ, వితానము, మేలుకట్టు.

baldcoot, baldicoot, n. తెల్లటి బోడిముఖము కల నీటి కోడి (pop.); బట్టతల మనిషి.

balderdash, n. (Formerly) మిశ్రపానీయము; (now) అసంబద్ధ శబ్దజాలము; నిరర్థకత.

baldmoney, n. పసుపుపచ్చని పూలుపూచే ఒక జాతి మొక్క.

baldric, n. యోధుల ఒరదట్టీ; (భుజముపై నుండి అటుప్రక్క నడుముపైకి వ్రేలాడు) ఖడ్గపు పటాలు; ~-WISE adv.

bale[1], n. కీడు, నాశము, దుఃఖము, దుష్టత, బాధ, విపత్తు (poet. & arch.); ~FUL a., ~fulLY[2] adv.

bale[2], n. & v.t. గోనెబస్తా,(బహువచనములో) బేళ్లు; బస్తాలుకట్టు.

bale[3], See BAIL[6].

baleen, n. & a. తిమింగలపు బొమిక.

balefire, n. సంకేతజ్వాల; గురుతరాగ్ని; చితాగ్ని.

balk[1], baulk, n. దున్నకుండ వదలిన భాగము, గట్టు; ఆటంకము, అడ్డు; బిలియర్డు బేబిలు మీది ప్రత్యేక స్థలము; దూలము; వాసము; పెల మొదలు.

balk[2], baulk, v.t. & i. తప్పించుకొను, పోగొట్టుకొను, జారవిడుచు, (బాధ్యత, వంతు, అవకాశము మొ.); మొగమాటపడు, జంకు, వెనుదీయు; అడ్డు, ఆటంకమగు, భంగపుచ్చు, నిరుత్సాహపరచు, ఉలికిపడునట్లు చేయు.

Balkan, a. బాల్కను ద్వీపకల్పమునకు (అక్కడి దేశములకు, లేదా ప్రజలకు) చెందిన; ~IZE (3) v.t., ఒక ప్రాంతమును చిన్నచిన్న పరస్పర విరోధిరాజ్యములుగ విభజించు.

ball[1], n. బంతి, గుండు, ఉండ; (Cricket) బౌలరు విసిరిన ఒక విసురు; *no* ~, నియమ విరుద్ధమైన విసురు; *load with* ~, (తుపాకి, రైఫిలు, పిస్టలు మొ. వానిలో) గుండు నింపు; (pl. vulg.) nonsense, *make a* ~*s of,* పాడుచేయు; BALLOT n., & see BLACK[1]; ~ *of eye,* కనుగ్రుడ్డు; ముద్దగా చేసిన, ఉండగా చుట్టిన ఏ పదార్థమైనను, as snow, medicine (veterinary), wool, or string ~; ~ *of foot, thumb.* (Phrr.) *have the* ~*at* one's *feet,* అవకాశము అందుబాటులోకి వచ్చు; *keep up the* ~, *keep the* ~*rolling,* (పని, మాటలు) మొదలైన సందర్భములలో తనవంతు ఆపకుండా కొనసాగించు; *the* ~ *is with you,* ఇప్పుడు నీ వంతు; ~ & *socket,* వీలైనంత విపుల స్వేచ్ఛతో కూడిన సమష్టి, ~*-bearings,* చక్రము మృదువుగా తిరుగుటకు తోడ్పడు ఇరుసు గోళీలు; ~*-cock,* ~*-tap,* తొట్టి నిండగానే కొళాయిని తనంతటతానుగా మూసివేసే తేలెడి బంతి; ~*-flower;* ~*-point.*

ball[2], n. విందునాట్యము; ~*-room,* బాల్ రూము, వినోద నాట్యమందిరము; *give a*~, విందు నాట్యమును ఏర్పాటుచేయు; *open the* ~, మొదటి నాట్యమును ఉపక్రమించు, (fig.) ఏ చర్యలనైనను ప్రారంభించు.

ball[3], v.t. & i. బంతిగా చేయు; ముద్ద చేయు; గుండ్రముగా; ~ *up* (sl.) చిక్కు చేయు; ముద్దగా అగు.

ballad, n. పదము, కథాగేయము; (జంగము, దాసరి, పంబ, బుర్ర మొ.) కథ; జానపద వీరగాథ; యక్షగానము; ~-MONGER, ~RY(5) nn.

ballade, n. ఏడు లేదా ఎనిమిది పంక్తుల చరణాలతో, ప్రతి చరణము చివరను అదే పల్లవి వచ్చునట్టి, ఒకటి లేదా ఎక్కువ త్రిపదలు కల పదము,గేయము; (సాధారణముగా 7, 8 పంక్తులతో కూడిన) సమచరణాలు కల గేయము;~*royal, rhyme royal.*

ballast[1], n. ఓడ ఒరిగకుండా స్థిరముగా నడచుటకొరకు దాని అడుగున వేయు బరువు; అడుగుబరువు, మూలభారము; వ్యక్తిశీలమునకు స్థిరత్వము కలుగజేయు అనుభవము, సిద్ధాంతములు మొదలైన పునాది; రైలురోడ్డు మొ. వాని గట్టితనము కొరకు వేయు కంకర వగైరా.

ballast[2], v.t. అడుగుబరువు సమకూర్చు, అడుగుబరువు ద్వారా స్థిరత్వము కలిగించు, పునాది గట్టిపరచు (lit. & fig.); కంకర కూరు; ~ING[1] (3) n.

ballerina, n. సంగీత నృత్య నాటికా ప్రదర్శనలో ఒక పాత్రధారిణి, బాలే నర్తకి. [It.]

ballet, n. సంగీతనృత్య నాటిక, బాలే,

balletomane, balletoMANIA nn.

ballista, n. (pl. *-ae*). పెద్ద పెద్ద రాళ్లువిసిరే ప్రాచీన సైనిక యంత్రము.

ballist|ic, a. విసిరెడి శక్తి కల; ~ICS n.

ballon d'essai, n. (తన) రాజకీయ విధానములో ఏదైన ఒక క్రొత్త మార్పును ప్రజలు, విదేశాలు సహించగలరో లేదో చూచుటకు చేయు పరీక్ష, ప్రయోగము. [F]

ballonet, n. బెలూను లేదా airship లోని గాలి గది, వాయుకోశము.

balloon[1], n. (Archit.) గుమ్మటము, గోపుర శిఖరకుంభము; గాలిబుడగ, బెలూను; ~IST (3) n.; బుడగ; (చెట్ల, మొక్కల) పళ్లెము, కుండీ; (colloq.) కార్టూను చిత్రాలలో వాటివాటి మాటలను వ్రాసే మూటలాంటి ఆవరణ; ~ *barrage,* (విమానదాడి నిరోధకమైన) బెలూను వ్యూహము.

balloon[2], v.t. బెలూనులో ఎగురు. ~ER[1] n.; బెలూను వలె ఉబుకు.

ballot[1], n. రహస్యపు ఎన్నిక పద్ధతిలో సమ్మతి సూచకముగా ఉపయోగించే ఉండ లేదా చీటీ; ~*-paper,* బ్యాలటు పేపరు, వోటు కాగితము; వోట్లు; ~*-box,* వోట్ల పెట్టె; లాటరీ చీట్లు తీయుటలో ఉపయోగించు పెట్టె.

ballot[2], v.i. రహస్యపు వోటునిచ్చు; ~*for,* రహస్యపు వోట్ల ద్వారా ఎన్నిక చేయు; లాటరీ చీట్లు తీయు.

||bally, a. & adv. (sl.) అసహ్యతను, రోతను వ్యక్తముచేయు మాట (*stung by a* ~wasp; *too* ~ *tired,* etc.). [pronunciation of *bl —y = bloody*].

ballyhoo, n. (Orig. U.S.). అసత్యము, సత్యదూరము అయిన కట్టుకథలను ప్రచారము చేయుట, దుష్ప్రచారము.

ballyrag, v.t. & i. (sl.).వెక్కిరింత; మోటు సరసము మొ. వానిచే పీడించు; దొమ్ములాటకు దిగు; ~gING[1], n. [also *bullyrag*].

balm, n. సువాసన, ఔషధగుణము కల వృక్ష తైలము; బాధ తగ్గుటకు, మానుటకు రాసే తైలము; సువాసన ద్రవ్యము; ఉపశమనకారి; సువాసన ద్రవ్యము నిచ్చు వృక్షము (Asia & N. Africa); *field*~, కొన్ని సువాసన మూలికా జాతులు; ~*of Gilead,* or *of Mecca,* (పూర్వము వ్యాధినిరోధకముగా ప్రఖ్యాతిపొందిన) పచ్చ సాంబ్రాణి.

balm-cricket, n. కీచురాయి, ఈలకోడి, ఝిల్లి, cicada.

balmoral, n. అల్లిక బూటు; పెట్టీ కోటు; స్కాచి టోపి; [*B ~Castle*, స్కాట్లాండు లోని అబర్డీన్ షైరులోని రాజభవనము]

balm|y, a. తైలబాయి అయిన; సువాసనగల, మృదువైన, ఉపశమనకరమైన, మాన్పెడి; (sl.) = BARMY; ~ILY[2] adv., ~INESS n.

balneology, n. స్నానార్థమైనవి (వ్యాధినివారకమైన) ఔషధప్రభావము గలవి యగు ఊట జలముల గూర్చిన శాస్త్రీయాధ్యయనము.

balsa, n. అమెరికా ఉష్ణమండలములో పెరుగునట్టి, బలమైన తేలిక కొయ్య నిచ్చునట్టి ఒకరకమైన చెట్టు; బెండు చెట్టు, సిందూర వృక్షము, cork wood; తెప్ప, దోనె.

balsam, n. సాంబ్రాణివంటి పదార్థము = BALM; *Canada ~*, మైక్రోస్కోపు చట్రములో వాడునట్టి పదార్థము; (fig.) ఉపశాంతి కలిగించు తైలపదార్థమేదైనను; అట్టి పదార్థము నిచ్చు చెట్టు; చిలుకముక్కు పూల మొక్క; గులిమిడి; *~apple*. **balsamIC** a., **balsamICALLY** adv, **balsamiFEROUS** a., ~Y[2] a.

baltimore, n. నారింజ, నలుపు రంగులు కల ఒక ఉత్తర అమెరికా పక్షి. (మేరీలెండు యజమాని అయిన బాల్టిమోరు ప్రభువు అధికార ముద్ర యొక్క రంగులు).

baluster, n. పైని మృదువుగాను, క్రింద కూజా వలెను ఉండు ఒక చిన్న స్తంభము; కటకటాలను నిలుపు ప్రాపు; (pl.) మేడమెట్ల పొడవున నుండు చేతిపట్టుకు ఆధారభూతములైన అట్టి చిరుకంబములు; (now usu. *banisters*).

balustr|ade, n. మేడమిద్దె, డాబా, చప్పరము, బాల్కనీ మొ. వానికి అలంకార ప్రాయముగా నిర్మించు చిరుకంబాల వరుస; బాలస్టరుల పంక్తి; ~adED[2] a.

bam, v.t. & n. (sl. arch.). మాయ, తమాషా, మోసము (చేయు); [cf. BAMBOOZLE].

bambino, n. (pl. *-ni*). క్రిస్తమను పండుగ నాడు ఇటలీ దేశపు చర్చీల యందు పొత్తి గుడ్డలలో పెట్టి చూపబడు బాలయేసుని బొమ్మ. [It., = baby]

bamboo, n. (pl. *-oos*) వెదురు; వెదురుకర్ర, గెడ, బొంగు, కళప.

bamboozle, v.t. (sl.). తమాషాచేయు, మాయ చేయు; మోసపోవునట్లు చేయు. ~MENT n.

ban[1], v.t. & i. శపించు (t. & i., arch.); నిషేధించు, వెలివేయు.

ban[2], n. నిషేధము; బహిష్కారము, వెలి; శాపము; *under a ~*.

ban[3], n. (hist.). హంగరీ, క్రోషియా వంటి దేశములలో, యుద్ధ సమయములందు సామంతులను సమీకరించు రాజ ప్రతినిధి.

banal a. సాధారణమైన, రసహీనమైన, ఎట్టి విశేషమును లేని.

banality, n. రసహీనత, సర్వసాధారణత.

banana, n. అరటి, కదళి; (*hand of ~s*, అరటి అత్తము).

banausic, a. (derog.). నీచమైన, కేవలము mechanic కు మాత్రము తగియున్న.

||Banbury cake, n. ఆక్స్‌ఫర్డు షైర్‌లోని బాన్‌బరీలో తయారగు మసాలా కేకు, spiced cake.

banc, banco, n. used in phrases *in banc, in banco* = on the bench (కోర్టు యొక్క ఫుల్ బెంచి సమావేశములకు వర్తించునట్టి ప్రయోగము).

band[1], n. **1.** కలిపియుంచునది, బంధము, (arch., now bond); *~-stone*, గోడదట్టీ. **2.** పలుచని చీలిక; పీపాలు మొదలగువాని చుట్టు బిగించు పట్టీ; దుస్తులకు వేయు నాడా; (pl.) కాలరు పట్టీ మొ. నవి; reef-~, తెరచాపలో కంటి రంధ్రముల చుట్టును గట్టితనము కోసము కుట్టిన కుట్టు; (Mech.) పటకా; బెల్టు; (రంగు, చారు) పట్టీ, బద్దె; *~box*, టోపీల పెట్టె; *~-saw*, చక్రాలపై తిరుగు పటకా రంపము; *~-wheel*, పటకా చక్రము. **3.** ఏకలక్ష్యముతో కలుసుకొన్న సైనికుల పటాలము, దొంగల ముఠా, గాయకుల బృందము; బెండుమేళము; (*~master, ~sman, ~stand*, etc. బెండు మేళమునకు సంబంధించిన); *~*wagon*, ఊరేగింపులో బెండుమేళపు వాహనము; (fig.) *climb on the ~ wagon*, రాజకీయములలో గెలిచే పక్షముతో చేరియుండుటకు ప్రయత్నించుట.

band[2], v.t. పట్టీ వేయు, పట్టీల (చారల) తో గుర్తులు పెట్టు; ముఠా, కూటము, గుంపుగా ఏర్పడు (usu. refl. or pass.).

bandag|e, n. & v.t. గాయపుకట్టు, బేండేజి; బేండేజి వేయు, కట్టుకట్టు. ~ING[1] (3) n.

bandanna,-ana, n. రంగురంగుల చుక్కల సిల్కు చేతిరుమాలు, వన్నెచిన్నెల చేరుమాలు.

bandeau, n. (pl. *-x*). స్త్రీల కచబంధము.

banderol(e), n. చీలిక కొన ఎగురునట్లుగా నౌక కొయ్యకు కట్టు జెండా, యోధుని ఈటెను అలంకరించు పతాకము; శేఖనము కల చుట్ట (Archit., వాస్తుశిల్పకళ); sometimes = BANNEROL.

bandicoot, n. (India) పందికొక్కు; (Australia) తిత్తిలో బిడ్డను ఉంచుకొనే కోతివంటి ఒక జంతువు, insectivourous marsupial [Telugu *pandi-kokku* pig rat]

bandit, n. (pl. *-its, itti*). బందిపోటు, దారి దోపిడి దొంగ; దోపిడీ ముఠా, *a banditti*.

||bandog, n. కట్టివేసియుండు కావలికుక్క, రేచుకుక్క. (పూర్వపదము *band-dog*).

bandoleer, -ier, n. మందుగుళ్ల అరలు గలిగి, భుజముపై నుంచి దిగు పటకా, గుళ్లదవాలు, భుజదట్టీ.

bandolero, n. దారులు కొట్టువాడు, దోపిడీ దొంగ.

bandoline, n. తల వెంట్రుకలను, మీసములను అతికించుట కుపయోగించు జిగురు పదార్థము.

bandy[1], v.t. (బంతిని, fig. దెబ్బలను, ఛలోక్తులను) అటూ ఇటూ విసరు; పదేపదే వాడు; *~ about*, చర్చించు; (give & take blows etc.) కొట్టు, పడు; ఇచ్చి పుచ్చుకొను.

bandy[2], n. (Orig.) ఒక రకపు టెన్నిసు ఆట; *~ball*, హాకీ ఆట; హాకీ బ్యాటు.

bandy[3], n. బండి, బగ్గీ [Telugu]

bandy[4], a. మోంకాళ్లు దొడ్డిగానున్న, *~-legged*, దొడ్డి కాళ్లు కల.

bane, n. విషము, (lit. now only in comb.), as *rat's~*, ఎలుకల మందు; వినాశ హేతువు; *the ~ of*, నాశనము, దుఃఖము (poet.); ~FUL a., ~fulLY[2] adv., ~ fulNESS n.

bang[1], v.t. & i. కొట్టు; (t. & i.) మోగునట్లు కొట్టు; (t. & i. of door) తలుపు చప్పుడగునట్లు బడాలున వేయు; బెదరగొట్టు, బాదు; పెద్ద ధ్వనితో ఊదు, పేలు; (sl.) మించు, surpass.

bang[2], n. చప్పుడు, ధ్వనితో కూడిన దెబ్బ; దెబ్బ యొక్క ధ్వని; తుపాకి ప్రేలుడు.

bang[3], adv. & int. అకస్మికోద్రేకంతో, హఠాత్తుగా, మొత్తముగా, ప్రేలిపోవునట్లు; *go~*, ప్రేలు, బద్దలగు; తుపాకి ప్రేలుడు యొక్క ధ్వన్యనుకరణ.

bang[4], v.t. & n. నుదురుపైని ముందుజుట్టు కత్తిరించు, గొరుగు; ముందుభాగపు జుట్టు తీసివేయుట వలన ఏర్పడిన రేవు; *~tail*, మొండితోక గుర్రము.

bangl|e n. గాజు. ~ED[2] a.

banian, banyan, n. కోమటి; హిందూ వ్యాపారి; చొక్కా క్రింద వేసుకొనే బనీను; (Naut.) ~*-day*, మాంసము వడ్డింపని రోజు; ~*-hosptial*, పశు వైద్యశాల; ~*tree*, మర్రిచెట్టు.

banish, v.t. దేశమునుంచి బహిష్కరించు, ప్రవాస శిక్ష విధించు; వెడలగొట్టు; ఎదుటనుంచి దేశ బహిష్కారంనుంచి తొలగించు. ~MENT n.

banister, n. (usu. pl.). మెట్ల స్తంభాలు, మెట్లకు ఇరువైపుల కమ్మీలు.

banjo, n. (pl. *-os*, *-oes*). వీణవంటి తంత్రీ వాద్యము, బంజో. ~IST (3) n.

bank[1], n. **1.** గట్టు, వాలు, తిప్ప, దిబ్బ, మేట; మబ్బు లేదా మంచు పరపు; **2.** నది ఒడ్డు, తీరము; అంచు, వంచ.

bank[2], v.t. & i. గట్టుగా ఏర్పడు; గట్టు వేయు; గట్ల మధ్య నిబంధించు; (కారు, విమానము) వాలుగా పయనించు; ఒక ప్రక్కకు ఒరిగి నడుచు; ~*up* (మబ్బులు, మంచు) గుట్టగా ఏర్పడు, (అగ్ని మెల్లగా మండుటకు) కుప్పగా పేర్చు.

bank[3], n. డబ్బు దాచుకొను, నిలువ యుంచుకొను చోటు, కోశి, బేంకు; ~*-bill*, ఒక బేంకు మరొక బేంకునుంచి తీసుకొనుమొత్తము, బేంకు బిల్లు; ~*-book*, ఖాతాదారు వద్దఉండే అకౌంటు వివరాలు కల పుస్తకము, బేంకు పుస్తకము; ~*-credit*, నిలువను మించి తీసికొనుటకు కల ఏర్పాటు, బేంకు పరపతి; ||~*holiday*, ||~*-note*, ~*-rate*, etc.

bank[4], v.t. & i. బేంకును నడుపు, వడ్డీ వ్యాపారము చేయు; ~*ing-house*, వడ్డీ వ్యాపారము చేయు సంస్థ; బేంకులో వేయు; రొఖ్ఖముగా మార్చు; ~*(up)on*, విశ్వాసముంచు, ఆధారపడు, count upon.

bank[5], n. తెడ్డు వేయువాని బెంచీ; నావలో తెడ్ల వరుస; సంగీతసాధనపు శీలల పంక్తి, row of organ keys; కార్యాలయాలలో వాడే ఒకరకపు అరల బేబులు.

bankable, a. బేంకులో ఉంచదగిన, బేంకుచే స్వీకరించబడే అర్హత కలిగిన.

banker[1], n. వడ్డీ వ్యాపారస్థుడు, షరాబు, ప్రైవేటు బేంకు యొక్క యజమాని లేదా భాగస్థుడు; జాయంటు స్టాకు బేంకు యొక్క గవర్నరు, డైరక్టరు; (*let me be your* ~, నీకు కావలసిన అప్పు నన్ను ఇవ్వనీ); (Gaming) అదృష్టముతో కూడుకొన్న కొన్ని ఆటలలో బేంకుగా వ్యవహరించువాడు; ఒక రకపు పేకాట.

||**banker[2],** n. (ఇంగ్లాండులోని కొన్ని తూర్పు జిల్లాలలో) కార్మికుడు; (వేటలో) తొలగించుటకు వీలుకాని పెద్దపెద్ద గట్లను పుట్లను ఎగిరి దాటే గుర్రము, వేట గుర్రము.

banker[3], n. ఇటుకలను, రాతి పలకలను సరి చేయుటకు ఉపయోగించు కొయ్య లేదా రాతి బెంచీ; ~*-mark*, తాపీ గుర్తు.

banket, n. దక్షిణాఫ్రికాలో దొరికే స్వర్ణ ఖనిజము.

banking, n. In vbl. senses of BANK[2],[4]; వడ్డీ వ్యాపారము, బేంకింగు; వడ్డీ బ్రతుకు; గట్టుమీద చేపల వేట (esp. Newfoundland).

bankrupt[1], n. (Law) దివాలా తీసినవాడు; (pop.) అప్పులలో మునిగినవాడు, అంతా పోగొట్టుకొన్నవాడు.

bankrupt[2], v.t. దివాలా యెత్తించు.

bankrupt[3], a. దివాలా తీసిన; అప్పులలో మునిగిన; నష్టపోయిన, పోగొట్టుకొన్న.

bankruptcy, n. దివాలా; దివాలాకోరుతనము; పూర్తినష్టము.

banksia, n. ఆస్ట్రేలియాలోని ఒక పూల పొద (ఇప్పుడిది ఐరోపాలో కూడ పెంచబడుతున్నది).

banksman, n, బొగ్గు గనిని మీది గట్టునుంచి పర్యవేక్షించువాడు.

banner, n. జెండా, ధ్వజము; జాతీయ పతాకము; ఊరేగింపులలో ప్రదర్శించు కోరికల, నినాదాల అట్టలు, కేతనాలు, బేనర్లు; (attrib.) ప్రముఖముగా కనిపించునట్టి చేర్చైనను; ~ *headline*, పతాకశీర్షిక (పత్రికలలో). ~ED[2] n.

banneret, n. తన పతాకము క్రింద పాలెగాండ్రు కల యోధుడు; యుద్ధరంగములో శౌర్యము కొరకు యోధ బిరుదము నొసగబడిన వాడు.

bannerol, n. అంతిమ గౌరవపతాక (గొప్పవాళ్ళు చనిపోయినప్పుడు అంతిమ యాత్రలో తీసుకొనిపోయి, సమాధిపై నుంచే జెండా).

bannock, n. ఇంటి రొట్టె, బన్ రొట్టె. (స్కాట్లండు,ఉత్తర ఇంగ్లాండులలో గృహంలో చేసుకునే రొట్టె). oatcake.

banns, n. pl. వివాహ ప్రకటన, వివాహమునకు ముందు చర్చిలో ఆక్షేపణలకు అవకాశము కలిగించుటకుగాను ముమ్మారు చదువు ప్రకటన; (*ask, publish, put up, forbid, the* ~).

banquet[1], n. విందు, ఏదో ఒక సందర్భమును పురస్కరించుకొని ఏర్పాటు చేసే, ఉపన్యాసముతో కూడిన విందు.

banquet[2], v.t. & i, విందు చేయు; ~ER[1] n.

banquette, n. తుపాకులు కాల్చుటకు ప్రాకారము వెనుక నిర్మించబడిన పీఠము; డ్రైవరుకు వెనుకనుండు బెంచీ.

banshee, n. ఇంట రోదన ధ్వని ద్వారా మృత్యువును సూచించు ఒక శకున దేవత (Irish & Scotch).

bant, v.i. See BANTING.

bantam, n. బాంటం జాతి పొట్టి కోడి; పొట్టివాడైనా గట్టివాడైన వ్యక్తి; (~ *battalion*, 1914-18 యుద్ధ సమయములో ఏర్పాటు చేయబడిన పొట్టివాళ్ల సైన్యము); ~*-weight* (Boxing), see Box[5]*ing weights*.

banter, n. & v.t., & i. వెక్కిరింత, పరిహాసము; పరిహాస ప్రియుడు, గేలిచేయు, హాస్యముగా మాట్లాడు.

banting, n. స్థౌల్య చికిత్స; చక్కెర, పిండి, కొవ్వు పదార్థముల వర్జన ద్వారా లావు తగ్గుటకు చేయు ప్రయత్నము; **bant,** v.i. అట్టి చికిత్స చేయు.

bantling, n. గుంటవాడు, పసివాడు.

Bantu, n. & a. ఆఫ్రికాలోని పలుభాషలకు, పలుజాతులకు కలిసివాడు సాముదాయక పదము.

banxring, n. జావాలోని ఉడతవంటి ఒక జంతువు.

banyan, See BANIAN (used esp. for the tree).

banzai, int. జపానీయులు తమ చక్రవర్తికి అభివందనము చెప్పు మాట; యుద్ధరంగములో ఉత్సాహోద్రేకముల రేకెత్తించుటకై పలుకు పదము [పదివేల సంవత్సరములు (నీకు ఆయుస్సు) అని దాని అర్థము.]

baobab, n. ఆఫ్రికాలోని ఒక పెద్ద మొదలు చెట్టు, కోతిరొట్టె చెట్టు.

bap, n. (Sc.) చిన్న రొట్టెముక్క.

baptism, n. క్రైస్తవుల జ్ఞానస్నానము, పవిత్రోదక సంప్రోక్షణము, బాప్టిజము; (fig.) ~ *of blood*, ఆత్మబలి, స్వమతార్థ ప్రాణత్యాగము, ~ *of fire*, సైనికుని మొదటి యుద్ధము; చర్చి గంటలకు, బిడ్డలకు, ఓడలకు పేర్లు పెట్టుట; **baptismAL** a., **baptismalLY[2]** adv.

baptist, n. బాప్టిజము ఇచ్చువాడు, esp.

John the B~, శిశువులకు జ్ఞానస్నానమిచ్చు పద్ధతిని వ్యతిరేకించు ఒక శాఖకు చెందిన వ్యక్తి, (పూర్వము ఈ శాఖీయులు ANABAPTISTS అని పిలువబడేవారు).

baptist(e)ry, n. జ్ఞానస్నాన మందిరము; చర్చిలో బాప్టిజము ఇచ్చే భాగము; తొట్టె.

baptize, -ise, v t. జ్ఞానస్నానము చేయించు; పరిశుద్ధపరచు; క్రైస్తవ మతములో చేర్చు, christen; (fig.) శుద్ధిచేయు, ఉద్ధరించు; పేరుపెట్టు.

bar¹, n. 1. (ఇనుప, కొయ్య, సబ్బు) కడ్డీ, కమ్మీ, అడ్డీ, పట్టీ, *~-bell*, iron ~, వ్యాయామములో ఉపయోగించు ఇనుపకడ్డీ (cf. *dumb-bell*); *~wood*, ఎర్రకొయ్య. 2. పతకపుకొలికి క్రింది వెండిపట్టె; రంగుజీర; (Her.) షీల్డుపై అడ్డముగా నుంచబడు రెండు సమరేఖలు; *~sinister*, అక్రమ సంతానమను సూచకము. 3. కిటికీచువ్వ, ఊచ; తలుపుగడియ, అడ్డ కడ్డీ; రేవు మొగలో ఇసుక మేట. 4. (Mus) గీతమును సమ లయ భాగములుగా విభజించు నిలువు గీత; (Law) చర్యను గాని, హక్కును గాని అమలు జరుగకుండునట్లు చేయు అభ్యర్థనము; నైతిక అవరోధము. 5. కోర్టులో ఖైదీ నిలబడుచోటు; *~ of conscience, opinion.* etc.; ||*trial at ~*, in Queen's Bench Division; ఏదైనా ఒక కోర్టు, (*parliamentary ~* etc.); ||*be called to the ~*, బారిస్టరుగా చేరు; *the ~*, బారిష్టర్ల సముదాయము, బారిష్టరు వృత్తి. ||6. (Parl.) పార్లమెంటు భవనములోకి సభ్యులు కాని వారి ప్రవేశమును నియమబద్ధము చేయు ఏర్పాటు. 7. ఆహారశాలలో ఫలహారములను అందించు కౌంటరు; అట్టి కౌంటరు కల గది, లేదా దాని వెనుకభాగము; ||*~man, ~maid,* **~tender*, అట్టి కౌంటరువద్ద గల నౌకరులు, సర్వరులు.

bar², v.t. గడియపెట్టు; నిరోధించు; అడ్డగించు. (న్యాయసంబంధమైన అనుమతి ద్వారా); నిలుపు, stay; ప్రతికూలతచూపు; అసహ్యించుకొను; చారలు, పట్టీలతో గుర్తుపెట్టు.

bar³, n. ఐరోపాలో దొరకు ఒక పెద్దసైజు సముద్రపు చేప.

barathea, n. సన్నని గుడ్డ.

barathrum, n. ఏథెన్సులో అపరాధులను పడద్రోసే గర్తము; అగాధము.

barb¹, n. & v.t. 1. చేప మీసము; క్రైస్తవ సన్యాసినుల తల దుస్తులో గడ్డము క్రింద వ్రేలాడు కుచ్చు; పక్షి ఈకలోని రోమ రాశి; బాణపు ములికి; గాలపు ముల్లు, (fig) కాటు, sting. 2. v.t. బాణము వగైరాలకు ముల్లు, ములికి అమర్చు; *~ed wire*, ముళ్లతీగ.

barb², n. బార్బరీనుంచి దిగుమతి అయిన జాతిగుర్రము లేదా పావురము.

barbara, n. తర్కవిజ్ఞాన సంబంధమైన అధ్యయనాధ్యాపనములలో జ్ఞాపకశక్తి కోసము ప్రసక్తము చేయు పదము.

barbarian, n.& a. పర భాషకు, ఆచారమునకు చెందని విదేశీయుడు; (esp in hist.) గ్రీకు కానివాడు; రోమను సామ్రాజ్యమునకు వెలుపలివాడు; క్రైస్తవేతరుడు; మోటువాడు, క్రూరుడు, అసంస్కారి.

barbar|ic, a. మోటు, సంస్కారహీనమైన, క్రూరమైన, అనాగరికమైన. ~ICALLY adv. n.

barbarism, n. రచనలో లేదా భాషణలో అన్యదేశ, గ్రామ్య పదములను విరివిగా ప్రయోగము చేయుట; సంస్కారహీనత; మొరటుతనము.

barbarity, n. పాశవిక క్రౌర్యము; అనాగరిక పద్ధతి; దురభిరుచి; క్రూరకృత్యము.

barbariz|e, -is|e, v.t. & i. అనాగరికము చేయు, అనాగరికమగు; (language) భ్రంశము చేయు, (-అగు). ~ATION n.

barbarous, a. (Lang.) గ్రీకుభాషా సంబంధి కానటువంటి, గ్రీకు లేదా లాటిను భాషేతరమైన; స్వచ్ఛముకాని; అక్షరజ్ఞానములేని, మూర్ఖమైన, (people) గ్రీకుకాని; రోమను సామ్రాజ్యమునకు దూరముగానున్న; క్రైస్తవేతరమైన; అనాగరికమైన, క్రూరమైన, మొరటుఅయిన; ~LY² adv., ~NESS n.

Barbary ape, n. ఉత్తరాఫ్రికా, జిబ్రాల్టరులలో కనిపించే ఒక సైజు తోకలేని కోతి.

barbate, a. (bot., zool.) జూలుగల, పీచుగల.

barbecue, n. చేపలను, మాంసమును కాల్చుటకు, వేపుటకు ఉపయోగించు చట్రము; మొత్తముగా రోస్టు చేయబడిన పంది, ఎద్దు వగైరా; v.t. మొత్తముగా రోస్టుచేయు; *మొత్తముగా రోస్టుచేయబడిన జంతువులను వడ్డించు ఆరుబైటి విందు, open air party; కాఫీ గింజలను ఎండబెట్టు కళ్లము.

barbel¹, n. నోటినుండి మాంసలమైన కేసరములు వ్రేలాడుచుండు ఒక పెద్ద ఐరోపా మంచినీటి చేప; ఏ చేపలోనైనను ఉండు అట్టి కేసర తంతి; ~(l)ED² a.

barber, n. మంగలి, క్షురకుడు, (now, freq. *hair dresser*) కేశ సంస్కర్త; *~'s block*, కేశాలంకార యంత్రము; *~'s itch*, మంగలి గజ్జి, (క్షురకర్మ ద్వారా సంక్రమించిన అంటువ్యాధి); *~'s pole*, సంకేతముగా వాడు ఒక రంగు కోల.

barber(r)y, ber-, n. ముళ్లకొమ్మలు, పచ్చ పూలు, ఎర్రని కోలపండ్లు గల ఒక పొద; అట్టి పండు.

barbet, n. ముక్కుమొదట విసుసు వెంట్రుకల కుచ్చు గల ఒక పక్షి, ఉష్ణమండల పక్షి.

barbette, n. కోటలో, లేదా ఓడలో తుపాకులు కాల్చుట కనువైన వేదిక.

barbican, n. నగరమునకు, లేదా రాజభవనమునకు గల వెలుపలి రక్షణప్రాకారము, కోట బురుజు.

barbitur|ic, a. (chem.). *~ic acid*, మత్తు మందుల తయారీలో వాడు ఒక రకపు ఆమ్లము. ~ATE¹ n.

Barbizon, n. ఫాంటెన్‌బ్లో దగ్గర గల ఒక గ్రామము; *~School*, ఫ్రెంచి సహజ పద్ధతి చిత్రకారుల కూటమి.

barbola, n. (Also *~work*) అలంకార కళ; వస్తువులపై రంగురంగుల చెక్కడపు పని.

barbule, n. ఈకకు ఇరుప్రక్కల గల వెంట్రుకలు, పీచులు, కేశదళము, filament.

barcarole, -olle, n. పడవ పాట.

Barcelona, n. స్పెయిన్ దేశములోని ఒక నగరము; *~(nut)*, hazel-nut, స్పెయిన్ నుంచి దిగుమతి యగు ఒక అడవి కాయ.

bard¹, n. కవి; ~IC a., కవిగాయకుడు, గాయకకవి; ~LING n., ~OLATRY n., షేక్స్పియర్ కవిని ఆరాధించుట, 'the *B~* of Avon', షేక్స్పియర్.

bard², n. యుద్ధాశ్వపు వక్షః కవచము; ~ED² a.

bare¹, a. నగ్నమైన, దిగంబరమైన, దిస పట్టి, ఉత్త, బోడి, అనలంకృత, చాటులేని, అరక్షితమైన, శూన్యమైన, ఒరనుండి దూసిన, బోసి, ఖాళీ, పేద, కేవలమైన, చాలని; *~-back*, జీనులేని (గుర్రము). barefacedLY² adv. సిగ్గులేకుండా; barefacedNESS n.; *~foot* a. & adv., *~footed.* చెప్పులు లేకుండా; *~-headed*, టోపీ లేకుండా; barISH¹ (2) a.

bare², v.t. నగ్నముచేయు, ఒరనుంచిదూయు, బహిరంగపరచు, ఊడదీయు, ముసుగు తొలగించు.

barege, n & a. (of.) సిల్కు రోమ తెరగుడ్డ.

barely, adv. బహిరంగముగా; కేవలము; కొలది మాత్రము, బొటాబొటిగా.

bareness, n. నగ్నత, అనలంకృత స్థితి, లేమిడి.

baresark, n. & adv. నార్వేదేశపు మొరటు యోధుడు; (adv.) కవచము లేకుండా.

bargain, n. బేరము, ఒడంబడిక, బేరముచేసి తెచ్చిన వస్తువు; *good, bad, ~*, చవుకగా కొన్న, ప్రియముగా కొన్న బేరము; *a ~*, చవుకగాకొన్న లేక ఇచ్చిన వస్తువు; *Dutch, wet, ~*, తాగుడుతో ముగిసినట్టిది; *into the ~*, షరతులకు మించిన; *strike a ~*, అంగీకారమున వచ్చు; *make the best of a bad ~*, నష్టమును నవ్వుతూ భరించు.

bargain², v.i. & t. బేరమాడు, బేరము స్థిరపరచు, *~ for*, దేనికైనను (ముఖ్యముగా నష్టమునకు) సిద్ధపడు; (trans.) *~away*, నష్టమునకైనను ఇచ్చివేయు. ~ER¹ n.

barge, n. & v.i. **1.** సరుకు పడవ, కాలువలలోను, నదులలోను సరుకును రవాణాచేయు తొట్టె పడవ; యుద్ధనౌకకు అఫీసర్ల ఉపయోగార్థము చేరియుండు ఉపనౌక; విలాసనావ; గృహనావ (e.g. *College ~*); *~-pole*, త్రోపుడుగడ; *would not touch with a ~-pole*, రోయు, అసహ్యించుకొను. **2.** v.i. చొచ్చుకొనిపోవు (*into, against, about*); *~in*, దౌర్జన్యముగా చొరబడు.

barge-, comb. form in architecture = gable, కురుమాడు, ఇంటి కప్పు యొక్క పక్క తట్టు; *~-couple*, కురుమాడు వాసముల జంట; *~-course*, వాసముల జంటను అధిగమించు కప్పు; *~-board, ~-stones*, etc.

||**bargee**, n. పడవ యజమాని; *swear like a ~*, దూషకుడుగా, బలముగా; *lucky ~* (colloq.) అదృష్టవంతుడు.

baric, a. బేరియంతో కూడుకొన్న.

barilla, n. స్పెయిను, సిసిలీ మున్నగుచోట్ల పెరుగు ఒక మొక్క (*Salsola Soda*); ఈ మొక్కను గాని, సముద్రపు పాచిని గాని, కాల్చి తయారుచేయు ఒక ముడి ఉప్పు, క్షారము.

baritone, n. & a. (mus.). మధ్యమస్వరము; అట్టి స్వరము కల (వాడు).

barium, n. (chem.). తెల్లటి ఖనిజధాతువు, బేరియము; basis of alkaline earth baryta.

bark¹, n. బెరడు, పట్ట, తొక్క; (arch.) సింకోనా; (sl.) చర్మము, తోలు; tan; తోళ్ళను పదును చేయు తుమ్మ మొదలగు చెట్ల బెరడు; *~-bed*, hot bed of tan; *~-bound*, బిగువు బెరడు వలన పెరుగుదల కుంటుపడిన; *~-pit*, బెరడుతో తోళ్లను నానబెట్టు గొయ్యి; *~-tree*, సింకోనా చెట్టును ఇంగ్లీషువారు వ్యవహరించు నామము.

bark², v.t. చెట్టునుంచి బెరడు ఒలుచు, బెరడును ఒలిచివేయుట ద్వారా (చెట్టును) చంపు, (also *ring~*); బెరడును బోదె చుట్టును గుండ్రముగా చెక్కివేయు, పై చర్మము కొట్టుకొనిపోవు, abrade; బెరడు కట్టించు, పై పూత పూయు, encrust.

bark³, barque, n. మూడు కొయ్యల ఓడ; (poet. usu. *bark*) ఓడ, పడవ.

bark⁴, n. కుక్కల, నక్కల, ఉడతల అరపు; (fig.) తుపాకి ప్రేలుడు, లేదా దగ్గు యొక్క ఖళ్ళుమను ధ్వని; *~worse than bite*, అపకారి కానివాని చిరచిర.

bark⁵, v.i. & t. (కుక్కలు మొ.) అరచు, మొరుగు, ముక్కోపముతో లేదా దురహంకారముతో కేకలు వేయు; *~at*, దూషించు; *~up the wrong tree*, దోషిని వదలి మరొకనిపై నింద మోపు; (sl.) ఎక్కువగా దగ్గు.

barker, n. బిగ్గరగా అరచుచు మీదకు దూకువాడు, కేకలతో కొట్లాడువాడు; దుకాణము, వేలము, సంచారప్రదర్శనము మొదలగుచోట్ల కేకలుపెట్టి ప్రకటనలు చేయువాడు; (sl.) పిస్తలు, ఫిరంగి.

barley, n. (pl. *~s*). ఆహారమునకు, మాల్టు సారాయములను తయారుచేయుటకు ఉపయోగించే యవధాన్యము; యవలు, బార్లీ; *~-broth*, యవసారాయము, బీరు; *~corn*, బార్లీ గింజ, (వైఫిలు కొనమీద ⅓ అంగుళపు కొలత); *John Barleycorn*, సారాయమునకు రూపకల్పన చేసిన పేరు (సారారావు వలె); *~-mow*, బార్లీ కుప్ప; *~ sugar*, చక్కెర కడ్డీ (మిఠాయి); *~-water*, బార్లీ గంజి; pearl~, బార్లీ రవ్వ (నూక).

***barlow**, n. (Also *~knife*) ఒకే వాదర గల జేబు కత్తి.

barm, n. పులిసిన సారా మాల్టు మీది నురుగు, సిరకా, కాడి.

Barmecide, n. & a. ఆశానతో కూడిన, ఆశాభంగకరమైన, ఎండమావుల వంటి; అడియాస కలిగించే వ్యక్తి, మృషాదాత; (అరేబియన్ నైట్సు కథలలో, ఒక రాజకుమారుని పేరు. ఇతడు బిచ్చగాళ్లను విందుకు పిలిచి, వాళ్లముందు మూతపెట్టిన విలువైన పాత్రలుంచి, వాటిలో ఏమీ లేకపోవుటవలన నిరాశపడి వారు పోగా చూచి ఆనందించువాడు).

barmy, a. పులిసిన నురుగుతో నిండిన, కాడిగల; (sl., also *~on the crumpet*) మతి చెడిన, cracked.

barn, n. ధాన్యపుగిడ్డంగి, గాదె, పురి; (derog.) అనలంకృత భవనము; *~dance*, (orig. U.S.) ఒక నాట్యవిశేషము; *~-door*, lit. & fig. తప్పుటకు వీలులేనంత విశాల లక్ష్యము; adj. (పక్షులకు సంబంధించి) గాదె ముందు పెరిగిన; *~-owl*, తెల్లటి చర్చి గూబ; *~-stormer*. సంచార నటకుడు; *~ yard*, farm yard, దొడ్డి, పెరడు.

Barnaby, n. (ఋషి)బార్నబాస్; *~ bright*, సెయింట్ బార్నబాస్ జయంతి, జూన్ 11వ తేదీ (ప్రాచీన పద్ధతిప్రకారము దీర్ఘతమమైన పగలు కల దినము).

barnacle¹, n. (Usu. pl.) లాడములు కొట్టుట మొ. సమయములలో గుర్రమును కదలకుండ పట్టియుంచుటకు దాని ముక్కుకు తగిలించు పటకారు; (sl.; pl.) కళ్లజోడు.

barnacle², n. **1.** శీతకాలములో బ్రిటనుకు వచ్చిపోయే ఒకరకపు బాతు (also *bernacle*). **2.** ఓడ అడుగుభాగమును పట్టుకొనియుండు ఒక జలజంతువు; వదిలించుకొనుట సాధ్యముకాని అనుచరుడు.

barograph, n. స్వయంచాలన భారలేఖని, self-recording aneroid.

barometer, n. భారమితి, వాయుభారమాపకము, బరామీటరు; *siphon, wheel, aneroid, ~*, భారమితులలో రకములు; (fig.) *~of opinion* etc. **barometrIC(AL)** aa., **barometricalLY²** adv., ~**baroMETRY** n.

baron, n. **1.** (hist.). ఇంగ్లాండులో ప్రభుబిరుదము గల వ్యక్తి, peer; *King's ~s, Great B~s*. **2.** (mod.). కులీన వర్గములో చివరితరగతి వ్యక్తి (not like English ~, Lord—); (orig. U.S.)ఒక ప్రత్యేక సరుకులో ప్రముఖ వర్తకుడు, (*beef ~, beer ~*).

baronage, n. ప్రభువర్గము; కులీనవర్గము; ప్రభువుల పేర్లు, వివరములుకల పట్టికల పుస్తకము.

baroness, n. ప్రభువు భార్య; స్వయముగా ప్రభ్వి బిరుదము పొందిన మహిళ.

baronet¹, n. వంశపారంపర్య బిరుదక్రమములో చివరిదానికి చెందిన వ్యక్తి; యోధ బిరుదుదారులకంటె ముందుండు సామాన్య వర్గపు వ్యక్తి; abbr. *bart*, added to name as *Sir John Jones, Bart.*

baronet², v.t. ~గా చేయు.

baronetage, n. ప్రభువర్గము; వారిని గూర్చిన వివరములు గల పుస్తకము.

baronetcy, n. ప్రభువర్గము వారి లాంఛనము లేదా శ్రేణి.

baronial, a. ప్రభువర్గమునకుచెందిన, హోదాకు తగిన.

barony, n. ప్రభువు యొక్క స్థానము, సంస్థానము, అధీనకాలము; (Ireland) ప్రాంతీయ మాండలిక విభజనము; (Scotland) మిరాసీ.

baroque, a. & n. **1.** 17, 18 శతాబ్దాలకు చెందిన కళారీతి; అట్టి రీతికి చెందిన. **2.** విపరీతమైన, చపలమైన.

barouche, n. నాలుగు చక్రాల బండి, కోచి, బగ్గీ.

barque, n. See BARK³.

barquentine, bark., n. ఒకరకపు నౌక.

barrack, n. & v.t. **1.** సిపాయీల స్థిర నివాస గృహశ్రేణి, బారకాసు(లు), (usu. pl.); (transf.) పిల్లల హాస్టలు బిల్డింగు; ఎట్టి కళాకాంతులు లేని కట్టడము. **2.** v.t. బారకాసులలో పెట్టు; లేదా ఊకొట్టు, ఎగతాళి చేయు (క్రికెట్టు మొదలగు ఆటలలో ఆటగాళ్లను).

barracoon, n. బానిసలను, ఖైదీలను ఉంచు పాకలు, ఆవరణలు.

barracuda,- coota, -couta, n. (W. Ind.) వెస్టుఇండీస్‌లో దొరికే ఒక పెద్దసైజు సముద్రపు చేప.

barrage, n. **1.** సేతువు, డాము, ఆనకట్ట, బరాజు. **2.** (Mil.) శత్రువులను ఎదుర్కొనుటకు లేదా ముట్టడించుటకు నిర్మించిన వ్యూహము; (*anti-aircraft* ~, శత్రువిమాన విధ్వంసక శతఘ్ని శ్రేణి; BALOON ~; *box* ~, ఒక ప్రాంతమును వేరు చేయుటకు నిర్మించిన త్రిభుజవ్యూహము; *creeping* ~, పురోగమనము కోసము సేనాముఖములో నిర్మించునట్టిది).

barrator, -er, n. (legal). వినుగు పుట్టించు తగవులమారి, జగడాల కోరు, వివాదాలు సృష్టించే దుష్టబుద్ధి.

barratr|y, n. (Marine law) యజమానులకు నష్టము కలిగించే ఓడ పనివారి దుష్ప్రవర్తన; (Law) వినుగు కలిగించే జగడాలమారితనము. ~OUS a.

barred, a. In vbl senses; [also BAR¹] దుంగలతో గుర్తుపెట్టబడిన, (of harbour) ఇసక మేటచే ఆటంకపరచబడిన.

barrel¹, n. పీపా, బేరలు; ~*-bulk*, అయిదు ఘనపుటడుగుల సత్తా; గడియారము మొ. యంత్రములలో గుండ్రముగా తిరిగే సిలిండరు, సిలిండరు ఆకారముగల వస్తువు, శరీరము, కడుపు మొ., తుపాకి గొట్టము; ~*-drain*, ~*-vault*, ~*-organ*.

barrel², v.t. పీపాలలో నింపు, (తుపాకిలో) దట్టించు మందు; ~*led*, (also) =*barrel-shaped*.

barren, a. & n. గొడ్డు (అయిన), వంధ్య (అయిన), శూన్యమైన, ఊషరమైన, చౌటి, ఫలించని, బంజరు; కొలదిపాటి, లాభములేని, కళాకాంతిలేని; (n.) ~ tract of land; ~ *wort*, ఎరుపు, పసుపు పూల కలపజాతి మొక్క. ~LY² adv., ~NESS n.

barret, n. ఒకరకము టోపీ, the biretta.

barricade¹, (now rarely) **-ado,** n. అడ్డము అగాపు (పీపాలు, బండ్లు, బండలు, కొయ్య సామాను మొ. వానితో దారికడ్డముగా అప్పటికప్పుడు పెట్టు) ఆటంకము, మార్గావరోధము, (lit. or fig.) ఏ నిరోధకమైనను.

barricade², (now rarely) **-ado,** v.t. (వీధులకు, రోడ్లకు అడ్డముగా) అవరోధములు పెట్టు, అడ్డంకులతో రాకపోకలను నిరోధించు; (స్థలమునకు వ్యక్తికి) మార్గావరోధముల ద్వారా రక్షణ కల్పించు.

barrier¹, n. కంచె, అవరోధము; సుంకముల చౌకి; (tilting) సాముగ్రాది; ఆటంకము, అవరోధము, హద్దు, వేరుపరచియుంచు ప్రతిబంధకమేదైనను.

barrier², v.t. అవరోధముల ద్వారా మూసివేయు, close or shut in with barrier (usu. with *off*, *in*).

barring, prep. వినా, మినహా, తప్ప, except.

||**barrister,** n. ఉన్నతస్థాయి న్యాయవాది, బారిష్టరు, (in full, ~*-at-law*); *revising-* ~, పార్లమెంటు ఎన్నికల వోటర్ల జాబితాను సవరించుటకు నియమించబడిన వ్యక్తి.

barrow¹, n. (In local names). కొండ; (Archaeol.) సమాధి దిబ్బ, కాటిదిబ్బ.

barrow², n. (Also, *hand-*~) చేతి మంచము, స్ట్రెచ్చరు; శవవాహనము, పాడె; *wheel-* ~, ఒంటిచక్రపు తోపుడు తొట్టె; ||*coster's* ~, రెండు చక్రాల చేతిబండి; ~*-boy*, చేతి బండివాడు, *coster*; a~ful.

barrow³, n. (dial.). విత్తులుకొట్టిన అడవి పంది.

barter¹, v.t. & i. వస్తువులు, సరుకు మార్చుకొను, వస్తు వినిమయముచేయు; దండుగ చేసుకొను; ~ER¹ n.; వస్తు మార్పిడి ద్వారా వ్యాపారము చేయు.

barter², n. వస్తు మార్పిడి, సాటాబేరము, (also fig., e.g. of talk, మాటలు) ద్వారా వ్యాపారము; (Arith.) ఎంత సరుకుకు బదులుగా ఎంత సరుకు ఇవ్వవలెనో తేల్చు లెక్క.

bartizan, n. చర్చి లేదా కోటయొక్క బురుజు.

barton, n. పెరడు పొలము, farmyard; తక్కిన మిరాసీతో సంబంధము లేకుండా సొంతదారు అట్టే పెట్టుకొను పొలము.

Barts, n. లండనులోని సెయింట్ బర్త లోమ్యూ ఆసుపత్రి [abbr.]

baryt|a, n. బేరియం ఆక్సైడు, హైడ్రాక్సైడు. ~IC a.; ~o- comb. form.

barytes, n. బేరియం సల్ఫేటు, ముగ్గురాయి; కొన్ని తెల్లని పెయింట్లలో వాడు పదార్థము, *heavy spar*, పటికమన్ను.

barytone, n. & a. (Gk. gr.). (Word) చివరి అక్షరము (syllable) మీద ఊనికలేని (పదము).

basal, a. పునాదికి సంబంధించిన, మౌలికమైన, (of at, or forming, the base).

basalt, n. ఒక రకమైన ముదురాకు పచ్చ లేదా గోధుమరంగు అగ్గిరాయి. **basaltIC, basaltiFORM** aa. వెడ్జివుడ్‌చే కనిపెట్టబడిన నలుపు పింగాణీ.

basan, bazan, n. ఓక్, లేదా బొబ్బిలి చెట్టు బెరడుతో పదును చేయబడిన గొర్రెతోలు (also *basil*).

bas bleu, n. నీలి మేజోడు. [F]

bascule, n. మీట వంతెనను ఎత్తుటకు, దింపుటకు ఉపయోగించు యంత్రము; మీట, పీతపు మీట.

base¹, n. **1.** ఏదైనను ఆధారపడుటకు లేదా నిలుచుటకు మూలమైనది, ఆధారము, మూలము, పునాది, ప్రాపు, అడుగుమట్టము,

సూత్రము ఆద్యకృషి, ఆరంభబిందువు; (~ *ball*, బేస్ బాల్, అమెరికా జాతీయ క్రీడ, అందు వాడబడు బంతి). 2. (archit.). స్తంభ పీఠము. 3. (bot. & zool.). అవయవము మొండెముతో కలియు కొన. 4. (geom.). సమ లేదా ఘన ఆకృతి నిలుచుటకు ఆధారభూత మైన రేఖ లేదా తలము. 5. (chem.). ఆమ్లములతో చేరి లవణములుగా ఏర్పడగల ఆధార ద్రవ్యము. 6. (mil.). సైన్యమునకు వెనుక భాగమున డ్రాఫ్టులు, స్టోర్లు, ఆస్పత్రులు మొ. నవి కేంద్రీకృతమైన ఊరు లేదా ఇతర ప్రాంతము, యుద్ధరంగ పీఠస్థానము, (~ *of operations*) యుద్ధచర్యాపీఠము. 7. (surv.). త్రికోణమితికి రేఖాగణిత పీఠముగా ఉపయోగించు జ్ఞాతరేఖ. 8. (math.). గణనపద్ధతికి లేదా లాగరిథమ్సుకుమొదటి అంకె (దశాంశ గణన పద్ధతిలో 10 సంఖ్య వలె).

base², v.t. ఆధారపరచు, స్థాపించు, నెలకొల్పు; ~*oneself on*, ఆధారపడు.

base³, a. (Orig.) ఎత్తు తక్కువైన, నేలబారు (as ~*-rocket*); నైతికముగా తక్కువైన, హీనమైన, నీచమైన, పిరికి, స్వార్థముతో కూడిన, నింద్యమైన. ~LY² adv.; క్షుద్రమైన, క్రింది; ||(Law) ~*tenure, estate, fee*, షరతుతో కూడిన; (Lang.) సాంప్రదాయికముకాని, (~*Latinity*); ~*-born*, హీనవంశములో పుట్టిన, అక్రమమైన; ~*-court*, కోట వెలుపలి ఆవరణ లేదా వ్యవసాయ క్షేత్రములోని గృహమునకు వెనుకనున్న ఆవరణ; ~ *metals*, హీనలోహములు; ~*coin*, నకిలీ నాణెము. ~NESS n.

baseless, a. నిరాధారమైన, నిజముకాని, వట్టి.

basement, n. పునాది, మట్టము; మట్టము క్రింది అంతస్తు, భూగర్భ గృహము.

bash, v.t. & n. 1. చితకగొట్టు, చితకమోదు. 2. n. బలమైన దెబ్బ; *have a ~ at it* (sl.), ప్రయత్నించు.

bashaw, n. PASHA కు పూర్వరూపము.

bashful, a. లజ్జాళువైన, సిగ్గుపడునట్టి, బిడియముగల, పిరికి అయిన. ~LY² adv., ~NESS n.

bashi-bazouk, n. టర్కీ సైన్యము వెంట నుండు జీతగాడు; దోపిడీకి, క్రౌర్యమునకు పేరు పొందినవాడు, అపమార్గవర్తి.

basi-, Physiol. లోని అనేక విశేషణముల యొక్క ప్రాతిపదిక.

basic, a. Of, at, forming, base; ఆధారభూతమైన, ప్రధానమైన; (chem.) క్షారధర్మములు గల లేదా క్షారముతో కూడియున్న; (Min.) కొద్దిగా సిలికేట్ అయిన (అగ్నిశిల): సిలికేయేతర ప్రక్రియలో తయారుచేసిన (ఉక్కు); ~ *English*, (850 పదములతో కూర్చిన) ప్రాథమిక ఆంగ్ల పదజాలము; ~ *slag*, ఉక్కు తయారీలోని ప్రాథమిక ప్రక్రియలో అనుషంగికముగా ఉత్పత్తి అగు ఫాస్ఫేట్ ఉన్న ఎరువు —దీనిలో ఫాస్ఫేట్ ఉంటాయి.

basicity, n. క్షారములలో సంయోగము చెందునట్లుగా ఆమ్లమునకు గల సాపేక్ష శక్తి.

basil¹, n. తులసిమొక్కల మాదిరిగా సువాసనగల మొక్కల రకములు; esp. *common* or *sweet ~ & bush* or *lesser ~*, ఈ రెండును పాకయోగ్యమైనవి.

basil², n. Corruption of BASAN.

basilic, a. (Of vien) మోచేతినుంచి ఆరంభమై గూడు సిరతో చేరునట్టి.

basilica, n. (Orig.) రాజప్రాసాదము; న్యాయనిర్ణయ సభలు, సమావేశములు జరుపుటకు వీలైన పెద్ద హాలు; క్రైస్తవ చర్చిగా ఉపయోగపడగల అట్టి భవనము; (రోమ్‌లో) కాన్‌స్టాన్‌టైన్‌చే స్థాపింపబడిన ఏడు చర్చిలలో ఒకటి.

basilicon, -um, n. పైపూతకు వాడు పదార్థములలో రకములు.

basilisk, n. కథలలో వచ్చు ఒకానొక సరీసృపము (also *cockatrice*), కోడిగ్రుడ్డును సర్పము పొదుగగా వచ్చినది (ఊర్పు లేదా చూపు ద్వారా గ్రుడ్డును పగిల్చి పొదిగినదట); (fig.) ~*-glance* మొ., విషపు చూపు; (పరువుమర్యాదలు మొ.) భంగపరచు వ్యక్తి, లేదా విషయము; (Zool.) లోపల బోలుగా ఉండి ఇష్టమునుబట్టి ఉబ్బుగా పెరుగు శిఖము గల ఒకరకపు అమెరికా బల్లి.

basin, n. పళ్లెము, లోతు లేని వెడల్పు పాత్ర, గిన్నె; నీరు నిలుచు పల్లము; బేసిను; పరద తలుపులుగల దొరువు, డాకు; సహజభూరంతణ గల నౌకాశ్రయము; నదీజలపోషిత భూభాగము, లోయ; (Geol.) భూమిలోని కొన్ని పొరల దొంతి, అందు దొరుకు నిక్షేపము (ఉదా. బొగ్గు). ~FUL (2) n.

basinet, basnet, n. తేలికైన ఉక్కు తలకాపు లేదా టోపీ, శిరస్త్రాణము.

basis, n. (pl. *bases*) = BASE¹ (chiefly in fig. senses); మిశ్రమములో ప్రధానద్రవ్యము, ఆధారము, ఆరంభము, నిర్ణాయకసూత్రము; సంప్రదింపులు మొ. వానికి సమాన ప్రాతిపదిక; సైనిక స్థావరము, military base.

bask, v.i. వెచ్చదనములో, వెలుగులో ఉత్సాహముతో గెంతి యాడు (ముఖ్యముగా లే యెండలో, మంట వెలుగులో); ~*ing-shark*, సొర చేపలలో మిక్కిలి పెద్దదైన చేప (also *sunfish* & *sailfish*).

basket¹, n. గంప, తట్ట, బుట్ట; గంపలో గల సరుకు, (also ~*ful*); *pick of the* ~, ఉన్న వానిలో శ్రేష్ఠతమమైనది; ~*-ball*, ఒక కందుక క్రీడ; గంపవంటి, లేదా తత్సంబంధమైనదేదియైనను, as ~*-carriage*, ~*-work*. ~RY (5) n.

basket², v.t. చెత్తకాగితముల వంటివి గంపలో వేయు; బుట్టలో పారవేయు.

bason¹, n. (arch.) = BASIN.

bason², n. & v.t. టోపీలకు గట్టన వేసే బొచ్చునుంచు బల్ల; (vb) టోపీలకు బొచ్చును అతికించు.

basque, n. & a. 1. పశ్చిమ పైరనీస్‌కు చెందిన బిస్కాయన్ (జాతీయుడు, లేదా భాష) (*B*~). 2. కొలదిగా నడుము క్రిందికి దిగిన బాడీస్ భాగము; ఇటువంటిది గల బాడీస్.

bas-relief, bass-, n. (Piece of) ఉబ్బెత్తు చిత్రము లేదా శిల్పభాగము.

bass¹, n. ఒకరకపు చేప; *black* ~, హ్యురాన్ సరస్సులోని నల్ల చేప; ఐరోపా సముద్రపు చేప (also *sea-wolf* and *sea-dace*).

bass², n. నిమ్మనార, (చాపలు, గంపలు మొ. అల్లుటకు, మొక్కలు, పువ్వులు మొ. కట్టుటకు ఉపయోగించు నార); ~*-broom*, ~*-wood*, అమెరికా నిమ్మ, దాని కొయ్య.

bass³, a. & n. గంభీరముగా ధ్వనించునట్టి; సంగీతములో శ్రుతి; (man with) ~voice, మంద్రస్వరము గల (వ్యక్తి); *thorough-*~, *figured*~; ~*-viol, viola da gamba* or violoncello (ఒకరకపు వాయులీనము).

basset¹, n. పొట్టికాళ్ల మొండి కుక్క, (ఇది నీట, నేల రెండ సంచరించగలదు).

basset², n. ఇప్పుడు వాడుకలో లేని ఒకరకపు పేకాట.

basset³, n. & v.i. (geol.). బయట పడుచున్న పొర అంచు; (vb) బయటకు పొడుచు

కొని వచ్చు.

basset.horn, n. ఒక రీతి క్లారినెట్

bassinet, n. పై కప్పు గల పేము ఊయల తొట్టి, త్రోపుడు బండి.

basso, n. = BASS³. మంద్రస్థాయి సంగీతము; మంద్రస్వరము; ~ *profundo*, మంద్రస్వర గాయకుడు.

bassoon, n. సన్నాయికి శ్రుతిగా వాయించు డబుల్ రీడ్ ఊదుడు వాద్యము- కొయ్యది; అందుకు పనికివచ్చే మరొక ఊదుడువాద్యము కాని, హార్మోనియము కాని. ~IST(3) n.

basso-relievo, n. (pl. *-os*) = BAS-RELIEF. [It.].

bast, n. నిమ్మ నార (see BASS²); నారగా పనికివచ్చు ఇతర మొక్కల, చెట్ల బెరడు.

bastard, n. & a. (Child) జారజుడు, జారజ; దంపతులు కానివారికి పుట్టిన (శిశువు), అక్రమ సంతానము; (of things) అధికారికము కాని, సంకర, నకిలీ; ~ *file*, ముతక ఆకురాయి; ~ *slip*; (Bot.) మరొక జాతిని పోలిన (~BALM). (Zool.) ~*wing*, దొంగ రెక్క.

bastardiz|e, -is|e, v.t. అక్రమసంతానముగా ప్రకటించు. ~ATION n.

bastardy, n. జారజత్వము, అక్రమసంబంధము; ~*order*, తండ్రిగా అందరికిని తెలిసిన వ్యక్తి సదరు జారజ శిశువును పోషింపవలెనను విధి.

baste¹, v.t. కలిపికుట్టు, కుట్టుటకు ముందు పోగుపోయు.

baste², v.t. (మాంసము వేగుచున్నప్పుడు) మాడిపోకుండునట్లు నూనెతో తడుపు; (మైనపు వత్తుల తయారీలో వత్తులపై) కరుగుచున్న మైనమును పోయు.

baste³, v.t. బాదు, కర్రతో కొట్టు.

bastille, n. కోట; చెరసాల; పారిస్ జైలు దుర్గము - 1789 లో ధ్వంసము కావింపబడినది.

bastinado, n. (pl. ~*es*), & v.t. అరికాళ్లపై బెత్తములతో కొట్టు(ట ద్వారా శిక్షించు).

bastion, n. కోట బురుజు.

bat¹, n. గబ్బిలము; *have ~s in the belfry*, తలతిక్కగా ప్రవర్తించు.

bat², n. & v.i. & t. 1. క్రికెట్ మొదలగు ఆటలలో బంతిని కొట్టు బ్యాటు; (*off* one's *own*~, అనహాయముగా); *carry* one's ~, ఇన్నింగ్స్ చివరకు కూడ ఔట్ కాని; ~*s-man*, (*a good* etc.) ఓడ తట్టుపై దిగు విమానమునకు బ్యాట్లతో సంకేతములిచ్చు వాడు. 2. vb. బ్యాటును ఉపయోగించు, బ్యాటు చేయు.

bat³, n. (sl.) దెబ్బ లేదా అంగ యొక్క గమకము (*went off at a rare* ~).

bat⁴, n. (Anglo-Ind., colloq.). *The* ~, మాట్లాడు భాష (orig. of India, now extended); *sling the* ~ (Army sl.) భాష మాట్లాడు (Hind., బాత్ = భాష, మాట).

bat⁵, v.t. కన్నుగీటు, రెప్ప వేయు (*never* ~*ted an eyelid*, ఒక్క క్షణము కూడ నిద్రపోలేదు, ఎట్టి భావావేశమును వెల్లడి కానీయలేదు).

bat-, comb. form. అధికారుల ప్రయాణపు సామాను; ~*-horse*, సామాను మోయు గుర్రము; ~*-pay*, సామాను భత్యము.

batata, ఒకరకపు వెస్ట్ ఇండియన్ మొక్క., చిలగడ దుంప; స్పానిష్ పొటాటో.

Batavian, a. & n. (Inhabitant) ప్రాచీన బటేవియా (రైన్‌కు, వాల్‌కు మధ్య) కు, లేదా ఆధునిక హాలెండ్‌కు చెందిన (వ్యక్తి); జావాలోని బటేవియాకు చెందిన (వాడు).

batch, n. ఒక విడతలో తయారుచేసిన రొట్టెలు; ఒకేసారి చేసిన లేదా ఒకే తరగతిగా లెక్కకట్టిన ఏ సముదాయమైనను, దొంతర, జట్టు, సెట్టు, దేవి.

bate¹. v.t. & i. తగ్గించు (~*hope* etc.), నిగ్రహించు (~*d breath*); (కొంత) తీసివేయు (usu. with neg., esp. *not ~ a jot of*), తగ్గు, మందగించు.

bate², n., & v.t. తోళ్లను మృదువు చేయు క్షారద్రావణము; (vb) అట్టి ద్రావణములో ముంచు.

||**bate³, bait³,** n. (sl.). ఆగ్రహము (*was in an awful*~).

bath¹, Bath, n. 1. స్నానము, మజ్జనము, ఒడలు కడుగు; *air-*~, *sun-*~, నగ్నశరీరమునకు గాలి కాని, ఎండ కాని సోకునట్లు చేయుట, సమీరస్నానము, ఆతపస్నానము; *mud-*~ (కీళ్ల వాతమునకు చికిత్సగా) మృత్స్నానము; ~*-room*, స్నానశాల గది. 2. యోధబిరుద క్రమము, ఈయబడు *Bath* తరగతిని బట్టి బిరుదు హోదా ఉండును, (C.B., K.C.B., G.C.B). 3. *B~bun*, సోమ్పె పొట్టులో వేడి నీటిబుగ్గల పేర వెలసిన ఒక పట్టణము; *B~Oliver*, డా॥ డబ్ల్యు. ఆలివర్ (d. 1764) చే కల్పించబడిన బిస్కట్టు; *B~ brick*, లోహపరిశుభ్రకారక ద్రవ్యము; ||*B~ chair*, చిరలాంగుల చక్రముల బండి; ||*B~* CHAP²; *B~ stone*, ఒకరకపు, కట్టడపు రాయి.

bath², v.t. స్నానము చేయించు, ఒడలుకడుగు.

bath|e¹, v.t. & i. స్నానము చేయించు; స్నానము చేయు; ఒడలు తడుపు (తడుపుకొను); ~*ing-costume*, ~*-dress*, స్నానపు దుస్తులు; ~*ing machine*, సముద్రస్నాన శకటము.

bathe², **bather,** nn. (సముద్రము, నది, ఈత కోనేరు మొదలగువానిలో చేయు) స్నాన కార్యము; స్నాత.

bathetic, a. ఔచిత్యరహితమైన, సమయజ్ఞత లేని.

bathometer, n. నీటి లోతును కొలుచు యంత్రము.

Bathonian, a. & n. బాథోనియాకు చెందిన (వ్యక్తి).

bathos, n. (ఔన్నత్యమునుంచి అపహాస్యమునకు) పాతిత్యము; రసాభాసము; సమయౌచిత్య రాహిత్యము. [GK, = depth].

bathy-, comb. form of GK *bathus* deep.

bathybius, n. సముద్రగర్భమునుండి తీయబడు ఒకరకమైన పాచి.

bathymetr-, సముద్రపు లోతును కొలుచు యంత్రమునకు సంబంధించి.

bathyscaphe, n. = foll.

bathysphere, n. సముద్రగర్భపరిశీలనకు ఉపయోగించు పెద్ద గోళము.

batik, n. బట్టలమీద రంగు అక్కరలేనిచోట్ల మైనము పూసి తక్కిన భాగములలో డిజైన్లు పడునట్లుగా రంగులు అద్దు పద్ధతి.

bating, prep. వినా, తప్ప.

batiste, n. & a. సన్నని నేతగల (వస్త్రము).

||**batman,** n. (mil.) అధికారి వద్ద నౌకరు; ఆర్డర్లీ (*batwoman*); (orig.) సరుకు మోయు జంతువును కాయువాడు.

baton, n., & v.t. అధికార వేత్రము; esp. *Marshal's*~; పోలీసు బెత్తము, కర్ర, లాటీ; (vb) లాటీతో కొట్టు; అంచెల పరుగు పందెములో కొనిపోబడు గొట్టము; (Her.) కవచములోని కర్ర (~*sinister*, జారజ చిహ్నము); (Mus.) సంగీతదర్శక వేత్రము.

batrachian, a. & n. కప్పలకు సంబంధించిన; మొప్పలను తోకను రాల్చివేయు జంతుకోటికి

చెందిన; అట్టి జంతువులలో ఒకటి.

battalion, n. సైనికదళము, పటాలము (*God is for the big* ~*s*, బలముజయించును); చాల కంపెనీలతో కూడిన పదాతిదళము— ఇది రెజిమెంటులో లేదా బ్రిగేడులో ఒక భాగము.

||**battels**, n. pl. ఆక్స్ఫర్డ్‌లో కాలేజీ ఖాతా (భోజన సామగ్రి సరఫరాలకు) లేదా కాలేజి ఖర్చుల మొత్తము లెక్క.

batten[1]; n. చదరపు కొయ్యపలక, దసరి కొయ్యబద్ద.

batten[2], v.t. బద్దలు బిగించి బలపరచు.

batten[3], n. పట్టు నేత మగ్గములో పేక సీల.

batten[4], v.i. తిండిపోతు వలె మెక్కు; తెగతిని బలియు.

batter[1], v.t. & i. దెబ్బమీద దెబ్బ కొట్టు; పగులగొట్టు; (with advv. *about, down, in*; & intr., ~*at the door*); కోటగోడలు పడదలగువానిని మందుగుండుతో కొట్టు; (fig.) కఠినముగా వ్యవహరించు (సిద్ధాంతముల, వ్యక్తుల విషయములో); తుక్కుతుక్కు చేయు; (Print.) ముద్రాక్షరముల పైపు అరిగిపోవు; ~*ing-charge*; ~*ing-ram*, కోట తలుపులు పగులగొట్టు దూలము; సమ్మెట; ~*ing-train*.

batter[2], n. వంట కొరకు బాగా తొక్కి తయారు చేసిన పదార్థముల మిశ్రమము, ప్రింటింగ్ టైపు లేదా స్టీరియో టైప్ ప్లేటులోని లోపము.

batter[3], v.i. & n. పైకి పోవుకొలది వాలు తగ్గుచుండు; పైని సన్నగా ఉండు (గోడ).

battery, n. (Law) అక్రమముగా కొట్టిన దెబ్బ(లు), లేదా బట్టలకు గాని, శరీరమునకు గాని కొద్దిపాటి హాని కలిగించుట (esp. in phr. *assault &* ~); (Mil.) మారణాస్త్రములను అమర్చు బురుజు; ఫిరంగిదళము; (fig.) *turn a man's* ~ *against himself* (వాదములో). (in various sciences and arts) సరూప లేదా సంబంధ వస్తువర్గము; కోళ్ల పొదుగుపెట్టెల వరుస; విద్యుచ్ఛక్తి పరము, బ్యాటరీ, బిటిరీ పొట్టె.

batting, n. In vbl senses; పడుపులు, బొంతలు ము. వానిలో వాడుటకు అట్టలుగా తయారుచేసిన దూది.

battle[1], n. యుద్ధము (*general's* ~, వ్యూహము చే గాని యుక్తి చే గాని నిర్ణీతమైన యుద్ధము; *solidier's*~, ధైర్యసాహసాలచే నిర్ణీతమైన యుద్ధము; *pitched* ~, పరస్పరాంగీకారముతో జరిగిన యుద్ధము); (~ *royal*); విజయము (*youth is half the* ~); ~*-axe* (colloq.) అసాధ్యురాలగు (usu. నడివయస్సు) స్త్రీ, ~*-piece* = ~*-scene*, యుద్ధ చిత్రము.

battle, v.i. యుద్ధము చేయు; పోరాడు.

battledore, n. బట్టలు ఉతుకుటకు రొట్టెలు కాల్చుటకు ఉపయోగించెడి, పడవతెడ్డువంటి, కొయ్య పరికరము; ~ *& shuttle cock*, ఆటలో వాడెడు బ్యాటు.

battlement, n. (usu. in pl.) అక్కడక్కడ కన్నములుండెడి కోట బురుజుపై గోడ.

battue, n. డప్పులు వాయించి వేట జంతువులను వేటగాండ్ర స్థావరమునకు తోలుట; అట్టి వేటగాండ్ర ముఠా; సాముదాయక వధ. [F]

batty, a. (sl.) వెర్రెత్తిపోయిన.

bauble, n. పైపై మెరుగులు గల చౌకబారు నగ; విదూషకుని లాంఛనము, గాడిద చెవులతో కూడిన తల గల చేతి కర్ర; చౌకబారు వస్తువు, ఆటవస్తువు, పనికిమాలిన విషయము, వస్తువు.

baulk. n. See BALK.

bauxite, n. (min.). అల్యూమినియం ముడి ఖనిజము, అల్యూమినా మిశ్రమము.

bawbee, n. (Sc.). అర పెన్నీ.

bawd, n. కుంటెనకత్తె, తార్పుడుకత్తె, దూతిక; అశ్లీల సంభాషణ.

bawdly, a. & n. అశ్లీలమైన (సంభాషణ); ~*y-house*, వేశ్యాగృహము. ~INESS.

bawl, v.t. & i. బిగ్గరగా చెప్పు, గొడవగా మాట్లాడు.

||**bawley**, n. (dial.). Essex, Kent తీరాలలో చేపలు పట్టుటకు ఉపయోగించు చిన్న దోనె.

bawn, n. రాజసౌధములోని కోర్టు; పశువుల దొడ్డి.

bay[1], n. ఒకజాతి చెట్టు, లేదా గుల్మము; (pl.) ఆ చెట్టు ఆకులతో కూర్చిన మాల (వీరులు, కవులు విజయచిహ్నముగా ఈ మాలలను ధరించెడివారు); ~*berry*, West Indies లోని ఒక చెట్టు, (also) candleberry లేదా దాని ఫలము; ~ *rum*, bayberry ఆకులను బట్టీపెట్టి తయారుచేసిన పరిమళ ద్రవ్యము.

bay[2], భూమిలోనికి చొచ్చుకొని వచ్చిన సముద్రశాఖ, అఖాతము, పర్వతశ్రేణి నడుమ ఖాళీస్థలము; *Bay State*, అమెరికాలోని Massachusetts రాష్ట్రము.

bay[3], n. రెండు స్తంభముల నడుమ గోడ; ఏకాంత స్థలము, గూఢస్థానము (*horse-*~, గుఱ్ఱపు లాయము, కొట్టము; *sick-*~, ఓడ deck పైన వైద్యశాలగా ఉపయోగించు భాగము); ~ *window*, కిటికీ అమర్చుటకు ఇంటి ముందుభాగపు గోడను ముందుకు పొడుచుకొనివచ్చునట్లు నిర్మించిన ప్రదేశము, ఆ భాగమున అమర్చిన కిటికీ; (Mil.) trench లోని మరుగు; రైలు ప్లాటుఫారము యొక్క మూసియున్న కొన, terminus; ~*-line*, అట్టి ప్లాటుఫారమునుండి ఆరంభమగు ప్రక్క మార్గము.

bay[4], n. (వేట) కుక్క(ల) అరుపు, esp. వేట జంతువులను సమీపించగానే అన్నియు కలసి ఒకటిగా అరచెడి అరుపు; *stand* or *be at, turn to, hold hounds* etc. *at*,~, ఎదిరించి నిలుచు; (applied to hounds) *hold* or *have at, bring, drive to,* ~ (వేట జంతువును) పట్టుకొనుటకు వీలగునంత సమీపమునకు వచ్చు.

bay[5], v.i. & t. (పెద్ద కుక్కలు) మొరుగు, అరచు; ~ *the moon*, చంద్రుని చూచి మొరుగు.

bay[6], a. & n. ఎర్రగోధుమరంగు (గుఱ్ఱము).

bayadere, n. (esp. దక్షిణభారతదేశపు దేవాలయాలకు చెందిన) హైందవ నర్తకి, దేవదాసి; చారలు గల నేత వస్త్రము.

Bayard, n. ధీరోదాత్తుడు. [F]

bayonet[1], n. తుపాకి మూతికి చేర్చియుండు సన్నని బాకు; *the* ~, or ~*s*, సైనికబలం; *Spanish* ~, ఒక జాతి మొక్క, a plant, kind of yucca.

bayonet[2], v.t. తుపాకి బాకుతో పొడుచు; ~ *into*, సైనిక బలముతో బలాత్కారము చేయు; (fig.) ఒత్తిడి చేయు.

bayou, n. ఉత్తర America దక్షిణ భాగములో బురద నేలలలో ప్రవహించు పిల్ల కాలువ.

bay-salt n. (సముద్రపు నీరు ఆవిరగుట ద్వారా లభించు) ఉప్పురాళ్లు.

bazaar, n. బజారు, మార్కెట్టు, సంత.

*__bazooka__, n. టాంకులపై కాల్చు రాకెట్ తుపాకి, టాంకు విధ్వంసకి.

bdellium, n. సాంబ్రాణి చెట్టు; సాంబ్రాణి.

be, v. substantive, copulative,& auxiliary. దాని ప్రయోగరూపాలు: *am, art, is, are*; *was, were*; *be, being, been*. 1. vb. subst. ఉండు, అగు, మను; (~ *there*,~ *it*

so. to ~ *or not to* ~; for the time being, has been to Rome, has any one been here? etc.). 2. vb cop. (with nouns, adjj. or adj. phrr.) కర్తను ఆఖ్యాతముతో కలుపును: (*I am a man, sick, of good courage*), (*thou art the man, twice two is four*). 3. vb aux. బహు ఉపక్రియగా వినియోగపడును: (*this was done, the house is being built, he is to be hanged*). 4. Parts used as adjj., advv, nn.: *may-be*, బహుశా; *the to-be*, భవిష్యత్తు; *might have beens*, జరిగియుండెడి.

be-, pref. f. OE *be-*, BY అనే పదానికి బలహీన రూపము. దీని శక్తిమంతమైన రూపము *by-law, by-word, by-gone* మున్నగువానిలో కనిపించును. దీని అసలు అర్థము *about*, వద్ద, సుమారుగా. 1. *beset, besmear*. 2. *bedrug, bescorch*. 3. *bemoan, bestraddle*. 4. *befoul, bebishop*. 5. *bedevil, bemadam*, 6. *becloud, befriend*. 7. *bewigged, beflagged*.

beach¹, n. కెరటాల తాకిడికి అరిగిన గులక రాళ్లు లేదా ఇసుక; అట్టి గులకరాళ్లతో ఇసుకతో కూడిన సముద్రతీరము; హెచ్చు నీటిమట్టమునకు తగ్గునీటిమట్టమునకు నడుమ గల తీరప్రదేశము; *~-comber*, ఓడలనుండి సముద్రగతమైన సరకులను ఏరుకొంటూ బ్రతికే పసిఫిక్ దీవుల తెల్లజాతివాడు, త్రిమ్మరి; *~-head*; సముద్రతీరమున ఏర్పరచిన సైనిక దుర్గము; *~-master*, సైనికదళములు ఓడ నుండి తీరమున దిగునపుడు పర్యవేక్షించు అధికారి; *~-rest*, ఆనుకొని కూర్చుండుటకు వీలుగా సముద్రతీరమున అమర్చిన ఆసనము.

beach², v.t. (ఓడను, పడవను) తీరమునకు నడుపు, ఒడ్డుకు ఈడ్చు, గుంజు.

||**beach-la-mar**, n. పశ్చిమ Pacific లో వాడుకలో ఉన్న అపభ్రంశమగు ఆంగ్లభాష.

beacon¹, n. సంకేతము, స్తంభముపైన లేదా కొండమీద సంకేతముగానుండు దీపము, సంజ్ఞా జ్యోతి; సంకేతస్థానము; దీపస్తంభము; మార్గదర్శి లేదా ప్రమాదసూచి. BELISHA~.

beacon², v.t. వెలుగు చూపు; మార్గము చూపు; (ఒక ప్రదేశమునకు) సంకేతములను పంపు.

bead¹, n. 1. (Orig.) ప్రార్థన. 2. జపమాల లోని పూస; (*tell* one's *~s*, జపముచేయు); కంఠహారములోని మణిపూస; ద్రవబిందువు, బుడగ; తుపాకి కొసనుండే గురి బొడిపె; *draw a ~ on*, గురిచూచు; (Archit.) మణిహారమువంటి అర్ధవృత్త శిల్పరచన; *~-roll*, పేర్ల జాబితా, దీర్ఘధారావాహిక (orig. of persons to be prayed for); *~sman*, తనపోషకుని పొగడుచు బ్రతుకవలసిన వృద్ధుడు, భిక్షుకుడు.

bead², v.t. & i. పూసలు సమకూర్చు; పూసలు గుచ్చు; పూసలుగా ఏర్పడు, లేదా పెంపొందు.

beading, n. In vbl senses; also, బిందు శిల్పము, పూసకట్టుగా మలచిన శిల్పరచన.

||**beadle**, n. చర్చి, కాలేజి, సిటీ కంపెనీ మొ. ని యొక్క సాంప్రదాయక అధికారి; బోధకునికి సహాయపడు అధికారి. ~SHIP n.

beadledom, n, తనకు సంబంధములేని పనిలో చొరబడు తెలివితక్కువతనము.

beady, a. (of eyes) చిన్నవిగా, కాంతిమంతముగా నుండెడి; పూసలవంటి; పూసలతో, లేదా పూసలతో కూడిన.

beagle, n. కుందేళ్ల వేటలో ఉపయోగించే చిన్న వేటకుక్క; గూఢచారి; *beagling*, ~s సహాయముతో జరుపు వేట.

beak¹, n. పక్షిముక్కు (ముఖ్యముగా వేటాడే పక్షులది, వంపుతిరిగి బలముగా, కొక్కెము వలె నుండు ముక్కు); ఇతర జంతువులకు గల అటువంటి అవయవము (తాబేలు వలె); కొక్కెము వంటి ముక్కు; పూర్వకాలపు యుద్ధనౌకలలో ముందుండు రక్షణ కోణము; నీళ్లు పోవు గొట్టము, జారీచెంబు వంటి పాత్ర యొక్క కొమ్ము. ~ED² a.

||**beak²**, n. (sl.). మేజిస్ట్రేటు; బడిపంతులు.

beaker, n. పెద్ద పానపాత్ర; వైజ్ఞానికప్రయోగాలలో వాడెడి గాజుపాత్ర, బీకరు; కంచుయుగపు సమాధులలో కనిపించు, వెడల్పు మూతి గలిగిన పొంగుపాటి మట్టిపాత్ర (*~-folk, -people*).

beam¹, n. దూలము; మగ్గములో పడుగుదారమును, వస్త్రమును చుట్టు కోల; నాగలి నొగ మాను; తులాదండము; (*kick the ~*, వీగి పోవుట); లంగరు కోల; ఓడ యొక్క అడ్డ దూలము; ఓడ వెడల్పు (*on her ~-ends*, ఓడ ప్రక్కకువరిగి తలక్రిందులై పోవు ప్రమాద స్థితిలోనుండుట, నష్టమైపోవుస్థితిలోనుండుట); కిరణము; విద్యుత్ప్రసారము, (*~system*, wireless telegraphy); ప్రకాశము; చూపుల లోని వెలుగు, సుందర దరహాసము, చిరునవ్వు.

beam², v.t. & i. (కాంతిని, ప్రేమను) ప్రసరించు; వెలుగు, ప్రకాశించు; కాంతిమంతముగా నవ్వు. ~ING² a.

beamy, a. ప్రకాశమానమైన (rare); (poet., of spears etc.) బ్రహ్మాండమైన; (of ships) విశాలమైన, వెడల్పయిన.

bean, n. చిక్కుడు (మొక్కల జాతులు); ఇతరములగు మొక్కలనుండి లభించు చిక్కుడు గింజ వంటి గింజ, (కాఫీగింజ); నాణెము, (sl.; *I haven't a ~*, చేతిలో పైసా లేదు); *full of ~s, ~-fed*, మంచి ఉత్సాహములో నుండు; *give* one *~s* (sl.), దండించు లేదా దూషించు.

||**bean-feast, beano** (sl., pl. *-os*) n. యజమాని పనివారికి వార్షికముగా ఏర్పాటుచేయు విందు; పండుగ; వినోదకాలక్షేపము.

bear¹, n. ఎలుగుబంటి, ఎలుగుగొడ్డు; అమర్యాదగా ప్రవర్తించు మొరటు మనిషి. ~ISH¹ a., ~ishNESS, n.; *Great ~*, సప్తర్షి మండలము; *Little ~*, ఉత్తరధ్రువప్రాంత నక్షత్రరాశి; (St. Exch.) సాహసవ్యాపారి, ఊహాపై ఆధారపడి, లాభాపేక్షతో సాహసించి వ్యాపారము చేయువాడు, speculator; రంధ్రములు చేయు యంత్రము; *~'s -foot*, కటుకరోహిణి; *~ garden*, గందరగోళము; *~'s -grease*, సువాసన ద్రవ్యము; *~ leader*, సంచార శిక్షకుడు.

bear², v.i. & t. & n. (St. Exch.) ధర తగ్గగలదని ఊహించు, సరకు ధరను ప్రయత్నపూర్వకముగా తగ్గించు; n. speculation.

bear³, v.t. & i. (*bore, borne* or *born*). 1. వహించు, మోయు, తీసికొనిపోవు, గెలుచు, జయించు, carry; ~ or *~ away*, గెలుచు (prize etc.); అందరికి కనిపించునట్లు ధరించు, కలిగియుండు (banner, arms etc.; *~oneself well* etc., ప్రవర్తించు); (*~a hand*, సహాయపడు); నిర్వహించు, సంభాళించు, wield (office, rule); సహించు, ఓర్చు, carry internally (*~a grudge; ~in mind*, జ్ఞాపకముంచుకొను), ధరించు, wear (*~arms, the sword*); *~out*, ధ్రువపరుచు, రూఢి చేయు, confirm; *be borne away* (by external force or influence, or internal impulse), *is borne in upon* one. 2. ధరించు, మోయు, sustain (weight, responsibility, cost; *~ a part in*, పంచుకొను); సహించు, నిలుచు, stand (test etc.), ఓర్చు, పడు, తాళు, endure (*grin & ~ it*), సహించు,

ఒప్పు, ఉండనిచ్చు, సాగనిచ్చు, tolerate, put up with (*cannot* ~ *him*). ~ABLE a.: తగియుండు, యోగ్యమైయుండు, be fit for (*his language won't* ~*repeating*); ~*with*, ఓర్పుతో ఆదరించు, treat forbearingly; ~*up*, (trans.) ఊతయిచ్చు, సహాయము చేయు, uphold, (intr.) నిరాశ పొందవద్దు; *borne on the books of*, paid by. 3. త్రోయు, ఉద్యమించు, భారము వేయు, ఉద్దేశించు; ~ *down*, పడద్రోయు; ~ *hard on*, అణచు; ~ *upon*, సుసంగత ముగ నుండు; ~ *to the right, away, off*, ఉన్ముఖత చూపు; ~*up*, ఓడను గాలితాకిడి నుంచి దూరముగ నడుపు. 4. ఉత్పత్తిచేయు, ఫలించు, ప్రసవించు, కను, the mother (*has borne a child, born 1901*; *born of, borne by, Eve*).

beard[1], n. గడ్డము, (గడ్డపు వెంట్రుకలు) శ్మశ్రువు; జంతువుల ముఖము క్రింది గడ్డము; గుల్లచేప యొక్క శ్వాసేంద్రియము; పక్షి ముక్కు వెంట్రుకలు; కొన్ని ధాన్యముల కొననుండు ముల్లు, శూకము; *old-man's* ~, = traveller's joy. ~ED[2], ~LESS aa., ~lessNESS n.

beard[2], v.t. బహిరంగముగా వ్యతిరేకించు, ఎదిరించు, ధిక్కరించు (~*the lion in his den*).

bearer, n. వాహకుడు, వాహకము; శవవాహకుడు; పల్లకీ బోయీ; ఉడలు పట్టేవాడు; వార్తాహరుడు; చెక్కు బ్యాంకులో ఇచ్చి డబ్బు తీసుకొనువాడు; (with adj. *good* etc.) ఫలభరిత లత, వృక్షము; ~ *company* (Mil.) గాయపడ్డ సైనికులకు చికిత్స చేయుటకు వారిని ఆస్పత్రికి చేర్చుటకు ఉద్దేశించబడిన వైద్యదళము.

bearing, n. In vbl senses; also or esp. బాహ్యప్రవర్తన; హర్కారా; సంబంధము, ప్రభావము (*consider it in all its* ~*s*; *what is the* ~ *of this on the argument?*); (pl.) యంత్రములో రాపిడిని భరించవలసిన భాగములు; (pl.) దిగ్వివేకము (*I have lost my* ~*s*, నేనెక్కడున్నానో నాకే తెలియదు); ~*-rein*, లంఘని నుంచి జీను వరకు బిగించియుండు కళ్ళెము.

beast, n. జంతువు, చతుష్పాత్తు, మృగము; జంతువు వంటి మనిషి, మృగప్రాయుడు; అనిష్టుడు; *The B*~, పసుక్రీస్తు విరోధి; *the* ~, మనిషిలోని మృగస్వభావము

beastliness, n. తిండిబోతుతనము, త్రాగుబోతుతనము, అసభ్యత; అసహ్యకరమైన తిండి లేదా త్రాగుడు.

beastly[1], a. జంతుసమానమైన, జంతుప్రవర్తన గల; మానవోపయోగమునకు పనికిరాని, హేయమైన; (colloq.) అవాంఛనీయమైన.

beastly[2], adv. (sl.) అతిగా, విపరీతముగా, అసుతాపకారకముగా (~ *drunk, wet; raining* ~ *hard*).

beat[1], v.t. & i. (past. *beat*, p.p. *beaten*), కొట్టు, బాదు, వాయించు, మించు, దంచు, తట్టు, బాకు (~*the breast*, దుఃఖముతో గుండె బాదుకొను; ~ *black & blue*, చితక బాదు; ~ *the air*, వ్యర్థప్రయత్నముచేయు; ~*at door*, తలుపు కొట్టు, తట్టు; ~ *path*, దారిత్రొక్కు); (of sun, rain, wind) కొట్టు, strike (*upon* something, or abs.); ~*up*, దారుణముగా కొట్టు; (~ person *to it* అక్కడికి ముందుగా చేరు, lit. & fig.; ~*s cockfighting*, అత్యంత ఉల్లాసకరమైన); పైకి, క్రిందికి కదలు, కదలించు (t. & i. of wings); లయబద్ధముగా స్పందించు; (*heart* etc. ~*s*, ~*time, seconds* etc.); by blows (~ *down, back, away, off*, దెబ్బలు కొట్టి తరుము వగైరా; ~ *down price*, ధర తగ్గగొట్టు; (Naut.) ~ *up, about*, ఎదురు గాలికి నడుపు; ~ *about the bush*, మెల్లగా అసలు సంగతికి వచ్చు; ~ one's *brains*, ఆలోచనలకై బుర్ర బ్రద్దలు కొట్టుకొను; ~ *the bounds*, గ్రామ సరిహద్దులు నిర్ణయించి రాళ్ళు పాతు; ~*a parlay, retreat*, షరతులు ప్రతిపాదించు, ఉపసంహరించుకొను; *~*it* (sl.) వెళ్ళిపోవు.

beat[2], n. (డోలు, భేరీ, నగారా, మొ. వాని) దెబ్బ; మ్రోత, అట్టి మ్రోత ద్వారా ఇవ్వబడిన సంకేతము; నిర్వాహకుని చేతపు ఊపు, చలనము; స్పందనము; కావలివాడు, లేదా పహరా జవాను పనిచేయు కాలము, గస్తీ బీటు; క్రీడాకారుని అవకాశ పరిధి; అలవాటు చుట్టు.

beaten, a. In vbl senses; also or esp.: నలిగిన, రసహీనమైన, విశేషమేమీ లేని; సుత్తితో రూపము తేబడిన; శక్తి ఉడిగిన, నిస్పృహ పర్చబడిన.

beater, n. In vbl senses; వేట జంతువులను బెదరగొట్టుటకు నియమించబడినవాడు; కొట్టుటకు ఉపకరించు సాధనము, బడితె.

beatific, a. దివ్యానందదాయకమైన, making blessed.

beatification, n. దివ్యానందము పొందియుండుట, పరమానంద స్థితి కలిగించుట; (R.-C. Ch.) పూజార్హులైన పవిత్రులలో చేర్చు మొదటి చర్య; మృతుడు దివ్యానంద స్థితిని చేరుకొన్నట్టు జరిగే ప్రకటన.

beatify, v.t. దివ్యానందము కలిగించు; మృతుని కట్టి స్థితి లభించినదని ప్రకటించు.

beating, n. In vbl senses; esp.: దండన; ఓటమి.

beatitude, n. దివ్యానందప్రాప్తి, వరప్రసాద లబ్ధి; (pl.) దివ్యాశీస్సులు.

beau, n. (pl. ~*x*) సొగసుకాడు, నీటుగాడు, బడాయికోరు; స్త్రీవంది, స్త్రీలను మెప్పుకొనువాడు.

Beaufort scale, n. వాయువేగమానము, (శాంతస్థితి 0 నుంచి, తుపాను స్థితి 12-17 వరకు); గంటకు 75 మైళ్ళు, అంతకు మించి వేగమును కొలుచు యంత్రము. (Sir F. Beaufort, English admiral, d. 1857).

beau geste, n. ఔదార్యప్రదర్శనము. [F]

beau ideal n. ఉత్తమోత్తమ సౌందర్యము, శ్రేష్ఠత్వము.

beau monde, n. నాగరిక సమాజము, fashionable society. [F]

Beaune, n. A red Burgundy.

beauteous, a. (poet.). Beautiful.

beautiful, a. కంటికి, లేదా చెవికి ఇంపైన, ఏ అభిరుచినైనను తృప్తిపరచెడు, అందమైన, సుందరమైన; చక్కని (~ *face, voice, poem, picture, soup, batting*, etc.); నైతికముగా, లేదా విద్వత్తుతో మనస్సును రంజింపజేసెట్టి, మనోహరమైన, సంతృప్తికరమైన (~ *patience, organization, specimen*). ~LY[2] adv.

beautify, v.t. సుందరముగానుండునట్లు చేయు; అలంకరించు, సింగారించు. ~IER[1] n.

beauty, n. అందము, చక్కదనము, సౌందర్యము, నేత్రోత్సవము (~*is but skin deep*, పై అందమును బట్టి నిర్ణయించరాదు); *a* ~, అందమైన వ్యక్తి, వస్తువు; సౌందర్యవతి (*here is a* ~); ~ *parlour*, సౌందర్యపోషక కేంద్రము; *beautICIAN n., అట్టి కేంద్రమును నడుపువాడు; ~*-sleep*, అర్ధరాత్రి ముందు; ~*-spot*, ముఖ

సౌందర్యమును పెంపొందించుమచ్చ, శృంగార తిలకము, లాంఛనము, సుందర దృశ్యము.

beaux yeux, n. *For the ~ of*, (వ్యక్తిని) కేవలము అలరించుట కొరకు, అలరింపు. [F, = fine eyes].

beaver[1], n. వెడల్పయిన తోక, మెత్తని బొచ్చు గలిగిన, ఉభయచరమగు (ఎలుకజాతి) జంతువు; దాని బొచ్చు; దాని బొచ్చుతో చేసిన టోపీ.

beaver[2], n. శిరస్త్రాణము యొక్క అధోముఖ భాగము, ముఖరక్షకము.

beaverteen, n. ఒకరకపు నూలు వస్త్రము.

***bebop**, n. ఒకరకపు జాజ్ సంగీతము.

becall, v.t. (arch. or vulg.). దుర్భాష లాడు.

becalm, v.t. 1. ఉపశమింపచేయు, శాంత పరచు; 2. కదలకుండ నిలుపు.

became, See BECOME.

because, adv. & conj. ఎందుచేతననగా; (~ *of, that*) కారణముగా.

beccafico, n. (pl. *-os*). ఇటలీలో ఆహారముగా ఉపయోగించెడి చిన్న వలసపక్షి.

bechamel, n. ఒకరకమైన తెల్లని పులుసు.

beche-de-mer, n. సముద్రపు నత్త (చైనావారి కిది ప్రీతికరమైన ఆహారపదార్థము).

|| **beck**[1], n. సెలయేరు, కొండవాగు (ఉత్తర ఇంగ్లాండులో).

beck[2], n. సైగ, సంజ్ఞ; సైగచే సూచితమగు ఆజ్ఞ. (*have at* one's ~, *be at* person's ~ & *call*, పూర్తి అదుపాజ్ఞలలో ఉండుట).

beck[3], v.t. & i. (poet.). మౌనముగా సైగ చేయు.

becket, n. (naut.). వదులుగానుండు పగ్గాలు మొ.ని బిగించు సాధనము, ఉచ్చు, కొక్కెము, దన్ను.

beckon, v.t. & i. సైగచేసి పిలుచు, హెచ్చరించు; మౌనముగ సంజ్ఞచేయు.

becloud, v.t. మబ్బుక్రమ్ము, మేఘావృతమగు; అస్పష్టమగు.

becom|e, v.i. & t. (-came, -come). అగు, జరుగు, తటస్థించు; *what has ~ of him ?*, అతనికేమయినది?; తగు, ఉచితమగు, ఇంపగు. ~ING[2] a., ~ingLY[2] adv., ~ingNESS n.

Becquerel rays, n. (pl.). రేడియోధార్మిక శక్తి గల పదార్థములనుండి వెలువడే కిరణములు (ఇప్పుడవి ఆల్ఫా, బీటా, గామా కిరణాలని పిలువబడుచున్నవి).

bed[1], n. 1. ప్రక్క, పడక, పరుపు, శయ్య, తల్పము; (*feather ~*, తూలికాతల్పము); ~ & *board*, వినోదము, వైవాహిక జీవితము; *narrow ~*, సమాధి; *~of down, flowers, roses*, సుఖప్రదమైన పరిస్థితి; *make the ~*, ప్రక్కవేయు, సర్దు; *lie in the ~* one *has made*, చేసిన పనికి ఫలమనుభవించు; *got out of ~ on wrong side*, రోజంతా రుసరుసలాడుతూనే ఉండు; *~fellow*, ఏకశయ్యావాసి, సహవాసి; *~-ridden*, మంచము పట్టిన; *~room*, పడకగది; *~-sitter*, పడకకు, వాడుకకు ఒకటేగా ఉన్న గది; *~side*, *~sore*, *~time*, etc. 2. దేని ఉనికికైనను ఆధారముగా నుండు సమతల పీఠము, *~-plate*, యంత్రమునకు ఆధారముగా నుండు లోహపు పలక; తోటలో మొక్కలతో నింపిన మడి; నదీ, లేదా సముద్ర గర్భము; *~-rock*, ఆధారశిల; ఆధార సూత్రములు; మూలము; పునాది; పొర; వరస, శ్రేణి.

bed[2], v.t. & i. శయనించు, శయనింపచేయు; మొక్కనాటు (esp. ~ *out*); మూయు; పొరలుగా ఏర్పడు, ఏర్పరచు.

bedabble, v.t. (మురికినీరు, నెత్తురు మొ.నిచే) కొట్టు, మలినపరచు, మరకలు పడజేయు.

bedad, int. by GAD[1] అనే మాటకు ఐరిష్ పదము.

bedaub, v.t. రంగుపులుము, పూయు; అలుకు; కళ్ళు జిగేలుమనునట్లు అలంకరించుకొను. డాబుసరిగా ముస్తాబగు.

bedder, n. In vbl senses; పూలమడికి పనికి వచ్చు మొక్క.

bedding, n. In vbl senses; also: మంచము, పడక, పక్కబట్టలు మొ.వి; పశువులకొట్టము; అడుగు పొర; (Geol.) పొరలుగా చేయుట.

bedeck, v.t. అలంకరించు.

bedeguar, n. గులాబి పొదమీద పురుగు కాటుచే ఏర్పడే పాచికంతి.

||**bedel(l)**, n. Oxford లోను, Cambridge లోను ఉండు ఉత్సవాధికారి.

bedevil, v.t. క్రూరహింసను లేదా దూషణము ప్రయోగించు; దయ్యముపట్టు; వశము చేసికొను; ధ్వంసముచేయు, భ్రమపరచు, గాభరాపెట్టు; దయ్యమును పిలుచు.

bedevilment, n. భూతావేశము, దెయ్యపుపట్టు; పిచ్చెక్కించే ఇబ్బంది; మతిపోగొట్టే గందరగోళము.

bedew, v.t. (మంచుతో) తడుపు, చిలకరించు.

bedight, v.t. (past & p.p *bedight*). బారులు తీర్చు, అలంకరించు (arch.; usu. in p p.).

bedim, v.t. (కనులను, మనసును) మసకబారునట్లుచేయు, మబ్బుక్రమ్మినట్లుచేయు.

bedizen, v.t. ఆడంబరముగా దుస్తులు ధరించు.

bedlam, n. (*B~*) Bethlehem లోని St. Mary పిచ్చాసుపత్రి; ఏ ఉన్మాద వైద్యశాల అయినను; వెర్రిగోల.

bedlamite, n. & a. ఉన్మాది(ని), మతిచలించిన (వ్యక్తి).

Bedlington, n. (Also ~ *terrier*) ఇరుకుతల, కురుచవెంట్రుకలు కల వేటకుక్క.

bedouin, n. (pl. same) & a. ఎడారివాసి, (Arab) త్రిమ్మరి; జిప్సీ.

bedrabbled, a. వానవలన, బురదవలన మురికిగా ఉన్న.

bedraggle, v.t. (దుస్తులు మొ. ని) నేలపై ఈడ్చుట ద్వారా చెమ్మగిలచేయు.

bee, n. తేనెటీగ, మధుమక్షికము; తుమ్మెద; *humble ~*, *mason ~*, *carpenter ~*, తుమ్మెద జాతి కీటకములు; కవి, శ్రామికుడు, తీరిక లేనివాడు; ఉమ్మడి పని కోసమో, వినోదము కోసమో జరుగు సమావేశము (chiefly U.S. exc. *spelling-~*), *have a ~ in* one's *bonnet*, ఏదో ఒక విషయమై కలత పడియుండు; *~-bread*, తుమ్మెదల ఆహారము (తేనె, పుప్పొడి మొ.వి); *~-eater*; ఒక పక్షి; ~HIVE, తేనెపట్టు; *~-line*, తిన్నని రేఖ; *~-master*, *~mistress*, తేనెటీగలను పెంచువతడు, ఆమె; *~s' wax*, మైనము; (v.t.) మైనముతో రుద్ది మెరుగుపెట్టు.

beech, n. నునుపైన బెరడు, నిగనిగలాడెడు ఆకులు, స్తంభపు మ్రాను కల అడవి చెట్టు, దాని కొయ్య; *~-fern*, ఒక జాతి మొక్క; *~marten*, (also *stone marten*) తెల్లటి రొమ్ము గల ఒకజాతి జంతువు; *~mast*, beech చెట్టునుండి లభించు ఫలము. ~EN[5] a.

beef, n. (pl. *-ves*), & v.i. 1. ఆవు మాంసము, ఎద్దు మాంసము, గొడ్డు మాంసము; (పురుషులలో) బలుపు, కండ; (usu. pl.) బలిసిన గొడ్లు; వాటి మృతకళేబరాలు; ||*~eater*, కావలివాడు, Tower of London అను కట్టడముల సముదాయమునకు గల కావలివారిలో ఒకడు (f. obs. sense) బాగా తిండి పెట్టబడు సేవకుడు; *~tea*, దుర్బలులకివ్వబడు

గోమాంసరసము; ~-*wood*, వివిధ వృక్షముల నుండి లభించెడి ఎర్రని కలప. **2.** v.i. *(sl.) ఫిర్యాదు చేయు.

beef|y, a. గొడ్డుమాంసమువంటి, గట్టి కండ గల; మందబుద్ధి అయిన. ~iNESS n.

Beelzebub, n. ~ అను పేరుగల దయ్యము; దయ్యము, పిశాచము.

been. See BE.

beer[1], n. ఒక రకమైన సారాయము, బీరు; పులవబెట్టిన ఇతర పానీయములు, *nettle-~; GINGER-~; small ~,* (lit.) సారహీనమైన బీరు, weak ~, (fig.) అత్యల్ప విషయములు, *think no small ~ of,* చిన్న విషయమనుకొనుటలేదు; || ~*house,* బీరు మాత్రమే అమ్ముటకు లైసెన్సుగల దుకాణము; ||~-*money,* నౌకరుకు, బీరుకు బదులుగా ఇచ్చు బత్తెము.

beer[2], n. పడుగు దారములలోని పోగు.

beery, a. బీరువంటి, తత్సంబంధమైన; (ముఖ్యముగా) బీరు ప్రభావమును కైకట్టెట్టునట్టి.

beestings, n. pl. (గేదె మొ.వి) ఈనిన తరువాత మొదటిసారి తీసిన పాలు, ముర్రుపాలు, జున్నుపాలు.

beeswing, n. చాలకాలము నిలువయున్న port wine మీదిపెట్టు; ప్రాత ద్రాక్ష సారాయము, old wine.

beet, n. రసముగల దుంపలతోకూడిన రెండు మొక్కలు, *red~,* ఎర్రబీటు (salad లో వాడునది); *white ~,* తెల్లబీటు (పంచదార తయారీకి పనికివచ్చునది); || ~*root,* బీటు దుంప.

beetle[1], n. & v.t. దిమ్మెన; (vb, దిమ్మెనతో దట్టించు, కొట్టు); *three-man~,* ముగ్గురు మనుష్యులు ఎత్తగలిగిన దిమ్మెన; ~-*brain,* మొద్దుబుర్ర.

beetle[2], n. పేడపురుగు; కుమ్మరిపురుగు; (*black-~*; : బొద్దింక); (హ్రస్వదృష్టిగలవాడు (cf. ~-*eyed, blind as a ~*); ~-*crusher,* పెద్దబూటు.పాదము.

beetle[3], a. ముందుకు పొడుచుకొని వచ్చిన, చింపిరి, వెంట్రుకలతో కూడిన, కోపిష్ఠి ముఖముకల, (~-*brows,* ~-*browed*).

beetle[4], v.i. (కనుబొమలు, కొండకొమ్ములు మొ.వి) పొడుచుకొనివచ్చు. (of fate etc.) మీద పడునట్లు భీతిగొల్పు.

beeves. See BEEF.

beezer, n. (sl.) ముక్కు.

befall, v.t. & i. (-fell, -fallen). కలుగు; సంభవించు happen to (person etc.).

befit, v.t. తగు, తగియుండు; కుదురు. ~tING[2] a., ~tingLY[2] adv.

befog, v.t. పొగమంచుతో కప్పు; మరుగు పరచు.

befool, v.t. మోసపుచ్చు, వంచించు.

before, adv., prep., & conj. **1.** adv. ముందుకు; ముందుగా (*go~*); ముందు, మొట్టమొదటి (~& *behind*); అంతకుపూర్వము, (*long~*). **2.** prep. ముందర, ఎదుట (~*the mast*); సమక్షములో (*appear ~ judge, ~ God*); పూర్వము (~ *Christ*). **3.** conj. క్రితము (*would die ~ I lied*).

beforehand, adv. ముందుగానే; *be ~ with,* ముందుగానే ఊహించు, అట్లు జరగవచ్చునని ముందుగానే గ్రహించు; ~ *with the world,* చేతిలో డబ్బు కలిగియుండు.

befoul, v.t. మురికిచేయు, (lit. or fig.) ~ one's *own* NEST.

befriend, v.t. స్నేహముచేయు, సహాయము చేయు, అభిమానము చూపు.

beg, v.t. & i. అడుగు (ఆహారము, డబ్బు మొ.వి), (abs.) భిక్షమడుగు, భిక్షమెత్తు, యాచించు; భిక్షమెత్తి బ్రతుకు; (కుక్క) ముందుకాళ్ళు పైకెత్తి కూర్చొను; వినయముగాకోరు; ప్రార్థించు, బతిమాలు, *~ off, ~ to* do; *I ~ to differ* etc.; *~ the question,* వినోదములోని సాధ్యాంశమును సిద్ధముగా గ్రహించు. *go (a-) begging,* కావాలని ముందుకు వచ్చేవారు లేనిస్థితి.

begad, int. = by God (in fam. speech).

began. See BEGIN.

beget, v.t. (-tt-, -got, arch. -gat, gotten). కను, పుట్టించు (cf. BEAR[3]); కలుగజేయు. ~tER[1] n.

beggar[1], n. భిక్షుకుడు, బిచ్చగాడు, యాచకుడు, భిక్షమెత్తుకొని బ్రతుకువాడు; పేదవాడు, లేదా పేదరాలు (*~s must not be choosers,* యాచకులు, లేదా పేదవారు ఇచ్చినది తీసికోవలె, must take what is offered); (depreciating) నీచుడు; (playfully) *little ~,* కుర్రకుంక; *a good ~,* చందాలు పోగుచేయుటలో నేర్పరి.

beggar[2], v.t. పేదరికమునకు దిగజార్చు; అతిశయము చూపు, నోరు మూయించు (~*description*); ~-*my-neighbour,* పేకాట.

beggar|ly, a. కూటికి లేని, హీనమైన, దిక్కుమాలిన; తెలివితేటలు లేని; క్షుద్రమైన. ~liNESS.

beggary, n. నిరుపేదతనము; యాచకత్వము.

begin, v.t. & i. (*-nn-, began, begun*). మొదలుపెట్టు; ప్రారంభించు; మొదలగు, ప్రారంభమగు; ఉపక్రమించు, ~*the world,* జీవితము ప్రారంభించు.

beginner, n. In vbl senses; ప్రారంభకుడు, (దేనినైనను నేర్చుకొనుట) క్రొత్తగా ప్రారంభించినవాడు, అనుభవము లేనివాడు, పనివాడు.

beginning, n. In vbl senses; also or esp.: ప్రారంభము, మొదలు, ఆది, మూలము, ఉత్పత్తిస్థానము, ఆధారము; మొదటి భాగము; *the ~ of the end* (అంతము యొక్క ఆరంభము, ఫలితమునకు తొలి సూచన).

begird, v.t. చుట్టును దట్టికట్టు లేదా చుట్టుకొను, పరివేష్టించు.

begone, vb imperat. = begone, (more peremptory than *go*).

begonia, n. రంగురంగుల పరిపత్రములు (perianths) కల ఒక జాతి మొక్క.

begorra, int. by God! అనే మాటకు ఐరిషు భ్రష్టరూపము.

begot(ten). See BEGET.

begrume, v.t. ఎక్కువగా మురికిచేయు, బురదచేయు.

begrudge, v.t. అసంతృప్తి కనబరచు; అసూయపడు.

beguil|e, v.t భ్రమింపజేయు, మాయపుచ్చు; మోసగించు; మంత్రముగ్ధముచేయు, వినోదపరచు; అత్యముతుంచి దృష్టిని మరల్చు. ~ER[1], ~eMENT, nn.

beguinage, n. beguines సంస్థ, House of beguines.

beguine, n. Netherlands లోని లౌకిక భగినీ సంస్థకుచెందిన వ్యక్తి.

begum, n. మహమ్మదీయ రాజకుమారి, లేదా అగ్రస్థానపు మహిళ.

begun. See BEGIN.

behalf, n. (only in phrr. 'on *or* in my etc. ~', 'on *or* in—'s~', 'on *or* in ~ of —'), (ఒక వ్యక్తి) తరపున, పక్షమున; (వ్యక్తి, లేదా సిద్ధాంతముయొక్క) మేలుకోరి.

behave, v.i. & refl. (Intr., usu. with adv.) ప్రవర్తించు, నడచుకొను, conduct oneself; ~ *towards,* (ఒకరిపట్ల మంచిగా, లేదా చెడుగా) మెలగు, మర్యాద కనబరచు; (యంత్రములు మొ.వి బాగుగా, లేదా చెడుగా) పనిచేయు; ~ *d* pp. (*well* ~ *d; ill* ~ *d*).

behaviour, n. ప్రవర్తన, నడవడి; ఇతరులపట్ల కనబరచు వైఖరి; పనిచేయు తీరు.

behaviourism, n. (psych.) ప్రవర్తన సిద్ధాంతము.

behead, v.t. శిరశ్ఛేదముచేయు; తల నరికి చంపు.

beheld. See BEHOLD.

behemoth, n. బృహజ్జంతువు; జలవృషభము.

behest, n. (poet.). ఆజ్ఞ, ఉత్తరువు.

behind, adv. prep., & n. వెనుకగా, వెనుక, పరోక్షమున, పిదప; చివరలో లేదా వెనుక భాగములో; వీపువైపున; (వరవిలో మరొకరి కంటె) తక్కువగా; (n.) వెనుకతట్టు, పశ్చాద్భాగము; phrr. *stay, leave* ~, వెనుక నిలిచిపోవు, విడిచిపోవు; *fall* ~, వెనుకబడిపోవు; ~ *the scenes,* రహస్యముగా; ~ one's *back,* పరోక్షముగా; ~ *time,* ఆలస్యముగా; ~ *the times,* పాతబడిన, పాత కాలపు.

behindhand, adv. & pred. a. వెనుకపడిన; బకాయిపడిన; పాతకాలపు; సదుపాయములు లేని.

behold, v.t. (beheld). చూచు, ప్రత్యక్షముగాచూచి తెలుసుకొను; (abs.in imperat.) గమనించు, లక్ష్యపెట్టు. ~ER[1] n.

beholden, pred. a. కృతజ్ఞతాబద్ధుడైన.

behoof, n. (arch.). (In phrr. *to, for, on* ~, *the* ~, *of*) ఉపయోగము; ప్రయోజనము.

behove, -hoove, v.t. impers. తగియుండు; బాధ్యత కలిగించునదై యుండు.

beige, n. చలువచేయని, రంగువేయని ఉన్నితో తయారైన వస్త్రము; ఆ వస్త్రమురంగు.

being, n. In vbl senses; also or esp.: ఉనికి, అస్తిత్వము (*in*~, existing); స్థితి, స్వరూపము, సత్వము; అస్తిత్వముగలదేదైనను, ప్రాణి, జీవి; *the Supreme B*~, భగవంతుడు, పరమాత్మ; వ్యక్తి.

bel, n. విద్యుచ్ఛాప్తిలో రెండు మట్టము లను పోల్చుటకు గల ఒక ప్రమాణము.

belabour, v.t. బాదు, చితకగొట్టు, హింసపెట్టు (lit. & fig.).

belated, a. మరీ ఆలస్యముగా వచ్చిన; చీకటిచే ఆవరించబడిన.

belaud, v.t. ఎక్కువగా పొగడు, ప్రశంసించు.

belay, v.t. తాడు (జారిపోకుండా) చుట్టు బిగించి కట్టు; (sailor's sl. in imperat.) ఆపు! చాలు! (అనుట); ~ *ing-pin,* తాడు బిగించు గూటము.

bel canto, n. సంపూర్ణ సుందరగానము, [It. = fine song].

belch[1], v.i. & t. గొంతుకలోనుంచి ధ్వనితో కూడిన వాయువును విడుచు, త్రేన్చు; తాగినట్టు అసభ్యముగా అరచు; (తుపాకి, అగ్నిపర్వతము) ప్రేలు.

belch[2], n. ప్రేలుడు; (తుపాకి,అగ్నిపర్వతము) ప్రేలునపుడు కలుగు బృహద్ధ్వని; మంటల ఫెళఫెళారవము.

belcher, n. మెడచుట్ట వేసికొను రంగుల రుమాలు.

beldam(e), n. ముసలిది, వికారియైన ముసలిది; గయ్యాళి.

beleaguer, v.t. ముట్టడించు (lit. & fig.).

belemnite, n. ప్రాచీనకాలపు cuttlefish యొక్క మొనదేలిన శిలాస్థి.

bel esprit, n. (pl. *beaux esprits*). చమత్కారి, నర్మభాషి. [F]

belfr|y, n. గంటగోపురము; చర్చిగోపురములో గంట ఉండు స్థానము; BAT'*s in the* ~*y.* ~IED[2] a.

belga, n. Belgian unit of exchange.

Belgian, a. & n. బెల్జియం దేశమునకు సంబంధించిన (వ్యక్తి); ~ *hare,* ఒకరకపు పెంపుడు కుందేలు.

Belgic, a. Netherlands కు, లేదా Belgium కు సంబంధించిన; ప్రాచీన Belgae సంబంధమైన.

Belgrav|ia, n. London నగరములో నవనాగరికుల నివాసస్థానమగు ప్రదేశము, Knightsbridge కి దక్షిణమున Belgrave Square గల ప్రాంతము. ~IAN a.

Belial, n. దయ్యము; దుష్టశక్తి, పిశాచము; *man of* ~, భ్రష్టుడు, పతితుడు.

belie, v.t. (-lying). తప్పు అభిప్రాయము కలిగించు; (వాగ్దానము మొ.వి) నిలుపుకొన లేకపోవు; (కలిగించిన ఆశ, అభిప్రాయము మొ.వి) సమర్థించుకొన లేకపోవు, అసత్యము చేయు, బొంకు అనిపించు, falsify.

belief, n. నమ్మకము, విశ్వాసము; *to the best of my* ~, నా యథార్థమైన అభిప్రాయములో; విశ్వసించినట్టిది; మతము; అభిప్రాయము; సహజజ్ఞానము; *The B*~, ప్రవక్తల సంప్రదాయము.

believ|e, v.t. & i. నమ్ము, విశ్వసించు; ~*e it or not,* (colloq.) నమ్మినమ్మకపో (కాని నిజమే అనుట); *make* ~*e,* నటించు, నమ్మినట్లుచేయు. ~ABLE a., ~ER[1] n., ~ING[2] a.

belike, adv. (arch.) బహుశా, కావచ్చు, (often iron.).

Belisha beacon, n. పాదచారులు వీధిని ఎక్కడదాటవచ్చునో సూచించు గుర్తుగానుండు పైన పసుపుపచ్చని globe గల స్తంభము.

belittle, v.t. తగ్గించు, చిన్నబుచ్చు; చులకన చేయు.

bell[1], n. గంట; (Naut.) *one* to *eight* ~*s,* కావలివారికి హెచ్చరికగా మోగు అర గంటలు; గంట ఆకారములోనుండు వస్తువు (పుష్పదళవలయము etc.); *Bear, carry away, the* ~, ప్రథముడగు, గెలుచు; ~, *book & candle,* చర్చి సంబంధమైన ఒక శపథ సూచన; *sound, clear, as a* ~; ~*-bird,* గంటవలె పలుకు ఒక పక్షి; ~*-buoy,* అలల తాకిడికి మోగే గంటలు గల బెండు; ~*-flower,* ~*-founder,* ~*-glass,* ~*-hanger,* ~*-heather* etc., *~*-hop* (sl.), హోటలు నౌకరు; ~*-wether,* గొర్రెల మందలో, మెడలో గంటతో ముందు నడచు గొర్రె.

bell[2], v.t. గంట(లు) కట్టు; ~ *the cat,* (ఎలుక) పిల్లికి గంటకట్టు, ప్రమాదమునకు సిద్ధపడు.

bell[3], n., & v.i. ఎదనమయములో జింక, లేడి మొ.వి అరచు, n. అట్టి అరపు.

belladonna, n. (Bot.) ఒక విషమూలిక; (Med.) దానితో తయారుచేసెడి ఔషధము.

belle, n. రూపవతి, సుందరి, అందగత్తె; సుందరీమణి, అందాలరాణి (*the* ~ *of* any place).

belles-lettres, n. పూర్తిగా సాహిత్యపరమైన రచనలు, అధ్యానములు. **belletrIST** n., **belletristIC** a. [F]

bellic|ose, a. యుద్ధానసక్తిగల; క్షాత్రభావము గల; కలహశీలియైన ~osITY n.

belligerency, n. యుద్ధవీరుని హోదా, యుద్ధ హోదా.

belligerent, a. & n. ప్రపంచ న్యాయ సూత్రాల ననుసరించి యుద్ధములో నిమగ్నమైన (వ్యక్తి, పక్షము, లేదా జాతి); అట్టి జాతికి సంబంధించిన; (loosely) సంఘర్షణలో చిక్కుకొనియున్న ఏ వ్యక్తియైనను.

Bellona, n. యుద్ధదేవత; శీవి,దర్పముగల స్త్రీ.

bellow, v.i. & t. & n. **1.** ఆబోతువలె రంకె వేయు; బాధతో కేకవేయు, అరచు; కోపముతో గర్జించు; (of thunder common etc.) దిక్కులదిరేటట్టు గర్జించు, ఉరుము. **2.** n. రంకె; గర్జన.

bellows, n. pl. కొలిమితిత్తులు; *pair of*~; ఉద్రేకాలను రగుల్కొల్పే సాధనాలు; ఊపిరితిత్తులు (~ *to mend*, of broken-winded horse); ఫోటో కెమెరాలోని విస్తరించెడి భాగము.

belly[1], n. కడుపు; ఉదరము; బొజ్జ; పొట్ట; ఉదరకోశము; గర్భము; దేని లోపలి ఖాళీ అయినను: ఉబ్బెత్తుగా వచ్చిన లేదా లోతుగా పోయిన భాగము,ఫిడేలుమొ.ని ఉపరిభాగము; ~*-band*, గుర్రపు నడుము బెల్టు; ~*-worship*, పొట్టపూజ, తిండిపోతుతనము; ~*-timber*, ఆహారము, ~*-pinched*, పస్తున్న, పొట్ట కుంటికిలేని; ~*-ache*, కడుపులో పోటు, (v.i., sl.) కటువుగా మొరపెట్టు. **belliED** a.

belly[2], v.t. & i. (usu. of sails, & with *out*) ఉబ్బునట్లుచేయు, ఉబుకు, పొంగు.

bellyful, n. కావలసినంత, కోరినంత (esp. of fighting).

belong, v.i. చెందు, pertain *to*; సంబంధించు; *where it* ~*s*, దాని ఉచిత స్థానములో.

belongings, n. pl. వ్యక్తి ఆస్తిపాస్తులు, బంధువులు, లేదా సామగ్రి; ఒక విషయమునకు సంబంధించిన వన్నియును.

beloved, p.p., a., & n. మిక్కిలి ప్రియమైన; (n.) ప్రియతమ, (ప్రియతముడు).

below, adv. & prep. **1.** adv. క్రిందుగా; భూమిమీద; నరకములో; మేడక్రింద; (esp. Naut. *go*~, deck మీదనుంచి క్రిందకు); *the court* ~, క్రింది కోర్టు; ~*stairs* etc. **2.** prep. క్రింద (~*-stairs*, arch., మేడ క్రింద); (~*flattery*); ~*par*, ~*the gangway*.

belt[1], n. దుస్తులు బిగిసియుండుటకు, లేదా ఆయుధములను పెట్టుకొనుటకు నడుము చుట్టుగాని, వల్లెవాటుగాగాని ధరించు పటకా, దట్టీ, నడికట్టు, డవాలీ, బెల్టు; *hit below the* ~, దొంగదెబ్బకొట్టు, అధర్మముగా వర్తించు; అధికారచిహ్నము; చెట్లతోనో రంగులతోనో దర్శనీయమై యుండు ఏదేని చీలిక; ప్రత్యేకప్రాంతము (*cotton, wheat, fever*, ~); యంత్ర చక్రాలను కలిపే గుండ్రని బద్దె; (ఓడలకు) నీటిగీతకు దిగువ బిగించు ఇనుపరేకు; *Great & Little B* ~, బాల్టిక్ జలద్వారములు.

belt[2], v.t. చుట్టును పట్టీవేయు (~*ed cruiser*); దట్టీతో లేదా పటకాతో బిగించు; రంగు చారల ద్వారా హద్దులు; గుర్తించు; బెల్టుతో కొట్టు.

beltane, n. (ప్రాచీన కెల్టుజాతీయుల)మే దినోత్సవము.

belvedere, n. సుందర దృశ్య దర్శన మంటపము. (సుందర దృశ్యములను చూచుటకు వీలైన ఉన్నత మంటపము.)

belying. See BELIE.

bema, n. ప్రాచీన Athenian ప్రజాసమితి.

bemire, v.t. బురదచేయు; (pass.) బురదలో చిక్కుకొను.

bemoan, v.t. దుఃఖపడు, దుఃఖమును తెలియపరచు.

bemuse, v.t. ఆలోచన తోచకుండచేయు.

||**ben**, n. (Sc.). (రెండు గదుల కుటీరములోని) లోపలిగది; *but &* ~, వెలుపలి, లోపలి గదులు.

bench, n. & v.t. **1.** నాలుగు కాళ్ల పొడవైన బల్ల (long seat of wood or stone); కొయ్యబల్ల, రాతిబల్ల, బెంచీ; న్యాయాసనము, judge's seat; న్యాయస్థానము, కోర్టు; ||(Parl.) కొన్ని కొన్ని వర్గాలకు ప్రత్యేకించిన స్థానములు (*Treasury*, FRONT[1], BACK[1], CROSS[3], *bishops'*, ~*es*); *be raised to the* ~, న్యాయాధిపతిగా నియమించబడు; ~*-table*, ~*-mark*, ~*-warrant*, etc. **2.** v.t. (కుక్కను) ప్రదర్శనలోపెట్టు.

|| **bencher**, n. London లోని న్యాయవాద వృత్తి నిర్వహణ భవనముల ప్రధాన నిర్వహణాధికారి.

bend[1], n. (Naut.) పలురకములుగా వేయు ముడి, (*fisherman's, weaver's* etc.); జారజ చిహ్నము (~ *sinister*); తోళ్ళు పదును చేయు ఒక ఆకృతి అచ్చు (~*leather*, కాలి అట్టలకు వాడే దళసరి చర్మము).

bend[2], n. వంపు, వంక, వక్రిమ, కుంచితము; *the* ~*s* (colloq.), ఒక రకము జబ్బు.

bend[3], v.t. & i. (past *bent*, p.p. *bent* exc. in ~*ed knees*). వంచు, వంగు, (కనుబొమలు) విల్లులావంచు, బొమముడిపెట్టు; వంపుతిరుగు, దిశమార్చు; (తల) వాల్చు, దించు, కించించు, అవనతమగు, వక్రీకరించు, లోబడునట్లుచేయు. ~ER[1] n., esp. (sl.) || ఆరు పెన్నీల నాణెం, *తాగుడు తందానా.

beneaped, a. పోటుకు కొట్టుకువచ్చి ఒడ్డుపై వదలబడిన.

beneath, adv. & prep. క్రింద, అడుగున; దిగువభాగమున; (poetic, arch., & literary, but usual in) ~*contempt*; ~ one, అతనికి తగనట్టి.

benedicite, n. ఆశీరావాహనము; భోజన సమయ ప్రార్థన; *the B*~, ఒక సంకీర్తనము. [L]

benedick, n. నవ వివాహితుడు, esp. చాల కాలము బ్రహ్మచారిగా ఉండి చివరకు పెండ్లాడినవాడు.

benedictine, a. & n. St. Benedict చే 529 లో నెలకొల్పబడిన సంప్రదాయము ననుసరించునట్టి (సన్యాసి); ఒక ఉత్తమ తరగతి సారాయి.

benediction, n. ఆశీర్వచనము; భోజన సమయములో, చర్చి సర్వీసు ముగింపులో వెల్లడించు ఆశీరాకాంక్ష; ఆశీస్సు, దీవన, ధన్యత.

benedictory, a. ఆశీర్వదించెడి, ఆశీస్సులు తెలిపెడి; ఆశీర్వాదమునకు సంబంధించిన.

benedictus, n. ఒక సంకీర్తనము (See BENEDICITE).

benefaction, n. ఉపకారము; దానము.

benefact|or, n. ఉపకారి, సహాయముచేసినవాడు, పోషకుడు, దాత. ~rESS[1] n.

benefic|e, n. గుడిమాన్యము; దేవాలయ సేవకులు అనుభవించు దేవమాన్యము, ఆస్తి. ~ED[2] a.

beneficence, n., **beneficent**, a. ఉపకారము (చేసెడి), మేలుచేత; ఉపకారియైన, మేలు చేసెడు. beneficentLY[2] adv.

beneficial, a. ప్రయోజనకరమైన, లాభము కలుగజేసెడు; (Law) అనుభవ మాత్రాధికారముగల. ~LY[2] adv.

beneficiary, a. & n. ఉపకారము పొందిన (వాడు); ప్రయోజనానుభోక్త; (Law) మన్సబ్దారీ పద్ధతిక్రింద గల భూమి, holding; అటి భూమిని అనుభవించువాడు, holder.

benefit¹, n. ప్రయోజనము, మేలు, సహాయము, లాభము (*for the* ~ *of* etc.; *the* ~ *of doubt*, సందేహప్రయోజనము (నేరస్థుడికి చెందుట)); అలవెన్సు, భత్యము, పెన్షను మొ.వి, *meternity* ~, *medical* ~, etc.; పదవిని, స్థానమును బట్టి సాధారణ న్యాయస్థానముల పరిధినుంచి మినహాయింపు (~*of* CLERGY, *peerage*); నాటకములు, క్రీడలు మొ ని ఏర్పాటు ద్వారా వ్యక్తులకో, సంస్థలకో జరుగు మేలు, ~*-club*, ~*-match* etc; ~ *show*,~*-society*, పరస్పర సహాయము చేసికొను క్లబ్బు, సమితి.

benefit², v.t. & i. సహాయపడు, లాభము కలిగించు, ఉపకారము పొందు, మేలు పొందు.

Benelux, n. Belgium, Netherlands, Luxembourg దేశములు కలిసి ఏర్పడిన ప్రాంతీయ ఆర్థిక సమాఖ్య; freq. attrib. *the* ~ *countries*, ఈ మూడు దేశములు.

benevolence, n. ఔదార్యము, ఉపకారబుద్ధి; దానశీలత; (Eng. Hist.) బలవంతపు అప్పు.

benevolent, a. ఉపకారబుద్ధిగల, దయాళువైన, దానగుణముగల. ~LY² adv.

Bengal, n. వంగదేశము, బెంగాలు; a. ~*light*, సంకేతము కొరకు కాల్చు బాణ సంచా; ~*stripes*, striped gingham, orig. from ~; ~*tiger*, పెద్దపులి.

Bengali, n. & a. బెంగాలీ (భాష, దేశీయుడు).

benighted, p.p. & a. రాత్రిపడిన, చీకటిచే కప్పబడిన; అజ్ఞానాంధకారములో, లేదా అవినీతి తిమిరములో చిక్కుకొన్న; జ్ఞానములేని.

benign, a. కృపాళువైన, దయారసముగల, సాధువైన; అదృష్టవంతమైన, శ్రేయోదాయకమైన; (of diseases) తీవ్రము కాని, ప్రమాదము లేని, విషపూరితిది కాని.

benign|ant, a. (అనుచరులపట్ల, క్రిందివారిపట్ల) దయగల, అనుగ్రహము చూపునట్టి, సౌమ్యమైన, నమస్కారయోగ్యమైన; ~ANCY n., ~antLY² adv.

benignity, n. దయ, దయాళుత్వము; అనుగ్రహము.

benison, n. (arch.), దీవన, ఆశీస్సు.

Benjamin¹, n. కడసారి బిడ్డ. గారాలపట్టి; ~ *s mess*, భీమ భాగము, పెద్ద వాటా.

benjamin², n. =BENZOIN; ~ *tree*, (a) సాంబ్రాణిచెట్టు, (b) ఉత్తర అమెరికాలోని, సువాసనతోకూడిన బెరడుకల ఒక మొక్క.

bennet, n. See HERB ~ & foll.

bulky, a. లావైన, స్థూలము. ~INESS n.

bull¹, n. & a. **1.** వృషభము, ఆబోతు(~ *in china shop,* మోటుతనమువల్ల గాని, తెంపరితనమువల్లగాని విధ్వంసముచేయు వ్యక్తి; *take ~ by the horns,* సమస్యను ధైర్యముతో ఎదుర్కొను); తిమింగిలము, ఏనుగు వంటి పెద్ద ప్రాణులలో మగజంతువు (usu. ~ *whale* or *whale-~* etc.); వృషభరాశి. **2.** (St. Exch.). ధరలు పెంచుటకు ప్రయత్నించువాడు (see BEAR¹). **3.** =BULL'*s-eye* (of target), తుపాకి పేల్చుటలో తగుల వలసిన గురి. **4.** adj. వృషభసదృశమైన. **5.** *~-calf,* కోడె దూడ, అమాయకుడు; || *~-corner* (local), సాధారణముగా పొలములు కలియు కూడలిలో ఎద్దులు కుమ్ముటనుండి రక్షించుటకు అడ్డుకర్రలతో ఏర్పరచిన రక్షణ స్థానము; ~ *dog,* బలము ధైర్యము పెద్ద తల మెత్తని బొచ్చుగల ఒక జాతి కుక్క, ధైర్యము పట్టుదలగల (వ్యక్తి); || విశ్వవిద్యాలయములలో విద్యార్థులను క్రమశిక్షణలో నుంచుటకు నియమితుడైన అధికారి సహాయకుడు, *~*doze,* v.t. (sl.), భయపెట్టు; లొంగదీయు, వశపరచుకొను, *~ *dozer,* దారిలో ఎగుడు దిగుడులను, అడ్డుగా నున్న వస్తువులను తొలగించుట కేర్పడిన ట్రాక్టరు శకటము; *~fight,* Spain దేశములో ఎద్దును ఆశ్వికుడు కవ్వించు వినోద ప్రదర్శనము; *~finch,* గట్టి ముక్కు, అందమైన ఈకలు కలిగి శ్రావ్యముగా పాడు పిట్ట, గోరువంక జాతి పిట్ట, చెట్లతోను గోతితోను ఏర్పరచిన కంచె; *~frog,* అమెరికాలోని పెద్ద కప్ప; *~head,* పెద్ద తల కలిగిన చిన్న జాతి చేప = miller's thumb; *~-headed,* దుడుకు, తలబిరుసు; *~-of-the-bog,* శ్రావ్యముగా పాడు ఒక పిట్ట. *~-puncher* (Austral.), ఎద్దులను తోలువాడు; *~-pup, ~-bitch,* bull-dog పిల్ల, ఆ జాతి ఆడు కుక్క; *~ring,* bull-fight జరుగు ఆవరణ; *~roarer,* త్రాటి చివర కట్టబడి త్రిప్పినప్పుడు పెద్దగా చప్పుడు చేయు చదునైన చెక్కముక్క; *~'s-eye,* ఘూతద్దము, ఉబ్బెత్తు గాజుపలక, వలయాకారములో నున్న చిన్న కిటికీ, తుపాకి కాల్పు గురి; ఒక తినుబండారము; *~-terrier,* bull-dog కు terrier కు పుట్టిన (సంకరజాతి) కుక్క; *~trout,* salmon జాతి చేప.

bull², v.i. & t. (St. Exch.). ధరల పెరుగుదలకు సాహసముతో వ్యాపారము చేయు; (stocks) ధరలను పెంచుటకు ప్రయత్నించు.

bull³, n. రోమన్ కేథలిక్ మతాధికారి శాసనము, శ్రీముఖము.

bull⁴, n. (Often *Irish* ~), క్లుప్తీకరణము వలన అసంగతముగా పరిణమించిన వాక్యము.

bull⁵, ఖాళీ సారాయి పీపాలో నీరు పోసి తయారు చేసిన పానీయము.

Bull⁶. = JOHN *Bull.*

bull⁷, n. ఓడపైన బహిరంగ తలమున అంకెలున్న గదులు ముద్రించిన చిన్న ఇసుక సంచులను పటవాలు చెక్కపై అమర్చి ఆడు ఆట.

bullace, n. అడవి రేగుచెట్టు, పండు.

bullate, a. (bot., physiol.). ఉబ్బిన, బొక్కులు లేచిన.

bullet, n. తుపాకి గుండు; *~-head,-headed,* గుండ్రని తల; ~ PROOF, తుపాకి గుండు చొరనీయని.

bulletin, n. ఏదైన సంఘటన, వార్త, రోగి పరిస్థితి మొదలగు వానిని గురించిన చిన్న అధికార ప్రకటన.

bullion¹, n. & a. నాణెములుగా గాని, వస్తువులుగా గాని చేయబడని వెండిబంగారములు; అచ్చపు వెండి లేదా బంగారముతో చేయబడిన.

bullion², n. వెండిబంగారముల తీగెచుట్టల అంచు.

bullock, n. విత్తులు కొట్టిన ఎద్దు.

bully¹, n. (ముఖ్యముగా పిల్లలలో) డాబుల రాయడు, పేచీకోరు, పిరికితనము గలిగి నిరంకుశముగా వర్తించువాడు; (కూలికి ప్రతికక్షులను పీడించు) రౌడి; వేశ్య ఆర్జనపై జీవించువాడు.

bully², v.t. పీడించు, చికాకు కలిగించు, అల్లరిపెట్టు, నైతికముగా గాని బాహుబలముతో గాని బెదిరించు, (ఒక పని చేయుమని గాని మానుమని గాని) భయపెట్టు; (abs.) play the bully, రౌడీ వలె వ్యవహరించు; ~ *off,* hockey ఆటలో మొదట దండముల నొకదాని కొకటి అడ్డువేయు.

bully³, a. & int. (esp. U.S.). అత్యుత్తమము, శ్రేష్ఠము; ~ *for you, him,* etc. = సెబాస్ !

|| **bully⁴,** n. (prop. Eton.). football ఆటలో ఘర్షణ.

bully⁵, n. (colloq.).(Also *~beef*), ఉప్పులో ఊరవేసి నిలువ చేసిన గొడ్డు మాంసము.

bullyrag. See BALLYRAG.

bulrush, n. జమ్ము (pop. the cat's tail) in Bible, papyrus అను నీటి మొక్క.

bulwark, n. బురుజు, కోటగోడ; అలల తీవ్రతను ఆపు అడ్డుకట్ట; రక్షణగా నిలుచు వ్యక్తి, సిద్ధాంతము మొ ; ఓడ కప్పుమీది పార్శ్వ భాగము.

bum¹, n. పృష్ఠభాగము, పిరుదులు; *~-bailiff,* ఋణగ్రస్తుని పట్టుకొనుటకు నియమితుడైన ఉద్యోగి; *~-boat,* ఓడలకు తాజా ఆహార పదార్థములను కొనిపోవు పడవ (orig. scavenger boat).

***bum²,** n., a., & v.i. & t. (sl.) **1.** పని పాటలు లేక యథేచ్ఛగా తిరుగుటకు అలవాటుపడిన సోమరి (*go on the ~,* సంఘముపై ఆధారపడి జీవించు.) **2.** adj. నాసిరకము, చౌకబారు. **3.** vb. సోమరిగా తిరుగు, పరాన్నభుక్కుగా జీవించు; గుట్టుగా హరించు, ప్రాధేయపడి గడించు.

|| **bumble,** n. (church, college మొ. వానిలో) ఒక ఉద్యోగి; తన హోదాకు మురిసిపోవు ఉద్యోగి. ~DOM n.

bumble-bee, n. పెద్ద ఆకృతి గల తుమ్మెద.

bumble-puppy, n. శాస్త్రవిరుద్ధముగా ఆడు whist, tennis etc. ఆట; tennis బంతిని గుంజకు కట్టి ఆడెడి ఆట.

bumbo, n. ఒకరకపు చల్లని మద్యము.

bummalo, n. S.-Asian తీరములందుండు ఒక రకపు చిన్న చేప.

|| **bummaree,** n. Billingsgate చేపల అంగడిలో దలారి; London లోని Smithfield మాంసపు అంగడిలో బరువులు మోయుటకు అనుమతి పొందిన కూలి.

* **bummer,** n. సోమరి; దేశద్రిమ్మరి.

bump¹, v.t. & i., & adv. **1.** త్రోయు, పడద్రోయు; కొట్టి నొప్పించు; ఒక వ్యక్తి కాళ్ళనో చేతులనో పట్టుకొని అతని పృష్ఠభాగమును నేలకో గోడకో వేసి కొట్టు; (Boat-racing, see foll.) ముందున్న పడవ నతిక్రమించు; (of cricket-ball) బంతి క్రింద పడిన వెంటనే పైకి ఎగురు; **~off* (sl.), బలాత్కారముగా తొలగించు, హత్య చేయు. **2.** adv.

హఠాత్తుగా, దౌర్జన్యముతో.

bump², n. కముకు దెబ్బ, ఢీకొనుట; దెబ్బ వలన కలుగు వాపు; (Phrenol.), కపాలము మీది ఎత్తైన భాగము, దానివల్ల సూచింపబడు ప్రజ్ఞ; (Boat-racing) ముందు పోవుచున్న పడవను తాకి, పందెములో గెలుచుట (~ -*supper*, అట్టి విజయమును పురస్కరించుకొని చేయు విందు); (Aviation) విమానగతిలో మార్పు తెచ్చునట్లు నిడుపుగా నేర్పడిన స్తబ్ధ వాయువు; దీనివలన కలుగు కుదుపు; ~-*ball*, (Cricket) bat కు దగ్గరగా విసురుగా వచ్చిపడి పై కెగురు బంతి.

bump³, n., & v.i. తుంపొడి అను పక్షి కూత; అట్లు కూయు.

bumper, n. కృతజ్ఞతలతో; అంచు వరకు wine మద్యముతో నిండిన గ్లాసు; అతిసమృద్ధము, పుష్కలము; (Whist.) ఆటలో 2-0 స్కోరు; (Motoring) సంఘట్టనపు తీవ్రతను తగ్గించుటకు వెడల్పు ఇనుప కమ్మితో చేసిన పలక రేకు.

bumpkin, n. నాటుమనిషి, మడ్డివాడు, సిగ్గు పడువాడు.

bumptious, a. ఆత్మప్రత్యయముగల. ~LY² adv., ~NESS n.

bumply, a. గతుకులుగా నున్న, కుదుపులు కలిగించు (esp. of road or cricket pitch or air in aviation). ~INESS n.

bun¹, n. ఎండు ద్రాక్షపండ్లున్న గుండ్రని, మెత్తని తియ్యని చిన్న రొట్టె; *hot cross* ~, సిలువ గుర్తు కలిగి Good Friday నాడు తిను రొట్టె; ఆ రొట్టె ఆకారములో ముడువ బడిన కొప్పు.

|| **bun²**, ఉడుతకు, కుందేలుకు వ్యక్తిగతమైన పేరు.

buna, n. butadiene తో కృతకముగా చేసిన రబ్బరు.

bunch¹, n. గుత్తులుగా ఎదిగిన లేదా కట్టబడిన వస్తువులు (పువ్వులు, ద్రాక్షపండ్లు, తాళపు చెవులు); మొత్తము, సమూహము; (sl.), గుంపు, ముఠా; ~ *grass*, N. -America లో గుబురుగా పెరుగు ఒకరకపు గడ్డి. ~Y² a.

bunch², v.t. & i. గుత్తులుగాచేయు, (దుస్తులను) మడతపెట్టు; కలిసివచ్చు, అంటుకొను. (Mil., of skirmishers) పోరాటములో నడుమ వ్యవధిని వదలకుండు.

***bunco**, n., & v.t., (sl.). (ముఖ్యముగా పేకాట్లలోగాని, నమ్మించిగాని) మోసగించి డబ్బు గుంజు; ~-*steerer*, వంచకుడు.

buncombe. See BUNKUM.

bund n. (Anglo-Ind.). గట్టు, కట్ట, రేవు, ఘట్టము.

bunder, n. (Anglo-Ind.). రేవు, ఘట్టము; ~-*boat*, ఓడరేవు పనుల కుపయోగించు పడవ.

bundle¹, n. మూట, కట్ట, మోపు (ముఖ్యముగా బట్టలమూట, చేతి రుమాలులో కట్టిన చిల్లర వస్తువులు); కట్టెలమోపు, ఇనుపఊచల కట్టు, మొ. సమానాంతరముగా నున్న పీచులు, నరముల సమూహము; 20 నూలు కండెలు.

bundle², v.t. & i. మూటగా కట్టు; ఆదర బాదరగా పోయు; ~ *out, off, away*, (ఒక వ్యక్తిని) తొందరగా లేదా అమర్యాదగా పంపివేయు.

bung¹, n. పీపా బిరడా, ~-*hole*, పీపాను నింపు రంధ్రము.

bung², v.t. పీపాను బిరడాతోమూయు, *eyes* ~*ed up*, దెబ్బవల్ల గాని పుసికట్టుట వలన గాని కండ్లు మూతపడు; (sl.) (రాళ్ళు) విసరు.

bungalow, n. ఒంటి అంతస్తు ఇల్లు, బంగళా (orig. తాత్కాలికముగా కట్టబడినది). ~OID a., బంగళావంటి.

bungle, v.i. & t., & n. గజిబిజి, పొరపాటు, అస్తవ్యస్తము (చేయు); తప్పుచేయు, (పని) సాధించలేకపోవు. ~ER¹ n.

bunion, n. మడమపుండు.

bunk¹, n. మంచె, పడక బల్ల.

bunk², v.i., & n., (sl.). ~, *do a* ~, పారిపోవు, పరారియగు.

***bunk³**, n. (sl.) మోసగాడు, అర్థములేని మాట.

bunker, n., & v.t. ఓడలోని బొగ్గుతొట్టె; (Golf) ఆట ఆడు మైదానములో చిక్కు కలిగించు ఇసుకగొయ్యి; (Mil.) భూగర్భములోని రక్షణస్థానము; (v.t., usu. in p.p.) entangle in ~, (fig.) చిక్కులలో ఇరికించు.

bunkum, -**combe**, n. దగా, పొల్లుమాటలు, నిరర్థకప్రసంగము.

bunnia, n. (Anglo-Ind.). Indian (prop. Hindu) వర్తకుడు, కోమటి.

bunny, n. కుందేలు ముద్దుపేరు; ~-*hug*, ఒక American నృత్యము.

Bunsen('s) a. R. W. *Bunsen* అను జర్మన్ రసాయనిక శాస్త్రజ్ఞుడు (d. 1899) కనిపెట్టిన, (~ *burner, lamp*, ధూమములేనట్లు వెలుగులు వెదజల్లుటకు ఉపయోగించు దీపము); ~ *battery, cell*, ఒకరకపు విద్యుదుత్పాదక ఘటము.

bunt¹, n. చేపలవల, తెరచాప మొదలగు వానిలో గిన్నెవలె లోతుగానుండు భాగము; ~-*line*, తెరచాప త్రాళ్ళలో ఒకటి.

bunt², n. (Also *smut-ball*) గోధుమ తెగులు.

bunt³, v.t. & i., & n. **1.** (Chiefly dial.) తలతోగాని, కొమ్ములతోగాని క్రుమ్ము. **2.** (In baseball) bat ఊపకుండ బంతిని ఆపు. **3.** n. క్రుమ్ముట, (బంతిని) ఆపుట; (in baseball) a ~ed ball, bat ఊపకుండ ఆపిన బంతి, hit made by ~ing, bat ఊపకుండ బంతికి కలిగిన తాకిడి.

bunting¹, n. జీనువాయి జాతి పిట్ట; బూడిద రంగు రొయ్య.

bunting², n. (పీచు రేగిన గుడ్డలతో చేసిన) జెండాలు.

buoy¹, n. నీటిపై తేలుచు అడుగున ప్రమాదకరమైన కొండలు మొదలగునవి కలవని హెచ్చరించు తెప్ప; (also *life*-~), మనుష్యుని నీటిపై తేలిఉండునట్లు చేయునది (తెప్పకొయ్య); also fig. in both senses.

buoy², v.t. **1.** (Usu. with *up*) తేలునట్లు చేయు; నీటిమీదికి లేవనెత్తు; (వ్యక్తిని, ధైర్యమును, మొ. వానిని) నిలుపు, ఉద్ధరించు. **2.** (without *up*, sometimes with *out*), తెప్పలతో సూచించు.

buoyage, n. ప్రమాదస్థల సూచకములైన, లేదా రక్షణనిచ్చు తెప్పలను అందుబాటులో నుంచుట; అట్టి తెప్పల శ్రేణి.

buoyancy, n. ద్రవములోగాని, గాలిలోగాని తేలియుండగల శక్తి, ఉల్లాసవకత; (Hydrost.) ద్రవములో మునిగినప్పుడు కోల్పోవు బరువు; స్థితిస్థాపక శక్తి, (ఉత్సాహము, ధరలు మొ. వానికి సంబంధించి) పుంజుకొను శక్తి.

buoyant, a. తేలెడి, పైకి లేచెడి, తేల్చి ఉంచెడి, ఉల్లాసవకము; ఉల్లాసకరమైన. ~LY² adv.

bur, burr, n. అంట్టింతలవలె అంటుకొను మొక్క; తేలికగా వదిలించుకొనుటకు వీలు గాని వ్యక్తి.

Burberry, n. ~ కంపెనీ తయారుచేసిన నీరంటనీయని బట్ట, ఆ బట్టతో తయారుచేసిన కోటు.

burble, v.i. (కోపముతోనో సవ్వుతోనో) ఉడుకు, మరుగు.

burbot, n. eel వంటి చదునైన తల, గడ్డము గల మంచినీటి చేప.

burden[1], **burthen,** n. బరువు (Lit., or of labour, duty, sorrow, etc.; ~ *of proof,* తా నన్నమాట యథార్థమని ఋజువుచేయు బాధ్యత); తప్పనిసరి ఖర్చు; ఓడ మోయగల భారపు ప్రమాణము; బరువులు మోయుట (ఓడ, జంతువు); (Bibl.) దివ్యవాణి, దుర్విధి; (= obs. senses of BOURDON) పాట యొక్కపల్లవి, బృందగానము, (కవిత, పుస్తకము, ప్రసంగము మొ. వానిలోని) ముఖ్యాంశము.

burden[2], **burthen,** v.t. బరువెత్తు, సరుకు ఎక్కించు, చిక్కులలోపెట్టు.

burdensome, a. భారమైన, ప్రయాసకరమైన. ~NESS n.

burdock, n. ముండ్ల పువ్వులు, వెడల్పైన ఆకులు, గరుకుదనము గల ఒక జాతి మొక్క.

bureau, n. (pl. *-eaux*). ‖ సొరుగులు గల వ్రాతబల్ల, *సొరుగులున్న అల్మైరా; కార్యనిర్వాహకశాఖ; ప్రభుత్వశాఖ.

bureau|cracy, n. శాఖలద్వారా, కేంద్రీకరణముద్వారా పాలన జరుపు ప్రభుత్వవ్యవస్థ; ఉద్యోగివర్గపాలన; ఉద్యోగులు. Allied wds: ~CRAT n., ~cratIC a., crat-ICALLY adv., ~cratISM (2), ~crat-IST (2), nn.

burette, n. ద్రవమాపక నాళిక, ద్రవములను అత్యల్ప ప్రమాణములలో కొలుచుటకు కొలత గుర్తులుగల గాజు గొట్టము.

***burg,** n. (colloq.). పట్టణము, నగరము. [See BOROUGH]

‖ **burgage,** n. ప్రాచీనకాలపు కౌలుపద్ధతి.

burgee, n. నౌకాయానసంఘపు సంకేతము గల త్రిభుజాకారపు జెండా.

burgeon, bourgeon, n., & v.i. మొలక, పిలక, కోరక విన్యాసము; మొలకెత్తు, పిలకవేయు, పెరుగు, (poet., & also in Zool. of GEMMATION).

burgess, n. పూర్తి పౌరత్వపు హక్కులు గల పౌరుడు; (chiefly hist.) శాసనసభలో, ఒక నగరమునకో, విశ్వవిద్యాలయమునకో ప్రతినిధి.

burgh, n. (Sc.). శాసనానుసార మేర్పరచిన Scotland వాసుల నగరము.

burgher, n. నగర పౌరుడు; (S. Afr.) ప్రస్తుత నివాసమెక్కడనున్నను European దేశీయుల వంశ సంజాతుడు.

burglar, దొంగతనము చేయుటకై, రాత్రివేళ ఇంటికి కన్నము వేయువాడు. ~Y[1] n., **burglarIOUS** a., **burglariousLY**[2] adv.

burgle, v.i. & t. చాటుగా ఇంట చొరబడి దొంగిలించు.

burgomaster, n. (Dutch, Flemish, German) పురపాలక సంఘాధ్యక్షుడు.

burgonet, n. (hist.). కండ్లను కప్పు శిరస్త్రాణము; ఉక్కుటోపి.

burgoo, n. (naut. sl.). చిక్కని గంజి, జావ.

burgundy, n. France లోని Burgundy ప్రాంతమున తయారగు (సాధారణముగా ఎర్రగానుండు) ద్రాక్ష సారాయి.

bur(h)el, n. హిమాలయ పర్వత ప్రాంతపు కొండగొర్రె.

burial, n. భూస్థాపనము, ఖననము, (శవమును) పాతిపెట్టుట; ~*-ground,* శ్మశానము; ~*-service,* మతపరమైన అంత్యక్రియలు.

burin, n. రాగిమీద చెక్కుటకు వాడు పనిముట్టు. ~IST(1) n.

burke[1], v.t. (ప్రచారమును, విచారణను) తప్పించుకొను, అణచివేయు; (పుకారును, పుస్తకమును) వ్యాపించనీయకుండ అణచు.

Burke[2], n. (Used for) ~'s Peerage etc. ఇంగ్లండులో రాజశాసనము వలన బిరుదములు పొందిన వ్యక్తుల వంశావళి వివరములు గల పుస్తకము.

burl, n., & v.t. ఉన్నిలోగాని, బట్టలోగాని ఏర్పడు ముడి, గ్రంథి; (vb) clear of ~s, ముడులువిప్పు, చిక్కుతీయు.

burlap, n. ముతక కిత్తనార బట్ట, మోటుగా నున్న కదాతు.

burlesque, a. & n., & v.t. ఎగతాళి చేయుటకుగాని, వినోదమునకుగాని అనుకరించు, అనుకరణము; నిరర్థక శబ్దపుష్టి, కృత్రిమ గాంభీర్యము; వ్యంగ్యరచన; *(vulgar) స్త్రీలు తమ ఉడుపులను ఊడదీయుచు ప్రేక్షకులను కవ్వించుట మొదలైన వివిధాంశములతో కూడిన వినోద ప్రదర్శనము.

Burlington House, n. London లో Royal Academy మొదలైన సంస్థలున్న భవనము.

burl|y, a. దృఢమైన, స్థూలమైన ~INESS n.

Burmese, a. ~-Burma దేశస్థుడు, ఆ దేశపు భాష. **Burman** a. & n.=~.

burn[1], n. (Sc., north., poet.). చిన్న వాగు, ఏరు.

burn[2], v.t. & i. **1.** దహించు, కాల్చు. (~ *away, out,* పూర్తిగా నశించునట్లు కాల్చివేయు; ~ కాల్చి వదలుచుకొను; ~*out,* లోపలనున్న వస్తువులను పూర్తిగా రూపుమాపు; ~ one's *boats,* తిరుగులేని నిర్ణయమునకు వచ్చు); మండు, వెలుగు ~ *up,* వెనువెంటనే మండుటగామారు; ~ *down, low,* ఇంధనము తగ్గుటచే మంట తక్కువయగు. **2.** వెలుగునిచ్చు, వెలుగునిచ్చునట్లు చేయు(దీపము, కొవ్వువత్తి, వాయువు, చమురు, మొ.); ~ *blue* etc., నీలము మొదలగురంగులతో వెలుగు; ~ *candle at both ends,* శక్తిని పొదుపుగా వాడకపోవు; ~ *daylight,* పగటిపూట కృత్రిమపు వెలుగును వాడు; ~ *the midnight oil,* ప్రొద్దుపోవువరకు పనిచేయు. **3.** కాలిచచ్చు, కాల్చిచంపు. **4.** సెగతో (ఇటుకలు, సున్నము, బొగ్గు) తయారుచేయు, గట్టిపరచు. **5.** సెగతో (రంధ్రము మొ.) చేయు (*money ~s hole in pocket,* ఖర్చు పెట్టుటకు ఉబలాటపడు). **6.** మంటవల్లగాని పెద్ద సెగవల్లగాని గాయపడు, గాయము చేయు (~ one's *fingers,* తొందరపాటువల్లగాని అనవసరముగా జోక్యము చేసికొనుట వల్లగాని అవస్థపడు); వంటలో మాడిపోవునట్లు చేయు; చురకపెట్టు, వాతవేయు, (~ *in, into,* గుర్తు మాయకుండ వాతపెట్టు; ద్రావకముతో కాల్చు). **7.** ఎండవల్ల మాడిపోవు, మచ్చలుపడు, వివర్ణమగు. **8.** సెగవంటి మంట అనుభవించు (~*t child dreads fire; ears ~,* ఒకరినిగూర్చి ఎక్కువగా లోకులు మాటలాడుకొనుచున్నప్పుడు; ~, పిల్లల ఆటలోవలె సత్యమును కనుగొను అవకాశము దగ్గరపడు). **9.** ఉద్రేకముచెందు, ఉద్రేకింపజేయు, వెలుగు, ప్రకాశించు, క్రోధముతోనుండు, గాఢముగా వాంఛించు. **10.** (uranium మొదలగు వాని) అణుశక్తి నుపయోగించు. **11.** ~ person *out,* మంటపెట్టి వ్యక్తి వెలుపలికి పోవునట్లు చేయు; ~ *the water,* torchlight సహాయముతో salmon చేపను ఈటెతోగుచ్చు; ~*ing -glass,* సూర్యకిరణములను కేంద్రీకరించి మంట పుట్టించగల భూతద్దము: ~*t almond,* చక్కెర పాకములో వేసిన బాదంపప్పు; ~*t offering,* కాల్చి దైవమునకు సమర్పించు వైవేద్యము, బలి.

burn[3], n. కాలుటవలన శరీరముపై ఏర్పడిన పుండు, మచ్చ.

burner, n. కృదర్థములలో, esp. in comb. as *brick-*~; దీపము మొ. వానిలో వత్తిని మండించు భాగము.

burnet, n. గోధుమరంగు పూలుపూయు మొక్కలజాతి.

burning, a. కృదర్థములలో; also; గాఢమైన (~ వాంఛ), దారుణమైన (~ అవమానము); తీవ్రముగా చర్చించబడు, ఆవేశము కలిగించు (~ సమస్య). ~ *scent* (in hunting), బలమైన వాసన.

burnish, v.t. & i. రాపిడిచే మెరుగుపెట్టు; (with *well* etc.) మెరుగెక్కు. ~ER[1](2) n.

burnous(e), n. అరబ్బీయులు, వాయవ్య ఆఫ్రికాకు చెందిన మహమ్మదీయులు, స్త్రీలు తలపైనను, భుజముల మీదను కప్పుకొను వస్త్రము.

burp, n., & v. (sl.). త్రేన్పు, త్రేపు.

burr[1], n. 1. చంద్రునకు, నక్షత్రమునకు చుట్టు కనిపించు కాంతి మండలము, పరివేషము. 2. కోయబడిన కాగితమునకు, లోహమునకు గరుకుగా ఉండు అంచు (~*-drill*, దంతవైద్యుని పరికరము). 3. ధాన్యమును పిండి చేయుటకు వాడు వాలుకాశిల, పదును పెట్టు రాయి, సున్నపురాయి కెగలు. 4. Northumberland లో వలె *r* అను అక్షరమును పరుషముగా ఉచ్చరించుట; ఒక విధమైన చప్పుడు.

burr[2], v.t. & i. French భాషలోని *r* అను అక్షరపు ఉచ్చారణవలెను, Northumberland నివాసులు *r* ఉచ్చరించునట్లును ఉచ్చరించు; అస్పష్టమైన ఉచ్చారణతో మాటలాడు.

***burro,** n. (colloq.). మోతకు ఉపయోగించు చిన్నగాడిద.

burrow, n., & v.i. & t. నక్కలు, కుందేళ్ళు మొదలైన వానివలె భూమిలో కన్నము చేయుట, కన్నములో నివసించుట; త్రవ్వుట వల్ల (రంధ్రము, తనకు దారి) చేయు; కనుమరుగగు; (fig.) రహస్యములు మొదలగు వానిని పరిశోధించు. ~ER[1] n.

burs|a, n. (pl. ~*ae*, ~*as*). (anat., zool.). రాపిడిని తగ్గించుట కేర్పడిన సంచి, తిత్తి సంచి వంటి అంగము. ~AL a.

bursar, n. (ముఖ్యముగా కళాశాలయొక్క) కోశాధికారి; (ముఖ్యముగా Scotland లోని విశ్వవిద్యాలయములో గాని, పాఠశాలలో గాని) నిర్ణీతమైన ధనమును ఉపకార వేతనముగా పొందు విద్యార్థి. ~Y[1] n.

bursarial, a. bursar కు, bursary కి సంబంధించిన.

burst[1], v.t. & i. 1. పగులు, బ్రద్దలగు, పగులగొట్టు, వేరుచేయు; (exaggeratively, అధికముగా భుజించుట వలన గాని, భావావేశము వల్ల గాని పగులునట్లగు, *heart* ~*s*, హృదయము బ్రద్దలగు). 2. నిర్గమించు, బయటకు దారి చేసికొని పోవు; హఠాత్తుగా గాని బలవంతముగా గాని తన భావములను ప్రకటించు (*river* ~*s banks*, నది గట్లు త్రెంచుకొని పారుట; ~ *in*, గదిలోనికివచ్చు, అంతరాయము కలిగించు; ~ *out*, భావోద్రేకముచే కేకవేయు; ~ *into tears*, కన్నీరు కార్చుట కారంభించు, ~*out laughing*, నవ్వుటకు మొదలుపెట్టు. 3. తెరచు, విచ్చు, బలాత్కారముతో తెరువబడు (కురుపు, మొగ్గ, మేఘము, ~; ~*door*, *door* ~*s*, *in* or *open*, తలుపును తెరచు, తలుపు తెరచుకొను). 4. నింపు, పొంగిపోవునంతగా నింపు (*grain —s granary*, *granary*~*ing*, ధాన్యముతో గాదె బ్రద్దలగునట్లుండుట); ~*with joy, envy, pride, a secret*, సంతోషముతో పొంగిపోవు, అసూయతో పగులు, గర్వముతో మిడిసి పడు, రహస్యముతో తబ్బిబ్బగు. 5. (సూర్యుడు, యుద్ధము, రోగము) హఠాత్తుగా తలయెత్తు, దృగ్గోచరమగు; శరీరములోని ఒక భాగము (రక్తనాళము, గుండె) బ్రద్దలగు; ~*up*, ప్రేలు, పూర్తిగా చితికిపోవు. (colloq., & often spelt *bust up*); *go bust* (colloq.), దివాళా తీయు.

burst[2], n. చీలిక, పగులు; ~*up* (often *bust* - colloq.); చితికిపోవుట, పడిపోవుట; హఠాత్తుగా వెలువడుట, ప్రేలుడు, (గొట్టములోనుండి వేగముగా) చిమ్ముట; అగకుండ దాట్లువేసి పరుగెత్తుట; తెంపులేకుండ మద్యము త్రాగుట.

burthen. See BURDEN.

burton, n. తేలికగానుండి చేతబట్టుట కనుకూలమైన జంటకప్పీలు గల పరికరము.

bury, v.t. (శవమును) భూమిలో, గోరిలో పాతిపెట్టు, సముద్రములో జారవిడుచు; (of relatives) *to have buried*, కోల్పోవు; భూమిలో పాతిపెట్టు, (~*alive*, సజీవసమాధి చేయు; ~*the hatchet*, జగడము మాను); ఎక్కడనో పెట్టివేయు, మరచిపోవు; (chiefly refl. & pass.) విస్మృతమగునట్లు చేయు; (నిధి మొ. వానిని) భూగర్భమున దాచు, ముంచు; (ముఖమును చేతులతోను, చేతులను జేబులలోను) కనిపించకుండ చేయు; (p.p.) మునిగిపోవు, ~*ing-ground*, *-place*, శ్మశానము, గోరీల దొడ్డి.

bus, n. (pl. ~*es*), & v.i. 1. ప్రయాణికులకై ఏర్పడిన మోటారు శకటము; (sl.) విమానము, మోటారుకారు, మోటారు సైకిలు; *miss the* ~, అవకాశమును కోల్పోవు, ఒప్పుకొన్న పనిలో విఫలమగు; ~ *driver*, ~ *man*, ప్రయాణికుల బస్సు నడుపు వ్యక్తి (~ *man's holidy*, ఉద్యోగములో చేయు పనినే విరామవేళలో కూడ చేయుట). 2. v.i. బస్సులో వెళ్ళుట.

|| **busby,** n. అశ్విక దళము ధరించు పొడుగైన బొచ్చు టోపి.

bush[1], n. పొద, తుప్ప; ప్రాచీనకాలమున ద్రాక్షసారాయి వర్తకుని సంకేతముగా వ్రేలాడదీసిన ivy గుత్తి; దట్టముగా పెరిగిన శిరోజములు, మీసములు మొదలైనవి; అడవి ప్రదేశము, సాగుచేయని ప్రాంతము (ముఖ్యముగా ప్రజలు పూర్తిగా ఆక్రమించుకొనని దేశములో); *take to the bush*, దారిలో కొట్టి దోచుకొను దొంగయగు; BEAT[1] *about the bush*, సూటిగా చెప్పకుండుట; పక్షుల, జంతువుల, చెట్ల పేర్లలో ~ అను భాగము; ~*-fighter*, *-ing*, పొదలచాటున దాగి పోరాడు (వ్యక్తి), గెరిల్లా యుద్ధము; ~*-harrow*, పచ్చిగడ్డితోనున్న భూమిని చదును చేయుటకుగాని, విత్తులు చల్లుటకుగాని కమ్ముల నడుమ కొమ్మలను అమర్చి చట్రముగల వ్యవసాయపు పనిముట్టు, నొల్ల, (vb) నొల్లతో భూమిని చదునుచేయు; ~*man*, South Africa లోని ఒక ఆదిమ జాతి, Australian వనప్రాంతమునందు నివసించువాడు, అక్కడి వ్యవసాయదారుడు లేదా ప్రయాణికుడు. bushmanSHIP(3) n.; ~*-ranger*, Australia లోని వనప్రాంతమున దారిలో దోచుకొను దొంగ (మొదట చెరసాలనుండి తప్పించుకొని పారిపోయిన ఖైదీ); ~*-rope*, ఉష్ణమండలములో చెట్లను కూడగట్టునట్లుల్లు అడవి ద్రాక్షతీగె; ~*-telegraph*, వార్త, పుకారు మొదలైనవి శీఘ్రముగా వ్యాపించుట.

bush[2], v.t. పరుల ఆక్రమణను నిరోధించుటకై భూమిపై పొదలను పెంచు; bush-harrow అను వ్యవసాయ పరికరముతో భూమిని చదునుచేయు.

bush[3], n., & v.t. ఇరుసు రంధ్రపు పొన్ను, రంధ్రము చేయబడిన బిరడా; (vb) అట్టి

పొన్నును సమకూర్చు.

bushel, n. ధాన్యము, పండ్లు మొ. వానిని కొలుచుటకు (8 గాలన్ల) కొలపాత్ర (*not hide* one's *light* or *candle under a bushel*, తన ప్రవర్తనచే ఇతరులకు లక్ష్యప్రాయముగు; *measure other's corn by* one's *own* ~, తన అభిప్రాయములను ప్రమాణముగా తీసుకొని వాని ననుసరించి ఇతరుల మంచి చెడుగు లను నిర్ణయించు. ~FUL(2) n.

Bushido, n. నీతి, పౌరుషమునకు సంబంధించి జపాన్ దేశపు సైనికుల నియమావళి.

bushveld, n. పొదలతో నిండిన బీడు; Transvaal లోని పల్లపుభూమి.

bush|y, a. పొదలతో నిండిన; దట్టముగా పెరిగిన. ~INESS n.

business, n. 1. పనిలో మగ్నమై యుండుట (orig. sense, now obs., see BUSYNESS). 2. పని, విధి, కర్తవ్యము, కార్యక్షేత్రము, (*make it* one's ~ *to*, (ఒక పని చేయుటకు) పూనుకొను; వచ్చుటకు కారణము (*what is your* ~ ?, ఏమి పనిమీద వచ్చితివి?). 3. వృత్తి, ఉద్యోగము, వ్యాపారము, ముఖ్యమైన పని (*means* ~, చిత్తశుద్ధితో నున్న;) *on* ~, స్పష్టమైన లక్ష్యముతో; ~ *as usual*, ఆటంకము కలిగించు పరిస్థితులు ఏర్పడినను యథావిధిగా పని కొనసాగును; ~ *end*, (పనిముట్టు, ఆయుధము మొ.వాని) పనిచేయు భాగము; ~*hours*, *hours of* ~, దుకాణములు, కార్యాలయములు మొదలగునవి పనిచేయు కాలము. 4. గమనించవలసిన అంశము, సభాకార్యక్రమ వివరణ పట్టిక (*the* ~ *of the day, meeting*, etc.); వ్యక్తులతో, విషయములతో వ్యవహరించుట (~ *man*, ఈ పనులుచేయు వ్యక్తి; *man of* ~, ప్రతినిధి, ముక్త్యారు). 5. కష్టమైన వ్యవహారము (*what a* ~ *it is!*, అది ఎంతటి కష్టమైన పనియో!, *make a great* ~ *of it*, ఆ పనికి చాల ప్రాముఖ్యమిచ్చు. 6. తనకు తాను జోక్యము చేసికొనదగ్గ, తనకుప్రమేయము న్న విషయము, (*mind your own, go about your, send about his*, ~, తనకు ప్రమేయములేని పనిలో జోక్యము చేసికొనవద్దని మందలించు; *has no* ~ *to*, అధికారము లేకుండుట). 7. (Contempt.) తంత్రము, యంత్రము, క్రమము, జోక్యము, సంఘటనలు జరిగిన క్రమము (*sick of the whole* ~; *a lath -&- plaster* ~). 8. (Theatr.) ఆంగికాభినయము, మాటలులేకుండా నటులు చేయు అభినయము. 9. కొనుటయు, అమ్ముటయును, బేరము (*doing a great* ~, పెద్ద ఎత్తున వ్యాపారము చేయుట; *good stroke of* ~, అచ్చివచ్చిన వ్యాపారము; ~*man*, వర్తకుడు). 10. వ్యాపారసంస్థ, కొట్టు.

business-like, a. క్రమపద్ధతిలో, వ్యవహార దృష్టిగల, సకాలములో, కట్టుదిట్టముగ నున్న.

busk, n. స్త్రీలు వక్షముపై ధరించు ఉడుపు ముందుభాగము ముడుతలు పడకుండుటకై అమర్చు పట్టీ.

busker, n. సంచార గాయకుడు, లేదా నటుడు.

buskin, n. మోకాళ్ళవరకు వచ్చు బూటు (పాదరక్ష); ప్రాచీన కాలమున విషాదాంత నాటకము నందభినయించుచున్న నటుడు పొడగరిగా కనిపించుటకై ధరించు ఎత్తు మడమల పాదరక్ష; కరుణరస పూరితము, విషాదాంత నాటకము, (see SOCK; *put on the* ~, విషాదాంత నాటకము వ్రాయు, అట్టి నాటకములో నటించు). ~ED² a.

buss, n., & v.t., (arch.). ముద్దు పెట్టుకొను.

bust¹, n. ఒక వ్యక్తి యొక్క తల, భుజములు, రొమ్ముమాత్రమున్న ప్రతిమ; (ముఖ్యముగా స్త్రీయొక్క) రొమ్ము.

bust². See BURST ¹,². **bustER¹** (1, 2) n. (sl.), freq, in comb., as BLOCK¹-, BRONCO-, TANK-, ~*er*.

bustard, n. వేగముగా పరుగెత్తు బట్టమేక యను పక్షిజాతి.

bustle¹, v.i. & t. సందడిగా తిరుగు, పనిచేయుచున్నట్లు కనిపించు, తొందరగా కదలుచుండు; (ఇతరులను) తొందరపెట్టు, చురుకుగా పని చేయించు.

bustle², n. సందడి, ఆడావిడి.

bustle³, n. స్త్రీల అంగా వెనుకభాగపు పైన ఉబ్బినట్లు కనిపించుటకు అమర్చిన దిండు లేదా చట్రము.

busy¹, a. & n. 1. పనిలో మగ్నమైన, ఏకాగ్రబుద్ధితో పనిచేయుచున్న, (~ *in, with, at*); (of telephone line) ఖాళీగాలేని; విశ్రాంతి తీసికొనని, సదా పనిలోనుండు, కదలుచుండు, (~ *as a bee*, ఏమాత్రము విరామము లేకుండ పనిచేయు); ఆర్భాటము చేయు, జోక్యము చేసికొను, రహస్యములు తెలిసికొనుటకు యత్నించుచుండు, కీడొనరించు, ~ *idle(ness)*, క్షుద్రమైన వ్యవహారములలో తన శక్తిని వ్యయముచేయు; ~-*body*, ఇతరుల వ్యవహారములలో జోక్యము చేసికొను వాడు, కుతంత్రములు పన్నువాడు; busiLY² adv. 2. n. (sl.). అపరాధ పరిశోధకుడు.

busy², v.t. నిమగ్నమై యుండు (esp. one-*self*, one's *hands, eyes*, etc.), పనిలో నిమగ్నముచేసియుంచు (*with, in, at, about*, or with, *-ing* or abs.).

busyness, n. కార్యమగ్నత.

but¹, conj. etc. 1. కేవలము, మాత్రము, (*she is* ~ *a child*, ఆమె కేవలము పసిపిల్ల, *I can* ~ *do it*, నేనుదానిని కేవలము చేయగలను). 2. తప్ప, కాక (*they are all wrong* ~ *he, him*), అతడు తప్ప వారందరును పొరబడిరి; *what can he do* ~ *die*, అతడు చచ్చుటకాక మరి యేమి చేయగలడు?). 3. గత్యంతరము లేమి (*he cannot* ~ *do it*, అతడు చేసితీరవలెను, గత్యంతరములేదు). 4. కాని, ఐనను. (*it is hot, no doubt, but then the heat is dry* (చాల ఎండగానున్నది కాని ఎండలో తేమ లేదు). 5. కాకుండ, లేకుండ, without the result etc., that. 6. Rather than so-&-so shall prove untrue. 7. To say (that) not. 8. (After neg.) that (*I don't deny, doubt,* ~ *that*). 9. అందునకు భిన్నముగా, అయినప్పటికిని.

but², n., & v.t. అభ్యంతరము, అడ్డు; (vb.) అడ్డు చెప్పు.

butadiene, n. (chem.). కృత్రిమమైన రబ్బరు తయారు చేయుటలో ఉపయోగించు ఒక వాయుపదార్థము.

butane, n. (chem.). methane వర్గపు ఉదకర్బనము.

butcher¹, n. కసాయివాడు, ఆహారనిమిత్తము గొడ్లను చంపువాడు, మాంసమును అమ్మువాడు (*the* ~, *the baker, the candle-stick-maker*, అన్నివృత్తులవారు); మనుష్యులను అనవసరముగా గాని నిర్దాక్షిణ్యముగా గాని చంపించు న్యాయాధికారి, సేనాధిపతి మొ. వారు; ఒకజాతి కీటకము, salmon-fly; ~-*bird*, ఒకజాతి పక్షి; ~'*s-broom*, ఒక జాతి మొక్క; ~'*s-meat*, పెంపుడుపశువు లయు, వేట వలనిదియు, నిలువమాంసమును కాని మాంసము.

butcher², v.t. (మనుష్యులను) బుద్ధిపూర్వ

కముగా గాని, క్రూరముగా గాని చంపు; సరిగా చదువక గాని, సవరించక గాని పాడు చేయు, నిర్దాక్షిణ్యమైన విమర్శతో హాని కలిగించు.

butcherly, a. కసాయివానికి తగిన, కటికవాని వంటి, మోటైన, పాశవికమైన, రక్తసిక్తమైన.

butchery, n. హింసాకాండ జరిగిన చోటు; (attrib.) కసాయివాని వృత్తి; నిర్హేతుకమైన, లేదా క్రూరతమైన జనహత్య.

butler, n. మద్యపానీయములు, భోజనము వడ్డించు పళ్ళెరములు అధీనములో నున్న సేవకుడు, ప్రధాన సేవకుడు.

butt^1, n. (108-140 గ్యాలన్లు) సారాయి పీపా; ఏ పీపా యైనను.

butt^2, n. పిడి (ముఖ్యముగా పనిముట్టు లేదా ఆయుధమున కుండునది); దిట్టు మొదలు; ~ or ~*-end*, అవశేషము (~*-end* = మొండి కొన); ఆకు కాడ యొక్క ఆధారము; కొన్ని జాతులకు చెందిన చేపలు; చదరముగా కత్తిరింపబడిన వీపు, పార్శ్వముల మీది తోలు, చాల దళసరి చర్మము; ఒక పలక చదరపు అంచు ఆ మాదిరిగా నున్న వేరొక పలక చదరపు అంచును కలియుట.

butt^3, n. (తుపాకి కాల్పు) లక్ష్యమునకు వెనుక నుండు గుట్ట; రాతిగోడతోగాని, పచ్చి గడ్డితో గాని కనిపించకుండ చేసినట్టి పక్షులను వేటాడు వ్యక్తి నిలుచు స్థానము; (pl.) తుపాకిగుండ్లు తగులు ప్రాంతము; గురి; ధ్యేయము, లక్ష్యము; (పరిహాసము మొదలగువానికి) లక్ష్యము; పరిహాసించుటకు, విసిగించి, వేధించుటకు ఆస్కారమైన వ్యక్తి.

butt^4, v.i. & t., & n. తలతో త్రోయు, కుమ్ము (~ *in*, జోక్యము చేసికొను); చివళ్ళను కలుపు; (కలప మొ. వానిని) గోడ కాన్చి నిలబెట్టు, అట్లు ఆనియుండు.

***butte**, n. ఒక్కటిగా నున్న నిటారు కొండ.

butter, n. వెన్న (*look as if ~ would not melt in mouth*, శాంతముగా కనిపించు; *melted ~*, వెన్న, పిండి మొదలైన వానితో చేసిన వ్యంజనము); వెన్నవలె కనిపించు పదార్థములు (~ *of almonds*, బాదము వెన్న); అతిశయముగా పొగడుట; (~*-&-eggs*, పువ్వులో రెండువైపుల పసుపుపచ్చగా నుండు మొక్క జాతులు); ~*-bean*, ఒక జాతి చిక్కుడు; ~*-boat*, వ్యంజనపు గిన్నె, ~*-knife*, వెన్న పూయుటకు వాడు మొండి కత్తి; ~*-scotch*, ఒకరకము చాకొలేటు; ~*bur*, మృదువైన పెద్ద ఆకులు గల ఒక జాతి మొక్క; ~*cup*, పసుపుపచ్చ పువ్వులు పూయు మొక్కల రకములు; ~*-fingers*, ~*-fingered*, వస్తువులు పట్టులేక జారిపోవు నాజూకైన వ్రేళ్ళు, (ముఖ్యముగా cricket ఆటలో catch) పట్టుకొనలేని (వ్యక్తి); ~*-milk*, మజ్జిగ; || ~ *muslin*, (వెన్నపై కప్పుటకు ప్రధానముగా ఉపయోగించు సన్నని బట్ట); ~*-nut*, North America లో నూనెతో నిండిన కాయ (-tree, ఆ కాయలు కాయు చెట్టు); ~*-print*, వెన్నపై గుర్తువేయుటకు వాడు చెక్క ముద్ర; ~*wort*, ఊదారంగు పూలచెట్టు. ~Y^2 a., ~iNESS n.

butter^2, v.t. వెన్నపూయు, వెన్నతో వండు (*fine words ~ no parsnips*, శుష్కప్రియముల వలన ప్రయోజనమేమియు నుండదు); for other phrases see BREAD; (also ~ *up*), ముఖస్తుతి చేయు.

|| **butterbump**, n. = BITTERN.

butterfly, n. & a. సీతాకోకచిలుక; చంచలమైన లేదా డాంబికమైన (వ్యక్తి), అలక్ష్యముగా ప్రవర్తించువాడు; ~*-nut*, *-screw*, వ్రేళ్ళతో త్రిప్పుటకు వీలుగా రెక్కలున్న మరసీల; BREAK^1~ *on wheel*, శక్తిని వ్యర్థము చేయు; (colloq.) *butterflies in the stomach* or *tummy*, ఉదరములో నాడీ దౌర్బల్యము.

butterine, n. పాలు, నూనె కలిపి తయారు చేసిన కృత్రిమ నవనీతము.

butteris, n. లాడాలవాడు డెక్కలు చెక్కుట కుపయోగించు పనిముట్టు.

buttery, n. కళాశాలలు మున్నగువానిలో రొట్టెలు, వెన్న, మద్యము మొ. వానిని నిలువయుంచు చోటు; ~*-hatch*, ఆహార పదార్థములను మీదినుంచి అందించుటకు వీలుగా సగము వరకే ఉండు తలుపు.

buttock^1, n. పిరుదు (usu. in pl.); కుస్తీలో ఒడుపు; ~*-steak*, పృష్ఠభాగపు మాంసము.

buttock^2, v.t. పిరుదుతో త్రోయు.

button^1, n. గుండీ (*boy in ~s*, నౌకరు కుర్రవాడు, *take by the ~*, నిర్బంధించు); మొగ్గ; విచ్చుకొనని పుట్టగొడుగు; చెట్ల పేళ్ళలో, as BACHELOR'*s* ~; గుబ్బ, మీట, పట్టు; తలుపు గడ; ఆకృతిలో చిన్నదైన గుండ్రని వస్తువు, దేహము; దెబ్బ తగులకుండను అలంకారమునకును foil చివర అమర్చిన గుబ్బ; || ~*-boot*, గుండీలతో బిగించు బూటు; ~*hole*, గుండీ కాజా, (fig.) చిన్న నోరు, ||కాజాలో ధరించు పువ్వు(లు), (vb) గుండీ కాజాలు చేయు, కోటు గుండీతో (వ్యక్తిని) పట్టుకొను, (వినుట కిష్టము లేని శ్రోతను) బలవంతముగా ఆపు, **buttonholER**^{1} n., ~*hook*, గుండీని సరియైన స్థానములోనికి లాగు కొక్కెము; ~*-stick*, గుండీలకు మెరుగుపెట్టు పరికరము. (-)~ED^2, ~-LESS, aa., ~lessNESS n.

button^2, v.t. & i. గుండీలను సమకూర్చు; గుండీలతో బిగించు (often *up*); (వ్యక్తినిగాని తన వెంట మోసికొనిపోవు వస్తువును గాని) గుండీలున్న ఉడుపులో మూయు (usu. *up*).

buttons, n. ప్రత్యేకపు దుస్తులు ధరించు సేవకుడు.

buttony, a. చాలా గుండీలు గల.

buttress, n., & v.t. దన్నుగోడ, ఆనుగోడ (FLYING ~); ఆను (lit. & fig.); కొండలో దన్నుగోడవలె ముందునకు పొడుచుకొని వచ్చిన భాగము; (vb) (lit. & fig. often with *up*) అండగోడతో తోడ్పాటు నిచ్చు, వాదము మొ. వానితో ఆదుకొను.

butty, n. (Colloq.) సహచరుడు, మిత్రుడు; (Mining) గని యజమానికి, కార్మికులకు మధ్యవర్తి; ~*-gang*, ఒక పెద్ద పనిలో కొంత భాగము చేయుట కొప్పుకొని, లాభమును సమానముగా పంచుకొను మనుష్యుల కూటమి.

butyr-, butyro-, st. & comb. form of technical words as *butyr*ACEOUS, *butyr*IC, *butyroacetic*; వెన్నకు సంబంధించిన (ముఖ్యముగా రసాయనిక దృష్ట్యా).

buxom, a. బొద్దుగానున్న, సొగసైన. ~NESS.

buy, v.t. & n. 1. కొను, ధర (సాధారణముగా డబ్బు) ఇచ్చి పొందు; గడించుటకు సేవచేయు (*money cannot ~*, డబ్బుతో కొనుటకు సాధ్యముకాదు); ఏదో త్యాగము ద్వారా పొందు (*dearly bought*, అతి ప్రయాసతో గడించినది); (వ్యక్తిని) లంచము మొ. వానితో లోబరచుకొను; *I'll ~ it* (sl.), నావల్ల కాదు, నాకు తెలియదు (ప్రశ్నకో ప్రహేళికకో సమాధానముగా); ~ *in*, వాటాకొను, వేలము పాటలో చివర పాడిన సొమ్ముకంటె ఎక్కువ మొత్తము చెప్పి వేలమునాపు; ~ *into*, వాటాలు కొను; ~ *off*, డబ్బిచ్చి వదిలించుకొను, ~ *out*, ఒక వ్యక్తికి డబ్బిచ్చి వదలివేసో, ఆస్తినో

వదలుకొనునట్లుచేయు; ~ *over*, అంచ మిచ్చు; ~ *up*, విలయినంత ఎక్కువ కొను, ఖరీదునకు కొని (మరియొక సంస్థ మొ. వానిని) విలీనము చేసికొను; ~ *a pig in a poke*, అనాలోచితముగా మాటఇచ్చు; ~-ABLE a., ~ER[1] n. (ముఖ్యముగా పెద్ద దుకాణము మొ. వానికి కావలసిన సరకును కొనువాడు); (~ *ers' market*, వస్తువులు సమృద్ధిగా నుండి ధరలు తక్కువగా నుండు టచే కొనువారికి అనుకూలమైన విపణి). **2.** n. క్రయము (*a good* ~, లాభసాటి బేరము).

buz(z)[1], int. = ప్రాతబడిన వార్త!

buzz[2], v.i. & t. ఝుంకారముచేయు; ధ్వని సంకేతములుచేయు; విసుగు పుట్టించునట్లు తుమ్మెదవలె (ఒక వ్యక్తి) చుట్టు పరిభ్ర మించు; (sl.) శీఘ్రముగా నిష్క్రమించు; గందరగోళముచేయు; (పుకారులు మొ. వానిని) వ్యాపింపజేయు; ఏక కంఠముతో ఉచ్చరించు (~ *applause*, మెప్పును ఏక కంఠముతో ప్రకటించు); గట్టిగా విసరు; (విమానమునకు) చాలా దగ్గరగా ఎగిరి ఆటంకపరచు.

buzz[3], n. తుమ్మెద ఝుంకారము మొదలైనవి; మనుష్యుల మాటల ధ్వని, రొద, కదలిక, సంచలనము; *గుంజని రంపము.

buzz[4], n. ఒకరకపు పురుగు, దానివంటిదే చేపలకు ఎరగా వాడు మరియొక పురుగు.

||**buzz[5]**, v.t. ద్రాక్ష సారాయి సీసాను పూర్తిగా త్రాగివేయు.

buzzard, n. డేగజాతి పక్షి (*bald* ~ or osprey, *honey* ~, *moor* ~, etc. వివిధ జాతులు).

buzzer, n. కర్మాగారములలో; ముఖ్యముగా ఆవిరితో ధ్వనింపజేయు ఈల, విద్యుచ్ఛక్తి తోడ్పాటుతో ధ్వనిసంకేతములను పంపుట కుపయోగించు యంత్రము, (army sl.) ధ్వని సంకేతములను పంపు ఉద్యోగి.

bwana, n. (Africa). యజమాని, దొర.

by[1], prep. & adv. **1.** prep. దగ్గర, ప్రక్కగా, postal district లో, వ్యక్తి అధీనములో, ప్రాంతములో, క్షేమముగా మొగ్గియుండు (*Bromley-by-Bow*, Bow ప్రక్కన ఉన్న Bromley గ్రామము; *come here by me*, నాకు దగ్గరగా ఇటు రమ్ము; *stand by*, విశ్వాసముతో అండగా నిలిచి యుండు, తోడ్పడు; *abide by*, లోబడి యుండు, పాటించు; *come by*, పొందు; *by oneself*, ఒంటరిగా, ఇతరుల తోడ్పాటు లేకయే; *North by East*, ఉత్తరమునకు, ఉత్తరపూర్వోత్తరమునకు నడుమ; *by the head, stern*, ఓడ ముందుభాగము గాని, వెనుకభాగము గాని ఎక్కువ లోతైన జల మధ్యమున నుండుట; *by land and sea*, భూమిమీదను, సముద్రముమీదను). **2.** ద్వారా, వెంబడి, వెంట, గుండా (*by nearest road* అన్నిటికంటె దగ్గరిదారి వెంట; *by the way*, పోవుచుండగా, ప్రధానాంశము నడుమ అన్య ప్రసంగము చేర్చునప్పుడు వాడు పలుకుబడి; so *by the by*, అది అటులుండగా, అప్రస్తుత విషయమును మాటలలో ప్రారంభించునప్పుడు వాడు పలుకుబడి). **3.** వేళ, లో, కు, (*by day*, పగటివేళ). **4.** వలన, మూలమున, తో, (*by oneself*, ఇతరుల ప్రేరణ, తోడ్పాటు లేకుండ, *know by* HEART, కంఠస్థముగా వచ్చు; *multiply by*, తో హెచ్చించు; *lead by the hand*, చేతితో పట్టుకొని ముందునకు నడిపించు; *set by the ears*, జగడమునకు పురికొల్పు; *be known by the name of —*, —అను పేరుతో అందరికి తెలిసిన; *travel by rail*, రైలుబండిమీద—దానిద్వారా—ప్రయాణము చేయు; *live by bread*, రొట్టె తిని బ్రదుకు). **5.** అప్పటికి, అంతకంటె ఆలస్యము కాకుండా (*by now*, ఇప్పటికి; *by next week*, వచ్చేవారమునాటికి; *by rote*, కంఠస్థముగా; *take warning by*, వల్ల హెచ్చరిక పొందు; *by your leave*, మీ అనుమతితో, *judge by appearances*, పై చూపులను బట్టి యోగ్యతను నిర్ణయించు). **6.** క్రమముగా, క్రమేణ, (*by degrees*, క్రమక్రమముగా; *by hundreds*, వందలకొలది; *man by man*, మనిషి తరువాత మనిషిగా). **7.** అంతవరకు (*missed by a foot*, ఒక్క అడుగులో తప్పిపోవు). **8.** సంబంధించి, (*do* one's *duty by the country*, దేశమునకు సంబంధించిన తన విధిని నిర్వర్తించు). **9.** సంపూర్ణ విశ్వాసమును ప్రకటించు (*by God*, దేవుని సాక్షిగా చెప్పుట; *swear by vegetarianism*, శాకాహారమే శ్రేష్ఠమను సిద్ధాంతముపై పూర్తివిశ్వాసమును ప్రకటించు). **10.** adv. దగ్గర (*stand by*, ఊరక చెంతనుండు, also పనికి సంసిద్ధమై యుండు, esp. Naut.). **11.** ప్రక్కన, నిలువలో (*put by, lay by*, ప్రక్కన పెట్టు, వేసి యుంచు, నిలువచేయు). **12.** గతము (*all that is gone by*, అదియంతయు గడచి పోయినది). **13.** ~ & *large*, మొత్తముమీద.

by[2], bye, a. అప్రధానము, అనుషంగికము, రహస్యము, (*by(e) road*, ప్రక్కదారి, *the by(e) effects*, అనుషంగిక ఫలములు); ~-ELECTION, ఉపఎన్నిక.

by[3], n. = BYE (-*e* usual exc. in *by the by*).

by-, the prep., adv. or adj. BY in composition.

by and by, adv. & n. త్వరలోనే, ఎక్కువ సేపు కాకముందే; (n.) భవిష్యత్తు.

by-blow, n. ప్రక్కదెబ్బ; అక్రమసంతానము.

bye, n. అప్రధానమైనది (*by the by or bye*, అన్నట్లు, అది అటుండగా); (Cricket) batsman ను, wicketkeeper ను బంతి దాటి పోవుటవలన లభించు పరుగు, *leg*-~, batsman ను తాకుట వలన లభించు పరుగు; (Golf) పందెముపై తీర్పు నిర్ణయమైన తరువాత మిగిలిన రంధ్రము(లు), వానితో క్రొత్త ఆట ప్రారంభమగును; (పోటీదారులను జతలుగా విడదీయు ఆటలలో) మిగిలిన వ్యక్తి, odd man, అట్టి ఆటగాడుగా ఉండుట.

bye-bye[1], n. (పసిబిడ్డలతో పలుకు భాషలో) నిద్ర, పరుండు పక్క.

bye-bye[2], int. = ఒక వ్యక్తినుండి సెలవు తీసికొనునప్పు డనుమాట, సెలవు!

by-end, n. అవాంతర ప్రయోజనము, లేదా రహస్యప్రయోజనము.

by-gone, a. & n. గడచిన, గతించిన; ప్రాచీనమైన; (pl. n.) గతము, గతమున చేసిన నేరములు (*let* ~*s be* ~*s*, గతమును మరచి పోయి క్షమించగోరుట).

by-lane, n. See BY-.

by-law, bye-law, n. (ఒక పట్టణము లేదా సంస్థ యొక్క పరిపాలక సంఘము చేసిన) నియమము, నిబంధన.

by-name, n. వాడుకపేరు, మారుపేరు; ముద్దు పేరు.

bypass, n., & v. t. **1.** ప్రధాన వాయుధారను అవసరము కలిగినప్పుడు వెలిగించుటకు వీలుగా సదా మండుచుండు అప్రధాన వాయుధార. **2.** పట్టణము చుట్టు వ్యాపించియుండి పట్టణ మధ్యమున శకటముల సంచారపు రద్దీని తగ్గించుట కనువైన ప్రక్కదారి, చుట్టుదారి. **3.** v.t. అట్టి దారిని సమకూర్చు, (పట్టణము) చుట్టు తిరిగిపోవు; also fig.

bypast, a. గతించిన.

bypath, n. సమ్మర్దములేని ప్రక్కదారి (lit. & fig. as *~s of history*, చరిత్రలో ముఖ్య ఘట్టములు కాని అంశములు).

byplay, n. ప్రాసంగిక ఘటన; ముఖ్యముగా రంగస్థలముపై అప్రధాన పాత్రల మూకాభినయము.

by-product, n. అవాంతర ఫలితము, ఉపోత్పత్తి, ఒక వస్తువు నుత్పత్తి చేయుచుండగా ఏర్పడు మరియొక వస్తువు

byre, n. గోశాల.

by-road, n. ఎక్కువ వాడుకలేని వీధి.

byss|us, n. అవిసెనార, ఆ నారవస్త్రము; రాతి బండలకు ప్రాచి అంటుకొనునట్లుచేయు తంతువులు. ~ACEOUS, ~AL, ~IFEROUS, ~INE^2, ~OID aa.

bystander, n. ప్రేక్షకుడు.

bystreet, n. ప్రధాన మార్గమునకు దూరముగా నున్న వీధి.

by-way, n. ఇతర వీధులనుండి వేరుపడియున్న, సమ్మర్దములేని, బాట; అడ్డుదారి; ప్రసిద్ధము కాని విజ్ఞాన విభాగము.

byword, n. సామెత; (సాధారణముగా) చెడ్డ లక్షణమునకు లక్ష్యభూతమైన వ్యక్తి, ప్రదేశము, మొదలైనవి (esp. *a ~ for iniquity*, అన్యాయమునకు పెట్టినది పేరు).

by-work, n. ఉబుసుపోకకు, తీరిక వేళలలో చేసిన పని.

Byzant|ine, a. & n. Byzantium అను ప్రాచీన నామము గల Constantinople కు చెందిన, అందు నివసించు (వ్యక్తి); (*~ine historians*, క్రీ.శ. 6వ శతాబ్దము నుండి 15వ శతాబ్దము వరకు నున్న Eastern Empire చరిత్రకారులు); ఆ Eastern Empire లో వ్యాప్తిలో నుండిన వాస్తు పద్ధతి, మొదలైనవి. ~inESQUE a., ~inISM n., ~inIZE (4) v.t.

C

C, అక్షరము. (Mus.) సహజమైన major scale లో మొదటి స్వరము. (In argument) మూడవ కల్పితవ్యక్తి లేదా వస్తువు. (Alg.) తెలిసిన రాసులలో మూడవది.

Caaba, n. మహమ్మదీయుల ప్రధాన పుణ్యక్షేత్రమైన మక్కాలో నల్లని శిల ఉన్న పవిత్ర మందిరము.

cab, n., & v.i. గుర్రపు బండి (లో కాని), taxi (లో కాని పోవు); రైలు ఇంజన్‌లో driver నిలుచు చోటు; *~man*, ~నడుపు వ్యక్తి; ‖ *~-rank*, cabs నిలుచుటకు నిర్ణీతమైనస్థలములో వరుసలో నిలిచియున్న cabs; *~stand*, cabs వేచియుండుటకు అనుమతింపబడిన స్థలము; ‖ *~-runner*, *-tout*, cabs నుంచి సామాను దించి, మోసి కూలి గడించువారు. ~LESS a.

cabal, n. & v.i. కుట్ర (లో చేరు), ముఠా, కక్ష; (hist.) *the C~*, Charles II హయాములో (1672) ముఖ్యముగా Clifford, Arlington, Buckingham, Ashley, Lauderdale అనువారితో ఏర్పడిన విదేశవ్యవహారములను చూచు committee (ఆధునిక మంత్రివర్గమునకు సూచకమైన కూటమి). ~IER^1 n.

caballero, n. (pl. *~s*). Spain దేశములో సామాజికముగా కొంత ఉన్నతస్థితి గల వ్యక్తి.

cabaret, n. France దేశములో పానశాల; (in England, U.S., etc.) భోజన శాలలో భోజనము చేయుచున్న వ్యక్తులకొరకేర్పడిన వినోద ప్రదర్శనము.

cabbage, n. గుండ్రని ఆకారము గల ఒక శాకము, కోసుగడ్డ; *sea ~*, sea KALE; *~ butterfly*, *~ white*, ఆకృతిలో పెద్దగా గాని చిన్నగా గాని ఉండి తెలుపువన్నె కలిగిన సీతాకోకచిలుక; *~-net*, cabbage ఉడికించుటకు పాత్రలో అమర్చిన వల; *~-rose*, ఎఱ్ఱని ముద్దగులాబి; *~-tree*, కోసుగడ్డ వలె తినుట కుపయోగపడు మొవ్వగల తాటిజాతి చెట్టు.

cab(b)al|a, n. యూదుల మౌఖిక సంప్రదాయము; గూఢార్థము, రహస్యతత్త్వము, గుప్తవిద్య. ~ISM(3), ~IST(2) nn., ~istIC a., ~istICALLY adv.

cabby, n. (colloq.). అద్దెకు దొరుకు శకటమును నడుపువాడు.

caber, n. Sc. Highland లో ఆడు *tossing the caber* అను ఆటలో వాడు ముదుకగా చెక్కిన దేవదారు దుంగ.

cabin, n., & v.t. కుటీరముగను, చిన్న, మోటుగను నున్న నివాసస్థానము; ఓడలో భుజించుటకు, లేదా నిద్రించుట కుపయోగించు గది, నౌకాధికారి యొక్క, లేదా ప్రయాణికుని గది; *~-boy*, ఓడ అధికారులకు, ప్రయాణికులకు సేవచేయు పరిచారకుడు; *~ cruiser*, ఉండుటకు వసతి, భోజనసౌకర్యము కలిగి శక్తిచోదితమైన నౌక; (vb, chiefly in pp.) ఇరుకు ప్రదేశములో ఇముడ్చు, ఇరికించు.

cabinet, n.& a. 1. సొంతమున కుపయోగించు చిన్న గది; విలువగల వస్తువుల నుంచుకొనుటకు గాని, ప్రదర్శించుటకు గాని ఉపయోగించు సొరుగుల పెట్టె. 2. ‖ (Pol.) మంత్రివర్గములో ప్రభుత్వ విధానమును రూపొందించు ఆంతరంగిక సమితి సమావేశమగు గది; ఆ మంత్రివర్గము; *~ council*, వారి సమావేశము; ‖ *C~ Minister*, ఆ మంత్రివర్గ సభ్యుడు; ‖ *~ crisis*, ప్రభుత్వము మారిపోవుటకు గాని, మంత్రివర్గములో కొందరు సభ్యులు రాజీనామా చేయుటకు గాని దారితీయు చిక్కులు; *shadow ~*, ప్రతి పక్షము వారు ప్రభుత్వము తమకు లభించినచో వివిధ శాఖలను నిర్వహించుటకు నిర్ణయించియుంచిన తమ పక్షపు సభ్యుల జాబితా. 3. ‖ *~ edition*, వెల మొదలైన వానిలో గ్రంథాలయ ప్రతికి, సాధారణ ప్రతికి మధ్యస్థముగా నుండు ప్రతి; ‖ *~ photograph*, కార్డుసైజు కంటె పెద్దగానుండు photograph; *~ pudding*, రొట్టె, గ్రుడ్లు, పాలు మొ. వానితో చేసిన వంటకము; *~-maker*, *-making*, సిద్ధహస్తుడైన వడ్రంగి, వడ్రంగము (also నూతన ప్రభుత్వము నేర్పరచు ప్రధానమంత్రి).

cable^1, n. మోకు (Naut. పది అంగుళములు గాని, అంతకు మించిగాని చుట్టు కొలతగలిగి జనపనారతోగాని, తీగలతోగాని పేనిన మోకు); (Naut.) లంగరు మోకు లేదా గొలుసు, 100 నిలువుల కొలతగలది; సముద్రగర్భమునందలి లేదా భూగర్భమునందలి రోధీ తంత్రి, సముద్ర తంత్రీవార్త; (Archit. & goldsmith's work) త్రాడువంటి అలంకారము; *~-car*, వలయాకార తంత్రి వలన నడచు శకటము; *~-laid rope*, ముప్పేట త్రాడు; *~ railway*, *tramway*, వలయాకారపు తంత్రుల సహాయముతో నడచు రైలు మార్గము, ట్రాముమార్గము.

cable^2, v.t. & i. మోకు సమకూర్చు, మోకుతో కట్టు; (Archit.) (స్తంభపు) అడుగుభాగమునను్న అర్ధవర్తులాకారపు పల్లపు గీతలను ఉబ్బెత్తు అచ్చులతో నింపు; సముద్ర తంత్రి ద్వారా (వ్యక్తికి) (సందేశమును) పంపు, వార్త తెలుపు.

cablegram, n. సముద్ర తంత్రిద్వారా పంపు వార్త, సందేశము.

cablet, n. పది అంగుళములకంటె తక్కువ చుట్టు కొలత గలిగిన మోకు.

cabobs, n. (pl.) అల్లము, వెల్లుల్లి మొ.వానితో చేర్చి చిన్న ముక్కలుగా వండిన మాంసము.

cabochon, n. మెరుగుపెట్టి ఇంకను కోత కోయని వజ్రము; *en*~, అట్టి రత్నమునకు సంబంధించిన. [F]

caboodle, n. (sl.). *The whole* ~, (వ్యక్తుల, వస్తువుల) సమూహము. [Sp.]

caboose, n. ఓడ పై భాగమున నున్న వంట గది; *goods train లో guard పెట్టె, లేదా పనివారు ప్రయాణముచేయు పెట్టె.

cabotage, n. కోస్తా వాణిజ్యము; ఒక దేశపు భూమ్యాకాశ సముద్ర తీరస్థ జలసంచార ముల మీద తమ దేశపు శకటములకు నియమించుకొను నియతాధికారము.

cabriole, n. & a. Queen Anne, Chippendale శైలికి చెందిన కుర్చీలు, బల్లలు మొ. వానికి ఉండు గుండ్రని కాలు.

cabriolet, n. రెండు చక్రములు, పై కప్పు గలిగి, ఒకే గుఱ్ఱముతో లాగబడు తేలికయైన శకటము; తెరుచుటకు వీలుగాకుండ బిగింపబడిన ప్రక్కలు, మడచుటకు వీలైన పై కప్పు కలిగిన motor-car.

ca'canny. See CANNY.

cacao, n. & a. అమెరికాలోని ఉష్ణమండల ములో పెరుగుచు cocoa, chocolate ఇచ్చు చెట్టు గింజ; ఆ చెట్టు (also ~*-tree*).

cachalot, n. క్రింది దవడలో పళ్ళు గలిగిన తిమింగిలపు జాతి, esp. *common* ~, sperm whale.

cache, n., & v.t. (ముఖ్యముగా భూగోళమున నూతన స్థలములను కనుగొనుటకు కృషి చేయు పరిశోధకుల వాడుకలో) ధనమును, ఆహారపదార్థములను, మందుగుండు సామగ్రిని దాచియుంచు స్థలము. దాపుడు స్థలము, (*make a* ~), దాచుట, దాచిన వస్తువులు; (vb) ~లో ఉంచు.

cachectic, a. CACHEXY సంబంధమైన, ఈ (cachexy) వ్యాధితో బాధపడు.

cachet, n. (fig.) ముద్ర, లాంఛనము, ఒక వస్తువు ప్రామాణికతను నిరూపించు విలక్షణ చిహ్నము, అంతస్సాక్ష్యము; (Med.) అరుచి కరమైన ఔషధమును మ్రింగుటకు వీలుగా పొదిగిన చిన్న గొట్టము.

cachexy, n. శారీరకమైన, లేదా మానసికమైన అస్వాస్థ్యము.

cachinn|ate, v.i. బిగ్గరగా నవ్వు. So ~ATION n., ~atORY a.

cacholong, n. Opal జాతి మణి, ఒకరకపు వజ్రము.

cachou, n. = CATECHU, కాచు; పొగ త్రాగువారు నోటి వాసన తొలగించుకొనుటకు వాడు మాత్ర.

cachucha, n. (Spain లో) ఒకే వ్యక్తి చేయు నృత్యము.

cacique, n. West-Indian మరియు American Indian తెగ నాయకుడు; (Spanish pol.) రాజకీయమైన ముఠా నాయకుడు; **caciqu-ISM** n., అవినీతితో కూడిన స్థానిక పాలన.

cackl|e, v.i. & t., & n. గ్రుడ్డు పెట్టిన తరువాత కోడిపెట్ట చేయు ధ్వని; బిగ్గరగను, అసందర్భముగను వాగుట; ప్రగల్భము; లోలోపల నవ్వుకొనుట; ~*e out* etc., ఈ విధముగా అను ~ER[1] n.

caco-, 'చెడు' అను అర్థముగల Greek *kakos* అను ఆద్యనుబంధము గల సంయుక్త పదము.

cacodemon, -aemon, n. పిశాచము; దుష్టుడు.

cacodyl, n. arsenic, methyl మిశ్రమము వలన ఏర్పడు దుర్గంధపూరితమైన విషపదార్థము. **cacodylIC** a.

cacoepy, n. దుష్టమైన ఉచ్చారణ (cf. ORTHOEPY).

cocoethes, n. చెడ్డ అలవాటు, చేయదగని పనిని చేయుటకు ఉబలాటము, ముఖ్యముగా *scribendi* ~, ఏదైన గిలుకుచుండు వ్యసనము.

cacography, n. పాడు దస్తూరీ, లేదా మాట లను తప్పుగా వ్రాయుట. **cacoGRAPHER** n., **cacoGRAPHIC(AL)** aa.

cacology, n. ప్రసంగములో సందర్భోచితము కాని మాటలను వాడుట, లేదా తప్పు ఉచ్చారణ చేయుట.

cacoon, n. 6 నుండి 8 అడుగుల పొడవైన కాయలుగల ఉష్ణమండలపు పెద్ద చిక్కుడు జాతి.

cacophonous, a. అపశ్రుతితో కూడిన.

cacophony, n. కర్కశధ్వని (cf. EUPHONY); అపశ్రుతి (lit. & fig.).

cact|us, n. నాగజెముడు, బ్రహ్మజెముడు జాతి మొక్క. ~ACEOUS, ~AL, ~OID, aa.

cacuminal, a. (phonet.). జిహ్వాగ్రమును కఠిన తాలువు వంకకు మడచి పలుకు (ధ్వనులు).

cad, n. మొరటు వ్యక్తి; మర్యాద లేకుండ ప్రవర్తించువాడు, నీచుడు. ~dISH[1] a., (obs.) ముఖ్యముగా (విద్యాలయములలో) క్రీడల సందర్భమున (అల్లరులు జరుగకుండ చూచుటకు) నియుక్తుడైనవాడు; (obs.) బస్సు కండక్టరు.

cadastral, a. శిస్తు విధించుటకు భూమి పరిమాణము, విలువ, యాజమాన్యము తెలుపునట్టి (esp. ~ *survey*).

cadaveric, a. (med. & physiol.). శవము యొక్క లక్షణములుగల.

cadaverous, a. శవమువంటి; పూర్తిగా పాలిపోయిన.

caddie, n. క్రీడాపరికరములు మోయుటకు Golf ఆటగాని వెంటనుండు పరిచారకుడు.

caddis, -ice, n. నీటిలోనుండి నారరూపమైన కవ్వు చేసికొనియున్న క్రిమికీటకము, చేప లను పట్టుటకు ఎరగా వాడునది; also ~-*-bait*, ~*-worm*.

caddy, n. (Also *tea-*~) తేయాకు ఉంచుటకు చిన్న పెట్టె.

cadence, n. లయ; లయాత్మకగతి; వాక్యాంతమున ధ్వని అవరోహణము; ఉచ్చారణలో స్వరమును హెచ్చించుట, తగ్గించుట; మూర్ఛన; ముక్తాయింపు. **cadencED**[2] a.

cadency, n. వంశములో చిన్నకొడుకు సంతతి శాఖ.

cadenza, n. (mus.). ముక్తాయింపు. [It.].

cadet, n. చిన్నకొడుకు; నావిక, సైనిక, వైమానిక శిక్షణశాలలో విద్యార్థి. ~SHIP, n.; ~ *corps*, ప్రాథమిక సైనిక శిక్షణ పొందుచున్న విద్యార్థిబృందము.

cadge, v.i.& t. చిన్న వస్తువులను ఇంటింటికి తిరిగి అమ్ము, లేదా బిచ్చమెత్తు; బిచ్చమెత్తి గడించు.

cadger, n. వాహకుడు, దూరముగా చెదరియున్న పట్టణముల మధ్య, క్షేత్రముల మధ్య తిరుగుచు గ్రుడ్లు, వెన్న మొదలైనవి అమ్ము వ్యక్తి; వీధులలో అమ్మకొనుచు తిరుగువాడు; బిచ్చగాడు, ద్రిమ్మరి.

cadi, n. Turkey, Arabia, Persia దేశములలో ఒక పట్టణపు న్యాయాధికారి.

Cadmean. See VICTORY.

cadmium, n. తగరమును పోలి, నీలము, తెలుపు రంగులు గల ఒక లోహము; ~-*-yellow*, ముదురుపసుపురంగు పదార్థము.

cadmiFEROUS, cadmIC, aa.

cadre, n. చట్రము, ప్రణాళిక; (Mil.) అవసర మైనచో పెంచుటకు వీలైన స్థావరమూల బలము.

caduceus, n. (pl. *-ei*) పూర్వకాలమున అగ్రగామియైన రాజదూత చేత ధరించు దండము (ముఖ్యముగా దేవదూతయైన Hermes లేదా Mercury ధరించిన దండమును పోలినది).

caducity, n., **caducous,** a. అస్థిరత(/ము); నశ్వరత(/ము), (Zool. & Bot.) (n. & a.) అవయవములు, భాగములు పనియైన తరువాత రాలిపోవుట.

caec|um, n. (pl. *-ca*). అంధాంత్రము, క్షీరదములు మొ. వానిలో పెద్దప్రేగు తొలిభాగము; ఒకవైపు మూయబడిన గొట్టము. ~AL, ~IFORM, aa., ~alLY² adv., ~ITIS, n.

Caesar, n. Augustus నుండి Hadrian వరకు Roman చక్రవర్తి; తరువాతి Roman చక్రవర్తి కొరకుసు; (loosely) ఏ Roman చక్రవర్తి యైనను; నిరంకుశ ప్రభువు; పౌర పరిపాలనాధికారము (*Matt.* XXII . 21); *~'s wife,* నైతిక ప్రవర్తనలో ఎట్టి శంకకు అవకాశ మీయకూడని వ్యక్తి.

Caesarean, -ian, a. & n. Caesar(s) కు చెందిన, సామ్రాజ్యపరమైన; *~ birth, operation,* తల్లి పొత్తికడుపును కోసి గర్భస్థ శిశువును వెలికితీయుట (Julius Caesar ఆ విధముగ జన్మించెనను అసంబద్ధమైన గాథ ననుసరించి); (n.) Caesar అనుయాయి, నిరంకుశ పాలన విధానమును అవలంబించువాడు.

Caesarism, -ist, nn. నిరంకుశపాలన విధానము(నందు ఆమోదము కలవాడు).

caesious, a. (bot.). నీలి, లేదా బూడిద వన్నె కలిసిన ఆకుపచ్చ.

caesium, n. (chem.). క్షారదమగు ఒక లోహము.

caesur|a, n. (Cl. prosody) ఛందస్సులో యతి, విశ్రామము; (Eng. prosody) పద్య పాద మధ్యమున విశ్రామము. ~AL a.

cafe¹, n. కాఫీ హోటలు, అల్పాహారశాల (ముఖ్యముగా విదేశీయమైనది); *~chantant,* తరచుగా ఆరుబయట గాన వినోదములు గల అల్పాహారశాల. [F]

cafe², n. కాఫీ; *~ au lait,* పాలు చేర్చిన కాఫీ; *~ noir,* పాలు లేని కాఫీ. [F]

cafeteria, n. భుజించుటకు వచ్చినవారు తమకు కావలసిన పదార్థములను స్వయముగా counters నుండి తెచ్చుకొను అల్పాహారశాల.

caffeic, a. (chem.). కాఫీకి సంబంధించిన (esp. *~acid*).

caffeine, n. కాఫీ, తేయాకు మొక్కలలో నుండు క్షారము.

Caffre. See KAFIR

caftan, n. ప్రాచ్యదేశీయులు లోపల ధరించు, నడుముపట్టీ గల; పొడుగైన దుస్తు. ~ED² a.

cage, n , & v.t. ముఖ్యముగా పశులను, మృగములను, యుద్ధ ఖైదీలను బంధించుటకు తీగెలతో గాని, ఊచలతో గాని చేయబడిన స్థిరమైన, లేదా త్రోయుటకు వీలైన బంది ఖానా; పంజరము, బోను; (lit. or fig.) జైలు; (Mining) cars పై కెత్తుటకు, క్రిందకు దించుటకు ఉపయోగించు చట్రము; తెరువ వీలైన పలువిధముల చట్రములు; (vb) ~లో నుంచు, బంధించు.

***cagey,** a. సూక్ష్మబుద్ధి గల; మనస్సులోనిది బయటకు వెల్లడించని, సమీపించ రాని, స్వయం పర్యాప్తమైన. cagiLY² adv.

***cahoot,** n. (sl.). కూటమి, భాగస్వామ్యము; *go ~s,* భాగములు పంచుకొను; *in ~s,* లాలోచీతో కూడిన.

caiman. See CAYMAN.

Cain, n. భ్రాతృఘాతుకుడు, హంత; *raise ~,* గలభా చేయు.

cainozoic, a. (geol.). మూడవ భౌగోళిక యుగమునకు సంబంధించిన (= *tertiary,* cf. *palaeozoic, mesozoic*).

caique, n. Bosporus లో వాడు తేలిక పడవ; Levant ప్రాంతపు ఓడ.

cairn, n. స్మారకచిహ్నముగా గాని, సమాధిగా గాని, స్థలనిర్దేశమునకు గాని పోసిన రాళ్ళ గుట్ట; (also *~terrier*) కురుచ కాళ్లు, పొడవైన శరీరము, బిరుసైన బొచ్చు గల వేటకుక్క.

cairngorm, n. (Also *~ tone*) పసుపువన్నె, లేదా ద్రాక్షసారాయి వన్నె గల మణి.

caisson, n. మందుగుండు సామగ్రి గల పెట్టె, లేదా శకటము; నీటి అడుగున పునాదులు వేయుట కుపయోగించు, నీరు చొరనీయని పెట్టె; రేవును మూయుట కుపయోగించు పడవ ఆకారములో నున్న మూత; *~ disease,* గాలి ఒత్తిడి ఎక్కువగనున్న చోట పని చేయువారికి వచ్చు వ్యాధి.

caitiff, n. & a. (poet. & arch.). నీచ, దుష్ట (వ్యక్తి); పిరికి.

cajol|e, v.t. బుజ్జగించు, ముఖస్తుతితోనో, వంచనతోనో ఓదార్చు లేదా ఒప్పించు (also *~e* person *into, doing* something, బుజ్జగింపుతో (వ్యక్తిని) ఏదైన పనికి ఒప్పించు; *~e out of* something, బుజ్జగింపుతో (వ్యక్తిని) చేయదలచిన పనినుండి మాన్పించు; or *~e* something *out of* person, బుజ్జగింపుతో వ్యక్తినుండి ఏదైన రాబట్టు). ~eMENT, ~ER¹, ~ERY(4), nn., ~ingLY² adv.

cake, n., & v.i. & t. **1.** (arch.) రొట్టె, ఓట్ ధాన్యపు పిండితో చేసిన పలుచని రొట్టె (Sc. & north.; also *oat~*; *land of ~s,* Scotland); (usu. Eng. sense) పిండి ద్రాక్ష పండ్లు, సుగంధద్రవ్యములు, గ్రుడ్లు, చక్కెర మొదలగునవి కలిపి చేసిన రొట్టె- ఆ పదార్థము (~), (*a~*) రొట్టెముక్క., బిళ్ళ; చదునైన ఇతర భక్ష్యము (*fish-~*, PAN¹-*~*), లేదా ఒత్తి చేసిన వస్తువు (*~ of soap,* సబ్బుబిళ్ళ, *~ of wax,* మైనపు బిళ్ళ); *~s & ale,* విందు వినోదములతో కాలక్షేపము, *~-walk,* ~ బహుమతిగా పొందుటకు ఐరుపు నీగ్రో జాతివారి విలాసపు నడకనుండి ఏర్పడిన నాట్యముల రకము; *a piece of ~* (colloq.), సులభము, సుఖప్రదము; *take the ~,* సమ్మానము సాధించుట; *cannot eat your ~ and have it,* రొట్టెను తినుటయో, దాచుకొనుటయోగాని రెండును చేయుట సాధ్యము కానట్లే, ఏ సందర్భములోనైన రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే చేయగలమని సూచించుట. cakY² a. **2.** v.t. & i., ఒత్తుగా, చదునుగా నుండు బిళ్ళను తయారుచేయు, అట్టి ది తయారగు.

calabar bean, n. ఔషధముగను, శస్త్రచికిత్సలోను ఉపయోగపడు పదార్థమునిచ్చు Africa దేశపు తీగకు కాయు విషమయమైన గింజ.

calabash, n. సొర, గుమ్మడిజాతి కాయ, ద్రవముల కాధారముగా చేసిన ఆ కాయ బుర్ర; ఆ విధముగా వాడు American ~ చెట్టుకు కాయు ఫలము; వీనితోగాని, వీని ఆకారములోగాని చేసిన pipe మొదలైనవి.

calaber, -ar, n. బూడిదవన్నె ఉడుతబొచ్చు.

***calaboose,** n. సామాన్యమైన బందిఖానా, జైలు.

calamanco,n. మెరుపుకలిగి 18వ శతాబ్దములో

ఎక్కువగా వాడుకలో నుండిన Flanders నగరపు ఉన్నిబట్ట.

calamander, n. India, Ceylon, దేశములకు చెంది, పెట్టెలు చేయుటకు వాడు గట్టి చెక్క.

calamary, n. కలమువంటి గుల్లలోపల గల నత్తజాతి జలచరము.

calamine, n. England లో లభించు ఒకరకము Zinc ఖనిజము.

calamint, n. సువాసనగల ఓషధుల జాతి.

calamite, n. mare's tail జాతి మొక్క యొక్క శిలాస్థి.

calamitous, a. విపత్కరమైన, విపత్తునకు దారితీయు. ~LY² adv.

calamity, n. కష్టము, విపత్తు; దుస్సహమైన దుర్ఘటన.

calando, సంగీతములో సూచన; స్వరమును, గతిని క్రమముగా తగ్గించుట. [It.]

calash, n. 1. మడచుటకు, తీసివేయుటకు వీలైన కప్పుకలిగి, చిన్న చక్రములున్న తేలికయైన శకటము; బండి కప్పు. 2. (hist.). స్త్రీలు ధరించు పట్టు ముసుగు.

calc-, comb. form = సున్నము; *~-sinter*, సున్నపు బుగ్గలలో స్ఫటిక రూపమున లభించునది; *~-spar*, స్ఫటిక రూపమున నున్న సున్నపు carbonate; *~-tuff*, సూక్ష్మ రంధ్రములున్న calcareous నిక్షేపము.

calcareous, -ious, a. సున్నపురాయి గాని. సున్నపు carbonate గాని ఉన్న, దానికి సంబంధించిన. **calcareo-**, comb. form.

calceolaria, n. slipper ఆకారపు పూవులు పూయు మొక్క జాతులు.

calceolate, a. (bot.). slipper ఆకారము గల.

calcic, a. calcium సంబంధమైన.

calciferous, a. సున్నపు carbonate నిచ్చునట్టి.

calc|ify, v.t. & i. సున్నముగా మార్చు. మారు; ఒకదానికి మారుగా సున్నమునుంచు; సున్నపు రాతితో గట్టిపరచు; శిలగా మార్చు; ~IFIC a., ~IFICATION n.

calcimine, n., & v.t. గోడలకు, కప్పులకు పూయు తెల్లని, లేక లేతరంగు పూత; (vb) ~తో పూతపూయు.

calcin|e, v.t. & i. వేయించి, లేదా కాల్చి సున్నముగా మార్చు; ఆరబెట్టు; పుటముపెట్టు; భస్మము చేయు; (intr.) ఈ విధముగా నగు. ~ATION, ~ER¹(2), nn.

calcite, n. ప్రకృతిసిద్ధమైన సున్నపు carbonate.

calcium, n. మూలపదార్థమైన బూడిదవన్నె గల లోహము, (సంయుక్త పదములలో సున్నపు మూలము; e.g. *~chloride*).

calcio-, comb. form.

calcul|able, a. ఎంచదగిన, కొలువదగిన, లెక్కించదగిన, ఆధారపడదగిన. ~aBILITY n.

calcul|ate, v.t. & i. అంకెలలో లెక్కించు (*~ating-machine*, సంకలనము మొదలైన లెక్కలను స్వతశ్చలనముచే చేయుయంత్రము); (రాబోవు సంఘటన, తిథి మొ.) సరియైన గణనచే ముందుగనే తెలిసికొను; బుద్ధిపూర్వకముగా పథకము వేయు (t. & i., esp. in intr. part. & pp. = ఎదిరి వ్యక్తి ప్రేరణ లేకయే, లేదా స్వార్థపరత్వము వలన వన్నాగము పన్ను); (usu. pass.) పరికరములను, ప్రవర్తనను ఎన్నికకు వీలుగా అమర్చు, మార్చు; (in p.p.) తగిన, యుక్తమైన; ఆధారపడియుండు; *(colloq.) ఊహించు, విశ్వసించు. ~ATIVE a.

calculation, n. గణన (వల్ల లభించిన ఫలితము); భవిష్యత్తును సూచించుట.

calculator, n. In vbl senses; also: లెక్కలు చేయుట కుపయోగించు పట్టికలు; సంకలనాదులు చేయు యంత్రము.

calculous, a. మూత్రకృచ్ఛ్ర సంబంధమైన, ఆ రోగముతో బాధపడు.

calculus, n. (pl. *-li*. in math. sense freq. *~es*). 1. (med.). శరీరములో ఏర్పడు రాయి (*renal* etc. ~; *uric acid* etc. ~, మూత్రకృచ్ఛ్రము); 2. (math.). *differential, integral* ~ వంటి నిర్దిష్టమైన గణన పద్ధతి.

caldarium, n. (archaeol.). Rome నగరమున వేడినీటి స్నానశాల.

caldron. See CAULDRON.

caldera, n. (geol.). అగ్నిపర్వత శిఖరమున లోతైన దేగిశవంటి రంధ్రము.

Caledonian, a. & n. ప్రాచీన Scotland (దేశవాసి) (also used in mod. times of clubs etc., & joc.=Scotch or Scot, Scotland దేశపు, దేశస్థుడు).

calefacient, a. & n. (Medical agent) వెచ్చదనము కలిగించు.

calefactory, a. & n. వెచ్చదనము కలిగించు; (Archaeol.) (క్రైస్తవ) మఠములో వెచ్చని గది.

calendar¹, n. సంవత్సరపు ప్రారంభమును, నిడివిని, విభాగములను నిర్దేశించు పద్ధతి; ~ MONTH, సంవత్సరములోని నెల.

calendar², v.t. పట్టీలో నమోదుచేయు, చేర్చు; (వ్యవహారపత్రములు) క్రమము ననుసరించి చేర్చు; విభజించు, సూచికను సిద్ధము చేయు. ~ER¹ n.

calender¹, v.t. & n. (వస్త్రము, కాగితము మొదలైనవి) roller-machine లో ఒత్తి నునుపుచేయు; అవిరితో యంత్రములో ఒత్తు; (arch.) అట్లుచేయు వ్యక్తి. **calendRY** n.

calender², n. Turkey, Persia దేశములలో భిక్షావృత్తిచే జీవించు సన్యాసి.

calends, k-, n. pl. Roman పంచాంగములో మాసపు మొదటిరోజు; *on the Greek C~*, ఎన్నటికిని లేనిది.

calenture, n. నావికులు మొదలైనవారిని సముద్రములోనికి దూకునట్లు చేయు ఉష్ణ ప్రాంతము (సన్నిపాత) జ్వరము.

calf¹, n. (pl. *-ves*). పశుజాతి వత్సము, ముఖ్యముగా ఒక సంవత్సరము దాటని ఆవుదూడ (*cow in, with*, ~, చూడి ఆవు; *slip her* ~, గర్భస్రావముపొందు); *golden* ~, ధనమును ఆరాధ్య దేవతగా ఎంచుట; బుద్ధిహీనుడు; MOON-~, చలనము, ఆకారము లేని పదార్థము గర్భస్రావమువలన పతనమగుట; శిశువు (so *~-love*, కుర్రతనపు ప్రణయకలాపము); (also *~skin*)= *~-leather*, ముఖ్యముగా పుస్తకముల binding లోను, బూట్లు కుట్టుటకును ఉపయోగించు దూడచర్మము (*willow* ~, బూట్లు కుట్టుటకు వాడు మేలిరకపు గోధుమరంగు చర్మము); ఏనుగు, తిమింగిలము, లేడి మొ. వాని పిల్ల; *sea-~*, seal అను జలచరము; (Naut.) నీటిలోతేలు మంచుగడ్డ; *~-knee*, నడచునపుడు ఒకదానికొకటి తగులు మోకాళ్ళు; ‖ *~'s teeth*, పాల దంతములు. ~HOOD n., ~ ISH¹ (1) a.

calf², n. (pl. *-ves*). పిక్క, మీగాలి వెనుక భాగము, మేజోడులో పిక్కభాగము. ~LESS, -calvED², aa.

caliban, n. పశుప్రవృత్తికి దిగజారిన నీచ మానవుడు.

calibr|ate, v.t. శక్తిని కనుగొను. (కొలగొట్టము మొదలగువాని మీద కొలతలను గుర్తించుటకు ముందు వానిలోని) లోపము

అను గణించు. ~ATION n.

calibre, caliber, n. తుపాకి యొక్క, లేదా ఏదైన గొట్టము యొక్క లోపలి వ్యాసము; తాహతు, శీలము, ప్రాముఖ్యము, సామర్థ్యము. -calibrED[2] a.

calicle, n. (biol.). చిన్న గిన్నెవంటి పదార్థము. caliculAR[1] a.

calico, n. & a. (pl. ~*es*). ‖ ముఖ్యముగా అద్దకము చేయని తెల్లని నూలు వస్త్రము (నకు సంబంధించిన); (~*-ball*, నూలుదుస్తులు మాత్రమే ధరించి చేయు నృత్యము); ~*-printer, -ting*, calico మీద రంగులతో వివిధాకృతులను అద్దువాడు, అద్దుట.

californium, n. Uranium కంటె ఎక్కువ అణుభారముగల రేడియోధార్మిక మూల పదార్థము.

caliology, n. కులాయశాస్త్రము, పక్షి గూళ్ళ పరిశీలనము.

calipash, calipee, nn. రుచికరమైన ఖాద్య పదార్థముగా పరిగణింపబడు తాబేలులోని జిగటగనుండు మాంసభాగములు.

caliph, -if, n. ఉత్తరాధికారి (ఉదాహరణమునకు మహమ్మదు తరువాత అధికారము సంక్రమించిన వ్యక్తి), మహమ్మదీయులలో ప్రధాన సాంఘిక, ధార్మిక పాలకుని బిరుదము. caliphATE[1] n.

calix, n. (anat.; pl. *-ices*). గిన్నెవంటి రంధ్రము, లేదా అవయవము.

calk[1], v.t., & n. గుర్రపు నాడా; లేదా పాదరక్ష జారిపోకుండ వాడి గుబ్బ (ను అమర్చు).

calk[2], v.t. నమూనా వెనుక రంగుపూసి, దానిని ఒత్తి, దాని రేఖలను వ్రాయు.

calkin, n. మన్నని ప్రదేశములో కాలు జారకుండ క్రిందికి వంచిన గుర్రపు నాడా మడమ, ముందువైపు వంపు తిరిగిన నాడా అంచు; పాదరక్షలకు వేయు ఇనుపనాడా.

call[1], v.t. & i. 1. అరచు, కేక వేయు, బిగ్గరగా మాటలాడు (lit. & fig. etc., as) : (పక్షి, బాకా మొదలైనవి) తమ సహజమైన ధ్వనిచేయు, *cry out*, బిగ్గరగా పిలుచు; *cry to* (person) (వ్యక్తిని) కేకవేయు; (తురుపు ముక్కను) సూచించు; ~ *at*, (ఇంటిని), ~ *on*, (వ్యక్తిని) కొంచెముసేపు దర్శించు; (హాజరు గుర్తించుటకు) పేళ్ళను చదువు; ~ *for*, తెమ్మని ఆజ్ఞాపించు, కోరు, వాంఛించు, వెళ్ళి తెచ్చు; ~ *on*, విజ్ఞప్తిచేయు; ~ *off*, (ఒప్పందము మొదలైనవి) రద్దుచేయు, మాను కొను. 2. హాజరుకమ్మని పిలుచు (lit. & fig. etc. as): (బండిని, సాక్షిని, తెరపడిన తరువాత నటుని) రమ్మని పిలుచు; (to) radio ద్వారా ప్రసారము చేయు; (Cards) ప్రతిపక్షములోని ఆటగానిని ఆడుమని నిర్దేశించు; ~*into being*, సృష్టించు; ~ *to* ACCOUNT[2], సంజాయిషీ కోరు; ~ *into play*, అవకాశమునిచ్చు; ~ *in question*, వివాదము లేవదీయు; ~ *to mind* etc., also ~ *up*, జ్ఞప్తికి తెచ్చుకొను; ~ *away, off*, ప్రక్కకు మరలించు, త్రోవతప్పించు; ~ *in*, బాకీ ఇమ్మని అడుగు, సలహాకై (వైద్యుడు మున్నగు వారిని) పిలుచు; ~ *forth*, రాబట్టు; ~ *out*, రాబట్టు, ద్వంద్వ యుద్ధమునకు రమ్మని సవాలుచేయు, ముఖ్యముగా పౌరాధికారుల సహాయమునకు రమ్మని (సేనను). ఆజ్ఞాపించు; ~ *over the* COALS, చివాట్లు పెట్టు; ~ *up*, ఊహించు, telephone ద్వారా మాటలాడుటకు రమ్మని పిలుచు, సైన్యములో చేరవలసినదిగా ఆదేశించు (so ~ *up*, n.); నిద్రనుండి లేపు; తరుణమును నిర్ణయించు (Court లో case విచారణకు, సమావేశము జరుపుటకు, ముగించుటకు); ప్రేరేపించు, ఆహ్వానించు, నియమించు, (*duly* ~*s*, ఉద్యోగధర్మము ననుసరించి వ్యక్తులను కలుసుకొనుట, *pleasure* ~*s*, వినోదార్థము కలుసుకొనుట; ‖ ~ *to the* BAR[1], న్యాయవాద వృత్తిలో చేర్చుకొను; ~ *to ministry*, మతాధికారి వృత్తిలో చేర్చుకొను; ~ *attention to*, దృష్టికితెచ్చు; ~ *to witness*, సాక్ష్యముగా దృష్టికితెచ్చు). 3. (With n. or adj. as compl.) పేర్కొను, వర్ణించు, as (~ *a* SPADE *a spade*, ఖండితముగా మొగమోటమి లేకుండ మాట్లాడు; ~ *him John*, అతనిని John అను పేరుతో పిలువుము; ~ person *names*, వ్యక్తిని దూషించుట; ~ COUSIN*s with*, చుట్టరికము కలుపు); భావించు, పరిగణించు (~ *that mean*, అది నీచమని భావించు; ~ *it a day*, నాటి పని పూర్తియైనదని భావించు); ~ (thing) one's *own*, కలిగి యుండు; *~ *down* (colloq.), మందలించు, సవాలుచేయు.

call[2], n. అరుపు, కేక; (also ~*-over*) = ROLL-~, హాజరువేయుటకు పేళ్ళు పిలుచుట; పక్షులు మొ. వాని విలక్షణమైన కూత, దాని అనుకరణము, దాని ననుకరించు వాద్యము; బాకా మొ.వానితో చేయు సంకేతము, సంకేత సూచకమగు ఈల; వ్యవహారము పై చూడవచ్చుట (so *house of* ~, పనిమీద వెళ్ళవలసిన ఇల్లు); లాంఛనముగా కొంచెము సేపు దర్శించుట (*pay* ~, లాంఛనముగా దర్శించుట); ఆహ్వానము, పిలుపు (to actor for applause, మెప్పును సూచించుటకు కరతాళ ధ్వనులు చేయుటకై నటుని పిలుచుట); ‖ to the BAR[1], న్యాయవాది వృత్తిలో ప్రవేశము; మతాధికారి కావలసినదిగా దైవమో, అంతఃకరణమో, ఆలయమునకు చెందిన ప్రజలో ప్రేరేపించుట; కర్తవ్యము, ఆవశ్యకత, సందర్భము; (ముఖ్యముగా company భాగస్వాములనుండి ఇంకను చెల్లించవలసియున్న పెట్టుబడి) సొమ్ము చెల్లించవలసినదిగా తాకీదు; (St. Exch.) నిర్ణీతమైన తేదీన మూలధనము మొదలైనవి తిరిగి తీసికొనెడి హక్కు; (Bridge) ఆటగాడు పాడుటకు లభించు హక్కు, అట్లు పాడవలసిన వంతువచ్చుట, అట్లు పాడుట, తురుపుతో ఆడుమని తన జంట ఆటగానికి చేయు రూఢమైన సంకేతము; telephone మీద పిలుపు లేదా సంభాషణ; ~*-loan, -money*, ముందుగా హెచ్చరిక చేయనక్కర లేకుండ అడిగిన వెంటనే తీర్చవలసిన అప్పు; *at, within* ~, ఆజ్ఞ పాటించుటకు సంసిద్ధముగ నుండుట; ~*-boy*, నటులను పిలుచుటకు prompter ఆజ్ఞననుసరించు పరిచారకుడు; ~*-day, -night*, Inns of Court లో విద్యార్థులను న్యాయవాది వృత్తిలోనికి చేర్చుకొనుటకు నిర్ణయింపబడిన తేదీ; ~ *-girl*, telephone ద్వారా appointment లను అంగీకరించు వేశ్య; ~*-over*, హాజరు వేయుటకు పేళ్ళు పిలుచుట; (Betting) sporting club మొదలైన చోట్ల ధరల పట్టీని బిగ్గరగా చదువుట; role-~ at school, పాఠశాలలలో హాజరు వేయుటకు పేళ్ళు పిలుచుట.

calla, n. (bot.). (Also ~*-lily*) N. Europe లో చిత్తడి నేలలో పెరుగు ఒక జాతి మొక్క.

caller[1], n. In vbl senses; ముఖ్యముగా లాంఛనముగా దర్శించుటకు వచ్చిన వ్యక్తి.

caller[2], a. (Sc.). తాజా, కుళ్ళిపోని (herring చేప మొ. వానిని గూర్చి); చల్లని (గాలిని గూర్చి).

calligraph|y, n. అందమైన దస్తూరి; (improp.) దస్తూరి. calliGRAPHER, ~IST(1),

nn., **calliGRAPHIC** a.

calling, n. In vbl. senses; also or esp. : మోక్షమునకు, భక్తికి దైవపు పిలుపు; ధర్మమని తోచినది చేయుటకు ప్రేరణ; వృత్తి, ఉద్యోగము, వ్యాపారము; ఏదైన ఒక వృత్తి ననుసరించు వ్యక్తులు.

Calliope, n. పురాణ కావ్యాధిదేవత; (*c*~) జంత్రవాద్యపు మెట్లు నొక్కుటచే ఆవిరి వల్ల ధ్వనించు ఈలల సమూహము.

cal(l)iper, n. & a., v.t. ~*compasses* or ~*s*, ఉబ్బెత్తు వస్తువుల వ్యాసమును కొలుచుటకు వంగిన కాళ్లుగల compasses, లేదా, గొట్టపు లోని వ్యాసమును కొలుచుటకు బయటకు తిరిగిన కొనలు గల compasses; ~(*splint*), కాలూని నడచుటకు తోడ్పడు లోహపు వంపుబద్ద ఆధారము; ~*-square*, లోపలి, వెలుపలి వ్యాసములను కొలుచుటకు వీలుగా కదిలెడి భాగములు గల పరికరము; (vb) ఈ పరికరముతో కొలుచు.

callisthen|ic, a. అందముతో బలమును చేకూర్చుటకు తగిన, (ముఖ్యముగా బాలికల వ్యాయామములో). ~**ICS** n.

callosity, n. సహజమైనదానికంటె ఎక్కువగా బిరుసెక్కి మొద్దుబారిన చర్మము; (ఒత్తిడి వలన గాని, గుర్రపు కాళ్ళమీద వలె సహజముగా గాని, గట్టిబడి, మొద్దుబారిన భాగము, కాయ, కిణము.

callous, a. (Physiol., Zool.). మొద్దుబారిన, బండగానున్న (చర్మ భాగములు); (వ్యక్తి, హృదయము మొ. వానికి సంబంధించి) జాలి లేని, కఠినమైన. ~**NESS** n.

callow, a. రెక్కలురాని; ఎదుగని పక్షి ఈకల వలె మెత్తగానున్న; అనుభవము లేని; (Irish, a. & n.) పల్లముగానున్న, తరచు వరదలకు గురియగు (పచ్చికబయలు).

callus, n. (physiol., path., bot.). చర్మములోగాని, కణజాలములోగాని బండబారిన భాగము; విరిగిన ఎముక అదుకుకొనునప్పు డేర్పడు ఎముక పదార్థము.

calm^{1}, n. నిశ్చలత, ప్రశాంతత (వాతావరణము, గాలి, సముద్రము, మనస్సు, సాంఘిక, రాజకీయ పరిస్థితులలో); *a* ~, గాలి యాడని వేళ.

calm^{2}, a., & v.t. & i. **1.** ప్రశాంతము, నీరవము, గాలిలేని (lit. & fig.); (colloq.) పెంకె, తలబిరుసు. ~**LY**^{2} adv., ~**NESS** n. **2.** v.t. Make~, శాంతింపజేయు; (v.i.; also & *down*), శాంతించు.

calmative, a. & n. (med.). ఉపశమన కారకము, ఉపశమనకారి.

calomel, n. (med.). విరేచనకారిగా ఉపయోగించు పాదరస హరిదము, రసకర్పూరము.

calorescence, n. (physics). ఉష్ణతా కిరణములు కాంతి కిరణములుగా మారుట.

calori-, Physics; Physiology లలో ఉష్ణతకు comb. form. **caloriFACIENT, caloriFIC, caloriMETRIC(AL),** aa., **calorifiCALLY,** adv., **caloriFICATION, caloriMETER, -METRY,** nn., **caloriFY** v.t.

caloric, n. ఉష్ణత; ~*-engine*, వేడిగాలిచే నడచు యంత్రము.

calorie, n. (physics). ఉష్ణత ప్రమాణము; (small ~), ఒక gram నీటిని $1^{\circ}C$ వేడి చేయుటకు కావలసిన ఉష్ణత; (*large* or *great* ~), ఒక kilogram నీటిని $1^{\circ}C$ వేడి చేయుటకు కావలసిన ఉష్ణత (ఆహార పదార్థముల వలన లభించు శక్తిని కొలుచుటకు దీని నుపయోగింతురు).

calotte, మతాచార్యులు మొదలగువారు ధరించు తల కంటుకొనియుండు టోపి.

calp, n. Ireland లో లభించు ముదురు బూడిద వన్నె సున్నపురాయి.

caltrop, n. పూర్వము సేనల గుర్రములను గాయపరచుటకై నేలమీదకు పడద్రోయు నాలుగు మేకులున్న ఇనుప బంతి; పల్లేరు జాతి చెట్టు.

calumet, n. Amer. -Ind. వెదురుగొట్టము, పొగాకు కూరుటకు మట్టిగిన్నె అమరిన పొగత్రాగు గొట్టము; శాంతికి సంకేతము; *smoke the* ~ *together*, సంధి చేసికొను, రాజీపడు.

calumni|ate, v.t. అపవాదువేయు. ~**ATION,** ~**atOR,** nn., ~**atORY** a.

calumnious, a. దూషణ కలవాటుపడిన, దూషణతోకూడిన. ~**LY**^{2} adv.

calumny, n. దురుద్దేశముతో వేయు అపవాదు; మిథ్యారోపణము; నిందాత్మక ప్రవాదము.

Calvary, n. క్రీస్తును సిలువవేసినచోటు, (R.C. ch.) సిలువమీది క్రీస్తు ప్రతిమ.

calve, v.i. & t. దూడను ఈను; (నీటిలో తేలు మంచుకొండ) మంచుగడ్డలను వదలు.

-calved, See **CALF**^{2}.

Calvin|ism, n. Calvin ప్రతిపాదించిన మత సిద్ధాంతములు; వాని యనుసరణము. So ~**IST(2),** n. & a., ~**istIC(AL)** aa., ~**isticalLY**^{2} adv , ~**IZE(4),** v.i. & t.

calx, n. (pl. *calces*). లోహమునుగాని, ఖనిజమును గాని కాల్చినప్పుడు మిగులు భస్మము, అవశేషము.

calyc-, calyci-, comb. form of **CALYX. calycifIorAL, -florATE**^{2}, **-florOUS,** aa., పుష్పకోశము లోపలనే పుష్పదళములు, పుప్పొడి ఉండెడి; **calyciFORM** a.; **calyicnAL, calycINE**^{2}, aa., పుష్పకోశము గల, పుష్పకోశముమీది; **calycinAR**^{1} a., = **-al; calycOID, calycoidEOUS,** aa.

calycl|e, n. (bot.). పుష్పకోశమూలమునకు చుట్టునుండెడు రక్షకదళముల వరుస; విత్తనమున కంటుకొనియుండు ఆచ్ఛాదనము. ~**ED**^{2}, **calyculAR**^{1}, **calyculATE**^{2}, aa.

calypso, n. West Indies లో ప్రస్తావోచితమైన ఆశుగీతము.

calyptr-, పడగవంటి అనుఅర్థమున వృక్షశాస్త్ర పదములలో ఆద్యనుబంధము.

calyx, n. (pl. *-yces, -yxes*). (bot.) పుష్పకోశము, (Physiol. & Biol.) = **CALIX.**

cam, n. చక్రగతిని ముందునకు, వెనుకకు పోవునట్లు భ్రమణముగా మార్చుటకుగాను చక్రము మొ వానిలో అమర్చబడి వివిధములై ముందునకు పొడుచుకొనివచ్చు చీల గాని, పండ్లు గల భాగము గాని.

camaraderie, n. సహచరుల నడుమ పరస్పరము నుండు సాన్నిహిత్యము, విశ్వాసము; కలుపుగోలుతనము. [F]

camarilla, n. ముఠా, వర్గము. [Sp.]

camaron, n. ఆకృతిలో crayfish వలె నుండు పెద్ద మంచినీటి రొయ్య.

camber, n. & v.i. & t. (దూలము, ఓడ పై భాగము; దారి మొ. వానిలో) కొంచెము ఉబ్బెత్తుతనము; (also ~*-beam*), కొద్దిపాటి వంపుగల దూలము; చిన్న బోదె, నీటిపడియ; (vb) కొద్ది వంపుకలిగి యుండు, అట్టి వంపును కలుగజేయు.

Camberwell Beauty, n. ఒకరకము సీతాకోక చిలుక.

cambist, n. మారకములో నిపుణుడు, మారకముల పట్టిక; హుండీ వ్యాపారి.

cambium, n. చెట్టు బెరడుకు లోపలివైపున ఏటేట పెరుగుచుండు పొర.

|| **cambrel,** n. కసాయివాడు జంతు కళేబర ములను చీలమండవద్ద గుచ్చి వ్రేలాడదీయు కొక్కెము.

Cambrian, a. & n. Wales దేశపు, ఆ దేశీయుడు; (Geol.) Wales, Cumberland ప్రాంతములలో కనిపించు ఆదియుగపు రాతి బండలు.

cambric, a. & n. మేలుజాతి తెల్లని నూలు (సంబంధమైన); చేతిరుమాళ్ళు.

|| **Cambridge,** n. England లో ఒక విశ్వ విద్యాలయ పట్టణము; ~ *blue*, లేత నీలపు రంగు; ~ *Platonists*, 17 వ శతాబ్దమున Cambridge విశ్వ విద్యాలయములోనుండి (neo-) Platonism సిద్ధాంతముల ప్రభావమునకు లోనైన తాత్త్విక మతాచార్యుల కూటమి.

came[1], n. అల్లిక కిటికీలలో వాడెడు గాడిగల సీసపు పలక.

came[2]. See COME.

camel, n. Arabia లోవలె ఒక మూపురమును గాని, Bactria లోవలె రెండు మూపురములనుగాని కలిగియున్న ఒంటె, లొట్టిపిట్ట; నమ్మరాని, సహింపరాని సంగతి; లోతు తక్కువ నీటిలో ఓడను తేల్చు యంత్రము; || ~*-brown*, గాలపు ఎర; ~*'s-hair*, ఒంటె వెంట్రుకలతోగాని, ఉడుత వెంట్రుకలతో గాని చేసిన (రంగుకుంచె).

cameleer, n. ఒంటెను తోలువాడు.

camellia, n. China, Japan దేశములనుండి వచ్చిన, పూలుపూయు నిత్య హరితమైన చెట్టు.

camelopard, n. = GIRAFFE.

camelry, n. ఒంటెల నధిరోహించిన సేనలు, ఒంటెల దళము.

camembert, n. చిన్నగా, మెత్తగానుండి పుష్టికరమైన Normandy ప్రాంతపు జున్ను.

cameo, n. (pl. ~*s*). విభిన్న వర్ణముల పొరలుండు sardonyx, agate వంటి శిలలలో అడుగు పొరలను నేపథ్యముగా నుంచి పై పొరమీద చేయు ఉబ్బెత్తు చెక్కడపు పని.

camera, n. *In Camera* (Lat.), న్యాయాధిపతి యొక్క అంతరంగికమైన గదిలో, బహిరంగముగా న్యాయస్థానములో కాదు; (orig. ~*obscura*), ఛాయాచిత్రములు తీయు పరికరము; ~*obscura, lucida*, దూరపు వస్తువు ప్రతిరూపమును గీయుటకు వీలుగా కాగితము మీద పడునట్లు చేయు రెండు రకముల పరికరములు.

camerlingo, -len-, n. Pope అను Roman Catholic మతగురువు యొక్క అంతరంగిక కార్యదర్శి, కోశాధికారి; the Sacred College యొక్క కోశాధికారి.

Cameronian, a. & n. Richard Cameron యొక్క, లేదా అతని సిద్ధాంతముల (అనుయాయి); Scottish reformed presbyterian మతశాఖకు చెందిన(వాడు); || (pl.) Scottish Rifles సైనికదళములు.

||**cami-knickers,** n. (pl.). చెడ్డీ, బాడీ కలిసిన స్త్రీల లోపలి ఉడుపు.

camion, n. నాలుగు చక్రములుండు ఎత్తులేని గుట్టపుబండి, లేదా motor truck.

camisole, సాధారణముగా అల్లిక పని గల లోపలి ఉడుపు.

camlet, n. పైన కప్పుకొనుటకు వేర్వేరు పదార్థములతో నేసిన తేలికైన బట్ట.

cammock, n. పచ్చని పువ్వులుపూయు ఒక జాతి మొక్క.

camomile, ch-, n. బలవర్ధకముగా ఉపయోగించు daisy వంటి పువ్వులుగల సుగంధపూర్ణమైన ఒక లత; ఆ జాతికి చెందిన మొక్కలు (*dog's* ~, *stinking* ~, *purple* ~, మొదలైన రకములు).

Camorra, n. Naples మొదలైన నగరముల లోని రహస్య సంఘము. [It.]

camouflage, n., & v.t. తుపాకులు, ఓడలు మొ. వానిని శత్రువులకు దృగ్గోచరము కాకుండ చేయుటకు వాని బాహ్యాకృతిపై వివిధ వర్ణములను పూసి నిజరూపము బయట పడనీయకుండ చేయుట. ఆలక్ష్యమును సాధించుటకే పొగలు, పొదలు మొదలైనవి వాడుట; (transf.) యథార్థము ప్రజలకు తెలియకుండు నట్లు వారిని తప్పుదారి పట్టించు ఉపాయము.

camouflet, n. bomb భూగర్భమున ప్రేలుటచే అక్కడ ఏర్పడిన బిలము. [F]

camp[1], n. స్కంధావారము, దండు విడియు చోటు; దండు; సైనికజీవితము; ద్రిమ్మరుల, ప్రయాణికుల తాత్కాలికపు విడిది, మజిలీ; మజిలీ చేయుట: మజిలీ చేయుచున్న వ్యక్తులు; (S.Afr.) (వ్యవసాయ క్షేత్రములో) పచ్చిక కొరకు వదలి చుట్టును కంచెవేసిన బీడు; ఒక సిద్ధాంతము ననుసరించువారు; ~*-bed*, *-chair*, *-stool*, మడిచి, మోసికొని పోవుటకు వీలైనవి; ~*-colour*, మజిలీ చేయుచున్న చోటును గుర్తించుటకు వీలుగా ఎగురవేయు జెండా; ~*-fever*, ముఖ్యముగా typhus జ్వరము; ~*-follower*, సైన్యమునకు చెందక సైన్యము నంటిపెట్టుకొని యుండు పురుషుడు గాని, స్త్రీ గాని; ~*-meeting*, America లో ఆరు బయటగాని, డేరాలలో గాని చాల రోజులపాటు సాగు మతవిషయక సమావేశము.

camp[2], v.i. & t. మకాముచేయు; (also ~ *out*) డేరాలోగాని, ఆరు బయటగాని వసించు; (సైనికులను) విడిదిచేయు.

Campagna, n. *The* ~, Tiber నదికి ఆగ్నేయముగా Italy దేశములో నున్న మైదానము.

campaign, n. & v.i. **1.** ఒక నిర్దిష్ట రంగములో గాని, ఒక లక్ష్యముతోగాని, పోరాటమును తాత్కాలికముగనో, పూర్తిగనో అంత మొందించుటకుగాని సాగించు సైనికచర్యల పరంపర; క్రమబద్ధమైన చర్య, ముఖ్యముగా (Pol.) ఒక విధానమునకు అనుకూలముగనో, ప్రతికూలముగనో ప్రజాభిప్రాయమును రెచ్చగొట్టుటకు చేయు ప్రయత్నము. **2.** v.i. campaign లో పాల్గొను, నిర్వహించు; ~-ER[1] n., (*old* ~*er*, పరిస్థితుల కనుగుణముగా సర్దుకొనుట కలవాటు పడినవాడు).

campanile, n. గంట ఉన్న గోపురము, ఇతర భవనములతో చేరక విడిగా నుండునది, ముఖ్యముగా Italy దేశములో.

campan|ology, n. ఘంటాశాస్త్రము (గంటలు పోతపోయుట, ప్రయోగించుట మొ. వానికి సంబంధించినది). ~oLOGER, ~oLOGIST, nn., ~ologicAL a.

campanul|a, n. Canterbury bell వంటి గంట ఆకారముగల తెల్లని, లేదా నీలిరంగు పూలు పూయు మొక్క జాతులు. ~-ACEOUS a.

campanulate, a. (zool. & bot.). గంట ఆకృతిగల.

camphor, n. కర్పూరము. camphorIC a.

camphorate, v.t. కర్పూరము నద్దు, కర్పూరముతో నింపు.

campion, n. ఒక జాతి పూలమొక్క, ముఖ్యముగా ~ & ragged robin అను ఎర్రని, తెల్లని పూలుపూయు మొక్క జాతి.

campo santo, n. Italy లోని గోరీల దొడ్డి. [It.]

|| **campshed,** v.t. campshot తో బందోబస్తు చేయు.

|| **campshot,** || **campshedding,** || **campsheeting,** nn. నది మొ. వాని గట్టు కొట్టు

కొని పోకుండ నీటివైపు పాతిన కొయ్యలు, పలకలతో చేయు బందోబస్తు.

***campus,** n. పాఠశాల, లేదా కళాశాల ఆవరణ; విద్యాసంస్థ.

campylo-, comb. form in bot. terms = వంగిన.

camwood, n. West Africa కు చెందిన, రంగుల తయారీలో వాడు ఎర్రని గట్టి కలప.

can^1, n., & v.t. ద్రవములకొరకు పిడిఉన్న లోహపాత్ర, ముఖ్యముగా రేకుతో చేసినది; ~FUL(2) n.; *carry the* ~ (sl.), బాధ్యత వహించు; ~*-buoy,* స్థలనిర్దేశమునకై ఇసుకలో నిలిపిన కోణాకారపు కొయ్య; ~*-dock,* నీటికలువ; (మాంసము, చేపలు, పండ్లు మొ వానిని రేకు డబ్బాలో వేసి గాలి చొరనీయకుండ బిగించు; (-)~nER^1 n., ~nERY (3) n., ~ning-factory; ~*ned* (sl.), తప్పత్రాగిన; ~*ned music* (sl.), ముఖ్యముగా gramophone మీద తిరిగి వినుట కొరకు record చేసిన సంగీతము.

can^2, v. aux. శక్యార్థక సహాయక్రియ. చేయగల; చేయుటకు హక్కుగల; చేయుటకు అనుమతింపబడు (*you* ~ *go,* నీవు పోవచ్చును); *could,* చేయగలిగెను.

Canaan, n. (యూదుమతస్థులకు) భగవంతుడు వాగ్దానము చేసిన భూమి, స్వర్గము.

Canada, a. Canada దేశపు, ఆ దేశమునుండి.

Canadian, a. & n. Canada దేశపు (పౌరుడు).

canaille, n. అలగా జనము. [F]

canal, n., & v.t. చెట్ల, జంతువుల శరీరములో ఆహారము, ద్రవము, గాలి మొదలగు వాని కొరకు నాళము; కాలువ (~*s of Mars,* కుజగ్రహము మీది సందిగ్ధమైన రేఖలు); బోదె; (zool.) శ్వాసనాళము ముందునకు వచ్చుటకు పై చిప్పలోగల గాడి; (v.t. rare) కాలువ త్రవ్వు, కాలువల నేర్పరచు.

canaliculate, -ated, aa. (nat. hist.). చాళ్ళతో కూడిన; చాళ్ళు కల్పింపబడిన.

canaliz|e, -is|e, v.t. = CANAL vb; (నదిని) గట్లు, లాకులు మొదలైనవి ఏర్పరచి, మార్గమును తిన్నగా చేసి, కాలువగా మార్చు; (fig.) కోరిన వైపునకు మార్చు, ~-ATION n.

canape, n. anchovies అను చేపలు మొదలైనవి చేర్చి కాల్చిన రొట్టె. [F]

canard, n. తప్పుడు వార్త, వంచన. [F]

Canarese. = See KANARESE.

canary, a. & n. ~ దీవులకు చెందిన; (also ~*-bird*) పసుపుపచ్చని ఈకలు గలిగి పాడెడి పిట్ట (వన్యస్థితిలో ఆకుపచ్చని రంగు); (also ~*-wine*) 16-18 శతాబ్దముల మధ్య విశేషముగ ఉపయోగింపబడుచుండిన ద్రాక్ష సారాయి; పసుపురంగు ఎర్ర; ~*-coloured,* ప్రకాశవంతమైన పసుపు వన్నెగల; ~ *convolvulus,* RHODIUM^1 అను సుగంధపు చెక్కనిచ్చు చెట్టు; ~ *creeper,* పసుపు పచ్చని పువ్వులు పూయు తీగె; ~*-seed,* పిట్టలకు ఆహారముగా వేయు గింజలు.

canasta, n. South America లో ప్రారంభమై మొదట rummy ఆటను పోలిన పేకాట.

canaster, n. ఎండు ఆకులను ముదుకగా తునకలుచేసి తయారుచేసిన పొగాకు.

cancan, n. పెద్ద పెద్ద గంతులువేయు నృత్యము.

cancel^1, v.t. & i. తుడిచివేయు, కొట్టివేయు, రద్దుచేయు, చెల్లకుండచేయు, ఎత్తివేయు, ప్రతి విధానముచేయు, సమస్థితి కలిగించు, ఒక దానికి మారుగా చేయు, (v.i., ~ *out* or ~, of items) ఒకదానిని మరియొకదానితో సమస్థితి కలిగించు; (Math.) ఒకే కారణాంకముతో విభాజ్య, విభాజకములనుగాని, ఒకే సమీకరణపు ఇరుపార్శ్వములనుగాని భాగించు. ~IATION, n.

cancel^2, n. రద్దు ఉత్తరువు; అచ్చయిన పుటను గాని, పుటలను గాని రద్దుచేసి తిరిగి ముద్రించుట, అట్లు రద్దుచేసిన, లేదా దానికి బదులు ముద్రించిన పుట(లు).

cancell|ate, -ated, aa. (bot. & zool.). వల వంటి చారలు గల; స్నాయుతంతువులు వల వలె అల్లుకొని ఏర్పడిన (ఎముక).

cancellous, a. (ఎముకకు సంబంధించి) =prec.

cancer., C., n. కర్కాటక రాశి (*C* ~); ద్వాదశ రాసులలో నాలుగవది; TROPIC of C ~, కర్కాటక రేఖ; పుట్టకురుపు, (fig.) నిర్మూలించిన మరల తలయెత్తు అవగుణము (సోమరితనము, లంచగొండితనము, మొదలైనవి). ~ED^2, ~OUS aa.

cancroid, a. & n. **1.** పీతవంటి; పుట్టకురుపు వంటి. **2.** గట్టి చిప్పగల పీత జాతికి చెందిన; పుట్టకురుపు వంటి రోగము.

candelabrum, n. శాఖలతో కూడిన పెద్ద దీపపు సెమ్మె, కొవ్వొత్తుల సెమ్మె.

candesc|ent, a. తెల్లగా ప్రకాశించు, తెల్లని వేడితో దీపించు. ~ENCE n.

candid, a. నిష్పాక్షికమైన; తప్పులెంచని; నిష్కపటమైన; ~*camera,* తరచుగా వారికి తెలియకుండ వ్యక్తుల ఛాయాచిత్రములను తీయుట కనువైన చిన్న camera: ~*friend,* అప్రియమైన సత్యములను చెప్పినొప్పించి సంతసించు నామమాత్రపు మిత్రుడు. ~LY^2 adv., ~NESS n.

candidate, n. అభ్యర్థి; ఒక పదవిలోనికి వచ్చు అవకాశము గల వ్యక్తి; పరీక్షకు కూర్చొనుచున్నవాడు.

candid|ature, n. ఎన్నికకు నిలబడుట, అభ్యర్థిగానుండుట. ~ACY n.

candied. See CANDY (p.p.).

candle, n. కొవ్వువత్తి; (also ~*-power*) కాంతికొలతలో ఏకాంకము; *Roman* ~, గొట్టములో నుండి రంగురంగుల గోళములు వెలికివచ్చు బాణసంచా; *can't, is not fit to, hold a* ~ *to,* (ఒక వ్యక్తితో) పోల్చుటకర్హుడు కాని; *sell by inch of* ~, వేలము పాట ద్వారా విక్రయించు (పూర్వము చిన్న కొవ్వువత్తి ఆరిపోవుటకు ముందుగా వేలములో పాటపాడిన వానికి వస్తువు నిచ్చు సంప్రదాయమును బట్టి ఏర్పడిన పలుకుబడి; BELL, *book &* ~, మతమునుండి బహిష్కరించుట; *game not worth the* ~, వ్యర్థమైన వ్యయ ప్రయాసలు; BURN^2 ~ *at both ends,* శక్తిని జాగ్రత్తగా ఉంచుకొనక దుర్వ్యయము చేయు; *hide* ~ *under* BUSHEL, ప్రజ్ఞను బహిర్గతము కాకుండ దాచు; ~*-berry-myrtle* (N. -Amer.), ~*berry-tree* (Moluccas), కొవ్వువత్తులుచేయుట కుపయోగించు మైనమును, గింజలను ఇచ్చు చెట్టు; ~*ends,* కొవ్వువత్తులలో కాలగా మిగిలిన ముక్కలు, లోభులు దాచియుంచిన చిల్లర వస్తువులు; ~*-light,* కొవ్వువత్తుల వెలుగు, కృత్రిమమైన ఏ వెలుగైనను: సాయంవేళ; ~*stick,* కొవ్వువత్తిని నిలబెట్టుటకు ఆధారము; ~*-tree,* America లో కొవ్వువత్తిని పోలి, కొన్ని అడుగుల పొడుగుండు కాయలు కాయు చెట్టు.

Candlemas, n. Virgin Mary పునీతయైన సందర్భమును పురస్కరించుకొని ఏర్పడిన పర్వదినము; (తేదీగా) ఫిబ్రవరి 2 వ తేదీ; Scotland లో మూడు మాసముల కొకసారి చెల్లించవలసిన సైకము చెల్లించు రోజు.

candour, n. నిష్పాక్షికత, నిష్కాపట్యము; ద్వేషరాహిత్యము; సరళత.

candy, n., & v.t. & i. **1.** కలకండ, పటిక బెల్లము (also *sugar* -~); *(w. pl.) మిఠాయి; ~-FLOSS, పీచుమిఠాయి; ~-*stripe(d)*, తెలుపుచార, రంగుచార ఒకదాని ప్రక్క ఒకటిగా నుండు. **2.** vb. పంచదార తోపు పెట్టి నిలువ చేయు; (t. & i.) స్ఫటిక ముగా మారు, మార్చు; (p.p.) మెరియు చున్న, (arch.) తేనె పూసిన, శ్లాఘావరమైన.

candytuft, n. గుత్తులుగా తెలుపు, ఎరుపు, లేదా గులాబిరంగు పువ్వులు పూయు మొక్క.

cane[1], n. బోలుగా కణుపులతోనుండు పొడు గైన గడ (bamboo, వెదురుగడ, sugar ~, చెరుకుగడ) లేదా గట్టి కాండము, పేము; (*a* ~, ~*s*) బెత్తము, చేతికర్ర; ‖ సన్నగా నున్న చేతికర్ర; లక్క మొదలైన వాని కడ్డీ; ~-*apple*, strawberry చెట్టు; ~-*brake*, గడ్డిజాతి, అట్టి గడ్డి మొలిచిన ప్రదేశము; ~ *chair*, పేముకుర్చీ; ~-*sugar*, చెరుకు నుండి తయారైన చక్కెర. canY[2] a.

cane[2], v.t. బెత్తముతో బాదు, canING[1] n.: దండించి (వ్యక్తికి) పాఠము తలకెక్కునట్లు చేయు; (కుర్చీ చట్రము మొ. వానిలో, పేము అల్లు.

canephorus, n. Greek శిల్పములో తలమీద గంపను మోయుచున్న యువకుడు లేదా యువతి.

cangue, cang, n. China లో నేరము చేసిన వాడి మెడచుట్టు బిగింపబడు బరువైన కొయ్య చట్రము.

canine, a. & n. కుక్క(ల)కు సంబంధించిన; ~ *tooth* or ~, కోరపళ్ళలో ఒకటి.

canister, n. తేయాకు, మందుగుండు సామగ్రి మొ. వాని నుంచు చిన్న (లోహపు) పెట్టె; (R.-C. Ch.) పలుచని రొట్టెలను భగవదర్ప ణమునకు పూర్వము ఉంచు పాత్ర; ~-*shot* or ~, సీసపు డబ్బీలో ఉంచిన తుపాకిగుండ్లు.

canker, n., & v.t. **1.** నోటి పుండు, కొరుకుడు పుండు; గుర్రపు కాలికివచ్చు రోగము; చెట్ల తెగులు; (fig.) చెరుచు ప్రభావము, దుష్ట స్వభావము; ~-*worm* or ~, ఆకులను, మొగ్గలను పాడుచేయు గొంగళిపురుగు, కొరు కుడు పురుగు; ~-*rash*, గొంతులో పుండు వచ్చు జ్వరపు రోగము; ~OUS a. **2.** v.t. పుండుగాచేయు, రోగము తగిలించు, చెడ గొట్టు; చెడిన; (p.p.) రోగగ్రస్తమైన, చీడ పట్టిన.

canna, n. ప్రకాశవంతమైన పసుపు, ఎరుపు, లేదా నారింజ వన్నె పుష్పములును, అలంకార ముగా నున్న ఆకులును గల మొక్క.

cannel, n. (Also ~-*coal*) బొగ్గు గనిపెలు, బొగ్గు వాయువు తయారు చేయుటలో వాడు నట్టి బాగుగా మండు పెలుసుబొగ్గు.

cannibal, n. & a. **1.** నరమాంస భక్షకుడు; స్వజాతి జంతువునే భక్షించు జంతువు; ~ISM (2) n., ~istIC a. **2.** adj. ఈ అలవాట్లు గల, ఈ అలవాట్లకు సంబంధించిన.

cannibalize, -ise, v.t. ఒకదానిని పోలి మరి యొకటియున్న యంత్ర సముదాయములో తక్కినవానికి విడి భాగములకొరకు ఒకదానిని ఊడదీసి ఉపయోగించు.

cannikin, n. చిన్న డబ్బా, చిన్న పాత్ర.

cannon[1], n. **1.** (Now *gun*) ఫిరంగి; విమానము నుండి ప్రేల్చబడి, క్రింద పడి ప్రేలు గోళము లను వదలు బరువైన తుపాకి; ~-*ball* (hist.), ఫిరంగి గుండు; ~-*bone*, జంతువు వెనుక కాలిలో గొట్టమువంటి ఎముక; ~-*clock*, భూతద్దముతో మధ్యాహ్న వేళ పేల్చు గుండు; ~-*fodder*, యుద్ధములో ఫిరంగులకు ఎరగా ఎంచబడు మనుష్యులు. **2.** (Mech.) స్తంభము పైన స్వతంత్రముగా తిరుగు గొట్టము వంటి సాధనము, గడియారపు key గొట్టము. **3.** (Also ~-*bit*) గుర్రపు నోటిలో కళ్ళెము లోని నున్నని, గుండ్రని ఇనుపముక్క. **4.** (Billiards) ఆటగాడు తన బంతితో వరుసగా రెండు బంతులను కొట్టుట. **5.** (Also ~-*curl*) sausage ఆకారములో నున్న మెలిక.

cannon[2], v.i. ‖ Billiards ఆటలో ఆటగాని బంతి రెండు బంతులను వరుసగా కొట్టు; ఒక దానినొకటి ఢీకొను; పటపాలుగా కొట్టు.

cannonade, n., & v.t. & i. తెంపులేని ఫిరం గుల కాల్పు; (vb) తెంపు లేకుండ ఫిరంగి కాల్చు; తుపాకి కాల్పులతో శిథిలముచేయు, వడిగా ఫిరంగి కాల్చు.

cannot. See CAN[2].

cannula, n. (surg.). పుండు మొ. వానినుండి ద్రవము వెలికి పోవుటకు లోనికి జొనుపు గొట్టము.

cann|y, a. తెలివిగల, లోకజ్ఞానముగల; సహజ మైన, ప్రమాదము లేకుండ వ్యవహరింపదగిన (esp. w. neg.); (esp. of Scots), పొదుపరి యైన, సాధువైన, నెమ్మదియైన, వివేకము గల, (*ca'*~*y*, Sc. లో మెల్లగా పోవు లేక, నడుపు, ఉత్పత్తిని పరిమితముచేయు; trade union విధానపు పేరు); జిత్తులమారి; పొదు పువ్వు నవ్వు. ~iLY[2] adv., ~iNESS n.

canoe, n. & v.i. తెడ్లతో నడుపు పడవ, ఆ పడవలో ప్రయాణము చేయు తెడ్లు వేయు. ~IST(3) n.

canon, n. Church ఆదేశము; ~ *law*; church పరిపాలన కేర్పడిన ధర్మశాస్త్రము; చట్టము, శాసనము; ప్రమాణము; church అంగీకరించిన Bible గ్రంథములోని పుస్తక ముల పట్టిక; ఒక రచయిత నిజముగా వ్రాసె నని నిర్ణయించిన పుస్తకముల పట్టిక (ఉదా. *the Shakespearian* ~, నిజముగ Shakes-peare వ్రాసినట్లు పండితులంగీకరించిన గ్రంథ ముల జాబితా); Church లో జరుగు Mass పూజలో రొట్టెను, ద్రాక్షసారాయిని భగవ దర్పణము చేయునప్పు డుచ్చరించు వాక్య ములు; (Mus.) వివిధ భాగములు ఒకే అంశ మును ఒకదాని నొకటి క్రమముగా అనుక రించు సంగీతాంశము. (Typ.) ప్రత్యేకమైన పేరు కలిగి, ముద్రణకు కూర్చు అక్షరములలో అన్నిటికంటె పెద్ద పరిమాణము గల అక్షరపు నమూనా; గంటను ప్రేలాడదీయుటకు వాడు లోహపు వంకీ, క్రైస్తవ మతాధికారులలో ఒక హోదా. ~RY(2) n., MINOR ~.

cañon See CANYON.

canonical, a. & n., **canonic**, a. (arch.). ధర్మశాస్త్రము నిర్దేశించిన (~ *hours*, ప్రార్థ నకు, లేదా వివాహమునకు ధర్మశాస్త్రము నిర్దేశించిన వేళలు); (~ *dress*, మతగురువుల ఉడుపులు, also ~*s* as n. pl.); మతగ్రంథ ములో ప్రామాణికమని అంగీకరింపబడిన; *C*~*Epistles*, Peter, James, John, Jude వ్రాసిన పదు లేఖలు; ఆధికారికము, ప్రామా ణికము, అంగీకృతము; (Mus.) సంగీతములో canon భాగము; క్రైస్తవమతస్థులలో నిర్దిష్ట ప్రాంతమునకు చెందిన, అక్కడి సభ్యుడు. canonicalLY[2] adv.

canonicate, n. = CANON*ry*.

canonicity, n. మతములో ధర్మశాస్త్రముగా పరిగణింపబడు స్థాయి.

canon|ist, n. ధర్మశాస్త్రసంబంధమైన న్యాయ వాది. ~istiC(AL) aa.

canoniz|e, -is|e, v.t. క్రైస్తవమతమునకు చెందిన ఋషుల (saints) జాబితాలో చేర్చు; ఋషిగా పరిగణించు; (గ్రంథమును) ధర్మ శాస్త్రముగా గుర్తించు; Church అధికారులు ఆమోదించు. ~ATION a.

***canoodle**, v.i. & t, (sl.). అత్తుకొను, లాలించు.

Canopic, a. ప్రాచీన Egypt లోని *Canopus* అను నగరమునకు సంబంధించిన; ~ *jar, vase,* ప్రాచీన కాలమున Egypt దేశములో మృతదేహములు కుళ్ళిపోకుండ ఓషధుల రసము పూయునపుడు లోని ప్రేగులను భద్రపరచి పూడ్చుటకుపయోగించుచుండెడి పాత్ర.

canopy, n., & v.t. వితానము, మేల్కట్టు, చాందిని (also fig. తలపై వ్రేలాడుచున్న ఆచ్ఛాదనము, ఆకాశము మొదలైనవి); (Archit.) చూరు; విమానములో దానిని నడుపువారు కూర్చొను చోటుమీది కప్పు; (vb) అట్టి చాందినీ సమకూర్చు, చాందినీగా ఏర్పడు.

canorous, a. శ్రావ్యమైన, ప్రతిధ్వనించు.

cant[1], n. గట్టు, స్ఫటికము మొ. వాని ఏటవాలు భాగము; తొట్రుపడజేయు చలనము, త్రోపు; వంగియుండుట, వాలియున్న స్థితి; ~*-board,* వాలుబల్ల.

cant[2], v.t. & i. (Trans.) ఒరుగజేయు, తల క్రిందుచేయు; (v.i.) ఒరుగు, వాలు; (Naut.) వెనుకకు ఊగు; ~*-hook,* దూలములను తిరుగవేయుటకుగాను పొడుగైన కర్రకు చివర చేర్చిన కొక్కెము.

cant[3], n. & a., & v.i. 1. ఒక వర్గమునకు, వృత్తికి, శాఖకు సంబంధించిన విలక్షణభాష, = సాంకేతికభాష; తాత్కాలికముగా ప్రచారములోనుండు పదబంధములు; అర్థమునుద్దేశించకయే ఆచారము ననుసరించి ఆడు మాటలు, మిథ్యాభక్తిద్యోతక పదజాలము; వంచన. 2. v.i. ఇట్టి మాటలను వాడు, నిరర్థకముగా మాటలాడు; (Her.) ~*ing arms, heraldry, coat,* రాజ శాసనదేమ ప్రత్యేకపు పట్టాపొందిన వ్యక్తి లాంఛనము, అతని పేరు సూచించునది. ~ER[1] n.

can't. See CAN[2].

Cantab, n. (colloq.), **Cantabrigian,** n. & a., Cambridge విశ్వవిద్యాలయపు(సభ్యుడు).

cantaloup, n. పుచ్చకాయ జాతి ఫలము.

cantankerous, a. వికటమైన, కలహశీలియైన. ~LY[2] adv., ~NESS n.

cantata, n. (mus.). సామూహిక గానము; అభినయము లేకుండ పాడెడి ఒకరకపు గేయ నాటిక; (ఒకప్పుడు)ఒకేవ్యక్తిచేయు ఆలాపన.

Cantate, n. Bible గ్రంథములో ప్రార్థనగా పాడు 98వ గీతము (Psalm).

cantatrice, n. గానము వృత్తిగానుండు స్త్రీ. [It. & F.]

canteen, n. || సేనా శిబిరములోకాని బారకాసులలోగాని ఆహార పానీయములను విక్రయించు శాల (*dry* ~, మద్యము లభించని ఆహారశాల, *wet* ~, మద్యము లభించు శాల); మజిలీలో వంటకు, వాడు పాత్ర సామగ్రి, సైనికుని భోజనపాత్రల పెట్టె; సైనికుని జలపాత్ర; బహిరంగ వినోద స్థలములలోను, పెద్ద సంస్థలలోను పానీయములు, ఆహారము లభించు శాల; ఇంటిలో పళ్ళెరములు, చెంచాలు మొదలగునవి ఉంచు పెట్టె.

canter, n., & v.i. & t. 1. గుర్రపు నడకలో అర్ధవల్గితము, అనాయాసపు నడక (*win in a* ~, అవలీలగా గెలుచు). 2. (vb.) (గుర్రముకాని రౌతుకాని) ఆ విధముగా పోవు; గుర్రమును అట్లు నడుపు.

canterbury, n. సంగీతము మొ. వాని కొరకు వేరువేరు అరలతో ఏర్పరచిన వేదిక.

Canterbury bell, n. గంట ఆకారపు పూలు పూయు campanula జాతి మొక్క.

cantharides, n. pl. (med.). ఎండబెట్టిన ఒక జాతి పురుగు, Spain దేశమునకు చెందినది.

canthus, n. కనుకొలికి, కొన.

canticle, n. చిన్న పాట, ప్రార్థన గీతము, కీర్తన; Prayer-Book లోని ఏదైన కీర్తన; *Canticles,* Bible లోని Song of Solomon అను రచన.

cantilever, n. వరండాకు ఆధారముగ గోడనుండి ముందునకు పొడుచుకొని వచ్చునట్లు అమర్చు వంకరవాసము; ~ *bridge,* రెండు స్తంభముల పయి దూలములకు రెండు ప్రక్కల రెండుజతల ~s కలిగి వానినుండి ఏర్పరచిన పయిజాలు కలిగిన వంతెన.

cantle, n. || తునక, ముక్క; గుర్రపు జీను వెనుకకొన.

canto, n. (pl. *-os*). సుదీర్ఘ పద్యకావ్యములో విభాగము, సర్గము, ఆశ్వాసము.

canton[1], n. దేశవిభాగము; Switzerland రాజ్య కూటమిలో రాష్ట్రము; (Her.) డాలు మీది కొనలో నాలుగవవంతుకంటె తక్కువ పరిమాణముగల చదరపుభాగము. ~LY[2] a.

canton[2], v.t. దేశమును cantons గా విభజించు; నిర్దిష్ట స్థలములో (సైనికులకు) నివాస మేర్పరచు.

cantonment, n. సైనికులకు నిర్దేశింపబడిన నివాసస్థానము (India లో ఒకప్పుడు సైనికులకు ఏర్పాటుచేసిన శాశ్వత స్థావరము).

cantor, n. 1. Church లో ప్రార్థనలు పాడునప్పుడు ముందుగా పాడు వ్యక్తి. 2. యూదుల ఆరాధనలో నాయకుడు. [L]

cantorial, a. Church గాయక బృందపు నాయకునకు సంబంధించిన, గాయక బృందములో ఉత్తరదిశకు సంబంధించిన.

cantoris, సంగీత సూచన. సంవాదగానములో ఉత్తరదిశ యందున్నవారు పాడవలసినది. [L]

cantrip, n. (Sc.). మంత్రకత్తె పన్నాగము; అల్లరిచేష్ట, కొంటెపని.

Canuck, n. & a. (sl.). French Canada కు చెందిన; *Canada కు చెందిన.

canvas, n. తెరచాపలకు, డేరాలకు, చిత్రములు గీయుటకు వాడు తెలుపుచేయని గట్టి కిత్తనార గుడ్డ; అలంకారపు కుట్టుపనికి, గోడలు, కుర్చీలు మొదలగువానిని కప్పుటకు వాడు గుడ్డ; *under* ~, డేరా(ల)లో, తెరచాపలెత్తి; పందెపు నావలో కప్పియున్న కొన; చిత్రపటము; ~*-back,* N.-American బాతు.

canvass, v.t. & i., & n. క్షుణ్ణముగా చర్చించు, వోట్లను అర్థించు, (నియోజకవర్గము) నుండి వోట్లను అర్థించు, మనోగత భావములను తెలిసికొను, కొనవలసినదని అడుగు; ~ER[1] n.; (n.) వోట్ల నర్థించుట.

canyon, cañon, n. తరచుగా వాతో కూడినగు లోతైన లోయ.

canzonet, n. చిన్న గేయము; ఒకరకపు శృంగారగీతము.

caoutchouc, n. & a. ఎక్కువ ఉష్ణోగ్రతలో వేడిచేసి గట్టిపరచని rubber.

cap[1], n. టోపీ, కుళ్ళాయి (ముఖ్యముగా సన్నని బట్టతో చేయబడి స్త్రీలు ఇంటిలో ధరించునది, అంచు లేకుండ గుడ్డతోనో, మరి యేదైన మెత్తని వస్తువుతోనో చేయబడి పురుషులును, బాలురును బయట ధరించునది); ~ *in hand,* విధేయతతో; ~ *fits,* స్థూలముగా అన్న మాట తనకు వర్తించునని వ్యక్తి భావించుట; *set* one's ~ *at,* పరిణయమాడు తలంపుతో, యువతిని ఆకర్షింప యత్నించు; ప్రత్యేకమైన శిరోవేష్టనము (*college* or *square* ~, ఒక కళాశాలకు చెందిన విద్యార్థులు ధరించవలసిన టోపీ; *steel* ~, శిరస్త్రాణము; *Scotch* ~, Scotland లోని Highland వాసులు ధరించు టోపీ; *football* ~, మఖ్మల్ మొ.వానితో చేసిన టోపీ, || జట్టులో చేర్చుకొన్నట్లు గుర్తు

~ *of* MAINTENANCE, అధికారమర్యాదా సూచకముగా ధరించు శిరోవేష్టనము; ~ *of liberty,* Rome లో విడుదల చేయునప్పుడు బానిసకిచ్చుచుండిన సూచ్యాకృతి గల టోపీ, ఇప్పుడు Republican చిహ్నము; ~ *& bells,* విదూషకుని లాంఛనము; FOOL'*s* ~, మధ్య యుగములో విదూషకులు ధరించుచుండిన మువ్వలు కుట్టిన టోపీ; టోపీ వంటి తొడుగు, సహజమైనది (కుక్కగొడుగు పై భాగము, మోకాటి చిప్ప వంటివి), లేదా ఏదైన ప్రయోజనసాధనకు పైన అమర్చునది (కాలి బొటనవ్రేలిపై ధరించునది మొ.); *percussion* ~, తూటాలు మొదలైనవానితో ప్రేలుడు పదార్థమును అంటించునట్టిది; (Naut.) ఓడ స్తంభమును గాని కొయ్యను గాని పొడిగించుటకుగాను మరియొకదానిని జతచేయుటకు వాడునట్టి రెండు రంధ్రము లున్న బల్లచెక్క; శంకు రూపపు కాగితపు సంచి, రోగులకు సేవచేయు Sister of Charity ధరించు టోపీ; (Fox-hunting, etc.) చందాదారు కానివాడు ఒక రోజు వేటకు ఇచ్చు నిర్ణీతమైన అద్దె (టోపీలో దానిని ప్రోగు చేయుదురు); ~pER[1] n., ఆ అద్దెను వసూలుచేయు అధికారి; ~*-paper,* పైన కట్టుటకు వాడు లేతగోధుమవన్నె కాగితము, వ్రాతకు వాడు కాగితములో ఒక పరిమాణము; ~*-stone,* శిఖరశిల.

cap[2], v.t. & i. టోపీ ధరింపజేయు; (Sc. Univv.) పట్టమునిచ్చు; తుపాకి గుబ్బపై percussion cap ఉంచు; కర్ర మొ. వానికి పొన్ను వేయు, ~pING[1](3) n., శిఖరము పై నుండు; ఆటగానికి జట్టులో చేర్చుకొన్నట్లు గుర్తుగా టోపీని ఇచ్చు; అతిశయించు (~*anecdote, quotation,* etc., ఒకడు చెప్పిన కథకు, ఉదాహరించిన పద్యమునకు దీటైనది చెప్పగలుగుట); ~ *verses,* ఒకడు చదివిన పద్యపు తుది అక్షరముతో మొదలగు మరియొక పద్యమును చదువు; గౌరవసూచకముగ శిరోవేష్టనమును తీసివేయు, లేక స్పృశించు; కొనలు గాయపరచు.

capabilit|y, n. సామర్థ్యము; నిద్రాణముగ నున్న శక్తి (*has* ~*ies,* సామర్థ్యమున్నది కాని వ్యక్తము కాలేదనుట).

capab|le, a. చేయగల; చేయుటకు తగిన శక్తి గల; (తప్పుపని చేయుటకు) తగినంత దుష్టబుద్ధి గల; ప్రజ్ఞ గల, సమర్థత గల. ~LY[2] adv.

capacious, a. విశాలమైన. ~NESS n.

capacitance, n. (electr.). 1. విద్యుత్పరిమాణములో వచ్చు మార్పునకు, దాని శక్మములో వచ్చు మార్పునకు మధ్య నిష్పత్తి. 2. కొంత విద్యుత్పరిమాణమును నిలువచేయగల శక్తి.

capacitate, v.t. సమర్థవంతము కావించు; చట్టరీత్యా అర్హతను కలిగించు.

capacitor, n. (electr.). విద్యుచ్ఛక్తిని నిలువ చేయు సాధనము.

capacity, n. (సంతోషము, వేడి, తేమ మొ. వానికి సంబంధించిన) ధారణశక్తి, గ్రహణ శక్తి, *filled to* ~, పూర్తిగా నిండినది; ~ *house,* పూర్తిగా నిండిన నాటక ప్రదర్శన శాల మొదలైనవి; ఉత్పాదకశక్తి; ఘనపరిమాణము (*measure of* ~, గింజలు, నూనెలు మొ. వానిని ధరించుటకు గాను ఓడలు, పాత్రలు మొ. వాని ఘనపరిమాణము); మానసికశక్తి, మేధాశక్తి; చేయు సామర్థ్యము, అవకాశము (rare); స్థానము, హోదా; చట్టము ప్రకారము లభ్యమైన అధికారము; (electr.) విద్యుచ్ఛక్తిని నిలువ చేయుటకు పరికరమునకు గల శక్తి.

cap-a-pie, adv. ఆపాదమస్తకము.

caparison, n. (freq. pl.), & v.t. గుర్రముపై అలంకారముకొరకు వేయు వస్త్రము మొదలైనవి; నరంజామా; (vb) వస్త్రము మొ. వానితో కప్పు, సజ్జవేయు.

cape[1], n. వేరు దుస్తులపైన ధరించు చేతులు లేని చిన్న ఉడుపు, ప్రత్యేకమైనదిగాని, coat వంటి వేరు దుస్తులతో చేరియుండి విడదీయుటకు వీలైనదిగాని. capED[2] a.

cape[2], C-, n. & a. సముద్రములోనికి చొచ్చుకొని పోయిన భూభాగపు కొన, అగ్రము; *the C*~, Good Hope అగ్రము; *C*~ *boy.* తెలుపు, నలుపు జాతులకు పుట్టిన South African దేశీయుడు; *C*~ *doctor,* S. Africa లో మాత్రమే ఉన్న ఆగ్నేయ దిశనుండి వీచు బలమైన గాలి; *C*~ *Dutch,* S.-Afr. Dutch; *C*~ *gooseberry,* శీతకాలములో లభించు ఒక జాతి ఫలము; *C*~ *smoke,* S. -African బ్రాందీ.

cap(e)lin, n. Cod చేపను పట్టుటకు ఎరగావాడు చిన్న చేపజాతి.

caper[1], n. S.-Europe లోని గచ్చజాతి పొద; (pl.) దాని మొగ్గల ఊరుగాయ; *English* ~*s,* nasturtium కాయల ఊరగాయ.

caper[2], n., & v.i. దుముకు, గంతు; విస్మయకరమైన వ్యవహారము; *cut a* ~, ~*s,* గంతువేయు.

caper|callie, -lzie, n. అడవికోడి.

caperer, n. కృదర్థములలో; చిత్రముగ ఎగురు ఒక జాతి ఈగ.

capful, n. టోపీని నింపుటకు చాలినంత; esp., ~ *of wind,* హఠాత్తుగా తీవ్రముగా వీచి నిలిచిపోవు గాలి.

capias, n. అరెస్టు వారెంటు. [L]

capillarity, n. కేశికత, ద్రవమును ఎగబీల్చు లేదా దిగవేయు శక్తి.

capillary, a. & n. కేశసంబంధమైన; కేశము వంటి;(గొట్టము,రక్తనాళము విషయములో) కేశమువలె స్వల్పమైన చుట్టు కొలతగల. ~ATTRACTION, REPULSION.

capital[1], n. స్తంభాగ్రము.

capital[2], a. & n. మరణముతో ప్రమేయము గల, మరణదండన విధింపదగిన,(~ *sentence,* మరణదండన); దారుణమైన, సర్వనాశకమైన; వరుసలో మొదట నుండు (~ *letter,* పెద్ద అక్షరము); ప్రధానమైన (~ *city,* రాజధాని); ముఖ్యమైన, ప్రముఖమైన, ఉత్తమ శ్రేణికి చెందిన; మూలమైన, (~ *fund,* వ్యక్తిగాని, సంస్థగాని వ్యాపారము ప్రారంభించుటకు మొదటి పెట్టుబడి సొమ్ము, పెట్టుబడిదారుల వర్గము; ~ *goods,* ముడిసరుకులు; *fixed* ~, యంత్రములు మొదలగువాని రూపమున నున్న మూలధనము; *circulating* or *floating* ~, చరరూపమున నున్న మూలధనము; so fig., *make* ~ *out of,* ప్రయోజనకరముగా చేసికొను). ~LY[2] adv.

capitalism, capitalist, nn. పెట్టుబడిదారీ వ్యవస్థ, (mod., Pol.) వ్యక్తిగతమైన పెట్టుబడిదారుల ఆధిక్యము. capitalistIC a.

capitaliz|e, -is|e, v.t. పెట్టుబడిగా మార్చు, వాడు; (జీతపు) ప్రస్తుతపు విలువను మదింపు చేయు; (fig.) ప్రయోజనకరముగా చేసికొను, తన లాభమున కుపయోగించు. ~ATION n.

capitate, -ated, (nat. hist.). స్పష్టమైన,విలక్షణమైన తల గల; పూలగుత్తులు మొదలైనవిగల.

capitation, n. తలకింతయని పన్నుగాని, రుసుముగాని వేయుట; ~ *grant,* షరతుల ననుసరించి అర్హత గలవారికి ఒక్కొక్కరికింతయని ఇచ్చు ధనము.

Capitol, n. Rome నగరములో Tarpeian

గుట్టమీదనున్న Jupiter దేవాలయము; *శాసనసభాభవనము.

capitular, a. పాదిరీల సభకు సంబంధించిన; (Physiol.) ఎముక కొనను పొడుచుకొనివచ్చు భాగమునకు సంబంధించిన.

capitulary, n. ముఖ్యముగా Frankish రాజుల శాసనముల సంహిత.

capitulate, v.i. ముఖ్యముగా షరతులపై లొంగిపోవు.

capitulation, n. వివిధ శీర్షికలను పేర్కొనుట; ఒడంబాటు, షరతులు, (esp. *the* C~s, hist., Turkey లో వసించు విదేశీయులకు హక్కులు లభింపజేసిన షరతులు); షరతులపై లొంగిపోవుట, ఆ షరతుల పత్రము.

capon, n. విత్తులుతీసి కబాబుకొరకు పెంచిన కోడి. ~IZE (3) v.t.

caponier, n. కోట అగడ్తమీదుగా వేసిన కప్పు గల దారి.

caporal, n. ఒకరకపు French పొగాకు. [F]

capot, n., & v.t. (In piquet) ఒకే ఆటగాడు పట్లనన్నిటిని గెల్చుకొనుట; (vb) ప్రతిపక్షి నుండి ఆవిధముగా గెలుచు.

capote, n. తలనుకూడ కప్పునట్టి సైనికులు, ప్రయాణికులు మొదలగువారు ధరించు పొడుగైన పై ఉడుపు.

capric, a. (chem.). ~ *acid,* వెన్న, కొబ్బరి నూనె మొ. వానినుండి లభించు ఆమ్లము.

capriccio, n. (mus.). ఉత్సాహవంతమైన (తరచుగా చిన్నదైన) సంగీతరచన. [It.]

caprice, n. అకారణముగ మనస్సునో, వర్తననో మార్చుకొనుట, చలచిత్తత, గుబులు; అట్టి వైఖరి; కళ మొదలైనవానిలో కల్పనాపూర్ణ సృష్టి.

capricious, a. చపలచిత్తము గల, నిలుకడ లేని, క్రమరహితమైన, అంచనా వేయ వీలు కాని. ~LY² adv., ~NESS n.

Capricorn, n. మకరరాశి, ద్వాదశ రాసులలో దశమ రాశి; TROPIC *of* ~, మకరరేఖ.

caprification, n. వన్యజాతి అత్తిపండ్లలోని సూక్ష్మజీవుల ప్రయోగము ద్వారా అత్తిపండ్లు త్వరగా ముగ్గునట్లు చేయుట.

caprine, a. మేకకు సంబంధించిన, మేకవంటి.

capriole, n., & v.i. గంతు, దుముకు, ముఖ్యముగా గుర్రము ముందునకు సాగకుండ ఎగిరి తన్నుట.

caproic, a. (chem.). ~ *acid,* వెన్న మొ. వానిలో capric, butyric ఆమ్లములతో కనిపించు ఆమ్లము.

caps, *capitals* అను మాట సంక్షిప్తరూపము, ముద్రాపకులకు చేయు సూచనలు మొ. వానిలో వాడునది.

capsicum, n. మిరపచెట్టు; మిరపపండు.

capsiz|e, n., & v.t. & i. (ఓడ, పడవ) తల్లక్రిందులగు. ~AL(2) n.

capstan, n. బరువైన తెరచాపలను పైకి లాగుటకును, తంతులను చుట్టుటకును ఉపయోగించునట్టి తిరుగుడు యంత్రము.

capsul|e, n. (Physiol.). మాంసపు పొరతో కప్పిఉండు సంచి వంటి శరీరాంతర్భాగము; (Bot.) పగిలి గింజలు బయటపడు కాయ; (Chem.) బాష్పీకరణము మొదలగు వానికి వాడు లోతులేని పళ్ళెరము; (Med.) మింగుటకు వీలుగా మందు నింపిన గుల్ల; సీసాకు పైన లోహపు మూత; rocket చివర అమర్చబడి, పరిశోధనకు కావలసిన శాస్త్ర వివరముల నందించు పరికరములు కలిగి, విడదీయుటకు వీలైన శంకురూప భాగము. ~AR¹, ~-IFORM, aa., ~i- comb. form.

captain¹, n. పెద్ద, నాయకుడు; ప్రముఖ సైనికుడు, వ్యూహము పన్నుటలో దిట్ట, శాసించుటలో అనుభవజ్ఞుడు; (Army) major కంటె తక్కువయు, lieutenant కంటె ఎక్కువయు స్థాయికి చెంది, కొంత సేనపై అధికారము గల సైనికాధికారి; (Navy) యుద్ధ నౌకపై అధికారము గల నావికాధికారి; C~ *of the Fleet,* నావికాధికారులలో ఒక హోదా; వాణిజ్యనౌక అధికారి; Cornish గని నిర్వాహకుడు; ‖ బడిలో అగ్ర విద్యార్థి; ఆటలపోటీలో ఒక పక్షపు నాయకుడు; ఖాడిన వన్నె సముద్రపు చేప; ~'*s biscuit,* ఓడలలో వాడు మేలిరకపు పులిసిన biscuit. ~CY, ~SHIP, nn., ~ LESS a.

captain², v.t. captain గా నుండు, నాయకత్వము వహించు.

captation, n. పామర జనరంజకముగా మాటలాడుట.

caption, n. ‖ న్యాయాధికారి ఆజ్ఞపై నిర్బంధించుట; (law) పత్ర ధ్రువీకరణము; అధ్యాయము, వ్యాసము మొ. వాని శీర్షిక; సినిమా తెర, వ్యంగ్యచిత్రము మొ.వాని మీది వ్రాత.

captious, a. నమ్మరాని, భ్రాంతిజనకమైన; తప్పులు పట్టెడి, ఆక్షేపణలు చేసెడి. ~LY² adv., ~NESS n.

captiv|ate, v.t. ముగ్ధముచేయు, పారవశ్యము గొలుపు. ~ATION n.

captive, a. & n. (వ్యక్తి, జంతువు) బందిగా చేయబడిన, నిర్బంధములో నుంచబడిన, తప్పించుకొని పోవుటకు వీలులేని; ఖైదీయొక్క, ఖైదీవంటి (~ *state,* ఖైదీ స్థితి); ~ *balloon* త్రాటి ద్వారా భూమిమీదినుండి నియంత్రితమగు గాలి గుమ్మటము. capti-viTY n.

captor, n. captress, n. fem. బహుమతిని గ్రహించు వ్యక్తి, ఖైదీని పట్టుకొను వ్యక్తి.

captur|e, n., & v t. పట్టుకొను, స్వాధీనము చేసికొను; పట్టుకొనబడిన వస్తువు, లేదా వ్యక్తి; (v t.) ఖైదీని పట్టుకొను బహుమతిగా పట్టుకొను. ~ER¹ n.

Capuchin, n. & a. 1528 నాటి నూతన వ్యవస్థకు చెందిన Franciscan క్రైస్తవ సన్యాసి; ముసుగుగల స్త్రీల ఉడుపు; ~ *monkey,* క్రైస్తవ సన్యాసి తలమీది టోపీవంటి తల గల కోతి; ~*pigeon,* అట్టి ఈకలు గల పావురము.

caput mortuum, n. పిప్పి, తుక్కు. [L]

capybara, n. South America లో guinea-pig వంటి పందికొక్కు.

car, n. బండి, శకటము (chiefly poet. = రథము; ~ *of Juggernaut,* జగన్నాథ రథము; నిర్దిష్టమైన వాడుకలో MOTOR -~, *tramway-, dining-*~,(రైలుబండిలో) భోజనము చేయుటకు ప్రత్యేకింపబడిన పెట్టె; U.S. లో ఏ రైలుపెట్టెయైనను; England లో motor-car, ఎత్తులేని రెండు చక్రాల బండి, మొదలైన శకటములు); గాలి గుమ్మటము నుండి వ్రేలాడుచు ప్రయాణికులు కూర్చొను భాగము; ~*man,* శకటము నడుపువాడు, బండి తోలువాడు. ~FUL (2) n.

carabineer, carb-, n. పొట్టి తుపాకి కాల్చిన సిపాయి; *The* C~s, ఒక సైనికదళము పేరు.

caracal, n. ఒక జాతి అడవిపిల్లి.

caracole, -ol, n., & v.i. (గుర్రముగాని, రౌతుగాని) కుడివైపునకో, ఎడమవైపునకో సగము తిరుగు.

caracul, n. ఉన్నివంటి బొచ్చు; దానిని పోలిన బట్ట.

carafe, n. బల్లమీద నుంచు మంచినీటి సీసా.

caramel, n. మద్యములు మొ. వానికి రంగు తెచ్చుటకు వాడు మాడ్చిన చక్కెర; ఒక మిఠాయి; the colour of ~, లేత గోధుమ రంగు.

carapace, n. తాబేలు, పీత మొ. వాని వెన్ను మీది చిప్ప.

carat, n. మణుల తూనికలో ఏకాంశము. సుమారు 3⅙ వడ్లగింజల ఎత్తు; బంగారపు మేలిమిని నిర్ణయించు ఏకాంశము (అచ్చపు బంగారము 24 carats ఉండును).

caravan, n. బిడారు, సాతు, ప్రాచ్యదేశముల లోను, North Africa లోను (ముఖ్యముగా ఎడారిలో పయనించు వర్తకులు, యాత్రికులు మొదలగువారు) భద్రతకొరకు కలిసి ప్రయాణముచేయు జనుల సమూహము; కప్పుగల శకటము, గూడుబండి, ఒకచోటినుండి మరియొకచోటికి పోవుటకు వీలుగా చక్రముల మీద అమర్చిన ఇల్లు.

caravanserai, -sera, -sary, n. ప్రాచ్యదేశములలో బిడారులు నిలుచుటకు వీలుగా పెద్ద మండువాగల చతుష్కోణమైన సత్రము, చావడి.

caravel, carvel, n. (hist.). ముఖ్యముగా Spain, Portugal దేశీయులు 15-17 శతాబ్దముల మధ్య వాడుచుండిన తేలికగా నుండి వేగముగా పోవు చిన్న ఓడ.

caraway, n. ఛత్రాకారపు పుష్పగుచ్ఛముగల ఒక జాతి పండ్లమొక్క (~*-seeds*, cakes లో వాడబడు ఆ మొక్క గింజలు).

carb-, carbo-, comb. forms of CARBON; carbIDE n.

carbine, cara-, n. అశ్వికదళము ఉపయోగించు చిన్న తుపాకి.

carbohydrate, n. (chem.). పిండి పదార్థము, (పిండి, చక్కెర, glucose వంటి) శక్త్యుత్పాదకమైన carbon, oxygen, hydrogen కలిసిన యౌగికము.

carbolic, a. (chem.). ~ *acid*, ఎక్కువగా క్రిమి సంహారక శక్తిగల ఆమ్లము. carbolIZE (5) v.t.

carbon, n.(chem.).కర్బనము, బొగ్గు; రత్నము, graphite, బొగ్గువంటి రూపములలో ఏర్పడు లోహముకాని మూలకము; (electr.) విద్యుద్ఘటములో ఉపయోగించు కర్బనపు కడ్డీ; = ~*copy*, carbon paper తో తయారు చేసిన నకలు ప్రతి; ~ *dioxide*, కర్బనామ్ల వాయువు; ~ *monoxide*, coke, బొగ్గు యొక్క అసంపూర్ణ దహనము వలనను, coal-gas లోను, motor యంత్రమునుండి బయల్వెడలు ధూమములోను కలుగు తీవ్రవిష వాయువు; ~ *printing, process*, వివిధ వర్ణములలో స్థిరముగ నిలిచియుండునట్లు ముద్రించు విధానము; ~ *paper*, ఉత్తరములు మొ. వానికి నకళ్ళు తీయుట కుపయోగించు కాగితము. ~ATE[1](3) n.

carbonaceous, a. బొగ్గు, గనిబొగ్గు సంబంధమైన, బొగ్గువంటి; బొగ్గుతో కూడిన.

carbonari, n.(hist.). Naples లోని republican విప్లవకారుల రహస్యసంఘము. [It.]

carbonate, v.t. (chem.). కర్బనామ్లము వలన ఒకరకపు లవణ మేర్పడునట్లు చేయు, కర్బనామ్ల వాయువుతో నింపు.

carbonic, a. (chem.). కర్బనసంబంధమైన; ~ *acid* (*gas*), కర్బనము కాల్చినప్పుడును, గాలి పీల్చి విడిచినప్పుడును ఏర్పడు వాయువు.

carboniferous, a. బొగ్గు నుత్పాదించు; (Geol.) ~ *strata, system, formation*, పురాతనపు ఎర్ర ఇసుకరాతి పొరమీద కనిపించు బొగ్గు పొర; ~*age, era, period*, ఈ పొర ఏర్పడిన యుగము.

carboniz|e, -is|e, v.t. బొగ్గుగా మార్చు; బొగ్గుగా మారిపోవునట్లు కాల్చు; నకలు తీయుటకు వీలుగా కాగితముపై మసిపూత పూయు. ~ATION n.

carborundum, n. వజ్రమువంటి కఠినపదార్థములను రుద్ది మెరుగుపెట్టుటకు వాడునట్టి silicon, carbon కలిసిన సంయోగపదార్థము.

carboy, n. సాధారణముగా చట్రములో బిగించిన గుండ్రని, పెద్ద గాజుసీసా.

carbuncl|e, n. ఎరుపురంగు మణి, కెంపు, సూర్యకాంతము; హానికరమైన ఎర్రని పుండు, ముక్కుమీదనో, ముఖము మీదనో లేచు మొటిమ; రాచపుండు. ~ED[2], carbunculAR[1], aa.

carburet, v.t. (ఒక మూల పదార్థమును) కర్బనముతో రాసాయనికముగ కలుపు; కర్బనము చేర్చు; ~tOR or ~tER[1](2), n., motor engines లో గాలిని petrol ఆవిరితో జ్వలనముకొరకు కలుపు పరికరము.

carcajou, n. America లోని తిండిపోతైన ఒక జంతువు.

carcass, -ase, n. మృత కళేబరము (తిరస్కారార్థములోనే మనుష్య దేహమునకు ఇప్పుడు వాడుక); (కసాయివానిదగ్గర) తల, తోక, వ్రేవులులేని మొండెము (~ *meat*, పచ్చిమాంసము); ప్రాణమున్న, లేని కేవల శరీరము (*to save* one's ~, స్వశరీర సంరక్షణార్థము), పిప్పి; (ఇల్లు, ఓడ, మొ. వాని గుల్ల, అస్థిపంజరము; (Mil) కట్టడములకు నిప్పంటించుటకు వాడు ఒకరకపు తుపాకి గుండు.

carcinogen, n. (med.). పుట్టకురుపు (cancer) వ్యాధిని కలిగించు ఏ పదార్థమైనను.

carcinoma, n. (med.). (ఒక రకపు) పుట్టకురుపు వ్యాధి.

card[1], n., & v.t. దువ్వెన వంటి పళ్ళు గల పనిముట్టు, తీగె కుంచె; (vb) అట్టి పనిముట్టుతో గీరు, దువ్వు, బాధించు, వస్త్రముపైన మెత్తని తలము కలిగించు, ఉన్ని మొదలగువాని చిక్కు తీయు; ~*-thistle*, ఒక రకపు ముళ్ళచెట్టు; ~*ing-machine*, ఏకుడు యంత్రము.

card[2], n. (Also *playing-*~) చీట్లపేకలోని పేకముక్క (COURT[1]-~, రాజు, రాణి, జాకీ; *house of* ~*s*, (lit.) పిల్లలు ఆటగా కట్టు పేకమేడ, (fig.) స్థిరత్వము తక్కువైన ప్రణాళిక మొదలైనవి; ~*s*, పేకాట; *sure* ~, నమ్మకమైన ప్రణాళిక, *knowing, queer* ~, అట్టి వ్యక్తి; *put* (*all*) one's ~*s on table*, కార్యసాధనకు తనకున్న అన్ని ఆధారములను, వేసుకొన్న పథకములను వెల్లడించు; *throw up, show*, one's ~*'s*, యత్నము విరమించు; ~*up* one's *sleeve*, అవసరమైనచో వాడుటకు దాచియుంచిన యుక్తి; *on the* ~*s*, సంభావ్యము, సాధ్యము); అట్టముక్క (*speak by the* ~, ఖండితముగా, సందేహమునకు చోటులేకుండ, మాట్లాడు; ‖ POST[2]~, పోస్ట్‌కార్డు; (colloq.) తిక్క ఉన్న వ్యక్తి; *correspondence* -~, సంగ్రహముగా జ్ఞాపికలు వ్రాసికొనుటకు వాడు అట్ట; = ప్రవేశానుమతి పత్రము; =ఆహ్వానము; ~ or *visiting* ~, వ్యక్తి పేరు ముద్రింపబడి, ఒకరిని కలిసికొనుటకు గాని, వచ్చినట్లు తెలియజేయుటకు గాని వాడు అట్టముక్క, as *leave a* ~ *on*, అట్లు తన పేరున్న card ఇచ్చివెళ్ళు; *wedding* ~, వివాహపు పిలుపుగా పంపు card, *Christmas* ~, Christmas పండుగ సందర్భమున అభివందనములను తెలుపుటకు పంపు card; *collecting-*~, ధర్మకార్యములకై చందాదారుల పేళ్ళను నమోదుచేయు card; పోటీ పందెములలో కార్యక్రమమును క్రికెట్ ఆటలో score తెలుపునది (ముఖ్యముగా *correct* ~); (*the* ~, సరియైనది, చేయవలసినది; కిటికీలో గాని, గోడమీద గాని

ప్రేలాడదీయు ప్రకటనలు, నిబంధనలు వ్రాయబడిన, లేదా ముద్రింపబడిన అట్ట); ~*-case*, visiting cards తీసికొని వెళ్ళుట కుపయోగించు పెట్టె; ~*-basket, -rack*, అతిథుల cards ఉంచు బుట్ట; ~*board*, అట్ట ముక్కలు చేయుటకు గాని; చిన్న పెట్టెలు చేయుటకు గాని వాడు అట్ట; ~*index*, ఒక్కొక్క అంశమును విడివిడిగా అట్ట ముక్కల మీద వ్రాసి సిద్ధముచేయు సూచిక; ~*-index* (v.t.), అట్టి సూచికను తయారుచేయు; ~*-sharper*, పేకాటలో మోసగించువాడు; ||~*vote*, ప్రతినిధులలో ఒక్కొక్కడు తాను ప్రాతినిధ్యము వహించువారి తరఫున లెక్కకు వచ్చు voting పద్ధతి.

cardamom, n. ఏలకి కాయ.

cardan, a. (engineering). ~*joint*, కోరిన కోణమునుండి శక్తి నందించగల అంకె; ~*-shaft*, ఒక కొసను గాని, రెండు కొనలను గాని universal joint కలిగిన shaft.

cardiac, a. & n. హృదయ సంబంధమైన (esp. path., ~ *symptoms*, గుండెజబ్బు లక్షణములు); హృదయ కుహర సంబంధమైన; (n.) గుండెను ఉత్తేజింపజేయునది; అట్టి ఔషధము, ఆహారము; పానీయము.

cardigan, n. ఉన్నితో అల్లబడి చేతులున్నట్టి, లేదా చేతులులేని ఉడుపు.

cardinal, C-, a. & n. ఆధారభూతమైన(ది), మౌలికము, ప్రధానము, (~ *virtues*, న్యాయము, వివేకము, సంయమనము, స్థైర్యము నను నాలుగు సహజ గుణములను, దైవము పట్ల విశ్వాసము, శుభము జరుగునను నమ్మిక, కరుణ అను మూడు ధార్మిక గుణములును); ~ *numerals*, ఒకటి, రెండు, మూడు మొదలైన శుద్ధాంకములు; ~ *points*, దిక్సూచిలో ఉత్తరము, దక్షిణము, తూర్పు, పడమర అను నాలుగు ప్రధానమైన దిక్కులు; ~ *church*, hist., Rome లో వేరు churches తనకు లోబడియుండు ప్రధానమైన churches లో ఒకటి, whence C~, noun, మొదట, ఇట్టి church పై మఠాధికారి, ఇప్పుడు R.-C. Church లో 70 మంది ప్రధాన పాలకులలో ఒకడు; ~ATE¹, ~SHIP, nn.; కొన్ని బిరుదములకు కూడ ఈ పదము ముందు చేర్చబడును, (ఉదాహరణము, *C~-Legate*). ~LY² adv.; ముదురు సిందూర వర్ణపు; స్త్రీల తల, భుజములు కప్పివేయు ఉడుపు; సిందూర వర్ణపు పిట్ట; (Zool.) bivalve యొక్క బందువంటి కీలు; ~*-flower*, సిందూర వర్ణముగల ఒక జాతి పూలమొక్క.

cardio-, హృదయము అను అర్థమునిచ్చు GK *kardia* అను పదముయొక్క comb. form.

cardoon, n. ముల్లంగి జాతి దుంప.

care¹, n. చింత, వ్యాకులత; వ్యాకులతచెందు సందర్భము; శ్రద్ధ, జాగ్రత్త, శ్రమ (*take, have a*, ~, జాగ్రత్తగానుండు); రక్షణ, కాపుదల (చిరునామాలలో ~ *of*, ఒకరి రక్షణలోనుండుట; *have the, take* ~ *of*, వ్యక్తి మొ. వాని బాధ్యతను వహించు; *in, under*, one's ~, ఒకరి రక్షణలోనుండు); చేయవలసిన పని, బాధ్యత (~*s of the State*, ప్రభుత్వము చేయవలసిన విధులు; *that shall be my* ~, దాని బాధ్యతను నేను వహించెదను); ~*-laden*, ~*-worn*, చింతామగ్నమైన; ~ *taker*, (ముఖ్యముగా యజమాని లేనప్పుడు ఇంటియొక్క) రక్షణ బాధ్యత వహించుటకు నియోగింపబడిన ఉద్యోగి; (adj.) తాత్కాలికముగా నిర్వహించు, (*a* ~ *taker government*, క్రమబద్ధమైన ప్రభుత్వమేర్పడువరకు ఆపద్ధర్మముగా విధులను నిర్వహించు తాత్కాలిక ప్రభుత్వము).

care², v.t. ఒకదానిపట్ల శ్రద్ధచూపు, చింతించు; (పిల్లలు, కదులలేని రోగులు మొదలగు వారికి) ఆహారమును సమకూర్చు, సేవచేయు; ~ *for*, గౌరవ భావముతో చూచు, అనురాగము కలిగియుండు; ~ *a pin, a damn, a farthing, a tinker's cuss*; *couldn't* ~ *less*, (colloq.) ఏమాత్రములక్ష్యపెట్టకపోవు; *I dont* ~ *if I do*, (చేయుటకు) నేను సంసిద్ధుడను; ఇష్టపడు, కోరు.

careen, v.t. & i. (శుభ్రము చేయుటకు, అతుకులు సరిచేయుటకు) ఓడను ఒకప్రక్కకు ఒడ్డిగిలించు; ఒరుగు, ఒరుగునట్లు చేయు; *(శకటములు మొదలగు వానినిగూర్చి) విశృంఖలముగా పరుగెత్తు.

careenage, n. ఓడను ఒడ్డిగిలించుట; అందుకైన ఖర్చు; అట్లు చేయుటకు చోటు.

career, n., & v.t. **1.** వేగముతోకూడిన గమనము, జీవితగమనము; రాజకీయపక్షము, సిద్ధాంతము, జాతి మొదలగువాని వికాసము, జయము; జీవనోపాధి (*a* ~ *diplomat*, వృత్తిగా దౌత్యపదవిని గ్రహించిన వ్యక్తి); ~IST(3) n. స్వప్రయోజనపరుడు. **2.** v.i. వేగముగా గాని, వెనుకముందులు చూడకుండ గాని పోవు.

careful, a. శ్రద్ధ కలిగియున్న, బాధ్యత వహించుచున్న; శ్రమపడు, హెచ్చరికతో నుండు; శ్రద్ధతో నిర్వహించిన. ~LY² adv., ~NESS n.

careless, a. ఖాతరులేని, శ్రద్ధలేని; పరాకుగానున్న, నిర్లక్ష్యముచేయు; అనాలోచితమైన; సరికాని. ~LY² adv., ~NESS n.

caress, n. & t. **1.** లాలనతో కూడిన స్పర్శ, ముద్దు; బుజ్జగింపు. **2.** v.t. ఈ విధముగ లాలించు; అమితాదరముచూపు. ~ingLY² adv.

caret, n. హంసపాదు, మాటను విడిచిపెట్టిన స్థలమును సూచించుటకు పంక్తి అడుగున వేయు (^) గుర్తు.

cargo, n. ఓడమీది సరకు.

Carib, n. & a. Southern W.-Ind. దీవుల లోని ఆదిమజాతివాని, ఆ జాతి సంబంధమైన. ~**bean** a.

caribou, -boo, n. N. America లోని ధ్రువ ప్రాంతపు జింక.

caricatur|e, n., & v.t. (చిత్రములోగాని, వ్రాతలోగాని, అనుకరణములోగాని) ఒక వ్యక్తియొక్క, లేదా వస్తువుయొక్క విలక్షణతలను విపరీతముగా పెంచి ప్రతిపాదించుట; ~IST (1) n.; (v.t.) అట్లు వ్యంగ్యముగా చూపు. ~ABLE a.

caries, n. (ఎముకల, లేదా పళ్ళ) క్షయము.

carillon, n. మీట నొక్కి గాని, యంత్రముతో గాని మ్రోయించు గంటల శ్రేణి; గంటల మ్రోతతోడి వాద్యసంగీతము; గంటల ధ్వని ననుకరించు వాద్యము. [F]

carin|a, n. (zool. & bot.) గట్టు వంటి ఆకారము. ~AL, carinATE², aa., ~o- comb. form.

carious, a. క్షయము పొందిన, పుచ్చిన (ముఖ్యముగా ఎముకలు, దంతములను గూర్చి).

carking, a. బరువైన (alw. with *care*).

|| **carl(e)**, n. (Sc.). మనిషి, వ్యక్తి.

||**carline¹**, n. (Sc.). వృద్ధురాలు.

carline², n. thistle జాతి ముండ్లమొక్కలు.

Carlism, Carlist, nn. Spain లో రాజభక్తి సిద్ధాంతము, ఆ సిద్ధాంతము ననుసరించువాడు, Charles IV రెండవ కుమారుడైన Don Carlos అధికారమును సమర్థించువాడు.

Carlovingian, Carolingian, a. & n.

Charlemagne స్థాపించిన రెండవ French రాజవంశమునకు చెందిన(వాడు).

Carly|ism, n. Carlyle అను రచయిత సిద్ధాంతములు, రచనాపద్ధతి, విలక్షణత. ~EAN, -IAN, aa., ~ESE a. & n.

Carmagnole, n. 1793 నాటి French విప్లవకారుల నృత్యగీతములు. [F]

Carmelite, n. & a. భిక్షాటకులైన ఒక క్రైస్తవ సన్యాసుల తెగ సభ్యుడు (also *White Friars,* వారికి మరియొక పేరు); సాధారణముగా బూడిదరంగులో ఉండు మెత్తని ఉన్ని వస్త్రము.

carminative, a. & a. (Drug) అజీర్తిని పోగొట్టు (మందు).

carmine, n. & n. ఆరుద్ర పురుగునుండి తీసిన ఎర్రని రంగు(వలె రంగద్దిన).

carnage, n. విస్తృతమారణము, ముఖ్యముగా జనులను అధిక సంఖ్యలో వధించుట.

carnal, a. వైషయికము, శారీరకము; లైంగికము (*have ~ knowledge of,* లైంగిక సంపర్కము కలిగియుండు), పవిత్రము కాని, ఐహికమైన. ~ISM(2), carnaliTY, nn., ~IZE(3) v.t., ~LY², adv.

carnation¹, n. & a. గులాబిరంగు (ఆదిలో, మాంసవర్ణము).

carnation², n. ఒక జాతి పూలమొక్క.

carnauba, n. Brazil దేశపు లతచెట్టు; (also *Brazilian wax*) దానినుండి వచ్చు పసుపు రంగు మైనము.

carnelian. = CORNELIAN.

carni|fy, v.t. & i. (path.). వ్యాధి వలన ఎముకలు, ఊపిరితిత్తులు మొదలగునవి మాంసముగా, తంతురూపముగా మారు, వానిని (వ్యాధి) అట్లు మార్చు. ~FICATION n.

carnival, n. Lent పండుగకు ముందువారము, లేదా అర్ధవారము; ముఖ్యముగా R. -C. దేశములలో అప్పుడు జరుగు ఉత్సవములు; అల్లరితో కూడిన వినోదము; దేనినైనను మితిమీరి చేయుట.

carnivora, a. పిల్లులు, కుక్కలు మొదలైన మాంసాహారులైన క్షీరదములు. [L]

carnivore, n. మాంసాహారి యగు జంతువు కాని, మొక్క గాని.

carnivorous, a. మాంసమును భక్షించు (ముఖ్యముగా మాంసాహారులైన క్షీరదములను గూర్చియు, జంతు దేహమును జీర్ణించుకొను మొక్కలను గూర్చియు).

|| **carny, -ey,** v.t. (colloq.). ఇచ్చకములాడి రాబట్టు.

carob, మధ్యధరాసముద్ర ప్రాంతమునుండు ఒకజాతి చెట్టునకు కాయు కొమ్ము వంటి కాయ.

carol, n., & v.t. & i. **1.** (మనుష్యుల, లేదా పక్షుల) ఉల్లాసగీతము, ముఖ్యముగా Christmas కీర్తన. **2.** (vb) అట్టి గీతముల నాలపించు, వానితో పర్వము చేయు. ~IER¹ n.

Caroline, a. Charlemagne సంబంధమైన; England లో Charles I & II కాలమునకు చెందిన.

Carolingian. See CARLOVINGIAN.

***carom,** n. billiards ఆటలో ఆటగాడు తన బంతితో వరుసగా రెండు బంతులకు కొట్టు దెబ్బ.

carotid, a. & n. శిరస్సునకు రక్తము కొని పోవు రెండు పెద్ద ధమనులలో ఒకటి; వానికి సంబంధించిన, వానికి సమీపమున.

carous|e, v.i.,&n. తప్పత్రాగు. ~AL(2) n.

carousel, carr-, n. (hist.). ఆటలపోటీ; రంగుల రాట్నము.

carp¹, n. సామాన్యముగా గుంటలలో పెంచు మంచినీటి చేప, బేడిస.

carp², v.i. (ఒకరినిగూర్చి) అసంతుష్టి వెలిబుచ్చు, తప్పులెంచు; esp. *~ing tongue, criticism,* ఆక్షేపణలుచేయు స్వభావము, జగడగొండి విమర్శ.

carpal, a. మణికట్టునకు సంబంధించిన.

carpel, n. (bot.). పుష్పములలోని స్త్రీజాంగమునందలి భాగము, అండపము. ~-IARY¹ a.

carpenter, n., & v.i. & t. **1.** వడ్రంగి; *the ~s son,* ఏసుక్రీస్తు; *~-ant, -bee,* చెట్టును తొలుచు పురుగులు; *~-scene,* చిత్రించిన తెరముందు నటించు రంగము; (also *~-scene,* vb) విస్తృతమైన దృశ్యమును తెర వెనుక సిద్ధముచేయుటకు వడ్రంగికి వ్యవధినిచ్చు; carpentRY (2, 5) n. **2.** (vb) వడ్రంగముచేయు.

carpet, n.; & v.t. **1.** తివాసి, జముకాణము (మొదటిలో దీనిని బల్లలమీద పరచుచుండుట చేత, *on the ~,* చర్చింపబడుచున్న; స్త్రీలకు ప్రత్యేకింపబడిన గదులలోనే చాలా కాలమువరకు ఇది నేలమీద పరచుచుండుట చేత, *~-knight,* ఇంటిలోనే ఉండు వీరుడు; స్త్రీలతోనే కాలక్షేపముచేయు పురుషుడు; *on the ~,* (also, colloq.) చీవాట్లుతిను; నునుపైన, లేదా ప్రకాశవంతమైన పచ్చిక, పూల మొక్కలతో కూడిన ప్రదేశము; *~-bed,* నమూనాలో నాటిన కురుచ చెట్లున్న ఉద్యానభాగము; *~-dance,* అనియమితమైన నృత్యము; *~-rods,* మెట్లమీది తివాసిని పట్టియుంచు కడ్డీలు; *~-snake,* Australia లోని ఒక జాతి పొడల పాము; *~-bag,* ప్రయాణపు సంచి, మొదటిలో తివాసితో చేయబడెడిది; || *~-bagger,* బయటి జిల్లానుండి వచ్చి ఎన్నికకు నిలువబడు అభ్యర్థి; లేదా రాజకీయముగ ఆందోళన లేవదీయువాడు; ~LESS a. **2.** (v.t.) తివాసిపరచు, ~ING¹(3) n.; || (నౌకరు మొ. వారిని) చీవాట్లుపెట్టుటకు గదిలోనికి పిలువనంపు.

carphology, n. జబ్బులో అపస్మారమువచ్చి ప్రక్కబట్టలను చేతులతో లాగుటమొదలైనది.

carpo-¹, comb. form of CARPUS.

carpo-², *karpos,* పండు అను అర్థమిచ్చు Greek మాట యొక్క comb. form. carpoLOGY n., ఫలశాస్త్రము.

carpus, n. (anat.; pl. *-pi*) మణికట్టు, మణిబంధాస్థులు; గుర్రపు ముందుకాలి చీలమండ.

carrageen, n. N. Europe లో ఆహారముగ వాడు సముద్రపు కలుపు మొక్క, Irish నాచు.

carrel, n. **1.** (hist.). మఠములో చిన్న గది. **2.** గ్రంథాలయములో (పుస్తకములు పేర్చియున్న చోట) కూర్చొని వ్రాసుకొనుటకు ఏర్పాటు గల గదివంటి విభాగము.

carriage, n. రవాణా, వాహన సౌకర్యము; రవాణా చేయుటకగు ఖర్చు (~-FREE, రవాణా ఖర్చు లేకుండ; ||*~-forward,* ముందుగా రవాణా ఖర్చు చెల్లించని); (వ్యాపారము మొ. వాని) నిర్వహణము; (శాసనసభలో తీర్మానము మొ.) ఆమోదము పొందుట; (తల, శరీరము మొ.) నిలువు తీరు; మనుష్యులెక్కు బండి (*hackney-~,* గుర్రపు బండి; *railway-~,* రైలుపెట్టె), ముఖ్యముగా నాలుగు చక్రములుండు జోడు గుర్రములు; (*~ & pair*), లాగు వ్యక్తుల సొంత బండి; (*~-company, ~-folk,* అట్టి బండ్లు గల వ్యక్తులు); ~FUL(2) n.; ఫిరంగికి ఆధారమైన చక్రాల బండి (usu. *gun-~*); చక్రములుమాత్రమున్న చట్రము; (Mech.) యంత్రములో ఇతర భాగముల సానమును

మార్చుట కుపయోగపడు జారెడి భాగము; ~ *clock*, ఏ స్థితిలోనైన నడచు గడియారము; ~*-dog*, మచ్చలు గల Dalmatian కుక్క; ~*-drive*, ఉద్యానములు మొ. వానిలో బండ్ల దారి; ~*-way*, రోడ్డులో శకటములు పోవుటకు కేటాయింపబడిన భాగము. ~LESS a.

carriageable, a. (రోడ్డును గూర్చి) బండ్లు నడువదగిన.

carrick bend, n. (naut.). ఒకరకపు ముడి, లేదా మెలి.

carrier, n. కృదర్థములలో ముఖ్యముగా, కూలికి సరకులు తీసికొనిపోవు వ్యక్తి (*common* ~, railway, steamship companies మొ. వానితో సహా సరకులు చేయు వారికి న్యాయశాస్త్రములో వాడు పదబంధము); సరుకులు మోయుటకు bicycleమొదలగువానిలో ప్రత్యేకమైన చోటు;తానువ్యాధికి గురికాకుండ దాని సూక్ష్మజీవులను ఇతరులకు వ్యాపింపజేయు వ్యక్తి, లేదా జంతువు; ~-PIGEON, ఉత్తరములు కొనిపోవు పావురము; ~*-nation* etc., ఇతర దేశములకు వ్యాపారములో ఉపయోగమునకు ఓడలు నడపు దేశము; ~ *wave*, radio ప్రేషక యంత్రము నిరంతరాయముగ ప్రసారము చేయు విద్యుద్దయస్కాంతతరంగము.

carriole, n. ఒకడు మాత్రమే కూర్చుండు గూడులేని చిన్న బండి; కప్పుగల తేలికయైన బండి; Canada దేశపు చక్రాలులేని మోటు బండి.

carrion, n. & a. కుళ్ళిన మృతదేహపు మాంసము; చెత్త, కుళ్ళు; ~*-crow*, కుళ్ళు మాంసముతిను కాకిజాతి పక్షి; (adj.) కుళ్ళిన, రోతపుట్టించు.

carronade, n. (hist.). ఓడ మీదినుండి దూరమునకు ప్రేల్చుటకు వీలైన పొట్టి తుపాకి.

carrot, n. నారింజరంగు ముల్లంగిదుంప; దాని మొక్క (pl., sl.) ఎరుపురంగు జుట్టు; అట్టి జుట్టు గల వ్యక్తి. ~Y^2 a.

carry[1], v.t. & i.; **1.** (శకటములో, ఓడమీద, చేతితో, లేదా తలలో (వార్తలవంటివి) లేదా ఒంటిమీద) మోయు; ~ *corn*, కళ్ళము నుండి గిడ్డంగికి ధాన్యమును తీసికొనిపోవు; *fetch* & ~, (ఒకరికి) లోబడియుండు; ~ *all before* one, గెలుపొందు, ప్రతిపక్షమునంతటిని లొంగదీయు; ~ *weight*, తక్కిన పోటీ గుర్రములకు సమానావకాశము కల్పించుటకై మేలయినదానికి ఎక్కువ బరువు మోయునట్లు విధించు(also fig.). **2.** వహించు (నీరు, ధ్వని మొదలైనవానిని: ~ *into effect*, రూపొందించు; ~ one *back*, ఒక వ్యక్తిని స్మృతిలో వెనుకటి రోజులకు తీసికొనిపోవు; ~ *off to prison*, జైలుకు తీసికొనిపోవు. **3.** సంకలనములో అంకెను పై స్థానమునకు చేర్చు; ~ *conviction*, తన నిశ్చితాభిప్రాయమును ఇతరుల మనస్సులో నాటుకొనునట్లు చేయు; ~ *over*, *forward*, పద్దును క్రొత్త పుటలోనికి గాని, చిఠాలోనికి గాని పొడిగించు. **4.** తుపాకి మొ.వానిని నిర్దేశించిన దూరమునకు ముందునకు త్రోయు. **5.** పోవునట్లు చేయు. **6.** తెచ్చు. **7.** పొడిగించు; సాగించు, (~*tower to* 500 *ft.*, స్తంభమును 500 అడుగుల ఎత్తునకుపొడిగించు, ~*modesty to excess*, అవధులు దాటునంతటి వినయమును ప్రదర్శించు). **8.** గెలుచు(~*the day,it*, గెలుపొందు; ~ *fortress*, దుర్గమును పట్టుకొను; ~ *hearers with* one, నచ్చజెప్పు, ఒప్పించు); (తన అభ్యర్థికి, తీర్మానమునకు) విజయము సాధించు. **9.** ధరించు (గడియారము మొ.),వెంటనుంచుకొను, కలిగియుండు, తగులుకొను; ~*weight*, *authority*, పలుకుబడి కలిగియుండు; ~*with* one, జ్ఞప్తియుంచుకొను; (సరకులను విక్రయమునకు) నిలువచేయు. **10.** (తల, శరీరము, కత్తి మొ. వానిని) ఒక భంగిమలో నిలుపు. **11.** బరువును భరించు, ఆధారముగానుండు. **12.** ~*away*, ఉత్సాహపరచు, ప్రేరేపించు, ఆత్మసంయమనము పోవునట్లు చేయు; (Naut.) విరుగుట వల్ల (ఓడ స్తంభము మొ.వానిని) కోల్పోవు; ~*off*, బ్రతుకునుండి తొలగించు, గెలుచు, వెళ్లుటకు వీలగునట్లుచేయు; ~ *it off* (*well*), సమర్థవంతముగా, సాహసముతో నిర్వహించు; ~*on*, ముందునకు సాగించు; కొనసాగించు, నిర్వహించు. (v.i.) చేయుచున్నదానిని విడువకుండ సాగించుచుండు; (colloq.) వింతగా ప్రవర్తించు, (ఒకరితో) ప్రణయకలాపము సాగించు; ~*out*, (సిద్ధాంతములు; ఆదేశములు) ఆచరించు; ~*over* (St. Exch.), పరిష్కరించుకొను ముందు దినమునకు నిలిపియుంచు; ~*through*, కష్టములనుండి సురక్షితముగా అవతలికి చేర్చు, పూర్తిచేయు.

carry[2], n. (Mil.). కత్తిని ధరించు తీరు; (Golf) వేగముతో క్రింద పడుటకు ముందు బంతి గాలిలో ఎగురుట; నదులు మొదలైన వాని నడుమ సరకుల రవాణా; తుపాకి నుండి గుండు మొదలగునవి పోగల దూరము; ~*-over* (St. Exch.), ముందునకు తీసికొనిపోవు విధానము, అట్లు తీసుకొనిపోవు ధనము.

cart, n., & v.t. & i. **1.** వ్యవసాయములోను, బరువైన సరకుల రవాణాకును వాడునట్టి దృఢమైన రెండు చక్రములబండి; మనుష్యులు వెళ్ళుటకు ఒక గుర్రము లాగు తేలికయైన రెండుచక్రముల బండి (*put* ~ *before horse*, క్రమమును తారుమారుచేయు, ఫలితమును కారణముగా గ్రహించు; *in the* ~ (sl.), చిక్కులో నుండు, ఓడిపోవు స్థితిలో నుండు; ~*-horse*, మోటుపనికి తగిన దృఢమైన గుర్రము; ~*-ladder*, బండిలో చోటు పెంచుటకు ప్రక్కలందును, లేదా కొసలను అమర్చు కొయ్యచట్టము; ~*-load*, బండెడు, అత్యధికము; ~*-road,-way*, గతుకులదారి, పెద్ద శకటములు పోవుటకు వీలుగాని నాటు దారి; ~*-wheel*, బండిచక్రము, crown వంటి పెద్ద నాణెము, ప్రక్కకువేయు పల్లటీ (*turn* ~*-wheel*,ప్రక్కకుమొగ్గ వేయుట);~*-whip*, పొడుగైన, బరువైన కొరడా; ~*-wright*, బండ్లు చేయువాడు. ~AGE(4), ~ER^1, ~FUL(2), nn. **2.** (vb) బండిలో తీసికొనిపోవు; బండితో పనిచేయు.

carte, quarte, n. కత్తిసాములో ఒక భంగిమ (~ & *tierce*, కత్తిసాము).

carte blanche, n. తన షరతులను యథేచ్ఛగా వ్రాయుటకు వ్యక్తికి ఇచ్చు ఖాళీ కాగితము; సంపూర్ణ నిర్ణయాధికారము. [F]

carte-de-visite, n. 3½ అంగుళముల పొడుగు, 2½ అంగుళముల వెడల్పు ఉన్న ఛాయాచిత్రము. [F]

cartel, n. ద్వంద్వయుద్ధమునకు రావలసినదని లిఖిత పూర్వకమైన సవాలు; బందీల మార్పిడి (కొరకైన ఒడంబడిక); (also *kartell*), వస్తువుల ఉత్పత్తి, అమ్మకటకు చేయు ఏర్పాటులు, ధరల మొ. నియమించునట్టి ఉత్పత్తిదారుల సంఘము; ~IZE(3) v.t. & i., అట్టి సంఘముగా చేరుటకు జతకూడు.

Cartesian,a. & n. Descartes అను తత్త్వజ్ఞుని అనుచరుడు, ఆయన దర్శనమునుగాని, గణిత శాస్త్ర సిద్ధాంతములను గాని అనుసరించువాడు. ~ISM(3) n.

Carthusian, a. & n. 1086 సంవత్సరములో St. Bruno స్థాపించిన సన్న్యాసుల మఠమునకు చెందిన (సభ్యుడు); ఆ మఠముండిన స్థలములో

నెలకొన్న శిథుక గృహమునకు చెందిన (పక్ష్యాదు).

cartilage, n. సాగెడి, వంగెడి ఎముక, తరుణాస్థి, (*temporary* ~, పసివారిలో ఇట్లుండి తరువాత ఎముకగా మారునది). **cartilagin-OID** a.

cartilaginous, a. తరుణాస్థికి సంబంధించిన, దానివంటి (~ *fish*, వంగెడి ఎముకలు గల చేప).

cartography, n. దేశపట లేఖనము. **carto-GRAPHER** n., **cartoGRAPHIC(AL)** aa.

cartology, n. దేశపటముల అధ్యయనము. **cartologICAL** a.

cartomancy, n. చీట్లపేక నుపయోగించి రాబోవు శుభాశుభములు చెప్పుట.

carton, n. (తుపాకి మొదలగునవి (పేల్చు నప్పుడు) లక్ష్యము నడుమనుండు గుండ్రని, తెల్లని గుర్తు; సరకులుండు అట్టపెట్టె, లేదా దానిని చేయుట కుపయోగించు అట్ట.

cartoon, n., & v.i. & t. 1. రంగులు వేయుటకు గాని, అల్లికకు గాని, చిత్రవర్ణపు పనికి గాని ముందు ఆధారముగా దళసరి కాగితము మీద వేయు రేఖాచిత్రము; ముఖ్యముగా రాజకీయపరమైన వ్యంగ్యచిత్రము; ~-IST(3) n.; *animated* ~, మనుష్యులతో నిర్మించిన చలనచిత్రము ననుకరించుచు రేఖాచిత్ర పరంపరతో తీసిన చలనచిత్రము. 2. (vb) అట్టి రేఖాచిత్రమును గీయు, (వ్యక్తులను, ఇతరములను) వ్యంగ్య రేఖాచిత్రములో గీయు.

cartouche, n. (Archit.). చుట్టచుట్టుకొనిన ఆకృతిలో నుండు వాస్తుకుడ్యాద్యలంకార నిర్మాణము; దాని ననుకరించు అలంకారములో, (వ్రాతలో కలిగియుండు ఫలకము; (Archaeol.) Egypt దేశపు రాజులు మొదలైన వారి పేర్లను, బిరుదములను చిత్రలిపిలో కలిగియున్న దీర్ఘవృత్తాకార కంకణము.

cartridge, n. తూటా (*ball* ~, గుండ్లతూటా, *blank* ~, గుండ్లు లేని తూటా); ~-*belt*, తూటా లుంచుటకు గూళ్ళుగల నడుము పట్టీ; ~-*paper*, చిత్రలేఖనమునకును, గట్టి covers చేయుటకును వాడునట్టి గరుకుగ ముండు దళసరి కాగితము.

cartulary, n. అధికార వ్యవహార పత్రముల దస్త్రము.

caruncle, n. turkeycock మెడ క్రింద నుండు నట్టి దానివంటి అధిమాంసము.

carve, v.t. & i. కోయు; చెక్కు (విగ్రహములు, శాసనములు మొదలగునవి) తయారు చేయు; కోసి మార్పుతెచ్చు, (ఒక వస్తువుపై) చెక్కి అలంకరించు; *carv*ING,(2) n.; వడ్డనకు మాంసమును ముక్కలుగా కోయు (*carving knife*, మాంసమును ముక్కలుగా కోయుట కుపయోగించు పొడుగైన కత్తి); చిన్న భాగములుగా చేయు; ~ *out*, పెద్ద వస్తువునుండి చిన్న ముక్క (కత్తితో) కోసి తీసికొను.

carvel, = CARAVEL; ~-*built*, ఒక కొయ్యపలక ప్రక్కను మరియొకటి పెట్టి నడమ ఖాళీలేకుండ నిర్మించిన.

carver, n. కృదర్థములలో; also మాంసమును ముక్కలుగా కోయు కత్తి, (pl.) ఆ కత్తి, ముండ్లచెంచా.

caryatid, n. స్త్రీ విగ్రహాకారమున నుండు స్తంభము.

cascade, n., & v.i. జలపాతము (వలె పడు), మధ్య మధ్య ధార తెగిన పెద్ద జలపాతములో ఒకభాగము.

cascara (sagrada), n. ఒక చెట్టు బెరడుతో తయారగు విరేచనపు మందు.

case[1], n. 1. సందర్భము; యథార్థస్థితి (*is the* ~, యథార్థము, *is not the* ~, యథార్థము కాదు); వ్యక్తి ఉన్న స్థితి; (Med.) వ్యక్తి రోగస్థితి; ఏ రోగమునకైన దృష్టాంతము. 2. (Law) దావా; పై court గమనించుటకై విచారణలోనున్న దావాకు సంబంధించిన సంగతుల వివరించు పత్రము; తీర్పు చెప్పబడి ఉదాహరణ యోగ్యమైన అంశము (*leading* ~, తరచు ఉదాహరింప బడుచు తరువాత తీర్పులకు మార్గ దర్శకమగునట్టిది); ఒక పక్షపువారి వాదము (*make out* one's ~, తన వాదము నిరూపించుట); (fig.) ~ *of conscience*, పరస్పర విరుద్ధ సిద్ధాంతముల నడుమ అంతఃకరణము నిర్ణయించవలసిన విషయము. 3. (Gram.) విభక్తులు, వాని ప్రత్యయములుగల భాషలలో నామవిభక్తుల ప్రత్యయములు; అవి లేని భాషలలో కారక సంబంధము. 4. *In* ~, అట్లయినచో; *in* ~ *of*, అట్టి సందర్భమున; *in the* ~ *of*, (దాని) విషయమైన; *put* (*the*) ~ *that*, అను కొనుము; *in any* ~, సత్యమేదియైనను, ఏమి జరిగినను; *in that* ~, అది సత్యమైనచో, అట్లు జరిగినచో; ~ *history*, చికిత్స మొదలైనవి నిర్ణయించుటలో వాడుటకు వ్యక్తి వంశము, వ్యక్తిగత చరిత్ర మొదలైన వివరములు గల పూర్వచరిత్ర; ~-*law*, తీర్పులవలన రూపొందిన న్యాయ శాస్త్రశాఖ; ~*work*, వ్యక్తినుద్దేశించిన సాంఘిక సేవ.

case[2], n., & v.t. 1 దేనినైనను మూసి యుంచునది, పెట్టె, సంచి, తొడుగు మొదలైనవి; మచ్చునకు వస్తువులను, వింత వస్తువులను ప్రదర్శించుట కుపయోగించు గాజుపలకల పెట్టె, (గడియారము మొదలగువానికి రక్షణగా ఉండు) పైతొడుగు; నిర్దిష్ట వస్తువుల నుంచు పెట్టె; (print.) అక్షరపు దిమ్మెలుంచు గదులపెట్టె (*upper* ~, English లిపిలోని పెద్ద అక్షరములు, *lower* ~, చిన్న అక్షరములు); ~-*bottle*, పెట్టెలో మిగిలినవానితో అమరుట కనువైన నలుపలకల సీసా; ~-*harden* v.t., ఉపరితలమును గట్టిపరచు, ముఖ్యముగా, (ఇనుమునకు) బొగ్గువలె మారునట్లు కాల్చుట ద్వారా ఉక్కు ఉపరితలమును కలిగించు; (fig.) కఠినాత్మునిగా చేయు; ~-*knife*, ఒరలోనుంచి ధరించు కత్తి; ~-*shot*, or ~ (hist.), వత్తి అక్కరలేకుండ ఫిరంగిలో పెట్టి పేల్చుటకు వీలైన తగరపు డబ్బాలోని గుండ్లు; ~-*worm*, ఎరగా వాడు ఒక క్రిమి. 2. v.t పెట్టెలోమూయు, చుట్టు కప్పు. casING[1] (3) n.

casein, n. పాలలోని మాంసకృత్తులు, మీగడకు ఆధారమైన భాగము.

casemate, n. కోటగోడలో శతఘ్నులను దూర్చు గూడు; యుద్ధనౌకలో తుపాకులుంచుటకు రక్షణతోకూడిన గది. ~ED[2] a.

casement, n. కిటికీ తలుపులో అద్దమమర్చిన కొయ్యచట్టము, లేదా లోహపు చట్టము (often ~-*window*, అట్టి కిటికీ); (poet. etc.) కిటికీ; ~-*cloth*, పరదాలకును, ఉడుపులు మొదలైన వానికిని ఉపయోగించు నూలుబట్ట.

caseous, a. మీగడ, జున్ను పంటి; వానికి సంబంధించిన.

casern(e), n. (Usu. pl.). సైనికులకై కట్టిన ఇండ్ల వరుస, బారకాసులు.

cash[1], n. (no pl.), & v.t. 1. రొక్కము. నగదు (*in* ~, డబ్బు ఉన్న; *out of* ~, చేత డబ్బు లేని; ~ *down*, అక్కడికక్కడ చెల్లించు డబ్బు); || ~ *on delivery* (abbr. C.O.D.), postman వస్తువు నిచ్చిన వెంటనే అతనికి డబ్బు చెల్లించు షరతుపై వస్తువులను పంపు పద్ధతి; (Banking etc.) నాణెములు,

లేదా నాణెములును, bank-notes కలిసి; (Book-keeping) ~*-account*, రొక్కమే చేర్చి, దానినుండి చెల్లింపులన్నియు చేయు ఖాతా, ~*-book*, రొక్కపు జమాఖర్చులు వ్రాయు పుస్తకము, నగదు చిట్టా; ~*payment*, నగదు చెల్లింపు; ~*price*, నగదు చెల్లింపువల్ల మిగలినవానికంటె తక్కువ ధర; ~*register*, కొన్న వస్తువుల విడి వెల, చెల్లించిన నగదు మొత్తము మొదలగునవి కనబడునట్లు నమోదు చేయు యంత్రము; ~LESS a. 2. v.t. (note గాని, cheque గాని ఇచ్చి దానికిమారుగా) రొక్కము తీసికొను; ~*in* (colloq.), మరణించు, ~*in on*, (ఒకదాని మూలమున) లాభము గడించు.

cash², n. (hist.; pl. *cash*). E.-Indies, China దేశములలో వాడుకలోనుండిన నాణెములు, ముఖ్యముగా దండ గ్రుచ్చుటకై మధ్య చిల్లి గల ఒకప్పటి Chinese నాణెము.

cashew, n. జీడిమామిడి చెట్టు (~*-nut*, జీడిపప్పు).

cashier¹, n. కోశాధికారి, షరాబు.

cashier², v.t. ఉద్యోగమునుండి తొలగించు, పదభ్రష్టుని చేయు; త్యజించు.

cashmere, n. (Also ~*shawl*) కాశ్మీరపు మేక ఉన్నితో తయారైన మెత్తని శాలువ; శాలువ నేయుటకు వాడు ఉన్ని; దాని అనుకరణము.

casino, n. (pl. *-os*). గానము, నృత్యము, లేదా జూదముకొరకైన గది; ప్రాతకాలపు ఒకరకపు పేకాట.

cask, n. కొయ్య పీపా (= BARREL¹); పీపాయు, దానిలోని ద్రవమును; కొలపాత్ర.

casket, n. నగలు, ఉత్తరములు, చితాభస్మము మొదలగునవి దాచుకొనుటకు తరచుగ ఖరీదైన వస్తువుతో చేయబడి నగిషీ పని ఉన్న చిన్న పెట్టె.

Caslon, n. (typ.). ~*type*, William ~ (d: 1766) స్థాపించిన foundry లో పోత పోయబడిన ప్రాతతరహా అక్షరములు, దానిననుకరించు అక్షరములు.

casque, n. (hist., poet.). శిరస్త్రాణము.

Cassandra, n. కీడును సూచించు ప్రవక్త; ప్రజలు లక్ష్యపెట్టని ప్రవక్త.

cassation. n. రద్దుచేయుట; *Court of C* ~, France దేశములో appeal చేసికొనునట్టి న్యాయస్థానము.

cassava, n. (W. Indies మొదలగుచోట్ల పెరుగు) ఒక దుంపజాతి మొక్క; ఆ దుంప పిండి, దానితో చేసిన రొట్టె.

casserole, n. మాంసము మొ. వని వండి వడ్డించు ఉష్ణతా ప్రతిరోధకమైన మట్టిపాత్ర (*en* ~, అట్లు వడ్డింపబడినది).

cassia, n. నాసిరకపు దాల్చిన చెట్టు; విరేచనకారియైన ఆకులుగల చెట్టు జాతి.

cassock, n. క్రైస్తవమత గురువులు ధరించు పొడవైన అంగీ. ~ED² a.

cassolette, n. సుగంధ ధూపమువేయు పాత్ర; మూతలో రంధ్రములున్న పరిమళ ద్రవ్య పేటిక.

cassowary, a. ఉష్ట్రపక్షి జాతికిచెంది, పెద్దగా నుండి, పరుగెత్తు ఒక పక్షిజాతి.

cast¹, v.t. & i. 1. విసరు (poet. or arch. exc. in spec. uses, as : ~ *dice*, పాచికలు విసరు; ~ *a vote*, వోటువేయు; ~ LOT*s*, చీట్లువేసి నిర్ణయించు; ~ *ashore*, ఒడ్డునకు విసరబడు; ~ *net*, వల విసరు; ~*ing -net*, విసరి వెంటనే లాగుకొను వల; ~ *the* LEAD¹, సీసపుముద్ద సహాయముతో నీటి లోతు తెలిసికొను; ~ *anchor*, లంగరు వేయు; ~ *in* one's *teeth*, నోటితో చివాట్లు పెట్టు; ~ *an eye*, చూచు; ~ *a spell on*, మంత్రబద్ధునిచేయు; ~ *light on*, వెలుగు పడునట్లుచేయు, ~ *a shadow on*, నీడపడునట్లుచేయు; ~ *blame upon*, నిందవేయు; ~ *into prison*, ఖైదులోవేయు. 2. దావాలో ఓడించు. 3. వదలుచ్చుకొను, పోగొట్టుకొను; ~ *aside*, వాడుట మానివేయు, పరిత్యజించు; *cow* ~ *calf*, ఆవు నెలలు నిండకముందే ఈనుట; ~ *horse*, గుర్రమును వదలివేయు; ~ *loose*, తాను విడివడు. 4. ఎంచు, లెక్కించు (~ *accounts*, లెక్కలుకట్టు; ~ *a column of figures*, కూడి మొత్తము చేయు; ~ *a* HOROSCOPE or *nativity* జన్మకుండలినివేయు. 5. అమర్చు. 6. పోతపోయు. ~ING¹(2) n. 7. ~ *about*, ఉపాయము వెదకు; ~ *away*, నిరాకరించు, (pass., of ship) ఓడ భగ్నమగు; ~ *back*, పూర్వస్థితికి వచ్చు; ~ *down*, దించు; ~ *in* one's *lot with*, (ఇంకొకరితో) కష్టసుఖములు పంచుకొను; ~ *off*, త్యజించు, (Knitting) దారపు వలయముపై అల్లికలు వేసి అంచు పట్టీగా తయారుచేయు (Naut.) (పగ్గము మొ. వానిని) వదలుచేసి విసరివేయు. (Printing) వ్రాత ప్రతినిబట్టి అచ్చులో దానికి ఎంతచోటు పట్టునో అంచనావేయు; ~ *up*, లెక్కవేయు.

cast², n. 1. ఆయుధము మొదలైనవానిని విసరుట, విసరినప్పుడది వెళ్ళు దూరము; పాచికలు విసరుట, పడినసంఖ్య, దానినిబట్టి అదృష్టము; వలను, నీటిలోతు తెలుపు సీసపు ముద్దను, గాలమును విసరుట (also, in fishing, గాలమునకు కట్టైడి ఎర; *good* ~, గాలము విసరుటకు మంచి స్థలము). 2. బండి మొ. వానిలో అనుకొనకుండ ప్రయాణము చేయు అవకాశము లభించుట. 3. దేగ, గుడ్లగూబ మొదలగునవి కక్కు జీర్ణముకాని ఆహారము. 4. గణనము, కూడిక. 5. నాటకములో పాత్రలు ధరించు నటబృందము, లేదా వారి నడుమ పాత్రల పంపకము. 6. కరిగిన లోహమును పోతపోసి చేసిన అచ్చు, లేదా మెత్తని పదార్థమును అచ్చుతో ఒత్తి చేసిన ప్రతిరూపము (ప్రతిరూపము చేయుటకు ఒత్తెడి అచ్చు కూడ). 7. వంపు, వాలుట (~ *in eye*, కొంచెము మెల్ల). 8. రంగుచాయ. 9. రీతి, లక్షణము (esp. ~*of features*, ఆకారస్వరూపము, ~*of mind*, మానసిక ధోరణి).

Castaly, n. (poet.). కవితాశక్తి ఉదయించు స్థానము. CastaliAN a.

castanet, n. (Usu. pl.) నృత్యము చేయునప్పుడు లయ సూచించుటకు వాడునట్టి గట్టి చెక్కతోనో, దంతముతోనో చేసిన చిరతలు, చిటికెలు.

castaway, n. & a. ఓడ మునిగిపోగా ఒడ్డు చేరినవాడు; పతితుడు.

caste, n. హిందువులలో, వర్ణము, కులము; అన్యత్ర. వంశపారంపర్యమై ఇతరులెన్న చేర్చుకొనని వర్గము; ఈ వ్యవస్థ, దీనివలన కలుగు స్థానము (*lose, renounce*, ~, కులభ్రష్టమగు). ~LESS a.

castellan, n. దుర్గపాలకుడు.

castellated, a. దుర్గమువంటి; కోటగోడలున్న; (జిల్లా మొ. వానిని గూర్చి) కోటలు గల.

castigate, v.t. దండించు, మందలించు; పుస్తకము మొదలైనవి) సంస్కరించు, సవరించు. ~ATION, ~atOR, nn. ~aTORY a.

Castile soap, n. Olive నూనె, soda తో తయారై సాధారణముగా రంగువేసిన గట్టి సబ్బు.

Castilian, a. & n., Castile లో జన్మించిన (వాడు), అక్కడ నివసించు(వాడు); Castile

తో మాట్లాడు భాష, Spanish ప్రామాణిక భాష.

casting-vote, n. రెండు సమపక్షముల మధ్య ఒకదానిని గెలిపించుటకు వేయు వోటు.

cast iron, n., **cast-iron,** a. పోతపోసిన ఇనుము; (adj.) అట్టి ఇనుముతో చేసిన; గట్టి, సడలని, వంగని.

castle[1], n. దుర్గము, కోట; ఒకప్పుడట్టిదిగా నుండిన భవనము; (Ireland) *The C* ~ (hist.), ప్రభుత్వ వ్యవస్థ; *Englishman's house his* ~, బలవంతముగా ఎవరును ప్రవేశించుటకు అధికారము లేదు; (Chess) చదరంగపు పావులలో ఒకటి, బురుజు వంటి పై భాగము కలది; *~in the air, ~in Spain,* ఆకాశహర్మ్యము, పగటికల, ఆచరణ సాధ్యముకాని ఘనమైన పథకము; *~-nut,* కొనలు గొగ్గులుగానుండు మర. castlED[2] a., ~WISE adv.

castle[2], v.t. & i. (Chess). చదరంగములో కోటకట్టు, ఒక ఎత్తువేయు.

castor[1], n. beaver అను జంతువునుండి లభించి ఔషధమునందును సుగంధ ద్రవ్యములు చేయుటలోను వాడు పదార్థము; (sl.) hat, టోపీ.

castor[2], **-er,** n. **1.** భోజనపు బల్లమీద ఉంచు ఉప్పు, మిరియపు పొడి మొదలగునవి ఉండు సీసా, (pl.) అట్టి సీసాల గుత్తి; *~ sugar,* చిన్న పలుకులుగా ఉండు తెల్లని చక్కెర. **2.** కుర్చీ, బల్ల, మొ. వాని కాలికి అమర్చిన తిరుగుడు చీలగల చిన్న చక్రము.

castor[3], n. గుర్రపు పాదము వెనుకనుండు గట్టి కణితివంటి భాగము.

castor oil, n. విరేచనకారిగను కందెనవేయుటకును వాడు ఆముదపు నూనె (*cold-drawn ~,* పచ్చి ఆముదము).

castrametation, n. (archaeol.). శిబిర విన్యాసము.

castr|ate, v.t. వృషణములు తీసివేయు, విత్తులుకొట్టు; పుంస్త్వము పోగొట్టు; (పుస్తకములోని) శృంగారమయ భాగములను ముద్రింపకుండ విడిచివేయు. ~ATION n.

castrato, n. (pl. *-ti*). కంఠస్వరము మారకుండుటకై బాల్యముననే వృషణములు తీసివేసిన గాయకుడు. [It.]

casual, a. & n. ఆకస్మికము, దైవికము; క్రమరహితము; బుద్ధిపూర్వకముగా చేయనిది; పద్ధతిలేనిది, శ్రద్ధాహీనము; (colloq.) అట్టహాసములేని; *~ labourer,* దొరికినప్పుడు పనిచేయు కూలివాడు; ||*~ poor,* తాత్కాలికముగ అనాథ శరణాలయమున చేరువాడు, తాత్కాలిక దరిద్రుడు; ||*~-ward,* శరణాలయములో అట్టి వారికి ప్రత్యేకించినభాగము; *~ water,* (Golf) ఆట మైదానములో తాత్కాలికముగ నిలిచిన నీరు. ~LY adv., ~NESS n.

casualty, n. ఆకస్మిక సంఘటన, విపత్తు, దుర్ఘటన, esp. (pl.) యుద్ధము మొ. వానిలో మరణించినవారి, గాయపడినవారిని వికలాంగులైనవారి సంఖ్యగాని, పట్టికగాని, (sing) గాయపడుట మొదలగునవి సంభవించిన వ్యక్తి.

casuarina, n. సరుగుడు చెట్టు.

casu|ist, n. ధర్మాధర్మ విచారణచేసి ఒక్కొక్క విషయమును సమయానుకూలముగ నిర్ణయించు ధర్మశాస్త్రజ్ఞుడు; మాటల చమత్కారము చూపు వ్యక్తి. ~istIC (AL) aa., ~isticalLY[2] adv., ~istRY n.

casus, L n. *~ belli,* యుద్ధమునకు దిగుటను సమర్థించు కృత్యము; *~ foederis,* సంధిపత్రములో పేర్కొనబడినట్టి ఉభయ పక్షములు కార్యోన్ముఖులు కావలసివచ్చు పరిస్థితులు.

cat[1], n. **1.** పిల్లి (*Tom-~,* మగపిల్లి); *wild ~,* Britain లోని పెద్ద పిల్లి జాతి; మాత్సర్యము గల స్త్రీ, గీరుచుండెడి శిశువు; (Zool.) పిల్లి జాతికి చెందిన సింహము, పెద్దపులి, సివంగి, చిరుతపులి వంటి జంతువులు (esp. *the Cats, the great Cats*); పిల్లిని పోలిన ఇతర జాతి జంతువు (*civet ~,* పునుగుపిల్లి). **2.** (hist.). ముట్టడి సమయమున గోడల కాను కొని కట్టిన చిన్న సాలవంటి కట్టడము. **3.** (also *~ head*), లంగరుకు ఆధారముగ నావకు అడ్డముగ ఉండు దూలము. **4.** (Also *~-o'- nine-tails*), పూర్వము నావికులను, సైనికులను దండించుటకు వాడబడుచుండిన ముడులతో తొమ్మిది కొనలుగల క్రాటి కొరడా. **5.** సదా మూడుకాళ్ళమీద మాత్రమే నిలిచియుండు ఆరుకాళ్ళ పీట. **6.** tip ~ అను ఆటలో ఉపయోగించు వాడికొనగల చిన్న కర్ర. **7.** *Turn ~ in pan,* సమయానుకూలముగ ఒక పక్షమునుండి మరియొక పక్షములోనికి మారుచుండు; *a ~ may look at a king,* అందరితో కలియుట కిష్ఠపడని వారిపై ఆక్షేపణ; *care killed the cat,* తొమ్మిది ప్రాణము లున్నవని ప్రతీతిగల పిల్లి కూడ విచారమువలన మరణించును గనుక చింతలు మాని ఉత్సాహముగ నుండుమనుట; *wait for the ~ to jump, see which way the ~ jumps, cult of the jumping ~,* etc., ప్రజాభిప్రాయము వ్యక్తమగువరకు సలహాచెప్పుటకు నిరాకరించు రాజకీయవేత్తను గూర్చి, గోడమీది పిల్లివాటము; *fight like Kilkenny ~s,* ఉభయులు నాశనమగునట్లు పోరాడు; BELL[2] *the ~,* అనేకులకు సంబంధించిన వ్యవహారములో కష్టమైన బాధ్యతను తన నెత్తిమీద వేసికొను; *not room to swing a ~,* ఇరుకైన చోటు; *~-&-dog life* etc., ముఖ్యముగా ఆలుమగల నడుమ నిత్యము జరగడములతో నిండిన బ్రతుకు; *rain ~s & dogs,* కుండపోతగా కురియు. **8.** *~ bird,* America లోని thrush అను పిట్ట; || *~ burglar,* గోడ ఎక్కి ఇంటిలోనికి దూరు దొంగ; *~ call,* నాటకప్రదర్శనము మొ. వానిలో తమ అసమ్మతిని తెలుపుటకు ప్రేక్షకులు వేయు కర్కశమైన ఈల (also as v.i. & t., ఈ విధముగ ఈలవేయు, ఇట్టి ఈలతో ఆక్షేపించు); *~-eyed,* చీకటిలో చూడగలిగిన; *~ fish,* అనేకజాతుల చేపలు, ముఖ్యముగా America లోని పటిచేప; *~ head,* లంగరుకు ఆధారముగ నావకు అడ్డముగ ఉండు దూలము; *~-ice,* పాలవలె బుడగలతో నుండి, పూర్తిగ గడ్డకట్టని మంచు గడ్డ; || *~-lap,* గంజి, తేనీరు మొదలైనవి.; *~-mint,* నీలిరంగు పువ్వులు పూయు సువాసన గల మొక్క; *~nap, -sleep,* కుర్చీ మొదలగువాని మీద కునుకుతీయుట; *~'s-cradle,* ఇద్దరు ఆటగాళ్ళ వ్రేళ్ళమధ్య దారము మార్చు పిల్లల ఆట; *~'s-eye,* వైడూర్యము, రోడ్డుమీద కాంతిని ప్రతిఫలింపచేయు గుబ్బ, మేకు; *~'s-foot,* నేలపై అల్లుకొను ఒక తీగ; || *~'s-meal,* పిల్లులకు ఆహారముగ తయారుచేసి అమ్ము గుఱ్ఱము మొదలగువాని మాంసము; *~'s-paw,* ఒకడు తన పనికి సాధనముగా వాడుకొను మరియొక వ్యక్తి, నీటిమీద అక్కడక్కడ అలలు లేవదీయు చిరుగాలి; *~'s-tail,* reed-mace వంటి మొక్కజాతులు; *~-walk,* వంతెన ప్రక్కను, పెద్ద engines మొ. వానిలోను ఇరుకైన కాలిత్రోవ. ~HOOD n., ~LIKE a.

(Naut.) ఓడలో ముక్కుదూలమువరకు లంగ రెత్తు.

cata-, cat-, cath-, pref. క్రింద, దూరముగ, తప్పుగ, పూర్తిగా మొదలగు అర్థములలో Greek నుండి గ్రహించిన మాటల ఆద్యను బంధము.

catabolism. KATABOLISM యొక్క రూపాంతరము.

catachr|esis, n. పదముల అనుచిత ప్రయోగము, మాటలను వక్రముగ వాడుట. ~est-IC (AL) aa., ~esticalLY² adv.

cataclasm, n. తీవ్రవిచ్ఛేదము.

cataclysm, n. జలప్రళయము (esp. in Geol. ప్రపంచములో అనేక పర్యాయములు జల ప్రళయమువల్ల జీవకోటి పూర్తిగా నశించి, తిరిగి జీవుల సృష్టి జరిగెనని వాదించు సిద్ధాంత మునకు సంబంధించి); రాజకీయమైన, లేదా సాంఘికమైన ఉపప్లవము. ~AL, ~IC, aa. ~IST (3) n.

catacomb, n. భూగర్భమున గోరీల దొడ్డి (orig. Rome నగరములో Peter, Paul అను క్రైస్తవమత ప్రచారకులు అక్కడ పాతి పెట్ట బడిరని భావింపబడుచున్న basilica of St Sebastian క్రింది గోరీలదొడ్డి); (usu. pl.) Rome నగరములో శవములను పూడ్చు టకు భూగర్భమున నిర్మితములైన వసారాలు; ఇతర ప్రాంతములలోని అట్టి కట్టడములు; మద్యములను నిలువచేయు నేల మాళిగ.

catadromous. a. (zool.). గుడ్లు పెట్టుటకై నీటి అడుగునకు పోవు స్వభావము కల.

catafalque, n. అంత్యక్రియలు జరుపునప్పుడు ప్రముఖ వ్యక్తి యొక్క శవపేటికను గాని, ప్రతిమను గాని ఉంచు అలంకృత వేదిక, శవ పేటికను తీసికొనివెళ్ళు కప్పులేని బండి.

Catalan, a. & n. Spain లోని Catalonia యొక్క (భాష, అక్కడ జన్మించినవాడు).

catalectic, a. (పద్య)పాదపు చివర ఒక గురి తాక్షరము లోపించిన.

catalepsy, n. అపస్మార వ్యాధి, మూర్ఛ.

cataleptic, a. & n. అపస్మార రోగసంబంధమైన, అపస్మారరోగము వచ్చిన(n., ~ అప స్మారము వచ్చిన రోగి); (Philos.) మానసిక గ్రహణశక్తి కోల్పోయిన.

catalogu|e, *-log, n., & v.t. జాబితా, పట్టిక, (తరచుగా అకారాదిగనో, శీర్షికలతోనో ఉండి, వివరములు చేర్చినది) అట్టి జాబితా తయారు చేయు; *విశ్వవిద్యాలయములు విద్యావత్సరమునకు సంబంధించిన అంశము లతో ప్రకటించు వివరణ పుస్తకము; ~*e raisonne,* వివిధ విషయముల క్రమమున తయారుచేసిన వర్ణనాత్మకమైన జాబితా. ~ER¹ n.

catalpa, n. హృదయాకార దళములును, బూరా వంటి పువ్వులు గల చెట్టు జాతులు, శృంగలత.

catalysis, n. (chem.). ఒక పదార్థము తాను ఎట్టి మార్పును పొందక ఇతర పదార్థములలో మార్పు తెచ్చు రాసాయనిక ఫలము. **catalyst,** n. అట్టి మార్పు కలిగించు పదార్థము. catalystIC a.

catamaran, n. దుంగలతో చేర్చి కట్టిన తెప్ప; రెండు పడవలను చేర్చి కట్టిన తెప్ప; జగడ గొండి స్త్రీ.

catamite, n. పురుషుడు మైథునమునకై చేర దీసిన బాలుడు.

catamountain, cat-o'-m-, n. చిరుతపులి; కలహశీలి యైన మోటు వ్యక్తి.

cataplasm, n. (med.). పుండు మీద వేసి కట్టు టకు ఉడుకబెట్టిన పిండి, పలాస్త్రి.

catapult, n., & v.t. & i. బాణములు, బండలు మొదలగువానిని విసరివేయుటకు పూర్వకాలమున వాడబడినట్టి త్రాశ్వతోను, మీటతోను నడుపు యంత్రము; ఒడిసెల; ఓడ ఉపరితలము మొదలగుచోట్లనుండి విమానము నెగురువేయుటకు వాడు యాంత్రికసాధనము; ఒడిసెలతో (పిట్ట మొ.వానిని)కొట్టు, (విమానము) ఎగురవేయు.

cataract, n. (prop. అవిచ్ఛిన్నమైన పెద్ద) జలపాతము; కుంభవృష్టి, నీరు వేగముగ ప్రవహించుట; (Path.) పాక్షికముగ అంధత్వము కలిగించు నేత్రవ్యాధి; (Mech.) నీటి ఉరవడి వలన పనిచేయు ఆవిరి యంత్రపు నియంత్రకము.

catarrh, n. పడిసెము, అభిష్యందము catarrh-AL a.

cata(r)rhine, a. & n. (zool.). ముక్కు రంధ్రములు ఒత్తుకొని క్రిందికి వంగియుండి, ఒకదానికొకటి అడ్డుపడు ప్రేళ్ళుగల ఒకజాతి కోతి.

catastroph|e, n. నాటకములో అంత్య పరిష్కారము, పర్యవసానము; సర్వనాశనము, దుర్ఘటనతోకూడిన ముగింపు; (Geol.) వ్యవస్థను ధ్వంసముచేయు సంఘటన. **catastroph-IC(AL)** aa, ~ISM(3) ~IST(2), nn.; ఆకస్మికము, సువిస్మితము, సువిస్తృతము, లేదా గమనార్హమైన దుర్ఘటన.

Catawba, c-, n. U.S. లోని ద్రాక్షపండు, ద్రాక్ష సారాయి.

catboat, n. ముందుభాగమున ఒంటి స్తంభమున్న ఒంటి తెరచాప పడవ.

catch¹, v.t. & i. **1.** పట్టుకొను, (వలలో) చిక్కించు, (~ *a* CRAB¹ తప్పుగా వేయుటచే పడవతెడ్డు నీటిలో చిక్కుకొను); ~ *up,* వెంబడించి పట్టుకొను, కలిసికొను; *caught in storm,* గాలిదుమారములో చిక్కుపడు, దొరకబట్టుకొను; ~ *a* TARTAR, తనను మించినవానిని కలియు; ~ *up habit* etc., అలవాటు మొదలైనవి అందుకొను, (రైలుబండి మొదలగువానిని) సకాలములో చేరి అందుకొను **2.** హఠాత్తుగావచ్చి పట్టుకొను, (రహస్యమును) కనిపెట్టు; ~ *me!,* నేనెన్నడు అట్లు చేయను! **3.** కొట్టు (*caught him on the nose,* అతనిని ముక్కుమీద కొట్టితిని, కొట్టెను. **4.** (నిప్పు మొదలైనవి) అంటించు, అంటుకొను (~ *fire,* నిప్పంటుకొను). **5.** చిక్కులో తగులుకొను; ~ *on,* జనరంజకమగు. **6.** లాగుకొను, (fig.) దొరికినందుకు సంతసించు. **7.** కదలికను అడ్డగించు. (nail ~es dress, ఉడుపు మేకుతో చిక్కు పడుటచే ముందునకు పోలేకపోవుట); at cricket, ~ *ball,* నేలమీద పడకుండ బంతిని పట్టుకొను; ~ or ~ *out* batsman, అట్లు చేసి batsman ఆటలో నుండి వెడలిపోవునట్లు చేయు; ~ *out* (fig.) తప్పుచేయుచుండగా పట్టుకొను; ~napping, కునుకుచుండగా పట్టుకొను, సక్రమముగా విధి నిర్వహించక పోవుచుండగా పట్టుకొను **8.** హఠాత్తుగా నిరోధించు (one's *breath,* ఊపిరి బిగబట్టు; ~ *up* speaker, మాటలాడనీయకుండ అడ్డుపడు). **9.** గ్రహించు, గురియగు (~ *cold,* పడిసెము పట్టించుకొను, ~ *a fever,* జ్వరము తెచ్చుకొను, ~ *a habit,* అలవాటును సంక్రమింప జేసికొను; ~ one's DEATH, మరణమునకు దారితీయు శైత్యము మొదలైనవి; *pond* etc. ~*es,* కోనేరుమీద మంచు ఏర్పడినది). **10.** పంచేంద్రియములతోనో (సంగీతము మొదలైనవి), మనస్సుతోనో (అర్థము మొదలైనవి) గ్రహించు; ~ *a likeness,* చూచి తిరిగి దాని పోలికను సృష్టించు; ~ *a glimpse of,* ఒక క్షణముపాటు చూచు; *don't* ~ *on,*

అర్థము గ్రహింపలేకపోవుట. **11.** ఆకర్షించు (~ *attention, eye,* ఎదుటివాని దృష్టిని ఆకర్షించు; ~*Speaker's eye,* శాసనసభలో మాటలాడుట కనుమతిపొందు, ప్రయత్నములో సఫలముపొందు). **12.** ~*-as-*~*-can,* Lancashire లోని కుస్తీపట్టు; ~*-drain,* కొండప్రక్కను నీరు తప్పించుకొని పోకుండ పట్టియుంచు జలదారి తూము; ||~*-'em-alive-o,* ఈగలను పట్టుకొనుటకై జిగురుపూసిన కాగితము; ~*-fly,* దేనికైన అంటుకొను బోదెకల ఒక మొక్క, ~ *penny,* జనులనాకర్షించుటకు, డబ్బు చేసుకొనుటకే చేయబడినది; ~ *weed,* బట్టలకు అంటుకొను ఒక తీగె; ~ *word,* దృష్టి నాకర్షించునట్లు అమర్చిన మాట (ఉదా. నిఘంటువులో నిర్వచింపబడు పదము, పద్యపాదములో అంత్యప్రాసపదము మొదలైనవి; also, రాజకీయ పక్షములవారు ప్రచారములో జనుల నాకర్షించుటకు తరచుగ వాడు నినాదము. ~ABLE a., (-) ~ER (1, 2) n.

catch², n. **1.** పట్టుకొనుట; పట్టుకొన్న చేపల మొత్తము. **2.** cricket ఆటలో బంతిని పట్టుకొను అవకాశము, పట్టుకొనుటలో సాఫల్యము (also *a good, safe,* ~, పట్టుకొనుటలో నేర్పరియైన ఆటగాడు). **3.** యుక్తితో కూడిన ప్రశ్న, మోసము, ఆశ్చర్యము; ~ *out,* ముందుగా ఊహించిన పథకములను తారుమారుచేయునట్టి పరిస్థితి. **4.** తలుపు మొదలైనవి అక్కరలేనప్పుడు కదలకుండ ఆపు చిలుకవంటిది. **5.** పట్టుపడిన, లేదా పట్టుకొనదగిన వ్యక్తి, లేదా వస్తువు (*no* ~, నష్టదాయకమైన బేరము, నచ్చనట్టి గడించిన వస్తువు). **6.** (mus.). సమానస్థాయిలో పాడు ముగ్గురు లేదా అంతకంటె ఎక్కువమంది గాయకులకొరకైన సంగీతరచన, తరచుగ శ్లేష లేదా ఇతర హాస్యజనక శబ్దచమత్కృతులతో కూడినది.

catching, a. కృదర్థములలో; esp.: అంటుకొను, సాంక్రామికమైన, ఆకర్షించునట్టి.

catchment, n. ~*-basin, -area,* ఆఘగాణి, సరస్సు, నది మొ. వానిలో చేరుటకు ముందు వర్ష జలము ఒకదిక్కున పారి మొత్తముగా ఏర్పడిన స్థలము, వర్ష జలము కూడు స్థలము.

catchpole, -poll, n. (hist.). దుండగులను పట్టుకొను అధికారికి సహాయకుడు.

catchup, mis-spelling of KETCHUP.

catchy, a. ఆకర్షణీయమైన; త్వరగా పట్టువడు (పాట, ఫణితి మొదలైనవి).

cate, n. (arch.; usu. pl.). వాంఛనీయమైన మంచి భోజనము.

catechetic(al), aa. మౌఖిక బోధకు సంబంధించిన; church లోని మౌఖికబోధ ననుసరించి; ప్రశ్నోత్తర రూపమునను్న. cate-cheticalLY² adv.

catechism, n. ప్రశ్నోత్తర రూపమున జరుపు బోధ; ముఖ్యముగా మత సిద్ధాంతములకు సంబంధించిన ముద్రితమైన ప్రశ్నోత్తర రూప బోధ; ఎవరికైనను వేయు ప్రశ్నపరంపర. catechismAL² a.

catech|ize, -ise, v.t. ప్రశ్నోత్తర రూపమున గాని, Church Catechism (గ్రంథమును) ఉపయోగించికాని బోధించు; ప్రశ్నలువేయు, పరీక్షించు. Hence or cogn. ~IST(1), ~izER¹, nn.

catechu, n. కాచు; రెల్లచెక్క, 'లేయాకు, కొన్ని చెట్ల కొరడునుండి వేరుచేయబడిన ఒగరు పదార్థము.

catechumen, n. క్రైస్తవమతములోనికి చేరగోరి, జ్ఞానస్నానమునకు పూర్వము ఉపదేశము పొందుచున్న వ్యక్తి.

categorical, a. (Logic: of proposition) షరతులులేని, నిరపేక్షము, సూటి, ఉన్నది ఉన్నట్లు చెప్పు; (Ethics) ~ *imperative,* అంతరాత్మ ఆదేశమును చరమధర్మ సూత్రముగా పాటించుట. ~LY² adv.

categor|y, n. సమస్త పదార్థములను వర్గీకరించుటకు వీలైన తత్త్వములలో నొకటి, వర్గము; ఇంద్రియముల వలన కలుగు జ్ఞానమును మనస్సు ఆ జ్ఞానమునందలి భేదముల ననుసరించి జాత్యాకారములుగా గ్రహించు ప్రధాన విభాగములలో నొకటి; తరగతి, విభాగము

catena, n. పరంపర. [L]

catenary, catenarian, aa. & nn. (గొలుసు, త్రాడు మొదలైనవాని) రెండు కొనలు దూరముగా ఉంచి వ్రేలాడదీసినప్పుడు చాపాకారము; అట్టి ఆకారముగల (~ *bridge,* అట్లు వ్రేలాడదీసిన గొలుసులపై అమర్చినట్టి వంతెన).

caten|ate, v.t. గొలుసులవలె కలుపు. ~-ATION n.

cater, v.i. (వ్యక్తులకు, భోజనము సమకూర్చు; వినోద కార్యక్రమము నేర్పాటుచేయు. ~-ER¹ n.

cateran, n. (hist.). Highland ప్రాంతమున పరస్పరము పోరు జట్టులలో ఒక జట్టులోని వాడు, దోపిడిదొంగ, పశువుల దొంగ.

cater-cousin, n. (arch.). సన్నిహితుడు; *be* ~*s,* అన్యోన్యముగ నుండుట.

caterpillar, n. గొంగడిపురుగు; అత్యాశగలవాడు; (Mech.) ఎగుడు దిగుడైన ప్రాంతమున నడుపవలసివచ్చు tank, tractor, లేదా మరియేదైన శకటపు చక్రముల చుట్టు చుట్టబడు ఉక్కుపట్టి.

caterwaul, v.i. & n. పిల్లి అరుపు (అరుచు); పిల్లులవలె పోరాడు.

catgut, n. గొర్రె, గుర్రము, లేదా గాడిద పేగులను మెలిపెట్టి, ఫిడేలు మొదలైనవాని తీగెలకు వాడు పదార్థము; తంత్రీ వాద్యములు.

cath-. See CATA-.

catharsis, n. (Med.) విరేచనము; నాటకమును చూచుటవలన అణగియున్న ఉద్వేగము బయటబడి పోవుట.

cathartic, a. & n. (med.). విరేచనకారి (మందు).

Cathay, n. (Arch. & poet. for) China.

cathedral, a. & n. (Orig. ~ *church*), Bishop పీఠమును కలిగి, నిర్దిష్ట ప్రాంతమంతటికి ప్రధానమైన church; ~ *utterence* etc., సాధికారమైన పలుకు మొదలైనవి.

Catherine-wheel, n. గుండ్రని ఊచలకిటికీ లేదా కిటికీగూడు; గుండ్రముగ తిరుగు బాణసంచా (చక్రబాణము); వాలుమొగ్గ, పల్టీ.

catheter, n. (med.). మూత్రమును తీయు సన్నని గొట్టము, మూత్రనాళిక.

cathode, n. (electr.). విద్యుత్తుయొక్క ఋణ ధ్రువము; ~ *ray,* ఋణవిద్యుద్ధ్రువకిరణము.

catholic, a. & n. **1.** విశ్వజనీనము; ప్రజలందరికి ఉపయోగపడునది, లేదా ఆసక్తి కలిగినది; విశాల దృక్పథముగల, సహనశీలమైన; *C* ~ *Epistles,* విస్తృతప్రచారము పొందుటకు Roman Catholic మతగురువు వ్రాయు లేఖలు. **2.** (Eccl.) *C* ~ *Church,* సమస్త క్రైస్తవులు. catholICALLY, ~LY², advv., catholicISM(2,3) n., catholicIZE (3), v.t., catholico- comb. form. **3.** n. Pope గురుత్వము నంగీకరించు Roman Catholic Church క్రైస్తవమత శాఖకు చెందిన సభ్యుడు.

catholicity, n. సర్వతోముఖత్వము, సమదృష్టి;

విస్తృతవ్యాప్తి; R. -C. Church సిద్ధాంతముల నంగీకరించుట.

catholicon, సర్వరోగ నివారిణి.

Catiline, n. వ్యసనపరుడైన రాజకీయపు కుట్రదారుడు.

cation, n. Electrolysis ప్రక్రియలో cathode వద్ద రూపొందు ధనవిద్యుదంశము.

catkin, n. willow, hazel మొదలగు చెట్లలో క్రిందికి వ్రాలియుండు పూలగుత్తి.

catling, n. చిన్న పిల్లి; సన్నని catgut; శస్త్రచికిత్సలో ఉపయోగించు కత్తి.

catoptr|ic, a. అద్దమునకుగాని, ప్రతిఫలకమునకు గాని, ప్రతిబింబమునకు గాని చెందిన. ~ICS n.

catsup. KETCHUP యొక్క రూపాంతరము.

cattish, catty, aa. పిల్లివంటి; (esp. fig.) జిత్తులమారి, మత్సరగ్రస్తమైన.

cattle, n. పశువులు; ఎద్దులు (~ & *sheep* ఎద్దులును, గొఱ్ఱెలును); (అరుదుగా) గుఱ్ఱములు: *black* ~, Scotch & Welsh highland జాతి ఎద్దులు (మొదటిలో ఇవి నల్లగా ఉండెడివి); చులకనగా చూడదగిన వ్యక్తులు; ~*-feeder,* పశువులకు వేయు ఆహారపు పరిమాణమును క్రమపరచు యంత్రము; ~*-leader,* ముకుత్రాడు; ~*-lifter,* పశువుల దొంగ; ~-PEN[1], గోష్ఠము, పశువుల దొడ్డి; ~*-piece,* పశువులున్న చిత్రము; ~*-plague,* పశువులకు సంక్రమించు అంటు వ్యాధి; *~*-rustler,* పశువుల దొంగ.

Caucasian, a. & n. శ్వేతజాతికి చెందినవాడు, Indo-European; Caucasus ప్రాంతవాసి.

caucus, n., & v.t. & i. 1. ‖ ఎన్నికల ప్రచారము చేయుట, తమ పక్షపు విధానమును నిర్వచించుట మొదలగు పనులకొరకు సాధారణముగా ఎన్నికద్వారా ఏర్పడిన స్థానిక రాజకీయపక్షపు సంఘము. (సాధారణముగా ప్రతిపక్షపు సంఘమును గూర్చి మాత్రమే వాడు మాట); *the* ~, రాజకీయముగ శక్తిమంతమైన పద్ధతి. ~DOM n. 2. vb. ~ పద్ధతి ననుసరించు; దాని ద్వారా అధికారము చలాయించు. ~ER[1] n.

caudal, a. తోకయొక్క, తోకవద్ద, తోకవంటి. Hence or cogn. ~LY[2] adv., caud-ATE[2] a.

caudillo n. (pl. ~*s*). (Spanish భాష మాట్లాడు దేశములలో) నాయకుడు.

caudle, n. నీరసముగా నున్నవారికి, ముఖ్యముగా బాలింతలకు, ఇచ్చునట్టి సుగంధ ద్రవ్యములు, చక్కెర, ద్రాక్ష సారాయి కలిసిన వెచ్చని జావ.

caught. See CATCH[1].

caul, n. స్త్రీల టోపీ వెనుకనుండు సాదా భాగము; గర్భములోని పిండము చుట్టుకుండు పొర; అరుదుగా శిశువు తలపై కనిపించు ఈ పొరభాగము (శుభసూచకము, జలగండము తప్పించు రక్ష); = OMENTUM.

cauldron, cal-, n. ఉడకబెట్టుట కుపయోగించు పెద్ద డేకిసావంటి పాత్ర.

caulescent, a. (bot.). భూమి పై భాగమున కాండము స్పష్టముగా కనిపించెడి.

cauliflower, n. కోసుపువ్వు, పై భాగమున పెద్ద పువ్వులు గల cabbage.

cauline, a. (bot.). కాండమునకు సంబంధించిన, కాండముపైన.

caulk, v.t. ఓడ అడుగున రంధ్రములను జనపనార, తారు మొదలగువానితో మూసి మరమ్మతుచేయు ~ER[1] n. (in vbl senses, & sl., = మద్యపానములో చివరకు పుచ్చుకొను మద్యము).

caulo-, కాండము అను అర్థముగల *kaulos,* అను Greek మాటకును, *caulis* అను Latin మాటకును comb. form.

causal, a. కారణసంబంధమైన, కారణముగా వ్యవహరించు, కారణము(ల)ను వ్యక్తము చేయు, కారణము(ల) వల్ల; కార్యకారణ రూపమైన. ~LY[2] adv.

causality, n. కారణత్వము, కారణసహితత్వము, కారణముగా వ్యవహరించుట; కార్యకారణ సంబంధము, ప్రతికార్యమునకు కారణ మున్నదను సిద్ధాంతము.

causation, n. ప్రేరణము; కార్యకారణ సంబంధము; అన్నిటికి కారణములు కలవను సిద్ధాంతము. ~ISM(3), ~IST(2), nn.

causative, a. కారణముగానుండు, ఉత్పాదకము; (Gram.) హేత్వర్థకము, ప్రేరణార్థకము. ~LY[2] adv.

cause[1], n. 1. కారణము (ఫలితమును కలుగ జేయునది); దృగ్గోచర విషయమేదైన ఎట్టి మార్పును, షరతులను లేకుండ అనుసరించు పూర్వగతము; ఏదైన జరుగుటకు కారకుడైన వ్యక్తి, లేదా అంశము; కార్యమునకు ఉద్దేశము, ఆధారము, కారణము; సమర్థించుటకు తగిన ఉద్దేశము. (esp. *show* ~, చేయుటలో ఉద్దేశము); *efficient* ~, నిమిత్తకారణము; *material* ~, ఉపాదాన కారణము; *formal* ~, భావరూప కారణము; వస్తువు ఆకృతిని గూర్చిన పూర్వభావము; *final* ~, ఉద్దేశించిన ఫలమే కారణము, (సర్వప్రయత్నములకు) ఆశించిన ప్రయోజనము; *First C*~, సృష్టికర్త. 2. (Law,& from law) వ్యాజము, వ్యక్తి న్యాయస్థానమున దావా చేయుటకు కారకమైన విషయము; దావా; ఏ తగవులో నైనను ఒక వ్యక్తిగాని, సంఘముగాని సమర్థించు పక్షము, ఉద్యమము, ప్రచారము (*make common* ~ *with,* కలిసి పాల్గొను); ‖ ~*-list,* విచారణ కావలసియున్న దావాల జాబితా.

cause[2], v.t. కలిగించు, సంభవింపజేయు; (వ్యక్తినో, వస్తువునో) ఏదైన చేయునట్లు ఒప్పించు. causER[1] n.

cause celebre, n. (pl. *causes celebres*). ప్రజల దృష్టి నమితముగ ఆకర్షించిన దావా. [F]

causeless, a. అకారణము, నిష్కారణము; సహజమైన కారణములేని; సమర్థనీయము కాని, నిరాధారమైన. ~LY[2] adv.

causerie, n. (pl. ~*s*). ముఖ్యముగా సాహిత్య సంబంధమైన ఇతివృత్తములపై సులభ సంభాషణశైలిలో వార్తా పత్రికలలో వ్రాసిన వ్యాసము (లేదా ప్రసంగము). [F]

causeway, causey, n.,& v.t. పల్లపు నేలలో, లేదా చిత్తడి నేలలో ఎత్తుగా మన్నుపోసి వేసిన బాట; road ప్రక్కను ఎత్తుగా కట్టిన కాలిబాట; (v.t.) అట్టి దారిని వేయు.

caust|ic, a. & n. పుండు పడునట్లు చేయు లేదా పొక్కునట్లుచేయు పదార్థము (*common* or *lunar* ~*ic,* కొడికారము, శస్త్రచికిత్సలో ఉపయోగించు nitrate of silver); ~*potash,* దాహకపటాసు; ~*soda,* దాహక సోడా; నొప్పించెడి, వ్యంగ్యమైన. ~ICALLY adv.; (Math.) వక్రతలమునుండి ప్రతిఫలించు, లేదా వక్రీభవించు కిరణముల సంధి వలన ఏర్పడెడి (తలము లేదా వక్రరేఖ). ~ICITY n.

cauter|ize, -ise, v.t. కాల్చిన సూదితో గాని దాహకముతో గాని చురకవేయు; (fig.) మొద్దువారునట్లు చేయు. ~izATION n.

cautery, n. చర్మమును వాతపెట్టు లోహపు పరికరము; వాతపెట్టుట.

caution, n., & v.t. 1. జాగరూకత, మెళకువ

(||~*money*, మంచి నడవడికి హామీగా విశ్వవిద్యాలయములలోను, న్యాయశాస్త్ర కళాశాలలలోను కట్టించుకొను రుసుము). cauti-OUS a., cautiousLY² adv.; హెచ్చరిక (కవాతు శిక్షణలో ఆజ్ఞాపించు మొదటిమాట), హెచ్చరికగానుండు అంశము, మందలింపుతో హెచ్చరిక చేయుట (*dismissed with a* ~, ఇకమీదట జాగ్రత్తగా మసలుకొనవలసిన హెచ్చరించి, వేరు శిక్ష విధించకుండ వదలివేయుట), ~ARY a.; (colloq.) అసామాన్యమైన విషయము. వికృతమైన, లేదా వింతయైన వ్యక్తి. 2. v.t. (వ్యక్తిని తరచు ఏదైన పని చేయుటకో మానుటకో వ్యతిరేకముగ) హెచ్చరించు; హెచ్చరించి మందలించు.

cavalcade, n. అశ్విక బృందము.

cavalier, n.&a. 1.అశ్వికుడు; రాజసభా మర్యాదలు పాటించు నాగరికుడు, (ముఖ్యముగా స్త్రీకి తోడుగా పోవు) విలాసపురుషుడు.

cavalier, v.t. England లో 17 వ శతాబ్దములో శాసనసభకును రాజునకును మధ్య తగవేర్పడినప్పుడు రాజపక్షముననుండినవాడు. 2. adj. నిర్లక్ష్యముతో, కొలది మాటలతో, అహంకారముతో. ~LY² adv.

cavally, n. ఉష్ణ మండలమందలి చేప జాతులు.

cavalry, n. అశ్వికదళము (usu. w. pl. vb).

cavatina, n. సరళమైన లఘుగీతము; సాధారణముగ భావోద్వేగపూర్ణమై మెల్లగా సాగుగుట్టి సరళమైన చిన్న వాద్యసంగీత రచన. [It.]

cave¹, n. గుహ, బిలము; IDOLS *of the* ~; (Logic) నాలుగు తరగతుల హేత్వాభాసములలో ఒకటి); ||(Pol.) ఏదైన ఒక అంశము పై ఒక పక్షమునకు చెందిన వారిలో కొందరు చీలిపోవుట, అట్లు చీలిపోయినవారు; ~-*dweller*, ముఖ్యముగ గుహలలో నివసించుచుండిన ఆదిమజాతి మానవులు; ~-*fish*, ~-*rat*, etc., గుహలలో నివసించిన వివిధ ప్రాణులు, (also ~-*bear* etc., గుహలలో దొరికిన అస్థులను బట్టి ఒకప్పుడు గుహలలో నివసించి ఇప్పుడంతరించిపోయిన వివిధ ప్రాణులను గూర్చి); ~-*man*, (in modern use) పూర్వకాలపు తీవ్ర రాగద్వేషములు, సహజ ప్రవృత్తులు గల మానవుడు. ~LET n.

cave², v.t. & i. తొలుచు, గుహగా మలుచు; ||ఒక రాజకీయపక్షమునుండి చీలిపోవు; ~*in*, (బోలుగానున్న చోట భూమి మొదలైనవి) క్రుంగిపోవు; గోడ బోలుగానగు; ఒత్తిడికి లొంగు, విధేయమగు, వ్యతిరేకతను ఉపసంహరించుకొను; (టోపీ మొదలైనవి) చితుకగొట్టు సహజాకారము పోగొట్టు.

||**cave³**, int. (schoolboy sl.). జాగ్రత్తగా నుండు! (ఉపాధ్యాయుడు వచ్చుచున్నాడని చేయు హెచ్చరిక).

caveat, n. 1. (Law) విచారణను ఆపుచేయు విధానము (*enter, put in, a* ~, విచారణ నిలుపు చేయవలసినదిగా అర్జీ పెట్టుకొను). 2. హెచ్చరిక, షరతు.

caveat emptor, L sent. (= let the buyer see to it) కొనువారికి అసంతృప్తి కలిగినచో అందులకు తనకెట్టి బాధ్యతయు లేదని స్పష్టపరచుట.

cavendish, n. మెత్తపరచి, తియ్యని రుచిని కూర్చి, చదునుగా ఒత్తిన పొగాకు, ఘాటైన నల్లని పొగాకు.

cavern, n. భూగర్భమున బిలము, సురంగము (rhet.).

caverned, a. సురంగము(ల) వంటి, సురంగము(ల)లో, సురంగము(ల)తో.

cavernous, a. సురంగములతో నిండిన; సురంగమువలె లోతైన (~*eyes* etc., సురంగమువలె లోతైన కండ్లు మొదలైనవి); లోపల రంధ్రములు గల.

cave(s)son, n. సులభముగా స్వాధీనము కాక చిక్కులు పెట్టు గుఱ్ఱమును లొంగదీయుటకు పోయునట్టి గట్టి ముక్కుత్రాడు.

caviar(e), n. ఊరబెట్టిన sturgeon-roe అను చేప, భోజనములో ఇతర పదార్థములకు రుచి కలిగించుటకు వాడునది; ~*to the general*, తెలియనివారు మెచ్చని మంచి వస్తువు.

cavil, v.i.,& n. సరికాని ఆక్షేపణ (లేవదీయు). ~IER¹ n.

cavity, n. గుల్లగానున్న ప్రదేశము, సందు. cavitATION n., కట్టడములో మధ్య గుల్ల ఏర్పడుట, ద్రవములో బుడగలేర్పడుట, శూన్యములో గాలి చొచ్చుట.

***cavort**, v.i. (sl.). ఎగురుచు నడచు.

cavy, n. America లో ఎలుక జాతి జంతువు.

caw, n. & int., & v.i. & t. కాకి జాతి పక్షుల అరుపు, అట్టి ధ్వని చేయు; ~*out*, అట్టి కంఠస్వరముతో ఉచ్చరించు.

Caxton, n. English భాషలో మొదటి ముద్రాపకుడైన W. Caxton ముద్రించిన పుస్తకము; ముద్రణలో అతడు వాడిన అచ్చును పోలిన అచ్చు.

cay, n. నీటి నడుమ పైన తేలిన పగడాలు, ఇసుక మొదలగువాని గట్టు.

cayenne, n. (Also ~*pepper*) ఎర్రని మిరప కారపు పొడి.

cayman, caiman, n. మొసలి జాతికి చెందిన పెద్ద జంతువు (prop. గుండ్రని పొట్టి మూతి కలిగి America లో నుండు మొసలి జాతి జంతువు).

***cayuse**, n. ఒకజాతి గుర్రము.

||**cd**, ||**cmd**, = COMMAND² *paper*, రాజాజ్ఞపై శాసనసభలో ఉంచబడిన పత్రము.

ce, = CEE.

ceanothus, n. ఒకజాతి పూలపొద.

cease¹, v.i. & t. (నుండి) మాను, చేయుట, ఉంచుట మొదలైనవి మాను, (ఆవేశములు, పనులకు సంబంధించి) ముగియు; (జగడము, ప్రయత్నములు మొదలైనవి) విరమించు; (Mil.)~ *fire*, కాల్పులు విరమించు.

cease², n. ఆగిపోవుట obs. exc. in *without* ~, నిరంతరాయముగా). ~LESS, a., ~lessLY² adv., ~lessNESS n.

cecity, n. అంధత్వము. (usu. fig.).

cedar, n. సూచ్యాకృతిగల కాయలు కాయుచు, సువాసన మన్నికగల చెక్కతోడి దేవదారువు జాతి వృక్షములు; వీనిని పోలిన చెట్లు; *Japanese* ~, Japanదేశపు ఒక జాతి సతత హరిత వృక్షము; = దేవదారు చెక్క. (poet.) ~n a.

cede, v.t. వదలుకొను. దత్తముచేయు, మంజూరుచేయు, (భూభాగమును) ఇచ్చివేయు.

cedilla, n. 'C' అను అక్షరమును ఊష్మముగా పలుకవలెనని సూచించుటకు దానిక్రింద పెట్టు (̧) గుర్తు.

cee, n. C అను అక్షరము; ~ *spring*, *C-spring*, ఆ అక్షరపు ఆకారములో ఉండి బండి చక్రమును మోసెడి కమాను.

ceil, v.t. (గదికి) లోకప్పువేయు. ceilING¹ (2) n., లోకప్పు, సరంబీ; (Aviation) విమానము ఎగురగల గరిష్ఠోన్నతి; ప్రత్యేక వాతావరణ పరిస్థితులలో గరిష్ఠోన్నతి; ధరలు, వేతనములు మొదలగువాని గరిష్ఠమితి.

|| **ceilidh**, n. (Sc.). పాటలతో, కథలతో కాలక్షేపము చేయుటకు అనియమితముగా చేరిన జనుల సమూహము.

celadon, n. & a. ఒకరకము ఆకుపచ్చరంగు;

కొన్ని మృణ్మయ పాత్రలపై ఉపయోగించు బూడిదవన్నె, ఆకుపచ్చ వన్నె కలిసిన మెరుపు.

celandine, n. పసుపుపచ్చ పువ్వులుపూయు రెండు రకముల మొక్కలు, *greater* ~, & *lesser* ~ (also PILE⁶-*wort*).

celanese, n. ఒకరకపు కృత్రిమపు పట్టు.

-cele, in medical compound words = -యొక్క కణితి.

celebrant, n. క్రైస్తవాలయములో అర్చన కార్యక్రమమును (ముఖ్యముగా Eucharist పూజాభాగమును) నిర్వహించు మతాధికారి.

celebr|ate, v.t. & i. (మత కర్మకాండ మొదలైనవి) బహిరంగముగ, యథావిధిగ జరుపు; Eucharist పూజా కార్యక్రమమును నిర్వహించు; (పండుగలను, ముఖ్య సంఘటనల తిథులను) యథావిధిగా పాటించు; ప్రస్తుతించు, పొగడు, బహిరంగముగ చాటు; (p.p.) ప్రసిద్ధిచెందిన. ~ATION n.

celebrity, n. ప్రసిద్ధినొందుట; ప్రసిద్ధవ్యక్తి (also attrib., as ~ *concert,* గొప్ప విద్వాంసుల సంగీతసభ).

celeriac, n. దుంపవేరుగల ఒక ఆకుకూర.

celerity, n. వేగము, (ఒక సంస్థయొక్క లేదా వర్తమానోద్యమపు) చురుకుదనము.

celery, n. వెలుగు సోకనీయకుండ పెంచి తెల్లబడునట్లు చేసిన కాండమును తరిగి పచ్చిగను, వంటలో కూరగాయగను వాడు ఒక మొక్క.

celeste, n. & a. ఆకాశనీలము; (also *voix* ~) organ & harmonium మీటలలో ఒకటి; (adj.) ఆకాశనీలవర్ణపు.

celestial, a. & n. ఆకాశమునకు సంబంధించిన (~ *globe,* ఖగోళము, ~ *map,* ఖగోళ పటము); స్వర్గలోక సంబంధమైన, దివ్యమైన, అతిలోకశ్రేష్ఠమైన, అతిలోకసుందరమైన, మొదలైనవి. ~LY² adv.; *C~ Empire,* (hist.), China; so *C~* (joc.) = Chinese a. & n.

celibate, a. & n. అవివాహిత వ్యక్తి, వివాహము చేసికొనరాదను సంకల్పము లేదా మ్రొక్కు కలిగియున్న; అవివాహిత (జీవితము, అభ్యాసములు). **celibACY** n., **celibatARIAN** a. & n.

cell, n. **1.** సన్న్యాసుల లేదా సన్న్యాసినుల అస్వతంత్ర మఠము; తపస్వియొక్క ఒకే గది గల నివాసస్థానము; కుటీరము (poet.); సమాధి, గోరీ (poet.); మఠములో గాని, జైలులోగాని ఒక్కవ్యక్తి కిచ్చు చిన్నగది (*condemned* ~, మరణదండన పొందిన వ్యక్తి గది); తేనెపట్టులోని అర; (Electr.) విద్యుద్ఘటము. **2.** అంగనిర్మాణములో గాని, ఖనిజములలో గాని మూయబడిన బిలము (*~s of brain,* మస్తిష్కములో వివిధ మనశ్శక్తులకు వేరువేరుగా కల్పితవిభాగములు); (Biol.) జీవకణము; (Zoophytes) గుంపులుగా పుట్టి పెరుగు పురుగులలో ప్రతి పురుగులోను ఉండు గిన్నెవంటి డొల్ల; (fig. వ్యక్తులను గూర్చి) (విప్లవాత్మక) కార్యకలాప కేంద్ర (సంఘ) ము. **(-)cellED²**, **~iFORM** aa.

cellar, n., & v.t. నేలమాళిగ (లో ఉంచు, నిలువచేయు); (also *wine-~*) ద్రాక్షసారాయి నిలువయుంచు చోటు, ఒకని దగ్గర ఉన్న ద్రాక్షసారాయి మొత్తము; (*keeps a good* ~, శ్రేష్ఠమైన మద్యములుంచును); *~-flap,* నేలమాళిగకు అమర్చిన నేలతలుపు; *~-plate,* బొగ్గు పాతరమీది రంధ్రపు మూత. ~AGE n.

cellarer, n. మఠములో ఆహారపానీయముల నుంచు ఉద్యోగి.

cellaret, n. భోజనశాలలో మద్యపు సీసాల నుంచు పలకల పెట్టె లేదా ఒక మేజా.

cell|o, 'c-, n. (short for) VIOLONCELLO. ~IST(3) n.

cellophane, n. viscose తో చేయబడి, వస్తువులపై చుట్టుట కుపయోగించు పారదర్శక గుణముగల పదార్థము

cellular, a. వేరువేరుగానున్న చిన్న గదులు గాని, అరలు గాని, బిలములు గాని కలిగియున్న, వానికి సంబంధించిన; *~shirt,* etc. పలుచని నేత గల చొక్కా మొదలైనవి; (Physiol.) జీవకణములతో ఏర్పడిన; ~ *plant,* ఆకులు, కాండములు మొదలైనవి విడివిడిగా లేని మొక్క. **cellularITY** n.

cellul|e, n.(anat.). జీవకణము. (see CELL, 2); Hence or cogn. ~ATE², -ated, ~IFEROUS, ~OUS, aa., ~ATION, n., ~o- comb. form.

celluloid, a. & n. కణములవంటి; (n.) కర్పూరముతోను, cellulose nitrate తోను తయారైన plastic పదార్థము.

cellulose¹, a. కణములతో కూడిన. **cellulosiTY,** n.

cellulose², n. (chem.). చెట్లలో గట్టితనము కలిగించు ప్రధాన పదార్థము; (in pop. usage) లోహములకు, చెక్కకు మెరుగు పూయుటకు వాడు ద్రవములో వాడు cellulose acetate లేదా cellulose nitrate.

Celsius. See CENTIGRADE.

Celt¹, Kelt, n. ప్రాచీనకాలపు Gaul జాతికి చెందిన Bretons, Cornish, Gaels, Irish, Manx, Welsh ఉపజాతులలో దేనికైన చెందిన వ్యక్తి.

celt², n. (archaeol.). కంచు లేదా రాతితో (లేదా ఇనుముతో) చేయబడి, ఉలి అంచున కలిగిన చరిత్రపూర్వయుగపు పనిముట్టు.

Celtic, K-, a. & n. Celt జాతివారి (భాష); *the* ~ *fringe,* U.K. లో గల సంబంధములో the Scots, Irish, Welsh, and Cornish. **celtiCALLY,** adv., **celticISM** (2,4) n., **celticIZE** (2,3) v.i. & t.

celto-, comb. form of CELT¹. **celtoLOGIST, celtoMANIAC, celtoPHIL,** nn.

cement, n. & v.t. **1.** గోడలు కట్టుటలోను, నేలమీద గచ్చువేయుట మొదలైన పనులలో వాడునట్టి పదార్థము, పలుచని ముద్దగా పూయబడి రాతివలె గట్టిపడునది, సిమెంటు. (*hydraulic* ~, నీటిక్రింద గట్టిపడు సిమెంటు); పైన పూయగా వస్తువు లొకదానికొకటి అంటుకొని యుండునట్లుచేయు పదార్థము; (fig.) కలుపునట్టి సిద్ధాంతము; దంతములను నిలిపియుంచు పదార్థము; దంతముమీది ఎముక పదార్థము. **2.** v.t. సిమెంటుతో (అతికించినట్లు)కలుపు; సిమెంటు పూయు, సిమెంటుతో గచ్చుచేయు.

cemetery, n. church చుట్టు ఉన్న భూమిలో గాక, వేరుచోట ఉన్న గోరీల దొడ్డి, క్రైస్తవుల శ్మశానము.

cenobite. See COENOBITE.

cenotaph, n. ఒక వ్యక్తి శవము పూడ్చిన చోట కాక వేరుచోట స్మారక చిహ్నముగ కట్టిన గోరీ; *the C* ~, రెండు ప్రపంచ యుద్ధములలో మరణించినవారి స్మృతిచిహ్నముగ London లోని Whitehall లో కట్టబడినది; చనిపోయిన వ్యక్తి తిరిగి ప్రాణమువచ్చి లేచిన గోరీ.

cense, v.t. సుగంధము వొసగు, పూజలో ధూపము సమర్పించు.

censer, n. ధూప పాత్రము.

censor, n. & v.t. **1.** ప్రాచీన కాలమున Rome నగరములో జనాభా లెక్కలను తయారుచేయుచు పౌరుల బాహ్యనైతిక ప్రవ

ర్తనను తనిఖీ చేయుచుండిన న్యాయాధికారి; ఇతరుల నీతిని, వర్తనను గూర్చి అభిప్రాయములను వ్యక్తముచేయు వ్యక్తి. 2. పుస్తకములు, నాటకములు, లేఖలు, వార్తలు, సేనాసంబంధమైన రహస్యవార్తలు మొదలగు వానిని పరిశీలించి ప్రకటించుట కనుమతించుటగాని, నీతిబాహ్యములను,లేదా రాజద్రోహము చేయునవని, లేదా అవి ప్రకటించుటకది అదను కాదని వాని ప్రకటనను నిరోధించుటగాని చేయు అధికారి, (vb). అట్టి అజమాయిషీ చేయు, మార్పులుగాని కొన్ని భాగములను తొలగించుటగాని చేయు. 3. విశ్వవిద్యాలయములలో వివిధోద్యోగులు. 4. (Psycho-anal.) ~ (*ship*), అవ్యక్త చేతననుండి వ్యక్త చేతనలోనికి కొన్ని అంశములు రాకుండ నిరోధించు ఒక శక్తి. **censorIAL,** a., ~SHIP n.

censorious, a. తప్పులు వెదికెడి, మితిమీరి విమర్శించెడి. ~LY² adv., ~-NESS n.

censur|e, n., & v.t. **1.** అధిక్షేపణ, అభిశంసనము, మందలింపు. **2.** v.t. నిందించు, ఆక్షేపించు, మందలించు. ~ABLE, a.

census, n. జనాభాలెక్క, వివిధ గణాంకములతో కూడినది; ~ *paper*, ఇంటిలోని వారి పేళ్ళు, వయస్సులు మొదలైన వివరములు నింపు నిమిత్తము ప్రతిఇంట ఇచ్చి వెళ్ళు పత్రము.

cent, n. *Per* ~, శాతము; *three* etc. *per* ~*s*, 3% మొదలైన వడ్డీవచ్చు public securities; ~ *per* ~, నూటికి నూరుపాళ్ళు, అసలుతో సమానమైన వడ్డీ; (U.S. etc.) Dollar అను నాణెములో నూరవ భాగము; ఆ విలువగల చిన్న నాణెము; (*don't care a cent*, కానంతైన లక్ష్యపెట్టను).

cental, a. ధాన్యము తూచుట కుపయోగించు 100 పౌండ్ల తూనిక గుండు.

centaur, n. మనుష్యుని తల, మెడ, భుజములు కలిగిన గుఱ్ఱము; సంకరసృష్టి, ద్వైవీభావము గల వ్యక్తి లేదా వస్తువు; (*C*~) ఒక నక్షత్ర సముదాయము; నేర్పరియైన అశ్వికుడు. ~ESS¹, n.

centaury, n. వివిధ జాతుల మొక్కల పేరు.

centavo, n. (pl. ~*s*). S. American Republics లో peso అను నాణెము యొక్క నూరవ భాగము; లేదా దానివంటి నాణెము; Portugal లో escudo అను నాణెములో నూరవ భాగము.

centenarian, a. & n. శతవృద్ధుడు, నూరేండ్ల వయస్సు గల (వ్యక్తి).

centenary, a. & n. **1.** నూరేండ్ల. **2.** n. ఒక శతాబ్దములోని ఏనాటినుండి యైన నూరేండ్ల కాలము; నూరేండ్లు నిండిన వార్షిక దినము, శతవార్షికోత్సవము.

centennial, a. & n. శతవార్షికము, నూరేండ్లు జీవించిన, ఉన్న, నూరేండ్లు నిండిన; శతవార్షిక సంబంధమైన.

centesimal, a. శతాంశము. ~LY² adv.

centi-, comb. form of L *centum* నూరు; = metric system లో నూరవ భాగము. ~GRAMME, ~LITRE, ~METRE nn.

centigrade, a. 100 అంశలు గల (నీరు గడ్డ కట్టుట 0° గను, మరుగుట 100° గను ఉన్న Celsius ఉష్ణమాపకమును గూర్చి).

||**centillion,** n. million కు నూరవ ఘాతము (1 మీద 600 సున్నలు గల సంఖ్య).

centime, n. (hist.). French & Swedish నాణెము = franc అను నాణెములో నూరవ వంతు. [F]

centipede, n. చాల కాళ్ళు గలిగి ప్రాకెడి రెక్కలు లేని పురుగు, రోకలిబండ.

centner, n. సుమారు 1 cwt. ఉండు German తూనిక.

cento, n. (pl. *-os*). ఇతర గ్రంథకర్తల రచనల శకలములతో కూర్చిన రచన.

central, a. మధ్యస్థము, కేంద్రము, మాధ్యమికము; ప్రధానము, అగ్రగణ్యము, ప్రముఖము; *C*~ *Empires, Powers,* (hist.), Germany & Austria - Hungary; ~ *heating*, కేంద్ర స్థావరమునుండి గొట్టముల ద్వారా వేడి నీటితో, లేక గాలితో, లేక ఆవిరితో మొత్తము కట్టడమును వెచ్చనచేయు విధానము. **centralITY,** n., ~LY² adv., ~NESS n.

centralism, centralist, nn. కేంద్రీకరణ విధానము, దానిని సమర్థించు వ్యక్తి.

centraliz|e, -is|e, v.i. & t. ఒక కేంద్రమునకు వచ్చు, తెచ్చు; (పరిపాలనను) కేంద్రీకరించు; (రాష్ట్రము మొదలగువానిని) ఈ విధానమునకు గురిచేయు. ~ATION n.

centre¹, center, n. & a. **1.** మధ్యభాగము, కేంద్రము. **2.** పరిభ్రమణమునకు అక్షము. **3.** ఒక్కచోట కూడునట్లుగాని, ఒకచోటునుండి చెదరునట్లుగాని చేయుటలో ఆ చోటుయొక్క నాభి బిందువు, నాభిస్థానము, ఆధారము. **4.** (Fenians etc.) పొందికపరచు వ్యక్తి, నాయకుడు (esp. *head-*~). **5.** = INNER. **6.** (Archit.) కమానుగాని, గుమ్మటమువలె నుండు శిఖరముగాని నిర్మించునప్పుడు వాడు కొయ్య దిమ్మ. **7.** (Mil.) కేంద్రదళము, పార్శ్వముల నడుమ ప్రధాన సైనికదళము: **8.** (Pol.) *the C*~, మితవాది నాయకులు (*left-*~, *left*, ఉన్న వ్యవస్థను పూర్తిగ మార్చవలెనను అతివాదులు; *right-*~, *right*, ఉన్నత వ్యవస్థలో మార్పును పూర్తిగ వ్యతిరేకించువారు). **9.** (Assoc. footb., Hockey) ముందు వరుసలో మధ్యనిలుచు ఆటగాడు (also ~ *forward*), పార్శ్వమునుండి బంతిని కేంద్రమునకు తన్ను, లేదా కొట్టు. **10.** ~ *of attraction*, (Physics) గురుత్వాకర్షణ కేంద్రము, (fig.) అందరి దృష్టిని ఆకర్షించునది; ~ *of gravity*, గరిమనాభి; ~ *of mass*, ద్రవ్యకేంద్రము; dead ~, మునలకము లేదా వంపుటిరుసులో అది శక్తినే మాత్రము ప్రదర్శించలేని విస్తరణము; ~-*piece*, బల్ల నడుమ అలంకరణవస్తువు; ~-*rail*, కొండలమీద రైలుబండి నడచు పట్టాలు మూడింటిలో అది వెనుకకు జారకుండ చేయు ముళ్ళచక్రము నడచు నడిమి పట్టా; ~-*second(s)*, గడియారము మధ్య అమర్చబడిన సెకనులు చూపుచు తిరుగు ముల్లు; ~-*bit*, బరమా అను వడ్రంగి పరికరములోనికి బిగింపబడి కన్నముచేయుటకు పనికివచ్చు ఇనుపముక్క; ~-*board*, అడుగు మట్టముగనుండు పడవకు అడుగున దింపుటకు, ఎత్తుటకు వీలుగ అమర్చిన బల్లచెక్క. ~LESS, **centrIC(AL),** aa., **centricalLY²** adv., **centriciTY** n. **11.** adj. మధ్యస్థము, కేంద్రీయము. ~MOST a.

centre², center, v.i. & t. ఒక్కచోట గుమిగూడి యుండు; నడుమనుంచు, కేంద్రముతో గుర్తుపెట్టు, కేంద్రీకరించు; మధ్యభాగమును నిర్ణయించు; (Assoc. footb., Hockey) పార్శ్వమునుండి మధ్యభాగమునకు (బంతిని) తన్ను, లేదా కొట్టు.

centr(e)ing, n. నిర్మాణదశలో కమాను, గుమ్మటము వంటి శిఖరము మొ. వానికి ఆధారముగనుండు తాత్కాలికపు కొయ్యచట్టము.

centrifugal, a. కేంద్రమునుండి బయటి, తెగి

రేడి, కేంద్రాపసారి; ~ *force*, కేంద్రము చుట్టు తిరుగు వస్తువు కేంద్రమునుండి దూర ముగ పోవునట్లుగుటకు కారకమైన శక్తి, అప కేంద్ర బలము; ~ *machine* etc., ఈ శక్తిని ఉపయోగపరచు యంత్రము మొదలైనవి; (Bot.) ~ *inflorescence*, కొనపూవు మొదట విచ్చి, ప్రక్కనున్న పువ్వులు పైనుండి క్రింది క్రమమున విచ్చుట. ~LY² adv.

centrifuge, n. ద్రవపదార్థములనుండి ఘన పదార్థములను, ఒక ద్రవమునుండి మరియొక ద్రవమును వేరుచేయుటకు రూపొందింపబడి, అమిత వేగముతో పరిభ్రమించు అపకేంద్రీ యంత్రము.

centripetal, a. కేంద్రోన్ముఖము; ~ *force*, *machine*, etc., *inflorescence*, CENTRIFUGAL కు వ్యతిరేకముగ నుండునవి, అభి కేంద్రము. ~LY², adv.

centro-, కేంద్రము అను అర్థముగల *centrum* అను Latin మాటకును, *Kentron* అను Greek మాటకును comb. form, = కేంద్ర, కేంద్రీయ, కేంద్రస్థ.

centuple, a., n., & v.t. శతగుణము, నూరు రెట్లు, (vb) నూటితో హెచ్చించు.

centuplicate, a. & n., & v.t. prec., esp. *in* ~, (వస్తువులనుగూర్చి) నూరు నకళ్ళను తయారుచేయు.

centurion, n. Roman సైన్యములో నూరు మంది సైనికులపై అధికారి.

century, n. (Rom. hist.) సైన్యములో విభాగము, మొదటిలో నూరుమంది సైనికు లతో ఏర్పడెడివి; వోటు వేయుటకు రాజ కీయ విభాగము. **2.** (దేనికి సంబంధించిన దైన) నూరు (ముఖ్యముగా cricket ఆటలో నూరు పరుగులు); పేళకములోనైన ఒక శతా బ్దము, ముఖ్యముగా క్రీస్తు పుట్టుకనుండి లెక్కించు క్రీస్తుశకములో ఒక శతాబ్దము (*first* ~, 1నుండి 100 వరకు సంవత్సరములు, *nineteenth* ~, 1801 నుండి 1900 వరకు గల పందొమ్మిదవ శతాబ్దము), ఒకప్పటినుండి వరుసగా వచ్చు ఏ నూరు సంవత్సరములైన, నూరేండ్లు నిండుట.

cephalic, a. శిరస్సునకు సంబంధించిన.

-cephalic = —CEPHALOUS.

cephalo-, comb. form = శిరస్సు, తల మరియు—.

cephalopod, శీర్షపాది, నత్తవంటి ప్రాణి.

cephalothorax, n. సాలీడు పీత మొ. వాని తల, హృదయ కుహరము కలిసియున్న భాగము.

-cephalous, ముఖ్యముగామనుష్య వర్ణనశాస్త్ర సాంకేతిక పదములలో చివరి మూలవస్తువు= తలలుగల, as *brachy* ~, చిన్న తలగల

ceram|ic, k-, a. పింగాణీ కళకు సంబంధించిన. ~ICS, ceramIST(2) nn.

cerastes, n. N. Africa లో నుండు కొమ్ములు గల విషసర్పము.

cerastium, n. కొమ్ము ఆకారపు కాయలుగల ఓషధిజాతి.

cerato-, comb. form of GK *keras -atos*, కొమ్ము, = కొమ్ము మరియు—, కొమ్మువంటి, కొమ్ముతో చేసిన, ముఖ్యముగా కనుగ్రుడ్డు మీద పొరకు సంబంధించిన.

Cerberus, n. Hades అను లోకపు ప్రవేశ ద్వారము వద్ద కావలియుండు మూడు తలల కుక్క (*sop to* ~, ఉద్యోగి, ద్వారపాల కుడు మొదలగువారిని తృప్తిపరచుట కిచ్చునది).

cere, n. కొన్ని పక్షుల ముక్కు అడుగునయుండు ఆచ్ఛాదనము లేని మైనము వంటి మాంసపు పొర.

cereal, a. & n. తృణధాన్యము (సంబంధ మైన); (n., usu. pl.), మనుష్యులు ఆహార ముగా ఉపయోగించు ధాన్య జాతులు; (సాధా రణముగ ఉదయపు పూట తీసికొను ఆహార ములో ఒక అంశముగ) గోధుమ, మొక్క జొన్న లేదా మరియేదైన ధాన్యముతో తయారుచేసిన ఆహారపదార్థము.

cerebellum, n. చిన్న మెదడు, మెదడులోని వెనుక భాగము, ఉపగోర్ధము.

cerebral, a. మెదడునకు సంబంధించిన; (సాహి త్యము, సంగీతము మొ. వాని విషయములో) హృదయముతో గాక మెదడుతో మెచ్చ దగిన; ~*letter*, మూర్ధన్యాక్షరము.

cerebration. n. మనోవ్యాపారము, esp. *unconscious* ~, బుద్ధిపూర్వకముగ యోచిం చకయే స్ఫురించు ఫలితములు.

cerebrum, n. మెదడులోని ముఖ్య భాగము, ఉపగోర్ధమునకు ముందును, మీదను ఉండునది, బృహన్మస్తిష్కము. **cerebro-**comb. form; *cerebro-spinal*, మెదడునకును, వెన్నెముక కును సంబంధించిన.

cerecloth, n. తడి అంటనీయని మైనపు గుడ్డ, శవముపై కప్పు మైనపు గుడ్డ.

cerement, n. (hist.; usu. pl.). ప్రేత వస్త్రములు.

ceremonial, a. & n. **1.** ధర్మశాస్త్రగ్రంథ ములలోని ఆచారకాండలో చెప్పిన కర్మలకు సంబంధించిన, విధివిహితమైన; ~ISM(3), ~IST(2) nn., ~LY² adv. **2.** కర్మ కాండ; ఆయా సందర్భములకు తగిన లాంఛన ములు; సంప్రదాయములను పాటించుట; (R. -C. Ch.) కర్మకాండను తెలుపు పుస్త కము.

ceremonious, a. సాంప్రదాయిక కర్మలకు అలవాటుపడిన; ఆచారములను శ్రద్ధతో పాటించు. ~LY² adv., ~NESS n.

ceremon|y, n. మతకర్మ, మర్యాదకు చేయు లాంఛనము; శుష్కమైన తంతు; రాజకీయ గౌరవమునకు సంబంధించిన సంప్రదాయము; లాంఛనములు; నిష్ఠగా ఆచారములను పాటించు వైఖరి (*without* ~*y*, ఎట్టి తంతును లేకుండ; *stand upon* ~*y*, లాంఛనములు జరిపితీరవలెనని పట్టుబట్టు, తన హోదాను నిలబెట్టుకొను); *Master of the C*~*ies*, ప్రభుత్వ సంబంధమైన ఉత్సవాదులు యథా విధిగ జరుగునట్లు చూచు ఉద్యోగి.

ceriph, (now rare for) SERIF.

cerise, a. & n. లేత ఎరుపురంగు (సంబంధ మైన).

cerium, n. లోహరూపమగు ఒక మూలపదా ర్థము. cerIC(1), cerOUS aa.

cero-, లక్క అను అర్థముగల *cera* అను Latin మాటయొక్కయు, *keros* అను Greek మాట యొక్కయు comb. form.

ceroplast|ic, a. మైనముతో నమూనా తయారుచేసిన, మైనముతో నమూనా తయారు చేయుటకు సంబంధించిన. ~ICS n.

cert, n. (sl.). జరిగితీరునట్టి సంఘటన లేదా ఫలితము.

certain, a. స్థిరము, తప్పని; నిర్దుష్టము, విశ్వస నీయము; తప్పక జరుగునట్టి; నిర్వివాదము; ఒప్పిన; విధినిర్ణీతము, తప్పక చేయబోవునట్టి; నిశ్చయముగా సూచించనక్కరలేని, సూచించు టకు వీలుకాని (*a* ~ *person*, ఒకానొక వ్యక్తి, *lady of a* ~ *age*, వయస్సు నిర్ధా రణగా చెప్ప వీలుగాని ఒక స్త్రీ); ఒక కొంత (*feel a* ~ *reluctance*, ఒక కొంత వెను కాడుట), ఉనికి కలిగి బహుళః శ్రోతకు తెలి యని (*a* ~ *John Smith*, *John Smith* అను ఒకవ్యక్తి); *for*~, నిశ్చయముగా.

certainly, adv. నిస్సందేహముగా; తిరుగు

లేకుండ; నమ్మకముగా; సర్వసమ్మతముగా; (ప్రత్యుత్తరములలో) ~ = నిజమే, సందేహము లేదు, ఔను.

certainty, n. రూఢియైనది (*bet on a* ~, usu. జరుగబోవు ఫలితము ముందుగనే అక్రమముగా తెలిసి పందెము కాయు); నిస్సందేహముగా లభించు అవకాశము; వాస్తవముగ అధీనము నందున్న వస్తువు; సంపూర్ణ విశ్వాసము: *to, for, a* ~, సందేహాస్పదము కానిది.

certes, adv. (arch.). నిశ్చయముగ, నేను రూఢిగా మీకు నమ్మచెప్పుచున్నాను.

certificate, n., & v.t. **1.** ధ్రువపత్రము. ఒక అంశము సత్యమని - ముఖ్యముగా ఆ పత్రమును పొందిన వ్యక్తి హోదాను, విద్య, సామర్థ్యము, యోగ్యత, అర్హత మున్నగువానిని, company వాటాలకు గల హక్కును-ధ్రువపరచు అధికారిక పత్రము. || *bankrupt's* ~, దివాలాతీసిన వ్యక్తి చట్టము ననుసరించి షరతులన్నియు పూర్తిచేసినాడనియు వ్యాపారము ప్రారంభించవచ్చుననియు తెలియజేయు పత్రము. **2.** v.t. ~ ఇచ్చు, ~ ద్వారా అనుమతించు. **certificATION** n.

certif|y, v.t. అధికారికముగా ధ్రువపరచు, ధ్రువపత్రము ద్వారా ప్రకటించు; || (of doctor) (ఒక వ్యక్తి) పిచ్చివాడని అధికార పూర్వకముగా ధ్రువపరచు; ~**IABLE** a.; నమ్మకముగా తెలుపు, నమ్మచెప్పు; ~*ied milk*, క్షయవ్యాధిక్రిములు లేవని ధ్రువపరచిన పాలు. ~**IER**[1] n.

certiorari, n. క్రింది కోర్టులో విచారణ జరిగిన వ్యాజ్యపు records పంపవలసినదిగా పై కోర్టు పంపు ఉత్తరువు; ఉత్ప్రేషణ అధిలేఖ.

certitude, n. నిశ్చయత, దృఢవిశ్వాసము.

cerulean, a. ముదురునీలపు.

cerumen, n. గులిమి, కర్ణమలము. **ceruminOUS**. a.

ceruse, n. (Also *white lead*), సీసము యొక్క కార్బొనేట్ (carbonate), హైడ్రేట్ (hydrate) మండి తయారగు తెల్లని పూత (paint), ముఖ్యముగా సౌందర్య పోషణకు వాడునది.

cervical, a. (physiol.) కంఠసంబంధమైన.

cervico- comb. form.

cervine, a. దుప్పియొక్క, దుప్పివంటి.

Cesarevitch,-witch, n. రష్యాదేశపు చక్రవర్తి (Tsar) యొక్క పెద్దకుమారుడు (hist).; ||(-w-) Newmarket దగ్గర ఏటేట జరుగు గుర్రపు పందెము.

||**cess**, n. కప్పము, పన్ను, (ఇప్పుడు England లో ఈ మాటకు మారుగా *rate* అను మాట వాడుకలోనికి వచ్చినది, కాని Ireland, Scotland దేశములలో అనేకార్థములలో ఈ మాట ప్రచారములోనున్నది).

cessation, n. ఆగిపోవుట, విరామము.

cesser, n. (legal). ముగియుట, (of term, liability, etc.) గడువు పూర్తియగుట.

cession, n. (హక్కులు, ఆస్తి, భూభాగముపై ప్రభుత్వపు యాజమాన్యము) వదలుకొనుట, ఇచ్చివేయుట.

cessionary, n. = ASSIGN[2].

cesspit, n. పెంట పోగు.

cesspool, n. ద్రవమును పోనిచ్చి ఘనపదార్థమును నిలిపియుంచు మురుగునీటి గుంట (also fig as., ~ *of iniquity*, అధర్మ కూపము).

cestoid, a. & n. (zool.). రిబ్బనువంటి (పేగులలో పుట్టు బద్దెపురుగు, ఏటికపాము).

cestus, n. రోమను ముష్టియుద్ధవీరులు ధరించెడి బరువైన ఎద్దుచర్మపు చేతి తొడుగు.

cet-, comb. form = of spermaceti, in chem. names.

cetacean, a. & n. తిమింగిలము మొదలగు క్షీరదజాతికి చెందిన (జీవి). **cetACEOUS** a.

ceteosaur,-saurus, n. మొసలిజాతి ప్రాచీన శిలాజము.

ceterach, n. ఆకులవెనుక నూగు, పొలుసులు ఉండు (fern) జాతి మొక్కలు.

ceteris paribus, adv. తక్కినవి యథాపూర్వకముగ నున్నచో. [L]

Chablis, n. ఫ్రాన్సుదేశపు తెల్లద్రాక్ష సారాయి.

Chadband, n. కపటపు మాటలాడి మోసపుచ్చువాడు.

chafe, v.t. & i., & n. **1.** (తిరిగి వేడిపుట్టునట్లు చర్మమును) రుద్దు; రాయుటవలన పుండగునట్లు చేయు, అట్లు రాపిడి వలన పుండగు, (జంతువు, నది) (ఊచలకు, గుట్టలకు) రాచుకొను; చికాకుపడు; చికాకు ప్రదర్శించు, కోపగించుకొను. **2.** n. ఒరపిడి (వలన వచ్చు పుండు), చిరాకు, విసుగు(*pet, in a* ~, చిరాకుతో నుండుట).

chafer, n. కుమ్మరిపురుగు జాతి పురుగు, usu. the COCK-CHAFER.

chaff, n. & v.t. **1.** ధాన్యపు పొట్టు, ఊక, తునుకలు చేసిన ఎండుగడ్డి, కసవు; గడ్డిపువ్వు అడుగు ఆకులు; నకిలీ వస్తువు (*caught with* ~, తేలికగా మోసపోవు); పనికిమాలిన సరుకు; ~*-cutter*, పశువుల మేతకై గడ్డిని తునుకలుగా నరకు యంత్రము; ~**Y**[2] a.; (vb) నరకు, తరుగు. **2.** (n. & v.t.). ఎగతాళి (చేయు).

chaffer, v.i. & t., & n. **1.** బేరమాడు (~*away*= లాభసాటిగ నుండునట్లు బేరమాడి వేయు); ~**ER**[1] n. **2.** n. = ~*ing*, బేరము, బేరమాడుట.

||**chaffinch**, n. బ్రిటన్‌లో సర్వసాధారణముగా నుండు చిన్న పిట్ట.

chafing-dish, n. మీదనుంచిన పదార్థములను వెచ్చగానుంచుటకై లోపల మండుచున్న బొగ్గు మొదలైనవి గల పాత్ర.

chagrin, n., & v.t. తీవ్రమైన ఆశాభంగము, మనోవ్యథ (కలిగించు).

chain, n., & v.t. **1.** లోహముతోనో, ఇతర పదార్థములతోనో కూర్చిన గొలుసు (ENDLESS ~, అంతములేని గొలుసు); సంకెలలు, నిర్బంధము, నిగ్రహించుశక్తి; కంఠహారము, గడియారము పడిపోనీయకుండ నిలుపు గొలుసు, మొదలైనవి. **2.** వరుస, శ్రేణి, సమితి (పాత్యము, సంఘటనలు, స్తంభములు, కొండలు మొ. వానికి సంబంధించి), *ladies'* ~, quadrille అను నాట్యములో ఒక అడుగు. **3.** అతికించిన లోహదండముతో ఏర్పడిన కొలబద్ద, దాని నిడివి (66 అడుగులు). **4.** (~*-shot*) తెరచాప కొయ్యలు మొ. వానిని కోయుటకై గొలుసుతో సంధించిన రెండు గుండ్లు, లేదా అరగుండ్లు (hist.). **5.** (naut.). CHANNEL[2] అడుగున తెరచాప త్రాళ్ళ ముడి, (~*-plate*), *the* ~*s*, త్రాళ్ళ పూర్తి ఏర్పాటు, (channel, ~*-plate*, & DEAD-eyes), పగ్గముల మధ్య వెడల్పు చేయుటకై ఉపయోగించు సాధనసామగ్రి; (pl.) సీసపు దిమ్మెలను నీటిలోనికి దింపు నావికుడు నిలుచు చదునైన ప్రదేశము. **6.** ~ *armour, mail*, ఒకదానితో ఒకటి అల్లుకొన్న వలయములు గల కవచము; ~*bridge* = ఊగునట్టి వంతెన; ~*coupling*, ప్రమాదము పాలు కాకుండ రైలు పెట్టెలను సంధించు విశేషమైన లంకె; ~*-gang*, ఒక్క గొలుసుతో కలిపి బంధింపబడిన, శిక్షితులైన అపరాధులు, సంకెళ్ళతోనే పనిచేయునట్లు నిర్బంధింపబడిన

అపరాధులు; ~*-letter*, ఉత్తరము అందుకొన్నవాడు నిర్దిష్ట సంఖ్యలో ప్రతులను తీసి ఇతరులకు పంపవలెనని కోరు ఉత్తరము (ఆ ప్రతులు అందుకొన్నవారు కూడ తిరిగి ఆ విధముగనే ప్రతులను తీసి మరికొందరికి పంపవలసి యుండును); ~*moulding*, గొలుసుల చెక్కడముతో కూడిన సౌధాలంకరణము; ~*reaction*, రాసాయనిక చర్యలో అవాంతరోత్పాదితములు ప్రధానద్రవ్యముతో మరల మరల చర్యలో పాల్గొనుట; ~*-smoker*, కాల్చుచున్న చుట్ట లేదా సిగరెట్టు ముక్కతో మరియొకదానిని వెలిగించి అంతరాయము లేకుండ పొగ త్రాగువాడు; ~*-stitch*, గొలుసు వంటి అలంకారపు కుట్టుపని (cf. LOCK[3] *-stitch*); *~*-store*, ఒక్క సంస్థ యాజమాన్యము క్రిందనుండి, ఆ వస్తువులనే అమ్మె విక్రయశాలా శాఖలలో ఒకటి; ~*-wale* = CHANNEL[2]; ~*-wheel*, అంచునకు బిగించిన గొలుసు ద్వారా విద్యుచ్ఛక్తిని పంపు చక్రము. ~LESS a., ~LET, n. 7. v.t. గొలుసుతో కట్టివేయు, నిర్బంధించు (lit. & fig.).

chair, n., & v.t. **1.** వివిధాకృతులలోనుండి ఒక వ్యక్తి కూర్చొనుటకు ప్రత్యేకముగనుండు ఆసనము, కుర్చీ (ARM[1], or *elbow*; BATH[1], CURULE, DECK[1], EASY[1]; (*take a* ~, కూర్చొను). **2.** అధికారపీఠము; ఆచార్యపదవి; ||నగరపాలకసంస్థ అధ్యక్షపదవి (*past* or *above the* ~, *below the* ~, నగరపాలకసంస్థ సభ్యుడు అధ్యక్ష పదవిని పొందెనని, పొందలేదని సూచించుట). **3.** సమావేశములోనో, సామూహికమైన విందు మొ. వానిలోనో అధ్యక్ష స్థానమునందున్న వ్యక్తి ఆసనము, హోదా, *take the* ~, కార్యక్రమమును ప్రారంభించుట, *leave the* ~, కార్యక్రమమును సమాప్తము చేయుట; chairman, అధ్యక్షుని సంబోధించుట, అతనికి విన్నపము చేయుట: '*chair! chair!*' కల్లోలమునకు వ్యతిరేకముగా నిరసన తెలుపుట. **4.** (Railway) ఇనుముతో గాని ఉక్కుతో గాని నిర్మింపబడి రైలుపట్టాను దాని చోటులో పట్టియుంచు గూడు. **5.** (hist.). = SEDAN. **6.** *ELECTRIC ~, మరణదండన పొందిన వ్యక్తిని కూర్చుండబెట్టి విద్యుచ్ఛక్తి ప్రసరింపజేసి చంపుట కేర్పరచిన కుర్చీ. **7.** v.t. అధికారపు ఆసనముపై అధిష్ఠింపజేయుట;|| (ఆటలపోటీ, ఎన్నిక మొ. వానిలో విజేతను) కుర్చీలో కూర్చుండబెట్టి పైకెత్తి ఊరేగించుట; (సమావేశమునకు) అధ్యక్షత వహించుట.

chairman, n. (pl. *-men*; fem. *chairwoman*). సమావేశమున కధ్యక్షత వహించుట కెన్నుకొనబడిన వ్యక్తి, సంఘము వంటి వానికి శాశ్వతముగ నియమితుడైన అధ్యక్షుడు (*C* ~ *of Committees*, ఇంగ్లండు దేశపు శాసనసభలలో ఉపసంఘముల సమావేశములలో Lord Chancellor & Speaker బదులు అధ్యక్షతవహించు వ్యక్తి); ~SHIP n.; రోగి కూర్చున్న బండిని త్రోయువాడు; (hist.) డోలీమోయు కూలీలిద్దరిలో నొకడు.

chaise, n. ఒకటి, రెండు గుర్రములే లాగుచు వివిధాకృతులలోనుండు విలాస శకటము లేదా యాత్రాశకటము. ఇప్పుడిది ఎక్కువగ నాలుగు చక్రములతో, పైన కప్పు లేకుండ చేయబడుచున్నది. ~ *longue*, ఒక చివరమాత్రమే నడుమును ఆనించుటకు ఏర్పాటున్న ఒకరకము సోఫా; POST -~, అంచె గుర్రపుబగ్గీ.

chalcedony, cal-, n. Agate, cornelian, chrysoprase వంటి పలు తెగలుగల quartz జాతికి చెందిన శిలాస్ఫటికము.

chalco-, comb. form esp. in minerological terms = రాగి-, ఇత్తడి-.

chalcography, n. రాగిపై చెక్కు కళ.

chalcopyrite, n. ఒక రాగి ఖనిజము, పచ్చని, లేదా రాగివన్నె మిశ్రమములు.

Chaldean, Chaldee, a. & n. Chaldea లేదా Babylon కు చెందిన (వ్యక్తి); భవిష్యత్తు చెప్పువాడు, జ్యోతిషుడు.

chaldron, n. బొగ్గు కొలత, 36 bushels.

chalet, n. స్విట్జర్లాండు కొండలపై పాడికేంద్రపు కుటీరము; కొయ్యతో నిర్మించిన స్విస్ రైతుల కుటీరము; చిన్న విలాసకుటీరము.

chalice, n. పానపాత్ర; క్రైస్తవుల పూజలో ఉపయోగించు ద్రాక్షాసవపాత్ర (*mixed* ~' విధ్యుక్తముగ నీరుకలిపిన ద్రాక్షాసవము); (poet.) పువ్వులోపలనుండు cup వంటి భాగము. chalicED a.

chalk[1], n. సుద్ద, సీమసున్నము, కాల్చి సున్నముగ చేయుటకును, వ్రాయుటకును, బొమ్మలు గీయుటకును ఉపయోగించునది; సుద్దవలెనే ఉండి చిత్రలేఖనమున కుపయోగించు రంగు పుడకలు చేయుటకు వాడు రంగు పదార్థము; *as like as* ~ *& cheese*, ముఖ్యాంశములలో ఏమాత్రము పోలికలేని; *by a long* ~, చాల అధికముగ (క్రీడలలో పాయింట్లను లెక్కపెట్టుటకు సుద్దతో వ్రాయు ఆచారమునుబట్టి ఏర్పడిన పలుకుబడి); ~*-bed*, సుద్ద పొర; ~*-pit*, సుద్దను త్రవ్వుగని; ~*-stone*, ముఖ్యముగా కాళ్ళ, చేతుల సందులలో సుద్ద వంటి పదార్థమేర్పడు వ్యాధి.

chalk[2], v.t సుద్దతోరుద్దు, గుర్తువేయు, గీయు, వ్రాయు, విశేషములను లిఖించు; ~ *it up*, నా ఖాతాలో వ్రాసుకొనుము; ~ *out*, రేఖాచిత్రముగీయు, (తనకు సంబంధించిన) లక్ష్యములు మొ. వాని ప్రణాళికవేయు.

chalk|y, a. సుద్దతోనిండిన, సుద్దవలె తెల్లనైన, సుద్ద రాళ్ళవంటి, సుద్ద రాళ్ళతోకూడిన. ~iNESS n.

challenge[1], n. సవాలుచేయుట (*sentry's* ~, 'Who goes there?' అని కావలాదారు చేయు సవాలు); (juryman మొ. వారి అధికారమును ప్రశ్నించు) ఆక్షేపణ; (ద్వంద్వ యుద్ధము మొ. వానికి చేయు) సవాలు, పిలుపు; ఓడ, విమానము మొ. వానిని తమ గుర్తు వెల్లడించవలసినదని చేయు సంకేతము.

challeng|e[2], v.t. (fig., & కావలాదారు) ఎవరక్కడ అని సవాలుచేయు; (సాక్ష్యము మొ. వానికి) ఆక్షేపణతెలుపు, వేచీపెట్టు, కాదని వాదించు; (దృష్టి, మెప్పు మొ. వానిని) ఆకట్టు; పోటీకి, ఆటకు, ద్వంద్వయుద్ధమునకు రమ్మని సవాలుచేయు, ఎదిరించు. ~eABLE a., ~ER[1] n.

challis, n. స్త్రీల దుస్తులకు వాడు గుడ్డ.

chalybeate, a. ఇనుము చేరియున్న (ధాతు జలము, నీటి ఊట).

cham, n. *Great* ~, నిరంకుశుడు (శాసించు స్వభావముగల విమర్శకులు మొ. వారిని గూర్చి, ముఖ్యముగా Doctor Johnson అను ఇంగ్లీషు విమర్శకునిగూర్చి).

chamade, n. భేరీతోగాని, బాకాతోగాని చేయు తిరోగమన సంకేతము. [F]

chamar, n. భారతదేశములో పంచమజాతికి చెందిన చర్మకారుడు; తోళ్ళను పదునుచేయువాడు, చెప్పులుకుట్టువాడు.

chamber, n. గది, ముఖ్యముగా పడకగది (poet. or arch.; but ~ *music*, చిన్న వాద్యములతోడి సంగీతము; ~ *concert*, అట్టి సంగీతపు కచేరీ; ~ *orchestra, organ*, చిన్న పరిమాణములో వాద్యబృందము, వాద్యము); (pl.) పెద్ద భవనములో విడిగా అద్దెకిచ్చు గదుల సముదాయము; న్యాయ

స్థానములో విచారి పనక్కర లేని దావాలను విచారించుటకు court లో న్యాయాధిపతికి ప్రత్యేకించిన గది; చర్చలుకాని న్యాయ విచారణకాని జరుగు వ్యక్తులు సమావేశమగు విశాలమైన గది, శాసనసభకు సంబంధించిన రెండు సభలలో ఒకటి (esp. *second* ~); *C ~ of Commerce, Agriculture,* జిల్లా స్థాయిలో వాణిజ్యమును, వ్యవసాయమును పెంపొందించుటకు కూర్చిన మండలి; C ~ *of* HORRORS, భీతిగొలుపు ప్రదర్శనము లున్న గది; (also ~ *-pot*) మూత్ర విసర్జ మునకు పాత్ర; ~ *counsel,* న్యాయస్థాన ములో వాదించక,విడిగా సలహానిచ్చు న్యాయ వాది; ~*-maid,* హోటలులోగాని సత్ర ములోగాని పనిచేయు పరిచారిక; *ఇండ్లలో పనిచేయు పరిచారిక; జంతు, వృక్ష దేహముల లోను, యంత్రములలోను సంవృతభాగము, అర (ముఖ్యముగా విరివియైన ముఖనాళము గల తుపాకులలో గుండ్లు దట్టించు భాగము). ~ED² a., ~ING¹ n. (arch.), విశ్రాంతిల వర్తనము.

chamberlain, n. రాచనగరులోను, గొప్పవారి ఇండ్లలోను నిత్య వ్యవహారములను నిర్వ హించు ఉద్యోగి, కంచుకి, ప్రతీహారి; *Lord Great ~ of England,* England లో వంశ పారంపర్యముగ లాంఛనపు పదవి ననుభవించు వ్యక్తి; *Lord C ~ of the Household,* రాచనగరు నిర్వహణలో కొంత పాలుకలిగి నాటకములు ప్రదర్శనానుకూలములని నిర్ణ యించి అనుమతించు అధికారి. ~SHIP n.

chamele|on, n. ఊసరవెల్లి; నిలుకడలేని వ్యక్తి. ~onIC a., ~on-LIKE a. & adv.

chamfer, v.t., & n. (సమకోణముగనున్న అంచును, లేదా కొనను) వాలుగ దిద్దు; (n.) అట్లు తీర్చిన వాలుతలము (*hollow ~,* ఉబ్బెత్తు వాలు; *concave ~,* నతోదరపు వాలు); కాలువ; స్తంభము మున్నగువానిపై నిడుపు గాలు (v.t. & n.)

chamois, n. 1. మేకయంతటి కొండజింక. 2. (Also *~-leather, shammy, shammy-leather*) మృదువుగనుండి వంగునట్టి గొర్రె, మేక, జింక మొ. వాని చర్మము.

chamomile, = CAMOMILE.

champ, v.t. & i., & n. (మేతను) చప్పుడు చేయుచు నములు: (నోటిలోని కళ్ళెపు ముక్కను కొరుకుచు) పళ్ళతో ధ్వనిచేయు; నములుట, నములునప్పుడగు ధ్వని.

champagne, n. తూర్పు ఫ్రాన్సులో తయా రగు ద్రాక్ష సారాయి రకములు (సాధారణ ముగ తెల్లగను, ప్రకాశవంతముగను ఉండును).

champaign, n. బయలు, మైదానము.

champert|y, n. (law.). తనకు సంబంధించని వ్యవహారములో వ్యాజ్యము నడిపించుటకు తోడ్పడి, అందువల్ల లభించు ఆస్తిలో వాటా తీసుకొను ఉద్దేశముతో వ్యాజ్యములో మద్దతు ఇచ్చుట అను నేరము. ~OUS a.

champion, n. & a., & v.t. 1. ఒక వ్యక్తి పక్షమున, లేదా ఉద్యమముతరఫున వాదించు, లేదా పోరాడు వ్యక్తి (*King's, Queen's, C~,* or *C~ of England,* పట్టాభిషేకము లలో బాధ్యత వహించు అనువంశికోద్యోగి). 2. పోటీలో నెగ్గిన విజేత, పోటీలో మిగిలిన వాని నోడించిన జంతువు, మొక్క మొదలైనవి (often as adj., *~boxer,* ద్వంద్వయుద్ధ ములో విజేత, *~turnip,* పోటీలో ఉంచిన *turnip* దుంపలలో సర్వశ్రేష్ఠమని నిర్ణయింప బడినది); (as adj. or adv., dial. or vulg.) మొదటి తరగతి, శ్రేష్ఠము, బ్రహ్మాండముగా. ~LESS a., ~SHIP n. 3. v.t. (ఒక వ్యక్తిని, ఉద్యమమును) సమర్థించు.

champleve, a. & n. *~enamel* or ~, ఉపరి తలముపై గుంటలను చేసి వానిలో రంగులను నింపిన enamel.

chance¹, n. & a. 1. యదృచ్ఛ, అదృష్టము; అనుకొనని సంఘటన; అవకాశము; (Cricket) batsman ను ఓడించుటకు fieldsman కీయబడిన అవకాశము. (esp. in phr. *give a~*); సాధ్యత; సంభావ్యత (esp. in pl., as *the ~s are against it,* అట్లు జరుగుటకు అవ కాశము చాల తక్కువ); గుర్తించదగిన కార ణము గాని, పన్నుగడగాని లేకుండుట; దైవిక ఘటన, విధి; *by~,* అప్రయత్నముగ; *on the ~,* సాధ్యత కవకాశమున్నది గనుక; *take* one's ~, వ్యవహారములను ఎట్లైన అట్లే కానిమ్మని వదలివేయు, ఏది లభించినను స్వీకరించుటకు సిద్ధపడు; *the main ~,* భాగ్య వంతుడగుటకు ప్రధానమైన అవకాశము; *stand a (good, fair) ~,* అనుకూల్యము కలిగియుండు; *chance- = by~* (*as~-sown tree,* అప్రయత్నముగనే గింజ పడి మొలిచినచెట్టు). 2. adj. అప్రయత్నముగ జరిగిన (*a~ companion,* అప్రయత్నముగ లభించిన సహచరుడు, *a ~ meeting,* అప్రయత్నముగ సంభవించిన కలయిక).

chance², v.i. & t. సంభవించు (arch in also. use.); *~ upon,* అప్రయత్నముగనే కని పెట్టుట, కలిసికొనుట, చూచుట సంభవించు; (colloq.) నష్టమునకు, ప్రమాదమునకు గురి యగుటకు సిద్ధపడి సాహసించు (esp. *~ it*); ~ one's *arm* (colloq.) ఒక పనిని విజయ వంతముగ చేయుటకు సాహసముతో తలపడు.

chancel, n చర్చిలో తూర్పుభాగమున మతాధి కారులు, గాయకబృందము మొ. వారికి ప్రత్యేకింపబడి, సాధారణముగా పట్టీలతో వేరుచేయబడిన చోటు.

chancellery,-ory, n. chancellor యొక్క హోదా, సిబ్బంది, శాఖ, అధికారిక నివాస స్థానము; దౌత్యకార్యాలయమునకు అను బంధముగనుండు కార్యాలయము.

chancellor, n. ప్రభుత్వములోకాని న్యాయ స్థానశాఖలోగాని పలుతరగతులకు చెందిన ఉద్యోగి. *Lord C ~* (also *C ~ of England, Lord High C~*), House of Lords లోను, Court of Appeal లోను అధ్యక్ష స్థానమునందుండు అధికారి; *C~ of* EXCHEQUER, British ప్రభుత్వములోఆర్థిక శాఖమంత్రి; *C ~ of Duchy of Lancaster,* ప్రభుత్వశాఖలకు సంబంధించని వేరుపనులు చేయుటకు నియమింపబడిన ప్రభుత్వోద్యోగి, తరచుగా మంత్రి హోదాగల వ్యక్తి (న్యాయ శాస్త్రరీత్యా Duke of Lancaster బిరుదుతో రాజప్రతినిధిగా వ్యవహరించు వ్యక్తి); *C ~ of bishop* or *diocese,* Bishop యొక్క న్యాయశాస్త్ర వ్యవహారములను చూచుకొను అధికారి; *C ~ of Garter,* etc., అధికార పత్రముపై లాంఛనప్రాయముగ ముద్రికతో ముద్రవేయు అధికారి; విశ్వవిద్యాలయావర ణలో నివసించని విశ్వవిద్యాలయాధ్యక్షుడు (*Vice-C,* విధులలో చాలభాగము నిర్వ హించు విశ్వ విద్యాలయోపాధ్యక్షుడు); (Germany, Austria) ప్రధానమంత్రి. ~SHIP n.

chance-medley, n. (Law) ప్రధానముగా అనుకొనకయే చేసిన పని, ముఖ్యముగా హత్య; పరాకుగా చేసినపని.

chancery, n. (C~) Lord Chancellor's court, High Court of Justice యొక్క విభాగము; ప్రభుత్వ పత్రములను భద్రపరచి యుంచు కార్యాలయము; (Boxing) *in ~;*

తల ప్రతికక్షిచేతిక్రింద చిక్కి పిడికిటి గుద్దులకు గురియగుట.

chancre, n. సవాయిపొక్కు, కొరుకువ్యాధి.

chancy, a. అనిశ్చితము, ప్రమాదమునకు, నష్టమునకు అవకాశముగల.

chandelier, పైనుండి వ్రేలాడుచు, అనేక దీపములు వెలిగించుటకు వీలుగా శాఖలుగల సెమ్మె, చాందినీ.

chandler, n. కొవ్వు వత్తులు, నూనె, సబ్బులు, నూనె కలిసిన రంగులు, కిరాణాదినుసులు అమ్మే వర్తకుడు (*corn* ~, ధాన్యపు వర్తకుడు; *ship*-~, పలుపులు, కిత్తనారగుడ్డ మొ. వానిని అమ్మేవాడు). **chandlERY** (1) n.

change[1], n. మార్పు ఒకదానికి మారుగ మరొకదాని నుంచుట, వైవిధ్యము (*for a* ~, మార్పుకొరకు); ~FUL, ~LESS aa.; *Change*, వర్తకులు కూడు చోటు (*on C*~, అక్కడ పని చూచుకొను); శుక్ల పక్షము, కృష్ణపక్షము యొక్క ఆరంభము (సరియైన వాడుక శుక్లపక్షారంభమునకే); ~ (*of clothes*); మార్చుకొనుటకు వీలుగా సిద్ధముగ నుంచుకొన్న మరియొక జత; ~ *of life*, రజోనివృత్తి, ముట్టుడుగుట; SEA ~, పరిణామము; డబ్బు మారకము, చిల్లర; వస్తువు ఖరీదు పోను తిరిగి యిచ్చునట్టి మిగిలిన చిల్లర (*take* one's ~, తనకు రావలసిన చిల్లర తీసుకొను, *the* ~, చిల్లర, ~ *out of*, పగ తీర్చుకొను); *get no* ~ *out of* (a person), వాదము, బేరము మొ. వానిలో ఎదుటి వ్యక్తిని మించలేకపోవు, (Bell-ringing, usu. pl.), గంట వాయించుటలో ప్రభేదములు (*ring the* ~*s* fig., ఒక పని చేయుటలో కాని, వస్తువులను కూర్చుటలో కాని పద్ధతి మార్చు); ~-*over*, పనిచేయు పద్ధతిలో మార్పు, (వ్యవహారము, అభిప్రాయములు మొ. వానిలో) పరావర్తము.

change[2], v.t. & i. ఒకదానికి మారుగా మరియొకటి గ్రహించు (~ one's *coat*, coat మార్చుకొను), ఇచ్చివేయు, వదిలించుకొను; డబ్బు చిల్లర ఇచ్చు, లేక తీసికొను; బట్టలు (ముఖ్యముగా సాయంకాలము ధరించు దుస్తులు) మార్చుకొను; ఒకరినుండి మరియొకరికి మారు (*thing* ~*s hands*, మరియొకరి అధీనములోనికి వస్తువు పోవుట); ~ *houses*, ఇల్లుమారు, ~ *trains*, రైలుబండ్లు మారు; also abs. = రైలుబండ్లు, ఓడలు మొదలగునవి మారు; ఇచ్చి పుచ్చుకొను, మారకము చేయు (~ *places with*, మరియొకరితో స్థానములు మార్చుకొను, *we* ~*d places*, మేము పరస్పరము స్థానములు మార్చుకొన్నాము); వేరుగానగు, వేరుగాచేయు; (moon) క్రొత్త పక్షము (ముఖ్యముగా శుక్ల పక్షము) ప్రారంభమగు; ~ *colour*, తెల్లబోవు, సిగ్గుతో చెక్కిళ్ళు ఎర్రనగు; ~ one's *feet* (colloq.), వేరు పాదరక్షలు తొడిగికొను, ~ *front*, వాదము మొ. వానిలో క్రొత్త దారి త్రొక్కు; ~ one's *condition*, పెండ్లియాడు; ~ one's *mind*, క్రొత్త అభిప్రాయమునో, పథకమునో గ్రహించు; ~ one's *note* or *tune*, పూర్వమునకంటె ఎక్కువ వినయము, విచారము మొదలైనవి కలిగియుండు; ~ *step, foot, feet*, భేరి నాదమున కనుగుణముగా అడుగు మార్చు; ~ *up, down*, (Motoring) gear ఎక్కువ, తక్కువచేయు.

changea|ble, a. క్రమరహితము, నిలకడలేనిది, పరిణామశీలము. cogn. ~BILITY, ~bleNESS, nn.

changeling, n. చాటుగా మార్చబడిన వస్తువు, లేక శిశువు, ముఖ్యముగా fairies అను దేవతలు మానవ శిశువును దొంగిలించి దానికి మారుగా ఉంచిన అమానుష శిశువు.

channel[1], n., & v.t. 1. ఏరు, కాలువ; (Geog.) జలసంధికంటె విశాలముగనుండి, రెండు పెద్ద భాగములను (సాధారణముగ సముద్రములను) కలుపు జలప్రవాహము (|| *the C* ~, England, France దేశముల నడుమనున్న English Channel); తూము, ద్రవము ప్రవహించు గొట్టము; ఏదైన కదలు దారి, తెన్ను, రేఖ; మాధ్యమము, (దేనినైన) పంపుట కేర్పడిన క్రమము (esp. *through the usual* ~*s*, ఎప్పటి రవాణా పద్ధతుల ద్వారానే); (Radio & Television). ధ్వని ప్రసారమునకు సరిపడినంతటి పరిమితమైన పౌనఃపున్య (శబ్దతరంగ) సముదాయము. వల్లము పడిన గీత, నిడుపు చాలు; ~*iron* (or *bar*) ఒకవైపు వాహికగా నుండునట్లుగా ముందుకుపొడుచుకొనివచ్చునట్లమర్చిన చుట్టు చుట్టిన ఇనుప కడ్డీ లేదా దూలము. 2. v.t. వల్లపు చాళ్ళలో కాలువలుగా నగు; (దారి మొదలగునవి) చెక్కి ఏర్పరచు.

channel[2], n. తెరచాప ప్రక్కత్రాళ్ళు బాగుగ విప్పారుటకై ఓడ ప్రక్కభాగమున తెరచాప కొయ్యప్రక్కను అడ్డముగా అమర్చిన విశాలమైన, దళసరి చెక్క; (mod., sing. or pl.) ఓడ పై భాగపు సమతలము.

chant, n., & v.i. & t. 1. పాట; (Mus.) చర్చిలో ప్రార్థనలో psalms, canticles చదువునప్పుడు వానితో జతచేర్చి పాడుట కనువుగా రెండు గాని, అంతకు మించిన పద బంధములతో కూర్చిన చిన్న గేయపంక్తి; లయబద్ధమైన సమస్వర గీతము; మాటలాడునప్పుడు పాడుచున్నట్లు దీర్ఘములు తీయుట. 2. v.b. పాడు; రాగయుక్తముగ పలుకు; ఉదాత్త స్వరముతో చదువు, ప్రార్థనగీతము నాలపించు; ~*the praises of*, నిరంతరము పొగడు; ~*horses*, మోసము చేసి గుర్రము లను అమ్ము.

chanter, n. కృదర్థములలో: తిత్తివాద్యపు శ్రుతిగొట్టము; (*horse*-~) గుర్రముల అమ్మకములో మోసము చేయువాడు.

chanterelle, n. తినుటకు పనికివచ్చు పసుపు పచ్చ కుక్కగొడుగు.

chanticleer, n. పెంపుడు కోడిపుంజును సూచించు వ్యక్తిగత నామము.

chantress, n. గాయకురాలు (arch. or poet.).

chantry, n. తన ఆత్మశాంతికై ప్రార్థనలు చేయుటకుగాను మఠాచార్యుల కిచ్చు ధర్మస్వము; అట్టి ధర్మస్వము లభించు మఠాచార్యులు, ప్రార్థనామందిరము, దైవపీఠము.

chanty, -tey. Varr. of SHANTY[2].

chaos, n. సృష్టికి పూర్వముండిన పదార్థపు అవ్యక్తస్థితి (*C*~, దేవతలలో ఆద్యునిగ వ్యక్తీకరింపబడిన ఈ అవ్యక్తపదార్థము); పూర్తి గజిబిజి, కలగుండు. (irreg.) chaotIC a., chaotICALLY adv.

chap[1], v.t. & i., & n. 1. (ఎండ వలన భూమి, గాలి వలన చర్మము మొ.) బీటలువారు. 2. n. (usu. pl.) పగుళ్ళు, ముఖ్యముగా చర్మములో. ~pY[2] a.

chap[2], **chop**, n. (Pl.). (ముఖ్యముగా జంతువుల) దౌడలు (*lick* one's ~*s*, రుచి చూచుటచే గాని, తినబోవునప్పుడు గాని : లొట్టలు వేయు), చెంపలు (*fat-chops*, బలిసినముఖము గలవాడు); (sing.) (ముఖ్యముగా పంది యొక్క) క్రింది దవుడ మాంసము, చెంపలో సగము మాంసము (ఆహారముగ వాడునది), (*Bath chap*; ఆ మాంసపు వంటకము); ~-*fallen*, దవడలు దిగజారిన, నిస్పృహతో నున్న, నిరాశతో నున్న; *chops of the*

Channel, Atlantic సముద్రమునుండి English Channel లోనికి ప్రవేశమార్గము.

chap³, n. (colloq.). పురుషుడు, బాలుడు, వ్యక్తి.

***chaperejos**, n. pl. పశువుల కాపరి తొడుగు కొనునట్టి గొర్రెతోలుతో గాని, చర్మముతో కాని చేయబడిన కాలి తొడుగులు.

chaparral, n. కురుచగా ఎదుగు సతతహరిత మైన oak (పొద); ~*-cock*, వడిగా పరుగెత్తు పక్షి.

chap-book, n. (bibliog.). పూర్వము వీధి వర్తకులు విక్రయించుచుండిన సామాన్యప్రజ లాదరించు సాహిత్యపు నమూనా (గాథలు, పాటలు, బోధలు గల చిన్న పుస్తకము).

chape, n. కత్తి కొనఉండు ఒరమీది లోహపు గుబ్బ; తోలువారు మొ. వానిని తగిలించు కొక్కెముయొక్క వెనుకనుండు ముక్క; || పటకా, లేదా దట్టీమీద జారునట్టి ఉంగరము పంటిభాగము.

chapeau-bras, n. (hist.). 18 వ శతాబ్దమున, మూడు కొనలుగలిగి, చంకలో ఉంచుకొని తీసికొని వెళ్ళుటకు వీలైన చదునైన పట్టుటోపీ. [F]

chapel, n. parish church, cathedral కాని క్రైస్తవ పూజామందిరము (ముఖ్యముగా వ్యక్తుల ఇండ్లలో, సంస్థలలో చేరియుండునది) (~ *royal*, రాజమందిరమునకు చెందిన ~); పెద్ద భవనములోని లఘుప్రార్థనాశాల (*Lady*-~, మేరీమాత ప్రార్థన కుద్దేశింపబడిన ~); Anglican Church అధీనములోని చిన్న ప్రార్థనామందిరము (esp. ~ *of ease*, దూరప్రాంతములలోని భక్తుల సౌకర్యమునకై నెలకొల్పబడినది); || church సిద్ధాంతములను ఆమోదించని తెగలకొరకేర్పడిన పూజాస్థలము; ~ పూజామందిరములో జరుగు పూజ, దానికి హాజరగుట (*keep a* ~, కళాశాలలలో, హాజరగుట); (Print.) అచ్చుకూటము; రోజు కూలికి పనిచేయు ముద్రాపకుల సంఘము లేక సమావేశము.

chapelle ardente, n. ప్రముఖవ్యక్తి మరణించినపుడు అతని దేహమును పరుండబెట్టియుంచి కాంతికొరకు కొవ్వువత్తులు, కాగడాలు మొదలైనవి వెలిగించిన గది. [F].

chapelry, n. chapel ఉపయోగించు మండలము.

chaperon, n., & v.t. **1.** సాంఘిక సందర్భములలో బాలికకు తోడుగానుండు వివాహితస్త్రీ లేదా పెద్ద వయస్సుగల స్త్రీ. ~AGE, n. **2.** v.t. అట్లు తోడుగా వ్యవహరించు.

chapiter, n. (bibl.). స్తంభముమీది శిఖరము.

chaplain, n. ప్రముఖవ్యక్తి ఇంటికిగాని, ఒక సంస్థకుగాని చేరియున్న సార్వజనీనముకాని chapel లోను, ఓడమీదను, సైనిక పటాలము లోను పూజాదికములు నిర్వహించు మత గురువు; సన్యాసినుల మఠములో అప్రధాన కర్మకాండ నిర్వర్తించు సన్యాసిని. ~CY n.

chaplet, n. తలచుట్టు ధరించుటకు పువ్వులు, ఆకులు, బంగారము, మణులు మొ. వానితో కూర్చిన మాల; జపము లెక్కించుటకుగాని, మెడలో ధరించుటకుగాని పూసలుగుచ్చిన మాల; జపమాల, తావళము; గోదురుకప్ప మొదలైనవానిలో గుడ్ల వరుస; పూసలను పోతపోయుట. ~ED a.

chapman, n. (hist.). వీధివర్తకుడు.

chappie, -y, n. (colloq.). కులాసాపురుషుడు, విలాసప్రియుడు.

chapter, n. పుస్తకములోని ప్రధాన విభాగము, అధ్యాయము, (fig.) పరిమితమైన ఇతివృత్తము, ఆఖ్యానము, మొదలైనవి; || వివరమునకుపిలుగ సమావేశభాగముగ సంఖ్యతో సూచింపబడు Parliament శాసనము; మఠాధికారులయొక్క రాజుచే బిరుదప్రదానము పొందిన ప్రముఖులయొక్క మొత్తము, వారి సర్వసభ్య సమావేశము (~*-house*, అట్టి సమావేశముల కుపయోగించు భవనము); ~ & *verse*, (పద్యభాగము మొ. వానికి) స్పష్టమైన ఆకరము, చెప్పు మాటకు స్పష్టమైన ప్రమాణము; *to end of* ~, కలకాలము; ~ *of* ACCIDENTS, ముందుగ ఊహింపని ఘటనల పరంపర.

char¹, n. Wales మొ. చోట్ల లభించు ఒక రకపు జెల్ల చేప.

char², n. & v.t. **1.** ఇంటిలోని చిల్లరపనులు (usu. pl., & now usu. *chore*); (colloq.) ~ woman; ~*woman*, గంటకు, లేదా రోజు కూలికి ఇంటిపనులుచేయు పనిమనిషి. **2.** v.i. గంటల, లేదా రోజుల లెక్కపై కూలికి ఇండ్లు శుభ్రపరచు, చిల్లరపనులుచేయు.

char³, v.t. & i. బొగ్గగునట్లు మాడు, మాడ్చు, కాల్చు, మంటతో మాడిపోవునట్లు చేయు.

||**char⁴**, n. (sl.). తేనీరు.

char-a-banc(s), n. ఎక్కువ సీటు ముందువైపునకు తిరిగియుండి వినోదయాత్రకు ఉపయోగపడు పొడుగైన శకటము.

character, n., & v.t. **1.** విశిష్టచిహ్నము;(pl.) చెక్కిన అక్షరములు, చిత్రములు; అక్షరముల ఆకృతి (*in the Roman, German* ~, ఆయా ప్రత్యేకమైన అక్షరముల రూపమున వ్రాయుట); వ్యక్తి దస్తూరి. **2.** ప్రత్యేక లక్షణము (ముఖ్యముగ ప్రకృతి చరిత్రలో వివిధ జీవుల ప్రత్యేక లక్షణములు); సామూహికమైన ప్రత్యేక లక్షణములు, భంగులు; వ్యక్తియొక్క, లేదా జాతియొక్క విలక్షణత, మానసికమైన లేదా నైతిక స్వభావము. **3.** నైతికబలము, దార్ఢ్యము; మంచిపేరు; వ్యక్తి లక్షణముల వర్ణన; ప్రశంసాపత్రము; హోదా. **4.** ప్రసిద్ధవ్యక్తి (usu. *public* ~); నవలలో కాని, నాటకములో కాని వచ్చు కల్పితపాత్ర; నటునిపాత్ర లేదా వంచకుని పాత్ర (*in* ~, పాత్రకు తగినట్లు, *out of* ~, తగనట్లు, వ్యక్తి శీలమునకు తగినట్లు, తగనట్లు ఉన్న ప్రవర్తన). **5.** విపరీత ప్రవర్తనగల వ్యక్తి (~ *actor*, అట్టి ప్రవర్తననే అభినయించు నటుడు). **6.** v.t. (poet. & arch.). వ్రాయు; వర్ణించు.

characterist|ic, a. & n. విలక్షణము, ప్రత్యేకము (నడవడి, గుర్తు, స్వభావము). ~-ICALLY adv.; (Math.) logarithm లోని పూర్ణాంకభాగము.

characteriz|e, -ise, v.t. శీలమును వర్ణించు; సహజ లక్షణముగా ఉండు, లక్షణమును ఆపాదించు. ~ATION n.

characterless, a. సాధారణమైన, వైశిష్ట్యము లేని; యోగ్యతాపత్రము లేని.

charade, n. వ్రాతలోని సంకేతములనుండి, అభినయములోని చేష్టలనుండి గాని ఒక మాటలోని భాగములను, పూర్తి మాటను కనిపెట్టు పంతెపు ఆట.

charcoal, n. (కలప, ఎముకలు మొ. వాని) బొగ్గు, కర్బనపు రూపము (అప్పుడప్పుడు దాని పొగతో ఆత్మహత్య చేసికొనుటను సూచించుట); ~*-burner*, బొగ్గును తయారు చేయునది.

chare, n., & v.i. (Now rare var. of) CHAR²

charge¹, n. **1.** భౌతికమైన బరువు; ఒక వస్తువులో ఉంచదగిన సరియైన పరిమాణము, ముఖ్యముగా తుపాకిలో మందుగుండు; ఊహా కల్పితమైన భాగము. **2.** (Her.) లాంఛనములలో గుర్తు, సంకేతము. **3.** వ్యయము (*at*

his own ~, అతని ఖర్చుమీదనే); సేవకు గాని, వస్తువులకుగాని మారుగా కోరు ప్రతిఫలము (*are his ~s reasonable?*, ఈ పని చేసినందుల కతడు కోరు ప్రతిఫలము న్యాయమైనదేనా ?). **4.** కర్తవ్యము, విధి, నిర్బంధముగ చేయుమని ఇచ్చు ఆజ్ఞ; అరుపు, పోషణ బాధ్యత (*nurse in ~ of child*, శిశువు బాధ్యత వహించుచున్న దాది ; CURATE *in* ~, ఒక మతాధికారి తన విధులను నిర్వర్తించుటకు వీలుకానప్పుడు అతనికి మారుగా పనిచేయు మతాధికారి; || *give* person *in* ~, పోలీసులకు వ్యక్తిని అప్పగించు); *take* ~, (colloq., వస్తువులను గూర్చి) (ప్రమాదకరమైన పరిణామములకు దారితీయునట్లు) అదుపు తప్పు; బాధ్యత అప్పగింపబడిన వ్యక్తి లేదా వస్తువు, మతాధికారి బాధ్యత వహించవలసిన ప్రజలు. **5.** ఉద్బోధ, సూచనలు (*parting* ~, వీడ్కోలు సందర్భమున చేయు సూచనలు, *bishop's* ~, మతగురువు బోధ, *judge's ~ to jury*, న్యాయనిర్ణేతలకు న్యాయాధిపతిచేయు సూచనలు). **6.** ఫిర్యాదు (*lay to* one's ~, అతనిపై నిందమోపు; || *~-sheet*, police station లో నేరముల జాబితా). **7.** ఉధృతమైన దాడి (*bayonet* ~, తుపాకి కొనసున్న బాకులతో దాడి), చొరబడుట (*return to the* ~, తిరిగి దాడి మొదలిడుట, ముఖ్యముగా వాదములో) ; (Mil.) అట్టి దాడి చేయవలసినదిగా ధ్వనితోచేయు సంకేతము.

charge[2], v.t. & i. **1.** బరువు నింపు, దట్టించు (తుపాకిలో మందుగుండు, పాత్రలో పదార్థము); పూర్తిగా నింపు (గాలిని ఆవిరితో, నీటిని రసాయనిక పదార్థములతో, విద్యుచ్ఛక్తిని నింపుకొను యంత్రమును విద్యుచ్ఛక్తితో, జ్ఞాపకశక్తిని విషయములతో). **2.** అప్పగించు (~ one*self with*, పూనుకొను). **3.** చేయుమని ఆజ్ఞాపించు, ఉద్బోధించు. **4.** నిందమోపు, నేరము ఆరోపించు; బాధ్యత పైన వేయు; ఖర్చు వ్రాయు (*~it to my account*, అది నా ఖాతాలో ఖర్చు వ్రాయుము). **5.** ప్రతిఫలము నరించు (al so *~person price for*, పని చేసినందుకు ఇంత ప్రతిఫలము నివ్వవలసినదని వ్యక్తిని కోరు). **6.** (t. & i.) తీవ్రముగా దాడిచేయు, ముఖ్యముగా ఆశ్వికదళము. **7.** (ఆయుధమును) వాడుకకు సిద్ధముగా ఉంచు.

chargeable, a. 1. ఖరీదైన (arch.). **2.** నేరమారోపించుట కవకాశమున్న; డబ్బు కోరబడుటతో జోక్యముగల; ఖర్చున కవకాశమున్న; ఆరోపించుటకవకాశముగల; పద్దులో లెక్క వేయుటకు భావ్యమైన. **chargea-BILITY** n.

charge (d'affaires), n. దౌత్యప్రతినిధి; చిన్నదేశములలో నియమింపబడు రాయబారి. [F]

charger[1], n. (arch.). పెద్ద పళ్ళెరము.

charger[2], n. కృదర్థములలో, esp., (Mil.) సైనికాధికారి గుర్రము.

chariot, n., & v.t. రథము, ప్రభువుశకటము, విజయయాత్రకు వాడు శకటము, (poet. & esp. fig. of sun's ~, సూర్యరథము, etc.); (hist.) వెనుక భాగమున మాత్రమే ఆసనము లుండు నాలుగు చక్రముల బండి; (hist.) పూర్వము యుద్ధములలోను, పందెములకును వాడుచుండిన శకటము, **charioteER** n.; (vb) రథమువలె, లేదా రథములో కొనిపోవు.

charitab|le, a. పేదలకు ధారాళముగా దానము చేయునట్టి; అట్టి దానధర్మములకు సంబంధించిన; వ్యక్తులను, క్రియలను, ప్రేరకశక్తులను ఉదార దృష్టితో పరిగణించు. **~le-NESS**, n., **~LY[2]** adv.

charity, n. క్రైస్తవ మతబోధ ననుసరించి తోడి మానవుల పట్ల చూపు ప్రేమ, (*in ~ with*, అట్టి ప్రేమతో, *out of ~ with*, అట్టి ప్రేమ కొరవడిన); దయ, సహజమైన స్నేహభావము (*~begins at home*, ముందుగా ఆత్మీయుల పట్ల ఔదార్యము అవసరము-తరచుగా చందా మొ. ఇవ్వనని చెప్పుటకు సాకు); నిర్వక్రత, తప్పుపట్టకుండు స్వాతంత్ర్యము, ఉదారాశయములనే ఆరోపించుట. ఔదార్యము; దాతృత్వము, పేదల యెడల దాక్షిణ్యదృష్టి, దానము, (pl. దానధర్మములు); విద్యావ్యాప్తికి నెలకొల్పిన ధర్మసంస్థ; నిస్సహాయులకు తోడ్పడుటకు నెలకొల్పిన సంస్థ, అట్లు చేసిన సాహాయ్యము (*cold as* ~, సంస్థలు పేదలకు తోడ్పడుటలో ఏ విధమైన ఆత్మీయతను చూపకపోవుటను సూచించువాడుక);(*~-boy, -girl*, అట్టి ధర్మశాలయములలో పెరిగిన బాలుడు, బాలిక); *Brother, Sister, of C* ~, పేదలకు సాయపడు మతసంస్థ సభ్యులు, *C~ Commission-(ers)*, ధర్మసంస్థల అజమాయిషీకై 1853 లో England లో నెలకొల్పిన ప్రభుత్వ మండలి.

charivari, n. సందడి, సంరంభము (ప్రజాదరణ కోల్పోయిన వ్యక్తిపై నిరసన తెలుపుటకు తట్టలు మొ. వానితో అతని ఇంటిముందు చేయు రణగొణధ్వని-సరియైన అర్థము).

charka, n. రాట్నము, చరఖా.

||charlady, var. of CHARWOMAN.

charlatan, n. & a. వైద్యములో ప్రవేశము లేకయే మోసగించు వైద్యుడు, నాటు వైద్యుడు; లేని జ్ఞానము, కౌశలము ఉన్నట్లు నటించువాడు. ~ISH[1] (1) a., ~ISM(2), ~RY, nn.

Charles's Wain, n. (Also *Plough*, *Great Bear*) సప్తర్షి మండలము, నక్షత్రపుంజము.

Charleston, n., & v.i. మోకాలినుండి ప్రక్కకు కాలు ఎగురవేయునట్టి ఒక రకమైన అమెరికానృత్యము; (vb.)ఈ నృత్యము చేయు, అట్లు కాలెగురవేయు.

||Charley, n. (old colloq.). రాత్రి కావలాదారు.

charlock, n. ఒకజాతి ఆవాలు, పసుపుపచ్చని పువ్వులుగలిగి సర్వత్ర ఉండు ఒకజాతి కలుపు మొక్క.

charlotte, n. ఉడికించినపండ్లు, రొట్టెముక్కలు, బిస్కట్లు మొ. వానితో చేయు భక్ష్యముల రకములు; ~ *russe*, sponge cake లో ఉంచిన custard.

charm[1], n. మంత్రశక్తి నిహితమైన గీతము, వాక్యము, పదము, క్రియ లేదా వస్తువు, మంత్రము; రక్షరేకు, తాయెత్తు; గడియారపు గొలుసు మొ. వానిపై నుండు చిన్న ఆభరణము; ప్రేమను, మెప్పును రేకెత్తించగల ఆకర్షణశక్తి, సమ్మోహకశక్తి, (~s, సౌందర్యము); ఆకర్షణీయత, ఆనందము నొసగు అనిర్వచనీయశక్తి.

charm[2], v.t. ముగ్ధముకావించు, ఇంద్రజాలముతోవలె వశముచేసికొను (abs. or with pred. as ~ *asleep*, ముగ్ధముగావించి నిద్రపుచ్చు); ~ *secret out of*, మైమరపించి రహస్యము తెలిసికొను; మాంత్రికశక్తినాపాదించు (*bear a ~ed life*, తిరుగులేకుండ జీవించు శక్తి కలిగియుండు); వశీకరణము చేసికొను, ఆహ్లాదపరచు; ఆనందింపజేయు (*I shall be ~ed*, మర్యాదకు అను మాట); (part.) ఆహ్లాదకరమైన. ~ingLY[2] adv.

charmer, n. కృదర్థములలో; esp. అందగత్తె (now joc. or arch.).

charmeuse, n. దుస్తులకు వాడునట్టి మెత్తని, నునుపైన పట్టుబట్ట.

charnel-house, n. శవములను, లేదా అస్థి

కలను చేర్చియుంచు నేలమాళిగ, లేదా ఇల్లు.

Charon, n. Greek పౌరాణిక గాథలలో మృత జీవుల ఆత్మలను బల్లకట్టుపై Styx నదిదాటించి Hades అను ప్రేతలోకమునకు చేర్చు నావికుడు.

charpoy, n. (Anglo-Ind.). తేలికగానుండు నాలుగుకాళ్ళ మంచము.

chart, n. & v.t. **1.** శిలలు, గర్భశిలలు, మెరక ప్రదేశములు మొ. గల నావికుల సముద్రపటము; ప్రత్యేక విశేషములు (భూమ్యాకర్షక శక్తిమున్నగునవి) సూచించు రేఖాపటము; ధరలు, వాతావరణము మొ. వాని పెరుగుదల రేఖలతో జ్ఞాపకార్థము వ్రాయు పటము; పట్టికరూపములో కావలసిన అంశములను వివరించు పత్రము. ~LESS a. **2.** v.t. సముద్రపటమును, రేఖాపటమును గీయు.

charter¹, సనదు, హక్కుపత్రము, ముఖ్యముగా ఒక మండలమును, వ్యాపారసంస్థను స్థాపించుటకనుమతించునది *(Great C~,* MAGNA CHARTA), భూమిని దత్తము చేయు పత్రము, = CHARTER PARTY; హక్కు, ఆమోదింపబడిన అధికారము; *~-member,* ఒక సంస్థ ప్రారంభించినప్పటి సభ్యుడు.

charter², v.t. హక్కును, అధికారమును ప్రసాదించు *(C~ed accountant,* ప్రభుత్వము గుర్తించి Institute of Accountants లో సభ్యత్వము ఇచ్చిన accountant); *~ed libertine,* విశృంఖలముగ వర్తించుట అనుమతింపబడిన వాడు; సనదుపొందిన పక్షము (ఓడను) కిరాయికి తీసికొను, (loosely) (శకటము మొదలైనవానిని) కిరాయికి తీసికొను. ~ER n.

Charterhouse, n. లండను నగరములో పూర్వము Carthusian సన్యాసుల మఠముండిన స్థలములో వృద్ధులైన ఫించనుదారుల కొరకు నడుపబడుచున్న శరణాలయము; (~ *School*), ఆ సంస్థ యాజమాన్యములో ప్రస్తుతము Godalming లో నడుపబడుచున్న పబ్లిక్ స్కూలు.

Charter-party, n. ఓడను కిరాయికిచ్చి సరకు రవాణా చేయుటకు, ఓడ యజమాని, సరకు ఎగుమతిచేయు వ్యాపారి వ్రాసికొను ఒడంబడిక పత్రము.

chartism, -ist, nn. (hist.). 1837-48 నాటి సంస్కరణోద్యమపు సిద్ధాంతములు, ఆ ఉద్యమపు అనుయాయి.

chartography. etc. See car-.

chartreuse, n. Carthusian సన్యాసుల మఠము; ఒక రకము మద్యము; లేత ఆకు పచ్చరంగు.

chartulary. See car-.

|| **charwoman,** n. ఇంటి పనులు చేయుటకు గంటల, లేదా రోజు కూలిపై పనిచేయు స్త్రీ.

chary, a. జాగరూకతగల; ఏదైన చేయుటకు సంకోచించు, మితముగా చేయు; లోభము ప్రదర్శించు (*~of praise,* ఎక్కువగ పొగడని). chariLY adv., chariNESS n.

Charybdis, n. See SCYLLA.

chase¹, n. వెన్నాడుట, (*in ~ of,* ఒకదానిని వెన్నాడు; *give ~,* ఒకదానిని తరుము); వేట (*the ~,* మృగయా వినోదము); (also *chace),* ఆవరణ లేని వనస్థలము; వేటాడబడుచున్న జంతువు లేదా తరుమబడుచున్న ఓడ; (Hist.) ~, *~-port, ~-gun, chaser, bow-~, stern-~, bow, stern, -chaser,* వెన్నాడుటలో ఉపయోగించు తుపాకి; (Tennis), బంతిని కొట్టుటలో ఒక పద్ధతి.

chase², v.t. వెన్నాడు, (*~ from,* ఒక చోటి నుండి తరుము, *~ out of,* ఒకచోటినుండి వెడలగొట్టు, *~ to,* ఒక చోటికి తరుము); ~ (colloq.), భోజనములో కాఫీ తరువాత కొంచెముగా త్రాగు మద్యము, మద్యమును నీరు కలుపకుండ త్రాగిన తరువాత కొంచెముగా త్రాగు నీరు (also fig.).

chase³, v.t. (లోహముమీద) ఉబ్బెత్తుగ చెక్కు, చెక్కు.

chase⁴, కాగితముపై ముద్రణకు అచ్చు అక్షరములను కూర్చిన తరువాత వానిని బిగించు ఇనుపచట్రము.

chasm, n. అగాధము; అంతరాయము, సందు; ఆశయములు, భావములు మొదలగువానిలో వ్యక్తుల, సంఘముల మధ్య తీవ్రమైన భేదము; శూన్యము. (poet.) ~Y² a.

chasse, n. కాఫీ మొ. వాని తరువాత సేవించు మద్యము (also *~-cafe*). [F].

chassé, n., & v.i. నాట్యములో జారుచున్నట్లు అడుగు (వేయు); (pl. *-s*), double ~, (fig.) వ్యర్థమైన వ్యూహారచన. [F]

chassis, n. సాయుధశకటము లేదా motor-car మొదలైనవాని అడుగుచట్రము.

chaste, a. అధర్మమైన రతిక్రీడకు పూనని, బ్రహ్మచర్యము పాటించు, నిర్మలము, అశ్లీలతము; (మాటలాడుటనుగూర్చి) నిర్దుష్టము; నిగ్రహముగల, కఠోరమైన, అభిరుచిలోకాని శైలిలోకాని శుద్ధముగనుండు, అనలంకృతము, నిరాడంబరము. ~LY² adv.

chasten, v.t. (దైవము, విధి మున్నగునవి, లేదా అపదలు మున్నగునవి) కష్టముల ద్వారా క్రమశిక్షణనిచ్చు, సరిదిద్దు; శైలి మొ. వానిని నిర్దుష్టముకావించు, సంస్కరించు, లొంగదీయు (esp. in p.p.). ~ER¹ n.

chastise, v.t. శిక్షించు; కొట్టు. chastiseMENT, ~ER¹, nn.

chastity, n. జితేంద్రియత్వము, కన్యాత్వము, బ్రహ్మచర్యము; అభిరుచిలో లేదా శైలిలో నిరాడంబరత.

chasuble, n. క్రైస్తవ పర్వదినములలో Mass లేదా Eucharist పూజ నిర్వహించు మతగురువు ధరించునట్టి, ఆయా పర్వములకు తగిన రంగు కలిగినట్టి, చేతులులేని అంగీ.

chat¹, v.i. & n. పిచ్చాపాటి (మాటలాడు). ~tY² a., ~tiNESS, n.

chat², n. ముఖ్యముగా thrush జాతికిచెందిన పక్షిరకములు (usu. in comb. as *stone, whin,* -~).

chateau, n. (pl. *-x*). విదేశములలో పల్లె ప్రాంతపు బంగళా; *C~,* ఫ్రాన్సుదేశములో అట్టి బంగళాల సమీపములో తయారగు ద్రాక్ష సారాయి పేర్లలో ఈ పదము వివరణకొరకు వాడబడుచుండును. [F]

chatelaine, n. తాళపుచెవులు, గడియారము, పెన్సిలు మొదలైనవి వ్రేలాడదీయుటకు వీలుగా స్త్రీ నడుము పటకాకు అమర్చిన చిన్న గొలుసుల గుత్తి; పల్లెప్రాంతపు బంగళాను నిర్వహించుస్త్రీ:(ముఖ్యముగా పత్రికా రచనలో) ఆతిథ్యమిచ్చు స్త్రీ.

chattel, n. చరాస్తి (usu. pl., esp. *goods & ~s*); *~ mortgage,* ఋణమునకు హామీగా చరాస్తిని తాకట్టుపెట్టు.

chatter, v.i. & n. **1.** (పక్షులు) కిచకిచమను; (మనుష్యులు) వడిగా, తెంపులేకుండ, బుద్ధిహీనముగా లేదా అసందర్భముగా మాటలాడు; (పళ్ళు) పటపటలాడు (సరిగా అమర్చని యంత్రములుకూడ కర్కశధ్వనిచేయు). **2.** n. ఈ ధ్వనులలో ఏదైన ఒకటి; *~ box,* ఇట్లు మాటలాడు శిశువు మొదలైనవి.

chaud-froid, n. కోడిమాంసముతో చేయు ఒకరకము వంటకము.

chauffer, n. నిప్పులు రాజవేయు ఇనుపతొట్టె; గాలి పోవుటకు రంధ్రములుండి, ఒకచోటినుండి మరియొకచోటికి కదుపుటకు వీలైన కొలిమి.

chauffeur, n. వృత్తిగా మోటారుకారు నడపు వాడు; **chauffeuse,** n. మోటారుకారు నడపు స్త్రీ. [F]

chaulmoogra, n. తూర్పు ఇండియాలోని ఒక చెట్టు; ~ *oil,* దాని గింజలనుండి తీయబడి కుష్ఠరోగ చికిత్స కుపయోగించు తైలము.

chauvin|ism, n. కలహాశీలమైన దేశభక్తి, విదేశీయమైన దురభిమానపూరిత దేశభక్తి. ~IST(2) n. & a., ~istIC a.

chaw, v.t., & n. (now vulg.). నములు, *~ *up,* పూర్తిగా ఓడించు; ~*-bacon,* అనాగరకుడు, మోటు మనుష్యుడు; (n.) పొగాకు ముద్ద.

cheap, a. (వస్తువు, ధర, దుకాణము, విక్రేతను గురించి) చౌక; ~ & *nasty,* నాసి రకము, చౌకవెల; దాని ఖరీదుకంటె ఎక్కువ విలువగల; సులభముగ దొరకు; పనికిమాలిన, అక్కరకురాని, ప్రాతపడిన, (*hold* ~, చులకనచేయు); (as pred.) = చౌకగా (*got it* ~, చౌకగా పొందితిని); *dirt* ~, చాల చౌక; *feel* ~ (sl.), విమనస్కుడుగ నుండు; *on the* ~, చౌకబారుగ; *C~ Jack,* ఒక చోటినుండి మరియొకచోటికి తిరుగుచు వస్తువులను విక్రయించువాడు; || ~ *trip(per),* తగ్గింపబడిన ధరలకు రైలుబండి మొ. వానిపై వినోదయాత్ర చేయు(వాడు). ~LY² adv., ~iSH¹(2) a., ~NESS n.

cheapen, v.t. & i. బేరమాడు (arch.); చౌకచేయు, వెల తగ్గించు, విలువ తగ్గు.

cheat, n., & v.t. & i. **1.** కుయుక్తి, వంచన; మోసగాడు, వంచకుడు; బయటపడకుండ మోసగించుట ననుమతించు ఒక పేకాట. **2.** vb. వంచించు, మోసగించి వ్యక్తినుండి వస్తువును గుంజు; లావాదేవీలలో వంచనచేయు; (కాలము మొ.) వ్యర్థముగ గడపు.

check¹, int. & n. **1.** చదరంగములో రాజునకు ముప్పు (రాగలదని చేయు ప్రకటన). **2.** కదలికను హఠాత్తుగా ఆపుట, నిరాకరణము, త్రిప్పికొట్టుట; యుద్ధములో కొలది పాటి పరాజయము. **3.** (hunt.). పసికట్టుట, ఆగిపోవుట. **4.** నిలుపుదల, విరామము; పనికి నిర్బంధము (*keep in* ~, అదుపులో ఉంచు); నిరోధించు వ్యక్తి లేదా వస్తువు. **5.** వస్తువు ఎచ్చుతగ్గులు లేకుండ ఖండితముగ నుండునట్లు చేయు అదుపు; సామాను, కూర్చొన్న ఆసనము మొ. వానిని వదలి వెళ్ళిన వ్యక్తిని గుర్తించుటకు అతని కిచ్చు చీటీ; restaurant లో భోజనమున కీయవలసిన డబ్బు సూచించుట కిచ్చు బిల్లు. **6.** *చీట్లాటలో నాణెములకు బదులుగా వాడు గుర్తు; (colloq., *hand in* one's ~*s,* మరణించు). **7.** ~*-action,* piano లో తీగను రెండుసారులు వాయించకుండ ఆపుట; ~*-nut,* మర వదులుకాకుండ ఉంచుటకు దానిపై బిగింపబడు మర; ~*-rein,* ఒక గుర్రపు కళ్ళెపువారును మరియొక గుర్రపు లంఖనికి తగిలించుట, గుర్రము తల వంచకుండ ఆపు కళ్ళెము; ~*-string,* శకటమును నడపువానిని శకటమును ఆపుమని కోరుటకు లాగు త్రాడు; ~*-taker,* నాటకశాల మొ. చోట్ల లోపలికి ప్రవేశించుట కిచ్చు అనుమతి చీట్లను వసూలు చేయువాడు; ~*-till,* దుకాణములో వసూళ్ళను జ్ఞాపకముకొరకు లిపిబద్ధము చేయు యంత్రము, గల్లాపెట్టె.

check², v.t. & i. **1.** చదరంగములో ఎదుటి ఆటగాని రాజునకు ముప్పు రానున్నదని హెచ్చరించు. **2.** కదలికను హఠాత్తుగా ఆపు. **3.** (జాగిలములు) పసికట్టుట ఆగినప్పుడుగాని, దానిని ధ్రువపరచుకొనుటకు గాని వరుగును ఆపు. **4.** నిరోధించు, అడ్డుపడు, (అధికుని విషయమున) తప్పుపట్టు, మందలించు. **5.** (వివరణము, లెక్క, అంకెలు, ఉద్యోగులు) సరిగా ఉన్నది లేనిది పోల్చిగాని మరొకవిధముగ గాని పరీక్షించు, సరిచూచు.

check³, గడులుగల నమూనా; గడులు అల్లిన లేదా అద్దిన వస్త్రము. ~ED a.

check⁴, n. = CHEQUE.

checker. See CHEQUER¹,².

***checkers,** n. pl. సొగలాటవంటి ఒక ఆట.

checkmate, int. & n., & v.t. (also *mate,* now more usu. in chess but not in fig. sense) చదరంగములో ప్రతికక్షి రాజును కదులనీయకుండ చేయుట (చేసినట్లు ప్రకటించుట), ఆట కట్టించుట; (ఇతర వ్యవహారములలో కూడ) ప్రతికక్షిని ఓడించుట; (vb) ఓడించు, విఫలము చేయు.

Cheddar, n. ఒకరకము cheese.

chee-chee, n. (Anglo-Ind.) తమ ఆధిక్యము చూపుటకు చట్టకారులు (Eurasians) అనుకరించు ఇంగ్లీషు ఉచ్చారణ; చట్టకారి జాతి వ్యక్తి (Eurasian).

cheek, n., & v.t. దౌడ, బుగ్గ, చెంప, (~*-tooth,* దంతము, నములుటకు వాడు పల్లు; ~*-bone,* కంటిక్రింది ఎముక; ~ *by jowl,* దగ్గరగా, అన్యోన్యముగ, *to* one's *own* ~, ఇతరులతో పాలు పంచుకొననిది); నిర్లక్ష్యముగ మాటలాడుట (vb. నిర్లక్ష్యముగ మాటలాడు). ~Y² a., ~iLY² adv., ~iNESS n.; తిరస్కారపూర్వకమైన నిందు విశ్వాసము, సిగ్గుమాలిన మొండిధైర్యము (*have the* ~ *to,* మొండిధైర్యముతో); (ద్వారము మొ. వాని ప్రక్కకమ్మి); (pl.) పటకారువంటి కమ్మరివాని సాధనములో ప్రక్కన కలిసెడి భాగములు, అనేక యంత్రములలో పార్శ్వమున జంటలుగా కూర్చిన భాగములు.

cheep, v.i., & n. చిన్న పక్షికూతవలె కీచుమని ధ్వని (చేయుట); ~ER¹, అట్లు అరచు వేటపిట్ట.

cheer¹, n. మానసికస్థితి (*what* ~?, ఎట్లున్నావు?; *be of good* ~, ధైర్యముతో, విశ్వాసముతో నుండు); ఆహారము (*make good* ~, విందారగించు; *the fewer the better* ~, మనుష్యులు తక్కువగ నున్నచో తినుటకు సమృద్ధిగ లభించును); ప్రోత్సహించుటకుగాని, ప్రశంసించుటకుగాని వేయు కేక (*three* ~*s,* వ్యక్తిని, సంస్థ మొ. వానిని గౌరవించుటకు ముమ్మారుచేయు జయధ్వానము).

cheer², v.t. & i. ఓదార్చు, ఉల్లాసపరచు; ముఖ్యముగా కేకలతో ప్రోత్సహించు, పురికొలుపు; శ్లాఘించు (t. & i.), ఆనందముతో కేకలువేయు; ~ *up,* ఓదార్చు, ఊరట పొందు.

cheerful, a. సంతుష్టితోనుండు, ఉత్సాహముతో నుండు, ఆశతోనుండు; చైతన్యపూర్ణము, ఆహ్లాదకరము; అభ్యంతరములేకుండు, ఒప్పుదలతోనుండు. ~LY² adv., ~NESS n.

cheerless, a. కాంతిహీనము, ఉత్సాహరహితము, నీరసము, బాధాకరము. ~LY² adv., ~NESS n.

cheerly, adv. (naut.). హృదయపూర్వకముగ, దృఢసంకల్పముతో.

cheerly, a. ఉత్సాహపూరితము, సరసము, అనుకూలము. ~iLY² adv., ~iNESS n., || ~io (sl.) ప్రోత్సాహసూచకమైన కేక.

cheese¹, n. నీరు వడకట్టి తీసివేసి గట్టి పెరుగుతో చేయు జున్నువంటి ఆహారపదార్థము; *a* ~, పెంకుకట్టినట్టి ఈ ఆహార పదార్థపు

ఉండ లేదా రొట్టె; *green* ~, ఇంకను పూర్తిగా ఎండని ~; *Bread* & ~, సామాన్యమైన ఆహారము, జీవిక; CHALK & ~; ముఖ్యాంశములలో పోలికలేని; mallow చెట్టు పండు; skittles అను ఆటలో ఉపయోగించు బరువైన చదునైన కొయ్యబంతి; *damson, guava,* ~, cheese పరిమాణములో ఒత్తబడిన damson, guava పండ్ల నిలువ గుజ్జు; ~*-cloth,* పెరుగు వడకట్టు గుడ్డ; ~*-cutter,* cheese కోయుటకై వెడల్పైన వంగిన కత్తి; ~*-cake,* పెరుగు మొ. వానితో చేసిన వంటకము; ~*-hopper,* cheese-fly యొక్క క్రిమి; ~*monger,* cheese, వెన్న మొదలైనవి విక్రయించువాడు; ~*-paring,* లోభగుణముగల; లోభము, (pl.) పనికిరాని చిల్లర వస్తువులు; ~*-plate,* 5 లేదా 6 అంగుళముల వ్యాసముగల పళ్లెము, పెద్ద కోటి గుండీ; ~*-rennet,* పెరుపుకొరకు ఉకలు మొ. వానిని మోయు చతురస్రాకారపు సంచీ పేరు; ~*-scoop, -taster,* cheese ముక్కను కోసి తీయుట కుపయోగించు సాధనము; ~*-straws,* సన్నని పట్టీలుగా తరిగిన cheese మొ. వానితో తయారుచేసిన భక్ష్యపదార్థము.

cheese², n. (obs. sl.). *The* ~, సరియైన విషయము.

cheese³, v.t. (sl.). ~ *it,* ఆపుము, ఇచ్చివేయుము (only as imperat).

chees|y, a. cheese పోలికగల, cheese రుచిగల; (sl.) పటాటోపముతో కూడిన; ~INESS n.

cheetah, n. భారతదేశములో మచ్చికచేసి, జింకలను వేటాడుట నేర్పు చిరుతపులిజాతి జంతువు.

chef, n. వంటచేయువారిలో ముఖ్యుడు; పెద్ద వంటకాడు. [F]

chef-d'œuvre, n. ఒక ఉత్కృష్ట కళాఖండము, తన సర్వశ్రేష్ఠ కళాఖండము. [F]

cheil(o)-. = CHIL(O)-.

cheir(o)-. = CHIR(O)-.

cheiropteran, n., **cheiropterous,** a. పరపు చర్మముతో కూడిన చేతులను రెక్కలుగా వాడునట్టి తీదదము, గబ్బిలము, ఆ పక్షికి సంబంధించిన.

cheka, n. OGPU అను సంస్థ యొక్క పూర్వ నామము.

chela¹, n. రహస్యవాద బౌద్ధమతములో దీక్ష పొందుటకు అర్హత గడించుచున్న శిష్యుడు.

chel|a², n. పీతలు, తేళ్ళు మొదలైనవి దేనినైన పట్టుకొనుటకు వాడు డెక్క. ~ATE², ~IFORM, aa.

Chellean, a. (archaeol.). ఫ్రాన్సులోని Chelles దగ్గర లభించిన అవశేషములు సూచించు ప్రాత రాతియుగమునకు చెందిన.

Chelsea, n. లండనులో రచయితలు, చిత్రకారులు మొ. వారు వసించు ప్రాంతము; ~*bun,* ఎండు ద్రాక్షపండ్లు పొదిగి చుట్ట చుట్టిన ఒకరకపు రొట్టె; || ~ *pensioner,* వృద్ధులు, వికలాంగులైన సైనికుల కేర్పరచిన ~Royal Hospital అంతేవాసి; ~*ware,* 18 వ శతాబ్దములో ~వద్ద చేయబడుచుండిన పింగాణి వస్తువులు.

Cheltonian, a. & n. Cheltenham College సంబంధమైన, అందలి సభ్యుడు.

chemical, a. & n. రసాయనశాస్త్రసంబంధమైన, దాని ద్వారా చేయబడిన, దానికి చెందిన, ~ COMBINATION, యౌగికము; (usu. pl.) రాసాయనిక ప్రక్రియలో వాడెడి, రాసాయనిక ప్రక్రియ వలన లభించెడి; *heavy* ~*s,* పరిశ్రమలలోను, వ్యవసాయములోను భారీ ఎత్తున వాడు రసాయనములు (ఉత్పత్తి చేయబడిన రాసాయనములకే ఈ మాట వాడదగును). ~LY² adv., **chemicO-** comb. form.

chemin de fer, n. ఒకరకపు పేకాట. [F]

chemise, n. స్త్రీలు దుస్తుల క్రింద ధరించునట్టి ఒక ఉడుపు.

chemisette, n. chemise వంటి పై భాగము గల bodice; కంఠము దిగువగా ఉదుపు మీది ఖాళీని నింపుటకు కుట్టు లేసు లేదా మస్లిన్.

chemist, n. రసాయన శాస్త్రవేత్త; || ఔషధ విక్రేత.

chemistry, n. మూలపదార్థములు, యౌగికములు, సంయోగధర్మములు, భిన్నస్థితులలో పదార్థములు వర్తించు విధములు తెలుపు శాస్త్రము, *applied* or *practical* ~, ఈ విజ్ఞానమును ఉపయుక్తము చేయు కళ; *organic* ~, కర్బనరసాయన శాస్త్రము, సేంద్రియరసాయన శాస్త్రము; INORGANIC~, మూలక రసాయనికశాస్త్రము; (fig.) నిగూఢమయిన మార్పు లేదా ప్రక్రియ.

chemitype, n. రాసాయనిక ప్రక్రియ ద్వారా తయారుచేయు అచ్చు మూస; ఆ ప్రక్రియ.

chemotherapy, n. రసాయన సాహాయ్యమున రోగములను కుదుర్చు చికిత్సా విధానము.

chenille, n. దుస్తులు, కుర్చీలు మొ. వానిని అలంకరించుటకు వాడు మఖమల్ పట్టుత్రాడు.

cheque, *check, n. తన నిలువనుండి సూచింపబడిన మొత్తమును తెచ్చినవానికి గాని, పేరు వ్రాసిన వ్యక్తికి, అతడు కోరువారికి గాని ఇవ్వవలసినదిగా banker కు పంపు లిఖితపూర్వకమైన ఆదేశ పత్రము; BLANK¹ ~, ఇవ్వవలసిన మొత్తమును వ్రాయక ఇచ్చిన ~; CROSS²*ed* ~, నగదు ఇచ్చుటకు గాక ఖాతాలో జమచేయుటకే ఉద్దేశింపబడిన ~; ~*-book,* అట్టి ఆదేశపత్రములుండి ఖాతాదారు కివ్వబడు పుస్తకము.

chequer¹, checker, n. (Pl.) Inn గుర్తుగా ప్రదర్శింపబడు చదరంగపు బల్ల బొమ్మ; (often pl.) గడులతో గాని, ఒకదాని తరువాత మరయొకటి ఉండు రంగులతో గాని తయారు చేసిన నమూనా; **chequer-WISE** adv.; || *Chequers,* Bucks లో నున్న ప్రధాన మంత్రి అధికారిక గ్రామీణ నివాసగృహము.

chequer², checker, v.t. గడులతో, ముఖ్యముగా ఒక రంగు గడి తరువాత మరయొక రంగు గడి వచ్చునట్లు గుర్తించు, కలిగించు, అంతట సమానముగ ఉంచుటను పోగొట్టు, (often fig., esp. in pp. as *chequered lot, fortunes,* కలిమిలేములతో కూడిన స్థితి).

cherish, v.t. పెంచు, పోషించు, వెచ్చగా నుంచు; విలువ ఇచ్చు, తనదిగా భావించు, అంటిపట్టుకొను (ముఖ్యముగా ఆశలు, భావనలు మొ.).

cheroot, n. రెండు వైపుల తెరచియుండు పొగచుట్ట.

cherry, n. & a. ...టెంక గల చిన్న పండు; ఈ పండు కాయు చెట్టు (~*-tree*), దాని కలప (~*-wood*); *cornelian* ~, ఒకజాతి cherry పండు; *make two bites at a* ~, సంకోచపడు, చురుకుదనముతో పని చేయలేకుండు, లాంఛనప్రాయముగా నిలుచు; || ~*-bob,* కాడలు కలిసియున్న రెండు ~ పండ్లు; ~ *brandy,* ~ పండ్లు మాగబెట్టి చేసిన ముదురు ఎరుపు వన్నె మద్యము; ~*-pie,* తోటలలో పెంచు సూర్యకాంతపు చెట్టు; ~ *ripe,* వీధులలో పండ్లు అమ్ము వర్తకుడు వేయు కేక; (adj.) ఎర్రని (~*lips,* ఎర్రని పెదవులు); || ~*-breeches,* 11th Hussars అను సైనికదళము.

chersonese, n. ద్వీపకల్పము.

chert, n. చెకుముకి రాతివంటి ఒక శిలాస్ఫటికము.

cherub, n. దివ్యజీవి; క్రైస్తవ పురాణములలో నవవిధ దేవతాగణములో రెండవ గణమునకు చెంది జ్ఞానము వరముగా పొందిన దివ్యజీవి; (Art) రెక్కలు గల పసిబిడ్డ తల (చిత్రము); అందమైన, లేదా అమాయికమైన శిశువు. **cherubIC** a.

chervil, n. soup, salad వంటి ఆహారములలో ఉపయోగించు ఒకరకపు ఆకుకూర.

Cheshire, n. ~ *cheese*, Cheshire లో తయారైన cheese; ~ *cat*, ఎప్పుడు పండ్లికిలించుచుండు వ్యక్తి.

chess¹, n. చదరంగము (64 గడులున్న బల్లపై 32 పావులతో ఇద్దరు ఆడు ఆట).

chess², n. తాత్కాలికముగ నిర్మించు వంతెనపై పరచు చెక్కపలకలలో ఒకటి.

chessel, n. cheese తయారుచేయు మూస.

chest, n. **1.** గట్టిదైన పెద్దపెట్టె; నావికులు తమ వస్తువుల నుంచుకొను పెట్టె; *carpenter's* ~, వడ్రంగి పనిముట్ల పెట్టె; *medicine* ~, మందులపెట్టె, ఇట్లే ఇతర వస్తువులను ప్రత్యేకించి ఉంచు పెట్టె; ఒక సంస్థయొక్క ఖజానా పెట్టె (usu. fig. దానిలో ఉన్న సొమ్ము); ఏదైన ఒక పదార్థము, ముఖ్యముగా తేయాకు, నింపిన పెట్టె (కనుక నింపిన పదార్థమును బట్టి మారుచుండు తూకము); ~ *of drawers*, పడకగదిలో వస్త్రముల నుంచుకొనుట కుపయోగించు సొరుగులుగల బల్ల. **2.** రొమ్ము, వక్షము (*get* thing *off* one's ~, sl., మనస్సులోని సంగతి వెల్లడించి, గుండె బరువు దించుకొనుట). ~ED² a.; ~-*note*, -*voice*, మంద్రస్వరము; ~-*protector*, వక్షమునకు చలి తగులకుండ నుండుటకు ధరించు flannel మొదలైనవి; ~-*trouble*, శ్వాసకోశ సంబంధమైన రోగము, ముఖ్యముగా దీర్ఘవ్యాధి; ~Y² a. (colloq.), శ్వాసకోశ రోగము రాగల, ఆ రోగ లక్షణములున్న.

chesterfield, n. దుస్తులపైన వేసికొను ఒకరకపు కోటు, ఒకరకపు సోఫా.

chestnut, n. & a. ఒకజాతి చెట్టు (~-*tree*, *Spanish* ~, or *sweet* ~) లేదా తినుటకు పనికివచ్చెడు ఆ చెట్టుయొక్క పండు; =~-*wood*, ఆ చెట్టు కలప; = HORSE¹- ~, chestnut పండ్లను పోలిన పండ్లను కాయు ఒక జాతి చెట్టు; = CASTOR³, గుర్రపు పాదము వెనుక ఉండు గట్టి కణితివంటి భాగము; ప్రాతబడిపోయిన ముచ్చట, నవ్యత కోల్పోయిన వృత్తాంతము; ~-*colour*, పెంకురంగు; ఆ రంగు గుర్రము.

cheval-glass, n. చట్రములో ఊగు నిలువుటద్దము.

chevalier, n. శౌర్యసూచకముగా రాజులచే ఏర్పరచిన కొన్ని వర్గములకు చెందిన సభ్యుడు, French Legion of Honour సభ్యుడు; (hist.) *The C*~ or *C*~ *de St George*, English రాజపదవికి తాను వారసుడనని చెప్పుకొన్న James II కుమారుడు; *The Young C*~, ఆ విధముగ చెప్పుకొన్న James II మనుమడు; పూర్వము రాజుచే బిరుదము పొందిన French ఉన్నత కుటుంబములకు చెంది సైనిక శిక్షణ పొందుచున్న యువకుడు; ~ *of industry*, ~*d'industrie*, లావాదేవీలలో చోరవతో వంచించువాడు.

chevaux de frise, n. pl. యుద్ధకాలములో గుర్రపు దాడిని ఆపుటకు ప్రహరీచుట్టు కొయ్యలలో గుచ్చి నిలిపిన ఇనుప ఈటెలు, కంచెను రక్షించుటకు అట్లు గుచ్చినవి; మొక్కలపైన, కనురెప్పల చివళ్ళలోను రక్షణకై ఏర్పడిన రోమపంక్తి. [F]

chevet, n. ముఖ్యముగా church భవనములో, పార్శ్వమున పెద్ద గూడువలె ఉండు భాగము, అట్టి గూళ్ళ సముదాయము.

cheviot, n. & a. Northumberland లోని Cheviot కొండలమీది గొర్రెల ఉన్నితో చేసిన (బట్ట).

chevron, n. తలక్రిందు చేసిన V ఆకారముతో వంశముద్రలు చెక్కిన డాలు మొ. వానిపై చిత్రించిన రేఖ, కట్టడములలో అలంకరణమునకై అట్లు అమర్చిన వంచిన ఊచ (~-*moulding*, ఇట్టి రేఖల పరంపర కలది), సైనికుల అధికారదుస్తుల చేతులపై వారి హోదాను కాని; ఉద్యోగము చేయుచున్న కాలపరిమాణమును కాని సూచించుటకు అట్లు వేయు గుర్తు.

chevrotain, -tin, n. చిన్న కస్తూరి మృగము.

chevy, chi(v)vy, n., & v.t. & i. తరుము(ట), భయపడిన మృగమువలె పరుగెత్తు (n. & v.); prisoner's base అని రెండు పక్షములుగా చీలి పిల్లలు ఆడు ఆట.

chew, v.t, & i., & n. **1.** నమలు; (abs.) పొగాకు నమలు, ~ER¹ n., తలపోయు, చింతించు; ~ *the cud*, నెమరువేయు, (fig.) ధ్యానించు; ~ *the rag* or *the fat* (sl.), వెనుకటి కష్టమునే తిరిగిచెప్పు, గొణుగు; ~-*ing-gum*, కొన్ని చెట్లపాలతో, తియ్యదనమును, రుచిని ఇచ్చు వస్తువులను చేర్చి చాలసేపు నములుట కుపయోగించునట్లు చేసిన పదార్థము. **2.** n. నములుట; పొగాకుముద్ద.

Chianti, n. తీపి కలుపని, ఎర్రని, Italian ద్రాక్షసారాయి.

chiaroscuro, n. & a. వర్ణచిత్ర లేఖనములో చిత్రములో వెలుగు నీడలను సూచించు విధానము; ప్రకృతిలో వెలుగునీడల పరిణామములు; సాహిత్యము మొ. వానిలో వైవిధ్యమును సాధించు క్రమము; (adj.) ఈ విధానమునకు సంబంధించిన; సగము మాత్రమే వ్యక్తమైన.

chiasmus, n. మొదటి పదబంధములోని పదక్రమమును రెండవ పదబంధములో వ్యత్యస్తము చేయుట. **chiastIC** a.

chibol, n. (dial.). పచ్చని కాడతోకూడిన ఒకరకపు నీరుల్లి.

chibouk, -que, n. Turkey లో పొగ త్రాగుటకు వాడు పొడుగైన గొట్టము.

chic, n. & a. నేర్పు, ఫలోత్పాదకగుణము, ఠీవి, ఆధిక్యలక్షణము; (adj.) ఠీవియైన, సందర్భానుసారము దుస్తులు మొదలైనవి ధరించిన. [F]

chicane, v.t. & i., & n. కుయుక్తి ప్రయోగించు; (వ్యక్తిని) వంచనతో ఏదైన చేయునట్లుగాని, మానునట్లుగాని చేయు; (n.) కుయుక్తి; బ్రిడ్జి ఆటలో తురుపుముక్కలు లేకుండు.

chicanery n. కుయుక్తి, వంచన, కృత్రిమత్వము.

chichi, a. & n. అనావశ్యకమైన అలంకారముతోకూడిన (వస్తువు), ఆర్భాటము చేయునట్టి, లేదా ఆడంగి (వ్యక్తి).

chick¹, పొదుగుటకు ముందు, లేదా పొదగబడిన తరువాత, పక్షిపిల్ల; *the* ~*s*, ఒక కుటుంబములోని బిడ్డలు (so ~*abiddy*, బిడ్డనుగూర్చికాని, బిడ్డను సంబోధించుటకు గాని వాడు ముద్దుపేరు; ~-*weed*, చిన్న మొక్క.

chick², chik, n. (Anglo-Ind.). సన్నగా చీల్చిన వెదురుపుల్లలతో, పేనిన దారముతో అల్లిన పరదా.

chicken, n. చిన్న పక్షి, ముఖ్యముగా కోడిపిల్ల, దాని మాంసము; యువకుడు (ముఖ్యముగా *no* ~ అను నుడిలో); *Mother Carey's* ~, నలుపు, తెలుపు వన్నె ఈకలును, పొడవైన రెక్కలునుగల చిన్న

సముద్రపుపక్షి; *count* one's ~s *before they are hatched,* అమిశ్రమైన ఆశాభావముతో నుండు, తొందరపాటుతో వ్యవహరించు; ~-*breast(ed),* రొమ్ము నడుమనుండు ఎముక సరిగా అమరక ముందునకు పొడుచుకొని వచ్చియుండు; *~-*feed,* కోళ్ళ ఆహారము, (fig.) చౌకబారు వస్తువు; ~ *hazard,* ఒక రకపు పాచికల ఆట; ~- *heart(ed)* పిరికి, ~-*pox,* ముఖ్యముగా పిల్లలకు సోకు ఆట లమ్మ అను వ్యాధి.

chickling, n. పశువులకు ఆహారముగా వాడు చిక్కుడుజాతి మొక్క.

chick-pea, n. సెనగగింజ.

chicle, n. chewing-gum చేయుటకు ముఖ్యా ధారమైన సపోటాపాలు.

chicory, n. తిరిగి తినుటకు వీలైన ఆకులును, ఆహారముగా ఉపయోగపడు వేరును కలిగిన దగుటచే పెంచబడు నీలపురంగు పువ్వులు పూయు ఒక మొక్క; కాఫీతో చేర్చికాని, కాఫీకి బదులుగాగాని వాడుటకై పొడి చేసిన ఆ చెట్టువేరు.

chide, v.t. & i. ఆక్షేపించు, కోపపడు (esp. fig. జాగిలములు, తీవ్రమైన గాలి, మొ.వానిని గూర్చి); మందలించు, చివాట్లుపెట్టు.

chief¹, n. (Her.). డాలులో పై మూడవ భాగము; నాయకుడు, పాలకుడు; జాతి, వంశము, గణము మొదలైనవాని పెద్ద, అగ్రణి; ~ESS¹ n.; ఏదైన కార్యాలయ శాఖాధిపతి, ప్రధానోద్యోగి; *C~ of Staff,* సేనాధిపతి క్రింది ఉన్నతోద్యోగి; || *C ~ of the Imperial General Staff,* Army Council లోని ప్రధాన సైనికసభ్యుడు; *in-~,* అన్నిటిలో ఎక్కువగా, ముఖ్యముగా (అనేక కారణములవల్ల, వానిలో ముఖ్య ముగా ఈ కారణమువల్ల); *-in-~,* అత్యంత ప్రధానము (as *in Commander -in -~,* సర్వసేనాని). ~DOM, ~SHIP, nn., ~LESS a.

chief², a. & adv. హోదావల్ల ప్రథముడు (*C~ Justice,* etc.); ప్రాముఖ్యము, పలుకు బడి మొదలైనవానిలో ప్రథముడు; ప్రముఖ మైన, అగ్రగామియైన; (adv.) ముఖ్యముగా, ప్రధానముగా (*but ~* or *~est of all, forget not,* అన్నిటికంటె ముఖ్యముగా మరిచిపోకుము).

chiefly¹, a. అగ్రణికి యోగ్యమైన.

chiefly², adv. అన్నిటిని మించి; ప్రత్యేకముగ కాదుగాని అన్నిటికంటె ముఖ్యముగ.

chieftain, n. (poet.). సేనా నాయకుడు; దొంగలముఠా నాయకుడు; Highland వంశ మునకుగాని, అనాగరకమైన తెగకుగాని కులము పెద్ద. ~CY, ~ESS¹, ~RY, ~SHIP, nn.

chiff-chaff, n. శ్రావ్యముగా కూయు పక్షిజాతి.

chiffon n. (Usu. pl.) స్త్రీల దుస్తులమీది అలంకరణములు; (sing.) సన్నని బట్ట. [F]

chiffonier, n. కదుపుటకు వీలుగా చక్ర ములును, ఓరగా పై పలకయు గల చిన్న బీరువా.

chigger, n. = CHIGOE.

chignon, n. తలవెనుక ధరించు వెంట్రుకల చుట్ట.

chigoe, n. ఉష్ణదేశములందు చర్మములోనికి తొలుచుకొనిపోవు ఒక జాతి పురుగు.

Chihuahua, n. మొదట Mexico లో పుట్టి నట్టి చాల చిన్న జాతి కుక్క.

chilblain, n. చలిగాలివల్ల చేతులు, కాళ్ళు మొదలైనవానిపై లేచు గజ్జిపుండు.

child, n. శిశువు, బిడ్డ; బాలుడు లేదా బాలిక (*from a ~,* బాల్యమునుండి); కుర్రతనము పోని వ్యక్తి; (sl.) *this ~,* నేను; *of* తోనో, *my* తోనో చేరినప్పుడు, కుమారుడు లేదా కుమార్తె, సంతానము; వంశీయుడు, అను యాయి, lit. or fig. (*~ of God,* దేవుని బిడ్డ, *~of the devil,* సైతాను బిడ్డ; *~ren of Izaak Walton,* గాలముతో చేపలు పట్టు వారు); ఫలము; (in arch. form *childe*) ఉత్తమవంశసంజాతుడైన యువకుడు; *with ~,* గర్భవతిగా(ఉండు); *~'s-play,* సులభ మైన పని, BURN*t ~ dreads fire,* చేతులు కాలిన శిశువు నిప్పునకు భయపడును, ఒక పని వలన అప్రియము జరిగినప్పుడు తిరిగి ఆ పని చేయుటకు వెనుకాడుదురని సూచించు నుడి; *~bed, ~birth,* ప్రసవము, కాన్పు; *~ wife,* లేబ్రాయపు భార్య. ~LESS a., ~lessNESS n.

Childermas, December 28 వ తేదీన వచ్చు Festival of Holy Innocents అను క్రైస్త వుల పండుగ.

childhood, n. బాల్యము; జననమునుండి యుక్తవయస్సు వచ్చువరకు గల కాలము; *second ~,* వార్ధకమున వచ్చు చిత్తచాంచ ల్యము.

childish, a. బాలునకు సంబంధించిన, బాలునకు తగిన; కుర్రతనపు, ఎదిగిన వ్యక్తికి అనుచిత మైన. ~LY² adv., ~NESS n.

childlike, a. శిశుసహజమైన అమాయకత్వము, నిష్కపటత మొదలైన మంచి గుణములు గల.

childly, a. & adv. (poet.). శిశువు వలె.

chile, *chili. Var. of CHILLI.

chiliad, n. ఒక వేయి; ఒక వేయి సంవత్సర ములు.

chiliasm, chiliast, nn. క్రీస్తు ఈ భూమిపై ఒక వేయి సంవత్సరముల కాలము పరిపా లించునను మతసిద్ధాంతము, ఆ సిద్ధాంతముపట్ల విశ్వాసము, అట్టి విశ్వాసము గల వ్యక్తి. chiliastIC a.

chill¹, n. చలి, శైత్యము, శరీరము చల్ల బడుట, జ్వరములో వచ్చు వణకు (*catch a ~,* చలి వలన వణకుపుట్టు; అట్లే శరీరములో ఏదైన భాగమునకు శైత్యహతి, *liver-~,* కాలేయమునకు కలిగిన శైత్యము); గాలి, నీరు మొదలైనవానిలో సుఖకరము కాని చల్లదనము (*take ~ off water* or *claret* కొంచెము వెచ్చచేయు); నిరుత్సాహము కలి గించునట్టిది (*cast a ~ over,* (ఒక వ్యక్తి, సందర్భము మొదలైనవానిని) నిరుత్సాహ పరచు); ముభావము, ఉదాసీనత.

chill², a జిల్లుమనెడి; చలి అనుభవించు; సాను భూతి లేని, ఉద్వేగము లేని, గూఢమైన.

chill³, v.t. & i. చల్లబరచు, చల్లబడు; మొద్దువారు, చలితో మొద్దువారునట్లు చేయు; నిరుత్సాహపరచు; (కరిగిన ఇనుమును) చల్లా రిన ఇనుమునకు తాకించి గట్టిబరచు; (colloq.) వెచ్చబట్టి (ద్రవపు) చల్లదనము తొలగించు; *~ed beef* = etc., తక్కువ ఉష్ణోగ్రత గల హిమపేటికలో నిలువ యుంచిన ఎద్దు మాంసము మొదలైనవి.

chilli, -y, n. ఎండు మిరపకాయ.

chilly¹, a. చల్లగానుండు; చలి ననుభవించు; చలికి తట్టుకొనలేకుండు; కలుపుగోలుతనము లేని, ఉదాసీన ప్రవృత్తి గల.

chilly², adv. (rare). మిక్కిలి శీతలముగా, ముభావముగా (lit. & fig.)

chil(o)-, cheil(o)-, comb. form of Gk *kheilos,* పెదవి.

|| **Chiltern Hundreds,** n. pl. *Apply for, accept, the ~,* ఇంగ్లండులోని House of Commons సభ సభ్యత్వమునకు రాజీ నామా నిచ్చు.

chime[1], n. శ్రుతి కూర్చిన గంటల సమూహము; ఆ గంటలనుండి వెలువడు స్వరపరంపర; శ్రుతిసుభగత్వము, శ్రావ్యము, లయ, ఒకే శ్రుతిలో వినుగు కలుగునట్లు ధ్వనించుట; అనుగుణ్యము, పొందిక.

chime[2], v.i. & t. (గంట) వాయించు; (వ్యక్తిని గూర్చి, లేదా గంటలను గూర్చి) మ్రోగు; ధ్వనితో (రోజులో ఎన్నవ గంటయైనదో) సూచించు; గంటల మ్రోత ద్వారా (ఒక చోటికి) పిలుచు; యాంత్రికముగా తిరిగితిరిగి పలుకు; శ్రుతికలియు, శ్రుతికలుపు; అనుగుణముగ నుండు: కలియు, ఏకీభావమును ఉత్సాహముతో వ్యక్తము చేయు.

chime[3], **chimb**, n. సారాయిపీపాకు చివళ్ళలో పొడుచుకొని వచ్చిన అంచు.

chimera, -aera, n. **1.** సింహపు తల, మేక దేహము, పాముతోక కలిగిన కల్పితమృగము. **2.** భూతము; సంకరలక్షణములు గల వస్తువు; విచిత్ర కల్పన. **chimeriCAL** a., **chimericalLY**[2] adv.

chimere, n. Bishop అను క్రైస్తవమతాధికారి ధరించు అంగీ.

chimney, n. పొగగొట్టము, మంట, కొలిమి, engine మొదలైన వానినుండి పొగగాని, ఆవిరిగాని పోవుటకు అమర్చిన గొట్టము; (also ~ *-stalk, -top*), భవనపు కప్పుమీద బయటకు కనిపించు పొగగొట్టపు భాగము; దీపపు గాజుచిమ్నీ; ప్రకృతి సహజమైన రంధ్రము, ముఖ్యముగ అగ్నిపర్వతపు శిఖరాగ్రమున నుండునది; (Mountaineering) కొండకొనను ఎక్కుటకు వీలిచ్చు ఇరుకైన చీలిక; ~*-corner*, పూర్వకాలపు నిప్పుగూడు లోపలి వెచ్చని పలక; ~*-jack*, పొగగొట్టముమీద గుండ్రముగా తిరుగునట్లు మర్చిన మూత; ~*-piece* =MANTEL, ~*-pot*, పొగగొట్టపు కొనకు చేర్చిన మట్టి లేదా లోహపుగొట్టము(|| ~*-pot hat*, పొడుగుగా నుండు పట్టుటోపీ); ~*-stack*, పొగగొట్టముల సముదాయము; || ~*-stalk*, see above, also = పొడుగుగానున్న factory పొగగొట్టము; || ~*-swallow*, ఒకజాతి పక్షి; ~*-sweep*, పొగగొట్టములనుతుడిచి శుభ్రము చేయువాడు; ~*-sweeper*; = ~*-sweep*, also = పొగగొట్టములను తుడుచుటకుపయోగించెడి సంధించిన కుంచె.

chimpanzee, n. మనుష్యుని పోలిన Africa దేశపు వానరము.

chin, n. గడ్డము; *up to the* ~, ~*-deep*, లోతుగా మునిగినట్లు. ~nED a.

China, a , **china** n. & a. **1.** (C~), చైనా నుండి (C~ *crape*, C~ ASTER, etc.; China దేశమునుండి వచ్చిన వస్త్రము, పువ్వు మొదలైనవి; C~ *orange*, China లో ఉద్భవించిన సామాన్యజాతి నారింజ; *Chinaman*, China దేశీయునిగూర్చి చులకనచేయుటకు వాడు పేరు; *China-town*, ఒక పట్టణములో, ముఖ్యముగా రేవుపట్టణములో, China దేశస్థులు వసించు పేట). **2.** (C~). పింగాణి(తో చేయబడిన); ~MANIA(C) nn. పింగాణి వస్తువులను ప్రోగుచేయుటయందాసక్తి (కలవాడు); ~*-closet*, పింగాణి సామగ్రిని ఉంచుటకు, ప్రదర్శించుటకు వాడు బీరువా; ~*-clay*, పింగాణి మన్ను; ~*man*, (Cricket) ఎడమచేతి వాటముగల bowler కుడిచేతి వాటముగల batsman కు బంతివిసరు పద్ధతి.

chinchilla, n. దక్షిణ అమెరికాలోని చిన్న ఎలుకజాతి జంతువు; దాని మెత్తని బూడిద వన్నె ఉన్ని.

||**chin-chin**, int. అభివందనమునకు, వీడ్కోలునకు వాడు మాట (Anglo-Chin.; also as n. & vb.).

|| **chine**[1], n. రెండు కొండల నడుమ సన్నగను, లోతుగను ఉండు చీలిక (ఇప్పుడు Isle of Wight లోను, Hampshire లోను మాత్రమే వాడుకలో నున్నది.).

chine[2], n. వెన్నెముక; జంతువుయొక్క వెన్నెముక లేదా దాని భాగము; గట్టు, ఎక్కుటకు వాడు నిడుపైన కొండ గట్టు.

Chinee, n. (sl.). Chinese, చైనాదేశ సంబంధమైన; *the heathen* ~, చైనా దేశములోని సామాన్య మానవుడు.

Chinese, a. & n. చైనాదేశపు (పౌరుడు, భాష); ~ *lantern*, ఉత్సవములలో వెలిగించునట్టి, మడచుటకు వీలైన కాగితపు దీపము; ~ *white*, ఒక రంగు, zinc యొక్క white oxide.

chink[1], n. పగులు, బీట, తలుపుసందు.

chink[2], n. & v.i. & t. **1.** నాణెములు, గాజుపాత్రలు మొదలగునవి ఒకదానితొకటి కొట్టుకొనినప్పుడు వినవచ్చు ధ్వనివంటి ధ్వని; (sl.) రొక్కము. **2.** vb. ఈ ధ్వనిచేయు; (నాణెములు మొ. వానితో) ఈ ధ్వని చేల్లించు.

Chink[3], n. (sl.). చైనాదేశస్థుడు.

Chino-, comb. form of *China*, = SINO-.

chinook, n. Rocky పర్వతములపై వీచు నులివెచ్చని పొడిగాలి.

chintz, n. & a. రంగు వెలియకుండ కొంతభాగము రంగులు అద్ది, మెరుపుపెట్టిన ఒక రకము నూలుగుడ్డ(కు సంబంధించిన).

chip[1], n. పెచ్చు, పేడు; బంగాళదుంపలు, పండ్లు మొదలైనవాని పలుచగా తరిగిన ముక్క; (pl., colloq.) వేయించిన బంగాళదుంప ముక్కలు (*fish & ~s*, వేగిన చేప ముక్కలు, బంగాళదుంప ముక్కలు కలిపి వడ్డించు ఆహారము); టోపీలు మొదలైనవి చేయుటకు సన్నగా చీల్చిన వెదురుబద్ద (~ *bonnet*, అట్టి బద్దలతో చేసిన టోపీ, ~ *basket*, అట్టి బద్దలతో అల్లిన బుట్ట); *dry as a* ~, రుచిలేని, ఆసక్తి కలిగించని; ~ *of*, (ఫలాన) వంశమునకు చెందిన, esp. ~ *of old block*, తండ్రినిపోలిన కొడుకు; పింగాణి మొదలైన వానిలో పెచ్చు విరిగిపోయిన భాగము; (sl.) ఆటలలో పందెము కాయునప్పుడు డబ్బు బదులు లెక్కతెలియుటకు వాడు (గుండ్రని) లోహపుముక్క, నాణెము; *have a ~ on* one's *shoulder*, తొందరగా కోపమువచ్చు స్వభావముగల; ~*-shot*(Golf), బంతిని కొట్టుటలో ఒకపద్ధతి.

chip[2], v.t. & i. పై భాగమునగాని, చివళ్ళలోగాని కప్పులు, సానలు మొ. వానిని (చెక్కను) కోయు; (రాతిని) పగులగొట్టు; ఆవిధముగ మలచు; (ముక్క మొదలైనవానిని) ఒకదానినుండి కోయు, లేదా విరుచు; అంచువద్ద విరుగుట కవకాశమున్న; (శాసనమును) చెక్కు; ((కోడి)గుడ్డు మీది పై పెంకును) పగులగొట్టు; (colloq.) (ఒక వ్యక్తిని) గేలిచేయు; (colloq.) ~ *in*, అడ్డు వచ్చు.

chip[3], n. & v.t. కుస్తీలో ఒడుపు; (vb) బోల్తాకొట్టించు.

chipmuck,-muk, n. ఉత్తర అమెరికాలోని ఒక జాతి ఉడుత.

Chippendale, n. మన్నిక, నాజూకుగల ఒక furniture రీతి.

chippy, a. (sl.). శుష్కమైన, ఆసక్తి కలిగించని; తప్పత్రాగుట మొదలైన కారణముల వల్ల నోరారుచుకొనిపోయి, కడుపులో తెములుచుండు: చిరాకుపడు. ~INESS, n.

Chips, n. (naut. sl.). ఓడ వడ్రంగి.

chir(o)-, cheir(o)-, comb. form of Gk

kheir, చేయి, as chiroGRAPHY, దస్తూరి, cheiroMANCY, హస్తసాముద్రికము.

chirograph, n. లాంఛనముగా వ్రాసిన, లేదా సంతకము చేసిన వివిధపత్రముల పత్రము.

chiropodist, chiropody, nn. పాదములకు, కాలివ్రేళ్ళ గోళ్ళకు వచ్చు రోగములకు చికిత్స (చేయు వైద్యుడు).

chiropract|ic, n. వెన్నెముక మర్దనముద్వారా రోగములను నయముచేయు విధానము; ~OR n., అట్టి చికిత్సచేయు వైద్యుడు.

chirp, v.i., & t. & n. పిచ్చుకవలె కిచకిచ లాడు, పిచ్చుక చేయు ధ్వని, ఆ విధముగా (పాట)పాడు, (ఆనందమును) వ్యక్తము చేయు; ఉల్లాసముగ మాటలాడు; నీరసముగ మాటలాడు.

chirp|y, a. చురుకైన, ఉల్లాసకరమైన. ~INESS n.

chirr, v.i., & n. మిడుతచేయు సుదీర్ఘమైన కంపనముతోకూడిన ధ్వని, అట్టి ధ్వని చేయు.

chirrup, v.i., & n. పిచ్చుకల కిచకిచ ధ్వనుల వంటి ధ్వనుల పరంపర (చేయు); (పసిపాప మొదలైన వానిని) లాలించుటకు అనుకరణ ముగా ధ్వని (చేయు).

chisel, n., & v.t. ఉలి (తో చెక్కు), (*cold* ~, చల్లారిన ఇనుమును కత్తిరించుటకు వాడునట్టి పూర్తిగా ఇనుముతోనో, ఉక్కుతోనో చేయబడిన ఉలి; ~*led features*, etc., శిల్పము చెక్కినట్లున్న రూపరేఖలు మొదలైనవి; *the* ~, sculptor's ~, శిల్పము, శిల్పకళ; (sl.) వంచించు, (ఒకరిపట్ల) అన్యాయముగ వ్యవహరించుట.

chit¹, n. పసిబిడ్డ; పడుచు, చిన్న, లేదా సన్నగా నున్న స్త్రీ (చులకనచేయుటకు అను పలుకుబడి, ముఖ్యముగా ~ *of a girl*).

chit², **chitty**, n. (orig. Anglo-Ind.). చీటీ, వ్రాసిన కాగితము, ముఖ్యముగా నౌకరుకిచ్చు యోగ్యతాపత్రము; పానీయము మొ. వానికి చెల్లించవలసిన మొత్తము వ్రాసిన కాగితము; ~-*system*, రొక్కమునకు మారుగా చీట్లుఇచ్చు పద్ధతి.

chital, n. భారతదేశానికి చెందిన మచ్చల జింక.

chit-chat, n. కాలక్షేపమునకు చేయు సంభాషణ; దానికి తగిన విషయములు, పనిలేని మాటలు.

chitin, n. కుమ్మరిపురుగు మొ. వాని దేహముపై పెంకువలె గట్టిగనుండు కొమ్ము వంటి పదార్థము. ~OUS a.

chittack, n. ounce తో సరితూగు Indian తూకము, చటాకు.

chitterling, n. (usu. pl). ఆహారముగ వండబడునట్టి జంతువుల చిన్న ప్రేవులు.

chitty. See CHIT².

chivalrous, (poet. etc.) **chivalric** (*also*-al-), (see foll.), a. వీరయుగ సంబంధమైన; ఆదర్శ వీర సంబంధమైన, ఆ వీరుని పోలిన, ధీరోదాత్తమైన, వీరోచితమైన, గౌరవనీయమైన, మర్యాదగల, స్వలాభాపేక్షలేని; వివరీత సాహసప్రయత్నములు చేయు. **chivalrous-LY²** adv.

chivalry, n. అశ్వికదళము, (arch.); వీరపురుషులు; అట్టి వీరుని నైపుణ్యము (arch.); ధార్మిక, నైతిక, సాంఘిక నియమావళి కలిగి మధ్యయుగమునకు చెందిన వీరపురుషుల వ్యవస్థ; ధర్మవీరుని లక్షణములు; స్త్రీలకు సహాయము చేయుట యందాసక్తి; దుర్బల రక్షణమునందు పట్టుదల కలిగియుండుట; *flower of* ~, ఆదర్శవీరుడు, జాతి సైన్యములో విశిష్టశాఖ.

chive, cive, n. నీరుల్లి జాతి మొక్క.

chiv(v)y. See CHEVY.

chlor-¹,². = CHLORO-¹,², used before vowel.

chloral, n. ~ *hydrate* or ~, నిద్రను, మత్తును కలిగించు పదార్థము. ~ISM(5) n., ~IZE(5) v.t.

chloride, n. (Chem.) chlorine తో కూడిన యౌగికము; (pop.) ~ *of lime, soda, potash* వంటి తెలుపుచేయు పదార్థము, విరంజకము.

chlorin|ate, v.t. chlorine తో (పైన పదార్థమును) నింపు; ~ATION n., కొన్ని ఖనిజముల నుండి బంగారమును వేరుచేయుటకు chlorine తో జరుపు ప్రక్రియ.

chlorine, n. (chem.). లోహముకాని ఒక మూలపదార్థము, దుర్వాసనతోకూడిన పీతవర్ణముతోడి మూలపదార్థమైన ఒకవాయువు.

chloro-¹, **chlor-**, comb. form in bot. & mineral terms of Gk *khloros*, ఆకుపచ్చని.

chloro-², **chlor-**, comb. form in chem. terms of CHLORINE, etc.chlorATE¹ (3) n., chlorIC(²), chlorOUS (chem.) aa.

chlorodyne, n. మత్తుకలిగించి, నొప్పి తెలియనీయని సువిదితమైన మందు.

chloroform, n., & v.t. **1.** మత్తుమందు, రంగులేని పలుచని ద్రవము, దీని ఆవిరి పీల్చినచో స్పృహపోవును. **2.** (వ్యక్తికి) chloroform ఇచ్చు, దీనిద్వారా స్పృహ పోవునట్లుచేయు; ~IST(1) n., (వస్తువును) ఈ ద్రవములో నానబెట్టు.

chloromycetin, n కొన్ని వ్యాధులకు, ముఖ్యముగా typhus వ్యాధికి వాడు రోగక్రిమి సంహారక ఔషధము.

chlorophyll, n. మొక్కలలోని ఆకుపచ్చని రంగుగల భాగములలోనుండు వర్ణద్రవ్యము.

chlor|osis, n. (Hist.) లేత్రాయపు స్త్రీలకు రక్తహీనతవల్ల ఆకుపచ్చని ఛాయ కలిగించు రోగము; (Bot.) మొక్కలలోని ఆకుపచ్చని భాగములు పోషణలోపమువల్ల పాలిపోవుట. లేదా దళములు మొదలైనవి పచ్చగా మారుట మొదలైనవి. ~OTIC a.

chock¹, n. కొయ్యతుండు, పన్నీ; పీపా, చక్రము మొదలగునవి కదలకుండ ఆపు కొయ్యతోచేసిన సాధనము, ఓడమీద ముఖ్యముగా, పై భాగమున పడవ మొ. వానిని కదలకుండ నిలిపియుంచునది; (త్రిప్పుట; earlier form of) CHUCK⁴.

chock², v.t., & adv. కొయ్యతుండ్లతో బిగించు; (పడవను), కొయ్యతుండ్లపైనుంచు; ~ *up*, గట్టిగా కదలనీయకుండ బిగించు, (గది మొ. వానిలో సామాను మొ.వానితో) కదలుటకు వీలులేకుండ నింపు; (adv.) ఒత్తుగా, బిగియునట్లుగా, కదలనీయకుండ ఉంచు; ~-*a-block*, క్రిక్కిరిసిన, ఒత్తుగా నింపిన, chock-full *of* (orig. naut. పలుపులతో సందులేకుండ కట్టిన రెండు దుంగలు); ~-*full*, పూర్తిగా నింపిన.

chocolate, n. & a. కోకోగింజల పాకముతో చేసిన బిళ్ళ; దీనిని వేడిపాలలోగాని, నీటిలోగాని కలిపి చేసిన పానీయము; ముదురు గోధుమరంగు (n. & a.); ~-*cream*, లోపల తియ్యని పాకమునుంచి chocolate తో తయారుచేసిన మిఠాయి.

Choctaw, n. **1.** ఇప్పుడు Oklahoma రాష్ట్రములో నివసించుచున్న North - American Indian జాతి (వ్యక్తి). **2.** (*c*~; skating). కాలిక్రింద ఇనుప సాధనమును పట్టుకొని జారిన మంచుపై జారు క్రీడలో, అంచునుండి అంచునకు రెండవ కాలిమీద వ్యతిరేకదిశగా వేయు అడుగు.

choice¹, n. ఎన్నికచేయుట,ఏరుకొనుట, (*make*

~ *of,* ఏరుకొను; *take* one's ~, ఉన్న అవ కాశములలో ఒకదాని నెంచుకొను; *the girl of* one's ~, కోరి వరించిన పిల్ల; *for* ~, ఏరుకొనవలసి వచ్చినప్పుడు, అభిమతమునను సరించి ఎన్నికచేయు; ఎంచుకొను శక్తి, అధికారము, జ్ఞానము (*at* ~, ఇష్టానుసారము; *have* one's ~, కోరి తీసుకొనగలుగు; *have no* ~, ప్రత్యామ్నాయము లేకుండు, ఏదియైనను సమ్మతమను; *Hobson's* ~, ఇచ్చినది స్వీకరించుటయో, నిరాకరించుటయో తప్ప గత్యంతరము లేకుండుట); శ్రేష్ఠము, అత్యుత్తమము; ఎన్నుకొనుటకు వీలిచ్చు బహువిధ సముదాయము; ఎన్నుకొనిన వస్తువు లేదా వ్యక్తి; ప్రత్యామ్నాయము; (*have no* ~ *but,* ఇదితప్ప ప్రత్యామ్నాయము లేకుండు).

choice², a. జాగ్రత్తగా ఏరిన మేలిరకపు, అత్యుత్తమమైన; శ్రద్ధతో ఎన్నికచేసిన, సముచితమైన. ~LY² adv., ~NESS n.

choir, quire(arch.), n., & v.t. & i. **1.** church ఆరాధనలో పాల్గొను గాయకబృందము; cathedral, minister, church వంటి క్రైస్తవాలయములలో chancel అను గర్భగుడి వంటి భాగము; గాయకసంఘము (పక్షులు, దేవదూతలు మొ. వానికి సంబంధించి కూడ); నర్తకబృందము; ~*-organ,* church గానములో వాడు వాద్యములోని మూడు భాగములలో ఇంపైన ధ్వనులుకలిగించు భాగము; ~ *school,* గాయకబృందములోని బాలుర కొరకును, ఇతర విద్యార్థుల కొరకును cathedral కాని, church కాని నడుపు పాఠశాల. **2.** vb. సామూహికముగా పాడు.

choke¹, v.t. & i., & n. ఊపిరి ఆడకుండ చేయు, గొంతునులిమి తాత్కాలికముగాగాని, శాశ్వతముగాగాని ఊపిరి ఆడనీయకుండ చేయు, స్తంభింపజేయు, (నీరు, పొగ మొ. వానిని గూర్చి) శ్వాస తీయుటకు వీలు కాని; (fig., భావోద్వేగమును గూర్చి) చైతన్యములేకుండచేయు (~ *pear,* భరింపరాని సంగతి, మందలింపు, మొ.); తాత్కాలికముగ ఊపిరి ఆడకపోవు, కోపము మొ. వానివలన మాటలాడ లేకపోవు, (n., అట్టి స్థితి); (మొక్క, మంట, మొ. వానిని) వెలుగు, గాలి మొదలైనవి నిరోధించి అణచివేయు, ఆర్పివేయు, చంపు; (భావములను) అణచివేయు (గొట్టములో కొంతభాగము నొక్కి) కొంతగాని, పూర్తిగాగాని అడ్డగించు; as n., అట్లు నొక్కియుంచిన భాగము, ~*-bore,* తుపాకి గొట్టములో మూతిదువైపు సన్నగ నుండు భాగము; ఇసుక, రాళ్ళు మొదలైనవి కల ప్రవాహమునుగూర్చి, (*stones* ~, or ~ *up channel, channel* ~*s,* రాళ్ళు ప్రవాహమును అడ్డగించు); క్రిక్కిరియునట్లు చేయు; ~ *down,* ప్రయాసతో (ఆహారమును) మింగు, (భావోద్వేగమును) దాచు; ~*off,* (వ్యక్తి) ప్రయత్నమును విరమించునట్లుచేయు; ~*-damp,* గనులు, బావులు, మొ. వానిలోని బొగ్గుపులుసు గాలి; *choking coil* (Electr.), (also ~) విక్షల్పముగ జరుగు విద్యుత్ప్రసారమును చొరనీయకుండ ఆపుటకుగాని, దాని గమనమును మార్చుటకుగాని ఉపయోగించు చుట్ట.

choke², n. artichoke అను మొక్కలోని నడిమి భాగము.

choker, n. కృదర్థములలో క్రైస్తవమతాధికారులు, ఇతరులు ధరించు నిటారుగానుండు collar.

chokra, n. (Anglo-Ind.). పిల్లవాడు (ముఖ్యముగా ఇంటి పనులు చేయుటకు పెట్టుకొన్న పనిపిల్లవాడు).

||**choky,** n. (orig. Anglo-Ind., sl.). చెరసాల, ఖైదు.

chol(e)-, comb. form in med. & chem. wds repr. Gk *khole*, పిత్తము.

choler, n. (Hist.) శరీరములోని నాలుగు ప్రధాన ద్రవములలో ఒకటి; పిత్తము; (poet. & arch.) కోపము, చిరాకు.

cholera, n. (Also *English, bilious, summer,* ~, or in L ~*nostras* = మన దేశమునకు చెందిన ~) వేసవిలోను, ఆకు రాలు కాలములోను వచ్చు వాంతులు, విరేచనములు కలిగించు పిత్తసంబంధమైన రోగము; (also *Asian, epidemic, malignant,* ~), పిత్త సంబంధము కానిదై తరుచుగ చావుకు కారణమైనట్టి భారతదేశమునకు స్థానికమును, Europe లో అంటువ్యాధిగను ప్రబలు రోగము; *chicken* ~, కోళ్ళకు సోకు అంటువ్యాధి. ~*-belt,* ఈ రోగము రాకుండ ఉండుటకు నడుమునకు బిగించు flannel లేదా silk పటకా. **cholera**IC a.

choleric, a. చిరాకుపడు, కోపముతోనున్న.

cholerine, n. వేసవికాలములోవచ్చు cholera; Asian cholera వ్యాపించి యుండగనే వ్యాపించు నీటి విరేచనముల రోగము.

choliamb, n. = SCAZON. ~IC a.

chondri-, -o-, comb. form of Gk *khondros,* in Med. & Physiol. = cartilage-, మృదులాస్థి-.

choose, v.t. & i. ఎక్కువ సంఖ్యలో ఉన్న వానిలో ఏరుకొను; (Theol., esp. in p.p.) రక్షణ పొందుటకు ఎన్నుకొనబడిన (*the chosen, people, race,* యూదులు); (ఒక పని కాక మరి ఒక పని చేయుటకు) నిశ్చయించు; చేయుట భావ్యమని ఎంచు, చేయవలెనని దృఢనిశ్చయముతో నుండు; కొన్నిటిలో ఒకదానిని ఎన్నిక చేయు; *cannot* ~ *but,* ఎంచుకొనితీరవలసి వచ్చు (arch.); (with compl.) (ఒక పదవికి) ఎన్నుకొను (*was chosen king,* రాజుగా ఎన్నబడెను); *pick* & ~, జాగ్రత్తగా ఏరుకొను, సులభముగా మెచ్చకుండు; *nothing* etc. *to* ~ *between them,* దాదాపుగా ఒకరకముగనే ఉండు వస్తువులను గూర్చి అను నుడి. **choos**ER¹ n., **choos(e)**Y² a., (colloq.) సులభముగా మెచ్చని.

chop¹, v.t. & i. ఒకదెబ్బతో, సాధారణముగా గొడ్డలితో, నరకు (~ *up,* చిన్న ముక్కలుగా నరుకు, తరుగు often ~ *off, away, down*); (ఒకదానిపై) అట్టి దెబ్బ వేయు; ఒకదానిగుండా అట్టి దెబ్బలతో దారి చేసికొనిపోవు; సన్నగా తరుగు (esp. in p.p.); (fig.) (మాటలు మొ.వానిని) చిన్నగాగాని ప్రత్యేక భాగములుగాగాని ఛేదించు; ~ *in* (colloq.), సంభాషణలో అడ్డువచ్చు; ~ *back,* తన గమనమును హఠాత్తుగా వెనుకకు మరలు, ఎదురుగెత్తు; (of strata, పొరలను గూర్చి) ~*up, out,* ఉపరిభాగమునకు వచ్చు.

chop², n. గొడ్డలి మొ. వానితో తెగునట్లు వేయు ప్రేటు; దట్టముగ కోయబడి సాధారణముగ ఎముకతోనుండు మాంసఖండము ముఖ్యముగా మేక లేదా పంది మాంసము (~*-house,* చౌకధరల భోజనశాల); ఎదురు గాలి వలన కలిగిన నీటి ఉపరిభాగము. ~**py¹** a.

chop³. See CHAP².

chop⁴, v.t. & i., & n. ~ & *change* (emphatic for *change,* usu. intr.), చలించు, అస్థిరముగ నుండు, (n., ~*s & changes,* మార్పులు); ~ *round, about,* (ముఖ్యముగా గాలిని గూర్చి) హఠాత్తుగా గమనపు దిశ మార్చు; ~ *logic,* వితండ

వాడము (చేయు). ~py[2] a.

||**chop**[5], n. (India, China, ముద్రికతో వేసిన ముద్ర, అనుమతి, ప్రయాణానుమతి పత్రము, అనుమతిపత్రము; (China) వ్యాపారపు గుర్తు, ఒక గుర్తు గల వస్తువులు; Anglo-Ind. & colloq.) *first* ~, మొదటి తరగతి, *second* ~, రెండవ తరగతి.

chop-chop, adv. & int. (pidgin Eng.). తొందర, తొందరగా.

chopper, n. నరకు వ్యక్తి; పిడి కురుచగనుండు పెద్ద గొడ్డలి; కసాయివాని కత్తి.

chopstick, n. దంతము మొ. వానితో చేయబడి China దేశస్థులు ఆహారమును నోటనుంచుకొనుటకు గరిటెకు మారుగా వాడు రెండు పుడకలలో ఒకటి.

chop-suey, n. కొంచెము ఉడుకబెట్టిన, లేదా వేయించిన మాంసము, నువ్వులనూనె అన్నము, ఉల్లిగడ్డలు మున్నగువానితో వండి (Chinese భోజనశాలలో) లభించు ఒక వంటకము.

choral[1], a. choir కు సంబంధించిన, choir చే పాడబడిన;(~ *service,* choir పాడు ప్రార్థన గీతములతో కూడిన ఆరాధన; *full* ~ *service,* వానితోపాటు మరికొన్ని రకముల గీతములు కూడిన ఆరాధన); సామూహిక గానమునకు చెందిన, దానితోకూడిన. ~LY[2] adv.

choral(e)[2], n. సామూహికముగ, మొదట German reformed church లో పాడబడుచుండిన సరళస్వరము (తో కూడిన వృత్తబద్ధమైన ప్రార్థనగీతము).

choralist, n. బృందగానములో పాల్గొను గాయకుడు.

chord[1], n. జంత్రవాద్యముల తీగ (poet.); (also fig.as *touch the right* ~,మనస్సునకు అతుకునట్లు నేర్పుగ పలుకు); (Physiol.) దారమును పోలిన నిర్మాణము, as *vocal* ~, స్వరతంతువు, *spinal* ~, వెన్నుపాము; (Math.) చాపపు కొనలను కలుపు సరళరేఖ.

chord[2], n. (Mus.). స్వరమేళనము (*common* ~, పాశ్చాత్యసంగీతములో స్వరమేళనములో ఒక స్వరము; *break* or *spread* ~, దాని స్వరములను ఒకదానివెనుక ఒకటి పలికించు; రంగుల సామరస్యపూర్వక మేళనము.

chordal, a. chord యొక్క, వంటి, మొదలైన.

chore, n. చిల్లరపని, (pl.) ఇంటిపనులు.

chorea, n. St. Vitus's dance అను ఒక రోగము. [L]

choree, n. = TROCHEE.

choregraph, etc. See CHOREOGRAPH etc.

choreic, a. *chorea* వ్యాధికి సంబంధించిన, ఆ వ్యాధియున్న; choree అను పద్యగణమునకు చెందిన, దానితో కూడిన.

choreograph, n. నృత్యనాటికలో నాట్యము కూర్చు. **choreoGRAPHER, choreoGRAPHY,** nn., **choreoGRAPHIC** a.

chori-, before a vowel **choris-,** విడిన, దూరమైన, used in bot. terms etc.

choriamb, choriambus, n. ఒక పద్యగణము. **choriambIC** a.

choric, a. Greek నాటకములోని chorus అను నటబృందమునకు చెందిన, దానిని పోలిన.

chorion, n. గర్భావరణము, గర్భపిండము పై పొర.

chorister, n. choir లోని సభ్యుడు, ముఖ్యముగా choir లో పాల్గొను బాలుడు (also fig. దేవదూతలు, పక్షులను గురించి).

chorography, n. జిల్లాలను వర్ణించుట, జిల్లాల వర్ణనము (*geography* కన్న అతి పరిమితము, *topography* కన్న తక్కువ). **choroGRAPHER** n., **choroGRAPHIC(AL)** aa., **chorographicalLY**[2] adv.

choroid, a. & n. ఆకృతిలోగాని, నాళము లలో నిండియుండుటలోగాని గర్భపిండపు పై పొరను పోలిన, esp. ~ *coat* (or ~ as noun), కంటిగ్రుడ్డుమీది పొర.

chorology, n. జీవజాలము మొ. వాని వ్యాప్తిస్థాన వివరణము. **chorologICAL** a.

chortle, v.i., & n. బిగ్గరగా తనలోతాను నవ్వుకొను, అట్టి నవ్వు.

chorus, n., & v.t. & i. 1. (Gk Ant.) ఆరాధనలలోను, నాటక ప్రదర్శనములలోను పాల్గొను గాయక, నర్తకబృందము (నాటకములో, ఆసక్తిగల ప్రేక్షకులకుకూడ ప్రాతినిధ్యము వహింతురు; ఆ విధముగనే కొన్ని ఇంగ్లీషు నాటకములలోకూడ); వారు ఉచ్చరించు మాటలు, ఆ మాటలలో ఒకటి. 2. Elizabethan నాటకములలో నాందీవాక్యము పలికి, కథాగమనముపై వ్యాఖ్యానించుచుండు పాత్ర. 3. గాయకబృందము, church ఆరాధనలో పాడు గాయకబృందము; అనేకులు కలిసి పాడునది; అనేకులు కలిసి ఉచ్చరించు పలుకులు (*in* ~, అందరుకలిసి మాటలాడుట మొదలైనవి). 4. (Mus.) వివిధ భాగములు (తరచుగా నాలుగు భాగములు) కలిగి, ఒక్కొక్క భాగమును పెక్కు కంఠములు పాడు సంగీత రచన; శ్రోతలు చేరి పాడు పాట పల్లవి. 5. vb. సామూహికముగా పాడు, మాటలాడు, చెప్పు.

chose jugee, n. తొలుతనే నిర్ణయము జరుగుటచే ఇక చర్చించుట వ్యర్థమైన విషయము. [F]

chose(n). See CHOOSE.

chotahaz(i)ri, n. (Anglo-Ind.). ప్రొద్దెక్కకుండ తీసికొను లఘువైన ఉదయపు ఉపాహారము.

chou, n. స్త్రీ టోపీపైగాని, దుస్తులపైగాని అలంకరణార్థము ధరించిన ribbon, chiffon మొ. వాని ముడి లేదా గులాబి పువ్వువంటి అలంకారము.

chough, n. ఎర్రని కాళ్ళుగల కాకి.

chouse, v.t., & n., (colloq.). వంచించు, మోసపుచ్చు.

chow, n. Chinese జాతి కుక్క; (sl.) తిండి.

chow-chow, n. నారింజ తొక్కలు, అల్లము మొ. వానితో చేసిన Chinese ఊరుగాయ.

chowder, n. New Foundland లోను, New England లోను తాజా చేపలులేదా నత్తలను, పందిమాంసము, ఉల్లిగడ్డలు, biscuit మొదలైనవానితో ఉడికించి వండు ఒక ఆహారపదార్థము.

chrematist|ic, a. (derog.). ధనార్జనపరుడైన, పొదుపరియైన. ~ICS n.

chrestomathy, n. రచనలనుండి ఏరికూర్చిన సంకలనము.

chrism, n ముఖ్యముగా క్రైస్తవమత కర్మలలో వాడు పవిత్రము గావించిన తైలము, లేపనము.

chrisom, n. (Hist.), (In full, ~-*cloth,* -*robe,* etc.) నామకరణమునాడు పసిబిడ్డకు తొడుగు తెల్లని అంగీ, బిడ్డ ఒక నెలలోపల చనిపోయినచో దానినే ఆచ్ఛాదనముగా వాడుదురు; ~-*child,* నెల నిండని బిడ్డ.

Christ, n. యూదు ప్రవక్తలు తమ జాతిలో జన్మించునని భవిష్యత్సూచకముగా ప్రకటించిన దేవుని కుమారుడు, రక్షకుడు; ఈ భవిష్యద్వాణి ననుసరించి రక్షకుడై జన్మించెనని విశ్వసించబడుచున్న ఏసునకు బిరుదము (క్రీస్తు); దివ్యపాలకుడు, రక్షకుడు, ప్రోత్సాహకుడు (esp. *the* or *a* ~; *the* ~-*child,* శిశువుగానున్న క్రీస్తు. ~HOOD n.,

~LESS, ~LIKE, ~LY[1], aa., ~lessNESS, ~likeNESS, nn., ~WARD(S) adv.

Christ-cross-row, criss-, n. (arch.). అక్షర మాల, వర్ణమాల.

christen, v.t. & i. జ్ఞానస్నానముతో క్రైస్తవునిగా చేయు; జ్ఞానస్నానము చేయించు; (వ్యక్తికి) నామకరణముచేయు (జ్ఞానస్నాన పూర్వకముగ గాని, ముద్దుపేరుగా గాని; ~ *him*, అతనికి పేరుపెట్టు, ~ *him John*, అతనికి John అని పేరుపెట్టు; అట్లే జ్ఞానస్నానమును పోలిన కర్మకాండతో ఓడలు, గంటలు, మొ. వానికి పేరుపెట్టు).

Christendom, n. క్రైస్తవులు; క్రైస్తవ దేశములు.

Christian, a. & n. క్రీస్తుమతమును విశ్వసించు, అనుసరించు, ఆ మతమునకు చెందిన (వ్యక్తి). (అట్టి సమాజములను నిర్దేశించు adj. గ కూడ); క్రీస్తునకు సంబంధించిన, క్రైస్తవ మతమునకు సంబంధించిన; క్రీస్తుబోధకు అనుగుణమైన వర్తనగల (వ్యక్తి), యథార్థమైన ధర్మనిష్ఠగల, క్రీస్తును పోలిన (ప్రవర్తనకు, భావములకు, సమాజములు మున్నగు వానికి సంబంధించి adj. గ కూడ); దయాళువైన (పాశవిక ప్రవృత్తికి వ్యతిరేకముగా); (sl.) నాగరికమైన, సంస్కారముగల (వ్యక్తి); ~ *burial*, (church కర్మకాండతో కూడిన ఖననము); ~ *name*, జ్ఞానస్నాన కాలమున పెట్టు పేరు, వ్యక్తిగత నామము, ~ *era*, క్రీస్తు పుట్టుకనుంచి లెక్కించు శకము; ~ *Science, Scientist*, వ్యాధి మొ. వానిని ఔషధసేవతో గాక రోగికిగల క్రైస్తవమత విశ్వాసము మనస్సుపై ప్రభావము చూపుటచే నయముచేయు విధానము (ననుసరించు వ్యక్తి). ~IZE(2,3) v.i. &t., ~izATION n., ~LIKE a., ~LY[1,2] a. & adv.

Christiania, n. మంచుమీద జారు క్రీడలో ఒక మలుపు, ఇందులో skis సమాంతరముగ ఉంచుదురు (abbr. Christie).

Christianity, క్రైస్తవమతము, క్రీస్తు, ఆయన శిష్యులు (12 మంది) బోధించిన సిద్ధాంతములు; క్రైస్తవ ధర్మము; క్రైస్తవుడై యుండుట, క్రైస్తవ లక్షణము లేదా శీలము.

Christie's, n. లండనులోని ఒక విక్రయశాల (ముఖ్యముగా కళాఖండముల విక్రయమునకు సంబంధించినది).

Christmas, n. (abbr. *Xmas*,). (Also ~*day*), క్రీస్తు జన్మదినోత్సవము, డిసెంబరు 25 వ తేదీ, కుటుంబ సభ్యులందరు ఒక్కచోట చేరుటకు, వినోద కాలక్షేపమునకు ఉద్దిష్టమైనది, త్రైమాసికపు డబ్బు చెల్లింపులు, కౌలు ఆరంభము, ముగింపు మొదలైనవి జరుగు రోజు (*Father* ~, కుటుంబపు పండుగ వినోదమునకువ్యక్తీకరణము);(also ~-*tide*, డిసెంబరు 24 తో మొదలగు ఒక వారము, లేదా అంతకు మించిన కాలము, (~ *eve*, డిసెంబరు 24 నాటి సాయంకాలము); (attrib.) Christmas పర్వోచితమైన, (as ~ *book*, ~ *card*, తపాలా ద్వారా తెలుపు అభినందన పత్రము), ~ *number*, పత్రికకు ప్రత్యేక Christmas ప్రత్యేక సంచిక, ~ *present*, ఆ పండుగను పురస్కరించుకొని యిచ్చు కానుక, ~ *pudding*, ఆనాడు తినుటకు చేసిన భక్ష్యము; || ~-*box*, అనిశ్చితముగా, లేదా తెంపులేకుండ చేయుచున్న సేవకు కృతజ్ఞతాసూచకముగా Christmas సందర్భముగా postman మొ. వారికి ఇచ్చు పారితోషికము; ~-*tree*, గదిలో గాని, ఆరుబయట గాని నెలకొల్పి బొమ్మవస్తువులు, కానుకలు మొదలైనవి వ్రేలాడదీసిన సతతహరిత జాతి వృక్షము; ~ *rose*, డిసెంబరు, ఫిబ్రవరి మాసముల మధ్య పువ్వులు పూయునట్టి తెల్లని పువ్వులు పూయు ఒకజాతి మొక్క. ~Y[2] a.

Christo-, comb. form of Latin *Christus* or Gk *Khristos*, CHRIST, క్రీస్తు, as ~*phany*, క్రీస్తుఅభివ్యక్తీకరణము. ChristoLATRY, ChristoMANIAC, ChristoLOGY, ChristoLOGIST, nn., ChristoLOGICAL a.

Christy minstrels, n. (pl.) ముఖములకు నలుపురంగు పూసుకొని నీగ్రో పాటలు పాడు గాయక బృందము.

chromate, n. (chem.) క్రోమిక్ ఆమ్ల లవణము.

chromatic, a. 1. వర్ణసంబంధమైన, రంగువల్లకలుగు, మెరసెడి రంగుతో నిండిన (~ *printing*, వేరువేరు రంగులు పులిమిన దిమ్మెలతో చేయు ముద్రణము; ~*s*, వర్ణశాస్త్రము). 2. (mus.). diatonic scale లో చేరని స్వరములకు సంబంధించిన, అట్టి స్వరములు గల; ~ *scale*, semitones తో సాగు; ~ *semitone*, స్వరమునకు దాని హెచ్చుతగ్గులకు నడిమి విరామము. chromatICALLY adv.

chromatin, n. (biol.). రంజనీయ ధాతువు.

chromato-, chromo-, comb. forms of Gk *khroma-atos*, వర్ణము, రంగు, as *chromatopsy*, రంగులులేని వస్తువు రంగులతోనున్నట్లు కనిపించుట, *chromophotograph(y)*, సహజ వర్ణములతో ఛాయాచిత్రములను తీయుట, *chromosphere*, సూర్యుని చుట్టునుండు ఎర్రని వాయుసంబంధమైన పరివేషము.

chromatrope, n. ఒకదాని వెనుక ఇంకొకటి తిరుగునట్టి గుండ్రని బిళ్ళలతో కూడి వివిధ వర్ణములను ఒకదాని వెనుక ఒకటి కనబడునట్లు ప్రదర్శించు lantern slide.

chrome, n. (Also ~-*yellow*) chromate of lead నుండి లభించు పసుపువచ్చ రంగు; ~ *green, orange, red*, chromium యొక్క ఇతర సంయోగపదార్థముల నుండి లభించు వర్ణములు.

chromium, n. (chem.). లోహరూపమగు ఒక మూలపదార్థము. chromATE[1](3) n.

chromo-[1], comb. form of prec.

chromo-[2]. See CHROMATO-.

chromograph, n., & v.t. సిరా బదులు aniline రంగు వాడి నకళ్ళు తీయు యంత్రము (తో నకలు తీయు).

chromolithograph, n. రాతినుండి ముద్రింపబడిన వర్ణచిత్రము. chromolithoGRAPHER, chromolithoGRAPHY, nn., chromolithoGRAPHIC a.

chromosome, n. (biol.). వృక్షములయు జంతువులయు జీవకణముల బీజములో ఏర్పడి, ఉత్పత్తి విషయక పదార్థమును వహించుచుండి, ఊచను లేదా దారమును పోలిన నిర్మాణము.

chronic, a. (రోగమునుగూర్చి) జీర్ణించిన, దీర్ఘకాలికమైన, స్థిరపడియున్న; (~ *invalid*, దీర్ఘవ్యాధివల్ల అశక్తుడైన వ్యక్తి; ఇట్లే ఇతర స్థితులనుగూర్చి కూడ (~ *doubt*, చిరకాలముగనున్న సందేహము, ~ *rebellion*, దీర్ఘకాలమునుండి సాగుచున్న తిరుగుబాటు); || (vulg.) చెడు, గాఢమైన, తీవ్రమైన. chronICALLY adv., chroniciTY n.

chronicle, n., & v.t. సంఘటనలను కాలక్రమమున నమోదుచేయు పుస్తకము, అట్లు నమోదుచేయు; *Chronicles*, Old Testament లోని రెండు పుస్తకములు; కథనము, వర్ణనము; *C*~, వార్తాపత్రిక పేరు. chronicER[1] n.

chronique scandaleuse, n. ఎక్కడనైన ఒక కాలములో ప్రచారములోనున్న నీలాప

నిండల సముదాయము. [F]

chronogram, n. Roman అంకెలను సూచించు అక్షరముల కూడికద్వారా తేదీని నిర్ణయించుటకు వీలుగా ఆ అక్షరములతోకూర్చిన పదబంధము మొదలైనవి. **chronogrammatIC** a.

chronogroph, n. కాలమును చాల కచ్చితముగ నమోదుచేయు పరికరము; పందెములు మొ. వానిలో ఉపయోగించుటకై మీట సహాయముతో ఆడించుటకు, ఆపుటకు ఏర్పాటున్న గడియారము. **chronoGRAHIC** a.

chron|ology, n. తేదీలను లెక్కకట్టు శాస్త్రము; సంఘటనలను తేదీల వరుసలో కూర్చుట, అట్లు కూర్చిన పట్టిక, లేదా గ్రంథము; **~oLOGER, ~oLOGIST**, nn., **chronoLOGICAL** a., **chronologicalLY²** adv., **~ologIZE(3)**, v.t.

chronometer, n. ముఖ్యముగా వాతావరణములోని శీతోష్ణ స్థితిలోని మార్పునకు లోబడక, ఖగోళ దర్శనము ద్వారా సముద్రయానముచేయుట కుపకరించు కాలమాపక యంత్రము.

chronometry, n. శాస్త్రీయమైన కాలమాపనము. **chronoMETRIC(AL)** aa., **chronometricalLY²** adv.

chronoscope, n. ప్రక్షేప్యముల వేగమును కొలుచు పరికరము.

chrys-, comb. form of Gk *khrusos*, బంగారు, = chem. and mineral. పదములలో, పసుపుపచ్చని; బంగారపు, బంగారు వంటి, పసుపుపచ్చని, అని సామాన్యపు వాడుకలో అర్థము.

chrysalis, -id, (గొంగళిపురుగు మొ.) గ్రుడ్డునుండి అప్పుడే బయటకు వచ్చిన స్థితినుండి, పట్టులోనుండి బయటికి వచ్చిన రెక్కలపురుగు (సీతాకోకచిలుక మొ.) స్థితికి వచ్చుటకు నడిమి జడస్థితిలో విశ్రాంతము పొందుచున్నప్పుడు ఆ పురుగు స్థితి, రూపము; ఆ స్థితిలో దాని నావరించియుండుగూడు; (fig.) సన్నాహదశ, లేదా పరిణామదశ.

chrysanthemum, n. (Bot.). corn marigold (బంతిపువ్వు) జాతి మొక్క; (Gardening) జపానునుండి తెచ్చి పెంచబడుచు సెప్టెంబరు నుండి డిసెంబరు వరకు పువ్వులుపూయు బంతి జాతి మొక్క; *land of the ~*, జపాను దేశము.

chryselephantine, a. ప్రాచీన గ్రీకుశిల్పులు చేసినట్లు బంగారముతోను, దంతముతోను ఆచ్ఛాదితములైన.

chryso-. = CHRYS-.

chrysoberyl, n. పసుపు కలిసిన ఆకుపచ్చ వన్నె మణి.

chrysolite, n. (పూర్వము) పలువిధముల ఆకుపచ్చని మణి; (ఇప్పుడు) పాలాకాయినము అను మణి.

chrysoprase, n. (N.T.) బహుశః బంగారు, ఆకుపచ్చ రంగులు కలిగిన గరుడపచ్చ మణి; (ఇప్పుడు) chalcedony అను జాతి శిలలో apple-green రంగుగల ఒక తరహా రాయి.

chub, n. మీద మసక ఆకుపచ్చ రంగుగలిగి, లావైన ముదుక మాంసముగల గండు మీను జాతి మంచినీటి చేప.

chubb|y, a. గుండ్రని ముఖముగల, బలిసిన. **~INESS** n.

chuck¹, int., n., & v.i. కోడికూత(కూయు), వ్యక్తి కోళ్ళను పిలుచు, లేదా గుర్రమును నడుపుమని ప్రోత్సహించు.

chuck², n. ఆదరసూచక పదము. **~Y³** n.

chuck³, v.t., & n. గడ్డము క్రింద కదుపు (n. & v.); తిరస్కారసూచకముగ గాని, నిర్లక్ష్యముగ గాని, సులువుగా గాని విసరివేయు, పడవేయు (n. & v.), (*the ~*, sl., పదచ్యుతి, *give one the ~*, ఉద్యోగము నుండి (వ్యక్తిని) వెడలగొట్టు); *~ away*, వ్యర్థము చేయు, పోగొట్టు (అవకాశము మొదలైనవి); *~ up the sponge*, పోటీని గాని ప్రయత్నమును గాని మానుకొను; *~ up*, చిద్రదవల్ల వదలిపెట్టు; *~ out*, సభ, సంగీతసభాభవనము మొ. వానినుండి అల్లరి చేయుచున్నవానిని బయటకు వెళ్ళగొట్టు; || **~ER¹-out** n.; (sl.) *~ it*, ఆపు; *~-farthing*, నాణెములను ఎగురవేసి ఆడు రకరకముల ఆట.

chuck⁴, n., & v.t. తరిమెన పరికరముతో మెరుగుపెట్టు వస్తువును పట్టుకొను భాగము; (vb) దానిపై (కొయ్య మొ. వానిని) బిగించు.

chuck⁵, n. (sl.). ఆహారము, తిండి; *hard ~* (naut.), ఓడమీద ఇచ్చు biscuit; *~-wagon*, మార్గశోధకులవెంట ఆహారసామగ్రి తీసికొని వెళ్ళు శకటము.

chuckle, v.i., & n. బలవంతముగ ఆపుకొను నవ్వు, నోరుమూసికొని నవ్వు, సంతోషపు చిన్నెలను కనబరచు; సంతోషముతో ఉప్పొంగు; కోడి కూతకూయు.

chuckle-head, n., **chuckle-headed**, a. మోటైన, మందబుద్ధియైన (వ్యక్తి).

chuddar, n. (Anglo-Ind.). భారతీయ స్త్రీలు శాలువగాగాని, తలమీదగాని కప్పుకొను పొడుగుపాటి వస్త్రము.

chug, n. నూనెయంత్రము గాని, petrol తో నడుచు చిన్న యంత్రముగాని నిదానముగా నడచుచున్నప్పుడు చేయు విలక్షణధ్వని (also as v.i., ముఖ్యముగా గొట్టములో నుండిపోవు వాయువులనుగూర్చి).

chukker, chukka, n. (polo). ఆటను విభజించిన వివిధ దశలలో ఒక్కొక్కదశ.

chum, v.i., & n. 1. గదులలో కలిసి నివసించు; **~mERY(3)** n.; సన్నిహితముగ వర్తించు; *~ up* (colloq.), (ఒకరితో) సాన్నిహిత్యము నలవరచుకొను. 2. n. చనువుగల స్నేహితుడు (ముఖ్యముగా ఇప్పుడు బాలుర విషయములో); (Australia) *new ~*, ఇటీవలనే వలసవచ్చినవాడు, అనుభవము లేనివాడు.

chump, n. పొట్టి దుంగ; || ముఖ్యముగా గొర్రెమాంసములో నడుమునద్ద కోసిన లావుపాటి ఖండము, (*~ chop*, అట్టి మాంసపు తునక); (colloq.) తల, || esp. *off one's ~*, ఆవేశము మొ. వానివల్ల ఒడలు తెలియని; (sl.) అవివేకి, మందమతి.

chunk, (colloq.). (కొయ్య, రొట్టె, cheese మొ. వానినుండి) కోసిన లావుపాటి ముక్క.

chupatty, n. (Anglo-Ind.). చపాతీ.

church¹, n. క్రైస్తవుల బహిరంగ పూజామందిరము, || ముఖ్యముగా ఒక దేశపు సాంప్రదాయిక ధర్మమునకు చెందినది; క్రైస్తవ సమాజము (*C~ militant*, అధర్మమునకు వ్యతిరేకముగా భూమిపై పోరు సాగించుచున్న క్రైస్తవులు); ఒక కాలమునకు చెందిన క్రైస్తవ సాంఘిక వ్యవస్థ (*primitive C~*, తొలిదశనాటి క్రైస్తవ సమాజము), ఒక దేశమునకు చెందినది (ఉదా. *C~ of Scotland*), ఒక విలక్షణ మతసిద్ధాంతము కలది (ఉదా. *reformed C~*); *C~ of England*, *English* or *Anglican C~*, reformation ఉద్యమము నాటినుంచి Pope సర్వాధికారము త్రోసిపుచ్చిన Western లేదా Latin Church యొక్క English శాఖ; *Established C~*, *C~ of England, Scotland* వలె ప్రభుత్వముచే గుర్తింపబడినది; ఒక మత సంస్థ యొక్క వ్యవస్థ, మతాధికారులు, ఇతరోద్యోగులు; మతాచార్య వృత్తి (*go*

into the C~, మఠాచార్యవృత్తి నవలంబించు); HIGH, LOW[1], BROAD, ~, భిన్నసిద్ధాంతములు, అనుష్ఠానములుగల వేర్వేరు శాఖలు; ~man, ~ISM(3), nn.; సామూహిక ప్రార్థన (*go to ~*, ప్రార్థనలో పాల్గొనుటకు పోవు, *after ~*, ప్రార్థనానంతరము; *~-time*, ప్రార్థన సమయము, *~-goer*, ప్రార్థనలో పాల్గొను వ్యక్తి, *~-going*, ప్రార్థనలో పాల్గొనుట); *C~ Army*, 1882లో Preb. Carlile స్థాపించినట్టి కార్మికులకు క్రైస్తవమతబోధ చేయు సమాజము; *C~ Commissioners*, *C~ of England* యొక్క ఆస్తులను, ఆదాయమును నిర్వహించు అధికారుల సంఘము; *~man*, *~woman*; *~manship*, ~ యొక్క సభ్యుడు, సభ్యత్వము; *poor as a ~ mouse*, పేదవానిని గూర్చిన నుడి; || *~-rate*, మఠాధిపతి అధీనమునందున్న పేటను, అక్కడి ఆరాధనాదికర్మలను నిర్వహించుటకు ఆ పేటలోని సభ్యులపై విధించు పన్ను; *~ service*, సామూహికారాధన, || సామూహిక ప్రార్థన, సముచిత పాఠములు, మున్నగునవి గల గ్రంథము; *~-text*, ముద్రణలో ఒక జాతి నల్లని అక్షరము; *~warden*, మఠాధిపతులు కానివారినుండి ప్రతి పేటలో ఎన్నిక అయిన ప్రతినిధి (ఇట్టివారు సాధారణముగా ఇద్దరుండురు, ఒకడు ఆ పదవిలో నున్న వానిచే ఎన్నుకొనబడినవాడు, రెండవవాడు పేటలోని సభ్యులచే ఎన్నుకొనబడినవాడు); || పొడవైన, ఘట్టితో చేయబడిన పొగత్రాగు గొట్టము; *~yard*, ప్రహరీగోడ నడుమ, Church భవనము చుట్టు ఉన్న ఆవరణ, దీనిని మృతుల ఖననమునకు ఒక్కొక్కప్పుడు వాడుకొందురు (|| *~-yard cough*, రానున్నచావును సూచించు దగ్గు; *fat ~yard*, పెక్కు చావులు). ~LESS a., ~WARD(S) adv.

church[2], v.t. బిడ్డను ప్రసవించిన తరువాత ధన్యవాదములను అర్పించుటకు (స్త్రీని) క్రైస్తవ ప్రార్థనామందిరమునకు తీసికొనివచ్చు.

church|y, a. బలాత్కారముతో గాని, అసహిష్ణుతతో గాని కూడిన క్రైస్తవధర్మానురక్తి, అన్యసంప్రదాయము పట్ల అసహిష్ణుత. ~IFY v.t., ~INESS n.

churl, n. తక్కువజాతికి చెందినవాడు (*gentleman or ~*, పెద్దమనుష్యుడుగాని నికృష్టుడుగాని); వ్యవసాయపు కూలీ, అనాగరకుడు; సంస్కారము లేనివాడు, పెంకెవాడు లేదా లోభి. ~ISH[1] a., ~ishLY[2] adv., ~ishNESS n.

churn, n., & v.t. & i. (మథించు, చిలుకు, వెన్న తీయు), వెన్న చేయు యంత్రము; ఈ యంత్రమును ఆడించు; (ద్రవమును) కదుపు, నురుగు కట్టునట్లు చేయు; (సముద్రము మొ. వానిని గురించి) ముందువెనుకలకు నీరు కదలునట్లు తిప్పు, నురుగుకట్టు, ఉడుకు; || వెన్న తీయు యంత్రము ఆకృతిలో ఉన్న పెద్ద పాల పాత్ర; *~-dash(er)*, *-staff*, వెన్న తీయు యంత్రములో పాలను చిలుకుటకు వాడు పరికరము, కవ్వము; *a ~ing*, ఒక్కసారి తీసిన వెన్న.

churr, v.i., & n. Nightjar అను పక్షి వలె కీచుమను ధ్వని (చేయు).

chut, int. చిరాకును వ్యక్తము చేయుటకు ఉచ్చరించు పదము.

chute, n. ఏటవాలు ప్రదేశము మీదుగా వడిగా; స్వేచ్ఛగా నీరు జారుట; పల్లపు ప్రదేశములకు సరకులు జార్చుటకు, నీటితో గాని, నీరు లేకుండగాని, ఏటవాలుగ ఏర్పరచిన కాలువ, జారుడు గొట్టము (also *shoot*); చెత్తను క్రిందికి త్రోసివేయుటకు ఏటవాలు ఏర్పాటు; మంచు మీది బండ్లు వేరువేరుగ జారుట కేర్పరచిన చాలు.

chutney, -nee, n. చట్నీ, పచ్చడి.

chyle, n. ఆమ్లముగా మారిన ఆహారముతో మధురసము, పిత్తము కలియుటచే ఏర్పడు తెల్లని పాలవంటి ద్రవము.

chylo-, comb.form of Gk *khulos* CHYLE.

chyme, n. జఠర రసమువల్ల ఆమ్లపు గుజ్జుగా మార్చబడిన ఆహారము.

chymist(ry). Old spelling of CHEMIST(RY).

chymo-, comb. form of Gk *khumos*, CHYME.

ciborium, n. (Archit.). మేలుకట్టు, వితానము అట్టిద్రి గల దేవమందిరము; క్రైస్తవ మందిరములలో నైవేద్యమునుంచుటకు అట్టి గుడి ఆకృతిలోనున్న పాత్ర; లేదా కమానువంటి మూతగల గిన్నె.

cicada, cicala, cigala, n. ఇలకోడి, కీచురాయి, ఝిల్లిక.

cicatrice, cicatrix, n. పుండు మచ్చ; చెట్టు బెరడుపై మచ్చ; (Bot.) ఆకులూడుట మొదలైన వానిచే కాండముపై ఏర్పడిన మచ్చ; కాయలోపల గింజ అంటుకొనియున్న కొన. cicatriciAL, cicatricOSE[1], aa.

cicatric(u)le, n. (Biol.) కోడిగ్రుడ్డు పచ్చసొనలో తెల్లని బొట్టును ఆవరించిన కోడిపిల్ల బీజము; (Bot.) = prec.

cicatriz|e, -is|e, v.t., & i. గాయము మాను, చర్మమేర్పడు, గాయముమాను (t. & i.); మచ్చలు పడునట్లుచేయు. ~ATION n.

cicely, n. గుత్తులుగా పువ్వులుపూయు ఒక మొక్క జాతులు (sweet, wild, rough, ~, వివిధ జాతులు).

cicerone, n., & v.t. పురావస్తు జ్ఞానము కలిగి (యాత్రికులు మొ. వారికి) వాని విశేషములను వివరించు మార్గదర్శి.

Ciceronian, a. & n. Cicero శైలిని పోలి అనర్గళమైన, సాంప్రదాయికమైన, లేఖాలయాన్వితమైన; (n). Cicero రచనలలో పాండిత్యము గలవాడు, అతనిని మెచ్చుకొను అభిమాని. ~ISM(3, 4) n.

cicisbeo, n. (pl. *-bei*). మగనాలిని బహిరంగముగా అనుసరించు విటకాడు. cicisbeiSM(3) n. [It]

Cid, n. *The ~*, 11వ శతాబ్దములో Moors జాతి వారితో పోరాడిన Ruy Diaz అను క్రైస్తవ వీరుని బిరుదము, అతని సాహసకృత్యములను వర్ణించు వీరగాథాకావ్యపు నామము.

-cide, అంత్య ప్రత్యయము; దీనితో చేరి (1) హంత (2) హత్య అను నామవాచకము లేర్పడును.

cider, n. Apple పండ్ల రసముతో తయారగు మద్యము; *~-cup*, పానపాత్ర; *~-press*, apple పండ్ల రసము పిండు యంత్రము.

ci-devant, a. or adv. పూర్వపు, వెనుకటి (ఆ మాటకు ముందున్న పేరుతో చేర్చుకొనవలెను). [F.]

cigala. See CICADA.

cigar, n. పొగాకుచుట్ట; *~-shaped*, చుట్ట ఆకారముగల, వర్తుల స్తంభాకారమును, రెండు చివర్లు మొనతేలియు నుండు; *~-holder*, చుట్టును పట్టియుంచి, నోట నుంచుకొను గొట్టము.

cigarette, n. పొగాకుగాని, మాదక పదార్థముగాని, మందుతో చేరిన పదార్థముగాని పొగత్రాగుటకై కాగితములో చుట్టిన చిన్నచుట్ట.

cili|a, n. pl. కనురెప్ప వెంట్రుకలు; ఆకు

పురుగు రెక్క మొ. వానిపై అట్టి అంచు; (Physiol.) జంతు, వృక్ష ధాతువులపై వెంట్రుకలను పోలి ప్రకంపించు అవయవములు, నీటిలోనుండు కొన్ని జంతువులు కదలి పోగుటకివి తోడ్పడును. ~ARY[1], ~ATE[2], ~-ated, aa., ~ATION n.

cilice, n. కంబళి, గొంగడి, దానితో చేసిన ఉడుపు.

Cimmerian, a. (చీకటి, రాత్రి మొ. వానిని గూర్చి) దట్టమైన, గాఢాంధకారముతో నిండిన.

***cinch,** n., & v.t. 1. Mexico మొ. చోట్ల వాడు గుర్రపు జీనుకట్టు పటకా; (sl.) నిశ్చయము, తప్పక జరుగునది. 2. v.t. జీను పటకా బిగించు.

cinchona, n. cinchona బెరడును, లేదా Peruvian బెరడును, quinine అను ఔషధమును ఇచ్చు సతత హరిత వృక్షజాతులు; దాని బెరడు, ఆ బెరడుతో తయారగు బలవర్ధకమును, జ్వరహారి అని ప్రశస్తికెక్కిన ఔషధము. cinchonACEOUS a., cinchonINE[5], cinchonISM([5]), nn., cinchonIZE (5) v.t.

Cincinnatus, n. విశ్రాంతి తీసికొనుచున్నను ఆపత్సమయములో అడ్డుపడుమని వేడదగిన మహాపురుషుడు.

cincture, n., & v.t. ధట్టీ, నడికట్టు; పటకా, అంచు (తో చుట్టు, కట్టు).

cinder, n. చిట్టెము; ఇంకను మండదగిన భాగము మిగిలియున్న బొగ్గు, కొరవి; (loosely in pl.) బూడిద; *~-path*, బొగ్గులు; నుసిపరచిన పరుగుపందెపుమార్గము; *~-sifter*, బొగ్గులనుండి బూడిదను వేరుపరచు జల్లెడ. ~Y[2] a.

Cinderella, n. గుణము లేదా అందము గుర్తింపబడని వ్యక్తి; ~ *dance* or ~, 12 గంట సమయమునకు ముగియు నృత్యము.

cine., comb. form of CINEMA; *~-camera*, చలనచిత్ర గ్రాహకయంత్రము; *~-film*, చలనచిత్రములను తీయుటకు వాడు film; *~-projector*, చలనచిత్రములను తెరపై ప్రదర్శించు యంత్రము; *~-variety*, చలనచిత్ర ప్రదర్శనముతోసహా పలురకముల వినోదములతో కూడిన ప్రదర్శనము.

cinema, n. చలనచిత్ర ప్రదర్శనశాల; *the* ~, చలనచిత్ర శాస్త్రము, చలనచిత్రములు; cinematIC a., cinemaకు సంబంధించిన, దాని ప్రత్యేక లక్షణములు కలిగియున్న.

cinematograph, n., & v.t. & i. 1. చలనచిత్ర ప్రదర్శకయంత్రము; = prec. 2. v.t. (ఒక దృశ్యమును) చలనచిత్రముతీయు; v.t. చలనచిత్రప్రదర్శకయంత్రమునుపయోగించు. cinematographIC a., -icalLY[2] adv., cinematographY[1] n.

cineraria, n. ఎక్కువగా గాజు గోళములో పెంచబడు, కాంతిమంతమైన పువ్వులు పూయు మిశ్రజాతి మొక్క.

cinerarium, n. చితాభస్మ పాత్రనుంచు గూడు.

cinerary, a. భస్మసంబంధమైన (ముఖ్యముగా ~ *urn*, మృతునిదహనమైన తరువాత చితా భస్మమును భద్రముచేసి యుంచు పాత్ర).

cinereous, a. బూడిద వన్నె (ముఖ్యముగా పక్షులను, వాని ఈకలను గూర్చి వాడునది).

Cingalese, a. & n. See SINHALESE.

cingulum, n. పటకా (used technically in Surg., Anat., Zool., etc.). [L]

cinnabar, n. & a. సిందూరము, ఇంగిలీకము.

cinnamon, n. & a. దాల్చిన చెక్క, లవంగపు పట్ట (నిచ్చు E.-Ind. చెట్టు); ~-colour(ed), కొంచెము పసుపువచ్చతో కలిసిన ముదురుగోధుమ రంగు(గల); ~ *bear*, ఈ రంగుగల N.-American ఎలుగుబంటి జాతి జంతువు; ~ *-stone*, ముదురు గోధుమరంగు లేదా పసుపుపచ్చరంగు గల garnet అను శిల. cinnamATE[1](3) n., cinnamomIC, cinnamonIC, aa.

cinque, cinq, n. పాచికలలోను, చీట్ల పేకాటలోను పావంచ, అయిదు.

cinquecento, cinquecentist, nn. ప్రాచీన రూపములను తిరిగి ప్రవేశపెట్టిన 16 వ శతాబ్దపు Italian లలితకళాశైలి, దాని ననుసరించు కళాకారుడు.

cinq(ue)foil, n. అయిదు ఉపపత్రములతో ఏర్పడిన ఆకుగల చెట్టు జాతులు; (archit.) వృత్తములోగాని, కమానులోగాని అయిదు కొనలు గల అలంకారము.

Cinque Ports, n. pl. ఇంగ్లండులో ఆగ్నేయ తీరమున ప్రాచీన కాలమునుండి వచ్చుచున్న హక్కులు గల కొన్ని ఓడరేవులు (ఆరంభములో ఇట్టివి అయిదురేవులే ఉండెడివి).

cipher[1], cy-, n. సున్న, శూన్యాంకము (0); విలువలేని వ్యక్తి లేదా వస్తువు; ఏ Arabic అంకెయైన; రహస్యలేఖనము, అట్లు వ్రాయబడినది, దానిని గ్రహించు సంకేతము; వ్యక్తి, వ్యాపారసంస్థ, మొ. వాని నామాక్షరముల అల్లిక, అక్షరముల నొకదానిలో నొకటి ఇమిడ్చి గీసిన రేఖాచిత్రము; వాద్యములో విధానము చెడిపోవుటచేత తెంపు లేకుండ వెలువడు ధ్వని.

cipher[2], cy-, v.i. & t. లెక్కలుచేయు; లెక్కకట్టు, గణించు; రహస్యలిపిలోనికి మార్చు; (వాద్యధ్వనిని గూర్చి) మీట నొక్కకయే తెంపులేకుండ ధ్వనించుచుండు.

cipolin, n. తెలుపు, ఆకుపచ్చ రంగులు కలిసిన Italy దేశపు పాలరాయి.

circa, circiter, prepp. (abbr. *c.* or *circ.*). సుమారుగా (తారీఖులకు ముందు చేర్చు మాట). [L]

Circassian, a. & n. రష్యాలోని Kuban రాష్ట్రములో వసించు Caucassian జాతికి చెందిన కొన్ని తెగల (సభ్యుడు, భాష).

Circe, n. మంత్రగత్తె, వగలాడి. CirceAN a.

circinate, a. (bot.). చాలా ferns లో వలె అడుగునుండి కొనవరకు చుమ్మలు చుట్టుకొన్న (ఆకులు గల).

circle[1], n. 1. వృత్తము (*square the* ~, ఇచ్చిన వృత్తపు వైశాల్యమునకు సరిపడు చతురస్రమును కనిపెట్టు, అసాధ్యమైన దానిని సాధింపబూను; *great* ~, గోళకేంద్రమే కేంద్రముగ గోళముపై గీసిన వృత్తము, గురువృత్తము; *small* ~, గోళకేంద్రముతో సంబంధము లేకుండ గీసిన వృత్తము, లఘు వృత్తము; (POLAR ~, భూమధ్యరేఖకు సమాంతరముగా ధ్రువములకు 23°28' దూరమునన్న వృత్తము; ARCTIC ~, 66°32' N. సమాంతరము; ANTARCTIC ~, 66°32' S. సమాంతరము); (loosely) వృత్తాకారమున నున్న ఆవరణము; గ్రహమార్గము; వలయము; జనులు తెంపు లేకుండ సాగిపోవుటకు అనువుగా కొనలు కలిపి వలయాకారముగా వేసిన రహదారి, రైలు మార్గము మొదలైనవి; నాటకప్రదర్శనశాల మొ. వానిలో వంపుగానున్న ఆసనముల శ్రేణి, (*dress* ~, ఎక్కువ ఖరీదుగల ఆసనముల శ్రేణి, *upper* ~, తక్కువ ఖరీదుగల ఆసనముల శ్రేణి); (Archaeol.) Stonehenge అనుచోట నున్నట్లు రాళ్ళతో కట్టిన వలయము; *run round in ~s*, (colloq.), సందడి చేయుచు తిరుగుచున్నను ఫలితము లేకుండు. 2. అవధి, ఆవృత్తి, విడత, (*come full* ~, మొదలుపెట్టిన చోటుననే అంతమగు);

వ్యాయామములో సుడులు తిరుగు సాము; పూర్తి పరంపర. 3. (Logic) (తరచుగా *vicious* ~, అన్యోన్యాశ్రయ దోషముతో కూడిన వాదము) 4. పరస్పరము తీవ్రతరము కావించు ఆఘాత ప్రత్యాఘాతములు (often *vicious* ~). 5. ఒక విషయముపై ఆసక్తి వల్ల దాని చుట్టు చేరిన జనులు; వర్గము, ముఠా, సమాఖ్య (*first* ~, మొదటివర్గము, *upper* ~, ఉన్నతుల వర్గము, ~*s in which* one *moves*, ఒక వ్యక్తి కలిసి తిరుగు జనుల వర్గములు). 6. ప్రభావము ప్రసరించు మేర, పనిచేయు మేర మొదలైనవి; మండలము. ~WISE adv.

circle^2, v.t. & i. చుట్టుకొను, పరివేష్టించు (poet.), (ఒకదానిని) చుట్టుముట్టు; వలయాకారముగ (ఒకదాని చుట్టు) తిరుగు; (gym.) కడ్డీ చుట్టు పలువిధముల వలయాకారముగ తిరుగు; (మద్యము మొదలైనవి) ఒకరినుండి మరియొకరికి పంపు; (Mil.) (అశ్వికదళమును గూర్చి) సేనపార్శ్వమును వేగముగ చుట్టుముట్టు; (p.p.) గుండ్రని, వృత్తములతో కూడిన.

circlet, n. చిన్న వృత్తము; తలచుట్టు గాని ఇతరత్ర గాని ధరించు గుండ్రని బంగారు పట్టీ రూపమైన ఆభరణము.

circs, n. pl. (colloq.). Circumstances (abbr.), పరిస్థితులు.

circuit, n. పరిధి; ఆవృతస్థలము; చుట్టుతిరుగు ప్రయాణము; మార్పులు, క్రియలు మొ. వాని పరంపర; ఒక యాజమాన్యములోని నాటకశాలలు, cinema ప్రదర్శనశాలలు మొ. వాని సమూహము; న్యాయవిచారణ జరుపుటకు ఒక జిల్లాలో న్యాయాధికారి సంచారము; ఈ జిల్లా, ఆ న్యాయస్థానములో వాదించు న్యాయవాదులు (*member of a* ~); పరిపాలనలో ఒక చిన్న భాగముగా కలుపబడిన స్థానిక Methodist churches సమూహము (*~ *rider*, అట్టి పరిధిలో తిరుగు సంచార మతబోధకుడు); (Electr.) విద్యుత్ప్రవాహ మార్గము (*short* ~, insulation లోపము వలన ఆ ప్రవాహమార్గము హ్రస్వమగుట).

circuitous, a. డొంకతిరుగుడు, సూటికాని. ~LY^2 adv., ~NESS n.

circular, a. & n. ఉపరితలము గుండ్రముగా నున్న; వర్తులాకారముగా తిరుగునట్టి (|| ~ *tour*, భిన్నమార్గమున బయలుదేరిన చోటికే తిరిగి చేరుకొను సంచారము, ~ *ticket*, ఇందుకిచ్చు ticket); (Logic) అన్యోన్యాశ్రయ దోషముతో కూడిన వాదమునకు సంబంధించిన, దానిని వాడు; కొందరు వ్యక్తుల వర్గమును (ఖాతాదారులు మొ. వారిని) ఉద్దేశించిన (~*note*, విదేశములలోని సాహుకారుల ననేకుల నుద్దేశించి యాత్రికునికి పరపతిసౌకర్యము కలిగించవలసినదిగా సాహుకారు వ్రాసి ఇచ్చు లేఖ; ~ *letter* or ~, పంపకమునకై ప్రతులు తీయబడిన సూచన. వ్యాపారప్రకటన మొదలైనవి; వృత్తమునకు సంబంధించిన, వృత్తము వంటి; ~ *saw*, యంత్రసహాయమున గుండ్రముగా పరిభ్రమించుచుకోయు గుండ్రనిరంపము. **circular**ITY n., ~LY^2 adv.

circularize, -ise, v.t. సూచనపత్రములను (వ్యక్తులకు) పంపు.

circulat|e, v.i. & t. ప్రసరించు, వ్యాపించు (రక్తనాళముల ద్వారా రక్తము, గొట్టముల ద్వారా నీరు, భోజనపు బల్లపై మధువు, పాఠకమండలికి వార్తాపత్రిక); (దశాంశములను గూర్చి) = మరల వచ్చు; వ్యాపింపజేయు, ప్రచారము కలిగించు (పుస్తకము, వార్త, నీలాపనింద మొదలైనవి); ~*ing library*, చందాదారులకు పుస్తకములు ఒకరి తరువాత ఒకరికి ఇచ్చు గ్రంథాలయము; ~*ing medium*, మారకములో వాడు నోట్లు, బంగారము మొదలైనవి.

circulation, n. రక్తప్రసరణము, అట్లే మొక్కలలో సారము మొ. వాని ప్రసరణము; ముందువెనుకలకు కదలిక (~ *of water*, నీటి కదలిక); వ్యాపనము, పంపిణీ (వార్తలు, పుస్తకములు మొదలైనవానిని గూర్చి); అమ్ముడైన ప్రతుల సంఖ్య. ముఖ్యముగా వార్తాపత్రికలది; ప్రచారములో నున్న ద్రవ్యపు నోట్లు, నాణెములు మొదలైనవి.

circulative, a. ప్రచారమున కనుకూలమైన, ప్రచారమును ప్రోత్సహించు.

circulator, n. వార్తలు, నాణెములు మొదలైనవానికి ప్రచారము కలిగించువాడు.

circulatory, a. రక్తప్రసరణమునకు, మొక్కలో సారము ప్రసరణమునకు సంబంధించిన.

circum-, pref. = గుండ్రముగ, చుట్టు, (1) *circumvagant*, గుండ్రముగ తిరుగుచుండు, (2) *circumocular*, కంటిచుట్టు.

circumambi|ent, a. చుట్టు ఆవరించియున్న (ముఖ్యముగా గాలి లేదా ఏదైన ద్రవమును గూర్చి). ~ENCY n.

circumambul|ate v.t. & i. (ఒకచోటు మొదలైనదాని) చుట్టుతిరుగు, ప్రదక్షిణము చేయు; అటునిటు నడచు; డొంకతిరుగుడుగా మాటలాడు. ~ATION n., ~atORY a.

circumbendibus, n. (joc.). డొంకతిరుగుడు పద్ధతి, తిరుగుడుగా చెప్పుట.

circumcise, v.t. (యూదు లేదా మహమ్మదీయ మతవిహితకర్మగా గాని, శస్త్రచికిత్సా సంబంధముగా గాని) సున్నతి చేయు; పవిత్రము కావించు (~ *the heart*, హృదయమును పవిత్రము కావించు; ~*passion*, ఉద్వేగములను పవిత్రము కావించు).

circumcision, n. సున్నతి ద్వారా ధార్మికముగా పవిత్రమొనర్చు క్రియ, మతవిహిత కర్మ; (Bibl.) *the* ~, యూదు జాతివారు; (Eccl.) క్రీస్తునకు సున్నతియైన పర్వదినము, జనవరి 1 వ తేది.

circumference, n. ఆవరణ రేఖ, పరిధి; చుట్టుకొలత. **circumferenti**AL a.

circumflex, a. & n., & v.t. ~ (*accent*), Greek భాషలో ఉచ్చారణపరిమితిని, ప్రత్యేక లక్షణమును సూచించుటకు అచ్చుపై ఉంచు గుర్తు; (Anat.) వంపు తిరిగిన, మరియొకదాని చుట్టు వంగియున్న (~ *artery, muscle*, etc.).

circumflu|ent, a. చుట్టు ప్రవహించుచున్న, చుట్టుకొనియున్న. ~ENCE n.

circumfluous, a. = prec.; నీటితో చుట్టబడియున్న.

circumfu|se, v.t. (ఒక వస్తువు) చుట్టును (ద్రవమును) పోయు; చుట్టుముట్టు, తడుపు. ~sION n.

circum|gyrate, v.i. చుట్టును తిరుగు, గిరగిర తిరుగు, పరిభ్రమించు. ~gyrATION n.

circumjacent, a. చుట్టును అంటియుండు.

circumlittoral, a. తీరము నంటియున్న.

circumlocution, n. కొలది మాటలలో చెప్పదగిన దానిని పెక్కు మాటలలో చెప్పుట; సందిగ్ధముగ మాటలాడుట; డొంకతిరుగుడు మాట; *C~ Office*, కాలహరణముచేయు ప్రభుత్వ కార్యాలయము. ~AL, ~ARY^1, **circumlocut**ORY, aa., ~IST(1) n.

circumnavigat|e, v.t. ఓడలో (ప్రపంచము) చుట్టు తిరుగు. ~OR n.

circumnut|ate, v.i. (bot.). (మొక్కలో ఎదుగుచున్న భాగములను గూర్చి) క్రమముగా అన్ని దిశలవంక వంగు. ~ATION n.

circumpolar, a. (Astron.) ~ *star, motion,* etc., నగళెల్లను పూర్ణ భ్రమణము క్షితిజరేఖ పైననే ఉంచు (Geog.) భూ ధ్రువములలో ఒకదాని సమీపమున, ఆ ధ్రువప్రాంతమున.

circumscribe, v.t. చుట్టును గీతగీయు; (Geom.) మరియొక పటమును బిందువులదగ్గర మాత్రము స్పృశించుచు, దానిని ఛేదించకుండ దాని చుట్టు ఒక పటమును గీయు; హద్దులేర్పరచు, పరిమితముచేయు, మేరలో పెట్టు; హేతుబద్ధముగ నిర్వచించు; (వినతిపత్రముపై గుండ్రముగా)సంతకముచేయు. **circumscrib-ER**[1] n.

circumscription, n. హద్దులు కలిగియుండుట, హద్దులను గుర్తులతో సూచించుట, హద్దులను ఏర్పరచుట; పరిహద్దు;పరిమితమైన మండలము (జిల్లా); నిర్వచనము; (Geom.) చుట్టును గీయుట (పైమాటను చూడుడు.); నాణెము మొదలైన వానిపై చుట్టును ఉండు వ్రాత.

circumsolar, a. సూర్యునిచుట్టు పరిభ్రమించు, సూర్యునకు దగ్గరగానున్న.

circumspect, a. జాగ్రత్తతో నున్న, సావధానముగ నున్న, అన్ని అంశములను శ్రద్ధతో గమనించు. **circumspectION,** ~**NESS,** nn., ~**IVE** a., ~**LY**[2] adv.

circumstance, n. 1. (pl.) ఒక చర్యకు సంబంధించిన కాలము, స్థలము, పద్ధతి, కారణము, సందర్భము మొదలైనవి, దాని పరిసరములు; కర్తల్లో మార్పుతెచ్చు, లేదా, కేగలిగిన, బాహ్య పరిస్థితులు, (*in, under the* ~*s,* పరిస్థితులవల్ల, పరిస్థితులకు ఒప్పుకొనుచు; *under no* ~*s,* ఏమి జరిగినను సమ్మతించని, ఎప్పటికి జరుగని); ఆర్థిక స్థితిగతులు (*in good* ~*s,* ఆర్థికముగా మెరుగుగానున్న, *in bad* ~*s,* ఆర్థికస్థితి బాగుగా లేకుండు, *in easy* ~*s,* సుఖముగా జీవయాత్ర సాగుచున్న, *in reduced* ~*s,* ఆర్థికముగా చితికిపోయిన, *in straitened* ~*s,* ఆర్థికస్థితి క్షీణించిన). 2. (sing.) కథావర్ణనలో పూర్తి వివరము; తతంగము, ఆర్భాటము, (*without* ~, ఏ లాంఛనములును లేకయే; *pomp &* ~, ఆడంబరపు ప్రదర్శనముతో కూడిన); సంఘటన, దైవికఘటన, వాస్తవము; (esp. *the* ~ *that*). **circumstancED**[2] a.

circumstantial, a. అప్రధాన వివరములపై ఆధారపడిన (~ *evidence,* ఇతరత్ర గ్రహించుట దుస్సాధ్యమైన సందిగ్ధమైన ప్రధాన సంఘటనలు తెలిసిన ఇతరాంశముల ఆధారమున నిర్ణయించుట); ఆగంతుకము, యాదృచ్ఛికము; పెక్కు వివరములతో కూడిన (~ *story*). **circumstantialITY** n., ~**LY**[2] adv.

circumvallate, v.t., **circumvallation,** n. రక్షక కుడ్యమునుగాని, కందకమును గాని చుట్టు ఏర్పరచు(ట); అట్లేర్పరచు విధానము.

circum|vent, v.t., వలపన్ను; వంచించు, యుక్తిలో మించి మోసగించు. ~-**ventION** n.

circumvolution, n. భ్రమణము, చుట్టు; భ్రమణకాలము; వంకరటింకర కదలిక.

circus, n. గుర్రములు మొ. వాని ప్రదర్శనముల కొరకు శ్రేణులు తీర్చిన ఆసనములుగల వృత్తాకారపు, లేదా దీర్ఘవృత్తాకారపు అంగణము; గుట్టల నడుమ వలయాకృతిగల రంగభూమి; ‖ వీధులువచ్చి కలియు వలయాకారపు ప్రదేశము; గుర్రములు, జెట్టీలు మొ. వారితో కూడిన సంచార ప్రదర్శనము, సర్కసు.

cirque, n. రంగభూమి, సహజముగ ఏర్పడిన రంగస్థలము (chiefly poet. & rhet.).

cirrhosis, n. (ప్రధానముగా మద్యపానము వలన వచ్చు) కాలేయపు వ్యాధి.

cirri-,cirro-, comb. form of CIRRUS. **cirriFEROUS, cirriFORM,** aa., & names of cloud-forms as *cirro-cumulus.*

cirriped,-ede, n. వెంట్రుక మెలికవంటి కాళ్ళు కలిగి, మడతతోకూడిన చిప్పలో ఉండి ఇతర పదార్థముల కంటుకొనియుండు జలచరము.

cirrus, n, (Bot.) తీగ, తంతువు; (Zool.) చేపల గడ్డము, cirripod అను జలచరపు కాళ్ళవంటి సన్నని ఉపాంగము; (Meteor.) ఉన్ని లేదా తల వెంట్రుకల కుచ్చువలె తీగలుగా చీలిన మేఘపు ఆకృతి. **cirrOSE**[1], **cirrOUS** aa.

cis-, pref. = on this side of (ఈ ప్రక్కనున్న).

*__cissy,__ **si-,** n. (sl.) ఆడంగివాడు.

cist, n. (archaeol.) చరిత్ర పూర్వయుగమునకు చెందినట్టి రాతితోనో, చెట్టుమానుతోనో చేసిన శవపేటిక; ముఖ్యముగా పూజాధికమునకు వాడు గుండ్రని పాత్ర.

Cistercian, n. & a. Cistercium లేదా Citeaux అనుచోట 1098 లో స్థాపింపబడిన క్రైస్తవమత శాఖకు చెందిన (సన్యాసి); ఇది Benedictines శాఖనుండి ఏర్పడిన కఠినతర నియమయుక్తమైన శాఖ, Clairvaux నివాసియగు St Bernard ఈ శాఖను ఆదరించుటచే దీనికి *Bernardine* అను పేరుకూడ ఏర్పడినది.

cistern, n. నీటినినిలువచేయు కట్టడము, జలాశయము, ముఖ్యముగా మేడపైన నిర్మింపబడి గొట్టములద్వారా క్రిందనుండు కొళాయిల లోనికి నీరు ప్రవహింపజేయునది,(also fig. of pond, తటాకము).

cistus, n. పెద్దవైన తెల్లని లేదా ఎర్రని పువ్వులుండు పొద జాతులు.

cit, n. (arch.). పౌరుడు (usu. in derogatory sense).

citadel, n. కోట, దుర్గము, ముఖ్యముగా ఒక నగరమును రక్షించునట్టిది, సంకటస్థితిలో నున్న పక్షము, విశ్వాసము మొ. వాని అంతిమ రక్షణస్థానము.

cite, v.t. న్యాయస్థానములో హాజరుకమ్మని ఆజ్ఞాపించు; (కావ్యభాగము, పుస్తకము; రచయితను) తన వాదమున కనుకూలముగా ఉదాహరించు, ఉదాహరణముగా పేర్కొను. **citABLE** a., **citATION** n., (also) *అధికారకమైన లేఖలో పేర్కొనుట.

cither, n, (arch.or poet.) = foll.

cithern, cittern, n. (arch. or poet.). సాధారణముగా కమానుపంటి సాధనముతో వాయించు వీణవంటి తంత్రీవాద్యము, సితార.

citizen, n. పౌరుడు, నగరములో స్వేచ్ఛగా సంచరించు హక్కుగల వ్యక్తి; పట్టణవాసి; *సైనికోద్యోగి కానివాడు; జన్మతఃకాని, ప్రభుత్వము పౌరునిగా అంగీకరించుటచే గాని, ఒక దేశపు సభ్యుడు (usu. *of,* ~ *of the world,* సంకుచిత దేశావధులకు పరిమితము కాని విశాల దృక్పథము కలవాడు); (ఒక చోట) నివసించువాడు. ~**HOOD,** ~**RY,** ~**SHIP,** nn.

citole, n. (hist.). = CITHERN.

citr-, comb. form of foll. **citrATE**[1](3) n.

citric, a. (chem.). దబ్బ, నిమ్మ సంబంధమైన (esp. ~ *acid,* దాని ఆమ్లము).

citrine, a. నిమ్మపండు వర్ణముగల.

citro-. = CITR-.

citron, n. దబ్బపండు, చెట్టు.

citronella, n. ఉష్ణమండలములో పెరుగు గడ్డి నుండి తీయబడి పురుగులు దగ్గరకు చేరనీయకుండుటకు వాడు సుగంధ భరితమైన తేలికయైన నూనె.

Citrus, n. నిమ్మ, దబ్బ, నారింజ మొదలగునవి చేరిన వృక్షజాతి. [L].

cittern. See CITHERN.

city, n. (Loosely) ముఖ్యమైన పట్టణము; || (strictly) రాజశాసనముచే నగరముగా నేర్ప రచబడిన పట్నము, ముఖ్యముగా cathedral కలిగియుండుటచేత (కాని cathedral ఉన్న పట్నములన్నియు నగరములు కావు, నగరములన్నిటను cathedrals లేకపోవచ్చు); *సునిర్దిష్టమైన ప్రదేశము ఆక్రమించిన నగర పాలకసంస్థ; ~ *of* REFUGE, ఆపదలనుండి, దాడినుండి రక్షించు నగరము; *Holy C~*, Jerusalem, స్వర్గము; *Eternal C~*, *C~ of the Seven Hills*, Rome నగరము; *Celestial C~*, *Heavenly C~*, *C~ of God*, ఈశ్వర నివాస స్థానమైన స్వర్గము; || *the C~*, London నగరములో Lord Mayor మరియు Corporation పాలనలో ఉన్న భాగము, దీనిలో వ్యాపారము జరుగు చోటు, వాణిజ్య సంబంధమైనసంస్థలు, వ్యక్తులు మొదలైనవి, || (*C~ man*, వాణిజ్యమునకు రాజస్వమునకు సంబంధించిన ఉద్యోగి; *C~ article*, వార్తాపత్రికలలో ఈ అంశములపై ప్రకటింపబడు వ్యాసము; *C~ company*, ప్రాచీనకాలపు వ్యాపారుల సమాఖ్యకు ప్రాతినిధ్యము వహించు సంస్థ); *C~ editor*, దైనిక, లేదా వారపత్రికలలో ఆర్థికరంగ వార్తలను సేకరించి ప్రకటించు సంపాదకుడు; ~ *state*, స్వతంత్ర దేశ ప్రతిపత్తిగల నగరము, నగరరాజ్యము. (-)citiED², ~LESS, aa., ~WARD(S) adv.

civet, n. (Also ~-*cat*) పునుగుపిల్లి; పునుగు అను సుగంధ ద్రవ్యము.

civic, a. పౌరులకు సంబంధించిన, పౌరులకు తగిన (~ *crown*, యుద్ధములో తోడి పౌరుని ప్రాణము నిలబెట్టినందులకు Rome నగరములో పౌరునకు సన్మానసూచకముగావేయు oak ఆకులతో అల్లిన దండ); నగర సంబంధమైన (~ *guard*, Eire దేశములో రక్షక భటుడు, భటులు); పౌరసత్వమునకు సంబంధించిన (~ *virtues*, నాగరక మర్యాదలు; ~ *activity*, ప్రజాసంబంధమైన కార్యము). civICS n. civICALLY adv.

civ(v)ies, n. (సైనికుల దుస్తులుగాక) సాధారణ పౌరులు ధరించు దుస్తులు.

civil, a. 1. ఒక్కచోటచేరి నివసించు మనుష్యులకు సంబంధించిన (~ *society*, నాగరక సమాజము, ~ *life*, నాగరిక జీవనము); పౌరసముదాయమునకు సంబంధించిన (~ *institutions*, పౌరసంబంధ సంస్థలు; ~ *war*, పౌరుల నడుమ, వారికి మాత్రమే పరిమితమైన యుద్ధము, అంతఃకలహము; *The C~ War*, England లో Charles I కు Parliament కు జరిగిన అంతర్యుద్ధము, U.S. లో దక్షిణాది రాష్ట్రములు కేంద్రప్రభుత్వము నుండి విడిపోవుటకు సాగించిన యుద్ధము); ~ *disobedience* (India), పన్నుల నిరాకరణ, శాసన ధిక్కారము మొదలైనవానితో కూడిన రాజకీయ ప్రతిఘటన, సత్యాగ్రహోద్యమము; పౌరసంబంధమైన, పౌరోచితమైన (~ *rights*, పౌరుల హక్కులు; ~ *liberty*, పౌరుల స్వాతంత్ర్యము; ~ *spirit*, పౌరోచిత చిత్తవృత్తి). 2. మర్యాదతోకూడిన, మాట మన్నించునట్టి, మోటుకాని, (with pl., =, favours, ఉపకారములు). civILITY n. 3. నావిక, సైనిక సంబంధములేని (~ *defence*, ముఖ్యముగా విమానపు దాడుల నుండి రక్షణకొరకు నెలకొన్న పౌరసంస్థ; ~ENGINEER¹, ప్రజల కుపయోగపడు వంతెనలు, కాలువలు మొదలగువానికి రూపకల్పనచేయు engineer; *C~ Service*, సైన్యేతర ప్రభుత్వశాఖలు; *C~ Servant*, వానిలో పనిచేయు ఉద్యోగి). 4. (మత)పౌరోహిత్య సంబంధములేని (~ *magistrates*, మతప్రమేయములేని న్యాయాధికారులు, ~ *law*, పౌరసంబంధమైన ధర్మశాస్త్రము; ~ *marriage*, మతవిహిత కర్మకాండ లేకుండ పౌరులమధ్య ఒడంబడికగా ఆమోదింపబడిన వివాహము). 5. నేరములకు సంబంధించని (~ *law*, వ్యక్తిగతమైన హక్కులకు మాత్రమే సంబంధించిన ధర్మశాస్త్రము). 6. ప్రకృతిసహజముకాని, ఖగోళశాస్త్ర సంబంధమైనదికాని (~ *day*, *year*, తారీఖులు లెక్కించుటకు గుర్తింపబడినరోజు; సంవత్సరము). 7. *C~ Law*, Roman ధర్మశాస్త్రము; || ~ *list*, England లో రాజు ఇంటిఖర్చుల కొరకును, పరిచారకులకిచ్చు pensions కొరకును Parliament మంజూరు చేయు సొమ్ము. ~LY² adv.

civilian, n. & a. సేనలోను, నావిక, సైమానిక సేనాదళములోను లేని, వానికి చెందని (వ్యక్తి). ~IZE(3) v.t. (సైన్యసంబంధమైన పదవిని) సైన్యసంబంధము లేనిదానిగా మార్చు. ~izATION n.

civilization, -is-, n. నాగరకులగునట్లు చేయుట, లేదా నాగరకులగుట; సాంఘిక వికాసములో దశ, ముఖ్యముగా ఉన్నతదశ; నాగరక దేశములు.

civiliz|e, -is|e, v.t. అనాగరక స్థితినుండి ఉద్ధరించు, జ్ఞానమును ప్రసాదించు; సంస్కరించి నాగరకులను గావించు; ~*e away*, (అనాగరకమైన అలవాటులు మొ. వానిని) తొలగించు. ~ABLE a., ~ER¹ n.

Civvy Street, n. (sl.). నాగరక (సైనికేతర) జీవితము.

clack, n., & v.i. 1. పలకలు కొట్టుకొన్నప్పటివంటి టక్కుమను ధ్వని; pumps మొ. వానిలో flap-valve; పలువురు ఏకకాలమున మాట్లాడునప్పుడు కలుగు ధ్వని. 2. v.i. బిగ్గరగా వాగు; కొయ్యదుంగలు రాతిపై చేయు ధ్వనివంటి ధ్వనిచేయు.

clad. See CLOTHE.

clad(o)-, comb. form of Gk *klados*, లేత రెమ్మ, in bot. terms as *cladocarpous*, ప్రక్కలనున్న ఉపశాఖలకు పండ్లుకాచిన.

claim¹, v.t. తనకు రాదగినదని గట్టిగా అర్థించు (గుర్తింపు మొ.); తనకు హక్కుకలదని వాదించు (~ *the victory*, జయము తనకు చెందినదని వాదించు); (ఒక వస్తువుకు తాను యజమానినని, తాను సత్యము చెప్పితినని) ప్రకటించు; ఒక వాస్తవాంశమును గుర్తింపవలసినదిగా అడుగు; వాదించు, నొక్కిచెప్పు; (వస్తువులకు సంబంధించి) (ముఖ్యముగా గుర్తింపునకు) అర్హత కలిగియుండు. ~ABLE a., ~ANT(1) n.

claim², n. తనకు రావలసి యున్నదని అర్థించుట (*lay ~ to*, తనదని వాదించు); ఒక వస్తువుపై అధికారము, చట్టరీత్యా హక్కు; ఒక వ్యక్తిని ఇమ్మని అడుగు అధికారము; (Mining etc.) ఒకరి వంతునకు కేటాయించిన భూమి; *~-*jumper*, మరియొకడు ఇంతకు ముందే తీసికొన్న భూమిని బలాత్కారముగా ఆక్రమించుకొనువాడు.

clairvoyance, n. దివ్యదృష్టి, పరోక్షమున నున్న వస్తువును, సంఘటనను మానసికముగా చూడగల ప్రజ్ఞ; అరుదైన అంతర్దృష్టి.

clairvoyant, n. (occas. fem. -*te*), & a. దివ్యదృష్టిగల (వ్యక్తి).

clam¹, var. of CLAMP¹ in tech. senses.

clam², n. మడతల గుల్లలుండి ఆహారముగా ఉపయోగపడు N. -American చేప జాతులు.

clamant, a. గోలచేయు, బలవంతముచేయు; తొందరతో కూడిన.

clamber, v.i., & n. చేతులతోను, కాళ్ళతోను ఎగబ్రాకు; శ్రమతో, లేదా కష్టపడి ఎక్కు.

clamm|y, a. తడిగానున్న, సాధారణముగా చల్లగను, జిడ్డుగను లేదా బంకగను ఉన్న (చేయి, సరిగా తయారుకాని రొట్టె, ఏదైన ఉపరిభాగము మొ. వానిని గురించి). ~iLY[2] adv., ~iNESS n.

clamour, n., & v.i. & t. అరచు, అరపు; గట్టిగాకోరు, నేరమారోపించు, లేదా కావలెనని అడుగు (abs., or *for*, ఒకదానికొరకు, *against*, ఒకదానికి వ్యతిరేకముగా); also as v.t.; ~ *down*, శాంతపరచు, ~ *out of, into*, force by ~, అరపులతో ఒత్తిడిచేసి ఒకదానిని మాన్పించు, ఒప్పించు): కోలాహలము. clamorOUS a., clamorousLY[2] adv.

clamp[1], n., & v.t. (also *clam* in some technical uses of n.). 1. బందు, బిగించు సాధనము, కొక్కెము, పట్టీ, సాధారణముగా ఇనుముతో చేయబడి వస్తువులకు గట్టితనము కలిగించుటకుగాని, వానిని పట్టియుంచుటకు గాని వాడునది; దేనినైన పట్టుకొనుటకు గాని, నొక్కుటకుగాని ఉపయోగించు పరికరములు. 2. v.t. బందు(ల)తో గట్టిపరచు, కలిపి కట్టు.

clamp[2], n., & v.t. 1. (కాల్చుటకు ప్రోగు చేసిన ఇటుకలు, గడ్డిక్రింద బంగాళదుంపలు మొ., పచ్చిక, కుళ్ళిన మొక్కలు, తోటలోని చెత్త, మొ. వాని) కుప్ప. 2. v.t. (ఇటుకలు మొ. వానిని) కుప్పవేయు.

clan, n. Scottish Highlanders ముఖ్యముగా పితృస్వామ్య వ్యవస్థలో ఉండగా ఒక మూల పురుషునినుండి ఉత్పన్నమైన వంశము (~-*man*, అట్టి వంశపు సభ్యుడు తోడిసభ్యుడు); తెగ; అవిభక్తకుటుంబము. ~nISH[1] a.; ~nishLY[2] adv., ~nishNESS n.; పక్షము, వర్గము, కూటము; (జీవరాసుల) జాతి, తరగతి.

clandestine, a. దొంగచాటు, రహస్యము. ~LY[2] adv.

clang, n., & v.i. & t. బిగ్గరగా మారుమ్రోగు లోహధ్వని (ముఖ్యముగా బాకా, ఆయుధములు, పెద్దగంట, కొన్ని పక్షులు చేయు ధ్వని); (vb) ఇట్టి ధ్వని చేయు ఒక వస్తువుచే ఇట్టి ధ్వని చేయించు.

clangour, n. ప్రతిధ్వనించు లోహధ్వనుల పరంపర, వ్యాప్తి. clangorOUS a., clangorousLY[2] adv.

clank, n., & v.i. & t. బరువైన గొలుసు వదలికవల్ల కలుగు ధ్వనివంటి ధ్వని; (vb) అట్టి ధ్వనిచేయు: (గొలుసు, బొక్కెన మొ.) అట్టి ధ్వని చేయునట్లు చేయు.

clanship, n. తెగ, వ్యవస్థ;పరస్పరము సహించలేని పక్షములుగా చీలిక; నాయకునిపట్ల భక్తి.

clap[1], n. (ఉరుముల, చప్పట్ల) పెద్ద ధ్వని; చరపు, తట్టుట (arch.).

clap[2], v.i. & t. (హర్షసూచకముగా) చప్పట్లు కొట్టు, సంకేతముగాకాని, వేడి యెక్కుటకు గాని చేతులుచరచు; చప్పుడగునట్లు (రెక్కలు) విదిలించు; ~ *on the back*, ప్రోత్సాహసూచకముగా గాని, అభినందన సూచకముగా గాని వీపుమీద చరచు; శీఘ్రముగాగాని, దృఢముగా గాని ఉంచు, పెట్టు (గుర్రమునకు ప్రక్కను తన్నెడు ముళ్ళు, వ్యక్తిని చెరసాలలో, వస్తువులపై సుంకము); ~ *on all sail*, పూర్తిగా అట్లుచేయు; ~ *up peace*, తొందరపడి శాంతి ఒప్పందముచేయు, ~ *up bargain*, లాభసాటియని నిర్లక్ష్యముతో లేదా తొందరపాటుతో కొను; ~ *eyes on*, దృష్టిపడు, (esp. w. neg); ~-*net*, పిట్టలను, కీటకములను పట్టుకొను వల, దారము లాగుటచే మూతపడునది.

clap[3], n. (not in decent use). సుఖవ్యాధి, gonorrhoea అను రోగము, సెగరోగము.

*clapboard, n. = WEATHER-*board*.

clapper, n. గంటయొక్క నాలుక, లేదా గంట వాయించు ఉపకరణము; పక్షులను అదలించుటకు చేతితోగాని, గాలివల్ల గాని మ్రోగు గిలక.

clapperclaw, v.t. (arch.). రక్కి కొట్టు,తిట్టు, కసితో దుర్భాషలాడు.

claptrap, n. & a. జనుల ఆమోదమును పొందుటకు వ్యక్తముచేయు భావము, వారి మెప్పులకొరకు ఉపయోగించు పదజాలము; ఆడంబరముతో కూడిన.

claque, claqueur, nn. కూలికి ప్రశంసాసూచకముగా చప్పట్లుకొట్టు ముఠా, అట్లు చప్పట్లుకొట్టు వ్యక్తి. [F]

clarabella, n. పిల్లనగ్రోవి ధ్వనివంటి శ్రావ్యమైన ధ్వని పుట్టు వాద్యపు గొట్టముల వరుస.

clarence, n. బండిలోపల నలుగురు, ముందు ఇద్దరు కూర్చొనుటకు వీలైన, గూడుగల నాలుగు చక్రముల శకటము; అద్దెకు దొరుకు నాలుగు చక్రముల బండి.

Clarenc(i)eux, n. England రాజు ప్రధాన అంగరక్షకులు ఐదుగురిలో రెండవవాడు.

clarendon, a. & n. (typog.). వివిధ పరిమాణములలో లావుగా అచ్చుపడు అచ్చు అక్షరముల నమూనా.

claret, n. & a. Bordeaux నుండి దిగుమతి చేసికొను ఎరుపురంగు French ద్రాక్ష సారాయి జాతులు; (sl.) రక్తము (*tap* one's ~, మోచేతితో కొట్టి ముక్కునుండి రక్తము వచ్చునట్లుచేయు); ~-colour(ed), ఎరుపు కలిసిన ఊదారంగు(గల); ఆ రంగు పూసిన కృత్రిమపు salmon-fly; ~-CUP[1], పానపాత్ర.

clarify, v.t. & i. (స్పష్టముగాలేని విషయమును, మనస్సును, దృష్టిని) స్పష్టపరచు; మాలిన్యము తొలగించు, శుభ్రముచేయు, పారదర్శకము గావించు (ద్రవము, వెన్న, గాలి మొ. వానిని), పారదర్శకమగు (lit., & fig. of literary style etc.). clarificATION n.

clarinet, n. సన్నాయివంటి ఒక వాద్యము; అట్టి ధ్వని కలిగించు పెక్కు గొట్టములుగల మరియొకవాద్యభాగము. clarinettIST(3)n.

clarion, n. & a. పూర్వము యుద్ధములో వాడబడుచుండిన ఒక రకము బాకా; ఉత్తేజము కలిగించు ధ్వని; దాని లక్షణముగల organ అను వాద్యపుభాగము; (adj.)స్పష్టముగను, బిగ్గరగను ఉన్న.

clarionet, n. = CLARINET.

clarity, n. స్పష్టత, స్వచ్ఛత.

clarkia, n. ఆకర్షణీయమైన పువ్వులుపూయు మొక్కజాతులు.

clary, n. తోటలో పెరుగు ఒక ఓషధి.

clash, v.i. & t., & n. ఢీకొనుట, ఆయుధములు పరస్పరము కొట్టుకొనుట, తాళములు గంటలు ఒకేసారి మ్రోగుటవల్ల కలుగునట్టి ధ్వనివంటి పెద్దగా వినిపించి వెంటనే ఆగిపోవు ధ్వని (చేయు), ఘర్షణ, విరోధము (v.i & n.); విభేదము; ఒకదానితో భిన్నముగానుండు; *colours* ~, రంగుల పొత్తు కుదరకపోవు; త్రోసికొనిపోవు, ఎదిరించు, (గంటలను) అన్నిటిని ఒకేసారి మ్రోగించు.

clasp[1], n. భాగములు ఒకదానితో ఒకటి లంకె పడునట్లు కలిపిఉంచు సాధనము, కొక్కెము, పమిట పిన్ను; పుస్తకపు అట్ట యొక్క లోహ బంధము; కౌగిలి, అందుబాటు; చేతిపట్టు, హస్తచాలనము; యుద్ధములో సాహసమును ప్రదర్శించినందుకు గుర్తింపుగా ఇచ్చిన పతకమును వ్రేలాడదీయు పట్టుపట్టీపై యుద్ధ

రంగపు వివరములతోకూడిన వ్రాతగల వెండి పట్టీ; ~-*knife*, ముడుచుటకు వీలైన చాకు, తెరచినప్పుడు కత్తిని కొలికి సరియైన స్థానములో నిలిపియుంచును.

clasp², v.t. & i. (కొక్కెము)కట్టు; కొక్కెముతో, కొక్కెమువలె కలుపు; చుట్టుముట్టు, దగ్గరగా పట్టుకొను, కౌగిలించుకొను; (మరియొకని చేతిని) పట్టుకొను; ~ *hands*, ఆవేశముతో కరచాలనముచేయు, ఇద్దరు ఒక ఉద్యమములో కలిసి పాల్గొను; (~ one's *hands*, ఒక చేతి వ్రేళ్ళు రెండవ చేతి లోనికి జొనుపు).

clasper, n. కృదర్థములలో esp., (pl.) ఆడువానిని పట్టుకొనుటకై కొన్ని మగ చేపలకును, కీటకములకును ఉండు అదనపు అవయవములు.

class, n., & v.t. **1.** సమాజములోని వర్గము, క్రమము (*higher*, *upper*, *middle*, *lower*, *working* ~*es*, ఆర్థిక స్థితిని బట్టి విభక్తమైన వివిధ వర్గములు; *the* ~*es*, ధనికులు లేదా విద్యావంతులు, opp. *the masses*, సామాన్య ప్రజలు); ~-*conscious* (*ness*), ముఖ్యముగా కార్మికులకు, ఇతర వర్గములకు నడుమ గల సంఘర్షణను గుర్తించి, దానిలో పాల్గొనుట; వర్ణవ్యవస్థ. **2.** కలిపి చదువు చెప్పబడు విద్యార్థుల సమూహము, చదువునకు వారు ఒక్కచో చేరు సమయము, వారి పాఠ్యాంశములు, *కళాశాలలో సమానస్థాయికి చెందిన విద్యార్థులందరును, (~-*fellow*, -*mate*, వర్తమానములో గాని, గతములో గాని సహాధ్యాయి; ~-*book*, పాఠ్యపుస్తకము; ~-*room*, పాఠములు చెప్పబడు తరగతిగది).**3.**(Englandలో గాక విదేశీయ సైన్యములలో) ఒక సంవత్సరము సైన్యములో చేరిన సైనికులందరును, (*the* 1960 ~, 1960 లో చేరిన సైనికులు). **4.** ‖ పరీక్షలో అభ్యర్థులకు లభించు శ్రేణి, కక్ష్య (*take a* ~, ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడగు; ~*man*, ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడైన అభ్యర్థి, opp. to *passman*, పరీక్షలో ఉత్తీర్ణుడు మాత్రమే అయిన అభ్యర్థి; ‖ ~-*list*, పరీక్షకులు అభ్యర్థుల కక్ష్యలను సూచించుచు ప్రకటించు పట్టిక. **5.** యోగ్యతనుబట్టి చేయు విభజన (so *high* ~, ఉత్తమ స్థాయి, *low* ~, తక్కువ స్థాయి, *first* ~, ప్రథమ స్థాయి, *second* ~, ద్వితీయస్థాయి. etc., & *first*, *second* ~, రైల్వే పెట్టెలలో తరగతులు;*no* ~, (sl.).చౌకబారు). **6.** ప అంశములోనైన సమానతవల్ల ఒక్క తరగతికి చెందినట్లు పేరుపొందిన వ్యక్తుల సముదాయము. **7.** (Nat. Hist.) అత్యున్నత విభజనము (జంతువు, వృక్షము, ఖనిజమును గూర్చి ~, *order*, *family*, *genus*, *species* అని విభజనక్రమము). **8.** విశిష్టత, ఉత్కృష్ట లక్షణము (also attrib.). **9.** v.t. ఒక తరగతిలో చేర్చు. ~ABLE, a.

classic, a. & n. **1.** ప్రథమ శ్రేణికి చెందిన, సర్వోత్కృష్టమైన; ప్రామాణికమైన ప్రాచీన Latin, Greek రచయితలకు, కళకు, లేదా సంస్కృతికి సంబంధించిన; Latin, Greek వర్ధిల్లిన ప్రాచీన కాలమునకు సంబంధించిన; సరళము, సమరసభరితము, క్రమబద్ధము, సుపరిష్కృతము నైన ప్రాచీన శైలిలో (వ్రాయబడిన)(cf. ROMANTIC); సాహిత్యముతో సంబంధముగల(~ *ground*, సాహిత్య సంబంధము గల తావు);‖~ *races*, England లో కొన్ని పందెములు. **2.** n. ఉత్తమశ్రేణికి చెందిన రచయిత, కళాకారుడు, లేదా కళ, ఉదాహరణము; ప్రాచీన Greek లేదా Latin రచయిత; Latin, Greek విద్వాంసుడు; ప్రాచీనసంప్రదాయముల అనుయాయి (cf. ROMANTIC); (pl.) ప్రాచీనవాఙ్మయాధ్యయనము.

classical, a. ప్రామాణికము, ప్రథమశ్రేణికి చెందినది, ముఖ్యముగా సాహిత్యములో, ప్రాచీన Greek లేదా Latin భాషలలోని ప్రామాణిక రచయితలకు, లేదా కళకు సంబంధించిన; వీనిలో పాండిత్యము గల; వీనిపై ఆధారపడిన (~ *education*, ప్రాచీన సాహిత్యాధ్యయనము); ప్రాచీనకాలమునాటి నియమబద్ధమైన శైలిలో, ఆ శైలి ననుకరించు (as prec., cf. ROMANTIC). ~ISM(3), ~ITY, nn., ~LY² adv.

classicism, -ist, nn. ప్రాచీన కావ్యశైలి అనుసరణము, అనుసరించువాడు; ప్రాచీన సాహిత్య పాండిత్యము, అందు పండితుడు; ప్రాచీన సాహిత్యాధ్యయనము ముఖ్యమని సమర్థించుట, అట్లు సమర్థించువాడు; (-*ism*), a. Latin లేదా Greek నుడికారము. జాతీయము.

classicize, -ise, v.t. & i. ఉదాత్తముగావించు; ప్రాచీన శైలి ననుకరించు.

classico-, comb. form of L *classicus* w. senses of CLASSIC, సర్వోత్కృష్టము. **classico**LATRY, n.

classif|y, v.t. వర్గీకరించు; ఒక తరగతికి చెందినదని నిర్ణయించు; ~*ied*, రహస్యమని అధికారికముగా పేర్కొనబడినది. ~iABLE, ~icatORY, aa., ~icATION, ~iER¹, nn.

classy, a. (sl.). శ్రేష్ఠమైన.

clastic, a. (geol.). పూర్వపు రాతిబండల యొక్క విరిగిన ముక్కలతో కూడిన; ~ *rocks*, పిండ శిలలు మొదలైనవి.

clatter, v.i. & t., & n. పళ్ళెరములు కొట్టుకొన్నప్పటి ధ్వనివంటి రణగొణధ్వని(చేయు); బిగ్గరగాసాగు సంభాషణ(తో మారుమ్రోగు); ~*along*, *down*, etc., అట్టి ధ్వనితో, క్రింద పడు; (v.t.) (పళ్ళెరములు మొ.) ఒకదానితో ఒకటి కొట్టుకొని రణగొణధ్వని కలిగించునట్లు చేయు.

clause, n. చిన్న వాక్యము; (Gram.) కర్త, కర్మ ఉన్న వాక్యభాగము; సంధిపత్రము, చట్టము, లేదా ఒడంబడికలో ఒక నిబంధన.

claustral, a. క్రైస్తవమఠ (విహార) సంబంధమైన, ఇరుకైన.

claustrophobia, n. సంవృతప్రదేశములను గూర్చిన అకారణ భయము, సంవృత స్థలభీతి.

clavate, a. (bot.). గదవంటి ఆకారము గల.

clavichord, n. piano అను వాద్యపు పూర్వ రూపము, keyboard తో కూడిన మొదటి తంత్రీవాద్యము.

clavicle, n. కంఠాస్థి, జత్రువు. **clavicul**AR¹.

claviform, a. గద వంటి ఆకారము గల.

claw¹, n. జంతువు లేదా పక్షి యొక్క కాలికి ఉండు వాడి గోరు (*pare*, *cut*, *the* ~*s of*, నిరాయుధుని చేయు), పంజా, గుల్ల చేపకు ఉండు పటకారు వంటి అవయవము; (contempt.) చేయి; పట్టుకొనుట, పట్టియుంచుట మొ. వానికి వీలిచ్చు పరికరము (~-*hammer*, మేకులను లాగివేయుటకు వీలుగా వంగిన, చీలికగల కొనయున్న సుత్తి; ~-*hammer coat*, సాయంకాలము ధరించుటకై ఒంటిని అంటియుండునట్లు కుట్టిన coat), (-)claw**ED**², a.

claw², v.t. & i. గోళ్ళతో గాని, చేతులతో గాని బరుకు, గోకు, చీల్చు, పట్టు, లేదా తనవైపు లాగు (~*me* & *I'll* ~*thee*, f. obs. sense, still Sc., మృదువుగా గోకుట); (naut.) గాలి వీచు దిశగా పోవు. esp. ~ *off*,తీరమును వీడి దూరముగా పోవు;

clay, n. ఇటుకలు, కుండలు మొదలగునవి చేయుటకు వాడు బంకమన్ను, రేగడిమన్ను;

మానవదేహము (ఏర్పడిన పదార్థము) (*wet, moisten*, one's ~, త్రాగు); (also ~ *pipe*, మట్టితోచేసిన పొగత్రాగు గొట్టము (*yard of* ~, పొడుగుగా నున్నట్టిది); ~-*-cold*, మట్టివలె చల్లగానున్న (సాధారణ ముగా మృతులను గూర్చి). ~eY² a.

claymore, n. ప్రాచీనకాలమున Scotland లో వాడబడిన ఇరువైపుల పదునుగల పట్టాకత్తి; (incorrectly, తప్పువాడుకలో) 16 వ శతాబ్దములో ప్రవేశపెట్టబడిన, పేము పిడికలిగి తరచు ఒకవైపే పదునుగల పట్టాకత్తి.

clean¹, a. 1. నిర్మలము, మైలలేనిది, స్వచ్ఛము (కలుపు మొక్కలులేని నేల, అడుగున ఒక జాతి నత్తగుల్లలు అంటియుండని ఓడ, ఏ వ్రాతయు లేని కాగితము, దిద్దుబాటులు లేని printing-proof; ~BILL⁴ (ఓడలోనున్నవారి కెవ్వరికిని) వ్యాధులు లేవని నిర్ధారణచేసి ఇచ్చు పత్రము; ~ *hands*, ~-*handed*, ~-*handedness*, అమాయకత, అమాయకము; ~-*fingered*; లంచము పట్టని; ~ *slate*, fig., ఏ పూచీలు లేకుండుట; ~ *tongue*, అసభ్యపు మాటలు పలుకని సంయమము. ~ BREAST¹, మనస్సులోని మాటను బయట పెట్టుట; *come* ~ sl., ఒప్పుకొను, జరిగినది బయటపెట్టు; *show a* ~ *pair of heels*, వేగముగా పారిపోవు; ~-*bred*, మంచి జాతికి చెందిన); (Bibl.) కర్మకాండకు సంబంధించిన మైలగాని, వ్యాధిగాని లేని; (జంతువులు మొ. వానిని గూర్చి) ఆహారముగా ఉపయోగించుటకు తగియున్న (ముఖ్యముగా ~ *fish*, గ్రుడ్లు పెట్టుచుండని, లేదా పెట్టుట అప్పుడే పూర్తయిన చేప). 2 మాలిన్యము సహింపని, (~ *servant*, శుభ్రముగ ఉండు నౌకరు), శుభ్రమైన. 3. అంగముల పొందికగల, చక్కని ఆకృతిగల, (కీళ్ళు, విగ్రహము, ~-*limbed*; అంగసౌష్ఠవము గల; ~ *ship*, కొనలు సన్నగా చేసిన ఓడ). 4. చురుకైన, నేర్పుతో కూడిన, మడ్డితనముతో (పని) చెడగొట్టని (~ *fielding*, బంతిని పట్టుకొనుటకు చురుకుగా, నేర్పుతో ప్రయత్నించుచుండుట). 5. సమమైన, అడ్డులేని, సునిర్దిష్టమైన, సమగ్రమైన (~ *sweep*, పూర్తిగా నివారించుట; ~ *timber*, సుడులు లేని కలప). 6. అనౌచిత్యము లేని, esp. *keep it* ~ (colloq.), అసభ్యత చోరకుండ ఉంచు. ~NESS n.

clean², adv. పూర్తిగా, సూటిగా, తక్షణమే, ఆమూలాగ్రము, కేవలము, ఏ పరతులు లేకుండ (~ *gone*, పూర్తిగా పోయిన, ~ *bowled*, పూర్తిగా ఓడింపబడిన, *cut* ~ *through*, సాంతము ఛేదించిన, ~ *mad*, పూర్తి పిచ్చి, ~ *wrong*, పూర్తిగా తప్పైన); ~ *cut*, స్పష్టముగా తీర్చిదిద్దిన.

clean³, v.t., & n. 1. (మురికి మొ. వాని నుంచి) శుభ్రపరచు; (తన పళ్ళెరమును) ఖాళీచేయు; make one*self* ~, తన్ను తాను శుభ్రము చేసికొను (also ~ *up*, శుభ్రమగు); ~ *up*, (వస్తువులను) చక్కగా అమర్చు, చిందరవందరగా నున్నవానిని సర్దు, (colloq.) లాభముగా గడించు; ~ *out*, ఖాళీచేయు, ఊడదీయు (esp. sl.. ఒకవ్యక్తినుండి డబ్బును పూర్తిగా లాగివేయు); ~ *down*, కుంచెతో గాని, తడిబట్టతో తుడిచిగాని శుభ్రముచేయు. ~ABLE a., (-)~ER¹(1, 2), n. 2. n. ~ing (*give it a* ~, దానిని శుభ్రము చేయుము).

cleanly¹, adv. శుభ్రముగా.

cleanl|y², a. శుభ్రముగా ఉండు అభ్యాసము గల, శుభ్రతను గురించి పట్టించుకొను. ~i-LY² adv., ~INESS n.

cleanse, v.t. శుభ్రము చేయు (now formal or arch. for *clean* in lit. sense); పవిత్రము కావించు (పాపము మొ.వానినుంచి); (Bibl.) (కుష్ఠురోగి మొ.వానిని) వ్యాధినుండి విముక్తుని గావించు.

clear¹, a. & adv. 1. మసకలేని, పారదర్శకమైన, మడ్డిగాలేని, కాంతిమంతమైన, మచ్చలు లేని (~-*starch*, v.t., = చక్కగా గంజి పట్టించు; ~*conscience*, తాను తప్పు చేయలేదను నమ్మిక); స్పష్టము, అసందిగ్ధము, సుబోధము, గజిబిజిగా లేని, సువ్యక్తము (*in* ~, సాంకేతిక భాషలో లేకుండ); వివేచించెడి, గూఢార్థము గ్రహించెడి, (~-*sighted*, ~ *sightedness*, usu.fig. విషయ పరిజ్ఞానశక్తి); నమ్మెడి, నిశ్చితమైన; స్పష్టముగ వినిపించు; తగ్గింపు లేకుండ, నికరమైన; విముక్తిపొందిన; పూర్తి (*three* ~ *days*, పూర్తిగా మూడు రోజులు); తెరచియున్న, అడ్డులేని (*coast is* ~, చూచువారు గాని, అడ్డుపడువారు గాని లేని); ఊరకయున్న, స్వతంత్రమైన, ఋణగ్రస్తముకాని. 2. adv. స్పష్టముగా (*speak loud &* ~, బిగ్గరగను, స్పష్టముగను భాషించు; ~-*cut*, సునిర్దిష్టము; *show* ~, స్పష్టముగ కనిపించు, *shine* ~, స్పష్టముగ మెరయు; నిశ్శేషముగ; విడిగా, అంటుకొనియుండక (*stand* ~ ముట్టుకొనక దూరముగా నిలుచు).

clear², v.t. & i. శుభ్రము చేయు, శుభ్రమగు (~*the air*, lit. ఉక్క తొలగునట్లు చేయు, fig. అనుమానము, నిర్బంధము, చిరచిరలు మొ. వానిని తొలగించి వాతావరణమును శుభ్రము చేయు; ~one's *throat*, గొంతు సవరించుకొను); నిర్దోషి యని నిరూపించు లేదా ప్రకటించు; అడ్డు లేకుండ చేయు (~ *the decks for action*, యుద్ధమునకు సిద్ధపడు; ~*land*, సాగునకు ముందు చెట్లు మొ. వానిని కొట్టివేయు); ఆటంకమును తొలగించు, esp. (~*out of the way*, దారికి అడ్డు రాకుండ తొలగు); కరిగిపోవు (also sl, (వ్యక్తులు) వెళ్ళిపోవు; ఖాళీచేయు, ఖాళీయగు; అంటకుండ మీదుగనో, ప్రక్కగనో పోవు (ముఖ్యముగా దుముకుట, ~ *a gate*, ద్వారమును అంటకుండ దాని మీదుగా దుముకు); (Naut.) చెల్లించవలసిన సుంకము లన్నిటిని చెల్లించి ఓడను విడిపించు (intr. ఓడను గూర్చి) సముద్రయానము చేయు; ఇకముందు ఇవ్వవలసిన కూలి మొత్తమును ఒకేసారి ఇచ్చివేయు; (మొత్తమును) నికరమైన లాభముగా గడించు; ~ *away*, తొలగించు, బల్ల మీదినుండి ఆహారమును తొలగించు, (మంచు మొదలైనవి) మాయమగు; ~ *off*, వెడలగొట్టు, కరగిపోవు; (అనాహూతులు) వెడలిపోవు; ~ *out*, ఖాళీచేయు; ~ *up* (బోధపడని రహస్యమును) గ్రహించు; శుభ్రము చేయు, సర్దు, (వాతావరణము మొ. వానిని గూర్చి) నిర్మలమగు.

clearance, n. సాఫు చేయుట; అడ్డంకులు తొలగించుట; Clearing-House ద్వారా cheques pass చేయుట; Custom-House వద్ద ఓడకు ఇచ్చు నిరాక్షేపణ పత్రము; ప్రభుత్వోద్యోగమునుండి తొలగుట కిచ్చు అనుమతి; (mech.) యంత్రములో రెండు భాగములు కదలుటకై కల్పించిన అవకాశము;‖~ *sale*, అవసరము లేని సరకును తొలగించివేయుటకు తగ్గింపు ధరలకు చేయు అమ్మకము.

clearcole, n., & v.t. మెరుపుకలిగించు ద్రావకముతో పొడి సుద్దను గాని సీసమును గాని కలిపి ఇంటికి రంగు వేయునప్పుడు పూయు మొదటి పూత. ఆ ద్రవముతో పూతపూయు.

clearing, n. కృదర్థములలో; ముఖ్యముగా ప్రథమముందుండిన అడవిలో వ్యవసాయము కొరకు చదును చేసిన భూభాగము; C~

Hospital, రోగులను, క్షతగాత్రులను తాత్కాలికముగా పరీక్షించి చికిత్స చేయుటకై (యుద్ధరంగములో) ఏర్పరచిన చికిత్సాలయము; *C~-House*, London లో పరస్పరము cheques వినిమయము చేసికొని మిగిలిన మొత్తములు రొక్కముగా తీసికొనుటకు bankers ఏర్పరచుకొన్న సంస్థ; *~-house*, fig. వసూలు చేయుటకును, పంపిణీ చేయుటకును ఏర్పరచిన ఒక వ్యవస్థ.

clearly, adv. జ్ఞానేంద్రియములకు, మనస్సుతో, స్పష్టముగా; సువ్యక్తముగా, నిస్సంశయముగా, (ప్రత్యుత్తరములలో) ఔను, సందేహము లేదు.

clearness, n. పారదర్శకత; జ్ఞానేంద్రియములకు, మనస్సు యొక్క స్పష్టత; అడ్డంకులు లేకుండుట.

cleat, n. గూటము; కాలూనుటకు ఆధారముగా గాని, త్రాళ్ళు జారిపోకుండుటకు గాని, దూలము, ఓడమీదికి ఎక్కుటకు వేయు gangway మొ. వానికి తగిలించినట్టి పొడుచుకొని వచ్చిన గూటము; దేనికైన త్రాళ్ళను బిగించుటకు కొయ్యతో గాని, ఇనుముతో గాని చేసి తగిలించిన గూటము.

cleavage, n. (ఖనిజము, రాజకీయపక్షము, అభిప్రాయము, ప్రభుత్వము) చీలునట్టి పద్ధతి (*lines of ~*, చీలిక గీతలు, *planes of ~*, చీలిక యొక్క సమతలములు).

cleave[1], v.t. & i. చీల్చు (విడివడునట్లు, రెండుగా); నరుకు, విరుచు, విడివడు (ముఖ్యముగా చీలిక అంచు వెంట), (*cleft palate*, నోటి పై రూపభ్యము; *in a cleft stick*, ఇరుకున పడి ముందునకు గాని, వెనుకకు గాని పోలేకపోవు; *cloven hoof*, వెమరువేయు చతుష్పాత్తులకు, Pan అను Greek దేవతకు, సైతానుకు ఉండు చీలిన గిట్ట; *show the cloven hoof*, దుష్ట స్వభావమును బయట పెట్టు); (గాలి, నీరు) గుండా ముందునకు సాగు; (భూమిని, మనుష్యులను) వేరుపరచియుంచు (బీటను గురించి lit. & fig.).cleavABLE a.

cleave[2], v i. అంటుకొను, పట్టియుండు. (arch. exc. in fig. sense of, విశ్వాసము కలిగియుండు).

cleaver, n. కృదర్థములలో; esp. మాంసమును ముక్కలుగా నరుకు కసాయివాని కత్తి.

cleavers, cliv-, n. (used as sing. or pl.), బట్టలకు అంటుకొను ఒకరకము గడ్డి, తీగ.

cleek n. దాదాపు తిన్నని, ఇరుకైన ముఖము కలిగి, ఇనుప పిడి అమర్చి, golf ఆటలో ఉపయోగించు కట్టె.

clef, n. పాశ్చాత్య సంగీతములో స్వరములోని తారమంద్రాది భేదమును సూచించుటకు వాడు మూడు సంకేతములలో ఒకటి.

cleft[1], n. పగులు, బీట, చీలిక.

cleft[2], see CLEAVE[1].

|| **cleg**, n. బూడిదరంగు గల పెద్ద కీటకము, జోరీగ.

cleistogamic, a. (bot.). సదాముకుళితమై స్వపరాగ సంపర్కమున ఫలించు (కొన్ని పుష్పజాతులను గూర్చి).

|| **clem**, v.t. & i. పస్తు ఉండు, పస్తు ఉంచు.

clematis, n. ఒక జాతి తీగెలుసాగు పొద.

clemency, n., **clement**, a. శాంత స్వభావము, తీవ్రతలేని, ప్రశాంతమైన వాతావరణము; దయ(చూపుట).

clench, clinch, v.t. & i., & n. 1. (మేకును, చీలను) కొట్టిన తరువాత ఊడిపోకుండ కొనను ప్రక్కకు వంచు; (దంతములు, చేతివ్రేళ్ళు) గట్టిగా బిగబట్టు; గట్టిగా పట్టుకొను; (ముష్టియుద్ధముచేయు వారిని గూర్చి) పూర్తిగా చేయి యెత్తి కొట్టుటకు వీలుకానంతటి దగ్గరగావచ్చు; (Naut.) (త్రాటిని) ప్రత్యేకమగు ముడితో బిగించు; (వాదము, బేరము) నిస్సందిగ్ధముగా ఆమోదించు, తేల్చివేయు. 2. n. పైన పేర్కొనబడిన కార్యములు లేదా వాని ఫలితముగా ఏర్పడిన స్థితి.

clencher. See CLINCHER.

Cleopatra's needle, n. London లో Thames నది పొతగట్టున ఉన్న Egyptian సూచ్యాకార స్తంభము.

clepsydra, n. ప్రాచీనకాలపు నీటి గడియారము.

clerestory, n. aisle కప్పులమీద కిటికీలవరుస కలిగియుండు cathedral లేదా church యొక్క గోడభాగము.

clergy, n. క్రైస్తవమతములో పురోహిత వ్యవస్థ, పూజాదికము నిర్వర్తించుటకు దీక్ష ఈయబడిన వారందరును (*the ~*, usu. has pl. vb; *a ~*, ఒక దేశమునకో, church కో చెందిన పురోహిత బృందము, has usu. sing. vb); ~men, పురోహితులు; (hist.) పురోహిత వ్యవస్థలో సభ్యత్వము, వారికి తగిన పాండిత్యము (*benefit of ~*, మొదట లౌకిక న్యాయస్థానములో విచారణ నుండియు, తరువాత మొదటి దోషివ్యవస్థాపనము జరిగినప్పుడు దండన నుండియు అక్షరాస్యులందరికి లభించుచుండిన మినహాయింపు); *~man*, దీక్ష ఈయబడిన పురోహితుడు, ముఖ్యముగా ప్రభుత్వామోదముగల మతశాఖలో; *~man's week, fortnight*, మొదటి, రెండవ ఆదివారములకు ముందు వెనుకల నుండు మిగిలిన దినములన్నిటిలోను సెలవు; *~woman*, ముఖ్యముగా ఒక పేటపై మతాధికారముగల, పురోహితుని భార్య, కూతురు మొదలైనవారు.

cleric, a. (arch.), & n. పురోహితుడు; పురోహిత వ్యవస్థకు చెందిన. **clerico-** comb. form.

clerical, a. & n. పురోహితవ్యవస్థకు, పురోహితునకు, లేదా పురోహితులకు సంబంధించిన; గుమాస్తా(ల)కు సంబంధించిన, గుమాస్తా(లు) చేసిన (*~ error*, వ్రాతలోవచ్చిన పొరపాటు; *~ duties*, గుమాస్తాలు నిర్వహించవలసిన విధులు, *~ staff*, గుమాస్తాలు); (n.) శాసన సభ మొ. వానిలో మతాధికారిపక్ష సభ్యుడు. ~ISM(3), ~IST(2), nn., ~IZE(3) v.t., ~ITY n., ~LY[2] adv.

clerihew, n. సాధారణముగా అసమముగ నుండు నాలుగు పంక్తులు గల చిన్న చమత్కారయుక్తమైన లేదా హాస్యముతో కూడిన లేదా అర్థరహితమైన పద్యము.

clerk, n. (Also *~in holy orders*) పురోహితుడు (arch., legal, & వ్రాయసగాని హోదా తెలుపుటకు సంతకము క్రింద చేర్చు పదము); Parish Church లో కర్మకాండకు సంబంధించని ఇతర విధులు నిర్వహించు అధికారి; (no) *great ~*, పండితుడు (కాడు) (arch.); కవిలెలు మొదలైనవి అధీనములో ఉంచుకొను అధికారి, కార్యదర్శి, గుమాస్తా; (*Town C~*) నగరపాలక సంస్థలో గుమాస్తా (సాధారణముగా ఇతడు న్యాయవాదిగా ఉండును); bank, office, దుకాణము మొ. వానిలో వ్రాతకోతలకును, నకళ్ళు తీయుటకును, లెక్కల వివరములు చూచుకొనుటకును నియుక్తుడగు ఉద్యోగి; *దుకాణములో సహాయకుడు, పనివాడు; *C~ of the Weather*, వాతావరణ శాస్త్రమునకు నరరూపారోపము; *~ of the works*, గుత్తకు భవనములు నిర్మించునప్పుడు కావలసిన వస్తువులు మొ. వాని పర్యవేక్షణ చేయు ఉద్యోగి. ~DOM, ~ESS[1], ~SHIP(1,3), nn., ~LY[1] a.

clever, a చతురుడు, నిపుణము, కదలికలో తిన్ననైన (~ *horse*, గరడీ చక్కగా చేయ గల); నేర్పుగల, ప్రజ్ఞగల; చాకచక్యము గల (కర్త, లేదా చేసిన పని); ~-~, మిక్కిలి చాతుర్యము గల. ~ISH^1(2) a., ~LY^2 adv., ~NESS n.

clevis, n. దూలము కొనను ఉపకరణమును తగిలించుటకు U ఆకారములో ఉన్న ఇనుప కొక్కెము.

clew, n., & v.t. **1.** దారపు లేదా నూలు ఉండ; పురాణగాథలలో వ్యూహములో ముందు దారి తెలిసికొనుటకు దీనిని ఉపయోగించిన విధము. = CLUE. **2.** (naut.). చిక్కపు ఉయ్యాలను వ్రేలాడదీయు చిన్న త్రాళ్ళు, తెరచాప క్రింది కొన. **3.** v.t. ~ *up*, తెర చాపను చుట్టి కట్టుటకు క్రింది కొనలను స్తంభము వైపు లాగు.

cliche, n. అచ్చువేయు మూస; బహుళ ప్రచారము వల్ల ప్రాతబడ్డ పదబంధము. [F]

click, n., & v.i. కటుక్కుమను శబ్దము (చేయు); ఇట్టి ధ్వనితో పనిచేయు యంత్రపు మీట; (గుర్రమును గూర్చి) ముందుకాళ్ళు, వెనుకకాళ్ళ లాడములు తగులు (n. ఈ దోషము); (S. -Afr. langg.) ఉచ్చారణగా నాదరహితమైన చప్పరించుచున్న ధ్వని (చేయు); (sl.) తన లక్ష్యము సాధించు, ఒప్పందలకు వచ్చు; ~ER^1 n., పాదరక్షలు కుట్టువారిలో చర్మమును కత్తిరించి ఇతరులకు కుట్టుటకిచ్చుforeman; || (Printing) అచ్చు కూర్చువారిలో పని పురమాయించు foreman.

client, n. (Rom. Ant.) భూస్వామి రక్షణలో ఉన్న సామాన్యజనుడు; (arch.) ఆశ్రితుడు, వెన్నంటి యుండువాడు; న్యాయవాదిని తన పక్షమున వాదించుటకు కుదుర్చుకొన్నవాడు; ఏ వృత్తిలో నున్నవానినైన తనకై పనిచేయుటకు కుదుర్చుకొన్నవాడు; ఖాతాదారు. ~AGE, ~SHIP, nn., ~LESS, a.

clientele, n. **1.** ఒక వ్యక్తిపై ఆధారపడిఉన్న వారు, అనుయాయులు. **2.** ఖాతాదారులు, (వైద్యుడు, దుకాణము, నాటకశాల మొ. వానికి) మద్దతు నిచ్చువారు.

cliff, n. సాధారణముగ సముద్రము పైన ముందువరకు వచ్చియుండు, నిట్టనిలువుగ నుండు ఎత్తైన కొండ; *cliffsman*, పర్వతారోహణ నిపుణుడు.

climacteric, a. & n. **1.** విషమము, సంకట ప్రాయమైన; (Physiol. & Med.) జీవితములో ప్రాణశక్తి సన్నగిల్లుట మొదలగు (45-60 ఏండ్ల మధ్య) దశలో సంభవించెడి. **2.** n. జీవితములో గడ్డుదశ, గండము (7 అంకెయొక్క గుణకము, 7 అంకెను బేసి అంకెచే గుణించగా వచ్చు ఈడు; *grand* ~, 63 వ సంవత్సరము).

climate, n శీతోష్ణత, గాలి, పొడితేమలు, వెలుగు మొదలగునవి (నిర్దిష్టమైనవి) గల ప్రాంతము; (fig.) ఒక సంఘపు, లేదా యుగపు నడత తీరు, ఒకదాని గుణము. **climatIC** a., **climatICALLY** adv., **climatoLOGY** n., **climatoLOGICAL** a.

climax, n., & v.i. & t. **1.** సోపానక్రమము; ఆ విధముగ పేర్చబడిన భావముల లేదా ఉక్తుల శ్రేణి; వీనిలో చివరిది; తుది, పరాకాష్ఠ, శిఖరము; (irreg.) **climactIC** a. **2.** vb. పరాకాష్ఠ నందుకొను, పరాకాష్ఠ పొందించు.

climb, v.t. & i. & n. అధిరోహించు, ఎక్కు, మీదికిపోవు, (t. & i., ముఖ్యముగా చేతుల ఊతతో); ~ *down*, (t. & i.) దిగు (కొండ మొ. or abs.) similarly (intr.) ముందున్న స్థానమునుండి వెనుకకు మరలు, లొంగు; (సూర్యుడు, విమానము మొ. వానిని గూర్చి) మెల్లగా మీదికి పోవు; (మొక్కలను గూర్చి) తీగెలకు చెట్టు, తడక మొదలగువాని ఆధారము లభించు; పటవాలుగ పైకిలేచు; పరిశ్రమచే సాంఘికస్థాయిలో, బుద్ధిబలములో, మానసిక బలములో ఉన్నతి నొందు; ~*ing-iron*, చెట్లను, పటవాలుగనున్న మంచుకొండలను ఎక్కుటకు పాదరక్షలకు అమర్చుటకు వీలగు ఇనుపమేకుల పట్టి; **climbABLE** a. **2.** n. ఆరోహణములో ఒక భాగము (~-*down*, ప్రకటించిన సంకల్పమును విడనాడుట, ఎక్కవలసిన, ఎక్కిన ప్రదేశము).

climber, n. కృదర్థములలో; esp., పైకి ప్రాకు తీగ; సాధారణముగా కాళ్ళకు ముందు రెండు వ్రేళ్ళను, వెనుక రెండు వ్రేళ్ళను ఉండు పక్షి జాతులు; సాంఘికముగా పైకివచ్చుచున్న వ్యక్తి.

clime, n. (poet.). సీమ, దేశము (వాతావరణ పరిస్థితులతో ప్రమేయము కలిగి గాని, లేక గాని).

clinch. See CLENCH.

clincher, clencher, n. కృదర్థములలో; esp.: ఒక ప్రశ్నను, సమస్యను విజయవంతముగ పరిష్కరించు పలుకు, వాదము; *clincher-built* = CLINKER-BUILT.

cling, v.i. ~ *together*, ఒకటిగా అతికి యుండు, అంటిపెట్టుకొనియుండు, విడదీయ నీయని; (బంకవల్ల గాని, పీల్చుటవల్ల గాని, చేతితో పట్టుకొనుటవల్ల గాని, కౌగిలించుకొనుటవల్ల గాని) అంటియుండు, తగిలి యుండు; ~*ing garments*, ఒంటిని అంటిపెట్టుకొనియుండి దేహముయొక్క, అవయవముల యొక్క ఆకృతిని చూపు దుస్తులు); (మిత్రునిపట్ల, అలవాటు, అభిప్రాయము విషయమున) విడువకుండ విశ్వాసముతో నిలుచు; ~*stone*, గింజను గుజ్జు అంటిపెట్టుకొనియుండు peach లేక nectarine ఫలజాతి.

clinic, n. వైద్యశాలలో రోగి మంచము దగ్గరనే వైద్యమును, శస్త్రచికిత్సను బోధించుట; అట్లు బోధింపబడు తరగతి, అట్లు నిర్వహింపబడు సంస్థ; *SEMINAR (చివరి రెండు అర్థములు).

clinical, a. (med.). రోగి మంచము దగ్గర, దాని సంబంధమైన (ముఖ్యముగా అక్కడ జరుగు వైద్యబోధ, ఉపన్యాసములను గురించి; ~ *thermometer*, రోగి శరీరపు ఉష్ణతను కొలుచు మాపకము). ~LY^2 adv.

clink^1, n., & v.i. & t. గంట వంటి ధ్వని (చేయు, గ్లాసులతో అట్టి ధ్వని చేయించు); || ~*ing* (sl. as a. & adv.). అత్యంత (శ్రేష్ఠము, మేలైన), as *a* ~*ing*, or ~*ing good*; *race*, మిక్కిలి మంచి పందెము; ~-*stone*, felspar అను ఖనిజపు రకములు (కొట్టినప్పుడు ఇనుమువలె ధ్వనించుటను బట్టి); || ~er^1 n. (sl.) మంచి నమూనా.

clink^2, n. (sl.). చెరసాల, ఖైదు(esp. *in* ~).

clinker^2, n. Holland దేశమునకు చెందిన చాల గట్టి పసుపుపచ్చని ఇటుక; అత్యధికము గు వేడిమివల్ల ఉపరితలము గాజుగా మారిన ఇటుక; కరిగి అతుకుకొన్న ఇటుకల ముద్ద, లేదా ముద్దకట్టిన లోహపు మురికి, లేదా అగ్నిపర్వతములో నుండి రాయి కరిగిన ద్రవపు ముద్ద (లావా).

clinker-built, a. (పడవలను గూర్చి) మీది కొయ్యపలకలు క్రిందు ముఖముగా ఒక దానిపై ఒకటి ఉండునట్లు అమర్చి ప్రక్కకు వంచిన రాగి మేకులతో బిగించి నిర్మించినట్టి.

clinometer, n. పటవాలు తలములను కొలుచు పరికరము.

Clio, n. దేశచరిత్ర (యొక్క. అధిదేవత).

clip^1, v.t., & n. **1.** దగ్గరగా చుట్టుముట్టు,

గట్టిగా పట్టుకొను. 2. n వస్తువులను కలిపి పట్టుకొనుటకు లేదా గుర్తుగా వస్తువునకు తగి లించుటకు వాడు సాధనము; పమిట పిన్ను; తుపాకిగుండ్ల బొత్తి.

clip², v.t., & n. 1. కత్తిరించు, కత్తిరించి చక్కదిద్దు, అట్లు తలవెంట్రుకలను, గొర్రె బొచ్చును కొంతభాగము తీసివేయు; ఆ విధముగా (వ్యక్తి శిరోజములను, గొర్రె బొచ్చును) తొలగించు, (~ one's *wings*, అపేక్షించిన ఫలమునకై ప్రయత్నించలేని అసమర్థునిగా చేయు); (railway, bus, etc. ticket) లో చిన్న ముక్కను కత్తిరించి అది వాడబడినదని తెలియునట్లు చేయు; ~**pie**, n. (colloq.), బస్సులో పనిచేయు ఆడ కండక్టరు; (నాణెపు) అంచును చెక్కు; మాటలలో అక్షరములనో, గుణితాక్షరములనో వదలివేయు; (అక్షరము మొ.) వదలివేయు (~ *his gs*, g అను అక్షరపు ధ్వని పలుకడు). 2. n. జుట్టు కత్తిరించుట లేదా ఉన్ని కత్తిరించుట; గొర్రె లేదా మందనుంచి కత్తిరించబడిన మొత్తము ఉన్ని; చేతితో, కొరడా మొ. వానితో ఛెళ్ళున కొట్టిన దెబ్బ.

clipper, n. కృదర్థములలో; also or esp.: జుట్టు కత్తిరించు పరికరము; వడిగా పోవునది (ముఖ్యముగా గుర్రమును లేదా ఓడను గూర్చి); చొచ్చుకొనిపోవు ముఖభాగమును, స్తంభములమర్చిన వెనుకభాగమును గల ఓడ; సముద్రముల మీదుగ సంచరించు సముద్ర విమానము P; (sl.) తన జాతిలో సర్వోత్కృష్టమైనది.

clipping¹, n. కృదర్థములలో; esp., కత్తిరించబడిన ముక్క, *వార్తాపత్రికనుంచి కత్తిరించిన భాగము.

clipping², a. కృదర్థములలో; esp., (sl.) అత్యుత్తమము.

clique, n. ఇతరులను చేరనీయని చిన్న వర్గము, జుట్టు, ముఠా. **cliquISH¹**, **cliqu(e)Y²**, aa., **cliquishNESS**, **cliquISM(2)**, nn.

clitoris, n. స్త్రీజననేంద్రియములో శిశ్నమును పోలిన అవయవభాగము.

clivers. See CLEAVERS.

cloaca, n. (pl.-*ae*). మురుగుకాలువ; పక్షులు, సరీసృపములు మొ. వాని మలద్వారము; అధర్మము ప్రోగుపడు చోటు. **cloaCAL** a. [L]

cloak, (arch.) **cloke**, n., & v.i. & t. 1. సాధారణముగా చేతులు లేదా, వదులుగా నుండి, బయటకు వెళ్ళునప్పుడు పైన కప్పుకొను దుస్తు, అంగీ; తొడుగు (~ *of snow*, మంచు తొడుగు); నెపము, వంక (*under the ~ of*, ఈ నెపముతో); ~-*room*, cloaks, hats మొ. వానిని, ప్రయాణికుల సామానును విడిచి వెళ్ళుటకు ఏర్పాటుచేసిన గది. 2. vb. అంగీను తొడుగుకొను; అంగీని దుస్తులమీద వేసికొను, మరియొకరికి తొడుగు; దాచు, గుర్తించకుండ మార్చు.

clobber, n. తోళ్ళలో పగుళ్ళు కనిపించనీయకుండ పూయు నల్లని లేపము; (sl.) దుస్తులు, సరంజామా.

cloche, n. ~(*hat*), గంట ఆకారముగల స్త్రీల టోపీ; (orig. గంట ఆకారము గలిగి) ఇంటిబయట పెరుగు మొక్కలను తొందరగా ఎదుగునట్లు చేయుటకు గాని, హానినుండి కాపాడుటకు గాని కప్పు గాజుతొడుగు. [F]

clock¹, n., & v.i. & t. 1. గడియారము (*o'clock*, ఇన్ని గంటలు, *six o'clock*, ఆరు గంటలు; *what o'clock is it?*, ఇప్పుడు, వేళ ఎంత ఐనది?; *of the clock*, *o'clock* అను మాటకు గ్రాంథికమైన రూపము, హాస్యముగ కూడ వాడు రూపము; *put back the ~*, fig., గతించిన యుగములోనికి పోవు); ఫలకముపై వేళను సూచించు గడియారము వంటి ఉపకరణము: (colloq.) పందెములలో వాడుటకై కోరినప్పుడు ఆపుటకు మీట ఉన్న గడియారము; నూగుతో కప్పబడిన dandelion మొదలగు పువ్వుల శీర్షభాగము; ~ *wise*, నడుమనున్న ప్రేక్షకునకు ఎడమవైపునుండి కుడివైపునకు; *counter-~wise*, కుడివైపు నుండి ఎడమవైపునకు గుండ్రముగా తిరుగుట; ~*work*, గడియారములోని కీలుపని (*like ~work*, క్రమబద్ధముగా, తనంతటతానే); (attrib.) క్రమమైన, యాంత్రికమైన. 2. v.i. (కర్మాగారములలో పనిచేయు కార్మికులు మొ. వారిని గూర్చి) ~ *in*, *on*, *out*, *off*, తనంతట తానే తిరుగు గడియారపు సహాయముతో తమ ప్రవేశ నిర్గమములను నమోదు చేయు, (v.t.; colloq.) stop-watch తో (పందెపు) కాలమును గుర్తించు.

clock², n. మేజోడు పార్శ్వభాగమున పట్టు దారము మొ. వానితో కుట్టిన నమూనా. (-)~**ED²** a.

clocking, a. ~ *hen*, (పొదుగుటకు) గుడ్లపై కూర్చున్న కోడిపెట్ట.

clod, n., & v.t. మట్టిపెళ్ళ మొదలైనవి; (vb, మట్టిపెళ్ళలతో కొట్టు; *the ~*, నేల, భూమి) కేవల భౌతికపదార్థము; (also ~ *hopper*, ~ *pole*) పామరుడు, జడుడు (~ *hopping*, పామరము, మోటు); ~**dISH¹** a., ~**dishNESS** n.; ఆహారమునకై ఎద్దు మెడలోని గట్టి మాంసభాగము.

clog¹, n. గుదిబండ; ప్రతిబంధకము, అడ్డు తగులునది; తేమనేలమీద నడచుచున్నప్పుడు స్త్రీలు తమ పాదరక్షల మీద తొడుగుకొను కొయ్య మడమలు గల over-shoe; కొయ్య మడమ, లోహపు అంచుగల పాదరక్ష; ~-*dance*, అట్టివి ధరించి చేయు నాట్యము.

clog², v.t. & i. (జంతువును) గుదిబండతో అరికట్టు; ప్రతిబంధకమగు, బరువగు; అడ్డుపడు, ఇబ్బందిపరచు; కదలనీయకుండ కూరు, బంకతో అడ్డుపడు; (ప్రవాహమును అడ్డునట్లు) ధూళి మొ. వానితో నింపు; ఉక్కిరిబిక్కిరి యగుటచే నిలుచు లేదా సరిగా చేయలేకుండు.

cloggy, a. ముద్దవంటి, ముకిపడ్డ; జిగురుగా నున్న.

cloisonne, a. & n. ~ *enamel* or ~, వేర్వేరు రంగులను విడదీయుటకు సన్నని లోహపు తీగెలు గాని రేకులు గాని ఉపయోగించు *enamel* పూత. [F]

cloister, n., & v.t. క్రైస్తవ సన్న్యాసుల మఠము(లో బంధించు), (*the ~*, మఠము లోని ఏకాంత వాసము); బయటివైపు గోడయు, లోపలివైపు స్తంభములు గాని కిటికీలు గాని ఉండి కప్పు ఉన్న మండువ, ముఖ్యముగా మఠము, కళాశాల, cathedral భవనసంబంధమైనది. ~**ED²** a., **cloistrAL** a.

cloke. See CLOAK.

clone, n. ఒక్క మొక్కనుండి (విత్తనముల ద్వారా గాక) రెమ్మలనో, మొగ్గలనో అంటు కట్టుట వల్ల ఉద్భవించు మొక్కల సముదాయము. **clonAL** a.

clonus, n. (path.). కండరములకు ఆంశికము లైన ఆకుంచనము, ప్రసారము కలిగి అవి బిగియుచు, సడలుచు దేహమునకు కలిగించు ఈడ్పు. **clonIC** a.

cloop, n., & v.i. బిరడా తీయునప్పటి ధ్వని వంటి ధ్వని(చేయు).

close¹, a. & adv. 1. మూసిన; (స్వరములకు సంబంధించినప్పుడు), సంవృత స్వరము, సంపూర్ణ సంవృతవిస్తారితాగ్ర స్వరము; ఇరుకు, బద్ధము, సంకుచితము, ఊపిరి తిరుగనీయని (*siege*, ముట్టడి, *prisoner*, ఖైదీ,

air, గాలి); ఆచ్ఛాదితము, గుప్తము, రహస్యము, రహస్యముగనుంచు స్వభావము గల (*keep, lie*, ~, దాగియుండు; ~*-stool*, బల్లలో అమర్చి, మూతతో ఉన్న మూత్ర విసర్జన పాత్ర); లోభియైన (~-fistED² a., ~-fistedNESS n. ధనవ్యయమునకు వెనుకాడు స్వభావము); కట్టులో ఉంచిన, పరిమితమైన (~ *corporation*, etc., సభ్యత్వము పరిమితమైన సంస్థ మొదలైనవి; || ~*scholarship*, అందరికి ఇచ్చుటకు వీలులేని విద్యార్థి వేతనము; ~ BOROUGH, శాసన సభకు ప్రతినిధికై జరుగు ఎన్నిక ఒకరి అధీనములో ఉన్న నగరము); నిషేధాజ్ఞ యున్న (|| ~ *season*, ఏదైన పని, ముఖ్యముగా జంతువుల వేట మొదలైనవి, ~ *time*, నిషేధింపబడిన కాలము). **2.** సమీపము; చిక్కని, ఒత్తుగానున్న, విరామములు లేని, లేదా కొద్ది పాటి విరామమున్న (~ *texture*, చిక్కని నేత, ~ *thicket*, దట్టమైన పొద, ~ *writing*, దగ్గరగా వ్రాసిన వ్రాత; ~ *order*, దగ్గరదగ్గరగా ఉన్న వరుస, ~ *combat*, యోధులు పరస్పరము దగ్గరగా నిలిచి సాగించు పోరు; ~ *quarters*, స్పర్శకు అందు బాటులో ఉండుట; ~ *reasoner, argument, analysis*, తప్పుపట్టుటకు, దౌర్బల్యము చూపుటకు సందు ఇవ్వని వాదము చేయువాడు, అట్టి వాదము, విశ్లేషణము; పొందిక గల; also adv., *shut* ~, దగ్గరకు మూసిన, ~ *ranked*, దగ్గరగా వరుసలుతీరిన; ~*-grained*, కండ్లకు సందులేవియు కనిపించని; *stand, sit*, ~, దగ్గరగా నిలుచు, కూర్చొను); తగిలియుండు, లేదా తగులుటకు వీలయినంత దగ్గరలో ఉండు (~ *proximity*, మిక్కిలి దగ్గర; *a* ~ *shave*, చర్మమునకు దగ్గర, also fig. కొద్దిలో తప్పిపోయిన ఘర్షణము మొదలైనవి; ~*-hauled*, ఎదురు గాలిలో పడవ సాగిపోవుటకై తెరచాపలను వెనుకకు గుంజియుంచిన; SAIL ~ *to the wind*, దాదాపు ఎదురు గాలిలో (పడవ) ప్రయాణము చేయు; esp. in adv. or prep. phrr. ~ *by*, ~ *to*, ~ *upon*, సమీపమున, దాదాపు); సరిగాఅమరునట్టి (~ *cap*, తలకు సరిపోయిన టోపీ, ~ *resemblance*, దగ్గర పోలిక); సన్నిహితులు, ఆత్మీయులు; దాదాపు సమానమైన (~ *contest*, తీవ్రమైన పోటీ); ఏకాగ్రతతోడి (~ *examination*, తదేక దీక్షగా పరీక్షించుట, ~ *attention*, ఏకాగ్రతతో ఉండుట); ~*call* (colloq.), కొద్దిలో తప్పిపోయినది, దాదాపు చావునకు దారితీసియుండెడిది; ~*-up*, n. చలనచిత్రపు film తో, దగ్గరనుండి తీయుటచే వ్యక్తులు మొ. వారిని మిక్కిలి పెద్ద పరిమాణములో చూపుభాగము. ~LY² adv., ~NESS n.

close², n. ప్రహరీ నడిమి ప్రదేశము (*break one's* ~, legal, ఒకని భూమిని హక్కులేనిదే ఆక్రమించు); cathedral యొక్క ఆవరణము; పాఠశాలకు చెందిన ఆట మైదానము; (sc.) వీధినుండి court లోనికి వెనుక వైపునుండి ప్రవేశము.

close³, v.t. & i., & n. **1.** మూయు (t. & i. మూతను, పెట్టెను, తలుపును, గదిని, ఇంటిని); lit., or = దుకాణము మొదలైనవి తెరచి లేవని ప్రకటించు, లేదా ప్రకటింపబడు; *closing-time*, దుకాణములు మొదలైనవి తమ వ్యాపారము కట్టిపెట్టు వేళ; ~ *upon*, పట్టుకొను, లేదా ఖైదు చేయు, (కండ్లు) మూయుటచే చూడలేకపోవు); ~*d shop*, ఒక (ప్రత్యేక) కార్మికసంఘపు సభ్యులకు మాత్రమే పరిమితమైన వ్యాపారము మొదలైనవి. **2.** సరిహద్దుగానుండు, పూర్తిచేయు, ముగించు లేక ముగియు, పరిష్కరించు, (~ one's *days*, మరణించు; ~ *bargain*, బేరము ఫైసలు చేసికొను; abs. మాటలాడుట ఆపు). **3.** దగ్గరకు వచ్చు, గుమిగూడు (~ *the ranks*, or intr. ~ *up*, దగ్గరకు జరుగు; ~*electric current* or *circuit*, విద్యుత్తునకు తెంపు లేకుండ చేయు, దెబ్బకు వీలగునంత దగ్గరగా వచ్చు, గట్టిగా పట్టుకొను, (Naut., as v.t.) (మరియొక ఓడ మొ. వానిని) సమీపించు, లేదా వానికి ప్రక్కగా వచ్చు; (Mil., as v.i., వరుసలు తీరియున్న సైనికులకు) *right* ~, *left* ~, ప్రక్కగా కుడివైపునకు, ఎడమవైపునకు వెళ్ళు. **4.** ఇవ్వజూపినదానితో, షరతులతో, లేదా ఇవ్వజూపిన వ్యక్తితో పూర్తి సమ్మతిని (తరచు ఉబలాటముతో) వ్యక్తము చేయు. **5.** ~ *in*, పరివేష్టించు, సమీపించు, (రోజులను గూర్చి) నానాటికి తగ్గిపోవు; ~*up*, ప్రతిబంధక మేర్పరచు, నింపు, కలిసిపోవు. **6.** సమాప్తి, ముగింపు; పోరుచున్నవారు ఒకరినొకరు గట్టిగా పట్టుకొనుట; (Mus.) స్వరము యొక్క మూర్ఛన.

closet, n., & v.t. ఏకాంతముగా మాట్లాడుకొను లేదా చదువుకొను చిన్న గది (vb, *be* ~*ed with, together*); (~ *play*, కేవలము చదువుకొను నాటకము; ~ *strategist*, సైద్ధాంతిక వ్యూహనిర్మాత) పొరుగుల పెట్టె; *China*-~, పింగాణిపాత్రలు ప్రదర్శనార్థమై పెట్టుకొను బీరువా; WATER-~, మరుగు దొడ్డి.

closure, n., & v.t. **1.** మూయుట, మూసి ఉండుట. **2.** (Parl.) కొన్ని నియమములకు లోబడి కామన్స్ సభవారు ఓటుద్వారా చేయు నిర్ణయము, చర్చ కొనసాగింపక ముగింపు; (v.t.) apply ~ to (motion, speakers, etc.).

clot, n., v.i. & t. **1.** గడ్డ; కదుము; స్కందితమైన ద్రవముయొక్క అర్ధఘనపదార్థపు కదుము(~*of blood*, రక్తపు కదుము, pop. name for THROMBOSIS, థ్రాంబోసిస్ అను వ్యాధి); (sl.) మూర్ఖుడు. **2.** vb. Form (t. & i.) into ~*s* (~*ted hair*, జడలు కట్టిన జుట్టు; ~*ted cream*, కాచిన పాలమీది మీగడ తరక; ~*ted nonsense*, కేవల అసంగతము.

cloth, n. (pl. ~s, దుస్తులు అను అర్థములో CLOTHES). బట్ట, గుడ్డ, వస్త్రము (also *table*-~, బల్లమీద వేయు గుడ్డ), (*lay the* ~, భోజనమునకు బల్ల సిద్ధముచేయుట); ఉన్నితో నేసిన వస్త్రము; తెరచాప గుడ్డ; దస్తరుగుడ్డ; ~ *of gold,silver*, జరీవస్త్రము; || *American* ~, enamelled ~ like leather, తోలువలె కన్పట్టు ఎనామిల్ పూత పూసిన గుడ్డ; *cut coat according to* ~, ఆదాయమును బట్టి వ్యయమును సర్దుకొనుట; (*the* ~, ఫాదిరి); ~*-binding*, గుడ్డతో బైండు చేయుట; ~*-yard shaft* (hist.), గజము పొడవు గల బాణము.

clothe, v t. బట్టలు పెట్టు; దుస్తులు తొడుగుకొను; గుడ్డతో కప్పుకొను (*leaves* ~ *trees*; ~*d with righteousness, with plantations*, వనాచ్ఛాదితమగుట; *body* ~*s, soul*; -~ *face in smiles, ideas in words*). **cloth-ING¹(4)**, కట్టుపుట్టములు.

clothes, n. (pl.) కట్టుపుట్టములు;BED¹-~, ఉతకవలసిన గుడ్డలు (~*-bag, -basket*, గుడ్డలు తీసుకొనిపోవుటకు ఉపయోగించు సంచి లేదా బుట్ట, ~*-horse*, గాలి పారుటకై గుడ్డలను తగిలించు కొక్కెము; ~*-line*, *-post*, ఉతికిన బట్టలు ఆరవేయుటకు ఉపయోగించు తాడు, గడ, చిలుకు, దండెము; ~*-brush*, గుడ్డల బ్రష్, ~*-moth*, బట్టలు

కొట్టు చిమ్మెటపురుగు; ~*-press*, బట్టలు పెట్టుకొను సొరుగులబీరువా; (*old-*)~*-man*, (పాత) గుడ్డల వ్యాపారి.

clothier, n. (formerly) బట్టలు నేయువాడు; బట్టలమ్మువాడు.

clou, n. రసకందాయపు పట్టు, ప్రధానాకర్షణము, ముఖ్య భావము. [F]

cloud, n., & v.t. & i. **1.** మేఘము, మబ్బు (~*-drift*, కదలుచున్న మబ్బు; ~*-rack*, చెదరిన మేఘమాల; ~*-burst*, ఉద్ధృతమైన వర్షపాతము; ~*-capped* మేఘాచ్ఛాదితమైన కొండ శిఖరము; ~*-scape*, మేఘదృశ్యము; ~*-kissing*, మేఘచుంబి పర్వతము లేదా భవనము); అస్థిరముగానుండు లేదా తేలియాడు వస్తువు; ధూమపు లేదా ధూళిమబ్బు; ద్రవములపై పారదర్శకములపై ఏర్పడు ఆవిరి కప్పు; అసంఖ్యాకములైన పక్షుల, కీటకముల, రౌతుల, బాణముల సామూహిక చలనము; తేలికైన ఊలు ఉత్తరీయము; అస్పష్టత (*under* ~ *of night*, మేఘాచ్ఛాదనమున ఏర్పడిన చీకటి; *a* ~ *of words*, అస్పష్టమైన మాటలు); *in the* ~*s*, మార్మికమైన, అయదార్థమైన, కాల్పనికమైన; (~*-castle*, దివాస్వప్నము; ~*-land*, ~*-world*, కాల్పనిక జగత్తు, చిత్రలోకము; (వ్యక్తిపరముగా) పరధ్యానముగానున్న, శ్రద్ధలేని; వ్యాకులస్థితి, దుఃఖము, శంక, నిరాశావహమైన దృక్కులు, (~ *on brow*; *under a* ~, అనుగ్రహము తప్పినవాడు, అప్రతిష్ఠితుడు); ~*berry* తెల్లపూవు, నారింజ రంగు పండ్లుగల కొండజాతి పొద; *C* ~-*-cuckoo-land*, *-town*, ఆదర్శరాజ్యము. ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS, ~LET, nn., ~Y[3] a., ~iLY[2] adv., ~iNESS n., ~WARD(S) adv. **2.** vb. ఆవరించు, చీకటిపరచు, అస్పష్టవర్ణశబలితమగుట, దుఃఖావృతుడగుట.

clough, n. ఏటవాలు లోయ, కనుమ, కోన, ప్రవాహపు కొండలోయ.

clout, n., & v.t. మాసిక (వేయు) (n. & v.); మాసిక వేయు గుడ్డపీలిక, (*dish-*~, చిన్న గుడ్డ), దుస్తులలో ఒకటి; దెబ్బ, చరపు చరచు; కాలిజోడు అరిగిపోకుండ కూర్చిన ఇనుప లాడము, (~*-nail*, లాడము బిగించుటకుపయోగించు విశాలోపరిభాగము గల మేకు); (hist.) ధనుర్విద్యాభ్యాసమున గురిచూచి కొట్టుటకుపయోగపడు చట్రమున బిగించిన గుడ్డ తెర (*in the* ~, గురికి తగిలిన దెబ్బ).

clove[1], **cloven**. n. CLEAVE[1].

clove[2], n. వెల్లిగడ్డలోని ఒక పాయ, ఒకవిధమైన ఉల్లిగడ్డ.

clove[3], n. లవంగము, లవంగపు చెట్టు, (*oil of* ~*s*, లవంగతైలము), (~*-gillyflower*, లవంగపు వాసన వచ్చు ఒకరకపు ఎర్రని పువ్వు.

clove hitch, n. లవంగ గ్రంథి, ఒకవిధమైన తాడుముడి.

clover, n. పరిమళవంతమగు ఒకరకమైన గడ్డి. (*be, live, in* ~, హాయి, భోగము, నిమ్మళము).

clown, n., & v.i. **1.** పల్లెటూరివాడు, అమాయకుడు, మోటువాడు. ~ISH[1] a., ishLY[2] adv., ishNESS n.; మోటుతనము; విదూషకుడు, హాస్యకాడు (సర్కసు, మూకపాత్రాభినయము మొదలైనవాటిలో); ~ERY(4) n. **2.** v.i. హాస్యగాడుగా నటించు.

clox. See CLOCK[2].

cloy, v.t. మొగముకొట్టుట (ఆహార, విహారములందు ఐశ్వర్యము, మాధుర్యము, ఆధిక్యము, సామ్యము మొదలగువాని వలన).

club[1], n. **1.** గద, దుడ్డుకర్ర (*Indian* ~*s*, ముద్గరము); (~*-law*, దండశాసనము, బలప్రయోగ పరిపాలన); గాల్ఫ్ మొదలయిన ఆటలలో ఉపయోగపడు కర్ర; వృక్షశాస్త్రము మొదలగువానిలో చివరన దిమ్మగల అవయవము; ~*-foot(ed)*, జన్మతః వికృత పాద్, దొడ్డికాళ్లు; ~*-moss*, శూలాగ్రము గల గద; ~ *-root*, దుంపకూరలకు పట్టు తెగులు; పేకాటలోని కళావరు. **2.** క్లబ్బు, నియతవేళలలో సమాన అభిరుచి గల జనులు సహకారమునకై కలుసుకొను సంఘము (*Alpine, golf, yacht* BENEFIT, ~), వినోదపు క్లబ్బులు; ఒక ఆవాసము కలిగి ఎన్నికల వలన సభ్యులను చేర్చుకొనుచు, సాంఘిక ప్రయోజనములు, క్రీడలు సలుపునట్టి కూటమి (~*-house*, తాత్కాలిక భోజన వసతిగృహము), (‖ ~*land*, లండను నగరమందలి సెయింట్ జేమ్సు ఆయతనము - దీని చుట్టు క్లబ్బులున్నవి). ~DOM n., ~LESS a.

club[2], v.t. & i. గదతో మోదు, తుపాకి కుందను (మడమను) గదగా ఉపయోగించు; సంఘముగా చేరు, సంఘముగా చేయు; డబ్బు, అభిప్రాయములు విరాళముగా ఉమ్మడినిధికై కూర్చు; (v.i.) చందా పోగుచేయుటకై ఏకమగు; (Mil.) సేనవారిని గందరగోళపు సమ్మర్దము చేయుట.

clubbable, a. క్లబ్బులో సభ్యత్వమునకు అర్హమైన.

clubhaul, v. t. ఓడను త్రిప్పుట.

cluck, n., & v. i. పిల్లలను పిలుచుటకు కోడిపెట్ట చేయు ధ్వని, కోడిపెట్టవలె ధ్వనిచేయుట. ~Y[2] a., =CLOCKING.

clue, n. జాడ, కీలకము, సంకేతము; దేనినైన తెలుసుకొనుటకు ముఖ్యముగా నుపయోగించు విషయము, లేదా పద్ధతి, కథాసూత్రము, ఆలోచనాక్రమము. ~LESS a.

clumber, n. ఒక జాతి కుక్క.

clump, n., & v.i. & t. **1.** చెట్ల గుబురు, పొద; ~*-sole*, పాదరక్షకు అడుగున మందముకొరకు అదనముగా మేకులతో కొట్టిన తోలు. **2.** vb. బరువుగా నడచు; ప్రోగుచేయు, కలిపి నాటు; పాదరక్షకు అదనపు తోలును సమకూర్చు.

clums|y, a. వికృతపు, అసహ్యమైన, నేర్పులేని, ~iLY[2] adv., ~iNESS n.

clunch, n. లోకట్టు చెక్కడపుపనికై ఉపయోగపడు తెల్లనైన మెత్తని సున్నపురాయి.

clung. See CLING.

cluster, n., & v.t. & i. **1.** గుచ్ఛము; ఒకే తీరుగా కలిసి ఎదిగినవాని గుత్తి; గెల, గుంపు. **2.** vb. గుమికూడు, గుమికూర్చు, be in, a ~ or ~*s*, గుంపుగా చేరు (~*ed columns, pillars, shafts*, గుచ్ఛిత స్తంభములు).

clutch[1], v.t. & i. ఆతురతతో పట్టుకొను, గట్టిగా పట్టుకొను.

clutch[2], n. గట్టిపట్టు; (pl.) పట్టుకొనుచేతులు, క్రూరపు పట్టు; గ్రహణము: (mech.) వివిధ భాగములను దగ్గరకుచేర్చు లేదా విడదీయు యంత్రభాగము, బరువులు పైకెత్తు యంత్రము యొక్క పైకెత్తుభాగము.

clutch[3], n. ఒకసారి పెట్టిన గుడ్ల వరుస; ఒకసారి గుడ్లనుండి వెలువడిన పిల్లలు.

clutter, n., & v.i. & t. అల్లరి, గలాభా, పిలపిల ధ్వని, కదలిక, ఆత్మసంయమనము కోల్పోవు స్థితి; చిందరవందర, అశుభ్రమైన స్థితి; esp. ~*ed up within*, (v.t.) అస్తవ్యస్తముగా నుండు.

Clydesdale, a. & n. బరువుగా లాగునట్టి ఒక జాతి గుర్రము.

clype|us, n. డాలువలెనుండు క్రిమియొక్క శిరోభాగము.

clyster, n., & v.t. = ENEMA, ఎనీమా;

(vb) treat with ~, ఎనిమా చికిత్స.

|| **cmd,** =CD.

co-, pref. 1. సహా, క్రియలకు విశేషణములకు పదార్థ నామములకు ముందు చేర్చు ప్రత్యయము; కలసి, ఉమ్మడి, అన్యోన్య, కలయిక, అన్యోన్యము. 2. గణితములో *complement*, అను పదముయొక్క రూపము (*cosine, co-declination*).

coacervation, n. ప్రోగు, రాశి.

coach, n., & v.i. & t. 1. గుర్రపుబండి; (also *stage-~*), ప్రయాణికులను నియమితమైన వేళలలో స్థలములలో ఎక్కించుకొనుచు పోవు నాలుగు చక్రములు, లోనమైన కూర్చుండుటకు సదుపాయములుగల గూడుబండి; మజిలీలలో గుర్రములను మార్చుట; HACKNEY-~, గుర్రపుబండి; MOURNING-~, పాడె బండి; SLOW-~, రైల్వేక్యారేజి; దూర ప్రయాణపు బస్సు; (Naut.) యుద్ధనౌకలోని వెనుక అర; ప్రైవేటు మాస్టరు; క్రీడాశిక్షకుడు; *drive ~ & six through Act of Parliament*, పూర్వశాసనములను అవకతవక చేయు, నిరర్థకముచేయు; *~-box*, చోదకుడు కూర్చుండు స్థానము; *~-built*, వడ్రంగిచే నిర్మింపబడిన (మోటారుకారు శరీరపు) కొయ్యపని; *~-dog*,= CARRIAGE-dog, బండివెంబడి పరుగెత్తు మచ్చలకుక్క; *~-house*, శకటాలయము; *~-man*, బండితోలువాడు. ~manSHIP(3); ~FUL (2) n. 2. v.b. బండిలో ప్రయాణముచేయు; పరీక్షకు శిక్షణగరపు; సూచనచేయు; యథార్థములతో పరిపూర్ణముచేయుట; ట్యూటర్‌తో చదువుట.

coadjutor, n. బిషప్పు మొదలగు మతగురువులకు సహాయపడువాడు.

coadunate, a. (physiol. & bot.). సహజాత లగ్న, జన్మతః అతుకుకొనియున్న.

coagul|ate, v.t. & i. ద్రవస్థితినుండి ఘన స్థితికి మారు, గడ్డకట్టు, పేరుకొను, గడ్డకట్టించు. ~ATION, ~atOR, ~ANT (2), nn.

coaita, n. దక్షిణ అమెరికాకు చెందిన చిన్న కోతి (ఎర్రమూతి, పొడవైన తోక, అవయవములుగల ఒకజాతి కోతి).

coal, n., v.t. & i. 1. బొగ్గు, రాతిబొగ్గు, కర్బనము (*~s*, బొగ్గుముక్కలు; ముఖ్యమైన రకములు : ANTHRACITE, BITUMINOUS, LIGNITE; *heap ~s of fire*, అపకారికి ఉపకారము చేయు, cf. Rom. xii. 20; *blow the ~s*, షడ్వర్గములు ప్రకోపించు; *haul, call, over the ~s*, చీవాట్లుపెట్టు; *~s to Newcastle*, కమ్మరి వీథిలో సూదులమ్మినట్లు, అడవికి కట్టెలు మోయునట్లు); *~-bed, -seam*, బొగ్గుగని పొరలు; *~-black*, మిక్కిలి నలుపు; *~-box, -scuttle*, గదిని వేడిచేయుటకు బొగ్గునుంచెడి పెట్టె; ~-BUNKER, ఓడలలో బొగ్గు పెట్టుకొనెడి గాదె; *~-dust*, బొగ్గుపొడి; || *~-factor*; యజమాని, వాడకందారు వీరి మధ్యన ఉండు బొగ్గు దళారి; *~-field*, బొగ్గుగనుల మండలము; *~-fish*, నల్లని గండుమీను; || *~-flap*, బొగ్గు నేలమాళిగె మూత; *~-gas*, బొగ్గునుండి తీయు వాయువు; *~-heaver*, బొగ్గు మోయు కూలీ, ~ie n.; *~-hole*, || చిన్న బొగ్గు నేలమాళిగె; *~-master, owner*, బొగ్గుగని = COLLIERY యజమాని లేదా కౌలుదారుడు; *~-measures* (Geol.), బొగ్గుతో కూడిన సంస్తరముల గుట్టల పరంపర; **~-oil*, పేరాఫిన్; *~-sack*, పాలపుంతలోని నల్లని మచ్చ; *~-screen*, బొగ్గు జల్లెడ; *~-tar*, బిటుమినస్ బొగ్గునుండి తీసిన తారు; *~-tit* = COALMOUSE, నల్లని చిన్నపిట్ట; *~-whipper*, ఓడ గదినుండి బొగ్గును ఎత్తు మనిషి లేదా యంత్రము. ~LESS, ~Y², aa. 2. vb. బొగ్గుతో నింపు, బొగ్గుతో నిండు.

coales|ce, v.i. కలిసి ఒకటి అగు; చేతులు కలుపు, ఒకటిగ చేరిపోవు. ~cENCE n., ~cENT a.

coalition, n. కలయిక, సమ్మేళనము; || (Pol.) వివిధ (వేరువేరు సిద్ధాంతములుగల) రాజకీయ పక్షములు ప్రత్యేక కార్యసిద్ధి కొరకు తాత్కాలికముగా చేరుట. ~IST(1) n.

coalmouse, cole-, n. నల్లని చిన్నపిట్ట.

coaming, n. నీరు లోపలికి రాకుండ ఓడల hatches (ఓడలో ఒక అంతస్తునుండి మరొక అంతస్తునకు దిగు దారియొక్క మూత) మొదలగు వాని చుట్టునుండు ఎత్తైన అంచు.

coarse, a. సాధారణమైన, నాసిరకపు, ముతక; గ్రహణములో, పద్ధతిలో, అభిరుచిలో లాలిత్యము లేమి; మొరటు, అసభ్యమైన, అశ్లీలమైన; *~-fibred, -grained*, లాలిత్యములేని, సున్నితముకాని. ~LY² adv., coarsEN⁶ v.t. & i. ~NESS n., coarsISH(2) a.

coast¹, n. సముద్రతీరము, CLEAR¹~ (అమెరికా, కెనడాలలో) మంచుపై జారుటకు ఉపయోగపడు బండి; *~guard(sman)*, Admiralty ~, పోలీసు, రక్షకభటుడు; *~line*, తీర రేఖ; || *~waiter*, కోస్తావ్యాపారపు సుంకాధికారి. ~AL a. ~WORD(S) adv.; ~WISE a. & adv.

coast², v.i. తీరము వెంబడి నౌకపై పోవు, ఒకే తీరపు రేవు పట్టణములమధ్య వ్యాపారము చేయు, స్లెడ్జి బండినుండి జారు, ఎత్తైన ప్రదేశము నుండి సైకిలుపై అప్రయత్నముగా దిగు; ~ER¹ n., ~ing vessel, సారా సీసాలు టేబిలుపద్దకు పెట్టి తెచ్చుటకు ఉపయోగించెడి వెండి పళ్ళెము; బైసికిల్ ముందు కమ్మిపై పాదముంచు చోటు.

coat, n., & v.t. 1. కోటు (*dress-~*, పిచ్చుక తోకవంటి కొనలు గలిగి సాయంకాలము ధరించెడి కోటు; *~of* MAIL, కవచము; FROCK-~, ముందుభాగమున కత్తిరింపబడని పొడవైన కోటు; *great ~, top-~*, ఖైరవాసము- అనగా చలికాలములో తల మొదలుకొని కాళ్ల దాకా వేసికొను పైకోటు; *red ~*, బ్రిటిషు సైనికులుసంప్రదాయముగా ధరించు దుస్తులు; *red ~*, సైనికుడు; *~ of arms*, వార్తాహారుని కోటు, పెద్దమనిషి వార్తాహార చిహ్నము లేదా డాలు; *~armour*, బిరుదు చిహ్నము, బిరుదాంకము; *~-card*, now *court-*, రాజు, రాణి మొదలైన బొమ్మలుగల చీట్లపేక; *trail* one's *~-tails*, కయ్యమునకు కాలుద్రవ్వు; *dust* one's ~, దుమ్మెదులుపు; *turn* one's~, పక్షములను మార్చు, వదలిపెట్టు; స్త్రీలు ధరించెడి పైయుడుపు, పై కోటు, స్కర్టుతోడుగా వేసికొను పొట్టి జాకెట్టు, పెట్టికోటు. 2. ఉడుపులతో పోల్చదగిన ఆచ్ఛాదనము; జంతువులకుండు రోమాచ్ఛాదనము; (Physiol.) అవయవావరణము, తోలు, బొట్టు, ఊక, ఒకే పర్యాయము వేసిన పూత. ~ED², ~LESS aa. 3. v.t. పూతపూయు, వర్ణలేపనమగు, ధూళితో కప్పబడు.

coatee, n. పొట్టిగా కుట్టిన కోటు.

coati, n. అమెరికాకు చెందిన మాంసాహారియు, ఊరదమును దీర్ఘనమ్యతాయుక్త పోత్రముగల పునుగుపిల్లి లేదా నక్కవంటి జంతువు.

coating, n. రంగుపూత, కోటుగుడ్డ.

coax, v.t. & i. బుదుగరించు, బుసలాయించు, బెల్లించు, బుజ్జగించు; (~ thing *out of*

person బుజ్జగించి రాబట్టు; ~*fire to light*, నిప్పు రాజుకొని మండునట్లుచేయు; ~*key into lock*, నేర్పుగా తాళపుచెవిని తాళములో దొనుపు); ~*away, out*, etc., నయవంచన చేయు, లాలించి భ్రమింపజేయు. ~ER[1] n.

coaxal,-ial, a. (math.). సహాక్ష.

cob[1], n. మగహంస; పొట్టి కాళ్ళుగల బలమైన స్వారిగుర్రము; ~bY[2] a. అట్టి గుర్రము వంటి; (also ~*-nut*), ఒక రకమైన హాజల్ నట్, గుండ్రని రాతుసిబొగ్గు; శిరోభాగము గుండ్రముగానుండు రొట్టె; CORN-~, ధాన్యపు కంకి.

‖**cob[2]**, n. గోడలు కట్టుటలో వాడు బంక మన్ను, ఇసుక గడ్డి మొదలగువాని మిశ్రణము.

cobalt, n. కోబాల్టు, నికెలును పోలిన తెల్లని లోహము; దానినుండి తయారుచేసిన ముదురు నీలపు రంగు. **cobaltIC**, ~iFEROUS, **cobaltOUS** (chem.), aa., **cobalto-** comb, form.

cobber, n. (Austral. colloq.). స్నేహితుడు, చెలిమికాడు.

cobble[1], n., & v.t. (also ~*stone*), గోళాశ్మకము; నీటి ఒరిపిడికి అరిగి గుండ్రనయిన శాలిబాటకు పరచు ఒకతీరు రాళ్ళు; (vb. ఇట్టి రాళ్ళతో పరచు, చప్టాచేయు); (pl.) ఆ రాళ్ళపరిమాణము గల బొగ్గులు.

cobble[2], v.t. మోటుగా ఒకదిక్కు కూర్చుట; బాగుచేయు, కుట్టు (పాత చెప్పులు మొదలగునవి).

cobbler, n. చెప్పులు కుట్టువాడు, యాబ్రాని; (*sherry* ~) చల్లని సారాయి, శర్కర, నిమ్మ పానీయములు - వీటిని పేపరు గొట్టముతో త్రాగుదురు; పండ్లహల్వా; ~*'s wax*, చెప్పులు కుట్టువాడు దారమునకు పూయు కొవ్వుపదార్థము.

Cobden|ism, n. అంతర్జాతీయ విధానము మరియు కోత, శాంతి, అహస్తక్షేపము, జోక్యములేమి, సామ్రాజ్యవ్యతిరేకత లేని; (స్వచ్ఛంద వాణిజ్యముపై ఆధారపడిన విధానము). ~ITE[1](1) a. & n.

coble, n. స్కాట్లండులోను, ఈశాన్య ఇంగ్లండులోను చేపలు పట్టుట కుపయోగించు ఒకతీరు పడవ.

cobra (de capello), n. త్రాచుపాము, విషసర్పము, నాగుపాము.

cobweb, n. & a. సాలీడుగూడు, దాని తంతువు; సన్నని నేతగలది, సున్నితము, నాజూకు; సూక్ష్మకల్పిత వాదము; మగ్గిన కంపుగొట్టు చెత్త; (~*s of the law of antiquity*, బూజు పట్టిన ప్రాచీన శాసనములు; *blow away the* ~*s*, పరిశుభ్రమైన గాలి పీల్చు, చిక్కు, ఇబ్బంది). ~bED[2], bY[2], aa. ~bERY (5) n.

coca, n. బొలీవియాదేశపు పొదరుటాకు, దీనిని ఉత్తేజముకొరకు పొగాకువలె నములుదురు.

***coca-cola**, n మద్యసారరహితమైన సోడా పానీయము. [P]

cocain|e, n. స్థానికస్మారక రాహిత్యమును కలిగించు కోకాపత్రముతో చేసిన మందు. ~IZE(5) v.t., ~izATION, ~ISM(5), nn.

coccagee, n. క్విణ్వప్రక్రియకు అనగా పులియబెట్టుటకు ఉపయోగపడు ఆపిల్‌పండు, దానినుండి పులియబెట్టి చేసెడి మద్యము.

coccyx, n. అనుత్రికము, వెన్నెముక చివరి త్రికోణాకారపు చిన్న ఎముక; అదేవిధమైన పక్షుల ఎముక. **coccygeAL** a., **coccygeo-**, **coccyg(o)-**. comb. forms.

cochin-china, n. & a. కొచ్చిన్ చైనా జాతి కోడి.

cochineal, n. ఎర్రరంగు తయారుచేయుటకై మెక్సికో మొదలయిన దేశములందు నాగజెముడు వంటి పొదలపై పెంచబడు క్రిముల శుష్క కళేబరములు.

cochlea, n. (pl. *-leae*). ఆంతరిక కర్ణావర్తము.

cock[1], n. **1.** కోడిపుంజు; మగపక్షి (సందర్భమును బట్టి ఇతర పదముల చేరికతో); PEA-COCK, WOOD~, అడవికోడి; పూర్వప్రత్యయముగా మగజాతిని తెల్పు ~ *robin*; మగరాబిన్; ~ *sparrow*, మగపిచ్చుక, చురుకైన చిన్న జగడగొండి మనిషి; ~ *of the wood*, అడవి కోడిపుంజు. ‖~ *of the north*, ఉత్తరదేశపు చిన్న కొండపక్షి; ~*-nest*, పక్షిగూడు (~*-a-doodle-doo*, కోడిపుంజు కూత, చిన్నపిల్లల భాషలో కోడి); GAME[1]-~, పందెపుకోడి; ~*-&-bull story*, కట్టుకథ, అభూతకల్పన; ~*-crow,-crowing*, కోడికూత, వేకువ, ఉదయము; ~*-fighting*, కోడిపోరు, కోడిపందెము; *this beats* ~*-fighting*, వర్ణనాతీతమైన ఆనందము; *live like fighting* ~*s*, మృష్టాన్నము, విందు; *that* ~ *won't fight*, ఆ పప్పులుడకవు; ~ *lobster*, ఒక విధమైన మగచేప; ~*-shot*, *-shy*, గురి, లక్ష్యము; see COXCOMB, కోడి తురాయి, కుక్కుట శిఖ; ~*'foot*, పసుపు గడ్డి, కోడి అడుగుగడ్డి, ఇతర రకములైన మొక్కలు; ~*-head*, త్రిదళపు మొక్కలు; ~*spur*, ~*'s* spur, కోడి అకారముగల గాస్ బర్నర్; ~ *of the walk*, పెత్తనము చేయువాడు, పెద్దె, *old* ~, చనువుతో కూడిన సంబోధనము. **2.** తట్టగా గొట్టము చిమ్మిన ధార, కొళాయి, నల్లా; (~*-metal*, రెండుపాళ్లు రాగిఒకపాలు, సీసముకలిపిన లోహము); (అశ్లీలము) శిశ్నము·తుపాకీగుర్రము; త్రాసుముల్లు.

cock[2], v.t. & i. నిక్కపొడుచుకొను; కులుకుచు, లేదా అలక్ష్యము చేయుచు, అంటుకొను, నిలబడు (~*the ears*, శ్రద్ధగా విను; ~one's *nose*, మూతివిరుపు; ~*a* SNOOK, అసహ్యము, ముక్కుపై వేలిడుకొనుట, వేళ్లు చాచుట; ~one's *eye*, కన్నుగొట్టు, కన్నుసైగచేయు); ~one's *hat*, హాట్‌ని ఓరగా పెట్టుట, అంచులను పైకిమడచుట; (~*ed hat*, ఒకప్పుడు దొరటోపి అంచును పైకి మడిచిన హాట్ - ఇప్పుడు అంచు లేని త్రికోణాకారముగా (ముందు, వెనుక, పైన) టోపి); *knock into* ~*ed hat*, తెలిసికొనుటకు వీలు లేకుండా చేయు; రూపహీనముగా చేయు.

cock[3], n. (ముక్కు మొదలగువాని) పైకి త్రిప్పుట, చెప్పకోదగిన (కంటి)మలుపు, దొరటోపీని ఒరగా పెట్టుకొను విధానము, ఎక్కుపెట్టిన స్థితిగల తుపాకి గుర్రము.

cock[4], n., & v.t. గడ్డి ధాన్యము మొదలగువానిని పొలములో కోణాకారముగా వేసిన కుప్ప, రాశిగా కూర్చు.

cockabondy, n. చేపలనుపట్టుకొనుటకై గాలము కొనపై పెట్టెడు ఎర.

cockad|e, n. వృత్తిని గాని, పార్టీని గాని తెలుపుచు టోపీపై గాని, దుస్తులలో ఒక భాగముపై గాని ధరించెడి రోజాపుష్పాకారము గల తురాయి. ~ED[2] a.

cock-a-hoop, a. & adv. ఆడంబరమైన, సగర్వముగా.

Cockaigne, -ayne, n. సోమరితనమునకు, భోగమునకు స్థానమగు ఊహాకల్పితమైన ప్రదేశము (ఉదా. లండన్), ఆహారము సమృద్ధిగా లభించెడి చోటు.

‖**cock-a-leekie**. = COCKY-LEEKY.

cockalorum, n. (colloq.). గర్విష్ఠి అయిన అల్పుడు; ‖*high* ~, కప్పగంతులు వేయు పిల్లల ఆట.

cockatoo, n. తూగాడు తురాయి వంటి శిఖ

గల ఒక జాతి చిలుక.

cockatrice, n. = BASILISK. కోడిగుడ్డు నుండి పాము పొదిగిన ఒక పౌరాణిక విష సర్పము - దీని బుసవల్ల కాని, చూపువల్ల కాని సర్వము భస్మమగును.

cockboat, n. ఓడమీద రక్షణార్థము ఉంచెడి చిన్న పడవ.

cockchafer, n. చెవులు గిస్పెట్టునట్లు రొద చేయుచు నెరసిన రంగు గల ఒక ఎగిరెడి పురుగు.

cocker[1], v.t. (శిశువులను, రోగులను) ముద్దు చేయు, బుజ్జగించు.

Cocker[2], n. *According to* ~, ఖచ్చితము, నిర్దుష్టము (E. ~, క్రీ.శ. 1675 లో చని పోయిన గణితశాస్త్రజ్ఞుడు).

cocker[3], n. చిన్న వేటకుక్క.

cockerel, n. చిన్న కోడిపుంజు, కలహశీలియైన యువకుడు.

cock-eyed, a. (sl.). మెల్లకన్ను గల, ఎగుడు దిగుడు గల, ఓరగా వాలిన; మూర్ఖుడు.

cock-horse, adv. పంగటించుకొని, ఎక్కిన (16 వ శతాబ్దిలో చిన్నపిల్లలెక్కి యాడిన ఆట గుర్రము).

cockle[1], n. (Also *corn-*~), గోధుమ వంటి పైరు మధ్య పెరుగు ఎర్రని పూలుపూయు మొక్క,గోధుమ తెగులు- దీనివలన ధాన్యము నల్ల బారును.

cockle[2], n. ఆహారముగా వాడు నత్త జాతి పురుగు, దాని చిప్ప; లోతు లేని చిన్న పడవ (also ~*-shell,* నత్తగుల్ల ; ~*-boat,* చిన్న పడవ); ~*s of the heart,* సంతోషముమొద లగు చిత్తవృత్తులు; (*delight, warm, the* ~*s* etc., సంతోషము, ఉత్తేజము).

cockle[3], v.i. & t., & n. ఉబుకు, ఉబికించు, చుట్టుకొను, చుట్టుకొనునట్లు చేయు; అద్దము, కాగితముల మీద ఉబ్బు, ముడత.

cockle[4], n. గదిని వెచ్చచేయుటకు వాడు కుంపటి.

cock-loft, n. మిద్దె మీద చిన్న గది.

cockney, n. & a. (pl. ~*s*). లండన్ నగర వాసి గుణము (నిందాపరమైన ఉచ్చారణ). ~DOM, ~ESE, nn., ~FY, v.t., ~ISH[1] a., ~ISM(2,4) n., ~IZE(3) v.t. & i.

cockpit, n. కోడిపందెములు జరుగుచోటు, యుద్ధభూమి (~ *of Europe,* బెల్జియమ్); (hist.) యుద్ధనౌకలో జూనియర్ ఆఫీసర్ కార్యాలయమును రోగులకు వసతిగా మార్చిన ఆస్పత్రి; (Aeronaut.) విమానములో పైలట్ కూర్చుండు చోటు.

cockroach, n. బొద్దింక, బరికెపురుగు, జిర్ర పురుగు.

cock-sure, a. విధిగా సంభవించెడి, నిశ్చిత ముగా చేయనున్న, గట్టిగా నమ్మిన, ఆత్మ విశ్వాసమైన, మొండియైన, తెలిసినట్లు అహంక రించిన. ~NESS n.

cocksy, coxy, coxiness. = COCKY etc.

cocktail, n. & a., **cocktailed,** a. జాతిరకము గాని కత్తిరించిన తోకగల పందెపు గుర్రము; కులము, పెంపుకు మించి ఉన్నతస్థానము పొందిన (వ్యక్తి); ఒకజాతి పేడపురుగు; చేదు, తీపు కలిసిన ఒక విధమైన మత్తుపానీయము.

cock-up, n. (typog).తక్కిన అక్షరములకంటె పొడవుగానుండు తొలియక్షరము.

cocky, cocksy, coxy, a. గర్వియైన. cockiLY[2], coxi-, adv., cockiNESS, coxi-, n.

cocky-leeky, n. గడ్డలు వేసి కాచిన కోడి మాంసపు చారు.

cockyolly bird, n. చిన్నపిల్లల భాషలో పక్షి.

coco, (pl. *-os*), **cocoa, coker,** n. (Also ~*nut,* ~*-tree,* ~*nut-tree*), కొబ్బరి చెట్టు, కొబ్బరికాయ; (sl.) మనుజుని తల; *that accounts for the milk in the* ~ *nut,* (joc.) విషయము విశదమైనది; ~*nut butter,* నబ్బు, మైనపు వత్తులు మొదలైన వాని తయారీకి వాడెడు పేరిన కొబ్బరినూనె; ~*nut matting,* కొబ్బరిపీచుతో తయారు చేసినది; *double* ~*nut,* షేషిలజ్ దీవులలో చెట్లకుకాయు పెద్ద అమడకాయ.

cocoa[2], n. కోకోగింజలను పొడిచేసి ఇతర వస్తు వులతో కలిపిన చూర్ణము; దానితో చేసిన పానీయము; ~ *bean,* కోకోగింజ; ~*nib,* కోకో బీజపత్రము; ~ *powder,* ఒక రకమైన తుపాకిపొడి.

cocoon, n., & v.t. & i. పట్టుపురుగు తనచుట్టు అల్లుకొను సిల్కు-దారపు గూడు; పట్టుకాయ, ~ERY(3) n. ఇతర జంతువులు కట్టుకొను ఇదే విధమైన ఆచ్ఛాదనము; (vb.) ఆచ్ఛా దించు; ప్లాస్టిక్ వస్తువుతో ద్రావమును వెద జల్లు.

cocotte, n. ఊరిబయటనుండు వ్యభిచారిణి వర్గములోనుండు స్త్రీ; నాగరిక వేశ్య, సింగా రపు వేశ్య. [F]

cod[1], n. పెద్ద సముద్రపుచేప; ~*-bank,* ఆ చేపలు సమృద్ధిగానుండు జలాంతర్గత ప్రదే శము; ~*-liver oil,* ఆ చేప కాలేయము నుండి తీసిన నూనె- ఇది మందుగా ఉపయోగ పడును.

cod[2], v.t. & i. (sl.). ఎగతాళిచేయు, మోస పుచ్చు.

coda, n. (mus.). న్యాసస్వరము లేదా న్యాస స్వర సంపుటి; (also fig.).

coddle, v.t., & n. అసమర్థునిగా గణించు, చలినుంచి శ్రమనుంచి దూరముగానుండు, పూర్ణముచేయు, తనను లేదా ఇతరులను అస మర్థులుగా జేయు.

code, n., & v.t. **1.** శాసన సంహిత; v.t. సూత్రీకరించు; శాసన సూత్రకారుడు, సూత్రీ కరణము, ఏవిషయమునుగూర్చియైన శాసించు నియమావళి; codiFY, v.t., codifiER[1], codiFICATION, nn.; సాంఘిక లేదా ఒక వర్గపు నీతి. సైనికవార్తలనంపు చిహ్నములు; సాంకేతికభాష, రహస్యముగాను, క్లుప్తము గాను ఉంచిన అక్షరములు, పదములు. **2.** v.t. ~ words, సాంకేతిక పదములుగా మార్చు; codER[1] n.

co-declination, n. (astron.). ఖగోళపు విషువద్రేఖనుండి గల కోణదూరమునకు అను పూరకము, ఉత్తరధ్రువదూరము.

codeine, n. (మత్తుమందుగా వాడు) నల్ల మందులో గల సస్యక్షారము.

codex, n. (pl. *codices*). బైబిలువంటి ప్రాచీన గ్రంథముల వ్రాత ప్రతి. [L]

codger, n. (colloq.). వ్యక్తి, అశక్తుడు, వింతైన ముసలివాడు.

codicil, n. వీలునామాను మార్చుచు లేదా రద్దుపరచుచు చేర్చు అనుబంధము. codicillARY[1] a.

codling[1], n. చిన్న కాడ్‌చేప.

codlin(g)[2], n. కొనదేలి కోలగాఉండు ఆపిల్ పండు; ~*s-&-cream,* విల్లో అను ఓషధి.

codpiece, n. (hist.). కౌపీనము, లాగు ముందుభాగమున అతుకు సంచిగుడ్డ.

***co-ed,** n. (colloq.). సహశిక్షణనొసగు విద్యా సంస్థలో చదువు స్త్రీ లేదా అమ్మాయి.

co-education, n. బాలబాలికల సహవిద్య. ~AL a.

coefficient, n. సహకారణము; (Alg.) గుణ కము గుణాంకము; (Physics) గుణకము, ఏదేని ధర్మమును కొలుచు గుణకము; (~ *of friction,* ఘర్షణగుణాంకము; ~ *of*

expansion, విస్తరణ గుణాంకము); *differential*~, అవకలన గుణకము.

coelacanth, a. & n. బోలు వెన్నెముకగల (చేప).

coeliac, a. (physiol.). ఉదర సంబంధమైన.

coel(o)-, in scientific wds, గుల్లగానున్న అను అర్థమున.

coen(o), in comb. సాధారణ, సామాన్య.

coenobite, cen-, n. సన్యాసి వర్గములోని వాడు. c(o)enobitIC(AL) aa., c(o)enobitISM(3) n.

coequal, a. & n. (Arch., theolog., or emphatic) సమాన, సమానుడు. coequalITY n., ~LY² adv.

coerce, v.t. & i. నిర్బంధించు, బలాత్కరించు, బలమును ప్రయోగించు, బలముతో సంపాదించు; (*a ~d obedience*, బలాద్విధేయత). ~coercIBLE a.

coercion, n. నిర్బంధము, బలాత్కారము, పీడనము; బలప్రయుక్త పాలన. ~ARY¹ a., ~IST(2) n. & a.

coercive, a. బలాత్కార, నిర్బంధసహిత. ~LY², adv., ~NESS n.

coessential, a. ఏకతత్త్వజనిత, ఏకసారజన్య.

coetaneous, a. = COEVAL, సమకాలీన, సమవయస్క.

coeternal, a. సహశాశ్వత, వేరొకదానివలె నిత్యమైన. ~LY² adv.

coeval, a. & n. (Person) ఒకేనాడు పుట్టిన, సమవయస్క, సమకాలీన, సమవ్యవధిగల (వాడు). ~ITY n., ~LY² adv.

co-executor, co-executrix, nn. సహకార్య నిర్వాహకుడు, సహకార్యనిర్వాహకురాలు; సహనిష్పాదకుడు.

coexis|t, v.t. ఏకకాలమువనుండుట, సహజీవనము చేయుట; ~tENT a., ~tENCE n., సహఅస్తిత్వము. సహజీవనము; (*peaceful ~tence*, శాంతియుత సహజీవనము).

coextensive, a. సమస్థానీయ, సమకాలీన.

coffee, n. కాఫీ, కాఫీగింజలతో సిద్ధము చేసిన పానీయము; కాఫీ మొక్క, కాఫీగింజలు; light meal with ~, కాఫీతో గూడిన ఉపాహారము; *~-bean*, కాఫీగింజలు; *~-cup*, కాఫీకప్పు; *~-grounds*, వడగట్టిన తరువాత మిగిలెడు కాఫీ మడ్డి; *~-house*, *~-palace*, ఉపహార శాల; *~-mill*, కాఫీని పొడిచేయు మర; *~-pot*, కాఫీ చేయుటకు, వడ్డించుటకు ఉపయోగించుపాత్ర; *~-room*, హోటలులో సర్వజనులు భోజనము చేయు గది; *~-tavern*, మితపానశాల.

coffer, n. నగలపెట్టె; (pl.) ధనాగారము, నిధులు; అంతఃఫలకము; *~-dam*, వంతెన కట్టునప్పుడు నీరు చొరకుండ కట్టిన బంధము, జలబంధము; మందుగుండు సామానుల పెట్టె లేదా బండి.

coffin, n., & v.t. **1.** శవపేటిక; *drive nail into* one's ~, వ్యథ, అతిపానము, మోహము మొదలగువానితో చావును దగ్గరకు తెచ్చుకొను; సముద్రయానమునకు పనికిరాని ఓడ; గుర్రపు డెక్క; (*~-bone*, కాలిగ్రేళ్ళ కీలెముక; *~-joint*, డెక్క పై భాగపు కీలు); *~-plate*, శవపేటిక మూతపై మరణించిన వారి నామాదులు చెక్కిన లోహఫలకము; ~LESS a. **2.** v.t. Put in ~, శవపేటికలో ఉంచు, ఎవరికి అందకుండ పుస్తకాదులు దాచియుంచు.

coffle, n. గొలుసుకట్టుగా కట్టిన జంతువులు, లేదా బానిసల వరుస.

cog¹, n. యంత్రములోని చక్రపు పల్లు; *hunting* ~, ఎల్లప్పుడు త్రిప్పుటకేర్పడిన చక్రపు అదనపు పల్లు; *~-wheel*, పండ్లచక్రము. ~gED² a.

cog², v.t. ~ *dice*, పాచికల ఆటలో మోసముగా పాచికలను దొర్లించు.

cogent, a. బలమైన, యుక్తియుక్తమయిన; cogENCY n., ~LY² adv.

cogitable, a. బుద్ధిగ్రాహ్యమైన, ఊహింపదగిన.

cogit|ate, v.i. & t. యోజించు, ధ్యానించు, కల్పించు; (Philos.) చింతించు, ధ్యానించు, మనసునకు తెచ్చుకొను. ~ATION n., అవధారణ, చింతన; ~ATIVE a., ధ్యానశీలము. ~ativeLY² adv., ativeNESS n.

cognac, n. ద్రాక్షనుండి తీసిన ఫ్రాన్సుదేశపు బ్రాంది.

cognate, a. & n. **1.** ఒకే మూలమునుండిగాని, ప్రకృతినుండి గాని గుణమునుండి గాని పుట్టిన, బంధువు. **2.** (philol.) ఒకే భాషా కుటుంబమునకు సంబంధించిన; మూలపదమునకు సహజాతమయిన, సోదరభాషలలో సమానమైన పరిణామముగల (*father* is ~ with L *pater*); a ~ word, సహజాతశబ్దము. **3.** (gram.). ~ *object* or *accusative*, సహజాతకర్మ; క్రియార్థమునుగాని ద్వితీయా విభక్తినిగాని బోధించు కర్మ. ~NESS n.

cognation, n. సజాతీయ సంబంధము.

cognition, n. (philos.). సంజ్ఞానము, సత్యగ్రహణము, ప్రత్యక్షము, వేదన, సంవేదన, అభిప్రాయము, అంతర్బుద్ధి. ~AL, cognitIVE, aa.

cognizab|le, -is-, a. గ్రాహ్యమగు, గుర్తింపదగిన, కోర్టు మొదలగువాని అధికారములో నున్న. ~LY² adv.

cognizance, -is-, n. **1.** ఎరుక, ఎరిగి ఉండుట, సంజ్ఞేయము, పరిశీలనావధి (*have ~ of*, సక్రమముగా లేదా అధికారికముగా తెలియు; *take ~ of*, గణనలోనికి తీసికొను; ఉపేక్షకు తావొసంగకుండుట; *fall within, be beyond*, one's ~, అవగాహనమున కెక్కుట, అవగాహనమున కతీతముగా నుండుట). **2.** న్యాయరీత్యా లేదా చట్టరీత్యా విచారణ చేయు హక్కు. **3.** విశిష్టచిహ్నము, లాంఛనము.

cognizant, -is-, a. ఎరిగి, తెలిసిన; (Philos.) సంజ్ఞానాత్మక.

cognize, -ise, v.t. (philos.). సంజ్ఞేయపరచు, సంజ్ఞానమగు, ఎరుగు.

cognomen, n. మారుపేరు, ఉపనామము, ఇంటిపేరు, వంశనామము, పేరు.

cognoscente, n. (pl. *-ti*). రసజ్ఞుడు, గుణజ్ఞుడు. [It.]

cognoscible, a. జ్ఞేయమగు, తెలియదగిన (esp. philos.).

cognovit, n. (legal). వాదికేసు నిజమైనదని ఖర్చులు మినహాయింపుకు ప్రతివాది ఒప్పుకోలు. [L]

cohabit, v.i. భార్యాభర్తలవలె కూడి నివసించు (ముఖ్యముగా అవివాహితులు). ~ATION n.

coheir, coheiress, nn. తోడి వారసుడు, తోడి వారసురాలు, ఉమ్మడి వారసుడు.

cohere, v. i. అంటియుండు, కలిసియుండు (భాగములుగాని, మొత్తముగాని); సుసంగతముగానుండు, చక్కగా కుదురు (యుక్తియుక్తమైన వాదము, చక్కని పదసంబంధమైన శైలి); coherER¹ n.

coher|ent, a. పొందికైన, సుసంగతమైన, సులభానుసరణమైన, అచంచల (వాద). సంబంధమైన, అసంబద్ధమైన (కథనము). ~ENCE, ~ENCY, nn., ~entLY² adv.

coheritor, n. = COHEIR.

cohesion, n. అంటియుండు, అణువులు అంటి

యున్న శక్తి, సంజననశక్తి, కలిసికట్టుగా ఉండు అలవాటు. cohesIVE a., cohesiveLY[2] adv., cohesiveNESS n.

cohort, n. రోమనుల సైనికదళము, యోధ శ్రేణి, మానవబృందము.

coif, n. (hist.). తలకు పైభాగమున, ప్రక్కన, వెనుక అతుకుకొనియుండు టోపి, బారిష్టరు ధరించు ఉన్నతమైన తెల్లటోపి.

coiffeur, n. కేశ సంస్కారము చేయువాడు, మంగలి. [F]

coiffure, n. ఒక రకముగా ముడుచుకొనిన కొప్పు. [F]

coign, n. ~ *of vantage*, ఒక దృశ్యము బాగుగా కనిపించు అనుకూలస్థానము.

coil[1], v.t. & i. (త్రాడు మొదలగునవి) చుట్టగాచుట్టు, చుట్టు; (t. & i., often *up*), మెలికలుతిరుగుచు కదలు.

coil[2], n. తీగలు, త్రాడు, స్ప్రింగ్ మొదలగు వాని చుట్టయొక్క నిడివి, చుట్ట, సంకేంద్రితమైన వృత్తములు గల చుట్ట; ఉంగరములవలె చుట్టిన చుట్ట (పామువలె); ఉంగరాలు తిరిగిన జుట్టు, తీగ, గొట్టము మొదలగునవి; (Electr.) విద్యుత్ప్రసారము జరుగు మెలి తిరిగిన తీగ.

coil[3], n. (arch.& poet.). అలజడి, గందరగోళము, హడావిడి; (*this mortal* ~, జీవిత సంక్షోభము).

coin[1], n. ప్రభుత్వపు ముద్రగలిగిన లోహపు నాణెము, లోహముతోచేసిన డబ్బు, ధనము; *false* ~, దొంగనాణెము; (fig.) మోసపు వస్తువు; *pay* one *in* his *own* ~, తగిన శాస్తిచేయు. ~LESS a.

coin[2], v.t. నాణెమును ముద్రించు; (~ *money*, త్వరితముగా ధనమార్జించు); లోహమును నాణెముగా మార్చు, యుక్తియుక్తముగా ధనమార్జించు; నూతనముగ సృష్టించు, నూతన శబ్దమును సృష్టించు.

coinage, n. నాణెముల ముద్రణ; నాణెములు, నాణెముల దశాంశభాగ వ్యవస్థ; కల్పనము, (*the* ~ *of* one's *brain*, నూతనసృష్టి, సృష్టించిన పదము).

coincide, v.i. ఒకేచోట ఉండు, ఏకకాలమున సంభవించు; సరిపడు; భావముతో ఏకీభవించు.

coincidence, n. కాకతాళీయత, కార్యకారణ సంబంధము లేక ఒకచోట ఒకే కాలమున జరుగు సంఘటన.

coincident, a. ఏకకాలమున, ఏకస్థలమున జరిగిన, సరిపడిన. ~LY[2] adv.

coincidental, a. కాకతాళీయమైన.

coiner, n. దొంగనాణెములు ముద్రించువాడు.

coinstantaneous, a. అదే క్షణములో జరిగిన.

coir, n. కొబ్బరికాయపీచు, నార(త్రాళ్లు, చాపలు అల్లుటకు ఉపయోగపడునది).

coition, n. సంభోగము, మైథునము.

coke, n., & v.t. కోకు, బొగ్గు ఖనిజములలోని తైలాదులను వేరుచేయగా మిగిలిన బొగ్గు, ఆ విధముగా మార్చు.

coker(nut). See COCO.

col, n. కొండకనుమ, పర్వతశ్రేణి మధ్య పల్లము.

col-, form taken by COM- before *l*.

cola, k-, n. పశ్చిమాఫ్రికాలోని ఒక జాతి చెట్టు; (~*-nut*, *-seed*), వాసన ద్రవ్యముల లోను, టానిక్కులలోను, విరుగుడుగా మద్యములలోను దీని గింజలను వాడుదురు.

colander, cullender, n., & v.t. జల్లెడవంటి పడబోయు సాధనము (వంటలో); తుపాకి గుండ్లను తయారుచేయుటకు ఉపయోగపడు సాధనము.

co-latitude, n. (astron.). అక్షాంశపూరకము, అక్షాంశమునకు సమకోణమునకు గల అంతరము.

|| **colcannon**, n. బంగాళాదుంప, కాబేజి దంచి వండిన ఐరిషువంటకము.

colchicum, n. పచ్చిక బయలులో విరివిగా పెరుగు కుంకుమపువ్వువంటి మొలక; దీనితో కీళ్ళవాతమునకు తయారుచేయు మందు.

colcothar, n. గాజు సామానులను మెరుగు పెట్టుటకు వాడు ఎరుపురంగుగల ఐరన్ పెరాక్సైడ్.

cold[1], a. 1. శీతలమైన, చల్లని, మంచువలె, (~*-blooded*, చల్లని రక్తము గల (చేపలు, సరీసృపములు); మొండి మనిషి; ~*-livered*, ఉద్రేకరహితమగు; ~ *steel*, కృపాణము, బయనెట్ మొదలగు ఆయుధములు; *inches of* ~*steel*, ఛురికపోటు. 2. వెచ్చచేయని, చల్లారిన; (~*water*, చల్లని నీళ్ళు; *throw* ~*water on plan*, నిరుత్సాహపరచు; ~*in death* or ~, చనిపోయిన; ~*-pig*, నిద్ర లేపుటకు చల్లు నీటిచుక్కలు, v.t. ఆ విధముగా నీరు చల్లు; ~*-hammer*, లోహమును కాల్చకుండ సాగగొట్టు; ~-CHISEL, వేడిచేయని ఇనుమును సరిచేయుట కుపయోగించు ఉక్కు లేదా ఇనుము; ~ *without*, నీటిని, చక్కెర లేని మద్యమునుచల్లార్చుట; ~ *meat*, చల్లారిన మాంసపు వంటకము; ~*-shoulder*, వేయించిన మాంస సంబంధి; *give the* ~ *shoulder to*, అనాదరణమును చూపు, ఉదాసీనత ప్రదర్శించు; also ~*shoulder*, as v.t.; *in* ~ *blood*, ఉద్వేగము, ఉద్రేకము లేని సాకుతో, ~bloodED[2] a., ~blood-edNESS n.); *feeling* ~, మెల్లగా వేడిని గ్రహించు. 3. ఉద్రేకము లేని మిత్రత్వము లేదా వాత్సల్యము, అప్రదర్శితము; ఉదాసీన భావముతో కూడిన; ~heartED[2] a., heartedNESS, n., ~heartedLY[2], adv., *idea leaves* one ~, నిరుత్సాహకరమగు. 4. శీతలీకరించు, వ్యాకులపరచు, నిరుత్సాహకరమగు, (~ *comfort, counsel, news*). 5. (వేటలో మృగముల జాడ) స్వల్పముగా పసికట్టుట. 6. ~ *colours*, నీలము, బూడిద వర్ణము మొదలయినవి; ~*-drawn* CASTOR OIL, వేడిచేయక తీసిన ఆముదము; ~ *coil*, వాచిన శరీరభాగముచుట్టును చల్లని నీరు ప్రవహించు గొట్టముల కట్టుబడి; ~*-blast*, కొలిమిలోనికి ప్రవహించు చల్లని గాలి; ~ CREAM, శీతల లేపనము (అలంకరణ); ~ *feet*, (orig. army sl.) రణభూమి కేగుటకు జంకు; ~ *snap*, ఈదర గాలితెర; (*have* person ~, ఒకరి దయాదాక్షిణ్యముల పై ఆధారపడుట); ~WAR, ప్రచ్ఛన్న యుద్ధము. ~ISH[1](2) a., ~LY[2] adv., ~NESS n.

cold[2], n. వాతావరణము నందుండు శీతలత్వము (*left out in the* ~, ఉపేక్షింపబడిన); జలుబు; (CATCH[1] ~, జలుబుచేయు); ~-PROOF a.

cold-short, a. శీతలత్వ స్థితిగల పెళుసైన (ఇనుము).

cole, n. ఒక తీరు కాబేజి; ~*-seed*, కోల్జా నూనె సిద్ధముచేయుటకు పనికివచ్చు మొక్క.

coleopterous, a. ముందుభాగమున రెక్కలు గలిగి అవే వెనుకభాగమున సంచులుగా మారు సౌకర్యములు గల పురుగు.

***cole-slaw**, n. కాబేజి ముక్కలతో వండిన సాలడ్.

colic, n. కడుపునొప్పి. ~kY[2] a.

Coliseum, var. of COLOSSEUM.

colitis, n. పెద్ద ప్రేగులోని చర్మపు వాపు.

collabora|te, v.i. సాహిత్యమునగాని, కళ

లలోగాని ఒకరితోనొకరు సహకరించు; కలిసి పనిజేయు; శత్రువుతో చేరి కుతంత్రముపన్ను. ~ATION, ~atOR, nn.

collage, n. ఫోటోలు, కాగితపుముక్కలు, అగ్గిపుల్లలు మొ. వి అంటించి చిత్రపటములు తయారుచేయు ఒక అమూర్త చిత్రలేఖన పద్ధతి.

collapse, n., & v.i. నిపాతము, కూలిపోవుట, అకస్మాత్తుగా క్రుంగిపోవుట, సడలిపోవుట, చైతన్యరాహిత్యమగు, మేధశ్శక్తి కోల్పోవు(ట), అధైర్యము.

collapsible, -able, a. ముడుచుటకు వీలయిన.

collar¹, n. కాలరు, మెడపట్టా; కోటు, షర్టు మొ. వాని వెలికిమడిచి నిటారుగా ఉంచిన కాలరు; ఉపుపులకు ఉంచు జరీ అంచుపట్టా; ||knight పదవీసూచకముగా ధరించు మెడగొలుసు; || ~ *of SS* or *esses*, లంకాస్టర్ రాజవంశీయులు వాడెడి ఒక లాంఛనము (నేడును కొందరు అధికారులు ధరించుచున్నారు); కుక్కలకు, ఖైదీలకు మెడకు వేయు లోహపు లేదా తోలుపట్టా; బండిలాగు గుర్రము మెడకు బరువానుట కుపయోగించు పట్టీ; (*~-harness*, opp. BREAST¹-*harness*; *~-work*, బరువుగాను, విశేషముగా ఎత్తు ప్రదేశమునకు లాగుకొనిపోవు తీవ్రప్రయత్నము; so also *against the ~*); యంత్రములు మొదలగువానిలో రెండింటిని పట్టి యుంచు లేదా కలుపు నడిమిపట్టా, పెక్కుగాలపు ఎరలకూర్పు ఏర్పాటు; జంతువుల మెడనుండు రంగుపట్టీ; చుట్టగాచుట్టిన మాంసము, చేపలు); *~-beam*, 'A' ఆకారముగా కలుపు నడిమిదూలము (దీనిని ఇంటిపై కప్పు నిర్మాణములో వాడుదురు); *~-bone*, మెడ యెముక, జత్రువు; ~ED², ~LESS, aa.

collar², v.t. మెడపట్టుకొను, బంధించు, రగ్బీ ఆటలో ఎదుటివాని చేతిలోని బంతిని ఆపుట; (sl.) సొంతముచేసికొను, ఆక్రమించుకొను, మాంసమును చుట్టగాచుట్టు.

collaret(te), n. స్త్రీలు ధరించెడి లేసు లేదా ఉన్నితోచేసిన కాలరు.

collat|e, v.t. వ్రాతప్రతుల పాఠములను ఒండొంటితో సరిచూచు, ఒకచోట చేర్చు; క్రైస్తవ మఠాచార్యులకు మాన్యమిచ్చి నియోగించు. ~OR n.

collateral, a. & n. ప్రక్కప్రక్కనున్న, సమాంతర; సగోత్రుడై వేరుశాఖకు చెందినవాడు; యోగదాయి, మూలమునకు సంబంధించినను వేరుగానుండునది; జ్ఞాతి (= ~ kinsman, దాయాది); ~ *security* or ~, అప్పుతీర్చుటకు జామీనుగా ఉంచిన ఆస్తి. ~LY² adv.

collation, n. COLLATE యొక్క కృదర్థము; (R.-C. Ch.) ఉపవాసమునాడు సాయంకాలము భుజించెడి అల్పాహారము; తరచుగా వేళకానివేళ తీసుకొను ఉపాహారము.

colleague, n. సహోద్యోగి, సహకర్మి, సహయోగి.

collect¹, n. క్రైస్తవమత సంబంధమైన లఘుప్రార్థన.

collect², v.t. & i. కూర్చు, ప్రోగుచేయు, గుమికూడు; చందాలు, పన్నులు వసూలు చేయు; పిలిపించు, తోడ్కొనివచ్చు; గ్రంథములు మొదలయినవానిని సంపాదించు; పుంజుకొను, ఏకాగ్రపరచు, తేరుకొను, *~ed*, అవిమనస్కతగా నుండుట, ప్రశాంతముగా నుండుట; ~edLY² adv; ~ *a horse*, అధీనములో ఉంచుకొను; ఊహించు, సేకరించు, సమాప్తిచేయు. ~ABLE, -IBLE, a.

collectanea, n. pl. సంహిత, సంకలిత గ్రంథము, ప్రకీర్ణము, ప్రోగుచేయుట. [L]

collection, n. వసూలు; మొత్తము జలాశయము; ధూళిప్రోగు; వస్తుకళాఖండ సంచయము, గ్రంథసంచయము; || (pl.) ఆక్సుఫర్డ్ లోని టర్మ చివరిపరీక్ష.

collective, a. & n. ఏర్పడిన, సామూహికమగు; (~ *fruit*, అనేక పుష్పములవలన ఏర్పడిన మల్బెరీవంటి పండు); విభిన్న వ్యక్తులలోని సామాన్యగుణము; (~ *note*, పలు రాజ్యములు సంతకము చేసిన నోటు; ~ *ownership*, భూమిపై అందరికి లాభము కొరకు ఉమ్మడి యాజమాన్యము; **collectivISM, collectivIST,** nn. సమష్టివాదము, సమష్టివాది; (Gram. & Log.) ~ *noun*, సాముదాయిక విశేష్యము; ~ *idea*, సాముదాయిక భావము, వర్గనామము, (as *cattle, troop, duck*); ~ *security*, (Pol.) సమష్టి భద్రత. ~LY² adv., **collectivITY** n.

collector, n. ప్రోగుచేయువాడు (పన్నులు, రైలుటిక్కట్లు, చందాలు, అద్దె, మచ్చులు, హితవస్తువులు మొదలయినవి ప్రోగుచేయువాడు); వివిధ యంత్రములలోని ఉపకరణములను సంచయముచేయు సాధనము; భారతదేశములోని మండలాధికారి. ~ATE¹ n., ~SHIP n.

||**colleen,** n. (Anglo-Ir.) బాలిక.

college, n. సామూహిక స్వత్వములు, హక్కులు గలవారి సమూహము; (*Sacred C~*, ~ *of cardinals*, డెబ్బైమంది సభ్యులుగల పోప్ అను క్రైస్తవ మఠాచార్యుని మంత్రిమండలము; *Heralds C~*, లేదా *C~ of Arms*; *C~ of Physicians, Preceptors*, etc., వైద్యకళాశాల, మతగురువుల కళాశాల, మఠము); || విద్యార్థులు, ఆచార్యులు, గురువులు మొదలగువారు తాత్కాలికముగా ఉండు స్థలము, || విశ్వవిద్యాలయమునకు చెందని ధర్మాదాయ కళాశాల; వృత్తికళాశాల; పట్టానిచ్చు చిన్న విశ్వవిద్యాలయము; విశ్వవిద్యాలయమునకు అనుబంధముగానుండు కళాశాల (సైనిక, నౌకా, వ్యావసాయిక); పెద్ద పబ్లిక్ పాఠశాల, ప్రయివేటు పాఠశాలకు డాంబికనామము; పైవాని భవనములు; || ~ *living*, విద్యాసంస్థ కిచ్చిన మాన్యము; ~ *pudding*, ఒక వ్యక్తికి సరిపోవునట్లుగా పండ్లతో చేసిన పదార్థము. **collegiAL** a.

||**colleger,** n. ఈటన్ కళాశాలలోని డెబ్బది మంది ప్రతిష్ఠాపనాచార్యులలో నొకరు.

collegian, n. కళాశాల సభ్యుడు; || (old sl.) కారాగారములోని సహవాసి.

collegiate¹, a. కళాశాల సంబంధమైన; ~ *church*, ప్రాదేశికాధికారములేని మతగురువుల సభ; మతగురువుల ఉమ్మడి నిర్వహణము గల; ~ *school*, ఉత్తమ ప్రమాణములు పాటించుచున్నట్లు ప్రకటించుకొను సట్టిది. ~LY² adv.

collegiate², v.t. కళాశాలకు సంబంధింపజేయు.

collet, n. చుట్టునుండెడు కట్టు, ఉంగరపు కట్టు, రాయి పట్టుకొని ఉండెడి ఉంగరములోని అర.

collide, v.t. ఢీకొను, ఘర్షించు.

collie, -y, n. స్కాచ్ గొఱ్ఱెలకావలి కుక్క.

collier, n. గనిలో బొగ్గు త్రవ్వువాడు; **colliERY(3)** n., బొగ్గుగని; coal-ship; బొగ్గు ఓడ; దాని నావికుడు.

collig|ate, v.t. సంబంధము కల్పించు (ముఖ్యముగా విడివిడి సంఘటనలను సమానసూత్రము చేత). ~ATION n.

collim|ate, v.t. (దూరదర్శిని మొదలగు వానిలో) దృష్టిపథమును సరిచేయు; సమాంతర కిరణములు పడునట్లు సరిచేయు. ~ATION n.

collimator, n. సమాంతరికరణి; సమాంతర కిరణములను ప్రసరింపజేయు గొట్టము.

collinear, a. ఒకే సరళరేఖలో నున్న.

|| **Collins**, n. (colloq.). = ROOFER. ధన్యవాదలేఖ.

collision, n. ఒండొరులు ఢీకొనుట; (సామాన్యముగా రైలు, స్టీమరు మొదలయిన) వాహనములు ఘోరముగా ఢీకొనుట; పరుష వర్ణముల సంయోగము; వ్యతిరేక స్వార్థ శక్తుల ఘర్షణ; (*in ~, come into ~ with*); (naut.) *~-mat*, ఓడలు ఢీకొనుటవలన ఏర్పడిన రంధ్రమును మూయుటకై సిద్ధముగా నుంచుకొన్న చాప.

colloc|ate, v.t. ఒకచో అమర్చు; సర్దు; నియత స్థలమున నివేశపరచు. ~ATION n.

collocutor, n. సంభాషణలో పాల్గొనువాడు, *as my ~ said*.

collodion, n. ఈథరులో వేసి తయారుచేసిన గన్‌కాటన్ ద్రావణము; ఫొటోగ్రాఫీ, శస్త్రచికిత్సలలో దీనిని వాడుదురు. ~ED² a., ~IZE(5) v.t., collodio- comb. form.

collogue, v.i. గూడుపుఠాణి చేయు, గుసగుసలాడు, రహస్యాలోచనము చేయు.

colloid, a. & n. జిగటగల (పదార్థము), (Path.) *~ tissue*, ఒకే వస్తువుగా జిగటగా నుండు టిస్యూ; (Chem.) స్ఫటికములుగా ఏర్పడని జిగట పదార్థము; కాంజికాభము. colloidAL a.

collop, n. మాంసపుముక్క; (Bibl.) స్థూలకాయముగల జంతువు లేదా మనుష్యుని చర్మపు ముడత.

colloquial, a. ప్రసంగముయొక్క, మౌఖికమైన, వ్యావహారిక భాషాసంబంధమైన, గ్రాంథికముకానిది. ~ISM(3, 4), ~IST(1), nn., ~LY² adv.

colloquist, n. = COLLOCUTOR, సంభాషణలో పాల్గొనువాడు.

colloquy, n. సంభాషణ; సల్లాపము; ప్రెసిబిటేరియన్ చర్చిలో ధర్మనిర్ణయసభ.

collotype, n. ఫోటోలు తీయుటలో వాడు గెలటిన్ పూసిన పల్చటి ప్లేటు; (*~ plate, process*, etc., కొల్లోటైపు ప్లేటు, కొల్లోటైపు పని).

collude, v.i. (arch.). కుట్రచేయు, లాలూచిపడు.

collusion, n. దుష్కార్యమునకై రహస్యపు ఒప్పందము; కుట్ర, లాలూచి. collusIVE a., collusiveLY² adv.

collyrium, n. (pl. *-ia*). కాటుక; ఆసనమునకెక్కించు ఔషధఘుటిక.

collywobbles, n. pl. (colloq.). కడుపులోని పేగుల అరుపు.

colocynth, n. వెర్రిపుచ్చకాయ, విరేచనమునకై ఉపయోగపడునది; దానితో తయారుచేసిన మందు.

colon¹, n. (anat.). పెద్దపేగు. colonIC a., ~ITIS n.

colon², n. కోలన్, ఒక విరామచిహ్నము (:), ద్విబిందుకము; అర్థవైపరీత్యమును, దృష్టాంతమును, ఉద్ధృత వాక్యమును సూచించు సంజ్ఞ (:—).

colonate, n. ఉత్తరకాలిక రోమకసామ్రాజ్యపు బానిస విధానము.

colonel, n. కల్నల్; మహాబలాధిపతి (short for) lieutenant-~; లెఫ్టినెంట్ కల్నల్ యొక్క సంక్షిప్తరూపము; *C~*BLIMP; *C-~Commandant*, R.A., R.E., మొదలగు సంస్థలలో ఉన్నతోద్యోగుల గౌరవపదవి. ~-CY n.

colonelship, n. మహాబలాధిపతిత్వము.

colonial, a. & n. వలసదేశమునకు సంబంధించిన వ్యక్తి; *C~ Office*, వలసరాజ్య ప్రభుత్వశాఖ. ~ISM(2, 4) n., ~LY² adv

colonist, n. వలసపోయి స్థిరపడినవాడు, వలస స్థాపించినవాడు.

coloniz|e, -is|e, v.t. & i. వలస స్థాపించు; వలసలో స్థిరపడు; వలస స్థాపించుట లేదా చేరుట; *(Pol.) తమ పార్టీ ప్రయోజనము కొరకు ఒక మండలములో ఓటర్లను పాదుకొల్పుట. ~ATION, ~ER¹, nn.

colonnad|e, n. ఉపరి రచనముతో కూడిన స్తంభముల వరుస; స్తంభావళి; చెట్లవరుస, వృక్షపంక్తి. ~ED² a.

colony, n. (Gk hist.). వలసపోయినవారు స్థాపించిన స్వతంత్ర నగరము; (Rom. hist.) ఆక్రమించుకొన్న దేశములో దాని రక్షణకు గాను వృద్ధులైన సైనికులు ఏర్పరుచుకొన్న నివాసము; వలసరాజ్యము; వలసపోయినవారు ఒక సంఘముగా నేర్పడి మాతృదేశ పాలనకు లోబడి యుండువారు- అట్టి వారుండు దేశవిభాగము; నగరములో ఒక జాతికి లేదా ఒక వృత్తికి చెంది విడిగా నివసించువారు; (so of animals, *~ of sparrows* etc.); (Biol.) ప్రవాళనివహమువలె జంతుసముదాయము.

colophon, n. గ్రంథాంతగద్యము; అలంకారయుతమైన ముగింపు వాక్యము (*from title-page to ~*, ఆద్యంతములు).

colophony, n. కర్పూరతైలము మరియు నీటిని వడగట్టి తీసిన నల్లని రెజిన్. colophonATE¹ (3) n., coloph-, colophon-, comb. forms.

coloquintida, n. = COLOCYNTH.

Coloradobeetle, n. (బంగాళాదుంపలకు కీడు చేయు) నల్ల చారలుగల పసుపువన్నె చీడ పురుగు.

colo(u)ration, n. వర్ణలేపనము, వర్ణలేపన విధానము, చేతనా చేతనముల సహజ వర్ణము లేదా శబలవర్ణము.

coloratura, n. గాత్ర సంగీతములోని అలంకార రచన; (*~ soprano*, తారస్థాయి, గాత్ర సంగీతము). [It.]

colorific, a. వన్నెనిచ్చునట్టిది; అధిక వర్ణము గల.

colorimeter, n. రంగుయొక్క సాంద్రతను కొలుచు మీటరు లేదా పరికరము.

colossal, a. బ్రహ్మాండమైన, గొప్ప, భూరి, చెప్పుకోదగిన, దివ్యమైన, ఆహ్లాదకరమైన. ~LY² adv.

Colosseum, Coliseum, nn. క్రీ.శ. 72 లో వెస్పేసియన్ చక్రవర్తి రోములో ప్రారంభించిన వృత్తాకార రంగస్థలము; అఖాడా, మల్లయుద్ధరంగము; క్రైస్తవుల ఆత్మబలిదానము.

colossus, n. (pl. *-uses.*). మనుష్య ప్రమాణమును మించిన విగ్రహము, మహామూర్తి, రోడ్స్ నగరపు ఓడరేవు ముందున్న పెద్ద విగ్రహము.

colotomy, n. (surg.). పెద్దపేగులో రంధ్రము చేసిన కృత్రిమ పురీషద్వార కల్పనము.

colour, n. 1. విఘటనము పొందిన కాంతి కిరణ ప్రసారముచేతను, కాంతికిరణ ప్రసారము లేమిచేతను, విఘటనము పొందని కాంతికిరణ ప్రసారముచేతను కంటికి కలుగు సంవేదనా భేదము. 2. ఒక వర్ణము లేదా మిశ్రమ వర్ణము; (ACCIDENTAL ~, అనుభూతి గతవర్ణము, బాహ్యమునగాక మనస్సునకు మాత్రము గోచరించెడి వర్ణము - ఇది వ్యక్తి నిష్ఠమైనది); *complimentary ~*, పూరక వర్ణము- ఈరంగు చేర్చుటచే తెలుపు అగును; *fundamental, primary, simple, ~s*, మూలభూత లేదా ప్రాథమిక వర్ణములు, ఎరుపు, ఆకుపచ్చ, నీలివంగ రంగు లేదా

చిత్రకారుల ఎరుపు, నీలి, పసుపు- వీటి మిశ్రణమున కలుగు ఇతర వర్ణములు; *secondary* ~, రెండు ప్రాథమిక వర్ణముల మిశ్రమము; ~-*blind*, వర్ణాంధత, కొన్ని వర్ణముల భేదము గుర్తింపజాలమి; see DALTONISM, also fig. in U.S., శ్వేతజాతి, నల్లజాతి విషయమున నిష్పాక్షికముగానుండుట; ~-**blindNESS** n; ~ *scheme*, ~-design, వర్ణయోజన, గదిని అలంకరించుటకుగాని, పూలతోట నిర్మించుట యందుగాని ఉపయోగపడు అభికల్పనము; ~-*wash*, వర్ణసమారంజనము (also as v.t.); *see the* ~ *of* one's *money*, ఒక వ్యక్తి వద్దనుండి కొంత సైకమును పుచ్చుకొనుట; *man, woman* etc., *of* ~, శ్వేతవర్ణేతరులు; ముఖ్యముగా నీగ్రోలు (~ *bar*, శ్వేతజాతులు నీగ్రోలు మధ్యనుండు సాంఘిక, శాసనవిహిత వర్ణభేదము). **3.** ముఖారుణిమ (*lose, gain* ~, కాంతిని కోల్పోవుట; కాంతిని పొందుట; *change* ~, వెలవెల బోవుట, ఎర్రబారుట). **4.** ఆకృతి, దర్శనము, వెలుతురు; (*paint in bright, dark,* ~*s*, దీప్తా దీప్త వర్ణములు పూయు; *see in its true* ~*s*, యథార్థస్థితిని గ్రహించు; *put false* ~*s upon*, మిథ్యాధికారమును నెరపుట). **5.** (art.) వర్ణలేపనము; ~-system,-perception, చెక్కడములో వెలుగు నీడలవంటి ప్రభావమును తెచ్చుట. ~**IST**(3) n. ~**ist-IC** a.; రంగు కణిక, ద్రవరూపమునసున్న రంగు; (~ -*box*, చిత్రకారుని రంగులపెట్టె, వర్ణపేటిక; WATER-~*s*, జలవర్ణములు, నీటితోకలుపు రంగులు; ~-*man*, రంగుల వ్యాపారి. **6.** (Pl.) ఒక పక్షమునకు చెందిన వారు లేదా ఒక క్లబ్బు సభ్యులు చిహ్నముగా ధరించు రంగురిబ్బను లేదా ఉడుపులు (|| *get* one's, *give* one *his*, ~*s*, క్రీడాకారుల జట్టులో చేరుట; *show* one's ~*s*, ఒకనిపక్షము లేదా శీలమును ప్రకటించుట); నౌకాధ్వజము; సిల్కు జెండాల జత; (*King's* or *Queen's* ~, *regimental* ~, సైనిక దళము వహించునది); (TROOP*ing of the* ~ or ~*s*, దుర్గసైనిక బహిరంగ అధిరోహణోత్సవము; *with the* ~*s*, సైన్యములో ఉద్యోగము చేయునట్టి; *sail under false* ~*s*, (fig.) వంచనతో వర్తించు; *come off with flying* ~*s*, యశస్సును పొందు, గెలుపు, మాన్యత; *nail* ~*s to mast*, పట్టువిడవకుండు, దిగివచ్చుటకు నిరాకరించు; ~-*sergeant*, ఆశ్విక దళాధ్యక్షుడు;(ఇప్పుడు ధ్వజరక్షణముచేయు కంపెనీ సార్జెంటు మేజరు లేదా క్వార్టరు మాస్టరు సార్జంటు); రంగుల ఉడుపులు. **7.** హేతుప్రదర్శనము, సాకు, కుంటిసాకు; (*give no* ~ *for saying*; *under* ~ *of*, కుంటిసాకులుచెప్పి. **8.** (Mus.) ధ్వనిగుణత, ప్రకటనా వైవిధ్యము. **9.** (Gen.) శీలము, స్వరము, నాణ్యత, భావము, అర్థచ్ఛాయ, (*take* one's ~ *from*). **10.** (Literature) చిత్రాత్మకత్వము, అలంకారశైలి; (*local* ~, సత్యాభాసమును, పృష్ఠభూమిని, లేదా వాతావరణమును కల్పించుటకై వివరముల వినియోగము); ~**FUL** a., full of ~, రంగులతోనిండిన, కాంతివంతమైన, ఆనందకరమైన, ఉల్లాసకరమైన.

colour², v.t. & i. రంగువేయు; రంగుపూయు; రంగులద్దు; తప్పుగా తెలియజేయుట; (*highly* ~*ed details*, అసత్యముచెప్పు); మనస్సున కెక్కునట్లు చెప్పుట; (*motive* ~*s act*, కార్యము ఉద్దేశానుసారము మారును); ముఖము రంగుమారు; సిగ్గుపడు; ~*ed person*, కేవల శ్వేతజాతీయుడుకాని సంకరజాతివాడు.

colourab|le, a. పైకి మెరుగుగా ఉండు; పైకి న్యాయముగా కనబడు; నకిలీ. ~**LY²** adv.

colouring, n. కృదర్థములలో: రంగువేయు రీతి, చిత్రకారుడు ప్రయోగించు రంగుల విధానము.

colourless, a. రంగులేని; వెలవెలబోయిన; కాంతి విహీనమైన; గుణలోపమైన; అస్పష్టమైన; తటస్థమైన, నిష్పాక్షికమైన, ఉదాసీనమైన. ~**LY²** adv., ~**NESS** n.

coloury, a. (commerc.). నాణ్యమైన పదార్థమున కుండవలసిన రంగుగల.

colporteur, n. వీధిపుస్తక విక్రేత; బైబిలు గ్రంథములు పంచుటకై మతసంఘముచే నియోగింపబడినవాడు.

colt¹, n., & v.t. తల్లినుండి వేరుచేయబడిన అశ్వశాబకము (నాలుగేండ్ల ప్రాయము వరకుండు మగగుర్రపు పిల్ల); అనుభవశూన్యుడు; క్రికెట్ ఆటలో మొదటసారిగ చేరినవాడు; (Naut.) దండించుట కుపయోగపడు త్రాడు. (vb. thrash with ~); త్రాడుతో బాదు; ~*s foot*, పెద్ద ఆకులు, పసుపుపచ్చ పూవులుగల కలుపు మొక్క; ~*'s tail*, ఎగుడుదిగుడు అంచులుగల మేఘము. ~**HOOD** n., ~**ISH¹** a.

Colt², n. (Used for) కోల్టు రివాల్వరు, ఆటోమేటిక్ తుపాకి లేదా పిస్తోలు.

*colter. See COULTER.

colubrine, a. సర్పరూపముగల, పాముపంటి.

columbarium, n. (pl. -*ia*). చితాభస్మపాత్రల నుంచుటకు గూళ్లతో నిర్మించిన కట్టడము.

columbine¹, n. గుల్ కబూతర్, అయిదు పావురముల గుంపువంటి పూలుపూయు ఒకరకపు తోటమొక్క.

columbine², n. మూకాభినయ ప్రదర్శనలందు వచ్చు హాస్యగాని ప్రేయసి.

columb|ium, n. (chem.). = NIOBIUM. ~**ITE¹** n. కొలంబియాలోని స్థానిక ఖనిజము.

column, n. **1.** (archit.). స్తంభము, (fig.) ఆధారము; స్తంభాకృతిగల వస్తువు; శారీరక, వృక్షశాస్త్రములందు స్తంభాకృతిగల అవయవము; యంత్రములో భాగము, (~ *of water, mercury*, నిలువుకోలగా బంధింపబడిన నీరు, పాదరసము; ~ *of smoke*, నిటారుగా పైకి లేచెడు పొగ). **2.** పుటలలో, వార్తాపత్రికలలో నిలువు విభాగము, ప్రత్యేక విషయమునకై కేటాయింపబడిన విభాగము; AGONY ~, స్వవిషయము ప్రకటించుటకు ఏర్పడిన విభాగము; *advertisement* ~*s*, ప్రకటనల విభాగములు; *our* ~*s*, *the* ~*s of The Times*, వార్తాపత్రికలలోని విషయ విభాగములు, ~**IST** n., నియతముగా ప్రజలను గూర్చి, సంఘటనలను గూర్చి వ్రాయు పత్రికా విలేఖరి. **3.** సైనికశ్రేణి (*in* ~ *of sections, platoons, companies*); *quarter* ~, పంక్తులమధ్య ఆరు స్పేసుల దూరము; FIFTH ~, పంచమాంగదళము, దేశద్రోహులు; ఒకదానివెంట ఒకటిగాపోవు ఓడల వరస. **columnAR¹**, ~**ED²**, **columniFORM**, aa.

colure, n. అయనవృత్తము, ఉన్మండలము.

colza, n. = COLE-*seed;* ~-*oil*, కోల్జాతో సిద్ధముచేసి దీపముల కుపయోగించు నూనె.

com-, pref.=L *cum* in comb., తో, కలసి, అంతయు కలసి, సంపూర్ణముగా *com* before b, p, m, changed to *cor-* before r. *col-* before l, *co*-before vowels, h, & gn, and *con-* before other consonants; *com-* occurs in E also before f (*comfort*).

coma¹, n. అసహజమైన గాఢనిద్ర, మగత, జడిమ, బద్ధకము, సోమరితనము. ~tOSE a.

coma², n. (pl. *-ae*). (Bot.). బీజము కొస నుండు నూగు; (Astron.) తోకచుక్క తల చుట్టునుండు పరివేషము.

comb¹, n. దువ్వెన, కంకతము, చిక్కులుటు: = CURRY²-*comb*, గోరపము; ఖరారము (గుర్రమును దువ్వుట కుపయోగించునది); యంత్రములలోని దువ్వెనవంటి భాగము; కోడిపుంజు జుట్టు; (*cut the ~ of*, అవమాన పరచు); పర్వతము లేదా కెరటపు శిఖరము; = HONEYCOMB¹, తేనెతెట్టె; *~-out*, గాలించుట. combED² a.

comb², v.t. & i. వెంట్రుకలు దువ్వుట, గుర్రముజూలు దువ్వుట; ఊలు, ప్లాస్కు మొదలయినవానిని దువ్వుట; బాగుగా గాలించుట; వెదకుట; కెరటము విరుగు; *~ out*, గాలించి, తీసివేయుట.

combat, n., & v.t. & i. యుద్ధము(చేయుట); *single ~*, ద్వంద్వయుద్ధము; పోటీ, పెనుగులాడు; ఎదిరించు; పోటీగా ప్రయత్నించు.

combatant, a, & n. యుద్ధముచేసెడు, పోట్లాడెడు, యోద్ధ.

combative, a. కయ్యమునకు కాలుదువ్వెడి. ~LY² adv., ~NESS n.

combe. See COOMB.

comber, n. కృదర్థములలో; ప్రత్తినిగాని ఉన్నినిగాని సన్నగా ఏకు సాధనము; విరగనట్టి పొడగైన కెరటము; కొండమీద లేదా ఇసుకదిబ్బమీద కొట్టు అల.

combination, n. కలుపుట, కలయిక, సంయోగము, సంయోగస్థితి, (*in ~ with*, తోడ, కలిసి) మనుష్యులు లేదా వస్తువుల గుంపు, కూటము (Math., pl.) సంచయము; సంయోగము; సంభావ్య మిశ్రాంకములు; (Chem.) సంయోజనము, మేళనము భిన్నపదార్థములు చేరి యౌగికముగా ఏర్పడుట; సంయుక్తక్రియ; || (pl.) పైనుంచి క్రిందికి ఏకాంగిగా ఉండెడి లోపలి ఉడుపు; సైడుకారుతో కూడిన మోటారు సైకిలు (in full *motor-cycle ~*); *~ (lock)*, ఇనుపపెట్టె, ధనాగారము మొదలయిన వానికి వేయు చిక్కుతాళము; *~-room*, కేంబ్రిడ్జిలోని ఉమ్మడి గది.

combine, v. t. & i., & n. **1.** కలుపు, కూర్చు, పూడు, చేరు, కలిసికొను, విభిన్న గుణములను కలిగియుండు; ఒక వస్తువులో కలిసిపోవునట్లు చేయు, రసాయనిక యౌగికమును సిద్ధము చేయు; సహకరించు; *~d operation*, వేరు వేరు సైనికదళముల సహకారము; *combining form* (Gram.), సమాసములలో కలియునప్పుడు పదమునుండి యేర్పడు ప్రత్యేక రూపము (e.g *Anglo-* repr. *England* or *English*). **2.** n. ధరలు పెంచుటకు లేదా వ్యాపారమున కంతరాయము కలిగించుటకు ఏర్పడిన వ్యక్తుల కూటము; *~d*, పైరు కోతకు నూర్పిడికి ఉపయోగించు యంత్రము. combinatIVE a.

combing, n. కృదర్థములలో; (esp., pl.) దువ్విన తరువాత దువ్వెనలోనికి ఊడివచ్చిన వెంట్రుకలు.

combusti|ble, a. & n. కాలెడు; మండెడు; సులభముగా ఆవేశము పొందెడి. ~BILITY n.

combustion, n. **1.** దగ్ధమగుట, దహనము, దాహ్యత. **2.** (Chem. etc.) రసాయనిక సంయోగములో వేడి, వెలుతురు పుట్టుట; కార్బనిక కణ ఆక్సీకరణము.

come¹, v.i. **1.** ఒక చోటికి సమయమునకు, ఫలితమునకు బయలుదేరు, కదలు, వచ్చు, చేరు; *~into world*, పుట్టు, జన్మించు; *~ of* AGE, ఈడు లేదా వయసు వచ్చుట; *~ to an end*, ముగియు; *~ to hand*, ఉత్తరము మొదలగునవి చేతికందు; ~SHORT, ఆశించినదానికి తక్కువగు; *~ to a point*, కూచిగానుండుట, ఆదోకగా నుండుట; *~ to blows*, పోట్లాడు; *~home to*, అవగాహనకు వచ్చు, తెలిసివచ్చు; *~ & go*, అటు ఇటు పోవుట, కొద్దికాలముకొరకై వచ్చుట, నిలకడ లేకుండుట; *let'em all ~!* sl., సిద్ధముగానున్నట్లు ప్రకటించుట; *light ~ light go*, సులభముగా సంపాదించినది త్వరలోనే కోల్పోవుట; *coming nineteen*, 19 వ యేట; *two years ~ Christmas*, ఇప్పటినుండి క్రిస్మస్ వరకు ఉండు కాలము. **2.** తేబడనిమ్ము, రానిమ్ము; (*the dinner came*; *~under notice*, దృష్టికి వచ్చు); **3.** పడు (*came on my head*). **4.** ఒకని చెంతకు చేరు (*~ into sight*, ఎరుకకు వచ్చు, దారికడ్డము పడు; *~ to light*, వెల్లడియగు). **5.** చేయు, సాధనము, మిస్సైల్‌తో లక్ష్యస్థానమును చేరు. **6.** కలుగు, సంభవించు, స్ఫురించు, పంతునకు పడుట, (*~s on such a page*, ఆ పుటలో వచ్చును; *one ~s before, after, another*, ఒకరి ముందు, తరువాత, ఒకరు వచ్చుట; *~into* one's *head*, బుర్రకు తట్టుట, మెదడులోనికి వచ్చుట, స్ఫురించుట; (*the work, ill-luck, ~s to me*). **7.** సంభవించు, అగు; (*how ~s it that-?*, అది ఎట్లా సంభవము?, అది ఎట్లా ఔతుంది ?; ఆఖ్యాత, విశేషణార్థము లందు భవిష్యత్తు; *for a year to ~*, ఒక ఏడాది వరకు; *the to-~*, భవిష్యత్తు; *~what may*, ఏమైన సరే). **8.** భవిష్యత్తు వర్తమానమగుట; (*~to pass*; సంభవించు, జరుగు; *the time will ~ when*, గుర్తించు కాలము వచ్చు). **9.** ఉద్భవించు, పుట్టు, పరిణమించు; (*that's what ~s of grumbling*, గొణుగుట వలన వచ్చునది అదే; *~of noble parents*, కులీనపితరుల కుద్భవించు). **10.** ప్రవేశించు, తీసుకొనివచ్చు (సంఘర్షణ, ప్రదర్శన, ప్రఖ్యాతి); *~ to harm*, గాయపడు. **11.** మొత్తముమీద, (*~s to*, 2/6, 2/6 కి సరిపడు; *it ~s to this, that-*, దీని భావమేమనగా). **12.** రూపము ధరించు (*the butter will not ~*). **13.** వలసివచ్చు (*have ~ to believe, has ~to be used*). **14.** గడచు, పొందు; (*have ~ 3 miles, a long way*). **15.** పాత్ర వహించు, ప్రమేయము వహించు; (sl.; *~the bully over*; *~it strong*, శక్తిని ప్రదర్శించు; *~it too strong*, విపరీతముచేయు, అత్యుక్తిగాచెప్పు). **16.** అగు, ఋజువగు; (*string ~s united; things ~ right, he came alive, ~s expensive, easy, true, natural*). **17.** (Imperat. as exclamation) అప్పుడు, ఇప్పుడు, తిరిగి ఆలోచించు, తొందరపడకు. **18.** *~-about*, సంభవించు; *~across*, కలియు, చూచు, ఎదురుపడు; *~along*, (colloq.) తొందరపడు; *~ at*, చేరు, కనుగొను, పట్టుకొను, అందుకొను, *~ away*, వచ్చివేయుము; *~ back*, జ్ఞప్తికివచ్చు; *మాటకుమాట అను; (sl.); (as *~-back*, తిరిగి రాక, పూర్వపదవియందు పునర్నియోగితుడగుట; (*stage a ~-back*, పునరాగమనము); *~ by*, (prep.) పొందు, (adv.) ఓరగా; *~ clean*, ఒప్పుకొను; *~down*, కిందికి దిగివచ్చు, సంప్రదాయసిద్ధముగా వచ్చు, పడు, అవమానపడు; *~down upon*, తిట్టు, దండించు, మరమ్మత్తుల కయిన వ్యయమును రాబట్టు; *~down with*, (డబ్బు) చెల్లించు; *~ forward*, ముందుకు వచ్చు, జవాబిచ్చు; *~ in*, ప్రవేశించు, ఇన్నింగ్స్ మొదలుపెట్టు, పోటీలో పాల్గొను

మొదలయినవి; (~in third, మూడవవాడుగా వచ్చు); ఎన్నికొనబడు, అధికారమునకు వచ్చు, ఆదాయముగా గ్రహింపబడు, ధ్యేయమున కనుకూలించు, (esp. ~in useful, అక్కరకు వచ్చు), స్థానమును సంపాదించుకొను, (where does the joke ~in? ఈ నవ్వులాటకు స్థానమెక్కడ?, where do I ~ in? ఇందులో నా స్థానమెక్కడ?; నాకేమి లాభము?): ~ in for, get share of, పొందు; ~ into, స్వాధీనము చేసుకొను; ~ near doing, కొద్దివాసిలో తప్పించుకొను లేదా ఓడిపోవు, ~ off, బయటపడు, పై దొలగు (ఆటలలోనుండి), తీరు, సఫలమగు; (with flying COLOURS, దిగ్విజయముపొందు; ~ off it (colloq.), ఆ విధముగా వ్యవహరించుట, మాట్లాడుట, ఆపుట; ధోరణి మార్చుకొని రమ్ము; ~on, (prep.) = ~upon, (adv.) వస్తూఉండు, రమ్ము, చొచ్చుకొని పొమ్ము, కనిపించు, బయటికి రమ్ము, ఆరంభించు, అనుగమించు; (imperat.) చూద్దాం రా!; ~ out, సమ్మె చేయుట, బయటపడుట, పరీక్ష మొదలగువానినుండి బయటపడు, తెలిసిపోవుట, పరిష్కారమగుట; వెలువడుట, (ఛాయాచిత్రణము, మశూచి, గర్వము), ప్రచురితమగుట (~s out on Saturdays), నాట్యరంగమున తొలిప్రవేశము; సంఘములో తెలియుట; ~ out with, పలుకు, ఉచ్చరించు; ~over, (prep.) అధిగమించు; (adv.) దూరమునుండి వచ్చు, గండము తప్పివచ్చు, కష్టములు గడచి వచ్చు, (came over with the conqueror, over from London to see us), అభిప్రాయము లేదా పక్షము మార్చు; ~ round, ఊరక వచ్చి చూచు, మూంగోపమునుండి, మూర్ఛనుండి తేరుకొను, ఒక అభిప్రాయమునుండి తద్భిన్నమైన అభిప్రాయమునకు మారు; ~to, (prep.) సంక్రమించు, తిరిగివచ్చు, స్పృహకువచ్చు (మూర్ఛనుండి, దోషమునుండి, మోసమునుండి), నిలిచిపోవు, తిరిగి చైతన్యము పొందు, చైతన్యవంతము చేయు; ~ under, లోబడు, క్రిందికి వచ్చు, ప్రభావితుడగు; ~up, || విశ్వవిద్యాలయములో చేరు, మాట్లాడుటకు వ్యక్తిని దగ్గరించు, సమస్కంధమగు, భూమినుండి పైకి ఉబుకు, విలాసవంతమగు, (imperat., to horse) వేగముగా పరుగెత్తు; ~upon, అకస్మాత్తుగా పైబడు, మనసునకు వంత్తుకొను, తట్టు, భారమగు, అనుకోకుండా కలియు.

come², n. ~-&-go, అటు ఇటు వచ్చుచు పోవుచుండు, ~-down, పతనము, దిగజారు.

come-at-able, a. అందుబాటులోఉన్న.

comedian, n. సుఖాంతనాటకకర్త, నటుడు, విదూషకుడు.

comedienne, n. సుఖాంత నాటకనటి.

comedist, n. మోదాంత నాటకకర్త.

comedy, n. సాధారణ విషయములనుగూర్చి వ్యంగ్య పరిహాసధోరణిలో వ్రాయబడిన సుఖాంత నాటకము; (cf. TRAGEDY); వాడుకభాషలో వాస్తవిక జీవితము చిత్రించు రూపకము; వినోదదాయకమైన సంఘటనము. *Old, Middle, New, C~*, ప్రాచీన గ్రీకు సుఖాంత నాటకముల వర్గీకరణము, మొదటిది ప్రహసనమువంటిది, మరియు అధికముగా రాజకీయములకు సంబంధించినది, రెండవది పరిణామ దశలోనిది, మూడవది ఆధునిక ప్రక్రియకు సంబంధించినది.

comel|y, a. సొగసైన, మంచి స్వభావముగల. ~iNESS n.

comer, n. వచ్చెడువాడు; (*first* ~, మొదట వచ్చువాడు); *all ~s*, అభ్యర్థులలో ఎవడైనను, సవాలును స్వీకరించువాడెవడయినను.

comestible, n. (usu. pl.). తినుబండారములు, భక్ష్యము.

comet, n. తోకచుక్క, ధూమకేతువు; ~-*year*, విశిష్టమైన తోకచుక్క కనబడిన సంవత్సరము; ~-*wine*, ఆ సంవత్సరములో తయారుచేసిన మద్యము, ఇది శ్రేష్ఠమైనదని నమ్మకము. ~ARY¹, cometIC, aa.

comfit, n. మిఠాయి, తీపిపదార్థము.

comfort, n., & v.t. 1. దుఃఖనివృత్తి, ఓదార్పు, ఓదార్పబడు; ఓదార్పువాడు; కష్టములు కడతేర్చువాడు; సంతృప్తిహేతువు, సదుపాయము; ప్రజ్ఞాపూర్వకమైన సుఖజీవనము; సుఖభోగములతో నుండుట; possession of ~s, జీవితమునకు సౌఖ్యమును గూర్చు వస్తువులు; *creature ~s*, మంచి తిండి, బట్ట మొదలయినవి; *eiderdown quilt, హంసతూలికాతల్పము; *~ *station*, వీధి మరుగుదొడ్డి. 2. v.t. దుఃఖోపశమనమునుచేయు, ఓదార్చు, సదుపాయము కలుగజేయు; ~ *the king's enemies* (arch.), అట్టివారికి సహాయముచేయు.

comfortable, a. & n. 1. కష్టమును తొలగించునట్టి, శ్రమ తగ్గించునట్టి, హాయిగా, కష్టరహితముగా; మనశ్శాంతికరమగు, ప్రశాంత అంతఃకరణముతో; *the C~ words*, క్రైస్తవులలో పాపవిమోచన కర్మానంతరము పఠించు బైబిలులోని నాలుగు భాగములు. 2. *n. Eiderdown quilt, హంసతూలికాతల్పము. **comfortabLY²** adv.

comforter, n. ఓదార్పువాడు (*the C~*, Holy Ghost, క్రైస్తవ త్రిమూర్తులలో చివరివాడు, *Job's* ~, ఊరడింపవచ్చి కృంగజేయువాడు); || శిశువుల నోటనుంచు రబ్బరు నిప్పిల్; *హంసతూలికాతల్పము.

comfortless, a. బాపురుమని, సౌకర్యములేని.

comfrey, n. (pl. ~s). ఒకతీరు మొక్క, మొరటుఆకులు గంటలవంటి తెల్లని పూలగుత్తులుండు పొడవైన గుంటమొక్క.

comfy, a. (colloq.). సుఖకరమగు.

comic, a. & n. 1. సుఖాంత నాటకసంబంధమైన; (~ *opera*, ప్రహసనము, వినోదకర సంగీతరూపకము); ఉల్లాసప్రేరకము, హాస్యాస్పదము, హాస్యకారకము, సరసమైన ఎగతాళి, చిత్రమైన; (~ *song*, హాస్యపుపాట; ~ *paper*, హాస్యపత్రిక; ~ *history of Rome* etc., ~ *strip*, హాస్యదాయక రేఖాచిత్రకథ, కార్టూన్ కథ). 2. n. (colloq.). విదూషకుడు; ~ paper.

comical, a. ఉల్లాసప్రేరకమైన, హాస్యాస్పదమైన, నవ్వుపుట్టించునట్టి, చోద్యమైన, వికటమైన. ~ITY n., ~LY² adv.

Cominform, n. ప్రచారమునకై (1947-1956 లో) స్థాపించిన అంతర్జాతీయ సామ్యవాద సంస్థ.

Comintern, n. Third INTERNATIONAL, మూడవ కమ్యూనిస్ట్ అంతర్జాతీయసంఘము.

comitadji, n. బాల్కన్ దేశపు అనియతసైనిక దళ సభ్యుడు.

comity, n. మరియాద; ~ *of nations*, అంతర్జాతీయ సామరస్యము; ఒకదేశపు చట్టములను ఆచారములను వేరొక దేశమువారు స్నేహభావముతో ఆమోదించుట.

comma, n. వాక్యవిభాగములందు వచ్చు కామా (,) అనెడు విరామచిహ్నము; (Mus.) నిర్ణీత స్వల్ప వ్యవధానము లేదా స్థాయిభేదము; *inverted ~s*, ఉద్ధృత వాక్యముల ఆద్యంతములందు పై భాగమున వాడు చిహ్నములు ' ', " ".; ~ *bacillus*, కామా ఆకారపు కలరాక్రిమి; ~ *butterfly*, వెనుక రెక్క క్రింద తెల్లని కామా గుర్తువంటి మచ్చగల సీతాకోకచిలుక.

command[1], v.t. & i. శాసించు, ఆజ్ఞాపించు, విధించు, (*what God ~s, ~s us, ~s us to do, ~s that we should do, ~s to be done* : also ellipt. *let us do as God ~s*; & abs., *God ~s & man obeys*), పై అధికారము కలిగియుండు; నిగ్రహించు; ముఖ్య నాయకుడుగాఉండు, నౌకాదళము, పదాతిదళము మొదలయినవాటికి ఆధిపత్యము వహించు; ~ *in chief*, కమాండర్-ఇన్-ఛీఫ్ అగు, తాను తన కోరికలను అదుపులో పెట్టు; అందుబాటులో ఉంచుకొను; *yours to* ~, విధేయుడైన, సానుభూతికి అర్హుడగు; పొందు, కీలకస్థానమున ఉన్నతాధిపత్యము వహించు, పర్యవేక్షించు, పైనుండి క్రిందికి చూచు.

command[2], n. ఆజ్ఞ, శాసనము (*word of* ~, డ్రిల్లులో కదలికకై చేయు సాధారణమైన ఆజ్ఞ; *at* or *by* one's ~, ఒకరి ఆజ్ఞాను సారము); ‖ ~ *paper* (usu. abbr. *Cmd*, formerly *Cd*, with register number, as *Cd* 5723); ప్రజాప్రతినిధి సభముందు రాజాజ్ఞగా నుంచు పత్రము; సమావేశపత్రము; అధికార ప్రయోగము (సైనిక, నౌకా); (*in* ~ *of*, అధికారము నెంపు; *under* ~ *of*, అధికారమునకు లోబడి); అధికారము, ప్రావీణ్యము, స్వాయత్తము; (*great* ~ *of language*, భాషా పాటవము; *at* ~, అందుబాటులో, ఇచ్ఛానుసారము వాడుకొనుటకు వీలుగానున్న; ~ *of the passes* etc., సైనికదళము మొదలైనది); కమాండర్ అధీనములోనున్న మండలము; (*The Nore, Southern, Bomber, C*~); ~*-in-chief*, సర్వసైన్యాధిపత్యము; ‖ ~ *night*, రాజాజ్ఞచే నాటక ప్రదర్శనాదికముతో గడచు రాత్రి; ~ *performance*, రాజాజ్ఞచే జరుపబడు నాటకాది ప్రదర్శనము; *the* HIGH(*er*) ~, సైనిక సర్వోత్కృష్ట ప్రధానకార్యాలయము; ఒక సంస్థయందలి సర్వోత్కృష్ట నాయకులు.

commandant, n. అధిపతి; దుర్గాధ్యక్షుడు. ~SHIP, n.

commandeer, v.t. సైనికావసరములకై మనుజులను సంభారములను సమీకరించు, సమకూర్చు.

commander, n. కృదర్థములలో; *C*~ *of the Faithful*, ఖలీఫా బిరుదు; *C*~, *Lieut. -C* ~, నావికాధికారులు; *Wing C*~, విమాన దళాధికారి; నైట్‌హుడ్‌కి చెందిన కొన్ని వర్గములలో ఉన్నత శ్రేణికి చెందిన సభ్యుడు; పెద్ద కొయ్య సుత్తె; *C*~ *-in -chief*, సర్వసైన్యాధిపతి. ~SHIP(1), n.

commanding, a. కృదర్థములలో; గంభీరమైన, ఉన్నతమైన (వ్యక్తుల, చూపుల, సామర్థ్యము యొక్క); విశాలావలోకనము గల (కొండ యొక్క, స్థానము యొక్క).

commandment, n. దైవాజ్ఞ, ధర్మాదేశము; (*the ten* ~*s*, మోసెస్ చెప్పిన ఆజ్ఞాదశకము; *eleventh* ~, దైవాజ్ఞదశకముతో హేళనగా జతచేసి చెప్పు మరొక ఆజ్ఞ).

commando, n. (pl. ~*s*). యుద్ధసేవకై ఆజ్ఞ పొందిన దళము; సైనికదళము; (*C*~, రెండవ ప్రపంచయుద్ధములో బ్రిటిష్ మరియు సామ్రాజ్యపు జల, స్థల సైనికభాగమునకు చెందిన మెరుపు దాడిదళము; దానికి చెందిన సైనికుడు).

comme il faut, pred. a. కులీన, సుశిక్షిత. [F]

commemorat|e, v.t. రచన పూర్వకముగా లేదా ఉపన్యాస పూర్వకముగా జ్ఞాపకము చేయు; స్మారక చిహ్నమగు. ~IVE a.

commemoration, n. స్మారకోత్సవము; ఒక సాధుపుంగవుని లేదా ఒక పవిత్ర సంఘటన యొక్క జ్ఞాపకార్థముచేయు ఆరాధన; ‖ (Oxford Univ.) స్థాపకుల జ్ఞాపకార్థమై జరుపు వార్షికోత్సవము.

commence, v.t. & i. ఆరంభించు, ఆరంభమగు; (arch.) మొదలిడు (వకీలు వృత్తి) ప్రారంభించు; ‖ (ఎం. ఏ. మొదలైన) పరిపూర్ణ పట్టమును పొందు.

commencement, n. కృదర్థములలో; కేంబ్రిడ్జ మరియు డబ్లిన్, అమెరికన్ విశ్వవిద్యాలయములందు ఎం. ఏ., డాక్టరేట్ పట్టములనిచ్చు నప్పటి స్నాతకోత్సవము.

commend, v.t. రక్షణార్థము అప్పగించు, న్యాసముంచు (arch. exc. in ~ *one's soul to God*, ~ thing *to* person's *care*); కొనియాడు; (arch.) ~ *me to*, దయయుంచి వారికి నన్ను జ్ఞాపకము చేయుము; ~ *me to*, (వ్యంగ్యముగా) ఎంపికచేసి నాకు ఇమ్ము.

commendab|le, a. ప్రశంసనీయమైన, కొనియాడదగిన. ~leNESS n., ~LY[2] adv.

commendam, n. శాశ్వత హక్కుదారుడు లేనప్పటి క్రైస్తవ మతమాన్య వర్తవధి.

commendation, n. శ్లాఘనము, పొగడ్త, సిఫారసు, ఇంకొకరి అనుగ్రహార్థమై ఒకరిని అప్పగించుట.

commendatory, a. ప్రశంసాత్మకమైన పొగడ్తతో కూడిన, క్రైస్తవ మతమాన్యమును తాత్కాలికముగా అనుభవించెడి; అట్టి అనుభవములో ఉన్న.

commensal, a. & n. సహపంక్తి భోజనము చేసెడి వ్యక్తి; పరాన్నభుక్కగు మొక్క, పశువు. (cf. PARASITE). ~ISM, commensalITY, nn.

commensur|able, a. ఒకే ప్రమాణముతో కొలువదగిన; సమ్మేయ, ఒకే సంఖ్యచే నిశ్శేషముగా భాగింపబడెడి, సమభాజ్య (అంకెల) నిష్పత్తిలో. ~aBILITY, ~ableNESS, n., abLY[2] adv.

commensurate, a. సమవ్యాపక; సమనిష్పత్తి గల. ~LY[2] adv., ~NESS n.

comment[1], n. వివరణ; వ్యాఖ్య; విమర్శ; (సంఘటనల) దృష్టాంతము.

comment[2], v.i. వివరణాత్మకమైన నోట్సు వ్రాయు, ఆక్షేపించు.

commentary, n. భాష్యము; వ్యాఖ్యానము; ఒక గ్రంథముపై లేదా ప్రదర్శనముపై చేయు ప్రత్యక్ష వ్యాఖ్యానము, టీక, టిప్పణి.

commentation, n. వ్యాఖ్యానించుట, వివరించుట.

commentator, n. వ్యాఖ్యాత, భాష్యకర్త, గద్యత్ వ్యాఖ్యాత.

commerce, n. వర్తకము, వాణిజ్యము, వ్యాపార వస్తువులను భారీయెత్తున చేయు వినిమయము; CHAMBER *of* ~, వాణిజ్యమండలి; గణము, సంభోగము, పేకాట.

commercial, a. & n. వాణిజ్య సంబంధమైన ~ (*traveller*), మాదిరులు చూపించుచు ఆర్డర్లు సంపాదించు వర్తకుని ప్రతినిధి; ~ announcement or programme, వాణిజ్య ప్రకటన లేదా కార్యక్రమము; ‖ ~ *room*, వాణిజ్య పర్యటకుల కుద్దేశించిన హోటలు గది. ~ISM, ~IST, ~ITY, nn., ~IZE v.t., ~LY[2] adv.

Commie, n. (colloq.). కమ్యూనిస్టు, సామ్యవాది. [abbr.]

commination, n. దైవప్రతీకారభయము, క్రైస్తవమతమున పాపులకు విధించెడి దైవశిక్షలను చదువుట.

comminatory, a. భయమగు, నిందాత్మకమగు, తూలనాడు.

commingle, v.t. & i. కలుపు, కలియు.

comminute, v.t. చిన్న ముక్కలుగా చేయు, (ఆస్తిని) చిన్న భాగములుగా విభజించు. **comminutION** n.

commiser|ate, v.t. & i. జాలిపడు, జాలి చూపు, కనికరించు; సానుతాపము ప్రకటించు. ~ATION n. ~atIVE a., ~ativeLY^2 adv.

commissar, n. రష్యాలో ప్రభుత్వశాఖాధిపతి (పూర్వపు పేరు).

commissarial, a. కమీసార్ సంబంధమైన.

commissariat, n. భోజనాదులను సమకూర్చు సైనికశాఖ; రష్యాలో సివిల్ సర్వీసు శాఖ.

commissary, n. ప్రతి నియుక్తుడు, ప్రతినిధి; బిషప్‌కు చెందిన ప్రదేశములో నొక భాగమున నియుక్తుడైనవాడు; సైనికులకు ఆహారాదులు సమకూర్చు ఉద్యోగి; *C~ general,* ఆ శాఖపై ప్రధానాధికారి; chief ~, (మిలిటరీ) సైనిక ప్రధానాధికారి. ~SHIP n.

commission^1, n. **1.** ఆజ్ఞ, విధి, ఆదేశము, అధికారము, అధికారులు; || *~ of the peace,* శాంతి సంరక్షక న్యాయాధికారులకు నొసగబడిన అధికారము; *on the ~,* ఇది కలిగిన; *royal ~,* విచారణకై ప్రభుత్వాజ్ఞ మేరకు బ్రిటిష్ ప్రభువు నియమించుసంఘము. **2.** లెఫ్టినెంటు, పైలట్ పదవులకన్న పై సైనికోద్యోగులకుఅధికారమిచ్చు నియోగపత్రము. **3.** *In ~,* ప్రత్యాయోజితాధికారముగల (వ్యక్తులు), రాజ్యాంగబద్ధ ప్రశాసకునికి మారుగా కొందరు వ్యక్తులకు నియోగపూర్వకముగా నిచ్చిన అధికారము, సాయుధబలముతో సముద్రయానమునకు సన్నద్ధమైన నౌక. **4.** ఒక వ్యక్తి అధికారము మొదలయినవి అప్పగించుట; పనిచేయుటకు ఒక వ్యక్తికిచ్చిన అధికారము. **5.** వాణిజ్యములో మరియొకరికి ప్రతినిధిగా వ్యవహరించు అధికారము; (*have goods on ~*), కమీషన్ ఏజంటు జీతము; ఇది ఉపయుక్త ధనముపై కొంతశాతము. **6.** (నేరములు మొదలయినవి) చేయుట; || *~-day,* న్యాయాధికారి కమీషనును చదివి వినిపించు యస్సైజు కోర్టుల ప్రారంభదినము.

commission^2, v.t. కమీషన్‌ద్వారా అధికారమిచ్చు, ఓడ పెత్తనము అప్పగించు, తీవ్రముగా పనిచేయుటకై నౌకను నియోగించు; నౌకాధిపత్యము వహించు; కళాకారుడు మొదలయినవారిని పనికై కోరు వారికి పనినప్పగించు.

commissionaire, n. || లండనులోని వార్తాహరుల సంఘసభ్యుడు, రంగస్థలములు, సినిమాహాళ్ళు, పెద్ద షాపులు మొదలగువాని కడ ప్రత్యేకమైన ఉడుపులు ధరించియుండు ద్వారపాలకులు.

commissioned, a. అధికారమీయబడిన; కమీషనుద్వారా పదవిపొందిన (అధికారి); నియోగింపబడిన (నౌకలు).

commissioner, n. కమీషనుచే నియోగింపబడిన ఉద్యోగి; సివిల్ సర్వీసు కమీషన్, ధర్మదాయము మొదలైన ప్రభుత్వపు బోర్డుల కమీషన్ సభ్యుడు; ఒక మండలము, శాఖ మొదలగువాని ఉన్నతాధికార ప్రతినిధి; *High C~,* లండనులోనుండు కామన్‌వెల్త్ దేశముల రాయబారి లేదా ముఖ్యాధికారి; *Lord High C~,* స్కాట్‌లాండ్ చర్చి సాధారణసభలో పాల్గొను రాజప్రతినిధి. ~-SHIP n.

commissure, n. సంధి, రెండింటిని కలుపు అంచు; రెండు ఎముకలు కలియుచోటు, అస్థిసంధి; పెదవులు, కనురెప్పలు కలియుచోట ఏర్పడురేఖ; మెదడు అర్ధగోళములను కలుపు నరముల పట్టీలు, మేరు రజ్జువుయొక్క ఉభయ పార్శ్వములు. **commissurAL** a.

commit, v.t. బాగుచేయుటకుగాని భద్రముగా నుంచుటకుగాని, ఒక వ్యక్తికి, అతని సంరక్షకత్వమునకు అతని విచారణకు అప్పగించు, అర్పించు; ~ *to* writing, లిఖితరూపమిచ్చు; ~ *to* memory, కంఠస్థముచేయు; *to* earth,; భూస్థాపితముచేయు; *to* the flames, తగులబెట్టు, ~ *to* prison, కారాగార బద్ధుజేయుమని అధికారికముగా నాజ్ఞాపించు; కమిటీ నిర్ణయమునకు పంపు; (నేరము, తప్పు) చేయు; ~tABLE a. అప్పగించదగిన; రాజీపడు, (శీలము, గౌరవము, తనను) అప్పగింతపెట్టు; (ఒక మార్గమునకు) తన్నుతాను బద్ధుజేయు; ~tAL n. (~ting to prison, ఖైదీలోపెట్టుట కుత్తరువుచేయు, కమిటీకి రిఫెర్‌చేయు; ~MENT n. ప్రతిబద్ధత, కార్యస్వాతంత్ర్యమును సీమితముచేయు ఒప్పందము.

committee, n. కమిటీ, సభ, సమితి, ప్రత్యేక కార్యమునకై పెద్ద సముదాయముచే నియోగింపబడిన కొలదిమంది కూటమి; (Parl.) *C~ of Supply, Ways & Means, House resolves itself into a C~, goes into C~, is in C~, C~ of the whole House; Standing C~,* స్థాయీసంఘము; *Joint C~,* సంయుక్తసంఘము; *~-man,* కమిటీసభ్యుడు; (Law.) ఒక పని అప్పగింపబడిన వ్యక్తి, as *~s for lunatics.*

commix, v.t., & i. (arch. poet.). కలుపు, కలియు, మిశ్రముచేయు. ~tURE n.

commode, n. అరలపెట్టె, మలమూత్రములను విసర్జించుట కుపయోగపడు తొట్టి; (*night-~*).

commodious, a. విశాలమైన, (arch.) చేతిలో పట్టుకొనుట కనువైన. ~LY^2 adv., ~-NESS n.

commodity, n. ఉపయోగకరమైన వస్తువు; వర్తకపు సరుకు; (*staple ~,* ప్రధానమైన సరుకు); (arch.) సౌకర్యము.

commodore, n. కాప్టెన్ కంటె పైన, రేర్ అడ్మిరల్ కంటె క్రిందనుండు నౌకాదళాధికారి; *Air C~,* విమానదళాధికారి; మూడు అంతకంటె ఎక్కువగానుండు నౌకలపైనుండు కాప్టెన్; విమాన చోదకుల కాప్టెన్; ఓడల క్లబ్ అధ్యక్షుడు; నౌకాపంక్తి సీనియర్ కాప్టెన్; ~s ship.

common^1, a. **1.** సర్వసాధారణ, అందరికి సమానముగా చెందిన, *our ~ humanity,* మన సర్వసాధారణ మానవత; *~ cause,* అందరికి సంబంధించిన హేతువు నిమిత్తము, *~ consent,* అందరి ఒప్పుదల. **2.** జనసామాన్యమునకు చెందిన, అందరికి ప్రవేశార్హత గల, అందరికి వర్తించు; *~ crier,* చాటింపు చేయువాడు, ఏలము పాటగాడు; *~ jail,* సర్వసాధారణ కారాగారము; *~ alehouse,* సర్వసాధారణ పానశాల, కల్లంగడి; *~ nuisance,* సర్వసాధారణమైన ఉపద్రవము, రచ్చ; *~ scold,* సాధారణపు తిట్టు; తిట్టుబోతు. **3.** సామాన్యముగా సంబంధించునది; *a ~ experience,* దైనందిన అనుభవము, (*~ or garden,* (sl.) సామాన్యమైన, దేశవాళి); అతిసామాన్యమైన, సామాన్య గుణములుకల; *~ honesty,* ప్రాథమికమైన నిజాయితీ; *no ~ mind,* ఏకీభావములేని; ఎట్టి పదవి శ్రేణియులేని; *~ soldier,* సామాన్య సైనికుడు; *the ~ people,* సామాన్యజనులు; సుపరిచితమైన; అందరికి తెలిసిన, *~ night-shade,* సామాన్యపు మొక్క; *~ snake,* విషములేని పాము. **4.** నాసిరకపు; నీచమైన. **5.** (Math.) అనేక రాసులకు చెందిన; ~-

-*factor*, సమాపవర్తకము, ∼ *multiple*, సామాన్య గుణిజము; (Gram.) ∼ *noun*, జాతివాచకము; ∼ *gender*, స్త్రీపురుషోభయ వాచకము; (Pros.) మారునట్టి పరిమాణము గల; (Mus.) ∼ *time, measure*, (తాళ ఖండమున రెండు లేదా నాలుగు దెబ్బలు); ∼ CHORD, పాశ్చాత్య సంగీతమున స్వర స్థాయి భేదము; 6. ∼ FORM[1], మామూలు ఆకారము, అనూచాన పద్ధతి; ∼ *ground*, ఇరువైపులవారికి ఆమోదయోగ్యమైన వాదాధారము; ∼ *law*, ఇంగ్లాండులోని ప్రాచీన సంప్రదాయము నుండి యేర్పడిన అలిఖిత సంవిధానము, (∼-*law wife*, పడుపుకత్తె); ∼ *metre*, 8, 6, 8, 6 syllables కలిగిన నాలుగు పంక్తుల స్తోత్రపద్యము; *Court of C∼ Pleas*, సివిల్ కాజుల విచారించు కోర్టు (ఇది 1875 లో రద్దైనది), *C∼Prayer*, Book of C.P. of Edward VI లో చెప్ప బడిన ప్రార్థనాపద్ధతి; అర్చనాక్రమము; ‖ ∼-*room*, కొన్ని కళాశాలలు, పాఠశాలలు మొదలగువానిలో ఆ సంస్థవారందరికి ఉపయోగార్థమై అందుబాటులోనుండు గది; ∼ *sense*, లోకజ్ఞానము, ప్రపంచ జ్ఞానము; *philosophy of ∼ sense*, మానవజాతి ప్రాథమిక విశ్వాసములను సత్యమునకు పరమప్రమాణములుగా అంగీకరించుట; ∼*sensical*, ప్రపంచజ్ఞానము కల; ∼ *weal*, (arch.) ప్రజాక్షేమము, (also) = COMMONWEALTH. ∼NESS n.

common[2], n. సంఘమంతటికిని చెందిన భూమి, పొరంబోకు; (*right of*) ∼, ఒకనికి మరి యొకని భూమిపైనుండు హక్కు; *out of the* ∼, అసాధారణము; in ∼, ఉమ్మడి అనుభవములో; *in ∼ with*, ఒకేవిధముగా, అదేమోస్తరుగా.

commonable, a. గ్రామము మొత్తముగానున్న పొరంబోకులో మేయదగిన (పశువులు); పొరంబోకుగా ఎల్లరు వాడదగిన (భూమి).

commonage, n. సమాన స్వామ్యము, అందరి అనుభవములోనున్న భూమి, అట్టి భూమి పరిస్థితి. జనసామాన్యము, లోకులు.

commonalty, n. జనసామాన్యము, ప్రజలు, మానవసముదాయము.

‖ **commoner**, n. సాధారణవ్యక్తి, కులీనుడు కాని సామాన్యుడు; (rarely) కామన్స్ సభ సభ్యుడు; esp. *the great C∼*, elder Wm Pitt, *First C∼*, స్పీకరు, సభాపతి; (ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయమున) వేతనము, పొందని సామాన్యవిద్యార్థి; one who has right of common.

commoney, n. నాసిరకపు ఆటగోలి.

commonly, adv. సాధారణముగా, ఒక మోస్తరుగా, సుమారుగా; ∼ *honest*, నీచముగా, చౌకబారుగా.

commonplace[1], n. & a. 1. నోటుబుక్కులో ఉపయోగము కోసమై వ్రాసిపెట్టుకొన్న ముఖ్యాంశము: సామాన్య వృత్తాంతము; దైనందినపు సామెత; నీతివాక్యము; సామాన్యమైనది లేదా లోకరూఢియైనది. 2. adj. మౌలికతలేని, గతానుగతికమైన. ∼NESS n.

commonplace[2], v.t. & i. ప్రఖ్యాత వచనములను సంగ్రహించు, అందుకోసమున్న పుస్తకములో వ్రాయు, నిస్సారములైన యంశములు మాట్లాడు, మాట్లాడజేయు.

commons, n., pl. జనసామాన్యము; ఇంగ్లాండులో ప్రజాప్రతినిధుల శాసనసభ; Lower House of Parliament (*House of C∼*); అందరు ఉమ్మడిగా వాడుకొను, దినుసులు; సమష్టి భోజనశాల DOCTORS, COMMONS; ‖ (Oxf., Camb.) నిర్ణీతమైన ధరకు విక్రయించు భోజనభాగము; *short* ∼, దిన వెచ్చము.

commonwealth, n. రాజ్యము, స్వతంత్రసమాజము; గణరాజ్యము, ఇంగ్లాండులో 1649-60 లోఏర్పడినరిపబ్లికన్ ప్రభుత్వము; ఆస్ట్రేలియాలోని వివిధ రాష్ట్రముల కూటమి పేరు; *British C∼ of Nations*, Gen. Smuts, 1919 లో బ్రిటిష్ సామ్రాజ్యమునకు పెట్టిన పేరు, నేడు కేవలము *C∼*; *C∼ Relations Office*, బ్రిటను మరియు కామన్వెల్త్ దేశముల వ్యవహారములు చూచు కార్యాలయము; ఆదాయమును నటులు తమలో తాము పంచుకొను నాటకసంఘము; ప్రజా సంక్షేమము; రాష్ట్రమండలము.

commotion, n. సంక్షోభము, అల్లకల్లోలము, గందరగోళము; అలజడి, తిరుగుబాటు.

commove, v.t. తీవ్రముగ కదలించు; (lit. & fig.) ఉద్రేకపరచు.

communal, a. ఒక కమ్యూనుకు చెందిన; పారిస్ కమ్యూనుకు చెందిన, జనసామాన్యమునకు సంబంధించిన; (భారతదేశమున) కుల, మత వర్గములకుచెందిన.

communal|ism, n. ప్రాంతీయ స్వాతంత్ర్య ప్రభుత్వ సిద్ధాంతము; భారతదేశమున కుల, మతతత్వము. ∼IST n., ∼istIC a.

communaliz|e, -is|e, v.t. (వస్తువును) స్థానిక సంఘమంతటికిని ఆస్తిగాచేయు. ∼ATION n.

commune[1], n. ఫ్రాన్స్‌లో పాలన సౌకర్యము నకై ప్రదేశ విభాగము, ఇతరచోట్ల ఇటువంటి విభాగము; *The C∼ (of Paris)*, (1) (Reign of Terror), నిరంకుశ పాలన కాలములో దురాక్రమణకు పూనుకొన్న సంఘము; (2) 1871 లో ఏర్పడిన communalistic ప్రభుత్వము.

commune[2], v.i. ఆంతరంగికముగ మాట్లాడు, ఆప్యాయతతో భాషించు; *receive Holy Communion.

communic|able, a. తెలియజేయదగిన, సంక్రమింపనైన; అందింపదగిన; ప్రకటింపగల. ∼aBILITY, ∼ableNESS nn., ∼abLY[2] adv.

communicant, n. నియతముగ Holy Communication పొందు వ్యక్తి; సమాచారము తెలుపువాడు.

communicate, v.t. & i. (వేడి, చలనము, భావము, వార్త, ఆవిష్కరణము); అందించు, ఇచ్చు, పంచుకొను; Holy Communion, పొందు లేదా ఇచ్చు, భాషించు; ఉమ్మడి ద్వారము కలిగియుండు.

communication, n. (వార్తలు) అందించుట; ఈయబడిన సమాచారము, సంసూచన, సందేశము; సంసర్గము; రెండు ప్రదేశములను కలుపు ఉమ్మడిద్వారము, లేదా మార్గము లేదా రోడ్డు లేదా రైలు లేదా టెలిగ్రాఫ్ సంబంధము; (Mil., pl.) మూలస్థావరమునకు యుద్ధరంగమునకు సంబంధము.

communicative, a. ప్రకటనోన్ముఖమగు, అందించుటకు సిద్ధముగానున్న; కపటములేని, మాయమర్మము లేని, అధికముగా మాటలాడునట్టి. ∼LY[2] adv. ∼NESS n.

communicator, n. కమ్యూనికేట్‌చేయు వ్యక్తి లేదా వస్తువు; టెలిగ్రాఫ్ యంత్రములో సందేశమును ప్రసారముచేయు భాగము; రైలులో గార్డుతోగాని డ్రైవరుతోకాని భాషించుటకు అమర్చిన సాధనము.

communion, n. పాల్గొనుట, పంచుకొనుట, (కేథలిక్కు చర్చి శాఖలమధ్య) సౌభ్రాత్రము, సన్నిహితసంబంధము; ఒకే మతవిశ్వాసము గలవారి కూటము; సంసర్గము; ప్రభువు విందు భోజనమున పాల్గొనుట (*also Holy C* ∼); *clos, eopen*, ∼, బాప్టిస్ట్ సూతముల ప్రకా

రము బాప్టైజు కానివారిని తమ సంఘమునుండి వెలివేయుట, చేర్చుకొనుట; ~*-cloth*, *-cup*, హోలీ కమ్యూనియన్‌లో వాడునవి; ~*-rail*, కొన్ని చర్చిలలో కమ్యూనియన్ టేబిలు ముందు; ~*-table*, హోలీకమ్యూనియన్ కొరకై వాడునది.

communionist, n. *Close*, *open* ~, రహస్య, బహిరంగపు కమ్యూనియన్‌ను సమర్థించు వ్యక్తి; *Fellow-*~, అదే కమ్యూనియన్‌కు చెందిన సభ్యుడు.

communique, n. అధికారపూర్వకమైన సూచన లేదా సమాచారము, విజ్ఞప్తి. [F]

commun|ism, n. ఆస్తిని సంఘపరముగానుంచి ప్రతి వ్యక్తి తన చేతనైనంత కృషి చేయుచు తన కవసరమైనంతమాత్రము తీసికొనుట, సామ్యవాదము; (*C~ism*) సామ్యవాదమును సమర్థించు ఉద్యమము లేదా రాజకీయ పక్షము, కార్మిక నియంతృత్వపు అవసరమును ధ్రువపరచు రాజకీయ పక్షము, (1919-43) నాటి Comintern తోను (1947-56) నాటి Cominform తోను సంబంధముకలది. ~IST n., ~istIC a.

communitarian, n. సామ్యవాదము నాచరణమున పెట్టిన సంఘసభ్యుడు, పౌరుడు.

community, n. ఉమ్మడి యాజమాన్యము; సంయుక్త స్వామిత్వము; శీలసారూప్యము; సౌభ్రాత్రము;(~ *of interest*, సాధర్మ్యము, ~*singing*, బృందగానము); సువ్యవస్థితమైన రాజకీయ, స్థానిక, సాంఘిక సంస్థ; ఒకే ప్రాంతమున నివసించు జనసముదాయము; (~ *centre*, గ్రామ చావిడి, సాముదాయిక కేంద్రము); సమాన మతవృత్తి మొదలైనవి కల మనుజ సముదాయము, *mercantile* ~, వర్తక సంఘము; *the Jewish* ~, యూదుల సంఘము; *the* ~, ప్రజలు; ఉమ్మడి యాజమాన్యమును ఆచరణలో పెట్టు మతసంబంధమైన, సామ్యవాద సంబంధమైన లేదా ఇతరమైన సంఘము.

communiz|e, -is|e, v.t. భూమి మొదలగువానిపై అందరికి స్వామిత్వమును కలిగించు, సాముదాయికమైన ఆస్తిగా చేయు. ~ATION n.

commut|able, a. మార్చుకోదగిన, పరివర్తనీయ; మిశ్రము చేయదగిన. ~aBILITY, n.

commutation, n. మార్పిడి, పరివర్తనము, రూపాంతరణము;మార్పిడిగాఇచ్చిన ద్రవ్యము; *C ~Act*, 1836 లో ఇంగ్లాండులో ధశాంశ శుల్కమును గూర్చి చేసిన శాసనము; *~ *ticket*, సీజను టికెట్.

commutative, a. ప్రత్యామ్నాయత్వమునకు సంబంధించిన.

commutator, n. పరివర్తనచేయు వ్యక్తి లేదా వస్తువు; విద్యుత్ ప్రవాహమార్గ పరివర్తక సాధనము.

commut|e, v.t. & i. అన్యోన్యము మార్పిడి చేయు; buy off (one obligation) by (*for*, *into*) another; పెద్ద శిక్షను చిన్న శిక్షగా మార్చు; ఒకరకపు చెల్లింపును మరొక రకముగా మార్చు; *దైనందినపు రాకపోకలకై సీజను టికెట్టుకొని వాడు. *~ER[1] n.

comose, a. కోమాలో ఉన్న, మగతలోనున్న; రోమశమైన, వెంట్రుకలు లేదా ఈకలు గల.

comp, n. (colloq.). ప్రెస్సులో అక్షరముల యచ్చులు కూర్చువాడు. [abbr.]

compact[1], n. పార్టీలమధ్య ఒడంబడిక; *general* ~, అందరి సమ్మతి; FAMILY, SOCIAL ~, కుటుంబికుల, సంఘీయుల సమ్మతి.

compact[2], a. & n. 1. ఇమిడికగా లేదా చక్కగా ఒకచోకూర్చిన; బిగిగల (శైలి), పొంకమైన. ~LY[2] adv., ~NESS n. 2. చిన్నపాటి చదునైనవాని టీకేసు or refill for it.

compact[3], v.t. ఒకచో గట్టిగా కుదించిపెట్టు లేదా అదిమిపెట్టు; సంగ్రహించు, సంక్షిప్త పరచు; అలంకరించు, పూరించు, కూర్చు.

compages, n. చట్రము, సంకీర్ణ నిర్మాణము.

compagin|ate, v.t. ఒకచో గట్టిగా అదిమిపెట్టు. ~ATION n.

companion[1], n., & v.t. & i. సహచరుడు, పొత్తులోనివాడు, భాగస్వామి; ~ *in arms*, తోడి సైనికుడు; ~ *of his retreat*, తిరోగమన సఖుడు; విషయ సంగ్రహ గ్రంథముల పేర్లు (*Gardener's C~*); || కొన్ని నైట్ హుడ్ వ్యవస్థల అధమశ్రేణి సభ్యుడు,as *C~ of the Bath*; *C~ of Honour*, జీతము పుచ్చుకొని తోడుగానుండు స్త్రీ; ఒకదానితో జతగా సరితూగు వస్తువు (adj; as ~*volume*): (v.t.) అనుసరించు; (v.i.) భార్యగా లేదా భర్తగా ఉండు. ~ATE[2] a. (~*ate marriage*, సంతాన నిరోధమునకును విడాకులకును ఉభయుల ఒప్పందముతో జరుగు వివాహము.

companion[2], n. (naut.). దిగువనున్న కేబిన్ మొదలగు వానికి వెలుగు ప్రసరించుటకై క్వార్టర్‌డెక్‌పై ఏర్పరచిన చట్రము; ~ *hatch*, ~*-way*, పైనుండు కప్పుచూరు; ~ *hatchway*, డెక్‌నుండి కేబిన్‌కు వెళ్ళు దారి; ~*-way*, కేబిన్‌కు పోవు సోపాన మార్గము.

companionab|le, a. సహవాసయోగ్యమైన, కలుపుగోలుతనముగల. ~LY[2] adv., ~leNESS n.

companionship, n. సాహచర్యము, స్నేహము; (ముద్రణాలయములో) ఒకచో పనిచేయు కంపోజిటర్ల బృందము.

company, n., & v.t. & i. సహవాసము; *in* ~, ఒంటిగా ఉండక, అనుసరించు, వెంట నుండు; *part* ~ (*with*), విడిపోవు; *weep for* ~, మిత్రునితోపాటు దుఃఖించు; *keep* ~, ప్రేమికులుగా కలిసియుండుట; బృందముగా చేరిన జనము; సామాన్య సహచరులు; *addicted to low* ~, చెడ్డ సహవాసము చేయువాడు; *he is good*, *bad* ~, ఆహ్లాదకారియైన స్నేహితుడు, చురుకుదనములేని స్నేహితుడు; పదిమందితోడి విందు; అతిథులు; *I sin in good* ~, నాకంటె పెద్దలే ఈ తప్పు చేసినారు; ~ *manners*, ఆగంతుకుల యెదుట కృత్రిమముగా ప్రదర్శించు నడత; కొత్తవారియెదుట కనబరచు తెచ్చుకోలు పోబడి; వర్తక కూటమి, వర్తకమండలి, JOINT[2] *Stock C~*, ||*Limited Liability C~*, సభ్యుడైనవాడు తాను ఇచ్చిన (పెట్టిన) మొత్తము ధనమువరకే సీమిత దాయిత్వముగల కంపెనీ, *John C~*, (తూర్పు ఇండియా కంపెనీ); సంస్థయాజమాన్యపు పత్రములో పేర్కొనబడని ఇతర భాగస్వాములు,as *Smith & Co.*; నాటకసంఘము; సేనలో ఒక మేజరు లేదా కాప్టెను అధికారములో ఉండెడి పదాతి విభాగము (cf. TROOP, BATTERY; ~ *officer*, కాప్టెను లేదా లోయరు కమీషన్డ్ ఆఫీసరు; ~ *sergeant-major*,కంపెనీయొక్క నాన్ కమీషన్డ్ సీనియరు ఆఫీసరు, R.A.S.C., R.E., మొదలగువాని ఏకాంశభాగము; *ship's* ~, ఓడమీది నావిక బృందమంతయు; (v.t., arch.) అనుసరించు; (v.i.) సహవాసము చేయు, భార్యగా లేదా భర్తగా ఉండు.

comparable, a. పోల్చదగిన; ఉపమింపదగిన; పోల్చుటకు యోగ్యమైన.

comparative, a. & n. 1. పోల్చి చూచెడి, తారతమ్య వివేచనతో కూడిన; *the* ~ *method*, తులనాత్మక పద్ధతి, ~ *anatomy*,

తులనాత్మక శారీరశాస్త్రము; (Gram.) 'తర' ప్రత్యయసహితము, ~ *adjective, adverb;* సాపేక్ష, *the ~ merits of;* పోల్చిచూడగా కనబడు, *in ~ comfort.* 2. ~ *degree,* 'తర' ప్రత్యయార్థము. ~LY² adv.

compare¹, v.t. & i. పోల్చు, రెండింటి మధ్య గల సామ్యములను గుర్తించు; ~ *notes,* భావవినిమయము చేసికొను; (Gram.) (విశేషణ, క్రియావిశేషణ) తరతమ రూపములను పేర్కొను; (v.i.) పోలియుండు, సాటియగు; *no lady can ~ with Sally,* సాలీతో ఏ వనితయు సాటిరాదు.

compare², n. సామ్యము, పోలిక; *beyond, without, past, ~,* సాటిలేనిది.

comparison, n. ఉపమించుట, పోల్చుట; ఉపమాలంకారము, ఉదాహరణము; *in ~ with,* పోల్చిచూడగా, ఉపమింపగా; *degrees of ~,* (విశేషణముల, క్రియావిశేషణముల) నిజతరతమ రూపములు.

compart, v.t. అరలుగా, అంకణములుగా విభజించు.

compartment, n. అర, గది, రైలుపెట్టె, నీరుచొరని ఓడలోని అర; ‖ (Pol.) ప్రభుత్వముచే నిర్ణీతకాలమున చర్చించుటకై ప్రవేశపెట్టబడిన బిల్లులో లేదా చర్చనీయాంశములో ప్రత్యేకభాగము.

compass¹, n. *(Pair of)* ~*es,* వృత్తలేఖని; *beam ~es,* పెద్ద వృత్తములు చుట్టుటకు వాడు సాధనము; *bow ~es,* వంపు కాళ్ళు గల వృత్తలేఖని; పరిధి, సీమ; వైశాల్యము, విస్తృతి; *beyond my ~,* నా తలకు మించినది; చుట్టుతిరుగుడు దారి, దొంకతిరుగుడు దారి, *fetch, go, a ~;* నౌకాదిక్సూచి; *(mariners' ~, gyro-~);* Box³ *the ~;* ~*-plane,* (ఉత్తల లేదా కుంభాకారముగలిగి అవతల లేదా పుటాకారముగానుండు ఉపరిభాగమును దూగోడ వట్టుటకుపయోగించునది); ~*-saw,* వంకరలు కూర్చుటకు సన్నని అంచుగల రంపము; ~ *window,* అర్ధచంద్రాకారపు గవాక్షము.

compass², v.t. చుట్టును తిరుగు; ఆవరించు; బుద్ధితో గ్రహించు, బోధపరచుకొను; ఉపాయము పన్ను, యుక్తిచేయు; సాధించు. ~-ABLE a.

compassion, n. జాలి, కనికరము; *have ~ on us,* మాపై దయతలచుడు.

compassionate¹, a. కనికరించెడు, సానుభూతిచూపెడు; ‖ ~ *allowance,* దయాదాక్షిణ్యముగా ఇచ్చు ఉపకారవేతనము; ‖ ~ *leave,* కారుణ్యముతో ఇచ్చు సెలవు. ~LY² adv.; ~NESS n.

compassionate², v.t. దయతోచూచు, కనికరించు.

compati|ble, a. పొందికగల, సహజీవన సమర్థమైన, అవిరుద్ధమైన. ~BILITY n., ~-bLY² adv.

compatri|ot, n. స్వదేశీయుడు. ~otIC a.

compeer, n. సముడు, తుల్యుడు, సహవాసి, సహచరుడు.

compel, v.t. బలాత్కారముచేయు, నిర్బంధించు; బలవంతముగా సాధించు; ~ *submission,* వశమగునట్లు నిర్బంధించు; (Poet.) తరుము; ~*ling* a. గాఢానక్తి కలుగజేసెడి లేదా శ్లాఘభావమును కలిగించెడు. ~-IABLE a.

compend, n. = COMPENDIUM.

compendious, a. సంగ్రహమైన, సంక్షిప్తమైన (రచనములు; రచయితలకు సంబంధించిన). ~LY² adv., ~NESS n.

compendium, n. *(pl.-ums, -a).* సంగ్రహము, సంక్షేపము; సారాంశము.

compensat|e, v.t. & i. 1. ఈడుచేయు, ప్రతివిధానముచేయు; నష్టము పూరించు. 2. (mech.). యాంత్రిక పరిహారము సమకూర్చు. **compensatIVE** a. & n., ~OR n., **compensatORY** a.

compensation, n. పరిహారముచేయుట; నష్టపరిహారము, చెల్లు, ప్రతి; ~*-balance,* ~*-pendulum,* శీతోష్ణస్థితి తాటస్థ్యమునకై యుపయోగించు క్రోనోమీటర్‌లోని భాగము. ~AL a.

compere, n., & v.t. 1. పానశాలలలోని వినోదకార్యక్రమములో కళాకారులను పరిచయముచేసి వ్యాఖ్యానించు వ్యక్తి, సమయోజకుడు. 2. v.t. అట్లు పరిచయముచేయు. Act as ~ to.

compete, v.i. ప్రతిస్పర్ధించు, పోటీపడు, మోడిచేయు.

competence, -cy, nn. సుఖజీవనమునకు చాలినంత ఉండుట, పర్యాప్తత; సామర్థ్యము; అర్హత; న్యాయాధికారము.

competent, a. తగిన అర్హతగల, సామర్థ్యముగల; శాసన విహితమైన అధికారముగల; యోగ్యమైన, ఉచితమైన. ~LY² adv.

competition, n. స్పర్ధ, పోటీ, మోడి.

competitive, a. పోటీపడెడు, స్పర్థతోకూడిన, మోడిపెట్టుకొన్న, పోటీలో నెగ్గినవానికిచ్చెడు. ~LY¹ adv.

competit|or, n. ప్రతిస్పర్థి, పోటీచేయువాడు. ~ORY a., ~rESS¹ n.

compilation, n. సంకలనము; సంకలితము.

compile, v.t. సంపుటీకరించు, పరికూర్చు, సేకరించు; (Cricket sl.) పరుగులుచేయు.

complacence, -cy, nn. ప్రసన్నచిత్తత; పరితృప్తి, ఆత్మతృప్తి.

complacent, a. ఆత్మతృప్తినందిన, సంతుష్టమైన. ~LY² adv.

complain, v.i. అసంతృప్తి ప్రకటించు; *(of),* ఫిర్యాదుచేయు, మొరపెట్టు; ~ANT(1) n. కొన్ని వ్యాజ్యములలో వాది; (poet.) మొత్తుకొను, కుయిపెట్టు.

complaint, n. కష్టము చెప్పుకొనుట; అభియోగముతెచ్చుట; *అభియోగము; మొరపెట్టుకొను విషయము, తదాధారము; జబ్బు, వ్యాధి.

complais|ance, n. మొగమోటమి; నమ్రత; మన్నన, ఆదరము. ~ANT a.

complement¹, n. పూరకము, అనుబంధము; (Gram.). ~ *of,* క్రియార్థపూరకము, ఆకాంక్షాసమాపకము; నావ మొదలగునవి నడుపుటకు కావలసిన మనుజులు; (Math.) ~ *of an angle,* ఒక కోణమును సమకోణముచేయుటకై చేర్చవలసిన కోణపు కొరత (of. SUPPLEMENT). **complimentAL** a., **complimentalLY²** adv.

complement², v.t. పూర్తిచేయు, పూరకముగా ఉపయోగపడు.

complementary, a. పూరకమగు, పూర్తిచేసెడి; ~ *angles,* పూరక కోణములు; ~-COLOURS, పూరక వర్ణములు.

complete¹, a. సమగ్రమగు, సంపూర్ణమైన; ముగిసిన, పూర్తి అయిన; నిరవధిక, అపరిచ్ఛిన్న; ~ *surprise,* మహాశ్చర్యము; (arch.) ప్రావీణ్యము గల; ~ *horseman,* మేటి అశ్వికుడు. ~LY² adv., ~NESS n.

complete², v.t. పూర్తిచేయు, ముగించు; పూరించు, సమగ్రము చేయు. **completION** n., **completIVE** a.

complex¹, n. సంకీర్ణమైన, సంశ్లిష్టమైన (అంగిలేదా వ్యక్తి); (Psych.) వాంఛలను, అనుభవములను, అణచుట వలన కలుగు ఒక విధమైన

అస్వాభావిక మానసిక స్థితి; భావగ్రంథి; గ్రస్తత.

complex², a. సంకీర్ణమగు, చిక్కగు; సావయవమగు; ~ *sentence*, సంకీర్ణవాక్యము. **complexITY** n., ~**LY²** adv.

complexion, n. సహజవర్ణము, శరీరచ్ఛాయ, చర్మపు తీరు, రూపము; (fig.) తీరు, వైఖరి; *his conduct wears another* ~, అతని నడత మరొక తీరుగా ఉన్నది. ~**ED²**, ~**LESS**, aa.

compliance, n. ప్రార్థన, ఆజ్ఞ మొదలగువాని అనువర్తనము, మన్నింపు; *in* ~ *with*, తదనుసారముగా; సంపూర్ణ విధేయత, దాసోహమనుట, లొంగుట.

compliant, a. విధేయమగు, అనువర్తన గల, లొంగిపోవు, స్వభావముగల. ~**LY²** adv.

complicacy, n. సంకీర్ణత, క్లిష్టత, సంకీర్ణ నిర్మాణము.

complicate, v.t. (ఇతర విషయములతో) కలుపు; చిక్కు కలుగజేయు, క్లిష్టము చేయు.

complication, n. క్లిష్టస్థితి, జటిల స్థితి; చిక్కు పరిస్థితి; *here is a further* ~, ఇపుడు మరియొక చిక్కు వచ్చినది.

complicity, n. తోడుదొంగతనము; చెడుపనిలో సహభాగిత్వము.

compliment¹, n. మెచ్చుకోలు, స్తుతివాక్యము, ప్రియభాషణము, హితోక్తి, ప్రియోక్తి; *pay, make, a* ~, మెచ్చుకొను; ప్రశంసాసూచకమైన కార్యము; (pl.) అభినందనము, *make, pay, send*, one's ~*s*, *with Mr —'s* ~*s*, వార్తతో, లేఖతో, బహుమతితో పాటు పంపుట; ~*s of the season*, కాలానుగుణమైన శుభాకాంక్షలు, అభినందనములు; (arch.) పారితోషకము, భృతి. ~**ARY¹** a.

compliment², v.t. ప్రశంసించు; గౌరవసూచకముగా కానుక నొసగు.

complin(e), n. (Eccl.) దైనిక చరమారాధనము.

comply, v.i. (కోరిక, ఆజ్ఞ మొ. వానికి) అనుగుణముగ వర్తించు; విధేయముగనుండు.

compo, n. (pl. *-os*). Abbr. of COMPOSITION, esp. = stucco, plaster, మిశ్రపదార్థమునందలి పాళ్ళయొక్క కూడికలోని పొందిక.

component, a. & n. 1. అవయవముగానున్న, అంశభూతమగు; 2. n. భాగము, అంశము, అవయవము.

comport, v.t. & i. వర్తించు, నడచుకొను; ~ *with*, తగియుండు, సరిపడు.

compos|e, v.t. భాగమైయుండు, చేరియుండు; (esp. pass. *be* ~*ed of*, కూర్చబడిన); (poem etc. as abs.) శబ్దములతోకూర్చు, రచించు; (Mus.) స్వరకల్పనముచేయు, ఆవిష్కరించి సరియైన రూపమిచ్చు; (Print.) అచ్చులనుకూర్చు, అమర్చు, పొందుగాకూర్చు; (తగవులు మొ. వానిని) పరిష్కరించు, అనుకొన్న విధముగా ఆయత్తముచేయు; ~*e yourself to write*, వ్రాయుట కాయత్తమగుము; ~*e your countenance*, నీ ముఖవైఖరిని దిద్దుకొనుము; ~*e your thoughts for action*, నీ భావములను ఆచరణమునకై దిద్దుము; శాంతింపజేయు, ఉపశమింపజేయు, అణచు. ~**edLY²** adv., ~**edNESS** n.

composer, n. వాగ్గేయకారుడు, రచయిత.

composing, n. కృదర్థములలో; ~*-mechine*, అచ్చులుగా పోసిన అక్షరములను కూర్చుట గాని పోతపోసి మొత్తము పుటనంతటిని బ్లాక్‌గా సిద్ధముచేయుట గాని చేయు యంత్రము; ~*-stick*, పంక్తుల నిడివిని కావలసినట్లు మార్చుకొని అక్షరముల దిమ్మను కూర్చుటకు ఉపయోగించు లోహపు చట్రము.

composite, a. & n. అనేక భాగములతో కూడిన (వస్తువు), సంకీర్ణ; (Archit.) ఐదుతీరుల స్తంభములలో ఐదవది, Ionic & Corinthian mixed; పెక్కు పూవులు కలిసి. ఒక గుచ్ఛముగా పూసెడి *Compositae*, కుటుంబమునకు చెందిన మొక్క; కలప ఇనుము రెంటిచేత నిర్మితమైన ఓడ; ‖ ~ (railway) *carriage*, వేరువేరు తరగతులుగల రైలుపెట్టె; ~ *candle*, stearic ఆమ్లము, కొబ్బరినూనెలోని stearin కలిపి చేసిన కొవ్వువత్తి; ~ *photograph*, పెక్కుబొమ్మలు ఒకదానిపై నొకటి పేర్చి తద్వత్తుగా తీసిన ఛాయాచిత్రము. ~**LY²** adv., ~**NESS** n.

composition, n. 1. కూర్చుట, కూర్పు, రచన, నిర్మాణము; (సమాస, వాక్యాది) రచన; సాహిత్య సృష్టి, సంగీతరచన, చిత్రనిర్మాణము; అచ్చులను కూర్చుట. 2. మానసిక తత్త్వము, (*a touch of madness in his* ~). 3. (చిత్రములో విడిభాగముల) విన్యాసము, కూర్పు; కూర్పబడిన వస్తువు, మిశ్రమము; సంగీతసాహిత్య ఖండము. 4. ఒప్పందము, ఒడంబడిక, సంధి. 5. కృత్రిమ మిశ్రపదార్థము (often attrib., as ~*billiard-balls*). 6. అప్పులో కొంత తగ్గించి ఇచ్చుటకు చేసికొన్న ఏర్పాటు, *made a* ~ *with his creditors*.

compositive, a. కలిపెడి, సంధాయకమగు.

compositor, n. Press లో అచ్చులు కూర్చువాడు.

compos (mentis), a. బుద్ధిస్వాస్థ్యము గల; *non* ~, మతిస్వాస్థ్యము లేని. [L]

compossible, a. సహజీవనము చేయగల, కూడియుండగల, సహవర్తనము చేయగల, సహసంభవ.

compost¹, n. మిశ్రితమైన ఎరువు, పెంట ఎరువు.

compost², v.t. పెంట ఎరువు తయారుచేయు; మిశ్రిత ఎరువు సిద్ధము చేయు; ఆ యెరువు భూమికి వేయు.

composure, n. ప్రశాంత చిత్తత, దిటవు, హృదయగాంభీర్యము.

compotation, n. కలిసి మద్యపానము చేయుట. **compotatOR** n.

compote, n. పంచదార పాకములో ఊరవేసిన పండు.

compound¹, v.t. & i. 1. కలుపు, కూర్చు, సరిచేయు. 2. పరిష్కారముచేయు. 3. తగ్గించు, ~*a felony*, అపరాధమును మన్నించు, దొంగకు లంచమిచ్చి సొమ్ము రాబట్టుకొనుట. 4. v.i. రాజీపడు. ~**ABLE** a.

compound², a. & n. 1. అనేక వస్తువులతో కూడిన, అనేక భాగములు గల; మిశ్రితమైన సామూహికమైన; ~ *fracture*, (ఎముకలు విరుగుటయే కాక చర్మము కూడ గాయపడుట); ~ *addition*, మిశ్రసంకలనము, ~*subtraction*, మిశ్ర వ్యవకలనము; ~**INTEREST¹**, చక్రవృద్ధి, చక్రవడ్డి, మిశ్రితమిత్తి; (Zool., Bot.) సంయుక్తజీవి, సంయుక్తావయవి; ~ *animal*, సంయుక్త జంతువు, ~*flower*, సంయుక్తపుష్పము; ‖ ~ *householder*, పన్నులన్నియు ఇంటి యజమాని కట్టి వానిని అద్దెలో కలుపగా నా మొత్తమును అద్దెతో పాటు చెల్లించు బాడుగకుండెడి వ్యక్తి. 2. n. మూలపదార్థ మిశ్రమము; ~ thing, మిశ్రపదార్థము; ~word, సమాసము; (Chem.) రెండు, లేదా అంతకంటె ఎక్కువ పదార్థములు నిశ్చిత నిష్పత్తిలో రాసాయనికముగ కలిపిన పదార్థము, యౌగికము.

compound³, n. (India, China మొ. దేశము

అందు) ఇంటి ఆవరణము, లేదా factory ఆవరణము, ప్రహరి.

comprador, n. (China లో) European ల వ్యాపార సంస్థల ముఖ్య ప్రతినిధి.

comprehend, v.t. అర్థముచేసికొను, గ్రహించు; కలుపుకొను, చేర్చుకొను.

comprehens|ible, a. తెలిసికొనదగిన, గ్రాహ్యమగు; చేర్చదగిన. ~iBILITY n., ~ibLY[2] adv.

comprehension, n. బోధ, గ్రహింపు; గ్రహణశక్తి; ఇముడ్చుకొను శక్తి, *a term of wide* ~, విశాల భావగర్భితమైన పదము; విరుద్ధాభిప్రాయ సహనము (esp. eccl.).

comprehensive, a. గ్రాహకమైన, బోధకమగు, ~ *faculty*, గ్రాహకశక్తి; విస్తృతార్థబోధకమగు; ~ *term*, సర్వగ్రాహక పదము; ~ *grasp*, సర్వతోముఖ గ్రహణము (fig. & lit.); ~ *school*, పలువిధములైన పాఠ్యము లను బోధించు పెద్ద secondary పాఠశాల, బహుళార్థసాధక secondary పాఠశాల. ~LY[2] adv., ~NESS n.

compress[1], v.t. నొక్కు, అణచు, ఒత్తు, అదుము; (వాయువు, భాష, భావములు మొ. ని) సంక్షిప్తము చేయు. ~IVE a.

compress[2], n. ధమనులు మొ.ని నదుముటకై కట్టు ఒత్తుకు దూది, గుడ్డ మడత; వాపు తగ్గించుటకై పైన అదిమికట్టు waterproof bandage తో చుట్టబడిన తడిగుడ్డ.

compress|ible, a. కుదింపదగిన, అణచదగిన; ~iBILITY n.

compression, n. అదిమి సంకుచితపరచుట; సంపీడనము, సంక్షేపణము (lit. & fig.). **compressOR** n.

compris|e, v.t. లోగొను, గ్రహించు; ఇముడ్చుకొను, కలిగియుండు, as *the house* ~*es 9 bedrooms*, ఇంటిలో తొమ్మిది పడకగదు లున్నవి; సంకుచితపరచు, సంక్షేపించు. ~ABLE a.

compromise[1], n. రాజీ; అభిప్రాయభేదములు తొలగించుకొని సమాధానపడుట.

compromise[2], v.t. & i. రాజీ చేయు; (v.i.) రాజీపడు; అవివేకముగా వర్తించి అనుమానమునకు తావిచ్చు.

comprovincial, a. & n. ఒకే Province కు చెందిన (వ్యక్తి, esp. bishop).

comptroller, n. = CONTROLLER, as *C*~ *and Auditor General*.

compulsion, n. బలాత్కారము, నిర్బంధము, *under, upon*, ~, మొగమోటమున, బలాత్కారముగా, అనివార్యముగా.

compulsive, a. నిర్బంధించెడి. ~LY[2] adv.

compulsor|y, a. విహితమైన, విధింపబడిన; నిర్బంధించెడి (~*y legislation*, అనివార్య శాసనము, నిర్బంధశాసనకరణము). ~iLY[2] adv., ~iNESS n.

compunct|ion, n. మనస్తాపము, హృదయ క్లేశము; పరితాపము, ధర్మబుద్ధి; నీతి, as *without* ~*ion*, నాలి, జాలి లేకుండ. ~iOUS a. ~iousLY[2] adv.

compurgation, n. దోషవిమోచనము, నేరారోపణమునుండి తొలగించుట, నిర్దోషిగా స్థాపించుట, (Eng.Hist.) ప్రమాణముచేయించి జరుపు విచారణ వలన దోషి పొందు విముక్తి.

compurgatOR n., **compurgatORY** a.

comput|e, v.t. గణించు, లెక్కపెట్టు. ~ABLE, ~ATIVE, aa., **computATION** n., ~ER[1] n.

comrade, n. పనిలో, ఆటలో, యుద్ధములో సహచరుడు, సభ్యత గల తోటివాడు; (usu. of males, cf. *companion*); (as prefix) కార్మిక సంఘపు సహసభ్యుడు, సామ్యవాద సమాజసభ్యుడు, (*C*~ *Smith*). ~SHIP n.

***Comstockery**, n. చిత్రకళలో, లేదా సాహిత్యములో అత్యంత వాస్తవికతా వ్యతిరేక వాదము.

Comt|ism, n. = POSITIVISM. ~IST n.

con[1], (-nn-), v.t. ~ (*over*), అధ్యయనము చేయు, కంఠస్థము చేయు.

con[2], ***conn**, v.t. ఓడ నడిపించు; *conning-tower*, యుద్ధనౌకలో ఆయుధముల తోనుండు pilot గది, జలాంతర్గామి తేలునప్పుడు దాని పై భాగమునుండి నడుపుట, కాల్పులు జరుపుట మొదలగునవి నిర్దేశించు స్థానము.

con[3]. prep. (It.). చే, చేత; తో, తోడ, with (esp. Mus.), as ~*brio* (spirit), *espressione* (expression), *fuoco* (fire), *moto* (spirited movement).

con[4]. See CONTRA.

***con**[5], n., & v.t. (In attrib. use) నమ్మకము (~ *game*, CONFIDENCE trick, నమ్మించి మోసపుచ్చుట); (v.t.) మోసపుచ్చు, ఏమార్చు.

con-, pref. = L *cum* (*see* COM-) *c, d, f, g, j, n, q, s, t, v*, ల ముందు con అగును.

conacre, n. (In Ireland) కౌలుదారుడు దుక్కి చేసిన భూమిని చిన్న ఖండములుగా దున్నుట కిచ్చుట.

con amore, adv. మిక్కిలి శ్రద్ధగా, ఉత్సుకతతో, బహు అభిలాషతో.

conation, n. (philos.). క్రియాప్రవృత్తి, ఇచ్ఛాశక్తి, సంకల్పశక్తి. **conatIVE** a.

concaten|ate, v.t. కలుపు, గొలుసు కొక్కెములలో వలె కలుపు, గుదిగ్రుచ్చు (fig.). ~ATION n.

concave, a. & n. పుటాకార, నతోదర, అవతల (cf. CONVEX); (n.) ~ surface, పుటాకార తలము, నిమ్నోదర తలము. ~LY[2] adv., **concavITY** n.

concavo-, in comb. పుటాకారముగా, ~-*-concave*, ఉభయపార్శ్వ పుటాకారముగా; ~*-convex*, ఏకపార్శ్వపుటాకార ఏకపార్శ్వ కుంభాకారముగా, అపతలోత్తల.

conceal, v.t. రహస్యముగానుంచు; దాచు, గుప్తపరచు. ~MENT n.

concede, v.t. సమ్మతించు, ఆమోదించు; అనుగ్రహించు; విడిచిపెట్టు, లేదా పరాజయము నంగీకరించు.

conceit[1], n. స్వాతిశయము, దంభము; వింత అభిప్రాయము, దూరారూఢకల్పనము; *in my own* ~, నా అభిప్రాయములో, నాదృష్టిలో, *out of* ~, వ్యామోహము తీరిన.

conceit[2], v.t. (arch.). ఊహించు; తన్నుతా ననునయించు.

conceited, a. స్వాతిశయము గల, అహంకారియగు (orig. *self*-~). ~LY[2] adv.

conceiv|able, a. బుద్ధిగ్రాహ్యమగు, ఊహ్యమైన, తలచశక్యమైన. ~aBILITY, ~ableNESS, nn., abLY[2] adv.

conceive, v.t. & i. గర్భము ధరించు; తలచు, ఊహించు; సూత్రీకరించు, వెల్లడించు, ప్రకటించు, (usu. pass., ~*d in plain terms*, విశదముగా వెల్లడించిన).

concelebr|ate, v.i. (R.-C. Ch., of newly ordained priest) క్రొత్తగా దీక్ష గైకొన్న bishop తో కలిసి ప్రార్థన చేయించు. ~ATION n.

concentrat|e, v.t. & i., & n. 1. (సైన్యము, శక్తి, శ్రద్ధ) కేంద్రీకరించు; (Chem.) సాంద్రీకరించు, చిక్కబరచు, గాఢము చేయు, తీవ్రము చేయు; (v.i.) అవధానముతో పనిచేయు, శక్తిని శ్రద్ధను కూడగట్టు. 2. n. సాంద్రీ

కృత పదార్థము, సాంద్రమైనది. **concentrATION** n. (~*ion camp*, రాజకీయబందీల శిబిరము). ~iveNESS, ~OR, nn., ~IVE a.

concentre, v.t. & i. ఏకకేంద్రమునకు తెచ్చు, వచ్చు.

concentr|ic, a. ఏకకేంద్రముగల, సమకేంద్రము గల. ~ICALLY adv., concentricITY n.

concept, n. భావన, భావము, సంకల్పము.

conception, n. గర్భధారణ; భావితము, భావము. ~AL a.

conceptive, a. భావించెడి, భావనాసంబంధమైన.

conceptual, a. ప్రత్యయాత్మకమైన, భావనా సంబంధమైన.

conceptual|ism, n. ప్రత్యయ వాదము, సమష్టి జ్ఞానము కేవలము మానసికమైనదే అను వాదము; అమూర్తపదముల కనుగుణమైన భావములను మనస్సు కలిగించునను వాదము. ~IST n.

concern[1], v.t. సంబంధించియుండు, ప్రభావితముచేయు; పట్టించుకొను; *be ~ed in*, పాల్గొను; *I am not ~ed*, నాకు సంబంధము లేదు; (in p.p.). కలతచెందిన; (*a ~ed air*; *am ~ed to hear*); ~*ing* (prep.) గురించి.

concern[2], n. సంబంధము, సందర్భము; *have no ~ with*, ఎట్టి సంబంధమును లేదు; *have a ~ in*, ఆసక్తి, లేదా భాగము కలిగియుండు; ఆతురత, చింత; *asked with deep ~*, ఆతురతతో లేదా వ్యాకులముతో అడిగినాడు; ప్రభావితముచేయు విషయము; *no ~ of mine*; (pl.). పనులు, వ్యవహారములు; *meddling in my ~s*, నా వ్యవహారములలో జోక్యము కలిగించుకొనుట; వ్యాపారము, వ్యాపారసంస్థ; *a flourishing ~*, వృద్ధి పొందుచున్న వ్యాపారసంస్థ; (colloq.) విషయము; *smashed the whole ~*, విషయమంతయు చెడగొట్టినాడు.

concernment, n. వ్యవహారము, వ్యాపారము; ప్రాధాన్యము; *of vital ~*, ప్రాణతుల్యమైన ప్రాధాన్యము; సంబంధమున్న; ఆతురత, దిగులు.

concert[1], n. పొందిక, ఐకమత్యము, ఐక్యము; *work in ~ with*, కలిసి పనిచేయు; ధ్వనుల, లేదా కంఠస్వరముల మేళనము; *voices raised in ~*, ఐకకంఠ్యముగ పలుకుట, బృందగానము; పాటకచ్చేరి, గానసభ; ~ *grand*, గానసభలలో వాయించు పెద్దపైజు piano; ~ *pitch*, హెచ్చుశ్రుతి; transf., అసాధారణ సామర్థ్యము, లేదా సంసిద్ధత యొక్క స్థితి.

concert[2], v.t. (అన్యోన్యసమ్మతితో, also ఒకరి సమ్మతితో) ఏర్పాటుచేయు.

concerted, a. కృతర్థములలో; also (Mus.) గాత్రమునకుగాని వాద్యమునకుగాని విడివిడి భాగములుగా ఏర్పాటుచేసిన.

concertina, n. వాద్యవిశేషము, చివరలందు గుబ్బమేకులు జతగల రెండు తిత్తులున్న సువాహ్యవాద్యము.

concerto, n. (pl. *-os*). ఒక విధమగు వాద్యోపయోగమైన కృతి.

concession, n. ఒప్పుకోలు; తగ్గించుట కొప్పుకొనినది, రాయితీ; గుత్తా పట్టాదారునకు ఇచ్చిన భూమి. ~ARY[1] a.

concession(n)aire, n. గుత్తా పట్టాదారు, ఏకాధికారపు స్వామ్యమును ప్రభుత్వము నుండి పొందిన విదేశీయుడు.

concessive, a. తగ్గింపుతోకూడిన, రాయితీ సంబంధమైన; (Gram.) వైకల్పికమైన, అనుమోద సూచకమైన.

concettism, n. సాహిత్యములో అతిశయోక్తులతోకూడిన ప్రౌఢప్రయోగము.

conch, n. శంఖమత్స్యము, చిప్పచేప; శంఖము; (Rom. Myth.) సముద్రదేవత ఊదునట్టి శంఖము; (Archit.) అర్ధగోళాకారపు గుమ్మటపు కప్పు; (also *concha*) చెవి, దాని మధ్యకుహరము.

conchiferous, a. (zool; geol.). శంఖప్రదమైన, శంఖమయమగు.

concholog|y, n. శంఖశాస్త్రము **conchologICAL** a., ~IST n.

‖**conchy**, n (sl.). మనస్సాక్షిగా ఆక్షేపించువాడు.

concierge, n. (In France etc.) ద్వారపాలకుడు, కూలివాడు (esp. of flats etc.). [F]

conciliar, a. క్రైస్తవమత పరిషత్తుల సంబంధమైన.

concili|ate, v.t. (గౌరవాదరములు) సాధించు; సమాధానపరచు, శాంతింపజేయు; తన పక్షమునకు లాగుకొను; (విరుద్ధ సిద్ధాంతములను) సమన్వయించు. ~atIVE, ~atORY, aa., ~atOR, ~atoriNESS, nn.

conciliation, n. సమాధానము, సాంత్వనము, రాజీపరిష్కారము, సంధానము; సంధానోపాయ ప్రయోగము; *Court of ~*, ఇరుకక్షలవారికి తాముగా రాజీపడుటకు అవకాశము కల్పించు న్యాయస్థానము.

concinnity, n. సాహిత్యశైలిలో లాలిత్యము, సౌష్ఠవము, ధారాశుద్ధి, సొంపైన శైలి.

concise, a. (of speech style etc.). సంక్షిప్తమైన. ~LY[2] adv., ~NESS n.

concision, n. అంగచ్ఛేదనము; (in *Phil.* iii. 2, = సున్నతి, వ్యాజ్యముగా); సంక్షిప్తత.

conclave, n Pope ను ఎన్నుకొను సభ, ఆ సభ జరుగు స్థలము; ఏకాంత సమావేశము; *in ~*, ఏకాంతమున.

conclude, v.t. & i. ముగించు, సమాప్తిచేయు; (~one's *speech*, ఉపన్యాసము ముగించు); సమాప్తియగు; తీర్చు, పూర్తిచేయు; అనుమానించు, ఊహించు; (సంధి మొదలగునవి) కుదుర్చు; (చేయుటకు) నిశ్చయించు.

conclusion, n. ముగింపు, సమాప్తి; పర్యవసానము; *in ~*, ఉపసంహారముగా, చివరకు, ముగించు; అనుమానము, ఊహ; నిర్ణయము; (Logic) నిష్కర్ష, వినిగమనము; *try ~s with*, కౌశలాదికములలో బలాబలములు తేల్చుకొను; ఏర్పాటు, ఒప్పందము.

conclusive, a. నిశ్చయాత్మకమైన. ~LY[2] adv., ~NESS n.

concoct, v.t. (వస్తు, పానీయము, కథ, ఇతివృత్తము మొ. వానిలో) మిశ్రితాంశములను కలుపు, వన్ను. **concoctION** n., **concoctOR** n., **concoctIVE** a.

concolorous, a. (nat. hist.). ఏకరూపమైన రంగుగల, వర్ణసామ్యముగల.

concomitance, -cy, n. సహవాసము, సహజీవనము, మహాప్రసాద వినియోగమున ప్రతి అంశమున ఏసుక్రీస్తు రక్తశరీరముల పుణ్య సహభాగము.

concomitant, a. & n. కలిసియుండెడి; ~ *circumstances*, ఆనుషంగిక పరిస్థితులు; (n.) ఆనుషంగిక విషయము. ~LY[2] adv.

concord, n. సామరస్యము, ఒద్దిక, సమ్మతి; ఒడంబడిక, సంధి; (Mus.) స్వరమైత్రి; (Gram.) సమానాధికరణ్యము, లింగవచనాదులలో సరూపత, అన్వయము.

concordance, n. అనుగుణ్యము; పదవిషయ ప్రయోగసూచిక, లేదా కోశము.

concordant, a. అనుగుణమైన, సరూపమైన, ఒద్దికగల; సమరసమగు. ~LY[2] adv.

concordat, n. Church కి, ప్రభుత్వమునకు మధ్య ఒప్పందము.

concourse, n. గుంపు; ప్రోగు, రాశి; *fortuitous* ~ *of atoms,* అణువుల ఆకస్మికమగు ప్రోగు.

concrescence, n. (biol.). కలయిక, సహావర్ధనము, కలసి పెరుగుట.

concrete¹, a. & n. 1. (Gram. of noun) వస్తువును గూర్చి తెలుపునట్టి, మూర్తము; వాస్తవికమైన, యథార్థమైన; *in the* ~, వస్తుతః, వాస్తవముగా. 2. n. యథార్థవస్తువు; సిమెంటు కంకర ఇసుక మొ.ని మిశ్రమము, (attrib.) ఈ మిశ్రమముతో చేసినది, -కట్టినది. ~LY² adv.

concrete², v.t. & i. ముద్దచేయు, ముద్దగట్టు, గట్టిపడు, ఘనీభవించు; కంకరతో మలచు, -చేయు.

concretion, n. కలయిక, కూడుట; (సిమెంటు, ఇసుక మొ.నితో కూడిన) ముద్ద, గడ్డ; (esp. (Path.) శరీరములో ఏర్పడు గడ్డ, రాయి; (Geol.) సంగ్రథనము, ఘనాణువులు చేరి యేర్పడిన ద్రవ్యరాశి, -ముద్ద. ~ARY¹ a., ప్రత్యక్షరూప స్వీకారము.

concubinage, n. జారత్వము; ఉంపుడుగత్తె నుంచుకొనుట, ఉంపుడుగత్తెగా నుండుట.

concubinary, a. & n. వ్యభిచారము వలన జీవించెడి (వ్యక్తి); వ్యభిచారమునకు సంబంధించిన, వ్యభిచారము వలన పుట్టిన.

concubine, n. ఉంపుడుగత్తె; ఉపపత్ని; భోగస్త్రీ.

concupiscence, n. కామవాంఛ, ఐహిక భోగలాలసత, విషయవాంఛ.

concupiscent, a. కామాతిరేకముగల, ఆబతో కూడిన, అగడుబట్టిన.

concur, v.i. ఏకకాలమున జరుగు, ఆకస్మిక సంభవమగు; సహకరించు; ఏకాభిప్రాయము కలిగియుండు. concurrENCE n.

concurrent, a. & n. సహగామియైన, సహవర్తియైనట్టి; కలసియుండెడి; సహకరించెడు; సమరసమైన, ఏకీభవించెడు; ~ *lease,* (గడువు తీరకముందే తిరిగి వ్రాసిన కౌలు నామా); ~*fire insurance,* (ఏకకాలమున వేరువేరు కంపెనీల బాధ్యత వహించు అగ్ని భీమా); (n.) ~ *circumstance,* అనుకూల సంఘటన. ~LY² adv.

concuss, v.t. గట్టిగా కుదుపు; అలజడి కలిగించు, (usu. fig.); బెదిరించు, జడిపించు.

concussion, n. తీవ్రమైన కుదుపు; ఆఘాతము; (Surg.) తీవ్రాఘాతము వలన మెదడు మొ.నికి తగులు దెబ్బ; ~*-bellows,* ఆర్గన్ వాద్యములో స్వయంచాలకమగు తిత్తి; ~*-fuse,* వ్యాఘాతము వలన గుల్లలో రగుల్కొలుపు fuse.

condemn, v.t. నిందించు, ఖండించు; దోషి యని తీర్పు చెప్పు; దోషారోపణ చేయు, *his looks* ~ *him,* అతని చూపులే దోషి యని తెలుపును; మరణదండన విధించు; (also fig.) కష్టానుభవమునకు గురిచేయు; ~*ed cell,* దోషులనుంచు గది; దొంగ వస్తువులు మొ.నిని నష్టపోయినవానిగా ప్రకటించి ఉపయోగమున కనర్హముగా చేయు, బాగుచేయబడజాలని. condemnABLE a.

condemnation, n. నింద, ఖండన, అధిక్షేపణ; న్యాయస్థాన దండన; ఆ దండనకు హేతువు, *his own conduct is his* ~, అతని ప్రవర్తనయే అతని దండనకు కారణము.

condemnatory, a. నిందాత్మకమైనట్టి, దండనాత్మకమైన, దోషారోపణ చేసెడు.

condensation, n. ఘనీభవింపజేయుట, ఘనీభవించుట; (t. & i.) ఘనీభూత ద్రవ్యరాశి; సంగ్రహము, సంక్షిప్తరూపము.

condens|e, v.t. & i. గడ్డకట్టించు, ఘనీభవింపజేయు; గడ్డకట్టు ~*ed milk,* (పాలపొడి); (కాంతికిరణములను) కేంద్రీకరించు; (విద్యుచ్ఛక్తిని) సాంద్రముచేయు; వాయువు, లేదా ఆవిరి ద్రవముగామారు,- మార్చు; సంగ్రహించు, క్లుప్తపరచు. ~aBILITY n., ~ABLE a., ~ERY(3) n., factory for ~ed milk, పాలపొడి కర్మాగారము.

condenser, n. కృదర్థములలో; esp: ఆవిరి యంత్రములో ఆవిరిని తిరిగి నీరుగా మార్చు భాగము; (electrical) CAPACITOR; కాంతి కిరణములను కేంద్రీకరించు కటకము, కటక విధానము.

condescend, v.i. దిగివచ్చు, దిగజారు; తన అంతస్తును తగ్గించుకొని ప్రవర్తించు; || (Sc.) ~ *upon,* (వివరములు) విశదపరచు.

condescending, a. ప్రసన్నమయ్యెడు, అనుగ్రహించెడు. ~LY² adv.

condescension, n. అనుగ్రహము, దాక్షిణ్యము, నమ్రత.

condign, a. అర్హమైన, సముచితమైన, తగిన (దండన). ~LY² adv.

condiment, n. ఆహారమునకు రుచి మొ.వి కలిగించునట్టి లవణము, మిరియపుపొడి మొ.వి, వ్యంజనము. ~AL a.

condition¹, n. షరతు, నిబంధన, నియమము; (~ *precedent,* ముందుగా నెరవేర్పవలగు నిబంధన); *on* ~ *that,* ఆ షరతుమీద; (Gram.) నిబంధనము చెప్పు ఉపవాక్యము, చేదర్థకము; (pl.) పరిస్థితులు, *the* ~*s of equilibrium,* సమతాస్థితి పరిస్థితులు; *favourable* ~*s,* అనుకూల పరిస్థితులు; *under existing* ~*s,* ప్రస్తుతమున్న పరిస్థితులలో; అవస్థ, స్థితి, as *eggs arrived in good* ~, గ్రుడ్లు మంచిస్థితిలో వచ్చినవి; *persons of humble* ~, దీనావస్థయందున్నవారు; *in, out of,* ~, మంచిస్థితిలో, చెడ్డస్థితిలో; *change* one's ~, వివాహమాడు.

condition², v.t. షరతు విధించు, నియమించు, నిబంధనపెట్టు; షరతుప్రకారము అంగీకరించు; *the size is* ~*ed by the requirements,* పరిమాణము అవసరములపై ఆధారపడును; *the two things* ~ *each other,* ఆ రెండును ఒకదానికొకటి ఆధారము, అవసరము; *they* ~ *the universe anew,* అవి విశ్వమునుమరొక విధముగా నిబంధించును; (Commerc.) (సరుకు) నాణ్యమును పరీక్షించు; సక్రమస్థితికి తెచ్చు; అర్హముగా చేయు.

conditional, a. & n. సాపేక్షమగు, ఆధారపడిన; (Gram.) ~ *clause,* చేదర్థక ఉపవాక్యము, PROTASIS, ~ *mood,* French, Italian ధాతువులందు చేదర్థకము; (n.) ~ word conjunction, clause, చేదర్థకపదము, సముచ్చయము, ఉపవాక్యము. ~ITY n., ~LY² adv.

conditioned, a. 1. ఒక స్థితిలోనున్న; *ill, well,* -~, చెడ్డస్థితిలోనున్న, మంచిస్థితిలో నున్న; *well-*~ *ground, cattle,* మంచి స్థితిలో నుంచబడిన భూమి, మంచిస్థితిలో నుంచబడిన పశువులు. 2. షరతులకు లోబడిన. 3. ~ *reflex,* కల్పిత ప్రతిస్పందము అలవాటు వలన గాని శిక్షణవలన గాని అసహజ ప్రేరణ వలన కలుగు ప్రతిస్పందము, (తిండి గంట వినిన వెంటనే కుక్క నోటినుండి లాలాజలము వెడలుట వంటిది).

condolatory, a. సంతాపసూచకమగు, సానుభూతి సూచకమగు.

condole, v.i. సానుభూతి చూపు, సంతాపము ప్రకటించు. condolENCE n.

condom, n. సంతాననిరోధమునకు వాడు తొడుగు [కనిపెట్టినవాడు]

condominium, n. (diplom.). ఒక రాజ్యముపై

అనేక రాజ్యముల ఉమ్మడి ఆధిపత్యము. [L]

condone, v t క్షమించు, మన్నించు, చూచియు చూడనట్లూరకొను; ప్రాయశ్చిత్తముచేయు. condonATION n.

condor, n. దక్షిణ America లోని ఒకరకపు పెద్ద గ్రద్ద; *California C~*, California లోని పెద్ద గ్రద్ద.

condottiere, n. (pl. *-ri*). కూలీల దళము నకు నాయకుడు. [It.]

conduce, v.i. (సంఘటనలకు) దారితీయు, దోహదముచేయు. conducIVE a., conduciveNESS n.

conduct¹, n. వర్తన, నడవడి; (cf. SAFE-*conduct*, భద్రముగా తీసికొనిపోవువారు); *~-money*, సాక్షులకిచ్చు దారిబత్తెము; (వ్యాపారము మొ. వి) నడపు పద్ధతి; (Art.) తీర్చు పద్ధతి; ప్రవర్తనము, (*good ~*, మంచి ప్రవర్తన, *bad ~*, చెడుప్రవర్తన); *regimental, company, ~ sheet*, సిపాయి యొక్క నేరముల; శిక్షల record.

conduct², v.t. & i. నడిపించు, దారిచూపించు; (of road) దారితీయు; (సైన్యమును) నడపు, ఆదేశించు; (వాద్యసమ్మేళనము, సభ మొ. నని) నిర్వహించు; (వ్యాపారము మొ. ని) నడిపించు, నడపు; ~ one*self*, నడచుకొను, ప్రవర్తించు; (Physics) వేడి మొ. నని ప్రసరింపజేయు; ~ANCE n., (electr.), విశిష్టమైన కండక్టరు (వాహకపు) ప్రసరణశక్తి.

|| **conduct³,** n. క్రైస్తవ మతములో ఒక పూజారి.

conducti|ble, a. (ఉష్ణత మొ. వి) ప్రసరింపజేయగల, ప్రసరింపజేయదగిన. ~BILITY n.

conducti|on, n. (ఉష్ణత మొ. ని) ప్రసరణము; (గొట్టములద్వారా ద్రవపదార్థములను) ప్రవహింపజేయుట, వాహకత్వము. ~IVE a., conductivITY n.

conductor, n. నాయకుడు; మార్గనిర్దేశకుడు; సూత్రధారి, దర్శకుడు; బస్సు రైలు ప్రయాణికుల సంరక్షకుడు; ఉష్ణత మొదలగునవి ప్రసారముచేయునది; *lighting-~*, పిడుగు పడకుండ నిరోధించి ఆ విద్యుత్తును భూమికి ప్రసారముచేయుటకై కట్టడములపైనుంచెడు శలాక, తటిత్సంవాహకము. ~SHIP, conductorESS¹, nn.

conduit, n. నాళము, నీటిగొట్టము, జలమార్గము; Electric తీగల చుట్టునుండు గొట్టము; *~ system*, ఈ తీగలు భూగర్భమునను౦పు విద్యుద్వ్యవస్థ.

conduplicate, a. (bot.). నిలువుగా సగమునకు మడవబడిన.

condyl|e, n. (anat.). ఒక ఎముక చివర మరొక ఎముకతో కలియుటకు వీలుగా గుండ్రముగానుండు భాగము, అస్థికందము. ~OID a.

Condy('s fluid), n. అంటు వ్యాధి క్రిములను నివారించు potassium (per)manganate ద్రావణము.

cone, n., & v.t. & i. **1.** శంకువు, కిరీటాకృతి; pine లేదా fir ఫలము, దేవదారుకాయ; *Conus* జాతి జలచరపు ఆలిచిప్ప; శంకువు ఆకారముగల వస్తువు, esp. (Meteorol.) అపాయకర వాతావరణసూచి; *~s*, రొట్టెలు చేయుటకును కాల్చుటకును వేరుగాచల్లెడు మెత్తని పిండి, **2.** v.t. శంకువు ఆకారముగా చేయు; (pass., of aircraft) ఏకకాలికముగా అనేక (శత్రు) పరిశీలక దీపములచే దీప్తము చేయబడు, లేదా పీడబడు; (v.i.) bear *~s*, శంకువు (ఆకారము)లను కలిగియుండు.

coney. See CONY.

confab, n., & v.i. Colloq. abbr. of CONFABULATION or foll.

confabul|ate, v.i. ముచ్చటించు, ఉబుసుపోకగా సంభాషించు. ~ATION n., ~atORY a.

confection, n., & v.t. మిశ్రణముచేయుట, కలుపుట; అట్లు కలిపి సిద్ధముచేసిన వస్తువు, నిలువయుంచు తీపివస్తువులు. ~ARY¹ a.; స్త్రీల, readymade ఉడుపులు; v.t. సిద్ధము చేయు, తయారుచేయు.

confection|er, n. మిఠాయి, pastry మొ. పాశ్చాత్యదేశపు తీపిపదార్థములు. (usu. అమ్మకమునకై) తయారుచేయువాడు. ~ERY (1,2) n.

confederacy, n. (రాజ్యములు, సంస్థలు మొ. ని) కూటము; స్నేహపు ఒప్పందము; ద్రోహము, కుట్ర; దురభిసంధి; కూటముగా ఏర్పడిన వ్యక్తులు, లేదా రాజ్యములు; *Southern C~*, America లో కూటమిగా ఏర్పడిన రాష్ట్రములు.

confederate¹, a. & n. **1.** ఒక వర్గమునకు చెందిన; (lit. & fig.) *C~ States*, America సంయుక్త రాష్ట్రములలో 1860-5 మధ్య విడిపడిన రాష్ట్రములు. **2.** n. మిత్రుడు (తోడుదొంగ అను చెడ్డ అర్థములో); దుర్మార్గమునకు సహాయపడువాడు, సహాపరాధి.

confeder|ate², v.t. & i. కూటముగా ఏర్పడు, కూటములో చేరు, కలుపుకొను ~ATION n.

confer¹, v. (imperat.). పోల్చు. [L]

confer², v.t. & i. (బిరుదు, పట్టము, అనుగ్రహము) ప్రదానముచేయు, ఇచ్చు; (v.i.) మాటలాడు, సంభాషించు, సంప్రదించు. ~MENT n., rABLE a.

conference, n. సమాలోచనము; (esp. వార్షిక) సమావేశము; సమాలోచనసభ; Methodist church వార్షిక సమావేశము. conferentiAL a.

confess, v.t. & i. ఒప్పుకొను, బయలుపరచు, *I ~ my fault*, నా దోషమును ఒప్పుకొందును; తన పాపములను మతగురువు వద్ద ఒప్పుకొను. ~ANT n., ~edLY² adv.

confession, n. (నేరములు, యథార్థములు) ఒప్పుకొనుట; *auricular ~*, చేసిన పాపములు మతగురువు చెవిలో తానే చెప్పుకొనుట, ~ARY¹ a.; ఒప్పుకొన్న విషయము; *~ of faith*, తన మత రాజకీయాది విశ్వాసముల ప్రకటనము; (పూర్వకాలపు అర్థము) CONFESSOR యొక్క సమాధి.

confessional, a. & n. ఒప్పుకోలు సంబంధమైన; (n.) క్రైస్తవగురువు చెవిలో రహస్య పాపకార్యములను చెప్పుకొనెడి స్థలము; *secrets of the ~*, ఒప్పుకొన్నవానిలోని రహస్యములు.

confessionist, n. మతావలంబి, esp. Augsburg Confession మతశాఖావలంబి.

confessor, n. (చేసిన పాపములను) ఒప్పుకొనువాడు, అపాయము కలుగునని ఎరిగియు తన మత విశ్వాసమును వెల్లడించి బలికాకుండ నిలుచు వ్యక్తి; *the C~*, King Edward the confessor; చేసిన పాపములను చెప్పికొనగా విను క్రైస్తవగురువు.

confetti, n. pl. హల్వావంటి మిఠాయి, వివాహాదులలో వినోదమునకై ఎగురవేయు రంగురంగుల కాగితపు ముక్కలు.

confidant, n. (fem. *~e*). (ప్రేమకలాపములు కూడ చెప్పుకొను) మిత్రుడు, అంతరంగికుడు.

confide, v.t. & i. నమ్ము, విశ్వసించు (part.) శంకారహిత; (రహస్యములను చెప్పు; ఒప్పగించు.

confidence, n. ప్రగాఢవిశ్వాసము; నమ్మకము ధైర్యము; తులువతనము; అంతరంగిక విషయ

ములు చెప్పుట; *in* one's ~, ఒకరి ఆంతరంగిక విషయములను ఎరుగనర్హతకలవాడు; ఆ విధముగా చెప్పినది, నమ్మకముగా చెప్పినది; *told in* ~, రహస్యముగా చెప్పిన; || ~ *trick,* (మోసగించుటకై) నమ్మకమున్నదనుటకు గుర్తుగా విలువైన వస్తువు ఒప్పగించుమని బోధించుట.

confident, a. & n. నమ్మకముగల, విస్రబ్ధ, సంపూర్ణ నిశ్చితమైన; ధైర్యముగల; దుస్సాహసముగల; (n.) ఆంతరంగికుడు, నమ్మనచ్చినవాడు. ~LY² adv.

confidential, a. రహస్యమైన, గోప్యమైన; రహస్యము లొప్పగింపబడిన; గూఢచర్యలకై నియుక్తమైన. ~ITY, ~NESS, nn., ~LY² adv.

configuration, n. ఏర్పరచిన విధానము, రూపము, ఆకారము, ఆకృతి; (Astron.) నక్షత్రాదుల సాపేక్షస్థితి, లేదా వైఖరి.

configure, v.t. ఆకృతి కల్పించు, రూపమిచ్చు (usu. fig.).

confine¹, n. (usu. pl.). పొలిమేర, ఎల్ల; esp. (fig.) రెండు భిన్న భావవర్గములమధ్య హద్దు.

confine², v.t. & i. (హద్దులో) పెట్టు; బంధించు, కట్టు, నిరోధించు; ప్రసవించు, మంచమున నుంచు.

confinement, n. కారాగారవాసము, చెర; ప్రసవము, నీళ్ళాడుట, నిర్బంధము, అవధి.

confirm, v.t. (అధికారమును, అనుభవమును, అనుభవించు వ్యక్తిని) స్థిరపరచు, దృఢపరచు; (ఒప్పందము, అనుభవము, స్వామ్యము మొ.ని నొక వ్యక్తికి) స్థిరపరచు, ధ్రువీకరించు; (వాఙ్మూలమును, సాక్ష్యాదులను) బలపరచు. ~ATIVE, ~atORY, aa. ~ativeLY² adv.; స్థాపించు, ప్రోత్సహించు; మత సంస్కారమును చేయించు. **confirmand, confirmEE,** nn.; *a ~ed drunkard, disease* (దీర్ఘకాలమునుండి అలవాటుపడిన) త్రాగుబోతు, దీర్ఘవ్యాధి.

confirmation, n. ధ్రువీకరణము, స్థిరీకరణము; బలపరచుట; రూఢీకరణము; జ్ఞానస్నానితునకు జరిపించు ఒక సంస్కారము.

confiscat|e, v.t. ప్రభుత్వము స్వాధీనము చేసికొను, జప్తిచేయు; అధికారికముగ వశపరచుకొను. **confiscABLE, confiscatORY** aa., ~OR n.

confiscation, n. జప్తి, స్వాధీనము చేసికొనుట; (colloq.) ప్రభుత్వానుమతితో దౌర్జన్యముగ కాజేయుట.

confiteor, n. (eccles.). పాపములను ఒప్పుకొనుచు చదివెడి ప్రార్థనగీతము. [L]

conflagration, n. మహాగ్ని, ప్రళయాగ్ని, కార్చిచ్చు, వినాశకరమైన దహనము (lit. & fig.).

conflation, n. ఏకీకరణము, esp. fig రెండు భిన్న పాఠములను ఏకముచేయుట.

conflict¹, n. పోరు, యుద్ధము, పోరాటము, (lit. & fig.); ఢీకొట్టుకొనుట, (పరస్పర విరుద్ధతత్త్వముల) సంఘట్టనము, ఘర్షణము; *in* ~, పరస్పర విరుద్ధమైన.

conflict², v.i. పెనగులాడు, పోరాడు; విసంవదించు, సరిపడకుండు. **conflictION** n.

confluent, a. & n. **1.** కలిసి ప్రవహించెడు, సంగమించెడు; **confluENCE** n., ~ *small-pox,* మల్లెలు అనురోగము, మశూచితో కలిసిన మల్లెలు. **2.** n. కలిసి ప్రవహించు ఉపనది.

conflux, n. కలయిక, సంగమము, కూడలి.

conform, v.t. & i. అనువర్తించు, సరూపము చేయు; పొసగించు; (v.i.) సమ్మతించు, అనుగుణముగా వర్తించు. ~ANCE n.

conform|able, a. సదృశమైన; అనురూపమైన; అనుగుణమైన; అనుసరణీయమైన, నడువదగిన. ~aBILITY n., ~abLY² adv.

conformation, n. ఒక వస్తువు రూపమేర్పడు విధానము, నిర్మితరూపము, ఆకృతి; అనుసరణము.

conformist, n. సంప్రదాయము ననుసరించువాడు, || England Church అనుయాయి.

conformity, n. సాదృశ్యము; ఆనురూప్యము; ఆనుగుణ్యము, అనువర్తనము, పొందిక.

confound, v.t. (పథకము, ఆశ మొ. ని) భంగపరచు; ~ *it, you,* దేవుడు నీకు శాస్తిచేయుగాక!. ~edLY² adv.: (Bibl.) అవమానపరచు, చికాకుపరచు; కలవరపరచు; కలిపివేయు; గందరగోళముచేయు.

confraternity, n. (esp. మత దానాదికములలో) సౌభ్రాత్రము; సంస్థ, ముఠా.

confrere, n. వృత్తిలో విజ్ఞానసంస్థ మొ.నిలో సాటివాడు, లేదా సహసభ్యుడు. [F]

confront, v.t. ముఖాముఖియగు, ఎదురుగా నిలుచు; ఎదుర్కొను; ప్రతిఘటించు; (of difficulties etc.) ఎదురించు; వ్యతిరేకించు; (వ్యక్తిని) నిందారోపకుల యెదుటికితెచ్చు; పరిపోల్చు. **confrontATION** n.

Confucian, a. & n. China దేశపు తత్త్వవేత్తయగు Confucius అనుయాయి. ~ISM n.

confus|e, v.t. చిందరవందరచేయు; తికమకపెట్టు, కలవరపెట్టు; భంగపడు (usu. pass.). ~edLY² adv., ~edNESS n.

confusion, n. తబ్బిబ్బు; తబ్బిబ్బు పరిస్థితి, విభ్రాంతి; గందరగోళము, అల్లరి, రచ్చ; (as impecation) ~!, నీవు నాశనము కాను!; *drink ~ to,* నాశము కావలెనని కోరు; ~ *worse confounded,* పరిస్థితి మరింత పాడగు.

confute, v.t. తప్పు అని నిరూపించు; ఖండించు, పూర్వ పక్షముచేయు, ప్రత్యాఖ్యానము చేయు. **confutATION** n.

conge, congee, n. ప్రోనివేత, సెలవు; (arch.) (esp. వీడ్కోలుసమయపు)దండము, సలాము, (F) *conge d'elire,* bishop ను ఎన్నుకొనుటకు రాజు అనుమతి. **conge,-gee,** v.t. & i.

congeal, v.t. & i. ఘనీభవించు, శీతలీకరణముద్వారా గడ్డకట్టించు; (of flood etc. or fig.) గడ్డకట్టు, పేరుకొను (t. & i.). ~ABLE a., ~MENT n.

congelation, n. గడ్డకట్టుట, పేరుకొనుట, ఘనీభూతస్థితి; ఘనీభూత ద్రవ్యము.

congener, n. & a. సజాతీయుడు; (adj.) సదృశమైన, సజాతీయమైనట్టి, సహజాతమైన.

congeneric, a. ఒకేరకపు, సజాతీయ; స్వభావములో, లేదా పుట్టుకలో సంబంధముగల.

congenerous, a. ఒకేజాతికి, లేదా (loosely) ఒకేకుటుంబమునకు చెందిన; ఒకేరకమునకు చెందిన; ~ *muscles,* ఒకేపనిలో కలిసి వర్తించు కండరములు, సహస్నాయువులు.

congenial, a. (వ్యక్తులు, శీలములు) అన్యోన్యమైన, ఒప్పైన, సంబద్ధమైన, సానుభూతి గల; అనుకూలమైన, తగిన, సమ్మతమైన. ~ITY n., ~LY² adv.

congenital, a. (esp. వ్యాధులు, లోపములు మొ. వి) ఆజన్మసిద్ధమైన, పుట్టుకతోవచ్చిన, సహజమైన. ~LY² adv.

conger, n. (Also ~*eel*); పెద్ద సముద్రపు చేప, సర్పాకారపు పెద్ద చేప, సముద్ర మలుగు పాము అను చేప.

congeries, n. (pl. same). రాశి, కుప్ప, ప్రోగు; సముచ్చయాలంకారము.

congest, v.i. & t. (Intr.) ఎక్కువగ ఒకచోట ప్రోగుపడు, సమ్మర్దమగు, ఎక్కువగ ఒకచోట ప్రోగుపడజేయు; ~*ed district,* జనసమ్మర్దమగు మండలము; (Med.) ~*ed organ,* ఎక్కువ రక్తప్రసారముగల అంగము. **congestIVE** a.

congestion, n. దేహాభాగమున అవసరమైన దానికంటె అధికముగా రక్తముచేరుట; (fig.) జనసమ్మర్దము, జనసాంద్రత.

conglob|ate, v.t. & i., & a. ఉండగా తయారగు, ఉండగాచేయు; (adj.) గుండ్రని. ~ATION n.

conglobe, v.t. & i. = prec.

conglomerate[1], a. & n. ఉండకట్టిన, గుండ్రని వస్తువుగా ఏర్పడిన; (Geol.) నీళ్ళవడికి అరిగిపోయిన చిన్న రాళ్ళుకలిసి ఏర్పడినట్టి, (పులిన సంగుటికాశ్మము); (cf. AGGLOMERATE).

conglomer|ate[2], v.t., & i. ఉండగా (ఒకటిగా) చేయు; ఉండగా (ఏకరాశిగా) అగు (lit. & fig.). ~ATION n.

conglutin|ate, v.t. & i. అంటించు, బంకతో అంటించు, అంటుకొను. ~ATION n.

congou, n. China దేశపు నల్లతేయాకు.

congratul|ate, v.t. అభినందించు, ఒరుని జయముపట్ల ఆనందము ప్రకటించు; *~ate oneself,* తన్నుతా నభినందించుకొను. ~ANT a. & n., ~atIVE, ~atORY, aa., ~atOR n.

congratulation, n. అభినందనము; (pl.) అభినందన వాక్యము, శుభాకాంక్షలు.

congregate, v.t. & i. గుమిగూడు, ప్రోగుపడు, ప్రోగుచేయు, ఒకచోచేర్చు.

congregation, n. గుంపు, సమావేశము, పరిషత్తు; ‖ యోగ్యతాపట్టములు బడసిన విశ్వవిద్యాలయ సర్వ సభ్యసభ; (Bibl.) ఎడవుల పాలైన యూదుల గుంపు, also, జాతియొక్క గంభీరమైన బహిరంగసభ; (Bibl.) *C~ of Saints, the wicked,* etc. (సమస్తసభ); మతవిధుల నిర్వహణకై కూడిన జనసముదాయము; Roman College of Cardinals వారి శాశ్వత సమితి.

congregational, a. సభకు సంబంధించిన, సమావేశమునకు సంబంధించిన, గుంపుసంబంధమైన; (*C~*),congregationalism కు సంబంధించిన.

congregational|ism, n. ప్రతి church కి దాని congregation కు శాసన, క్రమశిక్షణ, న్యాయవిచారణ విధుల స్వాతంత్ర్యమిచ్చు క్రైస్తవమత పరిపాలనవ్యవస్థ. ~IST n., ~IZE v.t.

congress, n. ఒకచోకూడుట, సమావేశము; (esp. ప్రత్యేకాధ్యయనపరులైన) ప్రతినిధుల ఔపచారిక గోష్ఠి సమావేశము, *Church C~,* Church of England యొక్క వార్షిక సమావేశము; *Social Science C~* etc.; (*C~*) U.S. జాతీయ శాసనసభ; దాని సమావేశము; *C~-man,* Congress సభ్యుడు.

congressional, a. Congress సంబంధమైన.

Congreve, a. & n. ~ (*match*), ఒరపిడికి మండు అగ్గిపుల్ల; ~ (*rocket*), పూర్వము యుద్ధములో వాడుచుండిన ఒక విధమైన (rocket).

congruence, -cy, n. (ఇరువురి మధ్య, రెంటి మధ్య) ఒప్పుదల, అమరిక, అనురూపత.

congruent, a. తగిన, అనుగుణమైన, ఒప్పిన; (Geom.) (ఒకదానిపై ఒకటి ఉంచినప్పుడు) హెచ్చుతక్కువలు లేక సరిపోయెడి (రేఖాచిత్రములు), సమతుల్యమైన, సమశేషమైనట్టి.

congruous, a. అనుగుణమైన, అనురూపమైన; ఉచితమైన, తగిన. congruITY n., ~LY[2] adv.

conic, a. & n. శంకువు ఆకారమున నున్న; శంకుసంబంధమైన, *~ section;* (n. pl.) శాంకవ సమతల పరిచ్ఛేదములను గూర్చిన శాస్త్రభాగము. ~AL a., ~alLY[2] adv., ~alNESS n.

conico-, in comb. శంకులక్షణములు గల, *~-cylindrical.*

conifer, n. శంక్వాకారపు కాయలు కాసెడి వృక్షము. coniFEROUS a.

coniform, a. శంకువు ఆకారము.

conine, coniine, n. ఒక క్షారము, (గన్నేరు వంటి) hemlock వృక్ష విషతత్త్వము, విషౌషధి.

conjectural, a. ఊహాసంబంధమైన, అనుమితమగు, కల్పితమగు. ~LY[2] adv.

conjecture[1], n. చాలినంత ఆధారము లేని అభిప్రాయము, ఊహాత్మక పాఠశోధనము; *a ~,* ఒక ఊహ, ఊహించిన పాఠము.

conjectur|e[2], v.t. & i. ఊహించు, (కల్పిత పాఠమును) ప్రతిపాదించు; (v.i.) ఊహచేయు. ~ABLE a., ~abLY[2] adv.

conjoin, v.t. & i. కలుపు, కలియు; కూర్చు.

conjoint, a. సంయుక్తమైన; సహ-. ~LY[2] adv.

conjugal, a. వివాహసంబంధమైన, *~rights,* భార్యాభర్తలకు సంబంధించిన అధికారములు; *~ affection,* దాంపత్య ప్రేమ. ~ITY n., ~LY[2] adv.

conjugate[1], v.t. & i. (Gram.) క్రియకు వివిధ కాలములలో, పురుషలలో, వచనములలో కర్తృకర్మార్థకములలో ఏర్పడు రూపము చెప్పు; (v.i.) లైంగికముగ కలియు, సంభోగించు; (Biol.) అతుకుకొను.

conjugate[2], a. & n. సంయుక్తమైన, మిథునీభూతమైన; (Gram.) ఏకధాతునిష్పన్నమైన; (Math.) పారస్పరిక సంబంధము గల, సంయుగ్మము, సంయుగ్మి; (Biol.) అతుకబడిన; (n.) ~ word or thing.

conjugation, n. కలుపుట, కలయిక; (Gram.) క్రియావిభక్తిప్రణాళిక, క్రియారూపనిష్పత్తి; (Biol.) రెండు లైంగికకణములు కలసి బీజోత్పత్తి యగుట, సంయోగము. ~AL a.

conjunct, a. & n. కలసియున్న; సంయుక్తమైన; సహ; (n.) ~ person or thing, సంశ్లిష్ట వ్యక్తి, లేదా వస్తువు. ~LY[2] adv.

conjunction, n. 1. కలయిక, అనుబంధము; *in ~,* కలసి. 2. (astrol., astron.). రెండు గ్రహములు అత్యంత సమీపముగా నున్నట్లు కనబడుట, గ్రహసంధి. 3. సంఘటనల; లేదా పరిస్థితుల కలయిక, సమ్మేళనము; కలసి యున్నవారి, లేదా వస్తువుల సంఖ్య. 4. (Gram.) సముచ్చయము. ~AL a., ~LY[2] adv.

conjunctiva, n. కన్నుగుడ్డును రెప్ప లోపలి భాగమును కలుపు మాంసపు పొర, నేత్రశ్లేష్మల. conjunctivITIS n.

conjunctive, a. & n. 1. కలిపెడి; *~tissue,* కలిపెడి ధాతువు. 2. (gram.). సముచ్చయ సంబంధమైన, అర్థనిర్మాణసంయోజకమైన, cf. DISJUNCTIVE; *~ mood,* మరొక క్రియతో సంబంధముగల క్రియాప్రయోగము, cf. SUBJUNCTIVE. 3. n. ~ word or mood, సముచ్చయము (పదము, వృత్తి). ~LY[2] adv.

conjuncture, n. సంఘటనల చేరిక, యోగము, తరుణము.

conjuration, n. అనురోధము, సంప్రార్థనము; మంత్రసమ్మోహకశక్తి.

conjure, v.t. & i. 1. అనపెట్టు, ప్రార్థించు. 2. (మానవాతీత శక్తులను) మంత్రప్రార్థనాదుల ద్వారా ఆవాహనము చేయు, ఆవిష్కృతము చేయు; (also ~ *up, down, out of* person, ఒకవ్యక్తి మీదికి శక్తిని ఆవాహనము చేయు, తొలగింపచేయు); గారడి చేయు, మాయచేయు; అద్భుతములు ప్రదర్శించు;

(*a name to* ~ *with*, చాలా పలుకుబడి గల పేరు); *~ *man, woman*, మంత్రకాడు, మంత్రకత్తె; ~ *up*, కనుకట్టుచేయు.

conjurer,-er, n. కనుకట్టు చేయువాడు, గారడివాడు; అసాధారణ మేధావి; *he is no* ~.

conk[1], n. (sl.). ముక్కు. ~Y[2] a. & n.

|| **conk**[2], v.i. (colloq.). (యంత్రములు మొ. వి) చెడిపోవు, భగ్నమగు.

|| **conkers,** n. pl. పూర్వము నత్తగుల్లలను ఇప్పుడు horse-chestnuts ను దారమునకు గ్రుచ్చి వానితో ఎదుటివాని దండను తెగగొట్టుటకు చిన్నపిల్లలు ఆడు ఆట. (మన లండోరివంటి ఆట).

connate, a. సహజాతమైన. ఆజన్మసిద్ధమైన; పుట్టుకతోపుట్టిన (గుణములు), జంటగాపుట్టిన; (Bot., Zool.) కవలగాపుట్టిన, సహోత్పన్నమైన (కాయ, ఆకు మొ. వి).

connatural, a. సహజమైన, సహజాతమైన; సమాన ప్రకృతిగల. ~LY[2] adv.

connect, v.t. & i. కలుపు, కూర్చు, సంధించు; సంగతముచేయు; అనుభవపూర్వకమగు సంబంధము కలిగియుండు; మానసిక సంబంధము కలిగియుండు; బంధుత్వము కలియు; (v.i.) join on (*with*). ~ER[1](2), ~OR nn., ~ABLE a.

connected, a. కృదర్థములలో, esp.: సుసంఘటితమైన. ~LY[2] adv., ~NESS n.; బంధుత్వముగల, *well* ~, (పెద్దవారితో బంధుత్వముగల).

connective, a. కలిపెడు, సంయోజకమగు; ~ *tissue* of the body, వివిధావయవములను కలిపెడు ధాతువు, సంధాన కణజాలము, నాడీ సంధాయకములు.

connexion, connection, n. కలుపుట; అనుబంధము; (*cut the* ~, తెగతెంపులుచేయు); సందర్భము; *in this* ~, ఈ సందర్భములో; అనుబంధముకూర్చు భాగము; *hot water* ~*s*, వేడినీటి అనుయోజనములు; కలిపెడి రైలు, ఓడ మొ. వి; *miss the* ~, కలిపెడి బండి తప్పిపోవు; సంబంధము, లైంగిక సంబంధము; *criminal* ~, వ్యభిచారము, రంకు; (abbr. *crim. con.*); బంధుత్వము; బంధువు; మతవర్గము; ~AL a.; ఖాతాదారుల సమూహము; *business with a good* ~; *in* ~ *with*, తో కలిసి (esp. ఇతరముతైన వాహనములనుండి ప్రయాణికులను ఎక్కించుకొను సందర్భములందు).

conning tower. See CON[2].

***conniption,** n. (sl.). (usu. ~ *fit*), కోపముతోగాని, hysteria వ్యాధితోగాని ఒడలు తెలియకపోవుట.

connivance, n. ఉపేక్ష, మౌనాంగీకారము, చూచియు చూడనట్లుండుట; లోపాయకారి సహాయము; *done with his* ~, ఆతని లోపాయకారి సహాయముతో చేసినది.

connive, v.i. కావలెనని ఉపేక్షించు, (వ్యతిరేకించవలసినచోట) అనుకూలముగా కనుగీటు.

connivent, a. (nat. hist.). క్రమేణ కలిసిపోయెడి, స్పర్శి, అగ్రస్పర్శి.

connoisseur, n. రసజ్ఞుడు, ఉత్తమాభిరుచి కలవాడు. కళాపారగుడు. ~SHIP n.

connot|e, v.t. (పదముల యెడ) ముఖ్యార్థములతోపాటు మరొక అర్థమును కూడ సూచించు; (కార్యమువట్ల) ఆక్షిప్తముచేయు, సూచించు; (Logic) వస్తుగుణములను కూడ సూచించు; (loosely) బోధించు, తెలియజేయు. connotATION n., ~atIVE a., ~ativeLY[2] adv.

connubial, a. వైవాహికమైన, దాంపత్యసంబంధియైన. ~ITY n., ~LY[2] adv.

conoid, a. & n. శంక్వాకారముగల; (n.) శంక్వాకార ఘనము, శంకుభము. conoid-AL a.

conquer, v.t. & i. గెలుచు, జయించు; వశపరచుకొను; *stoop to* ~, కార్యసిద్ధికి వక్రమార్గముత్రొక్కు; స్వాధీనముచేసికొను. ~ABLE a.

conqueror, n. విజేత, గెలిచినవాడు; *the C*~, = William I., (colloq.) *play the* ~, (పరిష్కారపు ఆట); || CONKERS ఆటలో గెలిచిన కాయ.

conquest, n. గెలుపు, విజయము; *the* (*Norman*) *C*~, William of Normandy చేత ఆంగ్లేయ సింహాసనాక్రమణము, 1066; ఆక్రమితభూభాగము; అభిమానము చూరగొనవచ్చిన (వ్యక్తి); *make a* ~ (*of*), (వ్యక్తియొక్క) అభిమానము చూరగొను.

***conquistador,** n. విజేత, esp. Mexico, Peru లను 16వ శతాబ్దిలో ఆక్రమించిన Spain విజేతలలో నొకడు. [Sp]

consanguine, a. = foll.

consanguineous, a. రక్తసంబంధముగల, సగోత్రమైన.

consanguinity, n. రక్తసంబంధము, జ్ఞాతిత్వము, ఏకగోత్రమున జన్మించుట.

conscience, n. ధర్మాధర్మ వివేకము, మనస్సాక్షి, అంతరాత్మ; *good* or *clear* ~, తాను చేసినది ధర్మమను నమ్మకము; *bad* or *guilty* ~, తాను దోషినని బాధపడు, పరితాపపడు; *in all* ~, *upon* one's ~, మనఃపూర్వకముగా, మనస్సాక్షిగా; *have the* ~ *to*, (చేయుటకు) మనసొప్పు; *for* ~ (or ~') *sake*, తన మనస్సు తృప్తికొరకు; ~ *clause* in act, బాధితుల మనస్సు తృప్తికై చెప్పెడు గౌరవవాక్యము; ~ *money*, దోష పరిహారార్థముగా గాని, చెల్లింపమరచిన పన్నుగాగాని, ఆత్మతృప్తికై పంపు పైకము. ~LESS a.

conscientious, a. న్యాయబుద్ధిగల, ధర్మపరాయణమైన, అంతర్వివేకముగల; ~ *objector*, అంతర్వాణి యిష్టపడుటలేదని అడ్డుచెప్పు వ్యక్తి, అంతర్వాణి ఒప్పుకొనుటలేదని చెప్పి సైనికోద్యోగమున కియ్యకొననివాడు. ~-LY[2] adv., ~NEES n.

conscious, a. ఎరుకగల, తెలిసిన; నిద్రిరబుద్ధిగల; (*with* ~ *superiority*, తన ఆధిక్యపు ఎరుకతో; *a hardly* ~ *movement*, అజ్ఞానముతోకూడిన ఉద్యమము); = SELF--CONSCIOUS, చిత్తరపోయిన,ఆత్మచైతన్యముతోకూడిన. ~LY[2] adv.

consciousness, n. ఎరుక, చైతన్యము, చైతన్యముగలిగియుండు స్థితి; ఒక వ్యక్తియొక్క భావముల స్పందనల సాకల్యము; *moral* ~, నైతిక చైతన్యము, ఉచితానుచితజ్ఞత.

conscribe, v.t. (now rare). నిర్బంధముగా సేనలో చేర్చుకొను.

conscript[1], v.t. = prec.

conscript[2], a. సేనలో నిర్బంధముగ చేర్చుకొనబడిన; ~ *fathers*, Roman Senators యొక్క సామూహికనామము.

conscript[3], n. నిర్బంధముగా సేనలో చేర్చుకొనబడినవాడు.

conscription, n. నిర్బంధముగా సైన్యములో చేర్చుకొనుట; లావణము, అనివార్య సైనికభర్తీ; ~ *of wealth*, యుద్ధావసరములకు సేనలో చేరనివారివద్దనుండి ఆస్తి వశపరచుకొనుట, లేదా పన్నులు విధించుట.

consecrate[1], a. పవిత్రీకరించిన, ప్రతిష్ఠించిన.

consecrat|e[2], v.t. ముడుపుగట్టు, పవిత్రమని మీదుగట్టు; (ఒక ఉద్దేశమునకై) అర్పించు;

పవిత్రీకరించు. ~OR n., ~ORY a.

consecration, n. పవిత్రీకరణము; పుణ్యాహవాచనము; భగవదర్పణము; ముడుపు.

consectary, n. నిగమనము, అనుగామి ఉపసిద్ధాంతము.

consecution, n. తార్కికాన్వయము; క్రమాన్వయము; ఘటనాక్రమము; (Gram.) పద (ప్రయోగ) క్రమము.

consecutive, a. అవ్యవహితముగా, అనుక్రమముగా, పరంపరగా, వరుసగానున్న; (Gram.) ఫలితమును తెలిపెడి, పర్యవసానమైన; ~ *clause,* క్రమానుగత ఉపవాక్యము; (Mus.) ~ *intervals,* క్రమవిరామములు. ~LY^2 adv., ~NESS n.

consenescence, n. జరాజీర్ణత, వార్ధక్యము వలన వచ్చు దౌర్బల్యము.

consensual, a. (physiol.). సానుకంపమైన; నాడీమండల ప్రవృత్తిచే కలిగిన.

consensus, n. సంప్రతిపత్తి, అంగీకారము, ఏకాభిప్రాయము; (Physiol.) ఒక పనిచేయుటలో వివిధాంగముల సామరస్యము.

consent[1], v.i. ఒప్పుకొను, సమ్మతించు.

consent[2], n. స్వేచ్ఛామోదము, ఒప్పుకోలు; అనుమతి: *age of* ~, (యుక్తవయస్సు, చట్టము ప్రకారము ఏ వయస్సులో స్త్రీ ఆమోదము చెరచుట క్రింద పరిగణింపబడదో ఆ వయస్సు); (prov.) *silence gives* ~, మౌనము సమ్మతి లక్షణము; *withone* ~, ఏకగ్రీవముగా.

consentaneous, a. అనుగుణమైన, తగిన; ఏకగ్రీవముగా, సమవర్తియైన. consentaneiTY, ~NESS, nn., ~LY^2 adv.

consentient, a. అంగీకరించెడు; సమవర్తియైన; ఒప్పుకొనెడు.

consequence, n. ఫలము, పర్యవసానము; *take the ~s,* చేసినదాని ఫలిత మనుభవించు; అనుమిత విషయము; *in* ~, ఫలితముగా, పర్యవసానముగా; ప్రాధాన్యము; *of (no)* ~, (అ)ప్రధానమైనది; (సంఘములో) పెద్దరికము, గౌరవస్థితి; *persons of* ~, ప్రముఖులు, పెద్దలు.

consequent[1], n. అనుగామి సంఘటన; షేదర్థక వాక్యములో పూర్వభాగముపై ఆధారపడు ఉత్తరభాగము; (Math.) నిష్పత్తిలోని రెండవ సంఖ్య, నాలుగు సంఖ్యలున్నచో రెండవది నాలుగవది, అనుపాత పరపదము.

consequent[2], a. ఫలితమైన, పర్యవసానరూపమైన; అనుగామి యైన; తర్కబద్ధమైన.

consequential, a. ఫలితముగ ఏర్పడెడి, అనుగామి యైన; ఆనుషంగికమైన; ~ *damages,* నష్టపరిహారములు; స్వోత్కర్ష గల, గర్వియైన. ~ITY n., ~LY^2 adv.

consequently, adv. & conj. కాబట్టి, కనుక; అందువలన.

||**conservancy,** n. ఓడరేవు నది మొ.ని పై యాజమాన్యము వహించు సంస్థ, న్యాయస్థానము, *Thames C~*; అధికారికముగ (అడవులు మొ.నిని) సంరక్షించుట.

conservation, n. సంరక్షణము, కాపాడుట; *~of energy,* శక్తి యొక్క మొత్తము పరిమితి స్థిరముగ ఉండునను సిద్ధాంతము, ఊర్జ సంరక్షణము; శక్తినిత్యత్వము.

conservative, a. & n. 1. సంరక్షకము (a. & n.); (*C~ party,* England లోని సంప్రదాయవాద రాజకీయపక్షము); పూర్వాచారపరాయణమైన; (of estimate) కనీసపు, మితమైన, తగుపాటి. 2. n. పూర్వాచారపరాయణుడు, (C~) Conservative Party సభ్యుడు. conservatISM n.

conservatoire, n. సంగీతము, వక్తృత్వము మొ.నిలో శిక్షణమొసగు విద్యాలయము, కళావిద్యాలయము. [F]

conservator, n. సంరక్షకుడు; (ప్రదర్శనశాల మొ.ని) పాలనాధికారి; || *~s of the peace,* England లో రాజు, Lord Chancellor అను న్యాయాధికారి, మొ.రు; || *~s of a river,* (see CONSERVANCY).

conservatory, n. వనస్పతి రక్షణ గృహము; = CONSERVATOIRE.

conserve[1], n. (usu. pl.). ఊరుగాయ, ఊరుబండ్లు.

conserve[2], v.t. భద్రపరచు, చెడిపోకుండ కాపాడు.

consider, v.t. & i. ఆలోచించు, యోచించు; అనుకొను; తలంచు, భావించు; *I ~ him (to be) a knave,* నా అభిప్రాయములో వాడొక దొంగ; ~ *yourself under arrest,* నీవు బంధితుడవని తెలిసికో.

considerab|le, a. ఆలోచింపదగిన; గణనీయమైన, ముఖ్యమైన; ఎక్కువ, చెప్పుకోతగిన. ~LY^2 adv.

considerate, a. ఇతరుల కష్టసుఖములు ఆలోచించెడు; (arch.) జాగరూకతతోకూడిన. ~LY^2 adv., ~NESS n.

consideration, n. యోచన, ఆలోచన, విచారణ; అవధారణము; *take into* ~, పరిగణించు, ఆలోచించు; *under* ~, ఆలోచనలో ఉన్న; *in ~ of,* ప్రతిఫలముగా, అందువలన; ఆలోచింపవలసిన విషయము, *that is a* ~; *on no* ~, ఎంతమాత్రము; ప్రతిఫలము, పారితోషికము, *for a* ~, బదులుగా; (Law) వాగ్దానము చేయబడిన వ్యక్తికి ప్రత్యామ్నాయముగా ఇచ్చిన వస్తువు, లేదా చేసిన పని; ఒరుల కష్టసుఖములను గమనించుట; ప్రాముఖ్యము (now rare).

considering, prep. దృష్ట్యా, *it is excusable ~ his age,* అతని వయస్సు దృష్ట్యా మన్నింపదగినది; (ellip.) *that is not so bad,* ~ (the circumstances), పరిస్థితుల దృష్ట్యా అది అంత చెడ్డదేమీకాదు.

consign, v.t. పాలుచేయు, ఒప్పగించు, పరముచేయు; రవాణాచేయు, పంపించు; **consignEE, consignORY** nn., (bank లో డబ్బు) జమకట్టు. ~ABLE a.

consignation, n. చట్టము ప్రకారము నియుక్తుడగు వ్యక్తికి ధనము చెల్లించుట; సరుకు రవాణాచేయుట; *to the ~ of,* చిరునామాకు, ఫలానావారికి.

consignment, n. ఒప్పగింత; పంపిన సరుకులు.

consili|ent, a. సంగతమైన. ~ENCE n.

consist, v.i. కలిగియుండు; ఇమిడియుండు; *virtue ~s in being uncomfortable,* సహనమే శీలము; సమన్వయము చేసికొను; (Bibl.) ఉండు.

consistence, -cy, n. సాంద్రత, చిక్కదనము; దృఢత్వము, ఘనత్వము (lit. & fig.); (esp. of persons) సంగతత్వము, ఏకరీతిగా ఉండుట.

consistent, a. సంగతమైన, అనుకూలమైన, అవిరుద్ధమైన; ఏకరీతిగా ఉన్న. ~LY^2 adv.

consistory, n. Pope, Cardinals తో కూడిన Senate సభ, *C~ Court,* bishop లు నిర్వహించు మత న్యాయస్థానము; Lutheran clerical board, presbyters court. consistoriAL a.

consociate[1], a. & n. సహవాసి(యైన), తోడైన (వ్యక్తి).

consociate[2], v.t. & i. సంబంధము కల్పించు, కల్పించుకొను. consociATION n.

consolation, n. ఊరడింత, ఉపశమనము, అనుసాంత్వనము; ఊరట కలిగించు పరిస్థితి; ~

race, prize, stakes, పోటీలో ఈషల్లోపముగా అపజయము పొందినవారి కిచ్చు బహుమతి.

consolator|y, a. ఓదార్చెడు, ఊరట కలిగించెడు. ~iLY² adv.

consol|e¹, v.t. ఓదార్చు, ఊరడించు. ~ABLE a.

console², n. (Archit.). గోడనుండి ముందుకు పొడుచుకొనివచ్చు ఒకవిధమైన bracket, కోడెకట్టె; organ వాద్యపు స్వరపటలము, మెట్లు, విరామకములు మొ.వి యుండు చట్రము; *~-table, -mirror,* అట్టి చట్రము ఆధారముగా ఏర్పరచిన బల్ల, అద్దము.

consolidat|e, v.t. & i. గట్టిపడు, గట్టిపడజేయు; సంఘటితపరచు; (భూభాగములు అప్పులు, సంస్థలు, నిబంధనలు, చట్టములు) ఏకీకరించు, ఒక్కటిగా సమీకరించు; || *~ed annuities, consols,* England లో 1751 లో ఏకీకృతమైన ప్రభుత్వ ఋణపత్రములు, *C~ed fund,* వేర్వేరు పన్నులవలన వచ్చు మొత్తము, సంఘటిత నిధి. **consolidATION,** ~OR, nn., ~ORY a.

|| **consols,** n. pl. See prec.

consomme, n. ఒక విధమైన మాంసపు చారు, పోర్సా. [F]

consonance, n. శబ్దములందు అవే ధ్వనులు మరల మరల వచ్చుట, అనుప్రాసము; రెండు స్వరముల మేళనము, (Mus.) స్వరానుగుణ్యము; (fig.) సామరస్యము, పొందిక.

consonant¹, a. అనుకూలమైన, అనుగుణమైన, ఏకరీతిగా నున్న, సామరస్యముగల; ధ్వని సామ్యముగల; (Mus.) స్వరమేళనముగల. ~LY² adv.

consonant², n. హల్లు, వ్యంజనము; అక్షర నిర్మాణమున అచ్చుతో కలియు ధ్వని. **consonantAL** a.

consort, n. **1.** పతి, లేదా పత్ని; *queen ~,* రాజమహిషి, రాజు భార్య; *king, prince,* ~, రాజ్ఞి భర్త. **2.** తోటి ఓడ, మరొక నౌకతో కలిసి ప్రయాణించు నౌక.

consort², v.t. & i. ఒక వర్గములోచేర్చు; లేదా ఒకచోకూర్చు, సహవాసముచేయు, ఒప్పుకొను, సమ్మతించు; శ్రుతికలియు.

consortium, n. అందరకు సంబంధించిన కార్యము సిద్ధింపజేసికొనుటకై వివిధ రాజ్యముల, సంస్థల తాత్కాలిక సహకారము, సహాయక సంఘము.

conspectus, n. స్థూలాభిప్రాయము, దిగ్దర్శనము; వివరణపట్టిక, సంక్షిప్తవివరణ; సారాంశము, విషయ సంక్షేపము.

conspicuous, a. స్ఫుటముగా కనబడెడు, కొట్టవచ్చినట్లు కనబడెడు; బహిరంగమైన, పదిమంది కంటబడెడు, గణింపదగిన, గుర్తింపదగిన; *~ by its absence, for his loyalty.* conspicuITY, (now rare), ~NESS, nn., ~LY² adv.

conspiracy, n. కుట్ర, దురాలోచనము; అక్రమాచరణమునకు చేతులు కలుపుట; విద్రోహము, షడ్యంత్రము.

conspirat|or, n. విద్రోహి, కుట్రలో చేరినవాడు. ~rESS¹ n.

conspire, v.i. & t. రాజద్రోహము, విప్లవము, హత్య మొ. వి చేయుటకు కుట్రలో చేరు, కుట్రచేయు, ఏకమగు, చేతులు కలుపు; దురాలోచనముచేయు, పన్ను; *~ his ruin,* ఒకనిని నాశముచేయుటకు కుట్రపన్ను; *~ an attack,* దాడిచేయుటకు కుట్రపన్ను.

conspue, v.t. (rare). తీవ్రముగ అసహ్యపడు, రోతను వ్యక్తపరచు, వ్యక్తినిగాని, విధానమునుగాని తొలగించుటకు, లేదా రద్దుచేయుటకు ఆందోళనచేయు.

constable, n. (Also *police ~*), police జవాను, రక్షకభటుడు; || *Chief C~,* దేశవిభాగపు police దళనాయకుడు; *special ~,* కొన్ని విశేష సందర్భములలో పోలీసు జవానుగ పనిచేయుటకు ప్రమాణపూర్వకముగా నియుక్తుడైనవాడు; *outrun the ~,* అప్పులపాలగు; *C~ of France,* ప్రాచీన France దేశపు రాజపరివార ముఖ్యాధికారి, రాజు ఊరలేనప్పుడు సేనాధిపతి; *C~ of England, Lord High C~,* England దేశపు రాజకుటుంబములోని అట్టి అధికారి.

constabulary, a. & n. పోలీసుదళము, రక్షకభట వర్గము.

constancy, n. దృఢత్వము, మన్నిక; స్థిర విశ్వాసము, నిలుకడ, స్థాయిత్వము.

constant, a. & n. **1.** దృఢమైన, స్థిరమైన; నమ్మకొనియుండెడి; మార్పులేని; ఎడతెగని; *~ attention,* ఎడతెగని శ్రద్ధ; *~ chatter,* తెగని వాగుడు. **2.** n. (Math.) స్థిరరాశి; (Phys.) స్థిరాంకము, స్థిరము; *~ of friction,* ఘర్షణ స్థిరాంకము.

Constantia, n. Cape Town సమీపములో Constantia అను ప్రదేశమున తయారగు సారాయము.

constantly, adv. ఎల్లప్పుడు; తరుచుగా, మాటిమాటికి.

constellate, v.t. & i. నక్షత్రరాశిగ నేర్పడు

constellation, n. నక్షత్రరాశి, తారాగణము (అశ్విన్యాదివలె) (also fig.).

consternate, v.t. (usu. pass.) బెదరుగొలుపు, తల్లడపాటు కలిగించు.

constipate, v.t. మలబద్ధకముచేయు.

constipation, n. మలబద్ధకము.

constituency, n. నియోజక వర్గము; నిర్వాచనక్షేత్రము; చందాదారులు కొనుగోలుదారులు మొ.వి మండలి.

constituent, a. & n. **1.** అవయవమైన; నియమించునట్టి; ఎన్నుకొనునట్టి; రాజ్యాంగ విధానమును నిర్ణయించెడి; *~ assembly,* సంవిధానసభ; *~ power,* సంవిధానశక్తి. **2.** n. తనప్రతినిధిని నియమించు వ్యక్తి; లోభాగము; నియోజక వర్గములోని సభ్యుడు; సంబంధి.

constitute, v.t. నియమించు, as *c~ him president,* అధ్యక్షునిగా నియమించు; (*~ oneself a judge,* తన్నుతానే న్యాయాధికారిగా నియమించు); స్థాపించు, ప్రతిష్ఠాపించు; చట్టపూర్వకముగా ఏర్పరచు; (శారీరక, లేదా మానసిక రచనకు) రూపకల్పన చేయు, అవయవమగు, ఏర్పరచు, సంఘటితమగు, సంఘటితపరచు.

constitution, n. సంఘటితపరచుట; శరీర తత్త్వము, మనోలక్షణము; రాజ్యాంగము, సంవిధానము; రాజ్యవ్యవస్థ; *written ~,* లిఖిత సంవిధానము; (hist.) శాసనము, decree, ordinance (*C~s of Clarendon* 1164).

constitutional, a. & n. **1.** శారీరక, లేదా మానసిక తత్త్వమునకు సంబంధించిన; ప్రధానమైన; రాజ్యాంగవిహితమైన; *~ sovereign,* రాజ్యాంగ విహితముగా పాలించు రాజు; *~ government,* రాజ్యాంగవిహిత ప్రభుత్వము; ~ITY n.; రాజ్యాంగ చట్టబద్ధము. **2.** n. ~ walk, ఆరోగ్యముకొరకైన వాహ్యాళి. ~LY² adv.

constitutionalism, n. చట్టబద్ధమగు ప్రభుత్వము; రాజ్యాంగవాదము, సంవిధానవాదము.

constitutionalist, n. రాజ్యాంగశాస్త్రము గూర్చి వ్రాయువాడు; సంవిధానవాది.

constitutionalize, -ise, v.t. & i. రాజ్యాంగానుగుణముగా చేయు: ప్రజాశికా బద్ధము చేయు; (intr.) ఆరోగ్యముకొరకు వాహ్యాళి పోవు.

constitutive, a. నిర్మాణాత్మకమైన, రూపము సంతరించుకొనెడు; ఆవశ్యకమైన; అంశీభూతమైన. ~LY² adv.

constitutor, n. నిర్మాత, రచయిత.

constrain, v t. నిర్బంధముచేయు, బలవంతము చేయు, విధించు; (lit. & fig.) బంధించు; (p.p.) తెచ్చిపెట్టుకొన్న, ఇరకాటములో పడిన; as *~ed voice, manner.* ~edLY² adv.

constraint, n. నిర్బంధము, బలవంతము, కట్టాయము (*under ~*, నిర్బంధముగా); నిరోధము, చెర; సహజ భావముల నిరోధము, నిర్బంధ విధానము.

constrict, v.t. సంకుచితము చేయు, అదుము, నొక్కు; సంకుచితమగునట్లు చేయు. constrictION n., constrictIVE a.

constrictor, n. అదిమియుంచు కండరము; సంపీడక పేశి; సంపీడకము, సంపీడని (శస్త్రచికిత్స కుపయోగపడు సాధనము); BOA-~, కొండచిలువ.

constrin|ge, v.t. అదుము; ముడుచుకొనునట్లు చేయు. ~gENCY n., ~gENT a.

construct, v.t. కట్టు, నిర్మించు, రచించు, ఏర్పరచు; (also fig.); (Gram.) వాక్యము కూర్చు; గీయు; చిత్రించు, as *~a triangle*, త్రికోణమును గీయు.

construction, n. కట్టుట, నిర్మాణము; నిర్మిత వస్తువు, కట్టడము; వాక్యనిర్మాణము; వివరణ, వ్యాఖ్య, అర్థనిర్ణయము; శీలనిరూపణము, as *put a good, bad, ~ upon his refusal,* నిరాకరణములో మంచిచెడుగుల అంతరార్థము వివరించు; *~ train,* నిర్మాణార్థము సామానులు తీసికొనిపోవు రైలు. ~ISM n.

constructional, a. నిర్మాణసంబంధమైన; సంరచనాత్మకమైన; మౌలికమైన కట్టడమునకు సంబంధించిన.

constructive, a. నిర్మాణసంబంధమైన, నిర్మాణాత్మకమైన, *~ criticism*, నిర్మాణాత్మక విమర్శ; కట్టడపు చట్రమునకు సంబంధించిన; పరోక్షమైన, వ్యంగ్యము చేయబడిన, వాస్తవికమైన, as *a ~ denial, permission, blasphemy, treason.* ~LY²adv.

constructor, n. నిర్మాత; esp. నౌకానిర్మాణ పర్యవేక్షకుడు. ~SHIP n.

construe, v.t. & i, & n. **1.** పదములను ఇతర పదములతో కలుపు, అకాంక్ష చేయు, as *'rely' is ~d with 'on'*; (వాక్యమును) విశ్లేషించు; కేవల శబ్దానువాదము చేయు; వ్యాకరణ విశ్లేషణకులొంగు, as *this passage does not ~,* ఈ భాగము అన్వయమునకు లొంగదు; వివరించు, అన్వయించు, వ్యాఖ్యానించు. **2.** n. మాటకుమాటగా అనువదింపనగు రచనాభాగము.

consubstantial, a. ఒకే పదార్థముతో కూడిన, ఏకాధికృతమైన; esp. క్రైస్తవుల ఈశ్వరతత్త్వ భావత్రిత్వము. ~ITY n.

consubstantiate, v.t. & i. ఒకే ద్రవ్యముగ చేయు; ఒకే ద్రవ్యమగు.

consubstantiation, n. Eucharist విందులోని రొట్టె, ద్రాక్షాసవములలో ఏసుక్రీస్తు దేహము, రక్తము యథార్థముగా ఉండునను వాదము (cf. TRANSUBSTANTIATION).

consuetude, n. ఆచారము, సంప్రదాయము; సాంఘిక వ్యవహారము.

consuetudinary, a. & n. సాంప్రదాయికమైన, as *~ law*,ఆచార ధర్మము; (n.) ఆచారముల వివరణగల గ్రంథము, (esp. of monastic house, cathedral, etc.).

consul, n. Roman Republic లో సర్వోత్కృష్టాధికారమును నెరపు ఇద్దరు వార్షిక న్యాయమూర్తుల పదవి; French Republic (1799-1804) లోని ముగ్గురు ప్రధాన న్యాయమూర్తుల పదవి; (*First C~*, నెపోలియన్); పరదేశములందున్న జనమును సంరక్షించుట కున్న దూత; వాణిజ్య దూత. ~SHIP n.

consular, a. & n. consul సంబంధమైన; (Roman) of ~ rank.

consulate, n. పరరాజ్య దౌత్యకార్యాలయము, ఆ కార్యాలయపు ఉద్యోగిబృందము; France లో consul ల పరిపాలన (కాలము); (Roman) consul పదవి.

consult, v.t. & i. (వ్యక్తిని, పుస్తకమును) సంప్రతించు; పరామర్శ చేయు; (పుస్తకము నుండి, వ్యక్తినుండి) సమాచారము, సలహా గ్రహించు; *~one's pillow*, రాత్రియంతయు ఆలోచించు; (ఇతరుల భావాదులను) దృష్టిలోనికి తీసికొను; *~ing physician*, ప్రత్యేక సందర్భములందు సలహా యిచ్చు వైద్యుడు. consultABLE, consultATIVE, aa., consultEE n.

consultant, n. సంప్రతించువాడు, పరామర్శదాత; సలహా ఇచ్చు వైద్యుడు.

consultation, n. సంప్రతించుట, సావధాన పరామర్శ; సమాలోచనము; గోష్ఠి.

consum|e, v.t. & i. హరించు; కాజేయు; ఉపయోగించు; తినివేయు; త్రాగివేయు; వెచ్చించు; (p.p.) క్షీణింపజేయుట; (v.i.) హరించిపోవు; క్షీణించు. ~ABLE a. & n. (usu. pl.), వినియోగార్థమగు (వస్తువులు, ఉపభోజ్యములు);(*~able ledger*, ఉపభోజ్య వస్తువుల ఖాతాబహి).

consumedly, adv. అతిగా, అమితముగా.

consumer, n. క్రయార్థములలో, esp. (Pol. Econ.) అనుభోక్త, ఉపభోక్త, వినియోగదారుడు; *~(s') goods*, ఉపభోగ్యవస్తువులు; *~ resistance*, =SALES *resistance*, అమ్మకములు పడిపోవుట, వినియోగదారుల ప్రతిఘటన.

consummate¹, a. సమగ్రమైన, పూర్ణమైన, కౌశలముతో కూడిన, దక్షతగల, as *~general, skill, ass.* ~LY² adv.

consummat|e², v.t. సిద్ధింపజేయు, పూర్తి చేయు; దాంపత్యసిద్ధి యగు. ~IVE a., ~OR n.

consummation, n. శోభనము, దాంపత్యసిద్ధి; లక్ష్యప్రాప్తి, లక్ష్యము; పరిపూర్ణత; బాగా తయారైన వస్తువు.

consumption, n. ఉపయోగించుట; క్షయము; నాశము; హరించిన మొత్తము; esp. *pulmonary ~*, క్షయవ్యాధి, రాజయక్ష్మ.

consumptive, a. & n. హరించెడు, కృశించెడు, క్షయరోగసంబంధమైన. ~LY² adv., ~NESS n.; (n.) *~ patient*, క్షయరోగి.

contabesc|ence, n. (bot.). కోశమునుండి పుప్పొడి వెలుపలికి రాకయే హరించిపోవుట, పరాగక్షయము. ~ENT a.

contact, n., & v.t. **1.** స్పర్శ, తాకుట, సంపర్కము, *be in ~ with*, సంబంధము కలిగియుండుట; (fig.) *come into ~ with*, కలిసికొను, పరిచయమగు; *make ~*, విద్యుత్ప్రసారము కలుగజేయు; *break ~*, విద్యుత్ప్రసారము విచ్ఛేదము చేయు; (Math.) స్పర్శబిందువు; (Med.) అంటురోగి సంపర్కము వలన ఆ వ్యాధిని వ్యాపింపజేయువాడు, అంటురోగముల వాహకుడు, వ్యాపకుడు; *~ lenses*, కనుగుడ్ల నంటుకొనియుండు కంటి యద్దములు; *~ man*, మధ్యవర్తి,

ప్రభుత్వ శాఖకును ప్రజలకును మధ్యనుండు వ్యక్తి. **2.** v.t. కలిసికొను.

contadino, n. Italy దేశపు రైతు. [It.]

contagion, n. రోగసంక్రమణము;అంటువ్యాధి; అవినీతి; అంటువ్యాధి వంటి ప్రభావము (fig.).

contagionist, n. Plague, cholera మొ. వి అంటువ్యాధులని తలచువాడు.

contagious, a. సాంక్రామిక, సోకెడి, వ్యాపించెడి; సంసర్గముచే వ్యాధిని వ్యాపింపజేసెడి. ~LY[2] adv., ~NESS n.

contain, v.t. కలిగియుండు, ఇమిడియుండు, ఇముడ్చుకొనియుండు, చేర్చు; సమానమగు, as *a pound* ~*s* 16 *ounces*, 16 ఔన్సులుఒక పౌండుకు సమానము; (Geom.) ఆవరించు, (సంఖ్యలు) నిశ్శేషముగా భాగింపబడు; అణచు, as *could not* ~ *himself for joy*, అతడు సంతోషము పట్టలేకపోయెను, ~*your anger*, కోపమును అణచుకొమ్ము; (Mil.) శత్రుసేనను యుద్ధక్షేత్రమునకు పోనీక ఆపు. ~ABLE a., ~ER[1], n., ప్రత్యేక వస్తువుల నుంచుట కుద్దేశించిన పాత్ర, పెట్టె; ~MENT n., (esp.) పరిశోధన నీతి, ఎట్లును సంధి జరుగునను ఆశ యున్నను అవసరమైనచో శత్రువు నెదుర్కొనుటకై సైన్యమును వృద్ధి చేసికొనుట.

contaminate, v.t. కలుషితము చేయు, మలినపరచు, అంటుచేయు, మైలపరచు. **contamin**ATION n.

‖ **contango**, n. (pl. *-os*). ఋణపత్రములనుగాని వస్తువులనుగాని కొన్నవాడు తనపేర మార్చుకొనుటకు గడువు కోరినచో విక్రేతకు చెల్లింపనగు శాతము. (cf. BACKWARDATION); ~ (also *continuation*) *- day*, పరిష్కారదినమున (settling-day) కు ముందురోజు.

conte, n. చిన్నకథ (సాహిత్య ప్రక్రియగా). [F]

contemn, v.t. (literary). తృణీకరించు, అమర్యాదతో చూచు. ~ER[1] n.

contempl‖**ate**, v.t. & i. చూచు, తేరిపార చూచు; ఆలోచించు; ఆశించు, నిరీక్షించు; అనుకొను, ఉద్దేశించు; (v.i.) ధ్యానించు, మననముచేయు. ~ATION n. (*in* ~*ation*, ఆలోచన చేసినది), ~atOR n.

contemplative, a. ధ్యానసహితమైన, ధ్యానసంబంధమైన, ఆలోచనాశీలమైన; (of life in middle ages) మతచింతనతోకూడిన, opp. to *active*. ~LY[2] adv., ~NESS n.

contemporaneous, a. సమకాలిక; ఏకకాలిక. **contemporanei**TY, ~NESS, nn., ~LY[2] adv.

contemporary, a. & n. సమకాలిక (వ్యక్తి), సమకాలీనుడు; సమవయస్సుగల (వ్యక్తి); సమకాలమున ప్రకటితమయ్యెడు (వార్తాపత్రిక).

contemporize, -ise, v.t. సమకాలికముగా చేయు, కాలమునకు సరిపోవునట్లుచేయు.

contempt, n. తృణీకారము, తిరస్కారము, అలక్ష్యము; అలక్ష్యస్థితి; *have, hold, in* ~, అవమానపరచు, అవమానముతో చూచు; *bring, fall, into* ~; (Law) సార్వభౌమ న్యాయబద్ధాజ్ఞలనుగాని, శాసనసభల అధికారమునుగాని ఉల్లంఘించుట; ~ *of court*, న్యాయస్థానములవట్ల ధిక్కారము, అవిధేయత.

contemptible, a. తుచ్ఛమైన, హేయమైన; *old C*~*s*, Sir J. French అనువాని సైనికదళము 1914 (కైజరు ఉవాచ). **contempti**BILITY, ~NESS, nn., **contemptib**LY[2] adv.

contemptuous, a. అవజ్ఞాసూచకమైన, తిరస్కారయుతమైన; గర్వముతో కూడిన. ~LY[2] adv., ~NESS n.

contend, v.i. & t. పోరాడు, తలపడు; (చిత్తవృత్తులు మొ.నిలో) పెనగులాడు; పోటీపడు, స్పర్ధించు; ~*ing passions*, స్పర్ధించు ఉద్రేకములు; వాదించు; (v.t.) ప్రతిపాదించు.

content[1], n. **1.** (pl.) ~*s of*, ప్రాత గ్రంథము మొ.నిలో నుండు వస్తువులు, విషయములు; (*table of*) ~*s*, విషయసూచిక. **2.** (పాత్ర) పరిమాణము, ఘనపరిమాణము. **3.** (sing. only) భావములోని ఘటకాంశము; (కళజ్ఞానము మొ.నిలో) వస్తువు తత్త్వము, opp. *form*, (రూపమునకు భిన్నము);పాలు, భాగము (the *ester* ~ of an oil, the *sugar* ~ per acre of beet).

content[2], n. సంతుష్టి, సంతృప్తి, తనివి, esp. *to* one's *heart's* ~, తనివిదీర, మనసార, మనస్సంతుష్టిగా.

content[3], a. & n. పరితృప్తమైన, సంతుష్టమైన; సమ్మతించిన; *well* ~, పూర్తిగా సంతృప్తి పొందిన; ‖ (House of Lords ~), *not* ~, (= *ay, no*, in house of commons); ‖ (n. pl.) వోటుద్వారా సమ్మతి తెలుపు సభ్యులు.

content[4], v.t. తృప్తిపరచు; ~ one*self*, తృప్తిపడు. ~edLY[2] adv., ~edNESS, ~MENT, nn.

contention, n. పోరు, జగడము, వ్యాజ్యము, వివాదము; అనుకరణము, పోటీ; వాదము.

contentious, a. తగవులమారియైన, కలహప్రియమైన, వివాదాస్పదమైన. ~LY[2] adv., ~NESS n.

conterminal, a. సమానమైన పొలిమేరగల, ఒకే సరిహద్దుగల.

conterminous, a. ఒకే సరిహద్దుగల; (రెండు వస్తువులు) కొసలవద్ద కలిసియున్న; (దేశకాల అర్థాదులందు) సహవ్యాపకమైన. ~LY[2] adv.

contest[1], n. చర్చ, వివాదము; జగడము; (స్నేహపూర్వకమైన) పోటీ, స్పర్ధ.

contest[2], v.t. & i. వాదించు, చర్చించు; బల్లగుద్ది వాదించు; గట్టి ప్రయత్నముచేయు; సాయుధముగా పోరాడు, యుద్ధముచేయు; ఎన్నికలలో పోటీచేయు. **contest**ABLE a.

contestent, n. పోటీపడువాడు, అభ్యర్థి, ప్రత్యర్థి.

contestation, n. వివాదము లేవదీయుట; వాదవిషయము; *in* ~, వివాదములో.

context, n. ప్రకరణము, సందర్భము, పూర్వాపర సందర్భము; *in this* ~, ఈ సందర్భమున. **contextu**AL a., **contextual**LY[2] adv.

contexture, n. నేత, నేతతీరు; నిర్మాణము, రచన; వస్త్రము; రచనాశైలి.

contiguity, n. సంబంధము; ఆసన్నత; సామీప్యము, చేరిక, సన్నికర్ష, అవ్యవహితపూర్వవృత్తి; (Psych.) భావములు మొ.ని అనుబంధము, సంబంధము.

contiguous, a. తాకుచున్న, ఆనుకొనియున్న; వరుస క్రమములోనున్న; ఇరుగుపొరుగుననున్న. ~LY[2] adv.

continent[1], a. మితమైన, సంయమముగల; పరిశుద్ధమైన, శీలవంతమైన. **contin**ENCE n., ~LY[2] adv.

continent[2], n. కలిసియున్న విశాల భూభాగము, ప్రధాన భూభాగము; ‖ *the C*~, Europe ఖండములోని (ద్వీపేతర) ప్రధాన భూభాగము; Asia, Africa మొ. నిలో నొకఖండము.

continental, a. & n. **1.** ఖండమునకు సంబంధించిన; ~ *drift*, (Geol.) ఖండచలనము;

ఖండస్వభావముగల. ~ISM, ~IST nn., ~IZE v.t., ~LY² adv. 2. n. Europe ఖండ ముఖ్య భూభాగములోని వ్యక్తి; *(sl.) జారీచేసిన పిదప వెల తగ్గిన currency నోటు (*I dont care a* ~).

contingency, n. అనిశ్చితత్వము; యాదృచ్ఛిక ఘటన, భవితవ్యము, ఆగంతుకము; అనిశ్చిత సంఘటనపై ఆధారపడు విషయము; మరొక సంఘటనపై ఆధారపడు అంశము; అనుకొనని వ్యయము, ఆగంతుకవ్యయము.

contingent, a. & n. 1. అనిశ్చితమైన, యాదృచ్ఛికమైన; ఆపాతితమైన; సమాశ్రితమైన; ప్రస్తుత పరిస్థితులందు మాత్రమే వాస్తవమైన; అనావశ్యకమైన; సోపాధికమైన. 2. n. సైనికదళము. ~LY² adv.

continual, a. నిరంతరమైన, ఎడతెగని; తరచు సంభవించెడి. ~LY² adv.

continuance, n. సాగుదల, వ్యవధి; *of long* ~, దీర్ఘకాలముండెడు; ఉనికి.

continuant, a. & n. ఆపకుండ ఎక్కువకాల ముచ్చరింప వీలైన (హల్లు), ఊష్మము; (as *f, v, s, r*; opp. of stop or check).

continuation, n. కొనసాగింపు; ‖ (Stock Exch.) ఒక లెక్కను తరువాతి ~*-day* (CONTANGO) వరకు పొడిగించుట, అవధివర్ధనము; కొనసాగించుట కుపకరించునది, తరువాయి, మిగులు, ఉపభాగములు; మోకాళ్ళ దిగువను కట్టెడు పట్టీ; ~ *school,* అనువర్తి పాఠశాల, ప్రాథమిక పాఠశాల మొ. వి విడిచిన తరువాత చదువు అభివృద్ధిపరచుకొనుటకు వీలైన వేళలలో పనిచేయు పాఠశాల.

continuative, a. అవిచ్ఛిన్నమైన, ఎడతెగని, కొనసాగించెడి.

continuator, a. ఒకరు అసంపూర్ణముగా విడిచిన గ్రంథరచనమును కొనసాగించువాడు.

continu|e, v.t. & i. కొనసాగించు, (ఒక వ్యక్తిని పదవిలో) నిలిపియుంచు; కొదువ అందుకొను, తరువాయి ఎత్తికొను; (Law) వాయిదావేయు; ఉన్నస్థితిలోనే యుండు; నిలుచు; *if you* ~ *obstinate,* నీవింకను పట్టుదలగానే యున్నచో; విరమింపకుండు, విడవకుండు. ~ABLE a.

continuity, n. ఎడతెగకుండుట, అవిచ్ఛిన్నత, అవ్యాహతత్వము; (Cinemat.) చలనచిత్ర కథ; *Law of* ~, ప్రకృతి పరిణామము అవిచ్ఛిన్నమైనదను సిద్ధాంతము.

continuous, a. (జడపదార్థముల విషయమున) అవిచ్ఛిన్నమైన, ఎడతెగని, అఖండమైన; (కాలవిషయమున) నిరంతరమైన, నిర్విరామమైన; ~ *brake* of train, రైలుబండియందు ఒక స్థలమునుండియే వేర్వేరు పెట్టెలను ఆపవీలగు brake ల పరంపర; (Archit.) ~ *style,* రాతివలకలతో కిటికీలు నిర్మించు ఒక పద్ధతి; ~ *voyage,* మధ్యమధ్య ఆటంకము లేర్పడినను యాత్రోద్దేశమునుబట్టి ఒకటిగా గణింపదగు నౌకాయాత్ర. ~LY² adv., ~NESS n.

continuum, n. (philos.) అఖండద్రవ్యము, (సంఘటనలు, వేదనలు మొ. ని) అఖండత్వము, (SPACE-*time* ~, ఆకాశ-కాల-అనంతత్వము).

cont-line, n. పేనిన త్రాటి పురులమధ్యనుండు పల్లము; ప్రక్క ప్రక్కల నుంచబడిన పీపాల మధ్యప్రదేశము.

contorniate, a. & n. అంచులను తాకెడి వలయాకారపు నరద లేదా ఇంచెగల (పతకము).

contort, v.t. మెలిత్రిప్పు, వికారముగాచేయు.

contortion, n. మెలితిరుగుట; మెలితిరిగిన స్థితి; దేహము, ముఖము మొ. వి కొంకరపోవుట.

contortionist, n. చిత్రలేఖనములో వక్రతలు ప్రదర్శించువాడు; తన దేహమును చిత్రముగా మెలిత్రిప్పగల వ్యాయామ క్రీడాకారుడు.

contour, n., & v.t. పరిధిరేఖ; చిత్రమునందు వివిధ వర్ణభాగములను వేరుచేయు రేఖ; రేఖాసౌందర్యము; తీరరేఖ, పర్వతరేఖ; ~ *line,* భూమిపై మిట్టపల్లములను చూపు రేఖ, నిమ్నోన్నతరేఖలు; (v.t.) అట్టి నిమ్నోన్నత రేఖలను గుర్తించు, కొండ ఆవరణరేఖచుట్టును రోడ్డువేయు.

contra, prep. & n. *Pro* & ~ (usu. *con*). అనుకూలముగా & వ్యతిరేకముగా; ముందు వెనుకలు, సాధక బాధకములు; *pros & cons,* అనుకూల ప్రతికూల వాదములు; (Book-keeping) ఖర్చు పుస్తకములో ఎదుటి పుట, అనగా జమ ఖర్చు వ్రాయు పుట.

contra- pref. f. L adv. & prep. ప్రతి, విరుద్ధ. In many E wds f. or after L or It. In names of mus. instruments & organ-stops, denoting a pitch of an octave below.

contraband, n. & a. 1. నిషిద్ధ వ్యాపారము, తస్కర వ్యాపారము, దొంగరవాణా; దొంగ సరుకులు; ~ *of war,* యుద్ధములో ఇరుపక్షముల వారికిని తటస్థులు సరఫరా చేయగూడని నిషిద్ధ వస్తువులు; *absolute* ~, ఎట్టి సందర్భములోను సరఫరా చేయగూడనివి, ఆయుధములు మొ.వి;*conditional* ~, కొన్ని సందర్భములలో సరఫరా చేయదగినవి, దూది మొ. వి. 2. adj. ఎగుమతి దిగుమతులు నిషేధింపబడిన (సరుకులు); (~ *goods*), అట్టి సరుకులతో సంబంధముగల (వ్యాపారము, వ్యాపారి); (~ *trade(r)*).

contrabandist, n. నిషిద్ధ వస్తువ్యాపారి, దొంగవ్యాపారము చేయువాడు, smuggler.

contrabass, n. = DOUBLE¹-*bass,* ఫిడేలు వంటి పెద్ద సంగీతవాద్యము.

contraceptive, a. & n. గర్భనిరోధక(ము).

contraception, n.

contract¹, n. ఒడంబడిక, కరారు, ఒప్పందము ఇరుపక్షములమధ్య, లేదా రాజ్యములమధ్య ఒప్పందము; నిర్ణీత మూల్యమునకు సరకులు supply చేయుటకుగాని, లేదా పనిచేయుటకుగాని చేసికొన్న వ్యాపారపు ఒడంబడిక; చట్టరీత్యా ప్రవర్తింపజేయనగు ఒప్పందము (NUDE ~); ఒక పనిచేయుటకుగాని చేయకుండుటకుగాని చేసికొనిన కరారు; పెండ్లి నిశ్చయము, తాంబూలములు పుచ్చుకొనుట; ఆ స్థితి మార్పిడి; (Bridge) ఇన్నిపట్లు చేయుదునను వాగ్దానము; ~ *bridge,* ఒడ్డిన పట్లను గెలిచినచోమాత్రమే ఆటలోనికి పరిగణనకు వచ్చు ఒక విధమైన auction bridge.

contract², v.t. & i. ఒప్పందము చేసికొను; ~ one*self out of,* ~ *out of,* ~ *out,* చట్టము ప్రకారము ఒప్పందపు షరతులనుండి విముక్తుడగు; ~ *marriage,* పెండ్లియాడుటకు సిద్ధపడు; స్నేహముచేయు; అలవాటు చేసికొను; అప్పుచేయు; (కనుబొమలు) ముడుచుకొను, (బొమ) ముడివెట్టు; (కండరములను) సంకోచింపజేయు, ముడుచుకొను; contractIBILITY n., contractIBLE a., పరిమితముచేయు, నిరోధించు; (lit. & fig.); (Gram.) (వర్ణలోపాదులచే) పదమును సంక్షిప్తముచేయు; కుంగు, చిన్నదగు; (p.p.) సంకుచిత, నీచ(భావములు మొ. వి).

contractile, a. సంకోచము పొందెడి, సంకోచము కలిగింపగల, as ~ *muscles, metal, force.* contractilITY n.

contraction, n. ముడుచుకొనుట, చిన్నదగుట; పరిమితి, నిరోధము; వర్ణసంశ్లేష లోపాదుల చేత పదమును సంక్షేపింపజేయుట; సంక్షిప్త

పడము; (అప్పు)చేయుట, (రోగము) తెచ్చుకొనుట, (అలవాటు) చేసికొనుట.

contractive, a. సంకోచింపజేసెడి.

contractor, n. ఒప్పందము చేసికొన్నవాడు, గుత్తాదారు, ఇజారాదారు; ముడుచుకొను కండరము.

contractual, a. ఒప్పందమునకు సంబంధించిన; ఒప్పందమువంటి.

contradict, v.t. పూర్వపక్షము చేయు, ఖండించు, కాదను; విరుద్ధముగానుండు; *these rumours* ~ *each other,* ఈ వదంతులు పరస్పర విరుద్ధములు. **contradict**ABLE a., **contradict**OR n.

contradiction, n. కాదనుట, ప్రత్యాఖ్యానము; వైరుధ్యము; ఖండనవాక్యము; అసంగతత్వము; ~ *in terms,* స్వవచన వ్యాఘాతము, as '*almost quite ready*'.

contradictious, a. ఖండన శీలమైన; వివాద ప్రియమైన. ~LY[2] adv., ~NESS n.

contradictor|y a. & n. ఖండనాత్మకమైన; పరస్పర విరుద్ధమైన; అసంగతమైన; ఖండనశీలమైన; (n.) ~y assertion, విరుద్ధవచనము. ~ILY[2] adv., ~INESS n.

contradistinction, n. వ్యత్యాసము, తరతమ భేదము; విపర్యాసముచే భేదము.

contradistinguish, v.t. సాపేక్షభేదము నిరూపించు, తారతమ్యము నిరూపించు, విపర్యాసముచే తారతమ్యముచేయు.

contralto, n. & a. (pl. *-os*). స్త్రీ కంఠస్వరమండలి మంద్రస్థాయిగల; పాటలో అట్టి గాయకునికి, లేదా కంఠమునకు కేటాయించు భాగము.

contraposition, n. వైరుధ్యము; విపర్యాసము, వ్యత్యాసము; (Logic) వాక్యపరివర్తనవిధము. **contraposit**IVE a.

contraprop, n, విమానముముందు ఒకే అక్షమునకుండు రెండు ప్రొపెల్లర్లలో ముందు దానికి ఎదురుదిశలో తిరుగు రెండవది.

contraption, n. (sl.) వింతయంత్రము, తాత్కాలిక సాధనము.

contrapuntal, a. (Mus.) ప్రక్కవాద్యమునకు సంబంధించిన, స్వరసంవాద సంబంధమైన.

contrapuntist, n. ప్రక్క వాద్యమునందు నిపుణుడు, స్వరసంవాదనిపుణుడు.

contrariant, a. ప్రతికూలమైన, విరుద్ధమైన.

contrariety, n. (స్వభావ గుణక్రియాదులందు) వైరుధ్యము; అనంగీకారము, అసంగతత్వము, అసంబద్ధత.

contrarious, a. (arch.). విరుద్ధమైన, ప్రతికూలమైన; విపరీతమైన; వ్యతిరేకమైన.

contrariwise, adv. మరొకతీరుగా, మరొక విధముగా; ప్రతికూలముగా; వ్యత్యస్తముగా, విపరీతముగా.

contrary a. & n., & adv. **1.** ప్రతికూలమైన; ఎదురు (గాలి మొ. వి); వ్యతిరేకమైన; (pop., pron.) విపరీతమైన. మొండి; **contrari**NESS n. స్థానమందుగాని దిశయందుగాని ప్రతికూలమైన. **2.** n. వ్యతిరేకము; *on the* ~, లేదు; కాదు, సరికదా, పైపెచ్చు, అన్యథా, as *Have you nearly done?-On the* ~, *I have only just begun,* మీరు ముగించితిరా? ముగించలేదు సరికదా, ఇప్పుడే మొదలుపెట్టితిని.; కాదనిన ఔనని, ఔననిన కాదని అన్వయించు; *to the* ~, కాదనుటకు, ప్రతికూలముగా, as *there is no evidence to the* ~, ఇది కాదనుటకు సాక్ష్యమేదియులేదు. **3.** adv. విరుద్ధముగా, as *act* ~ *to nature,* స్వభావ విరుద్ధముగ వర్తించు. **contrari**LY[2] adv.

contrast[1], v.t. & i. (రెండు వస్తువులను, తారతమ్యము చూపుటకై) ఎదురెదురుగానుంచు; పోల్చి విశిష్టభేదమునుచూపు.

contrast[2], n. (రూపములు, వర్ణములు మొ. ని) భేదములు కొట్టవచ్చినట్లు తెలియుటకు వీలుగా ప్రక్కప్రక్కన ఉండుట; *in* ~ *with,* తో పోల్చిచూచినచో, తారతమ్యము విచారించగా; భేదమునుచూపు వస్తువు. **contrast**Y[2] a.

Contrate, a. ~ *wheel,* (చక్రముయొక్క) తలమునకు సమకోణములుగా పండ్లుగల చక్రము, పండ్లచక్రము.

contravallation, n. ముట్టడించువారు తమ శిబిరమునకు, ముట్టడించు నగరమునకు మధ్య ఆత్మసంరక్షణార్థమై తాత్కాలికముగా నిర్మించు అడ్డుకోటల వరుస.

contravene, v.t. (శాసనమును)అతిక్రమించు, ఉల్లంఘించు; (ఒక ఉక్తిని) ఖండించు; (విషయములందు) విరోధించు, విరుద్ధముగానుండు.

contravention, n. అతిక్రమణము, ఉల్లంఘనము, (*in* ~ *of,* ప్రతిఘటించి, ఉల్లంఘించి).

contretemps, n. ఆకస్మికముగు విపత్తు, దురదృష్టకరమైన హఠాత్సంఘటన; చిక్కు, ప్రతిబంధకము. [F]

contribute, v.t. & i. విరాళమిచ్చు; (రచనలు) ఇచ్చు; (v.i.) ఫలసిద్ధికై తోడ్పడు, పాల్గొను.

contribution, n. విరాళమిచ్చుట, విరాళము, ఆ విధముగా చేసిన సహాయము, రచన; రణరంగమున నున్న సైన్యపోషణకై విధించిన పన్ను; *lay under* ~, బలవంతముగా డబ్బు గుంజు.

contributor, n. ఇచ్చువాడు, (ముఖ్యముగ వ్యాసములు ఇచ్చు) రచయిత.

contributory, a. & n. సహకారియైన, సాయపడెడు (~ *negligence,* దుస్సంఘటన జరుగకుండ జాగ్రత్తపడని వ్యక్తియొక్క అశ్రద్ధ); (n.) company దివాలాతీసినపుడు దాని ఋణములు చెల్లించు బాధ్యతలో భాగస్వామి.

contrite, a. పశ్చాత్తాపముగల, అనుతాపముగల, పాపచింతతో క్రుంగిపోయిన; అట్టి స్వభావమును ప్రకటించెడి (చేతలు); ~LY[2] adv.

contrition, n. పశ్చాత్తాపము, అనుతాపము.

contrivance, n. కల్పన; తంత్రము, మోసపు పన్నుగడ; క్రొత్తగ కనిపెట్టినది; యంత్రసాధనము; కల్పనాశక్తి.

contriv|e, v.t. క్రొత్తగా కనిపెట్టు, పన్ను; జరిపించు, నిర్వహించు, as ~*e to make matters worse,* వ్యవహారము చెడిపోవునట్లు పన్ను; (abs.) ఇంటి వ్యవహారములు నిర్వహించు. ~ER[1] n., ~ABLE a.

control[1], n. ఆదేశించు శక్తి, అధికారము; నిగ్రహము; నిగ్రహసాధనము, నిరోధము; ప్రయోగమునుండి తేలిన ఊహలను పరీక్షించు ప్రమాణము; (Spirit.) సోదెకత్తె మొ. నేదేని మాధ్యమమును ఆవేశించు ప్రేతాత్మ; పందెములలో విమానములు మోటార్లు మొ.నిని సరిదిద్దుటకు మధ్యలో ఆగెడు స్థలము; పందెములో పాల్గొను మోటారు వేగము మొ. అంశములలో నియమములను పాటింపవలసియున్న మార్గభాగము; (pl.) (విమానములో) ఎత్తు గమనదిశ వేగము మొ.ని నియంత్రించు యంత్రభాగములు.

control[2], v.t. ఏలు, ఆజ్ఞాపించు; అదుపులో నుంచు(కొను), అణచు; నిరోధించు; సరిచూచు, సత్యనిరూపణముచేయు; (ధరలను) క్రమబద్ధముచేయు. ~lABLE a., ~MENT n.

controller, n. కృదర్థములలో; also రాజభవనము, ప్రభుత్వము మొ.నిలో వ్యయమును

నియంత్రించు అధికారి. ~SHIP n.

controversial, a. వివాదాస్పదమైన, వాదగ్రస్తమైన, వివాదసంబంధమైన. ~ISM, ~IST, nn., ~LY[2] adv.

controversy, n. వివాదము, వ్యాజ్యము; *without, beyond,* ~, నిర్వివాదముగ, నిరాక్షేపముగ.

controvert, v.t. వాదించు, చర్చించు; ఖండించు, లేదను, కాదను. ~IST n.

contumacious, a. (కోర్టు మొ.ని) ధిక్కరించెడు, అవిధేయతచూపెడి. ~LY[2] adv., ~NESS, contumACY, nn.

contumelious, a. దూషణాత్మకమైన, అవమానకరమైన; తలబిరుసైన, గర్వముతో కూడిన. ~LY[2] adv.

contumely, n. దుర్భాష; నిరసనము; అవమానము.

contuse, v.t. కముకుదెబ్బలుకొట్టు, వాయగొట్టు. contusION n.

conundrum, n. చిక్కుప్రశ్న, క్లిష్ట సమస్య; పొడుపుకథ, తట్టు.

conurbation, n. చుట్టుపట్లనున్న పేటలను నగరములో కలుపుట, ఉపనగరీయ సమూహనము, సన్నగరము.

convalesce, v.i. ఆరోగ్యము కోలుకొను, స్వాస్థ్యముపొందు, తేరుకొను.

convalesc|ent, a. & n. ఆరోగ్యము కోలుకొనుచున్న (వాడు); ~*ent hospital,* అట్టివారుండు వైద్యశాల. ~ENCE n.

convect|ion, n. ఉష్ణము (వేడి) గాని, విద్యుత్తుగాని ఉష్ణతరముగా చేయబడిన, లేదా విద్యుదావిష్టమైన పదార్థముచే ప్రవహింపజేయబడుట, సంవహనము. ~OR n.

convenance, n. (usu. pl.). శిష్టాచారము, సాంప్రదాయిక ఔచిత్యము. [F]

conven|e, v.t. & i. సమావేశపరచు; సమావేశమగు; (సభను) కూర్చు; (విచారణ స్థలమునకు వ్యక్తిని) పిలిపించు. ~ABLE a.

convenience, n. అనువు, వసతి; సౌకర్యము; వాస్తవికానుకూల్యము, *marriage of* ~, అక్కరయిన వివాహము, సౌకర్యవివాహము; వీలు, as *at your* ~, మీకు వీలైనపుడు; లాభము, ప్రయోజనము, as *a great* ~; *make a* ~ *of* one, స్వలాభమునకై మరొకని వాడుకొను, ఒకని మంచితనమును దుర్వినియోగము చేయు; ఉపయోగకరమగు సాధనము; || మరుగుదొడ్డి; (arch.) వాహనము; (pl.) ఐహికభోగములు.

convenient, a. అనువైన, వసతియైన, ఒప్పిన; కష్టదాయకముకాని, (as *if it is* ~ *to you,* మీకు ఇబ్బందికానిచో. ~LY[2] adv.

convent, n. ఒకచో కలిసియుండు (క్రైస్తవ మత) స్త్రీల సమాజము (cf. MONASTRY); అట్టివారుండు భవనము, క్రైస్తవ సన్యాసినుల మఠము.

|| **conventicle,** n. (hist.). మతసంబంధమైన (Dissenters యొక్క) ప్రతిపక్ష రహస్య సమావేశము; ఈ సమావేశ భవనము.

convention, n. సమావేశపరచుట; సభ, (Eng. Hist.) 1660 & 1688 లో రాజు పిలుపు లేకనే సమావేశమైన పార్లమెంటు; ఒడంబడిక; అంగీకారము; అట్టి అంగీకార మాధారముగా జరుపు అభ్యాసము, లోకామోదము, పరిపాటి, రూఢి; పేకాటలో ఆటకాండ్రంగీకరించిన నియమములు, సంకేతములు.

conventional, a. ఆచారసిద్ధమైన, లోకరూఢమైన, ప్రకృతి సిద్ధముకాని, సద్యఃకృతము కాని; (Art.) సంప్రదాయానుసారియైన; (of bombs, weapons etc.) అణ్వస్త్రేతరమైన, ప్రాచీనమైన. ~ISM, ~IST, ~ITY, nn., ~IZE v.t., ~LY[2] adv.

conventionary, a. & n. పరిపాటి ననుసరించి ఏర్పడిన (కౌలుదారు, కౌలు).

conventual, a. & n. (క్రైస్తవ) సన్యాసిమఠసభ్యురాలు, అందులో నివసించునది; Franciscans లో తక్కువ కఠిననియమములు గల శాఖకు చెంది పెద్ద మఠములలో వసించెడు (సభ్యుడు).

converge, v.i. & t. ఏకబిందుముఖముగ సాగు (రేఖలు మొదలగునవి) (also fig.); (Math.) శ్రేణిలోని terms యొక్క మొత్తమునకు దగ్గరయగు, అభిసరించు; (v.t.) ఒకచో కలియునట్లు చేయు. convergENCE, -ENCY, nn., convergENT a.

conversab|le, a. సంభాషింపదగిన, సరళముగ భాషించెడి; సంఘమున కలుపుగోలుగా నుండెడి. ~leNESS n., ~LY[2] adv.

conversance, -cy, n. పరిచయము, ప్రవీణత, ప్రావీణ్యము.

conversant, a. సుపరిచితమైన, బాగుగా తెలిసిన.

conversation, n. సంభాషణ, ప్రసంగము; ~IST n.; ~*(piece),* ఒక ప్రత్యేక శైలిలో చిత్రించిన బృందచిత్రము; సంభోగము, as *criminal* ~ (*crim. con.* cf. CONNEXION), నేరమైన వ్యభిచారము.

conversational, a. సంభాషణప్రియ, సంభాషణచతుర; సంభాషణ సంబంధి. ~IST n., ~LY[2] adv.

conversazione, n. (pl. -*nes,* -*ni*). విద్వత్సంఘము, లేదా కళాకేంద్రము నడుపు సంభాషణగోష్ఠి.

converse[1], v.i. సంభాషించు.

converse[2], n. (arch.). సంభాషణ, ప్రసంగము; సంబంధము.

converse[3], a. & n. 1. వ్యతిరేకమైన, విరుద్ధమైన. 2. n. (Logic) పరివర్తితోక్తి (*he had wealth without learning* అను వాక్యమునకు *he had learning without wealth* అనునది *converse*); (Math.) విలోమము, విపర్యయము. ~LY[2] adv.

conversion, n. పరివర్తనము, విపర్యయము; (Logic) ఉద్దేశ్యవిధేయముల స్థానపరివర్తనము (*if no A is B, then by* ~ *no B is A*); (అభిప్రాయము, పక్షము, మతము మొ.ని) మార్పిడి; పాపులు ఈశ్వరోన్ముఖులగుట; మార్పు; (ఋణపత్రములు, నిలువలు మొ.ని) మార్పు.

convert[1], v.t. (మతమునకు అభిప్రాయమునకు) మార్చు; మారునట్లు చేయు, cf. PERVERT; ఆస్తికుడుగా మారుట; నిలువలు మొ.నిని మార్చు; (Logic) స్థానపరివర్తనము చేయు; (Rugby football) complete (a try) by kicking goal. ~ER[1] n. కరిగిన ఇనుమును Bessemer పద్ధతిలో ఉక్కుగా మార్చు పెద్ద మూస, పరివర్తకము.

convert[2], n. క్రొత్తగా మతము పుచ్చుకొన్న వ్యక్తి, క్రొత్తగా మారిన వ్యక్తి.

convertible, a. & n. 1. మార్చదగిన, పరివర్తనీయ; ఏకార్థముగల, పర్యాయ; బంగారముగా గాని, డాలర్లుగా గాని మార్చుకోదగిన (currency), ఆకారము, తరగతి మార్చదగిన (మోటారుబండి); ~*husbandry,* పంటల పరివర్తనము. 2. n. A~, మోటారుకారు మొదలగునవి. convertiBILITY n., convertibLY[2] adv.

convex, a. ఉబ్బెత్తుగానుండు, పైకి అర్ధచంద్రాకారము గల, ఉత్తల, కుంభాకారపు (cf. CONCAVE). convexITY n., ~LY[2] adv.

convexo- in comb. Convex and—, ఉభయోత్తల, ~-*concave,* కూర్మపృష్ఠాకార, ఉత్తలావతల.

convey, v.t. తీసికొనిపోవు, మోసికొనిపోవు; (ధ్వని, వాసన మొ.నిని) ప్రసారము చేయు; తెలియజేయు, ప్రకటించు; (Law) ఆస్తిని పరాధీనము చేయు. ~ABLE a., ~ER[1], ~OR, nn.

conveyance, n. తీసికొనిపోవుట, మోసికొనిపోవుట; భావములు మొ.ని నందజేయుట; ప్రసారము చేయుట; ఆస్తిని పరాధీనము చేయు పత్రము; బండి, వాహనము.

conveyancer, n. దానవిక్రయాది పత్రములను వ్రాయు న్యాయవాది.

conveyancing, n. దానవిక్రయాది పత్రములు సిద్ధముచేయు పని.

convict[1], n. కఠినశిక్ష అనుభవించునట్టి ఖైదీ; అపరాధిగా నిర్ణయింపబడిన వ్యక్తి. ~-ISM(3) n.

convict[2], v.t. నేరమును నిరూపించు, judge గాని jury గాని దోషి యని తీర్పుచెప్పు; చేసిన తప్పును దోషికి మనసుకెక్కునట్లు చెప్పు. convictIVE a.

conviction, n. దోషనిరూపణము, దోషస్థాపనము; *summary* ~, జూరీతో సంప్రతింపకుండ judge గాని magistrate గాని ఇచ్చు తీర్పు; ఒప్పించుట; దృఢవిశ్వాసము, ప్రత్యయము; (Theol.) పాపవివేచనము, పాపభీతి.

convinc|e, v.t. నమ్మించు, ఒప్పించు; నైతిక విశ్వాసము కలిగించు. ~eMENT, ~ing-NESS, n., ~ingLY[2] adv.

convincible, a. నమ్మింపదగిన, ఒప్పింపదగిన.

convivial, a. విందుకు తగిన, విందుకు సంబంధించిన; ఉత్సవోచితమైన, ఉల్లాసముతో కూడిన, సరసమైన. ~IST, ~ITY, nn. ~LY[2] adv.

convocation, n. సమావేశము; సభ; || Canterbury, లేదా York రాష్ట్రముల పాదిరీల సభ; || Oxford, Durham విశ్వవిద్యాలయముల శాసనసభ; విశ్వవిద్యాలయ స్నాతకోత్సవము. ~AL adv.

convoke, v.t. సమావేశపరచు, సభకూర్చు.

convolute, a. & n. (bot., conch.). మెలికలు గల, మెలిచుట్టుకొన్న, మెలితిరిగిన; ఆవర్త (శంఖము); n. మెలి, చుట్ట.

convoluted, a. (zool.). మెలికలు తిరిగిన, చుట్టలు తిరిగిన.

convolution, n. చుట్టుకొనుట, మెలితిరుగుట; మెలి, మడత.

convolve, v.t. & i. కలిపిచుట్టు, మెలికలు తిరుగు, మెలికలు త్రిప్పు.

convolvulus, n. (pl. *-luses*). ఇతుగంధ (విదారి) కాళీరత్నము మొ.నిలో చేరు మెలికలు తిరిగిన పూలమొక్కల జాతి.

convoy[1], v.t. (యుద్ధ, వాణిజ్య, ప్రయాణిక నౌకల) రక్షణార్థము వెంటపోవు; (రక్షణగా సాయుధభటులు) వెంటపోవు; (arch.) (అతిథులు, స్త్రీలు మొ.కి) ముందుండి తీసికొని వచ్చు.

convoy[2], n. రక్షణ, రక్షణగా వెంటపోవుట, పరివారము; రక్షకదళము సహాయముతో ఆహారాది సామగ్రులు మొ.వి కొనిపోవుట; యుద్ధనౌకల రక్షణతో పయనముచేయు వాణిజ్యనౌకల సమూహము.

convulse, v.t. ఉద్ధృతముగా వణకించు, విలవిలలాడించు (lit. & fig.); కంపము కలిగించు; విపరీతముగా నవ్వించు.

convulsion, n. కంపము, వణకురోగము (usu. pl. & esp. చిన్నబిడ్డల వ్యాధి, కింకలు, జన్ని, ఈడ్పు); (pl.) తెరలు తెరలుగా నవ్వెడి నవ్వు, అట్టహాసము; సాంఘిక, లేదా రాజకీయ ఆందోళనము, భూకంపము, ఉపద్రవము. ~ARY[1] a.

convulsive, a. కంపము కలిగించెడి, కంపముతో కూడిన, కొంకరలు పోయెడి. ~LY[2] adv.

cony, -ney, n. (pl. *-ies, -eys*). సీమకుందేలు (ఇప్పుడు అధికారిక శాసనములలోనే వాడుచున్నారు); కుందేటి రోమశచర్మము (అను అర్థములోనే వర్తకులు వాడుదురు); (Bibl.) hyrax అను కుందేలు జాతి; (arch.) ~-catcher, వంచకుడు, టక్కరి.

coo, v.i. & t., & n. గువ్వల, పావురముల కూతలవంటి ధ్వని (చేయు, అగు); bill & ~, మణితముచేయు, శృంగార సంభాషణము చేయు, సరసములాడు.

cooee, cooey, n., & v.i. Australia కు వలస పోయినవారు అచ్చటి ఆదివాసులనుండి అనుకరించిన సంకేత సూచకధ్వని (చేయు), (v.i.) ఆ ధ్వనిచేసి పిలుచు.

cook[1], n. వంటవాడు, వంటకత్తె; *too many ~s spoil the broth*, పదిమందిలో పని సాగదు; *~-book*, పాకశాస్త్ర(గ్రంథ)ము; *~-house*, మజిలీలోని పాకశాల; *~-room*, ఓడమీది వంటగది; *~-shop*, భోజనశాల.

cook[2], v.t. & i. వండు, వంటచేయు; (v.i.) ఉడుకు, పచనమగు; ~ *up*, కల్పించు, పన్ను; (colloq.) దొంగలెక్కలు వ్రాయు, తప్పు లెక్కలు వ్రాయు; || (sl.) అలయు; ~ *his goose*, తన భోజనమును తాను నిర్ణయించుకొను.

cooker, n. వండెడి సాధనము, కుంపటి, పొయ్యి, stove; వంటపాత్ర; బాగుగా ఉడుకునట్టి శాకములు, పండ్లు; దొంగలెక్కలు వ్రాయువాడు.

cookery, n. పాకకళ, పాకవిద్య, వంటచేయుట; *~-book*, పాకశాస్త్ర గ్రంథము.

cookie, n. (Sc.)సాదారొట్టె, biscuit.

cooky n. (colloq.) వంటకత్తె.

cool[1], a. & n. సమశీతలమైన, చల్లని; (Hunt.) ~ *scent*, దుర్బలమైన వాసన, సన్నపసి; శాంతమైన, అనుద్రేకమైన; ఆస్థలేని, ఉదాసీనమైన; ఆదరములేని; తొణకని, నిబ్బరమైన, as *a ~ hand*, ఆవేశము చూపకయే సాహసించువాడు; *it cost me a ~ thousand*, నాకు చల్లగా వేయి రూపాయలు చేతిచమురైనది; (n.) ~ air, చల్లగాలి, ~ place, చల్లని ప్రదేశము, ~ ness, చల్లదనము; *~-headed*, ప్రశాంతుడు, ఉద్రేకము లేనివాడు; ~ *tankard*, చలువచేయు ద్రాక్షరసము, నిమ్మరసము, పానీయము మొ.వి. ~ISH[1] a., ~LY[2] adv., ~NESS n.

cool[2], v.t. & i. చల్లారు, చల్లనగు; ~ *down*, చల్లబడు; చల్లార్చు; ~ one's COPPERS; (త్రాగి) గొంతు తడుపుకొను; ~ one's *heels*, ప్రతీక్షించు.

coolant, n. రాపిడి తగ్గించుటకై ఉలి మొ. పనిముట్ల అంచులకు రాయు ద్రవము.

cooler, n. చల్లదనము కలిగించి నిలుపు సాధనము; (*wine, butter*, ~); శీతలీకరణ యంత్రము; (sl.) చెరసాలగది.

coolie, -ly, n. (India, China) దేశములలో కూలివాడు.

coolth, n. (now colloq. or joc.) చల్లదనము, శైత్యము.

|| **coomb**, || **combe**, n. కొండపార్శ్వపు కనుమ; తీరమునుండి లోనికిపోవు చిన్నలోయ; CWM.

***coon**, n. = RAC(C)OON; కపటి, జిత్తులమారి; (colloq.) నీగ్రో; *gone ~*, దురవస్థలోనున్నవాడు, కోలుకొను ఆశలేనివాడు.

coon-can, n. (Also **conquian*) ఇద్దరు వ్యక్తులాడు సాధారణమైన పేకాట; (orig. Mexican).

coop[1], n. కోళ్ళగూడు; కోళ్ళదొడ్డి; || చేపలు పట్టు బుట్ట.

coop², v.t. గూటిలోమూయు, బుట్టబోర్లించు; వ్యక్తులను చెరలోపెట్టు; (~ *up in*).

|| **co-op**, n. (colloq.). సహకారసంఘము, లేదా ఆ సంఘము నడుపు కొట్టు.

cooper¹, n., & v.t. పీపాలు చేయువాడు; (*dry* ~, ఎండిన వస్తువులుంచు పీపాలుచేయువాడు; *wet* ~, ద్రవపదార్థములుంచు పీపాలు చేయువాడు); *white* ~, తొక్కెనలు, తొట్టెలు చేయువాడు; (on ship) పీపాలు మొ. వి బాగుచేయువాడు; *wine*-~, మద్యములను తరతమ భేదముల ననుసరించి వేర్వేరుగా సీసాలలో నింపి మూతలు బిగించువాడు; stout మరియు porter సమపాళ్ళుగా కలిపిన మిశ్రమ మద్యము; (v.t.) (పీపా) బాగుచేయు, పీపాలలోనింపు, మెరుగు పెట్టు.

cooper². see COPER².

cooperage, n. పీపాలుచేయుపని, అవి నిర్మించు కర్మాగారము. coopERY(3) n.

co(-)oper|ate, v.t. (ఒక ఉద్దేశముతో, ఒక పనిలో, ఒకనితో) కలిసి పనిచేయు, సహకరించు; (పదార్థముల విషయమున) ఒక పరిణామమును కలిగించుటకు ఏకీభవించు. ~ANT a. & n., ~atOR n.

co(-)operation, n. సమానోద్దేశముతో కలిసి పనిచేయుట, సహకారము; (Pol. Econ.) సహకార సమ్మేళనము.

co(-)operative, a. సహకార సంబంధమైన; సహకారయుక్తమైన, సహాయక; (Pol. Econ.) ~ *society*, సహకారసంఘము; (సభ్యులు సమానముగ లాభములను పంచుకొను పద్ధతిలో వస్తూత్పత్తిని, వస్తువినియోగములను చేయునది); ~ *store*, సహకార సంఘపు కొట్టు; ~ *credit society*, సహకార పరపతిసంఘము. ~LY² adv.

co-opt, v.t. ఒక సంఘసభ్యుల వోట్లననుసరించి ఆ సంఘములోనికి క్రొత్తవారిని సభ్యులుగా చేర్చుకొను, సహయోజపరచు. co-optATION n.

co-ordinate¹, a. & n. 1. సమప్రధానమైన; (Gram.) సంయుక్త (సమస్త) వాక్యములోని ప్రధాన ఉపవాక్యములలో నొకటైన; (of. SUBORDINATE); సమప్రధాన పదార్థములతోకూడిన(ది); (Math). క్షేత్రగణితములో ఒక బిందువు మొ. నిని నిర్దేశించు నిలువు, లేదా అడ్డగీత, నిర్దేశాంకము; నిరూపకము. ~LY² adv.

co-ordin|ate², v.t. సమానపరచు; సమన్వయపరచు. ~ATION n., ~ATIVE a.

coot, n. ఒక విధమైన జలపక్షి, కారండవము, నాముకోడి, నీరుకోడి, జంబుకోడి; *bald* ~, బోడికోడి; *bald as a* ~, కారండమువలె బోడియైన.

cootie, n. (Army sl.). ఒకరకపు పేను, పిడుదు, పిడుజు.

cop¹, n. (spinning). శంకువు ఆకారపు నూలు కండె.

cop², n. (sl.) రక్షకభటుడు, పోలీసు.

cop³, v.t. & n. (sl.). 1. తగులుకొను, అంటించుకొను; (~ *it*, అంటించుకొనుము, శిక్షింపబడుము). 2. n. పట్టుకొనుట.

copaiba, -va, n. వాసన ద్రవ్యములందును ఔషధములందును క్రీళలందును శుభసమయములందును ఉపయోగించు ఒకవిధమైన గుగ్గిలము.

copal, n. వార్నిష్ తయారీలో ఉపయోగించు రాళపుజాతుల బంక.

coparcenary, -ery, coparCENER, nn. = PARCENARY, PARCENER. [CO-]

copartner, n. భాగస్వామి, సహభాగి, సహచరుడు; ~SHIP n. సహభాగస్వామ్యము; (*labour* ~ *ship*, పనివాండ్ర కుత్సాహము కల్పించుటకై లాభములో వారికొక భాగము పంచియిచ్చు పద్ధతి).

copartnery, n. సహభాగస్వామ్యము.

cope¹, n. (Eccl.) పాదిరీలు ఊరేగింపులో ధరించు పొడుగు అంగీ, ఖైరవానము. (fig.) ~ (*cloak*) *of night*, ~ (canopy) *of heaven*, నిశాకాశపు వితానము, నిశావకుంఠనము; అచ్చుదిమ్మలో బాహిరమగు భాగము = COPING; ~-*stone*, మదురురాయి, కట్టడములందుండు శీర్షకశిల; తుదిమెరుగు.

cope², v.t. & i. శీర్షకశిలనుకూర్చు; గోడ మొదలగువానికి మదురువేయు; కప్పువేయు; v.i. ~ *over*, శీర్షకశిలవలె పొడుచుకొనివచ్చు.

cope³, v.t. (వ్యక్తికి లేదా పనికి) సరితూగు, సరివచ్చు, చాలు, ఈడగు.

copeck, n. రష్యాలోని రాగినాణెము (రూబుల్‌లో శతాంశము).

|| **coper¹**, n. (Also *horse*-~), గుర్రముల వ్యాపారి.

coper², **cooper²**, n. ఉత్తర సముద్రములో చేపలుపట్టువారికి grog అను మద్యము అమ్మువడవ దుకాణము.

Copernican, a. ~ *system, theory*, కోపర్నికస్ నికాయము; కోపర్నికస్ అను జ్యోతిశ్శాస్త్రవేత్త ఉపపాదించినట్టి (భూమియు గ్రహములును సూర్యునిచుట్టు తిరుగుచున్నవను సిద్ధాంతము).

coping, n. మదురు, ప్రాకారపు గోడమీద ఇరువైపుల వాలుగానుండు పైభాగము; wall-fruitను సంరక్షించుటకుగాను ముందుకు చొచ్చుకొని వచ్చునట్లుగా నిర్మించిన (గోడ) పైభాగము; ~-*stone*, మదురురాయి, శిఖరశిల, ఉష్ణీశప్రస్తరము.

copious, a. సమృద్ధమైన, విరివియైన; బహువిషయ పరిజ్ఞానము గల; వాగ్మి అయిన; విస్తృత పదజాలము గల (భాష). ~LY² adv., ~NESS n.

cop lymer, n. సహబహుళకము; అణుపుంజీకరణమువల్ల తయారైన పదార్థము, రెండు లేదా మరికొన్ని విభిన్నాణువుల సంకలనము వలన తయారైన పదార్థము. ~IZE(3) v.t., ~izATION n.

copper¹, n., & a., & v.t. 1. రాగి, పెన్నీ, అరపెన్నీ, ఫార్దింగ్ నాణెములు, రాగి నాణెములు, పైసలు, దమ్మిడీలు, కాణీలు మొదలైనవి; కాగు, రాగిపాత్ర; *hot* ~*s*, మద్యపానముచే ఆరిన (కాలిన) నోరు, గొంతు; *cool* one's ~*s*, గొంతు తడుపుకొను, దప్పి తీర్చుకొను; ~ *beech*, తామ్రవర్ణపత్రములు గల ఒకవిధమైన బుజపత్తిరిచెట్టు; ~-*bit*, రాగి మొన గల టంకము వేయు సాధనము; ~-*bottom*, v.t., ఓడ అడుగుభాగమునకు రాగి రేకు తాపడము చేయు; || ~ *captain*, కుహనా నాయకుడు; ~ *Indian*, ఉత్తర అమెరికాలోని రెడ్ ఇండియన్; ~*head*, అమెరికాలోని విషసర్పము; ~*plate*, చెక్కడపు పనికి ఉపయోగించు రాగి రేకు, అట్టి రేకుతో ముద్రించినది, రాగిరేకు; ~-*smith*, రాగి పనివాడు. 2. తాపడము చేయు. ~Y² a.

|| **copper²**, n. (sl.). రక్షకభటుడు, పోలీసు.

copperas, n. అన్నభేది, మైలతుత్తము.

coppice, n. చిట్టడవి, చిన్న పొదలుగల అడవి (అప్పుడప్పుడు నరికి మరల పెంచబడునట్టిది); ~-*wood*, పెద్ద చెట్లక్రింద పెరుగు చిన్న పొదలు.

copra, n. ఎండు కొబ్బరి, కురిడీ, కుడుక.

copro- in comb. = Gk *kopros*, పేడ, లద్దె, as ~*lite*, శిలీభూతమైన పేడ, -*litic*, a.; -*logy*,

అశ్లీల వాఙ్మయము; *-phagous,* పేడ మీద జీవించెడి (పురుగులు), (లద్దిపురుగులు).

|| **copse,** n., & v.t. = COPPICE; ~ *wood,* చిట్టడవి, చిన్న పొదలుగల అడవి; (v.t.) చిన్న పొదలతో నింపు. **copsY²** a.

Copt, n. ఈజిప్టులోని క్రైస్తవులలో ఒక తెగ.

Coptic, a. & n. Copt తెగకు చెందిన; (n.) ఆ తెగవారి భాష.

copul|a, n. (Logic, Gram.) కర్తను ఆఖ్యాతమును సంధించు పదము, సంయోజకపదము; (Anat.) రెండు అవయవములను కలుపు భాగము, అస్థి, ఉపాస్థి, స్నాయుతంతుబంధనము, సేతుక; (Mus.) అనుసంధానచరణము. ~AR¹ a.

copul|ate, v.i. సంభోగించు, రమించు; ~-atORY a.

copul|ation, n. రతి, సంభోగము; తార్కిక లేదా వ్యాకరణ సంబంధము, సముచ్చయార్థకావ్యయము.

copulative, a. & n. సంయోజకమైన; (Gram.) పదములను గాని ఉపవాక్యములను గాని కర్తృకర్మలముగాని కలిపెడి (cf. DISJUNCTIVE); (Zool., Anat.) సంభోగసంబంధమైన; (n.) సముచ్చయము. ~LY² adv.

copy¹, n. ప్రతి, నకలు; అనుకరణము, ఒరవడి ననుసరించి వ్రాసినది, కరడాలు, వక్కణము; || (Law) భూస్వాములు తమ భూములను కౌలుకిచ్చిన రైతుల పేర్లు వ్రాసిన పట్టిక (COPYHOLD); లిఖిత లేదా ముద్రిత ప్రతి; *rough, foul,* ~, చిత్తు ప్రతి; *fair, clean,* ~, శుద్ధ ప్రతి; ~ *of verses,* పాఠశాల అభ్యాసముగా ఇచ్చు పద్యపంక్తుల కాపీ; *fair*~, వైదాని ఆదర్శప్రతి; అనుకరింపదగిన ఆదర్శము; అచ్చుకు సిద్ధమైన శుద్ధప్రతి; ~*-book,* మేలుబంతి పుస్తకము, కరడాల పుస్తకము, నమోనాల పుస్తకము, (BLOT² one's ~*-book*) ~*-book maxims,* సామాన్యనీతులు, ధర్మపన్నాలు; ~*-writer,* ప్రకటన ప్రతి వ్రాయువాడు.

copy², v.t. & i. ప్రతివ్రాయు, ఎత్తివ్రాయు, నకలువ్రాయు; ~IST n., లేఖకుడు, నకల్నవీస్, ప్రతి లిపికారుడు; చూచివ్రాయు, అనుకరించు; పరీక్షలలో దొంగతనముగా కాపీ కొట్టు; ~*-cat* (colloq.), అంధానుకర్త.

|| **copyhold,** n. & a. ఇంగ్లీషు ధర్మశాస్త్రములో ఒకవిధమైన భూస్వామ్యము; రైతు పేరు నమోదు చేయించుకొని తీసికొన్న కౌలు, అట్లు కౌలుకు తీసికొన్న భూమి. ~ER¹ n.

copyright, n. & a., & v.t. గ్రంథస్వామ్యము, చట్టము ప్రకారము గ్రంథకర్త మొదలగు వానికి గల ప్రచురణ హక్కు; (adj.) ఇట్టి హక్కు వర్తించెడి; (v.t.) అట్టి హక్కును సంపాదించు.

coque, n. (ఈకలతో తయారై స్త్రీలు ధరించు టోపీలకు అలంకారముగాచేర్చియుండు) చిన్న పక్షి యీక.

coquet¹, a. వగలమారి, వగలతోకూడిన.

coquet², coquette, v.i. వగలుపోవు, కులుకు; సరసములాడు; మురిపించు, తేలికగా తీసికొను; మరులుకొలుపు.

coquetry, n. వగలమారితనము, విలాసము, విలాసచేష్ట; (fig.) హాల్కాతనము, తేలికతనము; కృత్రిమాలంకారములు తెచ్చు సొగసు, ఆకర్షణ.

coquett|e, n. వగలాడి, కపటప్రేయసి; తలపై జుట్టుగల ఒక జాతి పిట్ట. ~ISH¹ a., ~-ishLY² adv.

coquito, n. కల్లుతీయుట కుపయోగించు చిలీ దేశపు ఈతచెట్టు.

cor-, pref. = COM- (-r ముందు ఇది com- అగును).

|| **coracle,** n. వేల్స్, ఐర్లాండు దేశముల సరస్సులలోను నదులలోను వాడు చర్మావృతమైన చిన్న పేము పడవ.

coraco- in comb. (anat.). అంసతుండసంబంధి.

coral, n. & a. పగడము, ప్రవాళము; ~*-reef,* పగడపు దిబ్బ; పండ్లువచ్చు పిల్లలకు ఆటవస్తువుగాగాని కొరుకుటకుగాని ఇచ్చు నునుపగడపు ఆటవస్తువు; అపరిపక్వ కుళీరాండకము; (adj.) పగడమువంటి, ఎర్రని; ~*-island,* ప్రవాళద్వీపము, పగడపుదీవి; ~*-rag,* శిలీభూత ప్రవాళములతో ఏర్పడిన సున్నపురాయి.

coralli- in comb. పగడపు, పగడములుగల, ప్రవాళాకృత, ప్రవాళరూప.

coralline¹, n. సున్నపురాతి మయముగా ఏర్పడిన మొదళ్ళుగల ఒకతీరు సముద్రపు మొక్కలు; (pop.) చెట్లవలెనుండు వివిధ సమ్మిశ్రిత జీవుల పేరు; ~ *zone,* ఇవి విశేషముగ ఉండు ప్రాంతము.

coralline², a. పగడమువలె ఎర్రని, పగడమువంటి, పగడముతోకూడిన; ~ *ware,* ఇటలీ దేశపు ఎర్రమట్టి పాత్రలు (17-18 శతాబ్ది).

corallite, n. శిలీభూత ప్రవాళము, ప్రవాళశిల, polyp అను సముద్రపు జంతువు ఎర్రని అస్థిపంజరము; ప్రవాళస్ఫటికము, పగడపు చలువరాయి.

coralloid, a. & n. పగడపు పురుగువంటి (జీవి), ప్రవాళాభము.

coram, prep. ఎదుట, సమక్షమున, (~ *judice,* న్యాయాధిపతి యెదుట, ~ *populo,* ప్రజాసమక్షమున). [L]

cor anglais, n. ఇంగ్లాండులో ఊదెడి కొమ్ము వాద్యము.

corbel, n., & v.t. & i. (Archit.) భారవహనమునకై గోడలోనుండి వెలికిపొడుచుకొని వచ్చు రాయి దూలము మొదలైనవి; బోదె కట్టు; ~IED a.; ~*-block,* గోడకు దూలమునకు మధ్యనుండెడి బోదె లేదా దిండు; ~*-table,* కదళికాపటలము, బోదెపై నిలిపి ముందుకు పెంచిన నిర్మాణము; (v.t. & i.) ~ *out, off,* ముందునకు పొడుచుకొని వచ్చు (నట్లుచేయు).

corbie, n. (Sc.). బొంతకాకి, కాకోలము, మాలకాకి; ~*-steps,* gable, (ఇంటి)కప్పు క్రింది ముక్కోణమువంటి పటవాలు ప్రక్కలపై పొడుచుకొనివచ్చు మెట్టువంటి నిర్మాణము; సోపానాకారవలభి, కాకవలభి.

cord, n., & v.t. సన్నని త్రాడు, దొడ్డు దారము; (Anat.) జంతుశరీరమందు వెన్నుపాము మొదలగువానిలోని దారమువంటి భాగము, SPINAL ~, మేరురజ్జువు, UMBILICAL ~, నాభిరజ్జునాళము; VOCAL ~*s,* స్వరతంతువులు; గుడ్డ అంచున కుట్టిన త్రాడు, అల్లికలో ఎత్తైన త్రాటివంటి భాగము (ముఖ్యముగా corduroy); ~*s,* అట్టి ribs కలిగిన ముతకబట్టతో కుట్టిన లాగు; కలపకొలత (సాధారణముగా 128 ఘనపు టడుగులు); (v.t.) త్రాటితోకట్టు.

cordage, n. ఓడకంబములకు కట్టు త్రాళ్ళు, మోకులు.

cordate, a. హృదయాకారముగల.

corded, a. త్రాళ్ళతో కట్టబడిన, త్రాళ్ళు అల్లికతోకూడిన, త్రాటిరూపమునమున్న, రజ్జుక, డోరీదార్ (వస్త్రము), డోరియా.

cordelier, n. కఠోర నియమములు పాటించు Franciscan సన్యాసి. (నడుముచుట్టు ముడులువేసిన త్రాటిని ధరించు).

cordial, a. & n. హృదయమునకు చురుకు పుట్టించెడు (ఔషధము, ఆహారము మొదలగునవి); సువాసనతో మధురముగా చేసిన

(మద్యము); హృదయపూర్వకమైన, స్నేహపూర్వకమైన, ~iTY[1] n.; ~LY[2] adv.

cordillera, n. పర్వతపు అంచు, (one of parallel series), esp. of the Andes & same system in Central America & Mexico. [Sp.]

cordite, n. ధూమవిరహితమైన ఒక ప్రేలుడు పదార్థము.

cordon, n., & v.t. గోడలోనుండి ముందుకు పొడుచుకొనివచ్చు రాతివంక్తి; సైనిక చౌకీల వరుస; రక్షకభటపంక్తి; *sanitary* ~, అంటు రోగములు వ్యాపించిన మండలమునకును వ్యాపించని మండలమునకును మధ్య వ్యాధిని అరికట్టు హద్దు; అలంకారార్థ ముపయోగించెడు త్రాడు లేదా పట్టీ; వీరులు ధరించెడి రిబ్బన్; (~ *bleu*, ఒకటవరకపు వంటమనిషి); ఒకేకాండముగ పెరుగునట్లు కత్తిరించి మలచ బడిన ఫలవృక్షము; (v.t. ~ *off*, చుట్టు పోలీసు లేదా సైనికబలమును నిలుపు).

cordovan, a. & n. స్పెయిన్‌లోని Cordova నగరపు (తోలు).

corduroy, n. & a. త్రాళ్ళు త్రాళ్ళుగా నేసిన ముతకగుడ్డ (కార్మికులు ధరించునది); (pl.) ~ trousers, అట్టి బట్టతోకుట్టిన లాగు; ~ *road*, చిత్తడినేలపై చెట్లలోదెలతో వేసిన బాట.

cordwain, n. (arch.). పూర్వకాలమున చెప్పులు కుట్టుట కుపయోగించుచుండిన స్పెయిన్ దేశపు చర్మము.

cordwainer, n. చెప్పులు కుట్టువాడు (ఇప్పుడు వ్యక్తికికాక సంఘనామములందే వాడబడు చున్నది).

core, n. & v.t. ఆపిల్, పియర్ మొదలగు పండ్ల విత్తనములుంచుటకు కొమ్ముతోచేసిన కోశము; నడిమిభాగపు శిలాఖండము; చేవ; విద్యుదయస్కాంతము లేదా ప్రేరణ కుండలిలో మధ్యనుండు మెత్తని ఇనుప శలాక; పోతపోయునపుడు మధ్యలో బోలుగ ఉండునట్లు చేయుటకై వాడు దిమ్మ; త్రాడులోని మధ్యపాయ; అంతరంగము; *rotten, at the* ~, లోలోపల క్రుళ్ళిన; *English to the* ~, మూటికి నూరుపాళ్ళు ఆంగ్లేయుడు; హృదయము; గొర్రెలకు వచ్చు జబ్బు-వాటి గడ్డ. (v.t.) remove ~ from, చేవతొలగించు. **corER**[1] **n.**, ~**NESS a.**

corelation. See **CORRELATION.**

co-religionist, n. ఒకేమతమునకు చెందినవాడు.

coreopsis, n. రేఖావళి గలిగిన పసుపువన్నె పూలుపూయు ఒకరకపు మొక్క.

co-respondent, n. (విడాకుల దావాలో) సహప్రతివాది.

|| **corf**, n. గనులలో పనిచేయువారు వాడు చుండిన పెద్ద గంప; నీటిలో చేపలను సజీవముగా నుంచుటకై వాడు బుట్ట.

corgi, -gy, n. వెల్ష్ దేశపు పొట్టి కుక్క.

coriaceous, a. చర్మిలమైన, చర్మమువంటి, తోలువలెనుండెడి.

coriander, n. కుస్తుంబరి, కొత్తిమిరి; ~ *seed*, ధనియాలు.

Corinthian, a. & n. కోరింత్ దేశీయుడు; (arch.) విలాసప్రియుడు, భోగాసక్తుడు; *Epistles to the* ~*s*, New Testament లోని అధ్యాయములు; (Archit.) ~ *order*, కోరింత్ వాస్తుశైలి. ~ESQUE a.

cork, n. & a., & v.t. **1.** పశ్చిమ యూరప్‌లో పెరుగు ఒక చెట్టు బెరడు; తేలుటకై గాలము త్రాడునకు కట్టు బెండుముక్క (*like a* ~, ఉల్లాసవకమైన, విచార స్థితినుండి వేగముగా తేరుకొనెడి); (సీసాలు మొదలగువానికి పెట్టు) బిరడా; (Bot.) పరిణతి చెందిన వృక్షముల లోపలి బెరడు; (adj.) బెండుతో చేయబడిన, as ~ *jacket*, బెండుచొక్కా (నీళ్ళలో తేలుట కుపయోగపడు తొడుగు); ~*screw*, సీసాల బిరడాలు తీయు ఉక్కుమర; ~*screw curl*, అట్టి మరలోని సర్పిలము; ~*wood*, బెండు కలప. **2.** v.t. నిలుపు, ఆపు; బిరడా వేయు, as *blacken with burnt* ~, కాలినబిరడాతో (మద్యము) నల్ల బడజేయు.

corkage, n. సీసాలకు బిరడాలు బిగించుట, తీయుట; హోటలు యజమాని యితరులనుండి తెప్పించి యిచ్చిన సారాయి మొదలగువానికై తీసికొను పైకము.

corked, a. బిరడా వేసిన; కాలిన బిరడాలవల్ల నలుపెక్కిన; బిరడా సరిగా లేనందున చెడి పోయిన (మద్యము).

corker, n. (sl.). చర్చను ముగించు విషయము; ఆశ్చర్యకరమైన విషయము (ఉదా. దారుణమైన అబద్ధము, పెద్దబొబ్బ మొదలగునవి).

corky, a. బెండువంటి; (colloq.) తుచ్ఛమైన, ఉల్లాసకరమైన, చంచలమైన, చపలమైన, అదుపులో లేని.

corm, n. (bot.). భూమి యడుగున గోళాకారమున నుండు చెట్టు మొదలు, ఘనకందము.

cormo-, in comb. స్కంధము, కాండము (జాతుల పరిణామ విషయమున).

cormorant, n. సముద్రతీరమందలి డేగ వంటి పెద్ద పక్షి; తిండిపోతు.

corn[1], n. ధాన్యము, ధాన్యపుగింజ; సస్యము, పైరు; మొక్కజొన్న; || ~*-chandler*, ధాన్యము చిల్లరగా అమ్ము వర్తకుడు; ~*-cob*, మొక్కజొన్న కంకిలో గింజలు అంటుకొనియుండు కంకి; ~*-cob pipe*, దీనితో చేసిన గొట్టము; ~-COCKLE[1], మొక్కజొన్న, గోధుమ వంటి పైరుల మధ్య పెరుగు ఎఱ్ఱని పూలుపూయు కలుపు మొక్క; ~*-crake*, పైరులో సంచరించు ఒక జాతి పక్షి; ~*-exchange*, ధాన్యవ్యాపార సంస్థ; || ~*-factor*, ధాన్య వ్యాపారి; ~*-flag*, "Gladiolus" ప్రజాతి మొక్క; || ~*flour*, మొక్కజొన్న బియ్యము మొదలగువాని పిండి; ~*flower*, పైరు మధ్య పెరుగు పలువిధములైన మొక్కలు; || ~*-laws*, ధాన్యవ్యాపార శాసనము (ముఖ్యముగా ఇంగ్లాండులో నియమింపబడి 1846 లో రద్దయిన శాసనములు); ~ *marigold*, పంటపొలములలో పసుపువన్నె పూలుపూయు కలుపు మొక్క; || ~*-rent*, ధాన్యపు కౌలు; ~*-stalk* (colloq.), పొడుగైన వ్యక్తి.

corn[2], v.t. ఉప్పుచల్లి కాపాడు; ఉప్పులో ఊరవేసి కాపాడు.

corn[3], n. ఆనె, ఆణె; *tread on my* ~*s*, నా మనసు నొప్పించు; ~*-plaster*, ఆనెలకు వేయు పట్టీ.

cornbrash, n. (geol.). సున్నము కలిసిన ముతక యిసుకరాయి.

cornea, n. కంటిలోని శుక్ల మండలము, కంటి గ్రుడ్డు మీద ముందుండు పారదర్శకమగు గట్టి భాగము.

cornel, n. చెర్రీ మొదలగు ఫలవృక్ష జాతి.

cornelian, car., n. ఎఱ్ఱని లేదా లేతగులాబి రంగుగల రాయి, కురువిందము, యమునా రాయి.

corneous, a. కొమ్మువంటి, కొమ్ముసంబంధమైన.

corner, n., & v.t. & i. **1.** మూల, కోణము; దిక్కు; రెండు వీధులు కలియు చోటు, *turn the* ~, వీధి మలుపు తిరిగి వెళ్ళు, (fig.) వ్యాధి గడ్డుదశ గడచు; *cut off a* ~, వీధి కొనదాక పోకుండ అడ్డదారి త్రొక్కు; || (sl.) *the C*~, లండనులో Hyde Park

Corner వద్దనున్న అశ్వవ్యాపారుల జూద గృహాలు; గోడమూల; *put* (child) *in the* ~, (శిశువును) దండించుట; (fig.) *drive into a* ~, తప్పించుకొనవీలుకాని చిక్కు పరిస్థితి కల్పించు, ఇరకాటములో పెట్టు. **2.** రహస్య(మారుమూల)స్థలము; ప్రాంతము; *all the* ~*s of the earth*, అన్ని దిశలు. **3.** (Commerc.) యావత్తు సరుకు కొనివేసి ఇతరులకు లభ్యముకాకుండ జేసి ధరలు పెంచుట. **4.** (Association football & Hockey) ఒక ఆటగాడు తమ గోల్ రేఖ మీది నుండి బంతిని పోవునట్లు చేసినచో ఎదురు జట్టు వారికి ఆ గోల్ రేఖ మూలనుండి స్వేచ్ఛగా బంతిని కొట్టుటకు లభించు అవకాశము. **5.** ~*-chisel*, *-punch*, మూలలు మలచుట కుపయోగించు కోణాకారపు ఉలి.|| ~*-boy*, *-man*[1], తిరుగుబోతు; || ~*-man*[2], నీగ్రో పాటగాండ్ర బృందమున కిరువైపుల నుండు హాస్యకారులైన జతకాండ్రు; ~*-stone*, గోడ మూలరాయి, కూడలిరాయి, పునాదిరాయి, (fig.) ఆధారము, ప్రాతిపదిక. **6.** v.t. మూలల నేర్పరచు; *drive into* ~, ఉపాయముతో సరుకులు దాచి వర్తకులు ధరలు పెంచునట్లు చేయు, చిక్కుపరిస్థితి కల్పించు. **7.** v.i. అట్లు ధరలు పెంచు బృందముగ ఏర్పడు.

cornet[1], n. (Also *carnet-a-piston(s)*, *cornopean*) pistons తో valves ను నొక్కి గాలి ప్రసారమును నియమించునట్టి ఇత్తడి తూర్యవాద్యవిశేషము; ~-player, ~IST n. కార్నెట్ వాయించువాడు; సరుకులు కట్టుటకై శంఖ్వాకారముగా చుట్టిన కాగితము, పొట్లము; ఐస్ క్రీంతో నింపిన శంఖ్వాకారపు భక్ష్యము; *solo* ~, *echo* ~, organ అను వాద్యములోని మెట్లు.

cornet[2], n. క్రైస్తవసన్యాసిని ధరించు తెల్లని తలగుడ్డ; (పూర్వము) అశ్వికదళములోని ధ్వజధారి యైన ఐదవ కమీషన్డ్ ఆఫీసరు. ~CY n.

cornic|e, n. (Archit.). స్తంభముమీద నగిషీ పనితో వెడల్పుగ తీర్చు పీఠము, స్తంభాగ్రము: గోడపైన ఇంటి కప్పుకు దిగువగా అలంకారార్థము పొడుచుకొనివచ్చునట్లుతీర్చు అంచు, కపిశీర్షము, దూలపు పీఠము; బోదె; (Mountaineering) నిటారుగానున్న కొండ శిఖరమునుండి వ్రేలాడుచుండు గట్టిపడిన మంచు. ~ED[2] a.

corniferous, a. (geol.). ఛకరకపు చెకుముకి రాయి గల; అట్టి రాయిని ఉత్పత్తి చేయు.

Cornish, a. & n. **1.** ఇంగ్లాండులో కార్న్వాల్ రాష్ట్ర సంబంధమైన; ~ *boiler*, పొగ గొట్టము గల స్తంభాకారపు నీళ్ళ కాగు; ~ CHOUGH, PASTY[1], కార్న్వాల్ సముద్రవేలావతీభేదము; ~*Riviera*, కార్న్వాల్ లోని దక్షిణసముద్ర తీరము. **2.** n. The ~, కార్న్వాల్ భాష (18 శతాబ్దినుండి రూపుమాసినది).

cornopean. See CORNET[1].

cornstone, n. ఎరుపు ఆకుపచ్చ మచ్చలుగల సున్నపు రాయి, ఎర్ర ఇసుకరాతి పొర అడుగుననుండు రాతి పొర.

cornucopi|a, n. (pl. *-as*). కోరినదెల్ల ఇచ్చునది, కల్పవృక్షము వంటిది; ధాన్యఫలపుష్పములను వర్షించుచున్నట్లు శిల్పములో ప్రదర్శించెడి మేక కొమ్ము; ఈ రూపముతోనున్న నగిషీ పాత్ర; సరుకులతో నిండియున్న కొట్టు. ~AN a.

cornuted, a. కొమ్ములు గల, కొమ్ముల వంటి బొడిపెలు గల.

corny[1], a. ధాన్యవాన్, ధాన్యసంబంధమైన.

corny[2], a. ఆనెలు గల, ఆనెల సంబంధమైన; (sl.) పాతకాలపు, ఛాదస్తపు.

corolla, n. (bot.). పూవులో అండాశయము చుట్టునుండెడు రేకులు, దళపుంజము, ఆకర్షణ పత్రావళి. corollACEOUS a.

corollary, n. ఉపసిద్ధాంతము, ఉపనిగమనము, అనువృత్తి; అనుమితాంశము; ఫలితము, పర్యవసానము.

corona[1], n. (pl. *-ae*). **1.** సూర్యచంద్రులచుట్టు కనపడు చిన్న కాంతివలయము, పరివేషము; సూర్యునికెదురుగా కన్పట్టుచుండు అట్టి కాంతివలయము, ANTHELION; సంపూర్ణ సూర్యగ్రహణములో చంద్రబింబముచుట్టు కన్పట్టునట్టి తెల్లని కాంతివలయము (ఇది సూర్యకాంతిచే నేర్పడినదని యిప్పుడు తెలిసినది). **2.** చర్చి కప్పునుండి వ్రేలాడదీయు దీప గుచ్ఛము, దీపవృక్షము. **3.** (archit.). కపిశీర్ష మధ్యమున నిలువుగా పొడుచుకొనివచ్చు వెడల్పైన భాగము. **4.** (anat.). దేహమందలి శిఖరాకృతిగల భాగములు. **5.** (bot.). బీజ మకుటము. **6.** కుంచె ఆకారములో విద్యుత్ప్రసారము.

corona[2], n. హవానా పొగచుట్టలో ఒక రకము.

|| **coronach**, n. (స్కాట్లాండ్ ఐర్లాండ్ లలో) శ్మశానగీతము, విలాపగీతము, చరమగీతము.

coronal[1], n. కిరీటము; పూలదండ; శేఖరము.

coronal[2], a. (Anat.) శిరస్సు ఉపరిభాగ సంబంధమైన; ~ *suture*, కపాలములోని ఫాలాస్థికను పార్శ్వపు అస్థులతో వేరుచేయు అడ్డ కుట్టు; (Bot.) కాంతివలయసంబంధమైన.

coronary, a. (anat.). కిరీటమువంటి, కిరీటాకృతిగానున్న; (~ *arteries*, హృద్ధమని, హృదయధాతువులకు రక్తమును పంచు నాళము; ~ THROMBOSIS, రక్తము గడ్డ కట్టుకొని హృదయచలనమాగిపోవుట.

coronate, -ated, aa. (bot. & zool.). కిరీటమువంటి అవయవముగల.

coronation, n. పట్టాభిషేకము; ~*-oath*, పట్టాభిషేకసమయమున అభిషిక్తుడు చేయు ప్రతిజ్ఞ.

coroner, n. దుర్మరణము పాలైనవారి శవములను పంచాయితీచేయునట్టి పట్టణ లేదా మండలాధికారి; ~*'s inquest*, మృతిహేతువునుగూర్చి coroner తన కోర్టులో జరుపు విచారణ; భూస్థాపిత నిధులను కనుగొన్నప్పుడు విచారించు అధికారి; (orig.) రాజుగారి వ్యక్తిగత ఆస్తులను నిర్వహించు అధికారి. ~SHIP n.

coronet n. (సామంతరాజులు ధరించు) కిరీటము; స్త్రీలు అలంకారార్థము తలచుట్టుధరించు ఆభరణము;పూలదండ;(Anat.)గుర్రపుడెక్కకు మీదిభాగము.

coroneted, a. సామంతకిరీటము ధరించిన.

coronoid, a. (anat.). కాకిముక్కువలె వంకర తిరిగిన, వక్రమైన, చంచుభ (ఎముకల యొక్క ప్రవర్ధ భాగములనుగూర్చి).

corozo, n. (pl. *-os*). దక్షిణ అమెరికాలోని ఒక తాటిచెట్టు జాతి; గజదంతతాళము; ~*-nut*, ఆ చెట్టు విత్తనము (దీనినుండి vegetable ivory సిద్ధముచేయుదురు).

corporal[1], a. మానవదేహ సంబంధమైన; ~ *punishment*, శారీరకదండనము; వ్యక్తిగతమైన; (arch.) ~ *oath*, పవిత్ర వస్తువును ముట్టుకొని చేయు ప్రతిజ్ఞ. ~LY[2] adv.

corporal[2], -as, n. (Mass ప్రార్థన జరుపు సందర్భమున పవిత్ర వస్తువులనుంచు) వస్త్రము.

corporal[3], n. సైన్యములో Sergeant క్రింది ఉద్యోగి; (*the little C*~, నెపోలియన్ 1); ||*ship's* ~, యుద్ధ నౌకమీద master-at-arms క్రింది పోలీసు ఉద్యోగి.

corporality, n. భౌతిక అస్తిత్వము;

దేహము; (pl.) దేహవిషయములు, అవసరములు మొదలగునవి.

corporate, a. సంస్థగా ఏర్పడిన; ~ *body, body* ~, నిగమిత నికాయము; ~ *town,* పురపాలన హక్కులుగల నగరము; వివిధ వ్యక్తులతోకూడి ఏకసంస్థకుచెందిన, సమష్టి; రాజకీయ వ్యవస్థకుచెందిన. ~LY² adv.

corporation, n. సంస్థ, వివిధ వ్యక్తులు కలిసి ఏర్పడిన సంస్థ; చట్టము ప్రకారము కృత్రిమముగా నిర్మితమైన ఒకేవ్యక్తి, పెక్కురు సభ్యులతోకూడిన శాసనసభ చేసిన చట్టము (~ *aggregate*), or one (~ *sole*); *municipal* ~, పురపాలకసంఘము, నగరపాలిక, నగర నిగమము; (colloq.) బొజ్జ, బొర్ర.

corporative, a. కార్పొరేషన్ సంబంధమైన, పురపాలక సంఘసంబంధి.

corporator, n. కార్పొరేషన్ సభ్యుడు, పురపాలక సంఘసభ్యుడు.

corporeal, a. శారీరకమైన, దైహికమైన; భౌతికమైన; (Law) మూర్తమైన, ప్రస్ఫుటమైన, సాకారమైన; ~ *hereditament,* వస్తురూపమైన వారసత్వపు ఆస్తి. ~ITY n., ~LY² adv.

corporeity, n. శరీరత్వము, శరీరిత్వము, మూర్తిమత్వము; శరీరగత పదార్థము.

corposant, n. బంతివంటి మెరుపు, తుఫానువేళ ఓడలో అప్పుడప్పుడు కనిపించు గోళాకారపు వెలుగు, St. Elmos fire, ఎల్మో సంతు అగ్ని.

corps, n. (pl. *same*) 1. సైన్యము. 2. ఒక ప్రత్యేక కార్యార్థము ఏర్పడు (వైద్య, గూఢచారి) దళము, పటాలము. 3. జర్మనీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘము. 4. ~ *d'armee,* సైనికదళము; ~*de ballet,* నృత్యనాటక నర్తకబృందము; *C~ diplomatique,* రాజధానిలోని సర్వవిదేశీయ రాజదూతవర్గము, రాజనయిక దూతసంవర్గము.

corpse, n. (మానవ) శవము; ~-*candle,* శ్మశానములో లేదా సమాధిపై కానవచ్చు దహనశీలముకాని మంట (దీనిని మరణసూచనగా నమ్ముదురు).

corpul|ent, a. స్థూల (కాయ); బలిసిన. ~-ENCE, -ENCY nn.

corpus, n. (pl. -*pora*). రచనానికాయము, సంకలనము, గ్రంథసంగ్రహము; ~ *juris,* శాసన సముదాయము; ~ *delicti,* శాసన నిషిద్ధములు, అపరాధాంశములు; (Physiol.) జంతుదేహములో విలక్షణమైన నిర్మాణముగల భాగము; *C~ Christi,* ఏసుక్రీస్తు దేహపు విందు పండుగ; (Thursday after Trinity Sunday).

corpuscle, corpuscule, n. కణము, జీవకణము, (pl.) రక్తకణములు; వైద్యుత పరమాణువు.

corpuscular, a. అణువులతో కూడిన, అణుసంబంధమైన; ~(EMISSION) *theory of light,* కాంతికణ సిద్ధాంతము.

corral, n. & v.t. 1. పశువులశాల, కొట్టము; యుద్ధ శిబిరములలో సాయుధ శకటములు నిలుపు దొడ్డి; అడవి మృగములను పట్టుటకు ఏర్పరచు ఆవరణము. 2. v.t. సాయుధశకటములను ~ లో అమర్చు; పశువులను శాలలో కట్టు; *(colloq.) పట్టుకొను, బంధించు.

correct¹, v.t. సరిదిద్దు, సవరించు; తప్పులు దిద్దు; మందలించు, బుద్ధి చెప్పు; దోషిని బాగు చేయు; దోషిని శిక్షించు; ప్రతిక్రియ చేయు; సరిచేయు; ప్రమాణీకరించు.

correct², a. వాస్తవమైన, యథార్థమైన; సముచితమైన; శుద్ధమైన, నిర్దుష్టమైన. ~LY² adv., ~NESS n.

correction, n. దిద్దుబాటు (*I speak under* ~, నేనుపొరపాటుగా చెప్పియుండవచ్చును); ఒప్పు, శుద్ధపాఠము; దండన; *house of* ~, కారాగారము, జైలు. ~AL a.

correctitude, n. పరిశుద్ధత, మంచినడత.

corrective, a. & n. సరిదిద్దునట్టి; విరుగుడు. ~LY² adv.

corrector, n. దిద్దువాడు, సవరించువాడు; విమర్శకుడు; || ~ *of the press,* ప్రూఫులు దిద్దువాడు; దండించువాడు.

correate¹, n. అవినాభావ సంబంధముగల రెండు వస్తువులలో ఒకటి.

correlate², v.i. & t. పరస్పరము సంబంధించియుండు; పరస్పర సంబంధము కలిగించు.

correlative, a. & n. అన్యోన్యసంబంధముగల, అన్యోన్యాశ్రితమైన; సదృశమైన, సామ్యముగల; (Gram.) నిత్యసంబద్ధ (పదములు) (యత్ తత్ శబ్దములవలె); (n.) నిత్యసంబద్ధ పదములేదా వస్తువు. correlatION n., ~LY² adv., correlativITY n.

correspond, v.i. అనుగుణముగా ఉండు; పోలియుండు, సదృశముగనుండు; సరిపడు, సమానముగా నుండు; ఉత్తర ప్రత్యుత్తరములతో సంప్రతించు; ~*ing member,* విద్వత్సంఘములో స్థానికుడుకాని గౌరవసభ్యుడు. ~-ingLY² adv.

correspondence, n. అనుగుణ్యము, సామరస్యము; పత్రవ్యవహారము; జాబులు; ~ *school,* ఉత్తర ప్రత్యుత్తరములద్వారా విద్యగరపు పాఠశాల; అనురూపత.

correspondent, n. & a. పత్రికావిలేఖరి, పత్రికావిలేఖరిగా నియుక్తుడైనవాడు; తమతో దేశాంతరమునుండి వ్యాపారము సాగించు వ్యక్తి లేదా సంస్థ; విద్యాసంస్థలలో ప్రభుత్వముతో తదితరులతో సంప్రతించు అధికారి, (adj.) తత్సంబంధమైన. ~LY² adv.

corridor, n. నడవ, వసారా, తాళ్వారము; ఒక భవనములోని వివిధ భాగములను కలుపు బాహిరమార్గము; (Pol.) సముద్రతీరము మొదలగువానికి పరరాజ్యముగుండా పోవు త్రోవ, సన్నని చీలికగా నుండు భూఖండము; || ~ *train,* ఈ చివరనుండి ఆ చివరవరకు నడచిపోవ వీలగు సన్నని త్రోవగల రైలు బండి.

|| **corrie,** n. (Sc.).పర్వత పార్శ్వమున వృత్తాకారమగు పల్లము, గహ్వారము.

corrigendum, n. (pl. -*da*). సవరించవలసినవి, తప్పొప్పుల పట్టిక, శుద్ధపత్రము.

corrigible, a. సరిదిద్దుటకు వీలైన; విధేయమైన; తప్పునంగీకరించెడు.

corrival, n. = RIVAL.

corroborant, a. & n. బలవర్ధక (ఔషధము); ధ్రువపరచెడి (అంశము).

corrobor|ate, v.t. (శాసనము మొదలగునవి) రూఢిపరచు; ధ్రువపరచు, దృఢపరచు; బలపరచు; సాక్ష్యమాధారముగా రూఢిపరచు. ~atIVE, ~atORY, aa., ~atOR n.

corroboration, n. అదనపు సాక్ష్యమాధారముగా స్థిరీకరించుట, ధ్రువపరచుట.

corroboree, n. ఆస్ట్రేలియా ఆదివాసుల నృత్యము.

corrode, v.t. & i హరింపజేయు, కొంచెము కొంచెముగా తినివేయు (త్రుప్పు, రసాయన ద్రవ్యములు, వ్యాధిమొదలగువానివలె);(v.i.) హరించిపోవు, జీర్ణమగు. corrosION n.

corrosive, a. & n. తినివేసెడి, హరింపజేసెడి (వస్తువు); ~ *sublimate,* (Commerc.)mercuric chloride, పాదరసిక హరిదము, తీవ్రమైన కటువిషము. ~LY² adv., ~NESS n.

corrugate, v.t. & i. ముడుతలు పడునట్లు చేయు, ముడుతలుపడు; ఉబ్బెత్తులు వచ్చునట్లు

చేయు: *~d iron,* వళిమయమైన ఇనుప రేకులు, తరగల వరుసను పోలిన యినుప రేకులు. corrugATION n.

corrugator, n. కనుబొమ ముడిపడునట్లుచేయు కండరము.

corrupt¹, a. క్రుళ్ళిన, చెడిపోయిన; పతిత మైన, భ్రష్టమైన; క్రూరమైన, లంచగొండి యైన; ఉల్కోచమైన; దుష్టములైన, చేర్పులు మార్పులకు లోనైన (భాష, గ్రంథము); *~ practices,* ఎన్నికలలో లంచములిచ్చు దురాచారము. ~LY² adv., ~NESS n.

corrupt², v.t. & i. చెరచు, కలుషితముచేయు (lit. & fig.); లంచమిచ్చు; భాషాపారిశుద్ధ్యమును చెరచు; చెడిపోవు, భ్రష్టమగు. corruptIVE a.

corruptible, a. చెడిపోయెడు, భ్రష్టశీలము గల; నశించెడు, దుర్వర్తనశీలమైన. ~BILITY n., ~bLY² adv.

corruption, n. క్రుళ్ళుట, దుష్ప్రవర్తన, అవినీతి, లంచగొండితనము, భ్రష్టాచారము; (భాషయొక్క) అపభ్రంశరూపము, అపశబ్దము; (Law) *~ of blood,* దేశబహిష్కృతుడైన వ్యక్తిపై ఆ దండన కలిగించు ఫలితము, వారసత్వపు హక్కు తొలగింపు మొదలగునవి.

corsac, -sak, n. (zool.). తురకదేశపునక్క.

corsage, n. చోళి, చనుకట్టు, స్త్రీలు వక్షస్థలముపై ధరించు ఉడుపు, స్తనాంశుకము, అంగదట్టము, స్త్రీల చల్లడము; *నడుమునకు కట్టుకొను పూలగుత్తి.

corsair, n. దొంగలఓడ; సముద్రపు దొంగ, ఓడదొంగ, జలదస్యుడు.

corse, n. (arch., poet.). See CORPSE.

corset, n. స్త్రీలు రవికెలోపల ధరించు బాడీ, గుత్తమైన చనుకట్టు. ~ED² a.

corslet, -selet, n. ఉరస్త్రాణము,వక్షస్త్రాణము, గుత్తపు అంగీ, బిగువుటంగీ; (Zool.) కీటకపు రొమ్ము భాగము.

cortège, n. పరివారము, పరిజనము; (శవము) ఊరేగింపు. [F]

Cortes, n. pl. స్పెయిన్ లేదా పోర్చుగల్ లోకసభలలో ఎగువదిగువ సభలు. [Sp., Port.]

cortex, n. (pl. *-tices*). బెరడు; మెదడు పైనుండు ధూసరవర్ణ పదార్థము, మూత్ర పిండముల మీది పై భాగము; వల్కలము.

cortical, a. (Bot.) బెరడు సంబంధమైన; (Anat., Zool.) జంతుశరీరపుతేదా అవయవపు బహిర్భాగసంబంధమైన.

corticate, -ated, aa. బెరడుగల, బెరడువంటి.

cortisone, n. మూత్రపిండము పైనుండు గ్రంథిలోని బహిర్భాగములో ఉత్పన్నమగు harmone ల వర్గములలో నొకటి. [P]

corundum, n. కురువిందము, sapphire, ruby, blue, grey, brown, black రాళ్ళ జాతిలో చేరినది; స్ఫటికామ్లజనిద లోహజాతి.

coruscate, v.i. తళుక్కుమను, మెరయు. coruscANT a., coruscATION n.

corvee, n. (feudal). వెట్టిచాకిరీ (1776 కు పూర్వము ఫ్రెంచి రైతులచే భూస్వాములు చేయించుకొన్న వెట్టిచాకిరీకార్మికశాసనము).

corvette, n. (naut.). ఒకరకపు చిన్న యుద్ధ నౌక (hist.); అమితవేగముగాపోవు సహాయ నౌక.

corvine, a. కాకి సంబంధమైన; కాకి లేదా మాలకాకి వంటి, కాకభము.

Corybant, n. (pl. *-s, -es*), ప్రాచీనకాలమున ఏషియా మైనరులో జరిగెడి Cybele అను ప్రకృతిదేవత సంబరములో పూజారి. corybantIAN, CoribantIC, CoribantINE aa.

Corydon, n. పసులకాపరుల పాటలందలి విశిష్ట గ్రామీణపాత్ర.

corymb, n. (bot.). సమశిఖ, రెమ్మపై పూలు వికసించు ఒక తీరు, ఒకరకపు పుష్పవిన్యాసము. ~OSE¹ a.

coryphaeus, n. (pl. *-aei*). గాయకబృంద నాయకుడు; వల్లవిపాడు ముఖ్యుడు.

coryphee, n. నృత్యనాటికలో ప్రధాన నర్తకి, నర్తకుడు.

coryza, n. జలుబు, పీనసము, పడిసెము.

cos¹, n. (Also *Cos lettuce*) కోసు, ఒకవిధమైన కాబేజీ.

cos², n. Abbr. of COSINE, కొసైన్ పదమునకు సంక్షిప్త రూపము.

cose, v.i. తనకు సౌకర్యముండునట్లు చూచుకొను (back formation of COSY).

cosecant, n. (trig.). ఒక కోణపు పూరకకోణమునకు గీసిన ఖండరేఖ, (abbr. *cosec*) వ్యుత్క్రమ జ్యా.

coseismal, a. & n. భూకంపతరంగముచే జరుగు ఏకకాల కంపనమునకు సంబంధించిన; (n.) అట్లు ఏకకాలమున కంపించు స్థానములను కలుపు సరళ లేదా వక్రరేఖ.

||**cosh,** n. & v.t. (sl.). బడితె, దుడ్డుకర్ర, ప్రాణసంరక్షకము, (*~-boy,* దుడ్డుకర్ర ధరించినవాడు); (v.t.) బడితెతో కొట్టు.

cosher, v.t. బుజ్జగించు, లాలించు, ప్రేమించు.

cosignatory, a. & n. ఇతరులతో పాటు చేవ్రాలు చేసెడు (వ్యక్తి).

cosine, n. (trig.). కోటిజ్యా. (abbr. *cos*).

cosmetic, a. & n. అంగరాగము, అలంకరణ ద్రవ్యము, పరిమళ ద్రవ్యము.

cosmic, a. విశ్వసంబంధమైన; *~ philosophy* = foll. విశ్వతత్త్వము; *~ rays,* కాస్మిక్ కిరణములు; అన్ని దిక్కులనుండి సమముగా భూమిపై బడునట్టి అత్యధికవైద్యుతశక్తియు అత్యధిక భేదకశక్తియు గలిగిన కిరణములు. ~AL a., ~alLY² adv.

cosmism, n. విశ్వము స్వయంచాలకమను వాదము. cosmIST n.

cosmo- in comb. విశ్వ-; *~-geny,* జగదుత్పత్తి, సృష్టిపరిణామము; *~-logy,* విశ్వశాస్త్రము; *~-logist,* విశ్వశాస్త్రజ్ఞుడు; *~-logical,* విశ్వశాస్త్రసంబంధమైన; *~-plastic,* విశ్వమును రచించెడి.

cosmogony, n. జగదుత్పత్తి (వాదము). cosmogonIC(AL) aa., ~IST n.

cosmography, n. విశ్వపు లేదా భూగోళపు స్వరూప స్వభావ వర్ణనము, లేఖనము. cosmoGRAPHER n., cosmoGRAPHIC(AL) aa.

cosmopolis, n. నానాజాతులుండు నగరము.

cosmopolitan, a. & n. సర్వదేశములకు చెందిన, విశ్వనాగరికుడు; జాతీయదృష్టి నధిగమించిన వ్యక్తి. ~ISM n. ~IZE v.t. & i.

cosmopolite, n. & a. ప్రపంచపౌరుడు; (adj.) సంకుచితమైన జాతీయ భావములు లేని(వాడు). ~ISM n.

cosmopolitical, a. విశ్వ రాజనీతికి సంబంధించిన, ఏక ప్రపంచదృష్టితోకూడిన రాజనీతి సంబంధమైన.

cosmorama, n. Peep-show ద్వారా ప్రపంచములోని అన్ని భాగములను సూక్ష్మచిత్రములుగా చూపించుట, విశ్వదృశ్యావళి, భూచిత్ర ప్రదర్శనము; సర్వతోదృశ్యము. cosmoramIC a.

cosmos¹, n. బ్రహ్మాండము సువ్యవస్థితమగు అఖండ పదార్థమని భావించుట, విశ్వాకాశము, విశ్వవ్యవస్థ, బ్రహ్మాండము; సువ్యవస్థితమైన భావముల రాశి; అనుభవ సర్వస్వము.

cosmos[2], n. Dahlia వంటి పలురంగుల పూలు పూయు ఒకజాతి మొక్క.

Cossack, n. రష్యా సైన్యములో ఆశ్విక దళములోని ఒక యోధజాతి వ్యక్తి; ~ *post*, సరిహద్దు కాపు ఆశ్వికదళము.

cosset, n. & v.t. పెంపుడు గొర్రెపిల్ల; (v.t.) గారాబము చేయు, బుజ్జగించు.

cost[1], n. క్రయధనము; *prime* ~ (also ~ *price*), వర్తకుని కొనుగోలు వెల; (pl.) గెలిచినవారికిచ్చు దావాకర్చులు, వ్యాజ్యకర్చులు; కాలము, పని మొదలగు వానివలన కలిగిన వ్యయము; *at* ~, ప్రారంభవ్యయము; *at all* ~*s*, ఏమైనను సరే, ఎంతైనను సరే; *at the* ~ *of*, నష్టమునకు ఒప్పుకొని; *count the* ~, సాధక బాధకములాలోచించు; *to* a person's ~, ఆ వ్యక్తికగు నష్టము; ~ *accountant, clerk*, ఒక వ్యాపారములో అయిన కర్చు లన్నిటికి పద్దులువ్రాయు గుమాస్తా (ముఖ్యముగా దుబారాకర్చు తొలగించుటకు), లాగత్ లేఖాపాలుడు; ~*-book*, గనికి సంబంధించిన కర్చులు లాభములు చూపు పుస్తకము. ~LESS a.

cost[2], v.i. & t. కర్చుఅగు, వెలయగు, తగులు; ~ *the writer infinite labour*, రచయితకు బోలెడు శ్రమయగు; ~ *him his crown*, సింహాసనము కోల్పోవలసివచ్చెను; ~ *him dear(ly)*, అధికముగా అపరాధ శుల్కము చెల్లింపవలసివచ్చెను; (Commerc.) వెల నిర్ణయించు.

costal, a. ప్రక్క ఎముకలకు సంబంధించిన, బరిబద్ద యెముకల, పార్శ్వాస్థిసంబంధి.

costard, n. || ఒకరకపు పెద్ద ఆపిల్ పండు; (arch.) తలకాయ.

costate, a. బరిబద్ద ఎముకలుగల, ప్రక్క ఎముకలుగల, చువ్వలుగల.

|| **costean**, -**een**, v.i. (mining.). ఖనిజపు ఉనికిని గుర్తించుటకై అడుగున రాయి తగులు వరకు గోతులు త్రవ్వు.

|| **coster(monger)**, n. వీధులందు త్రోపుడు బండిలో పండ్లు, చేపలు మొదలగునవి అమ్ము వ్యక్తి.

costive, a. మలబద్ధకముగానున్న; (fig.) పిసినిగొట్టైన, కక్కురితిపడెడు. ~NESS n.

costl|y, a. వెలగల, ఎక్కువ కరీదైన; ప్రియమైన. ~INESS n.

costmary, n. వాసనగల ఒక ఓషధి,(పూర్వము మందుగాను, మద్యములోవేయు పరిమళద్రవ్యముగను వాడుచుండిరి).

costume, n., & v.t. (కేశసంస్కారములతో గూడిన) వేషధారణశైలి; దుస్తుల సామగ్ర్యము, ఉడుపులు, ఆహార్యము; ~ *jewellery*, అలంకారార్థము ధరించు గిల్టు నగలు; ~ *piece*, చరిత్ర కాలోచితములైన ఉడుపులు ధరింపబడు రూపకము; (v.t.) ఉడుపులు మొదలగు వేషధారణ సామగ్రి సమకూర్చు.

costumier, -**umer**, n. దుస్తులమ్మువాడు; వేషభూషలు సిద్ధముచేయువాడు.

cosy, -**zy**, a. & n. సుఖకరమైన, వసతిగానున్న, హాయిగా (వ్యక్తికిగాని స్థలమునకుగాని); (n.) ఏకాంతమందు పైన చాందినీతో ఒక యెడ ఇద్దరు కూర్చుండవీలగు ఆసనము; *tea, egg*, -~, టీ, గుడ్లు వీటిలోగల వేడి తగ్గకుండ పైనవేయు బొంతకప్పు. cosi-LY[2] adv., cosiNESS n.

cot[1], n. & v.t. చిన్నపాక, చావడి; *bell-, sheep-*, ~, ఘంటాకారపు పాక, అలవ; (poet.) కుటీరము, గుడిసె; (v.t.) (గొర్రెలను) దొడ్డిలోపెట్టు.

cot[2], n. (Anglo-Ind.) మంచము; (Naut.) ఉయ్యాలపానుపు; || ఉయ్యాల, తొట్టె; శిశువుల ఆసుపత్రిలోని శయ్య.

cot[3], n. abbr. of COTANGENT.

cotangent, n. (trig.). కోటిస్పర్శజ్యా.

cote, n. పశువులకొరకైన దొడ్డి, శాల, అలవ, చావడి, కోష్ఠము; *dove-*~, పావురముల గూడు; *hen-*~, కోళ్ళగూడు; *sheep-*~, గొర్రెలదొడ్డి, అలవ.

co-temporary, CONTEMPORARY అను దానికి ఈమాట 18 శతాబ్దమున ఎక్కువ వాడుకలోనుండెను.

co-tenant, n. తోటి బాడుగవాడు.

coterie, n. ఏకాభిరుచిగల వ్యక్తుల సముదాయము, గోష్ఠి, ముఠా, ఆంతరంగిక మండలి; సమాజమందలి ప్రత్యేకమండలి.

coterminous, a. Var. of CONTERMINOUS.

cothurnus, n. (pl. -*ni*.) ఏథెన్సు (దుఃఖాంత) నాటకమందలి విషాద పాత్రధారి తొడుగుకొను ఎత్తు మడమల బూటు; (fig.) ఆడంబర మగు శైలి.

co-tidal, a. ~ *line*, ఏకకాలమున సముద్రపు పోటు ఎక్కువగానుండు ప్రాంతములను మాన చిత్రములో కలుపురేఖ, సమజ్వారీయమైన.

cotillion, -**llon**, n. ఫ్రెంచిదేశీయమైన ఒకానొక జాతి నృత్యములన్నిటికిని చెల్లు పేరు; ఈ నృత్యసంబంధి సంగీతము.

cotoneaster, n. ఉత్తర యూరపులోని చిన్న పొద.

cotta, n. ఒకవిధమైన పొట్టి అంగీ.

cottage, n. పాక, గుడిసె, కుటీరము; ~ *hospital*, వైద్యబృందము స్థాయిగానుండని కుటీర వైద్యశాల; ~ *loaf*, ఒక చిన్నది మరియొక పెద్దది కలిసిన ఒక విధమైన రొట్టె; ~ *piano*, చిన్నదైన జు పియానో.

cottager, n. కుటీరవాసి, గుడిసెలోనుండువాడు.

|| **cottar**, -**er**[1], n. స్కాట్‌లాండ్‌లో పొలములోని గుడిసెలో కాపురముండి అవసరము కలిగినప్పుడు నిర్ణీతమైన బత్తెము పుచ్చుకొని కూలిచేయువాడు; = COTTIER.

cotter[2], n. యంత్రభాగములు మొదలగువాని బిగించియుంచు సీల, మేకు; ~*-pin*, సీలను జారిపోకుండ ఒక స్థలమందు నిలిపియుంచు మేకు.

|| **cottier**, n. కుటీరవాసి, పేదవాడు; పోటీలో నిర్ణయమైన కౌలుప్రకారము చిన్నచిన్న భూభాగములను (~ *tenure*, పద్ధతిపై) కౌలుకు దీసికొను ఐర్లాండు కర్షకుడు.

cotton[1], n. దూది, ప్రత్తి; ~*-plant*, ప్రత్తి చెట్టు; నూలు, దారము; *sewing-*~, కుట్టు దారము; నూలువస్త్రము; GUN-~, నత్రజని గంధక ఆమ్లములలో తడిపి పేల్చుట కుపయోగించెడి దూది; ~*-cake*, పశువుల ఆహారమునకై ప్రత్తిగింజలు ఆడగా వచ్చిన గానుగుపిండి; ~*-grass*, తెల్లని పట్టువంటి నూగుకల మొక్కలజాతులు; || ~*-lord*, ప్రత్తి వ్యాపారములో ప్రముఖుడు; ~*-spinner*, నూలు వడుకువాడు, నూలుమిల్లు యజమాని; ~*-tail*, అమెరికాలోని తెల్లని కుచ్చువంటి తోకగల కుందేలు; ~ *waste*, యంత్రములు తుడుచుట కుపయోగించు తెగిపోయిన నూలు చుట్టలు; || ~ *wool*, దూదిపింజలు; ~ *yarn*, బట్టనేయుటకై సిద్ధముచేసిన నూలు దారము. ~Y[2] a.

cotton[2], v.i. అంగీకరించు, పరస్పరము ఏకాభిప్రాయులగు; ~ *up*, స్నేహసూచకము అయిన ప్రయత్నములుచేయు; దండింపగు; ~ *on to*, పద్దకు కొనిపోవు; ~ *on (to)*, (sl.) గ్రహించు.

cottonocracy, n. ధనవంతులైన ప్రత్తి వ్యాపారి వర్గము. **Cottonopolis** n. (joc.), ప్రత్తి నగరము (మాంచెస్టరు).

cotyledon, n. బీజపత్రము; navelwort pennywort మొదలగు చెట్లతో కూడిన వృక్షజాతి.

cotyledonous, a. బీజపత్రముగల.

cotyloid, a. (anat.). గిన్నెఆకారముగల..

couch^{1}, n. పరుపు, శయ్య; నిద్రించుట కుపయోగించు మంచము; చేరగిలబడుటకు వీలుగా నుండు సోఫా, మంచె.

couch^{2}, v.t. & i. పండుకొను (now only in p.p); మంచెపోయు, పాదిచేయు; ఈటె మొదలగువానిని విసరుటకై క్రిందికి వంచు; కంటిలోని పటలమును తొలగించు; భావమును మాటలలో వ్యక్తపరచు; అర్థమును మాటలందు పొదుగు; వంగు, అణగియుండు; మాటువేసియుండు, పొంచియుండు.

couch^{3}, n. (More usu. *~-grass*,) నిడుపైన వేళ్ళుగల ఒకజాతి గడ్డి.

couchant, a. (her.). శరీరభారము కాళ్ళపై మోపి తలపైకెత్తి పరుండియున్న (జంతువులు).

Coueism, n. స్వయంప్రేరణ చికిత్స.

cougar, n. అమెరికాలోని పిల్లిజాతి పెద్ద జంతువు, ఒకవిధమైన పులి.

cough^{1}, n. దగ్గు, కాసరోగము; *~-drop, ~-lozenge*, దగ్గు నుపశమింపజేయు తీపిమందు బిళ్ళలు.

cough^{2}, v.i. & t. దగ్గు, దగ్గించు; *~ out, ~ up*, శ్లేష్మమును బయటికి రప్పించు, దగ్గుచు మాటలాడు; *~ down*, తన దగ్గుతో ఎదుటివానిని మాటాడకుండ జేయు; *~ up* (sl.), మాటలు వెలిగ్రక్కు, ఇష్టములేకుండ మాటాడు, వెలార్చు, ఉత్పత్తిచేయు.

could. See CAN^{2}.

couleur de rose, a. & n. = గులాబిరంగు (గల). [F]

coulisse, n. (Usu. pl.)రంగస్థలమందలి పార్శ్వ కక్ష్యభాగములు; పార్శ్వభాగముల రెంటి నడుమగల స్థలము; తూము తలుపులు మీదికి క్రిందికి నడచుగాడి.

couloir, n. కొండప్రక్క నిటారుసందు. [F]

coulomb, n. ఒక ampere ప్రవాహముగుండా ఒక సెకండ్‌లో ప్రసరించు విద్యుత్పరిమాణము.

coulter, *col-, n. నాగలికర్రు.

coumarin, n. Tonka bean మొదలగువాని గింజలనుండి లభించు స్ఫాటిక సుగంధ ద్రవ్యము.

council, n. మతవిషయ సమాలోచక సమితి; సలహాసంఘము, సమాలోచనసభ; (hist.) *Great C~*, రైతు నాయకులతోను, మత ప్రతినిధులతోను కూడిన సలహాసభ (తుది సమావేశము 1604 లో జరిగినది); CABINET ~, మంత్రిమండలి; కౌన్సిలర్స్‌తో కూడిన సభ, || PRIVY~ వంటిది; Privy *C~*, వలసరాజ్యములనుండి వ్యాజ్యములపై అప్పీలు విచారించు బ్రిటిష్ కేంద్ర న్యాయస్థానము; *C~ of State*, విదేశమందలి శాసనసభ; || బ్రిటిష్ క్రౌన్ కాలనీ లేదా బ్రిటిష్ డిపెండెన్సీ గవర్నరుకు సలహానిచ్చు మండలి; నగర పట్టణాదుల స్థానిక పరిపాలన మండలి; *C~ of War*, అత్యయిక పరిస్థితులందు కలిసికొను ప్రముఖోద్యోగుల (కొన్ని విదేశములందు) శాశ్వత సైనికసంఘము; *~-board*, కౌన్సిల్ సభ్యులు పరివేష్టించి కూర్చుండు బల్ల; *~-chamber*, కౌన్సిల్ సమావేశమగు గది; *~-house*, కౌన్సిల్ సమావేశమగు భవనము, పురపాలకసంఘము వారు నిర్మించిన భవనము.

councillor, n. పురపాలక సంఘములవంటి వానిలో సభ్యుడు. ~SHIP n.

counsel^{1}, n. సలహా, సంప్రతింపు; *take ~*, సలహాచేయు; హితబోధ; (Theol.) *~ of perfection*, (క్రీస్తు, ఆతని శిష్యులు చెప్పిన) సమస్తజనముల కన్వయించని విధినిషేధములు; పథకము; దావాలో సలహాచెప్పు న్యాయవాదుల మండలి; న్యాయవాది; *Queen's, King's, C~*, సీనియర్ న్యాయవాది.

counsel^{2}, v.t. సలహా చెప్పు, హితబోధచేయు; సిఫారసు చేయు.

counsellor, n. సలహా చెప్పువాడు, హితబోధకుడు; *~-at-law*, సలహానిచ్చు వకీలు.

count^{1}, n. లెక్క, గణన, ఎంపిక; *keep ~*, ఉన్నవాని లెక్క తెలియు; *lose ~*, ఎన్నియున్నవో యెరుగకుండు; మొత్తము; ఆరోపణ పత్రములోని ఒక్కొక్క ఆరోపణ; *~-down*, క్షిపణులు మొదలగువాని ప్రయోగమునకు ముందు సెకనుల లెక్కింపు; || (H. of Commons) *~-out*, నలుబది సంఖ్యకంటె తక్కువమంది సభ్యులు హాజరైనందున పడు వాయిదా; (Boxing) *~-out*, ముష్టియుద్ధపు పందెమున పడిపోయిన మల్లుడు లేవవలసిన వ్యవధిగా పది సెకన్లు లెక్కించుట (ఆ వ్యవధిలో లేవనిచో అతడోడినట్లే).

count^{2}, v.t. & i. లెక్కించు, గణించు, అంకెలను వరుసగా చెప్పు; *~ up*, మొత్తము కనుగొను; *~ out*, మొత్తమునుండి వస్తువులు తీయునపుడు వరుసగా లెక్కించు; *be ~ed out*, మల్లయుద్ధములో నిర్ణీత కాలమున లేవలేక ఓడు; || *~out the House* (చూడు. పైన), వాయిదా సంపాదించు; గణనమున చేర్చుకొను, ఫలానా అని గణించు; *~ on, upon*, దృఢముగా ఆశించు, విశ్వసించు; లెక్కలోనికి తీసికొను; *that does not ~*, అది లెక్కింపదగినది కాదు; *~ for*, గణింపదగినది; (Sc.) *~ kin (with)*, చెప్పుకోదగిన సంబంధము కలిగియుండు.

count^{3}, n. జమీందారు, earl వంటి భూస్వామి; ~PALATINE, తన భూభాగముపై సర్వం సహాధికారము గలవాడు. ~SHIP n.

countenance^{1}, n. ముఖవైఖరి, ముఖకవళికలు; *change* (one's) *~*, ముఖవైఖరి మారు, *keep* one's *~*, స్థైర్యము వహించుట; ముఖము; స్తిమితభావము; *put out of ~*, కలతపరచు, చికాకుపరచు, *keep* (person) *in ~*, తన సాయమును నిరూపించుచు ఒక వ్యక్తిని స్థైర్యము వహింపజేయు.

countenance^{2}, v.t. ఆమోదించు; ప్రోత్సహించు.

counter^{1}, n. 1. పేకాటలో లెక్కకొరకు వాడు లోహపు లేదా దంతపు బిళ్ళ; కృత్రిమ నాణెము. 2. బాంకువారు వాడుకదారితో వ్యవహారము జరుపుటకై ఏర్పరచిన బల్ల; అంగడిలో రొక్కము పుచ్చుకొని సరుకులిచ్చు బల్ల; *~-jumper* (derog.), అంగడివాడు.

counter^{2}, n. గుర్రపు మెడ మరియు భుజముల మధ్యనుండు రొమ్ము భాగము; ఓడ ముందరి వంపు భాగము.

counter^{3}, n. (fencing). కత్తి యుద్ధములో ఒక విన్యాసము, చేయి కదలకుండ కత్తి మొనను వృత్తాకారములో త్రిప్పుట.

counter^{4}, n. (shoe making). బూటు వెనుక భాగమందలి మడమచుట్టు.

counter^{5}, a. విరుద్ధమైన, ప్రతికూలమైన; వ్యతిరేకమైన; జాలీ, కృత్రిమ, కూటకృతమైన; *~ (rocking turn* or *rocker)*, స్కేటింగ్ ఆటలో అంకెల ఆకారమున గతులు చూపుట.

counter^{6}, v.t. & i. ఎదిరించు, కాదను;

(Chess) ఎదురెత్తులు వేయు; (Boxing) తప్పించుకొని ఎదురుదెబ్బ తీయు.

counter⁷, adv. ఎదురుగా, ప్రతికూలముగా: *hunt, run, go,* ~, విపరీత దశలో వేటాడు, పరుగెత్తు, నడచు.

counter⁸, n. (Abbr. for) counter rocking turn (see ROCK³).

counter-, pref. విరుద్ధ, ప్రతి, స్థానాపన్న.

counter|act, v.t. విపరీత క్రియచే అడ్డగించు, విఫలముచేయు; విరుగుడుచేయు, తటస్థీకరణముచేయు, నిరర్థకముచేయు. ~act-ION n., ~actIVE a.

counter-agent, n. ప్రతికారకశక్తి, ప్రతికూలశక్తి.

counter-approach, n. (mil.). ముట్టడింపబడినవారు ముట్టడించినవారిని కోటబయటనే అడ్డగించుటకు బయట నిర్మించు రక్షణకుడ్యము.

counter-attack, n., & v.t. & i. ఎదురుదాడి, ప్రత్యాక్రమణము; ఎదురు దాడిచేయు, ప్రత్యాక్రమించు.

counter-attraction, n. విరుద్ధాకర్షణము; ప్రత్యాకర్షణము, పోటీఆకర్షణము.

counterbalance, n., & v.t. సరియొత్తు, సరితూకము, ప్రతిసంతులనము; (v.t.) సరితూగు.

counterblast, n. తీవ్రఖండనము, ప్రత్యాఖ్యానము.

counterchange, v.t. & i. అంతర్వినిమయము చేయు, అంతఃపరివర్తనముచేయు; అడ్డగించు; (v.i.) స్థానములు లేదా భాగములు మారు.

countercharge, n. ప్రత్యారోపణము, వాదిపై ప్రతివాదిచేయు దోషారోపణము.

countercheck, n. అవరోధము, ఆటంకము; ఒకదానికి వ్యతిరేకముగా పనిచేయుదాని నిరోధనము; (arch.) మాటకుమాట, ప్రతిభాషణము.

counter-claim, n. ఒకరినుండి హక్కు తనకు సంక్రమింపవలెనను వాదము; ప్రతివాది తనకును కలదని వాదించు హక్కు, ప్రతిదావా.

counter-clockwise. See CLOCK¹. వామావర్తము.

counter-espionage, n. ప్రతి గుప్తచర్య, శత్రుగూఢచారుల చర్యలపై గూఢచారిత్వము.

counterfeit¹, a. & n. (వస్తువు) కృతకమైన, కుహనా, మాయాకల్పితమైన, నకిలీ (ముఖ్యముగా నాణెములు, నోట్లు, దస్తూరీ, వ్యక్తుల విషయమున).

counterfeit², v.t. అనుకరించు, (దొంగ నాణెము, నోట్లు) వేయు, కూట సంతకము చేయు; భావానుకరణముచేయు; (fig.) దగ్గరగా పోలియుండు.

counterfoil, n. ప్రతిపర్ణము, చెక్కు రసీదు మొదలగువాని నకలుభాగము; మారు ప్రతి.

counterfort, n. దన్నుగోడ, ఆనికగోడ.

counter-irritant, n. (వ్యాధిని నయము చేయుటకు మందు) ఎదురు ప్రకోపింపజేయు మందు లేదా చికిత్స, ప్రత్యుద్రేకకారి. **counter-irritation** n.

countermand, v.t., & n. ప్రత్యాదేశించు, (ఉత్తరువును) ఉపసంహరించు; (వ్యతిరేకపు టుత్తరు విచ్చి సైన్యము మొదలగువాని)వెనుకకు పిలుచు; (సరుకులకై ఇచ్చిన ఆర్డరును) రద్దుచేయు; (n.) వెనుకటి ఉత్తరువును రద్దు చేయు ఉత్తరువు.

countermarch, v.i. & t., & n. ప్రతికూల దిశగా పోవుట, (v.i. & t.) అట్లు నడిపించు, నడచు.

countermark, n. (భద్రతకై వేయు) అదనపు గుర్తు; వర్తకులు తమ సరుకుల పెట్టెలపై వేసికొను సొంతగుర్తు; ఉత్పాదకుని గుర్తుకు తోడుగా వేయు ప్రమాణికతాచిహ్నము.

countermine, n., & v.t. & i. (Mil.) ప్రతిసొరంగము, ముట్టడించువారు పాతెడి మందుగనులు పనిచేయకుండుటకై ప్రయోగించెడు మందుగని; విరోధి మందుగనులను ఎగురగొట్టుటకై పాతెడు జలాంతర్గతమగు మందుగనులు; (fig.) ఎదురు పన్నుగడ, ఎదురెత్తు; (v.t.) ఎదురు మందుగని ప్రయోగించు; (v.i.) ప్రతిఖని కల్పించు, స్థాపించు.

countermure, n. కాపుదల గోడ.

counterpane, n. పరుపుమీది దుప్పటిగాక దానిపై నలంకారముగా కప్పునట్టి పూల దుప్పటి, గలేబువంటిది, పలంగ్‌పోష్.

counterpart, n. నకలు, ప్రతిరూపము; (వ్యక్తి వస్తువు మొదలగువాని) జోడు, జత, పూరక రూపము; ముచ్చిలిక, ఒడంబడిక మొదలగువాని ప్రతిరూపము.

counterplot, n., & v.t. & i. ఎదురు కుట్ర (చేయు).

counterpoint, n. (mus.). పాశ్చాత్య సంగీత శాస్త్రములో ఒక పరిచ్ఛేదము యొక్క పేరు, సంవాదిరాగము, సహచలనము.

counterpoise¹, సరితూగుటకై వేయు బరువు, ప్రాసంగము, దడ, దాళా, సమమగు తూకము; సమస్థితి.

counterpoise², v.t. సరితూగునట్లుచేయు, ప్రతిసంతులనము; పరిహారముచేయు; సమస్థితిలోనికి తెచ్చు.

counter-reformation, n. ప్రతిసంస్కరణోద్యమము; క్రైస్తవ మతములో ప్రొటెస్టాంట్ సంస్కరణమునకు ప్రతిగా వచ్చిన ఉద్యమము.

counter-revolution, n. ఎదురు విప్లవము, ప్రతీప విప్లవము, ప్రతిక్రాంతి. ~ARY¹ a. & n. ప్రతీపవిప్లవ సంధి, ప్రతీప విప్లవ యోధుడు.

counterscarp, n. (fortif.). అగడ్త వెలుపలి ఏటవాలు గోడ (ఇది పరిఖాసేతువున కాధారముగా నుండును), బాహ్యపరిఖాప్రవణము.

countershaft, n. యంత్రములో చలనమును ప్రధాన దండమునుండి ఇతర భాగములకు అందజేయు మధ్యస్థదండము, ప్రతిదండము.

countersign¹, n. పహరావారు వాడు సాంకేతిక పదము; గుర్తింపు చిహ్నము.

countersign², v.t. ఒకరు చేసిన సంతకమునకు ఆమోదము చూపు, సంతకము చేయు, ప్రతిహస్తాక్షరము చేయు; ఆమోదించు, ధ్రువీకరించు.

countersink, v.t. రంధ్రము పైభాగమును మరమేకు శిరోభాగము పట్టునట్లు చెక్కు; అట్లు తీర్చిన రంధ్రములో మరమేకును దూర్చు.

counter-tenor, n. (mus.). పుం మధ్యమమున కంటె హెచ్చైన పురుషస్వరము, స్త్రీమంద్రకము, సంగీతశాస్త్రములో ఒక పరిచ్ఛేదము పేరు.

countervail, v.t. & i. సరితూగు, సరితూగునట్లు చేయు; ~*ing duty*, ప్రతివిధాన శుల్కము, దేశీయ వస్తువు లమ్ముటకు వీలుగా దిగుమతులపై వేయు శుల్కము; ప్రతికూలముగ పనిచేయు, ప్రతివిధానము చేయు.

counterweight, n. ప్రతిభారము, సరితూకము.

counterwork, n., & v.t. & i. (Mil.) శత్రువు నిర్మించిన రక్షణకట్టడములకు ప్రతిగానిర్మించినది; (gen.) ప్రతివిధానము; (v.t.) భంగపాటు కలిగించు, విఫలము చేయు; (v.i.) వ్యతిరేకముగ పనిచేయు.

countess, n. count లేదా earl యొక్క భార్య; ప్రభ్వి, సామంతురాలు.

|| **counting-house**, n. ఆయవ్యయముల లెక్కల గది; కార్యాలయము.

countless, n. అసంఖ్యాకమైన, లెక్కింపతరము

గాని, గణనాతీతమైన.

countrified, -ryfied, a. గ్రామీణమైన, మొరటైన.

country, n. దేశము, నాడు, సీమ; ఒక జాతియొక్క భూభాగము; జన్మభూమి, ఒక వ్యక్తికి పౌరసత్వముగల దేశము, పితృదేశము; పల్లె ప్రదేశము (పట్టణప్రదేశము తప్పించి మిగిలినది); ముఖ్యముగా రాజధాని తప్ప తక్కిన భూభాగము; (Cricket sl.) *in the* ~, వికెట్సుకు దూరముగా; ‖ APPEAL[1] *to the* ~, ఎన్నుకొను ప్రజాసమూహము; ~ *club* (orig. U.S.), క్షేత్రక్రీడలకు వీలుగా గ్రామసీమలో కార్యాలయము స్థాపించుకొనినక్లబ్బు; ~ *cousin*, పల్లెటూరి చుట్టము, మొరటువ్యక్తి; ~*-house, -seat*, పల్లెటూరి పెద్దమనిషి నివాసము; ‖ ~ *note*, స్థానికమైన బాంక్ ఇచ్చు బాంక్ నోటు; ~ *party*, పారిశ్రామికాభివృద్ధికి వ్యతిరేకముగా వ్యవసాయాభివృద్ధిని సమర్థించు రాజకీయపక్షము; ~ *side*, పల్లె ప్రాంతము, జానపదులు.

country dance, n. ఇంగ్లాండులో స్త్రీ పురుషుల జంటలు రెండు పెద్దవరుసలుగా ఎదురెదురుగా నిలబడి చేయు గ్రామీణనృత్యము; జానపద నృత్యము.

countryman, n. (fem. *countrywoman*). స్వదేశీయుడు, (పదేనొక) దేశీయుడు; గ్రామీణుడు.

county, n. గ్రేట్ బ్రిటన్ ఐర్లాండ్ లలోని పరిపాలన కేర్పడిన మండలము, జిల్లా; ఆ మండలమందలి ప్రజలు; U.S. లో రాజకీయ స్వపరిపాలనాధికారము గలిగి STATE కంటె చిన్నదైన అందలి భాగము; ~PALATINE, మాండలికుడు; ‖ ~ *corporate*, మండలముగ ప్రకటితమైన పెద్ద నగరము; ~ *council*, మండలపాలకపరిషత్తు; ‖ ~*-court*, మండల సివిలు న్యాయస్థానము; (v.t. colloq.) ఇట్టి న్యాయస్థానములో వ్యాజ్యము జరుపు; ‖ ~ *family*, తరతరములుగ ఆ మండలములో ఆస్తిపాస్తులుగల కుటుంబము; ~ *town*, మండలముయొక్క వ్యవహారములు జరుపుటకైన నగరము, మాండలిక కేంద్రము; ‖ *the* ~, మండల కుటుంబములు.

coup, n. చెప్పుకోదగిన లేదా సఫలమైన ప్రహారము లేదా చేష్ట ప్రయత్నము; (Billiards) బంతిని సూటిగా రంధ్రములోనికి కొట్టు; ~ *d'etat*, దౌర్జన్యయుతమైన లేదా చట్టవిరుద్ధమైన ప్రభుత్వపు మార్పు, బలాత్ రాజ్య పరివర్తనము; ~*de grace*, చరమఘాతము, చావుదెబ్బ, తుదిదెబ్బ; ~*de main*, ఆకస్మికముగ జరుపు తీవ్రమైన దాడి; ~*d'œil*, సింహావలోకనము, సమగ్రదృష్టి; ~*de theatre*, ఆకస్మికచర్య, అద్భుతచర్య, నాటకమునందు ఆకస్మికము మరియు అద్భుతమైన మలుపు.

coupe, n. బండితోలు వాడును ఇద్దరు వ్యక్తులును కూర్చుండుటకు వీలగు నాలుగు చక్రముల గుర్రపుబండి; ‖ రైలుపెట్టెలో చివర వేయు సగము అర; ఇద్దరు వ్యక్తులు కూర్చుండ వీలగు పైకప్పుగల మోటారుకారు.

couple[1], n. వేటకుక్కల జతను కలిపికట్టు తోలుపట్టీ: (వేటకుక్కల) జోడు, జత, జంట, బంధనము; కొద్దిపాటి (ఒండురెండు); దంపతులు; నర్తనమున పాల్గొను జంట; *a* ~ *of*, రెండు, ఇద్దరు; దూలములజంట; (Dynam.) విరుద్ధదిశలలో పనిచేయు రెండు సమానాంతర సమశక్తులు.

couple[2], v.t. & i. (కుక్కల జతలు మొదలగువాని) కలిపికట్టు; రెండు రైలుపెట్టెలను సంయోజకముద్వారా కలుపు; దంటపు చేయు, దగ్గరకు చేర్చు, కలుపు; వివాహము జరుపు, వివాహమాడు; సంభోగించు.

coupler, n. స్వరదర్శములలో; ముఖ్యముగా ఆర్గన్ వాద్యములో వివిధ భాగములమధ్య నుండు సంయోజకము.

couplet, n. పద్యములో రెండు చరణములు, కలుపునది; రెండు రైలుపెట్టెలను కలుపు కొక్కెము.

coupon, n. కూపను, అనుమతిపత్రము, హక్కుచీటి, ఒకదానినుండి వేరుచేసిన భాగము (కంతులుగావచ్చు వడ్డీ, ఆహారపదార్థములు, గుడ్డలు మొదలగువాని రేషన్ తెచ్చుట కుపయోగించునది); (Pol. sl.) పార్లమెంట్ స్థానము మొదలగువాని అభ్యర్థికి రాజకీయపక్ష నాయకుని గుర్తింపు; కొన్ని వస్తువులు చిల్లరగా కొనువారికి పదేని ఒక బహుమతినిచ్చుటకయిన గుర్తు చీటి లేదా టిక్కెటు.

courage, n. ధైర్యము, సాహసము; *take* ~, ధైర్యము వహించు; *pluck up* ~, ధైర్యము తెచ్చుకొను; *lose* ~, ధైర్యము కోల్పోవు; *take* one's ~ *in both hands*, సాహస కార్యమునకు పూనుకొను; *Dutch* ~, త్రాగుట వలన కలుగు సాహసము; ~ *of* one's *opinions*, తన అభిప్రాయముల కనుగుణముగ వర్తించు ధైర్యము.

courageous, a. ధైర్యముగల, నిర్భయమైన. ~LY[2] adv., ~NESS n.

courier, n. ఇంగ్లాండు వారికి యూరప్ దేశములలో ప్రయాణసౌకర్యములను ముందుగా ఏర్పాటుచేయు సేవకుడు; వార్తాపత్రికలపేరు, *Liverpool C*~ వలె; వార్తాహారుడు, హరాకారా.

courlan, n. పొడుగైన ముక్కుగలిగి లోతులేని నీటిలో నడచుచు పోవు ఒకజాతి పక్షి (ఇది దీనముగా అరచును) ఇది అమెరికా ఉష్ణ మండల ప్రాంతమున నుండును.

course[1], n. **1.** పురోగమనము; కుక్కలతో కుందేళ్ళ వేట; దిశ, మార్గము సరణి (*hold, take, change*, one's ~); *ship's* ~, ప్రమాదకరమైన నౌకామార్గము, ~ *of events*, సంఘటనలక్రమము, ~ *of nature*, సాధారణ విధానము; (pl.) *evil* ~*s*, దుర్మార్గము, దుర్వర్తన. **2.** పందెపు స్థలము (also *race* ~) నీరు పారు కాలువ; గాల్ఫ్ ఆట మైదానము. **3.** ~ *of* EXCHANGE, మార్పిడి విలువ (ఒక దేశపు ద్రవ్యము మరొక దేశపు ద్రవ్యములోనికి మార్చునప్పుడు రెంటిమధ్యనుండు విలువ). **4.** జీవితగమనము; (ఉపన్యాస) పరంపర; కెథెడ్రల్ లో పనివారి విధులను నిర్దేశించు జాబితా. **5.** భోజనములో వరుసగా వడ్డించు పదార్థములు, ఆదరువు. **6.** కట్టడములోని రాయి మొదలగువాని వరుస. **7.** (naut.) పెద్ద తెరచాప. **8.** *in the* ~ *of*, (ఒకపని) జరుగుచుండగా గడువులో, లోగా; *by* ~ *of*, అనుసరించి, అనుగుణముగా; *in due* ~, సహజపద్ధతిలో, మామూలు క్రమములో; *of* ~, సహజముగా, కాక ఏమి? అనుకో! అనుకొన్నట్లు గానే; *matter of* ~, సహజమైన సంగతి.

course[2], v.t. & i. వేటాడు; పారు, పరుగెత్తు; గుర్రమును పరుగెత్తించు; కుక్కలను ఉసికొలుపు.

courser, n. (poet.). వడిగలగుర్రము, పందెపు గుర్రము, అశ్వరత్నము.

court[1], n. **1.** (Also ~*yard*) గోడలతో లేదా కట్టడములతో ఆవరింపబడిన ప్రదేశము; ‖ (Camb. Univ.) కళాశాల ప్రాంగణము; ప్రదర్శనశాల వివిధ వస్తుశాల మొదలగు వానిలోని పైకప్పులేని అంతర్విభాగము; ద్వారమున్న ఇంటివెనుక పెరడు; (నగరములో) చుట్టును ఇండ్లతో ఆవరింపబడి వీధిలోనికి పోవుటకు ఒకేద్వారమున్న ప్రదేశము.

2. టెన్నిస్ మొదలగు ఆటస్థలము; లాన్ టెన్నిస్‌కై ప్రత్యేకించిన క్రీడాస్థలము. 3. || రాజగృహము; రాజాస్థానము, రాజపరివారము; రాజాశ్రితులు; || రాజ్యపాలనము నిర్వహించు మంత్రిమండలి యుక్తమైన రాజు; (*C~ of St James's*, ఆ పేరుగల బ్రిటిష్ చక్రవర్తి, ఆయన మంత్రివర్గము); ఆస్థానము, రాజసభ, దర్బారు, రాజ లాంఛనములతోడి స్వాగతము, *High C~*, ఉన్నత న్యాయస్థానముగ ఏర్పడిన పార్లమెంటుసభ. 4. న్యాయాధికులతో లేదా న్యాయమూర్తులుగ వ్యవహరించగల ఇతర వ్యక్తులతో కూడిన సభ, న్యాయసభ; (*~ of law*; *law-~*; *~ of justice*; *~ of judicature*, COUNTY, *criminal*, POLICE, ~), న్యాయస్థానము; *out of ~*, (వాది, fig. వాదనలు) కోర్టువారు వినుటకు అర్హతలేని. 5. ఒక కంపెనీ లేదా కార్పొరేషన్‌కు చెందిన అర్హతగల సభ్యుల సమావేశము; (in some friendly societies) = LODGE[1], లాడ్జి. 6. ఒకరి దయను ప్రీతిని విశ్వాసమును అపేక్షించువారిపట్ల ప్రదర్శించు గౌరవము మర్యాద, as *pay ~ to*. 7. || *~-card*, (పేకాటలో) రాజు, రాణి, జాకి; || *~ circular*, రాజాస్థాన వ్యవహారములగూర్చి వార్తాపత్రికలలో ప్రతిదినము ప్రచురించెడి రిపోర్టు; || *~ guide*, రాజాస్థానములో రాజ సందర్శనము చేసినవారి పేర్లుగల పుస్తకము; *~ martial*, సైనిక న్యాయస్థానము; (v.t., *~-martial*, సైనిక న్యాయస్థానమున విచారణ జరుపు; *drumhead ~ martial*, రణరంగములో బోర్లించిన భేరిమట్టు జరుగు న్యాయవిచారణ); *~ plaster*, గాయము మొదలగువానికి వాడెడి పలాస్త్రి (పూర్వము రాజాంతఃపుర స్త్రీలు ముఖము అందముగా కనుపించుటకు వాడుచుండినట్టిది); *~ roll*, జమీందారు అధీనములోగల భూముల వివరముల పుస్తకము, పావుతీబహి (See COPY[1]).

court², v.t. ఒకరి దయను ప్రీతిని విశ్వాసమును అపేక్షించి వారిపట్ల గౌరవము మర్యాద ప్రదర్శించు; వివాహము చేసికొను ఉద్దేశముతో ప్రేమించు, మరులుకొలుపు; వలలో వేసికొను, లోబరచుకొను, ఆకర్షించు; మెప్పును పొందుటకు యత్నించు; విచారణను ఆహ్వానించు; *you are ~ing disaster*, నీవు సర్వనాశనమును కొనితెచ్చుకొను చున్నావు.

courteous, a. మర్యాదతోకూడిన, దయగల; సరసమైన, కారుణ్యముగల. ~LY² adv., ~NESS n.

courtesan, -zan, n. వేశ్య, వెలయాలు.

courtesy, n. మర్యాద, మన్నన, సౌజన్యము, మంచితనము; *by ~*, సౌజన్యముతో (హక్కు వలనగాదు); || *~ title*, మర్యాద చిహ్నము (చట్టబద్ధము కానిది); || (Law) *~ of England, Scotland*, భార్యకు సంక్రమించిన వారసత్వపు ఆస్తిపై ఆమె యనంతరము భర్తకు కొంతకాలముపాటు లభించుహక్కు. =CURTSY.

courtier, n. రాజాస్థాన సదస్యుడు, రాజ పరివారములోనివాడు.

courtl|y, a. సరసమైన, సభ్యమైన, నాగరకమైన, అణకువగల, విధేయతగల, పొగడెడు.

courtship, n. ప్రణయభిక్షనర్థించుట, వివాహమునకై వెంటాడుట, ఉపసర్పించుట; (Biol.) జతకట్టుట.

couscous(sou), n. రవ్వా మరియు మాంసము కలిపి మాంసపు చారు ఆవిరిపై ఉడికించెడి ఆఫ్రికను వంటకము.

cousin, n. (Also *first ~*, *~ german*), పెద్దతండ్రి, పినతండ్రి లేదా మేనత్త మామల సంతతి, *my second ~*, నా తలిదండ్రుల ~ తాలూకు సంతతి; *call ~s*, బాంధవ్యము గలదని తెలుపు; ఒక దేశాధిపతి మరియొక దేశాధిపతిని సంబోధించు పదము. ~HOOD, ~SHIP, nn., ~LY[1] a.

coute que coute, adv. ఏది యేమైనను, ఆరునూరైనను, ఏమైననుసరే. [F]

coutur|e, n. ఉడుపులు కుట్టుపని. *~ier* n., దుస్తులు కుట్టువాడు, కుట్టుపువాడు; fem. *~iere* n., దుస్తులుకుట్టు స్త్రీ. [F]

couvade, n. ఆదిమజాతులలో భార్యతోపాటు భర్తకూడ ప్రసవవేదన నటించు ఆచారము, వ్యాజప్రసూతి.

cove¹, n. చిన్న సముద్రపు పాయ; మరుగు ప్రదేశము; (Archit.) చంద్రవంక ఆకారపు కమాను, నేలతోగాని పైకప్పుతోగాని గోడ వంపుగా కలియు సంధి.

cove², v.t. (ఇంటికప్పు గోడతో కలియుచోట) వంపుతిరుగు; లోపలివైపు వాలుగానుండు.

cove³, n. (sl.). మనిషి; తోటివాడు (గాకు అను నిందార్థమున).

|| **coven**, n. (Sc.). మంత్రతంత్రాల సమ్మేళనము, సభ.

covenant, n., & v.t. & i. ఒడంబడిక, నిర్ణయము; (Law) కరారుపత్రము, ఒడంబడిక పత్రము, అందలి నియమము; (Bibl.) దేవునికి యూదులకు మధ్య జరిగిన ఒడంబడిక, as ARK *of the ~*, *land of the ~* (Canaan), సర్వ సమృద్ధదేశము, స్వర్గము; *Solemn League and C~*, ఇంగ్లాండ్ స్కాట్లాండ్‌లలో Presbyterianism ను స్థాపించిన (1643) ఒప్పందము; *C~ of the League of Nations*, నానాజాతి సమితి స్థాపన ఒప్పందము, మొదటి ప్రపంచ యుద్ధానంతరము (1919) జరిగిన సంధిలో భాగము; (v.t. & i.) ఒప్పుకొను, అంగీకరించు.

covenanted, a. ఒప్పందమైన, ఒడంబడికకు కట్టుబడియున్న.

covenanter, n. ఒప్పందము చేసికొన్నవాడు; (Sc. Hist.) National Covenant (1638) లేదా Solemn League & COVENANT లను పాటించు వ్యక్తి.

Covent Garden, n. లండన్‌లో కూరలు పండ్లు అమ్మే అంగడి.

Conventry, n. Warwickshire మండలములోని ఒక పట్టణము; *send* person *to ~*, వ్యక్తిని వెలివేయుట.

cover¹, v.t. కప్పు, మూయు, పొదుగు, అవమానముతోముంచు; చల్లు, ఖచితముచేయు; పైన పరచు, ఆచ్ఛాదనమగు, వ్యాపించు, ఉపరితలము నాక్రమించు; కాపాడు; *~ing letter*, వివరణలేఖ, ప్రావరణలేఖ; (దుర్గము, తుపాకులు మొదలగు విషయమున) భూభాగమును వశములోనుంచు; దాచు; *~ with gun*, తుపాకిచూపి వశపరచుకొను; (Mil., Cricket.) అగ్రగామి వెనుక తత్కార్యమునకై యుండు; *~-point*, కాపాడవలసిన స్థానము; చేర్చు, కలిసియుంచు; (వస్తువును) అధికరించు; (Journalism) వార్తానివేదిక; (కర్పుకు) సరిపోవు; భీమా ద్వారా రక్షించు; (మగపుట్రము ఆడగుర్రముపై) దాటు; *~ in*, నింపు, గోరి గొయ్యి మొదలగువాని పూడ్చు; *~ up*, (మట్టి లేదా కప్పి) దాచు, మూయు. ~ING[1](3) n.

cover², n. ఆచ్ఛాదనము. మూత, కప్పు; గ్రంథపు అట్ట; రెండువైపుల అట్టలు; *from ~ to ~*, ఈ అట్టనుండి ఆ అట్ట వరకు, ప్రారంభమునుండి అంతము వరకు; జాబు పెట్టెడి కాగితపు సంచి, కవరు; సైకిల్ టైరు యొక్క కేసు; ఆశ్రయము, తలదాచుకొను తావు; *take ~*, (Mil.) రక్షణకై యువయో

గించు భూభాగము; దాడినుండి రక్షణము (*cloud* ~); భూమిపైగాని జలముపైగాని యున్న స్వసైన్యమును రక్షించు యుద్ధవిమాన దళము (*air, fighter,* ~); బురఖా; సాకు (అణకువ పేరుతో) *under* (*the*) ~ *of humility*; వేట మృగముల చెట్లుచేమలతో కూడిన ఆచ్ఛాదన, మరుగు, COVERT²; (Commerc.) అత్యవసర నిధి; భోజనపు బల్లపై పరచెడు గుడ్డ, కంచము మొదలైనవి; ~ *girl*, పత్రిక అట్టపై వేయు బొమ్మలో ఉన్న స్త్రీ.

coverage, n. రక్షణకొరకైన క్షేత్రము లేదా నిధి, ఒక ప్రకటన మాధ్యమము ద్వారా అందుబాటులోనికి వచ్చు సంఘ విభాగము, భీమాపాలసీ వర్తించు రిస్క్ యొక్క పరిమితి.

coverlet, -lid, n. పరుపుగౌసెన, పైకప్పు.

covert¹, a. రహస్యమైన, కపటమైన, కువానా, (బెదిరింపు చూపు మొదలగునవి) అస్పష్టమైన; ~ *meaning*, అంతరార్థము. ~LY² adv.

covert², n. రక్షణస్థలము, వేటకాండ్రనుండి రక్షణ కొరకు అడవి జంతువు దాగియుండు పొద. ~ *coat*, తేలికైన చిన్న ఓవర్‌కోటు.

coverture, n. తొడుగు, ఆచ్ఛాదనము; రక్షణ; భర్త రక్షణలో నున్న వివాహిత స్త్రీ స్థితి, దాంపత్య దశ.

covet, v.t. తనది కానిదానిని ప్రగాఢముగా కాంక్షించు, దురాశపడు, ప్రలోభపడు, పేరాసపడు. ~ABLE a.

covetous, a. తనది కానిదానికై ప్రగాఢముగా కాంక్షించెడు, దురాశగల, పట్టుకొనెడు. ~LY² adv., ~NESS n.

covey, n. (pl. ~*s*). కౌజుల గుంపు, పక్షుల గుంపు; కుటుంబము, పక్షము, గుంపు.

covin, n. (legal, arch.). కుట్ర, గూడుపుఠానీ.

coving, n. కట్టడమందలి ధనురాకారభాగము, (pl.) నెగడు ప్రదేశపు వాలుపార్శ్వములు.

cow¹, n. (pl. ~*s*, arch. *kine*). ఆవు, గోవు, ధేనువు; ఏనుగు ఖడ్గమృగము తిమింగిలము సీల్ మొదలగువాని ఆడజాతి; ~*-bane*, ఒక జాతి మొక్క, విషౌషధి; ~*-boy*, గోపాలకుడు, *పసుల కాపరి; *~*-catcher*, రైలు ఇంజను ముందుభాగమున పశువులు మొదలగు అడ్డంకులను తొలగద్రోయుట కమర్చు సాధనము; ~*-fish*, (1) ఒక జాతి జలజంతువు, (2) కండ్లపైన కొమ్మువంటి వెన్నెముకలుండు భారత మరియు అమెరికా దేశముల చేప; ~*-grass*, అడవి జాతి త్రిదళపు గడ్డి; ~*-heel*, మెత్తగా ఉడికించిన గోపాదమాంసాహారము; ~*herd*, గోపాలకుడు; ~*-hide*, గోచర్మము, గోచర్మపు కొరడా; ~*itch* = COWAGE, కాండుపై గుచ్చుకొను వెంట్రుకలుండు ఉష్ణదేశములందలి మొక్క; *~*-puncher* = ~*-boy*; ~*shot* (Cricket sl.), ఆటకాడు వాలి బలముగా కొట్టు దెబ్బ; ~*-tree*, దక్షిణ అమెరికాలోని ఒకజాతి పాలు కారు చెట్టు. ~ISH¹ a.

cow², v.t. బెదరించు, అదలించు.

cowage, cowh-, n. కాండుపై గుచ్చుకొను వెంట్రుకలుండు ఉష్ణదేశములందలి ఒకజాతి మొక్క.

|| **cowan,** n. (Sc.). శిక్షణ లేకయే తాపీ పని చేయు వ్యక్తి; freemason's lodge లో అక్రమముగా ప్రవేశించువాడు.

coward, n. & a. పిరికిపంద, గుండె నిబ్బరము లేనివాడు, భీరువు. ~liNESS n., ~LY¹ a; ~LY² adv.

cowardice, n. పిరికితనము, పందతనము, భయము; *moral* ~, నైతిక భీరుత్వము, లోకభీతి.

cower, v.i. వంగి నిలుచొను, కూర్చొను; భయముచే క్రుంగు.

cowl¹, n. క్రైస్తవసన్యాసి ధరించు ముసుగు, అంగరఖా; దానితో చేరియుండు టోపీ; పొగ గొట్టము లేదా గవాక్షముల టోపీవంటి మూత. cowlED² a.

|| **cowl², coul,** n. నీటి గంగాళము, కొప్పెర (ఇద్దరు మోసికొని పోవుటకు వీలుగా దీనికి రెండువైపుల రెండు చెవులుండును); ~*-staff*, ఇద్దరు మోసికొని పోవుటకై గంగాళము చెవులలోనుండి దూర్చెడు కర్ర.

cow-pox, n. గోస్తనములకు వచ్చు మశూచి, దీని రసిలీని మనుజులకు టీకా వేయుదురు.

cowrie, -y, n. గవ్వ, ఆఫ్రికా దక్షిణ ఆసియా దేశములందు నాణెముగా వాడుచుండినది (చిల్లిగవ్వ), గవ్వపురుగు; గవ్వపురుగు జాతి భేదములు.

cowslip, n. || సువాసనగల పచ్చనిపూలతో బీళ్ళయందు పెరుగు ఒక జాతిమొక్క; || ~ *tea, wine*, దాని పూలతోచేయు పానీయములు.

cox, n., & v.t. & i., (colloq.). = COXSWAIN, కర్ణధారి, పందెపుపడవ కర్ణధారి; (vb) చుక్కాని నడపు, కర్ణధారిత్వముచేయు.

coxa, n. (pl. *-ae*). తుంటి, రొండి, coxAL a.

coxcomb, n. డాంబికుడు, దాంభికుడు, డాబులరాయుడు, సొగసుకాడు, గర్వి, బడాయికోరు. coxcombICAL a.

coxcombry, n. డాబుసరి ప్రవర్తన, హెచ్చులకు పోవుట.

coxswain, n. (abbr. cox). కర్ణధారి, చుక్కాని నడపువాడు, తండేలు, ఓడ పెత్తనము చేయువాడు. ~LESS a., ~SHIP n.

coxy. See COCKY.

coy, a. వినమ్రమైన, లజ్జాళువు, సిగ్గుగల, ఏకాంత నిర్జన (స్థలము); ~ *of*, మితభాషియైన, మోమోటముగల, బిడియముగల. ~LY² adv., ~NESS n.

coyote, n. ఉత్తర అమెరికాలోని ఒకజాతి తోడేలు.

coypu, n. దక్షిణ అమెరికాలోని ఎలుకను పోలిన ఒకరకపు జలచరము.

coz, n. (arch.). Abbr. of COUSIN.

coze, v.i., & n. బాతాఖానీ (కొట్టు); లోకాభిరామాయణము (చెప్పుకొను), సోది (పెట్టుకొను); ముచ్చట (పెట్టుకొను).

cozen, v.t. & i. (literary). వంచించు, మోసగించు, (*of, out of*) మభ్యపెట్టి చేయించు, మోసగించి చేయించు; మోసముచేయు. ~AGE(3) n.

cozy, a. See COSY.

crab¹, n. ఎండ్రకాయ, పీత; కర్కాటకరాశి; పెద్ద బరువులను ఎత్తు యంత్రము; (pl.) పాచిక లాటలో అన్నిటికంటె తక్కువవేత, రెండు అసులు; *turn out* ~*s*, ఆటలో ఓడిపోవు, మొగము వేలవేయు; *catch a* ~ in rowing, పడవ నడపునపుడు తప్పుగా వేసినందున నీటిలో తెడ్డు ఇరుకుకొనిపోవుట; ~*'s eyes*, గాజురొయ్య కడుపులో పేరుకొను సున్నపు ముద్దలు; ~*(-louse)*, చీడపేను; ~*-pot*, ఎండ్రకాయలను పట్టు బుట్టవల. ~LET n., ~LIKE a. & adv.

crab², v.t. & i. (డేగగోళ్ళతో) గీకు, పోరాడు; (colloq.) ఛీ కొట్టు, ముక్కలుముక్కలు చేయు.

crab³, n. (Also ~*-apple*) అడవి ఆపిల్ పండుచెట్టు; బిరబిరలాడు వ్యక్తి.

crabbed, a. చిరచిరలాడెడి, తలతిక్క; కోపిష్ఠియైన; క్లిష్టమైన, పాషాణపాకమైన; పోల్చుకోలేని (దస్తూరి); దురుసైన, కఠినమైన, పెడసరము. ~LY² adv., ~NESS n.

crabby a.

crack¹, n. & a. (కొరడా, తుపాకి, ఉరుము

మొదలగువాని) ఫెళ్ళుమను ధ్వని; ~ *of doom,* కడపటి విచారణదినము (Day of Judgement) నాటి ఉరుము, గర్జన; చురుకైన దెబ్బ, as *a ~ on the head,* తల పగులు దెబ్బ; *in a ~,* క్షణములో; (arch., sl.) ప్రగల్భము, అసత్యము; || (Sc. & North.) త్వరితసంభాషణము; (pl.) వార్తలు, (sl.) = WISE[1] ~, ఛలోక్తి; పగులు, బీట; మంచి ఆటకాడు, మంచి పందెపు గుర్రము; కన్నపు దొంగ, ఇంటిదోపిడి; (adj. colloq.) ఒకటవ రకపు; *~-brained,* వెర్రి.

crack[2], v.t. & i. శీఘ్రమైన ధ్వనిచేయు, కీచు ధ్వనియగు, ఫెళ్ళుమను, (*~ a whip, whips ~,* కొరడా ఫెళ్ళుమనిపించు); *~ a joke,* ఛలోక్తి విసరు; ముచ్చటించు; **~ down on* (sl.), తీవ్రచర్యలు తీసికొను; *~ up,* పొగడు; టప్పున పగులగొట్టు; *~ a bottle,* సారాబుడ్డి ఖాళీచేయు; (sl.) *~ a crib,* ఇల్లు చొరబడు; బీటలువారు, బీటలు వార చేయు; *voice ~s, is ~ed,* యౌవనారంభ వేళ స్వరములో విసంవాదిత్వమేర్పడు; చెడగొట్టు, నాశముచేయు, ధ్వంసముచేయు; సాంద్రతైలములు ఉష్ణమువలనను ఒత్తిడివలనను భిన్నములయి తక్కువ సాంద్రతగలవిగా మారుతైలభంజనముచేయు; (p.p., colloq.), వెర్రి, పిచ్చి; *~-jaw* (colloq.), నోరు తిరుగని మాట. ~ABLE a.

cracker, n. కృదర్థములలో; పటాకా, టపాకాయ, ఓపాను, explosive bon-bon; పగులగొట్టుటకు వాడు ఉపకరణము; *nut-~s,* అడకత్తెర; పల్చని గట్టి బిస్కెట్; *బిస్కెట్; ధ్వంసము, భంజనము; (school sl.) అసత్యము, అబద్ధము; **~jack* (sl.), మిక్కిలి మేలిరకపు వ్యక్తి లేదా వస్తువు; *~s,* pred. a. (sl.), పిచ్చి, వెర్రి.

crackle, v.i. & n. చిటపటలాడు; (n.) చిటచిట ధ్వని; *~-china, -glass, -ware,* సన్నని బీటల వంటి నిర్మాణము గల పింగాణీ లేదా గాజు సామాను, స్ఫుటితకాచము.

crackling, n. కృదర్థములలో; కాల్చుటచే బిగిసిన పంది మాంసము మీది పొర.

cracknel, n. కరకరలాడు ఒక విధమైన బిస్కెట్.

cracksman, n. కన్నపు దొంగ, దోపిడికాడు.

cracky, a. బీటలువారిన, పగుళ్ళువారిన; బీటలు పడెడు; (colloq.) పిచ్చి.

-cracy, (noun suf., గ్రీకు ధాతువులకు చేరు ప్రత్యయము, ఇదే ఇంగ్లీషు పదములకు *-ocracy* గా చేరును), 'పాలన,పాలకవర్గము'; *demo~* = ప్రజాపాలన, *the demo~* = రాజకీయాధికారము గల ప్రజావర్గములు; *pluto~* = ధనికుల ప్రభుత్వము, *the pluto-~* = ధనము ద్వారా అధికారము సంపాదించువారు; *cottono~,* కౌశేయవ్యాపారాధికారము.

cradle, n. & v.t. **1.** ఉయ్యెల, తొట్టె; *from the ~,* శైశవమునుండి; (fig.) ఆరంభమున లాలింపబడిన తావు, as *~ of an art,* కళకు ప్రోదిచేసిన తావు, *~ of a nation,* జాతి శైశవస్థలి; esp. (Naut.) ఊయల వంటి చట్రము (నావలు చేయుటకు గాని బాగు చేయుటకుగాని అమర్చుటకువీలైన చట్రము); ధాన్యపు కంకులను సమముగా కోయుటకు దోకుడు కత్తికి చేర్చు చట్రము; (Engraving) పండ్ల ఉలి; ఊచు పనిముట్టు; (Mining) బంగారు ఖనిజమును నీళ్ళలో గాలించుట కుపయోగపడు ద్రోణము; CAT'S-~, బాల క్రీడా విశేషము. **2.** v.t. ఊయలలో ఉంచు, ఊయల వలె సాకు; కంకి కోయు.

cradling, n. కృదర్థములలో; (Archit.) కర్ర లేదా ఇనుప చట్రము.

craft, n. నిపుణత, కౌశలము; వంచన; కళ, వృత్తి, కులకాయికము, వ్యాపారము; *handi~,* చేతిపని; *priest~,* యాజ్ఞిక వృత్తి, పౌరోహిత్యము; *state~,* రాజ్యపాలనము; *the gentle ~,* గాలముతో చేపలు పట్టుట; members of a ~, ఒకే వృత్తి జనులు; *the C~,* Freemasons సంఘము; పడవ, ఓడ (pl. *craft*); *~-brother,* తోడికార్మికుడు, *~-guild,* వృత్తి సంఘము, *~sman,* శిల్పకళాకారుడు. ~smanSHIP(3) n.

craft|y, a. జిత్తులమారియైన, మాయావియైన. ~ILY[2] adv., ~INESS n.

crag[1], n. నిట్టముగా లేదా మొగ్గుడుగుగా ఉన్న గుట్ట; *~sman,* (అట్టి) శైలారోహకుడు. ~gED[2], ~gY[2] aa., ~gedNESS, ~giNESS nn.

|| **crag**[2], n. (geol.). Norfolk, Suffolk, Essex జిల్లాలలో దొరుకు గవ్వలతో కూడిన ఇసుక.

crake, n. & v.i. ఒక పక్షి జాతి; CORN~, ఆ జాతిలో ఒకరకము; cry of the corn ~, ఆ పక్షి అరుపు; (v.i.) అట్లు కూయు.

cram, v.t. & i. & n. **1.** కుక్కు, కూరు; అదుము, *~ down* one's *throat,* ఒక వ్యక్తికి పలుమారుచెప్పు, మరలమరల చెప్పు; కోళ్ళు మొదలగువానిని; తెగమేపు; అబగా తిను, పుల్లెగంటుగా తిను; (fig.) (t. & i.) పరీక్షకు చదువు; ప్రత్యేకావసరమునకై ఒక విషయమును ముక్కునపెట్టుకొను చదువు, తాత్కాలిక ప్రయోజనము కొరకు బోధ తక్కువైన ఉక్కిరిబిక్కిరి చదువును చదువు; *~-full,* క్రిక్కిరియునట్లు కూరుట. **2.** n. గుంపు, కంఠస్థము చేయుట, ఉరువేయుట, బట్టీ పెట్టుట; (sl.) అబద్ధము.

crambo, n. ఒక ఆటగాడు చెప్పిన మాటకు ప్రాస చెల్లు పదములను తక్కిన ఆటగాళ్ళు చెప్పెడి ఆట, సమస్యఅడిగే ఆట, ప్రాసక్రీడ; *dumb ~,* ప్రాసక్రీడ ప్రభేదము.

crammer, n. కృదర్థములలో; కంఠస్థము చేయువాడు, బట్టీ పట్టువాడు, విద్యార్థి; అబద్ధము.

cramoisy, -mesy, a. & n. (arch.). ముదురు ఎరుపు (వస్త్రము).

cramp[1], n. ఆకస్మికమైన చలి, అలసట, బెణకు మొదలగు వానివలన ఏర్పడు కండరముల సంకోచము; *~-fish,* ముట్టెనుండి విద్యుత్తు ప్రసరించు చేప, టార్పెడో.

cramp[2], n. (Also *~-iron*) ప్రస్తరకీలము, కట్టడములందు రాళ్ళు మొదలగువానిని ఒకటిగా కలిపి యుంచుటకై ఇరుకొనల వంపుగా మలచిన లోహపు కడ్డీ; రెండు పలకలను బిగించి పట్టియుంచుటకు పనికివచ్చు వ్రడంగి పనిముట్టు; నిగ్రహము.

cramp[3], a. దురవగాహమైన, క్లిష్టమైన దురవబోధమైన; *~ word, handwriting,* దురవబోధమగు వ్రాత; ముడుచుకొన్న, సంకుచితమైన. ~NESS n.

cramp[4], v.t. కండరముల సంకోచము కలిగించు, తిమ్మిరి కలుగజేయు, కండరములు పట్టుకొను. ఇరుకులో బంధించు, ఇరికించు; *~ up,* బంధించియుంచు; (fig.) నిరోధించు, cramp తో బిగించియుంచు. ~edNESS n.

crampon, n. లోహపుకొక్కెము; మంచుపై నడచుట కుపయోగించునట్టి అడుగున సీలలుండు ఇనుపరేకు.

|| **cran,** n. (Sc.). హెర్రింగ్ చేపలను కొలుచు పాత్ర (37½ gal.).

cranage, n. బరువులను పైకెత్తు క్రేన్ యంత్రపు వాడుక, దానికొరకిచ్చు బాడుగ.

cranberry, n. బ్రిటన్, ఉత్తర, యూరోపా, ఉత్తర

అమెరికా మొదలగుచోట్ల పండెడి ముదురు ఎరుపురంగు పులుపుగల బెర్రీపండు.

crane¹, n. కొంగ, బకము, సారసము; బరువులను ఎత్తు యంత్రము; ఒకరకపు నీటి గొట్టము; *water-*~, రైలు ఇంజనుకు నీరు పోయు వంకర బాహువుగల నీటిగొట్టము; ~*-fly*, సారసమక్షికము; ~*'s-bill*, ఒక వృక్షజాతి.

crane², v.t. & i. క్రేన్ యంత్రముతో బరువులెత్తు-దించు; చాచు, కొంగవలె మెడచాచు; ~ *at*, ఒకప్రక్కకు గుంజు, వెనుకకు ముడుచుకొను.

cranio- in comb. = foll., as cranioLOGICAL, -LOGIST, -LOGY (కపాల విజ్ఞానము = కపాలముయొక్క ఆకారము చూచి మనుజుని గుణమునుచెప్పు శాస్త్రము), -METRY.

cranium, n. (pl. *-ia, iums.*). కపాలము, పుర్రె ఎముకలు. craniAL a.

crank¹, n. & v.t. 1. ముందు వెనుకలకు పోవుచుండు గమనమును చక్రగతిగా మార్చుటకుపయోగించు వంకర ఇరుసు, గడియారము చక్రపువల్లు; గంటను క్రేలాడదీయుటకైన మోచేతి వంపుపిడి; త్రైదీలచే శిక్షగా త్రిప్పించు బరువు చక్రము. 2. v.t. క్రాంక్‌వలె వంచు, క్రాంక్‌ను అమర్చు; ~ *up*, కారు ఇంజనును క్రాంక్‌ద్వారా త్రిప్పి నడచునట్లుచేయు.

crank², n. వక్రోక్తి; వింతఊహ లేదా చేత; విచిత్రమైన వ్యక్తి.

crank³, a. దుర్బలమైన, ఊగిసలాడు, కదలాడు.

crank⁴, a. (naut.). మునిగిపోయెడి, తల క్రిందులు కాదగిన.

crankle, v.i. & n. వెలుపలికి లోపలికి వంగు, మెలితిరుగు; (n.) వంపు, మెలి.

crank|y, a. రోగగ్రస్తమైన, చీదరైన, చంచలమైన, వెర్రి; క్రమ విరహితమైన; తల తిరుగునైన, చపలచిత్తముగల; మెలికలతో నిండిన; (Naut.) = CRANK⁴. ~ILY² adv., INESS n.

crannog, n. స్కాట్లాండ్, ఐర్లాండ్ దేశములలో తటాకములందు నిర్మింపబడిన ప్రాచీన ఆవాసము, జలదుర్గము.

crann|y, n. రంధ్రము, పగులు, చీలిక, బీట; సందులుగొందులు. ~IED² a.

crape, n. & v.t. నల్లని సిల్కు రవసెల్లా; సంతాపసూచకముగా టోపీపై ధరించు నల్లని సిల్కుపేలిక; ~*-cloth*, క్రేపునుపోలిన ఉన్ని వస్త్రము; (v.t.) క్రేప్‌గుడ్డతో కప్పు, అలంకరించు. crapY² a.

craped, a. కృదర్థములలో; దగ్గరగ ముడవబడిన.

*__craps__, n. pl. పాచికలతో ఆడు ఒక ఆట; *shoot* ~, ఆ ఆట ఆడు.

crapul|ent, a. మితిమీరిన మద్యపానపు దుష్ఫలితముల వలన బాధపడెడి, త్రాగుబోతైన, అమిత మద్యపానమువలని అరుచి లేదా వెగటుగల. ~ENCE n., ~OUS a.

crash¹, v.i. & t., & n. 1. ఫెళఫెళమని చప్పుడగు, ఫెళఫెళ ధ్వనిచేయుచుపోవు; *go, fall*, ~, (విమానము మొదలైనవి) కూలిపోవు, ఛిన్నభిన్నమైపోవు, ఫెళఫెళ ధ్వనితో విసరు, త్రోయు. 2. ఫెళఫెళ ధ్వని, ఉరుము; ఆర్భటీ సంగీతము, డమరుక ఘనధ్వని; వ్యాపారములో దివాలా, నాశము; ~*-dive*, జలాంతర్గామి అత్యవసర పరిస్థితిలో తొందరగా నిలువున నీటిలో మునుగు; (అట్టి మునుక); ~*-helmet*, మోటారుసైకిల్ నడపువారు ధరించు శిరస్త్రాణము; ~*-land*, విమానము చప్పుడుచేయుచు తొందరగా దిగు.

crash², n. తువ్వాలులు మొదలగువానికై ఉపయోగించు ముతకబట్ట.

crasis, n. (Gk gram.). స్వరసంధి (*kai-*|*-ego* = *kago* ఈ రెండు పదములకు సంధి).

crass, a. దళసరి, ముతక, మోటు; (fig.) అత్యంతము; ~ *stupidity*, పరమ మూర్ఖత్వము. ~LY² adv., ~NESS n.

crassitude, n. మొరటుతనము; పరమ మూర్ఖత్వము.

-crat, noun suf. = -CRACY ని సమర్థించువాడు, అందులోని సభ్యుడు. -cratIC(AL) adj. suff.

cratch, n. ఇంటివెలపల పశువులకు మేత వేసెడు పెద్ద బుట్ట, జల్లి, కర్రతొట్టి.

crate, n. గాజువస్తువులు పండ్లు మొదలగునవి కొనిపోవుటకై సందులుగల పెద్ద మేదరబుట్ట, చౌకబద్దలబుట్ట. ~FUL n.

crater, n. జ్వాలాముఖినోరు, అగ్నిపర్వత శిఖరబిలము; బాంబు ప్రేలుడువలన ఏర్పడు బిలము, గర్తము; జ్వాలాబిలము. ~IFORM a.

cravat, n. కంఠమునకు చుట్టుకొను గుడ్డ, మెడపట్టీ, గ్రైవేయము (now arch. or shop). ~tED² a.

crave, v.t. & i. అర్థించు, బ్రతిమాలు, కోరు; ఆపేక్షించు: అడుగుకొను, వేడుకొను. cravING¹ n.,

craven, a. & n. పిరికిపంద, భీరువు; *cry* ~, దాసోహము. ~LY² adv.

craw, n. పక్షుల, క్రిముల జీర్ణకోశము, బోరిగ, పక్షికవుపులోని ఆహారకోశము.

crawfish. See CRAYFISH, గాజురొయ్య, ప్రవచింగట.

crawl¹, n. తాబేళ్ళు, చేపలు ఉంచు నీటిగుంట = KRAAL.

crawl², v.i., & n. 1. ప్రాకు, దోగాడు, దేకు; మెల్లగా జరుగు; అతిదీనముగా ప్రాకులాడు; (నేల) ప్రాకెడు జీవరాసులతో నిండియుండు; ఒడలిపై ప్రాకినట్లుండు. ~Y² a. 2. n. ~*-ing*, ప్రాకుట; *the* ~, వేగపుటీతయందలి దెబ్బ.

crawler, n. కృదర్థములలో. చిన్న బిడ్డల నిలువుటంగీ; పేను; ప్రయాణికులను వెదకికొనుచు మెల్లగా సాగిపోపు బండి, అంటి గాలబండి.

crayfish, craw-, n. మంచినీటిలోనుండు ఎండ్రిజాతి చేప, గాజురొయ్య, ఎనిగట.

crayon, n. & v.t. చిత్రలేఖనమున కుపయోగించు రంగుబలపము, సీసమున్న పుల్లకోపు, వర్ణవర్తిక, చిత్రాంకని; చాపాకార విద్యుద్దీపములో కర్బనాగ్రము; (v.t.) రంగు బలపముతో చిత్రించు, (fig.) స్థూలముగా రేఖాచిత్రముగీయు.

craze, v.t. & i., & n. వెర్రిమొత్తించు (usu. in p.p.); మట్టిపాత్రలపై చిన్న బీటలు కలిగించు; (v.i.) అట్టి బీటలవంటి గీరలుపడు; (n.) వెర్రి అభిలాష, అర్థములేని యారాటము, (*be the* ~, అందరిచే పొందుటకు అర్రులు సాచబడు).

crazing, n. కృదర్థములలో ఆకుంచనము; ~*-mill*, తగరపు ఖనిజమును పొడిచేయు యంత్రము.

craz|y, a. అందదుకులుగల, అల్లలనాడు (కట్టడము, ఓడ మొదలగునవి); అనారోగ్యమైన, దుర్బలమైన, పిచ్చిపట్టిన; (colloq.) అత్యుత్సాహముగల:అతుకుల బొంతగాచేసిన; *~*-bone*, విచిత్రపు ఎముక. ~ILY² adv., ~INESS n.

creak, n., & v.i. కిర్రుమను చప్పుడు; (v.i.) కిర్రు చప్పుడుచేయు. ~Y² a.

cream¹, n. మీగడ; మీగడతోచేయు మధుర

ఘత్త్యము: సారాంశము, సారము, సార స్వము; ద్రవములో పైన పేరుకొనునది, ~ *of tartar*, శుద్ధిచేసి స్ఫటికములుగ తయారు చేసిన bitartarate of potassium (దీనిని ఔషధములలో వాడుదురు); ~ *of lime*, నీట వడగట్టిన సున్నము; *cold* ~, (మీగడ వలె కనిపించు) చల్లని ముఖలేపనము; ~ *cheese*, వెన్న తీయని పాలతోను, మీగడతోను తయారగు జున్ను; ~*-fruit*, దక్షిణ ఆఫ్రికాలో Sierra Leone ప్రాంతమున లభించు మీగడవంటి ఒకజాతి పండు; ~ *coloured*, పసుపు తెలుపు కలిసిన రంగుకలది; ~*-laid*, *-wove*, *paper*, మీగడరంగు కాగితము; ~ *separator*, పాలనుండి వెన్న తీయు యంత్రము. ~Y[2] a., ~iNESS n.

cream[2], v.i. & t. మీగడకట్టు; మీగడకట్టించు; మీగడతీయు; సారమును గ్రహించు; తేనీరు మొదలగువానిలో మీగడకలుపు.

creamer, n. పాలనుండి మీగడతీయుటకు వాడు డాక లేదా వెడల్పైన పళ్ళెము; పాలనుండి మీగడ, వెన్న వేరుచేయు యంత్రము.

creamery, n. నవనీత కేంద్రము, వెన్నచేయు తావు; పాలు, మీగడ, వెన్న మొదలగువాని అంగడి.

crease, n., & v.t. & i. మడతగుర్తు, మడత, ముడుత; (Cricket) బంతి విసరువాడు, బంతి కొట్టువాడు దాటి రాగూడదని గీత, as *bowling* ~ & POPPING ~; (v.t.) మడతలు పడజేయు, మడచు; (v.i.) మడతలుపడు. **creasY**[2] a.

creat|e, v.t. & i. సృష్టించు, ఉత్పత్తిచేయు; కల్పించు; (of actor) ~*e a part*, పాత్రను సృష్టించు; ~*e a man a peer*, ప్రభువుపదవి నొసగు; (v.i., sl.) ఆర్భాటముచేయు. ~IVE a., ~iveLY[2] adv., ~iveNESS n.

creatine, n. మాంసరసములోని ఒక జీవరాసాయనిక క్షారపదార్థము.

creation, n. (ప్రపంచ) సృష్టి; సృజించుట, బిరుదము, పదవి మొదలగునవి యిచ్చుట; జగత్తు; మేధాకల్పిత సృష్టి.

creation|ism, n. భగవంతుడు మానవునకు పుట్టినపుడే ఒక ఆత్మను సృజించునను సిద్ధాంతము; జీవజాలము పరిణామక్రమమునగాక ప్రత్యేకముగా విడివిడిగా సృష్టింపబడినవను వాదము. ~IST n.

creator, n. *The C*~, పరమాత్మ; సృష్టికర్త. **creatrESS**[1] n.

creature, n. సృష్టింపబడిన వస్తువు, ప్రాణి, జీవి; మానవుడు; జంతువు, ఉపజీవి, ఇతరులచేతి కీలుబొమ్మ, పరాధీనుడు; *the* ~, విస్కీ లేదా ఇతర మత్తుపదార్థము; ~ COMFORTS, జీవితావసరములు, ఐహిక సౌఖ్యములు.

creaturely, a. ప్రాణుల సంబంధమైన.

creche, n. శిశువిహారము; ఏసుక్రీస్తు పుట్టిన కొట్టము నమూనా.

credat Judaeus (Apella), sent. నిజము దేవునికెరుక (సందేహము తెలుపు వాక్యము). [L]

credence, n. నమ్మకము, విశ్వాసము; *give* ~ *to*, నమ్ము, విశ్వసించు; *letter of* ~, నమ్మకము గూర్చు పరిచయలేఖ; చర్చిలో ప్రసాదము లుంచుటకుగాను ఒక ప్రక్కనఉండు చిన్నబల్ల.

credential, n. పరిచయలేఖ(లు); విశ్వాస నిదర్శనము, నమ్మదగు ఆధారము.

cred|ible, a. నమ్మదగిన, విశ్వసనీయమైన. ~BILITY n., ~bLY[2] adv.

credit[1], n. నమ్మకము; విశ్వాసము, ప్రత్యయము; *give* ~ *to*, (కథనమును) నమ్ము; పరపతి, గణ్యత; యోగ్యత, గుర్తింపు, as *have the* ~ *of*, *get* ~ *for*, కీర్తి, ప్రతిష్ఠ; ప్రతిష్ఠాకారణము, as *a* ~ *to the school*, పాఠశాలకు ఒక ప్రతిష్ఠ; *it does him* ~, అది అతనికి కీర్తితెచ్చునది; ఒక వ్యక్తి చెల్లించు శక్తిసామర్థ్యములుగలవాడనియు చెల్లించు ఉద్దేశముగలవాడనియు ఏర్పడు నమ్మకము, *give* ~, అరువిచ్చు, *deal on* ~, అరువు బేరము చేయు, *long* ~, దీర్ఘకాలపు అరువు; కలిమినిలువ మొత్తము; *letter of* ~, పరపతిలేఖ, ప్రత్యయపత్రము, హుండి; (Bookkeeping) జమ; *give* person ~ *for*, ఒకని లెక్కలో జమకట్టు, (fig.) (గుణము) కలవాడని యెంచు.

credit[2], v.t. నమ్ము, విశ్వసించు; జమవైపునకు మార్చు, జమకట్టు; (fig.) ~ person *with*, (ఒక గుణము) కలవాడని యెంచు.

creditab|le, a. గౌరవప్రదమైన, కీర్తిప్రదమైన; యోగ్యమైన, గణ్యమైన. ~LY[2] adv.

creditor, n. ఉత్తమర్ణుడు, ఋణదాత, అప్పిచ్చువాడు; (Bookkeeping) ~ (abbr. *Cr*), ఆయవ్యయ పుస్తకములో జమవైపు భాగము.

credo, n. (pl. *-os*). క్రైస్తవ మతములో Apostles వ్రాసిన మతసూత్రములు; (Mus.) ఆ సూక్తముల స్వరకల్పన.

credulous, a. తేలికగా నమ్మెడి స్వభావము గల; తేలికగా నమ్ముటకు వీలైన. **credulITY,** ~NESS, nn., ~LY[2] adv.

creed, n. క్రైస్తవమత సిద్ధాంత సంగ్రహము (*the C*~); *Nicene, Athanasian* councils లో రూపొందిన సూక్తములు; మతము, అభిప్రాయముల మొత్తము. ~LESS a.

creek, n. || తీరభూమిలోనికి చొచ్చుకొని వచ్చిన సముద్రశాఖ; చిన్న ఓడరేవు, (U.S. & Colon.) ఉపనది; పర్వతముల మధ్య ఇరుకైన లోయ.

creel, n. పెద్ద చేపలబుట్ట; చేపలవాని బుట్ట.

creep, v.i. & n. **1.** ప్రాకు, దోగాడు; మెల్లగాపోవు, దొంగచాటుగాపోవు; ~*ing* BARRAGE, పురోగమించుస్వసైన్యములతో పాటు ముందర పడుకొని సాగిపోవు సైన్యదళము; ఉపాయముగా చొచ్చు, చూడబడకుండ ప్రవేశించు; నీచముగా వచ్చు-పోవు; (తీగలు, చెట్లు) ప్రాకు, మెల్లగావ్యాపించు; *flesh* ~*s*, (భయము, జుగుప్సలవలన) ఒడలు జలదరించు, గగుర్పొడుచు, తేళ్ళు జెర్రులు ప్రాకినట్లుండు; (Naut.) గాలపు లంగరువేసి నీటి యడుగునుండి లాగు; ~*-mouse*, (adj.), పిరికి, లజ్జగల. **2.** n. ప్రాకుట, భీతి; *gave me the* ~*s*, నా ఒడలు జలదరింపజేసెను; రైలుకట్టక్రింద ధనురాకారములో ఎత్తు తక్కువగా నుండునట్లు కట్టిన చిన్న వంతెన; కంచె, వెలుగులోనికి ప్రవేశించు ఇరుకుదారి; (Geol.) వాతావరణపు మార్పువలన శిలలనుండి విడిపోయిన చిన్నచిన్న రాళ్ళు ఒకచోటినుండి మరొకచోటికి మెల్లగా కదలుట.

creeper, n. కృదర్థములలో, ముఖ్యముగా: అల్లుకొను తీగ, లత; గాలపులంగరు, గాలము.

creepy, a. గగుర్పాటుపొందిన; గగుర్పాటు కలిగించెడు, ప్రాకెడు. ~-crawly a.

creese, crease, kris, n. రంపపు వాదరగల మలయాదేశపు బాకు, ఛురిక.

crem|ate, v.t. (శవమును) కాల్చు, శవదహనముచేయు. ~ATION, ~ationIST (2) nn.

cremator, n. శవములను లేదా పెంటకుప్పలను కాల్చు వ్యక్తి, కొలిమి. **crematorium** (pl. *-s*, *-ia*), **crematORY**(2), nn.

creme, n. ~*de menthe*, పెపర్ మెంట్

చేర్చిన సుగంధమద్యము; ~*de la* ~. సారము, శ్రేష్ఠము, ఉత్తమము. [F]

cremona, n. (ఇటలీలోని) C ~, పట్టణములో సిద్ధమైన ఫిడేలు.

crenate, -ated, a. (bot., zool.). రంపము వంటి అంచుగల (ఆకు మొదలగునవి), వలయ దంతముగల. crenATION n.

crenatue, n. గుండ్రని పలువరుసవంటి అంచు గల ఆకుయొక్క అంచులో ఒక పల్లు.

crenel, crenelle, n. అస్త్రప్రయోగము చేయుటకై కోట కొమ్మలందుండు కంతలు.

crene(l)late, v.t. కోటకొమ్మలకు రంధ్రము లమర్చు. crenellATION n.

creole, n. & a. వెస్టిండీస్, మారిషస్ మొదలగు దీవులకు వలసవచ్చి స్థిరపడిన యూరోపియన్ (also ~ *white*) లేదా నీగ్రో (also ~ *Negro*) జాతి సంతతివాడు, సంకరజాతి వ్యక్తి; (adj.) అట్టి జాతులకు సంబంధించిన.

creosote, n. కలపతారునుండి స్వేదనక్రియ ద్వారా తీసిన వర్ణరహిత తైలద్రవము (దీనిని antiseptic ప్రతిరోధిగా నుపయోగింతురు); (Commerc.) కార్బాలిక్ ఆసిడ్. cresOL n., కోల్‌తారునుండి స్వేదనక్రియద్వారా తీసిన ఘాటైన ద్రవము.

crepe, n. సన్నని గుడ్డ, రవసెల్లా (దుఃఖ సూచకముగ ధరించు నల్ల సిల్కుకాక తదితర వర్ణము కలది); ~*de Chine*, పట్టుజాతికి చెందిన క్రేప్; చీనాంబరము; ~ *rubber*, చెప్పులు మొదలగువాని అడుగుల కుపయోగించు మన్నికైన రబ్బరు. [F]

crepit|ate, v.i. చిటపట ధ్వనిచేయు; (పేడ పురుగులు మొదలగునవి) కర్కశధ్వనిచేయు; ఘాటు వాసనగల ద్రవమును చిమ్ము. ~ANT a.; ~ATION n.

crepon, n. క్రేప్‌వంటి వస్త్రము (కాని దాని కన్న గట్టిది). [F]

crept. See CREEP.

crepuscular, a. సంధ్యారాగ సంబంధమైన; (Zool.) సంజవెలుగులో బయటికి వచ్చెడి, సంజవేళ సంచరించెడి; మసకమసకగా నున్న, బాగుగా ప్రకాశితముకాని.

crescendo, adv., n., & a. (mus.). ఆరోహణము (abbr. *cres.*, *cresc.*); (fig.) పతాక స్థాయికై సాగు అభివృద్ధి; క్రమాభివృద్ధి. [It]

crescent, n. & a. 1. శుక్లపక్ష చంద్రుడు; చంద్రవంక; తుర్కీసుల్తానుల చంద్రలాంఛనము; తుర్కీ ప్రభుత్వము; ఇస్లామ్‌మతము; బాలచంద్రాకృతిగల ఆకారము. 2. adj. ప్రవర్ధమానమైన, చంద్రవంక ఆకారముగల, నవేందురూపమైన.

cress, n. ఘాటైన కూరాకుల మొక్కలు, ఆడేలుకూర, ఉల్లెంగకూర మొదలైనవి: *garden* ~, WATER[1] ~; *Indian* ~, ఇందులోని రకములు.

cresset, n. దీపమునకై ఉపయోగించు లోహపు ప్రమిదె, దీపచషకము; (mod.) ఓడరేవుల వద్ది ఆకాశదీపము.

crest, n., & v. t. & i. 1. జంతువుల తలలపై నుండు జుట్టు, శిఖ, చుంచు, చూడము; ~-*fallen*, వ్రేలాడు శిఖగల, దిగాలుపడిన, అపజయము పొందిన, కుంగిన, ధైర్యముచెడిన, వెలవెలబోయిన; తురాయి, శిరస్త్రాణము, పింఛము, పర్వతశిఖరము; మెడమీది రేఖ; జూలు. 2. (anat.). ఎముకమీది ఉబ్బెత్తురేఖ; (*frontal, occipital,* ~ *of skull*). 3. (her.). బిరుదుటంగీలపై, శిరస్త్రాణములపై లేదా ముద్రలపై, అధికార పత్రములపై అట్టి చిహ్నములుంచు. 4. v.t. శిఖనమర్చు; శిఖగా అమరు; శిఖరమునందుకొను, చేరుకొను; (v.i.) (అలలు) శిఖరముగానగు.

cretaceous, a. సున్నపు, సుద్దవంటి; *C*~ *system* (Geol.), Mesozoic వర్గపు రాళ్ళలో మూడవది మరియు చివరిదైన పద్ధతి.

cretic, n. మధ్యగురువుగల గణము, జగణము.

cretin, n. ఆల్ప్స్ కొండలలోయలలో సాధారణముగా కనుపించుచుండు కురూపియు పశుప్రాయుడును అగు వ్యక్తి; జడవామనుడు; అవటు వామనుడు. ~ISM(2) n., ~IZE v.t., ~OUS adj.

cretonne, n. ఒక ప్రక్కగాని రెండు ప్రక్కలగాని అద్దకముచేసిన మెరుగుపెట్టని ముతక నూలు గుడ్డ; కలంకారీముతక.

crevasse, n. హిమనదములోని మంచుగడ్డ మధ్య లోతైన పగులు, బీట.

crevice, n. బీట, పగులు, సందు.

crew[1], n. నావికగణము, ఓడమీది పనివారి సమూహము; కలిసి పనిచేయు సంఘము, బృందము; గుంపు; ~ *cut*, అంతట పొట్టిగా కత్తిరించిన తలజుట్టు (క్రాపు).

crew[2]. See CROW[3].

crewel, n. అల్లిక, బుటేదారి పనులలో వాడు ఒకరకపు సన్నని దారము; ~-*work*, ఆ దారముతో గుడ్డపై చేయునట్టి పని.

crib[1], n. పశ్వాదులకు గడ్డివేయు ఊచల తొట్టి, గవాని; చిన్న గుడిసె; చుట్టు అడ్డు కట్టిన పసిపిల్లల ఉయ్యెల తొట్టె; సాల్మన్ చేపలుపట్టు తొట్టె; గని సొరంగము (లోనికి దిగుటకు అమర్చు) చట్రము; ~-*work*, వదులైన భూమి పునాదులలో దార్ఢ్యముకొరకు దూలము లొకదానికొకటి అడ్డముగా బిగించి వాడు చట్రము; పిండి ఉప్పు మొదలగునవి యుంచు తొట్టి; cribbage అను ఆటలో కలుపువానికిచ్చు పేకముక్కల దొంతి; (colloq.) గ్రంథచౌర్యము; విద్యార్థులుపయోగించు అక్రమానువాదములు; CRAK[2] *a* ~, ఇంటికి కన్నము వేయు, ఇల్లుదోచు; ~-*biting*, (గుర్రములు) గడ్డి తొట్టిని పండ్లతో కరచి పట్టుకొని ధ్వనిగా ఊపిరిపీల్చు అలవాటు.

crib[2], v.t. ఇరుకు అరలో బంధించు; గోశాల మొదలగువానికి కటకటాలు అమర్చు; కొద్ది కొద్దిగా దొంగిలించు; అన్యగ్రంథములనుండి కాపీయొటు, కాపీకొట్టుట.

cribbage, n. ఒక విధమైన పేకాట (ఇద్దరు ముగ్గురు లేదా నలుగురు ఆడు ఆట).

cribriform, a. (anat., bot.). జల్లెడవలె సన్నని రంధ్రములుగల.

crick, n., & v.t. మెడవెన్ను మొదలగు వానిలో కలుగు ఒక నొప్పి, మెడనరము పట్టుకొనుట; ఇలుకునొప్పి, బెణుకునొప్పి; v.t. ఇలుకునొప్పి గలుగజేయు.

cricket[1], n. (also *house*-~) కీచురాయి, చిమ్మెట, ఇలకోడి, ఝిల్లి.

cricket[2], n. & v i ఒక విధమైన ఆట (మైదానములో పదకొండుగురు ఆటగాండ్రు గల రెండు జట్లు బంతి, వికెట్లు, బాట్లు మున్నగు వానితో ఆడు ఆట) క్రికెట్ ఆట; (|| *not* ~, colloq., పరంగముండైనను మాన్యులగు ప్రతిస్పర్థుల మధ్యనుండవలసిన న్యాయ సూత్రముల అతిక్రమణము); (v.i.) play ~, క్రికెట్ ఆట ఆడు. ~ER[1] n.

cricoid, a. & n. (స్వరపేటికవద్దనుండు) వలయాకారపు (తరుణాస్థి), (గుండ్రని)ఎముక.

cridecoeur, n. ఆవేశపూరిత విజ్ఞప్తి, ఫిర్యాదు, మొర, అసమ్మతి, హృదయావేదన. [F]

crier, n. (కృత్యర్థములలో); చాటించువాడు, అరచువాడు, వేలము పాడువాడు; (న్యాయ స్థానములలో) ఎలుగెత్తి ప్రకటించువ్యక్తి; *town* ~, పట్టణములోని ప్రకటనలు ఎలు

గత్తి ప్రకటించు వ్యక్తి.

crikey, int. (sl.), expr. ఆశ్చర్యమును ప్రకటించుటకై ప్రయోగించు అరిదేవుడా! అబ్బా! మొదలైన మాటలు.

crime, n. & v.t. **1.** నేరము, చెడ్డపని, పాపము, అపరాధము, ద్రోహము; ~-*sheet,* సైనికుని నియమోల్లంఘనముల పట్టికాపత్రము. ~LESS a. **2.** v.t. (mil.). సైనికనేరము ఆరోపించు.

crime passionnel, n. ఆవేశముతో చేసిన అపరాధము, కడుపుమంటతో చేసిన నేరము.

criminal, a. & n. నేరమునకు సంబంధించిన, అపరాధ మూలకమైన; (~CONVERSATION, అపరాధిక సహవాసము, ~CONNEXION, వ్యభిచారము), దోషి, నేరస్థుడు, నిందితుడు. **criminalITY** n., ~LY^2 adv.

crimin|ate, v.t. నేరముమోపు, అపరాధారోపణముచేయు, గర్హించు; దోషియని రుజువు చేయు, ఆక్షేపించు. ~ATION n., ~atIVE, atORY, aa.

crimine, -ny, int. (arch.). expr. ఆశ్చర్యమును ప్రకటించుటకై వాడు దేవుడా! అమ్మ బాబోయి! అను మాటలు.

criminology, n. అపరాధ విజ్ఞానము.

criminous, a. నేరముచేసిన; ~ *clerk,* క్రైస్తవమతోద్యోగి.

crimp^1, n. & v.t. మోసముచేసి పటాలములో చేర్చువాడు; (also fig.) దళారి, క్షుద్రుడు. (v.t.) ఆ విధముగా మోసగించు.

crimp^2, v.t. ముడుతలు పడునట్లు సంకోచింపజేయు, గట్లు కాలువలుగానుండు రూపమును గూర్చు; లహరీ రూపమునుగూర్చు, మలచు.

crimson, a. & n., & v.t. & i. ముదురు ఎరుపు (రంగు); ~ RAMBLER, తీగ గులాబి; (v.t. & i.) ఎర్రగానగు, ఎర్రగా చేయు.

cringe, v.i., & n. వంగు, బానిసగా పడియుండు; నైచ్యముతోగూడిన వినయము ప్రదర్శించు; (n.) నైచ్యవినయము చూపుట, నక్కనైచ్యము, అతివినయము.

cringle, n. (naut.). ఒక పగ్గములోనుండి మరొక పగ్గమును దూర్చుటకు వీలైన అల్లికలో త్రాడు అరిగిపోకుండుటకు అమర్చిన ఇనుప వలయము, పగ్గపుకన్ను.

crinite, a. (bot., zool.). రోమశమైన, నూగుగల, బొచ్చుగల.

crink|le, v.t. & i., & n. ముడుతలు పడ చేయు, మెలిత్రిప్పు; ముడుతలుపడు, మెలితిరుగు. n. ~Y^2 a.

crinkum-crankum, n. & a. అష్టావక్రమైన, గజిబిజిగానున్న (వస్తువు); (lit. & fig.) వంకరలుదిరిగిన.

crinoid, a. & n. (zool.). కుముదాకారము గలిగిన (echinoderm). **crinoidAL** a.

crinolette, n. స్త్రీల గౌను నడుముక్రింద వెనుకభాగమున ఉబ్బెత్తుగ వచ్చునట్లుచేయు సాధనము.

crinoline, n. గుర్రపు వెంట్రుకలు మొదలగువానితో చేయు బిరుసువస్త్రము (పూర్వకాలమున స్త్రీల లంగాల కుపయోగించువారు); పెద్దలంగా; టార్పెడోలనుండి రక్షణగా యుద్ధనౌకలచుట్టు బిగించు వల.

crio- comb. form. పొట్టేలు సంబంధమైన, పొట్టేలు తలగల; ~-*ceratite,* పొట్టేలు కొమ్ము శిలాస్థి.

cripple, n., & v.t. & i. కుంటివాడు, వికలాంగుడు, పిచ్చుకగుంటు, అవిటి; కిటికీలు మొదలగునవి తుడుచుటకై నిలుచుటకుగాను కట్టిన ఎత్తైన మంచె; (v.t.) వికలాంగుజేయు, (fig.) అశక్తునిగజేయు, నాశముచేయు; (v.i.) కుంటు, కుంటుచు నడచు. ~DOM, ~HOOD. nn.

cris = CREESE.

crisis, n. (pl. *crises*). రోగముతిరుగు ముఖముపట్టు దశ; రాజకీయముల్లు, వాణిజ్యము మొదలగువానిలో క్లిష్టపరిస్థితి, గడ్డు పరిస్థితి, సంకటావస్థ. *cabinet* ~, మంత్రి మండలియొ సంకటము; *financial* ~, ఆర్థిక సంకటము.

crisp, a., & n., & v.t. & i. కరకరలాడు, పెళుసు; బిగువిచ్చెడు, బిగువైన; ~ *air,* బలకరమైన గాలి; చురుకైన, స్ఫుటమైన, as ~ *manner, style,* స్ఫుటమైన రీతిశైలి; ఉంగరాలు తిరిగిన (జుట్టు మొదలగునవి); || (n. pl.) వేయించిన బంగాళాదుంపల పల్చని ముక్కలు; (v.t. & i.) గుండ్రముగా చిన్న గట్టి ముడుతలుపడు, కరకరలగు, కరకర చేయు. ~LY^2 adv., ~NESS n.

crispate, a. కరకరలాడెడు, పెళుసైన; (Bot., Zool.) అలలవంటి అంచుగల.

crispation, n. ఉంగరములు చుట్టుకొనుట; తరంగపంక్తి రూపము; సంకోచనము.

crispy, a. ఉంగరముల్లు చుట్టుకొన్న; పెళుసైన, కరకరలాడెడు; చురుకైన.

criss-cross, n., a., adv., & v.i. & t. **1.** అల్లిబిల్లిగ అల్లుకొన్న గీతలు ప్రవాహాములు మొదలైనవి (for ~ *row* see CHRIST-CROSS-ROW). **2.** adj. నిలువు అడ్డగీతలతో కూడిన (~ *pattern; traffic*), చిరాకు, గజిబిజి. **3.** adv. అడ్డదిడ్డముగ, వ్యతిరేకముగ (*everything went* ~, అంతయు అస్తవ్యస్తమైనది). **4.** vb. అడ్డదిడ్డముగా వర్తించు; నిలువు అడ్డగీతల నవతుతో చేయు.

cristate, a. (nat. hist.). శిఖగల, కిరీటముగల, శిఖరముగల.

criterion, n. (pl. *-ia*). ప్రమాణము, విలువను నిర్ణయించు సూత్రము, నికషము, లక్షణము.

critic, n. విమర్శకుడు; ఆక్షేపకుడు; గుణదోష నిర్ణయము చేయువాడు; గ్రంథపాఠప్రభేద నిపుణుడు. ~ASTER n , విమర్శకబ్రువుడు.

critical, a. ఆక్షేపించెడి, తప్పులుపట్టెడి, రంధ్రాన్వేషియైన; ప్రావీణ్యముగల, విమర్శనమున నిమగ్నుడైన; విమర్శనాత్మకమైన, విమర్శ సంబంధమైన; అపాయకరమైన, కుతూహలముతో కూడిన, as ~ *condition,* అపాయకర పరిస్థితి, ~ *operation,* క్లిష్టమైన కార్యము, శస్త్రచికిత్స; క్రాంతికప్రచాలనము; (Math., Physics) ఒక దశనుండి మరొకదశకు పరిణమించు స్థితిసూచకము, as ~ *angle,* చరకోణము, క్రాంతికకోణము; ~ *temperature,* సందిగ్ధ ఉష్ణోగ్రత, క్రాంతికతాపము. ~LY^2 adv.

criticism, n. విమర్శ, సమాలోచన, సమీక్ష; విమర్శవ్యాఖ్యానము; *textual* ~, గ్రంథ పాఠ విమర్శనము; *the higher* ~, క్రైస్తవమత గ్రంథసమాలోచనము; *higher* ~, ఉచ్చతర సమాలోచనము.

criticiz|e, -is|e, v.t. విమర్శించు, తప్పొప్పు లుచ్చరించు; ఆక్షేపించు. ~ABLE a.

critico- in comb. = సవిమర్శకముగా.

critique, n. మీమాంస, సమాలోచన, విమర్శక వ్యాఖ్యానము; విమర్శకళ.

croak, n., & v.i. & t. బెకబెకమను మండూక ధ్వని, మాలకాకి కర్కశమైన అరపు; (v.i.) అట్లు అరచు, అశుభము సూచించు, (sl.) చని పోవు; (v.t.) నిరాశావహముగ పలుకు, *(sl.) చంపు. ~Y^2 a.

croaker, n. కృద్దర్థములలో; అశుభనిర్దేశకుడు, శకునపక్షిగాడు.

Croat, n. యుగోస్లావియాలో Croatia వ్యక్తి.

croceate, a. కుంకుమితము, కుంకుమ వర్ణము గల.

crochet, n., & v.t. కొంకిసూదులతో అల్లెడి అల్లికగుడ్డ లేదా నూలు; (v.t.) కొంకిసూదులతో అల్లు.

crocidolite, n. iron, sodium, silicate ల వలన ఏర్పడు నారవంటి పదార్థము; దీనినుండి వచ్చిన పచ్చని ధాతుజపదార్థము అలంకరణమున కుపయోగపడును.

crock¹, n. మట్టికుండ, కూజా; || (dial.) లోహపుపాత్ర; పూలకుండీలో రంధ్రమును మూయుట కుపయోగించు కుండపెంకు లేదా చిల్ల పెంకు.

crock², n., & v.i. & t. (Sl.) అసమర్థుడు, నీరసవ్యక్తి; జవసత్త్వములుడిగిన గుర్రము, ఎత్తుబడ్డ గుర్రము; || (Sc.) ముసలి (ఆడ) గొర్రె; (v.i., sl.) ~ *up*, కాళ్ళు బారజాచు, కుప్పగూలు, డీలాపడు; (v.t.) అసమర్థము చేయు, పనికిమాలునట్లుచేయు.

crockery, n. మట్టిపాత్రలు, పింగాణీపాత్రలు.

crocket, a. గోపురాకారనిర్మాణములో వాలు ప్రక్కలమీద చేయు అలంకరణ శిల్పము (కుట్మలములు,పత్రములు మొదలైనవి).

crocodile, n. మొసలి (నైల్ నదిలో ఉండు రకము); ~ *tears*, మొసలికన్నీరు,కల్లబొల్లి ఏడుపు; || (colloq.) జతలుజతలుగబడికి పోవు బాలికల వరుస; crocodilIAN a.

crocus, n. కుంకుమపూజాతి చెట్టు; కుంకుమ పువ్వు; ~ *sativus*, కుంకుమపూమొక్కలు; AUTUMNAL ~ = MEADOW saffron, లోహమును మెరుగుపెట్టుట కుపయోగించు peroxide of iron.

Croesus, n. ధనవంతుడు, మహాభోగి. [~, లిడియా దేశపు రాజు]

|| **croft**, n. పెరడు, కంచె వేసిన చిన్నసాగుబడి భూమి.

|| **crofter**, n. కొంచెము భూమి కౌలుకు తీసికొని సాగుచేయు రైతు; స్కాట్లాండ్‌లోని విభక్తక్షేత్రములను ఉమ్మడిగా సాగుచేయు రైతు.

Cro-Magnon, a. చరిత్ర పూర్వ యుగపు యూరోపియన్ జాతి వ్యక్తికి సంబంధించిన (ఫ్రాన్స్‌లో Dordogne నగరములోని Cro-Magnon గుహలో ఆ జాతీయుల శిలాస్థులు లభించినవి).

cromlech, n. పెద్దపెద్ద రాళ్ళతో కట్టిన చరిత్ర పూర్వయుగపుసమాధి, చరిత్రపూర్వయుగము నాటి శిలా స్తంభముల వలయము.

cromorne, cremona, n. ఆ పేరుగల స్థలములో తయారైన వాద్యవిశేషము.

crone, n. ముదివగ్గు, ముసలిది; ముసలి (ఆడ) గొర్రె.

crony, n. సన్నిహిత మిత్రుడు.

crook, n. & a., & v.t. & i. కొంకి కర్ర; కొక్కెము గలది; కొక్కెము; వంపు, వంక; వంచుట; (sl.) మోసకారి, వంచకుడు, దుష్టుడు; *by* HOOK *or by* ~, ఏదోవిధముగా (చెడుమార్గమవలంబించియైనను); (sl.) *on the* ~, అన్యాయముగా; ~*-back(ed)*, గూని (వాడు-ది); (adj.) = మోసకారి, కుటిలుడు; (v.t. & i.) వంచు, వంగు.

crooked, a. ఋజువుగ లేని, వక్రమైన, వంకర తిరిగిన; వికృతమైన; వార్ధకముచే వంగిపోయిన; (fig.) దుష్టుడు, వంచకుడు, కుటిలుడు; అడ్డముగ మరొక చిన్నకర్ర బిగించిన, వంకిగల. ~LY² adv., ~NESS n.

Crookes, n. Sir William Crookes అను ఆంగ్ల విజ్ఞాన శాస్త్రవేత్త (d. 1919), ఆయనచే కనుగొనబడినది (~ *rays*, cathode rays; ~*'s tube*, శూన్యనాళము; ~*'s vacuum* మొదలగునవి).

croon, v.t. & i., & n. కూనిరాగము తీయు, గొణుగు, సన్నగా ధ్వనిచేయు; కూనిరాగము, గొణుగుడు; ~ER¹ n., భావప్రధాన గీతములు లలితముగా మృదువుగా ఆలపించు గాయకుడు.

crop¹, n. పక్షుల గొంతువద్దనుండు ఆహారము జీర్ణోన్ముఖము చేయు తిత్తి; తుపాకి మడమ లేదా కుంద, కళము పిడి; *hunting-*~, తోక కుచ్చుకు మారుగా ఉరికన్నము గల చిన్న కొరడా; పైరు, పంట (*in, under; out of* ~, సాగు, సాగైన, సాగులోనున్న, సాగుబడి లేని); పంట మొత్తము రాలుబడి; పదును చేసిన పూర్తి చర్మము; కేశకర్తన రీతి, జుట్టు కత్తిరింపు; చివర కోసిన ముక్క, మాంస ఖండనము తీరులో నొకదాని పేరు; NECK & ~, తలక్రిందులుగా, అమాంతముగా; ~*-eared*, చెవులు జుట్టు కత్తిరించిన; ~*-over*, W. —Indian చెరుకుపంట కోతల తరువాత పండాదికొకమారు జరుపు వనభోజనములు, విందులు.

crop², v.t. & i. కోసివేయు, కత్తిరించు, (జంతువులు మొక్కల కొనలను) కొరుకు; మూర్చెడి చేయు, కోయు; (చెవులు, తోక, బట్ట చివరలు, పుస్తకము అంచులు) కత్తిరించు; విత్తులు చల్లు, నాటు; (v.i.) పంట పండు; అనుకోనకుండ వచ్చు; ~ *out, forth*, కానుపించు; (Geol.) ~ *up, out*, పైకి వచ్చు.

cropper, n. పంట కోయు వ్యక్తి, కోయు పనిముట్టు సాధనము; గొంతువద్ద పెద్ద తిత్తి గల పావురము; *good, heavy, light* ~, అట్టి పంటనిచ్చు మొక్క; (sl.) పాటు, పతనము, as *came a* ~.

croppy, n. తలజుట్టు పొట్టిగా కత్తిరించుకొన్న వ్యక్తి, esp. (hist.) ఐర్లాండు విప్లవకారుడు, 1798 లో ఫ్రెంచి విప్లవమునెడ సానుభూతి కలిగినవాడు.

croquet¹, n. శాద్వలభూమిలో కొయ్యబంతులను కొయ్యసుత్తెలతో పిపాకట్లవంటి చక్రములలోనుండి పోవునట్లుకొట్టుచు ఆడెడు ఒక విధమైన ఆట; ఆ ఆటలో బంతిని ఒక విధముగా కొట్టు దెబ్బ.

croquet², v.t. (~*ing*, ~*ed*). పైన వర్ణించిన ఆటలో ఎదురు ఆటగాని బంతిని, తన బంతిని ఒకచోనెట్టి, తన బంతిని కొట్టుటచే రెండవ బంతి వెళ్ళునట్లు కొట్టు (cf. ROQUET).

croquette, n. బియ్యము, బంగాళాదుంపలు, మాంసము మొదలగునవి కలిపి వండిన ముద్ద, భక్ష్యవిశేషము.

crore, n. (Anglo-Ind.). కోటి, నూరులక్షలు.

crosier, -zier, n. Bishop, Abbot ల వద్దనుండు మతాధికార సూచకదండము, వంకర కర్ర; (improp.) Archbishop ధరించు సిలువ.

cross¹, n. 1. (వధార్థముపయోగించు) సిలువ; మతచిహ్నమైన ఆభరణపు సిలువ; మతవిధిగా కుడిచేతచేయు సిలువ ఆకారపుసైగ; ఆర్చిబిషప్ సన్నిధిలోకాని ఊరేగింపులోకాని పట్టుకొనెడు శిఖరాగ్రమున సిలువగల దండము, సిలువదండము; ~*-bearer*, సిలువదండమును ధరించువాడు, సిలువ వేత్రధారి; సిలువ ఆకారపు స్మృతి చిహ్నము; *market-*~, నగర మధ్యపు సిలువ; క్రైస్తవమతము. 2. సంకటము, బాధ, వేదన. 3. సిలువ ఆకారపు వస్తువు; (*Southern*) C~, ఒక నక్షత్రరాశి; *Greek* ~ (+); *Latin* ~ (†); *St Andrew's* ~ (X); *Tau* ~, ~ *of St Anthony* (T); *Maltese* ~ (✠); *fiery* ~, దగ్ధసిలువ లేదా రక్తసిక్త సిలువ(స్కాట్లాండ్‌లో జనులను మతోద్రిక్తులను చేయుటకై ఇట్టి సిలువ లూరేగించెదువారు). 4. Knighthood పదవీ లాంఛనపుటలంకరణము (*Grand* C~, ఇందులో సర్వోత్కృష్టమైనది); వైయక్తిక

సాహసమునకు లాంఛనముగా నిచ్చు అలంకరణము, as *Victoria, George, Distinguished Service, Military, Distinguished Flying, C~*, మొదలైనవి. 5. జాతి సాంకర్యము; సంకర జంతువు; మిశ్రణము, రెండు వస్తువుల; మధ్య ఇమిడిక; (sl.) మోసము, కౌటిల్యము. *on the ~*, విరుద్ధముగా, వికర్ణముగా. ~LET n., ~WISE adv.

cross[2], v.t. & i. క్రాస్ ఆకారములోనుంచు, ఒకదాని నొకటి ఖండించునట్లుగా నుంచు, as *~swords*, ఒకదాని నొకటి ఖండించునట్లు కత్తులు దూయు; ~ one's *fingers, keep* one's *fingers ~ed*, ఒక వ్రేలుపై మరొక వ్రేలును శుభమునకై మడచు; భగవదనుగ్రహమునకై తనపై సిలువ ఆకారపు చేసన్న చేయు, *~fortune-teller's hand with*, ఆమెకు (రూక) ఇచ్చు; అడ్డముగా గీత గీయు, as *~ out, off*, నిరాకరించు, కొట్టివేయు, రద్దుచెయు. || *~cheque*, & co.. అను గుర్తుగల చెక్కు; వ్రాసినదానిపై అడ్డముగా వ్రాయు; దాటు; గుణ్ణిమెక్కు; దాటమోయు, దాట నడచు—కదలు; ఒకరికొకరు ఎదురుపడి సాగిపోవు; *two persons' letters ~*, ఒకరి జాబు మరియొకరి కందక పూర్వమే ఇరువురు జాబులు వ్రాసి పంపు; ~ one's *mind*, మనస్సులో స్ఫురించు; *~ the path of*, ఎదుర్కొను, చెరచు; భంగపరచు; సంకరజాతి నుత్పాదింపజేయు; అంటుకట్టు.

cross[3], a. అడ్డముగానున్న; (|| *~ bench*, లార్డ్స్‌సభలో ఇటు ప్రభుత్వ పక్షముతోగాని అటు అధికారికమైన ప్రతిపక్షముతోగాని కలిసి వోటుచేయని స్వతంత్ర సభ్యులకుచెందిన); *~-bench*, adj; పక్షపాత రహితమైన, as *the ~-bench mind*, పక్షపాత రహితాభిప్రాయము; ~ *voting*, పార్లమెంటరీ పక్షములందు తమ పార్టీకి విరుద్ధముగా వోటు చేయుట, ప్రతికూలమైన; విరుద్ధమైన; (colloq.) చిరచిరలాడెడి, *be ~ with* one, as *~ as two sticks*; ~LY[2] adv., ~-NESS n., *~-patch*, దుష్టస్వభావముగల వ్యక్తి; ~ *reference*, పరస్పర నిర్దేశాకరము; (Bookkeeping) ~ *entry*, ఎదురు పద్దు; *~-bred*, సంకరజాతి; (sl.) నీతిబాహ్యమైన, అవినీతితో సంపాదించిన.

cross- in comb. 1. f. CROSS n. సిలువతోడి *~-bearer*, సిలువధారి, = అడ్డముగా నుండు వస్తువుగల CROSS-BOW, ~-BUN, మొ. వి. 2. f. CROSS a. = అడ్డముగానున్న, as *~-bar, -beam, -keys, -piece*, CROSS-SECTION, CROSS-BONES. 3. adv. కృదర్థములలో సంకర; *~-breed, -fertilize*, CROSS-EXAMINE, CROSS-QUESTION; in vbl nouns as *~-fire*. 4. Prep. = అడ్డముగా, as *~-country*, adj., పొలముల చేనులమీదుగా (బాటవెంటకాక).

crossbelt, n. వల్లెవాటుగ ధరించు తుపాకి గుండ్ల బెల్టు.

crossbill, n. నోరుమూసినపుడు పైదౌడ కొన క్రిందికి క్రిందిదౌడకొన మీదికి పోవు ఒక జాతి పక్షి.

cross-bones, n. (pl.) X ఆకారములో నిలిపిన రెండు తొడ ఎముకల చిత్రము (వానిపై పుర్రెను చిత్రించినచో అది మృత్యుసంకేతము).

cross-bow, n. విల్లమర్చు తుపాకి (కట్టెతుపాకికి విల్లు అమర్చియుండును. ఆ తుపాకి మీట నొక్కిన బాణమోక్షణము జరుగును).

cross-buttock, n. & v.t. మల్లయుద్ధములో తన తుంటిమీదుగా ప్రతిపక్షిని క్రిందపడవేయు (ఒక పట్టు).

cross-counter, n. (boxing) ముష్టియుద్ధములో ప్రతిపక్షి తలపై కొట్టు ఒక విధమైన దెబ్బ.

cross-cut, n. & a. ఐమూలకోత, అడ్డదారి; స్కేటింగ్‌లో గమనవిశేషాకారము; (adj.) కలప అడ్డముగా కోయుటకు వీలుగ తీర్చిన.

crosse, n. LACROSSE ఆటలోవాడు పొడుగు రాకెట్ వంటి సాధనము.

cross-examine, v.t. ప్రతిపక్షి సాక్షిని సూక్ష్మమైన ప్రశ్నలడుగు. **cross-examinATION** n..

cross-garnet, n. (తలుపులు మొదలగువాని కమర్చు) 'T' ఆకారపు కీలు.

cross-grain, n. ప్రతీపదారురేఖ.

cross-grained, a. దారురేఖలు అడ్డదిడ్డముగా గల, మొండిగీతలుగల; (fig.) పెడసరము, తలతిక్క.

cross-hatch, v.t. (చిత్రశిల్పాదులలో) నిలువుగను అడ్డముగను సమాంతరరేఖలు గీయు.

cross-head(ing), n. వ్యాసములందు వార్తాపత్రికల కాలములందు పాఠకులబోధకొరకు అనువగుచోట్ల అటనటచేర్చు ఉపశీర్షిక ; వ్యాసము నడుమ చేర్చు శీర్షిక.

crossing, n. కృదర్థములలో రెండు మార్గములు (రైలుగాని రోడ్డుగాని) పరస్పర మతిలంఘించు చోటు; || *level ~*, సమతలములోని రెండు రైలుమార్గములుగాని రోడ్డుమార్గములుగాని సంధించు స్థలము; వీధిని దాటునట్టి తావు; *~-sweeper*, ఆ ప్రదేశమును శుభ్రపరచు సేవకుడు.

cross-legged, a. అర్ధపద్మాసనము వేసి కూర్చున్న, బాసికట్టుగా కూర్చున్న, మఠము వేసికొని కూర్చున్న, చకిలంమొకిలం వేసికొని కూర్చున్న, (కుర్చీపై) కాలుమీద కాలు వేసికొని కూర్చున్న.

cross-light, n. వేరొక కాంతిని అడ్డముగా దాటిపోవు కాంతి; (fig.) మరొకదృష్టికోణమునుండి విషయవివరణ.

cross purposes, n. (pl.) విరుద్ధ ప్రయోజనములు; ఒకరకపు ఆట: *be at ~*, ఒకరి నొకరు అపార్థముచేసికొను, ఒకే ఆశయ సాధనకు విరుద్ధమార్గముల ననుసరించు.

cross question, n. సూక్ష్మవిచారణలో అడుగు ప్రశ్న; *~s & crooked answers*, వక్రప్రశ్నోత్తర క్రీడ. (ఈ ఆటలో ప్రతిప్రశ్నకు మరొకదాని కుద్దిష్టమైన సమాధానము వచ్చుచుండును), వక్రోక్తి.

cross-question, v.t. వివరములు రాబట్టుటకై లేదా సూక్ష్మ సత్యమును తెలిసికొనుటకై ప్రశ్నలడుగు.

cross-road, n. మరొక త్రోవను అడ్డముగ దాటు త్రోవ లేదా రెండు ప్రధాన మార్గములను కలయు దారి; అడ్డుత్రోవ; చతుష్పథము, శృంగాటకము; *at the ~s* (fig.), (వ్యక్తి జీవితము మొదలగువానిలో) క్లిష్టమైన పరివర్తన సమయము, మలుపు.

cross-ruff, n., & v.i. (Whist, Bridge). పేకాటలో ఒకపక్షపు ఆటగాళ్ళిద్దరును చెరొక రంగును కోయుట (చూ. RUFF[4]); (vb.) అట్లు కోయుచు ఆడు.

cross-section, n. నిలువుకు కోసిన ఖండము, అనుప్రస్థఖండము, మధ్యచ్ఛేద వైశాల్యము; (fig.) భూభాగము, ప్రజానీకము, వస్తురాశి మొత్తము స్వభావమును తెలుపగల వర్ణిక.

cross-stitch, n. ఒక కుట్టునకు అడ్డముగ మరొకకుట్టు వేయుచు కుట్టెడి పద్ధతి, అడ్డపోత. xxxxx ఈ ఆకారమున వచ్చు కుట్టు.

***cross-tie**, n. రైలుపట్టాల క్రింద ఆధారముగ నుంచెడి అడ్డుకొయ్య.

cross-trees, n. pl. ఓడ తెరచాప కొయ్య

కాధారముగా అడ్డముగా బిగించు రెండు దూలములు

crossword, n. గళ్ళనుడికట్టు, ఇచ్చిన సూచనల కనువుగా అడ్డువరుస నిలువు వరుసలలోని గళ్ళయందు అక్షరములు నింపగా నేర్పడు అర్థవంతములయిన పదముల బంధము.

crotch, n. రెండుగా చీలినది, పంగ.

crotchet, n. || (Mus.) పాశ్చాత్య సంగీతములో 4వ స్వరము, minim లో సగము (D చే సూచితము), వ్రాతలో కుండలీకరణము[ ]; వెర్రిభావన. ~EER, ~INESS, nn., ~Y[2] a.

Croton, n. నేపాళముజాతి ఉష్ణదేశపుమొక్క: *c~ oil,* నేపాళ తైలము (ఇది తీవ్ర విరేచనకారి).

crouch, v.i., & n. వంగు, అణగియుండు, నక్కు; (n.) *~ing,* అణకువ, వంగివంగి వినయముచూపుట.

croup[1], -pe, n. గుర్రపు పృష్ఠభాగము.

croup[2], n. పసిబిడ్డలకు దగ్గుతో గొంతులో వచ్చెడి ఒకరకపు జబ్బు, పాల ఉబ్బసము, పిల్లికూతల జబ్బు; కింకివాయువు.

croupier, n. జూదమాడు బల్లవద్ద పైకము వసూళ్ళు చెల్లింపులు నిర్వర్తించువాడు; విందులో ఉపాధ్యక్షుడు.

crouton, n. సూప్‌లో నంజుకొనుచు తినుటకైన వేయించిన చిన్న రొట్టెముక్క. [F]

crow[1], n. కాకి (ఈ జాతికి చెందిన ఇతర పక్షులు); *carrion ~,* మాలకాకి; *white~,* తెల్ల కాకి (అరుదైనది); *as the ~ flies,* సూటిగా, నేరుగా; **eat ~,* దర్పముడుగు, అవమానము దిగమ్రింగు; *~(-bar),* పక్షి ముక్కువలె కొన వంపుతిరిగియుండు ఇనుప గునపము లేదా గడ్డపార; *~-berry,* ఒక విధమైన పండు; *~-bill,* దేహములో చొచ్చిన తుపాకిగుండ్లు మొదలగువాని లాగుటకుపయోగించు శాణమువంటి సాధనము; *~ foot,* ఒకరకపు మొక్క; (Naut.) గొల్లెన (డేరా) వేయుటకు వీలుగా పగ్గముల అమరిక, (Mil. also *~'s-foot*), యుద్ధములో ముందుకుపోగు శత్రువుల గుర్రముల నడ్డగించుటకై దారికడ్డముపరచు నాలుగేసి ముండ్లుగల లోహపుగుండు, ఇనుప పల్లేరుకాయ; *~'s-footed,* కాకపాదచిహ్నితము; *~-quill,* సన్నగా వ్రాయుట కుపయోగించు కాకి ఈక లేదా లోహలేఖని; *~'s-foot,* కంటి కొనముడుత; *~s-nest,* తిమింగలపు వేటనౌకలో వేట వెదకువానికి వాతవర్షాతపములనుండి రక్షణగా ఓడ స్తంభాగ్రమున నమర్చు పీపా; *~-toe,* || ఒకజాతి పూవు.

crow[2], n. కోడికూత; శిశువు కేరింత.

crow[3], v.i. (past *crew.* pp. *~ed*). (కోడి) బిగ్గరగాకూయు; (శిశువు) సంతోషముతో కేకవేయు, కేరింతకొట్టు; హర్షధ్వనులు చేయు; *~ over,* జయించు.

crowd[1], n. గుంపు, దట్టమైన జనసమూహము, జనసమ్మర్దము; *(would pass in a ~,* దోషము తేలికగా గుర్తింపరాకుండు); *the ~,* జనసామాన్యము; (colloq.) సహవాసము, బాహుళ్యము, స్తోమము; (Naut.) *~ of sail,* పెక్కు తెరచాపల సమూహము.

crowd[2], v.i. & t. గుంపుకూర్చు, గుమికూడు; నిండు, ఆక్రమించు, కుక్కు; బలవంతముగా చొప్పించు, చొచ్చు; నెట్టు, నూకు, దొబ్బు; *~ out,* గుంపుగా నేర్పడి బయటికినెట్టు; (Naut., of ship or crew) వేగముగాపోవు లేదా దాటు; *~ sail,* అసాధారణసంఖ్యగా తెరచాపలెత్తు.

crown[1], n. 1. విజయ సూచకముగా తలకు చుట్టుకొను పూలదండ మొదలైనవి. 2. చక్రవర్తి ధరించు స్వర్ణమయ రత్నఖచిత కిరీటము; (fig.) రాజు లేదా రాణి, రాచరికపు అధికారము, రాజపదము, రాచరికపు సార్వభౌమ పరిపాలనాధికారము. 3. కిరీటాకృతిగల ఆభరణము. 4. ఐదుషిల్లింగుల విలువగల బ్రిటిష్ నాణెము; విదేశనాణెము, ముఖ్యముగా = KRONE. 5. పుఱ్ఱె పై భాగము; మొత్తము తల; కోసిన రత్నముయొక్క అగ్రభాగము, ధనురాకార నిర్మాణములో అత్యంతము పై భాగము లేదా మధ్యభాగము, టోపీ పై తట్టు భాగము; చిగురు నుండి ముందుకు వచ్చిన పంటిభాగము. 6. 15 × 20 కాగితపు కొలత. 7. *~ & anchor,* క్రీడావిశేషము (ఆ పాచికలందు దాని బల్లయందు crown మరియు anchor గుర్తులుండును); *~-glass,* సీసముగాని ఇనుముగాని ఉపయోగించకుండ కిటికీలు మొదలగువానికి అమర్చు వృత్తాకారపు పలకలుగా నుండు కాచఖండము; || *~-land,* రాచరికపువారి సొంతభూమి; సర్కారుభూమి; *C ~ Colony,* రాచరికమువారి యధీనమున నుండు వలస; *~ Derby,* డర్బీలో తయారగు పింగాణిసామాను (దీనిపై కిరీటపు బొమ్మ D పై నుండును); || *~ law,* క్రిమినలు చట్టము; || *~ lawyer,* రాచరికమువారి న్యాయవాది; *C~ office,* Chancery కి సంబంధించినచట్టవ్యవహారములను నిర్వహించు కార్యస్థానము; *C~ Prince,* వారసుడై యుండి మూర్ధాభిషిక్తుడు కానున్న యువరాజు; *C~ Princess,* అట్టి యువరాజు భార్య; *~-wheel,* తలముపై సమకోణము లందు దంతములుగల చక్రము (CONTRATE wheel).

crown[2], v.t. 1. కిరీటమలంకరించు, పట్టము కట్టు, ఒక వ్యక్తియందు రాజాధికారము నిలుపు; *~ed heads,* రాజులు రాణులు; (fig.) బహూకరించు, శీర్షము నలంకరించు, ముఖ్యాభరణముగా రూపొందు; తుది మెరుగులు దిద్దు, సంతోషపరిసమాప్తిగా నిర్వహించు. 2. Draughts ఆటలో బంటును రాజుగా చేయు. 3. (Dent.) *~ a tooth,* క్షీణించిన పల్లును బంగారుపూతతో రక్షించు.

crowned, a. కృదర్థములలో; ఎత్తుశిఖగల hat.

|| **crowner,** n. (obs. or dial.) = CORONER, దుర్మరణము పాలైన వ్యక్తుల శవములను పంచాయతీచేయు అధికారి.

crucial, a. ఇటో అటో తేల్చెడి, విషమమైన, ప్రధానమైన, నిర్ణాయకమైన; (Anat.) సిలువ ఆకారపు, as *~ incision,* సిలువ ఆకారపు కోత.

crucian, -sian, n. carp జాతి పసుపువన్నె చేప.

cruciate, a. (zool., bot.). స్వస్తికాకారపు, సిలువ ఆకారపు.

crucible, n. మూస; (fig.) కఠోరపరీక్ష, అగ్నిపరీక్ష.

cruciferous, a. సిలువను ధరించిన, సిలువచే అలంకరింపబడిన; (Bot.) నాల్గు దళములు సిలువ ఆకారముగ అమరియుండు పూలు పూయు మొక్కజాతికి చెందిన.

crucifix, n. సిలువమీద మేకులు దిగగొట్టిన క్రీస్తు ప్రతిమ; (improp.) సిలువ.

crucifixion, n. సిలువపైనుంచి మేకులు కొట్టి చంపుట; *the C~,* క్రీస్తును సిలువవేయుట, క్రీస్తును సిలువవేయు దృశ్యమును చిత్రించు బొమ్మ.

cruciform, a. స్వస్తికాకారపు, సిలువ ఆకారపు.

crucify, v.t. సిలువవేసి చంపు; (fig.) కామక్రోధాదులను నిగ్రహించు; (Mil.) యుద్ధములో అపరాధిచేతులు విరిచికట్టు.

crude, a. ముడిస్థితిలోనున్న, ప్రాకృతిక స్థితిలో

నున్న, పచ్చి, వండని; జీర్ణముకాని, అరుగని; పక్వముకాని, అపరిణతమైన; మొరటు, అనాగరకమైన, పరుషమైన, మొండి, మోమోటము లేని; విభక్తి చేరని (శబ్దరూపము). ~LY[2] adv., ~NESS, crudITY, nn.

cruel, a. క్రూరమైన, ఒరుల దుఃఖమునపట్ల నిర్లక్ష్యముచూపెడి, ఒరుల దుఃఖముచూచి సంతోషించెడి; బాధాకరమైన, కఠినమైన. ~LY[2] adv., ~TY n.

cruet, n. మద్యముగాని నూనెగాని పోసి భోజనపు బల్లపై నుంచుకొను ఒక విధమైన చిన్న సీసా; Eucharist లో మద్యము లేదా నీరు పోయు పాత్ర; *~-stand*, భోజనపుబల్లమీద వాడుకొను ~s & castors అను సీసా లుంచునది.

cruise, v.i., & n. 1. సరదాకో దోపిడికో యుద్ధసమయములో పర్యటకనావల రక్షణార్థమో నిర్ణీతలక్ష్యరహితముగ ఓడ ఇటు నటు తిరుగుచుండు; పరిమిత వేగముతో ఎగురుచుండు. 2. అట్టి సముద్రప్రయాణము.

cruiser, n. అధికవేగమును మధ్యరకపు ఆయుధములును గల యుద్ధనావ; *armoured ~*, (యుద్ధనావకంటె తక్కువ ఆయుధ సామగ్రి గల నావ); BATTLE[1] ~, ఘనమైన ఫిరంగులు అధికవేగము మరియు యుద్ధనావకంటె తక్కువ ఆయుధ సామగ్రిగల నావ; BELT[2]-*ed~*, బెల్టు మరియు లోహకవచముతోడి డెక్కు గల నావ; *(un)protected ~*, రక్షణతోడి (లేని) డెక్కుగల నావ; *~ weight* (Boxing), 'light-heavy' weight.

|| **cruive**, n. (Sc.). సాల్మన్ చేపలనుపట్టు వెదురు పేళ్ళ బుట్ట.

***cruller**, n. పిండిలో గ్రుడ్లు వెన్న చక్కెర మొదలగునవి కలిపి చుట్టలుచుట్టి లేదా మడతలుపెట్టి నూనెలో వేయించిన చిన్నరొట్టె.

crumb, n., & v.t. చిన్న రొట్టెముక్క; (fig.) సుఖలేశము, రవంతసౌఖ్యము; రొట్టెలోపలి మెత్తనిభాగము; *~-cloth*, భోజనపు బల్ల క్రింద తివాసీపై పరచు వస్త్రము; (v.t.) చిన్న రొట్టెముక్కలతో ఖాద్యపదార్థమును కప్పియుంచు; అట్టి రొట్టెముక్కలుచేర్చి పలుచని పదార్థమును చిక్కపరచు; రొట్టెను చిన్నచిన్న ముక్కలుగా చేయు. ~Y[2] a.

crumble, v.t. & i. నుగ్గునూచముచేయు, పొడిపొడి చేయు; ఛిన్నభిన్నమగు, నుసియగు, పొడియై రాలిపోవు (lit. & fig.).

crumbly, a. ఛిన్నభిన్నము కాదగిన, ముక్కముక్కలై పోయెడి.

crump, v.t., & n. (colloq.). (క్రికెట్ బంతిని) బలముగాకొట్టు; (n.) గట్టిదెబ్బ,పృథుపాతము; (army sl.) ప్రేలుచున్న బాంబు; ప్రేలెడు బాంబుధ్వని.

crumpet, n. ఒక విధమైన మెత్తని అట్టు, దోసె; (sl.) తల (BARMY *on* the ~).

crumple, v.t. &i. ముడుతలు పడునట్లు నలుపు, ముడుతలు పడునట్లు చేయు; ముడుతలుపడు, నలుగు; (fig.) కూలిపోవు, విచ్ఛిన్నమగు (usu. with *up*).

crunch, v.t. & i., & n. 1. కరకరమని నములు; పొడిపొడిగా కాళ్ళతో త్రొక్కు; దబదబ నడచు. 2. కరకరధ్వని, కరకర.

crupper, n. జీను వెనుకనుండి గుఱ్ఱముతోక క్రిందుగా తగిలించి బిగించెడి తోలుపట్టె,దుమ్మీ; గుర్రపు పృష్ఠభాగము.

crural, a. (anat.). కాలిసంబంధమైన.

crusade, n., & v.i. (Hist.) (జెరూసలెమ్) పవిత్రక్షేత్రమును మహమ్మదీయులనుండి విడిపించుటకై క్రైస్తవులు సాగించిన దండయాత్ర; మతోద్దేశము పేరుతో క్రైస్తవులు ప్రేరేపించిన యుద్ధము; (fig.) సాంఘిక దురాచారములకు విరుద్ధముగా ఉద్ధృతమైన యుద్యమము; *Temparance ~*, మద్యపాన నిషేధోద్యమము; (v.i.) ధర్మయుద్ధమునకై నడుము బిగించు. crusadER[1] n.

crusado, n. పోర్చుగీసు నాణెము. [Port.]

cruse, n. (arch.). మట్టిపాత్ర, కుండ, కూజా, పింగాణిపాత్ర, జాడి (WIDOW'*s* ~, అక్షయమనుపించునంతటిది).

crush[1], v.t. & i. అదుము, నలగగొట్టు, అణగగొట్టు, అణచు; నలిపివేయు; (fig.) తల యెత్తనీయకుండజేయు, పూర్తిగా అణచు, as *a ~ing defeat*, వినాశకరమైన ఓటమి, *a ~ing reply*, నోరెత్తనీయని సమాధానము; *~ out*, నిర్మూలించు, నాశముచేయు; *~ a cup of wine*, వైన్ త్రాగు; (v.i.) బలవంతముగా చొచ్చుకొనిపోవు, త్రోసికొనిపోవు.

crush[2], n. అణగద్రొక్కుట, చితుకగొట్టుట; క్రిక్కిరిసిన గుంపు; (colloq.) సమ్మర్దముగల సమాజ సమావేశము; (Austral.) పశువుల నొక్కొక్కదానినే ముద్రలు వేయుటకు తోలు ఇరుకైన కంచెదారి (ఇది ప్రారంభమున ఇరుకుగను కొనయందు విశాలముగను ఉండును); ఒక్క పశువుకోసమై ఏర్పాటుచేసిన ఇట్టిదే చిన్న కంచెదారి; *~-room*, నాటకశాలలోని కక్ష్య లేదా విరామసమయపు విశ్రాంతి గది; *~-hat*, మడచుటకు వీలైన టోపీ; *have a ~ on* (sl.), ప్రేమించు.

crust, n., & v.t. & i. 1. రొట్టె యొక్క గట్టిగానుండు పై భాగము, గట్టి పై పొర, బిరుసైన రొట్టెముక్క; బూజు మొదలగు వాని పై తొడుగు లేదా గట్టిపొర; (*~-hunt*, n. & v.t. & i., వేటకాని రక్షణార్థమై ఏర్పరచుకొను మరుగు); పక్కు; (Geol.) భూమి ఉపరితలము; ఏదేని వస్తువుపై ఏర్పడు పొరకప్పు, *~ of wine*, సారాయి సీసాల లోపల చుట్టును ఏర్పడు మడ్డి; బిరుసైన పైతోలు పెరడు మొదలగునవి; (fig.) పైపైన కన్పట్టునది, బాహ్యమైనది; (sl.) సిగ్గుమాలినతనము, మొండితనము. 2. v.t. బిరుసు పొరతో కప్పు, బిరుసు పొరగా ఏర్పడు, పక్కుకట్టు; (v.i.) బిరుసు పొరచే కప్పబడు.

Crustacea, n. (pl.) పైన గట్టిగుల్ల గల ఎండ్రి జాతి జలచరములు. crustACEAN a. & n., crustaceoLOGY n.

crustaceous, a. పెంకువంటి, మీది బిరుసు పొరవంటి; (Zool.) మీద గట్టి డిప్పగల (జంతువు); నత్తగుల్ల జాతికి సంబంధించిన.

crusted, a. పక్కుకట్టిన, మీది పెంకుగల; (సారాసీసా ప్రక్కల) మడ్డి ఏర్పడిన; (fig.) పురాతనమైన, మాననీయమైన (*~ prejudice, theory*).

crustly, a. పెంకువంటి, కఠినమైన, గట్టి; చిరచిరలాడెడి; సంక్షిప్తమైన, సంగ్రహమైన. ~ILY[2] adv., ~INESS n.

crutch, n. కుంటివాని చంకక్రింది కర్ర, యోగదండము; (usu. *pair of ~es*), ఊత, ఆధారము, (lit. & fig.); రెండు కాళ్ళను ఒకప్రక్కవేసి కూర్చుండవలసిన జీను కొననుండు వంగగల పాదాధారము; వంగటిలియుండు శరీర భాగము; (cf. CROTCH); (Naut.) వంగవంటి పలువిధములైన పరికరములు; అడ్డుకర్ర. ~ED[2] a.,

Crutched Friars, n. (pl.) సిలువను ధరించు దిగువశ్రేణి క్రైస్తవ సన్యాసులు; లండన్ లోని వారి ఆశ్రయము.

crux, n. క్లిష్టమైన అంశము, క్లిష్టసమస్య, చిక్కుప్రశ్న; *~ ansata*, ANKH.

cruzeiro, n. బ్రెజిల్ లోని మౌద్రిక ఏకాంకము.

cry[1], n. (బాధ, భయము, సంతోషము మొద

లగునవి వ్యక్తముచేయు) అరపు, కూత, కేక; ఉద్రేకముతోడి బిగ్గరగ మాట్లాడు మాట; మొర వేడికోలు, ప్రార్థన; వీధులలో సామానులమ్మువారి కేక; కింవదంతి, పుకారు; ప్రజావాణి; సంకేతవాక్యము, పరిభాష, as *war-~*, *battle-~*, యుద్ధనినాదము; రోదనము, ఏడ్పు; జాగిలపు మొరుగు, (also fig.) *full ~*, ఆసాంతము వెంబడించుట; *within ~*, కూతవెట్టు దూరములో; *a far ~*, సుదూరము; *~-baby*, బేలగా చీటికిమాటికి ఏడ్చువాడు; *follow in the ~*, అనామకుల గుంపులో కలియు; *much ~ & little wool*, అనవసరపు ఆర్భాటము.

cry², v.t. & i. (*cried*) బిగ్గరగ అరచు, గట్టిగ కేకవేయు, తలచుకొని ఏడ్చు, శోకాలు పెట్టు, as *~ out*, కేక వేయు; (వస్తువు లమ్ముచు) కేకవేయు, as *~ muffins*, రొట్టెలోయమ్మ రొట్టెలు అని కేకవేయు; *~ stinking fish*, వర్తకుడు తన సరుకు మంచిదికాదని తన కేకలోనే సూచించు; రోదించు, ఏడ్చు; (*~ bitter tears*, *~ one's heart out*, *~ oneself to sleep* or abs); *~ over spilt milk*, గతజలసేతు బంధనముచేయు, జరిగిపోయిన దానికై విచారించు; (జంతువులు పక్షులు) గట్టిగా అరచు, (కుక్కలు) మొరుగు; ఇమ్మని అడుగు; (*~ for the moon*, అందని మ్రానిపండ్లకు అర్రులుచాచు); *~ down*, దూషించు, అవమానించు; *~ off*, బేరము చాలించుకొను, బేరమును ఉపసంహరించుకొను; *~ up*, పొగడు, స్తుతించు; *~* CRAVEN, పిరికి కూతలుకూయు; *~ halves*, భాగమడుగు; *~* QUARTER, QUITS; *~ shame upon*, (కార్యమును, వ్యక్తిని) నిరసించు, గర్హించు.

crying, a. కృూరదర్శములలో; గమనించవలసిన; తక్షణమే శ్రద్ధవహించవలసిన, లోక మంతయు కోడై కూయుచున్న.

cryogen, n. (chem.). ఘనీభవింపజేయు మిశ్రణము; ఈ మిశ్రణము తయారుచేయుటకు మంచుగడ్డతో కలుపు పదార్థము.

cryolite, n. ప్రకాశవంతమైన ఒక ఖనిజము (పరిశ్రమలలో ఉపయోగించు ఈ ఖనిజము గ్రీన్‌లాండ్‌లో ఎక్కువగా లభించును).

crypt, n. భూగృహము, నేలమాళిగ (క్రైస్తవుల చర్చిలో శవఖననమునకై వాడునది).

cryptaesthesia, n. అసాధారణ జ్ఞానము, అతీంద్రియ విజ్ఞానము (దూరదర్శన భావ ప్రేషణములు).

cryptic, a. మార్మికమైన, రహస్యమైన, గూఢార్థ గర్భితమైన.

crypt|(o)-, comb. form of Gk *kruptos*, గుప్తమైన; గూఢమైన; రహో-, *~ obranchiate*, మరుగుపడిన gills గల, *~o-Communist*, సామ్యవాదమును చాటుగ అభిమానించు వ్యక్తి; *~ology*, గూఢభాష, మార్మికభాష.

crypto, n. (colloq.). (ఒకరాజకీయతత్త్వము మొదలగువానిలో) గూఢభక్తిగల వ్యక్తి; *~-Communist* అనుదానికి సంక్షిప్తరూపము.

cryptogam, n. కేసరములు, గర్భతంతువులు లేని పుష్పింపని మొక్క. **cryptogamIC**, **cryptogamOUS** aa., **cryptogamIST** (3), **cryptogamY¹**, nn.

cryptogram, -graph, nn. గూఢలిపి, గూఢ లేఖనము. **cryptoGRAPHER**, **cryptoGRAPHY**, nn., **cryptoGRAPHIC** a.

cryptomeria, n. దేవదారు జాతికిచెందిన సతత హరితవృక్షము; జపాన్‌లోని cedar చెట్టు.

crystal, n. & a. **1.** స్ఫటికము; *rock-~*, ఒకవిధమైన శిలాస్ఫటికము; దీని ఖండము; *~ set*, ఒకరకపు రేడియోసెట్టు; (poet.) పారదర్శక పదార్థము (నీరు మొదలైనవి); *~-gazing*, శిలాస్ఫటికముపై ఏకాగ్రదృష్టి నిలుపుట (దీనిచే కాలజ్ఞానము కలుగునని నమ్మకము), (colloq.) కాలజ్ఞానముచెప్పుట; *~ glass*, పారదర్శక కాచము, అట్టి దానితో చేసిన పాత్ర; *C~ palace*, 1851 ప్రదర్శనమున Hyde Park లో అద్దముల తోను ఇనుముతోను నిర్మించిన భవనము(పిదప ఇది Sydenham కు తరలింపబడి 1936లో అగ్నిదగ్ధమైనది); (Chem., Min.) నిర్దిష్ట అంతరిక రచనతోను బాహ్యరూపముతోను సమమితములయిన భిన్నతలములయిన ముఖముల తోడను కూడిన అణువుల సమూహము. **2.** adj. స్ఫటిక నిర్మితమైన, స్ఫటికమువంటి, స్ఫటిక స్వచ్ఛమైన.

crystalline, a. స్ఫాటిక, స్ఫటికనిర్మిత, స్ఫటికమువంటి; *~ haven*, Ptolemy ఖగోళ సిద్ధాంతములో ఊహాకల్పితప్రాంతము; *~ lens* of eye, కంటిలో iris వెనుకనుండు పారదర్శకమైన పొర.

crystalliz|e, -is|e, v.t. & i. స్ఫటికములుగ ఏర్పడు, గడ్డకట్టు; (fig.) స్పష్టమైన, స్థిరమైన రూపురేఖలేర్పడు; *~ed fruit*, చక్కెర వేసి చెడిపోకుండునట్లు చేసిన పండ్లు *~ABLE* a., *~ATION* n.

crystall|o-, comb. form of Gk *krustallos* CRYSTAL, స్ఫాటిక, as *~ogenic*, స్ఫటికములుగా ఏర్పడెడి; *~ogeny* n., స్ఫటికములుగా ఏర్పడుట; *~ographer* n., స్ఫాటికశాస్త్రజ్ఞుడు; *~ographic*, స్ఫాటిక శాస్త్రసంబంధి; *~ography*, స్ఫాటిక శాస్త్రము.

crystalloid, a. & n. స్ఫటికము వంటి(ది); స్ఫటికము వంటి నిర్మాణము గల (వస్తువు); (phy.) స్ఫటికాభాసము.

ctenoid, a. & n. దువ్వెన వంటి పొలుసులు గాని దంతములు గాని గల (చేప).

cub, n., & v.t. & i. **1.** నక్క-పిల్ల, as *~-hunting*; ఎలుగుబంటి పిల్ల లేదా యితర వన్యమృగశాబకము; అనాగరిక యువకుడు (usu. *unlicked ~*); (colloq., short for) *~ reporter*, అనుభవము లేని లేదా యువక పాత్రికేయుడు; = WOLF-~, జూనియర్ బాలభటుడు. **2.** vb. (జంతువు) పిల్లలను పెట్టు, ఈను, (*~s*, or abs.). *~bISH¹* a., *~HOOD* n.

cubage, n. ఘనపరిమాణము, ఘనఫలము; దానిని కనుగొనుట.

cubature, n. = prec.

cubbing, n. వన్యమృగశాబకముల వేట.

cubby, n. సురక్షిత స్థానము, సుఖకరస్థానము (usu. *~-hole*, సురక్షిత బిలము).

cube, n, & v.t. **1.** ఘనము, ఘనాకారము, సమచతురస్రములయిన నాల్గు ముఖములు గల ఘనము; ఘనాకారపు దిమ్మ; ఒక సంఖ్యను దాని వర్గముచే గుణింపగా వచ్చిన లబ్ధము (*~of* 2, alg. symbol 2^3, = 8, *~root of 8*, alg. symbol $\sqrt[3]{8}$, = 2). **2.** v.t. సంఖ్యయొక్క ఘనఫలమును ఘనమూలమును కనిపెట్టు, ఘనపరిమాణమును కనుగొను, ఘనాకారపు రాళ్ళు పరచు.

cubeb, n. చలవమిరియాలు, తోక మిరియాలు.

cubic, a. ఘనరూపమైన; మూడు పరిమాణములు గల; *~ foot, inch*, ఘనపుటడుగు, ఘనపుటంగుళము; *~content*, ఘనపరిమాణము; *~equation*, త్రిఘాతసమీకరణము. *~AL* a., *~ally²* adv.

cubicle, n. (పాఠశాల మొదలగువానిలో) ప్రత్యేకమైన చిన్న పడకగది.

cubiform, a. ఘనాకారమైన.

cubism, n. చిత్రకళయందొక శైలి, రేఖాగణిత చిత్రములు సమూహమైనట్లు అనిపించునట్లు చిత్రించు రీతి. cubIST n.

cubit, n. మూర, 18 నుండి 22 అంగుళముల వరకుండు కొలత.

cubital, a. ముంచేతిసంబంధమైన (పక్షులకు కూడ).

cuboid, a. & n. ఘనాకారము గల, ఘనము వంటి; (~ *bone*, పాదములోనిది); (n.) దీర్ఘ ఘనచతురస్రము; సమాంతర్భుజఘనము. cuboidAL a.

cucking-stool, n. (hist.). వ్యభిచారిణులు మొదలగువారిని దండనార్థమై కూర్చుండ బెట్టు కుర్చీ.

cuckold, n., & v.t. వ్యభిచారిణి భర్త; (v.t.) జారత్వముచే భర్తను నవ్వులపాల్జేయు.

cuckoo, n. & pred. a. 1. కోకిల జాతి పక్షి -ఇది ఏప్రిల్ మాసములో బ్రిటిష్ దీవులకు వలసవచ్చి చిన్న పక్షుల గూళ్ళలో గ్రుడ్లు పెట్టుచుండును; వెర్రి బాగులవాడు, అమాయకుడు; ~ *clock*, గిట్టి పక్షి కూతవలె గంటలు కొట్టు గడియారము; ~*-flower*, ఒకరకపు పచ్చని పూలమొక్క, lady-smock; ~*-pint*, ఒకరకపుజాతి మొక్క, common arum, wake-robin; ~*-spit*, కొన్ని పురుగుల వలన ఆకులపై ఏర్పడు నురుగు వంటి ద్రవము. 2. adj. (sl.) చలచిత్తము గల, వెర్రి.

cucullate, -ated, a. (bot., zool.). ఫణాకారముగల, పడగగల.

cucumber, n. దోసకాయ; *cool as a* ~, నెమ్మది, నిదానముగల.

cucurbit, n. సొరకాయ (జాతిలాయి), దోస (జాతిగాయ). ~ACEOUS a.

cud, n. నెమరు, పశువులు నెమరుకు తెచ్చుకొను ఆహారము; (fig.) *chew the* ~, మననము చేయు, పర్యాలోచించు, నెమరుకు తెచ్చుకొను.

cudbear, n. (lichen మొక్కలనుండి తయారు చేయు) ఊదారంగు నిచ్చు చూర్ణము.

cuddl|e, v.t. & i., & n. 1. కౌగిలించుకొను, హత్తుకొను, ముద్దాడు; కౌగిలించుకొని పండుకొను, చేరి పండుకొను; ముడుచుకొని పండుకొను. 2. n. కౌగిలింత, ఆలింగనము; ~e-SOME, ~Y², aa. హత్తుకొను స్వభావము గల, హత్తుకొనవలె ననిపించెడి.

cuddy¹, n. half-deck గల నౌకలోని cabin గది; (hist.) పెద్ద ఓడ మీద విశాలమైన హాలు; ఏక వ్యక్తికి పనికివచ్చు చిన్న గది, అరల బీరువా.

||**cuddy²**, n. (Sc.). గాడిద; అవివేకి; ఒక జాతి చేపపిల్ల; రాళ్ళు మొదలగునవి లేపుటకు ముక్కాలిపీటపై నమర్చిన మీట.

cudgel, n., & v t. 1. దుడ్డుకఱ్ఱ, బడితె, గుదియ; ~*-play*, గుదియ పోరు, బడితె పోటీ; (fig.) *take up the* ~*s for*, బలముగ సమర్థించు. 2. v.t. బడితెతో బాదు, (fig.) ~ one's *brains for*, ఆలోచనకై తల బ్రద్దలుకొట్టుకొను.

cudweed, n. నెమరు మానిన పశువులకు తినిపించు ఒకరకపు గడ్డి.

cue¹, n. నాటకమందు ఒక నటుని సంభాషణలో చివరి మాట—ఇది మరియొక నటుని రంగస్థల ప్రవేశమునకు గాని ప్రసంగారంభమునకు గాని సూచనగా ఉపయోగపడును; (Mus.) గాయకునకు లేదా వాద్యగానికి చేయు అట్టి సూచన; సైగ, సూచన, సంజ్ఞ, జాడ, సక్రమమార్గము.

cue², n. జుట్టు, జడ, పిలక (also QUEUE); బిలియర్డ్స్ ఆటలో గుండ్లను త్రోయుటకై చివరన చర్మాచ్ఛాదనము గల ఆడోకపాటు పొడుగు కర్ర.

cueist, n. బిలియర్డ్స్ ఆటకాడు.

cuff¹, n. మణికట్టు దగ్గరి చొక్కా చేతి పట్టీ; అలంకారార్థమైన మణికట్టుబంధము; *పాంటు కాళ్ళ చివర పైకి మలచియుండు పట్టీ; **off the* ~, ఆశువుగా, అప్పటికప్పుడు, సంసిద్ధతలేకయే. cuffED² a.

cuff², v.t., & n. 1. చరచు. 2. n. చరుపు.

Cufic, K-, a. & n. శిలాశాసనములలో కన్పట్టుచున్న ప్రాచీన అరబిక్ వర్ణమాల (సంబంధమైన).

cuibono?, sentence. ఎవరికిలాభము? (pop.) ఏమి లాభము? [L].

cuirass, n. వక్షస్త్రాణము, ఊర్ధ్వాంగ కవచము, రొమ్మును వీపును రక్షించు కవచము; స్త్రీల బిగువు కంచుకము.

cuirassier, n. cuirass కవచమును ధరించిన ఆశ్విక దళయోధుడు.

cuisine, n. పాకశాల ఏర్పాట్లు; ఒక పాక విధానము.

cuisse, cuish, n. (hist.). ఊరువులపై దొడిగికొను కవచము (usu. pl.).

cul-de-sac, n. ఒకవైపుమాత్రమే దారి గల సందు, ముట్టుసందు; (Anat.) ఒక చివరమాత్రమే తెరచియున్న గొట్టము, అంధనాళము. [F]

-cule, dim. suf. అల్పార్థకము (రూపాంతరము -cle).

culinary, a. వంటయింటికి లేదా వంటకు సంబంధించిన; పాకయోగ్యమైన, as ~ *plants*, కూరమొక్కలు.

cull, v.t., & n. (పూలు మొదలగునవి) ఏరు; ఎంపికచేయు, ఎంచుకొను; (n.) (ఈత లుడుగుటచే) మందనుండి బయటికి తోలిన పశువు.

cullender. See COLANDER.

cullet, n. గాజుపెంకులు, భగ్నకాచము.

|| **cully**, n. (sl.). అమాయికుడు, వెర్రిబాగుల వాడు; నేస్తము, జతగాడు.

culm¹, n. ఒకరకపు రాతిబొగ్గు పొడి.

culm², n. (bot.). గడ్డి దంటు, చొప్పదంటు. ~iFEROUS a.

culminant, a. శిఖరస్థమైన, శిఖరాయమాణమైన, మధ్యాహ్న రేఖపైనున్న (గ్రహము).

culmin|ate, v.i. పరాకాష్ఠనందు, పరమోచ్చస్థితికి వచ్చు (lit. & fig.); (Astron.) మధ్యాహ్న రేఖపైనుండు. ~ATION n.

culpab|le, n. నేరముతోకూడిన, నింద్యమైన, as ~*le negligence*, (అపరాధమైన) నింద్యమైన ఉదాసీనత; *hold him* ~*le*, అపరాధిగా ఎంచు. culpaBILITY, ~le-NESS, nn., ~LY² adv.

culprit, n. అపరాధి, దోషి, నేరగాడు, నేరము మోపబడినవాడు.

cult, n. మతారాధనపద్ధతి; భక్తి, వ్యక్తియందుగాని, విషయమునందుగాని గౌరవముతోడి శ్రద్ధాప్రకటనము.

cultivate, v.t. దున్ను, సాగుచేయు, సేద్యము చేయు. cultivABLE, cultivatABLE, aa.; (fig.) మానసికశక్తులు మొదలగువానిని పెంచు, పోషించు; కౌశలము, స్నేహము మొదలగునవి అలవరచుకొను; రైతు సహాయముతో భూమిని సాగుకు సన్నద్ధముచేయు.

cultivation, n. (lit. & fig.) కృషి, వ్యవసాయము; పంట, పైరు.

cultivator, n. కర్షకుడు, రైతు, వ్యవసాయము చేయువాడు; నాగలి, అరక; దున్నుటకు, కలుపుతీయుటకు ఉపయోగించు సాధనము.

cultrate, (nat. hist.) కత్తి అంచువంటి అంచు గల. cultriFORM a.

culturle, n., & v.t. వ్యవసాయము, సాగుబడి, కృషి; (తేనెటీగలు, పట్టుపురుగులు, చేపలు మొదలగునవి) పెంచుట, ఉత్పత్తిచేయుట; అట్లు ఉత్పత్తి చేయబడిన సూక్ష్మజీవులు, మానసిక లేదా శారీరక శిక్షణవలన కలుగు వికాసము, సంస్కారము; బుద్ధివికాసము. సంస్కృతి; v.t. (lit. & fig.) అభ్యసించు, అలవరచుకొను; (p.p. ~ed). ~AL a., ~IST(2) n.

|| **culver**, n. (dial.). అడవి పావురము, బెల్లగువ్వ; ~*keys*, పనుగు పల్లేరువంటి పూల మొక్క.

|| **culverin**, n. (hist.) ఒకవిధమైన పెద్ద ఫిరంగి, చేతుపాకి.

culvert, n. తూము, భూగర్భస్థమగు కాలువ, విద్యుత్ తీగలకొరకు నేల అడుగున తీర్చిన కాలువ.

cum, prep. తో, కూడ; ~ *grano* (*salis*), జాగరూకతతో, సావధానతతో (lit. with a grain of salt, కొంత మినహాయింపుతో); ~ *dividend*, (abbr. ~*div.*), లాభాంశముతోకూడ, లాభాంశ సహితముగ; కలిసిపోయిన రెండు గ్రామనామముల సముచ్చయము, as *Stow-~-Quy*. [L]

cumber, v.t. & n. ఆటంకపరచు, అడ్డగించు, భారము వేయు, సంకటపెట్టు; (n.) ఆటంకము, అడ్డంకి; నిరోధము.

cumbersome, a. ఇబ్బందితోకూడిన, నిర్వహింపలేని, వికారమైన. ~LY^2 adv., ~-NESS n.

Cumbrian, a. & n. Cumberland దేశపు (నివాసి); ప్రాచీన బ్రిటిష్ రాజ్యమగు Cumbria సంబంధమైన.

cumbrous, a. = CUMBERSOME. ~LY^2 adv., ~NESS n.

cumin, -mm-, n. జీలకర్ర మొక్క.

|| **cummer, kimmer**, n. (Sc.). అభిమానజనని; క్రైస్తవులలో జ్ఞానస్నానము చేయించువేళ శిశువుమగూర్చి బాధ్యత వహించుటకొప్పుకొను స్త్రీ; స్నేహితురాలు; స్త్రీ.

cummerbund, (Anglo-Ind.). n. పరికరము, నడికట్టు; నడుముపట్టీ, ఒడ్డాణము, కమర్ బంద్.

cumquat, n. లోపల పుల్లని గుజ్జుపైని తియ్యని చర్మముగల నారింజవంటి ఫలము.

cumshaw, n. బహుమతి, ఇనాము, బక్షీష్, ఉత్కోచము.

cumulate^1, a. ప్రోగుచేయబడిన, సంకలితమైన, కూర్చబడిన.

cumullate^2, v.t. & i. ప్రోగుచేయు, సేకరించు; ప్రోగుపడు, గుమిగూడు. ~ATION n.

cumulative, a, ప్రోగుపడెడి, ప్రవర్ధమానమైన, క్రమముగ బలవత్తరమయ్యెడి, as ~ *evidence*, ఒకటికింకొకటి చొప్పున బలపరచు సాక్ష్యము; ~ *voting*, ప్రతి వోటరుకు ఎందరభ్యర్థులుందురో అన్ని వోట్లుండి కావలెనని ఆ వోట్లన్నియు ఒకే అభ్యర్థికి ఇచ్చుటకు వీలుగల వోటింగ్ విధానము; ~ *preference shares*, సంచిత ఆధిక్యపు వాటాలు, మామూలు వాటాలకు లాభము పంచుటకు ముందే తమకు సంబంధించిన బకాయివడ్డీ పొందు హక్కుగల వాటాలు; ~ *frequency*, (Math.) సంచిత పౌనఃపున్యము. ~LY^2 adv., ~NESS n.

cumulus, n. (pl. *-li*). ప్రోగు, రాశి; గుండ్రని అంచులతో ఒకదానిమీద నొకటి సమతలమాధారముగా గుమిగూడియున్న మబ్బుగమి. **cumulo-** comb. form, **cumulOUS** a.

cuneate, a, కీలాకారముగల, గూటమువంటి.

cuneiform, a. & n. 1. కీలాకారపు, ఫణాకారపు, త్రికోణాకారపు. 2. n. కీలలిపి, పర్షియా, అసీరియా దేశములందలి పురాతన శాసనలిపి.

cunette, n. (fortif.). కోటకందకము నడుమ జలదారిగా ఉపయోగించుటకై త్రవ్విన పిల్ల కాలువ.

cunning^1, n. కపటము, జిత్తులమారితనము; (arch.) నైపుణి, సామర్థ్యము.

cunning^2, a. జిత్తులమారయైన, కపటియైన, టక్కరియైన; (arch.) సామర్థ్యముగల, నేర్పుగల, యుక్తిగల, నైపుణిగల. ~LY^2 adv.

cup^1, n. (టీ, కాఫీ మొదలగునవి త్రాగు) గిన్నె, కప్పు, కోపు; *challenge* ~, పందెములో గెలిచినవారికి బహుమతిగానిచ్చు బంగారు లేదా వెండి కప్పు; (గిన్నె ఆకారముగానుండు) పుష్పభాగము లేదా శరీర భాగము కీలు; గిన్నెడు; (~ *of tea, half a* ~ *of coffee*); one's ~ *of tea* (colloq.) (ఒకనికి) అభిమతమగు, అనుగుణమగు అంశము; క్రైస్తవమతపు విందులో నుపయోగించు పాత్ర, ఆ సమయమున పుచ్చుకొను సారాయి; విధి, అనుభవము; *a bitter* ~, నిండైన విషాదము; *his* ~ *was full*, అతనికి నిండా దుఃఖము కలిగినది; *the* ~*s that cheer but not inebriate*, తేనీరు; *in* one's ~*s*, మైకము కలుగునట్లు త్రాగుచున్న; వివిధ రుచికరములైన ఆసవములు, as *claret-*~, కెంపువర్ణపు సారాయి; ~ & *ball*, ఒక కర్ర కొనను ఒక గిన్నెనుంచి అందులో బంతి పడునట్లు విసరునట్టి ఒక ఆట, ~*-bearer*, ప్రభువులిండ్లలో మద్యము వడ్డించువాడు; ~*-moss*, అవిభక్త కాండమునుండి గిన్నెలవంటి ప్రవర్ధములు బయలుదేరు కుక్కగొడుగు, పుటశిలీంధ్రము; ~*-shake*, కలపలో రెండు పొరల మధ్యనున్న బీట. ~-FUL n., (pl. *-ls*.).

cup^2, v.t. cupping glass (గిన్నె) కరిపించి దేహమునుండి రక్తము తీయు.

cupboard, n. వంటపాత్రలు, సామగ్రి మొదలైనవి ఉంచెడు అల్మారా; SKELETON *in the* ~, పరులకు తెలియకుండ కప్పిపుచ్చిన అవమానకరమైన (స్వ)విషయము; ~ *love*, స్వార్థదృష్టితో నటించెడి ప్రేమ.

cupel, n., & v.t. బంగారము మొదలగు లోహములను సీసము మొదలగు వానినుండి వేరుచేయుటకు కరగించి పరీక్షించు ఒకరకపు చిన్న పాత్ర, మూస; (v.t.) అట్టి పాత్రలో బంగారము మొదలగువానిని పరిశీలించు. ~l-ATION n.

Cupid, n. రోమనుల కామాధిదేవుడు, మన్మథుడు; అందమైన యువకుడు; ~*'s bow*, పై పెదవి (పైయంచు క్యూపిడ్ వింటివలెనున్నది కావున).

cupidity, n. దురాశ, ధనలోభము.

cupola, n. (మసీదు మొదలగువానిపైనుండు) గుమ్మటము, విమానము, గుంబద్; (also ~*-furnace*) లోహములను కరగించు కొలిమి; యుద్ధ నావలో ఎక్కుపెట్టిన ఫిరంగులను సంరక్షించు తిరుగుడు గుమ్మటము; (Anat., & Zool.) గుమ్మటము వంటి అవయవము లేదా ప్రవర్ధము.

cupreous, a. రాగి వంటి, రాగితో కూడిన.

cupric, a. తామ్రముగల, ద్విసంయోజక తామ్రమయ. **cuprIFEROUS, cuprOUS**, aa., **cupro-**, comb. form.

cupule, n. (bot., zool.). గిన్నె ఆకారము గల అవయవము, పాత్ర మొదలగునవి.

cur, n. పనికిమాలిన, తక్కువజాతి కుక్క, ఊరకుక్క; దుష్టుడు, నీచుడు, పిరికిపంద.

curaçao, -çoa, n. చేదు నారింజ తొక్కలు వేసి కాచిన సారా.

curacy, n. curate అను మతోద్యోగి పదవి;

వంశపారంపర్యముగ పదవిలోనుండు curate లు అనుభవించు మాన్యము.

curare, -i, n. రెడిండియనులు శత్రువుల ప్రేంక నాడులను నిష్క్రియమొనర్చుటకు బాణములకు పూయు ఒక విషపదార్థము, దక్షిణ అమెరికాలోని కొన్ని జాతుల చెట్లనుండి వచ్చు చేదు బంక; ఆ చెట్టు. **curarINE**⁵ n., **curarIZE**(5) v.t.

curassow, n. పుధ్య, దక్షిణ అమెరికాలలోని సీమకోడి వంటి పక్షి.

curate, n. సహాయ ఫాదిరి; ~*-in-charge*, ఫాదిరి పదవిభ్రష్టుడైనపుడుగాని, అశక్తుడుగా నున్నపుడు గాని ఆ స్థానమున తాత్కాలికముగా నియోగింపబడినవాడు.

curative, a. & n. (వ్యాధిని) కుదిర్చెడి, నివారించెడి (పదార్థము); వ్యాధి శమనకము.

curator, n. అధికారి, నిర్వాహకుడు; వస్తుప్రదర్శనశాలను నడపు అధికారి; ||విశ్వవిద్యాలయపు ట్రస్టులను పాలించు సంఘములో సభ్యుడు; ||(Sc. law.) బాలుని, మనోవైకల్యము గలిగినవాని సంరక్షకుడు. **curatorIAL** a., ~**SHIP** n.

curb, n., & v.t. **1.** కళ్ళెము, అడ్డు; (fig.) నిగ్రహము. నిరోధము; గుర్రము కాలివాపు కదుము. ~**Y**² n.; నూతిపై రక్షణగావేయు చట్టము; వలయాకారపు చట్రమునకు అమర్చిన లోహపు లేదా కొయ్య ఫలకము; = KERB; ~ *roof*, ప్రతి ప్రక్కను రెండు వాలు భాగములు గలిగి క్రిందిది మరింత వాలుగానుండు కప్పు. **2.** v.t. Put ~ on (horse). కళ్ళెము తగిలించు, (fig.) నిగ్రహించు, నిరోధించు, అంకె పెట్టు.

curcuma, n. కూరపసుపు, పసుపు మొక్క.

curd, n. పెరుగు, దధి (often pl.; ~*s & whey*, పెరుగుతో తయారుచేయు ఒక తీపి వంటకము); ఉడికించిన సాల్మన్ చేప పొలుసుల మధ్యనుండు కొవ్వుపదార్థము; ~ *soap*, కొవ్వు మరియు సోడాఉప్పుల మిశ్రణమున ఏర్పడు తెలుపు. ~**Y**² a.

curdle, v.t. & i. తోడుపెట్టు, పేరబెట్టు; (fig.) ~ *the blood*, (భయముచే) రక్తము గడ్డకట్టునట్లుచేయు; v.i. గడ్డకట్టు, పేరుకొను.

cure¹, n. చికిత్స, (*grape, milk*, ~ etc., ద్రాక్ష, పాలు మొదలగువానితో చేయు విశిష్ట అనుపానవైద్యము), ఇట్టి వైద్యముచే నయమగుట; ~ *of souls*, ఆత్మవిమోచనము, పాప నిష్కృతి; గంధకముచే రబ్బరును సంస్కరించుట. ~**LESS** a.

cure², v.t. & i. స్వస్థత చేకూర్చు, నయము చేయు (also fig); చెడుగును నివారించు, గుణము కలిగించు; పండ్లు మొదలగువానిని ఊరబెట్టి నిలువచేయు, భావనచేయు (also intr.); రబ్బరును గంధకముతో సంస్కరించు, రబ్బరు సంస్కారమును పొందు. **curaBILITY** n., **curABLE** a.

cure³, n. (sl.). వింతమనుష్యుడు, చిత్రమైన వ్యక్తి.

cure, n. ఫ్రాన్సు దేశములో గ్రామీణ ఫాదిరి.

curette, n., & v.t. & i. శస్త్రవైద్యుడు గీరుట కుపయోగించు సాధనము. v.t. ఆ పరికరముతో గీరు.

curfew, n. (మధ్యయుగములో) సాయంత్రము నిర్ణీత సమయమునకు నిప్పు ఆర్పివేయవలెనను నిబంధన; ఆ నిర్ణీతసమయము; (also ~*-bell*) ఆ నిర్ణీతసమయమును తెల్పెడి ఘంటారావము; సాయంకాలములందు నిర్ణీతవేళ ఇప్పటికిని కొన్ని పట్టణములందు వాడుకలోనున్న గంట మ్రోత; సైనిక శాసనము మొదలగువానిలో పౌరులు ఒక నిర్దిష్ట కాలవ్యవధిలో వెలుపలికి రాకూడదను ఆజ్ఞ; ఆ నిర్దిష్ట కాలవ్యవధి; ఆ కాలవ్యవధి ఆరంభమును సూచించు సంకేతము.

curia, n. ప్రాచీన రోమనుల తెగలు మూడింటిలోనుగల పదేసి విభాగములలో నొకటి; ఆ విభాగము వారి పూజాస్థలము; రోమన్ సెనేటు భవనము; ప్రాచీన ఇటాలియన్ నగరపాలక సభలు; ఫ్యూడల్ వ్యవస్థలోని న్యాయస్థానము; పోపు ఆస్థానము.

curial, a. curia కు సంబంధించిన; పోపు ఆస్థాన సంబంధమైన. ~**ISM** n.

curio, n. (pl. *-os*). అపురూపమైన కళా వస్తువు, విచిత్రమనోహర వస్తువు.

curiosity, n. తెలిసికొనవలయునను కోరిక; జిజ్ఞాస, ఉత్కంఠ, ఉబలాటము; *a* ~, అద్భుత వస్తువు, అపూర్వవస్తువు.

curious, a. తెలిసికొనగోరెడి; జిజ్ఞాసువైన; సూక్ష్మాంశములపట్ల శ్రద్ధగల, as ~ *inquiry*, వింతపరిశీలనము; విచిత్రమైన, వింతయైన, ఆశ్చర్యకరమైన; అసభ్య శృంగారభరితమైన, బూతులతోకూడిన. ~**LY**² adv., ~**NESS** n.

curium, n.. (chem.). రేడియోధార్మికశక్తిగల ఒక మూలపదార్థము.

curl¹, n. ఉంగరాలజుట్టు, అలకలు; ~*-paper*, వెండ్రుకలు ఉంగరములు తిరుగుటకై వాడు ఒక విధమైన కాగితము; మెలితిరిగిన వస్తువు; మెలితిరుగుట, ~ *of the lip*, పెదవి విరచుట; మెలితిరిగిన స్థితి; *keep toe hair in* ~; (బంగాళాదుంప మొదలగు పంటలకు వచ్చు) కొనలు, ఆకులు చుమ్మచుట్టుకొను తెగులు.

curl², v.t. & i. మెలిత్రిప్పు, చుట్టచుట్టు; మెలితిరుగు, చుట్టుకొను, ముడుచుకొను; ~ *up*, చుట్టగాచుట్టు, (int., sl.) కూలిపోవు; (పొగ మొదలగునవి) సుళ్ళుసుళ్ళుగా లేచు; CURLING అను ఆట ఆడు; ~*ing-irons, -tongs*, వెండ్రుకలు వంకీలు తిప్పుటకై వెచ్చచేసి వాడు సాధనములు; ~*ing-pins*, వెచ్చచేయకయే వాడు పై సాధనములవంటివి.

curlew, n. పొడుగు ముక్కుగల క్రౌంచజాతి పక్షి; ఉల్లింకాయ పక్షి, నల్ల కంకణము, వడ్ల కంకణము.

curling, n. కృదర్థములలో; esp.; స్కాట్లాండ్ దేశీయులు మంచుగడ్డ తలముపై పెద్ద గుండ్రాళ్ళతో ఆడు ఆట; ~*-irons, -tongs, -pins*, see CURL².

curly, a. ఉంగరములుగా మెలితిరిగియున్న; ~*-pate*, ఉంగరముల జుట్టుగల వ్యక్తి. **curliNESS** n.

curmudgeon, n. పరమలోభి, పిసినారి. ~**LY**¹ a.

currach, n. (ఐర్లాండు నదులలోను, సరస్సులలోను వాడు) వెదురుపడవ (cf. CORACLE).

currant, n. ఎండబెట్టిన బీజరహిత ద్రాక్ష (ఇది Levant లో పండును); *red, white, black*, ~, Ribes జాతికి చెందిన తీరుతీరు పండ్లు; *flowering* ~, అలంకారార్థము పెంచు రకము.

currency, n. ఒక వస్తువు చలామణిలో ఉండు కాలము; (డబ్బు విషయములో) చలామణి, చెల్లుబడి; ఒక దేశమున వాడుకలో నున్న ద్రవ్యము (||~*note*, మార్పిడి లేని £ 1 or 10*s* కరెన్సీ నోటు —ఇది 1914-18 యుద్ధ సమయమున వెలువడినది. అటుతరువాత 1928 లో Bank of England ద్వారా ప్రత్యామ్నాయము చేయబడినది); మాటలు, భావములు మొదలగువాని ప్రచలితత్వము.

current¹, a. చలామణిలో నున్న (ధనము, మాటలు, భావములు, కింవదంతులు మొదలగునవి); *pass, go, run*, ~, చెల్లు

అందరిచే అంగీకరింపబడు; ప్రస్తుతము, నడచు చున్న, వర్తమానకాలిక (~ *week*, ~ *month*);ఇప్పటి, ,as ~ *issue* (of journal) ఈనెలలేదా ఈ వారపు సంచిక, సామయిక, సంచిక; ~ *handwriting*, శీఘ్రలేఖనము, కలిపివ్రాత, గొలుసుకట్టు వ్రాత. ~LY² adv.

current², n. ప్రవాహము, ఏరు; (నీళ్ళు, గాలి మొదలగువాని) ప్రసరణము; (సంఘటనలు, అభిప్రాయముల) తీరు, ధోరణి; విద్యుచ్ఛక్తి ప్రసారము.

curricle, n. (రెండు గుర్రాల) చిన్న సార్టు బండి.

curricul|um, n. (pl. ~*a*). (విద్యార్థుల అధ్యయనమునకై) నిర్ణీత పాఠ్యక్రమము. ~AR¹ a.

currier, n. తోళ్ళు పదునుచేయువాడు; తోళ్ళకు రంగువేయువాడు.

currish, a. కుక్క-వంటి; దుష్టమైన, నీచమైన, తుంటరి. ~LY² adv., ~NESS n.

curry¹, n., & v.t. **1.** మసాలా కూర; ~-*-paste*, *-powder*, కూరలో వేయుటకై చేసిన మసాలా ద్రవ్యముల ముద్ద లేదా పొడి, వ్యంజనము. **2.** v.t. మసాలా వేసి ఘుమఘుమగా చేయు.

curry², v.t. (గుఱ్ఱము మొదలగువాని) రుద్దు, తోము, మాలిష్ చేయు; తోలును పదును చేయు; (fig.) బాగుగా మర్దించు, సాంము తేల్చు, దులుపు; ~ *favour*, వెంటబడి చాకిరి చేసి అనుగ్రహము సంపాదించు.

curse¹, n. శాపము, శాపనార్థములు, తిట్టు; ~*s come home to roost*, శాపనార్థములు శపించువానికే ఎదురు తిరుగును, శాపము ఎదురుతిరుగును, *under a* ~, శాపగ్రస్తుడైన; వెలి, బహిష్కరణము; శాపనార్థము, తిట్టు; శాపదష్టమైన వస్తువు, శప్త వస్తువు; శాపఫలము; మహావిపత్తు; (Cards) ~ *of Scotland*, డైమను తొమ్మిది, మదేలా.

curse², v.t. & i. తిట్టు, శపించు; బహిష్కరించు; దేవనింద చేయు; విపన్నుడగు; (v.i.) శాపనార్థములు పెట్టు.

cursed, -st, a. & adv. కృదర్థములలో; నింద్యమైన, జుగుప్సాకరమైన (arch.; usu. *curst*) కలహించు స్వభావము గల, జగడగొండి; (adv.) నింద్యముగా, దారుణముగా. **cursedLY²** adv., **cursedNESS** n.

cursive, a. & n. కలిపి (వ్రాత), గొలుసుకట్టు (వ్రాత). oppo. to UNCIAL.

cursor, n. పొడుగాటి స్కేలుపైని ముందు వెనుకల జరుగుటకు వీలుగానుండు పారదర్శకమైన చిన్న స్కేలు. (ఇది గణిత పరికరము లలో ఒక భాగము).

cursorial, a. పరుగెత్తుటకు వీలైన అవయవములు గల (పక్షులు మొదలైనవి).

cursor|y, a. శీఘ్రమైన. తొందరలో చేసిన, పైపై చూచిన (~*y inspection*, స్థూల పరీక్ష, క్షిప్రపరీక్ష). ~ILY² adv., ~INESS n.

cursus, n. (గుర్రముల) పందెపు స్థలము; క్రైస్తవుల దైనిక ప్రార్థనాక్రమము; పాఠ్యక్రమము.

curt, a. పెడసరపు, పుల్లవిరుపు, ఒక్క ముక్కలో, త్రుంచివేసెడి; సంగ్రహపు; (literary) సంక్షిప్తమైన. ~LY² adv., ~NESS n.

curtail, v.t. తగ్గించు, త్రుంచివేయు (lit. & fig.); లేకుండ చేయు, చెందకుండ చేయు. ~MENT n.

curtail-step, n. మెట్లవరుసలోని వలయాకారముగానుండు మొదటి మెట్టు.

curtain, n., & v.t. **1.** తెర, తెర పటము; *draw the* ~, తెర తీయు, తెర వేయు; రంగస్థల యవనిక; (~ *falls, drops, is dropped*, దృశ్యము చివర తెర పడుట; *rises, is raised*, మొదట తెర లేచుట; also fig.; ~!, నాటకరచనమందు ప్రతి అంకాంతమున 'తెర' అని సూచించుట, = *tableau*); *fire-proof* ~, నాటకశాలలో ఇనుప తెర, ఇది (ఫైర్ ప్రూఫ్) అదాహ్యముగానుండును; (దుర్గములో) రెండు బురుజుల మధ్య గోడ, పైకప్పున కంటని అడ్డుగోడ; విభాజకము, ఆచ్ఛాదనము; ~-*fire*, = BARRAGE; (Mil.) ~ *lecture*, ఏకాంతమున భార్య భర్తను మందలించుట; ~-*raiset*, నాటకారంభ దృశ్యము. **2.** v.t. తెర వేయు, మూయు.

curtana, n. ఇంగ్లాండు రాజపట్టాభిషేక సమయమున దయాచిహ్నముగ ఆ రాజు ఎదుట ధరించియుండు మొనలేని ఖడ్గము.

curtilage, n. (law, dial.). గృహావరణము, దొడ్డి, ఇంటి పెరడు.

curtsy, -sey, n. & v.i. **1.** ఆంగ్లేయ స్త్రీలు మోకరించి వంగి చేయు అభివందనము; *make, drop, a* ~, వందనము చేయు. **2.** v.i. మోకరించి వంగి వందనము చేయు.

curule, a. పౌరపాలనాధికారి సంబంధమైన (Rom. Ant.) ~ *chair*, దంతపు చెక్కడము గల పీఠము; ~ *magistrate*, ఈ పీఠ మధిష్ఠించు మెజిస్ట్రేటు.

curvature, n. వంకర, వంపు; వక్రాకృతి; (Geom.) వక్రతువర్తనము.

curve¹, v.t. & i. వంచు, వంగు.

curve², n. ఎచ్చటను ఋజువుగా నుండని వక్రరేఖ; వంపు; వంకరగానున్న వస్తువు, వక్రాకృతి; (Statistics etc.) రాశి లేదా శక్తి యొక్క నిరంతర పరిణామమును సూచించు రేఖాపటము, గ్రాఫ్.

curvet, n., & v.i. (గుర్రపు) ధనురాకారపు గంతు; ఎత్తిన ముందరికాళ్ళు నేలనానక పూర్వమే వెనుకటి కాళ్ళనెత్తి దుముకుట; ఆ విధమైన దాటు, (v.i.) (గుర్రము)ఆవిధముగా దుముకు, make ~.

curvi-, comb. form. వక్ర,as-*caudate*, వంకర తోకగల; *-costate*, వంకర ప్రక్కటెముకలు గల; *-dentate*, వంకర పండ్లుగల; *-rostral*, వంకర ముక్కుగల; *-foliate*, వెనుకకు మణగిన ఆకులుగల; *-form*, వంపుతిరిగిన ఆకృతి గల; *-nervate*, (of leaves) మధ్య విడిపోయి, చివర కలిసికొనెడి ఈనెలుగల (ఆకు).

curvilinear, a. వక్రరేఖావృతమగు, వక్రరేఖలుగల. ~LY² adv.

cuscus, n. ఉశీరము; సువాసనగల (అవురుగడ్డి) వేరు; వట్టి వేరు.

cusec, n. సెకనుకు ఒక ఘ. అ. నీరుపోవు ప్రవాహవేగము; (abbr. of '*cu*bic foot per *sec*ond'].

cushat, n. (Sc., dial.) అడవి పావురము.

cushion¹, n. సోఫా, మెత్త. **1.** కూర్చుండుటకు లేదా అనుకొనుటకు వీలుగా గుడ్డ లేదా పట్టునంచిలో దట్టించిన మృదుపదార్థముగల మెత్త;PIN-~. **2.** స్త్రీలు కేశాలంకరణమున వాడు గుండ్రని మెత్తలు; స్త్రీలు గౌను లోపలి భాగమున వేయు మెత్త. **3.** billiard బల్లచుట్టును వేయు సాగు స్వభావముగల అంచు, ఆవిరియంత్రములోని ముసలకము (piston) నకు ఆధారముగా నిలిపియుంచెడి ఆవిరి; పంది మొ. వాని కండగల పిఱుదుభాగము; గుర్రపు గిట్టల నడుమనుండు మెత్తని కొమ్ముపదార్థము; cushion ఆకారముగల మిఠాయి; ~-*tire*, రబ్బరుదారములతో నింపిన ట్యూబుగల టైరు. ~Y² a.

cushion², v.t. (కుర్చీలు మున్నగువానికి) మెత్తలు అమర్చు; మెత్తలు అమర్చుటచే భద్రపరచు; (fig.) (ఫిర్యాదులు మొ. నవి) గుట్టుగా అణచివేయు; (Billiards లో) cushion కు ఎదురుగా బంతిని వదలివేయు.

cushy, a. (sl). సరళమైన; ఆనందదాయకమైన, సుఖకరమైన.

cusp, n. మొన, శిఖరము; (Geom.) రెండు వక్రరేఖల కొనలుకలియు బిందువు; పార్శ్వికబిందువు; మొన; అర్ధచంద్రవంకమొన; (Archit.) గోథిక్ వాస్తుకళలో ముందుకు చొచ్చుకొని వచ్చునట్లున్న చిన్న వృత్తఖండముల కేంద్రము. (Bot.) (పత్రముల) ఆకుల కొనలు. ~ED² a.

cuspid|al, a. 'cusp' నకు సంబంధించిన. ~-ate, ~ated aa.

***cuspidor**, n. ఉమ్మివేయు గిన్నె; తమ్మపడిగ.

***cuss**, n. తిట్టు; నింద, నిందావాచకము.

cussedness, n. తలతిక్క; esp. *pure* ~.

custard, n. పాలు గ్రుడ్లు కలిపి నానురొట్టెవలె తయారుచేసిగాని, ద్రవముగాగాని వడ్డించు పదార్థము; ~-*apple*, సీతాఫలము.

custodial, a. సంరక్షణకు సంబంధించిన, అధీనమునకు సంబంధించిన.

custodian, n. సంరక్షకుడు; పదిలముచేయువాడు. custodiER¹ n.

custody, n. సంరక్షణ; (*parent has ~ of child, child is in the ~ of father*, చెర); *take into* ~, బంధించు, ఖైదుచేయు

custom, n. అలవాటు, ఆచారము; (Law) చట్టసమ్మతమైన ఆచారము; (pl.) (దిగుమతుల మీద విధించు) సుంకము; ~-*house*, (ఓడరేవులో) సుంకము వసూలుచేయు కార్యాలయము; *the C~s*, civil service లో సుంకము విధించు శాఖ; *~ *clothes*, కొలతప్రకారము తయారుచేసిన దుస్తులు; ~-*built*, -*made*, etc.

customar|y, a. & n. మామూలైన, వాడుకైన; (Law) ఆచారానుగుణమైన; (n. also -*tumary*), దేశమందలి ఆచారములను క్రోడీకరించిన గ్రంథము. ~ILY² adv., ~-INESS n.

customer, n. వాడుకగా కొనువాడు, ఖాతాదారు; వాడుకగా తాంకు ప్రయోజనములను పొందువాడు.

custos, n. పాలకుడు, సంరక్షకుడు; ~ *rotulorum*, దేశములో శాంతిసంరక్షకుడు. [L]

cut¹, n. కోయుట (కత్తి, కొరడా మొదలగువాని) దెబ్బ, వ్రేటు, (నాటకము మున్నగువానిలో కొన్ని భాగముల) తగ్గింపు; కత్తిరింపు; ~ & *thrust*, ముష్టాముష్టిపోరాటము; మనస్సును గాయపరచు చేత లేదా మాట; (cricket, lawn tennis, croquet మొ.గు ఆటలలో) ఒకరకమైన తట్టు, వ్రేటు; పరిచయము లేనట్లు నటన; (esp. *give* one *the* ~ *direct*); *short* ~, దూరము తగ్గించు అడ్డదారి; (దుస్తులు, కేశాలంకరణము మున్నగువానిలోని) తీరు, రీతి; *a* ~ *above*, అంతస్తు; కోతగాయము; నాటక రంగస్థలపు నేలపై తెర పైకి క్రిందికి కదలుటకు వీలైన సందు; (మాంసము మొదలగువాని) ముక్క; (ధరలు, కూలి మొదలగువానిలో) తగ్గింపు; *draw* ~*s*, పొడుగు, పొట్టి కర్రలతో లాటరీ తీయు; ~-*off*, మూసివేత, రైఫిలులోని తూటాలు ప్రయోగింపబడు భాగములోనికి రాకుండ నిలిపిఉంచు ఒక సాధనవిశేషము; ~-*out*, silencer ద్వారా కాకుండా మోటారు బండిలో పొగ (gas) ను వేగముగా వదలిపెట్టు విధానము-సాధనము.

cut², v.t. & i.1. పదునైన సాధనముతోనరకు, కోయు, as *the knife* ~ *his finger, he* ~ *his finger with a knife*, (fig.) *argument* ~*s both ways*, రెండు పక్షముల వైపును వాదించు; (fig.) *a* ~*ting wind*, ఎముకలు కొఱుకు చలిగాలి; ~*ting retort*, మర్మము భేదించు జవాబు; *it* ~ *him to the heart*; అతనికి గుండెకోత అయ్యెను; ~tingLY² adv., (కత్తితోమధ్యకు) నరుకు; రెండుగా చేయు; ముక్కలుముక్కలుగా ఖండించు; (~ *the knot*, fig. సరిఅయిన పద్ధతిలో కాకపోయినను సమర్థతతో పరిష్కరించు, cf. GORDIAN); (fig.) ~ *a connexion*, సంబంధము వదలుకొను; కోయుట ద్వారా వేరుచేయు; (మాంసము) కోయు; (ఒకదాని నొకటి) ఖండించు, intersect, (*two lines* ~ *each other*); (intr.) (గుండా లేదా మీదుగా) పోవు, (sl.) పరుగెత్తు; (~ & *run*, పారిపోవు); కత్తిరించుట ద్వారా (తలవెండ్రుకలు మొదలగునవి) తగ్గించు; (ధరలు, జీతములు మున్నగువానిని) తగ్గించు; ~ *it fine*, కనీసపు మొత్తము మాత్రమే ఇచ్చు; ~ *a loss*, లబ్ధి కలుగదనుకొన్న ప్రయత్నమును సకాలములో మానివేయు; ~ *the record*, పందెములు మొదలగువానిలో వెనుకటి records ను మించిపోవు; (coat, gem మొదలగువానిని) అందమగురూపములో మలచు; చేయు; నిర్వర్తించు; ~ *a joke*, ఛలోక్తి విసరు; (పేకముక్కలు) కోయు; (cricket మున్నగు ఆటలలో) బంతిని ఒక విధముగా కొట్టు; పరిచితుడైన వ్యక్తిని గుర్తింపనట్లు నటించు (esp. ~ *him dead*); హాజరు కాకుండమాను;పరిహరించు; as ~ *a lecture*, ~ *the whole concern*; ~ *a tooth*, పల్లు చిగురులోనుండి పైకి వచ్చు; (~ one's *eye* or *wisdom teeth*, fig. అంతర్దృష్టిని, వివేకమును సాధించు); ~ *short*, తగ్గించు; ఆపు, సంభాషణ మొదలగువానిలో అడ్డువచ్చు; ~ one's *stick*, వెడలు,పోవు; 2. ~ *back* (Cinemat.) తెరపై చూపిన దృశ్యములనే మరల చూపు; (also as n., ~-*back*) ~ *down*, నరకుటచే క్రింద పడద్రోయు; వ్యయము మొదలగువానిని తగ్గించివేయు; ~ *in*, (intr.) మధ్యలో ప్రవేశించు; పేకాటలో నష్టముతేచిపోయిన ఆటగాని స్థానములో చేర ఆడు; తన్ను దాటి ముందుకు పోయిన బండికి అడ్డుగా మరల తన బండిని ముందుకు తెచ్చి నిలుపుట; ~ *no ice*, (sl.) ప్రయోజనము సాధింపలేకుండు; ~ *off*, కోసివేయు; సరఫరాలను అడ్డగించు, ~ *off with a shilling*, పేరుకు ఒక షిల్లింగుమాత్ర మిచ్చి వారసత్వపు హక్కు లేకుండ చేయు; ~ *out*, కోసి తీసివేయు; చేయుట మానుకొను; (fig.) శత్రువును అణచు; ఆకారమిచ్చు; *పశువును మందనుండి వేరుచేయు; (Nav.) తీరమునకు శత్రువు నావకు నడుమ తన నావను పోనిచ్చి దానిని పట్టుకొను, ~ *up*, ముక్కలు ముక్కలు చేయు, ఛిన్నాభిన్నము చేయు, సర్వనాశము చేయు; (fig.) తీవ్రముగ విమర్శించు; ఎక్కువగానొప్పించు; ~ *up* (*well*), ఎక్కువగా సంపదను (ఆస్తిని) వదలిపోవు, ~ *up rough*, కోపమును (అసమ్మతిని) ప్రదర్శించు; ~-&-*come-again*, అతిశయము, సమృద్ధి; ~ & *dried* or *dry*, మొగమాటము లేకుండ ప్రకటించు (అభిప్రాయములు మొదలగునవి); ~ *purse*, దొంగ; ~ *throat*, గొంతు కోయువాడు; (adj., తీవ్రమైన పోటీ మొదలగువానిలో).

cutaneous, a. చర్మసంబంధమైన.

cut-away, a. & n. నడుము క్రిందిభాగమున్న పైకి మడిగెడి (కోటు).

cutcha, a. (Anglo-Ind.). సాసిరకపు; తాత్కాలికపు (opp. PUCKA); ఆవములో కాల్చని పచ్చి (ఇటుక).

cutcherry, cutchery, n. (Anglo-Ind.). కచ్చేరి, కార్యాలయము; న్యాయస్థానము.

cute, a. (colloq.). తెలివైన, చురుకైన; నిపుణమైన; *ఆకర్షకమైన. ~LY² adv., ~NESS n.

cuticle, n. చర్మపు పైపొర; అవభాసిని; పాము కుబుసము; (Bot.) మొక్కలపై పట్టు; పై పొర. cuticulAR¹ a.

cutis, n. (anat.). లోపలి చర్మము; నిజమైన చర్మము.

cutlass, n. (నావికులవాడు) ఒకరకపు పొట్టి వెడల్పాటి వంకరకత్తి.

cutler, n. కత్తి కటారుల వ్యాపారి, అవి చేయువాడు.

cutlery, n. కత్తుల కటారుల వ్యాపారము; ఆ వ్యాపారి అమ్మెడు కత్తులు కటారులు మున్నగునవి.

cutlet, n. రొట్టెతోకలిపి వేయించిన గొర్రె మెడమాంసపు తునుక; లేదా దూడమాంసపు ముక్క; చేపలతోచేయు అట్టి వంటకము.

cutter, n. కోయువాడు; కోయు పరికరము; కోసి నునుపుచేయదగు ఒక మేలిరకపు ఇటుక; యుద్ధనౌకకు చెందిన చిన్నపడవ, ఒక తెర చాప కంబముగల చిన్నఓడ.

cutting, n. (కృదర్థములలో); ‖ esp. రైలు మార్గము వేయుటకై మిట్టనేలను త్రవ్వుట; ‖ *press* ~, వార్తాపత్రికలనుండి కత్తిరించి తీసిన భాగము.

cuttle, n. (Usu. ~-*fish*) వెంటాడినపుడు నల్లని ద్రవము స్రవించెడి ఒక జాతినత్త, mollusc; ~-*bone*, మెరుగుపెట్టుటకు ఉపయోగపడు దాని చిప్ప.

‖ **cutty**, a. & n. (Sc. & north.). పొట్టిగా కత్తిరింపబడిన; మరుగుజ్జు; n. పొట్టి గొట్టము; ~-*stool*, స్కాట్లాండు చర్చిలో service సమయంలో బహిరంగ నింద స్వీకరించుటకు గాను పతితులు కూర్చుండు ఆసనము.

cutwater, n. జలచ్ఛేదకము; నావ ముందుభాగమున కోసుగనుండు అంచు; ఆ యాకృతికల వంతెన స్తంభము.

cutworm, n. చిన్నచిన్న మొక్కలను నేల మట్టముగ కొరికెడి గొంగళిపురుగు.

cwm, n. Var. of COOMB.

-cy, suf. ఒక ప్రత్యయము, as *advocacy*, *infancy*, మొ. పదములలో కనిపించునట్టిది.

cyanic, a. నీలపు; (Chem.) cyanogen తో కూడిన; తత్సంబంధమైన.

cyan|(o)-, comb. form. ముదురునీలపు ఖనిజము, ~*ometer*, ఆకాశ నైల్యమును కొలుచు పరికరము; cyanogen తో కూడిన.

cyanogen, n. (chem.). ఒక nitrogen పరమాణువు, ఒక carbon పరమాణువు - ఈ రెండు మూలపదార్థముల యౌగికము; cyanIDE n. (*cyanide process*, potassium cyanide ద్రావణము సహాయముతో బంగారు మొదలగువాని ఖనిజమునుండి లోహమును వేరుచేయు ప్రక్రియ).

cyanosis, n. దుష్టరక్తప్రసారమువలన దేహము నీలిరంగుగా మారుట.

cybernetics, n. జంతువులను, గణన యంత్రాదులను నియంత్రించుటకు వానితో భావబోధనము జరుపుటకు అవసరమైన అంశమును పరిశీలించు శాస్త్రము.

cycad, n. (bot.). ఒక తాళవృక్షజాతి.

cyclamen, n. త్వరలో పుష్పించు ఒకజాతి పూల చెట్లు.

cycle, n., & v.i. 1. తిరిగితిరిగివచ్చు కాలవ్యవధి; ఆవృత్తి; *Metonic* ~, or *Lunar* ~, 19 సంవత్సరముల కొకమారు పూర్తియగునట్టిది; 19 సౌరమాన సంవత్సరముల కాలములో 235 చాంద్రమాన మాసములు వచ్చుట అనగా 7 అధికమాసములు చేరుట; Eastar పండుగ జరుపవలసిన తేదిని కనుగొనుటకై దీనిని పరిగణింతురు; ఘటనాచక్రము; ఒక సన్నివేశము కేంద్రముగాగల కవితాసంకలనము (*song* ~); bicycle, tricycle వంటి బండి లేదా యంత్రము; ~-*car*, 3 లేదా 4 చక్రములు కలిగి గొలుసువలన తిరుగుచు ఒకటిగాని రెండుగాని సిలిండర్లు కలిగిన ఇంజను వలన నడచు ఒకవిధమైన తేలిక మోటారుబండి. 2. v.i. తిరుగు; గుండ్రముగాతిరుగు; సైకిలుపై పోవు; ride ~.

cyclic, -ical, aa. తిరిగితిరిగి వచ్చెడి; చక్రీయమైన; పునరావృత్తమగు; కాలచక్ర సంబంధమగు, (-*ic*), కావ్యసముదాయ సంబంధమైన, as ~ *poet*; (Gk Ant., -*ic*) ~ *chorus*, వేదిక చుట్టును చక్రాకారముగ నాట్యమాడుచు చేసెడి బృందగానము; (Bot.) చక్రాకారపు (పుష్పు); (Org. Chem., -*ic*) చక్రాకారముగ ఏర్పడిన పరమాణువులుగల.

cyclist, n. సైకిలుత్రొక్కెడి వ్యక్తి.

cyclo-, comb. form. గుండ్రని; (Ex.) ~*graph*, గుండ్రని చాపములను గీసెడి పరికరము; ~*metre*, గుండ్రని చాపములను లేదా cycle పై పోయిన దూరమును కొలిచెడి పరికరము; ~*stomous*, గుండ్రని మూతికలిగిన; ~*rama*, వృత్తాకార దృశ్యము.

cycloid, n. ఒక సరళరేఖపై దొర్లుచుండెడి వృత్తపు వ్యాసార్థముమీది బిందువుగాని; (*prolate* ~), పరిధిమీది బిందువుగాని; (*common* ~), బయటి బిందువుగాని; (*curtate* ~), నిరూపించెడి వక్రరేఖ. **cycloidAL** a.

cyclone, n. తుఫాను, గాలివాన, మహా చక్రవాతము. **cyclonIC** a.

cyclop(a)ed|ia, n. = ENCYCLOPAEDIA. ~IC a.

Cyclopean, -clopian, a. ఒంటికంటి రాక్షసుని వంటి; వానికి సంబంధించిన; మిక్కిలి పెద్దదియైన; ~ *masonry*, పెద్ద గండశిలలతో కట్టిన ప్రాచీనకాలపు కట్టడము.

Cyclop(s), n. (pl. -*ops*, -*opses*, -*opes*.(Gk. Myth.) ఒంటికంటి రాక్షసుడు, ఒంటి కంటి వాడు.

cyclostyle, n., & v.t. స్టెన్సిలు ప్లేటుపై వ్రాసినదానిని ప్రతులుతీయు యంత్రము; v.t. (దీనితో) అనేక ప్రతులుతీయు.

cyclotron, n. (phys.). ఆవిష్టములైన పరమాణువులు, పరమాణు కేంద్రకములు మొ. వానిని electro-magnetic శక్తిచే త్వరితములుగాచేయు యంత్రము.

cyder. See CIDER.

cygnet, n. హంసపిల్ల; యువహంస.

cylinder, n. (Geom.). వర్తుల స్తంభము; లోపల గుల్లగానున్న లేదా గట్టియైన గొట్టము; అస్సీరియా లేదా బాబిలోనియా దేవాలయముల అడుగున లిఖించిన cuneiform లిపిలో శాసనములు వ్రాయబడి కాల్చిన స్తూపాకారపు మట్టి దిమ్మ, ఇదే ఆకారముతోడి అస్సీరియను ఉపయోగించిన శిలాముద్ర; అనేక యంత్రముల లోని గుండ్రని కడ్డీ, ముద్రణలో వాడు లోహపుగొట్టము.

cylindrical, a. స్తూపాకారమైన, స్తంభాకారమైన.

cylindroid, a. & n. వర్తుల స్తంభాకారపు (స్వరూపము).

cyma, n. (pl. -*mas*). స్తంభాగ్రముమీది

cornice పై S ఆకారపు చెక్కడము; ~ *recta*, (concave) ఆకారపు పని;~ *reversa*, (convex) ఆకారపు పని. = CYME.

cymar, n. స్త్రీలలోపలి ఉడుపు.

cymbal, n. చేతితోవాయించెడి తాళము. ~-IST n.

cymbalo, n. (pl *-os*),**-lon**, nn. =DULCIMER.

cymbiform, a. (anat., bot.). నౌకాకారము గల, పడవ ఆకారపు.

cyme, n. (bot.). ప్రధాన వృంతమునకు మొదట ఒక పూవుపూచి, పిమ్మట నడుమ ఉప వృంతములకు పూవులుపూచి ఏర్పడు పుష్ప మంజరి. (cf. RACEME). cym**OSE** a.

Cymric, a. ఇంగ్లండులోని వేల్సు దేశపు (Welsh).

cynic, a. & n.**1.** Cynic తత్త్వవేత్తల సంబంధ మైన. **2.** n. (*C*~) Antisthenis చే స్థాపింపబడిన గ్రీకు దార్శనిక సంప్రదాయపు అనుయాయి; సుఖమును ద్వేషించు దృష్టిగల వ్యక్తి. **3.** తప్పులెన్నువాడు. ~ISM n.

cynical, a. నీచమైన, అల్పబుద్ధిగల, ప్రతి దానికి తప్పుపట్టెడి, మానవుని మంచితనములో నమ్మకములేని; ప్రతిదానిని గేలిచేసెడి. ~-LY[2] adv.

cyno-, comb. form. (~*phobia*), కుక్క అనిన భయము.

cynocephalus, n. కుక్కతల (కపాలము) కల కొరాజీకవ్యక్తి; (Zool.). కుక్కముఖము (కపాలము) కల baboon జాతి కోతి.

cynosure, n. ధ్రువనక్షత్రముతో కూడిన నక్షత్రరాశి; (Little Bear) మార్గదర్శకమగు నక్షత్రము; దృష్టి ఆకట్టుకొను భాగము.

cypher. See CIPHER.

cy pres, adv., & n., & a.(Law) (వీలునామా వ్రాయువ్యక్తి ఇష్టమునకు) వీలైనంత సన్ని హితముగ; (adj.) దాదాపుగా, సమీపమైన, సదృశమైన. n. సామీప్యము, సాదృశ్యము.

cypress, n. దృఢమైన దారువు కలిగి నల్లని యాకులుకల శంక్వాకారమైన ఒక వృక్షము; విషాదసూచకముగ వాడునట్టి ఆ చెట్టుకొమ్మ.

Cyprian, a. & n. సైప్రసుకు చెందిన వ్యక్తి; స్వైరవిహారము చేసెడి వ్యక్తి.

Cypriot, -ote, a. & n. = prec. (first sense).

Cyrenaic, a. & n. Cyrene అను ఉత్తర ఆఫ్రికా ప్రాచీన నగరవాసియగు Aristippus స్థాపించిన సౌఖ్యవాద (hedonism) సంప్ర దాయపు (అనుయాయి).

Cyrillic, a. ~ *alphabet*, Eastern Church కు చెందిన 'స్లావ్' ప్రజలు వాడు Slavonic భాషా కుటుంబ వర్ణమాల. [St. *Cyril*, కనిపెట్టినది].

cyrto-, comb. form. వక్రమైన,as ~*meter*, ఛాతీనికొలుచు పరికరము.

cyst, n. (Biol.) (శరీరములో) ద్రవరస మూరెడితిత్తి; సంచి; (Path.) రోగకారకమగు దుష్టపదార్థముచేరిన తిత్తి; గర్భధారణసంచి (పిండకోశము).

cyst-, cysti-, cysto-, comb. form. సంచి; *cystiform*, తిత్తి ఆకారపు; *cysto*CELE, వరిబీజము; *cysto*SCOPE, మూత్రకోశమును పరీక్షించుటకు దానిలోనికి మందు పంపుటకు ఉపయోగించు గొట్టమువంటి పరికరము; *cysto*TOMY, మూత్రకోశముమీద జరుపు ఆపరేషను.

cystic, a. మూత్రాశయ సంబంధమైన; పిత్తా శయ సంబంధమైన.

cystitis, n. మూత్రకోశపు వాపు.

-cyte, suf. జీవశాస్త్ర పదములలో కణమును నర్థమున చేరు ప్రత్యయము.

cyto-, comb. form as ~*blast*, జీవకణకేంద్ర కము; ~*plasm*, జీవకణములోని కేంద్రకేతర ద్రువము.

cytology, n. (biol.). జీవకణశాస్త్రము. cyto-LOGIST n.

czar etc. See TSAR etc.

Czech, -kh, n. & a. జెకోస్లవేకియాలోని బొహీమియా మండలపు (పౌరుడు-భాష.)

Czechoslovak, a. & n. జెకోస్లవేకియా దేశపు (పౌరుడు).

D

D, ఒక అక్షరము. (pl. *Ds*, D's, Dees); *D block, trap, valve*, D అక్షరాకృతిలోనున్న కట్టడముల నిర్మాణము, ఆకృతిలోనున్న బోను, మూతబిళ్ళ మున్నగునవి.

'd, colloq.*I, we, you,he, she, they*,తరువాత *had, would* అనువానికి సంక్షేపరూపము.

-d, p.p. suf. (*heard* etc.); see -ED[1].

da. See DAD.

dab[1], v,t. అనిశ్చితముగా మెల్లదిగా కొట్టు; అదుము, పై భాగమును రుద్దకుండా మెల్లగా ఒత్తు, శ్లాటింగు పేపరుతో ఒత్తినట్లు పొడుచు. ~bER[1](2) n.

dab[2], n. రంగు మొదలగువాని పూత; తట్టుట, అదుముట.

dab[3], n. ఒకరకపు చదునైన, పలుచని చేప.

dab[4], n. & a. (colloq.). (ఆటలు మున్నగు వానిలో) ఆరితేరిన; *he is a* ~ *hand* (*at*), నిపుణమైన (వ్యక్తి).

dabble, v.t. & i. ఆగిఆగి తడుపు; చల్లు; కొద్దిగా దుమ్ముఅంటుకొను, పూయు;నీళ్ళలో కాళ్ళు, చేతులు, (పక్షుల) ముక్కు ఆడించు; అభిమానవిషయముగ పనికిగాని, వృత్తికిగాని పూనుకొను. dabblER[1] n.

dabchick, n. చిన్న నీటిపక్షి; నీరుకోడి.

dabster, n. = DAB[4]; = DAUB*ster*.

da capo, (mus. direction) సంగీతాదులయందు మరల మొదలందుకొనుటకు సూచన. [It.]

dace, n. చిన్న మంచినీటి చేప.

dachshund, n. పొట్టికాళ్ళుగల ఒకజాతి కుక్క. [G]

dacoit, n. బందిపోటుదొంగ, భారత, బర్మాల లోని సాయుధచోరులలో నొకడు.

dacoity, n. బందిపోటు (పని).

dactyl, n. భగణమువలె మూడు అక్షరములు కలిగి మొదటిదానిపై ఊనికఉన్న ఒక ఆంగ్ల ఛందోవిభాగము; metrical foot.

dactylic, a. & n. dactyl గణములతోకూడిన; (n. usu. pl.) ~ verse(s), అట్టి పద్య ము(లు).

dad, da, dada, daddy, nn. (colloq.). నాయన, తండ్రి; esp.సంబోధనలో; *daddy-longlegs*, ఒకరకపు ఈగ, crane-fly.

dado, n. (pl. *-os*). స్తంభము క్రిందిమట్టము నకు cornices కు నడిమిభాగము, పైభాగము నుండి భిన్నముగా కనిపింపజేయుటకు రంగు పూయుటకాని చెక్కతో మూయుటకాని చేసినగది గోడలోని క్రిందిభాగము; రెండు మూడు అడుగుల భాగము. ~ED[2] a.

daedal, a. (poet.). నిపుణమైన, ప్రతిభా యుక్తమైన, చిక్కైన; క్లిష్టమైన, పలుతెరగు లైన, చిత్రమైన.

Daedalian, -ean, a. గ్రీకు శిల్పి Daedalus పద్ధతిలో ఉన్న సూక్ష్మమైన, చిక్కైన; పద్మ వ్యూహమువలె తికమకపెట్టెడి.

daemonic. See dem-.

daff, v.t. (arch.). త్రోసిపుచ్చు, మినహా యించు.

daffodil (also **daffodilly, daffadowndilly**, in poetry etc.), n. & a.లేతపసుపువన్నెగల ఒకజాతి పూవు; Welsh జాతీయలాంఛనము;

leek నకు పర్యాయము: (n. & a.)ఆ వన్నెగల.

daft, a. esp. (Sc.). మూర్ఖమైన,నిర్లక్ష్యమైన; వెర్రి, వివేకహీనమైన.

dagger, n. బాకు; (*at ~s drawn,* పోరుకు సిద్ధముగనున్న; *look, speak ~s,* ఇద్దరి మధ్య సంబంధము చెడిపోయిన స్థితిలో పొడిచి వేయునట్లు చూచు, మాటాడు); (Print.) (*double*) ~, = (*double*) OBELISK.

***dago,** n. (pl. ~*s*, ~*es*). స్పెయిను, పోర్చుగలు, ఇటలీ దేశీయుల నుద్దేశించిన నిందార్థక నామము.

daguerreotype, n. ఆరంభములో ఫోటోలు తీయు పద్ధతి; ఆ పద్ధతిలో తీసిన ఫోటో; దీనిని కనిపెట్టినవాడు *Daguerre.*

dah, n. బర్మాదేశపు కటారి. [Burmese].

dahabeeyah, -biah, n. నైలు నదిలో నడపు నావ. [Arab.]

dahlia, n. మెక్సికో దేశమునకు చెందినట్టియు, యూరపులో పెంచునట్టియు, నానావర్ణముల ఏక పుష్పములు, ద్వంద్వపుష్పములు పూయు composite కుటుంబమునకు చెందిన మొక్క; *blue* ~, అసంభవము (గగనకుసుమము), ఎరుపు ఛాయ. *Dahl* (d. 1789) అను వృక్షశాస్త్రజ్ఞుని పేర వాడుకలోనికి వచ్చినది.

dai, n. (Anglo-Ind.). దాది; ఆయా; పరుల బిడ్డలకు పాలిచ్చు దాది, wet-nurse.

Dail (Eireann), n. ఐర్లండు శాసనసభ; Chamber of Deputies in the Irish Republic Legislature.

daily, a., adv., & n. **1.** రోజువారీ, దైనందిన, దైనికమైన; adv. దినదినము; నిరంతరము; ~ *bread,* జీవనోపాధి, జీవనము. **2.** n. దినపత్రిక (pl. *dailies*); ‖ (colloq.) వచ్చి పని చేసివెళ్ళు పనిమనిషి.

daimio, n. (pl. *-os*). (hist.). జపాను దేశపు పాళెయగాడు; సామంతుడు. [Jap.]

dainty[1], n. రుచ్యమగు పదార్థము, కబళము, కమ్మదనము.

daint|y[2], a. రుచికరమైన, అందమైన, ఇంపితమైన; కోమలమైన; సున్నితమైన, నాజూకైన ~ILY[2] adv., ~INESS n.

***daiquiri,** n. ఒకరకపు మిశ్రమ మద్యము; kind of cocktail. [Cuban]

dairy, n. పాలు, మీగడ మొదలగునవి ఉంచుటకును, వెన్న తయారు చేయుటకును ఏర్పడిన కొట్టు; (~*maid,* ఆ కొట్టులో పనిచేయు మనిషి); వ్యవసాయ క్షేత్రములో పాల సరఫరా శాఖ, అందలి గోగణము; పాలు మొదలగునవి అమ్ము అంగడి; (~*man,* పాలు మొదలగునవి అమ్మేడివాడు). ~-ING[1] n.

dais, n. (సింహాసనము మొదలగునవి ఉంచెడి) శాల చివరి వేదిక; ఎత్తైన సమతల ప్రదేశము; ఇంటి పైకప్పు.

daisy, n. యూరోప్‌లోని ఒక జాతి అడవి పువ్వు- తోటలలో కూడ పెంతురు; దీనిని పోలిన ఇతర మొక్కలు - ముఖ్యముగా పెద్ద రకమునకు చెందిన ox-eye ~: (sl.) అత్యుత్తమమైన నమూనా వస్తువు; ~-*chain,* ఈ పూలు కుచ్చిన మాల, ~-*cutter,* నడచునపుడు కాళ్ళు నేలనుండి కొద్దిగా ఎత్తి పరుగెత్తు గుర్రము; క్రికెట్ ఆటలో నేల బారుగ దొర్లిపోవు బంతి. daisiED[2] a.

dak. See DAWK.

dal. See DHAL.

dale, n. లోయ, కనుమ; (in poet. use, as *hill* & ~); ~'*s man,* ~*s* లో నివసించు వ్యక్తి.

dally, v.i. & t. క్రీడించు; వినోదముగ గడపు; (స్త్రీలతో)మేలమాడు; సరసమాడు; వ్యక్తితో కాని, కార్యవిషయమున కాని బాధ్యత వహింపక తప్పుకొనితిరుగు; ఆలస్యముచేయు; ~ *away,* (కాలము, అవకాశము) ప్రయోజనరహితముగ గడపు. dalliANCE n.

Dalmatian, n. (Also ~ *dog*) బండితోపాటు పరుగెత్తు మచ్చల కుక్క.

dalmatic, n. మతగురువులు మొదలగువారు కొన్ని ప్రత్యేక సమయములలోను, రాజులు, చక్రవర్తులు రాజ్యాభిషేక సమయమునందును ధరించు వదులు చేతుల పొడుగాటి అంగీ.

dal segno, (abbr. *D.S.*). mus. direction: ఫలానా స్థలమునుండి మరల పాడు. [It.]

daltonism, n. వర్ణాంధ్యము; ముఖ్యముగా ఆకుపచ్చ, ఎర్ర రంగుల భేదమును గుర్తింపలేకపోవుట.

dam[1], n., & v.t. **1.** ఆనకట్ట, అట్టి కట్టచే నిల్వచేయబడిన నీరు, కొన్ని నదులలో ప్రవహించు నీటిలో నేలమట్టమునకు కొంచెము ఎత్తుగా వేసిన రోడ్డు; నీటిమట్టము పెంచుట ద్వారా జలాశయము నిర్మించుట కాని, వరదలు నిరోధించుటకు గాని నిర్మించెడు ఆనకట్ట. **2.** v.t. ఆనకట్ట నిర్మించు; లేదా నిరోధించు, అడ్డువేయు (lit. & fig.).

dam[2], n. తల్లిమృగము; *the devil and his* ~, దుష్టశక్తులు.

damage, n., & v.t. **1.** చెరుపు, హాని (*to one's great* ~); (Law; pl.) నష్టపరిహారము; (sl.) విలువ (*what's the* ~ ?). **2.** v.t. వికృతి కల్పించుట ద్వారా విలువ తగ్గించు, చెడగొట్టు; గౌరవభంగము కలిగించు; ప్రభుత్వమును అప్రతిష్ఠపాలు చేయు. ~ABLE a.

damascene, -skeen, v.t. ఒక లోహములోపల బంగారు లేదా వెండి పొదిగి ఆభరణము నిర్మించు; welding ద్వారా నగిషీ పని చేయు.

damask, n. & a., & v.t. **1.** ~ *rose,* Damascus నుండి తెచ్చిన ఒక జాతి గులాబి; దాని రంగు; బుటేదారి పని చేసిన పట్టు వస్త్రము; మేజాపై వేయు, వెలుగులో వింత కాంతులీను ఒకరకపు twill గుడ్డ, ప్రత్యేకమైన welding ద్వారా తరంగతలాకృతి వహించునట్లు చేసిన ఇనుముతో కూడిన ఉక్కు. **2.** adj. ఆ గులాబివంటి రంగు వేసిన. **3.** v.t. బొమ్మల design లతో వస్త్రము చేయు; = DAMASCENE; చెక్కిళ్ళు మొదలగు వానిని ఎర్రగా చేయు.

dame, n. (Arch. poet., or joc., for) ఇల్లాలు; ‖ Eton భోజనశాల నిర్వహించు స్త్రీ లేదా పురుషుడు; (Law) ‖ baronet లేదా knight భార్య పేరునకు ముందు చేర్చు బిరుదు (సామాన్యార్థమునందు 'శ్రీమతి' అనినట్లు); cf. *D~ Fortune, D~ Nature;* ‖ Order of British Empire సభ్యురాలు; (*Sir* కు సమానమైన prefix)*D~ Commander, D~ Grand Cross,* (ranks in Order of B.E. & in R.V.O.), ‖ Primrose League ఉన్నత సభ్యురాలు; ‖ ~-*school,* పూర్వము వృద్ధ వనితలచే నడపబడుచుండిన ప్రాథమిక పాఠశాల; ~'*s violet,* నాలుగు దళములు గలిగి సాయంకాలము కాగానే సువాసన వెదజల్లు శిలువ ఆకారపు పూల మొక్క.

dammar, n. వార్నిష్ తయారీలో వాడు ఒక విధమైన బంక- ఇండియా, ఆస్ట్రలేసియా దేశములలోని యొక జాతి చెట్టునుండి లభించునది.

damn, v.t. & i., & n. **1.** గర్హించు, అభిశంసించు, (~ *a person's character*); నాటకాది ప్రదర్శనమును అల్లరి చేయు: విరమించుకొనునట్లు చేయు: అభిశంసార్హత నాపాదించు;

నాశము చేయు; నిందాస్తుతి చేయు; మనసు లోని అనిష్టము కనపడునట్లుగా మాటవరుసకు మాత్రమే మోదము తెలుపు; శపించు. 2. n. తిట్టు; శాపనార్థము, మిక్కిలి అల్పాంశము, (*don't care, not worth, a* ~).

damnab|le, a. నింద్యమైన, గర్హ్యమైన, హేయమైన; పాడు, రోతపుట్టించెడి. ~LY² adv.

damnation, n., & int. నాటకమును ఖండించుట; శాశ్వత నరకదండన కలుగునట్లు నిరసించు; (int) (నీవు) నాశనమైపోను; may ~ take a person or thing.

damnatory, a. నిందాత్మకమైన, శపించునట్టి; నరకము పాలుచేసెడి అనుగ్రహములుకల.

damned, a. & adv. కృదర్థములలో; *the* ~, నరకమునందలి ప్రేతాత్మలు; నింద్యమైన, అనాదరణీయమైన; పాడుగా, రోతగా; విపరీతముగా.

damni|fy, v.t. (legal). హానికలుగజేయు, చెరుపుచేయు ~FICATION n.

damning¹, n. కృదర్థములలో, ముఖ్యముగా; తిట్టు, శాపము.

damning², a. కృదర్థములలో; ముఖ్యముగా; ~ *evidence,* శిక్షపడునట్లుచేయు బలమైన సాక్ష్యము.

damnosahereditas, n. లాభముకంటె బరువు బాధ్యతలెక్కువ కలిగించు వారసత్వము. [L]

Damocles, n.*Sword of* ~,పతనము నాశము కల్గునోయను భయముతోగూడిన సంపదను భూతి.

Damon and Pythias, n. & a. ప్రాణస్నేహితులు; (~ *friendship*), ప్రాణస్నేహము, అరమరలేని చెలిమి.

damosel, -zel, n. (arch.). Var. of DAMSEL.

damp, n. & a., & v.t. & i. 1. గాలిలోనితేమ; తడి, చెమ్మ, దిగులు, నిరుత్సాహము; గోడలో చెమ్మ వ్యాపింపకుండునట్లు పరచిన పలకల వరుస; ~ (*-proof*) *course.* 2. adj. కొద్దిగా తేమగానున్న; ~EN³ v.t. & i. (chiefly U. s.) ~ISH¹ (2) a., ~LY² adv. ~NESS n. 3. v.b. (నిప్పు) ఆరు, అర్పు (~ *down afire,* మంట ఆర్పుటకై బూడిద మొదలగు వానిని పోయు); (Mus.) తంత్రీ స్పందనమును అపు; నిరుత్సాహపరుచు; క్రుంగజేయు; తడిచేయు; (Gardening) ~ *off,* పోవు.

damper, n. నిరుత్సాహపరుచువ్యక్తి, తేమా వస్తువు; (Piano) వాద్యపు తంత్రిస్పందనమును అపు మెత్త; కొలిమిలో మంటను నియంత్రించుటకు ఉపయోగించు లోహఫలకము; పోస్టు బిళ్ళలు మొదలగువానిని తడిచేయుటకు వాడు ఉపకరణము; కర్రబూడిదలో కాల్చిన, పులియుపదార్థము కలియని రొట్టె.

damsel, n. (arch. & literary). పడుచు; అవివాహిత యువతి, కన్య.

damson, n. & a. ఆలుబుఖారాపండు, ఆ చెట్టు; (~ *plum,* దీనివంటిదేకాని ఇంకను పెద్దది); ~ *cheese,* చక్కెరతో కలిపి నిలువ ఉంచిన ~ పండ్లమురబ్బా; (adj.) ~-coloured, పండువన్నెగల.

dan, n. (Also ~ *buoy*) లోతుసముద్రములో చేపలు పట్టువారు గుట్టలు, శిలలు ఉన్న స్థలమును గుర్తించుటకై నీటిపై తేలునట్లు స్థాపించు బోలుకటాహమువంటిది; ప్రేలుడు పదార్థములను తొలగించివేసిన ప్రాంతములను నిర్దేశించుటకై పొడుగాటి కొయ్యకు తగిలించిన ఉక్కుపెట్టె; ~*-ner;* ~*-layer,* వానిని నీటిలో తేలునట్లు స్థాపించు నౌక.

Danaos. See TIMEO.

dance¹, v.i. & t. నృత్యముచేయు; (~ *to* one's *tune* or *pipe,* అనుసరించు; ప్రక్క తాళము వేయు); సంతోషముతో గంతులు వేయు; దుముకు, ఉత్సాహముతో కదలాడు; నీటిపై క్రీడించు; ~ *upon nothing,* ఉరితీయబడు; ~ *attendance* (*upon* person), (వ్యక్తిని) వెంటనంటిఉండు; అనుసరించు; ఎలుగుబంటి మున్నగువానిని ఆడించు; బిడ్డను ఎగుర వేయుచు పట్టుకొని ముద్దుచేయు (ఆడించు).

dance², n. నాట్యము; ఒక ప్రత్యేకమైన భంగిమ; నాట్యమునకు తగిన గీతము; నటించు బృందము; *lead* (person) *a* ~, (ఒకనికి) చాల కష్టమును కలిగించు; *D*~ *of Death* or *of Macabre,* మధ్యయుగపుమృత్యు ప్రదర్శక చిత్రము; సమస్తశ్రేణులు మృత్యు ముఖమున పడుచున్నట్లు చూపు మృత్యు దేవతాచిత్రము; *St Vitus's*~, కంపవాతము; శిశువులకు వచ్చు పక్షవాతము.

dancer, n. కృదర్థములలో; నర్తకి, నర్తకుడు; || *merry* ~*s,* రాత్రులందు ఉత్తరదిక్కున కానవచ్చెడు కాంతి, ఉత్తరధ్రువజ్యోతి.

dandelion, n. composite కుటుంబమునకు చెంది వెడల్పైన పండ్లుగల పత్రములు కలిగిన పసుపువన్నె పూలుపూయు మొక్క.

dander, n. (colloq., esp. U.S.). కోపము; చిరాకు; అసహనము; (*get* one's ~ *up,* కోపగించు, కోపముతెప్పించు).

Dandie Dinmont, n. కుక్కలలో ఒక తెగ, breed of terrier.

dandle, v.t. (బిడ్డను) చేతులలోగాని, మోకాళ్ళపైగాని ఉంచుకొని ఆడించు; ముద్దుచేయు, లాలించు.

dandruff, -iff, n. చుండు; తలమీది చర్మవ్యాధి. scurf.

dandy¹, n. & a. సొగసు (కాడు), విలాస (పురుషుడు), వేషమునుగురించి యెక్కువ శ్రద్ధ వహించు (వాడు). dandiACAL a., dandiFY v t., dandiFICATION n., ~ISH¹a., ~ISM(2) n., *(colloq.)ఉత్కృష్టమైనది), ఉత్తమ (ఉజ్జ్వల) మైనది, ఒకరకపు చిన్న నౌక;|| (also ~*-cart*),పాలమ్మువాడు ఉపయోగించు ఒకరకపు కుదుపులేని బండి; ~*-brush,* గుర్రమును మాలీసుచేయు (తిమింగలపు ఎముకతోచేసిన) brush.

dandy², n. = DENGUE.

dandy³, n. (Anglo-Ind.). డోలీ.

Dane, n. డెన్మార్కు దేశీయుడు; (hist.) ఇంగ్లండుపై దండెత్తిన ఔత్తరాహుడు; (also *Great* ~), పొట్టి వెంట్రుకలుగల ఒక జాతి బలమైన కుక్క.

Danegeld, -gelt, n. (Hist.) పదవ శతాబ్దములో డేన్‌ల దండయాత్రలనుండి ఇంగ్లండును రక్షించుటకై ప్రథమముగా ప్రజలపై విధింపబడిన వార్షికమైన తరువాత కొనసాగుచు వచ్చిన పన్ను; భూమిపన్ను; (transf.) లంచమిచ్చి మంచి చేసుకొనుట.

danger, n. ఆపద, ప్రమాదము, ప్రమాదమునకు గురియగుట; *in* ~ *of,* అపాయకర పరిస్థితిలోఉన్న; ఆగిపొమ్మనికాని, జాగరూకత వహింపవలెననికాని ప్రమాదమును సూచించుచున్న సిగ్నలు స్థానము; (*signal is at* ~), ప్రమాదకర వస్తువు. ~OUS a., ~*ous*LY² adv.

dangl|e, v.i. & t. వ్రేలాడు, ముందువెనుకలకు ఊగు; వ్రేలాడునట్లు పట్టుకొను; ఆశలు గొలుపు; అనుయాయివలె, ప్రేమికునివలె వెంటబడి తిరుగు. ~ER¹ n.

Daniel, n. నిష్పక్షపాతియగు న్యాయమూర్తి; సూక్ష్మవివేచనా శక్తిగల వ్యక్తి.

Danish. a. & n. డెన్మార్కు దేశీయుల (భాష).

dank, a. తడిసిన; చిత్తడిగాఉన్న; (గాలి, వాతావరణము మున్నగు) ఇంపుగాని, రుచింపని, చిత్తడి (చెమ్మ),నానిన.

Dantean, a. & n. డాంటే (శిష్యుడు);డాంటే శైలి (లో ఉన్న), డాంటేవర్ణనలు తలపింపచేయు. DantESQUE a., DantIST(3) n.

dap, v.i. & t., & n. గాలము పైకి తేలుచుండునట్లు వదలి చేపలుపట్టు;కొద్దిగాముంచు; (బంతిని) పైకెగురునట్లుచేయు; (n.) బంతి నేల మీదపడి పైకెగురుట.

daphne, n. పలురకముల పువ్వుల గుల్మములు.

dapper, a. (ఆకారములోను, నడకలోను) నీటైన, చురుకైన.

dapple, v.t. & i., & n. వివిధ వర్ణముల గుండ్రని మచ్చలుపెట్టు; అట్టి మచ్చలు కలిగి ఉండు; (n.) మచ్చలుమచ్చలుగా ఉండుట; *~-grey,* నల్ల మచ్చలుగల బూడిదవన్నె (గుర్రము).

darbies, n. pl.(sl.).అరదండాలు; చేతులకుతగిలించు సంకెలలు.

Darby and Joan, n. పరస్పరానురక్తులైన వృద్ధదంపతులు.

dare, v.t. (past.) & conditional often *durst*; otherwise, *~s, ~d.* **1.** సాహసించు, తెగించు; (*I ~ swear,* ధైర్యముగా చాటిచెప్పగలను; *~ he do it?, he ~s to insult me; I would if I durst* or *~d; they ~d* or *durst not come, did not ~ to come*); ప్రయత్నించు, సాహసించు; *~ all things,* అన్నిటికి సిద్ధపడు, ధిక్కరించు; సవాలుచేయు; *I ~ say,* నేను గట్టిగ నమ్ముచున్నాను; *~devil,* లక్ష్యపెట్టనివాడు, అతిసాహసి. **2.** n. సాహసకృత్యము, సవాలు.

|| **darg,** n. (Sc.). ఒకరోజుపని; నిర్ణీతమైనపని.

dari, n. = DURRA.

daring¹, n. కృదర్థములలో; ముఖ్యముగా, సాహసముతోకూడిన ధైర్యము.

daring², a. కృదర్థములలో; ధైర్యసాహసములుగల. ~LY² adv.

dark¹, a. ప్రకాశహీనమైన; (*~ lantern,* తన ప్రకాశమును కప్పిఉంచుటకు వీలుగలదీపము), విషణ్ణమైన, మసకమసకగానున్న; (*~-brown; ~ BLUE²s,* నల్లని) (శరీర ఛాయగల) మంచి రంగులేమి, దుష్టమైన, ఘోరమైన; ఉత్సాహరహితమైన, (*~ side of things*); విచారకరమైన, (*a ~ humour*); లోమముడిగల, ముఖము చిట్లించుకొనిన; అస్పష్టమైన, గూఢమైన; (*~ horse,* శక్తి మరుగుపడి ఉండే గుర్రము); (*keep thing ~,* రహస్యముగాఉంచు); (*keep ~,* దాగియుండు), అజ్ఞాత; జ్ఞానవిహీనమైన; అవివేకమైన; *the ~ ages,* అంధయుగము, మధ్యయుగము; రోమను సామ్రాజ్య విచ్ఛిన్నమునకు (A.D. 395), 10వ శతాబ్దాంతమునకును నడుమగల కాలము; *the D~ Continent,* అపరిచిత, అసంస్కృత భూఖండము, Africa; *~ room,* ఫోటోఫిల్ములను కడుగునపుడు actinic కిరణములను ప్రసరింపనీయనట్టి గది; ఫోటోగ్రఫీలో వాడునది. ~ISH¹ (2) a., ~LY² adv., ~NESS n. (*Prince of ~ness,* దయ్యము).

dark², n. చీకటి, (esp. *in the ~*); రాత్రి (*at ~*); ముదురు రంగు, esp. in art (*the lights and ~s of a picture*); తెలియమి (*am in the ~ about it; leap in the ~,* వెనుకముందు లాలోచింపకచేయు కార్యము). ~SOME a. (poet.).

darken, v.t. & i. చీకటి అగునట్లు చేయు; మలుగుపఱచు; చీకటిపడు; *~ one's door,* పరులగుమ్మము త్రొక్కు, pay him a visit, (usu. neg.); *~ counsel,* చిక్కు పరిస్థితిని మఱింత చిక్కుపరచు.

darkle, v.i. దాగియుండు, చీకటిపడు; grow dark.

darkling, adv. & a. చీకటిలో; చీకటిగనున్న.

darky, -ey, n. (colloq.). నీగ్రోజాతివాడు.

darling, n. & a. ప్రియమైన, ప్రేమింపదగిన (వ్యక్తి లేదా జంతువు).

darn¹, v.t. & n. **1.** బట్ట చినిగినచోటు కలిపికుట్టు; ~ING¹ (5) n.; *~ing-ball, -last,* ఆపని చేయునపుడు పరచి ఉంచుటకు సాధనము. **2.** n. సరిచేసిన తావు, కుట్టిన అతుకు.

darn², v.t. (sl.). బండబడ! (తిట్టు, DAMN యొక్క అపభ్రంశరూపము).

darnel, n. పైరులో పెరుగు ఒకరకపు (గురుగాకు, శం. నా.) మొక్క.

dart, n. & v.t., & i. మొనతేలిన బాణము; తేలికైన బల్లెము; || (pl.). ఇంటిలోపల ఆడు ఒక ఆట; కీటకములు మొదలగువాని కుట్టుట, sting of insect etc., ఆకస్మిక శీఘ్రచలనము; అస్త్రప్రయోగము. **2.** vb. (అస్త్రము) ప్రయోగించు, కోపము, మెరపు, చూపు మొదలగునవి హఠాత్తుగ ప్రకటమగు, వేగముగ ఒకదిక్కునకు కదలు.

darter, n. కృదర్థములలో; జాలపాదములుగల pelican జాతి పక్షులు; (pl.) లకుముకి పిట్ట వంటి ఒక జాతి పక్షి; చేపల రకములు.

dartle, v.t. & i. విసరు; చిమ్ము; తటాలున వెలువడు.

Dartmoor, n. ఇంగ్లండులోని Princetown చేరువలో ఉన్న ఒక చెరసాలనుగూర్చి ఉపయోగించుట.

Dartmouth. n. ఇంగ్లండులో Devonshire లోని ప్రభుత్వ నావికా శిక్షణ కళాశాలను గూర్చి చెప్పునప్పుడుపయోగింతురు.

dartre, n. ఒకరకపు చర్మవ్యాధి, esp. herpes; ఒడలినిండ చిన్నచిన్న బొబ్బలుగ లేచెడు చర్మవ్యాధి. dartrOUS a.

Darwinian, a. & n. Charles Darwin (d. 1882) యొక్క పరిణామ వాదమునకు సంబంధించిన; Darwin సిద్ధాంతానుయాయి. DarwinISM(3) n., DarwinIST(2) n .& a., DarwinistIC a., DarwinITE¹(1) n. & a., DarwinIZE(2, 4) v.t. & i.

dash¹, v.t. & i. భిన్నభిన్నము చేయు (as *flowers ~ed by rain*); కొట్టు, విసరికొట్టు; (*away, off, out, down*), విసరివేయు; త్రోయు; నీరు మొదలగునవి చిమ్ము; నీటితో మలినపఱచు; (*~a board,* మన్ను, బురద, నీరు మొదలగునవి పైని పడకుండ ముందు అమర్చిన కొయ్యపలక లేదా తోలుపట్టీ); కారు wind screen కు క్రింద డ్రైవరులకు ఎదురుగా పనిముట్లు ఉంచుకొను చిన్న పెట్టె; dilute, qualify (water *with* spirit, joy *with* pain); ఆశలు వమ్ముచేయు (*~one's hopes*), నిరుత్సాహపరచు; గిలుకు, త్వరితముగా వ్రాయు; క్రింద గీటుపెట్టు; (sl.) = *damn,* తిట్టు; త్రోసినట్లుక్రిందపడు;భిన్నభిన్నమగు; హఠాత్తుగ పడు, ఆర్భాటముతో శీఘ్రముగా పోవు, కదలు; ఢీకొట్టు. ~ING² a., ~ingLY² adv.

dash², n. నీటి తాకుడు ధ్వని; రంగుపూత; ప్రసరణము; మంచి రక్తము మొదలగునవి ఎక్కించు; వ్రాయక వదలిపెట్టిన అక్షరములు లేదా పదములు; వ్రాతలో గాని అచ్చులో గాని గీచిన గీట్లు, హఠాత్తుగ ముందుకు సాగుట; సాహసము, బలముగ పనిచేయు శక్తి; ఆడంబరము; (*cut a ~,* make a brilliant show, ఆర్భాటము చేయు).

dasher, n. కృదర్థములలో; కవ్వము.

dastard, n. ఘాతుక కృత్యము చేసి తప్పించుకొను పిరికివాడు, పిరికిపంద. ~LY[1] a., ~liNESS n.

dasyure, n. ఆస్ట్రేలియా, టాస్మేనియాలలో చెట్లయందు నివసించుచు, మాంసాహారియైన, శరీరమున బిడ్డను మోసికొనుటకై సంచివంటి నిర్మాణము కల పిల్లి వంటి ఒకజాతి భయంకర జంతువు.

data, n. See DATUM.

|| **dataller, day-taler,** n. రోజు కూలికి పని చేయు కార్మికుడు.

date[1], n. పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలో అధికముగా కనిపించు ఖర్జూరపు చెట్టు; ఈత చెట్టు, ఖర్జూరపు పండు, ఈతపండు.

date[2], n. తేది, తిథి; *(colloq.) నిర్ణీతదినము (colloq.) నిర్ణీత కార్యక్రమము, ప్రాచీన యుగము; (arch.) వ్యక్తి వయస్సు, జీవిత కాలము; (arch. or poet); *(go) out of* ~, వ్యవహారచ్యుతమగు; *up to* ~, ఏనాటి కానాడు సర్వసిద్ధముగా పరిష్కృతములైన లెక్కలు; అత్యంతాధునికావసరములకు విజ్ఞానమునకు సరిపడిన, అనుగుణమైన, ఆధునికమైన; ~*-line,* Greenwich 0° రేఖాంశము లైన 180° ఉన్నచోటు dateline గలది; పత్రికలో ప్రతి వార్తపైన ప్రదేశమును, తేదిని సూచించు పంక్తి.

date[3], v.t. & i. (ఉత్తరము మొదలగువానిపై) తేది వేయు (~*d from London*); datER[1](2) n.; ఒక ఘటన ఫలానా కాలమునకు చెందినదని నిర్ణయించు; *(colloq.) (మరొకరితో ముందుగా) సమావేశము నిర్ణయించు; కాలమును కొలుచు, (*dating from the Creation,* పుట్టుకను, ఉనికిని, తెలియజేయు); గతకాల సంబంధియగు కళ మొదలగునవి ఫలానికాలము నాటివని గుర్తించుటకు వీలగు; ప్రాతబడు. datABLE a.

dateless, a. తేదిలేని, అనాదియైన, అతిప్రాచీనమైన.

dative, a. & n. ~ (*case*), చతుర్థీవిభక్తి, datıvAL a., ~LY[2] adv.

datum, n. (pl. *-ta.*). దత్తాంశము, ఆధారవిషయము; ప్రారంభమునకై స్కేలుపైన గుర్తించిన స్థిరబిందువు (ORDNANCE ~); వివరములు.

datura, n. ఉమ్మెత్తమొక్క.

daub, v.t. & i., & n. గోడపై మట్టిసున్నము, మొ. నితో మెత్తు; రంగులుపులుము; అలుకు; వర్ణచిత్రమును తారుమారుగ, వికారముగ రచించు, మరకచేయు; n. గోడలు మున్నగు వానికి పూయు మట్టి, సున్నము మున్నగు వాని పూత; రంగులు ఎక్కువగ పులిమిన అసుందరచిత్రము. ~ER[1], ~STER, nn., ~Y[2] a.

daughter, n. కూతురు; వంశము, కుటుంబములో ఆడపడుచు; వ్యక్తి లేదా వస్తువు తాలూకు ఆధ్యాత్మిక లేదా శైముషిక ఉత్పాదనము, ఒక వ్యక్తి సృష్టించిన స్త్రీత్వము మూర్తీభవించిన పాత్రము (*Carthage ~ of Tyre; Fortune and its ~ Confidence; ~-language,* జన్యభాష); ~*-in-law,* కోడలు; *step* ~, సవతికూతురు. ~HOOD n., ~LY[1] a.

daunt, v.t. నిరుత్సాహపరుచు, బెదరించు; (herring అను చేపలను) పీపాలో కుక్కు.

dauntless, a. నిర్భీకమైన, సాహసముగల, ధైర్యముగల. ~LY[2] adv., ~NESS n.

dauphin, dauphiness, nn. (hist.). ఫ్రాన్సు రాజు జ్యేష్ఠపుత్రుని భార్య, డాఫిన్ ప్రభువుల గృహనామము.

|| **davenport,** n. ప్రక్కకు జరుగుటకు వీలైన వ్రాతపలకగల ఒక రకమైన బల్ల.

David and Jonathan, n. ప్రాణమిత్రుల జంట.

davit, n. ఓడలోని పడవలను క్రిందికి దించుటకును, పడుమ ప్రేలాడజేయుటకును ఉపయోగించు భారోద్వహన యంత్రము; crane.

Davy (lamp), n. గనులలో ఉపయోగించుటకు ముందువైపు జల్లెడ బిగించిన నిరపాయకమగు దీపము; Miner's wire-gauze safety lamp. (Inventor, Sir Humphry *Davy,* d. 1829).

davy, n. (sl.). affidavit కు సంక్షిప్తరూపము; *take* one's ~, సత్యమని ప్రమాణము చేయు.

Davy Jones's locker, n. అగాధ జలసమాధి, సముద్ర సమాధి; a watery grave (in the sea).

daw, n. = JACKDAW.

dawdle, v.i. & t., n. మసలు,సోమరిగాగడపు; జాగుచేయు; ~*e away* (time etc.), కాలము వృథాచేయు. ~ER[1] n.

dawk, dak, n. అంచెటపా, అశ్వములపైగాని, కాలి నడకనుగాని అంచెలంచెలుగ చేరవేయునది, ~ *bungalow,* ప్రయాణీకులు బస చేయు వసతిగృహము.

dawn, v.i. & n. 1. తెలతెలవారు, (మనస్సు, బుద్ధి, నాగరకత మున్నగునవి) ఆవిష్కరించు, అభివ్యక్తమగు; *first ~ings,* ఆరంభము; ~*ing,* తూర్పుదిక్కు; ~ *upon,* ఇంద్రియ గోచరమగు, స్ఫురించు. 2.n. అరుణోదయము.

day, n. 1. పగలు, అహస్సు (ఉభయసంధ్యలు కలుపుకొని); (~ & *night,* adv. అహోరాత్రములు; *all* ~, *all the* ~, adv., రోజంతయు; ~*break, break of* ~, వేకువ, ప్రాతస్సంధ్య; ~*-dream,* పగటి కల; ~*-dreaming,* వానిలో మునుగుట; ~*-dreamer,* పగటికలలు కనువాడు); (*before, at* ~), పగటి వెలుతురు; *by* ~, వెలుతురులో; (*clear as* ~, రోజు, దినము). 2. 24 గంటలకాలము; (*solar* or *astronomical* ~, మధ్యాహ్నము 12 గంటలనుండి ఆరంభమగు దినము). 3. *civil* ~, అర్ధరాత్రి ఆరంభమగునట్టిది; *natural* ~, నక్షత్రదినము, (*sidereal day*),*one* ~,adv., నిర్ణీతముకాని ఏదో ఒకరోజు; *the other* ~, ఇటీవల ఒకరోజున; one *of these* ~*s* or ~ *fine* ~*s,* త్వరలో, భవిష్యత్తు చెప్పుటలో గాని; వాగ్దానము చేయుటలోగాని; *some* ~, adv., ముందుముందు; *on* one's ~, అతని ఉచ్చదశలో; ~ *of* GRACE. 4. నిర్ణీత ఉత్సవదినము; *first* ~, ఆదివారము; *Christmas* ~, క్రిస్మసురోజు; *birth*~, జన్మదినము; *pay-*~, జీతమిచ్చురోజు; (*last Day* or *Day of* JUDGEMENT), కడపటి గడువురోజు. 5. సమ్మతమైన దినము (*keep* one's ~), అలస్యము చేయకుండు; one's ~, ముఖ్యముగా వారమునకొకసారి అతిథులకై ప్రత్యేకించి ఇంటిలోనుండు దినము. 6. విజయము (*carry,win, lose, the* ~). 7. కాలము; (often. pl., *in the* ~*s of, the* ~*s of old, in* ~*s to come, better* ~*s,* మంచికాలము; *fallen on evil* ~*s,* దురదృష్టపు కాలము; *present* ~ adj., ఆధునికమైన; *these* ~*s,* adv., ఈ రోజులలో; *the* ~, నేటిరోజు; *sufficient for the* ~ *is the evil thereof,* కష్టములు కలుగబోవునని ముందుగా ఊహింపకుము; *men of the* ~, (ఆయాకాలము లందు) ప్రసిద్ధపురుషులు; (*creature of a* ~, అల్పాయుష్యపు). 8. one's ~, జీవిత కాలము, (కలిసివచ్చిన కాలము); భోగభాగ్యములు, అధికారము, శక్తియుక్తులు చెల్లుబాటైనకాలము, (also pl.) *end* one's ~*s,* చనిపోవు; *every dog has his* ~, ఎవరికిగాని

ఎల్లప్పుడును దురదృష్టమే ఎదురురాదు. 9. *This* ~, *week*, *month*, *year*,ఫలానారోజు నుండి రాబోవునట్టి కాని,గడచిపోయినట్టి కాని కాల (వార, మాస, వత్సర) గణనము; ~ *about*, రోజువిడిచి రోజు; ~ *by* ~, ~ *after* ~, *from* ~ *to* ~, *every* ~, adv., రోజురోజునకు, అనుదిన, నిత్య, రోజు వారీ (అభివృద్ధి సంభవత్వము); *twice* etc. *a* ~, (see A[2]); *call it a* ~, రోజుపని పూర్తిచేసిన పరిగణనము; *know the time of* ~, నిర్ణిద్రుడవై ఉండు; *the* ~ *before*, *after*, అవకాశమునకు సంబంధించి చాల ముందుగనో చాల ఆలస్యముగనో. 10. || ~-*-boarder*, బసలేకుండ భోజనముమాత్రమే చేయు విద్యార్థి; ~-*book*, రోజువుస్తకము, చిఠా; మొట్టమొదట పద్దులన్నిటినీ కలగా పులగముగా ఎక్కించునది; ~-*boy*, హాస్టలులోకాక గృహమునందేఉండు బడి పిల్లవాడు; ~-*fly*, ఒకరోజుమాత్రమే జీవించు నొకజాతి ఈగ; ~-*labourer*, దిన కూలిపని చేయు కూలివాడు; ~-*long*, a. & adv., రోజుపొడవునా, రోజంతా; ~-*owl*, పగటి పూట నిర్వహించు డేగవేట లేదా గుడ్లగూబ వేట; ~-*room*, పగలుమాత్రము వాడుకొను గది; ~-*school*, ఆదివారమునాడు సాయంకాలములలోను నడపనట్టి పాఠశాల, భోజన వసతి లేనట్టి పాఠశాల (కేవలము పగటిపూట మాత్రమే నడుపునట్టిది); ప్రాతస్సంధ్య; (poet.) ~-*ticket*, అదేరోజు తిరుగు ప్రయాణము చేయనగు return ticket; ~-*time*, పగలు; (esp. *in the* ~ *time*, పగటిపూట).

daylight, n. పగటివెలుగు, సూర్యకాంతి (BURN[2] ~); ప్రచారము; openness; *let* ~ *into* (sl.), కత్తితో పొడుచు, తుపాకితో కాల్చు; అరుణోదయము (*before*, *at* ~); పడవ పందెములలో రెండు పడవలనడుమ కనిపించు అంతరము; మద్యపు పాత్రలోని మద్యము మట్టమునకును, పాత్ర అంచునకును గల అంతరము; జీనునకును, రౌతునకును నడుమ కన్పించు ఖాళీప్రదేశము; (*no* ~, పాత్రము నింపుము); ~-*saving*, వేసవిలో పగటిపని గంటలను మధ్యగా పెంచుట.

daze, v.t. & n. 1. మ్రాన్పడజేయు; భ్రమింపజేయు; మిరుమిట్లుగొలుపు; dazedLY[2] adv. 2. n. మ్రాన్పాటు, దిగ్భ్రమ; చీకాకు.

dazzle, v.t. & n. 1. అపరిమితమైనసంఖ్యతో, తెలియరాని గమనముతో, మిరుమిట్లుగొలుపు కాంతితో చూపును, లేదా కన్నును, లేదా వ్యక్తిని గంద్రగోళపఱచు, మసకపరుచు; (lit. or fig.) దిగ్భ్రమకలిగించు; ~*ed with* or *by*; ~*e lamps* or *lights*, మోటారు కారుకు ముందుండు ప్రకాశవంతములైన దీపములు; ~*e paint*, శత్రువును మోసగించుటకై ఓడ లక్షణమునుగాని, గమనపు దిక్కును గాని గుర్తింపలేకుండ దానిమీద పూయు పూత. ~eMENT n., ~ingLY[2] adv. 2. n. ప్రకాశము.

D-Day, n. బ్రిటిషు, అమెరికను సేనలు ఉత్తర ఫ్రాన్సుపై దండెత్తిన దినము (6 June 1944).

de-, pref. down, away, completely (*depend*, *deduce*, *denude*, *deceive*); dis- (~ *acidify*; ~ *centralize*) పైన, మీద అను అర్థములలో (depend) నుంచి దూరమున defend, deduce, దురర్థములో, (deceive; derede, denude, *dis* = (సమాన ఘటనమున) అను నర్థమునందు, ~-*acidify*, ~-*centralize*.

deacon, n. (Primitive Church) ధర్మాధికారి; bishop & priest ల కంటె తక్కువ హోదాకల మతాచార్యుడు; లౌకిక వ్యవహారములను నిర్వహించు ఉద్యోగి. ~SHIP n.

deaconess, n. deacon పదవీబాధ్యుడు నిర్వహించు పనులను నిర్వహించు స్త్రీ.

dead, a., n., & adv. 1. చనిపోయిన, (*the* ~, n., మృతుడు(లు), *from the* ~, చనిపోయినవారి (ఆత్మల)నుండి, ~ *men tell no tales*, రహస్యము తెలిసిన వ్యక్తిని లేకుండ జేయుటకు చెప్పుయుక్తి; ~-*house*, శవముల నుంచు గృహము; ~ *march*, శ్మశానసంగీతము, చావుమేళము; ~-*office*, స్మశానము నందు నిర్వర్తించు అపరకర్మ; దహనఖననాదులు నిర్వహించుట; ~ *as a doornail*, పూర్తిగాచచ్చిన; ~ & *gone*; ~ *men* or *marines*, ఖాళీసీసాలు, ~ *man's finger*, *hand*, *thumb*, ఒక జాతి పూలమొక్కలు; ~ *man's handle*, ట్రాము, ఎలెక్ట్రిక్ రైలు మొదలగువానిలో అవి నడచుటకు కావలసిన విద్యుత్తును ప్రవహింపజేయుటకై ఎప్పుడును నొక్కబడియుండెడి ఒక పిడి, ఆపిడిని పట్టువాని మృతివలనకాని, జబ్బువలనగాని, ఆపట్టు సడలిన విద్యుత్తు ప్రవహింపక బండి ఆగిపోవును, దానివలన బండికి ప్రమాదము తప్పునవకాశము కల్గుటకై చేసిన యేర్పాటు. 2. తిమ్మిరెక్కిన, మొద్దుబారిన; also ~ *to*, పట్టించుకొనని; మెచ్చని; కాఠిన్యము వహించిన. 3. జీవితమున ఆధ్యాత్మిక దృష్టి ఏమాత్రము లేని. 4. ప్రాతపడిన, ~ *language*, వ్యవహారచ్యుతమైనభాష (e.g. ancient Gk); ~ *letter*, ఇప్పుడు పాటింపబడని చట్టము, బట్వాడాకానిఉత్తరము. 5. జడమైన (~ *fence*, of timber etc., వాడుకలపతోనిర్మించినకంచె); కాంతిహీన, శక్తిరహిత; ~ *gold*, మెరుగు పెట్టని, అగ్నిశుద్ధి కాని బంగారము; ~ *colour*, చిత్రము గీయుటలో మొదటిపూత; ఆరిఆరని, చిక్కబడని తడితడిగానున్నది. ~-*nettle*, nettle వలెనే ఉండి ముళ్ళు లేని మొక్కలు; ~-*alive*, నిరుత్సాహముతో కూడిన, ~ *sound*, ప్రతిధ్వని ఈయని, ఖంగని మ్రోగని. 6. మందకొడి, చురుకుదనము లేని, (*D*~ *Sea*; ~ *point* or ~ *centre*, మునలకముయొక్క గాని, పండ్లచక్రము యొక్క గాని ప్రభావమునకు లొంగనివాని కేంద్ర స్థానము, ~ *weight*, భరింపరాని బరువు, ఋణము మున్నగునవి; ~ *pull*, *lift*, ఒక్కరు కదల్పలేని మిక్కిలి భారమైన వస్తువు; ~ *freight*, ఓడను అద్దెకు తీసికొని సరకు నింపని భాగమునకుగాను చెల్లించునది; ~ *arch*, *window*, లేకున్నను ఉన్నట్లు కనిపించే ద్వారము; ~ *end*, రైల్వే బ్రాంచి లైను మొదలగువాని అంతము; ~ *hand*, = MORTMAIN; ~ *hours*, అర్ధరాత్రి, చడిచప్పుడు లేకుండు సమయము; ~-*season*; ~ *stock*, అమ్ముడుకాని సరుకు, వినియోగము లేని మూలధనము; ~ *ball*, ఆటలోనుండి పరిహరించిన బంతి; *wind falls* ~; as n., = ~ time, *at* ~ *of night*, *in the* ~ *of winter*). 7. మధ్యంతరముగా; సమగ్రముగా,విడుదలపొందనివిధమున,ఖచ్చితమైన;(*come to* ~ *stop*;*a* ~ *faint*; *on a* ~ *level*;~ *heat*, పరుగుపందెములో సమత్వము; ~-*heat*,v.i.& t.;~ *spit*,(colloq.),తన జతలోనిది;*come to* ~ *stop*; *a* ~ *loss*, పరిహారములేని పూర్తినష్టము,*be in* ~ *earnest*,*a* ~ *certainty*; ~ *shot*, గురితప్పని దెబ్బ; ~ *lock*, సంపూర్ణ ప్రతిష్టంభనము; as (v.t.) 8. (Golf) రంధ్రమునకు దగ్గరగా. 9. ~-*fire*, మృత్యుసూచకమగు St. Elmo's fire; ~ *ground*, *water*, అందలి ప్రదేశము; ~ *head*, డబ్బు చెల్లింపని ప్రయాణికుడు, సినిమా ప్రేక్షకుడు మొదలగువారు; ~ *light* (Naut.), ఓడలో porthole లో వెలుతురు

బయటికి కనిపించకుండా నిరోధించు తలుపు; ~(-) *line*, దాటి పోరానిగిరి; నిర్ణీతమైన గడువు; ~ *man's* (or *men's*) *fingers*, పీత మొదలగువాని ప్రేళ్ళవంటి అవయవములు; *~ *pan* (sl.), హావభావములు కన్పింపని ముఖము. ~NESS n. **10.** adv. గాఢముగా, ~ *against*, పూర్తిగా వ్యతిరేకమైన.

deaden, v.t. & i. శక్తి, బలము, తేజస్సు మున్నగువానిని కోల్పోవు; కోల్పోవునట్లు చేయు, మొద్దుబారజేయు.

deadly¹, a. ప్రాణాంతకమైన, విషస్వభావము గల; ~ *nightshade*, ఒక విషఓషధి; నరక శిక్షార్హమైన, ఆత్మవినాశకమైన, (~ *sin*), అపరిహార్య, పరస్పర హానికరమైన; మృత్యుసదృశ (~ *paleness*), తీవ్రమైన; *in ~ haste*, అత్యాతురతతో. **deadliNESS** n.

deadly², adv. చనిపోయినట్లుగా; ~ *white, faint*, అత్యంతముగా.

deaf, a. చెవిటి, చెవుడుగల; *the* ~, చెవిటివారు; ~ *of an ear*, or *in one ear* చెవిటి పామువలె విపరీతముగా చెవుడుగల; *none so ~ as those that won't hear*, సంగీత సారస్యము తెలియలేని; చెవిని వేసికొనని; (*turn a ~ ear to*); ~*-nut*, లోపల ఏమీలేనిది; ~*-&-dumb alphabet, language*, మూగచెవిటివారి సంజ్ఞా రూపభాష; ~ *mute*, మూగ చెవిటివాడు. ~LY² adv., ~NESS n.

deafen, v.t. గొప్ప ధ్వనిచేసి వినపడకుండ జేయు; గట్టి శబ్దముచేసి ఇతర శబ్దములు వినబడకుండజేయు; ఇంటికప్పు మొదలగు వానిని శబ్దము చొరకుండునట్లుచేయు.

deal¹, n. *A great ~, good ~*, ఎక్కువ భాగము; (sl.) *a ~*, ఎక్కువ.

deal², v.t. & i., & n. **1.** పంచు; ఇచ్చివేయు; అప్పగించు; (~ *a blow*) (lit. & fig.). **2.** పేకాటలో ముక్కలుపంచు; (esp. neg. as *refuse to ~ with*).**3.** (n., colloq., బేరము, వ్యవహారము లేదా అమర్యాదకరమైన పని); **New D~* = 1932 నుండి రూజువెల్టు ప్రభుత్వము U.S. లో ప్రవేశపెట్టిన సాంఘిక, ఆర్థిక సంస్కరణ కార్యక్రమము; *raw* ~, (colloq.). అమర్యాదగా చూచుట; *square* ~, (colloq.), న్యాయముగా మర్యాదగా వ్యవహరించుట; **4.** వాదబలముచే ఎదుటివానిని త్రోసిరాజనుట, ప్రవర్తించు; నడచుకొను. ~ING¹(1)n.

deal³, n. జాతిపలక బల్ల; ఒక నియతమైన కొలతలుగల జాతిచెక్క బల్ల, అట్టి చెక్కల రాశి.

dealer, n. క్రియార్థములలో; ముఖ్యముగా పేక ముక్కలు పంచువాడు; వ్యాపారి, వర్తకుడు (usu in comb. as *corn-~*).

deambulation, n., **deambulatory,** a. నడక, నడచుట, నడకకు సంబంధించిన.

dean¹, n. క్రైస్తవ దేవాలయ ప్రధానాధికారి, విశ్వ విద్యాలయములో ఒక శాస్త్ర లేదా విద్యాశాఖకు అధ్యక్షుడు; = DOYEN; *D~ of Faculty*, స్కాట్లాండులో Faculty of Advocates కు అధ్యక్షుడు.

dean², dene, n. లోయ, పల్లపుభూమి, vale (esp. in names ending in *-dean, -dane, -den*).

deanery, n. dean పదవి; అతని యిల్లు; ||rural dean అధికారములోని గ్రామసముదాయము.

dear, a. & n., & adv.. & int. **1.** ప్రియమైన, అనుగు, (*my ~ sir, my ~ Jones*). **2.** అమూల్యమైన; (*for ~ life*, ప్రాణము మీది తీపితో). **3.** గిరాకియైన; (~ *year*, ~ *shop*, వెలలు పెరిగిన సంవత్సరము, ఎక్కువ వెలలకు అమ్మే అంగడి). ~LY² adv.; ~NESS n..ప్రియతమ; ప్రియురాలు; adv. ప్రియముగా; (*sell ~*, COST² ~).**4.** int. ~, ~*!*; ~ *me!*; *oh ~!*, ఆశ్చర్యము, వ్యథ, సానుభూతి మొదలగు వానిని సూచించుట.

dearth, n. ఆహారవస్తువుల కొరత, లోటు, కొరత.

deary, -ie, n. (usu. voc.). ప్రియతమా!

death, n. **1.** చనిపోవుట; (DIE² *the* ~; ~*-bed*, మరణశయ్య; ~*bed repentence*, (fig.) మరణశయ్యమీది పశ్చాత్తాపము, చేయిమించిన తరువాత పద్ధతి మార్చుకొనుట; ~*-rattle*, చావుగురక; ~*-roll*, హతుల లేక మృతుల జాబితా; ~*-watch*, తన ఈలచే చావును సూచించు ఒకజాతి కీటకము). **2.** మరణము, చావు; *civil* ~, చట్టవిరోధియగుటచే పౌరసత్వము కోల్పోవుట; *catch* one's ~, ప్రమాదకరమైన చలిబాధ; ~*-duties*, ఆస్తి తరువాత వారసునకు సంక్రమించుటకు ముందు చెల్లింపవలసిన సుంకము; ~*-rate*, ప్రతి 1000 మంది జనాభాలో సాలీనా సంభవించు మరణముల సంఖ్య; ~*-trap*, అనారోగ్యకరమైన, ప్రమాదకరమైన స్థలము. **3.** చంపబడుట; చంపుట; (*field of ~*, యుద్ధరంగము మొదలగునవి; *be the ~ of*, చంపు; వధించు; (*do to, put to, stone to ~*), *war to the ~*, ~*-feud*, చంపుటో, చచ్చుటో తప్ప మధ్యేమార్గము లేని యుద్ధము; *it is, we make it, ~ to*, ~ is the penalty, *be in at the ~, be ~ on* (sl.), (*sick unto, tickled to, tire to ~*), విపరీతముగా, to utmost limit; ~*-adder*, పలురకముల విషసర్పములు; ~*-blow*, ప్రాణాంతకమగు ఆఘాతము; (lit. & fig.) ~*-warrant*, ఉరిశిక్షాజీదు. **4.** నశించుట, నాశకర్త, మృత్యువు; *at ~'s door*, మృత్యుముఖములో; ~*'s-head*, మృత్యుసూచకమగు పుర్రె లేక చిత్రము; *sure, pale, as* ~; *hold on like grim* ~; ~ *on rats*, ఎలుకలనుచంపు కుక్క. **5.** ~*-mask*, మృతుని ముఖకళవళికలనుతీయు నమూనా; (*eyes closed in ~*). **6.** ఆధ్యాత్మిక జీవనరాహిత్యము; *everlasting* ~, శాశ్వత పతనము. **7.** *Black D~*, యూరోపులో 14వ శతాబ్దిలో వ్యాపించిన ఒకరకపు మహామారి. ~LESS a., **lessLY²** adv., ~lessNESS n., ~LIKE a. & adv., ~LY¹ a. & adv., ~WARD(S) a. & adv.

***deb,** n. (colloq.). (abbr.) Debutante, మొదటిసారిగా రంగస్థలమెక్కిన నటి లేదా నటుడు

debacle, n. నదిలో గడ్డకట్టిన మంచు కరుగుట; (Geol.) రాళ్ళు, పెంటపోగులు మొదలగునవి కొట్టుకొనిపోయెడి ఆకస్మిక ప్రవాహము; బెదరి పరుగిడుట; చిందరవందరగా పలాయనమగుట; త్రొక్కిడి, నాశము, పతనము; e.g. of Government, ప్రభుత్వ పతనము. [F]

debag, v.t. (sl.). లాగు (పంట్లాము)ను ఊడదీయు.

debar, v.t. బహిష్కరించు, హక్కును తొలగించు; also (~ person *the crown* etc.); (rare) ప్రవేశమును నిరోధించు.

debark, v.t. & i. = DISEMBARK, ఓడనుండి దింపు, లేదా దిగు. **debarkATION** n.

debase, v.t. (గుణము, విలువ, యోగ్యత; మున్నగువాని) స్థాయి తగ్గించు; (నాణెముల విషయమున) కల్తీచేయు. ~MENT n.

debatable, a. వివాదాస్పదమైన, సందిగ్ధ, ఆక్షేపింపదగిన; (~ *ground,* (lit. & fig.) వివాద విషయము: వివాదాస్పదమైన సరిహద్దు భూమి).

debat|e, v.t. & i., & n. **1.** పోరాడు (*long ~ed the victory*); అభ్యాసముకొరకేర్పరచిన చర్చాసంఘము, ఆలోచించు. ~ER[1] n. **2.** n. చర్చ, బహిరంగచర్చ.

debauch, v.t., & n. **1.** నీతిని చెడగొట్టు;(స్త్రీని చెరుచు), విషయలంపటుని చేయు; (అభిరుచులను వివేకమును) కలుషితము చేయు. ~ABLE a. **2.** n. విషయలంపటము. ~ERY(4) n.

debauchee, n. కామాసక్తుడు, విషయలంపటుడు.

debenture, n. **1.** ‖ (Arch. or techn.) రాజ కుటుంబము మొదలగువానికి వస్తువులు సరఫరా చేసినపుడు వాని వెలను పొందుటకు వీలుగా ఇచ్చు నిదర్శనపు చీటి; ఎగుమతిదారుడు పొందవలసిన మొత్తమునకై Custom- House లో అతనికొసగు నిదర్శన పత్రము. **2.** ‖ (Ord. sense) ఒక సంస్థ లేదా సంఘము (మూలము) అసలు చెల్లించువరకు వడ్డీ అచ్చుకొను షరతులో ఇచ్చు ఋణ పత్రము. ‖ ~ *stock.*

debilitate, v.t. నీరసపరచు, బలహీనపరచు.

debility, n. (ఆరోగ్యము, సంకల్పము మొదలగువాని) నిస్త్రాణ, బలహీనత; నిస్సత్తువ.

debit, n., & v.t. **1.** account పుస్తకములో బాకీగా చూపిన పద్దు; account పుస్తకములో ఎడమవైపు (cf. CREDIT). **2.** v.t. ఒకని పేరిట ఖర్చు వ్రాయు.

debonair, a. సభ్యమైన, ఉల్లాసకరమైన.

deboshed, a. (Arch. for) debauched.

debouch, v.i. (సైన్యము, నది) కనుమ, అడవి మొదలగువానినుండి వెడలి బయలు ప్రదేశమునకు చేరు. ~MENT n.

Debrett, n. ఆ పేరు గలవాని అభిజాత్యము మొదలగు లక్షణములు (John ~, ఒక సంకలన కర్త).

debris, n. పగిలి చెదరిపోయిన ముక్కలు; శిథిలములు, చెత్తకుప్ప.

debt, n. అప్పు, ఋణము, బాకీపడిన ధనము; నరకు లేదా సేవ; (~ *of honour,* చట్టము ప్రకారముగా వసూలు చేయరాని బాకీ, esp. జూదములో కోల్పోయిన సొమ్ము); ~-*collector,* ఋణదాతల తరఫున బాకీలు వసూలు చేయువాడు, ~ *of nature,* మరణము; *National D~,* ప్రభుత్వము గైకొను ఋణము; *funded ~,* ఈ ఋణములో కొంత నిధిగా ఏర్పరిచి దానిపై వడ్డీ మాత్రము చెల్లించెడి భాగము, *floating ~,* అడిగినపుడు గాని, నిర్ణీతకాలమునకు గాని చెల్లింపవలగు భాగము; *small ~,* గ్రామములోని పంచాయితీ కోర్టు వంటి వాని ద్వారా వసూలు చేసికోదగిన స్వల్ప ఋణము; ఋణపడుట; (*in ~,* అప్పులలోనున్న; *out of ~,* ఋణవిముక్తుడగు; *get into ~,* అప్పులపాలగు).

debtor, n. ఋణగ్రస్తుడు, అప్పుపడినవాడు, అధమర్ణుడు (ధనేతర విషయమున గూడ); (Book-keeping). *Debtor* (*Dr*), account పుస్తకములో ఎడమవైపు శీర్షిక.

***debunk,** v.t. (colloq.). (వ్యక్తి, కీర్తి, మత సంప్రదాయము మున్నగు విషయములలో తప్పు అభిప్రాయములను తొలగించు; ప్రసిద్ధ పురుషుని ప్రతిష్ఠకు, (ఉన్నత స్థానమునకు) భంగము కలిగించు.

‖ **debus,** v.t. & i.(మనుష్యులు-సామానులు) మోటారుబండినుండి దింపు లేదా దిగు.

debut, n. రంగస్థలము మున్నగువానిపై తొలిప్రవేశము. [F]

debutant, debutante, nn. మొదటిసారి రంగమెక్కు వ్యక్తి; (fem). తొలిసారి రంగముపై జనుల దృష్టిలో పడు యువతి.[F]

deca-, dec-, pref. *decagynous,* పది pistils (దిమ్మలు)గల; ~ *hedral,* పది ముఖములు గల; decagram(me), పది గ్రాముల తూకము. అట్లే **decalitre, decametre.**

decade, n. పది వస్తువుల సముదాయము; set of ten; దశాబ్దము. **decadAL** a., **decadIC** a.

decadence, n., **decadent,** a. & n. పతనము, క్షీణము, అంత్యదశ; (literary sl.) *decadent* (writer or artist), దొసగులు, అస్పష్టత, కఠినశైలి మొదలగు దోషములతో కూడిన.

decagon, n. పది కోణములు, పది భుజములు గల రేఖాచిత్రము, **decagonAL** a.

decalcify, v.t. ఎముకలు మొదలగువానిలోని సున్నమును తొలగించు.

decalogue, n. దేవుడు Moses కు ప్రసాదించిన పది నైతిక విధులు, the ten commandments.

decameron, n. D. ~ of Boccaccio వంటి సంకలన కథాసంపుటి, (పది రోజులలో చెప్పబడిన 100 కథలు)

decamp, v.i. పారిపోవు; లేచిపోవు; హఠాత్తుగా వెడలిపోవు. ~MENT n.

decanal, a. 'dean' కు సంబంధించిన, 'dean' పదవికి లేక నివాసమునకు సంబంధించిన; క్రైస్తవ దేవాలయములో గాయకబృందము నకు దక్షిణముగా 'dean' కూర్చుండు వైపున గల.

decani, సంగీతమున ఒక సూచన. [L]

decant, v.t. మెల్లగ పై తేటను వంచు; ఇట్లే ద్రాక్ష సారాయిని సీసాలోనుండి decanter పాత్రలోనికి వంచు.

decanter, n. మద్యము చేర్చి పోయ వీలగు ఒకరకపు గాజు పాత్ర.

decapit|ate, v.t. శిరశ్ఛేదము చేయు, (esp. as legal punishment); తల భాగమును నరుకు. ~ABLE a., ~ATION n.

decapod, n. పది కాళ్ళు గల సముద్ర జంతువు, దశపది.

decarbonize, -ise, v.t. (ఒక వస్తువునుండి) కర్బనమును లేదా కర్బనామ్లమును తొలగించు.

decasualiz|e, -is|e, v.t. తాత్కాలిక పనివారిని నియమించు పద్ధతికి స్వస్తి చెప్పు. ~ATION n.

decasyllabic, a. & n., **decasyllable,** n. & a. పది అక్షరములు గల (పద్యపాదము).

decay[1], v.i. & t. చెడిపోవు, పాడగు, (శక్తి, ధనము, సామర్థ్యము, అందము - మున్నగునవి) క్షీణించు; పుచ్చిపోవు; v.t. కుళ్ళబెట్టు.

decay[2], n. పతనము, శిథిలావస్థ; ఆరోగ్యభంగము; కుళ్ళినధాతువు (*remove the ~*).

deceas|e, n., & v.t. మరణము; v.i. చనిపోవు, (esp. in legal and formal use). ~ED[1](2) a. & n.

deceit, n. తప్పు ప్రతిపాదనము, మోసగించుట, ఏమార్చుట; టక్కు, కుయుక్తి; మోసము; కుహనారూపము. ~FUL a., ~fulLY[2] adv., ~fulNESS n.

deceiv|e, v.t. & i. మోసగించు, తప్పుదారి పట్టించు, (~*e oneself;* ఆత్మవంచన చేసికొను); ఆశాభంగము కలిగించు. ~ABLE a., ~ER[1] n.

decelerate, v.t. వేగము తగ్గించు, మందగింప చేయు.

Decemb|er, ఇంగ్లీషు నెలలలో 12 వది; ~rIST n., 1825 ~ లో Russia లో జరిగిన విప్లవములో పాల్గొన్నవాడు.

decemvir (*-er*), n. (pl. ~*s*. ~*i*). (Rom. Hist.) క్రీ పూ. 451 లో నెలకొల్పబడిన పది మందిగల పాలకమండలిలో సభ్యుడు (వెనిసు నగర మునందున్న దానివలె). ~AL a., ~ATE^1 n.

decency, n. ఉచితమైన నడవడి, మర్యాద, పరుషముగా మాటాడకుండుట, స్వాతిశయము ప్రకటింపకుండుట, చక్కని అభిరుచి; *the ~ies*, శిష్టాచారములు, మర్యాదగా జీవించుటకు అవసరమైనవి.

decennary, a. & n. పది సంవత్సరముల (కాలము), దశాబ్ద(ము).

decenniad, decennium (pl. *-ia*), n. పది సంవత్సరముల కాలము.

decennial, a. పదేండ్ల కాలప్రమాణము గల, పదేండ్లకొకసారి జరుగు. ~LY^2 adv.

decent, a. యుక్తమైన, యోగ్యమైన, అశ్లీలము కాని, మర్యాదతో కూడిన; సరిపుచ్చుకొనదగిన. ~ISH^1(2) a., || (school sl.) తేలిక దండన. ~LY^2 adv.

decentraliz|e, -is|e, v.t. వికేంద్రీకరించు. ~ATION n.

deception, n. మోసము, మోసపుచ్చుట; మోసపోవుట, మోసపుచ్చు వస్తువు; జిత్తు, మాయ, వంచన.

deceptive, a. మోసగించెడి, సులువుగా పొరపాటు కలుగజేసెడి. ~LY^{2}adv., ~NESS n.

dechristianize, -ise, v.t. క్రైస్తవత్వమును తొలగించు.

deci-, pref. పదవవంతు: (~bel, ధ్వని తీవ్రతాసాపేక్షప్రమాణము). **(decigram(m), decilitre,decimetre).**

decide, v.t. & i. (సమస్య, విషయము, వివాదము మున్నగువానిని) పరిష్కరించు; ఒక పక్షమునకు విజయము కలుగజేసి తీర్పుచెప్పు; ఒక నిర్ణయమునకుతెచ్చు; (*that ~s me*, దాని వలననే ఒక నిర్ణయమునకు వచ్చెదను); (~ *to do*, *on*, *for*, or *against doing*). **decid**ABLE a.

decided, a. కృదర్థములలో; నిష్కృష్ట, నిరాక్షేపణీయ, అసందిగ్ధ; (*a ~ difference*), కచ్చితమైన అభిప్రాయముగలవ్యక్తి. ~LY^2 adv.

decider, n. కృదర్థములలో; also, (Racing), నిర్ణాయకమగు పోటీ.

deciduous, a. (నియతకాలమున ఆకులు, దంతములు, కొమ్ములు మున్నగువానిని) రాల్చునట్టి; సంవత్సరమున కొకసారి ఆకురాల్చెడి, (చీమలు మొదలగువాని విషయమున) సంభోగానంతరము రెక్కలురాల్చెడి; అనిత్యమైన, తాత్కాలికమైన.

decillion, n. || పదిలక్షలకు పదవఘాతము, $10,00,000^{10}$. (ఒకటిప్రక్కన 60 సున్నలు పెట్టిన ఏర్పడుసంఖ్య). ~TH^2 a. & n.

decimal, a. & n. దశాంశ, దశగుణిత; (~ *numeration*, దశగుణ గణనపద్ధతి); దశాంశ పద్ధతి; ~ *notation*, పదులలో లెక్కించు పద్ధతి; ~ *arithmetic*, దశాంశగణితము; ~ *fraction*, or ~, దశాంశభిన్నము; ~ *point*, దశాంశబిందువు; RECUR*ring* ~, ఆవృత్తి దశాంశము; ~ COINAGE; దశగుణ నాణెములపద్ధతి. ~IST(2) n., ~IZE (3) v.t., ~izATION n., ~LY^2 adv.

decimate, v.t. (తిరుగుబాటుచేసిన, లేదా పిరికిపందలైన సైనికులలో) 10 మందిలో ఒకని వంతున చంపు; (సాంక్రామిక వ్యాధులు మొదలగునవి) పదవవంతు జనమును లేదా విశేషజనమును నాశముచేయు. **decim**ATION n.

decimo-sexto. = SEXTODECIMO.

decimus. See PRIMUS^1.

decipher, v.t., & n. గూఢరచనను విడదీసి అర్థముచెప్పు; (చిక్కువ్రాతను చదివి అర్థము చేసికొను; (n.). గూఢ లేక సాంకేతికరచనకు వ్యాఖ్య లేదా స్పష్టానువాదము. ~ABLE a., ~MENT n.

decision, n. (సమస్య మొదలగువాని) పరిష్కారము; తీర్పు, నిశ్చయము; నిశ్చలబుద్ధి, నిశ్చితత్త్వము.

decisive, a. అసందిగ్ధమైన, నిశ్చయపూర్వకమైన, నిష్కృష్టమైన, అంతిమ; esp. (~ *battle*, గెలుపుతేల్చు యుద్ధము.) = DECIDED. (~ *character*, నిష్కృష్టమైన నడవడి); (n.) ~ *superiority*, నిస్సంశయమైన ఆధిక్యము. ~LY^2 adv., ~NESS n.

decivilize, -ise. v.t. అనాగరక స్థితికిలాగించు; నాగరకతను నిర్మూలించు.

deck^1, n. 1. ఓడ పైభాగమున ఒకవైపు నుండి మరొక వైపునకు కొయ్యతోగాని, కర్రలతాపిన లోహముతోగాని వేసిన అంతస్థు; ship's *main* ~, పై అంతస్థు; అట్లే, *middle* ~, *lower* ~*s*, *upper* or *spar* ~, or ORLOP, చివరది; (sl.). నేల; CLEAR^2 *the* ~*s*; దిగువస్థాయిలోలేని, *on* ~, not below; ~-*chair*, ఓడప్రయాణికులు విశ్రమించు మడతపడక కుర్చీ; ~-*hand*, ఓడమీద చిన్న చిన్న పనులుచేయు నౌకరు; ~-*house*, ఓడ పైఅంతస్థుమీద నిర్మించిన గది; డెక్‌ను పోలిన పెట్టెలో ఉంచబడిన. 2. చీట్లపేక.

deck^2, v.t. సింగారించు, అలంకరించు, అమరించు.

deckle, n. కాగితము తయారుచేయు యంత్రములో కాగితమును కావలసిన పరిమాణమునకు కూర్చు యంత్రము; ~-*edge*, గొగ్గులుగ ఉండు కాగితపు అంచు.

declaim, v.i. & t. ఆలంకారికశైలిలో మాటాడు లేదా వల్లించు;వ్యతిరేకముగా బిగ్గరగా మాటాడు, దురుసుగా పలుకు, ఆవేశములను రెచ్చగొట్టుచు ప్రసంగించు. ~ER^1 n.

declamation, n. ప్రసంగము, ఉపన్యాసము; సభలో ఇంపుగా ప్రసంగించు లేదా చదువు కళ. **declamat**ORY a.

declarant, n. శాసనపరిభాషలో చట్టబద్ధముగా ప్రకటనము చేయువాడు; న్యాయశాస్త్రానుసారముగా ప్రకటనము చేయువాడు.

declaration, n. చెప్పుట, ప్రకటించుట; సూటిగా, ఖండితముగా, ప్రతిజ్ఞాపూర్వకముగా, న్యాయబద్ధముగా ప్రకటించు; ప్రకటన; (~ *of war*, యుద్ధము ప్రారంభము కాకమునుపే దానిని ప్రారంభించు ప్రకటనము; ~ *of the poll*, ఎన్నిక ఫలితముల ప్రకటన); ప్రమాణిక ఒప్పందపు షరతులు మున్నగువాని నివేదిక; అధికారికపత్రము; లిఖితపూర్వకమైన అభిప్రాయ ప్రకటనము; నౌకాయానమునుగూర్చిన అంతర్జాతీయమగు ఒడంబడిక; (Law) వాది ప్రమాణపూర్వకముగా దాఖలుచేయు హక్కు వివరణ పత్రము; చీట్లపేకలో గెలుపు ప్రకటించుట.

declare, v.t. & i. 1. తెలియజేయు, బహిరంగముగా ప్రకటించు; (~ *war, a dividend*; adj. *well D~*), (అపనమ్మిక, ఆశ్చర్యము మున్నగువానిని ప్రకటించు). 2. నిర్ణయించి చెప్పు, as ~ *him (to be) an enemy to humankind*; ~oneself, తన మనోభావములను వెల్లడిచేయు, లక్షణమును వెల్లడించు; ~ *innings closed*,or ~, (cricket)innings ముగిసినట్లు ప్రకటించు; ~ *off*, బేరము మున్నగువానిని చాలించుకొంటినని చెప్పు. 3. ఒకని స్వాధీనమందున్న వస్తువులలో పన్ను విధింపదగినవానిని ప్రకటించు. 4. ట్రంపు చెప్పు. **declar**ATIVE, **declarat**ORY aa.,

declarativeLY^{2}, **declaredLY**^{2} adv., **declarER**^{1} n. (esp. at cards).

declasse, a. (fem. *-ee*). జాతిభ్రష్ట, సంఘ బహిష్కృత. [F]

declassify, v.t. వర్గీకరించి తయారుచేసిన (రహస్యమైన) జాబితానుండి తొలగించు.

declension, n. న్యాయవర్తనమునుండి దిగజారుట, పతనము, క్షయము; (Gram.) విభక్తిరూపము, విభక్తిరూపములు చెప్పుట.

declination, n. వాలు, వంపు; (Astron.) ఖగోళ నిరక్షరేఖకు, ఉత్తరముననో దక్షిణముననో ఉన్న నక్షత్రము మొదలగువానికి గల కోణదూరము; ఖగోళ అక్షాంశము; దిక్సూచిలోని ముల్లు ఉత్తరమునుండి తూర్పుకో పడమరకో వంపు సూపుట. ∼AL a.

decline^{1}, v.i. & t. వంగు, వాలు (usu. intr.); (i. & also t. as *with head ∼d, ∼s its blossoms*); దినము లేదా జీవితము ముగియు, అవసన్నమగు; నైతికముగా క్రుంగిపోవు; (∼ *on*, నీచత్వమునకుదిగు) రాలు, నశించు; క్షీణించు; పెడమొగముపెట్టు, నిరాకరించు; (∼ *to do, doing, to be* treated in such a way); (ఆహ్వానము మున్నగువానిని) అంగీకరింపనని చెప్పు; ∼ *with thanks*, (సాధారణముగా) తిరస్కారబుద్ధితో నిరాకరించు; (Gram.) శబ్దముయొక్క విభక్తి రూపములనుచెప్పు. **declinABLE** a.

decline^{2}, n. శక్తి, ఉన్నతినుండి క్రమముగా క్షీణించుట; క్షీణదశ; క్షయవ్యాధి; వెల (ధర)ల తగ్గుదల, అస్తమయము, చివరిదశ.

declinometer, n. (దిక్సూచి) ముల్లువంపును కొలుచు సాధనము.

declivit|y, n. ఏటవాలుస్థలము, దిగుడు, వాలు. ∼OUS a.

declivous, a. ఏటవాలుగానున్న.

declutch, v.i. (motorcar లో) clutch విడుదలచేయు.

decoction, n. మరగగాచి సారము తీయుట; అట్లు తయారుచేసిన కషాయము.

decode, v.t. గుప్త లేదా telegram మున్నగు వాని సంక్షిప్త (సంకేత) లేఖనమును మామూలు మాటలలోనికి మార్చు.

decollate, v.t. తలతీయు, మొండిచేయు; ∼*d spiral shell*, అగ్రములేని శంఖము. **decollATION** n.

decolletage, n. మెడ, భుజములు కనిపించునట్లుగా క్రిందిభాగమునకు కత్తిరించి కుట్టిన ఒక విధమైన రవిక, bodice, అట్టి మెడ గల, bodice వలన మెడ, భుజములు ప్రదర్శితములగుట. [F]

decollete, a. (fem. *-ee*). విశాలమైన మెడగల (ఉడుపు), low-necked, అట్టి bodice ను ధరించెడి.

decolo(u)riz|e, -is|e, v.t. రంగు పోగొట్టు. ∼ATION, ∼ER^{1}(2), nn.

decomplex, a. మిక్కిలి చిక్కగానున్న; సంకీర్ణ భాగములతో కూడిన.

decompos|e, v.t. & i. (పదార్థము, కాంతి, మున్నగువానిని, వాని) మూలపదార్థములుగా వేరుపరుచు, మూలపదార్థములుగా విడిపోవు; (ఆలోచన, ఉద్దేశము మొదలగునవి) విశ్లేషించు, కుళ్ళబెట్టు, కుళ్ళిపోవు; (t. & i.). ∼ABLE a., ∼ER^{1}(2), **decomposiTION**, nn.

decomposite, a. & n. ఒక యౌగికము (compound) నకు మరొక మూలపదార్థము చేర్చి తయారుచేసిన (యౌగికము), ఒక సమస్త పదమునకు మరొక పదము చేర్చి రూపొందించిన (సమాసము), మరింత సంకీర్ణముగ చేయబడిన.

decompound, a. & n. = DECOMPOSITE (esp. in Bot.).

decompress, v.t. (నీటి అడుగున గాని, ఇతరత్ర గాని పనిచేయువాని శరీరము మీద) air-lock సాయముతో పీడనము తగ్గించు; **decompresSION** n., ∼OR n., మోటారు ఇంజనులో పీడనము తగ్గించు పరికరము.

deconsecrate, v.t. పవిత్రభావమును మలినపరుచు, పవిత్రతను తొలగించు, లౌకికముగా చేయు.

decontamin|ate, v.t. (రేడియోధార్మికశక్తి, విషవాయువు) మొదలగువాని వలన కలుషితములైన ప్రదేశముల, దుస్తులనుండి కాలుష్యమును తొలగించు. ∼ATION n.

decontrol, v.t. & n. ప్రభుత్వము (ముఖ్యముగా యుద్ధాది సమయములలో) విధించిన నిర్బంధములను తొలగించు; (n.) అట్టి తొలగింపు.

decor, n. (గది లేదా రంగస్థలమును అలంకరించు) ప్రసాధన సామగ్రి. [F]

decorat|e, v.t. (church మున్నగువానిని, పూలు, తోరణములు మొదలగువానితో); అలంకరించు, అలంకారముగా ఉపకరించు, బిరుదు లేదా పతకము ఇచ్చు; ∼*ed* as adj. or n., ఆంగ్ల శిల్పశైలికి సంబంధించినమూడవ శ్రేణి. ∼IVE a.

decoration, n. కృదర్థములలో; esp.; (pl.) ఉత్సవ సమయములందు కట్టు జెండాలు, తోరణాలు, పూలమాలలు మున్నగు అలంకరణములు; ఘనతకు చిహ్నములుగ ధరించు medal, star మున్నగునవి.

decorator, n. కృదర్థములలో; esp., ఇండ్లకు రంగు కాగితముల నంటించుట, రంగులు పూయుట మొదలగునవి చేయు పనివాడు.

decorous, a. ఉదాత్తమైన, ఉత్తమమైన, మంచి అభిరుచితో, ఔచిత్యముతో కూడిన. ∼LY^{2} adv.

decorticate, v.t. బెరడు, పొట్టుతీయు (కాయ, పండు, గింజ మొదలగువాని) తోలు తీయు, పొట్టు ఒలుచు.

decorum, n. మర్యాద, సభ్యప్రవర్తనము, ఔచిత్యము.

decoy, n. & v.t. (పెంపుడు పక్షి సాయమున) అడవి జాతు మొదలగువానిని మోసగించి వల పన్నిన చెరువులోనికి ఆకర్షించు; n. అట్టి చెరువు, వంచనచే ఇతర పక్షులు మొదలగువానిని ఆకర్షించుటకై శిక్షితమైన పక్షి, మృగము మున్నగునవి (also ∼-*duck*), మోసగానికి సహాయకుడు; ఆశ చూపి వంచించువాడు; ఎర, ఆకర్షణ.

decrease, v.i. & t. & n. 1. తగ్గు, తగ్గించు; **decreasingLY**^{2} adv. 2. n. తగ్గుదల, తగ్గింపు.

decree, n., & v.t. 1. ఆజ్ఞ, శాసనము, చట్టము, అధికారికముగా ప్రకటితమైనది; (నౌకాన్యాయస్థానపు) తీర్పు, వివాహవిచ్ఛేదపు తీర్పు; (‖ ∼ *nisi*, 6 నెలలలోపల - ఇప్పుడు 6 వారములే- ఆక్షేపణ తెల్పకపోయిన వివాహ విచ్ఛేదమును స్థిరపరుచుచు ఇచ్చు తీర్పు); భగవత్సంకల్పము. 2. v.t. సాధికారముగ ఆదేశించు.

decrement, n. క్షయము, తరుగు.

decrepit, a. ఉడిగిపోయిన, శిథిలమై దుర్బలమైన, వార్ధకముచే జీర్ణించిన, క్షీణించిన. **decrepiTUDE** n.

decrepit|ate, v.t. & i. ఖనిజమును లేదా లవణమును, నిప్పుతో చిటపటలాడుట మానునంత వరకు కాల్చు; వేడిచేసినప్పుడు చిటపటలాడు. ∼ATION n.

decrescendo = DIMINUENDO. [It.]

decrescent, a. క్షీణమైన, క్రమముగా తగ్గు, వచ్చెడి (కృష్ణపక్ష చంద్రుడు).

decretal, n. పోపు ఆజ్ఞ, (pl.) ఈ ఆజ్ఞలను క్రోడీకరించిన న్యాయసంహిత.

decry, v.t. చిన్నబుచ్చు, నిందించు, తెగడు.

decuman, a. (lit. & fig.). ఉవ్వెత్తుగలేచిన, పెద్ద, బలమైన (అల).

decumbent, a. (bot. & zool.). నేలపైగాని వృక్షావయవముపైగాని ఉండెడి (కేసరముల వంటివి).

decuple, a., n., & v.t. & i. పదింతల (మొత్తము); (vb) దశగుణమగు.

decussate, a., & v.t. & i. **1.** ఆకారములో ఉండెడి, ఒకదానినొకటి ఖండించెడి; (Bot.) ఎదురెదురుగా రెమ్మలు ఆకులు, క్రింది జంటకు పైది లంబముగా ఉండెడి. **2.** vb. ఒకదానినొకటి ఖండించినట్లు అమర్చు, అట్లు ఖండించు. decussATION n.

dedans, n. (tennis). ఆట స్థలమునకు ఒక వైపున ప్రేక్షకులకొరకు నిర్మించిన open gallery, (transf. *the* ~), అచట ఆసీనులగు ప్రేక్షకులు.

dedicat|e, v.t. (దేవునికిగాని, ఒక పవిత్ర కార్యమునకుగాని) ప్రత్యేక ప్రయోజనమునకై సమర్పించు, అంకితముచేయు; కృతిఇచ్చు. ~OR, ~EE, nn., ~IVE, ~ORY, aa.

dedication, n. కృదర్థములో; కట్టడములు మొదలగువానిపై వ్రాయు దాని శాసనము; గ్రంథమున కృతి సమర్పణభాగము.

deduc|e, v.t. (నిర్దిష్టకాలమునుండి లేదా నిర్దిష్టకాలమువరకు) చరిత్ర వ్రాయు; అనుమానముచే ప్రమాణీకరించు; సిద్ధాంతపరచు; (వ్యక్తి మొదలగువాని) పుట్టు పూర్వోత్తరములను గుర్తించు. ~IBLE a.

deduct, v.t. తీసివేయు, తగ్గించు.

deduction, n. తీసివేత, తీసివేయబడిన మొత్తము; సామాన్యమునుండి విశేషమును ఊహించుట (cf. INDUCTION); అనుమితాంశము.

deductive, a. ఆనుమానికమైన, అనుమానసిద్ధమైన, *a priori.* ~LY² adv.

dee, n. ఆంగ్ల వర్ణమాలలో 4 వ అక్షరము; D, d; గుర్రపు జీమనకుండు D- ఆకారపు ఉంగరము.

deed, n. ఉద్దేశపూర్వకముగ చేసినపని; సాహసకృత్యము, నడవడి; ఆచరణ, (*in word &* ~, వాక్కాయములచే; *in* ~ *& not in name,* నామకార్థముకాక నిశ్చయముగా, INDEED; *in very* ~); (Law) పత్రము, దస్తావేజు, చట్టసమ్మతమైన సాక్ష్యము; వ్రాతప్రతిగాకాని ముద్రితప్రతిగాకాని seal చేసి సాక్షి కొసగు ఆధారపత్రము; ~*-poll,* ఒక పక్షము వారి ఆమోదమును మాత్రమే పొందిన పత్రము. ~LESS a.

deem, v.t. ఎంచు, తలచు, నమ్ము, as *it was, I* ~*ed, time to go;* ~ *highly of,* అధికముగా గౌరవించు; ~ *it* one's *duty; was* ~*ed sufficient, to suffice;* ~*ed that this would do.*

deemster, n. Isle of Man లోని ఇద్దరు న్యాయాధిపతులలో ఒకరు.

deep¹, a. **1.** లోతైన, అగాధమైన, లోతుగా దిగు, పూర్తిగా దిగు, (~ *hole, water; go (in) off the* ~END¹; *in* ~ *waters,* దుఃఖము మొదలగువాని యందు మునిగియుండు; పైనుండి చాల లోతుకు పోవు; (~ *reader, thinker*). **2.** గంభీరమైన, (~ *dissimulation*); *a* ~ *one* (sl.), మోసకారి; (*the* ~*er causes*); ~ *learning,* ప్రగాఢ పాండిత్యము, (~ *influence;* ~*-insight*). **3.** హృదయపూర్వకమైన, నిమగ్నమైన; (~ *feelings; interest, curses*); (~ *in a pursuit,* ఇతరమేదియు పట్టించుకొనకుండ). **4.** తీవ్రమైన, విశదమైన, అత్యంతమైన, ఘోరమైన (~ *disgrace, sleep, night, sin, colour;* ~*-red* etc.). **5.** లోతు(న) ఉన్న (*water 6 ft.* ~; *ankle-*~ *in mud; drawn up six* ~; *ship* ~ *in the water, hands* ~ *in pockets;* ~ *in debt;* ~ *in the human heart*). **6.** ప్రగాఢమైన, (~ *sigh,* గాఢముగు నిట్టూర్పు); బొంగురు అయిన, full-toned, (note, bell, voice, ~*-mouthed,* of dog). ~EN⁶ v.t. & i., ~LY² adv., ~MOST a., (rare, for *depth*), ~NESS n.

deep², n. *the* ~ (poet.), సముద్రము; (Cricket, *the* ~) బంతి విసరువానికి వెనుక boundary దగ్గర, fields man నిలుచుస్థలము; *the* ~ *field;* (usu. pl.) సముద్రమునందు మిక్కిలి లోతైన స్థలములు; అగాధము; పల్లము, బిలము; మనస్సు, భావము మొదలగువాని అగాధత.

deep³, adv. లోతుగా, (*read* ~ *into the night*); *still waters run* ~, నిశ్చలనీరము గంభీరము, నిండుకుండ తొణకదు; ~*-drawn,* (of sighs), ~*-laid* (of scheme, secret & elaborate), ~*-rooted* (esp. of prejudice), గాఢమైన, ~*-seated* (of emotion or disease).

deeping, n. చేపలుపట్టు వలలో నిలువులోతున ఉండెడి ఒక భాగము.

deer, n. లేడి, దుప్పి; (*small* ~, అల్పజంతువులు లేదా వస్తువులు); ~*-hound,* పెద్ద బూడిదవన్నె వేటకుక్క; ~*-forest,* సామాన్యముగా జింకలవేటకై ప్రత్యేకింపబడిన - వృక్షములులేని అడవిభూమి; ~*-lick,* జింకల నాకర్షించెడి ఉప్పునీటి ఊట, చిత్తడినేల; ~*-neck,* గుర్రపు సన్నని మెడ; ‖ ~*'s-foot,* ఒకరకపు నాణ్యమైన గడ్డి; ~*skin,* జింకచర్మము; ~*stalker,* జింక వేటకాడు; మరుగువేట; ముందు, వెనుక కొనలు లేరిన గుడ్డటోపి.

deface, v.t. వికారమొనర్చు, విరూపముగ చేయు, అప్రతిష్ఠచేకూర్చు; చదువుటకు వీలులేనట్లు చెరుపు. ~ABLE a., ~MENT n.

de facto, a. & adv. వాస్తవికమైన, యథార్థమైన, వాస్తవముగా, చట్టరీత్యానో కాకుండగనో, (*king* ~, *the* ~ *king,* నిజముగా రాజ్యాధికారము చలాయించువాడు). [L]

defalcat|e, v.i. పరద్రవ్యమును దుర్వినియోగముచేయు, అపహరించు, కొదవచేకూర్చు. ~OR n.

defalcation, n. లోటు, కొరత; (నమ్మకద్రోహముతోడి దుర్వినియోగముచే డబ్బులో ఏర్పడు) లోటు, అట్లు దుర్వినియోగమైన ద్రవ్యపు మొత్తము.

defame, v.t. పేరు చెరుచు, అపకీర్తితెచ్చు; ఇతరులనుగూర్చి చెడ్డగా మాటాడు; defamATION n., defamaTORY a.

defatted, a. క్రొవ్వు తొలగింపబడిన.

default¹, n. లోపము, కొరత, లేమి, (*in* ~ *of*); అశ్రద్ధ, ఉపేక్ష, (*make* ~); *judgment by* ~, ప్రతివాది హాజరుకానందున చెప్పు తీర్పు; నిర్ణీతకాలమునకు పైకము చెల్లింపక పోవుట.

default², v.i. & t. **1.** కర్తవ్యనిర్వహణలో వెనుకబడు, వాయిదానాడు కోర్టుకు హాజరుకాకుండు; (డబ్బు) బకాయిపెట్టు; ~ER¹ n., నిర్ణీతకాలమునకు డబ్బు చెల్లింపనివాడు, (Mil.) సైన్యసంబంధమైన నేరముచేసిన సైనికుడు; (~*er sheet,* ఇట్టి నేరస్థుల పట్టీ; ఇప్పుడు దీనినే *conduct sheet* అను

చున్నారు). 2. గైరు హాజరైనవానిగా ప్రకటించి (వానికి) ఎదిరి పక్షముగా తీర్పుచెప్పు.

defeasance, n. రద్దు, చెల్లకుండునట్లు చేయుట.

defeasi|ble, a. రద్దుచేయదగిన, జప్తు చేయదగిన. ~BILITY n.

defeat, v.t., & n. భంగపరుచు; (Law) రద్దుపరుచు; (arch.) ఆశాభంగము కలిగించు, (ముఖ్యముగా యుద్ధము మొదలగువానియందు) ఓడించుట, భంగపాటు, రద్దు, నైరాశ్యము.

defeat|ism, n. ఓటమి సంగీకరించు స్వభావము, (ముఖ్యముగా ప్రజాభిప్రాయమునకు తల ఒగ్గుటద్వారా) ~IST n. & a.

defec|ate, v.t. మస్టును (గసిని) తీసివేయు, వడగట్టు, నిర్మలముచేయు, శుద్ధిచేయు; (lit. & fig.); (పాపము, మలము మొదలగువానిని) తొలగించు. ~ATION, ~atOR, nn.

defect, n., & v.i. లోపము, కొరత, న్యూనత; దోషము; (*has the ~s of his qualities*), సద్గుణములతోపాటు గోచరించు అవలక్షణములు; కళంకము. blemish; అసమగ్రత, లోటు; (v.i.) విడిచిపెట్టు.

defection, n. తన నాయకుడు, మతము,పక్షము మున్నగువానిపట్ల విధేయతను వదలిపెట్టుట; స్వధర్మపరిత్యజనము.

defective, a. & n. 1. లోపముగల, అసంపూర్ణ, కొరతగల; (Gram.) అన్ని విభక్తి రూపములు (సాధారణముగ ఉండవలసినవి) లేక కొన్నిమాత్రమే ఉన్న. 2. n. వికలాంగుడు. ~LY^{2} adv., ~NESS n.

|| **defence, *defense,** n. ఆత్మరక్షణ, కాపుదల (cf. OFFENCE, దాడి); (*best ~ is offence*, మొదటిదెబ్బతోనే తీయుట ఆత్మరక్షణకు ఉత్తమపద్ధతి); in cricket, wicket ను కాపాడుట; (*science* or *art of ~*), ముష్టియుద్ధము, లేదా కత్తి లేదా కర్రసాము; (Mil., pl.) దుర్గములు, కోటలు; (*line of ~*, దుర్గశ్రేణి); *~ in depth*, శత్రువు నెదుర్కొనుటకు వరుసలు వరుసలుగా కట్టిన దుర్గశ్రేణి; రక్షకము; (Law) తన నిర్దోషిత్వము నిరూపించుటకై చేయు వాదము; ముద్దాయి దోషనిరాకరణవాదము; Counsel for the ~, ముద్దాయితరపు న్యాయవాది; || *D~ of the Realm Act* (abbr. D.O.R.A., joc. *Dora*), యుద్ధసమయమున ప్రభుత్వమునకు విస్తృతాధికారము కలిగించిన (*1914* ఆగస్టు) ఇంగ్లండు శాసనము. ~LESS a., ~lessLY^{2} adv., ~lessNESS n.

defend, v.t. & i. తప్పించు, నివారించు; (arch.) ఇప్పటికిని God ~! అను ప్రయోగమునందు దైవము కాపాడుగాక అను అర్థమున (విరోధినుండి) కాచు, రక్షించు; (Law) వాదములో సమర్థించు; court మొదలగు వానిలో నేరము చేయలేదని వాదించు, సమర్థించు; ~ one*self*, ఆత్మరక్షణ చేసికొను.

defendant, n. ప్రతివాది; (cf. *plaintiff*); (attrib.) ప్రతివాదిగానున్న.

defender, n. సమర్థకుడు, రక్షకుడు, ఆదరించువాడు;అనుకూలముగ వాదించువాడు;*D~ of the Faith*, Luther ను ఖండించుచు వ్రాసినందుకు ఇంగ్లండురాజైన Henry VIII కు Pope పుత్రపౌత్ర పారంపర్యముగఅనుభవించు కొనునట్లు ఇచ్చిన బిరుదు (ధర్మరక్షకుడు అని భావము).

defenestration, n. కిటికీగుండా గిరవాటు వేయుట.

defense. See DEFENCE.

defensi|ble, a. యుద్ధము లేదా వాదములో సులువుగా కాపాడదగిన, న్యాయమని నిరూపింపదగిన. ~BILITY n., ~bLY^{2} adv.

defensive, a. & n. 1. రక్షణార్థమైన,సంరక్షకమైన, దురాక్రమణకుకాక ఆత్మరక్షణార్థము చేసిన. ~LY^{2} adv. 2. n. రక్షణ, ఆత్మరక్షణ (esp. *be stand, act, on the ~*).

defer^{1}, v.t. & i. వాయిదావేయు; *~red* ANNUITY; *~red pay*, సైనికుని జీతములో మినహాయించి పదవీ విరమణానంతరముగాని, మరణానంతరముగాని, మొత్తముగా ఇచ్చెడి సొమ్ము; (*~red* SHARE^{1}*s*); నేడు రేపుఅని జాగుచేయుట. ~MENT n.

defer^{2}, v.i. ఇతరుల అభిప్రాయములను లేదా కార్యములను మన్నించు; ఇతరుల తీర్పునకు లోబడు.

deference, n. (పెద్దలమాటకు) లోబడుట; (*pay* etc. *~ to*, ఇతరుల అభిప్రాయములను మన్నించు); గౌరవము; (*in ~ to*, పై అధికారులమీది గౌరవముతో). **deferenti-AL** a., **deferentialLY^{2}** adv.

deferent, a. (Physiol.) ద్రవము మున్నగు దానిని ఉద్దిష్ట స్థానమునకు చేర్చెడు నాళము; (rare) మన్ననతోకూడిన.

defiance, n. సవాలుచేయుట, బహిరంగ ధిక్కారము, అవిధేయత; ఆజ్ఞోల్లంఘనము; సమ్మచేయుట, నిష్ఫలముచేయుట; (*bid ~ to, set at ~, in ~ of*).

defiant, a. బహిరంగముగా అవిధేయత చూపెడి, ఎదురుతిరిగెడి, అనుమానముతోడను ముఖావముగను ఉండెడి. ~LY^{2} adv.

deficiency, n. లోపము, కొరత, కొరతపడిన భాగము, revenue మొదలగువానిలోని లోటు; *~ diseases*, ముఖ్యమైన పోషక పదార్థములు లేని ఆహారమువలన కలుగు వ్యాధులు.

deficient, a. అసంపూర్ణమైన, దోషసహితమైన, అసమగ్రమైన, లోపసహితమైన, అపర్యాప్తమైన, సరిపోని, బుద్ధిహీన, మందకొడి. ~LY^{2} adv.

deficit, n. లోటు, కొరత; ఆస్తికంటె అప్పు ఎక్కువగనుండుట.

de fide, pred. a. సమ్మకము కలిగించుటకు అవసరమైన. [L]

defier, n. ఎదిరించువాడు; సవాలుచేయువాడు.

defilade, v.t., & n. ఫిరంగిగుండ్ల వర్షము నుండి రక్షణ సాధించు; (n.) అట్టి రక్షణార్థము తీసికొను ముందు జాగ్రత్త లేదా చేసికొను ఏర్పాటు. (also *defilement*).

defile^{1}, v.i. & n. 1. ఒకరివెనుక నొకరు వరుసగా నడచిపోవు, శ్రేణులుగపోవు. 2. n. సైనికులుమాత్రమే నడచిపోగల ఇరుకుదారి; కొండలనడుమ పోవు ఇరుకుదారి.

defile^{2}, v.t. మురికిచేయు, అపవిత్రముచేయు, మైలపరుచు. ~MENT n.

defin|e, v.t. హద్దులనేర్పరచు, స్పష్టీకరించు, స్ఫుటపరుచు; (*well-~ed image*, స్పష్టముగ కానవచ్చు రూపము; *~e* one's *position*, స్థితిని కచ్చితముగ తెలుపు); సారాంశమును చెప్పు; నిర్వచించు, సమగ్ర లక్షణముచెప్పు. ~ABLE a.

definite, a. నిర్దిష్టమైన ఎల్లలుగల, నిశ్చితమైన, సుస్పష్టమైన, అసందిగ్ధమైన; నిష్కృష్టమైన; (Gram.) ~ *article*, the. ~LY^{2} adv., ~NESS n.

definition, n. అర్థవివరణము, నిర్వచనము, లక్షణము; (రేఖాచిత్రమునందు) రూపస్పష్టీకరణము; స్ఫుటత; (రేడియోధ్వనులలో లేదా television చిత్రములో) స్పష్టత; degree of accuracy.

definitive, a. నిశ్చితమైన, షరతులులేని, కడపటి (ఉత్తరము, సంధి, తీర్పు మొదలగువానికి సంబంధించి). ~LY^{2} adv.

deflagra|te, v.t. & i. తీవ్రజ్వాలలచే కాల్చి భస్మముచేయు; తీవ్రజ్వాలలలో కాలిభస్మ మగు. ~ATION, ~atOR, nn.

deflate, v.t. (tire మొదలగువానిలోనుండి) గాలిని బయటకువదలు; (Finance) ద్రవ్యోల్బణమును తగ్గించు; అట్టి విధానమును అనుసరించు. deflatION n.

deflec|t, v.t. & i. ప్రక్కకు, లేదా (అరుదుగా) క్రిందికివంచు, లేదా వంగు; (*deviate from*). ~tOR n.

deflexion, -ection, n. ప్రక్కకు లేదా క్రిందికి వంగుట, వంపు; సూటిమార్గమునుండి వైదొలగుట (lit. & fig.).

defloration, n. కన్యాత్వభంగము; చెరపబడుట (స్త్రీ).

deflower, v.t. కన్యాత్వముచెరుపు, సర్వనాశముచేయు; ravage, (వృక్షాదులను) పుష్పరహితముచేయు; బోడిగాచేయు.

defluent, a. & n. క్రిందికి ప్రవహించెడి (భాగము); మంచుగడ్డల అడుగు భాగము.

deforest, v.t. = DISFOREST.

deform, v.t. కురూపిగచేయు, వికృతమొనర్చు; (esp. in p.p. of person), వికృతమగు అవయవముగల వ్యక్తి, వికలాంగుడు).

deformation, n. అందము చెడగొట్టుట. వికృతముగాచేయుట; మరింత హీనస్థితికితెచ్చు మార్పు; (Reformation ను వ్యతిరేకించువారు వాడుపదము); శబ్దమునకు అపభ్రంశ రూపము; *dang* for *damn* etc.); (Physics) మార్పు నొందిన రూపము.

deformity, n. వైకల్యము, వికృతి; (Physical or moral), కురూపము.

defraud, v.t. (ఒకనిని) మోసగించు, మోసగించి (ఒకని సొత్తును) కాజేయు.

defray, v.t. వెలచెల్లించు, ఖర్చుచెల్లించు. ~ABLE a., ~AL(2) n.

defrock, v.t. = UNFROCK.

deft, a. కుశలమైన, నిపుణమైన, చేయితిరిగిన. ~LY[2] adv., ~NESS n.

defunct, a. చనిపోయిన; (*the* ~, చనిపోయిన వ్యక్తినిగూర్చి వ్యవహరించు రీతి); గతించిన, ఇప్పుడు అమలులోలేని.

defy, v.t. (arch. & joc.). పోటీకిరమ్మని సవాలుచేయు, ఋజువుపరచవలసినదని సవాలు చేయు, ప్రతిఘటించు; (వస్తువుల విషయమున) దుర్ఘటమగు.

degage, a. (fem. *-ee*) ఉదాసీనమైన, ఎట్టి జోక్యము లేని, సులభమైన, నిర్నిరోధమైన. [F]

degauss, v.t. అయస్కాంతికాకర్షణనుండి రక్షణ చేకూర్చు; (మందుగని వలని ప్రమాదము లేకుండ ఓడ మొదలగువాని చుట్టును ~*ing belt*, అనబడు విద్యుద్వలయమును ఏర్పాటు చేయుదురు).

degenerate[1], a. & n. 1. జాతి ధర్మములను కోల్పోయిన, పూర్వపు ఉన్నత స్థితినుండి దిగజారిపోయిన స్థితికి వచ్చిన; (Biol.) న్యూనజాతి జీవిగ మారిన. degenerACY n. 2. n. హీన స్థితికి వచ్చిన వ్యక్తి లేదా జంతువు.

degenerate[2], v.i. జాతి ధర్మములను కోల్పోవు; పూర్వపు ఔన్నత్యము చెడి హీన స్థితికి వచ్చు.

degeneration, n. క్షీణదశ, పతనస్థితి; (Path.) రోగము వలన కణజాలము (ధాతువు) శిథిలమగుట లేదా దాని నిర్మాణమునందు మార్పు వచ్చుట (esp. *fatty* ~ *of heart*).

deglutition, n. మ్రింగుట, కబళనము. swallowing.

degrade, v.t. & i. క్రింది స్థాయికి తగ్గించు, శిక్షగా పదవీభ్రష్టునిచేయు, దృష్టి (అంచనా) లో తక్కువ చేయు; పరువుకోల్పోవు, నైతికముగా నీచస్థితికివచ్చు; నీచపరుచు. degradING[2] a.; (Biol.) తక్కువ శ్రేణి జీవిగ) మార్చు, భ్రష్టమగు; (Geol.) శైథిల్యము నొందు (rocks etc.); ‖ (Camb. Univ. పరీక్షకు పోవుటను ఒక యేడాది వాయిదా వేయు). -degradATION n.

degree, n. 1. మెట్టు, అంతస్థు, tier, row, క్రమపరిణామమందలి దశ;(*by* ~*s*, క్రమేణ) వంశావళిలో ఒక తరము; *prohibited* ~*s*, వివాహ సంబంధములు కూర్చుటకు సమాన మూలపురుషునుండి లెక్కించినచో నిషిద్ధమైన ఒకటి, రెండు, మూడు తరముల సంఖ్య. 2. సంఘములో తరగతి, అధికారస్థాయి, సాపేక్ష దశ; (*each good in its* ~, దేని స్థానమున అది మంచిది, తీవ్రతలో లేదా మొత్తములో ఒక దశ (*to a high* or *the last* ~, (also colloq.), (*to a* ~, కొంత వరకు), 3. (విద్యాపట్టము లేదా గౌరవ పట్టము, *-honorary* ~). 4. (Gram.) విశేషణముల సామాన్య తరతమ భావము, as POSITIVE, COMPARATIVE, SUPERLATIVE. 5. (Geom. etc.) కోణాంశము, సమకోణమునందు 1/90 వ భాగము; లేదా వృత్తపరిధి యందు 1/360 వ భాగము (దీని సంకేతము °; ఉదా: 45°; ~ *of* LATITUDE, ఒక అక్షాంశము, దీని పరిమాణము సుమారు 110.4కి.మీ ; (Therm.) ఉష్ణమాపకములో ఒక అంశము. 6. **Third* ~, నేరమును ఒప్పించుటకై నిందితునిపై పోలీసు వారు జరుపు హింసాచర్య. ~LESS a.

degression, n. పడిపోవుట, తగ్గుదల, ఒక పరిమితికి లోబడిన మొత్తమునకు పన్నురేటు తగ్గుదల.

de haut en bas, adv. అనుగ్రహించుచున్నట్లు, అతిశయముతో, in a condescending or superior manner. [F]

dehis|ce, v.i. (bot.). కాయ పగిలి గింజలు వెదజల్లు, gape, burst open. ~cENCE n., బీజవిదళనము. ~cENT a.

dehortative, a. & n. నిరుత్సాహపరచెడి (వస్తువు).

dehumanize, -ise, v.t. మానవత్వలక్షణమును నశింపజేయు.

dehydrate, v.t. (chem.).(ఒక పదార్థములోని) జలమును లేదా జలాంశమును తొలగించు, నిర్జలీకరించు.

dehypnotize, -ise, v.t. లేపు, సమ్మోహక నిద్రనుండి మేల్కొల్పు.

de-icer, n. విమానపు రెక్కల మీద మంచు పేరకుండ నిరోధించుటకైన యాంత్రిక లేదా వైద్యుత సాధనము. **de-ice** v.t., (విమానముపై) మంచు పేరకుండునట్లు చేయు.

deicide, n. దైవఘాతుకుడు, దైవహత్య.

deictic, a. (philol., & gram.). నిర్దేశక, demonstrative.

deiform, a. దేవతాతుల్యమైన, దైవసమమైన.

deify, v.t. దేవతలశ్రేణిలో చేర్చు; దైవతుల్యముగ నొనర్చు, ఆరాధించు. deiFICATION n.

deign, v.t. సరిపడునని తలంచు, సమాధానము మొదలగునవి ఇచ్చుటకు దయతో అంగీకరించు.

dei gratia, adv. దైవానుగ్రహమువలన. [L]

de integro, adv. క్రొత్తగా, మరల. [L]

deism, deist, nn. దేవుడున్నాడని నమ్ముచు, దైవప్రబోధము మొదలగువానిని నిరాకరించు; దైవదర్శనాదు (revelations) అందు విశ్వాసము లేకపోవు; ఆ మతమునకు చెందినవాడు, ప్రకృతిసిద్ధ మతమును అనుసరించువాడు. deistIC(AL) aa.

deity, n. దైవత్వము, దైవగుణము, దైవము; *the D~*, సృష్టికర్త, ఈశ్వరుడు.

deject, v.t. చిన్నబుచ్చు; నిరుత్సాహపరుచు; (usu. in p.p.). ~edLY[2] adv.

dejecta, n. pl. మానవుల లేదా జంతువుల మలము.

dejection, n. ఖిన్నత, నిరుత్సాహము; (Med.) మలోత్సర్జనము, మలము.

dejeuner, n. ప్రాతఃకాల అల్పాహారము; ముఖ్యముగా పండుగ భోజనమువంటిది. [F]

de jure, a. & adv. పేరుకు హక్కుమాత్రము గల; నామమాత్రమైన; adv. హక్కుదృష్ట్యా, చట్టముప్రకారము, (king etc. ~, (సింహాసనముపై) హక్కుగల రాజు; *the ~ king*; cf. DEFACTO). [L]

dekko, n. (sl.). వీక్షణము, చూపు. (*let's have a ~*).

delaine, n. సన్నని వస్త్రము, మస్లిన్, light, dress-fabric.

delate, v.t. నేరము మోపు, impeach (person); ఫిర్యాదుచేయు, report (offence). **delatION, delatOR**, nn.

delay, v.t. & i., & n. వాయిదావేయు(ట) జాగుచేయు, మందకొడి(గా నుండు), అంతరాయము (కలిగించు).

del credere, a., adv., & n. (commerc.). కొనుగోలు చేయువాడు మోతుబరియని వ్యాపార ప్రతినిధి ఇచ్చు హామీననుసరించి (నట్టి); n. ఇట్లు హామీఇచ్చినందుకు వ్యాపార ప్రతినిధికి ఇచ్చెడి రుసుము. [It.]

dele, ముద్రణసూచన (abbr. *d*); (సూచించిన అక్షరమును లేదా పదమును తొలగించు, delete.

delectable, a. హర్షదాయక, మనోహర.

delectation, n. సంతోషము, ఆనందము, enjoyment (usu. *for* one's ~, ఆత్మసంతుష్టికై).

delectus, n. వివిధ గ్రంథభాగములతో కూర్చిన పాఠ్యగ్రంథము.

delegacy, n. ప్రతినిధులను నియమించు పద్ధతి; ప్రతినిధిగా నియామకము; ప్రతినిధి బృందము, ప్రతినిధి మండలి.

delegate[1], n. నియుక్తుడు, సభకు పంపునట్టి ప్రతినిధి, deputy.

delegate[2], v.t. ప్రతినిధిగాపంపు, depute, (తన అధికారము మొదలగువానిని తన ప్రతినిధికి) అప్పగించు; *~d legislation*, Parliament చట్టములద్వారా మంత్రులకు శాసన తుల్యములగు ఉత్తరువులుచేయు అధికారమిచ్చుట.

delegation, n. ప్రతినిధికి అధికారమిచ్చుట, ప్రతినిధివర్గము, రాయబారివర్గము.

delete, v.t. (అచ్చులో అక్షరము, పదము, వాక్యసముదాయము మొదలగువానిని, తీసివేయు, తొలగించు. **deletION** n.

deleterious, a. శారీరకముగనో, నైతికవిషయముగనో చెరుపుచేసెడి; హానికరమైన (injurious). ~LY[2] adv.

delf(t), n. హాలెండులోని *Delft*, లో తయారగు పింగాణిసామగ్రి, glazed earthenware.

deliberate[1], a. ఉద్దేశపూర్వకమైన, కావలెననిచేసిన; తాపీగా ఆలోచించి చేసిన, జాగరూకమైన, సావధానమైన, తొందరపాటులేని. ~LY[2] adv., ~NESS n.

deliberate[2], v.i. & t నిదానముగ ఆలోచించు; చర్చించు, సంప్రతించు, సలహాపొందు.

deliberation, n. యుక్తాయుక్త వివేచన, పర్యాలోచన, ముందువెనుకలు ఆలోచించుట, ఔగాములు కారణసహితముగా చర్చించుట; నెమ్మది,నిదానము; slowness of movement, చర్చ.

deliberative, a. చర్చకై లేదా పర్యాలోచనకై నియుక్తమైన, తత్సంబంధమైన (~ *assembly* or *functions*). ~LY[2] adv.

delicacy, n. సౌకుమార్యము, మృదుత్వము, రమణీయమైన, నాజూకుతనము, కోమలత్వము; బలహీనత, గాయము, జబ్బు మొదలగువానికి వశమగు (గురియగు) లక్షణము, జాగ్రత్త తీసికొనవలసిన అవసరము, వివేచన, నిపుణత; చూచుటకు ఇంపై ఉండుట; సునిశితమైన (వ్యక్తుల ఇంద్రియముల లేదా సాధనముల) స్వభావము; ఇతరుల భావములను మన్నించుట; ఎదుటివారి మనస్సు నొప్పింపకుండుట; సిగ్గుపడవలసిన పనులనుండి తప్పుకొనుట; రుచ్యమైన ఆహారపదార్థము.

delicate, a. సరసమైన, ఆహ్లాదకరమైన, రుచికరమైన, నివాసము, భోగము, స్త్రీవలె ప్రవర్తించు - క్రమముగా (~ *living, nurture, upbringing*), లేత, సుకుమారమైన, మృదువైన (*a ~ touch*). ~LY[2] adv.

***delicatessen**, n. pl. రుచికరమైన వంటకములు అంగడిలో పెట్టి అమ్ముట.

delicious, a. కమ్మని; ఆహ్లాదకర; delightful, (taste, smell or the sense of humour). ~LY[2] adv., ~NESS n.

delict, n. శాసన ధిక్కారము, నేరము; (*in flagrant ~*, = IN FLAGRANTE DELICTO).

delight, v.t. & i., n. **1.** సంతోషపడు, ఆనందించు, సంతోషపరచు; (*shall be ~ed to*, ఆహ్వానము నంగీకరించుటలో; *was ~ed with* or *at the result*, మోజుపడు); (in p.p., *the books ~ed in by the many*). **2.** n. ఆనందము, ఆహ్లాదముకూర్చెడి వస్తువు. ~FUL a., ~fulLY[2] adv., ~SOME a. (literary).

Delilah, Da-, n. మోహిని, మోసకత్తె; temptress.

delimit(ate), vv.t. హద్దులు నిర్ణయించు. **delimitATION** n.

deline|ate, v.t. పటముగ్రాయు, చిత్రించు, వర్ణించు, portray. ~ATION, ~atOR nn.

delineavit, -vunt, L. vb. sing. & pl. (usu. abbr. *del.*), ఫలానావారు దీనినిగ్రాసిరి, so-&-so drew this.

delinquency, n. కర్తవ్యోల్లంఘనము; అపరాధము, చేయవలసినదానిని చేయక వదలిన పాపము; అకార్యము.

delinquent, a. & n. **1.** అపరాధియైన. **2.** n. నేరస్థుడు, అపరాధి.

deliques|ce, v.i. కరుగు, ద్రవించు; (fig.) కరిగిపోవు; (Chem.) లవణము తాను కరిగిపోవునంతవరకు వాతావరణమునుండి చెమ్మను గ్రహించు. ~cENT a., ~cENCE n.

delirious, a. పిత్తోద్రేకముచే సంధించిన, ఒడలుతెలియక ప్రేలెడి; పరవశత్వముతో కూడిన. ~LY[2] adv.

delirium, n. (జ్వరములోకలుగు) సంధి ప్రలాపము; అపస్మారకస్థితి; ఏవేవో దృశ్యములను చూచినట్లు (చూడకున్నను) భావించుట; పారవశ్యావస్థ; ~ *tremens* (abbr. *d.t.*), త్రాగుడు ముదురుటవలన భయంకర మానసిక భ్రమలతోకలుగు సంధిరోగము.

delitescent, a. **delitescence**, n. గుప్తమైన, నిద్రాణమైన (స్థితి).

deliver, v.t. రక్షించు, కాపాడు, విముక్తి కలిగించు; ప్రసవించు (usu. pass.; also fig, *was ~ed of a sonnet*); (esp. చాలకాలమునుండి మనస్సులో అణచిఉంచిన) అభిప్రాయము మొ.నిని వెల్లడించి, బరువుదిగు

కొను; (judge, తీర్పును) ప్రకటించు; అధీనముచేయు, వశముచేయు, మరియొకరి స్వాధీనముచేయు; (ఉత్తరములు, బంగీలు, అడిగిన సరుకులు ఎవరివివారికి) ఇచ్చు, అందజేయు, ముట్టచెప్పు, బట్వాడాచేయు (~ *the goods*, fig. తనకు సంబంధించినంతవరకు ఒప్పందము నెరవేర్చు, ముందుకు ... ము నడచుకొను); (కోటను) ఒప్పగించు, ఇచ్చివేయు; (Law) (esp. seal వేసిన దస్తావేజును స్వీకర్తదారునికి) విధ్యుక్తముగా ఒప్పగించు, *seal* & ~; (దెబ్బ)వేయు, (బంతి) విసరు, వేయు, (దాడి) చేయు; ~ *battle*, మనస్సునాకర్షించు అదను, లేదా కోరాడు ... అవకాశము విసువరుండు; ... చెప్పు, వివరించు, (*well-~ed sermon*). ~ABLE a.

deliverance, n. రక్షణ, విడుదల, విముక్తి; నొక్కి వక్కాణించిన, లేదా మర్యాదకొరకు చెప్పిన అభిప్రాయము, (in jurors' oath) తీర్పు, నిర్ణయము.

deliverer, n. కృతార్థములలో; esp. రక్షకుడు, విమోచకుడు.

delivery, n. ప్రసవము; అప్పగింత, ఇచ్చివేయుట;(ఉత్తరములు మొ.ని)బట్వాడా (*the first, the two-o'clock*, ~); (Law) ఆస్తిని చట్టబద్ధముగా స్వాధీనముచేయుట, దానపత్రమును వాక్కుచాదినసుగాని, మధ్యవర్తికిగాని అప్పగించుట; ఆయుధమును విసరుట, వేయుట (esp. of cricket-ball in bowling), ఆయుధము, (cricket ఆటలో) బంతి మొ.నిని విసరెడు విధానము; (*a good* ~, *high* ~); భాషణము, ఉపన్యాసము మొ.వి (*its ~ took two hours*), మాట్లాడెడు, లేదా ఉపన్యసించెడు విధానము, వాగ్ధోరణి (*a telling* ~).

dell, n. లోయ, కనుమ; usu. ఇరువైపుల చెట్లతో ఆవరింపబడిన కోన.

Della Cruscan, a. & n. Florence లో గల della Crusca అను సాహిత్యసంస్థకు సంబంధించిన (సభ్యుడు); కృత్రిమసాహిత్య ప్రక్రియను అనుసరించెడు; 18 వ శ. చివరిభాగమున England లో ప్రారంభమైన కృత్రిమ కవితారీతులను అనుసరించెడి వర్గమునకు సంబంధించిన (సభ్యుడు).

delouse, v.t. పేలు మొ.ని పీడ వదలించుకొను.

Delphian, Delphic, aa. Delphi నగర దివ్యవాణి వంటి దివ్యవాణికి సంబంధించిన; దురవగాహమైన, గూఢమైన, సందిగ్ధమైన.

Delphin, a. Louis XIV కుమారుడు, DAUPHIN కొరకై తయారుచేసిన సంపుటములో నున్నట్టి, *the ~ classics* or *text*.

delphinine, n. (chem.). ఔషధములలో ఉపయోగించు విషసంబంధమైన ఒక alkaloid.

delphinium, n. Larkspur మొ. పూలమొక్కల జాతి.

delphinoid, n. & a. dolphins, porpoises, grampuses మొ. సముద్ర జంతువుల వర్గమునకు చెందిన (జంతువు).

delta, n. Greek వర్ణమాలలో D (Δ, δ) అను అక్షరము; నదీముఖద్వారమున ఏర్పడు త్రికోణాకారమగు భూమి; **deltaIC** a.; ~ *metal*. రాగి, తుత్తునాగము, ferro-manganese కలిపిన మిశ్రలోహము; ~ *rays*, radium, polonium, uranium మొ. ధాతువులు వెలిగక్కు అల్పప్రవేశక శక్తిగల కిరణములు; ~*wing*, విమానములో త్రికోణాకారముగా వెనుకకు వంగిన రెక్క.

deltoid, a. & n. త్రికోణాకృతి గల; ~ *muscle* or ~, భుజమును పైకెత్తుటకు సహాయపడు దండకండరము.

delude, v.t. వంచించు, మోసగించు.

deluge, n., & v t. **1.** జలప్రళయము, వెల్లువ, (*the D~*, (Bibl.) Noah కాలమునాటి జలప్రళయము); కుంభవృష్టి; వాక్ప్రవాహము మొ.వి. **2.** vb. ముంచెత్తు, జలమయము చేయు, (lit. & fig.).

delusion, n. మోసము, వంచన, వంచించుట, వంచింపబడుట, భ్రాంతి, భ్రమ, (esp. మతిభ్రమణము ఫలితముగా ఏర్పడిన) తప్పు అభిప్రాయము. ~AL a.

delusive, a. భ్రమగొలిపెడు, మోసగించెడు, నిరాశ కలిగించునట్టి, అయథార్థమైన. ~LY² adv., ~NESS n.

de luxe, a. & adv. భోగయుక్తమైన, పరిపుష్టమైన, మేలిరకపు; adv. భోగిగా; పరిపుష్టముగా. [F]

delve, v.t. & i, & n.(arch., poet., & dial.). **1.** త్రవ్వు, పరిశోధన మొ.ని లో బాగుగా పరిశ్రమించు; తరచు; (రోడ్డు మొ.వి) క్రిందికి దిగు, పల్లముగ ఉండు. **2.** n. గుంట; పల్లము, ముడుత.

demagnetiz|e, -is|e, v.t. అయస్కాంత లక్షణము లేకుండచేయు. ~ATION n.

demagog|ue, n. ప్రసిద్ధికెక్కిన ప్రజానాయకుడు; ప్రజలను రెచ్చగొట్టగల నాయకుడు; మిత్రులకు భేదము కల్పింప సమర్థుడు. **demagogIC** a., ~ISM(2), ~Y¹, nn.

demand¹, n. అధికారముతో అడుగుట; అట్లు అడుగబడెడి వస్తువు, అర్థనము, గిరాకీ; (Pol. Econ.) (*payable on* ~, అడిగిన వెంటనే చెల్లింపనగు); కొనబోవువాడు వస్తువు ధరను గూర్చి తెలిసికొనుట. (*laws of supply and* ~, in Pol. Econ.; *in* ~, గిరాకీ ఉన్న; అందరూ అత్యవసరమని అడిగెడి (*many ~s on my time*)..

demand², v.t. అధికారికముగ అడుగు; అపేక్షించు (*piety ~s it; task ~s skill*); కోరుకొను, పట్టుపట్టి తెలియగోరు, (~ *one's business*, అతడేమి కోరుకొనుచున్నాడో). ~ABLE a., ~ANT(1) n.

demarcation, n. సరిహద్దురేఖను నిర్ణయించుట; (esp. *line of* ~), v.t. **demarcate**, ఎల్లలు ఏర్పరుచు.

demarche, n. ప్రతికా వ్యవహారపు భాషలో రాజకీయపుఎత్తు. [F]

dematerialize, -ise, v.t. & i. అభౌతికము చేయు, అగు; ఆధ్యాత్మికము చేయు, అగు.

deme, n. (Gk hist.). ప్రాచీన Attica రాష్ట్రములోని నగరము.

demean¹, v. refl. ~ one*self*, ప్రవర్తించు, నడచుకొను, (always with adv. or adv. phr.).

demean², v.t. (usu. refl.). నింద్యముగా చేయు, అప్రతిష్ఠపాలు చేయు.

demeanour, n. వైఖరి, బాహ్యవర్తనము.

dement, v.t. పిచ్చెత్తించు; (usu. in p.p. పిచ్చెత్తిన). **dementedLY²** adv.

dementi, n. అధికారికముగ పుకార్లు మొ. ని ఖండించుట. [F]

dementia, n. (med). మనోదౌర్బల్యముతో కూడిన ఒకవిధమైన ఉన్మాదము, చిత్తవైకల్యము.

demerara, n. Demerara లో చెరకుగడనుండి తయారగు గోధుమ వన్నెగల ఒక విధమైన ముడిచక్కెర.

demerit, n. అయోగ్యత; అవలక్షణము; లోపము, తప్పు, దోషము. ~oriOUS a.

demesne, n. **1.** (Law) తన అనుభవములోనిది (భుక్తము), స్వాస్థితము (esp. *hold in* ~, హక్కుభుక్తములలో ఉంచుకొను; అట్టి భుక్తములో ఉన్న భూమి): *Royal* ~, రాజు

యొక్క లేదా ప్రభుత్వము యొక్క స్వంత భూమి, భూరూపమైన సొత్తు (స్థిరాస్తి), జమీ; *State* ~, రాష్ట్రానికి చెందినభూమి. **2.** రాజు అధికారములోనున్న రాజ్యము, దేశము, రాష్ట్ర పాలనలోనున్న ప్రదేశము; రాజ్యము, స్థిరాస్థి, భూమి; ప్రదేశము, క్షేత్రము.

demi-, pref., అర, అర్ధ, సగము; పాక్షికమైన, అసమగ్రమైన; ఇప్పుడు చాలవరకు SEMI-. దీని స్థానమును ఆక్రమించినది. ~*-tasse* [F], (నల్లని కాఫీగల) చిన్న cup.

demigod, n. పాక్షికముగా దేవాంశ సంభూతుడు, దివ్యపురుషుడు.

demijohn, n. చుట్టును వెదురుపేళ్ళు అల్లిన సీసా, లేదా జాడీ. (3-10 గాలనులు పట్టునది).

demilitarize, -ise, v.t. (సరిహద్దులనుండి, ఒక ప్రాంతమునుండి) సైన్యమును ఉపసంహరించు.

demilune, n. (fortif.). బురుజులను కాపాడుటకై నిర్మించిన దుర్గముఖము.

demi-mond|e, n. కులటల వర్గము. ~**aine** n. [F]

demi-rep, n. జారిణి అని అనుమానింపబడు స్త్రీ (abbr. for *demi-reputable*).

demise, v.t. & n. వీలునామాద్వారా గాని, కౌలుద్వారాగాని దానవిషయము తెలుపు(ట); చనిపోవుటవలననో, పరిత్యజించుట వలననో పదవి మొ.ని సంక్రమింపజేయు(ట); (esp. ~ *of the Crown*; transf., చావు). **demisABLE a.**

demisemiquaver, n. (mus.). ఒక స్వరవిశేషము, స్వరములో సగము.

demission, n. రాజీనామా, పరిత్యాగము.

demit, v.t. & i. రాజీనామాచేయు (office or abs.).

demiurge, n. Plato తత్త్వశాస్త్రములో సృష్టికర్త (also క్రైస్తవులదేవుడు) సృష్టికార్య క్రమములో సహాయకదేవతలు). **demiurgIC a.**

demob, v.t. సైన్యమునుండి విడుదలచేయు; (esp. in p.p.) అట్లు విడుదలపొందిన వ్యక్తులు.

demobiliz|e, -is|e, v.t. యుద్ధమునకు సిద్ధముగామున్న సైనికదళములను ఉడలను విడుదలచేయు; సైన్యములను ఎత్తివేయు. ~**ATION n.**

democracy, n. ప్రజాప్రభుత్వము,జనతంత్రము; రాజకీయముగ హక్కులులేని వర్గము.

democrat, n. ప్రజాస్వామ్యవాది; *(*D*~)* Democraticపక్షసభ్యుడు.**democratISM**(3)n.

democratic, a. ప్రజాస్వామ్య సంబంధమైన, ప్రజాస్వామ్యమువంటి, ప్రజాస్వామ్యమును బలపరిచెడి, లేదా ఆచరించెడి; *D~ party,* Republican party కి వ్యతిరేకముగా, సమాఖ్యలోని హక్కులకంటె, రాష్ట్రస్వాతంత్ర్యమును వ్యక్తి స్వేచ్ఛను బలపరిచెడి పక్షము. **democratICALLY** adv., **democratIZE** v.t. & i., **democratizATION** n.

Democritean, a. Democritus అను Greek దార్శనికునకు, అతని హాస్యమునకు, అతని పరమాణువాదమునకు సంబంధించిన.

demode, a. వాడుక తప్పిపోయిన, పద్ధతి మారిన, out of fashion. [F]

Demogorgon, n. ఒక భయంకర నరకదేవత.

demography, n. ప్రజావర్గము స్థితిని తెలుపు ప్రధాన గణాంకము; (Geog.) జనాభా శాస్త్రము. **demoGRAPHER** n., **demoGRAPHIC** a.

demoiselle, n. (ఉత్తర Africa లోని) ఒక జాతి కొంగ.

demolish, v.t. పడగొట్టు, కూల్చు; నాశనము చేయు, కూల్చివేయు; తినివేయు. **demoliTION** n.

demon, dae-, n. అతిమానుషవ్యక్తి, దయ్యము, భూతము; దేవత; రాక్షసుడు; (~ *bowler*, అమితవేగముగ బంతి విసరువాడు; రూపుగొన్న (రూపెత్తిన) దౌష్ట్యము లేదా మోహము; *is a ~ for work,* కష్టమునకోర్చి పనిచేయువాడు); **demono-** comb. form, **demonOLATRY, demonOLOGY,** nn.

demonetize, -ise, v.t. (లోహము మొ.నిచి) నాణెముగా ఉండు విలువను రద్దుచేయు, చలామణినుండి తొలగించు.

demoniac, a. & n. భూతావిష్ట (వ్యక్తి); దయ్యముపట్టిన (వ్యక్తి), వెర్రి ఆవేశముతో కూడిన.

demoniacal, a. = prec. adj. (in ~ *possession,* భూతావేశము), దయ్యమునకు సంబంధించిన.

demonic, dae-, a. = prec.; ధర్మావేశముతో కూడిన, అతీంద్రియశక్తి ఆవేశించిన.

demonism, n. భూతముల లేదా పిశాచముల ఉనికిలోను, వాని శక్తిలోను నమ్మకము.

demonize, -ise, v.t. demon గా మార్చు లేదా చిత్రించు.

demonstra|ble, a. తార్కికముగా నిరూపింపదగిన, ప్రదర్శింపదగిన. ~**BILITY** n., ~**bLY**² adv.

demonstrate, v.t. & i. (భావములు మొ.నిని) ప్రదర్శించు, ప్రకటించు; ఉదాహరణముల, ప్రయోగములద్వారా వర్ణించు, వివరించు; నిరూపించు, ప్రత్యక్షముగా ప్రదర్శించు; తార్కికముగా సత్యము నిరూపించు; ఒక వస్తువు ఎక్కడ ఉనికి సాధ్యముగానుండు; సైనికవిన్యాసము జరుపు; బహిరంగసమావేశముల యందలి ప్రదర్శనములో పాల్గొను. **demonstrANT**(1) n.

demonstration, n. (భావములు మొ.ని) ప్రకటనము; ప్రదర్శనము; తార్కిక నిరూపణము; స్పష్టమైన రుజువు, ఉపపాదన; (*to* ~, పరిష్కారముగా దృష్టాంతము; బోధనకు ఉపకరణములుగా ఉదాహరణములను,ప్రయోగములను ప్రదర్శించి వివరించుట; ఎదుటివానిని లోబరచుకొనుటకు, ఇతర చర్యలను కప్పిపుచ్చుటకు, శాంతి సమయమున యుద్ధ సన్నద్ధతను అభినయించుటకు, సైనికశక్తిని ప్రదర్శించుట; రాజకీయపు లేదా ఇతర సమస్యాపై బహిరంగ సమావేశములో, ఊరేగింపులలో అభిప్రాయములను ప్రకటించుట. ~**IST** n., ~**AL** a.

demonstrative, a. & n. నిర్దేశకము, ప్రదర్శకము; (esp. in gram. ~ *pronoun* or *adjective*), రూఢిపరిచెడి, నిర్ధారణాత్మకమైన, తార్కికమగు పరిష్కారముగా, భావములను పైకి ప్రకటించెడి (~ *person, behaviour, affection,* etc.). ~**LY**² adv., ~**NESS** n.

demonstrator, n. demonstrate చేయువ్యక్తి; ప్రయోగ నిర్వహణలో professor కు సహాయకుడు; బహిరంగ ప్రదర్శనములో పాల్గొనువాడు.

demoraliz|e, -is|e, v.t. నీతి చెడగొట్టు; (వ్యక్తికి, సైనికదళమునకు) క్రమశిక్షణ లేకుండచేయు; ధైర్యము చెదరగొట్టు. ~**ATION** n.

demortuis nil nisi bonum, sent. చనిపోయినవారిని గూర్చి మంచితప్ప చెడు చెప్పరాదు. [L]

Demos, n. మూర్తీభవించిన ప్రజాసామాన్యము లేదా రూపుగొన్న ప్రజాస్వామ్యము.

Demosthenic, a. Demosthenes వంటి లేదా అతని ఉపన్యాసాలను పోలిన; వాగ్ధాటి; దేశ భక్తి ప్రబోధించునట్టి.

***demote,** v.t. [illegible] లేదా క్రిందిగతికి తగ్గించు. demot**ION** n.

demotic, a. [illegible] (Archaeol.) [illegible] (of ancient Egyptian writing).

demulcent, a. & n. [illegible] (ఔషధము).

demur, v.i. & n. **1.** [illegible] (Law) [illegible] demurr**ANT**(1) n. **2.** n. అభ్యంతరము చెప్పుట, [illegible] (usu. *without, no,* ~).

demure, a. [illegible] ~**LY**[2] adv., ~**NESS** n.

demurrable, a. (esp. legal). అభ్యంతరము చెప్పదగిన.

demurrage, n. [illegible] Bank of England [illegible] ($1\frac{1}{2}$*d.* per *oz*).

demurrer, n. [illegible]

demy, n. (pl. *-ies*). [illegible] size ([illegible] 44.7 cms. × 56.5 cms.; [illegible] cms × 50 cms.); ‖ Oxford లోని Magd. College [illegible] ~**SHIP** n.

den, n. [illegible]

denarius, n. (pl. *-ii*). ప్రాచీన [illegible] నాణెము.

denary, a. దశాంశ, decimal, [illegible], cf. ten.

denationaliz|e, -is|e, v.t. (జాతికి) జాతీయతా ప్రవృత్తి లేకుండచేయు; (వ్యక్తిని) జాతిబాహ్యునిగా ప్రకటించు; (సంస్థను) ప్రభుత్వ జాతీయ స్వామ్యమునుండి తొలగించు. ~**ATION** n.

denaturaliz|e, -is|e, v.t. స్వభావమును, ప్రకృతిని మార్చు; అసహజముగా మార్చు; (usu. refl.) పౌరత్వము లేకుండచేయు. ~**ATION** n.

denature, v.t. పెనీరు, సారాయము మొ. నిటి క్రిత్రిమ సహజ లక్షణమును లేదా స్వభావమును మార్చు. **denaturant** n.

denazi|fy, v.t. Nazism ను దాని ప్రభావమును తొలగించు. ~**FICATION** n.

dendrite, n. చెట్టువంటి, లేదా పాచివంటి చారలుగల రాయి, లేదా ఖనిజము den-drit**IC** a.

dendr(o)-, -i-, comb. forms, వృక్షసంబంధమైన. dendri**FORM**, dendr**OID**, aa., dendro**LOGY**, dendro**LOGIST**, nn., dendro**PHIL(E)**, dendro**PHOBE**, aa., & nn.

‖ **dene**[1], n. (సముద్రతీరమునొద్దన ఉండు) ఇసుక పర్ర; ఇసుకదిబ్బ.

dene[2]. See DEAN[2].

denegation, n. (arch.). నిరాకరణము.

dene-hole, dane-, n. (archaeol.). England, France దేశములలో కొన్నిచోట్ల కొంత (10 metre ల) లోతు నేలలో తిన్నగాన మార్గములద్వారా తొలిచిన తర్వాత సుద్ద నేలలో విశాలమైన గదివంటి గుహలను నిర్మించుట (ఇవి ప్రాచీనములు).

dengue, n. కీళ్ళ నొప్పులతోను, శరీరముపై పొక్కులతోను కూడిన ఒక అంటువ్యాధము.

deniable, a. కాదనదగిన, నిరాకరించదగిన.

denial, n. కోరికను నిరాకరించుట. = SELF-~, ఫలానావిషయము సత్యముకాదని చాటుట; (*meet charge with flat* ~), లేదా అసత్యే లేదనుట; ఖండించుట; ఒకానొక వ్యక్తికి సంబంధించిన నాయకత్వాది నిరాకరణము.

denier[1], n. కాదనువాడు, లేదనువాడు.

denier[2], n. **1.** (arch. or obs.) తక్కువ మొత్తము లేదా తక్కువ విలువగల నాణెము. **2.** (commerc. also denyer): సిల్కు, రేయాను మొ.నిని తూచుటకు దాని మేలిమిని నిర్ణయించుటకు ఉపయోగించు తూనికరాయి.

denigr|ate, v.t. నలుపుగాచేయు; అప్రతిష్ఠ పాలుచేయు. ~**atOR** n., ~**ATION** n.

denim, n. ఒకరకపు twill గుడ్డ; overalls కు ఉపయోగించునది.

denitrate, denitrify, vv.t. nitric acid గాని, nitrous acid గాని, nitrate లుగాని లేకుండ చేయు.

denizen, n., & v.t. **1.** నివాసి, వాస్తవ్యుడు; నివాసాధికారముకను; కొన్ని యితర హక్కులను పొందిన విదేశీయుడు; జాతీయము చేసి కొన్న అన్యదేశ్యపదము, జంతువు లేదా మొక్క. ~**SHIP** n. **2.** v.t. ~ గా చేర్చుకొను (usu. pass).

denominate, v.t. పేరుపెట్టు, పేర్కొను.

denomination, n. పేరు, పదవి, వర్గ నామము; (నాణెములు, బరువులు మొ.ని) వర్గ నామము (*reduce to the same* ~, *money of small* ~*s*); పేరుగల శాఖ, రకము, మతశాఖ; ~**AL** a., (~*al education,* ఒకానొక చర్చి సూత్రముల ననుసరించి బోధించు విద్య. ~al**IZE**(3) v.t.

denominative, a. పేరుపెట్టెడి, పేరువలె వాడదగిన.

denominator, n. హరము, విభాజకము, భిన్నములో క్రిందిఅంకె; *common* ~, వివిధ భిన్నముల హారముల క.సా.గు.; (also fig.) సాధారణాంశము.

denotation, n. నిర్దేశనము, గుర్తు, సూచన, గుర్తులనుగాని, సంకేతములనుగాని వ్యక్తీకరించుట; వరుసగా, పదవి; పదముయొక్క అర్థము; (Log.) జాతిబోధ, విస్తృతార్థము (cf. CONNOTATION).

denotative, a. నిర్దేశకమైన; (Log.) స్థూలనిర్దేశముచేసెడి (cf. CONNOTATIVE). ~**LY**[2] adv.

denote, v.t. తెల్పరచు, నిర్దేశించు, గుర్తించు; గుర్తుగాఉండు; (Log.) పేరుగా వాడబడు (*the word* white ~*s all white things, as snow, paper foam*). ~**MENT** n.

denouement, n. నాటకము, నవల మొ.నిలో నిర్వహణసంధివంటిది; సమస్యాపరిష్కారము. ఉపసంహారము.

denounce, v.t. శాపనార్థములుపెట్టు; వ్యతిరేకముగాచాటు; బహిరంగముగా నిందించు, నిరాకరించు; సైనిక ఒప్పందము సంధి మొ. నిని రద్దుచేయనున్నట్లు ప్రకటించు. ~**MENT** n.

de nouveau, adv. మరల, క్రొత్తగా మొదలుపెట్టు. [F]

de novo, adv. = Prec. [L]

dense, a. దట్టమైన, నివిడమైన, సాంద్రమైన; గుమికూడిన; మందబుద్ధిగల, మూర్ఖ, మూఢ. ~**LY**[2] adv., ~**NESS** n.

density, n. సాంద్రత; (Physics) బరువునకు, పరిమాణమునకు నడుమ నిష్పత్తి; సమ్మర్దము, గుమికూడిన స్థితి; మూర్ఖత, మాంద్యము.

dent, n., & v.t గంటు, మొద్దువారిన పరికరముతో(వలె) చేయబడిన గాటు; v.t. గంటు పడునట్లుచేయు.

dental, a. & n. దంత్య, దంత్యసంబంధమైన; ~ *letter*, దంత్యవర్ణము. ~IZE (3) v.t.

dentate, a. (bot. & zool.) పళ్ళుగల, రంపము వంటి అంచుగల. dentATION n., dentato- comb. form.

denti-, comb. form. దంత-, ~*lingual*, దంతములతోను, నాలుకతోను ఉచ్చరించెడి. ~FORM, dentiGEROUS, aa.

denticle, n. చిన్నపల్లు = DENTIL. denticulAR[1] a., denticulATE[2], or -ated, aa., denticulATION, n.

dentifrice, n. పళ్ళుతోముటకుపయోగించు powder, paste మొ.

dentil, n. ప్రాచీన శిల్పకళలో స్తంభములోని cornice క్రింది దీర్ఘచతురస్రాకార ఫలక సముదాయములో ఒకటి (often ~*-cornice*, ~*-band*, ~*-moulding*).

dentine, n. పళ్ళలో ప్రధానధాతువు.

dentist, n. దంతవైద్యుడు, పళ్ళుకట్టువాడు. ~RY n.

dentition, n. పళ్ళు మొలచుట, పళ్ళువచ్చుట; teething; జంతువులలో దంతముల స్వాభావిక రచనాక్రమము.

denture, n. కట్టుడుపళ్ళ చట్రము, కృత్రిమ దంతశ్రేణి.

denude, v.t. నగ్నముచేయు; వస్త్రము, ఆస్తి, గుణము మొ.వానిని లేకుండచేయు,తొలగించు; (Geol.) పైనున్నవాని నన్నిటిని తీసివేసి (శిల, నిర్మాణము మొ.వానిని) అనావృతము చేయు, విశోషీకరణముచేయు. denudATION n., denudATIVE a.

denunciation, n. అధిక్షేపణ, బహిరంగ నిరాకరణ. denunciatIVE, denunciatORY, aa., denunciatOR n.

deny, v.t. లేదని, కాదని చాటు (~ *the charge, the possibility, that it is so, this to be the case*; rarely with *but* after neg. *I don't ~ but he may have thought so*); ఖండించు, త్రోసిపుచ్చు, (~ *one's word, signature, faith, leader*); నిరాకరించు (*I was denied this, this was denied me*, or *to me*), ~ *oneself*, స్వసుఖము, స్వలాభము వదలుకొను, అభుక్తోజనముచేయు; ఇంటియొద్ద లేడను, ఇతరులను చేరనీయకుండు.

‖ **deodand,** n. (hist.). ఒకరి మరణమునకు కారణమైనవాని సంపదలో దానధర్మములు మొ. వానికి వినియోగించుటకై ప్రభుత్వము వశపరచుకొన్న సొత్తు, దేవధనము.

deodar, n. దేవదారు.

deodoriz|e, -is|e, v.t. వాసనను పోగొట్టు, కంపు పోగొట్టు; శుభ్రముచేయు. ~ATION, ~ER[1](2), nn.

deontology, n. ధర్మశాస్త్రము, నీతిశాస్త్రము. deontoLOGICAL a., deontoLOGIST n.

Deo optimo maximo, phr. సర్వోత్తముడైన భగవంతునికి (అర్పణముచేయునపుడు ప్రయోగించెడు పదబంధము). [L]

Deo volente, adv. (abbr. D.V.). దైవేచ్ఛ ఉన్నచో, దేవుడు మేలుచేసినచో; ఏ విఘ్నము కలుగనిచో. [L]

depart, v.i. & t. (Poet., arch., etc.) తరలిపోవు; బయలుదేరు; సెలవు తీసికొను; మరణించు, (~ *from life*, ~ *this life*); వైదొలగు, తప్పినడచు, (~ *from custom*).

departed, a. & n. గతకాలీన (~ *greatness*); మరణించిన (వ్యక్తి; esp. *the* ~).

department, n. ఒక విభాగము, లేదా శాఖ, ఇలాకా (ముఖ్యముగా పురపాలక, లేదా రాష్ట్ర పాలక కార్యాలయములలోనిది); France లో పరిపాలన మండలము; *~ *store*, అన్ని సరకులు సరఫరా చేయు పెద్ద దుకాణము. departmentAL a., departmentalLY[2] adv.

departure, n. నిర్గమనము, వెళ్ళిపోవుట, బయలుదేరుట, (*the ~ platform*); వైదొలగుట, (*from* truth, standard); (esp. *new* ~); (Naut.) ఓడ ప్రయాణమునందలి రేఖాంశముల మార్పిడి మొత్తము.

depastur|e, v.t. & i. (పశువులు మొ.) గడ్డి మేయు; (పశువులను) మేపు; (of land) (పశువులకు) మేతనిచ్చు. ~AGE n.

depauperize, -ise, v.t. దారిద్ర్య బాధనుండి ఉద్ధరించు, తప్పించు.

depend, v.i.(poet., & arch.). వ్రేలాడు; ఉపజీవించు, పోషణలోనుండు, ఆధారపడు, (*it ~s upon himself*, అనగా అతని ప్రయత్నములు, నేర్పు, జ్ఞానము మొ.ని పై; also abs. in *that ~s*, ఇదమిత్థమని చెప్పలేము); వ్యాకరణరీత్యా ఆధారపడు; పోషణకై ఆధారపడియుండు, (*she ~s upon her own efforts, her pen, her mother, my help*); నమ్మకముగా ఆధారపడవచ్చును (esp. in imperat., ~ *upon it*, నీవు నమ్మవచ్చును); (దాని ఫలితము మొ.నికై) నిరీక్షించు, నమ్మకొని యుండు.

dependab|le a. ఆధారపడదగిన, నమ్మకొనియుండదగిన. ~leNESS n., ~LY[2] adv.

dependant, -ent[1], n. ఆశ్రితుడు, ఇతరులపై ఆధారపడువాడు; ఉపజీవి, సేవకుడు.

dependence, n. అన్యాధీనత; పరతంత్రత; నమ్మకము; ఆధారము.

dependency, n. (ఒకరి) ఆశ్రయములో నున్నది, అధీనమై యున్నది, esp. అట్టి దేశము, రాజ్యము, రాష్ట్రము, సామంత రాజ్యము.

dependent[2], a. మరొకదానిపై ఆధారపడెడి, పరతంత్రమైన, అనిశ్చితమైన, పరాధీనమైన, అప్రధానమైన (Gram. ~ clause, phrase, word etc.).

depic|t, v.t. ఆకృతిని గీచి కాని, రంగులలో గాని చిత్రించు, వర్ణించు; portray in words; ~tER[1], ~tOR, ~tION, nn., ~tIVE a.

depicture, v.t. చిత్రించు, depict, picture.

depil|ate, v.t. వెంట్రుకలు తొలగించు; జుట్టు రాలజేయు. ~ATION, ~atOR nn., depilatORY a. & n.

deplet|e, v.t. ఖాళీచేయు, శక్తిని తగ్గించు. depletION n., ~IVE a. & n., ~ORY a.

deplor|e, v.t. దుఃఖించు, పశ్చాత్తాపము నొందు; అపనిందపాలగు, be scandalized by. ~ABLE a., ~abLY adv., ~aBILITY, ~ableNESS nn.

deploy, v.t. & i., & n., (mil.). 1. (సైన్యములు) వ్యూహములుగా ఏర్పడు, లేదా ఏర్పరచు. ~MENT n. 2. n. వ్యూహరచనము.

deplume, v.t. ఈకలు తీయు.

depolariz|e, -is|e, v.t. (Opt.). (కిరణపు) ధ్రువాభిముఖ్యతను మార్చు; (Electr. & Magn.) కేంద్రాభిముఖ్యతను తొలగించు; (fig.) (నమ్మకము, అభిప్రాయము మొ.నిని) చెదరగొట్టు, సడలజేయు, పోగొట్టు, నశింపజేయు. ~ATION, ~ER[1](2), nn.

deponent, a. & n. 1. కర్మణిరూపము గలిగి కర్తర్యర్థము నిచ్చు (క్రియ). 2. n. సాక్షి, ప్రమాణపూర్వకముగా సాక్ష్యము చెప్పువ్యక్తి. 2. n. సాక్షి, ప్రాతిమూలకముగా వాఙ్మూలమిచ్చు వ్యక్తి.

depopul|ate, v.t. & i. జనాభా తగ్గించు, లేదా తగ్గు. ~ATION n.

deport, v.t. 1. నడిపించు లేదా నడుచుకొను, ప్రవర్తించు. 2. ప్రవాసమునకు పంపు. deport-ATION, deportEE, nn.

deportment, n. నడత, నడవడి, ప్రవర్తన; (chem.) రసాయన ప్రయోగములలో లోహము మొ.ని ప్రవర్తించు క్రమము.

depos|e, v.t. & i. సింహాసనభ్రష్టుని - ముఖ్యముగా చేయు, పదవీభ్రష్టుని చేయు. ~ABLE a.; న్యాయస్థానమున ప్రమాణపూర్వకముగా సాక్ష్యమిచ్చు.

deposit[1], n. నిక్షేపము; bank మొ.నిలో దాచ నిచ్చిన సొమ్ము; పణము, పగటు బాకీను; పేరుకొని గట్టిపడిన పొర; ప్రోగుపడినది.

deposit[2], v.t. నిర్దిష్ట స్థానములో ఉంచు; (గుడ్లు మొ.నవి) పెట్టు; నిలిపివేయు, (bank మొ.నిలో) దాచిపెట్టు, పణముగా ఇచ్చు.

depositary, n. న్యాసము గ్రహించిన వ్యక్తి.

deposition, n. సింహాసనము నుండి భ్రష్టు చేయుటను ది సుద్దే వ్రాతపూర్వకముగా ప్రమాణము; పదవీచ్యుతి, సింహాసనభ్రష్టు గావించుట, ప్రమాణపూర్వకముగా సాక్ష్యము చెప్పుట, నిక్షేపము; deposit చేయుట.

depositor, n. ధనము మొ.వి దాచిన వ్యక్తి; ఒక సంస్థలో deposit చేయుటకు వాడు ఉపకరణము.

depository, n. నిక్షేప స్థలి (lit. & fig.); = DEPOSITARY.

depot, n. 1. (Mil.) యుద్ధ సామగ్రులుంచెడి చోటు; ఒక regiment ప్రధాన కార్యస్థానము; సైనికులను చేర్చుకొని శిక్షణయిచ్చు కేంద్రము; పరదేశములకు పంపని సైనిక విభాగము. 2. ఉగ్రాణము; railway station.

deprave, v.t. చెరచు, భ్రష్టుచేయు; శీలము, అలవాట్లు మొ.నిలో నీతిభ్రంశము కలిగించు; a. భ్రష్టమైన. depravATION n.

depravity, n. దుర్నీతి, చెడునడత; దుర్మార్గము; (Theol.) మానవుని స్వతస్సిద్ధమైన భ్రష్టత్వము.

deprecat|e, v.t. కూడదని వాదించు, వలదని వేడు (~e one's anger, కోపము తగదని చెప్పు); వ్యతిరేక భావమును ప్రకటించు లేదా అసమ్మతిని తెలియజేయు (~e war, ~e hasty action, ~e panic). ~ing-LY[2] adv., deprecATION n., ~IVE, ~ORY, aa.

depreciat|e, v.t. & i. విలువ తగ్గు, తగ్గించు; బజారు ధర మందగింపజేయు; డబ్బు విలువ తగ్గించు; నిరాకరించు, చులకనచేయు. ~ingLY[2] adv., ~ORY a.

depreciation, n. అరుగుదల, వాడుక మూలకారణములుగా విలువ తగ్గించుట, తగ్గుట.

depredation, n. (usu. pl.). దోపిడి, కొల్లగొట్టుట.

depredator, n. కొల్లగొట్టు వ్యక్తి.

depress, v.t. అణచు, అదుము; తగ్గించు; (esp. వర్తకములో) మాంద్యము కలిగించు; నిరుత్సాహము కలిగించు, స్వరస్థాయి తగ్గించు; *~ed classes* (Indian pol.), పీడిత వర్గములు, సంఘములోని దిగువ స్థాయి వర్గములు, అస్పృశ్యులు. ~IBLE a.

depressant, a. & n. (med.). ఉపశామకమైన (ఔషధము).

depression, n. క్రుంగిపోవుట, పల్లము; (Astron.) దిక్చక్రమునుండి (దిగువగా ఉన్న) నక్షత్రము మొ.ని కోణదూరము; (వాణిజ్య) మాంద్యము; దిగులు, అధైర్యము; (Meteorol) వాయుగుండము (వర్షము మొ.ని) స్థాయి తగ్గుదల.

depressor, n. (anat.). ~ *muscle* or ~ అవయవము మొ.నిని క్రిందికి కదుపుటలో పని చేయు కండరము.

deprivation, n. నష్టము, లేమి, నష్టపరుప బడుట; (esp. మతసంస్థలో) పదవీచ్యుతి; నష్టము ననుభవించుట (*that is a great* ~).

depriv|e, v.t. లేకుండ చేయు; (ముఖ్యముగా మతాధికారులను) పదవినుండి తొలగించు. ~ABLE a., ~AL(2) adv.

de profundis, n. & adv. దుర్భరమైన శోకము, పొర్లిపొర్లి వచ్చు రోదనము. [L]

depth, n. లోతు; లోతుగానున్న స్థితి; పైనుండి క్రిందికి, ఉపరితలమునుండి లోపలకు, లేదా ముందునుండి వెనుకకుకొలుచు కొలత; గాంభీర్యము, గాఢత, అయోమయ స్థితి; బుద్ధి సైశిత్యము; (రంగు మొ.ని) చిక్కదనము, సైల్యము మొ.వి; (pl) లోతెక్కువగ ఉన్న నీరు; పాతాళము; నడుమ (*in the* ~ *of winter*); మిగుల అపూర్వమైన, లోతైన భావనాస్థితి, (*cry from the* ~*s*, ~ *of inspiration*, ~*s of degradation*); అంతర్భాగము; *out of* one's ~, కాళ్ళకు అందనంత లోతున; (fig.) తలకుమించిన పనికి పూనిన; *~-charge*, జలాంతర్గామిపై ప్రయోగించు, ఉద్దేశించిన లోతున పగులు bomb.

depur|ate, v.t. & i. శుద్ధిచేయు, శుద్ధమగు. ~ATION n., ~atOR n., depuratIVE a. & n.

deputation, n. ప్రతినిధివర్గము; రాయబారి వర్గము.

depute, v.t. (పనిని, అధికారమును) తన స్థానమును మరొకనికి అప్పగించు; తన స్థానమున మరొకని నియోగించు.

deputize, -ise, v.t. ప్రతినిధిగా వ్యవహరించు; (ముఖ్యముగా) సంగీతకచేరిలో కళాకారుడు రానిచో ఆ స్థానమును స్వీకరించు.

deputy, n. ప్రతినిధి స్థానాపన్నుడు; (*by* ~, ప్రతినిధిద్వారా; ~ *lieutenant*, abbr. D.L., of Lord Lieutenant of county); ప్రతినిధి వర్గసభ్యుడు; parliamentary ప్రతినిధి (*Chamber of Deputies*, France మొ. దేశములలో Parliament దిగువసభ): ~-, తాత్కాలిక ప్రతినిధి. ~SHIP n.

deracinate, v.t. వేళ్ళతోసహా పెకలించు; ఉన్మూలించు.

derail, v.t. & i. పట్టాలు తప్పునట్లుచేయు (usu., pass.); v.t. (rarely) పట్టాలుతప్పు. ~MENT n.

derange, v.t. కలవరపరుచు, తారుమారు చేయు; పిచ్చెక్కించు; (esp in p.p.) కలత పరుచు, ఆటంకపరుచు. ~MENT n.

derate, v.t. రేటు తగ్గించు (*derating scheme, bill*).

deration, v.t. (ఆహార పదార్థములు మొ.నికి) పంపిణీపద్ధతి ఎత్తివేయు.

Derby, n. 1. Epsom లో ఏటేటా జరుగు గుర్రపుపందెము; *~day*, ఆ పందెములు జరుగురోజు; *~dog*, పనిలేక అక్కడ తిరుగు కుక్క, (fig.) అసందర్భపు ప్రశ్న. *2. (*d~*), ఒకరకపు bowler hat.

Derbyshire, a. ~ *neck*, గొంతుమీది కణితి, గళగండము; ~ *spar*, ~ లో లభించు ఒక ఖనిజము.

de regle, pred. a. ఆచారరూఢమైన, ఔచిత్య సహితమైన, ఉచితమైన. [F]

derelict a. & n. పరిత్యక్తమైన, యజమాని

లేని, (esp. of ship at sea.); వదలివేసిన ఆస్తి, esp. ఓడ; ముఖ్యముగా సముద్ర మధ్యమందలి ఓడకు సంబంధించిన విలువైన వస్తువులు; సంఘము వెలివేసిన (వ్యక్తి).

dereliction, n. విడిచిపెట్టుట, పరిత్యక్తత, వదలిపెట్టబడుట; సముద్రపు ఆటువలన క్రొత్త భూమి పైకి తేలివచ్చుట; అశ్రద్ధ; కర్తవ్య పాలనలో లోపము; ప్రమత్తత, లోపము.

derequisition, v.t. (స్వాధీనపరుచుకొనిన ఆస్తిని) విడుదలచేయు.

deride, v.t. గేలిచేయు, పరిహసించు.

de rigueur, pred. a. యథోచితమైన, ఆచారానుగుణముగ, మర్యాదతోకూడిన (*evening dress is* ~). [F]

derision, n. ఎగతాళి, అపహాస్యము (*hold* ~, *have*, *in* ~, గేలిచేయు; *be in* ~, అపహాస్యముపాలగు; *bring in to* ~, అపహాస్యముపాలుచేయు); హాస్యాస్పదమైనది.

derisive, derisory, aa. హేళనతోకూడిన (~ *cheers*), పరమార్థముగా గ్రహింపరాని; వెక్కిరింతగా గాని, హాస్యాస్పదముగా గాని నిరూపించు; పరిహాసభాజనముగా ప్రయత్నించు. **derisive**LY[2] adv.

derivation, n. ఒక ఆధారమునుండి (మూలము నుండి) నిష్పాదనముచేయుట, ఒకదానినుండి రూపణము, ఒకచోటనుండి వచ్చుట; నివృత్తి; పదమునుండికాని ధాతువునుండికాని రూప నిష్పత్తి; శబ్దవ్యుత్పత్తి; పరిణామసిద్ధాంతము. ~IST n.

derivative, a. & n. నిష్పన్నమైన, వ్యుత్పన్నమైన (వస్తువు, పదము, రసాయనిక ద్రవ్యము, మొ. వి); మౌలికముకాని. ~LY[2] adv.

derive, v.t. & i. పొందు, సాధించు; (ఒకానొక ఆధారమునుండి, లేదా భావములో, (ఆలోచనలో కలిగిన ఆధారమునుండి); ప్రాతిపదిక (మూలము)ను కనుగొను; సంగ్రహించు, సేకరించు, (జ్ఞానము, సత్యము; భావములు మొ.వి) నుండి ఊహించు, అనుమానించు; ఉత్పాదించు; వ్యుత్పత్తిసాధించు. ~ABLE a.,

derm, n. చర్మము, epidermis అను పై పొర క్రిందనుండు సహజమైన చర్మము. ~AL, ~IC,aa., ~at(o)-, -~o-, comb-forms, ~atITIS n., ~atoLOGY, ~atoLOGIST, nn.

dern, = DARN[2].

dernier ressort, n. అంత్యోపాయము, తెగించి చేయుపని [F]

derogate, v.i తక్కువచేయు; న్యూనత నాపాదించు; ప్రమాణములో పడిపోవు, మాని కొనిపోవు; అవమానము కలిగించు పనిని చేసి నైనచేయు; న్యూనత కలిగించు; న్యూనత నాపాదించు పనిచేయు.

derogation, n. కొంచెపరచుట, శాసనము, అధికారము, పదవి, హోదా మొ. వానిని తక్కువ పరచుట; భగ్నముచేయుట; క్షీణత, దిగజారిపోయిన స్థితి; అవమానము.

derogatory, a. ప్రతిష్ఠకు ముప్పుచు స్వభావము గల, కొంచెపరిచెడి, గౌరవభంగము కలిగించెడి; పాడుచేసెడి, చెడ్డపేరువచ్చెడి; హోదాకు తగని రీతిగా దిగజారెడి.

derrick, n. బరువులెత్తుటకు వాడెడు సాధనము; నూనిబావులమీదనుండు చట్రపు నిర్మాణము.

derring-do, n. (pseudo-arch.). సాహసము, దుస్సాహసము.

derringer, n. చిన్నదై వెడల్పాటి గొట్టము గల చిన్న పిస్తోలు.

derris, n. ఉష్ణమండలములో పెరుగు ఒక అడవితీగల జాతి; ఇటువంటివానిలోని కొన్ని దుంపలతో తయారుచేయు క్రిమిసంహారకము.

derv, n. లారీలు మొ. నికి వాడెడు ఒక విధమైన ఇంధనతైలము (*Diesel-engined road vehicle*).

dervish, n. ఫకీరు, ముస్లిము జోగులు (*dancing* or *whirling* ~, *howling* ~, ప్రార్థన, ఆయా పంథాకుగల నియమములను అనుసరించి) స్వశిక్షణాధ్యాయము.

descant[1], n. (Poet.) గీతము, పాట; (Mus.) ఒక స్వరవిశేషము.

descant[2], v.i. ప్రసంగించు; ప్రశంసించు, (~ *upon the beauties of*).

descend, v.i. & t. క్రిందికివచ్చు, దిగు, దిగు, పడిపోవు,జారు, (~*ing letter*,అచ్చు కూర్పులో దిగువకు జారిన అక్షరము); క్రమేణ పట్టాలగు; హఠాత్తుగ పైబడు; కథాకథనము మొ.ని యందు పూర్వవృత్తాంతమునుండి తరువాతి వృత్తాంతమునకు ఉపక్రమించు, ఎక్కువ నుండి తక్కువకు దిగు; (Math., ~*ing series of numbers*, సంఖ్యల అవరోహణక్రమము); సామాన్యమునుండి విశేషమునకు దిగజారు; వంశస్థుడై ఉండు, వారసత్వముద్వారా గుణగణములు, ఆస్తి, హక్కులు పొందు; కొలను నకు లేక నిరపేక్షముగా సంక్రమించు. ~ER[1] n.,

descendant, n. సంతతివాడు, వంశీయ వ్యక్తి లేదా వస్తువు

descended, p p. (వంశము మొ.ని నుండి) పుట్టిన, ఉద్భవించిన.

descendible, -able, a. వారసత్వముద్వారా సంక్రమింపచేయగలిగిన.

descent, n. క్రిందికి దిగుట (వదలు); పల్లపు ప్రదేశము, దిగుడు దారి; (ముఖ్యముగా సముద్రమునుండి) హఠాత్తుగా ముట్టడి ముట్టుట; దిగజారుట, ప్రాముఖ్యము తగ్గిపోవుట, ప్రమాణమున తరిగిపోవుట; నాశనమగుట, పతనము, పారంపర్యము, ప్రమాణము; వంశము (*lineal succession of four* ~*s*); వారసత్వముద్వారా సంక్రమించు సొత్తు, సంక్రమము, లక్షణములు.

describ|e, v.t. వర్ణించు, లక్షణములు పేర్కొను, గుణవిశేషములుచెప్పు; (*should* ~*e him as a scoundrel*); (Geom.) గుర్తులు చేయు, రేఖాగణితము గీయు; విన్నగా కాని, వర్ణనాత్మకముగా గాని తెలుపు. ~ABLE a.

description, n. వివరణ, (వ్యక్తి, వస్తువు, సన్నివేశము మొ.ని) వర్ణన; (*answers to the* ~, వర్ణించిన లక్షణములు సరిపడుచున్నవి); సమగ్ర నిర్వచనము; రకము, విధము, తరగతి (*no food of any* ~, *tyrant of the worst* ~).

descriptive, a. వర్ణన యోగ్యమైన (~ *touches*), వర్ణన ప్రావీణ్యముగల (~ *writer*). ~LY[2] adv.

descry, v t. కనుగొను; దూరమునుండి, పని గట్టుటలో సంపూర్ణముగాచూచు (lit. & fig.).

desecr|ate, v.t. అపవిత్రముచేయు, మైల పరచు. ~ATION, ~atOR, nn.

*__desegregate__, v.t. (పాఠశాలలు మొ.నిలో) జాతి విచక్షణ తొలగించు.

desensitize, -ise, v.t. (photographic plates, మొ.ని) గ్రాహకత్వము తగ్గించు, లేదా నశింపజేయు.

desert[1], n. యోగ్యత; పాత్రత; సచ్ఛీలము; ~LESS a.; యోగ్యులు; (pl.) (మంచి, చెడు) ఫలాలు, (*reward him according to his* ~*s*).

desert[2], a. & n. 1. నిర్జనమైన, పాడుపడిన, ఊసరమైన. 2. n. ఎడారి, మరుభూమి, (fig.) ఆసక్తి కలిగించని శుష్కవిషయము; ~ *rat*, (colloq) 7 వ (British) సాయుధపటాలము నందలి సైనికుడు, ఈ పటాలము jerboa

(ఎడారి యొక్క) ఆస్ట్రేలియా సంచిహ్నముగా గలిగినట్టిది. బ్రిటిష్ ఆఫ్రికా లో 1941-42 లో ఎడారి యుద్ధములో పోరాడెను.

desert³, v.t. & i. విడిచిపెట్టు, (నమ్మినను) విడిచిపెట్టు; సైన్యమునుండి పారిపోవు లేక వైదొలగు; తొలగిపోవు, కానివి, విడిచి, మానివేయు, నిష్ఫలమగు; విడిపోవు, (*his presence of mind* ~*ed him*); ~ER¹, desertION, nn.

deserv|e, v.t. & i. యోగ్యతగలిగియుండు, పాత్రుడగు; తగిన ప్రతిఫలము పొందుటకు అర్హుడగు. ~edLY² adv.

deserving, a. అర్హతగల; తగినట్టి, తగిన, యోగ్యతగలిగిన, అర్హతగలిగియుండు.

deshabille, n. = DISHABILLE. [F]

desicc|ate, v.t. (ఎండు నిచ్చు) నిలువ యుండునట్లు ఎండబెట్టు. ~ATION, ~atOR, nn., ~ATIVE a.

desiderate, v.t. (pedant). లేనిని వాంఛించు, కోరు, కావలెనని కోరు.

desiderative, a. & n. (gram.). (ఇచ్ఛార్థము) ఇచ్ఛార్థక (పదము).

desideratum, n. (pl. -*ta*). లోపము, కొరత; అభిలషింపదగిన వస్తువు.

design¹, n. మనస్సులోని ప్రణాళిక, ఎదురించుట లేక ప్రతికూల ఆలోచన (*has* ~*s upon me*); ఉద్దేశము (*whether by accident or* ~); లక్ష్యసాధన మార్గము, సాధనము, ఒక ప్రణాళిక ప్రకారము ఆలోచించుట. అట్టి ఆలోచన ఆధారముగా దేనిని అస్తిత్వమును నిరూపించుట; నమూనా; చిత్రపటము, విన్యాసము; కళ, సాహిత్యములలో రచనకు ఆధారముగా ఏర్పరచుకొనిన స్థూలరూపము.

design², v.t.&i. వ్యక్తినిగాని, వస్తువునుగాని, ఒకానొక సేవకై నియమించు; పథకము వేయు; ఉద్దేశించు, (~*s an attack*); చిత్రపటము గీసియుంచు; భవనము మున్నగువాని నిర్మాణమునకై నమూనాలు చేయువాడగు. ~edLY² adv.

designate¹, a. (placed after its noun). నియుక్తుడై యుండి పదవి చేపట్టని (*bishop* ~ etc.).

designate², v.t. పేర్కొను, నిర్దేశించు, గుర్తించుటకు పిలుచు పేరు, లేదా చిహ్నము కలిగియుండు; వ్యవహరించు; పదవికి నియోగించు.

designation, n. పదవికి నియోగించుట; పదవి, లేదా హోదానామము.

designer, n. వృత్తులలో, esp. పరిశ్రమల (ఉత్పత్తిదారుల) యజమానులకు నమూనాలు తయారుచేయువాడు.

designing, a. వృత్తులలో; esp. జిత్తుల మారియైన, కపటియైన.

desipience, n. అల్పత్వము, కొంటెతనము.

desira|ble, a. కోరదగిన, యుక్తమైన. ~BILITY, ~bleNESS, nn., ~bLY² adv.

desire¹, n. తీరని ఆశ, వాంఛ, కోరిక; ప్రార్థన, వాంఛితము.

desire², v.t. కోరు, అర్థించు, (abs.) ఆశపడు; ఆదేశించు (~ *him to wait*).

desirous, pred. a. కోరెడి, అపేక్షించెడి కోరిక గల, అపేక్షగల.

desist, v.i. (పని) మానివేయు, (పాపకార్యము నుండి) విరమించు.

desk, n. పొరుగులు గలిగి, కూర్చుండుటకు పీఠ ముతో జతపరచిన బల్ల లేక పెట్టె; వాలుగా ఉండు వ్రాతబల్ల, మేజా; *the* ~, వ్రాత పని. ~FUL(2) n.

desman, n. పురుగులను ఆహారముగా గ్రహించు ఎలుకను పోలిన రష్యాదేశపు జలచరమైన ప్రాణి.

desolate¹, a. ఒంటరియైన, ఏకాకియైన; నిర్జనమైన; పాడుపడిన పరిత్యక్తమైన; నిస్సారమైన, దీనమైన. ~LY² adv., ~NESS n.

desolat|e², v.t. నిర్మానుష్యముచేయు; నాశనము చేయు; (వ్యక్తిని) దీనునిగాచేయు. ~OR n.

desolation, n. నిస్సహాయ స్థితి; ఒంటరితనము; దారుణ దుఃఖము.

despair, n. & v.i. 1. నిరాశ, నిరాశాజనక వస్తువు. 2. v.i. ఆశ వదలుకొను; నిరాశ చెందు, (*his life is* ~*ed of*). ~ingLY² adv.

|| **despatch**. See **disp-**.

desperado, n. (pl. -*oes*). తెంపరి, అగంతాయి, దుస్సాహసికుడు, హింసాపరుడు.

desperate, a. ఆశ లేని; ప్రమాదభరితమైన, అసాధ్యమైన; నిరాశచే ఎదురుతిరిగిన, విశృంఖలమైన, తెగింపు గల; అంతిమప్రయోజనమునకై సమస్తమును ఒడ్డెడి; desperATION n.; మిక్కిలి పెద్దదైన, (*a* ~ *night, storm etc.*); అత్యధికమైన, విపరీతమైన, (~ *fear, a* ~*fool*). ~LY² adv., ~NESS n.

despicab|le, a. నీచమైన, హేయమైన. ~LY² adv.

despise, v.t. నిరసించు, ఈసడించు, తృణీకరించు.

despite, n. & prep. దౌర్జన్యము, గాయము; ఈర్ష్య; దెబ్బతినిన ఆత్మగౌరవము, (*died of mere* ~); *in* ~ *of*, ~ *of*, ~, అయినప్పటికిని, అయినను. ~FUL a., ~fulLY² adv.

despoil, v.t. దోచుకొను, లేకుండచేయు, కొల్లగొట్టు. ~ER¹, ~MENT, despoilATION, nn.

despond, v.i., & n. 1. బేజారగు, ఆశవదలు, అధైర్యపడు; ~ENCY n., ~ENT a., ~entLY², ~ingLY², advv. 2. n. (Arch., only in SLOUGH *of D*~), అధైర్యము, నిర్వేదము.

despot, n. నిరంకుశ ప్రభువు; ~IST(2) n.; క్రూరుడైన ప్రభువు, ప్రజలను పీడించు రాజు. despotIC a., despotICALLY adv.

despotism, n. నిరంకుశ పాలన, యథేచ్ఛా పాలన; అట్టి పాలనలోని రాజ్యము.

desquam|ate, v.i. పొలుసులు రాలు. ~ATION n., desquamatIVE, desquamatORY, aa.

dessert, n. || భోజనాంతమున వడ్డించు పండ్లు, తీపి పిండివంటలు మొ.వి. ~-SPOON.

destination, n. గమ్యము, గమ్యస్థానము.

destine, v.t. భవిష్యత్తును నియమించు, నిర్దేశించు, విధించు, ఏర్పరచు, నిర్ణయించు, (chiefly in pass.); (*was* ~*d to*, ఈ విధముగా జరుగవలసి ఉన్నది).

destiny, n. పూర్వనిర్దిష్టములు; దైవము, విధి, అదృష్టము, నియతి; (వ్యక్తి లేదా దేశపు) భవితవ్యము, అంత్యము, పర్యవసానము.

destitute, a. నిరాధారమైన, దిక్కులేని; అక్కరవస్తువు లేదా నిత్యావసర వస్తువు లభింపని. destitutION n.

destrier, n. (hist.). యుద్ధపు గుర్రము.

destroy, v.t. కూల్చు, వధించు; నాశముచేయు; పాడుచేయు, నిరుపయోగము చేయు, నిష్ప్రయోజనము చేయు. ~ABLE a.

destroyer, n. కృదర్థములలో; esp. (orig. *torpedo-boat* ~), శత్రువుల నౌకలను torpedo లతో ఎదిరించి స్వపక్షపు నౌకలను కాపాడుకొను ఒకరకపు యుద్ధ నౌక.

destructi|ble, a. నాశము చేయుటకు వీలైన. ~BILITY n.

destruction, n. నాశనము, ధ్వంసము; నాశము

చేయుట; నాశము చేయబడుట; వినాశ హేతువు, (*is our* ~).

destructive, a. & n. **1.** నాశము చేయుచున్న, వినాశకరమైన, కేవల ఖండనాత్మక విమర్శ లేదా పద్ధతి. ~LY² adv., ~NESS n. **2.** n. వినాశకారణమైన వ్యక్తి లేదా వస్తువు. || **destructor,** n. చెత్తను కాల్చివేయు పొయ్యి.

desuetude, n. నిరుపయోగమగుట, మూల పడుట.

desulphuriz|e, -is|e, v.t. గంధకరహితము చేయు. ~ATION n.

desultor|y, a. క్రమరహితమైన, ఒకవిషయము నుండి మరొక విషయమునకు దాటవేయు, ఒక పద్ధతి లేని; అసంబద్ధ. ~iLY² adv., ~iNESS n.

desynonymize, -ise, v.t. (పర్యాయ పద ముల) అర్థభేదముతెలుపు.

detach, v.t. విడదీయు, తొలగించు; ~*ed mind, view,* etc , నిష్పక్షపాతముగాచూచు, దురభిప్రాయములేకుండు; ~*ed house,* ఇటు అటు ఇళ్ళులేని ఒంటరియిల్లు; (Mil. & Nav.) (ఓడను, దళమును) ప్రత్యేక కార్యమునకై పంపు. ~ABLE a., ~ed LY² adv., ~edNESS n.

detachment, n. వేరుచేయుట; (సేన మొ. నిలో) ఒక ప్రత్యేక కార్యమునకై వేరుచేసిన పెద్ద భాగము; నిర్లిప్తత, స్వయముగా నిర్ణ యమునకువచ్చు స్వభావము, వైదొలగి ఉండుట.

detail¹, n. ప్రతియంశమును ప్రత్యేకముగా చూచుట; (*in* ~; *go into* ~), సూక్ష్మవివ రణము, అల్పమైన, అప్రధానమైన అంశము (*but that is a* ~); ~ED² a., భవనము, చిత్రము మొ. ని యందలి చిన్నచిన్న అలం కరణములు, వానిని తీర్చు పద్ధతి; (Mil.) దళ ములకు ఆనాటి విధుల పురమాయింపు; చిన్న సైనిక విభాగము.

detail², v.t. వివరములు తెలుపు; సందర్భాను సారముగ వివరించు; (Mil.) ప్రత్యేక విధు లను పురమాయించు.

detain, v.t. నిర్బంధించు, నిరోధించు; ఆపు, నిలిపిఉంచు; (అప్పు మొ. వి) చెల్లిపకుండ నిలుపు, నిలిచియుండజేయు; అడ్డువేయు. ~EE n.

detainer, n. (legal). అప్పునకు హామీగా ఋణగ్రస్తునిసొమ్ము తనవద్ద పూచీగా నిలిపి ఉంచుట; వ్యక్తిని నిర్బంధములో ఉంచుట; ఖైదులోఉన్నవ్యక్తిని మరొక కారణము సృష్టించి ఖైదులోనే నిలిపిఉంచవలెనని దాఖలుచేయు దరఖాస్తు.

detect, v.t. (దోషిని నేరము చేయుచుండగా) కనిపెట్టు; ఆచూకీతీయు; ఉనికి కనుగొను. detectABLE a., detectION n.

detective, a & n. **1.** detect చేయుటలో ఉపయోగ పడెడి. **2.** n. ప్రత్యేకముగా నేరములను పరిశోధించుటకు నియమితుడైన police అధి కారి; అపరాధ పరిశోధకుడు, సిఐడి; ~ *story* etc., అపరాధ పరిశోధనకు సంబం ధించిన సమస్యలు పరిష్కారమునకు ప్రాధా న్యమిచ్చు కథ మొ. వి.

detector, n. క్రియార్థములలో; also or esp. wireless telegraphy లో సంకేతములోని ప్రవాహమును గ్రహించు పరికరము; రేడియో సెట్టులో గ్రాహకమగు valve.

detent, n. నిరోధకము, గడియారగతిని నిలిపి ఉంచుపిడి, పిడిని తొలగించిన గడియారము పని చేయునట్లు ఆపెడి; (గడియారములలో) గంట కొట్టు కాలమును క్రమపరచు సాధనము.

détente, n. అభిప్రాయభేదములుగల రెండు రాజ్యములమధ్య సామరస్యమును సాధిం చుట. [F]

detention, n. నిలుపుదలచేయుట లేదా చేయ బడుట; నిర్బంధము; (*House of D*~, ఖైదు); తప్పనిసరి ఆలస్యము; (పాఠశాలలో) పైతరగతికి పంపకుండుట; ~ *barracks,* సైనిక కారాగారము.

detenu, n. నిర్బంధితుడు, విచారణలేకుండ ఖైదులోఉంచబడిన వ్యక్తి.

deter, v.t. (భయపెట్టి) నిరుత్సాహపరచు; ఆటంకపరచు. deterrENT(2) a. & n., deterrENCE, ~MENT, nn.

detergent, a. & n. శుద్ధిచేసెడి (పదార్థము).

deterior|ate, v.t. & i. క్షీణించు, క్షీణింప చేయు, హైన్యమునుపొందు, చెడగొట్టు. ~ATION n., ~atIVE a.

determinant, a. & n. నిశ్చాయకమైన, నిర్ణా యకమైన, నిశ్చయించెడి వస్తువు, పదము మొదలగునవి.

determinate, a. పరిమితమైన, నిర్దిష్టమైన, నిశ్చితమైన, రూఢమైన. ~LY² adv., ~NESS n.

determination, n. (Law) 'జీవితాంతముగాని, దానిపై వచ్చు ఆదాయముగాని వదలుకొనుట;' చర్చ ఉపసంహారము; తీర్పు, న్యాయపరి ష్కారము; లేది మొ. వి; నిర్ణయించుట; పొడ్గులు నిర్ణయించుట, నిర్వచించుట; గొంతము పరిమితిని ఖచ్చితముగా నిర్ణ యించుట; పొడ్గులు నిర్ణయించుట; నిశ్చిత దృక్పథము; ఒకవైపు ఖచ్చితమైన మొగ్గు; (~*of blood to* some part, ఆ వైపు నకే ప్రసరించు ధోరణి); ఉద్దేశ నిర్ణయము; చేయుట, ఖచ్చితమైన అభిప్రాయము; నిబ్బ రము, పండిత వాదిత్వము.

determinative, a. & n. బలవంతముగా ఒక ప్రత్యేకదిశకే ప్రసరింపజేసెడి (వస్తువు); నిర్ణా యకమైన (చిహ్నము మొ. వి).

determin|e, v.t. & i. (esp. in law) పరిష్క రించు, వ్యక్తి అదృష్టమునుగాని, వివాద మునుగాని నిర్ణయించు, నిర్ణయమునకువచ్చు; తీర్పునిచ్చు; ఒక విషయమును నిర్ణయించు కారణముగానుండు (*demand* ~*s supply*); ఖచ్చితముగా ధ్రువీకరించు, ఉద్దేశమొనగు, పనికై వ్యక్తిని నిర్ణయించు; నిష్కర్ష చేయు (*be* ~*ed*). ~ABLE a.

determined, a. క్రియార్థములలో; also దృఢ సంకల్పముగల.

determin|ism, n. నియతివాదము; వ్యక్తి స్వతంత్రుడుగాడని, ఏదో అజ్ఞాత బాహ్య శక్తి అతని సంకల్పాదులకు కారణమని చెప్పునట్టి వాదము. ~IST (2) n. & a., ~istIC a.

detersive, a. & n. శుభ్రపరచెడి (పదార్థము).

detest, v.t. అసహ్యించుకొను. ~ABLE a., ~ableNESS n., ~abLY² adv.

detestation, n. అసహ్యపడుట, ఏవగింపు, రోత; (*have, hold, in* ~), ఏవగింపు కలి గించు వ్యక్తి, వస్తువు.

dethrone, v.t. (రాజును) సింహాసనమునుండి తొలగించు; (వ్యక్తి పలుకుబడిని) భంగ పరచు. ~MENT n.

detinue, n. (legal). *Action of* ~, అక్రమ ముగ ఇతరులు స్వాయత్తము చేసికొన్న ఆస్తును రాబట్టుకొనుటకై వేయు దావా.

deton|ate, v.i. & t. పెద్దధ్వనితో ప్రేలు; v.t. అట్లు ప్రేలజేయు. ~ATION n., ~atIVE a.

detonator, n. (esp. bomb మొ.ని లో) ప్రేలునట్లు చేయు సాధనము, మంచు పట్టి నప్పుడు ఇచ్చు railway signal.

detour, n. చుట్టుదారి, ప్రక్కదారి; పెడ మార్గము, (esp. *make a* ~).

detract, v.t, & i. కొంత తక్కువ చేయు, తరుగజేయు, గౌరవలోపము కలిగించు; విలువ తరుగు. detractION, detractOR, nn., detractIVE a.

detrain, v.t. & i. (troops etc.) రైలునుంచి దింపు, దిగు (cf. ENTRAIN).

detribaliz|e, -is|e, v.t. (anthrop.), (ఒక జాతి వ్యవస్థను) మరుపు. (also abs.). ~ATION n.

detriment, n. హాని, చెరుపు, (*without ~to*).

detrimental, a. & n. హానికరమైన, వినాశకరమైన; ~LY² adv.; (n., sl.) అయోగ్యుడైన వరుడు.

detrited, a. (geol.). శీర్ణమైన, శిథిలమైన.

detrition, n. రాపిడి వలన అరుగుదల.

detrit|us, n. (పెద్ద బండల) అరుగుదలవల్ల ఏర్పడిన కంకర, ఇసుక మొ.వి; చెత్త. ~AL a.

de trop, pred. a. (దారిలో) అనావశ్యకమైన, అనిష్టమైన. [F]

deuce¹, n. దగ, రెండు సున్నలు, తిరుగబడిన పాచికల సందెము, (cards- రెండుముక్క); (Tennis) score లో ... ఉన్న ... (అటుతరువాత వరుసగా ... గెలుపు).

deuce², n. దురదృష్టము, రోగము; సైతాను (~ *take it*; *who, where, what* etc., *the* ~?; *the ~ is in it if I cannot*, నేను ... ; *play the ~ with*, ధ్వంసము చేయు, నాశము చేయు; *the ~ to pay*, రానున్న ఆపద; *a ~ of a mess*; ~ *knows*; ~ *a bit*, ఎంతమాత్రము కాదు; *the ~ he is not*, వాడు కాడని చెప్పలేము.

deuced, a. & adv. ... (*in a ~ hurry*). ~LY² adv.

deus ex machina, n. సమయానికి ఆపద ... [L]

deus misereatur, n. Bible లోని 'God be merciful' అను కీర్తన, (Psalm 67). [L]

deuteragonist, n. నాటకములో ద్వితీయ నాయకుడు, ఉపనాయకుడు.

deuterium, n. సామాన్య ఉదజనికన్న రెట్టింపు ద్రవ్యరాశి గల్గి అధిక పరమాణుభారముగల hydrogen. **deuteron** n.

deutero-, comb. form of Gk *deuteros*, ద్వితీయ, second, as ~-*Isaiah*; ~ *gamy*, ద్వితీయ వివాహము.

Deuteronomist, n. *Deuteronomy* అను గ్రంథ రచయిత(లు) లేదా సంగ్రాహకుడు(-లు).

Deuteronomy, n. Bible లో Old Testament లోని Pentateuch లోని 5 వ అధ్యాయము. Deuteronom|IC(AL) aa.

deutzia, n. తెల్లని పూలు పూయు ఒక పొద.

deux-temps, n. ద్రుతగతిని సాగు ఒక రకపు waltz నృత్యము.

devalu|e, v.t. విలువ తగ్గించు. ~ATION n.

devast|ate, v.t. నాశనముచేయు, పాడుచేయు. ~ATION, ~atOR, nn.

develop, v.t. & i. విప్పు, వెలువరుచు, మాటు నుండి బయటకు గోచరించు, గోచరింపజేయు, విస్తరించు; (Mil.) (దాడి) ఆరంభించు; వికసించు, మిగుల విశదమగు, వికసింపజేయు; (Photog.) (బొమ్మ కనిపించునట్లు plate లేదా film ను) కడుగు; వృద్ధిచేయు; ప్రకటించు (*has ~ed a tendency to*), పరిణత దశకు వచ్చు; తెచ్చు. ~ABLE a., ~ER¹ (1, 2.) n.

development, n. క్రమావిర్భావము, వికసనము; పెరుగుదల; జంతు వృక్షజాతుల పరిణామము; సమగ్ర పరిణతి; మిగుల పురోగమించిన దశ; ఫలితము; విస్తరణరూపము; photo ను develop చేయుట;|| ~ *area*, తీవ్ర నిరుద్యోగ సమస్యకు గురియైన, లేదా గురికాగల ప్రాంతము.

developmental, a. పెరుగుదల కారణముగాగల (~ *diseases*); పరిణామాత్మకమైన. ~LY² adv.

deviate, v.i. ప్రక్కకు మరలు, (దారి నియమము, చట్టము, సత్యము మొ.ని నుండి) తొలగు లేదా (వానిని) ఉల్లంఘించు.

deviation, n. దిక్సూచిలో ముల్లు ఓడలోని ఇనుమువల్ల కొంచెము ప్రక్కకు తిరుగుట; చాక్షుపాతము (కంటిపాపలోని నడిమి భాగము) సమస్థితినుండి మారుట, దృష్టిచలనము. ~IST n.

device, n. తయారీ, చూపు, (arch.; *things of rare, strange*, ~); (pl.) ఇష్టము, అభిరుచి, (*left to* one's *own* ~*s*); పన్నాగము, యుక్తి; సాధనము; చిత్రము; నూతన విషయములు కనిపెట్టుట; చిహ్నము; (arch.) ఒక పనికొఱకై స్వీకరింపబడినది.

devil¹, n. 1. *The D*~, సైతాను, దేవుని శత్రువు. 2. Heathen ల దేవుడు, క్రూరుడు, రాక్షస స్వభావముకల లేదా మానవాతీత శక్తులుగల దుష్టశక్తి. 3. తుంటరితనములో దిట్ట; స్వేచ్ఛాతత్త్వముగల వ్యక్తి, లేదా ఆత్మవిశ్వాసము కలవాడు; దురదృష్టవంతుడైన దుష్టుడు (usu. *poor* ~); విషజంతువు. 4. సహాయక న్యాయవాది (*Attorney-General's* ~- ఖజానా). 5. మరొకని పేర పుస్తకము వ్రాయు రచయిత; *printer's* ~ (hist.), అచ్చాఫీసులో చిన్నచిన్న పనులకు నియోగింపబడిన కుర్రవాడు. 6. మూర్తి దాల్చిన చెడ్డగుణము (*the ~ of greed* etc.); దెబ్బలాడు భూతము; ఎదిరించుటలో సాహసము. 7. కొన్ని రకముల జంతు, పక్షిజాతులు, తగులబెట్టుట కుద్దేశించిన గడ్డిబొమ్మ, పరకరము (వాని పేర్లు); దక్షిణాఫ్రికాలోని భయంకరమగు ధూళి తుఫాను (also *dust* ~); మసాలాతో బాగుగా ఊరబెట్టిన వంటకము. 8. ఇష్టములేని, లేదా ఆలోచించవలసిన (విషయము) —*is the* ~, పెద్ద ఇబ్బంది, లేదా జుగుప్స; *like the* ~, గొప్ప శక్తితో; *go to the* ~, సర్వనాశనమగు; *the* ~!, ఆశ్చర్యసూచకము; ~ *a one*, ఒక్కడును లేడు; *the ~ & all*, అంతయు చెడుగు; *between the ~ & the deep sea*, ముందునుయి వెనుకగోయి అనునట్టి సంకట పరిస్థితి; ~ *take the hindmost*, స్వార్థముతోకూడిన పోటీయే ఆదర్శముగాగల; *give the ~ his* DUE; *the ~ to pay*, రానున్న ఆపద; *talk of the ~ (and he will appear)*, ఒక వ్యక్తి ప్రస్తావము వచ్చినపుడు, వెంటనే అతడు వచ్చినచో - అట్టి సందర్భమున వాడునది; || *the ~ among the tailors*, గలాటా, అలజడి; ~'*s advocate, -acy*, మతసిద్ధాంతములకు విరుద్ధముగా case నడపుట; ~'*s bones*, పాచికలు; ~'*s books*, చీట్లపేక; ~'*s* TATTOO; ~'*s bit*, ఒక జాతి పూలతీగ; ~'*s dust*, పనికిరాని వస్తువు. 9. ~-*dodger*, మతాచార్యుడు; ~-*may-care*, నిర్లక్ష్యముతోకూడిన. ~DOM, ~HOOD, nn., ~WARD(S) adv.

devil², v.i. & t. న్యాయవాదికి లేదా రచయితకు సహాయకుడుగా పనిచేయు; (colloq.) హింసించు, పీడించు; మసాలా కలిపి వండు.

devilish, a., & adv. 1. పైశాచికమైన, ఘోరమైన. ~LY² adv., ~NESS n. 2. adv. (colloq.) మిక్కిలి, చాలా.

devilism, n. పైశాచిక ప్రవర్తన, దారుణ ప్రవర్తన పిశాచారాధనము.

devilment, n. దుర్మార్గము, క్రౌర్యము దారుణ దృశ్యము.

devilry, -try, n. ఇంద్రజాలము; దయ్యపు

చేష్టలు, క్రౌర్యము; భూతవిద్య; భూతములు.

devious, a. మారుమూలదైన, వక్రమైన; చుట్టుదారి యైన, ఒక చోటునుండి మరొక చోటుకు వ్యాపించు స్వభావము కల; పొరపడిన. ~LY^2 adv., ~NESS n.

devis|e, v.t., & n. పన్నాగము పన్ను; ~ABLE a., ~ER^2(4) n.:(Law) వీలునామా ద్వారా సంక్రమింపజేయు (cf. BEQUEATH) n. అట్లు సంక్రమింపజేయుట, సంక్రమింపజేసెడి వీలునామా భాగము. ~OR, ~EE nn.

devitaliz|e, is|e, v.t. నిర్వీర్యుని చేయు, ప్రాణశక్తిని హరించు. ~ATION n.

devitri|fy, v.t. గాజు వంటి పదార్థములనుండి పారదర్శకత్వమును తొలగించు; వెలుగు చొరకుండ జేయు. ~FICATION n.

devoid, a. విహీనమైన, విరహితమైన.

devoir, n. విధి, కర్తవ్యము, (*do* one's ~); (pl.) మన్ననలు (*pay* one's ~*s to*).

devolute, v.t. మరొకరికి సంక్రమింపజేయు, అప్పగించు.

devolution, n. పారంపరిక సంక్రమణము, సొంతదారుడు వినియోగించుకొనని హక్కునకు కాలదోషము పట్టుట; (Biol.) విపరిణామము (cf. EVOLUTION); పని కాని అధికారము కాని Parliament తన ఉపసంఘములకు అప్పగించుట.

devolve, v.t. & i. పనిని, కర్తవ్యమును అందజేయు, ఇతరులకు ఒప్పగించు; v.i. ప్రాప్తించు, సంక్రమించు.

Devonian, a. & n. Devonshire కు సంబంధించిన (వారుడు); (Geol.) Silurian పొరకు పైన, Carboniferous పొరకు క్రింద ఏర్పడినట్టి(ది).

Devonshire, n. ~ (i.e. clotted) *cream*, గడ్డకట్టిన మీగడ.

devote, v.t. అర్పించు, అంకితముచేయు, పూర్తిగా ఇచ్చివేయు; నాశనమునకు విడిచిపెట్టు. ~MENT n.

devoted, a. పై దర్థములలో; esp.: మిక్కిలి విశ్వాసపాత్రమైన (~ *friend*), ~LY^2 adv.; దైవోపహతమైన (esp. ~ *head*).

devotee, n. భక్తుడు, శ్రద్ధతోగాని మూఢత్వముతోగాని విశ్వాసమును ప్రకటించువాడు.

devotion, n. భక్తి, భగవదారాధన, (pl.) ప్రార్థనలు, (*was at his* ~*s*). ~AL a., ~alLY^2 adv., ~alISM(3), ~alIST(2), nn.; శ్రద్ధాపూర్వకమైన విశ్వాసము.

devour, v.t. జంతువువలె నమలకుండా మ్రింగు, తొందరపాటుతో గ్రహించు; నాశమొనర్చు, వ్యర్థముచేయు, నష్టపరుచు; ఆసక్తితో విను లేదా చూచు; శ్రద్ధలో లీనమగు; (poet.) ~ *the way*, అతివేగముగా పోవు (esp. of horses). ~ingLY^2 adv.

devout, a. పవిత్రమైన, నైష్ఠికమైన, ~NESS n.; హృదయపూర్వకమైన. ~LY^2 a.

dew^1, n. మంచు, తుషారము, నీటిబొట్ల రూపమున రాత్రిపూట కురియునది; నవకము, క్రమముగా మనస్సును ఆకట్టుకొనునది, హృదయంగమమైనది. (usu. *of* sleep, eloquence, youth, music, etc.); పూసలవలె, మెరయుచున్న చెమ్మవలె కన్పించు కన్నీరు; చెమట బిందువులు; *mountain* ~, చట్టవిరుద్ధముగా కాచిన మద్యము; ~*berry*, ఒకజాతి black berry పండు; ~*-claw*, కొన్ని కుక్కల వెనుకకాలి వ్రేలిగోరు; ~*-drop*; ~*-fall*, సాయంత్రము మంచు కురియనారంభించు సమయము; ~*-point*, మంచు ఏర్పడు ఉష్ణోగ్రత; || ~*-pond*, లోతులేని కృత్రిమ తటాకము; ~*-rake*, కోసిన గడ్డి పై భాగము; ~*-ret* v.t., నీటిలో ముంచక మంచులోనే నాని మెత్తనజేయు; ~*-worm*, తోటలలో ఉండు పెద్ద పురుగు. ~LESS, ~Y^2, aa., ~iLY^2 adv., ~iNESS n.

dew^2, v.t. & i. (Impers.) మంచుకురియు, (*it is beginning to* ~); v.t. (poet.) మంచుతో తడుపు.

dewan, n. స్వదేశ సంస్థానములో ఆర్థిక మంత్రులలో పెద్ద; ప్రధాని.

dewlap, n. గంగడోలు, సాస్న, పశువుల మెడ క్రింద వ్రేలాడు చర్మము. ~pED^2 a.

dexter, a. కుడిప్రక్క నున్న.

dexterity, n. కౌశలము, నేర్పు, లాఘవము; కుడిచేతి వాటము.

dextrin, n. (chem.). పిండినుండి తయారగు బంక (తపాలాబిళ్ళలు మొ.ని వెనుక రాయునది).

dextro-, comb. form of L DEXTER, (కుడి-) ధ్రువాభిముఖముగనున్న సమతల కాంతి కిరణమును కుడివైపునకు త్రిప్పు సమాన రూపమున ప్రయుక్తము.

dextrose, n. (chem.). ఒకరకపు glucose.

dextrous, -ter-, a. హస్తలాఘవముకల, నిపుణమైన, కుడిచేతి వాటముకల. **dext(e)rousLY^2** adv.

Dey, n. (hist.). Algiers లేదా Tripoli లో గవర్నరు, (Algiers లో సేనాని).

d(h)al, n. పప్పు(లు).

dharma, n. (India). ఉత్తమప్రవర్తన; ఉత్తమ ధర్మశాస్త్రము, శీలము; (in Buddhism) చట్టము, న్యాయము.

dharmsala, n. (India). ధర్మాదాయపు పనుల కుపయోగించు కట్టడము (ముఖ్యముగా యాత్రికుల సత్రము).

dhobi, n. చాకలి; ~('*s*) *itch*, ఒకరకపు గజ్జి, (చర్మవ్యాధి).

dhoti, n. మగవారు కట్టుకొను పంచె.

d(h)ow, n. Arabia సముద్ర ప్రాంతపు ఒక రకపు చిన్న నౌక, అరబ్బీ పడవ; తూర్పు Africa లో ముఖ్యముగా బానిస వ్యాపారమునకు వినియోగించు ఓడ.

d(h)urrie, n. నేలమీద, sofa మొ.ని మీద వేయు ఒకరకపు ముతక గుడ్డ; (జంపఖానావంటిది).

di-^{1}, pref. Form of L DIS- కు బదులుగా *b, d, l, m, n, r, s,* మొ. హల్లులకు పూర్వమున చేరు ఉపసర్గ.

di-^{2}, pref. form Gk *di-* for *dis* రెండుసార్లు, రెండు.

di-^{3}, pref. అచ్చునకు పూర్వమున చేరు ఉపసర్గ.

di(a)-, repr. prep. Greek భాషలోని అనేక శాస్త్రీయ (scientific) పదములకు పూర్వము, apart, across అను నర్థమున వచ్చు ఉపసర్గ.

diabetes, n. మధుమేహవ్యాధి, మూత్రములో చక్కెరపోవు వ్యాధి — దప్పి(క), కార్శ్యము (emaciation) దీని లక్షణములు.

diabetic, a. & n. diabetes సంబంధమైన; n. ఆ వ్యాధితో బాధపడు రోగి.

diablerie, n. మంత్రవిద్య; చేతబడి; అతి నిర్లక్ష్యము; దయ్యాలకథలు.

diabolic(al), aa. దయ్యము ఆకృతిగల, దయ్యమునకు సంబంధించిన; దారుణమైన, క్రూరమైన. **diabolicalLY^2** adv.

diabolism, n. చేతబడి, శూన్యముపెట్టుట, అసురప్రకృతి, పిశాచారాధన.

diabolize, -ise, v.t. దయ్యముగా లేదా పిశాచముగామార్చు, లేదా అట్లు చిత్రించు.

diabolo, n. రెండుతలల బొంగరముతోడను, కర్రతోడను ఆడు ఒక విధమైన ఆట.

diachron|ic, a. విభిన్నకాలీనమైన, చరిత్రాత్మకమైన (వ్యాకరణాధ్యయనము మొ. వి). ~icAL, ~istIC, **diachronOUS,** aa.

diachylon, -hylum, -ulum, n. ఒకవిధమైన పలాస్త్రిపట్టీ.

diaconal, a. deacon అను క్రైస్తవమతోద్యోగి సంబంధమైన.

diaconate, n. deacon పదవి; పదవికాలము; deacons.

diacritical, a. భేదక, భేదసూచకమైన; esp. ~ *marks*, ఒకే వర్ణపు వివిధ ధ్వని భేదములను సూచించు చిహ్నములు; అదనపులిపి సంకేతములైన, భేదగ్రాహకమైన.

diactinic, a. actinic (రసాయనిక పరిణామములను కలిగించెడి) కిరణములు ప్రసరింప వీలైన.

diadelphous, a. (bot.). ద్వికేసరమైన, ద్విబంధకమైన (cf. MONADELPHOUS).

diadem, n. కిరీటము, మకుటము; రాజత్వ సూచకమగు లలాటపట్టిక; పుష్ప లేదా పత్ర కిరీటము; సార్వభౌమత్వము, రాజవైభవము. ~ED² a.

diaeresis, n. (pl. *-eses.*) రెండు అచ్చులలో రెండవదానిపై అవి వేర్వేరు ధ్వనులని తెలుపుటకై ఉంచు గుర్తు (ex. *aërate*).

diagnose, v.t. లక్షణములనుబట్టి (రోగమును) నిర్ణయించు.

diagnosis, n. (pl. *-oses*) రోగి లక్షణములు మొ.నిని బట్టి రోగమును నిర్ణయించుట, రోగ నిర్ధారణము; మానవ స్వభావమును వర్గీకరించుట; పశ్వాదుల వర్గ నిరూపణము.

diagnost|ic, a. & n. diagnosis సంబంధమైన, రోగభేదమును తెలియజేసెడి; n. రోగ లక్షణము. ~ICS n., ~ICALLY adv., ~ICIAN n.

diagonal, a. & n. ఎదురెదురు కోణములను కలిపెడి (సరళరేఖ, తలము) కర్ణము; ~ *row* or ~, చదరంగపు బల్లమీద ఈ మూల నుండి ఆమూలవరకు ఉండు ఒకేరంగుగళ్ళ వరుస; ~ *cloth*, ఒకరకపు twill గుడ్డ. ~LY² adv.

diagram, n. (Geom.) రేఖాపటము; స్థూలాకృతి చిత్రము; సాంకేతిక నిరూపణ. **diagrammatIC** a., **diagrammatICALLY²** adv., **diagrammatIZE(1)** v.t.

diagraph, n. దేశపటములు మొ. నిని యాంత్రికముగా enlarge చేయుటకును, పురడిప్రసారమును గీయుటకును, వాడు పరికరము.

dial, n. & v.t., & i. **1.** (usu. *sun-*~), కొలతలు గీచిన పలకపై సూర్యచ్ఛాయ ఆధారమున గంటలుచూపు గడియారమువంటి పరికరము; (also ~*-plate*), గడియారపు ముఖము; ఆవిరిని లేదా gas ను కొలుచుటకు వాడు పరికరముపై పలక (మూత); (దానిపై ఒత్తిడితెలుపు అంకెలను సూచించు ప్రేలివంటి సూచిక ఉండును); (sl.) ముఖము. **2.** vb. ~ సహాయమున కొలుచు, సూచించు; (automatic telephony) telephone లోని అంకెల బిళ్ళను కావలసిన సంఖ్య లేదా అక్షరమునుండి ముందు వెనుకలకు త్రిప్పుచు ఉద్దిష్ట వ్యక్తిని పిలుచు.

dialect, n, మండల, వృత్తి, వర్గాదుల ప్రత్యేకమగు పదజాలము, ఉచ్చారణ, జాతీయములకల భాష, భాషాప్రభేదము, మాండలికభాష; **dialectAL** a., **dialectalLY²** adv., **dialectoLOGY, dialectoLOGIST,** nn.

dialectic¹, n. (often in pl.). అభిప్రాయములందలి సత్యమును పరిశోధించు కళ, సత్యమును చర్చద్వారాకాని లేదా తార్కిక వాదముచేతగాని పరిశీలించుట; (Mod. Philos.; not in pl.) ఆధ్యాత్మిక, ఆధిభౌతికములైన వైరుధ్యములతోడను, వాని పరిహారముతోడను సంబంధముకల విమర్శ. **dialectICIAN** n.

dialectic², a. & n. తార్కికమైన, తర్కము; (వైరుధ్యము)తోకూడిన; dialect సంబంధమైన; n. తార్కికుడు. = DIALECT*al*.

dialectical, a. = DIALECTIC² (adj.); = DIALECT*al* a.; (in mod. -philos. sense) DIALECTIC¹ సంబంధమైన. ~LY² adv.

dialogic, a. dialogue సంబంధమైన.

dialogist, n. సంభాషణలో పాల్గొనువ్యక్తి; ప్రశ్నోత్తర రూప గ్రంథకర్త.

dialogue, n. సంభాషణము, సంవాదము; సంభాషణరూపమున వ్రాసిన గ్రంథము, ప్రశ్నోత్తర రూపగ్రంథము (నవలవంటిది).

dialysis, n. (pl. *-yses*). ద్రావణములో కరగని వస్తువును వడియగట్టి వేరుచేయుట; అపోహనము. **dialyse** v.t.

dialytic, a. (chem.). dialysis ప్రక్రియతో కూడిన.

diamagnet|ic, a. & n. అయస్కాంతముపై ఉంచినచో తూర్పు పడమరగా తిరిగెడి, ప్రత్యయస్కాంతిక; ప్రతిముంబకీయ; n. అట్టి పదార్థము. ~ICALLY² adv., **diamagnetIZE** (3) v.t.

diamagnetism, n. ప్రత్యయస్కాంత లక్షణము; magnetism శాస్త్రములో ఆ పేరుగల ఒక భాగము.

***diamante*,** a. & n. భాసురమైన; ప్రకాశించెడి, స్ఫటికపు పిండివలె తళతళ మెరిసెడి (వస్తువు). [F]

diamantiferous, a. వజ్రములనిచ్చెడి.

diamet|er, n. వృత్తవ్యాసము; నడిమికొలత; పటములో కేంద్రముద్వారా గీసిన అడ్డగీత. ~rAL a., ~ralLY² adv.

diametrical, a. వృత్తవ్యాసమువెంబడి, దాని సంబంధమైన, ఎదురుగానుండెడి, సంపూర్ణమైన. ~LY² adv.

diamond, n., & a., & v.i. **1.** వీరంగులేని, లేదా అభాసగా రంగుతెలిసెడిది, ఎనిమిది లేదా కొన్ని అంచులుగలిగి తెలిసిన ఏ వస్తువు కంటెను కఠినమైనది. శుద్ధమైన బొగ్గు ప్రకృతిలో స్ఫటికముగా ఏర్పడినది అయినట్టి విలువైన వజ్రము - స్ఫటికాకారముగల శిలాభేదము, రవ్వ; *black* ~, dark-coloured ~, బొగ్గు; *rough* ~, సానపట్టని వజ్రము; సంస్కారము చాలని ప్రతిభాశాలి; ~ *cut* ~, యుక్తిలోగాని వంచనలోగాని తగిన ఉజ్జీ. **2.** ప్రకాశించు ధూళిరేణువు (particle) వంటిది. **3.** (Usu. *glazier's* or *cutting* ~), గాజుపలకలను కోయుటకు వాడెడు కొనను వజ్రముకల పరికరము. **4.** ఆకారము; పేకలో ఇట్టి చుక్కలుగల ముక్క; *a small* ~, అన్నిటికంటె చిన్న పేకముక్క. **5.** అచ్చున కుపయోగించు సీసపుముక్క (a printing type). **6.** ~*-back*, ఒకరకము చిమ్మట; ~ *cement*, వజ్రాలుతాపుట కుపయోగించు బంకపొడి; ~*-drill*, వజ్రాలు చెక్కిన పిడిసాన, కఠినమైన పదార్థములో రంధ్రములు వేయునది; ~*-field*, వజ్రముల గని; ~*-point*, చెక్కుటకు వాడు గంటము; (usu. pl.) రెండు గీతలుకాని, రెండు రైలు కమ్ములుకాని ఒకదానినొకటి దాటుకొను పాయింటు; ~*-snake*, Australia లోని ఒక రకము పాము; ~ *wedding*, షష్టిపూర్తి. ~IFEROUS a., ~-WISE adv. **7.** a. వజ్రఖచితమైన, వజ్రయుక్తమైన; ఆకృతిగల,

8. v.t. వజ్రములు, మంచుబిందువులు మొ. నితో అలంకరించు.

Diana, n. అశ్వారోహురాలు; వేటకత్తె; అవివాహితగానే ఉండగోరు స్త్రీ.

diapason, n. శ్రుతిసుభగత్వము; పరిమితి; షడ్జమస్వరము (Brown). *open* ∼, *stopped* ∼, organ అను వాద్యములోని రెండు ప్రధానమైన మెట్లు.

diaper, n., & v.t. diamond గళ్ళుగల; linen; బిడ్డల ఒళ్ళు తుడుచుట కుపయోగించు గళ్ళ తువాలు; స్త్రీలు ఋతుసమయములో ఉపయోగించు sanitary towel, diamond గళ్ళ అలంకరణము; v.t. అట్టి design లతో అలంకరించు.

diaphanous, a. నిర్మలమైన, స్వచ్ఛమైన; పారదర్శకమైన.

diaphoretic, a. & n. చెమటపట్టునట్లుచేసెడి (మందు).

diaphragm, n. ‖ స్తన్యమునిచ్చు ప్రాణులలో రొమ్మును, ఉదరమును వేరుచేయు నరముల తోడి కండరముల పొర; విభాజకము; ఉదర వితానము, మధ్యచ్ఛదము. **diaphragma**tIC a.

diarchy, dy-, n. ద్వంద్వ ప్రభుత్వము.

diarist, n. diary వ్రాయుచుండు వ్యక్తి. diaristIC a.

diarize, -ise, v.i. & t. diary (లో) వ్రాయు.

diarrhoe|a, n. అతిసారము; నీళ్ళవిరేచనముల వ్యాధి. ∼AL a., ∼IC a.

diary, n. దినచర్య; అది వ్రాయు పుస్తకము. diariAL a.

Diaspora, n. బయటియూదుల వ్యాప్తి; వారు వ్యాపించిన ప్రాంతము.

diastase, n. (chem.). పిండిపదార్థమును చక్కెరగామార్చు ఒక ఊట; జీర్ణమునకు ముఖ్యము. **diastatic**, (irreg.) -asic, aa.

diastole, n. హృదయపు ఉబ్బు, వ్యాకోచనము; (*systole* ∼, often fig.) నాడీ స్పందనమువంటి (పరిణామము).

diatessaron, n. Bible లోని 4 సువార్తలను సంగ్రహించి వ్రాసిన గ్రంథము.

diathermancy, n. **diathermanous**, **diathermic**, aa. ఉష్ణమును ప్రసరింపజేయు లక్షణము; ఉష్ణవాహకము.

diathermy, n. శరీరాంతర్గత ధాతువులమీద అధికోష్ణతను కలిగించుటకై విద్యుత్ప్రసారము...

diathesis, n. (med ; pl.-*eses*). శరీతత్త్వము, సహజ ప్రవృత్తి; అలవాటు.

diatom, n సముద్రగర్భమున ఉండు ఏకకణము గల సూక్ష్మమైన ఒకరకపు నాచు; శిలగా మారు అవశేషములు కలది. diatomACEOUS a.

diatomic, a. (chem.). ద్విపరమాణు సహితమైన, ద్వ్యణుకమైన; మార్పిడికి వీలగు రెండు ఉదజని పరమాణువులుగల.

diatonic, a. (mus.). వాద్యముమెట్టు సూచించు స్వరమును రంగులు మార్చకుండ పలికించుట.

diatribe, n. తీవ్రవిమర్శ, ఖండనము; తెగడుట.

dib, v.i. = DAP.

dibasic, a. (chem.). రెండు ఆధారములుగల; రెండు మూలకములుకాని, ఒక మూలకములో రెండు పరమాణువులుకాని కల.

dibber, n. చిన్న గునపము, గుద్దలి.

dibble, n., & v.t. & i. 1. త్రవ్వుకోల; గుద్దలి, గసిక; గుంటకర్ర. 2. vb. గునపముతో మట్టిని త్రవ్వు; గుద్దలితో త్రవ్వి నేలను విత్తుటకు సిద్ధముచేయు; ఆ పద్ధతిలో విత్తు లేదా నాటు.

dibs, n. pl. చిన్నపిల్లలు చిన్న ఎముక ముక్కలతో ఆడు ఆట; పేకాటలో ఎంచు కొనుటకు పెట్టుకొన్న దంతపుకాయలు; (sl.) డబ్బు.

dicast, dicastery, nn. (Gk Ant.). విచారణ, తీర్పుకూడ జరుపు Athens న్యాయాధికారి; అట్టి న్యాయాధికారిమండలి.

dice[1], n. pl. See DIE[1].

dice[2], v.i. & t. పాచికల ఆటఆడు. dicER[1]n., గళ్ళుచిత్రించు; (cookery) మాంసమును చదరపు ముక్కలుగా కోయు.

dice-box, n. పాచికలను గులకరించి విసరు పెట్టె, గిన్నె; ∼ *insulator*, telegraph తీగ కాధారముగా నిలుపు పింగాణిబుడ్డి.

dichloride, n. (now usu. chemical form of) BICHLORIDE.

dichogamous, a. (bot.). స్త్రీకేసరములు, పురుష కేసరములు ఏకకాలమున పరిణతి నందని, స్వపరాగ సంపర్కమున కవకాశము లేని.

dichotom|y, n. రెండుగా విభజించుట; వర్గ ద్వయ విభజన; (Bot. & Zool.) రెండుగా చీలుచుండుట. dichotomIC, ∼OUS, aa.,

∼IST(1)n., ∼IZE(1,3) v.t.&i., ∼ousLY[2] adv.

dichroic, a. రెండు రంగులుచూపెడి; (స్ఫటికములు మొ. వి).

dichromate, n. (Now usu. chemical form of) BICHROMATE.

dichrometic, a. రెండు వన్నెలుకల, వర్ణ ద్వయ సహితమైన (esp. జంతువులు మొదలగునవి).

dichromic, a. రెండు రంగులుమాత్రమే తెలియు; మూడు ప్రాథమిక వర్ణములలో రెండింటిని మాత్రమే చూడగల (వర్ణాంధ దృష్టి).

dick[1], n. (sl.). *Take* one's ∼ *that* or *to it*, ఒట్టువేసికొని చెప్పుట; ప్రమాణముచేసి చెప్పుట.

***dick**[2], n. (sl.). అపరాధ పరిశోధకుడు.

dickens, n (colloq.). సైతాను, దయ్యము.

dicker[1], n. (commerc.). పది, (esp. తోళ్ళు మొ.వి).

***dicker**[2], v.i. మారకముద్వారా వ్యాపారము చేయు; నమ్ము బేరమాడు.

dicky[1], **-ey**, n. (colloq. & sl.). గాడిద; (also ∼-*bird*) చిన్న పిట్ట; driver ఆసనము; ‖ బగ్గీ వెనుక నౌకరు కూర్చుండు పలక; చొక్కాముందు కట్టుకొను గుడ్డ.

‖ **dicky**[2], a. (sl.). అస్థిరమైన, భద్రముకాని, కదలుచున్న.

dicotyledon, n. రెండు బీజదళములుగల పూల మొక్క; ∼OUS a.

dictaphone, n. మాటలు నమోదుచేసి, వెనుకకైపు చేసికొనుటకు వీలుగా తిరిగి వినిపించు యంత్రము. [P]

dictate[1], n. అంతరాత్మ ప్రబోధమువంటి ఆదేశము, ఆజ్ఞ; (often pl.).

dictate[2], v.t. & i. వ్రాయసగానికి చెప్పు, లేదా చదువు; ఆదేశించు; అధికారముతో చెప్పు, (*will not be* ∼*d to*). dictATION n.

dictator, n. నియంత; నిరంకుశాధికారి; చెప్పి వ్రాయించు వ్యక్తి. ∼SHIP, dictatrESS[1], nn.

dictatorial, a. నియంతకు సంబంధించిన; నిరంకుశమైన, అహంభావ సహితమైన. ∼LY[2] adv.

diction, n. వాక్సరణి, పదగుంఫనరీతి.

dictionary, n. నిఘంటువు, పదకోశము; ఒక భాషయందలి, లేదా ఒక ప్రత్యేక విషయము నందలి పదముల అకారాదిక్రమమైన కూర్పు; (*French-English* etc. ~; ~ *of architecture* or *the Bible, Shakespeare* ~, etc.); *walking* or *living* ~, సర్వము ఉపస్థితి యందుంచుకొన్న మహా విద్వాంసుడు; ~ *English, style,* etc. పాండిత్య ప్రదర్శకము.

dictograph, n. ఒక గదిలోచేయు ధ్వనులను మరొకగదిలో వినిపించు ఉపకరణము, ధ్వనివాహకము.

dictum, n. (pl. *-a, -ums*). అధికారిక వచనము; (Law) చట్టముతో నిమిత్తము లేకుండ judge ప్రకటించు అభిప్రాయము; లోకోక్తి; సామెత.

did. See DO[1].

didactic, a. ఉపదేశాత్మకమైన, నీతిబోధకమైన. ~ICALLY adv., ~icISM n.

didapper, n. నీటికోడి, ఒకరకపు బాతు.

diddle, v.t. (sl.). మోసగించు.

didgeridoo, -ydoo, n. Australia ఆదిమవాసుల వాద్యవిశేషము, (గొట్టము ఆకారములో ఉండును).

***dido,** n. (colloq.). (pl. *-oes*). హాస్య శృంగారచేష్ట (esp. in phr. *cut (up)* ~*es*).

didst, 2 sing. past of DO[1].

didymium, n. (chem.). ఒక అపురూపపు లోహధాతువు.

die[1], n. (pl. *dice,* ~*s*). **1.** (Pl. *dice*) 1 నుండి 6 వరకు చుక్కలుగలిగి నాలుగు పక్షములుగల పాచిక; *dice,* పాచికల ఆట; *the* ~ *is cast,* అంతయు నిర్ధారణ అయినది; *upon the* ~, పందెము మీద; *as straight, true, as a* ~. **2.** (Pl. ~*s*); (Archit.) పీఠమునకు, cornice కు నడుమఉండు ఘనాకారమగు భాగము; నాణెము, బహుమాన పతకము, కాగితము మొ.నిపై ముద్రణకు వాడెడు లోహపు అచ్చుదిమ్మె; ~*-sinker,* అచ్చులు తయారుచేయువాడు.

die[2], v.i. (ఆకలి, గాయము మొ.ని వలన) మరణించు; ~ *a beggar, martyr;* ~ *a glorious, dog's, death,* ~ *the death,* వధింపబడు, arch. or jocular; ~ *game,* ~ *hard,* భీకరముగ పోరాడు; ~ *in* one's *bed,* సహజ మరణమునొందు; ~ *in* one's *boots* or *shoes,* బలవన్మరణము పొందు, వధింపబడు; ~ *in harness,* పని చేయుచు, పదవిలో నుండగనే మరణించు; ~ *in last ditch,* తెగించి పోరాడుచు చచ్చు; *never say* ~, ధైర్యము కోల్పోకుండు; (Bibl.) యమయాతనపడు (*I* ~ *daily*); ~ *unto,* పాపమునకు వశముకాకుండు; *be dying for,* మిక్కుటమగు అభిలాషకలిగి యుండు; ~ *of laughing,* నవ్వినవ్వి అలసిపోవు; (of flame, fame, sound etc.) అంతరించు; (*secret* ~*s with* one); ~*-away* adj., నీరసపడిన, languishing; ~*-hard,* పెంకెఘటము, పట్టుదలగల రాజకీయ నాయకుడు మొ. || *D*~*-hards,* బ్రిటిషు సైన్యములో 57 వ కాల్బలదళము.

dielectric, a. & n. విద్యున్నిరోధకమైన; విద్యున్నిరోధక (వస్తువు).

diesel, n. (attrib.). ~ *engine,* Dr. R. *D*~ (d. 1913) కనిపెట్టిన ఒకరకపు నూనె engine; ఆకస్మికమైన గాలి ఒత్తిడికి పుట్టిన వేడిచేత ఇంధనమును మండించు నూనె యంత్రము.

dies irae, n. (క్రైస్తవమతములో) విచారణ దినము; ఈ మాటలతో ప్రారంభమగు Latin కీర్తన. [F]

dies non, n. (Law) న్యాయశాస్త్రీయ కార్యకలాపములు జరుగని రోజు; (transf.) లెక్కకు రాని రోజు.

diet[1], n. & v.t. **1.** ఆహార విధానము; నియమితాహారము; పథ్యము; **dietitian, -ician,** n. ఒకని అలవాటులోనున్న ఆహారము. **2.** v.t. ఆరోగ్యమునకుగాని, శిక్షగాని ప్రత్యేకాహారము తినిపించు.

diet[2], n. మహాసభ; ప్రతినిధిసభ, సమాలోచన సభ; రాజకీయ ప్రతినిధిసభ (esp. as Engl. name for foreign parliamentary assemblies).

dietary, n. & a. (పథ్యము) సంబంధమైన, పెద్ద సంస్థలలోని నియతాహారక్రమము.

dietet|ic, a. పథ్యమునకు సంబంధించిన. ~ICS n., ~ICALLY adv.

dif-, pref. = DIS-.

differ, v.i. భేదించు; భిన్నముగ ఉండు. (*from with* or abs.; *agree to* ~, అన్యోన్యము నచ్చచెప్పు యత్నము విరమించు).

difference, n. & v.t. భేదము, అసమానత; (DISTINCTION *without*), వ్యత్యాసము; భేదకారణమైన విషయము; మొత్తముల తేడా; (*split the* ~, రాజీపడు); కాల వ్యవధానమునుబట్టి సరకుల ధరలలో కలుగు మార్పు; (*pay, meet, the* ~), అభిప్రాయభేదము, కలహము; ఆయావ్యక్తుల జాతులనడుమ ప్రత్యేకతను తెలియజేయు లక్షణము; (vb. ప్రత్యేకతను సూచించు గుర్తుగా ఉపయోగపడు); *make a* ~ *between,* వేర్వేరుగ సంభావించు; *it makes a great* ~, అది చాల ప్రధానమైనది, విశేషలక్షణము.

different, a. భిన్నమైన, ఇతరమైన, వేరైన; (*from to, than*). ~LY[2] adv.

differentia, n. (pl. *-ae*), విశేషలక్షణము; వైలక్షణ్య సూచకము (esp. of species within a genus).

differential, a. & n. **1.** భేదసంబంధమైన, భేదసూచక; (~ *duties, charges, tariff,* పరిస్థితులనుబట్టి మారుచుండెడివి). **2.** భేదక సంబంధమైన (~ *diagnosis*). 3. (Phys., Mech). వివిధ చలనములు, భారములు మొ.ని మధ్యగల భేదములకు సంబంధించిన (~ *gear,* or ~ as n., కారులో వెనుకచక్రములను వేర్వేరు వేగములలో త్రిప్పునది). **4.** n. (Math.) అతిసూక్ష్మభేదము; (~ *calculus,* ఆ భేదమును లెక్కకట్టు విధానము); అవకలన గణితము; నైపుణ్యమునుబట్టి పరిశ్రమల మధ్యగాని, శ్రామికుల మధ్యగాని ఉండు వేతనములలోని వ్యత్యాసము. ~LY[2] adv.

***differenti|ate,** v.t. & i. రెంటినడుమ తారతమ్యమును గుర్తించు; వేరుగ పరిణమించు; పరిగణింపజేయు. ~ATION n.

difficile, a. పెంకెయైన, ఒకరిమాట వినని; అవకాశమీయని, అగత్యమైన. [F]

difficult, a. కష్టమైన, కఠినమైన, దుష్కరమైన, క్లిష్టమైన (often ~ *of access, to answer* etc). = Prec.

difficult|y. n. కష్టము, ప్రయాస; (*with* ~. often as adv. కష్టముమీద = not easily); ప్రతిబంధకము; ఇబ్బంది (ముఖ్యముగా డబ్బువిషయము) అయిష్టము, అసమ్మతి; ఇక్కట్టు, చిక్కు; (*make* ~*ies,* మూర్ఖపు పట్టుపట్టు).

diffidence, n. తనపై తనకు విశ్వాసములేమి; బిడియము, సంకోచము.

diffident, a. ఆత్మవిశ్వాసములేని; సిగ్గరియైన; ధైర్యములేని. ~LY[2] adv.

diffluence, n., **diffluent,** a. కరుగుట, ద్రవీభవనము; కరగెడి, ద్రవించెడి.

diffract, v.t. (opt.). కాంతికిరణమును పలు రంగులుగా విశ్లేషించు; కాంతినిరోధక వస్తువుల అంచులుగాని, సన్నని రంధ్రములుగాని, కాంతికిరణమును పలురంగుల రేఖలుగా కనిపించునట్లుచేయు. **diffractION** n., **diffractIVE** a., **diffractiveLY²** adv.

diffuse¹, a. విస్తృతమైన, పరివ్యాప్తమైన, (of light, inflammation, etc.) దట్టము కానట్టి. ~LY² adv., ~NESS n.

diffus|e², v.t. & i. (కాంతి, అణువులు, ఉష్ణము, వారసత్వము, వదంతులు, జ్ఞానము మొ.నిని) ప్రసరింపజేయు, వ్యాపింపజేయు; వ్యాపించు; (Phys.) విస్తరణ ద్వారా gas or fluids కలిసిపోవు. ~IBLE a.; ~iBILITY n., **diffusION** n., ~IVE a., ~iveLY² adv., ~iveNESS n.

dig, v.t.& i., & n.1. పార గోళ్ళు మొ.ని తో త్రవ్వు; (విషయముగూర్చి కాని, కవినిగూర్చి కాని) పరిశోధించు; త్రవ్వుట ద్వారా లోపలకు, క్రిందికి, అడ్డముగా దారి చేయు; (~ *a pit for,* వలపన్ను, గుర్రపులగాము కాని, గోళ్ళు కాని, కాళ్ళు కాని లోపలకు గ్రుచ్చు; (మనిషి) డొక్కలో పొడుచు; (~ *in,* రక్షణకు కందకములు త్రవ్వుకొను); ~ *out,* త్రవ్వి తీయు; ~ *up,* బీడు నేలను త్రవ్వివేయు. 2. n. త్రవ్విన పెడ్డ; (colloq.) చరిత్ర పరిశోధకులు చేయించు శిథిలముల త్రవ్వకము; పల్లము; పోటు, also fig. ~ *at,* ఒకరి నుద్దేశించి విసరు ఛలోక్తి.

digamma, n. ప్రాచీన Greek వర్ణములలో 6 వ అక్షరము; ఇప్పుడు వ్యవహారమున లేకున్నను, భాషాశాస్త్ర ప్రాధాన్యము కలది.

digam|y, n. రెండవ పెండ్లి. ~IST(1) n., ~OUS a.

digastric, a. & n. (anat.). (of muscles) ఉబ్బిన రెండు కొనలు గల; క్రింది దవడ కండరము.

digest¹, n. (శాసన) సంగ్రహము; స్మృతి; నియమిత కాలమున వ్రాయబడు సాహిత్య గ్రంథ సంగ్రహము.

digest², v.t. & i. వర్గీకరించు, సంగ్రహించు, ఆకళింపుకొను, జీర్ణించుకొను; జీర్ణమగు; (~*s well, will not* ~); జీర్ణశక్తి కలిగించు; (ఆక్రమిత ప్రాంతము మొ.నిని) కలిపివేసికొను; (అవమానము, అభిప్రాయము మొ.నిని) దిగమ్రింగు; మానసిక బలమును సంపాదించు. ~IBLE a., ~iBILITY n., ~ibLY² adv.

digester, n. కృదర్థములలో; esp. వంట పాత్ర, కాగు.

digestion, n. జీర్ణము, అరుగుట, (*hard, easy, of* ~) సులభముగా జీర్ణముకాని, -అయ్యెడి; జీర్ణశక్తి, (*a good, weak,* ~); సారము తీయుటకై ఒక వస్తువును వేడి ద్రవములో చిరకాలము ముంచిఉంచుట; జీర్ణక్రియ.

digestive, a. & n. జీర్ణశక్తిని పెంచెడి, జీర్ణకారి యైన (వస్తువు); పుండు మానుటకై పూయు లేపనము. ~LY² adv.

digger, n. కృదర్థములలో; (also or esp.; also *gold-*~, బంగారము గనినుండి త్రవ్వువాడు); (sl.) Australia పౌరుడు; *D* ~*s,* *N*~, ఉత్తర America లో కందమూలములు తిని జీవించు (Red) Indian లు; వివిధయంత్రాలలో త్రవ్వుట కుపయోగించు భాగము; (also ~*-wasp*) ఒక జాతి కీటకము.

digging, n. కృదర్థములలో; also or esp.; (pl. occas. *a* ~*s*), బంగారపు గని; ||(pl., colloq., also abbr. *digs*) బస.

dight, v.t. (arch. & chiefly in p.p. *dight*). శృంగారించు, దుస్తులు వేయు, తీర్చిదిద్దు.

digit, n. చేతి వ్రేలు, లేదా కాలి వ్రేలు, (joc., or in zool. or anat.); వ్రేలంత వెడల్పు; 0 నుండి 9 వరకు గల అంకెలలో నొకటి; (Astron.) గ్రహణమును కొలుచుటలో సూర్యుని లేదా చంద్రుని వ్యాసములో 1/12 భాగము. ~AL a.

digitalis, n. foxglove అను ఓషధినుండి తయారగు మందు.

digitate, -ated, a. (zool., bot.). వ్రేళ్ళు విడివిడిగ ఉండెడి; వ్రేళ్ళవలె విడిపోయిఉండెడి. **digitATION** n., **digitato-** comb. form.

digitigrade, a. (zool.). మడమలు నేలకు తాకకుండ మునివ్రేళ్ళపై నడిచెడి; (cf. PLANTIGRADE).

dignif|y, v.t. గౌరవార్హునిచేయు; ఘనత కూర్చు; కీర్తిచేకూర్చు; (p.p. కీర్తితోకూడిన, హుందాఅయిన, ఆత్మగౌరవముగల); పెద్ద పేరుపెట్టు (*school* ~*ied with name of college*).

dignitary, n. ఉన్నతాధికారి; (esp. క్రైస్తవ మత సంస్థలో).

dignity, n. నిజమైన యోగ్యత; పరువు; (*the* ~ *of labour*); గౌరవము (*beneath one's* ~); గౌరవపదవి లేదా బిరుదు; హుందాతనము, ఠీవి; ~ *ball,* నీగ్రోల బృందనాట్యము.

digraph, n. ఒకేధ్వనిని సూచించుటకుగాను చేర్చివ్రాయు రెండక్షరములు; as *ch* (చ), *ea* (ఈ).

digress, v.i. ప్రక్కకుపోవు, తొలగు; ఒక ప్రసంగము లేదా రచననుండి అసందర్భమైన మరొకదానిలోనికి పోవు. **digressION** n., ~IVE a.

dihedral, a. రెండు తలములతోకూడిన, ద్విముఖమైన; ~ *angle,* (esp.) విమానపు రెక్కలనడుమ ఏర్పడు కోణము.

dike, dyke, n. & v.t. 1. కాలువ, కందకము; (fig.) అడ్డంకి; (Mining & Geol.) ఒక పొరనడుమ వేరుపదార్థముతోకూడిన చీలిక; ఆ పదార్థము; || ~*-reeve,* మురుగుకాల్వలు, కాలువగండ్లు, సముద్రపుగట్టు మొ. నిపై అధికారి. 2. v.t. అడ్డుకట్టను ఏర్పరచు; దాని ద్వారా రక్షణకల్పించు.

dilapidate, v.t. & i. పాడుపెట్టు, నశించిపోజేయు; శిథిలమగు, జీర్ణమగు.

dilapidation, n. శిథిలావస్థ, శిథిలమగుట; పాడగుట; || కౌలుదారునుండి వాని ఆక్రమణలో సంభవించు అరుగుదలకుగాను వసూలు చేయు మొత్తము; కొండమొనలు విరిగిపడుట; అట్లు రాలిపడిన పదార్థము.

dilat|e, v.t. & i. విస్తరించు, విస్తరింపజేయు; (*with* ~*ed eyes*). ~ABLE a., ~aBILITY n., **dilatATION,** (& irreg. **dilation**) n.; వివరముగ చెప్పు, లేదా వ్రాయు (usu. *upon*).

dilator, n. (anat.). (Also ~ *muscle*), అవయవము పెద్దది అగునట్లుచేయు కండరము. (cf. CONSTRICTOR).

dilator|y, a. జాగుచేసెడి, జాప్యమునకు దారితీసెడు. ~iLY² adv., ~iNESS n.

dilemma, n. విచికిత్స, సందిగ్ధావస్థ, రెండు ప్రతికూల విషయములలో ఒకదానిని ఎంచుకోవలసివచ్చినట్లు ఎదుటివానికి ప్రతిపాదించుట; (*horns of the* ~). **dilemmatIC** a.

dilettan|te, n. (pl. *-ti*) & a. 1. కళాప్రియుడు; ఔత్సాహికుడు; విలాసముగ ఒక విద్యలో కృషిచేయువాడు. ~tISH¹ a., ~tISM(1) n. 2. adj. దేనియందును దీక్ష లేనివాడు; అపరిణతుడు.

diligence¹, n. ఓర్పుతోకూడిన ప్రయత్నము, శ్రద్ధ; శ్రమించు స్వభావము.

diligence², n. పరదేశపు అద్దె గుర్రపుబగ్గీ.

diligent, a. కష్టించి పనిచేసెడి; శ్రద్ధాళువైన. ~LY² adv.

dill, n. పసుపువన్నె పూలుపూయు మొక్క, శతపుష్పము.

dilly-dally, v.i. (colloq.). వృథాకాలహరణముచేయు, నిరర్థకముగ తిరుగు.

diluent, a. & n. పలుచబడునట్లు చేసెడి (వస్తువు); రక్తము మొ. నిలో జలాంశమును పెంచెడి (పదార్థము).

dilute¹, a. నీళ్ళుకలిసి పలుచనైన; (fig.) పలుచని; (రంగు) వెలిసిపోయిన.

dilute², v.t. పలుచనజేయు, నీళ్ళుకలుపు, చిక్కదనము తగ్గించు; రంగు వెలిసిపోవునట్లు చేయు; (ఉత్సాహము మొ. నిపై) నీళ్ళు చల్లు; ~ *labour*, నిపుణులైనవారిని తొలగించి వారి స్థానమున స్త్రీలను, నేర్పులేనివారిని నియమించు. **dilutION** n.

diluvial, a. **1.** జలప్రళయ సంబంధమైన; (esp. of the flood in genesis). **2.** (Geol.) ~ *theory, changes*, etc. వరదముంపు నామోదించు సిద్ధాంతము. ~IST(2) n.

dim, a. & v.i., & t. **1.** స్పష్టాస్పష్టమైన, కాంతి మందగించిన; స్పష్టముగా నిర్వచింపబడని; *take a ~ view of* (colloq.), నిరాశావాద దృష్టితోచూచు. ~LY² adv., ~miSH a., ~NESS n. **2.** vb. మసకగా చేయు లేదా అగు.

***dime**, n. ఒక వెండినాణెము, డాలరులో 1/10 వ వంతు; (~ *novel*, చౌకబారు నవల).

dimension, n. కొలువదగిన పరిమితి (పొడవు, వెడల్పు, మందము, వైశాల్యము); (usu. pl.; *of great ~s*, మిక్కిలి పెద్ద); *the three ~s*, పొడవు, వెడల్పు, మందము; (Alg.)గుణకారలబ్ధములోని అజ్ఞాతగుణకముల సంఖ్య (x^3, x^2y, xyz, ఇవి మూడు ~s కలవి). ~AL a., ~LESS a.

dimerous, a. (bot., entom.). రెండు భాగములుగల.

dimeter, n. రెండు పాదములుగల పద్యము.

dimidiate, a. రెండు సమభాగములు చేసిన, రెండుగాచేసిన.

diminish, v.t. & i. తగ్గించు, తగ్గు (*hide one's ~ed head*, తెలివితక్కువతనమును ప్రకటింపకుండు; in Mus., ~*ed*, తక్కువ విరామములుగల, ~*ed fifth* etc.); ~*ed responsibility*, (Law) మనస్స్వాస్థ్యము లేదను హేతువున (అపరాధి) బాధ్యత తగ్గుట. ~ABLE a., ~ingLY² adv.

diminuendo, mus. direction (abbr. *dim.*) & n. గొంతు క్రమముగా తగ్గించుట, అవరోహణము, (also fig.) [It.]

diminution, n. తగ్గుట, తరుగు; (Mus.) ముందు పాడిన చరణములకంటె చిన్నవానిని రెండు సార్లు పాడుట.

diminutive, a. & n. (Gram.) అల్పార్థసూచకమైన(ది); చిన్న, సూక్ష్మమైన. **diminutivAL** a. (gram.), ~LY² adv., ~NESS n.

dimissory, a. వీడ్కోలు సంబంధమైన; సెలవిచ్చెడి; *letters ~* (Eccl.), తన అధికార క్షేత్రములోకాక ఇతరత్ర దీక్ష పొందుటకు bishop ఇచ్చు అనుమతి, ఉత్తరువు.

dimity, n. పడకగదిలో తెరలుగావాడెడు ఒకరకపు దళసరి గుడ్డ.

dimorphic, dimorphous, aa. (bot., zool., chem., mineral.) ద్వివిధ రూపములుగల; వివిధ రూపములు ప్రదర్శించు. **dimorphISM** n.

dimple, n., & v.t. & i. **1.** (బుగ్గ, గడ్డము మొ.నిమీది) సొట్ట, గుంట; నీటిమీది పిల్లకెరటము; నేలమీది చిన్నిగుంట. **dimplY²** a. **2.** vb. సొట్టలు పడజేయు; సొట్టలు కలిగి ఉండు.

din, n., & v.t. & i. **1.** ఎడతెగని కోలాహలము. **2.** vb. చెవులు చిల్లులు పడునట్లు అల్లరిచేయు; పదేపదే గట్టిగచెప్పు; పెద్ద రొదచేయు.

dinar, n. Iraq & Jugoslavia లలో చలామణిలో ఉన్న నాణెము.

dine, v.i. & t. భోజనముచేయు (~ *out*, ఇంటిబయట భోజనముచేయు, ~ *off* or *on*, భోజనముగా ఆరగించు; ~ *with Duke Humphrey*, ఉపవాసముండు); భోజనము పెట్టు, భోజనవసతి కల్పించు; (*dining-room*, భోజనశాల).

diner, n. భోజనముచేయు వ్యక్తి; రైల్వే dining-car; ~*-out*, తరచుబయట విందు లారగించు వ్యక్తి, (esp. one much invited for his social qualities).

ding-dong, adv., n., & a. (2 గంటలు ఒకదాని తర్వాత ఒకటి మ్రోగుచు చేయు పర్యాయ ధ్వని(తో) (*hammer away at it* ~); a. పర్యాయక్రమమున పైచేయి అయ్యెడి (~ *race*, ~ *game*); n. గణగణ ధ్వని.

dinghy, dingey, n. చిన్న పడవ, విలాసపు boat; వైమానికుల చిన్న రబ్బరు పడవ.

dingle, n. లోయ, కోన; చెట్లుచేమలు గల కొండ నడిమి భాగము.

dingo, n. (pl. ~*es*). Australiaలోని అడవి కుక్క.

dingly, a. మాసిన, వెలవెల పోయెడి రంగు గల; మలినముగా కన్పించు. ~ILY² adv., ~INESS n.

|| **dinkum**, a. & n. (Austral. dial. or sl.) వాస్తవికమైన, యథార్థమైన (~ *oil*, వాస్తవము); n. పని, శ్రమ.

dinky, a. (colloq.). స్వచ్ఛమైన, దర్శనీయమైన, సుందరమైన.

dinner, n. భోజనము, విందు; ~*-bell, -hour, -time, -party*; || ~*-jacket*, ఒక విధమగు అంగీ; ~*-set*, ప్లేట్లు మొ.ని సెట్టు; ~*-wagon*, త్రోపుడు బండిమీది పళ్ళెము. ~LESS a.

dinoceras, n. ఏనుగు పరిమాణము గల (ఆరు కొమ్ముల) ప్రాచీనకాలపు జంతువు.

dinornis, n. నిప్పుకోడిప్రమాణముగల ప్రాచీన కాలపు (Newzealand లోని) ఎగురలేని పక్షి.

dinosaur, n. ప్రాచీనకాలపు పెద్ద సరీసృపము. **dinosaurIAN** a. & n.

dinothere, n. ఏనుగుజాతి ప్రాచీన జంతువు.

dint, n., & v.t. **1.** (Arch.) దెబ్బ, (mod.) *by ~ of*, దానివలన నొక్కు, గంటు. **2.** v.t. నొక్కులు పడజేయు.

diocesan, a. & n. **1.** diocese సంబంధమైన. **2.** n. Bishop; ఆ bishop అధికారక్షేత్రములోని వ్యక్తి (corresp. to *parishioner*).

diocese, n. bishop అధికార క్షేత్రము.

diode, n. రెండు electrode లు గల electronic valve.

dioecious, a. (Bot.) భిన్న లింగి, స్త్రీపురుష పుష్పములు రెండును వేర్వేరు చెట్లకు పూసెడి; (Zool.) భిన్న లింగి, స్త్రీపురుష వ్యక్తులు విడిగా ఉండెడి.

Dionysian, -iac, a. *Dionysus* అను Greek సురాపాన దేవతకు లేదా తత్పూజకు

సంబంధించిన.

diopter, -tre, n. వస్తువు ఒక metre దూరములో నున్నపుడు కటకపు వక్రీభవనశక్తి (వక్రీభవనశక్తి = పరిమాణమును కొలుచు unit); a lens of +5 ~*s*, వస్తువు 1/5 మీటరు అనగా 20 సెంటిమీటరుల దూరమున్నప్పుడు కటకపువక్రీభవనముజరుగునట్టిది.

dioptr|ic, a. & n. **1.** చూపు అనునట్లు చేసెడి, (~*ic glass*, ~*ic lens*, ~*ic system*); వక్రీభవనసంబంధమైన, ~*ics*, సంబంధమైన. ~ICALLY adv. **2.** n. వక్రీభవనశక్తి పరిమాణము; ఒకమీటరు చూపుఆను దూరము కల lens శక్తి; (pl.) చాక్షుషశాస్త్రములో వక్రీభవనమును గూర్చి చర్చించు విభాగము (cf. CATOPTRICS).

diorama, n. రంగులలోను వానిమీద పడు కాంతి మార్గములోను మార్పు కలిగించుట ద్వారా సూర్యోదయాది ప్రక్రియలు ప్రదర్శించెడి వర్ణచిత్రము; (irreg.) dioramIC a.

dioxide, n. (chem.). ద్వ్యామ్లజనిదము; ప్రాణవాయువులోని రెండు పరమాణువులు ఒక ధాతు (లేదా ఆ ధాతు) పరమాణువుతో కలియుట వలన ఏర్పడునది (*carbon* ~, కర్బనద్వ్యామ్లజనిదము).

dip¹, v t. & i. **1.** వస్తువును ద్రవపదార్థము లోనికి వదలు లేదా యుంచు; (~one's *pen in gall*, నిష్ఠురముగా వ్రాయు); మునుగు; ముంచుటద్వారా రంగులు వేయు; వత్తులను వేడి క్రొవ్వులోముంచి క్రొవ్వొత్తులు తయారుచేయు; (గొర్రెలను) క్రిమిసంహారక ద్రవముతో కడుగు; పెద్ద గరిటె లేదా పెనముతో ధాన్యము, ద్రవము మున్నగు వానిని తోడుకొను. **2.** తెండా, తెరచాప, త్రాసుముల్లు, కొంతసేపు దించు లేదా వాల్చు. **3.** (colloq.) అప్పులలో మునుగు లేదా ముంచు. **4.** నీటిలోపలికి మునిగి వెంటనే పైకిలేలు; చేయి, గరిటె మున్నగువానిని వస్తువును తీసికొనుటకు పాత్రలోనికి జొనుపు; (~ *into* one's *purse*, యథేచ్ఛగా ఖర్చు చేయు; ఒక మట్టమునుండి క్రిందికిపోవు (*sun* ~*s below horizon*; *bird* ~*s and rises in flight*; *scale* ~*s*). **5.** క్రిందివైపునకు వ్యాపించు, క్రిందివైపు వాలుకలిగియుండు (అయస్కాంతపు ముల్లువలె); ~*ping-needle*, అయస్కాంతపు వాలును కొలుచుటకు అమర్చిన ముల్లు. **6.** విచారణచేయు; (~ *deep into the future*); ఉదాసీనముగా పుస్తకము మున్నగువానిలోనికి చూచు.

dip², n. **1.** మునుక; (see prec.) ముంచబడిన భాగము; (colloq.) సముద్రములో స్నానమాడు; మునిగిన మొత్తము. **2.** (Astron., Surv.) పర్యవేక్షకుకు ఎత్తుమీద ఉండుటవలన దిక్చక్రము దిగువగా కనిపించుట; దిక్చక్రమున అయస్కాంతపు ముల్లుచే ఏర్పడిన కోణము. **3.** పొరక్రింది ఏటవాలు, గగనరేఖ యందలి పల్లము. **4.** క్రొవ్వొత్తి. **5.** గొర్రెలు మున్నగువానిని కడుగుటకు తయారుచేసిన ద్రవము. **6.** ~*-needle* = dipping-needle (see prec.); ~*-net*, పొడుగాటి పిడిగల చిన్న చేపలవల; ~*-pipe*, ‖ ~*-trap*, ద్రవపదార్థమున్నభాగము క్రిందికి వంచుటచే gas మొ. వాని ప్రసారమును నిలుపుట; ~*-stick*, ద్రవపదార్థపు లోతును కొలుచు కర్ర.

diphtheria, diphtheritis, nn. గొంతులోని సన్నని పొర వాచుటవలనను, ఒకవిధమైన ద్రవమూరుటచే గొంతులో నొక సన్నని పొర కృత్రకముగా నేర్పడుటవలనను కలుగు నొకానొక తీవ్రమైన వ్యాధి. diphtheriAL, diphtheritIC, diphtherOID, aa.

diphthong, n. స్వరద్వయ సంయోగముచే ఏర్పడిన అక్షరము; వక్రతమము (ou, oi); ఒకేస్వరమును సూచించు రెండు లేఖన సంకేతములు (ea in *feat*), diagraph, రెండు లేఖన సంకేతములు కలసి ఏర్పడిన అక్షరము (æ). diphthongAL a., ~IZE(3) v.t.

dipl(o)-, comb. form. ద్వి- ఉభయ; *diploblastic*, రెండు బీజకోశములుగల; *diplocardiac*, గుండెలో కుడియెడమ భాగములు విడివిడిగాకల, ద్విహృదయకమైన.

diplodocus, n. ఉత్తర అమెరికాలోని ప్రాచీన కాలపు పెద్ద సరీసృపము, gigantic extinct herbivorous dinosaur.

diploma, n. (pl. *-s*, rarely *-ta*). పట్టా, సన్నదు, charter, యోగ్యతాపత్రము. ~'d, ~ED², ~LESS, aa.

diplomacy, n. అంతర్జాతీయ సంబంధములను నిర్వహించు నేర్పు; (DOLLAR ~), లౌక్యము, తంత్రజ్ఞత, adroitness, tact.

diplomat, n. = DIPLOMATIST.

diplomatic, a. & n. (Palaeographic examination), (freq. pl. in n.), మూలపత్రములకు సంబంధించిన (పరిశీలనము); diplomacy సంబంధమైన; (~ *body*, ఆస్థానమందలి రాయబారివర్గము; ~ *agent*, *service*); రాజ్యకార్య కుశలమైన; సంప్రతింపుల వలన సాధింపనగు, నిగూఢమైన, uncandid, subtle, (~ *person*, మనసు విప్పి మాటాడని వాడు). diplomatICALLY, adv.

diplomatist, n. రాజ్యము తరపున పంపబడు రాయబారి, ప్రణిధి, దౌత్యకుశలుడు; adroit negotiator.

diplomatize, -ise, v.i. రాయబారిగా పని చేయు; రాజ్యతంత్రజ్ఞతను ప్రదర్శించు, use diplomatic arts.

dipnoan, a. & n. మొప్పలు, ఊపిరితిత్తులు రెండును కల (చేప), (fish) having both gills and lungs.

dipole,n. (phys. & chem.). ఇరుపార్శ్వముల ఋణధన విద్యుదావేశములు గల వస్తువు; proton ప్రవృత్తి కేంద్రమును electronic ప్రవృత్తి కేంద్రమును వేర్వేరుగ ఉండు అణువు (molecule); dipolAR¹ a. ద్విధ్రువమైన, అయస్కాంతము వలె రెండు ధ్రువములు గల.

dipper, n. కృదర్థములలో; also or esp. Anabaptist లేదా Baptist; water ouzel వంటి చిన్న పక్షి జాతి; ఒకరకపు గరిటె; (Photog.) negative films కడుగు సరంజామా; *the D*~, సప్తర్షి మండలము.

‖ **dippy,** a. (sl.). చపలమైన, crazy.

dipsomania, n. త్రాగుడు వ్యసనము; alcoholism. dipsoMANIAC n.

dipteral, a. చుట్టును రెండువరుసల స్తంభములు గల, రెండు పక్షములు గల, with double peristyle.

dipterous, a. (Entom.) రెండు రెక్కలు గల, కీటకము; (Bot.) రెక్కల వంటి రెండు అనుబంధములు గల.

diptych, n. రెండు పత్రములు కలిగి పుస్తకము వలె ముడువ వీలైన ప్రాచీన ఫలకము; అట్టి చిత్రరువు.

dire, a. ఘోరమైన, భయంకరమైన, విపత్కరమైన, calamitous, (~ *sisters*, the Furies). ~LY² adv.

direct¹, v.t. & i. (జాబు, బంగీ మొదలగు వానిని) వ్యక్తికి లేదా స్థలమునకు నిర్దేశించి పంపు; address, ఒక వ్యక్తి నుద్దేశించి సంబోధించు లేదా వ్రాయు, (*I* ~ *my remarks to you*); నియంత్రించు, control; చలనము

(విన్యాసములను) అజమాయిషీ చేయు; (*soul* ~*s body, commander troops*); ఒక వస్తువును, వ్యక్తిని, కన్నులను, అవధానతను నేరుగా ఒక లక్ష్యము వైపునకు త్రిప్పు; త్రోవ చూపు; (*to* ~*ing-post*, = FINGER-*post*); ఆప్తుని వలె, సూక్తి వలె, ఆదేశించు, (*duty* ~*s my actions*); చేయు వ్యక్తిని, చేయవలసిన పనిని ఆదేశించు; ఆజ్ఞ లిచ్చు; **directIVE**, a. (also n., సైనిక చర్యలు మున్నగువానిని నిర్వహించుటలో నొసగెడు సామాన్య నిర్దేశకములు).

direct², a. & adv. తిన్నని, తిన్నగా, సూటిగా, (*the* ~ *road*; *went* ~ *to heaven*; ~ *action*, రాజకీయ చర్యలు తీసికొనుటకు ప్రభుత్వముపై ప్రజాస్వామ్య పద్ధతితో ఒత్తిడి తెచ్చుట కాక, సమ్మె మొదలైనవాని వలన సంఘముపై ఒత్తిడి తెచ్చుట; ~ *ray*, ప్రతిఫలించని, వక్రించని ఋజుకిరణము, not reflected or refracted; ~ *shot*, *hit*, సూటిదెబ్బ; (Astron.) పడమరనుండి తూర్పునకు సాగెడు, సమరేఖలుగా అవతరించు, lineal(ly), not collateral(ly); అవిచ్ఛిన్నమైన కార్యకారణ సంబంధము గల ప్రతిపాదనకు సంబంధించిన, ప్రత్యక్షమైన; (~ *opposite*, *contrary*, *contradiction*); (Mus.), వ్యత్యస్తముకాని లయ, శ్రుతి సంబంధమైన, విభిన్న చలనము లేని; సరళమైన, not ambiguous; ప్రత్యక్షముగా, వెంటనే; (Gram.) ~ *speech* or *oration*, ఉన్నదున్నట్లు, పలికినది పలికినట్లు మార్పు లేకుండ చెప్పు; ~ *current*, ఎల్లప్పుడు ఒకే వైపునకు ప్రసరించు విద్యుత్ప్రవాహము; ~ *method*, భాషాబోధనలో అనువాద వ్యాకరణముల సహాయము లేకుండ నేర్పెడు భాషలోనే చేయు ప్రత్యక్ష బోధ; ~ *tax*, ప్రత్యక్షపు పన్ను (సుంకము) (income tax etc.). ~NESS n.

direction, n. నిర్దేశనము, గురిచూచుట, ఉపదేశించుట, నిర్వహించుట, (managing); = DIRECTORATE, కర్తవ్యము ఉపదేశించుట (usu. pl.), చిరునామా, వాహకము, వాని చలనదిశ. లేదా లక్ష్యము; course pursued by moving body (*in the* ~ *of London*); పరిధి, విస్తృతి, విషయము, (*new* ~*s of inquiry, improvement in many* ~*s*); ~*-finder*, రేడియో ప్రసార యంత్రముల ఉనికిని గుర్తించుటకు తోడ్పడు రేడియో సెట్టు; ~AL a. (esp. of wireless transmitted over a narrow angle).

directly, adv. & conj. తిన్నగా, నేరుగా; వెంటనే, తక్షణమే; (colloq.) అనంతరమే; (*went* ~ *I knew*).

Directoire, a. ఫ్రెంచి డైరెక్టరీ హయాములో ప్రచలితములుగ నుండిన రీతుల ననుకరించెడి విధమున (dressmaking).

director, n. దర్శకుడు, superintendent; (esp. ఒక కంపెనీ పాలకవర్గ సభ్యుడు); (Cinemat.) రంగస్థల దర్శకుడు, నిర్మాత; (ఫ్రాన్సు దేశ చరిత్రలోని) 'డైరెక్టరీ' యందలి సభ్యుడు; (Eccl.) ఆధ్యాత్మిక విషయముల సలహాదారుగా వర్తించు మతగురువు; యంత్రములలోని ఆదేశములు క్రమపరచు పరికరము; పెక్కు తుపాకుల లక్ష్యమును సమన్వయించుటకై ఉపయోగించు విస్తృతమైన గురి. **directorIAL** a., ~SHIP n., **directrESS¹** n., దర్శకురాలు.

directorate, n. డైరెక్టరు పదవి; పాలక వర్గము, board of directors.

directory¹, a. ఆదేశకమైన, ఉపదేశకమైన, advisory, చట్టమును అమలుపరచు విధమును సూచించునది.

directory², n. నిబంధనల గ్రంథము, సమాచార గ్రంథము; (Fr. Hist.) 1795 - 99 నడుమ France ను పాలించిన ఐదుగురు డైరెక్టరులతో కూడిన విప్లవ ప్రభుత్వ పాలక మండలి (*D*~).

directrix, n. (pl. *-ices*). = DIRECTRESS; (Geom.) చాపము, ఉపరితలము, గీయుటకు వాడు స్థిరరేఖ.

direful, a. భయంకరమైన, terrible; ~LY² adv.

dirge, n. (మృతుని గూర్చిన) విలాప గీతము; శ్మశాన గీతము; burial song, విలాపము, దుఃఖ ప్రకటన, lament.

dirigible, a. & n. చోదనీయమైన, capable of being guided (esp. of balloons); (n.) గాలిగుమ్మటము, (~ balloon or airship).

dirigisme, n. ఆర్థిక సాంఘిక విషయములలో ప్రభుత్వ నిర్దేశము, అజమాయిషీ ఉండు విధానము.

diriment, a. రద్దు చేసెడి, nullifying (~ *impediment*, వివాహమును ఆదినుండి రద్దు చేయు).

dirk, n., & v.t. ఒకరకపు బాకు (esp. Scotland లోని Highlands వాసులకు చెందినది); (vb.) దానితో పొడుచు.

dirndl, n. ఆల్ప్సు కొండల ప్రాంతములలో నివసించు రైతుపిల్ల ధరించు ఉడుపులను పోలిన రవిక, పొడుగాటి పావడ; (also ~ *skirt*).

dirt, n. మురికి, బురద, (~ *pie*, పిల్లలు బురదతో తయారుచేయునట్టిది); తుచ్ఛము; anything worthless; (*yellow* ~, బంగారము; భూమికి నిందార్థముగా వాడు పేరు; ~ *cheap*, కారుచౌక, మిక్కిలి చౌక), మట్టి, మన్ను, ప్రేలాపన, foul talk, (*fling* ~, అపవాదులు వేయు; *eat* ~, అవమానము భరించు); ~*-eating*, మన్ను తినవలెననిపించు రోగము; ~ *track*, మోటారు సైకిళ్ళ పందెము కొరకు బొగ్గు, ఇటుకపొడి మొదలగువానితో గట్టిపరచిన రోడ్డు; *~ *wagon*, చెత్తబండి.

dirty, a. & v.t. & i. **1.** మురికియైన, కలుషితమైన, *D*~ *Shirts*, ఢిల్లీలోని ఒక సైన్య విభాగము; అశ్లీలమైన, obscene; అల్ప, తుచ్ఛ, అసహ్యమైన; *do the* ~ (sl.), తప్పుడు పని చేయు; ~ *work*, నింద్య కార్యము, నీచపు పని, పాడు, rough, (*do person's* ~ *work for him*); తుచ్ఛ సంపాదన; esp. ~ *money*; (of weather), అస్ఫుట (వర్ణము); *D*~ *Allan*, సముద్ర పక్షులను బలవంతముగ క్రక్కించి ఆ యాహారమును తిను ఒక జాతి సముద్రపు పక్షి; **dirtiLY²** adv., **dirtiNESS** n., ~ISH¹(2) a. **2.** vb. మురికి చేయు, మురికి యగు.

dirzi, n. (Anglo-Ind.). భారతదేశపు కుట్టు పనివాడు, దర్జీ.

dis-, pref. ఈ క్రింది యర్థములలో పదమునకు ముందు వచ్చును- విడివిడిగా, దూరదూరముగా, నడుమ, ఒకదాని కింద నొకటి, వ్యతిరేకార్థమున, un-, not, the reverse of, etc. (disallow, discover).

disability, n. కార్యనిర్వహణలో ప్రతిబంధకము, అశక్తత; చట్టసంబంధమైన అనర్హత, esp. legal disqualification.

disable, v.t. అశక్తుని చేయు; వికలాంగుని చేయు, cripple, శక్తిహీనుని చేయు; చట్టప్రకారము అనర్హుని చేయు, అసమర్థుడని ప్రకటించు. ~MENT n.

disabuse, v.t. భ్రాంతితొలగించు, disillusion.

disaccord, n. & v.i. అనంగీకారము, అసమ్మతి,

అంగీకరింపకుండు; disagree(ment); v.i. అభిప్రాయభేదమేర్పడు; disagree.

disadvantage, n. అననుకూల స్థితి, (*taken at a* ~); నష్టము, హాని.

disadvantageous, a. అననుకూలమైన, నష్టముతో కూడిన, హానికరమైన, derogatory. ~LY² adv.

disaffected, a. అననురక్తమైన, మైత్రీరహితమైన, ప్రభుత్వమునెడ భక్తిలేని.

disaffection, n. రాజకీయమైన అసంతృప్తి; (ప్రభుత్వముపై) అవిశ్వాసము, భక్తిరాహిత్యము (disloyalty).

disaffirm, v.t. (legal). (వెనుకటి తీర్పును) తిరుగదోడు, తల్లక్రిందులుచేయు, (ఒప్పందము) అతిక్రమించు. **disaffirm**ATION n.

disafforest, v.t. ‖ చట్టబద్ధమైన అడవిని సాగు భూమిగా మార్చు, లేదా అట్లు ప్రకటించు. ~ATION n.

disagree, v.i. ఒప్పుకొనకుండు, భేదించు, సదృశముగలేకుండు; భిన్నముగనుండు; అసమ్మతి ప్రకటించు; తగవులాడు; (ఆహారము మొదలగునవి) సరిపడకుండు, (జీర్ణము, ఆరోగ్యము) వ్యక్తికి సంబంధించు దుష్ఫలితములు కలిగియుండు, prove unfavourable. ~MENT n.

disagreeab|le, a. & n. **1.** హితవులేని, అనిష్టమైన, చిర్రుబుర్రులాడెడి, చీకాకుతోకూడిన, bad-tempered. ~leNESS n., ~LY² adv. **2.** n. (usu. pl.) సరిపడని అనుభవాలు, చిక్కులు, worries.

disallow, v.t. మంజూరుచేయ నిరాకరించు; ఒప్పుకొనకపోవు: నిషేధించు; prohibit.

disannul, v.t. రద్దుచేయు, cancel.

disappear, v.i. అంతర్ధానమగు, కనుమరుగగు, వినష్టమగు, లేకుండపోవు; be lost: ~ANCE n.

disappoint, v.t. ఆశాభంగము కలిగించు, వాగ్దానభంగముచేయు; (~*ed at, with, in, of*, etc. *agreeably* etc. ~*ed*, తన భయములు అర్థములేనివని తెలిసికొను), ఆశ, ఉద్దేశము ఫలింపకుండుట. ~ING² a., ~edLY², ~ingLY, adv. ~MENT n. ఆశాభంగము కలిగించెడి సంఘటన, తత్ఫలితముగా కలుగు నైరాశ్యము.

disapprobation, n. అసమ్మతి, disapproval. **disapprobat**IVE, **disapprobat**ORY, aa.

disapprov|e, v.t. & i. అసమ్మతి తెల్పు, ఆమోదింపకుండు (*of*). ~AL(2) n., ~ingLY² adv.

disarm, v.t. & i. నిరాయుధుని చేయు, (కుస్తీ మొదలగువానిలో) పట్టు చెడగొట్టు; సైనికబలమును తగ్గించు; **dis**ARMAMENT n.; కోరలు తీసివేయు, హాని కలిగించు శక్తిని పోగొట్టు; అనుమానమును, శత్రుభావమును శాంతింపజేయు.

disarrange, v.t. తారుమారు చేయు, చిందరవందర జేయు. ~MENT n.

disarray, n., & v.t. అవ్యవస్థ (కలిగించు); (poet.) వివస్త్రుని చేయు.

disarticul|ate, v.t. వేరుచేయు; సంజ్ఞారహితము చేయు; ముక్కలు చేయు. ~ATION n.

disassimilation, n. (physiol.) ప్రతిపరిణామము, జీర్ణమైన పదార్థమునుండి మలముగ విసర్జింపనగు పదార్థమును వేర్పరచుట.

disassociation, n. = DISSOCIATION (esp. psych. senses. ; ~*of a personality*).

disast|er, n. ఆకస్మికమైన లేదా గొప్ప విపత్తు, ముప్పు, sudden calamity, దురదృష్టము; ill-luck, (*a record of* ~*er*). ~rOUS a., ~rousLY² adv.

disavow, v.t. ఒప్పుకొనకపోవు, తనకు తెలియదను, తనకు సంబంధము లేదను. ~AL(2) n.

disband, v.t. & i. (సైన్యము మొదలగునవి) విడిపోవు, (సైన్యమును) రద్దుచేయు, disperse. ~MENT n.

disbar, v.t. న్యాయవాద సంఘసభ్యత్వమును రద్దుచేయు, ఆ సంఘమునుండి బహిష్కరించు, expel from bar. ~MENT n.

disbel|ieve, v.t. & i. వ్యక్తిని గాని, అతని మాటను గాని నమ్మకుండు; సంశయించు, be a sceptic; విశ్వాసము లేకుండు, have no faith *in*. **dis**BELIEF n.

‖ **disbench,** v.t. న్యాయాధిపతి పదవినుండి తొలగించు.

disbranch, v.t. కొమ్మలు లేకుండ చేయు, strip of branches.

disbud, v.t. (అదనపు) మొగ్గలను తీసివేయు.

disburden, v.t. బరువు దించు; discharge (load, thought etc.).

disburse, v.t. & i. వెచ్చించు, బట్వాడా చేయు, సొమ్ము చెల్లించు, defray; ~MENT n.

disc, disk, n. వలుచని, గుండ్రని ఫలకము (e.g. coin); తలము (*sun's* ~); చక్రము, శరీరము, మొక్క మున్నగువాని యందలి చదునైన గుండ్రని భాగము; గ్రామ్‌ఫోను ప్లేటు, (~ *jockey*, sl.) radio లో రికార్డు సంగీతమును announce చేయు వ్యక్తి.

discalceate, a. & n., **discalceated, discalced,** aa. పాదరక్షలు లేని, లేదా పాదుకలు మాత్రము కలిగిన.

discard, v.t. & i., & n. **1.** (పేకాట)ముక్క తీసివేయు; (ఉడుపులు, అలవాటు, నమ్మకము మొదలగువానిని) మాను, విసర్జించు; give up; (వాడుకనుండి) త్రోసిపుచ్చు; ఉద్యోగమునుండి తీసివేయు, dismiss. **2.** n. (పేకాటలో) ముక్క తీసివేయుట, అట్లు తీసివేసిన ముక్క.

discarnate, a. శరీరమునుండి విడివడిన, దేహరహితమైన, disembodied.

discern, v.t. & i. **1.** (arch.) వివేచించు, distinguish, మంచిచెడ్డలను గుర్తించు. **2.** గ్రహించు, మనస్సుతో లేదా జ్ఞానేంద్రియముల (కన్ను, చెవి) etc. తో గ్రహించు, perceive clearly. ~IBLE a., ~ibLY² adv.

discerning, a. సూక్ష్మదృష్టి గల; కుశాగ్రబుద్ధి అయిన, penetrating, వివేచన గల.

discernment, n. వివేచనము, బుద్ధిసూక్ష్మత; insight.

discerptil|ble, a. అఖండము కాని, అచ్ఛేద్యము కాని, విభజన యోగ్యమైన. ~BILITY n.

discerption, n. విడదీయుట, వియోజనము, serverance, విడదీయబడిన ఖండము.

discharge[1], v.t. & i. (ఓడ మొదలగువాని నుండి) బరువుదించు; ~ *gun*, తుపాకికాల్చు, fire it off; ~ *bankrupt*, మరికొన్ని బాధ్యతలనుండి దివాళాదారుని విడిచిపుచ్చు; ఉత్సర్గము, విద్యుచ్ఛక్తి నుపసంహరించు; పనిలోనుండి తొలగించు, dismiss from; (*was* ~*d from* or rarely ~*d, the service*); ఖైదీ మొదలగువారిని విడిచిపుచ్చు, release; వెడలనిచ్చు, (patient, or jury), ప్రతిపాదించు; వదలించుకొను, వెలుపలికి పంపు, వెలువరించు; (నరకులు మున్నగువానిని ఓడనుండి దించు; అల్లే పుండునుండి చీము, రక్తము స్రవించు; నది సముద్రగామి యగు; (Law) (కోర్టు ఆర్డరును) రద్దుచేయు,

cancel, (విధి మొదలగువానిని) నిర్వర్తించు; తీర్చు; (Dyeing) రంగు తీసివేయు, undye (fabric).

discharge², n. బరువుదించుట, unloading; తుపాకి ప్రేల్చుట, బాణపరంపర వదలుట; (*a ~ of arrows*); చీము, ద్రవము కారుట, విద్యుత్తు ప్రసరించుట; ఆధికారికమైన విడుదల, విమోచన పత్రము, బర్తరఫు; dismissal, (అప్పు మొదలగునవి) చెల్లించుట; (విధి మున్నగువాని) నిర్వహణము, రంగుల పాళ్ళు తెలిసి కలుపుట.

discharger, n. కృదర్థములలో; విద్యుత్ విసర్జక పరికరము.

disciple, n. శిష్యుడు, అనుయాయి; బైబిలులో క్రీస్తు 12 మంది శిష్యులలో నొకడు. ~SHIP n., **discipulAR¹** a.

disciplinarian, n. శిక్షణకు భంగము కలుగకుండ చూచువ్యక్తి (*strict, good, poor, no*, ~).

disciplinary, a. క్రమశిక్షణ సంబంధమైన, క్రమశిక్షణను ప్రోత్సహించెడి, మానసిక శిక్షణ స్వభావమునకు సంబంధించిన.

discipline¹, n. విద్యావిభాగము, branch of instruction (arch.); సైనిక మానసిక శిక్షణ; వీని ఆచరణలోని ఇబ్బంది; సైనికశిక్షణ, కవాతు, (arch.); సుశిక్షితస్థితి; విద్యార్థులు, సైనికులు, ఖైదీలు మొ. వారికి అలవరిచిన క్రమశిక్షణ, సద్వర్తన నియమావళి; చర్చి సభ్యులపై అజమాయిషి; దండన; chastisement; (Eccl.). తపస్సుచేత శోధించుట. **disciplinAL** a.

disciplin|e², v.t. స్వాధీనము చేసికొను, శిక్షణఇచ్చు; ~ABLE a.; దండించు, chastise.

disclaim, v.t. & i. (హక్కు) వదలుకొను, పరిత్యజించు, (గ్రంథకర్తృత్వము మొదలగునవి) తనదికాదను, disown.

disclaimer, n. తనదికాదని వదలుకొనుట, (హక్కుల) పరిత్యాగము.

disclose, v.t. ఆవరణము తొలగించు, ఆవిష్కరించు, బహిరంగముచేయు.

disclosure, n. తెరచుట, ఆవిష్కృతవస్తువు; thing disclosed.

discobolus, n. (pl. *-li*). ప్రాచీనకాలమున లోహచక్రము విసరెడి వ్యక్తి; అట్లు విసరుచున్నట్లు చెక్కబడిన వ్యక్తి విగ్రహము.

discography, n. గ్రామఫోను రికార్డుల వివరము తెలుపు catalogue.

discoid, a. బిళ్ళ ఆకారముగల, disc-shaped.

discolour, v.t. & i. సహజమైన రంగుమార్చు, రంగుమారు; వివర్ణముచేయు, వివర్ణమగు; మచ్చకూర్చు, stain, become stained. **discolo(u)rATION**, ~MENT, nn.

discomfit, v.t. ఓడించు, భంగపరచు; thwart. ~URE n.

discomfort, n. & v.t. అసౌకర్యము, ఇబ్బంది; uneasiness; v.t. చికాకుకలుగజేయు, make uneasy.

discommode, v.t. అసౌకర్యము కలిగించు, put to inconvenience.

discommon, v.t. ‖ undergraduate లకు సరకులు అమ్మరాదని (వర్తకులను) శాసించు; పొరంబోకును ఆక్రమిత భూమిగా మార్చు, enclose common land.

‖ **discommons**, v.t. (కళాశాల విద్యార్థికి) భోజనాది సాధారణ సౌకర్యములు నిషేధించు; (వర్తకుని) undergraduate లకు అమ్మరాదని శాసించు.

discompos|e, v.t. స్వాస్థ్యము చెడగొట్టు, కలవరపరచు, disturb, agitate. ~edLY² adv., ~ingLY² adv., **discomposURE** n.

disconcert, v.t. (పథకము మొదలగువానిని) భంగపరచు, తలక్రిందులుచేయు; upset, స్వాస్థ్యము చెరచు; మనస్సు వికలముచేయు. ~MENT n.

disconnect, v.t. అనుబంధముత్రెంచు, విడదీయు (*from, with* another).

disconnected, a. కృదర్థములలో; అసంగతమైన, అసంబద్ధమైన (రచన, ప్రసంగములు మొదలగునవి). ~LY² adv., ~NESS n.

disconnexion, -ction, n. అనుబంధముత్రెంచు, సంబంధరహితస్థితి; disconnectedness.

disconsolate, a. సుఖములేని, దుఃఖితమైన, ఓదార్పురాని, unhappy. ~LY² adv.

discontent, n., a., & v.t. **1.** అసంతృప్తి, grievance. **2.** adj. (rare). అసంతుష్టమైన (*with*). **3.** v.t. (usu. in p.p.) అసంతృప్తుని చేయు. ~edLY² adv., ~edNESS, ~MENT, nn.

discontiguous, a. (భాగములు) కలసియుండని, అసంబద్ధమైన, అసంగతమైన.

discontinu|e, v.t. & i. మానివేయు, నిలుపు, నిలుచు, ఆగిపోవు; (పత్రిక చందా మొదలైనవి) ఆపివేయు, cease from. ~ANCE n.

discontinuous, a. విచ్ఛిన్నమైన, నడుమనడుమ తెగిన (కాలము, దూరము); intermittent. **discontinuITY** n., ~LY² adv.

discord¹, n. **1.** వైషమ్యము, అసమ్మతి, పొసగమి, తగవు; disagreement, కర్కశస్వరము; harsh noise, సామరస్యములేని ధ్వనులు; **discordANT** a., **discordANCE** n., **discordantLY²** adv. **2.** (mus.). అపశ్రుతి, శ్రుతి సుభగత్వలోపము.

discord², v.i. అభిప్రాయభేదము కలిగిఉండు, కలహించు, విరోధించు, పొందికలేకుండు; be inconsistent (*with, from*); అపశ్రుతిపలుకు.

discount¹, n. ఇవ్వవలసినదానిలో త్రోపుడు, అప్పటప్పటికి నగదుగా చెల్లించుట లేదా ముందే చెల్లించుట అను నియమముపై ముదరాతోకూడిన తగ్గింపుధర; అతిశయోక్తియని త్రోసివేయుట; allowance for exaggeration in accepting a story; *at a* ~, అసలు మొత్తముకంటె తక్కువగా గిరాకీలేని, not in demand.

discount², v.t. రుసుముపోను మిగిలిన మొత్తమిచ్చు, లేదా తీసికొను; పరిగణింపకుండు; leave one of account, తగ్గించు, తాత్కాలికలాభమునకై కొంత వదలుకొను, అతిశయముగా చెప్పినందుకు కొంత తగ్గించు; ముందే ఊహించి జాగ్రత్తతో లాభముపొందు; stale by anticipation. ~ABLE a.

discountenance, v.t. నిరుత్సాహపరచు, నిరాకరించు, ఆమోదింపకుండు; show disapproval of.

discourag|e, v.t. నిరుత్సాహపరుచు, ధైర్యముచెడగొట్టు; deter *from*, తొలగు. ~eMENT n., ~ingLY² adv.

discourse¹, n. సంభాషణ, ప్రసంగము; (arch.) గ్రంథము, వ్యాసము, treatise, బోధ.

discourse², v.i. & t. ప్రసంగించు, భాషించు; converse; ఉపన్యాసమిచ్చు, (గ్రంథము) వ్రాయు; (*of, upon*), ఒనగు (సంగీతములో).

discourteous, a., **discourtesy**, n. అమర్యాదతోకూడిన, మొరటు, అనాగరకమైన; rude; n. విరసత, అమర్యాద, incivility. ~LY² adv.

discover, v.t. బహిరంగముచేయు, కనిపెట్టు, ప్రకటించు; reveal, ప్రదర్శించు; (Chess;

~ *check*. ఒకపావు తీయుటవలన ఆట నిలువరించు; (తెరచిరాజు); క్రొత్త విషయమును క్రొత్తదేశమును మొ. వానిని కనిపెట్టు; ఆకస్మికముగా తెలిసికొను. ~ABLE a., ~-ER[1] n.

discovert, a. (legal). అవివాహిత, లేదా భర్త చనిపోయిన, (స్త్రీకి సంబంధించిన).

discovery, n. బహిరంగపరచుట, ప్రకటించుట; (in Law, compulsory disclosure, కక్షిదారు తన వాదమునకు నిదర్శనముగానున్న ఆధార పత్రములను ప్రదర్శించుట); కావ్య నాటకాదులలో క్రొత్త విషయముల నావిష్కరించుట; కనిపెట్టుట, కనిపెట్టబడిన అంశము.

discredit[1], n. అప్రతిష్ఠ, గౌరవహాని, దానికి కారణమైనది, అవిశ్వసనీయత; సందేహము (*throws ~ upon*); పరపతి లేకపోవుట.

discredit[2], v.t. నమ్మకుండు, అప్రతిష్ఠకలిగించు.

discreditab|le, a. అవమానకరమైన, సిగ్గుపడజేయు; shameful. ~LY adv.

discreet, a. వివేకముగల, విచక్షణ శక్తిగల; judicious, ఎప్పుడేది మాటాడవలెనో తెలిసిన. ~LY[2] adv.

discrepant, a. భిన్నమైన (కథలు మున్నగువానిలో) పరస్పర విరుద్ధమైన, అననురూపమైన, అసంగతమైన, inconsistent. dis-crepANCY n.

discrete, a. ప్రత్యేకమైన, విలక్షణమైన; in-dividually distinct, క్రమరహితమైన, (Metaphys.) రూపరహితమైన, abstract. ~NESS n.

discretion, n. తనకు ఉచితమని తోచిన విధముగా నిర్ణయించుటకుగల స్వేచ్ఛ; (*it is within* one's ~ *to*; *at the* ~ *of*, ఇష్టమునమనసరించిన నిశ్చయము; *at* ~, ఇష్టము వచ్చినట్లు; *surrender at* ~, నిర్నిబంధముగ, ఎట్టి షరతులు లేక), ~ARY[1] a., విచక్షణజ్ఞానము, వివేకము; (*years, age, of* ~, తన పనులు తాను చక్కబెట్టుకొనుటకు చాలిన వయస్సు; ~ *is the better part of valour*, పిరికితనమునకు సమర్థనగా చెప్పు హేళనోక్తి).

discrimin|ate, v.t. & i. భిన్నముగానుండు, ఉంచు, గ్రహించు, వేర్వేరుగాచూచు, (*between, from*, another), భేదముపాటించు; (~-*ate against*, అననుకూలమైనదిగాగుర్తించు); భిన్నత్వములను జాగ్రత్తగా గమనించు. ~-ATION n., ~ATIVE a.

discriminating, a. కృదర్థములలో, బాగుగా వివేచించెడి, discerning; ~ *duty, rate*, భిన్నభిన్నముగనుండు సుంకము; differen-tial.

discrown, v.t. (రాజును) సింహాసనభ్రష్టుని చేయు, పదభ్రష్టుని చేయు (lit. or fig.).

discursive, a. విస్తరించి చెప్పెడి, బహు విషయములను స్పృశించెడి, rambling; యుక్తి ప్రధానమైన, తార్కికమైన, not intuitive. ~LY[2] adv., ~NESS n.

discus, n. (ప్రాచీనకాలమున రోమను, గ్రీకుల బలప్రదర్శనములందు, నేటి ఒలింపిక్ ఆటల యందు విసరెడి) బరువైన ఇనుప చక్రము.

discuss, v.t. హేతువాదముచే పరిశీలించు; debate; ~IBLE a.; (విందు మొదలగువానిని) ఆనందముగ ఆస్వాదించు.

discussion, n. మీమాంస, చర్చ; వాదము; a debate, (ఆహార) ఆస్వాదనము.

disdain, n. & v.t. ఏవగింపు, రోత, scorn, (regard with) contempt; v.t. ఏవగించుకొను; తన హోదాకు, దృష్టికి, తగదని భావించు, regard with contempt; ~FUL a., ~fulLY[2] adv.

disease, n. (శరీరమునకు, మొక్కలకు కలుగు) రోగము, వ్యాధి, ఆధి, నైతికపతనము, deranged state of mind or morals.

diseased, a. వ్యాధిగ్రస్తమైన, భ్రష్టమైన, పతితమైన, depraved.

disembark, v.t. & i. (ఓడనుండి) గట్టున దించు, దిగు. disembarkATION n.

disembarrass, v.t. సంకటావస్థనుండి తప్పించు, పీడ వదలునట్లు చేయు; చిక్కు వదలించుకొను. ~MENT n.

disembod|y, v.t. శరీరమునుండి, ఆత్మను కాని భావమును కాని వేరు చేయు; (సైన్యమును) ఇండ్లకుపంపివేయు; disband. ~iMENT n.

disembogue, v.i. & t. (నది) సముద్రములో కలియు; (fig.) చొచ్చుకొనిపోవు; discharge.

disembosom, v.t. & i. మనస్సు విప్పిచెప్పు ప్రకటించు, disclose; (మనస్సులోని) బరువు దించుకొను, make confidences.

disembowel, v.t. కడుపు చీల్చు, ప్రేవులు తీయు, remove entrails. ~MENT n.

disembroil, v.t. చిక్కులోనుండి తప్పించు, విముక్తి చేకూర్చు, extricate from entan-glement.

disenchant, v.t. భ్రమ పోగొట్టు, మంత్ర ప్రభావము తొలగించు. ~MENT n.

disencumber, v.t. బాదరబందీ లేకుండ చేయు, బాధకములు లేకుండ చేయు, తేలికచేయు.

disendow, v.t. (*esp*. చర్చినుండి) మాన్యములు లాగికొను, strip of endowments. ~MENT n.

disengage, v.t. & i., & n. విడదీయు, detach, విడిపోవు, వేరుపరచు; (Fencing) కత్తికొన ప్రతికక్షి రెండవ వైపునకు పోవునట్లు చేయు; n. అట్లు కత్తిని ప్రయోగించు తీరు.

disengaged, a. కృదర్థములలో; అతిథులను, పనులను చూచుకొనుటకు తీరికగా ఉన్న; ఖాళీగా ఉన్న, పని లేకుండు, at leisure.

disengagement, n. విడదీయుట (రాసాయనిక యౌగికమునుండి ఒక పదార్థమును) వేరు చేయుట, liberation, విముక్తి, freedom from ties, తగులములేమి, detachment; పెండ్లిప్రధానము రద్దగుట; (Fencing)=DIS-ENGAGE n.

disentail, v.t. (legal). (ఆస్తిపై) పరిమిత వారసత్వ నియమమును తొలగించు, free from entail.

disentangle, v.t. & i. చిక్కులనుండి తప్పించు, చిక్కుముడి విప్పు; unravel; చిక్కునుండి బయటపడు. ~MENT n.

disenthral(l), v.t. బాధ విముక్తి కలిగించు; బానిసతనమునుండి ముక్తిచేకూర్చు. disen-thralMENT n.

disentomb, v.t. సమాధినుండి వెలికిదీయు; పరిశోధన చేసి పైకి తీయు.

disequilibrium, n. సమత్వము లేదా సరితూకము చెడుట, సమస్థితిభాగము, అస్థిరత, instability.

disestablish, v.t. వ్యవస్థకు భంగముకలిగించు; undo establishment of; (church) కి ప్రభుత్వసంబంధము తొలగించు అధికారస్థితి నుండి తొలగించు. ~MENT n.

diseur, n. (*fem. -euse*). ఏకపాత్రాభినయముచేయు నటుడు. [F]

disfavour, n. & v.t. అనిష్టము, disappro-val; ద్వేషింపబడుట (*fall into, be in*~); (vb.) అనిష్టత ప్రదర్శించు, కోపించు.

disfeature, v.t. విరూపముచేయు, disfigure.

disfigure, v.t. వికారముగచేయు, విరూపము చేయు; deface. disfigurATION, ~-MENT, nn.

disforest, v.t. = DISAFFOREST; అటవీ నిర్మూలనముచేయు.

disfranchise, v.t. పౌరత్వము తొలగించు; voting హక్కులేకుండచేయు, ప్రతినిధిని పంపు హక్కులేకుండ (స్థలమునకుకూడ) చేయు. ~MENT n.

disfrock, v.t. మతోద్యోగి దుస్తులను, పదవిని తీసివేయు, deprive of clerical status.

disgorge, v.t. & i. క్రక్కు, (esp. fig.) (అన్యాయార్జితమును, దోపును) తిరిగి ఇచ్చివేయు; (నది మొదలగునవి నీటిని సముద్రమునకు) అర్పించు; కలియు, disembogue.

disgrace¹, n. అపమానము, గౌరవభంగము, తలవంపు, అవమానకర వస్తువు; నిందాహేతువు. ~FUL a., ~fulLY² adv., ~fulNESS n.

disgrace², v.t. అభిమానమునకు దూరము గావించు, పదవిచ్యుతి కలిగించు; అవమాన హేతువగు, be a disgrace to.

disgruntled, a. అసంతుష్టమైన, నిరాశాపూరితమైన, moody.

disguise¹, v.t. స్వస్వరూపమును మరుగు పరచు; మారువేషమువేయు; ~ oneself, వ్యక్తినిగాని, వస్తువునుగాని మరొకవ్యక్తిగా లేదా మరొక వస్తువుగా వేషముమార్చు; కృత్రిమమైన గడ్డము, ఉడుపులు ధరించుట చేత తారుమారుచేయు; misrepresent, దాచు, conceal (one's *intention, opinion* etc.). ~MENT n.

disguise², a. ప్రచ్ఛన్నత, మారువేషములో ఉండుట; (*blessing in*~, అహితముగా కను పట్టు హితము); కపటవేషము, కృత్రిమమైన ఖరి, మోసము, deception.

disgust¹, n. ఏవగింపు, విసుగు, అరోచకము, చీదర, ప్రతికూలభావము, strong aversion (*at, for, towards, against*).

disgust², v.t. ఏవగింపు లేదా రోషము పుట్టించు; (~*ed, with, at, by*). ~edLY², ~ingLY² advv.

disgustful, a. విసిగించెడి, చీదర (విరక్తి) కలిగించెడి, repulsive.

dish¹, n. భోజనముచేయుటకై మట్టితోనో గాజుతోనో లోహముతోనో చేసిన పళ్ళెము లేదా కంచము; దానిలో వడ్డించిన భోజనము, ప్రత్యేక భోజన పదార్థములు; (SIDE-~; *made* ~, పలుకూరలతో కలిపి చేసిన కలగూర, మొదలగునవి; *standing* ~, రోజును వడ్డించెడి ప్రక్కకూర; also fig.); || (arch) గిన్నె, cup, esp. ~ *of tea*, తేనీటిపానము; ~ *of gossip*, కులాసా ప్రసంగము; తాంబూలపు తట్టవంటి వస్తువు; ~-*cover*, భోజనము చల్లారకుండ కంచముపై కప్పు ఆచ్ఛాదనము; ~-*cloth* & (arch.) -*clout*, కంచములను పళ్లెములను శుభ్రపరిచెడిది; ~-*wash, -water*, కంచములను కడుగు తొట్టి; ~-*washer*, ఒకజాతి చిన్న (దాసరి, జిట్లంగి, లకుముకి) పిట్ట, water wagtail.

dish², v.t. & i. పళ్ళెములో (భోజనపదార్థములను) వడ్డనకు సిద్ధము చేయు; ~ *up*, భోజనము వడ్డించు; (fig.) విషయమును ఆకర్షకముగ ప్రతిపాదించు; పళ్ళెమువలె తయారుచేయు, make concave or ~ shaped; (గుర్రము) ముందుకాళ్ళను తిన్నగా కాక వంకరగా ఎత్తి దున్నినట్లు ముందునకు వేయు; move fore-feet with scooping motion; outmanoeuvre, esp. (Pol.) ఎత్తుకు పై యెత్తువేసి ప్రత్యర్థి ఆట కట్టించు; (~*ing the Whigs*, 1867 నాటి సంస్కరణ బిల్లునుగూర్చి అనెడుమాట).

dishabille, n. నిర్లక్ష్యముగా ఒంటినిండ ఉడుపులు ధరింపని స్థితి; ఉడుపులువిప్పుట; undress; (usu. *in* ~), అట్లు ధరించు ఉడుపులు; undress garment, పడక ఉడుపు విడుచు.

dishabituate, v.t. అలవాటుపడకుండచేయు, అలవాటుతప్పించు; make (person) unaccustomed (*for* etc.).

disharmonize, -ise, v.t. లయతప్పించు, శ్రుతికటువుగచేయు; make discordant.

disharmony, n. అపశ్రుతి, అసంగీకృతధ్వని; వైరస్యము, discord. **disharmoniOUS** a.

dishearten, v.t. అధైర్యపరచు, గుండెలవియ జేయు. ~MENT n.

door, n. 1. తలుపు, ద్వారము, (*front* ~, సింహద్వారము; *lives* etc. *next* ~, పొరుగింటిలో లేదా ప్రక్క గదిలో ఉన్నాడు; *three* ~*s off* etc.; *next* ~ *to* fig., చేరువగా, nearly; *at death's* ~, మృత్యుముఖములో). 2. ద్వారము, వాకిలి, entrance, exit, (*show* one *the* ~, పంపివేయు, expel; *open a* ~ *to,* అవకాశము కల్పించు; *close the* ~ *upon,* అవకాశము లేకుండ చేయు). 3. *Out of* ~*s,* బాహ్యప్రదేశమున; *within* ~*s,* ఇంటిలో; *lay, lie, at the* ~ *of,* ఆరోపించు, ఆపాదించు, impute; DARKEN ~. 4. ~ *bell,* బయటనుండి పిడిచే కాని మీటచే కాని నొక్కబడి లోపల మ్రోయు గంట (calling bell); || ~*-case,* ~*-frame,* ద్వారబంధము, చౌకట్టు; ~*-keeper,* వాకిటి కావలివాడు; ~*-mat,* కాళ్ళు మట్టి తుడుచుటకు వాకిటి ముందర వేసిన పీచు దిండు; ~*-money,* (నాటకము మొదలగువానిలో) gate వద్ద వసూలైన డబ్బు; ~ *nail,* బిగిసిన తలుపు చీల, గుబ్బ; (*dead, deaf,* etc., *as a* ~ *nail*); ~*-plate,* ఇంటి యజమాని పేరు తెలుపు ఇత్తడి ఫలకము; ~*-posts,* చౌకట్టు నిలువు కొయ్యలు; ~ *step,* బయటి తలుపు వరకు గల మెట్లు; ~*-stone,* వాకిటి ముందరి చపటా రాయి; ~ *way,* వాకిలి మూయక ముందున్న దారి. ~**ED**², ~**LESS,** aa.

dop, n. చౌకశారు దక్షిణ ఆఫ్రికా మద్యము; ఒక డ్రాము మద్యము.

dope, n., & v.t. 1. ఆహారముగాను కందెనగాను వాడు చిక్కని ద్రవము; విమానాలకుపయోగించు varnish రకము; మాదకపానీయము; పందెపుగుర్రమును, శోణంగికక్కను గెలిపించుటకై వానికిచ్చెడు మందు; *(sl.) పందెపు గుర్రముల వెనుకటి వృత్తాంతము, విలేఖరులకుపయోగించు సమాచారము. 2,

v.t. ఆ మందుఇచ్చు, administer ~ to, (cf. NOBBLE).

doppel-gänger. See DOUBLE¹-*ganger*.

dopper, n. (Derog. for) హాలెండులోని సంస్కరింపబడిన క్రైస్తవచర్చితో ఏకీభవించిన దక్షిణ ఆఫ్రికాలోని Gerefor meerde Kerk కు చెందిన సభ్యుడు.

dor, n. ఒకజాతి పేడపురుగు, రొదచేయుచు ఎగురు కీటకము.

|| **Dora**, n. See DEFENCE.

dorado, n. (pl. ~*s*). రంగురంగుల సముద్రపుచేప, dolphin.

Dorcas, n. పేదలకు గుడ్డలుకుట్టి ఇచ్చు మహిళా మండలి.

Dorian, a. & n. Doris సంబంధమైన; n. ప్రాచీనపు గ్రీసులోని Doris మండలనివాసి; *Aeolion, Ionian, Dorian* అను మూడు ప్రాచీన గ్రీకుతెగలలో ఒకదానియందు సభ్యుడు; (~ *mode*, మిగుల నిరాడంబర మైన ప్రాచీన గ్రీకువస్త్రధారణ పద్ధతి).

Doric, a. & n. **1.** Prec. adj.; ~ORDER; (also ~ as n.); ఇంగ్లీషులో గ్రామీణ మాండలిక భాషాభేదము. **2.** ప్రాచీనపు గ్రీసులోనుండిన యొకానొక మాండలిక భాషాభేదము; (cf. *Attic, Ionic, Aeolic*).

Dorking, a. & n. ~ జాతి (కోడి).

dormant, a. (చలికాలములో కొన్ని జంతువులు, అపరిణతములైన అంకురములు, గుప్త శక్తులవి నిద్రలోవలె) కదలక ఉండెడి, నిద్రాణమైన; చాచిన పంజాలపై ఆనించిన తలగల (అట్టి పారంపర్యమైన వంశ లక్షణముగల) జంతువు; స్తబ్ధమైన, అప్పటికి నిలిపి ఉంచిన, (often *lie* ~; ~ *warrant*, నింపని వారంటు పత్రము; ~*partner*, నిద్రించుచున్న). dormANCY n.

dormer, n. (Also ~ -*window*) వాలు కప్పు మీది పైకి పొడుచుకొనివచ్చు కిటికీ.

dormitory, n. శయ్యాగారము - ఒకప్పుడు చిన్న గదులతో కూడినది, sleeping-room with several beds; నగర పరిసర ప్రాంతము లేక శివార్లు.

dormouse, n. (pl. -*mice*). పందికొక్కువంటి జంతువు (చుంచు, ఉడుత అను రెండింటికి నడిమిజాతి); rodent between mouse and squirrel.

dormy, a. (golf). గోల్ఫుఆటలో ఆటకాడు లేక జట్టు ఆడవలసిన రంధ్రములన్నియు మిగిలియేయున్న (~ *one, five* etc).

|| **dorothy bag**, n. స్త్రీల మణికట్టునుండి వ్రేలాడు మూతలేని చేతిసంచి.

Dorothy Perkins, n. ప్రాకుడు తీగగులాబీ-లేతయెరుపు జంటపూలు పూయునది.

dorp, n. (S. Africa). గ్రామము, చిన్నబస్తీ.

dorsal, a. (Anat., Zool., Bot.). వెన్నుకు సంబంధించిన, గట్టువలెఉన్న, ridge-shaped. ~LY² adv.

dors(o)-, comb. form, వీపు, as in *dorsabdominal*, వీపునకు, కడుపునకు సంబంధించిన; *dorsolateral*, వీపునకు ప్రక్కలకు సంబంధించిన.

dortour, -ter, n. (hist.). పరివ్రాజక మఠము మొదలగువానిలో శయ్యాగారము, dormitory.

dory¹, n. (Also *John D*~) ఆహారముగ ఉపయుక్తమగు సముద్రపుచేప.

dory², n. ఒకరకపు చిన్నపడవ, flat bottomed skiff, esp. U.S. లో చేపలుపట్టు ఓడకు సంబంధించిన పడవ.

dosage, n. dose ప్రమాణము, మోతాదులుగా మందుఇచ్చుట, మోతాదు పరిమితి.

dose, n., & v.t. **1.** (ఒకే పర్యాయము తీసికొనదగిన మందు) మోతాదు (also fig. of flattery, punishment etc.). **2.** v.t. మందిచ్చు, కల్తీకలుపు; adulterate, blend, (esp. wine with spirit).

|| **doss**, n., & v.i., (sl.). వసతిగృహములో ఒక పడక, bed in ~-*house* or common lodginghouse; (v.i.) అచట నిద్రచేయు. ~ER¹ n.

dossal, n. చర్చిలో పవిత్రవేదిక వెనుకతెర.

dossier, n. వ్యక్తి పుట్టుపూర్వోత్తరములు తెలుపు పత్రసంపుటి; రికార్డు, set of documents.

dost. See DO¹.

dot¹, n. చుక్క, గుండ్రని బొట్టు, బిందువు, speck; (Orthogr.) నియమిత కాలవిభాగము, period, *i*, or *j*, లకు పైనిడు చుక్క; diacritical mark; (Mus. writing) వేర్వేరు అర్థములను సూచించుటకు సంగీత సంకేతములలో వాడు చుక్క; చిన్నబిడ్డ, చిన్నవస్తువు; ~-&-*dash*, Morse code లోవలె చుక్కలు, గీతలుపాడుట; ~ -*wheel*, చుక్కలగీత (ముగ్గువంటిది) గీయు పరికరము; || *off* one's (sl.), కలగుండుపడిన, temporarily crazy; *on the* ~, సరిగా వేళకు.

dot², v.t. చుక్క(లు)పెట్టు; అక్షరము 'i' పై చుక్కపెట్టు; (~ *the is & cross the ts*, విస్పష్టముగ వివరించు); (Mus.) ~*ted crotchet* etc., సంగీతశాస్త్రమున అర్థమాత్రను సూచించు సంజ్ఞ; చుక్కలు పెట్టినట్లుగా వ్యాపింపజేయు (*sea* ~*ted with ships*); చుక్కలవలె చెల్లాచెదరుచేయు; ||(sl.) కొట్టు, (~*ted him one in the eye*); ~ & *carry* (*one*), కూడికలో ఒకట్ల స్థానములోని అంకెలను కూడి దానిలోని పదుల స్థానపు అంకెను రెండవ వరుసలో కలుపు విధానము; ~ & *go one*, n., a., & adv., కుంటినడక, కుంటి(గా).

dot³, n. వివాహవేళ ఇచ్చు స్త్రీధనము, అరణము. [F].

dotard, n. మతితప్పిన ముదుసలి, one in his dotage.

dote, doat, v.i. తెలిసియు తెలియనివిధముగా నుండు. be silly, feeble-minded, ముదిమది తప్పు; dotAGE(2) n. వెర్రిప్రేమ ప్రకటించు, (~*on, up on*) dotingLY² adv.

doth. See DO¹.

dott(e)rel, n. సులభంగా చేతికిదొరికెడి ఒకజాతి (ఉల్లంకి) పిట్ట, kind of plover.

dottle, -tel, n. పైపులో కాలకుండ మిగిలి ఉన్న పొగాకు.

dotty, a. చుక్కలతోకూడిన, విరళమైన, వికీర్ణమైన, sporadic; (colloq.) నడకలో తూలెడి; (~ *on his legs*), జడమైన, అస్థిర చిత్తముగల, మందబుద్ధియైన, half idiotic.

Douai, -ay, n. ~ *version, Bible*, రోమను కాథలిక్ చర్చిలో వాడెడి బైబిలు యొక్క ఇంగ్లీషు తర్జుమా.

douane, n. విదేశీ సుంకముశాల, foreign custom-house. [F]

double¹, a. & adv. **1.** adj. జతగా (రెండుగా) ఏర్పడిన వ్యక్తులు, వస్తువులు, పొరలు మున్నగునవికల, రెట్టింపైన, ద్విగుణితమైన, (~ *chin*, అసలు గడ్డముక్రింద క్రొవ్వువలన ఎత్తుగాఉబ్బిన మరొక గడ్డముండుట); రెండుగా మడవబడిన, వంగిన, folded, కొంతభాగము రెండేసిగల, (~*axe*, రెండంచులు

గలది; ~*eagle*, రెండు తలలుగలది); పుష్పములలో మగ కేసరములు మున్నగునవి రేకులుగా మారుటవలన రెట్టింపైన; రెట్టింపు సంబంధముగల; సందిగ్ధమైన, ambiguous, (~ *meaning*, = DOUBLE ENTENDRE); ఉన్నదానికి, ఉన్నవాటికి of అను ప్రత్యయముతో సంబంధములేకుండ ముందు శబ్దముతో అన్వయించు; రెండింతలు లేక అదనపు ప్రమాణము, బలము, మూల్యము మున్నగునవి; (~*ale*, ~ *florin*); (Mus.) తక్కు వస్థాయిలోని అష్టమస్వరము; (~*bassoon* etc; ~ *bass*, మిక్కిలి తక్కువస్థాయి గల తంత్రీవాద్యము); (Mil) ~ *time*, (మునుపు ఈనాడుకూడ వాడుకలో ఉన్న, ~-*quick time*); మోసముతోకూడిన, కపటమైన, deceitful; (~ENTRY, జంటపద్దు); || ~ *first*, రెండు subjects లో first class తో యూనివర్సిటీ Honours తీసికొన్నవ్యక్తి; ~ *star*, చేరువగానున్నందున ఒకటిగా కన్పించు నక్షత్రముల జంట; *work* ~TIDE*s*; ~NESS n., doubLY[2] adv. 2. adv. మొత్తమును రెండింతలుగా; (~ as *bright*; *see* ~, త్రాగి ప్రతివస్తువును రెండుగా చూచు); ఇద్దరేసిగా (*ride* ~, ఒక గుర్రముపై ఇద్దరుగా; *sleep* ~, ఒకశయ్యపై ఇద్దరుగా). 3. ~-, a. or adv. కొన్ని సమాసములలో విరివిగా వాడబడును, అనగా ~-*acting*, రెండువిధాలు (వైపులు)గా పనిచేసెడి (ఇంజనులో పిస్టనువలె); ~-*banking*, నిలిచిఉన్న బండిప్రక్కగా తనబండిని నిలుపుట; ~-*barrel* = ~-barrelled or ~-barrelled gun; ~ *barrelled*, రెండు barrels గల (also fig. = సందిగ్ధమైన, ambiguous); సంశ్లిష్టమైన నామము; ~-*bass*, తక్కువ స్థాయిగల తంత్రీవాద్యము; ~-*bedded*, రెండు వేరువేరు లేక ఇద్దరకు చాలిన పరుపు(లు) గల; ~-*bitt* v.t. (Naut.) ఓడపైనున్న మోకుచుట్టెడి రెండు స్తంభాలు; ~ -*breasted*, ఇరువైపులబొత్తాములుగల కోటు లేక waistcoat; *~-*cross* (sl.), (v.t.) రెండుపక్షములవారిని నమ్మించి మోసగించు; cheat (n.) మోసము, వంచన; ~-*crosser*; ~*dealer*, -*ling* n. & a., వంచకుడు, వంచకుడైన, వంచన; ~-*dyed* usu. fig., మిక్కిలి కళంకితుడైన; (~-dyed scoundrel); ~-*edged*, రెండువైపుల పదునైన అంచులుగల; ఇటు, అటు, అనుకూలముగా మరియు ప్రతికూలముగ మాటలాడెడి; ~-*faced*, నమ్మరాని, insincere; ~-*ganger*, బ్రతికిఉన్నవ్యక్తి తాలూకు భూతము; ~ *harness*, (fig) వివాహము, matrimony; ~-*jointed*, అవయవములను అసాధారణ రీతిలో వంచుటకువీలైన కీలుగల; ~-*leaded*, పంక్తులనడుమ ఎడమెక్కువగఉంచి ఆకర్షణీయముగ అచ్చువేసిన; ~-*lock* v.t., కొన్ని బీగములలో తాళముచేతిని రెండుసార్లు త్రిప్పు; ~-*quick* adv., మిక్కిలివడిగా; ~-*reef*, v.t. (Naut.) రెండుముళ్ళువేసి తెరచాపను కుంచించు; ~-*refine*, రెండుసార్లు శుద్ధపరుచు.

double[2], n. రెండింతలు, స్పిరిటు మున్నగు ద్రవముల రెట్టింపు పరిమాణము; (~ *or quits*, అప్పును, నష్టమును రెట్టింపు చెల్లించుట కాని త్రోసివేయుట కాని నిర్ణయించు ఒకరకపు బొమ్మబొరుసు ఆట); సదృశవస్తువు లేక వ్యక్తి; భూతమువంటి ఆకృతి, wraith; (Mil.) *at the* ~, పరుగు; (Bridge) పందెము రెట్టించుట; ఆ ఆటలో నలుగురి వరకు పందెమొడ్డి ఆడే ఆట; (Lawn-tennis etc.) ఇటు ఇద్దరు, అటు ఇద్దరు ఉండి ఆడెడి ఆట; dart-board పై ఆడు ఒక ఆట; (రెండు వృత్తముల నడుమ గల సన్నని సందులో సూటిగా dart త్రోయుట); (Racing) వేర్వేరు పందెములలోని రెండు గుర్రములపై ఒడ్డిన పందెము; నది గాని, వేటలో తరుమ బడిన జంతువు గాని ఆకస్మికముగా ప్రక్కకు తిరుగుట.

double[3], v.t. & i. 1. రెండింతలు చేయు, అగు; (Bridge) రెట్టింపు విలువగల points కు సిద్ధపడు; (Mus.) ఒకే స్వరమును తారస్థాయిలో గాని, మంద్రస్థాయిలో గాని తిరిగి ధ్వనింపజేయు; ~ *part(s)*, ఒకే ప్రదర్శనలో రెండు పాత్రలను నిర్వహించు. 2. (mil.). పరుగెత్తు. 3. ఒక గదిలో ఇద్దరు వేర్వేరు వ్యక్తులను ఉంచు. 4. (కాగితము, గుడ్డ) మధ్యకు మడచు, (often *up*). 5. ~ *up*, శరీరమును వంచు, లేక మెలికలు త్రిప్పు, (అట్లు చేయు) కాగితము మున్నగువానిని కూడ. 6. (పిడికిలి) బిగించు, clench. 7. (billiards) వెనుకకు తిరిగివచ్చు; వచ్చునట్లు చేయు. 8. (naut.) నీటిలోనికి చొచ్చుకొని వచ్చిన భూభాగాన్ని చుట్టుకొనివచ్చు. 9. ఎగురుచు ఒక్కుమ్మడిగా ప్రక్కకు తిరుగు; దుర్గమమార్గము చేపట్టు.

double entendre, n. అస్పష్ట ద్వంద్వార్థము గలది; ఒక అశ్లీలార్థముతో సహా రెండర్థాలు గల మాట లేక పదబంధము; అట్టి వ్యంగ్యప్రయోగము. [F]

doublet, n. 1. (hist.). ఒంటి నంటిఉండు, (చేతులుకల లేదా లేని మగవారి) అంగరఖా (= ~ & *hose*, పురుషుని దుస్తులు). 2. ఒకే ప్రాతిపదికనుండి ఉత్పన్నములైన భిన్నార్థములిచ్చు పదముల జంట (*fashion* & *faction*). 3. pl. ఒకేసారి త్రోయబడిన రెండు పాచికలు ఒకే సంఖ్యను చూపు పందెము. 4. జోడు గుండ్ల తుపాకితో ఏకకాలమున కూల్చిన రెండు పిట్టలు. 5. (Microscope etc.) రెండు సామాన్య కటకముల జోడింపు.

doubleton, n. (పేకాటలో) (ఒక ఆటగాని చేతిలో) ఒక రంగులో ఉన్న రెండే ముక్కలు.

doubloon, n. (hist.). Spain దేశపు బంగారు నాణెము, (పూర్వము 33-36 షిల్లింగుల విలువ కలది, ఇప్పుడు ఒక పౌనుకంటె కొంచెము హెచ్చు).

doublure, n. (పుస్తకము అట్ట లోపలివైపు అలంకారముగా అంటించెడు) తోలు మొదలగువాని పట్టీ, leather lining. [F]

doubt[1], n. అనిశ్చిత స్థితి, మనస్సు నిశ్చితస్థితికి రాకపోవుట, అపనమ్మకము కలుగుట, (*of, about*; *have no* ~ *that* ...), సంకోచము; సందిగ్ధ స్థితి; సరియైన రుజువు లేని లేదా సరియైన భవిష్యత్సూచన లేని; (*give* one *the benefit of the* ~, నేరారోపణ చేయుట సందిగ్ధము కాగా అమాయికతను ఊహించుట); *make no* ~, దృఢముగ విశ్వసించు, feel sure; *no* ~, నిస్సందేహముగా; (*without* ~, certainly).

doubt[2], v.i. & t. సందేహించు, డోలాందోళన స్థితిలోఉండు, waver; సంశయించు, అనిశ్చిత స్థితిలో ఉండు; hesitate to believe; వాక్యముల మూలమున *if, whether*, వంటి ప్రత్యయములతో సందేహమును వెలిబుచ్చు (*I* ~ *whether, I don't* ~ *that, can you* ~ *that, he will win*); సందేహము కలిగి యుండు; (with negative) (as *never* ~*ed of success*); || (arch. & dial.) భయపడు, అనుమానించు, (*I* ~ *we are late*).

doubtful, a. (అర్థము, గుణము, సత్యము, సమస్యల) విషయముగ సందిగ్ధార్థముగల, undecided, (*syllable, letter*, దీర్ఘముగ గాని హ్రస్వముగగాని పలుకనగు అక్షరము);

దృఢాభిప్రాయములేని; సంకోచించెడి, hesitating. ~LY^2 adv., ~NESS n.

doubtless, adv. నిస్సందేహముగా, తప్పక (cf. UNDOUBTEDLY).

|| **douce,** a. (Sc.). స్తిమితమైన, అనుకూలమైన, శాంతమైన, gentle.

douceur, n. లంచము, కానుక, పారితోషికము, gratuity. [F]

douche, n., & v.t. & i. **1.** శరీర బాహ్యాభ్యంతర భాగములను కడుగుటకు చిమ్మిన గొట్టముతో ఔషధప్రాయముగా కొట్టు నీటిజల్లు; జలసేకము; jet of water, వస్తి. **2.** vb. అట్లు శరీరభాగములను కడుగు, కడిగించుకొను.

dough, n. నీటితో కలిపి పిసికిన పిండి, ముద్ద, pasty mass; లప్ప; (sl.) డబ్బు; ~*boy,* రొట్టె, (sl.) U.S. పదాతిదళ సైనికుడు; ~*nut,* క్రొవ్వులో వేయించిన బిస్కత్తు. ~Y^2 a., ~NESS n.

doughtly, a. (arch. or joc.). పరాక్రమము గల, అజయ్యమైన; formidable. ~ILY^2 adv., ~INESS n.

Doukhobors, n. pl. ఒక మతశాఖ, (రష్యా నుండి Canada కు వలసపోయినవారికి చెందినది).

doum, n. (Also ~*-palm*) ఈజిప్టుదేశపు తాటిచెట్టు.

|| **dour,** a. (Sc.). తీవ్రమైన, కఠినమైన, మొండిదైన, obstinate. ~LY^2 adv., ~NESS n.

douse, dowse, v.t. (Naut.). (తెరచాప)దించు, lower, port-hole మూయు; (దీపము) ఆర్పు; (arch. ~ *the glim,* arch., దీపమార్పుము); మీద నీరుపోయు, తడుపు; drench.

dove, n. పావురము, గువ్వ, kinds of pigeon; (*cushat, ground, ring* etc., ~); క్రైస్తవ త్రికములో నొకటి; the Holy Spirit; అమాయకత్వము (~*-eyed*); శాంతిదూత, వార్తాహరుడు; ప్రియతమ, darling; (esp. *my* ~); ~ *colour(ed),* బూడిదవన్నె; ~*'s-foot,* కొన్నిరకముల geranium ధాతువు; ~*-hawk,* నీలిడేగ; hen-harrier; ~*cot(e),* పావురాయిగూడు; (*flutter the* ~*cots,* అమాయికులను చెదరగొట్టు). ~-LIKE a.

Dover's powder, n. (pharm.). నల్లమందు మొదలగువానితో తయారైన మందు, బాధోపశమనము కలిగించు మందు.

dovetail, n., & v.t. & i. **1.** పావురాయి తోకఆకారమున చెక్కిన కుసి, tenon; అట్టి కుసి బిగించిచేసిన అతుకు. **2.** vb. ~s సహాయముతో అతుకు; (fig.). గుదిగ్రుచ్చు; ఒకదానితో ఒకటి చేర్చు, fit together.

dow. See D(H)OW.

dowager, n. || మరణించిన భర్త ఆస్తికి అధికారిణి అయిన స్త్రీ (*Queen* ~, *Countess* ~ etc.); (colloq.) హుందాతనముగల వయస్సు మళ్ళిన స్త్రీ.

dowdly, n. & a. దుస్తులు అనాగరకంగా ధరించిన స్త్రీ, ఆకర్షణలేని, అనాగరకమైన దుస్తులు. ~ILY^2 adv., ~INESS, ~yISM(2), nn., ~yISH^1 a.

dowel, n., & v.t. రెండుకొయ్య ముక్కలను లేక రాళ్ళను ఒకటిగా బిగించుటకు ఉపయోగించు తలలేని ఇనుప - లేదా కొయ్య - చీల; headless-pin of metal or wood; vb. అట్టి మేకులతో (రెండు పలకలను) చేర్చి బిగించు.

dower, n., & v.t. **1.** భర్త ఆస్తిపై వితంతువునకు జీవితకాలపు హక్కు; వరకట్నము, dowry; సహజసామర్థ్యము, ప్రతిభ; talent; ~LESS a. **2.** v.t. వరకట్నమిచ్చు; సహజసామర్థ్యమును కలిగియుండు.

|| **dowlas,** n. ఒక మేలిరకపు కాలికో లేదా linen.

down^1, n. బయలు, మిట్ట, బీడు, open high land; || esp. (pl.) దక్షిణ ఇంగ్లాండులోని చెట్లు లేని, ఎగుడుదిగుడైన, సుద్ద గల ఒక బీడు; ఇసుకదిబ్బ, = DUNE; || *The D~s,* సముద్రజలములో North *D~s* కు ఎదురుగ ఉన్న ప్రాంతము.

down^2, n. దిండ్లు మున్నగువానిలో ఉపయోగించు పక్షి రెక్కల క్రింది మెత్తని యీకలు, bird's under plumage; నూగు; నూగుమీసము మొదలగు పీచురేగు పదార్థము, fluffy substance.

down^3, (superl., a. or adv., ~*most*). **1.** (Motion) పైనుండి క్రిందికి, నేలమీదికి, క్రింది స్థలానికి, నిస్సహాయ స్థితికి, ప్రవాహవశమున గాని వాయుచలనము వలన గాని దక్షిణ దిశకు కదలు; (*come* ~, పడకగది విడిచివచ్చు); *knock, fall,* ~; *sun, ship, goes* ~, క్రుంకు, మునుగు; *food goes* ~; మ్రింగబడినది; *get* ~, మ్రింగు; దిగు; *book* etc. *goes* ~, ఆమోదింపబడు, finds acceptance; *get, set* ~, బండి etc. నుండి, *brought* ~ *by river*; *money* ~, *pay* ~, నగదు చెల్లించు; *write, set, put, take, copy,* ~, కాగితముమీద పెట్టు; *Bill* ~ *for second reading today*); || capital లేక university నుండి (*Lords' amendments sent* ~ *to Commons*; *bear* ~, ఓడ గాలివీచు దిశవైపు ప్రయాణించు; *run, ride, hunt,* ~, గత్యంతరము లేని స్థితికి దెచ్చు; bring to bay; *shout, hiss,* ~, నోరుమూయించు, silence; || *go* ~, సెలవులలో వెళ్ళుట, || *send* ~, యూనివర్సిటీ వారిచే శిక్షింపబడుట; *up* & ~, ఎగువకు, దిగువకు, to & fro); lie, get, put etc., ~, మొదలగు వాక్యముల సంక్షిప్తరూపము; (~, *Ponto*!; ~ *helm,* put the HELM ~; ~ *with the aristocrats*!). **2.** (Station): క్రింద, దిగువను; (*blinds were* ~; *is not* ~ *yet,* ఇంకను నిద్ర లేవలేదు); || రాజధానిలోను యూనివర్శిటీలోను లేకుండుట; సాగిలపడియుండు; క్రుంగి, అణగి, (*hit man, who is* ~; *many* ~ *with fever*; *sun, tide, are* ~; ~ *in the mouth* or ~ or ~*-hearted,* దిగాలుపడి ఉన్న; *are we* ~*-hearted?* sl. గట్టి విశ్వాసము కలిగియుండుట; *bread is* ~, చౌకగా ఉన్నది). **3.** (క్రమము, కాలము, గుణము) లో పైనుండి క్రిందికి (*from king* ~ *to cobbler*); (కాలములో) పూర్వమునుండి పరమునకు (*custom handed* ~); (గుణములో) గుణవత్తరమొనర్చు; (సన్నని) (*boil, grind, wear, thin,* ~); ప్రశాంతమగు (*calm* ~). **4.** (Phrases). *be* ~ *on,* దుముకు, pounce upon; ~ *to the ground,* పూర్తిగా; ~ *at* HEEL; ~ *on* one's LUCK; ~ & *out,* (boxing లో) తిరిగి లేవలేనట్లు, జీవితములో చితికిపోయి, done for; ~*-&-out* n.; ~ *under,* మిక్కిలి దూరములో, ఎదురెదురుగా.

down^4, prep. దిగువ వైపున, downwards along, through, or into; ఆపాదమస్తకము; దిగువస్థలమున, (*situated* ~ *the Thames*); *up* & ~, పైకి, క్రిందికి, along; ~ *town,* నగర బహిర్భాగములనుండి నడిబొడ్డు వైపునకు; ~ *the wind,* గాలి ఎటు వీచిన అటు; (*let go* ~ *the wind,* పరిత్యజించు).

down^5, a. (not compared). నిమ్నాభిముఖముగనున్న; (~ *leap, look*; ~ *grade,*

పల్లమునకు వాలు, (fig.) (క్రిందికి దిగజారుట); ~ *draught*, క్రింది వైపునకు లాగు, esp. పొగగొట్టము గదిలోనికి దించు; ~ *payment*, నగదు చెల్లింపు; ~ *train*; ~-*platform*.

down⁶, v.t. (colloq.). మనిషిని లేక విమానమును పడగొట్టు, క్రిందికిత్రోయు; ~ *tools*, ఆనాటికి పని మానివేయు, సమ్మెచేయు.

down⁷, n. దురదృష్టము, (usu. *ups* & ~*s*); కపటవేషము, = POSE¹, = DOMINOES; *have a* ~ *on* (colloq.) ద్వేషించు, dislike.

downcast¹, n. (Also ~-*shaft*) గనిలోనికి గాలివచ్చుటకు కల్పించు గొట్టము.

down-cast², a. (Of looks) నేలవైపుచూచెడి, నిరాశాపూరితమైన, dejected.

downfall, n. కుంభవృష్టి మొదలగునవి; ఉన్నత దశనుండి దరిద్రదశకు వచ్చుట; పతనము, ruin.

downhill, n., adj. & adv. వాలుప్రాంతము, decline, (~ *of life*, జీవిత ఉత్తరార్థము); adj. దిగువగాఉన్న, వాలుగాఉన్న; adv. దిగువగా, క్రిందికి, on a decline.

Downing Street, n, లండనులో ప్రధాని గృహము (No .10) ఉన్నవీధి; ప్రస్తుత ప్రభుత్వము; (*does not find favour in* ~; ~ *disapproves*).

downpour, n. కుంభవృష్టి, కుండపోత.

downright, a. & adv. 1. (Arch.) నిలువుగా ఉన్న; స్పష్టమైన, ముక్కుకు సూటిగా, plain; ~NESS n. సంపూర్ణము, out.-&-out, (*a* ~ *lie, atheist,* ~ *nonsense*). 2. adv. పూర్తిగా, thoroughly, quite, (~ *scared, insolent*).

downstairs, adv. **downstair(s)**, a. మేడ క్రింది అంతస్థులో(నికి).

downthrow, n. (geol.). (పతనము, అవనతి), భూగర్భమందలి పొరలలో ఒకప్రక్క క్రుంగి ఉండుట.

downtrodden, a. పీడితమైన, ఉపహతమైన, అణచిపెట్టబడిన, oppressed.

downward, a. & adv., **downwards**, adv. అధోముఖము(గా), దిగువ(కు), కదలెడు, విశ్లేషించెడు, నడచెడు.

downy¹, a. ఈకసంబంధమైన, like, of down.

downy², a. మెత్తని (మృదువైన ఈకలు)గల, మృదువైన, మెత్తని, లేత, of down, ~-ILY² adv., ~INESS n.

dowry, n. వరకట్నము, అరణము, సామర్థ్యము, సహజప్రజ్ఞ; natural gift.

dowsing, n. భూగర్భమందలి నీటి ఊటలను, ధాతువులను, ఒక పంగలకర్ర సహాయమున గుర్తించు విధానము; ~ *rod*, ఆ పంగలకర్ర; *dowser*, అట్లు నీటి ఉనికినిచెప్పు వ్యక్తి.

doxology, n. భగవత్స్తుతి; మంత్రము, (as *Glory be to* etc.)

doxy¹, n. ఉంపుడుకత్తె, తొత్తు, paramour.

doxy², n. మతవిశ్వాసము, అభిప్రాయము; opinion (esp. on theology).

doyen, n. దౌత్యవర్గము మొదలగువానిలో అగ్రగణ్యుడు; senior member.

doyley. See DOILY.

doze, v.i. & n. 1. మగతనిద్దురపోవు, కునికిపాట్లుపడు, be half asleep; ~*off*, మాగన్నుగా నిద్రించు. 2. n. చిన్ననిద్ర, కునుకు.

dozen, n. (Pl. ~, also used as a.). సంఖ్యావాచకము పూర్వముగనో, సంఖ్యతో సమానమైన; '*several, how many*' వంటి పదములు పూర్వముగనో ఉన్నప్పుడు ఏకవచనము, '*some*' పూర్వముగ ఉన్నప్పుడు బహువచనముగా ప్రయోగము; (పన్నెండు వస్తువులు), (as *several* ~ *mangoes* but *some* ~*s of people*; ~*s of times*, అనేక పర్యాయములు; || *talk nineteen to the* ~, ఎడతెరపిలేకుండ మాటాడు; *pack them in* ~*s*, పంద్రెండు పంద్రెండుచొప్పున కట్టు; *bakers' devil's, long, printer's* ~, పదమూడు).

drab¹, n., & v.i. వేశ్య, లంజె, slut, prostitute; (vb.) వేశ్యావృత్తి అవలంబించు; whore.

drab², a. & n., లేతబూడిదరంగుగాఉన్న, విసుగుపుట్టించెడి, monotonous, మందకొడిగాఉన్న, dull.

|| **drabbet**, n. బూడిదరంగు ముతకబట్ట; పిల్లలు, కూలీలువేసుకొను గుడ్డ; drab twilled linen.

drabble, v.i. & t. మురికిచేయు, బురదలో పొర్లించు.

Dracaena, n. గుగ్గిలపుచెట్టు మొదలగు చెట్ల జాతి.

drachm, n. ప్రాచీన గ్రీకు వెండినాణెము; ఔన్సులో 1/8వ వంతు; ఔన్సులో 16వవంతు, స్వల్పము, small quantity.

drachma, n, (pl. ~*s*, ~*e*). ప్రాచీన గ్రీకు వెండినాణెము, ఆధునిక గ్రీకు వెండినాణెము.

Draconian, Draconic, aa. (Of laws) కఠినమైన, క్రూరమైన.

draff, n. అడుగుమడ్డి, dregs, వంటింటి కడుగునీళ్ళు; కుడితి, గంజి మొదలైనవి, hog's-wash.

draft¹, n. 1. ఎక్కువ మందిలోనుండి ఒక ప్రత్యేక కార్యమునకై కొందరిని ఎన్నుకొనుట; *(Mil.) సైనికులుగా చేర్చుకొనుట, conscription. 2. బాంకువంటి సంస్థనుండి డబ్బుతీసికొనుట; drawing; *make a* ~ *on*, fund etc. also fig. *on* person's confidence etc.; bank నకు ఇచ్చు cheque. 3. ముసాయిదా, చిత్తుప్రతి. 4. (masonry). రాతికొనలను ఉలితో చెక్కుట.

draft², v.t. 1. (సైన్యములో) ఒక ప్రత్యేకమైన పనికై కొందరిని ఎంచుకొను. 2. ముసాయిదా తయారుచేయు. ~ER¹ n. 3. (masonry). (రాతి)కొనలను చెక్కు.

draftsman, n. (ఇండ్లు మొ.వాని) ప్లానులు గీయు వ్యక్తి; దస్తావేజుల, Parliamentary Bill ల ముసాయిదాలు వ్రాయు వ్యక్తి.

drag¹, v.t. & i. బలవంతముగా, ఘర్షణతో లాగు, ఈడ్చు; ~ one's *feet*, (fig.) తాత్సారముచేయు, be slow or reluctant; *ship* ~*s her anchor, anchor* ~*s*, లంగరు నిలిచి ఉండుటలేదు; ~ *in*, అనవసరముగ ప్రవేశపెట్టు, (*why* ~ *in his name*); (Mus.) ఈడ్చు, మట్టు, go slowly; కష్టముమీద కదలు, go heavily; ~ *on*, విసుగుతో గడపు, కడచు; ~ *out*, పొడిగించు, protract; పాతాళభేది ఉపయోగించి మునిగిన వస్తువును లేక మనిషిని పైకితీయు; నీటి అడుగున పాతాళభేదివంటి గాలములు మొదలగునవి వేసి వెదకుట, బండికి లేక చక్రానికి ~ ను తగిలించుట; (నేల) చదునుచేయు, harrow; ~ *up* (colloq.), (child) అల్లరిచిల్లరిగా పెంచు.

drag², n. బరువుగుంటక; heavy harrow; గుర్రములు లాగే చక్రాలులేని బండి; 4 గుర్రాల బండి; (also ~-*net*), లాగుడువల, నేదిమున్నగువాని అడుగునకాని పొలముమీదకాని విసరి లాగేవల; (చేపలు, ఎలుకలు మున్నగువానిని పట్టుటకు); (sl.) పలుకుబడి; pull; గాలము, నీటిలోపడిన వస్తువులను, వ్యక్తులను పైకితీయు సాధనము; ఎరువును లాగు సాధనము, పల్లమునకు దిగు బండిచక్రములకు అడ్డుగానుండి వేగమును తగ్గించు సాధనము;

అవరోధము, అభివృద్ధినిరోధకము; నక్కలను వేటాడే కుక్కల నాకర్షించు ఒక వాసన ద్రవ్యము; నక్కలవేటను నిర్వహించెడి క్లబ్బు; కుంటుపడిన నడక, impeded progress; ~-*anchor*, నీటిమీద తేలెడి ఒకవిధమైన లంగరు; ~-*chain*, బండివేగాన్ని తగ్గించు సాధనము; చక్రానికి తగిలించునది. (fig.) విఘ్నకారి.

dragee, n. బాదంమిఠాయి, చక్కెరపూతగల మందు.

draggle, v.t. & i. నేలపై ఈడ్చి తడుపు, మురికిచేయు; నేలపై జీరాడు; ~-*tail(ed)*, (woman) నేలమీద జీరాడెడి మురికిదుస్తులు ధరించిన స్త్రీ.

dragoman, n. (pl. *-ans*, *-en*). Arabic, Turkish, Persian మొదలగువానిలో దుబాసీ, interpreter.

dragon, n. పురాణకల్పితమై అగ్నిని క్రక్కే గోళ్ళుగల మొసలివంటి లేదా రెక్కలపాము వంటి మహాప్రాణి; ధనసంరక్షకుడు; స్త్రీల మానసంరక్షకుడు; బైబిలులో చెప్పిన క్రూర జంతువులు; *the old D*~, శాటన్; పెద్దబల్లి, పావురము- వాని జాతులు; ~-*fly*, తూనీగ; ~'*s blood*, తాటిజాతి చెట్టునుండి (~ *tree*) వచ్చు ఎర్రని బంక; గుగ్గిలము; ~'*s teeth*, tank లను నాశనముచేయు సాధనము.

dragonnade, n., & v.t. (Pl.) Louis XIV హయాములో Protestant లను పెట్టిన హింస; సైనికదళములచేత జరిపించు హింసాకాండ; (vb) ఆవిధముగ హింసించు.

dragoon, n., & v.t. 1. అశ్వికుడు, cavalry-man; ఒకప్పుడు గుర్రము నుపయోగించు పొట్టి తుపాకులుగల పదాతిదళము; మొరటువాడు; ఒకరకపు పావురము. 2. v.t. హింసాకాండకు పురికొల్పు; హింసించు; మెడలు వంచి పనిచేయించు.

drail, n. ఒకరకపు చేపలగాలము.

drain[1], v.t. & i. ఒడ్చు; వట్టిపోజేయు; (fig. ~ *the wealth of England*); వట్టిపోవు; (ద్రవము) లాగివేయు; ఖాళీచేయు; (నేల మొదలగువాని) తడి హరింపజేసి ఎండబెట్టు; (నదిలో అదనపునీటిని) కాలువలలో పారజేయు; వ్యక్తికి (ఆస్తి మున్నగువానిని) లేకుండచేయు; deprive, ఓడికగట్టు, పారు, (*set the cloth there to* ~, నీళ్ళోడిపోవునట్లు గుడ్డను పిండి ఆరవేయు).

drain[2], n. కాలువ, జలదారి, తూము: (surg.) పుండులోని చీమును లాగివేయు గొట్టము; నిరంతరవ్యయము (*a great* ~ *on my resources*); (sl.) గుక్కెడు పానీయము; ~-*pipe*, మురుగుపోవు తూము; (colloq.) ~ *pipes*, బిగుతులాగులు.

drainage, n. ఓడ్చుట, draining; మురుగు పారుదల వ్యవస్థ; ~-*basin*, నదిపారు ప్రాంతము; మురుగు, sewage.

drainer. n. కృదర్థములలో; esp. నీళ్ళోడుటకై వస్తువులను పెట్టు పాత్ర.

drake[1], n. చేపల ఎరగా వాడు ఒక ఈగ; (*green* ~, మామూలు ఈగ).

drake[2], n. మగబాతు; (*play* DUCK'S & ~*s*).

dram, n. ఒక తూకము, (See DRACHM); కొంచెము మొత్తము (సారా మొదలగునది); (~-*drinker*, *-ing*, త్రాగుబోతు; ~-*shop*, సారాఅంగడి, public house).

drama, n. నాటకము, రూపకము; stage-play; *the* ~, నాటకరచన, ప్రదర్శన, నాటకకళ; నాటకములోవలె అచ్చెరువు గొలుపు ఘటనాపరంపర.

dramat|ic, a. నాటకసంబంధమైన, నటనతో కూడిన, theatrical, రంగప్రదర్శనార్హమైన, ఆకస్మికమైన, ఆకర్షకమైన; ఉచ్చారణ మున్నగువానిద్వారా ఇతరుల భావములకు ప్రాతినిధ్యము వహించునట్టి. ~ICALLY adv.

dramatis personae, n. pl. నాటకములోని పాత్రములు. [L]

dramatist, n. నాటకకర్త, play-wright.

dramatiz|e, **-is|e**, v.t. & i. (నవల మొదలగువానిని) నాటకీకరించు; నాటకీకరింపదగియుండు; నాటకదృశ్యమట్లు తీర్చు. ~-ATION n.

dramaturg|e, n. నాటకకర్త. dramaturgIC a., ~IST(1), ~Y[1], nn.

drank. See DRINK[1].

drape, v.t., & n. 1. (వస్త్రములు మొదలగువానితో) ఆచ్ఛాదించు, అలంకరించు; అందమైన మడతలేర్పడునట్లు (వస్త్రాదులను) వ్రేలాడదీయు. 2. n. తెర, ఆచ్ఛాదన వస్త్రము; piece of drapery.

draper, n. బట్టలవర్తకుడు.

draper|y, n. బట్టలవ్యాపారి, జవుళి; (విగ్రహముల) వస్త్రాలంకరణము; కుచ్చెళ్లుపెట్టి వ్రేలాడదీసిన గుడ్డలు. ~IED[2] a.

drast|ic, a. తీవ్రమైన, బలమైన, strong, violent, esp. (Med.) తీవ్రముగా విరేచనకారిఅయిన. ~ICALLY adv.

drat, v.t. (3rd person sing. subjunt. (vulg.)· 'దుంపతెగ' వంటి తిట్టు, confound. ~tED[1] a.

draught[1], n. (also '*draft*' in some senses). 1. లాగుట, drawing (*beast of* ~; ~-*horse* etc., బండి లేక నాగలి లాగు గుర్రము etc.). 2. చేపలవల లాగుట, ఒక తడవలో పడిన చేపలు. 3. గుక్క, గుక్కెడు; (also fig. of joy, love, pain etc.) మందు మోతాదు; (*black* ~, భేదిమందు). 4. (Naut.) ఓడ తేలిఉండుటకు అవసరమైన లోతు. 5. pl. ‖ 24 ఒకే ఆకారముగల పాచికల (పొగటాల)తో చదరంగపు బల్లపై ఆడు ఆట. 6. గది, పొగ గొట్టము మున్నగువానియందలి వాయుసంచారము, *forced* ~; ‖ *feel the* ~, sl., ఆర్థికముగా క్లిష్టపరిస్థితి నెదుర్కొను. ~Y[2] a., ~INESS n. 7. రేఖాచిత్రము, చిత్తుబొమ్మ; outline for work of art, నిర్మాణముల నమూనా; ప్లాను; ఆధారపత్రముల (దస్తావేజుల) స్థూల అవగాహన. 8. సైనికులలో ఒకపనికి కొందరిని ఎంచుకొనుట; అదనపుసేన. 9. బాంకునందలి ఖాతానుండి డబ్బు తీయు పత్రము, చెక్కు. 10. పాత్రనుండి పానీయము తోడుట; (*beer on* ~, పంపు పీపాలోఉన్న బీరు; ‖ ~ *beer*, (opp.) *bottled*).

draught[2], v.t. సైనికులలో కొందరిని ఒకపనికి ఎంచుకొను (now *draft*); ప్లాను లేదా చిత్తుబొమ్మ తయారుచేయు (also *-aft*).

draughtsman, n. (pl. *-men*). ప్లానులు, రేఖాపటములు గీయువ్యక్తి; (*good, bad, no* ~, బాగుగాగీయువాడు మొ. ~SHIP(3) n.,

draughtswoman n. fem. ముసాయిదా వ్రాయు (స్త్రీ) వ్యక్తి; draughts ఆటలో ఒక piece.

Dravidian, a. & n. ద్రవిడజాతికి, భాషకు సంబంధించిన; ద్రావిడులు, ద్రావిడభాష.

draw[1], v.t. & i. (*drew*, *drawn*). 1. (ఓడను నీటినుండి ఒడ్డునకు, మిత్రుని ప్రక్కకు etc.) లాగు; (నాగలి, బండి, బరువు మున్నగువానిని) లాగు, నేరస్తుని శిక్షార్థము వధ్యస్థానమునకు లాగుకొనిపోవు; సంకోచపరచు, వికృతపరచు (*with* ~*n face*); పలవిసరు, విల్లు

వంచు; గురిచూచు, కళ్ళెమును పగ్గములను లాగి గుర్రమునకు నిలుపు, తెర ముసుగు మున్నగువానిని తెరచు లేదా మూయు; ~ *cloth*, భోజనానంతరము బల్లను శుద్ధిచేయు; (Cricket) బంతిని స్వపక్షమునకు మళ్ళించు; (Golf) కుడిచేతి వాటము ఆటగానికి చాల యెడమకు బంతిని త్రోయు. 2. ఆకర్షించు, ఒకచోటికి తెచ్చు, లోపలికి పీల్చు; (*drew a deep breath*; & abs., *chimney*, *pipe*, ~ *swell*, లాగుటను పెంపొందించు; *I felt ~n to him*; *drew my attention*; ~ *him into talk*, *out of temptation*; ~*s customers*, & abs., ఆకర్షించు, ప్రేరేచు; ఆకర్షింపబడు, ప్రోవుపడు; (*drew round the table*); కలిగించు, bring about, entail, (*drew after it great consequences*, ~ *ruin upon oneself*). 3. పీకు, పెరుకు, extract (cork, tooth, gun-charge, nail, cricket stumps from ground, card from pack; పిస్టలు, కత్తి, ఒరనుండిదూయు; ~ one's *sword against*, కత్తిదూయు; ఎదురొడ్డను; ~LOT*s*, లాటరీవేయు; నక్కవంటి మృగములను బొరియనుండి లాగు; (నీరు మొదలగువానిని) నూతినుండి తోడు, చేదు, haul up; పాత్రనుండి ద్రవమును, శరీరము నుండి రక్తమును తోడు; (~ *it mild*, తొందరపడకుండు, be moderate); సారము తీయు; (~ *the tea*, also intr. *the tea ~s*); పుండునుండి చీము స్రవింపజేయు; పొందు; 'take' (~ *inspiration*, one's *salary*; *tax*, ~*s well*, ~*s from the rich only*); (Cards) ఆడునట్లుచేయు (~ *all the trumps*); గుట్టు బయటపెట్టునట్లు చేయు; bring (person) out; ఒకనినుండి ఒక విషయమును బయటకులాగు; ఖాళీచేయు; (*calf ~s cow*, దూడ ఆవువద్ద పాలు త్రాగుతు); వేరస్తుని ప్రేగులుతీయు; (*hanged, ~n, & quartered*; ~*fowl*, వంటకుముందు కోడిప్రేవులుతీయు); (Hunt.) వేటకొరకు వెదకు (~ *blank*, పజంతువు లభింపకుండు, find none). 4. సాగతీయు, elongate (*long ~n agony*; ~*-plate*, తీగలుకాని, కడ్డీలు కాని తయారుచేయునపుడు వానిని దూర్చి [illegible] చేసిన [illegible] [illegible] wire, [illegible] దూర్చి ఒకసారికంటె మరొకసారి ఆ కడ్డీని సన్నమగు తీగగాచేయు); (Naut. intr. of sail) గాలితో బూరటిల్లు. 5. (చాలు, రేఖ) గీయు; (~ *the line at*, హద్దుమీరిపోకుండు), చిత్రించు, గీతలద్వారా వస్తువును సూచించు; మాటలలో వర్ణించు; దస్తావేజును కూర్చు; formulate (comparisons, distinctions); బిల్లు, చెక్కు మున్నగువానిని షాహుకారు కొరకు వ్రాసియిచ్చు; ఒక వ్యక్తియందలి విశ్వాసముతో, డబ్బుకొరకుగాని, సహాయము కొరకుగాని వెళ్ళు. 6. కదలు, make way, *towards*, *near*, *off*, *back* etc. (~ *to an end* or *close*); (Racing) చాల ముందుకు పోవు, సమఉజ్జీచేయు. 7. (Of doubtful origin); (of ship) ఓడ తేలుటకు కావలసినంత నీరు అవసరమగు; ~ *game* or *battle*, అనిశ్చితముగ ముగియు. 8. (With advv. in special senses); ~ *back*, ఉపసంహరించుకొను; ~ *in*, చేరుమని ప్రోత్సహించు, ఆశచూపు, entice; పగళ్ళు (days) ముగియవచ్చు, కురుచలగు; ~ *off*, సేనలను ఉపసంహరించు, withdraw; ~ *on*, కలిగించు, సమీపించు, ఆకర్షించు; ~ *out*, విడదీయు, detach (troops); వ్రాయు, పరచు; మాటాడునట్లుజేయు; పగళ్ళు దీర్ఘములగు; ~ *up*, (refl.) కాఠిన్యమువహించు, కొంతవరకు వచ్చి నిలిచిపోవు, క్రమపద్ధతిలోకివచ్చు; (దస్తావేజు మొదలగునవి) వ్రాయు.

draw[2], n. Act of DRAWing; esp.: శ్రమ, ఈడ్పు; ఆకర్షకమయిన ఫలితము; ఆచారమును దృష్టిని ఆకర్షించు వ్యక్తి లేదా వస్తువు, లాటరీ; సమఉజ్జీ అయిన ఆట; భోగట్టా రాబట్టుటకై సూచించు (leading) మాటలు; shoot చేయుటకు ముందు revolvers ను లాగుట (*quick on the ~*); *~ bridge లోని కదలెడి భాగము.

drawback, n. ఎగుమతి చేయు సరుకుపై చెల్లించు excise సుంకము; వట్టము, తరుగు; తృప్తిని కలిగించు వస్తువు; అననుకూలత, చిక్కు; disadvantage; ~ *lock*, ఒకరకపు తాళము.

drawbridge, n. ఎత్తి దింప వీలగు (కాలువపైని) వంతెన, కదలెడి వంతెన.

Drawcansir, n. & a. స్వపక్ష పరపక్ష దుర్నిరీక్ష్యుడైన(వాడు), భయంకరుడు, రౌడీ.

drawee, n. ఎవని పేర హుండీ వ్రాయబడునో ఆ వ్యక్తి; హుండీ స్వీకర్త.

drawer, n. కృదర్థములలో; (arch.) పీపా నుండి తీసి సారా అమ్మువ్యక్తి; సొరుగు, అర (~*s* or *chest of ~s*); ~FUL(2) n; (pl.) లోపలతొడుగుకొను డ్రాయరు (చెడ్డీ).

drawing, n. కృదర్థములలో; esp.: (ఒక రంగుతో కాని, రంగు లేక కాని వేయు) రేఖాచిత్రకళ, (*out of ~*, తప్పుగా గీసిన) రేఖాచిత్రము; అట్లు గీచిన రేఖాచిత్రము, ఒకే రంగులో పలుచగా, చిక్కగా గీచిన చిత్రము; ~*-block*, అంచులవద్ద మాత్రము అతుకుకొని ఉన్న డ్రాయింగు కాగితముల బొత్తి; ~*-board*, డ్రాయింగు కాగితము అంటించు ఫలకము; ~*-compass(es)*, వృత్తలేఖిని; ‖ ~*-pin*, ఆ ఫలకముపై కాగితము అంటి ఉండునట్లు చేయు pin.

drawing-room, n. కచేరి సావడి, అతిథులను స్వీకరించు గది, భోజనానంతరము స్త్రీలు కూర్చుండు గది; కొలువుకూటము, levee.

drawl, v.i. & t., & n. 1. నాన్చుచు మెల్లగా మాటాడు (often *out*), (మాటలు) సాగదీయబడు; అట్టి మాటలు; ~ingLY[2] adv. 2. n. నాన్పుడు మాట, సాగదీయుచు చేయు ప్రసంగము, slow utterance.

drawn, p.p. of DRAW[1]; ~*-work*, గుడ్డపై దారములు పైకి లాగి తయారుచేయు ఒక రకపు అల్లిక పని.

draw-well, n. చేదెడి లోతైన నూయి, deep well with rope & bucket.

dray, n. పొట్టిగానుండు లాగుడు బండి; ~*-horse*, బలమైన పెద్ద గుర్రము; ~*man*, సారా బండివాడు, brewer's driver.

dread[1], v.t., & n. 1. భయపడు, బెదరు; shrink from, భయముతో ముందుకుచూచు; ఎక్కువగా భయపడు. 2. n. పెద్ద భీతి, great fear, భక్తితో కూడిన భయము, awe; భీతి గొలుపు వస్తువు.

dread[2], a., భయముగొల్పెడి, భక్తిపాత్రమైన revered.

dreadful, a. భయంకరమైన; (‖ *penny ~* ellipt., hist., భయంకర సంఘటనలతో కూడిన కథల పుస్తకము); భక్తిప్రేరకమైన, awe-inspiring; చీకాకు కలిగించెడి, boring. ~LY[2] adv.

dreadnought, n. ఈదర తుఫానుగాలి తగులకుండ ధరించు మందపు కోటు; దానికి వాడు

దళసరి గుడ్డ; (*D∼*, గొప్ప యుద్ధనౌక. 20 వ శతాబ్దములోనిది).

dream[1], n. కల, స్వప్నము, (*waking ∼*, పగటి కల); ఆకాశసౌధములు కట్టుట (*day-∼*); స్వప్నతుల్యమగు వస్తువు; *∼-reader*, స్వప్నశాస్త్రజ్ఞుడు; *∼-world, -land*, ప్రాకృతిక జగత్తుకంటె భిన్నమైన లోకము. ∼LESS, ∼LIKE, aa.

dream[2], v.i. & t. కలగను; నిద్రలో చూచుట వినుట మొ.వి (*∼t a dream, did you ∼ it?, ∼ that ...*); కలలో వలె ఊహించు, సాధ్యమని యెంచు; కలలో నైన అనుకొను; లోకజ్ఞానము లేకుండు; (& trans. ∼ *away* one's *time*). ∼-ER[1] n.

dream-hole, n. (గోపురము మొదలగువానిలో వెలుతురు కొరకు వదలు) కంత, గవాక్షము.

dream|y, a. స్వాప్నికమైన, స్వప్నశీలమైన, (rare or poet.); పగటికలలు కనెడి; స్వప్న సదృశమైన, అయథార్థమైన, అస్ఫుటమైన, misty. ∼ILY[2] adv., ∼INESS n.

drear|y, (poet). **drear**, a. పాడుపడిన, శాపురుమనెడి, విషాదభరితమైన, dismal. ∼(I)LY[2] adv., ∼(I)NESS n.

dredge[1], n., v.t. & i. 1. నదిలో గాని సముద్రములో గాని ముత్తెపు చిప్పలు, పూడిక తీయు పరికరము; త్రవ్వోడ. 2. vb. ఆ పరికరముతో మట్టిని పైకి తీయు; harbour ముఖములో మెట్టవేసిన మట్టిని త్రవ్వు. **dredger[1]**, n.

dredge[2], v.t. పిండిచల్లు, sprinkle with flour etc.; *dredging-box*, = foll.

dredger[2], n. (for *dredger[1]* see DREDGE[1]). పిండి మొదలగునవి చల్లుటకు వాడు చిల్లుల మూతగల పెట్టె, ముగ్గుగొట్టము వంటిది.

||**dree**, v.t. (arch.). సహించు, endure, (still in ∼ one's *weird*, విధికి తల ఒగ్గు).

dreg, n. (usu. pl.) మడ్డి, గసి, sediment, (*drink, drain, to the ∼s*, పిసరు మిగుల్చకుండా త్రాగు); పనికిరాక అవల పారవేసినది, refuse; (sing.), అవశేషము, పిసరు, small remnant, (esp. *not a ∼*). ∼GY[2] a.

Dreibund, n. = TRIPLE *Alliance* (3). (జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీల మధ్య 1882-88 లో జరిగిన) రాజ్యత్రయ మైత్రి. [G]

drench[1], n. జంతువుకు ఇచ్చు మందు డోసు; (arch.) మందు లేదా విషపు పెద్ద డోసు; తడుపుట, నానబెట్టుట.

drench[2], v.t. ఎక్కువగా త్రాగించు; బలవంతముగా జంతువుకు మందు వేయు; తడుపు, నానబెట్టు, wet; తొక్కు కరవేయు, (*∼ed, with, by*).

drencher, n. కృద్దర్థములలో; తడిసి ముద్దగునట్లు చేయు వానజల్లు; జంతువునకు మందు పోయు పరికరము.

Dresden, n. ∼ *china, porcelain*, 18 వ శతాబ్దములో Saxony లో తయారైన పింగాణీ (వస్తువులు).

dress[1], v.t. & i. 1. (mil.). సైనికుల వరుసలు క్రమపరుచు, క్రమపద్ధతిలోనికి సర్దుకొను, (ఒకరు ముందుకు ఒకరు వెనుకకు లేకుండ). 2. ఉడుపులు ధరించు, ధరింపజేయు (*∼ed in black, serge*, etc.; ∼ *up*, ఆడంబరముగ దుస్తులు ధరించు; ∼ *out*, వింత దుస్తులు ధరించు, attire conspicuously). 3. అలంకరించు, (నాటకములో) ఆహార్యము సమకూర్చు; 4. (గాయమునకు) మందు రాసి కట్టుకట్టు. 5. రుద్దు, తోము, మాలీసు చేయు, నునుపు చేయు, భ్రష్టు, దుర్వైన మున్నగు వానితో దువ్వు; గుర్రమును తోము, curry; (∼ *down*, కడిగివేయు, తిట్టు, scold). 6. (మేలు వస్త్రములు, కట్టడపు రాళ్ళు మొదలగువానికి) పై మెరుగు సమకూర్చు. 7. (ఆహారము)తయారుచేయు; (మొక్కలను) అందముగ కత్తిరించు, prune; ఎరువు వేయు.

dress[2], n. 1. దుస్తులు, వేషము, clothing, (*full ∼*, విశిష్ట సందర్భములలో ధరించునట్టి దుస్తులు; *evening ∼*, సాయం వేళల, విందు భోజనముల ధరించు దుస్తులు; *morning ∼*, సాధారణపు దుస్తులు; *a ∼*, స్త్రీల గౌను). 2. పై తొడుగు (*birds in their winter ∼, French book appearing in English ∼*). 3. ||∼ *circle*, నాటకశాలలో మొదటి తరగతి; ∼ *coat*, అంచులంచులుగా కత్తిరించిన తోకవంటి సాయంత్రపు దుస్తులలో ధరించు కోటు; *∼-guard*, సైకిలు ప్రక్కన గుడ్డలు తగుల్కొనకుండ కాపాడు ఒక పరికరము; *∼-improver*, = BUSTLE[3]; *∼maker, -king*, స్త్రీల దుస్తులు కుట్టు స్త్రీ. స్త్రీల దుస్తులు కుట్టుట; ∼ *rehearsal*, దుస్తులు కూడ ధరించివేసెడి చివరి rehearsal; *∼-shield, ∼-preserver*, దుస్తులరక్షణకై వేయు నీరు దిగని గుడ్డ, piece of waterproof material.

dressage, n. అశ్వశిక్షణ.

dresser[1], n. వంటింటి అలమర; అలంకరణ మేజా, *dressing-table.

dresser[2], n. కృద్దర్థములలో; esp.: surgeon కు సహాయకుడుగా ఆసుపత్రులలో గాయములకు కట్లు కట్టెడివాడు; ∼SHIP(1) n.; నటులకు వేషములు వేయువాడు.

dressing, n. కృద్దర్థములలో; esp.: చీవాట్లు పెట్టుట; దుమ్మెత్తిపోయుట; scolding; (usu. with *down*); మసాలా, అది కూడిన వంటకము; ఎరువు; గాయమునకు వేయు పట్టీ మొదలగునవి; ఉడుపులు బిగువుగా ఉండుటకు నడుమునకు వేయు పట్టీ; *∼-bell*, భోజనోచితములగు దుస్తులు ధరించవలసినదిగా సంకేతము; *∼-case*, అలంకరణ సామగ్రి ఉన్న పెట్టె; *∼-gown*, అలంకరణ సమయములో ధరించునది; *∼-room, ∼-table*.

dress|y, a. దుస్తులపై ప్రీతి గల; అలంకార ప్రియమైన. ∼INESS n.

drew. See DRAW[1].

drey, n. ఉడుత గూడు.

dribbl|e, v.t. & i., & n. 1. బొట్లుబొట్లుగా కారు; అట్లు కారునట్లు చేయు; ఆ విధమైన (n., such flow); చొంగ. 2. (Football) పలువురు ఆటగాళ్ళు ఒకరి తర్వాత ఒకరు మెల్లగ తన్నుచు బంతిని ముందుకు తీసికొని పోవు; (n., piece of ∼ing). 3. (Billiards), బంతి పాకెట్టులోనికి దొర్లు, దొర్లునట్లు చేయు. ∼ER[1] n.

drib(b)let, n. కొంచెము, చిల్లర, petty sum, (esp. *by ∼s*).

dried, drier. See DRY[2],[1].

drift[1], n. 1. ప్రవాహముతో కొట్టుకొని పోవుట; మందగతి; జలప్రవాహముల వలన ఓడ గతిలో మార్పు (*∼-anchor*, = DRAG[2]*-anchor*). 2. తిరుగుటవలన పడిసెల మున్నగు వాని గతి మారుట. 3. || (Forest Law) హక్కు నిర్ధారణకై పశువులను నిర్ణీత దినమున ఒక చోటికి తోలుట. 4. సహజాభివృద్ధి, natural tendency. 5. తటస్థముగా ఉండుట; inaction; (*the policy of ∼*). 6. (వ్యక్తి మాటల) తాత్పర్యము, ఉద్దేశము. 7. మంద, గుంపు; గాలికి మేట వేసిన యిసుక, మంచు మొదలగునవి. (*∼-ice, -wood*, etc. నీటి వలన మేటవేసినవి; (Geol.) జల లేదా వాయు ప్రవాహము వలన ఏర్పడిన మేట, (*D∼*), గట్టి బురద. 8. (also *∼-net*) herrings

మొదలగు చేపలుపట్టు పెద్ద వల. 9. (Mining) ఖనిజనిక్షేపముల పొరల వెంబడి ఏర్పరచిన దారి. 10. దక్షిణాఫ్రికాలోని వంతెన. 11. లోహములోని కన్నమును పెద్దది చేయు పరికరము. 12. ఎగురుచున్న విమానముపై అడ్డుగా ఉన్న వాయుపీడనము.

drift², v.i. & t. ప్రవాహము వాలున కొట్టుకొనిపోవు; లక్ష్యరహితముగా క్రమ్మరు; గాలికి మేటలు వేయు; (పొలమును, రోడ్డును) అట్టి మేటలతో కప్పు; రంధ్రము పెద్దది చేయు; ~AGE, ~ER¹ nn., ఒక విధమైన పడవ.

drill, n., v.t. & i. 1. బరమా, రంధ్రములు చేయు పరికరము; (vb, దానితో రంధ్రములు చేయు; also intr., ~ *through*, కన్నములు పొడుచు; perforate); 2. కవాతు, (~-*sergeant*, కవాతు నేర్పు శిక్షకుడు; (fig.), కఠినమైన క్రమశిక్షణ); (vb, అట్టి శిక్షణ ఇచ్చు, శిక్షణపొందు); *B company will ~ tomorrow; ~ him in what he is to say*, (*in Latin Grammar*).

drill², n., & v.t. నాగేటి చాలు, ఆ చాలులో మొలిచిన మొక్కల వరుస; దున్నుటకు, విత్తుటకు, తిరిగి కప్పుటకు వాడు యంత్రము; (vb.) ఆ యంత్రముతో విత్తులుచల్లు; చాళ్ళలో మొక్కలు నాటు.

drill³, n. ఒక జాతి కోతి, kind of baboon.

drill⁴, n. ఒక రకపు దళసరి గుడ్డ, డ్రిల్లు గుడ్డ.

drily. See DRY¹.

drink¹, v.t. & i. (*drank, drunk*; poet. *drunken*). (ద్రవము) త్రాగు; ~ *off, up*, అంతయు ఒకే గ్రుక్కలో త్రాగు; (of plants, porous things, etc.) పీల్చుకొను; (fig.) ~ *in*, శ్రద్ధగా విను; (పాత్ర) ఖాళీచేయు; (~ *the cup of joy* or pain, సుఖదుఃఖము అనుభవించు); సురాపానముపై వెచ్చించు; ద్రవపదార్థము త్రాగు; గ్రుక్కగొను; ~ *deep*, పెద్ద గ్రుక్కలతో త్రాగు; మాదక పానీయము మోతాదుకు మించి త్రాగు; (~ *hard, heavily, like a fish*; ~*ing*-BOUT; ~*ing-water*, మంచినీరు; ~ *oneself drunk, to death, out of a situation*; తప్పత్రాగు; ~ *down* or *under the table*, త్రాగునప్పుడు ఎక్కువకాలము తెలివి తప్పకుండు; ~ *to*, శపథముచేయు, pledge, toast; శుభకాంక్షించు, ... (~ *one's health*; ~ *success* of *confusion to*). ~ER¹ n.

drink², n. పానీయము, beverage, మాదక ద్రవము (also *strong* ~); అతిగా త్రాగుట; (*on the* ~, త్రాగుడు అలవాటుపడు; *in* ~, తప్పత్రాగిన; drunk); glass etc. or portion of liquor; (STAND¹ ~*s round*); ~-*offering*, దేవునికి సారాయి నివేదించుట; *the* ~ (R.A.F. sl.), సముద్రము. ~LESS a.

drinkable, a. & n. త్రాగదగిన, పానయోగ్యమయిన, good to drink; (n., esp. in pl.). పానీయము(లు).

drip¹, v.i. & t. బొట్లుబొట్లుగా కారు; (రక్తము మున్నగువానిని) అట్లు కారజేయు; (~*ping wet*, మిక్కిలి తడిసిన).

drip², n. కారుట అట్లు కారెడి ద్రవము; (sl.) విసుగుపుట్టించు మనిషి; (Archit.) వానపడకుండ ముందుకు పొడుచుకొనివచ్చు వసారా లేదా shade (~-*moulding*, ~ *stone*); ~-*drop*, నిరంతరముగ కారుట. ~PY² a.

dripping, n. కృదర్థములలో; మాంసము వేయించునపుడు కారెడు క్రొవ్వు; వేయించుటకుగాని, ఆహారముగాగాని ఉపయోగించు క్రొవ్వు; ~*s*, బొట్లుబొట్లుగాకారెడి ద్రవము.

drive¹, v.t. & i. (*drove, driven*). 1. కొట్టుచు, అరచుచు ఒకదిశగాతోలు; (usu. adv. or prep. as *away, back, in, out, from, to, through*); ~ *out*, తొలగించు, oust; (వేటలో), జంతువులను, (guerilla warfare లో శత్రువులను) విశాలప్రదేశము నుండి ఇరుకుచోటికి తరుము, భయపెట్టు. 2. శుభ్రపరుచు, scour, || (ForestLaw), hold a DRIFT¹. 3. బండి, నాగలి మొ. లాగు జంతువునకు దారి నిర్దేశించు, బండిలో తీసికొనిపోవు; బండితోలు; తన అధీనములోఉన్న బండిలో పోవు. 4. ప్రయాణించు; బలాత్కరించు; compel, (*to, into, to do*; ~*mad*, పిచ్చెత్తించు); అమితముగా పనిచేయు, overwork (*was very hard* ~*n*). 5. గాలిగాని నీరుగాని తనతోపాటు మళ్ళించు; వస్తువులను ఒక దిక్కునకు విసరు లేదా త్రిప్పు; (Cricket) bowler వైపునకు బంతినికొట్టు; యంత్రము నడుపు; (Golf) బంతినికొట్టు, also ~ *off*. 6. బలవంతముచేయు; మేకుదిగగొట్టు; సొరంగము నేరుగాత్రవ్వు; (also *set* ~), ఆయుధము మొ. గురిపెట్టు. 7. ఆవిరి మున్నగువాని శక్తిచే యంత్రమునడుపు (also of person ~ *a quill, pen*, వ్రాయు). 8. నిర్వహించు, (*drove a roaring trade, good bargain*). 9. వాయిదా వేయు, (~ *it to the last minute*). 10. వేగముగ పోవు; dash, తీవ్రముగ ఉద్యమించు; 11. తేలిపోవు, drift, (*driving rain*; ~ *at*, ఉద్దేశించు, mean; *what is he driving at?*).

drive², n. విలాస యాత్ర, excursion in vehicle; వేట జంతువులను, శత్రువును తరుముట; cricket, golf మొదలగువానిలో ఒక విధమగు దెబ్బ, తోరవ; ప్రవృత్తి, tendency; ఉద్యమము, organized effort; బండి దారి, carriage road, || esp. private road to house; WHIST³-~.

drivel, v.i. & t., & n. 1. శిశువు(కు) వలె చొంగ కారు (కార్చు), (ముక్కు) చీమిడి ఓడుచుండు, తెలివితక్కువగా మాటలాడు చెదిరిపోవు; fritter *away*; ~LER¹ n. 2. n. అవకతవక ప్రసంగము, twaddle.

driver, n. సారథి, చోదకుడు, (DRIVE¹), (*cab*-~, *engine*-~, etc.; *slave*-~, బానిసల గుంపును అదుపులో ఉంచువాడు); (Golf) tee నుండి బంతిని కొట్టు దండము; (Mech.) చోదన చక్రము; *front, rear*, -~, ముందు లేదా వెనుక చక్రముపై శక్తిని ప్రయోగించు సైకిలు; QUILL-~. ~LESS a.

driving-wheel, n. (యంత్రములోని ఇతర భాగములు కదలునట్లు చేయు) చోదన చక్రము; (సైకిలులో) ప్రధాన చక్రము, స్వయంచలనము గల యంత్రములో మొదట తిరుగు ప్రధాన చక్రము.

drizzle, v.i., & n. చినుకులు రాలు, తుంపర పడుచుండు, (subj., *the day, rain, it*); n. జల్లు, తుంపర, సన్న చినుకు. drizzlY² a.

droghar, n. (W.-Ind. లో) తీర వాణిజ్య నౌక, coasting vessel; మందకొడిగా పోవు సరుకుల ఓడ.

drogue, n. ఒక రకపు లంగరు, గాలి వీచు దిశను సూచించుచు పడవ ఇష్టము వచ్చినట్లు నడవకుండ తెరచాపకొయ్య కొనవ ఎగురుచుండు దిండు; = WIND¹-*sock*.

droit, n. హక్కు, అధికారము, (esp. ~*s of Admiralty*, శత్రు నౌకలు మొదలగువానిపై వచ్చు (డబ్బు) మొత్తము.

droll, a., n., & v.i. విచిత్రమైన, వినోద

హాయకమైన, amusing; వింతయైన; odd, ఆశ్చర్యకరమైన; **drolLY²** adv., ~NESS n., (n., now rare) హాస్యగాడు, jester; (v.i., now rare) హాస్యగాని వలె వర్తించు.

drollery, n. హాస్యము, ఎగతాళి, హాస్య రచన, a facetious composition.

drome, n. (colloq.). విమానాశ్రయము, aerodrome. [abbr.]

-drome, suf. మార్గమును సూచించునట్టిది, course, (*hippodrome, aerodrome*), (loosely) *picturedrome* మొదలైన పదములలో కనిపించునట్టిది.

dromedary, n. పెద్ద లొట్టిపిట్ట, అరబ్బీ ఒంటె, బేగేరావు.

dromond, n. (hist.). మధ్యయుగపు ఒక పాటి యుద్ధనౌక, లేదా వాణిజ్య నౌక.

drone, n., & v.i. & t. **1.** పోతు తేనెటీగ, సోమరి, idler; 'బయ్' అను ధ్వని; విసుగు పుట్టించు ప్రసంగము లేదా వక్త; ఒక వాద్యము, bass-pipe of bagpipe; ఆ వాద్యపు ధ్వని (ఒకేవిధమైనది). **2.** vb. ఝుంకారము చేయు; ఒకే ధోరణిలో మాట లాడు; **droningLY²** adv., సోమరిగ గడపు.

drool, v.i. (U.S. & dial.). చొంగ కార్చు; drivel.

droop, v.i. & t., & n. **1.** (అలసటతో) వాలి పోవు, వేలాడిపోవు; (కనులు) క్రిందికి చూచు; (poet.) (సూర్యుడు మొదలగునవి) క్రుంకు; అధైర్యపడు; నిరాశతో క్రుంగు; (తల, ముఖము, కన్నులు మొ.) వ్రేలవేయు. ~-ingLY² adv. **2.** n. నైరాశ్యము, loss of spirit; వేలాడిపోవుట; ~ing attitude, నోట మాట రాకపోవు.

drop¹, n. **1.** (ద్రవపు) బొట్టు, బిందువు; (Med.) ద్రవమునుండి వేరుచేయదగిన కనిష్ఠ ప్రమాణము; (in pl., మందును చుక్కలతో లెక్కించుట); కొంచెము, (*~ in bucket* or *ocean*, అతిస్వల్పము); సారాయినింపిన గ్లాసు, (*take a ~; has taken a ~ too much; have a ~ in* one's *eye*, త్రాగిన లక్షణములు ప్రదర్శించు); లోలాకు మొదలగునవి వ్రేలాడు ఆభరణము; ఉండ, మాత్ర, తియ్యనిబిళ్ళ; (*acid, pear*, etc., *~s*); ~LET n. **2.** పతనము, (prices, temperature, etc.) పడిపోవుట; నాటకశాల తెర, (also *~-curtain*); ఉరితీయునప్పుడు నాళి క్రింద ఉండు పీట, (ఆ పీట ఎత్తు, a *~ of* 3 *ft*); నేలపై ఒక్కుమ్మడిగా పడిపోవుట, ఆ పడిన ప్రోవు; (also *~-kick*). foot ball ఆటలో బంతి క్రిందకుకొట్టి పైకి లేచునపుడు తన్నుట, (*~-off, -out*, ఒకగోలువెనుక వెంటనే మరల బంతిని ముందువిధముగా తన్ని ఆట ప్రారంభించుట). **3.** *~-forging* (also *die-forging*), బాగుగా కాలినలోహపు ముక్కను రంధ్రము గల అచ్చులోనికి నొక్కి కావలసిన ఆకృతికి తెచ్చు విధానము; *~-hammer*, (also *~-press*), మీదకు జారవిడిచిన వస్తువునుండి శక్తిని పుంజుకొను ఒక యంత్రము; *~-shot* (Lawn Tenis), టెన్నిసుఆటలో ఒక్కుమ్మడిగా వలపై బంతిని కొట్టుట; *~-shutter*, ఫోటోగ్రఫీకళలో ఆకస్మికముగా ఛాయను (కలుగును) ప్రవేశపెట్టు పరికరము; *~-sulpher, -tin*, కరిగిన గంధకము నీటిలోవేసి తయారుచేసిన గంధకపు, తగరపు కణములు; *~wort*, గొట్టములవంటి పిల్ల వేర్లుగల ఒక జాతి మొక్క.

drop², v.i. & t. **1.** బొట్లుబొట్లుగాపడు, ఆవిరి చుక్కలుగా జారు. **2.** భూమ్యాకర్షణశక్తిచే పట్టులేక క్రిందికిపడు, (fig.) అలవోకగా చెప్పు, (*the remark ~ped from him*); మాయమగు, (*a letter has ~ped out*). **3.** అలసి, గాయపడి నేలకుఒరుగు, (*~ on* one's *knee*, kneel, మోకరిలు); వేట జంతువు కన్పించినప్పుడు నక్కిఉండు. **4.** సహజముగానిద్రించు, మునుపటి అలవాటులోనికి వచ్చు; మరణించు, అంతరించు; ముగియు; cease, (*affair was allowed to ~; the correspondence ~ped*). **5.** ఒకదిశగాపడు, స్థితి, సముదాయము, పరిమితి, స్థాయి మున్నగువానిలో పతనముకన్పించు, (*prices, voices, ~*); go *down* stream, ప్రవాహమున కొట్టుకొనిపోవు; వెనుకబడు. **6.** ఒక స్థలమునకు ఒక వ్యక్తియొద్దకు రాకపోకలు సలుపు; *~ on* or *accross*, శిక్షించు. **7.** (నీరు, కన్నీరు) చుక్కలుగా పడవేయు; వదలుకొను, పోనిచ్చు; (*~ anchor*), ఓడకు లంగరువేయు; (మేక) పిల్లను ప్రసవించు. **8.** అసంకల్పముగా ఉచ్చరించు, (esp. *~ a hint; ~ a postcard, line, note*). **9.** జూదములో డబ్బుపోగొట్టుకొను. **10.** గొడ్డలితో నరకు, పిడికిలితో గ్రుద్దు, లేదా తుపాకిగుండుతో కాల్చు. **11.** ప్రయాణికుని, బంగీని దించు. **12.** ఉచ్చారణలోగాని, ఉత్తరములోగాని అక్షరము వదలు. **13.** కళ్ళు మూతలుపడు; పడవేయు; స్వరముతగ్గించు, తగ్గు. ~CURTSY. **14.** (Football) drop—kick ద్వారా బంతిని ముందునకుతోయు, లేదా goal చేయు. **15.** సావాసముమాను, నిలుపు; *~it!*, నిలుపు. **16.** *~ away, in*, బయలుదేరు, ఒకరివెంట ఒకరు ప్రవేశించు; *~ off* = ~ away, also నిద్రకూరు, నిద్రపోవు.

droppings, n. pl. బొట్లుగా, చుక్కలుగా పడు(డి)నది, e.g. wax from candles, పేడకడులు మొ. వి కూడ.

drop-scene, n. = నాటకశాలలో ముందుతెర, drop-curtain, (DROP¹); జీవిత నాటకములో చరమఘట్టము, అంతిమదృశ్యము.

dropsy, n. ఉబ్బురోగము, జలోదరము; (fig.) ఎక్కువగ ఉబ్బినస్థితి. ~ICAL a., ~icalLY² adv.

dros(h)ky, n. (రష్యాలో) నాలుగుచక్రముల పొట్టి బండి, జర్మనీలోని బండి.

Drosophila, n. (జన్యుశాస్త్ర పరిశోధనలో ఎక్కువగా ఉపయోగించు) ఒక ఈగజాతి; common fruit-fly.

dross, n. చిట్టెము, లోహములు కరిగించి నపుడు మిగులు మడ్డి; కల్తీకలుపు వస్తువు; చెత్త, rubbish. ~Y² a.

drought, (poet., Sc., U.S.) **drouth**, n. (Arch.). శుష్కత, తడి లేకపోవుట, dryness; దప్పిక, వర్షాభావము, అనావృష్టి. **droughtY²**, **drouthY²**, a.

drove¹, n. **1.** మంద, బిడారు, ఒకచోటికి తోలబడినది లేదా నడుపబడినది, గుంపు, ప్రోగు. **2.** (రాతి పనివాని) వెడల్పైన ఉలి.

drove². See DRIVE¹.

drover, n. పశువులను సంతకుతోలి అమ్మువాడు, cattle-dealer. **drove³** v.t., **drovING¹** n.

drown, v.i. & t. **1.** నీటిలోమునిగి ఊపిరాడక చనిపోవు; (now usu. *be ~ed; ~ing man* etc.); v.t. నీరు మొదలగువానిలో ముంచి ఊపిరాడకుండచేయు, ముంచు, (fig.) (*~ed in tears, sleep* etc.); *~out*, వరద వచ్చి తరిమివేయు. **2.** అణచివేయు, తీవ్రత తగ్గించు; deaden (grief etc.) with or *in* drink; పెద్ద ధ్వనిచే చిన్న ధ్వనిని వినిపింపకుండ చేయు.

drowse, v.i. & t., & n. మందకొడిగాఉండు, కునుకుపాట్లుపడు; నిద్రవచ్చునట్లుచేయు; మగతనిద్రలో కాలము వెళ్ళబుచ్చు; (n.) మగతనిద్ర.

drowsly, a. నిద్రమత్తుగా ఉన్న, అర్ధనిద్రలో ఉన్న, కునికిపాట్లుపడెడి; సోమరియైన; ~*y-head,* నిద్రపోతు. ~iHEAD (arch.), ~iNESS, nn., ~iLY² adv.

drub, v.t. బాదు, రుద్దు, కొట్టు (పోరాటములో); అభిప్రాయమును బయటకు తెప్పించుటకు, లోపలకు చొప్పించుటకు కొట్టు; beat (notion) *into, out of,* person, ఒక అభిప్రాయమును మీద రుద్దు. ~bING¹ n.

drudg|e, n., & v.i. 1. వెట్టిచాకిరి చేయువాడు, తొత్తు. ~ERY(2,5) n. 2. v.i. ఇష్టము లేని పని బలవంతముగ చేయువాడు. ~ingLY² adv.

drug, n., & v.t. & i. 1. మందుదినుసు (కర్బన లేదా కర్బనేతర) — విడిగా గాని, దేనితో నైన కలిపిగాని వాడదగినది (*the ~ habit,* నల్లమందు మొ. అలవాటు); అమ్ముడుగాని సరుకు, మార్కెట్టులో డిమాండు లేనట్టిది; *~-store,* మందుల షాపు. ~gY² a. 2. vb. మత్తుమందు లేదా విషము కలుపు; మత్తు కలిగించెడి మందిచ్చు; నల్లమందు మొ. వానికి అలవాటుపడు; వెగటు పుట్టించు.

drugget, n. గొంగళి, నేలపైన గాని బల్లలు పైన గాని పరచుటకు ఉపయోగించునది.

druggist, n. మందులుఅమ్మువాడు, భిన్నౌషధములను కోరిన నిష్పత్తిలో కలిపి అమ్మువాడు.

Druid, n. ప్రాచీన Celtic తెగ పురోహితుడు, Wales జాతీయ సభలో ఉద్యోగి. ~ESS¹, ~ISM(3), nn., DruidIC(AL) aa.

drum¹, n. 1. వాద్యవిశేషము, మద్దెల వంటిది (స్థూపాకారమున నుండును, కట్టెలతో కొట్టి మ్రోగించునది). 2. (zool.). కొన్ని జంతువులలోని సహజావయవము. 3. మద్దెల ధ్వని వంటి ధ్వని. 4. చెవి మధ్యలోని బోలు భాగము. 5. సాయంత్రపు టీ పార్టీ. 6. *~-fish,* ఒకరకపు చేప. 7. *~fire,* మద్దెలవలె మ్రోగు తుపాకికాల్పు; *~head,* మద్దెలకు గల చర్మపు పొర; *~ major,* ఒక సైనికోద్యోగి; *~stick,* మద్దెల కర్ర.

drum², v.i. & t. డోలు మొదలగు వాద్యములను వాయించు; ~MER¹ n., డోలు వాయించువాడు; *వ్యాపారార్థము పలు ప్రాంతములకు పోవువాడు; (తలుపు మొ.) బాదు, తట్టు; (పక్షులు, కీటకములు మొ.) రొద చేయు; (డప్పు కొట్టినట్లు) పిలుచు, కొట్టు; *~ out,* డోలు మ్రోత ద్వారా రద్దు చేయు, బలవంతముగా మనసులోనికి ఎక్కించు.

drum³, drumlin, nn. (geol.). హిమనద పలన ఏర్పడిన అండాకారపు మట్టిగుట్ట.

Drummond light, n. వెన్నెలవంటి కాంతి.

drunk, pred. a. & n. (also p.p. of DRINK¹). 1. కైపెక్కిన, (*beastly, blind, dead, half ~*; also fig., *~ with joy, success, rage,* ఆనందము, విజయము లేదా కోపోద్రేకముచేత మత్తెక్కుట); ~ARD n. 2. n. (sl.). త్రాగుబోతు, త్రాగి కళ్లు తెలియని స్థితి.

drunken, a. కైపెక్కిన, తరచు త్రాగెడి' త్రాగుడువలన గలిగిన, అట్టి లక్షణమును ప్రకటించు.

drupe, n. టెంకగల పండు, olive, plum, cherry, మొ.నవి. ~drupACEOUS a.

drupel, drupelet, nn. బ్లాక్ బెర్రీవంటి ఒక పండు.

druse¹, n. స్ఫటిక గుహ.

Druse², n. మహమ్మదీయమత, రాజకీయ సంఘ సభ్యుడు.

dry¹, a. 1. తడిలేని, అనార్ద్రము. 2. అనావృష్టి, దాహముగానున్న. 3. ఎండిపోయిన (ఆవు, నూయి మొ.). 4. *~bread,* వెన్నలేని (రొట్టె మొ.). 5. ద్రవరూపముగాని (ఘన పదార్థము). 6. (Of wine) తీపిలేని (మద్యము మొ.). 7. *die a ~ death,* నీటిలో మునుగకుండ, రక్తమున తడువకుండ చచ్చుట; *~ cough,* కళ్లె లేని దగ్గు. 8. దయార్ద్రము కాని, సానుభూతి లేని, స్వల్పము, అకృత్రిమము, అసహనము గాని శ్రద్ధాదులగు భావ రాహిత్యము. 9. *~-bulb thermometer*; *~-clean,* స్పిరిట్ తో (నీరు వాడకుండ) గుడ్డలు మొదలగువానిని శుభ్రపరచుట; *~-lodging,* భోజన వసతి లేని నివాసము (గది); *~-nurse,* (స్తన్యమునీయక) పిల్లలను పెంచు దాది, (v.t.); *~ pile,* ద్రవము వాడని బ్యాటరీ; *~-plate,* ఒకరకపు ఫోటో ప్లేటు; *~-point,* ఆమ్ల మవసరము లేకుండ రాగి ఫలకముపై చెక్కుటకు వాడు సూది; *~-rot,* శిలీంధ్రములచే కొయ్య చెడుట (గాలికి తగలకుండ), (fig.) సాంఘిక నైతిక పతనము; *~ shod* a. or adv., పాదములు తడవకుండ. ~ISH¹(2) a., driLY² (or ~ly) adv. (esp. in fig. senses), ~NESS n.

dry², v.t. & i. ఎండు, ఎండబెట్టు. పట్టిపోవ చేయు (ఆవు మొ.); *~ up,* పూర్తిగ ఆరబెట్టు, ఆరిపోవు. driER¹ (1,2) (or ~er) n.

dryad, a. వనదేవత, వృక్షదేవత.

Dryasdust, n., d—, & a. వివేకములేని చరిత్రకారుడు; (adj.) సారహీన, చప్పిడి, ఆసక్తి కొలుపని.

'dst, *wouldst, hadst,* మొదలైనవాని త్వరితోచ్చారణరూపము.

duad, n. DYAD కు బదులుగా ఉపయోగించు అపప్రయోగము.

dual, a. & n. 1. ఇద్దరి, రెట్టింపు, రెండుగా విభజించిన. 2. (gram.) ద్వివచనము. dual-ITY n., ~IZE(3) v.t., ~LY² adv.

dualin, n. ఒకవిధమగు ప్రేలుడుపదార్థము.

dual|ism, n. ద్విత్వము; ద్వైతసిద్ధాంతము; ద్వివచనప్రయోగము. ~IST(2) n., ~istIC a., ~istICALLY adv.

‖ **dub¹,** n. ఉత్తరదిక్కునందలి నదులలో లోతైన మడుగు; (sl.) జలాశయము.

dub², v.t. 1. కత్తితో భుజమునుతట్టి *knight* అను బిరుదమునిచ్చు, చిన్నదగు నామాంతరమును గల్పించు. 2. కృతకమైన మక్షికమును కల్పించి చేపలుపట్టుటలో దాని వినియోగించు. 3. చర్మము (తోలు) పై జిగురు (బంక)ను పూయు.

dub³, v.t. చలనచిత్రమునకు భాషాంతరమును సమకూర్చు.

dubbing, n. కృదర్థములలో; తోలునకు పూయుటకై సిద్ధముచేసిన గ్రీజ్ (grease).

dubiety, n. సందిగ్ధము, సందేహాస్పదమగు విషయము.

dubious, a. సంశయాత్మకము, అనిశ్చితము, డోలాయమానము. ~LY² adv., ~NESS n.

dubitation, n. సందేహము, సంకల్ప వికల్పములు.

dubitative, a. సంశయాత్మకము, సందేహాస్పదము, శంకాయుక్తము. ~LY² adv.

ducal, a. ప్రభు (duke) సదృశమైన, ఆ పదవికి సంబంధించిన, తుల్యమైన.

ducat, n. ప్రాచీన కాలమున పలు పాశ్చాత్య (Europe) దేశములలో ప్రచారమున నున్న బంగారు నాణెము; నాణెము, (pl.) డబ్బు.

Duce, n. ఇటలీ దేశాధిపతియగు 'ముసోలినీ' ధరించిన బిరుదము. a.

duchess, n. ప్రభువు (duke) భార్య, లేదా వితంతువు; జమీందారిణి; అధికార దర్పముగల స్త్రీ; ‖ (sl.) వీధివర్తకుని భార్య.

duchesse, n. ఒకరకపు సిల్కుగుడ్డ; మంచి గుడ్డ, దిండుతొడుగు.

duchy, n. డ్యూక్ (duke) లేదా అతని పత్ని, అధికారములోని రాజ్యము, జమీను.

duck¹, n. (pl. often ~ collective; also *~s*). **1.** బాతు, (*like ~ in thunderstorm*, గ్రుడ్లు తేలవేయు; *like water off ~'s back*, ఫలితములేని; *fine day for young ~s*, వర్షము కురియబోవు వాతావరణము; *lame ~*, అవిటివాడు; *in two shakes of ~'s tail*, క్షణములో). **2.** చిన్నారి. 3. (Cricket; also *~'s-egg*) స్కోరు '0' అయిన సందర్భము. **4.** Bombay ~, ఒకరకపు చేప, BUMMALO; *~ & drake*, నీటిపై రాతిని కప్పవలె గంతులు వేయునట్లు విసరుట, (*make ~ & drakes of, play ducks* etc. *with*, దుబారాఖర్చు చేయు); *~-boards*, బురదపై చెక్కలు పరచి సన్నని దారిని ఏర్పరచుట; *~-hawk*, ఒక రకపు వేటకుక్క; *~-shot*, బాతును కొట్టుటకు ప్రేల్చు తుపాకి గుండువంటిది; *~weed*, ప్రవహించని నీటిపై అల్లుకొని (దుప్పటివలె) యుండు కలుపు మొక్క. ~LING¹(2) n. (UGLY *~ling*).

duck², v.i. & t., & n. **1.** తలను తటాలున నీటిలో ముంచి తీయు. ~ING¹(1) n., (*~ing-stool*, కదలెడు స్తంభము కొనను వేసిన కుర్చీ). **2.** n. తటాలున తలవాల్చుట లేదా ముంచుట.

duck³, n. ఒకరకపు ముతక (తెరచాప) గుడ్డ, ఆ గుడ్డతో కుట్టిన నిక్కరు.

duck⁴, n. (colloq.). నేలమీదను, నీటిమీదను దిగగల విమానము.

ducker¹, n. ఒక విధమైన నీటి పక్షి.

ducker², n. బాతులవంటి నీటిపక్షులను పెంచెడి వాడు.

duct, n. గొట్టము, నాళము; *biliary ~*, పైత్యరస నాళము; *~s of Bellini*, ఆయన (Bellini) కనిపెట్టిన నాళములు. ~LESS a. (*~less glands*, నాళములు లేని గ్రంథులు).

ductile, a. సాగెడి, పెళుసుకాని (లోహము); చెప్పినట్లువినెడి (వ్యక్తి). ductilITY n.

dud, n. (a. & sl.). **1.** (pl.) గుడ్డ పీలికలు (పాతవి); (sing.) *~man*, నిష్ప్రయోజకుడైన, ఆలోచనలేని వ్యక్తి. **2.** adj. నకిలీ, నిరర్థకము.

***dude,** n. (sl.). దుస్తులలో డాబును చూపువాడు, ఆంగ్లేయుల మాటను, దుస్తులను, ఆలవాట్లను అనుసరించువాడు. dudISH¹ a.

dudgeon, n. కోపముగా నుండుట, అప్రసన్నముగ నుండుట.

dud(h)een, n. (Ir.). పొగపీల్చు కురుచ మట్టి గొట్టము.

due¹, a. & adv. **1.** ఈయవలసిన, చెల్లింపదగిన, అర్హమైన, తగిన (*first place is ~ to Milton*); పూర్వ నిర్ణీతము, ఆపాదింపబడినది. **2.** adv. తిన్నగా, నేరుగా.

due², n. తనకు రావలసిన అప్పు, అర్హమైనది, *give the devil, his ~*, అన్యాయము చేయరాదు; (usu. pl.) పన్నురుసుము; (Naut.) *for a full ~*, సంపూర్ణముగా, సమగ్రముగా.

duel, n., & v.i. **1.** తీవ్రమగు ఆయుధములతో పోరాడు ఇరువురు యోధులు (వారి యుద్ధమును పరిశీలించువారు ఇరుపక్షములకును చెందినవారచట నిలిచియుందురు). ~IST(1) n. **2.** v.i. పోరాడు.

duenna, n. ముసలిదాది, కన్యా సంరక్షకురాలు.

duet, -tt, n. యుగళగీతి; సంవాదము. duettIST(1) n.

|| **duff¹,** n. (Dial. etc. for) DOUGH; PLUM-~, వండిన చిరుతిండి.

duff², v.t. (sl.). (ప్రాత సరుకు) క్రొత్తదిగా కనబడునట్లుచేయు. (|| *~ing*, నకిలీ); (Austral.) పశువులను దొంగిలించి గుర్తులను మార్చు.

duffel, duffle, n. ముతక ఉన్నిగుడ్డ; *~ coat*, ఆ గుడ్డతోకుట్టిన ఒకరకపు కోటు.

duffer, n. || చెడ్డవస్తువును ఎక్కువ వెలకమ్మెడివాడు; || చిన్నవ్యాపారి; ఉత్పత్తిలేని గని; ప్రయోజనములేని వస్తువు; అసమర్థుడు, ఉపయోగములేనివాడు, మందబుద్ధి.

dug¹, n. ఆవు, మొ. జంతువుల పొదుగు, దాని మొన.

dug². See DIG¹.

dugong, n. పెద్ద శరీరముగల (భారత) సముద్రజంతువు.

dug-out, n. మాను తొలిచిచేసిన దోనె, సైనికులు దాగికొను (భూమిక్రింద) సొరంగము, భూగృహము; || ఉద్యోగము విరమించువానిని (retired) మరల నియమించుట.

duiker, duy-, n. దక్షిణాఫ్రికాకు చెందిన చిన్న లేడి.

duke, n. **1.** (Hist.) రోమను చక్రవర్తుల పాలనమున రాష్ట్రాధిపత్యమును వహించిన సైనికాధికారి, ఒక పటాలమునకు నాయకుడు. **2.** చిన్న సంస్థానాధిపతి, గొప్ప బిరుదమును పొందిన వ్యక్తి (రాజవంశీయుడు కానివాడు). **3.** చెర్రీ అను పండ్లలో నొక భేదము.

dukedom, n. డ్యూక్‌పదవి, డ్యూక్ పాలనములోని ప్రాంతము.

Dukeries, n. pl. పలు సంస్థానములుగల Notts. లోని మండలము.

Dulag, n. యుద్ధఖైదీల మకాము. [G]

dulcet, a. ఇంపైన, సుమధురమైన, కర్ణపేయమైన, తీయని.

dulci|fy, v.t. రసవంతముగా లేదా మధురముగాచేయు. ~FICATION n.

dulcimer, n. పియానోవంటి వాద్యవిశేషము, విపంచి.

Dulcinea, n. పూజ్యురాలు మరియు ఆదర్శప్రాయమునగు భార్య.

dull, a. & v.t. & i. **1.** మందబుద్ధి, చురుకుదనములేని, ~ARD n.; గ్రహణశక్తి సన్నగిల్లిన కన్ను, చెవి మొ.; అవ్యక్తమగు బాధ; ఖర్చుగాని లేదా చెల్లనిసరుకు; క్రుంగదీయబడినవాడు. ~ISH¹ a., dul(l)NESS n., dulLY² adv. **2.** vb. మొద్దువారజేయు.

dulse, n. సముద్రపు నాచు (దీనినాహారముగా వాడుదురు).

duly, adv. తగురీతిని, ఉచిత సమయమున, సమగ్రముగా.

duma, n. రష్యా శాసనసభ (ఎన్నికైన నగర పాలకవర్గము).

dumb¹, a. మూగ, మాట్లాడలేని; తనమాట చెల్లని; ఆశ్చర్యముచే లేదా సిగ్గుచే మాట్లాడని; *~ show*, మాటలులేని అభినయము; *~ piano*, ధ్వనింపని పియానో (నేర్చుకొనుటకు వాడునది); *~-waiter*, || తిరిగెడు బీరువా (భోజనశాలలో నుపయోగింతురు); || *~ barge, craft*, తెరచాప మొదలగునవి లేని పడవ; *~-bell*, వ్యాయామమునందు వాడు కమ్ములు (చివరలందు బరువుగ ఇనుము తికించియుండు); *~ well*, ఉపరితలమునందలి నీటిని దూరముగా తీసికొని పోవుటకై త్రవ్విన బావి; *~-iron*, మోటారుకారులోని ఒకభాగము. ~LY² adv., ~-NESS n.

dumb², v.t. మూగవారోయినట్లుచేయు.

dumbfound, v.t. నోటమాటరాకుండునట్లు చేయు, దిగ్భ్రమకలిగించు, కర్తవ్యమును మరపించు.

|| **dumbledore**, n. (dial.). ఒకజాతిపేడపురుగు, ఒకరకపు తుమ్మెద.

dumdum, a. & n. ~ (*bullet*), మెత్తని కొన గల బులెట్టు (లోనికి పోయిన తరువాత పెద్ద దగును).

dummy, n. & a. **1.** పేకాటలో నాల్గవచెయ్యి (ఈతని ముక్కలను పరచును రెండవవాడే వీనినిగూడ ఆడును); ~ *whist* or ~, అట్టి ఆట; *double* ~, ఇట్టి రెండు చేతులు పెట్టుకొని ఆడు ఆట. **2.** ప్రముఖపాత్ర వహింపని వ్యక్తి. **3.** దిష్టిబొమ్మ, మందమతి. **4.** adj. నకిలీ.

dump¹, n. || పొట్టిగా మందముగా ఉండు వస్తువు; || ఆస్ట్రేలియా దేశపు నాణెము; (sl.) చిన్న నాణెము; ఓడ నిర్మాణములో వాడు ఒకరకపు చీల (bolt); ఒకరకపు ఆట; ఒకరకపు మిఠాయి; పొట్టిగా బొద్దుగా ఉండు మనిషి.

dump², v.t., & n. **1.** చెత్తను కుప్పగాపోయు, జమచేయు, స్వదేశమునందమ్ముడుగాని వస్తువులను తక్కువధర కమ్ముటకై విదేశములకు పంపు. ~ER¹ n. **2.** n. చప్పిడి దెబ్బ; చెత్త కుప్ప, దానిని వేయు చోటు; యుద్ధసామగ్రిని (మందుగుండు) తాత్కాలికముగ నిలువ జేయు డిపో.

dumpling, n. కుడుము (జిల్లేడుకాయ) పూర్ణము (భక్షవిశేషములు).

dumps, n. (pl.) మనోవ్యథ, నైరాశ్యము, ఖిన్నత, ఔదాసీన్యము.

dumply, a. & n. **1.** a. పొట్టిగ లావుగనున్న సర్వే (survey) లో వాడు లెవలు; (~*y level*); ~INESS n. **2.** (స్కాట్‌లాండు దేశపు) పొట్టికాళ్ళ కోడి.

dun¹, a. & n. బూడిదరంగు (గాడిద, చిట్టెలుకల రంగు), కపిశవర్ణము; చేపలు పట్టుట కుపయోగించు ఒకరకపు మక్షికము.

dun², n., & v.t. **1.** అప్పు వసూలుచేయుటకై పీడించువాడు, (ఋణదాత) అప్పు వసూలు చేయువాడు, అప్పు తీర్చుమని తొందర పెట్టువాడు. **2.** v.t. అప్పు తీర్చుమని పీడించు.

dunce, n. మందబుద్ధి, చదువును చాల విదానముగా గ్రహించువాడు (తెలివితక్కువగా వున్న); విద్యార్థి నెత్తిన పెట్టు కాగితపు టోపీ (బడిలో చదువునపుడు).

dunderhead, n. **dunder-headed**, a. మందబుద్ధి, మొద్దువాడు; మాంద్యము, జడత్వము, మొద్దుతనము.

Dundreary, n. ~ *whiskers*, గడ్డముపై లేకుండ చెంపలపై పొడుగుగ ధరించు వెండ్రుకలు [~, T. Taylor వ్రాసిన "*Our American Cousin*" అను comedy లోని ఒక పాత్ర].

dune, n. సముద్ర తీరమునందలి ఇసుకదిబ్బ, ఇసుక గుట్ట.

dung, n., & v.t. **1.** పేడ; ఎరువు; అవినీతి వర్తనము. **2.** v.t. ఎరువు వేయు.

dungaree, n. ఇండియాలో తయారగు ముతక గుడ్డ, ఆ గుడ్డతో కుట్టిన బురఖా.

dungeon, n., & v.t. రాజప్రాసాద మధ్య భాగమునందలి గొప్ప గోపురము, చెరసాల, భూగృహము (భూగృహమందలి చెరసాల); (vb.) అట్టి చెరసాలలో బంధించుట.

dunghill, n. పేడకుప్ప (గొడ్ల చావిడి దగ్గర ఉన్న); *cock on his own* ~, నిరంకుశముగ నడచుకొనువాడు.

|| **duniwassal**, n. (Sc.). రెండవ శ్రేణికి చెందిన పెద్ద (స్కాట్లాండు) మనిషి.

***dunk**, v.t. & i. భోజన సమయమున రొట్టె మొదలగు భక్ష్యములను సూప్‌లో ముంచు.

Dunkirk, n. ఓడిపోయిన సైన్యము సముద్ర మార్గమున పలాయనము చేయుట (ఇది ఫ్రాన్సులో ఒక రేవుపట్టణము. బ్రిటిష్ సైనికులు 1940 మే లో ఇచ్చటనుండి పారిపోయిరి).

dunlin, n. ఎర్రని వీపు గల పక్షి (ఇది తడి ఇసుక గల ప్రాంతములందుండును).

dunnage, n. సామానుతడియకుండ కదలకుండ ఓడ అడుగున ఉంచు కట్టెలు, చాపలు మొ.

|| **dunnock**, n. ఒకరకపు పిచ్చుక.

dunt, n. గాలి తాకిడి, వాయుప్రహారము.

duo, n. కళాకారుల జంట.

duodecimal, a. & n. 12 కు సంబంధించిన, 12, 12 గా (12 మందిగా, జట్లుగా) ముందుకు సాగు, అంగుళములు అడుగులు గల కొలతల గుణకారము.

duodecimo, n. (usu. 12 mo). అచ్చున కుపయోగించు కాగితములో 12వ వంతు, ఆసైజు పుస్తకము, చిన్న వస్తువు లేదా వ్యక్తి.

duodenary, a. 12 చొప్పున జట్లుగా ముందుకు పోవు.

duoden|um, n. (anat.) ఆంత్రమూలము, ప్రథమాంత్రము. ~AL a., ~ITIS n.

duologue, n. ఇరువురిమధ్య జరుగు సంభాషణ, ఇద్దరు నటులుగల నాటకభాగము.

duomo, n. (pl. ~s). ఇటలీలోని [illegible] దేవాలయము. [It.]

dup|e, n., & v.t. **1.** మోసగింపబడినవాడు, వంచితుడు. ~ERY(2) n. **2.** v.t. మోసగించు. ~ABLE a., ~aBILITY, ~ER¹, nn.

duple, a. రెట్టింపు, ద్విగుణీకృత; ~ *time rhythm*, రెండు దెబ్బల లయ.

duplex, a. రెంటితోకూడి, జమిలి; రెండు jets కలిసి ఒకేమంటగా ఏర్పడినట్టి ది; ~ *lamp*, రెండువత్తుల దీపము; ~ *telegraphy*; ఒకేతీగతో ఏకకాలమున రెండు దిక్కులకు వార్తలను పంపు.

duplicate¹, a. & n. **1.** రెండు సమభాగములుగా ఉన్న, రెట్టింపు, నకలుగాఉన్న, సదృశ. **2.** n. సరూపవస్తువులలో ఒకటి, రెండవప్రతి, నకలు, పర్యాయపదము, అన్నియంశము లందు తుల్యముగనుండుట.

duplic|ate², v.t. రెట్టింపుచేయు, ద్విగుణీకృతము గావించు, రెండుగాని అంతకు ఎక్కువగాని ప్రతులను తయారుచేయు. ~atOR n. ~ATION n.

duplicity, n. ద్వైధీభావము, రెండుగనుండుట, వంచన, కపటము, మోసము.

durab|le, a. శాశ్వతముగనుండు, మన్నికగల, గట్టి, దృఢ. duraBILITY, ~leNESS, nn., ~LY² adv.

duralumin, n. మేలిరకపు అల్యూమినియం లోహము, గట్టిగనుండు లోహము, దీనిని విమాన నిర్మాణమునందు వాడుదురు.

duramater, n. (anat.). వరాశిక, మెదడును వెన్నెముకను కప్పియుండు దళసరమైన పొర. [L].

duramen, n. కొయ్య (wood) లో సారము లేదా చేవ, కాష్ఠసారము.

durance, n. కైదు, ఖైదు.

duration, n. మన్నిక (continuance in, length of, time); అవధి, కాలపరిమితి.

durbar, n. కొలువుకూటము, ఆస్థానము, దర్బారు.

duress(e), n. నిర్బంధము, ఖైదు; మనుష్యులను (చట్టవిరుద్ధముగా) భయపెట్టి లేదా హింసించి పనిచేయించుట.

durian, n. మంచివాసన, రుచిగల ఫలమునిచ్చు చెట్టు — ఇది ఆసియా ఖండమునందుండును, దురామము.

during, prep. అంతట, ఒకయంశమును (point) లో [illegible]

durmast, n. ఓక్ అను వృక్షజాతిలో ఒకరకము.

durn, v.t. = DARN².

durra, dh-, n. జొన్నలు (Indian millet).

durst. See DARE.

dusk, n., & a., & v.i. & t. 1. మునిమాపు, సంజచీకటి, అపరసంధ్య, విషాదచ్ఛాయ. 2. adj. (poet.) మసకమసకగానున్న, dim, నల్లని. ~ISH¹ a., ~Y² a., ~ILY² adv., ~INESS n. 3. vb. (poet.). మసకగా అగు, కనిపించు లేదా చేయు.

dust¹, n. 1. దుమ్ము, ధూళి (*shake of the ~ of* one's *feet*, కోపముగా వెళ్లిపోవు; *throw ~ in* one's *eyes*, కళ్ళలో దుమ్ము కొట్టు, మోసగించు; *bite the ~*, గాయపడు లేదా చంపబడు). 2. || చెత్త (household refuse); *~-bin*, చెత్త వేయు తొట్టి; *~-man*, చెత్తను బండినుండి లేదా తొట్టినుండి వెలికితీయు మనిషి. 3. పరాగము. 4. (With a) *cloud of ~*, మేఘము. 5. మృతుని అవశేషములు (*honoured ~*; also *in the ~*, చనిపోయిన మనిషి). 6. అల్లకల్లోలము, కష్టము, ఉద్రేకము. 7. స్పర్ధ, పోటీ. 8. (sl.) డబ్బు. 9. *~-bowl*, వర్షాభావము వలన లేదా అతిగా పండించుట వలన ఎడారిగా మారిన భూమి; *~-brand*, పైరుకు వచ్చు తెగులు; *~-cloak, -coat, -gown, -wrap, -cloth*, దుమ్ము పడకుండుటకై వస్తువులపైన కప్పినది; *~-colour*, మాసిన బ్రౌను రంగు (dull light brown); *~-cover, -jacket*, పుస్తకమునకుండు కవరు; *~-guard*, దుమ్ము పడకుండ యంత్రములందు లేదా సైకిలుకు ఉంచినది; *~man* = SAND-*man*; *~pan*, ఊడ్చినదుమ్మును ఎత్తిపారబోయు పళ్ళెము; *~-shot*, చిన్న పాటు (shot). ~LESS a.

dust², v.t. & i. దుమ్ము చల్లు; (intr.) దుమ్ములో (పక్షులు) స్నానము చేయు; *~ the eyes of*, మోసగించు, (*~* one's *jacket*, కొట్టు).

duster, n. దులుపు గుడ్డ మొ.; దుమ్ముదులిపెడి వ్యక్తి.

dusting, n. కొట్టుట, కృదర్థములలో; (sl.) తుపాను గాలి (సముద్రములో) చెలరేగుట.

dustly, a. ధూళిధూసర, ధూళిమయ, శుష్క, దుమ్ము వలె నీరసముగ నుండు, ఉత్సాహము లేని, అస్పష్టము; అగోచరము; *~y miller*, ఒకరకపు మొక్క, చేపలు పట్టుటలో వాడు కృతకమక్షికము. ~ILY² adv., ~INESS n.

Dutch¹, a. & n. 1. నెదర్లాండ్సు జర్మనీలకు సంబంధించిన, జర్మనీ దక్షిణ ప్రాంతమునందు నివసించువారు. 2. హాలెండు నెదర్లాండ్సు దేశీయులకు లేదా వారి భాషకు చెందిన; *~ school*, నిత్యజీవిత విశేషములను చిత్రీకరింప సమర్థులగు చిత్రకారులకు చెందిన; *the ~*, హాలెండు, నెదర్లాండ్సు దేశీయులు. 3. *talk to one like a ~ uncle*, పితృవాత్సల్యము బోధించు, తండ్రివలె హితబోధ చేయు.

|| **dutch²,** n. See DUCHESS.

Dutchman, n. (pl. *men*; fem. *-woman*). హాలెండు లేదా నెదర్లాండు నివాసి; *flying ~*, ఓడ రూపము గల భూతము.

duteous, a. వినమ్ర, ధర్మబద్ధ, తన పనిని సక్రమముగ నిర్వహించు. ~LY² adv., ~NESS n.

dutiable, a. సుంకము (customs) విధింపదగిన.

dutiful, a. విధేయ, కర్తవ్యపరాయణ. ~LY² adv., ~NESS n.

duty, n. 1. పెద్దల యెడ గౌరవము, భక్తి గౌరవసూచకమగు పలుకు లేదా మాట. 2. దిగుమతి ఎగుమతి అమ్మకము లేదా ఉత్పత్తి మొ. వానిపై విధించు సుంకము. 3. నైతికముగా లేదా చట్టప్రకారము వ్యక్తి నిర్వహింపవలసిన పనులు. 4. వ్యాపారము మొ. నిర్వహించుట లేదా అందు లగ్నమై యుండుట. 5. ఖర్చయిన ఇంధనము; పూర్తి అయిన పని దృష్ట్యా యంత్రసామర్థ్యమును గణించుట. 6. *Do ~ for*, మరొకరి కొరకు పని చేయు; *~-paid, -free*, సుంకము (customs) చెల్లించిన వస్తువు, సుంకము (customs) చెల్లింప నవసరములేని సరుకు.

duumvir, n. (pl. ~*s*, ~*i*). ఇద్దరు రోమను అధికారులతో ఏర్పడిన కోర్టులో ఒకడు, సంయుక్తాధికారము (మరియొకనితో) నెరపు వ్యక్తి.

duvet, n. తూలికాతల్పము, పక్షుల మెత్తని ఈకలతో చేసిన తల్పము. [F]

|| **dux,** n. (no pl.) తరగతిలో ఉత్తమ విద్యార్థి.

dwale, n. ఒక విషపూరితమగు మొక్క.

dwarf, n., & a., & v.t. 1. పొట్టి (మనిషి లేదా చెట్టు). 2. లోహపు పనిలో అపూర్వమగు నేర్పుగల ఒక అతిమానుష శక్తి (స్కాండినేవియన్ వారి పురాణములందు ప్రసిద్ధము). ~ISH¹ a., ~ishLY² adv., ~ishNESS n., 3. v.t. శరీరమును బుద్ధిని పెరగకుండునట్లుచేయు, చిన్నదిగా కనబడునట్లు చేయు.

dwell, v.i. & n. 1. దృష్టిని లగ్నముచేయు, మాపును నిలుపు, సుదీర్ఘముగా వ్రాయు లేదా ప్రసంగించు. 2. కాలమును గడుపు. 3. పాదమును నిదానముగ ఎత్తు (గుర్రమునకు సంబంధించి). 4. n. యంత్రచలనమున క్రమబద్ధమగు విరామము (for some purpose).

dweller, n. నివాసి; నిదానముగ దుముకు గుర్రము.

dwelling, n. నివాసస్థలము, గృహము; *~-house*, కాపురముండు ఇల్లు (not as office).

dwindle, v.i. తరిగిపోవు, సన్నబడు; ప్రాధాన్యమును కోల్పోవు, పతనమగు, చెడిపోవు.

dyad, n. రెండు అను సంఖ్యావాచకము; జంట, జత, యుగ్మము.

Dyak, n. బోర్నియో దేశమునకు చెందిన ఆదిమవాసి.

dyarchy. See DIARCHY.

dye¹, n. అద్దకపురంగు, రంగును తయారు చేయు ముడివస్తువు; *~-house, -works*, అద్దకములు వేయు ఇల్లు.

dye², v.t. & i. రంగువేయు; *~ in the wood, in grain*, (రంగువేయు ప్రక్రియకు సంబంధించి) ముడిసరుగా నున్నప్పుడే గొప్ప (శాశ్వత) ఫలితములనీయ జాలియుండుటను గూర్చిన ప్రస్తావన; *~cloth red, a rose colour*, ఆయా రంగులను వస్తువులకు కూర్చుట.

dyer, n. వస్త్రములకు (రంగు) అద్దకము చేయువాడు; అద్దకమునకు పలయు ముడిసరుకు నిచ్చు మొక్కలు మొదలగునవి.

dying, n. DIE² కు సంబంధించిన కృదర్థములలో; మరణకాల సంబంధి; *~ bed, declaration*, మరణకాలమున చెప్పినమాట.

dyke. See DIKE.

dynamic, a. & n. 1. గమనశీలము, ముందుకు చొచ్చుకొనిపోవు స్వభావము; ఓపికగల, అలసటలేని; కర్తృత్వాపాదకత; ఓపికను గలిగించు. ~dynamISM(3), **dynamist¹**, nn. 2. n. చలన (గమన) శక్తి.

dynamical, a. గతిక సంబంధమైన, క్రియోన్ముఖమగు (మానవ లేదా యంత్ర) శక్తి; (Theol.) దివ్యశక్తిగల. ~LY² adv.

dynamics, n. pl. used as sing. 1. గతిక గ్రహములు పదార్థములు శక్తికి లోనై కదలు కదలికను వివరించునది (mechanics లోని

భాగము), గమనాత్మక శక్తులు, **dynamist[2]** n.; AERO*dynamics*, వైమానిక గణిత శాస్త్రము. **2.** భౌతిక లేదా నైతిక శక్తులు.

dynamite, n., & v.t. బలమైన ప్రేలుడు పదార్థము; (vb.) దానితో పగులగొట్టు.

dynamit|er, n. ప్రేలుడు సామగ్రిని ఉపయోగింపగోరు విప్లవకారుడు. **dynamitIC** a., ~ISM(1), ~IST (1), nn.

dynamo-, comb. form· యంత్రశక్తిని విద్యుత్తుగా మార్చుట మొదలగుచోట్ల ప్రయుక్తము.

dynamo, n. (pl. *-os*). యంత్రశక్తిని విద్యుత్తుగా మార్చు యంత్రము.

dynamometer, n. శక్తి పరిమాణమును కొలుచు యంత్రము, యంత్రము లేదా యంత్రశక్తి; దూరదర్శినికి గల విపులీకరణ శక్తిని కొలుచు పరికరము.

dynast, n. పరిపాలకుడు, రేడు, రాజవంశము వాడు.

dynasty, n. రాజవంశమున పుట్టినందున రాజ్యాధికారము ననుభవించువారు, రాజవంశావళి, **dynastIC** a., **dynastICALLY** adv.

dyne, n. (phys.). డైను,శక్తి కొలత (సెకండుకు ఒక గ్రాము పదార్థమును (mass) ఒక సెంటిమీటరు దూరము నడుపగల శక్తి)

dys-. pref. చెడ్డ, మంచిదికాని (opp. to good).

dysentery, n. జిగటవిరేచనముల వ్యాధి. **dysenterIC** a.

dysgenic, a. ఉత్తమ సంతతి గలుగకుండ చేయు.

dyslogist|ic, a. తెగడెడి, దూషణాత్మక. ~ICALLY adv.

dyspepsia, n. అజీర్ణవ్యాధి, తిండి అరగక పోవుట. **dyspeptIC** a. & n.

dyspnoe|a, (path.). కష్టముగా శ్వాసఆడుట. ~IC a.

dysprosium, n. (chem.).(విరళముగ లభించు) ఒక మూలపదార్థము.

dysuria, n మూత్రవిసర్జనము చేయునపుడు బాధగలుగు జబ్బు, మూత్రకృచ్ఛ్రము.

E

E,e, (pl. *Es*, E's). ఆంగ్ల వర్ణమాలలో ౫వ అక్షరము, (సంగీత శాస్త్రమున) స్వరము.

e-, pref. Ex-(1) సంక్షిప్తరూపము.

each, a. & pron. ప్రతి, ఒక్కొక్క; *they hate ~ other,* వారు ఒకరినొకరు ద్వేషించుదురు; ~ *to* ~, ఒక్కొక్కటి ఇంకొక్కదానికి; *sides of two triangles are equal ~to~).*

eager, a. అత్యాకాంక్షగల, తీవ్ర వాంఛగల, ఆతురతగల, కుతూహలముతోగూడిన.

eagle, n. **1.** నిశితమగు దృష్టి లేదా గమనము గలపక్షి, గరుడుడు.**2.***Double~*,20 డాలర్ల విలువగల ఒక నాణెము; *~-eyed,* సునిశితమగు చూపుగల; *~-owl,* పెద్దసైజు గుడ్లగూబ.

eaglet, n. eagle బిడ్డ, గరుడునిబిడ్డ.

eagre, n. పెద్దకెరటము, ఉప్పెన.

-ean, suf. of adjj. & nn. సంబంధించిన.

ear[1], n. **1.** చెవి, శ్రవణేంద్రియము; స్వరవివేచన, as *an ~ for music,* (సంగీతమునందలి) రాగములను గుర్తింపగలుగుట; *over head and ~s,* తలమున్కలుగా నిమగ్నమగు, in (lit. & fig.); *it goes in at one ~ & out at the other,* ఈ చెవితోవిని ఆ చెవిద్వారా విడిచిపెట్టు, పట్టించుకొనని; *give ~,* వినుట; *were your ~s burning last night,* (మేము పోయినరాత్రి (గతరాత్రి) నిన్నుగూర్చి మాట్లాడుకొన్నాము); *sent him away with a flea in his ~,* కటువైన యథార్థములను కొన్నిటిని చెప్పుట. **2.** *~-ache,* చెవిపోటు; *~shot,* కేకవినిపించు దూరము; *~-trumpet,* చెవిటివారుపయోగించుగొట్టము;*~ mark,* (n.) జంతువులచెవిపై వేయుగుర్తు; గుర్తింపు చిహ్నము; (v.t.) గుర్తు వేయు, (ప్రత్యేకించి) కేటాయించు; *~-wax,* గుబిలి. ~ED[2], ~LESS, aa.

ear[2], n. కంకి, ~ of corn, ధాన్యపుకెన్ను.

earing, n. (naut.). తెరచాప పై భాగమునందలి చిన్న త్రాడు.

earl, n. (fem. *countess*). సామంతుడు, ఆంగ్లేయులు వస్తాదుకిచ్చు బిరుదు; *E~ Marshal,* సైనిక విభాగాధికారి.

early, a. & adv. మునుపు, తొల్లి, ముందు; *keep ~ hours,* పెందలకడనే పరుండి పెందలకడనే మేల్కొనుట; *~ peaches,* కాలమునకు ముందే పండునవి; *fix an ~ date,* దగ్గరలోనున్న తేదీని నిర్ణయించు; *at your earliest convenience,* సాధ్యమైనంత త్వరలో; *the ~ part of the century,* శతాబ్దారంభము; *~ bird,* (joc.) పెందలకడ నిద్రలేచువాడు; *~ door,* నాటకశాలమొ.నిర్ణీతకాలమునకు ముందు(ఎక్కువపైకమిచ్చి) తీసికొని) వదలు ద్వారము (ప్రేక్షకులను లోనికి); *earlier on,* అంతకుమునుపు. **earliNESS** n.

earn, v.t. శారీరక లేదా మానసిక కృషికి బదులుగాపొందు.

earnest[1], a. & n. హృదయపూర్వకము, నిండుమనస్సుతో. ~LY[2] adv., ~NESS n.

earnest[2], n. బయానా, తినబోవుదాని రుచి.

earning, n. కృదర్థములలో; esp. (pl.) ఆర్జించిన ధనము.

earth[1], n. **1.** భూమి, as *it fell to earth;* (w. pl.) నక్క మొ. వాని బొరియలు; మెట్టభూమి; భూగోళము; ఈ ప్రపంచము; (w. pl.) మట్టిరకములు; (chem., w. pl.) ఒక రకపు metalic oxide (మండనిది); || (with pl.) విద్యుత్ప్రవాహము నేలకు చేరుకొని circuit పూర్తియగుట. **2.** *~-born,* మర్త్యజాతికిచెందిన; (Myth.) భూమిజ; *~-light, ~-shine,* భూమినుండి ప్రసారితమై చీకటిలో మునిగియున్న చంద్రోపరితలమును పాక్షికముగ కాంతిమంతముచేయు కాంతి, భూమి కాయు వెన్నెల; *~-nut,* వేరుసెనగకాయ; *~ work,* మట్టితో కట్టవేయుపని, ఉప్పరులు చేయుపని; *~-worm,* వానపాము, ఎర్ర, (fig.) నికృష్టవ్యక్తి. ~WARD(S) adv.

earth[2], v.t. & i. (మొక్కల వేళ్లు మొ.) మట్టితో కప్పు, నక్క మొదలగువానిని బొరియలలోకి తోలు, (నక్క మొ.) బొరియలలో దాగు.

earthen, a. మట్టితో చేసిన, మృణ్మయ, మట్టితో చేసి కాల్చిన కుండ మొదలగునవి.

earthenware, n. మట్టితో చేసిన పాత్రలు మొ.నవి.

earthl|y, a. ప్రాపంచిక, ఐహిక; నిష్ప్రయోజనము, ప్రయోజన శూన్యము, || *not an ~y,* (sl.), ఏమాత్రము అవకాశము లేదు. ~INESS n.

earthquake, n. భూకంపము; (fig.) (సాంఘిక మొ.) అలజడి లేదా అశాంతి.

earthl|y, a. భూసంబంధమైన, మృత్తికాతుల్య; (fig.) భౌతిక లేదా లౌకిక (ఆధ్యాత్మికము కాని). ~INESS n.

earwig, n., & v.t. చెవి ద్వారా తలలోనికి పోవునని భావించునట్టిపురుగు; (v.t.) (రహస్య) ప్రబోధములచే వ్యక్తిని లొంగునట్లు చేయు.

ease[1], n. నెమ్మది, బాధ లేదా కష్టములు లేకుండుట, as *at* one's ~; (Mil.) *stand*

at ~, కాళ్లు దూరముగనుంచి విశ్రాంతిగ నిలబడుట; CHAPEL *of* ~; సౌలభ్యము. ~LESS a.

ease², v.t. శాంతపరచు, బాధావిముక్తి, మనస్సు శాంతించుట, (joc.), purse మొదలగు వానిని దొంగిలించు; వదులుచేయు, సడలించు; (Naut.) (త్రాడు, తెరచాప మొ.వి) వదులు చేయు; ~ *her*, ఇంజను వేగమును తగ్గించు; (v.i.) ~ *off*, ఎక్కువ భారము లేకుండు; బరువు తగ్గు, become less burdensome.

easeful, a. సుఖప్రద లేదా సుఖకర, సంతోష ప్రద, soothing: విశ్రాంత, సోమరియైన. ~LY² adv., ~NESS n.

easel, n. చిత్రము: నల్లబల్ల (black board) మొ. ఆధారముగానుండు పీటవాలు చట్రము, wooden frame to support picture etc.

easement, n. ఇతరుల భూమిగుండ దారి మొ. హక్కు; భవనాంతరము; ఉపభవనము, supplementary building, పాక, shed, etc.; (arch.) బరువు లేదా బాధనుండి విముక్తి.

east, adv., n., & a. (అంతరాళమున) సూర్యోదయస్థానము, తూర్పుదిక్కు (90° to right of North); *to the* ~ (*of*), తూర్పు దిక్కున; ~ (*wind*), తూర్పు గాలి; ప్రాచ్య ఖండము; **the E*~, U.S. లో ఈశాన్య ప్రాంతము; *Far E*~, చైనా, జపాన్ మొ. వి; *Middle E*~, (esp.) ఈజిప్టునుండి ఇరాన్ పర్యంతము ఉన్న దేశములు; *Near E*~, టర్కీ, Balkan రాష్ట్రములు; ‖ *E*~ *End*, లండనులో తూర్పు భాగము; **E*~ *Side*, న్యూయార్కులో తూర్పు ప్రాంతము. ~WARD a. & n., ~WARD(S) adv.

Easter, n. క్రైస్తవులు చేసికొను పండుగ, (March 21) తరువాత వచ్చు పూర్ణిమ అనంతరము మొదటి ఆదివారము, (also arch. ~*tide*); ~-*week*, ఆ పండుగతో ఆరంభమగు వారము; ~ *eggs*, ఆ పండుగ నాడు మిత్రులకు బహూకరించునవి(బొమ్మలు వేసి, painted); ~ *eve*, పండుగ ముందు రోజు; ~ *offering*(*s*), చర్చి ఉద్యోగికి ~ పండుగనాడు సాంప్రదాయికముగ ఇచ్చు కానుకలు, (ఇప్పుడు సాధారణముగా ప్రోగు చేసిన మొత్తము).

easterly, a. & adv. తూర్పు దిశగా లేదా తూర్పున (ఉన్న); ~ *wind*, తూర్పునుండి వీచు గాలి.

eastern, a. & n. ప్రాచ్య జగత్సంబంధి;

E~ *church* (Greek); తూర్పుదిశలో ఉన్న; n. ప్రాగ్దేశీయుడు. ~MOST a.

easting, n. (naut.). తూర్పుదిశగా పోవలసిన దూరము, తూర్పుదిశ.

easy, a., & adv., & n. 1. బాధలులేని, సౌఖ్యప్రదము, అశాంతి ప్రదముగాని; ~ *circumstances*, సర్వసమృద్ధి (affluence); ఇబ్బందిలేని, తొట్రుపాటులేని, free from embarrasment; ~ *manners*, సులభ; ~ *of access*, సులభసాధ్యము, తేలికగ అంగీకరించెడి; (*woman of* ~ *virtue*, వ్యభిచరించు స్త్రీ); గిరాకీలేని, (of commodity) (cf. TIGHT). 2. adv. గాబరాలేకుండ; (*take it* ~, నెమ్మదిగా); *an* ~, కొద్ది విశ్రాంతి. 3. ~ *chair*, పడకకుర్చీ; ~-*going*, (of horse) having an ~ gait, ఒయ్యారముగా సాగెడి, కులాసాగా సాగెడి; indolent; ~ *mark* (colloq.), అమాయకుడు; ~ *money*, శ్రమలేకుండ లేరగావచ్చిన డబ్బు. easiLY adv., easiNESS n.

eat, v.t. & i. (past. *ate*, *eat*; p.p. *eaten*, తిను, భుజించు; (~ one's *words*, అవమానము దిగమ్రింగి అన్నమాటలు ఉపసంహరించుకొను);‖ ~ one's *terms* or *dinners*, న్యాయశాస్త్రాధ్యయనముచేయు; ~ (person) *out of house & home*, (lit. & fig.) ఉన్నదంతయు తిని సర్వనాశనముచేయు; *horse* etc. ~*s its head off*, దాని విలువకుమించిన సొమ్ము దాని తిండికి ఖర్చగుట; *well don't* ~ *me!*, ఆవేశముతో తెలిపిన అసమ్మతికి పరిహాసపూర్వకమైన జవాబు; (Intr. as pass.) *the cakes*, ~*crisp*, కరకరలాడుచు తినుటకు బాగున్న రొట్టెలు; ~ one's *heart out*, యమయాతనపడు; ~ *away*, క్రమముగ హరించివేయు, (lit. & fig.); ~ *up*, పూర్తిగ హరించు, వృథా చేయు; ~*en up with pride*, గర్వముతో మిడిసిపడెడి. eatABLE a. & n. (usu. pl.); ~ER¹ n., తిండి పుష్టిగలవాడు, తిండిపోతు, (*an opium*-~*er*), నల్లమందు తినువాడు.

eating, n. కృత్యర్థములలో; ~-*house*, పూటకూళ్ల యిల్లు, restaurant.

***eats**, n. pl. (sl.). ఆహారము, తిండి, food తినదగిన పదార్థము.

eau, n. ~-*de-Cologne*, Cologne లో తయారగు పరిమళద్రవ్యము; ~-*de-Nil*, నైలు నది నీటివంటి ఆకుపచ్చరంగు; ~-*de-vie*, బ్రాందీ; ~ *sucree*, పంచదార నీళ్లు.

eaves, n. (now pl.). ఇంటిచూరు, ముంజూరు; ~*drop*, చాటునఉండి విను, పొంచియుండి విను, listen secretly to private conversation; ~ *dropper*, పొంచియుండి ఇతరుల రహస్య సంభాషణమును వినువాడు, (usu. & fig.).

ebb, n., & v.i. 1. సముద్రపు ఆటు; ~ & *flow*, ~-*tide*, పోటు, క్షయము, as *at a low* ~. 2. v.i. వెనుకకు తగ్గు, తిరోగమించు.

E-boat, n. అతివేగముగపోవు (శత్రువుల) నౌక, enemy high speed motor torpedo-boat.

ebon, a. (poet.). నల్ల చేవమానుతో చేసిన, ఎబన్ అంత నల్లని, black as, ebony.

ebonite, n. = VULCANITE, నల్లని గట్టి రబ్బరు.

ebony, n. & a. 1. నల్లచేవమాను, కోవిదారము. 2. adj. ఆ మానుతో చేసిన, అంత నల్లని. ~IZE(3) v.t.

ebriety, n. (now rare). కైపు, మత్తు, drunkenness.

ebrious, a. (now rare). తాగిన, కైపెక్కిన.

ebullient, a. పొంగెడి (boiling); ఉరకలు వేయు. ~ENCE, ~ENCY, nn.

ebullition, n. మరగుట, boiling; కాగి బుడగలు వచ్చుట.

ecarte, n. ఇద్దరాడు ఒక విధమగు పేకాట.

Ecce Homo, n. కంటకకిరీటధారి యగు ఏసు క్రీస్తు చిత్రము.

eccentric, a. & n. 1. ఉత్కేంద్రమగు, ఏక కేంద్రీయము కాని, వృత్తాకారముగ లేని, క్రమరహిత, irregular, విచిత్ర, odd. 2. n. (Mech.) ఆవిరి యంత్రములోని ఒక భాగము; వింత ప్రకృతి గలవాడు, చలనచిత్తుడైన వ్యక్తి. eccentrICALLY adv., eccentricITY n.

ecclesia, n. (Gk Ant.). (ప్రాచీన గ్రీసులో) ఎథినియన్ పౌరుల సభ, ప్రజాసామాన్య సభ, cf. BOULE.

ecclesiast, n. Athens నగరములోని ప్రజాసభ సభ్యుడు.

Ecclesiastes, n. బైబిలు (Bible) పాత నిబంధనలో ఒక గ్రంథము.

ecclesiastic, n. క్రైస్తవ మతోద్యోగి, clergyman.

ecclesiastical, a. క్రైస్తవమతసంబంధమైన. ~alLY² adv., ~ISM n.

Ecclesiasticus, n. బైబిలు పాత నిబంధనలో పొందుపరచబడినవి.

ecclesiolog|y, n. చర్చి(church) నిర్మాణము, నిర్మాణ పద్ధతికి చెందిన నియమములను వివరించునది. ecclesiologIC(AL) aa., ~IST n.

ecdysis, n. (pl. *-ses*).(పాము మొదలగునవి) కుబుసమునువిడుచుట; కుబుసము, పైతోడుగు.

echelon, n., & v.t. వరుసలుగా (సైన్యము మొ.) నిలుపుట, వరుసలుగా ఉంచుట; *in* ~, అట్టి వ్యూహములలో అమరు; (v.t.) శ్రేణులుగా (సైన్యము మొ.) నిలుపు.

echidna, n. ఎకిడ్నా, ఆస్ట్రేలియా దేశపు జంతువిశేషము. ఇది నేలబొరియలలో నివసించును. దీనికి పండ్లుండవు.

echinite, n. ఇకైన్‌డర్మ్ మొ. పురాజీవము లేదా శిలాజము.

echinoderm, n. ఇకైన్‌డర్మ్, sea-urchin మొదలగు జంతువర్గము.

echinus, n. ముండ్లుగల గుండ్రని చిప్పలో జీవించు సముద్ర జంతువు.

echo¹, n. (pl. *~es*). ప్రతిధ్వని, *cheer,* (person etc.) *to the* ~, బిగ్గరగా అభినందించు; అనుకరణము, close imitation; అంధానుకర్త, obsequious imitator of adherent; ముక్తపదగ్రస్తము, అంతాది; bridge లేదా whist ఆటలో సమర్థించుట లేదా తన వద్దనున్న వరుసముక్కలను సూచించుట; *~gram,* ఓడ క్రింది నీటి లోతును కొలుచు యంత్రపు record. ~LESS a.

echo², v.i. & t. ప్రతిధ్వనించు, resound; Bridge ఆటలో పునరుక్తముగా పలుకు; (v.t.) పునరుచ్చరించు, అనువదించు, repeat.

echo|ism, n. =ONOMATOPOEIA, ధ్వన్యనుకరణ పదము. ~IC a.

eclair, n. ఒకరకమైన కజ్జము, వేళి ఆకారములో ఉండు చిన్న రొట్టె (మీగడతో నిండియుండును).

eclaircissement, n. ప్రవర్తన మొ. వాని పరిశీలన. [F]

eclampsia, n. గర్భిణీ స్త్రీలకు వచ్చు మూర్ఛవంటి వ్యాధి.

eclat, n. జయము, శోభ, దేదీప్యమానత, as *with great* ~; ప్రఖ్యాతి, social distinction. [F]

eclect|ic, a. & n. వివిధ దర్శనములలోని మంచిని గ్రహించెడి (ప్రాచీన (దార్శనికుడు)); పరులనుంచి (వారి) అభిప్రాయములతో అభిరుచులతో నిమిత్తము లేకుండ యథేచ్ఛగ భావములను గ్రహించెడి వ్యక్తి. ~ICALLY adv., ~icISM(3) n.

eclipse¹, n. (సూర్యాది గ్రహణము) ANNULAR, PARTIAL, TOTAL ~; light house మొ.నిలో కాంతి నిరోధము, periodical obscuration of lighthouse light; వెలుగు నిరోధితమగు; (in ~, పక్షులు శృంగార ఋతువులో మొలచిన ఈకలను కోల్పోవుట).

eclipse², v.t. గ్రహణము కలిగించు; మరుగుపరచు, (light house మొ.) కాంతిని అడ్డగించు; వైభవమును తగ్గించు.

ecliptic, a. & n. గ్రహణ సంబంధమైన. (n.) సూర్యుని మార్గము, క్రాంతివృత్తము, sun's apparent orbit.

eclogue, n. చిన్న జానపద ఖండకావ్యము, (ముఖ్యముగా సంభాషణ-శృంగారాత్మకము) such as Virgil's Bucolics.

ecology, oec-, n. ఆవరణ శాస్త్రము, ప్రాణి అలవాట్లు పరిసరములతో ప్రాణులకు గల సంబంధము మొ.ని గూర్చి చర్చించు జీవశాస్త్ర శాఖ, పరిసరములయొక్క పరిశీలన శాస్త్రము.

economic, a. & n. 1. ఆర్థిక; అర్థశాస్త్ర సంబంధమైన, లాభదాయకము, maintained for profit, పారిశ్రామిక కళలకు సంబంధించిన; ~ *botany, geography,* etc., ఆర్థిక ప్రయోజన దృష్టితో ఆయా శాస్త్రముల అధ్యయనము. 2. n. pl. ఐశ్వర్యపు ఉత్పత్తి పంపకములకు సంబంధించిన శాస్త్రము, అర్థశాస్త్రము, ఆర్థికాభ్యున్నతి విషయమునందొక దేశముయొక్క స్థితిగతులు.

economical, a. పొదుపుతోకూడిన, అర్థశాస్త్ర లేదా రాజకీయార్థిక శాస్త్ర సంబంధమైన.

economically, adv. పొదుపుగా, ఆర్థికదృష్ట్యా, from an economic point of view.

economist, n. ఆర్థిక వ్యవహార నిర్వాహకుడు; పొదుపరి; ఆర్థిక శాస్త్రవేత్త, writer on economics or political economy.

economiz|e, -is|e, v.t. & i. పొదుపుచేయు; మంచి ప్రయోజనమును సాధించు; (v.i) ఖర్చు తగ్గించుకొను, మితవ్యయముచేయు. ~ATION n.

economy, n. 1. సంఘముయొక్క ఆదాయవ్యయముల పరిశీలించు అధికారి; *Political E~*, ఆర్థిక ఉత్పత్తి పంపిణి సిద్ధాంతము. 2. పొదుపరితనము (frugality). 3. సిద్ధాంతములఉచితప్రతిపాదన.4.సంవిధానము,వ్యవస్థ, సువ్యవస్థిత సంస్థ, organised body etc.

ecru, n. (తెలుపుచేయని) తెల్లగుడ్డ రంగు, కోరారంగు.

ecstasize, -ise, v.t. & i. పారవశ్యము పొందు, పారవశ్యము కలిగించు.

ecstasy, n. పారవశ్యము, తత్పరత, rapture; (Med.) ఒకే ఆలోచనతో మనస్సు సదా నిండియుండు మానసిక వ్యాధి; (కవితలో) సమాధ్యవస్థ, poetic frenzy.

ecstat|ic, a. పారవశ్య సంబంధమైన, పారవశ్యము కలిగించెడి. ~ICALLY adv.

ecto- in comb., బాహ్య(ము), outside; ~*blast,* (Biol.) జీవకణములలోని పైపొర.

ectoderm, n. (biol.). బహిస్త్వచము, పలు కణములు గలిగిన జీవిలో కణాత్మకమగు పొర.

-ectomy, suf. శరీరావయవమును ఛేదించు (cut), శస్త్రచికిత్సలలో చేరు పదాంతము; *colectomy,* పెద్ద ప్రేగులలో ఒక భాగమును కత్తిరించెడి శస్త్రచికిత్స.

ecumenical. See OECUMENICAL.

eczema, n. తామర, పిసుగు గజ్జి మొదలగు చర్మవ్యాధి.

-ed¹, suf. దీనిని చేర్చి క్రియలనుండి భూతకాలిక క్రియాజన్య విశేషములను రూపింతురు.

-ed², suf. విశేష్యమునకు చేర్చగా నది విశేషణముగ రూపొందును, as *stressed* from *stress.*

edacious, a. (pedant.). తిండిపోతు అయిన, greedy. edACITY n.

Edam, n. డచ్ జున్ను ముద్ద, spherical Dutch cheese.

Edda, n. (*Older, Poetic,* ~) Iceland లోని పద్య సంకలనము; (*Younger, Prose,* ~) నానా విషయములుండు handbook.

edd|y, n., & v.t. & i. 1. చిన్న సుడిగుండము, స్వల్పావర్తము, సుడులు తిరుగు గాలి, పొగ, పొగమంచు మొదలగునవి. 2. v.t. & i. సుడితిరుగు; సుడితిరుగచేయు.

edelweiss, n. (పర్వతములలోని రాతివేల మీద పెరిగెడి) తెల్లని పూలుపూయు ఒక జాతి మొక్క.

Eden, n. క్రైస్తవమత సంప్రదాయానుసారముగా భగవంతుని సృష్టిలో మొదట సృష్టి

అయిన Adam, Eve అనువారల నివాసము; మనోరంజక ప్రదేశము; మహానందస్థితి, state of supreme happiness.

edentate, a. & n. దంతములు లేని, పండ్లు లేని (ప్రాణి); toothless (animal).

edge^{1}, n. (కత్తి మొదలగువాని) పదునుగల అంచు, పదును, (sharpness), *knife has no* ~; *take the* ~ *off*, మొండి యగునట్లు చేయు, ఆకలి, వాదము మొ.ని తీవ్రతను తగ్గించు; *be on* ~, ఉద్రిక్తుడై ఉండు, చికాకుగ ఉండు; *set* (person's) *teeth on* ~, విసిగించు, చికాకు గలిగించు, jar his nerves; (fig.) క్లిష్టస్థితి, గడ్డు దశ; రెండు తలములు కలియు చోటు, అంచు; *have the* ~ *on* (sl.), అనుకూల్యము గలిగియుండు, have the advantage *of*; ~ *-bone*, see AITCH-BONE; ~*-tool*, కోతకోయు పరికరము. ~LESS a.

edge^{2}, v.t. & i. పదను పెట్టు, వాడి కలుగ జేయు; (v.i.) పటువాలుగ కదలు.

edgeways, -wise, adv. అంచు పటువాలుగ ఉండునట్లు; (fig.) *get a word in* ~, కబుర్లు రాయడు మాట ఆపిన సందుచూచి మాట లాడు; రెండు వస్తువుల అంచులు కలియునట్లు, edge to edge.

edging, n. అంచుకమ్మి, border fringe.

edgy, a. పదునైన అంచుగల, sharp-edged, (చిత్రకళ) స్ఫుటమైన రేఖలుగల, చిరచిర లాడెడి.

edible, a. & n. భక్ష్య, తినదగిన, (వస్తువు). ediBILITY n.

edict, n. ప్రభుత్వ ప్రకటనము, రాజశాసనము; *E~ of Nantes*, ఫ్రెంచిరాజు Henry IV, protestants పట్ల సహనమును కనబరచుచు జారీచేసినది, తరువాత Luis XIV రద్దుచేసినది.

edifice, n. పెద్ద భవనము, building.

edify, v.t. ఆధ్యాత్మిక (spiritually) వికాసముపొందు, నైతికముగా (morally) ఉన్నతి పొందు. edIFICATION n.

edit, v.t. (పరుల రచనలకు) ముద్రణయోగ్యములుగ చేయు, ప్రచురణకు తగిన క్రమములోనుంచు, set in order of publication; (పత్రిక మొ. నికి) సంపాదకత్వము వహించు, act as editor of (paper etc.).

edition, n. ప్రతి; (*library, cabinet, popular*, ~), ఒక కాలమున ప్రకటితమైన ప్రతుల మొత్తము, కూర్పు, ముద్రణము, ప్రచురణము; (fig.) సదృశవ్యక్తి లేదా వస్తువు (*a more charming* ~ *of her sister*).

edition de luxe, n. మేలిప్రతి, చక్కని లేదా సొగసైన ప్రతి; handsome edition. [F]

editio princeps, n. తొలిముద్రిత ప్రతి, పుస్తకముయొక్క తొలిముద్రణము. [L]

editor, n. సంపాదకుడు (పరుల రచనలకు), ప్రచురణయోగ్యమైన ప్రతిని తయారుచేయు వ్యక్తి, వార్తాపత్రికను లేదా పత్రికను నడుపు వాడు. ~SHIP, editrESS^{1}, nn.

editorial, a. & n. 1. సంపాదకునికి సంబంధించిన, of an editor. 2. n. సంపాదకీయము. ~LY^{2} adv.

educ|ate, v.t. బిడ్డలనుపెంచు; మనోవికాసము, నైతిక ప్రవర్తనము కలుగునట్లు (బిడ్డలను) శిక్షించు, విద్యాభ్యాసము గావించు, వ్యక్తి స్వప్రయత్నముతో విద్యను నేర్చుకొను, పశువులకు పనినేర్పు. ~aBILITY, ~atOR, nn., ~ABLE, ~atIVE, aa.

education, n. చదువు, విద్య, క్రమబద్ధమగు శిక్షణ, as *classical, commercial, art*, ~; నడవడిని లేదా మనోబలమును పెంపొందించుట; పశుశిక్షణ. ~AL a., ~(al)IST (3), nn., ~alLY^{2} adv.

educe, v.t. వెలికితీయు, ఉద్ధరించు; (Chem.) సంయోగపదార్థము (compound) నుండి ఒక (పదార్థమును) దానిని వేరుచేయు; ఊహించు, అనుమితిచేయు, దత్తాంశమునుండి సంఖ్యను సూత్రమును ఊహించు. educIBLE a.

educt, n. (chem.). వేరుచేసి వెలికితీసిన పదార్థము, ఉన్నతము, అనుమితి, inference.

eduction, n. పదార్థము వెలికితీయుట; ఆవిరి యంత్రములో ~*-pipe, -valve*, etc. EXHAUST^{1}-pipe etc.

edulcor|ate, v.t. ఆమ్లము ద్రావణములు లేని (పదార్థము), శుద్ధముగావించు. ~ATION n.

Edwardian, a. & n. 1. ఆంగ్లదేశమును పాలించిన Edward రాజుల కాలమునకు చెందిన (ముఖ్యముగ Edward VII రాజ్యమునకు 1901-1910) చెందిన. 2. n. ఆ రాజుల కాలమునకు చెందిన వ్యక్తి.

-ee, suf. forming nn. ధాతువ్యాపారమును పొందిన అర్థమునిచ్చు ప్రత్యయము, ఉదా. appellor నుండి appellee వలె.

eel, n. పాము ఆకారముగల చేప; (fig.) జారిపోవు ప్రాణి; (pop.) సిరికా మొ.నిలో ఉండు చిన్న ప్రాణి. ‖ ~-BUCK^{4}; ~*-spear* (for transfixing ~s), చేపలను గ్రుచ్చుటకు ఉపయోగించునట్టిది. ~Y^{2} a.

e'en. See EVEN^{1,3}.

-eer, సంబంధించిన వ్యక్తి (as *auctioneer*, from auction).

e'er. See EVER.

eer|ie, -r|y, a. మూఢనమ్మకములవలన పిరికియైన, వింత, వికృత, strange, weird. ~ILY^{2} adv.; ~INESS n.

ef-, pref. = EX-(1) before *f*.

efface, v.t. తుడిచివేయు; (fig.) నామరూపములు లేకుండచేయు; అతిశయించు, మించు, eclipse; (తన్నుతాను) ప్రాధాన్యము లేనివానిగా భావించు. ~ABLE a., ~MENT n.

effect^{1}, n. ఫలితము, కార్యము, పరిణామము, *cause and* ~, కార్యకారణ భావము; ప్రయోజనము; (చిత్రరువు మొ.వానియందు) వర్ణము లేక రూపముయొక్క పొందిక; (pl.) చరాస్తి; *no* ~*s*, అంగీకరింపని చెక్కుపై (cheque) బ్యాంకు ఉద్యోగి వ్రాయు మాట; *give* ~ *to, take* ~, చెల్లునట్లు చేయు, క్రియాశీలము వహించు; ప్రేక్షకులకు గలుగు అభిప్రాయము; *carry into*, ~, అమలుజరుపు, నిర్వహించు; *in* ~, నిజమునకు, వాస్తవముగా. ~LESS a.

effect^{2}, v.t. చేయు, సాధించు, నిర్వహించు; ~ (take out) *a policy* (of insurance), భీమాచేయు.

effective, a. & n. 1. సార్థక, కార్యసాధక; ~ *range*, ఆయుధపు వేటు దూరము; అమోఘమైన, సమర్థమైన, fit for service; వాస్తవమైన, actual. 2. n. యుద్ధమునకు పనికివచ్చు సిపాయి, యుద్ధములో పాల్గొను సైన్యభాగము. ~LY^{2} adv., ~NESS n.

effectual, a. ఉపయోగపడెడి, పనికివచ్చెడి, సార్థక, valid. ~LY^{2} adv., ~NESS n.

effectu|ate, v.t. సాధించు, నెరవేర్చు. ~ATION n.

effemin|ate, a. ఆడంగియైన, పౌరుషహీనుడైన, పిరికి. ~ACY n., ~ateLY^{2} adv.

effendi, n. టర్కీ ప్రభుత్వోద్యోగుల మరియు పండితుల, విద్యాధికుల గౌరవ బిరుదము, title of respect.

efferent, a. (physiol.). బహిర్వాహి, అప

వాహి, బయటికి కొనిపోయెడి, conveying outwards, discharging.

efferves|ce, v.i మరుగు, పొంగు, సలసలమని కాగు, (often fig. of persons) ఉద్రేకమును వెలిబుచ్చు; (ద్రవమునుండి గాలి) బుడగలుగా పైకిలేచు. ~cENCE, ~cENCY, nn., ~cENT a.

effete, a. అలసిన, డస్సిన, నీరసమైన; శక్తి లేని, దుర్బల. ~NESS n.

efficacious, a. ఫలసాధక, సార్థక. ~LY^2 adv., ~NESS, effiᴄACY, nn.

efficient, a ఫలసాధక; సమర్థ, దక్షతగల; ~CAUSE^1, నిమిత్త కారణము, కార్య సాధక కారణము. **efficiENCY** n. (also, Mech.) ఖర్చయిన శక్తికిని సాధించిన ఫలితమునకును మధ్యగల నిష్పత్తి. ~LY^2 adv.

effigy, n. పటము, బొమ్మ, విగ్రహము; *hang, burn* (person) *in* ~, ఒక విగ్రహమును లేదా బొమ్మను ఉరితీయు లేదా తగులబెట్టు.

efflores|ce, v.t. (మొగ్గ పూవుగా) విచ్చు, పుష్పించు (lit. & fig.); (Chem.) స్ఫటిక రూపములో నున్న వస్తువు గాలి పారినపుడు పొడి యగు, (లవణ పదార్థములు మొ.వి) ఉపరితలమునకు వచ్చి స్ఫటికాకృతి పొందు, ఉప్పు తేరు, (నేల లేదా గోడ) సవుడుబట్టు. ~CENCE n., ~CENT a.

effluence, n. (కాంతి, విద్యుచ్ఛక్తి మొ.వి.) బహిః ప్రసరణము, flowing out, (of light, electricity, etc., or fig.); బయటికి ప్రసరించినది, నిస్స్రావము.

effluent, a. & n. **1.** ప్రసరించెడి, పొంగిపొరలి వచ్చిన. **2.** n. నది, చెరువు మొదలగువాని నుండి ప్రవహించు కాలువ.

effluvium, n. (pl. *-ia*). (శ్వాసకోశములకు, ఘ్రాణేంద్రియమునకు కీడు చేయు) దుర్గంధము; (అయస్కాంతము మొదలగువాని నుండి వెడలు) సూక్ష్మ కణప్రవాహము.

efflux, n. బహిఃప్రసరణము, నిస్స్రావము (also fig.); (స్రవించినది). **effluxION** n.

effort, n. శ్రమతో కూడిన యత్నము; కృషి, (వక్తృత్వము మొ.ని లో) సామర్థ్యప్రదర్శనము; (colloq.) విశేష శ్రద్ధతో సాధించినది.

effortless, a. ప్రయత్నరహిత, ఉదాసీన; (కౌశలము మొ.ని లో) అప్రయత్నసిద్ధ, సునాయాసలబ్ధ, without effort, easy.

effrontery, n. సిగ్గుమాలిన ఔద్ధత్యము, బండతనము.

effulg|ent, a. దేదీప్యమానమైన, మిక్కిలి ప్రకాశించెడి. ~ENCE n., ~entLY^2 adv.

effuse^1, a. (Bot.), ఎడమెడముగా నున్న, ప్రసరించి ఉన్న, మధ్యలో ఒక గాడి వేరుచేయు (అంచులుగల).

effuse^2. v.t. (ద్రవము, కాంతి, గాలి మొదలగునవి) కుమ్మరించు, పోయు, ప్రసరింపజేయు (also fig.).

effusion, n. కుమ్మరించుట, అమితధార (lit. & fig.); అసంబద్ధమైన వాక్యము.

effusive, a. (మాటలు, ఉద్వేగము మొ.వి) అతిగా బయల్వెడలు; (Geol.) కరిగుట, గడ్డగట్టుట గల రాయి (చంద్రకాంత, సూర్యకాంత శిలల వంటివి). ~LY^2 adv., ~-NESS n.

eft, n. నీరుడుము, సీమబల్లి, newt.

|| **eftsoon(s),** adv. (arch.). వెంటనే,తక్షణమే, soon afterwards.

egad, int. దైవసాక్షిగా, by God.

egalitarian, a. & n. **1.** సర్వమానవ సమత్వమును కోరు, సర్వమానవ సమతావాది. **2.** n. ~ person. ~ISM n.

Egeria, n. కులదైవము, ఇలవేలుపు, a person's tutelary divinity. (రోమన్ ఇతిహాసములో, భవిష్యత్తును చెప్పగల దివ్యవ్యక్తి).

egg^1, n. గ్రుడ్డు, ADDLE, WIND^1, ~; *bad* ~, పనికిమాలిన వ్యక్తి లేదా ప్రణాళిక; *good* ~, (sl.), అత్యుత్తమ వ్యక్తి లేదా వస్తువు; *as sure as ~s is ~s,* నిస్సంశయముగా; *teach your grandmother to suck ~s,* పెద్దలకు సలహా చెప్పు, తాతకు దగ్గులు నేర్పు; *have all your ~s in one basket,* ఒకే వ్యాపారమునందు సర్వస్వమును ఒడ్డు; ~ *& anchor, dart, tongue,* (Archit.) (లోహము మొదలగువాని) పోతలో చెక్కములు; *~-&-spoon race,* పోటీలో spoon లో గ్రుడ్డును పెట్టుకొని పరుగిడుపందెము; *~cleavage,* (Biol.), ఫలదీకరణము చెందిన గ్రుడ్డులో జరుగు విదళనము; *~-cup,* ఉడకబెట్టిన గ్రుడ్డును ఉంచునట్టిది; *~-dance,* కన్నులు మూసికొని గ్రుడ్ల నడుమ చేయు నృత్యము, (fig.) కష్టసాధ్యము, అసిధారావతేహనము; *~-flip, ~-nog,* గ్రుడ్లను కలిపి తయారుచేసిన ఘాటైన beer, wine మొదలగునవి; **~--head* (*sl*),విద్వాంసుడు, బుద్ధిజీవి; *~-plant,* వంగ మొక్క; *~-shell,* గ్రుడ్డుమీది పెంకు, పెళుసుగనుండు వస్తువు, (*~-shell china,* మిక్కిలి పలుచని రకము); *~-slice,* పెనమునుండి omelette ను పైకి తీయు పరికరము; *~-spoon,* ఉడికిన గ్రుడ్లను తినుటకుపయోగించు చెంచా; *~-tooth,* గ్రుడ్డు వెలికి వచ్చిన లోపలి పిల్ల తాలూకు ముక్కుకొన; *~-whisk,* గ్రుడ్లను కొట్టి రసమును పోయు పాత్ర.

egg^2, v.t. పురికొల్పు, ప్రేరేపించు.

egger, n. (Great Britain లోని) ఒకరకపు పెద్ద చిమటపురుగు (also *~-moth, oak ~-moth*).

eglantine, n. అడవిగులాబి, sweetbriar.

ego, n. (metaphys.). అహము, తాను, నేను, the conscious thinking subject, (opp. to the non-ego or object).

egocentric, a. అహంకేంద్ర, centred in the ego; (loosely) స్వార్థపర, self-centerd, egoistic.

ego|ism, n. (Ethics) స్వార్థమే నీతికి పునాది యను సిద్ధాంతము, స్వార్థబుద్ధి. ~IST n., ~istIC(AL) aa., ~isticalLY^2 adv.

egot|ism, n. అహంకారము, తననుగూర్చి మాట్లాడు తత్త్వము, ఆత్మస్తుతిపరత, self-conceit; స్వార్థపరత. ~IST n., ~isti-C(AL) aa., ~isticalLY^2 adv., ~IZE v.i.

egregious, a. (Arch.). అతిశయించిన, మితిమీరిన, surpassing, (mod.) సంచలనము గలిగించు, భయజనకము; (~ *folly, blunder, ass*). ~LY^2 adv., ~NESS n.

egress, n. వెలుపలికిపోవు హక్కు, నిర్గమన స్వాతంత్ర్యము; (Astron.) గ్రహణము విడచుట, end of eclipse, or transit; విమోచనమార్గము, తప్పించుకొను ఉపాయము, way out (lit. & fig.).

egression, n. వెలుపలికి లేదా ముందుకు పోవుట, going out or forth.

egret, n. తెల్లని కొంగ, బెగ్గురుపక్షి; అడవి మొక్కల గింజలపై అంటిఉండు దూదివంటి నూగు.

Egyptian, a. & n. ఈజిప్టు దేశస్థుడు; || ~ *printing-type*,ఒకరకపు దళసరి అచ్చుదిమ్మె.

Egypto|logy, n. ఈజిప్టు పురాతత్త్వశాస్త్రము. ~LOGIST n.

eh, int. exps. ప్రశ్న, ఆశ్చర్యము మొదలగు వానిని తెలుపు పదము.

eider, n. ఉత్తర మండలపు బాతు, ~ (*-down*), దాని రొమ్మునైనుండు మెత్తని చిన్న ఈకలు; (~*-down*, ఆ ఈకలతోచేసిన పరుపు).

eidograph, n. చిత్రమును పెద్దదిగా లేదా చిన్నదిగా చేయుట కుపయోగపడు పరికరము.

eidolon, n. (pl. *-ons*, *-a*). భూతము, ప్రేతము, spectre, cf. IDOL.

eight, a. & n. ఎనిమిది (8, viii); (Skat.) అంటియున్న రెండు వృత్తముల చిత్రము, తెడ్లువేయు 8 మంది నావికుల బృందము, || the *E~s*, Oxford మరియు Cambridge లోను అట్టి నావికులకు జరుపు పోటీ; || *have one over the* ~ (sl.), అమితముగ త్రాగు (wine మొ.). eighTH[2] a. & n., ~hLY[2] adv.

eighteen, a. & n. పదునెనిమిది (పద్దెనిమిది, 18, xviii). ~TH[2] a. & n.

eightsome, n. & a. ~ (*reel*), 8 మంది నర్తకులుచేయు ఒకరకపు నృత్యము.

eighty, a. & n. ఎనుబది (80, lxxx).

eirenicon, n. సంధిరాయబారము, proposal tending to make peace.

eisteddfod, n. (pl. ~*au*). జానపద గాయకుల సభ, సంగీతపు పోటీలు మొ. నిర్జె జరుగు సమావేశము.

eis wool, n. (Also *ice wool*) నిగనిగలాడు ఒకరకపు నాజూకు ఉమిలిపూలు దారము.

either, adv., pron., & adj. (conj.). **1.** (రెంటిలో) అదిగాని ఇదిగాని as *at ~ end was a lamp*, రెండు కొనలయందును దీప మున్నది; ~ *view is tenable*, రెండభిప్రాయములును సరియైనవే; రెంటిలో ఒక; ఇరువురిలో ఒకరు, అన్యతర as *put, the lamp at ~end*, దీపము ఏదో ఒక కొనలో ఉంచుము; ~ *of you can go*, మీలో ఒకరు వెళ్లవచ్చును. **2.** adv. or conj. ఇట్లుగాని, *he is ~ drunk or mad*, అతడు త్రాగియైన ఉండును లేదా పిచ్చివాడై ఉండును; ~ *come in or go out*, లోపలకు రమ్ము లేదా బయటకుపొమ్ము; as *if you do not go, I shall not* ~, నీవు వెళ్లనిచో నేనును వెళ్లను.

ejacul|ate, v.t. (ఆశ్చర్యాదులను తెలుపుచు) అతర్కితముగా పలుకు; దేహమునుండి ద్రవాదులను విసర్జించు. ~ATION n., ~at. ORY a.

eject[1], v.t. (స్థలము, అధికారము, ఆస్తి మొ. ని నుండి) వ్యక్తిని తొలగించు, బహిష్కరించు, expel (కౌలుదారును) చట్టరీత్యా తొలగించు, వెలువరించు, బహిష్కరించు, dart forth. ejectION, ~MENT, ~ejectOR, nn.

eject[2], n. అనుమితము, కల్పన, ఊహ, అంతరాత్మ అనుమతింపనిది, not an actual nor a conceivable object of our own consciousness.

ejective, a. వెలికిపంపెడి, బహిష్కరించెడి, tending to eject, ఊహా సంబంధమైన, కల్పిత. ~LY[2] adv.

eke[1], v.t. ~ *out*, (చాలని ఆదాయము మొ.ని) భర్తీచేయు, supplement (defective means etc. *with*); (improp.) (జీవిక మొ.ని) సంపాదించు.

eke[2], adv. (arch.). కూడ, సహా, also.

ekka, n. (Anglo-Ind.). చిన్న గుర్రపు లేదా ఎద్దుల బండి.

-el. See -LE(1) & (2).

elaborate[1], a. జాగ్రత్తగా, సూక్ష్మాంశము లనుగూడ పరిశీలించి నిర్వహింపబడిన; సర్వాంగ సుందరము, సుపరిష్కృత. ~LY[2] adv., ~NESS n.

elabor|ate[2], v.t. కృషివలన నిర్మితమగు, అన్ని యంశములను పరిశీలించి నిర్వహించు, మూల లేదా ప్రాథమికాంశములనుండి సృష్టించు; produce from its elements or sources. ~ATION n., atIVE a.

elaeo-, comb. form of Gk *elaion* oil, as ~*meter*, తైలము లేదా నూనెయొక్క స్వచ్ఛతను తెలియుటకై వాడు సాధనము.

elan, n. అమితోత్సాహము, చురుకుదనము, vivacity; వేగిరపాటు, తొందరపాటు, impetuous rush. [F]

eland, n. దక్షిణాఫ్రికాలోని దుప్పి, S.-African antelope of heavy build, దక్షిణాఫ్రికాలోని ఆంటెలోప్.

elapse, v.i. (కాలము) గడచు, గడచిపోవు, గతించు, pass away.

elastic, a. & n. **1.** స్థితిస్థాపకము (ఘన, ద్రవ, వాయు) పదార్థములు వ్యాపించి మరల సంకోచమును పొందుట, resuming its normal bulk or shape after contraction; ఎగిరెడి గుణముగల, springy; ఉల్లాసముతో కూడిన, buoyant; మెత్తని, వంగెడి, as ~ *conscience*: సందర్భమునకు తగినట్లు మారునది; ~*-side boots* or ~*-sides*, ప్రక్కలు సంకోచ వ్యాకోచము పొందు 19 వ శతాబ్దపు కాలిజోడు. **2.** n. ఇండియా రబ్బరు త్రాడు. elastICALLY adv., elasticITY n.

elate, v.t., & a. **1.** ఉత్తేజపరచు, ఉల్లాసపరచు, stimulate, (esp. in p.p.); గర్వపడ జేయు. **2.** adj. (arch.). ఉల్లాసముతో నిండిన, ఉప్పొంగిన, గర్వించిన.

elbow[1], n. మోచేయి, మోచేయి ఆకారపు వంపు; *at* one's ~, ప్రక్కన, దగ్గరగా; *lift* one's ~, అమితముగా త్రాగు; *up to the ~s*, కార్యవ్యగ్రుడై, busily engaged *in*; *out at ~s*, (of coat), చినిగిన, జీర్ణమైన; (of person), బీద; ~*-grease*, కష్టమైన పని; ~*-room*, స్థల సమృద్ధి, plenty of room.

elbow[2], v.t. & i. మోచేతితో పొడుచు, మోచేతితో తోసుకొనుచు ముందుకుపోవు.

elchee, n. రాయబారి.

|| **eld**, n. (arch., poet., dial.). వయస్సు, వృద్ధాప్యము, ప్రాచీనత.

elder[1], a. & n. **1.** జ్యాయసుడు (జ్యాయాన్), (ఇద్దరిలో) పెద్ద, ముందుపుట్టిన (అగ్రజ), as *his ~ brother*; (Cards) ~ *hand*, మొదటి ఆటగాడు. **2.** n. (Pl.) పెద్ద వయస్సు గల వ్యక్తి, వయోవృద్ధు; as *respect your ~s*; పెద్దలను గౌరవింపుము; senate సభ్యుడు. ~SHIP n.

elder[2], n. తెల్లపూవులు పూయు చిన్న (ఎత్తు తక్కువ) చెట్టు; ~*(-berry) wine*, (ఈ చెట్టు పండ్లనుంచి తయారైన) మద్యము.

elderly, a. వయస్సు మళ్లిన, వయోధిక, getting old.

eldest, a. జ్యేష్ఠ, అగ్ర, ఒక తల్లి సంతానములో ముందుగ పుట్టిన (కొడుకు లేదా కూతురు).

El Dorado, n. (pl. ~*s*). బంగారము సమృద్ధిగ దొరుకునని చెప్పునట్టి కల్పితపట్టణము లేదా ప్రదేశము.

eldritch, a. (Sc.). పైశాచిక, భయంకర, weird, hideous.

Eleatic, a. & n. **1.** Elea అను ప్రాచీన గ్రీకు నగరమునకు సంబంధించిన (దార్శనికుడు), 6th century B.C. **2.** n. An ~ philosopher.

elecampane, n. ఒక విధమైన చెట్టు, plant with bitter aromatic leaves & root.

elect¹, a. ఎన్నుకోబడిన, ఎన్నికైన, మేలైన; (Theol.) భగవదనుగ్రహము పొందిన, as *the* ~; పదవికి నిర్ణీతమైన, chosen to office etc., as *bride* ~.

elect², v.t. ఎన్నుకొను, కోరుకొను, వరించు, choose.

election, n. (ఓటు వేసి) ఎన్నుకొనుట, *general* ~, సాధారణ ఎన్నిక, ||*by-*~, ఉప ఎన్నిక.

electioneer, v.i., & n. శాసనసభ మొదలగు వాని ఎన్నికలలో ప్రచారము చేయు, busy oneself in political elections; (n.) అట్లు ప్రచారము చేయు వ్యక్తి.

elective, a. ఎన్నికచే నింపబడెడి (పదవి మొ.వి) ఎన్నుకొనెడి, having power to elect; (Chem.) as ~ *affinity*, కొన్ని పదార్థముల తోనే కలిసెడి ధర్మము, బంధకబలము, ప్రీతి, క్రియాశీలత (affinity). ~LY² adv.

elector, n. ఎన్నుకొను (vote చేయు) హక్కుగల వ్యక్తి; (hist.) జర్మన్ సార్వభౌముని ఎన్నుకొనుటలో పాల్గొనుటకై ఎన్నికైన యువరాజు. ~AL a., ~SHIP n.

electorate, n. నియోజకవర్గము, ఓటర్ల సముదాయము.

electress, n. ఎన్నిక హక్కుగల స్త్రీ; ఎన్నిక హక్కుగల జర్మనీదేశీయుని భార్య, wife of German Elector.

electric, a. & n. 1. విద్యుదావేశమంతము, విద్యుచ్ఛక్తి సంబంధమైన: ~ *blanket*, విద్యుత్ప్రసారముచే వేడెక్కినట్టిది; ~ *blue*, నీలిరంగు; ~ *chair*, విద్యుత్ప్రసారముగల కుర్చీ (మరణదండనము విధించుటలో నుపయోగింతురు); ~ *light*, విద్యుద్దీపము; ~ *shock*, విద్యుదాఘాతము; ~ *storm*, విద్యుత్తువలన గలుగు ఘనసంచలనము; ~ *torch*, వెంట తీసికొనిపోలిగు విద్యుద్దీపము. 2. n. ఒరపిడిచే విద్యుచ్ఛక్తి నుత్పాదింపలిగు పదార్థము. ~electrICALLY adv., electriCIAN n.

electrical, a. విద్యుత్తు సంబంధించిన.

electricity, n. 1. (Prop. *static*~) విద్యుత్తు, పదార్థములో electrons ఎక్కువగుటవలన గాని తక్కువగుటవలనగాని ఏర్పడు స్థితి; *frictional* ~, ఘర్షణ విద్యుచ్ఛక్తి; *galvanic* ~, రసాయనిక విద్యుత్తు; *thermal* ~, ఉష్ణతవలన నేర్పడు విద్యుత్తు; *magnatic* ~, అయస్కాంతము వలన తయారగు విద్యుత్తు; *vitreous* ~, కాచవిద్యుత్తు; *resinous* ~, ముఖ్యమైన రకములు; *positive* ~, ధనవిద్యుత్తు; *negative* ~, ఋణ విద్యుత్తు. 2. విద్యుత్ప్రసారము. 3. స్థిర చల విద్యుత్తులకు సంబంధించిన భౌతిక విభాగము.

electrification, n. విద్యుచ్ఛక్తి వసతిని గలిగించుట, ఆవిరికి బదులు విద్యుత్ యంత్రములను (రైళ్లకు) సమకూర్చుట, conversion of steam railway into electric.

electrify, v.t. విద్యుత్ప్రసారమును గలిగించు, charge with electricity; (వ్యక్తికి) విద్యుదాఘాతమును గలిగించు; (రైళ్ళు మొ. వి) విద్యుత్తుతో నడచునట్లుచేయు; (fig.) ఆశ్చర్య చకితుని జేయు, ఆవేశపరచు.

electriz|e, -is|e, v.t. = prec. ~ATION n.

electro, n. & v.t. (colloq.). = ELECTRO-*plate, type*. [abbr.]

electro-, comb. form. విద్యుచ్ఛక్తి సంబంధమైన; ~*biology*, జీవవిద్యుత్ శాస్త్రము; ~*cardiogram*, గుండె ఒకమారు కొట్టుకొనగా పుట్టు విద్యుత్ప్రసారముల వరుసను తెలుపు యంత్రము, recorded by an~-*cardiograph*; ~*chemistry*, విద్యుద్రసాయన శాస్త్రము; ~*dynamics*, విద్యుద్గతి శాస్త్రము; ~*kinetics*, చలవిద్యుత్ శాస్త్రము, (science of electricity in motion); ~*logy*, విద్యుత్ శాస్త్రము; ~-*lysis*, విద్యుద్విశ్లేషణ శాస్త్రము; ~*lyse*, విద్యుత్ సాయముతో విశ్లేషించు; ~*lyte*, విద్యుద్విపరిణత ద్రవము; ~*magnetic*, విద్యుత్తు-అయస్కాంతము - ఈ రెంటి లక్షణములు కలిగినది; (chem.) ~magnetic theory, విద్యుదయస్కాంత సిద్ధాంతము (applied especially to waves or radiations which travel with the same velocity as light); ~*magnetism*, radiation (phy.), విద్యుదయస్కాంత కిరణప్రసారము, ~*magnetism*, విద్యుత్ప్రవాహముచే అయస్కాంత శక్తి జనించుట; ~*meter*, విద్యున్మాపకము; ~*motion*, విద్యుత్ప్రవాహ చలనము, విద్యుత్తువలన కలుగు చలనము; ~*motive*, విద్యుత్ప్రవాహమును ఉత్పత్తిచేసెడి; ~*motor*, విద్యుత్తును చలన శక్తిగా మార్చెడి యంత్రము; ~*negative*, ~*positive*; ~*pathy*, విద్యుత్తుతోచేయు వైద్యము; ~*phore*, ~*phorus*, స్థిర విద్యుత్తు నుత్పాదించు యంత్రము; ~*plate*, (v.t.) electrolysis, ప్రక్రియతో (వెండి) పూతపూయు, ~ *scope*, విద్యుత్తు ఉనికిని పరిమాణమును తెలిసికొను యంత్రము; ~ *statics*, స్థిర విద్యుచ్ఛాస్త్రము; ~ *therapy*, విద్యుచ్చికిత్స; ~*therapist*; ~*thermal*, ఉష్ణతా సంబంధమైన విద్యుచ్ఛక్తి; ~*tonus*, విద్యుత్తుచే ప్రభావితమైన క్రియాత్మక (motor nerve) స్థితి; ~*type*, (n.) విద్యుత్తు సాయమున రాగి ఫలకములనుచేసి అచ్చువేయు విధానము (v.t.).

electrocution, n. విద్యుత్తుచే మరణశిక్షను అమలుచేయుట, విద్యుత్తువలన మరణించుట; (tranf.) death caused in any way by electricity. **electrocute** v.t.

electrode, n. విద్యుత్ప్రవాహనాళము (electrolyte, gas మొదలగువానికి, మొదలగువాని నుండి) విద్యుత్తును అందజేయుట లేదా వెలికి పంపుట.

electrolier, n. విద్యుద్దీప సముదాయము, cluster of electric lights.

electron, n. (phys., chem.). ఎలక్ట్రాన్, పరమాణువులోని ఋణ విద్యుత్కణము. **elec-tronIC** a., also n. pl., నిర్వాత ప్రదేశము నందలి ఎలక్ట్రాన్ల ప్రవర్తనను పరిశీలించు శాస్త్రము (branch of physics and technology).

electrum, n. వెండి బంగారు కలిపి నిర్మించిన లోహము.

electuary, n. తేనె మొ.నితో కలిపిన మందు, లేహ్యము, medical powder mixed with honey or syrup.

eleemosynary, a. దాన ధర్మములపై ఆధారపడు; దానముగా ఇచ్చిన; ఉచిత, ధర్మార్థమైన, gratuitous.

elegant, a. & n. అందమైన, రమ్యమైన, శోభాకర, graceful, భోగ సమన్విత; (vulg.) అద్భుత, అత్యుత్తమ, excellent; (n.) ఉన్నతమగు అభిరుచి గలిగియున్నట్లు నటించువాడు. **elegANCE** n., ~LY² adv.

elegiac, a. & n. 1. విషాదాత్మకమగు పాట కనువగు (ఛందము); ~ *couplet*, కరుణ రసాత్మక, mournful. 2. n. pl. విషాదాత్మక గీతములు.

elegize, -ise, v.i. & t. స్మృతి గీతమును వ్రాయు, write an elegy (*upon*); కరుణ రసాత్మకముగ వ్రాయు.

elegy, n. కరుణ రసపూరితమగు స్మారక గీతము;

song of lamentation; elegiac ఛందస్సులో వ్రాసిన గీతము.

element, n. **1.** మూలపదార్థము, మూల ద్రవ్యము, component part, as *reduced to its ~s*; విభజనము, *the ~s of national wealth.* **2.** (chem.). మూలకము, మూలపదార్థము, వేర్వేరుగ విడదీయరాని పదార్థము; **3.** భూతము (పంచభూతములలో నన్యతమము),సహజస్థానము, *as in his ~*; *out of his ~.* **4.** వాతావరణశక్తులు, (as *war of the ~s*). **5.** (electr.). electric heater లోని resistance తీగె, విద్యుత్తు యొక్క ధ్రువము, electrode. **6.** pl. (విద్యలో) ప్రాథమిక అంశములు, *Euclid's E~s*, రేఖాగణిత శాస్త్ర ప్రాథమిక సూత్రములు.

elemental, a. & n. **1.** పంచభూతసంబంధమైన, ప్రకృతి శక్తులకు సంబంధించిన, as *~ worship*; ప్రకృతిశక్తులు, *~ grandeur, tumult*, మిశ్రితము గాని, uncompounded; ప్రధాన, సారభూత, essential. **2.** n. (theosoph.) (భూమి యొక్క జీవశక్తి) గాలి, spirit of earth, air etc.

elementar|y, a. ప్రాథమిక, అంకురార్పణ దశలోనున్న, rudimentary; (Chem.) ప్రాథమిక, వేరు చేయరాని (మూలపదార్థము) not decomposable. ~iLY^2 adv., ~iNESS n.

elemi, n. (చెట్లనుండితీయు రసము (ద్రవము) varnish మొదలగువాని తయారీలో వాడు) ఒకరకపు బంక, గుగ్గిలము, a stimulant resin.

elenchus, n. (pl. *-chi*). హేతువాదముతో (ఎదుటి వాదమును) ఖండించుట; తార్కిక ఖండనము, logical refutation; *Socratic ~*, ప్రశ్నలకు సమాధానమును చెప్పించి సత్యమును వెలుపరించుట.

elenctic, a. ఖండించెడి (ఎదుటివాని వాదమును) ఎదురు ప్రశ్నలు వేసెడి, ఖండనాత్మక, refutation or cross-examination.

elephant, n. **1.** ఏనుగు, హస్తి, దంతావళము, గజము; *white ~*, పోషింప శక్యము గానిది, మిక్కిలి ధనవ్యయముతో కూడిన పని. **2.** కాగితము సైజు (70 సెం.మీ. × 58 సెం.మీ.); *double ~*, (1 మీ. × 60 సెం.మీ.). **elephantOID** a.

elephantiasis, n. ఒకరకపు చర్మవ్యాధి, బోద కాలు [ఈ వ్యాధి సోకిన శరీరభాగము (మానవ) గజచర్మము వలె నగుపడును].

elephantine, a. ఏనుగుకు సంబంధించిన; *~-epoch* (భారజంతుయుగము); చిందరవందరగా నున్న, మిక్కిలి పెద్దదిగానున్న, as *~ movements, humour, task.*

Eleusinian, a. Altica లో Eleuses లో చేయు ఉత్సవమునకు చెందిన (*~ mysteries*).

eleuthero- in comb. *~ mania*, స్వేచ్ఛ కోసమై వెర్రి ఉబలాటము.

elevat|e, v.t. పైకెత్తు, liftup (చూపులు, కంఠము మొ.ని) లేపు, పైకెత్తు; raise (పదవి మొ.నిలో) ఉన్నతి కలిగించు; ఉద్ధరించు (esp. in p.p.) స్థాయిపెంచు; raise morally or intellectually; (p.p., colloq.) కొద్దిగ త్రాగిన (మద్యము). ~ORY a.

elevation, n. పైకెత్తుట, ఉన్నతి, ఎత్తు; (angle of ~, ఊర్ధ్వకోణము); ముందుకు పొడుచుకొని వచ్చిన భాగము; ఘనత, గౌరవము, ఠీవి, grandeur.

elevator, n. (బరువుగల వస్తువులను) పైకెత్తెడి యంత్రము; మేడ పై అంతస్తులకు చేర్చు యంత్రము.

eleven, a. & n. పదనొకొండవ, పదనొకండు, ఏకాదశ (11, XI, xi); *an ~*, 11 మంది ఆటగాళ్లున్న cricket మొ. జట్టు, *the E~* (Judas) కాక మిగిలిన ఏసుక్రీస్తు భక్తులు; || ~*s(es)* n. (colloq.), ఉదయము 10 గంటల ప్రాంతమున తీసికొను అల్పాహారము. ~TH^2 a. & n.

elf, n. (pl. *elves*). దయ్యము, భూతము, పిశాచము, మరుగుజ్జు, dwarf; *~-bolt*, చెకుముకి రాతితో చేసిన బాణపు ములికి; *~-lock*, చిక్కువడిన వెంట్రుకల చుట్ట; *~-struck*, కామినీ పిశాచము వలలో పడిన, bewitched. elfISH^1, elvISH^1, aa.

elfin, a. & n. పిశాచ సంబంధమైన; (n.) పొట్టివాడు, పసివాడు, dwarf, child.

elicit, v.t. (అణగి యున్నదానిని) వెలికితీయు (usu. fig.); నిజమును చెప్పించు, నేర్పుతో ప్రత్యుత్తరము రప్పించు.

elide, v.t. (ఉచ్చారణలో ఒక అచ్చు లేదా ఒక వర్ణమును) మింగివేయు, లోపింపజేయు, omit.

eligi|ble, a. అర్హతగల, యోగ్యమైన, తగిన. ~BILITY n., ~bLY^2 adv.

elimin|ate, v.t. త్రోసివేయు, తీసివేయు, వదలించుకొను, get rid of; (Physiol., Chem.) (పనికిరాని పదార్థమును) బయటకు నెట్టివేయు, expel; (ప్రశ్నలో కొంత భాగమును) వదలిపెట్టు, ignore; (Alg.) (సమీకరణములోని కొన్ని రాసులను) వదలు, పరిహరించు. ~ABLE a., ~ATION n., ~atOR n., (esp.) battery నుండి కాక electric main నుండి రేడియోకు విద్యుత్తును అందజేయు భాగము.

elision, n. (ఉచ్చారణలో) ఒక అక్షరమును లేదా ఒక స్వరమును లోపింపజేయుట; (rarely) of passage in book etc.

elite, n. (సంఘములో) ఉన్నతవర్గము, శ్రేష్ఠ భాగము. [F]

elixir, n. లోహములను సువర్ణము (బంగారు) గా మార్చుట కుపయోగించు ద్రావకము, రాగిని బంగారుగా చేయు ద్రావకము; *~ of life*, అమృత రసాయనము, సంజీవనౌషధము, సర్వరోగములను నివారించు మందు, sovereign remedy; PAREGORIC ~.

Elizabethan, a. & n. Elizabeth I (రాణి) కాలము నాటి (పౌరుడు లేదా గ్రంథకర్త).

elk, n. ఐరోపా, అమెరికా ఖండములందు ఉత్తర భాగమున నివసించు లేడిజాతి జంతువు, కణుజు; *~-hound*, (Scandinavia లోని) బొచ్చుగలిగిన ఒకరకపు పెద్దసైజు వేటకుక్క.

ell, n. (పొడవును కొలిచెడి) సాధనము, పనిముట్టు; *English ~*, = 45″ (1¼ గజము); *give him an inch* (a little) & *he'll take an ~* (much).

ellipse^1, n. దీర్ఘవృత్తము, అండాకార వృత్తము. **elliptiCITY** n., **elliptic(al^1)** aa., **-icalLY^1** adv.

ellipsis, ellipse^2, n. (pl. *-pses*). (వాక్య నిర్మాణమునకు లేదా వాక్యార్థమునకు) అవసరమగు పదములను వదలుట. **ellipti-CAL^2** a., **elliptically^2** adv.

ellipsoid, n. దీర్ఘవృత్తజము.

elm, n. (రంపము అంచువంటి ఆకులుగల) ఒకజాతి చెట్టు. ~Y^2 a.

Elmo, n. *St ~*, St Peter Gonzalez (d. 1246) అను Dominian మతప్రచారకుని వ్యవహారనామము.

elocution, n. వక్తృత్వము, వాగ్ధాటి. ~ARY^1 a., ~IST(3) n.

eloge, n. స్మారకోపన్యాసము, (esp. ఫ్రెంచి

Academy సభ్యుడు చనిపోయినపుడు ఆయ ననుగూర్చి చేయు ఉపన్యాసము). [F]

Elohist, n. Bible లోని మొదటి ఆరు అధ్యాయముల భాగమును (Hexateuch) వ్రాసిన రచయిత(లు).

elongate, v.t. & i., & a. 1. పొడవగునట్లు చేయు, పెంచు, lengthen; (Bot.) లంబము, దీర్ఘీకృత, సన్నగాఉండు, be of slender form. 2. adj. (Bot. & Zool.) సన్నగా పొడవుగాఉన్న, long, slender, tapering.

elongation, n. పొడిగింపు, lengthening, రేఖలో పొడిగించిన భాగము; (Astron.) సూర్యునికి గ్రహములకు గల కోణీయాంతరము.

elope, v.i. భర్తను, గృహమును వదలి ప్రియునితో రహస్యముగ లేచిపోవు (స్త్రీ). ~MENT n.

eloquence, n. అనర్గళముగ, శక్తిమంతముగ, ఉచితముగ భాషించుట; వాక్పటుత్వము, వాగ్ధాటి. eloquENT a, eloquentLY² adv.

else, adv. వేరెవరు, వేరేమి (అనిర్దేశక లేదా ప్రశ్నార్థక సర్వనామముమీద వచ్చును, as *anyone, anybody, anything* ~, *who* ~?, *whose* ~?, అట్లుగాకున్న, otherwise, elsewhere, ఇతరత్ర, అన్యత్ర.

elucid|ate, v.t. వివరించు, స్పష్టపరచు, explain. ~ATION, ~atOR, nn., ~atiVE, ~atORY, aa.

elude, v.t. తప్పించుకొను, మోసగించి పారిపోవు. elusION, elusiveNESS, nn.; elusIVE, elusORY, aa., elusiveLY² adv.

elvan, a. గట్టిరాయి, అగ్నిశిల.

elver, n. చిన్న eel చేప.

elvish. See ELF.

Elysee, n. ఫ్రాన్సు రాష్ట్రపతి భవనము.

Elysi|um, n. (Gk Myth.) స్వర్గము, పుణ్యలోకము, ఆనంద ధామము, పరమానందస్థితి. ~AN a.

elytron, n. (pl. *-ra*). పక్షివర్మ (ఒక క్రిమి) రెక్కలపై కవచము వలె గట్టిపడిన భాగము, రక్షక ఆవరణము.

Elzevir, a. & n. Amsterdam లో Elzevir కుటుంబము చేత ముద్రితమైన గ్రంథము; ఒకరకపు అచ్చు, a printing type.

em, n. M అనెడి అక్షరము; (Typog.) ఒక పంక్తిలోని ముద్రిత భాగమును కొలుచు కొలత.

'em, pron. (colloq.). Them.

em-, pref. = EN- before *b, p,* & (freq.) *m*.

emaci|ate, v.t. కృశింపజేయు, (esp. in p.p.); (భూమిని) నిస్సారము చేయు, బీడు చేయు. ~ATION n.

emanate, v.i. కలుగు, నిర్గమించు, బయల్వడు, పుట్టు (కాంతి మొ.వి) బయలుదేరు, proceed.

emanation, n. బయల్వడుట, బయల్వెడలినది; వెలికి వచ్చినది; (esp. fig.) Divine Essence నుండి ఉద్భూతమగు వ్యక్తి, పదార్థము. emanatIVE a.

emancipat|e, v.t. (Rom. Law) దాస్యము నుండి విముక్తి చేయు, పరాధీనతనుండి విమోచనము కలిగించు, స్వాతంత్ర్యము గలిగించు, release. ~OR n., ~ORY a.

emancipation, n. దాస్యవిమోచనము, setting free, (esp. from slavery), (దాస్యమునుండి) విముక్తి. ~IST n.

emancipist, n. (Austral.; hist.).; శైలుశిక్ష అనుభవించి బయటపడిన వ్యక్తి, ex-convict.

emasculate¹, a. విత్తులు కొట్టబడిన, పుంస్త్వము కోల్పోయిన, castrated, effeminate.

emascul|ate², v.t. మగతనమును పోగొట్టు, దుర్బలముగా చేయు; (భాషలో) పసలేకుండ చేయు, (సాహిత్య గ్రంథములలో కొన్ని భాగములు తొలిగించి) నీరసముగా చేయు. ~ATION n., ~atIVE, ~atORY, aa.

embalm, v.t. (శవమును) చెడిపోకుండ సుగంధ ద్రవ్యాదులతో భద్రము చేయు, preserve; అజ్ఞాత స్థితికి పోకుండ కాపాడు, preserve from oblivion; balm వంటి పరిమళము గలిగించు. ~MENT n.

embank, v.t. (నది మొ.నిౘకి) గట్టుపోయు; ~MENT n., (also) రైల్వే లైను వేయుటకు ముందు పోయు మన్ను మొ.ని కట్టగట్టు.

embargo, n. (pl. *-es*), & v.t. 1. విదేశీ ఓడల రాకపోకలను నిషేధించు ఉత్తరువు, విదేశ వాణిజ్యమును కొంతవరకు రద్దుచేయు. 2. v.t. (ఓడలు, వాణిజ్యము మొ.ని పై) ~ విధించు, (ఓడలు లేదా సరుకులు) ప్రభుత్వము తన యధీనము చేసికొనుట.

embark, v.t. & i. గమ్యము చేరుటకై ఓడ ఎక్కించు. embarkATION n.

embarras de choix, de richesse, n. వివిధములైన మార్గములు, ధనము పుష్కలముగ నున్నందున గల గాభరా, more alternatives, wealth, than one knows how to deal with. [F]

embarrass, v.t. చిక్కులు కలిగించు, impede, (p.p.) అప్పులలో చిక్కుకొనిన, (సమస్య మొ.ని) మరింత క్లిష్టము చేయు, complicate, కలవరపరచు, perplex. ~ingLY² adv., ~MENT n.

embassy, n. రాయబారి కార్యాలయము, దౌత్యము, రాయబారి పదవి, ఆయన ఆవాసము, రాజు మొ.రి వద్దకు పంపు రాయబారము deputation.

embattle¹, v.t. (సైన్యమును) యుద్ధమునకు ఆయత్తముచేయు

embattle², v.t. (భవనము, గోడ) మొ.నిలో ఆయుధములనుంచు బురుజుల నేర్పరచు.

embay, v.t. (ఓడను) అఖాతము (bay) లో నిలుపు, (గాలి మొ.వి ఓడను) అఖాతములోనికి నెట్టు. ~MENT n.

embed, im-, v.t. పొదుగు, తాపటముచేయు, fix firmly in surrounding mass (esp. in p.p).

embellish, v.t. అలంకరించు, శృంగారించు, beautify; (కథను కల్పనలతో) ఆకర్షకముగ చేయు. ~MENT n.

ember¹, n. (usu. pl.). నివురు గప్పిన నిప్పు కణములు.

ember², a. ~ *days*, ఉపవాసముతో దైవ ప్రార్థనముతో గడపు దినములు, పవిత్రమగు శిలువ (cross) దినము.

ember³, n. సముద్రపు పక్షి, sea-fowl.

embezzle, v.t. మోసముచేత ఇతరుల ద్రవ్యము మొ.ని కాజేయు. ~MENT n.

embitter, v.t. చేదుగా చేయు, కష్టము గలిగించు; (చెడుగు) ఎక్కువ చేయు, aggravate; విసిగించు, exasperate. ~MENT n.

emblazon, v.t. ఆడంబరముగ చిత్రించు, అలంకరించు, శృంగారించు, ప్రశంసించు, extol. ~MENT n.

emblazonary, n. = BLAZONRY.

emblem, n., & v.t. 1. గుర్తు, లాంఛనము. 2. v.t. సూచించు, గుర్తింపజేయు, symbolize.

emblematic(al), aa. సూచక, లాక్షణిక, serving as a type (*of*). emblematicalLY² adv.

emblematist, n. చిహ్నములను లేదా ద్వ్యర్థి రచనములను చేయు వ్యక్తి; maker of emblems or of allegories.

emblematize, -ise, v.t. లాంఛనముగ ఆచరించు, సంకేతము వలన నిరూపించు, represent by an emblem.

emblement, n. (legal; usu. pl.). భూమిపై వచ్చు ఫలసాయము, భూమినుండి ఉత్పన్నమగు సహజసంపద.

embod|y, v.t. (ఆత్మకు) దేహమును తొడుగు, (భావములు మొదలగువానిని) సశరీరముగ ప్రదర్శించు, (చేష్టల మూలమున) వికదీకరించు, సంఘముగా సమకూర్చు, form into a body; చేర్చు, కలుపు, include, comprise. ~IMENT n.

embog, v.t. బురదలోనికి త్రోయు, బురదలో చిక్కుకొనునట్లు చేయు, (lit. & fig.).

embolden, v.t. ధైర్యము చెప్పు, ఉత్సాహపరచు, ప్రోత్సహించు, encourage, (~ *to do*).

embolism, n. (రక్తము గడ్డకట్టినందున) రక్తప్రవాహము ఆగుట, పక్షవాతమునకు కారణమైనది.

embonpoint, n. స్థూలదేహము, బొద్దు (స్త్రీల దేహసౌష్ఠవమును మెచ్చుకొనుటకై వాడు పదము). [F] & a.

embosom, v t. కౌగలించు, embrace; (p.p.) చెట్లు, గుట్టలు మొదలగువానిచే కప్పబడు, గర్భితమగు.

emboss, v.t. ఉబ్బెత్తుగ ఉండు, చెక్కు, ఉబుకునట్లు చేయు. ~MENT n.

embouchure, n. నదీ ముఖద్వారము (నది సముద్రమునందు కలియు ప్రదేశము), లోయ అగ్రభాగము, opening of valley, (Mus.) సన్నాయి మొ. వాద్యములయొక్క పీక. [F]

embowel, v.t. (శరీరమునుండి) పేగులను వెలికితీయు, remove the bowls from (body).

embower, v.t. పొదరిల్లువలె ఆవరించియుండు, enclose as in bower.

embrace, v.t. & n. 1. కౌగిలించు, ఆలింగనముచేయు, రెండు చేతులతో పట్టుకొను, గుండెకు హత్తుకొను, (అవకాశము మొ. ని) ఆదరముతో స్వీకరించు, (ఒక పక్షము మొ.) అవలంబించు, అంగీకరించు, (పదార్థము)లోన చేర్చికొనిఉండు, ఇముడ్చుకొనిఉండు, చేర్చు, ఇమిడించు, (కన్నుతోగాని, మనస్సుతోగాని) గ్రహించు. 2. n. ఆలింగనము, (euphem.) సంభోగము. ~ABLE a., ~MENT n.

embranchment, n. (నది మొ.) చీలిపోవుట, శాఖోపశాఖలగుట, పలుకొమ్మలు గలిగియుండుట.

embrangle, im-, v.t. చిక్కులలోపెట్టు, చికాకుపరచు, entangle.

embrasure, n. ప్రాకారమునందలి రంధ్రము, కోట బురుజు గోడలో ఫిరంగుల నమర్చి కాల్చు రంధ్రము.

embrocate, v.t. రోగము తగ్గుటకై స్నానము చేయు లేదా కాపువేయు, తోము, రుద్దు.

embrocation, n. మర్దన కుపయోగించు ద్రవము, ఔషధ తైలము.

embroider, v.t. (బట్టలను) కుట్టుపనిచే అలంకరించు, (కథ, వృత్తాంతము మొదలగువానికి) విశేషాంశములను గల్పించి స్వారస్యము చేకూర్చు.

embroidery, n. బుటాలువేయుట, బుటేదారీ పని, అనావశ్యకమైన అలంకారము.

embroil, v.t. (పరిస్థితులను, కథాగమనమును) గందరగోళముచేయు, bring into state of confusion, ఒక వ్యక్తిని మరియొక వ్యక్తితో కలహమునకు దింపు. ~MENT n.

embrown, v.t. బ్రౌను (brown) రంగుగా మార్చు, కపిశ వర్ణముగాచేయు, ఎరుపు నలుపు కలిసిన రంగుగాచేయు, make brown.

embryo, n. (pl. *-os*). 1. (భ్రూణము) గర్భస్థ పిండము, ఆరంభదశ; (*in* ~, పరిణతము గాని, అస్పష్టస్థితిలోనున్న); ~ *formation,* పిండోత్పత్తి; ~ *sac,* పిండకోశము. 2. adj. పరిణతినొందని, undeveloped. embryo-nIC a.

embryo, -in comb. = prec. as ~*ctonoy,* గర్భవిచ్ఛిత్తిచేయుట; ~ *genesis,* పిండోత్పత్తి; ~*logy,* పిండోత్పత్తిశాస్త్రము; ~*tomy,* కోసివేసి పిండమును బయటికితీయు శస్త్రచికిత్స. [F]

‖ **embus,** v.t. & i. (మనుష్యులను, సామానులను) మోటారుబండ్లలో ఎక్కించు; (v.i) మోటారుబండ్లలో ఎక్కు.

emend, v.t. (పుస్తకము మొ. నిలో) తప్పులనుదిద్దు, సవరించు, పరిష్కరించు. emend-ATION, emendatOR nn., ~atORY a.

emerald, n. పచ్చమరకతము, ఆకుపచ్చరంగు, అచ్చుక్షరములలో ఒకరకము; *E~ Isle,* ఐర్లండ్ దేశము. ~INE[1] a.

emerge, v.i. ద్రవము పైకితేలు, (ఆవరణ మొ.ని నుండి) దృగ్గోచరమగు, అగపడు, (విచారణ మూలమున) తేలు, come out as result of enquiry; బయటపడు, ఏర్పడు, crop up. emergENCE n., emergENT a.

emergenc|y, n. తక్షణమే చర్య తీసికొనవలసిన ఆకస్మిక పరిస్థితి, అత్యవసరము; ~*y door, exit,* etc. (అగ్నిప్రమాదము మొ.) అత్యవసర పరిస్థితులలో ఉపయోగించు ద్వారము.

emeritus, a. గౌరవ పురస్సరముగ ఉద్యోగ విరమణ పొందిన.

emcorods, n. pl. (bibl.). = HAEMORRHOIDS, మూలవ్యాధి.

emersion, n. పైకి తేలుట, emerging (గ్రహణము తరువాత సూర్యచంద్రులు) తిరిగి కనబడుట.

emery, n. (మెరుగుపెట్టుటకై వాడు) కురువిందశిల పొడి; ~*-cloth, -paper, -wheel,* కురువిందపొడి పూత పూయబడినవి.

emetic, a. & n. వాంతి కలిగించెడి (మందు) (also fig.).

emeute, n. ప్రజావిప్లవము, తిరుగుబాటు, popular rising. [F]

emigr|ate, v.i. & t. వలసపోవు; (colloq.) వాసస్థానము మార్చు; (v.t.) వలసపోవుటకు (వ్యక్తికి) సాయపడు. ~ANT a. & n., ~ATION n., ~atORY a.

emigre, n. ఫ్రెంచ్ వలసదారు, ఫ్రెంచ్ విప్లవ సమయమున పారిపోయిన ప్రభు పక్షమునకు చెందిన వాడు. [F]

eminence, n. 1. ఉన్నత స్థలము, rising ground. 2. (సాంఘిక భౌతికాది) ఉత్కృష్టత; (*E~*) cardinal అను క్రైస్తవ గురువు బిరుదు.

eminence grise, n. లోపాయికారి ప్రతినిధి, పదవి లేకయే అధికారము చెలాయించువాడు.

eminent, a. ఉత్కృష్ట, గొప్ప, ప్రఖ్యాత; ~DOMAIN; అతిశయిత, remarkable in degree. ~LY[2] adv.

emir, n. అరబ్బుదేశపు రాజకుమారుడు, లేదా రాజ ప్రతినిధి, Arab prince or governor; మహమ్మదీయ మత ప్రవక్త వంశమునకు చెందినవాడు.

emissary, n. (రహస్య కార్యసాధనమునకై పంపబడ్డ) రాయబారి, దూత.

emission, n. ఉద్గారము, (కాంతి, వేడిమి మొ.ని) ప్రసరణము; బయటికి పంపుట, అట్లు పంపబడినది; ~ *theory,* ఉత్సర్జన సిద్ధాంతము, ప్రకాశముగల గోళములనుండి వెలికి వచ్చు లెక్కింప శక్యముకాని సూక్ష్మకణముల ప్రవాహమే కాంతి అను సిద్ధాంతము. emissIVE a.

emit, v.t. (ప్రవాహము, కాంతి, కరస్సీనోట్లు మొ.ని) వెలుపలికి పంపు, ప్రసరింపజేయు, give out, send forth,

emmet, n. (dial.). చీమ, పిపీలికము.

emollient, a. & n. మార్దవకర, మెత్తపరచెడి (లేపనము) (also fig.).

emolument, n. వేతనము, సేవించుటకు ప్రతిఫలముగా నిచ్చిన ధనము, salary.

emotion, n. మానసికావేగము, ఉద్రేకము, ఆవేశము, agitation of mind. ~LESS a.

emotional, a. మానసికోద్వేగ సంబంధమైన, ఆవేశము పొందెడి. ~ISM(1), ~IST(2), ~ITY, nn., ~LY^2 adv.

emotive, a. ఆవేశసంబంధమైన, ఉద్రేక జనక, tending to excite. ~LY^2 adv.

empanel, imf-, v.t. జాబితాలోచేర్చు, enter on panel, (ధర్మనిర్ణేతల) నియమించు, enrol, (jury).

empathy, n. (psych.). తదనుభూతి, అనుభూతి శక్తి.

emperor, n. (fem. *empress*). సమ్రాట్టు, చక్రవర్తి, సార్వభౌముడు; (~ *penguin*, అంటార్కిటిక్ ప్రాంతములోని పెద్దదైన జు నీటిపక్షి; *purple* ~, ఒకరకపు సీతాకోక చిలుక). ~SHIP n.

emphasis, n. (ప్రాముఖ్యమును సూచించుటకై) పదమును ఊనిపలుకుట; ఊనిక; (వస్తువునకిచ్చు) ప్రాముఖ్యము, ప్రాధాన్యము; (భావాది) తీవ్రత, vigour, intensity.

emphasize, -ise, v.t. (పదమును) ఒత్తిపలుకు, ఊదిపలుకు, నొక్కివక్కాణించు, bring (fact etc.) into special prominence.

emphat|ic, a. నొక్కిచెప్పెడి, forcibly expressive. స్ఫుటప్రధాన, significant. ~ICALLY adv.

emphysema, n. (path.). ఊపిరితిత్తులలోని వాయుగోళముల వాపు, దేహములోని సంధి ధాతువులలో గాలి చేరినందున కలుగు వాపు, swelling caused by presence of air in connective tissues of body.

empire, n. సామ్రాజ్యము, నిరంకుశాధికారము, చక్రవర్తిత్వము: *the E*~, (usu.) Holy Roman E~; *E~Day*, బ్రిటిష్ సామ్రాజ్యదినము, 24th of May, Queen Victoria జన్మదినము; **E~ City, State*, (న్యూయార్కునుగూర్చి): (attrib., E~) మొదటి లేదా రెండవ ఫ్రెంచ్ సామ్రాజ్య కాలము (1804-15; 1851-70)లలో దుస్తులు మొ. వి శైలిలోఉన్న.

empiric, a. & n. ప్రయోగాధార, అనుభవాధార, based on observation & experiment, not on theory; ప్రాయోగిక శాస్త్రము, అనుభవాత్మకశాస్త్రము. ~IST (2) n., ~AL a.. alLY^2 adv., ~ISM n.

emplacement, n. పరిస్థితి, స్థాపనము, placing; తుపాకులుంచుటకై నిర్మించిన వేదిక.

emplane, v.i. & t. విమానము ఎక్కు, విమానముపైకి ఎక్కించు.

employ, v.t. & n. 1. (వస్తువు, శక్తి మొ.వి) ఉపయోగించు, (వ్యక్తి) సేవగొను, నౌకరియిచ్చు, కార్యనిమగ్నునిచేయు, keep occupied. 2. n. *In the ~ of*, *~ed by*, సేవ, కొలువు. ~ABLE a., ~ER n.

employe, n. (fem. *-ee*). కూలివాడు, నౌకరు. [F]

employee, n. నౌకరు, ఉద్యోగి.

employment, n. కృదర్థములలో;ముఖ్యముగా వృత్తి, ఉద్యోగము.

empoison, v.t. విషముపెట్టు, కార్యభంగము గావించు, చెరచు; భ్రష్టుచేయు; (fig.) ద్వేషముకలిగించు, embitter (person's mind *against*).

emporium, n. విపణి, అంగడి వీధి, వ్యాపార కేంద్రము; దుకాణము, కొట్టు, shop.

empower, v.t. అధికారమిచ్చు, authorise; (ఒక పనిచేయు) శక్తికలిగించు, enable.

empress, n. సార్వభౌముని భార్య; మహారాణి, సామ్రాజ్ఞి, (fig.) నిరంకుశాధికారము చెలాయించు స్త్రీ.

empressement, n. ఆప్యాయత ప్రదర్శించుట. [F]

|| **emprise**, n. (arch.). సాహసముతో కూడిన పని.

empty^1, a. & n. 1. శూన్యమైన, వట్టి, ఖాళీ; (గుణ)రహితమైన; (colloq.) ఆకలిగొన్న; (ఇల్లు) సామాను మనుష్యులు లేని; (శకటము, ఓడ మొ.వి) సరుకులేని; (మనుష్యులు) జ్ఞానములేని, వివేకశూన్యమైన; (ప్రవాచికలు మొ.వి) అర్థరహితమైన; ~ *lands*, విజన ప్రాంతములు. 2. n. ఖాళీ పెట్టె మొ.వి; *~-handed*, రిక్తహస్త; *~-headed*, *~-pated*, బుద్ధిలేని, జడమైన. **emptINESS** n.

empty^2, v.t. & i. (పాత్రలు మొ. వానిలో ఉన్నవానిని) ఖాళీచేయు, ఒక పాత్రలోని దానిని మరియొక పాత్రలోనికి పోయు; (నది మొ.వి సముద్రము మొ. వానిలోనికి) సంగమించు, కలియు; v.i. ఖాళీ యగు, రిక్తమగు.

empurple, v.t. ఎర్రగా చేయు.

empyrean, a. & n. అత్యూర్ధ్వలోకము(నకు సంబంధించిన), తేజోలోకము(నకు), లేదా దేవలోకము(నకు చెందిన) ~AL n.

emu, n. (Australia లోని) నిప్పుకోడి వంటి పెద్ద పక్షి.

emul|ate, v.t. ఒకనితో సమానమగుటకు లేదా (ఒకనిని) మించుటకు యత్నించు; స్పర్ధించు, పోటీ చేయు; (ఆదర్శముగా నుంచుకొని) అనుకరించు. ~ATION, ~atOR nn., ~atIVE a.

emulous, a. ఆసక్తితో, ఈర్ష్యతో అనుకరించెడి, (ప్రఖ్యాతి మొ. వానిని) ఆశించెడి; ప్రతిస్పర్ధాభావముచే పురికొల్పబడిన. ~LY^2 adv.

emulsify, v.t. పాల వలె నుండు, ద్రవముగా మార్చు.

emulsion, n. జిడ్డుగా, లేదా జిగురుగా నుండు, సూక్ష్మకణములు తేలియాడుచు పాల వలె నుండు ద్రవము; photographic plate ల పైన, film ల పైన పూతపూయుటకు వాడెడు gelatine మొ. వానితో చేసిన మిశ్రణము. ~IZE(3) v.t., emulsIVE a.

emunctory, a. & n. ముక్కు చీదుటకు సంబంధించిన; (నాళము, అవయవము) మలవాహకమైన.

en, n. ముద్రణలో వెడల్పుకు సంబంధించిన ప్రమాణాకాంశము, EM కంటె సన్ననిది, తక్కువ వెడల్పు గలది. [N]

en-^{1}, pref. ఈ ఉపసర్గతో ఏర్పడు క్రియాపదములు: (a) 'లోపల, లేదా పైన ఉంచు' అనునర్థమిచ్చు పదములు (*engulf, entrust, enjewel*); (b) '-స్థితికి తెచ్చు' అనునర్థమిచ్చు పదములు (*englad, enslave*); -EN^6 అను అంత్యప్రత్యయముతో కూడిన పదములు (*embolden, enlighten*); (c) 'లో', 'లోపల', 'మీద', 'పైన' (*enfold*) or with intensive force (*encarnalize*).

en-^{2}, pref. The form assumed by Gk *en-* (*em-* before *b, m, p, ph*; *el-, er-*, before *l, r*), with sense 'in' (*energy, enthusiasm, emphasis*).

-en^1, **-n**, suf. అనియతక్రియల భూతకృదర్థకమునకు చేరు అంత్యప్రత్యయము (*spoken, sworn*); often obs. or arch. (*gotten, graven*); -*ed* అను అంత్యప్రత్యయముచే స్థానాంతరము పొందినప్పుడు (*shaped* for *shapen*); విశేషణార్థకములు (*drunken*;

lorn); విశేషణార్థకములకు see ED[1](2).

-en[2], suf. అల్పార్థకములగు పదములకు చేరు అంత్యప్రత్యయము, *as chicken, maiden.*

-en[3], suf. స్త్రీవాచకములగు పదములకు చేరు ప్రత్యయము (now only in *vixen*); కొన్ని నామవాచకములలో కూడ కలదు, *burden.*

-en[4], suf. seen in *oxen*; *brethern, children, kine.*

-en[5], **-n**, suf. నామవాచకములనుండి ఏర్పడు విశేషణములకు చేరు అంత్యప్రత్యయము· (*silvern*; *golden*; *wooden, woollen*, & a few others).

-en[6], suf. విశేషణములనుండి ఏర్పడు సకర్మక క్రియలకు అకర్మక క్రియలకు చేరు ప్రత్యయము (*deepen, moisten*); (*fasten*) & నామవాచకములనుండి, *listen* (Old English), *happen* (14th c.), *heighten, hearten*, etc. (modern).

enable, v.t. (ఒకనికి పని చేయు) అధికారమును ఇచ్చు, శక్తి కలిగించు; || *Enabling Act*, esp. 1920 లో Parliament ప్రత్యేకాధికారమునకు లోబడియుండు పద్ధతిలో చర్చికి స్వాతంత్ర్యమిచ్చినట్టిది.

enact, v.t. **1.** చట్టముచేయు, విధించు, శాసనము చేయు; ~**enactION**, ~**MENT**, nn., **enactIVE**, **enactORY**, aa.; ~*ing clauses* (కొత్త నిబంధనలు చేర్చినవి). **2.** నటించు, పాత్ర నిర్వహించు.

enamel[1], n. ఎనామిల్, (త్రుప్పు పట్టకుండుటకు, లేదా అందమిచ్చుటకు లోహముపై పూయు) తెల్లని పింగాణివంటి పదార్థము (also fig.); నున్నగ, గట్టిగ నుండు పూత; ముఖసౌందర్యము వధికముచేయు మెరుగు; దంతములపైనుండు తెల్లని గట్టిపూత; enamel మీద చిత్రితమగు చిత్రము.

enamel[2], v.t. ~ పూతపూయు, ~ తో చిత్రించు; పలు రంగులతో అలంకరించు.

enamour, v.t. ప్రేమోన్మత్తునిచేయు (esp. in p.p.); ముగ్ధుని గావించు, వలపించు.

enantiomorph, n. బింబ ప్రతిబింబము, ప్రతిరూపము, ప్రతిబింబము.

enantiopathy, n. = ALLOPATHY.

enarthrosis, n. (anat.). బంతివంటి కీలు, బంతి గిన్నె కీలు.

en bloc, adv. మొత్తముగా, టోకుగా. [F]

encaenia, n. సమర్పణోత్సవము, స్మారకోత్సవము; || (Oxf.) = COMMEMORATION.

encage, in-, v.t. పంజరములో(వలె) ఉంచు, బంధించు.

encamp, v.t. & i. (సైన్యము) శిబిరములో విడియు, విడిదిచేయు, బహిరంగ స్థలములో డేరా మకాముచేయు, మకాముచేయించు.

encampment, n. క్రియార్థములలో; also సైనిక శిబిరము.

encase, in-, v.t. ఒరలో లేదా పెట్టెలోఉంచు, (ఒరతోవలె) ఆవరించు, మూయు, కప్పు.

encash, v.t. (cheques మొ. వి) నగదుగా మార్చు, రొక్కము రాబట్టు. ~**MENT** n.

encaustic, a. & n. లోపల కాల్చుచు వేసెడి (చిత్రము, చిత్రకళ); ~ *brick, tile*, (రంగురంగుల బంకమట్టిని లోపలపొదిగి అందముగ తయారుచేసి కాల్చిన ఇటుక, పెంకు).

enceinte, a. & n. **1.** గర్భవతిగానున్న (స్త్రీ); **2.** n. (కోట) ఆవరణము, ప్రాకారము. [F]

encephalic, a. మెదడుకు సంబంధించిన.

encephal(o)-, comb. form of Gk *egkephalon* (prec.), మెదడుకు సంబంధించిన; ~*-itis*, మెదడుజబ్బు (see SICKNESS); ~*-ogram*, మెదడుతాలూకు X-Ray ఫోటో, ~*ograph*, మెదడు తరంగములను నమోదు చేసెడి పరికరము; ~*ography*; ~*otomy*, మెదడును కోసి పరిశీలించుట.

encephalon, n. (anat.). మస్తిష్కము, మెదడు.

enchain, v.t. గొలుసుతోకట్టు, శృంఖలాబద్ధుని చేయు, (అవధానము, ఉద్వేగము మొ.వానిని) చెదరిపోకుండ నిలిపి ఉంచు. ~**MENT** n.

enchant, v.t. మంత్రబద్ధునిచేయు; (lit. & fig.) ఉల్లాసపరచు. ~**ER[1]**, ~**MENT**, ~**rESS**, nn., ~**ingLY[2]** adv.

enchiridion, n. సంక్షిప్తగ్రంథము, ఒక పుస్తకమునందలి ముఖ్యాంశములను మాత్రము వ్రాసినది.

encircle, v.t. చుట్టుముట్టు, చుట్టుకొను, పరివేష్టించు, చుట్టును పరిధిగ నేర్పరచు.

en clair, phr. (Of telegrams, official messages, etc.) (సంకేతభాషలోగాక) మామూలు భాషలోనుండుట. [F]

enclasp, v.t. కౌగిలించుకొను, హృదయమునకు హత్తుకొను.

enclave, n. పరరాజ్యములచే పరివేష్టితమైన దేశము.

enclit|ic, a. & n. (gram.). పూర్వాశ్రయియైన, ఊనికలేని(పదము). ~**ICALLY** adv.

enclose, in-, v.t. (భూమి మొ. వానిని గోడ మొ. వానితో) ఆవరించు, చుట్టివేయు, ఆవరణగాచేయు; కోశములో ఉంచి మూసివేయు; (esp. ఉత్తరముతోపాటు మరియొక కాగితము మొ. ని జతచేసి) కవరులోఉంచు; అన్నివైపుల ఆవరించు, చుట్టు నావరించు; కలిగియుండు (esp. Math.); అన్నివైపుల చుట్టుముట్టు.

enclosure, n. చుట్టును కంచెవేసి ఆక్రమించుట; (~ *Act*), ఆవరణము, కంచె మొ. వి; ఆవరింపబడిన, లేదా కంచెవేయబడిన స్థలము; ఉత్తరముతో జతచేసి కవరులోఉంచెడి కాగితము మొ.వి.

enclothe, v.t. దుస్తులు ధరింపజేయు.

encloud, v.t. మేఘములతో మరుగు పడజేయు.

encode, v.t. (వార్తను) సంకేతలిపిలోనికి మార్చు.

encomiast, n. స్తోత్ర పాఠకుడు, వంది, భట్రాజు, ముఖస్తుతి చేయువాడు. ~**IC** a.

encomium, n. ప్రశంస, పొగడ్త, ముఖస్తుతి.

encompass, v.t. (స్నేహభావముతో లేదా శత్రుభావముతో) పరివేష్టించు, చుట్టియుండు; కలిగియుండు, ఇముడ్చుకొనియుండు. ~**MENT** n.

encore, int., n., & v.t. **1.** (ప్రేక్షకులు, శ్రోతలు ప్రశంసాత్మకముగా) మరియొకసారి, ఇంకొకసారి, once more (అనిఅడుగు, కోరు); (వారి కోరికననుసరించిచేయు) పునశ్చరణము. **2.** v.t. మరియొకసారి పాడుమని కోరు.

encounter, v.t. ఎదుర్కొను, ఎదిరించు, ప్రతిఘటించు; ఎదురుపడు, తారసిల్లు. **2.** n. ప్రతిఘటించుట, ఎదుర్కొనుట, ఎదిరించుట; పోరాటము, ప్రతిఘటన; ఎదురుపడుట, తారసిల్లుట.

encourag|e, v.t. ధైర్యమునిచ్చు, చెప్పు, పుట్టించు; ప్రోత్సాహించు, ప్రేరేపించు, ఉత్తేజపరచు, నలహాయిచ్చు; (వ్యాపారము, అభిప్రాయము మొ.వానిని) బలపరచు. ~**eMENT** n., ~**ingLY[2]** adv.

Encratite, n. మద్యమాంసములను వివాహమును వర్జించిన ఒక ఆదిమ క్రైస్తవశాఖకు చెందిన వ్యక్తి.

encrimson, v.t. రక్తవర్ణముగాచేయు.

encroach, v.t. (పరుల స్థలమునుగాని, హక్కులనుగాని) అన్యాయముగా ఆక్రమించు. ~**MENT** n.

encrust, in-, v.t.&i. పెంకువంటి గట్టి పదార్థముతో మూయు; అలంకారార్థము విలువైన పదార్థముతో చేసి నగిషీలుదిద్దిన గట్టి పొరను ఉపరితలమున అమర్చు;(v.i.) పెంకుగాఏర్పడు. ~MENT n.

encumber, v.t. (వ్యక్తిని, అతని చేతలను భారము వేసి లేదా చిక్కులుపెట్టి) అడ్డగించు; (ఆస్తిపై వ్యక్తిపై అప్పులు మొ.ని) భారము మోపు; (స్థలమును సామానులు మొ. నితో నింపు, lit. & fig.); ఖాళీ లేకుండచేయు. ~MENT n.

encumbrance, n. భారము; బాధ; తొందర, చికాకు; ఆటంకము; *without* ~, సంతానము లేని; ఆస్తి హక్కు, తాకట్టు కుదువ మొ.వి.

encumbrancer, nn. (ఇతరుల ఆస్తిని) తనఖా పెట్టుకున్న వ్యక్తి.

encyclic(al), aa. & nn. విపుల ప్రచారమునకై పంపు (Pope పత్రము).

encyclop(a)ed|ia, n. (pl. *-ias*). విశ్వకోశము, విజ్ఞాన సర్వస్వము; esp. Diderot, D' Alembert మొ.వారు సంకలనము గావించిన French విజ్ఞాన సర్వస్వము; సాధారణ విద్య. ~IC(AL) aa., ~ISM(3), ~IST(3), nn.

encyst, v.t. తిత్తిలో ఇముడ్చు. ~ATION, ~MENT, nn.

end^1, n. 1. హద్దు, పరిమితి, as *there is no* ~ *to it*; కొన, చివర; ‖ *East, West, End,* లండన్ నగర భాగములు; అవశేషములు, as *candle* ~*s' odds and* ~*s*. 2. ముగింపు; తుది భాగము; అంతము, చావు, వినాశము. 3. ప్రయోజనము, ఫలితము, as *to gain his* ~*s*. 4. *place on* ~, నిటారుగా; *turn* ~ *for* ~, తలక్రిందులుగా; *world without* ~, శాశ్వతముగా; *placed* ~ *to* ~, (పొడుగుగా, నిరంతరాయముగా); ~ *on*, కొన పైకి కనిపించునట్లు; *no* ~ *(of)*, అమితమైన, చాలా; *on* ~, నిరంతరాయముగా (*for three weeks on* ~); *be at an* ~, *come to an* ~, ముగియు, అలసిపోవు; *in the* ~, చివరకు, సారాంశముగా; *at* one's *wits'* ~, చిక్కు స్థితిలో; *put an* ~ *to*, ఆపు, రద్దుచేయు; *keep* one's ~ *up*, సంభాషణ, బేరము మొ.వానిలో నెగ్గు; *go (in) off the deep* ~, (*sc.* of swimming-bath) fig., అపాయములో చొరబడు, (also) ఓరిమి కోల్పోవు; *at a loose* ~, అనాక్రాంతముగా; *make both* ~*s meet*, రాబడితో సరిపుచ్చుకొని బ్రతుకు; *is at the* ~ *of his tether*, గత్యంతరములేని స్థితిలోనుండు, శక్తి నశించు. ~*-product*, చివరికి ఉత్పన్నమైన వస్తువు.

end^2, v.t. & i. ముగించు, సమాప్తిచేయు, నశింపజేయు; నాశముచేయు; ముగియు, సమాప్తమగు; ~ *by doing*, చివరికిచేయు (*will* ~ *by marrying a duke*); పర్యవసించు, ~ *up*, ముగించు, పూర్తిచేయు.

endamage, v.t. = DAMAGE.

endanger, v.t. అపాయము కలిగించు.

endear, v.t. ఇష్టమగునట్లుచేయు, ప్రియముగా భావింపజేయు. ~ingLY^2 adv., ~MENT n.

endeavour, v.t. & i., & n. 1. ఉద్యమించు, కృషిచేయు, ప్రయత్నముచేయు. 2. n. ప్రయత్నము, కృషి, ఉద్యమము.

endem|ic, a. & n. 1. (నిర్దిష్ట) ప్రాంతములోని (నిర్దిష్ట) జాతి జనులలోని మతముగ కనిపించెడి. 2. n. నిర్దిష్టజాతికి వచ్చు వ్యాధి, స్థానికవ్యాధి ~ICALLY adv., endemicITY n.

enderm|ic, a. చర్మము మీద పనిచేసెడి. ~ICALLY adv.

ending, n. కృదర్థములలో; esp. (కథ, ప్రసంగము మొ.వానిలో) ముగింపు.

endive, n. chicory జాతి ఆకుకూర.

endless, a. అంతములేని, అనంతమైన, నిరంతరమైన; (Mech.) ~ *band, cable, chain* (కొనలు కలుపబడి ఉన్నవి). ~LY^2 adv., ~NESS n.

endo- (before a vowel **end-**), comb. form of Gk *endon*, లోపలి, within, as; ~ *cardium*, గుండెలోపలి పొర; ~*carditis*, ఆ పొరవాపు; ~*crane*, కపాలము లోపలి తలము; ~*crine*, లోలోపల స్రవించెడి, నాళములేని, నిర్నాళ; ~*gamy*, తన తెగ వారినే పెండ్లియాడుట, ~*gen*, అంతర్జాత, కొమ్మ మధ్యభాగమున కొయ్యను తయారుచేయు మొక్క; ~*genous*, లోపలనుండి పెరిగెడి, ~*lymph*, చెవిలోపలి రసి; ~*metritis*, ~*metrium*, గర్భకోశములోని పొర; ~*morph*, ఒక ఖనిజములోనుండు వేరొక ఖనిజము, అంతర్గత ఖనిజము; ~ *parasite*, దేహము లోపలనుండు పరోపజీవి; ~*plasm*, ~*sarc*, protoplasm యొక్క లోపలి మెత్తని పొర; ~*scope*, దేహము లోపలి భాగములను చూచుటకు వాడెడు పరికరము; ~*skeleton*, సకశేరుకముల దేహములోపలిఅస్థిపంజరము; ~*smose*, ~*smosis*, ద్రవములోనికి పోవు మార్గము; ~*sperm*, అంకురచ్ఛదము; ~*spore*, జీవకణముల లోపలి పొర, ~*thelium*; రక్తనాళములు మొ.వాని లోపలి పొర.

endorse, in-, v.t. (పత్రమునకు) వెనుకవైపు వ్రాయు, esp. (bill, cheque, మొ.వాని వెనుక) సంతకముచేయు; (వివరణ, టీక పత్రము వెనుక) వ్రాయు; ~*over*, (bill మొ. వానిమీద)తనహక్కును ఇతరులకు సంక్రమింపజేయు, (also fig.); (ప్రతిపాదనను, అభిప్రాయమును) ధ్రువపరచు, motorist's *licence is* ~*d*, వెనుకటి అపరాధము లన్నియు motorist యొక్క *licence* వెనుకప్రక్క వ్రాయబడి యున్నవి. ~MENT n.

endow, v.t. (వ్యక్తికి లేదా సంస్థకు) తన అనంతరము ఆస్తిని సంక్రమింపజేయు; (వ్యక్తికి హక్కులు మొ.వానిని) అనుగ్రహించు; (శక్తి, సామర్థ్యము మొ.వానిని) కలుగజేయు (esp. in p.p.). ~MENT n. (~*ment assurance*, insure చేసిన వ్యక్తికి, నిర్ణీతమగు మొత్తమును కొంత వయస్సువచ్చిన తరువాత, లేదా ఈలోగా అతడు మరణించినచో అతని వారసులకు ఇచ్చుట).

endue, in-, v.t. (దుస్తులు మొ.వి, also fig.) ధరించు, తొడుగుకొను; (వ్యక్తికి) తొడుగు; (usu. pass.) (వ్యక్తికి గుణములు మొ.వానిని) కలుగజేయు, సమకూర్చు.

endurance, n. సహనశక్తి, సహించుట, ఓర్పు; మన్నిక.

endur|e, v.t. & i. (బాధ మొ.వానిని) అనుభవించు; తలఒగ్గు: సహించు, ఓర్చుకొను; చాల కాలముండు, మను. ~ABLE a., ~ingLY^2 adv., ~ingNESS n.

endways, -wise, adv. ప్రేక్షకుని వైపునకు కొన ఉండునట్లుగా, నిలువుగా, లేదా ముందువైపుగా; కొనతో కొన కలియునట్లుగా.

-ene, suf. Hydro-carbon ల పేర్లకు సహకరించు పదాంశము, *benzene, camphene*.

enema, n. ఆసన ద్వారముగుండా ద్రవ, లేదా వాయు పదార్థములను లోపలికెక్కించుటకు; అందుకు వాడెడు పిచికారీ గొట్టము.

enemy, n. శత్రువు, విరోధి, ప్రతిపక్షమువాడు; 1. *the E~*, దయ్యము, పిశాచము; శత్రు సైన్యమునకు, లేదా శత్రువర్గమునకు చెందిన వాడు, శత్రుసైన్యము, లేదా శత్రువుల ఓడ; (colloq.) *how goes the ~*, ఇప్పుడు టైమెంత? 2. adj. శత్రువులకు సంబంధించిన, చెందిన (*~ ships, aircraft, alien; destroyed, by ~ action*).

energet|ic, a. & n. చురుకుదనము గల, శక్తి గల; (n. pl.) శక్తిశాస్త్రము ఊర్జావిజ్ఞానము. ~ICALLY adv.

energic, a. (rare). = prec.

energize, -ise, v.t. & i. (వ్యక్తికి లేదా ఒక పనికి) బలము చేకూర్చు, శక్తిమంతముచేయు; (v.i) శక్తిని ప్రదర్శించు.

energumen, n. దయ్యము పట్టినవాడు; మిక్కిలి ఉత్సాహవంతుడు; పిచ్చివాడు.

energy, n. 1. శక్తి, బలము, సామర్థ్యము; చైతన్యము, ఓజస్సు; యత్నము, ప్రయత్నము; (pl.) వైయక్తిక శక్తి సామర్థ్యములు, as *devote your energies to this*; (నిద్రాణ) శక్తి. 2. (phys.). *Actual ~*, క్రియాత్మకశక్తి; *kinetic ~*, గతిజశక్తి; *motive ~*, చాలకశక్తి (ఒకవస్తువు చలనము వలన పనిచేయగల శక్తి); *potential ~*, స్థితిజశక్తి; *static ~*, స్థాయీశక్తి; *latent ~*, నిగూఢశక్తి (ఒక వస్తువునకు, ఇతరవస్తువులతో గల సంబంధమువలన కలుగు ఒత్తిడి ఫలితముగా లభించు క్రియాకారకశక్తి); CONSERVATION *of ~*; *mass ~*, ద్రవ్యశక్తి.

enervate¹, a. (భౌతిక, నైతిక, సాహిత్యాది) దార్ఢ్యము లోపించిన.

enerv|ate², v.t. (భౌతికాది) దార్ఢ్యము సన్నగిల్లజేయు. ~ATION n.

enface, v.t. (bill మొ. వాని మీద) వ్రాయు, అచ్చొత్తించు, ముద్రవేయు. ~MENT n.

en famille, adv. ఇంటివద్ద, తన కుటుంబము మధ్య. [F]

enfant terrible, n. కొంటెప్రశ్నలువేయు బిడ్డ, చిలుకపలుకులు పలుకు బిడ్డ. [F]

enfeeble, v.t. బలహీనముచేయు, నీరసపరచు. ~MENT n.

enfeoff, v.t. (వ్యక్తిని) ఆస్తికి కర్తగాచేయు; (fig.) సంక్రమింపజేయు, అప్పగించు.

enfeoffment, n. (ఆస్తిని) సంక్రమింపజేయుట; అట్లు సంక్రమింపజేయు పత్రము.

en fete, adv. & pred. a. ఉత్సవ సంరంభముతో, వినోదార్థము ధరించిన దుస్తులతో. [F]

enfetter, v.t. సంకెళ్ళువేయు, బద్ధునిచేయు; (lit. & fig.), బానిసగాచేయు.

enfilade, n., & v.t. 1. ఈచివరనుండి ఆచివరకు గల మనుష్యుల, లేదా నిర్మాణముల వరుసలను నాశముచేయు తుపాకిగుండు మొ. వి. 2. v.t. (సైన్యము, త్రోవ మొ. వానిని) తుపాకిగుండ్లకు ఎరచేయు.

enfold, in-, v.t. (వ్యక్తి మొ. వారిని) చుట్టివేయు, ఆచ్ఛాదించు, కప్పివేయు; ఆలింగనము చేయు, కౌగలించు; మడుచు, మడతలుపెట్టు.

enforc|e, v.t. (వాదము మొ. వానిని) నొక్కి వక్కాణించు, ఒప్పించు, బలవంతముచేయు, ఒత్తిడిచేయు, బలాత్కారముచేయు; (పనిని నడవడిని, వ్యక్తికి) విధించు; (చట్టము మొ. వానికి) విధేయులై యుండవలెనని నిర్బంధించు. ~ABLE a., ~dLY² adv., ~MENT n.

enframe, v.t. (చిత్రము మొ. వానిని) చట్రములో అమర్చు; చట్రమువలె అమరు.

enfranch|ise, v.t. స్వాతంత్ర్యమిచ్చు, (నగరమునకు) పౌరహక్కులను ప్రసాదించు, || (esp. that of representation in Parliament); (వ్యక్తికి) ఓటు హక్కు నిచ్చు. ~ise-MENT n.

engag|e, v.t. & i. ఒప్పందము చేసికొను, కరారు చేసికొను (esp. of marriage, *~ed couple*). 2. (నౌకరును) పనిలో పెట్టుకొను, (seat లు, బండి మొ. వానిని) ముందుగా ఆకట్టి ఉంచు. 3. (చేయుటకు) మాట ఇచ్చు, హామీ ఇచ్చు; *~e for*, పూచీపడు, వాగ్దానము చేయు. 4. ప్రేరేపించు, ప్రోత్సహించు; ఆకర్షించు, మోహము కలిగించు, (esp. in part.). ~ingLY² adv. 5. (archit.). (స్తంభమును) గోడలో బిగించు; (ఒకదానితో నొకటి) కలుపు, లంకె వేయు. 6. (దృష్టిని) ఆకట్టుకొను, తీరిక లేకుండు (usu. pass.). 7. (రాజకీయములు మొ.నిలో) ప్రవేశించు. 8. (సైనికదళములను) యుద్ధమునకు తలపడునట్లు చేయు; యుద్ధమునకు తలపడు, పోరాడు. ~eMENT n.

en garçon, adv. & pred. a. బ్రహ్మచారిగా, అవివాహితుడుగా.

engarland, v.t. పూలమాల వేయు, (పూలు మొ.నితో) దండ గ్రుచ్చు, హారము కూర్చు.

engender, v. t. కలిగించు, పుట్టించు.

engine, n., v.t. ఇంజను, యంత్రము. =STEAM-~; FIRE-~; (hist) యుద్ధములోవాడెడు యంత్రము, యుద్ధపరికరము; యంత్రము, సాధనము; || *~-driver* (of ~, esp. locomotive); *~-lathe*, యంత్రచోదితమగు నట్టిది; *~-turning*, యంత్రముతో లోహముపై design చెక్కుట. 2. v.t. (ఓడ మొ. వానిలో) యంత్రము(ల)ను అమర్చు.

engineer¹, n. 1. సైనిక రక్షణ సాధనముల నమూనాలు తయారుచేసి నిర్మించు నిపుణుడు; అట్టి శిల్పుల దళము (*E~s*) లోని సిపాయి; 2. (Also *civil ~*), వంతెనలు, కాలువలు మొ. వానిని నిర్మింపజేయు నిపుణుడు; యంత్ర నిర్మాత. 3. యంత్ర చోదకుడు. ~SHIP n.

engineer², v.i. & t. ఇంజనీరుగా పనిచేయు; వంతెనలు, కాలువలు, కట్టడములు మొ. వానిని నిర్మించు, నిర్మింపజేయు; (colloq) ఏర్పాటుచేయు, కల్పించు, కావించు.

enginery, n. యంత్రములు, యంత్రసముదాయము.

engird(le), vv.t. నడికట్టు(వలె) చుట్టుకొను.

|| **Englander,** n. *Little ~*, సార్వభౌమాధికారమును వ్యతిరేకించువాడు.

English¹, a. & n. 1. England దేశమునకు సంబంధించిన; *the ~*, England దేశస్థులు; ఆంగ్లేయులు, ఆంగ్ల సైనికులు. 2. ఆంగ్ల భాషకు సంబంధించిన. 3. n. ఆంగ్లభాష (*the king's, queen's, ~*, as *mishandle the queen's ~*); *Old ~*, క్రీ.శ. 1150 కి పూర్వము వాడుకలో నుండిన ప్రాచీన ఆంగ్ల భాష; *Middle ~*, (క్రీ.శ. 1500 కు పూర్వము వాడుకలోనుండిన మధ్యయుగపు ఆంగ్ల భాష); *in plain ~*, స్పష్టమైన మాటలలో. 4. అచ్చుదిమ్మె పరిమాణము; *Early ~* STYLE.

english², v.t. (arch., affected). ఆంగ్లీకరించు, ఆంగ్లమునకు తర్జుమా చేయు.

engorge, v.t. ఆబగాతిను, పేరాసతో మ్రింగు, (pass.) కూరికూరియుండు, అధికముగా తిని యుండు; (Path.) రక్తము గడ్డకట్టు. ~MENT n.

engraft, in-, v.t. నడుమను పెట్టు, లోపల ఉంచు; (ఒక చెట్టుకొమ్మను మరియొక చెట్టు కొమ్మతో కలిపి) అంటుకట్టు; (అభిప్రాయములు మొ. వానిని మనస్సున) నాటు, (ఒక వస్తువును మరియొకదానిలో) ఇముడ్చు, కలుపు, చేర్చు.

engrail, v.t. అంచును రంపపుపండ్లవలె చేయు.

engrain, in-, v.t. (రంగు మొ. వానిని) గాఢముగ అంటునట్లుచేయు; (usu. fig.) (మనస్సున) నాటుకొనునట్లుచేయు.

engrave, v.t. ప్రమాను మొ. వానిపై చిత్తరువులుచెక్కు, చిత్రించు, (కొయ్య మొ.వానిని) చిత్తరువులుగా చెక్కు; (fig.) మనస్సులో ప్రగాఢమగు ముద్రవేయు; అచ్చువేయుటకు లోహఫలకములపై (చిత్తరువులు మొ. వానిని) చెక్కు.

engraving, n. కృదర్థములలో; esp. చెక్కిన లోహఫలకముతో అచ్చువేసి తీసిన చిత్తరువు మొ. వాని ప్రతి.

engross, v.t. (దస్తావేజును) పెద్ద అక్షరములలో వ్రాయు; న్యాయశాస్త్ర పరిభాషలో తెలియజేయు; (hist.) (ధాన్యము మొ. వి) గుత్తగొనుటకై ఉన్న సరకంతయు కొనివేయు; (మాట్లాడుటకు మరియొకరికి అవకాశమీయకుండ ఒకడే) గుత్తగొనినట్లు సంభాషించు; (వ్యక్తిని, వ్యక్తి దృష్టిని, కాలమును) ఆకట్టుకొను, ఆకర్షించు, లీనముచేయు, నిమగ్నముచేయు; esp. in p.p. ~*ed in* subject etc. ~MENT n.

engulf, in-, v.t. తటాలున ముంచివేయు, మ్రింగివేయు, లోనికి ఈడ్చుకొను. ~MENT n.

enhance, v.t. పెంచు, ఎక్కువచేయు, అధికముచేయు. ~MENT n.

enharmon|ic, a. (mus.). అర్ధస్వరముకంటె తక్కువ అంతరము, లేదా విరామము గల దానికి సంబంధించిన. ~ICALLY adv.

enigma, n. సమస్య, గూఢప్రశ్న; అర్థము కాక తికమకపెట్టెడి వ్యక్తి, లేదా అట్టి వస్తువు. enigmatIC(AL) aa., enigmaticalLY[2] adv., ~tIZE(3) v.t.

enisle, in-, v.t. (poet.). ఒక ద్వీపముగా మార్చు; ద్వీపములో ఉంచు; వేరుగా ఉంచు, ఒంటరిగా ఉంచు.

enjambment, n. (pros.). ద్విపద రెండవ చరణముతో పూర్తిచేయక వాక్యమును పొడిగించుట.

enjoin, v.t. నిర్దేశించు, విధించు; ఆదేశించు, ఆజ్ఞాపించు; ఉత్తరువు జారీచేయు; (Legal) న్యాయస్థానపు ఉత్తరువుద్వారా నిషేధించు.

enjoy, v.t. ~ *oneself,* ఆనందించు, సంతోషించు. ~ABLE a., ~ableNESS n., ~abLY[2] adv.; భోగించు; అనుభవించు, as ~ *poor health.* ~MENT n.

enkindle, v.t. మండించు, వెలిగించు, ప్రకాశవంతముచేయు, రగిలించు; ఉద్రేకమును రెచ్చగొట్టు.

enlace, v.t. గట్టిగా చుట్టుకొను; కౌగలించుకొను. ~MENT n.

enlarge, v.t. & i. విస్తరింపజేయు, పెద్దదిగాచేయు. విశాలమగునట్లుచేయు; (arch.) సడలించు, వదలివేయు; పెద్దదిగాఅగు, (Photography లో) photo ను మరింత పెద్దదిగాచేయు. ~MENT, ~ER[1], nn.

enlight|en, v.t. విశదముచేయు, సవివరముగ చెప్పు, (poet.) ప్రకాశింపజేయు, ప్రస్ఫుటముచేయు; జ్ఞానముగలిగించు, దురభిమానము మొ. వాని నుండి విముక్తిని చేయు (esp. in p.p.). ~MENT n.

enlink, v.t. గొలుసు వలె కూర్చు, కలుపు, జోడించు.

enlist, v.t. & i. సైన్యములో చేర్చుకొను, చేరు, (*~*ed man,* సాధారణ సిపాయి); (వ్యక్తులు, ప్రకృతిశక్తులు మొ. వాని) సహకారమును సంపాదించు. ~MENT n.

enliven, v.t. (వ్యక్తులు, మనోభావములు, వర్తకము మొ.వానికి) చైతన్యము గలిగించు, చురుకు పుట్టించు, (చిత్రము మొ.వానికి) జీవకళ కలిగించు.

en masse, adv. మొత్తముగా, అందరును కలిసి. [F]

enmesh, v.t. వలలో(వలె) చిక్కుకొనునట్లు చేయు. enmeshMENT n.

enmity, n. అసహ్యము; విరోధము, ద్వేషము, శత్రుత్వము, పగ, వైరము.

ennead, n. నవకము, తొమ్మిది (ప్రవచనములు, పుస్తకములు, విషయములు).

ennoble, v.t. (వ్యక్తికి) గొప్పతనము గలిగించు, ఘనతను చేకూర్చు, ఉన్నతినిగలిగించు. ~MENT n.

ennui, n. (ఉద్యోగము లేదా ఆసక్తి లేనందు వలన కలుగు) గ్లాని, బడలిక, నిరుత్సాహము, మానసికమైన అలసత. ~ED[2], ennuye, aa.

enormity, n. మితిమీరిన దౌష్ట్యము, దుర్మార్గము; మహాపరాధము, పాతకము.

enormous, a. మిక్కిలి పెద్ద, అంతులేని, అపరిమితమైన, వికృతమైన, ~ *beast,* పెద్ద జంతువు; ~ *difference,* అంతులేని భేదము. ~LY[2] adv., ~NESS n.

enosis, n. Greeceతో Cyprus కలియుట. [Gk.]

enough, a. (poet.) enow, a., n., & adv. చాలినంత, వలసినంత, సమగ్ర, as (adj.) (~-*apples,* ~ *beer,* ~ *noise to wake the dead*); n. సమృద్ధి, *we have* ~ *of everything except beer*; ~!, ఇంక మాట్లాడకు!; *cry* ~, ఓటమి ఒప్పుకో; *I have had* ~ *of him,* నాకు వానితో విసుగెత్తినది; *you have done more than* ~, చేయగలిగినంత చేసితివి; (adv.) అవసరమైనంతగా, *he does not* ~ *realize the difficulties,* ఉన్న చిక్కులను వాడు సమగ్రముగ గుర్తింపలేదు; *she sings well* ~, ఆమె బాగానే పాడుతుంది; *oddly* ~, *he lost his purse,* వాడు purse పోగొట్టుకొనుట చిత్రము.

enounce, v.t. వివరముగా చెప్పు; ప్రకటనము గావించు, (వర్ణములను విడివిడిగా) పలుకు. ~MENT n.

en passant, adv. మార్గమధ్యమందు; ప్రాసంగికముగా, అనుషంగికముగా; (Chess) రెండు గళ్లు ముందుకు కదులు బంటును మధ్యలో చంపివేయు. [F]

en pension. See PENSION.

en prise, phr. (Chess). పావునుచంపు స్థితిలో. [F]

|| **enquire, enquiry.** See INQUIRE, INQUIRY.

enrage, v.t. కోపము తెప్పించు, రెచ్చగొట్టు (~*d at, by, with*).

en rapport, adv. సంబంధించి, అనుగుణముగా.

enrapture, v.t. ఆనందము కలిగించు, పారవశ్యము గలిగించు.

enregiment, v.t. (వ్యక్తులను) దళములుగా ఏర్పరచు; శిక్షణఇచ్చు.

en regle, adv. యథోద్దిష్టముగా, విహితరీతిని. [F]

enrich, v.t. ధనవంతునిగాచేయు, సంపన్నముగావించు; (వస్తుప్రదర్శనశాల, పుస్తకము మొ. వానికి) క్రొత్తవానినిచేర్చు; (గుణము, రుచి మొ. వానిని) అధికముచేయు, పెంపొందించు. ~MENT n.

enrobe, v.t. దుస్తులువేయు, ఉడుపులుతొడుగు.

enrol, -ll, v.t. (వ్యక్తిపేరు మొ. వానిని) (esp. సైనికుల) జాబితాలో ఎక్కించు, వ్యక్తిని సంఘమునందు సభ్యుడుగచేర్చు. ~MENT n.; దస్తావేజు మొ. వానిని న్యాయస్థానపు record లలో దాఖలుచేయు; నమోదుచేయు; ప్రశస్తముచేయు.

en route, adv. త్రోవలో, మార్గమధ్యములో.

ens, (pl. n. *entia*). తత్త్వము.

|| **Ensa**, n. సైనికులకు వినోదము కలిగించుటకై ఏర్పడిన సంస్థ.

ensample, n. (arch.). = EXAMPLE, ఉదాహరణము, దృష్టాంతము.

ensanguined, a. నెత్తురు మరకలుగల, రక్తమయమైన.

ensconce, v.t. (గుప్తము, సురక్షితము అగు స్థలమున) నెలకొల్పు, స్థిరపరచు, పదిలపరచు, దాచు.

ensemble, n. (Also *tout* ~), సమష్టి, మొత్తము; (Mus.) బృందగానములో సామరస్యము. [F]

enshrine, v.t. (స్మారకవస్తువు మొ. వానిని) ఆలయమున ప్రతిష్ఠించు, (అమూల్య వస్తువునకు, lit. & fig.) పవిత్రస్థానమగు. ~MENT n.

enshroud, v.t. పూర్తిగమూయు, కప్పివేయు, కనబడకుండచేయు, మరుగుపరచు.

ensiform, a. ఖడ్గాకారముగల; ~ *cartilage*, రొమ్ము ఎముకల గూటికంటుకొనియుండు ఖడ్గాకారపు ఎముక.

ensign, n. 1. (అధికారము మొ. వాని) చిహ్నము, ధ్వజము, పతాక; *red* ~, వాణిజ్యనౌకల జావుటా లేదా జండా. 2. ధ్వజమును పట్టుకొనియుండువాడు. ~CY n.

ensilage, n., & v.t. పశుగ్రాసమగు పచ్చిగడ్డిని ఎండిపోకుండ గోతులలో భద్రపరచు(ట), అట్లు భద్రపరచిన పచ్చిగడ్డి.

enslave, v.t. (వ్యక్తిని) దానినిగాచేయు. ~MENT n.

enslaver, n. మోహము కలుగజేయు స్త్రీ, మోహిని.

ensnare, v.t. వలలోవేసికొను (lit. & fig.).

ensoul, in-, v.t. ఆత్మగలవానిగచేయు, ఆత్మస్థైర్యమును కలిగించు.

ensphere, v.t. చుట్టుకొను, పరివేష్టించు, ఆవరించు.

ensue, v.i. & t. తరువాత సంభవించు; పరిణమించు; (Bibl.) వెదకుచుపోవు.

ensure, v.t. భద్రతచేకూర్చు; (ఒకపని జరుగునని) ఖండితముగచెప్పు, ఖాయపరచు, నచ్చచెప్పు; (ఒకనికొరకు ఒక వస్తువును) భద్రపరచు; (formerly) = INSURE.

enswathe, v.t. (కురుపు మొ. వానికి) కట్టుగట్టు; (lit. & fig.). ~MENT n.

-ent, suf. నామములను విశేషణములను నిర్మించుటలో నిది యనుబంధముగ చేరును (దీని ఉపయోగము French, Latin భాషలకు పరిమితము).

entablature, n. (archit.). స్తంభాగ్రమున చిత్తరువులు చెక్కిన భాగము.

entablement, n. విగ్రహపీఠము పైన విగ్రహమునకు దన్నుగానుండెడు తిన్నె(లు).

entail[1], n. దానవిక్రయాధికారములు లేకుండ వంశ పరంపరగా భూమి ననుభవించునట్లు చేయు వారసత్వపు ఏర్పాటు; ఆ రీతిని లభ్యమైన భూవసతి; (fig.) అన్యాక్రాంతము చేయరాని వారసత్వము (of qualities, beliefs, etc.).

entail[2], v.t. దానవిక్రయాధికారములులేకుండ వంశపరంపరగా అనుభవించునట్లు ఇచ్చు; (ఒకనికి ఒక వస్తువును) అన్యాక్రాంతము చేయు నధికారము లేకుండునట్లు ఇచ్చు; (వ్యక్తిపై ఖర్చు, శ్రమ మొ.వి) విధించు, ఆవశ్యకమును కలిగించు. ~MENT n.

entangle, v.t. చిక్కులలోపడవేయు; (వ్యక్తిని) కష్టములలో చిక్కుకొనునట్లు చేయు; (విషయమును) క్లిష్టము చేయు (lit. & fig.). ~MENT n., (also Mil.) శత్రువు ముందుకు రాకుండ నిర్మించు అవరోధము.

entasis, n. (archit.). స్తంభము మొ.వాని నిడుపాటి భాగముపై గల స్వల్పమైన ఉబ్బెత్తు.

entelechy, n. (philos.). అంతశ్శక్తి యొక్క పరిపూర్ణతాసిద్ధి, పరిపూర్ణ స్థితి, (*Aristotle defines the soul, the Form or E~ of an organized body*); పరిపూర్ణత నిచ్చునట్టిది, ఆత్మజ్ఞాన కారకము.

entellus, n. (Also ~ *monkey*), లంగూరము, India లోని గడ్డపు కోతి, హనుమద్వానరము.

entente, n. (diplom.). రాజ్యముల పరస్పర మైత్రి, మిత్రరాజ్యకూటమి; *E~ cordiale*, 1904 లో Gt. Britain, France ల కూటమి; *the (Triple) E~*, 1908 లో ఆ రెండు దేశములతో Russia మైత్రి. [F.]

enter, v.i. & t. 1. v.i. లోనికి పోవు, లోనికి వచ్చు, ప్రవేశించు; రంగస్థలప్రవేశము చేయు, as *E~ Macbeth*; ~ *into*, సంభాషణ, ఒడంబడిక మొ. వానిలోనికి దిగు, ప్రవేశించు; (వ్యక్తియొక్క భావములు మొ. వానితో) సానుభూతిచూపు; (పథకములు మొ.వానిలో) చేరు, భాగమైయుండు; ~ (*up*)*on*, (ఆస్తిని) స్వాధీనపరచుకొను; (పని) ఆరంభించు. 2. v.t. (స్థలము మొ.వానిలో) ప్రవేశించు; (~ *room* etc.); (మాంసము మొ.నిలో) గ్రుచ్చు; (సైన్యము మొ. నిలో) చేరు; (కుక్కకు) ఆరంభశిక్షణయిచ్చు; (గుర్రమును) మచ్చికచేయు, శిక్షణయిచ్చు; (పట్టీ, పుస్తకము మొ. వానిలో) వ్రాయు, నమోదుచేయు; (పోటీదారుగ వ్యక్తిపేరు) చేర్చు; ~ *an appearance*, (సభ మొ. వానిలో) దర్శనమొసగు; ~ *a protest*, ఆక్షేపణమును, అసమ్మతిని లిఖిత పూర్వకముగ తెలుపు; (విద్యార్థి మొ. వారికి) ప్రవేశమిచ్చు, ఇప్పించు; ~ *up*, (పద్దు పుస్తకము మొ. వానిలో) అన్ని పద్దులు ఎక్కించు. ~ABLE a.

enteric, a. & n. ఆంత్రసంబంధమైన; ~ (*fever*), ప్రేగులకు సంబంధించిన జ్వరము, సన్నిపాతజ్వరము. enterITIS n.

entero- (before a vowel enter-), comb. form of Gk *enteron*, ఆంత్ర-, as ~*lite*, అశ్మరి, కడుపులో గడ్డ మొ. వి; ~*tomy*, ఆంత్రవిచ్ఛేదము.

enterprise, n. (సాహసముతో కూడిన) యత్నము, ఉద్యమము; ధైర్యము, పూనిక, సాహసము; *he has no* ~, అతనికి ధైర్యసాహసములు లేవు.

enterprising, a. సాహసముగల, ధైర్యశాలియైన. ~LY[2] adv.

entertain, v.t. (ఉత్తర ప్రత్యుత్తరములు, సంభాషణ) నడుపు; వినోదపరచు, మనోరంజనము చేకూర్చు, ~ING[2] a., ~ingLY[2] adv.; ఉపచార పూర్వకముగ సత్కరించు, ఆతిథ్యమిచ్చు, (అభిప్రాయము మొ. వానిని) ఆదరముతో స్వీకరించు.

entertainment, n. కృదర్థములలో; esp. వేడుక వినోదము; *much to my* ~, వినోద ప్రదర్శన, (|| ~ *tax*, వినోదపుపన్ను).

enthral(l), v.t. దాసునిగ చేసికొను, (usu. fig.), మోహముకలిగించు, ముగ్ధునిచేయు, మరులుగొలుపు. enthralMENT n.

enthrone, v.t. (రాజు, bishop మొ. వారికి) పట్టముగట్టు, సింహాసనాసీనుల గావించు, (also fig.). ~MENT n.

enthronization, n. గద్దెపై నిలుపుట, పట్టాభిషేకము, (lit. & fig.).

enthuse, v.i. (colloq.). ఉత్సాహముచూపు.

enthusiasm, n. (ఒక ఉద్దేశము, ధ్యేయసాధన

మొ. వానికై) గట్టి పట్టుదల, అత్యుత్సాహము, వీరావేశము.

enthusiast, n. అత్యుత్సాహి, వీరావేశము గలవాడు; ~IC a., ~ICALLY adv.; భ్రాంతి పొందినవాడు, ఊహాసాధ్యములలో విహరించువాడు.

enthymeme, n. (logic). ఒక ప్రతిజ్ఞావాక్యము లోపించిన న్యాయము, లుప్తన్యాయము.

entice, v.t. ఆకర్షించు, ఆశచూపి వలలో వేసికొను. ~MENT n.

entire, a. & n. సర్వ(ము), సకల(ము), సమస్త(ము), పూర్ణ(ము), అఖండ(ము); శిథిలముకాని(ది); విత్తులు కొట్టని(ది); వినాయింపులేని, నిరుపాధిక; ~ *affection*, కేవల(ము); *an ~delusion*, కేవల (భ్రాంతి); అవిచ్ఛిన్న(ము); శుద్ధ(ము), అమిశ్రిత(ము).

entirely, adv. పూర్తిగా, యావత్తు, నిశ్శేషముగా; కేవలము.

entiret|y, n. పూర్ణత, esp., (*in its ~y*), పూర్తిగా, మొత్తము; (Law) *possession by ~ies*, (అవిభక్తమగు ఆస్తి అనుభవము).

entitle, v.t. (పుస్తకము మొ. వానికి) పేరుపెట్టు; (వ్యక్తికి) బిరుదునిచ్చు; హక్కు కలిగించు, అర్హత కలిగించు.

entit|y, n. (వస్తువుయొక్క) అస్తిత్వము; అస్తిత్వముగల వస్తువు. entitATIVE a.

ento-, comb. form of Gk *entos*, లోపలి., అంతర్-; *~-parasite*, *~-zoon*, దేహమునందు ఒదిగియుండు పరోపజీవి; *~-phyte*, ఒక జంతువులో లేదా మొక్కలో పెరుగు మరియొక మొక్క.

entomb, v.t. సమాధిలో లేదా గోరీలోపెట్టు (lit. & fig.); సమాధిగా ఉపయోగపడు. ~MENT n.

entomic, a. కీటక సంబంధమైన, క్రిమిసంబంధ పురుగులకు సంబంధించిన.

entomo-, in comb. క్రిమి, కీటకమైన; *~lit*, శిలీభూతక్రిమి; *~phagous*, క్రిమిభక్షక.

entomolog|y, n. కీటకవిజ్ఞానము, కీటకశాస్త్రము, క్రిమి విజ్ఞానము. entomologiCAL a., ~IST n., ~IZE v.i.

entourage, n. పరిసరములు; పరివారము. [F]

en-tout-cas, n. నీడనిచ్చు గొడుగువంటి నిర్మాణము; ఒకరకపు tennis court. [F]

entracte, n. నాటక ప్రదర్శనములో అంకము ముగిసిన తరువాత మరో అంకము ప్రారంభమగుటకు ముందు జరుగు వినోద ప్రదర్శనము, విష్కంభము. [F]

entrails, n. ప్రేగులు; (fig.) (భూమి మొ. వాని) లోపలిభాగము.

entrain, v.t. & i. esp. (సైనికులను) రైలు ఎక్కించు; (సైనికులు) రైలుఎక్కు.

entrammel, v.t. చిక్కులలో ఇరికించు; ప్రతిబంధము కలిగించు.

entrance[1], n. లోపలికి వచ్చుట లేదా లోపలికి పోవుట; నాటకములో నటుని రంగస్థల ప్రవేశము; (అధికారము మొ. వానిలో) ప్రవేశించుట, ఆరంభించుట; ప్రవేశార్హత, ప్రవేశించుటకు హక్కు; (in full ~ *fee*), club, school మొ. వానిలో చేరినపుడు చెల్లించు ఫీజు; ద్వారము, తలుపు మొ. వి.

entrance[2], v.t. సమాధి స్థితిని కలుగజేయు; (సంతోషము, భయము మొ. వానితో) ఉక్కిరిబిక్కిరిచేయు; సమాధ్యవస్థ యందువలె పరవశునిచేయు ~-MENT n.

entrant, n. (గది, ఉద్యోగము, పోటీ మొ. వానిలో) ప్రవేశించువాడు.

entrap, v.t. బోనులో(వలె) చిక్కించుకొను, వలలో వేసికొను, లోబరచుకొను, మోసగించి నశింపజేయు.

entreat, v.t. (Also ~ *of*) వేడుకొను, ప్రార్థించు, బతిమాలుకొను. ~ingLY[2] adv.; (Bibl.) *evil* ~, చెడుగాచూచు.

entreaty, n. వేడుకొనుట, ప్రార్థన, అభ్యర్థన.

entrechat, n. నృత్యములో ఎగురునపుడు మడమలు పలుమార్లు ఒకదానికొకటి తగులుట. [F]

entrecote, n. (cookery). ప్రక్క ఎముకల నుండి కోసి వండిన మాంసపుముక్క. [F]

entree, n. ప్రవేశాధికారము, ప్రవేశించు హక్కు; || భోజనము వడ్డించునపుడు నడుమ వడ్డించు పదార్థము.

entremets, n. విశేషభక్ష్యము, ఉపభక్ష్యము, ఫలాహారము, అనుపానము. [F.]

entrench, in-, v.t. & i. చుట్టును కందకము త్రవ్వు, (also fig. esp., ~ *oneself*, రక్షించుకొను); (rarely) అతిక్రమించు, అక్రమముగా ప్రవేశించు. ~MENT n.

entre nous, adv. మన ఇద్దరిలోనే, రహస్యముగా, మనలో మాటగా. [F]

entrepot, n. సరకుల ఉగ్రాణము, గిడ్డంగి, ఎగుమతి దిగుమతులు జరుగు వాణిజ్య కేంద్రము. [F]

entrepreneur, n. తన ఇచ్ఛానుసారముగా వాణిజ్యమును నడుపగల వర్తకుడు; మధ్యవర్తిగ పనిచేయు contractor. [F]

entresol, n. (భవనములో) మొదటి అంతస్తుకు, క్రింది అంతస్తుకు నడుమగల మిద్దె [F]

entropy, n. (phys.). (యంత్రములో) ఉష్ణశక్తిని యాంత్రికశక్తిగా మార్పిడిచేయుటలో ఉష్ణశక్తియొక్క అభావపరిణామము, జడోష్ణత.

entrust, in-, v.t. ఒప్పగించు; నమ్మి అధీనముచేయు.

entry, n. లోపలికి వచ్చుట, లేదా లోపలికి పోవుట, ప్రవేశము, లాంఛనపూర్వకమైన ప్రవేశము; (Law) స్వాధీనము చేసికొను, భుక్తము గావించుకొను; ద్వారము, ప్రవేశ మార్గము, నది ముఖద్వారము. 2. Record లలో, పద్దుపుస్తకములు మొ. వానిలో నమోదుచేయుట, దాఖలాగా వ్రాయుట; అట్లు నమోదుచేసిన అంశము, ఆరోపము; (*bookkeeping by double, single*, ~, ఒక్కొక్క అంశమును రెండుమార్లు లేదా ఒకమారు పద్దులోనికెక్కించు రీతులు); పరుగు పందెము మొ. వానిలో పాల్గొనువారి పట్టిక.

entwine, in-, v.t. మెలివేయు, పేను, మెలికలుపెట్టు, (lit. & fig.) (ఒక వస్తువు చుట్టును) చుట్టివేయు, పెనవేయు; ఆలింగనముచేయు.

enwist, in-, v.t. మెలికవేయు, మెలిచుట్టు, పురిపేనిచుట్టు, పురివేయు; (ఒక వస్తువును వేరొకదానికి) చుట్టివేయు.

enucle|ate, v.t. వివరించు విశదపరచు (Surg.) కణితి మొ. వానిని దానిపైన ఏర్పడు గుల్ల మొ. వానినుండి వెలికితీయు. ~ATION n.

enumer|ate, v.t. లెక్కించు, లెక్కపెట్టు;; పేర్కొను ~ATION, ~atOR, nn., ~atIVE a.

enunci|ate, v.t. (సూత్రము, సిద్ధాంతము మొ. వానిని) ప్రవచించు; చాటు, ప్రకటించు; (పదములను)ఉచ్చరించు. ~ATION, ~atOR nn., ~atIVE a.

enure, v.i. (& t.) See INURE.

enuresis, n. (path.) అతిమూత్రము, తెలియకయే మూత్రవిసర్జనము జరుగు వ్యాధి.

envelop, v.t. చుట్టబెట్టు, మూయు, కప్పు, ఆవరించు, (Mil.) (శత్రువును) చుట్టుముట్టు. ~MENT n.

envelope, n. ఆచ్ఛాదనము, ఆవరణ; ఉత్తరమునుంచు కాగితపు సంచి, కవరు.

envenom, v.t. (ఆయుధము, గాలి మొ. వానిని) విషపూరితముచేయు; (మనోభావములు, మాటలు, పనులు మొ. వానిని) ద్వేషముతో నింపు; (మనస్సు మొ. వానిని) చెడగొట్టు, చెడుమార్గమునకు త్రిప్పు.

enviab|le, a. అసూయపుట్టించెడి; కోరదగిన, అపేక్షణీయమైన, ఆశింపదగిన, ఈర్ష్యపొందదగిన. ~LY² adv.

envious, a. ఈర్ష్యాపూరితమైన, ఈర్ష్యాళువైన. ~LY² adv.

environ, v.t. (వ్యక్తిని, స్థలమును) చుట్టుకొను, చుట్టు వలయముగ నేర్పడు; (ఆక్రమించుటకై) చుట్టుముట్టు; (రక్షించుటకై) ఆవరించు.

environment, n. పరిసరము, చుట్టుప్రక్కలు; చుట్టుప్రక్కలనున్న వస్తువులు, పరిసర ప్రాంతము, చుట్టుప్రక్కల పరిస్థితులు.

environs, n. pl. చుట్టుప్రక్కల ప్రాంతములు, పట్టణము చుట్టునుండు పల్లెలు.

envisage, v.t. ముఖములోనికి చూచు; (ప్రమాదము మొ. వానిని) ఎదుర్కొను; ఊహించు. ~MENT n.

envoy¹, n. (arch.). గ్రంథకర్త యొక్క ఉపసంహార వాక్యము, గ్రంథము చివరనుండు భరతవాక్యము.

envoy², n. దూత, అసాధారణ దూత, పూర్ణాధికారముగల దూత, రాయబారి, ప్రతినిధి.

envy¹, n. ఈర్ష్య, అసూయ, ఓర్వలేనితనము, ఈర్ష్యకు కారణమైనట్టిది, as *she, her poodle, is the ~ of Bath.*

envy², v.t. అసూయపడు, as *I ~ him, ~ his impudence, ~ him his impudence.*

enwind, v.t. ఒక వస్తువు మరొక వస్తువును చుట్టుకొను, పెనవేయు.

enwomb, v.t. కడుపులో (వలె) దాచు, కడుపులో పెట్టుకొను.

enwrap, in-, v.t. కప్పు, ఆచ్ఛాదించు.

enwreathe, v.t. హారముతో(వలె) చుట్టివేయు, పెనవేయు: పెనవేసికొను, చుట్టుకొను.

enzootic, a. & n. (ఒక ఋతువులో, లేదా ఒక ప్రాంతములో) పశువులు మొ.వానిని తప్పకుండా పీడించెడి (వ్యాధి).

enzyme, n. (chem.). (ప్రకిణ్వము), ఒక సేంద్రియ పదార్థము, ఫేనక ద్రవ్యము.

Eocene, a. (geol.). Tertiary strata కు చెందిన అత్యంత దిగువ భాగమునకు సంబంధించిన.

eon. See AEON.

eosin, n. (colour-photography, microscopy వానిలో ఉపయోగించు) ఎర్రని ప్రకాశవంతమగు ద్రవ్యము.

-eous, suf. = L *-eus* + -OUS, forming adjj. meaning వంటి, తత్సదృశ, ఆ స్వభావముగల; *ligneous,* కొయ్యవంటి; *righteous, courteous, gorgeous, -eous* is a corruption of another suf.; *bounteous, duteous* result from the addition of *-ous* to another suf.

eozoic, a. (geol.). అత్యంత ప్రాచీనకాలమున ప్రాణికోటి అస్తిత్వమును గూర్చిన సూచన లను చూపెడి (భూస్తరమునకు సంబంధించిన).

ep-, in comb. = EPI- before unaspirated vowels.

epact, n. జనవరి 1వ తేదీన చంద్రునివయస్సు; చంద్రమాన సంవత్సరముకంటె సౌరమాన సంవత్సరపు ఆధిక్యము.

eparch, n. (ఒక eparchy తాలూకు) గవర్నరు, మతాచార్యుడు.

eparchy, n. ఆధునిక Greece దేశ విభాగము; (Russian (Gk.) church లో) British అధికారమున నుండు ప్రాంతము.

epaulement, n. (fortif.). రొమ్ము ఎత్తుగల గోడవంటి రక్షణ నిర్మాణము.

epaulet(te), n. అధికారచిహ్నమైన వస్త్రధారణలో భుజముపై ధరించు అలంకారము, భుజకీర్తి; (సాధారణ సిపాయి); *win his ~s,* అధికారి పదవినిపొందు.

epee, n. (కత్తి) యుద్ధములో ఉపయోగించు వాడి మొనగల కత్తి.

epeirogenesis, n. (geol.). మహాదేశ నిర్మాణము, భూగోళము ఖండములుగా విడిపోవు ప్రక్రియ.

epenthesis, n. పదమధ్యాగమము, అపినిహితి, ఒక పదములో ఒక వర్ణమును లేదా ధ్వనిని చేర్చుట. epenthetIC a.

epergne, n. పూలు పండ్లు ఉంచి భోజనపు బల్లమీద మధ్యగా అమర్చెడి; (esp. శాఖల ఆకృతిలోనుండు) ఒక అలంకార వస్తువు.

epexeg|esis, n. అర్థము స్పష్టముచేయుటకు చేర్చు మాటలు, వివరణాత్మకములగు పదములు (e.g. 'difficult *to do*'). ~etIC-(AL) aa., ~eticalLY² adv.

eph-, pref. = EPI-before *h.*

ephebe, n. (Gk Ant.). 18-20 సం.ల మధ్య వయస్సుగల పౌరుడు.

ephemera, (pl. *-ras*), **-eron** (pl. *-rons, -ra*), nn. ఒకదినము మాత్రము జీవించు క్రిమి; mayfly మొ. క్రిమిజాతి; అల్పాయుష్కమగునట్టిది.

ephemeral, a. (వ్యాధులు మొ. వి) ఒక దినముండి తగ్గిపోయెడి; (పురుగులు, పువ్వులు మొ. వి) ఒక్కరోజు, లేదా కొద్ది దినములు మాత్రమే జీవించెడి; అల్పాయుష్కమైన, క్షణభంగురమైన. ~ITY n.

ephemer|is, n. (pl.*-ides*). ఖగోళ శాస్త్రీయ పంచాంగము, గ్రహస్థితి పట్టిక.

ephod, n. యూదు మతాచార్యుడు ధరించు అంగీ.

ephor, n. Sparta నగరములోని 5 గురు ప్రధాన న్యాయమూర్తులలో నొకరు.

epi-, pref. = Gk *epi,* మీద, పైన, వద్ద.

epiblast, n. (biol.). అధికోరకము, బహిస్త్వచము, పిండము పైపొర.

epic, a. & n. యోధుల సాహసకృత్యములను వివరించెడి (కావ్యము, as *Iliad & Odyssey*); పురాణ కావ్యము, ఇతిహాస కావ్యము; *E~ dialect,* పురాణ కావ్యములు వ్రాయుటకు వాడెడు Greek మాండలికము; *national ~,* జాతి చారిత్రిక విశిష్టతను తెలుపు మహాకావ్యము. ~AL a., ~alLY² adv.

epicedium, n. శ్మశాన గీతము, విలాపగీతము.

epicene, a. & n. (Lat. & Gk Gram.) ఉభయలింగమైన, స్త్రీపుంలింగములు రెండిటికిని అన్వయించెడి; స్త్రీపురుష లక్షణములు రెండును గల (వ్యక్తి).

epicentrum, -tre, nn. భూకంపము ఆరంభమగు కేంద్రము, అధికేంద్రము.

epiclesis, -klesis, n. ప్రార్థన.

epicur|e, n. భోజనప్రియుడు, ఉదరపూరణ తత్పరుడు, భోగలాలసుడు. ~ISM(2) n.

epicurean, a. & n. Epicurus (క్రీ.పూ. 300) సిద్ధాంతసంబంధమైన, భోగలాలసుడైన.

epicycle, n. (geom.). పెద్దవృత్తపు పరిధిపై తిరిగెడి చిన్న వృత్తము, ఉపరివృత్తము, epicyclIC a.

epicycloid, n. పరిధి చక్రరేఖ, బాహ్యచక్రజము.

epideictic, a. ప్రదర్శనార్థమైన.

epidemic, a. & n. సంఘమునంతను కలచు

అంటువ్యాధి. (lit. & fig.) (అంటువ్యాధివలె) సంఘమంతటను వ్యాపించెడి. ~AL a., ~alLY² adv.

epidemiology, n. సాంక్రామికరోగవిజ్ఞానము, అంటువ్యాధులకు సంబంధించిన శాస్త్రము.

epiderm|is, n. ప్రాణుల చర్మపు పైపొర, పైచర్మము; (కొన్ని జంతువుల దేహము పైనుండు గుల్ల మొక్క) పైపొర; మొక్క మొక్క పై బెరడు క్రిందనుండు అసలుపొర. ~AL, ~IC, ~OID, epidermoidAL, aa.

epidiascope, n. చిత్రములు తెరపై పడునట్లు చేయు ఒకరకపు లాంతరు.

epigastr|ium, n. ఉదరము యొక్క ఉపరి భాగము. ~IC a.

epigene, a. (Geol.) భూమ్యుపరితలముపై ఉత్పన్నమైన; (of crystals) రూపొందిన నాటినుండి రాసాయనికముగ మార్పుచెందిన.

epigenesis, n. క్రొత్త క్రిమి పుట్టుట, ఉపజని, పశ్చాజ్జని; *theory of* ~, (క్రొత్త జీవిని పూర్వజీవి పరిణత రూపముగ కాక, నూతన సృష్టిగా గ్రహించు సిద్ధాంతము).

epiglott|is, n. ఉపజిహ్వ, కంఠమూలము, ఘంటిక. ~IC a.

epigone, n. అర్వాచీన సృష్టి, ఇటీవలి తరమునకు చెందిన వ్యక్తి.

epigram, n. చమత్కారముతో ముగియు చిన్న పద్యము, సూక్తి. epigrammatIC a., epigrammatICALLY adv., epigrammatIST(3) n., epigrammatIZE(1,2) v.t. & i.

epigraph, n. (శిల, విగ్రహము, నాణెము మొ.వానిపై చెక్కు) శాసనము. epigraphIC a., epigraphIST(2), epigraphY¹, nn.; నీతివాక్యము, ఆదర్శ వాక్యము.

epilepsy, n. మూర్ఛ, అపస్మార వ్యాధి.

epileptic, a. & n. మూర్ఛసంబంధమైన, అపస్మారమునకు సంబంధించిన; మూర్ఛరోగమునకు గురియైన (వ్యక్తి).

epilogist, n. ఉపసంహారము వ్రాయువాడు, లేదా భరతవాక్యము పలుకువాడు.

epilogue, n. గ్రంథ ఉపసంహారము, భరత వాక్యము, నాటకాంతమున నటుడు ప్రేక్షకుల నుద్దేశించి చేయు ప్రసంగము; ‖ (Radio) B.B.C. కార్యక్రమములో మత సంబంధమైన చిట్టచివరి కార్యక్రమము.

epiphany, n. క్రీస్తు అవతారము, అవతారము, క్రైస్తవులు జనవరి 6వ తేదీన జేసికొను పండుగ.

epiphenomenon, n. (med., philos.; pl. *-ena*). అనుషంగిక లక్షణము, ఉపలక్షణము, అప్రాధాన్య లక్షణము.

epiphyte, n. అధిపాదపము, అంటుచెట్టు, వృక్షోపజీవి, ఒక చెట్టుపై పెరుగు మరొక చెట్టు; జంతు శరీరములపై మొలుచు మొక్క. epiphytAL, epiphytIC, aa.

Epirot, n. (Gk) Epirus నివాసి.

episcopacy, n. church మీద bishop ల ప్రభుత్వము, *the* ~, bishop లు.

episcopal, a. Bishop లకు సంబంధించిన; ~ *church*, bishop ల పాలనలో నుండునట్టిది. ~ISM(3) n., ~LY² adv.

episcopalian, a. & n. bishop ల ప్రభుత్వ సంబంధమైన (అనుయాయి); bishop ల పాలనలో నున్న church కి సంబంధించిన సభ్యుడు. ~ISM(3) n.

episcopate, n. bishop పదవి, హోదా, పదవీ కాలము, *the* ~, bishop లు.

episode, n. Gk tragedy లో రెండు chorus ల మధ్య సాగు కథాభాగము; ప్రాసంగికేతివృత్తము, ఉపాఖ్యానము. episodIC(AL) aa., episodicalLY² adv.

epispastic, a. & n. (med.). చర్మము పొక్కునట్లుచేసెడి (పదార్థము).

epistemology, n. జ్ఞానమీమాంస, జ్ఞాన శాస్త్రము, ప్రమాణశాస్త్రము, జ్ఞానము కలుగు ప్రక్రియలనుగూర్చి సదసత్ జ్ఞానములను గూర్చి విచారించు దర్శన శాస్త్రశాఖ.

epistle, n. జాబు, లేఖ (now only joc.); క్రైస్తవమత ప్రవక్తలలో ఒకరు వ్రాసిన లేఖ, దానితోగూడిన బైబిలు భాగము; లేఖా రూపమగు కావ్యము.

epistolary, a. జాబు సంబంధమైన లేఖాత్మక, లేఖోచిత.

epistoler, n. (eccl.). Bible లోని Epistle భాగ పాఠకుడు, (cf. GOSPELLER).

epistrophe, n. (rhet.). వాక్యములుగాని పాదములుగాని ఒకే పదముతో ముగియు పాదాంత యమకము.

epistyle, n. (archit.). స్తంభము పైనుంచెడి పెద్ద రాయి. = ARCHITRAVE.

epitaph, n. సమాధిపై చెక్కిన వాక్యములు, గోరీమీది వ్రాత.

epithalam|ium, n. (pl. *-iums, -ia*). శోభనపు పాట, లేదా పద్యము.

epithel|ium, n. ఉపకల, శరీరములోని జిగట పదార్థమును కప్పు పొర; (Bot.) నూతన కణములతో కూడిన బెరను, క్రిందిపొర, అంతస్త్వచము. ~iAL a.

epithet, n. విశేషణము, నామము యొక్క గుణమును తెలుపునది. ~IC(AL) aa., ~icalLY² adv.

epitom|e, n. సంగ్రహము, సారాంశము; సంక్షేపము; (fig.) ఒక వస్తువును సూక్ష్మరూపమున సూచించెడి వేరొక వస్తువు; *man the world's* ~*e*. ~IST(1) n., ~IZE(3) v.t.

epizoon, n. (pl. *-oa*). (ఒక ప్రాణి దేహముపై జీవించు) మరియొక జీవి, ఉపజీవి.

epizootic, a. & n. జంతువులలో తాత్కాలికముగ వ్యాపించెడి (వ్యాధి).

epoch, n. చరిత్ర, విజ్ఞానశాస్త్రము, జీవితము మొ. వానిలో యుగారంభము; *this made an* ~, *an* ~*-making event*, తేదీ; విశిష్ట ఘటనలతోకూడిన చారిత్రక శకము, లేదా యుగము. epochAL a.

epode, n. Horace కవివాడిన భావగీతి ప్రభేదము; Greek బృందగాన కావ్యములోని మూడవ అధ్యాయము (see STROPHE).

eponym, n. ఒక స్థలమునకు, ప్రజలకు, లేదా ఒక సంస్థకు తన పేరుపెట్టువాడు. eponymOUS a.

epopee, n. మహాకావ్యము, లేదా కవిత.

epos, n. లిఖిత రూపముకాని ప్రాచీన మహాకవిత; మహాకావ్యము.

epsilon, n. Greek వర్ణమాలలో (E, ε) అను అక్షరము (f. ETA).

Epsom, n. Surrey మండలములోని పట్టణము; ~ *salt(s)*, భేదిఉప్పు, విరేచకలవణము; ~ పట్టణములో గుర్రపుపందెము జరుగు ప్రదేశము; గుర్రపు పందెములనుగూర్చి ఆ ప్రదేశమున జరుగు ప్రధానసభ.

equa|ble, a. సరిసమానమైన, హెచ్చుతగ్గులు లేని, నిర్వికారమైన, సమచిత్తతగల. ~BILITY n., ~bLY adv.

equal¹, a. 1. సమాన, తుల్య, సమ, as *twice three is* ~ *to six, the totals are* ~; *talks French and Dutch with* ~ *ease*; *the two are* ~ *in ability*; తగినంత శక్తి సామర్థ్యములుగల; (~ *to the occassion*); ఏకరూపమైన; ~ *laws*, సమఉజ్జీ అయిన, ~ *fight*, సమయుద్ధము; ~ TEMPERAMENT. 2. n. అధికారము, దర్జా. మొ,

వానిలో సమానుడు; *mix with your ~s*, సమస్కంధులతో చేరుము; *he has no ~*, వానికి సాటిలేదు; (pl.) సమాన వస్తువులు; (*if ~s be added to ~s*).

equal², v.t. సమానమగు, సరిపడు.

equality, n. సమానత, సమత్వము, తుల్యత, equal between two or more; *is on an ~ with*, తో సమస్కంధముగనుండు.

equaliz|e, (-ise), v.t. & i. సమానముచేయు, సమీకరించు.(football మొ. వానిలో) ఎదిరి పక్షముతో సమఉజ్జీఅగు. ~ATION n.

equally, adv. సమానముగా, సమభాగములుగా, ఏకరీతిగా.

equanimity, n. సమచిత్తత, సమభావము, శాంతము; మనః స్థైర్యము; విరక్తి, వైరాగ్యము.

equate, v.t. (ఒకదానితో మరొకటి) సమమని తెలుపు, సమానముగ పరిగణించు.

equation, n. సమీకరణము, సరిసమానము చేయుట, ఎక్కువతక్కువలకు మదింపుకట్టుట, సమీకరణము = గుర్తుతో రెండు రాసుల సామ్యమును ప్రకటించు సూత్రము. ~AL a., ~alLY² adv.

equator, n. భూమధ్య రేఖ, అక్ష రేఖ; = EQUINOCTIAL; *magnetic ~*, అయస్కాంతపు ముల్లు ఎటుప్రక్కకు వాలని రేఖ. ACLINIC line.

equatorial, a. భూమధ్యరేఖాసంబంధమైన, తత్సమీపముననున్న; *~telescope*, భూమధ్యరేఖతోపాటుగ తిరిగెడి అక్షమునకు జోడించిన దూరదర్శక యంత్రము, విషువ ద్దూరదర్శక యంత్రము. ~LY² adv.

|| **equerry**, a. & n. 1. (రాజుల) అశ్వశాలాధ్యక్షుడు, సాహిణి, అశ్వపాలకుడు; British రాచనగరులో అధికారి.

equestrian, a. & n. గుర్రపు స్వారీకి సంబంధించిన; *~ statue*, అశ్వికుని ప్రతిమ. 2. n. అశ్వారూఢుడు, గుర్రముపై సాము చేయు వీరుడు.

equestrienne, n. (సర్కసు మొ. వానిలో) గుర్రపు స్వారీ చేయు స్త్రీ.

equi- comb. form, సమాన-; *~angular*, సమాన కోణములు గల.

equidistant, a. సమాంతర, సమాన దూరమున నుండెడి.

equilateral, a. సమభుజ.

equilibr|ate, v.t. (రెండు వస్తువులను) సరితూచు, తూచు, సరితూగునట్లు చేయు; v.i. సరితూగు. ~ATION n.

equilibrist, n. త్రాటిపై నడచువాడు, దొమ్మరి ఆటగాడు.

equilibrium, n. సరితూకము, (lit. & fig.); *a body in stable ~*, పూర్వస్థితి తప్పినను తిరిగి పూర్వ స్థితినే పొందు వస్తువు; (తీర్పు మొ.వానిలో) తాటస్థ్యము, నిష్పక్షపాతము.

equimultiple, n. (usu. pl.). ఒకే కారణాంకములు గల రెండు సంఖ్యలు.

equine, a. అశ్వసంబంధమైన, అశ్వము వంటి.

equinoctial, a. & n. రాత్రింబవళ్లు (కాలము) సమానముగగల; *~ line*, భూమ్యక్షమునకు లంబతలములో ఉండు ఖగోళ వృత్తము; విషువత్కాల ప్రాంతములో జరిగెడి, సంభవించెడి, as *~ gales*; భూమధ్యరేఖ వద్దగల. 2. n. విషువద్వృత్తము; (pl.) విషువత్కాలమున వీచెడి గాడ్పులు.

equinox, n. సూర్యుడు భూమధ్యరేఖను దాటునపుడు రేయింబవళ్లు సమానముగా నుండు రోజు (*vernal ~*, మహావిషువు, మేష సంక్రమణము, మార్చి 20; విషువత్తు; *autumnal ~*, విషువదము, తులాసంక్రమణము, సెప్టెంబరు 22 లేదా 23); (pl.) సూర్యుడు భూమధ్యరేఖను దాటునట్టి రెండు స్థలములు; PRECESSION *of ~es*.

equip, v.t. (నౌక, సైన్యము మొ.వానికి) ఆవశ్యకమైన వాటిని సమకూర్చు; (ప్రయాణము మొ.వానికి) సిద్ధముచేయు, ఆయత్తము చేయు. ~MENT n.

equipage, n. కావలసిన పరికరములు; ప్రయాణము మొ వానికి అవసరమగు సన్నాహము; వాహనము, పరివారము మొ.వి.

equipoise, n. 1. సరితూనిక, (often fig.) సమచిత్తత; సమభారమగు వస్తువు. 2. v.t. సమభారముండునట్లుచేయు, (మనస్సును) స్వస్థముగ నుంచు.

equipoll|ent, a. (బలము, శక్తి మొ.వానిలో) సరితూగెడి, తుల్యబలముగల; (n.) తుల్యబలముగల వస్తువు. ~ENCE, ENCY, nn.

equiponder|ate, v.t. సరితూగునట్లుచేయు. ~ANT a. & n.

equipotential, a. (phys.). సమవిభవ, సమసామర్థ్యముగల.

equitab|le, a. న్యాయమైన, నిష్పక్షపాతమైన. ~leNESS n., ~LY² adv.; (of claims etc.) లిఖిత శాసనమునుబట్టి కాక సనాతన ధర్మమున కనుగుణమైన.

equitation, a. (usu. joc.). గుర్రపుస్వారీ; రౌతుతనము.

equity, n. 1. న్యాయము, ధర్మము. 2. || (*E~*) నటుల వృత్తి సంఘము. 3. (pl.) || నిర్ణీతమైన వడ్డీలేని stocks మరియు shares. 4. ఖర్చులు మొ.వి తీసివేయగా మిగిలిన తనఖా ఆస్తి విలువ.

equival|ent, a. & n. 1. సమానమైన విలువగల; తుల్యార్థక, పర్యాయ (పదము); (Chem.) తుల్య, తుల్యమాన, సమసంయోగ యోగ్యతగల. 2. n. తుల్య ద్రవ్యము; పర్యాయపదము, తుల్యార్థక శబ్దము; తుల్యాంకము. ~ENCE, ~ENCY, nn.

equivocal, a. రెండర్థములుగల, సందిగ్ధార్థముగల; సందిగ్ధ స్వభావముగల; *~ generation*, స్వయంజననము, ఆకస్మికోత్పత్తి; సంశయాస్పద, అనిశ్చిత. ~ITY, ~NESS, nn., ~LY² adv.

equivoc|ate, v.i. సత్యమును కప్పిపుచ్చు, శ్లేషగా మాట్లాడు, రెండర్థములు వచ్చునట్లు చెప్పు. ~ATION, ~atOR, nn.

equivoque, -oke, n. శ్లేష, ద్వంద్వార్థము; సందిగ్ధత, అనిశ్చయార్థము.

-er¹, suf. forming esp. agent nn. from nn. & vbs. Orig. = 'one who has to do with', సంబంధము గల వ్యక్తి అని అర్థమిచ్చు పదములు: *hatter, slater*; *cottager, villager*; also colloq. క్రియాబోధకములు: *header, out-&-outer*, సంఖ్యాబోధకములు: *fiver, tenner*; స్థలమునకు చెందిన వ్యక్తి అని అర్థమిచ్చు పదములు; *Londoner, foreigner*, etc. -er took agent sense: (*clothier*, వస్త్రము గలిగిన వ్యక్తి, దుస్తులు ధరించిన వ్యక్తి). *-or (-our, -ier)* & *-er* may coexist, with or without differentiation (*saviour, -er*; *assertor, -er*); some words apparently double *-er* (*caterer, fruiterer, poulterer*); *-er* is occasionally used to anglicize L *-us* (*astronomer, biographer, chronologer*). Meanings: (1) ఒక పనిని చేయు వ్యక్తి, జంతువు; (2) పరికరము, యంత్రము, సంఘటన మొ.వి (*poker, paper-cutter, deodorizer, eye-opener*); ఒక వస్తువుతో, విషయముతో సంబంధము గల వ్యక్తి, (*hatter, geographer*); (4) స్థలము మొ. వానికి

చెందిన వ్యక్తి, (*Londoner, Britisher*); (5) sl. అంత్యప్రత్యయము చేరుట వలన అపార్థము వచ్చుట (*Rugger, Soccer, footer*, Rugby, Association, football).

-er², suf. నామవాచకములలో విశేషణములలో అంత్యప్రత్యయము, *butler, carpenter, danger; border.*

-er³, suf. forming comparatives, *elder*, BETTER.

-er⁴, suf. esp. న్యాయశాస్త్రమునకు సంబంధించిన పదములకు చేరు అంత్యప్రత్యయము, *cesser, disclaimer, misnomer, user*; also *dinner, supper.*

-er⁵, suf. ఇతర పదములనుండి ఏర్పడు క్రియాపదములకు చేరు ప్రత్యయము (*wander, waver,* from *wend, wave*), లేదా ధ్వన్యనుకరణములపై (*twitter*); *batter, flicker, shimmer, slumber.*

era, n. శకము, *Christian* ~, క్రీస్తుశకము; ~ *of the* HEGIRA; చారిత్రక యుగము; శకారంభదినము.

eradiation, n. కిరణప్రసరణము.

eradic|ate, v.t. నిర్మూలముచేయు, నాశనము చేయు; పీడవదిలించుకొను. ~ABLE a., ~ATION n.

erase, v.t. తుడిచివేయు; నాశముచేయు, లేకుండచేయు. erasABLE a., erasER¹(2), erasURE, nn.

Erastian, a. & n. మతాధిపతులు, లౌకికాధికారమునకు లోబడియుండవలెనను Erastus సిద్ధాంతమునకు సంబంధించిన; n. ఆ సిద్ధాంతానుయాయి. ~ISM(3) n., ~IZE(3) v.t. & i.

Erato, n. భావకవితా సరస్వతి.

ere, prep. & conj. (poet., arch.). వెనుకటి, క్రిందటి, ముందటి; ~ *long*, శీఘ్రముగనే, అచిరకాలములోనే, అనతికాలములోనే; ~ *while* (arch.), వెనుకటి, పూర్వకాలమున.

Erebus, n. (Gk Myth.). నరకమునకు పోవునపుడు ప్రేతాత్మలు ఎదుర్కొను చీకటి; భూమికి పాతాళమునకు నడుమనున్న చీకటి.

erect¹, a. నిటారుగ ఉన్న, నిట్టనిలువుగఉన్న, (lit. & fig.); నిలువుగాఉన్న; పులకరించిన, రోమాంచితమైన. ~LY² adv., ~NESS n.

erect², v.t. తిన్నగా నిలుపు, నిర్మించు, (lit. & fig.); (తరగతులుగా, వర్గములుగా) ఏర్పరచు, స్థాపించు.

erectile, a. నిర్మాణ సాధ్యమైన, తిన్నగా నిలుపుటకు వీలైన; ~ *tissue*, ఉద్రేకము కలిగినపుడు పెద్దదిగా దృఢముగా అగు జంతుధాతువు.

erection, n. నిలుపుట; నిర్మాణము, భవనము, కట్టడము, (lit. & fig.).

erector, n. నిలబడు మనుష్యుడు, వస్తువు మొ. వి; ~ *muscle*, నిలువుగా సాగు కండరము.

eremite, n. విరక్తుడు, ముని. eremitIC(AL) aa.

erethism, n. (path.). అసాధారణమైన ఉద్రేకము, మానసికోద్వేగము.

erg, ergon, n. (phys.). పని, లేదా శక్తి యొక్క ఏకాంశము.

ergatocracy, n. శ్రామిక రాజ్యము, శ్రామిక ప్రభుత్వము.

ergo, adv. (usu. joc.). కాబట్టి, కనుక, అందుచేత. [L]

ergot, n. బూజుపట్టుటవల్ల rye ధాన్యము మొ.వానికి వచ్చు తెగులు; ఔషధమునకు ఉపయోగించెడి ముక్కిపోయిన rye ధాన్యము.

ergotism, n. = prec.; బూజు సోకిన rye ధాన్యపు పిండితోచేసిన రొట్టెను తిన్నందువల్ల వచ్చెడి వ్యాధి.

ericaceous, a. Erica అను అడవి పొద జాతికి చెందిన.

Erin, n. Ireland (దేశపు ప్రాచీన నామము).

Erinys, n. (pl. *Erinyes*). కోపమునకు అధిష్ఠాన దేవత.

eristic, a. & n. (Art) వాదసంబంధమైన; (వాదములో) గెలుపే ప్రధానమని భావించెడి; n. వాదించునేర్పు, వాదకళ.

erl-king, n. Teutonic జానపద కథలలో వచ్చు రాక్షసుడు- ఈతనికి గడ్డము, బంగారు కిరీటము ఉండును - చిన్న బిడ్డలను మోసముచేసి మృత్యువుపున కర్పించును.

ermin|e, n. అడవి పిల్లి; (న్యాయాధిపతుల, ప్రభువుల వస్త్రములకు వాడు) ~ చర్మము; (poet) స్వచ్ఛతకు గుర్తు. ~ED² a.

-ern, suf. in *northern* etc.

|| **Ernie**, n. బహుమతు లీయవలసిన నంబరు చీట్లను నిర్ణయించు పరికరము.

erode, v.t. (ఆమ్లములు, ప్రవాహములు మొ.వి) తినివేయు, క్రమముగా హరింపజేయు, నశింపజేయు. erosION n., erosIVE a.

Eros, n. ప్రణయము, ప్రణయాధిష్ఠానదేవత, మన్మథుడు.

erotic, a. & n. 1. ప్రణయ సంబంధమైన. 2. n. ప్రణయగీతము, శృంగారకావ్యము; శృంగార పురుషుడు, కాముకుడు. ~a n. pl., ~ISM n.

erotism, n. కామోద్రేకము, సురతాభిలాష.

erotomania, n. (path.). ప్రేమోన్మాదము, విరహము.

err, v.i. తప్పులుచేయు, (of statements etc.) తప్పగు, తప్పుగాఉండు.

errand, n. (ఒకరి నియోగము ననుసరించి చేయు) లఘుప్రయాణము, as *run, go,* (*on*) ~*s*, ~*-boy*; అట్టి లఘుప్రయాణ ప్రయోజనము.

errant, a. & n. సాహస కృత్యముల నన్వేషించుచు సంచరించెడి, దేశ సంచారముచేసెడి, దేశదిమ్మరియైన, తప్పుచేసెడి. errANCY n.; (n.) KNIGHT-~.

errantry, n. సాహసము, శౌర్యము.

errat|ic, a. నియమ రహితముగ వర్తించెడు; (వ్యాధులు) ఒక అవయవమునుండి వేరొక అవయవమునకు సంక్రమించెడి; క్రమరహిత, అనియత; (Geol.) ~*ic blocks*, పరిసర భూస్తరములకు అనురూపముగాని భూభాగము. ~ICALLY adv.

erratum, n. (pl. *-ta*). ముద్రణలో లేదా వ్రాతలో వచ్చు తప్పులు, esp. (pl.) గ్రంథములోని తప్పొప్పుల పట్టిక.

erroneous, a. పొరపాటైన, తప్పైన. ~LY² adv., ~NESS n.

error, n. తప్పు, పొరపాటు, as *make, commit, an* ~, CLERICAL ~; తప్పు అభిప్రాయపడుట; తప్పు అభిప్రాయము; *in* ~, తప్పుగా, పొరపాటుగా; ~ *of a planet*, ఒక గ్రహముఉన్న స్థానమునకు, గణితము ప్రకారము ఉండవలసిన స్థానమునకు గల వ్యత్యాసము; (Law) *writ of* ~, చేసిన పొరపాటును దిద్దుటకు తీర్పును మార్చవలసినదిగా ఇచ్చు ఆదేశపత్రము; నియమోల్లంఘనము. ~LESS n.

ersatz, n. & a. ప్రత్యామ్నాయము, బదులుగా మారుగా ఉంచబడిన(ది), ప్రతినిధానము. [G]

Erse, a. & n. Highland Gaelic (ప్రాదేశిక

భాష); (నిఁదార్థములో) Ireland భాష.

erst, adv. (arch.) (Also ~ *while*), పూర్వము, లోగడ.

erubescent, a. ఎర్రబారిన, సిగ్గుచే ఎర్రబడిన, లజ్జారుణమైన.

eructation, n. త్రేనుపు, ఉద్గారము, (lit. & fig., esp అగ్నిపర్వతము ప్రేలుట).

erudite, a. ప్రౌఢ, పాండిత్యముగల. ~LY² adv., eruditION n.

erupt, v.i దంతములు మొలుచు: (అగ్నిపర్వతము) ప్రేలు, పగులు.

eruption, n. ఉద్గారము, విస్ఫోటనము, ఉద్భేదనము, (అగ్నిపర్వతము) ప్రేలుట, పగులుట. ~AL a.; (వ్యాధి, యుద్ధము మొ. వి) అకస్మాత్తుగ పైకి వచ్చుట, వెలికి వచ్చుట; (Path.) (పొక్కులు మొ.) మొలచుట; (దంతములు) మొలచుట.

eruptive, a. పగులనున్న అగ్నిపర్వతపు ప్రేలుడు సంబంధమైన. ~LY² adv., ~NESS, eruptivITY, nn.

-ery, -ry, suf. నామనిష్పాదకము, నామములను గల్పించు నుపయోగించు పదాంశము; (1) వ్యక్తివృత్తి బోధకము; *bakery, pottery, fishery, slavery*; వస్తుసముదాయ బోధకము; *drapery*. (2) వృత్తివ్యాసంగము; *archery, dupery*. (3) ఉత్పత్తి ప్రదేశము; *brewery, vinery, piggery*. (4) ఒరుపు; *foolery*. (5) చేయదగినదంతయు; *popery*.

erysipelas, n. ఒక విధమగు దద్దుర్ల రోగము, అగ్ని విసర్పిణి.

erythema, n. చర్మముపై ఎర్రని దద్దుర్లు లేచు ఒక వ్యాధి.

-es, షష్ఠీ విభక్తి ప్రత్యయము, *ours, yours, hers*.

escalade, n. నిచ్చెనలతో శత్రువుల కోట గోడలు ఎక్కుట, అగ్గ ఎక్కుట.

escalator, n. (ప్రయాణికులను) పైకి, లేదా క్రిందికి చేర్చుటకు చుట్టు తిరిగెడి నిచ్చెన, కదలెడు మెట్లు.

escallonia, n. కొన్ని జాతుల పూలపొదలు.

escallop. See SCALLOP.

escapade, n. పారిపోవుట; కొంటెచేష్ట.

escape¹, n. పలాయనము, తప్పించుకొని పోవుట, వాస్తవిక పరిస్థితులనుండి పారిపోవుట. escapISM n., escapIST n. & a.

escape², v.i. & t. తప్పించుకొను; (v.t.) (వ్యక్తి మొ.వారినుండి) తప్పించుకొను, తప్పిపోవు, *his name had ~d me*. escapEE n.

escapement, n. నిర్గమన మార్గము, గడియారములో చాలకమును నియంత్రకమును కలిపెడి భాగము.

escarp, n., & v t. 1. కోట గోడకు ముందు నిటారుగా నుండు గట్టు. 2. v.t. అట్టి గట్టు ఏర్పరచు. ~MENT n.

-escent, suf. విశేషణ నిష్పాదకము, (forming adjj.) *iridescent, opalescent, alkalescent*.

eschalet. See SHALLOT.

eschat|ology, n. మరణోత్తర విద్య, పరలోక విద్య. ~ologiCAL a.

escheat¹, n. వారసులు లేనందున ఆస్తి ప్రభుత్వమునకు చెందుట; అట్లు ప్రభుత్వపరమగు ఆస్తి.

escheat², v.t. & i. (వారసులు లేని) ఆస్తి స్వాధీనముచేసికొను, వారసులు లేనందున (ఆస్తిని) అప్పగించు.

eschew, v.t. పరిహరించు, విసర్జించు, మానుకొను.

eschscholtzia, n. పసుపు రంగుగల పూలు పూయు ఒక చెట్టు, అహికుసుమము.

esclandre, n. అపనింద, లోకాపవాదము, కలత, అల్లరి. [F]

escort¹, n. కావలాదళము, రక్షకదళము; (ప్రయాణములో) వెంటపోవు పరివారము.

escort², v.t. రక్షణకై వెంటనుండు; ~ *carrier*, రక్షక విమానములను కొనిపోవు విమాన వాహక నౌక.

escribe, v.t. (math.). బహిర్వృత్తమును గీయు, త్రిభుజములోని ఒక భుజమును పొడిగించిన తక్కిన రెండు భుజములను తాకునట్లు (వృత్తము) గీయు.

escritoire, n. కాగితములు మొ.వి పెట్టుకొనుటకు అర అమర్చిన వ్రాతబల్ల.

escrow, n. పత్రములు వ్రాయించుకొన్న వ్యక్తి ఒక షరతు పాటించువరకు మధ్యవర్తి యొద్ద ఉంచు ఒడంబడికపత్రము.

escudo, n. (pl. *-os*). Portugal లోని వెండి నాణెము, ద్రవ్యమానము (Spain, America దేశము లందలి పలు నాణెముల నీపేరుతో వ్యవహరింతురు).

esculent, a. & n. తినుటకుదగిన (పదార్థము), ఆహారయోగ్య (వస్తువు).

escutcheon, n. వంశ లాంఛనము చెక్కిన డాలు; *a blot on his* ~, అతని పేరుప్రతిష్ఠలకు భంగకరము; పేరు చెక్కబడిన ఓడ (వెనుక) భాగము; తాళము రంధ్రముపై కదలెడి మూత.

-ese, suf. నామములను విశేషణములుగ మార్చును· *Japanese, Milanese, Carlylese*.

eskar, -er, n. (geol.). హిమానీయుగాంతరము నదీ లోయలలో ఏర్పడు కంకరగుట్ట.

Eskimo, -quimau, n. (pl. *-os, -oes*). America ఉత్తర ధ్రువప్రాంతము నందుండు మనుష్యులు.

esoteric, a. (of philosophical doctrines etc.) ప్రవేశము గలవానికి లేదా దీక్ష పొందినవానికిమాత్రమేఉద్దేశించిన; (శిష్యులు) ప్రవేశముపొందిన, దీక్షపొందిన; గూఢమైన, రహస్యమైన, గోప్యమైన. ~AL a., ~alLY² adv.

espagnolette, n. France దేశములో కిటికీ గడియ.

espalier, n. తీగెలు మొ. వి ప్రాకుటకుగాను వేసిన పందిరి, దడి; అట్లు ప్రాకించిన తీగె.

esparto, n. (Also ~ *grass*) కాగితముల తయారీకి Spain, ఉత్తర Africa దేశముల నుండి ఎగుమతియగు గడ్డి.

especial, a. శ్రేష్ఠమైన, అపురూపమైన, విశిష్టమైన; (*my ~ friend*, నా ప్రాణస్నేహితుడు; *thing of ~ importance*, విశేష ప్రాధాన్యముగలది; ప్రత్యేకమైన, అసాధారణమైన; (*for your ~ benefit*, ప్రత్యేకముగ నీకొరకు). ~LY² adv.

Esperanto, n. అన్ని దేశములవారికి వ్యవహార యోగ్యముగునట్లు కల్పించిన కృతకభాష.

espial, n. గూఢచారిగ నుండుట, పొంచి పొంచి చూచుట.

espieglerie, n. దుష్టత్వము, దుర్జనత, దుర్మార్గము. [F]

espionage, n. గూఢచార వృత్తి, వేగు; గూఢచారులను పంపి రహస్యములను రాబట్టుట.

esplanade, n. సమతల ప్రదేశము, మైదానము; కోటకు నగరమునకు నడుమ ఉండు మైదానము.

espousal, n. (arch.). (usu. pl.) వివాహము, నిశ్చితార్థము (పెండ్లి నిశ్చయము); (fig.) (ఒక ఉద్యమము మొ.వానిని) అవలంబించుట, స్వీకరించుట.

espouse, v.t. (పురుషుడు) పెండ్లిచేసికొను, కన్యనిచ్చి పెండ్లి చేయు; (సిద్ధాంతమును,

ఉద్యమమును) చేపట్టు, అవలంబించు.

espressivo, adv. (mus.). భావప్రధానముగా, హృదయ ధర్మముతో. [It.]

espresso, n. అప్పటికప్పుడు కాఫీ తయారు చేయు ఉపకరణము; అట్టి ఉపకరణముగల కాఫీ హోటలు.

esprit, n. ఉత్సాహము, చురుకుదనము; చమత్కారము; ~ *de corps*, తానున్న సంస్థ ఘనతపట్ల ఆశయముల గౌరవము కలిగి యుండుట; ~ *fort*, దృఢసంకల్పముగల వ్యక్తి; స్వతంత్ర భావుకుడు. [F]

espy, v.t. కనుగొను; (తప్పు) కనిపెట్టు.

-esque, suf. విశేషణములను నిర్మింప నుపయోగపడును, as *arabesque*, *burlesque*, *Dantesque*.

Esquimau. See ESKIMO.

esquire, n. || పదవి మొ.వానినిబట్టి ప్రముఖ వ్యక్తులకు(ముఖ్యముగ లేఖలు వ్రాయునపుడు చిరునామాలో) పేరుకు తరువాత చేర్చెడు గౌరవసూచకమైన పదము.

ess, n. S అను ఆంగ్లాక్షరము; S ఆకారపు వస్తువు.

-ess[1], suf. స్త్రీలింగ బోధకము: *lioness*, *goddess*.

-ess[2], suf. in abstr. nn. f. adjj., *duress*, *largess*; *riches*, *laches*.

essay[1], n. ప్రయత్నము; సాహిత్యవ్యాసము, (usu. సంగ్రహమైనది, గద్యరూపమున నుండునది). ~IST(3) n.

essay[2], v.t. & i. ప్రయత్నించు, పరీక్షించు.

esse, n. సాంభూతమగు ధర్మము, సత్తా, అస్తిత్వము.

essenc|e, n. సత్తము, అలౌకికమైన పదార్థము, అంతస్తత్వము లోగుట్టు, సారము; సువాసన.

Essene, n. ప్రాచీన యూదు తెగకు చెందిన వ్యక్తి.

essential, a. & n. 1. సారభూతమైన, అత్యావశ్యకమైన; ~ *proposition*, కర్త అర్థములో ఇమిడియున్న అంశమునే తిరిగి చెప్పు వాక్యము; ~ *character*, భేదక లక్షణము; ~ *oil*, గాలికి హరించిపోవు నూనె. 2. n. అత్యావశ్యకాంశము, మిక్కిలి యవసరమగు నది. ~ITY n., ~LY[2] adv.

-est, suf. 'తమ' అను సంస్కృత ప్రత్యయమునకు సమానార్థకము; *tallest*, *largest*, *quickliest*, *earliest*.

establish, v.t. (ప్రభుత్వము, వ్యాపారసంస్థ మొ.వానిని) స్థాపించు, (ఒక పదవిలో వ్యక్తిని) స్థిరపరచు; (నమ్మకము, ఆచారము మొ.వానిని) వేరు నాటుకొనునట్లు ప్రచారము చేయు; (ఎదురు ప్రశ్నకు తావులేకుండ వివదాంశమును) ప్రతిపాదించు, రుజువు చేయు.

establishment, n. స్థాపించుట; స్థాపన; ఒక ప్రయోజనముకొరకు నియమితులై ఒక వ్యవస్థకు లోబడియుండు సిబ్బంది, సువ్యవస్థితమగు మానవసంఘము; *peace* ~, శాంతి కాలమున (తగ్గించబడిన) సైనిక సిబ్బంది; *war* ~, యుద్ధకాలమునందు (పెంచబడిన) సైనిక సిబ్బంది.

establishmentarian, a. & n. శాసన విహితమైన చర్చిను అనుసరించెడి (వ్యక్తి).

estaminet, n. beer, wine, coffee అమ్మెడి, France దేశపు అంగడి, లేదా bar ఉన్న పర్ణశాల. [F]

estate, n. సంస్థానము, చిన్న ప్రభుత్వ వర్గము; || *the Three E~s*, England లోని Lords Spiritual, Lords Temporal, Commons అను మూడు వర్గములకు చెందిన వారు; *third* ~, విప్లవమునకు ముందు ఫ్రాన్సులోఉన్న బూర్జువావర్గము; || (joc.) *fourth* ~, పత్రికలు. 2. ఆస్తి హక్కు, (*real* ~, స్థిరాస్తి; *personal* ~, చరాస్తి); ~ED[2] a.; భూవసతి, భూమి రూపములో ఉన్న ఆస్తి (|| ~ *agent*, ఇళ్ళు, భూములు మొ.వాని అమ్మకములో మధ్యవర్తి); ~ *car*, సామాన్లకు ప్రయాణికులకు కూడ ఉపయోగపడునట్లు నిర్మించిన బండి. 3. (వ్యక్తి యొక్క ఆస్తి, అప్పులు. 4. (arch.). స్థితి, స్థానము, as *the holy* ~ *of matrimony*.

esteem, v.t., 1. గొప్పతనము గలుగు, ఆధిక్యము నూహించు, భావించు, as *I shall* ~ *it* (*as*) *a favour*. 2. n. గౌరవము, శ్రద్ధ, అభిమానము.

ester, n. (chem.). ఒకరకమగు మిశ్రమము, acid లోని hydrogen ను తొలగించి దానికి బదులు, ethyl type hydro carbon మూలకము ప్రవేశపెట్టి ఏర్పరచు మిశ్రణము.

estimable, a. ఆదరణీయ, గౌరవార్హమైన.

estimate[1], n. అంచనా, ఉజ్జాయింపుగా కేటాయించిన మొత్తము; *the E~s*, ప్రభుత్వము parliament కు నివేదించు అంచనాలు; ఉద్దిష్టమగు పనికి, contractor చెప్పు అంచనా; వ్యక్తి నడవడికను గూర్చిన అభిప్రాయము.

estim|ate[2], v.t. అంచనావేయు; (తానున్న ఖర్చులను అందాజుగా) నిర్ణయించు; అభిప్రాయము నేర్పరచుకొను. ~atIVE a., ~atOR n.

estimation, n. విలువ నిర్ణయము, as *in my* ~, నా లెక్కప్రకారము; గౌరవము, as *hold in* ~, *be in* ~.

estival. etc. See aest-.

estop, v.t. (law; -pp-). నిరోధించు, అడ్డగించు, ఆపు (*from* thing, *from* doing). ~pAGE n.

estoppel, n. (legal). తాను చేసిన పని వలన తనకే ఆటంకమేర్పడుట.

estovers, n. pl. చట్టరీత్యా నిత్యావసర వస్తువులుగా గుర్తింపబడినవి.

estrade, n. ఎత్తుగా ఉన్న తిన్నె.

estrange, v.t. బంధుత్వము, స్నేహము మొ. వానిని చెడగొట్టు, (ఇరువురిని) విడదీయు, వేరుచేయు, విరోధము కలిగించు, ~ *one from another*. ~MENT n.

estreat, v.t. (law). (జరిమానా మొ. వానికి సంబంధించిన) రికార్డు తాలూకు నకలు సంపాదించి కోర్టులో దాఖలు చేయు.

estuar|y, n. సముద్రపు నీటి పోటు గల నదీ ముఖము. ~INE[1] a.

esuri|ent, a. (joc.). ఆకలిగా ఉన్న, తిన తిండి లేనందున ఆకలిగొన్న. ~ENCE, ~-ENCY nn.

-et[1], suf. అల్పార్థక ప్రత్యయము (*bullet*, *hatchet*, *sonnet*).

-et[2], **-ete**, suf. in agent nn. from Gk, *-et* in older or familiar words, as *poet comet*, *anchoret*, *-ete* in newer or learned ones, as *athlete*, *aesthete*, *exegete*.

eta, n. Greek వర్ణమాలలో ఒక అక్షరము (H, η) = e (cf. EPSILON).

etacism, n. Greek వర్ణమాలలోని 'ఏ' ని ఆంగ్లమున *-ae* (ఆ) గా మార్చి యుచ్చరించుట. (cf. ITACISM).

etat-major, n. (mil.) అధికారుల వర్గము, వారి కార్యాలయము. [F]

et cetera, etcetera, phr. & n. (pl. *-as*). (Abbr. *etc.*, *&c.*) వగైరా, మొదలైన, ఇత్యాదిః (n. pl.) చిల్లర సరకులు.

etch, v.t. & i. లోహాది ఫలకములపై ద్రావకాదులతో (చిత్రములు మొ.వి) చెక్కి, అచ్చొత్తు, దిమ్మెలు తయారుచేయు; v.i. అట్టి పని వృత్తిగా చేయు.

etching, n. చెక్కిన లోహఫలకముతో అచ్చొత్తిన ప్రతి; ~*-needle,* చిత్రములు చెక్కుటలో వాడుసట్టిది.

eternal, a. శాశ్వత, నిత్య, as ~ *life,* ~ *punishment; the E*~, భగవంతుడు, ఈశ్వరుడు; ~CITY; (colloq.) నిరంతర, as *these* ~ *bickerings; the* ~ *triangle,* ఇద్దరు పురుషులు, ఒక స్త్రీ, లేదా ఇద్దరు స్త్రీలు, ఒక పురుషుడు. **etern(al)IZE(3)** vv.t., ~LY² adv.

eternity, n. శాశ్వతత్వము, స్థిరత్వము; అజరామరమైన కీర్తి; (pl.) నిత్యసత్యములు; అనంతమైన కాలము; భవిష్యజ్జీవితము.

Etesian, a. కాలోచితమైన; ~ *winds,* మధ్యధరా సముద్రప్రాంతమున వేసవిలో ప్రతి ఏటు 40 రోజులపాటు వీచు వడగాడ్పు.

-eth, suf. See -TH².

ethane, n. నీటిలో కరుగని, రంగు వాసనలేని, ఒక వాయువు.

ether, n. 1. ఆకాశము, మేఘములపై భాగము, శూన్యప్రదేశము; 2. (phys.) అంతట వ్యాపించియున్నట్లు భావింపబడిన ఒక పదార్థము, విద్యుదయస్కాంత తరంగములు ప్రసరించు మాధ్యమము; ~IC a. 3. (chem.). సారాపై sulphuric acid మొ. ఆమ్లముల చర్యవలన తయారగు ఒక ద్రావకము. (ఇది మత్తుమందుగా ఉపయోగపడును).

ethereal, -ial, a. 1. మిక్కిలి తేలికైన, గాలి వంటి. ~ITY, ~izATION, nn., ~IZE (3) v.t., ~LY² adv. 2. (phys., chem.). ETHER కు సంబంధించిన, ether వంటి. **etheriFICATION** n., **etheriFY** v.t.

etherize, -ise, v.t. (రోగికై) ether ను ప్రయోగించు, మత్తుమందిచ్చు. ~ATION n.

ethic, a. & n. 1. (now usu. ~*al*) నీతి సంబంధమైన, నీతిశాస్త్ర సంబంధమైన, *నైతిక; ~*dative,* ఓ ద్వితీయవిభక్తిలో పరోక్ష సంబంధము గల, as *knock me at the door.* 2. n. pl. & rarely sing. నీతిశాస్త్రము, నీతిశాస్త్రగ్రంథము, నీతిసూత్రములు, నడవడికి సంబంధించిన నియమములు. ~AL a., ~alLY² adv., ~IZE(3) v.t.

Ethiopian, a. & n. Ethiopia దేశ సంబంధమైన, esp. (Anthropol.) ఆ జాతికి సంబంధించిన; n. Ethiopia వాసుడు.

ethmoid, a. జల్లెడవంటి; ~ *bone,* నాసామూలమున ఉండు నలు చదరపు ఎముక, (దీనిలోని రంధ్రముల ద్వారా ఘ్రాణనాడులు ముక్కులోనికి వ్యాపించును).

ethnarch, n. ప్రాంతీయ పాలకుడు, గవర్నరు. ~Y¹ n.

ethnic, -ic|al, aa. జాతికి సంబంధించిన, జాతి భేదములకు సంబంధించిన. ~alLY² adv.; (~) క్రైస్తవ వంగడమునకు సంబంధించని. ~alISM(2) n.

ethnography, n. మానవజాతుల శాస్త్రీయ వర్ణనము. **ethnoGRAPHER** n., **ethnographIC(AL)** aa., **ethnographicalLY²** adv.

ethnology, n. మానవ వర్గశాస్త్రము, మానవ జాతులకు సంబంధించిన శాస్త్రము. **ethnologIC(AL)** aa., (*-ic frontier,* జాతి భేదమును పురస్కరించుకొని ఏర్పడిన హద్దు). **ethnologicalLY²** adv., **ethnolOGIST** n.

et hoc genus omne, Phr. ఇత్యాది, మొదలైన; (*et cetera,* అనుదాని స్థానమున అలంకారికముగ ప్రయుక్తము). [L]

ethology, n. మానవ శీలశాస్త్రము, **ethologICAL** a.

ethos, n. కులము, వర్గము, జాతి, పద్ధతి—వీని లక్షణము, శీలము.

ethyl, n. (chem.). మామూలు సారాయిలోను, ether లోను కనిపించు hydrocarbon radical పదార్థము.

-etic, suf. of adjj. & nn. = Gk agent suf. *-et-*+-IC, in words from Gk or on Gk models, as *emetic, ascetic.*

etiol|ate, v.t. వెలుతురు లేకుండజేసి మొక్కను పాలిపోవునట్లుచేయు, (వ్యక్తి) పాలిపోయి రోగిగా కన్పించునట్లుచేయు. ~ATION n.

etiology. See AETIOLOGY.

etiquette, n. మర్యాద, ఆచారము, రాజస్థాన సంప్రదాయము, (వైద్యులు, న్యాయవాదులు మొ.వారు)పాటింపవలసిన మర్యాద, esp. *medical, legal,* ~.

etna, n. spirit lamp మీద కొద్ది ద్రవపదార్థమును కాచుటకు వాడెడు చిన్నపాత్ర.

Eton, n. ~ *collar* (coat మెడ పట్టీకి వెలుపల ధరించు ఒకరకపు మెడపట్టీ); ~ *crop,* బాలునికి వలె తలవెంట్రుకలు పొట్టిగా కత్తిరించివేసిన యువతి తలకట్టు; ~ *jacket,* నడుమువరకు ఉండు బాలుని coat.

Etruscan, a. & n. పురాతన Etruria దేశ (వాసి).

et seq(q)., *sequentes,* *-tia,* (in reference to books etc.) ఆ తరువాతి పదములు, పుటలు మొ.వి (అనుసూచికలో వాడు పట్టిది). [L]

-ette, suf. నామవాచక, విశేషణ నిష్పాదక ప్రత్యయము: *cigarette, etiquette, leatherette, Brusselette, usherette.*

etude, n. చిన్న కీర్తన, జావళి. [F]

etui, etwee, n. సూదులు మొ.వానిని పెట్టు చిన్న పెట్టె.

etymologize, -ise, v.t. & i. పదవ్యుత్పత్తిని చెప్పు, వ్యుత్పత్తినూహించు; పదవ్యుత్పత్తి శాస్త్రాధ్యయనముచేయు.

etymology, n. పదరూప, అర్థ, వివరణములు; తత్సంబంధి భాషాశాస్త్ర విభాగము, పద వ్యుత్పత్తి నిర్ణయము, పదవ్యుత్పత్తి ప్రకరణము. **etymoLOGER, etymoLOGIST,** nn., **etymologIC(AL)** aa., **etymologicalLY²** adv.

etymon, n. (ప్రాతిపదిక) మూలరూపము, ధాతువు. [L]

eu- in comb. = Gk *eu* well, cf. DYS-.

eucalyptus, n. నీలగిరి తైలమునిచ్చు వృక్షము; ~ *oil,* నీలగిరి తైలము.

eucharis, n. (Also ~ *lily*) ఘంటాకృతిగల తెల్లని పూవులు పూయు (దక్షిణ America లోని) మొక్క.

Eucharist, n. ప్రభుభోజన (సంస్కార)ము; ఈ సంస్కారములో పవిత్రము చేయబడిన పదార్థము; esp. రొట్టె మొ.వి, as *give, receive, the* ~, ప్రసాదమును ఇచ్చు, తీసికొను. ~IC(AL) aa. (~*ic Congress*).

euchre, n., & v.t. 1. ఇద్దరు, ముగ్గురు లేదా నలుగురు ఆడుటకు వీలగు America దేశపు పేకాట. 2. v.t. ఆ పేకాటలో ఎదుటి ఆటగానికి మూడుపట్లు రాకుండుటచే తాను గెలుపొందు (also fig.).

Euclid, n. అలెగ్జాండ్రియా నగరమునకు చెందిన గణితశాస్త్రజ్ఞుడు. (క్రీ.పూ. 300); ఈతని రేఖాగణిత (geometry) సూత్రములు; (obs.) ఆ గణితగ్రంథము; (mod.) యూక్లిడ్ స్థాపించిన సూత్రములను నిర్వివాదాంశములుగా స్వీకరించిన సాధారణ అనుభవిక రేఖాగణిత విజ్ఞానము. **EuclidEAN** a.

eud(a)emon|ism, n. సౌఖ్యప్రదమగు ప్రవర్తనయే నైతికధర్మమను ప్రాతిపదిక పైన ఏర్పడిన నీతిశాస్త్ర పద్ధతి; సుఖతత్పరతావాదము. ~IST(2) n.

eudiometer, n. రసాయనిక ప్రయోగములలో వాయువులను రసాయనికముగా మిశ్రణము చేయుటకు వాడెడి కొలత గాజుగొట్టము. **eudiometrIC(AL)** aa., **eudiometricalLY²** adv., **eudioMETRY** n.

eugenic, a. & n. **1.** ఉత్తమ సంతానప్రాప్తికి ఉపకారకమైన. **2.** n. pl. దీనికి సంబంధించిన శాస్త్రము. **eugenIST(2)** n.

euhemer|ism, n. పురాణములందలి కథలు చారిత్రకసత్యములని వాదించుట. ~IST(2) n., ~istIC a., ~IZE(4) v.t. & i.

eulog|ize, -ise, v t. వ్రాతలో గాని మాటలో గాని పొగడు, కొనియాడు. ~IST(1) n., ~istIC a., ~istICALLY adv.

eulogy, n. వ్యక్తి మొ.వానినిగూర్చి వ్రాతలో గాని మాటలోగాని కావించిన స్తుతి, ప్రశంస, పొగడ్త.

Eumenides, n. pl. క్రోధాద్యధి దేవతలకు నాజూకు పేరు (Gk), Furies.

eunuch, n. నపుంసకుడు, ముఖ్యముగా అంతఃపురమునందు నియుక్తుడగువాడు.

euonymus, n. యూవోనిమస్ (spindle-tree మొ.ని తో కూడిన) మొక్కల రకములు.

eupeptic, a. మంచి జీర్ణశక్తిగల, మంచి జీర్ణశక్తి సంబంధమైన.

euphem|ism, n. కఠినమైన (harsh), మోటు (blunt) మాటలకు బదులు మృదువు (mild) అస్పష్టము (vague) అగు మాటలను వాడుట; అట్లు ప్రయుక్తములగు మాటలు. ~istIC a., ~istICALLY adv., ~IZE(1,2) v.t. & i.

euphonium, n. (mus.). saxhorn వర్గమునకు చెందిన వాద్యము.

euphony, n. శ్రావ్యమగు ధ్వని, చెవికింపైన పలుకు, శ్రావ్యత, మాధుర్యము. ఉచ్చారణ సౌలభ్యమునకై జరుగు స్వరవ్యత్యయము. **euphonIC, ~euphoniOUS** aa., **euphonICALLY, euphoniousLY²** advv., **euphonIZE(3)** v.t.

euphorbia, n. యూఫోర్బియా, జెముడు వర్గమునకు చెందిన మొక్కల రకములు.

euphoria, euphory, nn. సుఖముగ నుండ వలయునను ఆశంస. **euphorIC** a.

euphrasy, n. = EYE*bright*.

Euphrosyne, n. సౌందర్యాధిదేవతలు ముగ్గురలో ఒకరు. [Gk]

euphu|ism, n. అసహజమగు రచనా విధానము, కృతకమగు శైలి (1580 లో Lyly అను రచయిత వ్రాసిన *Euphues* లోని శైలి వంటి శైలి). ~IST n., ~istIC a, ~istICALLY adv.

Eurasian, a. & n. ఐరోపా, ఆసియావాసుల సంగమము వలన జన్మించిన(వ్యక్తి); ఐరోపా, ఆసియాలకు సంబంధించిన.

eureka, int. & n. ఉత్తమ పురుషలో ప్రయుక్తమగు విజయసూచక వాక్యము; '*I have* (found) *it!*'

eurhythmic, a. (వాస్తుశిల్పమున) సముచిత ప్రమాణముగల, అంగాంగి సౌష్ఠవముగల; ~*s*, n. pl., అవయవ చాలనమునందలి సమీచీనత.

European, a. & n. ఐరోపాకుచెందిన(వ్యక్తి); ఐరోపా ఖండ సంబంధమైన. ~ISM (2,3. 4), ~izATION nn., ~IZE(3) v.t.

europium, n. (chem.). విరళమృత్తికాలోహమూలకము, rare-earth metallic element.

Eurovision, n. ఐరోపాఖండమునందుమాత్రమే కననగు television. *[Euro(pean) (tele)-vision]*.

eusol, n. విష్క్రియలను నశింపజేయు మందు (దీనిని bleaching powder నుండి తయారు చేయుదురు).

Eustachian, a. Eustachius (d. 1574) అను ఇటలీదేశపు శరీర నిర్మాణ శాస్త్రజ్ఞునికి సంబంధించిన; ~ *tube*, సప్తపథ (pharynx) నుండి చెవి మధ్యభాగమునకు (cavity of the middle ear) పోవు నాళము (canal).

eutectic, a. (chem.). గలన క్రాంతికము; ~ *mixture*, నిర్ణీతమగు ఒక ఉష్ణోగ్రతలో శుద్ధ పదార్థముగా ఘనీభవించునట్లు విభిన్న పదార్థములను మిశ్రణము గావించి యుంచిన ద్రవము, అట్లు ఘనీభవించుటకు కావలసిన ఉష్ణోగ్రత.

Euterpe, n. సంగీత విద్యాధిదేవత. [Gk]

euthanasia, n. (నయము కానట్టియు, బాధాకరమగునట్టియు వ్యాధికలవానికి)సునాయాస మరణప్రాప్తి; అట్టి మరణమును కలుగజేయుట.

evacu|ate, v.t. (ఉదరము మొ. శరీరావయవములను) ఖాళీచేయు; ~ANT(2) a. & n.; (సేనలను) ఉపసంహరించు; అపాయకరమగు ప్రదేశమునుండి (వ్యక్తిని) తొలగించు; ~EE n., అట్లు తొలగింపబడిన వ్యక్తి. ~ATION n.

evade, v.t. (ఇబ్బందులు, చిక్కులు మొ.వాని నుండి) తప్పించుకొను; (విహితమగు పనిని) చేయక తప్పించుకొను, సమాధానమును చెప్పక తప్పుకొను, వాదము నంగీకరింపక తప్పించుకొను; చట్టముయొక్క పరమార్థమును పాటింపకయే చట్టబద్ధముగా ఉన్నట్లు నటించు. **evadABLE** a.

evagin|ate, v.t. (physiol.). గొట్టము రూపమునను్న అవయవముయొక్క లోపలి భాగము వెలికి వచ్చునట్లుచేయు, తరిగడియు. ~ATION n.

evalu|ate, v.t. పరిమితిని తెలిసికొను; మొత్తమెంతయని గ్రహించు, విలువకట్టు. ~ATION n.

evanesce, v.i. కనుమరుగగు; తుడిచివేయబడు, become effaced; అదృశ్యమగు, మాయమగు, disappear.

evanesc|ent, a. (ముద్ర లేదా రూపము మొ.వి) త్వరగా మాసిపోయిన, చెరగిపోయిన. ~ENCE n., ~entLY² adv.

evangel, n. (arch.). సువార్త, the Gospel; నాలుగు సువార్తల (the four Gospels) లో ఏదైన ఒకటి; సిద్ధాంతము, సూత్రము (రాజనీతిశాస్త్రము మొ. వానికి సంబంధించి).

evangelic, -ic|al, aa. క్రైస్తవమత సంబంధమైన, బైబిలు ప్రబోధములకు చెందిన; (usu. ~*al*), protestent మతశాఖకు చెందిన. ~alism(3) n., ~alLY² adv.

evangelism, n. సువార్తబోధన, protestant లోని evengelical మతశాఖ; = EVANGELICALISM.

evangelist, n. నాలుగు సువార్తలు వ్రాసిన వారిలో ఒకడు; సువార్త ప్రచారకుడు; సంస్థలతో సంబంధములేకుండ మతప్రచారము సాగించువాడు.

evangelistic, a. సువార్త రచయితలు నలుగురకు సంబంధించిన; సువార్త ప్రబోధకులకు సంబంధించిన; = EVANGELICAL.

evangeliz|e, -ise, v.t. సువార్తబోధనచేయు; క్రైస్తవమతమున చేర్చు.

evanish, v.i. (literary). మాయమగు, కనుమరుగైపోవు, vanish, నాశనముచెందు. ~MENT n.

evapor|ate, v. t. & i. ఆవిరిగామార్చు, ఆవిరిగామారు, (also fig., esp. colloq. అదృశ్యమగు, చనిపోవు); ద్రవభాగమును తీసివేయు; (v.i.) తడిఆరు, ఆరిపోవు. ~ABLE, ~atIVE, aa., ~ATION, ~atOR, nn.

evasion, n. తప్పించుకొనుట, తప్పించుకొను ఉపాయము. evasIVE a., evasiveLY[2] adv., evasiveNESS n.

Eve[1], n. సృష్ట్యాదిమస్త్రీ (క్రైస్తవమతానుసారముగ); *daughter of* ~, స్త్రీ (స్త్రీస్వాభావికమగు చాపల్యము మొదలగువాని ప్రస్తావము).

eve[2], n. చర్చిలో జరుగు ఉత్సవమునకు ముందటి సాయంత్రము లేదా ఏదో ఒకరోజు లేదా సందర్భము; దేనికైన సరిగా ముందటిది, as *on the* ~ *of an election*; (arch.) సాయంత్రము.

evection, n. చంద్రుని రేఖాంశము నిడివిలోని అసమానత.

even[1], n. (poet.). సాయంకాలము; ~ *song*, చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్‌లో సాయంత్రము జరుపు ప్రార్థన; ~*tide*, సాయంత్రము.

even[2], a. (*-er, -est*). సమత (సమతలము); సమాన గుణములు కలిగియుండుట; సమ విభక్తము, సరితూగెడి పరిమాణము లేదా సంఖ్య సమానముగ నున్న. ~LY[2] adv., ~NESS n.

even[3], adv. కూడ (too), as *he disputes* ~ *the facts*, వాస్తవముకాదని వాదించువాడు; *I never* ~ *opened it*, దానిని నేను తెరవనైన లేదు; ~ *if my watch is right we shall be late*, నా గడియారము సరిగా ఉన్నను మనము వేళ నతిక్రమించి చేరుదుము; (arch.) హెచ్చుతగ్గులు లేకుండ, సరిగ.

even[4], v.t. మరియొక వస్తువుతో తుల్యముగ నుండునట్లు చేయు; ~ *up*, సరిచేయు, సవరించు.

evening, n. దినాంతము, సూర్యాస్తమయము తరువాత నిద్రించునంతవరకుండు వ్యవధి. (ఈ వ్యవధిని సంగీతాది వినోదములతో గడుపుదురు); జీవితాంతము; అవసానదశ; ~-*dress*, సాయంత్రము ధరింపదగు దుస్తులు; ~ *prim rose*, లేలిక పసుపువన్నె కలిగిన ఒకరకపు గులాబి (ఇది సాయంత్రము వికసించును); ~ *star*, బృహస్పతి, బుధుడు, శుక్రుడు.

event, n. సన్నివేశము, సంఘటన, తప్పక జరుగునది, as *in the* ~ *of his death*, వాడు చనిపోయినచో; ప్రధానసంఘటన; ~FUL, ~LESS aa.; *double* ~, రెండు సంఘటనలతో కూడిన సందర్భము; (Sport.) డబ్బు కాసిన పందెపు విషయ మేదైన; ఫలితము; పర్యవసానము; *in any* or *either* ~, *at all* ~*s*, ఏది ఏమైనను.

eventual, a. కొన్ని నిశ్చితపరిస్థితుల మూలమున సంభవించు; చివరకు జరుగు. ~LY[2] adv.

eventuality, n. జరుగదగునని ఊహింపదగిన సంఘటన, సంభవింప వీలున్న అంశము.

eventuate, v i. పరిణమించు, సంభవించు.

ever, adv. ఎల్లప్పుడు, సదా, సర్వదా; *for* ~ (& ~, & *a day*), ఎప్పటికిని, నిరంతరాయముగ; ~ *more*, ఎప్పుడును; ~-*after*, ~ *since*, అప్పటినుండి; ~ *yours*, (జాబు ముగించుచు వ్రాయునది); (arch.) ~ & *anon*, అప్పుడప్పుడు; *nothing* ~ *happens*, ఎన్నటికిని జరుగదు; *did you* ~ *hear such stuff?*, నీవెన్నడైన అట్టి విషయమును వింటివా?; *If I* ~ *catch him*, నేను ఎన్నటికైన అతనిని పట్టుకొనగలిగిన; *the best thing I* ~ *heard*, నేను విన్నంతలో అత్యుత్తమము; *as good as* ~, సదా మంచిగానుండునది; *better than* ~, ఏ సమయమునందున్నదానికన్న మంచిది; *be as quick as* ~ *you can*, నీకు వీలైనంత తొందరగా నీవు (రమ్ము) ఉండుము; *what* ~ *does he want?*, వానికింకేమి కావలయును?; *who* ~ *can it be?*, ఇంక వేరెవ్వరు కాగలరు?; *which* ~ *Brown do you mean?*, నీవు చెప్పినది ఏ Brown ను గూర్చి?; *why* ~ *didn't you say so*, ఇంతకుమునుపిట్లు ఏల చెప్పలేదు నీవు?; ~ *so*, మిక్కిలి.

***everglade,** n. తేమగల నేల, చిత్తడి ప్రదేశము, (esp. pl.) S. Floride లోని చిత్తడి స్థలములు.

evergreen, a. & n. అన్నివేళలందు పచ్చగా నుండెడి, సతత హరిత, (lit. & fig.); ఏడాది పొడుగున పచ్చగఉండెడి (చెట్టు, పొద).

everlasting, a. & n. 1. శాశ్వత; చిరస్థాయిగనుండు; ఎండిపోయినను రంగు రూపము మారని (చెట్టు). 2. n. అనంతకాలము; ఎక్కువకాలము నిలచు పువ్వు; జమిలినేతగల ఉన్నిబట్ట. ~LY[2] adv., ~NESS n.

evert, v.t. (Physiol.). తిరగదీయు (లోపలిభాగము వెలికి, వెలుపలిభాగము లోనికి వచ్చునట్లు); (arch.) (ప్రభుత్వము మొదలగువానిని) కూలద్రోయు. eversION n.

every, a. ప్రతి; ఒక్కొక్క, అన్నియు; (w. sing. vb.), as ~ *word of it is false*, అందలి ప్రతిమాట అసత్యము; *it engaged his* ~ *thought*, ఆ విషయమాతని యాలోచన నంతటిని నాక్రమించినది; *he comes* ~ *day*, ~ *otherday*, ~ *three days*, ~ *third day*, అతడు ప్రతిదినము, దినము మార్చి దినము, మూడు దినములకొకసారి వచ్చును; ~ *now & then*, ~ *now & again*, ~ *so often*, మాటిమాటికి, పదే పదే, మరల మరల, పునఃపునః; ~ *bit* (quite) *as much*, సంపూర్ణముగా; ~ *body* (*else*), ~ (other) person, ప్రతివాడును; ~*day*, (adj.) ప్రతిదినము; ~ *one*, ప్రతివాడును; ~ *thing*, ప్రతిఒక, సర్వము; (~ *thing depends on that*, సర్వము దానిపై ఆధారపడియున్నది); ~*time* (colloq.) మినహాయింపు లేకుండ, అపవాదు లేకుండ, నిస్సంకోచముగా; ~ *way*, *in* ~ *way*, *in* ~ *respect*, అన్నివిధముల; ~ *where*, సర్వత్ర, అంతట.

Everyman, n. సామాన్య మానవుడు.

evict, v.t. (రైతు మొ. వానిని భూమినుండి) తొలగించు, వెడలగొట్టు; (అద్దెకున్న వాని నుండి) ఆస్తిహక్కును చట్టబద్ధముగ (అధికారి) పొందు, స్వాధీనముచేసికొను evictION, evictOR, nn.

eviden|ce, n. & v.t. 1. స్పష్టత, esp. *in* ~, స్పష్టముగ. 2. నిదర్శనము, గుర్తు, ప్రమాణము; INTERNAL, EXTERNAL, ~. 3. (law) సాక్ష్యము, as *call* (person) *in* ~, (సాక్షిగా), CIRCUMSTANTIAL, PRESUMPTIVE, *verbal* ~; ‖ *turn King's*, *Queen's* ~. 4. v.t. ప్రమాణీకరించు, సాక్ష్యమిచ్చు. evidentiAL, evidentiARY, aa., evidentialLY[2] adv.

evident, a. స్పష్టముగ తెలియుచున్న, వ్యక్తమగుచున్న, అగుపడుచున్న (మనస్సునకు లేదా కంటికి). ~LY[2] adv.

evil, a. & n., & adv. 1. దుష్ట, హానికర; *the E*~ one, సైతాను, the Devil; *of* ~ (bad) *repute*, అప్రతిష్ఠతోకూడిన; *an* ~ (slanderous) *tongue*, చెడుమాట్లాడువాని నోరు; ~ *eye*, దృష్టిదోషము కల్గించు కన్ను, కీడుగలుగజేయు చూపు. 2. n. చెరుపు, పాపము, కీడు, హాని, (*of two* ~*s choose the less*, హాని కలిగించు రెండింటిలో

తక్కువ హానికరము నెన్నుకొనుము; ~-*doer*, కీడు కలిగించువాడు, పాపాత్ముడు; *Aleppo* ~, కురుపులు లేచు ఒక వ్యాధి. 3. adv. చెడ్డగా, దుష్టముగా, as *speak* ~ *of*, నిందించు. ~LY² adv.

evince, v.t. (గుణగణములను) నిరూపించు, చూపు, నిదర్శనపూర్వకముగ వ్యక్తీకరించు; **evincIVE** a.

evir|ate, v.t. మగతనమును పోగొట్టు, బీజములు లేదా విత్తులు కొట్టు; (fig.) పౌరుషము లేకుండ జేయు. ~ATION n.

eviscer|ate, v.t. అంతరంగఛేపము, పొట్టను చీల్చి ప్రేగులను వెలుపలికి తీయు; (fig.) (వస్తువులో) అంతస్సారమును తొలగించు, నిస్సారము చేయు. ~ATION n.

evoke, v.t. (వెలుపలికి రమ్మని) పిలచు, ఆమంత్రణముచేయు, వివాదమును పై న్యాయస్థానమునకు తీసికొనివచ్చు. **evocaTION** n., **evocatIVE, evocatORY**, aa.

evolute, a. & n. కేంద్రము.

evolution, n. 1. (మొగ్గ మొ.) వికసించుట, విప్పారుట (usu. fig.); (ఘటనలు మొ.) ఒక క్రమములో సంభవించుట, (గాలి, వేడిమి మొ.) వెలికి వచ్చుట. 2. (Math.) ఇచ్చిన ఘాతమునుండియైన మూలము సాధించుట, (cf. INVOLUTION). 3. వికాసము, విమోచనము; *Theory of E*~, పరిణామవాదము. ~ISM, ~IST, nn., ~istIC a. 4. విశ్వద్రవ్య కేంద్రీకరణమువలన ఖగోళము లేర్పడుట. 5. సైనికదళముల లేదా నౌకల విన్యాసమున మార్పు; (నృత్యము మొ.నిలో) చక్రాకారగతి. ~AL, ~ARY¹, aa.

evolutive, a. వికాసోన్ముఖమైన, పరిణామశీలమైన.

evolve, v.t. & i. వికసించు, వికసింపజేయు, (fig.); క్రమానుసారముగ అమర్చు; (ఉష్ణత మొ.) ప్రసరింపజేయు; (సిద్ధాంతము మొ.) రూపొందు, రూపొందించు; ~ *from one's inner consciousness*, మనోభావన యందే సృష్టించు. ~MENT n.

evulsion, n. బలవంతముగ పెరుకుట, లాగుట.

ewe, n. ఆడగొర్రె; one's ~ *lamb*, ఒకనికి మిక్కిలి ప్రియమై అతని అధీనములోనున్న వస్తువు; ~-*necked*, సన్నని వంపుతిరిగిన మెడగల (గుర్రముల విషయములో).

ewer, n. కడవ, వెడల్పు మూతిగల కూజా.

ewigkeit, n. (joc.). అజ్ఞాత తత్త్వములోనికి, అనంతతత్త్వములోనికి. [G]

ex, prep. (commerc.). (ఓడ, అంగడి మొదలగు వానినుండి) అమ్మబడిన; *ex dividend*, రాబోవు వాటా లాభము చేరని. [L]

ex-¹, pref. 1. వెనుకటి, ముందటి; తొలగించు, తీసివేయు, (రూపమునందు) కనరాని, అను అర్థములనిచ్చు ఉపసర్గ. 2. నామములకు ముందు 'పూర్వపు, మాజీ' అను అర్థముల నిచ్చు ఉపసర్గ, *ex-chancellor, ex-Prime-Minister*.

ex-², pref. repr. Gk *ex*, 'బయటికి' అను అర్థమునిచ్చు ఉపసర్గ, as *exodus, ecdysis*.

exacerb|ate, v.t. (బాధ, రోగము, కోపము) ప్రకోపింపజేయు, హెచ్చుగునట్లుచేయు; రెచ్చగొట్టు, చికాకుపరచు. ~ATION n.

exact¹, a. కచ్చితమైన, ఖండితమైన; యథార్థ, అన్యూనాతిరిక్త, నిర్దిష్ట, నిర్దుష్ట; ~ *sciences*, (నిష్కృష్ట విజ్ఞానశాఖలు). **exactiTUDE**, ~NESS, nn.

exact², v.t. (డబ్బు, జీతము మొ. వి) నిక్కచ్చిగ అడుగు, బలవంతముగా రాబట్టు, నిర్బంధించు, (పని మొ. వి) చేయునట్లు నిర్బంధించు. ~ING² a.; తక్షణమే అపేక్షించు. **exactABLE** a., **exactOR** n.

exaction, n. (డబ్బు మొ.వి) బలాత్కారముగ రాబట్టుట; అట్లు రాబట్టిన ద్రవ్యము; అన్యాయముగా లేదా ఎక్కువగా కావలయునని అడుగుట; నిరంకుశముగ పన్నును ఎక్కువ చేయుట.

exactly, adv. (జవాబు చెప్పునపుడు వాడు) అంతే, నీవు చెప్పినట్లే, quite so.

exagger|ate, v.t. గోరంతలను కొండంతలుగా చేసి అతిశయోక్తులతో చెప్పు, magnify, తీవ్రముచేయు, ప్రకోపింపజేయు. ~ated-LY², ~ativeLY², advv., ~ATION. ~atOR, nn., ~atIVE a.

exalt, v.t. పైకెత్తు, ఉన్నత పదవినందజేయు, ఉన్నతోద్యోగమును సంక్రమింపజేయు; కొనియాడు, ప్రశంసించు; ~ *to the skies*, ఆకాశమునకెత్తు; ఘనతను తెలియజేయు; (రంగులు మొ. వి ఘాటుగ నగుపడునట్లుచేయు, ఉజ్జ్వలమొనర్చు.

exaltation, n, పైకెత్తుట, ఉద్ధరించుట, (usu. fig.); రసపారవశ్యము, ఆవేశము, ఆవేగము, సాంద్రీకరణము.

exam, n. (colloq.) See foll.

examination, n. అంగ ప్రత్యంగ పరిశీలన, సునిశిత విచారణ, పరీక్ష; విద్యార్థుల లేదా అభ్యర్థుల పరిజ్ఞానమును, సామర్థ్యమును వ్రాత లేదా ప్రత్యక్ష ప్రశ్నల వలన తెలిసికొనుట; ~-*paper*, అట్టి ప్రశ్నల పరంపర లేదా అట్టి ప్రశ్నలకు అభ్యర్థుల ప్రత్యుత్తరములు. ~AL a.

examin|e, v.t. & i. పరీక్షించు, పరిశీలించు, సూక్ష్మపరిశీలనము చేయు; (intr.) విచారణ చేయు, విచారించు. ~ANT, ~EE, ~ER¹, nn., ~atorIAL a.

example, n. & v.t. సామాన్య సూత్రమును వివరించు యథార్థము, వస్తువు; నమూనా, మచ్చు, ఉదాహరణము; (ఇతరులకు) హెచ్చరిక, as *make an* ~ *of him*, ఇతరులకు హెచ్చరికగా వానిని దండించు; పూర్వదృష్టాంతము; మంచి నడవడి, as *give, set, a good* ~; *take* ~ *by*, అనుకరించు; ప్రతీయు; (v.t. rare exc. in p.p.) ఉదాహరణ ప్రాయముగజేయు.

exanimate, a. మృత, నిర్జీవ, చనిపోయిన, నిరుత్సాహముతోకూడిన, ప్రాణరహిత.

ex animo, adv. & a. హృదయ పూర్వకముగా, నిండు మనస్సుతో, నిష్కపటముగా. [L, = from the soul]

exarch, n. (Byzantine చక్రవర్తుల పాలనలో) సుదూర ప్రాంత పాలకుడు; (ప్రాచ్య చర్చిలో) బిషప్పు, ప్రధాన మతాచార్యుడు, ఆతని ప్రతినిధి. ~ATE¹ n.

exasper|ate, v.t. (బాధ, చికాకు మొ.) రెచ్చగొట్టు, ఎక్కువచేయు, విసిగించు; (చెడు పనులకు) ప్రోత్సాహము కలిగించు. ~ating-LY² adv. ~ATION n.

ex cathedra, a. & adv. అధికారిక(ముగా), అధికార యుత(ముగా). [L, = from the (teacher's) chair]

excav|ate, v.t. గుంటచేయు, పల్లముగాచేయు; (గొయ్యి లేదా కాలువ) త్రవ్వు, గుంట త్రవ్వి పైకితీయు. ~ATION, ~atOR, nn.

exceed, v.t. & i. అతిక్రమించు, మితిమీరు; (సంఖ్యలో, రాశిలో) ఎక్కువగు, అధికమగు; అతిశయించు, మించు. ~ING² a. & (arch.) adv., ~ingLY² adv.

excel, v.t. & i. అతిశయించు, మించు, ఉత్కృష్టముగ ఉండు, సర్వాతిశాయియగు.

excellence, n. సర్వాతిశాయిత్వము, శ్రేష్ఠత్వము, ఉత్కృష్టత,

excellency, n. (రాయబారులు, గవర్నర్లు మొ.) నామములకు ముందు గౌరవసూచక చేర్చు బిరుదు.

excellent, a. అత్యుత్తమ, శ్రేష్ఠ, విశిష్ట. ~LY[2] adv.

excelsior, int. & n. ఉన్నత (వ్యాపార చిహ్నము మొ.వాని విషయములో); *ఒత్తిడిని తొలగించుటకై, parcels లో కూరుటకు తగిన మెత్తని (కొయ్య చెక్కగా వచ్చిన) పేళ్ళు.

except[1], v.t. & i. మినహాయించు, పరిహరించు, as ~ *him from the general pardon*; అభ్యంతరము తెలుపు.

except[2], **except|ing**, prep. & conj. (వ్యతిరేకార్థములగు *not*, *without* అనువాని తరువాత ~*ing* వచ్చును, as *we are all fallible, except the pope*, ~*ing the pope*, అనరాదు; *always* తరువాతకూడ ~*ing*, వచ్చుట మామూలు. **1.** తప్ప, కాక, మినహా, *it is right* ~ *that accents are omitted*, ఊనికగుర్తులు లేకపోవుట తప్ప అన్నివిధముల అది సరిగా ఉన్నది. **2.** conj. (arch.). లేనిచో, as ~ *he be born again*, తప్ప, in abs. constr. (~ *you* = *you being excepted*).

exception, n. మినహాయించుట; వర్తింపని యంశము, మినహాయింపు విషయము; *the* ~ *proves the rule*, సాధారణ సూత్రమును అపవాదము నిరూపించును; *with the* ~ *of*, తప్ప; *take* ~, ఆక్షేపణతెలుపు. ~ABLE a.

exceptional, a. అసాధారణమైన, అపురూపమైన, క్వాచిత్కముగ గననయ్యేడు; ~ *advantages*, అందరికిని లభింపని ప్రత్యేక సదుపాయములు. ~ITY n., ~LY[2] adv.

excerpt[1], n. ఒక గ్రంథమునుండి గ్రహీతమగు భాగము.

excerpt[2], v.t. (మరొక గ్రంథమునుండి గ్రహించి) ఉదాహరించు. ~IBLE a., **excerptION** n.

excess, n. (Usu. pl.) దౌర్జన్యము, దురాగతము; మితిమీరి (అన్న పానాదులను స్వీకరించుట); మర్యాద నతిక్రమించి ప్రవర్తించుట, హద్దుమీరి తిరుగుట, esp. *in* ~ *of*, మించి, అధిగమించి; అదనపు మొత్తము, మిగులు ద్రవ్యము; ~ *fare*, ప్రయాణికుడు అదనముగ చెల్లింపవలసిన (రైలు) ఛార్జి; ~ *luggage*, (ఉచితముగ ప్రయాణికులు తీసికొని పోదగిన) బరువును మించియున్న సామాను; (క్రూరత్వము మొ. ని) పరాకాష్ఠ, ఉన్నతస్థాయి; ~ *profits duty, levy, tax*, యుద్ధకాలమున వ్యాపారస్తులకు వచ్చు అదనపు లాభముపై విధింపబడు పన్ను. ~IVE a., ~iveLY[2] adv.

exchange, n. **1.** వినిమయము, మార్పిడి, (వస్తువులు, యుద్ధఖైదీలు, దెబ్బలు, మాటలు మొ. వాని) వినిమయ విధానము; ~ *is no robbery*, (joc.) అసమంజసమగు వినిమయమును కప్పిపుచ్చుకొను, సందర్భములోని వాడుక; ఒక నాణెమును ఆ దేశపు లేదా విదేశపు (అంతకన్న తక్కువ విలువగల) నాణెములుగా మార్చుట. **2.** ద్రవ్య వినిమయ వ్యాపారము, విదేశీనాణెములుగా మార్చుటలో స్వదేశ నాణెములకు నిర్ణీతమయిన విలువ, విదేశీ ద్రవ్యరూపమున ఉన్న బిల్లును స్వదేశీ ద్రవ్యముతో కొనుగోలు చేయుటకు నిర్ణీతమయిన వెల; విభిన్న దేశీయులగు వ్యక్తుల మధ్య ఋణములను పరిష్కారము చేసికొను పద్ధతి. **3.** మారు వస్తువును తీసుకొనుటకై (తన యొద్దనున్న) ఇచ్చిన వస్తువు. **4.** వ్యాపార విషయ పరిష్కారమునకై వర్తకులు సమావేశమగు భవనము. **5.** ‖ టెలిఫోను ~ కార్యాలయము.

exchange[2], v.t. మరొక వస్తువునకు బదులుగా ఇచ్చు లేదా తీసికొను; (దెబ్బలు, మాటలు, చూపులు) పరస్పరము (వ్యక్తులమధ్య) మార్చుకొనుట; ఒక వస్తువునకు సమానమైన విలువగల మరొక వస్తువు స్వీకరింపబడుట; ఒక పటాలము లేదా ఓడనుండి (సైనికుడు లేదా నావికుడు) మరియొక పటాలము లేదా ఓడకు పోవుట.

exchangea|ble, a. మార్పిడిచేయదగిన; ~*ble value*, మార్పిడి విలువ. ~BILITY n.

exchequer, n. భూమిశిస్తును వసూలుచేసి అదుపులోనుంచు ప్రభుత్వ యంత్రాంగము; ‖ *Chancellor of the E*~, U.K. లోని ఆర్థిక శాఖామాత్యుడు; వ్యక్తికి సంబంధించిన ధనము; (*Court of E*~) న్యాయస్థానము; ‖ ~ *bill*, పార్లమెంటు అధికార ముద్రతో సమకాలికమగు వడ్డీ ప్రకారము ప్రభుత్వముచే జారీచేయబడినది.

excise[1], n., & v.t. **1.** లైసెన్సులు, స్వదేశమునందు ఉత్పత్తియగు సరుకులు మొ.వానిపై విధింపబడిన పన్ను; ‖ ఈ పన్నును జమగావించు ప్రభుత్వ యంత్రాంగము; ‖ ~ *man*, ఈ పన్ను వసూలుచేయు అధికారి. **2.** v.t. పన్ను చెల్లింపవలసినదిగా (వ్యక్తులను) ఒత్తిడిచేయు, పన్ను చెల్లింప నాలస్యము చేసినవారిపై అదనపు పన్ను విధించు. **excisABLE** a.

excise[2], v.t. పుస్తక భాగమును లేదా శరీరావయవమును కోసివేయు. **excisION** n.

excit|e, v.t. (శక్తులు, ఉద్రేకము మొ.) ప్రకోపింపచేయు, రెచ్చగొట్టు; పురికొల్పు, ఉత్తేజపరచు, ఆవేశము గలిగించు; (శరీరావయవములు మొ.వానికి) చలనము కలిగించు; తీవ్రమగు భావోద్రేకము కలిగించు. **excitaTION**, ~**aBILITY**, ~**eMENT**, nn.. **excitANT** a. & n., ~**tABLE** ~**ATIVE**, ~**atORY**, aa., ~**edLY**[2] adv.

exclaim, v.i. & t. (బాధ, కోపము మొ. వానితో) గట్టిగ అరచు; అట్టి మాటలను పునరుక్తముచేయు, ~ *against*, ఉచ్చైర్స్వరముతో ఎదుటివానియందు నింద నారోపించు.

exclamation, n. గట్టి అరపు, కేక, గట్టిగ అరచుట, అట్టి యరపులు; *note of* ~ (!) ఆశ్చర్యార్థకము, **exclamatORY** a.

exclude, v.t. (స్థలము, సంఘము, లేదా అవకాశమునుండి వ్యక్తిని) బహిష్కరించు, చేరకుండునట్లుచేయు, అసంభవము గావించు. **exclusION** n.

exclusive, a. మినహాయించిన, బహిష్కరించిన, చేర్చుకొనని, ఇతరులను మినహాయింపవలెనను కోర్కె; **exclusivISM(2)** n.; *his* ~ *occupation*, వానికి (అదియే) సమగ్రమగు వృత్తి. ~LY[2] adv. ~NESS n.

excogit|ate, v.t. ఆలోచించు; పథకమువేయు. ~ATION n., ~atIVE a.

excommunicat|e, v.t. (eccl.). చర్చినుండి వెలివేయు, బహిష్కరించు. **excommunicATION**, ~OR, nn., ~IVE, ~ORY, aa.

excori|ate, v.t. రాపిడిచే చర్మముపై పొర లేచునట్లుచేయు, (తోలు) ఒలుచు. ~ATION n.

excrement, n. మలము, పురీషము, (పశువుల)పేడ, (పక్షుల)రెట్ట. ~AL, ~ITIOUS[1], aa.

excrescence, n. (జంతువులపై లేదా చెట్లపై పెరుగు) దుర్మాంసము, కణితి, బుడిపి, కాయ. **excrescenTIAL** a.

excrescent, a. కణితివలె అసాధారణముగ పెరిగెడి; (Gram.) పదములోని ధ్వనికి సంబంధించి) అదనపు ఉచ్చారణ సౌలభ్యమునకై వచ్చెడి.

excreta, n. pl. శరీరము విసర్జించు పదార్థము, esp. మలమూత్రములు.

excret|e, v.t. (జంతువులు, వృక్షములు) మల పదార్థమును విసర్జించు. excretION n., ~IVE, ~ORY, aa.

excruciat|e, v.t. తీవ్రముగా బాధించు; మనో వ్యధకలిగించు. ~ingLY² adv., excruciATION n.

exculpate, v.t. నిందలేని, చెడ్డపేరురాని, నేరములు లేకుండు (వ్యక్తి). exculpATION n., exculpatORY a.

excurrent, a. వెలికివచ్చెడి, బయటకు ప్రవహించెడి; (రక్తమునకు సంబంధించి) హృదయమునుండి ప్రవహించెడి; బహిర్గమన మార్గముచూపెడి; (Bot.) ముందునకు పొడుచుకొనివచ్చిన.

excurs|e, v.i. (rare.). నిరర్థకముగ తిరుగు, పనిలేక తిరుగు, మార్గాంతరము నాశ్రయించు (usu. fig.); విహారయాత్రచేయు. ~IVE a., ~iveLY² adv., ~iveNESS n.

excursion, n. విహారయాత్ర, విహారయాత్ర చేయు జనసమూహము, ~IST n.; ~ *train,* విహారయాత్రికుల రైలు; (arch.) హఠాత్సంభవమగు దండయాత్ర, అపమార్గగమనము. ~AL, ~ARY¹, aa.;

excursus, n. (pl. ~*es*). గ్రంథమునందలి విశేషాంశములను గూర్చి గ్రంథాంతమునందు చేర్చిన వివరణము.

excus|e¹, v.t. దోషమును తగ్గింప యత్నించు, మన్నించు; విధి మొ. ని నుండి తప్పించు; నిర్బంధమునుండి విముక్తిచేయు: *we ~e him from the fee,* అతనిని (శుల్కము నుండి) విముక్తుని గావింతము; (*we will ~e your presence*). ~ABLE, ~atORY, aa., ~abLY, adv.

excuse², n. క్షమాపణ, సాకు, నెపము; కర్తవ్య విముక్తుని చేయుటకై చెప్పు హేతువు.

‖ **exeat,** n. (పాఠశాల మొ. వానినుండి) కొలదిసేపు వెలుపలికి వచ్చుటకై ఇచ్చిన అనుమతి.

execrab|le, a. అసహ్యకరమైన, అగుప్స కలిగించు. ~LY² adv.

execrat|e, v.t. & i. అసహ్యించుకొను; (v.i.) తిట్టు, శపించు. execrATION n., ~IVE, ~ORY, aa.

executant, n. కార్యనిర్వాహకుడు, (సంగీతాది) కార్య(క్రమ) నిర్వాహకుడు.

execut|e, v.t. జరిపించు, అమలుపరచు; నెరవేర్చు, చేయు, సంతకము చేసినందున పత్రమునకు ప్రామాణికత్వమును గలిగించు; ‖ (ఆస్తి) వ్రాసియిచ్చు; సంగీత కార్యక్రమమును నడపు; ఉరితీయు. ~ABLE a.

execution, n. నిర్వహణము, జరిపించుట, చేయుట; (ఆయుధాదుల) విధ్వంసకశక్తి (*do* ~); బాకీ ఎగవేసినవానిని లేదా అతని ఆస్తిని అప్పిచ్చినవాడు పట్టుకొనుట; ఉరిశిక్ష విధించుట. ~ER¹, n.; ‖ *E~ Dock* (hist.), Thames నదీతీరమున ఓడ దొంగలను ఉరితీయుచున్న స్థలము.

executive, a. & n. 1. కార్యనిర్వాహకాధికారము గల, అమలుజరిపెడి. 2. (శాసనములు, శిక్షలు మొ.వి) అమలుచేసెడి (ప్రభుత్వ విభాగము). 3. కార్యనిర్వాహకవర్గము, కార్యనిర్వాహకుడు.

executor, n. 1. నెరవేర్చువాడు, అమలుజరుపువాడు, కార్యకర్త. 2. మరణశాసనమును అమలుజరుపుటకుగాను నియుక్తుడైన అధికారి; *literary* ~, ప్రకటితములుగాని స్వీయరచనములను ప్రకటించుటకై గ్రంథకర్తచే నియుక్తుడైన వ్యక్తి. executorIAL a., executorSHIP, n. execuTRIX (pl. -*cutrices*), nn.

exeg|esis, n. (బైబిలు మొ. వాని) వివరణము, వ్యాఖ్యానము, టీక. ~etIC(AL) aa., ~eticalLY² adv.

exemplar, n. మాదిరి, నమూనా; మచ్చు (of a class); దృష్టాంతము, నిదర్శనము;

flicker, v.i., & n. **1.** వణకు, కంపించు, ఇటు అటు చలించు, తేలికగా అస్థిరముగా వీచు, (జెండాలు, ఆకులు, పాముసాలుకలు, గాలి మొ.వానికి సంబంధించి); (మంటలు మొ.వి & fig. ఆశ మొ.వి) క్షణము మెరసి క్రమముగా నశించు; **~ingLY²** adv. **2.** n. **~ing movement or light,** రెపరెపలాడెడు కదలిక, లేదా వెలుగు.

flier. See FLYER.

flight¹, n., & v.t. **1.** గాలిలో ఎగురుట, ఉడ్డయనము, (*take* one's or *a*, *wing* one's, ~, ఎగురు), వేటకై వెడలుట; వలస పోవుట; వలసపోవు జనసమూహము, పక్షుల మంద, పక్షులగుంపు లేదా పురుగుల సమూహము; తుపాకిగుండ్లు మొ.వాని శీఘ్రచలనము, తుపాకినుండి లక్ష్యమువరకు గుండ్ల చలనము; (కాలము) వేగముగా గడచుట; ఆకాశమందు ఎగురుట, విలాసార్థము పోవు ప్రయాణము; (బుద్ధి, వివేకము, భ్రమ, ఆశ, మొ.); పక్షి, విమానము, బాణము ఎగురగల దూరము; రెండు రేవులు; (పంచెములలో నడ్డుగా ఉంచిన తడికలు, ఇనుపకమ్ములు వీనికి మధ్యనున్న) మెట్లవరుస; వర్షము (బాణములు మొ.వానియొక్క); *in the first* ~, అగ్రస్థానముగొనుట; ఓటు ధాన్యపు ఊక; R.A.F. లో కొన్ని యంత్రములు గల ఒక విభాగము లేదా శాఖ; ~*-deck*, విమానము పైకి ఎగురుటకును, క్రిందికి దిగుటకును నీళ్లైనస్థలము; ~*-feather*, *-muscle*, ఎగురుటకు ఉపయోగించునవి; ~*-lieutenant*, *-sergeant*, see AIR¹ *Force*. **2.** v.t. అడవి కోడిని ఎగురుచుండగా తుపాకితో కాల్చు; క్రికెట్టు ఆటలో బంతిని విసరునపుడు దాని గమనముయొక్క మార్పు.

flight², n. పరుగెత్తిపోవుట, వేగముగా వెనకకు తిరిగి పోవుట; కనబడకుండ పోవుట; (*take*, *take to*, *betake* oneself *to*, ~, పారిపోవు; *put to* ~, కాళ్ళకు బుద్ధిచెప్పు నట్లుచేయు, పారిపోవునట్లుచేయు; ఓడించి పారద్రోలు).

flight|y, a. చపలచిత్తముచే ప్రేరేపింపబడిన, చపలమైన; భ్రాంతితోకూడిన; స్థిరబుద్ధిలేని లేదా వెర్రియైన. ~iLY² adv., ~iNESS n.

flim-flam, n. క్షుద్రమైన, అర్థములేనిది, పనికిమాలిన ప్రసంగము; దగాకోరుతనము, మోసము.

flims|y, a. & n. **1.** సులభముగా నశించు; దుర్బలమైన, స్వల్పముగా దగ్గరకు చేర్చబడిన; తుచ్ఛమైన, నిస్సారమైన, నిష్ప్రయోజనమైన; పైపై అంశములకు సంబంధించిన; **~iLY²** adv., ~iNESS n. **2.** బ్యాంకి నోట్లు, (sl.); పలుచని కాగితము, సమాచారము తెల్పువాని (reporter's) ప్రతి.

flinch², (for *flinch¹* see FLENCH). v.i. త్రోవయిచ్చు; వెనుకాడు, ఉపసంహరించు (కర్తవ్యము మొ. వానినుండి); జంకు, వెనుతీయు.

flinders, n. pl. తునకలు, చిన్నచిన్న ముక్కలు (*break*, *fly*, *in* ~).

fling, v.i. & t. (*flung*), & n. **1.** దూసుకొని పోవు, కోపముతో శీఘ్రముగాపోవు; (~ *out of the room*; *flung away in a rage*); తన్ను, దుముకు, (గుర్రము); (of person; usu. *out*), దూషణ నారంభించు; పారవేయు, రువ్వు, విసరివేయు, (often *about*, *aside*, *away*, *by*, *out*, *up*, *at*; తిరస్కరింపబడిన వస్తువు, బాణము, ఓడ మునిగినపుడు మిగిలిన అవశేషములు, జూదపు పాచికలు); కౌగిటచేరు, పడవలోచేరు, మొ.వి; వ్యక్తి దయకు పాత్రుడగు; సాహసమునకు పూనుకొను, (సర్వశక్తులు ధారవోసి పనిచేయు); హఠాత్తుగా చేతులుచాచు, పారిపోవు; నిర్లక్ష్యముగాచూచు, (*up*) *on*; (శబ్దమును, వాసన, వెలుగు) మొ. ప్రసరింపచేయు, వెడలగ్రక్కు; ఒక వ్యక్తిని హఠాత్తుగాగాని హింసాయుతముగాగాని జైలులో నిర్బంధించు; శత్రువుల పైన, కోటపైన (సైనిక దళమును మొ.) ప్రయోగించు; (మల్లుని, లేదా స్వారీగుర్రమును) నేలపై పడి పొరలునట్లుచేయు; ~ (fact etc.) *in* one's *teeth*, యథార్థ విషయమున మందలించు, తిట్టు; ~ (door etc.) *open* or *to*, open or shut violently, తీవ్రమైన విసురుతో తలుపు తెరచు, లేదా మూయు. **2.** n విసరివేత, పారవేయుట. (*have a* ~ *at*, ఒక విషయమై ప్రయత్నించుట, పరిహసించుట); ద్రుతగతి నాట్యము, (esp. *Highland* ~), తీవ్ర సంచలనము, మునుగుట; వ్యామోహము, తమకము; (*have* one's ~, ఒకని ప్రేరేపణ కలిగియుండు).

flint, n. చెకుముకిరాయి; గట్టి వస్తువు; ఉక్కుముక్కతో నిప్పును ఉత్పత్తిచేయుటకు ఉపయోగించు ~ రాతిముక్క; (~ & *steel*), ముఖ్యముగా చెకుముకిరాతితో వెలుగు తుపాకిలో తనంతటతానే వెలుగు పెట్రోలు లైటర్లలో నిప్పురవ్వల నుత్పత్తిచేయు పదార్థముగా ఉపయోగించు ఒక అరుదైన భౌతికలోహము లేదా మిశ్రమ లోహపుముక్క, ~ రాయి; *pebble of* ~, (*wring water from a* ~, అద్భుత కార్యములను నెరవేర్చుట; *skin a* ~, లోభిగా లేదా పేరాశ గలవాడుగా నుండుట; *set* one's *face like a* ~, స్థిరనిశ్చయముతో నిలుచు); ~*-glass*, నిర్మలమై ప్రకాశమానమైన ~ తో చేసిన గాజుగ్లాసు; ~*-lock*, చెకుముకిరాతినుండి వచ్చు నిప్పురవ్వలతో కాల్చు చెకుముకి తుపాకిచెవి. **flintY²** a., **flintiNESS** n.

flip¹, v.t. & i., & n. **1.** (ఒక చిన్న కాగితపు ఉండను లేదా ఒక నాణెమును) చిటికెతో ఎగురవేసి చలింపచేయు; (వ్యక్తి చెవిని, చెంపను) వ్రేలితో మెల్లగా తట్టు; వ్రేళ్ళతో చిటికె వేయు; (విసనకర్ర, కొరడా, చేపలు పట్టు కర్ర) తటాలున చురుకుగా కదలించు; కొరడా మొ నితో చురుకుగా కొట్టు. **2.** n. చురుకైన మెల్లని దెబ్బ, చిటికె, విదలింపు; (Colloq.) విమానములో కొద్దిదూరము (చిన్న) ప్రయాణము.

flip², n. వేడి ఇనుపపాత్రలో కాచి తీయనిదిగా చేయబడిన బీరు, సారాయి మిశ్రమము; EGG¹-~.

flip-flap, n. ఒకవిధమైన మొగ్గ, తల్రకిందుగా ఎగిరి కాళ్ళపై వాలు మొగ్గ; ఒకరకమైన బాణసంచా, టపాకాయ; (వినోద స్థలము లందు) రంగులరాట్నము.

flippant, a. గాంభీర్యము కొరవడిన, గొప్ప విషయములను చులుకనగా భావించు,మర్యాద లేని. flippANCY n., ~LY² adv.

flipper, n. తాబేలు, సముద్రపు కోడి ఈదుట కుపయోగించు అవయవము; (sl.) చేయి.

flipperty-flopperty, a. వదలుగా ఉన్న; వ్రేలాడునట్టి.

flirt, v.t. & i., & n. 1. చిటికె వేయు, టక్కు ఊపుతో పంపివేయు; అల్లల్లాడు, లేదా చురుకుగా కదలు (వీవన, పక్షి తోక); తనను పెండ్లాడుమని సరసములాడు(*with*); ప్రేమించు నట్లు నటించు. ~ATION n., ~atIOUS a. 2. n. తటాలున కలిగిన ఊపు, ఉలికి పడుట, వినోదార్థము అంగీకరించు లేదా ఆహ్వానించు స్త్రీ గాని పురుషుడు గాని; పగ లాడి, పగలాడు. ~ISH¹, ~Y², aa.

flit, v.i., & n. 1. వలసపోవు, పోవు, వదలి పోవు; నివాస స్థలము మార్చు, కదులు; మెల్లగా లేదా వేగముగా పోవు, (often *about, by, to & fro*); తేలికగా ఎగురు, (పక్షులు, ముఖ్యముగా గబ్బిలము) కొద్దిపాటి దూరము ఎగురుట. 2. n.నివాసస్థలము మార్పు.

flitch, n., & v.t. 1. ఉప్పులో ఊరవేసిన పంది మాంసపు ముక్క. (~ *of Dunmow*, Dunmow లో ఒక సంవత్సరము మీద ఒక దినము వరకు పోందికగా ఐకమత్యము నెర పిన దంపతుల కొసగు కానుక); చదరపు తిమింగలపు క్రొవ్వు ముక్క; halibut చేప మాంసపు ముక్క; || చెట్టు కాండమునుండి కోసిన కలప ముక్క; ~*-beam*, (రెండు కొయ్యపలకలను జోడించు) ఇనుప ఫలకము. 2. v.t. (దుంగమొద్దును గాని, halibut చేపను గాని) ముక్కలుగా ఖండించు.

flitter, v.i. ఇటునటు ఎగురు, రెక్కలు టపటప కొట్టుకొను; ~*-mouse*, గబ్బిలము.

***flivver,** n. (sl.). చౌకబారు మోటారుబండి.

flix, n. కొన్ని జంతువుల బొచ్చు రకములు; beaver అను జంతువు బొచ్చు, చర్మము.

float¹, n. || తేలుట (rare: *on the* ~, afloat, నీటపై తేలియుండు స్థితి); నీటపై తేలెడి కలుపు మొక్కలు, మంచుగడ్డ, మొ.వి; తెప్ప; చేప తగు ల్కొనినట్లు గుర్తించు బెండుముక్క; చేపలు పట్టెడి వలల ఛిద్రమునుండు బెండుముక్క; సిపాయి కొళాయిని సక్రమముగా నుంచు బోలు గుండు; (Theatr.; sing. or pl.) ముందు అడుగుభాగమున నుండు దీపములు; (also ~*-board*), ప్రవాహ వేగమునకు తిరుగు నీటి చక్రము యొక్క అరల తుదిని బిగింపబడి మీదికి క్రిందికి తిరుగుచుండు పలక లలో నొకటి; ఎత్తు తక్కువగానున్న ఒకరకపు బండి; ఉత్సవములలో ఊరేగింపులలో చక్ర ముల బండిపై నేర్పరచిన రంగస్థలము; గచ్చు నునుపుచేయు పనిముట్టు, తాపీ; (~*-stone*, వంకర ఇటుకలను చదునుచేయు రాయి); ఒకవైపు మాత్రమే గాడులు కోయ బడిన ఆకురాయి; పట్టు, పేక నూలుదార ములు కలిసిపోకుండ కూర్చు; అట్లు కూర్చిన దారము; ~*-bridge*, తేలెడి వంతెన, తెప్ప; ~*-grass*, ఒకరకపు నీటిగడ్డి.

float², v.i. & t. ద్రవపదార్థము మట్టముపై నిలుచు, తేలియాడు; కదలెడు ద్రవముతో కూడ కదలు; కొట్టుకొనిపోవు; ద్రవము లో నే అడ్డంకులు లేక వ్రేలాడుచుండు; తేల వేసినట్లు గాలిలో వ్రేలాడు; కన్ను, మనసు ఈ రెంటికి ఎదుట కదలాడుచుండు; (Commerc., of acceptance) చలామణిలోఉండు, ఫలించుట వెదురుచూచు; (Commerc.) సంఘ మును పథకమును అనుకూలమగునట్లు చేయు, పథకము నారంభించునట్లు చేయు; ద్రవముతో కప్పివేయు; నీటివెల్లువవచ్చి ముంచు; ఊత గొను; వహించు; తేలునట్లు చేయు; జనప్రవా దమును వ్యాపింపజేయు; గాలిలో కొట్టుకొని పోవు; ~*-stone*, నీటిలో తేలెడి తేలికరాయి.

floatable, a. నీటిలో తేలగలిగిన; (ప్రవాహ సంబంధముగా) తెప్పలు మొ.వి తేలి నడపదగి నది, నది, కాల్వ మొ.వి.

floatage, n. తేలుట; || పగిలిపోయిన ఓడల శిథిల భాగములు తేలివచ్చువానిని ఉచితరీతిని విభజించు హక్కు; నదిపై తేలియాడెడు ఓడలు మొ.వి; నీటిలో తేలెడి నియతాకారము లేని వస్తుసముదాయము; తేలెడి శక్తి; నీటి మట్టముపై తేలియుండు ఓడ భాగము.

floatation, flot-, n. తేలుట (*centre of* ~, తేలునట్టి వస్తువుల గురుత్వ కేంద్రము), ఒక వ్యాపార సంస్థను, ఉద్యమమును ప్రారం భించుట.

floater, n. కృదర్థములలో; ముఖ్యముగా (St. Exch.) ప్రభుత్వపు హామీ పత్రము; రైల్వే హామీ పత్రము, మొ.వి భద్రతవిషయముగా గుర్తింపు పొందినవి.

floating, a. కృదర్థములలో; ముఖ్యముగా (Commerc.; of cargo) at sea, ఓడసరకు (~ *trade, rates*, etc , ఓడ సరకుకు సంబం ధించిన); ~ CAPITAL², DEBT, RIB; మారుచుండెడు, అస్థిరమైన, (*the* ~ *population*); ~ *anchor* = DRAG²-*anchor*; ~DOCK⁴; ~ *bridge*, ఒకరకము వంతెన, పడవ, బల్లకట్టు; చేర్చి కట్టిన వంతెనకు తగి లించదగిన వంతెన భాగము; ~ *kidney*, మూత్రపిండములు చలించుటకు అనువగు అసాధారణ స్థితి; ~ *light*, ఓడలకు హెచ్చ రిక నిచ్చు పెద్ద దీపము గల ఓడ, దీపముగల lifebuoy; ~ VOTE.

floccose, a. (bot.). జుట్టుగల, కుచ్చుగల.

floccule, n. ఉన్నికుచ్చువంటి పదార్థము యొక్క చిన్న భాగము.

flocculent, -lose, -lous, aa. కుచ్చులు కుచ్చు లుగా ఉండెడి ఊలువంటి; కుచ్చులుగా కన్పించు. flocculENCE n.

flocculus, n. (pl. *-li*). = FLOCCULE; (Anat.) చిన్న మెదడుక్రిందనుండు చిన్న గోళాకార భాగము; (ప్రమస్తిష్క పిటకము). [L]

flocous, n. (pl. *-ci*). ఉన్నితో తయారైన కుచ్చు, లేదా సూక్ష్మతంతువులు. [L]

flock¹, n. ఊలు, ప్రత్తి మొ.ని పింజె, కుచ్చు; (pl.) దిండ్లు మొ.నిలో నింపెడుపనికిరాని ఉన్ని ప్రత్తి గుడ్డపీలికలు; (pl. or collect. sing). ~-paper తయారుచేయుటకు ఉపయోగించు టకు చూర్ణముచేసిన ఉన్ని లేదా ప్రత్తిగుడ్డ; (Chem.; pl.) మధ్యభాగమున వ్రేలాడు చుండెడు తేలిక పదార్థములు; ~*-bed*, ~s తో నింపబడిన పరుపు; ~*-paper*, కొలత ప్రకారము కత్తిరించి అక్కడక్కడగాని అంతటగాని ~s చూర్ణముచల్లి గోడలకు అలంకారముగా అంటించు కాగితము. ~Y² a.

flock², n., & v.i. 1. మనుష్యుల పెద్ద గుంపు (chiefly in such phrr. as *come in* ~*s*); ఒకేజాతికి చెందిన పశువుల మంద; ముఖ్యముగా ఒకటిగా మేయునట్టి లేదా సంచరించునట్టి పక్షుల గుంపు; పెంపుడుజంతువులగు గొర్రెలు, మేకలుగాని లేదా బాతులుగాని ఒకటిగా చేర్చబడిన గుంపు; (~*s & herds*, గొర్రెలు, పశువులు); క్రైస్తవుల సమూహము; క్రైస్తవ మత గురువునకు సంబంధించిన జనసంఘము; పిల్లల సమూహము, శిష్యుల పరివారము

మొ.వి; ~*-master*, గొర్రెలకాపరి. 2. v.i. సమావేశమగు, గుమికూడు, గుంపుగాచేరు (often *about*, *after*, *into*, *to*, *in*, *out*, *together*).

floe, n. తేలియాడు మంచుపలక.

flog, v.t. రావిచువ్వ, పేముబెత్తము, కొరడా మొ. వానితో కొట్టు; ~gING^1(1) n.; నడపు, తరుము, drive (learning, laziness, etc.) *into* or *out of* person, వ్యక్తిని చదువునట్లు నడుపు, (చదువు వచ్చునట్లు చేయు); వ్యక్తినుండి సోమరితనమును తరిమివేయు; (గుర్రము మొ.ని) కొరడాతో అదలించు; (~ *dead horse*, శక్తిని వ్యర్థము చేయు); (sl.) ఓడించు, అతిశయించు; (sl.) విక్రయించు; చేపలు పట్టుటకు గాలమును, లేదా వలను మాటిమాటికి నదిపై విసరు.

|| **flong**, n. Stereotyping అను ముద్రణ ప్రక్రియలో ఉపయోగించుటకు సిద్ధముచేసిన విలక్షణమగు కాగితము.

flood, n., & v.t., & i. 1. (Also ~*-tide*) సముద్రపుపోటు, (opp. EBB); (poet.) నది, కాలువ, సముద్రము; (~ & *field*, సముద్రమును నేలయును); నేలపై నీటివెల్లువ, వరద; (*the F~*, *Noah's F~*, జలప్రళయము); ~oMETER n.; నీళ్ళను వెడల్పగక్కుట, వడిగలప్రవాహము, వడిగా ప్రవహించుట; (~*s of rain*, కుండపోతగా కురియు, *a ~ of tears* or *words*, ధారాపాతముగా కన్నీరుకార్చుట, ధారాళముగా అడ్డు లేక ధాటిగా మాటాడుట); ~*-gate*, అలుగు తలుపు; తూము; కలుజు; ~*-light*, నలుమూలలనుండి వెలుగును ప్రసరింపజేసి సమతలమున నీడలను తొలగించు కృత్రిమపు వెలుగు; (~*-lighting*, ~*-lit*). 2. vb. వెల్లివిరియు, వరదవచ్చి ముంచు; (also fig., *was ~ed with letters*), నీరుపారించు, నీరుపెట్టు; (కాలిన యింటిని, గనిని) ప్రళయమువలె నీటితోముంచు; వర్షముచే నదికి వరదవచ్చి పొర్లి పారునట్లుచేయు; అమితముగవచ్చు; గర్భాశయమున రక్తస్రావముకలుగు.

floor, n., & v.t. 1. గది, మొ.లో క్రింది సమతలమగు నేల; పలకలు, రాళ్ళు పరచిన నేల, సముద్రము, గుహ మొ.వాటి అడుగు ప్రదేశము; పార్లమెంటుభవనములో సభ్యులు సమావేశమై కూర్చుండి సంభాషించుకొను భాగము, (*take the ~*, esp. U.S., చర్చలో పాల్గొని ప్రసంగించు); ఇంటి నేలమట్టమున నున్న గదులు, (|| *ground ~*, నేల మట్టము పైన, *first ~*, || దీనికి పైనిది), అంతస్తు; సమతల ప్రదేశము, ~*-lamp*, నేల పైనున్న దీపపు సెమ్మె; ~*-cloth*, తివాసీకి బదులు వాడునది; ~ *show*, ఎత్తైన రంగము పైన కాక night-club లో నేలమీదనే జరుగు ప్రదర్శనము; *~*-walker*, పెద్ద వ్యాపార సంస్థలలో కొనుగోలు చేయువారి ఫిర్యాదులను విచారించుట కచ్చుట నడచుచుండు పర్యవేక్షకుడు; ~LESS a. 2. vb. నేలను చక్కగా సమకూర్చు, రాళ్ళు పరచి చదును చేయు; ~గా ఉపయోగించు; bring to the ~ or ground, క్రిందపడద్రోయు; తబ్బిబ్బు చేయు, మిణకరించు; || బడిలో బాలుని పాఠము తెలియదని నేలపై కూర్చుండచెప్పు; జయించు, మేలిమిని పొందు; ~ *the paper*, ప్రశ్న పత్రములోని ప్రశ్నలన్నింటికిని జవాబులు వ్రాయు.

floorer, n. క్రింద పడగొట్టు దెబ్బ; కలవరపరచు వార్తలు లేదా వాదము; క్లిష్టమైన ప్రశ్న లేదా ప్రశ్నపత్రము.

flop, v.i. & t., n., int., & adv. 1. భారముగా (intr.) తూగాడు; వికారముగా నడచు మొ.; కూర్చుండు, మోకరిల్లు; పరుండు (మోటుగా); అజాగ్రత్తగా చప్పుడగునట్లు క్రింద పడవేయు; మెత్తని పదార్థము క్రింద పడునపుడు తప్మను మందమైన శబ్దమును కలుగజేయు; ఒక వెడల్పు వస్తువుతో నీటి మట్టమును తట్టునపుడు మందశబ్దమును కలుగజేయు; (sl.) ఒక గ్రంథము,నాటకము మొ.వి దెబ్బతిను, ఆకర్షింపలేకపోవు. ~pY^2 a. 2. n. ~ing motion, ఇటునటు; క్రిందికి మీదికి చలించు చలనము, అట్లు చలించునపుడు కల్గినశబ్దము, తప్మనునది; (sl.) గ్రంథము, నాటకము మొ.ని యొక్క వైఫల్యము. 3. int. & adv. తప్మను చప్పుడుతో.

flora, n. (pl. *-ae*, *-as*). ఒక ప్రాంతమునకు లేదా ఒక యుగమునకు సంబంధించిన పుష్పజాతి మొక్కల జాబితా (cf. FAUNA).

floral, a. పుష్పజాతి సంబంధమైన, (~ *zone*, విశిష్టమైన పుష్పజాతి మొక్కలుగల భూభాగ ప్రాంతము.

Florentine, a. & n. Tuscany రాష్ట్రములో Florence పట్టణ నివాసి, (~ *iris-* లేత, లేదా వెలవెలపోవు నీలవర్ణము గలది); ఒక రకపు మన్నికగల పట్టుబట్ట.

florescence, n. పూలు పూచు కాలము, లేదా పుష్పించు దశ; పుష్పణకాలము.

floret, n. (Bot.). సంకీర్ణ పుష్పగుచ్ఛములోని ఒక చిన్న పువ్వు, (~ *of the disc*, *the ray*, పుష్ప కేంద్రమునకు పుష్ప పరిధికి సంబంధించిన); చిన్న పుష్పము, floweret, పుష్పకము.

floriate, v.t. పూలచిత్రములు మొ.నితో అలంకరించు.

floriculture, పూలనుత్పత్తి చేయుటకు పూల మొక్కల పెంపకము, ఉద్యానకృషి; పుష్పకృషి. **floriculturAL** a., **floriculturIST** (3) n.

florid, a. పూలతో విశేషముగా అందముగా అలంకృతమైన, (సాహిత్యము, చిత్రకళ, సంగీతము మొ.వి); వీని శైలి, రీతి, భక్కి; (అలంకార భరితమైన); ఆడంబరముతో కూడిన, అందమైన, ఎర్రబారిన, ఉజ్జ్వల వర్ణముతోకూడిన. **floridITY**, ~NESS, nn., ~LY^2 adv.

Florida, n. U.S. లో ఆగ్నేయప్రాంతమున గల ఒక రాష్ట్రము; (~ *water*, ఒక పరిమళ ద్రవము; ~ *wood*, లోపల తాపటము చేయుటకు ఉపయోగించు ఒకరకపు కలప).

floriferous, a. ఎక్కువగా పూలనుత్పాదించు విత్తనములు, లేదా మొక్కలు, వీనికి సంబంధించిన.

florilegium, n. (pl. *-ia*). కావ్యసంహిత; సంకలిత గ్రంథము. [L]

florin, n. వేరువేరు కాలములలో వాడుకలో నుండిన బంగారు లేదా వెండినాణెము.

florist, n. పూలవర్తకుడు, పూలనుత్పత్తి చేయువాడు, పుష్పశాస్త్రజ్ఞుడు.

floruit, n. పుట్టిన తేదినుండి సరిగా మరణించిన తేదివరకు గల వ్యక్తి జీవితకాలము. [L]

flory. See FLEURY.

floscular, -lous, aa. పుష్పగుచ్ఛములుగల, సంకీర్ణ పుష్పగుచ్ఛముగల.

floss, n. పట్టుపురుగు కాయకు చుట్టును క్రమ్ముకొనియుండు ముదుకపట్టు; (~ *silk*, చవుకరకపు పట్టుబట్టలకు వాడు పట్టు. CANDY ~, పీచుమిఠాయి. ~LY^2 a.

flotation. See FLOATATION.

flotilla, n. చిన్న నౌకాదళము; చిన్నచిన్న ఓడలు, లేదా పడవల సముదాయము.

flotsam, n. ఓడ మునిగిపోయినపుడు నీటిపైన తేలెడు ఆ ఓడకు సంబంధించిన అవశేషములు, (cf. JETSAM); oyster జాతి చేప పెట్టు గ్రుడ్లు.

flounce¹, v.i., & n. 1. ఎగిరిపడు, త్రుళ్ళిపడు, తపతప కొట్టుకొను, మునుగు, శరీరమును పడవేయు (*away, out, about, down, up*). 2. n. దేహము లేదా ఏదేని యంగము ఎగిరిపడు, అదరు.

flounce², n., & v.t. 1. స్త్రీ నడుముచుట్టు గౌను పై భాగమున కూర్చిన కుచ్చు, గౌను క్రింది అంచునకు కుట్టు కుచ్చులు, జాలరు. 2. v.t. కుచ్చులతో అలంకరించు.

flounder¹, n. ఒకరకపు వెడల్పైన చిన్న చేప.

flounder², v.i., & n. 1. బురదలోవలె గిజగిజ కొట్టుకొను, తన్నుకొను; తప్పులుచేయు; వ్యాపారమును చెడ్డగా (నష్టము వచ్చునట్లు) లేదా అతికష్టముతో నిర్వహించు. 2. n. పురోభివృద్ధికి పడుచు లేచుచు చేయు ప్రయత్నములు.

flour, n., & v.t. 1. పిండి, గోధుమపిండి, మెత్తని చూర్ణము; ~*-box*, తగరపు ముగ్గు గొట్టము. ~Y² a. 2. v.t. పిండితో చల్లు; *పిండిగా విసరు.

flourish¹, v.i. & t. బాగుగా వర్ధిల్లు, వృద్ధి పొందు, బాగుపడు, విజయపరంపరలనొందు, ఉచ్చస్థితిలోనుండు, జీవితమును గడపు, చురుకుగా నుండు, (*in, at, about*, etc., జీవితమున కొంతకాలము); వ్రాత, కావ్యము, లేదా యేదేని సాహిత్య గ్రంథము, సంభాషణము మొ.నిలో చెణుకులు ప్రదర్శించు; ఆడంబరముగా చూపు; ఆయుధమును ఝుళిపించు; అవయవములు కాలుచేతులు విదలించు; సంగీతమున పాటకు ముందు చక్కగా రాగాలాపనము చేయు.

flourish², n. 1. అభివృద్ధి లేదా అభ్యుదయము, శక్తి; (rare; *in full* ~, పూర్ణశక్తితో). 2. వ్రాతలో అక్షరము లేదా పదముచుట్టు రచించు రేఖామయాలంకారము; సాహిత్య సౌందర్యము; అలంకారయుతమైన రచన; ఆయుధమును, లేదా హస్తమును ఆర్భాటముగ ఊగులాడించు. 3. (Mus.). ఇత్తడి వాద్యపరికరములగు బాకాల ధ్వని; యథేచ్ఛగా చేయు రాగాలాపన. ~Y² a.

flout, v.t. & i. పరిహసించు; గేలిసేయు; మాటల చేతను చేతల చేతను ద్వేషమును వెలిబుచ్చు; నిర్లక్ష్యము చేయు, తిరస్కరించు.

flow, v.i., & n. 1. కాలువవలె జాలువారు; రక్తప్రసారము; వ్యక్తులు గుంపులుగుంపులుగా వచ్చు, పోవు; కావ్యశైలి, ప్రసంగము ధారాళముగా సాగు, సులభముగా సాగు; (దుస్తులు,జుట్టు మొ.వి) జీరాడు,జాలువారు; (Math.: of numbers) అంకెల విషయము క్రమముగా హెచ్చు లేదా తగ్గు; వేగముతో స్రవించు, వేగముతో బయటకువచ్చు; రక్తము వలె చిమ్మిరేగు, ఒలుకు; పర్యవసించు; పూర్ణముగా పారు, వరదవలె ప్రవహించు (*ebb & ~; swim with the ~ing tide*, జయించెడి పక్షముననుండు); (of wine) పరిమితి లేక పోవు; సమృద్ధిగ ఉండు, (arch.; *land ~ing with milk & honey*, సర్వసంపత్ సమృద్ధమైన దేశము). 2. నదిలో వేగముగా ప్రవహించు ప్రవాహము; ప్రవహించు నీటి మొత్తము; ప్రవహించు ద్రవము; (దుస్తులు, ఆకారము విషయమున మొ.) జీరాడుట,వెల్లివిరియుట; నది, విస్తారమైన సరఫరా; సముద్రపుపోటు, (*ebb & ~*); నైలునది పొర్లి పారుట మొ.వి; ~ *of spirits*, స్వభావసిద్ధముగా సంతోషముగానుండుట; ~ *of soul*, మనసువిప్పి మాటాడుట.

flower, n., & v.i. & t. 1. (Bot.). మొక్కలోని ప్రత్యుత్పత్తి అవయవము, పండు, విత్తనము పిదప పరిణతినొందు వృక్షభాగము; ~AGE(1) n.; (Old Chem.; pl.) భస్మము చేయగా మిగిలిన పొడి; (~*s of sulphur* etc.); పులియబెట్టుటచే నేర్పడిన మడ్డి; (~*s of tan*); మొక్కనుండి విడిగానున్న పువ్వు;(*No ~s*, అంత్యక్రియకు పూలమాలలు మొ.ని తీసుకొని రావద్దని తెల్పుట); ~*ing plant*; (pl.) అందమైన పదజాలము; (usu. ~*s of speech*, often iron.); ఏర్పరుకొనుట; శ్రేష్ఠభాగము, సారము; రూపొందిన కోరిక; వికాసదశ; (*in* ~), ప్రధానమైన; (*in the ~ of his age*); ~*-de-luce*, see FLEUR-DE-LIS; ~*-girl*, పూవులమ్ము పడుచు, పుష్పలావిక; ~*-piece*, పూవులచిత్రపటము; ~*-pot*, పూలకుండీ, సాధారణముగా ఎర్రమట్టిది; ~*-show*, పుష్పప్రదర్శనము. ~ED²; ~LESS, aa., ~ET¹ n. 2. vb. పుష్పించు, పూచు, ~ING² a.; (~*ing fern*, ఫెర్న్ అను ముళ్ళమొక్క); (Gardening) మొక్కల పుష్పింపజేయు; పూలచిత్రములతో నమకూర్చు.

flowerer, n. నిర్ణీతకాలములో పుష్పించు మొక్క (*late, abundant*, ~).

flowery, a. పుష్పభరితమైన; మృదుమధుర పదగుంఫితమైన, ప్రశంసలు, కావ్యాలంకారములు మొ.వి. ~INESS n.

flowing, n. కృదర్థములలో; కూడా లేదా ముఖ్యముగా (శైలి విషయమున) ధారాళమైన, సరళమైన, (రేఖల విషయమున) సరళముగాసాగెడి, అవిచ్ఛిన్నమైన, నిట్రకాని; (Naut.) *with ~ sheet* or *sail*, గాలి ఎదురుగా ఉన్నప్పుడు తెరచాపలు ముడిచివేసి ప్రయాణించు. ~LY² adv.

flown¹, a. (arch.). వాచిన, ఉబ్బిన, (~ *with insolence and wine*).

flown². See FLY².

fluctu|ate, v.i. పైకి క్రిందికి అలలవలె కదులు (rare); నియమ రహితముగా పైకి లేచిపడు, అస్థిరముగనుండు; ఇటునటు ఊగు, సంశయించు. ~ATION n.

flue¹, n. ఒకరకపు చేపలవల.

flue², n. వదులైన దూదికణములు మొ.నిచే ఏర్పడిన వస్తువు; మెత్తనిఉన్ని. ~Y² a.

flue³, n. పొగ, వేడిగాలి వెలుపలికిపోవు గొట్టము; గోడలో వేడిగాలి పోవుటకు అమర్చిన త్రోవ; ఒకవిధమైన బాయిలరులో నీరు కాచు గొట్టము; ~*-pipes*, (mus.) సన్నాయి వంటి వాయుపూరక వాద్యములు, ధూమనాళము).

flu(e)⁴, n. (colloq.). INFLUENZA (చలి జ్వరమునకు) సంక్షిప్తరూపము.

flue⁵, v.i. & t. వ్యాపింపజేయు, రంధ్రమును లోపలివైపుగాని వెలుపలివైపుగాని పెద్దదగునట్లుచేయు.

fluency, n. ధారాళముగా మెల్లగా సాగిపోవు, (ముఖ్యముగా వాక్ప్రవాహము); అకుంఠధారగా మాటాడుట లేదా ప్రసంగించుట.

fluent, a. & n. ప్రవహించుచున్న, (rare in lit. sense); ప్రవహింప సిద్ధముగనున్న, ద్రవము (rare); స్థిరముకానిది, నిలుకడలేనిది, మారదగినది (rare); (చలనము, వంపులు మొ.) అందమైన, సరళమైన; (ప్రసంగము, శైలి) శివితోకూడిన, ధారాశుద్ధిగల, సిద్ధమైన; తననుతాను శీఘ్రముగను సులభముగను వ్యక్తముచేసికొను; (Math., in fluxions) మారుచుండెడి, (n. మారెడు రాశి): ~LY² adv.

fluff, n., & v.t. కంబళ్ళు మొ.ని నుండి రాలు సన్నని బొచ్చు; మెత్తనిబొచ్చు; మెత్తని కుచ్చు; *bit of* ~, (sl.) ఆడపిల్ల, స్త్రీ; మీసము గడ్డములమీది మెత్తని పొట్టి రోమములు; || (sl.) రంగస్థల నటుడు అసంపూర్ణముగా నేర్చిన పాత్రభాగము. ~Y² a.,

~iNESS n. 2. v.t. చర్మము లోతట్టు నునుపుచేయు; మెత్తగాచేయు, (విదలి్చ ఈక మొ.ని తనంతట రాల్చు); *up* or *out into* ~*y mass*, || (sl.) రంగస్థలమున నటుడు చేయు తప్పు.

fluid, a. & n. వానిలో అవి స్వేచ్ఛగా చలించుచు (వాయు, ద్రవపదార్థముల) పీడనమునకు లొంగిపోవు కణములుగల పదార్థము; సిద్ధముగా కదలు, ఘనము, కఠినముకాని, అస్థిరమైన; ద్రవావయవము, లేదా ద్రావము. **fluidiFY** v.t., **fluidITY** n.

fluke[1], n. flounder అను ఒకరకము చేప, (now rare); గొర్రె కాలేయముపై జీవించు ఒక సూక్ష్మక్రిమి; || ఒకరకము బంగాళాదుంప.

fluke[2], n. లంగరు భుజముపైనుండు త్రికోణాకారపు వెడల్పురేకు; ఈటె మొ.ని ముండ్లకొన; (pl.) తిమింగిలపు తోక, లంగర్ పంజా.

fluk|e[3], n., & v.i & t. తటాలున అదృష్టము కలుగు, కలుగజేయు, పొందు; *get, hit*, etc. *by* ~*e*. ~Y[2] a., ~iLY[2] adv., ~iNESS n.

***flume**, n., & v.i. & t. పారిశ్రామికమైన ఉపయోగార్థము కృత్రకముగ నీరు పారుటకు ఏర్పరచిన కాలువ; కొండవాగు పారెడి కనుమ; (vb.) కృత్రకముగ వట్టి కాలువలు నిర్మించు, అట్టి కాలువలగుండా నీరు సాగించు.

flummery, n. Oat పిండితో కాచి తయారుచేసిన జావ లేదా గంజి (arch. or dial.); పాలు, పిండి, గ్రుడ్లు మొ.ని తో తయారుచేసిన ఒక మధుర భక్ష్యవిశేషము; శుష్కప్రియ వచనములు; పనికిమాలిన మాటలు; నిరర్థక ప్రసంగము.

flummox, v.t. (sl.). దిక్కుతోచకుండజేయు, తబ్బిబ్బుచేయు, తత్తరపరచు.

flump, v.i. & t., & n. తపుక్కునపడు, లేదా పడవేయు (n., తపుక్కుమను శబ్దముతో క్రిందపడుట, పడవేయుట); తపుక్కుమను శబ్దము.

flung. See FLING v.

flunkey, n. (pl. ~*s*). ప్రత్యేకమైన దుస్తులు ధరించు బంట్రోతు, నౌకరు, ఇచ్చకము లాడువాడు; అధమజాతివాడు. ~DOM, ~ISM, nn.

fluo(r)-, fluoro-, comb. forms of FLUORINE, as *fluoboric*; *fluoro*SCOPE, ఆగోచర కిరణదర్శక సాధనము, ప్రతిదీప్తిదర్శిని.

fluor, n. fluorine అను పదార్థముతో కూడిన, సులభముగ కరిగెడి ఒక ఖనిజపదార్థము; ~-*spar*, calcium fluoride.

fluor|escence, n. హ్రస్వతరంగ దైర్ఘ్యముగల కాంతిని జీర్ణించుకొని దీర్ఘతరంగ దైర్ఘ్యముగల కాంతిని వెలిగక్కు ధర్మము; ప్రతిదీప్తి; రంగువెలుగు, ప్రతిదీప్తి. ~esce v.i., రంగు వెలుగును ప్రసరించు; ~-ESCENT, a.

fluorine, n. HALOGEN వర్గమునకు చెందిన ఒక లోహము కానటువంటి మూలపదార్థము. **fluorIDE** n.

flurry, n., v.t. 1. విసురుగాలి, గాలివాన; సంరంభము, ఆందోళన, భావోద్రేకము, అలజడి, నరముల సంబంధమైన తొందర; whale చేప యొక్క మరణయాతన. 2. v.t. శబ్దముచే గాబరాపరచు, కలవరపరచు.

flush[1], v.i. & t., & n. 1. రెక్కవిచ్చి యెగిరిపోవు; పక్షులను ఎగురవేయు. 2. n. ఒకసారి యెగురవేసిన పక్షుల సంఖ్య.

flush[2], v.i. & t. చిమ్మినట్లు వెలుపలికివచ్చు; నీటిధారతో మురికికాలువ మొ.ని శుభ్రముగా కడుగు; మైదానమును నీటతో ముంచెత్తు; (చెట్లు, మొక్కలు) రెమ్మలు వేయు, వేయునట్లుచేయు, (*rain* ~*es the plants*); రంగుతో మిసమిసలాడు; (రక్తము) ముఖమును ఎర్రబడునట్లుచేయు; ముఖము ఎర్రబడు లేదా వేడెక్కు; మెరయునట్లు చేయు; రంగుచే కప్పబడు; గర్వము లేదా కోపాదిభావముచే ఉప్పొంగు; ఉప్పొంగజేయు; ప్రోత్సహించు, (~*ed with exercise, joy, victory, insolence*, etc.), వ్యాయామము, సంతోషము, విజయము, అహంకారము మొ. వానిచే ఉప్పొంగు.

flush[3], n. నీటివెల్లువ; హఠాత్తుగ అత్యధికమగుట; యంత్రము చక్రమునుండివచ్చు నీటి కాలువ; ఉద్వేగము; విజయోత్సాహము; గడ్డి మొ.ని నవకము, క్రొత్త పెరుగుదల; జలధారతో కాలువను కడుగుట; మెరయుట లేదా వర్ణరంజితమగుట; రక్తప్రసారముచే కల్గిన ముఖరక్తిమ; జ్వరముయొక్క తీవ్రోష్ణము; నవకము, పుష్టి.

flush[4], a., & v.t. 1. వెల్లువకట్టి ప్రవహించు, కావలసినంత ధనము మొ.ని కలిగియుండు; సమృద్ధమగు, సమమట్టముగ నున్న, గొగ్గులులేని. 2. v.t. సమమట్టముగ చేయు, మిట్టలు లేకుండ చేయు.

flush[5], n. ఒకే జోడుగా వచ్చిన పేకముక్కల వరుస; *straight* ~, క్రమమైన sequence లోని పేకముక్కల వరుస; *royal* ~ (Poker), ఒక విధమైన పేకాట; a straight ~, ace ముక్క ప్రధానముగా గల పేక ముక్కల వరుస.

fluster, v.t. & i., & n. 1. త్రాగి ఒళ్ళు తెలియకుండు; సగము మత్తుగానుండు; తొట్రుపాటు కలుగజేయు, గాబరాపరచు, కలవరపరచు, సందడిపడు. 2. n. తొట్రుపాటు, గాబరా, అలజడి.

flustra, n. (pl. *-ae, -as*). సముద్రపు నాచు వంటి ఒక జీవి.

flute, n., & v.i. & t. 1. పిల్లనగ్రోవి, వేణువు, flutIST(3) n.; ~-player; వేణువు నూదువాడు, వైణవికుడు; స్తంభములోని అర్ధగోళాకారపు గాడి; దేనియందైనను అటువంటి గాడి. flutING[1](6) n. 2. vb. play ~, వేణువును ఊదు; వేణునాదము వంటి ఈల వేయు; స్తంభములో అర్ధగోళాకారపు గాడులు చేయు.

flutter, v.i. & t., & n. 1. రెక్కలార్చు, ఎక్కువ ఎగురకుండ రెక్కలు రెపరెప కొట్టుకొను, వణకుచు నేలపై వ్రాలు, తోచక ఇటునటు తిరుగు, వణకు; (నాడి) మందముగా క్రమరహితముగా స్పందించు; చీకాకుపడు, ఉద్రేకముతో వణకు; కలవరపడు, వ్యక్తిని కలవరపరచు. 2. n. ~ing, అత్యధికోద్రేకము, (*be, put, in a* ~); సంచలనము, ఇంద్రియబోధము (*make a* ~); కంపనము (*wing, tail*, ~), విమానము ఎగురుటలో లోపములు; (sl.) సాహసముతో జూదమాడు, సాహసముతో వ్యాపారము చేయు.

fluty, a. పిల్లనగ్రోవి వలె స్వరమున మృదువును, స్పష్టమునైన.

fluvial, a. నదీసంబంధమైన, నదులలో గోచరించెడి.

fluviatile, a. నదీసంబంధమైన, నదులలో కనుపించెడి, నదులచే నుత్పాదితమైన.

fluvio-, comb. form of L *fluvius* నది.

flux, n., & v.i. & t. 1. వ్యాధిసంబంధమైన లేదా అధికమైన రక్త, మలమూత్ర మొ. ని ద్రావము; అతిసారము; వెలుపలికి ప్రసరించుట, పారుట; అలలపోటు, (~ *& reflux*, often fig.); మాటల వెల్లువ మొ.ని ఎడతెగని మార్పులు, (*in a state of* ~); (Math.) నిరంతరాయ చలనము, (*line is the* ~ *of*

a point); (Phys.) నిర్దిష్టప్రాంతములో ద్రవ ప్రసరణపు రేటు, నియతకాలములో నిర్దిష్ట ప్రాంతమును దాటు మొత్తము; లోహము మొ.నవి బాగుగా అతుకుకొనుటకు లోహ ముతోకలుపు పదార్థము. 2. vb. అధికముగా ప్రవహించు; కరిగించు; అతుకు, అతుకుడు పదా ర్థముతో అతికించు.

fluxion, n. ప్రవహించుట (rare); ఎడతెగని మార్పు (rare); సతతపరివర్తనము (rare); (Math.) ప్రవహించు పదార్థపు రాశిలో పెరుగుదలరేటు, (*method of* ~*s*, న్యూటన్ కనిపెట్టిన కలనశాస్త్రము). ~AL, ~ARY[1] aa.

fly[1], n. రెండు రెక్కలుగల కీటకము, ఈగ; (~ *in amber*, విచిత్రమైన అవశేషము; ~ *on wheel*, తనకెక్కువ వలుకుబడి కల దను భ్రమగల వ్యక్తి; *break* ~ *on wheel*, అనవసరముగ అధిక ప్రయాసపడు; *a* ~ *in the ointment*, సౌఖ్యమును భంగపరచు స్వల్ప పరిస్థితి, అద్భుతమైన మేలివిషయమును భంగ పరచు స్వల్పదోషము; *no* ~*s on him* etc., (sl.) వ్యక్తియొక్క లేదా వస్తువుయొక్క సామర్థ్య ప్రశంస; HESSIAN, TSETSE ~); వివిధములైన ఈగలచే కలుగు పైరు చీడరకములు (*a good deal of* ~ exists), చీడ అధికముగానున్నది; చేపలకు ఎరగావాడు పురుగు లేదా కృత్రిమపు పురుగు; CATCH[1]- -~; ~*-blow*, (n.) మాంసము మొ.నిలో ఈగగ్రుడ్డు; (v.t.) మలినమునందు గ్రుడ్లుపెట్టు; (~*-blown*, పాడయిన, lit. & fig.); ~*-book*, చేపల గాలమునకు కట్టు ఎరయగు ఈగలను ఉంచు పెట్టె, ~*-catcher*, ఈగల బోను, ఒకజాతి పక్షి; ~ *fish*, (v.i.) ఈగను ఎరగాకట్టి చేపలుపట్టు; ~*-flap*, ఈగలను తోలివేయు పరికరము; ~*-net*, గుర్రమును ఈగలు బాధింపకుండ కాపాడునట్టి వల లేదా జాలరు; ~*-paper*, ఈగలను పట్టుటకు ఉప యోగించు విషలిప్తమైన కాగితము; ~*-trap*, ఈగలబోను, also kinds of plant esp. *Venus's* ~*-trap*, ఒకరకపు మొక్క; ~*-weight* (BOX[5]); 8 stones భారము; ~*-whisk*, ఈగలనుతోలు కుంచె.

fly[2], v.i. & t. (*flew, flown*). *fly* అను ధాతువు సంభాషణమునందును, సాధారణ వచనరచన యందును *flee* ధాతువు స్థాన మునే వాడబడుచున్నది (వర్తమానము నందు); (*fled* అను భూతకాలమునందు మాత్రము *flew, flown*, వాడుటలేదు), రెక్క లతో గాలిలోఎగురు; (~ *high*, ఆశకలిగి యుండు; *high-flown*, ఉచ్చస్థితియందున్న, పొంగిన, ఆర్భాటముతోకూడిన, *as the* CROW[1] *flies*; *the bird is flown*, కావల సిన వ్యక్తి తప్పించుకొని పోయినాడు; often *about, away, forth, off, out*), or in aircraft; సూటయైన విమానయానము; ప్రయాణికులను విమానమున తరలించు; పావు రము, డేగ మొ. వానిని ఎగురవేయు; (Hawk) ఇతరపక్షుల నెదుర్కొనుటకు పై కెగురు, (fig., ~ *at higher game*, have nobler ambitions, ఉన్నతమైన ఆశ కలిగి యుండు); గాలిలో శీఘ్రముగా ఎగిరిపోవు; కంచె మొ.ని పైకి పూర్తిగా ఎగిరిదాటు; గాలి పటమును ఎగురనిచ్చి లేలియాడునట్లుచేయు; (~ *a kite*, వసతికి bill చేసి ధనము ప్రోగు చేయు మరియు పరిస్థితులెట్లుండునో గమ నించు); (జెండా, జుట్టు, దుస్తులు మొ.) రెప రెప కొట్టుకొనుచు చలించు; జెండాను ఎగురు చుండునట్లుంచు, కార్యక్రమము సాగించు చుండు; శీఘ్రముగా ప్రయాణముచేయు; ఎగిరి గంతువేయు, బయలుదేరు, త్వరపడు; (~ *to arms*, ఆదరబాదర ఆయుధములు ధరించు; ~ *in the* FACE[1] *of*, బాహాట ముగా అవినయముచూపు; ~ *at, upon*, తీవ్రముగా ఎదుర్కొను; ~ *into a* passion, ఆనంద పారవశ్యమున మైమరచుట మొ. వి; ~ *out*, తీవ్రమైన దూషణ భాషణమునకు లేదా చేతకు పూనుకొను); తటాలున వెలు వడునట్లుచేయు, లేదా తరుమబడు; (*made spark* ~; *send* ~*ing*; *make the money* ~, శీఘ్రముగ ధనమును ఖర్చుపెట్టు; *door flew open*; *glass* etc. *flies*, గ్లాసు మొ. వి ముక్కలుముక్కలుగా పగిలిపోవు); *let* ~, బాంబు మొ.వాని వదలు; తుపాకి మొ. వానితో కాల్చు; కొట్టు; పరుషముగా మాటాడు; పారిపోవు; (*must* ~ *the country*, దేశమునుండి పారిపోవు); ~*-away*, (of garments) దుస్తులు వదులుచేయు; (of persons) చపల బుద్ధికలిగియుండు; ~*-by-night*, నిశాచరుడు, రాత్రి సంచారములు చేయువాడు; ~*-over* n. విమానదళముల ఊరేగింపు; (also ~*-over bridge, viaduct*) ప్రధాన మార్గములందు రవాణా రాక పోకలు ఎక్కువగా సమ్మర్దముగా నున్నప్పుడు బండ్లు పోవుటకు ఏర్పరచిన వంతెనద్వారా పోవుట; ~*-past*, ఉత్సవ సందర్భముగా ఒక వ్యక్తికి లేదా స్థలమునకు చేరువగా విమానము ఎగురుట; cf. MARCH[4] *past*; ~*-the-garter*, ఒకరకము కప్ప.

fly[3], n. ఎగురుట, ఎగిరిన దూరము, (*on the* ~, ఎగురుచున్న); ‖ఒకరకపు ఒంటిగుర్రపు బండి (obs.); దుస్తులకు గుండీ చిల్లులను కప్పు పట్టీ, డేరా ద్వారమువద్దనుండు తెర; జెండా కొన, అంచు; (Theatr.; pl.) రంగస్థలమునకు చేరువన నున్న బాల్కనీ; గడియారము, యంత్రములు వీనియందు వేగనియంత్రకమగు భాగము; ~*-leaf*, పుస్తకము మొదట గాని చివర గాని వేయు తెల్లకాగితము, ప్రకటన పత్రిక మొ.ని వ్రాత లేని కాగితము; ~*-man*, ‖ ఒంటిగుర్రపు బగ్గీ చోదకుడు; రంగ స్థలమున తెరలవద్ద దారము మొ.వి లాగుటకు నియమింపబడినవాడు; ~*-sheet*, 2 లేదా 4 పుటలు గల ప్రకటనపత్రము మొ.వి; ~*-wheel*, యంత్రము నడుపుటకు, లేదా శక్తిని సేకరించుటకు యంత్రములో గుండ్ర ముగా తిరిగెడు కడ్డీకి ఉండు బలమైన చక్రము.

fly[4], a. (sl.). తెలిసి చేసెడి; బాగుగా మేల్కొని యుండు.

flyer, flier, n. ఎగిరెడి పక్షి మొ.వి (usu. *high, poor*, etc., ~); *high* ~, ఎత్తున కెగిరెడి పక్షి; *poor* ~, బాగుగా ఎగురలేని పక్షి; (colloq.) దురాశాపరుడు; జంతువు, వాహనము మొ.కి సంబంధించి అమిత వేగముగా పోవునది; వైమానికుడు; ఎగురుచు దుముకుట.

flying, a. కృదర్థములలో; కూడా లేదా ముఖ్య ముగా:ఎగిరెడి విధమున చలించు (~*bedstead*, మంచము ఆకారముతో నిలువుగా ఎగురుటకు చేసిన ప్రాయోగిక విమానము; ~ *boat*, సముద్రముపై వాలగల పడవ ఆకారము గల విమానము, SEA*plane*; ~ *bomb*, వైమా నికుడు లేకుండ బాంబును పెట్టి వదలిన విమానము); ~*-dog*, నెత్తురుపీల్చు ఒకరకపు గబ్బిలము; ~ DUTCHMAN; ~ *fish*, రొమ్మునుండి వచ్చిన రెక్కల మూలమున పైకెగురు చేప; Barbados నివాసికి వాచక మగు హేళన నామము; ~ *fox*, పండ్లు తినెడి ఒకరకపు గబ్బిలము; ~ *man*, వైమా నికుడు; *F*~ *officer*, వైమానికదళోద్యోగు లలో నొక అధికారి; ~ *saucer*, ఎక్కువ

వేగముతో ఎత్తుగా ఎగిరెడి పక్ష్యము వంటి ఆకారము గల పదార్థము; ~ *squad*, మోటారుకార్ల పై వేగముగా కదలెడి పోలీసు దళము; ద్రుతగామి దళము, ~ *squirrel*, గాలిలో ఎగిరెడి ఒకరకపు ఉడుత; టపటప కొట్టుకొనుచు వరుసగ వ్రేలాడుట; ~ *jib*, ఒకరకపు తెరచాప; *with* ~ COLOUR[1]*s*, జయప్రదముగా గెలుచు; ~ *jump* = ఆరంభమునుండి పరుగిడుచు పోయి ఎగిరి దుమికెడు గంతు; ~ *handicap, mile, start*, బయలుదేరు చోట స్తంభమును వేగముగా దాటు; త్వరగా గడచిపోవు, (~ *visit*); తాత్కాలికమైన, (~ *bridge*); శీఘ్రముగా రవాణా అగుటకు ఉపయోగపడు వంతెన, (~ *squadron*, ~*column*); వేగముగానెదుర్కొనుటకు చదరముగా నమర్చబడిన యుద్ధ నౌకల సముదాయము); ~*-buttress*, వంతెన స్తంభము నుండి గోడ వరకు సాధారణముగ ఆర్చి మీద కట్టబడి పటవాలుగా నుండు అండగోడ, అర్ధ చాప వప్రము.

foal, n.,& v.t.& i. **1.** గుర్రము, గాడిద మొ.ని పిల్ల; (*in, with*, ~, గర్భముతో నున్నది). **2.** vb. ఈను, గుర్రము మొ.వి పిల్లలు పెట్టు.

foam, n., & v.i. చిలుకుటచే లేదా పులియ చేయుటచే ద్రవముపై నేర్పడు బుడగలవంటి నురుగుపదార్థము; జొల్లు, నురుగు, లేదా చెమట; (poet.) సముద్రము; ~ *rubber*, కుర్చీలు మొ; వానికి మెత్తలు తయారు చేయుటలో ఉపయోగించు రబ్బరువంటి పదార్థము. **2.** v.i. నోటనురుగులు గ్రక్కు; (నీరు మొ.వి) నురుగునేరు; gather ~, నురుగులు గ్రక్కుచు పారు, (run ~ing *along, down, over*, etc.), (కప్పు, గ్లాసు మొ. వానికి సంబంధించి) నురుగులు గ్రక్కు మద్యముతో నిండియుండు. ~LESS, ~Y[2], aa.

fob[1], n., & v.t. గడియారము పెట్టుకొనుటకు చిన్న జేబు; (vb.) put in one's ~, అపహరించు.

fob[2], v.t. మోసగించు, వంచించు, మట్టపు సరుకును మంచిదని అంటగట్టు (పైనరుద్దు).

focal, a. కిరణకేంద్ర సంబంధమైన; (Opt.) ~ *distance* or *length*, దర్పణ మధ్య ప్రదేశమునకు దాని కిరణకేంద్రమునకు గల మధ్యదూరము.

focaliz|e, -is|e, v.t. = FOCUS v.t. కేంద్ర బిందువుమీదికి తెచ్చు; ~ATION n.

fo'c's'le. See FORECASTLE.

focus, n. (pl. *-ci, -uses*), & v.t. & i. **1.** (Plane geom.) నిర్దిష్ట చాపములోని బిందువులనుండి సరళరేఖలతో కలుపనగు ఒక బిందువు; (Opt., Heat, మొ.వి) పరావర్తనానంతరము లేదా వక్రీభవనానంతరము కిరణములు కలియు బిందువు; కిరణములు ప్రసరించునట్లు కనబడు బిందువు, lens లో కనిపించు బింబము స్పష్టముగ ఉండవలయుననిన వస్తువు నిలుపవలసిన స్థానము, (*in, out of, bring into*, ~), బింబము స్పష్టముగ ఏర్పడుటకు కంటినుండి లేదా కంటి అద్దమునుండి కేంద్ర స్థాన దూరమును సర్దుట; ధ్వనితరంగములు అభిసరించు బిందువు; (వ్యాధి, కార్యక్రమములు మొ.వాని) ప్రధాన కేంద్రస్థానము. **2.** vb. కేంద్రబిందువువద్ద కలియు లేదా కలుపు; (కటకము, కన్నుల) కేంద్రబిందువును సరిదిద్దు; ప్రసరణ ప్రాంతములోని కేంద్రమునకు సరిగాతెచ్చు.

fodder, n., & v.t. **1.** ఎండిన ఆహారము, గడ్డి, కసువు మొ. శాలలో పశువులుమేయు ఆహారము; CANNON[1]-~, ఫిరంగికి బలియగు సైన్యము. ~LESS a. **2.** v.t. పశువులకు మేతవేయు.

foe, n.: (poet. etc.). శత్రువు, విరోధి, ప్రత్యర్థి, కీడుతలచువాడు; ~ *man* (arch.), యుద్ధమున ఎదిరిపక్షమువాడు, శత్రువు.

foetus, fetus, n. పూర్ణముగా పరిణతిచెందిన గర్భస్థ పిండము. **f(o)etAL** a., **f(o)eticIDE(2)** n.,

fog[1], n., & v.t. **1.** ఒకే ఋతుకాలమున ఒకే నేలనుండి రెండవసారి కోసినగడ్డి; శీతకాలమున కోయకుండా వదలుటచే ఎత్తుగా పెరిగిన గడ్డి. **2.** v.t. అట్టి గడ్డి మొలచుటకు భూమిని వదలు; పశువులను ఆ గడ్డిలో మేపు.

fog[2], n., & v.t. & i. **1.** భూమికి ఉపరితలమున వాతావరణమున వ్రేలాడు ఆవిరి లేదా పొగ, దీనివలన నేర్పడిన గూఢత: (*in a* ~, దిక్కుతెలియని, నష్టపడిన); అసాధారణమైన చీకటివంటి వాతావరణ పరిస్థితి; (Photog.) develop చేసిన plate మీద అలుముకొని పోయిన భాగము; ~*-bow*, పొగమంచుపై వెలుగువలన ఇంద్రధనుస్సు ఏర్పడిన; ~*-horn*, పొగమంచులో ఓడలకు హెచ్చరిక నిచ్చు ధ్వనించు పరికరము; ~*-signal*, పొగమంచులో రైలునడుపు డ్రైవరుకు మార్గదర్శకముగ పట్టాలపై పెట్టెడి ప్రేలుడు పరికరము. **2.** vb. మంచుతో కప్పివేయు, దిగ్భ్రమకలిగించు, కలవరపెట్టు; (Gardening) చెమ్మవలన చనిపోవు; (Photog.) Negative ను అలుముకొని పోవునట్లు, మబ్బుమబ్బుగా కనబడునట్లుచేయు; ‖ (Railway) రైలుకట్టమీద ~*-signals*, ను అమర్చు. ~gER[1] n.

fogg|y, a. దట్టముగా, చీకటిగాఉన్న; పొగ మంచువలె క్రమ్ముకొనియున్న; అస్ఫుటమైన, మందమైన, గజిబిజిగానున్న (*has only a* ~*y idea of it*; *not the* ~*iest*, colloq., sc. *idea*); అస్పష్టమైన అభిప్రాయము కలిగియుండు. ~ILY[2] adv., ~INESS n.

fogle, n. (thieves' sl.). పట్టు చేతిగుడ్డ.

fogy, -gey, n. (Usu. *old* ~) ప్రాతకాలపు మనిషి; బూజుపట్టిన సిద్ధాంతములను అనుసరించెడివాడు. fog(e)yDOM, fogyISM, nn., fogyISH[1] a.

Föhn. n. ఆల్ప్సు పర్వతములలో దక్షిణముగా వీచు వేడిగాలి. [G]

foible, n. లోపము, శీలదౌర్బల్యము, తనకు తానై పొరపాటున గర్వించుటకు కారణమైన గుణము; మధ్యమునుండి కొనవరకుగల కత్తిఅంచు.

foil[1], n., & v.t. **1.** (Archit.). కిటికీకి సంబంధించిన త్రికోణాకారభాగము, (vb. ~s తో అలంకరించు, as ~*ed arch*). **2.** చాల పలుచని రేకులుగా సాగకొట్టిన లోహపురేకులు (usu. బంగారు, తగరము మొ. వి); వీని రేకు, లేదా అద్దమువెనుక పూయు తగరము, పాదరసముల కళాయిపూత, విలువగల (వజ్రములు) రాళ్ళు మొ.వి బాగుగా మెరయుటకు అడుగున వేయు తగరముపై మలాము పూత రేకు (vb, అట్టిది సమకూర్చు). **3.** భేదమును చూపుటకు అట్లు పొదుగు పదార్థము, (vb, ఆ రీతిని పొదుగు) అతివలచనిరేకు, పన్ని, పర్ణికా.

foil[2], v.t. & i. **1.** (Hunt.). జంతువాసన భూమిని అతిక్రమించిపోవు, వేటకుక్కలను కలవరపరచుటకు ఆరీతిని జంతువాసనను చెడగొట్టు; భంగపరచు, చిన్నపుచ్చు, తప్పించుకొను, కలవరపడు. **2.** వేటాడిన జంతువు పోవు త్రోవ: (*run, run upon, the* ~, ఆ త్రోవనే రెండవసారి); (arch.) త్రిప్పికొట్టు, ఓడించు, నరిచూచు.

foil[3], n. మొద్దు అంచుగల కత్తి, గుండీకలిగి కంచెవేయుట కుపయోగింతురు.

‖ **foison**, n. (arch.). సమృద్ధి.

foist, v.t. గ్రంథములలో చాటుగా కొన్ని

భాగములనుచేర్చు (adv.), ప్రక్షిప్తముచేయు; గ్రంథ కర్తృత్వము అసత్యముగా ఒకనిపై మోపు

fold¹, n., & v t. **1.** (usu. *sheep-~*) గొర్రెలదొడ్డి; (fig.) మతసమాజము; (also *true ~*). 2. v.t. గొర్రెలు మొ.వానిని దొడ్డిలోకితోలు, ఎరువుకొరకు పొలములోనికి గొర్రెలమందను తోలు.

fold², v.t. & i., & n. **1.** మధ్యకు మడచు, (also *in, over, together*; *~ up*, మడుచుటచే సంకుచితము చేయు, వెనుకకు, క్రిందికి వంచు, మడచుటకు వీలుగానుండు, ~ed, (*~ing door(s)*, in 2 parts, often themselves ~ing, hung on 2 jambs); చుట్టుకొను, కౌగలించు (చేతులు మొ.వి) *about, round*, చేతులు కలిపి జోడించియుంచు; చేతులు (వ్యక్తి) జోడించు; గుడ్డలు చుట్టి కట్టు, కప్పివేయు, (*~ it in paper*; *hills ~ed in mist*); చేతులలో నణగించుకొను లేదా రొమ్మున కౌగలించుకొను. **2.** n. మడతపెట్టుట; రెండు దట్టమైనవాని మధ్యనున్న బోలుప్రదేశము (*carried it in a ~ of her dress*), పర్వతములోని బోలుప్రదేశము లేదా చీలిక మొ వి; పాము చుట్ట, దారము చుట్ట లేదా ఉండ మొ.వి; ~ing, (*another ~ gives 32 mo*); మడుచుటవలన ఏర్పడిన గీత; (Geol.) భూగర్భమున పొరలలో మడుపు; వళి.

-fold, suf. సంఖ్యలకు చేర్చి విశేషణములచేయుటకు, గుణితమగు మూడింతలు, నాలుగింతలు (orig. sense *folded in —, plaited in — strands*). ప్రకృతము *-ble, -ple*, (*treble, quadruple*), but retained in the advl use (*repaid tenfold*), & in adjj. (*a twofold charm*).

folder, n. కృదర్థములలో; కాగితములను మడచు సాధనము, మడచిన ప్రకటనపత్రము మొ.వి, (pl.) మడత కండ్లజోడు.

foliaceous, a. ఆకు వంటి, ఆకుల వంటి అవయవములతో కూడిన, ఆకులకు సంబంధించిన, రేకులురేకులుగా ఉండెడి.

foliage, n. ఆకులు, పత్ర సముదాయము, (lit., or as represented in art; *~ leaf*, రేకులు మొ.వి కాక కేవలము ఆకు; *~-plant*, పుష్పముల కొరకు కాక కేవలము పత్రసముదాయముకొరకే పెంచబడు మొక్క, **foliagED²** a.; ~ leaves, సాధారణ పత్రాలు.

foliar, a. ఆకులకు సంబంధించిన.

foliate¹, a. ఆకు వంటి, ఆకులు గల; నిర్దిష్ట సంఖ్యాకములైన పత్రములు గల (1, 5 etc., *-~*).

foli|ate², v.i. & t. రేకులురేకులుగా చీలు; (arch.) ద్వారబంధమును పత్రాకృతులతో అలంకరించు; ఒక పుస్తకసంపుటమునందు (పుటల సంఖ్య కాక) పత్రముల సంఖ్యను వరుసగా లెక్కించు. ~ATION n.

folio, n. (pl. *-os*). ఒక కాగితము పత్రము, తోలు కాగితము పత్రము గాని మొదటి భాగమున లెక్కింపబడునవి: (Bookkeep.) ledger మొ.విలో ఒకే పుటగా వాడు రెండు ఎదురు పుటలు: ముద్రిత గ్రంథము యొక్క పత్ర సంఖ్య; పత్రము పొడవును గుర్తించుటకు ప్రమాణముగా గ్రహించు (72, లేదా 90) పదముల సంఖ్య; ఒకసారి మధ్యకు మడచిన కాగితము, (*in ~*, అట్లు మడచిన కాగితములు గల పుస్తకములు లేదా గ్రంథములు), (also attrib., *a ~ book, in six volumes ~*).

foliole, n. సంకీర్ణపత్రములలో విడిపత్రము, ఉపదళము.

folk, n. (Arch.). ప్రజ, జాతి, తెగ; (pl.), ప్రజలు, జనులు; ప్రజలు అను పదము తొలగించి కేవలము విశేషణమే వాడబడుచున్నది, ~ జానపదులు, (ప్రజలు); ప్రజాసంబంధమైన, *~-custom, -song*, ప్రజాసంబంధమైన అలవాటు, పాట; *~-etymology*, విలక్షణముగా నుండునట్లు చేయుటకు పదముల కూర్పును మార్చుట; *~lore*, సంప్రదాయముగా వచ్చు నమ్మకములు మొ వి; వాని గురించిన విజ్ఞానము; *~lorist*, జానపద వాఙ్మయమును గూర్చి అధ్యయనము చేయు విద్యార్థి; **~sy* a., కలిసిమెలిసి యుండెడి.

follicle, n. చిన్న కోశము లేదా కుహరము, పిసినికాయ, పట్టుపురుగు ఉండు కాయ.

follow, v.t. & i., & n. **1.** పోవు లేదా అనుసరించు, ఒకవ్యక్తినిగానివస్తువునుగాని; వెన్నంటి *~ the hounds*, వేటాడు; *~ my leader*, నాయకుడు ఆచరించినట్లే ప్రతి ఆటగాడును చేయవలసిన ఒక ఆట; ~ one's *nose*, మార్గమును ముందుగా నిర్ధారణచేయకయే గమించు; *~ the plough*, వ్యవసాయదారుడగు; (దారి) వెంటపోవు; వరుసను, కాలము ననుసరించి వెనుకవచ్చు; వెంబడించు, సేవించు, ప్రకంపకునివలెనో లేదా అనుసరించువానివలెనో వెనుకపోవు; ఒకదాని ఫలితముగుట, తగిన ఫలమగుట, ఒకదానిలో చిక్కుకొనియుండు, (*trade ~s the flag*); వెంబడించి ప్రయత్నించు, ఉద్దేశించు, మార్గదర్శకునిగానో గురువుగానో భావించు; పూనుకొను; సరిపడు (~ SUIT), అనుసరించి పనిచేయు, విధిగా గ్రహించు, వృత్తిని మొ.ని అభ్యసించు; *~ the sea*, నావికవృత్తిని అవలంబించు; మానసికముగ సహించు; (ఒక వాదము యొక్క, వక్తయొక్క) అర్థమును గ్రహించు; ఒక వస్తువును, లేదా వ్యక్తిని వెంబడించిపోవు లేదా వచ్చు, (*~ in his steps*; *~ in the wake of*); వరుసలో ప్రక్కప్రక్కననే వచ్చు; as *his arguments are as ~s*, (not ~); ఒకదానివెంట సంభవించు, అనుసరించి వచ్చు, ఫలిత మూహించుకొను, (*it must ~ as the night the day*). **2.** (Cricket) *~ on*, ఎదుటిపక్షము వారికంటె తమ పరుగులు నిర్దిష్ట సంఖ్యకంటె తగ్గినచో వెనువెంటనే మరల నాట నారంభించు, *~-on*, అట్లు ఆరంభించి bat చేయుట; *~ out*, పర్యవసానముదాక సాగించు; *~ through* (Golf), ఒక తీరులో బంతిని కొట్టి చాలదూరము తీసికొనిపోవు, (*-~through* n., ఈ చేష్ట); *~ up*, పట్టుదలతో కొనసాగించు, ముందుకొట్టిన దెబ్బ మొ. వానికి వెంటనే మరొక దెబ్బను కొట్టుట (Footb. etc.) ఆటగానికి చేరువగా సహాయార్థము అనుసరించియుండు; *~-up*, మొదటిదానిని గుర్తుచేయుచు పంపు రెండవ ప్రకటనపత్రము. **3.** n. (Billiards) ఆటలో ఒకరకముగా బంతినికొట్టు దెబ్బ, ఆ బంతి చలనము; (at restaurants) అదనముగనిచ్చు సగభాగము.

follower, n. కృదర్థములలో; ముఖ్యముగా అనుచరుడు, శిష్యుడు, అనుయాయి, పనికత్తెను వలచువాడు.

following¹, n. అనుచరవర్గము, అనుచరులు.

following², a. కృదర్థములలో; ముఖ్యముగా చెప్పబోవు, వక్ష్యమాణమైన, (also in pron. sing. or pl., *the ~ are noteworthy*), (వక్ష్యమాణాంశములు గమనింపదగినవి).

folly, n. బుద్ధిహీనత, అవివేకవర్తనము, తెలివితక్కువపని; ఆలోచన లేదా అభ్యాసము, హాస్యాస్పదమైనది, విలువగల కట్టడమును పనికిమాలిన దానినిగా భావించుట. (usu. నిర్మాత పేరుతో *—'s F~*).

foment, v.t. మందునీళ్ళతో గాని వేడినీళ్ళతో గాని కాపడమిచ్చు; భావమును అభివృద్ధి

చేయు చేష్టలను రెచ్చగొట్టు, ప్రజాసంక్షోభమును ప్రోత్సహించు మొదలైనవి. ~ER¹ n.

fomentation, n. కృద్ధములలో, ముఖ్యముగా కాపడము చేయుట కుపయోగించు ఫ్లానల్ గుడ్డతో వెచ్చగా కాపడము పెట్టుట.

fond, a. వెర్రినమ్మకము గల, మితిమీరిన ప్రేమ గల, పిచ్చిప్రేమను కనబరచు, ప్రియమైన; ~ *of,* ప్రేమపూర్ణమైన, మక్కువగల. ~LY² adv., ~NESS n.

fondant, n. ఒకరకపు మిఠాయి.

fondle, v.t. & i. బుజ్జగించు, లాలించు, ముద్దులాడు, సరసములాడు.

fons et origo, phr. మూలము, ప్రభవస్థానము, ఉత్పత్తిస్థానము. [L]

font, n. జ్ఞానస్నానపు తొట్టి (చర్చిలోని); తీర్థపాత్ర; దీపములో నూనెయుండు భాగము.

fontal, a. మౌలిక, ప్రాథమిక, ప్రభవస్థాన సంబంధమైన; జ్ఞానస్నాన సంబంధమైన.

fontanel(le), n. శిశువు తలమీది ఉచ్చిగుంట, నడినెత్తిమీది మెత్తనిభాగము, మాడు.

food, n. భోజనపదార్థములు. ఆహారము, కూడబెట్టిన భోజనసామగ్రి (*be ~ for worms,* మరణించు; *be ~ for fishes,* మునిగిపోయి జలమరణమునొందు; *~ for powder,* సైనికుల భక్ష్యములు); (*~ & drink,* ఒకవిశేషమైన ఆహారము); మొక్కలకు ఆహారము; మనసునకు కావలసిన పదార్థము, ఆలోచన; (*mental, intellectual, ~; ~ for thought* or *meditation*); *~ stuff,* భోజ్యపదార్థము. ~LESS a.

fool¹, n., & a., & v.i. & t. **1.** మూర్ఖుడు, అవివేకి, నచ్చని ప్రవర్తనగలవాడు; (*be a ~ to,* పోలికకు తగనివాడు; *play the ~,* తప్పుచేయు, మూర్ఖునివలె ప్రవర్తించు; *no ~ like an old ~,* ముఖ్యముగా వృద్ధప్రేమికునిగూర్చి చెప్పునట్టిది; *~'s bolt is soon shot,* వాని వాదనాశక్తి త్వరలో అణగిపోవును; *man is ~ or physician at thirty,* తెలివిగలవానికి వైద్యుడు అనవసరము); హాస్యగాడు; (*play the ~,* విదూషకునివలె ప్రవర్తించు); వంచితుడు; మోసపోవువాడు; (*make a ~ of; be a ~ for* one's *pains,* అంతులేని కష్టము గ్రహించు); *All Fool's day,* ఏప్రిల్ 1వ తేదీ; *April~,* April, 1వ తేదీన ~s పని మీద పంపబడినవాడు; *send, go, on ~'s errand,* నిరర్థకపుపని; *~s* MATE¹, *~'s paradise,* ఊహాస్వర్గము, సుఖభ్రాంతి); *~'s-cap,* మధ్యయుగపు విదూషకుడు ధరించు గంటలటోపీ, మిఠాయి పొట్లము వంటి కాగితపు శంకు ఆకారపు కుళ్ళాయి; 37½—42½ సెం. మీ. × 30—33½ సెం. మీ. సైజు తెల్ల కాగితము. ~ERY (4, 5), ~CRACY, nn., ~ISH¹ a., ~ishLY² adv., ~ishNESS n., ~-PROOF² a. (దుర్వ్యాఖ్యకు గాని దురుపయోగమునకుగాని చెరుపుటకుగాని వీలుపడని). **2.** *adj. (colloq.). మూర్ఖపు, అవివేకపు, అసందర్భపు. **3.** vb. విదూషకునివలె ప్రవర్తించు, వ్యర్థముగా కాలము గడపు, (also *about* & **around*), వంచించు, మోసగించు, వ్యక్తిని ధనమపహరించి మోసగించు; కాలము ధనము విచ్చలవిడిగా ఖర్చుపెట్టు; *make a ~ of,* మోసగించు, జిత్తులు పన్ను, మాయోపాయములు పన్ను.

fool², n. పండ్లు పాలు, మీగడ మొ. నితో తయారుచేసిన హల్వావంటి భక్ష్యవిశేషము, (esp. *gooseberry ~*). ~iNESS n.

foolhardy, a. వెర్రి సాహసముగల, అనవసర సాహసకార్యములలో సంతోషించు. ~i-NESS n.

foot¹, n. (pl. *feet*). **1.** పాదము (FIND one's *feet; have feet of clay,* త్రోసివేయుటకు వీలుగనుండు). **2.** అడుగు, నడక; (*swift of ~; has a light ~*). **3.** కాల్బలము (*the 4th ~* or *regiment of ~,* సైనిక విభాగపు సైనికుడు; *~-soldier;* సైనిక విభాగాధిపతి; *a captain of ~; horse, ~, & artillery*). **4.** పాన్పు, మేజా, సమాధి, మంచము మొ.ని అడుగు భాగము; మేజోడులో పాదమును కప్పు భాగము. **5.** పద్యపాదము, చరణము. **6.** కొలత ప్రమాణములో ఒక అడుగు, 30 సెంటిమీటర్లు; *10 feet long, a ten-~ pole-,* పదియడుగుల పొడుగు, పదియడుగుల కర్ర. **7.** క్రిందిమట్టము. **8.** (zool.). జంతువుల యొక్క చలనోపయుక్తమగు అంగము. **9.** (bot.). పూరేకుమూలము; కేశమూలము. **10.** కొండ, నిచ్చెన, గోడ, పద్దు, పుట, తరగతి, అట్ట మొ.ని అడుగుభాగము. **11.** అడుగున తేలెడు మడ్డి, (నూనె, మొ.ని); (pl. ~s). **12.** Phrr.; *have one ~ in grave,* కాటికి కాళ్ళుచాచియుండు; మృత్యువాసన్నమైన; (*with* one's) *feet foremost,* శవముగా మునకు కొనిపోబడుచున్న; *find, know, length of* one's ~, వ్యక్తియొక్క దౌర్బల్యములనెరుగు; వానితో వ్యవహరింపగల సామర్థ్యము వహించు; *measure* another's *~ by* one's *own last,* తనకుతానే ఇతరులను విలువగట్టు; *set, put, have* one's *~ on the neck of,* ఇతరుని తనకు వశవర్తిగాచేసికొను; *on* one's *feet,* మంచి ఆరోగ్యముతో, తన జీవనోపాధిని సంపాదించుకొనిఉండు; *carry* one *off his feet,* అమితోత్సాహవంతునిచేయు, అధికముగా ఉద్రేకపరచు; FALL¹ *on* one's *feet; keep* one's *feet,* పడకుండ, కష్టములనుండి తొలగి బాగుపడు, *put* one's *feet down,* స్థిరమైన స్థానమునుపొందు (fig.); *put* one's *~ in it,* పప్పులో కాలువేయు, తప్పుచేయు; BEST¹ ~, పూర్తిగా అంగలువేయుచు నడుచు; CHANGE² ~ or *feet,* భేరి, ఢంకా మొ.ని చప్పుడుకు అనుగుణముగా అడుగులు వేయు; *at* one's *feet,* శిష్యుడుగా, విధేయుడుగానుండు; *with foal at ~,* పిల్లతో నున్న ఆడుగుర్రము; *on ~,* కాలినడకతో, గుర్రముమీద స్వారిచేయుట మొ.వి కాదు, పోవుచునేయుండుట; (*set agitation, movement,* etc., *on ~,* అలజడిని, ఉద్యమమును ప్రారంభించు), చక్కగా పనిచేయునట్లు చూచు, సాగనిచ్చు; *tread under ~,* కాలిక్రిందవేసి రాచు, అణచివేయు; *wet* etc. *under the ~,* నేలపైన. **13.** *~-&-mouth (disease),* పశువులకువచ్చు ఒకవిధమైన జ్వరము; *~ball,* గాలితోనింపబడిన గుండ్రని బంతి, కాలితో తన్నుచు ఆడుకొనుట కుపయోగపడు బంతి; *~ baller,* ఆ బంతిఆట ఆడు వ్యక్తి; *~-bath,* కాళ్ళు కడుగుకొనుట; *~-board,* బండివెనుక నౌకరుకూర్చుండు పలక; బండి ఎక్కుటకును దిగుటకును వాడు మెట్టు, driver కాలిక్రింది యేటవాలు బల్ల; *~ boy,* నౌకరు కుర్రవాడు; *~-bridge, -path, -road, -way,* etc., కాలినడకకొరకు మాత్రమేర్పడిన వంతెన, బాట, రస్తా, త్రోవ మొ వి; *~-drill, -pump,* etc. కాలితోనే నడుపబడిన కవాతు, పంపు మొ. వి; *~-fall,* అడుగుల సవ్వడి; *~-fault* (Lawn Tennis), ఆటలో మొదట బంతిని కొట్టినప్పుడు గీటు దాటు నేరము; *~-gear,* బూట్లు, మేజోళ్ళు మొ. వి: *~-hill,* పర్వతము మొదటనున్న ప్రాంతము; *~ hold,* పాదపీఠము; నిలుచుటకు ఊతగానుండు ఆధారము, also fig.;

~ *lights*, రంగస్థలమునకు ముందు ఉండు నట్టి రంగుదీపములు; (GET[1] *across the ~-lights*, ప్రేక్షకులను సమీపించు); ~ *man*, పదాతి, పహరా జవాను, నౌకరు. ~-*mark*, ~ *print*, అడుగుజాడ; ~-*muff*, పాదములు వెచ్చగానుండుటకు తొడుగుకొను తోలుతొడుగు; ~-*note*, పుటక్రింద వివరణము, అధస్సూచి; ~-*pace*, నడచు అంగ, వేదిక; ~*pad*, కాలినడక నున్న బందిపోటు దొంగ; ~-*page*, నౌకరు కుర్రవాడు; ~-*pan*, కాళ్ళు కడుగుకొనుట కుపయోగించు పాత్ర; ~-*passenger*, కాలినడకన ప్రయాణించువాడు; || ~-*path*, (కాలినడకకొరకైన) బాట; ~-*plate*, గమనశక్తిగల యంత్రములలో (locomotives) లో డ్రైవరు, fireman పాదములుంచు స్థలము; ~-*pound*, ఒకపౌను బరువుగల వస్తువును ఒక అడుగు ఎత్తునకు పైకెత్తుటకు అవసరమగు శక్తి; ~ *print*, పాదముంచుటవలన నేర్పడిన గుర్తు; ~-*race*, పరుగిడు పందెము; ~-*rot*, గొర్రెలు మొ. వానికిని, పశువుల పాదములకును సోకు వ్యాధి; ~-*rule*, ఒకొకటి అడుగు కొలతబద్ద; || ~-*slogger* (sl.), పాదచారి, పదాతి; ~-*slogging*, n. & a.; ~ *sore*, అరికాళ్ళు ఒరయుట; ~*stalk*, (Bot.) ఆకు లేదా పూవు వ్రేలాడు కాడ; ~*step*, నడక, అడుగుజాడ, (*follow in* one's ~-*steps*, ఒకడు చేసినట్లుచేయు); ~-*stone*, పునాదిరాయి; సమాధి అడుగురాయి; ~-*stool*, పాదములు మోపుట కుపయోగించు పీట; ~ *sure*, తెలిసి అడుగువేసెడి; ~-*warmer*, పాదములకు వేడెక్కించుటకు తోలుత రైలుపెట్టెలలో ఉపయోగించుచుండెడి వెడల్పు వేడినీటిపాత్ర; ~-*wear*, = ~-*gear*, పాదరక్షలు. -~ED[2], ~LESS, aa.

foot[2], v.i. & t. ~ *it*, నృత్యము చేయు, (rare) అడుగు వేయు, పోవు, కాలినడకను పయనించు; (account) కూడి మొత్తము తేల్చు; (bill) చెల్లించు; (of bill) పెరుగు, మొత్తమగు.

|| **footer**, n. (sl.). (కాళ్ళతో బంతిని తన్నుచు ఆడు) బంతి ఆట.

footing, n. పాదము మోపుట, పాదపీఠము; నిలుచుటకు స్థలము; భద్రస్థానము, (lit. & fig.); ఇతరులతోడి సంబంధబాంధవ్య నియమములు, పరిచయప్రమాణము మొ.వి; క్రొత్త పదవి మొ.నిలో ప్రవేశము, వ్యాపారము, సంఘములో ప్రవేశము మొ.వి; (only in *pay for* or *pay* one's ~, (i.e.) అందుకుగాను చెల్లించెడి ప్రవేశ రుసుము); గోడ అడుగుభాగము వద్ద ముందుకు చొచ్చుకొని వచ్చిన భాగము; సంఖ్యల వరుస ఒకటిగా కూడగా వచ్చిన మొత్తము.

footle, v.i., & n. (sl.). **1.** అవివేకముగా ప్రవర్తించు లేదా మాటాడు. ~ING[2] a. **2.** n. అవివేక ప్రవర్తనము.

foozle, v.t., & n. (sl. esp. golf). **1.** పాడుగా చేయు, అడ్డదిడ్డముగా చేయు. **2.** n. దారుణమైన ఓటమి.

fop, n. పొగసుకాడు, షోకిలా, డాబుల రాయుడు. ~LING[1](2), ~pERY(4,5), nn., ~pISH[1] a., ~pishLY[2] adv., ~-pishNESS n.

for, prep. & conj. **1.** prep. స్థానే, బదులు, ప్రతిగా, శిక్షకు బదులుగా, ప్రతీకారమునకు బదులుగా, (*sits* ~, *member* ~, *Liverpool*; *once* ~ *all*, అనేక పర్యాయములకు మారుగా, కడసారిగా; *substituted* ~; *agent* ~; *got it* ~ 6 *Rs.*; *thrashed* ~ *his pains*; *do you take me* ~ *a fool?*); సమర్థకముగా, తరఫున; (*take my word* ~ *it*, నా మాట నమ్ము; *hurrah* ~ *person* or *thing*; *am* ~ *tariff-reform*); కొరకు, నిమిత్తమై, కై, (*go* ~ *a walk*; *went* ~ *a soldier*; *is, did it*, ~ *her good*; ~ *sale*, విక్రయార్థము; పొందుటకు (*send, go*, ~ *a cab*; *would not do it* ~ *the world*; *not paid* ~; *play* ~ *penny points*; *was tried* ~ *his life*; *cannot do it* ~ *the life of me*; *run* ~ IT); -కు-చేరుటకు, వచ్చి చేరుటకు, ఆహ్వానింపబడు, సంబంధించియుండు, (*left, sailed*, ~ *India*; *made* ~ *shelter*; *go* ~ (sl.), ఎదుర్కొనుటకు; *getting on* ~ *two o'clock*; *bought shoes* ~ *the maids*; *won a name* ~ *himself*); ఇవియన్నియు 'కు' అనునర్థమున ప్రయోగములు; as regards, in the direction of, గురించి, (*don't care* ~ *games*; *a longing* ~ *praise*; *fit* ~ *nothing*; *ready* ~ *dinner*; *oh* ~ *wings!*; *now* ~ *it!*; *too beautiful* ~ *words*; *good enough* ~ *me*; *time* ~ *school*; *is not long* ~ *this world*, త్వరగా మరణించు; *nothing* ~ *it but to submit*, లొంగిపోవుట ఒక్కటే మార్గము; *is the man* ~ *the job*; *it is* ~ *you to make the move*; *the motive* ~ *retreating*); with the result, at the cost, to the amount of, మొత్తమునకు నష్టముతో, (*all out* ~ 44; 150 ~ 6 *wickets*; *drew on him* ~ *Rs.* 1000); చేయుటకు, ఉపకరించుటకు, (*they live* ~ *each other*; *can shift* ~ *myself*; *things look bad* ~ *you*; *it is bad* ~ *him to smoke*)-- వీనియందన్నిటకు, కి అనునర్థమునందే వాడబడినది; (*hold it* ~ *certain*, యథార్థముగా, *mistaken* ~ *him*; *be hanged* ~ *a pirate*; *take* ~ *granted*, *I* ~ *one do not believe it*; *did it* ~ *the second time*; ~ GOOD, వలె అనునర్థమున 'గా' అను నర్థముతో వాడబడినది. పైవానికి— అతనిగా (తలంచి) పొరబడితిని; సముద్రపు దొంగగా (తలంచి) ఉరితీయబడెను; నమ్మతింపబడినట్లుగా గ్రహించు; నేనుగా దానినినమ్మను, దానిని రెండవసారిగా చేసితిని); కారణముచేత, కొరకు, ప్రోద్బలము వలన, కాబట్టి, అందువలన, (*did it* ~ *pure wantonness*; *avoid it* ~ *fear of accidents*; *I tremble* ~ *him*; *notorious* ~ *parsimony*; *do it* ~ *my sake*; *fie* ~ *shame!*; *alas* ~ *him!*)-- ఈ ప్రయోగములందన్నిట, చేత, వలన, ఆ కారణమున, కొరకు అనునర్థములందే వాడబడినది; inspite of, అయినప్పటికిని; (~ *all that*, ~ *all you say*, నీవెన్నిచెప్పినప్పటికిని; ~ *all he seems to dislike me, I still like him*); on account of the hindrance of—, ఒక్క అడ్డంకి వలన, (*were it not, but, except*, ~ *one thing I might be happy*), ఆ ఒక్కదానికి తప్ప, (ఆ అడ్డంకి వలన) తప్ప నేను సుఖముగానుందును); corresponding to, సరిసమానముగా, in contrast with, వ్యత్యాసమున, (~ *one enemy he has a hundred friends*; *bulk* ~ *bulk*, మొత్తమునకు సరిసమానముగా మొత్తము; *word* ~ *word*, మాటకుసరిగా మాట, ముక్కికిముక్క); so far as concerns, regarding, దృష్ట్యా, (~ *the rest*; ~ *my part*; ~ *all, aught, I know*; *hard up* ~ *money*; *wants* ~ *nothing*); considering, making the allowance required by, the usual nature of, విచారించి తగినట్లుగా, (*a*

humane man ~ *an executioner*, ఒక దయా ళువును ఉరితీయువాడుగా; *very bright* ~ *a winter day*); during, over, to the extent of, ఆ కాలమునందు, వరకు, పర్యంతము, (*has been so* ~ *months*, నెలల పర్యంతము మల్లుండెను; *walk* ~ *two miles*, రెండు మైళ్ళ పర్యంతము నడుపుము; *made comfortable* ~ *life*, జీవితపర్యంతము సుఖముగ చేసెను. ~ *the present*; *left him alone* ~ *once*); ~ *all the world*, సరిగా, (*looked* ~ *all the world like a porpoise*), సరిగా porpoise (తిమింగిలమువంటి జంతువు) వలెనే చూచెను): *be for it* (sl.), శిక్ష అనుభవించెడి యోగముండు. 2. conj. అందుచేత, ఆ కారణమున, అని చెప్పవలసిన సందర్భములలో (ప్రయుక్తము).

for-, pref. పూర్వము సాధారణముగా వాడబడుచుండెను కాని ఒక డజను సర్వసామాన్యమైన పదములందు మాత్రమే యింకను నిలిచియున్నది. (1) away, off, apart, దూరముగా, (~*by*, ~*get*, ~*give*); (2) prohibition, నిషేధము (~*bid*, ~*fend*); (3) abstention, neglect, మానివేయుట-అశ్రద్ధ (~*bear*, ~*go*, ~*sake*, ~*swear*); (4) bad effect, చెడుఫలితము (~*do*); (5) అధికము, తీవ్రత, (~*lorn*, ~*-worn*).

forage, n., & v.t. & i. 1. గుర్రములకు పశువులకు మేత, ముఖ్యముగా సైన్యములోని గుర్రములకు మేత; ఈ ఆహారాన్వేషణము (*on the* ~ etc.): ‖ ~*-cap*, పదాతి సైనికుడు ఇంటిలో ధరించెడి టోపీ. 2. vb. గుర్రము మొ.నికి మేతను సంగ్రహించు, కొల్లగొట్టు; మేతకై వెదకు, (fig.) దేనికొరకైనను వెదకు, గాలించు, మేత సరఫరాచేయు, కొల్లగొట్టి పొందు, forager n.

foramen, n. (pl. *-mina*). రంధ్రము, కన్నము, ద్వారము, (esp. in Anat., Zool., Bot.). **foraminATE²**, **-ated**, aa.

forasmuch as, conj. అను కారణముచే, అందువలన, కనుక. [= *for as much as*]

foray, n., & v.i. దండెత్తు(ట), కొల్లగొట్టు(ట), శత్రువులు హఠాత్తుగా పైబడు(ట).

forbear¹, n. (usu. pl.). పూర్వీకులు, తాతముత్తాతలు.

forbear², v.t. & i. (*-bore*, *-borne*). ఓర్చుకొనియుండు, సైరించు, వదలుకొను, మిన్నకుండు; ~ANCE n., ~ingLY² adv.

forbid, v.t. (*-bad* or *-bade*; *-bidden*). చేయకూడదని నిషేధించు, (~*him to go*, పోవలదని నిషేధించు; ~ *him the court*, రాజసభా ప్రవేశము నిషేధించు; ~ *him wine*, మద్యపానము చేయరాదని కట్టడిచేయు; వారించు, ~ *gladiators*, *bullfights*; *was* ~*den wine*); సందర్భములు, అడ్డంకి, మొ.నికి సంబంధించి త్రోసివేయు, అడ్డగించు, ఏవగింపచేయు, (*God* ~*!*, అది సంభవింపకుండుగాక!); ~*den* or *prohibited* DEGREES, నిషేధింపబడిన వైవాహిక సంబంధములు (సగోత్రులు మొ.గా): ~*den fruit*, అభక్ష్యఫలము, నిషేధింపబడినందున మరింత ఎక్కువగా ఆకర్షించువస్తువు, thing desired because not allowed.

forbidding, a. అసహ్యకరమైన, జుగుప్సాకరమైన. ~LY² adv., ~NESS n.

forby(e), prep. & adv. (Sc. & arch.). అంతేకాక, మరియు.

force¹, n. 1. బలము, శక్తి, వేగము, తీవ్రత, తీవ్రప్రయత్నము, సైనికబలము, సాయుధ జనసమూహము, సైన్యము; (pl.) సైనికదళములు; పోలీసువర్గము (*the* ~, పోలీసుదళము); ఒకవిషయమున వినియోగింపబడిన శక్తి; నిర్బంధము (*by* ~, *per* ~, నిర్బంధమున). 2. ఆత్మశక్తి లేదా నైతికశక్తి, పలుకుబడి, ప్రభావము లేదా స్వాధీనపరచుకొను సామర్థ్యము; నచ్చచెప్పు శక్తి, ఫలితముయొక్క విస్పష్టత (*the* ~ *of circumstances brought it about*; *there is* ~ *in what you say*; *described with much* ~); సదభిప్రాయము, (*can't see the* ~ *of doing what one dislikes*, ఒకరికిష్టములేనిది చేయుటలో అభిప్రాయము గోచరింపకున్నది). 3. కట్టివేయు శక్తి, అమలు, చలామణి (law *remains in*, *comes into*, ~; *put in* ~, enforce, అమలుపరచు); అంతరార్థము; సరియైన అర్థము. 4. (phys.). చాలకశక్తి, kinetic energy (CONSERVATION *of* ~ or *energy*), అట్టి శక్తి; (*considers himself a* ~ *in the world*, ప్రపంచమున తానే ఒక శక్తి అని భావించు). 5. *By* ~ *of*, వలన; (Mil.) *in* ~, అధిక సంఖ్యలుగా; *in great* ~, అధికబలము గలిగి, తగినంతగా, శక్తిమంతముగా; ~*-pump*, వాతావరణపు ఒత్తిడికంటె అధికమైన స్థలమునకు నీటిని పోవునట్లుచేయుపంపు. ~LESS a.

force², v.t. 1. పీడించు, దౌర్జన్యముచేయు. 2. బలవంతపెట్టు (~ one's *hand*), పని చేయుమని బలవంతపెట్టు, పేకాటలో ఆటగానిని ఫలానాముక్క వేయుమని బలవంతపెట్టు; ~*d landing*, చెడిపోవుటచేతనో, యంత్రదోషముచేతనో, విమానమును తప్పక బలవంతముగా నేలకు దిగుమనుట; so ~ *land*, v.t. & i.; పనిచేయుమని, చేయుటకు, నిర్దిష్టమైన పనిచేయుమని బలవంతముచేయు. 3. ఎంతవరకు పనిచేయదగునో అంతవరకు శ్రమించు, (~ *the pace* or *running*, పందెమున ప్రత్యర్థి శీఘ్రముగ అలసిపోవునట్లు వేగమునుపెంచు; ~ *the bidding* at auction, వేలమునందు ధరనుపెంచు; ~ one's *voice*, గొంతుచించుకొని మాటాడు; ~*march*, ప్రత్యేక ప్రయత్నముతో క్రమబద్ధముగా అడుగులువేయుచు నడచుట). 4. బలవంతముగా ఆక్రమించు, ముట్టడించు, ముందునకునడుపు. 5. తోలు, ముందరికి త్రోయు. 6. విధించు, ఒత్తిడిచేయు. 7. ప్రయత్నపూర్వకముగాచేయు, (~ *a smile*, బలవంతముగా నవ్వించు; ~ one's *way*, *a passage*, మార్గమున, నిర్దిష్టమార్గమున పొమ్మని ఆదేశించు); (~ *it out of his hands*, బలవంతముగా లాగికొను); ~*d loan*, బలవంతముగాచేసిన అప్పు; ~*d tears from his eyes*, *the facts out of him*, అతనిని ఏడ్పించిరి, అతనినుండి రహస్యవిషయములు వెలువడునట్లుచేసిరి). 8. మొక్కకు, విద్యాంశునకు కృత్రిమముగా శీఘ్రపరిణతి కలుగచేయు. forcedLY² adv.

‖ **force³**, n. (northern). జలపాతము.

forceful, a. (Arch. or literary or affected for). శక్తిమంతమైన. ~LY² adv., ~NESS n.

force majeure, n. తప్పనిసరియైన నిర్బంధము; (యుద్ధము, సమ్మె, మొ.వి) అనివార్యముగా నిర్ణయించుట. [F]

forcemeat, n. మసాలాపెట్టిన మాంసపు వంటకము.

forceps, n. sing. & pl. శస్త్రచికిత్సయందు ఉపయోగించు శ్రావణము, పటకార్లు; (Anat., Entom., Zool.) పటకారువంటి సాధనము. forcipATE² a.

forcible, a. శక్తినుపయోగించి చేసిన;

ప్రబలము, స్ఫుటము, నమ్మకము పుట్టించెడి (మాట, పని, శైలి మొ. వి); ~*-feeble*, బలప్రదర్శనముచే బలహీనతను కప్పిపుచ్చుకొనెడు. ~NESS n., forcibLY[2] adv.

ford, n., & v.t. & i. **1.** పాటరేవు; నదిని కాలినడకతో దాటుటకు వీలైన లోతు తక్కువ ప్రాంతము. **2.** vb. నీటిని దాటు, నది మొ. వాని నీటిని కాలినడకతో దాటు. ~ABLE, ~LESS, aa.

fordo, v.t. (arch.; *-did, -done*). చంపు, నాశనముచేయు, పాడుచేయు; (pp.) అలసిపోయిన.

fore[1], a. & n. **1.** ఎదుటనున్న; ముందరి, అగ్రస్థితమైన (opp. HIND, BACK, AFT). **2.** n. ~ part, నౌక ముందరిభాగము; *at the* ~, on the ~-royal mast-head; *to the* ~, అందుబాటులోనున్న, లభించిన, ప్రముఖమైన; (*come to the* ~, ప్రముఖ పాత్ర వహించు).

fore[2], adv. & prep. **1.** adv. ముందరగా, (still in ~ & *aft*, నౌకలో ఈ కొననుండి ఆ కొనవరకు, నౌక అంతట. **2.** prep. ఎదుట, సమక్షములో, as ~ *George* = George కి ఎదుట.

fore[3], int. (golf). ఆటలో బంతిని కొట్టినపుడు ఆ బంతి మార్గములో ప్రజలను హెచ్చరించుట.

fore-, FORE[2] అనునది క్రియలతోను, క్రియాజన్య విశేషణ, విశేష్యములతోను ప్రయుక్తమైనది. ఇంకను ఇతర విశేష్యముల తోడను, క్రియలతోను ప్రయుక్తమగుచున్నది. క్రియలతో (1) in front (~*-runner*, ముందుగా పరుగిడువాడు); (2) beforehand, ముందుగా (~*ordain*, పూర్వమే); క్రియాజన్యములు కాని విశేష్యములతో, (3) in front, front-, ముందరి(~*quarter* ముందరి ప్రదేశము లేదా నివాసస్థలము); (4) front part of (~*-arm*, చేతి ముందరిభాగము, ముంజేయి); (5) of, near, or towards stem of ship or connected w. foremast (~*castle*, ~*hold*, ఓడ తట్టుపైని ఎత్తుగాకట్టిన ముందటి భాగము); (6) anticipatory, precedent, ముందు జరుగబోవు; పూర్వము జరిగిన, (~*-knowledge*, భవిష్యత్ జ్ఞానము; భూతకాలిక జ్ఞానము).

forearm[1], n. మోచేయినుండి మణికట్టువరకు లేదా వ్రేళ్ళ కొనలవరకును గల చేతిభాగము, ముంజేయి.

forearm[2], v t. ముందుగనే సాయుధుడై యుండు; ముందు జాగ్రత్త కలిగియుండు.

forebear, n. = FORBEAR[1].

forebod|e, v.t. భవిష్యత్తును తెల్పు (rare); రానున్నదానిని సూచించు, రానున్న కీడును సూచించు. ~ingLY[2] adv.

foreboding, n. భవిష్యత్తును తెలుపుట (rare); శకునము, దుశ్శకునము. (esp. of evil).

fore-cabin, n. రెండవతరగతి ప్రయాణికుల కొరకైన ఓడ ముందు భాగములోని గది.

forecast[1], v t. (*forecast* or ~*ed*). ముందుగనే అంచనావేయు; ఊహించు.

forecast[2], n. దూరదృష్టి, ముందాలోచన (rare); భవిష్యత్ వాతావరణ స్థితినిగూర్చిన ఊహాజ్ఞానము.

forecastle, fo'c's'le, n. (Hist.) యుద్ధనౌకలో ముందుభాగమున నుండు ఎత్తైన చిన్న అంతస్తు. (నేటి నౌకలో) deck క్రింద నావికులుండు భాగము.

foreclos|e, v.t. & i. అడ్డగించు, తప్పించు, తొలగించు, అనుభవించు హక్కును తొలగించు; (Mortgage Law) తనఖా విడిపించుకొను హక్కు లేకుండజేయు; ధనము చెల్లింపలేనందున తనఖా విడిపించుకొను హక్కును కోల్పోవు. ~URE n; వివాదాస్పదమైన అంశము మొ.ని ముందుగనే ఊహించి పరిష్కరించు.

forecourt, n. భవనముయొక్క ముందరి ఆవరణము, ప్రాంగణము, ముంగిలి.

foreedge, n. గ్రంథముయొక్క ముందరి, బయటి అంచు; ~ *painting*, పుస్తకము ముందరి పైఅంచును రంగుల చిత్రముతో అలంకరించుట.

forefather, n. (pl.) వంశములో ముందుతరము వారు; వంశపూర్వికులు, పెద్దలు, పితామహ మాతామహులు, పితాళ్ళు, (sing., rare) మూలపురుషుడు, వంశకర్త.

forefinger, n. తర్జని, చూపుడువ్రేలు.

forefoot, n. జంతువు ముందరి కాలు; (Naut.) ఓడ ముందుభాగపు కొన (*crossing our* ~).

forefront, n. మొగదల, అగ్రభాగము (*in the* ~ *of the battle*, యుద్ధరంగమున అగ్రశ్రేణిలో).

foregather. See FORGATHER.

|| **foregift,** n. (law.). కౌలుకుతీసికొన్నవ్యక్తి ముందుగాచెల్లించు మొత్తము.

forego[1], v.t. & i. (*-went, -gone*). దేశతః కాలతః పూర్వమందుండు; ~*ing*, వెనుక నుదాహరించిన; ~*ne conclusion*, విచారణకు ముందే జరిగిన నిర్ణయము, ముందుగా ఊహింపవీలగు ఫలితము.

forego[2]. See FORGO.

foregoer, n. పూర్వవర్తి, పూర్వముందున్నది, ఉన్నవాడు.

foreground, n. పురోభూమి, చిత్రములో ద్రష్టకు చేరువగానున్నట్లు చిత్రించినభాగము; ప్రముఖస్థానము; పురోభూమి.

forehand, n. & a. **1.** రౌతు కూర్చుండు చోటికి ముందున్న అశ్వభాగము. **2.** adj. (of stroke at tennis etc.) చేతిని ముందుకు వంచి కొట్టినటువంటి దెబ్బ.

forehead, n. నుదురు, ఫాలభాగము, నొసలు.

foreign, a. పరాయి, విరుద్ధ, విభిన్న, (~ *body* or *substance* in the tissues etc.; శరీరానికి సంబంధించని పరాయిపదార్థము); బయటనున్న, ఇతర ప్రదేశములనుండి, ఇతర సంఘమునుండి మొదలుగావచ్చిన, స్వదేశము నుండికాక పరదేశసంబంధమైన, (~ & *home trade*, అన్యప్రాంతీయ, విదేశీయ వ్యాపారము); *F*~ *office*, విదేశ వ్యవహారశాఖ, దాని కార్యాలయము; ~ *letter-paper*, పలుచని కాగితము. ~ISM(2,4) n., ~-IZE(3) v.t. & i.

foreigner, n. విదేశములోపుట్టి, లేదా పరాయి భాష మాటాడువ్యక్తి; విదేశి; విదేశనౌక; దిగుమతియైన జంతువు లేదా సరకు.

forejudge, v.t. సాక్ష్యము వినకుండగనే తీర్పుచెప్పు.

foreknow, v.t. (*-knew, -known*). ముందుగా తెలిసికొను, భవిష్యత్తునుగురించిన జ్ఞానము కలిగిఉండు. **foreKNOWLEDGE n.**

forel, forrel, n. లెక్కపుస్తకములు మొ.నికి వేయు తోలుఅట్ట.

foreland, n. అగ్రము, సముద్రములో చొచ్చియుండు ఉన్నతమైన భూమియొక్క అగ్రము, ఏదేని వస్తువునకు ముందున్నభూమి.

foreleg, n. జంతువుయొక్క ముందరికాలు.

forelock[1], n. నుదుటికి కొంచెము పైగా మొలచు జుట్టు, ముంగురులు; *take time, occasion*, etc. *by the* ~, అవకాశము జారవిడువకుండు.

forelock[2], n., & v.t. సీల ఊడిరాకుండునట్లు దాని చివరి రంధ్రములో బిగించు సీల లేదా గూటము; (vb.) అట్టి సీల లేదా గూటము వేసి బిగించు.

foreman, n. న్యాయమూర్తుల సంఘములో ప్రధాన వక్తయు, అధ్యక్షుడును నైనవాడు; అగ్ర కార్మికుడు, (*working* ~, తాను పని చేయుచు పర్యవేక్షణ చేయు కార్మికుడు).

foremast, n. ఓడ ముందుభాగమున దిగువగా నుండు తెరచాపకొయ్య, (~ *man, seaman, hand,* petty officer) క్రింది ఉద్యోగస్థాయి గల నావికుడు.

foremost, a. & adv. superl. **1.** అగ్రస్థితమైన, ముందు, (*head, end,* etc., ~, with head etc. in front); మిక్కిలి గుర్తింపదగిన, ఉత్తమమైన, ప్రధానమైన. **2.** adv. ఇతరములకంటె ముందుగా, ప్రధానముగా, (*first* & ~, అన్నిటికంటె ముందుగా).

forename, n. మొదటి లేదా క్రైస్తవనామము.

forenoon, n. పూర్వాహ్ణము. ఉదయము.

forens|ic, a. న్యాయస్థానములకు సంబంధించిన వైద్యశాస్త్రము; (~*ic medicine,* వైద్య న్యాయశాస్త్రము, medical jurisprudence). ~ICALLY adv.

foreordain, v.t. ముందుగా నిర్ణయించు, లేదా విధించు. foreORDINATION n.

forepeak, n. (naut.). పడవ లేదా ఓడ యొక్క ముందు చివరిభాగము (bow) చేరువ నుండు గది.

foreplane, n. రంపముతోకోసిన లేదా గొడ్డలితో కొట్టినతర్వాత మొట్టమొదట చిత్రిక పట్టు పరికరము.

fore-reach, v.i. & t. ముందుకు సాగు; దూసుకొనిపోవు, దాటిపోవు, ముందుగాపోవు.

fore-run, v.t. (*-ran, -run*). ముందుగా సూచించు, భవిష్యత్తును తెలియజేయు. ~nER[1](1,2) n.

foresail, n. ఓడ అగ్రభాగమునందలి తెరచాప కొయ్యకుకట్టు తెరచాప గుడ్డలలో ప్రధానమైన భాగము.

foresee, v.i. (*-saw, -seen*). ముందుగా తెలిసికొను, దూరదృష్టితో ఆలోచించు. ~ING[2] a., ~ingLY[2] adv.

foreshadow, v.t. ముందుగా సూచించు.

fore-sheets, n. pl. పడవముందు bowman కూర్చుండు భాగము (కమ్ములు వేసియుంచిన భాగము).

foreshore, n. నీటి అంచుకు గట్టునకు మధ్య గల భాగము.

foreshorten, v.t. వస్తువు దూరముగ నున్నట్లు సూచించుచు కురుచగ చిత్రించు.

foreshow, v.t. (p.p. ~*n*). జోస్యముచెప్పు; పూర్వనిర్దేశముచేయు.

fore-sight, n. దూరదృష్టి, ముందుచూపు, భవిష్యత్జ్ఞానము, తుపాకి ముందుభాగము, పూర్వదృష్టి.

foreskin, n. శిశ్నాగ్రచర్మము, ముందోలు.

forest, n., & v.t. **1.** అడవి, అడవిలోని చెట్లు, (lit., & fig. as *a* ~ *of masts*); DEER-~, ఒకప్పుడు అడవిగానుండి ఇప్పుడు సాగులోనికివచ్చిన ఒక మండలము, as *Sherwood F*~; || (Law) కంచెవేయక వేటకై యుంచిన అడవి ప్రదేశము, సాధారణముగా రాజు స్వాధీనమున నుండునది. **2.** v.t. మొక్కలునాటు, అడవిగా మార్చు.

forestall, v.t. (Hist.) తరువాత హెచ్చుధరకు అమ్మవచ్చునని సరుకు ముందుగాకొను; ముందుగా ఆరంభించు, భావిపరిణామమును ఊహించి వర్తించు.

forestay, n. ఓడ ముందుభాగము, తెరచాప కొయ్య వెనుకకు ఒరగకుండ ముందుకు లాగి కట్టు పగ్గము.

forester, n. అటవీ పర్యవేక్షకోద్యోగి; ఆటవికుడు; (*F*~) Ancient Order of Forests (అను మిత్రమండలి) సభ్యుడు; అడవిపక్షి లేదా జంతువు, e.g. New-Forest pony; చిమ్మటరకము.

forestry, n. అడవులు, అడవిప్రాంతము; అడవినిగురించిన శాస్త్రము, వనవిజ్ఞానము.

foretaste[1], n. కష్టసుఖములను కొద్దిగా ముందుగనే అనుభవించుట, ముందుచవి.

foretaste[2], v.t. ముందుగనే సుఖము మొ.ని రుచిచూచు.

foretell, v.t. (*-told*). జోస్యముచెప్పు; భవిష్యత్తును గూర్చి ముందుగా సూచనచేయు.

forethought, n. ముందాలోచన, ముందు ముందు జాగ్రత్త, భద్రముగా నుండునట్లు చూచుకొనుట.

foretime, n. కడచినకాలము, గతకాలము, ప్రాతకాలము.

foretoken[1], n. భావిసూచన, శకునము.

foretoken[2], v.t. పూర్వనిర్దేశముచేయు, భావిని సూచించు.

foretop, n. ఓడ ముందుభాగపు తెరచాప కొయ్య కొన, తెరచాప కొయ్యకంటె ఎత్తుగా నున్నది.

forewarn, v.t. ముందుగా హెచ్చరించు, (esp. in ~*ed is forearmed*), ముందుగా హెచ్చరించుట, ముందుగా జాగ్రత్తవహించుట లేదా సంసిద్ధులగుట.

forewoman, n. స్త్రీల పంచాయతికి అధ్యక్షురాలును వారికొరకు మాటాడునదియునైన స్త్రీ, ఇతర కార్మిక స్త్రీలపై పర్యవేక్షణ చేయు అగ్రకార్మిక స్త్రీ.

foreword, n. ఉపోద్ఘాతము, పరిచయము, గ్రంథకర్తకాక ఇతరులు గ్రంథమునుగూర్చి నుడువు మున్నుడి.

foreyard, n. ఓడ ముందుభాగమున తెరచాప కొయ్యకు బిగించు క్రింది అడ్డకొయ్య.

forfeit, n., & a., & v.t. **1.** నష్టమైన వస్తువు; దండుగ క్రిందయిచ్చిన వస్తువు, (*his life was the* ~ or *was* ~, *his* ~ *life*); ఆటలో నియమముల నుల్లంఘించినందులకు విధించు జుల్మానా; (*play* ~*s*), ఆటలో ఓడిపోగా, హాస్యాస్పదమైన పనిచేసి మరల విడిపించుకొను వస్తువు. **2.** v.t. జుల్మానా చెల్లించకుండు హక్కును కోల్పోవు; జుల్మానాగా చెల్లింప వలసివచ్చు. ~ABLE a., ~URE n.

forfend, v.t. నివారించు, తప్పించు, పరిహరించు, విముఖతతోచూచు, (usu. in *God* ~*!*).

forficate, a. (zool.). కత్తెర ఆకారములో నున్న.

forgather, v.i. సమావేశమగు, కలసికొను, సంభాషించు.

forgave. See FORGIVE.

forge[1], n. కొలిమి తిత్తులతో పనిచేయు కమ్మరి కొలిమి; లోహమును కరిగించి చక్కచేయు కర్మాగారము.

forge[2], v.t. & i. కాల్చి సుత్తితోకొట్టి సాగతీయు; దేనినైన కట్టు లేదా నిర్మించు, క్రొత్తగా కనుగొను లేదా కల్పించు (కథ లేదా అబద్ధము); దొంగవ్రాత వ్రాయు. **forg**ER[1] n., **forge**ABLE a.

forge[3], v.i. క్రమముగా లేదా కష్టముతో ముందుకు పురోగమించు, esp. ~ *ahead.*

forgery, n. దొంగవ్రాత వ్రాయుట, దొంగ వ్రాత పత్రము లేదా సంతకము, కూటరచన, కపటలేఖ.

forget, v.t. & i. (*-got, -gotten* & poet. *-got*). మరచిపోవు, విస్మరించు, అశ్రద్ధచేయు; (esp. *forgive* & ~, క్షమించి జరిగినదంతయు మరచిపోవు); అగౌరవము చూపు; ~ *oneself,* తననుతానే మరచిపోవు; తన విషయమునే తాను విచారింపకుండుట, అనుచితరీతిని

వర్తించు, ~ me-not, ఒకరకపు నీలిపూలు పూచు మొక్క. ~FUL a. (of), ~fulLY[2] adv., ~fulNESS n., ~tABLE a.

forgiv|e, v t. (*-gave, -given*). తిరిగి యిచ్చివేయు, (వ్యక్తిని, అప్పును) వదలివేయు; (తప్పును, తప్పు చేసినవానిని). ~ABLE a., ~eness n., ~ING[2] a., ~ingLY[2] adv., ~ingNESS n.

forgo, v.t. (*-went, -gone*). వదలుకొను, హక్కును వదలుకొను.

forint, n. Hungary లోని ప్రధాననాణెము. (సుమారు .085 డాలర్లతోను, మన 64 పైసలతోను సమానమైన విలువగల నాణెము).

fork, n., & v.i. & t. 1. నేలను త్రవ్వుటకు, పెళ్ళగించుటకు, ఉపయోగించు చివర పళ్ళవలె చీలియుండు వ్యవసాయపు పరికరము, పలుగోరు; భోజనము చేయునపుడు ప్రయోగించు మూడు నాలుగు పళ్ళవలె చీలికలుగల చిన్న గరిటె; (also *tuning-~*, కొట్టినచో శ్రావ్యముగా నాదమునిచ్చు ఒక ఉక్కుపంగ వాద్యవిశేషము); పంగలకర్ర,పంగ; ~Y[2] a. (poet.). 2. vb. పంగ ఏర్పరచు: పంగలుగ ఏర్పడు, కొమ్మలువేయు, ~తో త్రవ్వు, పైకెత్తు; (sl.) ~ *out* or *over* or *up*, ఇచ్చు, చెల్లించు.

forked, a. పంగలుగల, చీలిఉన్న, (*three-~* etc., మూడు చీలికలు గల); రెండు కాళ్ళు గల.

forlorn, a. నిస్సహాయమైన, పరిత్యక్తమైన, (poet.) దీనమైన, శోచనీయ స్థితిలోనున్న.

forlorn hope, n. సాహసికకృత్యము, చావునకు తెగించి చేయుపని; అట్టి కృత్యములకు నియుక్తులైన సైనికబృందము.

form[1], n. 1. ఆకృతి, రూపము, అవయవరచన, (*face & ~*). 2. దర్శనీయ, స్పర్శనీయమైన వ్యక్తి లేక జంతువు (*saw a ~, the ~ of —, before me*, ఒక మూర్తిని చూచితిని). 3. (philos.) ఏ పదార్థము పైనను ఒక నిశ్చిత వర్గమునకు చెందినదనుట కాధారమైనది, వస్తువు పరిస్థితుల తెలిసికొని మనము ఉత్పత్తిచేయదగినది (Baconian), వస్తువుయొక్క మూలాంశముల కూడియే ఆకృతి నిర్మాణమాత్రము (Kantian). 4. విధము, రీతి, (*in, under, take, the ~ of*), 5. (gram.) ఒకే పదమునకు గల వివిధ వర్ణక్రమములలో ఒకటి, రూపాంతరము; 6. || తరగతి (*first ~*, మొ. తరగతులు; సాధారణముగా 6 నుండి ఒకటివరకు లెక్కింపబడునవి). 7. సాహిత్యము సంగీతములలో పదరచన-శైలి. 8. మామూలు పద్ధతి, (*in due ~; that is common ~*); పదరచన, క్రమప్రకారము వ్రాయబడినపత్రము,|| పూర్తి చేయవలసిన ఖాళీలున్న పత్రము. 9. ఆచారము, మర్యాద. 10. ఒక నియమము లేదా ఆచారము ననుసరించిన ప్రవర్తనము, (*good, bad, ~*, తృప్తికరమైన లేదా బాధాకరమైన ఆనాటి ఆదర్శములు); చక్కని విధానము, (*he knows the ~*). 11. ఆరోగ్యస్థితి, స్వస్థత, & శిక్షణ, (*in, out of, ~*, fit or not for racing etc., of horses or athletics; *lose* one's ~, నిరుత్సాహపడు); (*was in great ~*, ఉత్సాహవంతుడుగా నుండెను). 12. ఆనుకొనుట కాధారములేని పొడవైన బెంచి; 13. (Print.; || also *~e*) ఒకసారి అచ్చువేయుటకు బిగించిన చట్రము. 14. కుందేళ్ళు దాగియుండుచోటు, hare's lair.

form[2], v.t. & i. 1. ఏర్పడు, రూపొందు, ఏర్పరచు, రూపకల్పనచేయు, mould, (*into* certain shape; *after, by, from, upon*, pattern; or abs. నమూనా); రూపము స్వీకరించు, ఘనీభవించు. 2. క్రమశిక్షణచే ఆకారమునిచ్చు, శిక్షణనొసగు, ఉపదేశించు, (వ్యక్తిని లేదా మనశ్శక్తిని మొ.) ఒక సంఘమును భాగస్థులగునట్లు చక్కదిద్దు. 3. తయారుచేయు, ఉత్పత్తిచేయు, (పదము) ఉచ్చరించు, (అభిప్రాయము, తీర్పు మొ.ని) ఏర్పరచుకొను, (అలవాటు) అలవరచుకొని వృద్ధిచేసికొను, (సంబంధమును) కలుగజేసికొను; ముడిసరకుగా ఉపయోగపడు; make up, make *one* or *part of*, ఒకటిగాచేయు, లేదా అంశముగా చేయు. 4. (gram.). క్రొత్త పదమునకు వ్యుత్పత్తి, ప్రత్యయాదులు చేరుట మొ.నితో (క్రొత్త శబ్దము) నిష్పన్నముచేయు. 5. (mil. etc.) t. & i.; సైనికులు వ్యూహముగా ఏర్పడు, ఏర్పరచు, (often *up*), (*~ line, column, right, left, ~*).

form-, comb. form of FORMIC or FORMYL, అంటురోగములను తగులనీయనిది, పుండ్లు, గాయములు మొ.ని కుళ్ళనీయనిది, disinfectant & antiseptic, *form*-ALDEHYDE.

-form, suf. (in actual use *-iform* see -I-) ఆకృతిగల; (1) విశేషణార్థమున (*cruciform, cuneiform*, (2) ఆకృతుల సంఖ్యకు సంబంధించి (*uniform, multiform, diversiform*). *Chloroform* లో నున్నది ఈ 'form' ప్రత్యయముకాదు.

formal, a. 1. (Metaphys.) వస్తుతత్త్వ సంబంధమైన, (~ CAUSE[1]), essential not material; బాహ్యాకృతి సంబంధమైన; (Log.) ఆకృతికి, వస్తుసంబంధముకాక ఆకృతి సంబంధమైన. 2. వస్తుధర్మముచే విస్పష్టమైన. 3. లాంఛనప్రాయమై (*a ~ call*), ఔపచారికమైన, ఆకృతిక. ~ISM(2), ~IST(2), nn , ~istIC a., ~LY[2] adv.

formality, n. నియమములను, ఔచిత్యమును పాటించి యథావిధిగా చేయుట; లాంఛనము; మర్యాద.

formaliz|e, -is|e, v.t. నిర్దిష్టమైన ఆకృతిని కల్పించు, చట్టబద్ధమగు రూపమునిచ్చు, లాంఛనయుక్తముగాచేయు. ~ATION n.

format, n. గ్రంథముయొక్క రూపము, పరిమాణము. [F]

formation, n. ఏర్పడుట, ఏర్పరచుట; ఏర్పరచిన వస్తువు; (Mil.) సైనిక విన్యాసము; గుంపుగాఎగురు విమానముల బృందము; ***formate[1]**, v.i. విమానదళము ఆవిధముగ ఎగురు; (Geol.) సమాన లక్షణములుగల రాశితోకూడిన పొరలు ఒకేవరుసలో కనుపించు.

formative, a. & n. ఆకృతినిచ్చెడి, formation సంబంధమైన; (Gram. శబ్దనిష్పత్తికి ఉపయోగించు వ్యుత్పత్తి, విభక్తిప్రత్యయ సంబంధమైన), ~ element, అట్టి అంశము, రూపనిష్పాదకము.

|| **forme**, n. (print.). See FORM[1].

former, n. & pron. తొల్లిటి (*in ~ times* వెనుకటి రోజులలో; *more like her ~ self; our ~ haunts*, మన పూర్వ విహారములు); ~LY[2] adv.; *the ~* (with noun, or oftener as pron. with possessive *the ~'s*), మొదటివాని లేదా ఇద్దరిలో మొదట పేర్కొనబడిన వానియొక్క (opp. LATTER).

form|ic, a. (chem.). *~ic acid*, చీమలు కార్చెడి ద్రవములోనుండెడు ఒక ఆమ్లము. **formate[2]** [-ATE[1](3),] ~ENE, ~YL,nn.

formication, n. ఒడలిపై చీమలు ప్రాకుచున్నట్లుండుట,

formidab|le, a. భయంకరమైన, దుర్ఘటమైన, అసాధ్యమైన. ~leNESS n., ~LY² adv.

formless, a. ఆకారములేని, విస్పష్టాకృతిలేని. ~LY² adv., ~NESS n.

formul|a, n. (pl. *-ae, -as*). ప్రత్యేకముగా అమర్చిన పదముల కూర్పు, లక్షణము, మాటల రూపమున నియమమును విధించుట, అవసర సమయములందు ఉపయోగించుటకు తయారు చేసిన విధానము, తెలివి అక్కరలేకుండ అనుసరించు, సాధారణముగా అనుసరించు నియమము, ఆచారము లేదా నమ్మకము. ~-ISM(3), ~IST(2), nn., ~istIC a.; ఔషధ యోగము; భిన్నాభిప్రాయములను, భిన్నాశయములను ప్రవర్తింపజేసే కారణమునిచ్చు పథకము; (*diplomatists, seeking a ~a*); (Math.) బీజగణితమునందు గుర్తులలో నొక సూత్రము; (Chem.) పదార్థములో కలిసిఉన్న వివిధాంశములను వ్యక్తీకరించుట; కొన్ని విషయములను, గుర్తులను, అంకెలను పట్టీలుగా తయారుచేయుట, సూత్రము. ~arIZE(3), ~IZE(3) vv.t., = FORMULATE, ~arizATION, ~izATION, nn.

formulary, n. & a. formula ల సముదాయము, సూత్రగ్రంథము; adj. formula సంబంధమైన, సూత్రప్రాయమైన.

formul|ate, v.t. formula తయారుచేయు; formula రూపమున ప్రకటించు, సూత్రీకరించు, వ్యవస్థీకరించు, set forth systematically. ~ATION n.

fornicat|e, v.i. కన్యలతో వ్యభిచరించు. ~OR n.

fornication, n. వ్యభిచారము, అవివాహితుల మధ్య వ్యభిచారము. (cf. *adultery*).

|| **forpined,** a. (arch.). ఆకలిచే, చిత్రహింసచే, చిక్కి-శల్యమగు.

forrader. See FORWARD².

forrel. See FOREL.

forsake, v.t. (*-sook, -saken*). త్యజించు, విడిచిపెట్టు, నిరాకరించు, వెలిపెట్టు.

forsooth, adv. నిజమునకు, యథార్థముగా, నిస్సందేహముగా, (used parenthet. always in irony).

|| **forspent,** a. (arch.). అలసిపోయిన.

forswear, v.t. (*-swore, -sworn*). ప్రమాణ పూర్వకముగా విడిచిపెట్టు; ~ one*self*, మాటతప్పు, అబద్ధపు ప్రమాణము చేయు; (p.p.) అట్లు ప్రమాణము చేసిన.

forsythia, n. వసంతకాలములో ప్రకాశవంతమైన పచ్చని పూలను పూయు ఒక అందమైన పొదవలె నుండు చిన్న మొక్క.

fort, n. దుర్గము, కోట; (usu. ఒక భవనము, లేదా కలిసిఉండెడు సైనికభవనముల వరుస, cf. FORTRESS); వాణిజ్య కేంద్రము.

fortalice, n. (Arch. & poet.). కోట, దుర్గము, చిన్న కోట.

forte¹, n. వ్యక్తి యొక్క దృఢమైన విషయము; (Fenc.) కత్తిలో పిడినుండి సగము వరకు గల భాగము (cf. FOIBLE).

forte², mus. direction (abbr. *f.*). బిగ్గరగా అను నిర్దేశము, ~ ~ (abbr. *ff.*), చాల బిగ్గరగా; ~ *piano*, (abbr. *fp.*), బిగ్గరగాను, వెంటనే మృదువుగాను. [It.]

forth, adv. & prep. **1.** ముందుకు, (now only in *back* & ~, to & fro, రాను, పోను); తరువాత, (now only in *from this time* ~, & in comb. as *hence* ~); సమక్షమునకు, into view, (*bring, come, show*, etc., ~); ఇంటినుండి బయటికి మొ. (*sail, issue*, ~); పరిమితి-వరకు, & *so* ~, & so on, & the like; *so far* ~. **2.** prep. (arch.) నుండి, from out of.

forthcoming, a. రానున్న, సంభవింపనున్న, ఆసన్నమైన, సర్వసంసిద్ధముగా నున్న.

forthright, adv., a. & n. **1.** adv. సూటిగా తిన్నగా, తక్షణమే, వెంటనే. **2.** adj. తిన్నగా పోయెడి; ఋజుమార్గమున పోయెడి; మాయమర్మము లేని, ధర్మమార్గమునుండి తొలగని; సునిశ్చితమైన; నేర్పుగల. **3.** n. (arch.) ఋజుమార్గము (*~s & meanders*, చక్కని తెన్నులు — వంకరత్రోవలు).

forthwith, adv. వెంటనే, ఆలస్యములేకుండా.

fortification, n. దుర్గము నిర్మించుట; సారాయితో ద్రాక్షరసమును శక్తిమంతముగా చేయుట; (Mil.) ప్రాకారము మొ. వాని రక్షణ నిర్మాణము, (usu. pl.) అట్టివానిని నిర్మించు కళ - శాస్త్రము; గోడలు, గోపురములు నిర్మించి రక్షించుట.

fortif|y, v.t. & i. నిర్మాణమును బలపరచు; ఉత్సాహము, శారీరకబలము, లేదా సహనమును నైతికముగను, మానసికముగను పెంపొందజేయుటకు నేర్పు, ప్రోత్సహించు; ఆహారమున పోషకశక్తిని వృద్ధిచేయు; (మద్యమును) ఆల్కొహాలుతో ఘాటుగానుండునట్లుచేయు; చెప్పిన వాక్యమును దృఢపరచు; (నగరమును, సైన్యమును, తనను) రక్షణ విధులతో సమకూర్చు; దుర్గాదులు నిర్మించు. ~IABLE a.

fortissimo, mus. సూచన, మిక్కిలి బిగ్గరగా (abbr. *ff., ffor., forss.*). [It.]

fortiter. See SUAVITER.

fortitude, n. బాధలందు, ఆపదలందు ధైర్యము; స్థైర్యము. [F]

fortnight, n. రెండువారముల కాలము, పక్షము (*today, this day, Monday* etc. ~, ఈరోజు, సోమవారమునుండి ఒక పక్షము; *would rather keep him*, etc., *a week than a* ~, అతడు తిండిపోతు, వారము రోజులు మాత్రము ఉంచుకొనుము, పక్షము రోజులు వలదు).

fortnightly a. & adv. పక్షముదినముల కొకసారి సంభవించెడి, పక్షమునకొకసారిగా.

fortress, n. & v.t. పెద్ద దండు నిల్వదగినంత దుర్గముగల నగరము; సైనికస్థావరము; (vb, poet.) దుర్గమువలె సంరక్షించు.

fortuitism, fortuitist, nn. అనియతివాదము, కాకతాళీయవాదము; సృష్టిపరిమాణము కాకతాళీయమను నమ్మకము; అట్టి నమ్మకము గల వ్యక్తి.

fortuitous, a. ఆకస్మికమైన, అతర్కితమైన. కాకతాళీయమైన. ~LY² adv., ~NESS n.

fortuity, n. ఆకస్మికత; కాకతాళీయత; ఆకస్మిక సంఘటనము; అనియత స్వభావము.

fortunate, a. అదృష్టముగల, ధన్యమైన, భాగ్యశాలియైన; అనుకూలమైన, శుభప్రదమైన.

fortunately, adv. అదృష్టవశమున, దైవికముగా, విజయవంతముగా.

fortune¹, n. అదృష్టము, అనుకోనకుండ కలుగు మేలు (*F~*, భాగ్యలక్ష్మి; అదృష్టదేవత; *try the ~ of war*, దైవమేమి తెచ్చునో దానికి సాహసించు; SOLDIER *of* ~, ఎవరివద్దనైనను పరరాష్ట్రమందైనను పని చేయ సిద్ధముగానుండు సిపాయి); ఒక వ్యక్తికి లేదా ఉద్యమమునకు మొ.కి విధివశమునసంభవించు మేలు లేదా కీడు; sing. or pl.; *try* one's ~, సాహసమైన పనికి పూనుకొను; రానున్న అదృష్టము; (*tell* person his ~;

tell ~s, చెంచెతలు సోదెచెప్పుట; ~-tellER[1] n.); మంచి అదృష్టము; ఐశ్వర్యము, అభివృద్ధిదశ, ధనము, (*make* one's ~, ధనము సంపాదించి వృద్ధికివచ్చు; *make a* ~, భాగ్యవంతుడగు; *spent a small* ~ *on it*, పెద్ద మొత్తము ఖర్చుపెట్టెను; *marry a* ~, పెద్ద ఆస్తిగలపిల్లను పెండ్లాడు); ~-LESS a.; ~-*hunter*, ధనవంతురాలగు భార్యకై వెదకువాడు.

fortune[2], v.i. (arch.& poet.). ఆకస్మికముగ సంభవించు; (*it* ~*ed that*, అనుకొనకుండ తారసిల్లు).

forty, a. & n. 1. పదికి నాలుగింతలు, నలువది 40, xl, XL,(~-*one*,~-*first*,etc.,నలువది యొకటి, నలువదియొకటవ; ~-*winks*, భోజనానంతరము నలువది సెకనుల చిన్న కునుకుపాటు); fortIETH a. & n. 2. n. 40 సంవత్సరముల వయస్సు, *after* ~, *over* ~; నలువదికి తర్వాత, నలువదికిపైన; *the forties*, 39 నుండి 50 వరకు గల సంవత్సరములు; (HUNGRY *Forties*, ఇంగ్లాండులో 1840-1849 వరకు ఆకలి బాధచే కష్టపడిరి; పారిశ్రామికాభివృద్ధిచే వృత్తులులేక ప్రజాజీవనము భారమైనది, కావున ఆ కాలము Hungry forties అని వ్యవహరింతురు); *roaring forties*, 30°-50° అక్షాంశముల మధ్య తుపానులజడి గల సముద్రప్రాంతము; || *the Forties*, స్కాట్లండు ఈశాన్య తీరమునకు నార్వే నైరృతి తీరమునకు మధ్య గల సముద్ర ప్రాంతము, 40 fathoms కంటె ఎక్కువ లోతుగల దగుటచే ఆ పేరు వచ్చినది; || ~-PENNY *nail*; *the F*~ -*five*, 1745 సంవత్సరములో జరిగిన Jacobite తిరుగుబాటు.

forum, n. (Rom. Ant.). రోము నగరములో రచ్చపట్టు; అంగడి వీధి, గ్రామ చావడి, చర్చలతో కూడిన పత్రిక; న్యాయస్థానములు. (fig. *the* ~ *of conscience* etc.).

forward[1], a. & n. 1. (Naut.) ఓడ ముందు భాగమునకు సంబంధించిన, సాగుచున్న (*the* ~ *horizon*), పైగా లేక ముందుగా, (*the* ~ *path*; ~ *play* in cricket, ముందుకు సాగుచున్న ఆట, అభివృద్ధికరమైన క్రికెట్టు ఆట; ~ *movement*, పురోగమనము, రాజకీయాదులు మొ.వానిలో ప్రత్యేకమైన ప్రయత్నము, అభివృద్ధి; ~ *school, party, opinions*, అభ్యుదయకరమైన పాఠశాల, అభ్యుదయకరమైన సంఘము, ఉన్నతములైన ఆశయములు). 2. (Commerc.) రాబోవు ఫలితమునకు సంబంధించిన, (~ *contract*). 3. పరిణతమైన, పండబారిన, (చెట్టు, పైరు, కాలము), బాగుగా పక్వమైన, ముందుగా పక్వమైన, సంసిద్ధముగానున్న, సన్నద్ధమైన, శీఘ్రపరిపాకమునొందిన, అహంకారముగల. ~LY[2] adv., ~NESS n. 4. n. ఫుట్ బాల్, హాకీ మొ.న ఆటలలో మొదటి శ్రేణిలో నున్న ఒక ఆటగాడు.

forward[2](s), adv. 1. భవిష్యన్ముఖముగా, నిర్విఘ్నముగా; (*from this time* ~, ఇక ముందు, ఇప్పటినుండి; *look* ~, ముందు చూపు; కలిగిఉండు; CARRIAGE ~, ముందుగా పైకము చెల్లించిన బండి; *date* ~, వ్యాపారమునకు సంబంధించిన లేఖలకు రాబోవు తేదివేయు). 2. ఎదుటపైపునకు (క్రికెట్టు); *play* ~, ముందుకుపోయి బంతిని అవిచ్ఛిన్నమైన పురోగమనముతో కొట్టు; (*rushing* ~); (Mil.; *go* ~, ఆజ్ఞ మేరకు పురోగమించు). 3. మున్ముందుగా, (*send him* ~, వానిని ముందుగాపంపు; ~-*looking*, అభ్యుదయదృష్టిగల); *backward(s)* & ~, ముందుకు వెనుకకు; to & fro; అగ్రభాగమునకు, ప్రాముఖ్యమునకు; (*bring* ~, దృష్టి నాకర్షించు; *come* ~, పనికి, ఉద్యోగమునకు తానుగా వత్తునని తెల్పు; *put* or *set* ~, మిషగాచెప్పు, వ్యక్తి ప్రాధాన్యమును తెలియజేయు). 4. (Naut.). ఓడ ముందుభాగమునకు, భాగమువద్ద, భాగములో. 5. (*go* ~, పోవుచునేఉండు, వృద్ధినొందు; *can't get any forwarder*, or usu colloq. *forrader*, ముందుకు సాగిపోలేకుండు).

forward[3], v.t. ముందుకుతెచ్చు; పైకిలేవనెత్తు; శీఘ్రముగ ఎదుగజేయు, జాబులు మొ. ని మరొకతావుకు పంపు; సామాను మొ. ని పంపు.

|| **forwearied, forworn**, aa. (arch.). అలసిపోయిన, బడలికచెందిన.

fosse, n. పొడవైన సన్నని సొరంగము, కాలువ, అగడ్త, కందకము మొ. నవి; (Anat.) పల్లము, గాడి, గుంట. fossETTE n.

fossick, v.i. (sl.). గాలించు, బాగుగావెదకు.

fossil, a. & n. నేలలో పూడ్చబడి ఉన్న; త్రవ్వి పైకి తీసినటువంటి, (~ *fuel* etc.; now rare); భూమినుండి త్రవ్వి పైకి తీసిన పూర్వ చారిత్రక యుగమునకు సంబంధించిన జంతువు లేదా వృక్షము యొక్క అవశేషము శిలాస్థి, జీవాశ్మ, శిలాజము, (~ *bones, shells, ivory, hunting for* ~*s*; also fig., as *words are* ~ *thoughts*, మాటలు, ఊహల అవశేషములు). పాతకాలపు ఎదుగు బొదుగు లేని (వ్యక్తి లేదా వస్తువు). ~ATE[3] v t., ~ATION n, ~IFEROUS a., ~IZE(3) v.t. & i., ~izATION n.

fossorial, a. (zool.). బిలము త్రవ్వెడి, అందుకు ఉపయోగించెడి.

foster[1], n. అన్నము, ఆహారము, (obs exc. in comb., as ~-*child, -father, -mother, -parent, -son, -daughter, -brother, -sister*, = పెంపుడు బిడ్డ, పెంపుడు తండ్రి; పెంపుడు తల్లి మొ.గా రక్తసంబంధము కాక పెంపుడు, లేదా పోషకసంబంధ బాంధవ్యము); ~-*mother*, (also) = INCUBATOR, కోడిగ్రుడ్డును సహజముగా కాక పొదుగుటకు ఉపయోగించు సాధనము.

foster[2], v.t. (Arch.) ప్రీతితోపెంచు, పోషించు వర్ధిల్లచేయు, పరిస్థితి అనుకూలపరచు. ~-ER[1], fostrESS[1], nn.

fosterage, n. పెంపకము, పోషణము, పెంపుడు దాదులను నియమించు ఆచారము.

fosterling, n. పెంపుడుబిడ్డ, దాదిపెంపకములో నున్న చంటిబిడ్డ; ఒకరి సంరక్షణలో నుండు వాడు.

fougasse, n. రాళ్ళు, ఇనుపముక్కలు మొ. ని తుపాకి మందుతో పేల్చుటకై అప్పటి కప్పుడు నేలలో కృత్రకముగా ఏర్పరచిన కల్వము.

fought. See FIGHT[1].

foul, a., n., adv., & v.i. & t. 1. రోత పుట్టించెడి, ఏహ్యమైన, మలినమైన, మాసిన, (~ *brood*, ఒక విధమైన ఈగల వ్యాధి); మురికితోకూడిన, (~*linen*, మాసినగుడ్డలు); (sl.) వెగటు పుట్టించెడి, చీకాకుపరచెడి; చిత్తు, కొట్టివేతలతోకూడిన వ్రాతప్రతి, (~ *copy*); కంపుకొట్టెడి, (~ *air*, ~ *water*); అడ్డు, కొనిన, (~ *gun-barrel*); (పడవ అడుగు భాగము) నాచు మొ. నితో కూడిన; అవినీతికరమైన, అశ్లీలమైన. (*the* ~ *fiend*, పిశాచి; ~ *deed, motive, talk*, అవినీతి చర్య, ఉద్దేశము, ప్రసంగము; ~-*mouthed, -tongued*); (చేపలు గ్రుడ్లు పెట్టునపుడు) దుస్థితిలో; అందవికారమైన, (now dial. exc. in *fair or* ~); అక్రమమైన,

అన్యాయమైన; ఆట నియమములు మొ. వానికి వ్యతిరేకముగా, (~ *blow, stroke, riding*, అక్రమమైన గుద్దు, దెబ్బ, స్వారీ; ~ *play*, in games, & fig., ఆటలలో ద్రోహము, హత్య, లేదా దౌర్జన్యము); ముసురుగానున్న (వాతావరణము); తడిగా ఉన్న, ఒడుదుడుకులుగా ఉన్న, తుఫానుగా నున్న (గాలి), విసురుగా ఉన్న; FALL[1] ~ *of*, తగవులాడు; *rope is* ~, చిక్కుపడి ఉన్న త్రాడు. 2. n. ఏదేని యొక్క వికారమైనది, (*through* ~ & *fair*, అన్నింటి ద్వారా; పోటీ పడినప్పుడు స్వారీయందు, నావ నడుపుట యందు, పరుగెత్తుట యందు, అక్రమమైన కార్యము, లేదా ఆట. 3. adv. అక్రమముగా, అన్యాయముగా, (*hit him* ~; *play* one ~, వానితో ద్రోహముగా ప్రవర్తించు). 4. vb. అసహ్యకరముగ తయారగు, మలినపరచు, (~ one's *own* NEST); లంగరు, కేబిలు తగుల్కొనచేయు; రైలు మార్గము మొ.కి అవరోధము కల్గించు, become entangled, చిక్కుపడు; run ~ of, ఢీకొను. collide with.

foulard, n. ఒకరకపు పలుచని పట్టునూలు వస్త్రము; ఆ పట్టు చేతిగుడ్డ.

foule, n. మెరసెడి ఒక విధమైన ఉన్ని వస్త్రము. [F]

foully, adv. అసహ్యముగా, క్రూరముగా, ఘోరముగా (*was* ~ *murdered*).

foulness, n. మలినస్థితి, అశుభ్రపదార్థము; రోతపుట్టించు,దుష్ప్రవర్తనము.

foumart, n. యూరపులోని మాంసాహారియైన యొక జంతువు, గంధమార్జాలము; మంచు పిల్లి.

found[1], v.t. & i. భవనము మొ.కి పునాదివేయు, నగరము, కట్టడము మొ. వానికి ప్రథమనిర్మాతయైఉండు; సంస్థ మొ. వాటిని స్థాపించు, నిర్మించు, ఆధారముగా చేయు; (కథ, ఒకని అదృష్టము, విభజనము, నియమము మొ. నవి) (*up*)*on* some ground, support, principle etc., ఏదో ఆధారముపై కథను నిర్మించు (కట్టు), ఒకవ్యక్తి అదృష్ట భాగ్యములను నిర్మించు,మొ.వి (also *is* ~*ed in justice* etc.; న్యాయవిషయమున బలపరచెను; *well, ill*, ~*ed* etc., బాగుగనో ఓగుగనో, (తీర్పు) సకారణముగా, న్యాయ సమ్మతమైనట్లు, నిరాధారముగా ఏర్పరచు); ఆధారపడు, ఆధారముగాచేసికొను, rely, (వాదము మొ. వానికి సంబంధించి) ఆధారపడిఉండు.

found[2], v.t. కరగించి పోతపోయు (లోహము), (గాజునకు పదార్థములను) కరగించి వస్తువులనుచేయు. foundRY(3) n.

found[3]. See FIND.

foundation, n. ఒక ధర్మసంస్థను శాశ్వతముగా నిలుచునట్లు స్థాపించుట; మఠము, కళాశాల,ఆసుపత్రి మొ.ని ధర్మాదాయముపై ఉపకారముపొందునట్లు స్థాపించుట; || ~ER[1] n., లేదా ఆ ధర్మసంస్థల ఆదాయములు; భవనము మొ.వి ఆధారపడి నిలుచు పునాది, అస్తిభారము, ఆధారము, భూమి మట్టమునకు క్రిందుగానున్న భవనభాగము; ఆధారనియమము, ప్రాతిపదిక (*report has no* ~; *base religion on a moral* ~); ~ *garment*, స్త్రీలుధరించు లోపలి ఉడుపు అంచులు మడిచి పేర్చికుట్టినది; ~-*muslin*, ~-*net*, జిగురు లేదా గంజిపెట్టి పెళపెళలాడునట్లు చేయబడిన దుస్తులు, టోపీలు; ~-*school*, ధర్మాదాయముతో నిర్మించిన పాఠశాల; ~-*stone*, నిర్మాణ ఆరంభోత్సవమున కట్టడమునకు వేయు పునాదిరాయి; శంకుఫలకము.

founder[1], n. FOUND[1] యొక్క కృదర్థము లలో; ముఖ్యముగా సంస్థలను స్థాపించినవాడు; (~-*member*, స్థాపకసభ్యుడు; || ~'*s kin*, ఎన్నికయగుటకు లేదా ప్రాధాన్యము పొందుటకు హక్కుగల సంస్థాపకుని బంధువులు); ~*s' shares*, సంస్థను లీసివేసికొనినందుకు పాఠిక ప్రతిఫలముగా దానిలోఇచ్చు కొన్ని వాటాలు. ~SHIP, foundrESS[1], nn.

founder[2], n. FOUND[1] యొక్క కృదర్థము లలో.

founder[3], v.i., & t.& n. 1. (భూమి,కట్టడము మొ.వి) క్రుంగిపోవు, బీటవిచ్చు; (గుర్రము లేదా రౌతు) ఎక్కువపనిచే శ్రమచే క్రుంగిపోవు, పడిపోవు, కూలిపోవు, కుంటువడు; బురదనేల మొ.నిలో గట్టిగా కూరుకొనిపోవు; ఎక్కువపనిచే (గుర్రమును) క్రుంగచేయు; (ఓడ) నీటితోనిండి మునిగిపోవు, అట్లు (ఓడ) మునుగునట్లుచేయు; (గోల్ఫ్ ఆటలో బంతిని) నేలలోనికి కొట్టు. 2. ఎక్కువ పనిచే గుర్రము పాదమునపుట్టు నొప్పి, వాపు; (also *chest, body*, ~), గుర్రముల రొమ్ము కండరములకు వచ్చు వాతరోగము.

foundling, n. తల్లిదండ్రులెవరో తెలియని వరిత్యక్తశిశువు, అనాథశిశువు.

fount[1], n. (poet. or rhet.). పైకి ఉబికివచ్చు ఊట, ఉత్పత్తిస్థానము, జలయంత్రము; (shop) దీపములో నూనెఉండుభాగము లేదా పేనాలో సిరాఉండు భాగము.

|| **fount**[2], n. (print.) ఒకేముఖము, కొలతలు గల అచ్చు అక్షరముల సెట్టు.

fountain, n. నీటిఊట, నది మొ.నికి ఉత్పత్తిస్థానము, (also fig.; *Crown is the* ~ *of honour*; *poison the* ~*s of trust*); పైకెగురు నీటిధార, దానికై కట్టిన నిర్మాణము, (also *drinking*-~, త్రాగుట కుపయోగపడు నీటిఊట); ప్రజలందరికి ఉపయోగపడుటకు త్రాగుడునీరు నిరంతరము ప్రవహించునట్లు నిర్మించిన జలధార; దీపములో నూనె పోసిఉంచుటకు ఆధారమైన భాగము, అచ్చుయంత్రము, పేనా మొ. వానిలో నూనె, సిరా మొ.ని నిల్వఉంచు భాగము; (~-*pen*, ఈ సిరాఊటగల పేనా); ~-*head*, మూలాధారము. (-)~ED[2] a.

four, a. & n. 1. మూడింటికంటె ఒకటి ఎక్కువ; నాలుగు, 4, iv, IV, (~ *corners of earth* etc., భూభాగమునందలి మారు మూలలు; ~ *corners of document* etc., పత్రము యొక్క పరిధి, అవకాశము; *within the* ~ *seas*, గ్రేట్ బ్రిటన్‌లో; ~ *figures*, 1000 నుండి 9999 లోపల ఏదోఒక సంఖ్య; *twenty* etc. -~ or ~-&-*twenty* etc., ఇరువదినాలుగు; ~-&-*twentieth* etc. ఇరువది నాల్గవ); (ellipt.) ~ hours (~*o' clock*, నాల్గుగంటల సమయము), ~ horses, (*carriage* etc. & ~, నాలుగు గుర్రముల బండి); || ~-*ale* (hist.), నాల్గు పెన్నీలకు గ్యాలన్‌లో నాల్గవభాగము కొలత అమ్మబడు మద్యము; ~ *by two*, గుడ్డ గుండా తుపాకి లాగికాల్చు; ~-*coupled*, 8 చక్రాలబండితో; ~-*course*, నాల్గుసార్లుగా పైరులు మార్చుడు చేయుట; ~-DIMENSIONal, నాల్గు కొలతలు గల; *~-*flusher* (sl.), అబద్ధాలకోరు, దగాకోరు; ~-*footed*, చతుష్పాత్తు; (adj.), నాల్గుకాళ్ళు గల (జంతువు); || ~-*foot way*, 4 అ. 8½ అం. లేదా 1 మీ. 41.5 సె.మీ. ఎడము గల రైలుపట్టాల జంట; ~ FREEDOM*s*; ~-*handed*, (కోతులకు సంబంధించి) నాలుగు చేతులుగల, (ఆటలకు సంబంధించి) నలుగురు వ్యక్తులు, (సంగీతమునకు సంబంధించి) ఇద్దరు వాద్యము వాయించు

వారు; ~-*horse(d)*, నాల్గు గుర్రములచే లాగబడునట్టి; ~-*in-hand*, ఒకనిచే తోల బడు 4 గుర్రాలబండి (also adv., *drive* etc. ~-*in-hand*); ~-*oar*, నాలుగు తెడ్లుగల (పడవ); ~*o'clock*, పెరూదేశములోని అద్భుతమైన ఒక మొక్క; ~-*part*, నాలుగు గొంతులు అనగా నలుగురుకలసి పాడుటకు ఏర్పాటుచేసిన సంగీతము; ~*pence*, నాల్గు పెన్నీల మొత్తము లేదా ఆ విలువగల నాణెము = 4*d*.; ~ *penny*, నాలుగు పెన్నీల ధరగల, (Obs.) వెండినాణెము=4*d*.; ~-*post*, దోమ తెరకు ఆధారముగా నాలుగు దువ్వలు అమర్చిన (మంచము); ~-*poster*, అట్టి మంచముగల పడక, (also) నాలుగు తెరచాప కొయ్యల ఓడ; ~-*pounder*, నాలుగుపౌనుల బరువుగల గుండ్లను విసరు ఫిరంగి; ~-*rowed barley*, నాల్గు వరుసగానున్న కంకములుగల బార్లీధాన్యము; ~*score*, 80, 80 ఏండ్ల వయస్సు; ~-*square*, నలుచదరపు ఆకారము గల, కుదిమట్టపు; ~-*stroke* (attrib., of internal-combustion engines), intake, compression, combustion, and exhaust, అను నాలుగు రకముల strokes పునరావృత్త మగుచుండినట్టి ఇంజనులో పిస్టన్ (స్ట్రోకుల) దెబ్బలవలన సిలిండర్లోనికి మిశ్రవాయు వులను లాగుకొనుట, వానిని అణచియొత్తి యుంచుట, ఇంజను పనిచేయునట్లు చేయుట, మరియు కాలిపోయిన వాయువును బయటికి పంపుట అను నాల్గు పనులు పరివర్తనముగా జరుగుచుండు; *the ~ hundred*, ఎక్కువ సైనను లోపల చేర్చుకొనబడనట్టి సాంఘిక సమూహము; ~-*wheel*, నాల్గు చక్రముల బండి; ~-*wheeler*, నాల్గు చక్రముల అద్దె బండి; ~FOLD a. & adv., ~TEEN a., ~teenTH a. & n. 2. n. నాలుగు సంఖ్య; నలుగురు వ్యక్తులు లేదా నాలుగు వస్తువుల సమూహము, ముఖ్యముగా నాలుగు చుక్కలుగల పేకముక్క, నాలుగు చుక్కలు గల పాచిక పార్శ్వము; ~-oared boat & crew, నాలుగు తెడ్లుగల పడవ, మరియు నందలి జనసంఘము (~s, అట్టి పడవలమధ్య పందెము), క్రికెట్టు ఆటలో నాల్గు పరుగులు సాధించు దెబ్బ మొ.వి; *on all ~s* (earlier ~ = ~ limbs), చేతులమీదను మోకాళ్ల మీదను ప్రాకుట, (also, fig.) completely analogous or corresponding, పూర్తిగా సదృశమైన, లేదా సరియైన, (*the cases are not on all ~s; is the simile on all ~s with the thing illustrated?*; ఉపమానము పూర్తిగా సరిపోవుచున్నదా?); (pl.) ~-per-cent. stock, 4% వడ్డీఇచ్చు వాటాలు.

fourgon, n. సామాను బండి. [F]

Fourierism, n. సమాజ పునర్వ్యవస్థీకరణము నకు Fourier సూచించిన పద్ధతి (PHALAN-STERY). [Charles *Fourier*, French socialist, 1772-1837].

foursome, n. ఇటు ఇద్దరు, అటు ఇద్దరు నలు గురు ఆటగాండ్రు ఒకే బంతితో ఆడు గోల్ఫ్ ఆట; (colloq.) నలుగురు వ్యక్తుల సమూ హము.

fourth, a. & n. 1. మూడవదానికి తరువాతిది, నాల్గవదైన, (*the, a*, ~, ellipt. as n., esp. = 4th day of month; ~ *part*, నాల్గవ భాగము); ~ ESTATE, పత్రికా రంగము; *F~ Republic* (in France 1947-58), ఫ్రాన్సులో 1947-58 మధ్య సాగిన రాజ్యము. 2. n. పావు, నాలుగవవంతు భాగము; (Mus.) నాలుగుకటముల జాగా, అట్టి జాగాలతో కూడిన కీర్తన; *F~ of June*, Eton కళాశాల ప్రధాన వార్షికోత్స వము, ఉపన్యాస దినము, మరియు పడవల ఉత్సవ దినము; *F~ of July*, అమెరికా స్వాతంత్ర్య ప్రకటన వార్షికోత్సవ దినము; ~ *party* (hist.), లిబరల్ పార్టీ ప్రభుత్వ మును, కన్సర్వేటివ్ ఫ్రంట్ బెంచ్ వారిని నిష్పక్షపాతముగా ఎదుర్కొన్న (1880-5), Lord R. Churchill, Sir H.D. Wolff, Sir J. Gorst, Mr Balfour, మరి కొందరు కన్సర్వేటివ్‌లు; (pl.) articles of ~ quality, నాల్గవ రకపు వస్తువులు.

fourthly, adv. నాల్గవదిగా, నాల్గవస్థానమున.

fovea, n. (anat. etc.; pl. ~*ae*). చిన్న పల్లము లేదా గొయ్యి. ~AL, ~ATE[2] aa., pitted. [L]

foveola, n. (pl. -*ae*). చిన్న గొయ్యి. foveolATE[2], -ated, aa., pitted. [L]

fowl, n., & v.i. 1. పక్షి, (rare exc. in *wild-~*), ఆహారముగువాని మాంసము (only in *fish, flesh* & ~); పెంపుడు కోడి లేదా పెట్ట, (often qualified, as *barn-door* ~, *game, guinea*,-~; ~-*pest*, కోళ్ళకు వచ్చు అతిసార వ్యాధి, కోడిపిల్లలకు వచ్చు కలరా వ్యాధి వంటిది; ‖ ~-*run*, కోళ్ళు తిరుగు దొడ్డి, కోళ్ళపెంపకమునకు ఏర్పరచిన స్థలము, కోడి మాంసము. 2. v.i. అడవి కోడి వేట ఆడు, వేటకు గురియగు, తుపాకీ కాల్పుకు గుర్తి యగు, లేదా బోనులో పడు. ఇరికికొను. ~ER[1], ~ING[1], nn.; ~*ing-piece*, కోళ్ళ వేటలో వాడు తేలిక తుపాకి.

fox[1], n. (fem. VIXEN, also *bitch*-~). గుంటనక్క; ఎర్రని బొచ్చు, సన్నని మూతి, కుచ్చు తోక కలిగిన జంతువు; ఇంగ్లాండులో జంతువులను వేటాడునపుడు వెంటబడి తరు ముట కొరకు వినియుక్తమగునది; మాయల కును, జిత్తులకును ప్రసిద్ధమైనది; జిత్తులమారి యైన వ్యక్తి; ఉత్తర దిగ్భాగమున నొక నక్షత్రరాశి; FLYING ~; ~ & *geese*, బల్లమీద ఆడు ఒక ఆట; ~-*brush*, నక్క తోక ~-*chase*, నక్క వేట; ~-EARTH[1], నక్క ఉండు నేలలోని బొరియ; ~ *glove*, చేదొడుగు ఆకారమునుండు ఊదా లేదా తెల్లని పూలుపూచు ఒక మొక్క; ~*hole*, (Mil.), ఆయుధములకును, తుపాకి కాల్పుల కును రక్షకమగు ఆశ్రయముగా నేలలో సైనికులచే త్రవ్వబడు కందకము; ~*hound*, నక్కలను వేటాడుట కొరకు పెంచి తర్ఫీదు నిచ్చిన ఒకరకము వేటకుక్క; ~-*hunt* n. & v.i., నక్కవేట, వేటకుక్కలతో నక్కలను తరుము; ~huntER[1] n.; ~-*hunting* a. & n., నక్కల వేట (ఆడునట్టి); ~ *tail*, ఒకరకపు పచ్చని గడ్డి; ~-*terrier*, బొరి యలలోని నక్కలను బయటికి లాగెడు పొట్టి బొచ్చు గల ఒకజాతి పెంపుడు కుక్క; ~-*trot*, అమెరికాదేశపు ఒకవిధమైన నాట్యము.

fox[2], v.i. & t. నక్కజిత్తులు ప్రదర్శించు. (గ్రంథములోని పుటలు, చెక్కడపు సామగ్రి మొ. వానికి) మక్కలేర్పడి మాసిపోవునట్లగు; (esp. in p.p.); (sl.) వంచించు, జిత్తుపన్ను.

foxy, a. నక్కవంటి జిత్తులమారి(వలె కన బడు); ఎరుపుకలిసిన బూడిదవన్నె; చెరలు మొ. వానివలన పాడైపోయిన. ~INESS n.

‖ *foyer*, n. నాటకప్రదర్శనశాల మొ.వానిలో విరామసమయమందు ప్రేక్షకులకు ఉపయోగ పడు పెద్దగది. [F]

fra, n. = FRATE పేరుకు ముందుచేర్చు ఉప పదము. [It.]

fracas, n. (pl. same). జగడము, కోలా హలము, గలభా. [F]

fraction, n. 1. భగవంతుని ఆహారమగు రొట్టెను భాగములుచేయుట, భగవంతుని అనుగ్రహము సంపాదించుకొనుట. 2. (arith.) భిన్నము, (*vulgar* ~, గీతకు లవముపైన, హారము క్రిందఉండుభిన్నము, e.g. ⅔; DECIMAL ~,

దశాంశభిన్నము. *proper* ~, క్రమభిన్నము, హారముకంటె లవము తక్కువగాఉండునది; *improper* ~, అక్రమభిన్నము). **3.** అతి స్వల్పభాగము, మొత్తము, పేడు; (esp. *not a* ~); ~AL (~*al distillation*, బాష్పీభవన ఉష్ణోగ్రతలు వేరువేరుగాగల ద్రవములను క్రమముగా వేడిచేసి పాక్షికముగా వేరుచేయుట). ~ARY[1], aa.

fractionate, v.t. బట్టిపట్టుట మొ. ప్రక్రియలచే (మిశ్రమమును) భిన్నధర్మములగల భాగములుగా వేరుచేయు.

fractionize,-ise, v.t. భిన్నములుగా విభజించు (Math.), లేదా భాగములుగా విడదీయు.

fractious, a. అల్లరిచిల్లరి, చిరచిరలాడెడి, కయ్యమునకు కాలుదువ్వెడు. ~LY[2] adv., ~NESS n.

fracture, n., & v.t. & i. **1.** విరుగుట,పగులు, ముఖ్యముగా ఎముక మొ.వి (COMPOUND[2] ~), సుత్తెతో కొట్టినప్పుడు ఖనిజముపై కనబడు బీట; సంధిస్వరముయొక్క ఉపసర్జనత్వము, మీదిహల్లు ప్రభావమున సరళస్వరము సంధిస్వరమగుట. **2.** vb. విరుగగొట్టు, పగులు్చ, విరుగు, పగులు. (t. & i.).

fraenum, fre-, n. (pl. *-na*). అవయవచాలనమును నిరోధించు చిన్న కండరము. [L]

fragile, a. పెళుసైన, సులభముగా విరిగెడి, బలహీనమైన, నశించునట్టి, సున్నితమైన శరీరముగల. fragilITY n.

fragment, n. ఖండము, విరిగినముక్క, విడదీసినముక్క; అసంపూర్ణమైన భాగము, అవశేషము, ముఖ్యముగా కళ, కావ్యము మొ.ని నష్టావశేషము, అసంపూర్ణ భాగము. ~ARY[1] a., ~ATION n.; (~*ation bomb*, ప్రేల్చినప్పుడు తుత్తునియలగునట్టిది).

fragrant, a. పరిమళమైన, సువాసనగల. ~ fragrANCE n.

frail[1], n. అత్తిపండ్లు, ద్రాక్ష మొ. వానిని భద్రముగాకట్టుటకు ఉపయోగించు రెల్లుబుట్ట.

frail[2], పెళుసైన; క్షణభంగురమైన (~ *life, bliss,* etc.); అనారోగ్యముగా, మనోధార్ఢ్యములేని, కోరికలను అణచుకొనలేని, వ్యభిచరించెడి).

frailty, n. వ్యామోహమునకు లొంగుట, దోషము, దౌర్బల్యము.

fraise[1], n. (fortif.) కోటగోడలకును అగడ్తకును మధ్యగల అడ్డవాలు గుంజలకంచె.

fraise[2], n. గుచ్ఛదళి రంధ్రములను పెద్దదిగా చేయుట కుపయోగించు సాధనము, గడియారము చక్రములకు పళ్ళుకోయు సాధనము. [F]

framboesia, n. నీగ్రోజాతి వారికివచ్చు దీర్ఘకాలికమైన అంటువ్యాధి, ఒక విధమైన సంజువ్యాధి.

frame[1], v.t. & i. రూపొందించు, నిర్దేశించు, ఒక ప్రయోజనముకొరకు ఆలోచనలను చేతలను వేరొక వ్యక్తిని క్రమపరచు (*for, to, to* do, or with adv.); నేర్పు కలిగిఉన్నట్లు భావమును కలిగించు (usu. *well*); అమర్చు, సరిపుచ్చు, fit, *to* or *into*; పథకమున కనువగునట్లు విడిభాగములను కలిపి నిర్మించు, కల్పించు, సృజించు, వ్యక్తముచేయు (క్లిష్టమగు వ్యాసము, పన్నాగము, సూత్రము, కథ, వాదము);(పదములను) ఉచ్చరించు,భావించు, ఊహించు: [f. foll.] చట్రములో అమర్చు, చట్రముగా అమరు, (*landscape* ~*ed in an archway*, అర్ధవర్తులాకారములో అమర్చబడిన దృష్టి గోచరమగు భూభాగము);~ING[1](3) n.; (orig. U.S. sl.) లేనిపోని అసత్యనేరము లను ఆరోపణచేయు; ~*e up* (orig. U.S. sl.), దురుద్దేశముతో ముందుగా కుట్రపన్ను. ~ABLE a., ~ER[1] n.

frame[2], n. ఏర్పాటు, నిర్మాణము, కట్టడము, వ్యవస్థ, ప్రణాళిక, పద్ధతి, (*the* ~ *of society* or *government*, సంఘనిర్మాణము లేదా ప్రభుత్వ వ్యవస్థ); తాత్కాలిక మనఃస్థితి; చట్రములో అమర్చిన చిత్రము లేదా నిర్మాణము, (*the* ~ *of heaven* or *earth*), మానవ శరీరము, లేదా జంతుశరీరము, (*sobs shook her* ~, ఏడ్పులు ఆమె శరీరమును వణకింపజేసినవి; *man of gigantic* ~, భారీ ఆకారము గల వ్యక్తి); భవన మూలాధారము; దేనికైన అడుగునున్న ఆధారము; చిత్రపటమును నలువైపుల చుట్టియున్న చట్రము,గాజుపలక మొ.వి; ~LESS a.; టెలివిజనులో కొన్ని రేఖల వరుసల ద్వారా ప్రసారము కావించబడిన ఒక సమగ్ర మూర్తి లేదా చిత్రము; (Gardening) మొక్కలను చలిబాధనుండి రక్షించుటకు అమర్చు పెట్టెవంటి యొక నిర్మాణము; || (Mining) ఖనిజమును కడుగుటకు ఉపయోగించెడి ఏటవాలు బల్ల; || (Snooker) బిలియర్డ్ ఆటబల్ల మీద బంతులను ఉంచుటకు ఉపయోగించెడి త్రికోణాకారపు చట్రము; ~ *aerial*, నానా దిక్కులనుండివచ్చు నాదమును గ్రహించుటకు చతురస్రములుగా నమర్చబడి గుండ్రముగా తిరుగుచుండెడి తంత్రుల సమూహము; ~-*house*, కొయ్య చట్రముపై పలకలు బిగించి కట్టిన ఇల్లు; ~-*saw*, బిగువుగ ఉండుటకు చట్రములో బిగించిన రంపము; *~-up*, కుట్ర; ~*work*, చట్రము, రచన,నిర్మాణము (దేనికైన ఆధారమగుటకు (lit. & fig.)).

franc, n. ఫ్రాన్సు, బెల్జియము, స్విట్జర్లాండు దేశములలో వాడుకలోఉన్న ద్రవ్యసంబంధమగు ఒక యూనిట్టు.

franchise, n. (Chiefly hist. & U.S.) శాసనదత్తమైన ప్రత్యేక హక్కు, సౌకర్యము, మినహాయింపు, పౌరత్వము, శాసన సభ్యత్వమునకు ఎన్నికలలో ఓటువేయు హక్కు; అట్టి హక్కును పొందుటకు అర్హతకలిగించు నియమము.

Franciscan, a. & n. St Francis of Assisi 1209 లో స్థాపించిన క్రైస్తవమత సంప్రదాయమునకు చెందిన (సన్యాసి), ఆ సన్యాసులకు సంబంధించిన.

francium, n. రేడియోధార్మిక శక్తిగల ధాతు రూపమగు ఒక మూలపదార్థము.

Franco-, comb. form of French-&-, as ~-*German.* ~PHIL(E), ~PHOBE, nn. & aa.

francolin, n. తిత్తిరిపిట్ట లేదా చకోర పక్షి. [F]

franc tireur, n. (pl. *-cs -rs*). పదాతిదళము నకుచెందిన ఒక యోధుడు; గెరిల్లా యోధుడు. [F]

frangible, a. పెళుసైన, సులభముగా పగిలెడి.

frangipane, -ani, n. ఎర్ర మల్లెపూవు (పరిమళము); బాదం హల్వా. [F]

Frank[1], n. 6 వ శతాబ్దములో ఫ్రాన్స్ దేశమును జయించిన జర్మన్ జాతీయుడు. ~ISH[1] a.

frank[2], a. చమత్కారము గల, దాపరికము లేని, కల్లకపటమెరుగని, యథార్థవాదియైన; నగ్నమైన, రూఢియైన. ~LY[2] adv., ~NESS n.

frank[3], v.t., & n. **1.** (Hist.) తపాలా ఛార్జి మాఫు చేయుటకై (జాబులు మొ. వానిపై) సంతకము చేయు, (వ్యక్తికి) యథేచ్ఛాగమన నిర్గమన సౌకర్యము కలిగించు; (వ్యక్తిని) ఉచితముగా చేరవేయు; భవిష్యత్తులో జరపవలసిన చెల్లింపులు మొ.వానిని మినహాయించు (*a* ~*ing duty, imposition*); ~*ing machine*, (జాబులపై తపాలా ముద్ర వేసి

ఛార్జిని రికార్డు చేయు యంత్రము). 2. n. (hist.) ~ing signature, ~ed cover.

Frankenstein, n. ~*'s monster,* సృజించిన వ్యక్తికే భయకారకమగునది లేదా, అజేయమయినది, భస్మాసురుని వంటివాడు లేదా అటువంటిది.

Frankfort black, n. రాగి రేకుపై నగిషీ పని చేయునపుడు ఉపయోగించు నల్లరంగు.

***frankfurt(er),** n. మసాలా పెట్టిన ఒకరకపు మాంసపు కూర.

frankincense, n. గుగ్గిలము, సాంబ్రాణి, (*Boswellia* అను ప్రజాతికి చెందిన చెట్ల బంక నుండి తయారుచేయబడినది), పరిమళమునకై కాల్చబడునది.

franklin, n. (hist.) 14, 15 శతాబ్దములలో ఉన్నతవంశజుడు కాని స్వతంత్రభూస్వామి.

frank-pledge, n. (hist.) పూర్వకాలమున దశగృహస్థసమితికి (tithing) చెందిన ప్రతి యొక్కడును ఇతరులందరి సత్ప్రవర్తనకు బాధ్యుడై యుండునట్లేర్పడిన పద్ధతి, (also rarely fig., ప్రభుత్వవర్గ సభ్యులమధ్య అన్యోన్య బాధ్యతాస్వీకరణ పద్ధతికి ఉదాహరణ).

frant|ic, a. అమితోద్రేకముచెందిన, కోపము, బాధ, దుఃఖము మొ. వానిచే ఒడలుతెలియని, వెర్రిఎత్తిన, ఉన్మత్తుడైన, హద్దుమీరిన. ~-ICALLY, ~icLY², advv.

frap, v.t. (naut.) గట్టిగాబంధించు, కట్టు.

frappé, a. (esp. of wines) మంచులోపెట్టబడినది, చల్లపరచబడినది. [F]

frass, n. గ్రుడ్లనుండి అప్పుడే వెలుపడిన పురుగులువదలు మలము; తొలుచు కీటకములు (boring insects) వదలు మలాదికము.

frate, n. (pl. *-ti*). Friar, సన్యాసి. [It.]

frater, n. (hist.). = REFECTORY.

fraternal, a. భ్రాతృసంబంధమైన, సోదరసహజమైన; *~ *order,* మిత్రసంఘము, FRIENDLY Society.

fraternity, n. సౌభ్రాత్రము, సోదరభావము; మతసంఘము; వర్తకసంఘము; guild, సమానాసక్తులుగల జనసంఘము; అదేవర్గము మొ. వానికి చెందిన కొందరి సముదాయము; *విశ్వవిద్యాలయము లేదా కళాశాలలోని విద్యార్థిసంఘము.

fraterniz|e, -is|e, v.t. కలిసిమెలిసిఉండు, స్నేహముచేసికొను, సన్నిహితులవలె మెలగు. ~ATION n.

fratricid|e, n. తోబుట్టువును చంపుట, సహోదరుని లేదా సహోదరిని చంపినవాడు. ~-AL a.

frau, n. (జర్మనీదేశమున మగవానికిగాని, వితంతువునకుగాని పేరునకు ముందు ప్రయోగించు) 'శ్రీమతి' అను బిరుదమువంటిది, Mrs; జర్మనీదేశపు స్త్రీ. [G]

fraud, n. మోసము (rare), దగా; (in Law, *in* ~, *to the* ~, *of,* మోసముచేయు ఉద్దేశముతో); తప్పుడుపన్నాగము లేదా మాయయుక్తి; (*pious* ~, మేలుచేయు ఉద్దేశముతో చేయు మోసము, ముఖ్యముగా మతవిశ్వాసమును బలపరచుటకు); అనుకొనిన స్థాయికి రాజాలని వ్యక్తి లేదా వస్తువు.

fraudul|ent, a. వంచనశీలుడైన, కృత్రిమ స్వభావముతోకూడిన, మోసకారియైన. ~-ENCE n., ~entLY² adv.

fraught, a. నిండిన, కూడియున్న, equipped with (poet.); (fig.) ~ *with,* కూడిన, భరితమైన, సహితమైన, బెదరించునట్టి లేదా కాగలదనిపించునట్టి, శోకము, అపాయము, అర్థము మొ. వానిని కలిగించవలసియున్నట్టి.

fräulien, n. (జర్మనీదేశమున కన్యపేరునకు ముందు ప్రయోగించు) కుమారివంటి బిరుదము, Miss; జర్మనీదేశపు కన్య; జర్మనీదేశపు శిశుసంరక్షకురాలు (governess). [G]

Fraunhofer lines, n. pl. సౌరవర్ణమాల (spectrum) లో కనిపించు నల్లని గీతలు.

fraxinella, n. Garden dittany ఓషధిరకములు, మహాగంధి. [L]

fray¹, n. అరపులతోకూడిన జగడము, కలహము; కొట్లాట, ఘర్షణము, పోరు, (lit. or fig.); *eager for the* ~, కయ్యానికి కాలు దువ్వెడు).

fray², v.t. & i. (జింకలకు సంబంధించి), ~ *head,* or ~, కొత్తకొమ్ములకుండు నూగు రాలిపోవునట్లు రుద్దుట; రాపిడి వలన తరుగు, వస్త్రము కొన దారములు ముడులుపెట్టు; అంచులవద్ద గొగ్గులుగా అగు.

frazil, n. (Canad. & U.S.). Anchor-ice, మంచుగడ్డగానున్న నేల, ప్రవాహములో తేలుచున్న మంచుగడ్డలు.

***frazzle,** n. అలత, బడలిక (esp. *worn, beaten, to a* ~, బడలిక కల్గునట్లు అలసిన, అలసిపోవునట్లు లేదా బడలునట్లు చేసిన).

freak, n. చపలచేష్ట, వింతప్రవర్తనము, చపలచిత్తము కలిగియుండుట, (*out of mere* ~, కేవలము చిత్తచాంచల్యముతో); కల్పిత వస్తువు; (also ~ *of nature,* అసహజముగా తయారైన, వింతగా తయారైన, అపసామాన్యమైన నమూన. ~ISH¹ a, ~-ishLY² adv., ~ishNESS n.

freaked, a. వింత మచ్చలు గల.

freckle, n., & v.t. & i. 1. శరీర చర్మముపై ఏర్పడు లేతగోధుమవన్నె మచ్చ; (pl.) ఎండవలన ఏర్పడు మచ్చలు. 2. vb. మచ్చలు కలిగించు, మచ్చలేర్పడు.

free¹, a. (*freer, freest*), & adv. 1. ఒకరి అధీనములో లేని, వైయక్తిక సాంఘిక రాజకీయములైన హక్కులుగల, స్వతంత్రతగల, స్వతంత్రమైన, (~ *labour,* బానిసలు కాని కార్మికులు, స్వతంత్రులైన మనుష్యులు); (of State, its citizens or institutions) విదేశీయాధికారమునకు గాని, నిరంకుశ ప్రభుత్వమునకు గాని అధీనములో లేక జాతీయ, పౌరత్వ స్వాతంత్ర్యము గల రాష్ట్రము, దాని ప్రజలు, లేదా సంస్థలు; వీని సంబంధమైన; ~*-born,* పౌరత్వ హక్కులు, స్వేచ్ఛ గల; ~*hold,* జీవితకాలపు కౌలు హక్కు, ఆ హక్కుతో అనుభవించు ఆస్తి; ~*holder,* అట్టి ఆస్తి స్వాధీనమందు గల వ్యక్తి; ~*man,* బానిస కాని స్వతంత్ర వ్యక్తి, స్వతంత్ర రాజ్య పౌరుడు (& see 4); ~ *mason, F~ & Accepted Masons* అను విశాల రహస్య సౌభ్రాత్ర సంఘ సభ్యుడు; ~*masonry,* పై సౌభ్రాత్ర సంఘము యొక్క పద్ధతి, మరియు వారి సంస్థలు, సహజాతముగ ఏర్పడు సానుభూతి. 2. Loose (~*wheel* in bicycle, సైకిలులో పెడల్సు కదల్పకున్నను తిరుగు చక్రము), అనిరుద్ధమైన (~ *love,* వివాహముతో నిమిత్తములేని లైంగికసంబంధములు), స్వేచ్ఛగానున్న, బంధరహితమైన, బంధములు విధులు మొ. వానినుండి విడువబడిన, ఏ ఆటంకము లేని (~*trade,* స్వేచ్ఛా వ్యాపారము, దిగుమతులను పరిమితముచేయుటకు గాని, దేశీయ పరిశ్రమల రక్షణార్థముగాని సరకుల మీద వేయునట్టి పన్నులు లేకుండగ సహజముగ సాగుటకు వదలిన వ్యాపారము, అట్టి వ్యాపారసూత్రము; ~*-trader,* పై వ్యాపార విధానముపట్ల విశ్వాసమున్న వాడు); పనికి ఆటంకములేని, (*have* or *give a* ~ *hand,* యుక్తాయుక్త జ్ఞానముతో తోచినట్లుచేయు అధికారము), స్వతంత్రముగా

చేయుటకు అనుమతింపబడిన (*F~ Church*, ప్రభుత్వముతో సంబంధములేని, *the F~ Churches*, చర్చి నియమముల ననుసరింపని వారు, *F~ Church of Scotland* (hist.), 1843 లో ప్రెస్బిటేరియన్ వ్యవస్థనుంచి విడి వడినవారు); *~ house*, సారాయికాచు ఏ ఒక్క కంపెనీకిని సంబంధించని సారాయి అంగడి; *~lance*, ఏ రాజకీయపక్షమునకును విధేయుడుకాని రాజకీయవేత్త; ఏ ఒక పత్రికకును కట్టుపడిఉండని పత్రికారచయిత; *~ labour*, ఏ కార్మిక సంఘమునకును చెందని పని వారు, & see 1; *~-thinker, -thinking* n. & a., *-thought*, మతవిశ్వాసమునందు ఒకరి అధికారము కూడదనువాడు, హేతువాది మొ.రు స్వేచ్ఛగా ఆలోచించుట, స్వేచ్ఛాయుతమైన ఆలోచన; నిర్నిబంధమైన (*~ step, gestures*); (సాహిత్యశైలికి సంబంధించి) ప్రక్రియానియమముల నంతగా పాటింపని, *~ verse*, ముక్తచ్ఛందము, = VERS LIBRE), (అనువాదమునకు సంబంధించి) మక్కీకి మక్కీకానట్టి; అనుమతింపదగిన (*it is ~ for* or *to him to do so*, అట్లు చరించుట అనుమతింపదగినది); వచ్చువారందరికిని ప్రవేశముండునట్టి, బహిరంగమైన, (*~ fight*, అచ్చట ఉన్న ఎవరైనను పాల్గొనదగిన పోరు); ఆటంకములులేని, అపేక్షింపరాని దేదియు లేనట్టి, (గాలికి సంబంధించి) ప్రతికూలముకాని; నియతముకాని, సంపర్కముకాని, (Chem.) దేనితోను కలియని, (of power or energy) (శక్తి సామర్థ్యములకు సంబంధించి) విముక్తమైన లేదా లభ్యమైన; *~-board*, సముద్రములో ఓడ తేలు నీటి మట్టమునకును డెక్ అను భాగమునకును మధ్యనుండు ఓడ ప్రక్కభాగము, *~-hand*, (చిత్రరచనకు సంబంధించి) సహజముగా, పనిముట్ల సహాయము లేకుండ వ్రాసినది; *~-stone*, పక్వముకాగానే గింజపట్టు సడలునట్టి ఒకరకపు పీచ్‌పండు (& see 3); *~ will*, అవసరమునకుకాని అదృష్టమునకుకాని కట్టుబడకుండా తన చేతలను తాను నిర్ణయించుకొను శక్తి (& see 3). **3.** స్వచ్ఛందమైన, బలాత్కారములేని, సంపాదించని, ఉచితార్థమైన, ఇష్టపడునట్టి, (*~ grace*, అర్హతతో నిమిత్తములేకుండ కలుగు దైవానుగ్రహము; *~ gift*, ప్రతిఫలము నాశించకుండ ఇచ్చునది, *did it of my own ~ will*, & so *~-will* adj., తనకుతానే ఇష్టపడిచేసినది; *~ quarters*, ఉచితముగా నిచ్చిన వసతి; *am ~ to confess*, ఇష్టపడి ఒప్పుకొనుచున్నాను, అనిష్టముగకాదు. lavish, దుబారా, దుర్వ్యయమగునట్లు, (*~ of his money*, ఉదారుడు; *~-handed*, ఉదారముగా; *~ flow of water*, యథేచ్ఛముగా నిరాటంకముగా నీరుపారుట; *~ liver, living*, సుఖలోలుడు, ముఖ్యముగా భోజనమునందాసక్తిగలవాడు); నిష్కపటముగా, దాపరికము లేకుండా, (*~-spoken*, కల్లకపటములు లేకుండ ఏమియు దాచకుండ చెప్పుట, మోమోటము లేక మాటాడెడి; మొరటు; *~ & easy*, మర్యాద ప్రకారము నియమములు లేని క్లబ్బు; చనువైన, పరిచితమైన, బిడియములేని, *make* or *be ~*, చనువుగా ఉండు (of talk, stories, etc.); విస్తారమైన, అంతగా యుక్తమైనదికాని; *~ stone*, సన్నని నలుసులుగా చేయబడిన ఇసుకరాయి లేదా సున్నపురాయి (& see 2). **4.** విముక్తమైన, ఒకదానినుండి మినహాయింపు పొందిన, (*~ from the ordinary rules, disease, difficulty*, etc.); సాధారణ నియమములనుండి, వ్యాధినుండి, కష్టములనుండి విముక్తినొందు; నగరవాసి హక్కులు కలిగియుండు (*made ~ of the city*, నగరపు హక్కును యథేచ్ఛముగా పొందు); ప్రవేశము కలిగియుండు, మరియు ఉపయోగించుకొను, (*~ of the house*, ఇంటిలో ప్రవేశించి ఇష్టమువచ్చినట్లు ఉపయోగించుకొను); పన్ను, సుంకము, వ్యాపారనియమములు, జీతము, వీని నిర్బంధము లేకుండ, (*~ port*, అందరు వర్తకులకు సమానముగా అందుబాటులో నున్న; *~-list*, ఉచితముగా ప్రవేశపెట్టదగినవారి యొక్క పన్నులేని వస్తువులు మొ. వాని యొక్క జాబితా; *~ school*, జీతము చెల్లింపవనవసరములేని పాఠశాల; *~ pass*, ధనము చెల్లింపని; also adv., *as the gallery is open ~*, గ్యాలరికి ఉచితముగా పోవచ్చును, & in comb. as *carriage-~*, ఛార్జిలేకుండా ఎక్కి పోదగిన బండి); *~-man*, నగరస్వాతంత్ర్యము సంఘస్వాతంత్ర్యము మొ. గల వ్యక్తి. **5.** adv. *~ly*, ఉచితముగా, సొమ్ము చెల్లించవలసినది లేకుండ. (Naut.) not close-hauled, గట్టి పట్టు లేకుండ. ~LY[2] adv.

free[2], v.t. (*~d*). విడిపించు, విముక్తికలిగించు; (*~d man*, విముక్తుడైన బానిస, esp. Rom. Hist. లో ఒకదానినుండి విడుదల చేయు, చిక్కువిప్పు; ఏసంబంధములేకుండ చేయు.

freeboot|er, n. ఓడదొంగ, దోపిడిదొంగ. freeboot v.i., ~ING[1],[2], n. & a.

freedom, n. వ్యక్తిగతస్వేచ్ఛ, బానిసత్వము లేకుండుట; పౌరస్వేచ్ఛ, స్వాతంత్ర్యము; కార్యస్వాతంత్ర్యము, చేయుటకు హక్కు; స్వయంనిర్ణయశక్తి; నిష్కపటము, ఉన్నదున్నట్లు మాటాడుట, తగనిచనవు; (*take ~s with*), సౌకర్యము, కార్యసౌలభ్యము; భావించుటలో ధైర్యము; (Physics) చలన సామర్థ్యము; లోపము, అసౌకర్యము, బాధ్యత, పన్ను మొ. వానినుండి మినహాయింపు; నగరమునకు లేదా నగరపాలక సంస్థకుగల విశేషాధికారము; కంపెనీ మొ. వానిలో భాగస్వామ్యము సభ్యత్వమువలన గాని, నగర పౌరసత్వమువలనగాని కలుగు విశేషాధికారములలో భాగస్వామ్యము, (ప్రముఖ వ్యక్తులకు తరచుగాఇచ్చు గౌరవ హోదా); దేనినైన నిర్నిబంధముగా ఉపయోగించుట (*has the ~ of the library*, గ్రంథాలయమును అడ్డులేకుండ ఉపయోగించు వీలుగల; *the four ~s*, వాక్స్వాతంత్ర్యము, మతస్వాతంత్ర్యము, భయమునుండి విముక్తి పొందుటకు గల స్వాతంత్ర్యము, దారిద్ర్య విముక్తిపొందుటకు గల స్వాతంత్ర్యము అను నాల్గు స్వాతంత్ర్యములు.

freemartin, n. గొడ్డుటావు, వంజ.

freesia, n. దక్షిణాఫ్రికాలో కేప్ ఆఫ్ గుడ్ హోప్ ప్రాంతపు Iridaceae కుటుంబము నకుచెందిన ఒక ఓషధిమొక్క.

freeze, v.i. & t. (*froze, frozen*), & n. **1.** (Impers.) *it ~s* etc., గడ్డకట్టు లేదా మంచుచే కప్పబడు; చలిఫలితముగా బిగిసికొని పోవు; మంచుచే కట్టువడినట్లగు లేదా చేర్చి కట్ట బడినట్లగు, (sl.) *~ on to*, అంటుకొని యుండు; మిక్కిలి చల్లగానున్నట్లు సంవేదన చెందు (*~ to death*, మంచుచే చచ్చు); భయముచే చల్లబడు, మంచుచే గడ్డకట్టునట్లుచేయు; ద్రవపదార్థముమీద లేదా చెమ్మగానుండు పదార్థముమీద మంచుపేర్పడజేయు; (often *in, over, up*), (మాంసము మొ.ని) రిఫ్రిజిరేటరులోనుంచి చల్లపరచు; (అప్పులు, ఆస్తులు మొ.ని) తాత్కాలికముగగాని శాశ్వతముగగాని బిగపట్టి అనుభవింప వీలులేనట్లు చేయు; (ధరలు, వేతనములు మొ.) నిలకడగానుండునట్లుచేయు; (by exagg.) *~ one's blood*,

వ్యక్తిని భయభ్రాంతునిచేయు; చల్లబరచు (సంవేదనలు), (శక్తులను) స్తంభింపచేయు; చలికి గురికావించి బిగిసికొనిపోయినట్లుచేయు; గట్టిపడు, గాయపరచు, చంపు; (*frozen to death*, చలికి గడ్డకట్టి చనిపోవు); (sl.) ~ *out*, వెలిపెట్టు లేదా బహిష్కరించు, (వ్యాపారము, సంఘము మొ. వానినుండి పోటీచేతగాని వెలివేయుట మొ. వానిచేతగాని బహిష్కరించు; ~-*out*, ఒకవిధమగు పోకర్ ఆటలో పెట్టుబడి పోయిన వెంటనే ప్రతి ఆటగాడును ఆటనుండి తప్పుకొను; *freezing mixture*, ద్రవములను గడ్డకట్టునట్లు చేయుటకు ఉప్పు, మంచు లేదా అటువంటి యితరమిశ్రమము; *freezing-point*, ద్రవములు ముఖ్యముగా నీరు ఘనీభవించుటకు తగిన ఉష్ణోగ్రత, *frozen limit*, (colloq.) అత్యంతరికరమైన లేదా సహింపరాని దశ యొక్క పరమావధి. **2.** n. గడ్డకట్టు స్థితి, మంచు కాలము; ధరలు వేతనములు మొ.వాని స్థిరీకరణ.

freezing, a. కృదర్థములలో, ముఖ్యముగా: (by exagg.) మిక్కిలి చల్లని, (of manners) చల్లబరచునట్టి, ఉదాసీనమైన. ~LY² adv.

freight, n., & v.t. **1.** సరకులు రవాణా చేయుటకు ఓడ అద్దె, కేవు; జలమార్గమున (U.S. లో భూమార్గమున కూడా) సరకుల రవాణా; దీనిక్రింద చెల్లించు ధనము, సరకు, ఓడనిండ పట్టు సరకు; బరువుభారము. **2.** v.t. ఓడను సరకుతో నింపు; సరకును ప్రయాణికులను తీసికొనిపోవుటకు ఓడను అద్దెకిచ్చు.

freightage, n. ఓడ కేవు, రవాణా ఛార్జి; సరకు రవాణా; ఓడను అద్దెకిచ్చుట; రవాణా సరకు.

freighter, n. ఓడను అద్దెకు తీసికొని సరకు నింపు వ్యక్తి; సరకును ఆ యా స్థానములకు తీసికొనిపోవుటకు స్వాధీనము చేసికొనువాడు; ఓడ కేవు తాను పుచ్చుకొని పైవారికి అందజేయు వ్యాపారముగల వ్యక్తి; సరకుల ఓడ, సరకులను తీసికొనిపోవు విమానము.

French, a. & n. **1.** ఫ్రాన్స్ దేశమునకు గాని అందలిప్రజలకుగాని సంబంధించిన; ఫ్రెంచివారికి వర్తించు గుణములు గల; || ~ *bean*, పచ్చికాయలు, పక్వమైన గింజలు కూరకు ఉపయోగించు ఒకరకపు చిక్కుడు; ~ *bread*, ఫ్రాన్సు దేశములో ఉపయోగించు ఒకవిధమైన రొట్టె; ~ *chalk*, వస్త్రములపై గుర్తించుటకును, జిడ్డు పోగొట్టుటకును ఉపయోగించు ఒకవిధమైన సుద్ద; ~ *drain*, రాళ్ళగుండా, పడిపోయిన భవనములగుండా నీరు ప్రవహించి యింకిపోవునట్టి జలదార; ~ *grey*, ivory black, Indian red, Chinese blue లతో తెలుపు కలసిన వర్ణపు tint; ~ HORN¹, ఆర్కెస్ట్రాలో ఉపయోగించు వాద్యవిశేషము; *take ~ leave*, అనుమతి పొందక, ముందుగా విషయము తెలుపక వెడలిపోవు, లేదా అట్లు చరించు; || ~ *letter*, సంతాననిరోధకమగు తొడుగు; ~*man*, ఫ్రాన్సులో జననమందినవాడు లేదా ఫ్రాన్సు జాతీయుడు, (*good* etc.) ~-speaker, ~ ship, ఎర్రటి కాళ్ళుగల ఒకవిధమైన partridge; ~ *polish*, కొయ్యకు మెరుగు పెట్టుటకు పూయు పాలిష్; ~-*polish* v.t., దీనితో మెరుగుపెట్టు; ~-polishER¹ n.; ~ *roof*, పైభాగముకంటె క్రింది భాగము నిట్రటగా ఉండు ఇంటి కప్పు; ~-*toast*, వేయించిన రొట్టె; ~ *window*, ద్వారముగాను కిటికీగాను ఉపయోగించు మడత తలుపు; ~ *woman*, ఫ్రాన్సు దేశపు స్త్రీ. **2.** n. ఫ్రెంచి భాష, (~ *lesson, master*, etc., దీనికి సంబంధించినవి); *the* ~ (pl.), ఫ్రాన్సు దేశపు ప్రజలు. ~NESS n., FrenchY²,³ a. & n.

Frenchi|fy, f-, v.t. ఆకారమునందును, గుణమునందును, స్వభావమునందును ఫ్రాన్స్‌దేశీయముగా చేయు (usu. in p.p.). ~FICATION n.

Frenchless, a. ఫ్రెంచి భాష తెలియని.

frenetic. See PHRENETIC.

frenum. See FRAENUM.

frenz|y, n., & v.t. **1.** మానసికమైన ఆందోళనము, తాత్కాలికోన్మాదము, వెర్రి ఆవేశము, తలతిక్క. **2.** v.t. (usu. in p.p.). Drive to ~y, ఆవేశము తెప్పించు, ఒళ్ళు తెలియని కోపమునొందునట్లు చేయు, (~*ied rage*, that of a ~ied person, వెర్రివాని ఒడలెరుగని కోపావేశము).

frequency, n. తరచు సంభవించుట, పౌనఃపున్యము; (*word* ~, పదపౌనఃపున్యము), అల్పవిరామములతో పునరుక్తమగు; (of pulse), నిమిషమునకు నాడీస్పందన సంఖ్య; (Phys.) శబ్దతరంగములు, ఎలెక్ట్రోమాగ్నెటిక్ తరంగములు మొ. వానికి సంబంధించిన ఒకసెకనుకు సంభవించు కంపనములు మొ.వాని పౌనఃపున్యసంఖ్య; (*high, medium, low*, ~, abbr. H.F., M.F., L.F.); (Statistics) ఒకసంఘటన ఘటిల్లు వాస్తవసంఖ్యకు, సంభావ్యసంఖ్యకు మధ్యగల నిష్పత్తి; ~ *modulation*, (Radio) లో carrier wave పౌనఃపున్యమును ప్రసారము చేయవలసిన ప్రసంగమునకు లేదా గానమునకు అనుగుణముగా మార్చుచుండుట.

frequent¹, a. దగ్గరగా కూడియున్నట్లు కనబడు అధికసంఖ్యాకమైన, సమృద్ధమైన; తరచు సంభవించు, తరచైన, వెంటవెంటనే మిక్కిలి సన్నిహితముగా సంభవించు, (of pulse, నాడీ విషయమున) వేగముగా కొట్టుకొను, (*it is a ~ practice to*, తరచైన అలవాటు). ~LY² adv.; (with agent-noun) వాడుకయైన, నిరంతరమైన; (*a ~ caller*, వాడుకగా వచ్చెడి అతిథి).

frequent², v.t. తరచుగా లేదా అలవాటుగా పోవు, (ఒక స్థలమునకు, సమావేశమునకు సంఘమునకు, ఇంటికి). ~frequentATION, ~ER¹, nn.

frequentative, a. & n. (gram.) క్రియా పౌనఃపున్యమును లేదా కార్య తీవ్రతను సూచించెడి.

fresco, n. (pl. *-os, -oes*), & v.t. సిమెంటు పూత ఆరకముందు గోడపై లేదా కప్పుమీద నీటిరంగులతో చిత్రములు చిత్రించు ప్రక్రియ, (esp. *in* ~); (vb) ఆవిధముగా గోడలు మొ. వానిని చిత్రించు.

fresh, a., adv., & n. **1.** నూతనమైన, క్రొత్త, మున్నెరుగని; (*break ~ ground*, ప్రహతముకాని క్రొత్తమార్గము నవలంబించు), అదనపు, ఇతరమైన, భిన్నమైన, అనంతరమైన; (*begin a ~ chapter*, క్రొత్త అధ్యాయము నారంభించు); ఇటీవలి, ఆలస్యముగా చేయబడిన లేదా వచ్చిన, ఇప్పుడే వచ్చిన; పక్వముకాని, అనుభవరహితమైన; (~*man*, విశ్వవిద్యాలయములో మొదటి ప్రథమాబ్ది విద్యార్థి); ఉప్పువేయని, ఊరవేయని, పొగర్చని, డబ్బాలో భద్రపరచని మొ.వి, (~ *herrings, meat, fruit*, చేపలు, మాంసము, పండ్లు; ~ *butter*, తాజావెన్న); ఉప్పగా లేని; (~*water*, మంచినీరు; ~*water*, a., of ~ water, సముద్రము నీరుకాని మంచి నీరు; as ~ *water fish, fishing, sailor*, మంచినీటిచేప, మంచినీటిలో చేపలుపట్టుట, మంచినీటి ప్రవాహములో నావికుడు; ~ *butter*, ఉప్పుచేర్చని వెన్న); ఉప్పగాగాని చేదుగాగాని లేనటువంటి, త్రాగదగిన; (~ *water*), మంచి, స్వచ్ఛమైన, నిర్మలమైన,

ఉల్లాసకరమైన, అహ్లాదకరమైన, చల్లని, (of air, wind, water, గాలి, మారుతము, జలము); ప్రాతగిలని, చెడిపోని లేదా నిర్జీవముకాని; (~ *fish, meat, fruit*, చేప, మాంసము, పండు; ~ *egg*, గ్రుడ్డు); వాడిపోని; (~ *flowers, memories*, వాడిపోనిపుష్పములు, స్మృతులు); మాసిపోని, ప్రకాశవంతమైన, స్వభావసిద్ధమైన వర్ణముగల; (*a* ~ *complexion*, ముఖవర్చస్సు); ఆరోగ్యముగా లేదా పిన్నగా గోచరించు; అలసటచెందని, చురుకైన, ఉల్లాసముగా, తగిన; (*never felt* ~*er*, ఇంత ఉల్లాసముగా ఎప్పుడునులేదు; *as* ~ *as paint*, చాల చురుకుగా; *a* ~ *wind*, కొంత బలముగా); త్రాగుటచే ఉద్రేకపడు; *గర్వముగల, ఆతురతగల, అధిక ప్రసంగియైన, ప్రేమ సంబంధముగా సిగ్గుమాలియుండు. **2.** adv. క్రొత్తగా, esp. in comb. as ~*-caught*, క్రొత్తగా పట్టుకొనబడినది; *-coined*, క్రొత్తగా కల్పించిన; ~*-run*, క్రొత్తగా సముద్రము పైకివచ్చిన (సాలమన్‌రకపు చేపవిషయములో). **3.** n. ~ part of day, year etc., సంవత్సరములో, దినములో సుఖకరమైన భాగము (*in the* ~ *of the morning*, ఉదయారంభములోనే); నదిలో, వరదలో నీరు వేగముగా పారుట. ~EN[1] v.t. & i., ~NESS n.

|| **fresher,** n. (sl.) = FRESH*man*.

freshet, n. సముద్రములోనికి ఉరకలువేయుచు ప్రవహించు మంచినీరు; అధిక వర్షముచేత గాని మంచు కరిగిగాని ఎక్కువైన నీటివరద.

freshly, adv. ఇటీవలనే; తాజాగా, (rare); నూతనోత్సాహముతో, క్రొత్తరూపముతో, క్రొత్త పరిమళముతో మొ.వి.

fret[1], n. & v.t. **1.** '+' గుర్తుల కలయికచే ఏర్పడు అందమైన డిజైను. (also *Greek* ~). **2.** v.t. చిత్రముగా రంగులు వేయు, గళ్ళుగళ్ళుగా రంగులు వేయు, (ముఖ్యముగా ఇంటి కప్పును) చెక్కడము చేతగాని, ఉబ్బెత్తు ఆకారములు వచ్చునట్లు చేయు పనితనముచేతగాని అలంకరించు; ~*-saw*, పలుచని చెక్కను అందమైనడిజైనులుగా కోయు చిన్న రంపము; ~ *work*, అందమైన డిజైనులు వచ్చునట్లుచేయు చెక్కడపుపని, ముఖ్యముగా సరళరేఖలలో; అట్టి రంపముతో కోసిన కొయ్య.

fret[2], v.t. & i., & n. **1.** పళ్ళుకొరుకు, కొరుకుటచే తరుగజేయు, (of moths etc., చిమ్మటల కాటులచే; మంచు, త్రుప్పు, ఒరిపిడి మొ. లేదా మోహాదికామవికారముల చర్య); అరిగిపోయి దారియిచ్చు; కోపపడు, ఉద్రేకపడు, చిరచిరలాడు, దుఃఖపడు, విచారముతో లేదా అసంతృప్తితో చికాకుపడు (*at*; ~ *away* or *out* one's *life* etc); ~ *& fume*, కారాలు మిరియాలునూరు; (వాగు మొ. వానికి సంబంధించి) చిన్న అలలతోపారు; (నీళ్ళు) కలకలు చేయు. **2.** n. చిరాకు, విసుగుదల, జగడాలమారితనము, (*in a* ~; ~ *& fume*; *on the* ~). ~FUL a., ~fulLY[2] adv., ~fulNESS n., ~tY[2] a.

fret[3], n. తంత్రవాద్యములగు వీణ మొ. వానిలో స్వరములు పలికించుట కేర్పరచియుండిన మెట్లవరుస. ~tED[2] a.

Freudian, a. & n. Freud అను ఆయన యొక్క శిష్యుడు, లేదా ఆయన చెప్పిన PSYCHO-*analysis* సిద్ధాంతములు. [Sigmund *Freud* (d. 1939).]

friable, a. సులభముగా నలిపి చూర్ణము చేయదగిన. **friaBILITY,** ~NESS, nn.

friar, n. ఫకీరు, సన్యాసి, ముఖ్యముగా (1)Franciscans (*Grey F*~*s*), (2) Augustinians (*Austin F*~*s*), (3) Dominicans (*Black F*~*s*), (4) Carmelites (*White F*~*s*) అను నాలుగు శ్రేణులలో దేనిలోనైన సభ్యుడు; ~*'s balsam*, బెంజాయిన్ టింక్చర్. ~LY[1] a.

friary, n. సన్యాసుల మఠము.

fribble, v.i., & n. తృణీకరించు, అల్పమైన భావము కలిగిఉండు, అలక్ష్యముగా ప్రవర్తించువాడు.

fricandeau, n. (pl. -*x*), & v.t. వేయించిన లేదా మరగబెట్టి ఉడికించిన మాంసపుముక్క, ముఖ్యముగా గొడ్డుమాంసము (నంజుకొను వ్యంజనములతో వడ్డించునది); v.t. అట్లు తయారుచేయు.

fricassee, n., & v.t. కోడి మొ. చిన్న పక్షులను లేదా చిన్న జంతువులను ముక్కలుగా కోసి వేయించిన మాంసము లేదా మరగగాచిన పులుసు; (vb) make ~ of, అట్టి పులుసు తయారుచేయు.

fricative, a. & n. సన్నని ద్వారముగుండా శ్వాసఘర్షణతో బయటికి పోవునట్లు ఉచ్చరించెడి ఘర్షణవ్యంజనము (హల్లు), as *f, th,* Scotch *ch*.

friction, n. వైద్యసంబంధమగు మర్దనము; ఘర్షణము; రాపిడి; (Phys., Mech.) ఒక వస్తువు మరొక వస్తువుమీద చలించుటవలన కలుగు నిరోధము (*angle of* ~, ఒక కోణము మీద వాలకుండా నిలుచు గరిష్ఠకోణము); (fig.) ఇష్టములు, స్వభావములు, అభిప్రాయములు మొ.వాని సంఘర్షణము, (usu. ఇద్దరు మనుష్యులమధ్య); ~*-ball*, రాపిడి తగ్గించుటకు బేరింగ్‌లలో వాడునది; ~*-clutch, -cone, -coupling, -disc, -gear(ing)*, రాపిడి వలన చలనమును ప్రసారముచేయు సాధనములు. ~AL, ~LESS, aa.

Friday, n. వారములో ఆరవదినము (*Good* ~, క్రీస్తును మ్రానుపైపెట్టి మేకులుకొట్టి చంపివేసిన సంఘటనకు జ్ఞాపకార్థమైన Easter పండుగకు ముందువచ్చు శుక్రవారము; *Black* ~, శుక్రవారమునాడు సంభవించిన వివిధ విపత్తులకువాడు పేరు).

friend, n., & v.t. **1.** లైంగిక లేదా బాంధవ్య ప్రేమతో సంబంధములేకుండ, పరిచయము చేతను, పరస్పరసౌహార్ద్రము చేతను కలిసినవ్యక్తి, స్నేహితుడు, మిత్రుడు; (ద్వంద్వయుద్ధమున రెండవవానిగా) ఒకనికి ప్రతినిధిగా పాల్గొను వ్యక్తి; (loosely) పరిచితుడు; క్రొత్తగా కలిసిన వ్యక్తి లేదా క్రొత్తగా పరిచయముకావలసిన వ్యక్తి, (*my* ~ *in the brown hat now left me*, సంబోధనలో మర్యాదకుగాని, వ్యంగ్యముగా గాని, Quaker ల సాధారణ సంబోధనలో గాని వాడునది, as ~ *Jones*, ~*Dick*; || *my honourable* ~, కామన్స్ సభలో ఒక సభ్యుడు మరియొక సభ్యుని ఉద్దేశించునప్పుడు వాడునది; *my learned* ~, న్యాయస్థానమున ఒక న్యాయవాది మరొక న్యాయవాదిని సంబోధించునపుడు నుడువునది); (pl.) దగ్గర బంధువులు, ఒకనిపట్ల బాధ్యత వహించువారు; సానుభూతి చూపువాడు, సహాయముచేయువాడు, పోషకుడు, (*no* ~ *of* or *to order, virtue*, etc.; *a* ~ *at court*, ఎవని పలుకుబడి ఉపయోగించుకొనవచ్చునో అట్టి వ్యక్తి); సహాయపడునట్టిది, (*my shyness was here my best* ~); శత్రువు కానివాడు, తన పక్షమున ఉన్నవాడు; *be, keep, make,* ~*s*, అనుకూల సంబంధము కలిగిఉండు లేదా ఏర్పరచుకొను; (*F*~) Quaker(*Society of F*~*s*), Quakers సంఘములో సభ్యుడు. ~LESS a., ~lessNESS n. **2.** v.t. (poet.) స్నేహముచేయు, సహాయముచేయు.

friendly, a., n., & adv. **1.** మిత్రభావముతో ప్రవర్తించు, మిత్రుని వలె ప్రవర్తించు; దయాస్వభావమును వ్యక్తము చేయు, ప్రదర్శించు, లేదా ప్రేరకముగా గల మిత్రలక్షణము (|| ~ *lead* among London poor, లండన్‌లోని పేదవారి ధనసహాయార్థము వినోదములు సేకరించుటకు ఇచ్చు వినోద ప్రదర్శనము); విరోధము లేని, అనుకూలముగానున్న, (*a* ~ *notion*; ~ *action* at law, ఒక తీర్పు నిర్ణయించుటకు అనుకూలమైన చర్య; ~ *match*, పోటీకి గాక సరదాగా ఆడుకొనునది); అనుకూలముగా ఉన్న, సహాయము చేయుటకు సిద్ధముగా ఉన్న, (of things) సుకరమగు, అనుకూలమైన. || *F~ Society*, జబ్బులో గాని వార్ధక్యమున గాని వచ్చు ఇక్కట్లకు రక్షణముగా సభ్యులు పరస్పరముసహాయముగా భీమారూర్చు సంఘము. **friendliLY**[2] (rare) adv., **friendliNESS** n., **2.** n. (w. pl.) మిత్రరాజ్యపౌరుడు. **3.** adv. (rare), మైత్రీపురస్సరముగా (*used, received, us* ~).

friendship, n. స్నేహముగా ఉండుట, స్నేహితుల మధ్య గల సంబంధము; అనుకూలత. అభిముఖ్యము.

Friesian, a. & n. ఫ్రీస్‌లాండ్ దేశపు పశువులలో ఒక జాతి.

frieze[1], n. కంబళి, గొంగళి, సాధారణముగా ఒకవైపు మాత్రము nap ఉన్నది, తివాసీ వంటిది.

frieze[2], n. స్తంభము కొనయందు గల చిత్రపు పనికి, చూరుకు మధ్య ఉండు భాగము, స్తంభములో నగిషీ చెక్కిన భాగము, అలంకరించిన పట్టె.

frig, fri(d)ge, n. (colloq.). చలువ బీరువా, పదార్థములను చల్లగా ఉంచు యంత్రముగల బీరువా, refrigerator. [abbr.].

frigate, n. (Hist.) ఒకరకపు యుద్ధ నౌక, రక్షణార్థము వెంటపోవు నౌక; corvette, sloop, small destroyer; (also ~*-bird*), మంచి వేగము గల, మాంసాహారి యగు ఉష్ణమండలపు పక్షి.

fright, n., & v.t. **1.** భీతి, గాభరా, దిగులు; భయంకర వ్యక్తి లేదా దుస్తులు సరిగా వేసికొనని వ్యక్తి. **2.** v.t. (poet.). భయపెట్టు.

frighten, v.t. భీతిగొలుపు, బెదరించు, (often *out of, into,* doing); drive *away, out of* (place etc.), భయముగొలిపి మరొకచోటికి తరిమివేయు, *into* (submission etc.) by fright, భీతిచే లొంగి దాసోహమనజేయు; ~*ed at* or *of* (*at* w. ref. to an occasion, ఒక సందర్భమున భయపడు; ~ *of*, అలవాటుగా భయపడు).

frightful, a. భయంకరమైన, (arch.); ఘోరమైన, దారుణమైన, అసహ్యమైన, వికృతమైన, చూడ నసహ్యమైన; ~NESS n.; (sl.) చాల ఎక్కువ, భయంకరమైన. ~LY[2] adv.

frigid, a. చల్లని, శీతలమైన, (ముఖ్యముగా వాతావరణము లేదా గాలి, ~*zone*, శీతల మండలము, ధ్రువమండల ప్రాంతము); తీవ్రత లేని, ఉదాసీనతగల, పద్ధతిప్రకారమైన, అస్వాభావికమైన; లైంగికముగా ఉత్సాహము చూపని; చల్లపరచు, నిరాశావహమైన; మందమైన, స్తబ్ధమైన, నిస్సారమైన. **frigidITY**, ~NESS, nn., ~LY[2] adv.

frill, n., & v.t. & i. **1.** నేతవస్త్రపుటంచును అలంకరించుట; చీర మొ. వానికి ఒకవైపు కుచ్చులబెంగు లేదా కమ్మి లేదా కుచ్చుల లేసు; పక్షిఈకలు, జంతువుల వెంట్రుకలు, మొక్కలనూగు మొ. నికి సహజముగ ఉండు, కుచ్చులంచు; (pl.) కృత్రిమపు గుణములు, లేనిది ఉన్నట్లుచూపుట, టక్కు, (*puts on* ~*s*); ప్రయోజనరహితమైన అలంకరణము; జంతు శరీరమునందు కడుపులో అంత్రనాళములోని ఒక ముడుత; (Photog.) ప్లేటు అంచువద్ద ప్రోగువడిన gelatin film. **2.** (vb.) ~, తో అలంకరించు; (esp. photog. gelatin film) అంచులవద్ద ప్రోగుపడు. ~ED[2] a., ~ERY(5), ~ING[1](3,6), nn.

frillies, n. pl. (colloq.) లేసు అంచులుగల పావడ, కోక మొ.

fringe, n. & v.t. **1.** జాలరు అంచు; ప్రత్యేకముగా జాలర్లు అంచుకు కుట్టు అంచు; జాలరుతో కుట్టు; (*New gate* ~, హారముచేసి కొనిన చిబుకము క్రింద గడ్డము పెరుగనిచ్చు); నుదుటిమీద పడునట్లు పొట్టిగా కత్తిరించిన ముందరిజుట్టు; జంతువులకు లేదా వృక్షములకు సహజముగ వెంట్రుకలతో ఏర్పడు అంచు. ~LESS, fringY[2], aa. **2.** v.t. అలంకరించు లేదా చుట్టును గుండ్రముగా జాలరుతో కమ్మిజేయు, అంచువలె ఉపయోగపడు. **fringING**[1](3) n.

frippery, n. దుస్తులలో అనావశ్యకమైన ఆడంబరము; శూన్యప్రదర్శనము; ముఖ్యముగా సాహిత్యశైలిలో; అల్పవిషయములు.

***Frisco**, n. San Fransisco, సాన్ ఫ్రాన్సిస్కో నగర నామముయొక్క సంక్షిప్త రూపము.

frisette, n. నుదుటిమీదపడు కృత్రిమపు ముంగురులు. [F]

friseur, n. మంగలి, ఆయుష్కర్మగావించువాడు, hair-dresser. [F]

Frisian, a. & n. Friesland దేశపు (నివాసి, భాష).

frisk, v.i. & t., & n. **1.** ఎగురు, దుముకు, గంతులువేయు; (sl.) ఆయుధము మొ. వానికొరకు (వ్యక్తిని) తడుము, వెదకు. **2.** గంతులువేయుట. **friskY**[2] a., **friskiLY**[2] adv., **friskiNESS** n.

frisket, n. (print.). అచ్చుకొట్టునప్పుడు కాగితమును సరియైన స్థితిలోనుంచు పలుచని యినుపచట్రము.

frit, n., & v.t. **1.** గాజుతయారీలో ఉపయోగించు ఇసుకతో కలసిన calcined మిశ్రమమును ద్రవస్రవణములును; porcelain తయారీ చేయుటలో వాడు మిశ్రణము. **2.** v.t. ~, తయారుచేయు, పాక్షికముగా calcine కరిగించు.

frit-fly, n. గోధుమపంటను పాడుచేయు ఒక రకపు చిన్న ఈగ.

frith. See FIRTH.

fritillary, n. లిల్లీజాతి మొక్క, esp. snakes-head; సీతాకోకచిలుకజాతి పురుగు.

fritter[1], n. పండ్లముక్కలు మొ. ఉన్న పిండి రొట్టెముక్క; (*apple, oyster* etc., ~); (pl.) = FENKS.

fritter[2], v.t. చిన్నచిన్న ముక్కలుగాకోయు, (కాలము, ధనము, శక్తి మొ.వి) విభిన్నలక్ష్యముల కొరకు వ్యయముచేయు.

Fritz, జర్మనీదేశీయులపట్ల లేదా ఒక్క జర్మనీ దేశీయునిపట్ల వాడెడి పరిహాసనామము.

frivol, v.i. & t. అపామాషీగా పనిచేయు; (ధనము, కాలము) తెలివితక్కువగా పాడుచేయు.

frivolous, a. అల్పమైన, తుచ్ఛమైన, నిరర్థకమైన, గంభీరము కాని, అవివేకమైన; **frivolITY**, ~NESS, nn., ~LY[2] adv.

friz(z)[1], v.t. & n. **1.** ఉంగరాలు త్రిప్పు, ఉంగరములుగా తిరిగిఉండు, (వెంట్రుకలు లేదా వ్యక్తి); చక్కపెట్టు (తోలు మొ.ని ఒకవిధమైన తెజ్జము గల రాతితో లేదా

గోకుడు కత్తితో చక్కచేయు. 2. n. జుట్టు ఉంగరాలుగా తిరిగిఉండు స్థితి, ఉంగరాలుగా త్రిప్పబడిన జుట్టు; వంకుల వరుస. frizzY[2] a.

frizz[2], v.i. వేయించునప్పుడు చుంయ్ మను నట్లు ధ్వని చేయు.

frizzle[1], v.t. & i., & n. 1. వంపులు త్రిప్పు, (t., & i. esp. with *up*, of hair etc.), జుట్టును చిన్న ఉంగరాలుగా త్రిప్పు; ~ *up*, ఉంగరాలు తిరుగు. 2. n. ~d hair, ఉంగరాలు తిరిగిన జుట్టు; frizzlY[2] a.

frizzle[2], v.i. & t. చుంయ్‌మను శబ్దమగునట్లు వేయించు.

fro, adv. దూరముగా (only in *to* & ~, వెనుకకు ముందుకు లేదా రెండు స్థలముల మధ్య రాకపోకల పౌనఃపున్యము).

frock, n., & v.t. 1. సాధువులు ధరించునట్టి వదులుగా ఉండు అంగీ, (fig.) సాధుస్వభావము; = SMOCK-~, కుంలివాండ్లు వేసికొను ముతుక చొక్కాలు; పావడ లేదా పరికిణీ; నావికుని ఉన్ని జెర్సీ; పిల్లల గౌను; స్త్రీల ఉడుపులు; ||(also)~-*coat*, పురుషులు ధరించునట్టి ముందువైపు తెరచిఉండని కోటు; ఇటువంటి మిలిటరీ కోటు. 2. v.t. మఠాధికారిగా నియమించు.

***froe, *frow**, n. రెండుగా చీల్చుటకు వడ్రంగి వాడెడి పరికరము, ఉలి.

Froebelism, n. కిండర్‌గార్టెన్ పద్ధతిలో పిల్లల చదువు. [F.W.A. *Froebel*, జర్మన్ విద్యావేత్త (d. 1852) పేరుమీద వచ్చినది].

frog[1], n. కప్ప, మండూకము; (derog. for) Frenchman (as eating ~s), (కప్పలను తినుటచే) ఫ్రెంచి దేశస్థుని కించపరచుటకు వాడు పదము. FroggY[2] n.; ~-*eater*, ఫ్రెంచి దేశస్థుడు; ~-*fish*, చేప జాతి విశేషములు, ముఖ్యముగా angler జాతికి చెందినది; ~-*in-the-throat*, బొంగురుగొంతు; ~-*man*, నీటిలో మునిగి చేయు పనులకు సాధనములు కూర్చుకొని ఉన్నవాడు, orig. శత్రు నౌకలకు హాని చేయువాడు; ~'*s*, ~, -*march*, నలుగురు వ్యక్తులు ఒక ఖైదీని ముఖముక్రిందికి వ్రేలాడునట్లుగాఒక్కొక్కడు ఒక్కొక్క అవయవమును పట్టుకొని మోసికొనిపోవుట; ~-*spawn*, మంచినీటిలోని ఆల్గే రకములకు వాడు పేరు. ~gY[2] a. (esp. = cold as a ~, కప్పవలె చల్లనగు).

frog[2], n. గుర్రపు పాదచర్మమును నడుమ సాగెడి గుణము గల కొమ్ముపదార్థము.

frog[3], n. నడుము పటకాకు కత్తి; బాయొనెట్ మొ. తగిలించుకొను పరికరము; నూలు కండె వంటి గుండీగల మిలిటరీ కోటు. ~gED[2] a.

frog[4], n. రైలు దారులు ఒకదానికొకటి ఎదురుగా వచ్చు చోట అమర్చిన గాడితో కూడిన ఇనుప ముక్క.

frolic, a. (arch.). v.i., & n. 1. సంతోషముతో కూడిన, ఉల్లాససహితమైన, ఉల్లాసపడు, చిలిపిచేష్టలు గల. 2. v.i. చిలిపిచేష్టలు చేయు, గంతులు వేయు. 3. మహోల్లాసము, ఆనందక్రీడ, వేడుక, సంతోషము. ~SOME a., ~someLY[2] adv., ~someNESS n.

from, prep. నుండి వేరుపాటును తెలుపుటయు క్రిందివానిని పరిచయము కావించుటయు చేయునట్టిది (అవ్యయము). 1. వ్యక్తి, స్థలము మొ. వానికి సంబంధించి కదలిక ఎచ్చట కలుగునో అచ్చట (*comes* ~ *the clouds*; *repeated* ~ *mouth to mouth*). 2. ప్రారంభస్థలము; (~ *title to colophon*, పుస్తకమంతయు; ~ *2nd July*; ~ *day to day*, ప్రతిదినము; ~ *time to time*, అప్పుడప్పుడు; ~ *a child*, శైశవమునుండి). 3. తగ్గుపరిమితి (*saw* ~ *10 to 20 boats*). 4. దూరము ఎచ్చటినుండి లేదా ఏవిషయము నుండి లెక్కింపబడునో లేదా తెలుపబడునో అచ్చటనుండి (*ten miles* ~ *Rome*; *am far* ~ *saying*; ~ *home*, ఇంటినుండి, బయటికి, దూరముగా; *absent*, *away*, ~ *home*; *apart* ~ *its moral aspect*). 5. వదలింపబడిన వ్యక్తి లేదా వస్తువు, తప్పించుకొనిన, విడిచిపెట్టిన, లేకుండచేయబడిన, లేకుండచేయబడిన వ్యక్తి లేదా పదార్థము, (*took his sword* ~ *him*; *released him* ~ *prison*; *can not refrain* ~ *laughing*; *appeal* ~ *lower court*, *dissuade* ~ *folly*). 6. ఒకదానికి బదులుగాజరిగిన స్థితి మార్పు (~ *being attacked became the aggressor*; *raise penalty* ~ *banishment to death*). 7. గుర్తింపబడిన వస్తువు (*doesn't know black* ~ *white*). 8. మూలము (*dig gravel* ~ *pit*; *draw conclusion* ~ *premisses*; *quotations* ~ *the fathers*). 9. స్థల సౌకర్యము మొ. వానివద్దనుండి లేదా మీది నుండి (*saw it* ~ *the roof*, ~ *his point of view*, వానిదృష్ట్యా). 10. ఇచ్చువాడు, పంపువాడు, మొ. (*gifts* ~ *Providence*; *frocks* ~ *Worth's*; *things not required* ~ *me*). 11. మాదిరి (*painted* ~ *nature*). 12. కారణము, ఉద్దేశము, ప్రచోదనము, (*died* ~ *fatigue*; *suffering* ~ *dementia*; ~ *his looks you might suppose*). 13. Advbs or advl phrr. of place or time (~ *long ago*, *of old*, *above*, etc.), or prepositions, ~ *under her spectacles*; ~ *out the bed*).

frond, n. (Bot.) ముండ్లమొక్కలు మొ. వానిలో మొదలుపై మొలచు ఆకువంటి భాగము, ఆకుకంటె భిన్నమైనట్లుండునది, అపుష్పపర్ణము; (Zool.) కొన్ని జంతువుల శరీరములలో కనిపించు ఆకువంటి భాగము, frondAGE(1) n., frondOSE[1] a.

Fronde, n. Louis XIV కాలములో అతడు బాల్యమున ఉండగా మంత్రి Mazarin పైనను రాజాస్థానముపైనను తిరుగుబాటుచేసిన పక్షము; అసంతుష్టపక్షము; హింసావిధానమును అవలంబించు రాజకీయ ప్రతిపక్షము.

front, n. & a., & v.i. & t. 1. నుదురు, (poet.: *head* & ~, ప్రధానభాగము లేదా అంశము); ముఖము (~ *to* ~; *have the* ~, అధికప్రసంగి అగు; *present*, *show*, *a bold* ~); (Mil.) సైన్యము మొ. వానిలో అగ్రభాగమున నిలచు శ్రేణి లేదా సైన్య భాగము; యుద్ధశ్రేణి, యథార్థ శత్రువును గాని లేదా ఊహాస్పదుడగు శత్రువునుగాని ఎదుర్కొను భూభాగము, వాస్తవముగ యుద్ధము జరుగు రంగము, (*go to the* ~, సైనికదళమున చేరి యుద్ధమున పాల్గొను), సైనిక శ్రేణి ఏ దెసకు అభిముఖముగపోవునో ఆ దెస (*change* ~); (fig.) కార్యోన్ముఖముగ ఏర్పడిన సంఘము లేదా శాఖ (*home*, *kitchen*, *popular*, ~); (Archit.) భవనమునకు ఏ ప్రక్కనైనను ఉండు భాగము, ముఖ్యముగా ప్రధాన ద్వారభాగము; దేనికైనను ముందరి భాగము (opp.BACK); (Meteor.) అధికముగ వీచుచు వచ్చెడి చలిగాలికిని వేడిగాలికి మధ్య హద్దురేఖ (*cold*, *warm*, ~, అధికముగ వీచుచు వచ్చుచున్న చలి గాలికిని వేడి గాలికిని ముందరిహద్దు); || సముద్రతీరమున విలాసార్థమైన విహారస్థలము. నవరము, స్త్రీలు నుదుట దాల్చిన కృత్రిమపు ముంగురులు; పురుషుని అంగీయొక్క రొమ్మున నిలిచెడు భాగము, also dicky; పిల్లల అంగీ మురికి కాకుండు నట్లు దానిపై ధరించు వస్త్రవిశేషము; అగ్రస్థానము (*in* ~ *of*, ముందు,ఎదుర్కొనుటలో

ముందుకు సాగిఉండు; *in* ~; *come to the* ~, ప్రముఖముగ కనుపించు); (ellipt.) = in ~ as adv. or adj. (*were beset* ~ & *rear*; *two-pair* ~, రెండవ అంతస్తులో ముందరిభాగమునందుండు గది; ~WARD a. & adv., ~WARDS adv. 2. adj. ముందున్న దానియొక్క, ముందరి, మొదటి, ~ (|| ~ *bench*, ప్రజాప్రతినిధి సభాభవనము లలో మంత్రులకును మాజీమంత్రులకును ప్రత్యేకించి ఉంచిన ముందరిస్థానము; ~ *door*, ఇంటి సింహద్వారము); ~ *page*, వార్తాపత్రికలలో (సాధారణముగా ప్రముఖ వార్తలుండు)మొదటి పుట. 3. vb. ఎదురగు, చూచు, *to, towards*, (*up*)*on*; ఎదురుగానిలుచు, (వీధి మొ.వాని) ఎదురుగాఉండు; ఎదుర్కొను, కలిసికొను, ఎదిరించు; ముందుభాగము అమర్చు (~*ed with stone*, ముందుభాగము రాళ్ళతో అమర్చు).

frontag|e, n. వీధినిగాని నీటినిగాని ఆనుకొని యుండు నేల, ఇంటికిని రోడ్డుకును మధ్య ఉన్న ముంగిలి; ~ER[1](4) n.; ముందున్న స్థలము; భవనమునకు ముందువైపు భాగము; సైనిక దళములు మకాముచేసినప్పుడు గాని దళములు కవాతుచేయునప్పుడు గాని ఆక్రమించిన స్థలము; ఒక త్రోవకెదురుగానుండుట, అనావృతముగా ఉండుట, జాగ్రత్తగా చూచుకొనుట.

frontal[1], n. చర్చిలో దైవపీఠము ముందుండు తెర; ఇంటిముందరి స్థలము, facade.

frontal,[2], a. నుదుటికి సంబంధించిన (~ *bone, artery*); of, on, front (~ *attack*, ఎదురుగాచేయు దాడి, వెనుకనుండిగాని ప్రక్కనుండిగాని చేయునది కాదు).

frontier, n. మరియొక దేశము నానుకొని సరిహద్దుగాఉన్న దేశభాగము, పొలిమేర; నాగరకత సరిహద్దు; (attrib.) of, on, the ~; ~*sman*, నాగరక జగత్తుకు బయట నివసించు వ్యక్తి; (*Legion of F*~*smen*, అట్టి అనుభవము గడించినవారిని చేర్చుకొను సంస్థ).

Frontignac, n. ఒకరకపు మద్యము, a muscat wine. [F]

frontispiece, n., & v.t. (Archit.) భవన ప్రధానముఖము, నగిషీచెక్కిన సింహద్వారము, తలుపు మొ. వానిపైని త్రికోణ శిఖరాలంకారము; పుస్తకములో అట్ట తెరవగనే ప్రముఖముగా కనుపించునట్లు ముద్రించిన చిత్రము, లేదా అందలి భాగములలో ఒకటి (vb, అట్టి ముఖచిత్రము సమకూర్చు).

frontless, a. సిగ్గుశరములేని (rare); ముందు భాగములేని.

frontlet, n. నుదుట ధరించు ఒక పట్టిక, తాపికము వంటిది; = PHYLACTERY, తామెత్తు; జంతువునుదురు; దేవపీఠము (altar) ముందుండు తెర పైభాగమున వ్రేలాడు గుడ్డ.

fronto-, comb. form of L *frons -tis*=నుదుటి &—, as ~*-nasal*.

fronton, n. గ్రీసుదేశపు style ప్రకారము గృహనిర్మాణములో portico పైన నిర్మించు త్రికోణాకారభాగము, pediment. [F]

frore, a. (poet.). గడ్డకట్టిన, అతిశీతలమైన.

frost, n., & v.t. 1. గడ్డకట్టుట, నీరు గడ్డకట్టు ఉష్ణోగ్రతకు తక్కువగా ఉండుట, (|| *ten degrees of* ~, 22° F.; *hard, sharp* ~; *white* or *hoar, black*, ~, మంచుగడ్డతోగాని, మంచుగడ్డ లేకగాని; *Jack F*~, చలి దేవత), నీరు గడ్డకట్టుస్థితి (*there is still* ~ *in the ground*), పిండిమంచు, (*windows covered with* ~); చల్లనచేయు లేదా బూడిద వర్ణముగాచేయు ప్రభావము; (sl.) భంగము; ~*-bite*, చలిదెబ్బ, తీవ్రమైన చలివలన ఏర్పడు నొప్పితోకూడిన వాపు, చర్మమున కాని చర్మము క్రిందకాని చలివలన పుట్టు పుండు; ~*-bitten*, ఇటువంటిదానిచే బాధపడు; ~*-work*, గాజు, లోహము మొ. వానిపై మంచు పడినప్పుడు ఏర్పడు ఆకారములు; ~LESS a. 2. v.t. మంచుతో (మొక్కలు మొ. వానిని) గాయపరచు, మంచుతో చక్కెరపూతగల పొడి మొ. వానితో కప్పు; ~-ING(3) n.; (గాజు, లోహము మొ. వాని) ఉపరితలమును గరుకుగా లేదా సన్నని గోళాలమాదిరిగా చేరునట్లుచేయు; వెంట్రుకలు నెరయునట్లుచేయు; (గుఱ్ఱముల నాడాలకు) జారకుండుటకై మేకులుకొట్టు.

frost|y, a. మంచుగడ్డచే చల్లనగు, చల్లని, శీతలమైన, వెచ్చందనము లేకుండు, తెల్లని మంచుచే కప్పబడిన. ~iLY[2] adv., ~iNESS n.

froth, n., & v.i. & t. 1. చిన్న బుడగల సముదాయము, నురుగు, ద్రవముపై తేలిన మురికితెట్టు, పనికిరాని పదార్థము, ఉబుసుపోక మాటలు మొ.; (|| ~*-blower*, (joc.) బీరు త్రాగువాడు (ముఖ్యముగా ఒక ధర్మసంస్థ సభ్యుని పదవీనామము); ~Y[2] a., ~iLY[2] adv., ~iNESS n. 2. vb. నురుగులు గ్రక్కు, నురుగులుతేరు; బీరు మొ. వానికి నురుగు వచ్చునట్లుచేయు.

frou-frou, n. వినవిన ధ్వని, ముఖ్యముగా దుస్తులది.

frow[1], n. డచ్ దేశపు స్త్రీ.

*__frow__[2]. See FROE.

froward, a. (arch.). పెడసరపు, విరసమైన. ~LY[2] adv., ~NESS n.

frown, v.i. & t., & n. 1. అసంతుష్టిని తెలియజేయుటకును, ఏదేని తీవ్రముగా గమనించుటను వ్యక్తము చేయుటకును కనుబొమలు ముడుచుట, నిస్పృహతను వెలిబుచ్చు; అనంగీకారమును తెల్పు (*at, on, upon*); put (అడ్డము చెప్పువాడు, అడ్డము చెప్పుట మొ.) *down* with ~, ధిక్కారము మొ.ని తెల్పు; ~ingLY[2] adv. 2. n. బొమముడి; తీక్ష్ణత, అనిష్టత, గాఢాలోచనలను తెలుపుచూపు.

frowst, n., & v.i. (colloq.) గదిలో దుర్వాసనతోకూడిన ఉక్క; (|| vb. గదిలో అట్టి ఉక్కలోఉండు, అనుభవించు). **frowstY**[2] a.

frowz|y, a. కంపుకొట్టెడి, పులిసిపోయిన, ఇరుకైన; అసహ్యమైన, మురికిగాఉన్న. ~iNESS n.

froze(n). See FREEZE.

fructiferous, a. పండ్లుఫలించు.

fructification, n. (bot.). పండ్లనిచ్చుట; ప్రత్యుత్పత్తిని కలుగజేయు వృక్షభాగము, esp. of ferns & mosses.

fructify, v.i. & t. ఫలించు, ఫలింపజేయు, (lit. & fig.) పిందెవేయునట్లుచేయు, గర్భము కలుగునట్లుచేయు.

fructose, n. పండ్లచక్కెర, ఫలశర్కర.

fructuous, a. ఫలభరితమైన, ఫలప్రదమైన, (lit & fig.).

frugal, a. జాగ్రత్తగల, పొదుపుగల, పొదుపుగల, మితముగాఉండు (తిండివిషయమున) పొదుపుగావాడెడి, లేదా సరఫరాచేసెడి, తక్కువవెలగల. **frugalITY** n., ~LY[2] adv.

frugivorous, a. పండ్లుతిని జీవించు, ఫలాహారియైన.

fruit, n., & v.i. & t. 1. (Usu. pl.) ఆహారముగా తీసికొనదగు శాకపదార్థములు; (usu. ~*s of the earth*), so ~AGE(1) n.; మొక్కలు లేదా వృక్షముల ఫలితములు; (also collect. in sing., as *feeds on* ~), చుట్టున మూసిఉండి ప్రత్యుత్పాదన సాధన

మగు ఉద్భిజ్జబీజము; (Bibl.) బిడ్డ (usu. ~ *of the body, loins, womb*), కడుపుపంట, కార్యఫలితము;(pl.)ఉత్పన్నములైన ఆదాయములు; (*the* ~*s of industry*); (sing. or pl.) ఫలితము, పర్యవసానము, ఫలము; ~-*cake*, ఎండు ద్రాక్ష, కిస్‌మిస్ పండ్లు గల కేక్; ~ *clipper*, పండ్లను వేగముగా కొనిపోవు ఓడ; ~-*knife*, ఆమ్లముచే వికారము నొందని పండ్లు కోయు వెండి కత్తి; ~-*machine*, నిర్ణీతమైన వివిధవర్ణముల గుండ్లు వచ్చుటచే ఆటగాడు గెలుపొందునట్లుగా నాణెములచే నడుపబడు ఆట యంత్రము; ~-*piece*, పండు యొక్క చిత్రము; ~ *salad*, వివిధ ఫలములను ముక్కలుగా కోసి మీగడతో గిన్నెలో కలిపిన భక్ష్యవిశేషము; ~-*sugar*, గ్లూకోస్; ఫలముల వలన లభించు శర్కర; ~-*tree*, ఫలముల కొరకు పెంచునట్టి ఫలవృక్షము; ~ED^2 a. 2. vb. ఫలించు, ఫలింపజేయు.

fruitarian, n. పండ్లు తిని జీవించువాడు, ఫలాహారి.

fruiter, n. పండ్ల ఓడ; ఫలవృక్షము (*a sure* ~); || పండ్ల తోటలు పెంచు రైతు.

||**fruiterer,** n. పండ్ల వర్తకుడు.

fruitful, a. ఉత్పాదకమైన, సారవంతమైన, సారవంతముగా చేసెడి; సంతానోత్పాదకమైన, విశేష ఫలప్రదమైన (lit. & fig.; *a session* ~ *in great measures*); ప్రయోజనకరమైన, లాభకారమైన. ~LY^2 adv., ~-NESS n.

fruition, n. భోగానుభవము, కోరిన వస్తువు లభించుట; కోరినట్లు ఫలించుట.

fruitless, a. పండ్లుపండని, లాభదాయకము కాని, వ్యర్థమైన, పనికిమాలిన, శూన్యమైన, నిరర్థకమైన. ~LY^2 adv., ~NESS n.

fruitlet, n. (bot.). = DRUPEL.

fruit|y, a. పండ్లసంబంధమైన; (of wine) ద్రాక్ష రుచి గలది. ~iNESS n. (colloq.) వ్యంగ్యముతో కూడిన, అశ్లీల హాస్యముతో కూడిన; సిగ్గు కలుగజేసెడి.

frumenty, furmety, n. గోధుమలు పాలలో ఉడికించిన లవంగపట్ట,చక్కెర వేసి వండిన ఒక విధమైన పాయసము.

frump, n. పూర్వకాలపు అనాగరక దుస్తులు ధరించిన స్త్రీ. **frumpISH**^{1}, **frumpY**^{2}, **aa.**

frustrate^1, a. (arch.) ఆశాభంగము చెందిన, విఫలమైన, భగ్నమైన.

frustr|ate^2, v.t. భంగముచేయు, నిష్ఫలము చేయు, తటస్థీకరించు, ప్రతికూలము చేయు, ఆశాభంగము కలిగించు. ~ATION n.

frustule, n. ఒకరకపు ఆలుచిప్ప, (రెండు డిప్పలు గలది).

frustum, n. (pl. *-ta, -tums*). క్రింది పీఠమునకు సమముగా చెక్కి వేయబడిన పై భాగము గల ఘనాకృతి ఖండము, లేదా రెండు చదునుగా నుండువాని మధ్య చొప్పించినభాగము. (L, = తునుక).

frutescent, a. (bot.). పొదవంటి,గుల్మసదృశమైన, గుల్మావృతమైన.

frutex, n. (bot.). (pl. *-ices*). గుల్మము, పొద.

fruticose, a. (Bot.) పొదవంటి; పొదవలె కనబడెడి, ఖనిజములు, (zoophytes etc. సంబంధించి).

fry^1, n. అప్పుడే గ్రుడ్లనుండి బయటికి వచ్చిన చేప పిల్లలు; రెండవ సంవత్సరము నడచుచున్న salmon చేపపిల్ల; అధికసంఖ్యాకముగా ఉత్పన్నమగు ఇతర ప్రాణుల పిల్లలు, ఉదా. తేనెటీగలు లేదా కప్పలు; *small* ~, పసివి, లేదా అప్రధానమైన జీవులు, పిల్లలు మొ.

fry^2, v.t. & i., & n. 1. వేగు, వేగునట్లు వండు, (t. & i.), మరిగే క్రొవ్వుపదార్థములో చేపలు వేగించు; (~*ing-pan*, బాణలి; *out of* ~*ing-pan into fire*, చెడునుండి మరింత చెడునకు). 2. n. వేయించిన మాంసము, || జంతువుల శరీరమునందలి వివిధ భాగములు వేయించినవి, ముఖ్యముగా LAMB's ~.

fryer, frier, n. చేపలను వేయించుటకు ఉపయోగించు బాణలి; చేపలను వేయించువాడు.

|| **fubsy,** a. స్థూలమైన, కుదిమట్టముగా ఉన్న.

fuchsia, n. వ్రేలాడు పూవులుపూచు పొద.

fuchsine, n. ముదురు ఎరుపురంగు నిచ్చు ఒక లవణము, fuchsia పూల రంగును పోలిన రంగు.

fucus, n. (pl. *-ci*). సముద్రపు నాచు రకము. fucOID a.

fuddle, v.i. & t., & n. 1. అధికముగా త్రాగు; మత్తు గలుగజేయు; మూర్ఛిల్లజేయు, కలవరపడు, కలవరపెట్టు, 2. n. తప్పత్రాగుటచే కలుగు మత్తు, (*on the* ~), నిషా; తత్తరపాటు.

fuddy-duddy, a. & n. (colloq., joc.). పురాతన వేషభాషలు గల వ్యక్తి, నిరర్థకమైన పూర్వాచారపరాయణుడు.

fudge^1, int. & n. ఛీ, ఫో, nonsense!; చెత్త, అబద్ధము, వార్తాపత్రికలలో వచ్చు తాజా వార్త; పాలు, చక్కెర, chocolate మొ.నితో తయారుచేసిన మిఠాయి.

fudge^2, v.t. & i., & n. 1. తగునట్లు కూర్చు; గోడ పెట్టినట్లు అసత్యములను పొందుపరచి చెప్పు; కల్పించి చెప్పు, టక్కు చేయు; అట్టి పద్ధతులు అవలంబించు. 2. n. దగల్బాజీతనము, టక్కరితనము.

Fuehrer, Füh-, n. నాయకుడు. [G]

fuel, n., & v.t. & i. 1. ఇంధనము, బొగ్గు, కట్టెలు మొ.; రాగద్వేషాదులను రెచ్చగొట్టునది. 2. vb. ఇంధనము సమకూర్చు; get ~, ఉద్రేకము పొందు.

fug, n., & v.i. (colloq.). 1. గదిలోని ఉమ్మలికము లేదా ఉక్క; మూలలలో చేరిన చెత్త చెదారము మొ. 2. v.i. ఉక్కతో కూడిన వాతావరణము అనుభవించు. ~gY^2 a.

fugacious, a. నిలుకడలేని, అస్థిరమైన, పట్టి ఉంచుటకు లేదా ఆపుటకు సాధ్యముకాని. fugACITY n.

fugal, a. fugue అను గీతమువంటి. ~LY^2 adv.

-fuge, suf. పారద్రోలు, eg. *febrifuge*, జ్వరమును పారద్రోలు మందు, *vermifuge*.

fugitive, a. & n. 1. పారిపోయెడి, పలాయనమయ్యెడి, ఎగిరిపోయిన, అస్థిరమైన, అశాశ్వతమైన; త్వరగా కాంతితగ్గెడి; స్వల్పకాలముండునది; త్వరగా వాడిపోవు; (సాహిత్యమున) స్వల్పకాలమే ఆనందమిచ్చెడి. 2. n. పారిపోవువాడు(ముఖ్యముగా ఒక ఉపాయము నుండి, శత్రువునుండి, న్యాయమునుండి లేదా యజమానినుండి), దేశభ్రష్టుడు, కాందిశీకుడు, శరణార్థి, పలాయితుడు.

fugleman, n. (pl. *-men*). || శిక్షణ నొసగునపుడు సైనికభాగమున కగ్రస్థాన మొసగబడిన సిపాయి; నాయకుడు, వ్యవస్థాపకుడు, వేరొకనికి బదులుగ మాటాడువాడు. **fugle v.i.**

fugue, n., & v.i. & t. 1. సంగీతశాస్త్రమున ఒకరకమైన కీర్తన, ఒక పక్షమువారు ప్రారంభింపగా తర్వాత మరికొందరు మిగత కథాంశమును గ్రహించి కీర్తన సాగింతురు; సంగీతశాస్త్రములోని అనుసరణము; (*double* ~, అట్టిరెండు అంశములుకలది). **fuguIST(1)** n.; స్మృతికోల్పోయి భ్రమసుట. 2. vb. ~ కీర్తనకూర్చు, నిర్వహించు, (*fuguing* or ~*d* in the form of a ~).

-ful, suf. orig = FULL a. **1.** మయమైన, నిండిన; *full of* (*beautiful*), & sometimes *having qualities of* (*masterful*); adj. (*direful, grateful, tristful*); also f. vv. (*forgetful*), (*helpful*, & esp. *thankful, bashful*). **2.** nn. నింపుటకు కావలసిన మొత్తము, (*handful*), *boxful, houseful, churchful, spoonsful, cupsful.*

fulcrum, n. (pl. *-ra*). (Mech.) ఆలంబము, ఆధారము; బరువును పైకెత్తునపుడు దండమును ఆనించు దన్ను; ప్రభావము మొ. ప్రకటితమగు మార్గము; (Bot., usu. pl.) ఉపాంగములు, అనుబంధములు, e.g. bracts, tendrils. [L]

fulfil, v.t. సమాప్తికి తెచ్చు, భవిష్యత్తు తెల్పుట, వాగ్దానము మొ. నెరవేర్చు; ఈడేర్చు, (ఆశ, ప్రార్థన); తీర్చు, సఫలము చేయు, అమలుపరచు, (ఆజ్ఞ, చట్టము); పాలించు; ప్రయోజనము సమకూర్చు, నియమములను అనుసరించు లేదా పాటించు, ముగించు, సమాప్తినొందించు, (కాలము, పని). ~MENT n.

fulgent, a. (poet. & rhet.). ప్రకాశించెడి, కాంతితో వెలిగెడి, తళతళలాడెడి.

fulgurite, n. (Geol.) మెరుపువలన కరిగి గాజువలెనైన బండ, మెరుపువలన ఏర్పడిన ఇసుక గొట్టము; ఒక ప్రేలుడుపదార్థము.

fulham, n. (hist.). ఒకమూల బరువుగానుండు ఒకరకము పాచిక.

Fulham Palace, n. లండన్ బిషప్ యొక్క అధికారిక నివాసస్థలము.

fuliginous, a. పొగచూరిన. మసకమసకగా ఉన్న.

full¹, a., & v.t. & adv. **1.** పట్టునంతవరకు నిండియున్న, అంతయు గ్రహించు; (*of* or abs.), పరిపూరితమైన, (*to the brim, to overflowing* & colloq. *up*); (హృదయము మొ. వానియొక్క) ఉద్రేకముతోనిండిన; (*~-hearted*, తీవ్రభావముచే కలతపెట్టబడిన, also ఈర్ష్యగల, విశ్వాసముగల, ధైర్యముగల). **2.** సమృద్ధమైన, క్రిక్కిరిసిన (*in a ~ house*, చాలమంది సభ్యులు హాజరైయున్న), చైతన్యము తొణికిసలాడుచున్నట్లుఉన్న (*~ of vitality*). **3.** చింతాక్రాంతమైన (*~ of himself, of his subject*; *~ of the news* etc., మాటాడకుండ ఉండలేనంతగా). **4.** ఆహారముతో పరిపూరితమైన, (arch., of persons; *a ~ stomach*): (chiefly Bibl.) నిండిన; (*~ of years & honours*). **5.** సమృద్ధమైన, చాలినంత, అధికమైన, తృప్తికరమైన (*a ~ meat; turned it to ~ account; give ~ details; he is very ~ on this point*). **6.** పూర్తిగా, సమగ్రముగా, కొరతలేకుండా, పేరుకు తగినట్లు, సాధారణపరిమితి నందునట్లుగా, పూర్తిగా గోచరమగునట్లు (*~ point* or *stop*, వ్రాతలో విరామకాలము; *~ daylight, membership*; *~ brother, sister*, ఒకేతల్లిదండ్రులకు పుట్టిన సోదరుడు, సోదరి; *of the ~ blood*, సంకరజాతి కాక స్వచ్ఛమైన రక్తసంబంధము; *~-blooded*, స్వచ్ఛవంశాగతమైన, పూర్ణవీర్యవంతమైన; *~ pay*, పూర్తిజీతము; *~ age*, మైనారిటీ తర్వాతి వయస్సు, బాల్యము తర్వాతి వయస్సు; ~ DRESS², & so *~-dress rehearsal*; *~-dress debate* in Parliament, సాధారణముగా వచ్చునవికాక ముఖ్యమైన ప్రశ్నలకు ముందుగా ఏర్పరచిన పార్లమెంటులోని చర్చ; ~SWING n.; *at ~ length*, పూర్తిగా వ్యాపించియుండు, also= *in ~* below, క్రిందుగా; *~-length portrait* etc., పూర్ణమైన ఆకృతిచిత్రము మొ.; *~ moon*, సంపూర్ణ చంద్రమండలము, పౌర్ణమి; *~ face*, చూచువాని కెదురుగా త్రిప్పిన ముఖము; *waited a ~ hour; it was ~ summer*). **7.** (వెలుగుకు సంబంధించి) అధికమైన, (రంగుకు సంబంధించి) ముదురు, (చలనము మొ.) బలమైన, వీర్యవత్తైన; (*a ~ pulse; ~ gallop, speed*, etc., used adv. with *come* etc.; *~ speed ahead!*, శక్తితో ముందుకు అతివేగముగా సాగుమని ఆజ్ఞాపించు). **8.** (దుస్తులకు సంబంధించి) ఉబ్బిన, బలిసిన, ఉబికియున్న, మడతలు మొ. గల; (vb, పట్టీవేసికుట్టు; సేకరించు, సన్నగా అల్లు). **9.** *~-back*, ఫుట్ బాల్ ఆటలో వెనుకనిలిచి ఆడు ఆటకాడు; *~-blooded*, మంచి బలముగల, నిష్కపటమైన, విషయాసక్తుడైన; *~-bodied*, esp. of wine with much BODY, మద్యము పూర్తిగాఉన్న; *~-bottomed*, క్రింద పొడవుగాఉన్న (కృత్రిమ కేశపాశమునకు సంబంధించి), opp. BOB¹; *~ house, hand*, పేకాటలో గొప్ప పట్టు; *~-mouthed*, (పశువులకు సంబంధించి) దంతములన్నియు పూర్తిగా వచ్చిన, (కుక్కలకు సంబంధించి) బిగ్గరగా మొరుగు, (వాచాలత, శైలి మొ.) పెద్ద గొంతుగల, బలమైన; *~ pitch* (Cricket), ఆటలో బంతి నేలపై పడకుండ తిన్నగా wicket ను తాకునట్లు బంతిని విసురుట (also. *~ toss*); *~ score* (Mus.), అందరు ప్రదర్శకుల సంగీతము లెక్క ఇమిడిఉన్న సంపూర్ణమైన లెక్కగుర్తు; ‖ *~-timer*, బడిలో అన్నిగంటలు తరగతిలో హాజరుగాఉండు బాలుడు, (opp. *half-timer*). **10.** (used abs. as n.). అంతయు (*can not tell you the ~ of it; in ~*, సంగ్రహించుట లేకుండ; *to the ~*, పరిపూర్తిగా, గరిష్ఠపరిమితిలో); అత్యుచ్చస్థాయి నియమించినది, (*season, moon, is past the ~*). ~ISH¹(2) a. **11.** adv. మిక్కిలి, (chiefly poet; *~ fain; many a; know it ~ well*); పూర్తిగా, (*~ six miles; ~ as useful as*; often in comb. as *~-blown*, of flowers, పూర్తిగా వికసించిన, also fig. as *~-blown dignity*; *~-grown*, పరిపక్వతపొందిన); సరిగా, కచ్చితముగా, (*hit him ~ on the nose*); కావలసిన దాని కంటె అధికము, (*this chair is ~ high*).

full², v.t. వస్త్రమును ఉదికి చిక్కనగునట్లు చేయు.

fuller¹, n. చాకలివాడు; *~'s earth*, చవుడు, చవుటి మన్ను.

fuller², n., & v.t. ఇనుప రేకును వంచుటకు ఉపయోగించునట్టి గాడి ఉన్న పనిముట్టు; గుర్రపు లాడా మొ.వానిలో పై పనిముట్టుతో చేసినగుంట లేదా గాడి; (vb) ఆ పనిముట్టుతో గుర్రపు లాడాలో గాడి ఏర్పరుచు.

ful(l)ness, n. పూర్ణముగా ఉండుట, పరిపూర్ణత; (Bibl.) *the ~ of the heart*, మనోవికారము, వాస్తవిక భావములు; *the ~ of time*, నిర్ణీతకాలము; *the ~ of the world* etc., ప్రపంచమును నింపు సర్వసృష్టి, (నాదము, వర్ణము మొ. వాని) పరిమాణాధిక్యము, పుష్కలత.

fully, adv. పూర్తిగా, సంపూర్ణముగా, బాగుగా (పూర్ణ సంఖ్యతో); *~ fashioned*, (స్త్రీల మేజోళ్ళు) కాలి ఆకృతికి తగినట్లు అమర్చబడిన.

fulmar, n. ఒకజాతి సముద్రపక్షి.

fulminant, a. తళుక్కుమనెడి, మెరిసెడి; (Path., of diseases) ఉన్నట్టుండి తీవ్రముగా వృద్ధిచెందెడి.

fulminat|e, v.i. & t. మెరుపు వలె మెరిసెడి,

ప్రేలు, ప్రేల్చు, (~*ing gold, mercury*, etc., పలుచిక్కముల మెరిసెడి వస్తువులు, see FULMINIC); తీవ్రముగాదూషించు, నిందను ప్రకటించు, నిందారోపణ పత్రము (సాధారణముగా అధికారపూర్వకముగా) జారీచేయు, (esp. of Pope). fulminATION n., ~ORY a.

fulmine, v.t. & i. (poet.). (ఉరుములు, మెరుపులు) కురిపించు, కురియు; (lit. & fig.) గర్జించు, ఉరుము, భీకరముగా మాటాడు.

fulminic, a. (chem.). ~ *acid*, మెరిసెడి పదార్థములు ప్రధానముగా ప్రేలెడివానికి మూలరూపముగా ఊహింపబడిన ఒక కల్పితామ్లము.

fulness. See FULLNESS.

fulsome, n. మొగము మొత్తెడి, అతిమాత్రమైన, (పొగడ్త, పరిచారము, మితిమీరిన ప్రేమ). ~LY² adv., ~NESS n.

fulvous, n. (nat. hist.). ఎరుపు, పసుపు కలిసిన వన్నెగల, పింగళవర్ణమైన, ధూసరవర్ణమైన. fulvESCENT a.

fumade, n. పొగతో ఊదరపెట్టి పక్వముచేసిన ఒకరకపు చేప.

fumarole, n. అగ్నిపర్వత శిఖరమున ఆవిరి వెలువడు రంధ్రము.

fumb|le, v.i. & t., & n. **1.** చేతులతో తగవులాడు, వస్తువు కొరకు, వస్తువును గురించి తగవులాడు (~ *at, with*, బంధించుట మొ. వానిలో తడబడు; ~ *for, after*, వస్తువును వెదకుటలో వికారముగా ప్రవర్తించు); (~*e the ball*, బంతిని అపుటలో తడబడు). ~ER¹ n. **2.** n. తడబాటు యత్నము.

fume, n., & v.t. & i. **1.** వాసనతో కూడిన పొగ, ఆవిరి, ఊపిరి విడుచుట; నీటి ఆవిరి, కడుపునుండి మెదడు వరకు పైకి లేచు హానికరమైన ఆవిరి. (*the ~s of wine* etc.; also fig. ఉద్రేకము, ఉత్సాహము మొ.వాని ఆవేశము); కోపావేశము (*in a* ~); fumY² a. **2.** vb. ధూపముతో సుగంధిలముచేయు; రసాయన ధూమములకు లోనుచేయు (ముఖ్యముగా ammonia కు సంబంధించి photographic film కు ముదురురంగు వచ్చునట్లు చేయుటకు రసాయనిక ద్రవములలో ఉంచు, పొగయు); emit ~s, వెలిగ్రక్కు, (ఆవిరి మొ.) ఎగయు, బుడబుడలాడు.

fumig|ate, v.t. పొగ వేయు, పొగపెట్టి విష క్రిములను నశింపజేయు; పరిమళధూపము వేయు. ~ATION, ~atOR, nn.

fumitory, n. పూర్వము మందులలో ఉపయోగించుచుండిన ఒక ఓషధి.

fun, n., & v.i. **1.** వినోదము, ఉల్లాసము, సరసత, ఎగతాళి; (*make ~ of, poke ~ of*, వెక్కిరించు, హాస్యముచేయు; *for* or *in* ~, తమాషాగా, వినోదమునకై; *is good, great*, ~, మిక్కిలి ఉల్లాసముగా; *like* ~, త్వరత్వరగా, హెచ్చుగా; *what* ~!, ఎంత ఉల్లాసము!). **2.** v.i. (rare). తమాషాచేయు, హాస్యముగా ప్రవర్తించు.

funambulist, n. త్రాటిమీద నడచువాడు, దొమ్మరి ఆటగాడు.

function, n., & v.i. **1.** వస్తుధర్మము, ప్రయోజనము నెరవేర్చురీతి; ఉద్యోగ విధి, ఉద్యోగము, వృత్తి, వ్యాపారము; మతసంబంధమైన లేదా బహిరంగమైన ఇతర ఉత్సవము; సామాన్యమైన లేదా ముఖ్యమైన సాంఘిక సమావేశము; (Math.) ఇతరరాసుల అపేక్షలేక పరిణమ్యముగఉండి ఆ యితర రాసుల విలువను నిర్ణయించు రాశి. ~LESS a. **2.** v.i. విధి నిర్వహించు, వ్యవహరించు.

functional, a. అధికారసంబంధమైన, లాంఛనప్రాయమైన (rare); (Physiol.) అవయవము మొ. వాని నిర్మాణమునకుకాక ప్రవృత్తి మాత్రమునకే సంబంధించిన వ్యాధి; నిర్దిష్టోపయోగముగల అవయవము; (Math.) FUNCTION కు సంబంధించిన; (భవనము మొ. వానికి సంబంధించి) ఉపయోగము దృష్ట్యా నిర్మించినదేకాని సంప్రదాయబద్ధముగా గాని ఇతర నమూనాల సూత్రప్రకారము గాని నిర్మించనిది. ~LY² adv.

functionary, n. & a. **1.** ఉద్యోగి, అధికారి. **2.** adj. = prec. అధికారికమైన (గణిత శాస్త్రార్థములోకాదు).

functionate, v.i.=FUNCTION v.

fund, n., & v.t. **1.** శాశ్వతనిధి, మూలధనము; (*a ~ of common sense, tenderness, labour, knowledge*), ఒక ప్రత్యేక ప్రయోజనమునకై నిర్దిష్టమైన ధనము, (SINK¹*ing*~, వడ్డీతో మాత్రము అప్పు తీర్చుటకై ఆదాయమును వేరుగానుంచిన నిధి); (pl.) ధనవనరులు (*in ~s*, ధనసమృద్ధిగల నిధులు); || *the ~s*, జాతీయ ఋణరూపములోని పెట్టుబడి పద్ధతి (*has £10,000 in the ~s*; || *~.holder*, ఆ విధముగ పెట్టుబడి పెట్టిన వ్యక్తి. **2.** శాశ్వతిక ఋణములను నిర్ణీతమైన వడ్డీతో శాశ్వత ఋణముగా మార్చు; put into a ~, ప్రోగుచేయు, నిలువచేయు, (rare); || ప్రభుత్వ ఋణములలో పెట్టుబడిపెట్టు.

fundament, n. పిరుదులు.

fundamental, a. & n. **1.** ప్రాతిపదికమైన, మూలాధారమైన, ప్రధానమైన, అవసరమైన, సారభూతమైన, ఉత్పత్తిమూలకమైన, (*a ~ change; the ~ rules; the ~ form*); (Mus.) ~ *note*, అన్నిటికంటె దిగువస్వరము; ~ *tone*, అన్ని హెచ్చుస్వరముల చలనము వలన పుట్టిన స్వరము. ~ITY n., ~LY² adv. **2.** n. మూలాధారమైన నియమము, సూత్రము, నిబంధనము, (usu.pl.); (Mus.) ~ note or tone, మూలతత్త్వము).

***fundamentalism,** n. ప్రామాణ్యవాదము, ఆధునికత్వమును నిరసించి, తిరిగి Bible ప్రామాణ్యమును స్వీకరించు protestant క్రైస్తవ వాదము. ~IST n. & a.

funebrial, a. (rare). అంత్యక్రియలకు సంబంధించిన (*custom is ~ in origin*).

funeral, a. & n. **1.** శవదహన లేదా శవఖనన సంబంధమైన, అంత్యక్రియల సంబంధమైన (~ *pile, pyre*, చితి; ~ *urn*, చితాభస్మ పాత్ర; ~ *oration*, అంత్యక్రియల సమయమున చనిపోయినవాని గుణగుణములనుగూర్చి ఇచ్చు ఉపన్యాసము). **2.** శవఖననము, తత్సంబంధమైన కర్మకాండ; శవము నూరేగించుట; (colloq.) అనిష్టకార్యము, lookout (*that's your* ~).

funerary, a. = FUNEBRIAL.

funereal, a. అంత్యక్రియోచితమైన, విచారకరమైన, దుఃఖమయమైన. ~LY² adv.

fungible, a. (legal). సరకులు మొ. వాని సరఫరాకు ఒప్పందము చేసికొన్నప్పుడు ప్రత్యేకమైన మాదిరి లేదా నమూనా నిర్దేశింపబడనిచో వానికి బదులు సరఫరా చేయదగిన.

fungicide, n. శిలీంధ్రనాశి, పుట్టగొడుగులను బూజును హరించు పదార్థము.

fungous, a. fungi సంబంధమైన కుక్కగొడుగు వంటి; క్షణభంగురమైన, అనిత్యమైన, తాత్కాలికమైన.

fung|us, n. (pl. ~*i*, ~*uses*). కుక్కగొడుగు,బూజు; (Bot.) బెండుమొక్క. chlorophyll లేకుండా సేంద్రియ పదార్థముపై పెరుగుమొక్క; (Path.) సముద్రము నాచువలె పెరుగు దుర్మాంసము; చేపలకువచ్చు ఒక విధమైన చర్మరోగము. ~AL, ~iFORM, ~ivOROUS, ~OID, ~usY², aa.

funicular, a. పగ్గమునకు లేదా దాని పురికి సంబంధించిన (~ *railway,* బలమైన పగ్గముచే నడచునట్టి రైలు బండి).

funk, n., & v.i. & t., (sl.) **1.** భయము, దిగులు, (*blue* ~, హడలు); భీరువు, పిరికివాడు; ~Y² a.; || ~*-hole,* త్రవ్విన కందకము; సైనికవృత్తిని తప్పించుకొనుటకు చేపట్టు ఉద్యోగము. **2.** vb. వెనుకంజవేయు, జారుకొను, పిరికితనముచూపు; పనికి తప్పించుకొనచూచు, భయపడు; భయపెట్టు, బెదరించు.

funnel, n. గరాటు; వెలుతురు వచ్చుటకు అమర్చు గొట్టము; steam engine లోని లేదా ఓడలోని లోహపు పొగగొట్టము; ~ ఆకారము గల చిమ్నీ దిగువభాగము. ~IED² a.

funniment, n. తమాషా, వినోదము, హాస్యము.

funn|y¹, a. నవ్వు పుట్టించెడి, హాస్యభరితమైన; వింతయైన, విచిత్రమైన, విలక్షణమైన, తెలుపశక్యముకాని; ~*y bone,* ulnar నరము పోవునట్టి మోచేతిభాగము; ~*y-man,* విదూషకుడు. ~ILY² adv., ~INESS n.

|| **funny²,** n. సరంగు మాత్రము పోదగిన చిన్న పడవ.

fur, n., & v.t. & i. **1.** జంతుచర్మముమీది బొచ్చు, ఉదా. అడవిపిల్లి, బీవర్ అను జంతువుల బొచ్చు; బొచ్చుతోఉన్న జంతుచర్మము; (usu. pl.) బొచ్చుగల చర్మపు దుస్తులు, పొడుగైన వెంట్రుకలకంటె భిన్నమైన మెత్తని పొట్టి జుట్టు; (pl.) మెత్తని బొచ్చుగల జంతువుల చర్మములు; *make the* ~ *fly,* కలవరపరచు, కష్టమును రేకెత్తించు, కలతపెట్టు; (collect.) బొచ్చుగల జంతువులు (esp. ~ & *feather; hunt* ~, కుందేళ్ళు); మద్యముపైన కట్టియున్న తెట్టె; జబ్బుగా ఉన్నప్పుడు నాలుకపై ఏర్పడు పూత; పాత్రలకుపట్టు పాచి; ~RY² a. **2.** vb. ~ (దుస్తులు) సమకూర్చు; (నాలుకపై) పొర యేర్పడు; (పాత్రలకు) పాచిపట్టు; also intr., పైపూత ఏర్పడునట్లగు), (కాగులోని) మురికిని కడిగివేయు; (Carpent.) వేలిమీద కలపపలకలను కొయ్యముక్కలను అక్కడక్కడ ఇమిడ్చి చదునుచేయు.

furbelow, n., & v.t. **1.** పావడపేటంచు, లేదా గౌను పేటంచు; (pl., contempt.) ఆడంబరముగా కనుపించు నగలు; ముడుతలుపడెడి ఒకరకపు సముద్రపు పాచి. **2.** v.t. ~ (ల)తో అలంకరించు.

furbish, v.t. త్రుప్పు వదలించు, మెరుగుపెట్టు, క్రొత్తదిగ కనిపించునట్లుచేయు, పునరుద్ధరించు (పురాతనమైన దానిని, usu. *up*).

furcate¹, a. పంగలుగా చీలికలుగల, శాఖలుగల. **furcato-** comb. form.

furc|ate², v.i. పంగలుగాచీలు, విభజించు. ~ATION n.

furfuraceous, a. చుండుపట్టిన; (Bot.) తవుడు వంటి పొట్టురాలెడి పొరలచే కప్పబడిన.

furious, a. కోపముతో నిండిన, ఉగ్రమైన, ప్రబలమైన, ప్రచండమైన; *fast* & ~, (సంతోషము మొ. వానికి సంబంధించి) రభసముతోకూడిన. ~LY² adv.

furl, v.t. & i. తెరచాపను చుట్టికట్టు, ముడిచివేయు, ఎత్తికట్టు, సంకోచపరచు (విసనకర్ర, గొడుగు, రెక్కలు, తెర, ఆకులు); become ~ed, మబ్బులవలె చుట్టుకొనిపోవు.

furlong, n. మైలులో 8వ భాగము, 220 గజములు, (orig. = ఉమ్మడిభూమి 10 ఎకరముల చదరములో ఒక నాగేటిచాలు పొడుగు) (*furh* furrow, LONG adj.).

furlough, n., & v.t. సెలవు, ముఖ్యముగా సైనికునికి; (vb.) ~ మంజూరుచేయు.

furmety. See FRUMENTY.

furnace, n., & v.t. **1.** కొలిమిబట్టీ, అగ్నికుండము, వేడిఫలకము; కఠినమైన పరీక్ష (esp. *tried in the* ~); వేడిగొట్టములతో భవనమును వేడిచేయుటకు సంకోచింపబడిన అగ్నిస్థలము. **2.** v.t. కొలిమిలో వేడిచేయు.

furnish, v.t. సమకూర్చు (~*ed with,* కల, ఉన్న); (ఇల్లు, గది) కావలసిన సమస్త పరికరములతో, ముఖ్యముగా చరములైన, furniture తో అమర్చు; సమకూర్చు, కలుగజేయు, ఇచ్చు.

furniture, n. పాత్రలోని సామగ్రి, (~ *of his pocket,* డబ్బు; ~ *of my shelves,* పుస్తకములు; ~ *of* one's *mind,* విజ్ఞానము, తెలివి, గుర్రము మొ.వాని కళ్ళెము, జీను మొ. (Arch.); ఇంటిలోని చరములైన బల్లలు, కుర్చీలు మొ. సామానులు; (Print.) చట్టములో కూర్చిన అచ్చులను బిగించి ఉంచుటకు చుట్టును, మధ్యభాగమునందును అమర్చు కొయ్య లేదా ఇనుపముక్కలు, కట్టెలు.

furore, n. హంగామా, అమితోత్సాహము, వెర్రి, వేలమవెర్రి.

furrier, n. బొచ్చుగల నాణ్యమైన తోళ్ళను అమ్మువాడు, అట్టివానితో దుస్తులు తయారుచేయువాడు.

furring, n. కృదర్థములలో; (Shipbuild.). ఓడ పార్శ్వములలో జంటచెక్కలు బిగించుట.

furrow, n., & v.t. **1.** నాగేటిచాలు; ఓడపోవు దారి; ముడుత, చార, గాడి అంచున ఉండు ఉడుగుగంటు, లోతుముడుత, కొండల వరుసలో మధ్య పల్లపు ప్రదేశము; || ~*-slice,* నాగలికర్రుతో పైకెత్తిన మట్టిపెళ్ళ. ~LESS, ~Y², aa. **2.** v.t. దున్ను, చాళ్ళు లేదా గాడులుచేయు; ముడుతలుపడజేయు.

further, adv. & a., & v.t. **1.** దేశములో లేదా కాలములో ఇంకను ముందట; (*unsafe to proceed* ~; & *then to lapse unless* ~ *continued*), ఇంకను, మరింత; (*inquire* ~); (also ~*more*), అంతేకాక, మరియు (వాదమునందు క్రొత్త విచారణ ప్రవేశపెట్టుట); ఎక్కువదూరమున; (*I'll see you* ~ *first,* euphem. for *in hell,* ప్రార్థనను గట్టిగా తిరస్కరించు). **2.** adj. ఉన్నదానికన్న పైన రాబోవు, అధికమైన; (*threats of* ~ *punishment; till* ~ *notice,* ఇచ్ఛానుసారము మరికొంతకాలము కొనసాగు ఏర్పాటును ప్రకటించుటలో); చాలదూరమైన; (*on the* ~ *side*); ~-MOST a. **3.** vb. సహాయముచేయు, బలపరచు, అనుగ్రహించు (పూనుకొనుట, చలనము, కారణము); ~ANCE n., ~-SOME a.

furthest, a. & adv. = FARTHEST.

furtive, a. దొంగచాటుగా చేసిన, రహస్యముగా పొందిన, కపటమైన; దొంగిలింపబడిన, రహస్యముగా పుచ్చుకొనిన, దొంగిలించెడి. ~LY² adv., ~NESS n.

furunc|le, n. కురుపు, శరీరముపై కలిగెడి కాయ, కణితి. ~ULAR, ~ULOUS, aa.

fury, n. భయంకరమైన భావము, రౌద్రము, ఉగ్రక్రోధము; (*in a* ~, ఒడలుతెలియని కోపముతో); యుద్ధములో హఠాత్ విజృంభణము మొ.; (*the Spanish F*~, 1576 సంవత్సరములో స్పెయిన్ దేశస్థులు Antwerp వద్ద జరిపిన హత్యాకాండ); గాలి, వ్యాధి మొ. వాని తీవ్రత; (*like* ~, ఉగ్రముగా, కఠినమైన); (usu. pl.) సర్పములే కేశములుగాగల గ్రీకుదేవతలు (*Alecto, Tisiphone,* & *Megaera*), నేరముచేసినవారిని శిక్షించుటకు Tartarus నుండి పంపబడినవారు; (fig.) కక్షసాధించు శక్తులు, పశ్చాత్తాప వ్యథలు (*haunted by the furies of*

her father's blood); గయ్యాళి, కోపన.

furze, n. యూరపుదేశములోని పసుపు పూలు పూచు ఒక ముండ్ల చెట్టు. furzY² a.

fuscous, a. (nat. hist.). ముదురు రంగుగల. **fusco-** comb. form.

fuse¹, v.t. & i., & n. **1.** కరుగు, కరిగించు, (t. & i. తీవ్రమైన ఉష్ణముతో; లోహములు, ప్రతికియున్న ప్రాణుల ఎముకలు, సంస్థలు, అభిప్రాయములు మొ.ని కరిగించి ఒక్కటిగా కలుపు, అట్లు కలియు); fusIBLE a., fusiBILITY n. **2.** (elcctr.). సులభముగా కరుగు సన్నని తీగె, విద్యుచ్ఛక్తి load సురక్షితావధిని మించినప్పుడు కరిగి విద్యుత్ప్రవాహమును ఆపుచేయుటకు తగినట్లుగా రూపొందించి main లేదా branch circuit లో అమర్చిన తీగె.

fuse², n., & v.t. **1.** ప్రేలుడు పదార్థములతో నింపిన బాంబు మొ.ని ప్రేలుటకు వెలిగించెడి గొట్టము, వత్తి మొ.ని బాంబు, గని మొ. వానిలో మరచే బిగించి నియతకాలములో ప్రేలుటకు గాను ఏర్పరుపబడినది (*time-*∼). **2.** v.t. ఆ వత్తిని తగిలించు, బిగించు.

fusee, n. గడియారములలో శంకు ఆకారములో నుండు చక్రము; గుర్రపు కాలి ఎముకపై లేచు ఒకరకమగు కురుపు; చుట్టను లేదా పైపును గాలిలో వెలిగించుట కుపయోగించు పెద్ద తల గల అగ్గిపుల్ల.

fuselage, n. విమానపు చట్రము.

fusel oil, n. విషయుతములు, అపాయకరములునైన సారాయి ద్రావకములు తయారుచేయునపుడు కొంచెముకొంచెముగా ఉత్పన్నమగు ప్రధానమైన amyl ద్రవము వంటి పలురకముల alcohols కలిసిన మిశ్రమము.

fusiform, a. (nat. hist.). రెండు చివరల కొనదేరి కదురు లేదా పొగచుట్ట వంటి ఆకారము గల.

fusil, n. ప్రాచీన కాలపు చిన్న తుపాకి.

fusilier, n. (usu. pl.). fusil తుపాకి గల పూర్వకాలపు బ్రిటిష్ సైనిక దళములోని సైనికుడు.

fusillade, n., & v.t. **1.** ఒక్కసారిగా ఆర్భాటముగా తుపాకులు ప్రేల్చుట. **2.** v.t. అట్లు ప్రేల్చి (ఒక ప్రదేశముపై) దాడిచేయు, లేదా వ్యక్తులను కాల్చివేయు.

fusion, n. విలీనత; కరిగిన మిశ్రపు ముద్ద, అనేక పదార్థములు కలిసి ఒకటి అగుట; ∼IST(2) n.; ∼ *bomb*, హైడ్రోజన్ బాంబు.

fuss, n., & v.i. & t. **1.** రచ్చ, హడావుడి, ఆర్భాటము, స్వల్ప విషయములకు కూడా గందరగోళము చేయు, లేనిపోని ఆయాసము; స్వల్ప విషయములకు అధిక్యమిచ్చు; ∼*-pot*, (colloq.), ఎల్లప్పుడు హడావుడిచేయు వ్యక్తి; ∼Y² a., ∼iLY² adv., ∼iNESS n. **2.** vb. హడావుడి చేయు; హడావుడిగా తిరుగు; move fussily *about, up & down* etc.; గాబరా పెట్టు, కలవరపెట్టు (వ్యక్తిని).

fustanella, n. ఆధునిక గ్రీసు దేశములో పురుషుడు ధరించు తెల్లని అంగీ.

fustian, n. & a. **1.** ఒకరకపు ముదురు రంగుగల ముతకగుడ్డ; శబ్దాడంబరము గల ప్రసంగము లేదా రచన. **2.** adj. ముతకగుడ్డతో చేసిన; (fig.) శబ్దాడంబరము గల, నీరసమైన, కృతకమైన.

fustic, n. పసుపురంగు నిచ్చెడి రెండు రకముల కలప; *young* ∼, వెనిస్‌లోని sumach అను మొక్క; ∼ or *old* ∼, Amer. & W. Ind. లలో పెరుగు మొక్కలనుండి వచ్చు పసుపు వర్ణము.

fustig|ate, v.t. (joc.). కొరడాదెబ్బలు కొట్టు. ∼ATION n.

fust|y, a. కంపుకొట్టెడి, పాసిపోయిన, బూజు పట్టిన; గాలి ఆడని; ప్రాతబడిన, ప్రాచీనపైఖరి. ∼iNESS n.

fut. See PHUT.

futchel(l), n. బండికిసంబంధించిన అక్షదండము, ఇరుసు.

futhorc, n. రూనిక్ లేదా ట్యూటానిక్ వర్ణమాల (దీనిలోని మొదటి ఆరు వర్ణములు (*th* అనునది ఒక వర్ణమే).

futile, a. వ్యర్థమైన, నిష్ప్రయోజనమైన, పనికిమాలిన, అల్పమైన. futilITY n., (rare) ∼LY² adv.

futtock, n. ఓడలో నడిమి దూలములలో నేలకు కప్పుకు మధ్యవానిలో ఒకటి; ∼*-plates*, ఓడ పైభాగమున పగ్గములు కట్టుటకు వాడు రంధ్రములు గల ఇనుపతట్టలు; ∼*shrouds*, భద్రముగానుండుటకు ఉపయోగపడు తెరచాప క్రింది పగ్గముల లేదా ఇనుప గొలుసుల ముక్కలు.

future, a. & n. **1.** కానున్నది, ఇకముందుండబోవునది, భవిష్యత్తు (∼ *life, state*, మరణానంతర అస్తిత్వము); తప్పక కానున్న సంఘటనము (*my* ∼ *wife*); రానున్నకాలము (Gram., of tense) భవిష్యత్సంఘటన వర్ణనము. **2.** n. భవిష్యత్కాలము (*for the* ∼, *in* ∼, ఇప్పటినుండి; *past, present* & ∼); రాబోవుకాలమున జరుగనున్నది; ఒక వ్యక్తి, దేశము మొ.ని భవిష్యత్ స్థితి; (Gram.) ∼ tense; జీవిత భాగస్వామినిగా నిశ్చితమైన వ్యక్తి; (Commerc.; pl.) భవిష్యత్తులో అప్పగించు పద్ధతిని అమ్మిన సరకులు, అట్టి విక్రయపు ఒప్పందములు. ∼LESS a.

futurist, n. & a. **1.** (theol.). నూతన నిబంధనముల గ్రంథముల జోస్యము ఇంకను జరుగవలయునని విశ్వసించెడి వ్యక్తి. **2.** (art) ఇటలీలో లలితకళలలో వచ్చిన futurISM (n.) ఉద్యమ అనుయాయి.

futurity, n. భవిష్యత్కాలము; (sing. or pl.) భవిష్యత్ సంఘటనలు; భావిపరిస్థితి; మరణానంతరానుభవము; ∼ *stakes*, నామినేషన్లు అయిన చాలకాలమునకు భవిష్యత్తును గూర్చి ఒడ్డెడి పందెములు.

fuzz, n. అతిసూక్ష్మకణములతో లేదా జంతువులతో కూడియున్న హరించిపోవు పదార్థము; వంకులుగానుండు జుట్టు; ∼*-ball*, కుక్కగొడుగు.

fuzz|y, a. రాపిడిచే హరించిపోయెడి, లేత బొచ్చుతోకూడిన చెదరిన, అస్పుటమైన; వంకరలు తిరిగిన. ∼iLY² adv., ∼iNESS n.

fy, fye. = FIE.

-fy, suf. క్రియలను సాధించుటకై చేయు, ఉత్పాదనకావించు మొ. అర్థములలోచేర్చు ప్రత్యయము; eg. horrify, stupify, liquefy, solidify, speechify, Frenchify etc.

fylfot, n. స్వస్తిక చిహ్నము.

fytte. See FIT¹.

G

G, (pl. *Gs, G's*). ఆంగ్ల వర్ణమాలలో ఏడవ అక్షరము; (Mus.) స్వరవిశేషము.

gab, n. (colloq.). మాటల ప్రసంగము, వదరుట, ప్రలాపము (*stop your* ∼, నోరు మూసికొనుము; *gift of the* ∼, వాగ్ధాటి, వాచాలత, వదరుబోతుతనము.

gabardine, n. ఉన్నితోకలిపి నేసిన ఒకరకపు నూలు లేదా పట్టుగుడ్డ – దుస్తులకు ఉపయోగించునది; raincoats కు ఉపయోగించు వస్తువు.

gabble, v.i. & t., & n. **1.** బిగ్గరగా లేదా అస్పుటముగా మాటాడు, బిగ్గరగా చదువు

(t., often *over*, & i) మిక్కిలి వేగముగ మాటాడు; గబగబ మాటాడు. 2. n. అర్థము కాని తీక్ష్ణమకతోడి విగ్రహంగా మాటాడు ప్రసంగము.

gabbro, n. granite, dolerite అను పోలిన స్ఫాటికనిర్మితి గలిగిన ఒకరకపు అగ్నిసంబంధమైన శిల.

gabelle, n. పన్ను (usu. విదేశపు పన్ను), ముఖ్యముగా ఫ్రాన్సులో విప్లవమునకు ముందు వసూలు చేయుచుండిన ఉప్పుపన్ను.

gaberdine, n. యూదులు, భిక్షువులు ధరించు వదులైన పై వస్త్రము, అంగరఖా; మన్నిక గల ఒకరకపు గుడ్డ.

gabion, n. దుర్గనిర్మాణము లేదా engineering లో మట్టినింపుటకు ఉపయోగించు గుండ్రని గొట్టమువంటి అల్లిక బుట్ట లేదా ఇనుపకట్లతో నిర్మించిన పరికరము.

gabionade, n. gabions అను మట్టి తట్టల వరుస.

gable, n. ఇంటికప్పుక్రింద త్రికోణాకారముగా ఉండు గోడభాగము, కురుమాడు; (also *~-end*) ~ ఆకారపు పై భాగముగల గోడ; ~ ఆకారముతో కిటికీ, తలుపునకు పైనఉండు వితానము. gablET[1] n. (-)gablED[2] a.

gaby, n. తెలివితక్కువవాడు, వెర్రిమొగము, అవివేకి.

gad[1], int. ఆశ్చర్యార్థకము, సత్యముగా చెప్పుట మొ.; (also *by ~*, *begad*).

gad[2], v.i., & n. సోమరిగాతిరుగు, ద్రిమ్మరు, (usu; *about*, *abroad*, *out*); (of plants, esp. in part), చెదరిపోవునట్లుచేయు; *(up)*-*on the ~*, తిరుగుచు, ఊరకతిరుగు; *~-about*, ఊరక ద్రిమ్మరువ్యక్తి, దేశద్రిమ్మరి; *gadling* companion.

gad(d)i, n. గద్దె, హైందవరాజుల మెత్తని సింహాసనము; రాజార్హమైన పదవి.

gad-fly, n. పశువులనుకుట్టు ఈగ, జోరీగ; చీకాకుపుట్టించు వ్యక్తి; తీవ్ర భావోద్రేకము, పశువుల ఎద.

gadget, n. (colloq.). యంత్రములోని ఒక చిన్న అమరిక లేదా కీలకము; (transf.) యుక్తి, ఉపాయము.

Gadhelic, a. & n. విస్తృతార్థములో GAELIC.

gadoid, a. & n. కాడ్‌జాతికి చెందిన (చేప).

gadroon, n. (usu. pl. or attrib.), అలంకారముగా లోపలికి ఉబ్బెత్తుగా మడిచిన కుచ్చెళ్ళు లేదా మడతలు.

gadwall, n. ఉత్తర యూరపు, అమెరికాల లోని ఒకజాతి మంచినీటి బాతు.

Gael, n. స్కాట్లండులోని కెల్ట్ జాతీయుడు; (rarely) ఐర్లాండులోని కెల్ట్ జాతీయుడు.

Gaelic, a. & n. స్కాట్లండు, ఐర్లాండు, the Isle of Man లలోని కెల్ట్ జాతీయులకు చెందిన (భాష).

gaff[1], n., & v.t. 1. చివర కొక్కెమువలె నుండు చేపలుపట్టు సాధనము, గాలము; పెద్ద చేపలను పట్టుటకు ఉపయోగించు ఇనుప కొక్కెముగల కర్ర; ఓడ మూడవ స్తంభములో తెరచాపకట్టెడి కర్ర. 2. v.t. ~తో చేపలుపట్టు.

gaff[2], n. (sl.). *Blow the ~*, పన్నాగము లేదా గుట్టు బయటపెట్టుట.

|| **gaff[3]**, n. (sl.). వినోదస్థలము, ముఖ్యముగా (usu. *penny ~*), తక్కువరకపు నాటకశాల లేదా సంగీతశాల.

gaffe, n. పొరపాటు, అనాలోచితచర్య, లేదా రిమార్కు.

gaffer, n. ముసలి పల్లెటూరివాడు, వృద్ధుడు, (also as prefix to name); || ముఠానాయకుడు.

gag, n., & v.t. & i. 1. ఆపరేషన్ చేయునపుడు నోరు తెరచియుండుటకు నోటిలో కుక్కు వస్తువు; వాకట్టు, (vb. మాటాడకుండ నోరు కట్టివేయు). 2. నాటక సంవాదములో నటుడు సొంతముగాచేర్చు మాటలు, (vb. అట్లుచేర్చు); (Theatr.) నాటక లేదా సంగీతశాలలో జాగ్రత్తగా ప్రవేశపెట్టబడిన హాస్యప్రసంగము, (vb. అట్లు హాస్యప్రసంగము చేయు); *~-man*, హాస్యరచన వృత్తిగాగల వాడు, హాస్యగాడు. 3. *~-bit*, గుర్రమును అదుపులో ఉంచుటకు గుర్రము నోటిలోని కళ్ళెము భాగము; *~-rein*, *~*-bit ను మరింత పటిష్ఠముచేయు తోలుపట్టీ; (*gag*, v.t.) కళ్ళెమును గుర్రమునకు తగిలించు. 4. పరిహాసోక్తి; (sl.) నటన, అసత్యము; (v.t. వంచించు; మోసగించు; v.i.. వంచన అభ్యసించు). 5. ఉక్కిరిబిక్కిరిఅగుట.

gaga, a. (sl.). బుద్ధిలేని, మూఢుడైన, చాదస్తపు. [F]

gage[1], n., & v.t. 1. కుదువ, భద్రముగా ఉంచబడిన వస్తువు; జగడమునకు సవాలు చేయు చిహ్నముగా చేతితొడుగును క్రిందపారవేయుట. 2. v.t. పందెముగా ఒడ్డు, కుదువపెట్టుకొను, పూచీగానిచ్చు.

gage[2]. See GAUGE[1].

gage[3], n. గుండ్రముగానుండు మంచి వాసనగల రేగుపండు, greengage. [abbr.]

gaggle, n., & v.i. 1. బాతుల గుంపు; (derog.) స్త్రీలసంఘము. 2. v.i. (బాతులు) అరచుట.

gaiety, n. ఉల్లాసము, సంతోషము; (usu.pl.) వేడుకలు సల్పు ఉత్సవ సమయములు, వినోదములు; ప్రకాశముగా కనబడుట.

Gaikwar, Gaek-, n. బరోడా సంస్థాన పాలకుడు. [Marathi, = cowherd]

gaily. See GAY.

gain[1], n. ఆస్తి మొ.వాని పెరుగుదల, లాభము, వృద్ధి, అభివృద్ధి; ధనసంపాదనము, ఆదాయము; (pl.) వ్యాపారము మొ. వానితో సంపాదించిన మొత్తము, ఆదాయములు, లాభించినమొత్తము, మొత్తమున పెరుగుదల.

gain[2], v.t. & i. పొందు, సంపాదించు (ఇష్టమైన లేదా ప్రియమైన వస్తువును; *~ time*, ఏదేని వ్యాజముతో లేదా మెల్లని పద్ధతులతో వ్యవధి సంపాదించు; *~ the ear of*, అనుకూలమైన విషయము విను); మొత్తమును లాభముగా పొందు లేదా మారిన పరిస్థితుల ఫలితముగా లాభము పొందు, సంపాదించు; *~ings*, n. pl.; లాభమునొందు, ఏదో ఒక విషయమున వృద్ధి పొందు, సామ్యముచేత గాని, వైషమ్యము చేత గాని వృద్ధిపొందు; (సముద్రమునుండి, యుద్ధమునుండి, విజయము నుండి భూమిని గెలుచుకొను; *~ the upper hand*, విజయము సాధించు); తన దారికి తెచ్చు, లోగొను, ప్రేరేచు, సమ్మతింపచేయు; (గమ్యస్థలము) చేరు; *~ ground*, పురోగమించు, ముందుకుపోవు, ఆక్రమించుకొను; *~ (ground) (up) on*, వెంబడింపబడు వ్యక్తికి లేదా వస్తువునకు చేరువఅగు; (of sea) నేలపై ఆక్రమించుకొను; *~ (up)on*, అనుగ్రహము సంపాదించు. ~ABLE a., ~ER[1] n.

gainful, a. లాభసాటియైన, ప్రతిఫలమిచ్చునట్టి, లాభదృష్టి గల.

gainsay, v.t. (arch., literary; past *-said*). కాదను, అసత్యమని వాదించు. ~ER[1] n.

gainst, 'gainst. (Poet. for) AGAINST.

gait, n. నడక తీరు, నడక.

gaiter, n. మోకాలినుండి చీలమండ వరకు లేదా చీలమండవద్ద కప్పు కట్టుగుడ్డ లేదా తోలుపట్టీ. ~ED[2] a.

gala, n. పండుగ సంబరము, వేడుక, (often attrib., as ~ *day, dress*, etc.).

galactic, a. (astron.). నక్షత్రమండలసంబంధమైన.

galacto-, comb form of Gk *gala -aktos* పాలు, శాస్త్రీయ పరిభాషలో పాలకు బదులు వాడు పదము, as ~ *gogue*, పాలు పడునట్లు చేయు పదార్థము.

galantine, n. తెల్లని మాంసము, ఎముకలు సంబారములు వేసి కట్టి ఉడికించి చల్లారగా వడ్డించు వంటకము.

galanty show, n. తెరపై బొమ్మల నీడలతో నడపు మూకాభినయ ప్రదర్శనము.

galatea, n. మేలిరకపు చారలుగల నూలు దుస్తుల గుడ్డ.

galaxy, n. నక్షత్ర వీధి, Milky Way, (ప్రజ్ఞా సౌందర్యములు మొ. గల) తేజోవంతుల సమూహము.

galbanum, n. సాంబ్రాణి, గుగ్గిలము వంటి ఒకరకపు జిగురు పదార్థము.

gale[1], n. (Also *sweet* ~), ఒకజాతి మొక్క, bog-myrtle.

gale[2], n. ఝంఝామారుతము; (naut.) తుఫాను, (poet.) మందమారుతము.

|| **gale**[3], n గడువుపై చెల్లించు అద్దె (*hanging* ~, అద్దె బకాయిలు).

gale|a, n. (bot., & zool.). ఇనుప కుళ్ళాయి ఆకారము వంటి నిర్మాణము, ప్రమేయము లేదా స్థితి. ~ATE[2], ~**ated**, aa.

|| **galeeny**, n. గినీ కోడి.

Galen, n. (joc.). వైద్యుడు, physician.

galena, n. సాధారణమైన ముడిసీసము, సీస గంధకితము.

galenic, a., **galenical**, a. & n. Galen సిద్ధాంతానుగుణమైన; ముఖ్యముగా ఓషధులనుండి చేయబడిన (మందు); కృత్రిమ అంశములతో చేయనిది.

Galilean, a. గెలీలియో అను ఖగోళ శాస్త్రవేత్తకు సంబంధించిన; ~ *telescope* (with bi-convex objective and bi-concave eyepiece).

Galilee, g-, n. చర్చియొక్క ముఖమండపము.

galimatias, n. తికమక మాటలు, నిరర్థక ప్రసంగము. [F]

galingale, n. వంటలోను, వైద్యములోను ఉపయోగించు E.-Ind. మొక్క సంబంధమైన సుగంధిలమైన వేరు, దుంపరాష్ట్రము, కచ్చూరము; (also *English* ~), ఒకరకపు తుంగ గడ్డి.

galiot. = GALLIOT.

galipot, n. గడ్డకట్టిన ఒకరకపు కర్పూర తైలము, turpentine.

gall[1], n. పైత్యరసము, పిత్తము, పసరు; చేదుపదార్థము, చేదు; (~ & *worm-wood*); ~-bladder & its contents; పిత్తాశయము, దానిలో ఉండునది; కరుకుదనము, విద్వేషము; (*dip one's pen in* ~, తీవ్రముగా వ్రాయు); ~LESS a.; సిగ్గుమాలిన, (sl.); ~*-bladder*, పిత్తముండు నాళము; ~*-stone*, పిత్తాశయములో గడ్డ.

gall[2], n. నొప్పిగల వాపు, పొక్కు, బొబ్బ, ముఖ్యముగా గుర్రమునకు; రాపిడివలన ఏర్పడినపుండు; మానసిక వ్యథ, దాని కారణము; ఊరక రాపిడిచేసిన తావు; లోపము; బోడిగా ఉన్న స్థలము, లేదా చిన్న పొదలుగల అడవి.

gall[3], v.t. & i. పుండుగా రాచు; రాపిడితో గాయపరచు; విసిగించు, బాధకలిగించు, పీడించు, చిన్నపుచ్చు. ~ING[2] a.

gall[4], n. చెట్లపై పురుగువలన ఏర్పడు కణితి, బంక, ముఖ్యముగా oak పైన (also *oak-*~, సిరా మందులు, అద్దకపురంగులు తయారు చేయుటలోను, తోళ్ళ పరిశ్రమలోను వాడు బంక); ~*-fly*, ఈ బంకను లేదా కణితిని ఉత్పాదించు పురుగు; ~*-nut*, = ~. So (in ~*ic acid*) **gallic**[1] a.

gallant, a., n., & v.t. & i. **1.** డాంబికముగా కనబడు, ఆడంబరముగ దుస్తులు ధరించిన, (arch.); సొంపైన, శోభగల, దర్జా అయిన, (ఓడ, గుర్రము మొ. వానికి సంబంధించి); ధైర్యసాహసములుగల; (*the honourable &* ~ *member*); వనితోపచార శ్రద్ధకువు; శృంగారసంబంధమైన. ~LY[2] adv. **2.** విలాసపురుషుడు, విటుడు, స్త్రీప్రియుడు, ప్రియుడు, ఉపపతి. **3.** vb. Play the ~, ప్రేమకలాపము సాగించు; స్త్రీకి సంరక్షకుడుగ వెంటపోవు.

gallantry, n. దిట్టతనము, ఎదుర్కొను ధైర్యము, సాహసము, రసికత, స్త్రీలయెడ అనురాగ గౌరవ మర్యాదలతోకూడిన లేదా సరసమైనచేష్ట లేదా ప్రసంగము; విటుని ప్రవర్తన, సరస సమాగమము లేదా తంత్రము, లైంగికమైన అవినీతి, వ్యభిచారము.

galleon, n. (hist.). galley కంటె ఎత్తైన చిన్నదైన నావ; యుద్ధనౌక, (usu. Spanish); Spanish యుద్ధనౌక, అమెరికా వ్యాపారములో ఉపయోగించు పెద్ద స్పెయిన్‌దేశపు నౌక.

gallery, n., & v.t. **1.** వసార, ప్రేక్షకులు కూర్చుండుటకు మెట్లుమెట్లుగ కట్టిన స్థలము; (చర్చి, హాలు మొ. వానిలో) గోడనుండి పొడుచుకొనివచ్చిన వేదిక, ప్రేక్షకులకు అదనపు స్థలముగాగాని లేదా గాయకులకు నియమింపబడిన స్థలము; (freq. *minstrels'* ~), పత్రికావిలేఖరులకు, క్రొత్తవారికిని ఏర్పరుపబడిన స్థలము; (Theatr.) అన్నిటికంటె ఎక్కువ మేడమందరి వసారావంటిది, ప్రేక్షకులలో మిక్కిలి తక్కువరకముండు స్థలము; (*play to the* ~, చౌకబారు అభిరుచిని తృప్తిపరచు, చప్పట్లుచరచు); పొడుగైన సన్నని గది; (e.g. *shooting-*~, ఇంటిలో లక్ష్యశిక్షణకు, పోటీలకు నియతమైనది), సన్నని త్రోవ; చిత్రప్రదర్శనశాల; దీపపుచిమ్ని ధరించు భాగము; (Mil., Mining) సురంగ మార్గము; ~ *hit* (Cricket, & fig., from theatre), ఆడంబరముతోకూడిన ఆట: ~ *shot, stroke.* ~FUL(2) n. **2.** v.t. ~ లను సమకూర్చు.

galley, n. (pl. ~*s*). **1.** (Chiefly hist.) తెరచాపలు, తెడ్లు మొ. వానితో బానిసలునడుపు ఒకరకపు చిన్న తగ్గుఓడ; ప్రాచీనకాలపు గ్రీకు లేదా రోమను యుద్ధనౌక. **2.** ఓడలో వంటసాల. **3.** (print.). composing stick లో మొదట అచ్చులను కూర్చిన తర్వాత వాటిని అమర్చుటకు ఉపయోగించు పొడవైన చతురస్ర ఫలకము; (~ *proof*, కాగితపు పుటల రూపమునకాక విడిగా తొలిసారిగా ఇచ్చు ప్రూపు చిత్తు). **4.** ~*-slave*, ఓడలో తెడ్లు వేయుటకు నియమింపబడిన బానిస, (fig.) వెట్టి చాకిరీచేయు వ్యక్తి; ~*worm*, ఎక్కువ కాళ్ళుగల ఒకరకపు పురుగు, తెడ్లవంటి కాళ్ళు కలిగినది.

galliambic, a. & n. పాశ్చాత్య ఛందోవిశేషము; ఆ ఛందస్సులోకూర్చిన పద్యము.

galliard, n. (hist.). ఇద్దరు వ్యక్తులుకలిసి శీఘ్రగతిని ఆనందముగాచేయు నృత్యవిశేషము.

Gallic[2] (for *gallic*[1] see GALL[4]), a. Gauls దేశమునకుగాని ప్రజలకుగాని సంబంధించిన, Gaulish; (usu. joc.) ఫ్రెంచివ్యక్తి. **gallic**ISM(4) n., **gallic**IZE (2, 3) v.t. & i.

Gallican, a. & n. ప్రాచీన Gaul దేశము లేదా France దేశపు చర్చికి సంబంధించిన; ఫ్రెంచి రోమన్ కేథలిక్ సంప్రదాయమునకు అనుయాయియై Bossuet ను అనుసరించి పాక్షికస్వాతంత్ర్యమును కోరిన వ్యక్తి (opp. ULTRAMONTANE). gallicanISM(3), gallicanIST(2), nn.

gallice, adv. ఫ్రెంచిలో (ఆంగ్ల పదబంధము మొ.వానికి F రూపమిచ్చుటలో నుపయోగించునది). [L]

galligaskins, n. pl. (joc.). ఇజారు, కాళ్ళకు తొడుగుకొను దుస్తు.

gallimaufry, n. సంకీర్ణ మిశ్రమము; కలగలుపు, సంకరము.

gallin|aceous, a. pheasants, partridges అను కోడి వంటి పక్షిజాతి విశేషము. ~-ACEAN a. & n.

gallinazo, n. (pl. ~*s*). అమెరికా దేశపు రాబందు, టర్కీ దేశపు డేగ.

Gallio, n. తన పరిధిలో లేని అంశములలో కల్పించుకొన నిరాకరించు వ్యక్తి, ముఖ్యముగా ఉద్యోగి.

galliot, n. డచ్ దేశస్థుల సామానుల నౌక, లేదా చేపలు పట్టుట కుపయోగించు నౌక; (మధ్యధరాసముద్రపు) చిన్న ఓడ.

gallipot, n. లేపనములు మొ. వి ఉంచుటకు మట్టితో చేసిన చిన్న నునుపైన పాత్ర.

gallium, n. నీలపు వన్నె కలిసిన తెల్లని మృదు లోహము.

gallivant, v.t. సోమరిగా తిరుగు, త్రిమ్మరు.

Gallo-, comb. form = *French-*, as ~-*Briton*, ~-*German*, ~-*Roman*. ~-MANIA n., ~MANIAC a. & n., GalloPHIL, GalloPHOBE nn. & aa., ~ PHOBIA n.

gallon, n. 277¼ ఘ.అం. పరిమితి గల ఆంగ్ల కొలమానము; *wine* ~, ద్రవములను లేదా ధాన్యమును కొలుచునది, 231 ఘ.అం. పరిమితి గలది.

galloon, n. బంగారు, వెండి జల్తారు, పట్టు లేదా నూలుతో సన్నగా చిక్కగా నేసిన రిబ్బను వంటిది, ఉడుపులు మొ. కట్టుకొనుటకు ఉపయోగించునది.

gallop, n., & v.i. & t. 1. గుర్రములు మొదలైన నాలుగు కాళ్ళ జంతువులు ఒక్కొక్క దౌడునను నాల్గు కాళ్ళు నేలను నిలువకుండా తీయు పరుగు (*full* ~, *at a* ~, అట్లు పోవు) అట్లు పోవు స్వారి. 2. vb. గుర్రము స్వయముగ గాని రౌతుతో గాని పై ~ పరుగున పోవు, గుర్రము మొ. ని ~ పరుగున పోవునట్లు చేయు; చదువు, వల్లెవేయు, వేగముగా మాటాడు (often *through, over*); చలించు, వేగముగా సాగిపోవు (*in a* ~*ing consumption*).

gallopade, n. ఉల్లాసకరమైన హంగెరి దేశపు నాట్య విశేషము.

galloper, n. కృదర్థములలో; esp., ||(Mil.) సేనానాయకుని సహాయకుడు; చిన్న మర తుపాకి.

Gallophil etc. See GALLO-.

Gallovidian, a. & n. Galloway జాతీయుడు.

galloway, n. స్కాట్లండ్ నైఋతి దిశలోని Galloway ప్రాంతపు బలిష్ఠమైన చిన్న గుర్రము; తక్కువప్రమాణముగల గుర్రము; Galloway ప్రాంతమున విచిత్రమైన పశుజాతి.

gallows, n. pl. (usu. treated as sing.). ఉరికంబము, అపరాధులను ఉరితీయు పరికరము. ∏ ఆకారమున ఉండునది; ఉరిశిక్ష (*a* ~ *look, have the* ~ *in* one's *face*, అశుభమైన చూపు, అమంగళకరమైన ఆకారము కలిగిఉండు, ముఖము వ్రేలవేసికొని ఉండు); ఉరికంబము వంటి ఆకారము గల నిర్మాణము, వంటకును వ్యాయామమునకును ఉపయోగించునది; ~-*bird*, ఉరితీయదగిన వ్యక్తి; ~-*ripe*, ఉరితీయదగిన; ~-*tree* = ~, ఉరికంబము.

***Gallup poll,** n. నమూనా ఎన్నిక, ముఖ్యముగా మున్ముందు ప్రజాభిప్రాయమెట్లుండునో తెలిసికొనుటకు మచ్చుకు చేయు పరీక్ష.

galoot, n. (colloq.). మోటు మొద్దుగాడు.

galop, n., & v.i. 1. సరసమైన ఒక నాట్యము, a lively dance in 2—4 time. 2. ఆ నాట్యము ఆడు.

galore, adv. & n. సమృద్ధిగా ఉండు (*with beef & ale* ~; ~ *of alcohol*; also *in* ~).

galosh, gol-, n. పాదరక్షలు మాయకుండ పొడిగా ఉండుటకై పైనకప్పు రబ్బరు తొడుగు; బూటుకు అడుగున ఉండు గుండని తోలు మొ.వాని ముక్క లేదా పాదరక్షల పై తొడుగు, ~ED² a.

galumph, v.i. విజయగర్వముతో విర్రవీగు.

galvan|ic, a. 1. (hist.). విద్యుచ్ఛక్తి సంబంధమైన (~*ic battery, pile*, రాసాయనిక విద్యుద్యంత్రమునకు తొలుతటిపేర్లు; ~*ic electricity*, రాసాయనిక విద్యుద్యంత్రము నుండి ఉత్పన్నమగు విద్యుచ్ఛక్తి). 2. (fig.). (చిరునవ్వు, సంచలనము మొ. వానికి సంబంధించి) హఠాత్సంభవమైన, బలత్కారముతో కూడిన. ~ICALLY adv.

galvan|ism, n. (hist.). రాసాయనిక విద్యుద్యంత్రమునుండి ఉత్పన్నమైన విద్యుచ్ఛక్తి; ఈ విద్యుచ్ఛక్తినో లేదా ఇతర ఋజుప్రవాహ విద్యుచ్ఛక్తి ప్రసారమునో వైద్యమున వాడుట. ~IST(3) n.

galvaniz|e, -is|e, v.t. విద్యుత్ప్రేరణముచే చురుకు పుట్టించు; (also fig., ~*e into life*, అఘాతముచేత గాని ఉద్రేకముచేత గాని జీవము లేదా చైతన్యము వచ్చునట్లుచేయు); విద్యుత్సంయోగముచే లోహపు నీరు పూత పూయు; లోహము త్రుప్పుపట్టకుండుటకై తుత్తునాగము పూతపూయు. ~ATION, ~ER¹, nn.

galvano-, comb. form of GALVANIC, GALVANISM, as ~*graphy*, ~*plasty* తో రాగి రేకులపై చెక్కడపు పనిని ఉత్పన్నముచేయు పద్ధతి, galvanism తో లోహముపై పూతపూయుట; ~*meter*, విద్యుత్ప్రవాహములను కొలుచు సాధనము; ~-SCOPE.

Galwegian, a. & n. = GALLOVIDIAN.

gamba, n. (Also ~ *stop*) gamba అను ఫిడేలువంటి వాద్యవిశేషము యొక్క తంత్రీ ధ్వనివంటి ధ్వనిని పలికించు ఒక మెట్టు.

gambade, -ado (pl. -*os*, -*oes*), n. గుర్రపు గంతు, విపరీతమైన చలనము, విపరీతచేష్ట, గుర్రపు కదను.

gambier, n. తోలు పదునుచేయుట మొ.వానికి ఉపయోగించు ఒక మొక్కనుండి తీసిన వగరు కషాయము.

gambit, n. లక్ష్యసిద్ధికొరకు ఒక పావును పోగొట్టుకొనుటకు సిద్ధమై చదరంగపుటాటలో వేయు తొలియెత్తు, many ~s having special names as *King's*, *Queen's*, *Cunningham's*, ~; (fig.) ఒక కార్యము యొక్క ఉపక్రమము, కృత్యాద్యం.

gambl|e, v.i. & t., & n. 1. పెద్ద మొత్తములతో జూదమాడు (~*e away*, జూదములో పోగొట్టు); యుద్ధము, ఆర్థికవిషయము మొ. నిలో గొప్ప ఫలితములు పొందుటకు సాహస

ముతో ప్రమాదభరితములైన చర్యలు తీసికొను. ~ER¹ n., ~eSOME a. 2. n. ~ing (esp. *on the ~e*); జూదము, ప్రమాదభరితమైన చర్య లేదా ప్రయత్నము.

gamboge, n. పసుపురంగుగా వాడు కంబోడియా సయాములలోని ఒకరకపు చెట్టు జిగురు, రేవల్చిన్నిపాలు, హారిదళమువంటిది.

gambol, n., & v.i. కుప్పిగంతు, సయ్యాట.

game¹, n. 1. ఎగతాళి (*make ~ of*, పరిహాసముచేయు); ఆట, క్రీడ, (*a ~ of ball*); వినోద సంఘటనము, (*what a ~!*). 2. నియమప్రకారముగాగాని నైపుణ్యము, శక్తి లేదా అదృష్టము నిర్ణయించునట్లుగాగాని ఆడిన పోటీఆట, (ROUND, SQUARE, ~; *be on, off*, one's ~, ఆటలో ఉండు, ఆటనుండి తొలగు, ఆటలో చేరు; *have the ~ in* one's *hands*, గెలుచుట తథ్యమని యెంచిఉండు, లేదా నడుప సమర్థమై ఉండు; *play the ~*, lit. & fig., నియమములు పాటించు, గౌరవముగా ప్రవర్తించు; *play a good, poor, ~*, సమర్థముగా ఆడు, లేదా మందముగా ఆడు; (Gk & Rom. Ant.; pl.) వ్యాయామ, నాటక, గాన సంబంధమైన పోటీలు; కత్తిసాము మొ. ప్రదర్శనములు; పన్నుగడ, ఉద్యమము మొ. ఆట వలె సాగునట్టి (*was playing a deep, double, winning, losing*, etc., ~; *the ~ is up*, ఇప్పుడు విజయము అసాధ్యము; *so that's your little ~*; *spoilt my ~*; *play* one's ~, ఉద్దేశము లేకయే ఉద్యమములను కొనసాగించు; ~ *not worth* CANDLE). 3. pl. మాయలు, జిత్తులు (*none of your ~s!*). 4. టెన్నిసు, పేకాట పోటీలలో ఒక ఆవృత్తి (~ & ~, ఒక్కొక్క పక్షము ఒక్కొక్క ఆట గెలుచుట); (Commerc.) ~ కు కావలసిన పరికరములు; winning score in ~ (~ *and*, short for ~ & *set* in tennis); state of ~ (*the ~ is four all, love three*, etc.). 5. వేటలో చంపబడిన జంతువు, వేటజంతువు, వెన్నంటి తరుమదగిన విషయము (*fair ~*, న్యాయముగా వెన్నంటి తరుమదగిన లేదా ఎదుర్కొన దగినది; so *forbidden ~*); (collect.) అడవి జంతువులు,పక్షులు మొ. విలాసార్థము గాని, ఆహారమునకు గాని వేటాడబడినవి, వాని మాంసము. 6. పెంపుడు హంసల గుంపు. 7. ~*-act, -law* (usu. pl.) జంతువులను చంపుటకును, భద్రపరచుటకును ఏర్పరచిన వేట నిబంధనముల చట్టము; ~*-bag*, వేటాడిన జంతువును ఉంచుటకు వాడు సంచి, ~ *ball*, ఒక్క పాయింటుతో గెలుపు వచ్చు టెన్నిస్ మొ. ఆటలలోని పరిస్థితి; ~*-chicken, -cock, -egg, -fowl*, కోడి పందెములకుగాను పెంపబడునవి; ~*keeper*, వేట జంతువులు దొంగిలింపబడకుండ పోషించువాడు; ~*-licence*, వేటాడుటకును జంతువులను చంపుటకును పుచ్చుకొనవలసిన లైసెన్సు; ~*-preserver*, వేట జంతువులను పోషించుచు వేట నియమములను చక్కగా పాటించు భూస్వామి మొ.; ~*smanship*, తన యెదుటి పక్షము వానిని పరధ్యానము కలుగునట్లు చేసి గెలుపొందు కళ; ~*-tenant*, వేటాడుటకును చేపలు పట్టుటకును ఒడంబడిక ప్రకారము అద్దె నిచ్చువాడు.

game², a. పందెపు కోడిపుంజు వలె, పౌరుషము గల, (DIE² ~); యుద్ధము చేయుటకు, యుద్ధము కొరకు ఉత్సాహము గలిగియుండు. ~LY² adv., ~NESS n.

game³, v.i. & t. ధనముకొరకై జూదమాడు, జూదములో నష్టపడు: *gaming-house, -table*, ~STER n.

game⁴, a. కాలు, చేయి మొ.వాని వలన కుంటి, అవిటి అగు.

gamesome, a. ఉల్లాసముగల, సరసమైన. ~LY² adv., ~NESS n.

gamete, n. (biol.). ప్రత్యుత్పత్తిజనకమగు సంయోగబీజమైన లైంగికజీవకణరసభాగము.

gamin, n. తుంటరి పిల్లవాడు, వదలివేయబడిన పిల్లవాడు. [F]

gamma, n. గ్రీకు వర్ణమాలలో మూడవ అక్షరము,(Γ, γ,=G) అప్పుడప్పుడు, 3 & c లకు బదులుగా వాడబడునది (~ *plus, minus*, 3వ తరగతికంటె మేలు, చెడ్డ); ఒక జాతి చిమట-పురుగు; ~*rays*, రేడియోధార్మిక పదార్థములనుండి వెలువడు తరంగదైర్ఘ్యము తక్కువగా గల X-కిరణములు.

gammadion, n. = FYLFOT, స్వస్తిక చిహ్నము, నాలుగు Γ లను కలిగినది.

gammer, n. ముదుసలియగు స్త్రీకి మోటుపేరు.

gammon¹, n., & v.t. 1. ఉప్పులో ఊరవేసిన పందితొడ క్రిందిభాగము మాంసము కాలితో సహా, (usu. ~ *of bacon*);పొగపెట్టి పక్వము చేసిన పందితొడ మాంసము; ~ & *spinach* (ఒక వ్యంజనముగాను, *gammon³*, = humbug, శ్లేషార్థములోను). 2. v.t. పంది మాంసము పక్వముచేయు.

gammon², n., & v.t. 1. Backgammon అను పాచికల ఆటలో రెండు ఆటలు వరుసగా గెలిచి సాధించిన విజయము 2. v.t. ప్రత్యర్థిని ఆ విధముగా ఓడించు.

gammon³, n., int., & v.i. & t. 1. దగా, మోసము; (int.) ఛీ,ఛీ!. 2. vb. పైకి న్యాయముగా మాటాడు, (intr.); టక్కుచేయు, గమ్మత్తుగా దగాచేయు.

gammon⁴, v.t., & n. (naut.). ఓడ ముందు భాగముతో ప్రక్కకర్రను చేర్చికట్టు; (n., also ~*ing*) అట్టి కట్టు లేదా బంధనము.

gammy, a. (sl.). = GAME⁴.

gamo-, comb. form of Gk *gamos* marriage, used esp. in Bot., మొక్కలలో నిర్ణీత భాగములు కలిసికొనినట్లు వర్ణించు; *gamopetalous*, రేకులతో కలిసినట్లు, also *gamogenesis*, లైంగిక ప్రత్యుత్పత్తి.

gamp, n. (colloq.). గొడుగు, ముఖ్యముగా పెద్దది, వికారమైనది.

gamut, n. 1. (hist.). మధ్యయుగ స్వర గ్రామములో అన్నిటికంటె క్రింది స్వరము, నేటి G. 2. (mod.). సరిగమపదనిసలు; స్వర గ్రామము, సరళి, whole series of recognized notes; ఒక కంఠస్వర పరిధి లేదా వాద్యవిశేషపరిధి; విస్తృతి, క్షేత్రము, పరిధి, whole range or scope of anything (*the whole ~ of crime*; *run up & down the ~*).

gamy, a. క్రీడాపూర్ణమైన, క్రీడామయమైన; = GAME² (rare); క్రీడ ఉచ్చస్థితికి వచ్చు వరకును సాగించు ఆసక్తిగలిగి ఉండు.

gander, n. మగబాతు (*sauce for the goose is sauce for the ~*, ఒక వాదమును ఆ వాదమును ప్రతిపాదించిన వానిమీదికే త్రిప్పుట); అవివేకి, అమాయకుడు.

gang, n , & v.i. & t. 1. కార్మికుల, లేదా బానిసల లేదా ఖైదీల జట్టు; ముఖ్యముగా ఒక నేరము చేయుటకై ఆలోచించి ఒకటిగా చేరిన మనుష్యుల గుంపు (*v.i., join *up*, act in concert, *with*); ఏకకాలము పనిచేయుటకు ఏర్పరచిన పనిముట్ల సమూహము; (v.t., పనిముట్లు మొ. వానితో కలిసి పనిచేయుటకు ఏర్పాటుచేయు, లేదా అమర్చు); ~*-board*, పడవలోనికి బయటకు నడచుటకు ఉపయోగించు మేకులుకొట్టిన పీటచెక్క. 2. v.i. (Sc.). పోవు, ~ *agley*, ఒక పన్నాగమునకై

వక్రముగాపోవు; ~ one's *ain gait,* వాని యిచ్చవచ్చిన త్రోవను పోవు.

gange, v.t. చేపలుపట్టు గాలము కొక్కెమును సన్నని తీగెతో బలముగా గాలమునకు బంధించు. gangING[1] n.

ganger. n. ముఠా నాయకుడు.

Gangetic, a. గంగానది సంబంధమైన.

gangling, a. వదులుగా కట్టిన, చెదరిపోవు చున్న.

ganglion, n. (pl. *-lia*). నాడీకేంద్రమునుండి నాడులు ప్రసరించు నాడీగ్రంథి; కేంద్ర నాడీ మండలములో బూడిదవర్ణముగల ఉండు ప్రధాన నాడీ మూలద్రవ్యము (*~on-cell, -corpuscule, -globule,* ఈ పదార్థములోని ద్రవ్యకణము); (fig) శక్తి, చురుకుదనము లేదా అభిరుచి వీనికి కేంద్రము. ~**ated,** ~**onated,** ~FORM, ~onIC, aa.

gangrene, n., & v.i. & v.t. **1.** శరీరభాగము నందు మాంసము కుళ్ళుట. gangrenOUS a. **2.** vb. కుళ్ళిపోవు, కుళ్ళునట్లుచేయు.

gangster, n. దోపిడిదొంగల ముఠాలో సభ్యుడు.

gangue, n. ముడిలోహములభించు మట్టి లేదా ఖనిజమునకు ఉత్పత్తిస్థానము.

gangway, n. & int. House of Commons లో ఆసనశ్రేణుల మధ్యత్రోవ, వెనుక బెంచీలలో నుండువారికి అవకాశము కల్పించుటకు మధ్యలో అడ్డత్రోవ, ఈ ~ త్రోవకు పైన క్రిందఉన్న సభ్యులు వారి పార్టీ కార్యాచరణ విధానానికి కొంచెమించుమించుగా సంబంధించి యుందురు; ఓడతట్టు వెనుకటిభాగము, ఓడతట్టు ఎత్తుగాకట్టిన ముందరిభాగములను కలుపు ఓడపైని వేదిక; దీనినుండి తీరమునకువేయు వంతెన; (int.) దయచేసి దారియిమ్ము.

ganister, n. యార్క్‌షైరులో బొగ్గుగనుల అడుగున బంకమట్టితోకలిసి లభించు ఒకవిధమైన రాయి. కొలుములలో లోపలిభాగము లైనింగుకు ఉపయోగింతురు.

gannet, n. ఒకరకపు సముద్రపుపక్షి, సోలన్ (బాతు).

ganoid, a. & n. నున్నగా మెరిసెడి చేప పొలుసు; అట్టి పొలుసులుగల చేప.

gantry, gaun-, n. పీపాయిలు నిలుచుటకు ఉంచు నాలుగుకాళ్ళ కొయ్య మంచె; చరమునైన బరువులనెత్తు యంత్రము, రైల్వేసిగ్నల్లు మొ. వానికి ఆధారమైన నిర్మాణము.

Ganymede, n. (Joc.) నౌకరు కుర్రవాడు; (Astron.) బృహస్పతికిగల ఉపగ్రహములలో కెల్ల పెద్దది.

gaol, jail, n., & v.t. **1.** చెరసాల, నేరము చేసినవారిని చట్టప్రకారము నిర్బంధించుటకు కారాగారము; ~*-bird,* ఖైదీ, అలవాటు పడిన దొంగ, దుష్టుడు; ~*-delivery,* విచారణ జరుగవలసిన ఖైదీలను విచారించి పంపివేసి చెరసాలను ఖాళీచేయుట; ~*-fever,* జైళ్ళలో తరచుపచ్చు ఒకరకపు విషమ జ్వరము. **2.** v t. చెరసాలలోవేయు.

gaoler, jailer, jailor, n. (see prec.). చెరసాలకును, అందలి ఖైదీలకును అధికారి. ~-ESS[1] n.

gap, n. కంచెలో లేదా గోడలో పగులు; సందు, చీలిక, పూరింపబడని ఖాళీస్థలము; ఎడ తెగని పగులు; (*stop, fill, supply, a*~, లోటు పూరించు); అభిప్రాయములు, సానుభూతులు — వీనిలో వైవిధ్యము. ~pED[2], ~pY[2] aa.

gape, v.i., & n. **1.** నోరు వెడల్పుగాతెరచు (నోరు, ముత్యపుచిప్పలు, పండ్లు, లోతైన గొయ్యి మొ. వానికి సంబంధించి తెరచుకొను, తెరచిఉండు, చీల్చబడు; వింతగాచూచు, వింతగాచూచు, (*at*); ఆవులించు. **2.** n. ఆవులింత, నోరుతెరచికొని వెర్రిగాచూచు; *the* ~*s,* కోళ్ళజబ్బు, (నోరుతెరచుకొను లక్షణము గలది), (joc.), ఆవులించుట; పక్షి నోరుతెరచుకొను ముక్కుభాగము; బీట; ~*-seed* (joc.), గుడ్లప్పగించి చూచుట; అట్లు చూడబడెడి వస్తువు.

gaper, n. కృరర్థములలో; ముఖ్యముగా పక్షి జాతి విశేషములు; ఒకజాతి నత్త.

garage, n,. & v.t. **1.** మోటారుకారు నిలుచుటకుగాని, బాగుచేయు మరమ్మతులకుగాని ఉపయోగించెడి షెడ్డు. **2.** v.t. మోటారుకారును షెడ్డులోపెట్టు.

garb, n., & v.t. **1.** ఉడుపు, వస్త్రధారణలో విశిష్ట రీతి. **2.** v.t. దుస్తులుతొడుగు(వ్యక్తికి).

garbage, n. పనికిరాని లేదా చెడిపోయిన ఆహారము; దుష్టమైన లేదా పనికిరాని చదువు.

garble, v.t. శ్రేష్ఠమైన భాగమును ఎన్నుకొను (rare); కీడొనరించు దుష్టభాగములను ఎంచి తీయు (విషయములు, తీర్మానములు మొ. వానినుండి) తప్పుగా ప్రదర్శించుటకు కొంత భాగమును ఛేదించు, ఏ ఉద్దేశము లేకయే విషయములను, తీర్మానములను అపార్థము చేసికొను.

garboard, n. (Also ~ *strake*), ఓడ అడుగు భాగమున వెన్నుదూలముపైన పరచు కొయ్య పలకల వరుస లేదా ఇనుప పలకల మొదటి వరుస.

garçon, n. ఫ్రెంచి హోటలు మొ. వానిలో లేచియుండు సేవకుడు. [F]

garden, n., & v.i. **1.** పూలు, పండ్లు, కూరగాయలు పండించుటకు ఏర్పరచిన నేలభాగము (KITCHEN, || MARKET, ~); (pl. పౌరుల విశ్రాంతి కొరకైన సుందర వనము; (usu. *botanical, zoological,* etc.; ~*s*); ప్రత్యేకముగా సారవంతమైన భూమి (*the* ~ *of England,* Kent, Worcestershire, etc.); || (pl. with name prefixed as *Onslow, Spring, G~s*); ఒక వీధిలోని ఇండ్ల వరుస, పేట మొ.; *the G~,* Epicurus వేదాంతము లేదా సంప్రదాయము (cf. PORCH, ACADEMY); (attrib.; with or without hyphen), సాగుచేసిన భూమి, బంజరు కానిది, (~ *plants; ~-cress; common* or ~, sl., సాధారణమైన), ~s లో నివసించెడి, (~*-spider,* ~*-white,* ఒక విధమైన సీతాకోక చిలుక; ~*-warbler,* ఒక జాతి పక్షి); ~ *city,* పారిశ్రామికముగ లేదా ఇతరముగా అందమగు ప్రణాళికతో ప్రత్యేకముగా నిర్మించిన నగరము; || so ~*-suburb;* అట్లే నగరమునకు సంబంధించిన పేట; ~*-frame,* మొక్కల చట్రము; ~*-glass,* మొక్కలను కప్పుటకు వాడు గాజు పరికరము; ~*-party,* వనభోజనము; ~*-plot,* తోటగా వాడుకొను భూభాగము) ~ *seat,* తోటలో కూర్చుండుటకు ఉపయోగించు బెంచి మొ.; ||~*-stuff,* కూరగాయలు, పండ్లు; (sl.) *lead up the* ~ *(path),* ఆశ చూపు, చెడు త్రోవ చూపు. ~ED[2], ~-ESQUE, aa., ~ING[1](1) n. **2.**v.i. భూమి దున్ని తోటను పెంచు.

gardener, n. తోట పెంచుటకు నియమింపబడిన తోటకూలి. also, esp. *jobbing* ~, అప్పు డప్పుడు తోట పని చేయుటకు నియమింప బడినవాడు.

gardenia, n. తెలుపు లేదా పసుపు వన్నె గల వాసన గల పెద్ద పూలుపూచు ఒక చెట్టు.

garefowl, n. ఒక పెద్ద సముద్రపు పక్షి.

garfish, n. ఈల వంటి మోర, ఆకుపచ్చని ఎముకలు గల ఒకరకపు చేప.

garganey, n. ఒక జాతి నీటి బాతు.

gargantuan, a. బ్రహ్మాండమైన, మిక్కిలి పెద్దదైన.

garget, n. పశువులకు, పందులకు, కోళ్ళకు తల లేదా మెడ వాపు జబ్బు; ఆవుల లేదా గొర్రెల పొదుగువాపు జబ్బు.

gargle, v.t. & i., & n. 1. పుక్కిలించు, ద్రవముతో గొంతును కడుగు. 2. ఆ పుక్కిలింతకు ఉపయోగించు ద్రవము.

gargoyle, gur-, n. మనిషి లేదా జంతువు యొక్క తల, నోరువంటి రూపమున కూర్చిన తూము, సోమసూత్రము.

garibaldi, n. స్త్రీల లేదా పిల్లల ఎర్రని రంగు గల జాకెట్టు; || కిస్‌మిస్ పండ్లతో కూడిన బిస్కట్టు [G~ (ఇటలీ దేశ భక్తుడు 1807-82), అతని అనుయాయులు].

garish, a. కొట్టవచ్చినట్లు కనిపించెడి, ఆడంబరమైన, అతిగా అలంకరింపబడిన. ~LY² adv.; ~NESS n.

garland, n., & v.t. 1. తలపైన, లేదా ఏదేని కైనను అలంకారముగా వ్రేలాడవేయు పూలు, ఆకులు మొ. వానితో చేసిన దండ; విజయసూచకముగా వ్యత్యాసము చూపు పారితోషికము, బహుమానము మొ.; (arch.) సంకలితగ్రంథము; కావ్యసంపుటి; లోహము మొ. పూలమాలల ననుకరించునది. 2. v.t. పూలమాలతో శిరమును అలంకరించు, మాలలతో అలంకరించు, మాలలవలె ఉపకరించు.

garlic, n. వంటలో పరిమళమునకై ఉపయోగించు ఉగ్రగంధియైన వెల్లుల్లి, తెల్లగడ్డ, లశునము. ~kY² a.

garment, n.&v.t. ఉడుపు, ముఖ్యముగా గౌను లేదా పైనకప్పుకొను వస్త్రము; (pl.) ఉడుపులు; ఏదేని బయటికి కనబడు ఆచ్ఛాదనము; (vb. poet., usu. in p.p.) దుస్తులుతొడుగు.

garner, n., & v.t. (Poet. & rhet.) 1. ధాన్యపుకొట్టు, గాదె, (also fig.). 2. v.t. నిలువచేయు, నిక్షేపించు, సేకరించు.

garnet, n. కెంపువలె వాడబడు ఒకవిధమైన గాజు లేదా అద్దమువంటి ఖనిజము.

garnish, v.t. & n. అలంకరించు, అమర్చు; (ముఖ్యముగా,వంటకము)అమర్చు;(Law) బాకీదారుని ధనమును జప్తుచేయుటకు నోటీసు యిచ్చు, వ్యక్తికి నోటీసుపంపు; ఇతరులమధ్య గల తగాదాలో ఒక వ్యక్తిని పిలువనంపు. ~ER¹, ~MENT nn. 2. n. (Also ~-ING¹ n.) భోజనాదికమునందు, భోజ్యవస్తువులను చక్కగా అమర్చి అలంకరించుట; (also fig.) సాహిత్యములో సొగసులు. అలంకారములు).

garniture, n. భోజనమునందు ఉపకరణములు, శాకపాకములు, తినుబండారములు; ఉడుపులు. [F]

garotte. See GARROTTE.

garret¹, n. మేడమీది గది, అటక.

garret², v.t. (archit.). (మోటుగాకట్టిన రాతి కట్టడపు) సందులలో చిన్నచిన్న రాళ్ళ ముక్కలు చొప్పించు.

garreteer, n. మేడమీది గదిలో కాపురముండువాడు, ముఖ్యముగా కూలికి రచనలుచేయు పేద రచయిత.

garrison, n., & v.t. 1. కోట, నగరము మొ. వానిలో వాని రక్షణకై నిలుపబడిన దళములు, దుర్గరక్షకదళము; (~ *town*, అట్టి రక్షకదళముగల నగరము). 2. v.t. రక్షకదళమును సమకూర్చు, కోట మొ. వానిని రక్షక దళముగా ఆక్రమించియుండు; (దళములను) సిపాయిని, దుర్గరక్షణ విధికి నియమించు.

garron, n. Scotland, Ireland దేశములలో పెంచెడు చిన్న నాసిరకపు గుర్రము.

garrot, n. ఒకరకపు సముద్రపుబాతు.

gar(r)ott|e, n. & v.t. 1. Spain దేశములో ఒకానొక ఉపకరణముతో గొంతుక పిసికిచంపు ఉరితీతావిధానము, అట్టి దండనకు వాడెడు ఉపకరణము; గొంతుపిసికి చేసెడి దారిదోపిడి. 2. v.t. పైపద్ధతిని గొంతుపిసికి ఉరితీయు; దోచుకొనుటకు గొంతుపిసుకు. ~ER¹ n.

garrulous, a. వదరుబోతైన, అమితముగా మాట్లాడెడు; వాగ్బాహుళ్యముగల (పక్షి, ఏరు మొ. వి) జిలిబిలి పలుకులు పలికెడు, అస్పష్టముగా ధ్వనిచేసెడు, జలజలమని శబ్దముచేయునట్టి. garrulITY, ~NESS, nn., ~LY² adv.

garter, n. & v.t. 1. మేజోడు జారిపోకుండుటకై మోకాలిపైనగాని, క్రిందగాని కట్టెడి కట్టు; || *the G~*, England లో knight పదవికి సంబంధించిన అత్యున్నతశ్రేణి (చిహ్నము), ఆ శ్రేణిలో సభ్యత్వము, (G~) = G~ King of Arms. 2. v.t. కట్టుతో మేజోడును బిగించు, కట్టుతో(కాలిని) చుట్టివేయు.

|| **garth,** n. (arch. & dial.). ఆవరణముగల దొడ్డి, తోట, గృహావరణములోని ఖాళీ స్థలము.

gas, n. (pl. *gases*), & v.t. &i. 1. సామాన్యమైన ఉష్ణోగ్రతకు సులభముగా ఘన, ద్రవపదార్థములుగా మారని వాయుపదార్థము, (ఇతరములను *vapours* అందురు), అట్టి వాయుద్రవ్యము, esp. COAL-~ లేదా carburetted hydrogen తో వివిధ వాయుమిశ్రణములు, వెలుతురునకు ఉష్ణమునకు ఉపయోగింపబడును; *(colloq.) పెట్రోలు, గాసొలీను; (*step on the* ~, accelerator ను పాదముతో క్రిందికి నొక్కి మోటారుఇంజను వేగమును అధికముచేయు; also fig.); (Mining) గనిలో ప్రేలుడు పదార్థమును ప్రయోగించుటకు ఉపయోగించు ప్రేలుడు వాయుమిశ్రణము; balloon నింపుటకు ఉపయోగించు hydrogen మొ. పదార్థము; మత్తుమందుగ వాడెడు nitrous oxide వాయువు (often *laughing-~*); (also *poison-~*), యుద్ధమునందు (శత్రువు ఊపిరి ఆడక మరణించుటకు ఉపయోగించెడి విషవాయువులు; వెలుతురుకై వాడెడు వాయుధార; ఉబుసుపోక కబుర్లు, ప్రగల్భాలు, డంబము, అబద్ధము; వాగుడుకాయ; వాగ్ధాటి. 2. *~-bag*, గ్యాస్ తోనింపెడు సంచి;(derog.) ప్రగల్భములుపలుకువాడు, గప్పాలరాయుడు; గాలి ఓడలో వాయువును కలిగియుండు భాగము, గాలి ఓడ, లేదా balloon (opp. విమానము); *~ bracket*, గోడనుండి ముందుకు పొడుచుకువచ్చిన burner (లు) తో కూడినగొట్టము; *~-coal*, గ్యాస్ ను తయారు చేసెడు bitumen; *~-coke*, బొగ్గునుండి గ్యాస్ ను తయారుచేసిన తరువాత మిగిలెడు పదార్థము; *~-engine, motor*, మూసిన cylinder లోని వాయువు లయబద్ధముగా మండి ప్రేలుచుండుట వలన పుట్టు శక్తిచే పని చేయు ఇంజను, మోటారు; *~-fitter*, gas-fittings ఇంటికి అమర్చు పనివాడు లేదా వానిని అమ్మే వ్యాపారి; *~-fittings*, గ్యాస్ తో ఉష్ణము, వెలుతురు పుట్టించి ఇంట్లో ఉపయోగించుటకై అమర్చెడి సాధనములు; *~-helmet*, *~-mask*, విషవాయువులనుండి రక్షక సాధనములుగా వాడు శిరస్త్రాణము, ముఖకవచము; *~holder*, గ్యాస్ ను నిల్వ చేయు పాత్ర, పెద్ద reservoir, gasometer; *~ light*, esp. coal-~ నుండి వచ్చు వెలుగు, మండెడు వాయుధార, (*~ light paper, plates*, కృత్రిమమైన మసక వెలుతురులో develop చేయుటకు తగిన ఛాయాగ్రహణసాధన సామగ్రి); *~-main*, గ్యాస్ ను

సరఫరా చేయు ప్రధానమైన గొట్టము; ~-man, గ్యాస్‌ను తయారుచేయు వ్యక్తి, గ్యాస్ సరఫరాకు రొక్కము వసూలుచేయు వ్యక్తి; ~-mask (as ~-helmet); ~-meter, వినియోగించిన గ్యాస్ మొత్తమును నమోదు చేయు ఉపకరణము; ~-oven, గ్యాస్(తో మండెడు) పొయ్యి; ~-ring, వంటకు వాడెడు గ్యాస్‌తో నిండిన గుండ్రని రంధ్రములు గల ఉపకరణము; ~-shell (సాధారణముగా ద్రవరూపములో నున్న విష వాయువుతో నిండిన బాంబు); ~-tar, గ్యాస్ తయారుచేయునప్పుడు ఉత్పన్నమైన COAL-tar అను పదార్థము; ~-works, గ్యాస్ తయారుచేయు కర్మాగారము; gasEOUS a., gaseITY n., ~iFORM, ~LESS, aa., ~iFY v.t., ~ifiABLE a., ~iFICATION n. 3. vb. (గది, రైలుపెట్టె మొ. వానికి) గ్యాస్ సరఫరా చేయు; శత్రువుపై, శత్రుస్థావరముపై విషవాయువును ప్రయోగించు; సన్నని పోగులను తీసివేయుటకు దారమును, lace ను గ్యాస్ మంట ద్వారా పంపించు; గప్పాలుకొట్టు, డంబాలు పలుకు. ~sER[1] n.

Gascon, n. Gascony రాష్ట్ర నివాసి; బడాయి కోరు, వికత్థనుడు.

gasconade, n., & v.i. డాబులు పలుకు(ట), డంబాలు కొట్టు(ట).

gaselier, n. పై కప్పు నంటియుండి ఆయా విభాగములలో burner లు గల గ్యాస్ దీపము.

gash[1], n., & v.t. 1. పొడుగుగా లోతుగా ఉన్న నరకు, కోత, లేదా గాయము, slash, cut or wound; నరుకుటచే ఏర్పడిన చీలిక; అట్టి గాయము చేయుట, కోయుట, నరుకుట. 2. v.t. నరుకు, కోయు.

|| **gash[2],** a. (naut. sl.). అనావశ్యకమైన, అదనపు.

gasket, n. చుట్టిన తెరచాపను కొయ్యకు కలిపికట్టు చిన్న త్రాడు; piston joint వద్ద చుట్టెడి ముతక నారముక్క.

gasogene, See GAZOGENE.

gasolene, -ine, n. petroleum ను శుద్ధిచేయునపుడు ఉత్పన్నమగు మండెడు ద్రవపదార్థము, వేడి చేయుటకు, వెలుతురునకు ఉపయోగింతురు; *పెట్రోలు.

gasometer, n. (Chem.) గ్యాస్‌ను నిల్వచేయు పాత్ర; గొట్టముల ద్వారా పంపిణీ చేయుటకు గ్యాస్‌ను నిలువ చేసి యుంచు పెద్ద reservoir.

gasp, v.i. & t., & n. 1. కష్టముతో ఊపిరి తీయు, ఎగశ్వాస తీయు, అలసటలో ఆశ్చర్యములో నోరు తెరచి కష్టముతో ఊపిరి పీల్చు; ~ *life* etc. *away* or *out*, ప్రాణము విడుచు, మరణించు; ~ *out*, రొప్పుచు మాట్లాడు; ~ingLY[2] adv., ~ER[1] n., esp., sl.) ||చౌక సిగరెట్టు. 2. n. ఎగశ్వాస, రొప్పుట (*at* one's *last* ~, మృత్యుముఖమున).

gass|y, a. వాయుసంబంధమైన, వాయుపూరితమైన, వాయువువంటి; (of talk etc.) శుష్కమైన, నిరర్థకమైన. ~iNESS n.

gast(e)ropod, n. మెత్తని శరీరము, పైన గట్టి గుల్ల గలిగి చలనాంగము పొట్టభాగమున కలిగియుండు ఒక ప్రాణి (ఉదా. నత్త). gasteropodOUS a.

gastraea, n. (సకల ప్రాణివర్గమునకు మూల ప్రాణిగా భావింపబడుచు) జీవకణములలో ectoderm, endoderm అను రెండు పొరలు గలిగిన, సంచి వలె నుండెడి ప్రాచీనకాలపు జంతువు.

gastric, a. ఉదరసంబంధమైన (~ *fever*, ఆంత్రజ్వరము, విషమశీతజ్వరము; ~ *juice*, ఉదరకోశ గ్రంథులనుండి వెలువడి జీర్ణశక్తిని కలిగించు రంగు లేని ఆమ్లజఠర రసము.

gastr(o)-, comb. form of Gk *gaster -(e)ros*, జఠర-, ఉదర-; *gastro-enteric*, ఉదరమునకు, ప్రేగులకు సంబంధించిన; *gastro*CELE, కడుపులో గడ్డ; *gastro*TOMY, *gastr*ITIS.

gastr|ology, n. పాకశాస్త్రము, ~OLOGER, ~OLOGIST, nn.

gastronome, n. పాక నిర్ణేత, వంటకముల మంచిచెడ్డలు నిర్ణయించగల నిపుణుడు.

gastronom|y, n. భోజనవిషయక కళ, శాస్త్రము. ~ER[1] n., gastronomIC(AL) aa., gastronomicalLY[2] adv., ~IST(3) n.

***gat,** n. (sl.). తుపాకి, రివాల్వరు. [abbr. of GATLING].

gate[1], n. & v.t. గడియచే మూయుటకు వీలై లోపలికి ప్రవేశించుటకు, బయటికి నిర్గమించుటకు అనుకూలముగనుండు ఒక నగరము యొక్క గాని ఆవరణము యొక్క గాని గోడలోని ద్వారము; పురద్వారము; వాకిలి ద్వారము; (Bibl.) నగర న్యాయస్థానము; పర్వతములలోని కనుమ; ప్రవేశనిర్గమములకు మార్గము (~ *of ivory, horn*, అసత్యమగు, సత్యమగు కలలు వచ్చు మార్గము; *Bosphorus & Hellespont are the two ~s of Constantinople*); గోడ బీటును మూయు మూత, ఘనరూపమున లేదా కడ్డీలతో, లేదా తడక కమ్మలతో బిగించబడి కీళ్ళమీద తిరుగుచు ఒకటిగా లేదా రెండుగా నుండు కొయ్య చట్రము, లేదా ఇనుపచట్రము; నీరు బయటికి క్రమముగా పారుటకు ఏర్పరచిన సాధనము; football match మొ.వానిని చూచుటకు ద్వారము వద్ద రొక్కము చెల్లించి లోపల ప్రవేశించిన వారి సంఖ్య; ఆ విధముగ వసూలు చేసిన ధనము (also ~-*money*). 2. || ~-*bill* (Oxford, Cambridge) కళాశాలలలో నిర్ణీత కాలమునకు తర్వాత కళాశాలకు వచ్చు undergraduate's పట్టిక, అట్లు వచ్చినవారికి విధించిన జుల్మానాలు; ~-*crasher* sl. (also *crasher*), అనాహూతుడై వచ్చు అతిథి; ~-*crash*, v.i. & t. విందు మొ.వానికి అనాహూతముగా వచ్చు, పంపు; ~ *house*, park మొ.వానిలో వసతి గృహము, నగర ద్వారము మీది గది, తరచు కారాగారముగా ఉపయోగించునది; ~-*keeper*, ద్వారపాలకుడు, || ఒకరకపు సీతాకోక చిలుక; ~-*legged table*, gate వలె నుండు చట్రములు కాళ్లుగా కలిగిన మడతబల్ల; ~-*meeting*, ప్రవేశ రుసుము గల సమావేశము; ~-*post*, ద్వారబంధము (*between you & me & the ~-post* or *bed-post*, మనలోనే గుట్టుగా ఉండిపోవలసినది); ~*way*, సింహద్వారము, సింహద్వారపు చట్రము, సింహద్వారము పైన కట్టిన కట్టడము, లోపలికి వచ్చుటకు బయటికి పోవుటకు మార్గము. ~LESS a. 3. v.t. (Oxford, Cambridge), || కళాశాలలలో పూర్తికాలము కాని, కొన్ని గంటలయిన తర్వాత కాని ఉండవలెనని నిర్బంధించు.

gate[2], n. (ఏదైన పూర్వపదముతో చేర్చి ప్రయోగించినపుడు వచ్చు అర్థము) వీధి, రస్తా, e.g. Northgate, Churchgate etc.

gather, v.i. & t. కూడదీయు, సమావేశపరచు, (*be ~ed to* one's *fathers*, మరణించు); కూడబెట్టు, ఏర్చితీయు, ఏరుకొను; పంట, ధాన్యము మొ.వానిని పోగుచేయు; అధికముగా గ్రహించు (*rolling stone ~s no moss*, వృత్తి మాటిమాటికి మార్చుటవలన

లాభము లేదు; *complexion* ~*s colour*; *invalid* ~*s strength*; ~ *head*, బలము పుంజుకొను, శక్తిని కూడదీసికొను, చీము పట్టిన పుండు వలె వాచు; ~ *way*, రేవునుండి ఓడ కదలు); (శక్తులను) కూడదీసికొను, (ఊపిరి) తెచ్చుకొను; ఊహించు, అనుమాన ప్రమాణముచే తెలిసికొను; (దుస్తులు, కను బొమలు) ముడుతలు పడునట్లు ముడుచు, ముఖ్యముగా బొందును (దుస్తుల) లోనికి పోనిచ్చి ముడుతలు పడునట్లు చేయు; నేల నుండి గ్రహించు; అవయవములు దగ్గరగా ముడుచుకొను; చెదరిన విషయములను (scattered facts) సమీకరించు; ఒక ప్రయత్న మునకు (ఆలోచనలు, సత్తువ మొ. వానిని) కూడదీసికొను; దగ్గరకు చేరు, సమావేశమగు, గుమిగూడు; అదనముల గ్రహించు, (*the tale* ~*ed like a snowball*); ఒక కొలికి వచ్చు, చీము వాపు గడ్డకట్టు.

gathering, n. కృదర్థములలో; ముఖ్యముగా చీముతో గూడిన వాపు; సభ, సమావేశము; ~*-coal*, నిప్పు ఆరిపోకుండ ఉంచు పెద్ద బొగ్గుముక్క.

gathers, n. pl. దుస్తులలో కుచ్చెళ్ళు పెట్టిన భాగము, కుచ్చెళ్ళు.

Gatling, n. (Also ~ *gun*) మరతుపాకి, (R.J ~ దీనిని కనిపెట్టినవాడు).

gauche, a. నేర్పులేని, సౌలభ్యము ఔచిత్యము లేని, సాంఘికముగా వికారమైన. [F]

gaucherie, n. మర్యాదలేని నడత, అనుచిత ప్రవర్తనము. [F]

gaucho, n. (pl. *-os*). European లకు American ఆదిమవాసులకు పుట్టిన సంకర వ్యక్తి; గుర్రముల నెక్కి పశువులను కాచు వారు.

gaud, n. మెరసెడిది, ఆడంబరపు నగ, తళుకు బెళుకు ఆభరణము; (pl.) ఆడంబరముతో కూడిన ఉత్సవములు, వేడుకలు.

|| **gaudy**[1], n. గొప్ప వినోద కార్యక్రమము, ముఖ్యముగా ప్రాత విద్యార్థులు మొ. వారికి కళాశాలలో జరుపు వార్షికవుందు; ~*-day*, ఉత్సవదినము, కళాశాల వార్షికోత్సవ దినము.

gaud|y[2], a. (వేషము, అలంకారము, సాహిత్యశైలి మొ. వి) అసహజము అను చితమునైన, ఆడంబరముతోకూడిన, పటా టోపముగల. ~ILY[2] adv., ~INESS n.

gauffer. See GOFFER.

***gaufre**. See GOFER.

gauge[1], **gage**[2] (in naut. sense), n. ప్రామాణికమైన కొలత, ముఖ్యముగా పీపా గ్రహింప గల కొలత, ప్రమాణము, bullet యొక్క వ్యాసము, లేదా ఇనుపరేకుయొక్క మందము; పట్టెడు శక్తి, పరిమాణము, capacity, విస్తారము, వ్యాప్తి; (*take the* ~ *of*, అంచనా వేయు); రైలుపట్టాల మధ్య దూరము; (*br-oad, narrow*, ~, 4 అడుగుల 8½ అంగుళ ముల దూరము, *standard* ~). 2. (naut.; *gage*), గాలివాలునుబట్టి ఉన్న స్థితి (*have the weather* ~ *of*, గాలికి అనుకూలముగా ఉండు, fig. ఆనుకూల్యము కలిగిఉండు; (also rarely) *lee, southerly*, etc., ~). 3. వర్ష పాతము మొత్తమును, ప్రవాహము, అల, గాలి మొ.వాని శక్తిని కొలుచుటకు అనువైన గుర్తులుగల ఉపకరణము; ద్రవపదార్థముల మట్టము చూచుటకు పాత్రకు తగిలించు సాధ నము; పనిముట్లు, తీగె మొ. వాని కొలతలను పరీక్షించి సరిచూచెడి పరికరము; సమాంతర రేఖలు గీయుటకు వడ్రంగి వాడెడి మూల మట్టము; (Print.) margin మొ. వానిని గుర్తించి నిర్ణయించు బద్ద; కొలతబద్ద, విలువ కట్టుటకు ఆధారము, గుర్తు, పరీక్ష.

gauge[2], v.t. (ముఖ్యముగా నియతపరిమాణము తీగెలు, బోల్టులు మొ. వస్తువులను, మారు చుండు మొత్తములను లేదా శక్తులను (వర్ష పాతము, గాలివలె) ద్రవముఃలోతును ఖచ్చి తముగా కొలుచు; పీపా మొ. వానిలో పట్టెడు (పదార్థము) కొలతను లెక్కించి లేదా కొలిచి కనుగొను; (*gauging-rod*, excise ఉద్యోగి కొలతలకు ఉపయోగించు సాధనము); (వ్యక్తి స్వభావము, శీలము) అంచనావేయు, కనిపెట్టు; సమరూపముచేయు, ప్రామాణిక మైన పరిమాణమునకు ఆకారమునకుతెచ్చు. ~ABLE a., gaugER[1](1,2) n.

Gaul, n. ప్రాచీన Gauls దేశనివాసి; (joc.) French వాడు.

Gaulish, a. & n. ప్రాచీన Gaul కు సంబం ధించిన (భాష); (joc.) France దేశ సంబంధ మైన (adj.).

Gauleiter, n. నాజీమండల రాజకీయ నాయ కుడు. [G]

gault, n. (geol). ఆకుపచ్చని ఇసుకపొరల మధ్యఉండెడి రేగడమట్టి, గరుపుమట్టి పొరల వరుసలు.

gaunt, a. సన్నమైన, బక్కపలుచని, కృశిం చిన, కండ్లు లోతుకుపోయిన; భయంకరముగా కనబడెడు; దిక్కుమాలిన స్థితిలోఉన్న. ~-NESS n.

gauntlet[1], n. (Hist.) ఉక్కుకవచమువంటి చేతి తొడుగు, హస్తకవచము (*fling, throw, down, the* ~, సవాలుచేయు; *pick, take. up the* ~, సవాలును అంగీకరించు); మోటారు నడుపుటకు, కంచెవేయుటకు cricket ఆటలో wicket-keeping మొ.వానికి ధరించు దళసరి చేతితొడుగు. ~ED[2] a.

gauntlet[2], ***gant-**, n. *Run the* ~, సైనిక దళమునందు, నౌకాదళమునందు, లేదా కళాశాలయందు శిక్షకు గురియగువారిని కర్ర లతోగాని, త్రాళ్ళతోగాని కొట్టెడి రెండు వరుసల వ్యక్తులమధ్యనుండు నడు, (also fig. విమర్శకు గురియగు).

gauntry, -tree. See GANTRY.

gaur, n. India లోని అడవి దున్న.

gauss, n. అయస్కాంతపు ఆకర్షణ శక్తి యొక్క ప్రమాణము. ~AGE n. [after Karl *G*~, Germany దేశపు గణిత శాస్త్రవేత్త (d. 1855)].

gauz|e, n. సిల్కు, నూలు, తీగె మొ. వానితో పలుచగా (దోమ తెరగుడ్డవలె) తయారుచేసెడి ఒక నేత(గుడ్డ); పలుచని పొగమబ్బు. ~Y[2] a., ~INESS n.

gave. See GIVE.

***gavel**, n. వేలము పాటపాడువ్యక్తి, judge, అధ్యక్షుడు—వీరివద్దఉండు కొయ్యసుత్తె.

|| **gavelkind**, n. (legal). England లోని Kent రాష్ట్రములో వీలునామా వ్రాయ కుండ చనిపోయిన వ్యక్తియొక్క పుత్రుల కందరకు సమానముగా పంపిణీఅగు భూరూప మైన ఆస్తి.

gavotte, n. 18వ శతాబ్దపు మందగతి నృత్యము, ఆ నృత్యమునకుగల సంగీతము; సామాన్యసంగీతము, మూడవ స్వరప్రస్తార మున ప్రారంభమగు చరణముగలది.

gawk, n. వింతవ్యక్తి లేదా సిగ్గరి.

gawk|y, a. & n. వికారమైన, సిగ్గరియైన, (వ్యక్తి). ~INESS n.

gay, a. (~*er*, ~*est*). ఉల్లాసముగాఉన్న, ఉత్సాహపూరితమైన, పరిహాసము చేసెడి; శూన్యమైన, పూర్వప్రయత్నములేని; *(sl.) అధిక ప్రసంగియైన, తలబిరుసుతనముగల; (euphem.) దుష్ప్రవర్తనముగల, స్వేచ్ఛా

విహారియైన, దుర్నీతిగల, చెడునడతగల, వ్యభిచారమువలన జీవించెడి; ఆడంబరముతో కూడిన, ప్రకాశించెడి, మంచి వన్నెగల, అందముగా అలంకరించుకొన్న. gaiLY² adv.

gaze, v.i., & n. **1.** రెప్పవాల్చక చూచు. gagER¹ n. **2.** n. సాభిప్రాయమైన చూపు; (*stand at* ~, ఆవిధముగా చూచుచు నిలుచుండుట).

gazebo, n. (pl. ~*s*, ~*es*). పైనుంచి దూర దృశ్యమును చూడ ననువగు నిర్మాణము, వసంతభవనము, దీపము, చిన్న గోపురము, మేడముందరి వసార మొ. వి.

gazelle, n. చిన్నది సుందరమైనది మృదుల నేత్రములుగలది అగు జింకజాతి.

gazette, n., & v.t. **1.** (Hist.) వార్తాపత్రిక, వ్యవహారములోఉన్న వార్తలను నియతకాలములలో ప్రచురించు పత్రిక; || *London, Edinburgh, Belfast, G*~) అను మూడు ప్రభుత్వ పత్రికలలో ఒకటి, వారమునకు రెండు పర్యాయములు ప్రభుత్వోద్యోగులను గురించి, దివాలాతీసినవారినిగురించి, మరియు పౌరసంబంధమైన ఇతర విషయములనుగురించి ప్రకటించు సంచిక; (in newspaper titles as *Birmingham, Shields, G*~), వార్తాపత్రిక. **2.** v.t. || ప్రభుత్వమువారి gazette లో ప్రకటించు (esp. in pass. అట్లు ప్రకటింపబడిన ఉద్యోగులకు సంబంధించిన).

gazetteer, n. భౌగోళిక నిఘంటువు.

gazogene, gas-, n. సోడాలలో gas నింపు వాయుపూరక పరికరము.

gean, n. అడవి cherry (పండు).

gear, n., & v.t. & i. **1.** సన్నాహము, ఉపకరణములు, ఉడుపులు మొ. వి (arch.); బండ్లను లాగు జంతువులను బండ్లకు కట్టు సామాను; ఉపకరణములు, సాధనసామగ్రి, పరికరములు, పనిముట్లు; చక్రములు, మీటలు మొ.వాని కలయిక; పళ్ళు మొ.వాని సహాయమున ఒకదానిపై నొకటి తిరుగు చక్రములు; మోటారు పని చేయుటకుకలుగ జేసిన ఏర్పాట్లు (*in, out of,* ~, సంబంధము కలిగియున్న, లేదా పనిచేయుచున్న; సంబంధ నిరోధము కలిగిన, లేదా పనిచేయని; *high, low* ~, సైకిలు, మోటారు మొ.వాని గమన వేగమును త్వరితము చేయుటకు మందము చేయుటకు గల ఏర్పాటు; అట్లే *top, bottom,* ~, ఎంత హెచ్చు వేగమున పోదగునో, ఎంత తక్కువ వేగమున పోదగునో అట్టి వేగములో పోవు); ~ING(6) n.; దుస్తులు, సామానులు, ఇంటిలో వాడుకొను సామానులు. ~*-box, -case,* సైకిలు మొ.వాని ~ing ను కప్పి యుంచునది; ~*-wheel,* సైకిలులో pedals చలనము axil కు అందజేయు పళ్ళచక్రము; ~LESS a. **2.** v.b. (బరువులు లాగు జంతువులకు) కళ్ళెము వగైరాలను పూన్చు; (యంత్రమును) gear లో ఉంచు, (~ *up, down,* హెచ్చుతగ్గు gear లు అమర్చు); ఒక పరిశ్రమను, లేదా కర్మాగారమును, మరొక దానికి అనుబంధము చేయు, ఒక కార్యక్రమమునకు అనుబంధముచేయు; (పళ్ళచక్రమును) కచ్చితముగా ఇముడునట్లు బిగించు, -తో gear లో ఉండు, be in ~ *with.*

gecko, n. (pl. *-s, -es*). ఉష్ణ దేశములలో నుండెడి తొండ, ఊసరవిల్లి.

|| **gee¹, gee-gee,** n. (colloq.). గుర్రము.

gee², gee-ho, gee-(h)up, gee-wo, intt. (గుర్రమును అదలించు మాటలు) పో! వేగముగా పో!, (occas) కుడివైపునకు తిరుగు, చల్, చల్ వంటివి.

***gee³,** int. యథార్థము చెప్పినప్పుడు గాని, ఒక నూతన విషయమును కనుగొనినపుడు గాని కలుగు ఆశ్చర్యద్యోతక పదము! ఓహో! [abbr. of *Jesus*].

geese. See GOOSE.

geezer, n. (sl.). ముదుసలి. ముసలిప్రాణి.

Gehenna, n. నరకము; కాల్పులకు, నానా విధములైన బాధలకు, దుఃఖమునకు స్థానము.

Geiger counter, n. రేడియో ధార్మికతను గుర్తించి నమోదుచేయు స్థూపాకార సాధనము, [*Geiger*, Germany దేశపు భౌతిక శాస్త్రవేత్త (1882-)].

geisha, n. Japan దేశపు నాట్యకత్తె.

Geissler tube, n. విరళీకృత వాయువుతో నింపి మూసివేసిన గాజుగొట్టము-విద్యుత్ప్రసారము వలన లోపలి గాలి ఉజ్జ్వల కాంతి నిచ్చును. [H. *Geissler*, Germany దేశపు భౌతిక శాస్త్రవేత్త (d. 1879)].

geist, n. బుద్ధిబలము, సంవేదనశక్తి, ఉత్సుకత [G]

gel, n., & v.i. అర్ధఘనస్థితిలో ఉండు ఒక colloidal ద్రావణము(గా ఏర్పడు).

gelatin(e), n. జంతువులలో నిరుపయోగకరములగు ఎముకలు, డెక్కలు మొ.వి ఉడకబెట్టి హల్వా వలె ముద్దగా తయారుచేసెడి రుచిలేని లేతపసుపువన్నె పదార్థము; jelly లు తయారు చేయుటకు మూలాధార ద్రవ్యము, (*vegetable* ~, gluten అను పిండిపదార్థములో గల జాంతవ ~ను పోలిన పదార్థము; *blasting* ~, ప్రేలెడి ఒక nitro-glycerine మిశ్రణము; ~*paper,* ఫోటోలు తీయుటలో వాడుటకు ~ పూసిన సూక్ష్మగ్రాహకమైన కాగితము). gelatiniFORM a., gelatino- comb. form.

gelatin|ous, a. మెత్తని ముద్దగా jelly వలె నుండెడి; gelatine సంబంధమైన. ~IZE(3) v.t. & i., ~OID a. & n.

gelation, n. చల్లార్చుటచే ఘనీభవింపచేయుట.

geld, v.t. సాధారణముగా పురుష జంతువునకు ప్రత్యుత్పాదనశక్తి లేకుండచేయు, నపుంసకత్వము కలిగించు, విత్తులుకొట్టు. ~ER¹ n.

gelding, n. విత్తులు కొట్టిన గుర్రము, లేదా ఇతర జంతువు.

gelid, a. హిమమయమైన, హిమశీతలమైన; శీతలమైన, చల్లని.

gelignite, n. నత్రజని, glycerine కలసిన ఒక ప్రేలుడు పదార్థము.

gem, n., & v.t. **1.** విలువైన రత్నము, ముఖ్యముగా సానపట్టి మెరుగుపెట్టినది; మిక్కిలి అందమైన లేదా అమూల్యమైన వస్తువు; మిక్కిలి కోరదగినది; బహూకరించిన వస్తువు design లు చెక్కిన విలువైన రత్నము; ~mY² a. **2.** v.t. రత్నములతో అలంకరించు.

Gemara, n. Talmud అను యూదుగ్రంథములోని చివరభాగము, Talmud కు మూలాధారమైన MISHNA కు వ్యాఖ్యానము.

geminate¹, a. (nat. hist.). జంటలుగా చేరిన.

gemin|ate², v.t. రెండింతలుచేయు, మరల చేయు, జతలుగా కూర్చు. ~ATION n.

Gemini, n. & int. మిథునరాశి, (also as arch. or vulg. int. of surprise) అరే! ఔరా!

gemma, n. (bot., zool.; pl. *-ae*). పల్లవాంకురము, (in mosses etc.) తల్లిమొక్కనుండి విడివడి మరొక మొక్కగా పెరుగు కణసముదాయము; (Zool.) క్రింది తరగతి ప్రాణులలో దేహముపై మొలచి తరువాత వేరైపోయి మరొక ప్రాణిగ పరిణమించు మొగ్గవంటి భాగము.

gemmate¹, a. మొగ్గలుగల, మొగ్గంటువంటి ప్రక్రియద్వారా పిల్లలను పెట్టెడి.

gemmate², v.i. మొగ్గతొడుగు, మొగ్గంటు ద్వారా పిల్లలను పెట్టు.

gemmation, n. మొగ్గ తొడుగుట, మొగ్గంటు ఏర్పడు ప్రక్రియ, ఆ ప్రక్రియద్వారా సంతానోత్పాదనము, తల్లి శరీరమునుండి అట్లు పుట్టుట. gemmATIVE a.

gemmiferous, a. రత్నములను ఉత్పత్తిచేసెడి; మొగ్గంటువేసెడి.

gemmiparous, a. మొగ్గంటు ప్రక్రియద్వారా వంశవృద్ధి చేసికొనెడి. ~LY² adv.

gemmo|logy, n. రత్నశాస్త్రము. ~LOGIST n.

gemmule, n. (biol.). చిన్న పల్లవాంకురము, Darwin సృష్టి పరిణామవాదములో ఊహా కల్పితమైన ఒక పరిణామదశ.

gemsbok, n. దక్షిణ Africa లో ఉండు చక్కని పొడవైన సన్నని కొమ్ములుగల పెద్ద జింక.

|| **gen**, n. (sl.). అన్ని తరగతులవారికొరకు ప్రచురింపబడుసమాచారము మొ.వి. [*general information* లోని మొదటి మూడక్షరాలు]

-gen, suf. విజ్ఞానశాస్త్రములో నామవాచకములు ఈ ప్రత్యయము చేరుటవలన ఏర్పడుచున్నవి – జనకము, (1) *oxygen*,అమ్లజనకము. తర్వాతి రాసాయనిక రూపనిష్పత్తులలో *-gen* ప్రత్యయము 'ఉత్పత్తి చేయునది' అను అర్థము కలిగియున్నది (*hydrogen, nitrogen, cyanogen*); (2) *endogen, exogen*, మొ. వానిలో (bot.) *-gen* = పెరుగుదల (*acrogen, thallogen*).

genappe, n. మెత్తని ఉన్నిదారము. [*Genappe*, బెల్జియములోనిది].

gendarme, n. (pl. *~s*). 1. France లో రక్షకభటుడుగా నియమితుడైన సైనికుడు. 2. (కొండమీది) రాతి గోపురము. [F].

gendarmerie, n. Police సైనికదళము, సశస్త్రులగు పోలీసుదళము. [F]

gender¹, n. లింగము, స్త్రీ, పుం, నపుంసక లింగములలో ఒకటి (MASCULINE, FEMININE, & NEUTER; see also COMMON¹, EPICENE); (joc.) లైంగికత. ~LESS a.

gender², v.t. (poet.). ENGENDER.

gene, n. (biol.). తల్లినుండి ఒకటి తండ్రినుండి ఒకటి వేర్వేరుగా వచ్చిచేరిన జీవాణువులు కలసి అయ్యెడి అంకుర జీవాణువులోని రెండు అంశములలో ఒకటి, జన్యువు.

genealogical, a. వంశవృక్ష సంబంధమైన, వంశపరంపరను తెలిసికొనెడి; ~ *tree*, వంశవృక్షము, వృక్షమువలె శాఖోపశాఖలుగా వ్యాపించిన జంతు వంశానుక్రమణిక. ~LY² adv.

genealog|ize, -ise, v.t. & i. వంశక్రమము తెలిసికొను, జాడతీయు; వంశవృక్షములను తయారుచేయు. ~IST(1) n.

genealogy, n. వంశావళి, మూలపురుషుని నుండి మధ్యలోనున్న వారందరిని పేర్కొను వంశవృక్షము; వంశావళి జాడతీయుట; వృక్ష, లేదా జంతుపరిణామక్రమము.

genera. See GENUS.

general, a. & n. 1. సర్వసామాన్యమైన(ది), సార్వత్రికమైన(ది), సర్వసాధారణమైన(ది), అందరికీ అన్నిటికీ సమానముగా అన్వయించునట్టి(ది), (*~confession*, సామూహికముగా చేయునది; ~ELECTION; *G~Post Office*, || London లో ప్రధాన కార్యాలయము; ~ *post*, ఉదయము తొలిసారిగా అగు తపాలా బట్వాడా;మరియుఇంటిలో ఆడుకొనే ఒకఆట (పేరు): వాడుకలోఉన్న, విస్తారముగా వ్యాపించిన, సాధారణమైన, మామూలైన (*in a ~ way*, మామూలుగా); నియత ప్రయోగములేని, సర్వవిషయములకు, సమయములకు సంబంధించిన, సర్వసామాన్యమైన, లేదా (opp. *universal*) ఇంచుమించు అన్ని సందర్భములలో (*as a ~ rule*, అనేకములలో) భేదములు పాటింపక ఒక తెగలోని వ్యక్తులకు సర్వసామాన్యమైనట్టి (*~ word, term, notion*); ఒక శాఖకుమాత్రము పరిమితముకానిది, ప్రత్యేక కృషి చేయనిది, (|| *~ dealer*, అనేకమైన సరకులు అమ్మువాడు; *~ hospital*, యుద్ధరంగపు ఆస్పత్రుల నుండి పంపబడిన వ్యాధిగ్రస్తులను, క్షతగాత్రులను చేర్చుకొని చికిత్సచేయు పెద్ద సైనిక వైద్యశాల, ఏఒక్క వ్యాధియందును ప్రత్యేక కృషి లేనిది; *~ practitioner*, అన్నిరకముల వ్యాధులకు చికిత్సచేయు వైద్యుడు; || *~ servant*,అన్నిపనులుచేయు ఆడుమనిషి; *~ reader*, అన్నిరకముల సాహిత్యము చదువువాడు; కొంచె మించుమించు సరియగు, లోకానుభవమునకు తగినట్టి, (*~ resemblance, idea*); అస్ఫుటమైన, అనిర్దిష్టమైన, (*spoke only in ~ terms*); (Mil., of officer) colonel కు పైహోదా; (బిరుదములకు అనుబంధముగా వాడుదురు, ADJUTANT ~, ATTORNEY ~, POST¹-*master* ~) అనియతమగు అధికారముగల ప్రధానమైన వ్యక్తి (also joc. with other nn., *lover ~*, అందరు స్త్రీలతోను ప్రేమకలాపములు నడుపువాడు); *in ~*,సాధారణముగా, సర్వసామాన్యముగా. 2. n. *The ~* (arch.), జనసామాన్యము, జనత, ప్రజానీకము; (pl.; now rare) సాధారణ సూత్రములు, భావములు లేదా నిబంధనములు; మతసంస్థ అధికారి, అధ్యక్షుడు (e.g. Jesuits, Dominicans, వీరి అధికారి); (Mil.) Field Marshal క్రింది అధికారి, (also by courtesy of *lieutenant-~* & *major-~*); సేనానాయకుడు; నిపుణుడు, కుశలుడు, ప్రత్యేక యోగ్యతకలవాడు (*a good, bad, great, ~; no ~*); || = అన్ని పనులుచేయు నౌకరు (colloq.).

generalissimo, n. (pl. *~s*). సైనిక, నౌకా, వైమానిక దళములు కలిసిన సర్వసైన్యాధిపతి, లేదా వివిధ సైన్యముల కధిపతి. [It.]

generality, n. సర్వసాధారణత్వము, అన్ని సందర్భములకు అన్వయించునది, అస్ఫుటత్వము, సామాన్య విషయము, సూత్రము, చట్టము, లేదా వాక్యము; ప్రధానాంగము, రాశి, అధికాంశము. (సామాన్య కథనము, సామాన్యత).

generalization, n. సాధారణీకరణము, సర్వులకు వర్తించునట్లుచేయుట, అనుమాన ప్రమాణమువలన సాధించెడి ప్రతిపాదన, లేదా అట్లు కలిగెడి సామాన్యమైన భావన; *hasty ~*, కొద్ది దృష్టాంతముల ఆధారముతో తొందర పాటుగాచేసిన సాధారణీకరణ.

generaliz|e, -is|e, v.t. & i. సాధారణ నియమములకు సరిపుచ్చు, సాధారణ భావముగా రూపొందించు, సామాన్య లక్షణమునొసగు, సామాన్యమైన పేరుతో పిలుచు;(న్యాయము, తీర్పు) అనుమానమునుబట్టి ఊహించు, సాధారణ సూత్రమును యథార్థములు మొ. నిపై ఆధారపడచేయు; (Math., Philos.) సాధారణ రూపములోనికితెచ్చు, అన్వయము విస్తరింపచేయు; వేరుచేయుటద్వారా సాధారణ భావములను కలిగించు; (Paint.) జాతి లక్షణములను మాత్రము చిత్రించు; అస్పష్టము చేయు, సర్వ సాధారణ లక్షణములను

ఉపయోగించు, అస్పష్టముగా మాట్లాడు; అందరి ఉపయోగమునకు తెచ్చు. ~ER[1] n.

generally, adv. ఎక్కువగా, విస్తారముగా; సామాన్యముగా; (~ *speaking,* సామాన్యముగా); సాధారణ నియమ ప్రకారము, అందరికి వర్తించునట్లుగా సాధారణముగా, ప్రాయికముగా.

generalship, n. సేనాధిపతి పదవి, సేనాధిపత్యము; వ్యూహరచనా నైపుణ్యము, సమరకౌశలము; వ్యవహారదక్షత; నేర్పు, యుక్తి, రాయబార నిర్వహణచాతుర్యము, స్వప్రయోజనము సాధించుటయందు నేర్పరితనము.

generate, v.t. (మొక్కలు, జంతువులు మొ. వానిని, usu. in pass.) పుట్టించు, కలుగజేయు, ఉత్పాదనచేయు, ఉత్పత్తిచేయు: (ఉష్ణము, శక్తి, వెలుతురు, రాపిడి, విద్యుచ్ఛక్తి మొ. వానిని) పుట్టించు, (ఫలితము, వస్తువులస్థితి, మానసికస్థితి మొ. వానిని) కలిగించు; (Math.); (చలించుచున్నవని భావింపబడెడు బిందువు, రేఖ, ఉపరితలము ఘనాకృతిని) రచించు.

generation, n. సంతానోత్పాదనము, వంశవర్ధనము, ప్రసవించుట, లేదా ఉత్పాదింపబడుట, (*equivocal* or SPONTANEOUS ~); సహజమైన, లేదా కృత్రిమ ప్రక్రియల ద్వారా ఉత్పాదనము; వంశావళియందు ఒకతరము (*have known them for three* ~*s; his discendent in the tenth* ~); ఒకేకాలమున జనించిన జనసముదాయము, తరము (*my, the rising,* ~), పిల్లలుపెరిగి తల్లిదండ్రులస్థాన మాక్రమించుటకు పట్టు సరాసరి కాలము (⅓ శతాబ్దము లేదా 30 సంవత్సరములు కాలపరిమితిగా గుర్తింపబడినది).

generative, a. సంతానోత్పాదన సంబంధమైన, ఉత్పాదక శక్తిగల, ఉత్పాదించెడి.

generator, n. ఉత్పాదకుడు; వాయువులు, ఆవిరి, విద్యుచ్ఛక్తి మొ. వానిని ఉత్పాదించు యంత్రము.

gener|ic, a. వర్గ సాధారణ లక్షణమైన, ఒక తరగతిలోని వ్యక్తులలో ఎవరికైనను సమానముగ వర్తింపజేయదగిన; సాధారణమైన, ప్రత్యేకమైనది, ముఖ్యమైనది కానట్టి. ~ICALLY adv.

generous, a. ఉదారమైన, గొప్ప మనసుగల, నీచముగాని, ఇచ్చుటలో ఉదారగుణముగల, ఔదార్యముగల; generOSITY n.; (of soil) సారవంతమైన; సమృద్ధిమైన, విస్తారమైన, యథేష్టమైన; (of diet, colour, wine), విలువైన, సమృద్ధిగల. ~LY[2] adv.

genesis, n. Old Testament లో సృష్టిక్రమమును వివరించు మొదటి అధ్యాయము, (*G*~); మూలము, ఉత్పాదన విధానము, ఉత్పత్తి, (also in comb. *abio* ~, *partheno* ~).

genet, n. ఒకరకపు పునుగుపిల్లి (చర్మముపైగల బొచ్చు).

genet|ic, a. మౌలిక, మూలమునకు సంబంధించిన, ~ics కు సంబంధించిన. ~ICALLY adv., ~ICS n. pl., వంశపారంపర్యము, వైవిధ్యములకు సంబంధించిన శాస్త్రము, ప్రత్యుత్పాదనమునకు సంబంధించిన శారీరశాస్త్రము, మరియు పిల్లల పెంపకము.

geneva[1], n. ధాన్యమునుండి బట్టీపట్టి తీసి, juniper berries చేర్చి రుచిగా నుండునట్లు తయారుచేసిన మద్యము, Hollands అను ధాన్యమద్యము.

Geneva[2], a. (attrib.), & n. Geneva నగర సంబంధమైన, Geneva నుండి, (~ *bands,* Swiss Calvinists వలె Geneva లో క్రైస్తవ మతాచార్యులు ధరించు పట్టీలు; ~ *Conventions,* of 1864-5, యుద్ధములో సైనికుల ననుసరించియుండు ఆస్పత్రులు మొ.వి నిష్పక్షపాతముగా వ్యవహరించుటకై 1864-5 లో చేసిన నియమములు; ~ *cross,* యుద్ధములో ambulances మొ. వానిని గుర్తుపట్టుటకు వీలుగా తెల్లని background పై గల ఎర్రని Gk సిలువ గుర్తు; ~ *gown,* Calvinists అను క్రైస్తవ శాఖీయులును, తక్కువ అంతస్తులోని మతప్రచారకులును చర్చిలో ఉపన్యాసవేదికపై ధరించు నల్లని గౌను); (as n., used for) the ~ Conventions, నానా రాజ సమితి, లేదా కార్యకలాపాలు. GenevAN, GenevESE, aa. & nn.

genial[1], a. వివాహసంబంధమైన, ప్రత్యుత్పాదకమైన, (~ *bed, instinct*; rare); (గాలి, శీతోష్ణస్థితి మొ.వి) వృద్ధికి కారణమైన, మందమైన, వెచ్చని; సరసమైన, ఉల్లాసకరమైన; ఎల్లప్పుడు సంతోషముగానుండెడు, దయగల, కలుపుగోలుతనము గల. genialITY n., ~IZE(3) v.t.; అసాధారణ ప్రతిభకు సంబంధించిన (rare); ~LY[2] adv.

genial[2], a. (anat.). చుబుకమునకు సంబంధించిన.

geniculate, -ated, aa. (nat. hist.). మోకాలి చిప్పవంటి కీళ్ళు గల.

genie, n. (pl. usu. *genii,* see GENIUS). అరేబియా కథలలోని భూతము లేదా దయ్యము.

genio-, comb. form of Gk *geneion* గడ్డము, ~ *hyoid,* చుబుకమునకు hyoid ఎముకకు సంబంధించిన.

genista, n. పచ్చని పూలుపూయు పొదల రకములు (సాధారణ చీపురుపుల్లలపొదలు కూడా చేరనట్టివి).

genital, a., & n. (pl.). 1. జాంతవసంతాన సంబంధమైన. 2. n. pl. బాహ్యజననేంద్రియములు.

genitive, a. & n. ~ *case* or ~, షష్ఠీ విభక్తి, సంబంధసూచక విభక్తి, (~ABSOLUTE, Gk భాషలో షష్ఠీవిభక్తి ప్రయోగము —Latin ablative absolute తో సమానమైనది. genitivAL a.

genito-, comb. form of GENITAL, ~-*-urinary,* జనన, మూత్రవిసర్జనావయవములు.

genius, n. (pl. *-iuses, -ii*). వ్యక్తికి, స్థలమునకు, లేదా ఒక సంస్థకు రక్షణగానుండు దైవశక్తి, ఇష్టదేవత, అభిమాన దేవత, కులదేవత, (*good, evil,* ~, వ్యక్తి సుగతికి, లేదా దుర్గతికి కారణమైన, దేవతలు; ఒక వ్యక్తిని సన్మార్గమునకు, లేదా దుర్మార్గమునకు పురికొల్పెడు ప్రభావము గల వ్యక్తి); (usu. pl.) *genii,* with sing. GENIE) దయ్యము(లు), అమానుష ప్రాణులు; జాతి, యుగము మొ. వాని సహజగుణము, స్వభావము, అంతఃప్రవృత్తి; (భాష, న్యాయము మొ. వాని) రీతి, లక్షణము, స్వభావము, వేగము, పద్ధతి; ఒక స్థలమునకు సంబంధించిన భావ సాహచర్యము, ప్రేరణ, ప్రభావము; సహజమైన సామర్థ్యము, ప్రత్యేకమైన మానసిక ప్రతిభ, ప్రజ్ఞా విశేషములు; (no pl.) అపారమైన మేధాశక్తి, సహజమైన, లేదా అసాధారణమైన భావనాశక్తి, సృజనాత్మకశక్తి, ఉపజ్ఞ, (pl. *-iuses*) అసాధారణ ప్రతిభాశాలి; మేధావి; ~ *loci,* అధిష్ఠాన దేవత, స్థల మహిమ మొ.వి.

Genoa, n. Italy దేశమందలి నగరము (~-

-cake, పైన బాదముపప్పు ఎక్కువగా కనిపించునట్లు వేసి తయారుచేసిన కేకు). GENO-ESE a. & n.

genocide, n. జాతి నిర్మూలనము.

genre, n. విధము, రీతి, శైలి; (also ~-*-painting*), సామాన్య (ప్రజల) జీవితమునకు సంబంధించిన దృశ్యములు మొ. వాని చిత్రణము. [F].

Genro, g-, n. pl. = పెద్ద రాజకీయవేత్తలు, Japan దేశములో 1868 నుండి శతాబ్దాంతము వరకు నాయకత్వము వహించిన కాకలుతీరిన వృద్ధ రాజనీతివేత్తలు (see STATESMAN).

gens, n. (Rom. Ant; pl. *gentes*). Greek లలో, లేదా Roman లలో ఒకతెగ, కులము. [L].

gent, n. పెద్దమనిషి (vulg.); పెద్దమనిషి వలె నటించువాడు (joc.). [GENTLEMAN అను పదమునకు సంక్షిప్తరూపము].

genteel, a. (usu. iron.; vulg. in serious use). ఉన్నత వర్గములవారికి తగిన, వారికి సహజమైన, వారికి సంబంధించిన, నాగరక, ఆడంబరమైన, సొగసైన, మంచి దుస్తులు ధరించిన; ~ISM(4) n., సామాన్య సహజ పదమునకు బదులుగా మరింత నాగరికముగ నుండుటకు వాడెడు సభ్యమైన పదము (e.g. *bitch* అనుటకుబదులు *lady-dog*, *sweat* అనుటకు బదులు *perspire*). ~LY² adv.

gentian, n. ముఖ్యముగా పర్వతప్రాంతములలో లభించు నీలిపూలు పూయు ఒకరకపు మొక్క; ~-*bitter,* దాని వేరునుండి తీసిన బలవర్ధకమైన ఔషధము; ~-*violet,* ముఖ్యముగా కాలిన పుండ్లకు చీము పట్టకుండుటకు వాడెడు ఒక వర్ణద్రవ్యము.

gentile, a. & n. యూదు జాతీయుడు కానట్టి (వ్యక్తి); (in Mormon use) Mormon జాతీయుడు కానివాడు; ~DOM n.; ఒక జాతికి, లేదా ఒకతెగకు సంబంధించిన, (a. & n. in Gram.) జాతిని సూచించెడు (పదము); క్రైస్తవేతరుడు, విగ్రహారాధకుడు.

gentilitial, a. ఒక జాతి, లేదా తెగ, లేదా వంశమునకు సంబంధించిన (~ *noun, name, insignia*).

gentility, n. అభిజాత్యము, పెద్దమనిషి యొక్క, లేదా కులీనురాలి అంతస్తు, హోదా, కులీనత (now rare); (usu. iron.) నాగరక వర్తనము, సామాజిక ఆధిక్యము, మర్యాద, సభ్యత, ఉన్నత వర్గములవారి అలవాట్లు, (*shabby* ~, నాగరకతను ప్రదర్శించ యత్నించుట).

gentle, a. (-*er*, -*est*), n., & v.t. 1. కులీనమైన, (Her.) వంశలాంఛనములు ధరించు హక్కుగల, (now only in ~ & *simple*, & in comb. as ~*folks*, GENTLEMAN); (జననము, రక్తము, వంశము, అనుసరణములు మొ.వి) ఉన్నతమైన, ఉత్తమమైన గౌరవనీయమైన, పెద్దమనుషుల తరగతికి చెందిన; || (arch.) ఉదారమైన, గొప్ప, మోమోటముగల (still playfully ~ *reader,* ఉదారపాఠక మహాశయా!, సాధువైన, శాంతమైన, (*the* ~*craft,* గాలమువేసి చేపలుపట్టుట), సులభముగా నిర్వహింపదగిన; ఉద్రేకింపని, కరకుదనములేని, (ఔషధము) నెమ్మదిగా పనిచేసెడు, ఘాటులేని, తీవ్రము కాని; (నియమము మొ.వి) కఠినముకాని; తగుమాత్రమైన (*a* ~ *heat*); క్రమమైన (*a* ~ *slope*); దయగల, కోమలమైన, సుకుమారమైన, (*the* ~ *sex,* స్త్రీలు); ~-*folk(s),* కులీనులు, సత్పురుషులు. 2. n. చేపల గాలమునకు కట్టెడి ఎర, మాంసమున పుట్టు ఒక పురుగు గ్రుడ్డునుండి వచ్చు క్రిమి; (pl., vulg.) ~folk, పెద్దింటివారు. 3. v.t. గుర్రమును మాలిమిచేసికొను.

gentlehood, n. శిష్టలక్షణము, కులీనత.

gentleman, n. (chiefly hist.); శ్రీమంతుల వర్గమునకు చెందినవాడు కాకపోయినను, వంశలాంఛనములుధరించు హక్కుగల సద్వంశసంజాతుడు, కులీనుడు; కొన్ని వృత్తులు మొ. వానిలో చేరినవాడు (arch.); || రాజకుటుంబమునకు, లేదా శ్రీమంతుని కుటుంబమునకు సంబంధించిన సద్వంశీయుడు (~ *in waiting* etc.; ~-*at-arms,* చక్రవర్తి అంగరక్షకుడు); ఔదార్యాది సాహసగుణములు, మంచి భావములు, మంచి పెంపకముగల వ్యక్తి (*the* ~*'s psalm,* Ps. XV); సమాజమునందు ఉన్నత స్థానముగల వ్యక్తి ఐశ్వర్యము విరామముగల వ్యక్తి, (~ *at* LARGE); మనిషి (అనుటకు బదులు మర్యాదకై వాడెడు పర్యాయపదము పెద్దమనిషి), (pl., in voc.) ప్రేక్షకులలో పురుషుల నుద్దేశించిన సంబోధన, also in letters= మహాశయులారా!, Sirs; || (pl. as sing. n.) పురుషుల పాకీదొడ్డి; (Law) నిరుద్యోగి; (joc.) *old* ~, సైతాను, దయ్యము, *my* ~, నేను చెప్పుచున్న పెద్ద మనిషి, ~*'s*~, నౌకరు; || ~ *commoner* (hist.), Oxford & Cambridge విశ్వవిద్యాలయాలలో డిగ్రీ పుచ్చుకొనని విద్యార్థి; ~ *former,* వ్యవసాయముచేయు పల్లెటూరి పెద్ద మనిషి; || ~ RANKER; ~ *usher,* ఒక గొప్పవాని నౌకరు; ~*'s agreement,* (చట్టబద్ధముగాక కేవలము మాటమీద గౌరవముతో జరిగిన ఒప్పందము). ~HOOD, ~SHIP(1), nn.

gentlemanlike, a. పెద్దమనిషి తరహాగల, పెద్దమనిషిని పోలిన.

gentlemanly, a. పెద్దమనిషివలె భావించు, ప్రవర్తించు, లేదా కనబడు, శిష్టజనోచితమైన. ~INESS n.

gentleness, n. దయగలిగిఉండుట, మార్దవము; సాధుత్వము, సౌమ్యత, స్నిగ్ధత, అకస్మికత, తీవ్రత, నిటారుగానుండుట.

gentlewoman, n. (pl. -*en*). అభిజాతమహిళ, కులీనురాలు, మర్యాదగలస్త్రీ. ~HOOD n., ~LIKE, ~LY¹, aa., ~LINESS n.

gently, adv. ఉన్నతవంశములో పుట్టిన పురుషునివలె లేదా స్త్రీవలె (only in ~ *born,* గొప్పవంశములోపుట్టిన); శాంతముగా, తగుమాత్రముగా, మృదువుగా, మెల్లగా, సౌమ్యముగా, (as remonstrance) అంత వేగముగా కాకుండా మొ.; మెల్లగా, సుకుమారముగా, దయతోకూడినట్లుగా.

gentry, n. పెద్దమనుష్యులు, కులీనులు. nobles కు క్రిందివర్గమువారు, (derog., esp. *these* ~), ప్రజాసామాన్యము.

genual, a. మోకాలి సంబంధమైన.

genuflect, v.i. ముఖ్యముగా ధ్యానించుటకు మోకాలు వంచి మోకరిల్లు. ~OR, genufl-exION, nn., ~ORY a.

genuine, a. సిసలైన, స్వచ్ఛమైన, కల్తీలేని, యథార్థముగా ఉత్పత్తిస్థానమునుండి లేదా గ్రంథకర్తనుండి ఉత్పన్నమైన, సహజ ప్రకృతిగల, కృత్రిమముకాని, అన్వర్థమైన. ~LY² adv., ~NESS n.

genus, n. (pl. *genera*). (Logic) ఉపవంగడములు, వంశములతోకూడిన జాతి; (*highest* ~, ఉపవంగడముకాని ప్రధానజాతి; *sub-altern* ~, ఉపజాతి; (Zool., Bot.) సాధారణముగా పెక్కు తెగలతోకూడిన ఇతర వర్గములకంటె భిన్నమై సమాన అంగరచనా వైలక్షణ్యము కలిగియుండెడు జంతుజాతి, లేదా వృక్షజాతి; *the* ~ *Homo,* మానవ

జాతి); (loosely) రకము, వర్గము, తరగతి, తెగ, వరుస, జాతి.

-geny, suf. ఉత్పత్తిక్రమమును సూచించు నామవాచకము లేర్పడుటకు చేర్చు ప్రత్యయము: *anthropogeny,* మానవోత్పత్తి చరిత్ర, often with corresponding nouns in *-genesis* & adjectives in *-genetic.*

geo-, comb. form of Gk *ge* భూమి(Gk *geo-*), as ~ *dynamic,* భూమిలోని అంతర్నిహిత శక్తులకు సంబంధించిన, ~ *selenic,* భూమికి చంద్రునకు సంబంధించిన.

geocentric, a. భూకేంద్రమునుండి చూచి నట్లూహించిన; (~ *latitude of planet,* భూకేంద్రమునుండి చూచువానికి కనిపించు నట్టి గ్రహముయొక్క అక్షాంశము); భూమిని కేంద్రముగాగలిగిన (సూర్యుని కేంద్రముగా కలిగియుండనట్టి).

geode, n. చుట్టును స్ఫటికములు లేదా యితర ఖనిజములతోకూడిన బోలు (గల సంచయన శిల). **geodIC** a.

geod|esy, n. భూమి లేదా గొప్ప భూభాగముల ఆకృతి, వైశాల్యములకు సంబంధించిన గణిత శాస్త్రశాఖ. **geodesIC, geodetIC,** aa. (~*esic,* ~*etic, line,* రెండు బిందువుల మధ్యగల కనిష్ఠదూరము), **geodetICAL** a., **geodeticalLY²** adv., ~**esIST(3)** n.

geognosy, n. = GEOLOGY; ఒక మండలమునకు సంబంధించిన భూగర్భశాస్త్రము; కొన్ని ప్రత్యేక శిలలలోని ఖనిజముల లక్షణములు, వాని వర్గీకరణము, పంపకమునకు సంబంధించిన విజ్ఞానము. **geognostIC(AL)** aa.

geographic, -ic|al, aa. భూగోళశాస్త్రమునకు సంబంధించిన; (~ *latitude,* భూమధ్యరేఖాతలముతో భూమ్యుపరిభాగమునకు ఏబిందువువద్దనైనను గీచినచో లంబముగా నేర్పడు కోణము; ~*al mile,* భూమధ్యరేఖపై 1 రేఖాంశము సుమారుగా 2000 గజములు). ~**alLY²** adv.

geography, n. భూమ్యుపరితలము ఆకారము, భౌతిక లక్షణములు, నైసర్గిక, రాజకీయ విభాగములు, శీతోష్ణస్థితి, ఉత్పత్తులు, జనాభా మొ. వానిని గురించిన భూగోళశాస్త్రము (*mathematical, physical & political,* ~, ఆయా శాఖలను గురించిన శాస్త్రము); భూగోళశాస్త్ర విషయము; ఒక ప్రదేశమున భూమిలక్షణములు, భూవిన్యాసము; భూగోళశాస్త్ర గ్రంథము. **geoGRAPHER** n.

geologize, -ise, v.i & t. భూగర్భశాస్త్ర దృష్ట్యా స్థలములను పరిశీలించుట, నమూనాలను సేకరించుట మొ. వానికి కాలమును వినియోగించు: ఆ విధముగా (స్థలమును) పరిశీలించు.

geology, n. భూమిలోని గుల్లప్రదేశము, పొరలు, వాటి సంబంధములు, మార్పులు మొ.వానికి సంబంధించిన శాస్త్రము, భూగర్భశాస్త్రము; ఒక్కొక్క మండలపు భూగర్భలక్షణములు. **geologIC(AL)** aa., **geologicalLY²** adv., **geoLOGIST** n.

geomanc|y, n. పిడికెడు మన్ను నేలపై కొట్టి అప్పుడేర్పడినఆకారమునుబట్టి, లేదా యిష్టము వచ్చినట్లు కాగితముపై చుక్కలు పెట్టి ఆ చుక్కల వలన ఏర్పడిన ఆకృతిని బట్టి శకునము చెప్పు విద్య, భూశకున విద్య. ~**ER¹** n., **geomantIC** a.

geometer, n. క్షేత్రగణితజ్ఞుడు; గొంగళి పురుగు వలె నుండునది, దాని నడక తీరుచే భూమిని కొలుచుచున్నట్లు గోచరించునది అగు రెక్కలబండ జాతి పురుగు.

geometric, -ic|al, aa. క్షేత్రగణిత సంబంధమైన, క్షేత్రగణితశాస్త్రానుసారమైన (~*-al tracery,* వృత్తాకృతి, త్రిదళాకృతి మొ. క్షేత్రగణితాకృతులతో కూడిన చెక్కడపు పని; ~*al proportion,* రెండు భాగములందును సమాన నిష్పత్తి గలది, 1 : 3 :: 4 : 12; ~*al progression,* గుణోత్తర శ్రేఢి, గుణశ్రేఢి, 1 : 3 : 9 : 27 : 81; ~ *spider,* రేఖాగణిత చిత్రాకారములతో గూడు అల్లు సాలీడు). ~**alLY²** adv.

geometrize, -ise, v.i. & t. క్షేత్రగణిత పద్ధతులతో పనిచేయు, లేదా ఏర్పడు.

geometry, n. క్షేత్రగణితము; జ్యామితి, రేఖాగణితము, రేఖలు, క్షేత్రములు, ఘనాకృతులు - వీని ధర్మములు, సంబంధములు, పరిమాణము మొ. వానికి సంబంధించిన శాస్త్రము. **geometrICIAN** n.

geomorphology, n. భూపటలరచనావిజ్ఞానము, భూమి ఆకృతి, తత్త్వములను గురించిన విజ్ఞానము.

geophag|y, n. = DIRT-*eating.* ~**IST** (1) n.

geophysic|s, n. భూభౌతికశాస్త్రము ~**AL** a., ~**IST** n.

geopolitics, n. భూగోళ లక్షణములను బట్టి తెల్పు ఒక దేశపు రాజకీయ స్థితి.

geoponic, a. (pedantic or joc.). వ్యావసాయికమైన.

|| **Geordie,** n. (Sc. & north.). = COLLIER (all senses); Tyneside నివాసి.

George, n. **1.** *St* ~, Edward III కాలము నుండి England కు రక్షకఋషిగా Edward III చేతనే ఎన్నుకొనబడిన వ్యక్తి (*St* ~*'s day,* 23rd April; *St* ~*'s cross,* నిలువుగా అడ్డముగా ఎర్రని కమ్ములతో మధ్య కలియునట్లు చేసిన సిలువ). **2.** ఉత్తమ గౌరవాధికారలాంఛనమగు ఆభరణము, వజ్రము. **3.** || విమానములందు ఇతరుల ప్రేరణము లేకయే తనంతట తాను పనిచేయు వైమానికుడు (sl.). **4.** *Brown* ~, గోధుమవన్నె మట్టిపాత్ర; *by*~, ఒట్టు (oath) ను సూచించు పదము లేదా ఆశ్చర్యార్థకము; ||~ *Cross, Medal,* (abbr. *G.C., G.M.*), వీరోచిత కృత్యములకు 1940 సం॥లో నిర్ణయించిన బహుమతులు.

georgette, n. దుస్తులకు ఉపయోగించు ఒక రకము పల్చని సిల్కుగుడ్డ.

Georgian¹, a. George అను పేరుగల మొదటి నలుగురు రాజులు England ను పరిపాలించిన కాలమునకు సంబంధించిన; 5వ 6వ George ల కాలమునకు సంబంధించిన.

Georgian², a. & n. Caucasus లోని Georgia రాష్ట్రమునకు సంబంధించిన (వ్యక్తి, భాష); U.S. లో Georgia కు సంబంధించిన (వ్యక్తి).

Georgic, n. Virgil అను కవి వ్యవసాయమునుగూర్చి వ్రాసిన ~*s* అను కావ్యములో ఒక సంపుటము, (*first, fourth,* ~).

geostrophic, a. (meteorol.). భూభ్రమణముపైన ఆధారపడి ఉండునట్టి.

geotropism, n. భూమ్యాకర్షణశక్తికి సంబంధించిన చెట్ల పెరుగుదల; (*positive* ~, చెట్ల వేళ్ళు భూకేంద్రాభిముఖముగా పెరిగెడు లక్షణము; *negative* ~, కొమ్మలు భూకేంద్రమునకు విముఖముగా పెరిగెడు లక్షణము). **geotropIC** a., **geotropICALLY** adv.

geranium, n. కొంగముక్కువంటి పండ్లుగలిగిన అడవి ఓషధి మొక్కజాతులు, సువాసనగల ఆకులుగలిగి అందమైన పూలుపూయు pelargonium అను మొక్కల జాతులు; ఈ మొక్కలు పూచెడి పూలరంగువంటి సిందూర వర్ణము.

gerfalcon, n. ఏదేని ఒక ఉత్తరదిక్కు డేగ, Iceland లోని పెద్ద డేగ.

geriatr|ic, a జరాసంబంధమైన, ~ics n. pl., వార్ధకము, దానికి సంబంధించిన వ్యాధు లనుగూర్చిన వైద్యశాస్త్రభాగము. geriatrICIAN, ~IST(3), ~Y[1], nn.

germ, n., & v.i. 1. బీజము, క్రొత్తదిగ పరిణమింప సామర్థ్యముగల అంగక్రమము గల నిర్మాణభాగము; (~, సాధారణముగా స్త్రీసంబంధమగు ప్రత్యుత్పాదనకణము, opp. *sperm*), పిండము, అంకురము, మొలక; ముఖ్యముగా వ్యాధిని వ్యాపింపచేసెడి లేదా క్రిమి, సూక్ష్మజీవి, (~- CARRIER); (fig.) మూలము, మూలసూత్రము; (*in* ~, ఇంకను పరిణతి చెందని); ~*-cell*, ప్రత్యుత్పాదనము నకు ప్రత్యేకముగా శరీరమున సంయోగ బీజ మైన జీవకణ రసభాగముగానుండి, వ్యతిరేక లైంగిక సంపర్కమున క్రొత్త జీవకణ రస భాగముగా తయారుకాగల ఉత్పాదక బీజ కణము; ~*-plasm*, Weismann వాదము ప్రకారము వంశపారంపర్య లక్షణములు సంక్రమింపజేయు ~-cell లోని ముఖ్యాంశము. 2. v.i. అంకురించు, మొలకెత్తు (fig. only).

german[1], a. రక్తసంబంధముగల, సన్నిహిత బాంధవ్యమునకుసంబంధించిన, స్వంత (BROTHER, SISTER, COUSIN అను పద ములతో ప్రయుక్తము); = GERMANE.

German[2], a. & n. 1. Germany దేశమునకు, ఆ దేశప్రజలకు, భాషకు సంబంధించిన; (~ *measles*, ఒకరకపు పొంగువ్యాధి; ~ *Ocean*, ఉత్తరసముద్రము; ~ *sausage*, మసాలా చేర్చి అరకొరగా ఉడకబెట్టిన మాంసపు పూర ణము చొప్పించిచేసిన భక్ష్యము; ~ *text*, German అక్షరములవంటి ప్రాత అచ్చు అక్ష రములు; ~ *silver*, nickel, తుత్తునాగము, రాగికలిసిన తెల్లని మిశ్రలోహము. 2. n. Germany దేశపు పౌరుడు, German భాష; (*High* ~, ఒకప్పుడు దక్షిణప్రాంతమున మాట్లాడు భాషగానుండి ప్రస్తుతము సాహిత్య భాషగా వాడుకలోఉన్న Germany భాష; *Low* ~, High ~ కాక పడమటి Germany, English, Dutch మాండలికములు. ~ISH[1] a., ~ISM(2,3,4), ~IST(1,3), nn., ~IZE(2,3,4) v.t. & i., ~IzATION, ~izER[1], nn., **Germano-** comb. form., GermanoMANIA n., GermanoPHIL, GermanoPHOBE, aa. & nn., ~ophilIST, GermanoPHOBIA, nn.

germander, n. ఒకరకము మొక్క జాతులు; ముఖ్యముగా సిలిరంగు పూలు పూసెడి ~-*speedwell*.

germane, a. విషయమునకు సంగతమైన, సంగతికి సంబంధించిన, సన్నిహితమైన.

Germanic, a. & n. Germany దేశస్థులకు సంబంధించిన, (chiefly hist. ~ *Confederation*, ~ *Empire*); Teutonic జాతికి లేదా Teutonic ప్రజకు సంబంధించిన (of language, = ఆదిమ Teutonic భాష; హద్దును సూచించు పదముతో కూడ, *East* ~, Gothic మరియు Burgundia, Vandal వంటి మరికొన్ని నష్టమైనభాషలు; *North* ~, Scandinavia దేశభాష; *West* ~, High & Low German, English, Frisian, Dutch మొ. భాషలు; see also INDO-~).

germanium, n. పెళుసైన తెల్లని లోహ పదా ర్థము.

germicide, n. & a. ముఖ్యముగా వ్యాధిజనక మైన క్రిములను నాశము చేయు శక్తిగల (పదార్థము). germicidAL a.

germinal, a. క్రిములకు సంబంధించిన, క్రిమి లక్షణములు గల; తొలి పరిణామావస్థలో ఉన్న. ~LY[2] adv.

germin|ate, v.i. & t. అంకురించు, మొలకెత్తు, మోసులు వేయు. (lit. & fig.); మొలిపించు; మొలకెత్తించు, వర్ధిల్ల చేయు (trans.), ఉత్పత్తిచేయు. ~ANT a. (intr. usu. fig.), ~ATION, ~atOR, nn., ~ATIVE a.

germon, n. పొడుగు రెక్కలు గల ఒకరకపు సముద్రపు చేప.

gerontocracy, n. వృద్ధుల పరిపాలన, ప్రభు త్వము, వృద్ధ పాలకసమితి.

gerontology, n. వార్ధకమునకు, తత్సంబంధ మైన వ్యాధులకు సంబంధించిన విజ్ఞానము, జరావిజ్ఞానము.

-gerous, suf. కలుగజేయు, జనకమైన; *frondigerous*, పత్రజనకమైన.

gerrymander, (erron.) || Jerry-, v.t. & n. 1. ఒక పక్షమునకు గాని, ఒక తరగతికి గాని ఎన్నికలందు అనుచిత పరిచయము లభించుటకు అన్యాయముగా నియోజకవర్గము మొ. వానిలో కుతంత్రము పన్ను; ~ER[1] n. 2. n. అట్లు కుతంత్రము పన్నుటకు చేయు అసత్య ప్రచారము.

gerund, n. తుమున్నర్థకము, క్రియార్థకసంజ్ఞ, భావార్థకము, తద్ధర్మార్థకము; -ING[1] తో కూడిన క్రియా నామవాచకము, క్రియ యొక్క పనిని నిర్వహించుచు ప్రయోగింప బడునది (*his doing this is doubtful*); ~-*grinder*, Latin భాషాధ్యాపకుడు. gerundIAL a.

gerundive, a. & n. క్రియార్థక సంజ్ఞకు సంబంధించిన(ది), క్రియార్థక సంజ్ఞను పోలి న(ది), కృదంత విశేషణము; (n.; in L Gram.) *that should be done* అను అర్థము గలిగిన, gerund stem నుండి యేర్పడిన క్రియావిశేషణము. gerundivAL a., ~LY[2] adv.

gesso, n. చిత్ర, శిల్ప కళలందు వాడుటకు తయారుచేసిన ఒకరకపు సీమసుద్ద. [It.]

gestalt, n. (psych.). సమగ్రాకృతి, సమ ష్టిగా ఏర్పరచినదానినుండి ఒక్కొక్క ప్రత్యేక భాగము ప్రతి మరియొకదానిలో మార్పు కలుగజేయుట; సమష్టివస్తువు దాని అవయవ సముదాయముకన్న పెద్దదిగా నుండును; chiefly attrib., as ~ *psychology, theory*. [G = ఆకృతి, మాదిరి]

Gestapo, n. Nazi పాలనలోని German గూఢచారి. [G, *Ge*heime *Sta*ats-*Po*lizei]

gestation, n. గర్భధారణమునుండి శిశుజననము వరకు గల కాలము, గర్భావధి.

gestatorial, a. ~ *chair*, కొన్ని ఉత్సవ సమయములందు Pope ను ఊరేగించు కుర్చీ.

gesticul|ate, v.i. & t. మాటలతోగాని, మాటలకు బదులుగాగాని అవయవములను కద లించుచు భావమును ప్రకటించు, అభినయించు, అట్లు భావమును వ్యక్తముచేయు. ~ATION, ~atOR, nn., ~ATIVE, ~atORY, aa.

gesture, n., & v.i. & t. అవయవము యొక్క లేదా శరీరముయొక్క భావసూచక చల నము, సంజ్ఞ, అభినయము; భావసూచకమైన అభినయము, లేదా అలంకారికోపాయము; (transf.) ఎదుటివారి అభిప్రాయమును రాబట్టుటకు వేయు ఎత్తు లేదా తన (స్నేహ పూర్వకమైన) అభిప్రాయమును తెలియ జేయుటకు వేయు ఎత్తు. 2. vb. = GESTICULATE.

get[1], v.t. & i. (past *got*; p p. *got*, & in comb. & arch. & U.S. *gotten*). 1. trans. (ప్రయత్నమువల్ల లేదా ఉపాయముతో,

సాధనముచేత) పొందు, సంపాదించు (~ *coal*, గనిలోనుండి బొగ్గునుతీయు, సంపాదించు), గడించు, ఆర్జించు (*cannot ~ a living*), లాభముపొందు (*got little by it*), గెలుచు; (~ *the upper hand, start, advantage, sun, wind, better, of* a person; ~ *the best of it*, గెలుచు, విజయముపొందు; ~ *fame, credit, glory*, etc.; ~ *knowledge* or *wind of*, ఆచూకీ తెలిసికొను, వదంతులు విను); learn *by heart* or *rote*, కంఠస్థముచేయు; లెక్కకట్టి ఫలితము తెలిసికొను (*we ~ 9.5 as the average*), బహుమతిగా, కూలిగాపుచ్చుకొను; ప్రార్థనవల్ల, అధికారరీత్యా, విచారణ మూలమున రాబట్టుకొను; (*could not ~ leave, any supper*); కలిగిఉండు (కోరినదేదైనను, as *rest*, one's *way*, *speech of* someone, *a sight of, possession of*; ~ *religion*, మతమును స్వీకరించు); సంగ్రహించు (idea etc.: also ~ *it into* one's *head*, మనస్సుకు నచ్చు; ~ *measles*; ~ person or thing *on the brain*, ఒక వ్యక్తినిగురించి లేదా వస్తువునుగురించి అదేపనిగా ఆలోచించు; ~ *on* one's *nerves*, చీకాకుపడు); (కథ మొ. వి) ~ *wind*, ప్రఖ్యాతమగు; ఒకనికి బాధకలుగజేయు, బాధ అనుభవించు, అదృష్టము లేదా శిక్ష అని స్వీకరించు, (*fall, blow, the worst of it, six months*; ~ *it*, శిక్షింపబడు, దూషింపపడు; ~ *the* BOOT[1], SACK[1], MITTEN); (with *for* ind. obj.) సంపాదించు, కలుగజేయు; (*got him a place; we can ~ it for you*); (చేప మొ.వానిని) పట్టుకొను, (పంటను) లోపలికితెచ్చు, ఇంటికి తీసికొనిపోవు; (colloq.) కష్టముకలిగించు, కలవరపరచు, వాదములోపట్టుకొను, చిక్కించుకొను, (esp. in perf. & past); (colloq.) (వ్యక్తిని లేదా వస్తువును) అర్థముచేసికొను; (colloq.) (విందు మొ. వి) స్వీకరించు, ఆరగించు; (colloq. in perf.) కలిగిఉండు (*have not got a penny; it has got to be done*, అది జరిగితీరవలెను; (now usu. only of animals) కను, ఈను; (with compl.) తేగలుగు, ఉంచగలుగు (*got it over* or *across* see below), *through door room* etc.); ఒకస్థితికితెచ్చు (~ *with* గర్భమును కలిగించు; ~ *them rea* person *upon* a subject, ఒక విషయ

గురించి ఒకవ్యక్తిచేత మాట్లాడించు; ~ *ship under way*, ఓడను బయలుదేరజేయు; esp. with p.p. ~ *it done, got the laws obeyed*); అవయవము గాయపడు (*got my wrist dislocated; shall ~ my feet wet*), (వ్యక్తిని) ప్రేరేపించు, సమ్మతింపజేయు. 2. intr. చేరు (*to, from, into, out of, through, over, here, there, as far as*, etc.; *where has it got to?*, దానిసంగతి ఏమైనది; ~ *across* or *over* (sc. the footlighs), sl., ప్రేక్షకుల దృష్టిలోపడు, సాఫల్యమునొందు; ~ *there*, sl., కార్యము సాధించు, స్థానమునాక్రమించు, జయించు); sl. దూరముగపొమ్ము, వెడలిపొమ్ము; (with infin.) అలవాటుపడు (one *soon ~s to like it*); సాగించు (*they got talking*); అగు (~ *tired, hot, excited, drunk*; ~ *well, better*, వ్యాధినుండి కోలుకొను; ~ *clear, rid*, or *quit, of*; *~ *wise to*, తెలిసికొను, గుర్తించు; ~ *under way*, ఓడప్రయాణము చేయు; ~ *done with*, ముగింపునకుతెచ్చు; ~ *married*, పెండ్లిఅగు; ~ *used to it*, అలవాటుపడు; ~ *shelved*, మూలపడు, మూలపడవేయించు). 3. (With prepp.): ~ *at*, చేరు (~-at-ABLE a.), ~ hold of, నిజము తెలిసికొను, రూఢిపరచుకొను; (sl.) లంచమిచ్చు; (sl.) పైబడు, పరిహాసముచేయు, (*who are you ~ting at?*, often = ఎవరిని మోసగింప యత్నించుచున్నావు); ~ *into*, (colloq.) (బూట్లు, దుస్తులు) ధరించు, (సారాయి మొ. వి మెదడును) బాధించు, గజిబిజిపరచు; ~ *off*, ఒప్పందము మొ.వానినుండి దిగజారు, విడుదలపొందు; (పచ్చగడ్డి మొ. వానిమీద) ఉండకుండు; ~ *on*, (గుర్రము మొ. వి) అధిరోహించు; rise on one's *feet* or *legs* to speak in public, బహిరంగముగా ప్రసంగించుటకు తనంతట తాను లేచు; ~ *over*, (కష్టమును) దాటు, అధిగమించు, నమ్మజాలనట్లు (సాక్ష్యము, వాదము)చూపు; (వ్యాధి)నుండి కోలుకొను, లేదా (ఆశ్చర్యము)నుండి తేరుకొను; (పని) సాధించు, (దూరము) ముగించు; (sl.) మోసముచేయు; ~ *round*, బుజ్జగించు, తప్పించుకొను; ~ *through*, ముగింపునకు తెచ్చు, (Lords, Commons, మొ. వారిచే) Bill మొ. వానిని అంగీకరింపజేయు, (కాలము) గడిపివేయు; ~ *to*, (వ్యాపా

రము మొ వి) ప్రారంభించు; ~ *upon*, = ~ on. 4. (With advv.); ~ *about*, ఒకచోటినుండి మరొకచోటికిపోవు, జబ్బుపడి లేచినతర్వాత నడువనారంభించు; (వదంతులను) ప్రచారముచేయు; ~ *abroad*, (of rumours) = ~ about; ~ *along*, ముందుకు సాగిపోవు, జయముపొందు, మంచిచెడ్డలను అనుభవించు, ఏమియులేక నిర్వహించు, కలిసి ఐకమత్యముతో జీవించు, (colloq.) ~ *along with you!*, దూరముగాపొమ్ము, ఛీ. పో!; ~ *away*, తప్పించుకొనిపోవు, బయలుదేరు, (imperat.) వెళ్ళిపో!; ~ *away with it*, తన ప్రయత్నమున సాఫల్యమునొందు, పరిహారము చెల్లింపకుండ తప్పించుకొను, నెగ్గుకొనివచ్చు; ~ *back*, ఇంటికి తిరిగివచ్చు, (పోయిన వస్తువును రాబట్టుకొను; ~ *back* one's or ~ *some o* one's *own*, sl., పగపట్టు); ~ *down*, క్రిందికిదిగు; ~ *in*, M.P. గా ఎన్నికఅగు, బండిఎక్కు, (పంటను) ఇంటికిచేర్చు, (అప్పులు మొ. వి) వసూలుచేయు, (పని మొ. వి) సకాలములోచేయు, దెబ్బవేయుటలో విజయముపొందు; ~ one's *hand in*, ఏదో పనిలో సుఖముగఉండు, *can't ~ in a word* EDGEWAYS; ~ *off*, తప్పించుకొనిపోవు, (t. & i.), ఆరంభించు, నిద్రపోవు, విడుదలపొందు, లేదా క్షమింపబడు, ప్రత్యేక శిక్షకొరకు లేదా శిక్షతో విడువబడు, (వ్యక్తికి) తేలికశిక్షను లేదా విడుదలను సంపాదించు; ~ *off with*, అనుకూల ప్రణయసంబంధము కలిగిఉండు; ~ *on*, ప్రదర్శించు, చూపు (అడుగువేయుట; ~ *a move on*, sl., బయలుదేరు), ముందుకు సాగిపోవు, అభివృద్ధిని కలుగజేయు; (~ *on* or ~ *out*, పనిచేయుము, లేదా పొమ్ము), వర్ధిల్లు, బాగుపడు, ఏమియులేక నిర్వహించు, సమ్మతించు లేదా సరిపుచ్చుకొను; *be ~ting on for*, (వయస్సు మొ. వానిని) సమీపించు; *~, *on to*, అర్థముచేసికొనగలుగు; ~ *out*, (imperat.) దూరముగాపో!, ఛీపో!; బహిరంగమగు, బయటికితీయు, ఉచ్చరింపగలుగు, ప్రకటించుట మొ. వి, cricket ఆటనుంచి తొలగించు, తొలగింపబడు; ~ *out of*, బయటపడు, తప్పించుకొను; (*got out of bed on wrong side*, చికాకుగాఉన్నాడు; ~ *out of sight*, one's *depth*, మాయమగు, నిలుచుండలేనంత లోతు నీళ్ళలోనుండు;

~ *out of hand*, చేయిదాటిపోవు, మరియు పని మొ. వి ముగించు), (అలవాటును) క్రమముగా వదలు, (చేయకుండ) తప్పించుకొను, (వ్యక్తి)నుండి (సమాచారము లేదా ధనము) రాబట్టు; ~ *over*, కష్టమైన పనిని ముగించు; ~ *through*, గమ్యముచేరు, లేదా చేర్చు, (of Bill) parliament లో అనుమతింపబడు, పరీక్షలో ఉత్తీర్ణతనొందు; ~ *through with*, చేసి ముగించు, నిభాయించు; ~ *together*, చేర్చు, ప్రోగుచేయు (t. & i.), చర్చలో, పథకము మొ. వాని అభివృద్ధిచేయుటలో ఏకమగు; ~*-together*, n., (సాంఘిక) సమావేశము; ~ *under*, (నిప్పును) చల్లార్చివేయు, తగ్గించివేయు; ~ *up*, ముఖ్యముగా ప్రక్కపైనుండి లేచు, ముఖ్యముగా గుర్రముపైకిఎక్కు, (అగ్ని, గాలి, సముద్రము) తీవ్రమగుట కారంభించు; (of game) పైతొడుగులో నుండి బయటికివచ్చు, (of cricketball) నేలమీదపడి విసురుగా పైకిలేచు, ఏర్పాటుచేయు, వడచు, (of laundress) linen ను శుభ్రము చేయు, ఇస్త్రీచేయు, (ఇతరులకు) చూపదగినవిగాచేయు; (hair, the person, mounting of play, binding & print of book) అందముగా కనిపించునట్లుచేయు, రేగజేయు, రేపు, make rise; (*I got my, his, back up*, నేను ఆగ్రహపడితిని, అతనికి ఆగ్రహము కలిగించితిని); కలుగజేయు (~ *up steam*, engine పనిచేయుటకు తగినంత ఆవిరి తయారుచేయు, (also fig.) ఒకనికి కోపముకలిగించు, శక్తికలిగించు; || ~ *the wind up*, sl., భయపడు), బూటకపు ఉద్రేకమును కలుగజేయు, పరీక్షకై విషయమున కృషిచేయు, విషయమును గట్టిచేసికొను). ~tABLE a.

get², n. (ముఖ్యముగా జంతువుల విషయమై వేటకాండ్ల భాషలో) పుట్టించుట, సంతానోత్పత్తి, సంతతి.

getaway, n. (Esp. of thieves etc.). పలాయనము, as *make* one's ~.

get-up, n, ముస్తాబు, అలంకరణము, గ్రంథ ముద్రణము తీరు.

geum, n. గులాబీ మొక్కవంటి మొక్కల జాతులు.

gewgaw, n. ఆడంబరమైన ఆటవస్తువు లేదా ఆభరణము, అల్పమూల్యాభరణము; పనికిమాలినది, డంబముగా కనిపించునది అగు, అల్పమైన వస్తువు.

gey, adv. (Sc.). చాల, మిక్కిలి, (also adj. ~ & —, in same sense).

geyser, n. వేడినీటి బుగ్గ, ఊట; || నీరు కాచుకొను ఉపకరణము.

Ghanaian, a. & n. Ghana (తొలుత ఇది Gold Coast colony) దేశమునకు సంబంధించిన (వ్యక్తి).

gharry, n. (Anglo-Ind.). భారతదేశములోని బండి, (సాధారణముగా గుర్రముచే లాగబడు అద్దెబండి).

ghastl|y, a. & adv. ఘోరమైన, భయంకరమైన, భయము అసహ్యము కలిగించెడి; (colloq.) అభ్యంతరకరమైన; మృత్యువు వంటి, పాలిపోయిన, దారుణమైన, ఘోరమైన; (of smile etc.) బాధాకరమగు బలవంతమైన నవ్వు; (adv., chiefly with adj. as ~ *pale*), భయంకరముగా. ~ILY² adv., ~INESS n.

gha(u)t, n. (Anglo-Ind.). *Eastern, Western G~s*, దక్షిణ హిందూస్థానములో తూర్పున, పడమట గల కొండల వరుసలు, (తూర్పు కనుమలు, పడమటి కనుమలు); కనుమ, రెండు కొండల సందు త్రోవ; నదిలో స్నాన ఘట్టమునందలి మెట్ల వరుస; *burning-~*, శ్మశానఘట్టము.

Ghazi, n. మతాంతరుల నెదుర్కొను మహమ్మదీయుడు.

ghee, n. ఘృతము, నెయ్యి.

gherkin, n. ఊరగాయకు ఉపయోగించు ఆకుపచ్చ రంగు గల చిన్న దోసకాయ.

ghetto, n. (hist.; pl. ~s). నగరమున యూదులుండు పేట. [It.]

Ghibellin|e, n. & a. 1. మధ్యయుగమునాటి Italy చక్రవర్తి తరపు కక్షిదారుడు, (opp. GUELPH); ~ISM(3) n. 2. adj. ~es పక్షము నంటిపెట్టుకొని యుండెడు; ~es పక్షీయమైన.

ghost, n., & v.t. & i. 1. ప్రాణము, ఆత్మ (now only in *give up the ~*, చనిపోవు); దైవశక్తి, పరమాత్మ (now only in *Holy G~*, త్రిమూర్తులలో మూడవవాడు). 2. దయ్యము, జీవించినవారికి కనబడు మృత వ్యక్తిరూపము (*raise, lay, ~*, దయ్యము కనబడునట్లుచేయు, దయ్యమునకు ఉచ్చాటన చెప్పు), పిశాచము, దయ్యము; బక్కచిక్కిన వ్యక్తి; నీడ రూపమున నున్న స్థూలాకృతి ఛాయ (*not the ~ of a chance*, ఎవ్వరు కారు). 3. (opt.). దూరదర్శినిలో lens లోపము వలన కనిపించు ప్రకాశమైన చుక్క, లేదా మిథ్యాబింబము. 4. తాను వ్రాసి తన యజమాని పేర ప్రచురించుకొననిచ్చు కళాకారుడు, సాహితీవేత్త. 5. *~-word*, ఊహాకల్పిత పదము, as CELT², FYLFOT; *the ~ walks* (Theatr. sl.), జీతములు ఇవ్వబడినవి, ఇవ్వబడును; ~HOOD n., ~LIKE a. 6. vb. దయ్యమువలె చుట్టుకొని తిరుగు, సదా వెంటనుండు, ఆహారమునకు గాని, దొంగతనమునకు గాని సంచరించు, దయ్యము వలె నటించు; యజమాని పేర ప్రచురించుకొనుటకై రచనలు చేసిఇచ్చు, రచయిత వలె నటించు.

ghostl|y, a. (Arch.) పిశాచము వంటి; అమూర్తమైన, మతవిషయకమైన, లేదా పవిత్ర విషయములకు సంబంధించిన, (*our ~y enemy*, దయ్యము, శని; *~y father, adviser, director*, etc., ఒప్పుకొనుచున్న పాపములను విని విమోచన కలిగించు మతగురువు, *~y comfort, counsel*, etc., మతాచార్యుడిచ్చు ఓదార్పు, సలహా మొ.వి; *~y weapons*, మతవిషయకమైన వాదములు, అంతలు మొ. వి); పిశాచ సంబంధమైన, ~INESS n.

ghoul, n. ప్రాగ్దేశ కథలలో శవములను తిను పిశాచము, బేతాళుడు. ~ISH¹ a., ~ishLY² adv.

|| **ghyll**, var. of GILL².

giallo antico, n. Italy దేశపు శిథిలములలో కనిపించు పసుపురంగు చలువరాయి. [It.]

giant, n. & a. అతిమానుషాకారము గల మానవుడు, (Gk Myth.) భూమికి, స్వర్గమునకు, లేదా భూమికి, నరకమునకు పుట్టిన కుమారులలో దేవతలతో పోరాడినవాడు, మహా శక్తిసంపన్నుడు; అసాధారణమైన పొడవుగల వ్యక్తి, జంతువు, లేదా వృక్షము; అసాధారణ సామర్థ్యము, ధైర్యము, బలము మొ.వి గల వ్యక్తి, అద్భుత వ్యక్తి, (*there were ~s in those days*, మన తండ్రులు మనకంటె శ్రేష్ఠులుగా నుండిరి); ~ *cement*, ఎక్కువ జిగురు గల సిమెంటు; *~-powder*, ప్రేలెడి ఒకరకము చూర్ణము; || *~('s)-stride*, రంగులరాట్నము వంటి వ్యాయామ పరికరము; ~ESS¹ n., ~ISM n., ~-LIKE a. 2. adj. అసాధారణమైన పరిమాణమునకు, లేదా శక్తికి సంబంధించిన, రాక్షస శక్తికి సంబంధించిన, అద్భుతమైన, విపరీతమైన, (often in plant names).

giaour, n. (Turky దేశములో మతవిషయక ముగ నిందార్థములో వాడెడు పదము), అవి శ్వాసి, ముఖ్యముగా క్రైస్తవుడు. [Pers.]

gib, n. (యంత్రములోని భాగమును దాని స్థానములో బిగించిఉంచుటకు వాడెడు) సీల, బిరడా, మర; సూది, లేదా చీలిక మధ్య నుండు కొయ్య.

gibber, v.i. & n. 1. అస్పష్టముగా గబగబ మాట్లాడు(ట), తోక లేని కోతి వలె అస్పష్టమైన ధ్వనులు చేయు(ట). 2. n. గబగబ మాట్లాడు వేగము లేదా ధ్వని.

gibberish, n. అర్థముకాని ప్రసంగము, నిరర్థక ధ్వనులు, అపభ్రంశమైన భాష, తప్పులతో, లేదా వ్యాకరణవిరుద్ధముగా మాట్లాడుట.

gibbet, n., & v.t. 1. (Orig.) ఉరికంబము; (later) ఉరితీయబడినవాని దేహమును వ్రేలాడదీయు కంబము; ఉరితీయుట వలన వచ్చు మరణము. 2. v.t. ఉరికంబమున వ్రేలాడ నిచ్చిచంపు; శవమును ఉరికంబమున వ్రేలాడ నిచ్చు; ఉరికంబమునందు వలె వ్రేలాడదీయు; అప్రతిష్ఠపాలు చేయు.

gibbon, n. ముఖ్యముగా ఇండియాలోని చిన్న దీవులలో కనిపించు పొడవు చేతులు గల ఒక రకపు తోకలేని కోతి.

gibbous, a. గుబ్బగా, లేదా ఉబ్బెత్తుగా ఉన్న; (of moon or planet) కాంతిమంతమగు భాగము సగముకంటె ఎక్కువగా గల; గూను గల, కుబ్జాకారమైన. gibbOSITY n., gibboso- comb. form, ~LY[2] adv.

gibe, jibe, v.i. & t., & n. వెక్కిరించు, పరిహసించు, ఎగతాళి చేయు; n. పరిహాసము. వెక్కిరింత, ఎగతాళి. gibER[1] n., gibingLY[2] adv.

giblets, n. pl. బాతునుకోసి వండుటకు పూర్వము తీసిఉంచిన కాలేయము, అంతర జఠరము, రెక్కలు, కాళ్ళు మొ. భాగములు; *giblet soup,* ఆ భాగములతో కాచిన పులుసు.

gibus, n. ఒకరకపు దొరటోపీ. [*G*~, అట్టి టోపీ చేసినవాడు].

giddy, a., & v.t.& v.i. 1. కళ్ళు తిరుగుచున్న, పడబోవుచున్నట్లున్న, (*with* sickness, success, etc.); కళ్ళుతిరుగు; తలతిరుగునట్లుచేయు. *a ~ precipice, maze, success*); దిగ్భ్రమ చెందు వేగముతో గుండ్రముగా తిరుగు; మత్తెక్కిన, జాగ్రత్తగా మండలాలని, ఉద్రిక్తుడుకాగల, నిష్ప్రయోజనమైన. (*play the ~ goat,* అవివేకి), అస్థిరమైన, చంచలమైన; || *~-go-round,* MERRY[2]-go-round; giddiLY[2] adv., giddiNESS n. 2. vb. తలతిరుగునట్లు చేయు, తలతిరుగు నట్లగు.

gift, n., & v.t. ఇచ్చుట, దానము (*would not have it at a ~,* ఉచితముగా ఇచ్చినను అక్కరలేదు; *the living is in the ~ of—,* అత డీయవలసినదే; *came to me by free ~*); (Law) ఆలోచించకుండా ఆస్తిని ఇతరులకు సంక్రమింపచేయుట; దానమిచ్చిన వస్తువు, బహుమానము, విరాళము; దైవదత్తమైన మనశ్శక్తి, భగవంతుని వరముగా చెన్నదగిన గొప్పగుణము, వరము (*~ of* TONGUES); సహజమైన శక్తి (*~ of the* GAB), ప్రతిభ; giftED[2] a.; *~-book,* కానుకగా ఇచ్చినట్టి లేదా ఈయదగిన పుస్తకము; *~ coupon,* బహుమతిని గ్రహింప యోగ్యతగల సంఖ్యగుర్తు గల రసీదు; ~-HORSE; దానముగా ఈయబడిన గుర్రము; **giftie** [-Y[2]] n. (Sc.; *the ~ie gie us to see oursels as others see us*). 2. v.t. బహూకరించు, ~గా ఇచ్చు; కానుకగా ఇచ్చివేయు.

gig[1], n. 1. రెండు చక్రములుగల తేలికైన చిన్నగుర్రపు బండి, (*~-lamps,* sl., కళ్ళజోడు; *~ man,* గుర్రపు బండివాడు, మధ్యతరగతి వ్యక్తి. 2. తెరచాపలు, తెడ్లు వీనితో నడచునట్టిచిన్నపడవ; పందెములకు వాడు తెడ్ల పడవ.

gig[2], n. చేపలవేట కుపయోగించు ఒకరకపు బల్లెము.

gigant|ic, a. ఆకృతి, పరిమాణము మొ. వాని యందు రాక్షసుని పోలిఉండు; అసాధారణమైన పెద్ద ఆకృతిగల; ~ESQUE a., ~ICALLY adv.

giggle, v.i., & n. 1. కపటముగల, అసభ్యమైన, లేదా శిక్షణలేని పిల్లవలె కికిలిగానవ్వు; ముసిముసిగా నవ్వు, నగము అణచుకొని తెరలుతెరలుగా నవ్వు. 2. n. అట్టి నవ్వు.

giglet, -ot, n. కికిలిగా నవ్వెడు ఆడుపిల్ల.

gigmanity, n. ఉన్నత భావములు లేక వస్తువాహనములకే ప్రాధాన్యమిచ్చి మురిసెడి, పాలస్తీనుయోధులు, మధ్యతరగతి ప్రజలు.

gig-mill, n. వస్త్రములపై ఉంగురునేత చేయుటకు వాడు యంత్రము; ఆ యంత్రముండు భవనము.

gigolo, n. (pl. ~s). ధనికులైన స్త్రీలతో జంటగా నాట్యముచేసి ధనము సంపాదించుటయే వృత్తిగా గలవాడు. [F]

gigot, n. గొర్రెమాంసములో కాలిభాగము; *~ sleeve* = LEG*-of-mutton* sleeve. [F]

gila monster, n. Arizona, New Mexico, ప్రాంతములలోని పెద్ద విషపు బల్లి.

Gilbertian, a. అసందర్భపు చేతలతో నవ్వు పుట్టించెడి Gilbert & Sullivan సంగీత నాటకము (*a ~ situation*).

gild[1], v.t. (p.p. usu. *~ed* in the fully verbal use & in fig. use as adj., *gilt* as adj. in lit. sense), బంగారు మలాము చేయు (*~ pill,* క్లిష్ట పరిస్థితిని చక్కబరచు); gildER[1], gildING[1](2,4), nn.: ధనముతో (పరిస్థితి మొ.వి) మెరుగుపరచు; శృంగారించు, బంగారు వర్ణముచేతగాని వెలుగుచేతగాని అలంకరించు; మంచిమాటలచే ఉత్తేజపరచు; || *Gilded Chamber,* ప్రభువుల సభ; *~ed* or *gilt spurs,* knight పదవి చిహ్నము; *~ed youth,* పైలాపచ్చీసుగా తిరుగు ధనికవర్గపు యువకులు; *gilt-cup,* buttercup అను మొక్క.

gild[2]. See GUILD.

gill[1], n. (usu. pl.), & v.t. 1. చేపలు మరియు ఇతరజలచరముల శ్వాసావయవము; మొప్ప; కోడిపుంజు గడ్డముక్రింద వ్రేలాడు తోలు; కుక్కగొడుగుల లోపలిభాగమున కేంద్రమునుండి చుట్టును వ్యాపించు నిడుపాటి పలకలవంటి భాగములు; మనిషి దవడక్రింద, చెవిక్రిందగల మాంసము; (*rosy about the ~s,* మిసమిసలాడు, ఆరోగ్యముగా కనబడు); *~-cover,* చేప శ్వాసాయవములను కాపాడు అస్థిపంజరము; *~ -net,* ~s, ద్వారా చేపలనుపట్టు వల; -~ED[2] a. 2. v.t. guts తీసివేసి చేపను శుభ్రముచేయు; కుక్కగొడుగులలో ~s ను కోసివేయు; gill-net తో చేపలుపట్టు.

|| **gill[2],** n. అడవిపెరిగిన కొండ చరియ; కొండ వాగు.

gill[3], n. pint కొలతలో నాల్గవవంతు (|| కొన్ని ప్రాంతములలో ½ pint).

Gill[4], n. స్త్రీవాచకనామము; *Jack & ~* (or *Jill*), పిల్లవాడు, పిల్ల.

gillaroo, n. ఒకరకపు చేప. [Ir.]

gillie, n. 1. (hist.). Scotland లో ఒక అధికారి అనుచరుడు, నౌకరు. 2. Scotland లో ఆటగాని సేవకుడు, లేదా భాలుడు.

gillyflower, n. (now rare). లవంగాల వాసన గల ఎర్రని పుష్పము; అట్టి వాసనగల ఇతర పుష్పములు, as wallflower, white stock.

gilt¹, See GILD¹ (*cloth* ~, గిల్టు అక్షరములు ముద్రించిన గుడ్డతో పుస్తకమునకు బైండుచేయుట).

gilt², n. బంగారు మలాము, బంగారుపూత పూయుట (*take the* ~ *off the ginger-bread,* పై మెరుగుకాగితమును ఊడదీయుట); ~*-edged paper, securities, stocks,* etc., ట్రస్టీలకు అభిమతమగునట్లు పేర్లు మొ. వానిలో పెట్టుబడులుపెట్టుట.

gilt³, n. ప్రాయములోఉన్న ఆడుపంది.

gimbal, n. (pl. exc. in comb. *as* ~*-ring* etc.). ఓడమీది దిక్సూచిని, chronometer ను మట్టములో నిలిపిఉంచు, (సాధారణముగా వలయములు,కీలకములతోకూడిన) సాధనము.

gimcrack, n. & a. **1.** పైపై మెరుగులుగల వస్తువు, తళుకుబెళుకు వస్తువు, ప్రయోజనము లేని అలంకారము. ~ERY(5) n., ~Y² a. **2** adj. ఆడంబరమైన, తుచ్ఛమైన, అల్పమైన, ప్రయోజనశూన్యమైన.

gimlet, n. తొరపణము, ఛిద్రకము, బరమా, కొయ్యలలో రంధ్రముచేయు పనిముట్టు.

|| **gimmer,** n. (dial.). చిన్న ఆడుగొర్రె; (derog.) ఆడుది.

***gimmick,** n. (sl.). మాయోపాయము, ప్రచారముకొరకు, లేదా ఆకర్షించుటకుచేయు ఉపాయము.

gimp, gymp, n. తీగెకు, లేదా తాడుకు చుట్టబడిన పట్టు, ఊలు, లేదా నూలుపోగులతో చేసిన అంచు, లేదా పట్టీ; పట్టుదారముతో తయారుచేసి పైన తీగెతోచుట్టిన చేపలు పట్టెడి గాలము; (Lacemaking) జలతారు మొ. అల్లికపనిలో అంచులకువాడెడు ముతక దారము.

gin¹, n., & v.t. **1.** ఉచ్చు(వేయు),వల(విసరు); బోను(లో బంధించు) (n. & v.t.). **2.** బరువు సామానులు పైకెత్తు సాధనము. **3.** ప్రత్తి నుండి గింజలను వేరుచేయు యంత్రము. (vb. యంత్రముతో ప్రత్తినుండి గింజలను వేరుచేయు).

gin², n. ధాన్యము, లేదా malt నుండి తయారుచేసిన మద్యము, GENEVA¹; ~ & IT²; *pink* ~, చేదు రసములతో సువాసనగలదిగా చేయబడిన మద్యము; || ~*-palace,* ఆడంబరముగా అలంకరింపబడిన సారాయి అంగడి; ~ *sling,* రుచిగా తియ్యగా తయారు చేయబడిన America దేశపు చల్లని పానీయము. [GENEVA¹ కు సంక్షిప్తరూపము]

gingall, n. China, India దేశములలో పూర్వము బండి వంటి ఒకదానిపై ఉంచి ప్రేల్చెడి ఒక విధమైన తుపాకి.

ginger, n., a., & v.t. **1.** వంటకములలోను, ఔషధములలోను వాడెడు ఘాటు వాసన గల అల్లము(మొక్క), పంచదారలోను, చక్కెర పాకములోను వేసి భద్రపరచెడి అల్లము, (*black* ~, East Indies నుండి లభించు పొట్టు తీయని అల్లము; *white* ~, Jamaica నుండి లభించు పొట్టుతీసిన అల్లము; ~ *shall be hot in the mouth,* సుఖాభిలాష అమరమైనది). **2.** సత్తా, ఉద్రేకము, ప్రేరణము, (see vb; || ~ *group* in Parliament, పార్లమెంటులో చురుకుగా పని జరుగవలెనని ఒత్తిడి చేయు వర్గము. **3.** లేత ఎరుపుఛాయ కలిసిన పసుపురంగు(నకు సంబంధించిన) (n. & a.). **4.** ~ *ale, beer, pop,* అల్లము రుచి, వాసనగల, సోడా వంటి పానీయములు; ~-*-brandy,* అల్లము లేదా శొంఠి బ్రాందీ; హృదయోత్తేజకమైనపానీయము; ~ *bread,* బెల్లపు పాకముతో చేసి అల్లము, రుచి వాసన గలుగునట్లు తయారుచేసిన కేకు, (~ *bread nut,* ఆ రకములో చిన్న గుండీ వంటి కేకు; *take the* GILT² *off the* ~ *bread*) (adj., with allusion to fancy and often gilded shapes in which it was made) ఆడంబరమైన, పటాటోపము గల, డాంబికమైన (esp. ~ *bread Gothic*); ~*-nut,* = ~ *-bread nut;* ~*-race,* అల్లము వేరు; ~ *wine,* నీరు, చిదుగగొట్టిన అల్లము, పంచదార కలిపి పులియబెట్టిన British ద్రాక్ష సారాయి; ~Y² a. **5.** v.t. అల్లము వేసి ఘాటువాసన రుచికలిగించు; (fig.) (వ్యక్తికి) ఉద్రేకము కలిగించు.

gingerade, n. = GINGER *beer.*

gingerly, adv. & a. ఎవ్వరికిని ఎట్టి కీడు, దేనికిని ఎట్టి అపాయము కలుగనీయక, సద్దు చేయక, అతిజాగ్రత్తగా.

gingham, n. రంగు నూలుతో, లేదా linen తో తయారుచేసిన డోరియాలగుడ్డ; (colloq.) గొడుగు. [Du.]

gingili, n. (E.-Ind.) కమ్మని నూనెనిచ్చు నువ్వుగింజ(ల మొక్క), నువ్వులు; తిలలు.

gingival, a. దంతపు చిగుళ్ళకు సంబంధించిన.

gingko. Var. of GINKGO.

ginglymus, n. (anat.). రెండువైపులమాత్రము చలనము గల మడతబందు కీలు (e.g. మోచేతి కీలు). [Gk.]

***gink,** n. (sl.). (వింత) మనిషి.

ginkgo, n. (pl. ~*es*). China, Japan దేశములలో విసనకర్ర ఆకృతి గల ఆకులతో కూడిన చెట్టు.

ginseng, n. China, Nepal, Canada, తూర్పు U.S. దేశాలలో లభించు ఒక ఓషధి మొక్క (వేరు).

|| **gippo,** n. (army sl.). పులుసు, మాంసపు పులుసు.

|| **gippy,** n. (army sl.). Egypt దేశపు సైనికుడు.

gipsy, gy-, n. నల్లని చర్మము, వెంట్రుకలు గల్గి, బుట్టలల్లుకొనుట, గుర్రాల నమ్ముకొనుట, జోస్యము చెప్పుట మొ. వృత్తులతో జీవించు హిందూదేశమందలి అపభ్రంశ హిందీ భాష మాటాడు దేశద్రిమ్మరి జాతి వ్యక్తి; ఎరుకల జాతి వ్యక్తి; (playful) చిలిపి స్వభావము నల్లని దేహచ్ఛాయ గల స్త్రీ; ~*-bonnet,* ప్రక్కన వ్రేలాడు భాగములు గల కుళ్ళాయి; ~ *moth,* Europe లోని ఒక రకపు చీడపురుగు, ఆకులను నాశనము చేయునది; ~ *rose,* pin-cushion ఆకృతిలో నీలము, ఎంపు, తెలుపు రంగుల పూలుపూయు ఓషధి మొక్కల జాతి; ~ *table,* మూడు కాళ్ళ గుండ్రని మేజా. ~DOM, ~HOOD, ~ISM(2), nn., ~ISH¹ a., ~FY (usu. in p.p. ~*fied*) v.t.

giraffe, n. మచ్చలున్న శరీరము, పొడవు మెడ, కాళ్లు గలిగి ఒంటెఆకృతిలోనుండు Africa దేశపు చతుష్పాత్తు.

girandole, n. చక్రమువలె తిరుగు బాణసంచా, గుండ్రముగాతిరుగు చక్రమునుండి తారాజువ్వలను వదలుట; గుండ్రముగా తిరుగు నీటిధార; కొమ్మలుగల కొవ్వువత్తి నెమ్మె; మధ్య పెద్ద రాయి, దానిచుట్టును చిన్న రాళ్ళుగల కర్ణాభరణము, మెడలో అలంకరించుకొను ఆభరణము.

girasol(e), n. ఎరుపు ఛాయగల ఒకవిధమైన రత్నము, సూర్యకాంతమణి.

gird¹, v.t. (poet. or rhet; ~*ed* or *girt*). నడుముచుట్టును వస్త్రము జారకుండ బెల్టుతో కట్టు; (~ *oneself, one's loins,* పనిచేయుటకు నడుముబిగించి సంసిద్ధుడగు); శక్తిని,

అధికారమును ఇచ్చు; belt లో కత్తిని అమర్చు; మొలనూలు లేదా belt తో వస్త్రములను శరీరమున గట్టిగా బిగించు; (త్రాడు మొ. వానిని) చుట్టునుకట్టు. (నగరము మొ. వానిని) సేనలతో ముట్టడించు, చుట్టముట్టు, లేదా ముట్టడి సాధనములతో ఆవరించు.

gird², v.i., & n. అపహాస్యము(చేయు), గేలి (చేయు).

girder, n. దూలము; ఉక్కు లేదా ఇనుప దూలము; పైకప్పు, వంతెన మొ. వానిలో ఆధారమైన అల్లికరూపము లేదా ఇతర మిశ్ర రూప నిర్మాణము.

girdle¹, n., & v.t. 1. పటకా, లేదా (now usu.) నడుముకు చుట్టుకొను మొలనూలు; (orig. U.S.) రవికె; ఒడ్డాణము(వంటి వస్తువు), కటిబంధము, కటిసూత్రము; కోతపడిన వజ్రమును వస్తువులో తాపడము చేసినపుడుండెడి నడిమిఅంచు; (Anat.) మీది అవయవములకును, క్రింది అవయవములకును ఆధారముగనుండు అస్థివలయము (*shoulder* or *pectoral*, *pelvic*, or *hip*, ~); చెట్టుమీద బెరడు తీసివేసినపుడు చుట్టును పర్చడు వలయము. 2. v.t. మొలనూలుతో చుట్టునుకట్టు; వలయాకారముగా గంటుపెట్టి (చెట్టును) చంపు లేదా మరింత ఎక్కువగా ఫలింపజేయు.

|| **girdle²**, n. (Sc. & north.). రొట్టెలు కాల్చుటకు వాడెడు గుండ్రని ఇనుపరేకు, పెనము; ~ *cake*, అట్లు కాల్చి తయారు చేసిన కేకు.

girl, n. ఆడుపిల్ల, పెండ్లికాని పడుచు; (*old* ~, ఆప్యాయతను, లేదా అమర్యాదను సూచించుచు స్త్రీని, ఆడుగుర్రమును ఉద్దేశించి చేయు సంబోధనము, వర్ణనము; *the* ~*s*! వివాహితలు, అవివాహితలు అయిన ఆడుపడుచులు; పనిమనిషి, దాసి; ప్రేయసి, (often *best* ~); స్త్రీ (~ *friend*); ~ *guides*, బాలభట సంఘమువంటి బాలికలసంస్థ. ~-HOOD, ~ie [-Y³], nn., ~ISH¹ a., ~ishLY² adv., ~ishNESS n.

Girondist, n. & a. ఫ్రెంచి అసెంబ్లీలో moderate republican party కి సంబంధించిన (సభ్యుడు) (1791-3); అట్టి అభిప్రాయములుగల (వ్యక్తి).

girt¹, n. & v.t. 1. చదునుగాలేని గుండ్రని స్థలమునకు ఎగుడుదిగుడులతోసహా అడ్డముగా గాని గుండ్రముగాగాని కొలుచు కొలత. 2. v.t. చుట్టుకొలతను కొలుచు; (చెట్లు మొ. వానిని) ఆవకారము కొలుచు.

girt². See GIRD¹.

girth, n., & v.t. & i. 1. గుర్రముపై జీను భద్రముగా నుండుటకు కడుపుచుట్టును బిగించి కట్టెడి తోలుపట్టీ లేదా గుడ్డపట్టీ; కొంచెమించుమించు స్తూపాకారముగ నుండు వస్తువు చుట్టుకొలత; ~-*web*, చుట్టును కట్టు పట్టీకై వాడెడు నేతగుడ్డ. 2. vb. చుట్టుముట్టు; గుర్రము మొ. వానికి కడుపు చుట్టును కట్టు; పట్టీతో జీనును బిగించు; ఆ తోలుపట్టీ ఇంత అని కొలుచు.

gist, n. ఒక విషయము యొక్క సారాంశము.

gittern, n. తంత్రీ వాద్యవిశేషము, ప్రాచీన వాద్యమగు guitar వంటిది.

give¹, v.t. & i. (*gave, given*). ఇచ్చు,(ఒకరి) అధీనము చేయు; (ఈ క్రియ ద్వికర్మకక్రియ; కర్త్రర్థమున '*to*' లేకుండ వచ్చును. కర్మణ్యర్థమున '*to*' తోను, '*to*' లేకుండాను ప్రయోగింపబడును.); *I gave him a book*; *I gave £ 50 to the R.S.P.C.A.*; *I gave it him*; *he was ~n a book*; *a book was ~n him*; *the R.S.P.C.A. was ~n £ 50*; *£ 50 was ~n to*, or *~n, the R.S.P.C.A.* అపవాదములందును, ప్రయోగానర్హములైనపుడు తప్ప పై క్రమముగా కర్త్రర్థకర్మార్థముల ననుసరించి ప్రయోగింపనగును. 1. దానముచేయు, బహుమానముగా ఇచ్చు, వాస్తవముగ ఈయకయే స్వామిత్వమును నిశ్చయించు, (సొమ్ము) చెల్లింపక పోయినను లాభము మొ.వానిని కలుగజేయు, (abs.) దానమిచ్చు, లేదా విరాళము లిచ్చు; అనుగ్రహించు, కరుణించు; మర్యాదనిచ్చు, హృదయమిచ్చు; (of God etc.) మనశ్శక్తిని, బుద్ధిని ప్రసాదించు; ~ *me*, in (imperat., I prefer or admire, as ~ *me the good old times*); మరణశాసనపూర్వకముగా ఇచ్చు; కుమార్తె వివాహమునకు అనుమతి ఇచ్చు. 2. అందజేయు, స్వాధీనము చేయు; (ఆహారము మొ. వి) వ్యక్తి ముందు ఉంచు, (~ MITTEN, SACK¹, BOOT¹, cf. GET), (ఔషధము) ఇచ్చు; వాడు; (సందేశము, ప్రణయము, ప్రశంసలు మొ.వి) అందజేయు; ఒప్పగించు, స్వాధీనము చేయు, (~ *into custody* or *in* CHARGE¹); (వ్యక్తి మాట, గౌరవము మొ. వానిని) పణముగా ఇచ్చు, పూచీ యిచ్చు. 3. మార్పిడిగా లేదా చెల్లింపుగా ఇచ్చివేయు. చెల్లించు, విక్రయించు, (~ *as good as* one *gets*, మాటకు మాట దెబ్బకుదెబ్బ ముట్టచెప్పు; so ~ *a* ROLAND *for an Oliver*; ~ one *his due*, వానిలో ఉన్న మంచిని గుర్తించు; *would* ~ *the world*, one's *ears*, ఎట్టి త్యాగమైనను చేయ సిద్ధపడు). 4. వినియోగించు, అంకితముచేయు, అలవాటుపడు, (*gave his life to it*; *much ~n to these pursuits*). 5. ఇతరులకు బాధాకరముగనో, ఊరకయో (ఏదేని ఒక కార్యమును) కల్పించు (~ *him a kick*; ~ *a jump*, *cry*, etc.; ~ *orders*; ~ person one's *blessing*; ~ *you joy*, ఇట 'God' అనునది అధ్యాహార్యము. అనగా '*God give you joy*', అను ప్రయోగమున ప్రకృతము '*I wish*' అను మాటలు లోపించినవి; ~ *the time of day*, అభివందనము జేయు, (good morning; good evening, అనుట); అధికారికముగ (తీర్పు)చెప్పు, (~ *the case*, or *it*, *for* or *against* person; in cricket, ~ *batsman out* or *not out*); (p.p. of document), పత్రముపై తేదీ ఈయబడినది; గృహస్థుగా (నాట్యమును, విందును) సమకూర్చు, ఏర్పాటు చేయు. 6. చూపు, ప్రదర్శించు, ఇచ్చు, బయటపెట్టు, (~ person one's *hand*; ~ *a back*, కప్పదాటు వేయు; *The Times* ~*s the facts*; ~*s no sign of life*; *thermometer* ~*s 80° in the shade*); (ఒక కావ్యభాగము మొ. వానిని) చదువు, వల్లించు, గానము చేయు, నటించు, నిర్వహించు. 7. భాగస్వామిగా చేయు, తెలియజేయు, మూలమగు, (*gave me his sore throat*; *gave its name to the battle*; ~ *a piece of* one's *mind*, దూషించు, తిట్టు; ~ *to the world*, ప్రచురించు; ~ person *to understand, know* etc. సమాచారము తెలియచెప్పు, స్థిరముగా చెప్పు, నమ్మించు. 8. వంతులుగా విభాగించి ఇచ్చు, నియమించు; ఆరోపించు, ఇచ్చు, పూను లేదా ఊహించు (*he was ~n the contract, the name of John, quarters*; *under the ~n conditions*; *~n health, the thing can be done*). 9. ఉత్పన్నమైనదిగానో ఫలితముగానో ఇచ్చు, (*lamps ~ a bad light*; *analysis ~s the following figures*). 10. కలుగజేయు, లేదా కలిగి ఉండనిచ్చు, (*solitude ~s it its only charm*; *gave me much pain*;

this ~*s him a right to complain*; ~ *oneself trouble*, శ్రమ తీసికొను; ~ *oneself airs*, నటించినట్లుండు; *gave myself an hour to get there*; *was* ~*n a rest*). 11. భంగమైపోవు, సడలు, ఒత్తిడికి లొంగు, శ్రమ తీర్చుకున్నట్లు అగు, అవకాశమిచ్చు, తగ్గిపోవు. 12. (కిటికి, త్రోవ మొ.వి) కన బడు, అభిముఖమైయుండు, మార్గము చూపు, నడపు. 13. (In phrr. with obj.): || ~ one *best* (colloq.), ఆధిక్యమును అంగీక రించు; ~ *birth to*, కను, లేదా ప్రసవించు (lit. & fig.); ~ *chase*, వెంబడించుటకు బయలుదేరు; ~ *ear*, విను, ఆలకించు; ~ *ground*, వెనుకకు మరలు; ~ *it him* etc., (తరచు తీవ్ర) శిక్షను విధించు; ~ *child something to cry for*, కారణములేని యేడ్పుకు బిడ్డను దండించు; ~ one *what for*, sl., దండించు, లేదా తిట్టు; ~ *place* (*to*), వైదొలగు, ముందుఉండనిచ్చు, కొంతకాలము నిలువబెట్టనిచ్చు; ~ *rise to*, కారణమగు; ~ TONGUE; ~ *way*, దారియిచ్చు, వదలి పెట్టు, విరమించు, ఎదుర్కొనలేకపోవు, ఆక్ర మింపబడిఉండు, తొలగింపబడిఉండు, భంగపడు, సమ్మతినొసగు, దుఃఖము, మొ. అనుభ వింప, వదలు, ధర తగ్గిపోవు, కొడువేయ నారంభించు లేదా వేగముగావేయు. 14. (With advv.): ~ *away*, బహుమతిగా ఇచ్చి వేయు, (వధువును) వరునకు ఇచ్చు; మోస పుచ్చు, అపహాస్యముపాలు చేయు, రహస్యము బయటపెట్టు (esp. sl. ~*away the* SHOW[2]), బహుమతులు పంచిపెట్టు; ~ *back*, మరల సమకూర్చు; ~ *forth*, వెలువరించు, ప్రచు రించు, సమాచారము తెలుపు; ~ *in*, లొంగి పోవు, తగవులాట లేదా వాదించుట విర మించు, తగిన అధికారికి పత్రము దాఖలు చేయు, (p.p.) అనుబంధముగా చేర్చబడు; ~ *off*, (ఆవిరి మొ. వానిని) బయటికివదలు; ~ *out*, ప్రకటించు, వెలువరించు, పంచి పెట్టు, శ్రమ మొ. వానిచే డీలావడు, లేదా విరమించు; కొరవడు; ~ *over*, పనిచేయుట విరమించు, (అలవాటు మొ. వానిని) విడిచి పెట్టు, మానుకొను, అందచేయు (~*n over*, చెడుత్రోవలు మొ. వానికి వదలివేయబడిన); ~ *up*, రాజీనామాయిచ్చు, లొంగిపోవు, వదలుకొను (~ *up the* GHOST), పారి పోవువానిని పట్టుకొని తరుముకొని వచ్చు వారికి అప్పగించు, భావము మొ. వానికి వశుడగు, సంబంధము వదలుకొను, ప్రయ త్నము విరమించు, (refl. & p.p.) వినియో గించు, అలవాటుపడు, (దుష్టులకు సాయము చేసినవారి పేర్లు మొ. వానిని) బయటపెట్టు, బాగుకానిది, పరిష్కరింపరానిది అని నిశ్చ యించి చెప్పు, ఆశ వదలుకొను. givER[1] n.

give[2], n. ఒత్తిడికి లొంగుట, స్థితిస్థాపకత, (*there is no* ~ *in a stone floor*); ~ & *take*, ఇచ్చిపుచ్చుకొను పద్ధతి, రాజీపద్ధతి, ప్రసంగ వినిమయము.

given, a. కృదర్థములలో; *~ *name*, CHRISTIAN name.

gizzard, n. పక్షులు మొదటి కడుపులో ఆహార మును పక్వముచేసి జఠరరసముతో కలియు నట్లు చేయు రెండవ కడుపు; ఆంతరజఠరము; కొన్నిరకముల చేపలు, నత్తలు మొ.వాని మాంసలమైన ఉదరము; *fret* one's ~, బాధపడు; *sticks in* one's ~ (fig.), రుచిం చదు, సహించదు.

glabrous, a. (anat. etc.). రోమరహిత చర్మముగల, నున్నని చర్మముగల.

glacé, a. (వస్త్రము, తోలు మొ.వి) నున్నని, మెరుగుపెట్టిన; (పండ్లు) మంచులో ఉంచిన, చక్కెరపాకములో వేసిన. [F]

glacial, a. మంచుసంబంధమైన, మంచుమయ మైన; (Chem.) స్ఫటికాకారమైన, (Geol.) మంచుసంబంధమైన లక్షణముగల, మంచువల్ల కలిగిన, మంచుతోకూడిన; (~ *epoch, era, period*, ఉత్తరార్ధగోళము ఇంచుమించు పూర్తిగా మంచుతోకప్పబడిన యుగము, లేదా కాలము). ~LY[2] adv.

glaceated, a. హిమానీక్రియవలన నునుపు దేరిన, మంచుపలకచే కప్పబడిన. glaciATION n.

glacier, n. మిట్టనేలలందు గుమిగూడిన మంచు సమూహము, లేదా మెల్లగా ప్రవహించెడు నది, హిమనది. ~ED[2] a.

glacis, n. ముట్టడించిన శత్రువులను కాల్పు లకు గురిచేయుటకు అనువుగా కోట గోడ బయట పటవాలుగనుండు ప్రదేశము.

Gouda, n. హాలెండులోని ~ అనుచోట తయారగు ఒకరకపు జున్ను.

gouge, n., & v.t. 1. వడ్రంగములోను శస్త్రచికిత్సలోను ఉపయోగించు వంపుగోరు ఉలి. 2. v.t. దానితో కోయు, నరుకు, బొటనవ్రేలితో మనిషి కన్ను ఊడబెరుకు; గ్రుడ్లు పీకు.

goulash, n. 1. మాంసము, కాయగూరలు ఉడకబెట్టి చేసిన వంటకము. 2. (Contract Bridge) పేకముక్కలు కలుపకుండ అవే నలుగురికిని తిరిగి పంచుట.

gourd, n. ఆనపజాతి కాయ, ఆమొక్క; లోపలి గుజ్జు తీసివేసి ఎండబెట్టిన సొరకాయ మొ. వాని బుర్ర.

gourmand, a. & n. 1. భోజనప్రీతికల. 2. n. మృష్టాన్నప్రియుడు, రుచులు తెలిసినవాడు; తిండిపోతు. ~ISM(2) n.

gourmandise. See GORMANDISE.

gourmet, n. భోజన పదార్థములయొక్క, ముఖ్యముగా మధువుయొక్క రుచులు తెలిసినవాడు. [F]

gout, n. 1. వాతరోగము; (*rich, poor, man's* ~, తిండి, త్రాగుడు ఎక్కువైగాని, అవి లేకగాని వచ్చెడి రోగములు). 2. ~*-fly,* అను క్రిమివలన గోధుమపంటకు వచ్చు తెగులు. 3. బొట్టు, బిందువు. ~Y[2] a. (~*ies* as n. pl., వదులుగాఉన్న చెప్పులు). ~ILY[2] adv., ~INESS n.

govern, v.t. & i. 1. పరిపాలించు, ఏలు, నడిపించు, నిర్వహించు; (~*ing body,* అను పత్రి, బడి మొ. వాని పాలకసంఘము); (కోట, పట్టణము మొ.) సైనికాక్రమణములో ఉండు. 2. ప్రభుత్వ కర్తవ్యమును ప్రత్యక్షముగ నిర్వర్తించు; (*king reigns but does not* ~, పాలన నిర్వహించువారిని ఎంపికచేయుట మాత్రమే రాజు చేయును). 3. నిర్ణయించు, నియంత్రించు. 4. వర్తించు, నడచుకొను, conduct one*self* in some way; (తనను లేదా తన భావములను) నిగ్రహించుకొను. 5. శాసనము లేదా నియమము విధించు; (సమస్య) పరిష్కారమునకు తోడ్పడు. 6. (Gram., esp. of vb. or prep.) దానిపై ఆధారపడిన (నామవాచకము, విభక్తిని) కలిగియుండు; (నిర్దిష్టవిభక్తి ఒకటి) ఆవశ్యకమగు. ~ABLE a., ~aBILITY n.

governance, n. పాలనపద్ధతి, ఏలుబడి; అధికారము.

governess, n. ఉపాధ్యాయురాలు, ఇంట్లలో ప్రత్యేకముగా పిల్లల శిక్షణకై నియుక్తురాలగు ఉపాధ్యాయిని; || ~*-car(t)*, ఒకరకపు రెండుచక్రముల బగ్గీ.

government, n. GOVERNANCE (అను పదమునకు ప్రత్యామ్నాయముగా ప్రయుక్తమగు ఆధునిక పదము), పాలన; గవర్నరు పరిపాలనక్రింద ఉన్న ప్రాంతము, రాష్ట్రము; పరిపాలనావ్యవస్థ; ప్రభుత్వము; (|| *form a G~*, ప్రధానమంత్రి సహమంత్రులను ఎన్నిక చేసి ప్రభుత్వమును ఏర్పాటుచేయు); (Gram.) రెండు మాటలమధ్య సంబంధము; || *G~ house*, గవర్నరు ఉండు అధికార నివాసభవనము. **governmentAL** a., **governmentalLY**² adv.

governor, n. **1.** పాలకుడు, ఏలిక; మండలాధిపత్యమున నియుక్తుడయిన అధికారి; రాజప్రతినిధి; కోట పర్యవేక్షాధికారి; ఒక సంస్థ పాలకవర్గ సభ్యుడు లేదా అధ్యక్షుడు; జైలు అధికారి. **2.** నియామకుడు,యజమాని, తండ్రి. **3.** (mech.). gas, steam, నీరు మొ. వాని సరఫరాను తనంతతానే నియంత్రించు యంత్రభాగము. **4.** ఒకరకపు fishing-fly. **5.** ~ *general*, డిప్యూటీ గవర్నరులమీది అధికారి. **~generalSHIP** n., **~SHIP** (1,2) n.

|| **gowan,** n. (Sc.). ఒకరకపు పూలమొక్క, సూర్యముఖి.

gowk, n. (Dial.). cuckoo, కోయిలవంటి పిట్ట; అసందర్భముగ ప్రవర్తించు వ్యక్తి, మూఢుడు.

gown, n., & v.t. (స్త్రీలు ధరించు) అంగీ; (*tea ~, dinner ~*, etc.); (న్యాయమూర్తి, న్యాయవాది మొ. వారు ధరించు) వృత్తిసూచకమగు ఉడుపు; (*town & gown*, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయములోని ఇతర పౌరులు, పట్టభద్రులు); *~sman*, విశ్వవిద్యాలయ సదస్యుడు; (vb, chiefly in p.p.) ~ ధరించు.

goy, n. యూదుడు కానివాడు. [Heb.]

Graafian, a. ~ *follicle*, ~ *vesicle*, క్షీరదాల గర్భాశయములో అండముల నుత్పాదించు కోశములలో ఒకటి. [R. de *Graff*, Dutch anatomist d. 1673].

grab, v.t. & i., & n. **1.** హఠాత్తుగా లాగుకొను; బలాత్కారముగ ఆక్రమించుకొను, పట్టుకొను; బంధించు. (-) ~**bER**¹ n. **2.** n. హఠాత్తుగ పట్టుకొనుట; రాజకీయములలోను వాణిజ్యములోను అతివేగముగా వ్యవహరించుట; (mech.) పటకారు; చిన్న పిల్లలాడు ఒకరకపు చీట్లాట.

grabble, v.i. తడుము, దేవులాడు,(పిల్లలవలె) ప్రాకు.

grace, n., & v.t. **1.** సొగసు, ఆకర్షణ, అందము. **~FUL** a., **~fulLY**² adv., **fulNESS** n. **2.** ఔచిత్యము; (*cannot with any ~ ask him*; *have the ~ to*, do something that decency requires; *with a good ~*, మనఃపూర్తిగా చేసినట్లు; *with a bad ~*, అనిష్టముగా, ఏదో విధముగా). **3.** అలంకారము, ఆకర్షక లక్షణము; (*airs & ~s*, ఆడంబరముతో కూడిన మరియు ఆకర్షణతో కూడిన వర్తన). **4.** (Mus.; also *~-note, -notes*), మాధుర్యము అంతగా ప్రధానముకాక సొగసు కొరకు మాత్రమే చేర్చు అదనపు స్వరము. **5.** (Gk Myth.) the *G~s*, సౌందర్యాధిదేవతలయిన ముగ్గురు సోదరీమణులు (Aglaia, Enphrosyne, Thalia), సౌందర్యమును ఆకర్షణను ప్రసాదించువారు. **6.** వరము, అనుగ్రహము; (*be in* one's *good ~s*, వాని అనుగ్రహమునకు పాత్రమగు). **7.** దయచూపుటకు హేతువయిన నిర్బంధములేని పరపతి (*act of ~*, హక్కుగా అడుగుటకు వీలులేని వరము; *by the ~ of God*, రాజబిరుదములకు చేర్చబడునది); వరము. **8.** || (Univv.) విశ్వవిద్యాలయ నియమావళి మేరకు పట్టము గ్రహించుటకై తీసికొను సభానుమతి. **9.** (theol.). భగవంతునినిర్వ్యాజకృప, అవ్యాజకరుణ, దైవానుగ్రహము; (also *state of ~*), దైవాయత్తసామర్థ్యము మొ. **10.** వ్యవధి, గడువు (*give a day's, year's*, etc., ~; *days of ~*, బిల్లు సొమ్మైగాని (insurance) భీమా వాయిదా సొమ్మైగాని చెల్లించుటకు నిర్దిష్ట దినము తరువాత ఆలస్యమయినచో అంగీకరించు దినముల పరిమితి). **11.** క్షమ, అపరాధ క్షమాపణ; (*Act of ~*, పార్లమెంటు శాసనముచేసి యిచ్చు సార్వత్రిక క్షమాపణ). **12.** భోజనమునకు ముందుగాని తరువాతగాని చేయు సంగ్రహ వందన సమర్పణము; (*~-cup*, వీడ్కోలువేళ యిచ్చు ద్రాక్షాసవము). **13.** || *His, Her, Your, G~*, ప్రభువు లేదా Archbishop కు వాడు గౌరవ వాచకము. **14.** v.t. సొగసు చేకూర్చు, అలంకరించు; బిరుద ప్రదానముచేయు, గౌరవము చేకూర్చు.

graceless, a. భ్రష్టమయిన, నీతిబాహిరమయిన, నిర్లజ్జముగచేసిన; (rare) సొగసు లేదా హుందాతనము కొరవడిన. **~LY**² adv., **~NESS** n.

gracile, a. దుర్బలమయిన; (erron.) నాజూకైన. **gracilITY** n., దుర్బలత్వము; (*of literary style*), నిరాడంబరశైలి.

gracious, a. & int. **1.** ఆహ్లాదకరమయిన, సర్వసమ్మతమయిన (arch); (chiefly poet.) దయాళువయిన, సాదరమయిన; అనుగ్రహసహితమయిన; (of God) దయాపూర్వకమయిన, ఆశ్రితరక్షణశీలమయిన; **~LY**² adv., **~NESS** n. **2.** int. (Ellipt. for ~ *God*, as *good*) ~ *!*, *my ~ !*, excll. of surprise (also in *~me !*, ~ *goodness !*) ఔరా !.

grackle, n. ఒకజాతి పిట్ట, కొండ గోరింక, మైనాపిట్ట.

gradate, v.i. & t. (సూక్ష్మముగ) వర్ణచ్ఛాయ మారు; వర్ణచ్ఛాయ మారునట్లుచేయు; వర్గీకరించు.

gradation, n. (Usu. pl.). పరిణామములోని లేదా ప్రగతిలోని దశ(లు); అంతస్తు, తెలివితేటలు, సాంద్రత మొ.వాని పరంపర, మెట్లవరుస; (Philol.) స్వరపరిణామము. **~AL** a., **~alLY**² adv.

grade, n., & v.t. **1.** స్థాయి, స్థానము; అంతస్తు, వర్గము, పాఠశాలలో తరగతి. **2.** (Cattle-breeding) దేశీయ పశువును మేలిరకపు పశువుచే దాటించుటవలన పుట్టు సంగడము. **3.** (Zool.) ఒకే అభివృద్ధి దశలో ఒక వర్గము నుండి మరొక శాఖగా విడివడినట్లు ఊహింపబడిన వంగడము. **4.** (Philol.) స్వరపరిణామ శ్రేణిలో సాపేక్షస్థానము. **5.** వాలు, ఎక్కుటలోగాని దిగుటలోగాని వేగము (*on the up, down, ~*, లేచుట లేదా పడుట, lit. & fig.; **make the ~*, గెలుపొందు. **6.** v.t. తరగతులుగా విభజించు, వర్గీకరించు; తరగతి మారునట్లుకలుపు. **7.** (రోడ్డు, కాలువ మొ. వాని) వాలును తగ్గించు. **8.** (Cattle-breeding) మేలిరకపు వంగడములో సంపర్కము కలిగించు (~ *up*, అట్లు వంగడము గుణమును మెరుగుపరచు). **9.** (Philol., in pass.) స్వరపరిణామ క్రమము చేకూరు.

|| **gradely,** a. (obs. exc. dial.). అత్యుత్తమ

మయిన, అద్భుతమయిన; సుందరమయిన, మనోహరమయిన; సహజమయిన, నిజమయిన.

gradient, n. || వాలు, దిగుడు, ప్రావణ్యము, ఒక ప్రాంతమునుండి మరొక ప్రాంతమునకు పయనించునపుడు థర్మామీటరులోగానీ బరామీటరులోగాని సూచింపబడు ఆధిక్యము లేదా తగ్గుదల.

gradin(e), n. మెట్లుమెట్లుగ అమర్చిన దానిలో ఒక మెట్టు; (చర్చిలో) ఆల్టార్ వెనుకఉండు మెట్టు.

gradual^{1}, n. (చర్చిలో) Epistle కి, Gospel కి మధ్య పాడు గీతము.

gradual^{2}, a. క్రమేణ జరిగెడి. ~LY^{2} adv., ~NESS n.

graduand, n. (Sc.). పట్టభద్రుడు కానున్న వ్యక్తి.

graduate^{1}, n. పట్టభద్రుడు; (మందులు కలుపుటలో వాడు) ఔన్సు గ్లాసు.

gradu|ate^{2}, v.i. & t. పట్టభద్రునిగా ఆమోదించు, పట్టభద్రుడగు; వేర్వేరు భాగములు గుర్తించు; ఎక్కువ, తక్కువ వర్గములుగా అమర్చు; క్రమేణమారు; (ద్రావణమును) మరగించి చిక్కపడజేయు. ~ATION, ~atOR, nn.

gradus, n. లాటిన్‌లో పద్యము అల్లుటకు ఉపయోగించు ఛందోనిఘంటువు.

Gr(a)ecism, n. గ్రీక్ జాతీయము, గ్రీక్ సంప్రదాయము, ధోరణి, శైలి.

Gr(a)ecize, -ise, v.t. & i. గ్రీక్ రూప మిచ్చు; గ్రీకుల ననుసరించు.

Gr(a)eco-, comb. form of L *Graecus* GREEK, as ~-*Roman* ~MANIA(C) nn., ~PHIL a. & n.

graffito, n. (pl.-*i*). Pompeii లో ఉన్న మాదిరి భిత్తిచిత్రణ, గోడమీది వ్రాత. [It.]

graft^{1}, n. & v.t. 1. (మరొక మొక్కలో గంటుపెట్టి దానిలో చొనిపి అంటుకట్టెడి) రెమ్మ; (Surg.) ఒకచోటినుండి తీసి మరొక చోట అతికెడి చర్మము, ఎముక మొ.; అట్లు అతికెడి ప్రక్రియ; క్రొత్తగా అతికిన స్థలము. 2. v.t. (అంటును గంటులో) చొనుపు (*in, into, on, upon, together*); (fig.) విడదీయ రాని విధముగ అతుకు; (Surg.) (చర్మము, ఎముక మొ. వాని) ఒకచోటినుండి తీసి మరొకచోట అతుకు; ~*ing-clay*, ~-*wax*, అంటుకట్టిన స్థలములో పూయుటకు తయారు చేసినట్టిది.

|| **graft^{2}**, n. పారతో త్రవ్వివేయదగిన ప్రదేశము, అర్ధచంద్రాకారపు అంచుగల పార.

***graft^{3}**, n., & v.t. (colloq.). రాజకీయములకును వ్యాపారమునకును సంబంధించిన అక్రమ లాభము సంపాదించుటకై చేయు తప్పుడు పనులు; v.t. తప్పుడుపనులుచేయు; అక్రమ లాభమార్జించు. ~ER^{1} n.

grail^{1}, n. = GRADUAL^{1}.

grail^{2}, n. (Also *holy* ~ or *saint* ~, or *sangreal*), ఏసుక్రీస్తు తుదిభోజనము చేసిన కంచము.

grail^{3}, n. దువ్వెనలు చేయువాని ఆకురాయి.

grain, n., & v.t. & i. 1. ధాన్యపుగింజ; (collect. sing.) (గోధుమ, వరి మొ. వాని) ధాన్యము; ~ ELEVATOR; (pl.; also ~*s of Paradise* or *Guinea* ~*s*), పశ్చిమ ఆఫ్రికాలోని ఒక మొక్క తాలూకు కాయలు (వీనిని మసాలా ద్రవ్యముగాను, ఔషధముల లోను వాడుదురు); సారా బట్టీపట్టిన తరువాత మిగులు మడ్డి. 2. ఇసుక, బంగారు, ఉప్పు, తుపాకిమందు మొ. వాని కణము, అణువు; (*large, small*, -~*powder*). 3. వడ్లగింజ ఎత్తు, ఔన్సులో 1/480వ వంతు, రవంత (*without a* ~ *of vanity, love* etc.). 4. (Hist.) ఎర్రరంగు; (*dye in* ~, వెలిసిపోని, పక్కా ఎర్రరంగువేయు; *in* ~' రంగువెలవని, స్వభావసిద్ధమైన; (poet.) రంగు. 5. ఉపరితలముమీది గరుకుతనము; చర్మము, కండరము, కలప, రాయి మొ. వానిలోని కణముల ఏర్పాటు; కలప, రాయి, బొగ్గు మొ. వానిలోని రేఖలు: (fig.) స్వభావము, దృక్పథము, ధోరణి; (*against the* ~, స్వభావ విరుద్ధమైనది). 6. ~-*leather*, వెంట్రుకలున్న భాగము పైకి వచ్చునట్లు తయారుచేసినది; ~-*sick*, n. పశువులకు వచ్చు ఒకరకపు జబ్బు; ~LESS, ~Y^{2}, (-)~ED^{2}, aa. 7. vb. Form (t. & i.) గింజలుగ ఏర్పడు, ఏర్పరచు; పక్కా ఎర్రరంగువేయు; ఉపరితలము గరుకుగా అగునట్లు చేయు; (తోళ్లపై) వెంట్రుకలను తొలగించు, కలప లేదా పాలరాయి మొ. వాని మీద కన్నుకు రేఖల నమూనాలో చిత్రించు. ~-ER^{1}(1,2) n.

grains, n. *Whale* వంటి పెద్ద చేపలనుపట్టు గాలము కొనయందు వంగ ములికి.

graip, n. (Sc.). ముళ్లపార, (పశువుల) పేడ తీయుటకు, బంగాళాదుంపలను త్రవ్వుటకు మొ. వానికి ఉపయోగించు మూడునాలుగు పంగలుకల పార.

grallatorial, a. (zool.). *Grallatores* కు సంబంధించిన లేదా (కొంగవంటి) పొడుగు కాళ్ల పక్షిజాతికి సంబంధించిన.

gralloch, n., & v.t. చచ్చిన లేడి ప్రేవులు మొ.; v.t. వానిని కోసి పైకి తీయు.

gram^{1}, n. ఉలవలు; గుర్రములకు ఆహారముగా ఉపయోగించెడి ధాన్యమేదైన.

gram^{2}, gramme, n. మెట్రిక్ తూకములో ఒక కొలత, కిలోగ్రాములో 1000 వ వంతు, గరిష్ఠ సాంద్రత గల 1 ఘ.అం. నీటి బరువు (సుమారు 28 గ్రాములు = 1 ఔన్సు).

-gram, suf. (ముఖ్యముగా) వ్రాసినది, వర్ణమాలలోని అక్షరము (*anagram, diagram, epigram, chronogram, logogram, telegram, cablegram*).

grama, gramma, n. (Also ~ *grass*) U.S. పశ్చిమ ప్రాంతమందలి ఒక జాతి గడ్డి. [Sp.]

|| **gramarye**, n. (arch.). ఇంద్రజాలము.

|| **grammercy**, int. (arch.). సంతోషము! వందనము! ఆహా!.

graminaceous, gramineous, aa. పచ్చిక సంబంధమైన, పచ్చగడ్డివంటి. **graminiVOR-OUS** a.

grammalogue, n. (shorthand). ఏకచిహ్న సూచితమగు పదము; పదమునకు మారుగా వాడబడు అక్షరము, అట్టి సంకేతము.

grammar, n. వ్యాకరణము (phonology, accidence, & syntax అను మూడు భాగములతో కూడినది); *general, philosophical*, or *universal* ~; వివిధ భాషల వ్యాకరణ పద్ధతులలో అంగీకృతములయిన వివిధ రీతుల వ్యక్తము చేయబడిన ఆలోచనావ్యక్తాపనముల శాస్త్రము; ఎల్లభాషల వ్యాకరణ ప్రక్రియలకును ఆధారభూతములయి యున్న సామాన్య తత్త్వములకు సంబంధించిన శాస్త్రము, విశ్వజనీన వ్యాకరణతత్త్వము; *historical* ~, భాషా చరిత్రను నిరూపించునట్టి చారిత్రక వ్యాకరణము; *comparative* ~, తులనాత్మక వ్యాకరణము, రెండు లేదా అంతకంటె ఎక్కువ భాషలకు గల పరస్పర సంబంధమును తెలుపు శాస్త్రము; వ్యాకరణ గ్రంథము, వ్యాకరణ రూపములను (ఒకడు) ఉపయోగించు రీతి, వ్యాకరణ నియమముల ప్రకారము సాధువు, దుష్టము అయిన ఒకని వ్రాత లేదా భాషణము; ఆ సూత్రములో

సాధువయినది, ఒక భాషలోని శబ్దరూపములు; ప్రయోగముల మొత్తము (*Latin* ~); (ఒక ఒక లేదా శాస్త్రపు) మౌలిక సూత్రములు; ~*-school*, || 16 వ శతాబ్దములో లాటిన్ నేర్పుటకు ఇంగ్లండ్‌లో స్థాపించిన పాఠశాల. ~-LESS a.

grammarian, n. వ్యాకర్త, వైయాకరణుడు; భాషా శాస్త్రవేత్త.

grammatic|al, a. వ్యాకరణసంబంధమైన, (~*al gender*, శబ్దరూపముచేత నిర్ధరింపబడు లింగము; ~*al sense*, వ్యాకరణ రీత్యా యేర్పడు అర్థము); వ్యాకరణసూత్రములకు గాని కళాధర్మములకు గాని కట్టుబడిన, (f. earlier *grammatic*). ~IZE(3) v.t., ~alLY[2] adv.

gramme. See GRAM[2].

gramophone, n. ధ్వని సంగ్రహణము చేసిన రికార్డుల మూలమున పాటలు, సంభాషణము పునరావృత్తిచేయు యంత్రము.

grampus, n. dolphin వంటి పెద్ద చేప; రొప్పు చున్నట్లు గాలిపీల్చు వ్యక్తి.

granadilla, gre-, n. ఒకజాతి పూలమొక్క. [Sp.]

granary, n. ధాన్యపు కొట్టు, గాదె; ధాన్యము పండించి ఎగుమతిచేయు ప్రాంతము.

grand, a. & n. 1. (బిరుదులలో) ప్రధాన మయిన, ముఖ్యమయిన, (*G~ Almoner, Falconer*, etc.; *G~* CROSS[1]; *G~ Duke, Duchess*, hist., *G~ Duchy* లు అనబడు కొన్ని యూరపియన్ రాజ్యముల పాలకుడు, రష్యా చక్రవర్తి జార్ సంతానము; G~ducAL a.; ~ *duke*, ఒకరకపు గుడ్లగూబ; *G~ Master*, knights, Freemasons, Oddfellows మొ. వారిలో ప్రధానుడు; *G~ Vizier*, టర్కీ మొ. మహమ్మదీయ రాజ్యములలో ప్రధానమంత్రి. 2. (Law) గొప్ప, అసాధారణమయిన (opp. *petty, common*; ~ *assize, inquest, jury*). 3. ప్రధానమైన, అత్యధిక ప్రాముఖ్యముగల (*that is the ~ question*; *made a ~ mistake*); అంతిమ, చరమ (~ *total*, ~ *finale*; *the ~ sum* or *result of his achievements*). 4. (భవనములో) ప్రధానమయిన, ప్రత్యేకమయిన, విశిష్టమయిన (*the ~ staircase, entrance*, etc.). 5. ఘనమైన (~ *army, G~ Canal, G~ Hotel*; *G~ Fleet*). 6. పెద్ద ఎత్తున జరిగిన, వైభవముగా జరిగిన. 7. కులీన, విశిష్ట (*do the ~*, అభిజాత్యము ప్రకటించు); ఆకర్షకమైన, అందమైన. 8. గంభీరమయిన, ఉదాత్తమయిన, (~ *style*, ఘనవిషయానుగుణమైన); నిష్పాపరుడైన, ఉదారుడైన, (*the G~ Old Man* or *G.O.M.*, W.E. Gladstone). 9. చాల సంతృప్తికరమైన (colloq.; *had a ~ run*; *ground was in ~ condition*). 10. (చుట్టరికపు వరుసలలో) ఒక తరమునకు పూర్వపు లేదా తరువాతి (~ *son*, మనుమడు; ~*-nephew*, తన nephew కు లేదా niece కు పుట్టిన బిడ్డ; ~ *father*, ~ *father's clock*, పొడుగుపాటి కొయ్యపెట్టెలో బరువులతో పనిచేసెడి ఒకరకపు గడియారము; ~*-mamma*, ~ *mother*, ~ motherLY[1] a., *teach your ~mother to suck* EGGS; ~*mother* v.t., పోషణచేయు; ~*-niece*, ~ *papa*; ~ *parent*. 11. ~ *air*, డాబుగా కనుపించుట; || ~ *committee*, కామన్సు సభవారు Law & Trade Bills పరిశీలనకు గాను నియమించు రెండు స్థాయి సంఘములలో ఒకటి; ~ LODGE; *G~ Monarch*, ఫ్రాన్స్ రాజగు Louis XIV; || *G~ National*, ఏటేట లివర్‌పూల్‌లో జరుగు గుర్రపు పందెము; ~ *piano(forte)*, తీగెలు నిలువుగాక అడ్డముగా పొడుగుగా ఉండు పెద్ద సైజు పియానో; ~ *stand*, పందెములు మొ. జరుగు స్థలములో ప్రేక్షకుల కొరకు ఏర్పరచిన ప్రధానమైన స్థానము; ~ *tour* (arch.), విద్యాభ్యాసము ముగించిన తర్వాత యూరప్‌లో ప్రధాన నగరముల సందర్శనము. 12. n. ఒకరకపు పియానో (*upright* ~). 13. *వెయ్యి డాలర్లు (sl.). ~LY[2] adv., ~NESS n.

grandam(e), n. (arch.). అవ్వ, అమ్మమ్మ లేదా నాయనమ్మ, పూర్వికురాలు, ముసలమ్మ.

gran(d)dad, n. (పిల్లల భాషలో) తాతయ్య.

grande, fem. of GRAND (~ *toilette*, ఉత్సవసమయపు దుస్తులు; ~ *passion*, తలమున్కలుగ చిక్కుకొన్న ప్రణయ కలాపము). [F]

grandee, n. (స్పెయిన్, పోర్చుగల్ దేశములలో) ప్రభువు; గొప్ప వ్యక్తి.

grandeur, n. మహత్త్వము, అతిశయము; ఔదార్యము; శోభ, వైభవము; నటించు దర్పా, ప్రాభవము. [F]

Grand Guignol, n. చౌచౌ నాటకప్రదర్శనము.

grandiloqu|ent, a. వాగాడంబరసహితమగు; గొప్పలు పలికెడి. ~ENCE n., ~entLY[2] adv.

grandiose, a. పటాటోపముతో కూడిన, ఆత్మాటోపముతో కూడిన. grandiOSITY n., ~LY[2] adv.

Grandisonian, a. మన్నన, మర్యాదలతో కూడిన. [Sir C. *Grandison*]

grange, n. || ధాన్యపు కొట్టు (arch); (పల్లెలో పొలము మధ్య) రైతు ఇల్లు.

granger|ize, -ise, v.t. (ఇతర గ్రంథముల నుండి కత్తిరించిన చిత్రాలతో) గ్రంథము నలంకరించు. ~izATION, ~izER[1], ~ISM(1), ~ITE(1), nn.

graniferous, a. ధాన్యమును లేదా ధాన్యము వంటి గింజలను ఉత్పాదించెడి. graniFORM, graniVOROUS, aa.

granite, n. కట్టడములకు ఉపయోగించు నల్లశాణపు రాయి (*bite on ~*, నిరర్థక శ్రమ); ~*-ware*, రాతితో చేసినట్లు కన్పించెడి మట్టి పాత్రలు, ఎనామిల్ పూత పూసిన ఒకరకపు ఇనుప పాత్రలు; *the ~ city*, Aberdeen. granitIC a., granitOID a. & n., granitiFORM a.

grannom, granam, n. నీటి పురుగు; (చేపల గాలములో) దాని ఆకారమున ఉంచిన ఎర.

granny, n. (చనువుగా వాడు పదము) అవ్వ; (also ~*'s bend* or ~*'s knot*), (naut.) ఒకరకపు ముడి.

granolithic, a. ఒకరకపు కాంక్రీటుకు సంబంధించిన.

grant, v.t., & n. 1. (ప్రార్థన మొ.వానిని) తీర్చుటకు అంగీకరించు, ఒప్పుకొను, సమ్మతించు, ఆమోదించు; ఇచ్చు, దానముచేయు, చట్టరీత్యా ఆస్తి మొ.ని దత్తము చేయు; grantEE, grantOR, nn.; (వాదమునకు ఆధారముగా) ఒప్పుకొను, (*I ~ you*, నేను ఒప్పుకొనుచున్నాను; *take for ~ed*, ఊహించు); ~ABLE a. 2. n. ఆమోదము, సమ్మతి; మంజూరు; చట్టరీత్యా మంజూరు చేయబడిన ధనము మొ. (often *capitation ~*, ~*-in-aid*); లిఖితపూర్వక సంక్రమణము; ~*-aided school*, ప్రజానిధులనుండి ధనసహాయము పొందునట్టి పాఠశాల.

Granth, n. సిక్కుల పవిత్రగ్రంథము.

granul|ar, a. కణములకు సంబంధించిన, కణములవంటి, కణములు కనుపించెడి. ~arITY n., ~arLY[2] adv., ~o- comb. form. ~OUS a.

granul|ate, v.t. & i. కణములుగ ఏర్పడు, ఏర్పరచు; పుండు మొ. వాని ఉపరితలము గొగ్గులుగచేయు; పుండు మానునట్టి దశలో ఉపరితలము గొగ్గులుఅగు. ~ATE[2] a., ~-ATION, ~atOR, nn.

grape, n. (పచ్చ లేదా నల్ల) ద్రాక్షపండు; (*the* ~, *the juice of the* ~, ద్రాక్ష సారాయము; *the ~s are sour, sour ~s,* కోరిన వస్తువు లభించనపుడు వ్యక్తి ఆ వస్తువును నిరసించునప్పుడు అను మాట); ~-*-shot,* (ద్రాక్షగుత్తులవలె) చిన్న ఇనుప గుండ్లు ఫిరంగిలో ఉంచి ఒక్కసారిగ పేల్చుట; పశువులు, గుర్రములు మొ. ని శరీరములలో ముఖ్యముగా ఊపిరితిత్తులలో క్షయవ్యాధి వలన ద్రాక్షగుత్తులవలె దుర్మాంసము పెరిగెడి వ్యాధి; ~-*brandy,* ద్రాక్షసారాయము; ~-*-CURE*[1]; ~-*fruit,* నారింజ జాతికి చెందిన ఒక పెద్దసైజు పండు; ~-*house,* ద్రాక్ష మొక్కలను పెంచెడి మందిరము; ~-*scissors,* ద్రాక్షగుత్తులను కత్తిరించునట్టి కత్తెర; ~-*shot* (hist.), సంచి మొ.వానిలో చిన్నచిన్న గుండ్లుపోసి ఫిరంగిమోగించి విస్తృత ప్రాంతమునకు తగులునట్లుచేయుట; ~-*stone,* ద్రాక్షగింజ; ~-*sugar,* ద్రాక్ష చక్కెర; ~-*vine,* ద్రాక్షతీగె, రెండు పాదములను ఒకటిగా చేర్చియుంచి రేఖలు ఏర్పడునట్లు మంచుపైజారు ఆటఆడెడి వ్యక్తి స్వరూపము, కింవదంతి, అసత్యవచనము. **grap-ERY**(3) n., **grapY** a.

graph[1], n., & v.t. గణితశాస్త్రమునకో లేదా రసాయన శాస్త్రమునకో సంబంధించిన పద్ధతిని తెలుపు రేఖాపటము; (సంఖ్యాశాస్త్రమునకు సంబంధించిన స్టేట్‌మెంటులో) వంకర గీత.

graph[2], n., & v.t. gelatine పూసిన ప్రతులు తీయు సాధనము; v.t. ఈ సాధనముతో ప్రతులుతీయు.

-graph, suf. వ్రాసినది; (1) ఆవిధముగా వ్రాసినది; (ex: *auto*~, *chiro*~, *holo*~, *litho*~, *photo*~, *picto*~); (2) record చేయు పరికరము; (*helio*~, *seismo*-~, *tele*~); (3) -వ్రాయు, (*calli*~, *hecto*~).

-grapher, suf. లేఖన నిపుణుడు.

graphic(al, rare), aa. చిత్ర, శిల్ప సంబంధమైన; ప్రత్యక్షమయిన, స్పష్టమయిన, కన్నులకు కట్టినట్లు వర్ణించెడి, సహజమయిన, లేఖన సంబంధమయిన; (of minerals) ఉపరితలము మీదనో, తునిగిన దశలోనో లేఖన చిహ్నములనుచూపు; చిత్రపటములకు, సాంకేతిక మయిన వక్రరేఖలకు సంబంధించిన.

-graphic(al), suff. లేఖన సంబంధమైన.

graphically, adv. కన్నులకు కట్టినట్లు, విస్పష్టముగా; లేఖనరూపముగా, చిత్రరూపమున.

graphite, n. PLUMBAGO, నల్లసీసము (పెన్సిలు ములుకులు మొ. వానికి వాడునది). **graphitIC, graphitOID,** aa.

graphiure, n. (ద. ఆఫ్రికాలోని) కుచ్చుతోక గల ఎలుకజాతి జంతువు.

graphology, n. దస్తూరినిబట్టి స్వభావము నూహించు విద్య; రేఖాచిత్ర సూత్రవిజ్ఞానము.

graphotype, n. సమతల ముద్రణార్థము తయారుచేసిన ఉబ్బెత్తుదిమ్మ; అట్లు ముద్రించు ప్రక్రియ.

graphy, suf. (1) లేఖనము, చిత్రనిర్మాణము మొ. వాని రీతి; (*litho*~, *brachy*~, *steno*~, *calli*~); (2) వర్ణనశాస్త్రము; (*geo*~, *biblio*~, *seleno*~).

grapnel, n. గాలమువంటి ఇనుప పరికరము (త్రాడుకట్టిన ఈ పరికరము విసరి శత్రునౌకను పట్టుకొందురు); చిన్న లంగరు.

grapple, n., & v.t. & i. **1.** పటకారు వంటి పరికరము. **2.** (ముష్టియుద్ధము చేయువారి) పట్టు, తీవ్రమయిన పోటీ. **3.** పట్టుకొను, బిగించు, తలపడు; ~ *with,* సాధింపజూచు.

grappling, n. కృదర్థములలో; ~-iron, grapnel, పటకారు వంటి సాధనము.

grasp, v.t. & i., & n. **1.** ~ *at,* పట్టుకొను, ఆతురతతో గ్రహించు; (part.) దురాశాయుక్తమయిన; ~ingLY[2] adv.; ~ing-NESS n.; గట్టిగా గ్రహించు (~ *nettle,* కష్టమును లేదా ఆపదను ధైర్యముగ ఎదుర్కొను); బోధపరచుకొను, గ్రహించు; ~ABLE a. **2.** n. గట్టిపట్టు (*within, beyond,* one's ~, అందుబాటులో ఉండు, లేకుండు); స్వాధీనత, ఆధిపత్యము; అవగాహన, బోధ.

grass, n., & v.t. **1.** పచ్చిక, పచ్చగడ్డి (*not let* ~ *grow,* ~ *does not grow, under one's feet,* పని చేయుటలో ఏమాత్రము జాప్యము చేయకుండు వ్యక్తికి సంబంధించి; *hear the* ~ *grow,* మిక్కిలి సునిశితముగా ఉండు); గడ్డిరకము (*bunch* ~, *spear*, -~, *of Parnassus*); (sl.) asparagus, గడ్డిబీడు, (*be, at, go, put, send, turn out, to* ~; *at* ~, fig., నిర్వ్యాపారముగా; so perh. ~ *widow,* భర్త తనదగ్గర లేని స్త్రీ; (Mining) భూమి లేదా గది ఉపరితలము; *send to* ~, (వ్యక్తిని) క్రింద పడద్రోయు, కరచు; గడ్డికరచునట్లుచేయు; *send, go,to* ~; గడ్డికరచు; ~*hopper,* గొల్లభామ జాతి పురుగు (~ *-hopper -beam,* ఇంజన్‌కు మధ్యలో కాకుండ కొనను తగిలించినట్టిది); ~-*snake,* ‖ కట్లపాము, పసిరికపాము; ~-*tree,* (ఆస్ట్రేలియాలోని) వృక్షజాతి; ~LESS, ~Y[2] aa. **2.** v.t. పైన గడ్డి మొలిపించు; (గుడ్డను) చలువ చేయుటకై పచ్చికపై ఆరవేయు, (ప్రతిస్పర్థిని) నేలకూలవేయు, గడ్డికరిపించు; (చేపను) గట్టున వేయు, (పక్షిని) నేలగూలునట్లు చేయు.

grate[1], n. = GRATING (rare), **gratED**[2] a. నిప్పులనుంచు ఇనుపచట్రము. ~LESS a.

grat|e[2], v.t. & i. కరకు ఉపరితలముపై పొడి అగునట్లు అరుగదీయు; -~ER[1](2) n.; చికాకుపరచు, (*up*)*on,* (పళ్లు) కొరుకు, కర్కశధ్వని చేయుచు రుద్దు; కర్ణకఠోరముగ ధ్వనించు (*a* ~*ing laugh, voice*); (తలుపు మొ.) కిర్రుమని చప్పుడగు. ~ingLY[2] adv.

grateful, a. ఇంపైన, ఆహ్లాదకరమయిన; కృతజ్ఞతాభరితమయిన. ~LY[2] adv., ~-NESS n.

graticule, n. టెలిస్కోపు వంటి దృక్పరికరములలోని కొలతను తెలుపునట్టి లేదా వస్తువును గుర్తించునట్టి సన్నని రేఖలు; (Surveying) కాగితముపై వర్తులమును, సమాంతరములను తెలియజేయు రేఖా వలయములు.

gratify, v.t. ప్రతిఫలమిచ్చు; లంచమిచ్చు; సంతోషపరచు, సంతృప్తిపరచు. ~ING[2] a. (*to*), ~ingLY[2] adv.; (కోరిక) మొ.వానిని తీర్చు. **gratIFICATION** n.

gratin, n. నిప్పులపై కాల్చి తయారుచేయు వంటకము; అట్లు తయారుచేయు ప్రక్రియ; *au* ~, అట్లు సిద్ధముచేసినట్టిది. [F]

grating, n. అడ్డకమ్మీలతోగాని, నిలువు అడ్డ కమ్మీలతోగాని కూడిన చట్రము; (Opt.) (wires), సమాంతరరేఖలు గీచిన సమాంతరములుగానుండు తీగెలు; అద్దము మొ.వాని సఖుచ్ఛాయము.

gratis, adv. & a. ఉచితము(గా). [L]

gratitude, n. కృతజ్ఞత.

gratuitous, a. ఉచితముగాఇచ్చిన లేదా పొందిన, అసంపాదితమయిన, మూల్యము చెల్లించని, ప్రయోజన నిరపేక్షమయిన, అకారణమయిన; (*a~lie* or *liar*). ~LY² adv., ~NESS n.

gratuity, n. ఉద్యోగి సేవలకు మెచ్చి యిచ్చు బహుమానపు మొత్తము, ధనపారితోషకము; సైనికులు మొ.వారికి యుద్ధవిరమణానంతరమో, ఉద్యోగ విరమణానంతరమో లేదా ఇతర సందర్భమునవో యిచ్చు మొత్తము.

|| **gratulate, -ation,** (Arch. for) congr-.

|| **gratulatory,** n. ఇతరుల విజయము మొ. వానికి అభినందన సూచకమయిన.

gravamen, n. (pl. *-mina*, rare). చిక్కు, ఇబ్బంది; అభియోగసారము.

grave¹, n. శవమును పూడ్చుటకై త్రవ్విన గోయి; దానిపై నిర్మించిన గోరీ, సమాధి; (*secret as the ~*, పూర్తిరహస్యము; *make* one *turn in his ~*, అతడు జీవించి ఉన్నట్లయిన ఆ పని మిక్కిలి బాధకలిగించి ఉండెడి పనినిచేయు; *some* one *walking on my ~*, అకారణముగ భయముతో వణకు వానినిగూర్చి చెప్పు మాట; *one* FOOT¹ *in the ~*, చావుకు సిద్ధముగానుండు. ~LESS a.; మరణము, మృత్యువు, నరకము, ~WARD adv. & a.; మృతవ్యక్తులను లేదా విషయములను పూడ్చిపెట్టు తావు; (*~ of reputations*, చాలమంది ప్రతిష్ఠలు అంతరించినచోటు); (బంగారాదులవలు మొ. వానిని) పూడ్చిపెట్టుటకై త్రవ్విన గోయి; *~-clothes*, పూడ్చిపెట్టువేళ శవము ఒడలి మీది గుడ్డలు; *~-digger*, సమాధులు త్రవ్వు వ్యక్తి, (also) తమ డింభకములకు ఆహారార్థము చచ్చిపోయిన పురుగులను పూడ్చి పెట్టు అలవాటుగల కీటకజాతి; *~-stone*, సమాధిపై నిలిపిన శిల, సమాధిపై జననమరణాది వివరములు లిఖింపబడిన శిలాఫలకము; *~ yard*, శ్మశానము, గోరీలు నిలిపిన ప్రదేశము.

grave², v.t. (p.p. *~n*, *~d*, as stated). (Arch.) పాతిపెట్టు; (arch.) చెక్కు (*~n*, *~d*; *~n image*, విగ్రహము); (fig.) (మనస్సు మొ.వానిపై) చెరిగిపోని ముద్ర వేయు.

grave³, a. & n. 1. ప్రధానమయిన, ప్రముఖమయిన; తీవ్రమయిన, మహత్తరమయిన (బాధ్యతలు మొ.): గంభీరమయిన; నిరాడంబరమయిన, ~LY² adv. 2. మంద్రస్థాయిలో ఉన్న; ~ACCENT¹. 3. n. మంద్రస్థాయి ఊనిక.

grave⁴, v.t. (ఓడ ఒడ్డుపట్టినపుడు దాని అడుగు భాగమును) శుభ్రపరచు.

gravel, n., & v.t. 1. (బాటలు వేయుటకు ఉపయోగించెడి) గులకరాయి, కంకర; (Geol., Mining) (భూగర్భమున) ఇట్టిరాళ్లు ఉండు పొర, ముఖ్యముగా బంగారు కలది; (*pay ~*, లాభమును తేగలంత బంగారము న్నట్టువంటిది); (Path.) మూత్రకృచ్ఛ్ర రోగము; *~-blind*, SAND-BLIND కంటె ఎక్కువ, పూర్తిగ్రుడ్డి; ~LY² a. 2. v.t. కంకర వేయు; తికమక చేయు.

graver, n. కృదర్థములలో; ముఖ్యముగా, రాగిపై చెక్కు పరికరము, పోగర.

Graves, n. (ఫ్రాన్సులోని ~ జిల్లాలో ఉత్పత్తి అగు) ఒకరకపు తెల్లని మద్యము.

gravid, a. (literary). గర్భము దాల్చిన.

gravit|ate, v.i. & t. ఆకర్షణ శక్తికి లోబడి చరించు; ఆకర్షణ శక్తిచేత క్రుంగినట్లగు, క్రుంగు, స్థిరపడు; (Diamond-digging) కంకరలో బరువైన రాళ్లను క్రిందికి పోవునట్లు చేయు; (transf.) బలముగ ఆకర్షింపబడు. ~ATION n., ~ationAL, ~ATIVE, aa.

gravity, n. 1. గాంభీర్యము, ప్రాధాన్యము, తీవ్రత; గురుత్వము. 2. భారము, (CENTRE¹ *of ~*; *specific ~*, సాపేక్ష గురుత్వము). 3. గురుత్వాకర్షణశక్తి.

gravure, n. (Short for) PHOTOGRAVURE.

gravy, n. మాంససారములు (వండునప్పుడును, అటు పిమ్మటను మాంసమునుండి కారెడి ద్రవములు); వీనిని ఇతర పదార్థములతో కలిపి వండుటకు చేయు dressing; *~-boat*, ఈ రసము పోయునట్టి (పడవ ఆకారపు) పాత్ర; *~ beef*, సారముకొరకై వండెడి ఆవు కాలి భాగము.

gray. See GREY.

grayling, n. ఒకరకపు మంచినీటి చేప; రెక్కల అడుగున బూడిదవర్ణముకల ఒకరకపు సీతాకోక చిలుక.

graz|e¹, v.i. & t. (పచ్చిక) మేయు; మేపు, పశువులు కాయు; ~ING¹(3) n.; పొలములో మేయు పశువులు.

graz|e², v.t. & i., & n. 1. తేలికగా తాకు; గట్టిగా రుద్ది చర్మము మొ.)పొట్టు రేగునట్లు చేయు; (దేహములో ఒక భాగమున) పొట్టు రేగు. 2. n. ~ing, పొట్టు రేగుట.

grazier, n. అమ్మకమునకై పశువులను పెంచు వ్యక్తి. graziERY(2) n.

grease¹, n. లేడి మొ. వేట జంతువుల క్రొవ్వు (*in ~*, *in pride* or *prime of ~*, చియ్యబట్టి వేటాడదగిన స్థితిలో); మృత జంతువులలో కరగిపోయిన (పేరిన) చమురు, క్రొవ్వు పదార్థము, మృదువయిన లేదా క్రొవ్వు పదార్థము కందెనగా ఉపయోగించునది; ఉన్నిలోని చమురు పదార్థము, శుభ్రముచేయని ఉన్ని (*wool in the ~*, గొర్రె శరీరముపై ఉన్న ఉన్ని); గుర్రపు మడమల జబ్బు; *~-box*, రైలు చక్రమునకు తగిలించుండు కందెన పెట్టె; *~-paint*, నటులు ముఖమునకు పూసికొను రంగు; *~-trap*, మురికినీటి పారుదలలో క్రొవ్వును పట్టుకొనుట కమర్చు పరికరము.

grease², v.t. ~ పట్టించు (*~ the wheels*, ధనసహాయముతో వ్యవహారము సాఫీగా నడచునట్లు చేయు; *~ palm of*, చేయితడుపు, లంచమిచ్చు; *like ~d lighting*, sl., అమిత వేగముగా); (గుర్రమునకు) మడమల జబ్బు వచ్చునట్లు చేయు.

greaser, n. కృదర్థములలో; ముఖ్యముగా, head fireman on steamer; ఓడ మీది అగ్నికుల పెద్ద; *(sl.) మెక్సికో వాని లేదా స్పెయిను దేశీయుడైన అమెరికను.

greas|y, a. grease పూసిన, grease తో కూడిన, grease తో చేసిన, grease వంటి, ఎక్కువగ grease కలిగిన; (of wool) శుభ్రపరుపబడని; (of horse) మడమ జబ్బుతో బాధపడుచున్న; జిగటగా ఉన్న; (మాటలో, మర్యాదలో) జిడ్డుతనము కనపరచెడి; *~y fritillary*, ఒకరకపు సీతాకోక చిలుక; *~y pole*, ఆటలలో ఎక్కుటకై grease పూసినకంబము. ~ILY² adv., ~INESS n.

great, a. & n. 1. పెద్ద, as *made a ~ blot*, *look at that ~ wasp*; often colloq. preceding other adj., *a ~ big loaf* or *thick stick*; *~ A, Z*, పెద్దఅక్షరములు; *a ~* DEAL¹, MANY; *~est common* MEASURE, *lived to a ~ age*, *a ~ while ago*; ||*~ with child*, arch., గర్భవతిగా ఉండు). 2. అసాధారణమయిన (*take ~ care*; *of ~ popularity*; *shows ~*

ignorance). 3. ముఖ్యమయిన, విశిష్టమయిన, ప్రముఖమయిన, ప్రధానమయిన (*it is a* ~ *thing to have* —; *a* ~ *occasion*; *the* ~ *attraction*; *the G*~ *powers of Europe*, అగ్రరాజ్యములు; *the* ~ *world*, ఎగువ తరగతి సమాజము; ప్రసిద్ధ పురుషుల నామధేయములకు పిదప, బిరుదములకు ముందు చేర్చబడునది, *Alaxander the G*~; *the G*~ *Mogul*; హాస్యము చేయుటలో *the G*~ UNPAID, UNWASHED). 4. ప్రతిభావంతుడైన (*a* ~ *judge*, *painter* etc.; *the truly* ~ *man*; ~ *thoughts*); ~-heart-ED[2] a. 5. pred. అధిక నైపుణ్యము గల లేదా సమాచారము తెలిసియున్న (*wouldn't it be* ~ *if* —?). 6. ఒక పని ఎక్కువగా చేయుటవలన లేదా ఖారీఎత్తున చేయుటవలన పేర్కొనదగిన (*a* ~ *scoundrel*; ~ *friends*; *is a* ~ *dancer*, *landowner*). 7. ఇంకొకతరము వ్యవధానముగల (బాంధవ్యము తెలుపుటకు *uncle*, *aunt*, *nephew*, *niece* అనువానికి ముందు చేర్చునది, GR-AND తో సమసించునది). 8. *G*~ *Assize*, *Day*, or *Inquest*, తుది విచారణ దినము; *G*~ *Bible*, Coverdale ప్రతి, 1539; *G*~BRITAIN, CHARTER, CIRCLE[1]; ||~COAT[1], ~coatED[2], *G*~coatLESS aa.; *the* ~ COMMONER; *G*~*er* BRITAIN; ||~ *go*, Cambridge విశ్వవిద్యాలయములో B.A. చివరి సంవత్సరపు పరీక్ష; ~ *gross*, 12 గ్రోసులు; ~ *house*, గ్రామము మొ. వానిలో ప్రధానమైన ఇల్లు; ~PRIMER; ~ *toe*, now usu. BIG *toe*; *G*~ *War*, (1914-18 నాటి), మొదటి ప్రపంచ సంగ్రామము; ~EN[6] v.t. & i. (arch.), ~NESS n. 9. n. (Abs. use of adj.) *the* ~, (pl.) గొప్పవారు (also without *the* in ~ & *small*, పెద్దా, చిన్నా); (sing.) గొప్ప విషయము. 10. ||~*s*, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయములో B.A. తుదిపరీక్ష, ముఖ్యముగా Lit. Hum. ఆనర్స్ కొరకు జరుగునది.

greatly, adv. ఎక్కువ, ఎక్కువగా (~ *esteemed*, *superior*; *should* ~ *prefer*); ఉదారముగా.

greave, n. (usu. pl.). మోకాలి (పిక్క) తొడుగు(లు).

greaves, n. pl, (జంతువుల క్రొవ్వు మొ. వానిలో) పనికిరాక ఆవల పారవేయు పదార్థము (కుక్కలకు ఆహారముగా వేయుదురు లేదా చేపలకు ఎరగా వాడుదురు).

grebe, n. నీటికోడి జాతి పక్షి, (దాని యాకారము కురుచగా నుండును; పాదము చీలి గుండ్రముగా నుండును; తోక యుండదు); దాని ఈకలు.

Grecian, a. & n. 1. గ్రీక్ సంబంధమైన; also in || ~ *bend*, 1870 ప్రాంతములో ఉండిన ఒకరకముగా వంగినడుచు తీరు; ~ *gift*, GREEK *gift*, || ~ *knot*, స్త్రీలు తలవెనుక వేయు జుట్టు ముడితీరు; ~ *nose*, నుదుటికి ముక్కునకు మధ్య గుంట లేకుండు నట్టిది; ~ *profile*, అట్టి ముక్కుతో కూడిన పార్శ్వరేఖ; || ~ *slippers*, ఒకరకపు చెప్పులు. 2. గ్రీక్ విద్వాంసుడు; || Christ Hospital లో పై తరగతి విద్యార్థి.

Grecism, Grecize, Greco-. See Grae-.

greed, n. పేరాశ, లోభము, కుయుక్తి.

greedily, a. తిండిపోతైన, దురాశగల (often *of*); ఆతురమయిన, గట్టికోరికగల; ~ILY[2] adv., ~INESS n.

Greek, n. & a. 1. గ్రీస్ దేశీయుడు, ఆ జాతీయుడు (*when* ~ *meets* ~, *then comes the tug of war*, సమ ఉజ్జీలు తలపడినప్పుడు అనుమాట); ~ Church లోని సభ్యుడు; జిత్తులమారి, మోసగాడు; the ~ language (~ *to me*, నాకు అర్థముకానిది). ~LESS a. 2. adj. గ్రీస్ దేశమునకు లేదా ఆదేశీయులకు సంబంధించిన; ~ భాషలో చెప్పబడి ఉన్న, ఆ భాషలో వ్రాసిన (~ *Fathers*, ~ భాషలో వ్రాసినట్టి చర్చి ఫాదరీలు); ~ *Church*, also *Orthodox* or *Eastern*, కాన్‌స్టాంటినోపుల్‌లోని Patriarch ను మన్నించుచు 9వశతాబ్దిలో రోమ్‌నుండి విడివడి గ్రీస్, రష్యా, టర్కీ సామ్రాజ్యములలోని క్రైస్తవులను కలుపుకొన్న Church; ~ CALENDS, FIRE[1], FRET[1] or *key*; ~ CROSS[1]; ~ *gift*, హానికలిగించు ఉద్దేశముతో ఇచ్చునట్టిది.

green[1], a. & n. 1. ఆకుపచ్చని; గడ్డి మొ. వానివలె పచ్చగాఉన్న. 2. మొక్కలతో నిండిన; (*a* ~ *Christmas*, *season*, *Yule*, మంచు లేకుండ ఉల్లాసముగ ఉన్నట్టిది). 3. వెలసిన రంగుగల, (~ *eye*, అసూయ; ~-eyED[2] a.; ~ *jaundice*, పచ్చ కామెర్లు); (fig.) అసూయతో కూడిన, 4. పచ్చి (~ *food*, పచ్చికూరలు, MEAT). 5. (Of fruit etc.) పండని, లేత; వృద్ధిచెందుచున్న, వాడని. 6. జీవశక్తితో కూడిన, నవకముతో కూడిన, (*in the* ~, *dry*, *tree*, అనుకూల, ప్రతికూల పరిస్థితులలో; *a* ~ *old age*, శక్తి ఉడుగని వార్ధక్యము). 7. అపరిణతమయిన, అనుభవరహితమయిన. 8. ఎండని, seasoned కాని లేదా tanned కాని. 9. మానుపట్టని, (*a* ~ *wound*). 10. *~ *back*, U.S. legal-tender note; ~-*blind*, ఆకుపచ్చరంగు కనిపించని అంధత్వము; || ~ *drake*, ఉసిళ్ల జాతిపురుగు; ~*finch* or ~ *linnet*, పసుపు, ఆకుపచ్చ రంగు ఈకలు గల ఒకజాతి పక్షి; || ~ *fingers* (colloq.), తోటపనిలో మెలకువ; ~ *gage*, గుండ్రని రేగుజాతి పండు; ~ *goose*, నాలుగు నెలలు నిండకమును పే చంపితిను బాతుమాంసము; ~ *grocer*, కాయగూరలు, పండ్లు అమ్మువాడు; ~ *grocer(y)*, పైవాటిని అమ్ము వృత్తి; ~ *heart*, British Guiana లోని ఒకజాతి కలపచెట్టు; ~ *horn*, వెర్రిమొగము, అనుభవరహితుడు; ~ *house*, సుకుమారమైన మొక్కల పెంపకమునకు కట్టు అద్దాల మందిరము; || ~ *light* (colloq.), ముందుకు సాగుటకు అనుమతి; ~-*man*, golf-course keeper; ~ *manure*, పచ్చి ఎరువు, రొట్ట ఎరువు; || ~-*peak*, వడ్రంగి పిట్ట; ~-*room*, రంగము వెనుక నటీనటుల కొరకు ఏర్పరుపబడిన గది, వేషధారణ గది; ~ *shank*, ఇసుక పర్రలలో ఎగురు ఒక పెద్దసైజు పిట్ట; ~ *sick(ness)*, CHLOROSIS (వచ్చిన), యువతులకు వచ్చు ఒక రకపు పాండురోగము; ~ *stuff*, సస్యజాతి, పచ్చికూరలు; ~ *sward*, నేల ఉపరితలము మీదిమన్ను; ~ *tea*, ఆవిరిపై ఎండబెట్టిన తేయాకుతో చేసినది; ~ *weed*, రంగు ద్రవ్యముగా ఉపయోగపడు చీపురు జాతి మొక్క; || ~ *yard*, బందెల దొడ్డి. ~ISH[1](2), & (in comb. as ~*y-yellow*) ~Y[2], aa., ~LY[2] adv., ~NESS n. 11. n. ఆకుపచ్చనిది, ఆకుపచ్చరంగు; (*do you see any* ~, *in my eye?*). 12. శక్తి, సామర్థ్యము, (usu. *in the* ~). 13. పచ్చపట్టు, also ~ERY n. 14. || (pl.). కాయగూరలు (పండకముందుగాని తరువాతగాని). 15. ఊరుమ్మడి గడ్డిబీడు.

green[2], v.i. & t. పచ్చబడు; పచ్చరంగు చేయు; (sl.) మోసగించు, బోల్తాకొట్టించు.

greener, n. (sl). అనుభవశూన్యుడు, ఉద్యోగము అన్వేషించుచు క్రొత్తగా వచ్చిన విదేశీయుడు.

greening, n. (పండినప్పుడు ఆకుపచ్చగా ఉండు) ఒకరకపు ఆపిల్ పండు.

greenlet, n. = VIREO (ఒకరకపు ఆకు పచ్చని పిట్ట).

greenth, n. (rare). పైరుపచ్చ, శ్యామలత.

Greenwich, n. లండన్ నగరములో ఆగ్నేయ భాగమున థేమ్సునది దక్షిణతీరమున గల ఒక పేట. ఇచ్చట State observatory కలదు; 0° రేఖాంశము దీనిద్వారా పోవును (~ *time,* బ్రిటనులోను, మరికొన్ని యితర దేశము లందును ప్రామాణిక కాలము); ~ *Hospital,* పూర్వము వృద్ధులును వికలాంగులును అయిన నావికులు ఉండిన ఆస్పత్రి, ప్రస్తుతము Royal Naval College కి చెందిన ఆఫీసర్లు విద్యార్థులు ఉండు చోటు.

greet[1], v.t. నమస్కరించు; కుశలప్రశ్నచేయు, పలుకరించు. ~ING[1], n.

|| **greet**[2], v.i. (Sc.). విలపించు, ఏడ్చు.

greffier, n. రిజిస్ట్రరుచేయు ఉద్యోగి, నమోదు చేయువాడు. [F]

gregarious, a. గుంపులుగా జీవించెడి, సంఘ జీవనమున ప్రీతికల; (Bot.) గుబురుగా పెరిగెడి; గుంపు సంబంధమైన. ~LY[2] adv., ~NESS n.

Gregorian, a. & n. 1. Pope Gregory I కు సంబంధించిన (n., a ~ chant). 2. Pope Gregory XIII నెలకొల్పిన, (~ CALENDAR, Julian Calendar, (జూలియన్ పంచాంగ గణనము)ను సంస్కరించి 1582 లో ప్రవేశపెట్టబడి, 1752 వ సంవత్సరమునుండి బ్రిటిషు దేశమునందును, అమెరికాలోని ఇంగ్లీషు వలసప్రాంతములలోను వాడుకలోనికి వచ్చినది; ~ *style* = *new* STYLE[1]; ~ *epoch,* 1582 లో ఆరంభమయిన శకము).

gregory-powder, n. rhubarb అను మూలికతో తయారుచేయబడిన విరేచనకారి అగు చూర్ణము. [J. *Gregory,* Scottish physician d. 1822]

gremial, n. (కొన్ని విశేష ఉత్సవసందర్భము లలో బిషప్ ఒడిలో పరచు) సిల్కుగుడ్డ.

|| **gremlin,** n. (R.A.F. sl.) దుష్టదేవత, దుష్ట భూతము.

grenade, n. (చేతితో విసరెడి లేదా rifle గొట్టముమండి ప్రేల్చెడి) ఒకరకపు ప్రేలెడి గుండు (*hand-~, rifle-~*); (నిప్పు ఆర్పుట మొ. పనులకు విసరెడి) రసాయన ముతోకూడిన గుండ్రని గాజుపాత్ర.

grenadier, n. 1. (Orig.) grenades విసరెడి సైనికుడు; (now) || *G~s,* or *G~ Guards,* కాల్బలములోని ప్రథమదళము. 2. ద. ఆఫ్రికాలోని ఒకజాతి పిట్ట.

grenadine[1], n. ఒకరకపు మాంసపు వంటకము. [F]

grenadine[2], n. సిల్కుగుడ్డ, సిల్కు ఉన్నికల నేతగుడ్డ. [F]

grenadine[3], n. (ఫ్రెంచ్) దానిమ్మ పండ్ల షరబత్తు.

Gresham's law. See LAW[1].

gressorial, a. (zool.). నడచెడి, నడచుటకు అనుకూలమైన.

grew. See GROW.

grey, (esp. U.S.) **gray,** a. & n., & v.i. & t. 1. బూడిదరంగుగా ఉన్న, (~ *monk,* Cistercian, సంప్రదాయపు సన్యాసి; ~ *friar,* Franciscan; ~ *mare is better horse,* భర్తను తన చెప్పుచేతలలో ఉంచుకొను భార్య); వెలిసిపోయిన; విషాద సూచక మయిన; నరసిన (జుట్టు, జుట్టుగల వ్యక్తి); ప్రాచీనమయిన; పరిణతమయిన, అనుభవము గల; ~ *crow,* or ~*-back,* తలపై వడగ గల ఒకజాతి కాకి; ~ *beard,* వృద్ధుడు, సారాపోయు రాతికూజా, ప్రాచి జాతి మొక్క; || ~*-coat,* కంబర్లాండులోని చిన్న భూస్వామి; || ~*drake,* ఉసిళ్ల జాతి పురుగు; ~*eminence,* సర్వాధికారములుగల ప్రతినిధి = *eminence grise* (see EMINENCE); ~ *goose,* GREYLAG; ~*-headed,* ముసలి, ఎక్కువ అనుభవముకల, ప్రాచీనమయిన, కాల పక్వమయిన; ~*-hen,* ఒకానొక ఆడు కోడిజాతి పక్షి, (cf. BLACK[1]*-cock*); ~ *matter,* మెదడు లోని చురుకుగా పనిచేయునట్లుచేయు పదార్థము; ~*stone,* బూడిద రంగుగల అగ్ని పర్వత శిల. ~ISH[1](2)a., ~LY[2] adv., ~NESS n. 2. n. ~ *clothes,* బూడిదరంగు దుస్తులు, మునుర పట్టినప్పటి మసక వెలుతురు; వన్నె వేయుటకు ఉపయోగించు రంగుపదార్థము, బూడిదరంగు. 3. vb. బూడిదరంగుగా అగు, చేయు; (photograph) అద్దపు ఉపరితలమును మసకగాచేయు, ఫోటో నెగటివ్‌ను అట్టి అద్ద ముతోమూసి అచ్చుగుద్దు.

|| **greycing,** n. (colloq.). యంత్రము వలన పరుగెత్తు కృతకపు కుక్కలను ఉసిగొల్పి ఆడెడి ఆట. [abbr.]

greyhound, n. ఒక జాతి వేటకుక్క, జాగిలము (దీనితో కుందేళ్లు మొ.వానిని వేటాడుదురు). సన్నని పొడవయిన కాళ్లు, నిశితదృష్టి, వేగముగా పోవు గుణము కలిగియుండును; (*ocean* ~, వేగముగ పోవు ఓడ); ~*-racing,* యాంత్రికపు కుందేటిపై వేటకుక్కలను ఉసిగొల్పి, పందెమొడ్డి ఆడు ఒక ఆధునిక క్రీడ.

greylag(goose), n. (యూరప్‌లోని) దేశవాళీ బాతు.

greywacke, n. ఇసుక, గులకరాళ్ల చేరికచే ఏర్పడిన బండ.

grid, n. అడ్డఊచల చట్రము; వల వంటి అల్లిక; విద్యుత్తంత్రుల అమరిక; పెనము, మంగలము.

griddle, n., & v.t. (రొట్టెలు కాల్చెడి) పెనము; (mining) తీగ అల్లిక గల జెర, (vb. అట్టి జెర కల్పించు).

gride, v.i., & n. పరపరకోయు, (~ *along, through*), (~*s its way*); (n.) పరపరమను శబ్దము.

gridiron, n. మాంసము మొ.వానిని కాల్చుటకు ఉపయోగించు అడుగున ఇనప కమ్ములుండు పాత్ర; *ఫుట్‌బాల్ ఆటస్థలము; (Theatr.) రంగస్థలము మీది కొయ్యచట్రము.

grief, n. దుఃఖము, విచారము (*come to* ~, ఆపదపాలగు, దుఃఖముపాలగు).

grievance, n. బాధ, ఇబ్బంది.

grieve[1], v.t. & i. నొప్పించు, దుఃఖపెట్టు; దుఃఖించు (*at, for, about, over*).

|| **grieve**[2], n. (Sc.). క్షేత్ర పర్యవేక్షకుడు.

grievous, a. ఘోరమయిన, అమితబాధాకర మయిన; (నొప్పి మొ. వానికి సంబంధించి) తీవ్రమయిన, తెగించిన, దారుణమయిన. ~LY[2] adv.

griffin[1], n. (Anglo-Ind.). (Also **griff**) క్రొత్తగా ఇండియాకు వచ్చిన యూరపు దేశస్థుడు, నూతనాగంతకుడు, అనుభవ హీనుడు. ~AGE(2), ~HOOD, ~SHIP, nn., ~ISH[1] a.

griffin[2], **griffon**[1], **gryphon,** n. సింహపు మొండెము, డేగ తల, రెక్కలు గల ఊహా కల్పితమైన ఒక జీవి; || *the Griffin,* లండన్ లోని ఒక స్మారకచిహ్నము; (*-fon*) ఒకరకపు రాబందు (also ~*-vulture*).

griffon², n. ఒకరకపు సీమకుక్క. [F]

grig, n. || ఒకరకపు చిన్న చేప; గొల్లభామ. (*merry, lively, as a* ~).

grill¹, v.t. & i., & n. **1.** (మాంసము మొ. వానిని) కాల్చు; కాలు; (also fig.) తపించు, తపింపజేయు; ~ER¹(1,2) n., *(పోలీసులు మొ.వారిచే) ప్రశ్నింపబడు. **2.** n. వేయించిన ఆహారము; (also ~*-room*) వేయించిన ఆహారము వండి వడ్డించు చోటు.

grill², n. ఇనుపకమ్ముల చట్రము.

grillage, n. (పునాదులలో అమర్చు) కొయ్య చట్రము.

grille, grill³, n. కటకటాల తలుపు; (Tennis) గోడలో చదరముగ కల్పింపబడిన రంధ్రము. grillED² a.

grilse, n. చిన్నవయస్సు చేప.

grim, a. భయంకరమయిన, నిష్ఠురమయిన, కఠినమయిన; నిర్దాక్షిణ్యపు (often of death; *hold on like* ~ *death*); వికృతమయిన (*has a* ~ *truth in it*; *a* ~ *smile*; ~ *laughter, pastime*, etc.). ~LY² adv. ~NESS n.

grimace, n., & v.i. **1.** గాభరా మొ. వానిని సూచించునట్టి లేదా నవ్వు తెప్పించుటకు ఉద్దేశించినట్టి ముఖము; నటన. **2.** v.i. ముఖ వికారము ప్రదర్శించు. grimacER¹, grimacIER, nn.

grimalkin, n. ముసలి ఆడుపిల్లి, చిర్రుబుర్రులాడు ముదుసలి స్త్రీ.

grime, n., & v.t. **1.** మురికి, మసి; grimY² a., grimiNESS n. **2.** v.t. మలినముచేయు.

Grimm's law, n. See LAW¹. [Germanic భాషలలో తరచు కనిపించు పరిణామములను వివరించు సూత్రము (Jacob Grimm, 1785-1863)].

grin, v.i. & t., & n. **1.** పండ్లికిలించు, బాధను సూచించు, పండ్లు బిగపట్టు (often *at*; ~ & *bear it*, బాధ మొ. వానిని ఓర్చుకొను); ~ *like Cheshire cat*, వెర్రినవ్వు నవ్వు; ఇగిలించి (ప్రవగింపు, తృప్తి మొ.వానిని) వెల్లడించు. **2.** n. ఇగిలించుట (often *on the* ~ or *broad*~).

grind, v.t. & i. (*ground*), & n. **1.** పొడిచేయు, పిండిచేయు, విసరు (~ *down*); (తేలికగా) పిండిఅగు (*will not* ~ *fine*); అణచివేయు, పూర్వచేష్టలచే బాధించు (*a* ~*ing tyranny*); విసరి పిండిచేయు; పదునుపెట్టు, సానపెట్టు (*has an* AXE *to* ~); (చేతిమరను) త్రిప్పు, అదేపనిగ చదువు, నూరు, రుబ్బు, బట్టీపట్టు; (పాఠము) నూరిపోయు; రాపిడిపొందు, రాపిడి కలిగించు (*ship was* ~*ing on rocks*); (పండ్లు) కొరుకు (~ *out an oath*, పళ్లు బిగపట్టి శపథము చేయు); ~ *stone*, తిరుగలిరాయి,పదునుపెట్టు రాయి, మెరుగుపెట్టు రాయి, (*hold, keep*, one's *nose to the* ~ *stone*, వెట్టిచాకిరీ చేయించు). **2.** n. విసరుట, పిండిచేయుట; విధివిరామము లేని బండపని, (*the daily* ~, గానుగెద్దు కార్యక్రమము, నిత్యకృత్యము); వ్యాయామార్థము పోవు షికారు; గుర్రపు పందెము.

grinder, n. దవుడ దంతము; పిండిమర; తిరుగలి మీదిరాయి; (పిండి) విసరువాడు; (*organ* ~, *knife*, -~).

grindery, n. || చెప్పులు కుట్టువాని సాధన సామగ్రి.

gringo, n. (Spanish-America, pl. *-os*). విదేశీయుడు. [Mex. Sp.]

grip¹, n. గట్టిపట్టు; (*at, come to*, ~*s*, పోరాటమునకు తలపడు); గ్రహణశక్తి; చేతి ఒడుపు, కైవాడము; స్వాధీనత, అవగాహన; అవధానము నాకట్టుకొను శక్తి; (యంత్రములో) పట్టుకొను భాగము; (ఆయుధపు) పిడి; చేతిసంచి; = *GRIP²*sack*; ~*-brake*, చేతితో పట్టుకొని వేయు బ్రేకు.

grip², v.t. & i. గట్టిగ పట్టుకొను, పట్టువదలకుండు; అవధానమును ఆకర్షించు; *~ *sack*, చేతిసంచి. ~pER¹(2) n.

|| **grip³**, n. చిన్న మురికిగుంట.

gripe, v.t. & i., & n. **1.** పట్టుకొను; అణచు, నొక్కు; కడుపుశూల వలన బాధనొందు; (Naut.) (పడవ కదలకుండ) త్రాళ్లతోకట్టు; (ఓడ) గాలివాలు ననుసరించు. **2.** n. పట్టుకొనుట, పట్టు (*in the* ~ *of*); (pl.) కడుపునొప్పి; (పనిముట్లు, ఆయుధము మొ. వాని) పిడి; (Naut., pl.) పడవను కదలకుండ పట్టెడి త్రాళ్ళు; ~*-water*, కడుపునొప్పి మందు.

grippe, n. ఇన్‌ఫ్లుయెంజా జ్వరము. [F]

grisaille, n. అలంకారార్థము చిత్రములు వ్రాయు ఒక విలక్షణ విధము. [F]

griseous, a. (bot., zool.). నీలవర్ణపు లేదా ముబ్బురంగు గల.

grisette, n. (ఫ్రాన్సులో) కాయకష్టముచేసి బ్రతుకు తక్కువ తరగతి పడుచు, (పూర్వము బూడిదవన్నె దుస్తులు ధరించెడిది). [F]

|| **griskin**, n. కాల్చిన పందిమాంసములో సన్నని నడుముభాగము.

grisly, a. భయంకరమయిన, ఘోరమయిన, మూఢవిశ్వాసముతో కూడిన, భయమును కలిగించెడి.

grist¹, n. మరపట్టుటకు వచ్చు ధాన్యము (*brings* ~ *to the mill*, లాభకరము; *all is* ~ *that comes to his mill*, అన్నిటిని వినియోగించుకొనును); సారా కాచుటకై విసిరిన పిండి.

grist², n. దారము లేదా త్రాటి మందము.

gristle, n. మెత్తని ఎముక (*in the* ~, పరిణతి చెందనివారు). gristlY² a.

grit¹, n. ఇసుక, మెరుము, కంకర. ~tY² a., ~tiNESS n., (also ~ *stone*), ఇసుకరాయి; (colloq.) శీలబలము, నిబ్బరము, ఓర్పు.

grit², v.i. & t. కరకర ధ్వనిచేయు, ధ్వనిచేయుచు కదలు; పటపట పండ్లుకొరుకు.

grits, n. pl. నూకలు, మెరికలు.

|| **grizzle**, v.i. (colloq.). (esp. of children) వెక్కివెక్కి ఏడ్చు.

grizzled, a. నరసిన (వెంట్రుకలు గల).

grizzly, a. & n. **1.** బూడిదవన్నెగల, నెరసిన వెంట్రుకలు గల. **2.** ~ *bear*, ఉ. అమెరికాలోని భయంకరమైన పెద్ద సైజు ఎలుగుబంటి.

groan, v.i. & t., & n. బాధను, దుఃఖమును అసమ్మతి తెలుపుచు మూలుగు (~ *inwardly*, ఖిన్నుడై యుండు); ముక్కుచు మూలుగుచు మాట్లాడు; క్రుంగిపోవు, loaded *under, beneath, with*, (~ *under in justice*; *shelf* ~*s with books*); ఆశపడు; ~ *down*, తన మూలుగుతో ఎదుటివానిని మాటలాడకుండ చేయు. ~ingLY² adv.

groat, n. (hist.). నాలుగు పెన్నీల వెండి నాణెము; కొద్దిమొత్తము (*don't care a* ~).

groats, n. (pl.). దంచి పొట్టు తీసినగోధుమలు మొ.వాని నూకలు.

Grobian, n. విదూషకుని వలె కోణంగి చేష్టలు చేయువాడు. [G]

grocer, n. చిల్లర వస్తువులు అమ్మెడి కిరానా వ్యాపారి, (~*'s itch*, చక్కెరను ఎక్కువ తాకుచుండుటచే ఏర్పడు చర్మవ్యాధి). grocERY(2, & usu. pl., 1) n.

grog, n., & v.i. & t. **1.** నీళ్లు కలిపిన సారా; జట్టి మద్యపాన గోష్ఠి; ~*-blossom*, మితిమీరిన మద్యపానము వలన ముక్కుమీద

ఏర్పడు మొటిమలు మొ. 2. vb. సారా త్రాగు; (పీపాలో వేడి నీరు పోసి అడుగు సారాను బయటికి తీయు).

groggly, a. మితిమీరి మద్యపానము చేసిన; త్రాగుట కలవాటుపడిన; దుర్బలమై వణకెడి ముంగాళ్లు గల (గుర్రము); నిలుకడ లేని, వణకెడి ~iNESS n.

grogram, n. పట్టు, ఉన్ని కలిపి నేసిన ఒకరకపు ముతక గుడ్డ.

groin[1], n., & v.t. 1. గజ్జ, పొత్తికడుపునకును తొడకును నడమనుండు పల్లపు భాగము. 2. (archit.). ఒకరకమైన ఆర్చి; (vb. అట్టి ఆర్చిలతో నిర్మించు). ~ING[1](6) n.

***groin**[2], Var. of GROYNE.

Grolier, n. ~ *binding*, (Jean ~ de Servin కనిపెట్టిన ప్రకారము పుస్తకములను అందముగా బైండు చేయు పద్ధతి).

***grom(m)et**. See GRUMMET.

gromwell, n. (ఔషధములకు పనికివచ్చు) రాళ్ళవంటి గట్టి విత్తనములు గల ఒక జాతి మొక్క.

groom, n., & v.t. 1. ||రాజ పరివారములోని ఒక అధికారి (*G~ of the stole, in waiting*, etc.). 2. గుర్రముల సంరక్షణలో నియుక్తుడయిన నౌకరు. 3. పెండ్లి కొడుకు; ~*s man*, తోడి పెండ్లి కొడుకు, పెండ్లికొడుకు వెంట ఉండు అవివాహితమిత్రుడు; (vb.)గుర్రమును మాలీసు చేయు; అశ్వపోషణ చేయు, (also in p.p. of persons, as *well ~ed*, నీటుగా తయారైన, క్రాపు గడ్డము చక్కగా కత్తిరించుకొన్న).

groove, n., & v.t. 1. గాడి. 2. గాను గెద్దువలె తిరుగు మార్పులేని దారి; ~ fricative = (Ling.) ద్రోణకోష్మము; **groov**Y[2] a., **groovi**NESS n.; vb., గాడిచేయు, గాడి సమకూర్చు, make ~ or ~ (s) in.

grope, v.i. (చీకటిలోవలె) తడవులాడు(~*for, after*, or abs.), గ్రుడ్డిగా వెదకు (lit. & fig.); ~ one's *way*, తడవి దారి గుర్తించు, తాత్కాలికముగా ముందుకుపోవు. **groping**-LY[2] adv.

groper, n. Var. of GROUPER.

grosbeak, n. బలమైన పెద్ద ముక్కుగల పక్షి జాతి, పికిలి పిట్ట, గిజిగాడు.

groschen, n. ఆస్ట్రియా దేశపు చిన్న కంచు నాణెము. [G]

gros de Naples, n. ఎక్కువ బరువుగల ఒక రకపు పట్టు వస్త్రము. [F]

gross[1], n. (pl. *gross*). 12 డజన్లు, 144 వస్తువులు.

gross[2], a. ఒత్తుగా పెరిగిన, దుబ్బుగాఉన్న; లావైన, మోటైన, బలిసిన, క్రొవ్విన; సిగ్గుమాలిన, బట్ట బయలుగా కన్పించెడి, మొత్తపు, కోతలులేని, నికరముకాని; సాంద్రమయిన, దట్టపు; పారదర్శకముకాని, అగ్రాహ్యమయిన; ముతకమైన, రోతపుట్టెడి (ఆహారము), (~ *feeder*, అట్టి రోతతిండిని ఇష్టపడువాడు, ఎరువును ఎక్కువగా ఆశించెడి మొక్క); మొద్దుబారిన, మందకొడియైన, మోటుతనముతో గూడిన, నీతిమాలిన నాజూకుతనములేని; (abs.) *in* (*the*) ~, మొత్తము మీద, స్థూలముగా. ~LY[2] adv., ~NESS n.

grot, n. (poet.). అలంకృతమైన గుహ.

grotesque, n. & a. 1. వికారపు అలంకారముతోకూడిన చిత్తరువు లేదా శిల్పము; (pop.) హాస్యాస్పదమైన వికృతచిత్రము. 2. adj. (Archit.) పై రీతిగా రచింపబడిన; వికృతాకారముగల, అసంగతమైన, హాస్యాస్పదమైన. ~LY[2] adv., ~NESS, **grotesquerie**, nn.

grotto, n. (pl. ~*es*, ~*s*). సొంపైన గుహ; అలంకరించిన కృత్రిమ గుహ, గది మొ. ~ED[2] a. [It.]

***grouch**, v.i., & n. (colloq.). 1. సణుగు, గొణుగు, అసంతృప్తిపడు. 2. n. అసంతుష్ట వ్యక్తి; చిరచిరలాడు ప్రవృత్తి.

ground[1], n. 1. సముద్రపు అడుగుభాగము (*take* ~, ఓడ ఒడ్డుపట్టుట), fig., as *touch* ~, అనవసరపు ప్రసంగము మాని అసలు విషయమునకు వచ్చు; (pl.) (కాఫీ మొ.ని) అడుగు మడ్డి. ~Y[2] a. 2. (electr.) = EARTH[1]. 3. ఆధారము, పునాది, తగిన కారణము; (*on the* ~ *of*, ఆ కారణము వలన); ~LESS a., ~**less**LY[2] adv., ~**less**NESS n. 4. అడుగు పొర లేదా పూత. 5. నేల, భూమి ఉపరితలము; (*fall, to the* ~; BREAK[1] ~; *down to the* ~, colloq., సర్వవిధముల; *above* ~, సజీవముగా; *cut the* ~ *from under* one's *feet*, ముందుకాళ్ళకు బంధము వేయు). 6. pl. ఆవరణ. 7. ప్రదేశము (*cover much* ~); *stand* one's ~, తన వాదము నిలబెట్టుకొను; *gain* ~, పురోగమించు; *lose, give*, ~, తిరోగమించు, వెనుకంజవేయు. 8. ఒకానొక కార్యమునకు ఉద్దేశించిన, ఒక ప్రత్యేక రకపు ప్రదేశము (*fishing*-~*s, forbidden* ~, పరిహరింపవలసిన అంశము; *classic* ~, చరిత్రాత్మక స్థలము; *cricket* etc. ~, అట్టి ఆటఆడు స్థలము). 9. భూమిరూపమున నున్న ఆస్తి. 10. (cricket). *His* etc. ~; || క్లబ్బుకు సంబంధించి పారితోషికము తీసుకొని పని చేయు ఆటగాళ్ళ సిబ్బంది. 11. (పక్షుల పేర్లలో)భూసంబంధమైన,(జంతువులకు సంబంధించి) నేలలో కన్నములుచేసెడి లేదా నేల మీద పండుకొనెడి, (మొక్కలకు సంబంధించి) పొట్టిగానుండెడి లేదా ప్రాకునట్టి తీగ. 12. ~-*ash*, అడవిచెట్టు, ఆ చెట్టు కలపతో చేసిన చేతికర్ర; ~-*bait*, n. & v t., చేపల నాకర్షించుటకు నీటి అడుగునకు వదలు ఎర; ~-*colour*, రంగు తాలూకు మొదటిపూత; ~-*fish*, నీటి అట్టడుగున నివసించునట్టివి; || ~-*floor*; అట్టడుగు అంతస్తు; (*get-in on the* ~ *floor*, కంపెనీ మొ. వానిలో వాని నారంభించిన సభ్యులతో సమానఫాయాలో చేర్చుకోబడు); || ~-*game*, కుందేళ్ళు మొ.; ~-*gudgeon*, నీటి అడుగున జీవించు ఒక రకపు చేప; ~-*hog*, అమెరికాలోని ఒకరకపు ఉడుతజాతి జంతువు; ~-*ice*, నీటి అడుగు భాగమున ఏర్పడు మంచుగడ్డ; || ~ *landlord*, భవనము కట్టుకొనుటకు స్థలమును అద్దెకిచ్చిన ఆసామీ; ~-*man*, (cricket మొ. ఆటలాడు) ఆటస్థలమును కాపలాకాయు నౌకరు; ~-*nut*, వేరుసెనగ మొక్క, గింజ; ~-*plan*, భవనములోని విభాగములను నేల మట్టముమీద చూపెడి పటము, బాహ్యాకృతి; ~-*rent*, నేల అద్దె; ~ *speed* (Aviation), విమానము గాలిలో పయనించుచున్నను నేల పయినెంతదూరము వెళ్లినదో నిర్ణయించి దానినిబట్టి లెక్కించిన వేగము. (cf. AIR[1] *speed*); ~ *staff*, విమానాశ్రయములో వైమానికేతర ఉద్యోగివర్గము; ~*swell*, గతకాలమున తుఫానులు, భూకంపము మొ. వాని వలన ఏర్పడిన లోతైన సముద్రము; ~ *torpedo*, ఎప్పుడును సముద్రపు అడుగు భాగముననే ఉండునట్టిది; ~*work*, పునాది.

ground[2], v.t. & i. (మరొకదాని ఆధారముపై) సంస్థ, సిద్ధాంతము, నమ్మకము మొ. వానిని స్థాపించు (*well* ~*ed, ill* ~*ed*; ~edLY[2] adv.); (ప్రాతిపదిక అంశములను) నూరిపోయు; **ground**ING[1] n.; (అల్లిక పని మొ.

వానికి) ఆధారమును లేదా నమూనాను తయారుచేయు; (ముఖ్యముగా ఆయుధములు మొ. వానిని) నేలపై మోపు; (Electr.) విద్యుత్ ప్రసారమును earth (నేల) తో కలుపు; నేలపై దిగు; (ఓడ) ఒడ్డుపట్టు, ~ పట్టించు; (విమానము, వైమానికులు) ఎగురకుండ నిరోధించు.

ground³, p.p. of GRIND. ~ *glass*, పారదర్శకము కాని అద్దము.

|| **groundage**, n. ఓడ రేవులో నిల్చినందుకు చెల్లింపవలెను సుంకము.

groundling, n. నీటి అడుగున ఉండు మత్స్య జాతులు; అల్లుకొను తీగలు; నీచాభిరుచులు గల ప్రేక్షకుడు లేదా పాఠకుడు.

groundsel¹, n. పెంపుడు పక్షులకు ఆహారముగ వేయు ఒక జాతి కలుపు మొక్క.

groundsel², n. (arch.). పునాదిగ వేయు కలప, గడపకు అమర్చిన కొయ్య చట్రములో అడుగుభాగము; గడప.

group, n., & v.t. & i. 1. (వ్యక్తుల లేదా వస్తువుల) గుంపు, సముదాయము, గణము, (in pol., ఒకే పక్షములోని) చిన్న ముఠా లేదా వర్గము; *Oxford G*~, see BUCHMANISM; ~ *captain*, విమానదళాధికారి. 2. v.t. & i. గుంపు(లు)గా ఏర్పరచు; (rarely), గుంపుగా ఏర్పడు; ఒక గుంపులో చేర్చు; (రంగులు, రేఖలు మొ.) సమగ్ర సమరస రూపముగా ఏర్పరచు, ఏర్పడు, వర్గీకరించు. ~AGE(3) n.

grouper, n. W.-Ind. & Austral. చేపల రకములు.

grouse¹, n. (pl. *grouse*). (Prop.) కోడి జాతికి చెందిన అడవి పక్షి, ఆ పక్షి మాంసము.

|| **grouse²**, v.i., & n. (sl.). గొణుగు(డు), సణుగు(డు).

grout¹, n., & v.t. 1. (గుంటలు, పగుళ్లు నింపుటకు వాడు) పల్చని సున్నము. 2. v.t. అట్టి సున్నముతో నింపు, నీరు సున్నముతో బాగుచేయు.

|| **grout²**, v.i. & t. (పందులు) నేలను తుళ్లగించు.

grov|e, n. తోపు, వృక్షసముదాయము. ~ED², ~eLESS, ~Y², aa.

grovel, v.i. నేలబడి పొర్లాడు, ప్రాకు; మానహీనముగా వర్తించు. ~lingLY² adv., ~lER¹ n.

grow, v.i. & t. (*grew*, ~*n* p.p.). 1. ఎదుగు, పెరుగు, మొలుచు, ఉత్పత్తియగు. 2. (సైజు, ఎత్తు మొ.) వృద్ధిపొందు, ఎక్కువగు (~ING¹ *pains*, చిన్న పిల్లల అవయవములలో కలుగు, neuralgia నొప్పులు); పరిమాణము, శ్రేణి, సామర్థ్యము మొ. వి పెరుగు (~ *downwards*, దిగనాసిల్లు, క్షీణించు, చిక్కిపోవు); ~ingLY² adv. 3. క్రమప్రవర్ధమానమగు (~ *rich*); ~ *up*, పరిణతిపొందు, (~*n-up* a. & n., వయోజనుడు); (ఆచారము మొ.) వ్యాప్తిలోనికి వచ్చు. 4. పైరుచేయు, పండించు, (గడ్డము మొ.వానిని) పెంచు, let (beard etc.) ~; ~ABLE a. 5. pass. తప్పబడియుండు, be covered (often *up* or *over*) with some growth.

grower, n. (ఒక విశిష్టపద్ధతిలో) పెరుగు మొక్క (*fast*, *free*, etc., ~); (చెట్లు మొ.వానిని) పెంచువాడు, (*fruit*-~).

growl, v.i. & t., & n. కోపముతో గుర్రుమని ధ్వనిచేయు, కొరకొరలాడు (*at*); గొణుగుడు, గుర్రు. ~ingLY² adv.

growler, n. కృదర్థములలో; || నాలుగు చక్రముల గుర్రపుబండి, చేపలలో రకములు; నీటిపై తేలు చిన్న మంచుగడ్డ.

growlery, n. గర్జన, గొణుగుడు, గర్జించుటకు లేదా గొణుగుటకు తగిన స్థలము, గుహ.

grown, p.p. of GROW. ~ *man* etc., ఈడు వచ్చిన వ్యక్తి, వయస్సువచ్చిన వ్యక్తి మొ.

growth, n. పెరుగుట, పెరుగుదల, అభివృద్ధి, (*of foreign* etc. ~, విదేశములలో పెరిగిన మొ.; *full* ~, చివరికి పొందిన సైజు); పంట పండించుట, పండినది, పండుచున్నది; (Path.) వ్యాధిసంబంధమై ఏర్పడినది.

groyne, ***groin**, n., & v.t. 1. సముద్రము ఒడ్డును కోసివేయకుండ రాతితోగాని కర్రలతో గాని కట్టిన అడ్డుకట్ట. 2. v.t. అట్టి అడ్డు కట్టను నిర్మించుట.

grub¹, n. అప్పుడే గ్రుడ్డులోనుండి వచ్చిన పురుగు, గొంగళిపురుగు, క్రిమి; బండచేవ కుడు, ఎడ్డివాడు; (క్రికెట్ ఆటలో) నేల బారుగ వేయు బంతి; (sl.) తిండి, మేత; *~-*stake* (Mining sl.), గనుల పరిశోధకు నకు ఫలితములో వాటాఇచ్చు పద్ధతిపై పెట్టు బడి పెట్టు, అట్లు పెట్టిన పెట్టుబడి.

grub², v.i. & t. పైపైన త్రవ్వు; గడ్డలు వేళ్లు త్రవ్వి నేలను శుభ్రము చేయు; త్రవ్వితీయు, అన్వేషించు, పరిశోధించు; ఎక్కువగా పాటు పడు (~ *on*, *along*, *away*); (sl.) తిండి పెట్టు, మేపు; ~-*axe*, ~-*hoe*, ~-*hook*, గడ్డలను త్రుళ్లగించునది.

grubb|y, a. క్రిములకు సంబంధించిన, క్రిము లతో నిండి కీడు చేసెడి; కశ్మలమైన. ~iNESS n.

Grub-street, n. & a. జీవనోపాధి కొరకు గ్రంథములు వ్రాయు గ్రంథకర్తలుండు ప్రాంతము. [లండను నగరములోని వీధి అట్లు 17 వ శ. లో పేర్పడినది. ప్రస్తుతము దానిని మిల్టను వీధి అందురు].

grudge, v.t., & n. 1. ఇచ్చుటకు నిష్టపడకుండు, చేయ నిష్టపడకుండు; **grudgingLY²** adv. 2. n. కోపము, పగ, అనిష్టత, (*have*) *a* ~ *against*; *bear*, *owe*, one *a* ~).

gruel, n., & v.t. గంజి, అంబలి, జావ (*have*, *get*, one's ~, దండింపబడు, ఓడింపబడు, చంపబడు; *give* one his ~, తగిన శాస్తి చేయు); v.t. దండించు. ~lING¹ n.

gruesome, a. వినుగు పుట్టించెడి, అసహ్యము కలిగించెడి. ~LY² adv., ~NESS n.

gruff, a. చిరచిరలాడెడి; పరుషముగా వర్తించెడి; కర్కశ స్వరము గల. ~LY² adv., ~NESS n., ~ISH¹(2) a.

grumbl|e, v.i. & t., & n. గొణుగు, మెల్లగా సణుగుకొను; అసంతృప్తి ప్రకటించు (~ *at*, *about*, *over*); n. గొణుగుడు, సణుగుడు, అసంతుష్టి. ~ER¹ n., ~ingLY² adv.

grume, n. (med.). గడ్డకట్టిన నెత్తురు; జిగట ద్రవము. **grumOUS** a.

grummet, ***grom(m)et**, n. (naut.). పగ్గపు టుచ్చు.

grump|y, **grump|ish**, aa. చిరచిరలాడెడి, కోపదారి అయిన. ~iLY² adv., ~iNESS n.

Grundyism, n. సంప్రదాయసిద్ధమైన ఔచిత్యము, ప్రవర్తనము.

grunt, v.i. & t., & n. (పందివలె) ఘుర్ఘురించు, గుర్రుమను; ఈ ధ్వనిచే అసంతృప్తి మొ.వానిని ప్రకటించు. ~ingLY² adv.

grunter, n. కృదర్థములలో; ముఖ్యముగా: పంది; చేపలలో రకములు.

gruyere, n. (స్విట్జర్లాండ్‌లో) ఒకరకమైన ఆవు పాలతో తయారగు పసుపువన్నె జున్ను.

grysbok, n. (ద. ఆఫ్రికాలోని) బూడిదవన్నె చిన్న దుప్పి.

guacharo, n. (ద. అమెరికాలోని) నూనెనిచ్చు ఒకరకపు పక్షి. [S.-Amer. Sp.]

guacho, incorrect for GAUCHO.

guaiac, -acum, n. వెస్ట్ ఇండీస్‌లోని చెట్ల లోను, పొదలలోను రకములు; ఔషధము తయారుచేయుటకు ఉపయోగించు వీనిలో రెండు రకముల ఆకుపచ్చ, బ్రౌను రంగు కల కొయ్య; వీనినుండి తీయు బంక, దానితో తయారుచేయు ఔషధము.

guan, n. ద. అమెరికాలోని ఒకరకమగు కోడి జాతి పక్షి.

guana, n. Iguana; ఉడుము, పెద్దసైజు బల్లి రకము.

guanaco, n. (pl. *-os*). ద. అమెరికాలోని ఎరుపురంగు బొచ్చుకల ఒక జాతి ఒంటె.

guano, n. (pl. *-os*), & v.t. పెరూదేశము నకు అవతలి ద్వీపములలోని సముద్రపు కోడి రెట్ట (దీనిని ఎరువుగా ఉపయోగింతురు); చేపలనుండి తయారగు కృత్రిమ ఎరువు; (vb) ~ను ఎరువుగావేయు.

guarantee, n., & v.t. **1.** హామీఇచ్చు వ్యక్తి, పూచీపడు వ్యక్తి; పూచీ, హామీ; హామీగా ప్రకటించిన వస్తువు; హామీపొందిన వ్యక్తి; ~ *fund*, నష్టమునకు పూచీగా ఏర్పరచినట్టి ధనము. **2.** v.t. హామీఇచ్చు, పూచీపడు. **guarantOR** n.

guaranty, n., & v.t. (మరొకడు చెల్లింపనగు డబ్బు మొ. నికి) పూచీపడుట; హామీ, పూచీ; (vb) హామీఇచ్చు, పూచీపడు (now rare).

guard¹, n. **1.** (కుస్తీ మొ. నిలో) తన్నుతాను కాచుకొను ఒడుపు, (క్రికెట్ ఆటలో wicket కు రక్షణగా bat ను అడ్డుపెట్టు తీరు; *take, give,* ~. **2.** కావలా, కావలి, (*keep* ~, *be on* ~, కావలికాయు; *on, off,* one's ~, సంసిద్ధముగా, అసంసిద్ధముగా). **3.** సంరక్షకుడు, కావలివాడు; ‖ (రైలు మొ. ని మీది) పర్యవేక్షణ ఉద్యోగి; ‖ (pl.) (రాజు గారి) అంగ సంరక్షక దళములు (*Foot-~s, Horse-~s, Life-~s.* etc.). **4.** (ఒక స్థలము లేదా వ్యక్తి) రక్షణకై నియుక్తమైన సైనికదళము; (*advance* ~, *rear* ~, ~ *of honour*; HOME¹ *G*~). **5.** గాయములు, ప్రమాదము మొ. వానినుండి కాపాడు సాధనము, (often in comb., as *fire, trigger,-*~). **6.** ~ *boat*, ఓడరేవు లోని అన్ని ఓడలచుట్టును తిరుగుచుండెడి ఉద్యోగుల పడవ; ~*book*, క్రొత్తగావచ్చు కాగితములు, జాబులు మొ. ని చేర్చుటకు వీలుగా తయారుచేయించిన పుస్తకము; ~-*chain*, చేతి గడియారము. brooch మొ.ని జారిపోకుండ కట్టునట్టిది; ~ *house*, సైనిక రక్షకదళము మొ.వానికి వసతి కల్పించునట్టిది; ~ *ring*, ఉంగరము జారిపోకుండ దానిపైన వ్రేలికి ధరించునట్టిది; ~*sman*, ‖ సైనికుడు, ముఖ్యముగా రక్షకదళోద్యోగి. ~LESS a.

guard², v.t. & i. సంరక్షించు, కావలాకాయు, (*from, against*); వివరణవలనగాని విశేషము నిరూపించుట వలనగాని (రచన) (వినువారు) అపార్థము చేసికొనకుండ కాపాడు; (Med.) ఒక మందుతాలూకు దుష్ఫలితములను నివారించుటకు దానితోపాటు మరికొన్ని మందు లనుకూడ వాడు; (ఆలోచనలు, సంభాషణ మొ. వి) అదుపులోఉంచు, (~*ed language* etc.); ~edLY² adv., ~edNESS n.; (కుస్తీ మొ. నిలో) దెబ్బ కాచుకొను; అగ్ర నిరోధచర్యలు తీసికొను; (Chess) ఒకపావును మరొక పావు ఆసరాతో కాపాడు. ~ANT n.

guardian, n. సంరక్షకుడు; (‖ *G*~ *of the poor*, or, *G*~, పూర్వము ఇంగ్లండులో బీదవారి చట్టముల నిర్వహణకు ఏర్పరచిన మండల లేదా గ్రామ సంఘసభ్యుడు); (Law) (ఒక వ్యక్తిమీద లేదా ఆస్తిమీద) అజమాయిషీచేయువాడు, (cf. WARD); ~ *angel*, ఒక వ్యక్తిని లేదా స్థలమును కాపాడుచుండు దేవత.

guardianship, n. సంరక్షకుని పదవి; (చట్టసమ్మతమైన) సంరక్షణ, పోషణము (*under the* ~ *of the laws*).

guava, n. జామచెట్టు; దాని పండు.

guayule, n. (రబ్బరువంటి వస్తువు తయారీకి పనికివచ్చు) ఒకరకపు మెక్సికో దేశపు మొక్క.

gubernatorial, a. గవర్నరుకు సంబంధించిన.

‖**guddle,** v.t. & i. (Sc.). రాళ్లక్రిందను, కాలువ గట్టుల అడుగునను (చేతులతో) తడవి చేపలను పట్టు; (చేపలకొరకు) ఆ రీతిగా తడవు.

gudgeon¹, n. (ఎరగా ఉపయోగించు) చిన్న మంచినీటి చేప; సులువుగా నమ్మెడి వ్యక్తి, అవివేకి.

gudgeon², n. (దూలము కొనను చక్రము మొ. తిరుగుటకు వీలుగా అమర్చిన) సీల; తలుపు ఉతక; (పడవ తెడ్డు మొ. కదలెడి) గాడి; రెండువరుసల రాళ్లు మొ.వాని ఒకటిగా పట్టి యుంచునట్టిది; ~-*pin*, ముఖ్యముగా piston-rod ను connecting-rod తో పట్టి యుంచునది.

Guebre, n. అగ్నిని పూజించువాడు, పార్సీ వాడు. [Pers.]

guelder rose, n. తెల్ల పూలు గుత్తులుగా పూచెడి పొద.

Guelph, -lf, n. (మధ్యయుగమున ఇటలీలో) పోప్‌ను సమర్థించుచు చక్రవర్తి నెదిరించిన పార్టీ సభ్యుడు (cf. GHIBELLINE). ~IC a.

guerdon, n., & v.t. (poet.). బహుమానము, పారితోషికము; v.t. బహూకరించు, సత్కరించు. ~LESS a.

Guernsey, n. Channel Islands లోని ఒక దీవి; (*g*~; (also) ~ *shirt, coat, frock*) నీలిరంగు ఉన్నిచొక్కా మొ.; ~ *lily*, దక్షిణ ఆఫ్రికాకు చెందిన ఒకజాతి మొక్క.

guer(r)illa, n. (Usu. now ~*war*) స్వతంత్రముగా ప్రవర్తించు చిన్న గుంపులచే చేయబడు అక్రమయుద్ధము; అట్టి యుద్ధముచేయువాడు.

guess, v.t. & i., & n. **1.** అంచనావేసి చెప్పు, ఉజ్జాయింపుగా చెప్పు, ఊహించు; *I* ~, chiefly U.S., నాకు నిశ్చయముగా తెలియును; ఊహించి చెప్పు, జోస్యము చెప్పు. **2.** n. ఉజ్జాయింపుగా అంచనా, ఉజ్జాయింపు, (*by* ~, అనుకొనకుండా, అతర్కితముగా, *by* ~ *& by God*; *anybody's* ~, ఎవరికి తోచినట్లు వారు ఊహించుకొనగు అంశము); ~-*work*, ఊహపై ఆధారపడినది, ఊహించుట; OTHER ~.

guest, n. అతిథి, అభ్యాగతుడు, విందుకు పిలువబడిన వ్యక్తి (*paying* ~, డబ్బిచ్చి భోజనము చేయువాడు); హోటల్ మొ. చోట్ల బసచేసిన వ్యక్తి; జంతువు శరీరముమీద గాని ఆధారపడి జీవించెడి క్రిమి, పరోపజీవి, (cf. HOST²); ~-*chamber*, అతిథులకొరకు ఉద్దిష్టమైనది; ~-*house*, మేలిరకపు భోజనశాల; ~-*night* (college, club మొ. చోట్ల) అతిథులను పిలిచి ఆనందించు రాత్రి. ~SHIP n.

guest-rope, guess-, n. (పడవ ఇటుఅటు ఊగకుండ కట్టు) రెండవపగ్గము; వెంటవచ్చు పడవల ఆసరాకై ఓడనుండి బయటికి వదల బడిన పగ్గము.

guffaw, n., & v.i. & t. **1.** అట్టహాసము. **2.** vb. పెద్ద పెట్టున నవ్వు; అట్లు నవ్వుచు మాట్లాడు.

guggle. = GURGLE.

guichet, n. కటకటాలు; టిక్కెట్లు ఇచ్చు కిటికీ. [F]

guide[1], n. **1.** మార్గదర్శకుడు; (యాత్రికులు మొ.వారికి క్రొత్త స్థలములో) డబ్బు పుచ్చుకొని దారిచూపువాడు; (స్విట్జర్లండ్ మొ. దేశములలో) పర్వతారోహణము వృత్తిగా జీవించు వ్యక్తి. **2.** (Mil.) శత్రుస్థావరముల ఆచూకితెలిసికొనుటకై ముందుగాపోవు దళము లోని సైనికుడు; (Naut.) ఇతర నౌకలకు మార్గనిర్దేశముచేయు నౌక. **3.** సలహాదారు; నిర్దేశక సూత్రము (*the feelings are a bad* ~; *Scripture is our* ~). **4.** = GIRL ~. **5.** ప్రాతిపదిక సూత్రములతో కూడిన పుస్తకము, (also ~*-book*) (నగరము, మ్యూజియము మొ.వాని గూర్చిన) భోగట్టా తెలుపు పుస్తకము. **6.** (mech.). యంత్రములో ఇతర భాగముల చలనమును నిర్దేశించు కడ్డీ మొ. **7.** ~*-post*, FINGER-*post*; ~*-rope*, బరువులు ఎత్తు క్రేను మొ. యంత్రములలో బరువుపుంచు భాగమునుండి వ్రేలాడు త్రాడు (దాని ఎత్తును నిర్దేశించుటకై ఇది ఉపయోగపడును); ~ *way*, గాడి, నరద, దారి. ~LESS a.

guide[2], v.t. మార్గనిర్దేశము చేయు; సంఘటనా మార్గమును నిర్దేశించు; (ఒక చర్య, తీర్పు మొ.ని వెనుక) ప్రధాన సూత్రముగా ఉండి నడుపు; (ప్రభుత్వము మొ. సంస్థల) వ్యవహారములను నిర్వహించు; ~*d missile*, నేలమీదనుండి మార్గము నిర్దేశింపబడునట్టిది; *guiding-stick*, చిత్రకారుడు ఎడమచేతితో పట్టుకొనిఉండెడు ఒకరకపు కర్ర. guidABLE a., guidANCE n.

guidon, n. త్రికోణాకారపు పతాక (అశ్వికుల చిహ్నము). [F]

g(u)ild, n. పరస్పరము సహాయము చేసికొనుటకును, సమాన లక్ష్యమును సాధించుటకు ఏర్పడిన సంఘము, సహకార సంఘము; || (*the*) *Guildhall*, లండన్‌నగర పాలక సంఘ సమావేశ మందిరము; ~ *socialism*, ప్రతి పరిశ్రమయు ఆ పరిశ్రమలో పాల్గొను వారందరును ఎన్నుకొను ప్రతినిధులసభచేత నియంత్రితమగుచుండెడి వ్యవస్థ, అట్టి వ్యవస్థను సమర్థించు వాదము, సంఘ పారిశ్రామిక వాదము.

guilder, n. (Netherlands మొ. దేశముల లోని) ప్రాచీనకాలపు బంగారు నాణెము; డచ్ వెండి నాణెము.

guile, n. ద్రోహము, వంచన, మోసము. ~FUL a., ~fulLY[2] adv., ~fulNESS n., ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS n.

guillemot, n. సముద్రపు పక్షి రకములు. [F]

guilloche, n. రిబ్బనుల అల్లికను పోలిన శిల్పము. [F]

guillotine, n., & v.t. **1.** శిరశ్ఛేదనయంత్రము; కొండనాలుకను కత్తిరించు సాధనము; (కాగితములు మొ. వాని) కోసెడి యంత్రము; || (Parl.) చిత్తు చట్టమునకు ఆటంకములు వారించుటకై విడిభాగముల ఆమోదమునకు తేదీలు నిర్ణయించు పద్ధతి. **2.** v.t. ~లను ప్రయోగించు. [F (Dr. *Guillotin*, 1789 లో దీనిని ప్రవేశపెట్టెను)].

guilt, n. నేరము, అపరాధిత్వము.

guiltless, a. నిర్దోషి అయిన, తెలియని, లేని (~ *of Greek*, గ్రీక్ భాష తెలియని; ~ *of soap*, సబ్బు లేని; ~ *of moustache*, మీసములు లేని). ~LY[2] adv., ~NESS n.

guilty, a. నేరము చేసిన, అపరాధిభావముతో కూడిన (~*y conscience*, దోషము చేసితినను ఆవేదన; ~ *behaviour*, ~*look*). ~iLY[2] adv., ~iNESS n.

guimp. = GIMP.

Guinea, g-, n. **1.** (*G*~). ఆఫ్రికా ప. తీర మండలి ఒక ప్రాంతము. **2.** (g~) ఒకప్పుడు (1616-1813 మధ్య)ఇంగ్లండులో ఆఫ్రికాతో వ్యాపారమునకై ముద్రించబడిన బంగారు నాణెము, 21షిలింగులకు సమానము. **3.** *g*~*-fowl*, ~*-hen*, ఒకరకపు సీమ కోడిపుంజు, ~ పెట్ట; *G*~ GRAINs; *g*~*-pig*, (ద. అమెరికాలోని) ఒకరకపు ఎలుక జాతి జంతువు; రొక్కము రూపములో (నాణెములలో) జీతము తీసికొను కంపెనీ డైరెక్టరు మొ.; క్రొత్త మందు గుణమును కనుగొనుటకు ముందుగా ఆ మందు ప్రయోగింపబడు వ్యక్తి; *G*~ *worm*, ఉష్ణమండల ప్రాంతమున మానవ చర్మముపై వర్ధిల్లు ఒక క్రిమి.

guipure, n. ఒకరకపు జరీ. [F]

guise, n. (arch.). దుస్తుల పద్ధతి; బాహ్యరూపము, మారురూపము; కృత్రిమ వేషము. (*under, in, the* ~ *of*).

guitar, n., & v.i. **1.** ఆరు తంత్రులు గల వీణ వంటి వాద్యము, సితార. ~IST(3) n. **2.** v.i. ఆ వాద్యమును వాయించు.

***gulch**, n. బంగారు గనులతో గూడిన లోయ, కనుమ.

gulden, n. డచ్ వెండి నాణెము. [Du. & G]

gules, n., & a. ఎరుపురంగు (గల).

gulf, n., & v.t. **1.** (Geog.) భూమిలోనికి చొచ్చుకొనివచ్చిన సముద్రభాగము; లోతైన పల్లము, అగాధము; సుడిగుండము; || (Univ. sl.) honours పరీక్షలో ఉత్తీర్ణుడు కాకపోయినను కృతార్థుడు కాదగిన విద్యార్థికిచ్చు పట్టము; G~ *stream*, G~ of Mexico నుండివచ్చు వేడినీటి ప్రవాహము, ~*-weed*, ఉష్ణమండల సముద్రములో పెరుగు నాచు మొక్క. **2.** v.t. ముంచివేయు; || (Univ.) ఓదార్పు పట్టమునిచ్చు.

gull[1], n. ఒకజాతి సముద్రపు పక్షి. ~-ERY(3) n.

gull[2], n., & v.t. సులువుగా మోసపోయెడి మూర్ఖుడు; v.t. మోసగించు. ~IBLE a., ~iBILITY n., ~ISH[1] a.

gullet, n. ఆహారనాళము, అన్నవాహిక; కుత్తుక; (arch. & dial.). సన్నని నీటి కాలువ.

gully[1], n., & v.t. **1.** నీటిపారుదలచే అరిగి ఏర్పడిన లోయ; లోతయిన మురికినీటి కాలువ; (Cricket) ఆటస్థలములో point కు slips మధ్య ఆటగాడు నిలుచు చోటు; ~*-drain*, కాలువగుండ మురుగునీరు పోవునట్లుచేయు; ~*-hole*, మురుగు కాలువమీది తలుపు; ~*-trap*, మురుగుకాలువలలో దుర్గంధము రాకుండ అమర్చిన సాధనము. **2.** v.t. కాలువలు ఏర్పరచు.

gully[2], n. పెద్దకత్తి.

gulosity, (rare). n. తిండిపోతుతనము.

gulp, v.t. & i., & n. **1.** గుటుక్కున మింగు (~ *down*), ప్రయత్నముమీద దిగమింగు (~ *down sobs, tears*, వానిని అణచివేయు); కష్టముతో మింగు; ఉక్కిరిబిక్కిరియగునట్లు కూరు. ~ingLY[2] adv. **2.** n. గుటుక్కొనుట (*drained it at one* ~); దిగమింగు ప్రయత్నము; పెద్ద కబళము. ~Y[2] a.

gum[1], n. (usu. pl.). పంటిచిగురు; ~ *boil*, చిగురు వాపు.

gum[2], n., & v.t. & i. **1.** (నీటిలో కరిగెడి) జిగురు, బంక (cf. RESIN); కంటిపుసి; gelatine మొ. వానితో తయారుచేసిన పారదర్శకమగు ఒకరకపు మిఠాయి; (also ~*-tree*) జిగురునిచ్చు యూకలిప్టస్ జాతి చెట్టు; (*up a* ~*-tree*, చిక్కు పరిస్థితిలో); పండ్ల చెట్లకు వచ్చు బంక విడుచు తెగులు; *(pl.)

రబ్బరు బూట్లు; ~ ARABIC; ~ *bichromate*, ఒకరకపు ముద్రణ విధానము; ~ *boot*, రబ్బరుబూటు; ~ *dragon*, (ఔషధములు మొ.వానిలో వాడు) ఒక విధమగు తెల్లని లేదా ఎర్రని బంక; ~ *juniper*, (వార్నిష్ తయారీలో వాడు) ఒకరకపు బంక. **2.** vb. బంకరాచి బిర్రబిగియునట్లు చేయు; జిగురుతో అంటించు, fasten (*down, together, up, in*, etc., with ~).

‖ **gum³**, n. (vulg.). దేవుడు (as *my, by*, ~!). [God శబ్దవికృతి]

***gumbo**, n. = OKRA; okra గింజలతో చిక్కబడిన చారు.

gumlah, n. ఇండియాలో తయారయిన పెద్ద మట్టి కూజా.

gumma, n. (path.; pl. ~*s*, ~*ta*). సవామేహపు కురుపు. ~tOUS a.

gumm|y, a. అంటుకొనెడి, బంకగాఉన్న; జిగురునిచ్చెడి; వాచిన, ఉబ్బిన (కాళ్లు, చీలమండలు మొ.). ~iNESS n.

gumption, n. (colloq.). చొరవ, వ్యవహారకుశలత, లోకజ్ఞత, కార్యదక్షత; (Painting) వర్ణవాహకము.

gun, n., & v.t. & i. **1.** తుపాకి, ఫిరంగి (*sure as a* ~, నిస్సందేహముగా; *stand, stick, to* one's ~*s*, చలింపకుండు; *big* ~, గొప్పవాడు; *blow great* ~*s*, తీవ్రముగ వీచు); *పిస్తోలు, (~ *moll*, దొంగ తాలూకు ఉంపుడుకత్తె; *beat, jump, the* ~, ఆదేశము రాకుండగనే కాల్చు; also fig.); క్రిమి సంహారకమును చల్లు. **2.** తుపాకి దళసభ్యుడు. **3.** ~-BARREL¹; ~ *boat*, తుపాకులు ఉంచు ఒకరకపు చిన్నపడవ; ~-CARRIAGE; ~-*cotton*, దూదిని nitric acid లోను sulphuric acid లోను ముంచి తయారుచేసిన ప్రేలుడు పదార్థము; ~ *crew*, ఫిరంగిని ప్రేల్చెడి దళము; ~ *dog*, తుపాకిగుండును వెన్నంటి పోవుటకు శిక్షణ పొందినట్టి కుక్క; ~-*fire*, తుపాకి కాల్పు, =esp. (Mil., Naut.) ఉదయ సాయం సమయములను సూచించుచు ప్రేల్చునట్టిది; సైనిక దళమునకు చెందిన ప్రతి ఫిరంగి స్వతంత్రముగా ప్రేల్చుట; ~-*harpoon*, చేతితోకాక తుపాకి ప్రేలునట్లు వేసెడి మీట; ~ *man*, (esp., U.S. లో (sl.) తుపాకితో బెదిరించి దోచుకొను దొంగ; ~-*metal*, తుపాకుల తయారీలో పూర్వము వాడుచుండిన రాగి, తుత్తునాగము మొ. కలిపిన మిశ్రమలోహము; ~-*pit*, శత్రువుల కాల్పులనుండి తుపాకులకు, వానిని ప్రేల్చెడి సైనికులకు రక్షణ కల్పించునట్టిది; ~ *powder*, తుపాకి మందు, ఒకరకపు ఆకుపచ్చని తేయాకు; *white* ~-*powder*, ఒకరకమయిన ఆధునికపు ప్రేలుడు పదార్థము; ‖ ~ *room*, యుద్ధనౌకలో లెఫ్టనెంట్లు మొ.వారి భోజనశాల; ~-*runner*, చట్టవిరుద్ధముగా దేశములోనికి తుపాకులు దిగుమతి చేయువాడు; ~-*running*, అట్లు దిగుమతిచేయుట; ~*shot*, తుపాకిగుండు ప్రసరించు మేర (*out of, within*, ~ *shot*); ~-*shy*, తుపాకి చప్పుడుకు బెదిరెడి, (కుక్క మొ.); ~*smith*, తుపాకుల తయారీ, మరమ్మతులను చేయు కమ్మరి; ~-*stock*, తుపాకీ గొట్టమునకు ఆసరాగా అమర్చు కొయ్యదిమ్మ; (*heavily*, etc.) ~nED², ~LESS, aa. **4.** vb. తుపాకి(తో) కాల్చు.

gunnel¹, n. (eel చేపనుబోలిన) ఒక చిన్నసైజు సముద్రపు చేప.

gunnel². See GUNWALE.

gunner, n. ‖ ఫిరంగి దళాధికారి, ఫిరంగి దళ సైనికుడు; *Master G*~, కోటలో ఆయుధ సామగ్రి మొ.వానిపై అధికారముగల ఆఫీసరు లేదా అట్టి అధికారమునందు నియుక్తుడు; (Naut.) ఓడమీద తన అధీనమున ఫిరంగులు మొ.విగల అధికారి; (~*'s daughter*, కొరడా దెబ్బల దండన స్వీకరించుటకై నావికుని ప్రాటితో కట్టెడి ఫిరంగి; *kiss, marry, the* ~*'s daughter*, కొరడాదెబ్బల శిక్ష ననుభవించు); వేటగాడు.

gunnera, n. పెద్ద ఆకులతో అందముగాఉండు ఒక ముళ్ళమొక్క. [J. E. *Gunnerus*]

gunnery, n. ఫిరంగుల నిర్మాణము, వాని అజమాయిషీ; శతఘ్ని ప్రయోగము.

gunning, n. (వేటలో) తుపాకి కాల్చుట; (usu. *go* ~, వేటకుపోవు); చిన్న పడవలో ఎక్కి అడవికోళ్ళను వేటాడుట.

gunny, n. గోనెసంచి.

gunter, n. (Also *G*~*'s scale*) 2′ పొడవుగల ఒకరకపు రూళ్ళకర్ర (surveying లోను, navigation లోను వాడుదురు), (పైకి క్రిందికి ఊగుమండు) తెరచాప కొయ్య చివరిభాగము, ఆ భాగమున కట్టిఉన్న తెరచాప; *G*~*'s chain*, 66′ పొడవుగల, surveyor లు వాడెడు సర్వే గొలుసు.

gunwale, gunnel, n. నౌక లేదా పడవ పార్శ్వభాగపు పై అంచు.

gunyah, n. ఆస్ట్రేలియా ఆదిమవాసుల గుడిసె. [native]

gup, n. (Anglo-Ind.). ఉబుసుపోక కబుర్లు, పనికిమాలిన మాటలు.

gurgitation, n. కళ పెళ మని పొంగెడి చప్పుడు; బుడబుడమని పొంగెడి; బుడబుడ ధ్వని; బుస్సున పొంగుట.

gurgle, v.i., & t., & n. (నీరు రాళ్ళమీదుగా పారుచున్నప్పుడును, సీసాలో నీరుపోసి గిలకరించినప్పుడును అగు జలజల ధ్వని); v.t. అట్టి ధ్వనిచేయు; అట్టి ధ్వని వచ్చునట్లు మాటలాడు.

gurjun, n. (తూ. ఇండియా) మందులకు ఉపయోగపడు నూనెనిచ్చు ఒక చెట్టు.

Gurkha, n. నేపాలదేశపు హిందూ రాచకులపు వ్యక్తి; (~ *regiments*, బ్రిటిష్ సేనలో ఆ వ్యక్తులతోకూడిన దళములు).

gurnard, gurnet, n. పెద్ద తలగల ఒకజాతి సముద్రపు చేప.

gurrah, n. (ఇండియాలో వాడు) మట్టి జాడి.

gurry, n. భారతదేశములోని చిన్న కోట. [Hind.]

guru, n. (హిందువుల) ఆధ్యాత్మిక గురువు. [Skr.]

gush, v.i. & t., & n. **1.** వేగముతో ప్రవహించు, బయటికి చిమ్ము (also. fig. of speech etc.) కృత్రిమముగా మాట్లాడు, ప్రవర్తించు; n. పైకి చిమ్ము నీటిధార; పొంగి పొరలుట; ఇచ్చకపు మాటలు లేదా వర్తన; ~ER¹ n., (also) తోడకయే నూనె పైకివచ్చునట్టి నూనెబావి. ~ingLY² adv., ~Y² a.

gusset, n. అతుకుగుడ్డ, ఉడుపు లోపలివైపున కుట్టు త్రికోణాకారపు గుడ్డ; నిర్మాణములో కోణము గల భాగమును బలపరచుటకు ఉపయోగించు వంచిన ఇనుప కమ్మి. ~ED² a.

gust¹, n., & v.i. (ఉన్నట్టుండి వీచు) పెనుగాలి తెర; (వాన, నిప్పు, పొగ మొ.వి) హఠాత్తుగ ప్రకోపించుట; (v.i.) తెరలుతెరలుగా వీచు. **gustY²** a., **gustILY²** adv.

gust², n. (arch. & poet.). రసనేంద్రియము, అభిరుచి, (*have a* ~ *of*, స్వారస్యము గ్రహించు, మెచ్చు) రుచి, సువాసన.

gustation, n. ఆస్వాదనము, రుచి చూచుట. **gustATIVE, gustatORY**, aa.

gusto, n. రుచి, అభిరుచి, ఆస్వాదము (arch. *enjoy the full* ~ *of*, సంపూర్ణ రసాస్వాదనమొనర్చు); ఉత్సాహము, పనిలో ఆనందము.

gut, n., & v.t. & i. 1. (Pl.) (జంతువుల) ప్రేగులు; (ఒకదానిలో) ఉన్న అంశములు; (*has no ~s in it*, అర్థరహితమైనది); ప్రేగు, ఆహార నాళములోని దిగువ భాగము, (*blind ~*, పెద్దప్రేగు ఆరంభమునగల బొడిపెవంటి గొట్టము). 2. (Usu. pl.) కడుపు, ఆకలివేయు చోటు (vulg); (pl, sl.) దిలాసా, ధీమా, త్రాణ. 3. ఫిడేలు తీగలు చేయుటకు జంతువుల ప్రేగులనుండి తీయు పదార్థము; *surgical~*, ఆపరేషన్లలో కుట్టుటకువాడునట్టిది. 4. సన్నని జలమార్గము, జలసంధి. || (Oxf. & Camb.), పడవ పందెములో నది వంపు; ఇరుకు సందు. 5. vb. (చేప మొ.వాని) ప్రేగులు బయటికి తీసి శుభ్రపరచు; (ఇల్లు మొ.వాని) లోపలి సామగ్రి (furniture) తీసివేయు లేదా నాశముచేయు; (పుస్తకము మొ.వాని) సారముతీయు; (vulg.) అతిగా తిను.

guttae, n. pl. (Doric వాస్తుశిల్పములో) అలంకారార్థము చెక్కిన లోలకమాల.

gutta-percha, n. (మలయా దేశపు చెట్ల పాల నుండి తీయు) రబ్బరువంటి పదార్థము. [Malay]

guttate, a. (nat. hist.). చుక్కలు చుక్కలుగా ఉన్న, మచ్చలు గల.

gutter, n., & v.t. & i. 1. (నీటి పారుదల వలన ఏర్పడిన) దారి; మురుగు కాలువ, వీధి ప్రక్క కాలువ, (*~-child*, అనాథ బాలుడు; *take child* etc. *out of ~*, బిడ్డ మొ.వాని పేద పరిసరములనుండి తొలగించు); గాడి, నరద; *~-man*, చిల్లర సరకులు అమ్మేడి వీధి వర్తకుడు; *~ press, journalism*, నీచాభిరుచులను సంతృప్తిపరచుటకై నడుపు పత్రికలు మొ.వి; *~-snipe*, అనాథ బాలుడు. 2. vb. సన్నని చిన్న కాలువ తీయు, ఏర్పరచు; సన్నని కాలువలో ప్రవహించు; (క్రొవ్వువత్తి) కరిగి ధారలుగా క్రిందికి కారు.

guttle, v.i. & t. అతిగా తిను, ఆవురావురు మని తిను, బావుకొను. guttlER[1] n.

guttural, a. & n. కంఠసంబంధమైన; (of sounds) కంఠ్య, కంఠము సహాయముతో ఉచ్చరించెడి; n., *~ sound* or *letter*, కంఠ్యవర్ణము; k.g. వంటివి. ~IZE(3) v.t., ~ISM(1) n., ~LY[2] adv.

gutturo-, comb. form of L. *guttur* గొంతు, as *~ maxillary*, గొంతునకు, దౌడలకు సంబంధించిన.

guy[1], n., & v.t. 1. క్రేన్‌లోని బరువు కదల కుండ నిలకడగా ఉండునట్లు కట్టు పగ్గము, గోలుసు మొ.వి. 2. v.t. పగ్గములు మొ. వానితో బందోబస్తుచేయు.

guy[2], n., & v.t. & i. 1. నవంబరు 5 న తగులబెట్టెడి Guy Fawkes బొమ్మ; || విచిత్రమగు దుస్తులు ధరించిన వ్యక్తి; *(sl.) మనిషి; || (sl.) పారిపోవుట; (*give the ~ to*, తప్పించుకొని పారిపోవు; *do a ~*, అదృశ్యమగు). 2. vb. దిష్టిబొమ్మగాచేసి ప్రదర్శించు; గేలిచేయు, పరిహసించు; (sl.) పారిపోవు.

Guy's, n. లండన్‌లో Guy ఆసుపత్రి.

guzzle, v.i. & t. అతిగాతిను, లేదా త్రాగు; తిని, త్రాగి డబ్బు దుబారాచేయు, (*~ away*). guzzlER[1] n.

gwyniad, n. తెల్లని మాంసముకల చెరువులలో ఉండెడి ఒక salmon జాతి చేప.

gybe, *jibe, v.i. & t., & n. (of fore-&-aft- sail మొ.) ఇటు అటు ఊగు; (తెరచాపను) అట్లు ఊగులాడజేయు; (తెరచాప అట్లు ఊగునట్లుగా ఓడ మొ.వి) ప్రక్కకు తిరుగు.

gyle, n. ఒక పర్యాయము కాచిన సారా మొత్తము; పొంగుచున్న సారా; పొంగుచున్న సారాసీసా.

gym, n. (colloq.). వ్యాయామశాల; వ్యాయామము, [abbr.] *gymnastics*.

gymkhana, n. (orig. Anglo-Ind.). వ్యాయామశాల; వ్యాయామ క్రీడాప్రదర్శన.

gymnasium, n. (pl. *-ums, -a*). 1. వ్యాయామశాల. 2. (యూరపు ఖండములో జర్మనీ మొ. దేశములలోని) విశ్వవిద్యాలయములకు తయారుచేయు ఉన్నత పాఠశాల. gymnasiAL a.

gymnast, n. వ్యాయామ నిపుణుడు, కసరత్తు నేర్పువాడు.

gymnast|ic, a. & n. 1. శరీర వ్యాయామము, మానసిక పరిశ్రమ మొ. వానికి సంబంధించిన; ~ICALLY adv. 2. n. శిక్షణ యిచ్చుటకు పర్వరచు పాఠ్యాంశము; (*grammar is a good ~ic*); (pl.) కండరములను పెంచు వ్యాయామాభ్యాసములు.

gymno-, comb. form. నగ్న (of Gk. *gumnos* naked) వృక్షశాస్త్ర, జంతుశాస్త్ర, జీవశాస్త్రములకు సంబంధించిన పదజాలములో ఉపయోగించునది, as *~ spermous*, పైన కోశములేని బీజములుగల, నగ్నబీజ.

gymnoph|ist, n. అవధూత, దిగంబర సన్యాసి; తపస్వి, ద్రష్ట, తత్వవేత్త. ~Y[1] n.

gymnotus, n. విద్యుత్తరంగములను ప్రసరింప జేసెడి ఒక జాతి చేప.

gynaeceum, n. (Gk & Rom. Ant.) అంతఃపురము; (Bot.; freq. incorrectly *-oecium*) పుష్పములోని జాయాంగము.

gynaeco- comb. form. స్త్రీ (of Gk *gune-aikos* woman), as *~ logy*; స్త్రీల వ్యాధుల గూర్చిన విజ్ఞానశాస్త్ర శాఖ, స్త్రీరోగచికిత్సా శాస్త్రము; ~CRACY, స్త్రీల ఆధిపత్యము.

gynandrous, a. (bot.). పుంకేసరములు, స్త్రీకేసరములు కలిసిఉండెడి.

gyn(o)- GYNAECO- అనుదాని సంక్షిప్త రూపము, as *gynobase*, (Bot.) పుష్పములోని అండకోశము పెద్దదగుట; *gynophore*, పుష్పాదికి ఆధారముగా ఉండు కాడ; also = WOMAN, gynoCRACY n.

-gynous, suf. నిర్ణీత సంఖ్యలో స్త్రీకేసరములుగల (*mono~, tetra~, andro~*).

|| **gyp[1],** n. (Cambridge & Durham కళాశాలలో) సేవకుడు (cf. SCOUT[1]); (*~-room*, ఆ సేవకుని గది, *~'s pantry*).

|| **gyp[2],** n. (sl.) *Give* one *~*, దయావిహీనముగ గద్దించు, దండించు, బాధించు.

***gyp[3],** v.t. (sl.). వంచించు, మోసగించు.

gyps. = GYPSUM.

gypsophila, n. పాల ముల్లంగి వంటి సంకీర్ణ (composite) పుష్పములు గుత్తులుగా పూచెడి ఒక మొక్క.

gyps|um, n. plaster of Paris ను తయారు చేయు ఒక ఖనిజము, ~oGRAPHY n.; ఎరువుగా వాడు ఆ ఖనిజము; ~EOUS, ~IFEROUS, ~OUS aa.; ~um v.t. ~ ఖనిజమును ఎరువుగా వేయు.

gypsy. See GIPSY.

gyrate[1], a. (bot.). మండలాకారముగా అమర్చిన, వలయితము చేయబడిన.

gyrate[2], v.i. గిర్రున తిరుగు, సుళ్ళుతిరుగు. gyrATION n., gyratORY a.

gyre, v.i., & n. (poet.). = prec.; (n.) gyration.

gyro, n. (pl. *-os*). భ్రమణలేఖిని; *~-compass*, భ్రమణలేఖిని ద్వారా సరియైన ఉత్తర దిశను గుర్తించునట్టిది, దర్శనీయ దిక్సూచి.

gyro-, comb. form (of Gk *guros* ring) వలయ, as *~graph*, ఆవృత్తులను నమోదు

చేయు పరికరము; ~*-magnetic*, a. పరిభ్ర మించుచున్న విద్యుత్కణపు అయస్కాంతిక లక్షణములకు సంబంధించిన; ~ *plane*, తల మీది భ్రామకవలయ (vanes) సహాయమున పై కెగురు విమానము; ~ *scope*; (~ *tiller*, ఒకరకపు నాగలి).

gyrose, a. (bot.). ముడుచుకొని ముడుతలు పడిన, అలల వంటి గీరలచే గుర్తింపబడిన, వక్రరేఖాంకితమయిన.

gyttja, n. (geol.). (స్వీడన్‌లోని) హిమయుగా నంతరము ఏర్పడిన మట్టిపొర.

gyve, n. (usu. pl.), & v.t. (poet.). సంకెల; సంకెళ్ళు వేయు.

H

H, h, H ఆకారములోఉన్న ఇనుపదూలము (pl. *Hs, H's*). ఆంగ్ల వర్ణమాలలో 8 వ అక్షరము, *H-iron.*

ha¹, int. హా!, ఆహా! (ఆశ్చర్య, సంతోష, సంశయ, విజయాది సూచకము).

ha². See HUM v.

haaf, n. (Shetland & Orkney లలో) లోతు సముద్రములో చేపలుపట్టు ప్రదేశము.

habeas corpus, n. ఖైదీని న్యాయస్థానములో సశరీరముగా హాజరుపరచుటకు జారీచేయు ఆజ్ఞాపత్రము,ముఖ్యముగా అతని నిర్బంధము న్యాయసమ్మతమగునా కాదా యని పరీక్షించు టకు కలిగించిన అవకాశము; దీనిని అమలు చేయుటకు Charles II, 1679 వ సంవత్స రములో అంగీకరించిన చట్టము. [L]

haberdash|er, n. (మేజోళ్ళు మొ.) ధరించుట కనువయిన చిన్నచిన్న దుస్తులను అమ్మే వర్తకుడు. ~ERY(1) n.

habergeon, n. (hist.). చేతులులేని ఇనుప కవచము.

habile, a. (literary). నిపుణమయిన, చతుర మయిన, సమర్థమయిన.

habiliment, n. (Pl.) ఒక పదవికి లేదా ఒక సందర్భమునకు తగిన ఉడుపు; (joc.) దుస్తులు; (sing.) సామగ్రి, సరంజామా, దుస్తు (rare).

habilit|ate, v.t. & i. గని త్రవ్వకమునకు మూలధనము సమకూర్చు; (intr.) ఉద్యో గార్హతను గడించు, (ముఖ్యముగా జర్మను విశ్వవిద్యాలయములలో). ~ATION n.

habit¹, n. అలవాటు, as *he is in, has (fallen into), the* or *a* ~ *of contradiction*; మనోవైఖరి ముఖ్యముగా ~ *of mind*, శరీరతత్వము, as *a man of corpulent* ~; (Bot., Zool.) పెరుగురీతి; (arch.) ఉడుపులు (ముఖ్యముగా మతోద్యోగులు ధరించునది); (also *riding-*~) గుర్రపుస్వారీచేయు స్త్రీ ధరించు ఉడుపులు.

habit², v.t. దుస్తులు తొడుగు; || (arch.) వసించు.

habit|able, a. నివాసయోగ్యమైన. ~aBILITY, ~ableNESS, nn., ~abLY² adv.

habitant, n. నివాసి; కెనడాలోని ఫ్రెంచి వాడు.

habitat, n. ఒక చెట్టుగాని, జంతువుగాని సహజ ముగా వర్ధిల్లు తావు; నివాసము.

habitation, n. నివాసము, as *fit for human* ~; వాసస్థానము; Primrose League అను సంఘపు శాఖ.

habitual, a. అభ్యస్తమయిన; వాడుక అయిన, నిత్యమైన, ఎడతెగని; (దేనికైన) అలవాటు పడిన,as *a* ~ *drunkard.*~LY² adv., ~-NESS n.

habitu|ate, v.t. ఒక వస్తువునకు లేదా ఒక పని చేయుటకు అలవరచు, మప్పు. ~ATION n.

habitude, n. మానసిక లేదా శారీరక తత్వము; ఆచారము, అభ్యాసము.

habitue, n. (ఒకచోటికి) వాడుకగా వచ్చు చుండువాడు; (ఒకచోట) వాడుకగా వసించు వాడు. [F]

hachures,n.pl.దేశపటములందు కొండచరియ లను సూచించుటకు వాడు విశిష్టరేఖలు. [F]

hacienda, n. (Sp.-Amer.) జమీ, ఎస్టేటు; విశాలమైన తోటలు (టీ, కాఫీ మొదలయి నవి); యంత్రశాల, కర్మాగారము. [Sp.]

hack¹, n. గుద్దలి; (గనులు త్రవ్వువారి) గడ్డ పార మొ.; (boot మొ.ని వలన అగు) గాయము, పుండు.

hack², v.t. & i. నరుకు; (foot-ball లో) ప్రత్యర్థిని కాలిపిక్క ముందుభాగముపై తన్ను, గాయపరచు; (~ *at*), పొడిదగ్గు దగ్గు; *a* ~*ing cough*, పొడిదగ్గు; ~*-saw*, లోహములను కోయు రంపము.

hack³, n. పెంపుడుడేగకు మాంసము పెట్టు బల్ల; *be at* ~, (శిక్షణ ముగియని డేగ) తనంత వేటాడి ఆహారము సంపాదింప వీలులేకుండు నది; ఇటుకలను ఆరబెట్టు చట్రము.

hack⁴, n. బాడుగగుర్రము; (సామాన్యపు) బండిగుర్రము, మామూలు స్వారీకి పనికివచ్చు గుర్రము, వెట్టిచాకిరి చేయువాడు, also attrib., (~ *writer*, కూలికి గ్రంథములు వ్రాయువాడు); *~ *stand*, బండ్లునిలుచు చోటు. [abbr. of HACKNEY]

hack⁵, v.t. & i. క్రొత్తపోగొట్టు, సర్వసాధార ణముచేయు; వీధిలో మెల్లగా గుర్రపుస్వారీ చేయు; అద్దెగుర్రములను వాడు.

hackery, n. భారతదేశమునందలి ఎద్దుబండి.

hackle¹, n., & v.t. **1.** (పెంపుడుకోడి మొ. ని) మెడమీది పొడుగు ఈకలు; (*with his* ~*s up*, కోపముతో కూడిన, కయ్యమునకు సిద్ధపడిన పెంపుడుకోడి, కుక్క మొ).(of cock, dog, man); పట్టును చిక్కుదీయు ఉక్కు దువ్వెన; (ఆ దువ్వెనతో చిక్కుతీసి తయారు చేసిన) కృతక మక్షికము. **2.** v.t. (పట్టు లేదా కృతకమక్షికమును) చిక్కుదీయు.

hackle², v.t. ఏకు, చిక్కుదీయు, దువ్వు.

hackly, a. మోటు, ముతక; ఎగుడు దిగుడుగా ఉన్న.

hackmatack, n. (అమెరికాదేశపు) చౌక మాను, సూదిఆకుల చెట్లజాతి.

hackney, n., & v.t. **1.** స్వారీకుపయోగపడు సాదాగుర్రము; వెట్టిచాకిరీచేయు కూలివాడు; ~*-carriage*, నాలుగు చక్రముల జోడు గుర్రముల బండి; ~*-coach*, అద్దెకు తోలు నట్టి పైకిరాయిబండి. **2.** v.t. (esp. in p.p. ~*ed*), క్రొత్తపోగొట్టు, నలిగి సర్వసాధా రణమగునట్లుచేయు.

had. See HAVE.

haddock, n. (కాడ్ వంటి) చేపరకము.

hade, v.i. (geol., mining). లంబరేఖనుండి ఒకప్రక్కకు వ్రాలియుండు.

Hades, n. (Gk Myth.). అధోలోకము, ప్రేత లోకము.

Hadji, Hajji, n. మక్కా యాత్రచేసి వచ్చిన మహమ్మదీయుడు, అతని గౌరవ నామము. [Arab.]

hadn't. See HAVE.

haecceity, n. (philos.). 'దీని' తనము, విల క్షణత, ప్రత్యేకత, ఇదంత్వము.

haemal, a. (anat.). రక్తసంబంధమైన;

హృదయకోశమును, పెద్ద రక్తనాళములు ఉన్న పార్శ్వముననే ఉండునట్టి.

haematic, a. & n. రక్తసంబంధమైన, రక్తమయమైన; (n.) రక్తముపై పనిచేయు మందు.

haematin, n. (chem.). ఎర్ర రక్తకణములోని స్ఫాటిక రచనలేని ఒకరకపు నీలశ్యామల పదార్థము.

haematite, **hem-**, n. ఎర్రని లేదా నల్లని రంగుగల iron oxide అను ఖనిజము, తేగురు రాయి, గైరికము.

haemato-, (chiefly U.S.) **hemato-**, in comb. = Gk *haima-matos* రక్త-, as ~*cele*, నాళముచిట్లి వెలువడిన రక్తముతో ఏర్పడిన కణితి.

haematuria, n. (path.). మూత్రములో రక్తముపోవు వ్యాధి.

haemo-, **hemo-**, in comb. H(A)EMATO- సంగ్రహరూపము.

haemoglobin, n. రక్తములోని ఎర్రకణములకు ఆ ఎరుపురంగునిచ్చు ద్రవ్యము, రక్తరంజక ద్రవ్యము.

haemophilia-, **hem-**, n. (med.). చిన్న గాయమునుండికూడ ఎక్కువ రక్తము స్రవించెడి (వంశపరంపరాగతమైన) లక్షణము.

haemorrhage, **hem-**, n. రక్తస్రావము, రక్తనాళములనుండి రక్తము స్రవించుట.

haemorrhoids, **hem-**, n. pl. మూలవ్యాధి, మొలలవ్యాధి.

hafiz, n. ఖురాన్‌ను కంఠస్థముచేసిన మహమ్మదీయుడు; అతని బిరుదు. [Arab.]

hafnium, n. (chem.). 1923 లో కనుగొనబడిన లోహ స్వభావముకల ఒక మూలపదార్థము.

haft, n., & v.t. (గుద్దలి, గొడ్డలి మొ. వాని) పిడి; (కత్తి మొ. వాని) పిడి; (v.t.) (కత్తి మొ. వానికి) పిడివేయు.

hag[1], n. అందవికారపు ముసలిది, మంత్రకత్తె; (పూర్వము) కామినీపిశాచము; (also ~ *fish*), పరోపజీవిఅగు ఒకరకపు చేప; ~ *ridden*, పీడకలలతోకూడిన. ~-gISH[1] a.

|| **hag**[2], n. బీడులోని అవుకుభూమి; చిత్తడి నేలలో గట్టి ప్రదేశము.

haggadah, n. యూదుల మంత్రగ్రంథమగు Talmud లో పురాణ భాగము; SEDER అను కర్మానుష్ఠాన సమయమున పఠించు గ్రంథ భాగము. [Heb.]

haggard, a. & n. 1. (బడలిక, లేమి, చింత మొ.వానిచే) కన్నులు గుంటపడిన, మ్లానముఖముకల. 2. (Of hawk) వేటకు తర్ఫీదు పొందని, మచ్చికకాని (డేగ); (n.) అట్టి డేగ. ~NESS n.

|| **haggis**, n. గొర్రె మొ.వాని గుండె, ఊపిరితిత్తులు, కాలేయము మొ.వాని సలిసలిగా కొట్టి జఠరకోశములో క్రొవ్వుతోను, ఓటు ధాన్యపు పిండితోను కలిపి ఉడికించి వండిన వంటకము.

haggle, v.i., & n. వాదము, జగడము, (*about, over*); (v.i.) బేరమాడు.

hagiarchy, n. సాధువుల ప్రభుత్వము, సాధువుల పంథ.

hagio-, comb. form of Gk *hagios* saint(ly), as ~*cracy*, మహాత్ముల ప్రభుత్వము; ~-*grapha*, యూదుల పవిత్ర గ్రంథములు; ~-*grapher*, ఆ పవిత్ర గ్రంథములు లేదా మహాత్ముల జీవితచరిత్రలను వ్రాయువాడు; ~ *graphy*, మహాత్ముల జీవితచరిత్రలు వ్రాయుట; ~*latry*, మహాపురుషుల ఆరాధనము; ~*logy*, మహాత్ముల జీవితగాథలకు సంబంధించిన సాహిత్యము; ~*scope*, (modern term for) squint (eccl.).

hah, int. & v.i. = HA[1,2].

haha, int. హహహ (నవ్వును సూచించు ధ్వన్యనుకరణ పదము).

ha-ha, n. (ఉద్యానవనము మొ.ని చుట్టువేసిన) కంచె. [F]

hai(c)k, n. (అరేబియన్లు) తలకు ఒంటికి కప్పుకొనుటకువాడునట్టి పై ఉడుపు. [Arab.]

hail[1], n. వడగండ్లవాన, ~*storm*; అస్త్రములు మొ.వాని వర్షము, ధారాపాతము; ~-*stone*, వడగల్లు. ~Y[2] a.

hail[2], v.i. & t. *It* ~*s*, వడగళ్లవాన కురియుచున్నది; (fig.) (దెబ్బలు, మాటలు మొ.ని) క్రుమ్మరించు, ధారాపాతముగ కురియు.

hail[3], int. of greeting స్వాగతము!, స్వస్తి! జయజయ! (~-*fellow*, పరిచయముకల, ~-*fellow-well-met*, అత్యంతము సన్నిహిత పరిచయముకల).

hail[4], v.t. & i., & n. 1. నమస్కారము చేయు, అభినందించు, (~ *him king*); ~ *from*, నుండి వచ్చు; బిగ్గరగా పిలుచు. 2. n. నమస్కారము ముఖ్యముగా, *with in* ~, నమస్కరింపదగినంత దూరమున.

hair, n. 1. వెండ్రుక(లు); (pl. ~*s*, in collect. sense is arch.); జుట్టు, కేశపాశము; (జంతువుల) బొచ్చు, ఉన్ని; (మొక్కల) నూగు; కేశసదృశమైన వస్తువు; (usu. with neg.) లేశము; *against the* ~, ఎదురు; *to a* ~, ఖచ్చితముగా; *a* ~ *of the* DOG *that bit you*; (sl.) *keep your* ~ *on*, ప్రశాంతచిత్తముతో నుండు; *get person by the short* ~*s* (sl.), పూర్తిగ తన వశము చేసికొను, అజమాయిషీలో ఉంచుకొను; (of girl) *put up, turn up her* ~, స్త్రీల కేశపాశము వలె అలంకరించు; *let* one's (*back*) ~*down* (colloq.), అమర్యాదగ ప్రవర్తించు; *not turn a* ~, తల పూవు వాడకుండు, అలసట చెందకుండు; ~ *stands on end*, (భయము మొ.వానితో) వెండ్రుకలు నిక్కపొడుచుకొను. 2. ~-*breadth* or ~'*s breadth*, వెండ్రుకవాసి, కొద్ది అంతరము, (~*breadth escape*, వెండ్రుకవాసిలోతప్పినది; ~*brush*, వెండ్రుకలను దువ్వుటకు ఉపయోగించునది; ~-*cloth*, వెండ్రుకలతో తయారు చేసినది (వస్త్రము); ~*cut*, కేశసంస్కారము, కేశముల కత్తిరింపు (క్రాపు మొ.); ~-*do* (colloq.), స్త్రీల కేశాలంకరణ రీతి; ~-*dresser*, క్షురకుడు; ~-*line*, వెండ్రుకలతో చేసిన త్రాడు, వ్రాతలో తలకట్టు, ~-*net*-*oil*, వెండ్రుకల కుపయోగించునది; ~*pin*, వెండ్రుకలను పట్టియుంచునది, తలపిన్ను; ~*pin bend*, తలపిన్ను (∩) వలె రోడ్డు వెనుకకు మలుపు తిరుగుట; ~-*powder*, వెండ్రుకల కుపయోగించు సువాసన పౌడరు (దీనిని సేవకులు ఉపయోగింతురు); ~ *shirt*, కంబళి మొ. ఉన్ని గుడ్డతో చేసినది, (సన్యాసులు ధరించునది); ~-*slide*, వెండ్రుకలను ఒక తీరులో నిలిపిఉంచుటకు వాడు కొమ్ము మొ.వానితో చేసిన సాధనము; ~-*space*, (అచ్చులో) సన్ననిఅంతరము; ~-*splitting*, a. & n., అతిసూక్ష్మమైన (విభాగము); ~-*spring*, గడియారములోని మిక్కిలి సున్నితమైన భాగము (బాలన్సు చక్రమును నియమించునది); ~-*stroke*, వ్రాతలో అందముగా తీర్చిన తలకట్టు; ~ *trigger*, కొద్దిపాటి ఒత్తిడితో ప్రధానమయినదానిని పనిచేయించు అప్రధానమయిన యంత్రభాగము. ~INESS n., ~ED[2], ~LESS, ~LIKE, ~Y[2], aa. (~*y-heeled*, (sl.) మంచి, మర్యాద తెలియని).

hake[1], n. కాడ్ వంటి చేప.

hake², **haik**, n. ఇటుకలు మొ.వి ఎండబెట్టుటకు మరికొన్ని యితర కార్యములకు ఉపయోగపడు కొయ్య చట్రము.

hakeem, **-kim¹**, n. (ఇండియాలోను, మహమ్మదీయ దేశములలోను) వైద్యుడు. [Arab.]

hakim², n. న్యాయమూర్తి, ప్రభువు, పరిపాలకుడు. [Arab.]

halation, n. (photog.). ఫోటో negative లో కాంతి హద్దుదాటి విస్తరించినందువలన కొంత భాగము మసకగా పడుట (ఇది photo plate లో అంతర ప్రతిఫలము ఫలన నగును).

halberd, **-rt**, n. (hist.). ఈటె, గండ్రగొడ్డలి కలిసిఉన్న ఆయుధము.

halberdier, n. 'halberd' అను ఆయుధమును ధరించినవాడు.

halcyon, n. & a. **1.** గాలిని తరంగములను శాంతపరచుటకై మకరసంక్రమణ కాలమునందు నీటిపై తేలు గూటిలో కడలియందు సంతానోత్పత్తి చేయుచుండునని ప్రాచీన గాథలలో ప్రసిద్ధమైన పక్షి; (Zool.) Australia లోని kingfisher పక్షి. **2.** adj. ప్రశాంతమయిన, అక్షుబ్ధమయిన (~ *days*).

hale¹, a. ఆరోగ్యవంతమైన, దృఢశరీరముగల, (ముఖ్యముగా వయసు మళ్లిన వారిని గూర్చి చెప్పునపుడు వాడు విశేషణము). ~NESS n.

hale², v.t. బలాత్కారముగ ఈడ్చు, లాగు, గుంజు. (lit. & fig.).

half, n. (pl. *halves*) a., & adv. **1.** సగము. (*the* ~ *of* 10 *is* 5, పదిలో సగము ఐదు; ~ *of it is* (~ *of them are*) *rotten*, సగము చెడిపోయినది(వి)); (colloq.) = ~-pint, -mile, -back, -holiday etc.; || పాఠశాల పరిభాషలో. సంవత్సర భాగము (ప్రాచీన కాలమున విద్యా సంవత్సరము రెండు భాగములుగా విభజింపబడినది.); *better* ~, భార్య; *do a thing by halves*, అరకొరగా చేయు, సగముసగము చేయు, అసమగ్రముగ వదలిపెట్టు; *too clear by* ~ (far), చాల ఎక్కువ; *go halves* (*with* person *in* thing), చెరిసగము పంచుకొను; *cry halves*, సమాన వాటా కోరు. **2.** adj. అర, అర్ధ (*a* ~ *length*, సగము పొడవు; *a* ~ *share*, సగము వాటా; ~ *the men*, సగము మనుష్యులు; ~ *your time*, నీ సమయములో సగభాగము; ~ *a pound*; (*is* ~ *the battle*, దాదాపు విజయము సాధించినట్లే). **3.** adv. సగమువరకు, (loosely) [illegible] *as it is* ~ *cooked*; *a* ~*-cooked potato*; ~ *dead*, *not* ~ *long enough*, దాదాపు; (colloq.) *not* ~ *bad*, ఎంతమాత్రమును చెడుకాదు; || *not* ~ (sl.), సాధ్యమయినంత యెక్కువగా, as *he didn't* ~ *swear*, ఇష్టము వచ్చినట్లు తిట్టెను; ~ an hour, అరగంట; ~ *past two*, రెండున్నర గంట అయినది; (Naut.) ~ *three*, $3\frac{1}{2}$ (fathoms), *east* ~*-south*, తూర్పునకు 5 5/8° దక్షిణముగా. **4.** ~-&-~, ఇది సగము అది సగము, esp. mixture of ale & porter; ~ *as much* or *many again*, $1\frac{1}{2}$ రెట్లు; ~*-back*, (Footb.) forward ఆటగాని వెనుక నిలుచు ఆటగాడు, అతడు నిలుచు స్థానము; ~*-baked*, (fig.) అసమగ్రమైన, అపరిణతమయిన; మిడిమిడి జ్ఞానము కల, ~-witted; ~*-ball*, (Billiards మొ.వానిలో) లక్ష్యమగు బంతి అంచుకు తగిలిపోవు బంతి; ~ *binding*, తోలు, calico మొ. వెనుకతట్టున మాత్రమే వేసి చేయు బైండింగు (~*-bound*, ~*-calf*, ~*-morocco*, etc.); ~*-blood*, తనతల్లికే గాని లేదా తండ్రికి గాని పుట్టిన వ్యక్తి, సవతి అన్న లేదా చెల్లెలు మొ.వారు, ఆ సంబంధము, సంకర జాతి వ్యక్తి; ~*-blooded*, భిన్నజాతులకుపుట్టిన; ~*-boot*, మడమవరకు మాత్రమే ఉండునది; ~*-bred*, సంకరజాతి; ~*-breed*, సంకరజాతి వ్యక్తి; ~*-brother*, ~*-sister*, సవతి అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, ~*-caste* a. & n., యూరోపియను తండ్రికి, హిందూదేశపు తల్లికి పుట్టిన (బిడ్డ); ~COCK¹(2); ~ *deck*, వర్తక ఓడపై apprentice లు మొ.వారి బస; ~*-hearted*, ధైర్యము, ఉత్సాహము లోపించిన; ~*-heartedly*, ~ *heartedness*; ~-HITCH; ~ *holiday*, మధ్యాహ్నము సెలవు అయిన రోజు; ~*-length*, నడుము వరకు శరీరము పై భాగము పడునట్లు తీసిన ఫోటో; ~*-mast high*, మృతుల గౌరవార్థము జెండాను సగము వరకు క్రిందికి దించు, అవనతము చేయు; ~*-life* (phys.), ఒక వస్తువు యొక్క radio activity తన అసలు మూల్యములో సగమునకు పడిపోవు కాలము; ~ *measures*, రాజీ పద్ధతి; ~ *moon*, అర్ధ చంద్రుడు, అట్టి ఆకారపు వస్తువు; ~(-)*nelson*, కుస్తీలో ఒక ఒడుపు (*get a* ~ *nelson on*); ~*pay*, సైన్యములో ఉద్యోగి ఉద్యోగ విరమణము శ్రేయస్సు, ఉద్యోగ నిర్వహణమున లేకయు ఉండు కాలమున ఇవ్వబడు తక్కువ జీతము లేదా బత్తెము; ~*-seas-over*, త్రాగి సగము కైపెక్కిన; ~*-time*, ఆటపోటీలో సగము ముగిసిన కాలము; ~*-title*, (గ్రంథ) సంక్షిప్త నామము; ~*-tone*, మిట్టపల్లములు కనిపించు చిత్రము, (~*-tone block* etc.); ~*-truth*, పాక్షిక సత్యము; ~VOLLEY; ~*-way house*, రెండు గ్రామముల మధ్య గల సత్రము, (fig.) రాజీపద్ధతి; ~*-witted*, బుద్ధిహీనమయిన (~*-wit* n.); ~*-yearly*, a. & adv. అర్ధసంవత్సరమున కొకసారి సంభవించెడి.

|| **halfpenny**, n. (pl. *as* PENNY). పెన్నీలో సగము విలువగల కంచునాణెము; (*turn up again like a bad* ~, పట్టుదలతో, విడువకుండ తిరిగి వచ్చుచుండు) చెల్లని ~వలె.

halibut, **hol-**, n. ఆహారముగ ఉపయోగించు పెద్ద చేప.

halidom, n. (arch.). పవిత్రవస్తువు, esp. (as oath) (*by my* ~, నామీద ఒట్టు).

halieutic, a. & n. చేపలు పట్టుటకు సంబంధించిన; (n. pl.) చేపలుపట్టు విద్య.

halitosis, n. (med.) విపరీతముగా దుర్గంధ పూరితమైన శ్వాస.

hall, n. చావడి, కూటము (*servant's* ~, సేవకుల భోజనశాల); || భవంతి, భూస్వామి ఉండు పెద్ద భవనము; || (Univv.) విద్యార్థులు చదువుటకో లేదా వసించుటకో ప్రత్యేకింపబడిన భవనము; || (in Eng. colleges. etc.) సామాన్య భోజనశాల, ఆ భోజనశాలలోని విందు, ప్రజావ్యవహారమునకై ఉద్దేశింపబడిన పెద్ద గది, as *Saddler's H*~; ఇంటి ప్రవేశ ద్వారము; *Liberty H*~, తన యిష్టము వచ్చినట్లు చేయదగినచోటు, శాల; ~ *mark*, స్వర్ణకారులు, *H*~ లో వేయు ముద్ర, ప్రభుత్వము వేయు ప్రమాణీకరణ ముద్ర; (v.t.) అట్టి ముద్రవేయు (often fig.).

hallelujah, **-luiah**. See ALLELUIA.

halliard. See HALYARD.

hallo, **-loa**, int., n., & v.i. Int. అరే! ఓ! ఓహో! చనువుతోచేయు కుశలప్రశ్న మొ.వి; (n., & v.i.) ~ అను సంబోధనము; ~ అని సంబోధించు.

halloo¹, int. (కుక్కలను ఉసిగొల్పుటలో) ఇస్సో!; (దృష్టిని ఆకర్షించినపుడు ఆశ్చర్యమును వ్యక్తము చేయునపుడు) ఓహోయ్!.

halloo², v.i. & t. ఇస్సో అని కుక్కలను

ఉసిగొల్పు; (t. & i.) దృష్టిని ఆకర్షించుటకు గట్టిగా అరిచి పిలుచు; (prov.) *do not* ~ *until you are out of the* WOOD.

hallow[1], n. సాధువు, ఋషి; (*now only in all* ~*s*, ~*mas*, సాధువుల విందు = ALL *Saints' Day*).

hallow[2], v.t. పవిత్రీకరించు; పవిత్రభావముతో గౌరవించు.

hallow[3], v.t. & i. అరచుచు వెంటాడు; అరపులతో రెచ్చగొట్టు, కుక్కలు మొ వాని ఉసిగొల్పు.

Hallstatt, a. (Used attrib.) పురాతన లోహయుగ నాగరకతకు సంబంధించిన: (ఎగువ ఆస్ట్రియాలో లోహయుగ నాగరకతకు చెందిన అవశేషాలు దొరికిన పల్లెటూరు).

hallucinate, v.t. (ఒక వ్యక్తి మనస్సులో) మిథ్యాభావనలు కలిగించు, భ్రాంతికలిగించు.

hallucination, n. మతిభ్రమ, భ్రాంతి; లేనివి ఉన్నట్లుగా తోచుట. **hallucinatORY** a.

halm. See HAULM.

halma, n. 256 చదరపు గళ్ళుగల పలకపై ఆడెడి ఒక ఆట.

halo, n. (pl. *-es*), & v t. 1. (సూర్య చంద్రాదుల) పరివేషము; వలయము; (సిద్ధ పురుషుని పటము మొ.వానిలో) తలచుట్టునుండు తేజోవలయము; (fig.) ఉజ్జ్వలమైన యశస్సు మొ.వి. 2. v.t. అపూర్వ కీర్తిమంతునిగా చేయు, తేజోవలయముతో చుట్టు.

halogen, n. (chem.). లోహముతోడి చేరిక వలన లవణముగా రూపొందు fluorine, chlorine, bromine, iodine అను మూల పదార్థములలో ఒకటి (e.g. sodium chloride or common salt, ఉప్పు).

haloid, a. & n. (chem.). పలు మూలపదార్థములతో ఒకదానితో సంయోగముపొందిన లోహము కలిగించు లవణము (వంటి), సముద్రలవణము (వంటి) sodium, chloride అను రెండింటి సంయోగమువలన ఏర్పడినది (దానివంటి).

halt[1], n., & v.i. & t. 1. మజిలీ; రెండు స్టేషన్ల మధ్యలో రైలు ఆగుచోటు. 2. v.i. ఆగు, నిలుచు. 3. v.t. (సైన్యము మొ.ని) నిలుపు.

halt[2], a. (arch.). కుంటి, అవిటి.

halt[3], v.i., & n. తచ్చాడు, తటపటాయించు, as ~ *between two opinions*; (వాదము, పద్యము మొ.) దోషసహితమైఉండు; (arch.) కుంటిగాఉండు; (n., arch.) కుంటుట. ~-ingLY[2] adv.

halter, n., & v.t. 1. పలుపు, కళ్లెము మొ.వి; ఉరిత్రాడు; ఉరిపోసికొని పొందిన మరణము; ~*-break*, v.t., గుర్రమును కళ్లెమునకు అలవాటు చేయు. 2. v.t. త్రాడుతో బిగించి కట్టు; (వ్యక్తిని) త్రాడుతో ఉరితీయు.

halve, v.t. రెండు సమభాగములుగా చేయు; సమముగా పంచు; సగమునకు తగ్గించు; (Golf) ~ *a hole with*, ఎదిరి ఆటగాడు కొట్టినన్ని దెబ్బలతోనే బంతిని గుంటలో పడవేయు; ~ *a match*, (ఎదిరి ఆటగానితో) సమసంఖ్యగల గుంటలను గెల్చు; రెండు వాసములను కొసలందు సగము సగము చెక్కి అతుకు.

halyard, halliard, haulyard, n. (naut.). (తెరచాప మొ.వాని ఎత్తుటకు, దించుటకు వాడు) త్రాడు, పగ్గము.

ham[1], n. తొడ వెనుకభాగము; (formerly) మోకాలు; (ఉప్పులో ఊరవేసిన) పంది తొడ మాంసము; (sl.) ప్రాథమికుడు, ఔత్సాహికుడు (*radio* ~, క్రొత్తగా తెరిచిన రేడియో కేంద్రమును నడుపు వ్యక్తి); (also ~ *actor*) అనుభవముచాలని, ప్రావీణ్యము లేని నటుడు, సంభాషణలను వల్లించుచు, మితిమీరి నటించువాడు; (sl.) ~*-fisted, -handed*, నైపుణ్యములేని చేతులు, చురుకుగా పని చేయని.

ham[2], n. (hist.). ఊరు, గ్రామము.

hamadryad, n. (Gk Myth.) వనదేవత; భారత దేశములోని విషసర్పము; అబిసీనియాలోని పెద్దకోతి. [L]

Hamburgh, n. ఒకరకపు నల్లద్రాక్ష; ఒకరకపు చిన్నసైజు పెంపుడుకోడి. [G]

***hamburg(h)er**, n. (Also *Hamburg steak*) ఒకరకపు మాంసపు వంటకము(ఉల్లిపాయలతో చేర్చి వండునది, లేదా వానితో తినునది).

hames, n. pl. (బరువులు లాగెడు) గుర్రపు మెడకు తగిలించు రెండు (ఇనుప లేదా కొయ్య) వంకీలు.

Hamite[1], n. Ham వంశీయుడు; ఈజిప్టు లేక ఆఫ్రికా దేశీయుడు. **HamitIC** a.

hamite[2], n. ప్రాచీనకాలపు ఒక శీర్షపాది (cephalopod) జంతువు తాలూకు శిలాస్థి.

hamlet, n. కుగ్రామము, సివారు, esp. one without church.

hammam, n. టర్కీదేశపు స్నానాలగది. [Arab.]

hammer[1], n. సుత్తి, సుత్తివలె ఉపయోగించు యంత్రము; ~LESS, a. పియానో మొ.లో వాయింపబడు తీగ; వేలముపాడు వ్యక్తి పాట కొట్టివేయునపుడు వాడు కొయ్యసుత్తి (*come under the* ~, వేలమునకు వచ్చు; *knight of the* ~, కమ్మరి; ~ *& sickle*, రైతు, కార్మికుల చిహ్నము, U.S.S.R. జాతీయ పతాకముపై గుర్తు; ~ *and tongs*, (కమ్మరి సుత్తికారుతో ఇనుము సాగగొట్టునట్లు) శబ్దముతో, ఆర్భాటముతో; ~*-beam*, ప్రధానమగు దూలపు కొనవద్ద గోడనుండి పొడుచుకొనివచ్చు వాసము; ~*-cloth*, బండితోలు వాని ఆసనమును కప్పు గుడ్డ; ~*-head*, సుత్తిలోని శిరోభాగము, ఆఫ్రికాలో ఒకరకపు పక్షి, ఒకరకపు షార్క్ చేప; ~*-lock*, కుస్తీలో ప్రతికక్షి చేతిని వీపుమీదుగ మడచు ఒకరకపు పట్టు; ~ *man*, ~*-smith*, సువర్ణకారుడు, వడ్రంగి మొ.వారు; ~*-toe*, సదా పైకి వంగియున్న బొటనవ్రేలు).

hammer[2], v.t. & i. (సుత్తితో) కొట్టు, (colloq.) (యుద్ధములో లేదా ఆటలలో) ఓడించు; క్రమించి పనిచేయు; ~ *out*, పథకమును తయారుచేయు; ~ (force) *idea into* (person's *head*), ఊహను తలలో ప్రవేశపెట్టు; ‖ (St. Exch.) సుత్తిని మూడుసారులు కొట్టి ఒక వ్యక్తిని defaulter గా ప్రకటించు.

hammock, n. (ఓడ మొ.వానిపై వాడు) ఒకరకపు ఊయెల; ~ *chair*, అడుగున కాన్వాస్ గుడ్డవేసిన కుర్చీ. [Sp.]

hamper[1], n. (పండ్లు మొ.వాని pack చేసి పంపెడి) మూతఉన్న బుట్ట; కానుకగా పంపెడి ఫలాదులు (*Christmas* ~).

hamper[2], v.t. & n. 1. ప్రతిబంధకము కలిగించు. 2. n. (naut.). ఓడలో అవసరమే అయినను భారమైన పరికరము.

Hampton Court, n. (లండన్‌లో) క్షేమ్సునది ఒడ్డుననున్న ఒక రాజప్రాసాదము; ~ *palace*, నేడు బ్రతికి చెడిన గొప్ప కుటుంబములవారు; కొందరు సామాన్యులు వయి ప్రాసాదములో కొంత భాగమును వాడుచున్నారు.

hamshackle, v.t. (గుర్రము మొ.వాని) తలను ముందరికాలిని కలిపికట్టు, బంధము వేయు. [Sc.]

hamster, n. దవుడలలోని సంచులలో శీతకాలముకొరకు ఆహారమును భద్రపరచుకొను (ఎలుకజాతికి చెందిన) ఒక ప్రాణి. [G]

hamstring, n., & v.t. 1. (మనుష్యుల)

మోకాలి వెనుక భాగమున ఉండు అయిదు నరములలో ఒకటి; (జంతువుల) వెనుకకాలి మోకాలి వెనుక భాగమున గల పెద్ద నరము. 2. v.t. ఆ నరమును తెగగొట్టి కుంటిగా చేయు.

hamulus, n. (pl. *-li*). (anat., zool., bot.). కొండివంటి అంగము.

hand[1], n., 1. చేయి, అరచేయి, మణికట్టు దిగువభాగము; వానరముల కాళ్ళు చేతులలోని అట్టి భాగములు (జంతువు ముందరిపాదము. 2. అధికారము, (*in the* ~*s of*; *by the*~*s of*; *pass through many* ~*s*); (పనిలో) భాగము; (*have a* ~ *in it*). 3. వివాహమాడుటకై యిచ్చు మాట; (*give* one's ~ *to*). 4. (Usu. pl.) కర్మాగారములు మొ.వానిలో పనిచేయు పనివాడు, కార్మికుడు. 5. వ్యక్తి(ని గూర్చి) (*a picture by the same* ~; *all* ~*s*, మొత్తము సిబ్బంది; *at first* ~, ప్రత్యక్షముగా; SECOND ~; COOL ~). 6. నేర్పు, నైపుణి (*a* ~ *for pastry*). 7. దస్తూరీ, వ్రాత, సంతకము; (*a legible* ~; *witness the* ~ *of* A.B.). 8. (గడియారము మొ.వాని) ముల్లు, నిర్దేశకము; ~ *of bananas*, అరటి అత్తము లేదా హస్తము. 9. వేర్వేరు పదార్థాల నిర్ణీత ప్రమాణము; (ఉదా.) ఐదు పొగాకు కాడల కట్ట. 10. (గుర్రపు ఎత్తు మొ. వాని కొలుచుటలో వాడు) ఒక ప్రమాణము, బెత్త, = 4''. 11. (పేకాటలో) ఒక ఆటగానికి వచ్చిన ముక్కలు, ఆటగాడు (*first*~, *third* ~). 12. (Theatr. sl.) చప్పట్లు, హర్షధ్వానము. 13. *At* ~, దగ్గరలో; *by* ~, శరీర పరిశ్రమతో (చేసినది); (*brought up by* ~, సీసాపాలతో పెంచిన బిడ్డ; *for* one's *own* ~, తన కారణముగానే; (*live*) *from* ~ *to mouth*, ఏమియు మిగుల్చుకొనుటకు లేకుండ బ్రతుకు; *in* ~, తన అధీనములో; *off* ~, అప్పటికప్పుడు, ముందుగా ఆలోచించుకొనకుండ; *on* ~, తన అధీనములో; *on* one's ~*s*, ఒకని బాధ్యతలోఉండు; *on all* ~*s*, అన్నివిధముల; *on the one* ~, *on the other* ~, (రెండు విరుద్ధ విషయముల ప్రతిపాదనలో వాడు మాటలు); *out of* ~, తత్క్షణమే, అశువుగా, (also) తన వశములోలేకుండ; *to* ~, అందుబాటులో; *bear a* ~, ఒక చేయివేయు, పాల్గొను; *come to* ~, చేరు, అందు; *do a* ~*'s turn*, రవ్వంతయైన ప్రయత్నముచేయు (usu. with neg.); *lay* ~*s on*, స్పృశించు, పట్టుకొను; *take in* ~, చేయబూను; *change* ~*s*, (ఆస్తి) చేతులుమారు; *clean* ~*s*, (fig.) అమాయకత, నిర్దోషిత్వము; *with a heavy* ~, సాహసముగా, తలబిరుసుతనముతో; *have, keep*, one's ~ *in*, అలవాటులోఉండు: *his* ~ *is out*, అలవాటు తప్పినది; (*win*) ~*s down*, అలవోకగా, సులికగా; ~*s off!*, ముట్టుకోకు!, చేయివేయకు!; ~*s up!*, చేతులుఎత్తి లొంగిపో!; ~ *in* ~, చేయిచేయి కలిపి; *go* ~ *in* ~ *with*, ఒకటిగా కలిసిపోవు, (lit. & fig.); ~ *over* ~ or *fist*, క్రమక్రమేణ; ~ *to* ~, ముష్టాముష్టి, బాహాబాహి (యుద్ధము); ~-చేతితో చేసిన (opp. *machine*) as~*-knitted,-sewn, -painted.* 14. ~*bag*, స్త్రీల చేతిసంచి; ~*ball*, చేతితో విసరెడి బంతి, ఆ బంతితో ఆడు ఆట; ~*-barrow*, చేతితో మోసుకొని పోవునట్టిది; ~*bell*, చేతితోకొట్టు గంట; ~*bill*, కరపత్రము; ~*book*, చిన్న గైడు వంటి పుస్తకము, (కైపొత్తము); ~*-canter*, (గుర్రపు) నిదానపు నడక; ~*cart*, (చేతులతో ఈడ్చుకొనిపోవు సామానులబండి, కైబండి); ~*cuff* v.t. (చొక్కాకు కఫ్ గుండీలువేసి కుట్టు); ‖ ~ *fast(ing)* (Sc.), వివాహనిర్ణయము; ~*-gallop*, (గుర్రపు) సరళమైన పరుగు; ~*glass*, చిన్న భూతద్దము, చేతిఅద్దము; ~*grip*, చేతిపట్టు; ~*hold*, (గోడ మొ. ఎగ్రబాకునపుడు) చేతితో పట్టుకొనుటకు ఆసరా; ~*line*, కర్రలేని చేపలగాలము; ~ *made*, చేతితోచేసిన (opp. to *machine-made*); ‖~ *maid(en)*, పనిమనిషి, (arch., exc. fig.); ~ *of glory*, mandrake మొక్క వేరు మొ. వానితో తయారు చేసిన తాయెత్తు; ~*-picked*, జాగ్రత్తగా ఎంచుకొనిన (అనుయాయులు మొ.); ~*-rail*, మెట్లవరుస, అంచువద్ద పట్టుకొనుటకు అమర్చునది; ~*shake*, కరచాలనము; ~*-writting*, (ఒక వ్యక్తి) దస్తూరీ. (-)~ED[2], ~LESS, aa.

hand[2], v.t. (బండి మొ.వాని లోనికి, వెలుపలికి) (వ్యక్తికి) చేతి ఆసరాఇచ్చు, సాయము చేయు; (Naut.) (తెరచాపను) ముడుచు; అందించు, అందజేయు (*over to* person, *down* or ~ *on to*, తరువాతి తరములవారికి అందజేయు); ~*-off* (Rugby football), ఎదురి ఆటగానిని చేతితోతోయు (also as v.t. & n.); ~*-out*, పత్రికలు మొ. వానికి అందజేయు భోగట్టా, *బిచ్చగానికి పెట్టు అన్నము. మొ.వి.

handful, n. (pl. ~*s*). గుప్పెడు, పిడికెడు; కొద్దిమంది; (colloq.), చిక్కుకలిగించు వ్యక్తి లేదా పని.

handicap, n., & v.t. 1. (అందరు అభ్యర్థులకు నెగ్గు అవకాశములు సమముగ ఉండనట్లు చేయుటకు గాను కొందరికి ప్రతిబంధకము కలిగించు, గుర్రపు పందెములలో బరువులలో భేదములను సరిపుచ్చు) పోటీ, పందెము. 2. v.t. ప్రతిబంధకము కలుగజేయు, అసౌకర్యము కలిగించు. ~pER[1] n.

handicraft, n. చేతిపని, పనిలో నేర్పు, కైవాటము; ~*sman*, చేతి పనులలో ప్రజ్ఞ గలవాడు.

handiwork, n. చేతితో చేసిన పని; మానవ కల్పితమైన వస్తువు.

handkerchief, n. చేతిగుడ్డ, ముక్కు మొ.వాని తుడుచుకొనుటకై జేబులో ఉంచుకొను చతురస్రాకారపు రుమాలు (*pocket-*~, జేబు రుమాలు); (also *neck* ~, *neckerchief*); *throw the* ~ *to* (person, in certain games), కొన్ని ఆటలలో ఆటలాడుటకై ఒకనిని ఆహ్వానించు, ఒకనికి అనుగ్రహపూర్వకముగా ప్రథమావకాశమును ఇచ్చు.

handle[1], n. ఒక వస్తువును పట్టుకొనుటకై చేయబడిన దాని భాగము (కత్తి మొ.వాని) పిడి; (సైకిల్ మొ.వాని) పట్టుకొనుభాగము; (~ *to* one's *name*, బిరుదు); అవకాశము కల్పించు అంశము (*gave* ~ *to his critics*); *fly off the* ~ (colloq.), తనమీద తనకు అదుపు తప్పు.

handle[2], v.t. (చేతితో) తాకు, స్పృశించు; వాడుక జేయు; నిర్వహించు; (వ్యక్తిని ఆదరముగానో; నిరసనగానో) సంభావించు; (విషయమును) ప్రతిపాదించు, బోధించు; (సరకుల) వ్యాపారము చేయు.

han(d)sel, n. & v.t. 1. (సంవత్సరాది మొ. సందర్భములలో ఇచ్చు) పారితోషికము; బయానా; వాచవి, మచ్చు. 2. v.t. వాచవి చూపు; *give* ~ *to*, ప్రారంభించు.

handsome, a. అందమైన; సుందరమైన, చక్కని; యుక్తమైన, ఉదారమైన (*a* ~ *present*, ఉదారమయిన బహుమానము; ~ *treatment*, ఆదరపూర్వకమయిన

ఉపచారము), (prov.)~ *is that* ~ *does*, అందముగా చేయుటయే అందము; (వెల, సంపద మొ.) మంచి, గణనీయమయిన. ~LY² adv., ~NESS n.

handly, a. చేతికి అందుబాటులోఉన్న, పట్టుకొనుటకు వాటముగాఉన్న; కైవాడముగల; ~*y-dandy*, ఒక చేతిలో ఒక వస్తువును మూసి పట్టి, ఏచేతిలో ఉన్నదో తెలుపుమని పిల్లలు ఆడు ఆట; ~*y-man*, (తరచుగా నావికుల విషయములో) అడ్డమైన పనులు చేసిపెట్టు నౌకరు. ~iLY² adv., ~iNESS n.

hang¹, v.t. & i. **1.** వ్రేలాడదీయు (*from, to*, hook etc.). **2.** (చిత్రముల మొ.వాని) గోడకు తగిలించు, (HANGING *committee* of Royal Academy etc.). **3.** (తలుపును ఉత్తరల మీదవలె) నిలుపు, మోపు. **4.** (past & p.p. ~*ed*). ఉరితీయు; విసుగుదల సూచకము (~ !, ~ *it !*, ~ *you, I'll be* ~ *ed if*-); వంచు, as ~*the head* (from shame etc.). **5.** వ్రేలాడు (as *sword, punishment*, ~*s over his head*; ~*s in the balance*, అనిశ్చితముగా ఉన్నది; *curtain* ~*s loose, in folds*, etc. **6.** ~ *about*, బలాదూరుతిరుగు; ~ *back*, కూలబడు, చతికిలబడు; ~ (lag) *behind*, వెనుకబడు; ~ *fire*, తుపాకిలో రంజకము అంటుకొనిన తరువాత పేలుటకు ఆలస్యమగు (also fig.); ~ *heavy*, (of time), ప్రొద్దుపోకుండు, కాలము గడువకుండు; ~ *off*, నిర్వ్యాపారముగ ఉండు, ~ back; ~ *on*, ఆధారపడు, అంటుకొని వదలకుండు, colloq., (టెలిఫోను) రిసీవరు క్రిందపెట్టకుండు; ~ *out*, బయటికి వ్రేలాడవేయు, (intr.) వ్రేలాడు, (sl.) నివసించు, అనిశ్చితముగా; ~ *together*, కలిసిఉండు; ~ *up*, వ్రేలాడదీయు, (fig.) అనిశ్చితముగా వాయిదావేయు; ~*dog*, n. & a. నీచస్వభావము గల (వ్యక్తి); ~ *man*, ఉరితీయువాడు, తలారి; ~*nail*, = AGNAIL; ~-*over* n. (sl.), (మద్యపానము మొ. వాని వలన) తరువాత కలుగు వికారము మొ.

hang², n. వాలు, వంపు; వ్రేలాడు తీరు; *get the* ~ *of*, మెలకువతో అర్థము చేసికొను; (colloq.) *not a* ~, ఎంతమాత్రము కాదు.

hangar, n. (విమానము మొ. వాని) ఆశ్రయము, శాల.[F]

|| **hanger¹**, n.వాలుగాఉండు కొండచరియమీది చిట్టడవి.

hanger², n. (*bell, paper*, -~); (చొక్కా మొ. వాని) వ్రేలాడదీయు సాధనము: వ్రాతలో ʔ అను గుర్తు (cf. POT-*hook*); (మొలలో వ్రేలాడదీయు) ఒకరకపు చిన్న కత్తి; ~-*on*, పరోపజీవి, ఆశ్రితుడు.

hanging, n. కృదర్థములలో; ముఖ్యముగా గోడలపై అందముకొఱకు వ్రేలాడదీయు వస్త్రములు (usu. pl.); || ~ *committee*, చిత్రప్రదర్శనములో చిత్రములను వ్రేలాడదీయనగు విధమును నిర్ణయించునట్టిది; *a* ~ *matter*, ఉరిశిక్షకు పాల్పరచు విషయము.

hank, n. నూలు కండె, (756 మీటర్ల నూలు గాని 504 మీటర్ల worsted yarn గాని చుట్టి ఉండునది); (Naut.) తెరచాపలు బిగించుటకు ఉపయోగించు త్రాటి లేదా ఇనుపవలయము.

hanker, v.i. ఆత్యాశపడు; అపేక్షించు (*after*). ~ING¹ n.

hanky, n. (colloq.). జేబురుమాలు, చేతిగుడ్డ.

hanky-panky, n. ఇంద్రజాలము; వంచన, కుట్ర, మోసము.

Hanover, n. *House of* ~, బ్రిటిష్ రాజ వంశము, (మొదటి జార్జి మొదలైన బ్రిటిష్ రాజులు). HanoverIAN a. & n.

Hans, n. జర్మనీ లేదా డచ్ దేశస్థుని మారు పేరు.

Hansard, n. (బ్రిటిష్ పార్లమెంటులోని చర్చల) అధికార నివేదిక. || ~IZE v.t., అధికార నివేదికలో నమోదు అయిన అతని పూర్వ భాషణముల ఆధారముతో (పార్లమెంటు సభ్యుని) ఎదుర్కొను.

Hanse, n. (hist.). వర్తకులసంఘము; (జర్మనీ దేశపు పట్టణములలోని) రాజకీయ వాణిజ్య మండలి; HanseATIC a.; వర్తక సంఘపు ప్రవేశ రుసుము.

hansom (cab), n. ఇద్దరు ప్రయాణికులు కూర్చుండుటకు వీలయిన రెండు చక్రముల బండి (ఇందులో బండివాడు ప్రయాణికులకు వెనుక పైపునుండి కప్పు మీదుగా వచ్చిన పగ్గములను ఉపయోగించి బండిని తోలును).

hap¹, n. (arch.). అవకాశము; అదృష్టము, భాగ్యము; (w.pl.) యాదృచ్ఛికసంభవము.

hap², v.t. (arch.). కాకతాళీయముగా కలిసి వచ్చు, అదృష్టము కలిసివచ్చు, సంభవించు.

hapax legomenon, n. (pl. *-ena*). ఒక్కసారి ప్రయోగము మాత్రమే నమోదు అయిన పదము. [Gk, = ఒక్కసారి చెప్పబడినది].

haphazard, n., & a., & adv. అదృష్టము. (*at* ~, *by* ~): ఆకస్మిక(ముగా), అనాలోచిత(ముగా).

hapless, a. దురదృష్టకరమైన. ~LY² adv.

haplography, n. రెండుసార్లు వ్రాయవలసి ఉన్న వర్ణము గాని వర్ణములు గాని ఒక్కసారి మాత్రమే వ్రాయుట అను తప్పు (eg: *phil*ology కి బదులు *phil*ogy అని వ్రాయుట). cf. DITTOGRAPHY.

haply, adv. (arch.). అదృష్టవశాత్తు, బహుశః.

|| **ha'p'orth**. See HALFPENNY.

happen, v.i. సంభవించు, ఏర్పడు, కలుగు; ~ING¹ n. (usu. pl.); తటస్థించు, అదృష్టము కలుగు; (euphem., of death) చనిపోవు (*if anything should* ~ *to me*, నేను చనిపోవుట జరిగినచో).

happy, a. సుఖమైన,సంతృప్తికరమైన; అదృష్టవంతమైన; *I shall be* ~ *to assist*, సంతోషించెదను; ~FAMILY; సముచితమయిన, మన్ననతో కూడిన; (sl.) దిగ్భ్రాంతిచెందిన, (*bomb, shell*, ~); ~-*go-lucky*, కాకతాళీయ (adj.). happiLY² adv., happiNESS n.

hara-kiri, n. (జపాన్‌లో గొప్ప యింటివారు అవమానము భరింపలేనప్పుడో ఉరిశిక్ష విధింపబడినప్పుడో పొట్ట చీల్చికొని చేసికొను) ఆత్మహత్య. [Jap.]

harangue, n., & v.i. & t. (శాసనసభ మొ. నిలో చేయు) ఆర్భాటముతో కూడిన ఉపన్యాసము; v.i. & t. అట్టి ఉపన్యాసముచేయు.

haras, n. అశ్వశాల, అశ్వపోషణ కేంద్రము.

harass, v.t. (మరలమరల దండెత్తి) ప్రాణము విసిగిపోవునట్లు చేయు; వేధించు, చికాకు పరచు. ~MENT n.

harbinger, n., & v.t. (రాజు మొ. వారి రాకను మరొకరి రాకను) ముందుగాసూచించు వ్యక్తి, చోపుదారు; (formerly) సైన్యము, రాజపరివారము మొ. వానికి వసతి సౌకర్యములు చూచుటకై పంపబడెడు వ్యక్తి; (v.t.) ముందుగ ఆగమనమును ప్రకటించు.

harbour, n., & v.t. & i. **1.** ఓడరేవు, నౌకాశ్రయము, ఆశ్రయము; ~-*master*, నౌకాశ్రయాధికారి. **2.** v.t. (అపరాధికి, చెడుతలపులకు) ఆశ్రయమిచ్చు. **3.** v.i. (ఓడ)రేవు చేరుకొను. ~LESS adj.

harbourage, n. ఆశ్రయము, రక్షణస్థానము.

hard, a., n., & adv. **1.** గట్టి, దృఢమయిన, కఠినమయిన; (~ *cash*, కరెన్సీ

నోట్లు కాకుండ నాణెములు, కరుకులు; ~ *facts*, నిర్వివాదమైన అంశములు); క్లిష్టమయిన (~ *to do*; ~ *nut to crack*, చిక్కు ప్రశ్న, కొరుకుడుపడని వ్యక్తి; ~ *of hearing*, చెవిటి); అర్థముచేసికొనుటకును, వివరించుటకును కష్టమయిన (~ *words*, *question*), క్రూరమయిన, జాలిలేని, నిష్కరుణమయిన, (~ *as nails*); దుర్భరమయిన,(~ *life*; ~ *times*; ~LINE²*s*; ~ (severe) *winter*; *a* ~ *bargain*, నిక్కచ్చిబేరము; కంటికి లేదా చెవికి ఇంపు కాని; *~ *liquor*, ఘాటైనది; ~ *water*, కఠినజలము, ఖనిజ లవణములు ద్రావణమై ఉన్నందున స్నానాదులకు తగని నీరు; అనవసరము, అన్యాయము అయిన బాధలతో కూడిన; (~ *cases make bad law*); (of markets and prices) అధికమగు, తగ్గుదల చూపని; (Phonetics) పరుషములయిన, సరళముకాని, (*k, t, and p are ~ as opposed to g, d, and b*, etc.); ~*row to hoe*, కష్టసాధ్యమైన పని; ~ *worker*; ~ *swearing*, సిగ్గుమాలిన అసత్యప్రమాణము. 2. n. || సముద్రపు ఒడ్డుననే వేయు పటువాలు రోడ్డు; (sl.) = ~ labour, (ఖైదీలచే చేయించు) వెట్టిచాకిరి, (*got 2 years ~*, 2 ఏళ్ళు కఠిన శిక్ష విధింపబడెను). 3. adv. తీవ్రముగా, కఠోరముగా, (*try ~, raining ~, freezing ~*, [~ *pressed*, దగ్గరగా అదుమబడిన); ప్రయాసతో (~-*earned*, ~-*baked*, ~-*boiled*, గట్టిపడునట్లుగా ఉడకబెట్టిన, (also) నిర్లక్ష్యముతోకూడిన; ~-*headed*, కొరుకుడుపడని; *be ~ put to it*, చిక్కులలోపడు; *die ~*, మిక్కిలి శ్రమపడిచచ్చు; *it will go ~ with him*, వానికి ప్రతికూలమే అగును; ~ *by*, చేరువలో, దగ్గరగా; ~ *(up)on*, (విమర్శ మొ. వానిలో) నిష్కరుణముగా (*don't be too ~ on him*); *run* person ~, వానిని వెంటాడు. 4. ~ & *fast* (of rules), నిక్కచ్చిఅయిన, అపవాదములేని, (నియమములు); || ~-*bake*, బాదము మిఠాయి; ~*bitten*, (పోరు మొ.వానిలో) కొరుకుడుపడని, లొంగిరాని; ~*board*, (8'×4' కొలతలుగల) గట్టి అట్ట; || ~ *core*, రోడ్డు పునాదిగ వేయు ఇరుకైన పదార్థము; ~ *court*, కాంక్రీటు మొ. వేసి సిద్ధముచేసిన lawn tennis ఆటస్థలము (opp. *grass court*); ~ *currency*, విలువతగ్గు ప్రమాదములేనిది; ~-*favoured*, -*featured*, నిష్ఠురమయిన, వికారమయిన; ~-*fisted*, పిసినారిఅయిన; ~-*headed*, కార్యపరుడైన, వ్యవహారబుద్ధి కల, నిర్దాక్షిణ్య ప్రకృతిగల; ~-*hearted*, జాలిలేని; ~-*heartedly*, -*ness*; ~ *hit*, తీవ్రమగు చిక్కులలోపడిన; ~-*laid*, గట్టిగా అల్లిన లేదా నేసిన (గుడ్డ, త్రాడు మొ.); || ~-*lying money*, ఓడలు మొ. వానిలో పని చేయు ఆఫీసర్లు, నౌకర్లు మొ. వారికి ఇచ్చు అధికవేతనము; ~-*mouthed*, కళ్ళెమునకు తేలికగా అలవాటుపడని (గుర్రము) (also fig.); ~ *set*, గట్టిగా, దృఢముగా ఉండునట్లు కూర్చిన; పొదుగబడిన (గ్రుడ్డు), ఆకలిగొన్న (మనుష్యుడు); ~*shell*, గట్టి పెంకుగల,(fig.)రాజీలేని,ముఖ్యముగా*Hard-shell Baptists*; ~ *tack*, ఓడమీది బిస్కట్టు; ~ *up*, (డబ్బు) లేని, కొరవడిన; ~*ware*, ఇనుప సామానులు; ~*wareman*, ఇనుప సామానుల వ్యాపారి; ~*wood*, గట్టి కలప. ~NESS n.

harden, v.t. & i. గట్టిపడు; గట్టిపడజేయు; మొండికేరునట్లు చేయు (esp. in p.p.).

hardihood, n. సాహసము, తలబిరుసుతనము.

hardly, adv. గట్టిగా; కష్టముమీద; పరుషముగా; అరుదుగా.

hardship, n. కష్టము, ఆపద, యాతన, దారిద్ర్యము.

hard|y¹, a. సాహసికమయిన; ~ILY² adv.; సహిష్ణువైన, ఓర్పుగల; (Hort.) మొండి, రక్షణ లేకున్నను సంవత్సరము పొడుగునను పెరిగెడి (మొక్క); (*half ~y*, శీతకాలములో మాత్రమే రక్షణ అవసరమయ్యెడి; ~*y annual*, బయలులో ఏటేట తనంతతాను పెరుగు మొక్క, (fig., joc.) ఏటేట ఎదురు సమస్య. ~INESS n.

hardy², n. (కమ్మరి ఇనుము కోయునపుడు క్రింద ఆధారముగవాడు) బాగలి, గట్టిదిమ్మ.

hare, n. || కుందేలు, చెవులపిల్లి: BELGIAN ~; *mad as a March ~*, (ఎద అయిన కుందేటివలె); (prov.); *first catch your ~* (*then cook him*); *hold* (or *run*) *with the ~ & run* (or *hunt*) *with the hounds*, ఇరుపక్షములతో సరిసమానముగ వ్యవహరించు; ~ & *hounds*, కాగితపు ముక్కలు త్రోవపొడుపున చల్లుచు పారిపోవు ఇద్దరు ఆటగాళ్ళను తక్కిన ఆటగాళ్ళు వెంటాడిపట్టుకొను ఆట; ~*bell*, *hairbell*, గంట ఆకారపు పూలుపూచు ఒకరకపు మొక్క; ~-*brained*, దుస్సాహసముతో కూడిన; ~*lip*, చీలిన పై పెదవి, తొర్రి; ~*s-foot*, పూలపయిని మెత్తని కేసరములు గల ఒకరకపు clover జాతి మొక్క, బెండు చెట్టు; ~'s foot, మొగమునకు ఎర్రని రంగు మొ. పూయుటకు ఉపయోగించునది.

harem, -am, hareem, -im, n. (మహమ్మదీయుల గృహమున) జనానా, అంతఃపురము; రాణివాస స్త్రీలు; (usu. -*am*) మహమ్మదీయుల పుణ్యస్థలము (ఇతరులు చొరరానిది). [Arab.]

haricot, n. (మాంసము మొ.నితో చేసిన) ఒక రకపువంటకము;~(*bean*), ఫ్రెంచి చిక్కుడు.[F]

hark, v.i. & t. విను, ఆలించు (usu. *to*, rarely trans); (వేటకుక్కలను సంకేతముతో) ఉసిగొలుపు, ఉస్కొ; ~ *back*, (వేటకుక్కలు) వసికట్టుటకై వెనుదిరుగు (fig., (తిరిగి అసలు విషయమునకు) మరలు; (trans.) (కుక్కలను) వెనుకకు పిలుచు.

harl¹, v.t. & i. (Sc.). నేలమీద ఈడ్చు; కాళ్లీడ్చుకొనుచు పోవు; సున్నము, గులకరాళ్ళు కలిపి మెత్తు.

harl(e)², n. (ముళ్ల తీగకుండు) ములికి; (పక్షి ఈకలోని) ప్రక్క వెండ్రుక.

Harleian, a. ఆక్స్‌ఫర్డ్ ప్రభువైన రాబర్టు హార్లీ (d. 1724) తాలూకు (గ్రంథాలయము).

harlequin, n. 1. ఇటలీ దేశమునందలి నాటకములలో వచ్చు విదూషకునివంటి పాత్ర, ఇంగ్లండు దేశములోని మూకాభినయ నాటకములలో వచ్చు ఒక మూకపాత్ర (హాస్యవేషధారికి కనిపించని యీ పాత్ర సాధారణముగా పలురంగుల దుస్తులు ధరించును). 2. (Also ~ *duck*) రంగురంగుల రెక్కలుగల (ఉత్తర ప్రాంతమునకు చెందిన) ఒకజాతి. [F]

harlequinade, n. మూకనాటకములో హాస్యగానికి ప్రాధాన్యముగల అంకము. [F]

Harley Street, n. ప్రసిద్ధవైద్యులు నివసించు (లండన్‌లోని) ఒక వీధి.

harlot, n., & v.i. వేశ్య, లంజ; (v.i.) వేశ్యావృత్తిచేయు. ~RY(4) n.

harm, n., & v.t. హాని, కీడు, అపాయము, కలిగించు. ~FUL, ~LESS, aa., ~fulLY², ~lessLY², advv., ~fulNESS, ~lessNESS, nn.

harmattan, n. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి

మాసములలో ఎగురు Guinea తీరప్రాంత ములో వీచు వడగాడ్పు.

harmonic, a. & n. **1.** శ్రావ్యమైన, పొందికైన; సామరస్యమునకు సంబంధించిన; ~ *tones*, సంగతస్వరములు; ~ *quantities*, అంకగణితాభివృద్ధిపొందు సంఖ్యల వ్యుత్క్రమ రాసులు (ఉదా.1/2, 1/3, 1/4 లేదా 12,15, 20); ~ *progression*, హరాత్మకశ్రేణి. **2.** n. సంగతస్వరము. **harmonICALLY** adv.

harmonica, n. పలువిధములైన వాద్యముల పేరు; నోటి హార్మోనియము; *మౌత్ ఆర్గన్.

harmonious, a. పొందికైన, స్వరసామరస్యము గల; శ్రావ్యమైన, మధురమైన, విరసము కాని; రాగధోరణితోకూడిన. ~LY² adv.

harmon|ist, n. స్వరమేళ చతురుడయిన గాయకుడు, స్వరజ్ఞానముగల సంగీత విద్వాంసుడు; భిన్నస్వరములను మేళవించు చాతుర్యము గలవాడు; ~istIC a.; అభిప్రాయము మొ. నికి పరస్పరము పొందిక కలిగించువాడు.

harmonium, n. సంగీతపు పెట్టె, వాద్యమంజూష, హార్మోనియము. [F as HARMONY]

harmoniz|e, **-is|e,** v.t. & i. క్రమపరచు, సమరసముచేయు, పొందికచేయు, మేళవించు, స్వర సామరస్యయుక్తముగు, హితవు అగునట్లుచేయు, ఉండు, స్వరమేళయగునట్లు (రాగమును) స్వరములను చేర్చు. ~ATION n.

harmonometer, n. స్వరమేళన మాపకము.

harmony, n. శ్రావ్యత, స్వరసామరస్యము; *pre-established*~, సృష్టింపబడకపూర్వమే శరీరమునకు ఆత్మకు మధ్యగల పొందిక; వేరు వేరు భాగముల చక్కని అమరికవలన కలుగు హితపరిణామము; స్వరసమ్మేళనము (cf. MELODY); మధురస్వరము; నాలుగు సువార్తలయందున్న సమాన కథలను పొందించి వానియందు ఏకాభిప్రాయముండుటకు ప్రదర్శించుట.

harness, n., & v.t. **1.** (గుర్రము మొ. బరువులు లాగు జంతువులకు వేయు) జీను, కవచము, ముస్తీబు; (fig.) పని దుస్తులు; *in* ~, నిత్యకృత్యమయిన దినచర్యా క్రమములో; మగ్గమునందు పడుగుపోగులను మార్చుటకు ఉపయోగించు పరికరము; (hist.) రక్షణ కవచము; ~*-cask*, నావికులు ఉప్పు వేసిన మాంసమును నిలువ చేసికొనుటకు ఉపయోగించు మూత గల పాత్ర. **2.** v.t. (గుర్రము మొ.వానిపై) జీను వేయు; (fig.) (నది, జలపాతము మొ. ప్రకృతి శక్తులను) విద్యుదుత్పత్తికై ఉపయోగించుకొను.

harp¹, n. దాదాపు త్రికోణాకారములో ఉండునట్టి వీణవంటి వాద్యము (వ్రేళ్ళతో వాయించబడునట్టిది).

harp², v.i. ఆ వాద్యమును వాయించు; ~ER¹; ~IST, nn.; (ఒకే విషయముపై) వినుగుపుట్టువరకు మాటలాడు లేదా వ్రాయు. (~ *on*).

harpoon, n., & v.t. **1.** (తిమింగిలము మొ.వాని పట్టులలో వాడు) త్రాడుకట్టి విసురు ఈటె వంటి సాధనము, పుట్టకోల; ~*-gun*, ఈ సాధనమును ప్రయోగించు తుపాకి. **2.** v.t. అట్టి ఈటెను విసరు.

harpsichord, n. 16, 18, శతాబ్దుల మధ్య వాడుకలో ఉండిన వ్రేలితో మీటునట్టి పియానో వంటి ఒకరకపు సంగీతవాద్యము.

harpy, n. (Gk & L Myth.) పక్షివలె రెక్కలు, గోళ్ళు కలిగిన స్త్రీ ఆకారపు రాకాసి; సర్వమును కాజేయు వ్యక్తి; ~*-eagle*, (ద. అమెరికాలో) గండభేరుండము వంటి పక్షి.

harquebus, ar-, n. (hist.). ప్రాచీన శతఘ్ని విశేషము; ~IER n.

harridan, n. ముసలిముండ.

harrier¹, n. కొల్లగొట్టువాడు, బాధించువాడు.

harrier², n. (కుందేలు వేటలో ప్రయోగించు) జాగిలము, వేటకుక్క; (pl.) అట్టి కుక్కలు, వేటగాండ్రు కలసిన సమూహము; గ్రద్దజాతి పక్షి.

Harris tweed, n. స్కాట్లండ్‌కు పశ్చిమమున గల Hebrides దీవులలోని Harris నగరములో తయారగు tweed గుడ్డ.

Harrovian, a. & n. Harrow విద్యాలయము తాలూకు (విద్యార్థి); Harrow నగరపు (పౌరుడు).

harrow¹, n. గుంటక, పాపట, దున్నిన భూమిలోని మట్టి పెడ్డలను పగులగొట్టి చదునుచేయుటకును, చల్లిన విత్తనములను కప్పుటకును ఉపయోగించు ఇనుప ముళ్ళతో కూడిన బరువైన చట్రము.

harrow², v.t. (పొలములో) పాపట తోలు; (lit. & fig.) నొప్పించు, గాయపరచు.

harrow³, v.t. సర్వనాశము చేయు, (chiefly in phr. ~ *hell*, of Christ).

harry, v.t. కొల్లగొట్టు; (భూమిని)బీడుపెట్టు, పాడుచేయు; (వ్యక్తిని) బోచుకొను, నాశనము చేయు; పీడించు, బాధించు.

harsh, a. (స్పర్శాదులకు) ఇంపుకాని, కఠోరమయిన; (మనస్సునకు) బాధ కలిగించెడి; క్రూరమయిన, నిష్ఠురమయిన, దయావిహీనమయిన. ~LY² adv.; ~NESS n.

hart, n. (5 సంవత్సరముల వయస్సు దాటిన) (ముఖ్యముగా ఎరుపురంగు గల) మగ లేడి; ~ *of ten* (branches on horns), పది చీలికల కొమ్ములు గల ~; ~*'s-tongue*, ఒక రకము అడవి మొక్క.

hartal, n. ఇండియాలో రాజకీయ కారణముగానో, సంతాప సూచకముగానో అంగళ్ళు మూయుట. [Hindi]

hart(e)beest, n. దక్షిణ ఆఫ్రికాలోని ఒక దుప్పి. [S. -Afr. Du.]

hartshorn, n. దుప్పి కొమ్ములనుండి తీసిన ఒక పదార్థము; పూర్వము అమోనియా పడయుటకు ముఖ్యపదార్థముగా నుండినది, (*spirit of*) ~, అమోనియా ద్రావణము; *salt of* ~, ఘాటుప్పు; వాసన కల అమోనియా లవణము.

harum-scarum, a. & n. నిర్లక్ష్యపు, విశృంఖలమైన, (వ్యక్తి, వర్తనము).

harvest, n., & v.t. **1.** పంట కోతకు వచ్చు కాలము; పంట, ఫలసాయము; (fig.) కార్యఫలము; ~*-bug*, కోతల కాలములో కీడు చేయు ఒకరకము కీటకము, సస్యకీటకము; ~ *festival*, పంట కాలములో కృతజ్ఞతా సూచకముగా చేయు ఉత్సవము; ~ *home*, పంటయంతయును ఇంటికిచేరుట, కోతసమాప్తి, దానికి సంబంధించిన పండుగ; ~ *moon*, (ఇంగ్లండులో) సెప్టెంబరు 22, 23 నుండి ఒక పక్షము రోజులలో కనబడు పూర్ణిమ చంద్రుడు, కోతలపూర్ణిమ; ~ *mouse*, పెరుగుచున్న పైరులో గూడు కట్టుకొని యుండు సన్నజాతి ఎలుక, క్షేత్రమూషకము, పొలమెలుక. **2.** v.t. (పంట)కోయు, ధాన్య సంగ్రహము చేయు, (ధాన్యమును) ప్రోగు చేయు.

harvester, n. పంట కోయువాడు; పంట కోయు యంత్రము (ముఖ్యముగా పనలు కట్టలుకట్టునది); సస్యకీటకము; ~*-thresher*, కోసి నూర్చుయంత్రము, COMBINE.

has. See HAVE¹.

has-been, n. (colloq.). వెనుకటి మేలిమిని కోల్పోయిన వ్యక్తి లేదా వస్తువు, వెనుకబడిన వ్యక్తి, వస్తువు.

hash¹, v.t. (also ~ *up*) (మాంసమును) చిన్న ముక్కలుగా తరుగు. (also fig.).

hash², n. మాంసపు ముక్కల కూర; క్రొత్త రూపమున ప్రతిపాదించిన ప్రాత విషయము; మిశ్రమము, కలగూరగంప; *make a ~ of*, (వ్యవహారమును పాడుచేయు, గజిబిజిచేయు; *settle* person's ~, వాని పని పూర్తిచేయు

Hashemite, a. ~ *Kingdom of the Jordan*, సిరియా, ఇజ్రాయిల్, సౌదీ అరేబియా, ఇరాక్ దేశముల నడుమ ఉన్న దేశము.

hashish, -eesh, n. (అరేబియా, ఈజిప్ట్, టర్కీ మొ. దేశములలో పొగ పీల్చుటకును, నములుటకును ఉపయోగించెడి) ఎండిన గంజాయి ఆకులు, మెత్తని భాగములు. (cf. BHANG). [Arab.]

haslet, hars-, n. వేపుడు చేసికొని తినదగిన (పంది) మాంసపు ముక్క.

hasn't. See HAVE¹.

hasp, n., & v.t. గొళ్ళెము, చిలుకు, నూలు వడికెడి కదురు; (v.t.) గొళ్ళెము వేసి తాళము వేయు.

hassock, n. (చర్చిలో) ప్రార్థన సమయమున మోకరించునపుడు మోకాళ్ళక్రింద పెట్టుకొనెడి దిండు; గడ్డితో చేసిన దిండు, మెత్త; || (in Kent) సున్నముతో కలిసిన ఒకరకపు మెత్తని రాయి.

hast. See HAVE¹.

hastate, a. (chiefly bot.). ఈటె ఆకారముగల.

haste, n., & v.t. **1.** ద్రుతగమనము; త్వర, తొందర, as *more ~, less speed*, తొందర పడినకొలది వేగము తగ్గును (ఎక్కువ ఆలస్యమగును); *make ~*, (*to* do) (ఏదైన పని చేయుటకు) తొందరపడు. **2.** v.i. త్వరపడు, వేగిరపడు.

hasten, v.t. & i. త్వరపెట్టు, వేగిరపెట్టు, (ఒక వ్యక్తిని) త్వరపరచు; (పని మొ. వాని) వేగముగా చేయించు; త్వరపడు; హడావిడిగా వచ్చు లేదా పోవు.

hast|y, a. తొందరపాటు గల; వేగముతో కూడిన; వివేచన లేని; ముక్కోపి అయిన; || *~y pudding*, పొంగుచున్న పాలు లేదా నీటిలో పిండిపోసి కలియపెట్టిన చిక్కని జావ. ~iLY² adv., ~iNESS n.

hat, n., & v.t. **1.** ఇంటినుండి బయటికి వెళ్ళునపుడు పురుషుడు గాని స్త్రీగాని ధరించుతల కప్పు (సాధారణముగా అంచుతో కూడినది), టోపి (cf. BONNET, CAP); *top, high, chimney-pot*, ~, స్తూపాకారములో పొడుగుగాఉండుసిల్కుటోపి; *opera ~*, ముడుచుటకు వీలైన స్తూపాకారపుటోపి; *cardinal's* or *red ~*, (fig.) కార్డినల్ (రోమన్ కాథలిక్ మతమునకుచెందిన గురువు)యొక్క ఉద్యోగము; *~ in hand*, దాస్యబుద్ధితో (కూడిన). *send round the ~*, చందాలు అడుగు; *talk through* one's ~ (sl.), పెద్దమాటలు మాట్లాడు, గప్పాలు పలుకు, గోరంతలు కొండంతలు చేయు; *as black as my ~*, కారు నల్లని; *~band*, టోపీచుట్టును ఉండునట్టి పటకా; *~-block*, టోపీల తయారీలో వాడు దిమ్మె; *~ trick*, (Cricket) మూడు వరుస బంతులతో ముగ్గురు ఆటగాండ్రను out చేయుట, (transf.) ఒకే ఆటగాడు మూడు goal లు చేయుట, మూడు పందెములు మొ. నెగ్గుట; || *bad ~* (sl.), అవినీతిపరుడు, గౌరవింపదగని వ్యక్తి. **2.** v.t. టొపి ధరింపచేయు. ~FUL, ~tER (3; *as mad as a ~ter*), nn., ~LESS a.

hatch¹, n. రెండు భాగములుగా చేయబడిన తలుపులో క్రిందిభాగము, దిడ్డితలుపు; (తలుపు, గోడ, నేల, ఓడ, deck మొ. వాని లోని) రంధ్రము; (Naut.) ~ *way*, ఆ రంధ్రమును కప్పు రహస్యద్వారము; *under ~es*, ఓడమీది deck అడుగున, (fig.) క్రిందికిదిగి అదృశ్యమైన, క్రిందికిదింపిన, మృత; అలుగుల తలుపు; ~ *way*, deck మీదినుండి సరుకు క్రిందికి దింపుటకు ఏర్పరచిన రంధ్రము.

hatch², v.t. & i., & n. **1.** గుడ్లనుపొదుగు; గుడ్లుచిట్లి పిల్లలగు; (గుడ్లు) పిల్లలనిచ్చు; (కుట్ర మొ.వాని) పన్ని చక్కగా నిర్వహించు. **2.** n. ఒకసారి పొదుగబడిన పిల్లలు; (*~es, catches, matches, & despatches*, వార్తాపత్రికలలో ప్రకటింపబడు జననములు, ఆటల పందెముల సమాచారము, వివాహములు, మరణములు).

hatch³, v.t., & n. **1.** (సమతలముపై) సమాంతరరేఖలు చెక్కు; (Archit.) *~ed moulding*, రెండు సమాంతర రేఖల సెట్లను పడుగు పేకలుగా కూర్చిన అచ్చు. **2.** n. అట్లు చెక్కిన రేఖ.

hatchery, n. (చేపలు, కోళ్ళు మొ.) గుడ్లను పొదుగు చోటు.

hatchet, n. పొట్టి పిడిగల చిన్న గొడ్డలి, చేతి గొడ్డలి; (BURY *the ~*, కలహము విడనాడు; *throw the helve after the ~*, అయిన నష్టమునకు తోడు మరింత నష్టపడు).

hatchment, n. మృతుని కత్తి మొ. వీరచిహ్నములు చిత్రింపబడిన వజ్రాకారములో ఉన్న పెద్ద ఫలకము, (పూర్వము దీనిని అతని యింటి ముంగిలిలో అమర్చెడివారు, ప్రస్తుతము చర్చి గోడపై అమర్చుదురు). [contr. of ACHIEVEMENT).

hate¹, n. (chiefly poet.) ద్వేషము, పగ.

hate², v.t. మిక్కిలి అసహ్యపడు, ద్వేషించు, గర్హించు; పగబూను. **hat**ABLE, a.

hateful, a. అసహ్యకరమైన, ఏవగింపు పుట్టించెడి. ~LY² adv., ~NESS n.

hath. Arch. 3rd sing. Pres. of HAVE¹.

harted, n. ద్వేషము, రోత, ఏవము; పగ, వైరము.

hatti, n. టర్కీసుల్తాన్(రాజ)ముద్రతో కూడిన తిరుగులేని ఫర్మానా.[abbr. of Pers. *khatti-sherif, -humayum*, sacred writing]

hauberk, n. ఉక్కుకవచము.

|| **haugh**, (Sc.) n. నదిప్రక్క ఒండ్రుమట్టితో కూడిన సమతల ప్రాంతము.

haught|y, a. గర్వముగల, అహంకారముగల; హుంబాఅయిన, గౌరవమయిన. ~iLY² adv., ~iNESS n.

haul, v.t. & i., & n. **1.** గుంజు, లాగు, ఈడ్చు; (బండి మొ. వానిలో) బరువులను చేరవేయు; (Naut.) ఓడను ప్రక్కకు మళ్లించు; (~ *upon the wind*, గాలివాలువైపు ఓడను త్రిప్పు; (గాలి) దిశ మార్చు. **2.** n. గుంజుట, లాగుట, ఈడ్చుట; (fig.) లాభము, ఆర్జన. ~AGE(3) n.

|| **haulier**, n. బండి లాగువాడు (ముఖ్యముగా నేలబొగ్గు గనిలో గొయ్యి అడుగుభాగమునకు తొట్టెలను లాగుకొనిపోవువాడు); బాడుగ బండివాడు, అద్దెకు తోలు లారీ యజమానుడు.

|| **ha(u)lm**, n. కాండము, (వరి) కాడ; (collect. sing.) (కాయలు మొ. వి లేని) చిక్కుడు మొ. వాని కొమ్మలు.

haunch, n. (ముఖ్యముగా గొర్రె, జింక మొ. వాని) కటిప్రదేశము, రొండి; (ఆహారముగా ఉపయోగించు) జింక కాళ్ళు, కటిప్రదేశము; అర్చి శిఖరమునకును, ప్రక్కస్తంభమునకును మధ్యనున్న భాగము.

haunt, v.t. & i., & n. **1.** (ఒక ప్రదేశమున) తరచుగా సంచరించు; (ఒక వ్యక్తిని) తరచుగా సందర్శించు; తరచుగా జ్ఞప్తికి వచ్చు

చుండు; (p.p.) దయ్యములు తిరుగుచుండెడి, వాడుకగా విహరించెడి. 2. n. తరచుగా చేరెడి చోటు; మామూలుగా జంతువులు మేసెడి బీడు; దొంగలు వాడుకగా చేరెడి గుహ.

hautboy, hoboy, oboe, n. ఒక విధమైన నాగస్వరము; (ఆర్గన్) వాద్యములో దానిబోలిన ఒకానొక మెట్టు; strawberry అను పండ్లనిచ్చు ఎత్తయిన చెట్టు జాతి. [F]

haute ecole, n. అశ్వికుడు స్వారీ చేయుచు ప్రదర్శించు మొగ్గలు మొదలైనవి. [F,=high school]

hauteur, n. అహంకారము, ఔద్ధత్యము. [F]

haut gout, n. ఘాటయినరుచి. [F, =seasoning, lit. high flavour.]

Havana, n. (క్యూబాలో లేదా హవానాలో తయారగు) పొగచుట్ట.

have¹, v.t. & i. & auxil. (pres. : *I have*, arch. *thou hast, he has*, arch. *he hath, we you, they*, ~; past. *had*, arch. 2nd sing, *hadst*; p p. *had*; abbr. *I've, we've, I'd, we'd* etc., *'s = has*; colloq. neg. *haven't, hasn't, hadn't*). కలిగిఉండు, as *I ~ two sons; June has* 30 *days*); అనుభవించు, as *I had that pleasure*; అనుమతించు, *I will not ~ you say such things*; తెలియు, as *he has no Greek*; మోయు, భరపడు, as *I had my work to do*, ఉంచు, as *~ this in mind*; కలిగిఉండు, as *~ no doubt*; ప్రకటించు; as *~ the impudence to say*; సాగించు, as *had some conversation, ~ a game*; *~ a try*, ప్రయత్నించి చూచు, *he will ~ it* (maintains) *that...* వాదించును; as *Plato has it*, ప్రకటించెను; పొందు, as *we had news*,; *~ an egg*; *let him ~ it*; వానిని శిక్షించుటయో, మందలించుటయో చేయుము; *I had him there*, వాడు నాచేతిలో చిక్కినాడు; ‖ (sl.) *you were had* (cheated) నీవు మోసగింపబడితివి; *have her make a copy*, ఆమెచేత ప్రతి వ్రాయించు; *~ him shot*; *~ him up*, వానిని కోర్టుకు రప్పించు; *he has had it*, (sl.) అతని పని అయిపోయినది; *~ at*, ఎదుర్కొను; *~ done*, ఆపు; *~ on*, (దుస్తులు)ధరించు; *~ it out*, వివాదము పరిష్కరించుకొను, (పన్ను)పీకివేయించుకొను; **~ nothing on*, (మరొకనికంటె) ఎక్కువ అనుకూల పరిస్థితి లేకుండు, ~ no advantage over; (in past subj., = *would ~*) *had rather go, had better go*, వెళ్ళుటయే మంచిది; (auxillary) *I ~ packed*, *I shall ~ packed*, క్రియాపరిసమాప్తిని సూచించును; *had I known* = if I had known, నాకు తెలిసియుండినచో.

have², n. *~s & ~-nots*, కలవారు — లేనివారు; ధనికులు - పేదలు; (sl.) ‖ మోసము, వంచన, కపటము.

haven, n. ఓడరేవు (fig., often *~ of rest*) ఆశ్రయము, శరణము.

haven't. See HAVE¹.

‖ **haver**, v.i., & n. (Sc.). 1. తెలివితక్కువగా మాట్లాడు, అసందర్భముగా మాట్లాడు, వదరు. 2. n. (usu. pl.). తెలివితక్కువ మాటలు, అసందర్భపు మాటలు.

haversack, n. (సైనికుల) ఆహారపదార్థములు ఉంచుకొనెడి కాన్వాసుసంచి. [F]

havildar, n. హవల్దార్, సార్జంటును పోలిన సైనిక ఉద్యోగి. [Pers.]

having, n. కృదర్థములలో, ఆస్తి, సొత్తు, కలిమి.

havoc, n., & v.t. (*~king, ~ked*). ధ్వంసము, నాశనము, as *make ~ of, play ~ among*, ధ్వంసముచేయు; *cry ~*, శత్రునగరమును దోచుకొండని సైనికుల కాజ్ఞ ఇచ్చు (now fig.); (v.t.) ధ్వంసముచేయు, పాడుచేయు.

haw¹, n. hawthorn అను చెట్టు (పండు); (hist.) కంచె, ఆవరణము; *~ buck*, పల్లెటూరివాడు; *~ finch*, జీనువాయివంటి ఒక సీమపిట్ట.

haw², n. గుర్రము, కుక్క మొ.వాని మూడవ కంటిరెప్ప; కంటి కొలికిలో ఉండు మృదులాస్థి.

haw³. See HUM¹.

haw-haw¹, int. & n. అట్టహాసము v.i. అట్టు పెద్దపెట్టున పగులబడి నవ్వు.

haw-haw². = HA-HA.

hawk¹, n., & v.i. & t. 1. డేగ, శ్యేనము; *know a ~ from a handsaw*, వివేచన జ్ఞానము కలిగిఉండు; ఆబలో కాజేయవలెనని చూచువాడు, అత్యాశాపరుడు; *~-eyed*, తీక్ష్ణ దృష్టిగల; *~-moth*, వడిగా ఎగురు చిమ్మట జాతి పురుగు; *~-nosed*, గ్రద్ద ముక్కువంటి ముక్కుగల; *~'s-bill*, ఒక రకపు తాబేలు 2. v.i. డేగసాయముతో వేటాడు; (v.i.&t.) ~(*at*), డేగవలె ఎదుర్కొను, తన్నుకొనిపోవు, వేటాడు. ~ISH¹, ~LIKE, aa.

hawk², v.t. వీధులవెంట అరచుచు సరుకులమ్ము, (often fig.).

hawk³, v.i. & t. ఓకరించు, బిగ్గరగా గొంతు సవరించుకొను; కాండ్రించి కఫము ఉమియు.

hawk⁴, n. సున్నపు పనివాని పిడిఉన్న చదురపు పలక, తాపీ.

hawker, n. వీధులవెంబడి అరచుచు సరుకు లమ్మువాడు.

hawse, n. (లంగరు, మోకు మొ.వాని విడుచుటకు) రంధ్రములుచేసిన ఓడ ముందుభాగపు అంచు; లంగరువేసిన ఓడ పైభాగమునకు లంగరు నడిమి దూరము; *~-hole*, మోకులు విడుచుటకు చేసిన రంధ్రము.

hawser, n. (naut.). పెద్ద మోకు; సన్నని ఉక్కుతీగలతో పేనిన మోకు.

hawthorn, n. తెలుపు, ఎరుపుపూలు, ఎర్రని పండ్లుగల ఒకజాతి ముండ్లపొద, the HAW¹.

hay¹, n., & v.t. & i. 1. ఎండుగడ్డి (*Burgundian ~*, జనుమువంటి పంట; *look for a needle in a* BOTTLE³ (or *bundle*) *of ~*; *make ~*, ఎండుటకు వీలుగా గడ్డిని తిరుగబెట్టు; *make ~ of*, గందరగోళములో పడవేయు; *make ~ while the sun shines*, అవకాశమును బాగుగ వినియోగించుకొనుము, దీపమున్నప్పుడే యిల్లు చక్కబెట్టుకొనుము. 2. *~ box*, గడ్డికూరిన పెట్టె; *~ cock*, కొనతేరిఉండు గడ్డివాము; *~ fever*, ధూళి, పుప్పొడివలన వేసవిలోవచ్చిన ఉబ్బసమువంటి ఒక జబ్బు; *~-fork*, గడ్డిని తిరుగవేయుటకు బండిమీదకు చేర్చుటకు వాడు కొంకివంటి కర్రసాధనము; *~maker*, కోసినతరువాత గడ్డిని ఎండబెట్టు వ్యక్తి, లేక యంత్రము; (sl.) అదిరిపోవునట్లు కొట్టిన దెబ్బ; *~rick, ~stack*, గడ్డివాము; **~seed*, (colloq.) పల్లెటూరి రైతు; **~wire*, చిక్కుపడిన వస్తువు. 3. v.t. (భూమిని) గడ్డికోకప్పు; ఎండుగడ్డిగామార్చు; (v.i.) (బాగుగ ఎండునట్లు) గడ్డిని తిరుగవేయు.

hay², **hey²**, n. ఒక జానపద నాట్యము.

hayward, n. క్రైస్తవ మతాధికారమునకు లోబడిన ప్రదేశము మొ. లోని కంచెలను, ఆవరణములను పర్యవేక్షణచేయు అధికారి.

hazard, n., & v.t. 1. పాచికలాట; దైవ ఘటన, అదృష్టము; అపాయము, చిక్కు; *at all ~s* (risks), ఎట్టి చిక్కులను లక్ష్యపెట్టక; టెన్నిసు ఆటస్థలములో గెలుపు సూచకముగా చేయు ప్రారంభము; ‖ (Billiards) *winning ~*, గురి బంతి రంధ్రములో పడునట్లు కొట్టు ఒకరకము దెబ్బ; *losing ~*,

తన చెండు గురితప్పి రంధ్రములో పడుట చేత ఓడుట; (Golf) బంతిని కొట్టుటకు ఏర్పడు (రోడ్డు, జలము, గట్టు మొ.) అవరోధము; || (ఐర్లండులో) బండ్లునిలుచు చోటు. **2.** v.t. చిక్కులుపెట్టు, చిక్కులలో పడు, సాహసించు.

hazardous, a. అపాయకరమైన, దైవాధీనమైన. ~LY² adv., ~NESS n.

haze¹, n., & v.t. **1.** ఎండ తీవ్రత, పొగ దుమ్ము మొ. వలన భూమిమీది వాతావరణములో కలుగు మసక; (fig.) మానసిక మౌఢ్యము లేదా చీకాకు. **2.** v.t. మసకకలిగించు, మనస్సును కలచు.

haze², v.t. (naut.). ఎక్కువ పనిఇచ్చి కష్టపెట్టు; *పీడించు.

hazel, n. *~-nut* అను కాయలుకాయు పొద, దాని కొయ్యతోచేసిన చేతికర్ర; (ముఖ్యముగా కన్నుల) ఒకరకమైన నీలిరంగు. ~IY² a.

hazly, a. పొగమంచు క్రమ్మిఉన్న; అస్పష్టమైన; త్రాగుడుచే కొంచెము కైపెక్కిఉన్న. ~iLY² adv., ~iNESS n.

H-bomb, n. హైడ్రోజన్ బాంబు.

he¹, pron. (obj. *him.* poss. *his*, pl. *they*, obj. *them*, poss. *their*), & n. (pl. *hes*). **1.** అతడు, ఇతడు; వాడు, వీడు. **2.** n. మగవ్యక్తి; (attrib.) మగ (ముఖ్యముగా జంతువులలో), *he-goat* etc., **he-man*, పౌరుషశాలి, బలశాలి.

he², int. expr. ఆహ్లాద, అవహేళనాది భావ సూచకము, హిహి.

head¹, n. **1.** తల, శిరస్సు; (*taller by a* ~, కొలతలో; *won by a* ~, గుర్రపు పందెములలో; *cannot make* ~ *or tail of*, అర్థము చేసికొన లేకుండు. **2.** బుద్ధి, సహజమైన ఆసక్తి, (*a good* ~ *for business*, వ్యాపారములో గట్టిబుర్ర). **3.** ~ *ache* (ముఖ్యముగా అమిత మద్యపానము వలన కలుగు) తలనొప్పి (colloq.). **4.** ప్రాణము, *it cost him his* ~. **5.** (నాణెముమీది) తలబొమ్మ, (opp. *tail*, as *~s I win, tails you lose*), బొమ్మ పడినచో గెలుపు నాది, బొరుసు పడినచో ఓటమి నీది). **6.** దుప్పికొమ్మ పంగ (*deer of the first* ~, ఒక పంగవేసిన దుప్పి). **7.** వ్యక్తి, as *crowned ~s, some hot* ~, తొందరపాటు మనిషి; వ్యక్తి (*two-rupees a* ~, or *per* ~; *twenty* ~). **8.** (రూపములోను, స్థితిలోను తలవంటి భాగము (~ *of hammer*; ~ *of tree* etc.). **9.** మద్యముమీద తేలెడినురుగు, పాలమీది మీగడ. **10.** (పుట, తెరచాప కొయ్య మొ.వాని) శీర్ష భాగము. **11.** కురుపు మొ.వాని వక్వమునకు వచ్చిన భాగము. **12.** ఎగువకొన (~ *of table*, అతిథేయి కూర్చుండువైపు; ~ *of lake*, సరస్సులో నది వచ్చి కలియువైపు; ~ *of bed*, తలాపికట్టు; FOUNTAIN~). **13.** (mill మొ. నడుపుటకు) ఎత్తున నిలువ చేసిన నీరు, ఒక ఆవరణములో బంధింపబడిన నీటియావిరి మొ.వాని ఒత్తిడి. **14.** (ఊరేగింపు, సైనికదళము మొ. వాని) ముందుభాగము, నాగలి ముందుభాగము, as *by the* ~, ఓడ ముందుభాగము వెనుకభాగముకంటె నీటిలో ఎక్కువగా మునిగిఉన్న, (fig.) కొంచెముగా కైపెక్కిఉన్న. **15.** సముద్రములోనికి చొచ్చుకొనియుండు ఉన్నతమైన భూమ్యగ్రము, as *Beachy H~*. **16.** (బొగ్గుగనిలో) సురంగ మార్గము. **17.** పాలకుడు, అధిపతి (often attrib.); master etc. of college; ~ master of school. **18.** ఆధిపత్యము (*at the* ~ *of*). **19.** ప్రసంగము, గ్రంథము మొ. వానిలో ప్రధాన భాగము, ముఖ్యాంశము, శీర్షిక. **20.** గడ్డుస్థితి, చివరిదశ (*come to a* ~). **21.** (naut.). ఓడ ముందుభాగమున నావికుల పాయఖానా. **22.** Phrases: *beat* person's ~ *off*, వానిని మించు; *by* (*the*) ~ *and ears*, చెవులు పట్టుకొని, బలవంతముగా; *by* (*the*) ~ *and shoulders*, బలవంతముగా, (also) ఎక్కువగా (*taller*); *from* ~ *to foot* నఖశిఖపర్యంతము; *give* (horse) *his* ~, దానిని స్వేచ్ఛగా వదులు; ~ *over heels*, తల క్రిందులుగా; *keep* one's ~, శాంతముగా ఉండు; *keep* one's ~ *above water*, (fig.) ఋణగ్రస్తుడు కాకుండు; *lay* (our etc.) *~s together*, కలిసి ఆలోచించు; *lose* one's ~, ఉరి తీయబడు, తికమకపడు; *make* ~, పురోగమించు, ముందుకు చొచ్చుకొనిపోవు; *off* one's ~, మతిపోయిన, ఉన్మత్తమయిన; *old* ~ *on young shoulders*, వయస్సు చిన్నదైనను పరిపక్వము చెందిన బుద్ధికలిగియుండుట, జ్ఞానవృద్ధుడగుట; (*stand* etc.) *on* one's ~, శీర్షాసనము వేయు (*could do it on my* ~, sl., అవలీలగా చేయగలిగి ఉండు); *out of* one's ~, స్వకపోల కల్పితముగా; *over* ~ & EAR*s*; *over* one's ~, తలకు మించి (*he talks over our* ~, మాకు అర్థము కాకుండ మాట్లాడును; *person is promoted over another's* ~, న్యాయముగా హక్కులు కలవానిని కాదని మరొకనిని ప్రమోట్‌చేయు; *put* (thing) *into* person's ~, ఒకనికి సూచించు, సలహాయిచ్చు; *put* (thing) *out of* one's ~, మరచిపోవునట్లు చేయు; (*something put it out of my* ~, ఏదో కారణమువలన మరచిపోయితిని); *talk* person's ~ *off*, మాటలతో విసుగు పుట్టించు; (prov.) *two ~s* (minds) *are better than one*, ఒకరు ఆలోచించుటకంటె ఇద్దరుకలిసి ఆలోచించుట మంచిది. **23.** Comb.: *~ache*, తలనొప్పి (colloq.) చిక్కు సమస్య; *~achy*. తలనొప్పి కలిగించు; ~ & *front*, (అభియోగము మొ.వాని) సారము (pop.) నాయకుడు; *~band*, తలచుట్టును ధరించునది; *~borough* (hist.), సాధారణ పోలీసు; *~-dress*, (ముఖ్యముగా స్త్రీల కేశాలంకరణలో) శిరోవేష్టనము; *~fast* రేవులో పడవను కట్టివేయు త్రాడు; *~-gear*, టోపీ కుళ్ళాయి; *~-hunter*, తాను చంపిన జనుల తలలు ప్రోగుచేయు మనుష్కరుడు, బర్బరుడు, ఆటవికుడు; *~land*, సముద్రలోనికిచొచ్చుకొనిఉన్న ఎత్తయిననేల, పొలము చివరలో దున్నక వదలిన భాగము; *~light*, వాహనము, కారు, విమానముమొ.వానిముందు భాగమున ఉండు శక్తిమంతమయిన దీపము; *~line*, పుట పైభాగమందలి శీర్షిక; (pl. also) || రేడియో వార్తాప్రసార ప్రారంభమున చెప్పు ప్రధానాంశములు; *~man*, ప్రధానుడు, తెగ మొ.వాని పెద్ద; || ~ *master, mistress*, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయిని; *~-money*, తల ఒక్కంటికి ఇచ్చిన డబ్బు; *~-on* (adj.), రెండు బండ్లు ఎదురెదురుగా ఢీకొనెడి (*a ~-on collision*); *~-on* (adv.) తల ముందుకు పెట్టి; *~phone*, తలకు పెట్టుకొని వినెడి టెలిఫోను; *~piece*, శిరస్త్రాణము, బుద్ధి, బుద్ధిశాలి, (గ్రంథములో) అధ్యాయాదికి వేయు నగిషీచెక్కిన బ్లాకు (cf. TAIL-*piece*); *~-quarters*, (Mil.) సైన్యము మొ. వాని అధికారి నివసించు భవనము; *~spring*, ప్రవాహమునకు మూలమయిన ఊట, (also fig.) మూలకారకుడు; *~stall*, (గుర్రపు) తల చుట్టి ఉండు పట్టీ; *~stock*, యంత్రములలోని తిరిగెడి భాగములలోఉండు

bearings; ~*stone*, సమాధిమీది రాయి; పునాదిలో ప్రధానమయిన రాయి; (also fig.); ~-*voice*, పాడుటలోను, సంభాషణలోను ఉచ్చైస్స్వరమున వినిపించు ఒక కంఠము; ~ *way*, అభివృద్ధి, పురోగమనము, (of ship) పురోగమనపు రేటు; (Archit.) ఆర్చి తాలూకు ఎత్తు; ~ *wind*, ముఖముమీదికి నేరుగాకొట్టు గాలి; ~-*word*, శీర్షిక కాదగిన పదము; ~-*work*, మనస్సుతోచేయు పని. (-)~ED, ~LESS, aa.

head², v.t. & i. తలను సమకూర్చు; (also ~ *down*, (చెట్టు, మొక్క) తల నరుకు; తలగా ఉండు; శీర్షికగా పెట్టు లేదా ఉండు; పరిణమించు; ఆధిపత్యము వహించు; మించు, అధిగమించు; ఎదుర్కొను, ప్రతిఘటించు; (నరస్సు మొ.వాని) శిరోభాగమును చుట్టి వచ్చు; (Football) బంతిని తలతో కొట్టు; ~ *back, off*, ముందుకు దాటిపోయి వెనుదిరిగి చూచు; intr. (నిర్దిష్ట దిశగా) నిలిచిఉండు; (ఓడ) (నిర్దిష్ట స్థలము వైపు) పోవు (*for*).

-head, suf.= -HOOD, త, -త్వము, -తనము. (ఉదా.: *godhead, maidenhead*).

header, n. (పీపాలు మొ. వానిపై) మూతలు వేయువాడు; గోడకు లంబముగా అమర్చిన ఇటుక లేదా రాయి (cf. STRETCHER); తల్లక్రిందుగా నీటిలో దుముకుట.

heading, n. కృదర్థములలో; (Footb.) బంతిని తలతో కొట్టుట; (పుట మొ.వాని పై భాగమున ఉండు) శీర్షిక; సొరంగము చేయుటకు ముందు అడ్డముగా త్రవ్వు మార్గము.

headlong, adv. & a. తల్లక్రిందుగా, అనాలోచితముగా, దుడుకుగా; a. అనాలోచితమయిన; దుడుకుతనముతో కూడిన.

headmost, a. మొట్టమొదటి, అగ్రస్థితమయిన, ముఖ్యమయిన.

headsman, n. మరణశిక్ష విధింపబడినవారి తలలు నరుకువాడు, తలారి; తిమింగిలపు వేటకు వెడలు పడవ మీది నౌకాధికారి.

headstrong, a. మొండి పట్టుదల గల, అవిధేయమయిన, పెడసరపు. ~NESS n.

heady, a. తీవ్రమైన, ఉద్రేకసహితమైన (వ్యక్తి, వస్తువు మొ.); కైపు కలిగించెడి (సారా మొ.). ~ILY² adv., ~INESS n.

heal, v.t. & i. (వ్యక్తిని, గాయమును) నయము చేయు, మానుపు (lit. & fig.); రోగమును పోగొట్టు;(గాయము మొ.) మాను, నయమగు; ~ *all*, సర్వరోగ నివారిణి. ~ER¹ n. (*time is a great ~er*, అన్నిటిని కాలమే సరిచేయును).

health, n. ఆరోగ్యము, స్వాస్థ్యము (also fig.); దేహస్థితి, as *good* ~, *bad* ~; ~-*officer*, *officer of* ~, ఆరోగ్యశాఖాధికారి; BILL⁴ *of* ~, ఆరోగ్య పత్రము.

healthful, a. ఆరోగ్యకరమైన, నైతికమయిన లేదా ఆధ్యాత్మికమయిన, సమున్నతికి ఉపకరించెడి. ~LY² adv., ~NESS n.

healthy, a. ఆరోగ్యవంతమైన (lit. & fig.). ఆరోగ్యకరమయిన. ~ILY² adv., ~INESS n.

heap¹, n. రాశి, ప్రోగు; (colloq.) అధిక సంఖ్యాకమయినది (*a ~ of people*, *~s of times*, అనేకసార్లు, (adv.) *he is ~s better*, అతడు చాలవరకు మేలు; (colloq.) *struck all of a* ~, నిరాశతో క్రుంగిపోయి, దిగ్భ్రమచెంది.

heap², v.t. ప్రోగుచేయు: పేర్చు (బండి మొ. వాని సామానులతోను,వ్యక్తిని ఉపకారములు మొ.వాని తోను) నింపు, ముంచెత్తు; (తిట్లు మొ.) వర్షము వలె కురిపించు.

hear, v.t. & i. (*heard*). (ధ్వని మొ.వాని)విను (*I ~d a groan*; ఆలకించు, దర్శనమిచ్చు); ~ *him out* (to the end) చివరివరకు విను; ~ *him, his lesson*, ~ *a sermon*, న్యాయ నిర్ణయాధికారముతో కేసు మొ.వాని విను; (ప్రార్థన) మంజూరుచేయు; *he will not* ~ *of it, you will* ~ *of this*, దీనికి నీకు చీవాట్లు వచ్చును; తెలియజేయబడు (అది దానికి సంబంధించి); ~ *from*, జాబుగాని వార్తగాని అందుకొను; ~ *tell of* (arch.), సంబంధించి తెలియజేయబడు, (సంతోషమును వ్యక్తముచేయుటలో; తరచు వ్యంగ్యముగా ~! ~!, వినుడు! వినుడు!). ~ABLE a., ~ER¹ n.

hearing, n. కృదర్థములలో; ముఖ్యముగా వినుట; (*hard of* ~, చెవిటి); *within* ~, వినబడునంత దగ్గరగా; *out of* ~, మాట వినబడనంత దూరముగా; *give him a fair* ~, నిష్పాక్షికబుద్ధితో విను; ~*aid*, చెవిటివారు ఉపయోగించు (శబ్దవిస్తారక) సాధనము.

hearken, har-, v.i. ఆలకించు.

hearsay, n. కింవదంతి, గాలివార్త, ప్రవాదము, (often attrib. ~ *evindence*, వినికిడి సాక్ష్యము).

hearse, n. శ్మశానమునకు శవపేటికను తీసికొనిపోవు బండి, పీనుగుబండి, (పూర్వము) ప్రేతవస్త్రమునకు ఆధారమయిన చట్రము (మైనపువత్తులు పెట్టుటకు ఉపయోగించునది).

heart, n. **1.** గుండెకాయ, హృదయము; (*right*~, *left* ~, గుండెలోని కుడి, ఎడమ భాగములు; *smoker's* ~, ఎక్కువగా పొగ త్రాగుటవలన వచ్చు ఒకరకమైన గుండె జబ్బు). **2.** రొమ్ము; మనస్సు, ఆత్మ; (~ *to* ~, కల్లకపటములేని, హృదయపూర్వకమైన; ~-*to* ~ *talks*; *after* one's (*own*) ~, తాను కోరిన విధముగా). **3.** (ప్రేమ మొ.) ఉద్వేగముల ఉత్పత్తిస్థానము; (*give, lose*, one's ~ *to*; *win the* ~ *of* (person), ప్రేమపాత్రమగు; *union of ~s*, (అన్యనిరోధముచేగాక) హృదయ పూర్వకమైన కలయిక. **4.** దయ, కరుణ, అనుకంప, as *he has no* ~, అతడు దయాహీనుడు; ధైర్యము; *pluck up* or *take* ~, ధైర్యము పూను; *lose* ~, ధైర్యము కోలుపోవు. **5.** (ప్రేమ పూర్వకమగు సంబోధనములలో); *dear* ~, *sweet* ~; (naut.) *my ~s*, ధైర్యసాహసములు గలవారు. **6.**(చెట్టు మొ. వాని) నడిమిభాగము, as (fig.) ~ *of oak*, ధైర్యశాలి, చేవగలవాడు; సారము,సారవంతమైన భాగము; (*the* ~ *of the matter*, సారాంశము). **7.** (భూమి) సారము, (*out of* ~, నిస్సారము). **8.** గుండె ఆకారముగల వస్తువు; (చీట్లాట) (pl.) అరఖు రంగు, (sing.) ఆ రంగుముక్క. **9.** *At* ~, అంతరాంతరములలో; *by* ~, కంఠస్థముగా, as *have, learn, say, by* ~); *from* one's ~, నిజాయతీతో, హృదయపూర్వకముగా; *in* one's ~, రహస్యముగా; *in* ~, ఉత్సాహముగా; *near(est)* one's ~, ప్రియ(తమ)మైన; *out of* ~, నిరుత్సాహముగా; *with all* one's ~, హృదయపూర్వకముగా; *have* thing *at* ~, గాఢమైన ఆసక్తి కలిగిఉండు; *lay* thing *to* ~, తీవ్రముగా ఆలోచించు; *searchings of* ~, అపోహలు; *take* thing *to* ~, ఒక విషయమును మనసుకు పట్టించుకొని ఖిన్నుడగు; *break* person's ~, విచారములో అతనిని ముంచెత్తు; *cry* one's ~ *out*, గుండెలవియునట్లు ఏడ్చు; *eat* one's ~ *out*, విసుగుదల మొ.వానితో క్రుంగిపోవు, కృశించు; *have a* ~ (sl.), కనికరముచూపు; *have the* ~, (esp. w. neg.) గుండె రాయి.

చేసికొను, కఠినముగాఉండు; ~ & *hand*, అత్యభినివేశముగా; *in* one's ~ *of* ~*s*, వాని అంతరాంతరములలో; ~& *soul*, సర్వాత్మనా, కాయకష్టులా; *have* one's ~ *in* one's *mouth*, తీవ్రముగా కలతచెందు; *his* ~ *is in the right place*, వాని ఉద్దేశము మంచిది; *take* ~ *of grace*, ధైర్యము పుంజుకొను; *wear* one's ~ *upon* one's *sleeve*, ఏమాత్రము దాపరికము లేకుండు; *it does my* ~ *good*, నాకు ఆనందదాయకమైనది. **10.** ~*ache*, మనోవ్యథ; ~*beat*, హృదయస్పందనము, గుండె కొట్టుకొనుట, (fig.) ఆవేశము; ~*('s)-blood*, ప్రాణము, జీవితము; ~*-break*, గుండె పగులునంతటి దుఃఖము, అత్యధిక దుఃఖము; ~*-breaking*, *-broken*, హృదయ విదారకమయిన; ~*-burn*, గుండెలో మంట; ~*-burning*, అసూయ, పగ; ~*felt*, హృదయపూర్వకమయిన; ~*-rending*, హృదయ విదారకమయిన; ~*'s-ease*, ఒకజాతి అడవిమొక్క; ~*sick*, నిరాశాపూరితమయిన; ~*sore*, దుఃఖాతిరేకముచే భగ్నహృదయముగల మనోవ్యథ; ~*-strings*, అత్యధికమయిన అనురాగము; ~*-whole*, విస్మయముచెందని, అక్షతహృదయముకల, ప్రేమలోపడని. ~ED[2] a.

hearten, v.t. & i. ప్రోత్సాహపరచు, ధైర్యము చెప్పు, (often *up*, also *on*); ధైర్యము తెచ్చుకొను, ఉల్లాసముగా ఉండు.

hearth, n. పొయ్యి, గాడిపొయ్యి, నిప్పుగూడు; ~ *rug*, పొయిముందు పరచబడి ఉండు రగ్గు; ~ *stone*, పొయ్యిగా ఉపయోగించు ఒక విధమగు చదునైన రాయి; పొయ్యి(రుద్ది) శుభ్రపరచుటకు ఉపయోగించు ఒకరకము రాయి మొ.

heartily, adv. మనఃపూర్వకముగా, హృదయపూర్వకముగా, మనసార; ఆ విషయములో మిక్కిలి ఆసక్తి గలిగి, as ~ *sick of it*; మిక్కిలి, పూర్తిగా.

heartless, a. దయలేని, క్రూరమైన, నిర్దాక్షిణ్యమైన. ~LY[2] adv., ~NESS n.

heartly, a. & n. **1.** ఆప్యాయముతో కూడిన, ఆదరముతో కూడిన, హృదయపూర్వకమయిన; నిజాయితీ గల; బలమైన, దృఢమైన; (భోజనము) పుష్కలమైన, సమృద్ధమయిన (of meals). **2.** n. (ఓడ ప్రయాణికులను పిలుచు పిలుపు), as *my* ~*ies!* || (ఇంగ్లీషు విశ్వవిద్యాలయముల వాడుకలో) ఆటల మేటి. (opp. AESTHETE); ~i-NESS n.

heat[1], n. **1.** వేడిమి, ఉష్ణత; తాపము, సెగ; (*red* ~, *white* ~, లోహము మొ. కాలి ఎర్రగా లేదా తెల్లగా అగునంతటి వేడి). **2.** (phys.). పదార్థములలో అగోచరముగా నుండు అణువుల చలనాత్మక శక్తి లేదా ఆ అణువుల స్థానస్థితి ప్రభావముల శక్తి (ఈ శక్తి వస్తువులలో ఒక భాగమునుండి మరియొక భాగమునకు సాగును లేదా ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకు ప్రసరించును. (పూర్వము ఈ శక్తిస్థితిస్థాపకగుణము గల ద్రవపదార్థమని భావింపబడినది); *latent* ~, ఘనపదార్థమును ద్రవపదార్థముగాగాని, ఆవిరిగాగాని, ద్రవపదార్థమును ఆవిరిగాగాని మార్చుటకు అవసరమగు వేడిమి; *Specific* ~, ఒక పదార్థముయొక్క ఉష్ణోగ్రతను వలసినంత పరిమాణమునకు (సాధారణముగా ఒక డిగ్రీ సెంటిగ్రేడు) పెంచుటకు అవసరమయిన వేడిమి; జలమునకు సంబంధించినట్లుగా లెక్కించుట వాడుక. అనగా ఒక పదార్థము యొక్క తూకము ఎంతో అంతే తూకము గల నీటిని అదే ప్రమాణమునకు కాచుటకు ఎంత వేడిమి అవసరమో దానిబట్టి కొలుచు ప్రమాణము, విశిష్టోష్ణము. **3.** వేడిగాడుపు. **4.** శరీరపు ఉద్రిక్తస్థితి. **5.** నాలుక చురుక్కుమనెడి రుచి, కారము. **6.** *Prickly* ~, వేసవి కాలములో సర్వసాధారణమయిన చెమటకాయలు. **7.** ఒక ఊపున చేయు ప్రయత్నము (ముఖ్యముగా పరుగుపందెముల పోటీ వంటి వానిలో) *at a* ~, ఒక ఊపులో, (*trial*) ~*s*, (తుదిపందెపు ఆటగాండ్రను నిర్ణయించుటకు నడుపు) మునుపటి పందెములు; *final* (~). **8.** కోపము, ఉద్రేకము, ఆవేశము, వాదము మొ.వానిలో ఉద్రేకస్థితి. **9.** (జంతువుల) ఎద, కామోద్రేకము (*on*, *in*, *at* ~, ఆడ జంతువుల విషయమై). **10.** ~*-spot*, ఎండ తాకిడికి శరీరముపై ఏర్పడు మచ్చ, (also) శరీరము మీద వేడి గుర్తింపనగుభాగము; ~*-stroke*, వడదెబ్బ, ఎండదెబ్బ; ~*-wave*, వడగాడ్పు, ఉష్ణతరంగము, (also) ఒక చోటినుండి మరియొక చోటికిపోవు వాతావరణమందలి అధికోష్ణవృద్ధి; వడగాడ్పు.

heat[2], v.t. & i. కాచు, వేడిచేయు; (రక్తము మొ.వాని) వేడెక్కించు; కామముతో వేడెక్కించు, ఉద్రేకము కలిగించు; v.i. వేడెక్కు, కాగు. ~edLY[2], adv., ~ER[1](2) n.

heath, n. ||(పొదలతో నిండిఉన్న) బంజరు భూమి; అట్టి ఒక అడవిపొద; (esp. of genus *Erica*); ~*-bell*, ఆ అడవి మొక్కయు ఇతర మొక్కలయు పూలు; ~*-berry*, ఒక ఫల వృక్షజాతి; ~*-cock*, ఒక జాతి అడవి కోడి. ~Y[2] a.

heathen, a. & n. క్రైస్తవ, యూదు, మహమ్మదీయ మతములలో దేనికిని చెందని (వాడు), (n. pl. collect.) *the* ~, అట్టివారు; ఆత్మవికాసము లేనివాడు; *the* ~ CHINEE, చైనా దేశస్థుడు. ~DOM, ~ISM(2), ~ishNESS, ~RY, nn., ~ISH[1] a., ~ishLY[2] adv., ~IZE(3) v.t. & i.

heather, n. ఒక అడవి పొద; || *take to the* ~ (Sc.), వెలివేయబడి అడవులు పట్టిపోవు; ~*-bell*, ఎరికా (Erica) జాతి చెట్టు పూవు; ~ *mixture*, అట్టి పూవులు పోలిన రంగుల మిశ్రముగల వస్త్రభేదము ~Y[2] a.

heave[1], v.t. & i. (past & p.p. ~*d* or, esp. naut., *hove*). (బరువైన వస్తువును) పైకెత్తు; (సిర, పొర విషయములో) మరియొకదాని స్థలమును ఆక్రమించు; నిట్టూర్పు విడుచు; (Naut. & colloq.) విసరు; (Naut.) త్రాటితో పైకెత్తు; v.i. పైకిలేచు, ఉబ్బు; అలలవలె ఎగిరెగిరిపడు; రొప్పు; ఓకిలించు; (త్రాడు మొ.) లాగు; ~ *down*, (ఓడను శుభ్రపరచుట మొ.వానికి) ప్రక్కకు వంచు; ~ *to*, (ఓడను) నిలుపు; ~ *in sight*, దృగ్గోచరమగు; ~ *ho*, నావికులు లంగరును పైకెత్తుచు అనెడి మాట.

heave[2], n. లేచుట, ఉబ్బుట; ~ *of the sea*, సముద్రపు పోటువలన ఓడ మార్గములో కలుగు మార్పు; కుస్తీలో వేయు ప్రసిద్ధమగు పేచీ (*Cornwall* ~); సిరగాని, పొరగాని అడ్డముగా స్థానముల మార్పిడి పొందుట; (pl.) గుర్రములకు వచ్చు ఒక వ్యాధి.

heaven, n. ఆకాశము (in prose now usu. pl.); విహాయసము, గాలి వీచుచు మేఘములు తేలియాడు వాతావరణ ప్రాంతము, (పూర్వము) ఖగోళములలో ఒకటి; స్వర్గము, దేవుడు, దేవతలు ఉండు లోకము (cf. HELL); *seventh* ~, ~ *of* ~*s*, యూదులు చెప్పిన యేడు ఊర్ధ్వలోకములలో అన్నిటికంటె పైన ఉండునది, దేవుని నివాసస్థానము; *in the seventh* ~, బ్రహ్మానంద స్థితిలో; దేవుడు, as *it is H*~*'s will*, భగవదిచ్ఛ;

(ఆశ్చర్యార్థకముగా) *by* ~*!, good* ~*s!*; పరమానందధామము, పరమానందస్థితి; ~-*-born*, గివ్యత్వమునకు సంబంధించిన; ~-*-sent*, దైవప్రేషితమయిన. ~WARD a., ~WARD(S) adv.

heavenly, a. స్వర్గ సంబంధమైన, దివ్యమయిన, స్వర్గమువంటి, (*the H*~ *City*, స్వర్గము); ఆకాశములో ఉన్న (~ *bodies*, నక్షత్రాదులు); *the H*~ *Twins*, =మిథునరాశి; ~ HOST[1]; అతిమానుష శ్రేష్ఠత్వమునకు సంబంధించిన, అత్యుత్తమమయిన; (colloq.) *what* ~ (excellent) *figs!*; ఎంత అద్భుతమయిన అత్తిపండ్లు!; ~*-minded*, పారమార్థిక బుద్ధిగల, ధర్మనిష్ఠగల, భగవద్భక్తి గల. **heavenliNESS** n.

Heaviside layer, n. నిస్తంత్రీ శబ్ద తరంగములను తిరిగి భూమిపైకి ప్రసరింపజేసి వాటిని వ్యాపింపజేయు వాతావరణపు పొర.

heavy, a., n., & adv. **1.** ఎక్కువ తూకము గల; ఎక్కువ విశిష్ట గురుత్వముగల, బరువుగా నున్న, సమృద్ధిమయిన, విస్తృతమయిన (*a* ~ *crop*); ~ *metal*, (fig.) బలమైన శత్రువు; (Mil.) బరువైన ఆయుధములను వెంటగొని పోవుడి. **2.** గట్టిగా కొట్టెడి, as ~ *storm, sea*. **3.** మన్ను అంటుకొనియుండు; ప్రయాణయోగ్యముకాని (నేల). **4.** (రొట్టె మొ.) బాగుగా ఉబ్బకపోవుట చేత గట్టిగా ఉండు; తేలికగా జీర్ణముకాని, బరువైన (ఆహారము). **5.** ~ *sky*, మేఘావృతమైన (ఆకాశము). **6.** రూపమునందు, కార్యమునందు మందకొడిగా కన్పించెడి, (మనుష్యులు) మందబుద్ధికల; సంభాషింపరాని, స్థూలమయిన; (కళాసాహిత్య సృష్టులు) నీరసమయిన, విసుగుపుట్టించెడి; (Theatr.) నిరుత్సాహమయిన, విషణ్ణమయిన, as ~ *father* (book etc.). **7.** బాధాకరమయిన, as *a* ~*fate*; ~ *news*); *it lies* ~, అది భారముగా తోచుచున్నది; *time hangs* ~, ప్రొద్దుపోవుట లేదు. **8.** (గుర్రము) ~ *in hand* or *on hand*, bearing or hanging on bit, (fig.) జడప్రాయమైన, ఉల్లాసపరుచుటకు శక్యము గాని. **9.** n. pl. ‖ *The Heavies*, శతఘ్ని దళము, ~ artillery. **10.** adv. బరువుగా, (now chiefly in compounds; as ~*-buying*, ~*-laden*, ~*-pulling*). **11.** ~*-armed*, ~ CHEMICALS; ~*-hearted*, విషాదభరితమయిన; ~ *oil*, బొగ్గు నిర్వాత స్వేదనము చేసినప్పుడు లభించు నీటికంటె బరువైన నూనె; ~ *spar*, barytes; ~*swell* (colloq.) ఆర్భాటముగా దుస్తులు ధరించు వాడు; ~ *water*, భారజలము, మామూలు నీటికంటె 10 శాతము ఎక్కువ సాంద్రత గలది; ~*-weight*, సగటుకంటె ఎక్కువ బరువున్న రౌతు మొ. 12 st. 10 కంటె ఎక్కువ తూకముగల మల్లయోధుడు. **heaviLY**[2] adv., **heaviNESS** n., ~ISH[1] a.

hebdomad, n. వారము. [L]

hebdomadal, a. వారము వారము జరిగెడి, సాప్తాహికమయిన; ‖ (Oxf. Univ.) *H*~ *Council*, ప్రతివారము సమావేశమగు సమితి.

Hebe, n. (Gk Myth.) యౌవనాధి దేవత, Olympus కు మధువు అందించు పరిచారిక; (joc.) (మద్యమునందించు) పరిచారిక. [Gk]

hebetate, v.t. & i. మందకొడిగా చేయు, మందబుద్ధిని చేయు; మందగించు, మందబుద్ధి యగు.

hebetude, n. మూర్ఖత్వము, బుద్ధిహీనత.

Hebra|ic, a. హీబ్రూ సంబంధమైన. ~*-ICALLY* adv.

Hebra|ism, n. హీబ్రూల సంస్కృతిని గూర్చి తెలుపునట్టిది; హీబ్రూ మతము; హీబ్రూ శైలి. ~IZE(3) v.t. & i., ~istIC a., ~istICALLY adv.

Hebraist, n. హీబ్రూ భాషాకోవిదుడు; హీబ్రూ మతానుయాయి.

Hebrew, n. & a. **1.** యూదు జాతి వ్యక్తి, (*Epistle to the* ~*s*, New Testament అను క్రొత్తనిబంధన గ్రంథములోని ఒక అధ్యాయము); ప్రాచీన హీబ్రూభాష (*modern* ~, నేటి హీబ్రూ భాష); (colloq.) అస్పష్టమైన భాషణము, (cf. GREEK). **2** adj. హీబ్రూ భాషాసంబంధమైన; యూదులకుసంబంధించిన.

hecatomb, n. (Gk Ant.). (గ్రీక్ ప్రాచీన సంప్రదాయముల ననుసరించి) (నూరు ఎద్దులను బలి యిచ్చి చేయు) ప్రజలందరికి సంబంధించిన ఒక పెద్ద కర్మకాండ.

heck[1], n. (నది మొ.వానిలో) చేపల మార్గమును నిరోధించుటకు కట్టు తడక లేదా చట్రము, మత్స్యావరోధము.

heck[2], n. & int. (sl.). నరకము, (వెటకారముగా).

heckle, v.t., & n (నార) మొ.వాని ఉక్కు దువ్వెనతో చిక్కు దీయు; (ఎన్నికలలో నిలిచిన వ్యక్తిని) ప్రశ్నలడిగి క్లేశపరచు; n. (నార మొ.వాని చిక్కు దీయుటకు వాడు) ఉక్కు దువ్వెన.

hectare, n. (మెట్రిక్ మానములో) 100 are ల (2.471 ఎకరముల) వైశాల్యము గల ప్రదేశము.

hectic, a. & n. **1.** ~ *fever*, క్షయ మొ. వ్యాధుల వలన వచ్చు జ్వరము; క్షయరోగియైన; తీవ్రమైన వ్యాధి లక్షణము గల (lit. & fig.), (sl.) ఉద్రిక్తమయిన, ఆవేశపూరితమయిన, కోపోద్రిక్తమయిన (*for a* ~ *moment*). **2.** n. ~ fever, క్షయవ్యాధిగ్రస్తుడు; ఆ జ్వరలక్షణము.

hecto-, irreg. contr. of Gk. *hekaton*, శత- ~*-graph*, నకళ్ళు తీయు యంత్రము, (v.t.) దానితో ప్రతులు తీయు; (మెట్రిక్ మానములో) (~*gram*, 100 గ్రాములు (3.52 ఔన్సులు); ~*litre*, ~*-liter*, 100 లీటర్లు (3.531 ఘ.అ.); ~*metre*, 100 మీటర్లు (328.089 అడుగులు).

hector, n., & v.t. & i. **1.** డంబములు, బెదరించువాడు, బెదరించి పనులు చేయించుకొను వ్యక్తి, జగడాలమారి. **2.** v.t. & i. డంబములు పలికి బెదరించు, జగడమునకు దిగు.

heddles, n. pl. మగ్గములో పడుగుదారములు ప్రసరించు చిన్న తీగెలు లేదా పోచలు.

hedge[1], n. చిన్న మొక్కలు లేదా పొదలతో వేసిన కంచె (*quickset* ~, *dead* ~); ఆవరణ, ప్రహరీ (*doesn't grow on every* ~); (అడ్డుగానిలిచిన) వస్తువుల లేదా వ్యక్తుల శ్రేణి; (fig.) అడ్డంకి, అవరోధము; ‖ ~*-priest*, నిరక్షరాస్యుడైన చిన్న మతాచార్యుడు; ~*row*, కంచెగా వేసిన పొదల వరుస; ‖ ~*-school*, వీధిబడి, (ముఖ్యముగా ఐర్లండ్‌లో) తక్కువ వర్ణములవారి కొరకు నడుపబడుచుండిన పాఠశాల; ~*-sparrow*, బ్రిటిష్, యూరపు దేశములలో warbler జాతి చిన్న పిట్ట.

hedge[2], v.t. & i. కంచెవేయు, ఆవరణ ఏర్పరచు, (lit. & fig.); మూసివేయు, అంచు వేయు; కంచెపాతు లేదా కత్తిరించు; **hedgER**[1] n.; (పందెములలో) కలుగు నష్టము పూడుటకై ఇతర విధముల రక్షణ ఏర్పరచుకొను, కట్టుబడకుండ జాగరూకతవహించు.

hedgehog, n. ముళ్లపంది, ముడుచుకొనగల సర్వ భక్షకమై రాత్రి చరించు కీటకజంతువు, (ఇది ఆత్మరక్షణార్థమై బంతివలె ముడుచుకొని పోవును); ముళ్ల సహాయముతో రక్షణకల్పించు

కొానెడి జంతువు: (Mil.) అన్నిదిక్కులం రక్ష ణావకాశములుగల, సమస్త సౌకర్యములతో కూడిన చిన్న రక్షణస్థావరము;(పల్లేరువంటి) ము్ళ్ళకాయ; ఇతరులకు భరించశక్యముకాని వ్యక్తి. ~gY² a.

hedonic, a. & n. ఆనందమయమైన, సౌఖ్య మునకు సంబంధించిన; n. (pl.) ఆనంద వాదము.

hedon|ism, n. ఆనందమే ఉత్తమ పురుషార్థ మని బోధించు సిద్ధాంతము. ~IST n., ~-istIC a.

heed, v.t. (Sc. & literary), & n. **1.** లక్ష్య పెట్టు, లక్ష్యముచేయు, గమనించు, చెవిని పెట్టు. **2.** n. శ్రద్ధ, జాగరూకత, (as *take* ~, *pay* or *give* ~ *to*). ~FUL, ~-LESS, aa., ~fulLY², ~lessLY², advv., ~fulNESS, ~lessNESS, nn.

hee-haw, n. గాడిద ఓండ్ర; దానిని తలపించెడి బిగ్గరగా నవ్వెడి నవ్వు.

heel¹, n. **1.** కాలి మడమ (~ *of Achilles*, దుర్బలస్థానము; (Anat.) పశువుల గిట్టలలోని వెనుక భాగము, (pl.) వెనుక కాళ్లు. **2.** (మేజోళ్లలో) మడమను కప్పుభాగము; (బూట్‌లో) మడమ క్రింది భాగము. **3.** (ఆకృతిలోగాని, ఉనికిలోగాని) మడమవంటి భాగము (~ of violin bow, ఫిడేలు కమాను పిడి; ~ of golf club, ~ of ship's keel); (hort.) అంటు మొక్కకు చేర్చి కట్టిన ఒక క్రమమైన ఆకృతిలేని మొక్క యొక్క భాగము. **4.** (sl.). అల్పుడు. **5.** *At* ~, *at*, *on*, *upon*, one's ~*s*, వెన్నంటి; *down at* ~, మడమ అరిగిపోయిన (చెప్పు), అట్టి చెప్పులు ధరించిన (వ్యక్తి); *to* ~, వెన్నంటి ఉండెడి, అదుపులో ఉన్న (కుక్కకు సంబంధించి); ~*-&-toe* WALK¹*ing*, మునివేళ్లపై నడచు; ~*s over head*, (usu.) *head over* ~*s*, తలక్రిందులుగా; *kick* one's ~*s*, ఎదురుచూచుచు; COOL² one's ~*s*; *lay*, *clap*, *by the* ~*s*, ఖైదులో పెట్టు. నిర్బంధించు; *show a clean pair of* ~*s*, *take to* one's ~*s*, కాలికి బుద్ధిచెప్పు. పరుగెత్తు; *have the heels of*, పరుగెత్తి అందు కొను, *turn on* one's ~, తటాలున వెను దిరుగు; *be carried with the* ~*s foremost*, శవమువలె మోసికొని పోబడు; ~ *ball*, పాదరక్షలను (పాలిష్) మెరుగు చేయు టకు వాడు మైనము, మసి కలిపి చేసిన ముద్ద; ~ *tap*, చెప్పు మడమ మందము; గ్లాసు అడు గున మిగిల్చిన సారా.

heel², v.t. & i. (నాట్యము మొ. వానిలో) మడమతో నేలనుతాకు; (boot మొ. వానికి) మడమవేయు; వెన్నంటితరుము; (Football, Golf) బంతిని మడమతోకొట్టు. ~ED² a. (colloq.) రివాల్వరు ధరించిన, డబ్బు సమ కూర్చిన.

heel³, v.i. & t. (గాలివలనగాని, బరువువలన గాని ఓడ) ఒకప్రక్కకు ఒరుగు; (ఓడను)అట్లు ఒరుగునట్లుచేయు.

heel⁴, n, (naut.). ఒరిగిన ఓడ తాలూకు వంపు, వాలు.

heft, n., & v.t. (dial., U.S.)బరువు; (dial.) పైకెత్తుట, త్రోయుట; v.t. (dial.) (బరువు తెలిసికొనుటకై) పైకెత్తు.

hefty, a. బలిష్ఠమయిన, దృఢగాత్రమయిన (*a battalion of* ~ *fellows*).

Hegelian, a. & n. G.W.F. *Hegel*, (క్రీ.శ. 1831) కు లేదా ఆయన దర్శనమునకు సంబం ధించిన; n. Hegel అనుయాయి.

hegemonic, a. ఆధిపత్యము నెరపుచున్న, సర్వోచ్చమయిన, పరమమయిన.

hegemony, n. (ముఖ్యముగా వివిధ రాజ్య ములుచేరి ఏర్పడిన సంయుక్త రాజ్యములలో ఒకదానికి) నాయకత్వము, ఆధిపత్యము.

hegira, -jira, n. మహమ్మదు మక్కానుండి మదీనాకు పోయిన తేదీ; మహమ్మదుశకము ఆరంభమగు తేది (క్రీ.శ. 622).

heifer, n. ఇంకను ఈనని చిన్నియావు, ఆవు పెయ్య.

heigh, int. ప్రోత్సాహజనకముగా గాని, ప్రశ్నార్థకముగా కాని ఉచ్చరించు పదము; ~*-ho*, విసుగు, ఆశాభంగము మొ. భావము లను సూచించు మాట.

height, n. నిలువు కొలత, ఎత్తు, భూమట్టము నుండి లేదా సముద్రమట్టమునుండి ఉండు ఎత్తు, ఔన్నత్యము (*situated at a* ~, చాల ఎత్తులో); అగ్రము, శిఖరము; *the* ~ (utmost degree) *of folly*, అవివేకము యొక్క పరమావధి, పరమ మూర్ఖత్వము; *at its* ~, (highest degree), ఉచ్చ్రాయ స్థితిలో, పరమావధిలో.

heighten, v.t. & i. ఎత్తుచేయు, పొడిగించు, ఉత్కర్ష కలిగించు, ప్రబలము చేయు (వర్ణన, కథ మొ.వాని) విస్తరించు,పెద్దదిచేయు;(intr.) లేచు (usu. fig.).

heinous, a. హేయమైన, దుష్టమయిన, పాపిష్ఠ మయిన; ఘోరమయిన. ~LY² adv., ~-NESS n.

heir, n. వారసుడు, హక్కుదారుడు, ఉత్త రాధికారి; (fig.) బాధ్యుడు; ~APPARENT; ~*-at-law*, రక్తసంబంధము వలన అయిన హక్కుదారుడు; ~ *in tail*, దఖలు పరచిన ఆస్తి తాలూకు వారసుడు; ~ *male*, పురుష పార్శ్వమున వారసుడు; ~ PRESUMPTIVE, ~DOM, ~ESS¹, ~SHIP, nn., ~LESS a.

heirloom, n. స్థిరాస్తిపైగల హక్కువలనసంక్ర మించు చరాస్తి, కులధనము, వంశపారం పర్యముగా ఒక కుటుంబము అనుభవించుచు వచ్చుచున్న చరాస్తి; (also fig. వంశపారం పర్యముగా వచ్చు గుణము, అనువంశికము లగు గుణములు).

hejira. See HEGIRA.

held. See HOLD¹.

hele, heal, v.t. మూయు, దాచు (now dial.); మొక్కను భూమిలో నాటి దాని రక్షణకై కంచెవేయు.

heli-, comb. form of HELICOPTER, హెలికాప్టరు సంబంధమయిన (~*drome*, ~*port*, హెలికాప్టరుల ఆశ్రయము).

heliacal, a. (astron.). సూర్య సంబంధ మైన, సూర్యునికి దగ్గరగానుండెడి; ~ *rising*, సూర్యునికి సమీపమునందుండుటచేత కానరాకుండి సూర్యోదయముతో తొలుతగా జరిగెడి నక్షత్రోదయము; ~ *setting*, సూర్యాస్తమయముతో కొద్దిగా కానవచ్చు చుండి ఆ తరువాత జరిగెడి నక్షత్రాస్త మయము

Helianthus, n. ప్రొద్దుతిరుగుడు పువ్వు; ఆ జాతికి చెందిన మొక్క, సూర్యకాంతము.

helic|al, a. కుండలాకారముకల. ~alLY² adv., ~OID, ~oidAL, aa.

Helicon, n. కళాభిమానులకు, కవులకు పవిత్ర స్థలమైన Boeotia ప్రాంతమునందలి పర్వ తము; కవిత్వప్రేరణకు మూలస్థానము. HeliconIAN a.

helicopter, n. నిటారుగా పైకి లేచుటకు, దిగు టకు శక్తికల ఒకరకపు చిన్న విమానము, (పైవైపునకును ప్రాలక సమముగానున్న రెక్కలు గిర్రున తిరుగుటచేత దానికి పైకి ఎగురుటకును, ముందునకు చొచ్చుకొని పోవు టకును శక్తికలుగు) హెలికాప్టరు.

helio, n. (colloq.). abbr. of HELIO-*gram*, ~-*graph*.

helio-, comb. form of Gk *helios* sun, సూర్య-, సౌర-, as ~*centric*, సూర్యుని కేంద్రముగా గ్రహించిన, సూర్య కేంద్రీయమయిన, ~ *chromy*, ప్రకృతిసిద్ధమైన రంగులతో ఫోటోలు తీయుట; ~*gram*, సౌరసంకేతము వలన తెలిపెడి సందేశము; ~*graph*, n. (1) సూర్యకాంతి ప్రసరణము వలన చిత్రముల తయారుచేయు పని, (2) సూర్యుని ఫోటో తీయు పరికరము, (3) సూర్యకాంతిని ప్రతిఫలింపజేసి సంకేతములు కల్పించి వాని మూలమున వర్తమానమును పంపెడి పరికరము; ~*graph*, v.t. ఆ పరికరముతో సందేశములు పంపు; ~*graphic*, ~graphy కి సంబంధించిన; ~-*graphy*, సూర్యవర్ణము, సౌరరేఖా పద్ధతి, సౌరసంకేతముల మూలమున సందేశముతెలుపు పద్ధతి; ~*gravure*, ఫోటో negative నుండి లోహఫలకముపైకి బదలాయించిన చిత్తరువు; ~*meter*, రెండు నక్షత్రముల మధ్యగల కోణదూరమును కొలుచు పరికరము; ~*scope*, కంటికి హానికలుగకుండ సూర్యునివంక చూచుటకు వాడు పరికరము; ~*therapy*, ఆతపస్నానము, (సూర్యకాంతి) ద్వారా వ్యాధులను నివారించు చికిత్సాపద్ధతి; ~*tropic*, సూర్యునివైపు ముఖము త్రిప్పుచుండెడి; ~*tropism*, (మొక్కలలో) సూర్యునివైపు ముఖము త్రిప్పుట, సూర్యావర్తనము; ~*type*, gelatine film మీద కాంతిని ప్రసరింపచేసి తీసిన చిత్రము.

heliolithic, a. రాతియుగమునకు చెందిన సూర్యారాధకులగు ఆదివాసుల నాగరకతకు సంబంధించిన.

heliosis, n.(Bot.). అద్దము మొ.వాని ద్వారా సూర్యకిరణములు ప్రసరించుటవలన చెట్ల ఆకులపై ఏర్పడు మచ్చలు; వడదెబ్బ.

heliotrope, n. మంచి వాసనకలిగి, ధూమ్రవర్ణముగల పూవులుపూయు ఒకజాతి పూలమొక్క; అట్టి పువ్వుల రంగు, వాసన; రక్తశిల.

helium, n. (సూర్యమండలములోని వాతావరణమందున్నట్లు 1868 లో ఊహింపబడిన) రంగు, వాసనలేని ఒక జడవాయువు (1895 లో ఇది సాధింపబడెను).

helix, n.(pl. -*ices*.) (బిరడా మరవంటి లేదా గడియారము స్ప్రింగ్‌వంటి) ఆవర్తము; (Archit.) ఆవర్తాకారముగనుండు అలంకరణము; నత్తజాతి జీవి.

hell, n. నరకము, అధోలోకము, ప్రేతలోకము; క్రౌర్యము, దైన్యము తాండవించు స్థలము, స్థితి; *a* ~ *of a noise*, ఎక్కువ చప్పుడు; Prisoner's Base మొ. ఆటలలో పట్టుబడినవారినుంచు గది; ద్యూతగృహము; (తిట్లలో) ~!, *what the* ~ *do you want?*, *give* (a person) ~, అతనిని నానా బాధలు పెట్టు; *like* ~, తెగించి, తీవ్రముగా, మిక్కిలి సాహసముతో; ~-*box* (printer's sl.) ముద్రణశాలలో అరిగిపోయిన అచ్చులు పడవేయు తొట్టె; ~-*cat*, పిశాచమువంటి స్త్రీ; ~ *for leather*, మిక్కిలి వేగముగా స్వారీచేయుటలో (usu. *ride* ~ *for leather*); ~-*hound*, పిశాచి; ~-*weed*; పలురకముల మొక్కలు. ~ISH[3] a., ~ishLY[2] adv., ~ishNESS n., ~WARD adv. & a.

hellebore, n. ఉన్మాదమును కుదుర్చునను ప్రతీతిగల పలు ఓషధుల ప్రాచీన నామము; (Bot.) Christmas rose జాతి మొక్క, కటకరోహిణి.

Hellene, n. అప్పటమయిన గ్రీకు జాతికి చెందిన ప్రాచీన గ్రీకు జాతీయుడు, నేటి గ్రీకు రాజ్య పౌరుడు. HellenIC a.

Hellen|ism, n. గ్రీకు నుడికారము, గ్రీకు కట్టడము, గ్రీకుల అనుకరణము, గ్రీకు సంస్కృతి గ్రీకు జాతీయత. ~IZE(3) v.t. & i.

Hellen|ist, n. గ్రీకు జాతీయుడు కాకున్నను గ్రీకు భాషను వ్యవహరించు వ్యక్తి, గ్రీకు విద్వాంసుడు. ~istIC a.

hello, n. & v. = HALLO.

helm[1], n. (Arch.) శిరస్త్రాణము; (also ~-*cloud*), తుఫాను సందర్భమున కొండపై క్రమ్ముకొను మేఘము. ~ED[2] a.

helm[2], n., & v.t. 1. చుక్కానిని అటుఇటు త్రిప్పు దండము లేదా చక్రము; చుక్కాని తిరుగునట్టి అవకాశము, as *more* ~, *little* ~; *down* (*with the*) ~, గాలివాలువైపు చుక్కానిని త్రిప్పు; (fig.) అధికారము, యాజమాన్యము, *take the* ~, పెత్తనము లేదా అధికారము చేతులలోనికి తీసికొను); ~*s*-*man*, సరంగు, కర్ణధారి. 2. v.t. (పడవను) నడుపు (usu. fig.).

helmet, n. సైనికులు, అగ్నిమాపకదళము వారు ధరించు శిరస్త్రాణము; ఉష్ణదేశములందు ఉపయోగించు బొచ్చు దట్టించిన లేదా బెండు టోపీ, సీసాలోని ఎగువ భాగము (తల భాగము); (Bot.) కొన్ని పూవులలో ఆకర్షణ పత్రావళి (corolla) లో సమాను వలె ఉండు పై భాగము; ఒక జాతి నత్త పై ఉండు పెంకు. ~ED[2] a.

helminth, n. (ముఖ్యముగా ప్రేవులలోఉండు) క్రిమి. ~iASIS n., ఈ క్రిములు శరీరములో చేరుట వలన వచ్చు వ్యాధి. helminthIC, helminthOID, aa., ~oLOGY n.

helot, n. (*H*~) ప్రాచీనకాలపు స్పార్టా నగరములోని ఒకజాతి బానిస; *drunken H*~, త్రాగుడు దుష్ఫలితములను గూర్చి స్పార్టానగరపు యువకులను హెచ్చరించుటకై త్రాగించిన *H*~, వెలకు గొన్న పనివాడు. ~ISM(2), ~RY(1,2), nn., ~IZE(3) v.t.

help[1], v.t. (~*ed*; arch. p. *holp* & p.p. *holpen*). తోడ్పడు, సాయముచేయు, ~ *me*, ~ *me to lift it*, ~ *me to an answer*, ~ *the work on* or *forward*, ~ *me over the stile*, కంచె దాటుటకు చేయూతనిమ్ము, ~ *me out* (*of* a difficulty, కష్టమునుండి తప్పించు, ~ *person on*, *off*, *with coat* etc., కోటు మొ. తొడుగుకొనుటలో, విడిచివైచుటలో సాయపడు, ~ (person) *to*, serve him with (food), భోజన సమయమున ఆహారము వడ్డించు; (*it can't be* ~*ed*, *I can't* ~ *that*, *don't be longer than you can* ~); (with neg.) పరిహరించు, చేయకుండు (*cannot* ~ *hoping that*—) అని ఆశింపక ఉండలేను; (ప్రార్థన, ఒట్టు) *so* ~ *me God*, నేను మాట తప్పను, సత్యమునే పలికెదను.

help[2], n. సాయము, తోడ్పాటు, ఉపకారము, as *we need your* ~, *she is a great* ~, *by* ~ *of*; ఇంటి నౌకరు; ‖ *lady* ~, ఇల్లాలికి తోడుగాఉండి సాయము చేయుటకై నియుక్తురాలైన స్త్రీ; *mother's* ~, పెద్దదాది; నివారణోపాయము, మోక్షము, తప్పించుకొను దారి, as *there is no* ~ *for it*, దానిని తప్పించుకొను దారి లేదు; (ఆహారపదార్థముల) వడ్డన.

helpful, a. ఉపయోగకరమయిన. ~LY[2] adv., ~NESS n.

helping, n. వడ్డించిన ఆహారపదార్థ భాగము, వాయి.

helpless, a. నిస్సహాయమయిన, దిక్కులేని, దీనమయిన, సహాయము చేసికొనుటకు వీలు లేని. ~LY[2] adv., ~NESS n.

helpmate, n. అండ, సహచరుడు (సాధారణ ముగా భర్త లేదా భార్య).

helpmeet, n. = prec. (helpmate అనుదాని అపభ్రంశరూపము).

helter-skelter, adv., a., & n. (ధ్వన్యనుకర ణములో), అదరాబాదరా, హడావుడి(గా).

helve, n.(కత్తి మొ.వాని)పిడి; *throw the ~ after the* HATCHET.

Helvetian, a. & n. స్విట్జర్లండ్ దేశపు వ్యక్తి.

hem[1], n. గుడ్డ మొ.వాని అంచు (ముఖ్యముగా లోపలికి మడచి కుట్టిన అంచు).

hem[2], v.t. (-mm-). వెనుకకు మడచి గుడ్డ మొ.వాని అంచుకుట్టు. ~ *in, about, round,* చుట్టుముట్టు, బంధించు.

hem[3], int., n., & v.i. 1. (Also *h'm*) హుం, దృష్టిని ఆకర్షించుటకు, సంకోచమును వ్యక్తము చేయుటకు చేయు ధ్వని. 2. n. అట్టి ధ్వని చేయుట. 3. v.i. హుం అను, గొంతు సర్దుకొను, సంభాషణలో అనుమానించు, వెనుదీయు

hemato- etc. See haemato-.

hemi-, pref. అర్ధ—, as ~*anopsia*, సగము గ్రుడ్డితనము. ~*cycle*, అర్ధచంద్రాకారము; ~*hedral*, (Cryst.) ఉండవలసిన ఫలములలో సగముమాత్రమే గల, ~*metabola*, అసం పూర్ణ పరివర్తనముచెందు కీటకములు; ~*plegia*, దేహములో ఒకవైపు మాత్రమే యున్న పక్షవాతము, పార్శ్వవాయువు.

hemisphere, n. అర్ధగోళము; విశ్వగోళార్ధము; ఖగోళమును ముఖ్యముగా కాంతి వృత్త తలము ఛేదించినప్పు డేర్పడిన అర్ధగోళము, భూగోళములో సగభాగము (*Eastern* ~, ప్రాచ్యార్ధగోళము, యూరప్, ఆసియా ఆఫ్రికాలతో కూడినది: *Western* ~, పాశ్చాత్యార్ధగోళము, అమెరికా ఖండ ముతో కూడినది; *Northern, Southern,* ~*s*, భూమధ్యరేఖకు ఇటు అటు ఉన్న గోళార్ధములు); *Magdeburg* ~*s*, వాయు పీడన శక్తి వివరణకై లోపలనున్న వాయు వును పూర్తిగా తొలగించి బిగుసుకొని పోవు నట్లు చేసిన రెండు ఇత్తడి గోళార్ధాకార పాత్రలు; జర్మనీలోని ఒక వైజ్ఞానికుని నివాస స్థలమయిన Magdeburg పట్టణము పేరుమీద నేర్పడినది. hemispherIC(AL) aa

hemistich, n. పద్యపాదములో సగభాగము.

hemlock, n. (బాధానివారణకు మత్తుపదార్థ ముగా ఉపయోగపడు) ఒక విషఓషధి, దానితో తయారుచేసిన కషాయము.

hemorrhage etc. See haem-,

hemp, n. జనపమొక్క; దాని నార; (joc) ఉరిత్రాడు; నారఇచ్చు పలురకములైన మొక్కలు (*European, Manilla* ~); ~ *agrimony*, ధూమ్రవర్ణముగల పూవులు, సన్నని ఆకులు గలిగిన 'daisy' కుటుంబము నకు చెందిన ఒకజాతి మొక్క. hempEN[5] a.

hem-stich, v.t., & n.అలంకారార్థము కుట్టెడి కుట్టు, v.t. అట్టి కుట్టుకుట్టు.

hen, n. కోడిపెట్ట, పెట్ట; (~ *blackbird*, ~ *thrush*, etc., cf. COCK[1]); ఆడపిట్టపేరులో ఉత్తరపదము; (*guinea-*~, *pea-*~, *moor-*~ etc.); *like a* ~ *with one chicken*, అసందర్భపు ఆరాటముతో; ~ & *chickens*, కొన్ని మొక్కలకు పేరు; ~*bane*, మత్తు కలిగించెడి విషపూరితమైన ఓషధి, దానితో తయారైన మందు; ~*-coop*, కోళ్ళగంప; ~ *crab, lobster*, ఆడుది; ~*-harrier*, నీలి గ్రద్ద; ~*-hearted*, గుండెబలములేని, నీచ స్వభావముగల; ~*-party* (కేవలము స్త్రీల గోష్ఠి, colloq.; cf. STAG-*party*); ~*-pecked*, భార్యావిధేయుడైన; ~*-roost*, రాత్రులు కోళ్ళు నిద్రించు తావు; ~*-run*, కోళ్ళదొడ్డి.

hence, adv. (Arch.) ఇచ్చటనుండి, దీనినుండి (often pleonast. *from* ~), (poet., rhet.) ~!, వెడలిపొమ్ము; ~ *with*, తీసికొని పొమ్ము; *go* ~, పో! చావు; ~*forth*, ~*forward*, ఇప్పటినుండి; *five years* ~, ఇప్పటినుండి ఐదు సంవత్సరములలో; దీని ఫలి తముగ, ఇందువలన, అందువలన (~ *it appears that*).

henchman, n. 1 (వీరుని కవచము మొ. వాని మోయు) బంటు, ప్రసిద్ధపురుషుని లేదా రాజకుమారుని గౌరవపదవిని సూచించు అంగరక్షకుడు. 2. (స్కాట్లండులోని) Highland నాయకుని ముఖ్య సేవకుడు; విశ్వసనీయుడయిన అనుయాయి, నమ్మిన బంటు; రాజకీయములలో సహాయకుడు.

hendeca-, in comb. (= Gk. *hendeka* eleven), ఏకాదశ; (~*gon*, ఏకాదశ భుజి; ~*syllabic* a. & n.,ఏకాదశాక్షరములు గల (పద్యము); ~*syllable*, అట్టి పద్యము (ముఖ్యముగా గ్రీకు లాటిను భాషలలో) ఏకాదశాక్షరి.

hendiadys, n ఒక విధమయిన ప్రయోగము, విశేషణ విశేష్యములు మూలమున వ్యక్తము చేయు ఒక మిశ్రభావమును 'and' అను సంబంధావ్యయముతో కూడిన రెండు నామ వాచకముల మూలమున తెలుపుట (ఉదా. *in golden goblets*, అనుటకు మారుగా *in goblets and gold* అనుట).

Henley, n. థేమ్సు నదిలో ~ అను చోట ఏటేట జరుగు పడవల పందెము.

henna, n. చేలగట్టుపై కంచెగా పెంచు మొక్క; (తలవెంట్రుకలు మొ.వానికి రంగు వేయుటకు వాడు) దాని చిగుళ్ళు, ఆకులు; గోరింట.

henny, a. & n. కోడిపెట్టవంటి, n. పెట్టవలె నుండు పుంజు.

henotheism, n. అతడే సర్వేశ్వరుడని పట్టు పట్టక ఒకే దేవుని యందు కలిగియుండు నమ్మ కము, ఐకాంతిక భక్తిభావము (cf. MONOTHEISM).

hepatic, a. కాలేయ సంబంధమైన, పిత్తకోశ మునకు మేలుచేసెడి; కాలేయ వర్ణముగల.

hepatica, n. కాలేయాకారపు ఆకులు గల ఒక జాతి మొక్క (Anemone).

hepatitis, n. కాలేయపు వాపు(జబ్బు).

hepatiz|e, -is|e, v.t. (ఊపిరితిత్తులను రక్త సాంద్రతచే) కాలేయ పదార్థముగా మార్చు. ~ATION n.

hepato-,comb. form, కాలేయ-,యకృత్-,as ~*genous*, కాలేయమునుండు పుట్టెడి, యకృ జ్జన్యమయిన.

Hepplewhite, n. గృహాలంకరణ సామగ్రిలో ఒక నాజూకు శైలి.

hepta- in comb. (= Gk *hepta* seven), సప్త-, as ~*chord*, సప్తతంత్రీవాద్యము. సప్తస్వరగ్రామము; ~*glot* a. & n., సప్త భాషలలోనున్న (గ్రంథము); ~*gon*, సప్త భుజి, ~*gonal* a.; ~*hedron*, సప్త ముఖములు గల ఘనాకృతి, సప్తముఖి; ~*syllabic*, సప్తాక్షరములు కల, సప్తాక్షరి అయిన; (~*teuch*, బైబిల్‌లోని మొదటి 7 అధ్యాయముల గ్రంథము).

heptad, n. ఏడుగురి గుంపు, సప్తకము.

heptarchy, n. ఏడుగురు పరిపాలకులు పాలించు రాజ్యము; (బ్రిటనులో) ఆంగ్లులు, సాక్సనులు పాలించిన యేడు రాజ్యములు. heptarchIC(AL) aa.

her[1], pron. ఆమెను (objective case of SHE); colloq. ఆమె (also subjective *was that ~?*).

her[2], pron. & a. ఆమె యొక్క, 'SHE' అను సర్వనామము యొక్క షష్ఠీవిభక్తి రూపము, విశేషణ రూపము. *~s* అను ప్రత్యేక రూపముతో, as *it is ~ hat,it is ~s, ~s is best. my father & ~s suffer(s) for it,* ~ (vulg. *~s*) & *my* (common) *father,* ~ (vulg. *~s*) & *my* (respective) *father(s).*

herald[1], n. 1. ప్రభుత్వప్రకటనలను ఘోషించునట్టి, రాజుల మధ్య సందేశములను మోసికొనిపోవునట్టి, వీరభటుల క్రీడా యుద్ధముల యందును, పోటీల యందును తీర్పరిగా ఉండునట్టి, ప్రభుత్వమునకు సంబంధించిన ఉత్సవములను ఏర్పాటు చేయునట్టి, వంశలాంఛనములను ఉపయోగించుటలో క్రమాచరణమును నియమించునట్టి, స్థాన తారతమ్యములను తీర్మానించునట్టి, వంశ లాంఛనములపై హక్కుగలవారి వంశావళిని, పేర్లను నమోదు చేయునట్టి అధికారి; || *H~s' College,* వంశ వృక్షములు మొ.వానిని నమోదు చేసియుంచునట్టి, వంశ లాంఛనములను ఒసగునట్టి సంస్థ. 2. వార్తావహుడు (తరచుగా వార్తాపత్రిక పేరు), అగ్రగామి.

herald[2], v.t. ఆగమనమును ప్రకటించు; ప్రవేశ పెట్టు.

heraldic, a. వంశావళి సంబంధమైన; దౌత్య కళా సంబంధమైన.

heraldry, n. వంశావళిశాస్త్రము, వంశలాంఛన విద్య; వంశలాంఛనములు, వంశలాంఛన వైభవము, శస్త్రాస్త్ర చిహ్నములు.

herb, n. ఓషధి, ఆహారము, మందు మొ. వానికి ఉపయోగించు ఆకులు గల మొక్క; ~ *beer,* ఓషధులనుండి తయారుచేసిన 'beer' పానీయము; ~ *bennet,* పసుపు పూలు పూయు Avens జాతిమొక్క; ~ *Robert,* గులాబీ జాతి మొక్క; ~ *-tea, -water,* ఓషధుల కషాయము; ~ ACEOUS (*~aceous border* in gardens, ఉద్యానవనములలో పూలమొక్కలు పెంచుటకై ఉద్దేశించిన, అందుకై కేటాయించిన స్థలము). ~i-FEROUS, ~IVOROUS, ~LESS, aa.

herbage, n. పచ్చిక; ఓషధుల సముదాయము; ఆకులలములు; ఓషధిలో ద్రవముగల భాగము; (Law) (మరియొకని భూమిలో) పశువులను మేపుకొను హక్కు.

herbal, a. & n. ఓషధి సంబంధమైన; n. ఓషధులను వర్ణించు గ్రంథము.

herbalist, n. ఓషధి శాస్త్రవేత్త; ఓషధులను అమ్మే వ్యాపారి.

herbarium, n. ఎండిన ఓషధి మొక్కలను భద్రపరచు పుస్తకము, గది, మొ.

herbor|ize, -ise, v.i. ఓషధి సంగ్రహము చేయు, ఓషధులను సంగ్రహించు; వృక్ష శాస్త్రము నభ్యసించు. ~izATION, ~-IST, nn.

herby, a. ఓషధులతోనిండిన; ఓషధి స్వభావము గల.

Herculean, a. Hercules కు సంబంధించిన; Hercules వలె అతిబలిష్ఠుడైన; (అతని కృత్యములవలె) దుష్కరములైన.

Hercules, n. (Gk & Rom. Myth.) 12 వీర కృత్యములు సల్పిన మహాబలశాలి (*Pillars of ~,* జిబ్రాల్టర్ జలసంధి కిరువైపులనుండు పెద్ద బండలు); (fig.) చివరిహద్దు, పరమావధి; ~ *beetle,* (దక్షిణ అమెరికాలోని) 5" పొడవుగల చిమ్మట; ఉత్తరదిశనుండు ఒక నక్షత్రరాశి.

herd[1], n. (పశువులు మొ.వాని)గుంపు, మంద; జనసమూహము (తిరస్కార సూచకముగా), *the~, the common, the vulgar,* ~, మూక, గుంపు మొ.; *the ~ instinct,* మానసిక శాస్త్రము ప్రకారము సహజముగా ఏర్పడు సంఘజీవన ప్రవృత్తి; ~ *book,* పశువుల లేదా పందుల వివరములను తెలుపు పుస్తకము; *~sman,* పసులకాపరి.

herd[2], n. (పశువులు మొ.వాని) కాపరి, as *cow ~, swine ~.*

herd[3], v.i. & t. కలిసి గుంపుగాపోవు (*~ together, with*);(పశువులు మొ.వాని)కాచు.

here, adv. & n. 1. ఇక్కడ, ఈ స్థలములో; ఈ దేశములో; హాజరు పలుకునప్పుడు '~' నేను ఇక్కడ ఉన్నాను; (ఒక వ్యక్తి యొక్క ఉనికిని తెలుపునప్పుడు). *my son ~ will show you,* ఇదిగో! ఈనాకుమారుడు నీకు చూపగలడు; (ఆరోగ్యముకొరకై పానము చేయు సందర్భమున) *~'s* (a health) *to,* ఇదిగో! మీకు ఆరోగ్యము కలుగు గాక!; ఇహలోకములో (~ *below*); ఈ సందర్భములో (ప్రవచనము మొ. నిలో); ఈ విషయములో; ఇక్కడకు, గమనమును ఆకర్షించుటలో, అధిక్షేపమును తెలుపుటలో *look ~!* ఇటుచూడు; *I don't belong ~,* (to this place) నేను ప్రాంతమువాడనే కాను; ~ & *there,* అనేక స్థలములలో, అక్కడక్కడ; *neither ~ nor there,* అసంగతమైన, అప్రధానమైన; ~ *goes!* (ఒక సాహసకార్యము ఆరంభమయినదని ప్రకటించునపుడు) ఇదిగో! ఆరంభమయినది. 2. n. ఈ స్థలము, ఈ సందర్భము; (*from ~, to ~, near ~*). 3. *~about(s),* ఈ పరిసరములలో; *~after,* ఇకముందు, భవిష్యత్తులో, పరలోకములో; n. భవిష్యత్తు, పరలోకము; ~ *at* (arch.) దీనిపైన; *~by,* ఇందు మూలముగా, దీనిఫలితముగా; *~in* ఇందులో, దీనిలో; *~inafter,* ఈ దిగువను (దస్తావేజులు మొ.వానిలో); *~inbefore,* (దస్తావేజు మొ. వాని) వెనుకటి భాగములో; *~of* (arch.), దీని తాలూకు; *~to* (arch.). ఈ విషయమునకు; *~-to-fore,* ఇంతకు ముందు; *~under,* (పుస్తకము మొ. వాని) దిగువను; *~upon,* ఇటుతర్వాత, దీని పర్యవసానముగా; ~ *with,* ఇందుతో, దీనితో జత పరచి (ముఖ్యముగా ఉత్తరము మొ.).

heredita|ble, a. పరంపరాప్రాప్యమైన, వారసత్వముగా సంక్రమింపదగిన. ~BILITY n.

hereditament, n. వారసత్వముచే లభ్యము కాదగిన ఆస్తి, స్థిరాస్తి; వారసత్వము.

hereditarian, n. వంశపరంపరా సిద్ధాంతమును అనుసరించువాడు; అనువంశవాది.

hereditar|y, a. వారసత్వముగా సంక్రమించెడి; ఒక తరమునుండి మరొక తరమునకు ఆనువంశికముగా సంక్రమించెడి (వ్యాధులు మొ.), as ~ *creed, hatred,* వంశానుగతముగా వచ్చు మతము, ద్వేషము. ~iLY[2] adv., ~INESS n.

heredit|y n. (శీలాదులు) వంశపరంపరాగతముగా సంక్రమించు లక్షణము. ~ISM(3) n.

Hereford, n. (ఇంగ్లండ్‌లోని) Herefordshire లో పెరుగు ఒక పశుజాతి.

Herero, n. (నైరృతి ఆఫ్రికాలోని) ఒకజాతి నీగ్రో; వారి భాష.

heresiarch, n. పాషండ మతస్థాపకుడు, గురువు, నాయకుడు.

heresy, n. క్రైస్తవ మతమునకు సంబంధించిన సనాతన సిద్ధాంతమునకు విరుద్ధమయిన అభిప్రాయము, ఏ విషయమునకైనను సంబంధించిన అంగీకృత అభిప్రాయమునకు విరుద్ధమయినది, వితండవాదము, విరుద్ధవాదము,

heresioLOGIST, heresioLOGY, nn.

heretic, n. మతభ్రష్టుడు, పాషండ మతస్థుడు, నాస్తికుడు, ధర్మవిరోధి. herctiCAL a.

|| **heriot**, n. (law). కౌలుదారుడు మరణించినపుడు భూస్వామికి ఈయవలసిన అర్థరూపమగు, లేదా పశు సజీవ, (నిర్జీవ) రూపమగు కానుక (ప్రాచీనకాలమున), నేడు భూస్వాముల స్వంత అనుభవమునందుండు కౌలు విషయములో మాత్రము.

heritab|le, a. చట్టరీత్యా వారసులయిన వారికి చెందునట్టి (స్థిరాస్తి, చరాస్తికి విరుద్ధమయినది); తండ్రినుండి అతని సంతానమునకు సంక్రమించునట్టి; సంక్రమింప చేయదగిన. ~LY² adv.

heritage, n. పిత్రార్జితము, పైతృకముగ సంక్రమించునట్టిది; (fig.) ఒకనికై ప్రత్యేకించిన భాగము; (Bibl.) ప్రాచీనకాలపు ఇశ్రాయేల్ వాసులు, క్రైస్తవ సంఘము; తన పాలికివచ్చిన భాగ్యము, అదృష్టము.

heritor, n. వారసుడు, ఉత్తరాధికారి.

herl, n. Var. of HARL(E)².

hermaphrod|ite, a. & n. 1. స్త్రీ పుంస లక్షణములు గల వ్యక్తి లేదా జంతువు; (Zool.) స్త్రీ పురుషేంద్రియములు రెండును కలిగిఉండు ప్రాణి, ఉభయలింగి (e.g. earth-worm); (Bot.) స్త్రీ పురుష కింజల్కములు గల పూవులు పూయు మొక్క; విరుద్ధ లక్షణముల సమ్మేళనముకల వ్యక్తి లేక వస్తువు; రెండురకముల ఓడల లక్షణములు కల ఒక ప్రత్యేక విధమయిన ఓడ. 2. a. స్త్రీ పురుష ఉభయ లక్షణాన్వితమయిన, విరుద్ధ లక్షణోపేతమయిన. ~itIC(AL) aa., ~itISM n.

hermeneutic, a. & n. వ్యాఖ్యాత్మకమయిన, భాష్య విషయకమయిన; (n. pl.) (ముఖ్యముగా మతగ్రంథములు మొ.వాని) వ్యాఖ్యానము. ~AL a.

Hermes, n. (Gk Myth.) Zeus, Maia దంపతుల కుమారుడు; దేవదూత, (శాస్త్రము, వక్తృత్వము మొ. వాని) అధిష్ఠానదేవత; ~ *Trismegistus*, మూడింతలు గొప్ప, అతి రహస్యములగు సిద్ధాంతములకు, రసవాద రహస్యములకు కర్తఅయిన Thoth అను ఈజిప్టు దేవతకు Neo-platonist లు వాడు పేరు.

hermet|ic, a. రసవాద సంబంధమైన, as ~*ic art*; రసవాద విద్య; ~ *seal*, గాలి చొరకుండునట్లు వేయబడిన ముద్ర (also fig.), ~ICALLY adv.

hermit, n. ప్రాచీన క్రైస్తవ సన్యాసి, విరక్తుడు; ఏకాంతవాసి; ~-*crab*, అనాచ్ఛాదితమైన తన పృష్ఠభాగములను రక్షించుకొనుటకై ఇతర ప్రాణులు వదలిన నత్తగుల్లలలో నివసించు ఒకరకపు పీత.

hermitage, n. ఆశ్రమము, పర్ణశాల; ఏకాంతవాసస్థానము; Valance అను ప్రదేశము దగ్గరనున్న కొండమీద తయారగు ఒకరకపు ఫ్రెంచ్ ద్రాక్షాసవము.

hern. See HERON.

herni|a, n. (path.). వరిబీజము, అంత్రవృద్ధి, అండవాయువు. ~AL, ~ARY¹, aa., ~OTOMY n. [L]

hernshaw. [dim. of HERON].

hero, n. (pl. ~*es*). (Gk Ant.) అతిమానుష శక్తులుగల్గి దైవానుగ్రహముపొందిన వ్యక్తి; దైవసమానుడు, ప్రసిద్ధ యోధుడు, (rhet.) తనదేశము కొరకై పోరాడినవాడు (*homes for ~es*, సైనికోద్యోగి విరమణచేసినవారికై నిర్మించు గృహములు); సాహసకార్యముల చేత, ఉదాత్త గుణములచేత ప్రశంసాపాత్రుడయిన మహాపురుషుడు; కావ్యము, నాటకము, కథ మొ.వానిలో నాయకుడు. ~ *worship(per)*, వీరపూజ (చేయువాడు), ప్రాచీన యోధుల లేదా మహాపురుషుల పూజ (చేయువాడు).

heroic, a. & n. 1. వీరోచిత (కృత్యములు లేదా గుణములు); వీరోచిత గుణములు గల; *the ~age*, గ్రీక్ చరిత్రలో Troy నుండి తిరిగివచ్చుటకు ముందుయుగము; వీరగాథలు వర్ణించెడి (కావ్యములు); ~ *verse*, వీరగాథలలో వాడెడి (ఛందస్సు); గంభీరమైన, ఉదాత్తమైన (భాష, శైలి); ధైర్యముతో కూడిన, మహత్తర కార్యములకై కృషి చేసెడి. 2. n. వీరకావ్యఛందస్సు; (pl.) ఆడంబరముతో కూడిన భాష. heroICALLY adv.

heroi-comic, a. వీరహాస్యరసములు కలిసిన.

heroify, v.t. వీరునిగా చేయు.

heroin, n. morphine నుండి తయారగు మత్తు కలిగించెడి ఒక ఔషధము. [P]

heroine, n. దైవాంశసంభూతురాలు, వీరనారి; (పద్యగద్య కావ్యములు మొ.వానిలో) నాయిక.

heroism, n. వీరోచిత వర్తనము లేదా గుణములు.

heroize, -ise, v.t. & i. వీరునిగా చేయు, వీరత్వము కలుగునట్లు చేయు, నాయకపాత్ర ధరించు.

heron, hern, (poet. etc.), n. పొడవయిన కాళ్ళు గలిగిన ఒక జలపక్షి, నారాయణపక్షి, కొంగ వంటి ఒక పక్షి, క్రౌంచము, సారసము.

heronry, n. నారాయణపక్షి గుడ్లుపెట్టి పొదిగెడి స్థలము.

herpes, n. మొత్తముమొత్తముగా గుల్లలు లేదా బొబ్బలు లేచు ఒకరకపు చర్మవ్యాధి. herpetIC a.

herpet|ology, n. సరీసృపశాస్త్రము. ~O-LOGIST n.

Herr, n. (pl. *Herren*). జర్మనీ భాషలో 'శ్రీ' కి సమానార్థకముగా పేరుకు ముందు ఉపయోగించు గౌరవవాచకము; (జర్మనీ దేశపు) పెద్దమనిషి.

herring, n. (ఆహారముగా ఉపయోగపడు) ఉత్తర అట్లాంటిక్ సముద్రములోని మీనజాతి-ఇవి పెద్ద గుంపులుగుంపులుగా సముద్రతీరమున గుడ్లు పెట్టుటకై వచ్చును; *kippered* ~, = KIPPER; RED~; ~-*bone*, హెరింగ్ మీనజాతి యెముకలను పోలినకుట్టు; (Archit.) రాళ్ళు పెంకులుమొ.వానివంకరటింకర పేర్పు; (v.t.) 'హెరింగ్' మీనజాతి యెముకలను పోలిన కుట్టువని చేయు; అట్టి ఆకృతి కలుగునట్లుగా చేయు; ~-*pond*, (joc.) ఉత్తర అట్లాంటిక్ సముద్రము.

Herrnhuter, n. Moravians లో ఒక తెగ.

hers. See HER.

herself, pron. 'She' అను సర్వనామము యొక్క నిశ్చయార్థక, మరియు ప్రతిఫలనార్థక రూపము; ఆమెయే; తనకుతాను, as *she ~ told me, she said it ~, she has hurt ~, ask the woman ~; she is not ~*, ఆమె శారీరకముగా, మానసికముగా మామూలుస్థితిలో లేదు.

Hertzian, a. ~ *waves*, (తంత్రులు లేకుండగనే పంపబడు) విద్యుత్తరంగములు (H.R. Hertz అను జర్మన్ భౌతిక శాస్త్రజ్ఞుడు, 1894 లో కనిపెట్టుటచే అతని పేరుమీదుగా దీనికీపేరు వచ్చినది); ~ *telegraphy*, నిస్తంత్రీ వార్తాప్రసరణము.

hesit|ant, a. ముందు వెనుకలాడెడి, సంశయశీలమయిన, నిశ్చయములేని. ~ANCE, ~ANCY, nn.

hesitat|e, v.i. సందేహించు, సంశయించు, (మాటలలో, చేతలలో) నిర్ణయరాహిత్యము ప్రకటించు; జంకు, (ఒక పని) చేయుటకు వెనుకాడు. ~ingLY² adv., hesitATION n., ~IVE a.

Hesperian, a. (poet.). పాశ్చాత్యమయిన.

Hesperis, n. ROCKET¹, dame's violet మొ. పూల మొక్కల జాతి.

Hesperornis, n. (అమెరికాలో కనుగొనబడిన) పక్షుల శిలాజాల జాతి.

Hesperus, n. శుక్రగ్రహము, సంధ్యాతార.

Hessian, a. & n. **1.** (జర్మనీలోని) హెస్సీ (Hessc) ప్రాంతమునకు సంబంధించిన; ~ *boot*, ~ సైనికులు ఆదిలో ధరించుచుండినట్టివి; ~ *fly*, ఒకరకము పురుగు, డింభకములు (లార్వా) గోధుమ పంటను నాశము చేయును. **2.** n. గోనెగుడ్డ, జనపనారతోచేసిన గట్టి ముతకబట్ట.

hest, n. (arch.). ఆజ్ఞ, ఆదేశము.

het, p.p. (now dial. & U.S.). కాచిన, కాగిన; ~ *up* (sl.), ఉద్రేకము పొందిన.

hetaera, -aira, n. (pl. *-rae*). వేశ్య, ఉపపత్ని, ఉంపుడు కత్తె.

hetaerism, -airism, n. బహిరంగమగు వ్యభిచారము; (ఒక తెగలో కనిపించు) సముదాయ వివాహపద్ధతి.

hetero-, comb. form of Gk *heteros* other, different; అన్య—, భిన్న—, విరుద్ధ— freq. opp. to *homo-*, as ~ *chromous*, భిన్న వర్ణములు గల; ~*cyclic*, విభిన్న పరమాణు సహిత వలయముగల అణువుతోకూడిన (రసాయన మిశ్రమము, chem. compound); ~-*gamous*, క్రమరహితముగా కింజల్కాదులు గల; ~*graphy*, అక్రమమయిన, అసందర్భమయిన వర్ణక్రమము; ~*morphic*, అసదృశరూపములు గల; ~*morphism*, అసదృశరూపత్వము; ~*nomous*, (పెరుగుదల మొ.వాని) విభిన్న నియమములకు లోబడిన, బాహ్య నియమములకు లోబడిన (opp. AUTONOMOUS); ~*nomy*, భిన్న నియమము కలిగియుండుట, బాహ్యనియమాధీనత్వము; ~*pathic* = ALLOPATHIC, (also) భిన్నఫలితమునిచ్చెడి; ~*phyllous*, ఒకే చెట్టులో వేరు వేరు ఆకారముల ఆకులు గల; ~-*sexual* a., భిన్నలింగ సంపర్క సంబంధమైన (opp. HOMOSEXUAL); ~-*taxy*, అవయవములు లేదా భాగములు అసహజ విన్యాసములో ఉండుట.

heteroclite, a. & n. (gram.). (లింగవచన విభక్తులందు) క్రమరహిత రూపములుగల; (n.) అట్టి నామవాచకము, ~ noun.

heterodox, a. సంప్రదాయ విరుద్ధమయిన (వ్యక్తి లేదా భావము). ~Y¹ n.

heterodyne, n. & a. (రేడియోలో) రెండు అధిక పౌనఃపున్యమున్న స్వరముల కలయికచే ఒక అల్ప పౌనఃపున్యమున్న స్వరమును ఉత్పాదించుట; (a.) అట్టి ఉత్పాదనకు సంబంధించిన.

heterogeneous, a. వైవిధ్యముగల, అనేక విధములుగా ఉండెడి; వివిధ మూలపదార్థములు కలిసిన; (Math.) సంఖ్యల వైవిధ్యము వలన సమాన పరిమాణములేని. **heterogeneITY,** ~NESS, nn., ~LY² adv.

heterogenesis, n. సజాతీయ పితరునినుండి కాక యితర విధముగా జరుగు ఒక ప్రాణి యొక్క జననము, భిన్నజననము, ముఖ్యముగా ఆ ప్రాణినుండి ప్రాణియొక్క స్వయం జననము. **heterogenETIC** a.

heterozyg|ote, n. (Mendelism). భిన్న బీజ కణములు కలయికవలన ఏర్పడు సంయుక్త బీజము. ~OUS a.

hetman, n. (పోలెండ్‌లోని) సైనికాధికారి (Cossack లలో నేడు బిరుదుగా నిలచిఉన్నది).

heuristic, a. & n. నూతన పరిశోధన కుపయోగించెడి; ~ *method*, విద్యార్థి తనకుతానుగ నూతన విషయములను కనిపెట్టునట్లుచేయు బోధనపద్ధతి; ~*s* n. pl.

hew, v.t. & i. (p.p. ~*n* or ~*ed*). (గొడ్డలి, కత్తి మొ. వానితో)కోయు, నరకు, కొట్టు (~ *down, away, off, asunder, to pieces*, etc.); ఆకారము వచ్చునట్లుకోయు; ~ one's *way*, నరకుకొని దారిచేసికొను; గంట్లుపడునట్లు దెబ్బలుకొట్టు.

hewer, n. కట్టెలు మొ. నరకు వ్యక్తి; గనినుండి బొగ్గును త్రవ్వు వ్యక్తి; ~*s of wood & drawers of water*, కష్టమయిన కూలి పని చేయువారు, శ్రమజీవులు (*Joshua* ix. 21).

hexa-, in comb. ఆరు—, as ~*chord* మూడు నాలుగు స్వరముల మధ్య అర్ధ స్వరము కలిగి ఆరు స్వరములతో కూడిన ఒక స్వరప్రస్తారము, diatonic series; ~*gon*, ~*gonal*, (figure) షడ్భుజి; ~*gram*, రెండు సమ త్రిభుజములు పరస్పరము ఖండించుకొనుటవలన ఏర్పడు ఆకారము (దాని కోణ స్థానములు షడ్భుజియొక్క ఆరు కోణబిందువులయందు పొందునట్లు అమర్చినది); ఆరు రేఖలతోకూడిన ఆకారము. ~*hedral*, a., ~*hedron*, n. ఆరు ముఖములుగల (రూపము); ~*pod*, n. & a. ఆరు పాదములుగల (ప్రాణి), షట్పది; ~*pody*, ఆరు గణములుగల పద్యపాదము; ~*style*, a. & n., ఆరు స్తంభములుకల ముఖమండపము (పోర్టికో); ~*syllabic*, ఆరు అక్షరములు కల; ~*teuch*, బైబిల్ ప్రాత నిబంధనలోని తొలి ఆరు విభాగములు.

hexad, n. ఆరు, షట్కము.

hexameter, n. ఆరు గణములుగల పాదము (esp. *dactylic* ~). **hexametrIC** a., **hexametrIST** n.

hexapla, n. ఆరు భిన్నపాఠములు ప్రతి పుటలోను ఒకదానిక్రింద మరొకటి ముద్రించిఉన్న ప్రాత లేదా క్రొత్తనిబంధన (Old or New Testament) ప్రతి.

hey, int. (గమనమును ఆకర్షించునపుడు) ఏయ్!; ఓహో! (సంతోష, విస్మయ, ప్రశ్న సూచకము); ~ *for* (person etc.) ఉత్సాహ పూర్వకమయిన ప్రశంసను తెలుపుటలో ప్రయోగించు పదము, జై; ~ *presto*, ఇంద్రజాలికుడు వాడు మాట, హే! చూచుకొండి, (ఆశ్చర్యకరమయిన రూపాంతరమును ప్రకటించునపుడు పలుకు మాట).

hey-day¹, int. బలేబలే! (సంతోషమును, ఆశ్చర్యము మొ. వాని సూచించు పదము).

heyday², n. (యౌవనము, పౌరుషము, సౌభాగ్యము మొ. వాని) పూర్ణ వికాసదశ, ఉత్కర్ష.

heyduck, n. (హంగరీలోని) సైనికులలో ఉన్నతవర్గమునకు చెందిన వ్యక్తి, ప్రభువులిచ్చిన అధికార దుస్తులను ధరించిన పోలెండు దేశపు సేవకుడు.

hi, int. ఏయ్! (గమనమును ఆకర్షించునపుడు) HEY కు సమాంతరరూపము.

hiatus, n. (pl. *-es*). అంతరము, గ్రంథపాతము, ఎడము, సందు; (వేర్వేరు syllables లో ఒకదాని ప్రక్క ఒకటివచ్చు) రెండు అచ్చులమధ్య విరామము, స్వరాంతపదము స్వరాదిపదములతో చేరునపుడు వాని నడమ కలుగు విసంధి.

hibern|ate, v.i. (జంతువులు) శీతాకాలములో నిద్రాణస్థితిలో ఉండు; (మనుష్యులకు సంబం

థించినపుడు) ప్రతికూల (సౌమ్య) వాతావరణములో నిష్క్రియులుగ ఉండు; (fig.) పని, పాట లేకుండ సోమరిగ రోజులు గడుపు. ~ANT a., ~ATION n.

Hibernian, a. & n. ఐర్లండ్ దేశపు (వ్యక్తి).

Hibernicism, n. ఐర్లండ్ దేశపు నుడికారము, శైలి; ఆ దేశపు ఎద్దు మొ. వాని జాతి.

hibiscus, n. ఒకరకపు బెండ లేదా మందార కుటుంబమునకు చెందిన మొక్క.

hiccup, n., & v.i. & t. వెక్కు, వెక్కిలి; శ్వాసాంగములు అనైచ్ఛికముగా సంకోచము పొంది, శ్వాసద్వారము తటాలున మూసికొనుట వలన కలుగు విలక్షణశబ్దము; (v.i.) వెక్కిళ్లు వచ్చుచుండు; (v.t.) వెక్కుచు చెప్పు.

hic jacet, n. సమాధిమీద వ్రాసిన వ్రాత. [L. = here lies]

***hick, H-**, n. (colloq.). గ్రామీణుడు, రైతు, జానపదుడు.

hickory, n. ఉత్తర అమెరికాలోని walnut జాతి కలపచెట్టు; ఆ చెట్టు తాలూకు కలప.

hid, hidden. See HIDE².

hidalgo, n. (pl. ~*s*). స్పెయిన్ దేశపు పెద్దమనిషి.

hide¹, n., & v.t. 1. గొడ్డుచర్మము (పచ్చిది లేదా శుభ్రముచేసినది); (joc.) మనుష్యుల చర్మము (*to save his own* ~); ~-*bound*, చాలినంత మేర లేదా తోళ్లు వ్రేలాడెడి (పశువులకు సంబంధించి); (fig.) సంకుచిత దృష్టిగల. 2. v.t. (colloq.) కొరడాతో బాదు, తోలురేగునట్లు కొట్టు. (-)hidED² a.

hide², v.t. & i. (past *hid*, p.p. *hidden*, *hid*), & n. 1. దాచు, మరుగుపరచు (~ one's *light under a* BUSHEL, మరొకరికి తెలియకుండ విషయమును రహస్యముగా దాచు; మరుగు పరచవలయుననెడి ఉద్దేశము లేకుండగనే ఒక వస్తువును ఇతరుల కంటికి కనబడకుండచేయు; ~ one's *head*, అవమానము మొ.వానితో తలచూపలేకుండు; v.i. దాగు, దాగుకొను; (~ *& seek*, పిల్లలు ఆడు దాగుడుమూతల ఆట); (also fig.) చేతికి చిక్కక తప్పించుకొనజూచు వ్యక్తి లేదా వస్తువునకు సంబంధించిన వ్యవహారము. 2. n. (క్రూరమృగముల ఉనికిని కనిపెట్టుటకై) దాగుకొను స్థలము; ~-*out*, (colloq.) దాగుకొను స్థలము.

hide³, n. (hist.). ఒక కుటుంబపు మనుగడకు చాలినంత భూమి (భూస్వభావమునుబట్టి 60 నుండి 120 ఎకరముల వరకు).

hideous, a. (మనస్సుకు, దృష్టికి) భయంకరమయిన; అసహ్యకరమైన; ఏవగింపు కలిగించెడి; ~*crime, noise, pattern*, ఘోరమయిన నేరము, శబ్దము, పద్ధతి. ~LY² adv., ~NESS n.

hiding¹, n. మోదుట, బాదుట.

hiding², n. *be in* ~, మరుగుననేఉండు, దాగి ఉండు; ~-*place*, దాగెడి లేదా దాచెడి స్థలము.

hie, v.i. (poet., part *hying*). త్వరగాపోవు (*to* etc); with pers. pron. used reflexively, orig. dat.) ~ *thee*, త్వరగా పో!, *he* ~*d him*, అతడు త్వరగాపోయెను.

hierarch, n. ప్రధాన పురోహితుడు; (క్రైస్తవుల) ప్రధానగురువు.

hierarchy, n. దేవదూతలలోని మూడు వర్గములలో ఏదోఒకటి; దేవదూతలు; మతాచార్యుల ప్రభుత్వము; వరుస క్రమములో నున్న క్రైస్తవ మతాచార్య పరంపర; విభిన్న స్థాయిలతోకూడిన వ్యవస్థ. **hierarchIC(AL)** aa., **hierarchISM(3)** n.

hieratic, a. మతాచార్యులకు సంబంధించిన (ముఖ్యముగా ఈజిప్ట్ రచనాశైలిలోను, ఈజిప్ట్, గ్రీక్ చిత్ర కళాసంప్రదాయముల లోను) మతాచార్య సంబంధమైన.

hiero-, in comb. = Gk *hieros* sacred, holy: పవిత్ర- పుణ్య-, as ~*cracy* మతాచార్యుల పరిపాలన; ~*gram*, *graph*, పవిత్ర శాసనము లేదా సంకేతము; ~*latry*, సాధుజనపూజ, మునిపూజ; ~*logy*, పవిత్ర గ్రంథములు, మతసాహిత్యము.

hieroglyph, n. (పూర్వము ఈజిప్షియను మొ. రచనలలో) ఒక పదము, అక్షరము, ధ్వని- వీనికి సంకేతముగా వాడుచుండిన చిత్రాకార లిపి; ఆ లిపిలోని ఒక చిత్రము; గుప్తసంకేతము, గూఢలిపి; దుర్బోధమగు వ్రాత.

hieroglyphic, a. & n. 1. గుప్తసంకేతములతో వ్రాసిన, చిత్రాకార లిపిలో వ్రాసిన; సంకేతాత్మకమయిన. 2. n. pl. చిత్రాకార లిపి. ~AL a., ~alLY² adv.

hierophant, n. (Gk Ant) మతదీక్ష ఇచ్చు క్రైస్తవ గురువు, దీక్షాగురువు; మతరహస్య తత్త్వవ్యాఖ్యాత; రహస్యతత్త్వ బోధకుడు.

hi-fi. See HIGH-*fidelity*.

higgle, v.i. షరతులను గురించి వివాదపడు, బేరమాడు.

higgledy-piggledy, adv., a., & n. గందరగోళము, అయోమయము, తత్తరపాటు; గందరగోళముగా, అస్తవ్యస్తముగా.

high, a., n., & adv. 1. ఎత్తయిన, (as *a* ~ *hill*, ఎత్తయిన గుట్ట, *one inch* ~, ఒక అంగుళము ఎత్తు; నేలకంటె, సముద్రమట్టముకంటె ఎత్తుగాఉన్న; మీదిభాగమున ఉన్న, లోభాగమున ఉన్న, as *H*~ *Asia*, *H*~ *Dutch*, *German*; ఎత్తున జరిగెడి, as ~ *jump*, ~ *flying*; ఉన్నత పదవికి సంబంధించిన, as *the Most H*~, భగవంతుడు, సర్వోత్తముడు, ఉత్తమగుణములకల; ~ *art*, ఉత్తమకళ, ~ *minds*, ఉన్నత భావములుకలవారు; ~*spirit*, సాహసముగల, ధైర్యబుద్ధిగల; *a* ~ *opinion of*, మిక్కిలి సుముఖమైనది, సదభిప్రాయము; ~ *life*, పై తరగతులవారి జీవితము, నాగరక జీవితము; ~ *feeding*, మృష్టాన్న భోజనము; (మాంసము, వేట) కొద్దిగా మలినమయిన, కళంకితమయిన; అధికమయిన, తీవ్రమయిన, విశేషమయిన, as *in* ~ *favour*, విశేషానుగ్రహమునకు పాత్రుడు అయి, ~ *pressure*, ఎక్కువ ఒత్తిడి, ~ *temperature*, అధిక ఉష్ణోగ్రత; *how is that for* ~?, అది మిక్కిలి ఆశ్చర్యముకదా!; ~ *latitude*, భూమధ్యరేఖకు దూరముగా; ~ *colour*, ఉజ్జ్వలవర్ణము, ఎర్రని (శరీర) వర్ణము; ఎక్కువ వెలగల, ప్రియమయిన, as *corn is* ~, ప్రియముగా ఉన్నది; (కాలము) చాల గడచి పోయిన, as ~ *noon*, మట్టమధ్యాహ్నము, *it is* ~ *time to go*, చాల ప్రొద్దుపోయినది, పోవలయును; ~ *words*, (ధ్వని) ఉచ్చమయిన, గొంతెత్తి పలికెడి, కోపమునుసూచించునట్టి; తీవ్రాభిప్రాయములకల, as *a* ~ *Tory*, అతివాది; ఉల్లాసముతోకూడిన; ~ *spirits*, అధికోత్సాహము; ~ *& dry*, నీటి బయటఉన్న (ఓడ), (fig.) ప్రవాహమునకు బయట నిలబడిన, జరుగుచున్న సంగతులకు దూరముగా ఉన్న, ఒడ్డునఉన్న; *H*~ *Admiral*, (అధికారులు మొ. సంబంధించి) ప్రధానుడయిన, ప్రధాన నౌకా సేనాధిపతి; *with a* ~ HAND; *on the* ~ HORSE; ~ *& low*, పెద్దా, చిన్నా, అన్ని స్థితులకు సంబంధించిన ప్రజలు; (adv.) సర్వత్ర, అంతట, (esp. *search* ~ *& low*, ఎల్లచోట వెదకు; ~ *& mighty*, మదించిన, దర్పితులైన, *on the* ~ *ropes*, (colloq.) ఉద్రిక్తస్థితిలోఉన్న, తిరస్కారపూర్వకమైన, ధిక్కారపూర్వకమైన. 2. n.

ఉన్నతస్థాయి, ఉన్నత వ్యక్తి; (పేకాట) అన్నింటికంటె పెద్దముక్క; *from on* ~, స్వర్గమునుండి, ఉన్నతప్రదేశమునుండి; *on* ~, స్వర్గములో, స్వర్గమునకు, ఉన్నత ప్రదేశమునకు; *the H*~ (colloq.), మెయిన్‌వీధి, మిట్టవీధి, (ముఖ్యముగా ఆక్స్‌ఫర్డ్‌లో). 3. adv. పైన, ఎత్తున, ఎత్తుగా, ఎక్కువగా; ఎక్కువధరకు; బిగ్గరగా, గట్టిగా; *play* ~, ఎక్కువ పణమొడ్డి ఆడు, చీట్లాటలో పెద్దముక్క ఆడు; *run* ~, (సముద్రము) పోటులోనుండు, (fig.) ఉద్రేకములు విజృంభించు. 4. ~ (chief) *altar*, ప్రధాన బలిపీఠము; *~ *ball*, పొడవైన గ్లాసులో ఇచ్చిన విస్కీ-సోడా కలిపిన పానీయము; ~-*blower*, ముక్కుపుటము ఎగురవేయుచు చప్పుడుచేయు గుర్రము; ~-*born*, గొప్పయింటపుట్టిన; ~ *brow* a.& n. (colloq.) బౌద్ధిక సాంస్కృతిక కార్యకలాపములనుండి దూరముగా నిల్చెడి (వ్యక్తి); (~-*browed*, అట్టివ్యక్తికి సంబంధించిన); *H*~ *Church*, n.& a., పోపు అధికారమునకు తిరుగు ఉండరాదని భావించెడి (పక్షము, వాదము); *H*~-*Churchman*, ఆ వాదమును అవలంబించువాడు; ~(*er*)*command*, సైన్యాధిపతి, అతని పరివారము; || *H*~ *Court* (*of Justice*), ఉన్నత న్యాయస్థానము, అప్పీలుచేయు కోర్టునకు క్రిందికోర్టు; ~ *day*, విందువినోదములతో సంతోషముగా గడుపు రోజు; ~ EXPLOSIVE; ~ *falutin*(*g*), a. & n. నిరర్థక శబ్దాడంబరము(తోకూడిన), ఆర్భాటము(తోకూడిన); ~ *farming*, వ్యవసాయములో ఎరువులు విరివిగా వాడుట; ~-*fidelity*, a. ధ్వనిని యథాతథముగా వినిపించెడి (రేడియో సెట్టు మొ.); ~ *flown*, ఆర్భాటముతో కూడిన, వాగాడంబరముతోకూడిన; ~ *flyer*, -*flier*, (fig.) దురాశాపరుడు, పెద్ద పెద్ద ఆలోచనలు గలవాడు; ~ *flying*, (fig.) దురాశాపరుడయిన, దురాశకల; ~FREQUENCY; ~-*handed*, గర్వముగల, అక్రమమైన, నిరంకుశమైన; *~-*hat*, (n.) గొప్పవానివలె నటించు వ్యక్తి; (v.t.) కించపరచు, నీచపరచు; (v.i.) పెద్దరికము నటించు; ~ JINKs; *Highlander*, (ముఖ్యముగా స్కాట్లండ్‌లోని) పీఠభూమి ప్రాంతమున నివసించువాడు; *Highlandline*, స్కాట్లండ్‌లోని పీఠభూమి ప్రాంతమును, పల్లపుప్రాంతమును వేరుచేయునట్టి ఊహారేఖ; ~*lands*, పీఠభూమి ప్రాంతము (ముఖ్యముగా ఉత్తర స్కాట్లండ్‌లోని పర్వతప్రాంతము); ~-*light*, n. (చిత్రరువులలో) అధిక ప్రకాశవంతమైన భాగము; (often pl.), ప్రముఖాంశము; ~*light*, v.t. ప్రాధాన్యములోనికి తెచ్చు; ~-*lows*, (arch.) చీలమండలపైవరకు ఆచ్ఛాదించెడి బూట్లు; ~ MASS[1]; ~-*minded*, నీతి నియమములు గల వర్తనకు సంబంధించిన, (arch.) గర్విష్ఠిఅయిన, అహంభావముకల (*Lord, I am not ~-minded*; దేవా! నేను అహంభావినికాను); ~-*mindedness*, ఔదార్యము, ఘనత; ~-*pitched*, తారస్థాయికి చెందిన, నిటారుగా పైకి లేచెడి, (fig.) నీతిగా వర్తించెడి; ~ *priest*, Jews మొ. వారి అగ్రపురోహితుడు; ~ *priori road*, (joc.) ఆలోచించి నిర్ధరించుటను మాని ఊరకే అంగీకరించుట, మంచిచెడ్డలు తర్కింపకయే ఒక విషయమును గ్రహించుట (see A PRIORI); ~-*ranking*, పైశ్రేణికి చెందిన; ~ *road*, ప్రధానవీధి; ~ *school*, ఉన్నత పాఠశాల, మాధ్యమికవిద్యకు సంబంధించినది; ~SEAs; ~-*spirited*, ధైర్యసాహసములు గల; ~-*stepper*, ఎత్తెత్తి కాళ్లువేసెడి గుర్రము, (also fig.); *H*~ *Street*, పట్టణములోని ప్రధానవీధి పేరు (ముఖ్యముగా ఆక్స్‌ఫర్డులోని ప్రధానవీధి); ~-*strung*, మిక్కిలి బలిష్ఠమయిన, సున్నితమయిన; || ~ *table*, కళాశాల సదస్యులు భోజనము చేయుటకు ఉపయోగించెడి ఎత్తయిన మేజా; ~ *tea*, మాంసము వడ్డించెడి తేనీటివిందు; ~ TIDE; ~ TREASON; ~ *water*, నీరు ఉధృతిగానున్న తరంగస్థితి, అట్లు తరంగము పోటుమీద ఉన్న సమయము; ~-*water mark*, ఆ సమయములోని నీటిమట్టము, (fig.) అస్థిరముగనున్న (ధరలు మొ.) వానిలో నమోదుఅయిన అత్యున్నత స్థాయి; (తరచుగా *the queen's, king's*, ~-*way*), ~*way*, రాజవీధి, ప్రధాన (స్థల లేదా జల) మార్గము, (fig.) మామూలు సూటి పద్ధతి; || *H*~*way Code*, రోడ్డుపై పోవువారు పాటింపవలసిన సూచనల అధికారిక గ్రంథము (1930 లో మొదటిసారి ప్రకటితమయినది); ~ *wayman*, (సాధారణముగా అశ్వమును అధిరోహించి యుండెడి) దారిదోపిడి దొంగ, బందిపోటు; ~-WING.

highly, adv. గొప్పగా, హెచ్చుగా, అతిశయముగా, ఉన్నతముగా, మిక్కిలి (~ *amusing*, మిక్కిలి వినోదకరమయిన, ~ *polished*, మిక్కిలి మెరుగుపెట్టిన; ~ *probable*, మిక్కిలి సంభావ్యమయిన; *commend esteem*, ~, హెచ్చుగా గౌరవించు, గౌరవముగా, అనుకూలముగా, అభిమానముగా; (*think, speak* ~ *of*, ఒకనిగూర్చి గొప్పగా, గౌరవముగా సంభావించు, మాటలాడు); ~ *descended*, ఉన్నత వంశసంజాతుడు.

highness, n. (బ్రిటిష్ రాజకుమారులు మొ. వారి) గౌరవబిరుదము; (*His, Her, Royal, Serene, Imperial*) *H*~; ఔన్నత్యము; *the ~ of his character, of taxation, fell from sheer ~ of* (but *reached the height of his*) ambition.

hight, p p. (arch , poet., joc.). అనబడు, అను, పిలువబడు.

***hijacker**, n. (sl.). దొంగసారా అమ్మువానిపై ఆధారపడి బ్రతికెడివాడు.

hijra. See HEGIRA.

hike, n., & v.i. & t. (colloq.). 1. (నడకదారు లేదా వ్యాయామదృష్టితో చేయు) సుదీర్ఘమయిన పాదయాత్ర; పదయాత్ర. 2. v.i. & t. చురుకుగా నడచు, కష్టపడి నడచు; దూరప్రయాణము చేయు; HITCH-~ పైకెత్తు, త్రోయు, కదులునట్లు నిర్బంధించు. hikER[1] n.

hilarious, a. ఉల్లాస సంభరితమయిన, ఆనందమయమయిన. ~LY[2] adv., ~NESS, hilarITY nn.

|| **Hilary**, n. (విశ్వవిద్యాలయము మొ. సంస్థలలో) జనవరి నెలలో ఆరంభమగు కాలవిభాగము (term), ~ *term*. [*Hilarius*, d. 367, w. festival 13 Jan.]

hill, n., & v.t. కొండ; *the ~s* (Anglo-Indian), వేసవి విశ్రాంతిస్థావరము, ఆరోగ్యస్థావరము; గుట్ట, తిప్ప, దిబ్బ; (*ant*-~ చీమలపుట్ట; *dung*-~, పేడకుప్ప; *mole*-~, మట్టికుప్ప); v.t. గుట్టగాపేర్చు, కుప్పగాచేయు, మొక్కలకు మన్నుచేర్చు. ~Y[2] a., ~INESS n.

hillo-loa, int. ఓహో! (దూరమందున్న వ్యక్తిని పిలుచుటకు, ఒక వ్యక్తిని కలుసుకొనినపుడు ఆశ్చర్యమును ప్రకటించుటకు వాడు పదము).

hillock, n. చిన్న కొండ, లేదా గుట్ట.

hilt, n.. & v.t. (కత్తి, బాకు మొ. ని) పిడి; *prove* etc. *up to the* ~, నిశ్శేషముగా, పూర్తిగా; v.t. పిడివేయు.

hilum, n. (bot., pl *-la*). విత్తనము కాయను అంటియుండు తావు, బీజనాభి. [L]

him, pron. He అను సర్వనామముయొక్క ద్వితీయా విభక్తిరూపము; colloq. ప్రథమా విభక్తిరూపముగాకూడ ప్రయోగము, ముఖ్యముగా *than* తరువాత; (*that's ~*, అది అతడే; *you are worse than ~*, నీవు అతని కంటె మోసము).

himself, pron 'He' అను సర్వనామము యొక్క అవధారణార్థక, స్వార్థకరూపము, తానే, తన్నే, అతడే, అతనినే; (*he did it ~*, అతడు దానిని తానే చేసినాడు; *he ~ told me*, అతడే నాకు చెప్పినాడు; *I saw the man ~*, నేను ఆ వ్యక్తినే చూచితిని; *he hurt ~*, అతడు తన్నే గాయపరచుకొనెను; *he is not ~*, అతడు శారీరకముగా, మానసికముగా మామూలుస్థితిలో లేడు.

hind[1], n. మూడవ లేదా మూడు వత్సరములు నిండిన వయస్సు కల, ముఖ్యముగా ఎర్రని రంగు కల హరిణి, ఆడు లేడి.

|| **hind**[2], n. (స్కాట్లండ్, ఉత్తర ఇంగ్లండు దేశములలో) వ్యవసాయపు పాలేరు, వివాహితుడును, కార్యనిపుణుడును అగు పొలము పనివాడు, పూర్వము పొలమునందే నిర్మితమయిన గుడిసెలో వసించుచు, తన యధీనమున రెండు గుర్రములను కలిగియుండెడి వాడు, ఇంటి నౌకరులపై యాజమాన్యము వహించు వాడు; పల్లెటూరివాడు; మోటువాడు, అనాగరకుడు.

hind[3], a. వెనుకనున్న, వెనుకటి, పృష్ఠభాగమున నున్న, as *~ leg, quarters, wheel.*

hinder[1], a. See prec.

hinder[2], v.t. ఆటంకపరచు, అడ్డగించు; నిరోధించు, ప్రతిబంధకము కలిగించు, ఆపు, *as you will ~ him, ~ his work, ~ its completion, ~ him from working* (or abs.).

Hindi, a. & n. ఉత్తర హిందూస్థానములోని ప్రధాన భాష, హిందీ భాష; a. హిందీభాషకు సంబంధించిన.

hindmost, a. మిక్కిలి వెనుకనున్న; మారుమూల ఉన్న.

hindrance, n. అవరోధము, ప్రతిబంధకము, విఘ్నము.

hindsight, n. తుపాకి వెనుక గురి, వెనుక చూపు; (joc.) పశ్చిమబుద్ధి, గతజల సేతుబంధనము (opp. *fore-sight*).

Hindu, -doo, n. & a. **1.** హిందువు, హిందూ మతస్థుడు. **2.** adj. హిందువులకు సంబంధించిన (that is a ~), (loosely) భారత దేశమునకు సంబంధించిన, భారతీయ [Pers.]

Hinduism, -dooism, n. హిందూమతము.

Hinduize, -dooize, -ise, v.t. మతము, ఆచారము మొ.వాని యందు హిందువుగా చేయు, హిందూ మతస్థునిగా చేయు, హిందూ మతములో చేర్చు.

Hindustani, (formerly) **-doostanee**, a & n. **1.** adj. హిందూస్థానమునకు సంబంధించిన; హిందూస్థానీకి సంబంధించిన. **2.** n. ఉత్తర ఇండియాలోని హిందువు, మహమ్మదీయుడు; ఇండియాను జయించిన మహమ్మదీయుల భాష, ఉర్దూ భాష (హిందీభాషతో అరబ్బీ, పారశీక భాషలు కలిసి ఏర్పడినది) [Pers.]

hinge, n., & v.t. & i. **1.** (తలుపు మొ.వాని కదులునట్లు చేయు) కీలు, బందు, ఉతక; దిస్టు బిళ్లను album లో గాని, కాగితము మీద గాని అతికించుటకు వీలగు జిగురు కాగితము; *off the ~s*, (శారీరకముగు లేదా మానసికముగు) అవ్యవస్థతో; (fig.) కీలక సూత్రము; ఆధారభూతమయిన లేదా నిర్ణాయకమయిన విషయము. **2.** v.t. (~ తో వలె) కూర్చు, కలుపు. **3.** v.i. (తలుపు మొ వాని విషయములో మరియు fig. గా) స్తంభము, సిద్ధాంతము మొ. మీద తిరుగు, వేలాడు, నిలచియుండు. hingED[2], ~LESS, aa.

hinny[1], n. ఆడుగాడిదకు, మగ గుర్రమునకు పుట్టిన జంతువు, కంచరగాడిద, cf MULE[1].

|| **hinny**[2], **-nie**[1]. See HONEY.

hint[1], n., & v.t. & i. **1.** చిన్న సూచన, నేరుగా కాక వ్యంగ్యముగా చేయు సూచన, హెచ్చరిక. **2.** v.t. ఒక విషయమును సూక్ష్మముగా సూచించు. **3.** v.i. *~ at*, సంజ్ఞ చేయు; హెచ్చరించు.

hinterland, n. అంతర్వేది, సముద్రము లేదా నది యొక్క తీరభాగమునకు వెనుకనున్న భాగము (ఇందు జనసంఖ్య తక్కువ అని, వారి నాగరకత కూడ మట్టమయినదని సూచన కలదు). [G]

hip[1], n. (మనుజులలోను, పశువుల యందును) తుంటి ఎముక, తొడఎముక పై భాగము; *have* (person) *on the ~*, ఇబ్బందిలో పడవేయు; *smite ~ & thigh*, జాలితలచకుండ బాదు; (Archit.) (ఇంటి కొప్పునుండి చూరువరకు కూచిగా ఉండు భాగము; పెణక; *~-bath*, తుంటి వరకు మునుగునట్లు నీటిలో కూర్చుండి చేయు తొట్టె స్నానము; *~-disease*, తుంటి కీలువద్ద fungus పెరిగివచ్చు జబ్బు; ~-joint, తుంటకీలు; *~-roof*, కొనలు, ప్రక్క భాగములు కూడ ఏటవాలుగ ఉండు ఇంటి కప్పు. (-)hippED[2] a.

hip[2], **hep**, n. (అడవి)గులాబి కాయ.

hip[3], **hyp**. n. దిగులు, చింతాస్వభావము, విషణ్ణత్వము.

hip[4], v.t. క్రుంగిపోవునట్లు చేయు.

hip[5], int. సామూహిక జయఘోషమును ఆరంభించు పదము, జయ! జయ! as ~, ~, *hurrah.*

hipe, v.t., & n. (కుస్తీలో) ఒకరకపు పట్టు, ఒడుపు, పేచీ; v.t. దానిని (ప్రత్యర్థిపై) ప్రయోగించు.

hippo, n. (pl. ~s). (colloq.). Hippopotamus అనుదాని సంక్షిప్త రూపము, నీటి గుర్రము.

hippo-, in comb, = Gk *hippos* horse, అశ్వ-, as *~centaur*, = CENTAUR; *~-phagy*, గుర్రపు మాంసము తిను ఆచారము; ~PHIL, అశ్వప్రియుడు, ~PHOBIA, అశ్వభీతి.

hippocampus, n. (pl. *-pi*). ఒకరకపు సముద్రపు చేప, సముద్రాశ్వము; (Anat.) *~-major*, *~minor*, మెదడులో ఆ చేప ఆకారమున ఉండు రెండు భాగములు.

hippocras, n. (hist.). సుగంధ ద్రవ్యములతో గుబాళించు ద్రాక్షాసవము.

Hippocrene, n. కావ్యకళాధిదేవతలకు పూజ్యమయిన హెలికన్ పర్వతము మీది తీర్థము.

hippodrome, n. (Gk & Rom. Ant.). రథముల పందెము జరిగెడి అండాకారపు క్రీడారంగము; సర్కస్; (*H~*) వలువినోద కార్యక్రమములు ప్రదర్శించెడి శాల. [F]

hippogriph, -gryph, n. (కట్టుకథలలోని) గుర్రపు శరీరముతో కూడిన griffin వంటి జంతువు. [F]

hippopotamus, n. (pl. *-muses, ~mi*). ఆఫ్రికాలో నదులు మొ.వాని లో ఉండు ఒక రకపు పెద్ద జంతువు, నీటి గుర్రము.

hircine, a. మేక వంటి.

hire[1], n. అద్దె, బాడుగ, కూలీ, కిరాయి; fig. లంచము, పారితోషికము; || *~-purchase, ~ system*, అద్దె కొనుగోలు పద్ధతి, కొన్ని

నిర్ణీత వాయిదాల మీద అద్దెకు పుచ్చుకొన్న వస్తువు తాలూకు ధరను చెల్లించిన పిదప ఆ వస్తువు అద్దెకు పుచ్చుకొన్నవాని స్వంతము అగు పద్ధతి.

hire², v.t. కూలికిపెట్టుకొను, అద్దెకిచ్చు; (also ~ *out*); అద్దెకు తీసికొను; (U.S.)*(డబ్బు) అప్పుచేయు; (U.S.) *~*d girl*, పనిపిల్ల. hirABLE a.

hireling, n. తొత్తు, కూలికి పనిచేయువాడు (తరచుగా నీచార్థమున).

hirsute, a. రోమశమయిన, బొచ్చుగల; సంస్కార విహీనమయిన.

his, a. & pron. HE అను పదముయొక్క షష్ఠీ విభక్తిరూపము, మరియు విశేషణ రూపము; అతని(ది), ఇతని(ది); తన(ది) (*~hat*; *it is ~*).

hispid, a. (bot., zool.). రోమశమయిన, ముండ్లతోకూడిన.

hiss, v.i. & t., & n. బుసకొట్టు, ఛుంయ్ మను; (విసుగుతో) ఇస్సను; ~ *off* (the stage), *away*, *down*, etc., (గోలచేసి) రంగమునుండి నిష్క్రమింపజేయు; (ఉదాహృతములయిన మాటలను) కోపముతో బుస కొట్టుచు పలుకు; n. బుస, ఇస్ అను ధ్వని.

hist, int. దూ, దూ!; ఉస్కో (గమనమును ఆకర్షించుటకు కుక్క మొ. వాని పిలుచుటకు, ఉసికొల్పుటకు, సద్దుచేయ వద్దనుటకు వాడు పదము).

histo- comb. form Gk *histos* web, (biol.) ధాతుమయ,as(*~-genesis*, *~geny*, ధాతూత్పాదనము; *~genetic*, పైదానికి సంబంధించిన; *~logy*, జీవధాతుశాస్త్రము; *~-logical*, a; *~logist*, n; *~lysis*, శరీర ధాతువులు క్షీణించుట.

historian, n. చరిత్రకారుడు, చారిత్రకుడు, చరిత్రలేఖకుడు; (ముఖ్యముగా ప్రౌఢార్థములో వట్టి ఐతిహాసికుని (analist) కి, సంకలనకర్త (compiler) కు భిన్నమయిన అర్థములో) (English ~, ancient ~, ఆంగ్లేయ చరిత్రకారుడు, ప్రాచీన చరిత్రకారుడు; ఆ చరిత్రల విద్యార్థి.

historiated, a. మానవుల లేదా జంతువుల మూర్తులతో అలంకరింపబడిన (నగిషీ అక్షరములు మొ).

historic, a. చరిత్ర ప్రసిద్ధమయిన; (Lat. & Gk Gram.) ~ *tenses*, గత సంఘటనలను గూర్చి చెప్పునపుడు సాధారణముగా ఉపయోగించు కాలవాచకములు (ex. Gk aorist & Lat. perfect, pluperfect); ~ *present*, భూతకాల సంఘటనకు వాడునట్టి (చారిత్రక) వర్తమానకాలము; ~ *infinitive*, indicative అర్థము (స్వార్థకము)లో వాడునది.

historical, a. చరిత్ర సంబంధమైన; (~ *evidence*, చరిత్ర ప్రమాణము; ~ *principles*, చారిత్రక సూత్రములు; ~ *method* (of investigation), చరిత్రనాధారముగా గ్రహించి పరిశోధించు పద్ధతి; చరిత్ర సంబంధమయిన, చరిత్రకారుని దృష్టిప్రకారము (*of purely ~ interest*, కేవలము చరిత్ర రచయితకు కుతూహలము కలిగించెడి, వర్తమాన కాలమునకు సంబంధించినది కాక గత కాలమునకు సంబంధించిన (నవల, చిత్రము మొ. వి); చారిత్రక సంఘటనలను ప్రతిపాదించెడి. ~LY² adv.

historicity, n. నడచినదని చెప్పబడెడు సంఘటన మొ. వాని చారిత్రకత్వము, ప్రామాణికత్వము, యథార్థత.

historigrapher, n. చరిత్ర రచయిత (ముఖ్యముగా రాజాస్థానము మొ. వానిలో చరిత్రను నమోదుచేయుటలో అధికృతుడయిన వ్యక్తి).

historiography, n. చరిత్రరచన. **historigraphIC(AL)** aa.

history, n. సార్వజనికములయిన సంఘటనలను, విషయములను అవిచ్ఛిన్నముగా ఒక క్రమము ననుసరించి నమోదు చేసియుంచిన విషయసంగ్రహము, చరిత్ర, ఇతిహాసము; (no pl.) జాతుల అభివృద్ధి అధ్యయనము; జాతి, వ్యక్తి, వస్తువు వీనికి సంబంధించిన గత కాలీన ఘటనాపరంపర; విశేషఘటనలతో కూడిన పూర్వచరిత్రము; (*this knife has a ~*, ఈ కత్తివిషయములో ఒక చరిత్ర కలదు); (no pl.) పూర్వఘటనల సమష్టి మానవులకు సంబంధించిన వ్యవహారముల గతి; *ancient* ~, క్రీ.శ. 476 వరకు సాగిన చరిత్ర, ప్రాచీనచరిత్ర; (joc.) కాలరూఢి తప్పినది, కాలానుగుణ్యముకానిది; *medieval* ~, 15వ శతాబ్దిదాక సాగిన మధ్యయుగ చరిత్ర; *modern* ~, 15వ శతాబ్ది నుండి సాగిన ఆధునిక చరిత్ర; ప్రకృతియందు గోచరించు అనుభవములు; విశేషములు మొ. వాని క్రమబద్ధమగు కథనము; ముఖ్యముగా NATURAL¹ ~, ప్రకృతి విజ్ఞానచరిత్రము; చారిత్రక నాటకము.

histrion, n. రంగస్థల నటుడు, నాటకములో వేషము వేయువాడు (తరచు నీచార్థములో).

histrion|ic, a. & n. 1. నటులకు లేదా నటనకు సంబంధించిన, నాటకీయమయిన, కృత్రిమయిన. histrionISM, ~icISM, nn. 2. n. pl. నాటకప్రదర్శన, నాటకకళ, నటనము. ~ICALLY adv.

hit¹, v.t. & i. దెబ్బవేయు, ఆయుధముతో కొట్టు, సూటిగా కొట్టు (~ *at*); (చలించుచున్న వస్తువు విషయములో) కొట్టుకొను, తాకు, తగులు; (Intr.) ~ *against*, ~-*upon*, (fig.) నొప్పించు, గాయపరచు, బాధించు, as *hard*~ (e.g. by money losses, బాగుగా నష్టపోయెను); (also ~*upon*) (గురి మొ.వాని) తాకు, అంటు; చేరు; (also ~ *off*) మక్కికి మక్కి అనుకరించు, సరిపడు, అనుగుణమగు; ~ *below the belt*, మల్ల యుద్ధములో నియమాతిక్రమము చేయు, అధర్మమునకు దిగు, (also fig.); ~ *it*, ~ *the* (*right*) *nail on the head*, సరిగా ఊహించు, యథార్థమును చెప్పు; ~ *it off*, (*with*, *together*), అంగీకరించు, సమ్మతించు, ఏకీభవించు; ~- *out*, చితకకొట్టు; ~ *up*, (క్రికెట్‌లో) పరుగులు సాధించు.

hit², n. దెబ్బ, తాకిడి; చెణుకు, ఛలోక్తి, (~ *at*); అనుకోనని అదృష్టము; విజయవంతమగు యత్నము.

hitch¹, v.t. & i. చివాలున కదలించు, తటాలున లాగు, మారు, మార్చు; ~ *up*, ఒక్క ఊపుతో పైకెత్తు; (కథ మొ.వానిలో ఒక విషయమును) నేర్పుగా ప్రవేశపెట్టు; దూముడి వేయు; దూముడి పడు (~ *in*, *on*, *to*, etc.); ~ one's WAGGON *to a star*; *~-*hike*, v.i., & n. 1. దారిన పోవు కారు వారిని lift ఇమ్మని అడుగుచు ప్రయాణించు. 2. n. అట్టి ప్రయాణము.

hitch², n. కుదుపు; తటాలున లాగుట లేదా త్రోయుట; (Naut.) పలురకముల ముడి(ల్లు) (*half* ~, పగ్గము చివరను దాని తక్కిన భాగము చుట్టును చుట్టి, అట్టి చుట్టునుండి ఆ చివరను దూర్చి చేయు ముడి); CLOVE ~; తాత్కాలికవిరమణము; ప్రతిబంధకము, అవరోధము.

hither, adv. & a. 1. ఇక్కడకు, ఈవైపునకు (now. usu. *here*); ~ & *ithither*, పలువైపులకు, అక్కడక్కడ, ఇటుఅటు. 2. adj. ఈ వైపున ఉన్న, సమీపతరమైన. 3. ~ *to*, ఇప్పటివరకు; ~ *ward*(arch.), ఇటువైపున.

Hitler|ism, n. జర్మనీ అధినేత అడాల్ఫ్ హిట్లరు (1889-1945) తాలూకు లక్ష్యములు, విధానములు, రాజకీయసిద్ధాంతము. ~ITE[1] (1) a. & n.

Hittite, n. & a. 1. టర్కీ, సిరియాలలోని ఒక ప్రాచీనజాతికిచెందిన వ్యక్తి లేదా భాష. **2.** adj. ఆ జాతి ప్రజలకు సంబంధించిన, ఆ భాషకు సంబంధించిన. [Heb.]

hive, n., & v.t. & i. 1. (Also *bee*~) తేనెతెట్టు, తేనెపెర; (fig.) జనసమ్మర్దమైనచోటు; ఒక తేనెతెట్టులో ఉండు తేనెటీగలు; మూగిన గుంపు; తేనెపెర రూపములో ఉన్న వస్తువు. **2.** v.t. (తేనెటీగలను) పెరలో పెట్టు; (వ్యక్తులకు) సుఖకరమైన బస సమకూర్చు; కూడబెట్టు; పెరలో చొచ్చు, తేనెటీగల వలె గుమిగూడి వసించు; ~ *off*, (పెద్ద సంస్థ) కొన్ని సరకుల ఉత్పత్తిని తన ఉపసంస్థకు ఒప్పగించు.

hives, n. (pl.). ఎర్రని దద్దురులు కనిపించు ఒకరకపు చర్మవ్యాధి; కంఠపాణి; ప్రేగులు; స్వరపేటిక మొ.వాని వాపు జబ్బు.

h'm. = HEM[3], HUM[2].

ho, int. (ఆశ్చర్యము, ప్రశంస, జయోత్సాహము, తిరస్కారము మొ.వానిసూచించు మాట) ఓహో!; గమనమును ఆకర్షించుటకై చేయు ధ్వని; ఇతర ఆశ్చర్యార్థక పదములకు చేర్చబడునది, *heigh-ho*, *what ho*, (Naut.) గమ్యస్థానము యొక్క పేరు మొ. వాని పేర్కొను, as *westward ho.*

hoar, a. & n. 1. వార్ధకముచే నరసిన; బూడిద రంగు గల; ~*-frost*, పచ్చికబయళ్ళు మొ. వానిపై నిశ్చలమయిన వాతావరణములో కనబడు, ఘనీభవించిన, నీటి యావిరితో కూడిన, ఒకరకపు మంచుతోకూడిన; ప్రాతబడి వెలవెలబోయెడి (వస్తువులు); || ~ *stone*, ప్రాత సరిహద్దు రాయి. **2.** n. నరసిన స్థితి, ధావళ్యము, మంచుతుషారము.

hoard, n., & v.t. & i 1. కూడబెట్టిన ధనము యొక్క రాశి, నిధి, నిక్షేపము, విషయములు మొ.వాని సంచయము; (Archaeol.) (ధనము మొ.) పూడ్చిపెట్టినస్థలము. **2.** v.t. (ధనము మొ.వాని) కూడబెట్టు, నిలువచేయు; హృదయమున దాచుకొను; (v.i.) కరువు రోజులలో ఆహారధాన్యాదులను ఎక్కువగా నిలువ చేసికొను, దాచిపెట్టుకొను.

|| **hoarding, n.** మరమ్మత్తు సమయమున ఇంటి చుట్టు పెట్టు కొయ్యపలకల కంచె (తరచుగా ప్రకటన కాగితములు అంటించుటకు ఉపయోగించునట్టిది).

hoarhound. See HOREHOUND.

hoarse, a. బొంగురుపోయిన, గద్గదమైన, అట్టి కంఠస్వరముగల. ~LY[2] adv., hoarsEN[6] v t. & i., ~NESS n.

hoar|y, a. వార్ధకముచే బూడిద వన్నెకు తిరిగిన, నరసిన; అట్టి యాకారము కల; పూజ్యమయిన, గౌరవార్హమయిన; (Bot., Entom.) తెల్లని పొట్టి రోమములచే కప్పబడిన. ~iNESS n.

hoax, v.t., & n. 1. తమాషాకు వంచించు. **2.** పరిహాసమునకో చిలిపితనముతోనో చేయు మోసము.

hob, n. వస్తువులను వేడిగా ఉంచుటకై చట్రము యొక్క అగ్రభాగమునకు సమానమయిన స్థలములో పొయ్యిప్రక్కన పెట్టబడు రేకు పెట్టె; quoits మొ. ఆటలలో ఉపయోగించు గూటము; మంచుబండల మీద పెద్ద జరుగుడు బండి (sledge) అడుగునుండి జారుటకు ఆధారమయిన కడ్డీ = HOBNAIL.

hobble[1], v.i. & t. కుంటుచు నడచు, కుంటు; (fig.) తడబడుచుపనిచేయు లేదా మాటలాడు; (పద్యము) కుంటుచు నడచు; కుంటునట్లు చేయు, (గుర్రము మొ. వాని) అవి తప్పిపోకుండుటకై కాళ్ళకు బంధము వేయు, అట్లు (కాళ్లు) కట్టు.

hobble[2], n. తూలుచు నడుచు నడక; అసందర్భపు పరిస్థితి; (గుర్రము మొ.వానికివేయు) బంధము మొ.; ~ *skirt*, సరిగా నడువనీయక కాళ్ళకు బంధము పడు లంగా.

hobblede|hoy, hobbad., hobbed-, n. ముదిరిన బ్రహ్మచారి, బాల్యప్రౌఢదశలకు నడుమనున్న వికృతతరుణుడు. ~hoyHOOD, ~-hoyISM, nn., ~hoyISH[1] a.

hobby[1], n. అభిమానవిషయము లేదా వ్యాసంగము, జీవనోపాయముగా కాక ఆత్మసంతోషమునకై ప్రవర్తించునట్టిది; (arch.) చిన్న గుర్రము; (hist.) పూర్వకాలపు తొక్కుడు బండి.

hobby[2], n. చిన్న డేగ.

hobby-horse, n. (morris-dance మొ.లో వాడెడి) పేముగుర్రము; పిల్లలు ఎక్కి ఊగు కొయ్యగుర్రము; రంగులరాట్నములో స్వారి చేయు కొయ్య గుర్రము; (now rare) = HOBBY[1].

hobgoblin, n. పిశాచము, దయ్యము; కొంటె, కోణంగి, బెదరగొట్టునది.

hobnail, n. (boot మడమకు అడుగునకొట్టెడి) పెద్ద తల గల మేకు.

hobnailed, a. పెద్ద తల గల మేకులు దించిన (కొట్టిన); ~ *liver*, రోగము వలన మేకుల తలలవంటి బొడిపెలతో కూడిన కాలేయము.

hob-nob, v.i. కలిసిత్రాగు; చనువుగా సంచరించు, కలిసిమెలిసి తిరుగు, అన్యోన్యముగా ఉండు.

***hobo, n.** (pl. -*s*). ఊరూరు తిరిగి పనిచేయువాడు, ఊరూరు తిరుగువాడు.

Hobson's choice. See CHOICE[1].

hock[1], n.(గుర్రము మొ.వాని)కాలి చీలమండ.

hock[2], n. జర్మనీదేశపు తెల్లని ద్రాక్షాసారా (ముఖ్యముగా Hockhiem అను నగరములో తయారయినది).

hock[3], v.t., & n. (sl.).తాకట్టు(పెట్టు).

hockey, n. (వంపుతిరిగిన కర్రలతో బంతిని కొట్టుచు ఆడు) ఒక ఆట, హాకీఆట; *ice* ~ మంచుబండలమీద ఆడు రకము.

Hock-tide, n. (hist.). Easter తరువాతి రెండవ సోమ, మంగళవారములలో చేసికొను పండుగ.

hocus, v.t. మోసపుచ్చు, మందులచే, మత్తుగలిగించు; (మద్యము) త్రాగించు, మద్యమున మత్తుపదార్థము కలుపు.

hocus-pocus, n., & v.i. & t. 1. ఇంద్రజాలము, మోసము; మంత్రము, తంత్రము. **2.** (v.t.) కనుకట్టు లేదా ఇంద్రజాలముచేయు; (v.t.) మోసపుచ్చు.

hod, n. (తాపీవాడు) సున్నము మొ. వాని మోసికొనిపోవుటకు వాడు కర్రను కట్టిన తొట్టె; ~ *man*, ఆ తొట్టెను మోసికొనుపోవు కూలివాడు; (fig.) యంత్రమువలె (ఒకేవిధముగా) పనిచేయు వ్యక్తి, కూలికి వ్రాయు వ్రాతగాడు.

|| **hodden, n.** (Sc.). ముతక ఉన్నిబట్ట; ~ *grey*, grey ~, ఒకరకపు గ్రామీణుల ఉడుపు.

|| **Hodge, n.** (ఇంగ్లండులోని) ఒకతీరు వ్యవసాయపు పాలేరు.

hodge-podge, n. = HOTCHPOTCH.

hodiernal, a. ఆధునికమయిన, ఈకాలపు. [L]

hodometer, od-, n. చక్రములతో కూడిన వాహనములు రోడ్డుపై పయనించిన దూరమును తెల్పు యంత్రము, పథమాపకము. [F]

hoe, n., & v.t. & i. (part. ~*ing*). **1.** (మట్టిని తిరుగవేయు) పార, బొరిగ, త్రొల్లిక; *Dutch* ~, ముందుకునెట్టుచు ఉప

యోగించు రకము. 2. v.t. కలుపుతీయు; భూమిని త్రవ్వి సడలించు; v.i. పారతో త్రవ్వు.

hog¹, n. పంది (ముఖ్యముగా వృషణము తొలగించి మాంసముకొరకు పెంచునట్టి మగపంది); || (dial.) ఉన్నికత్తిరించని చిన్న గొర్రెపిల్ల; (fig.) మొరటువాడు, తిండిపోతు, స్వార్థపరుడైన మనిషి; = ROAD¹ ~; *go the whole* ~, పనిని సమగ్రముగా పూర్తిచేయు; ~ *back*, ~*'s-back*, పైన కోసుపోలిన పర్వతశ్రేణి; ~*-fish*, తలపై ముండ్లుగల ఒకజాతి చేప; ~ *in armour*, మొరకుమనిషి, మొండివాడు; ~ *mane*, పొట్టిగా కత్తిరించిన గుర్రపు జూలు; ~*'s pudding*, పంది ప్రేవు లతో చేయు ఒకరకపు వంటకము; ~*-wash*, వంటింట పందిని చంపుటకు ముందు చేయించు స్నానము మొ. ~gISH¹, ~LIKE, aa., ~gishLY² adv., ~gishNESS, ~-LING¹, nn.

hog², v.t. & i. (వీపు మొ. వాని) ధను రాకారముగా పైకెత్తు; అట్లువంగు; (గుర్రపు జూలును) పొట్టిగా కత్తిరించు; (colloq.) road-hog వలె ప్రవర్తించు, అపాయకర మయిన వేగముతో మోటారునడుపు, మార్గము నడ్డగించు, దారియీయక నిలుచు.

|| **hogget**, n. ఒక ఏడాది వయస్సుగల గొర్రె.

hoggin, n. ఇసుక, సన్న కంకర కలిసిన మిశ్రమము.

hogmanay, n. (Sc.). సంవత్సరములో కడపటి దినము; ఆ రోజు పిల్లలు కోరు రొట్టె మొ. బహుమతి.

hogshead, n. పెద్దపీపా; ద్రవపరిమాణము, 52½ ఇంపీరియల్ గాలన్లు. (abbr. *hhd*).

hoi(c)k, v.t. & i. (ఎగురుచున్న విమానమును) తటాలున నిటారుగా పైకిపోవునట్లుచేయు; అట్లు విమానము పైకిపోవు.

hoick(s), int. (also *yoicks*) ఉహోక్! ఉహోక్! (వేటకుక్కలను ఉసికొల్పుటకు వాడుమాట).

hoi polloi. See POLLOI.

hoist¹, v.t., & n. 1. (ముఖ్యముగా జండాలను) పైకెత్తు, కప్పీ; (tackle) వంటి సాధనముతో పైకెత్తు; n. పైకెత్తుట; (సరకులను) పైకెత్తు సాధనము, ఎత్తునకు కొనిపోవు సాధనము (lift).

hoist², p.p. ~ *with his own petard*, తనబాంబుతో తానే నాశనమై, (fig.) తన గోయ్యి తానే త్రవ్వుకొన్న.

hoity-toity, n , a., & int. 1. n. (arch.). ఒడలు తెలియని ప్రవర్తన. 2. a. పోకిలా అయిన; దురుసుతనముకల, ఉద్ధతమయిన, చిరాకుపడెడి. 3.int.అరె!, తెలిసి ప్రతిష్ఠ మొ. వాని విషయమయి ఆశ్చర్యపూర్వకమయిన తిరస్కారమును తెలుపునప్పుడు ఉపయోగించు మాట.

hokey-pokey, n. = HOCUS-POCUS; వీధి వెంట అమ్మబడునట్టి చౌకబారు ఐస్ క్రీమ్.

hokum, n. (orig. U.S., sl.). నాటకకథ, రంగస్థలమునకు సంబంధించిన వ్యవహారము, నేడు ముఖ్యముగా విమర్శనా దృష్టిలేని అలగాజనమును రంజింపజేయుటకు ఉద్దేశించిన సినిమాకథ, చెత్త.

hold¹, v.t. & i. (*held*; arch. p.p. ~*en*).1. పట్టుకొను; (ఒకతీరులో) నిలిపిఉండు, (*held*!, రగ్బీ ఫుట్‌బాల్ ఆటలో బంతిని ఎదుటి ఆటగాడును, runner ఆటగాడు ఇద్దరును పట్టుకొనిరనియు, దానిని తప్పించవలసినదనియు చేయు కేక) (~ *up*); (పాత్రకు సంబంధించి) పట్టు;(ఆస్తి మొ.వాని) కలిగిఉండు: (Mil.) (స్థలము మొ వాని)వశమందుంచుకొను; ఆక్రమించు; (వ్యక్తిని ఒక స్థితిలో) ఉంచు, (~ *him at bay, in suspense*); జైలులో నిర్బంధించు; ~ thing *over* one, అనుకణము ఎత్తి చూపుచు బెదిరించు;ఇచ్చినమాటనిలబెట్టుకొను నట్లుచేయు(సభమొ.వాని)నిర్వహించు,జరుపు; ~ *to bail*, (దానితో) బంధించు; నిరోధించు, నిగ్రహించు (~ *your noise, tongue*); ~ one's *hand*, శిక్షించుట లేదా మరేవిధమైన చర్యగైకొనుటకైనను వెనుదీయు; *there is no* ~*ing* him etc., పట్టపగ్గాలు లేకుండు, తలచు, అనుకొను (~ *it good*, అది చేయ దగినదని భావించు); (జడ్జి మొ.) నిర్ణయించు; ఒక భావముతోచూచు (~ *him in esteem, contempt*; ~ thing *cheap*, చౌకగాచూచు; ~ *dear*, అనురాగముతోచూచు. 2. (intr.) తట్టుకొని నిలచిఉండు; ~ *by to*, అంటిపెట్టుకొనిఉండు; ~ *with*, (sl., usu. neg.) ఆమోదించు (also ~ *good, true*), చెల్లు, వర్తించు; ఆగకపోవుచుండు (~ *on* one's *way*); (arch.) ~ *!*, ఆగు!. 3. ~ *up* one's *head high*, గర్వముగ వర్తించు; ~ *up* one's *head*, తల యెత్తుకొని తిరుగు; ~ one's *ground*, or one's *own*, లొంగకుండు, (రోగి విషయములో) దిగజారకుండు; ~ *the* BABY; ~ *water*, (fig.) పరీక్షకు తాళు. 4. ~ *aloof*, ఉత్తర ప్రత్యుత్తరము లను మాను; ~ *back*, (కోపము మొ.ని) నిగ్రహించు; (intr.) సంకోచించు; *~ *down*, ఉన్నపదవికే అంటిపెట్టుకొనిఉండు; ~ *forth*, బహిరంగముగా ప్రకటించు (తరచు నీచార్థములో); ~ *hard*, ఆగు!; ~ *in*, అదుపులోపెట్టు; ~ *off*, (intr.) జాగుచేయు; ~ *on*, పట్టువిడువకుండు, (colloq.) ఆపు!; ~ *out*, (trans.) ఈయజూపు, (intr.) లొంగకుండు; ~ *over*, వాయిదావేయు; ~ *together*, t. & i., కలిసి ఉండు, కలిపిఉంచు; ~ *up*, పోషించు (lit. & fig.), అడ్డగించు, ~*-up*, (వ్యక్తి, వాహనము, రైలు మొ.వాని)అటకాయింపు (also attrib.), పోగమంచు, traffic,మొ.వాని చేత కలుగు ఆటంకము, లేదా ఆలస్యము. 5. ~*-all*, గుడ్డలు మొ.వాని కొనిపోవు నేలికపెట్టె లేదా కాన్వాసు సంచి, హోల్డాలు; ~*-back*, అవరోధము, ప్రతిబంధకము; ~*fast*, గట్టిపట్టు; (వస్తువును గోడ మొ.వాని)అంటి ఉండునట్లుచేయు మేకు మొ.

hold², n. పట్టు (lit. & fig.). ముఖ్యముగా *take, get, keep*, ~ *of*; పట్టియుంచుటకు గల అవకాశము, ఆధారముగా పట్టుకొన దగిన వస్తువు; (fig) ~ (*on*), (ఒకదానిపై గల) ప్రభావము.

hold³, n. (ఓడలో) సామానులువేయు గది.

holder, n. పదవి మొ. లో ఉన్న వ్యక్తి; దేని నైనను వహించు సాధనము, as *cigar, pen* ~.

holding, n. భుక్తములో ఉన్న భూమి; (భూమిపైగల) అనుభవపు హక్కు; వాటాలు మొ.; ~ *company*, ఇతర కంపెనీలలో వాటాలుగల కంపెనీ.

hole¹, n. బోలుభాగము; (పేరు మొ.వానిలో) లోతైన భాగము; (నక్కలు మొ. దాగికొను) బొరియ, రంధ్రము; ఇరుకు ఇల్లు; ఆటలలో బంతి పడవలసిన గుంట; (Golf) ఆటలో ఒక గుంటనుండి యింకొక గుంటలోనికి మిక్కిలి తక్కువ అభిఘాతము లతో బంతిని పంపి ఆటగాడు సంపాదించు పాయింటు, ఈ ఆట ప్రారంభములో బంతిని కొట్టు స్థలమునుండి గుంటవరకు గల మధ్య దూరము; రంధ్రకల్పనము; (sl.) అసందర్భపు పరిస్థితి, ఇక్కట్టు; (*am in rather, a devil of, a hole*, నేను గొప్ప యిక్కట్టులో చిక్కు కొంటిని); FOX¹~; FUNK-~; *pick*

~*s in*, తప్పుపట్టు, రంధ్రాన్వేషణముచేయు; *make a* ~ *in*, తక్కువ మొత్తము వాడివేయు, బొక్కపెట్టు; *round* (*square*) *peg in square* (*round*) ~, తన స్థానమునకు తగని వ్యక్తి; ~-*&-corner*, రహస్యమైన, మోసముతోకూడిన. holeY[2] a.

hole[2], v.t. & i. రంధ్రములుచేయు; (Naut.) (ఓడ) ప్రక్కభాగమున రంధ్రముచేయు; సొరంగము నిర్మించు; (Mining. intr.) గనిలో ఒక కార్యస్థానమునుండి మరొకదాని లోనికి సొరంగమును ఏర్పరచు; రంధ్రములో పెట్టు; (Golf) ఆటలో బంతిని రంధ్రము లోనికి కొట్టు.

holiday, n. విశ్రాంతిదినము, సెలవు, అనధ్యయనదినము; (usu. pl.) సెలవురోజులు; || bank ~; blind *man's* ~; *make* ~, *take a* ~, పనినుండి విరమించు; ~ (gay) *clothes*, ఉత్సాహసూచకమైన ఉడుపులు; ~ *task*, సెలవులో విద్యార్థి చేయవలసిన పని; = HOLY *day*.

holily, adv. పవిత్రముగా, శుచిగా.

holiness, n. పవిత్రత, అంతశ్శుద్ధి, మాహాత్మ్యము; *H*~, *his H*~, పోపుయొక్క బిరుదు.

holism, n. (philos.). సృష్టిపరిణామ సూత్రప్రకారము అంగముల మొత్తమును అతిశయించునట్లు అంగి ఏర్పడు ప్రాకృతిక లక్షణము.

holla. See HOLLO.

Holland, n. ఉత్తర నెదర్లాండ్సులో ఒక రాష్ట్రము, నెదర్లాండు రాజధాని; ~ER[1] (4) n.; ఒకరకపు నారబట్ట; *brown* ~, చలువచేయని ఆ నారబట్ట.

Hollands, n. ఒకరకపు ధాన్యమద్యము. [Du.]

hollo[1], int. హో! అహో! (పెద్ద గొంతుతో దూరమున నున్నవానిని పిలుచునప్పుడు వాడు మాట); n. ~ అను అరుపు.

hollo[2], -low[1], -la, -loa, v.i. & t. గట్టిగా అరచు, పిలుచు; వేటకుక్కలను పిలుచు.

hollow[2], a., n., & adv. రంధ్రము గల, బోలైన; ~SQUARE; శూన్యమైన, ఖాళీగా ఉన్న, ఆకలిగొన్న; (ధ్వని) మంద్రస్వరము గల; (fig.) నిస్సారమయిన, కపటమయిన, నిరర్థకమయిన, అసత్యమయిన; n. రంధ్రము, లోయ, పల్లము; adv. *beaten* ~, చితుకగొట్టబడిన; ~-*eyed*, కన్నులు గుంటలు పడిన; ~-*hearted*, కపటముతో కూడిన; ~ *race*, etc., తక్కువ మంది పోటీచేయు పందెము; ~ *ware*, గిన్నెలు, కూజాలు మొ. ~LY[2] adv.; ~NESS n.

hollow[3], v t. (also ~ *out*). త్రవ్వు, సొరంగము చేయు.

|| **Holloway**, n. ~ నగరములో గల స్త్రీల చెరసాల, పూర్వకాలములో ఋణగ్రస్తులనుంచుటకు ఏర్పరచినట్టిది.

holly, n. తెల్లని చిన్ని పూవులు కలిగి, ఎర్రని పండ్లు పండెడి, ఎప్పుడు పచ్చగా ఉండెడి ఒక రకపు ముండ్లపొద.

hollyhock, n. పలురంగుల పూలుపూయు ఒక పొడుగుపాటి చెట్టు.

Hollywood, n. అమెరికన్ పద్ధతిలో తయారయిన చలనచిత్రము, ముఖ్యముగా California లోని ~ అను స్థలములో తయారయినది.

holm[1], -me, n. నదిలో గాని, ప్రధాన భూభాగము సమీపమున గాని ఉండు చిన్న దీవి; || వరదలు వచ్చినపుడు మునిగిపోయెడి నదీతీర ప్రాంతము, డెల్టా ప్రదేశము.

holm[2], n. (Usu. ~-*oak*).ఎప్పుడును పచ్చగా ఉండెడి ఒక జాతి oak వృక్షము.

holo-, comb. form of Gk *holos* whole, పూర్ణ-, సమగ్ర-, as ~*graph*, a. & n., పూర్తిగా సొంత దస్తూరిలో వ్రాసిన దస్తావేజు; ~*hedral*, పూర్తి ఆకారసామ్యమునకు అవశ్యకమయిన సంఖ్యలో సమగ్ర తలములు గల (స్ఫటికము); ~-*metabola*, n. pl., పరిపూర్ణ రూపాంతరములు పొందు పురుగులు; ~*phote*, దీపగృహము lighthouse మొ.వానిలో) దీపపు వెలుగు నంతటిని పైకి వచ్చునట్లు చేయు పరికరము.

holocaust, n. సర్వావయవ హోమము, మహాబలి, పూర్ణాహుతి; (fig.) సర్వనాశనము.

holothurian, a. & n. *Holothuria* అను సముద్రప్రాణి జాతికి చెందిన (జంతువు).

holpen. See HELP[1].

holster, n. (జీనునకు గాని, నడుము పట్టీకి గాని తగిలించిన) పిస్తోలు పెట్టుకొనెడి తోలు ఒర.

|| **holt[1]**, n. (Poet.) అడవిలోని రక్షణ స్థానము, చిట్టడవి, చిట్టడవితో కూడిన చిన్న కొండ.

holt[2], n. (otter మొ.) జలజంతువులు దాగు స్థావరము.

holus-bolus, adv. కట్టకట్టుకొని, ఒకే గుంపుగా. [app. sham L]

holy, a. & n. 1. పవిత్రమయిన, పావనమయిన, నైతికముగాను, ఆధ్యాత్మికముగాను పరిశుద్ధమయిన, భగవత్సంబంధమైన; దైవవినియుక్తమయిన, దైవభక్తిగల, విశుద్ధ నీతివర్తనతోకూడిన, నిష్కళంకమయిన. 2. n. ~ *of holies*, యూదు దేవాలయములో గర్భగుడి. 3. *H*~ *Alliance* 1815-16 లో రష్యా, ప్రష్యా, ఆస్ట్రియాలు దేశీయ విదేశీయ విధానములలో క్రైస్తవమత నియమము లను పాటించుటకై చేసికొనిన ఒప్పందము; *H*~ CITY; ~ *cross* (క్రీస్తు సంబంధమైనది) పవిత్రమయిన శిలువ; *H*~ *Cross day*, శిలువను పవిత్రముగా ప్రకటించినరోజు (సెప్టెంబరు 14): ~*day*, మతసంబంధమైన పండుగరోజు; *H*~ FAMILY; *H*~ *Ghost, Spirit*, క్రైస్తవుల త్రిమూర్తులలో మూడవవాడు, పవిత్రాత్మ; *H*~ GRAIL; ~ *Joe* (naut sl.). దైవభక్తుడు, ధర్మాత్ముడు; *H*~ *Land*, పాలస్తీనా (Palestine) లో పశ్చిమ ప్రాంతము, ముఖ్యముగా జూడా (Judaea) ప్రాంతము; *H*~ OFFICE; ~ ORDERS; *H*~ ROMAN *Empire*; ~ *terror*, (sl.) భయంకరవ్యక్తి, అల్లరి పెట్టు పిల్లవాడు, వేగలేని మనిషి; *H*~ *Thursday*, పవిత్ర గురువారము, క్రీస్తు స్వర్గారోహణదినము, (జనరూఢిలో) *H*~ *week*, పవిత్ర వారములో వచ్చు గురువారము; *H*~ *Saturday*, *H*~ *week* లో వచ్చునట్టిది; ~ *water*, పుణ్యకర్మలలో వాడెడి పవిత్రోదకము, తీర్థము, మంత్రపూతమయిన జలము, పూజారి దీవెనలు పొందినట్టిది; *H*~ *Week* ఈస్టరు ఆదివారమునకు ముందున్న ఏడు రోజులు, పవిత్రవారము; ~ *Willie*, దంభాచారుడు, పవిత్రుడుగా నటించు వ్యక్తి; *H*~ *Writ*, పవిత్ర గ్రంథముల లేదా లేఖనముల సముదాయము, ముఖ్యముగా బైబిలు.

holystone, n., & v.t. (ఓడ పైభాగములను తోమి శుభ్రపరచుటకు వాడు) సన్నని గులకరాయి; v.t. అట్లు గులకరాయితో శుభ్రము చేయు.

hom, n. ప్రాచీన పర్షియా దేశస్థులకును, పార్శీలకును పవిత్రమయిన ఒకరకము మొక్క; సోమలత; దాని రసము; సోమ రసము. [Pers.]

homage, n. సామంతుడుగ ముందు నంగీక

రించుట; పెద్దరికమును ఒప్పుకొనుట; గౌరవము, భక్తి (*pay* ~, *do* ~, *to*).

hombre, n. మనిషి, మానవుడు. [Sp.]

Homburg, n. సన్న అంచు, మీదిభాగమున సొట్టగలిగి, మెత్తని బొచ్చుతోచేసిన ఒక రకము దొరటోపీ, Prussia దేశములోని ~ నగరములో మొదట ఇది వాడుకలోనికి వచ్చినది.

home[1], n., a. & adv. 1. వాసస్థానము, ఇల్లు, గృహము; స్వదేశము, స్వస్థలము, (~ *of lost causes*, ఆక్స్‌ఫర్డ్; *long* or *last* ~, సమాధి, శ్మశానము; ఒక వస్తువునకు స్వస్థలమయిన లేదా అది విశేషముగా లభించెడి ప్రదేశము, అనాథశరణాలయము, అశక్త పోషణాలయము; శాల, మందిరము, as *convalescent* ~, *nursing* ~, for the sick; (ఆటలలో) గోలు; *a* ~ *from* ~, స్వగృహము వలె అనిపించుచోటు; *at* ~, స్వగృహములో, స్వదేశములో, హాయిగా, సుపరిచితముగా (*at* ~ *with*, *on* or *in*) కలసికొని వచ్చు వారికిలభించునట్లు (ముఖ్యముగా *not at* ~, కలసికొనుటకు అవకాశము లేదు), n. see AT-HOME; 2. adj. గృహసంబంధమైన, ఇంటిలో జరిగెడి, ఇంటినుండి వెలుపలికి పోవు, ఇంటి పరిసరములందున్న; ||*H*~ *Counties*, లండన్ పరిసరములోని (Middlesex, Surrey, Kent, Essex, & occas. Hertford & Sussex మండలములు); స్వదేశమునందు నడచు, తయారయిన (~ *industries*, *products* etc., *the* ~ *trade* or *market*, దేశీయ వాణిజ్యము, opp. *foreign*); దేశ ఆంతరంగిక విషయములకు సంబంధించిన; ||*H*~ *Office*, దేశీయ వ్యవహారముల ప్రభుత్వ కార్యదర్శి కార్యస్థానము, అది పని చేయు భవనము); సువిదితమయిన (~ *question*, *truth*, *thrust*). 3. adv. ఇంటికి, స్వదేశమునకు, (*come* ~, *go* ~); స్వగృహము చేరి, (*he is* ~); తలచినంత మేరకు, (*the thrust went* ~); వీలయినంతవరకు, (*drive a nail* ~); *bring charge* ~ *to person*, అపరాధము (ఒకని)మనస్సున నాటు; *nothing to write* ~ *about*, (colloq.) సాధారణమయిన, అల్పమయిన. 4. ~*-born*, స్వదేశీయమయిన; ~*-bred*, ఇంట పెరిగిన; ~*-brewed*, a. & n. ఇంట తయారుచేసిన (బీరు మొ.వి); ~*-coming*, స్వదేశాగమనము; ~*-felt*, ఆప్యాయముతో కూడిన; *H*~ *Guard*, పౌరసైనికుడు (1940 లో ఏర్పాటైన పౌరరక్షణ సైన్యములోనివాడు-తొలుత ఈ దళమునకు *Local Defence Volunteers* అనిపేరు); ~*-keeping*, a. ఇంటి యొద్దనే ఉండిపోయెడు; ~*-made*, ఇంటిలో, లేదా ఇంటి వాడుకకొరకు తయారుచేయబడిన; *H*~ *Rule*, స్వపరిపాలనము (దేశ ప్రజలచేతనే నడుపబడు ప్రభుత్వము); ~*-sick(ness)*, ఇంటిమీది బెంగ, ఇంటికి దూరముగా ఉండుటవల్ల బెంగ (పెట్టుకొన్న); ~*work*, (ముఖ్యముగా విద్యార్థి) ఇంటి యొద్ద చేయవలసినపని. ~ LESS, ~ LIKE, aa.

home[2], v.i. & t. (ముఖ్యముగా పావురము మొ.వి) స్వస్థలమునకు తిరిగిపోవు; ఇంటివైపు పంపు; (వ్యక్తికి) ఇల్లు సమకూర్చు.

home|ly, a. సరళమయిన, సాధారణమయిన, నిరాడంబరమైన; అకృత్రిమమయిన; *(వ్యక్తులు, లేదా ముఖకవళికలు) సామాన్యమైన, అనాకర్షకమయిన. ~INESS n.

homeo-.See HOMOEO-.

homer, n. ఇల్లు గుర్తించి తిరిగివచ్చు పావురము.

Homeric, a. Homer కవిశైలిసంబంధమైన, అట్టి శైలిలోఉన్న; ~ *laughter*, ఆ కవి కావ్యములలోని దేవతలు కుంటుచున్న Hephaestus నడకను చూచి నవ్విన నవ్వు వంటిది; ~ *question*, *Iliad*, *Odyssey*, కావ్యముల కర్తృత్వమును గూర్చిన సమస్య.

homespun, a. & n. ఇంటిలో వడికినేసిన (గుడ్డ), ఖాదీ (గుడ్డ), కేవలము సామాన్యమయిన, సాదాఅయిన, అకృత్రిమమయిన (వస్తువు).

homestead, n. క్షేత్రావాసము, వెలుపలి కట్టడములతో కూడిన గృహము; పొలము.

homeward, adv. & a., **-wards**, adv. గృహోన్ముఖముగా (పోవు, తీసికొనిపోవు); ~-BOUND[5]. ఇంటిదారి పట్టిన (ఓడ).

homicide, n 1. నరహంతకుడు. 2. నరహత్య. **homicidAL** a.

homiletic, a. & n. మతప్రసంగములకు సంబంధించిన; (n. pl.) ధర్మోపదేశకళ.

homi|ly, n. ధర్మోపన్యాసము; (*Books of H*~*ies*, గ్రామీణ చర్చిలలో ఉపయోగమునకై 1547, 1563 సం. లలో ఇంగ్లండు దేశీయ చర్చి ప్రకటించిన గ్రంథము); సుదీర్ఘ నీతిబోధక ప్రసంగము.

homing, a. ఇంటికి పోవుచున్న; దూరప్రాంతములకు పోయి తిరిగి ఇంటికివచ్చు మెలకువలు నేర్పబడిన (పావురములు); ~ *device*, శత్రుఘ్నుల స్వయంచాలనమునకు చేయబడిన ఏర్పాటు.

hominy, n. (పాలలోనో, నీటిలోనో ఉడకబెట్టి తయారుచేసిన) మొక్కజొన్న అంబలి, జావ.

homo, n. (zool.). మనుష్యుడు: *H*~ *sapiens*, ఒక ప్రాణి వంశమునకు చేరిన వాడుగా పరిగణింపబడిన ఆధునిక మానవుడు.

homo-, comb. form of Gk *homos*, సమాన, సమ, అదే, same, as: ~*centric*, ఏకకేంద్రీయమయిన; ~*gamous*, (Bot.) ఒక పుష్పమునందలి చిరుపూవులన్నియు ఉభయ లింగములకో, లేదా ఏకలింగమునకో చెంది యుండెడి; ~*genetic*, ఒకేవంశమునకు చెందిన, ఒకేఉత్పత్తి స్థానముకల; ~*geny*, ఏకవంశ్య సాదృశ్యము, ఒకేవంశమునకు చెందినవాని నడుమఉండెడి సామ్యము; ~*morphic*, ~*morphous*, ఏకరూపముగల, సరూపమయిన; ~*nomous*, పెరుగుదలలో సమాన నియమముకల, సమాన ప్రవర్ధన నియమములుగల; ~*phone*, ధ్వనిసామ్యము కలిగియు అర్థమునందును, వ్యుత్పత్తి యందును వేరొకపదముతో భేదించెడి పదము (ఉదా. *gait*, *gate*), (also) మరొక సంకేతమును సూచించు ధ్వనినే సూచించు సంకేతము, సమానధ్వని సంకేతము; ~*phonic*, (Mus.) సమానస్థాయికల, ఒక భాగమునకు గాని, మాధుర్యమునకుగాని, ప్రాధాన్యము గల; ~*phonous*, (of music) స్వరసామ్యము కల; (of symbols) సమానధ్వని సూచకమయిన; ~*phony*, స్థాయీసామ్యము; ~*plastic*, సమాన నిర్మాణముకల; ~*type*, నిర్మాణములో మరొకదానితో పోలికగల అంగము, లేదా భాగము; సదృశాంగము, భాగము; ~*zygote* (Mendelism), ఒకే రకమునకు చెందిన దంపతులు చేరి యేర్పడిన సంయుక్తబీజము.

homoeopath, n. హోమియోపతి వైద్యుడు.

homoe|opathy, n. Hahnemann అను జర్మనీ దేశీయుడు ప్రచారమునకు తెచ్చిన రోగ చికిత్సావిధానము, వ్యాధికి వాడెడి ఔషధమును ఆరోగ్యవంతునికి ఇచ్చినపుడు ఆ వ్యాధి లక్షణములు కనిపించునో అదే ఔషధమును ఆ వ్యాధిచేత బాధపడురోగికి తక్కువ మోతాదులలో ఇచ్చి వ్యాధిని నయము

చేయు చికిత్సాపద్ధతి. ~opathIC a. (often joc. = అతిసూక్ష్మమయిన). ~opathICALLY adv.. ~pathIST n.

homogeneous, a. సజాతీయమయిన, అన్ని భాగములు ఒకేతీరుననున్న, సమరూపముగల. homogeneITY, ~NESS, nn., ~LY[2] adv., homogenIZE v.t.

homograph, n. సమానరూపము కలిగియు భిన్నార్థములుగల పదము, నానార్థకపదము, రెండర్థములుగల శబ్దము

homoiousian, a. & n. తత్త్వసామ్యముగల; (మూర్తిత్రయములోని Father, Son) ఒకే తత్త్వమునకు చెందిన (వారని వాదించు వ్యక్తి). (cf. HOMOOUSIAN).

|| **homologate,** v.t. (Sc.). స్వీకరించు, ఒప్పుకొను, సమ్మతించు; స్థిరపరచు, ధ్రువపరచు. ~ATION n.

homologize, -ise, v.i. & t. అనురూపముగా ఉండు, అనురూపముగాచేయు; తుల్యముగా చేయు.

homologous, a. తుల్యజాతీయమయిన, సమస్థితిలోఉన్న; అనురూపమయిన, అనుగుణమయిన.

homologue, n. అనురూపవస్తువు, సదృశవస్తువు.

homology, n. సాదృశ్యము, అనుగుణ్యము, సంబంధసామ్యము. homologICAL a. homologicalLY[2] adv.

homonym, n. ఏకరూపము కలిగియు భిన్నార్థములుకల శబ్దము, (ఉదా: POLE[1], POLE[2], కంబము, ధ్రువము); సనామకుడు. homonymIC, homonymOUS, aa.

homoousian, homous-, a. & n. తత్త్వైక్యముగల; n. (మూర్తిత్రయము (Trinity) లోని ముగ్గురును) తత్త్వతః ఏకరూపులే అని వాదించు వ్యక్తి.

homosexual, a. & n సలింగకామి(యైన).

homuncule, -cle, n. పొట్టిమనిషి, మరుగుజ్జు.

homy, a. ఇంటిని జ్ఞాపకముచేసెడి; ఇంటిలో వలెనున్న.

hone, n., & v.t. 1. (మంగలికత్తి మొ. వానిని) పదునుపెట్టు రాయి; అట్లు ఉపయోగపడు వివిధ రకముల రాళ్ళు. 2. v.t. రాతిమీద పదునుపెట్టు.

honest, a. ఋజువర్తనగల, నమ్మదగిన, కల; అబద్ధమాడని, మోసము దొంగతనముచేయని; కపటములేని; (పని, భావము) నిజాయితీతో కూడిన; (లాభము మొ. వి) న్యాయార్జితమయిన. as *turn, earn, an ~ penny*; (వస్తువులు) కల్తీలేని; కృతకముకాని; (arch., of woman) సాధ్వి అయిన, శీలవతిఅయిన, *make an ~ woman of,* పతితను వివాహమాడి ఉద్ధరించు; (patronizing or joc.) మంచి, యోగ్యమయిన. ~LY[2] adv.

honesty, n. సత్యనిష్ఠ, సత్యసంధత; నిజాయితీ; *~ is the best policy* (ఆత్మోద్ధరణకు సంబంధించిన నైతికసూత్రము); ఊదా రంగు పూలు పారదర్శకములయిన కాయలు కల ఒకజాతి మొక్క.

honey, n. (pl. ~s). తేనె, మధువు; (fig.) మాధుర్యము; (also Sc. & North. *hinnie, -ny*) ప్రియతమ; *~-bee,* తేనెటీగ; *~-buzzard,* తేనెటీగలు మొ. వాని గ్రుడ్లుతిని బ్రతుకు ఒక జాతి పక్షి; *~ dew,* కొన్ని చెట్ల ఆకులపై స్రవించు తియ్యని జిగటపదార్థము; అత్యంత మధురమైన పదార్థము; బెల్లపు నీటిచేత తీపెక్కించిన పొగాకు; *~suckle,* సువాసన కలిగిన పసుపు, ఎరుపువన్నె పూవులు పూయు ఒకజాతి లతాగుల్మము; *~-sweet,* తేనెఅంత తియ్యనైన, మధుమధురమయిన. ~ED[2], honied, a.

honeycomb, n., & v.t. 1. తేనెతెట్టె, తేనెగూడు, తేనెపట్టు; లోహపు (ముఖ్యముగా ఫిరంగుల) పోతలో మధ్య బుడగలు ఏర్పడుట అను దోషము; షడ్భుజాకారముగ అమర్చిన అలంకరణము, లేదా ఇతర కార్యము; v.t. లోపల అరలు అరలుగా ఖాళీలు ఉండునట్లుచేయు, సొరంగములుత్రవ్వు, తేనెతెట్టె ఆకారము కలిగించు.

honeymoon, n., & v.t. 1. నూతన దంపతుల విలాసయాత్ర; v.i. (నూతన దంపతులు) విలాసయాత్రలో (కాలము) గడుపు.

hong, n. (చైనాలో) ఫ్యాక్టరీ మొ. విగా ఉపయోగించు కట్టడముల సముదాయము; (చైనా, జపాన్‌లలోని) విదేశ వ్యాపారసంస్థ.

honk, n., & v.t. 1. అడవిబాతు అరుపు, మోటారు హారను శబ్దము. 2. v.t. అట్టి శబ్దముచేయు, అరచు.

honorarium, n. (pl. *-ums, -a*). గౌరవ వేతనము, అడుగకుండ ఇచ్చు ప్రతిఫలము. [L]

honorary, a. ఒక పదవిని పొందుటకు నియమానుసారముగా ఉండవలసిన యోగ్యత, దానికి సంబంధించిన కార్యకలాపములు మొ. వానితో నిమిత్తము లేకుండ గౌరవార్థముగా మాత్రమే అధికృతుడయిన; అట్లు ప్రసాదింపబడిన బిరుదము, లేదా పదవి, *~ secretary, treasurer,* etc., వేతనము లేకుండ పనిచేయువారు (*hon.* సంక్షిప్తరూపము); (బాధ్యతలు మొ.వి) విధివిహితము కాకపోయినను గౌరవమువలన నిర్వహించబడు.

honorific, a. & n. గౌరవార్థమైన, గౌరవ సూచకమయిన, n. గౌరవవాచకము, గౌరవార్థము వాడు పదము.

honoris causa, adv. (phr.). గౌరవ చిహ్నముగా. [L, = for the sake of honour]

honour[1], n. 1. గౌరవము, మన్నన; వైభవము; ప్రతిష్ఠ, కీర్తి; హుందాతనము, ఉదాత్తత. 2. నీతి, నిజాయితీ; న్యాయనిష్ఠ (of woman) సౌశీల్యము, సతీత్వము, సతీత్వ ప్రసిద్ధి. 3. గౌరవ పదవి (*your, his, H~,* జిల్లా న్యాయాధిపతినిగూర్చి సంబోధించు పదము, అధికారముగల యితరులనుగూర్చి కూడ గ్రామీణులు సంబోధించు పదము). 4. సమ్మానము, గౌరవార్థము ఇచ్చినది; (Golf) ఆఖరు రంధ్రమును గెలుచుకొనుటవలన బంతిని మొట్టమొదటనే కొట్టుటకు కలుగు హక్కు (*it is my ~*); (pl.) అతిథులు మొ. వారికి చేయు మర్యాదలు, మన్ననలు, అతిథి సత్కారము, *do the ~s of* (the table, a house, the town, etc.); *last, funeral, ~s,* అంత్యక్రియలలో కనబరచు గౌరవ ప్రకటన; *military ~s,* సైనికుని సమాధి చేయునపుడు, రాజులు మొ. వారిని సందర్శించునపుడు సైనికదళము చేయు గౌరవ ప్రదర్శనము; *~s of war,* కొన్ని షరతులతో లొంగిపోయిన పక్షమువారికి ఇచ్చు (జెండా ఎగురవేయుట మొ.) హక్కులు. 5. (Univv., pl.) పరీక్షలో ఉత్తీర్ణత కవసరమైన దానికంటె ఎక్కువ ప్రతిభ చూపినపుడు విద్యార్థికి లభించు గుర్తింపు. 6. గౌరవము కూర్చెడి వ్యక్తి, లేదా వస్తువు. *he is an ~ to his profession,* అతడు తన వృత్తికి భూషణప్రాయుడుగా నున్నాడు. 7. (whist మొ. పేకాటలో) ఆసు, రాజు, రాణి, జాకీలు బ్రిడ్జి ఆటలో 10 ముక్క కూడ. 8. (commerc.). హుండీయిచ్చిన వారి, తెచ్చిన వారి పరువు కాపాడుటకై మూడవపార్టీ హుండీ (బిల్లును) ని ఆమోదించి పైకము బట్వాడా చేయుట. 9. *In ~ of,* గౌరవార్థము; *bound in ~ to* (do), ఒకని ధర్మమైయుండు, కర్తవ్యమైఉండు; (ప్రతిజ్ఞాపూర్వకముగా చెప్పు సందర్భములో) *upon*

my ~, నా గౌరవముమీద ఆన, (colloq.) ~ *bright*; *code, law, of* ~, సదాచార నియమములు, సంప్రదాయానుగుణమయిన ప్రవర్తన నియమావళి.

honour², v.t. గౌరవించు; ఘనత కలిగించు, సన్మానించు; (Commerc.) (bill మొ.వానిని సకాలమున) ఆమోదించు, చెల్లించు.

honourable, a. గౌరవార్హమయిన, మాననీయమయిన, గౌరవాపాదకమయిన; నిజాయితీ గల, person's *intentions* (in courting woman) *are* ~, ఆమెను వివాహమాడు ఉద్దేశము అతనికి గలదు; మాననీయ (బిరుదుగా *Hon.* సంక్షిప్తరూపము); || *Most H*~, ప్రీవీ కౌన్సిలు సభ్యులు మొ.వారి విషయములో వాడెడుబిరుదు; || *Right H*~, Marquis మొ. వారికంటె తక్కువ స్థాయిలో ఉన్న ప్రభువులకు వాడెడు బిరుదు. **honourab-LY²** adv.

***hooch**, n. (sl.). ఒకరకపు సారాయి. [Alaskan *hoochinoo* పదమునకు సంగ్రహరూపము]

hood, n., & v.t. **1.** తలను, మెడను కప్పు ఒకరకపు టోపీ (ఇది ఉడుపులలో ఒక భాగముగా గాని, వేరుగా గాని ఉండును); (Univv.) పట్టము పొందిన గుర్తుగా గౌను మీద ధరించు లాంఛనము; డేగ తలకు కట్టు తోలు పట్టీ; *మోటారుకారు ముందుభాగము పై కెత్తుటకు వీలగు రేకు తలుపు.**2.**v.t. ~ తో ఆచ్ఛాదించు, కప్పు. ~ED² a.

-hood, suf. -తనము (గుణ, స్థితి సూచకము) (*boy* ~; *likely* ~; *citizen* ~; *saint* ~); వర్గము, బృందము (*priest* ~, *sister* ~).

hoodie, -dy, n. (also ~ *crow, grey, hooded, Royston,* ~) ఒక జాతి కాకి.

***hoodlum**, n. పొగరుబోతు, గూండా; మోటుగా ప్రవర్తించు యువకుడు.

||**hoodman-blind**, n. BLIND-MAN'S-BUFF, దాగుడుమూతలాటకు ప్రాచీన నామము.

hoodoo, n. & v.t. (chiefly U.S.). దురదృష్టము; vb. దురదృష్టవంతునిగా చేయు.

hoodwink, v.t. మోసగించు; దగా చేయు; కనులుగప్పు, కనులకు గంతలు కట్టు.

***hooey**, n., & int. (sl.). అసందర్భపు ప్రసంగము, అసందర్భపు పని, దగా! మోసము!

hoof, n. (pl. *-fs, -ves*), & v.t. & i. **1.** (గుర్రము మొ. వాని) డెక్క, గిట్ట; CLOVEN ~; (joc.) మనిషి పాదము; ~-*pad*, ఒక పాదము మరియొక పాదమునకు కొట్టుకొనకుండ నివారించుటకు ఏర్పరచు నట్టిది; ~-*pick*, గిట్టలలో ఇరుకుకొనిన రాళ్లను తీయుటకు వాడెడు సాధనము.**2.**v.t. గిట్టతో తన్ను, త్రొక్కు; (sl. వ్యక్తిని) బయటికి వెళ్లగొట్టు; (v.i.) కాలి నడకను పోవు. (-)~ED a.

hook¹, n. వస్తువులను తగిలించుటకు లేదా వ్రేలాడవేయుటకు లోహముతోనో, యితర పదార్థముతోనో తయారుచేసిన కొక్కెము, కొంకి, వంకి; (sl.) లంగరు; (also *fish*-~) చేపలను పట్టుటకు ఉపయోగించు గాలపు ములికి. ~, *line, & sinker*,(fig.) సంపూర్ణము(గా); (fig.) వల, బోను; క్రికెట్, గోల్ఫ్ ఆటలలో బంతిని ఒకతీరులో కొట్టు దెబ్బ; (Boxing) మోచేతితో ఒక ఒడుపులోకొట్టు దెబ్బ; కొడవలి వంటి కోత పరికరము (*reaping*-~); ~ *& eye*, బొత్తాములస్థానే జాకెట్టు మొ. వానికి కుట్టులోహపు కొక్కి, ఉచ్చు; (నది మొ. వానిలో) వంపు, మలుపు, ముందుకు చొచ్చుకొనియుండు భూభాగము (ముఖ్యముగా *H*~ *of Holland*); POT-~; *by* ~ *or by crook*, ఏదోఒక విధముగా, న్యాయముగానో అన్యాయముగానో, ఎట్టి పద్ధతులనైనను అవలంబించి; (sl.) *on* one's *own* ~ (account), తనంతట తానే; *take* one's ~, (sl.) పలాయనము చిత్తగించు; ~-*nose(d)*, గద్దముక్కువంటి ముక్కు(గల); ~-*worm*, కొంకి పురుగు (మనుష్యుల, జంతువుల శరీరములో చేరి బాధించు నులిపురుగు).

hook², v.t. & i. **1.** కొంకితో పట్టుకొను; కొంకెకు తగిలించి కదలకుండచేయు; ~ *on, in, up*, కొంకెకు తగుల్చు; ~ *on*, intr. వ్యక్తిచేయి పట్టుకొను; (sl.) దొంగిలించు; గాలపు ములికితో చేపనుపట్టు, (also fig.) ముఖ్యముగా భర్తను వలలో వైచుకొను; Golf, Cricket ఆటలలో బంతిని ఎడమచేతి వైపునకు కొట్టు; (Rugby football) గుమిగూడియున్న ఆటగాండ్ర మధ్యనున్న బంతిని కాలితో వెనుకకు లాగివెట్టు; (Boxing) ప్రతికక్షిని మోచేతి వంపుతోకొట్టు; ~ *it*, (sl.) పారిపోవు; ~-*up* (orig U.S.), ప్రత్యేక ప్రసారముల నిమిత్తము వివిధ రేడియోకేంద్రముల నడుమగల పరస్పర సంబంధము.

hookah, n. హుక్కా, గుడుగుడు శబ్దముతో (నీళ్ళద్వారా పొగపీల్చుటకు వీలైన పరికరము). [Arab].

hooked, a. కొక్కి ఆకారమున ఉన్న, వంపుగా ఉన్న; కొక్కీలు అమర్చిన.

hooker¹, n. కృదర్థములలో; ముఖ్యముగా (Rugby football)బంతిని కాలితో తనవద్దకు లాగుకొనవలెనని మొదటివరుసలో ఉండి యత్నించు ప్రత్యర్థులలో ఒకడు.

hooker², n. (హాలండ్, ఐర్లండ్ దేశములలో) ప్రయాణికులను తీసికొనిపోవు చిన్న నావ; (*the old* ~, ఆప్యాయత, నింద మొ. భావములతో ఓడను స్మరించుచు అనుమాట).

hookey, -ky, n. *Play ~ (sl.), (బడి మొ. వి) ఎగగొట్టువాడు, పనిదొంగ; *blind* ~, పేకముక్కలను చూడకుండ పందెములు కాయుచు ఆడెడు ఒకరకపు పేకాట.

hoolee, **holi**, n. హోళీపండుగ, హోళీ పూర్ణిమ, కృష్ణునికి గోపికలకు పూజచేయు ఒక హిందువుల పండుగ. [Hind.]

|| **hooligan**, n. పొగరుబోతుల గుంపులోని వాడు, దుండగీడు, గూండా. ~ISM(3) n.

hoop¹, n., & v.t. (పీపా మొ.వానికి వేయు) కొయ్యకట్టు, లేదా రేకుకట్టు; (చిన్నపిల్లలు దొర్లించుచు ఆడుకొను) కొయ్య చక్రము, లేదా ఇనుప చక్రము; స్త్రీలు ధరించెడి లంగా మొ.వి విప్పారునట్లు చేయుటకు వీలుగా స్థితిస్థాపక పదార్థముతోచేసిన గుండ్రని పట్టీ, లంగా మొ. వాని రబ్బరు బొందు; కొయ్య బంతులతో ఆడు croquet ఆటలలో ఉపయోగించు ఇనుప ఆర్చి; సర్కసు రౌతులు దూరి పోవుటకు వీలుగా పైన కాగితము అంటించి ఉన్న పెద్ద వలయము (*go through the* ~ or ~*s*, విషమ పరీక్ష నెదుర్కొను); ఒక విధమగు వ్రేలి ఉంగరము; ~-*iron*, కట్లుగా వేయుటకు వీలగు పలుచని రేకులు; ~ *petticoat*, రబ్బరు బొందుతో విప్పారునట్టి లంగా. **2.** v.t. కట్లతో బంధించు; కట్టువలె చుట్టుముట్టు.

hoop², v.i., & n. **1.** హూప్ అని ధ్వనిచేయు; ~*ing cough*, see WHOOP = కోరింత దగ్గు, కక్కువాయి దగ్గు. **2.** n. 'హూప్' అను ధ్వని; కక్కువాయి, లేదా కోరింత దగ్గులో వినిపించు ఒక విధమైన శబ్దము.

hoop-la, n. (సంతలు మొ. వానిలో ఆడెడు) ఒక విధమైన జూదము (చిన్న చిన్న వస్తువులపై వలయమును విసరగా ఆ వస్తువులను చుట్టినట్లు వలయము పడినచో ఆ వస్తువులను అతడు గెలుచుకొనినట్లు అర్థము).

hoopoe, n. రంగురంగుల ఈకలుగల దక్షిణ యూరప్ పక్షి.

hoosh, n (sl.). ఆర్క్‌టిక్ సముద్ర ప్రాంతములో ప్రయాణము చేయువారు తిను ఒక విధమైన కసండము.

*__Hoosier__, n. ఇండియానా రాష్ట్రపు వ్యక్తికి హాస్యనామము, లేదా మారుపేరు.

hoot, v.i. & t., & n. **1.** ముఖ్యముగా అసమ్మతిని తెలియజేయుటకు పెద్దగా అరచు; (వ్యక్తి మొ. వారిని) అపహాస్య శబ్దములతో వెడలించు; పెద్ద అరుపులతో వ్యక్తిని తరుమగొట్టు; (గుడ్లగూబ) అరచు, కూయు; (మోటారు హారన్ మొ. వి) మ్రోగు, ధ్వనించు. **2.** అసమ్మతి లేదా అపహాస్యమును తెలియజేయు కేకలు; గుడ్లగూబ అరపు; *not care, not worth, a ~ or two ~s* (sl., కొంచెముకూడ లక్ష్యముచేయను), దేనికి కొరగాదు.

|| **hoot(s)**, int. (Sc. & north.). రామరామ! (అసంతృప్తిని, విసుగుదలను సూచించు పదము).

hooter, n. పనిని ఆరంభించుటకు ముగించుటకు సంకేతముగా ఉపయోగించు ఫ్యాక్టరీ మొ. వాని కూత, (ముఖ్యముగా సైరను, ఆవిరి యీల).

hoove, n. సాధారణముగా పచ్చిక మితిమీరి మేయుటచేత పశువులకు వచ్చు కడుపుబ్బు వ్యాధి.

Hoover, n., & v.t. ఒక కంపెనీ తయారుచేసిన vacuum cleaner; (v.t.) ~ తో కంబళిని శుభ్రపరచు. [P]

hooves. See HOOF.

hop[1], n., & v.t. & i. **1.** కాయలకొరకు పెంచెడు సార్వకాలికమయిన ఒక జాతి మొక్క; ఈ జాతి మొక్క తాలూకు పండ్లు (మద్యమునకు చిరుచేదు కలిగించుటకై వీనిని ఉపయోగింతురు); *~-bind, ~-bine*, ~ తీగె మొక్క కాండము; *~-fly*, ఈ మొక్కలకు పట్టు aphis అను చీడపురుగు; || *~-garden*, ఈ మొక్కలను పెంచు తోట; *~-picker*, ~ పండ్లనుకోయు కూలీ, లేదా యంత్రము; *~-pillow*, (నిద్ర వచ్చునట్లు చేసెడు) ~ పండ్లతో కూరిన దిండు; ~-POCKET; *~-pole*, తీగను ప్రాకించు కర్ర. **2.** v.t. ~ పండ్లతో రుచి కలిగించు; v.i. ~ పండ్లు కాయు; ~ పండ్లను కోయు.

hop[2], v.i. & t. (మనిషి) ఒంటికాలిపై ఎగురు; (జంతువులు) అన్ని కాళ్లతోను ఒకేసారి ఎగురు; (trans.) (గుంట మొ. వానిని) దాటు; (sl.) ~ (*the twig* or *stick*), అకస్మాత్తుగా మరణించు; ~ (*it*), వెళ్ళిపోవు; *~ off*, (విమానము)పైకి లేచు; *cloud-~-ping*, విమానము ఒక మబ్బునుండి మరొక మబ్బు మీదికి పోవు — ముఖ్యముగా మాటు అగుటకొరకు; *hedge, wave, ~-ping*, నేల మీదను, నీటి మీదను దిగువజారుగా ఎగురు; *~o'-my-thumb*, పొట్టివాడు, మరుగుజ్జు వాడు; *~scotch*, పిల్లల తొక్కుడుబిళ్ళ ఆట.

hop[3], n. ఒంటికాలి మీద ఎగురుట, (*on the ~*, colloq., చిందులు త్రొక్కు, హడావిడిగా తిరుగు); గంతు, దాటు, (colloq.) నియమబద్ధము కాని నృత్యము; (Aviation) దూరయాత్రలో విమానము మధ్యలోచేయు విడిది; *~ skip*(or *step*), & *jump*, ఎగిరి, ముందుకు అడుగువేసి దుముకుచు చేయు వ్యాయామ క్రీడ.

hope[1], n. ఆశ, నమ్మకముతోకూడిన కోరిక; విశ్వాసము, నమ్మకము, భరోసా; సంభావ్యత (*hoping against ~*, జరుగుటకు అవకాశము లేకపోయినను ఆశను పట్టుకొని వ్రేలాడు); ఆశకు ఆలంబనమగు వ్యక్తి, వస్తువు; FORLORN HOPE.

hope[2], v.i. & t. నిరీక్షించు, కోరు.

hopeful, a. & n. ఆశతోఉన్న, ఆశాపూరితమయిన, ఆశాజనకమైన, ఆశగొలిపెడి, నమ్మదగిన, often iron. as (n.) *young ~* (of boy or girl) నమ్మకముగాఉండెడి పిల్ల, పిల్లవాడు. ~LY adv., ~NESS n.

hopeless, a. ఆశారహితమయిన; ఆశకు అవకాశములేని, (as *a ~ case*, ఎట్టి ఆశయులేని విషయము). ~LY adv., ~NESS n.

hoplite, n. (ప్రాచీన గ్రీస్ దేశపు) సాయుధ పదాతి సైనికుడు.

hopper[1], n. దుమికెడి వ్యక్తి; దుముకుచు ఎగురు కీటకము (మిడుతజాతి పురుగు); ధాన్యపుమిల్లు మొ. వానిలో ధాన్యము నింపుకొనుచు దిగువకు విడుచుచుండెడి (తలక్రిందులైన శంకువు లేదా గోపురము ఆకృతిగల) తొట్టె; వివిధ యంత్రములలో అదే ఆకారములోనున్న యేర్పాటు; త్రవ్వి ఓడ (dredger) త్రవ్విన మట్టిని ఒడ్డుకు చేరవేయు చిన్న పడవ; *~-light* or *-casement*, క్రిందివైపు బందులువేసి పైనఉన్న ఖాళీనుండి గాలి, వెలుతురు వచ్చునట్లు ఏర్పరచినది.

hopper[2], n. hop కాయలుకోయు కూలి, లేదా యంత్రము.

hopple, v.t., & n. (గుర్రము మొ. వాని కాళ్ళకు బంధము వేయు; n అందుకు ఉపయోగించు సాధనము.

horary, a. గంటలకు సంబంధించిన; గంట గంటకు సంభవించెడి.

Horatian, a. Horace యొక్క పద్యములకు సంబంధించిన, అతని పద్యమువంటి (Q. Horatius Flaccus, d. B.C. 8).

horde, n. (తార్తారులు మొ. గు) దేశద్రిమ్మరుల గుంపు; మూక, గుంపు, దండు (usu in contempt).

horehound, hoar-, n. (దగ్గు మొ వాని నివారణకై వాడెడు) సువాసనగలిగి రసము చేదుగానుండు ఒక ఓషధి, అడుబీరాకు చెట్టు.

horizon, n. దిక్చక్రము, భూమ్యాకాశములు కలిసినట్లు కన్పట్టు రేఖ, చక్రవాళము, క్షితిజము; *apparent, sensible, visible, ~*, ఒక శంకువు శిఖరమున ద్రష్టకన్ను ఉన్నపుడు దానికి భూమ్యాకాశములు కలిసినట్లు కనిపించు వలయరేఖ; *celestial, rational, true, ~*, ఖగోళవలయము (ఇది భూకేంద్రముద్వారా పోవుచు, sensible ~ కు సమాంతరముగా ఉండును); (fig.) ఆలోచన, అనుభూతి, అభిలాష మొ. వాని అవధి; *on the ~*, (fig.) సంభవించనున్న (సంఘటనలు మొ. వి).

horizontal, a. & n. **1.** దిక్చక్ర సంబంధమైన, దిక్చక్రమునందున్న; దిక్చక్రము తలమునకు సమాంతరముగాఉన్న లంబరేఖకు సమకోణమునందున్న, అడ్డముగా విస్తరించి ఉన్న; సమతలముగాఉన్న, బల్లపరుపుగా ఉన్న, భాగములు అడ్డముగా కదలెడి (యంత్రము). **2.** n. సమరేఖ, అడ్డకమ్మి మొ. వి; (*~ line, bar* etc.). ~ITY n., ~LY adv.

hormone, n. (physiol.). రక్తములోకలిసి శరీరాంగములచే చురుకుగా పనిచేయించు కొన్ని రకముల అంతఃస్రావములు, ఉత్తేజక స్రావములు.

horn[1], n. **1.** పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర స్తన్యప్రాణులు — వీని తలమీదఉండు కొమ్ము, శృంగము, *take the* BULL[1] *by the ~s*; జింక తలమీద తాత్కాలికముగా మొలిచిన కొమ్మ చీలికలలో ఒకటి, ఇతర ప్రాణుల తలమీద పొడుచుకొని వచ్చినది, (నత్త మొ. వాని) తలమీది గుబ్బ; కులటా

పతికి సంకేతము; *draw in* one's ~*s*, ఆవేశమును నిగ్రహించుకొను, వెనుదీయు; కొమ్ము పదార్థము; ~*-shavings*, కొమ్ము చెక్కినపుడు వచ్చు పొట్టు, పేళ్లు (దీనిని ఎరువుగా వాడుదురు); కొమ్ముతోచేసిన పానపాత్ర, పౌడరు డబ్బి; GATE[1] *of* ~; ~ *of plenty*, = CORNUCOPIA; ఒకరకమైన వాద్యము, కొమ్ము వాద్యము - ఇప్పుడు కొమ్ముతో కాక ఇత్తడితో చేయుచున్నారు, as *hunting-*~, *French* ~, తప్పెట జాతికి చెందినది, ఆర్కెస్ట్రాలో వాడుదురు; *English* ~, తీక్ష్ణ ధ్వనికల ఒకరకమయిన ఇంగ్లీషు వాద్యము; కొమ్ము ఆకారముతో పొడుచుకొని వచ్చినది; చంద్రవంక యొక్క, లేదా అట్టి ఆకారముకల యితర వస్తువుయొక్క కొన, నది, అఖాతము మొ. వాని శాఖ; విచికిత్సలోని రెండు పక్షములలో ఒకటి; *the* ~, దక్షిణ అమెరికాలో దక్షిణాగ్రమున ఉన్న ~ అను పేరుగల అగ్రము (~ ఆకారము గలది). 2. ~*-bar*, బండి వెనుక అమర్చు అడ్డకమ్మి; ~*beam*, గట్టి కొయ్యగలిగిన beech జాతి చెట్టు; ~ *bill*, ముక్కుమీద కొమ్మువంటి బొడిపెకల ఒకజాతి పక్షి; ~*-book* (hist.), పిడిగల కొయ్యపలకమీద రక్షణార్థము కొమ్ముతో చేసిన పలుచని పట్టి అమర్చిన వర్ణమాల, దైవస్తుతి మొ.వి వ్రాసి యున్న పత్రము, వర్ణమాల దైవస్తుతితోకూడి కొమ్ము చక్రము నందున్న బాలబోధ; ~*-mad* (arch.), పూర్తిపిచ్చి; ~*-plate*, రైలు పెట్టె ఇరుసుమీది కవచము; ~*rimmed*, కొమ్ము అంచుగల (కళ్లజోడు, లేదా అది ధరించువాడు); ~*stone*, ఒకరకపు పెళుసు రాయి; ~*work* (fortif.), రెండు వైపుల రెండు దిమ్మెలు, వాటి నడుమ ఒక తెర ఉండు ఒకరకపు నిర్మాణము. ~FUL n., ~LESS a.

horn[2], v.t. & i. కొమ్ములు అమర్చు (esp. in p.p.); (పశువుల కొమ్ములను) కురుచచేయు, నరికివేయు; కొమ్ములతో కుమ్ము, పొడుచు; దిగువనున్న వెన్నుదూలమునకు లంబకోణములో ఉండునట్లు (ఓడ చక్రమును) నిలుపు; *~ *in*, అడ్డము వచ్చు, ఆటంకపరచు, జోక్యము కలిగించుకొను, తలదూర్చు.

hornblende, n. నల్లని, లేదా ఆకుపచ్చవర్ణము గల ఒకరకపు ఖనిజము (ఇది granite మొ. పలురకపు రాళ్ళలో ఉండును; calcium, magnesium, ఇనుము మొ.వాని కణములతో కూడినది).

horner, n. కొమ్ముతో చెంచాలు, దువ్వెనలు మొ.వి చేయువాడు; కొమ్ము బూరా ఊదువాడు.

hornet, n. ప్రమాదకరముగ కుట్టునట్టి కందిరీగ జాతికి చెందిన పెద్ద పురుగు; *bring* ~*'s nest about* one's *ears*, శత్రుసమూహమును (తనపై బడునట్లు) రెచ్చగొట్టు.

hornpipe, n. బూరా వంటి పురాతన వాద్యవిశేషము; (ముఖ్యముగా నావికుల వినోదమునకై) సాధారణముగా ఒక్కడే చేయు మనోహర నృత్యము(నకు కూర్చిన సంగీతము).

hornly, a. కొమ్మువంటి, కొమ్ముకు సంబంధించిన; కొమ్ములు ఎక్కువగా కల; కొమ్మువలె గట్టిగాఉన్న; కఠినమయిన; ~*y handed*, కాయలుగాచిన లేదా కఠినమయిన చేతులుగల. ~iNESS n.

horologe, n. చిన్న గడియారము, గడియారముపై అంకెలు వేసిఉండు బిళ్ల; పెద్ద గడియారము. **horologER**[1](3), **horologIST**(3) nn.

horology, n. కాలగణనకు, లేదా గడియారములు మొ. వాని తయారీకి సంబంధించిన శాస్త్రము. **horologIC(AL)** aa.

horopter, n. కంటిని ఒక నిర్దిష్టమైన తీరులో ఉంచి చూచినప్పుడు ఏకబిందువుగా కనిపించు పలుబిందువుల సముదాయము.

horoscope, n. (astrol.). ఒక నిర్దిష్ట సమయములో ముఖ్యముగా జన్మకాలమునందు ఆకాశమును, గ్రహగతులనువీక్షించుట, జాతకచక్రము, రాశి చక్రము; (ఒకానొక ముహూర్తమున ఉన్న) గ్రహమండలి స్థితి; *cast a* ~, వ్యక్తి జన్మకాలము మొ. సందర్భములందు తూర్పు క్షితిజముపై భూభ్రమణము యొక్క ప్రమాణములను లెక్కించి రాశిచక్రము వేయు. **horoscopIC(AL)** aa., **horoscopY**[1] n.

horrent, a. (poet.). నిక్కబొడుచుకొనిన, రోమాంచముతో కూడిన.

horrible, a. భయానకమయిన, ఘోరమయిన, దారుణమయిన, (colloq.) అమితమయిన, బాధాకరమయిన, సహ్యముకాని, అహ్లాదకరము కాని, as ~*le noise*, విపరీతముఖున శబ్దము; ~ *bore*, మిక్కిలి విసుగెత్తించు మనుష్యుడు; ~ *weather*, సహ్యముకాని వాతావరణము. ~leNESS n., ~LY[2] adv.

horrid, a. ఘోరమయిన, భయంకరమయిన; (poet., arch.) విషమమయిన, కంటకమయిన; colloq., as prec. ~LY[2] adv., ~NESS n.

horrify, v t. భీతిగొలుపు; నివ్వెరపోవునట్లు చేయు, అసహ్యము కలిగించు, సిగ్గుపడు తీయు. horriFIC a , horriFICATION n. (joc.).

horripilation, n. గాత్ర రోమాంచము; (చలి, భయము మొ.వాని వలన కలుగు) గగుర్పాటు, రోమాంచము.

horror, n. మహాభీతి, కంపము; తీవ్రద్వేషము, అసహ్యము. (Med.) వణకుట అను రోగలక్షణము; *the* ~*s*, (సంధిలో) భయవిహ్వలుడగుట; ~*-struck* or ~*-stricken*, నిర్ఘాంతపోయిన, భయభ్రాంతిచెందిన; భయంకర వస్తువు; *Chamber of H*~*s*, భయంకర దృశ్యములతో నిండిన ప్రదేశము (orig. Tussaud's waxwork exhibition లో అపరాధులు మొ.వారిని ఉంచిన గది).

hors, adv. & prep. బయట, వెలుపటి; ~*-concours*, బహుమతి కొరకు పోటీచేయని (ప్రదర్శన వస్తువు); ~*de combat*, pred. a., యుద్ధములో పాల్గొనని, యుద్ధమునందు దెబ్బతినని, అంగవైకల్యము పొందిన; ~*-d'œuvre* (pl. usu. *-s*), భోజనప్రారంభము నందుగాని మధ్యగాని వడ్డించు రుచ్యపదార్థము. [F]

horse[1], n. 1. గట్టి గిట్టలు, వ్రేలాడుచున్న జూలు, తోక గలిగి బరువులు మోయుటకు, వందెములకు, స్వారి చేయుటకు ఉపయోగించెడి చతుష్పాత్తు; గుర్రము, అశ్వము (*you may take a* ~ *to the water, but you can't make him drink*, ఇష్టము లేని పనిని ఎవరిచేతనుచేయించలేము అని అర్థమిచ్చు ఒక ఆంగ్ల సామెత); ముఖ్యముగా ఎదిగిన మగ గుర్రము, విత్తులు కొట్టబడని, విత్తులు తీసిన గుర్రము (cf. MARE, COLT); (collect. sing.) అశ్విక దళము; *high* ~, చిత్రవిచిత్ర విన్యాసములు చేయుటకు శిక్షణ పొందినట్టిది; *light* ~, తేలిక ఆయుధములుగల అశ్విక సైనికులు; SEA-~. 2. వ్యాయామశాలలో దుముకు అభ్యాసమునకు పనిచేయు ఎత్తైన దిమ్మ; సామానులు పెట్టుటకు ఉపయోగించు కాళ్ళు ఉన్న ఒక చట్రము, as *clothes-*~, గుడ్డలు తగిలించునట్టిది; (Naut.) అనేక విధములుగా ఉపయోగించు త్రాడు, ఊచ; (Mining) (బొగ్గు మొ. వాని పొరలో) మధ్యలో ఏర్పడు అడ్డంకి. 3. *To* ~, 'మీమీ గుర్రములు ఎక్కండి!' అను ఆదేశము; FLOG *a dead* ~; *grin*

through a ~-collar, ప్రాథమిక హాస్యమును అభ్యాసము చేయు; *look a gift-~ in the mouth,* తనకిచ్చిన కానుక బాగుగ లేదని ఆక్షేపించు; *mount, ride, the high ~,* డాబుసరిగ ప్రవర్తించు; DARK, WILLING, ~; *put the* CART *before the ~; eat, work, like a ~,* అమితముగా తిను, పనిచేయు; *on ~ back,* గుర్రము మీద ఎక్కి. **4.** *~ artillery,* తేలికగా కదలు వీలగు శతఘ్నులు; *~-block,* గుర్రమును ఎక్కుటకు ఆధారముగా వాడు రాతి, లేదా కొయ్య వేదిక; || *~-box,* గుర్రములను రైలులో, ఓడలో రవాణా చేయుటకు వాడెడి మూతబండి, పెట్టె, (joc.) క్రైస్తవ దేవాలయమునందలి ఒక కుటుంబసభ్యులు ఒకటిగా కూర్చుండుటకు వీలుగా ఏర్పరచిన ప్రత్యేక ఆవరణముతో కూడిన పెద్ద ఆసనము. *~-breaker,* గుర్రములను మచ్చికచేయువాడు, అశ్వ శిక్షకుడు; *~-chestnut,* తెలుపు, గులాబీ, ఎరుపు రంగుల పూలు గుత్తులు గుత్తులుగా పూయు పెద్ద చెట్టు —దాని పండ్లు, chestnut పండ్ల వలె ఉండి రుచి మాత్రము మిక్కిలి చేదుగా ఉండును, ఆముదాలు; *~-cloth,* గుర్రముపై కప్పుటకు వాడునట్టి వస్త్రము; ~-COPER; *~flesh,* గుర్రపు మాంసము; ~s, గుర్రముల సమూహము; *~-fly,* గుర్రములను బాధించెడి (వివిధ రకముల) కీటకము; || *H~ Guards,* ఆంగ్ల రాజ అశ్విక అంగరక్షక దళము, esp. *(Royal H.G.)* దానిలో రెండవ regiment; ఆ అశ్విక దళపు ముఖ్య కార్యస్థానము; ముఖ్యముగా Whitehall లోని ఒక భవనము; (also) సైన్యాధిపత్యము వహించిన సైనికాధికారులు; *~ hair,* గుర్రపు జూలు, లేదా తోకనుండి పొందిన వెంట్రుకలు; *~ latitudes,* ఈశాన్య వ్యాపారపవనముల ఉత్తరపు అంచున ప్రశాంతముగా ఉండు మండలము; *~-laugh,* పెద్దపెట్టున కఠోరముగా నవ్వెడి నవ్వు, నకిలింత వంటిది; *~leech,* ఒక పెద్దసైజు జలగ, తృప్తి ఎరుగని మనిషి; *~-mackerel,* mackerel మొ. జాతులకు చెందిన పెద్ద చేప(ల రకములు); *~man,* గుర్రపు రౌతు, అశ్వికుడు; *~-marines,* ఊహాకల్పిత అశ్విక నౌకాదళము, గగనకుసుమము వంటి పదము, (prov.)*tell that* (nonsense) *to the ~-marines,* కల్పితవిషయమును, అసత్యమును చెప్పువానిని గురించి అపహాస్యముగా అను మాట; *~-mushroom,* మోటు అయినను తినుటకు యోగ్యమయిన బోలుకాడ గల ఒకరకము కుక్కగొడుగు, **~ opera* (sl.), పాశ్చాత్త్య చలనచిత్రము; *~ play,* మిక్కిలి సంరంభముతో కూడిన వినోద క్రీడ; *~-pond,* గుర్రములకు నీరు పెట్టు, లేదా కడుగు సరస్సు, prov. రోత పుట్టించు మనుష్యుల తలలను కసి తీరునట్లు నీటిలో ముంచి నొక్కిపట్టి ఉంచదగిన చోటు; *~power,* యంత్రశక్తిని కొలుచు ప్రమాణము, (Mech.) సెకనుకు 550 foot-pounds పనిచేయు యంత్రము యొక్క శక్తి (abbr. *h.p.*); *~-race,* రౌతులెక్కిన గుర్రముల మధ్య జరిగెడి పందెము, గుర్రపు పందెము; *~-radish,* ఒకజాతి మొక్క, ఘాటుగా ఉండునట్టి దీని వేరును మసాలా ద్రవ్యముగా వాడుదురు); *~ sense,* (colloq.) సామాన్య వివేచనాశక్తి, సామాన్య వివేకము; *~shoe,* గుర్రపునాడము, అట్టి ఆకారముగల వస్తువు. (often attrib., as *~shoe table,* గుర్రపు నాడము ఆకారము గల మేజా); *~-tail,* గుర్రపు తోక (టర్కీలో అది ధ్వజముగాను పాదుషా పదవికి చిహ్నముగాను ఉపయోగము); గుర్రపు తోక ఆకారమున ఉన్న ఒక జాతి మొక్క; *~whip,* గుర్రములను కొట్టుటకు వాడెడి కొరడా, జాటీ, (v.t.) ఆ కొరడాతో మనుష్యులను శిక్షించు; *~woman* గుర్రముపై స్వారీ చేయు స్త్రీ. ~LESS a.

horse², v.t. & i. (వ్యక్తికి, లేదా బండికి) గుర్రములను పూన్చు లేదా కట్టు; (వ్యక్తిని) వీపుమీద ఎక్కించుకొని మోయు; కొరడాతో కొట్టుటకు ఒకనిని మరొకని వీపుపై నిలుపు; (intr.) గుర్రముఎక్కు, గుర్రముపై స్వారీ చేయు.

hors|y, a. గుర్రములకు, లేదా గుర్రపు పందెములకు సంబంధించిన, వాని విషయమై మిక్కిలి వ్యసనముగల, మిక్కిలి ఆసక్తిగల; అశ్వపాలకులయు, రౌతులయు దుస్తులను, భాషను అనుకరించెడి. ~ILY² adv., ~INESS n.

hortat|ive, a. ప్రేరకమయిన, ప్రబోధకమయిన, ఉత్తేజకరమయిన. ~ORY a.

horticulture, n. తోటలనుపెంచు కళ. **horticulturAL** a., **horticulturIST** n.

hortus siccus, n. ఒక క్రమములో వింగడించి పెట్టిన ఎండుమొక్కల సముదాయము; (fig.) ఆసక్తికలిగించని విషయములు మొ. వాని సంకలనము. [L]

hosanna, n. దేవుని స్తోత్రము చేయుచు అనెడి మాట, 'త్రాహి, త్రాహి' అను ప్రార్థన, స్తోత్రములకు సంబంధించిన ఘోష. (*Matt.* xxi. 9,15, etc).

hose, n., & v.t. **1.** (Collect. as pl.) మోకాలివరకు వచ్చు మేజోళ్ళు; *half-~,* అరమేజోళ్ళు, పొట్టి రకము; (with pl. ~s) చెట్లకు నీరుకట్టుట,మంటలుఆర్పుట మొ.వానికి ఉపకరించు రబ్బరువలె సాగు పొసుగొట్టము; || *~-tops,* పాదభాగములు లేని మేజోళ్ళు. **2.** v.t. ~ సమకూర్చు; పొసుగొట్టము సాయముతో తడుపు, లేదా నీరుకట్టు.

hosier, n. మేజోళ్ళు, చట్టపు అల్లికలు, మగ్గములో నేసిన లోపలి ఉడుపులు అమ్మువర్తకుడు. **hosiERY(1)** n.

hospice, n. (ముఖ్యముగా మతసంస్థలవలన ఏర్పడిన) ప్రయాణికుల విశ్రాంతిగృహము; || అనాథ శరణాలయము, ధర్మశాల, వ్యాధిగ్రస్తుల పోషణాలయము.

hospitab|le, a. అతిథులను, అభ్యాగతులను ఆదరించెడి, అట్లు ఆదరించు స్వభావముగల. ~LY² adv.

hospital, n. రోగులను, గాయపడినవారిని ఉపచరించు సంస్థ, ధర్మసంస్థ; (*Christ's H~,* పూర్వము లండన్‌లో నడుపబడుచుండిన పబ్లిక్ స్కూలు); వైద్యశాల, ఆసుపత్రి; (hist.) యాత్రికుల సత్రము; *~ fever,* సమ్మర్దముగల ఆసుపత్రులలో పూర్వము తరచుగా వచ్చుచుండిన ఒకరకపు సన్నిపాత జ్వరము; *H~ Saturday, Sunday,* స్థానిక వైద్యశాలల పోషణకై విరాళములు వసూలుచేయు దినములు (వీధులు మొ. వానియందు శనివారము, చర్చిలలో ఆదివారము). ~IZE v.t., ~izATION n.

hospitalism, n. ఆసుపత్రి విధానము, నిర్వహణము; ఆసుపత్రిలో పారిశుధ్యసంబంధమయిన లోటుపాట్లు.

hospitality, n. అతిథులను, అభ్యాగతులను ఆదరపూర్వకముగా ఆహ్వానించి సత్కరించుట, అతిథి సత్కారము, ఆతిథ్యము; *afford me the ~ of your columns,* మీ పత్రికలో నా లేఖను అచ్చువేయుడు.

hospital(l)er, n. మతసంబంధమైన ధర్మసంస్థ సభ్యుడు; (లండన్‌లోని కొన్ని వైద్యశాలలలో) మతోద్యోగి, chaplin; *Knights H~s,* క్రీ. శ. 1048 లో స్థాపింపబడిన) యోధసన్యాసుల సంఘము.

host¹, n. హెచ్చుసంఖ్య, పెద్దగుంపు (*of*; person *is a ~ in himself*, పలువురుచేయు పనిని తానొక్కడే చేయగల వ్యక్తి); (arch.) సైన్యము; (Bibl.) *Lord* (*God*) *of ~s* (armies), దేవసేనాపతి, *~(s) of heaven*, సూర్యుడు, చంద్రుడు నక్షత్రములు, (also) దేవతలు.

host², n. ఆతిథేయుడు, అతిథిని ఆదరించువాడు; ఒకనికి తనయింట బసయిచ్చి సత్కరించువాడు, పూటకూళ్ల ఇంటి యజమాని; *reckon without* one's ~, వ్యతిరేకత, కష్టములు మొ. వానిని లక్ష్యముచేయు; (Biol.) ఇతర జీవులకు ఆశ్రయభూతమయిన మొక్క, లేదా జంతువు, పరోపజీవులకు ఆశ్రయమగునట్టివి.

host³, n. Eucharist విందులో పవిత్రీకరింపబడిన రొట్టె, భగవత్ప్రసాదము.

hostage, n. జామీనుగా ఉంచబడిన వ్యక్తి; కుదువ, తాకట్టు; ~ *to fortune*, అదృష్టాధీనము, విధిచేత చిక్కినది, ఒకడు కోల్పోవదగిన వస్తువు, లేదా వ్యక్తి.

|| **hostel**, n. పూటకూళ్ల యిల్లు; విద్యార్థుల, లేదా ఇతరత్రా ప్రత్యేక తరగతికి చెందిన వారి వసతిగృహము; YOUTH ~, యువకుల వసతిగృహము.

|| **hostelry**, n. పూటకూళ్ల యిల్లు, సత్రము.

hostess, n. అతిథి సత్కారముచేయు స్త్రీ, ఆతిథేయి; పూటకూళ్లయింటి యజమానురాలు; AIR¹ ~, విమానమున ప్రయాణము చేయువారికి తోడ్పడు యువతి.

hostile, a. శత్రుసంబంధమైన, అమిత్ర భావముతో కూడిన, వైరభావముతోకూడిన; ప్రతికూలమయిన, విరుద్ధమయిన. ~LY² adv.

hostility, n. శత్రుత్వము; యుద్ధపరిస్థితి; (pl.) యుద్ధచర్యలు; (ఆలోచన మొ. వానిలో) ప్రతికూలత.

hostler, n. = OSTLER.

hot¹, a. & adv. **1.** అధిక ఉష్ణోగ్రతగల, వేడిగాఉన్న, వేడిమిని తెలుపుచున్న, వేడిమి అను భావమును కలిగించునట్టి, as ~ *fever, blush*, (of pepper etc.) కారముగాఉన్న, తీక్ష్ణమైన; తీవ్రమయిన అధికావేశముతో కూడిన, కోపముతోకూడిన; ఉద్రిక్తమయిన, ఉద్రేకజనకమయిన; (Hunt., of scent) బలమైన, ఘాటయిన; (fig. of news) తాజా, సరిక్రొత్త; || (colloq., of Treasury bills) ఇటీవలనే జారీచేసిన; (బంతి ఆటలలో దెబ్బ మొ. వి) ప్రతిస్పర్ధి ఎదుర్కొనుటకు కష్టమైన; (పోటీదార్ల పందెము, లేదా యితర వ్యాయామక్రీడలలో తప్పక గెలుచునని యితరులచే గట్టిగా విశ్వసింపబడెడి (*a ~ favourite*); (నృత్యసంగీతము) లయప్రధానమై దృతగతితో కూడిన, మిక్కిలి ఆడంబరముతో కూడిన; (sl., దొంగిలించిన నగలు, కరెన్సీ నోట్లు) తేలికగా గుర్తించుటకు వీలయిన,అమ్ముటకు వీలులేని); BLOW¹ ~ & *cold*; ~ & ~ (of food) వేడివేడిగా,పొగలు క్రక్కుచుండగా; *give it him ~*, గట్టిగా చీవాట్లువేయు, శిక్షించు; *make it, the place, too ~ for, to hold, him*, ఆ స్థలమును అతనికి సహింపరానిదిగాచేయు, కాళ్ళక్రింద నిప్పులుపోయు, నిలువలేకుండచేయు, ఊదరగొట్టు. **2.** adv. వేడిగా ఆతురతతో, కోపముతో. **3.** ~ *air*, (sl.), ప్రగల్భ ప్రలాపములు; ~ & *strong*, తీవ్రము(గా); *~bed*, ఎరువు కుళ్ళబెట్టి తయారుచేసిన మడి, (fig.) (దుర్గుణములు మొ. వి) వర్ధిల్లుటకు అనువగు తావు; ~ *blast*, కుంపటిలోనికి పంపు వేడిగాలి; *~-blooded*, అధికావేశముతో కూడిన, ఉడుకు రక్తముగల; *~-brained*, *~-headed*, శీఘ్రకోపియైన; ~ *cockles* (hist.), కళ్ళకు గంతలు కట్టుకొని తన్ను కొట్టిన వ్యక్తిని గుర్తించు ఒక పల్లె ఆట, ముక్కుగిల్లు ఆట వంటిది; *~ *dog* (colloq.), రొట్టెముడతలో మాంసముపెట్టి వండు ఒక వంటకము; *~-foot*, అతిత్వరగా, హడావిడిగా; *~head*, తొందరపాటు మనిషి, దుడుకుతనము గలవాడు; *~house*, అకాలములోను- అధికోష్ణ వాతావరణములోను మొక్కలను పెంచుటకై కల్పింపబడిన గాజుపలకలు కప్పిన మందిరము; *~-pot*, గొర్రె, లేదా గొడ్డు మాంసమును బంగాళాదుంపలు మొ. వానితో కలిపి గట్టిమూతవేసిన పాత్రలో ఉడకబెట్టి వండిన ఒక వంటకము; *~-press*, కాగితము, గుడ్డ మొ. వానిని ముడతలు పడకుండ నునుపైన పలకల మధ్య వేడిలోహపు రేకుల మధ్య ఒత్తుయంత్రము; (v.t.) కాగితము మొ. వానిని ఆ యంత్రములోపెట్టి ఒత్తు; *~-short*, (ఇనుము) వేడెక్కి పెళుసైన; ~ *spur*, దుందుడుకు మనిషి, (క్రీ.శ. 1403 లో మృతిచెందిన సర్ హెన్రీ పెర్సీకి వాడుకలోఉన్న మారుపేరు); ~ *stuff*, (sl.) శక్తిమంతుడు, సమర్థుడు, చాకచక్యము గలవాడు; సాహసి; ~ *water*, (fig.) ఇబ్బంది, చిక్కులు, అవమానము, అపాయస్థితి; ~ *well*, వేడినీటి బుగ్గ. ~LY² adv., ~NESS n.

hot², v.t. (colloq.). వేడిచేయు, వేడెక్కించు.

hotchpotch, -pot, n. కదంబము, కలగలుపు పులుసు (ముఖ్యముగా మాంసము, కాయగూరలు కలిసినది); (Law) (ముఖ్యముగా మరణశాసనము వ్రాయకుండ చనిపోయిన తండ్రి ఆస్తివిషయములో) సమానభాగములు చేయుటకు వీలుగా ఆస్తులను ఒకటిగాచేర్చుట; మిశ్రమము, కలగూరగంప.

hotel, n. ప్రయాణికులు మొ. వారికి భోజనాదులు సమకూర్చు చోటు; (సాధారణముగా పెద్ద) పూటకూళ్ల ఇల్లు.

hotelier, n. పూటకూళ్ల ఇంటి యజమాని. [F]

Hottentot, n. పూర్వము గుడ్ హోప్ అగ్ర ప్రాంతమున నివసించుచుండిన దక్షిణాఫ్రికా జనవర్గమునకు చెందినవాడు; (fig.) మందబుద్ధి, అసంస్కృతుడు. [Du.]

|| **hough**, n., & v.t. **1.** (పశువు) వెనుక కాలిలోని కీలు, పశువుల గుదికాలు; (సప్పు, colloq.). **2.** v.t. (పశువు) వెనుకకాలు విరుగగొట్టు. ~ER¹ n.

hound¹, n. వేటకుక్క (ముఖ్యముగా పసికట్టి వేటాడగలిగినది); *the ~s*, నక్కల వేటకు శిక్షణపొందిన కుక్కలమంద; MASTER *of ~s*, అసహ్యించుకొనదగిన వ్యక్తి, తుచ్ఛజనుడు; HARE & *~s*, అనెడి ఆటలో మొదటివాడు చల్లుకొని పోవుచుండిన కాగితపు తుంపులను అనుసరించి పోయి వానిని పట్టుటకు ప్రయత్నించు ఆటగాడు; ఒకజాతి చేప; *nurse ~, smooth~*, ఆ చేప రకములు; *~'s-tongue*, ఒకజాతి మొక్క. ~ISH¹ a.

hound², v.t. కుక్కవలె వేటాడు; వేటకుక్క సాయముతో వేటాడు; (కుక్కను లేదా fig. వ్యక్తిని) ఉసిగొలుపు, ప్రేరేపించు.

hour, n. గంట, దినములో 24 వ వంతు, 60 ని.ల కాలము; అనిర్దిష్టమైన కొద్దిపాటి కాలము; గడియారముచూపు కాలము; (pl.) (దైనిక చర్య మొ. వానికి ఏర్పరచిన) నిర్ణీత కాలము, as *office ~s are 10 to 3*; ఆఫీసు పనివేళలు 10 నుండి 3 వరకు; *at the eleventh ~*, చిట్టచివరి దశలో, చేతులుకాలిన తరువాత (*Matt.* xx); *small ~s*, తెల్లవారుజామున ఒంటిగంట, 2 గం. ల ప్రాంతపు కాలము; *good* or *early*, *bad* or *late*,

regular ~*s*, నిద్రలేచు కాలము, నిద్రపోవు కాలము; *the question of the* ~ (present time), ప్రస్తుత సమస్య; *in a good* ~, అదృష్టవశాత్తు; *in an evil* ~, దుర దృష్టవశాత్తు; క్రైస్తవుల ప్రార్థనకొరకు నిర్ణీతమయిన (దినములోని) ఏడు వేళలు; ఆ వేళలలో వారు చేయు ప్రార్థనలు; (Astron.) 15° రేఖాంశములు; ~*-circle*, మధ్యాహ్న వృత్తము, హోరావృత్తము (భూగోళ పటముపై ఇట్టి 24 వృత్తములు సాధారణముగా గీయబడి ఉండును); ~*-glass*, గడియారములో ఒక గంట కాలము గడచినట్లు సూచించు sand-glass; ~*-hand*, గడియారము మొ. వానిలో గంటలను చూపెడి ముల్లు, చిన్న ముల్లు.

houri, n. (మహమ్మదీయుల స్వర్గములోని) అచ్చర; కామోద్రేకము కల్గించెడి అందకత్తె.

hourly, a. & adv. గంట గంటకు (జరిగెడి, చేసెడి, గణించెడి); నిరంతరము(గా), తరచు (సంభవించెడి).

house[1], n. (pl. -*s*). **1.** మానవ నివాస యోగ్యమయిన భవనము, ఇల్లు, గృహము; (సాధారణముగా నిర్దేశమగు ఉపసర్గతో) వృత్తిస్థానము, as ALMS~, BAKE~, LIGHT[1]~, SUMMER~; ~ *of God*, క్రైస్తవుల దేవాలయము, పూజా మందిరము; వసతిగృహము, సత్రము (*a drink on the* ~, వసతిగృహము యజమాని ఖర్చుమీద త్రాగు పానీయము); *bow down in the* ~ *of Rimmon*, సంప్రదాయానువర్తనమునకై తన నియమములను బలిపెట్టు (2 *Kings* v. 18); ALE-~, COFFEE-~; EATING-~; PUBLIC ~, TIED, ~. **2.** జంతుశాల, గిడ్డంగి, as *hen*-~, STORE~, WARE-~). **3.** సన్యాసిమఠము. **4.** (Oxf. Univ.) *the H*~, క్రీస్తుచర్చి కళాశాల. **5.** పూట కూటియిల్లు, ఆ యింటి భోజనముచేయు విద్యార్థులు, పిల్లలు. **6.** (శాసనసభ, ప్రభుత్వ కార్యస్థానములు, పెద్ద పెద్ద సంస్థలు ఉపయోగించు) సభామందిరము (*H*~ *of* COMMONS, LORDS, *H*~*s of* PARLIAMENT; *make a H*~; కామన్స్ సభలో 40 మంది సభ్యులను హాజరువరచు; || *the H*~, (colloq.) వాణిజ్య వినిమయకేంద్రము, (euphem.) కర్మాగారము, (Pol.) కామన్స్ సభగాని, ప్రభువుల సభగాని (*a question was asked in the H*~); CLEARING-~; CUSTOM-~; || COUNTING,-~. **7.** నాటకశాల, (అందలి ప్రేక్షక బృందము) (*full* ~, ప్రేక్షకబృందముతో నిండినది); (నాటకాది) ప్రదర్శనము (*second* ~ *starts at 9 o'clock*, రెండవఆట తొమ్మిది గంటలకు ప్రారంభమగును. **8.** కుటుంబము, సంసారము, రాజవంశము (*the H*~ *of Windsor*, బ్రిటిషు రాజవంశము); వాణిజ్యసంస్థ. **9.** (astrol.). రాశి, ఆకాశమండలములో 12వ భాగము. **10.** ఇతర సాధనములు ఏవియు లేక కేవలము కాగితము పెన్సిలుతో మాత్రమే పెక్కుమంది కలిసి ఆడెడు ఒక ఆట; (Army sl.) ఒకరకపు జూదము. **11.** attrib. (జంతువులు) ఇంటిలో సాకిన, ఇంటికి తరచుగా వచ్చెడి, ఇంటిలో బాధించెడి, as ~*-cat*, ~*-fly*, etc. పెంపుడుపిల్లి, ఇంటిలో ముసిరెడు ఈగలు. **12.** ~ *of call*, కూలిపనికొరకు కూలివారు వేచిఉండు చోటు; వ్యక్తియొక్క ఉనికి, సమాచారము మొ.వి తెలియదగినచోటు, విచారణ కార్యాలయము; ~ *of cards*, పేకముక్కల మేడ; (fig.) దుర్బలపథకము, పునాది భద్రతలేని పథకము మొ. వి; ~ *of ill fame*, వ్యభిచారగృహము; || *H*~ *of Keys*, Manx శాసనసభలో ఒకశాఖ; ~ & *home*, (emphatic) స్వగృహము; ~*-to-*~, ఇంటినుండి ఇంటికి (సాగు, నడచు); BRING *down the* ~; *keep* ~, సంసారము పోషించు; *keep open* ~, ఎల్లరకును ఆతిథ్యమిచ్చు; *keep the* ~, ఇంటిని అంటిపెట్టుకొని ఉండు; బయటికి పోకుండు; *like a* ~ *on fire*, బలముగా, వేగముగా. **13** || ~*-agent*, (ఇళ్ల అమ్మకములోను, అద్దెకిచ్చుటలోను మధ్యవర్తిగానుండు బ్రోకరు; ~*boat*, కాపురము ఉండుటకు వీలైనది; ~*breaker*, పట్టపగలు దురుద్దేశముతో మరొకరి ఇంట దూరువాడు; (cf. BURGLAR), ప్రాతయిండ్లను పడగొట్టు కార్యమున నియుక్తుడు; ~ *dinner*, (క్లబ్బులలో సభ్యులకు అతిథులకు మాత్రము) పరిమితమైన విందు; ~*-dog*, ఇంటి కాపలాకాయు కుక్క; ~*flag*, ఒకసంస్థ తాలూకు ఓడపై ఎగురునట్టిది; ~*-flannel*, నేల మొ.వి తుడుచుటకు వాడెడు ముతకగుడ్డ, అలుకుగుడ్డ; ~*-keeper*, ఇంటి అజమాయిషీ చేయు స్త్రీ; (also) ఇల్లు, ఆఫీసు మొ. వాని కార్యకలాపము లను చూచుకొను వ్యక్తి; ~*keeping* (*good, bad, liberal, etc.*), (చక్కని, అస్తవ్యస్తమైన, ఉదారమయిన) కుటుంబ నిర్వహణము; ~*leek*, గోడలమీదను, ఇంటి కప్పులమీదను పెరిగెడి ఎర్రని పూలుపూయు ఒక మొక్క; ~*maid*, అతిథిసత్కారము నందును, శయ్యాగృహముల యందును నియమింపబడిన పనికత్తె, పరిచారిక; ~*maid's knee*, మోకాలి తండావేసి కూర్చుండుటవలన వచ్చు మోకాలివాపు; ~*master*, (of school boarding-~), బడికి సంబంధించిన వసతిగృహము, యజమాని; ~ *party* (of guests staying at country ~ etc.), పల్లెలోని ఇంటిలో చేరిన అతిథుల గోష్ఠి; || ~*-place*, పంట పొలములోని ఇల్లు మొ.వానిలో వాసయోగ్యమయిన భాగము; ~*-proud*, గృహాలంకరణలో ఎక్కువశ్రద్ధ వహించెడి; ~*-room*, ఇంటిలోని స్థలవసతి (*would not give it* ~*-room*, దానముగా ఇచ్చినను పుచ్చుకొనను); ~*-surgeon*, ~*-physician*, ఆసుపత్రి ఆవరణలోనే నివసించెడివాడు; ~*-to-*~ *collection* etc., ఇంటింటికి తిరిగి సెంవేర్చు, లేదా సేకరించు; ~*-top*, ఇంటి కప్పు, esp. *proclaim from the* ~*-tops*, మిక్కిలి బహిరంగముగా; ~*-trained*, (పెంపుడుజంతువులు) శుభ్రముగా ఉండునట్లు శిక్షణ ఇవ్వబడిన; ~*-warming*, నూతన గృహప్రవేశము; ~ *work*, పాత్రలు శుభ్రము చేయుట వంటావార్పు మొ. ఇంటిపనులు. ~FUL(2) n., ~LESS a.

house[2], v.t. & i. (వ్యక్తి మొ. వారికి) వసతి కల్పించు, నరకులను నిలువచేయు; (Naut.) తుపాకి మొ. వానిని భద్రమైనచోట ఉంచు; (పై తెరచాపలను) క్రిందికిదించు; ఇంటిలో (వసతి) తలదాచుకొను; (జనబాహుళ్యమునకు — ముఖ్యముగా గృహముల కొరత సమస్య తీర్చుటకు) గృహావసతి కల్పించు; (Carpentry) రంధ్రము మొ. వానిలో బిగించు.

household, n. ఇంటిలోని జనము, కుటుంబము, గృహపరివారము; (pl.) నాసిరకపు పిండి; || ~ *troops*, (రాజుగారి అంగరక్షక దళము); ~ *gods*, (Rom. Ant.) Lares, Penates అను గృహదేవతలు; (fig.) సంసారమునకు అవసరమయిన సామగ్రి; ~ *word*, బాగుగా వాడుకలో ఉన్న మాట, పేరు.

householder, n. గృహస్థు, (ముఖ్యముగా ప్రాచీనకాలములో ఓటుహక్కు కలవాడు); ఇంటి యజమాని.

housewife, n. 1. గృహిణి, ఇల్లాలు; (*good* ~, మంచిఇల్లాలు; *bad* ~, గయ్యాళి ఇల్లాలు). 2. సూది, దారము మొ. వి ఉంచెడి సంచి, లేదా పెట్టె. **housewifeLY**[1] a.

housewifery, n. గృహనిర్వహణ కుశలత, పొదుపరితనము.

housing, n. ఆస్తరణము, (రక్షణకో, అలంకారార్థమో) గుర్రముపై కప్పు వస్త్రము, గుర్రము జీనుక్రింద వేయు జూలుగుడ్డ.

Houyhnhnm, n. మనుష్య లక్షణములుగల గుర్రము (Swift రచితమయిన *Gulliver's Travels* అను కథలో వచ్చు పేరు).

Hova, n. మెడగాస్కర్‌లో పాలక జాతి వ్యక్తి.

hove. See HAVE.

hovel, n. పాక, కొట్టము, పెద్దఇంటి ఆవరణలోని ఒరిగెడి చిన్న ఇల్లు; గుడిసె; (ఇటుక ఆవము మొ. వానిమీది) శంఖ్వాకారపు నిర్మాణము.

hoveller, n. లైసెన్సులేని వైమానికుడు లేదా నావికుడు; ముఖ్యముగా ప్రమాదసమయము లందు సహాయమునకో, కొల్లగొట్టుటకో ముందుకు పోవువాడు.

hover, v.i., & n. (డేగ మొ. వి) ఆకాశములో ఒకేచోట చుట్టిచుట్టి తిరుగు; (ఒక వ్యక్తిని, లేదా స్థలమును) చుట్టిచుట్టి తిరుగుచుండు; n. పరిభ్రమణము, అనిశ్చితస్థితి.

how, adv. & n. 1. (సూటిగా లేదా డొంకతిరుగుడుగా ప్రశ్నించునపుడు) ఎట్లు, ఏవిధముగా, as ~ *does he do it?, ask him* ~ *he does it, tell him* ~ *to do it*, (ఒత్తి అడుగునపుడు); ~ *the deuce, devil, dickens*, ~ *ever*, ~ *on earth*; ~ *are you?*, ~ *do you do?*, ఎట్లున్నారు? క్షేమమా? మీ ఆరోగ్యస్థితి యెట్లున్నది?, ~ *is that for high, queer*, etc.? ఆశ్చర్యార్థకము; (colloq.) ~-*d'ye-do?*, ఏమి చేయుచుంటివి (తప్పుచేయుచుండగా పట్టుకొనిన యిక్కట్టు సందర్భములో); (Cricket) ~'*s that?*, అతడు out అయినాడా? లేదా?; ~ *now?*, ఏమిటి దీని అర్థము; ~ *so?*, అది అట్లేఅని నీవు ఎట్లుచెప్పగలవు?; *how is corn?*, ధాన్యముధర ఎట్లున్నది?; (డొంకతిరుగుడుగా, ఆలంకారికముగా) *told us* ~ *God was almighty*, భగవంతుడు ఎట్లు సర్వశక్తిమంతుడో మాకు చెప్పెను; (ప్రశ్నార్థకముగా, ఆశ్చర్యార్థకముగా-ఎంత పరిమాణము); ~ *far is it?*, అది ఎంత దూరము?; ~ *far it is!*, అది యెంత దూరమో!; *~ *many are there?*, అక్కడ ఎంతమంది ఉన్నారు?; ~ *many there are!*, అక్కడ ఎంతమంది జనము ఉన్నారు!; ~ *would you like it?*, అది నీకు ఎట్లున్నది?; ~ *he snores!*, అతడు ఎంతగా గురకపెట్టు చున్నాడు!; (సంబంధార్థక వ్యవహారములో) ఏవిధముగాఅయినను, ఎట్లయినను; *do it* ~ *you can?*, నీవు ఏవిధముగా అయినను చేయుము; *& ~! (sl.), = ఇంకను కొలెదు (ముఖ్యముగా వ్యంగ్యార్థములోను, అతిశయోక్తార్థములోను ప్రయోగము); *here's* ~!, నీ ఆరోగ్యము ఇచ్చుటకలదు, ఇదిగో! నీ ఆరోగ్యముకొరకు! (మద్యపానము చేయుచున్నప్పుడు అను మాట). 2. n ఒక పని జరిగిన విధము (*the* ~ *of it*). 3. ~ *be it*, (arch.), ఎట్లయినప్పటికిని; ~ *ever*, ఏదో ఒక విధముగా, ఎంతో కొంతవరకు, అయినప్పటికిని; (arch.) ఏది ఏమయినను, ~-EVER; ~ *soever*, ఏదో ఒక విధముగా, ఎంత అయినప్పటికిని; ~ *much*? (sl.) ఏమి, (ఒకడు అనిన మాటను తిరిగి చెప్పుమని అడుగుచు అనెడి మాట; ఉదా: *he plays the saxtuba*. అని యొక వ్యక్తి అన్నప్పుడు *plays the* ~ *much*? అని అతనిని అడుగ వచ్చును).

howdah, n. ఇద్దరు లేదా అంతకంటె ఎక్కువ మంది కూర్చుండదగినంత స్థలము కలిగి సాధారణముగా మేలుకట్టు కల ఏనుగు మీది ఆసనము; ఏనుగు అంబారీ. [Pers.]

howitzer, n. పొట్టి ఫిరంగి, ఎత్తయిన కోణములలో గురిపెట్టి తుపాకికంటె తక్కిన వేగముతో గుండ్లు వేయుటకు నిర్మితమయిన చిన్న శతఘ్ని.

howl[1], v.i. & t. (జంతువులు) కూయు, బొబ్బరించు; అరచు, కూతపెట్టు; (వ్యక్తి) బాధతో, లేదా అపహాస్యమునకు బిగ్గరగా అరచు, (శిశువు) బొబ్బలుపెట్టి ఏడ్చు; అట్లు బొబ్బలిడుచు మాటలాడు.

howl[2], n. (కుక్క, తోడేలు మొ.వాని) మొరుగుడు, కూత, అరుపు; బాధతో కూడిన పెద్ద అరుపు; అపహాస్యపు కేక; రేడియో సెట్టులో శ్రోతలకు ప్రతిబంధకముగా అప్పుడప్పుడు వినవచ్చు హోరు ధ్వని.

howler, n. (ద. అమెరికాలోని) ఒక జాతి కోతి; (sl.) సుస్పష్టమైన తప్పు, పెద్ద తప్పు.

‖**howlet**, n. (dial.), గుడ్లగూబ.

howling, a. అరచెడి, ఆక్రందించెడి; ~DERVISH; (Bibl.) ~ *wilderness*, భయంకరమైన నిర్జనప్రదేశము; (sl.) అమితమైన; స్పష్టముగా కనిపించెడి, *a* ~ *shame*, విపరీతమయిన అవమానము, మహావమానము.

hoy[1], n. (ప్రయాణికులను, సరకులను కొద్దిదూరము తీసికొనిపోవు) చిన్న ఓడ.

hoy[2], int. ఎహేయ్! (పిలుచునపుడు, పశువులను అదలించునపుడు వేయు కేక): (Naut.) కేకవేసి పిలుచునపుడు అనుమాట, 'హోయ్'.

hoya, n. *wax-flowers* అను తెల్లవి, తెలుపు, లేదా పసుపువన్నెల పూలుపూయు ఒకజాతి తీగ. [T. *Hoy*, gardener, d. 1821]

hoyden, n. అల్లరిపిల్ల, గయ్యాళిపిల్ల. ~-HOOD, ~ISM, nn., ~ISH[1] a.

hub[1], n. బండిచక్రపు నడిమిదిమ్మ: నాభి, బొడ్డు; (fig.) ప్రధానవిషయము, కీలకాంశము, కేంద్రస్థానము (esp. ~ *of the universe*, విశ్వకేంద్రము).

hub[2], **hubby**, n. (colloq.). మగడు, భర్త. [abbr.]

hubble-bubble, n. ఒకరకపు హుక్కా; గుడగుడ ధ్వని; తబ్బిబ్బు మాటలు.

hubbub, n. గడబిడ, అలజడి, దొమ్మి; రణగుణధ్వని. [Ir.]

hubris, n. దురహంకారము, నిర్లక్ష్యభావము; (Gk tragedy) పతనహేతువగు అత్యహంకారము. **hubristic** a. [Gk.]

huckaback, n. తళుపము, ముతక తుండుగుడ్డ, నారబట్ట.

huckle, n. తుంటి; గూను; ~-*back(ed)*, గూనివాడు, గూనుకలిగిన; ~-*bone*, తుంటి ఎముక, గూనుఎముక, (also) చతుష్పాత్తులలో ప్రేలికణుపు ఎముక.

huckleberry, n. (ఉ. అమెరికాలోని) ఒక జాతి పొట్టి berry పొద, ఆ చెట్టు పండు.

huckstler[1], n. వీధులలో తిరుగుచు సరకు అమ్మువర్తకుడు; జీతము డబ్బులకై పని చేయువాడు. ~ERY(2) n.

huckster[2], v.i. & t. బేరముచేయు, బేరమాడు; చిల్లరబేరము చేయు (lit. & fig.); కల్తీచేయు. ~ER[1], ~ESS[1], nn.

huddle, v.t. & i., & n. 1. గందరగోళము చేయు; గజిబిజిగా ప్రోగుపడు; (వస్తువులు మొ.వి) కలగూరగంపగా కలుపు; (~ *together, up, into, out of*) చుట్టచుట్టుకొను; (పని మొ. వానిని) తొందర తొందరగా, అడ్డదిడ్డముగాచేసి ముగించు; (intr.) ఒకరినొకరు

ఆనుకొని కూర్చుండు. 2. n. గందరగోళము, గడబిడ, అవ్యవస్థ, సందడి; *(రహస్య) సమావేశము, esp. *go into a ~ (with)* (sl.).

Hudibrastic, a. (Butler అను ఆంగ్లకవి వ్రాసిన) *Hudibras* అను వీరపరిహాసకావ్యము (1663–78) లో వాడిన ఛందస్సులో, లేదా శైలిలో వ్రాసిన.

hue¹, n. రంగు, లేతఛాయ; రెండు రంగులు కలువగా వచ్చు క్రొత్తరంగు. -huED² a.

hue², n. *~ & cry*; గావుకేక, అపరాధిని తరుముచు వేయు కేక; నేరస్థుని పట్టుకొనవలసినదని చేయు ప్రకటన.

huff¹, v.t. & i. బెదరించు, హడలగొట్టు; వేధించు, పీడించు; కోపముతెప్పించు; కోపపడు; (Draughts ఆటలో) తప్పు ఆడినందులకు (ఎదుటివాని పావును) తీసివేయు.

huff², n. కోపము, అలుక (*in a ~, take ~*); (Draughts ఆటలో) తప్పు ఆడినందుకు పావును తీసివేయుట. ~ISH¹, ~Y², aa., ~ILY², ~ishLY², advv., ~iNESS, ~ishNESS, nn.

hug, v.t., & n. 1. బిగ్గ కౌగిలించు, గాఢాలింగనముచేయు; (ఎలుగుబంటి) తన ముందరి కాళ్లమధ్య (మనుష్యుడు మొ. వారిని) గట్టిగా అదుము; (అకారణ రాగద్వేషములతో) ఆనందించు, అంటిపెట్టుకొనియుండు; (వ్యక్తిపై) అనురాగము ప్రకటించు; *~ on, for,* ఆత్మసంతుష్టిచెందు, తనకు తానే సంతోషించు; (సముద్రతీరము మొ. వానిని) అంటిపెట్టుకొనిఉండు; *~-me-tight,* గుత్తముగాఉన్న ఒక ఉన్నిజుబ్బా. 2. n. గాఢాలింగనము; కుస్తీలో ఒకపట్టు, esp. *Cornish ~.*

huge, a. బ్రహ్మాండమైన, మిక్కిలి పెద్దదయిన; అపరిమితమైన. ~NESS n.

hugely, adv. అపరిమితముగా, చాల ఎక్కువగా.

hugeous, a. (usu. joc.). అపరిమితమైన, బ్రహ్మాండమైన. ~LY² adv., ~NESS n.

hugger-mugger, n., a., adv., & v.t. & i. రహస్యము, ప్రచ్ఛన్నత; తబ్బిబ్బు, గందరగోళము;(a.) రహస్యమైన, ప్రచ్ఛన్నమయిన; తబ్బిబ్బైన, గందరగోళమైన; (adv.) రహస్యముగా, ప్రచ్ఛన్నముగా, చిందరవందరగా, గందరగోళముగా; (v.t.) దాచు, బయటపడకుండచేయు; మరుగుపరచు; (v.i.) గుట్టుగా ప్రవర్తించు, గందరగోళముచేయు.

|| **huggery,** n. barrister మొ.వారు attorney మొ. వారిని ఉద్యోగము కొరకు ఆశ్రయించు ఆచారము.

Huguenot, n. (hist.). ఫ్రాన్స్‌లోని ప్రొటస్టంట్ శాఖీయుడు.

***huh,** int. హుం! (ప్రశ్న, ద్వేషము మొ. వానిని సూచించు పదము).

hula, n. Hawai ద్వీపములోని స్త్రీల నాట్యము (also *hula-hula*).

hulk, n. సరకులు నిలువచేయుట మొ. వానికి ఉపయోగించు శిథిలనౌక యొక్క శరీరభాగము, (pl., hist.) చెరసాలగా ఉపయోగించు అట్టి భాగము; మిక్కిలి పెద్దదయిన ఓడ–సులభముగా నడపుటకు సాధ్యముకానిది; (fig.) భారీమనిషి, పెద్దరాశి.

hulking, a. లావైన, మోటైన;వికారమయిన.

hull¹, n., & v.t. 1. (బటాణీలు, చిక్కుడు గింజలు మొ. వాని) పైపొట్టు; (fig.) ఆచ్ఛాదనము, కప్పు. 2. v.t. పొట్టుతీయు.

hull², n. & v.t. 1. ఓడ మొ.వాని చట్టము; *~ down, ~* కనుపడనంతదూరమున, చాలదూరమున. 2. v.t. (torpedo మొ.వానితో) ఓడ చట్టమును కొట్టు.

hullabaloo, n. గలభా, కోలాహలము, గందరగోళము.

hullo, -loa, int. ఏమోయ్! సంబోధన చేయునపుడు ఆశ్చర్యము ప్రకటించునపుడు, పిలుపునకు – ముఖ్యముగా టెలిఫోనులో సమాధానము చెప్పునపుడు వాడెడు మాట.

hum¹, v.i. & t. (తేనెటీగ మొ. వానివలె) ఝుంకార ధ్వనిచేయు; ముఖ్యముగా సంకోచమును తెలుపుచు (usu. *~&haw* or *ha*) అస్పష్టమైన మర్మర ధ్వనిచేయు; (పెదవులు మూసికొని) కూనిరాగము తీయు; (colloq.) చురుకుగా ఉండు, as (*make things ~*); (sl.) కంపుకొట్టు; (v.t.) (పెదవులు మూసికొని) పలుకు, పాడు.

hum², n. (సంకోచము మొ.వానిని సూచించు) 'హుం' అను మర్మర (usu. *~s & ha's*) ధ్వని; ప్రశంస, ఆశ్చర్యము మొ.వి; (sl.) దుర్గంధము.

hum³, int. ఉహుం! (సంకోచము, అసమ్మతి మొ.వానిని సూచించు పదము).

hum⁴, n. (sl.). తమాషా, గమ్మత్తు, పరిహాసమునకై చేసినది, కపటము, నటన. [= HUMBUG]

human, a. & n. మనుష్యసంబంధమైన, as ~ *nature*; మానవ, as *~ race*, మానవజాతి, *~ creature*, మానవుడు; భగవంతునికి సంబంధించిన అనుటకు వ్యతిరేకముగా, as *to err is ~, to forgive divine*, తప్పుచేయుట మానవ సహజము, మన్నించుట దైవలక్షణము; మానవత్వముగల, మానవత్వము చూపెడి; as *more, less, than ~*; (n) మనుష్యుడు. ~NESS n.

humane, a. కనికరముగల, దయాళువైన; || *H~ Society*, నీటిలో మునిగి చనిపోవుచున్నవారిని రక్షించు సంఘము; *~ killer*, బాధకలుగకుండ పశువులను చంపు సాధనము; నాగరకతను, వికాసమును కలిగించెడి (సాహిత్యము మొ.వి, cf. LITERAE HUMANIORES). ~LY² adv., ~NESS n.

humanism, n. మానవీయ విషయాసక్తి, ప్రతి విషయమును (దైవిక దృష్టితో కాక) మానవ దృష్టితో విచారించు పద్ధతి, మానవతాదృష్టి, (ఏకైకవ్యక్తికి సంబంధించి కాక) సర్వమానవజాతిసంబంధ విచారము, మానవసేవా మతము; ముఖ్యముగా మానవతావాదుల– అనగా ప్రాచీన గ్రీకు, రోమను సాహిత్యాధ్యయనపరుల సాహిత్యసంస్కృతి.

humanist, n. మానవ స్వభావమును గూర్చి, మానవుల వ్యవహారములనుగూర్చి విచారించు శాస్త్రవేత్త; మానుష్యవాదాన్యనికుడు, (14-16వ శతాబ్దిలో) రోమన్, గ్రీక్ సాహిత్యములోను, పురాతత్త్వవిజ్ఞానములోను పండితుడు. humanistIC a.

humanitarian, n. & a. 1. మానవసేవామతమును ప్రతిపాదించువాడు, అందు విశ్వాసము కలవాడు, మానవసేవాపరాయణుడు. 2. adj. మానవసేవావ్రతభావములను కలిగిన, వానికి సంబంధించిన. ~ISM n.

humanit|y, n. మనుష్యస్వభావము; (pl.) మానవ లక్షణములు; మానవజాతి; మానవత్వము, భూతదయ; (pl.) ధర్మకార్యములు; *Religion of H~y*, మానవ సేవామతము, అతిమానుషశక్తిని నిరాకరించి మానవ సంఘేమమే ప్రధానమని ఎంచు మతము; *the ~ies*, ముఖ్యముగా లాటిన్, గ్రీక్ కావ్యపురాణాదికములో పాండిత్యము; లాటిన్ భాషాధ్యయనము.

humaniz|e, -is|e, v.t. & i. మానవత్వమును కలుగజేయు, మానవ లక్షణములను కూర్చు (*~ed milk*, చనుబాల వలె ఉండునట్లు తయారు చేయబడిన ఆవు పాలు); భూతదయ

అలవరచు(కొను), భూతదయ కలవాడగు. ~ATION n.

humankind, n. మానవజాతి.

humanly, adv. మానవుని వలె, మానవ పద్ధతిలో; మానవ సాధనసంపత్తితో; మానవ దృష్టిలో, మానవ సహజమయిన దయా స్వభావముతో.

humble, a., & v.t. 1. వినయముతోకూడిన, అణకువ కల, వినయమును ప్రదర్శించు, విధేయమయిన; (పూర్వము ముఖ్యముగా ఉత్తరములు వ్రాయుటలో) *your ~ servant,* భవద్విధేయ సేవకుడు; తక్కువ స్థితిలో నున్న! ఆడంబరము లేని, మామూలు స్థితిలో ఉన్న (వస్తువు); *eat ~ pie,* వినయపూర్వకముగా క్షమాపణ చెప్పుకొను, అణగిపడి యుండు; *~ plant,* అంటినపుడు ఆకులు ముడుచుకొను మొక్క. 2. v.t. విధేయునిగా చేయు, లొంగదీయు, నీచపరచు. ~NESS n., **humbLY²** adv.

humble-bee, n. తుమ్మెద, భ్రమరము.

humbug, n., & v.t. & i. 1. కపటము, నటన; మోసము; (as int.) చెత్త!; టక్కరి, ఆషాఢభూతి; peppermint చేర్చి చేసిన ఒకరకపు మిఠాయి. 2. v.t. మోసగించు, వంచించు; (v.i.) వంచకుడగు, వంచకుని వలె నడచుకొను, ప్రవర్తించు. **humbuggERY** n.

***humdinger,** n. (sl.). ఉత్తమ వ్యక్తి; లేదా వస్తువు.

humdrum, a. & n., & v.i. సర్వసాధారణమైన, నీరసమైన, మామూలు, మందకొడియయిన; n. సాధారణత్వము, మందకొడితనము; v.i. మామూలు పరిస్థితిలో సాగిపోవు. ~NESS n.

humer|us, n. (anat.). మానవుని భుజాస్థి, దండ ఎముక, ప్రగండిక, ఇతర ప్రాణులలో దానికి సమానమయిన యెముక. ~AL a., (also n., క్రైస్తవ మతాచార్యులు భుజము పై కప్పుకొను సిల్కు తువాలు).

humid, a. తేమగా ఉన్న, తడిగా ఉన్న, చెమ్మగా ఉన్న. **humidIFY** v.t., **humidITY** n. (*relative ~ity,* ఒక నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉండు సమగ్ర సేచనముతో పోల్చిచూచి నపుడు వాతావరణములో కన్పించు చెమ్మ).

humili|ate, v.t. చిన్నపుచ్చు, ఆత్మగౌరవమునకు భంగము కలిగించు; అవమానపరచు, సిగ్గుపరచు. ~atING² a., ~ATION n.

humility, n. అణకువ, నమ్రత, వినయము; సాధుత్వము, అమాయకత; దైన్యము, దీనస్థితి.

||hummel, a. (Sc.). (పశువులు మొ. వి) కొమ్ములు లేని.

humming, a.కృదర్థములలో; *~-bird,* రెక్కలతో ఝుంకారము చేసెడి పిట్ట; *~-top,* ఝంయ్ మని ధ్వనిచేయు బొంగరము.

hummock, n. మిట్ట, దిబ్బ, గుట్ట; (చిత్తడి నేలలోని) దిబ్బ; మంచు ప్రదేశములలో ఏర్పడిన దిబ్బ, గట్టు, తిన్నె. ~Y² a.

humoral, a. (med.). శరీర ప్రధాన ధాతువులకు సంబంధించిన; *~ pathology,* ధాతు ప్రవృత్తులలో వైషమ్యమే వ్యాధులకు హేతువను సిద్ధాంతము. ~ISM, ~IST, nn., ~istIC a.

humorist, n. పరిహాసశీలుడు, కొంటెకోణంగి; హాస్యప్రసంగము చేయువాడు, హాస్యనటుడు, హాస్య రచయిత. **humoristIC** a.

humorous, a. హాస్యపూరితమైన; కొంటెతనముతోకూడిన, వినోదకరమైన. ~LY² adv., ~NESS n.

humour¹, n. మానసికస్థితి, చిత్తవృత్తి, భావము; కోరిక, ఇచ్ఛ, as *in the ~ for fighting;* కొంటెతనము, హాస్యము, చమత్కారము; హాస్యమును ఆనందించు శక్తి; నవ్వు తెప్పించెడి కల్పన (శాబ్దికముగా తక్కువవది, చమత్కారముకంటె ఎక్కువ సానుభూతితో కూడినది); ~LESS a.; *out of ~,* అసంతుష్టి పొందిన, మనస్సు సరిలేని; *good, ill, ~* (temper), ప్రసన్నత్వము, అప్రసన్నత్వము; ~ED a.; *cardinal ~s* (hist.), మానవుని యొక్క శారీరక, మానసిక లక్షణములను నిర్ణయించునట్టి శరీరములోని నాలుగు ప్రధాన రసములు — అవి blood, phlegm, choler, melancholy; *aqueous* or *vitreous, ~,* కంటిలోని పారదర్శక ద్రవభాగములు.

humour², v.t. (వ్యక్తి, రుచి, స్వభావము మొ.వానిని) సంతోషపెట్టు, తృప్తిపరచు; పరిస్థితులను బట్టి మారు, సరిపుచ్చుకొని పోవు.

humoursome, a. చపలమయిన, చంచలమయిన, నిలకడ లేని; చిఱుబుఱు లాడెడి; తేలికగా కోపము వచ్చెడి. ~NESS n.

hump, n., & v.t. (ఒంటె మొ.వాని) మూపురము, కకుత్తు, గూను; (మట్టి మొ.వాని) గుండ్రని దిబ్బ, గుట్ట; (fig.) (పలి మొ. వానిలో) గడ్డుదశ, *(over the ~);* (sl.) నైరాశ్యము, దిగాలుపడిన స్థితి, *(it gives me the ~);* *~-back,* గూనివాడు; *~-backed,* a. గూను గలిగిన. 2. v.t. గుబ్బ ఆకారము కలిగించు; చికాకుపరచు, దిగులు పడజేయు; (Austral.) (మూట మొ.వానిని) బుజముపై కెత్తుకొను. ~ED², ~LESS, ~Y², aa.

humph, int. & v.i. హుఁ? (సందేహమును, అసంతుష్టిని సూచించు పదము); (v.i.) గుర్రుమను, 'హుఁ' అను.

humpty-dumpty, n. కురుచగాను, లావుగాను ఉండు మనిషి; (పిల్లల పాటలలో *H~,* అను మాటకు గల గ్రుడ్డు అను అర్థము ననుసరించి) ఒకసారి చేయిజారిన తరువాత మరివనికిరాని వ్యక్తి, లేదా వస్తువు; మాటలను సమర్థముగా వాడగలవాడు.

humpy, n. (ఆస్ట్రేలియాలో) గుడిసె.

humus, n. కాయగూరలు, ఆకు అలము క్రుళ్లి ఏర్పడు వచ్చి ఎరువు.

Hun, n. ఆసియాలోని ఒకరకపు దేశద్రిమ్మరి జాతి, హూణుడు (4, 5 వ శతాబ్దములలో యూరప్ దేశముపై దండెత్తి కొల్లగొట్టిన జాతి); (derog.) జర్మనీ దేశస్థుడు (ముఖ్యముగా ప్రష్యా ప్రాంతమువాడు). ~ISH¹ a.

hunch¹, v.t. వంచు, విల్లు ఆకారముగాచేయు, పైకి ఉబ్బునట్లుచేయు.

hunch², n. గూను; దళసరిగా ఉన్న ముక్క; *~ back(ed),* గూను (గల); *స్ఫురణవలన హఠాత్తుగా మనస్సులో తట్టిన విషయము. ~Y² a.

hundred, n. & a. నూరు, వంద, శతము (100, C),as *a ~ men, one ~ men, six ~ men, several ~ men, a ~ of them, one ~ of them, six ~ of them* or *of my friends, ~s of men, ~s of them, some ~s of* etc., సమస్తపదములలో— *the ~-&-first, six-~-&-ninth;* (also *~ & one*) చాలమంది, ఎంతోమంది, ఎన్నో; *not a ~ miles from* (joc.), చేరువగానే, దగ్గరలో; *a ~ per cent efficient,* సిద్ధాంతమునకు ఆచరణకు పూర్తిగా సరిపోవు; వంద పౌన్లు (డబ్బు), వందరూపాయలు; (chiefly hist.) (మండలములోని) ప్రత్యేక న్యాయస్థానము గల చిన్న విభాగము: CHILTERN HUNDREDS; *great, long, ~,* నూట

ఇరువది; ~ *of* BRICK[1]*s*; ~*weight*, 112 పౌన్లు బరువు (abbr. *cwt*); ~*s & thousands*, కేకులు మొ.వాని మీద అలంకారార్థము అంటించు సన్నని తీపి గోళీలు. ~FOLD n., ~TH[2] a. & n.

hung. See HANG.

Hungarian, a. & n. **1.** హంగేరీ సంబంధమైన; హంగేరీ దేశస్థులకు సంబంధించిన. **2.** n. హంగేరీ దేశస్థుడు; హంగేరీ భాష.

hunger[1], n. ఆకలి, క్షుద్బాధ; (fig.) ఉత్కటమైన వాంఛ, తీవ్రవాంఛ (*for, after*, etc.); *~-march*, నిరుద్యోగులు తమ దీనస్థితిని విన్నవించుకొనుటకై జరుపునట్టిది (*~-marcher*); *~-strike*, ఖైదీలు తమ్ము విడుదల చేయువరకు ఆహారము తీసికొనను నిరాకరించుట, అధికారుల, లేదా ప్రభుత్వ చర్యల పట్ల తీవ్ర నిరసనను తెలుపుటకు చేయు నిరాహారదీక్ష, నిరశనవ్రతము.

hunger[2], v.i. & t. ఆకలిగొనిఉండు, గాఢముగా వాంఛించు (*for, after*); v.t. (లొంగదీసికొనుటకు) పస్తుపెట్టు, ఆహారమీయకుండ మాడ్చు.

hungry, a. ఆకలిగొన్న (~ *as a hunter*); ఆకలిని వ్యక్తముచేసెడి, as *a ~ look*; ~ *rice*, (ప. ఆఫ్రికాలోని) జొన్నవంటి ఒకరకపు ధాన్యము; (fig) ఉత్సుకమయిన; ఆతురమైన; పేరాశగల; పేదవడిన, నిస్సారమైన (భూమి); ‖ *H~ Forties* (hist.), ఇంగ్లండులోని పేద ప్రజలు దురవస్థలపాలైన (10 సం.ల) కాలము (1840–9). hungriLY[2] adv., hungriNESS n.

hunk, n. కోసిన పెద్దముక్క; ఎగుడుదిగుడుగా ఉండు ముక్క; గూను.

‖ **hunkers,** n. pl. పిరుదు, తొడవెనుకభాగము, (esp. in phr. *on* one's ~), మోకాళ్ళు ముడుచుకొని చదికిలబడి కూర్చున్న.

hunks, n. లోభి, కృపణుడు, పిసినిగొట్టు.

***hunky-dory,** a. (sl.). దివ్యమైన, ప్రశస్తమైన, ఉత్కృష్టమయిన.

Hunnish. See HUN.

hunt[1], v.i. & t. (అడవి మృగములను) వెంటాడు, పక్షుల వేటకై పోవు; (trans.) ఆహారార్థమో, వినోదార్థమో వానినితరుము; వెదకు, అన్వేషించు (*after, for*); తరిమివేయు; వేటాడుటకు (గుర్రములను, కుక్కలను) వాడుక చేయు; ~ *down*, వేట జంతువును మూటుచేసిన గోతి వద్దకు తరుము; ~ *out*, వెదకి కనుగొను; ~ *up*, వెదకు; ~ *the hare, slipper, squirrel*, games.

hunt[2], n. వేట (lit. & fig); వేట జట్టు; ఒక జట్టుగా కలిసి వేటాడువారు; వేటాడు ప్రాంతము; ~ *ball*, (వేటజట్టులోని వారిచే ఈయబడినది).

hunter, n. వేటగాడు, (fig.) అన్వేషకుడు, వెదకువాడు (*fortune, place*, etc., -~); వేట గుర్రము; మీది అద్దము దెబ్బ తినకుండ ఆచ్ఛాదము వేసిన చేతి గడియారము. *half-~*, దాని వెలుపలి భాగమునకుఅట్టి ఆచ్ఛాదము కల చేతి గడియారము; *~'s moon*, కోతలకు తరువాత వచ్చు పున్నమి. huntrESS[1] n.

hunting, n. కృత్యర్థములలో; *~-box*, వేట సమయములో ఉపయోగించు చిన్న యిల్లు; ~COG[1]; ~-CROP; *~-ground*, వేటాడు ప్రాంతము (often fig.); *happy ~-ground(s)*, భవిష్యత్తులో పర్వడనున్న రాజ్యము, (బహుశః అమెరికనుఇండియన్లు భావించినది) వేటాడుటకు అనువయిన ప్రదేశము, (fig.); *~-horn*, వేటాడునపుడు ఊదు కొమ్ము బూరా; జీను ప్రక్కభాగమున దగ్గరగా నుండి పొడుచుకొని వచ్చు కొనలలో రెండవది.

huntsman, n. వేటగాడు; వేటకుక్కల మీద అజమాయిషీ చేయువాడు.

hurdle, n., & v.t. (తాత్కాలికముగా దడి మొ. వాని వలె ఉపయోగించు) కొయ్య చట్రము; పరుగు పోటీ (*~-race*) లలో మధ్యలో దూకవలె అవరోధముగా అమర్చిన చట్రము; (hist.) ఉరి తీయుటకు నేరస్థులను ఈడ్చుకొనిపోవు చట్రము; ప్రతిబంధకము; (v.t.) చట్రములతో దడి కట్టు.

hurdler, n. hurdle అను చట్రములు చేయువాడు; ప్రతిబంధకముల యేర్పాటుతోకూడిన పరుగుపందెము (hurdle-race) లో పాల్గొను వాడు.

hurdy-gurdy, n. తంబురావంటి ఒక తంత్రీవాద్యము; (colloq.) వీధిగాయకుల పియానో వాద్యము.

hurl, v.t., & n. **1.** (lit. & fig.) వడితో విసరు, రువ్వు; (Sc.) శకటములో కొనిపోవు. **2.** n. విసరుట, ప్రక్షేపము; (Sc.) శకటములో పోవుట.

hurley, n. (Ir.). hockey ఆటలో ఒక ప్రభేదము.

Hurlingham, n. (Used for) ~ ఉద్యానవనము, Fulham, ~ పోలోక్లబ్బు కార్యస్థానము.

hurly. n. (arch.). కోలాహలము. [as HURL]

hurly-burly, n. అల్లకల్లోలము, గల్లంతు, గలభా.

hurrah, -ray, int., n., & v.i జై, సెబాస్; ఉత్సాహ సంతోషాతిశయములను, ప్రశంసను సూచించు పదము; (n.) జయజయధ్వానము; (v.i) జై కొట్టు.

hurricane, n. ప్రభంజనము, తుపాను, (గంటకు 75 మైళ్లకు పైన వేగముతో వీచెడి) ప్రచండమైన తుపాను, ముఖ్యముగా వెస్ట్ఇండీస్ తుపాను (also fig.); *~-bird*, ఒకరకపు పక్షి, frigate-bird; ~ *deck*, తేలికయైన పడవమీది భాగము; ~ *lamp*, తుపాను సమయములోకూడ ఆరిపోకుండునట్లు తయారు చేయబడిన లాంతరు.

hurry[1], n. విపరీతమయిన తొందరపాటు, ఆతురత; పనివేగముగా చేయవలయుననెడి తపన; (నిషేధార్థమునందు, ప్రశ్నార్థమునందు) తొందరపాటుకు కారణము, తొందరపడవలసిన అవసరము; (colloq.) *you will not beat that in a ~*, దానిని కొట్టుట తేలిక (సులభము) కాదు; *shall not ask again in a ~*, మరల బుద్ధిపూర్వకముగా నేను అడుగను; *~-scurry*, adv., adj., & n., హడావిడిగా; (v.i.) హడావిడిగా పోవు.

hurry[2], v.t. & i. వ్యక్తి మొ. వానిని తొందరపెట్టు, తరుము; అత్యాతురతతో (ఒకని, ఒకదానిని) ఎత్తుకొనిపోవు (*away, along, into, into doing*, మొ. పదములతో); తొందరపడు; హడావిడిపడు; *~y up*, త్వరపడు. ~iedLY[2] adv., ~iedNESS n.

hurst, n. గుట్ట; సముద్రములోని, లేదా నదిలోని ఇసుకదిబ్బ; చిట్టడివితో కూడిన గుట్ట, చిట్టడివి.

hurt[1], n. గాయము, దెబ్బ; అన్యాయము, హాని. ~FUL, ~LESS, aa., ~fulLY[2] adv., ~fulNESS n.

hurt[2], v.t. & i. దేహమును గాయపరచు, నొప్పించు, బాధించు; హానిచేయు, నష్టపరచు; వ్యక్తిని, లేదా అతని మనస్సును మొ.వానిని నొప్పించు; (colloq.) నొప్పిపడు, నొప్పి చెందు (*does your hand ~?*).

hurtle, v.t. & i., & n. వేగముగా విసరు; చప్పుడుచేయుచు కదలు; సరభసముగావచ్చు;

(n.) గ్రుద్దు, ఒకదానికొకటి కొట్టుకొనుచున్న చప్పుడు.

husband¹, n. భర్త, పెనిమిటి; || (arch.) *good* ~, పొదుపరి; *bad* ~, దుబారా ఖర్చు చేయువాడు. ~HOOD, ~SHIP, nn., ~LIKE a.

husband², v.t. పొదుపుచేయు, మితవ్యయము చేయు; || (arch.) దున్ను. సాగుచేయు; (poet., joc.) పతిని సమకూర్చు; (rare) పరిణయమాడు, భర్తఅగు.

husbandman, n. రైతు, వ్యవసాయదారుడు.

husbandry, n. సేద్యము, వ్యవసాయము; *good* ~, పొదుపరితనము; *bad* ~, దుబారాతనము; జాగ్రత్తతోకూడిన నిర్వహణము.

hush¹, n. నిశ్చలత, నిశ్శబ్దము; ~ *money*, (నోరు కట్టివేయుటకు ఇచ్చు) లంచము.

hush², v.t. & i. సద్దు అణచివేయు, నిశ్శబ్దముగా ఉండునట్లుచేయు; ~ *up*, (వ్యవహారము) పైకి పొక్కకుండచేయు; మాట్లాడకుండు; esp. (as int.) ~!, ~*aby*, int. జోజో! పిల్లలను నిద్రపుచ్చునప్పుడు వాడు పదము; ~-*hush*, adj. phr., అతిగోప్యముగా ఉంచదగిన; ~-*ship*, నిడివి, వేగము, శతఘ్నుల శక్తి ఎక్కువగా ఉండునట్లు రహస్యముగా నిర్మించిన ఒకరకపు యుద్ధనౌక (cf. *Q-ship*).

husk, n., & v.t. 1. (కొన్ని పండ్ల, గింజల) పైపొర, పొల్లు, ఊక; ఒక వస్తువులో నిస్సారమయిన, నిరుపయోగమయిన పైభాగము; ఒకరకపు పశురోగము. 2. v.t. పొట్టుతీయు, దంచు.

husk|y¹, a. & n. పొల్లుతో కూడిన(ది); ఊకదంపుడు (విషయము); బొంగురుపోయిన, కర్కశమయిన (గొంతు); ~ILY adv., ~INESS n.; (colloq.) దృఢమయిన, బలిష్ఠమయిన (~ person).

husky², n. ఎస్కిమోజాతివారి కుక్క; (*H*~), ఎస్కిమోజాతి వ్యక్తి, లేదా భాష.

|| **hussar**, n. లఘు ఆయుధములను ధరించునట్టి అశ్విక దళమునకు చెందిన సైనికుడు (15వ శతాబ్దమున హంగరీ దేశమునకు చెందిన అశ్వికునిబట్టి వచ్చినది).

Hussite, n. John Huss (15వ శతాబ్ది Bohemian మతసంస్కర్త) అనుయాయి.

hussy, -zzy, n. చెడునడతగల స్త్రీ, గుణహీనురాలు, దుశ్శీలవతి; వ్యభిచారిణి; గయ్యాళి పిల్ల, పొగరుబోతుపిల్ల.

hustings, n. (1872 కు పూర్వము) పార్లమెంటుకు అభ్యర్థులను నిర్ణయించు కూటము; ఎన్నికతతంగము; ఇప్పుడు సకృత్తుగా లండన్‌లోని Guildhall లో సమావేశమగు న్యాయస్థానము.

hustl|e, v.t. & i., & n. 1. మోటుగా త్రోయు, పైబడు; వ్యక్తి మొ. వారిని ద్రొబ్బు, నెట్టు (*into, out of*, మొ. పదలతో); పమాత్రము మర్యాదలేకుండ ముందునకు త్రోయు; (v.i.) ఒకనిపై మొరటుగా త్రోయు, త్రోసికొని ముందునకుపోవు; త్వరపడు, తొందరపడు, గడబిడచేయు. 2. n. మోటుగా త్రోయుట, గడబిడచేయుట.

hut, n., & v.t. & i. 1. గుడిసె, కుటీరము; (Mil.) కలపతో నిర్మించిన సైనికుల తాత్కాలిక స్థావరము; ~-*circle* (Archaeol.), చరిత్రపూర్వయుగపు కుటీర స్థలమును సూచించు రాళ్ళ వలయము లేదా మృద్వలయము 2. v.t. (సైన్యములు మొ. వాని) తాత్కాలిక స్థావరములో విడియించు; (v.i.) ~లో బసచేయు. ~MENT n.

hutch, n. కుందేళ్లు మొ.వాని తాలూకు పెట్టెవంటి బోను; కుటీరము, చిన్నయిల్లు; గనులు త్రవ్వుట మొ.వానిలో ఉపయోగించు చిన్న బండి.

Huzoor, n. భారతీయులు తమపై ఉద్యోగులను సంబోధించునపుడు గౌరవవాచకము, సర్కారువంటిది. [Arab.]

huzza, int., n., & v.i. & t. (arch.). జయ! జయ! భళీ! సెబాష్! ; (v.i. & t.) ~ అను నినాదముచేయు, ~ నినాదముతో మెచ్చుకొను.

hyacinth, n. పలురకముల రంగులతోకూడిన—ముఖ్యముగా ధూమ్రనీల వర్ణముగల—గంట ఆకారముగల పూవులుపూయు మొక్కలజాతి; ~ పూవురంగు, నీలారుణము; విలువయిన ఒకరకము మణి, ఆరంజి రంగుకల జార్కానుమణి; అపోలో అను దేవత ప్రేమించిన ఒక యువకుని నామము.

Hyades, n. (pl.). Pleiades (కృత్తికానక్షత్రపుంజము) చేరువనున్న నక్షత్రపుంజము; వృషభిక, ఆర్ద్రానక్షత్రము; కృత్తికా నక్షత్రము.

hyaena. See HYENA.

hyaline, a. & n. అద్దమువలె స్వచ్ఛమైన; గాజు సంబంధమయిన; (n.: poet.) శాంతముగా ఉన్న సముద్రము; స్వచ్ఛాకాశము మొ.వి.

hyalite, n. opal రాళ్లలో వర్ణరహితమయిన రకము, క్షీరస్ఫటికము.

hyaloid, a. & n. (anat.). గాజువంటి; గాజువంటి పొర, (కంటిగ్రుడ్డుపైన పారదర్శకముగా ఉండునట్టిది).

hybrid, n. & a 1. రెండు వేర్వేరు జాతులకు, రకములకు చెందిన జంతువుల, లేదా మొక్కల సంకరమువలన పుట్టిన బిడ్డ, లేదా మొక్క; సంకరజాతీయుడు; (fig.) పరస్పరము సంబంధములేని అంశములు—ముఖ్యముగా భాషలు—చేరి యేర్పడిన వస్తువు, లేదా పదము. 2. adj. సంకరజాతికిచెందిన, సంకరమయిన, నానావిధముగానున్న; || ~ *bill* in Parliament, ప్రభుత్వపక్షపు, ప్రతిపక్షపు బిల్లులనుండి కొన్ని కొన్ని భాగములు, ముఖ్యాంశములు కలిపి తయారుచేసినది, (అట్టి బిల్లును ~ కమిటీకి refer చేయుదురు). ~ITY n.

hybridism, n. సాంకర్యము, సంకరస్థితి, సంకీర్ణత; సంకరజాతిని సృజించుట.

hybridiz|e, -is|e, v.t. & i. జాతులు మొ. వానికి సాంకర్యము కలిగించు; సంకరజాతి సంతానము నుత్పాదించు; (జంతువులు, లేదా మొక్కలు) తమలోతాము సాంకర్యముచెంది మిశ్రసంతతిని ఉత్పాదించు. ~ABLE a., ~ATION n.

hydatid, n. (path.). రోగఫలముగా జీవుల శరీరమునందు తోచు నీరువంటి ద్రవముచేరిన కోశము, జబ్బువలన ఏర్పడునట్టిది (ముఖ్యముగా ఏలిక పాములవలన—అవి అధికముగా ఉన్న భాగము).

Hyde Park, n. లండనులోని ఒక అందమయిన ఉద్యానవనము, అతినాగరకమయిన స్థలము, రాజకీయ సంబంధములయిన, ఇతర విధములయిన ప్రదర్శనలు జరిగెడి చోటు.

hydra, n. (Gk Myth). తెగకొట్టిన తలలు తిరిగి మొలుచునట్టి పెక్కుతలల పాము; (fig) తేలికగా పరిలించుకొనలేని కీడు; నిర్మూలించుటకు సాధ్యముకానిది; నీటిపాము; క్రొత్తనీటిలో కనిపించు ఒక చిన్నప్రాణి.

hydrangea, n. గుండ్రని గుత్తులుగ తెలుపు, నలుపు, ఎరుపు పూలుపూయు ఒక పూల మొక్కజాతి.

hydrant, n. (నీటి) గొట్టము, నాళిక, ముఖ్యముగా వీధిలో అమర్చినది, ప్రధాననాళిక (main) నుండి నీరు గ్రహించుటకు దీని ముఖమునకు hose గొట్టమును తగిలింతురు.

hydrate[1], n. (chem.). ఆర్ద్రి పదార్థము, జలాణుయుక్త పదార్థము; ఒక మూలపదార్థముతోగాని, మరియొక పదార్థముతోగాని జలము చేరుటవలన ఏర్పడు ఒక సంయోగ పదార్థము.

hydr|ate[2], v.t. జలముతో సంయోగము పొందు. ~ATION n.

hydraulic, a. & n. **1.** గొట్టములద్వారా కాని కాలువలద్వారా కాని కొనిరాబడిన నీటికి సంబంధించిన, జలశక్తిచే నడచెడి, as ~ *lift*; ~ *ram*, క్రిందుగా ప్రవహించెడి జలధారయొక్క గమనశక్తి మూలమున కొంత జలము దాని మునుపటి మట్టముకంటె పైకి ఎక్కునట్లుచేయు ఏర్పాటుకల స్వయంచాలక జలయంత్రము: నీటివలన గట్టిపడెడి (~ *cement*; ~ *press*, స్థితిజజలశక్తి యంత్రము). **2.** n. pl. ముఖ్యముగా చాలక శక్తి కలుగునట్లు ద్రవములను కొళాయి మొ. వాని మూలమున పంపునట్టి యేర్పాటులతో కూడిన జలయంత్రశాస్త్రము. **hydraulICALLY** adv., **hydraulICIAN** n.

hydr|ic, a. (chem.). హైడ్రోజన్‌తో కూడిన; హైడ్రోజన్ సంబంధమైన. ~IDE n.

hydro, n. (pl. *-s*). = HYDROPATHIC. [colloq. abbr.]

hydro-, comb. form (of Gk. *hudor* water) జల, (1) తరచుగా జలసంబంధమయిన అను అర్థములోను, (2) రోగముల పేర్లలో నంజును సూచించుటకు, లేదా రక్తసారద్రవము చేరుటచే రోగగ్రస్తమయిన అను అర్థమును వ్యక్తముచేయుటకును, (3) రసాయన శాస్త్రములో ఉదజనితో సంయోగించిన అనుఅర్థములోను వాడునట్టి ఉపపదము; ~*carbon*, హైడ్రోజన్ కార్బన్‌ల సంయోగ పదార్థము; ~*cephalus*, మెదడులోచేరిన నీరు; ~*cephalic*, ~*cephalous*, అట్లు నీరుచేరిన; ~*chloric*, హైడ్రోజన్, క్లోరిన్‌లు చేరియున్న సంయోగపదార్థము; ~*cyanic*, హైడ్రోజన్, సయనొజన్‌లు చేరియున్న సంయోగపదార్థము, ముఖ్యముగా హైడ్రోసయనిక్ అమ్లము; ~*dynamic(al)*, ద్రవములవలన కలిగినట్టి, లేదా ద్రవములమీద పనిచేసెడి శక్తులకు సంబంధించిన; ~*dynamics*, ఈ శక్తులకు సంబంధించిన శాస్త్రము; ~*electric*, జలశక్తిచే విద్యుత్తునుత్పాదించెడి, జలశక్తిచే ఉత్పాదితమయిన (విద్యుత్తు); ~*grapher*, భూజల శాస్త్రములో నిపుణుడు; ~*graphic(al)*, ఆ శాస్త్రమునకు సంబంధించిన; ~*graphy*, భూమిలోని జలభాగముల శాస్త్రీయ వివరణ, జలరాశి వివరణశాస్త్రము; ~*kinetic(s)*, జల, ద్రవచలన శాస్త్రము(నకు సంబంధించిన); ~*logy*, జలముయొక్క గుణములు, నియమములు మొ. వానిని వివరించు శాస్త్రము, జల ధర్మశాస్త్రము; ~*lysis*, జలచర్యవలన సంయోగపదార్థము విశ్లేషణమందుట, జలము విశ్లేషణమందుట; ~*mania*, జలమును కోరెడి వ్యాధి; ~*mechanics* (of liquids), జలయంత్రశాస్త్రము; ~*meter*, ద్రవముల (సకృత్తుగా ఘనపదార్థముల) విశిష్ట గురుత్వమును కొలుచు పరికరము, ద్రవవిశిష్ట గురుత్వ మాపకము; ~*metric*, ~*metry*, ద్రవముల విశిష్ట గురుత్వమునకు సంబంధించిన, ద్రవముల విశిష్ట గురుత్వమును కొలిచి నిర్ణయించుట; *hydrophane*, నీటిలో ముంచగా ఆ నీటిని పీల్చుకొని పారదర్శకతను పొందు ఒకరకము క్షీరస్ఫటికము, 'opal' అను రాయి, జలకాంతమణి; *hydrophone*, నీటిలోని ధ్వనితరంగములను గుర్తించు పరికరము; *hydrophyte*, ఒక నీటిమొక్క; *hydroplane*, జలాంతర్గామి పైకి లేచుటకును, క్రిందికి దిగుటకును తోడ్పడు చేప రెక్కవంటి భాగము, నీటిపై వేగముగా దూసికొనిపోవు ఒకరకపు మరపడవ (motor—boat), సముద్ర విమానము; ~*pneumatic*, జలము, వాయువు, ఈ రెంటి సంయుక్తచర్యతోకూడిన; ~*quinone*, quinone నుండి తయారుచేయబడి ఫోటో నెగటివ్‌ను డెవలప్ చేయుటలో వాడు ఒక పదార్థము; *hydrosphere*, భూమి ఉపరితలమునందలి జలము; *hydrostat*, నీటి ఉనికిని కనుగొనుటకు ఉపకరించునట్టి ఒక విద్యుత్ పరికరము; ~*therapeutic*, ~*therapy*, నీటితో జబ్బులను కుదుర్చు చికిత్సావిధానము, జలచికిత్స, తొట్టివైద్యము (దానికి సంబంధించిన); ~*thermal*, భూమి ఉపరితలముమీద వేడెక్కిన నీటిచర్యకు సంబంధించిన; ~*thorax*, ఊపిరితిత్తులలో నీరు చేరుటవలన వచ్చు ఉబ్బురోగము, రొమ్మునంజు, ~*tropism*, (మొక్కల) చెమ్మవైపు మొగ్గుచూపు, లేదా చెమ్మనుండి విముఖమై సాగు ప్రవృత్తి; ~*zoa* n. pl., jelly fish మొ. వానితో కూడిన ఒక జలచరజాతి.

hydrogen, n. రంగు, వాసనలేని- కంటికి కనబడని- మనకు తెలిసియున్న యెల్ల వస్తువులలోను మిక్కిలి తేలికయైన- వాయురూపముగు ఒక మూలపదార్థము, ఒక జలఘటకము, హైడ్రొజన్ (ఉదజని); ~ *bomb*, (also *fusion* or *thermo-nuclear bomb*), హైడ్రొజన్ పరమాణు కేంద్రముల వలన తయారగునట్టి, అపారశక్తిమంతమయిన బాంబు (ఉష్ణకేంద్రకమయిన బాంబు). **hydrogenOUS** a.

hydrogen|ate, v.t. హైడ్రొజన్‌తో సంయోగము పొందునట్లు చేయు. ~IZE v.t.

hydroid, a. & n. (zool.). hydra వంటి (మరొక జలజంతువు).

hydromel, n. తేనె, నీరు కలిపిన మిశ్రణము; *vinous* ~ (also *mead*), పులియబెట్టిన అట్టి మిశ్రణము. [L]

hydropathic, a. & n. **1.** hydropathy (జలచికిత్స) సంబంధమయిన. **2.** n. ~ చికిత్స లభించెడి ప్రదేశము.

hydropath|y, n. నీటిని శరీరము మీదను, లోపలను ప్రయోగించి చేయు వైద్యచికిత్సావిధానము, జలచికిత్స. ~IST n.

hydrophob|ia, n. జలద్వేషము, ముఖ్యముగా మనుష్యులలో పిచ్చికుక్కకాటు వలన కలుగు ఉన్మాదలక్షణము, అట్లు కలుగు ఉన్మాదము; (joc.) జలభీతి. ~IC a.

hydropic, a. జలోదర రోగ సంబంధమైన, నంజువ్యాధి సంబంధమైన.

hydroponics, n. మట్టి అవసరము లేకుండ రసాయన పదార్థములు కలిపిన నీటిలో మొక్కలను పెంచు శాస్త్రము.

hydropsy, n. (arch. or med.). నంజు, జలోదర వ్యాధి.

hydrostatic, a. & n. **1.** ద్రవబలసమతాస్థితికి, నిశ్చలద్రవముల ఒత్తిడికి సంబంధించిన; ~ *paradox*, ఆదర్శ ద్రవమును అది యెంత కొద్ది పరిమాణములో ఉన్నను దానికంటె ఎక్కువపరిమాణము కల ద్రవముతో సరితూగునట్లు చేయవచ్చునను సూత్రము; ~ *press* (also *hydraulic*, *Bramah's*, *press*), చిన్న నిలువుగొట్టమునుండి పెద్ద నిలువుగొట్టములోనికి జలమును పంపుట ద్వారా దాని ఒత్తిడిని పెంపుచేసెడి యంత్రము. **2.** n. pl. నిశ్చల ద్రవముల ఒత్తిడికి, సమతాస్థితికి సంబంధించిన యాంత్రిక శాస్త్ర విభాగము. ~AL a., ~alLY[2] adv.

hydrous, a. (chem., mineral.). జలసహితమయిన, జలముకల.

hydroxide, n. (chem.). ఒక మూలపదార్థము, లేదా ప్రమేయము (నీటితోకాక) హైడ్రొజన్,

ఆక్సిజన్‌లతో కలిసి యేర్పడు ఒక సంయోగ పదార్థము.

hyena, hyaena, n. సివంగి, దుమ్ములగొండి, కుక్కజాతికి చెందిన మాంసాహారపు జంతువు; *striped* ~, దయ్యము వంటి నవ్వు వంటి అరుపు కల ఒకజాతి సివంగి; క్రూరుడు, నిష్ఠురుడు; టాస్మానియా దేశపు పెద్దపులి; ~-*dog*, దక్షిణ ఆఫ్రికాలోని ఒకజాతి కుక్క.

hyeto- comb. form of Gk *huetos* rain, వర్షా-, as ~*graphy*, వర్షపాతమును పటములో చిత్రించు శాస్త్రము; ~*meter*, వర్షమాపకము.

Hygeia, n. ఆరోగ్యాధిదేవత; మూర్తాకారము దాల్చిన ఆరోగ్యము. **hygeiAN** a.

hygi|ene, n. ఆరోగ్య సూత్రములు, ఆరోగ్య శాస్త్రము, పారిశుద్ధ్య శాస్త్రము. ~**enIC-(AL)** aa., ~**enicalLY**[2] adv., ~**enICS**, ~**enIST**, nn.

hygro- comb. form of Gk *hugros* wet, fluid, ఆర్ద్ర-, as *hygrodeik*, ఆర్ద్రతామాపకము; ~*logy*, వాతావరణము మొ.వాని లోని ఆర్ద్రతాపరిశీలనశాస్త్రము; ~*meter*, వాయువు, లేదా అనిలములోని తేమను కొలుచుట కుపయోగించు పరికరము; ఆర్ద్రతామాపకము; ~*metric* a. ఆర్ద్రతకు సంబంధించిన; ~*metry* n. (వాయువులోని) ఆర్ద్రతామాపక శాస్త్రము; *hygroscope*, గాలిలో ఉన్న ఆర్ద్రతను కొలుచుటకు కాక సూచించుటకు మాత్రమే ఉపకరించు పరికరము; ~-*scopic*, ఆ పరికరమునకు సంబంధించిన, ఆర్ద్రతను ఇముడ్చుకొను ప్రవృత్తికల.

Hyksos, n. pl. ఈజిప్టులోని పశుపాలక జాతి రాజులు (క్రీ. పూ. 2000 ప్రాంతము).

hylic, a. ద్రవ్యసంబంధమయిన, ద్రవ్యరూపమయిన.

hylo-, comb. form. of Gk. *hule* matter, ద్రవ్యసంబంధి,as~*morphism*, ఆదిమ భౌతిక ద్రవ్యమే విశ్వసృష్టికి ఆదికారణమను సిద్ధాంతము; *hylotheism*, భగవంతునికి, భౌతిక ద్రవ్యమునకు అభేదమును ప్రతిపాదించు వాదము; *hylotheist*, n. పై వాదమును అంటిపెట్టుకొని యుండువాడు; ~*theistic* a. పై వాదమునకు సంబంధించిన; ~*zoism*, భౌతికవాదము; ~*zoism* n., ~*zoist(ic)*, ~*zoic*, materialism a.

Hymen[1], n. (Gk & Rom. Myth.) వివాహాధిదేవత. **hymeneAL** a., **hymeneallLY**[2] adv.

hymen[2], n. (anat.). యౌవనోదయ కాలమున కన్యయొక్క యోని ముఖమునకు అడ్డముగా ఉండు పొర, యోనిచ్ఛదము.

hymeno-, comb. form. of Gk. *humen* membrane, పలుచని మాంసపు పొరతో కూడిన, as~*optera*, n. pl., పొరవలెఉండు నాలుగు పలుచని రెక్కలతోకూడిన ఒక పెద్ద కీటకజాతి; ~*opteral*, ~*opterous*, aa.

hymn, n., & v.t. & i. **1.** భజనకీర్తన-ముఖ్యముగా పూజావసరములందు ఛందోబద్ధముగా పాడునట్టిది; భగవంతుని, లేదా ఉన్నత వ్యక్తిని స్తుతించుచు పాడెడుపాట; ~-*book*, (భగవత్) స్తోత్రగ్రంథము. **2.** v.t. పాటలలో భగవంతుని కీర్తించు, సంకీర్తనము చేయు; (v.i.) సంకీర్తనలుపాడు. **hymnIC** a., **hymnIST** n.

hymn|al, a. & n. సంకీర్తన సంబంధమయిన; (n.) సంకీర్తన గ్రంథము. ~**ARY**[1] n.

hymnod|y, n. సంకీర్తనగానము, సంకీర్తనల రచన. ~**IST** n.; సంకీర్తన సంచయము, లేదా స్తోత్రమాల.

hymnographer, n. సంకీర్తనకారుడు, స్తోత్రకారుడు.

hymnology, n. సంకీర్తనల రచన, స్తోత్ర వ్యాసంగము; స్తోత్రమాల. **hymnologIC** a., ~**IST** n.

hyoid, a. & n. (anat.). **1.** ~ *bone*, గడ్డమునకు thyroid మృదులాస్థికి నడుమనుండు నాలుక యెముక; తత్సంబంధమైన. **2.** n. నాలుక యెముక, జిహ్వాస్థి.

hyoscyamine, hyoscine, nn. (తాత్కాలిక బాధోపశమనము చేయు ఔషధములలో వాడెడు) విషపుమొక్కలనుండి తీసిన ఒక క్షారపదార్థము.

hyp. See HIP[3].

hypaethral, -pethral, a. పైన కప్పులేని, ఆరుబయటి.

hypallage, n. (gram.).ఒక ప్రమేయములోని రెండు అంశముల సహజ సంబంధముయొక్క వ్యత్యయము; ఉదా. *apply water to the wound* అనుటకు మారుగా *apply the wound to water*, అని తారుమారుచేసి చెప్పుట. [LL]

hyper-, pref. అతి, అమిత, అత్యంత; (~*sensitive* etc.).

hyperaesth|esia, n. (Path.) నరములు మిక్కిలి చురుకుగా పనిచేయు వ్యాధి; తేలికగా చలించిపోవు లక్షణము. ~**etIC** a.

hyperbation, n. ప్రాధాన్యము తెలుపుటకై వాక్యములోని పదముల సహజ సంయోజన క్రమమును మార్చుట, విపర్యయాలంకారము, ఉదా. The famous tree stood here అనుటకు మారుగా Here stood the famous tree అనుట.

hyperbola, n. (geom.). శంకువును దాని శిఖరమువద్ద కాక మరెచటనైనను ఒక సమతలము ఖండించినపుడు ఏర్పడు సదృశ వక్ర రేఖలతోకూడిన ఆకృతి (ఆ సదృశ వక్రరేఖలను *branches of* ~, అందురు), అతిపరవలయము (cf. ELLIPSE). **hyperbolIC** a.

hyperbol|e, n. (rhet.). అక్షరశః పరిగణింప నుద్దిష్టముగాని అత్యుక్తి, అతిశయోక్తి అలంకారము. **hyperbolICAL** a., **hyperbolical-LY**[2] adv., ~**ISM**, ~**IST**, nn.

hyperborean, a. & n. భూమండలము యొక్క అత్యుత్తర ప్రదేశమునకుచెందిన (వ్యక్తి) లేదా (colloq.) ఒక దేశముయొక్క అత్యుత్తర ప్రదేశ (వాసి); (Gk Myth) ఉత్తర దిగ్వాయుమండలమున కావల సూర్యరశ్మియు, సమృద్ధియుకల ఒక ప్రాంతమున జీవించుచున్నట్లు ఊహింపబడుచున్న ఒక జాతి వ్యక్తి.

hypercatalectic, a. (pros.). ద్విగణ సహితమయిన పద్యపాదములో తుదిగణముమీద అదనముగా ఒక అక్షరము చేరిన, అధికాక్షర సహితమయిన (పద్యము).

hypercritic|al, a. (ముఖ్యముగా అల్పదోషముల విషయమై) స్తనశల్య పరీక్షచేసెడి, దోషైకదృష్టితో కూడిన, అతిసూక్ష్మ విమర్శ చేసెడి. ~**alLY**[2] adv., ~**ISM** n., ~**IZE** v.t. & i.

hypermetric(al), aa. అదనపు అక్షరముకల (పద్యము), అధికమయిన (అక్షరము).

hypermetr|opia, n. దూరపు చూపులో లోపము. ~**opIC** a.

hyperphysical, a. అతి భౌతికమయిన, అలౌకికమయిన.

hypersthene, n. pyroxene వర్గమునకు చెంది, orthorhombic శిలలు ఏర్పడుటకు కారణమయిన ఒకరకము ఖనిజము.

hypertens|ion, n. అత్యధికమైన రక్తపుపోటు. ~**IVE** a.

hypertroph|y, n. అధిక పోషణవలన శరీరములో అవయవము మొ.ది పెద్దదగుట. **hypertrophIC**, ~**iED**[2], aa.

hypethral. See HYPAETHRAL.

hyphen, n., & v.t. 1. రెండు పదములను ఒకటిగా కలుపుటకు పంక్తి చివరనున్న పదము యొక్క భాగమును తరువాతి పంక్తిలో చేర్చవలయునని సూచించుటకు, లేదా ఒక పదమును భాగములుచేసి చూపుటకు ఉపయోగించు (-) అను గుర్తు, మాటలాడునపుడు రెండు అక్షరముల మధ్యనున్న స్వల్పవిరామము. 2. పదములను (-) అను గుర్తుతో కలుపు, సమస్తపదమును (-) అను గుర్తుతో వ్రాయు.

hyphenate, v.t.=prec. vb. (*~d Americans*, జర్మను అమెరికనులు, ఐరిష్ అమెరికనులు మొ.వారు.

hypno- (bef. vowel *hypn-*), comb. form of Gk *hupnos*, నిద్రా—, as: *~ genesis*, నిద్ర తెప్పించుట. *~ genetic* a., నిద్ర తెప్పించెడి; *~logy*, యోగనిద్రాశాస్త్రము. అచ్చుల ముందు *hypn* - అగును.

hypnosis, n. (pl. *-oses*). కృతకముగా కల్పింపబడిన నిద్ర, యోగనిద్రాస్థితి.

hypnotic, a. & n. 1. యోగనిద్రా సంబంధమయిన. యోగనిద్ర కలిగించెడి. 2. నిద్ర తెప్పించెడి వస్తువు, hypnotism ప్రభావములో ఉన్న వ్యక్తి.

hypnot|ism, n. కృతకనిద్రా స్థితి, యోగనిద్రా స్థితి, సమ్మోహిత స్థితి, అట్టి నిద్రను కల్పించుట. ~IST n., ~IZE v.t.

hypo, n. (photog.). పూర్వము hyposulphite of soda అనబడుచుండిన ఒక లవణము. ప్రస్తుతము దీనిని thiosulphite of soda అనుచున్నారు. బింబమును స్థిరీకరించుటకు దీనిని ఉపయోగింతురు. [abbr.]

hypo-, pref. (bef. vowel *hyp-*) క్రింది-, స్వల్ప-, (Chem.) సామాన్య నామము కల ఆక్సిజన్ సంయోగ పదార్థముల శ్రేణికంటె క్రింది తరగతి సంయోగపదార్థముల పేర్లకు ఉపపదముగావాడు పదము. ఉదా. Sulphurous acid- H_2SO_3 Hypo Sulphurous acid H_2SO_2; *hypoblast*, భ్రూణావరణము లోని జీవకణముల అడుగు పొర; *~branchial*, మొప్పలు అనెడి చేపల శ్వాసావయవముల అడుగున ఉండునట్టి; *~cycloid*, ఒక వృత్తరేఖ యొక్క లోని పరిధిని అంటి ముట్టుక వృత్తరేఖ ఉన్నచో అందు ఒక నిర్దిష్ట బిందువును చిత్రించు వక్రరేఖ, అంతర్వృత్త కల్పకము; అంతశ్చక్రజము. *~gastrium*, కడుపులో మిక్కిలి క్రింది భాగము, పొత్తికడుపు. *~geal*, *~gean*, aa., భూగర్భస్థమయిన; *hypogene*, (శిలల విషయములో) ఉపరితలమునకు అడుగున ఏర్పడిన (రాళ్ళు మొ.); *~geum*, pl. *~gea*, భూగృహము, నేలమాళిగ; *~glossal* (*nerve*), నాలుక మీద చాలకనాడి; *~gynous* (Bot.), పూవు నందలి గడిమిదిమ్మెకు లేదా అండాశయము నకు అడుగున ఉన్న; *hyponasty* (Bot.), మొక్కలలోని భాగములు మిక్కిలి వేగముగా అధోముఖమై పెరుగు ప్రవృత్తి; *~phosphite*, హైపోఫాస్ఫరస్ ఆమ్లము యొక్క లవణము; *hypostyle*, స్తంభముల మీద నిలచిన కప్పు గల; *~trachelium*, స్తంభపు శిరోలంకారమునందలి క్రింది భాగము.

hypocaust, n. (Rom. Ant.). గది మొ.వానిని వెచ్చజేయుటకై నెగడునుండి వచ్చిన వేడిమి ప్రోగుపడుటకు వీలుగా నేల అడుగున వదలి పెట్టిన ఖాళీస్థలము.

hypochondr|ia, n. అకారణమగు దిగులు, ఆరోగ్యము గూర్చిన అనవసరపు ఆందోళన. ~IASIS n.

hypochondr|iac, a. & n 1. అకారణ నిర్వేదముతో కూడిన, ఆ వ్యాధిసంబంధమయిన. 2. n. ఆ వ్యాధిగ్రస్తుడు. ~iacAL a., ~iacalLY[2] adv.

hypocoristic, a. (gram.). ముద్దుపేరు వంటి.

hypocrisy, n. దంభాచారము, మోసము, నటన.

hypocrite, n. దంభాచారుడు, వంచకుడు. hypocriticAL a., hypocriticalLY[2] adv.

hypoderm|ic, a. & n. 1. (Med., of drugs etc.) చర్మము క్రిందికి ప్రవేశపెట్టిన, as *~ic injection*, మందును చర్మము క్రిందికిపంపు ఇంజక్షను; *~ic needle, syringe*, ఆ ఇంజక్షను ఇచ్చునపుడు వాడెడు సూది, సిరంజి; (Anat.) చర్మముక్రిందనున్న. 2. n. మందును చర్మముక్రిందికిపంపు ఇంజక్షను, అందుకు వాడెడు సిరంజి. ~icalLY[2] adv.

hypostas|is, n. (pl. *~es*). 1. (med.). శరీరావయవములలో రక్తాధిక్యము. 2. (metaphys.) ఉపాధులకంటె భిన్నమయిన, వాని వెనుకనేయున్న శుద్ధసత్వము, మూలతత్వము. 3. (theol.) క్రీస్తుయొక్క మూర్తిత్వము, భగవంతుని వ్యక్తిత్వము. hypostatiC(AL) aa., hypostaticalLY[2] adv., ~IZE(3), hypostatIZE(3), v.t. (metaphys.);

hypotens|ion, n. తక్కువ రక్తపుపోటు, రక్తపు పోటులో మాంద్యము. ~IVE a.

hypotenuse, n. కర్ణము, లంబకోణ త్రిభుజములో లంబకోణమునకు ఎదురుగానుండు భుజము.

hypothec, n. (Rom. & Sc. Law). అప్పుతీసికొనినవాని వస్తువునకు కల్పింపబడిన చట్టబద్ధమయిన రక్షణ. hypothecARY[1] a.

hypothec|ate, v.t. కుదువపెట్టు, తనఖాపెట్టు, అడమానముపెట్టు. ~ATION n.

hypothesis, n. (pl. *-theses*). ఒక విషయమునుగూర్చి చర్చింపవలసినపుడు దాని యాదార్థ్యమును గూర్చి నిష్కర్షలేకయే చర్చకు ఆధారముగా ప్రవేశపెట్టిన ప్రతిపాదన, లేదా గవేషణకు ప్రారంభముగా ప్రవేశపెట్టినది, ఆధారరహితమయిన అభ్యూహము; ఊహాప్రతిజ్ఞ. hypotheti'C(AL) aa., hypotheticalLY[2] adv.

hypothesize, -ise, v.i. & t. ఊహకు ఆధారముగా ఏర్పడు; (trans.) ప్రతిజ్ఞను కల్పించు, ప్రతిపాదించు.

hypso-, comb. form. of Gk *hupsos*, ఎత్తు, as: *~graphy*, భూగోళశాస్త్రములో ఎత్తయిన ప్రదేశముల పరిశీలనకు సంబంధించిన విభాగము; *~meter*, ప్రదేశముల యెత్తును కనుగొనుటకు ఉపయోగించు పరికరము; *~metric(al)*, aa.; *~metry*, ప్రదేశముల యెత్తును కొలుచు శాస్త్రము.

Hyrax, n. సీమకుందేలువంటి ఒక స్తనంధయ జంతుజాతి, సిరియాలోని rock-rabit, ద. ఆఫ్రికాలోని rock-badger అజాతి జంతువులలో చేరును.

hyson, n. ఒకరకపు ఆకుపచ్చని చీనాదేశపు తేయాకు.

|| **hy-spy, I spy,** n. ఒకరకపు దాగుడుమూత లాట.

hyssop, n. పరిమళభరితమై గుబురుగా పెరిగెడి ఒకజాతి మొక్క, పూర్వము మందులలో వాడెడివారు. (Bibl.) ఒకజాతి మొక్క, యూదుల మతసంబంధమయిన కర్మకాండలలో దీని రెమ్మలతో నీరు చిలుకరింతురు; పవిత్ర స్నానసందర్భమున ప్రోక్షించుటకై దీని రెమ్మలతో చేసిన కూర్చము.

hysteresis, n. (phys.). అయస్కాంతీకరింపు శక్తికంటె అయస్కాంత ప్రరోచనము వెనుకబడియుండుట, అయస్కాంతశక్తి భిల్యము.

hysteria, n. (ముఖ్యముగా స్త్రీల) నాడీ

మండలము యొక్క కార్యనిర్వహణలో కలుగు విపర్యయము. అపస్మారము, వణకు మొ. లక్షణములు గలది. సాధారణముగా నైతిక, బౌద్ధిక ఉద్వేగములతోబాటు దీని చికిత్స జరిగెడిది. (పూర్వము గర్భకోశ సంబంధమయిన రోగముగా దీనిని పరిగణించెడివారు), అకారణమగు చికాకు.

hysteric, a. & n. 1. = foll. 2. n. pl. hysteria వ్యాధిలో వచ్చు అపస్మార స్థితి.

hysterical, a. hysteria సంబంధమయిన; hesteria వ్యాధిగ్రస్తమయిన; అమితావేశ స్వభావముగల. ~LY[2] adv.

hystero-, comb. form of Gk *hustera*, గర్భ–, స్త్రీల గర్భాశయ సంబంధమయిన–, as: ~*genic*, హిస్టీరియా వ్యాధికారకమయిన; ~*geny*, హిస్టీరియా వ్యాధిని కలిగించుట; ~*logy*, గర్భాశయశాస్త్రము; ~*tomy*, గర్భాశయములో చేసెడి శస్త్రచికిత్స.

hysteron proteron, n. (Gram.). చివర రావలసిన దానిని ముందుచెప్పు అలంకారము, క్రమ విపర్యయాలంకారము. [LL]

I

I[1], i, (pl. *I*s, I's). ఆంగ్ల వర్ణమాలలో 9వ అక్షరము; రోమన్ సంఖ్యలలో I లేదా i = 1; as i = 1, ii = 2, iii = 3, iv=4 (అరుదుగా iiii), vi = 6, vii = 7, viii = 8. ix = 9 (అరుదుగా viiii), xi = 11, xiv = 14, li = 51; cii = 102; miv = 1,004.

I[2] (i), pron. & n. ఉత్తమపురుష సర్వనామము యొక్క ప్రథమావిభక్తి రూపము (ద్వితీయ *me*, షష్ఠి *my*, బహు వ. *we*, ద్వితీయ *us*, షష్ఠి *our*); (n., metaphys.) *the I*, అహము, ఆత్మజ్ఞానమునకు కర్త, లేదా కర్మ.

-i, suf. కొన్ని నామవాచకములకు వచ్చు బహువచన ప్రత్యయము (*locus -loci, focus - foci* మొ.).

-ia[1], suf. అమూర్త నామవాచకములు మొ. వానికి వచ్చు అంత్యానుబంధము (*hydrophobia, mania, militia, hysteria, dahlia, Australia*).

-ia[2], *-ion* తో అంతమగు గ్రీకు నామవాచకములకు, *-ium* తో అంతమగు లాటిను నామవాచకములకు వచ్చు బహువచన ప్రత్యయము (*paraphernalia, regalia* మొ.వి).

-ial, suf. కొన్ని విశేషణములకువచ్చు అంత్యానుబంధము (*celestial, dictatorial*).

iamb, n. = IAMBUS.

iambic, a. & n. (pros.). గణసహితమయిన, గణములకు సంబంధించిన. గణములమీద ఆధారపడిన; n. గణసహితపద్యము.

iambus, n. (pl. *-buses, -bi*). ఛందోగణము, (గ్రీకు ఛం.) ఒక లఘువు, ఒక గురువుచేరి యేర్పడిన గణము; (ఇంగ్లీ. ఛం.) ఊనికలేని వర్ణము, ఊనికగల వర్ణము చేర ఏర్పడు గణము.

-ian, suf. కొన్ని నామవాచకములలోను, విశేషణములలోను కనిపించు అంత్యానుబంధము (*Italian, Virgilian, Christian, Addisonian*).

Iberian, a. & n. 1. ప్రాచీన ఐబీరియాకు సంబంధించిన; స్పెయిను, పోర్చుగల్ కలిసిన రాజ్యమునకు సంబంధించిన. 2. n. ప్రాచీన ఐబీరియా దేశవాసి, ఆ దేశపు భాష.

ibex, n. (pl. ~*es*). ఆల్ప్స మరియు అపెన్నిన్స్ పర్వతప్రాంతములందలి వెనుకకు వంగిన పెద్ద కొమ్ములు గల కొండగొర్రె.

ibidem, adv. అదే గ్రంథములో, అదే ప్రకరణములో, అదే భాగములో. (abbr. *ib., ibid*). [L]

ibis, n. (pl. ~*es*). ఉష్ణప్రదేశములందలి సరోవరములందును, చిత్తడి నేలల యందును ఉండెడి కొంగవంటి పక్షి, ఎర్రకాళ్ల కొంగ, కంకణ పక్షి; *Sacred I~*, ప్రాచీన ఈజిప్టు దేశస్థులకు పవిత్రమైన ఒక పక్షి జాతి.

-ible, suf. *-iable* అను అనుబంధమునకు రూపాంతరము, ఉదా. *avertible*.

-ic, suf. కొన్ని విశేషణములకు వచ్చు అంత్యానుబంధము, (*carbonic, Byronic;*) కొన్ని నామవాచకములకు వచ్చు అంత్యానుబంధము, (*music, magic, logic, rhetoric* మొ.వి).

-ical, suf. కొన్ని విశేషణములకు వచ్చు అంత్యానుబంధము. *musical, comical, historical* మొ. పెక్కు విశేషణములందు *ic, ical* అను రెండు అనుబంధములును తరచు అర్థభేదముతో కనిపించును.

-ically, suf. *ic, ical* అను అంత్యానుబంధము గల విశేషణములను క్రియావిశేషణములుగా మార్చు అంత్యానుబంధము: *politically, musically* మొ. కొన్ని క్రియావిశేషణములు సకృత్తుగా '*icly*' అను అనుబంధముతో కనిపించును: *publicly, politicly* మొ.వి.

ice[1], n. 1. మంచుగడ్డ; *dry* ~, గడ్డకట్టిన బొగ్గుపులుసు వాయువు; *break the* ~, (fig.) త్రోవతీయు, ఉపక్రమించు; CUT[2] *no* ~; *on thin* ~ (fig.), ప్రమాద పరిస్థితిలో; (w. pl.) గడ్డకట్టిన మిఠాయి, ~*-cream, water-*~. 2. ~*-age*, హిమానీయుగము; ~*-axe*, మంచుకొండ లెక్కువారు అడుగుమోపు మెట్లను ఏర్పరచుకొనుటకు వాడునది; ~*blink*, మంచుగడ్డ మీద కాంతి ప్రతిఫలించుటవలననదిక్చక్రము దీప్తిమంతముగ ఉండుట; ~ *- boat* (also ~ *- breaker*), మంచును కోసుకొని ముందునకు పోవు పడవ, నదులు మొ. వానిలో మంచును కోయుటకు ఉపయోగించు పడవ; *~*box*, మంచుగడ్డను లోపల నలుప్రక్కల వేసి కూరగాయలు మొ. వానిని నిలువచేయుటకు ఉపయోగించు పెట్టె, చలువ పెట్టె (రెఫ్రిజిరేటరు); ~*-cream*, గడ్డకట్టునట్లు చేయబడిన పరిమళభరితమయిన మీగడ మొ. వాని మిశ్రమము; *coco-nut* etc. ~, కొబ్బరితురుము చేర్చి తయారు చేసిన చక్కెర బిళ్ళలు; ~*-fall*, ఘనీభవించిన జలపాతము వలె పటవాలుగ ఉండు హిమానీనదము, హిమపాతము; ~*-field*, (ముఖ్యముగా ధ్రువప్రాంతములందలి) మంచు మైదానము; ~*-foot*, ఆర్కిటిక్ ప్రాంతమునందు తీరము వెంబడి ఉండు మంచువలయము; ~*-hockey*, మంచుబండలపై జారుచు ఆడునది; ~*-house*, మంచు నిలువచేయుటకై పూర్తిగానో, పాక్షికముగానో, భూగర్భమునందు కట్టిన కట్టడము; ~*man*, మంచు మీద నడుచుటలో దిట్ట; మంచుమిఠాయిలను (*ice-cream* మొ.) తయారుచేయువాడు; (~-) PACK[1]; ~*-pick*, మంచుగడ్డను పగులగొట్టుటకు భోజన సమయమునందువాడు పరికరము; ~*-plant*, ఒకరకపు మొక్క, మంచుమరకల వలె కనిపించు నీటి గుల్లలతో నిండిన ఆకులు గలది; ~ *pudding*, ఘనీభవింపజేసిన ఒక పిండివంట; ~*-run*, స్లెడ్జి వంటి జారుడుబండ్లు పోవుటకు మంచుగడ్డ మీద కృత్రిమముగ ఏర్పరచిన దారి; ~*-wool*, (క్రోషె మొ. పనులకు ఉపయోగించు) మంచు వలె మిలమిల మెరయు ఒక రకము ఉన్ని.

ice[2], v.t. & i. గడ్డకట్టించు, ఘనీభవింపజేయు: మంచుతోకప్పు; (~లో పెట్టి ద్రాక్షసారాయము మొ. వానిని) చల్లబరచు, రొట్టె మొ. వానిని చక్కెరపాకముతో కప్పు;

మంచుతో కప్పబడు; గడ్డకట్టు, ఘనీభవించు.

-ice, suf. కొన్ని అమూర్త నామవాచకము లందు కనిపించు అంత్యానుబంధము: *justice, avarice, malice,* మొ. వి.

iceberg, n. నీటిలో తేలు మంచుబండ, ధ్రువ ప్రదేశమునందలి మంచునీటి ప్రవాహము నుండి విడివడి సముద్రాభిముఖముగా పోవు నది; (fig.) ఆవేశపడని వ్యక్తి, జడప్రకృతి కల వ్యక్తి.

Iceland, n. నార్వే, గ్రీన్‌లాండ్‌ల మధ్యఉన్న పెద్ద దీవి; ~ *lichen, moss,* ఆహారపదార్థముగా ఉపయోగించు కుక్కగొడుగులు; ~ *poppy,* ఆర్కిటిక్ ప్రాంతమునందలి పసుపు వన్నెగల గసగసాలు చెట్టు; ~ *spar,* పారదర్శకమయిన సున్నపురాయి (*calcite* ఖనిజము). ~ER[1](4).

Icelandic, a. & n. ఐస్‌లాండుదేశపు (భాష).

Ichabod, n. అక్కటా ! వంటి విచారసూచక పదము— ఆ విభవమంతయు పోయినదే- అను అర్థములో వాడునది. [Heb.]

ichneumon, n. **1.** మొసలిగ్రుడ్లను నాశనము చేయు ముంగిసవంటి గోధుమ వర్ణముకల చిన్న జంతువు. **2.** (also ~*fly*) ఇతర క్రిముల గ్రుడ్లమీదగాని, లోపలగాని గ్రుడ్లు పెట్టెడి ఒకజాతి క్రిమి.

ichno- comb. = Gk *ikhnos,* దారిసంబంధమయిన, as: ~*graphic(al),* ~*graphy,* భూమార్గ పటములను గీయుటకు (సంబంధించిన); ~*lite,* శిలాస్థి రూపమగు కాలిగుర్తు (also *ichnite*); ~*logy,* శిలాస్థి పదచిహ్నములను పరిశీలించు శాస్త్రము.

ichor, n. (Gk Myth.) దేవతల రక్తనాళము లలో రక్తము స్థానే ప్రవహించు ద్రవము; (Path.) వ్రణములు మొ. వానినుండి కారు రసి. ~OUS a.

ichthyo- comb.form.(before vowel *ichthy-*) = Gk *ikhthus,* చేపల సంబంధమయిన, as: ~*grapher,* మత్స్యశాస్త్రకర్త; ~*graphy,* మత్స్యవివరణ (శాస్త్రము); ~*latry,* మత్స్యాకృతి దైవతము యొక్క ఆరాధనము; ~*lite,* శిలాస్థిమత్స్యము; ~*logy,* మత్స్యశాస్త్రము; ~*logical,* ~*logist,* ~*phagi,* ~*phagist,* మత్స్యభక్షకుడు(లు); ~*phagous,* చేపలను తినెడి; *ichthyornis,* ఇప్పుడు నశించిపోయిన ఒకానొక ప్రాచీన దంతసహిత పక్షిజాతి.

ichthyoid, a. & n. చేపలవంటి; (n.) చేపవంటి జంతువు.

ichthyosaurus, n. పెద్దతల, ఆడోకగానుండు శరీరము, పొడవయిన తోక, నాలుగు రెక్కలు కలిగి యిప్పుడు నశించిపోయిన ఒక సముద్ర జంతువు.

ichthyosis, n. చర్మము బిరుసెక్కి గట్టిపడు ఒక చర్మవ్యాధి. ~OTIC a.

-ician, suf. -జ్ఞుడు, -కుశలుడు; -*ic(s)* తో అంతమగు కళల, శాస్త్రముల పేర్లకు చేర్పబడు అనుబంధము: *arithmetician, logician, optician, politician.*

icicle, n. మంచుకడ్డీ, ధారగాపడుచు గడ్డకట్టిన నీరు.

icing, n. రొట్టె మొ.వాని మీది చక్కెర మొ. వాని పూత; విమానపు రెక్కలమీద మంచు పేరుకొనుట.

ickle, a. (nursery). చిన్న.

icon, n. ప్రతిమ, విగ్రహము; (Eastern Church) పవిత్రమయినదిగా భావింపబడెడి పుణ్యపురుషుని చిత్తరువు మొ.వి.

iconic, a. విగ్రహము, లేదా చిత్రమునకు సంబంధించిన; సంప్రదాయసిద్ధమయిన పద్ధతిని అనుసరించిన (శిలా ప్రతిమల విషయములో).

icono- in comb. = Gk *eikon,* మూర్తి, image, as: ~*graphy,* ఒక విషయమును చిత్రములతో వివరించుట, చిత్రపట బహుళమయిన గ్రంథము, చిత్రపట పరిశీలన శాస్త్రము, ముఖ్యముగా ఒక వ్యక్తికి సంబంధించిన చిత్రపటముల పరిశీలనము; ~*grapher* n., ~*graphic,* a., ~*later,* విగ్రహారాధకుడు; ~*latry,* విగ్రహారాధనము; ~*logy,* ప్రతిమాశాస్త్రము; ~*machy,* విగ్రహారాధన ప్రతికూలోద్యమము; ~*statis,* (Eastern Church) చర్చిలో పూజామందిరము ముందుండు తెర.

iconoclasm, n. విగ్రహభంజనము, విగ్రహ నిరాసము (lit. & fig.).

iconoclast, n. విగ్రహములను పగులగొట్టువాడు; ముఖ్యముగా 8, 9 వ శతాబ్దములలో తూర్పుదేశములందలి క్రైస్తవ దేవాలయములలో విగ్రహారాధనకు వ్యతిరేకముగాసాగిన ఉద్యమములో పాల్గొనినవాడు; (fig.) అమూల్యమైన విశ్వాసములను ఖండించువాడు.

iconometer, n. (Photog.) దృశ్యమును నేరుగా కనుగొనుటకు ఉపకరించు ఒక పరికరము (కెమెరాయందే అమర్చబడికాని, వివిధములగు అద్దములకు, ఫలకముయొక్కపరిమాణములకు అనుగుణముగా సరిపరచుటకు వీలుగా విడిగా కానీ ఉండునట్టిది); (Surv.) ఒక వస్తువు యొక్క పరిమాణము, లేదా అది ఉన్న దూరమును నిర్ణయించుటకు తోడ్పడు దృష్టి పరికరము, ప్రతిమామాపకము.

icosahedron, n. ఇరువది ముఖములుకల ఘనరూపము.

-ics. See -IC(2).

ictus, n. (pros.). తాళాఘాతము, ఛందస్సంబంధమైన ఊనిక.

icy, a. మంచుతోనిండిన, మంచుతో కప్పబడిన; మిక్కిలి చల్లనయిన (lit. & fig. as ~ *manners,* ఆదరశూన్యమయిన, జడప్రాయమయిన). iciLY[2] adv., iciNESS n.

id, n. (Biol.). జీవద్రవము మొ. వాని కొలతలో వాడెడు అంశము, జీవాంకురాంశము; (Psycho-anal.) వ్యక్తి యొక్క సహజ ప్రవృత్తులు.

ide, n. గండుమీను (carp) వంటి చేప. [Swed.]

-ide, suf. (chem.) రెండు మూలపదార్థముల సామాన్య సంయోగమని సూచించు నామముల చివర చేర్పబడు అనుబంధము, ఉదా. as *sodium chloride, carbon sulphide, calcium carbide.*

idea, n. **1.** వ్యక్తుల భావసిద్ధికి మూలమును తద్భిన్నమునయిన అసలు నమూనా; (Platonic) నిత్యముగాఉన్న అసలునమూనా (ప్రతిజాతియందలి వ్యక్తులు అసమగ్రమయిన నమూనాలు). **2.** (విషయ) పరిగ్రహణము; పథకము, పన్నుగడ. **3.** భావము, ఆలోచన పద్ధతి (*the young* ~, బాలబుద్ధి); అస్పష్టమయిన నమ్మకము, as *the* ~ *of his doing such a thing, I had no* ~ *you were there.* **4.** (Descartes, Locke) తలపునకు దగ్గర విషయము, ఆలోచనకు సన్నిహిత విషయము; మనోగ్రహణము; (Kant) అనుభవాతీత పరిగ్రహణము. **5.** *Man of* ~*s,* బుద్ధిశాలి, మేధావి; **the big* ~, పథకము, పన్నుగడ (సాధారణముగా వ్యంగ్యముగా వ్యవహరింపబడును : *what is the big* ~*?,* నీ బుద్ధిలోని చెడుతలపేమి?). ~'d, ~ED[2], ~LESS, aa.

ideal, a. & n. **1.** భావరూపమయిన; ఊహలో నున్న; కాల్పనికమయిన; ప్లేటో భావములుగల. **2.** n. అసలునమూనా, బింబము, ఆదర్శము. ~LY[2] adv.

ideal|ism, n. ఆదర్శవాదము, కాల్పనిక

వాదము, ఆదర్శానుసరణము. ~izATION n., ~iZE v.t. & i.; (Philos.) బాహ్య ప్రత్యక్ష విషయమయిన ప్రతివస్తువును భావ గమ్యమే కాని వాస్తవము గాదను ఆలోచనా సరణి (cf. REALISM). ~IST n., ~istIC a.

ideality, n. ఆదర్శవంతము; (Phrenol.) భావనాశక్తి.

ideate, v t. & i ఊహించు, (విషయములను) పరిగ్రహించు; భావకల్పన మొనర్చు. ideATION n., ideationAL a.

idee fixe, n. మనస్సును ప్రభావితముచేయు భావము. [F]

idem, n. or adv. (abbr. *id.*). ఆ గ్రంథకర్త (రచనలోనే); అదేపదము; *idem quod* (abbr. *i.q.*) తత్తుల్యము. [L]

identic, a. (Diplom.). ~ *note,* అనేక రాజ్యములు వేరొక రాజ్యమునకు యోగపద్యముగా సమాన పదబంధముతో పంపిన అభిప్రాయము; = foll.

identical, a. (Of one thing viewed at different times) సమరూపము; (of different things) అభిన్నముగా అంగీకరించు (*with*); (of twins) సమరూప కవలలు; (Logic, Math.) తాదాత్మ్యమును ప్రదర్శించెడి (~ *proposition, Man is man* అను మాదిరి తాదాత్మ్య ప్రతిజ్ఞావాక్యము). ~LY² adv.

identi|fy, v.t. తాదాత్మ్యమొనర్చు (*with*); (పక్షముతోగాని సిద్ధాంతముతోగాని) అభిన్నముగా ఏకీభవించు; తాదాత్మ్య సంస్థాపన మొనర్చు. ~fiABLE a., ~FICATION n. (~*fication* or ~*ty disc,* యుద్ధరంగమున యోధుడు ధరించు తన పేరుతోకూడిన లోహపుబిళ్ళ లేదా రబ్బరు).

identity, n. తాదాత్మ్యము, వ్యక్తిత్వము; (~ *disc,* see prec.); (Alg.) సర్వసమీకరణము, e.g. $(x+1)^2 = x^2+2x+1$.

ideo-, comb. form of Gk *idea* IDEA, as: ~*gram,* ~*graph,* పేరును తెలుపకుండ వస్తుభాగమును చిహ్నీకరించు లిపి, భావలిపి (e.g. చైనాదేశపు అక్షరములు); ~*graphic(al),* ~*graphy.*

ideology, n. భావశాస్త్రము, మనఃకల్పిత పరికల్పనము; ఆర్థిక రాజకీయ సిద్ధాంతములను గూర్చి ఒక వర్గమునకు గాని ఒక వ్యక్తికి గాని విలక్షణముగా చెందిన ఆలోచన విధానము, as *Fascist, Nazi,* ~. ideologICAL a., ideologIST n., ideoLOGUE n., సైద్ధాంతికుడు, కాల్పనికుడు.

ides, n. pl. (Rom. Ant.). nones తర్వాత వచ్చెడి ఎనిమిదవరోజు (మార్చి, మే, జూలై, అక్టోబరు నెలలలో 15వ తారీఖు, తక్కిన నెలలలో 13వ తారీఖు).

id est (abbr. *i.e.*). అనగా. [L]

idiocy, n. మూఢత, అత్యంత బుద్ధిహీనత.

idiom, n. నుడికారము, జాతీయము.

idiomat|ic, a. ఒక భాషకు విశిష్టమయిన; నుడికారము లేదా జాతీయమునకు సంబంధించిన. ~ICALLY adv.

idiopathy, n. (path.). వేరొక వ్యాధినుండి పుట్టక తనంతతాను కల్గెడి తెగులు లేక జబ్బు. idiopathIC a., idiopathICALLY adv.

idioplasm, n. (biol.). జీవి స్వభావమును నిర్ణయించెడి జీవద్రవ్యము, స్వభావరసము.

idiosyncrasy, n. వ్యక్తికి విలక్షణమగు మానసిక ప్రకృతి; వైయక్తికశైలి; (Med.) ఒక వ్యక్తికి విలక్షణమగు దేహనిర్మాణము. idiosyncratIC a.

idiot, n. వివేకవిహీనుడు, అవివేకి; మూఢుడు; ~-*stitch,* TRICOT-stitch (సులభమగు కుట్టు భేదము). idiotIC a., idiotICALLY adv.

idle, a. (-er, -est), & v.i. & t. 1. (Of action, thought, word) వ్యర్థమయిన, విలువలేని; నిరాధారమయిన; పనికిమాలిన; సోమరియయిన; ~ *wheel* or ~*r,* యంత్రము చెడిపోయినప్పుడు పనిచేయుటకు ఉపయోగపడు రక్షణచక్రము; రెండు గేరు చక్రముల మధ్యగల చక్రము. 2. v.i. Be ~; (of motor-car, aero, etc., engine) మెల్లగా తిరుగు; (v.t.) కాలక్షేపముచేయు. ~NESS, idlER¹, nn., idLY² adv.

idlesse, n. సోమరితనము.

Ido, n. Esperanto (ఎస్పెరేంటో) ను ఆధారముగా చేసికొని ఏర్పడిన అంతర్జాతీయ కల్పిత భాష.

idol, n. పూజకొరకు ఉపయోగించెడి దైవ విగ్రహము; అసత్యదేవుడు; ఆరాధ్యవ్యక్తి లేదా వస్తువు; భూతము; (Logic) అయథార్థ మానసిక పరిగ్రహణము, ~*s of the tribe, cave, market, theatre,* యుక్తి ఆ భాసములో 4 రకములు: క్రమముగా మానవజాతిగతములు, వ్యక్తిగతములు, పదగతములు, దర్శనగతములు అని బేకన్ (Bacon).

idolat|er, n. విగ్రహారాధకుడు; అభినివేశము గల ప్రశంసకుడు. ~rESS¹, ~rY² (*honour* one *of this side* ~*ry,* ఒకనిని ఉపదివ్యునిగచేయు), nn., ~rOUS a., ~rousLY² adv.

idoliz|e, -is|e, v.t. & i. దైవసమానముగా ఎంచి పూజించు; అధికముగా ప్రేమించు; విగ్రహారాధనముచేయు. ~ATION n.

idolum, n. (pl. *-la*). మానసికచిత్రము, భావము; (Logic) హేత్వాభాస (see IDOL).

idyll, -yl, n. గ్రామీణ జీవితములోని సుందర దృశ్యము లేదా సంఘటనను గూర్చి పద్యములోగాని గద్యములోగాని యొనర్చిన వర్ణన; ప్రేమగాథ. idyllIC a., idyllICALLY adv., ~IST n., ~IZE(I) v.t.

-ie, -Y³ కు పూర్వరూపము, ఆంగ్లములోని కొన్ని నామవాచకములకు ఈ ప్రత్యయము అనుబంధముగా చేర్చబడును. cf. *birdie, doggie.*

-ier, suf. వృత్తి మొదలగువానిని తెలియజేయుటకు పురుష నామవాచకములకు చేరు పరప్రత్యయము. (1) మధ్యాంగ్లకాలమున ఈ పరప్రత్యయము ఊనిక లేకుండ పలుకబడెడిది, మరియు *-yer* తో రూపాంతరము నందెడిది, as *collier, grazier, hosier, bowyer, lawyer;* (2) 16వ శతాబ్దమునకు చెందిన పదములలో ఈ పరప్రత్యయము సాధారణముగా ఊనికతో ఉచ్చరింపబడెడిది, as *bombardier, cavalier;* ఆంగ్లీకృతపదములందు ఇవి కన్పించును, as *muleteer;* see -EER.

if, conj. & n. 1. అయినన్, చేదర్థకము, అయినఎడల, నిబంధనము గాని అభ్యూహను గాని తెలియజేయునపుడు ఈ పదము ప్రయుక్తమగును, as *if you are* (now) *tired we will sit down, if you* (hereafter) *see him give him the message, if he has found it he will send it, if he had fair warning he has nothing to complain of, if he had been warned he has* (or *had*) *nothing to complain of,* (w. past tense implying that condition is not fulfilled) *if I knew what to do I should do it, if he had been warned he would have* (or *would have had*) *nothing to complain of;* ఎప్పుడయినను, as *if I feel any*

doubt I inquire, if I felt any doubt I inquired, if I had been badly treated I complained; ఇదికాని అదికాని (ఏదోఒక), as *ask, see, try, if you can turn the handle*; (when *if* is omitted, order of verb & subject is inverted, as) *were I* (if I were) *in your place, would, could, should, might, had, he* (if he would, could, etc.), (poet.) *loved I not honour more*; (without apodosis) *if I only knew!*, I wish I knew, *if I haven't lost my watch!* (I have, to my surprise or disgust): as *if*, ఆ రీతిగా జరుగబోవునట్లు, as *it seems as if he meant* (vulg. *means*) *to compromise, he talks as* (he would) *if he were drunk*; *as if you didn't know*, you know quite well. **2.** n. షరతు, నిబంధన, ఊహ్యూహ, as *if ifs & ans were pots & pans.*

igloo, n. మంచుగడ్డలతో నిర్మితమయిన గుమ్మటమువంటి చిన్న ఇల్లు— ఎస్కిమోలుండునది.

igneous, a. నిప్పు సంబంధమయిన; అగ్నిపర్వతమువలన ఉద్భవించిన.

ignis fatuus, n. చిత్తడినేలలందు గడ్డి కార్బనిక పదార్థముల కలయిక కారణముగా పుట్టిన స్ఫురద్దీప్తి (వెలుతురు); భ్రాంతియుతమయిన ఆశ లేదా లాభము. [L]

ignit|e, v.t. & i. మిక్కిలి వేడిచేయు; (Chem.) రాసాయనిక పరివర్తన లేదా దహనచర్య జరుగువరకు వేడిచేయు; నిప్పుముట్టించు, నిప్పు తగిలించు; నిప్పు అంటుకొను. ~ABLE a., ignitION n., మండనారంభించు అంతర్దహన యంత్రభాగము.

ignob|le, a. (er, -est). తక్కువ పుట్టుకకు చెందిన, చిన్న పదవిగల్గిన, అపఖ్యాతిగల; నీచమయిన, తుచ్ఛమయిన, గౌరవహీనమయిన. ~leNESS n., ~LY² adv.

ignominy, n. అగౌరవము, అపకీర్తి; అపకీర్తికరమయిన నడవడి. **ignominOUS** a. (= చిన్నపుచ్చిన, తలవంపులు గలిగించెడి). **ignominiousLY²** adv.

ignoramus, n. (pl. ~*es*). అజ్ఞాని. [L]

ignorance, n. అజ్ఞానము, జ్ఞానశూన్యత, తెలివిలేమి; *where ~ is bliss, 'tis folly to be wise.*

ignorant, a. జ్ఞానములేని, తెలివిలేని; అజ్ఞానముగల; ఏదేని విషయము లేదా వాస్తవము గూర్చి తెలియజేయబడని. ~LY² adv.

ignoratio elenchi, n. (logic). ప్రతిపక్షి ప్రతిపాదించిన వాదమును ఖండించుటకు మారుగా ప్రత్యర్థి ప్రతిపాదించని వాదమును ఖండించుట. [L]

ignore, v.t. పరిగణనములోనికి తీసికొనక తిరస్కరించు; (Grand Jury కి సంబంధించి) నిరాధారమని (బిల్లును) త్రోసివేయు.

ignotum per ignotius, n. మూలముకంటె క్లిష్టతరమయిన వ్యాఖ్యానము. [L]

iguana, n. ఉడుము, గోధ.

iguanodon, n. శాకాహారియగు పెద్దబల్లి, దొరికిన శిలాజము.

IHS, abbr. repr. Gk *Iesous* Jesus; often taken to mean *Jesus Hominum Salvator*, మానవరక్షకుడు. [*In Hoc Signo* (*vinces*), *In Hoc* (*cruce*) *Salus*]

ikon, n. ICON యొక్క రూపాంతరము.

il-, pref. = '*l*' తో ఆరంభమగు పదములకు ముందువచ్చు IN¹,² యొక్క రూపాంతరము: *illegal, illogical.*

-il, -ile, suf. of adjj. నామవాచకములకు గాని విశేషణములకుగాని చేర్చబడు పరప్రత్యయము: *agile, fossil.*

ilex, n. (pl. ~*es*). వృక్షవిశేషము; Holm-oak.

iliac, a. డొక్కఎముకకు సంబంధించిన, as ~ *artery*; ~ *passion*, ప్రేగులలో అవరోధమేర్పడి వచ్చు వ్యాధి.

Iliad, n. ట్రాయ్‌నగరపు ముట్టడిని వర్ణించుచు హోమర్ కవిచే వ్రాయబడిన మహాకావ్యము; (fig.) ~ (long series) *of woes.*

ilium, n. (pl. *-ia*). తుంటి ఎముక. [L]

|| **ilk,** a. (Sc.). *Of that* ~, అదియే, as *Guthrie of that* ~, Guthrie of Guthrie; (vulg.) *that* ~, అదేకుటుంబము, వర్గము, గుంపు.

ill, a., n., & adv. **1.** అనారోగ్యముతో ఉన్న, as *he is ~, was taken ~,* (*of* or *with* disease, *with* anxiety etc.); అస్వస్థమయిన; నైతికముగా చెడిన, as ~ *fame*, దుష్కీర్తి, ~ *blood*, ~ *will*, శత్రుత్వము, జగడము; ~ *nature*, దుస్స్వభావముగల; ~ (morose) *humour, temper*, చిరచిరలాడెడి; హానికరమయిన, as (prov.) ~ *weeds grow apace*; *do an ~ turn to person*, వ్యక్తికి గాని వ్యక్తి ప్రయోజనములకుగాని హాని చేయు; ప్రమాదకరమయిన, as (prov.) *it's an ~ wind that blows nobody good*; (arch.) దుష్కరమయిన, as ~ *to please*; నేర్పులేని, as ~ *management*, (of manners or conduct) అనుచితమయిన; ~ (imperfect) *success.* **2.** n. చెరుపు, కీడు; *speak* ~ (something unfavourable) *of*; (pl.) దురదృష్టములు. **3.** adv. చెడ్డగా, as *behaved* ~; *take* (thing) ~, తప్పుపట్టు; అననుకూలముగా, as *it would have gone ~ with him*; అసమగ్రముగా, చాలీచాలకుండ, as ~ *provided, it ~ became him to speak*; ~*at ease*, కలవరపడిన, చింతాకులమయిన. **4.** ~*-advised*, ~*-advisedly*, అవివేకముగా; ~*-affected*, అనిష్టమయిన; ~*-bred*, చెడ్డగా పెంచబడిన, మొరటయిన; ~ *breeding*, చెడ్డ అలవాట్లు; ~ *conditioned*, దుశ్శీలము గల, దుఃస్థితియందున్న; ~*-disposed*, ద్వేషము గల, చెడ్డతనమునకు అలవాటుపడిన, ఒకదాని ఎడల అననుకూలముగా ఇష్టపడిన; ~*-fated*, దురదృష్టమయిన; ~*-favoured*, అందవికారమయిన, సౌందర్యవిహీనమయిన; అసంతోషదాయకమయిన, సంతోషము గలిగించని; అభ్యంతరకరమయిన; ~*-gotten*, దుష్టపద్ధతులద్వారా సంపాదించిన, అన్యాయార్జితమయిన; ~*-humoured*, దుఃస్వభావముగల, ~*-judged*, తెలివిలేని; ~*-mannered*, అమానుషమయిన, మొరటయిన; ~*-natured(ly)*, అసభ్యమయిన; ~*-omened*, దుశ్శకునములు గల; ~*-starred*, దుష్టనక్షత్రములో పుట్టిన, దురదృష్టవంతుడైన; ~*-tempered*, చిరచిరలాడెడి, సులభముగా కోపము వచ్చెడి. ~*-timed*, అకాలికమయిన; ~*-treat*, ~*-use*, నిరాదరించు.

illation, n. అనుమానము; అనుమానము వలన నిశ్చితమైనది.

illative, a. (Of words) అనుమానమును వ్యక్తముచేసెడి, as ~ *particles*; అనుమాన సంబంధమయిన. ~LY² adv.

illegal, a. అన్యాయమయిన; చట్టవిరుద్ధమయిన. **illegalITY** n., ~LY² adv.

illeg|ible, a. అస్పష్టముగా ఉన్న. ~iBILITY n., ~ibLY² adv.

illegitim|ate¹, a. & n. చట్టసమ్మతముకాని, అనుచితమయిన, సరికాని; చట్టబద్ధవివాహము వలన పుట్టని, జారజుడు; అతార్కికమయిన; అస్వాభావికమయిన; (n.) అక్రమసంతానము. ~ACY n., ~ateLY² adv.

illegitim|ate^2, v.t. చట్టవిరుద్ధమని ప్రకటించు. ~TION n.

illiberal, a. స్వేచ్ఛాపౌరునకు తగని, ఔదార్యములేని; అల్పబుద్ధిగల, లోభియయిన. ~ITY n., ~LY^2 adv.

illicit, a. చట్టవిరుద్ధమయిన; (శాస్త్ర) నిషిద్ధమయిన, esp. ~ *still.* ~LY^2 adv.

illimit|able, a. అపారమయిన, హద్దులేని. ~aBILITY, ~ableNESS, nn., ~abLY^2 adv.

illiter|ate, a. & n. అక్షరజ్ఞానములేని, విద్యలేని, చదువలేని; (n.) ~ate person, నిరక్షరాస్యుడు. ~ACY, ~ateNESS, nn.

illness, n. శరీరానారోగ్య పరిస్థితి, జబ్బు, తెగులు.

illogical, a. తర్కవిరుద్ధమయిన, అతార్కికమయిన. ~ITY n., ~LY^2 adv.

illume, v.t. (poet.). వెలిగించు, ప్రకాశవంతముచేయు, (lit. & fig.).

illumin|ate, v.t. వెలిగించు, ప్రకాశింపజేయు, ~ANT a. & n.; ఆధ్యాత్మిక లేదా వికాసమొనర్చు; కాంతిని ప్రసరింపజేయు (subject); వెలుగును విరజిమ్ము, పండుగ గుర్తుగా భవనములు మొదలగువానిని దీపములతో అధికముగా అలంకరించు; వ్రాతప్రతిలోని మొదటి అక్షరమును బంగారముతోగాని, వెండితోగాని మరి ఏ ఇతర ప్రకాశవంతములయిన రంగులతోగాని అలంకరించు. ~ATION, ~atOR, nn., ~atIVE a.

illuminati, n. pl. విజ్ఞానము తమసొత్తని భావించెడి 1776 సంవత్సరమున Weishaupt అను వానిచే స్థాపింపబడిన రహస్యసంఘము. illuminISM(3), illuminIST(2), nn.

illumine, v.t. వెలిగించు; ఆధ్యాత్మిక వికాసము కలుగజేయు; ప్రకాశింపజేయు.

illusion, n. మోసము, భ్రమ; అయథార్థ జ్ఞానము, వాస్తవమయిన వస్తువునందు అది కాని వేరొక వస్తువు గోచరించుట; పారదర్శకమయిన పట్టువల.

illusion|ist, n. దృశ్యావస్థను విశ్వసించని వాడు; ~ISM n.; గారడీవాడు.

illus|ive, a. భ్రమ కలిగించెడి, మోసమయిన. ~iveLY^2, ~oriLY^2, advv., ~iveNESS, ~oriNESS, nn., ~ORY a.

illustrat|e, v.t. స్పష్టపరచు, వివరించు; ఉదాహరణములతో విశదీకరించు; చిత్రములతో (వర్ణనలు మొదలగువానిని) స్పష్టీకరించు; (పుస్తకము, వార్తాపత్రిక మొ. వానిని) డిజైన్లతో అలంకరించు. ~OR n.

illustration, n. వివరణము; ఉదాహరణము, దృష్టాంతము; పుస్తకములోని విషయమును గాని పత్రికలోని విషయమునుగాని విశదీకరించు చిత్రము, చిత్రీకరణము.

illustrative, a. వివరణాత్మకమయిన; దృష్టాంతరూపమయిన, ఉదాహరణాత్మకమయిన. ~LY^2 adv.

illustrious, a. విశ్రుతమయిన, విశిష్టమయిన, ఖ్యాతిగాంచిన. ~LY^2 adv., ~NESS n.

im-^{1,2}, pref. *b, m, p* లకు ముందువచ్చు IN-^{1,2} యొక్క రూపాంతరము.

image^1, n. ప్రతిరూపము, విగ్రహము, ప్రతిమ; ప్రతిబింబము; ఆకారము; ప్రతిమూర్తి, as *he is the very ~ of his father*; మాదిరి; ఉపమ; రూపకము; భావము; పరిగ్రహణము. ~LESS a.

image^2, v.t. చిత్రీకరించు, ప్రతిబింబించు; రూపకల్పన మొనర్చుకొను (thing *to* one*self*); కన్నులకు కట్టినట్లు వర్ణించు, మాదిరిచూపు. ~ABLE a.

imagery, n. ప్రతిమలు, విగ్రహములు; విగ్రహములను చెక్కుట; ఆలంకారిక దృష్టాంతము.

imaginab|le, a. భావింపదగిన, తలపదగిన, ఊహింపదగిన, as *the greatest difficulty ~le, took all the trouble ~le.* ~LY^2 adv.

imaginal, a. (entom.). ఇమాగో (imago) పురుగునకు సంబంధించిన.

imaginar|y, a. భావనలో మాత్రమున్న; (Math.) ఒక ప్రత్యేక ప్రయోజనముకొరకు లేకున్నను ఉన్నట్లుగా తలచబడిన, కల్పితమయిన (e.g. square root of negative quantity). ~iLY^2 adv.

imagination, n. భావించుట, భావన; భావనాశక్తి; భ్రమ; మనఃకల్పన.

imaginative, a. భావనాశక్తిగల, కల్పనాశక్తిగల. ~LY^2 adv., ~NESS n.

imagine, v.t. భావించు, (thing, thing *to* be or do, *that* it is, *how, what,* etc.); ఊహించు, as *cannot ~ what he is doing*; తలచు, అనుకొను; (విషయములను) పరిగ్రహించు.

imagist, n. కల్పిత పేరశృంగార కవితకు వ్యతిరేకముగా స్ఫుటమూర్తులద్వారా స్పష్టమయిన భావవ్యక్తీకరణ చేయబూనిన 20వ శతాబ్ది తొలికాలపు కవుల సమూహములోని వాడు.

imago, n. (pl. *-gines, -gos*). పురుగునకు కలుగు సకలరూప పరిణామములలో కడపటి పరిపూర్ణ రూపము, ఉదా. సీతాకోకచిలుక.

imam, imaum, n. మసీదునకు సంబంధించిన మహమ్మదీయ మతాచార్యుడు; చాలమంది మహమ్మదీయ నాయకులకుండు బిరుదు. imamATE^1 n. [Arab.]

imbalance, n. తులారాహిత్యము, సరితూగకుండుట.

imbecile, a. & n. **1.** మానసికముగా దుర్బలమయిన; బుద్ధిహీనమయిన; శారీరకముగా దుర్బలమయిన. **2.** బుద్ధిహీనుడు. ~LY^2 adv., imbecilITY n.

imbibe, v.t. నిపానముచేయు; (భావము మొ. వానిని) గ్రహించు లేదా జీర్ణముచేసికొను; త్రాగు (ద్రవము); (గాలి) మొదలగువానిని పీల్చు; (వేడి మొ. వానిని) తనలో ఐక్యము చేసికొను. imbibitION n.

imbric|ate, v.t. & i. (ఆకులు, చేపపొలుసులు మొ. వానిని) అమర్చు, పెంకులవలె ఒక దానిపై ఒకటి అమరియుండు. ~ATE^2, ~atIVE, aa., ~ATION n.

imbroglio, n. (pl. ~*s*). చిందరవందర అయిన గుంపు; (రాజకీయముగాకాని నాటకీయముగాకాని) విషమమయిన ఘట్టము.

imbrue, v.t. రక్తముచేకాని హత్యచేకాని, ఒకని చేతినికాని కత్తినికాని కళంకముచేయు లేదా మురికిచేయు; (*in, with,* blood, slaughter, etc.).

imbrute, em-, v.t. పశుప్రాయునిగాచేయు.

imbue, v.t. నింపు (*with*); రంగువేయు (*with*); ప్రోత్సహించు, (*with* feelings etc.), మనస్సునకెక్కించు. = IMBRUE.

imit|ate, v.t. అనుకరించు; ప్రతికల్పనము చేయు. ~aBILITY, ~atOR, nn., ~ABLE a.

imitation, n. అనుకరణము (~ *is the sincerest flattery*); నకలు; కృత్రిమ ప్రతిరూపము (~ *leather*); (Mus.) భిన్నస్థాయిలో ఒకే స్వరము యొక్క పునరుచ్చారణము.

imitative, a. అనుకరించెడి, నకలు ననుసరించెడి (*of*); ~ *arts,* చిత్రలేఖనము, శిల్పము; ~ *word,* అనుకరణ శబ్దము (e.g. *fizz*), నకలయిన. ~LY^2 adv., ~NESS n.

immacul|ate, a. స్వచ్ఛమయిన; నిష్కలంక మయిన; నిర్దుష్టమయిన (often iron.); *I*~ *Conception* (of Virgin Mary, as conceived free from taint of original sin); (Nat. Hist.) మచ్చలేని. immaculACY, ~NESS, nn., ~LY^2 adv

imman|ent, a. లోనున్న, అంతఃస్థమయిన, సహజమయిన, స్వతస్సిద్ధమయిన, పుట్టుకతో వచ్చిన; (of God) సర్వవ్యాపకమయిన. ~ENCE, ~ENCY, nn.

immaterial, a. అభౌతికమయిన, అశరీరి యయిన, అముఖ్యమయిన. ~ITY n., ~IZE(3) v.t.

immaterial|ism, n. అభౌతిక వాదము, (విషయి) పరిగ్రహణ నిరపేక్షముగా భౌతికద్రవ్యము తనంత తానుండదను వాదము. ~IST n.

immatur|e, a. అపరిణతమయిన. ~ITY n.

immeasur|able, a. కొలువ వీలులేని, అపార మయిన, అపరిమితమయిన. ~aBILITY, ~ableNESS, nn., ~abLY^2 adv.

immediate, a. అవ్యవహితమైన, సన్నిహిత మయిన; ప్రత్యక్షమయిన; (Logic) ~ *inference,* అవ్యవహితానుమానము; సమీప మయిన; దగ్గరయిన, as *my* ~ *neighbour, predecessor*; తత్క్షణమే జరిగెడి, ఆలస్యములేక జరిగెడి, as *an* ~ *reply.* immediACY, ~NESS, nn., ~LY^2 adv.

immemorial, a. మిక్కిలి ప్రాచీనమయిన; జ్ఞప్తికందనంతటి పురాతనమయిన. ~LY^2 adv.

immense, a. అపారమయిన, అమితమయిన, ఎక్కువయయిన; (sl.) మిక్కిలి బాగుఅయిన. ~NESS, immensITY, nn.

immensly, adv. అపారముగా, అమితముగా, అధికముగా, ఎక్కువగా.

immerse, v.t. ముంచు (*in* liquid); జ్ఞాన స్నానము చేయించు; పాతు (*in*); నిండుగా ముంచు (*in* debt, difficulties, thought, etc).

immersion, n. ముంచుట;మనుష్యుని పూర్తిగా నీటిలో ముంచెడి జ్ఞానస్నాన (baptism) మను క్రైస్తవ మతకర్మ విశేషము; (fig.) నిమగ్న మగుట (*in* thought etc.); (Astron.) ఒక గ్రహము మరియొక గ్రహము వెనుక లేదా దాని నీడలో మాయమగుట: ~ *heater,* (వేడి చేయవలసిన) ద్రవములో ముంచబడు ఉష్ణకారి.

immigr|ate, v.i. & t. అధివాసిగా వచ్చు (*into* foreign country): అధివాసిగా (వ్యక్తిని) తీసికొనివచ్చు. ~ANT a. & n., ~ATION n.

immin|ent, a. (Of events, esp. dangers) సన్నిహితముగా సంభవించెడి. ~ENCE n., ~entLY^2 adv.

immisc|ible, a. కలుప శక్యముకాని. ~iBILITY n., ~ibLY^2 adv.

immitigab|le, a. మృదులముగ చేయరాని; తగ్గింప శక్యముకాని, ఉపశమింపజేయరాని. ~LY^2 adv.

immixture, n. కలుపుట, మిశ్రము చేయుట; చిక్కుకొని యుండుట.

immobile, a. కదుపుటకు శక్యముకాని, నిశ్చల మయిన, కదలని; చలనరహితమయిన. immoBILITY n.

immobiliz|e, -is|e, v.t. కదలకుండ బిగించు; (సేనలను వాహనములను) తరలించుటకు శక్యముకాకుండ చేయు: నాణెములను చలామణి (వాడుక)నుండి ఉపసంహరించు. ~ATION n.

immoderate, a. మితిమీరిన, అమితమయిన. ~LY^2 adv.

immodest, a. అవినీతమయిన, అయోగ్య మయిన, మృదువుగాని; సాహసముగల; సిగ్గు లేని. ~LY^2 adv., ~Y^1 n.

immol|ate, v.t. బలియిచ్చు, ఆహుతి చేయు; (fig.) అర్పించు (thing etc. *to* another). ~ATION, ~atOR, nn.

immoral, a. నీతివిరుద్ధమయిన, దుర్నీతి గల; దుష్టమయిన, దుర్వృత్తి గల. immoralITY n., ~LY^2 adv.

immortal, a. & n. 1. అమరమయిన; దివ్య మయిన; నాశము లేని; శాశ్వతమయిన, అక్షయమయిన; శాశ్వతకీర్తిగల; (colloq.) స్థిరమయిన, శాశ్వతమయిన. 2. n. ~ being, esp. (pl.) అమరుడు; శాశ్వతకీర్తి గల కవి (వ్యక్తి), ఫ్రెంచి అకాడమి సభ్యుడు; (pl.) ప్రాచీన పారసీక రాజుల అంగరక్షకులు. ~ITY n.

immortaliz|e, -is|e, v.t. శాశ్వతకీర్తినొసగు; అమృతత్వమునిచ్చు; శాశ్వతత్వమును గలుగ జేయు. ~ATION n.

immortally, adv. శాశ్వతముగా; (colloq.) అనంతముగా, మిక్కిలిగా, అధికముగా.

immortelle, n. ఎండినను రంగును నిలుపు కొనెడి సమాధులను అలంకరించుటకు ఉపయో గించెడి పుష్పవిశేషము.

immov|able, a. & n. కదుపుటకు శక్యము గాని(ది); నిశ్చలమయిన(ది); మారని(ది), ~ *able* FEAST, స్థిరమయిన, లొంగని; ఆవేశరహితమయిన; (Law, of property) భూమి, గృహము మొదలగునవి, స్థిరాస్తులు (also as n. pl.). ~aBILITY, ~ableNESS, nn., ~abLY^2 adv.

immune, a. & n. (రోగము, విషము మొ. వానినుండి) రక్షణగల, (*from, against, to,* poison, contagion, etc), (n.) ~ person.

immunity, n. (Law) (పన్ను మొదలగువాని నుండి) మినహాయింపు; విముక్తి (*from*); (అంటువ్యాధులనుండి) రక్షణ (*from*).

immuniz|e, -is|e, v.t. అంటువ్యాధులనుండి రక్షణనొసగు (*against* contagion). ~ATION n.

immure, v.t. ఖైదుచేయు; ఏకాంతవాసము చేయు. ~MENT n.

immut|able, a. మారని; భిన్నావస్థలయందు మారని. ~aBILITY n., ~abLY^2 adv.

imp^1, n. దయ్యపుబిడ్డ; చిన్నభూతము, చిన్న దయ్యము; అల్లరిపిల్లవాడు; || (arch.) బిడ్డ.

imp^2, v.t. ఒక డేగజాతి పిట్ట రెక్కయొక్క ఈక విరిగిపోయిన పేరొక క్రొత్త ఈకను విరి గిన ఈక మూలమున సంధించి పట్టుదారముతో కట్టి బాగుచేయు; (rare) హెచ్చుచేయు.

impact^1, n. సంఘట్టనము, తాకిడి (*on against*); ఫలము, ప్రభావము, ప్రాబల్యము.

impact^2, v.t. గట్టిగా అణుచు, గట్టిగా నొక్కు (*into, in*). impactION n.

impair, v.t. చెరచు, హానిచేయు; బలహీన పరచు. ~MENT n.

impala, n. ఆఫ్రికాదేశపు పెద్దజింక. [Zulu]

impale, v.t. (చంపుటకు) కొరతవేయు (*upon, with,* stake etc.), కొయ్యలతో ఆవరణ చేయు. ~MENT n.

impalp|able, a. స్పర్శకు తెలియని; మనో గ్రాహ్యముకాని. ~aBILITY n., ~abLY^2 adv.

impaludism, n. చిత్తడినేలలో నివసించెడి వారిలో మధ్య మధ్య జ్వరమువచ్చెడి,ప్లీహము ఉబ్బెడి ఒకానొక రోగావస్థ.

impanate, a. నివేదనానంతరము రొట్టెలో నుండెడి క్రీస్తు (సూక్ష్మ) శరీరముయొక్క. impanATION n.

impanel. See EMPANEL.

imparadise, em-, v.t. బ్రహ్మానందమును కలుగజేయు; మిక్కిలి సంతోషమును గలిగించు; (ఏదేని ప్రదేశమును) స్వర్గముగా చేయు.

imparisyllabic, a. & n. (Gk & Lat. Gram.). ఇతర విభక్తులలోనివానికంటె ప్రథమావిభక్తిలో తక్కువ అక్షరములుండెడి (నామవాచకము).

impark, v.t. తోట (ఉద్యానవనము) లో (మృగములను) ఉంచు; తోట (ఉద్యానవనము) కొరకు (నేలను) ప్రాకారావృత మొనర్చు. ~ATION n.

impart, v.t. (ఇంకొక వ్యక్తికి వస్తువులో) భాగమిచ్చు; (thing *to* person etc.); (వార్తలు మొ. వానిని) అందించు లేదా బట్టాబయలు చేయు (news etc. *to*). ~-ATION, ~MENT, nn.

impartial, a. నిష్పక్షపాతమయిన, న్యాయమయిన. ~ITY n., ~LY² adv.

impartible, a. (ఆస్తికి సంబంధించి) అవిభాజ్యమయిన.

impass|able, a. దాటరాని, అలంఘ్యమయిన, ~aBILITY, ~ableNESS, nn.

impasse, n. ప్రవేశమార్గమేకాని నిష్క్రమణ మార్గము లేని సందు; తప్పించుకొనరానిస్థితి, అనిర్గమ స్థితి.

impass|ible, a. ఉద్రేకము పొందలేని, అనుద్రిక్తమయిన; గాయము నోర్వజాలని; బాధకు గురికాని. ~iBILITY, ~ibleNESS, nn., ~ibLY² adv.

impassion, v.t. (మనోవికారములను) ప్రేరేపించు, ఉద్రేకపరుచు.

impassive, a. అనుభూతి లేదా ఉద్రేకము లోపించిన; ప్రశాంతమయిన; సంవేదనలేని; బాధకు గురికాని. ~LY² adv., ~NESS, impassivITY, nn.

impaste, v.t. జిగురుతో అతికించు; జిగురు తయారు చేయు; ఒత్తుగా రంగులను వేసి చిత్రించు.

impasto, n. (paint.). ఒత్తుగా రంగువేయుట.

impati|ent, a. ఓర్పు లేని, సహనము లేని; ఓర్వని; నిర్విరామముగా (ఏదేని చేయ) కోరు (*for* thing, *to* do). ~ENCE n., ~ent-LY² adv.

impawn, v.t. తాకట్టుపెట్టు; (fig.) వాగ్దానమొనర్చు, పూట యిచ్చు.

impayable, a. అతిమూల్యమయిన; (colloq.) సాధారణపు హద్దు దాటిన, మితిమీరిన. [F]

impeach, v.t. (శీలము మొ. వానిని) అవమానించు, తిరస్కరించు. ప్రశ్నించు; (వ్యక్తిపై) దోషారోపణచేయు (*with*), తప్పు పట్టు; న్యాయసభ యందు రాజద్రోహపు నేరము గూర్చి కాని ఇతరమగు తీవ్రమయిన నేరము గూర్చి కాని అభియోగము చేయు. ~ABLE a.

impeachment, n. దోషారోపణము, నేరము మోపుట, esp. (joc.) *the soft* ~; రాజద్రోహము మొదలగువానికొరకయిన దోషారోపణము మరియు న్యాయచర్య.

impecc|able, a. పాపము లేని; (*of* things) నిర్దోషమయిన. ~aBILITY n., ~abLY² adv., ~ANT a.

impecuni|ous, a. నిర్ధనమయిన, ధనములేని. ~OSITY n.

impedance, n. (electr.). సంపూర్ణావరోధము, ఏకాంతర ప్రవాహమున కయిన సంపూర్ణ విద్యుత్ప్రవాహావరోధము.

impede, v.t. అడ్డగించు, ఆటంకపరుచు, నిరోధించు.

impediment, n. అడ్డు, ఆటంకము, నిరోధము, ~ (*in* one's *speech*), నత్తి; (pl., also L *impedimenta*) సైన్య సంబంధమయిన సామగ్రి. ~AL a.

impel, v.t. ప్రేరేపించు; ముందుకుత్రోయు (person etc. *to* action, *to* do). ~lENT a. & n.

impend, v.i. వేలాడు, (*over*); (fig.) భయపడునట్లుగా పైబడు (*over*); (ప్రమాదములు సంఘటనలకు సంబంధించి) సన్నిహితముగా సంభవించు. impendENCE, -ENCY, nn., impendENT a.

impenetr|able, a. చొరరాని; దుర్గ్రాహ్యమయిన, అగాధమయిన, లోతుతెలియని; అభేద్యమయిన (*to, by* ideas etc.); (Nat. Phil.) ఏకకాలమున రెండు వస్తువులు ఒకే చోట వ్యాపించి యుండుటకు వీలుగాని లక్షణముగల. ~aBILITY, ~ableNESS, nn., ~abLY² adv.

impenetrate, v.t. లోతుగా చొచ్చు.

impenit|ent, a. పశ్చాత్తాపములేని. ~ENCE, ~ENCY, nn., ~entLY² adv.

imperative, a. & n. 1. (Gram.). విధ్యర్థకము; ఆవశ్యకమయిన; తప్పక చేయవలసిన. 2. n. ~mood, విధ్యాద్యర్థకము. imperativAL a.; CATEGORICAL ~ ~LY² adv., ~NESS n.

imperator, n. (Rom. Hist.). సేనాధిపతి (రోమను ప్రజాతంత్ర దేశమునందు విజేతయయిన సేనాపతికి సైనికులచే వందనము చేయబడుచు ఒసగబడు బిరుదు), చక్రవర్తి. imperatorIAL a. [L]

impercetib|le, a. ఇంద్రియ గోచరముగాని, అగోచరమయిన; అతిసూక్ష్మమయిన. ~LY² adv.

impercipient, a. (విషయ) పరిగ్రహణము చాలని.

imperence, n. (నిరక్షరాస్యులు కారోపించు శబ్దరూపము) సిగ్గులేనితనము.

imperfect, a. & n. 1. పూర్తికాని, అసంపూర్ణమయిన; దోషమయిన, తప్పయిన; (Gram.) ~ *tenses*, అసంపూర్ణ భూతకాలములు, అసంపూర్ణ కార్యమును సూచించు కాలములు, (e.g. *he is, he will be, singing*, but usu. of past time, as *he was singing*). 2. n. ~ *tense*. ~LY² adv.

imperfection, n. అసమగ్రత, అసంపూర్ణత; దోషము; కళంకము.

imperforate, a. రంధ్రములేని, esp. (Anat.) సహజరంధ్రములు (ద్వారములు) లేని; తపాలా బిళ్ళల పత్రము లేదా తపాలాబిళ్ల.

imperial, a. & n. 1. సామ్రాజ్య సంబంధమయిన. 2. *I~ Institute*, కామన్‌వెల్త్ ఇన్‌స్టిట్యూట్‌కు పూర్వనామము; ~ *preference*, సామ్రాజ్యాభిరుచి, విదేశములనుండి దిగుమతియగు వస్తువుల మీదికంటె స్వసామ్రాజ్యపు వివిధ ప్రాంతములనుండి వచ్చు దిగుమతులమీద తక్కువ పన్నును విధించుట. 3. చక్రవర్తి సంబంధమయిన; సర్వోన్నతాధికారముగల, రాచఠీవిగల, ఘనమయిన, అద్భుతమయిన. 4. (ఇంగ్లండులో రాజశాసనమువలన వాడుకలోనికి వచ్చిన తులామానములు) ~ *gallon, acre*, etc.; 22×32 అంగుళములు పరిమాణముగల కాగితము. 5. n. క్రింది పెదవి దిగువ పెంచునట్టి చిరుగడ్డము (from Napoleon III); సామానులు వేసికొనుటకు కోచ్ పై భాగమునందు అమర్చబడి యుండెడు ట్రంకుపెట్టె, 15 వెండి రూబుళ్ళ విలువగల (రష్యాదేశపు జార్ చక్రవర్తుల) బంగారు నాణెము. ~LY² adv.

imperial|ism, n. చక్రవర్తి పరిపాలన (hist.),

వర్తకమునకు ప్రభుత్వరక్షణ కల్పించుటకైన బ్రిటిషు సామ్రాజ్య విస్తృతి; (hist) యుద్ధ రక్షణ, అంతరంగిక వాణిజ్యము మొ. వాని కొరకు బ్రిటిషు సామ్రాజ్యపు వివిధ భాగములను ఏకముగా నొనర్చుట; వలసల సామంతరాజ్యముల విలువయందలి నమ్మిక. ~istIC a., ~IZE(3) v.t.

imperialist, n. చక్రవర్తి అనుయాయి, ముఖ్యముగా (1600-1800 మధ్యగల) జర్మన్ చక్రవర్తియొక్క అనుయాయి: సామ్రాజ్యవాది, చక్రవర్తి పాలనను సమర్థించెడివాడు, (esp. Bonaparte కుటుంబ పక్షపాతి); (బ్రిటిషు) చక్రవర్తి పాలనను సమర్థించువాడు.

imperil, v.t. అపాయమొనగూర్చు, ముప్పు తెచ్చిపెట్టు.

imperious, a. దర్పముగల, అధికారము చలాయించెడి; మిక్కిలి యవసరముగల, ఆవశ్యకమయిన, తప్పక చేయవలసిన. ~LY² adv., ~NESS, n.

imperish|able, a. అనశ్వరమయిన, నశింపని, శాశ్వతమయిన. ~aBILITY, ~ableNESS nn., ~abLY² adv.

imperium, n. సంపూర్ణాధికారము; సామ్రాజ్యము; ~ *in imperio,* మరియొకరి అధికారమునకు లోబడిన సర్వోన్నతాధికారము. [L]

imperman|ent, a. అశాశ్వతమయిన, అనిత్యమయిన. ~ENCE; ~ENCY, nn.

imperme|able, a. చొరశక్యముగాని, అభేద్యమయిన; (Phys.) ద్రవములకు (ప్రవేశింప) దారిలేని. ~aBILITY n.

impermissible, a. అనుమతింపగూడని, సమ్మతింపరాని.

mperscriptible, a. లిఖితప్రమాణములేని.

impersonal, a. (Gram.). ~ *verb,* భావక్రియ, ప్రథమ పురుషైక వచనమునందు మాత్రమే ప్రయుక్తమగు క్రియ (e.g. *it rains, me thinks*); ప్రత్యేక వ్యక్తికి సంబంధింపని. ~ITY n., ~LY² adv.

imperson|ate. v.t. ఒకనికి బదులుగా నటించు, చేతనత్వము నారోపించు; పాత్రనభినయించు; (మోసముచేయుటకయి) వేరొక వేషమును ధరించి నటించు. ~ATION, ~atOR, nn.; ~atIVE a.

impersonify, v.t. చేతనత్వము నారోపించు (అచేతనాదులకు).

impertin|ent, a. అప్రస్తుతమయిన, అసంగతమయిన, ధృష్టమయిన; అసంబంధమయిన; అవినీతమయిన, దురుసయిన. ~ENCE n., ~entLY² adv.

imperturb|able, a. నిర్వికారమయిన, ఉద్రేకమునొందని; ప్రశాంతమయిన. ~aBILITY, ~ableNESS, nn., ~LY² adv.

impervious, a. చొరరాని, అభేద్యమయిన, దుర్గమమయిన (*to*); (fig.) ~ (deaf) *to argument* etc. ~LY² adv., ~NESS n.

impetigo, n. అంటువ్యాధి యయిన పొక్కులుగల చర్మరోగము. impetiginOUS a. [L]

impetr|ate, v.t. (Theol.). ప్రార్థనచే పొందు; (rare) వేడు. ~ATION n., ~atORY a.

impetuous, a. తీవ్రముగా లేదా వేగముగా చలించు; ఉద్రేకముతో ప్రవర్తించు, impetuOSITY, ~NESS, nn., ~LY² adv.

impetus, n. (pl. ~*es*). గతిశక్తి, దేనితో ఒక వస్తువు చలించునో ఆ శక్తి; (fig.) ప్రేరణము, ప్రోత్సాహము.

impeyan, a. ~ *pheasant,* తురాయి, కాంతిమంతమయిన ఈకలు గల తూర్పు హిందూ దేశపు పక్షివిశేషము. [Sir Elijah *Impey,* 1787]

impi, n. Kaffir యోధుల సమూహము. [Zulu]

impiety, n. నాస్తికత; అభక్తి, అధార్మికత.

impinge, v.i. & t. ఢీకొట్టుకొను (*on, upon*); (trans.; arch.) ఢీకొట్టించు. ~MENT n.

impious, a. భక్తిలేని, అధార్మికమయిన; క్రూరమయిన; అపవిత్రమయిన. ~LY² adv.

impish, a. చిన్న దయ్యము వంటి; చిన్న దయ్యపు సంబంధమయిన. ~LY² adv., ~NESS n.

impiteous, a. (poet.). కనికరము లేని, దయలేని.

implac|able, a. శాంతి చేయ వీలుకాని. ~aBILITY n., ~abLY² adv.

implacental, a. మావి లేని.

implant, v.t. చొనుపు, లోనబెట్టు, (మరియొకదానిలో) నాటు, పాతు (*in*); (భావము మొ. వానిని మనస్సులో) నాటు (*in* mind etc.); (మొక్కలు మొదలగువానిని) నాటు. ~ATION n.

implaus|ible, a. సహేతుకముగా కన్పింపని. ~iBILITY n., ~ibLY² adv.

implead, v.t. (law). (ఒక వ్యక్తిపై) అభియోగము తెచ్చు లేదా చర్య తీసికొను.

impledge, v.t. తాకట్టుబెట్టు, కుదువబెట్టు.

implement¹, n. సామాను, దుస్తులు మొదలగునవి; (pl.) వీని సరంజామా; పనిముట్టు, ఉపకరణము (esp. in pl.); || (Sc. Law) సంపూర్ణ సాధనము.

implement², v.t. (ఒప్పందము మొదలగువానిని) పూర్తిచేయు, అమలుపరచు, సమయపాలన మొనర్చు; పూరించు.

impletion, n. పూరణము, నింపుట; పూర్ణత.

implicate¹, n. సూచితార్థము.

implic|ate², v.t. చిక్కులలో పెట్టు; ఇరికించు; ధ్వనించు. ~atIVE a. (నేరము మొదలగువానిలో) ఇరికించెడి; (pass.) వికారము చేయబడు (a thing's operation). ~ATION n.

implicit, a. స్పష్టముగ ప్రకటింపబడనప్పటికి సూచితమయిన; అర్థతఃగర్భితమయిన (*in*) ~ *faith,* ప్రగాఢ మతవిశ్వాసము (cf. EXPLICIT). ~LY² adv., ~NESS n.

implor|e, v.t. ప్రార్థించు, వేడుకొను (person *to do*). ~ingLY² adv., ~ingNESS n.

impluvium, n. (Rom. Ant.). ఇంటి పైకప్పు మధ్యలో మూయని భాగములో వాననీరు పడు నలుచదరపు తొట్టె.

imply, v.t. సూచించు, వివక్షించు; బోధించు; వ్యంగ్యముగా తెలియజేయు, ధ్వనించు, సూచనగాతెలుపు. impliedLY² adv.

|| **impolder,** v.t. సముద్రాది జలములందు మునిగిన పల్లపునేలను తిరిగి సాగులోనికి తెచ్చు. [Du.]

impolicy, n. చెడువిధానము; తగనితనము, నిరుపయోగము, అయుక్తత.

impolite, a. మర్యాదలేని, వినయములేని, దురుసయిన, మోటయిన. ~LY² adv., ~NESS n.

impolitic, a. అవివేకముతోకూడిన, ఆలోచనలేని; అయుక్తమయిన, అనుచితమయిన. ~LY² adv.

imponderabilia, n. pl. భారరహిత వస్తువులు; తేలికయిన వస్తువులు.

imponderable, a. & n. **1.** (Phys.) భారరహితమయిన; మిక్కిలి తేలికైన; (fig.) అంచనాకట్ట శక్యముగాని. **2.** n. ~thing (esp. fig. pl., ఉద్వేగములు, గుణములు మొ. వానికి సంబంధించిన).

imponent, a. & n. ధర్మాది నిర్దేశకమయిన (వ్యక్తి).

import[1], v.t. (విదేశములనుండి సరుకులను) దిగుమతిచేయు (*into*); ~ABLE a., ~aBILITY, ~ATION, ~ER[1], nn.; సూచించు, బోధించు; ప్రకటించు, తెలియజేయు, అర్థమిచ్చు, ఫలకారియగు, as *questions that ~ us nearly, it ~s us to know.*

import[2], n. లోనిమిడియుండు భావము, అర్థము; ప్రాముఖ్యము; (usu. pl.) దిగుమతిసరుకు, దిగుమతిచేయుట.

importance, n. ప్రాముఖ్యము; ఘనత, వ్యక్తిగత గౌరవము, హోదా; ఆడంబరము, (usu. *self* ~).

important, a. (వ్యక్తి మొ. వారి(ని)కి) ఘనతకూర్చెడి (*to* person concerned or purpose etc); ప్రముఖమయిన; ఆడంబరమయిన. ~LY[2] adv.

importunate, a. పట్టుబట్టి ఇబ్బందిపెట్టి అడిగెడి, జరూరయిన, అవశ్యకమయిన. ~LY[2] adv., **importun**ITY n.

importune, v.t. పీడించి అడుగు.

impos|e, v.t. & i. (Arch.). ఒకదానిపై ఉంచు; (Print.) కూర్చిన అచ్చు అక్షరములను పుటలుగా విభజించి చట్రములో బిగించు; పన్ను మొ. వానిని విధించు (*upon*); మోసగించి (విలువలేని వస్తువును ఇంకొకవ్యక్తి) నెత్తికిరుద్దు (*upon* person); మోసగించు; సుస్వభావముచేగాని ఆకారముచేగాని ప్రభావితముచేయు (*on* person). ~ingLY[2] adv., ~ingNESS n.; ~*e upon*, (ఒక వ్యక్తిని) మోసగించు (*upon*).

imposition, n. IMPOSE యొక్క ధాత్వర్థము లన్నియు నిందుకలవు; (మతదీక్ష మొ. వానిలో) తలమీద చేయిపెట్టుట; తీరువ,పన్ను, సుంకము, మోసము; || పాఠశాలయందు విద్యార్థులకు శిక్షగా ఇచ్చెడి పని (colloq. abbr. *impo, impot*).

imposs|ible, a. అసాధ్యమయిన (often w. *it* as subj., as *it is ~ible to alter them*); (loosely) సులభముగాగాని, అనుకూలముగాగాని; (colloq.) ఘోరమయిన, సహింపరాని, as *an ~ible hat, person.* ~IBILITY n., ~ibLY[2] adv.

impost[1], n. (Hist.) పన్ను, సుంకము,కప్పము; (Racing sl.) పందెపు గుర్రము మోయు భారవిశేషము.

impost[2], n. స్తంభోపరిభాగము, arch బరువు మోయు స్తంభపు పైభాగము.

impost|or, n. వేరొకని వేషమును వేసికొని వంచించు వ్యక్తి; మోసగాడు. ~rOUS a.

impostume, -thume, n. (arch.). చీముపట్టిన వాపు, పుండు. (lit. & fig.).

imposture, n. మోసము, దగా.

|| **impot**. See IMPOSITION.

impot|ent, a. శక్తిలేని; నిస్సహాయమైన; దుర్బలమయిన, బలహీనమయిన; నపుంసకుడయిన, పుంస్త్వములేని. ~ENCE, ~ENCY, nn., ~entLY[2] adv.

impound, v.t. దొడ్డిలోపెట్టి (పశువులను) మూయు; దొడ్డిలో పెట్టినట్లు (వ్యక్తిని) బంధించు; జప్తుచేయు, స్వాధీనమొనర్చుకొను.

impoverish, v.t. బీదవానిగచేయు, బీదతనము కలిగించు; బలము హరించు. ~MENT n.

impractic|able, a. ఆచరణ సాధ్యముకాని; (of persons or things) సంబాళింప శక్యముగాని; (రోడ్లు మొదలగువానికి సంబంధించి) దుర్గమమయిన. ~aBILITY, ~ableNESS, nn., ~abLY[2] adv.

imprec|ate, v.t. తిట్టు, శపించు (evil *upon* person etc.). ~ATION n., ~atORY a.

impregn|able, a. (కోటలు మొ.వానికి సంబంధించి) ఆయుధములచే ఆక్రమింప శక్యముకాని; (fig.) దాడిచేయ అభేద్యమయిన, అజేయమయిన. ~aBILITY n., ~abLY[2] adv.

impregnate[1], a. గర్భవతియయిన (lit. & fig.); వ్యాప్తమయిన (*with*).

impregn|ate[2], v.t. గర్భాధానముచేయు. కడుపుచేయు; (Biol.) (స్త్రీ అండమును) ఫలవంతముచేయు; నింపు (*with*), అనుభూతులు నైతికగుణములు మొ.వానితో) నింపు (*with*). ~ATION n.

impresario, n. (pl. ~*s*). నాట్యగానాది వినోదసమాజముల నిర్వాహకుడు. [It.]

imprescriptible, a. ఆదేశింపరాని; చట్టప్రకారము తీసికొన వీలుకాని, ~ *right.*

impress[1], n. ముద్రవేయుట; గుర్తు, ముద్ర; (fig.) విశిష్టచిహ్నము.

impress[2], v.t. ముద్రవేయు, గుర్తువేయు (*on*); (భావము మొ.వానిని వ్యక్తులపై లేదా వ్యక్తుల మనస్సులపై) నాటు (*on* person, his mind); (ఒక వస్తువుపై) గుర్తువేయు (*with* stamp etc. lit. & fig.); గాఢముగా ప్రభావితమొనర్చు; ~IBLE a., ~IBILITY n.; (భావము మొ. etc.) వానిచే వ్యక్తిని అధికముగా ప్రభావితమొనర్చు (*with* idea etc.).

impress[3], v.t. (మనుష్యులను) సైన్యములో గాని నౌకాదళములో గాని సేవింప నిర్బంధించు (hist.); ప్రజోపయోగము కొరకు (సరకులు మొ వానిని)బలవంతముగా స్వాధీనమొనర్చుకొను: వాదము మొ.వానిలో ఒక విషయమును ఉపయోగించుకొను. ~MENT n.

impression, n. ముద్రవేయుట; ముద్ర, గుర్తు; అచ్చు; గ్రంథము యొక్క ముద్రణము (గ్రంథముద్రణము); (అనుభూతులపై లేదా మనస్సుపై పడుటవలన) కలిగిన అభిప్రాయము; భావము, మనోగత (అనిశ్చిత)విశ్వాసము, as *that is my ~, I was under the ~ that.*

impression|able, a. భావములచే సులభముగా మనోవికారమునొందెడు; సులభముగా ప్రభావితమయిన. ~aBILITY n.

impression|ism, n. వివరముల ప్రసక్తి లేకుండ సాధారణ భావములను ప్రకటించెడు లేదా యాగపద్యముగా బోధపడు వివరములు గల సాహిత్య చిత్రకళా విధానము, cf. POST ~*-ism.* ~ARY[1], ~istIC, aa., ~IST n.

impressive, a. (భాష, దృశ్యములు మొ. వానికి సంబంధించి) గాఢానుభూతిని ఉత్తేజపరుపగలిగెడి. ~LY[2] adv., ~NESS n.

imprest, n. ప్రభుత్వ వ్యవహారములలో ఉపయోగించుటకై యొక వ్యక్తికి ముందుగా ఇచ్చు ధనము.

imprimatur, n. ముద్రణకొరకయిన అధికారి కానుమతి; (ఇప్పుడు రోమను కేథలిక్ చర్చి వారిచే అనుమతింపబడిన పనుల కీపదము ప్రయుక్తమగుచున్నది); (fig.) అనుమతి. [L]

imprimis, adv. మొట్టమొదట. [L]

imprint[1], n. ముద్రణము, ముద్ర, గుర్తు, (lit. & fig.); *publisher's, printer's,* ~, (పుస్తకము అట్టమీదకాని చివరగాని ముద్రింపబడు ప్రకాశకుని, ముద్రాపకుని పేరు స్థలము మొ. నవి).

imprint[2], v.t. (బొమ్మ మొ. వానిని) ముద్రించు (figure etc. *on*); భావము మొ. వానిని (idea etc. *on, in* mind etc.) నాటు; (quality etc. *on, in*) నాటుకొను నట్లుచేయు; ముద్రించు (thing *with* figure).

imprison, v.t. ఖైదుచేయు: (fig.) నిర్బంధించు. ~MENT n.

improb|able, a. దుర్ఘటమయిన, వాస్తవము కావీలులేని, బహుశః కాకపోవు. ~aBILITY n., ~abLY^{2} adv.

improbity, n. క్రూరత్వము; కాపట్యము, నిజాయితీలేకుండుట.

impromptu, adv., n., & a. ఆశువు, అయత్న పూర్వకమగు, (నటన, రచన ఉపన్యాసము); ఆశువుగాకూర్చు గానరచన. [F, = L *in promptu*]

improper, a. సరికాని, తగని, అనుచితమయిన, తప్పయిన; ~ *fraction,* అప్రక్రమభిన్నము; అయుక్తమయిన. ~LY^{2} adv.

|| **impropri|ate,** v.t. (క్రైస్తవ పురోహితుల మాన్యమును) ఆక్రమించి వ్యక్తికిగాని, పురపాలక సంస్థకుగాని తత్సంబంధమయిన ఆస్తిగా వశపరుచు; సాధారణజనుని చేతులలో (క్రైస్తవ పురోహితుని ఆస్తిని, పదియవవంతు పన్ను) ఉంచు. ~ATE^{2} a., ~ATION n.

|| **impropriator,** n. క్రైస్తవ పురోహితుల మాన్యమును ఆక్రమించుట ద్వారా పొందిన వ్యక్తి.

impropriety, n. అక్రమత్వము, అయుక్తత; అనర్హత; అనౌచిత్యము.

improv|able, a. అభివృద్ధిపరుప శక్యమయిన; వ్యవసాయముకొరకు తగిన. ~aBILITY, ~ableNESS, nn.

improve, v.t. & i. అభివృద్ధిచేయు; ~ *away,* అభివృద్ధివలన తప్పించుకొను; అవకాశాదులను సద్వినియోగమొనర్చు; ~ *upon,* పూర్వముకంటె మెరుగుపరుచు లేదా బాగుచేయు, జ్ఞానవృద్ధికొరకు ఉపదేశించు. ~MENT, (భూములు, గృహములు మొ. వానిని) విలువ పెరుగుటకై చేయు చేర్పులు మార్పులు మొదలగునవి.

improver, n. అభివృద్ధిచేయువాడు; నైపుణ్యమును అభివృద్ధిపరుచుకొనుటకై కొలది జీతముతోగాని అసలుజీతములేకుండగనేకాని వర్తకమునందు పనిచేయువాడు; = DRESS-~.

improvid|ent, a. దూరదృష్టిలేని; జాగ్రత్తలేని; మితవ్యయములేని. ~ENCE n., ~entLY^{2} adv.

improvisator, ***impro(v)isatore,*** n. (It. pl. *-ori*). ఆశుకవి, (పద్యగీతాదులను) ఆశువుగా రచించువాడు లేదా చెప్పెడివాడు. **improv(v)isatrice** n. [It.]

improvise, v.t. (పద్యగీతాదులను) ఆశువుగా రచించువాడు లేదా చెప్పువాడు; పూర్వసాధన లేకుండనే పరికల్పించు. **improvisATION** n., **improvisatorIAL, improvisatORY,** aa.

imprud|ent, a. దుందుడుకయిన, అవివేకమయిన, తెలివితేని. ~ENCE n., ~entLY^{2} adv.

impud|ent, a. సిగ్గులేని. లజ్జాహీనమైన; ధార్ష్ట్యముతో అవమానించెడి, అహంకారముతో అగౌరవపరిచెడి. ~ENCE n., ~-entLY^{2} adv.

impudicity, n. నిర్లజ్జ, సిగ్గుమాలినతనము; అవినయము.

impugn, v.t. ప్రత్యాఖ్యానించు, ప్రతివాదించు; సందేహించు (కథనము, కార్యము). ~ABLE a., ~MENT n.

impuiss|ant, a. బలహీనమయిన, దుర్బలమయిన. ~ANCE n.

impulse, n. ముందుకు త్రోయుట, ప్రచోదనము; (Dynam.) ప్రచోదనము, సగటు శక్తిని అది పనిచేయు కాలముచే గుణింపగా వచ్చు లబ్ధము; మానసికప్రేరణము; ఆలోచన లేకుండ ప్రవర్తింప అకస్మాత్తుగా కల్గెడి ప్రవృత్తి; గతిశక్తి.

impulsion, n. ప్రచోదనము, మానసిక ప్రేరణము; గతిశక్తి.

impulsive, a. ముందుకు త్రోసెడి. ప్రచోదకమయిన; (వ్యక్త్యాచారాదులు) హఠాత్ ప్రచోదనము వలన స్పందితమగు. ~LY^{2} adv., ~NESS n.

impunity, n. శిక్షాభావము, శిక్షనుండి మినహాయింపు (*with* ~); నిరుపద్రవము.

impure, a. మురికియయిన, అపరిశుభ్రమయిన; అపవిత్రమయిన; కల్తీయయిన (lit. & fig.); ఒక రంగులో ఇంకొక రంగు కలిసిన. ~LY^{2} adv., **impurITY** n.

imput|e, v.t. (దోషాదులను) ఆరోపించు (*to* person etc.); (Theol.) ఒకనికిమారుగా ఇంకొకనిని ఉపకల్పించుట ద్వారా (ధర్మాధర్మములను) ఆరోపించు (*to* person). ~aBILITY, ~ATION, nn., ~ABLE, ~atIVE, aa., ~ativeLY^{2} adv.

in^{1}, prep. లోపల,లో;అందు, as: *in Europe, England, London* (so of any large city or of town etc., in which speaker lives, cf. AT), *in the house, a box, a car, a pond, a crowd*; (దుస్తులు మొ.వాని సంబంధించి) *in muslin, mourning, white, brown boots;in* (the works of) *Thackeray*; (వికృత శరీరభాగ సంబంధమయిన); *blind in one eye*; (నిష్పత్తికి సంబంధించి) *not one in a hundred*; (of body etc. to which one belongs etc.) *in the army, shares in a company*; (అభౌతిక విషయములకు సంబంధించి) *in politics, fancy, my opinion*; (of situation, often idiomatic) *in* CLOVER, HOT *water, fetters, leading--strings, the* DARK^{2}, *health, hope (of), sorrow,* CALF, *in* (suplied with) *cash, in* (ప్రభావితమయిన) *liquor*; (వృత్తికిసంబంధించి) *in search of, in pursuance of, in* (while) *crossing the river*; (రూపమునకు లేదా కూర్పునకు సంబంధించి) *packed in dozens, sold in building-plots, falling in folds,* in ORDER^{1}(2) *to* or *that*; (ఉపకరణ సంబంధియయిన) *drank his health in a glass of whisky, the coat was in green velvet*; (సంకల్ప సంబంధమయిన) *in reply to, in quest of, in honour of*; (కాలసంబంధి) *in* (కాలమధ్యమున) *the day, in* (సమయములో) *three months, in* (చివర) *five minutes*; *in itself,* పూర్తిగా (బొత్తిగా), స్వతహాగా; (colloq.) *the latest thing in* (within the sphere of) *radios*; (మానవశక్తికి సంబంధించి) *as far as in me lies, did not think he had it in him* (was capable of it); *not in it,* not in the running, తీవ్రమయిన పోటీదారు కాని; *nothing, little, not much, in it,* (Racing) ఏ పోటీదారును నిశ్చితమయిన లాభము అప్పటికి పొందియుండకుండుట, ఎవరు జయింతురో ఊహింపకుండుట; (with vbs of motion or change) *put it in your pocket, cut it in half, throw it in the fire,* (expr. relation of vb. to indirect object), *believe in, trust in, share in, engage in, rejoice in*; (so with adjj. & nn.) *weak in* (as regards) *algebra, wanting in courage, your trust in him, a change in the constitution*; (సంఖ్య లేదా పరిమాణమునకు సంబంధించిన) *seven in number, four feet in width*; (forming adv. phr.)

in fact, in truth, in honour, in any case; *in so* (or *as*) *far as*, అంతమట్టుకు, అంత వరకు; *in that*, కాబట్టి, కనుక మొదలు కొని.

in², adv. లోనికి, లోపలకు, లోగా, as: *come in, send him in, walk in*, (into house, enclosed ground, etc.), *put a notice in* (into a paper), *lock him in, he is in* (the house etc., esp. = at home); *in with it*, దానిని లోనుంచు, దానిని లోనికి తీసికొను; *throw in the harness* (to the bargain, in addition); *a coat with the woolly side in* (nearest the body); *the Liberals were in* (office); *short skirts, oysters, are in* (in fashion or season); (Crick.) *before he had been in* (batting) *five minutes*; *keep the fire in* (burning); *train, boat, summer, is in* (arrived); (with trans. vbs.) *burn, cut, rub* (thing) *in* (so as to penetrate into another), *hem, cover, wall*, (thing) *in* (so as to enclose it); *in for*, చిక్కుకొను (సాధారణముగా అసంతోషమయిన విషయము, esp. *it*), బహుమతి మొ. వాని కొరకు పోటీలో పాల్గొను; *be, keep, in* (on friendly terms) *with*; (*breed in & in*, ఒకేజాతిలో పునః పునస్సంపర్కము కలిగించు); *in & out*, లోపలకు బయటకు, అటునిటు, ఇటు నటు; *in on it* (colloq.), తెలిసిఉండు.

in³, a. లోపలి, as *in patient, in-patient*, చికిత్సపొందుచు వైద్యశాల (ఆస్పత్రి) యందున్నవాడు.

in⁴, n. (pl.). అధికారములోఉన్న రాజకీయ పక్షము; *ins & outs*, అటుఇటు త్రిప్పుటలు (usu. fig.), వివరములు (*of* procedure etc.).

in⁵, prep. (L). *In absentia*, పరోక్షములో; *in articulo mortis*, చనిపోయిన పక్షములో; *in* CAMERA; *in capite*, యువరాజుగా; *in commendam*, ట్రస్టీగా, అప్పగింతపెట్టబడ్డ ఒక సొమ్మునుగలవాడుగా; *in contumaciam*, న్యాయస్థాన ధిక్కారముగా; *in esse*, వాస్తవస్థితిలో, cf. *in posse*; *in extenso*, అతివిస్తారముగా; *in extremis*, మృత్యు ముఖమున, చావుదగ్గర; *in flagrante delicto*, అపరాధకార్య మొనర్చుటలోనే, నేరముచేయుటలోనే; *in forma pauperis*, ఖర్చులు భరింపలేని బీదవాడుగా; *in loco parentis*, తండ్రికి లేదా తల్లికి బదులుగా, *in medias res*, కార్యనిమగ్నముగా; *in memoriam*, జ్ఞాపకార్థముగా; *in nubibus*, అస్పష్టముగా, ఊహగా; *in partibus* (*infedelium*), మతాంతర ప్రదేశములో; *in posse*, సమర్థముగా, opp. to *in esse*; *in propria persona*, స్వయముగా, తానే; *in puris naturalibus*, శుద్ధదిగంబరముగా, సంపూర్ణ నగ్నముగా; *in* RE²; *in situ*, యథాస్థానములో; *in statu pupillari*, సంరక్షకత్వముక్రింద; *in statu quo*, అదే (పూర్వమున్న) స్థితిలో; *in terrorem*, హెచ్చరికగా; *in toto*, పూర్తిగా; *in vitro*, (in laboratory use) పరీక్షానాళిక మొ. వానిలో (lit. in glass).

in-¹, pref. = L *in* లో, లోపల; మీద, పైన; లోపలకు; వైపు; ఎదురుగా; (*l* కు ముందు *il-* గాను, *b, m, p* లకు ముందు *im-* గాను, *r* కు ముందు *ir-* గాను మారును).

in²-, prep. = L *in-* (పూర్వపదమునందు వలెనే *il-* మొ. రూపములందును), వ్యతిరేకార్థ ద్యోతకముగా విశేషణములకు తన్నిష్పన్న రూపములకు ముందుచేరును; ఆధుని కాంగ్ల భాషయందు *in-*, లాటిన్ రీతికి చెందని *un-*లు పరస్పరము వినిమయమునొందును.

-in, రసాయనశాస్త్ర పరప్రత్యయమైన -INE⁵ యొక్క రూపాంతరము (*albumin, casein, fibrin, gelatin*) కొన్ని పదము లిప్పటికిని జనసామాన్యముచే *-ine* గా ఉచ్చరింపబడు చున్నవి (*margarine, gelatine*).

-ina¹, L fem. suf. స్త్రీ బిరుదవాచకములను (*czarina*), వ్యక్తి నామములను (*Georgina* తెలుపుటకుగాను చేరు పరప్రత్యయము, సంగీత వాద్యవిశేషముల పేర్ల చివర చేరు పరప్రత్యయము (*concertina, seraphina*). cf. -INE⁴.

-ina², suf., neut. pl. of (often mod.) L adjj., కొన్ని జంతుప్రజాతుల పేర్లను ఏర్పరుచుటకు చేరు పరప్రత్యయము, as *Bombycina* (genus *Bombyx*).

inability, n. అసామర్థ్యము; దౌర్బల్యము, అశక్తత.

inaccess|ible, a. చేరరాని, దుర్గమమయిన; (of persons) దగ్గరకుచేర వీలుకాని. ~I-BILITY n., ~ibLY² adv.

inaccur|ate, a. సరిగాని, తప్పయిన, లేదా (వ్యత్యాసము) గానున్న. ~ACY n., ~ateLY² adv.

inact|ion, n. క్రియాశూన్యత, పనిలేమి; సోమరితనము; మాంద్యము. ~IVE a., ~iveLY² adv., ~ivITY n.

inadaptability, n. ఇమిడిక లేదా పొందికలేనితనము.

inadequ|ate, a. సరిపోని, తగని, యోగ్యము కాని (*to* purpose, *to* do); చాలని. ~ACY n., ~ateLY² adv.

inadhesive, a. అంటుకొనని.

inadmiss|ible, a. అంగీకరించ యోగ్యము కాని; ప్రవేశపెట్ట వీలులేని. ~IBILITY n.

inadvert|ent, a. జాగరూకతలేని, అజాగ్రత్త అయిన, అశ్రద్ధయైన. ~ENCE, ~ENCY, nn., ~entLY² adv.

inadvisable, a. అనుచితమయిన, అయుక్తమయిన.

inalien|able, a. పరాధీనము చేయదగని. ~a-BILITY n., ~abLY² adv.

inalter|able, a. మార్పురాని, మార్చుటకు వీలులేని. ~aBILITY n., ~abLY² adv.

inamorato, n. (fem. *-ta*). ప్రియుడు. [It.]

inane, a. & n. రిక్తమయిన, శూన్యమయిన; తెలివిలేని, వివేకవిహీనమయిన; (n.) *the* ~, శూన్యము, అనంతావకాశము. ~LY² adv., inanITY n.

inanimate, a. జీవములేని, ప్రాణములేని; అచేతనమయిన, as ~ *nature*, జడప్రకృతి; ఉత్సాహములేని, మందమయిన. ~LY² adv., inanimATION n.

inanition, n. ఆహారము లేక కలుగు శూన్యత (సారహీనత).

inappeasable, a. శాంతి చేయరాని.

inappellable, n. ప్రతికూలముగా ఫిర్యాదుచేసికొన వీలులేని.

inappetence, n. కోరికలేమి, అవాంఛ.

inapplic|able, a. అయోగ్యమయిన, అనుపయోగమయిన, సరిపడని, వర్తింపజేయరాని. ~aBILITY n., ~abLY² adv.

inapposite, a. పొందికలేని, అసంగతమయిన, ఇముడని. ~LY² adv.

inappreciab|le, a. అగోచరమయిన, అతిసూక్ష్మమయిన, గణనీయముగాని; ఎంచదగని. ~LY² adv.

inappreciation, n. అగోచరత, అతిసూక్ష్మత; ఎంచదగనితనము, అగణనీయత. **inappreciat-IVE a.**

inapprehensible, a. ఇంద్రియగ్రాహ్యము గాని, బుద్ధిగ్రాహ్యము గాని.

inapproachable, a. సమీపింపరాని, దగ్గరకు చేరరాని.

inappropriate, a. తగని, అననుగుణమయిన. ~LY² adv., ~NESS n.

inapt, a. సరిపడని, తగని, నిపుణము గాని. ~inaptiTUDE, ~NESS, nn., ~LY² adv.

inarch, v.t ఒక చెట్టుకొమ్మను దానినుండి వేరుచేయకనే మరియొకదానికి అంటుకట్టు.

inarm, v.t. (poet.). ఆలింగనము చేయు, కౌగిలించు.

inarticulate, a. చేరిక లేకున్న; ఉచ్చారణకు వీలులేని; స్పష్టముగా మాట్లాడలేని; మూగ యయిన. ~LY² adv., ~NESS n.

inartificial, a. అకృత్రిమమయిన, స్వాభావిక మయిన, సహజమయిన; (కళా)చాతుర్యము లేని. ~LY² adv.

inartist|ic, a. కళాసూత్రములు పాటించని; కళాకౌశలము లేని. ~ICALLY adv.

inasmuch, adv. ~ *as*, ఎందుచేననగా, ఏల ననగా, ఎందుకనగా; (arch.) అంతవరకు.

inattent|ion, n. ఏకాగ్రత లేకుండుట, అనేకా గ్రత, అనవధానము, పరాకు; నిర్లక్ష్యము; మర్యాద చూపుట యందలి యశ్రద్ధ. ~-IVE a., ~iveLY² adv., ~iveNESS n.

inaud|ible, a. వినబడని. ~iBILITY n., ~ibLY² adv.

inaugural, a. & n. ఉత్సవముతో పదవిలో ప్రవేశపెట్టుటకు సంబంధించిన;ప్రారంభోత్సవ సంబంధమయిన; (భవనము మొ. వానిని ప్రజోపయోగమునకు ప్రారంభించుటకు సంబం ధించిన;* (n.) ~ speech or address, ప్రారంభోపన్యాసము.

inaugur|ate, v.t. ఉత్సవముతో పదవిలో ప్రవేశపెట్టు; ప్రారంభోత్సవము చేయు; (భవనము మొ. వానిని) ప్రజోపయోగమునకు ప్రారంభించు. ~ATION, ~atOR nn., ~atORY a.

inauspicious, a. దుశ్శకునమయిన, అశుభ మయిన; దురదృష్టమయిన. ~LY² adv., ~NESS n.

inboard, adv. & a. (naut.) ఓడ మధ్యవైపు లేదా పక్కల ఉన్న.

inborn, a. స్వభావసిద్ధమైన, సహజమయిన.

inbreathe, v.t. లోనికి పీల్చు (lit. & fig.).

inbred, a. సహజమయిన, స్వాభావికమయిన; ఒకే వంశములోని వ్యక్తుల పరస్పర లైంగిక సంపర్కము వలన ఉత్పాదింపబడిన (పుట్టిన).

inbreeding, n. స్వరాశిస్థప్రజననము, సంబంధ జంతుజాతుల సంపర్కమువలన కలిగిన సంతా నోత్పాదనము.

Inca, n. Spanish విజయమునకు పూర్వము 'పెరు' రాజ్యపు చక్రవర్తి లేదా రాజు; 'పెరు' దేశపు ఒకానొక రాజవంశమునకు చెందినవాడు. [Peruv.]

incalcul|able, a. లెక్కించుటకు అలవికాని; ముందుగా గణించుటకు శక్యముగాని; (of person, character, etc.) అనిశ్చితమయిన. ~aBILITY n., ~abLY² adv.

incandesce, v.i. & t. జ్వలించు, మండు, వెలుగు (క్రి.), ప్రకాశించు, మండించు; ప్రకా శింపజేయు.

incandesc|ent, a. మండెడి; ప్రకాశించెడి; (of electric & other light) తంతు జ్వలనోద్భూత మయిన, తంతువు (filament) మండుటవలన పుట్టిన. ~ENCE n.

incantation, n. (Use of) మాంత్రికవిద్య, మంత్రోచ్చారణము; మంత్రము.

incap|able, a. చేతకాని, అసమర్థమయిన, అశక్తమయిన (చెడ్డపనిచేయ సమర్థుడుగాని నిజాయితీపరుడను మంచి యర్థమునకు ఈ పదము తరుచుగా ప్రయుక్తమగుచున్నది); (అభివృద్ధి మొ. వానిని) పొందవీలులేని; వివశమయిన, as *drunk & ~able.* ~aBILITY n., ~abLY² adv.

incapacit|ate, v.t. (పని మొ. వానిని చేయు టకు) అసమర్థముగాచేయు, అశక్తముగా చేయు (*for* work etc., *for*, *from*, *doing*). ~ATION n.

incapacity, n. అసమర్థత, అశక్తత (*for doing*, *for* work etc., *to* do, or abs.); న్యాయశాస్త్ర సంబంధమయిన అనర్హత.

incarcer|ate, v.t. నిర్బంధించు, ఖైదుచేయు (lit. & fig.). ~ATION, ~atOR nn.

incarnadine, a., & v.t. (poet.). (Dye ఎర్రని, ఎరుపుచేయు.

incarnate¹, a. (of person, spirit, quality, etc.) మానవశరీరముదాల్చిన, అవతరించిన, as *he is an ~ fiend, Liberty ~*; (as p.p., of Christ) *was ~ by the Holy Ghost.*

incarnate², v.t. మానవశరీరము ధరించు, అవతరించు; (భావము మొ. వానిని) మూర్తీకరించు, వాస్తవముచేయు; (of person etc.) గుణము రూపము దాల్చి నట్లుండు.

incarnation, n. మానవశరీరము ధరించుట, అవతారము, esp. *the I~* (of Christ); మోసమొనర్చుటకయి వేరొక వేషమును ధరించి నటించుట.

incautious, a. తొందరయయిన, దుడుకయిన. ~LY² adv., ~NESS n.

incendiar|y, a. & n. **1.** ద్వేషముతో ఆస్తిని తగులబెట్టెడి (~*y bomb*, మంటలను రేకెత్తిం చెడి ప్రజ్వలన పదార్థముతో నిండిన బాంబు); (fig.) కలహము రేకెత్తించెడి, తాపము కలుగ జేసెడి. **2.** n. ~y person (lit. & fig.); ~y bomb, మంటలబాంబు. ~ISM n.

incense¹, n. సుగంధద్రవ్యము; ముఖ్యముగా మతసంబంధోత్సవములందలి ధూపద్రవ్యము; (fig.) స్తుతి, పొగడ్త.

incens|e², v.t. (వ్యక్తికి, వస్తువునకు) ధూపమువేయు; దేవుడు మొ. వారికి ధూపము సమర్పించు; సువాసనను వ్యాపింపజేయు. ~ATION n.

incense³, v.t. కోపముతెప్పించు; (~*d against, with, at, by*).

incensory, n. ధూపపాత్ర.

incentive, a. & n. **1.** ప్రేరేపించెడి, ప్రేరక మయిన. **2.** n. ప్రేరణ (*to* action; *to* do, *to doing*), క్రోధోద్దీపనము, కోపకారణము, ప్రేరకము.

incept, v.i. & t. || (Formerly at Camb. Univ.) డాక్టర్ పట్టమును లేదా మాస్టర్ పట్టమును పొందుటకు (కృషి) ప్రారంభించు. ~inceptOR n.; (Biol.) లోనికి గ్రహించు, లోనికి తీసికొను.

inception, n. ప్రారంభము. (Camb. Univ.) డాక్టర్ పట్టమును లేదా మాస్టర్ పట్టమును పొందుటకు (కృషి) ప్రారంభించుట.

inceptive, a. & n. మొదటి, ప్రారంభసంబంధ మయిన; (Gram.) ~ *verb*, ఆరంభమాణ క్రియ.

incertitude, n. అనిశ్చయత, సంశయము.

incessant, a. ఎడతెగని, నిరంతరమయిన, పునరుక్తమయిన. incessANCY, ~NESS, nn., ~LY² adv.

incest, n. దగ్గరి రక్తబంధువులతోడి లైంగిక సంబంధము. వావివరుసలు తప్పి వ్యభిచ రించుట.

incestuous, a. దగ్గరి రక్తబంధువులతోడి లైంగికసంబంధము గల, వావివరుసలు తప్పి వ్యభిచరించెడి. ~LY[2] adv.

inch[1], n., & v.t. & i. 1. అంగుళము, అడుగులో పండ్రెండవ భాగము; *square, cubic,* ~, చదరపు, ఘనపు, అంగుళము; (వర్షపాత పరిమాణమున) ఉపరితలమునుండి లోనికి అంగుళము లోతు; పాదరస భారమితి ఒక అంగుళము ఎత్తు పాదరసస్తంభ భారమును సరితూచెడి (వాతావరణ లేదా ఇతర పీడన సంబంధమైన)మొత్తము; స్వల్పము,కొంచెము; *by ~es*, కొంచెము కొంచెముగా; *every ~*, సంపూర్ణముగా, పూర్తిగా; (pl.) ఆకారము (*a man of your ~es*); *flog* person *within an ~ of* his *life*, ఇంచుమించు చనిపోవునట్లు నరు; *an ~ of cold iron*, చురకత్తి మొ.వానితో పొడుచు. 2. v.t. & i. Move by ~es, ముందుకు పోవు మొదలగునవి.

‖**inch[2]**, n. చిన్న (esp. Scottish) ద్వీపము (freq. in place names).

inchoate[1], a. అప్పుడే ఆరంభించిన; ప్రారంభ దశలో నున్న, అపరిచితమయిన.

incho|ate[2], v.t. మొదలుపెట్టు, ఆరంభించు; పుట్టించు, ఉత్పత్తిచేయు, ఉత్పాదించు. ~-ATION n., ~atIVE a.

incidence, n. పతనము; *what is the ~ of the tax?*, పన్ను ఎవనిమీద పడును?; (Phys.) ఉపరితలముపై రేఖ లేదా రేఖలో కదలెడి వస్తువు పడుట; *angle of ~*, పతనకోణము; ప్రభావ విస్తృతి.

incident[1], n. సంఘటన, జరిగిన ఘటన; శత్రు సంఘర్షణలకు సంబంధించినది. e.g. troops of countries not at war, as *frontier ~*; సామాన్య జనుల దృష్టి నాకర్షించు ప్రత్యేక సంఘటన; కావ్యాదులలో విశేష సంఘటన, ఉపాఖ్యానము; (Law) ఎస్టేటుకు సంబంధించిన విశేషాధికారము, భారము మొ.

incident[2], a. సంభవించెడి, జరిగెడు, (*to*); (Law) ఎస్టేటుకు సంబంధించిన విశేషాధికారము మొదలగునవి కల (cf. prec.); (of light etc.) పతనము, ఆపాతము (*upon*).

incidental, a. ఆకస్మికమయిన, ఆనుషంగికమయిన, అప్రధానమైన; సంభవించవలసియున్న; *~ images*, (చెరిగిన ముద్రల ఫలితముగా గ్రహింపబడు) వర్ణములు లేదా రంగులు; *~ music*, నాటకములో మధ్య మధ్య ప్రవేశపెట్టబడు సంగీతము; ~LY[2] adv., (ప్రసంగవశముగా, సందర్భవశముగా, నడుమ వచ్చునట్లుగా).

inciner|ate, v.t. అగ్నిచేత కాల్చు (దేహము మొ. వానిని) బూడిద చేయు. ~ATION, ~atOR, nn.

incipi|ent, a. ప్రారంభమగుచున్న; ప్రారంభ దశలోనున్న. ~ENCE, ~ENCY, nn., ~entLY[2] adv.

in cipit, sent. n. (ఇక్కడ గ్రంథము మొ. నవి) ప్రారంభమగును. cf. EXPLICIT[1]. [L]

incise, v.t. కోయు, గంటువెట్టు, నరుకు; చెక్కు.

incision, n. కోత, గంటు, నరుకు (n.).

incisive, a. కోసెడి, గంటువెట్టెడి, నరికెడి, లోనికి చొచ్చుకొనిపోయెడి; (fig.) మానసికముగా వాడియగు; తీక్ష్ణమయిన, వాడియైన. ~LY[2] adv.,~NESS n.

incisor, n. ముందరి పన్నులలో ఒకటి.

incite, v.t. ప్రేరేచు, పురిగొల్పు (person etc. *to* action, *to* do). incitATION, ~-MENT, nn.

incivility, n. మోటుదనము, అమర్యాద.

incivism, n. సుపౌరత్వరాహిత్యము, ముఖ్యముగా ఫ్రెంచి తిరుగుబాటు సూత్రములపై భక్తి లేకుండుట.

‖**in-clearing**, n. సంశోధన గృహము ద్వారా పరిష్కారము కొరకు గ్రహింపబడిన మరియు బాంకుచే ఏకముగా చెల్లింపబడవలసిన చెక్కులు మొదలగునవి.

inclem|ent, a. (వాతావరణ సంబంధముగా) తీవ్రమయిన, ముఖ్యముగా చలిగానున్న లేదా తుఫానుగానున్న. ~ENCY n.

inclinable, a. ఇష్టముగల, అభిముఖ్యముగల (*to* thing, *to* do), అనుకూలమయిన (*to*).

inclination, n. వాలు; రెండు రేఖల మధ్య గల కోణము; అభిరుచి, ఇష్టము (*to, for, towards* thing, *to* do); అనురాగము, (*for*).

incline[1], v.t. & i. ముందుకు లేదా క్రిందకు వంచు, వంగు (head, body, one*self*); ~ one's *ear*, ఇష్టముగా విను (*to* person, prayer, etc.); ఇష్టపడు (mind, heart, person, *to* do), as *~ our hearts to keep this law, I am ~d to think*; కోరు, as *I ~ to think*; లంబరేఖ మొ.వానినుండి వంచు, వంగు; *~d* (stoping) *plane*, యాంత్రిక శక్తులలో ఒకటి; ఉన్ముఖమగు (*to* corpulence etc.).

incline[2], n. యాంత్రిక శక్తిసాధనములలో ఒకటి; ఏటవాలు స్థలము.

inclinometer, n. నతిమాపకము, భూమి యొక్క అయస్కాంతికశక్తి లంబసాంద్రతను కొలుచు సాధనము.

includ|e, v.t. కలుపు, చేర్చు, కలుపుకొను, చేర్చుకొను (thing etc.); (part. in abs. constr.) if we ~e, as *seven were killed, ~ing the guard*; చేర్చుకొనినట్లు సంభావించు; *~e out*, (ప్రత్యేకముగా) మినహాయించు; (p.p.) ముట్టడించు.

inclusive, a. చేర్చుకొనిన, కలుపుకొనిన, (*of*, or abs.); (abbr. *incl.*) *pages 7 to 26 ~* (7 నుండి 26 పేజీలవరకు, 7 మరియు 26 పేజీలతోసహా); ఎక్కువ లేదా అన్నిటితో కలుపుకొనిన, as *~ terms* (at hotel etc.). inclusION n., ~LY[2] adv., ~NESS n.

incog, a., n., & adv. Colloq. abbr. of foll.

incognito, a. & n. (pl. *-ti*; fem. *-ta*, pl. *-te*), & adv. మారువేషములోనున్న, ప్రచ్ఛన్నమైన (వ్యక్తి); (adv.) మరుగుపరుచుకొన్న పేరు, నడవడి మొ. వి గల, as *travel, do good, ~*. [It.]

incognizable, a. ఇంద్రియములచే లేదా బుద్ధిచే గ్రహింపశక్యముగాని.

incogniz|ant (as prec.), a. ఎరుగని, తెలియని. ~ANCE n.

incoher|ent, a. అసంగతమయిన, అసంబద్ధమయిన (lit. & fig.). ~ENCE n., ~entLY[2] adv.

incohesive, a. అంటుకొనని, సంసక్తముగాని.

incombust|ible, a. కాలని, నిప్పుచే దహింపబడని. ~IBILITY n.

income, n. వర్తకము, ఉద్యోగము, భూమి మొ. వాని నుండి వచ్చు (సాలుసరి) ఆదాయము; *~-tax*, రాబడిపన్ను.

incomer, n. ఆగంతుకుడు, వచ్చినవాడు; వలస వచ్చినవాడు; అనుమతి లేకుండ ప్రవేశించువాడు; ఉత్తరాధికారి.

incoming[1], n. ప్రవేశము, ఆగమనము; (usu. pl.) ఆదాయము, రాబడి.

incoming[2], a. క్రొత్తగావచ్చిన, ఉత్తరాధికారిగావచ్చిన, వారసుదారయిన; వలస వచ్చిన; (of profit) ప్రోగుపడిన.

incommensur|able, a. (of magnitudes) అసమపరిమాణముగల (*with* another); అసంగతమయిన; పరిమాణములో పోల్చరాని; కొలువదగని. ~aBILITY n., ~abLY^2 adv.

incommensurate, a. అనుపాతమునకు సరితేని, చాలని, సరిపోని (*with, to*); = prec. ~NESS n.

incommode, v.t. పీడించు, కష్టపెట్టు, కలవరపెట్టు; అవరోధము గలిగించు, అడ్డుపెట్టు.

incommodious, a. మంచిచోటునీయని, సదుపాయములేని, అసౌకర్యమయిన. ~NESS n.

incommunic|able, a. పాలుపంచుకొనరాని; చెప్పగూడని. ~aBILITY, ~ableNESS nn., ~abLY^2 adv.

incommunicado, a. వార్తాప్రసార సాధనములులేని, (ఖైదీకి సంబంధించి) ఏకాంత కారాగారములోనున్న. [Sp.]

incommunicative, a. ప్రసారకముగాని. ~LY^2 adv., ~NESS n.

incommutab|le, a. మార్చదగని; వినిమయ యోగ్యముగాని. ~LY^2 adv.

incompact, a. ఇమిడికగా ఉండని, పొందికగా ఉండని, సాంద్రముగాని (esp. fig).

incomparab|le, a. సాటిలేని, పోల్చరాని (*with, to*). ~leNESS n., ~LY^2 adv.

incompat|ible, a. అసంగతమయిన, సరిపడని, పొసగని; పరస్పర విరుద్ధమయిన (*with*). ~iBILITY n.

incompet|ent, a. (పని చేయుటకు) అశక్తమయిన లేదా అనర్హమయిన; చట్టప్రకారము అర్హము గాని లేదా తగని. ~ENCE, ~ENCY, nn., ~entLY^2 adv.

incomplete, a. అసంపూర్ణమయిన, పూర్తిగాని. ~LY^2 adv., ~NESS n.

incomprehens|ible, a. దురవగాహమయిన, అగోచరమయిన, తెలిసికొనరాని; (Athanas. Creed) అపారమయిన, (also as n, *three~-ibles*). ~iBILITY, ~ibleNESS n., ~ibLY^2 adv.

incomprehension, n. దురవగాహత, తెలిసికొనరానితనము.

incompress|ible, a. సంకుచింప వీలుకాని, నొక్కి చిన్నదిగా చేయుటకు వీలుగాని. ~iBILITY n.

incomputable, a. అగణనీయమయిన; లెక్కింప శక్యముగాని.

inconceiv|able, a, గ్రహింప శక్యముగాని, అనూహ్యమైన, తెలిసికోరాని; (pop.) మిక్కిలి వింతయైన. ~aBILITY n, ~abLY^2 adv.

inconclusive, a. (Of argument, evidence, action) అనిశ్చితమైన, అసందిగ్ధమైన. ~LY^2 adv., ~NESS n.

incondensable, a. సంగ్రహింప వీలుకాని, సంక్షిప్తమొనర్పరాని, ముఖ్యముగా ద్రవ (లేదా) ఘనస్థితికి కుదింప వీలుకాని.

incondite, a. (Of literary composition etc.) దుష్ప్రణీతమయిన; అసంస్కృతమయిన, ప్రాకృతమయిన.

inconformity, n. పొందికలేమి, సామ్యరాహిత్యము, (*to, with*).

incongruous, a. పొందని, పొసగని, అసంగతమయిన, (*with*); అసంబద్ధమయిన, అనుచితమయిన. incongruITY, ~NESS, nn., ~LY^2 adv.

inconsecutive, a. క్రమరహితమయిన. క్రమము తప్పిన, అసంగతమయిన. ~LY^2 adv., ~NESS n.

inconsequ|ent, a. సహజసిద్ధము గాని, అసంగతమయిన; తర్కవిరుద్ధమయిన; పూర్వాపర సంబంధము లేని. ~ENCE n., ~entIAL a., ~entialLY^2, ~entLY^2, advv.

inconsiderable, a. తలపదగని, ఆలోచింపదగని; పరిమాణము మొ. వానిలో అల్పమయిన.

inconsider|ate, a. (Of person or action) ఆలోచన లేని, తొందరతో కూడిన; ఇతరుల మనోభావములు మొ. వానిని లక్ష్యపెట్టని. ~ateLY^2 adv., ~ateNESS, ~ATION, nn.

inconsist|ent, a. పరస్పరవిరుద్ధమయిన, పొసగని, (*with*); (of single thing) having ~ent parts, పొందికలేని అవయవములు గల; స్వీయనియమములకు లేదా పూర్వప్రవర్తనకు విరుద్ధముగా ప్రవర్తించెడి. ~ENCY n., ~entLY^2 adv.

inconsolab|le, a. (Of person, his grief, etc.) ఊరడింప శక్యముగాని, ఓదార్పసాధ్యముకాని. ~LY^2 adv.

inconson|ant, a. పొందిక లేని (*with, to*). ~ANCE n.

inconspicuous, a. అస్పష్టమయిన, అప్రసిద్ధమయిన; (Bot., of flowers) చిన్న, వివర్ణమయిన లేదా ఆకుపచ్చని. ~NESS n.

inconst|ant, a. (Of person) చంచలమయిన, చపలమయిన, మాటిమాటికి మారు, నిలకడలేని. ~anCY n, ~antLY^2 adv.

inconsumable, a. నిప్పు మొ. వానిచే కాలని; (Pol. Econ.) వినియోగమునకు ఉద్దేశింపబడని.

incontestab|le, వివరింపరాని, నిర్వివాదమయిన. ~LY^2 adv.

incontin|ent, a.(ముఖ్యముగా సంభోగసంబంధమయిన) ఆత్మనిగ్రహము లేని; (హాస్యములు, నాలుక, మూత్రము మొ.వానిని) అణచుకొనలేని. ~ENCE n.

incontinently, adv. (literary). తత్క్షణమే, వెంటనే.

incontrovertib|le, a. వివరింపరాని, నిర్వివాదమయిన. ~LY^2 adv.

inconvenience, n., & v.t. ఇబ్బంది, అసౌకర్యము; అననుకూలము; (v.t.) put (person etc.) to ~, (వ్యక్తి మొ. వానిని) ఇబ్బందిపెట్టు, పీడించు.

inconvenient, a. అసౌకర్యమయిన, ఇబ్బందియయిన, కష్టముగానున్న, బాధగానున్న, వికారమయిన. ~LY^2 adv.

inconvert|ible, a. మార్చరాని (esp. of currency). ~iBILITY n.,~ibLY^2 adv.

inconvincible, a. నచ్చచెప్పరాని, ఒప్పించరాని.

incoordination, n. సమన్వయరాహిత్యము. సమన్వయము లేమి.

incorporate^1, a. (Of company etc.) సంస్థగా చేరిన; (of persons) సంస్థలో కలిసియున్న.

incorpor|ate^2, v.t. & i. చేర్చు, చేరు, కలియు, కలుపు (*in* one body, *with* another thing); చట్టబద్ధమైన సంస్థగా నేర్పరుచు; become ~ated (*with*); ~*ated*, abbr. *inc*. (esp. U.S.), చట్టబద్ధమయిన సంస్థగా నేర్పడుట. ~ATION, ~atOR, nn.

incorporeal, a. అభౌతికమయిన; అశరీరియయిన, అధ్యాత్మసంబంధమైన (ఆధ్యాత్మికమయిన); (Law) అమూర్తమయిన, esp. ~ *hereditament*. ~LY^2 adv., incorporeITY n.

incorrect, a. నిజముకాని, వాస్తవము కాని; (of style etc.) సరికాని, తప్పయిన; అచ్చుకిచ్చుటకు ముందు సరిగా తప్పులు దిద్దని (పుస్తకము). ~LY^2 adv., ~NESS n.

incorrig|ible, a. (Of person or habit)

సరిదిద్ద వీలుకానంతగా చెడిపోయిన లేదా భ్రష్టమయిన. ~iBILITY., ~ibLY^2 adv.

incorrupt|ible, a. అక్షయమయిన, క్షీణించని, నశించని; ~ION n. (Bibl.); శాశ్వతమయిన; లంచము పుచ్చుకొనని. ~iBILITY n., ~ibLY^2 adv.

incrassate, a. (bot., zool.). దళసరియైన లేదా ఉబ్బిన.

increas|e^1, v.i. & t. వృద్ధియగు, పెద్దదగు, హెచ్చుగు, పెరుగు, పెంచు, హెచ్చించు, వృద్ధి పొందించు; సంఖ్యారూపకముగా అనుపాతములో పెరుగు; అభివృద్ధిచేయు (*in* quality, attainment, etc.). ~ingLY^2 adv.

increase^2, n. పెరుగుదల, పెంపు; సంఖ్యారూపకమయిన అభివృద్ధి; *on the* ~, పెరుగుట; పెరిగిన మొత్తము; (arch.) పంటలు.

incred|ible, a. నమ్మశక్యముకాని; (colloq.) నమ్మటకు కష్టమైన, ఆశ్చర్యకరమయిన. ~iBILITY n., ~ibLY^2 adv.

incredulous, a. నమ్మని, విశ్వసింపని (*of* or abs.). incredulITY n., ~LY^2 adv.

increment, n. పెరుగుదల; పెరుగుదలమొత్తము, వేతన వృద్ధి, లాభము; UNEARNED ~, see UN-^{2}(1); (Math.) వృద్ధి.

incrimin|ate, v.t. నేరారోపణమొనర్చు; అభియోగమునందు ఇరికించు. ~atORY a.

incrustation, n. పైన చెక్కుకట్టుట; గట్టి పైపూత; భవనము మీది చలువరాతి మొ. వానిపై తట్టు; (fig.) అలవాటు పెంపు; కురుపుపై ఎండిన పక్కు.

incubate, v.t. & i. గ్రుడ్లను పొదుగు; గ్రుడ్లపై కూర్చుండు.

incubation, n. గ్రుడ్లను పొదుగుట; *artificial* ~, (by artificial heat); (దయ్యపు)తలపు; (Path.) లక్షణములు పైకి కనబడకపూర్వమే రోగక్రిములు పుట్టి పెరుగుదల. incubatIVE, incubatORY, aa.

incubator, n. పక్షుల గ్రుడ్లను కృత్రిమముగా పొదుగుటకు, నెలతక్కువ లేదా జీవాణువృద్ధిగల శిశువులను పెంచుటకు ఉపయోగించు పరికర విశేషము

incubus, n. (pl. *-bi, -buses*). నిద్రించు వారిపై వ్రాలు దుష్టమయిన దయ్యము, స్వప్నపిశాచము; పీడకల; పీడకల వలె బాధించు వ్యక్తి, వస్తువు. [LL]

inculc|ate, v.t. ఉపదేశించు, బోధించు, నేర్పు, (*upon* or *in* person, mind). ~ATION, ~atOR, nn.

inculpate, v.t. దోషారోపణ చేయు, నిందించు; అభియోగమునందు ఇరికించు. inculpATION n., inculpatORY a.

incult, a. (rare). దున్నని; మెరుగుపెట్టని, మొరటయిన; (of persons or manners) మోటయిన, నాజూకు లేని, సభ్యత లేని.

incumbency, n. పదభారము, పదావధి, కార్యభారము, కార్యావధి, అధికారము, క్రైస్తవ మతసంబంధిమాన్యము ననుభవించువాని పదభారము, పదావధి, అధికారము.

incumbent^1, n. క్రైస్తవసంబంధి మాన్యము ననుభవించు మతాధికారి, పదధారి, అధికారి, ఉద్యోగమునందున్నవాడు.

incumbent^2, a. భారముగా ఉన్న, పూచీగా ఉన్న (*on*); ధర్మముగా ఒక వ్యక్తిపై ఉన్న (*up*)*on* (person), as *it is ~ on you to warn them.*

incunabula, n. pl. వస్తుప్రారంభదశలు; (w. sing. *-um*) 1501 సంవత్సరమునకు పూర్వము అచ్చయిన పుస్తకములు. [L]

incur, v.t. (అపాయము, నింద, శిక్ష మొ. వానిని) పడు, పొందు.

incur|able, a. & n. బాగుచేయుటకు కుదురని (వ్యక్తి). ~aBILITY, ~ableNESS, nn., ~abLY^2 adv.

incurious, a. తెలిసికొన కోరిక లేని, ఉత్సుకత లేని, నిర్లక్ష్యమయిన; శ్రద్ధలేని, ఆసక్తిలేని, కౌతుకము లేని (usu. *not* ~). incuriOSITY n., ~LY^2 adv.

incurs|ion, n. దాడి, దండయాత్ర; ఆకస్మికముగా పైబడుట. ~IVE a.

incurv|e, v.t. వంచు; లోపలికి వంచు (esp. in p.p.). ~ATION n.

incus, n. అంకుశకము, రదనకాష్ఠి, దాగలి ఎముక, ధ్వని ప్రకంపనములను గ్రహించు చెవిలోని ఎముక. [L]

incuse^1, a. & n. (Of impression on coin etc.) గ్రుద్దబడిన లేదా ముద్రింపబడిన; (n.) అట్టి ముద్ర.

incuse^2, v.t. (esp. in p.p.). (బింబము మొ. వానిని) ముద్రించు; (నాణెము మొ.వానిని) అట్టి బింబముతో గుర్తు వేయు.

Ind, n. (arch. or poet.) హిందూదేశము.

indaba, n. దక్షిణాఫ్రికా దేశస్థుల సమావేశము, దక్షిణాఫ్రికా దేశస్థులతో సమావేశము.

indebted, a. ఋణపడ్డ, అప్పుపడ్డ (*to*); కృతజ్ఞతాబద్ధుడయియున్న (*to* person, or fig. *to* thing, *for* benefit etc.). ~NESS n.

indecent, a. అనుచితమయిన, అయుక్తమయిన; సిగ్గులేని; లజ్జలేని, వినయము లేని; అశ్లీలమయిన, అసభ్యమయిన. indecENCY n., ~LY^2 adv.

indeciduous, a. సతతహరితమయిన, ఆకులు రాలకుండ ఎల్లప్పుడు పచ్చగా ఉండెడి.

indecipherable, a. (చిక్కు వ్రాతను) తెలిసికొని చదువ వీలుకాని.

indecision, n. అనిశ్చయము, సందేహము, సంకోచము.

indecisive, a. అనిశ్చితమయిన, సందిగ్ధమయిన; దృఢసంకల్పములేని. ~LY^2 adv., ~NESS n.

indeclinable, a. త్రోసిపుచ్చరాని, తిరస్కరింపరాని; ప్రత్యయరహితమయిన.

indecomposable, a. విడదీయ వీలుకాని, అవియుక్తమయిన, అవిభాజ్యమయిన.

indecorous, a. సరికాని, అయుక్తమయిన; విరసమయిన, చెడ్డఅభిరుచిగల. ~LY^2 adv., ~NESS n.

indecorum, n. అమర్యాద, అవమానము, అవినయము; అనుచిత ప్రవర్తన, సరిగాని నడవడి.

indeed, adv. వాస్తవముగా, నిజముగా, as *he was, ~, a remarkable man*; (intensifying) *I shall be very glad ~, this is quick work ~, yes, ~!, no, ~!*; (echoing last speaker's words with approval or iron.) *who is this Mr. Smith?—who is he, ~!* (= you may well ask, or, can you ask?); (concessive) *there are ~ exceptions*; (interrog.) నిజముగానా? అట్లాగా?; సంతాపాద్యర్థద్యోతకముగా, అవిశ్వాససూచకముగా, అసహ్య ప్రకటనకు గాను, వ్యంగ్యమయిన హేళన ప్రకటనార్థమును ఈ శబ్దముపయుక్తమగును.

indefatig|able, a. (Of persons, qualities, etc.) అలసట లేని, విసుగులేని, అవిరామమయిన, ఎడతెగని. ~aBILITY n., ~abLY^2 adv.

indefeas|ible, a. పోగొట్టుకొనుటకు వీలుకాని, అలోప్యమయిన; *~ible right*, అలోప్యాధికారము. ~iBILITY n., ~ibLY^2 adv.

indefectible, a. అమోఘమయిన, తప్పని;

లోపరహితమయిన, అనశ్వరమయిన, క్షీణించని; దోషరహితమయిన, నిర్దుష్టమయిన.

indefens|ible, a. సమాధానము చెప్పుటకు వీలులేని, రక్షణలేదని అంగీకరించెడి (by force of arms or by argument). ~iBILITY n., ~ibLY^2 adv.

indefinab|le, a. నిర్వచింపవలనుపడని, అనిర్వచనీయమయిన, నిరూపింపరాని. ~LY^2 adv.

indefinite, a. అనిర్దిష్టమయిన, అస్పష్టమయిన, నిర్వచింపరాని, నిరూపింపరాని; అపారమయిన; (Gram., of adjj., pronouns, etc.) అనిశ్చితమయిన, వ్యక్తినో వస్తువునో కాలమునో నిర్దేశించి చెప్పని, ముఖ్యముగా, ~ *article* (a, an), అనిశ్చయకోపపదము; (of tenses) అసంపూర్ణమయిన, క్రియ ఇంకను జరుగుచున్నదో జరిగిపోయినదో నిర్ధారణగా చెప్పని (e.g. Greek aorist, English past). ~LY^2 adv., ~NESS, **indefini**TUDE, nn.

indehiscent, a. (bot.). అస్ఫుటనశీలము గల, పగులని, పగిలెడు స్వభావములేని.

indel|ible, (Of mark, stain, ink, etc., & fig. of disgrace etc.) చెరగని, చెరుపరాని, మాయని. ~iBILITY n., ~ibLY^2 adv.

indelic|ate, a. మోటయిన, నాజూకులేని, సంస్కారములేని; సిగ్గులేని, వినయములేని; నేర్పులేని, నైపుణ్యములేని. ~ACY n., ~ateLY^2 adv.

indemni|fy, v.t. (హాని లేదా నష్టమునుండి వ్యక్తిని) కాపాడు, రక్షించు (person *from, against*, harm or loss); న్యాయబాధ్యతల నుండి (పనులకు) (వ్యక్తికి) పూచీపడు; (*for* actions) నష్టపరిహారము చెల్లించు (person *for* loss, expenses incurred, etc.). ~FICATION n.

indemnity, n. క్షతిపూర్తి, హాని లేదా నష్టము నుండి భద్రత లేదా హామీ; జుల్మానా మొ. వానినుండి చట్టసంబంధమయిన మినహాయింపు, నష్టపరిహారము, నష్టపరిహారముగా చెల్లించు మొత్తము; ముఖ్యముగా విజేతలయిన శత్రువులు ఓడిపోయినవారిపై శాంతికై విధించు సొమ్ము మొ. వాని మొత్తము, కప్పము.

indemonstrable, a. (ముఖ్యముగా ప్రాథమిక సత్యములను) ఋజువుచేయుటకు వీలులేని.

indent^1, v.t. & i. **1.** పళ్ళవలె గంటుపెట్టు; (సముద్ర తీరరేఖలో) గొగ్గులుకలిగించు, తీవ్రకోణములు గలిగించు. **2.** దస్తావేజును రెండు ప్రతులుగా కలిపివ్రాసి నడుమ వంకరటింకర గీతగీసి దానిని (దస్తావేజును) రెండు భాగములుగా చేసి ఒకదానికొకటి ప్రతిరూపముగా పర్వరుచు. **3.** (print.). క్రొత్తపేరా మొ. వానిని సూచించుచు ఉపాంతము (margin) నుండి దూరముగా పంక్తిని మొదలుపెట్టు. **4.** కావలసిన సరుకులకొరకు (సమరూపపత్రము (duplicate) గల ఆజ్ఞాపత్రమును) వ్రాయు (*upon* person, *for* thing); ప్రార్థనపత్రము ద్వారా (సరకులకు) ఆజ్ఞాపించు.

indent^2, n. గంటు, నొక్కు; నొక్కునొక్కులుగా ఉండుట, అంచుననుండు గంటు లేదా నొక్కు; ఒడంబడిక; || సామానుల కొరకయిన అధికారికాకాంక్షాపత్రము; (ముఖ్యముగా విదేశములనుండి) సామానుకొరకైన ఆజ్ఞ.

indent^3, v.t. గంటుచేయు, నొక్కుపడునట్లు చేయు; (గుర్తు మొ.వానిని) ముద్రించు.

indent^4, n. నొక్కు, గంటు, పల్లము.

indentation, n. గంటుచేయుట; గంటు, నరుకు, నొక్కు; వంకరటింకర; సముద్రతీరరేఖ మొదలగు వానియందలి గొగ్గులు.

indention, n. క్రొత్తపేరా మొ. వానిని సూచించుచు ఉపాంతము (margin) నుండి దూరముగా పంక్తిని మొదలుపెట్టుట.

indenture, n., & v.t. **1.** రెండు ప్రతులుగా కలిపివ్రాసి వంకరటింకర గీతగీసి దానిని రెండు భాగములుగా చేసి ఒకదానికొకటి ప్రతిరూపముగా పర్వరిచిన కరారునామా; ఒడంబడిక పత్రము (ముఖ్యముగా యజమాని పని నేర్చుకొనుటకు చేరినవాడు వ్రాసికొను కరారునామా); *take up* one's ~*s*, పనిని నేర్చుకొనిన పిదప కరారునామాను తిరిగి తీసికొను; జాబితా ధ్రువపత్రము మొదలగునవి; గంటు, నొక్కు. **2.** v.t. (పనిని నేర్చుకొనవచ్చిన వ్యక్తిని) ఒప్పందముచే కట్టుబడునట్లుచేయు.

independen|ce, -en|cy, nn. **1.** (~*ce*). స్వాతంత్ర్యము (*on, of*, or abs.); స్వతంత్రాదాయము; **I~ce Day*, స్వాతంత్ర్య ప్రకటన వెలువడిన 4-7-1776తారీఖు, స్వాతంత్ర్య దినోత్సవము;. **2.** (~*cy*). = శాసన నిర్మాణాధికారము, న్యాయపరిపాలనాధికారము గల స్థానిక క్రైస్తవమత పరిషత్తు (hist.); స్వతంత్ర రాష్ట్రము.

independent, a. & n. **1.** పరతంత్రముకాని, స్వతంత్రమయిన (*of*, or abs.); (*I*~) = శాసననిర్మాణాధికారము, న్యాయపరిపాలనాధికారముగల స్థానిక క్రైస్తవమతపరిషత్సంబంధమయిన; ప్రామాణికత, సామర్థ్యము మొ.వాని కొరకు ఇతరముపై నాధారపడని, as ~ *proof, research, observer*; జీవనోపాధికొరకు సంపాదింప నవసరములేని; ~ *income*, స్వతంత్రాదాయము; ఇతరుల నిర్బంధములకు లోపడ నిష్టములేని. **2.** n. (రాజకీయాదులలో) ఏ పక్షమునకు చెందక స్వతంత్రముగా ప్రవర్తించువాడు, స్వతంత్రుడు శాసన నిర్మాణాధికారము, న్యాయ పరిపాలనాధికారముగల స్థానిక క్రైస్తవమత పరిషదనుయాయి.

indescrib|able, a. అస్పష్టమయిన, అనిశ్చితమయిన; వర్ణనాతీతమయిన, వర్ణింపరాని. ~aBILITY n., ~abLY^2 adv.

indestruct|ible, a. నశింపజేయరాని, నాశము చేయుటకు వలనుపడని, నాశముకాని. ~iBILITY n., ~ibLY^2 adv.

indeterminable, a. నిర్ణయింపరాని, అనిశ్చితమయిన; (of disputes etc.) పరిష్కరింపరాని.

indeterminate, a. అనిశ్చితమయిన ప్రవర్తన మొ., అస్పష్టమయిన; సందేహాస్పదముగ వదలిపెట్టబడిన; ~ *sentence*, అనియతశిక్ష, ఖైదీయొక్క విడుదల అతని నడతమీదను చేసిన తప్పును దిద్దుకొను అవకాశముమీదను ఆధారపడునట్లు విధించిన శిక్ష; ~ *vowel*, అనియతస్వరము, *a*go, mom*e*nt, cous*i*n, *o*pine, s*u*pport, cert*ai*n పదములలో గల ధ్వనులు; (Math., of quantity) అనిర్ధారక (రాశి). ~LY^2 adv., ~NESS n.

indetermination, n. అనిశ్చయము, నిర్ధారణలేకపోవుట, అనిర్ధారణము, సందిగ్ధత.

indetermin|ism, n. అనియతత్వ వాదము, అభిప్రేరణల చేతనే మానవకర్మ నిశ్చితము కాదనెడి వాదము. ~IST n.

index, n. (pl. ~*es, indices*) & v.t. **1.** తర్జని, జుట్టనవ్రేలు, చూపుడు వ్రేలు; (on instruments) కొలతలు మొ. వానిని సూచించు భాగము; ~*number*, సూచీసంఖ్య, జీవనవ్యయసూచీసంఖ్యప్రమాణముగా గ్రహిం

చిన సంవత్సరములోని వ్యయము 100 అను కొని దానితో పోల్చి ప్రస్తుత వ్యయమును ఈ సంఖ్య సూచించును; నిర్దేశక సూత్రము; సూచిక, అకారాద్యనుక్రమణికలో గల పేర్లు మొదలగువాని జాబితా; (R.C.) *the I~*, రోమను కేథలిక్కులు చదువగూడని పుస్తకముల జాబితా లేదా దోషములు లేకుండ చూచి పరిష్కరింపబడి చదువబడు పుస్తకముల జాబితా, (*I~ librorum prohibitorum*); *~ expurgatorius*, కొట్టివేయబడవలసిన గ్రంథభాగముల జాబితా (ఈ కొట్టివేయబడవలసిన భాగాలు ఈ గ్రంథములలో లేనిచో ఈ గ్రంథములు అనుమతింపబడెడివి); (Alg.) ఘాతాంకము (pl. *indices*). 2. v.t. (ముఖ్యముగా పుస్తకము చివర) అకారాది సూచిక చేర్చు (esp. in p.p.), సూచికలో (మాట మొ.వానిని) చేర్చు. ~LESS a.

India, n. సింధునదికి తూర్పున హిమాలయాలకు దక్షిణమున నున్న దక్షిణ ఆసియా దేశము; *Republic of ~*, (1947 నుండి) పాకిస్తాన్ మినహాగా ఈ దేశము; *~-man*, భారతదేశముతో వాణిజ్యము జరుపుటలో నిమగ్నమయిన నౌకావిశేషము; *~ Office*, పూర్వము హిందూదేశ వ్యవహారములను చూచెడి బ్రిటిషు ప్రభుత్వమందలి శాఖ; *~ paper*, చైనానుండి దిగుమతియగు ఒకరకపు కాగితము (*Oxford ~ paper*, పల్చని జిగి కల అపారదర్శకమైన అచ్చు కాగితము); *~ proof* (on ~ paper); *~rubber, india-rubber*, పెనసలు గుర్తులు మొ. వానిని చెరుపుటకు ఉపయోగింపబడు కొన్ని చెట్ల బంక లేదా జిగురు.

Indian, a. & n. భారతదేశవాసి; అమెరికా మరియు వెస్ట్ ఇండీస్‌లలో నివసించు ఆదిమవాసులలో ఒకడు; యూరపు వాసి, ముఖ్యముగా పూర్వము భారతదేశములో నివసించిన ఆంగ్లేయుడు; *Red ~*, ఉత్తర అమెరికాలో నివసించు ఆదిమజాతి వ్యక్తి; || *~ civilian*, వెనుకటి Indian Civil Service యందలి సభ్యుడు; *~ club*, (సీసా ఆకృతి గలిగి వ్యాయామములో ఉపయోగించు గద); || *~ corn*, (మొక్క) జొన్న; *~ cress*, ఒక చిన్న పూలమొక్క; *~ file*, ఒకని వెనుక ఒకడు నిలుచు ఒక వరుస; *India(n) ink*, చైనా జపానులలో తయారుచేయబడు నల్లని సిరా; *~ meal*, జొన్నతో తయారయిన భోజనము; *~ summer*, ఉత్తర అమెరికాలో ఆకురాలు కాలము చివర ప్రశాంతమయిన పొడిగాలులతో పొగమంచుతో కూడిన వాతావరణ కాలము, ఇతర దేశములలోని ఇట్టి వాతావరణమును *~ summer* అందురు; *~ weed*, పొగాకు ~IZE(3) v.t., ~izATION n., నడవడి నిర్మాణములలో భారతదేశవాసిగా నొనర్చు ప్రవృత్తి లేక విధానము.

indic|ate, v.t. సూచించు, తెలియజేయు, చూపు; పిలుచు; సంగ్రహముగా (టూకీగా) చెప్పు; *~ated horse-power* (shown by ~ator; abbr. *i.h.p.*). ~ATION n.

indicative, a. & n. 1. (Gram.) నిశ్చయార్థకమయిన; సూచించెడి, లక్షించెడి, సూచనలు ఇచ్చెడి. 2. n. *~ mood*, నిశ్చయార్థకము. ~LY^2 adv.

indicat|or, n. సూచించువాడు లేదా సూచించునది, సూచి; ఉపకరణ బద్ధమయిన వేగాదుల నభిలిఖించు సాధనము. ~ORY a.

indicium, n. (pl. *-ia*). సూచన, గుర్తు. [L]

indict, v.t. ప్రధానముగ చట్టబద్ధముగ నేరారోపణచేయు (person *for* riot etc., as a rioter *on* charge).

indictable, a. నేరారోపణ చేయదగిన.

indiction, n. Constantine అను రోమను చక్రవర్తి పర్వరిచిన 15 ఏళ్ళ పరిమితిగల ఆర్థికదశ (క్రీ.శ. 312 సెప్టెంబరు 1 నుండి ఈ ఆర్థికదశ పరిగణనలోనికి వచ్చెను); రోమనుచక్రవర్తులు 15 సంవత్సరముల కొకసారి మొదట అమలుచేయు ఆస్తిపన్ను విధింపు; ఈ పన్ను; ప్రకటన.

indictment, n. నేరారోపణచేయుచు తెచ్చు వ్యాజ్యము లేదా దావా, అభ్యారోపణ; అభ్యారోపణపత్రము; *bill of ~*, Grand Jury కి సమర్పించు లిఖితపూర్వకారోపణ పత్రము.

indiffer|ence, n. ఉదాసీనత, అశ్రద్ధ (*to, towards*, or abs.); తాటస్థ్యము; అప్రాముఖ్యము, esp. *a matter of ~ence*. ~-ENCY n.

indifferent, a. ఉదాసీనమయిన, తటస్థమయిన (*to*); మంచిచెడులుకాని; చెడ్డఅయిన, ముఖ్యముగా,*very ~*; (రాసాయనిక విద్యుద్దాయస్కాంతిక గుణవిషయములో) తటస్థమయిన. ~LY^2 adv.

indifferent|ism, n. ఔదాసీన్యతత్త్వము, తాటస్థ్యతత్త్వము, ముఖ్యముగా మతవిషయములలో అనుసరింపబడును. ~IST n.

indigene, n. స్వదేశీయుడు.

indigenous, a. స్వదేశీయమయిన (ముఖ్యముగా, మొక్కలు, జంతువులు), belonging naturally, (*to* soil etc., also fig.). ~-LY^2 adv.

indig|ent, a. బీద, పేద. ~ENCE n.

indigested, a. నిరాకారమయిన; ఆలోచించని; అరుగని, జీర్ణముకాని, అజీర్ణమయిన.

indigest|ible, a. అరుగని, జీర్ణమునకురాని. ~IBILITY n.

indigestion, n. అజీర్ణము; అజీర్ణస్థితి (lit. & fig.).

indigestive, a. అజీర్ణపీడితమయిన, అజీర్ణకారియయిన.

|| **indign,** a. (arch.) అయోగ్యమయిన, అనర్హమయిన.

indignant, a. కోపముగల, ఆగ్రహముగల; (*at* things, *with* person, or abs.). ~-LY^2 adv.

indignation, n. ఊహింపబడిన నైచ్యము, అన్యాయము, దౌర్మార్గ్యము, దుష్ప్రవర్తనలు కారణముగా ప్రేరేపితమయిన కోపము; (*at* thing, *against, with*, person), freq. *righteous ~*; *~-meeting* (to express public ~).

indignity, n. అగౌరవము, అమర్యాద, అప్రతిష్ఠ, అవమానము.

indigo, n. (pl. ~*s*). (Orig.) నీలిమందు; *~ blue*, నీలిమందు రంగు; *~-bird*, ఉత్తర అమెరికాలోని పక్షివిశేషము; *~ white*, reduced ~, తెల్లని స్ఫటికచూర్ణము. indigotIC a. [Pg.]

indirect, a. 1. (Of road etc.) తిన్నగాలేని, వంకరటింకరగాఉన్న. 2. (Pol. Econ., of taxes) పరోక్ష (పన్నులు), పన్నులు వేయబడిన సరుకులను కొనుటద్వారా వినియోగదారుడు అధికధరద్వారా చెల్లించు పరోక్ష పన్నులు. 3. (gram.). *~ speech*, పరోక్ష సంవాదము మొ. (e.g. *I will help you*, he said *he would help me*); *~ object*, పరోక్షకర్మ (e.g. *him* in *give him the book*); *~ passive*, పరోక్ష కర్మణ్యర్థకము (e.g. *I* in *I was told it*). 4. ప్రత్యక్షముగా ఉద్దేశింపని, as *an ~ result*. ~LY^2 adv., ~NESS n.

indirection, n. డొంకతిరుగుడు పద్ధతి, డొంకతిరుగుడు విధానము (*by ~*); మోసము, టక్కు.

indiscernib|le, a. & n. వేరొకదానినుండి భేదము తెలిసికొన వీలుకాని (వస్తువు); *identity of ∼les,* భిన్న విశేషణములున్న కాని వస్తువులు వేరుగా ఉండలేవను సిద్ధాంతము, తాదాత్మ్యవిభేద్యత. ∼LY² adv.

indiscerpt|ible, a. విడిభాగములుగా విడదీసి నాశము చేయరాని. ∼iBILITY n.

indisciplin|e, n. క్రమశిక్షణరాహిత్యము, క్రమశిక్షణ లేకుండుట. ∼ABLE a.

indiscreet, a. అవివేకమయిన, జాగ్రత్తలేని. ∼LY² adv.

indiscrete, a. వేరుభాగములుగా విభజించని.

indiscretion, n. అవివేక ప్రవర్తన; అనాలోచితముగ లేదా బుద్ధిపూర్వకముగా అధికారిక రహస్యములు మొ. వానిని వెల్లడించుట; అవివేకము, అజాగ్రత్త; సాంఘికమర్యాద నుల్లంఘించుట, సాంఘికమర్యాదోల్లంఘన.

indiscrimin|ate, a. మిశ్రమయిన, కలిసిపోయిన; భేదములు చూపని. ∼ateLY² adv., ∼ateNESS, ∼ATION, nn., ∼atIVE a.

indispens|able, a. అపరిత్యాజ్యమయిన, ఆవశ్యకమయిన; (of law, duty, etc.) ప్రక్కకు పెట్టరాని, అనుల్లంఘనీయమయిన. ∼aBILITY, ∼ableNESS nn., ∼abLY² adv.

indispose, v.t. (పనిచేయుటకు) పనికిరాకుండునట్లుచేయు, అనర్హమగునట్లొర్చు, (*for* thing, *to* do); అసహ్యముకలిగించు (*towards, from,* thing, *to* do); (esp. p.p.) స్వస్థతలేని, ఆరోగ్యము సరిలేని.

indisposition, n. అనారోగ్యము, అస్వస్థత, జబ్బు, రోగము, వ్యాధి; అనిష్టత, అసమ్మతి; *to* thing, *to* do); అసహ్యము (*to, towards*).

indisput|able, a. నిర్వివాదమయిన, నిరాక్షేపణీయమయిన. ∼aBILITY, ∼ableNESS, nn., ∼abLY² adv.

indissol|uble, a. నిత్యమయిన, స్థిరమయిన, as *an ∼uble bond;* కరగని లేదా విడగొట్టబడని. ∼uBILITY n., ∼ubLY² adv.

indistinct, a. అస్పష్టమయిన, విశదముకాని; గజిబిజిగాఉన్న, గూఢమయిన. ∼LY² adv., ∼NESS n.

indistinctive, a. అభేదకమయిన, నిర్విశేష [illegible] ప్రత్యేక గోచరింపని. ∼LY² adv.

indistinguishab|le, a. వేరుగా తెలియరాని, భేదము నేర్పరుపరాని, ప్రత్యేక పరుపరాని. ∼LY² adv.

indistributable, a. పంచరాని.

indite, v t. పద్యము, (ఉపన్యాసము మొ. వానిని) రచించు, కూర్చు, అల్లు; (usu. joc.) (ఉత్తరము మొ. వానిని) వ్రాయు.

indivertib|le, a. ప్రక్కకు మళ్ళింపరాని. ∼LY² adv.

individual, a. & n. ఒక; విశేషమయిన, ప్రత్యేకమయిన; ప్రత్యేక లక్షణముగల, విశిష్ట లక్షణముగల; వైయక్తికమయిన, వ్యక్తిగతమయిన. 2. n. వర్గమునకుచెందిన విడివ్యక్తి; ప్రత్యేకవ్యక్తి; (vulg.) వ్యక్తి, as *an ∼ of somewhat prepossesing appearance.*

individual|ism, n. స్వార్థవాదము; వ్యక్తివాదము.

individuality, n. ప్రత్యేక అస్తిత్వము; వ్యక్తిత్వము, వ్యక్తి విశిష్టలక్షణము; (pl.) వైయక్తికాభిరుచులు మొ. వి.

individualiz|e, -is|e, v.t. విశిష్ట లక్షణము నొసగు; ప్రత్యేకించిచెప్పు. ∼ATION n.

individually, adv. వ్యక్తిగతముగా; విశిష్ట విధముగా; విడివిడిగా, ప్రత్యేకముగా; ∼ *different,* ఒకేజాతికి చెందినను వైయక్తిక భేదముగల.

individu|ate, v.t. విశిష్టలక్షణము నొసగు; ప్రత్యేక వ్యక్తిగా రూపొందించు. ∼ATION n.

indivis|ible, a. & n. అవిభాజ్యమయిన; (n.) అనంత సూక్ష్మాణువు, అత్యల్ప పరిమాణము. ∼iBILITY n., ∼ibLY² adv.

Indo- in comb. = Indian, as: ∼*-Aryan,* హిందార్య సంబంధమయిన; ∼*-Chinese,* హిందూదేశము చైనాల మధ్యప్రాంతమునకు సంబంధించిన; ∼*-European,* ∼*-Germanic,* ఇండో-యూరోపియను భాషాకుటుంబమునకు చెందిన (ఈ భాషాకుటుంబ వ్యవహర్తలు యూరపు ఆసియాఖండములలో కలరు); ∼*-Iranian,* ఇండో-యూరోపియను భాషాకుటుంబమునకు చెందిన ఉపభాషాకుటుంబము (ఈ భాషావ్యవహర్తలు — ఈ ఉపభాషా కుటుంబ వ్యవహర్తలు — హిందూదేశము, పర్షియాదేశములలో కలరు); ∼*nesian,* తూర్పు హిందూదేశ ద్వీపములకు సంబంధించిన.

indocile, a. అవిధేయమయిన, అణకువలేని, క్రమశిక్షణకు లోబడని. indocilITY n.

indoctrin|ate, v.t. బోధించు, ఉపదేశించు; సిద్ధాంతము, భావము, అభిప్రాయములను మనసునకెక్కించు. ∼ATION n.

indol|ent, a. సోమరియైన, బద్ధకము గల; (Med.) బాధాకరము కాని, బాధపెట్టని, as ∼*ent tumour.* ∼ENCE n., ∼entLY² adv.

indomitab|le, a. లొంగని, మొండిపట్టుదలగల. ∼LY² adv.

indoor, a. ఇంటిలోనున్న, ఇంటిలో జరిగెడి, ఆచ్ఛాదనలో, as ∼ *games;* పేద ఇంటిలో, as ∼ *relief* (hist.).

indoors, adv. ఇంటిలో, ఆచ్ఛాదనలో.

indorsation, n. పృష్ఠాంకనము; పీఠికలేఖనము, వెనుకవైపున వ్రాసినది.

indorsee, n. పృష్ఠాంకితుడు.

indraught, -draft, n. లోనికి ఆకర్షించుట; అంతఃప్రవాహము.

indri, n. మడగాస్కర్‌లో కోతిని పోలిన రాత్రించర జంతువిశేషము. [Malagasy]

indubitab|le, a. సంశయింపరాని, అసందిగ్ధమయిన. ∼LY² adv.

induce, v.t. ప్రేరేపించు, బోధించి ఒప్పించు (*to* do; *nothing shall ∼ me to* (నే నెప్పటికి ఆ పనిని చేయను); జరుగునట్లు చేయు, సాధించు, చక్కబెట్టు; (Electr.) induction ద్వారా విద్యుచ్ఛక్తి పుట్టించు; అనుమానించు.

inducement, n. ప్రేరేపకము, ప్రేరేపించునది; ప్రలోభము; ఉత్ప్రేరణ (*to*).

induct, v.t. (క్రైస్తవమత మాన్యమును) స్వాధీనము చేయు; (అధికార పీఠమున) సంస్థాపించు (*into* seat, room, etc.); ప్రవేశపెట్టు (*to, into*).

inductile, a. ఎటుబట్టిన అటు వంగని, పెళుసయిన, విధేయత లేని.

induction, n. సంస్థాపనము; (arch.) ప్రస్తావన, పీఠిక, అవతారిక; సామాన్య కథనమును నిరూపించుటకు చేసిన సత్యోత్పాదనము; ఆగమనము (cf. DEDUCTION); *mathematical ∼,* గణితానుగమనము. (1) ఒక ప్రత్యేక స్థితియందు నిజమయినది తక్కిన పరంపరలో తర్వాతి స్థితియందును నిజమగు నను సిద్ధాంతము, (2) ప్రత్యేక స్థితియందు నిజమగునను సిద్ధాంతము; (Electr., Magnet.) ప్రేరణము, విద్యుత్తు లేదా అయస్కాంత స్థితి గల

వస్తువును వేరొక వస్తువునకు (స్పర్శ లేకుండగ) దగ్గరగ పెట్టి ఆ వస్తువులోనికి గూడ ఆ శక్తిని ప్రవేశపెట్టుట; ~-*coil*, ప్రేరణ కుండలి; **inductANCE** n., అయస్కాంతిక ప్రేరణ సామర్థ్యము, అయస్కాంతికావృత్తులలో ఆత్మప్రేరణ గుణకము.

inductive, a. (తర్క-సంబంధమయిన) ఆగమనాత్మకమయిన; ప్రేరణకమయిన. ~LY² adv., ~NESS n.

inductor, n. ఫాదిరిని (మఠపీఠమును) సంస్థాపించువాడు; ప్రేరకము.

indulge, v.t. & i. తృప్తినొందించు (person, one*self*, *in* wish, matter, etc.); (person *with* thing given); (కోరిక మొ.వానిని) తీర్చు; (intr.) మనసుపడునట్లుగా పోనిచ్చు (*in*); (colloq.) మత్తుపదార్థములలో (అతి స్వేచ్ఛగా) పాలుపంచుకొను. **indulgENT** a., **indulgentLY²** adv.

indulgence, n. కోరిక మొ.వి తీరుటవలన కలుగు సంతృప్తి, (*in*, t. & i.); (also *self*-~, యథేచ్ఛా విహారము; విశేషాధికారము); *Declaration of I*~, మతస్వేచ్ఛా ప్రకటన, ముఖ్యముగా 1672 లో ఇమ్మడి ఛార్లెస్, 1687 లో ఇమ్మడి జేమ్సుల మతస్వేచ్ఛా ప్రకటన; పాప పరిహారపత్రము.

indulgenced, a. (ప్రార్థనలు, పదార్థములు మొ.వాని సంబంధమయిన) వినియోగదారునకు పాపపరిహారమును సమకూర్చెడి.

indult, n. చర్చి సాధారణ చట్టములచే మంజూరుకాని దానికై పోపుఇచ్చు ప్రత్యేకానుమతి.

induna, n. (S. Afr.). దేశీయ గ్రామపెద్ద; దేశీయమైన ఊరపెద్ద. [Zulu]

indur|ate, v.t. & i. గట్టిపరచు, గట్టిపడు; కఠినాత్మునిగాచేయు; మొండిపడు. ~ATION n., ~atIVE a.

indusium, n. (pl. *-ia*). జవుపత్రక (fern) ఫలగుచ్ఛచ్ఛదము; పుష్పవర్తికాగ్రము నావరించియుండు కేసర సముదాయము; larva ఆవరణకోశము. [L]

industrial, a. & n. 1. పరిశ్రమల సంబంధమయిన, పారిశ్రామికమైన (~ *maintenance*, పారిశ్రామిక నిర్వహణ, ప్రతి పరిశ్రమ తన నిరుద్యోగులకు తానే పని కల్పించు వ్యవస్థ; *the* ~ *revolution*, పారిశ్రామిక విప్లవము, యంత్రనూతన కల్పనలవలన 18, 19 శతాబ్దములలో యజమానులు ఉద్యోగుల సంబంధములలో వచ్చిన మార్పులు); ~ *alcohol*, పరిశ్రమలలో మాత్రము ఉపయోగించెడి మద్యసారము; ~ *school* (hist.), పారిశ్రామిక పాఠశాల, అనాథ బాలబాలికలకు సాధారణ పాఠ్యాంశములతోపాటు వృత్తి విద్యలను నేర్పు పాఠశాల. 2. n. పారిశ్రామిక వృత్తిలో నున్నవాడు; (pl.) జాయింట్ స్టాక్ పారిశ్రామికోద్యమములో ఉంచు వాటాలు. ~ISM(3), ~IST(3), nn., ~IZE(3) v.t., ~LY² adv.

industrious, a. పరిశ్రమచేసెడి, కష్టపడి పనిచేసెడి. ~LY² adv.

industry, n. శ్రద్ధ, కష్టపడి పనిచేయుట; పరిశ్రమ; వాణిజ్యశాఖ లేదా వస్తూత్పత్తిశాఖ.

indwell, v.t. & i. (*indwelt*). (Usu. fig., of spirit, principle, etc.) నివసించు, ఉండు; (intr.) శాశ్వతముగా నెలకొనియుండు (*in*). ~ER¹ n.

-ine¹, suf. సంబంధమును, స్వభావమును, స్త్రీలింగమును తెలియజేసి విశేషణములుగా మార్చు పరప్రత్యయము, as *-ine* (*asinine, devine, marine, supine, Florentine*).

-ine², suf. ఖనిజములు వృక్షములు మొ.వాని నామములను విశేషణములుగా మార్చు పరప్రత్యయము (*adamantine, hyacinthine*).

-ine³, suf. స్త్రీలింగ పదములను పరికల్పించు పరప్రత్యయము (*heroine*).

-ine⁴, suf. జన్యపదార్థ ద్యోతకముగాను, రోమను పదములను స్త్రీలింగములుగాను మార్చుటకు ఉపయోగింపబడు పరప్రత్యయము (*dentine, brilliantine, nectarine; Caroline, Catharine*).

-ine⁵, suf. (chem.). పూర్వప్రత్యయము నుండి పుట్టినది; -IN తో క్రమరహితముగా జన్యపదార్థ ద్యోతకముగా వినిమయమొందు పరప్రత్యయము; ప్రస్తుతము ఆల్కలాయిడ్లకు మూలపదార్థములకు పరిమితము (*aconitine, cocaine, nicotine*); నాలుగు మూలకములందీ పరప్రత్యయము గలదు (*chlorine, fluorine, iodine, bromine*).

inebriate¹, a. & n. 1. మద్యముత్రాగిన. 2. n. ~ person, మద్యపాయి, త్రాగుబోతు.

inebri|ate², v.t. (మద్యము) త్రాగించు, కైపెక్కించు (lit. & fig.). ~ATION n.

inebriety, n. మత్తు, మైకము, కైపు, త్రాగుడు అలవాటు.

ined|ible, a. తినతగని. ~IBILITY n.

inedited, a. అప్రకటితమయిన; సంపాదకుని మార్పులు చేర్పులు లేకుండ ప్రకటితమయిన.

ineff|able, a. అనిర్వచనీయమయిన, మాటలకందని. ~LY² adv.

ineffaceable, a. తుడిచివేయరాని, చెరిపివేయరాని. ~aBILITY n., ~abLY² adv.

ineffective, a. నిష్ఫలమయిన, వ్యర్థమయిన; అసమర్థుడైన; కళాఫలము కొరవడిన. ~LY² adv., ~NESS n.

ineffectual, a. నిష్ఫలమయిన, వ్యర్థమయిన. ~LY² adv., ~NESS n.

inefficacious, a. గుణముచేయని, నిష్ఫలమయిన (మందులు మొ.నవి).

ineffici|ent, a. అసమర్థుడైన (వ్యక్తి), అర్హుడుకాని (వ్యక్తి); నిష్ఫలమయిన, వ్యర్థమయిన. ~ENCY n., ~entLY² adv.

inelastic, a. స్థితిస్థాపకముగాని, రబ్బరువలె సాగని; లొంగని, వంగని. **inelasticITY** n.

ineleg|ant, a. అశోభమయిన, అసుందరమయిన, అవినీతమయిన, గ్రామ్యమయిన (of style). ~ENCE n., ~antLY² adv.

inelig|ible, a. అనర్హమయిన, తగని (ముఖ్యముగా సైనికోద్యోగమునకు పనికిరాని), ~IBILITY n., ~ibLY² adv.

ineluctable, a. తప్పించుకొనరాని.

inept, a. అనుచితమయిన; అసంగతమయిన, అసంబద్ధమయిన. **ineptiTIDE,** ~NESS, nn., ~LY² adv.

inequable, a. ఏకరూపముకాని; అసమానమయిన.

inequality, n. పరిమాణము, గుణము, హోదా మొ.వానిలో అసమానత్వము; వైవిధ్యము; నిమ్నోన్నతత్వము; (Astron.) గ్రహాదిచలన క్రమభంగము.

inequilateral, a. విషమ (అసమ) భుజములుగల.

inequitab|le, a. అన్యాయమయిన, అధర్మమయిన. ~LY² adv.

inequity, n. అన్యాయము, అధర్మము.

ineradicab|le, a. ఉన్మూలింపరాని. ~LY² adv.

inerr|able, a. పొరపడని, తప్పుచేయని. ~aBILITY, ~ANCY, nn., ~abLY² adv., ~ANT a.

inert, a. జడమయిన, అచేతనమయిన; రాసాయనికాది క్రియాధర్మములులేని; మందమయిన, మెల్లని. ~LY² adv., ~NESS n.

inertia, n. (Phys.) జడత్వము; బాహ్యబలము

లేనప్పుడు కదలని స్థితిలో (విశ్రాంతస్థితిలో) ఉన్నప్పుడు అట్లే ఉండుటను సరళరేఖలో గమనము సాగించుచున్నప్పుడట్లే గమనము సాగించుటకు కారణభూతమయిన ద్రవ్య ధర్మము; మాంద్యము, జడత.

inescapable, a. తప్పించుకొనరాని.

inessential, a. అపరిత్యాజ్యము కాని, అనావశ్యకమయిన.

inestimab|le, a. అమూల్యమయిన, వెలలేని, ఘనమయిన, ఉత్కృష్టమయిన. ~LY² adv.

inevit|able, a. అనివార్యమయిన, జరుగక తప్పని, esp. *the ~able*, (colloq.) విసుగు పుట్టించునంతగా సుపరిచితమయిన (*the ~able Derby dog*); వేరుగా మార్పుట కవకాశ మీయనంతటి స్వభావసిద్ధమయిన (పాత్రచిత్రణ, ఇతివృత్తవికాసము మొ. నవి). ~aBILITY, ~ableNESS, nn., ~abLY² adv.

inexact, a. సరికాని, సరిలేని. **inexactiTUDE,** ~NESS, nn., ~LY² adv.

inexcusab|le, a. సమర్థింపరాని, ధర్మయుక్తమని నిరూపింపరాని (of person, action, etc.). ~LY² adv.

inexecutable, a. నిర్వహింప నసాధ్యమయిన, అమలుజరుపరాని.

inexhaust|ible, a. అక్షయమయిన, తరుగని, శోషింపని. ~ibLY² adv.

inexor|able, a. దయలేని. ~aBILITY n., ~abLY² adv.

inexpectant, a. ఎదురుచూడని, అనుకోని.

inexpensive, a. చౌకయయిన. ~LY² adv., ~NESS n.

inexperienc|e, n. అనుభవశూన్యత. ~ED² a.

inexpert, a. నైపుణ్యములేని, చెయ్యితిరుగని. ~LY² adv.

inexpiab|le, a. (అపరాధసంబంధమయిన) ప్రాయశ్చిత్తము చేయరాని; (కోపసంబంధమయిన) అనివార్యమయిన, పాయని. ~LY² adv.

inexplic|able, a. వివరింపరాని, కారణము తెలుప వీలుకాని. ~aBILITY n., ~abLY² adv.

inexplicit, a. నిశ్చయముగా, స్పష్టముగా తెలుపబడని. ~LY² adv., ~NESS n.

inexplosive, a. ప్రేలని, చిట్లని.

inexpressib|le, a. & n. మాటలలో చెప్ప నలవికాని; (n. & pl., joc. & arch.) ఇజారు, పైజమా. ~LY² adv.

inexpressive, a. భావప్రకాశకము కాని; (arch.) మాటలలో చెప్ప నలవికాని. ~LY² adv., ~NESS n.

inexpugnable, a. అజేయమయిన, జయింప శక్యముకాని, (lit & fig.).

inextensible, a. విస్తరింప శక్యముకాని.

inextinguishable, a. ఆర్పరాని, అణచరాని (lit. & fig.).

inextricab|le, a. (స్థలము, స్థితి మొ. వాని నుండి) తప్పించుకొనరాని; (చిక్కు సమస్య మొ. వానిని) విడదీయరాని లేదా పరిష్కరింపరాని. ~LY² adv.

infallibil|ism, n. పోపు (Pope) ఎన్నడు పొరపాటు చేయడను సిద్ధాంతము ~IST n.

infall|ible, a. పొరపాటుపడని, తప్పుచేయని; (of method, test, proof, etc.) తప్పని, నిర్దుష్టమయిన.

infamize, -ise, v.t. అపకీర్తిదాయకమయిన.

infamous, a. అపకీర్తియైన, అపఖ్యాతి యయిన; అతినీచమయిన; అసహ్యమయిన; (Law) అతి నీచమయిన నేరముచేసి అన్ని లేదా కొన్ని పౌరస్వ హక్కులను కోల్పోయిన. ~LY² adv., **infamY¹** n.

infancy, n. శైశవము; (Law) అపరిణత వయస్కత (21 సంవత్సరముల లోపు వయస్సు); నవజాత శిశుదశ.

infant, n. శిశువు: 7 సంవత్సరముల లోపు బిడ్డ; 21 సంవత్సరముల లోపు వయస్సు గల వ్యక్తి, మైనరు; ~*school*, 7 సంవత్సరముల లోపు వయస్సు గల బాలబాలికల పాఠశాల.

infanta, n. (hist.). (రాజ్యాధికారమునకు వారసురాలు కాని) స్పెయిన్ లేదా పోర్చుగల్ దేశ రాజు జ్యేష్ఠపుత్రిక. **infante** n. (ద్వితీయ పుత్రుడు). [Sp., Port.]

infanti|cide, n. జననము తర్వాత చేయు శిశుహత్య, ముఖ్యముగా తల్లి అంగీకారముతో పుట్టిన వెంటనే శిశువులను చంపెడి ఆచారము, ~CIDE(1) n., ~cidAL a.

infant|ile, a. శిశుసంబంధమయిన (~*ile paralysis*, POLIOMYELITIS; బాల్య దశలో నున్న. ~INE¹ a.

infantilism, n. (med.). మానసికముగా కాని శారీరకముగా కాని ఎదుగుబొదుగు లేని స్థితి.

infantry, n. పదాతిదళము, కాల్బలము; ~ *man*, పదాతి సైనికుడు.

infatu|ate, v.t. అత్యంతదోషమునకు పాల్పడునట్లు చేయు; అత్యధిక వ్యామోహము పుట్టించు. ~ateLY² adv., ~ATION n.

infect, v.t. రోగక్రిములతో (గాలి మొ. వానిని) నింపు; వ్యాధి నంటించు, జబ్బుసోకునట్లుచేయు (person, body, mind *with* disease etc. lit. & fig.), (అభిప్రాయము మొ. వానిని) మనసులోనాటు; (*with* opinion etc.). infectIVE a., infectiveNESS, infectiviTY, nn.

infection, n. అంటువ్యాధి, గాలి లేదా నీరు మొ. వానిచే వగు రోగసంసర్గము, నైతిక భ్రష్టత; ఆదర్శము, సానుభూతి మొ. వానిని ప్రసరింపజేయు ప్రభావము.

infectious, a. వ్యాధి సోకునట్లుచేసెడి, అంటుకొనెడి, సోకెడి (వ్యాధి) గాలి, నీరు మొ. వానివలన అంటుకొనెడి. (cf. CONTAGIOUS); (ఉద్వేగాదులను) వ్యాపింపజేసెడి. ~LY² adv., ~NESS n.

infelicific, a. దుఃఖము కలిగించెడి.

infelicitous, a. అశోభనమయిన, అమంగళమయిన.

infelicity, n. దుఃఖము; దురదృష్టము; ఉక్త్యాద్యనౌచిత్యము.

infer, v.t. అనుమానించు, నిశ్చయించు, తీర్చు (thing, *that*, *when*, etc., *from* fact etc.); సూచించు. inferABLE a.

inference, n. అనుమానించుట; అనుమానము; అనుమితము. inferentIAL a., inferentialLY² adv.

inferior, a. & n. 1. అధఃస్థాయికి చెందిన (~ LIMIT¹); తక్కువ హోదా, గుణము మొ. వి, (*to*, or abs.); తక్కువ గుణము గల, అవరమయిన, అధమమయిన; (గ్రహములకు సంబంధించి) భూకక్ష్యకు లోబడిన కక్ష్యగల; (Bot., of calyx) అండాశయమునకు దిగువగానున్న, (అండాశయమునకు సంబంధించి) రక్షకపత్రావళికి దిగువగానున్న; (Print.) మామూలు అక్షరముల అధోభాగమున కూర్చిన (e.g. H_2 *Cn*). 2. n. క్రింది ఉద్యోగి (*kind to ~s*). inferiorITY n. (~*ity complex*, హీనతామనోగ్రంథి. ~LY² adv.

infernal, a. నరకసంబంధమయిన, పైశాచికమయిన; (colloq.) అసహ్యమయిన, గందరగోళమయిన; ~ *machine*, (now. usu. joc.) సాధారణముగా రహస్యముగా ఉంచి

ప్రాణమును ఆస్తిపాస్తులను నాశమొనర్చు విస్ఫోటక సాధనవిశేషము. ~ITY n., ~LY^2 adv.

inferno, n. (pl. ~*s*). నరకము (esp. w. reference to Dante's *Divine Comedy*); భయంకర దృశ్యము. [It.]

inferrable, a. = INFERABLE.

infertile, a. నిస్సారమయిన, పండని. **infertilITY** n.

infest, v.t. (చెద్దపురుగులు, దొంగలు, రోగములు మొ. వానికి సంబంధించి) పీడించు, బాధించు, చుట్టుముట్టు. ~ATION n.

|| **infeudation**, n. జాగీర్ దానము; ~ *of tithes*, పదవవంతు సామాన్య పౌరులకిచ్చుట.

infidel, n. & a. **1.** నాస్తికుడు, మతవిశ్వాసము లేనివాడు; (hist.) క్రైస్తవేతర మతస్థుడు; (యూదుల, మహమ్మదీయుల దృష్టిలో) నిజమయిన మతమునందు నమ్మికలేనివాడు. **2.** adj. నాస్తికమయిన. ~IZE (3) v.t. & i.

infidelity, n. క్రైస్తవమత విశ్వాసరాహిత్యము; రాజ(స్వామి)ద్రోహము, ముఖ్యముగా (also *conjugal* ~), భార్యాద్రోహము లేదా భర్తృద్రోహము, వ్యభిచారము.

infield, n. ఇంటిచుట్టు లేదా దగ్గరలోనుండు పొలము; ఎరువు వేయబడి పంటలు పండించని భూమి; (Cricket) వికెట్ సమీప ప్రదేశము; ఆ ప్రదేశములో నిలబడి ఆడు ఆటగాండ్రు (opp. OUTFIELD).

infighting, n. ముష్టాముష్టి, చాల దగ్గరగా నుండి యొనర్చు మల్లయుద్ధవిశేషము.

infiltr|ate, v.t. & i. వడపోతద్వారా (ద్రవమును) ప్రసరింపజేయు (*into, through*); వడపోతద్వారా వ్యాపించు లేదా వ్యాపింపజేయు (t. & i.); ~ATION n. (esp. Mil. & Pol., వియుక్త పక్షములవారు గాని అధివాసులు గాని ఇతరుల కంటబడకుండ క్రమక్రమముగా (శత్రు) ప్రాంతమును ఆక్రమించుకొనుట).

infinite, a. & n. అపారమయిన, అనంతమయిన; గొప్పదయిన, అత్యధికమయిన; (w. pl. noun) అసంఖ్యాకములు; (Gram., of verb parts) పురుషవచనములచే పరిమితము గాని, ఉదా. తుమర్థము, భావార్థకము, కృదంతము (cf. FINITE); (n.) *the I*~, దేవుడు; *the* ~, అనంతాకాశము. ~LY^2 adv.

infinitesimal, a. & n. అత్యల్పమైన, చాల చిన్న (మొత్తము); ~ *calculus*, సూక్ష్మరాశి కలనగణితము. ~LY^2 adv.

infinitive, a. & n. (gram.). తుమర్థము (e.g. *ask*, *to ask*). **infinitivAL** a.

infinitude, n. అపారత్వము; అసంఖ్యాకత్వము, బాహుళ్యము (*of*).

infinity, n. (Math.), అనంతసంఖ్య (గుర్తు: ∞).

infirm, a. శారీరకముగా, ముఖ్యముగా ముదిమివలన దుర్బలమైన (of person, mind, judgement, etc.); బలహీనమైన, దృఢసంకల్పము లేని (often ~ *of purpose*). ~ITY n., ~LY^2 adv.

infirmary, n. వైద్యశాల; పాఠశాల, కర్మాగారము మొ.వానిలో రోగుల మందిరము.

infix^1, v.t. (ఒకదానిని మరియొకదానిలో) నాటు, పాతు, స్థాపించు, fix (thing *in* another); (వాస్తవమును మనసులో) నాటు (fact etc. *in* mind); (Gram.) పదమధ్యములో (నిష్పాదక మూలకములను) చేర్చు.

infix^2, n. (gram.). మధ్యప్రత్యయము, *nasal* ~, as *n* in Latin *fingo* from stem *fig-*.

inflame, v.t. & i. మండించు; వెలిగించు (జ్వాల రేగునట్లుగా); ఉద్రేకపరుచు (~*d with, by*); (శరీరము, రక్తము మొ. వానికి) వేడి ఎక్కువ చేయు; ప్రకోపించు; నిప్పంటుకొను; ఉద్రేకపడు; ఉద్రిక్తమగు.

inflamm|able, a. & n. సులభముగా (తేలికగా) మండెడి; సులభముగా ఉద్రేకపడెడి. (n.) ~able substance, సులభముగా మండెడి పదార్థము. ~aBILITY, ~ableNESS, nn.

inflammation, n. మండించుట, తపింపజేయుట (lit. & fig.); వేడి, మంట, వాపు, ఎరుపులచే శరీరములో ఒక భాగమును వికారమొనర్చెడి అస్వస్థప్రక్రియ.

inflammatory, a. కోపిక లేదా ఉద్వేగములచే రెచ్చగొట్టెడి (usu. in bad sense); తాపజనకమయిన.

inflate, v.t. గాలితో ఉబ్బించు; ఉప్పొంగునట్లు చేయు (person *with* pride etc.); (Finance) ద్రవ్యోల్బణము కలిగించు; కృత్రిమముగా ధరలను పెంచు; (p.p., of language) ఆడంబరశైలి. **inflatION** n. (ద్రవ్యోల్బణము, cf. DEFLATION). **inflatOR** n.

inflect, v.t. లోపలికివంచు, వంచు; (Gram.) పదరూపభేదములను చెప్పు; (Mus.) (స్వరమును) నిశితమొనర్చు.

inflection, = INFLEXION.

inflective, a. (gram.). (నామ) విభక్తి సంబంధించిన.

inflex|ible, a. వంగని, వంచుటకు వీలుకాని; (fig.) కఠినమయిన, వంగని. ~iBILITY n., ~ibLY^2 adv.

inflexion, n. (నామ) విభక్తి; పదరూపభేదములను చెప్పుట, లింగవిభక్తి వచనాదులందు పదమునకు కలుగు రూపభేదము; పదరూపభేదమును కలిగించు పరప్రత్యయము మొ. వి; స్వరవైవిధ్యము; (Geom.) కుంభాకారపు వంపును పుటాకారపువంపుగా మార్చుట. ~AL, ~LESS, aa.

inflict, v.t. తగిలించు (stroke, wound, *upon*); జుల్మానా మొ. వానిని విధించు (suffering, penalty, one*self*, one's company, etc., *upon*). ~ABLE a., **inflictION** n. (ముఖ్యముగా బాధాకరానుభవము). ~OR n.

inflorescence, n. (bot.). అక్షమునకు పూల అమరిక; పుష్పగుచ్ఛము; పుష్పించుట (also fig.).

inflow, n. లోనికి ప్రవహించుట, అంతర్వాహిని. ~ING^{1,2} n. & a.

influence, n., & v.t. **1.** (Astrol.). మానవ స్వభావమును అదృష్టమును (also fig. వ్యక్తిశక్తిని) ప్రభావితమొనర్చెడి నక్షత్రముల నుండి జాల్వారెడి అలౌకికద్రవము; ప్రభావము (*upon*); UNDUE ~; ప్రాబల్యము; నైతికశక్తి (*over, with*, person etc.); ప్రభావముగలిగియుండు వస్తువు లేదా వ్యక్తి (colloq., ellipt.) *under the* ~ (sc. *of alcohol, of drink*); (Electr.) = INDUCTION. **2.** v.t. Exert ~ *upon*, ప్రభావము చూపు.

influent, a. & n. లోనికి ప్రవహించెడి, అంతర్వాహిని అయిన (lit. & fig.); n. ఉపనది.

influential, a. గొప్ప పలుకుబడి లేదా ప్రాబల్యముగల. ~LY^2 adv.

influenza, n. జలుబుతోకూడిన తీవ్రమయిన అంటుజ్వరము, విషపుపడిసెము, విషపురొంప, ఫ్లూజ్వరము; (~ *cold*), తీవ్రమయిన జలుబు; (fig.) మానసిక లేదా వాణిజ్యపు అంటువ్యాధి.

influx, n. (సెలయేరు మొ. నది నది మొ. వాని) లోనికి ప్రవహించుట; (*into* river etc.) వ్యక్తులు లేదా వస్తువులు ప్రదేశము మొ. వాని) లోనికి వచ్చుట; (*into* place etc.).

inform, v.t. & i. ప్రోత్సహించు, మనసున ఎక్కించు (person, heart, thing, *with* feeling, principle, quality etc.), తెలియజేయు, చెప్పు (person *of* thing, *that*, *how*, etc.). ~ANT, n.; చాడీలుచెప్పు, నేరముమోపు (*against* person).

informal, a. క్రమరహితమయిన; క్రమపద్ధతి లేని. ~ITY n., ~LY^2 adv.

information, n. తెలియజేయుట, చెప్పుట; సమాచారము, ఖోగట్టా, జ్ఞానము, తెలివి; వార్త, వర్తమానము (*on*, *about*); (Law) ఫిర్యాదు, నేరారోపణము (*against*). ~-AL a.

informat|ive, a. సమాచారమందజేసెడి, ఖోగట్టా తెలియజేసెడి; తెలియజేసెడి, ఉపదేశించెడి ~ORY a.

informed, a. తెలియజేయబడిన, ఉపదేశింపబడిన, వాస్తవమును తెలిసిన (గ్రహించిన), చదువుకొన్న, తెలివయిన, *well*, *ill*, -~.

informer, n. కొండెములు చెప్పువాడు, (also *common* ~) దోషులను పరిశోధించి వారి గూర్చి సమాచారము సేకరించు అపరాధ పరిశోధకుడు (వృత్తికొఱకు).

infra, adv. (abbr. *inf*). క్రింద, దిగువ, పరమున, తర్వాత, (in book), as *vide* ~, క్రిందచూడు. [L]

infra- in comb. = L *infra*, క్రింద, దిగువ; used esp. in anat. terms in sense 'below, under, some part', as ~ *renal*, ~ *scapular*, ~*sternal*, మూత్రపిండముల క్రింద, అంసఫలకీయముల క్రింద, ఉరఃఫలకీయముల క్రింద; ~-*red*, వర్ణపటములోని ఎరుపువర్ణమునకు దిగువనున్న కంటికి కనరాని కిరణములు; ~-*structure*, (దేశ) రక్షణకొఱకు నిర్మింపబడు విమానాశ్రయములు, తంతివార్తాసౌకర్యములు, ప్రజాసేవాసంస్థలు.

infraction, n. ఉల్లంఘనము, అతిక్రమణము, మీరుట.

infradig., pred. a. ఆత్మగౌరవమునకు సరి కాని, తగని, అయుక్తమైన. [L]

infralapsarian, n. & a. మానవుని పతనము తర్వాత దానిని గుర్తించిన పిదపనే దేవుడు కొందరిని లేదా కొన్నిటిని ఎన్నుకొనుట జరిగెనను వాదమును విశ్వసించు Calvinist (cf. SUBLAPSARIAN, SUPRALAPSARIAN); (adj.) ఈ అభిప్రాయములకు సంబంధించిన.

infreq|uent, a. అరుదయిన, తఱచుగా లేని. ~ENCY n., ~entLY^2 adv.

infringe, v.t. ఉల్లంఘించు, అతిక్రమించు, మీరు (law, oath, etc.). ~MENT n.

infructuous, a. ఫలించని, నిష్ఫలమయిన; (fig.) నిష్ప్రయోజనమయిన.

infundibular, a. గరాటు ఆకారముగల. [L]

infuriate, v.t. అతికోపము తెప్పించు, రెచ్చగొట్టు.

infus|e, v t. & i. పోయు (thing *into*), (fig.) మనసున పట్టించు (grace, spirit, life, etc., *into*); (ఓషధి, తేయాకు మొ. వానిని) ద్రవములో ఆయా ఘటకమూలకముల సారము గ్రహించుటకుగాను నానవేయు. ~ER^1(2) n.; (v.i.) ద్రవములో నాను (*let it ~e for five minutes*).

infus|ible, a. కరగని. ~iBILITY n.

infusion, n. పోయుట, నానవేయుట, నానుట (lit. & fig); నానబెట్టి తీసిన కషాయాదులు; కరిగిన పదార్థము.

infusor|ia, n. pl. కుళ్ళిన జంతు కళేబరముల లోను, కొందరిలోను కనిపించు ఒక జాతి సూక్ష్మక్రిములు. ~IAL a., ~iAN, infusORY, aa. & nn.

-ing^1, suf. భావావ్యక్తమున శబ్దముగ క్రియకు చేర్చబడు కృత్ప్రత్యయము. e g. *asking*; *the habit of speaking loosely*; *the idea of building him a house*; *having killed*; *being killed*, *after John's behaving so badly*; *upon my granting the request*; (1) క్రియాచర్య (*bicycling*, *forebodings*), ముఖ్యముగా వృత్తి (*banking*), బాధను కలిగించునప్పుడు (*thrashing*), నామవాచకములనుండి (*soldiering*); (2) క్రియావ్యవసానము (*carving*, *filing*, *building*); (3) ముడిసరుకుగా ఉపయోగపడునది (*fencing*); (4) క్రియాచర్య కుపయోగపడునది (*binding*, *filling*); (5) సంభవింపజేయబోవునది (*washing*, *darning*); (6) ఏర్పాటుకు సంబంధించినది (*colouring*, *feathering*).

-ing^2, suf. ఈ పరప్రత్యయ మనేక రీతుల నుపయోగింపబడుచున్నది; విశేషణముగా, as *charming*; క్రియావిశేషణముగా, as *during*; కృదంతవిశేషణముగా, as *he went hunting*, *the ark was building*; కర్మణి కృదంత విశేషణముగా, as *washing* tie, *cooking* apple, *breech-loading* gun; ప్రయోగవిశేషణములు సమాసములు సమాసములు ఏర్పర్చినను (*well-meaning*, *fair-seeming*); క్రియా నామవాచకముగా, as *cheese-paring heart-breaking*.

-ing^3, suf. ఈ పరప్రత్యయము చెందినది, సంబంధించినది, సజాతిమైనది, పితృనామాత్మకమైనది, అల్పార్థకమైనది యను అర్థములను తెలియజేయుచు శబ్దములకు చేర్చబడును. EXX: *Atheling*, *king*, *shilling*, *farthing*, *Riding*, *gelding*, *herring*, *whiting*.

ingathering, n. సస్యసంచయము, పంట కూడబెట్టుట.

ingeminate, v.t. పునరుద్ఘాటించు (~ *peace*, నిరంతరముదానిగూర్చి ప్రోత్సహించుచుండు).

ingenious, a. నేర్పుగల, చాతుర్యముగల, యుక్తియుక్తులతో తెలివిగల, తెలివిగా పన్నిన (~ *machine*, *explanation*, *theory*). ~-LY^2 adv.

ingenue, n. కళాచాతుర్యముతో బాలిక, ముఖ్యముగా రంగస్థలనటి. [F]

ingenuity, n. పన్నుగడలో నేర్పు, చాతుర్యము, తంత్రనైపుణ్యము.

ingenuous, a. నిష్కపటమయిన, సరళమయిన; అమాయకమయిన; కళాచాతుర్యము లేని. ~LY^2 adv., ~NESS n.

ingest, v.t. (ఆహారమును) కడుపులోనికి తీసికొను. ingestION n., ingestIVE a.

ingle, n. పొయ్యిలో మంట నిప్పు; ~-*nook*, పాశ్చాత్యదేశములలో కుంపటి (పొయ్యి) గూటిదగ్గర వెచ్చగా కూర్చుండుటకై ఉండెడి స్థలము.

inglorious, a. సిగ్గుకలిగించెడి, అజ్ఞాతమయిన, తలవంపులు కలిగించెడి; అప్రసిద్ధమయిన, అస్పష్టమయిన. ~LY^2 adv.

ingoing, a. & n. లోనికిపోవుట; క్రొత్తగావిగ లోపు అద్దెదారు మరమ్మత్తులు మొ. వాని కొఱకు ముందుగాచెల్లించు మొత్తము.

ingot, n. బంగారు, వెండి, ఇనుము మొ. వాని పోతకడ్డీ.

ingrain, a. గాఢముగా రంగువేసిన; సహజమయిన, స్వాభావికమయిన, చిరకాలమునుండి యున్న, స్థిరపడియున్న.

ingrained, a. గాఢముగా పాదుకొనిన, స్థిరపడియున్న; అమూలమయిన, పరిపూర్ణమైన. ingrainedLY^2 adv.

|| **ingrate,** a. & n. (arch.). కృతజ్ఞతలేని; (n.) కృతఘ్నవ్యక్తి.

ingratiat|e, v.t. తనమీద దయకలుగునట్లు చేసికొను (*with*). ~ingLY² adv.

ingratitude, n. కృతఘ్నత, చేసినమేలు మరచుట, కృతజ్ఞతలేమి.

ingravesc|ent, a. (med.). (వ్యాధి మొ.వాని సంబంధించి) ముదిరిపోవుచున్న, నానాటికి క్షీణించుచున్న. ~ENCE n.

ingredient, n ఘటకాంశము.

ingress, n. లోనికిపోవుట, ప్రవేశము; ప్రవేశించుటకు హక్కు.

in-group, n. (sociol.). అంతస్సమూహము, అనేకరములలో అధికారములో సమపాలు పంచుకొను వ్యక్తుల సమూహము.

ingrowing, a. లోనికి పెరుగుచున్న, ముఖ్యముగా (గోరు) చర్మములోనికి పెరుగుచున్న; (చెట్టుకొమ్మలకు సంబంధించిన) లోనికి పెరుగుచున్న. **ingrowth** n.

inguinal, a. గజ్జకు చెందిన. [L]

ingurgit|ate, v.t. ఆబగామ్రింగు, అత్యాశగా మ్రింగు; (fig.) మ్రింగివేయు. ~ATION n.

inhabit, v.t. (మనుష్యులుగాని, జంతువులుగాని) నివసించు, కాపురముండు (region, town, house; also fig.). ~ABLE a., ~ANT, ~ATION, nn.

inhabitancy, n. నివాసము; కాపురముండుట.

inhale, v.t. లోనికిపీల్చు (air, gas, etc., or abs.). (చుట్ట పొగ మొ.వానిని) ఊపిరితిత్తుల లోనికి పోవునట్లు పీల్చు (also fig.). **inhal**ATION, **inhal**ER¹(2), nn.

inharmonic, a. స్వరమేళనములేని, సామరస్యములేని.

inharmonious, a. కర్ణకఠోరమయిన, చెవికింపు కాని, సామరస్యములేని. ~LY² adv.

inher|e, v.i. (Of qualities etc.) అంతర్గతమై ఉండు (*in*); (of rights etc.) (వ్యక్తి మొ. వారి(ని) లో) నిలిచిఉండు (*in*). ~ENCE n., ~ENT a., ~entLY² adv.

inherit, v.t. (ఆస్తి, హోదా, బిరుదులను) చట్టరీత్యా వారసత్వమువలన పొందు; (గుణము నడతలను) పూర్వతరములనుండి పొందు; (abs.) వారసుడుగా తర్వాతవచ్చు. ~OR, ~rESS¹, **inheri**TRIX, nn.

inherit|able, a. వారసత్వము వలన పొందదగిన (lit. & fig.). ~aBILITY n.

inheritance, n. వారసత్వముద్వారా పొందుట; వారసత్వముద్వారా పొందబడినది, పిత్రార్జితము, దాయభాగము (lit. & fig.).

inhesion, n. అంతర్గతమై ఉండుట, లోనుండుట.

inhibit, v.t. (వ్యక్తి మొ వారిని పనినుండి) నిషేధించు (person etc. *from* doing; esp. in Eccl. Law). ఫాదిరి సంబంధమయిన పనులను చేయవద్దని నిషేధించు; అడ్డగించు, నిరోధించు (action, process); **inhibit**ION, n., (నిషేధము, నిరోధము; Psych) ప్రావరోధము, అకారణముగా కొన్నిపనులు చేయుటకు వెనుకాడు మానసిక ప్రవృత్తి, ~ORY a.

inhomogeneous, a. సజాతీయముకాని, సధర్మముకాని, మిశ్రితమైన.

inhospitab|le, a. అతిథులను సత్కరించని, ఆదరింపని, వాసయోగ్యముకాని (ప్రదేశము తీరము మొ. నవి). ~leNESS n., ~LY² adv.

inhospitality, n. అతిథిసత్కారములేమి, అతిథిజనానాదరణము.

inhuman, a. (Of person or conduct) అమానుషమయిన, క్రూరమయిన. ~ITY n, ~LY² adv., సాధారణ మానవజాతి స్వభావసిద్ధముకాని.

inhum|e, v.t. పూడ్చు, పాతు. ~ATION n.

inimical, a. ప్రతికూలమయిన, విరోధమయిన (*to*); హానికరమైన (*to*). ~LY² adv.

inimitab|le, a. అనుకరణను తిరస్కరించెడి, అసమానమయిన. ~leNESS, n., ~LY² adv.

iniquit|y, n. అధర్మము, క్రూరత, దురన్యాయము. ~OUS a., ~ousLY² adv.

initial, a. & n., & v.t. **1.** మొదటి, ఆదిమమైన, as ~ *stage, expenses, difficulties*; ~ *letter*, పదాద్యక్షరము. **2.** n. ~ *letter*, esp. (pl.) పేరు, ఇంటిపేర్ల మొదటిఅక్షరము. **3.** v.t. ~s తో గుర్తించు, వ్రాలుచేయు. ~LY² adv.

initi|ate¹, v.t. ప్రారంభించు, మొదలుపెట్టు; పుట్టించు, కల్పించు; (వ్యక్తిని) పరిచయకార్యక్రమముతో (పదవి మొ. వానిలో) ప్రవేశపెట్టు (*into* society, office, secret, *in* mysteries, science, etc.). ~ATION, ~atOR, ~aTRIX, nn., ~atORY a.

initiate², a. & n. ఉపదేశింపబడిన (వ్యక్తి).

initiative, n. & a. **1.** ప్రథమ పదము, అంకురార్పణము; *take the* ~, ఒక పని చేయుటకు మొదటి దారితీయు (*in doing*); *have the* (power, right, to take the) ~, (Mil.) తన వ్యూహమున కనుకూలముగ శత్రువు నడుచునట్లు చేయగల్గు; వస్తువులు ఉద్యమమును ప్రారంభింప సామర్థ్యము (esp. with negative or virtual negative as *he lacks, has little* or *no,* ~); (స్విట్జర్లండులో వలె) విధానసభకు వెలుపల శాసనములు కల్పించు పౌరహక్కు. **2.** adj. ప్రారంభ సంబంధమైన, మొదటి.

initio, adv. (abbr. *init*). మొదటి (in reference to passage in book etc). [L]

inject, v.t. పిచకారితో (మందు, ద్రవము కుహరము మొ. వానిలోనికి) ఎక్కించు (fluid, medicine, *into* cavity etc); అట్లు ఎక్కించి (కుహరము మొ.వానిని) నింపు (cavity etc. *with*). **inject**OR n.

injection, n. (పిచకారితో) లోనికి చిమ్ముట; (పిచకారితో) లోనికి చిమ్మబడెడి ద్రవము లేదా ద్రావణము.

injudicious, a. అవివేకమయిన, బుద్ధిలేని. ~LY² adv., ~NESS n.

injun, n. (colloq. & dial.). అమెరికన్ ఇండియన్, esp. in HONEST ~.

injunction, n. అధికారికోపదేశము లేదా ఆజ్ఞ, వ్యాదేశము; అన్యాయమునకు గురియయిన వారి క్షేమమును దృష్టిలోనుంచుకొని న్యాయస్థానము వారెదుటి పక్షమువారికి తప్పుపని చేయకుండ నిచ్చెడి నిషేధపుటుత్తరువు. **injunct** v.t. (colloq.).

injure, v.t. అన్యాయముచేయు, తప్పుచేయు; హానిచేయు చెరుచు.

injured, a. అన్యాయమునకు గురియయిన; బాధితుడయిన, దెబ్బతిన్న, as *in an* ~ *voice*.

injurious, a. అన్యాయమయిన; (of language) అవమానమయిన, అపవాదయిన; నొప్పించెడి, బాధించెడి. ~LY² adv., ~NESS n.

injury, n. అన్యాయము, ఎగ్గు; హాని, చెరుపు, నష్టము, గాయము.

injustice, n. అధర్మము, అన్యాయము, అధర్మకృత్యము; *you do him an* ~, అతని విషయములో అధర్మకృత్య మొనరించితిరి.

ink, n., & v t. **1.** సిరా; MARKING-~; (*printer's* ~), అచ్చులో ఉపయోగింపబడెడి జిగటుముద్ద; తిత్తినుండితప్పించుకొనుటకు

ఒకు ఒకజాతి చేప (cuttle-fish) చే చిమ్మబడు నల్లని ద్రవము; ~-*bottle*, ~-*pot*, సిరా బుడ్డి; ~-*horn*, పూర్వము సిరాపోయుట కుపయోగించుకొమ్ముపాత్ర; ~-*pad*, రబ్బరు ముద్ర మొ. వానికి సిరా సమకూర్చునది; ~*stand*, ఒక సిరాబుడ్డి లేదా అనేకము లయిన సిరాబుడ్లను (తరచుగా కలుపు లను కుతో కూడ) ఉంచుకొనుట కుపయోగించు పీఠము; ~-*well*, మేజారంధ్రములో అమర్చిన సిరాబుడ్డి. **2.** v.t. సిరాతో గుర్తు పెట్టు (*in, over*, etc); ముద్రణలో అక్షరములు మొ. వానిపై) సిరాపూయు. ~-INESS n., ~LESS, ~Y^2, aa.

inker, n. సమాచారమును సిరాలో వ్రాసెడి తంత్రి వార్తాసాధనము; (Print. etc.) అచ్చు యంత్రములో అచ్చుదిమ్మెలకు సిరా అందజేయు వర్తని (roller).

inkling, n. సూచన, చిన్న అనుమానము (*of*).

inland, n., a., & adv. **1.** దేశము లోపలి భాగము లోతట్టు. **2.** adj. సముద్రమునుండి లేదా సరిహద్దునుండి దూరముగాఉన్న ప్రాంతములోనున్న; దేశపరిమితిలోనే జరిగెడి, as ~ *trade*, ~ *duty* (on ~ trade), ‖ ~ *revenue*, పన్నులు సుంకములతో కూడినది. **3.** adv. దేశము లోపలిభాగములో, దేశము లోపలిభాగమువైపు. ~ER^1(4) n., ~-ISH^1 a.

in-law, (colloq.). (Usu. pl.) వివాహము వలన ఏర్పడిన బంధువు.

inlay¹, v.t. (*inlaid*). తాపడముచేయు, పొదుగు, ఖచితముచేయు(thing *in* another); అలంకరించు; చొనుపు, దూర్చు, పెద్దపుటలో చిన్నపుట మొ వానిని దూర్చు.

inlay², n. చెక్కడపుపని, కట్టడపుపని, పూలపని, రత్నాది ఖచితమగు పని.

inlet, n. సముద్రద్వారము, సముద్రశాఖ; లోనికి చొనుపబడిన ఖండము.

inlier, n. (geol.). పర్వాంతఃశాయి.

inly, adv. (poet.). లోపల, అంతరంగములో, సన్నిహితముగా.

inlying, a, లోపల ఉన్న.

inmate, n. సహవాసి, ముఖ్యముగా సంస్థలలో ఆశ్రయాదులలో కలిసి నివసించువాడు లేదా నివసించునది.

inmost, a. మిక్కిలి లోపలనున్న; (fig.) అత్యంత సన్నిహితముగానున్న.

inn, n. సత్రము; ~*keeper*, సత్రము నడుపువాడు; ‖ *Inns of Court*, న్యాయవాద వృత్తి నవలంబించుటకు అనుమతి నిచ్చు నధికారము కల ఇంగ్లండులోని నాలుగు న్యాయవాద సంఘములు (*Inner Temple, Middle Temple, Lincoln's Inn, Gray's Inn*); ‖ *Inns of Chancery* (hist.), న్యాయవాద విద్యార్థులకు లండనులో పూర్వము వసతి గృహములుగా ఉపయోగపడిన భవనములు.

innards, n. pl. (colloq.). ప్రేవులు.

innate, a. సహజమయిన, స్వాభావికమయిన. ~LY^2 adv., ~NESS n.

innavigable, a. ఓడలు పో వీలులేని.

inner, a. & n. **1.** అంతరంగికమయిన, లోపల ఉన్న; ~*tube*, (సైకిలు మొ.వాని చక్రము మైరులో ఉండు) గాలితో నిండిన రబ్బరు ట్యూబు; *the* ~ *man*, మానవుని ఆత్మ లేదా మనస్సు. (joc.) అన్నాశయము, కడుపు, as *refreshed his* ~ *man*. **2.** n. తుపాకిప్రయోగింప నేర్చుకొనువారు పెట్టుకొను గురివలయము లోపలి భాగము, దానికి తగిలిన తుపాకి గుండు. ~MOST a.

innerv|ate, v t. అవయవములు మొ. వానికి నరముల పుష్టిని సమకూర్చు. ~ATION n.

innings, n. (pl. same, colloq. ~*es*). **1.** (crick. etc.). ఒక batsman తన వంతు వచ్చినపుడాడు ఆట; ఆటలో ఏ పక్షము వారైనను తమ వంతు వచ్చినపుడాడు ఆట భాగము. **2.** (fig.). రాజకీయపక్షము మొ. వాని అధికార కాల ప్రాబల్యము.

innocent, a. & n. **1.** పాపరహితమయిన, తప్పులేని; నిర్దోషియైన; నిరపరాధియైన; (colloq.) *windows* ~ *of* (without) *glass*, అద్దములమర్చని కిటికీలు; హానికాని. **2.** n.~-person, పసిబిడ్డ; *I* ~*s' Day*, Herod (*Matt.* ii. 16) అనునాతడు కావించిన శిశుహత్యాస్మృతి దినమయిన డిసెంబరు 28 వ తారీఖు; ‖ (Parl. sl) *massacre* or *slaughter of the* ~*s*, సమయములేని కారణముగా కొన్ని ప్రమాణములను పరిత్యజించుట; అవివేకి, మూఢుడు. innocENCE -ENCY (rare), nn., ~LY^2 adv.

innocuous, a. హాని చేయని, అపాయముకాని, ముఖ్యముగా పాముల వలన అపాయములేని, నిరుపద్రవమయిన. innocuITY, ~NESS, nn., ~LY^2 adv.

innominate, a. పేరులేని; (Anat.) ~ *bone*, మూడు ఎముకలు కలిసి యేర్పడిన తుంటి ఎముక.

innov|ate, v.t. నూతన రీతులను కల్పించు; క్రొత్త మార్పులు చేయు (*in*). ~ATION, ~atOR, nn., ~atORY a.

innoxious, a. హానిచేయని, సాధువయిన, నిరుపద్రవమైన. ~LY^2 adv., ~NESS n.

innuendo, n. (pl. ~*es*), & v.i. వ్యంగ్య సూచన, అన్యాపదేశము; (v.i.) వ్యంగ్య సూచనలు చేయు. [L]

innumerable, a. అసంఖ్యాకమైన, అనేకమయిన, లెక్కింపలేని.

innutrition, n. ఆహారపుష్టి లేమి.

innutritious, a. బలకరము కాని, పుష్టికరము కాని, నిస్సారమయిన.

inobservance, n. అనవధానము, పరాకు; (చట్టము మొ.వానిని) పాటింపకుండుట.

inoccupation, n. నిరుద్యోగము, వృత్తిలేమి.

inocul|ate, v.t. టీకాలు వేయు, ఈ టీకాల పద్ధతిలో తక్కువ స్థాయిలో ఆ రోగమును తెప్పించి తద్రోగనివారణ మొనర్చు. (cf. VACCINATE); (రోగమును) నాటు (*on, into*, person etc.); మొక్కకు అంటుకట్టు. ~ATION, ~atOR nn., ~atIVE a

inodorous, a. వాసనలేని, నిర్గంధమయిన.

inoffensive, a. కోపము తెప్పించని, నిరుపద్రవమయిన; ఆక్షేపింపరాని. ~LY^2 adv., ~NESS n.

inofficious, a. ఉద్యోగము, తదనుష్ఠానము (ఆ కార్యము) లేని; (Law) నైతికధర్మాను గుణము కాని.

inoperable, a. (కంతి మొ.వానికి సంబంధించి) శస్త్రచికిత్స చేయరాని.

inoperative, a. వ్యర్థమయిన, పనిచేయని, కార్యకరము కాని.

inopportune, a. అసమయమయిన, కాలము కాని. ~LY^2 adv., ~NESS n.

inordinate, a. అమితమయిన, మితిమీరిన; క్రమము తప్పిన. ~LY^2 adv.

inorganic, a. క్రమబద్ధమయిన అంగనిర్మాణము లేని; (Chem., of compounds etc.) మూలక రసాయనికమయిన, కర్బనేతరమయిన; ~ *chemistry*, కర్బనేతర రసాయనశాస్త్రము; సహజ పరిణామముచేకాక బాహ్య కారణములచే ఏర్పడిన.

inorganization, n. క్రమనిర్మాణములేమి, క్రమబద్ధమైన శరీరావయవ నిర్మాణములేమి.

inornate, a. అనలంకృతమయిన.

inoscul|ate, v.i. & t. (Of blood-vessels

etc.) కొనలయొద్ద అంటియుండి ఒకదానితో నొకటి (రక్తనాళములు మొ.వి) కలిసియుండు (*with*); (of fibres etc.) పెనవేసికొనియుండు, మెలికలు పడియుండు; (trans.) పేను, అల్లు (fibres etc.). ~ATION n.

inpouring, a. & n. లోనికి ప్రవహించు.

inquest, n. యథార్థ విషయములను తెలిసికొనుటకు జరుపు న్యాయవిచారణ; పరిశోధన, న్యాయవిచారణ; CORONER'*s* ~; *great, last*, ~, తుదితీర్పు; దుర్మరణ విచారణ కర్తయొక్క ధర్మకర్తలు; *grand* ~ (hist.), grand jury (*grand* ~ *of the nation*; ఇంగ్లీషువారి లోకసభ).

inquietude, n. మానసికమయిన లేదా శారీరకమయిన ఆయాసము లేదా వ్యాకులపాటు.

inquiline, n. వేరొక జంతువు నివాసమున నివసించు జంతువు.

inquir|e, en-, v.i. & t. (విషయమును) విచారించు (*into* matter); (వ్యక్తినిగూర్చి) సమాచారము సేకరించు (*of* person, *about, after*, think etc.); ~*e after, for, him*, అత డెట్లుండెనో క్షేమసమాచారములు విచారించు; (దుకాణములో సరుకులు మొ.వాని గూర్చి) అడుగు; (వ్యక్తి నామము, వృత్తి మొ.వి) చెప్పవలెనని అడుగు. ~ingLY² adv.

inquir|y, en-, n. అడుగుట; ప్రశ్న; విచారణ; *make* ~*ies*, వివరములడుగు (*about* etc.); *court of* ~*y* (దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులను విచారించునది).

inquisition, n. అన్వేషణ, విచారణ; న్యాయసంబంధమయిన లేదా అధికారికమయిన విచారణ; (Rom. Cath.) *the I*~ (hist.), మతనియమభంగములగూర్చి విచారించెడి క్రైస్తవమత సంబంధమయిన న్యాయసభ. ~AL a.

inquisitive, a. తెలిసికొనవలయునను కోరికగల; తనకు నిమిత్తముకాని విషయములలో తల దూర్చెడి. ~LY² adv., ~NESS n.

inquisitor, n. అధికారిక పరిశోధకుడు (విచారణకర్త); మతనియమ నిబంధనలను విచారించెడి క్రైస్తవమత న్యాయాధికారి; *Grand I*~, కొన్ని దేశములలో విచారణ జొనర్చెడి న్యాయసంచాలకుడు; *I*~ *General*, స్పెయిన్‌లోని యిట్టి సభకు న్యాయాధిపతి.

inquisitorial, a. విచారణకర్తకు సంబంధించిన, విచారణకర్తవంటి; నేరమగునట్లుగా ఇతరుల వ్యవహారములలో తలదూర్చెడి. ~LY² adv.

inroad, n. శత్రు దురాక్రమణము; (fig.) బలాత్కారపు ఆక్రమణము.

inrush, n. లోనికి ప్రవహించుట, లోనికి చొచ్చుట.

insaliv|ate, v.t. లాలాజలముతో (ఆహారమును) కలుపు. ~ATION n.

insalubr|ious, a. (Of climate or place) ఆరోగ్యముకాని. ~ITY n.

insane, a. పిచ్చియయిన, ఉన్మత్తమైన; బుద్ధిలేని; ~ *asylum*, పిచ్చాసుపత్రి. ~LY² adv., ~insanITY n.

insanitary, a. అపరిశుభ్రమయిన, ఆరోగ్యకరముకాని.

insati|able, a. తృప్తిపరుపరాని; అత్యాశగల (*of*). ~aBILITY n., ~abLY² adv.

insatiate, a. ఎప్పుడును తృప్తిపడని.

inscrib|e, v.t. (రాతిమీద, లోహములపైన మాటలు మొ. వానిని) చెక్కు, (కాగితములు మొ. వానిపై మాటలు మొ. వానిని) వ్రాయు, write (words etc. *in, on*, stone, metal, paper etc.); (ఒక వ్యక్తి) పేరు హాజరుపట్టిలో వ్రాయు; (esp in p.p.) పట్టీదార్లకు భాగముల రూపములో (అప్పు) ఇచ్చు, as ~*ed stock*; ముద్రించు, గుర్తించు (sheet, tablet, etc., *with* characters); (Geom.) ఒక రేఖాపటములో మరొక రేఖాపటమును trace తీయు (cf. CIRCUMSCRIBE). ~ABLE a.

inscription, n. స్మారకచిహ్నము, నాణెము, రాయి మొ. వానిపై చెక్కబడిన మాటలు; శాసనము మొ. వి. ~AL, **inscriptIVE**, aa., (అప్పును) పట్టీదార్లకు భాగరూపములో ఇచ్చుట.

inscrut|able, a. ప్రవేశింపరాని; (fig.) అతిగూఢమయిన, తెలిసికొనరాని, మార్మికమయిన. ~aBILITY, ~ableNESS, nn., ~abLY² adv.

insect, n. పురుగు, క్రిమి; (fig.), అగణ్య క్షాత, ముఖ్యముకానివ్యక్తి, ఊరుపేరులు లేనివాడు; ~-*powder*, (క్రిమినాశక చూర్ణము). ~IVORA n. pl., **insectiVORE** n., ~IVOROUS a.

insectarium, n. క్రిమిశాల.

insecti|cide, n, క్రిమిహారి, క్రిమిసంహారకౌషధము. ~cidAL a.

insectology, n. క్రిమిశాస్త్రము, మానవునకు క్రిములకు కల ఆర్థికసంబంధమును పరిశీలించు శాస్త్రము.

insecur|e, a. భద్రములేని, అపాయమైన; (of ice, ground, etc.) జారెడి లేదా దిగబడెడి (మంచు, నేల మొ. వానికి సంబంధించిన). ~eLY² adv., ~ITY n.

insemin|ate, v.t. బీజారోపణముచేయు, విత్తనము మొ. వానిని నాటు (seed etc., lit. & fig., *in*). ~ATION n.

insensate, a. సంవేదనీయతలేని, అనుభూతిలేని; బుద్ధిలేని; వెర్రియైన; జడమయిన. ~LY² adv.

insensibility, n. మానసికానుభూతి లేదా ఉద్వేగములేమి; ఉదాసీనత, తాటస్థ్యము (*to*); స్పృహలేకుండపోవుట, మూర్ఛ.

insensib|le, a. అగోచరమయిన, అత్యంత సూక్ష్మమయిన, ~LY² adv.; స్పృహతప్పిన, as *he fell down & was long* ~*le*; తెలియని, ఎరుగని (*of, to, how*, etc.); ఉద్వేగరహితమయిన.

insensitive, a. ఇంద్రియ జ్ఞానములేని, మొద్దువారిన (*to* touch, sight, light, mental or moral impressions). ~NESS n.

insentient, a. అచేతనమయిన, జడమైన.

insepar|able, a. & n. వేరుచేయరాని, విడదీయరాని; (Gram) ~*able prefix*, విడిగా ప్రత్యేక పదముగా ఉపయోగింపబడని పూర్వప్రత్యయము (e.g. *dis-, mis-, un-*); (n., usu. pl.) విడదీయరాని వ్యక్తి లేదా వస్తువు, ముఖ్యముగా స్నేహితుడు. ~aBILITY n., ~abLY² adv.

insert, v.t. నడుమను పెట్టు, ఉంచు, చొనుపు లేదా చొప్పించు (thing *in, into*, another, *between* edges etc.); ప్రవేశపెట్టు (letter, word, article, *in, into*, written matter, news-paper etc.).

insertion, n. నడుమను పెట్టుట లేదా ఉంచుట, ప్రవేశపెట్టుట; (వ్రాత లేదా అచ్చులో) ప్రవేశపెట్టబడినది; వార్తాపత్రిక మొ.వానిలో ప్రకటనయొక్క ప్రతి ఆవిర్భావము; స్వచ్ఛమయిన పదార్థములలో కూర్చబడిన అలంకారార్థమయిన కుట్టుపని మొ.వి, as *lace* ~; (Anat.) అవయవము కండరము మొ.వి అమరియుండు తీరు.

inset¹, n. పుస్తకము మొ. వానిలో చేర్చిన అదనపు పుట(లు); పెద్ద దేశపటము మొ.వాని అంచులోపలనే ఉంచిన చిన్న దేశపటము మొ.వి; దుస్తులో పెట్టిన ముక్క; అర

చౌక్కాయిలో ఉంచిన తెల్లగుడ్డ పీలికలు.

inset², v.t. (~ or ~*ted*). లోనుంచు.

inshore, adv. & a. తీరమునకు సమీపముగా, ఒడ్డుకు దగ్గరగా ఉన్న; ~ *of*, తీరమున కత్యంత సమీపముగా.

inside, n., a., adv., & prep. **1.** n. లోపలి భాగము, లోతట్టు లేదా పైతట్టు, (దారికి సంబంధించిన) రోడ్డుకు దూరముగా గోడ వైపు; అంతరభాగము; కడుపు, ప్రేవులు (colloq.); || *the inside*, వారములో (మధ్య భాగము); శకటము మొ.వాని లోపల పయనించు ప్రయాణికుడు (hist.); *turned inside out*, లోపలిప్రక్క పైకగునట్లు తారుమారు చేయు. **2.** adj. లోనకాని బయటకాని ఉన్న, లోపలభాగమునుండి కలిగిన (~ *information*, బయటివారికి అభిగమ్యముకాని; *an* ~ *job*, ఇంటిలోనున్న వాడొనర్చిన దొంగతనము). **3.** adv. లోపల, లోపైపున; (colloq.) ~ *of a week*, ఒక వారము (లోగానే). **4.** prep. లోపల, లోతట్టున.

insider, n. ఏదో ఒక సంఘము, సంస్థ మొ. వానిలో ఉన్నవాడు (cf. OUTSIDER); రహస్యము తెలిసినవాడు.

insidious, a. మోసమయిన, వంచనకల, నమ్మరాని; లోన రహస్యముగానుండి ప్రవర్తిల్లెడి, as ~ *disease*. ~LY² adv., ~NESS n.

insight, n. నిశితదృష్టి, పరిజ్ఞానము (*into* character, circumstances, etc.).

insignia, n. pl. (ఉద్యోగ సంబంధమైన లేదా గౌరవసంబంధమైన) చిహ్నములు లేదా లాంఛనములు. [L]

insignific|ant, a. ముఖ్యముకాని, స్వల్పమయిన; హేయమయిన, నీచమయిన; నిరర్థకమయిన, వ్యర్థమయిన. ~ANCE, ~ANCY, nn., ~antLY² adv.

insincere, a. కపటమయిన, కుటిలమయిన, కృత్రిమమయిన. ~LY² adv., insincerITY n.

insinu|ate, v.t. క్రమముగా లేదా నేర్పుగా ప్రవేశపెట్టు (thing, one*self*, *into* place; one*self*, person, *into* favour, office, etc.); డొంకతిరుగుడుగా (పరోక్షముగా) తెలియజేయు లేదా సూచించు (idea, *that*). ~atingLY² adv., ~ATION, ~atOR, nn., ~atIVE a.

insipid, a. రుచిలేని, నిర్జీవమయిన, నిస్సారమయిన. ~ITY, ~NESS, nn., ~LY² adv.

insist, v.i. & t. నొక్కిచెప్పు (*on*), as ~ *on this point, on his unpunctuality*; నిశ్చయముతో సమర్థించుకొను, as ~ *on his innocence*, ~ (*on it*) *that he is innocent*; హఠముచేయు, ఆవశ్యకమని పట్టిన పట్టు విడువకుండు (*on, as I* ~ *on being present, on your being present, on your presence, on it that you shall be present*). ~ENCE, ~ENCY, nn., ~-~ENT a., ~entLY² adv.

insobriety, n. త్రాగుబోతుతనము, అమితత్వము.

insolation, n. తెలుపగుటకు ఎండలో ఆరబెట్టుట; రోగనివారణ మొ. వానికి ఎండకు గురియగుట.

insol|ent, a. నిర్లక్ష్యముగా తృణీకరించెడి, అవమానించెడి. ~ENCE n., ~entLY² adv.

insol|uble, a. పరిష్కరింపరాని; కరుగని. ~uBILITY, ~ubleNESS, nn., ~ubLY² adv.

insolvent, a. & n. (Debtor) అప్పులు తీర్చలేని(వాడు), దివాళాకోరు; దివాళాకోరుకు సంబంధించిన, as ~ *laws*. insolVENCY n.

insomnia, n. నిత్య నిద్రారాహిత్యము, ఎప్పుడును నిద్రలేమి.

insomuch, adv. అంతమట్టుకు (*that*).

insouci|ant, a. నిర్లక్ష్యమయిన, ఉదాసీనమయిన. ~ANCE n. [F]

inspan, v.t. (S.-Afr.). (ఎద్దు మొ. వానిని) బండికి కట్టు; బండికి గుర్రమునుకట్టు.

inspect, v.t. పరీక్షించిచూచు; అధికారికముగా తణిఖీచేయు. **inspectION, inspectOR** (ముఖ్యముగా పోలీసు అధికారి, superintendent కు క్రింద sergeant కు మీదఉండు ఉద్యోగి, పరీక్షాధికారి, e.g. ~*or of schools, of mines, of weights & measures*). **inspectorSHIP**, nn., **inspectorAL**, ~orIAL, aa.

inspectorate, n. ఇన్స్పెక్టర్ పదవి లేదా కార్యాలయము; ఇన్స్పెక్టర్ల సమూహము; ఇన్స్పెక్టర్ అజమాయిషీ క్రింద ఉన్న ప్రాంతము.

inspiration, n. లోనికి గాలి పీల్చుట, ఉచ్ఛ్వాసము; ఆవేశపరుచుట; కన్యాదుల నావేశించు దివ్యావేశము, ఈ దివ్యావేశము వలననే బైబిల్, వేదములు మొదలగు పవిత్ర గ్రంథములు రచింపబడినట్లుగా భావింపబడుచున్నది; *verbal* ~, (దివ్యావేశములో ప్రతిపదము చెప్పుట); *plenary* ~, (దివ్యావేశములో అన్ని విషయములు స్ఫురించుట), *moral* ~, (దివ్యావేశములో నైతికమతవిషయకోపదేశ స్ఫురణము). ~ISM(3), ~IST(2), nn.; ప్రేరితాలోచన, ఉత్తేజక భావము ~AL a.

inspirator, n. గాలిని కాని ఆవిరిని కాని లోనికి లాగుటకు ఉపయోగించు పరికరము.

inspi|re, v.t. ఉచ్ఛ్వసించు, లోనికి గాలి మొ. వానిని పీల్చు; ~atORY a., ఆలోచనను లేక అనుభూతిని (వ్యక్తిలో) రేకెత్తించు (person: esp. of divine or supernatural agency; often in p p.); ప్రోత్సహించు (person etc. *with* feeling); మనసున కెక్కించు (feeling *into* person etc.), (అనుభూతిని వ్యక్తిలో) కల్పించు (feeling *in* person); *an* ~*ed article* (in journal), ప్రేరేపిత వ్యాసము.

inspirit, v.t. జీవముపోయు, చైతన్యవంతము చేయు; ప్రోత్సహించు (person *to* action, *to* do). ~ING² a.

inspiss|ate, v.t. చిక్కనచేయు, గడ్డకట్టించు, ఘనీభవింపచేయు. ~ATION n.

instability, n. అస్థిరత్వము (usu. fig of moral qualities etc.).

install, v.t. (వ్యక్తిని పదవిలో) ఆచారప్రకారము ప్రతిష్ఠించు (person *in* office or dignity); ~ANT a. & n.; సంస్థాపించు (person, one*self*, *in* place, condition etc.); (విద్యుద్దీపము మొ. వానిని) ఉపయోగము కొరకు స్థానములో ఉంచు; ~ATION n. (బహువచనమున సాంకేతికకర్మోపయోగ భవనములు మొదలగునవి).

instalment, n. వాయిదా సొమ్ము; దఫాలవారిగా భిన్నభిన్న సమయములలో ఈయవలసినదానిలో ఒకసారి ఈబడు భాగము.

instance¹, n. ఉదాహరణము, దృష్టాంతము; ప్రత్యేక దృష్టాంతము, ప్రత్యేకస్థితి (*in your, this*, ~); *for* ~, ఉదాహరణకు; *at the* ~ (ప్రార్థనను లేదా సూచనను అనుసరించి); (Law) దావా, as *court of first* ~ (దావా మొట్టమొదట దాఖలు చేయవలసిన న్యాయస్థానము); *in the first* ~, ప్రప్రథమముగా, మొట్టమొదట, ప్రారంభదశలో.

instance², v.t. ఉదాహరణముగాచూపు (fact, case); ఉదాహరణమిచ్చు.

instancy, n. ఆవశ్యకము, జరూరు.

instant[1], a. ఆవశ్యకమయిన, జరూరయిన; (abbr. *inst.*) జరుగుచున్న నెలలోని, as *the 6th inst.* (cf. PROXIMO, ULTIMO); అవ్యవహితమయిన, ప్రత్యక్షమైన.

instant[2], n. క్షణము, as *come this* ~, *I went that* ~ or *on the* ~; *I told you the* ~ *I knew*, నాకు తెలిసిన తత్క్షణమే; అత్యల్ప వ్యవధి.

instantane, n. చటుక్కున (త్వరగా) తీయు ఛాయాచిత్రము; (fig.) కొలది వాక్యములలో వ్రాయు లఘువర్ణన. [F]

instantaneous, a. క్షణములో జరిగిన; (Dynam.) ఒకానొక క్షణమునఉన్న. ~LY[2] adv., ~NESS n.

instanter, adv. అవ్యవహితముగా, తత్క్షణమే (now usu. joc.).

instantly, adv. వెంటనే, తత్క్షణమే.

instar, n. కీటక మభివృద్ధి నొందునపుడొకానొక దశలో పొందు రూపము.

instauration, n. పూర్వావస్థా ప్రాపణము; పూర్వస్థితికి తెచ్చుట; తొలిగింపు. **instauratOR** n.

instead, adv. మారుగా, ప్రత్యామ్నాయముగా; ఒకదాని స్థానమున, as ~ *of this*, ~ *of going, you should be out* ~ *of* (*sitting*) *in on this fine day*, (also *in his, my, our*, STEAD).

instep, n. కాలివ్రేళ్లకు చీలమండకు మధ్య భాగము; కాలివ్రేళ్లకు చీలమండకు మధ్యగల భాగమునకు తొడుగుకొను పాదరక్షభాగము; తదాకృతిగల వస్తువు.

instig|ate, v.t. ప్రేరేపించు, పురికొలుపు (person *to* action, *to* do freq. something evil); ప్రబోధము లేదా అనునయముచే (తిరుగుబాటు, హత్య మొ.వానిని) చేయించు. ~ATION, ~atOR, nn.

instil(l), v.t. (ద్రవపదార్థమును) చుక్కలు చుక్కలుగా పోయు, put-in (liquid *into* thing) by drops; క్రమక్రమముగా మనసుకు భావము మొ.వానిని పట్టించు (feeling, ideas, etc. *into* person, mind, etc.). **instilIATION, instilMENT,** nn.

instinct[1], n. సహజ జంతుప్రవృత్తి; HEARD[1] ~; సహజచోదన; అంతర్బుద్ధి, అచేతన కౌశలము. **instinctIVE** a., **instinctiveLY**[2] adv.

instinct[2], pred. a. (సౌందర్యాదులతో)నిండిన (*with* life, beauty, force, etc.).

institute[1], n. 1. శాస్త్రజ్ఞానాభివృద్ధికి లేదా ఇతరములకొరకై ఏర్పడిన సంఘము. సంస్థ; ఈ సంఘము లేదా ఈ సంస్థచే నుపయోగింపబడు భవనము. 2. pl. ఒక విషయము యొక్క ప్రాథమికాంశముల క్రోడీకరణ సంగ్రహము, ముఖ్యముగా ధర్మశాస్త్రసంబంధమైనది, as *I*~*s of Justinian.*

institute[2], v.t. ఏర్పరుచు, స్థాపించు, నెలకొల్పు; (విచారణ మొ.నవి) ప్రారంభించు; (వ్యక్తిని మతోద్యోగములో) నియమించు (person *to, into*, benefice).

institution, n. సంస్థాపనము; ఆత్మోద్ధరణకై (వ్యక్తిని) నియమించుట; సంస్థాపిత చట్టము, ఆచారము లేదా నిబంధనము; (colloq., of person etc.) సుపరిచిత విషయము; సంస్థ; సంస్థ ఉండు భవనము. ~AL a., (మత సంబంధమయిన) (చర్చిలు, పురోహితులు, విధుల) ద్వారా సంస్థాపితమయిన.

instruct, v.t. నేర్పు, బోధించు (person etc. *in* subject), తెలియజేయు, ఎరిగించు (person *that, when*, etc.); ప్లీడరుకు సమాచారము లేదా ఫీగట్టా నందించు; వ్యక్తిని ఆదేశించు, నిర్దేశించు (person *to* do). **instructOR, instructrESS**[1], nn.

instruction, n. బోధన; (pl.) ఆదేశములు. ~AL a.

instructive, a. (జ్ఞాన)బోధకమయిన; పాఠము నేర్పెడి. ~LY[2] adv., ~NESS n.

instrument, n., & v.t. 1. సాధనము, పనిముట్టు; పనిముట్టుగా ఉపయోగపడెడి వ్యక్తి; సున్నితమగు పనులకు లేదా శాస్త్రీయకర్మలకు ఉపయోగపడెడి పనిముట్టు; (also *musical* ~) జంత్రవాద్యము; (*stringed* etc. ~*s*) తంతువాద్యము; (*wind* ~*s*) పిల్లనగ్రోవి మొదలగు ఊదు సాధనములు; దస్తావేజు. 2. v.t. వాద్యములకు సంగీతమును సమకూర్చు.

instrumental, a. సాధనముగానున్న, కారణముగానున్న (*to* purpose, *in* work, *in doing*); పనిముట్లనుండి పుట్టిన, as ~ *errors*; (సంగీతమునకు సంబంధించి) జంత్రవాద్యములమీద నిర్వహించెడి (cf. VOCAL). ~IST(3) n.; (Gram.) ~ *case*, కరణ కారకము, తృతీయావిభక్తి. ~LY[2] adv.

instrumentality, n. అధికరణము, సాధనముగా నుండుట, కారణముగానుండుట esp. *by the* ~ *of.*

instrumentation, n. వాద్యములకొరకు సంగీతము యొక్క కూర్పు; వాద్యములలో సంగీతప్రస్థాయి మొ. వాని చింతన; శస్త్రచికిత్స; సాధనముగా ఉండుట.

insubordin|ate, a. అవిధేయమయిన, అణకువలేని, తిరుగబడెడి. ~ATION n.

insubstantial, a. వాస్తవముకాని; గట్టితనములేని, నిస్సారమయిన. ~ITY n.

insufferab|le, a. సహింపరాని, సహింపనంతగా దురహంకారముగల, అహంభావముగల. ~LY[2] adv.

insufficil|ent, a. చాలని, సరిపోని. ~ENCY n., ~entLY[2] adv.

insuffla|te, v.t. (గాలి మొ. వానిని) శరీర రంధ్రములోనికి ఊదు; ముక్కు మొ.వానిని ఇట్లు ఊది చికిత్సచేయు. ~OR n., ఒక వస్తువుపై అస్పష్టముగా పడిన వ్రేలిముద్రలు స్పష్టముగా కనబడునట్లు చేయుటకు దానిమీదికి ఒక విధమైన పొడిని ఊదుటకు వాడు పరికరము.

insufflation, n. ఊదుట; భూతమంత్రాచార కర్మగా వ్యక్తిపై ఊదుట.

insular, a. ద్వీపసంబంధమైన, ద్వీపస్వభావ సంబంధమయిన; మధ్యయుగ ప్రారంభమున బ్రిటిషు దీవులలో వాడుకలోనున్న లాటిన్ లేఖన విశేషమునకు చెందిన; ద్వీపవాసులకు ముఖ్యముగా ఇతరదేశ విషయములను పట్టించుకోని అజ్ఞానులైనవారికి సంబంధించిన, సంకుచిత మనస్తత్వముగల. ~ISM n., **insularITY** n., ~LY[2] adv.

insul|ate, v.t. (భూమిని) ద్వీపముగాచేయు; (వ్యక్తిని, వస్తువును) పరిసరములనుండి వేరుచేయు, ఏకీకరించు, వేరుచేయు; విద్యుద్బంధనచేయు, విద్యుదవాహకములగు పదార్థముల నడ్డుపెట్టి (వస్తువును) వేరుచేయు, విద్యుత్తు లేదా వేడి ప్రసరించు మార్గమునడ్డగించు. ~ATION, ~atOR, nn.

insulin, n. మధుమేహ వ్యాధినివారణకై ఉపయోగించు ఒక ఔషధవిశేషము.

insult[1], n. దూషణము, తిరస్కారము, అవమానము.

insult[2], v.t. దూషించు, తిరస్కరించు, అవమానించు. ~ingLY[2] adv.

insuper|able, a. (అడ్డంకులు మొ. వానికి సంబంధించి, fig. కష్టములు మొ. వానిని) దాటరాని, అనుల్లంఘనీయమైన, జయింపరాని; (rare) అధిగమింపరాని. ~aBILITY n., ~abLY[2] adv.

insupportab|le, a. సహింపరాని. ~LY² adv.

insurance, n. భీమాచేయుట; భీమాకై చెల్లించు చుండు మొత్తము; ~*National I~ Act*, కూలివారు వారివు కూలీలో కొంతభాగ మును, వారి యజమానులు కొంతభాగమును ప్రభుత్వమునకు చెల్లింపవలెనని, దానికి ఫలితముగా కూలీలకు నిరుద్యోగరోగాది కష్టకాలములలో ప్రభుత్వము తోడ్పడవలయునని విధించిన జాతీయ భీమాశాసనము.

insurant, n. భీమాదారు, భీమాపత్రము నొందిన వ్యక్తి.

insur|e, v.t. కొంతసొమ్ము దఫదఫాలుగా కట్టుచు (ఆస్తికి, జీవితమునకు) నష్టముకలిగినపుడు కొంత మొత్తము తనకుగాని తన వారసులకుగాని వచ్చునట్లు ఏర్పరుచుకొను, భీమాచేయు (cf. ASSURANCE); అట్లు చేసిన భీమా చెల్లింపును పొందు; *the ~ed*; భీమాచేయబడిన వ్యక్తి; హామీయిచ్చు. ~ABLE a.

insurer, n. భీమాచేసెడి వ్యక్తి.

insurg|ent, a. & n. 1. తిరుగుబాటుచేసెడి, విప్లవము లేవనెత్తెడి; (of sea etc.) లోనికి చొచ్చుకొనివచ్చెడి. 2. n. తిరుగుబాటుదారు. ~ENCY n.

insurmountab|le, a. దాటరాని, అలంఘ్యమయిన, దుర్గమమయిన. ~LY² adv.

insurrection, n. సుస్థిర ప్రభుత్వమునకు బాహాటముగా ప్రతిబంధము కల్పించుట; ఆరంభమునందున్న తిరుగుబాటు. ~AL, ~ARY¹, aa., ~IST(3) n.

insuscept|ible, a. కఠినమయిన, ఎట్లుపట్టిన అట్లు లొంగని (*of* treatment, *to* agency etc.). ~iBILITY n.

intact, a. తాకబడని, అంటబడని; పూర్ణమయిన, అఖండమయిన, యావత్తు; చెరుపబడని, అవ్యాహతమైన.

intagliated, a. ఉపరిభాగమున చెక్కబడిన.

intaglio, n. (pl. ~*s*), & v.t. చెక్కడపు నమూనా; కఠినపదార్థముపై చెక్కుట; చెక్కిన నమూనా, design కల రత్నము (cf. CAMEO); (v.t.) ఇట్లు (పదార్థమును, నమూనాను) చెక్కు. [It.]

intake, n. నది మొ. వానినుండి కాలువ మొ. వానిలోనికి నీరు ప్రవహించు స్థలము; గనిలోనికి గాలివచ్చు మార్గము; కుళాయి గొట్టములోను మేజోడు మొ. వానిలోను గల ఇరుకుస్థలము; లోనికి తీసికొనబడిన వ్యక్తి (వ్యక్తులు) లేదా వస్తువు(లు); చిత్తడినేలను బాగుచేసి సాగుకు తీసికొనివచ్చిన భూమి.

intang|ible, a. & n. 1. స్పృశింపరాని, అంటరాని; ఇంద్రియ గ్రాహ్యముకాని; మనోగ్రాహ్యముకాని, బోధపడని. 2. n. ~iBLE దుర్బోధమగు వస్తువు. ~iBILITY n., ~ibLY² adv.

integer, n. పూర్ణాంకము, నిండుసంఖ్య, (cf. FRACTION); స్వయంసమగ్రమైన వస్తువు.

integral, a. & n. 1. పరిపూర్ణత్వ సంబంధమయిన; పరిపూర్ణమయిన, సమగ్రమయిన; (Math.) సమాకలని, పూర్ణాంకములుగల; ~ *calculus*, (సమాకలన కలనగణితము, cf. DIFFERENTIAL). 2. n. అభిన్నసంఖ్య. ~ITY n., ~LY² adv.

integrant, a. అంగమయిన, అంశీభూతమయిన; పూర్ణముగా చేసెడి, పూరకాంశము, సంఘటకము.

integrate¹, a. భాగములుకల; పూర్ణమయిన, సమగ్రమయిన.

integr|ate², v.t. భాగములు చేర్చి (అసమగ్రమైన వస్తువును) సమగ్రముచేయు లేదా పూర్తిచేయు; (భాగములను) కలిపి సమగ్రము చేయు; (Math.) సమాకలనముచేయు, పూర్ణాంకమును కనుగొను, (ఒక ప్రదేశము మొ.వాని) సగటు మూల్యము తెలియజేయు. ~atOR n. ~ATION n., ~atIVE a.

integrity, n. పరిపూర్ణత, సమగ్రత; ఆరోగ్యము, దృఢత; నిజాయితీ, నిష్కాపట్యము.

integument, n. చర్మము, పట్ట, తొక్క, సహజమయిన పైపొర, తెరడు. ~ARY¹ a.

intellect, n. తెలివి, బుద్ధి, వివేకము; అవగాహన, మేధ; మేధావి, మేధావిబృందము.

intellect|ion, n. అవగాహన చేసికొనుట, esp. as opp. to *imagination*. ~IVE a.

intellectual, a. & n. 1. మేధాసంబంధమయిన, తెలివిగల, వివేకముగల. 2. మేధావి, బుద్ధివికాసముగల వ్యక్తి, esp. *the ~s* (*of* a country etc.). ~ITY, ~izATION, nn., ~IZE(3) v.t. & i., ~LY² adv.

intellectual|ism, n. శుద్ధ తర్కమువలననే సంపూర్ణముగా లేదా ముఖ్యముగా జ్ఞానము నిష్పన్నమగునను సిద్ధాంతము. ~IST(2) n.

intelligence, n. తెలివి, బుద్ధి, వివేకము, అవగాహన, మేధ, **intelligentIAL** a.; బుద్ధిసూక్ష్మత, వ్యక్తి లేదా జంతువుయొక్క సూక్ష్మబుద్ధి; ~ *test*; ~ *quotient*, abbr. *I.Q.*, నిర్దిష్టవ్యక్తి తెలివికిని అతని వర్గపు సరాసరి తెలివికిని మధ్యగల నిష్పత్తి; హేతువాద శక్తిగల ప్రాణి; సమాచారము, ఖోగట్టా, వార్తలు (*I~ Department*, సమాచారము సేకరించుటయందు నిమగ్నమయిన శాఖ, ముఖ్యముగా సైనికావసరములకొరకు).

intelligencer, n. వార్తాహరుడు, సమాచారము నందించువాడు లేదా సమాచారము నందించునది; గూఢచారి లేదా గూఢచారిణి.

intelligent, a. తెలివిగల, తెలివయిన, బుద్ధిసూక్ష్మతగల. ~LY² adv.

intelligensia,-zia, n. మేధావివర్గము, జాతిలో స్వతంత్రాలోచనగల వర్గము. [Russ.]

intellig|ible, a. అర్థమయ్యెడి, సుబోధమయ్యెడి; (Philos.) ఇంద్రియగ్రాహ్యము కాక కేవల బుద్ధిగ్రాహ్యమయిన. ~iBILITY n., ~ibLY² adv.

intemper|ate, a. (వ్యక్తికి లేదా నడవడికి లేదా ఉపన్యాసమునకు సంబంధించి) మితిమీరిన, విచ్చలవిడియైన, తీవ్రమైన; తిండిపోతయిన; త్రాగుబోతయిన. ~ANCE n., ~ateLY² adv.

intend, v.t. సంకల్పించు, ఉద్దేశించు, as *we ~ to go, we ~ no harm, we ~ that it shall be done to-day, was this ~ed* (ఇది ఉద్దేశింపబడెనా?) ?; (వ్యక్తికిగాని, వస్తువునుగాని) కార్యముకొరకు నుద్దేశించు, as *we ~ our son for the bar, ~ him to go, ~ it as a stopgap, this bun is ~ed for you* (to eat), *this daub is ~ed for* (meant to represent) *me*; అనుకొను, తలచు, ఉద్దేశించు, as *what exactly do you ~ by the word ?*.

intendan|t, n. ప్రజాహిత వ్యాపారాధ్యక్షుడు, ప్రజాహిత వ్యాపార నిర్వాహకుడు. ~CY n.

intended, n. (colloq.). నిశ్చితార్థము చేసికొనిన వధువు లేదా వరుడు, as *your his, her, ~*.

intendment, n. న్యాయస్థానముచే నిర్ణీతమయిన యర్థము.

intense, a. (-er, -est). (Of quality etc.) అత్యధికమైన, తీవ్రమైన, ప్రచండమయిన ఏదేని గుణము అధికముగాఉండుట; (తలపునకు, కార్యమునకు సంబంధించిన) ఆతురతగల, ఉగ్రమైన; తలచుట, తలచుటకు సరియయిన, ~*emotion*. ~LY² adv., ~NESS, intensIFICATION, intensITY, nn.

intensIFY v.t. & i., (Photog.) negative లోని వెలుగుచొరని గుణమును రసాయనికాది ప్రక్రియలద్వారా అధికముచేయు.

intension, n. గుణముయొక్క తీవ్రత, అధికత; మానసికమయిన అలసట.

intensive, a. తీవ్రమయిన, అధికమయిన; తీవ్రతను గలిగించెడి; (Gram.) అధికార్థకమయిన; కేంద్రీకృతమయిన; (~ *bombardment, study*); (Econ.) సాంద్రమయిన, నిర్దిష్టరంగములో ఉత్పత్తినెక్కువచేసెడి, as ~ *methods, agriculture*; (Med.) ~ *inoculation*, (క్రమముగా మందు మోతాదు పెంచుచు చేయునది). ~LY² adv.

intent¹, n. అభిప్రాయము, ఉద్దేశము, esp. *with* ~ *to*, (మోసగించు మొ. వి), with *malicious, good*, etc., ~; (pl.) *to all* ~*s & purposes*, అనుభవమువల్ల, వాస్తవమునకు, నిజానకు.

intent², a నిశ్చయించుకొన్న, తీర్మానించుకొన్న (*on doing, on* object); శ్రద్ధగల, ఆసక్తిగల (*on*); (of faculties, looks, etc.) ఆతురతగల, తీవ్ర వాంఛగల. ~LY² adv., ~NESS n.

intention, n. ఉద్దేశించుట; ఉద్దేశింపబడినది, ఉద్దిష్టము, ఉద్దేశము, (-)~ED² a.; చరమ లక్ష్యము; (pl., colloq.) వివాహప్రస్తావము నందలి ఉద్దేశములు; (Med.) *second* ~, పక్కుకట్టుటచే గాయము మానుట, *first* ~, ఇదిలేకనే భాగములు వెంటనే తిరిగి కలిసి మానుట; (Logic) భావన, as *first* ~*s*, వస్తువులనుగూర్చి మొదట కలుగు భావనలు (e.g. a tree, an oak), *second* ~*s*, ద్వితీయ భావనలు (e.g. difference, identity, species); (Theol.) *special, particular*, ~, మతస్థుల సమావేశము జరుపుకొనుటకైన ప్రత్యేక వాంఛ.

intentional, a. ఉద్దేశపూర్వకముగా చేయబడిన. ~LY² adv.

inter¹, v.t. (శవములు మొ.వానిని) భూమి, సమాధి మొ.వానిలో పాతు; పాతు.

inter², prep. మధ్య, నడుమ,లో, as ~*alia*, ఇతర విషయములలో; ~ *nos, se*, మన మధ్య, వారిమధ్య; ~ *vivos*, సజీవులమధ్య (esp. of gift as opp. legacy). [L]

inter-, pref. = prec. (1) పరస్పర కార్యము లేదా సంబంధము మధ్య, లోపల అను అర్థము లను ప్రకటించుచు క్రియలను నామవాచకములను విశేషణములను నిష్పన్నమొనర్చుచు, *inter-* అను పూర్వప్రత్యయము ఉపయోగింపబడును, as: ~*bed*, రెంటిమధ్య (వస్తువును) ఉంచు; ~*censal*, రెండు జనాభా లెక్కల మధ్యకాలమున; ~*collegiate*, కళాశాలల మధ్య జరిగెడి; ~*columnar*, రెండు స్తంభముల (columns) మధ్య ఉంచిన, ఉన్న; ~*columniation*, ఎడమెడముగా స్తంభములను (columns) ఉంచుట, ఇట్టి ఎడము; ~-*connect*, పరస్పర బంధముద్వారా జోడించు; ~ *convertible*, పరస్పరము మార్చబడిన; ~*cross*, t. & i , ఒకదానినొకటి అడ్డముగా ఉండు, ఉంచు, పరస్పర సహకారమున వంశాభివృద్ధియగు, పరస్పర సహకారమున వంశాభివృద్ధి కావించు; ~*flow*, n. & v.i., ఒండొంటిలోనికి ప్రవహించుట, ఒండొంటిలోనికి ప్రవహించు; ~*gradation*, క్రమ సన్నికటాను కూలనము; ~*grade*, (v.i.) మధ్యశ్రేణుల ద్వారా ఒకదానినుండి ఇంకొకదానిలోనికి ప్రవేశించు, (n.) ఇట్టి శ్రేణి; ~*growth*, పరస్పర వస్తువర్ధనము; ~*jaculatory*, మధ్య మధ్య ఆశ్చర్యార్థకాదులతో ప్రకటించిన; ~-*knit*, ఒకదానితో నొకటి పేను; ~*lap*, ఒకదానిమీద ఒకటిపడు; ~*link*, (వస్తువు లొకదానితో ఒకటి) జోడించు; ~*oceanic*, రెండు మహాసముద్రముల మధ్యగల, రెండు మహాసముద్రములను కలిపెడి; ~*plait*, ఒకదానితో ఒకటి కలిపి మడచు; ~*planetary* a., గ్రహములమధ్య; ~*provincial*, రాష్ట్రముల మధ్యగల, రాష్ట్రముల మధ్య జరిగెడి ~*punction*, వ్రాతలో విరామస్థానములయందు గుర్తులు పెట్టుట; ~*punctuate*, వ్రాతలో విరామస్థానములందు గుర్తులుపెట్టు; ~*racial*, భిన్నజాతుల మధ్యనున్న; ~*shoot* (t. & i.) ఆగిఆగి చూచు, రంగులువేయు (thing *with* colours etc., esp. in p.p. ~*shot*); *interspace*, దూరములోగాని కాలములోగాని వ్యవధానము; ~*tangle*, ఒకదానితో ఒకటి కలిపి ముడివేయు, ~*tanglement* n.; ~*texture*, కలిపినేయుట, కలనేత; ~-*tribal*, భిన్నతెగల మధ్యనున్న; ~*twist*, ఒకదానితోఒకటి కలిపి పేను; ~*vein*, రక్తనాళమువలె పరస్పరము దాటుకొను; ~-*work*, (trans.) కలిపి నేయు, lit. & fig., (intr.) ఒకదానిమీద ఒకటి పనిచేయు; ~-*wreathe*, ఒకదానితోఒకటి కలిపి పేను. (2) శాస్త్రీయ పరిభాషా పదములలో, ముఖ్యముగా శరీరశాస్త్రములో 'మధ్య' అను అర్థము నొసగుచు ముఖ్యముగా విశేషణముల నేర్పరుచుచు ఉండెడిది, as: ~*articular*, సంధికోశము మధ్యనున్న, కీలుసంచి మధ్యనున్న; ~*costal*, (శరీరపు) ప్రక్కటెముకల మధ్యనున్న, (ఓడ) వంకరదూలముల మధ్యనున్న, (n. pl.) అచటి భాగములు; ~-*digital*, (చేతి లేదా కాలి) వ్రేళ్ళమధ్యనున్న; ~*digitate*, రెండు చేతివ్రేళ్ళను ఒకదానిలో నిక్కొకదాని వ్రేళ్ళనుదూర్చు, so ~*digitation* n.; ~*facial*, స్ఫటికము మొ.వాని రెండు ముఖములమధ్య చేర్చిన; ~*femoral*, రెండుతొడల మధ్యనున్న; ~*foliaceous*, పర్యాయముగా ఎదురుబొదురు ఆకుల జంట నడుమనుంచిన, ~*glacial*, హిమయుగముల మధ్యనున్న; ~*lobular*, రెండు లంబికల మధ్యగల; *internode*, (Bot.) రెండు కణుపుల నడిమి కాండభాగము (ఇందుండియే ఆకు ఉద్భవించును), (Anat.) రెండు కీళ్ల మధ్యగల మృదుభాగము, ముఖ్యముగా చేతి లేదా కాలి వ్రేలి ఎముక; ~*osseous*, అస్థ్యంతరీయమయిన ఎముకలమధ్య; ~*parietal*, కపాలములోని కుడి ఎడమ గోడలమధ్యనున్న; ~*septal*, అరలమధ్యనున్న; ~*spinal*, ~-*spinous*, వెన్నులోని ఎముకలకు ఉండు చిన్న బుడిపెల మధ్యనున్న; ~*stellar*, నక్షత్రముల మధ్యగల; ~*stratification*, ~-*stratified*, (పొరలను) నానావిధములుగ చేయుట, నానావిధములుగ చేయబడిన (*with* strata).

interact¹, n. నాటకములోని రెండు అంకముల మధ్యగల విరామము; నాటకములోని రెండు అంకముల మధ్య గల విరామ సమయమున సాగు చిన్న వినోద కాలక్షేపము.

interact², v.t. ఒకదానిపై ఒకటి పనిచేయు. **interactION** n., **interactIVE** a.

interblend, v.t. & i. (వస్తువుల నొకదానితో ఒకటి) కలుపు (things, one *with* another); (intr.) ఒకదానితో ఒకటి కలియు.

interbreed, v.t. & i. భిన్న జాతులకు సంపర్కము కలిగించి సంకరజాతిని పుట్టించు, (intr.; భిన్నజాతి జంతువులు) సంకరజాతి నుత్పాదించుటకు కలియు.

intercalary, a. సౌరసంవత్సరముతో సరిపుచ్చుటకై (రోజు లేదా నెలను) కేలండరు (పంచాంగము)లో చేర్చిన, e.g. Feb. 29 in leap years; ఇట్టి చేర్పు గల (సంవత్సరము); ప్రక్షిప్తమయిన.

intercal|ate, v.t. (అధిక దినాదులను) మధ్యలో చేర్చు; (సాధారణ క్రమమునకు విరుద్ధముగా, esp. in p p. of strata) మధ్యలో చేర్చు. ~ATION n.

intercede, v.i. వేరొకని తరఫున అడ్డుపడు, (వేరొకని తరఫున) వాదించు, plead (*with* one person *for* another).

inter|cept, v.t. ఒక ప్రదేశమునుండి ఇంకొక ప్రదేశమునకు పోవుచుండగా దారిలో (వ్యక్తి మొ.వారిని) (బలాత్కారముగా) పట్టుకొను; (దీపాదులను) ఆర్పు, నిలుపు (light etc. *from*); అడ్డగించు, ఆపు, నిలుపు; (Math.) రెండు బిందువులు మొ.వాని మధ్య (ప్రదేశమును) వేరుచేయు. ~ceptION, ~ceptOR, nn., ~ceptIVE a.

inter|cession, n. ఒకని తరఫున మరియొకనితో వాదించుట, ముఖ్యముగా ప్రార్థన పూర్వకముగా; మధ్యవర్తిత్వము. ~cessOR n., ~cessorIAL, ~cessORY, aa.

interchange[1], n. (ఇరువురు) వస్తువినిమయ మొనర్చుకొనుట; (రెండు వస్తువులను) పరస్పర పరివర్తన మందజేయుట; విపర్యయము; పరివృత్తి; ఒండొంటి మార్పు.

interchange[2], v.t. (ఇరువురు వ్యక్తులకు సంబంధించి) ఒకరితోనొకరు (వస్తువులను) వినిమయ మొనర్చుకొను; పరస్పరవస్తుస్థానపరివర్తనము కావించు; ఒండొంటిని మార్చు. ~aBILITY, ~ableNESS, nn., ~ABLE a., ~abLY[2] adv.

intercolonical, a. భిన్న వలసరాష్ట్రముల మధ్య (అన్యోన్యతకు లేదా నిర్వహణకు) సంబంధించి జరిగెడి.

intercom, n. ఒకరితో నొకరు మాట్లాడుకొనుటకు లేదా అభిప్రాయములను తెలుపుకొనుచుండుటకు ఏర్పరచుకొన్న వ్యవస్థ, ముఖ్యముగా విమానములలో, అంతస్సంచారపద్ధతి.

intercommunic|ate, v.i. పరస్పర (వ్యక్తి) సంసర్గము గల్గియుండు; పరస్పరము స్వేచ్ఛా మార్గము కల్గియుండు. ~ATION n.

intercommunion, n. సన్నిహితసంసర్గము; పరస్పరాదానప్రదానములు లేదా పరస్పర సంబంధము.

intercommunity, n. వివిధ పక్షములకు సమానముగా నుండుట; వస్తువులను ఉమ్మడిగా కల్గియుండుట.

intercourse, n. వ్యక్తుల మధ్యగల సాంఘిక సంబంధము, మానవ దైవాన్యోన్య సంబంధము; భిన్నదేశాల మధ్య వర్తకాది సంబంధము; లైంగిక సంబంధము. సంభోగము.

intercurr|ent, a. మధ్యలో జరిగెడి, మధ్యలో సంభవించెడి (of time or event); (రోగ సంబంధమైన) వేరొక రోగము మధ్యలో వచ్చెడి, మధ్యమధ్య తిరిగివచ్చెడి. ~ENCE n.

interde|pend, v.i. పరస్పరమాధారపడు. ~pendENCE, ~ENCY, nn., ~pendENT a., ~pendentLY[2] adv.

interdict[1], n. అధికారిక నిషేధము; (Sc. Law) = INJUNCTION; (R.-C. Ch.) పాదిరి మతసంబంధమయిన ఆచారకాండ నుండి వ్యక్తిని లేదా ప్రదేశమును వెలివేయుచు జారీచేయు శిక్ష.

interdict[2], v.t. (చర్యను) నిషేధించు; వాడుకను నిషేధించు; (వ్యక్తిని చేయుపనినుండి) నిరోధించు (person *from doing*); (వ్యక్తికి వస్తువును) నిరాకరించు (thing *to* person). **interdictION**, a., **interdictORY** a.

interest[1], n. 1. (ఆస్తిమీది) హక్కు (*in* property); (వాణిజ్య కార్యాదులందలి) ధన సంబంధము (*in* commercial undertaking etc.); VESTED ~*s*, స్వప్రయోజనము, స్వలాభాపేక్ష. 2. లాభము, ప్రయోజనము, as *it is* (*to*) *your* ~ *to go, I do it in your* ~, *in the* ~ (or ~*s*) *of truth.* 3. ఒకనికి ఇష్టముగల విషయము; ఒక పార్టీకి ఇష్టముగల సిద్ధాంతము; ఉమ్మడి ప్రయోజనముగల పార్టీ, as *the brewing* ~. 4. స్వక్షేమముకొరకయిన స్వార్థానుసరణము, స్వలాభము; *make* ~, స్వలాభముకొరకు (వ్యక్తిని) వాడుకొను; (*with* person). 5. అక్కర, జోలి, కౌతుకము, శ్రద్ధ, ఆసక్తి; (*take an* ~, *no* ~, *in*; *this has no* ~ *for me*). 6. వడ్డీ వృద్ధి (*with* ~, transf.; వృద్ధిపొందిన శక్తితో, as *returned the blow, his kindness, with* ~); *simple* ~ (సరళవడ్డీ, బారువడ్డీ అసలుమీద మాత్రమే నిర్ణీతములైన వాయిదాలపై చెల్లించు వడ్డీ); *compound* ~, (చక్రవడ్డీ, అసలుమీదను వడ్డీమీదను కూడ చెల్లించు వడ్డీ).

interest[2], v.t. (వ్యక్తిని) పాలుగొనునట్లు చేయు, ప్రత్యేక శ్రద్ధచూపునట్లు (వ్యక్తిని) చేయు; (p.p.) నిష్పక్షపాతముకాని ఉపేక్ష కాని ప్రత్యేక శ్రద్ధగల, as ~*ed parties, motives*; కౌతుకము రేకెత్తించు, ఆసక్తి రేకెత్తించు. ~ING[2] a.(|| *in an* ~*ing condition*, గర్భవతియయి). ~ingLY[2] adv., ~edLY[2] adv.

inter|fere, v.t. (వస్తువులకు సంబంధించి) ఒకదానితో ఇంకొకటి ఢీకొను, ఒకదాని కెదురుగా ఇంకొకటివచ్చు (*with*); (వ్యక్తికి సంబంధించి) జోక్యముచేయు (*with* or abs). ~ferING[2] a.; జోక్యముచేసికొను, పాలుపంచుకొను, (*in*); (Physics, కాంతి తరంగములు మొ. వానికి సంబంధించి) వ్యతికరించు, ఒకదానితో మరొకటి ఢీకొను; (గుర్రమునకు సంబంధించి) ఒక కాలితో ఇంకొక కాలిని తన్ను. ~ferENCE n.

interferometer, n. కాంతితరంగదైర్ఘ్యమాపకము.

interfluent, a. ఒకదానిలోనికొకటి ప్రవహించెడి, (రెండు) కలిసి ప్రవహించెడి.

interfuse, v.t. & i. (ఒక వస్తువుతో) కలుపు, కలియు; (వస్తువులను) ఒకదానితో ఒకటి కలుపు, (రెండు వస్తువులకు సంబంధించి) ఒకదానితో ఒకటి కలియు; ఒండొంటితో కలుపు లేదా కలియు. **interfusION** n.

interim, adv., n., & a. 1. adv. (arch.) మధ్యకాలములో. 2. n. మధ్యకాలము; *the I*~, (Eccl.), 16వ శతాబ్దములో జర్మను ప్రొటెస్టెంటులకు పోపు అనెడి ఆధిపత్యమునకు మధ్య సామాన్య పరిషత్తు జరుగుచుండగా ఉండెడి సంధి. 3. adj. నడుమవచ్చెడి, తాత్కాలికమైన; ~ *dividend* (మధ్యకాలీన లాభాంశము, రెండు సంవత్సరములు మొ.వాని మధ్య చెల్లించునట్టిది). [L]

interior, a. & n. 1. లోపలనున్న; సముద్రతీరమునకు లేక సరిహద్దుకు దూరముగానున్న; స్వదేశసంబంధమైన, opp. to *foreign*; మనసులో లేక ఆత్మలో ఉన్న. 2. n. ~ part, లోపలి భాగము; సముద్రమునకు లేక సరిహద్దుకు దూరముగానున్న ప్రాంతము; భవనములోని భాగము, గదిలోని భాగము (also attrib., as ~ *decorator, decoration*), దీని చిత్రము; అంతరప్రకృతి, ఆత్మ; ఒక దేశపు అంతరంగిక వ్యవహారములను గూర్చి వ్యవహరించెడి (ప్రభుత్వ)శాఖ, as *Minister of the I*~. ~LY[2] adv.

interjacent, a. మధ్యనున్న, నడుమనున్న.

interject, v.t. హఠాత్తుగా (రిమార్కు మొ. వానిని) మధ్యలో చొనుపు; నిక్షిప్తముగా రిమార్కు చేయు.

interjection, n. ఆశ్చర్యార్థకపదము: భాషాభాగముగా భావింపబడిన ఆశ్చర్యార్థకము; (e.g. *ah!, whew!*). ~AL, interjectORY, aa., ~alLY² adv.

interlace, v.t. & i. మిక్కిలి చిక్కుగా కలిపి కట్టు, మెలిపెట్టు, చిక్కుగా అల్లు; కలిపి చేయు (often fig.); (రెండు వస్తువులను ఒకదానితో ఒకటి) కలుపు; (intr.) (వడుగుపేక వలె) ఒకదానికొకటి అడ్డముగా పోవు. ~-MENT n.

interlard, v.t. (విదేశీ భాషాపదములు మొ. వానితో (వ్రాతను, సంభాషణను) కలుపు.

interleaf, n. (pl. *-ves*). పుస్తకములయొక్క పత్రముల నడుమనున్న తెల్లకాగితము.

interleave, v.t. పుస్తకపత్రముల నడుమ తెల్లకాగితములను చేర్చు (also fig.).

interline, v.t. (దస్తావేజు మొ.వాని) పంక్తుల మధ్య మాటలను చేర్చు; ఇట్లు (హంసపాదులు పెట్టి మాటలను) చేర్చు. interlineATION n.

interlinear, a. పంక్తుల మధ్య వ్రాయబడిన లేదా ముద్రింపబడిన.

interlock, v.i. & t. (intr.) ఒకదానిపై ఒకటి ఎక్కియుండు; (trans., usu. pass.) ఒకదానితో ఒకటి పెనవేసుకొనిపోవు; (Railways) గమన సమ రూపతకై బోల్టులు మొ. వానితో (సూచనలు మొ. వానికొరకు) మీటలను (levers) చేర్చు.

interlocu|tor, n. సంభాషణలో పాల్గొను వాడు; నీగ్రో గాయక బృంద నిర్వాహకుడు; *my ~tor,* నాతో సంభాషించు వ్యక్తి. interlocutION, ~trESS, ~TRIX, nn., ~tORY a., దావా పూర్తగుటకు ముందే తీర్పు చెప్పెడి (*an ~tory decree*).

interloper, n. (స్వలాభముకొరకు) ఇతరుల వ్యవహారములలో జోక్యము కల్పించుకొను వాడు; (hist.) అనుమతినొందని వర్తకుడు. interlope v.i.

interlude, n. నాటకములోని అంకములమధ్య విరామము, అంకములమధ్య విరామ సమయమున జరుగు వినోద కాలక్షేపము; (Mus.) భక్తిగీతములమధ్య వాయించు వాద్యసంగీతము; భిన్నపాత్రల మధ్యకాలము లేదా ప్రదేశము; (వినోద) సంఘటన, మధ్యలో చొప్పించబడినది; (hist.) మధ్యయుగములోని మతసంబంధమైన నాటకములమధ్య లేదా మంచిచెడ్డల పాత్రచిత్రణ మొనర్చు నాటకముల మధ్యగల నాటక ప్రయోగము లేదా అనుకరణ ప్రయోగము.

intermarriage, n. భిన్న కుటుంబముల మధ్య భిన్నవర్గముల మధ్య భిన్నజాతులు మొ. వాని మధ్య జరుగు వివాహము; స్థూలార్థములో) దగ్గర బంధువుల మధ్య జరుగు వివాహము.

intermarry, v.i. (జాతులు, దేశములు, కుటుంబములు మొ. వానికి సంబంధించిన) (ఇతర జాతులు మొ. వానితో) వివాహము ద్వారా సంబంధమురీత్యా ఏకమగు (*with* other tribes etc.).

intermeddle, v.i. (తన వ్యవహారము కాని దానిలో) జోక్యము కలిగించుకొను (*with, in,* esp. what is not one's business).

intermediary, a. & n. 1. మధ్యవర్తిత్వము నెరపెడి; నడుమవచ్చెడి 2. n. ~ person, మధ్యవర్తి.

intermediate¹, a. & n. (రెండు కాలములు, ప్రదేశములు, వరుసల) మధ్యవచ్చెడి; (n.) ~ *thing,* నడుమ వచ్చునది. ~LY² adv.

intermedi|ate², v.t. ఇతరుల మధ్యవర్తిల్లు (*between*). ~ATION, ~atOR, nn.

intermedium, n. (pl. *-ia, -iums*). మధ్యస్థ వస్తువు, మాధ్యమము, ముఖ్యముగా అంతరాళము ద్వారా శక్తిని ప్రసారముచేయునది.

interment, n. ఖననము, పాతిపెట్టుట.

intermezzo, n. (pl. *-zi, -zos*). నాటకము లేదా సంగీత నాటకము యొక్క అంకముల మధ్యనున్న ప్రహసనాదుల ప్రదర్శన, సుదీర్ఘ సంగీతరచనయొక్క ప్రధాన భాగములను కలిపెడి సంగ్రహ సంగీతరచన. [It.]

intermigration, n. అన్యోన్య ప్రవాసము.

interminab|le, a. అంతములేని, అనంతమైన; విసుగుపుట్టించునంతగా దీర్ఘమైన. ~le-NESS n., ~LY² adv.

intermingle, v.t. & i. (రెండువస్తువులు ఒకదానితో ఒకటి) కలుపు (two things, one *with* another); (intr.) కలియు (*with*).

intermission, n. విరామము, esp. *without* ~; (నాటకము, గానకచేరి మొ.వానిలోని) విరామము.

intermit, v.t. & i. నిలుచు, నిలుపు; (జ్వరాదులచే) కొలదికాలమాగు. ~tENCE n., ~-tENT a., ~tentLY² adv.

intermix, v.t. & i. ఒకదానితోఒకటి కలుపు లేక కలియు. ~tURE n.

intern¹, v.t. దేశపరిమితులలోనే యుండవలయునని నిర్బంధించు; ~EE n., ~-MENT n. (~*ment camp,* యుద్ధఖైదీలను విదేశీయులను నిర్బంధించి యుంచు శిబిరము).

***intern²,** n. సహాయవైద్యుడుగానో శస్త్రచికిత్సకుడుగానో వర్తిల్లుచు వైద్యశాలయందు నివసించుచు ఉన్నతినందిన వైద్యవిద్యార్థి లేదా వైద్య పట్టభద్రుడు.

internal, a. & n. 1. అంతరమయిన; వస్తువు లోపలిభాగమునకు సంబంధించిన; వస్తువులోని స్వభావమునకు సంబంధించిన, స్వాభావికమయిన, సహజసిద్ధమైన; ~ *evidence,* అంతస్సాక్ష్యము (cf. EXTERNAL); ~-*combustion engine,* అంతర్దహనయంత్రము (గాలి సమ్మిశ్రమము లేదా ఆవిరిగా మారిన పెట్రోలు మరియు సిలిండరులోని గాలి పేలుట వలన చలనశక్తి లభించునట్టిది); దేశీయాంతరంగిక వ్యవహారములకు సంబంధించినట్టిది; *~ (inland) *revenue,* దేశములో వసూలగు రాబడి; మానసికమయిన; ఆత్మీయమయిన, అంతరంగికమయిన. 2. n. pl. స్వాభావిక గుణములు లేక లక్షణములు. ~ITY n., ~LY² adv.

international, a. & n. 1. అంతర్జాతీయమైన, వివిధ దేశముల మధ్యనున్న, వివిధ దేశముల మధ్య నిర్వహింపబడిన; అంతర్జాతీయ కార్మిక సంఘసంబంధమయిన (అన్ని దేశములలోని కార్మికవర్గముల ఉమ్మడి రాజకీయ కార్యాభివృద్ధికొరకు అయిన). 2. n. అంతర్జాతీయ (క్రీడా వ్యాయామాది) పోటీలలో పాల్గొను వాడు; ~ contest; *first, second, third,* I~, మూడు అంతర్జాతీయ కార్మికసంఘములు (1st, Marxist, 1862-73; 2nd, French socialist, 1889 —; 3rd, Russian communist, abbr. *Comintern,* 1919-43); పై మూడు సంస్థలలోని సభ్యుడు. ~ITY n., ~LY² adv.

internationale, n. *The* ~, ప్రదర్శనలలో పాడబడు సమాజవాద గీతము; = *International Association* (see prec.), అంతర్జాతీయ సంఘము. [F]

internation|list, n. అంతర్జాతీయతావాది; అంతర్జాతీయ సంఘ సమర్థకుడు. ~ISM n.; అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిపుణుడు.

internationaliz|e, -is|e, v.t. అంతర్జాతీయము చేయు ముఖ్యముగా (ప్రదేశము మొ.వానిని) భిన్న రాజ్యముల సంయుక్తరక్షణ క్రిందికి తెచ్చు. ~ATION n.

internecine, a. పరస్పరము నాశనముచేసెడి, పరస్పర వినాశకరమైన; (or.g) భయంకర మయిన, as ~ *war*, భయంకరయుద్ధము.

internuncial, a. (నరాలకు సంబంధించి) (నాడీ) మండల భిన్నాంగములమధ్య వార్తలు చేరవేసెడి.

internuncio, n. పోపు రాయబారి లేనిచోట నియమితుడైన పోపు వార్తాహరుడు (ఇలడు రాయబారికంటె తక్కువవాడు); (hist.) టర్కీ లోని ఆస్ట్రియా ప్రభుత్వపు రాయబారి. [It.]

interoscul|ate, v.i. ఒకదానితో ఒకటి కలిసి పోవు; లంకెగా ఏర్పడు. ~ATION n.

interpage, v.t. మధ్య పుటలలో ముద్రించు లేదా చేర్చు.

interpell|ate, v.t. (విదేశములలో, ముఖ్య ముగా ఫ్రాన్సు సంబంధించిన శాసనసభలో) మంత్రిగారిని సంజాయిషీ అడుగుట ద్వారా దైనిక కార్యక్రమము నడ్డగించు. ~ATION, ~atOR, nn.

interpenetr|ate, v.t. & i. పూర్తిగా చొచ్చి కొనిపోవు, వ్యాపించు; అన్యోన్యము చొచ్చి కొనిపోవు; (intr.), రెంటిలో ఒకదానితో ఒకటి చొచ్చు. ~ATION n., ~atIVE a.

interplay, n. అన్యోన్య ప్రభావము.

interplead, v.i. మూడవవానికి సంబంధించిన ఒక విషయమును పరిష్కరించుట కొరకు ఇరువురు పరస్పరము వ్యాజ్యమాడు.

interpol|ate, v.t. (పుస్తకము మొ.వానిలో) తారీఖు మొ.వాని విషయములో తప్పుటభి ప్రాయములను కలిగించుటకు ప్రక్షిప్తములను చేర్చు; ప్రక్షిప్తపదములను చేర్చు; (Math.) అంతర్వేశింపజేయు. ~ATION, ~atOR, nn.

interpos|e, v.t. & i. మధ్యచొనుపు (*between*); జోక్యము కల్పించుకొనుట ద్వారా (ఆక్షేపము, అధికారము మొ.వానిని) ప్రవేశ పెట్టు; (తగాదా దారులు మొ.వారి మధ్య) జోక్యము కలిగించుకొను (*between* disputants etc.); ప్రతిబంధకముగా (ఉదాహృత పదములను) పలుకు; అవరోధించు. ~AL n.

interposition, n. మధ్యచేరుట, ప్రక్షిప్తాంశము; జోక్యము.

interpret, v.t. & i. (నిగూఢములయిన పద ములు, రచనలు, కలలు మొ. వాని) అర్థ మును వ్యాఖ్యానించు లేదా వివరించు; అర్థ మును సాధించు; కళాత్మకముగా అర్థవివరణ మొనర్చు; నిర్దిష్టరీతిని స్పష్టీకరించు, అర్థము చేసికొను, as *this we* ~ *as a threat*; దుబాసిగా పనిచేయు. ~ABLE, ~ATIVE, aa., ~ATION n.

interpret|er, n. వ్యాఖ్యాత; దుబాసి. ~er-SHIP; ~rESS[1], nn.

interregnum, n. (pl. *-na*, *-nums*). రాజు చనిపోయి యువరాజుకు పట్టాభిషేకము జరు గుటకు మధ్య గల రాజు లేని కాలము; విరా మము. [L]

interrelation, n. అన్యోన్య సంబంధము.

interrelationship, n. అన్యోన్య బంధుత్వము.

interrogat|e, v.t. ముఖ్యముగా, సమీపముగ లేదా మర్యాదపూర్వకముగ (వ్యక్తి మొ. వారిని) ప్రశ్నలడుగు. ~OR n.

interrogation, n. ప్రశ్నలనడుగుట; ప్రశ్న; *point*, *mark*, *note*, *of* (used to express) ~(?), గ్రీకులో (;): ప్రశ్నార్థకచిహ్నము.

interrogative, a. & n. **1.** ప్రశ్నార్థకమయిన, ప్రశ్నరూపమయిన, ప్రశ్నసంబంధమయిన; విచారణ సంబంధమయిన, as *an* ~ *tone*; (Gram., పదములకు సంబంధించిన) ప్రశ్న వాచకము, as ~ *pronouns*,(*who? which?*, etc.). **2.** n. ~ *word*, esp. pronoun, ముఖ్య ముగా ప్రశ్నార్థక సర్వనామము. ~LY[2]adv.

interrogatory, a. & n. **1.** విచారణకు సంబం ధించిన, as *an* ~ *tone*. **2.** n. ప్రశ్న, ప్రశ్న పరంపర, esp. (Law) ముద్దాయిని పద్ధతి ప్రకారముగా అడుగు ప్రశ్న.

inter|rupt, v.t. (కార్యమును, పద్ధతిని, ఉప న్యాసమును, మాట్లాడు వ్యక్తిని ఇంకను తది తరములను) అడ్డగించు; (దృష్టి మొ. వానిని) నిరోధించు; నైరంతర్యమును భంగపరుచు. ~ruptedLY[2] adv., ~ruptER[1], ~ruptION, nn., ~ruptORY a.

intersect, v.t. & i. (వస్తువు) తద్ద్వారా పోవుటచేకాని దానిమీద నుండుటచేకాని విభ జించు; (రేఖాదులకు సంబంధించి) ఖండించు కొను, పరస్పరము దాటు.

intersection, n. విభజించుట; ఛేదకము, ఛేద నము; వ్యతిచ్ఛేదక బిందువు, వ్యతిచ్ఛేదకరేఖ; రెండు దారులు ఖండించుకొను ప్రదేశము. ~AL a.

intersperse, v.t. (మధ్య) చెల్లాచెదరుచేయు, వెదజల్లు (*between, among*);వస్తువును (వెద జల్ల బడిన, ఇతరములతో) నానా విధముగ చేయు. interspersION n.

***interstate,** a. రాష్ట్రముల మధ్యనున్న, రాష్ట్రముల మధ్య సాగెడి.

interstice, n. మధ్య (నడిమి) ప్రదేశము; బీట, పగులు.

interstitial, a. మధ్య (నడిమి)ప్రదేశ సంబంధ మయిన, నడుమ పగులు లేదా పగుళ్లుకల, బీటలేర్పరిచెడి, నడిమి (ఖాళీ) జాగాల నాక్ర మించెడి.

intertwine, v.t. & i. (వస్తువుల నొకదానితో ఒకటి కలిపి) పేను, అల్లు పెనగొను, అల్లు కొను. ~MENT n.

interval, n. మధ్యకాలము లేదా మధ్యప్రదే శము; విరామము, ఎడము; నాటక చలన చిత్రములలో విశ్రాంతి లేదా విరామము మొ.; *at* ~*s*, అక్కడక్కడ, అప్పుడప్పుడు; (Mus.) శ్రుతుల స్థాయిలమధ్య వ్యత్యాసము; గుణములలో వ్యక్తులమధ్య లేదా వస్తువుల మధ్యగల భేదము. intervalIIC a.

interven|e, v.i. అస్వాభావికముగా ఏదేనొక వస్తువు నడుమవచ్చు; మధ్యకాలములో జరుగు; (వ్యక్తి లేదా వస్తువునకు సంబంధించి) వ్యవహారములో వ్యక్తులమధ్య ఫలితము మొ. వానిని నిరోధించునట్లు జోక్యము కల్పించుకొను (*between* persons, *in* affair); (Law) దావాలో మొదట తాను భాగస్వామి కాకున్నను మధ్యలో జోక్యముకలిగించు కొను, విడాకుల వ్యాజ్యములో రాణి ప్రతినిధికి సంబంధించిన. ~ER[1] n.; మధ్య నుండు (*between*). ~iENT a., interventION n.

interview, n., & v.t. **1.** ముఖ్యముగా సమా వేశప్రయోజనము కొరకు వ్యక్తుల ముఖా ముఖి సమావేశము; అభ్యర్థి మౌఖికపరీక్ష; పత్రికా విలేఖరికి ప్రకటన కొరకై కథనము లను పొందుటకు (విలేఖరి) ఆశ్రయించిన వ్యక్తికి మధ్య జరుగు సమావేశము. **2.** v.t. ముఖ్యముగా కథనముల ప్రకటనకై (వ్యక్తితో) సమావేశము జరుపు. ~ER[1] n.

intervolve, v.t. ఒకదానితో ఒకటి యుండు నట్లు (వస్తువులను) చుట్టు.

interweave, v.t. (ఒకదానితో ఒకటి వస్తువులు కలిసియుండునట్లు) కలిపి నేయు లేదా అల్లు (things, one *with* another); (వస్తువులను) బాగుగా కలుపు.

interwind, v.t. & i. ఒకదానితో ఒకటి చుట్టు, ఒకదానితో ఒకటి చుట్టుచుట్టుకొను.

intestate, a. & n. **1.** (వ్యక్తికి సంబంధించి) వీలునామా వ్రాయకుండ చనిపోయిన, a

he died ~ 2. n. ~person, వీలునామా వ్రాయకుండ చనిపోయిన వ్యక్తి. intest-ACY n.

intestin|e[1], n. (Usu. pl.) ఆంత్రము, ప్రేగు; *small, large,* ~*e*, చిన్నప్రేగు, పెద్దప్రేగు. ~AL a.

intestine[2], a. (యుద్ధములకు సంబంధించి) ఆంతరంగికమయిన; ~ *motion* (పూర్తిగా శరీరములో జరిగెడి చలనము).

intimate[1], a. & n. 1. సుపరిచితమయిన, as ~ *friend(ship)*; ~ (సన్నిహితమయిన) *connection*; ~ *knowledge*, (పరిచయము వలన నిష్పన్నమయిన); ఆవశ్యకమయిన, స్వాభావికమైన; ఉద్వేగాదులను నమోదు చేసిన (దినచర్య పుస్తకము). 2. n. ~-friend, ఆంతరంగిక స్నేహితుడు. intim-ACY n., (also, euphem) అక్రమ లైంగిక సంబంధములు. ~LY[2] adv.

intim|ate[2], v.t. తెలియబరుచు, తెలియజేయు, ప్రకటించు (fact, wish, *that*); సూచించు. ~ATION n.

intimid|ate, v.t. ముఖ్యముగా నడవడిని ప్రభావిత మొనర్చుటకుగాను భయపెట్టు లేక జడిపించు. ~ATION, ~atOR, nn.

intimity, n. ఆంతరంగికత; ఏకాంతము, రహస్యము.

intinction, n. క్రైస్తవమత మహాప్రసాద వినియోగమందలి రొట్టెను Eucharist విందుకు వచ్చిన సభ్యుడు రెండును (రొట్టెను ఆసవమును) గ్రహించుటకుగాను ద్రాక్షసారాయములో ముంచుట.

intitule, v.t. యోగ్యత కలుగజేయు, పేరు పెట్టు (Act of parliament, usu. p.p.).

into, prep. 1. లోనికి, లోపలకు, పదార్థము లోని బిందువువైపు చలనమును తెలియజేయు lit.& fig.,as *come* ~ *the garden, throw it* ~ *the fire, look* ~ *the box, the matter, inquire* ~ *it, get* ~ *trouble, come* ~ (సముపార్జించు) *property, watching far on* ~ *the night*. 2. మార్పును, స్థితిని, ఫలితమును తెలియజేయు, as *turn stones* ~ *gold, collect them* ~ *heaps, divide them* ~ *three classes, flogged* ~ *submission*.

in-toed, a. లోనికి తిరిగిన కాలివ్రేళ్లు గల.

intolerab|le, a. సహింపరాని. ~leNESS n., ~LY[2] adv.

intoler|ant, a. (ముఖ్యముగా స్వమత విరుద్ధాభిప్రాయములను) సహింపని, ఓర్పులేని (*of*). ~ANCE n., ~antLY[2] adv.

intonate, v.t. = INTONE.

intonation n. తానకల్పన; (Church Mus.) ప్రథమరాగాలాపన; సంగీతస్వరముల ఉచ్చారణ; కంఠస్వరమును భావానుగుణముగా మార్చుట, స్వరము.

intone, v.t. (ప్రార్థన గీతాదులను) రాగచ్ఛాయతో పఠించు; ప్రత్యేక కంఠధ్వనితో ఉచ్చరించు.

intoxicant, a. & n. మత్తు కలిగించెడి (మద్యము).

intoxic|ate, v.t. మత్తుకలిగించు, తప్పత్రాగించు; ఆత్మసంయమనము నడలునంతగా ఉద్రేకపరుచు (~*ated with, by*). ~at-ING[2] a., ~ATION n.

intra- in comb. లోపలి, as : ~*cranial*, పుర్రెలోపలి; ~*mural*,గోడలలో ఉన్న, గోడలలో చేసిన; ~*national*, అంతర్జాతీయము కాని, జాతీయమయిన; ~*venous*, రక్తనాళము(ల)లోని(కి).

intract|able, a. అవిధేయమయిన, వశ్యము కాని; (వస్తువులు) సులభముగా పనిచేయని. ~aBILITY, ~ableNESS, nn., ~ab-LY[2] adv.

intrados, n. (archit.). కమానులోని లేదా క్రింది వంపు (cf. EXTRADOS). [F]

intransig|ent, a. & n. 1. రాజకీయములలో రాజీకి సమ్మతించని. 2. n. (రాజకీయములలో) సమాధానపడని పీలుకానివాడు ~-ENCE n.

intransitive, a. & n. (Verb) అకర్మక (క్రియ), (cf. TRANSITIVE). ~LY[2] adv.

intrant, n. కళాశాలలో, సంఘము మొ.వాని లో ప్రవేశించువాడు.

intrepid, a. నిర్భయమయిన, ధైర్యముగల, శౌర్యముగల. intrepidITY n., ~LY[2] adv.

intric|ate, a. మిక్కిలి చిక్కైన; చిక్కుకొనిన; అస్పష్టమైన. ~ACY n., ~ateLY[2] adv.

intrig(u)ant, n. (fem., ~*e*). కుట్రదారుడు, కుట్రలుపన్నువాడు. [F]

intrigue[1], v.i. & t. కుట్రచేయు, కుతంత్రము చేయు; రహస్యాధికారముతో నిర్వహించు (*with*); ధర్మవిరుద్ధమైన లైంగిక సంబంధము కల్గియుండు (*with*): (as gallicism, v.t) ఆసక్తి రేకెత్తించు.

intrigue[2], n. కుట్ర, కుతంత్రము; వ్యభిచారము, జారత్వము.

intrins|ic, a. సహజసిద్ధమయిన, స్వాభావికమయిన, ప్రధానమయిన, esp. ~*ic value* (cf. EXTRINSIC). ~ICALLY adv.

intro- in comb. లోపలిభాగమునకు, as: ~ *flexion*, లోనికి వంగుట; ~*gression* లోనికి వెళ్లుట లేదా వచ్చుట, ~*susception*, (Physiol., Biol.) = INTUSSUSCEPTION.

introduce, v.t. ప్రవేశపెట్టు; లోనుంచు, నడుముచొనుపు, (ఆచారము, భావము అభివృద్ధి మొ వానిని ప్రదేశములలోనికి లేదా పద్ధతి మొ. వానిలోనికి) వ్యవహారములోనికి తెచ్చు (custom, idea, improvement, etc., *into* place, system, etc.); విషయము మొ. వానిని) ప్రతిపాదించు; (సముచ్చయాదులకు సంబంధించిన వాక్యమును) ప్రారంభించు; (వ్యక్తినింకొక వ్యక్తితో) సాధారణపద్ధతిలో తెలియజేయు (person *to* another); (యువతిని) సమాజములోనికి ప్రవేశపెట్టు; (వ్యక్తికి విషయము మొ వానిపైకి) దృష్టి మరల్చు (person *to* subject etc.); లోకసభ లేదా రాజ్యసభ మొ. శాసనసభలలో (చట్టము మొ. వానిని) ప్రవేశపెట్టు intro-ductORY a.

introduction, n. ప్రవేశపెట్టుట; ప్రస్తావన, ఉపోద్ఘాతము, అవతారిక, పీఠిక, భూమిక; పీఠికాగ్రంథము; ఒక వ్యక్తికి మరొకవ్యక్తికి చేయు ఆచారానుగుణ పరిచయము; *letter of* ~, (ఒకవ్యక్తి ఇంకొకవ్యక్తికి మూడవ వ్యక్తికి పరిచయముచేయుచు వ్రాయు లేఖ).

introit, n. (eccl). బలిపీఠము దగ్గరకు క్రైస్తవ మతగురువు వెళ్ళునపుడు పాడెడి భక్తిగీతము.

intromit, v.t. ప్రవేశపెట్టు (*into*); లోనికి చొనుపు. intromissION n., (Sc. Law), వేరొకని చరాస్తిలో అనవసరముగా జోక్యము కలిగించుకొనుట. ~tENT a.

intro|spect, v.t. ఆత్మపరీక్ష చేసికొను, తన ఆలోచనలను అనుభూతులను తాను పరీక్షించుకొను, ~spectION n., ఆత్మపరిశీలన. ~-spectionIST, ~spectiveNESS, nn., ~-spectIVE a., ~spectiveLY[2] adv.

intro|vert, v.t. (మనస్సును, ఆలోచనను)

అంతర్ముఖముచేయు. (Zool.) అంతర్వర్తించు, (అంగము మొ.వానిని) తనలోనికి లాగుకొను. ~versiBLE a. ~versION n., **introvert** n., అంతర్ముఖుడు (opp. EXTROVERT), ~versIVE, ~vertIVE, aa.

intrud|e, v.t. & i. (వస్తువును) లోనికి (బలవంతముగా) త్రోయు (thing *into*); (వస్తువును వ్యక్తిపై) బలవంతముగారుద్దు (అంటగట్టు) (thing *upon* person); పిలువకపోయినను వచ్చు, (ప్రదేశము, సహవాసము మొ. వాని లోనికి) చొరబడు (*into* place, company, etc.); (వ్యక్తిమీదకు, అతని ఏకాంతము మొ.వానియందు) చొరబడు, (*upon* person, his privacy, etc.). ~ER^{1} n. (దాడి చేయు యుద్ధవిమానము).

intrusion, n. (పిలువకుండ) లోనికి చొరబడుట; బలవంతముగా లోనికి ప్రవేశించుట; ఒకడు తనంతతాను బలవంతముగా లోనికి చొరబడుట (*into, upon*); (Geol.) శిలాంతర్గమనము, కరిగిఉన్న భూమి లోపలి పొరల లోనికి రాయి ప్రవేశించుట; (hist.) చర్చి భక్తసమూహానుమతి లేకుండ స్కాట్లండ్‌లో చర్చి మంత్రిని నియమించుట. ~IST(2) n., **intrusIVE** a., **intrusiveLY^{2}** adv., **intrusiveNESS** n.

intub|ate, v.t. (med.). (స్వరపేటిక మొ. వానిని) తెరచియుంచుటకు (స్వరపేటిక మొ. వానిలోనికి) నాళములోనికి చొనుపు. ~ATION n.

intuit, v.t. & i. అంతర్బుద్ధిచే తెలిసికొను; సాక్షాత్ప్రత్యక్షముచే జ్ఞానమును గ్రహించు.

intuition, n. వివేచనలేకుండ మనస్సుచేనగు సద్యోఽవబోధ; సద్య ఇంద్రియావబోధము; అంతర్దృష్టి, సద్యోఽంతర్దృష్టి, అంతఃకరణ ప్రవృత్తి. ~AL a.

intuitional|ism, n. అంతఃకరణ ప్రవృత్తిక వాదము, అంతర్బుద్ధికవాదము; అంతఃకరణ ప్రవృత్తిచేతనే సత్యగ్రహణము జరుగునను వాదము. ~IST n.

intuition|ism, n. అంతఃకరణ ప్రవృత్తిచేతనే గ్రహణమునందు బాహ్యవస్తువులు తెలియబడు ననెడి వాదము. ~IST n.

intuitive, a. అంతఃకరణ ప్రవృత్తిగల, అంతర్బుద్ధిగల; అంతఃకరణ ప్రవృత్తి లేదా అంతర్బుద్ధిచే గ్రహించెడి. ~LY^{2} adv., ~NESS n.

intuitiv|ism, n. నైతికసూత్రములు అంతఃకరణ ప్రవృత్తి విషయకములనెడి వాదము. ~IST n.

intumesc|ent, a. వాచిన. ~ENCE n.

intussusception, n. (Physiol.) జీవి బాహ్య పదార్థమును శరీరములోనికి గ్రహించుట మరియు దాని జీవద్రవ్య పరివర్తనము; (భావములు మొ. వాని) పరిగ్రహణము; అంతరాధానము, అంతస్సంగ్రహము; ప్రేవుల లోని యొక భాగము వేరొక భాగములోనికి అపాకర్షణమందుట.

inunction, n. నూనెతో పూయు లేదా రాయు.

inund|ate, v t. (భూమి మొ.వానిని నీటితో) ముంచివేయు (land etc. *with* water, also fig.). ~ATION n.

inurbane, a. నాగరకత లేని, మర్యాద లేని. **inurbanITY** n.

inure, en-, v.t. & i. అలవరచు, అలవాటు చేయు, మప్పు (person etc. *to* thing, *to* do); ~MENT n.; (intr., chiefly Law; often *en-*) అమలులోనికి వచ్చు, ఉపయోగములోనికి వచ్చు.

inurn, v.t. (దగ్ధశరీరభస్మమును) పాత్రవిశేషములో నుంచు.

inutile, a. నిరుపయోగమయిన, నిష్ప్రయోజనమయిన. **inutilITY** n.

invad|e, v.t. (దేశాదులపై) దండెత్తు, (దేశాదులను) ముట్టడించు; మూగు; (fig. of sounds, diseases, feelings, etc.) (రోగాదులు) పైబడు; (హక్కులు మొ.వానిని) అతిక్రమించు. ~ER^{1} n.

invagin|ate, v.t. ఒరలో పెట్టు; (గొట్టము వంటి ఒరను) లోపలికి ముడుచు. ~ATION n.

invalid^{1}, a. & n. గాయముచే కాని వ్యాధిచే కాని దుర్బలమైన లేదా అశక్తమయిన (వ్యక్తి). ~HOOD, ~ISM(3), nn.

invalid^{2}, v.t. & i. వ్యాధిచే (వ్యక్తిని) బలహీనపరచు, అశక్తునిగా చేయు (usu. pass.); అశక్తునిగా పరిగణించు; ఇంటికి పంపివేయుట మొ. రీతిని అశక్తుడని ఉద్యోగము నుండి తొలగించు; (intr.) అశక్తుడగు; అశక్తయగు; వ్యాధిగ్రస్తుల జాబితాలో చేరు.

invalid^{3}, a. చెల్లని, దుర్బలమయిన, ముఖ్యముగా న్యాయబలము లేకుండెడి. ~LY^{2} adv.

invalid|ate, v.t. (వాదము మొ. వానిని) దుర్బలము చేయు, ముఖ్యముగా న్యాయబలము లేకుండ చేయు. ~ATION n.

invalidity, n. దుర్బలత, ముఖ్యముగా న్యాయబలము లేకుండుట; శరీరవైకల్యము.

invaluable, a. వెలకంటె ఎక్కువైన, అమూల్యమైన.

invar, n. గడియారములు విజ్ఞానశాస్త్ర పరికరములు తయారు చేయుటలో వాడబడు ఉపేక్షణీయ వ్యాకోచగుణకమయిన ఉక్కు నికెలు మిశ్రలోహము. [abbr. of foll.; P]

invari|able, a. మారని; ఎప్పుడును ఒకే విధముగా ఉండెడి, స్థిరమైన; (Math.) అచలమయిన, స్థిరమయిన, నియతమైన, నిశ్చలమయిన. ~aBILITY, ~ableNESS, nn., ~abLY^{2} adv.

invasion, n. దండెత్తుట; దాడి ముట్టడి; దురాక్రమణ. **invasIVE** a.

invective, n. ఆక్షేపణము, దూషణము, నింద, నిందాత్మక వాగ్మిత.

inveigh, v i. పరుషముగా మాటలాడు, బిగ్గరగా దూషించు (*against*).

inveigle, v.t. ఆశచూపి ఆకర్షించు; మంచి దారినుండి చెడుదారికి మరలు, చెరుచు (*into* place, conduct etc., *into* doing). ~MENT n.

invenit, invenerunt (abbr. *inv.*), v. sing. & pl. 3rd pers. (ఫలానావ్యక్తి) ఈ పనికి రూపకల్పన మొనర్చెను (కళాకారుని చేవ్రాలుతోపాటు వ్యవహృతమగును). [L]

invent, v.t. క్రొత్తపద్ధతి, (క్రొత్త పనిముట్టు మొ. వానిని) కల్పించు, నూతనముగా కల్పించు; (కట్టుకథ మొ. వానిని) కల్పించు. **inventIVE** a., **inventiveLY^{2}** adv., **inventiveNESS, inventOR** (esp. in Law, క్రొత్తగా కనిపెట్టిన దానియొక్క పేటెంట్ హక్కు తీసికొనిన వ్యక్తి; నూతనసృష్టి (కల్పనా) కర్త. **inventrESS^{1}**, nn.

invention, n. నూతనకల్పన మొనర్చుట; నూతనకల్పన; (Law) పేటెంటుగల నూతనోత్పాదనము, కల్పితకథ; కల్పనాశక్తి; 2. *I~ af the Cross*, Constantine తల్లియగు Helena సిలువను కనుగొనిన రోజున క్రీ.శ. 326 చేసికొనెడి పండుగ (మే 3).

inventory, n., & v.t. 1. (సామాను మొ. వాని) వివరములతో కూడిన జాబితా; జాబితాలోని సామానుల నిల్వ; *వర్తకునివద్దనున్న నిల్వ. 2. v.t. (సామానులు మొ. వానిని) జాబితాలో చేర్చు, జాబితా తయారుచేయు.

inveracity, n. అసత్యవాదిత్వము, అసత్య శీలత.

Inverness, n. స్కాట్లండులోని పట్టణము; ~ *cloak, coat* or *i*~ as n., చేతులులేని ఒక రకపు అంగీ.

inverse, a. & n. 1. స్థానము, క్రమము లేదా సంబంధములో తలక్రిందయిన. ~ *ratio, proportion,* (విలోమనిష్పత్తి). 2. n. వ్యత్యస్తస్థితి, వ్యత్యస్తావస్థ, పూర్తి విరుద్ధవస్తువు. inverseLY[2] adv.

inversion, n. తలక్రిందగుట, వ్యుత్క్రమము; మామూలు స్థానము, క్రమము, సంబంధముల తారుమారు, esp. (gram.) పదక్రమ విపర్యయము; నిష్పత్తి విపర్యయము; (Mus.) స్వరస్థాన విపర్యయము. inversIVE a.

invert[1], v.t. తలక్రిందుచేయు; (~*ed commas,* విలోమితాల్ప విరామములు, పంక్తికి పైన ఉద్ధృతాంశమునకు పూర్వాపరము లందును విలోమితములయిన ఒకటి లేదా రెండు అల్పవిరామములు, as *what is a 'German peace'* or *"German peace"?*); స్థానము, క్రమము లేదా సంబంధమును తారుమారుచేయు; (Mus.) మంద్రస్వరమును పైన సూచించి స్వరముల సాపేక్షస్థానమును మార్చు.

invert[2], n. విలోమిత ధనురాకారము; (Psych.) సమలింగరీతి ప్రవర్తకవ్యక్తి, వ్యత్యస్తమైన లైంగిక వాంఛలుగల వ్యక్తి; ~ *sugar,* పండ్లు, పంచదార, తేనె, గ్లూకోజుల మిశ్రమము.

invertebrate, a. & n. 1. వెన్నెముకలేని; (fig.) దిట్టతనములేని. 2. n. ~ animal or (fig.) person, వెన్నెముకలేని జాతి జంతువు, అకశేరుకము లేదా (అలంకారికముగా) దిట్టతనములేని వ్యక్తి.

invest, v.t. & i. 1. (వ్యక్త్యాదులను) బట్టలు ధరింపజేయు (person etc. *in, with*); వస్త్రమువలె కప్పు; (వ్యక్త్యాదులను గుణములు అధికారపదవి మొ. వానితో) ఉపపాదించు (person etc. *with* qualities, insignia of office, rank, etc.). 2. ముట్టడించు. 3. (నిల్వ మొ. వానిలో ధనమును) పెట్టుబడి పెట్టు; (intr.) ~ *in,* (నిల్వలలో) ధనము నుంచు, ధనమును వెలపుచేయు, as ~ *in a car.* investOR n.

investig|ate, v.t. పరిశోధించు, పరిశీలించు, విచారించు. ~ATION, ~atOR, nn., ~atIVE, ~atORY, aa.

investiture, n. (పదవిలో) వ్యక్తి ప్రతిష్ఠాపన (*with* office); (వ్యక్తికి గుణముల) ఉపపాదనము; (*with* attributes).

investment, n. రూకల పెట్టుబడి; పెట్టుబడి పెట్టిన ధనము; పెట్టుబడి పెట్టబడిన ధనము గల ఆస్తి; పదవిలో వ్యక్తిని నిలుపుట; బట్టలు; (Mil.) ముట్టడి.

inveter|ate, a. చిరకాలమునుండి స్థిరపడియున్న; (వ్యాధి, అలవాటు మొ. వానికి సంబంధించిన) పాదుకొనియున్న, మొండియైన. ~ACY n., ~ateLY[2] adv. [L]

invidious, a. (నడవడి మొ. వానికి సంబంధించి) ముఖ్యముగా అన్యాయము జరుగుట వలనకాని అన్యాయము జరిగిన ట్లనిపించుట వలనకాని కోపముతెప్పించెడి లేదా ద్వేషము పుట్టించెడి; (వస్తువుకు సంబంధించి) వస్తుధారిపై చెడ్డ అనుభూతిని ప్రేరేపించెడి. ~LY[2] adv., ~NESS n.

invigil|ate, v.i. || పరీక్షలలో విద్యార్థులనుపర్యవేక్షించు. ~ATION, ~atOR, nn.

invigor|ate, v.t. బలముకలుగజేయు, సత్తువ కలుగచేయు; చైతన్యము కలిగించు, ప్రోత్సహించు. ~atIVE a., ~atOR n. [L]

invinc|ible, a. అజయ్యమయిన, జయింపరాని (lit. & fig.). ~iBILITY n., ~ibLY[2] adv.

inviol|able, a. అతిక్రమింపరాని, అనుల్లంఘనీయమయిన; (చట్టములు, వ్యక్తులు ప్రదేశములు మొ. వానికి సంబంధించిన); అతిక్రమణము, అపవిత్రము మొ. వానినుండి పవిత్రముగానున్న లేదా పవిత్రమయిన. ~aBILITY n., ~abLE[2] adv.

inviolate, a. (చట్టములు ప్రదేశములు మొ. వానికి సంబంధించి) అతిక్రమింపబడని; ఎడతెగని, అవిచ్ఛిన్నమయిన; అపవిత్రముకాని. ~inviolACY, ~NESS, nn., ~LY[2] adv.

invisib|le, a. & n. చూడశక్యముకాని, అగోచరమయిన; తాత్కాలికముగా కనపడని, as *when I called she was* ~*le;* కంటికి కనపడనంత సూక్ష్మమయిన; ~*le exports,* అదృశ్య ఎగుమతులు, ఎగుమతుల కంటె దిగుమతులే ఎక్కువగా కనిపించుటకు కారణములయిన నౌకాసౌకర్యములు, క్షీమా మొ. కనపడని ఎగుమతులు; ~*le ink,* (వేడిచేయుట మొ. వాని తర్వాత మాత్రమే కనిపించెడి సిరా); (n.) *the* ~*le,* పరమేశ్వరుడు; భగవంతుడు. invisiBILITY, ~leNESS, nn., ~LY[2] adv.

invit|e, v.t., & n. 1. రాన్ ఆహ్వానించు (*to* dinner, *to* one's house, *in,* etc.); (అనుకూలమయిన పనిచేయ) ప్రార్థించు (*to* do), (సలహాఅభిప్రాయాదులను)అర్థించు, కోరు; (వస్తువును) ఉద్దేశరహితముగా ప్రస్తావించు; (వస్తువునకు సంబంధించి) ఆకర్షించు. ~ingLY[2] adv., ~ingNESS n. 2. n. (colloq. or vulg.). ఆహ్వానము. invitATION n., ~atORY a.

invocation, n. (దేవుడు మొ.వారిని) ఆవాహన చేయుట, ప్రార్థించుట, ప్రార్థన యందు దేవాదుల నామంత్రించుట; *the* ~, (esp.) క్రైస్తవ మతబోధకుడు ధర్మోపన్యాసపూర్వమున పలుకు 'in the name of the Father' మొదలగు పదములు (cf. ASCRIPTION); కావ్యనిర్మాణకౌశలముకొరకు సహాయార్థమై చేయు ఇష్టదేవతాస్తుతి. invocatORY a.

invoice, n., & v.t. 1. వెలలు మొ.వానితో పంపిన సరుకుల జాబితా. 2. v.t. Make an ~ of (goods), అట్టి సరుకుల పట్టీ తయారుచేయు.

invoke, v.t. (దేవుడు మొ. వారిని) సాక్షిగా లేదా ప్రార్థనలో ఆవాహన చేయు లేదా పిలుచు; (వ్యక్త్యధికారాదులకు) విన్నవించు; మంత్రాదులచే (భూతమును) ఆహ్వానించు; (సాహాయ్యాదులకై) అర్థించు.

involucre, n. ముసుగు, ఆచ్ఛాదనము (esp. Anat.); (Bot.) పరిచక్ర పుచ్ఛావళి.

involuntar|y, a. అనుద్దేశపూర్వకమయిన, అనైచ్ఛికమయిన, సంకల్పరహితమయిన. ~iLY[2] adv., ~iNESS n.

involute, a. & n. 1. అంతర్వలితమయిన, మెలివడిన, చిక్కైన; సుడివలె చుట్టుచుట్లుగా పైకిపోయెడి; (Bot.) అంచులయొద్ద లోనికి ముడుచుకొనిన. 2. n. (geom.) ప్రతికేంద్రజము (cf. EVOLUTE).

involution, n. చిక్కుపెట్టుట, మెలిపెట్టుట; చిక్కు, మెలి; లోనికి ముడతపడుట; అట్లు ముడతపడిన భాగము; (Math.) రాశిని ఎక్కువ ఘాతమునకు పెంచు ఘాతక్రియ.

involve, v.t. (ఒక వస్తువును మరియొకదానిలో) మడచు లేదా చుట్టు; (thing *in* another); (వస్తువును, వ్యక్తిని కష్టాదులలో) చిక్కుకొనునట్లుచేయు (person, thing, *in* difficulties,

mystery, etc); (వ్యక్తిని నేరములో చేరా రోపణలో) ఇరికించు (person *in* change, crime); చేర్చు (*in*); వ్యంగ్యముగా సూచించు, కలుగజేయు; (p.p.) భావములో లేక (శబ్ద) రూపములో క్లిష్టమయిన (*an* ~*d sentence*).

involvement, n. చిక్కులలో పెట్టుట; ఆర్థిక ఇబ్బంది; క్లిష్టవిషయము.

invulner|able, a. అభేద్యమయిన, గాయపరుప రాని (esp. fig.). ~aBILITY n., ~abLY² adv.

inward, a. & n. 1. లోనున్న; మానసిక మయిన, ఆధ్యాత్మికమయిన; అంతర్ముఖ మయిన. 2. n. pl. ప్రేవులు (freq. colloq. *innards*).

inwardly, adv. లోపల; (మాటలాడుటకు సంబంధించి) మెల్లగా; మనసులో, ఆత్మలో.

inwardness, n. అంతస్స్వభావము, అంతస్సారము; అంతస్తత్త్వము; ఆధ్యాత్మికత.

inward(s), adv. (చలనమునకు లేదా స్థానమునకు సంబంధించి) లోపలకు, లోనికి; మనసులో, ఆత్మలో.

inweave, en-, v.t. ఒక వస్తువుతో మరొకటి (lit. & fig.) కలిపి నేయు.

inwrought, a. (Of fabric) అలంకరింపబడిన, అలంకృతమైన (*with* pattern); (నమూనాకు సంబంధించి) గుడ్డపై ముద్రింపబడిన (*in*, *on*, fabric); (fig.) బాగుగా కలిపిన (*with*).

inyala, n. దక్షిణాఫ్రికా జింక.

iod|ine, n. అయొడీన్, వైద్యమునందు, ఛాయాచిత్రకళ యందును నుపయోగింప బడెడి అలోహక మూలకము. **iodIC** a., ~IDE n., మరియొక మూలకముతో కలిసిన అయొడీన్ మిశ్రమము. ~ISM(5) n., ~IZE(5) v.t.

iodoform, n. క్రుళ్లిపోకుండ చేసెడి లక్షణములు గల లేతపసుపువన్నెగల అయొడీన్ ఘనమిశ్రమము.

iolite, n. ఇనుము, మెగ్నీషియము, ఇనుము కలిసిన నీలమయిన లేదా వంగరంగు కల సిలికేట్.

ion, n. అయాన్, (క్షారములు, ఆమ్లములు మొదలగు) కొన్ని రాసాయనిక పదార్థముల అణువులు పరమాణువులు నీటిలో కలిసినపుడు ఆ నీటిని విద్యుద్వాహకముగా మార్చు ఆ పదార్థము తాలూకు విద్యుదావిష్టకణము; అట్లు విద్యుదావిష్టమగు గాలి మొ. వానిలో కల వాయ్వణువు. ~IZE v.t., విద్యుదావిష్ట కణముగా మార్చు. ~izATION n.

-ion, suf. స్థితిని కార్యమును తెలుపు నామవాచకములను, అరుదుగా నామవాచకముల నుండి విశేషణములనుండి రూపముల చేర్పరుచుటకు చేర్చబడు పరప్రత్యయము (*communio*), అప్పుడప్పుడు క్రియాధాతువులనుండి ఏర్పడు రూపములను నిష్పన్నమొనర్చుటకు (*legio*), ముఖ్యముగా *t, s, x* ల లోని p.p. ప్రాతిపదికలనుండి సమసిత పరప్రత్యయ రూపము లయిన -TION, -SION, -ITION, -ATION లను నిష్పన్నమొనర్చుటకు -ion పరప్రత్యయము పయుక్తమగును.

Ionian, a. & n. 1. Ionia దేశసంబంధమయిన; (Mus.) ~ *mode*; ప్రాచీన గ్రీకు మూర్ఛన. 2. n. గ్రీకుజాతిలో Attica లో నివసించెడి ఒక శాఖ వ్యక్తి, ~ Islands, etc. గ్రీసు పశ్చిమతీరము వెంబడి దీవులు మొ.వి.

Ionic, a. Ionia దేశసంబంధమయిన, as ~ *dialect*, దీనినుండియే Attic పరిణమించినది; ~ ORDER; (Pros.) n. *i*~ *a majore*, — — ∪ ∪ అను అక్షరములతో కూడిన ఛందస్సు, *i*~ *a minore*, ∪ ∪ — — అను అక్షరములతో కూడిన ఛందస్సు.

ionium, n. యురేనియమ్మునుండి లభ్యమగు రేడియోధార్మిక శక్తిగల మూలకము.

ionosphere, n. వాయుమండలములో నిస్తంత్రీ తరంగములను తిరిగి భూమిపైకి ప్రతిఫలించు పొర, = HEAVISIDE LAYER.

-ior¹, suf. -IOUR యొక్క అనంతరోచ్చారణము, as in *warrior*.

-ior², suf. = L -*ior* తులనాత్మక ద్యోతక పరప్రత్యయము, as in *senior*, *ulterior*. See also -OR.

iota, n. గ్రీకు వర్ణమాలలోని పదియవ యక్షరము (Ι ι, = I); పరమాణువు, లేశము, రవంత.

iotacism, n. I అను గ్రీకుఅచ్చును హెచ్చుగా వ్యవహరించుట; తక్కిన గ్రీకు అచ్చులను 'ఈ' గా ఉచ్చరించుట, cf. ITACISM.

I O U, n. I O U అను అక్షరములు వ్రాసి సంతకముచేసి తర్వాత లభించిన మొత్తము సొమ్మందినట్లుగా వ్రాసియిచ్చు (ఋణ) పత్రము. [= I owe you]

-iour, suf. = ప్రాతిపదిక + -*our*, - OR ను -*i*- సూచించును, as *saviour*.

joiner, n. కృత్యర్థములలో, ముఖ్యముగా వడ్రంగిచేసెడి పనికంటె సులభమైన కఱ్ఱ పని చేయువాడు, ~ERY(1, 2) n.

joint[1], n. రెండు వస్తువులు కలిసిన చోటు; అస్థి సంధి, రెండు ఎముకలు కలియుచోటు, కీలు; *out of* ~, (ఎముకకు సంబంధించి) స్థాన భ్రంశమైన, (fig.) క్రమరహితమయిన; *put* (person's) NOSE *out of* ~; రెమ్మలో ఆకుమొలచు భాగము, కణుపు, కదలికకు వీలుగా కృత్రిమ నిర్మాణమున రెండు భాగములు కలిసెడి బిందువు; (Geol.) రాతిపగులు; అవయవము, అంగము; భోజనపు బల్లవద్ద వడ్డించుటకై కసాయివాడు ఖండించిన మృత శరీరభాగము; (sl. esp. U.S.) సమావేశ స్థలము; ~-*stool*, మూత్రాది విసర్జనకై మధ్య రంధ్రముగల ఉపకరణము. ~-LESS a.

joint[2], a. ఉమ్మడి, సంయుక్తమయిన, ~ *action, opinion, estate*; (వ్యక్తులకు సంబంధించి) పంచుకొను, (*with* others in possession, action, state etc.),as ~ *owners*; *during their* ~ *lives*, వారందరు జీవించి ఉన్నప్పుడు: ~ *stock*, ఉమ్మడిసొత్తు, ఉమ్మడి పెట్టుబడిగల, as ~-*stock bank, company*. ~LY[2] adv.

joint[3], v.t. కలుపు, సంధించు; (తాపీపనిలో) సున్నముతో సందులను పూడ్చు; చెక్క మొ. వానిని మరొకదానితో అనుసంధించుటకు సిద్ధముచేయు; (శరీరమును, శరీరావయవమును) కీలుదగ్గరకు ఊడదీయు, కీళ్ళుగా ఊడదీయు.

jointer, n. కృద్ధర్మములలో; (రెండు పలకలను అతుకుటకు ఉపయోగించు) చిత్రిక; కోసుదిద్దుటకు తాపీవాడు ఉపయోగించు పనిముట్టు; విద్యుత్తంత్రులను కలుపు పనివాడు.

jointress, n. భర్త వదలిపోయిన ఆస్తిని స్త్రీధనముగా అనుభవించు విధవ.

jointure, n., & v.t. 1. భర్త్ర మరణానంతరము భార్య అనుభవించుటకై దఖలుపరచబడిన స్త్రీధనము. 2. v.t. భార్యకు స్త్రీధనము సంక్రమింప నేర్పాటుచేయు.

joist, n. ఇంటికప్పులో వేయు వాసము, డాబాకు ఆధారముగా వేయు అడ్డుదూలము. joistED[2] a.

joke[1], n. నవ్వుపుట్టించు మాట లేదా చేత, హాస్యోక్తి, హాస్యపు పని, చతురోక్తి; పరిహాసము; హాస్యాస్పదమైన సంగతి; *practical* ~, పరిహాసముకొరకు ఇతరుని బాధించుటకై అతనిపై పన్ను యుక్తి; *it is no* ~, (గంభీరవిషయము). jokY[2] a.

joke[2], v.i & t. పరిహసించు, ఎగతాళిచేయు. jokingLY[2] adv.

joker, n. హాస్యగాడు; (sl.) మనుష్యుడు; (Cards) పెద్దతురుపుగా ఎన్నబడు (తరచుగా ఖాళీగాఉన్న) పేకముక్క; *పత్రములో దాని నమలుపరచుటకు వీలులేకుండ కపటముగా ప్రవేశపెట్టు ఉపవాక్యము.

jokul, *jukull*, n. ఐస్లండ్‌లోని మంచుకొండ.

jolli|fy, v.i. & t. (ముఖ్యముగా త్రాగి) ఉల్లాసముగా ఉండు, ఉల్లాసపరచు, ఉత్సాహపరచు. ~FICATION n.

jollity, n. ఉల్లాసము, ఉత్సాహము, వేడుక, ఉత్సవము.

jolly, a., adv., n., & v.t. 1. ఉల్లాసముగల, ఉత్సాహముగల, ఆనందముతో కూడిన; కొద్దిగా మద్యపానము చేసిన; వేడుకైన; *the* ~ *god*, Bacchus అను మద్యదేవత; (colloq., of person or thing) చాల సంతోషకరమయిన, ఇంపయిన (often iron., as *he must be a* ~ *fool to do it*). jolliLY[2] adv. 2. adv. (colloq.). మిక్కిలి అధికమైన, as *he will be* ~ *savage, you will* ~ *well have to*. 3. n. (sl). ‖ఆంగ్ల నౌకాదళ సైనికుడు. 4. v.t. (colloq.). పొగడు, ప్రశంసించు, బుజ్జగించు (usu. ~ *along*); ఎగతాళిచేయు.

jolly-boat, n. (Also *jolly*) ఓడతో కూడనుండు చిన్న పడవ.

jolt, v t. & i., & n. 1. (ముఖ్యముగా మోటారుకారు మొ. వాహనములలో ప్రయాణము చేయునపుడు మనుష్యుని) సీటునుండి కుదుపు;గతుకుల రోడ్డుపై (వాహనము) కుదుపులతో కలుపు. 2. n. అట్టి కుదుపు. joltY[2] a.

jolterhead, n. మందమతి, మందబుద్ధి.

Jonah, n. దురదృష్టకారకుడని బలి ఈయబడు వ్యక్తి.

Jonathan, n. 1. (*Brother*) ~, అమెరికా మూర్తీకృత ప్రజ, అమెరికాలోని ఒకరకపు పౌరుడు. 2. భోజనానంతరము తిను ఒకరకపు ఏపిల్ పండు.

jongleur, n. (hist.). ఊరూరు తిరిగెడి వాద్య విశేషమును వాయించుచు పాడెడివాడు. [F]

jonquil, n. రెల్లువంటి ఆకులుగల తెలుపు పసుపు పువ్వుగుచ్ఛములు గల ఒకరకమయిన మొక్క, జాజిపువ్వువంటి పువ్వుగల మొక్క; ~ colour, లేత పసుపురంగు.

jordan, n. (not in polite use). మూత్ర విసర్జనకు వాడెడు పాత్ర.

Jordan almond, n. మేలురకపు బాదము, -ముఖ్యముగా Malaga నుండి లభించునట్టిది.

jorum, n. పెద్దపానపాత్ర; అందులోని సరుకు, ముఖ్యముగా మద్యము.

joseph, n. (*J*~) పవిత్ర పురుషుడు; 18 వ శతాబ్దమున గుర్రపు స్వారీ చేయునపుడు స్త్రీలు ధరించుచుండిన పెద్ద వస్త్రము.

***josh**, n., & v.t. & i. (sl.). 1. మర్యాదతో కూడిన హాస్యోక్తి, లేదా పరిహాసము. 2. vb. తమాషాచేయు, పరిహసించు; ఎగతాళిచేయు. ~ER[1] n.

joskin, n. (sl.). పల్లెటూరివాడు, మోటువాడు, నాగరకత లేనివాడు.

joss, n. చైనావారి దేవతావిగ్రహము; ~-*house*, చైనావారి దేవాలయము; ~-*stick*, (చైనీయుల దేవాలయములలో సువాసనకొరకు ఉపయోగించెడి కర్ర).

‖**josser**, n. (sl.). తెలివితక్కువవాడు; మనుష్యుడు.

jostle, v.i. & t., & n. 1. పడద్రోయు, నెట్టు (against etc.); (వస్తువు కొరకు వ్యక్తితో) పెనగులాడు, లేదా పోరాడు; మోచేతితో పొడుచు; (వ్యక్తిని దూరముగా) త్రోయు. 2. n. పెనగులాట, పోరాటము, ఎదురొక్కనుట.

jot[1], n. (వ్యతిరేకార్థక ద్యోతకపదముతో) లేశము,కొంచెము, రవంత. ~ *or* TITTLE.

jot[2], v.t. సంక్షిప్తముగా, లేదా తొందరగా వ్రాసికొను (usu. *down*).

joule, n. (electr.). ఒక ampere విద్యుత్ప్రవాహము ఒక సెకను కాలములో ఒక ohm నిరోధకశక్తి నెదుర్కొని ఉత్పాదించు శక్తి, లేదా సాధించు కార్యము, విద్యుత్కార్య ప్రమాణము. [J.P. *Joule* (d. 1889)]

jounce, v.t. & i. హఠాత్తుగా కొట్టు, చివుక్కున ఎగిరిపైబడు, ఎగిరిపడు, కుదుపు.

journal, n. 1. చిట్టా, జమాఖర్చు పుస్తకము. 2. దినచర్య పుస్తకము; (Parl.) *the J~s*, దైనిక కార్యకలాపములను నమోదు చేసెడి పుస్తకము; (Naut.) ఓడ పయనించిన దూరము మొ. విషయములను ప్రతి దినము నమోదుచేసికొనుట కుపయోగించు పుస్తకము; (దిన)వార్తాపత్రిక, ఇతర (పక్షాది) పత్రిక. 3. ఇరుసు కడ్డీతో bearings పై ఆనియుండు భాగము; ~-*box* (పత్రికా పేటిక).

journal|ist, n. పత్రికా రచయిత, విలేఖరి. ~ESE n., ~ISM n., ~istIC a.

journalize, -ise, v.t. & i. (Bookk.) చిట్టాలో ఎక్కించు; దినచర్య పుస్తకములో వ్రాసికొను, దినచర్య పుస్తకముంచుకొను.

journey, n. (pl. ~s), & v.i. **1.** నిర్ణీతకాలములో పయనించు దూరము, as *a day's, 4 days'*, ~; (భూమార్గమున చేసెడి) యాత్ర (cf. VOYAGE), as *take, undertake, perform, a* ~; ~*man,* ఒకని స్థానములో తాత్కాలికముగా పని చేసెడి యోగ్యత గల యంత్ర కార్మికుడు, లేదా చేతి పనివాడు, (fig.) కేవలము కూలికి పని చేయువాడు; (Astron.) ~*man (clock)*, వేధశాలలో ఉండు సెకన్లు కూడ చూపు గడియారము; ~*-work,* కూలిపని (esp. fig.). **2.** v.i. పయనించు.

joust, just, v.i., & n. గుర్రపు వీపులపై నున్న ఇద్దరి యోధుల మధ్య బల్లెములతో జరుగు ద్వంద్వ యుద్ధము; అట్టి ద్వంద్వ యుద్ధము చేయు.

ove, n. బృహస్పతి, esp. ‖ *by* ~ *!.*

jovial, a. ఉల్లాసముగా నుండెడి, సంతోషముగా నుండెడి; ఉత్సవసంబంధమయిన. ~ITY n., ~LY² adv.

ovian, a. బృహస్పతికి సంబంధించిన, బృహస్పతిని పోలిన; గురుగ్రహమునకు సంబంధించిన.

jowl, n. దౌడ ఎముక, దౌడ; చెంప, కపోలము, esp. *cheek by* ~; పశువుల గొంతు పైన, మెడపైన ఉన్న ఉబ్బెత్తు భాగము, గంగడోలు, పక్షుల ప్రథమాన్నకోశము; salmon మొ. చేపల తల; భుజము.

joy¹, n. సంతోషము, ఆనందము, ఉల్లాసము; ఆనందదాయక మగు విషయము, లేదా వస్తువు; ~*-bells,* (ఉత్సవ సమయములందు మ్రోగించు గంటలు); ~*-ride,* (sl.), మోటారు మొ. వాహనములలో చేయు వినోద యాత్ర, దొంగిలించిన మోటారు మొ. వాహనములలో చేయు వినోద యాత్ర; ~*stick* (sl.), విమానమును నియంత్రించు మీట. ~FUL, ~LESS, ~OUS, aa., ~fulLY², ~lessLY², ~ousLY², advv., ~fulNESS, ~lessNESS, ~ousNESS, nn.

[illegible] (chiefly poet.), సంతోషించు, సంతోషపెట్టు.

jubil|ate¹, v.i. ఆనందించు, సంతోషించు, హర్షము ప్రకటించు. ~ANCE, ~ATION, nn., ~ANT a., ~antLY² adv.

Jubilate², n. ఆంగ్ల పూజా విధానములో పాడెడి వందనగీతము; జయఘోష. [L]

jubilee, n. **1.** (Jewish hist.) 50 ఏండ్లకొకసారి తమ విముక్తికి జ్ఞాపకార్థముగా యూదులు చేసికొను ఉత్సవము; పాపవిముక్తిని ప్రసాదించు సంవత్సరము (పూర్వము వేర్వేరు విరామములందు దీ పాపవిముక్తి ప్రసాదింపబడెడిది కాని నేడెప్పుడైనను ఆ పాప విముక్తి ప్రసాదింపబడవచ్చును). **2.** 50 వ వార్షికోత్సవము; *silver* ~, 25 వ వార్షికోత్సవము, రజతోత్సవము; *Diamond J*~, 60 వ వార్షికోత్సవము, వజ్రోత్సవము, క్రీ.శ. 1897 సంవత్సరము (విక్టోరియా రాణి పరిపాలనలో 60 వ సంవత్సరము). **3.** హర్ష సమయము, ప్రహర్షము.

Judaic, a. యూదు సంబంధమయిన.

Juda|ize, -|ise, v.i. & t. యూదుల ఆచార వ్యవహారముల ననుష్ఠించు; యూదునిగా చేయు, యూదు మతదీక్ష నిచ్చు. ~ISM, ~IST, nn.

judas, n. (*J*~) క్రీస్తును వంచించి శత్రువరము గావించిన క్రీస్తు శిష్యుడు, అపఖ్యాతి గాంచిన విశ్వాసఘాతకుడు; తలుపులో (తొంగిచూచుటకు వీలగు) రంధ్రము; (గడ్డమునకు సంబంధించిన) *J*~*-colour(ed)*, ఎర్రని; *J*~*kiss*; *J*~*-tree* (చిగుర్చుటకు ముందే పూలుపూసెడి ఒకజాతి చెట్టు).

judder, v·i. & n. **1.** కదులు, ఊగు. **2.** n. కదులుట, ఊగుట, కదలిక.

Judenhetze, n. యూదులను క్రమబద్ధముగా హింసించుట. [G]

judge¹, న్యాయాధిపతి; ధర్మాధర్మనిర్ణేత (భగవంతుడు); (Heb. hist.) Joshua కు రాజులకు మధ్య కాలమున తాత్కాలికాధికారముగల అధికారి; (pl. abbr. *Judg.*) ప్రాత నిబంధన (O.T) లోని గ్రంథభాగము; తగాదా తీర్చుటకు నియమితుడైన వ్యక్తి, పోటీలో న్యాయనిర్ణయమునకై నియమింపబడిన వ్యక్తి; వాదమును నిర్ణయించు వ్యక్తి; ఒక విషయము యొక్క, లేదా ఒక వాదము యొక్క ధర్మాధర్మములను నిర్ణయించుటకు యోగ్యుడయిన వ్యక్తి, as *am no* ~ *of that, good* ~ *of claret*; *J*~ *Advocate General,* న్యాయస్థానములపై ఉన్నత పౌరాధికారి, యుద్ధసంబంధమైన అధికారి; ~*-made law,* న్యాయాధిపతుల తీర్పుల ననుసరించి ఏర్పడు సూత్రములు. ~SHIP (1, 2) n.

judge², v.t. & i. న్యాయస్థానములో వ్యక్తిపై తీర్పుచెప్పు; (కారణమును) విచారించు; (వివాద విషయమును) పరిష్కరించు; తీర్పు చేయు (*that* etc.); (వ్యక్తిని అతనిచేతలు మొ. వానినిబట్టి) అంచనాకట్టు; (arch.) విమర్శించు, నిందించు, (~ *not that ye be not* ~*d*); ఊహించు, న్యాయాధిపతివలె పని చేయు; (ఒక విషయమునుగూర్చి) అభిప్రాయము నేర్పరుచుకొను.

judgematic|(al), aa. (colloq.). వివేకముగల, వివేచనతోకూడిన. ~alLY² adv.

judgement, -gment, n. న్యాయస్థానపు తీర్పు; *the last* ~ (మహాప్రళయానంతరము భగవంతుడు జరుపు న్యాయవిచారణ); భగవదాగ్రహముగా పెన్నబడుకీడు, as *it is a* ~ *on you for getting up late*; విమర్శ; అభిప్రాయము, అంచనా, as *in my* ~; వివేకము, వివేచనాశక్తి; యుక్తాయుక్త పరిజ్ఞానము; ~*-day,* (భగవంతుని తుది విచారణదినము); ~ *debt* (చెల్లింపవలసినదిగా తీర్పు ఈయబడిన రుణము); ~ *creditor, debtor* (నిర్ణీతోత్తమర్ణుడు, నిర్ణీతాధమర్ణుడు); ‖ ~ *summons* (తీర్పునుబట్టి అప్పు తీర్చనివానికి న్యాయస్థానమువారు పంపు ఆదేశపత్రము); ~*-seat,* న్యాయాధిపతి పీఠము, న్యాయస్థానము.

judicature, n. న్యాయనిర్వహణము; *Supreme Court of J*~ *in England* (Court of Appeal మరియు the High Court of Justice కలిసియున్నట్టిది); న్యాయాధిపతి పదవికాలము; న్యాయాధిపతుల సముదాయము; న్యాయస్థానము.

judicial, a. న్యాయస్థాన సంబంధమయిన, న్యాయవిచారణ సంబంధమయిన, న్యాయనిర్వహణ సంబంధమయిన; న్యాయస్థానమునకు తగిన; ~ *murder,* న్యాయానుసారి యయినను అధర్మమయిన మరణశిక్ష; భగవదాదేశానుసారముగా విధింపబడిన, (esp. ~ *blindness,* శిక్షించుటయందలి అత్యంతాభినివేశము); తీర్పునిచ్చెడి, as *a* ~ *assembly*; న్యాయాధిపతికి సంబంధించిన, న్యాయాధిపతికి తగిన; తీర్పు ప్రకటించెడి, విమర్శనాత్మకమైన; నిష్పక్షపాతమైన. ~LY² adv.

judiciary, n. రాష్ట్ర న్యాయాధిపతుల సముదాయము.

judicious, a. వివేకముగల; యుక్తాయుక్త వివేచనగల, మంచి తీర్పునిచ్చెడి సామర్థ్యముగల. ~LY² adv., ~NESS n.

judo, n. 'జూడో' అను పేరుగల (జపాన్ దేశపు) మల్లవిద్య (Now usu. name for) JU-JUTSU.

jug¹, n. ద్రవపదార్థముల నుంచుటకు వాడెడి పిడి, తొండముగల కూజావంటి పాత్ర, జగ్గు. ~FUL(2) n.; (sl., also *stone*-~, చెరసాల, కారాగారము.)

jug², v.t. (కుందేలును) కూజాలోగాని జగ్గులోగాని ఉంచి ఉడకబెట్టు; (sl.) ఖైదులో పెట్టు.

jug³, v.i. (నైటింగేల్, లేదా ఇతర పక్షి) జగ్ జగ్ అని కూయు. ~, ~-~, nn. అట్టి ధ్వని.

jugate, a. (bot.). జతలుగా చిన్న ఆకులుగల.

Juggernaut, n. (Hind. myth.) ఒరిస్సా రాష్ట్రమునందలి పూరీపట్టణములోని జగన్నాథ విగ్రహము (ప్రతి సంవత్సరము ఈ విగ్రహమును పెద్ద రథముపైనుంచి ఊరేగింతురు; పూర్వము భక్తులు తమంతటతామే ఆ రథచక్రముల క్రిందపడెడివారట. జగన్నాథుడు విష్ణువుయొక్క ఎనిమిదవ అవతారమగు కృష్ణుడు); (fig. also ~ *car*) గ్రుడ్డి నమ్మకముతో తమ్ముగాని ఇతరులనుగాని బలిచేసికొనునట్టి సంస్థ, లేదా విశ్వాసము; అప్రతిహతముగా ముందుకుపోవుచు అడ్డు వచ్చినవారిని నాశనముచేయు మహాశక్తి.

juggins, n. (sl.). అవివేకి, తెలివితక్కువవాడు.

juggle, v.i. & t., & n. **1.** గారడీచేయు; ~ *with*, (వ్యక్తిని) మోసగించు, (వాస్తవమును) తప్పుగాచిత్రించు, (యథార్థమును) వేరుగా నిరూపించు; (వ్యక్తి మొ. వారిని వస్తువునుండి) మోసగించి యపహరించు; మోసముచేతెచ్చు, పొందు, మార్చు; (*away, into*, etc.). **2.** n. గారడీ, మాయ, మోసము.

juggl|er, n. గారడీవాడు; టక్కులమారి, మోసగాడు. ~ERY(2,4) n.

Jugoslav, a. & n. యుగోస్లేవియా దేశవాసి.

jugular, a. & n. మెడకు, లేదా కుత్తుకకు సంబంధించిన; ~ *veins*, కంఠసిరలు, మెడ కిరువైపులనుండు రక్తనాళములు (ఇవి మెడలోనికి, శిరస్సులోనికి పోవును); (of fish) గుండెకు ముందుగా కడుపుదగ్గర రెక్కలుగల. **2.** n. కంఠ రక్త నాళము.

jugulate, v.t. చంపు, (fig.) శక్తిమంతమయిన చికిత్సచే (రోగాదుల క్రమపరిణామమును) నిరోధించు.

juice, n. కూరగాయలు, పండ్లు మొ. వాని సారము, రసము, పండ్లరసము; జంతుశరీరములందును వృక్షభాగములందును కానవగు ద్రవము; *the* ~*s*, జీవరసములు, *gastric* ~; (fig.) సారము, వస్తుసారము; (sl.) యంత్రాదులలో నుపయుక్తమగు పెట్రోలు లేదా విద్యుచ్ఛక్తి. ~LESS a.

juic|y, a. రసమయమయిన; (of weather) చెమ్మతోకూడిన; (colloq.) ప్రతిభావంతమయిన; (art sl.) చెమ్మను సూచించెడి దట్టమయిన రంగుకు సంబంధించిన. ~iNESS n.

ju ju, n. (W.-Afr.) మంత్రము, తాయెత్తు; దీని ఫలితముగా కలుగు కట్టు, రక్ష.

jujube, n. తినతగిన ఒకరకపు రేగిపండు, అట్టి వాసనగలిగి జిగటగాఉండెడి బిళ్ళ.

ju-jutsu, jiu-jitsu, n. జపానువారి మల్లవిద్య మొ. వి (now usu. *judo*).

***juke-box,** n. నాణెమును దూర్చగానే కావలసిన గ్రామఫోన్ రికార్డును తనంతటానే పెట్టి వినిపింపజేయు యంత్రము.

julep, n. మధురపానీయము, ముఖ్యముగా ఔషధమునకు అనుపానముగా నిచ్చునట్టిది; హుషారునిచ్చెడి ఔషధమును చేర్చిన పానీయము, మంచుగడ్డ చేర్చిన ఒకరకపు సారా, esp. *mint* ~.

Julian, a. జూలియస్ సీజర్‌కు సంబంధించిన; ~ *calendar*, (సీజర్‌చే ప్రవేశపెట్టబడిన పంచాంగ గణనము - సంవత్సరమునకు 365 రోజులు, ప్రతి నాల్గవ సంవత్సరమునకు 366 రోజులు-అనగా ప్రతి మాసమునకు 31 లేదా 30 రోజులు, ఫిబ్రవరినెలలో మాత్రము 28 రోజులు, లీపుసంవత్సరమైనచో ఫిబ్రవరిలో 29 రోజులు- అని లెక్కకట్టు సంప్రదాయము, cf. GREGORIAN). [*Julianus*]

julienne, n. మాంససారములో వండబడిన కాయగూరల పులుసు. [F]

July, n. ఆంగ్ల సంవత్సరములో జూలియస్ సీజర్ పేరిట వ్యవహారములోనికి వచ్చిన ఏడవ నెల.

jumbal, -ble¹, n. కరకరలాడెడి ఒకరకపు తీపి రొట్టె.

jumble², v.i. & t. కలగాపులగమగు, క్రమరహితముగా కలియు; కలగలుపుచేయు; గజిబిజిచేయు, తారుమారుచేయు.

jumble³, n. కలగూర గంప; ఆకులము; కుదుపు; || ~-*sale* (బజారు మొ.వానిలో పలురకముల చౌక సామానుల అమ్మకము); ~-*shop* (పలురకముల సామానులు అమ్మబడు దుకాణము). ~jumblY² a.

jumbo, n. (pl. ~*s*). వికారమయిన పెద్ద స్వరూపముగల మనుష్యుడు, జంతువు, లేదా వస్తువు (*J*~) లండనులో జంతుప్రదర్శనశాలలోని 'జంబో' అనెడి పేరొందిన ఏనుగు; విజయమునందిన వ్యక్తి.

jump¹, n. గంతు, దుముకు, దాటు; *long, high*, ~, వ్యాయామపోటీలు (ఎక్కువ దూరము భూమిపై గెంతిదూకుట, ఎక్కువ ఎత్తుకు ఎగిరి దూకుట); గెంతుట; ఉలికిపాటు, అదురుపాటు,(sl.) *the* ~*s*,సంధిరోగ సంబంధమగు దిగ్భ్రమ,ధర విలువ మొ.వానిలో హఠాత్తుగా ఆగెడి పెరుగుదల; వాదము మొ. వానిలో హఠాత్తుగా ఏర్పడు విరామము, లేదా సంధి స్థితి. jumpiNESS n., jumpY² a.

jump², v.i. & t. **1.** గెంతు, దుముకు, ఎగురు; (ఆసనాదులనుండి) ఎగిరిపడు; ~ *in*, బండి మొ. వానిలోనికి వేగముగా (ఎగిరి) ఎక్కు; ఉద్రేకాదులవలన అదిరిపడు, esp. ~ *for joy*. **2.** వెల మొ.వి హఠాత్తుగా పెరుగు. **3.** త్వరగా నిర్ణయించు. **4.** ~ *at*, (fig.) (బేరము మొ. వానిని) ఆతురతతో ఆమోదించు; ~ (*up*)*on*, మాట, లేదా చేతతో (అపరాధి మొ. వానిపై) విరుచుకొనిపడు. **5.** (ఒకరు ఇంకొకరితో) ఏకీభవించు (*together*, one *with* another). **6.** (గేటు మొ.వానిని) దూకి దాటు; (రైలుపెట్టె) పట్టాలు తప్పు. **7.** (పసిబిడ్డ మొ. వారు) దిగుటకు సహాయపడు; వస్తువునెక్కించు; (వ్యక్తిని) అదరగొట్టు, కలవరపరుచు. **8.** (బంగాళాదుంప మొ.వానిని) మూకుడులో వేగించు. **9.** పైన విరుచుకొనిపడు; వంచనతో వరుసలో వెనుకవాడు ముందుకుపోవు (~ *the queue*); (పూర్వాధికారిచే పరిత్యజించబడిన, లేదా పోగొట్టుకొనబడిన హక్కును) స్వాధీనపరుచుకొను. **10.** (పుస్తకము మొ.వానిలో కొంత భాగమును) దాటివేయు. **11.** జంపరుతో (రాతిలో) రంధ్రముచేయు. **12.** ~ *down* person's *throat*, తీవ్రముగా వానికి జవాబిచ్చు, వానికి తీవ్రముగా అడ్డుపడు; ~ *out of* one's *skin*, ఆశ్చర్యముతో అదిరిపడు; ~ *over the* BROOM*stick*. ~ABLE a.

jumper¹, n.కృత్యములలో,ముఖ్యముగా ప్రార్థనలో భాగముగా గంతులు వేసెడి Welsh

Methodist సంఘ సభ్యుడు; ఎగిరెడి క్రిమి, త్రుళ్లు పురుగు; తెరచాప మొ. వానిని ఎగురకుండ గట్టిగా కట్టు పగ్గము. బండలో రంధ్రములు చేయుటకై ఉపయోగపడెడి పదునైన ఇనుపకొన గల సాధనము.

jumper², n. నావ నడుపువాడు ధరించెడి వదులైన చొక్కా; వదులుగా తలనుండి పిరుదుల వరకు వ్రేలాడు (స్త్రీల) చొక్కా.

jumping, a. కృదర్థములలో; ముఖ్యముగా ఎగిరెడి జంతువుల పేర్లను తెలుపునపుడు ప్రయుక్తమగును, as *~-deer*, ఉత్తర అమెరికాలోని నల్లతోక గల లేడి; *~-bean*, లోపల పురుగు కదలికవల్ల ఎగిరెడి మెక్సికో చిక్కుడుకాయ. ~ CAT¹.

junction, n. కూర్చుట; సంధి, కలియు చోటు; రైలుమార్గములు కలియు కూడలి; రైల్వే కూడలి (often in proper names, as *Clapham J~*).

juncture, n. కలియుట, కలుపుట; వస్తువులు కలియు చోటు; ఘటనాసంగమము; పరిస్థితి, as *at this ~*.

June, n. ఆంగ్ల సంవత్సరములో ఆరవ నెల.

jungle, n. అడవి, అడవిలో నివసించు జంతువులకు విశేషణముగా నియ్యబడి తరచు ప్రయుక్తమగును, as *~-bear, ~-cat, ~-fowl*; అల్లిబిల్లిగా అల్లుకొనిపోయిన వస్తురాశి; *~fever*, ఒక విధమైన తీవ్ర మలేరియా వ్యాధి. ~-junglED², junglY², aa.

junior, a. & n. 1. చిన్న (తండ్రి పేరేకల కుమారునికి సంబంధించిన, *John Smith ~*; ఒకేఇంటి పేరుకల ఇద్దరు బాలురలో చిన్నవానిని junior అందురు; abbr. *jun*, *jr*); తక్కువస్థితిలోఉన్న, తక్కువ పదవిలోఉన్న, *~ partner*. 2. n. చిన్నవాడు, చిన్నది; *the ~s, is my ~*. cf. SENIOR. ~-ITY n.

juniorate, n. (Society of Jesus లో) రెండవ శ్రేణి సభ్యుడు, క్రైస్తవ పౌరోహిత్యము నందు ప్రవేశించుటకు పూర్వము రెండవశ్రేణి సభ్యులు పొందవలసిన రెండేళ్ల శిక్షణ.

juniper, n. సరుగుడుజాతికి చెందిన చిన్న మొక్క, ముఖ్యముగా *common ~*, gin సారా తయారీలోను, కొన్ని ఔషధముల లోను ఉపయోగించు నూనెనిచ్చెడి నల్లని కాయలుకాసెడి ఒకజాతి మొక్క.

junk¹, n., & v.t. ప్రాత త్రాటిపీచు; చెత్త; ముక్క, తునక, ముద్ద; (naut.) ఉప్పువేసిన మాంసము: ఒకజాతి తిమింగలపు తలలోఉండు క్రొవ్వుముద్ద; *~-shop*, ప్రాత ఓడసామానులు అమ్మెడి కొట్టు, (derog.) ప్రాతసామానులు అమ్మెడి కొట్టు; (v.t.) ముక్కలుగా చేయు.

junk², n. చైనా తీరప్రాంతమునందు సముద్రములో ఉపయోగించెడి ఒకరకపు చదునైన అడుగుభాగముగల తెరచాప ఓడ.

junker, n. జర్మను ప్రభు వంశపు యువకుడు; Prussia లోని ధనికవర్గ పక్ష సభ్యుడు. [G]

junket, n., & v.i. 1. చక్కెర వేసిన పెరుగు పాలవిరుగుడుపోగా మిగిలిన ద్రవము కలిసి ఎర్రగాకాగిన మీగడ వేసి తయారుచేయు తినుబండారము; విందు. 2. v.i. విందారగించు, వనభోజనముచేయు. ~ING¹ n.

Juno, n. (pl. *~s*). జూపిటర్ అను గ్రీకు దేవుని భార్య; దివ్యసౌందర్యముగల స్త్రీ; అంగారక, బృహస్పతి గ్రహముల మధ్యనుండి సూర్యునిచుట్టు తిరుగు చిన్న గ్రహములలో మూడవది.

junta, n. స్పెయిన్, లేదా ఇటలీలోని పాలక మండలి కుట్రదారుల వర్గము. [Sp.]

junto, n. (pl. *~s*). రాజకీయమయిన, లేదా వేరువిధమయిన కుట్రదారుల ముఠా.

jupe, n. స్త్రీలుధరించు స్కర్ట్. [F]

Jupiter, n. (Rom. myth) దేవరాజు; *~ Pluvius*, వరుణదేవుడు, వర్షాధినేత; బృహస్పతి, గురుగ్రహము. [F]

jural, a. చట్టసంబంధమయిన, (నైతికమైన) హక్కులకు, బాధ్యతలకు సంబంధించిన.

Jurassic, a. ఫ్రాన్సు, స్విట్జర్లండు దేశముల మధ్యగల Jura పర్వతములకు సంబంధించిన; ఆ పర్వతములవలె సున్నపురాయి ఎక్కువగా కల. [L]

‖ **jurat**, n. alderman వంటి పురపాలక సంఘాధికారి; Channel Is.లో యావజ్జీవ న్యాయాధికారి.

juiridical, a. న్యాయవిచారణ సంబంధమయిన; చట్టసంబంధమయిన.

jurisconsult, n. న్యాయశాస్త్రవేత్త, న్యాయశాస్త్ర పండితుడు.

jurisdiction, n. న్యాయపరిపాలనము, న్యాయమును అమలుపరచుట; చట్టసంబంధమయిన, లేదా ఇతరవిధమయిన అధికారము; దీని విస్తారము, ఈ అధికారము అమలులో ఉన్న ప్రాంతము. ~AL a.

jurisprudence, n. ధర్మశాస్త్రము, న్యాయశాస్త్ర మీమాంస, ~entIAL a.; న్యాయశాస్త్ర ప్రావీణ్యము. ~ENT a. & n.

jurist, n. న్యాయశాస్త్ర ప్రవీణుడు; న్యాయశాస్త్ర గ్రంథకర్త; న్యాయశాస్త్ర పట్టభద్రుడు. **juristIC(AL)** aa., **juristicalLY²** adv.

juror, n. జూరీ సభ్యుడు, ధర్మకర్త; ప్రమాణము స్వీకరించినవాడు (cf. NON-*juror*).

jury, n. న్యాయస్థానములో ఒకానొక సమస్య విషయమై తమ నిర్ణయము తెలుపుటకై నియుక్తులగు పంచాయతీదార్ల వర్గము; *grand ~* (విచారణను జూరీకి నివేదించుటకు ముందుగా ఆరోపణలను పరిశీలించుటకై నియుక్తమగుచుండిన న్యాయ సమితి); *trial, common, petty*, ~(దావాలకు సంబంధించిన, లేదా నేరములకుసంబంధించిన కేసుల యందలి అంతిమ యథార్థ విషయమును విచారించి తీర్పునిచ్చెడి 12 మంది వ్యక్తులు గల న్యాయ సమితి); *special ~* (సంఘములో ఏదేనొక హోదా గల వ్యక్తులతోనే కూడినది); CORONER'*s ~*; *~ of matrons* (గర్భిణి సాకుగా చెప్పి న్యాయస్థానము ఆజ్ఞల యొక్క అమలును నిలుపు చేయగోరు సందర్భములో నియుక్తమగునట్టిది; పోటీలలో బహుమతి ప్రదానము కొరకు ఎన్నుకొనబడిన వ్యక్తుల సమూహము; *~-box*, న్యాయస్థానములో జూరీ కూర్చుండెడి అర; *~man, ~woman*, జూరీ సభ్యుడు, లేదా సభ్యురాలు.

jury-mast, n. విరిగిన, లేదా పోయిన తెరచాప కొయ్యస్థానమున వాడబడు తాత్కాలికపు తెరచాప కొయ్య.

jussive, a. (gram.). ఆజ్ఞార్థకమయిన. [L]

just¹, a. (వ్యక్తి, లేదా ప్రవర్తన) న్యాయమయిన, యుక్తమయిన, తగిన (*to* person etc.); వ్యవహారము, లేదా ఆచరణము మొ. (వానికి సంబంధించిన) అర్హమయిన, తగిన, *a ~ reward*, తగిన బహుమతి; (అనుభూతులు, అభిప్రాయములు మొ. వి) తగిన కారణము గల, *~ resentment, fear*; మొత్తము మొ. వానిలోని హక్కు ఉచితమైన, తగిన. ~LY² adv., ~NESS n.

just², adv. సరిగా, *~ at that spot, ~ there, ~ then, ~ three o clock, ~ as you say, ~ so, that is ~ it* (అది సరిగా అంతే), *~ how many there are remains to be seen*; బొటాబొటిగా, as *I ~ managed it*; సరిగా అదేక్షణమున,

(loosely) చాలా కాలముక్రింద కాక (ఇపుడే), as *I have ~ (ఇపుడే) seen him pass*; *~ now*, ఈక్షణమే, కొద్దికాలము క్రిందటనే; (colloq.) నిశ్చయముగా, పూర్తిగా, as *it is ~ splendid, not ~ yet*; (as sl. అవధారణార్థకముగా) *Won't I ~ give it him!, Did he swear? Didn't he, ~!*.

just³. See JOUST.

justice, n. న్యాయవర్తనము; న్యాయము, ధర్మము; హక్కు సంరక్షణ యందలి అధికార నిర్వహణ; *poetic(al) ~*, నీతికి, లేదా ధర్మమునకు బహుమతి; అవినీతి, లేదా అధర్మమునకు శిక్ష; న్యాయనిర్వహణము, *Court of J~*; న్యాయాధికారి(magistrate); ఇంగ్లండు లోని Supreme Court of Judicature కు సంబంధించిన న్యాయాధిపతి, ~SHIP n.; *J~ of the Peace*, ఒక జిల్లాలో, లేదా పట్టణము మొ. వానిలో శాంతిభద్రతల రక్షణకై నియుక్తుడగు పౌర న్యాయాధిపతి; *do ~ to*, న్యాయము చేకూర్చు, తగిన గుణగ్రహణమును ప్రదర్శించు; *do oneself ~*, తన శక్తుల కనుగుణముగా నిర్వహించు.

justiciable, a. (చట్టసంబంధమయిన, లేదా ఇతర విధమయిన) అధికారమునకు లోబడిన; (n.) (పరుని) అధికారమునకు లోబడిన వ్యక్తి, పరాధికార వశవర్తి.

justiciar, n. Norman మరియు తొలి Plantagenet రాజుల హయాములో ఉన్న రాజకీయమయిన న్యాయసంబంధమయిన ముఖ్యాధికారి.

justiciary, n. & a. **1.** న్యాయనిర్వాహకుడు. **2.** adj. న్యాయనిర్వహణకు సంబంధించిన.

justi|fy, v.t. (వ్యక్తి, చర్య మొ. వాని) న్యాయమును, లేదా ఒప్పిదమును నిరూపించు; దోషరహితమని నిరూపించు; (theol.) క్రీస్తు ధర్మముచేగాని (రోమను కేథలిక్కుల) అనుగ్రహ ప్రదానముచేగాని (వ్యక్తిని) పాపవిముక్తునిగా ప్రకటించు; (print.) ఖాళీను చక్కగా పూరించునట్లు పంక్తిని, లేదా టైపును సవరించు; మంచి (కథనము మొ. వానిని) కూర్చు; ప్రవర్తనాదులకొరకు సరియైన హేతువులను సోదాహరణముగా చూపు; *~fy bail*, జామీనుండు వ్యక్తి ఆర్థికముగా తానందుకు అర్హుడనని ప్రమాణపూర్వకముగా ప్రకటించు. ~fiaBILITY, ~FICATION, nn., ~fiABLE, ~ficatIVE, ~ficatORY, aa., ~fiabLY² adv.

jut, n., & v.i. **1.** ముందుకు పొడుచుకొని వచ్చిన భాగము, ముందుకు చొచ్చుకొచ్చిన కొన. **2.** v.i. ముందుకు పొడుచుకొనివచ్చు (often *out, forth*).

jute¹, n. జనపనార.

Jute², n. ఐదు ఆరు శతాబ్దములలో బ్రిటనుపై దండెత్తిన 'లోజర్మన్' జాతి వ్యక్తి.

juvenesc|ence, n. బాల్యయౌవన సంధి కాలము. ~ENT a.

juvenile, a. & n. **1.** యౌవనావస్థకు సంబంధించిన, 18 సంవత్సరముల లోపు వయసుకు సంబంధించిన, బాలోచితమయిన; బాల్య స్వభావానురూపమయిన, అప్రౌఢమైన. **2.** n. బాల, బాలుడు, అప్రౌఢుడు, 18 సంవత్సరముల లోపు వ్యక్తి; (pl. || trade term for) పిల్లలకుద్దేశించిన పుస్తకములు. ~LY² adv., juvenilITY n.

juvenilia, n. pl. గ్రంథకర్త అపరిణత వయస్సులో వ్రాసిన గ్రంథములు, బాల్యరచనలు.

juxtapose, v.t. (వస్తువులను) ఒకదాని ప్రక్క మరియొకటి ఉంచు, సరసను ఉంచు.

juxtaposition, n. ఒకదాని ప్రక్క మరియొకటి ఉంచుట, ప్రక్కప్రక్క నుండుట.

K

K, k, ఆంగ్ల వర్ణమాలలో పదునొకండవ వర్ణము (pl. Ks, K's).

kaama, n. ఒకరకమయిన జింక. [S. Afr.]

Kabaka, n. Buganda దేశపాలకుడు, అతని బిరుదు.

kabbalah. = CABBALA.

Kabyle, n. అల్జీరియా, లేదా ట్యూనిస్ కు చెందిన బర్బరుడు; ఆఫ్రో — ఆసియా కుటుంబమునకు చెందిన భాష.

kaddish, n. దుఃఖపడు యూదుని ప్రార్థన, యూదుప్రార్థనసమావేశములో మేరీమాతపై పాడు భక్తిగీతము. [Aram]

kadi. See CADI.

Kaffir, (obs.) Caffre, n. దక్షిణ ఆఫ్రికాలోని బంటు కుటుంబమునకు చెందిన ఒక తెగ సభ్యుడు; (pl.) దక్షిణ ఆఫ్రికా గనులలో వాటాలు.

Kafir, n. ఇండో యూరోపియను భాషాకుటుంబమునకు చెందిన ఇరేనియను భాష మాట్లాడెడి ఈశాన్య ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఒక తెగకు సంబంధించినవాడు. [Arab.]

kago, n. బుట్టవలె అల్లి కర్రకు తగిలించెడి జపానుదేశపు పల్లకి. [Jap.]

kail(yard). See KALE.

kainit(e), n. మెగ్నీషియమ్ క్లోరైడ్, సల్ఫేట్, పొటాషియమ్ సల్ఫేట్ అను సార్ద్రలవణములను కలిపి తయారుచేసిన ఒకరకమయిన ఎరువు.

kaiser, n. (hist.). చక్రవర్తి; జర్మను చక్రవర్తి; ఆస్ట్రియా చక్రవర్తి; పవిత్రరోమక సామ్రాజ్యాధిపతి. ~SHIP n.

kajawah, n. ఆడువారికొరకు ఒంటెలపయిని వేసెడి అంబారి. [Hind. & Pers.]

kaka, n న్యూజిలండ్ దేశపు చిలుక. ~po n., న్యూజిలండ్‌లోని గుడ్లగూబవలె రాత్రి పూట సంచరించు చిలుక.

kakemono, n. జపానువారి కుడ్యచిత్రము.

kala-azar, n. ప్రాచ్యోష్ణ దేశసంబంధమయిన ఒకరకపు మలేరియా అంటువ్యాధి. [Assamese]

kale, kail, n. ఒకరకపు కోసుకూర, కాబేజి; *Scotch ~*, నీలలోహిత వర్ణములు గల రకము; దీనితో లేదా ఇతర శాకములతో కాచిన చారు; SEA ~; *~yard*, కూరగాయల పెరటితోట; *~yard school*, స్కాట్లండ్‌లోని సామాన్యజీవనమును ఎక్కువగా దేశీయభాషలో కాల్పనిక రచనలుచేయు రచయితలు.

kaleido|scope, n. రంగురంగుల గాజుముక్కలు చుట్టునున్న అద్దములలో ప్రతిబింబించుట ద్వారా సమరూపములు కన్పించుచు (గొట్టము) త్రిప్పునపుడు బొమ్మలు మారుచు కనపడెడి గొట్టము, చిత్రదర్శిని; (fig.) ఎల్లప్పుడును మారెడి కాంతి వస్తు సముదాయము. ~scopIC(AL) aa., ~scopicalLY² adv.

kalends. See CALENDS.

kali, n. సముద్రతీరమందలి చిత్తడి నేలలందలి ముళ్ల మొక్క (దీనినుండి సోడా పొడి లభించినది). [Arab.]

kalian, -lioun, n. హుక్కా గొట్టము. [Pers]

Kalmuck, -myk, a. & n. కాస్పియన్ సముద్ర తీరమందలి మంగోలియన్ తెగకు చెందిన (వ్యక్తి, భాష).

kalong, n. మలయాలో ఫలాదులపై జీవించెడి పెద్ద గబ్బిలము. [Malay]

kalpa, n. కల్పము బ్రహ్మజీవితములో ఒకరోజు, (4,320,000,000 సంవత్సరములు). [Skt.]

kamerad, int. లొంగుబాటు తెలియజేయు జర్మను సైనికునికి సంబంధించిన. [G]

kami, n. జపానులో గవర్నర్లు మొ.వారి బిరుదు; జపాను దేశీయుల దేశీయ మతములో దైవత్వము, దేవుడు.

kampong, n. చుట్టునావరణ మేర్పరిచిన ప్రదేశము, గ్రామము. [Malay]

kanaka, n. South Sea ద్వీపవాసి, ముఖ్యముగా పూర్వము Queensland లో చెరుకు తోటలలో పని చేయుటకు నియమింపబడిన వ్యక్తి.[Polynesian]

Kanarese, n. కర్ణాట రాష్ట్రమున నివసించు ద్రావిడభాషా (కర్ణాట భాషా) వ్యవహర్త; కన్నడ భాష.

kangaroo, n. ఆస్ట్రేలియా, Tasmania మొ. దేశములలో నుండెడి ఎక్కువ దుముకుశక్తి గల కంగారూ అను పేరు గల జంతువు; ~ *rat*, ఆస్ట్రేలియాలో బిడ్డను కడుపు క్రింద తిత్తిలో నుంచుకొని తిరుగు మరొక చిన్న జంతువు; (sl., pl.) పశ్చిమ ఆస్ట్రేలియాలోని గనులలో వాటాలు, ఆ వాటాలలో వ్యాపారస్థులు; ~ *bicycle*, వెనుకభాగము పటవాలుగానుండునట్టిది:|| ~ *closure*,(అధ్యక్షుడు కొన్ని సవరణలనే చర్చకు అంగీకరించి తక్కినవానిని త్రోసివుచ్చుట).

kanoon, n. 50 మొదలుకొని 60 వరకు తంత్రులు గల ఒక విధమయిన వీణ. [Pers. or Arab.]

Kant|ian, a. జర్మన్ దేశ తత్త్వవేత్త అయిన కాంట్ కు, (Immanuel Kant, d. 1804) సంబంధించిన. ~ISM n.

kaolin, n. పింగాణి వస్తువుల తయారీలో ఉపయోగించెడి మెత్తని తెల్లని బంకమన్ను. ~IZE(3) v.t. [F]

kapellmeister, n. వాద్యసమ్మేళనము,సంగీత నాటకము (opera) మొ.వానిని నిర్వహించువాడు; ~ *music*, పాడినదేపాటగా (యథాతీతిని) ఉత్తేజరహితముగానున్న పాట, లేదా సంగీతము.

kapok, n. ఒకానొక చెట్టు కాయాకు గింజల చుట్టునుండు మెత్తని దూది (కుషన్లు మొ. వానిలో దీనిని కూర్తురు). [Malay]

kappa, n. k అను గ్రీకు అక్షరము. [*K*, *κ*].

kaput, a. (sl.). ధ్వంసమయిన, నాశముచేయబడిన. [G] [K,K].

Karaite, n. రేబీ సంప్రదాయమును తిరస్కరించుచు, పవిత్ర గ్రంథములను యథాక్షరముగా వ్యాఖ్యానించెడి యూదుశాఖ సభ్యుడు. [illegible] ముఖ్యముగా Crimea లో స్థాపిత [illegible]

karma, n. (Buddh.). కర్మము (ఒక జన్మములో ఒక వ్యక్తి కర్మముల (పనుల) మొత్తము తర్వాతి జన్మములో అతని అదృష్ట నిర్ణయ మొనర్చునని భావింపబడెను); అదృష్టము, విధి.[Skr.]

kar(r)oo, n. దక్షిణ ఆఫ్రికాలో వేసవికాలములో నీళ్ళులేని బంకమట్టితోకూడిన ఎత్తైన పీఠభూమి; *the Great K~*, cape రాష్ట్రములోనిది. [Hottentot]

kaross, n. దక్షిణ ఆఫ్రికాదేశీయులచే ఉపయోగింపబడెడి వెంట్రుకలతో కూడిన జంతుచర్మముతో చేసిన ఆచ్ఛాదన వస్త్రము.

kartel, n. దక్షిణ ఆఫ్రికాలో ఎడ్ల బండిలో వేయు కొయ్యపడక.

kartell. See CARTEL.

katabatic, a. (meteorol.). క్రిందివైపుగా (ప్రసరించెడి) వీచుచుండెడి వాయువువలన కలిగెడి (cf. ANABATIC).

katabolism, cata-, n. (biol.). జీవశక్తి వ్యయమగునపుడు జీవకణములు క్షయమగుట. (cf. METABOLISM).

kathode. Var. CATHODE.

kation. Var. of CATION.

katydid, n. అమెరికాలో ఎక్కువగాఉండు ఒక జాతికిచెందిన పెద్ద ఆకుపచ్చ పురుగు.

kauri, n. గుగ్గిలమును, విలువయిన కలప నిచ్చెడి న్యూజీలండ్‌లోని ఒకరకపు వృక్షవిశేషము; ~*-gum*.[Moari]

kava, n. (వేరులనుండి మూత్రవర్ధక కషాయమునిచ్చెడి) పోలినీషియాలోని ఒకరకపు పొద.

kavass, n. టర్కీలోని సాయుధ భటుడు, సేవకుడు లేదా వార్తాహరుడు.

kayak, n. సీలు చేప తోలుతో కప్పబడిన తేలిక కొయ్యతో చేయబడిన ఎస్కిమో వారుపయోగించెడి దోనె. [Eskimo]

kea, n. న్యూజీలండ్‌లోని ఆకుపచ్చ చిలుక, ఈ చిలుక సాధారణముగా శాకాహారియే యయినను గొర్రెలను వాని వృక్కములందలి క్రొవ్వుకొరకు నాశమొనర్చును. [Maori]

keck, v.i. డోకుకొనబోవునట్లు ధ్వనిచేయు; ~ *at*, (ఆహారాదులను) అనిష్టతతో తిరస్కరించు (నిరాకరించు).

keddah. See KHEDA.

kedge, v.i. & t., & n. 1. చిన్న లంగరుకు కట్టిన మోకుసాయముతో ఓడను ప్రక్కకు త్రిప్పు; ఈవిధముగా (ఓడ) తిరుగు; ఈవిధముగా (ఓడను) కదలించు. 2. n. (~*-anchor*) ఈ ప్రయోజనము కొరకయిన చిన్న లంగరు.

kedgeree, n. బియ్యము, పప్పు, ఉల్లిపాయలు, కోడిగ్రుడ్లు మొ. వానితో తయారుచేసిన వంటకము, కిచడీ; (పాశ్చాత్య దేశములందు) చేపలు, బియ్యము, కోడిగ్రుడ్లు మొ. వానితో చేసిన వంటకము.

||**keek**, v.i., & n. (Sc.). (కన్నములోనుండి కాని ఒకదాని వెనుకనుండి కాని) కొద్దిగా కనపడు; కొంచెము కనబడుట.

keel^1, n., & v.t. 1. ఓడక్రింది వెన్నుదూలము; ఇనుప ఓడయందు వెన్నుదూలపు పని నొనర్చుటకుగాను ఏర్పరచిన (ఓడ) అడుగుభాగమందలి ఇనుప పలకల కూర్పు; (poet.) ఓడ; *false* ~,(అసలు keel కు అడుగున రక్షణకై నిర్మితమైనది); ~*-blocks*, (భవనాదులలో వెన్నుదూలమనెడి దిమ్మలు); ~*-haul*, (వ్యక్తిని) శిక్షగా ఓడ వెన్నుదూలము క్రింద పడవేసి (ఒక వైపునుండి మరియొక వైపునకు) ఈడ్చుట. 2. v.t. ఓడ వెన్నుదూలమును పైకి త్రిప్పు; ~ *over*, (వ్యక్తి మొ.వారిని) తలక్రిందుగా త్రోసివేయు. ~LESS a.

keel^2, n. చదునయిన అడుగు గల యొకరకపు ఓడ; అట్టి ఓడ మోసికొనిపోవు మొత్తము (బరువు).

keelson. See KELSON.

keen^1, n. ఐర్లండులో అంత్యక్రియలు జరుపునపుడు ఏడ్చుచు పాడెడి పాట.

keen^2, v.i. & t. ఏడ్చుచు అంత్యక్రియలు జరుపునపుడు పాడెడి పాటను పాడు; ఇట్లు (వ్యక్తిని గూర్చి) దుఃఖించు; రోదన స్వరముతో పలుకు.

keen^3, a. వాడి మొనగల; నిశితమయిన, పదునైన (కొన మొ.నవి) తీవ్రమయిన, తీక్ష్ణమైన, చొచ్చుకొనిపోయెడి, గాఢమయిన, (ధ్వని, కాంతి మొ. నవి); సుమారుగా గట్టిపడిన (మంచు); కఠినమయిన, తీవ్రమైన (బాధ మొ. నవి); (వ్యక్తి, కోరిక, అభిరుచులకు సంబంధించిన) ఆతురతతోకూడిన (colloq. *on* thing, *on doing*; ~ *as mustard*, అమితోత్సాహము గల); (కన్నులు, దృష్టి, వాసనలకు సంబంధించిన) వాడియైన, చురుకయిన, అత్యంత సున్నితమయిన; బుద్ధి సంబంధిగా తీక్ష్ణమయిన; ~*-set*, ఆకలిగొన్న, ఆతురతతో కూడిన (*for*). ~LY^2 adv., ~NESS n.

keep[1], v.t. & i. **1.** గౌరవించు, పాటించు, నిలుచు (చట్టము, వాగ్దానము, విశ్వాసము, ఒడంబడిక, ఏర్పాటు; ~ *the* PEACE). **2.** (విందు, ఉత్సవము మొ. వానిని) జరుపు. **3.** (వ్యక్తి, కోట, నగరము మొ.వానిని ఫుట్‌బాల్‌లో గోలు మొ.వానిని) కాపాడు, రక్షించు, (as *God ~ you !*). **4.** అధీనము చేసికొను; అట్టిపెట్టుకొను, పోగొట్టు కొనకుండు. **5.** (గృహాదులను) క్రమపద్ధతిలో నిర్వహించు (~ *open house*, వచ్చిన వారినందరిని ఆదరించు), (దుకాణము మొ. వానిని) నిర్వహించు; (దినచర్య ఖాతాలను, పుస్తకములను) అవసరములైన వివరములతో నింపి నిర్వహించు. **6.** (కుటుంబము మొ. వానికి) ఆధారము లేదా జీవనము కల్పించు; (ఆవులు, తేనెటీగలు మొ. వానిని) కలిగి యుండు మరియు నిర్వహించు; ఒకతెను ప్రియురాలిగా ఉంచుకొను. **7.** (సరుకును) అమ్మకమునకు సిద్ధముగా ఉంచు. **8.** ~ COMPANY[1], PACE, STEP, LOOK[1] *out*, TIME, WATCH[1], WICKET (also abs., వికెట్ కీపరుగా పనిచేయు). **9.** సరియయిన లేదా ఒక నిర్దిష్టమైన స్థితిలో నిలిపియుంచు (తరచుగా ప్రత్యేకార్థములలో ప్రయుక్తమగును, as ~ *the* BALL[1] *rolling*, POT *boiling*, one's HAIR *on*, one's HEAD[1]; ~ one's *balance*, మనఃస్థిమితమును కోల్పోవకుండు, lit. & fig.). **10.** (వ్యక్తిని ఖైదు, అధీనము మొ.వానిలో) నిర్బంధించు (person *in* prison, *in* custody etc.); (వ్యక్తి, వస్తువు మొ. వారి(ని)ని పని చేయకుండ) ఆపు, అడ్డగించు (person, thing, one*self*, *from* doing, *from* thing); పాల్గొనకుండు. **11.** (వస్తువును భవిష్యత్తు మొ.వాని కొరకు) దాచిపెట్టియుంచు (thing *for* future time etc.). **12.** దాచు, as ~ one's COUNSEL[1], *a secret*. **13.** (మార్గమును, పద్ధతిని) అనుసరించియుండు (~ *track of*, పద్ధతి ననుసరించు లేదా పరిణామమును గమనించు). **14.** (ఒకని శయ్యమీద, గదిలో, ఇంటిలో) ఉండు, ప్రతికూల పరిస్థితులందు కూడ (గుర్రపు జీను, (రణ)రంగము, రంగస్థలము, స్వస్థానము మొ.వానిలో) తన స్థానమును నిలిపిఉంచుకొను; ~ one's *feet*, పడిపోకుండ నిలబడు; ~ HOUSE; (ఇంటి పట్టునసే) ఉండుట మొదలుగా, || (colloq., esp. Camb. Univ.) నివసించు, ఉండు, as *where do you ~?*. **15.** నిర్దిష్ట స్థితిలో ఉండు, as ~ *in good health*. ~ *in* TOUCH *with*, ~ *cool*, (colloq.) ~ *friends*. **16.** నిర్దిష్టమయిన వైపునకు, మార్గములో లేదా కార్యమునకు (పయనము మొ. వానిని) సాగించు, as ~ *straight on for two miles*, *she ~s giggling*. **17.** (ఆహారాదులు మొ. వి) మంచి స్థితిలో ఉండు; (fig.: వార్తలు మొ. వానికి సంబంధించి) తర్వాతి అవకాశము కొరకు దాచిపెట్టుకొన్నట్లుగా అంగీకరించు. **18.** ~ (work, cause to work, persistently) *at*; ~ *from*, వైదొలగియుండు; ~ *to*, (పద్ధతికి, వాగ్దానమునకు) కట్టుబడియుండు, అంటిపెట్టుకొనియుండు; ~ (thing etc.) *to* one*self*, ఇతరులతో పంచుకొన నిరాకరించు; ~one*self to* one*self*, సమాజమును తప్పించుకొను. **19.** ~ *away*, రాకుండ మాను (రాకను తప్పించుకొను), రాకుండ చేయు (రాక నడ్డగించు); ~ *back*, అభివృద్ధిని కుంటుపరుచు, దాచు, సాగనీయకుండు; ~ *down*, లోబరచుకొని ఉంచు, మొత్తము పెరుగకుండ చూచు, (mil.) పోరాడుటలో క్రిందుగా పడియుండు; ~ *in*, (అనుభూతి మొ.వానిని) అదుపులో ఉంచుకొను, (విద్యార్థిని) బడిగంట అయిన పిదప నిర్బంధించు, ~ (fire) burning, (intr.) ఇంటిలోపల ఉండు, మంచి సంబంధములతో ఉండు (*with*); ~ one's HAND *in*; ~ *off*, నివారించు, (intr.) దూరముగ నిలిచియుండు; ~ *on*, పట్టి ఉంచు, ఉపయోగించుటను కొనసాగించు, చూపుటను కొనసాగించు; (intr.) (చేయుట) కొనసాగు; ~ *out*, ప్రవేశింపనీయకుండు; ~ *together*, కలిసిఉండు, కలిపిఉంచు; ~-*under*, స్వాధీనమందుంచుకొను; ~ *up*, (ఆత్మోల్లాసము, ధరలు మొ. వి) తగ్గకుండ నివారించు లేదా ఆపు, maintain (~ one's END[1] *up*; ~ *it up*, పట్టు సడలింపకుండు), ~ in repair, సమర్థమయిన లేదా సరియయిన స్థితితో ఉంచు, (~ *up appearances*; ~ *up your Greek*), (ఉత్తరప్రత్యుత్తరములు మొ. వానిని) నిర్వహించు, (వ్యక్తిని) రాత్రియందు కూర్చుండజేయు, (intr.) ధైర్యముతో నుండు, అధైర్యపడకుండు, నిలకడగా ముందుకు సాగు (~ *up with the Joneses*, ఇరుగుపొరుగు వారితో సమానతా సంబంధములను నెలకొల్పుకొనియుండు).

keep[2], n. (Hist.) గోపురము, బురుజు; జీవిక, దీనికొరకయిన ఆహారము, as *you don't earn your ~*; *for ~s* (colloq.), శాశ్వతముగా.

keeper, n. కృదర్థములలో; esp.: || = GAME[1]. ~, వస్తుప్రదర్శనశాల మొ.వాని సంరక్షకుడు; పిచ్చివాని వెంటనుండి కనిపెట్టి ఉండువాడు; ఉంగరము, ముఖ్యముగా వివాహాంగుళీయకము.

keeping, n. కృదర్థములలో; సంరక్షణ, బాధ్యత (అధీనము), as *in safe ~*, *in his ~*; పొందిక, ఏకీభావము (orig. esp. of painting) as *in*, *out of*, ~ (*with*); (attrib., or intr. part.) నిలువ ఉంచదగిన, as ~ *apples*; *~-*room*, కూర్చుండు గది, సాధారణముగా ముందుగది.

keepsake, n. దాత జ్ఞాపకార్థముంచుకొనిన వస్తువు; (attrib.) స్మృతిచిహ్నముగానున్న 19 వ శతాబ్దపు వార్షిక సారస్వత సంచికలు.

keeshond, n. చైనా కుక్కలను పోలిన ఒక జాతి డచ్చికుక్క. [Du.]

kef, keif, kief n. గంజాయి, భంగు మొ. వాని వలన కలుగు మత్తు లేదా కైపు; నిర్వ్యాపారానందము; కైపు కలుగుటకై పీల్చు గంజాయి మొదలగునవి. [Arab.]

keffiyeh, n. ఎడారి అరబీవాడు తలదుస్తుగా ధరించెడి రుమాలు. [Arab.]

kefir, n. విశలాంగులకొరకు ఉపయోగించెడి గుర్రపు పాలను పులియబెట్టి తయారుచేసిన పొంగెడి మద్యవిశేషము. [Caucas.]

keg, n. 10 గాలన్లలోపు పట్టెడి చిన్న పీపా.

kelp, n. ఒక విధమయిన సముద్రపునాచు; ఆ నాచు తాలూకు బూడిద.

kelpie, -py, n. (Sc.). ప్రయాణికులు మొ. వారిని నీటిలో ముంచుటద్వారా ఉల్లాసము పొందెడిదిగా ప్రసిద్ధినందిన అశ్వాకారపు నీటి దయ్యము.

kelson, keelson, n. ఓడ వెన్ను దూలమును ఓడ అడుగు పలకలను కలిపి కట్టిఉంచెడి దూలము.

kelt[1] etc. See CELT etc.

kelt[2], n. గుడ్డుపెట్టిన తర్వాతి salmon చేప లేదా జెల్లచేప.

kemp, a. ఉన్నిలోని ముతక వెండ్రుకలు. kempY[2] n.

ken[1], n. చూపుమేర, దృష్టిపారు దూరము, జ్ఞానమున కందునంతమేర, *in*, *out of*, *beyond*, one's ~.

|| **ken²**, v.t. చూడగానే గుర్తుపట్టు; (వ్యక్తి, వస్తువు, వాస్తవము మొ. వానిని) తెలిసికొను (person, thing, fact, *that* etc.).

kennel¹, n., & v i. & t. **1.** కుక్కలదొడ్డి, పెంపుడు కుక్కలను లేదా వేటకుక్కలనుంచు ఇల్లు, నీచవాసస్థానము. **2.** v.i. నీచవాస స్థానమున వసించు, నీచవాసస్థానమునకు పోవు; (v.t.) కుక్కల దొడ్డిలో (నీచవాసమున) ఉంచు.

kennel², n. మురికినీరుపోవు కాలువ, మురికి కాలువ.

kenosis, n. (theol.). ఏసుక్రీస్తు తాను అవతార మెత్తినపుడు దైవశక్తులను (కొంతభాగ మైనను) పరిత్యజించుట. kenOTIC a., kenoticISM(3) n. [Gk]

Kentish, a. కెంట్‌కు సంబంధించిన; || ~ *fire*, దీర్ఘ ప్రశంసాపరంపర, అనంగీకార ప్రకటన; ~ *man* (Medway కు పశ్చిమప్రాంతమున జన్మించినవాడు, opp. *man of Kent*, Medway కు తూర్పున జన్మించినవాడు); ~ *rag*, కెంట్‌లో దొరుకు గట్టి సున్నపు రాయి.

kentledge, n. (naut.). ఓడ పొర్లకుండ అడుగునవేయు పోతఇనుము.

kepi, n. ఫ్రెంచి సైనికుని ఒకవిధమయిన టోపీ.

Kepler's laws. See LAW¹.

kept. See KEEP¹.

keratin, n. కొమ్ములు, గోర్లు, మొ. వానికి మూలమయిన నత్రజనితో కూడిన పదార్థము.

keratose, a. & n. **1.** కొమ్ముపదార్థమునకు సంబంధించిన. **2.** n. ఒకదినుసు సముద్రపు పాచిలో భాగముగా ఏర్పడు కొమ్మువంటి పదార్థము.

|| **kerb**, ***curb**, n. **1.** పేవ్‌మెంటుకు కట్టిన రాతి అంచు; ~*-stone*, ఈ రాతి అంచులోని రాళ్ళలో నొకరాయి. **2.** (St. Exch. sl.). The STREET; ~*-stone broker* (స్టాక్ ఎక్స్చేంజ్‌లో సభ్యుడు కానివాడు); ~ *market*, స్టాక్ ఎక్స్చేంజ్‌లో జరుగని లేదా అది మూసివేసిన తర్వాత జరుగు వాటాల అమ్మకము (ఈ అమ్మకము జరుగు స్థలము).

kerchief, n. తలను మూసియుంచు బట్ట (రుమాలు); (poet.) చేతిరుమాలు. ~-ED² a.

kerf, n. కోయుట మొ. వాని వలన ఏర్పడు పగులు, ముఖ్యముగా రంపము కోయుట వలన ఏర్పడు పగులు; చెట్టు కొట్టివేయగా నేలపయిని నిలిచిపోయిన మూలముయొక్క అగ్రభాగము.

kermes, n. పూర్వము ఒక కాయ (berry) గా భావింపబడి నిత్యహరితమయిన ఓకు (ఇది దక్షిణ యూరప్ ఉత్తర ఆఫ్రికాలలో ఉండును) చెట్టునాశ్రయించియుండు *kermes ilicis*, అను మగపురుగుయొక్క చూలు దాల్చిన ఆడుపురుగు (దీనిని రంగువేయుటలో ఉపయోగింతురు); ఈ పురుగుల నెండబెట్టి తయారుచేయు ఎర్రని రంగుపదార్థము; సుర్మాకు సంబంధించిన అస్ఫాటికమయిన trisulphide, ప్రకాశవంతమయిన ఎర్రని రంగుకు సంబంధించినవి.

kermis, n. మిక్కిలి కోలాహలముతో ఆనంద ధ్యానముల వేడుకతో హాలెండ్ మొ. దేశములలో నియతకాలికముగాజరుగుసంత. [Du.]

kern(e), n. (hist.). తేలిక ఆయుధములను ధరించిన ఐర్లండుదేశపు పదాతి సైనికుడు; రైతు, పల్లెటూరివాడు. [Ir.]

kernel, n. కాయ, టెంక మొ. వానిలోనుండు (సాధారణముగా తినదగిన) మెత్తని గుజ్జు; విత్తులోని భాగము, e.g. గోధుమగింజ, అంకురకేంద్రము, (often fig. ముఖ్యభాగము).

kerosene, -ine, n. దీపములను వెలిగించు నూనె, కిరసనాయిలు అని వ్యవహారము.

Kerry, n. attrib. ~ *blue*, ఒకరకపు కుక్క జాతి.

kersey, n. పొడుగు ఊలుతో నేసిన ఒకరకపు ముతకగుడ్డ.

kerseymere, n. మేలురకపు ఉన్నిగుడ్డ; (pl.) ఈ గుడ్డతోకుట్టిన పంట్లాము.

kestrel, n. చిన్న డేగజాతి.

ketch, n. రెండు తెరచాప కొయ్యలుగల ఒక రకమయిన ఓడ.

ketchup, n. కుక్కగొడుగులు, టమోటాలు మొ. వాని రసముతో తయారుచేయు వ్యంజనము లేదా ఉపదంశము (పులుసుకూర).

ketone, n. కీటోన్, కార్బనిక రసాయన సంయోగపదార్థములలో ఒకతెగకు చెందినది.

kettle, n. నీళ్ళను మరగబెట్టుటకు ఉపయోగించెడి పొడుగు గొట్టము పిడిగల, సాధారణముగా లోహసంబంధమయిన పాత్ర; FISH¹-~; *a pretty ~ of fish*, వికార పరిస్థితి; ~*-drum(mer)*, ఢంకావంటి వాద్య విశేషమును వాయించువాడు; ~*-drum*, ఢంకావంటి వాద్యము; సాయంత్రమున జరుగు విశేషమైన టీపార్టీ; ~*-holder*, వేడెక్కిన కెటిల్ పిడిని కాలకుండ పట్టుకొనుట కుపయోగించు చిన్న గుడ్డ. ~FUL(2) n.

kevel, n. (naut.). ఓడలో త్రాళ్ళుకట్టుటకు జతలు జతలుగా బిగించియుంచబడు గూటము, మేకు.

Kew Gardens, n. pl. లండనులోని Kew ప్రాంతములోనున్న జాతీయ వృక్షోద్యాన వనములు.

key¹, n. **1.** తాళపుచెవి, బీగము (సాధారణముగా ఇది ఇనుముతో చేయబడినదై యుండును); *get, have, the ~ of the street*, రాత్రికి మూసియుంచబడు, నిరాశ్రయమగు, వీధిలో గడపవలసివచ్చు; MASTER¹ ~. **2.** *House of Keys*, శాసన నిర్మాణమున ఓటొనగుశాఖ, *St Peter's ~s* రోమను కేథలిక్ మతాధికారి చేతులందు ధరించెడి సిలువ ఆకారములోనున్న తాళపు చెవులు. **3.** ఒకదానికై అవకాశమిచ్చెడి, ఒకదాని యవకాశమును ఆటంకపరిచెడి; *golden, silver, ~*, లంచముగాఉపయోగపడు డబ్బు. **4.** (pl.). పోపుకు సంక్రమించిన క్రైస్తవ మత సంస్థాధికారము, ముఖ్యముగా తాళపుచెవుల పైని అధికారము. **5.** సముద్రము, భూప్రాంతము మొ. వానిని అదుపులో నుంచుకొనుటకు వీలయిన కీలకప్రదేశము. **6.** పరిష్కారము, వివరణ, విదేశీగ్రంథపు మక్కికి మక్కి అనువాదము; గణితసమస్యలు మొ. వాని పరిష్కారగ్రంథము; సాంకేతికభాగము నర్థము చేసికొనుటకు వీలగు పదములు లేదా పద్ధతి (also ~ *word*). **7.** (Mus.) ఒక స్వరముపై నాధారపడి మరియు ఒకదానితో ఒకటి నిశ్చిత సంబంధము గల రాగపద్ధతి; (fig.) ఆలోచన సరణి, భావప్రకటన పద్ధతి; ~ *note*, ప్రధాన స్వరము, (fig.) ప్రచలిత భావము. **8.** రెండు వస్తువులను విడదీయుటకు మధ్యలో చొనుపు కొయ్య లేదా లోహపు ముక్క. **9.** గోడమీద రంగు నిలుచుటకుగాను ముందుగా పూయుపూత. **10.** పియానో, ఫ్లూట్ మొదలగు వాద్య విశేషములను వాయించునపుడు వ్రేలిచే నొక్కబడు మీట; టైపు యంత్రమందలి ఇట్టి మీట. **11.** స్క్రూలను, మేకులను, నట్టులను ఇంకను ఇతరములను పట్టుకొను సాధనము. **12.** ~*board*, పియానో మొ. వానిలోని మీటలుండు ఫలకము; ~*-bugle* (ధ్వనుల సంఖ్యను పెంచుటకుగాను మీట అమర్చినట్టిది); ~*hole*

(బిగమును చొనుపు రంధ్రము); ~ *industry*, ఇతర పరిశ్రమల కాధారభూతమగు పరిశ్రమ, e.g. coal-mining; dyeing; ~ *map* (పూర్తి దేశపటమును క్లుప్తీకరించుటకు వేసిన రేఖామాత్ర దేశపటము); ~ (*move*),(chess) సమస్యా పరిష్కారమున వేయు మొదటి యెత్తు; ~-*ring* (తాళపుచెవుల గుత్తి); ~-*stone*, ఆర్చి నిలుచుటకు (మధ్య) వేయు ప్రధానమగు రాయి, (fig.) దేనిమీద నంతయు నాధారపడియుండునో అట్టి కీలకసూత్రము. ~LESS a.

key², v.t. గుండుసూది (అల్పి) బోల్టు మొ. వానితో బిగించు (often *in*, *on*, etc.); (పియానో మొ.వాని) తంత్రుల స్వరస్థాయిని క్రమపరచు; (ప్రత్యేక నియతకాలిక పత్రిక యందలి ప్రకటనను సాధారణముగా చిరునామా స్వరూపమును మార్చుటద్వారా అందే జవాబులను గుర్తుపట్టు రీతిని మాటలనెన్ను; (fig.) ~ *up*, (వ్యక్తికి) పురెక్కించు (person *to* do, *to* condition etc.), స్థాయినిపెంచు, (ఉపహారానుయోగ ప్రయత్నములను) అధికముచేయు లేదా పెంచు.

key³, n. పల్లముగానుండు ద్వీపము, నీటిలో నుండు రాతిగట్టు.

khaddar, n. ఖద్దరు.

khakan, n. = KHAN¹.[Turk.]

khaki a. & n. 1. ఖాకీరంగుగానున్న, దుమ్ము రంగుగానున్న, మందపు పసుపువన్నెగల. 2. n. దక్షిణ ఆఫ్రికా యుద్ధమునుండి బ్రిటిషు సైనికు లుపయోగించెడి నూలు లేదా ఉన్ని గుడ్డ. [Hind.]

khalifa, khalifat, nn. = CALIPH(ATE).

khamsin, n. మార్చి, ఏప్రియల్, మే నెలలో సుమారు 50 రోజులపాటు ఈజిప్టులో వీచు దక్షిణ లేదా ఆగ్నేయ పవనము. [Arab.]

khan¹, n. మధ్య ఆసియా, ఆఫ్ఘనిస్తాన్ మొ. వానిలోని పాలకులకు, అధికారులకు గల బిరుదు; (hist.) టర్కీ తార్తారు,మంగోలియా జాతుల సర్వాధికారి మరియు మధ్యయుగము లోని చైనా చక్రవర్తి. ~ATE¹(1) n.

khan², n. బిడారులు దిగు సత్రము. [Arab.]

kheda, keddah, n. ఏనుగులను పట్టుకొనుటకు బెంగాలు మొ. చోట్ల నుపయోగించెడి ఆవరణము.[Hind.]

Khedive, n. (hist.). క్రీ.శ. 1867 లో తుర్కీ ప్రభుత్వముచే ఇస్మాయిల్ పాషాకు ఈయబడి క్రీ.శ. 1914 లో రద్దయిన ఈజిప్టు రాజప్రతినిధి బిరుదు. khediv(I)AL aa.

khi, n. గ్రీకు అక్షరము (*X*, χ) = దకారోచ్చారణగలది. [Gk]

khidmutgar, n (హిందూదేశములో)భోజనపు బల్ల యొద్ద వడ్డనమొనర్చు సేవకుడు. [Urdu]

khilafat, n = KHALIFAT; (hist.) ~ *agitation*, క్రీ.శ. 1914-18 యుద్ధమున ముస్లిములశక్తి నష్టముకాగా కల్గిన మహమ్మదీయుల కోపకారణము మూలముగా మరియు సమకాలీన హిందువుల అసంతృప్తి వలనను బ్రిటిషు ప్రభుత్వమునకు వ్యతిరేకముగా హిందూదేశములో ఏర్పడిన ఉద్యమము.

|| **kibble¹**, n. గనులలో ఇనుమును పైకిలాగుట కుపయోగించెడి బకెట్టు.

|| **kibble²**, v.t. మొరుముగా విసరు.

kibbutz, n. ఇజ్రాయిలులో సామూహిక వ్యవసాయకేంద్రము. [Heb.]

kibe, n. కాలిమడమలందు చలివలన పగిలి ఏర్పడిన పుండ్లు; *tread on* one's ~*s*, ఆతని అనుభూతులను గాయపరుచు.

kibitka, n. ఉన్నిగుడ్డతో కప్పబడిన తార్తారుల వర్తులాకారపు గుడారము; తార్తారుల కుటుంబము; రష్యావారుపయోగించు పై కప్పుగల మంచుబండి. [Russ.]

*kibitzer, n. (colloq.). అనవసరపు జోక్యము కలిగించుకొను వ్యక్తి, ఉచితపు సలహాలనిచ్చు వాడు, పేకాటను (చీట్లాటను) వెనుకనుండి పరిశీలించువాడు. [Yiddish]

kiblah, n. మహమ్మదీయులు ప్రార్థన సమయమున లక్ష్యీకరించు దిక్కు (మక్కాలోని ఆలయము). [Arab.]

kibosh, n. (sl.). అర్థమిని భాషణము, దగా, మోసము; *put the* ~ *on*, తలమీదకొట్టు.

kick¹, n. తన్నుట; (colloq.) ప్రతిస్పందన శక్తి, ఉల్లాసము, (*has no* ~ *left*); (colloq.) పారవశ్యగుణము, కైపు (*has some* ~ *in it*); DROP¹-, PLACE-, ~; *more* ~*s* (కాఠిన్యము) *than halfpence* (దయ);తుపాకీ పేల్చునపుడు వెనుకవైపునకు వచ్చు అదురు; (footb.) *good*, *bad*, etc., ~ (తన్నువాడు), ~-*off*, ఆట ఆరంభించుచు బంతినితన్నెడి తన్ను; ~-*starter*, మోటారుసైకిలును త్రొక్కి లేదా తన్ని బయల్దేరతీసెడి కడ్డీ.

kick², v.i. & t. 1. కాలితో తన్నుకొను; ~ *against the pricks*, కష్టమునకోర్చి నిరోధించు. 2. చికాకు అసహ్నత మొ.వానిని ప్రదర్శించు (*against*, *at*, proposal, treatment). 3. కాలితోతన్ను; (sl.) ~ *the bucket*, చనిపోవు; ~ one's HEELs. 4. తన్నుటచే (వస్తువును) నడపు,కదలు్చు.5. (footb.).తాపు (తన్ను)చే గోలుచేయు. 6. తీవ్రముగా తృణీకారముతో త్రోసివేయు (*out*, *downstairs*, etc.; ~ one *upstairs*, fig., ప్రభువట్టము నిచ్చి లేదా నామమాత్రపు పదవినిచ్చి అతనిని పరిత్యజించు. 7. ~ *off*, (చెప్పులను) కాళ్ళతో దూరముగా తన్ని విసిరివేయు, (footb.) ఆట మొదలిడు; ~ *up*, (దుమ్ము) రేపు, గోలచేయు, ధ్వనిచేయు, ~ *up* its *heels* (స్వారి గుర్రమునకు సంబంధించి); ~*ing-strap*(బండి గుర్రము తన్నకుండుటకై బిగించిన బెల్టు).

kick³, n. గాజుసీసా అడుగుభాగమున నుండు నొక్కు, పల్లము.

kicker, n. కృతఘ్నములలో; ముఖ్యముగా తన్ను గుర్రము.

kickshaw, n. (సాధారణముగా అవమాన ద్యోతకముగా) వంటకములో విచిత్రమయిన భోజనపదార్థము; ఆటవస్తువు, అల్పవిషయము.

kid¹, n., & v.t. & i. 1. మేకపిల్ల; బూటులు మొ. వి తయారుచేయుట కుపయోగించెడి దాని చర్మమునుండి లభించిన తోలు; *the Kids* or *Kid*, Auriga లోని మూడు చిన్ని నక్షత్రములు; (sl.) శిశువు, పసిబిడ్డ, ~dY³ n.; ~-*glove* (adj.), మిక్కిలి నాజూకయిన, అత్యంత సుకుమారమైన, అనుదినము చేయవలసిన పనిని తప్పించుకొను. 2. v.t. ఈను, పిల్ల నుకను; (v.i.) పిల్లవేయు.

kid², v.t., & n. (sl.). ఎగతాళికి మోసపుచ్చు, దగా చేయు; n. తమాషా, దగా, మోసము.

kid³, n. కొయ్యతో చేసిన చిన్న తొట్టి; (పూర్వము) నావికుని భోజనపు తొట్టి.

Kidderminster, n. Worcestershire లోని పట్టణము; ~ *carpet*, (విభిన్న వర్ణములు గల రెండు గుడ్డలను కలిపి కుట్టుటవలన తయారయిన యందమయిన తివాచి).

kiddle, n. నదిలో చేపలు పట్టుటకు వీలుగా వేయు వలలు మొ.వాని తోడి ముఖద్వారము గల యడ్డుకట్ట; సముద్రపుటొడ్డున కొయ్య వలల ఏర్పాటు.

kidnap, v.t. (పసిబిడ్డను) దొంగిలించు; (వ్యక్తిని) బలాత్కారముగా ఎత్తుకొనిపోవు. ~pER¹ n.

kidney, n. (pl. ~*s*). మూత్రపిండము; ఆహారముగా వాడు గొర్రె, పశువు మొ వాని మూత్రపిండము; స్వభావము, as *a man of that* ~, *of the right* ~; (~ *potato*) కోడిగ్రుడ్డు ఆకారపు బంగాళాదుంప; || ~ *bean*, (1) పొట్టిగా ఉండు ఫ్రెంచి చిక్కుడు కాయ, (2) సిందూర వర్ణ పుష్పములు గల చిక్కుడు పాదు.

kief, See KEF.

kie-kie, n. బుట్టలు మొ.వానినల్లుట కుపయోగించెడి ఆకులు గల న్యూజిలండ్‌లోని ఒక రకపు లత. [Maori]

kier, n. చలువ చేయుట మొ.వాని కొరకు బట్టల నుడుకబెట్టెడితొట్టి.

kieselguhr, n. డైనమెట్ తయారీలో నైట్రోజన్ శోషకముగా మరియు మెరుగు పెట్టుటకు వాడు సముద్రపు పాచి.

Kikuyu, n. తూర్పు ఆఫ్రికాలో బంటు భాషా వ్యవహర్త, లేదా ఆ వ్యవహర్తయొక్క భాష, బంటుభాష మాట్లాడు ప్రజ; ఇతర క్రైస్తవ సంప్రదాయములవారిని దైవ ప్రసాదమునకు అర్హులని అంగీకరించు విషయమై ఆంగ్లికన్ చర్చిలో క్రీ.శ. 1913 లో తలయెత్తిన వివాదము.

kilderkin, n. 16 లేదా 18 గాలన్ల ద్రవపదార్థము మొ. నవి పట్టెడి పీపా; కొలతగా ఇది.

kill¹, v.t. & i. **1.** చంపు (~ *two birds with one stone*, ఏకకాలమున రెండు ప్రయోజనములను సాధించు); (రోగము, దుఃఖము; ఆఘాతము, పానీయము, విషము మొ. వానికి సంబంధించి) చావును కలిగించు: ~ *off*, (అనేక వ్యక్తులను) చంపుటద్వారా (పీడ) వదల్చుకొను. **2.** (Abs., esp. sport.) వధించు. **3.** (Intr., quasi-pass.) చంపబడి ఎక్కువ మాంసమునుపొందు, as ***pigs do not ~ well at that age***. **4.** కల్పితగాథ మొ. వానిలో చనిపోయినట్లుగా చిత్రించు, as ~ *your villian in the last chapter*. **5.** (మొక్క, రోగము మొ.వాని) చేతనత్వమును నాశముచేయు; (అనుభూతులు మొ. వానిని) అంతమొందించు. **6.** (రంగు మొ. వానిని) పోల్చి చూపుటద్వారా భేదాదులను తటస్థీకరించు. **7.** కాలక్షేపముచేయు. **8.** ప్రశంసా వినోదాదులచే (వ్యక్తిని) ముంచెత్తు; (*got up to* ~, ఆకర్షకముగా దుస్తులు ధరించు). ~ING² a., ~ingLY² adv. **9.** (lawn tennis) తిరిగిరాని రీతిని (బంతిని) కొట్టు; (footb.) (బంతిని) పూర్తిగా ఆపివేయు. **10.** (పార్లమెంటులో బిల్లు) వీగిపోవునట్లుచేయు (సాధించు). **11.** ~ *with kindness*, అధిక దయతో ప్రాణములుతీయు, పొరపడిన జాలిచే హానిచేయు; ~*-devil*, నీటిలో తిరుగు నట్లమర్చిన (కృత్రిమపు) ఎర; ~*joy*, సాంఘికానంద సమయమున విషాదము కల్గించు వ్యక్తి: ~*-time*, n. & a., కాలక్షేపముకొరకయిన (వృత్తి).

kill², n. వధ, హత్య; వేటకాడు చంపిన జంతువు.

killer, n. చంపువాడు, చంపునది; ఖూనీలు చేయు మొరటువాడు; HUMANE~; ~ *whale*, తిండిపోతయిన తిమింగలము.

killick, -ock, n. ఓడ లంగరుగా వాడెడి బరువయిన రాయి; చిన్న లంగరు.

kiln, n. ఆవము; *lime-*~, సున్నపుబట్టీ; *brick-*~, ఇటిక ఆవము; ~*-dry*, v.t., ఆవములో కాల్చు.

kilo, n. (pl. ~*s*).Abbr.for KILOGRAM(ME), KILOMETRE. [F]

kilo- in comb., వేయి, as: ~ *cycle*, సెకనుకు వేయిమార్లు స్పందించు(నిస్తంత్రీతరంగ) ప్రమాణము; ~*gram(me)*, వేయిగ్రాముల బరువు; ~*grammetre(-ter)*, ఒక కిలోగ్రాము బరువును ఒక మీటరు ఎత్తుటకవసరమగు శక్తి; ~*litre*, ~*liter*, వేయిలీటర్ల కొలత; ~*metre*, ~*meter*, వేయిమీటర్ల దూరము; ~*metric(al)* aa.; ~*ton*, వేయిటన్నుల T.N.T. తో సమానమగు ప్రేలెడిశక్తి; ~*watt*, వేయివాట్లు.

kilt¹, v.t. శరీరముచుట్టు (స్కర్ట్‌ను) బిగించి కట్టు; నిలువుగా కుచ్చిలుపోయు.

kilt², n. నడుమునుండి మోకాలువరకు ఉండి ఉన్నిగుడ్డతో తయారయిన మగవారు ధరించెడి దుస్తు విశేషము; పిల్లలచే బాలికలచే ధరింపబడెడి ఇట్టి దుస్తు. **kiltie** n., ఇట్టి దుస్తు ధరించిన సైనికుడు.

***kilter, ke-**, n. సుకర్మకరణక్రమము (*out of* ~, సరిగా పనిచేయకుండుట).

kimono, n. (pl. ~*s*). జపానుదేశస్థులు ధరించెడి ఒకరకపు అంగీ; ఈవిధమయిన బరోపీయుల దుస్తువిశేషము. [Jap.]

kin, n. & a. జ్ఞాతిత్వము, బంధుత్వము, కుటుంబము, as *comes of good* ~; బంధువులు; KITH & ~; (pred. adj.) గోత్రసంబంధియయిన, as *we are* ~, *he is* ~ *to me*; *of* ~, రక్తసంబంధమైన, (fig.) నడవడినిపోలిన; *near of* ~, సన్నిహిత సంబంధమైన: NEXT of ~. ~LESS a.

-kin, suf. అల్పార్థద్యోతక పరప్రత్యయముగా నిది వ్యవహరింపబడుచున్నది; ప్రాచీన వ్యక్తి నామములలో నిది ప్రయుక్తము,as *Malkin, Perkin, Simkin*; *Lambkin* పదమాంగ్లమున ఇప్పటు వ్యవహారములో కలదు.

kinchin, n. (cant). శిశువు, బిడ్డ; ~*lay*, అజ్ఞలపై పిల్లలు పంపబడినప్పుడు వారినుండి ధనమును తస్కరించు (దొంగిలించు) ఆచారము.

kincob, n. బంగరు లేదా వెండి జరీబుటావేసిన హిందూదేశములో తయారయిన పట్టుబట్ట. [Urdu]

kind¹, n. **1.** జాతి, వర్గము, as *human* ~, *the rabbit* ~. **2.** తరగతి, విధము, విభేదము, as *of what* ~ *is it? of a different* ~; *something of the* ~, చింతిత వస్తువునుపోలిన యత్కించిద్వస్తువు; *nothing of the* ~, అనుకొన్నదానిని పోలని; (derog.) *we had coffee of a* ~ (కాఫీ నామానర్హమయినదానిని మేముపొందితిమి). **3.** (eccl.). ప్రభు (క్రీస్తు) భోజనమునందలి రెండు వస్తువులలో ఒక్కొక్కటి. **4.** (స్థాన విపర్యయ వాక్యనిర్మాణమున) *what* ~ *of tree is this?*, of what ~ is this tree?, *this is the* ~ *of thing I meant* (a thing of the ~ I meant); (colloq.) *these* ~ *of men* (men of this ~) *annoy me*. **5.** (వదులు, అస్పష్టత, అతిశయోక్తి మొ. వానిని సూచించునపుడీ శబ్దముపయుక్తమగును) *he is a* ~ *of stockbroker, of millionaire, felt a* ~ *of compunction*; (colloq.) *I* ~ *of* (కొంతవరకు) *expected it*. || **6.** (arch.). ప్రకృతి, as *the law of* ~; వ్యక్త్యాదుల స్వభావసిద్ధమయిన మార్గము, రీతి. as *they act after their* ~. **7.** స్వభావము, గుణము. as *they differ in* ~ (పదములో మాత్రమేకాక). **8.** *In* ~, (చెల్లింపునకు సంబంధించి) ధనరూపమునకాక వస్తురూపమున, (తిరిగి చెల్లింపుకు సంబంధించిన, fig.) *repay his insolence in* ~ (అదేరీతిని).

kind², a. దయగల; (వ్యక్త్యాదుల యెడల) స్నేహపూర్వకమయిన; స్నిగ్ధమయిన, స్నేహశీలమయిన; ~*-hearted*, దయాహృదయముగల, జాలిగుండెగల. ~**ly¹** adv.

(ప్రార్థనలలో వినయపూర్వకముగాను ఆజ్ఞలలో వ్యంగ్యపూర్వకముగాను kindly పదము ప్రయోగింపబడును). ~NESS n.

kindergarten, n. ఆటవస్తువులు, క్రీడలు, విషయపాఠములు మొ. వానిద్వారా పిల్లలకు మానసిక వికాసము కల్గించెడి పాఠశాల. ~ISM n.[G]

kindle, v.t. & i. (జ్వాలను, నిప్పును, వస్తువును) జ్వలింపజేయు, వెలిగించు; (fig.) (మనో వికారాదులను) ప్రేరేపించు, (వ్యక్తిని పని చేయ) పురిగొల్పు; (intr.) మండు, నిప్పంటుకొను; (fig.) ఉద్రేకపూరితమగు, చలితమగు; ప్రకాశింపజేయు, ప్రకాశవంతమగు; వెలిగించు (often *up*). kindlING[1] n., (esp. sing. or pl.) నిప్పునంటించుటకయిన చిన్న కొయ్య.

kind|ly[2], a. దయగల; (వాతావరణాదులకు సంబంధించిన) ఆహ్లాదదాయకమయిన, మనోరమమయిన, ఉల్లాసముకలిగించు; || (arch.) సహజసిద్ధమయిన, as *a ~y Scot.* ~ILY[2] adv., ~INESS n.

kindred, n. & a. 1. రక్తసంబంధము; (fig.) నడవడిలో పోలిక; బంధువులు. 2. adj. రక్తసంబంధముగల; సంబంధించిన, పోలిన, as *frost & ~ phenomena, ~ spirit.*

kine. See COW[1].

kinema, orig. form of CINEMA.

kinematic, a. & n. 1. బలముతోను ద్రవ్యరాశితోను సంబంధము కల్పింపబడని గతి సంబంధమయిన. 2. n. pl. దీని విజ్ఞానము. ~AL a.

kinematograph, -ic, -y. = CINEMATOGRAPH etc.

kinetic, a. & n. 1. గతిసంబంధమయిన, గతికారణమయిన. 2. n. pl. వస్తుచలనములకు దానిపై బలముగల శక్తులకు మధ్యనుండు సంబంధమును చర్చించు విజ్ఞానశాస్త్రము.

king[1], n. 1. రాజు. 2. (Hist.) *K~ Emperor,* (పూర్వము ఇంగ్లండు హిందూదేశములను పాలించెడి చక్రవర్తి; ఆస్ట్రియా హంగరీ చక్రవర్తి); *K~ Log, K~ Stork,* స్వేచ్ఛావాణిజ్య విధానము నతిగా అమలు జరుపు పాలకులు; *K~ of ~s,* దేవుడు, చాలమంది ప్రాచ్యదేశపు రాజులు ఆపాదించుకొనిన బిరుదు (రాజాధిరాజు); *K~ of Terrors,* మృత్యువు; *K~ Charles's* SPANIEL; || *K~'s* BENCH, BOUNTY, COLOUR[1], COUNSEL[1], ENGLISH, EVIDENCE[1], HEAD[1], HIGHWAY, PIPE[1], SHILLING, WEATHER; *K~ of the Castle,* పిల్లల ఆట. 3. ప్రముఖ వర్తకుడు మొ.వారు, as *fur, railway, ~.* 4. *~ of beasts,* సింహము; *~ birds,* గ్రద్ద. 5. ప్రశస్తమయిన (పండ్లు మొ. నవి). 6. (Chess) రాజు అను పావు, *~s bishop, knight, rook, pawn,* (చదరంగపుటాట మొదట రాజునొద్దనుండు ఆయా పావులు); (draughts) అన్ని గడులను దాటి ప్రతిస్పర్థి ముందుండు గడిచేరగనే పట్టము కట్టబడు పావు; (cards) రాజు బొమ్మ ఉండు పేక ముక్క (సాధారణముగా విలువలో ఆసు తర్వాతది). 7. *~bird,* స్వర్గములో ఒక రకమయిన పక్షి, అమెరికాలో నుండు దానరి పిట్ట; *~bolt,* పెద్ద బోల్టు; *~-crab,* గుర్రపు నాడాను పోలిన సముద్రపు జీవి; *~craft,* రాజనీతి నైపుణ్యము, రాజనయవిద్యా నైపుణ్యము; *~cup,* ఒకరకపు పసుపువన్నె పూలుపూయు మొక్క; *~-fisher,* చేపలను పట్టి తినెడి ఒకరకపు చిన్న పిట్ట; *~maker,* రాజులను స్థాపించువాడు, నాల్గవ హెన్రీ కాలములోని Earl of Warwick; || *K~ of Arms,*College of Arms కు చెందిన అయిదుగురు ముఖ్యులయిన heralds లో (ప్రతి)ఒక్కడు; *~pin,* = *~bolt,* also fig.; *~post,* ఇంటికుండు ముఖ్యమైన దూలము; *~'s evil,* రాజుగారి స్పర్శ వలన నయమగునని యొకప్పుడు భావింపబడెడి గ్రంథుల వాపు, మలబద్ధము మొ. లక్షణాలు గల గండమాల అను వ్యాధి; *~'s peg,* షాంపేన్ బ్రాందీల మిశ్రమ పానీయము; || *K~'s Roll,* (మాజీ సైనికులకు ఉద్యోగములు సమకూర్చగలవారి జాబితా). ~-LESS, ~LIKE, ~LY[1],aa., ~liNESS, ~SHIP(1), nn.

king[2], v.i. & t. రాజుగా వ్యవహరించు, ఏలు, పాలించు, *~ it;* (వ్యక్తిని) రాజుగా చేయు.

kingdom, n. ఏకరాజాధీన దేశము; *United K~,* బ్రిటిషు రాజ్యము మరియు ఉత్తర ఐర్లండు; రాజునకు లోబడియున్న దేశము; దైవరాజ్యము, *the ~ of heaven,* స్వారాజ్యము; దేశము; ప్రకృతి ప్రదేశము, esp. *animal, vegetable, mineral, ~;* (sl.) *~-come,* పరలోకము. ~ED[2] a.

king|let, n. చిన్న రాజు (usu. derog.); ~LING[1] n.; బంగరు శిఖ గల పిట్ట.

kink, n., & v.i. & t. 1.తిరగ,గొలుసు,త్రాడు మొ.వానిలో ఏర్పడు మెలిక; (fig.) విపరీత మానసికస్థితి. 2. v i (త్రాటికి సంబంధించిన) మెలికపడు (v.t.) (త్రాడును) మెలివేయు. ~Y[2] a.

kinkajou, n. (రాత్రులందు సంచరించు) పెద్ద తోక కలిగిన ఒకరకపు జంతువు.[F]

kinnikinic, n. పొగాకుకు బదులుగా కాని లేదా దానితో కలిపికాని ఉపయోగించు ఒకరకపు ఎండుటాకులు. [Algonquin]

kino, n. పలురకములయిన చెట్లనుండి తీసిన మందులలో ఉపయోగించెడి జిగురు (బంక).

kins|folk, n. pl. రక్త సంబంధులు. ~MAN, WOMAN, nn.

kinship, n. రక్తసంబంధము; పోలిక, సాదృశ్యము, స్వభావములో సాజాత్యము.

kintal, early form of QUINTAL.

kiosk, n. టర్కీ పారసీక దేశములలోని ఒక విధమగు వివృతమండపము; *Yildiz K~,* తుర్కీ సుల్తానుమహలు; వార్తాపత్రిక అమ్ముటకు కట్టెడి కట్టడము; పబ్లిక్ టెలిఫోన్ కట్టడము.

kip[1], n. తోలుగా ఉపయోగించెడి చిన్న జంతు చర్మము.

kip[2], n., & v.i. సర్వజనసామాన్య వసతి గృహము; బస; పడక; (v.i.) నిద్రించు.

kipper[1], n. ఋతుకాలమందలి మగసాలమన్ చేప; చీల్చి ఉప్పు మిరియములు మొ.వానిని కూరి పొగలోగాని ఎండబెట్టికాని నిలువచేసిన హెర్రింగు మొదలగు చేప.

kipper[2], v.t. సాలమన్, హెర్రింగు మొదలగు చేపలను చీల్చి ఉప్పు మిరియములు మొదలగు వానిని కూరి పొగలోగాని,ఎండలోగాని ఎండబెట్టి నిలువచేయు.

Kirghiz, a. & n. Caspian సముద్రతీరమున నివసించు మంగోలియన్ తెగకు చెందిన (వ్యక్తి, భాష).

|| **kirk,** n. (Sc. & north.) చర్చి; *K~ of Scotland,* ఇంగ్లండు చర్చికంటె భిన్నమైన స్కాట్లండు చర్చి; *~man,* స్కాట్లాండు చర్చి సిద్ధాంతము ననుసరించు సభ్యుడు; *~ session,* స్కాట్లండు చర్చిలోని క్రింది సభ.

kirsch(wasser), n.అడవి చెర్రి పండ్లరసముతో తయారుచేయు ఒకరకపు మద్యము.[G]

|| **kirtle,** n. (arch.). స్త్రీల గౌను లేదా పైన ధరించు చిన్న కోటు, పురుషుని కోటు.

kismet, n. అదృష్టము. [Turk.]

kiss¹, n. ముద్దు; (billiards) కదులు బంతుల తాకిడి; బదరీఫల విశేషము.

kiss², v.i. చుంబించు, ముద్దిడు (ముఖ్యముగా ప్రేమ మొ.వాని చిహ్నముగా); (ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన) ~ & *be friends*, రాజీపడు; (billiards, of ball) కదలు రెండు బంతులొకదానితో ఒకటి రాసికొనిపోవు; ~ *away*, ముద్దులతో కన్నీరు మొ.వానిని తొలగించు; ~ *the book*, (ప్రమాణము చేయునపుడు (శపథమొనర్చునపుడు) బైబులును ముద్దిడు; ~ *the dust*, ఓడుకరచు, వధింపబడు; ~ *the ground*, పూజాపూర్వకముగా సాష్టాంగపడు; (fig.) దాసోహమను; ~ *one's hand to*, ముద్దువిసురు; ~ *hands* or *the hand* (విధి సంబంధి వందనముగా లేదా పదవియందు నియమింపబడినపుడు సార్వభౌముని హస్తమును ముద్దిడు); ~ *the rod*, అణకువగా శిక్షను స్వీకరించు; ~*-in-the-ring*, యువతీయువకులు ఒండొరులను తరుముకొనిపోవుచు పరస్పరము ముద్దిడుకొనునట్టి యొక ఆట; ~*-me-quick*, నెత్తి వెనుకభాగమున నున్న టోపి, ముందుభాగమున ధరింపబడు వంకీ. ~ABLE a., ~*abLY²* adv.

kissing¹, a. కృదర్థములలో; ~*-crust*, రొట్టెలుచేయునప్పుడు ఒకరొట్టె మరొకరొట్టెకు అంటుకొనుటవలన అక్కడ ఏర్పడు మెత్తని పెచ్చు.

kissing², n. కృదర్థములలో; || ~*-gate*, (U లేదా V ఆకారపు చట్రములో అమర్చినది); ~ *kind*, స్నేహపూర్వకముగా.

kit¹, n., & v.t. & i. 1. కొయ్యతొట్టె; ప్రయాణములో కావలసిన సామానులను వేసికొనిపోవు పెట్టె; ప్రయాణముకొరకు కట్టిన సామాన్లమూట; పనివాడు వెంటతీసికొనిపోవు పనిముట్లు; ~*-bag* (సైనికుల లేదా ప్రయాణికుల సామాన్లుగల సంచి). 2. vb. సామానుసంచిని లేదా పెట్టెను సమకూర్చు, మూటముల్లెతో సన్నద్ధమగు (freq. *up*).

kit², n. Abbr. of KITTEN.

kit³, n. (now rare.). నాట్యాచారునిచే నుపయోగింపబడు చిన్న ఫిడేలు (సారంగి).

kit-cat, n. *K~ club*, రెండవజేమ్సు కాలమున స్థాపితమయిన Whig రాజకీయవేత్తల సంఘము; అందలి సభ్యుడు; ~ *(portrait)*, సగముకంటె తక్కువ పైభాగము (చేతులు కూడ) కనిపించు మనుష్యుని చిత్తరువు.

kitchen, n. వంటిల్లు; ~ *garden*, (పండ్లకూరగాయల తోట); ~*-maid*, వంటచేయు నౌకరు, వంటది; ~ MIDDEN; ~ *physic*, బలకరమయిన సమృద్ధాహారము. ~*-stuff*, వంటకు కావలసిన వస్తువులు, ముఖ్యముగా కాయగూరలు.

kitchener, n. || వంటయింటి పొయ్యి; వంటయింటిపై అజ్మాయిషీ చేయువాడు.

kitchenette, n. చిన్న వంటగది లేదా అర (ఇందు పాత్రలను కడుగుదురు).

kite, n., & v i. & t. 1. గ్రద్ద; పరుల కడుపుకొట్టి జీవించువాడు; గాలిపడగ; BOX²-~; *fly a* ~, (fig.) ప్రజాభిప్రాయము మొ. వానిని తెలిసికొనుటకు ప్రయోగముజరుపు; (commerc. sl.) సర్దుబాటు బిల్లు; (*fly a* ~, సర్దుబాటు బిల్లుద్వారా ద్రవ్యమును సేకరించు); (pl.) ఓడమీది మిక్కిలి ఎత్తైన తెరచాపలు (వీనిని మందమారుతము లున్నప్పుడే పైకెత్తుదురు); ~ *balloon*, సైనిక పరిశోధనలో వాడు ఒకరకపు గాలిగుమ్మటము; *K~-mark*, British Standard Institution వారిచే నంగీకృతమైన సామాన్లపై నున్న గృధ్రాకృతినున్న వాణిజ్య చిహ్నము. 2.v.i. గ్రద్దవలె ఆకాశమందెగురు; (v.t.) ఇట్లెగురవేయు, (commerc.) సర్దుబాటు బిల్లుగా మార్చు.

kith, n. ~ & *kin*, బంధుమిత్రులు.

kitsch, n. (ముఖ్యముగా నాటక) కళలోని చవుకబారు కృత్రిమ కళాసృష్టి. [G]

kitten, n., & v.t. 1. పిల్లికూన; చపలమైన పడుచు. 2. v.t. (పిల్లి) పిల్లలనుపెట్టు. ~ISH¹ a.

kittiwake, n. ఒకవిధమగు సముద్రపక్షి.

kittle, a. క్లిష్టమయిన, సున్నితమయిన, సులువుగా పరిష్కరింపరాని, ~ *cattle* (ముఖ్యముగా ~ fig. మనుషులు, వస్తువులు మొ. వారికి సంబంధించి).

kittul, kitool, n. ఒకవిధమయిన తాటిచెట్టు; ఆ చెట్టు మట్టలనుండి తీయు నల్లని బలమయిన నార. [Sinhalese]

kitty¹, n. పిల్లికూనకు ముద్దుపేరు.

kitty², n. కొన్ని రకముల పేకాటలలో నిధి; ఉమ్మడి నిధి.

kiwi, n.=APTERYX; || (sl.) వైమానిక దళములోని విమానయానముచేయని సైనికుడు; (colloq.) న్యూజిలాండు దేశీయుడు. [Maori]

Klaxon, n. విద్యుచ్ఛక్తి సాయముతో గట్టిగా మ్రోగు మోటారు హారన్. [P]

klepht, n. గ్రీసు దేశమును టర్కీవారు 15 వ శతాబ్దములో ఆక్రమించుకొన్న తర్వాత కూడ కొండలలో స్వతంత్రులుగా నుండిన గ్రీకు జాతీయులలో ఒకడు; దారులు కొట్టి దోచుకొను దొంగ.

klept|omania, n. అవసరములేకున్నను చౌర్యమునకు పురికొల్పు, ఆపుకొనరాని ధోరణి. ~MANIAC n.

klipspringer, n. దక్షిణ ఆఫ్రికాలోని చిన్న దుప్పి. [Afrikaans]

kloof,n.దక్షిణఆఫ్రికాలోని కొండలోయ [Du.]

kn-, ఇట్టి ప్రారంభముతో గల పదములన్నిట k ఉచ్చరింపబడదు.

knack, n. నేర్పుగా పని చేయుట యందలి సమపార్జితశక్తి; చతురోపాయము; యుక్తి. ~Y² a.

knack|er, n. || పనికిరాని గుర్రాలను కొని మాంసమునకై చంపు వ్యక్తి; ~ERY(3) n.; పాత యిండ్లను,ఓడలను,కలప మొ.వాని కొరకు కొనువాడు.

knag, n. కలపలోని ముడి, ఒక కొమ్మ చెట్టు మొదలితో సంధించు భాగము. ~gY² a.

knap¹, n. (dial.). కొండశిఖరము, మిట్ట, దిబ్బ.

knap², v.t. కంకర మొ. వానిని సుత్తితో (రోడ్లు లేదా భవనముల కొరకు) చితుకగొట్టు. ~pER¹(1,2) n.; (Bibl., dial.) తట్టు. దూరమగునట్లు కొట్టు.

knapsack, n. సైనికుడు లేదా యాత్రికుడు వీపుపై వ్రేలాడదీసికొను అత్యవసర వస్తువులుంచుకొను కాన్వాస్ లేదా తోలుసంచి. cf. RUCKSACK.

knapweed, n. మామూలు కలుపు మొక్క.

knar, n. చెట్టు మొదట గాని వేరుపై గాని బెరడుతో కప్పబడిన ఉబ్బెత్తుగా బయటికి వచ్చు ముడి వంటిది.

knav|e, n. ధూర్తుడు, మోసగాడు, టక్కరి, దొంగ. ~ERY(4), ~ishNESS, nn., ~ISH¹ a., ~ishLY² adv.; (cards) ప్రతి రంగులోను ఉండు బొమ్మలలో చిట్టచివరది.

knead, v.t. (పిండి, మన్ను మొ. వానిని) ముద్దగా పిసుకు; ఇట్లు పిసికి (రొట్టెలను, కుండలను) చేయు; (fig.) కలుపు; (కండరములు మొ. వానిని) పిసుకు. ~ABLE a., ~ER¹(1,2) n.

kneading, n. కృదర్థములలో; ~*-trough*,

పిండి పిసికెడు కొయ్యతొట్టి.

knee¹, n. **1.** మోకాలు, జానువు; *give a ~ to*, మోకాలి తండా వేసి రెండు రౌండ్ల మధ్య వస్తాదుకు ఆసరా ఇచ్చు, ద్వితీయుడుగా వ్యవహరించు; *on* one's *~s*, ప్రార్థన పూజాదులచే మోకరిల్లు; *bring* (person) *to his ~s*, (వ్యక్తిని) పాదాక్రాంతుని చేసి కొను, దాసోహమనిపించుకొను, స్వాధీనము (వశము) చేసికొను; *is on the ~s of the gods*, ఇంకను అనిశ్చితముగ నున్నది. **2.** దుస్తులో మోకాలిని కప్పు భాగము. **3.** కొయ్యతో కాని ఇనుముతో కాని తయారయిన కోణపు వంపులో ఉన్న మోకాలు ఆకృతిలో నుండు వస్తువు. **4.** *~-breeches*, (పొట్టి లాగు); *~-cap*, మోకాలిచిప్ప, జానుఫలకము, మోకాలిచిప్పను రక్షించెడి ఆచ్ఛాదనము; *~-deep*, మోకాలి లోతు, జానుదఘ్నము; *~-hole (table)*, మేజా యందు మోకాళ్ళు పెట్టుకొనుటకు వీలుగా ఏర్పరచిన రంధ్రము; *~ holly*, వృక్షవిశేషము; *~-joint*, మోకాలి కీలు, జానుసంధి, రెండువస్తువులను కలుపు కీలుబందు; *~-pan*, *~-cap*; *~-swell*, (అమెరికాలో organ మొ.వానితో) మంద్రతార స్థాయుల కొరకు మోకాలితో కదిపెడి ఒక మీట.

knee², v.t. మోకాలితో స్పృశించు; (చట్టము మొ. వానిని) మోకాళ్ళతో కట్టు; (colloq.) (ఇజారులను) మోకాళ్ళ యొద్ద ఉబ్బుగా ఉండునట్లుచేయు.

kneel, v.i. ప్రార్థనలోకాని (వ్యక్తియందలి) భక్తిచేకాని మోకరిల్లు.

knell¹, n. మరణానంతరముకాని అంత్యక్రియ లప్పుడుకాని మ్రోగించు ఘంటానాదము; (fig.) మృత్యువుయొక్కగాని సర్వనాశము యొక్కగాని అపశకునముగా తలపడెడి ప్రకటన, సంఘటన.

knell², v.i. & t. (arch.). మరణమప్పుడు గాని అంత్యక్రియలప్పుడుకాని గంట మ్రోగు; దుఃఖకరముగా ధ్వనించు; (fig.) అపశకునముగ ధ్వనించు; (v.t.) (మరణాదులను)గంట మ్రోగించి ప్రకటించు.

knelt. See KNEEL.

Knesset, n.ఇజ్రాయిలు పార్లమెంటు. [Heb.]

knew. See KNOW¹.

knickerbocker, n. (*K~*) న్యూయార్కువాసి; (pl.) ఒదులుగాఉండు పొట్టిలాగు.

knickers, n. pl. నిక్కరు, పొట్టిలాగు (colloq.); నిక్కరువలె ఉండెడి ఆడువారి డ్రాయరు.

knick-knack, nick-nack, n. ఇల్లు మొ. వానిలో ఉండు తేలికయిన కోమలములయిన బల్లకుర్చీ మొ. సామాను, మంచిదుస్తు,మంచి ఆహారము; చిన్న నగ. ~ERY(2,5) n., ~ISH¹ a.

knife, n. (pl. *knives*), & v.t. **1.** చాకు, కత్తి, as in *table~*, *carving-~*, మడత చాకు లేదా మడతకత్తి, as in *pocket-~* or PEN³ ~; (కసిగల వ్యక్తికి సంబంధించి) *get a ~ into* (person): *war to the ~*, భయంకరయుద్ధము; యంత్రము మొ. వానిలోని పదునుగల భాగము; *the ~*, శస్త్రచికిత్స, as *have a horror of the~*; *before you can say ~*, అతిశీఘ్రముగా, అకస్మాత్తుగా; *play a good ~ & fork*, కడుపునిండుగా మనసార భుజించు. **2.** *~-board*, (కత్తులను కడుగు బల్ల), (transf.) ‖ బస్సుపై ఉండెడి జంటబల్ల; *~-boy* (బల్లపైనుండు కత్తులను కడుగువాడు (శాలుడు)); *~-edge*, కత్తి లేదా చాకు అంచు, అటునిటుతిరుగు లోలకమును వహించు కీలకము, = ARETE; *~-grinder*, భ్రమాజీవి, కత్తులను సానపట్టువాడు; *~-machine*, (కత్తులను శుభ్రముచేయు యంత్రము); *~-rest*, భోజనపు బల్లపై కత్తులు, ఫోర్కులు భద్రపరచియుంచు లోహపు లేదా గాజు ఫలకము. **3.** v.t. కత్తితో లేదా చాకుతో కోయు లేదా పొడుచు.

knight, n., & v.t. **1.** సైనికయోధుడు,ముఖ్యముగా (కులీన స్త్రీ) సేవయందు దానక్తమైన వాడు లేదా యుద్ధమందు వీరుడు, క్రీడాయుద్ధమందు యోధుడు. **2.** ఉన్నత వంశములో పుట్టి page గా, squire గా పనిచేసి రాజుచే కాని యోగ్యవ్యక్తిచే కాని గౌరవ సైనిక బిరుదు నొందిన వ్యక్తి. **3.** రాజు సేవకు లేదా దేశసేవకు బహుమతిగా తగిన బిరుదు నీబడినవాడు. **4.** (hist.). (Also, *~ of the shire*) పార్లమెంటులో ఒక నియోజక వర్గమునకు ప్రాతినిధ్యము వహించువాడు. **5.** (Rom. Ant.) రోమను సైన్యమునందలి అశ్వికదళము; (Gk Ant.) ఏథెన్సులోని రెండవ తరగతి పౌరుడు. **6.** చదరంగములోని గుర్రపు పావు. **7.** ~ BACHELOR, COMMANDER, COMPANION¹, HOSPITALLER, TEMPLAR; *~ errant*, సాహసకృత్యముల అన్వేషణలో బయలుదేరిన మధ్య యుగపు అశ్వికయోధుడు; (fig.) అతి సాహసకృత్యములు చేయుటయందు ఉత్సాహముగల వ్యక్తి; *~-errantry*, (lit. & fig.) దేశము తిరిగి సాహసకృత్యములుచేయు శూరత్వము; *~-heads*, bowsprit నిలిచిఉండు రెండు నిలువు కొయ్యలు; *~ of the post*, తప్పుడు సాక్ష్యము లిచ్చుటద్వారా జీవించువాడు; *~-service* (hist.), సైనికసేవ చేసినందువలన లభించెడి భూమికౌలు. **8.** v.t. యోధబిరుదు ప్రసాదించు. ~HOOD n., ~LIKE, ~LY¹, aa., ~LY² adv. (poet.).

knightage, n. యోధసమూహము; యోధుల జాబితా.

knit, v.t. & i. (*~ted* or *knit*). దారము మొ.వానితో కుట్టు, అల్లు; (కనుబొమ) ముడుచు; దగ్గరగు, దగ్గరగా చేర్చు (as *a well-~ frame*); (fig.) (t. & i.) వివాహాది బంధములచే సన్నిహితముగా కలియు లేదా కలుపు (often *together*); *~ up*, అల్లి ముడి వేసి బాగుచేయు, (fig.) (వాదము మొ. వానిని) ముగించు, ఆపివేయు.

knitting, n. కృదర్థములలో; ముఖ్యముగా అల్లికపని; *~-needle*, అల్లికసూది.

knittle, n. (naut.). దారముతోచేసిన చిన్న త్రాడు.

knob, n., & v.t. & i. **1.** వస్తువు చివరనుండు గుండ్రని గుబ్బ; తలుపులు, మేజా సొరుగులు మొ.వానికి అమర్చిఉండు పిడి; (చక్కెర, బొగ్గు మొ.వాని) గడ్డ, తునుక; (sl.) తల, శిరస్సు (usu. *nob*); *~kerrie*, దక్షిణ ఆఫ్రికా తెగలవారు ఆయుధముగా ఉపయోగించెడి ఒకవైపున గుబ్బగల గట్టి చిన్న కర్ర; *~ stick*, ఆయుధముగా ఉపయోగించెడి పైన గుబ్బగల లాఠీకర్ర, ‖ సమ్మెకాలమున పనిచేయు కార్మికుడు; *with ~s on* (sl.), = పూర్తిగా సంవదించెడి, ఉపరోధాత్మకముగా సంవదించెడి (indicating ironic or emphatic agreement). **2.** v.t. గుబ్బలతో అమర్చు; (v.i.) గుబ్బవలె పైకి ఉబ్బు. ~bY² a., ~biNESS n.

knobbl|e, n. చిన్నగుబ్బ. ~Y² a.

knock¹, v.t. & i. **1.** గట్టి దెబ్బకొట్టు; ప్రవేశముకొరకు తలుపుతట్టు; (ఇంజన్ లేదా మోటారుకు సంబంధించిన) యాంత్రిక లోపాలవలన డబడబ ధ్వనిచేయు; *(sl.) విమర్శించు; ‖ (sl.) గాఢ ముద్రవేయు,as *wha*

~s me is his impudence; ~ (person etc.) *on the head*, తలమీద దెబ్బవేయుట ద్వారా దిగ్భ్రమచెందించు, చంపు; (fig.) (పథకము మొ. వానికి) స్వస్తిచెప్పు; ~ one's *head against*, (fig.) ప్రతికూల పరిస్థితుల నెదుర్కొను; ~ *head* vb, నుదురు నేలకాను నట్లు నమస్కరించు; (వస్తువును) లోనికి, బయటికి దూరముగా కొట్టుటద్వారా త్రోసివేయు (*in, out, off* ‖ etc); ~ *into a* COCK[2]*ed hat*: ~ one *into the middle of next week*, (వ్యక్తిని) ఎగురగొట్టు; ~ *the bottom out of*, (వాదాదులను) నిరర్థకమగునట్లుచేయు. 2. ~ *about*, దెబ్బమీద దెబ్బకొట్టు, కఠినముగా వ్యవహరించు (intr.) క్రమరహితమగు జీవితమును గడుపు; ~ *against*, ఢీకొట్టు, యాదృచ్ఛికముగా అడ్డువచ్చు; ~ *back* (sl.), మద్యపానముచేయు; ~ *down*, (వ్యక్తి మొ. వారిని) దెబ్బతో నేలను కరిపించు, నేలకూల్చు, (fig.) లొంగునట్లుచేయు, దాసోహమనిపించు; (వేలములో) డప్పు మొ. వానిపై కర్ర మొ. వానితో చివరసారిగా కొట్టి వేలముపాట (వేలము పాడినవానికొరకు) ఆహ్వానించు, (colloq.) (ధరలను) తగ్గించు, (యంత్రాదులను) రవాణాలో ఖాళీకొరకు విడివిడి ముక్కలుగా చేయు; ~ *off*, దెబ్బతో కొట్టివేయు, పని వదలివేయు, (పని) వదలివేయు (colloq.) (వాణిజ్య కార్యములను)వేగముగా ఐట్వాడా చేయు, పద్యాదులను వేగముగా రచించు, (బిల్లు మొ. వానినుండి) కొంత మొత్తమును తీసివేయు, (వ్యక్తి) తలతీసివేయు, (fig.) (వ్యక్తిని) అతిశయించు; ~ *out*, పొగ త్రాగు గొట్టమును ఖాళీచేయు, సమయము లెక్కించునపుడు ప్రతివచనమీకుండ (మల్లయోధుని) శక్తిహీనునిచేయు. (fig.) జయించు, గెలుచు, (colloq.) త్వరగా (పథకము మొ. వానిని) వేయు; ~ *together*, త్వరగా దగ్గరగా కలుపు; ~ *under*, దాసోహమను; ~ *up*, దెబ్బతో పైకిత్రోయు, త్వరగా ఏర్పరుచు, క్రికెట్టులో త్వరగా పరుగులుసాధించు, తలుపుతట్టి (వ్యక్తిని) లేపు, అలసిపోవు, అలయజేయు, *(sl.)గర్భవతినిజేయు. 3. ~-*about*, n. & a., మిక్కిలి ధ్వనితోకూడిన (సంగీత నాటకాదులలోని ప్రదర్శన), అనియత ముగా నడచుట, (దుస్తులకు సంబంధించిన) పోటు ఉపయోగమునకు తగిన; ~-*down* a. & n. (of blow, lit. & fig.)అతిశయించెడి, చిత్తుచేసెడి, (వేలములో ధరకు సంబంధించి) నిగ్రహితమయిన, అల్పిష్ఠాంశమయిన, (n.) స్వేచ్ఛాయుద్ధము; ~-*knees*, (మోకాళ్ళు నడుచునపుడు ఒకదానితో ఒకటి కొట్టుకొనునవి); ~-*kneed*, నడుచునపు డొకదానితో ఒకటి కొట్టుకొను మోకాళ్ళుకల; ~-*out*, వస్తాదును చిత్తుచేసెడి (దెబ్బ) (n.) ‖ వేలములో కొద్దిధరకు కొట్టి వేయించుకొని తర్వాత ఆ లాభమును పంచుకొను ఏర్పాటుతోవచ్చిన ముఠాలోని ఒకడు, ఈ అభ్యాసము, ఇటువంటి అమ్మకము, (sl.) విశిష్ట వక్తి లేదా వస్తువు.

knock[2], n. దెబ్బ; తట్టు ముఖ్యముగా తలుపు పైపు; మోటారుఇంజను మొ.వాని యందలి డబడబ ధ్వని; (sl.) క్రికెట్టులోని ఇన్నింగులు; ~-*up*, క్రికెట్టుకు సంబంధించిన అభ్యాసపు టాట; *take the* ~ (sl.), ఆర్థికముగా దెబ్బ తిను.

knocker, n. కృదర్థములలో; తలుపుతట్టి ఇతరుల (ఇంటిలోనివారి) దృష్టి నాకర్షించుటకు గాను తలుపునందమర్చెడి ఇనుప లేదా ఇత్తడి రింగువంటిది (*up to the* ~, sl., సమగ్రముగా); తట్టుటద్వారా గనులలో నివసించుచు ఖనిజముల ఉనికిని సూచించుచుండునని భావింపబడు దయ్యము.

knoll[1], n. చిన్నకొండ, దిబ్బ.

‖ **knoll**[2], v.t. & i. (arch.). (గంట) మ్రోగించు; ఘంటానాదమగు (గంటలు) కొట్టు లేదా వాయించు; గంట ధ్వనిచేత పిలుచు, రమ్మని ఆజ్ఞాపించు.

knop, n. (arch.). గుబ్బ; మొగ్గ.

knopkierie, n. KNOB*kerrie* అను పదమునకు ఆఫ్రికన్ల ఉచ్చారణము.

knot[1], n. 1. ముడి, గ్రంథి; GRANNY'*s* REEF[1]-, SLIP-, WEAVER'*s*, ~; అలంకారార్థమయిన రిబ్బను మొ.వాని ముడి, as SHOULDER, SWORD, TOP, TRUE-*love*, -~. 2. (naut.). ఓడలు మొ.వాని వేగపరిమాణమును తెలుపు విభాగ విశేషము; 6,080 అడుగులు గంటకు పోవు వేగ్రపమాణము; 6,080 అడుగులు. 3. సమస్య, చిక్కు; GORDIAN ~; సమస్యయందుకాని కథా కల్పన మొ.వానియందు కాని యున్న కీలకాంశము, cf. DENOUEMENT; *marriage, wedding*, -~, (బంధము). 4. జంతుశరీరము లోని కణిఠి (కంతి); మొక్క తాలూకు బోదె కొమ్మ వేరు పినిమీద పెరిగిన కణితివంటి ముడి లేదా కనుపు; చెట్టుకొమ్మ బోదె కలిసినచోట ఏర్పడిన ఉబ్బుగానున్న భాగము; చెట్టు బోదె యందలి ముడి (గ్రంథి). 5. వ్యక్తుల సమూహము, వస్తుసమూహము, గుంపు. 6. ‖ (Usu. *porter's* ~) బరువులు మోయుటకు భుజము లందు ధరించు మెత్త. 7. ~-*grass*, గరిక; ~*work*, ముడులతోకూడిన అలంకారపు పని, ఒకరకమయిన అల్లికపని. ~LESS a.

knot[2], v.t. & i. (దారము మొ.వానిని) ముడివేయు; అంచుల కొరకు ముడులు వేయు, (trans.) ఇట్లంచుకుట్టు; ~tING[1] n.; (కనుబొమలు) ముడివేయు; చిక్కుపడజేయు, చేర్చు; చిక్కులో పడజేయు.

knot[3], n. Sandpiper జాతికి చెందిన ఒకరకపు చిన్న పిట్ట.

knott|y, a. ముడులుగల; (fig.) చిక్కయిన, వివరింప కష్టమయిన, as ~*y subject, question, point*. ~iNESS n.

knout, n., & v.t. పూర్వము రష్యాలోనుండి తరచుగా మృత్యుకారణమయిన కొరడా; ఇట్టి కొరడాతో కొట్టు.

know[1], v.t. & i. (*knew*, ~*n*). 1. గుర్తించు, as *I knew him at once, knew him for an American, shall you* ~ *him again*?; వేర్పరుప సామర్థ్యము గలిగియుండు (*don't* ~ *him from Adam*; ~ *one from another, a* HAWK[1] *from a handsaw*). 2. (వస్తువుతో, ప్రదేశముతో, వ్యక్తితో) పరిచయము కలిగియుండు (*by sight, to speak, to* etc.) ~ *by name*, పేరు తెలిసియుండు, పేరీయగల శక్తి గల్గియుండు; (క్షితి, బాధ మొ. వాని) వ్యక్తిగతానుభవము కలిగియుండు; (bibl.) లైంగిక సంబంధము కలిగియుండు. 3. (వాస్తవము)నెరిగియుండు, ఎరిగియుండు (*that, how, what*, etc.); ~ (వ్యక్తి మొ. వారిని వారే యని) తెలిసికొను. 4. (భాషాదులందు) పరిజ్ఞానము గలిగియుండు. 5. *He would do it if he knew how* (knew the way); *all one* ~*s*, all one can, (adv.) ఒకనికి శక్తి యున్నంత వరకు; ~ *about*, సమాచారము కలిగియుండు; *I* ~ *better* (*than that*), విశ్వసింపదగినంత వాస్తవ సమాచారము తెలిసినవాడను (అంతకంటె బాగుగా నేనెరుగుదును); ~ *better than*, పనిచేయునంతగా వినీతమై యుండు; ~ *of*, ఎరిగియుండు; *not that I* ~ *of*, నాకు తెలిసినంతవరకు; ~ one's

own mind, ఇటునటు నూగకుండు; ~ *what's what,* సరియైన ప్రపంచజ్ఞానము కలిగియుండు, లోకపుతీరు తెలియు; *don't you* ~, (భిన్నప్రకరణములందు పాదపూరణార్థకమై వాడబడును; *it's such a bore, don't you* ~); ~ *the* ROPEs. 6. ~-*all,* సర్వజ్ఞుడు,తాను సర్వజ్ఞుడని చెప్పుకొనువాడు; ~-*how,* విధానము నెరుగు శక్తి, సాంకేతిక పరిజ్ఞానము, నైపుణ్యము; ~-*nothing,* అజ్ఞుడు, నిరీశ్వరవాది. ~-*nothingism.* ~aBILITY, ~ableNESS, nn., ~ABLE a.

know², n. (colloq.). *in the* ~, ప్రస్తుత విషయము నెరిగియుండుట, సాధారణముగా తెలియని విషయమును తెలిసికొనుట.

knowing, a. కృదర్థములలో; ముఖ్యముగా యుక్తిగల, జిత్తులమారి యైన; (colloq.) ఆకర్షకమయిన, సొగసయిన, చురుకయిన, as *a* ~ *hat.* ~NESS n.

knowingly, adv. తెలియునట్లుగా, ఎరుగునట్లుగా; ఉద్దేశపూర్వకముగా, బుద్ధిపూర్వకముగా, as *I have never* ~ *injured him.*

knowledge, n. తెలిసికొనుట, ఎరుక, (వ్యక్తి, వస్తువు, వాస్తవములకు సంబంధించిన) అనుభవముతోడి పరిచయము (*of* person, thing, fact); ఖోగట్టా, as *it came to my* ~, (నాకు తెలిసినది), *not to my* ~, నాకు తెలిసినంతవరకు కాదు, *he had to my* (*certain*) ~ *been bribed* (అతడు లంచము తీసికొన్నాడని నాకు తెలియును); (విషయము గూర్చి భాష మొ.వానిని గూర్చి) వ్యావహారికబుద్ధి, అభ్యాసికబుద్ధి (*of* subject, language, etc.); జ్ఞానసంచయము, విద్య, as *every branch of* ~; (philos.) నిశ్చిత జ్ఞానము; ~ABLE a. (colloq.). విషయపరిజ్ఞానము గల, తెలివిగల, బుద్ధిగల.

knuckle, n., & v.t. & i. 1. (చేతి[వేలి) కణుపు, వేలి మొదటనుండు కణుపు; పశువుల మణికట్టుకు సంబంధించిన లేదా కురకసంబంధమయిన కీలు బుడిపి; దీని క్రింది పై భాగములతో కూడిన మాంస సంధి; *a* RAP¹ *on the* ~*s*; *near the* ~ (colloq.), అమర్యాద్య అంచునమండెడి; ~*bone,* కణుపుటెముక (ముఖ్యముగా గొర్రెది), (pl.) ఇట్టి ఎముకలతో ఆడెడి ఆట; || ~ *duster,* కణుపులకు దెబ్బతగులకుండ ధరింపబడు లోహకవచము. 2. v.t. వేలి కణుపులతో మొట్టు, ఒత్తు, రాయు; (v.i.) ఒకరకమయిన ఆటలో నేలపై చేతికణుపుల నుంచు; ~ *down, under,* వశమగు, లోబడు (*to*).

knurl, n. ముడి, గుబ్బ (ముఖ్యముగా లోహపు మిషను మూత తెరచునట్టిది); లోహపు పోతలో వచ్చు బుడగ. ~ED² a.

knur(r), n. చెట్టు బోదెపై ఏర్పడు కణితి లేదా గ్రంథి; గట్టిముద్ద; trap-ball వంటి ఆటలో వాడెడి కొయ్యబంతి.

knut, joc. spelling of NUT used of youths.

koa, n. బ్రిటనులోని Sandwich దీవిలోని ఒక రకపు మొక్క (కసివింద చెట్టు).

koala, n. ఆస్ట్రేలియాలోని ఒక క్షీరదజాతి జంతువు, దేవాంగిపిల్లి వంటిది, కోలా.

kobold, n. (Germ. myth.). గృహపిశాచము; గనులు మొ.వానిలో ఉండెడి దయ్యము.

kodak, n. చిన్న ఫోటోగ్రాఫులు ఫిల్ముచుట్టపై తీయు యంత్రము (camera). [P]

koedoe, n. Afrikaans sp. of KOODOO.

koel, n. హిందూ దేశములోను, ఆస్ట్రేలియా దేశములోను కనిపించు కోకిల. [Hind.]

koh-i-noor, n. కోహినూరు (సుప్రసిద్ధ భారతీయ వజ్రము, ఇది క్రీ.శ. 1849 నుండి ఆంగ్లేయుల యధీనమున గలదు); శ్రేష్ఠతమము (*of* its class). [Pers.]

kohl, n. కాటుక, సుర్మా వంటి కనురెప్పలకు పూసికొను చూర్ణము. [Arab.]

kohlrabi, n. దుంపు ఆకృతి నుండు కాబేజి రకము. [G]

Koine, n. Attic నుండి Byzantine era వరకు గల గ్రీకులందరు వాడెడి సాధారణ గ్రాంథిక భాష.

kola. See COLA.

Kolarian, a. & n. బెంగాలులోని కొండలలోను అడవులలోను గల ఆదిమానార్యజాతులకు సంబంధించిన; (n.) కొలేరియను వ్యక్తి.

kolinsky, n. సైబీరియాలోని mink జంతువు యొక్క ఉన్ని. [Russ.]

kolkhoz, n. రష్యాలోని ఉమ్మడి వ్యవసాయ క్షేత్రము. [Russ.]

komita(d)ji. Var. of COMITADJI.

koodoo, kudu, n. దక్షిణ ఆఫ్రికాలోని తెల్ల చారలు గల వంకర కొమ్ములు గల పెద్ద దుప్పి.

kookaburra, n. (Austral.). నవ్వువంటి అరవు కలిగి చేపలను, సరీసృపములను తిను ఒక పక్షి,

koolah. obs. form of KOALA.

kopec(k), -peek, -pek, = COPECK.

kopje, n. (S.-Afr.). చిన్న కొండ, గుట్ట. [Du.]

koppie, n. S. Afr. sp. of KOPJE.

Koran, n. కురాను, మహమ్మదీయుల పవిత్ర మతగ్రంథము. **koranIC** a. [Arab.]

kosher, a. & n. 1. యూదు శాసనానుసారముగ ఆహారమమ్మబడెడి లేదా వాడబడెడి దుకాణమునకు సంబంధించిన, ఆహారమునకు సంబంధించిన. 2. n. యూదు శాసనానుగుణముగ అమ్మబడు ఆహారము లేదా ఆహారపు దుకాణము.

kotow, n., & v.i. 1. ఆరాధనాభావచిహ్నముగా లేదా సంపూర్ణాధీనతకు చిహ్నముగా నుదురు నేలను తాకునట్లు నమస్కరించు చైనీయుల యాచారము. 2. v.i. ఇట్లు నమస్కరించు, అణకువగా వర్తించు (*to* person etc.). [Chin.]

kotwal, n. కొత్వాలు, హిందూదేశములోని నగర ప్రధాన రక్షకుడు; న్యాయపాలకుడు (magistrate). [Hind.]

koumiss, n. గుర్రపు పాలను పులియబెట్టి తయారుచేయు మద్యము. [Tartar]

kourbash, koor-, n. టర్కీ దేశములోను ఈజిప్టు దేశములోను శిక్షించుటకై ఉపయోగించెడి తోలు కొరడా. [Arab.]

kowtow. Var. of KOTOW.

kraal, n. దక్షిణ ఆఫ్రికాలోని చుట్టును కంచె గల గుడిసెల గ్రామము; పశువుల లేదా గొర్రెల దొడ్డి. [Afrikaans]

krait, n. బెంగాలులో సర్వసాధారణముగా కనిపించు విషసర్పము. [Hind.]

kraken, n. నార్వే సముద్రతీరమందున్నట్లు తత్పురాణగాథలలో వర్ణితమయిన సముద్రపు రాక్షసి. [Norw.]

krans, n. (S.-Afr.). వాలియున్న రాతిగోడ. [Du.]

kremlin, n. మాస్కోలోని దుర్గము; *the K* ~, రష్యాదేశ ప్రభుత్వము. [F]

kreutzer, n. ఆస్ట్రియాలోను, జర్మనీలోను పూర్వము వాడుకలోనున్న చిన్న వెండివి, రాగివి అయిన నాణెములు. [G]

kriegspiel, n. సైనిక దళములు మొ.వాని స్థానమున కొయ్యదిమ్మలను పెట్టి దేశపటములపై వానిని కదుపుచు ఆడెడి యుద్ధక్రీడ. [G]

kris. See CREESE.

Krishnaism, n. విష్ణువు నవతారముఖ్యన

హిందువుల దేవతయయిన కృష్ణుని పూజ.

kromesky, n. పందిమాంసము మరియు కోడి మాంసము మొ. వాని ముక్కలను పెట్టి వేయించిన చుట్టలు. [Russ.]

krone, n. డెన్మార్కు, నార్వే, స్వీడన్ దేశములలోని వెండి నాణెము; ఆస్ట్రియాలోని పూర్వపు వెండినాణెము; జర్మను దేశములోని పూర్వపు 10 మార్కుల బంగరు నాణెము. [G & Da]

Kroo, Krou, Kru, n & a. లైబీరియా సముద్ర తీరమందలి నీగ్రోజాతికి చెందిన నావికులవలె నిపుణుడయిన (నభ్యుడు), (often for the n., ~*-boy*, ~*-man*). [W.-Afr.]

krypton, n. (chem.). క్రీ.శ. 1898 లో Ramsay చే కనుగొనబడిన అరుదైన వాయు రూప మూలపదార్థము.

Kshatriya, n. హిందువులలోని నాలుగు వర్ణములలో రెండవ వర్ణమునకు చెందినవాడు, క్షత్రియుడు.

kudos, n. (sl.). కీర్తి, ఖ్యాతి. [Gk]

Kufic. See CUFIC.

***Ku-Klux (-Klan),** n. అమెరికాలోని దక్షిణ రాష్ట్రములలో అంతర్యుద్ధానంతరము నీగ్రోలకు రోమన్ కాథలిక్కులకు వ్యతిరేకముగా ఏర్పడిన రహస్య సమాజము; అమెరికాలో క్రీ.శ. 1914-18 యుద్ధానంతరము అమెరికాలో విదేశ ప్రభావముల నెదిరించుటకై స్థాపించిన సమాజము.

kukri, n. నేపాలులోని గూర్ఖాలచే నుపయోగింపబడు పోనుపోను వెడల్పగు వంకర కత్తి లేదా కైజారు. [Hind]

kulak, n. (Russ. pl. ~*i*). ధనవంతుడైన రష్యారైతు. [Russ.]

kultur, n. జర్మనులచే గ్రహింపబడిన రీతిగానయిన నాగరకత. [G]

kulturkampf, n. పాఠశాలల, చర్చి పదవుల నియామకమునకు సంబంధించిన అధికారమునకయి జర్మన్ సార్వభౌమాధికారమునకును పోపునకును మధ్యజరిగిన వివాదము (1872-87). [G]

kümmel, n. జీలకర్ర వేసి కాచిన ఒకరకపు మద్యము. [G]

Kuomintang, n. క్రీ.శ. 1912 లో స్థాపిత. మయిన చైనా జాతీయ పార్టీ. [Chin.]

Kurd, n. కుర్దిస్తాన్ దేశీయుడు.

kursaal, n. జర్మన్ ఆరోగ్య స్థావరమునందు [illegible] నిర్మితమైన భవనము. [G]

kvass, n. రష్యాలోని రై ధాన్యమునుండి తయారగు మద్యవిశేషము, దీనిని 'రై బీర్' అందురు. [Russ.]

kyanize, -ise, v.t. కలప పాడుకాకుండ పాదరస ఘనవంటివి పూయు.

kylin, n. చైనా జపాను వారి మృణ్మాత్ర ములపై చిత్రితమైన ఊహాకల్పిత జంతువు.

‖ **kyloe,** n. స్కాట్లండులోని పొడుగు కొమ్ములుగల పొట్టి పశువు.

kymograph, n. పీడనములోని భేదములను నమోదుచేయు పరికరము, e.g. ధ్వనితరంగములలో.

kyrie eleison, n. ఈస్టరన్, రోమన్ చర్చిలలో స్తుతికి ముందు ప్రయోగించు సంక్షిప్త ప్రార్థన పదములు; Anglican Church లో Communion Service లో ఆజ్ఞలకు జవాబుగా ఏర్పరచిన వీని (ఈ పదాల) సంగీత సందర్భము. [Gk]

L

L, (pl. *Ls*, L's). ఆంగ్ల వర్ణమాలలోని పండ్రెండవ వర్ణము; L ఆకృతి ముందు వస్తువు (*L-iron*, = ANGLE[1]*-iron*); రెండు పైపులు మొ.వానిని కలుపు వంపు గొట్టము; రోమను సంఖ్య = 50, as CL 150, XL 40, lx 60, lv 55.

la, lah, n. (mus.). ఆంగ్ల స్వరాష్టకములోని ఆరవ స్వరము.

laager, n., & v.t. & i. **1.** శిబిరము, వర్తులాకృతిని శకటములను నిలిపి ఏర్పరుచు శిబిరము; (mil.) సాయుధ వాహనములను నిలుపు స్థలము. **2.** vb. (వాహనములను) శిబిరాకృతి నేర్పరుచు; (వ్యక్తులను) శిబిరములో బస చేయించు; బస చేయు, విడియు, మకాము చేయు.

lab, n. (colloq.). ప్రయోగశాల, లేబరటరీకి సంక్షిప్త రూపము.

labarum, n. క్రీ.శ. 312 లో Constantine the Great చే ఏర్పరుపబడిన రోమను సైనిక లాంఛనముల క్రైస్తవమత లాంఛనముల కలయిక వలన ఏర్పడిన ధ్వజము; సంకేతరూప ధ్వజము.

labdacism, See LAMBDACISM.

labefaction, n. పతనము, కంపము, బలక్షయకారి, అధఃపతనము, వినాశము.

label, n., & v.t. **1.** లేబులు, (నరుకు వివరము, సొంతదారు పేరు, విలాసము మొ. వానిని (వ్రాసి) సరుకుమీద అంటించబడెడి) కాగితపు చీటి, గుడ్డముక్క, లోహశకలము మొ.నవి; (fig.) (సాహిత్య విమర్శ మొ వానిలో తరచుగా నిందార్థకముగా ప్రయోగింపబడెడి) వ్యక్తి నామమునకు జోడింపబడెడి పదబంధము; తపాలాబిళ్ల; (archit.) వాననీటి వలన క్రింది భాగము తడవకుండ పైన పొడుచుకొని వచ్చునట్లు అమర్చబడిన రాయి. **2.** v.t. లేబులును అతికించు; ఫలానా వర్గమునకు చెందినదని నిర్దేశించు (as, obj. & compl., or abs.).

labial, a. & n. పెదవులకు సంబంధించిన; (anat., zool.) పెదవియొక్క, పెదవివలె నున్న, పెదవిచేయు పనినిచేయు, పెదవివలె నున్న భాగము, ఓష్ఠము, పెదవి; (mus.) ~ *pipe*, organ వాద్యములో పెదవులను పోలిన భాగముగల flue-pipe అను వాద్య విశేషము; (phonet.) ఓష్ఠ్యధ్వని లేదా వర్ణము, ~*s*, ఓష్ఠ్యములు (*p,b f,v,m,w* మరియు *o* వంటి ఓష్ఠ్యాచ్చులు). ~ISM(1), ~izATION, nn., ~IZE(3) v.t.

labiate, a. & n. (Bot.) ఓష్ఠాకారమునమండు పుష్పపత్రములు లేదా పుష్పకోశముగల; (n) అట్టి పూలుపూయు (మొక్క); (bot., zool.) ఓష్ఠాకారమయిన.

labile, a. (phys., chem.). అస్థిరమయిన, స్థానభ్రంశమునకు లేదా మార్పుకు ఆస్పదమయిన.

labio-, comb. ఓష్ఠసంబంధమయిన, as ~*dental*, దంతోష్ఠ్య సంబంధమయిన.

labium, n. (pl. *-ia*). (Anat.; usu. pl.) భగోష్ఠములు; పురుగులు మొ. వాని నోటి అడుగుభాగము; ఏకకపాట కర్పరాధరము; పుష్పములో అండాశయము చుట్టుగానుండు ఓష్ఠాకార పత్రములలో క్రిందనున్నది. [L]

laboratory, n. రసాయనశాస్త్రము మొ. వానిలో పరిశోధనలు జరుపు ప్రయోగశాల (also fig., ~ *of the mind, of ideas*, etc.). laboratoriAL a.

laborious, a. కష్టపడి పనిచేసెడి; కష్టముతో కూడిన; శ్రమతోకూర్చినట్లు కన్పించెడి, ధారాశుద్ధిలేని (శైలి మొ. వానికి సంబంధించిన). ~LY[2] adv., ~NESS n.

labour[1], n. **1.** శారీరక లేదా మానసిక శ్రమ లేదా కష్టము (HARD ~; *lost* ~, నిష్ప్రయోజన ప్రయత్నములు; ~ *of love*,

సంతోషయుక్త ప్రయత్నము); సమాజపు టవసరములను సమకూర్చెడి ప్రయత్నము; కార్మికవర్గము: (opp. CAPITAL², usu. L~) రాజకీయ బలముగానున్న కార్మికవర్గములు. 2. ప్రయత్నము (~ *of Hercules, Herculean* ~, అధిక బలాదులు అవసరముగా కలది). 3. ప్రసవవేదన, నొప్పులు (*in* ~). 4. ‖ *L~ Exchange*, నిరుద్యోగులయి ఉద్యోగమును పొందగోరువారికి ఉద్యోగమును చూపించు ప్రభుత్వ కార్యాలయము: *~-market*, అవసరమున కనుగుణముగా నిరుద్యోగ కార్మికుల సరఫరా; *L ~Party*, కార్మికపక్షము ఆ పక్షము తరపున ఎన్నికయిన M.P లు.

labour², v.i. & t. శ్రమపడు, పాటుపడు, కష్టించి పనిచేయు; ఉద్యమించు (*for* end or *to* do); కష్టముతో ముందుకుసాగు (*wheels ~ in the sand*); బాధపడు (*her ~ing heart*), ఆటంకపరుపబడు, పొరపాటు మొ. వాని వలన బాధనొందు (*under* mistake etc.); (ఓడకు సంబంధించిన) గుండ్రముగా తిరుగు లేదా తలక్రిందులుగాపడు; (arch. or poet.) (భూమిని) దున్ను; ప్రపంచించు, విపులీకరించు (*I will not ~ the point*; *~ed*, విపులీకృతమయిన, శ్రమచిహ్నములు కన్పించెడి, అయత్నకృతముకాని); *~ing man*, కార్మికుడు.

labourer, n. కృష్యర్థములలో. కార్మికుడు, శ్రమైకజీవి.

labourite, n. కార్మికపక్ష (Labour Party) సభ్యుడు, కార్మిక పక్షీయుడు.

Labrador, n. attrib.~ *dog, retriever*, ఒక జాతి వేటకుక్క.

labret, n. ఆభరణముగా పెదవిలో దూర్చియుంచెడి గవ్వ, ఎముక మొ. వాని ముక్క.

laburnum, n. కాంతిమంతమయిన పసుపు పూల గుత్తులుగల చిన్న చెట్టు.

labyrinth, n. మార్గదర్శనము లేకుండ లోనికి పోరాని అనేక మార్గములు గల క్రమరహితమయిన కట్టడము, సుగహనస్థానము; చిక్కయిన లేదా కపటమయిన ఏర్పాటు; (anat.) శ్రోత్రశృంగాటము, చెవిరంధ్రము; విషమ పరిస్థితి. ~INE² a.

labyrinthodon, n., **-dont**, n. & a. క్రమరహితమయిన వ్యూహామువంటి పండ్లుగల (ఉభయచర ప్రాచీన జంతువిశేషము).

lac¹, n. లక్కపురుగునుండి వెలువడు గుగ్గిలము వంటి రక్షకాచ్ఛాదనముగా వాడెడి పదార్థ విశేషము, లక్క.

lac², **lakh**, n. లక్ష (usu. ~ *of rupees*). [Skr.]

lace¹, n. బూటు మొ. వానిపై రెండంచులను కొక్కెముల సాయముతో కట్టెడి లేదా బిగించెడి నూలుత్రాడు లేదా తోలుపీలిక; మగవారి కోటులు మొ. వాని యలంకారార్థము కుట్టబడ్డ పట్టుజరి (usu. *gold* or *silver* ~); నూలు, సిల్కు, ఉన్ని మొ.వానితో నగు వివిధ విధములయిన అల్లిక పని; *~-glass*, అల్లిక డిజైన్లవంటి వానితోనున్న ఆకురెక్కల తలుపుటద్దము; *~-pillow*, సరిగ పనిచేయు స్త్రీ తొడలపై ఉంచుకొను దిండు. laCY² a.

lace², v.t. & i. (బూటు మొ వానిని లేసుతో) కట్టు, బిగించు (freq. ~ *up*); బొందులు బిగించి నడుమును (సన్నమగుటకు) ఒత్తు, (intr.) నడుమునణచుకొను; దారము మొ. వానితో (గుడ్డపై) డిజైన్లుకుట్టు, (దారము మొ. వానిని) దూర్చు (pass *through*); సరిగకుట్టు; (రంగుదారలతో పూవును) చిత్ర విచిత్రముగాచేయు (flower *with* streaks of colour); కొట్టు (also intr. as ~ *into* person); (పాలు, టీరు మొ. వానిని) మద్యముతో గుబాళింపజేయు. lacING¹ (1,3,6) n.

lacer|ate, v.t. (మాంసము లేదా ధాతుద్రవ్యమును) చీల్చు లేదా కోయు; (హృదయము, తలపులను, అనుభూతులను) బాధించు, నొప్పించు. ~ABLE, ~ATE²; ~-ATIVE, aa., ~ATION n.

lacertian, **-tine**, aa. బల్లులకు సంబంధించిన; బల్లి వలెనున్న.

lacet, n. లేసుకుట్లతో డిజైనుగా రూపొందిన అల్లికపని లేదా నవారుపని.

laches, n. (Law) న్యాయవిధి నిర్వహణమందలి అశ్రద్ధ, హక్కులు మొ. వానిని నిర్ధరించుటయందలి జాగు; ఉపేక్ష.

lachryma Christi, n. దక్షిణ ఇటలీలోని గాటయిన తియ్యని ద్రాక్షాసవము. [L]

lachrymal, a. & n. అశ్రుసంబంధమయిన, కన్నీటి సంబంధమయిన, కన్నీటికొరకు (~ *vase*, or ~ as n., to hold tears; ~ *canal, duct, gland, sac*, in anat.; also *~s* as n., ఈ శరీరావయవములు).

lachrymation, n. అశ్రుప్రవాహము, కన్నీటి ధార.

lachrymatory, a. & n. 1. అశ్రుసంబంధమయిన, కన్నీటి సంబంధమయిన, అశ్రుకారకమయిన, కన్నీరు తెప్పించెడి (*~-bomb*, కన్నీటిని తెప్పించెడి బాంబు). 2. n. కన్నీటి సీసాలుగా భావింపబడెడి ప్రాచీన రోమను సామ్రాజ్య కాలమునకు చెందిన సమాధులలో లభించెడి చిన్న గాజుబుడ్డి.

lachrymose, a. కన్నుల నీళ్ళుపెట్టుకొనెడి, ఏడ్చెడి. ~LY² adv.

laciniate, **-ated**, aa. (bot., zool.). క్రమరహితమయిన ముక్కలుగా లోతుగా నరకబడిన, నరకబడిన, గంటుపెట్టబడిన, అంచుగల, అంచుగా ఏర్పడిన.

lack, n., & v.i. & t. 1. కొరత, లోపము, *of*, (*no* ~, సమృద్ధి; *for* ~, కొరతపడినందున, లోపించుటవలన). 2. vb. కొరతగా ఉండు, లోపించు (కొన్ని నిర్దిష్ట రూపములలోనే, as *money was ~ing, is ~ing* in *courage*); లేకుండు, కొరతలోనుండు; *~-land*, భూవసతిలేని (వ్యక్తి); *~lustre*, (కన్ను మొ. వానికి సంబంధించిన) మందమయిన, నిస్తేజమయిన.

lackadaisical, a. గ్లానినొందిన, ఖేదమునొందిన, కృత్రిమశీలముగల, బలహీన భావవృత్తిగల; శ్రద్ధ (జాగ్రత్త) లేని. ~LY² adv., ~NESS n.

lacker. See LACQUER.

lackey, **lacquey**, n. (pl. *~s*), & v.t. 1. నౌకరు (usu. liveried); ఇతరులపై ఆధారపడి జీవించువాడు, పరాన్నభుక్కు. 2. v.t. ఆశ్రయించు బ్రతుకు, ఒకని దయకొరకు నీచముగా వర్తించు.

Laconian, a. & n. Laconia దేశవాసి, Laconia సంబంధమయిన, Sparta నగరవాసి, Sparta సంబంధమయిన.

lacon|ic, a. సంక్షిప్తమయిన, సంగ్రహమయిన, సూత్రప్రాయమయిన; సూత్రప్రాయముగ ఉపన్యసించెడి, సూత్రప్రాయమగుశైలి. ~-ICALLY adv., ~icISM(2) n.

laconism, n సంభాషణ సంబంధమయిన సంక్షిప్తత; సూక్తి.

lacquer, **lacker**, n., & v.t. 1. సారాలో లక్కరేకులు కరిగించి ఇత్తడి వస్తువుపై మలాము చేయుటకు తయారుచేయు బంగరు వన్నెగల వార్నిషు; కలప మొ. వానిపై పూయు వార్నిషు (esp. *Japanese* ~) ఇట్టి పూత పూయబడిన వస్తువులు. 2. v.t. వార్నిషుతో పూయు.

lacquey. See LACKEY.

lacrim-, lacrym-. See lachrym-.

lacrosse, n. ఉత్తర అమెరికాలో మొదట ఆడబడిన హాకీ వంటి ఆట.

lactation, n. బిడ్డకు పాలిచ్చుట, స్తన్యమిచ్చుట; పాలు చేపునకు వచ్చుట.

lacteal, a. & n. 1. పాల సంబంధమయిన; క్షీరాదిరసమును తీసికొనిపోయెడి. 2. n. pl. క్షీరాది రసవాహికలు.

lactescence, n., **lactescent,** a. పాలవలె నుండుట, క్షీరాకృతి (కల); పాలు, పాల (నిచ్చెడి).

lact|ic, a. (chem.). క్షీరసంబంధమయిన; *~ic acid*, లాక్టిక్ ఆమ్లము, పులిసిన పాలలో ఏర్పడు ఆమ్లము. ~ATE¹(3) n.

lactiferous, a. పాలను లేదా పాల ద్రవము నిచ్చెడి.

lacto-, comb. క్షీరసంబంధి-; *~protein*; పాలలో ఉండెడి ధవళ (తెల్లని) పదార్థము; ~METER, ~SCOPE, క్షీరమాపకము, పాల స్వచ్ఛతను పరీక్షించెడి పరికరములు.

lactose, n. పాలచక్కెర, ఇది చెరకు చక్కెర ఉన్నంత తీపిగా ఉండదు.

lacun|a, n. (pl. *~ae*, *~as*). ఎడము, ఖాళీ, (ముఖ్యముగ ప్రాచీన గ్రంథాదులలోని) గ్రంథపాతము; ఎముక మొ. వానిలోని రంధ్రము. ~AL, ~ARY, ~OSE¹, aa.

lacustrine, a. చెరువుకు సంబంధమయిన, చెరువులో పెరిగెడి, చెరువులో ఉండెడి; *~age*, సరస్సులో స్తంభములపయిని నిర్మించిన నివాస సంబంధమయిన.

lacy. See LACE¹.

lad, n. పిల్లవాడు, బాలుడు; వ్యక్తి; గుర్రపు శాలకాపరి. **~die** n.

ladder, n., & v.i. నిచ్చెన, నిశ్రేణి; STEP²-~; || (transf.) మేజోడు లోపలి వరుసలలో కుట్లూడి ఏర్పడిన నిలువుచీలిక (v.i., ఇట్టి చీలిక ఏర్పడు). ~PROOF² a.; (fig.) ప్రపంచములో అభ్యున్నతిని లేదా కోరుకొన్న దాని నొందుట కవలంబించు మార్గములు (*kick down ~*, తన అభ్యున్నతికి తోడ్పడిన స్నేహితులను లేదా వృత్తిని ఫలసిద్ధి తరువాత పరిత్యజించు; *~-dredge*, చుట్టును బాల్చీలు తగిలించిన నిచ్చెనవంటి గొలుసుకలది; *~-stitch*, అల్లికపనిలో ఒకరకమయిన కుట్టు.

lade, v.t. (p.p. *~n*). సరుకును (ఓడపైకి) ఎక్కించు; ఓడపైకి cargo (సరుకును)నంపు (BILL⁴ *of lading*); ladING¹(3) n.; భర్తీ చేయబడిన (*with*) (p.p., వాహనసంబంధమయిన, భారవాహి జంతుసంబంధమయిన, వ్యక్త్యాదిసంబంధమయిన); (p.p.) పాపము, దుఃఖము మొ.వానిచే బాధ, ఆందోళనలకు గురిఅయిన.

la-di-da, a. & n. వడవడిలోను ఉచ్చారణలోను కృత్రిమత్వముగల(వ్యక్తి); ఈ మార్గమున నటించెడి.

Ladin, n. స్విట్జర్లండులోను ఉత్తర ఇటలీలోను మాట్లాడబడెడి రొమాన్సు మాండలిక సముదాయము.

ladle, n., & v.t. 1. పెద్ద తెడ్డు, పెద్ద గరిటె; ~FUL(2) n. 2. v.t. (ద్రవపదార్థమును) తెడ్డుతో ఒక పాత్రలోనుండి మరియొకదాని లోనికి మార్చు.

lady, n. 1. పరిపాలించెడి స్త్రీ; ప్రభ్వి (poet. exc. in *~ of the manor, our sovereign ~*). 2. ప్రియురాలు. 3. *Our L~*, మేరీ కన్య. 4. పెద్దింటి స్త్రీ, కుల స్త్రీ (corresp. to GENTLEMAN; || *~ of bedchamber*, *~-in-waiting*, సమ్రాట్టుపరిచారిక; FINE³ ~). 5. స్త్రీపురుష సంబోధనలో వ్యవహరించు గౌరవవాచకము (*Ladies and Gentlemen !*). 6. || (పదమునకుపూర్వమందు బిరుదువాచకముగా నిది యుపయుక్తమగును) Marchioness (of), Countess (of), Viscountess, Baroness, (క్రైస్తవనామమునకు పూర్వమందీ శబ్దము పూర్వపదప్రత్యయముగా నుపయుక్తమగును), duke, marquis, earl ల పుత్రికల పేర్లముందీ శబ్ద ముపయుక్తము, భర్తక్రైస్తవ నామమునకుముందీ శబ్దము భార్యార్థమున నుపయుక్తమగుచున్నది, గౌరవార్థకముగా నీ శబ్దము ప్రయుక్తము, *lord* William etc., baronet లేదా knight ల భార్యల ఉపనామములకు lady శబ్దము పూర్వమున చేర్చబడును, (కొన్ని సమాన బిరుదములలో ఈ శబ్దము ప్రయోగింపబడును) *L~ Mayoress*, Lord Mayor భార్య. 7. *My ~*, Lady బిరుదు గలవారిని పరిచారకులు సంబోధించు సంబోధవాచకము; *my dear* or *good ~*; (సాధారణ వ్యవహారములోని సంబుద్ధివాచకము). 8. భార్య (arch. or vulg., of those who hold the title ~); *your good ~*, మీ భార్య. 9. స్త్రీ గౌరవ సంబుద్ధివాచకముగా (only poet. or vulg. in sing. but usu. form of address in pl.) నుపయుక్తమగును. 10. స్త్రీ, ఆడు (*clerk, doctor, president, dog* మొదలగు పదములకు మొదట lady శబ్దము స్త్రీ బోధకముగా చేర్చబడును); || lady గా గౌరవింపబడినట్లుగా ప్రతిపాదించుకొను వ్యక్తి (with *cook, parlourmaid, help*, etc.). 11. *Ladies* (as sing. n.), స్త్రీల మరుగుదొడ్డి మొ.నవి; *Ladies' chain*, quadrille అందలి ఆకారము; *Ladies' gallery*, House of Commons లో ఆడువారి కొరకు ప్రత్యేకించబడినది. 12. *~ of* EASY *virtue*; *painted ~*, ఒకరకపు సీతాకోకచిలుక. 13. *L~-altar*, (చర్చిలో మేరీ వేది); *~bird*, నల్ల చుక్కలతో కూడిన ఎరుపు పింగళవర్ణముగల యొకరకపు చిమ్మట పురుగు, ఆర్ద్ర పురుగు; *L~Bountiful*, గ్రామాదులలో విధి పాత్రను వహించెడి స్త్రీ; *~-chair*; ఇరువురు వ్యక్తులు పరస్పరము చేతులు పెనవేసికొని గాయపడిన మనుష్యాదులను తీసికొనిపోవుటకు వీలుగా తయారుచేయబడిన ఆసనము; *~-clock, -cow*, నల్ల చుక్కలతో కూడిన ఎరుపు పింగళవర్ణము గల యొకరకపు చిమ్మటపురుగు, ఆర్ద్ర పురుగు; *L~Day*, క్రీస్తు అవతార ప్రకటన దినోత్సవము; మార్చి 25 వ తారీఖు; *~-fern*, పొడుగైన సన్నని మొక్క జాతి; || *~ help*, ఇంటి పని సాయమునకుగా నియోగింపబడిన స్త్రీ; *~-killer*, ఆడువారిని బుట్టలో వేసికొనుటయందాసక్తమయినవాడు; *~-love*, ప్రియురాలు; *L~'s* BED¹*-straw*; *~'s companion*, దూది, సూదులు మొ.నవి కల చిన్న పెట్టె; || *L~'s cushion*, ఒక జాతి చెట్టు; || *L~'s finger*, చిక్కుడుజాతిది, ప్రకృతము బెండకాయ కీపదముపయుక్తమగుచున్నది; *L~'s laces*, చారల గడ్డి జాతి; *~'s-maid*, సైరంధ్రి, యజమానురాలి యలంకరణ సామగ్రిని భద్రపరిచెడి పరిచారిక; *~'s man, ladies' man*, (స్త్రీ సమాజము నిష్టపడువాడు); *L~'s mantle*, పసుపు ఆకుపచ్చ వన్నెగల గులాబిజాతి పూల మొక్క; *L~-smock*, ఒకవిధమయిన పుష్పములు పూయు మొక్క; *L~'s slipper*, పసుపువన్నె పూలుపూయు ఒకజాతి మొక్క; *L~'s tresses*, ఒకజాతి మొక్క. ~-HOOD n.

ladyfy, -ify, v.t. దొరసానినిచేయు; స్త్రీని గౌరవముగా పిలుచు; (p.p.) కులస్త్రీ నడతగల.

ladylike, a. కులస్త్రీ నడవడి మొ.నవి గల; (మనుష్యునకు సంబంధించి) ఆడంగియైన, పిరికియైన; దొరసానికి తగిన.

ladyship, n. దొరసానితనము; *her, your,* ~, *their* ~*s,* lady బిరుదు గలవారిని సంబోధించునపుడు వ్యవహరింపబడెడి శబ్దము.

laer, n. Affrikaans sp. of LAAGER.

l(a)evo-, comb. వామమయిన (opp. DEXTRO-) (ధ్రువీకృత కాంతికిరణతలము ఎడమ వైపునకు తిరుగునట్లుచేసెడి రాసాయనిక లక్షణములతో కూడిన); ~ *gyrous,* ~ *rotatory,* పై లక్షణములుగల పదార్థ సంబంధమయిన, వామావర్తకమయిన; ~-*compound,* ఇదిగల రసాయనిక సంయోగపదార్థము.

l(a)evulose, n. (chem.). పండ్ల నుండి లభ్యమగు ఒకరకపు చక్కెర.

lag[1], v.i., & n. **1.** మిక్కిలి మెల్లగా వెడలు; వెనకబడు (often *behind* adv. & prep.). **2.** n. (phys.). గతిమాంద్యము, గతిమాంద్య (రాశి) (~ *of tide,* ఆటుపోటుల నడిమి అంతరము); TIME[1]~. ~gARD n.& a., ~gER[1] n., ~gING[2] a.

lag[2], v.t., & n. (sl.). **1.** శిక్షాబంధమునకు పంపు, శిక్షవిధించు; కారాగారమున బంధించు, ఖైదులోపెట్టు. **2.** n. అపరాధి, esp. *old* ~, జైలుకువెళ్ళి వచ్చినవాడు.

lag[3], n., & v.t. **1.** ఉష్ణవాహకము కాని బోయిలర్ మొ. వాని మూత (భాగము). **2.** v.t. అట్టి భాగములతో కప్పు లేదా మూయు. ~gING[1](3) n.

lagan, ligan, n. (legal). సముద్ర గర్భమున నున్న ఓడసరుకులు లేదా శిథిలభాగములు.

lager (beer), n. ఎక్కువ గాటులేని (జర్మను) బీరు.

lagoon, -une, n. సముద్రమునుండి ప్రక్కనున్న పల్లపు ఇసుక యొడ్డునకు నీరు ప్రవహింపగా ఏర్పడిన ఉప్పునీటి మడుగు; పగడపు శిలా సంఘాతపు వలయిత (చుట్టుముట్టిన) జలము.

lah. See LA.

laic, a. & n. మతోద్యోగములేని (వ్యక్తి), లౌకికమయిన (వ్యక్తి), ఐహికమయిన. ~AL a., ~alLY[2] adv.

laiciz|e, -is|e, v.t. లౌకికునిగమార్చు; పాఠశాల మొ. వానిలోనికి సాధారణ జనులకు ప్రవేశముకల్పించు, సాధారణ జనులకు (కార్యాలయమును) తెరచియుంచు. ~ATION n.

laid. See LAY[3].

lain. See LIE[3].

lair, n., & v.i. & t. **1.** పశువులు పండుకొను ప్రదేశము; బజారుకు పోవునపుడు మధ్యేమార్గముననున్న ఆవరణము లేదా శాల. ~AGE (1, 3) n.; అడవిజంతువుల నెలవు (గుహ మొ. నవి). **2.** vb. అడవిజంతువు మొ. నవి తమ నెలవులలోనికి పోవు, అడవిజంతువు మొ. నవి గుహాదులలో విశ్రమించు, పశువులను శాలలో ఉంచు.

‖ **laird,** n. (Sc.). స్కాట్లండులోని భూస్వామి (జమీందారు). ~SHIP n.

Lais, n. కళావతియయిన లేదా సౌందర్యవతియయిన వేశ్య.

laissez-aller, n. నిర్నిరోధవ్యక్తి స్వేచ్ఛ.[F]

laissez-faire, n. ప్రభుత్వము వాణిజ్య సంబంధముగా వ్యక్తి స్వేచ్ఛలో జోక్యము కల్పించుకొనకుండుట). [F]

laity, n. లౌకికత; లౌకికులు.

lake[1], n. చెరువు, కొలను, సరస్సు; *the Great L*~, అట్లాంటిక్ మహాసముద్రము; *the Great L*~*s,* అమెరికా కెనడాల సరిహద్దుగా ఉన్న Superior, Huron, Michigan, Erie, & Ontario, సరస్సులు; ~-*country,* ~-*land, the L*~*s,* సరస్సు లెక్కువగానున్న Westmorland, Cumberland, Lancs. ప్రదేశము; ~-*dweller,* దూలముల యాధారముపై సరస్సులలో నిర్మితములయిన యావాసములలో నివసించెడి చరిత్ర పూర్వ యుగమునాటి వ్యక్తి; ~ *poets,* Lake జిల్లాలో నివసించిన Coleridge, Southey, Wordsworth అను ఆంగ్లకవులు. ~LESS a., ~LET n.

lake[2], n. లక్కతో తయారుచేయబడిన రంగు, ఇప్పుడు రంజనవర్ణ స్థిరీకరణములచే రూపొందుచున్నది.

lakh. See LAC[2].

Lallan, a. & n. (Sc.). **1.** స్కాట్లండు పల్లపు భూములకు చెందినది. **1.** n. (Also ~*s*). ఆ ప్రాంతపు స్కాచ్ మాండలికము.

lallation, n. LAMBDACISM.

lam, v.t. & i. (sl.). **1.** బెత్తము మొ.వానితో గట్టిగా కొట్టు. **2.** (t., & i. with *into*) దూని కొనిపోవు, చొచ్చుకొనిపోవు.

lama[1], n. టిబెట్ మంగోలియాలోని బౌద్ధసన్యాసి; (*Dalai L*~, *Grand L*~, టిబెట్ బౌద్ధ పీఠాధిపతి, పరిపాలకుడు. ~ISM n., ~IST n.& a. [Tibetan]

lama[2]. See LLAMA.

Lamarckian, a. & n. ఫ్రెంచి ప్రకృతి శాస్త్రజ్ఞుడు లామార్కుకుగాని, పరిసరాల ప్రభావము వలన అలవడిన లక్షణములు జీవపరిణామములో సంక్రమించునని ఆయన సిద్ధాంతమునకుగాని అనుయాయి. [*Lamarck,* d. 1829]

lamasery, n. లామాల (బౌద్ధ) విహారము.

lamb, n., & v t. & i. **1.** గొర్రెపిల్ల, (*as well be hanged for a sheep as for a* ~, తెగించి పాపముచేయు, పూర్తిగా సాధించు; *like a* ~, ఎదురుచెప్పకుండ, ప్రతిఘటించకుండ; *wolf, fox, in* ~*'s skin,* గోముఖ వ్యాఘ్రము అన్నట్లు, మోసగాడు); ఆహారము కొరకైన దాని మాంసము; చర్చికి హాజరైన వారిలో చిన్నవాడు; అమాయకుడు, మెత్తని వాడు, దుర్బలుడు, ఇష్టుడు; *The L*~ (*of God*), క్రీస్తు; ~*'s-fry,* గొర్రెపిల్ల విత్తుల ఇగురు; ~*'skin,* దుస్తులకు ఉపయోగించెడి ఉన్నితోగూడిన గొర్రెపిల్ల చర్మము, పదను చేసిన తోలు; ~*'s-tails,* ‖ వ్రేలాడునట్టి హేజెల్ పూలగుత్తులు; ~*'s-wool,* మెత్తని ఉన్ని. ~HOOD, KIN, nn., ~LIKE a. **2.** vb. (Pass.; of ~s) పెంచబడు; (గొర్రె) పిల్లలనుపెట్టు, ఈను; పెంచు, సాకు (~ing ewes). ~ER[1] n.

lambaste, v.t. (dial.). కొట్టు.

lambda, n. ఎల్ అను గ్రీకువర్ణము (Λ λ); ~ *moth,* రెక్కలమీద ఈ అక్షరమువంటి గుర్తుగల చిమ్మట.

la(m)bdacism, n. రేఫమును లకారముగా ఉచ్చరించుట.

lambdoid, lambdoidal, aa. Λ-ఆకృతిగలది (~ *suture,* పెడతల నడితల ఎముకల నడిమి అతుకు, రెండు కుడ్యాస్థులను అనుకపాలాస్థితో కలుపు సూచనము).

lambl|ent, a. కాలకుండ సౌమ్యతేజముతో పైపైన ప్రసరించునట్టి (మంట లేదా కాంతి); సౌమ్య తేజముగల (కన్ను, ఆకాశము మొ.); మృదుస్ఫూర్తిగల (చమత్కారము మొ.). ~ENCY n., ~entLY[2] adv.

Lambeth, n. (Used for) లాంబెత్‌లోని కాంటర్బరీ క్రైస్తవమత గురువు భవనము, ఆ పీఠమునకు ప్రతినిధి అయిన ఆచార్యుడు మొ.; ~ *degree,* ఆ ఆచార్యుడిచ్చు గౌరవ పట్టము.

lambrequin, n. తలుపులకు కిటికీలకు కుచ్చెళ్ళు కుచ్చెళ్ళుగా వేయు తెర.

lame, a., & v.t. **1.** దెబ్బవల్లగాని అవయవ లోపమువల్లగాని, ముఖ్యముగా కాలు లేదా పాదము కుంటి అయిన, నడువలేని, కుంటు చున్న. (కుంటివాడు, కుంటికాలు, కుంటి అడుగులు మొ.; ~*of* or *in a leg* etc.); అసంపూర్ణమయిన, అసంతృప్తి కరమైన (వాదము, కథ, సాకు); (of metre) కుంటి (నడక); ~ DUCK[1]; lamISH[1](2) a , ~-LY[2] adv., ~NESS n. **2.** v.t. కుంటిగా చేయు, (lit. & fig.).

lame, a. & n. బంగారు లేదా వెండి పోగు లతో కలిపి నేసిన, జరి పనిచేసిన (వస్త్రము). [F]

lamell|a, n. (pl. ~*ae*). పలుచని పొర, పొలుసు. ~AR[1], lamellATE[2], -ated, ~OSE[1], aa., ~I-comb. form

lament, n., & v.t. & i. **1.** శోకము, శోక గీతము, స్మృతిగీతము. **2.** vb. శోకించు, విచారించు, ఏడ్చు (also intr. with *for* or *over*, or abs.); (p.p.) శోకముచే దుఃఖింప బడిన (ముఖ్యముగా చనిపోయిన వారినిగురించి ఇట్లనుట ఆచారము, as *the late ~ed* —).

lamentab|le, a. విచారకరము, శోచనీయము (arch.); విచారకరమైన (సంఘటనలు, విధి, స్థితి, నడవడి మొ.వి). ~LY[2] adv.

lamentation, n. శోకము, దుఃఖము; *L~s* (*of Jeremiah*), O.-T. book, ప్రాత నిబంధ నలు (abbr. *Lam.*).

lamia, n. పిల్లల నెత్తురుత్రాగి మనుష్యులను తిను రాక్షసి.

lamin|a, n. (pl. ~*ae*). (లోహము, అస్థి, త్వచము, పొరలరాయి, శాకీయధాతువు మొ. వాని) పల్చని రేకు, పొలుసు, పొర. ~AR[1], ~OSE[1], aa., ~I- comb. form. [L]

lamin|ate, v t. & i. (లోహమును) పల్చని రేకులుగా సాగగొట్టు; రేకులుగా లేదా ఆకు లుగా చీలు (చీల్చు) (t. & i.); లోహపు రేకు లతో కప్పు; పొరపై పొరగా చేర్చి నిర్మించు. ~ATE[2] a., ~ATION n.

Lammas, n. ఆగస్టు ఒకటి, పూర్వపు మార్పిళ్ల (తొలిపంట) పండుగ (*later* ~, ఎన్నటికిని రానిరోజు, అసలే లేని రోజు, cf. *Greek* CALENDS).

lammergeyer, n. గడ్డముగల రాబందు, యూరోపులో మాంసాహారులైన పక్షులలో పెద్దది.

lamp, n., & v i. & t. **1.** దీపము, దీపపు బుడ్డి (*smell of the* ~, రాత్రిపూట ఎక్కు వగా చదివినట్లు కన్పించు, శైలిలో క్లిష్టత చూపు); SAFETY ~; SPIRIT[1]~; (fig.) సూర్యుడు, చంద్రుడు, నక్షత్రము; అధ్యాత్మ జ్ఞాన కాంతిమూలము, ఆశాకిరణము; ~-*black*, దీపపు మసితోచేసిన కాటుక; ~-*chimney*, దీపముమీది గాజుబుడ్డి; ~*light*, దీప కాంతి; ~*lighter*, దీపాలు వెలిగించువాడు (*like a ~ lighter*, త్వరగా, వేగముగా); ~*post*, వీధి దీపస్తంభము; ~LESS a. **2.** vb. ప్రకాశించు; దీపములు పెట్టు; ప్రకా శింపజేయు; *(sl.) చూచు.

lampas[1], n. గుర్రాలకు వచ్చెడి అంగిటి వాపు.

lampas[2], n. మెత్తలు, జాలర్లు మొ.వానికి అమ ర్చెడి ఒకరకము జంటనేత అద్దకపు పట్టుబట్ట (మొదట చైనానుండి వచ్చినది). [F]

lampion, n. వెలుతురుకోసము నూనె వత్తి వేసి వెలిగించు రంగు గాజుబుడ్డి. [F]

lampoon, n., & v t. **1.** ప్రహసనము, తీవ్ర మైన నిందాపూర్వకమైన వ్యంగ్యము; ~-IST(1) n. **2.** v.t. ఒకరిపై నిందాపూర్వక వ్యంగ్యరచన చేయు. ~ER[1] n.

lamprey, n. (pl. ~*s*). పీల్చెడి గుండ్రని నోరు, నంచులవంటి మొప్పలు, ప్రతి పార్శ్వాన ఏడు శ్వాసరంధ్రాలు, తలమీద వాయునాళము గల ఈల్‌వంటి ఒకజాతి చేప; పెద్దమలుగు చేప.

Lancastrian, a. & n. లాంక్‌షైర్ లేదా లాంకాస్టరులో నివసించు(వాడు); లాంకా స్టర్ ప్రభువు జాన్ ఆఫ్‌గాంట్ వంశమునకు అనుయాయి; రోజెస్ యుద్ధములలో ఎర్ర గులాబి గుర్తుగా గలిగిన లాంకాస్టరు కుటుం బము పక్షమున పోరాడిన రెడ్ రోజ్ పార్టీ అనుయాయి.

lance[1], n. ఈటె, బల్లెము; FREE[1] ~; (pl., w. numbers) = lancers; ~-*corporal* (&, sl., ~-*jack*) కార్పొరల్‌కంటె చిన్న సైనికోద్యోగి, నాన్ కమిషన్డ్ ఆఫీసరు; ~-*sergeant*, సార్జెంటుగా వ్యవహరించు కార్పొరల్; ~-*fish*, పాము వంటి చేప; ~-*snake*, అమెరికన్ విషసర్పము; ~-*wood*, కాడికి ఈటె మొ.వాని పిడులకు గాలపు గడలకు ఉపయోగించు ఒకరకము చేవకర్ర.

lance[2], v.t. విసరివేయు, (poet.);(surg.) కురుపు మొ.వానిని కోయు; బల్లెముతో పొడుచు.

lancelet, n. చేపవంటి చిన్న జంతువు.

lanceolate, a. ఈటె మొనవంటి ఆకారము గల, అంచుల యందు మొనదేరిన.

lancer, n. (orig.) ఈటెలుధరించిన, అశ్వికుడు; (pl.) నలుగురు జంటలు చతురస్రాకారముగా నిలిచి చేయు నృత్తము, తదనుగుణమైన సంగీ తము.

lancet, n. **1.** శస్త్రచికిత్స కుపయోగించు రెండంచుల పదునైన మొనదేరిన కత్తి. **2.** (Also ~ *arch*, *light*, *window*, etc.) విలువంపై పైని మొనగల చిన్న సరంబీ, కిటికీ. ~ED[2] a.

lancinating, a. (నొప్పి) చురుచురుకుమను.

land[1], n. **1.** భూమి, స్థలము (opp. *sea*, *water*; *travel by* ~, నేలమీద ప్రయా ణము; *how the ~ lies*, పరిస్థితులేమిటి); నేల, మన్ను, దేశ విస్తృతి, దేశము, జాతి, రాజ్యము, (~ *of promise*, స్వర్గము; ~ *of hope & glory*; ~ *of* CAKE[1]*s*; ~ *of the leal*, స్వర్గము; ~ *of the living*, జీవజగత్తు); భూవసతి, (pl.) జమీలు; (S. Afr.) సాగుకొరకు కంచె వేసిన భూమి, శీళ్ల నడిమి సాగుభూమి, బీడు. **2.** తుపాకి లోని చుట్టు అరల నడిమిభాగము. **3.** ~-*-agent*, *-agency*, ‖ భూముల అమ్మకము మొ. చూచు భూస్వామి ప్రతినిధి(సంస్థ); ~*bank*, ‖ భూమి తనఖా బ్యాంకు; ~-*-breeze*, భూమినుండి సముద్రము వైపు వీచు గాలి, ~-*carriage*, భూమార్గప్రయాణ సాధనము; ~-*crab*, సముద్రములో సంతా నోత్పత్తి చేయుచు నేలపై నివసించు ఒకజాతి ఎండ్రి; ~*fall* (naut.), సముద్ర ప్రయా ణము చేసి (తొలిసారిగా) తీరము చేరుట (*good*, *bad*, ~ *fall*, అనుకొన్న ప్రకారము, అనుకోని ప్రకారము); ~ *force(s)*, భూతల సైన్యము; ‖ ~*girl* (యుద్ధ కాలములో పొలము పని చేయునది); ~-*grabber*, (ముఖ్య ముగా) రైతును తొలగించి పొలము నాక్ర మించుకొనువాడు; ~ *holder*, భూమి సొంత దారు లేదా కాపు; ~-*hunger*, భూసంపాదన కాంక్ష; ~-*hungry*, a.; ‖ ~-*jobber*, లాభాపేక్షతో పొలాల క్రయవిక్రయాలు చేయువాడు; ~*lady*, వసతిగృహము యజ మానురాలు, అద్దెకిచ్చిన ఇంటి యజమాను రాలు; ~-*law* (usu pl.), భూస్థితికి సంబం ధించిన చట్టము(లు); *L~League*, శిస్తు తగ్గించుటకు, రైతుకు భూమిపై హక్కు కల్పించుటకు 1879-81 లో ఐర్లండులో

ఏర్పడిన ఒకసంఘము; ~-*locked*, పూర్తిగా గాని ఇంచుమించుగా గాని భూమిచే ఆవృతమైన భూమధ్య ప్రదేశము; ~*lord*, భూస్వామి, వసతిగృహము యజమాని, అద్దె ఇంటి యజమాని; ~*lubber* (naut.), సముద్రము, ఓడలు ఎరుగనివాడు; ~*mark*, సరిహద్దు గుర్తు, చరిత్రపరిణామములో కొత్త దశకు సంకేతమైన సంఘటన లేదా విషయము; ~*mine*, నేలలో పాతిన మందుపాతర, పారచూట్ ద్వారా వేసిన పెద్ద బాంబు; ~*owner*, భూమి ఖామందు; ~*rail*, ఒక జాతి పిట్ట; ~-*service*, సైన్యము; ~-*shark*, తీరమున నావికులను దోచుకొని బ్రతుకువాడు; ~-*sick* (naut.; of ship), భూసామీప్యముచేత గమనవేగమున కంతరాయము కలిగిన (ఓడ); ~*slide* (orig. U.S.), ఎన్నికలలో ఒక పక్షమునకు మిక్కిలి ఎక్కువ వోట్ల ఆధిక్యము; || ~*slip*, కొండ పెళ్ల విరిగి పడుట; ~*sman*, నావికుడు కాని వాడు; ~-*swell*, తీరమువద్ద సముద్రపు పోటు; ~-*tax*, భూమి శిస్తు; ~-*tie*, ఒరిగి పోకుండ గోడ మొ. వానికి ఆధారముగా నేల నుండి పెట్టు కొయ్య మొ.; ~-*wind*, = ~-*breeze*. ~LESS a., ~WARD a. & adv., ~WARDS adv.

land², v.t. & i. తీరముచేర్చు, తీరముచేరు (p.p. = తీరమునకు వచ్చిన, see -ED¹(2), esp. in comb. as *newly-~ed*), ఒడ్డున దింపు, దిగు; (విమానము) నేలకుగాని నీటి ఉపరితలమునకుగాని దిగు; బండినుండి దింపు; ఒక స్థితికిగాని చోటికిగాని తెచ్చు లేదా వచ్చు; (దెబ్బ) కొట్టు, (చేపను) నేలకు తెచ్చు; (fig.) (బహుమతి) పొందు; (పందెములో గుర్రమును మొట్టమొదట) గమ్యము చేర్చు, గుర్రము గమ్యముచేరు; దూకి దిగు.

Land³, n. (pl. *Länder*). నాడు, దేశము. [G]

landau, n. ముందు వెనుకల పైకెత్తుటకు వీలు గల పైకప్పుగల నాలుగుచక్రాల బండి.

landaulet(te), n. పైకప్పు గలిగి, ఇద్దరు కూర్చొనుటకు వీలైన నాలుగుచక్రాల బండి.

landdrost, n. (hist.). దక్షిణాఫ్రికాలో మాజిస్ట్రేటు. [DU., = sheriff]

landed, a. భూవసతి గల (*the ~ interest*, భూస్వాములు, రైతులు); భూస్థితితోకూడినది (*~ estate, property*).

landgrave, n. (fem. *-gravine*). పూర్వపు జర్మన్ ప్రభు బిరుదము.

landing, n. కృదర్థములలో; also: (also ~-*place*) దిగుచోటు; మెట్ల వరుసల నడిమి చదునుభాగము; ~-*craft*, సైన్యమును ఆయుధములను తీరమునకు తెచ్చు నావ; ~-*net*, గాలము వేసి పట్టిన చేపను ఒడ్డుకు తెచ్చు వల; ~-*stage*, ప్రయాణికులను సామానులను ఓడనుండి దింపుట కనువుగా నీటిపై తేలుచుండెడి వేదిక.

landlordism, n. రైతులనుండి శిస్తు వసూలుకొను భూస్వాములు భూములను తమ అధీనములో నుంచుకొను పద్ధతి, భూస్వామ్య విధానము, జమీందారీ పద్ధతి (esp. derog. of former Irish system); దీనిని బలపరచు వాదము, భూస్వామ్యవాదము.

landocracy, n. (joc.). భూస్వామి వర్గము. **landoCRAT** n.

landscape (earlier -skip), n. (చిత్రరూపమైన, కళారూపమైన లేదా వాస్తవమైన) భూతల ప్రకృతి దృశ్యము; || ~-*gardening*, ప్రకృతి దృశ్యము ననుకరించి తోటలు వేయుట; ~-*gardener*, అట్లు తోట వేయువాడు; ~-*marble*, చెట్ల కొమ్మలవంటి గీట్లు గల చలువరాయి; ~-*painter*, ~ చిత్రకారుడు, also **landscapIST(1)** n.

landsturm, n. (Hist.). జర్మనీ మొ. దేశములలో యుద్ధకాలమున యుద్ధావసరముల కోసము, సైన్యము నౌకాదళముకాక, ప్రజల నుండి స్వచ్ఛంద సైనికుల సమీకరణ. [G]

landtag, n. జర్మన్ శాసనసభ, జర్మనీలోని రాష్ట్ర మంత్రాంగ సభ. [G]

landwehr, n. జర్మనీ మొ. దేశములలో యుద్ధ సమయములందు మాత్రమే పనిచేయు సైన్యము. [G]

lane, n. చెట్ల ఇళ్ల వరుసలమధ్య సన్నని దారి (*it is a long ~ that has no turning*, మార్పు వచ్చుట నిశ్చయము), సందు; మనుష్యుల వరుసల మధ్య విడిచిన చిన్నదారి; ఒక వరుస రాకపోకలకు వీధి అంచున వదలిన దారి; సముద్రములో ఓడలకు నిర్ణీతమైన మార్గము; *red ~*, గొంతు; || *the L~*, డ్రూరీలేన్ (థియేటరు).

langrage, -idge, n. ఓడ తెరచాప, కొయ్య మొ. ధ్వంసము చేయుటకు ఉపయోగించు ఇనుప ముక్కలతో మేకులతో గూడిన ఫిరంగి గుండు.

|| **lang syne**, adv. & n. వెనుకటి కాలము(లో).

language, n. ఒకజాతివారుగాని, ఒక ప్రాంతము వారుగాని పరస్పర వ్యవహారముకొరకు వాడెడి శబ్దజాలము, వ్యవహారపద్ధతి; భాష (DEAD ~); (transf.) భావప్రకటన పద్ధతి (*finger ~*, వ్రేళ్ల సైగల భాష; *~ of flowers*, వేర్వేరు పూలు సంకేతములుగా భావ ప్రకటనచేయు పద్ధతి); శబ్దములు వాని ప్రయోగము; మాట్లాడు నేర్పు; వ్యక్తిగత భాషాశైలి (*bad ~*, or || vulg. ~, ఒట్లతో, తిట్లతోకూడిన భాష; *strong ~*, భావోద్వేగ పూరితమైన భాష); ఒక వృత్తివారి పద జాలము, ఒక తెగవారి పదజాలము; సారస్వత శైలి, పదముల పొందిక; ~-*master*. (ప్రాయికముగా ఆధునిక విదేశ) భాషా బోధకుడు.

langue d'oc, langue d'oïl, nn. మధ్య యుగపు ఫ్రాంసు దక్షిణ భాగములోని రొమాన్సు భాషా మాండలికాల సమష్టి నామము; రెండవది-ఫ్రాంసు ఉత్తర భాగములోని రొమాన్సు భాషా మాండలికము; ఇప్పటి ఫ్రెంచి భాష మూలరూపము.

languid, a. నిశ్చేతనమైన; నిర్వీర్యమైన, బడలిన, ఉత్సాహములేని, ఆసక్తిలేని, అస్ఫుటమైన, జడప్రాయమైన, అలసమైన, దుర్బలమైన, ఉదాసీనమైన. ~LY² adv., ~NESS n.

languish, v.i. దుర్బలమగు నిర్వీర్యమగు; దుర్బలపరచు నిరుత్సాహపరచు పరిస్థితులలో నివసించు; సోమరి అగు, పట్టువిడుచు; క్రుంగిపోవు, బెంగపడు, కృశించు; కృశించినట్లు కనిపించు, నొచ్చుకొను. ~ingLY² adv., ~MENT n.

languor, n. సొమ్మ, బడలిక; నిస్త్రాణ, సోమరితనము, నిరుత్సాహము; సున్నితమైన మనస్థితి; దుఃఖము, చిరాకు, మైకము; (ఆకాశము మొ. వాని) ఉద్ధత నిశ్చలత. ~OUS a., ~ousLY² adv.

langur, n. కోతి. [Hind.]

laniary, a. & n. చీల్చుటకు అనువైన (కోర), కుక్కది.

laniferous, -igerous, aa. ఉన్ని నిచ్చెడి.

lank, a. ముడుచుకొన్న, బక్కగా; సన్నగా పొడుగైన; పొడుగైన సన్నని (గడ్డి); వంకులు లేదా పొడవుగా ఉన్న (వెండ్రుకలు).

lanky, a. వికృతముగా సన్నగా పొడవైన (అవయవాలు, మనిషి). ~INESS n.

lanner, lanneret, nn. ఒకజాతి ఆడుడేగ, (*-er*); (*-et*) మగడేగ.

lanolin, n. ఉన్నినుండి తీసిన క్రొవ్వు, అంజ నాల తయారీలో ఉపయోగించునది.

lansquenet, n. చీట్లాట. (of German origin).

lantern, n. దీపజ్వాల ఆరకుండ కాపాడు పార దర్శకమైన(గాజు)బుడ్డి, లాంతరు.(BULL[1]'s-eye, CHINESE, DARK[1], HURRICANE, MAGIC, ~); || *parish* ~, చంద్రుడు; = magic ~; ~IST(3) n.; లైట్‌హౌస్‌లో దీపపుగది; భవనాల శిఖ రాలపై కాంతికోసము అలంకారముకోసము తళతళలాడు గాజు మొ. వానితో నిర్మించిన కట్టడము. మిణుగురుపురుగు తుండము; ~ *jaws*, సన్నగా పొడుగుగా లోతుకు పీకుకొని పోయినట్లుండు దౌడలు. ~-jawED[2] a.

lanthanum, n. (chem.) అల్యూమినియం వర్గ మునకు చెందిన (1839-41 లో కనుగొన బడిన) ఒక అపురూపమైన మూలపదార్థము.

|| **lanthorn,** n. లాంతరు.

lanyard, n. (Naut.) దేనినైన లాగుటకు కట్టు చిన్న త్రాడు; తుపాకి ప్రేల్చుటకై వెనుక భాగమునుండి కట్టిన త్రాడు; మెడకుగాని భుజమునకుగాని తగిలించుకొని చాకు, ఈల మొ. ప్రేలాడగొట్టు త్రాడు.

Laodicean, a. & n. మతము రాజకీయము మొ. వాని యందు ఉదాసీనుడు.

lap[1], n. దుస్తులు, జీను మొ. వాని ప్రేలాడు భాగము; చెవితమ్మె; ఒడి; అంకము (*in Fortune's* ~, *in the* ~ *of luxury*, etc.); ~FUL(2) n.; కొండలనడిమి లోయ; ~-*dog*, చిన్న పెంపుడుకుక్క; ~-*stone*, చెప్పులు కుట్టువాని ఒడిలోని రాయి, తోలు సాగగొట్టు రాయి.

lap[2], v.t & i. (దుస్తులు మొ.) చుట్టు, ముడుచు, కప్పు, ముడుచు, కట్టు; ఆవరించు, చుట్టుకొను; హత్తుకొను (esp. pass. ~*ped in luxury*); (కప్పు రేకులు మొ.) ఒకదానిపై నొకటి ముందుకు వచ్చునట్లుచేయు (also ~ *over* adv. = *overlap* intr.); పరుగుపందె ములో అతిక్రమించు.

lap[3], n. అతిక్రమణ, అతిక్రమించిన భాగము (*half*-~, అంచులవద్ద సగము మందము కోసి, కుసిగా చేసివేసిన పట్టాలు మొ. వాని అతుకు); కర్రకు గుండ్రగా చుట్టిన దూది మొ. వాని పొర; త్రాడు దారము మొ.వాని ఒకచుట్టు; గుండ్రని మద్దెల, పంతెకోల; పందెపుబాట ఒకచుట్టు; ~-*joint*, = *half*-~ above; ~-*streak*, కొయ్యపలకతో కట్టిన పడవ.

lap[4], n., & v.t. 1. వజ్రాలకు గాని లోహాలకు గాని మెరుగుపెట్టెడి సానరాతి చక్రము. 2. v.t. సానరాతితో మెరుగుపెట్టు.

lap[5], v.i. & t., & n. 1. నాలుకతో గతుకుచు పైకి పీల్చు, పేరాసగా త్రాగు (usu. *up* or *down*), also fig. (నీరు) కదలాడు, తటతట మని తీరమును తాకు. 2. కుక్కలకు పెట్టు ద్రవాహారము; ఒక్క గతుకు, ఒక్క గతుకులో త్రాగిన ద్రవము మొత్తము; తీరాదులపై కెరటాల మ్రోత.

lapar|(o)-, anat. & surg. పరిభాషలోని గ్రీకు *lapara* (పార్శ్వము) యొక్క సమస్త రూపము; *laparocele*, ఒరుబీజము; ~-*ectomy*, పార్శ్వమున ప్రేగులో ఒక భాగము కోయు శస్త్రచికిత్స; ~ *otomy*, జఠరాశయ కుడ్యసంబంధి శస్త్రచికిత్స.

lapel, n. మెడపట్టీకి క్రింద వెనుకకు మడచిన కోటు ఎదుటి భాగము. lED[2] a.

lapicide, n. శాసనశిల్పి; రాళ్ళు, రాళ్లపై శాసనములు చెక్కువాడు.

lapidary, a. & n. 1. రాళ్లకు సంబంధించినది (esp. ~ *bee*, రాతి గోడలలో గూడు కట్టునది); రాళ్లపై చెక్కబడినది, శాశ్వత మైన శాసనోచిత(శైలి). 2. n. రత్నశిల్పి, రత్నములు చెక్కి మెరుగు పెట్టువాడు.

lapid|ate, v.t. రాళ్లతోకొట్టు. ~ATION n.

lapidi|fy, v.t. రాయిగా చేయు. ~FICATION n.

lapis lazuli, n. ఇంద్రనీలమణి, నీలవర్ణము.

Lapp, n. & a. 1. ఉత్తర స్కాండినేవియా లోని మరుగుజ్జు జాతి మనిషి; (also ~ISH[1] n.) ఆ జాతివారి భాష; *Lapland*, వారి దేశము, LaplandER[1](4) n. 2. adj. (Also ~ISH[1] a.) లాప్పులకు వారి భాషకు సంబంధించినది.

lappet, n. దుస్తులు, కండరము, పొర మొ. వాని మడత, ముడుత; కోడిపుంజు జుట్టు; చెవితమ్మె మొ.; = lapel; స్త్రీలు తలకు అలంకారముగా చుట్టుకొను రిబ్బను మొ.; (also ~-*moth*, పెద్దజాతి చిమ్మట. ~ED[2] a.

Lapponian, a. & n. = LAPP.

lapse[1], n. మతిమరపు, మాట తడబాటు, లేఖక ప్రమాదము, చిన్న తప్పు; పొరపాటు, నైతికమైన పొరపాటు, ఆస్తికత్వ దూరత, పతనము; హక్కుగాని సౌకర్యముగాని వినియోగము లేక రద్దగుట; (నీటి) ప్రశాంత ప్రవాహము; కాలవ్యవధి; ~ *rate* (meteor.), ఎత్తునుబట్టి ఉష్ణోగ్రత తగ్గుదల క్రమము.

lapse[2], v.i. శక్తి గాని ప్రయత్నము గాని లేక స్థానభ్రంశము నొందు; దిగజారు; ఆస్తి హక్కు మొ. రద్దగు, సరియైన పరిస్థితులు లేక వారసులు లేక మరొకరికి చెందు, జారు, ప్రవ హించు, ఉపశమించు, గతించు, (p p.) గతించినది, కాలము చెల్లినది, see -ED[2](2).

lapsus, n. (pl.) పొరపాటు (usu. in ~-*linguae*, మాట తడబాటు; ~ *calami*, లేఖకప్రమాదము). [L]

Laputan, a. & n. స్విఫ్ట్ 'గలివర్స్ ట్రావెల్స్' లోని 'లాపుటా' అనెడి కల్పిత ద్వీపమున నివసించు (వాడు); కేవలము భ్రాంతితో కూడిన, ఊహాజనితమైన, అసంగతమైన.

lapwing, n. తీతువుపిట్ట, గుడ్డి కొక్కిరాయి.

lar, n. 1. (pl. *lares*). పూర్వకాలపు రోమన్ల ఇలువేల్పు (usu. pl.: *Lares*, *Lares & Penates*, ఇల్లు) 2. (pl. ~*s*). తెల్లని చేతులు గల ఒకజాతి బర్మా కోతి. [L]

|| **larboard,** n. & a. (naut.) (*starboard*. అను అపార్థము రాకుండ ప్రస్తుతము PORT[5] అను పదముతో వ్యవహరించబడుచున్న వెనుకటి సాంకేతిక పదము), ఓడ ఎదుటి ఎడమ భాగము.

larcen|y, n. తన ఉపయోగముకొరకు ఇతరుల వస్తువులను అపహరించుట (*grand*, *petty*, ~*y*, పూర్వము, 12 పెన్నీల విలువకు పై బడిన, లోబడిన వస్తువుల అపహరణ); దొంగ తనము. ~ER[1], ~IST(1), nn., ~OUS a., ~ousLY[2] adv.

larch, n. కర్పూర తైలము, గట్టి కలప, తోళ్ళు పదనుచేయుట కుపయోగించు బెరడు ఇచ్చు సూచ్యాకార వృక్షము; దాని కలప.

lard[1], n. వంటకు, వైద్యమునకు ఉపయోగించు టకై శుద్ధిచేసిన పంది జఠరాశయమందలి క్రొవ్వు. ~Y[2] a.

lard[2], v.t. వండుటకు ముందు వంటకాలలో పందిమాంసపు ముక్కలుకూర్చు (~*ing-needle*, *-pin*, అట్లు కూర్చు పనిముట్టు); రూపకములు, పారిభాషికములు, అన్యదేశ్య ములు మొ. వానితో (భాషను) అలంకరించు.

lardaceous, a. (med.). పంది క్రొవ్వువంటి, బలిసిన (ముఖ్యముగా ధాతుక్షయముగల కణ

జాలమునుగూర్చి లేదా అట్టి వ్యాధిగ్రస్తుని గూర్చి).

larder, n. మాంసము మొ. వానిని భద్ర పరచు గది.

lardon, lardoon, n. వంటకాలలో కూర్చు పందిమాంసపు ముక్క.

lardy-dardy, a. (sl.). కృత్రిమాడంబరముతో కూడిన.

lares. See LAR.

large, a., n., & adv. 1. (Arch.) ఉదార మైన, దయగల, నిష్కల్మషమైన: (still in ~ *views, charity, tolerance*, ~*-minded*, ~-mindedNESS n., ~*-hearted*, ~-heartedNESS n., etc.); విస్తృతమైన, (~ *powers, discretion*); (శిల్పరచనలో) స్వతంత్రమైన, విశాలమైన, విస్తృత పరిధి గల (*big* కంటె తక్కువ colloq., *great* లో ఉన్న ఉద్వేగములేని పదము; ~ *of limb* = బలిష్ఠములైన అవయవములుగల మొ వానిలో తప్ప మనుష్యులనుగూర్చి వాడనిది); (కర్తృ పదాలతో కలిసి) on a ~ *scale* (~ & *small farmers*); largISH[1](2) a., ~NESS n., largEN[6] v.i. & t. (poet.). 2. n. (now only with *at, in*) At ~; స్వేచ్ఛగా, స్వతంత్రముగా; (of narration etc.) సమగ్రముగా, సవిస్తరముగా; ఒకే మొత్తముగా, సంఘముగా (*popular with the people at* ~); దేశములో ఒక భాగము నకు గాక మొత్తమునకు ప్రాతినిధ్యము వహించు; ప్రత్యేకించకుండ, నిర్దిష్ట లక్ష్యము లేకుండ, (*scatters imputations at* ~; *gentleman at* ~, విశిష్ట కర్తవ్యములేకుండ కోర్టుకు అనుబంధింపబడిన పెద్దమనుష్యుడు, ఏ వృత్తియు లేనివాడు); *in* ~, పెద్ద ఎత్తున (opp. *in little*). 3. adv. BY[1] & ~.

largely, adv. పై విశేషణార్థములలో; also, చాలవరకు (*is* ~ *due to*).

largess(e), n. (arch.). ఉత్సవాదులలో గొప్ప వారు చేయు దానము; ఉదారమైన వితరణము.

largo, adv. & n. (mus.). మంద్రగంభీర రీతి.

lariat, n. గుర్రములు మొ. వానిని మేకుకు కట్టు త్రాడు; ఉచ్చు.

lark[1], laverock, (poet.). n. భరతపక్షి, esp. the sky*lark* (*crested, horned, red, shore*, ~, విశేష జాతులు); *rise with the* ~, పెందలకడ లేచు; *if the sky fall, we shall catch* ~*s*, (సంశయాత్ములకు ఉపశాంతి); ~*-heel*, ~spur, అడియాలు చెట్టు; ~*-spur*, కుండికాకార రక్షకపత్రాళి గల డెల్ఫీ నియం జాతి చెట్టు.

lark[2], n., & v.t. 1. ఉల్లాసము, వేళాకోళము, వినోదము (*what a* ~*!*, ఎంత సరదాగా ఉన్నది!); ~Y[2] a. 2. v.i. గమ్మత్తుచేయు, వేళాకోళమాడు.

larn, v.t. & i. (Joc. & vulg. for) LEARN.

larrikin, n. (Usu. young) బజారు రౌడీ, దుండగీడు.

larrup, v.t. (colloq.). కొట్టు, బాదు.

larum, n. (Now rare for) ALARUM.

larv|a, n. (pl. ~*ae*). డింభకము, గ్రుడ్డు నుండి బయటకువచ్చి ప్యూపా అగుటకు పూర్వ దశ, క్రిమిదశ; కొంత రూపవిక్రియ పొందు ఇతర జంతువుల అపరిణత రూపము. ~AL a., ~I- comb. form.

laryngoscope, n. స్వరపేటికను పరీక్షించు అద్దపు పరికరము, కాకలదర్శిని.

laryngotomy, n. శ్వాసమార్గము కల్పించుటకై బయటినుండి కృకాగ్రములోనికి రంధ్రము చేయు శస్త్రచికిత్స.

larynx, n. కృకాగ్రము, స్వరపేటిక. larыngeAL a. (also n., ఇండో యూరోపీయ మూల భాష యందున్నట్లు ఊహింపబడిన ఒకానొక కృకాగ్రసంబంధి ధ్వన్యంశము), laryngIC, a., laryngITIS n., laryngo- comb. form, laryngoLOGY n.

Lascar, n. (E.-) భారత నావికుడు. [Hind.]

lascivious, a. కాముకమైన, నీతి బాహ్యమైన; కామప్రేరకమైన. ~LY[2] adv., ~NESS n.

lash[1], v.i. & t. 1. చేయి, కాలు, తోక మొ. హఠాత్తుగా కదలించు; తీవ్రముగా త్రోసికొని వచ్చు; ~ings [-ING[1](2)] n. pl. (sl.), సమృద్ధి; గట్టిగా కొట్టు; (గుర్రము మొ.) తన్ను; ఉద్రేకించు, తిట్టు. 2. కొరడాతో కొట్టు; బెత్తముతో కొట్టు; (కెరటములు) తీరముతాకు; ఎత్తి పొడుచు, నిందించు, కొరడాతో కొట్టినట్లు మాట్లాడు (~ *oneself into a fury*, ఉద్రేకించు); ~ING[1](1) n. 3. త్రాటితో కట్టు, ~ING[1](4) n.; ~*-up* a. & n. సమయోచితమైన ఉపాయము, తాత్కాలిక ప్రత్యామ్నాయము.

lash[2], n. కొరడాదెబ్బ; కొరడా త్రాడు (*the* ~, కొరడా దెబ్బల శిక్ష); = EYE-~,

~LESS a.: ప్రోద్బలము.

lasher, n. కృదర్థములలో; ‖ ముఖ్యముగా ఆనకట్ట పైగా దూకు నీరు, ఆనకట్ట క్రింది మడుగు.

lashkar, n. అనాగరక తెగవారి సాయుధ సైన్యము. [Hind.]

‖ **laspring**, n. ఒకజాతి చిరుచేప.

lasque, n. చదునైన, వికృతమైన లేదా చారలు గల వజ్రము.

lass, n. అవివాహిత, బాలిక (north., poet., etc.); ప్రియురాలు. ~ie n.

lassitude, n. అలసట, బడలిక, నిరుత్సాహము, నిస్త్రాణ.

lasso, n. (pl. ~*s*), & v.t. 1. Sp.-Amer. పశువులు మొ. వానిని పట్టుకొనుట కుపయోగించు ఉచ్చుగల తోలుత్రాడు. 2. v t. అట్టి త్రాటితో పట్టుకొను.

last[1], n. బూట్లు కుట్టువాని నమూనా చెక్క దిమ్మ (*stick to* one's ~, తెలియని విషయా లలో కలిగించుకొనకుండు, w. ref. to L prov. *ne sutor supra crepidam*, 'చెప్పులు కుట్టువాడు చెప్పులను దాటి విమర్శకు పోరాదు' అని సామెత).

last[2], n. బరువు, పరిమాణము మొ.వాని వాణిజ్యసంబంధమైన కొలమానము (~ *of wool*, 12 సంచులు లేదా 4368 పౌన్లు; ~ *of malt*, 280 పౌన్లు లేదా 640 గాలన్లు).

last[3], a., n., & adv. 1. అన్నిటికంటె అందరి కంటె చివరిది, (*the* ~ *two* etc. = చివరిది, దానిముందరిది మొ., *the two* etc. ఇప్పుడు ఈ అర్థములో ~ వాడుక సరికాదని తలం తురు; ~ *but not least*, ప్రస్తావన లేదా సంఘటనక్రమములో చివరదైనను ప్రాముఖ్య ములో తక్కువకానిది); జీవితాంతమునకు, లోకాంతమునకు సంబంధించినది (*the four* ~ *things*, మృత్యువు, తుదినిర్ణయము, స్వర్గము. నరకము; ~ *day*, తుదినిర్ణయపు రోజు; *on* one's ~LEGS); ఇటీవలి, సరిక్రొత్త (*in the* ~ *fortnight*, ~*Christmas*, ~ *Tuesday* or *Tuesday* ~; ~*-evening*, or *night* or *week* or *month* or *year* used as adverbs, but not ~*morning*, *day* or *afternoon*; also ellipt. as n. for ~ letter, joke, baby, etc., as *I said in my* ~, *have you heard —'s* ~?. *Mrs —'s* ~); మిక్కిలి తక్కువది, చిన్నది; చివరకు మిగిలినది (~ *crust, resource*); చిట్టచివరిది (*was the* ~ *to be*

consulted); భ్రాంతిగా అసంభవమైన, అనైచ్ఛికమైన, అయోగ్యమైన (*should be the ~ to do it; is the ~ thing to try*); నిశ్చితము, స్పష్టము, (*has said the ~ word on the matter*); సరిక్రొత్త (*the ~ thing in hats*); అత్యంతము, ఘనము, (*is of the ~ importance*). **2.** n. చివరకు పేర్కొనబడిన మనిషి లేదా వస్తువు (*the, this, which, ~*); చివరి రోజు, చివరి క్షణాలు, మృత్యువు, (*the* or *his* etc. ~); కొన్ని క్రియల చివరి ఆచరణ (*breathe, look, one's ~*); తుదిప్రస్తావన (*shall never hear the ~ of it*); *at ~*, (also) *at long ~*, చిట్టచివరకు, చాలకాలము తర్వాత; *to, till, the ~*, చివరివరకు, మరణము వరకు. **3.** adv. అందరి (అన్నిటి) తర్వాత (*~ came & ~ did go*; freq. in comb., as *~-made, -mentioned*); ఇంతకు ముందు చివరిసారిగా (*when did you see him ~?*); (in enumerations) చిట్టచివర, చిట్టచివరకు, also ~LY² adv.

last⁴, v.i. & t., & n. **1.** పురోగమించు, ఉత్సాహముగానుండు; సరిపోవు (*will ~ me eight months; will ~ my time*); *~out*, కనీసము అంతవరకు ఉత్సాహముగా నుండు, ఉపయోగములో నుండు. **2.** n. ఓపిక, దార్ఢ్యము.

lasting, a. & n. **1.** శాశ్వతమైన (*no ~ benefit*); మన్నికగల; ~LY² adv., ~NESS n. **2.** n. మన్నిక గల ఒక రకము వస్త్రము.

Latakia, n. మిశ్రమములలో ఉపయోగించు ఒకరకము టర్కీ పొగాకు [~ (anc. *Laodicea*), ఒక సిరియన్ రేవుపట్టణము].

latch, n. & v.t. **1.** వేయగానే కొక్కెములో పడి బయటినుంచి తీయుటకు వీలైన తలుపు లేదా గేటు గడియ; తలుపు వేసినప్పుడు పడి తాళపుచెవితో తీయదగిన బయటి తలుపు స్ప్రింగ్ తాళము; *~ key*, బయటి తలుపు తాళపుచెవి, (fig.) స్వాతంత్ర్యమునకు సంకేతము; *on the ~*, గడియతో మాత్రమే వేయబడినది. **2.** v.t. గడియవేయు.

|| **latchet**, n. (arch.). బూటు కట్టుకొను తోలు వారు, త్రాడు.

late¹, a. (comp. ~r, LATTER; superl. ~st, LAST³), & n. నిర్ణీత కాలము దాటిన (*was ~ for dinner; it is too ~ to go*: కర్తృవాచకాలతో, as *~-comer* = ఆలస్యముగా వచ్చువాడు); పుష్పించుట, ఫలించుట మొ.వానిలో వెనుకబడిన; ప్రొద్దెక్కిన, ప్రొద్దుపోయిన (*~ dinner*, సాయంత్రపు విందు; *~ hours*, నిద్రపోవుటకు గాని లేచుటకుగాని వేళ తప్పిన వేళ), లేదా సకాలములో (*on Wednesday at ~st*, అంతకుముందు కాకున్నను అప్పుడు); నిర్ణీత కాలములో తుది భాగము, ఉభివృద్ధిలో తుది దశ, మొ. (*~ stained glass*, ~LATIN); ఇటీవలి, ప్రత్యేకమైన స్థానము మొ. లేని, ఇటీవల ఫలానా (*the ~ prime minister*, చనిపోయిన లేదా రాజీనామా ఇచ్చిన; *my ~ husband, residence*); ఇటీవలి (*the ~ floods, war; of ~ years*, చివరి కొద్ది సంవత్సరాలలో; also as n. in *of ~*, ఇటీవల); || *~fee*, మామూలు వేళదాటి పోస్టు చేసిన ఉత్తరములమీది రుసుము. latEN⁶ v.t. & i., ~NESS n., latISH¹(2) a. & adv.

late², adv. (~r, ~st, LAST³). తగువేళ దాటిన తర్వాత, ఆలస్యముగా (*better ~ than never*), చాలకాలము తర్వాత (*this happened ~r* or *sooner* or *~r, early* or *~, soon* or *~*, ఎప్పుడో ఒకప్పుడు); ప్రొద్దుపోయిన తర్వాత, ప్రొద్దుపోవువరకు (*we sat ~*); (poet.) ఇటీవల (*I sent thee ~ a rosy wreath*); ఇదివరకు, పూర్వము (*his own room, ~ the chaplain's*); అభివృద్ధి మొ. వాని తుది దశలో (*traces remained as ~ as Stuart times*), *~ in the day*, (colloq.) చివరి దశలో, వ్యవహారాదులలో అకారణమైన జాగు జరిగిన దశలో.

lateen, a. *~ sail*, మధ్యధరా సముద్రములో నౌకా స్తంభమునకు ఐమూల దూలమునకు కట్టిన ముక్కోణపు తెరచాప; అట్టి తెరచాప(లు) గల (ఓడ).

lately, adv. ఇటీవల.

latent, a. గుప్తమైన; అస్ఫుటమైన; నిద్రాణమైన, ~HEAT, latENCY n., ~LY² adv.

-later, suf. See -LATRY.

lateral, a. & n. **1.** ప్రక్కనున్న, పార్శ్వస్థమైన, ప్రక్క-, (*~ branch*, అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ళ ద్వారా ఏర్పడిన కుటుంబ శాఖ). **2.** n. ప్రక్కభాగము, ప్రక్కమనిషి, ప్రక్కవస్తువు, ముఖ్యముగా ప్రక్కరెమ్మ లేదా కొమ్మ. ~LY² adv.

Lateran, n. & a. *The ~, St. John ~*, రోములోఉన్న ఉన్నత క్రైస్తవాచార్య పీఠము (*Sancti Joannis in ~o*), *~ council*, అక్కడ జరిగిన ఐదు క్రైస్తవ పరిషత్తులలో ఒకటి.

laterite, n రోడ్లువేయుట కుపయోగించు ఎర్ర కంకర.

latex, n. (bot.). ఒబ్బరు మొ. చెట్లపాలు.

lath, n., & v.t. **1.** పెండె, 3/16'' నుండి 3/8'' మందము 1'' నుంచి 1½'' వెడల్పు గల బద్ద (as *thin* as *a ~*, బద్దవలె బక్కపలచని మనిషి; lathY² a.; *~ & plaster*, గోడలకు సరంబీలకు కావలసిన సామగ్రి). **2.** v.t. గోడలకు సరంబీలకు చెక్క కూర్పు చేయు. lathING¹(3) n.

|| **lathe¹**, n. కెంట్ రాష్ట్రములో ఒక జిల్లా.

lathe², n. (also *turning-~*) తరమెన యంత్రము; (also *potter's ~*) కుమ్మరి సారె; *~-bearer, -carrier, -dog*, వస్తువును తరమెన యంత్రమునకు బిగించు పరికరము; *~-bed*, అటునిటు సర్దుకొనుటకు వీలుగా అమర్చిన తరిమెన క్రింది చట్టము.

lather, n., & v.t. & i. **1.** సబ్బు నురుగు; నురుగువంటి గుర్రపు చెమట; (fig.) కల్లోల స్థితి; ~Y² a. **2.** vb. (గడ్డము చేసికొనుటకు) సబ్బుపూయు; (గుర్రము) నురుగులు గక్కు; (సబ్బు) నురుగులు చేయు; కొట్టు, బాదు. ~ING¹(1) n.

lathi, n. లాఠీ కర్ర.

latifundia, n. pl. పెద్ద జమీందారీలు. [L]

Latin, a. & n. **1.** లాటియం దేశమునకుగాని ఆ పురాతన లాటిన్లకుగాని రోమన్లకుగాని సంబంధించినది; పురాతన రోమన్ భాషకు సంబంధించినది; ~ISM(4) n.; రోమన్ కాథలిక్ చర్చికి సంబంధించినది; ~ (see WESTERN) *Church*; రోమన్ల ఆచార సంప్రదాయముల ననుసరించుచు లాటిన్‌నుండి పుట్టిన రోమక భాషలను వ్యవహరించువారికి సంబంధించినది (*the ~ peoples*, ఫ్రాన్సు, స్పెయిన్, పోర్చుగల్, ఇటలీ మొ.); *~ Quarter*, లాటిన్ వ్యవహార భాషగా గలిగి తన సంప్రదాయేతర జీవిత విధానములకు పేరొందిన మధ్యయుగాల నాటి విద్యాకేంద్రము. ~ATE² a., లాటిన్ లక్షణము గల. **2.** n. లాటిన్ భాష (*old ~*, క్రీ.పూ. దాదాపు 75 సం.ల పూర్వపు భాష, ప్రాక్సాహిత్య భాష; *classical ~*, క్రీ.పూ. 75

నుండి క్రీ.శ. 175 వరకు వచ్చిన కావ్య భాష; *late* ~ క్రీ.శ. 175 నుండి 600; *medieval* ~, క్రీ.శ. 600 నుండి 1500; *modern* ~, క్రీ.శ. 1500 నుండి; *low* ~, = మధ్యకాలపు లేదా అనంతర మధ్యకాలపు లాటిన్; SILVER[1] ~; *thieves'* ~, దొంగలు మొ.వారి సాంకేతిక భాష; DOG ~), ~LESS a., ~IST(3) n ; లాటియం నివాసి, (Rom. ant.) ప్రత్యేక వోటు హక్కుగల ఇటలీవాసు.

Latine, adv. లాటిన్‌లో (సమానార్థములైన లాటిన్ పదాలలో). [L]

Latinity, n. లాటిన్ వ్రాయుతీరు, లాటిన్ శైలి వ్యాకరణాల ప్రామాణ్యము.

latiniz|e, -is|e, v.t. & i. లాటినీకరించు; మరొక భాషా శబ్దమునకు లాటిన్ రూపము కల్పించు, లాటిన్‌లోనికి అనువదించు, పురాతన రోమన్ల, లాటిన్ల, లాటిన్ చర్చిల భావములకు సంప్రదాయములకు అనుగుణముగా చేయు; లాటిన్ రూపములను జాతీయములను ఉపయోగించు. ~ATION, ~ER[1], nn.

latitud|e, n. 1. (Joc.) వెడల్పు (*hat with great ~e of brim*); (rare) పరిధి, పూర్తి పరిమితి, (*understood, taken, in its proper ~e*). 2. అసంకుచితత్వము, ఔదార్యము, పరమతాది సహనము,(ముఖ్యముగా మత విషయాలలో); ~inARIAN a. & n., ~inarianISM(3) n. 3. (geog.). అక్షాంశము *degree, minute*, etc., *of ~e*); నిరక్షరేఖనుండి ఒక ప్రదేశమునకు గల కోణీయ దూరము (*in ~e 40° N.* etc.); (usu. pl.) శీతోష్ణస్థితి ననుసరించి పేర్కొనబడు ప్రదేశములు (*high ~es*, నిరక్షరేఖకు ఉత్తర దక్షిణాల గల అతిదూర ప్రదేశాలు; *low ~es*, భూమధ్యరేఖకు సమీపప్రాంతాలు). 4. (astron.). క్రాంతి వృత్తమునకు ఒకానొక గ్రహమునకు మధ్యగల కోణీయదూరము. ~inAL a. (geog.).

latrine, n. మరుగుదొడ్డి.

-latry, suf. పూజ, ఆరాధన, *idolatry*; ఆధునిక రూపాలు *angelolatry*, *Mariolatry*; హాస్యస్ఫోరక మిశ్రరూపాలు *lordolatry*, *babyolatry*, corresponding personal nn. (-worshipper) are formed in (-o)*later* f. Gk. *-latres*.

latten, n. రాగి, తుత్తునాగము, సీసము, తగరముల మిశ్రలోహము; తగరపు రేకు; పల్చని లోహపు పలక.

latter, a. (Arch.) తర్వాతి, రెండవ, (~ *grass*, రెండవ కసవు కోత, అనంతర పరిణామము); చరమదశకు చెందిన (*in these ~ days*, ప్రపంచ చరిత్రలోని ఈ చరమ దశలో; ~*end*, మృత్యువు); రెండవదిగా పేర్కొన్న, రెండవ వాడుగా పేర్కొన్న (opp. *former*; also *the* ~ ellipt = రెండవ(ది) వాడుగా పేర్కొన్న వస్తువు, మనిషి); ~*-day*, ఆధునికము (~*-day saints*, మోర్మన్లు; అమెరికాలో 1830 లో జోసెఫ్ స్మిత్ చేత స్థాపితమైన ఒక క్రైస్తవ శాఖ వారు).

latterly, adv. జీవితముయొక్క ఒకానొక కాలముయొక్క చరమదశలో; ప్రస్తుతము, ఇటీవల.

lattice, n. తడిక; (also ~*-work*, అల్లిక పని); ~ *bridge*, పడుగుపేక దూలములతో కట్టిన వంతెన; ~ *frame* or *girder*, మధ్య ఇనుపబద్దతో అతికిన రెండుకమ్ముల దూలము, గర్డర్, రైలుపట్టా మొ.; ~ *window*, నిలువు అడ్డ కమ్ముల కిటికీ, ఇనుప తడిక వేసిన కిటికీ, ఐమూల కమ్ముల కిటికీ. latticED[2] a., latticING[1](6) n.

Latvian, a. & n. రష్యాలో, బాల్టిక్ సముద్రములో రీగా సింధుశాఖ ప్రాంతమందలి లెట్ జాతికి చెందిన లాట్వియా దేశపు (నివాసి).

laud, n., & v.t. 1. స్తుతి, స్తోత్రము; (pl.) చర్చిలో తొలిప్రార్థనవేళ; స్తోత్రగీతము. 2. v.t. స్తుతించు, కొనియాడు. ~ATION, ~atOR, nn., ~ATIVE, ~atORY, aa.

laud|able, a. అభినందనీయమైన, ప్రశంసనీయమైన; (med., స్రావములను గూర్చి) ఆరోగ్యవంతమైన, సుస్థు. ~aBILITY n., ~abLY[2] adv.

laudanum, n. నల్లమందు ద్రావకము.

laudator temporis acti (se puero), phr. తన చిన్ననాటి రోజులే మంచివని తలచు వాడు. [L]

laugh, v.i. & t., & n. 1. నవ్వు, (~ *in* one's *sleeve*, లోలోపల నవ్వుకొను, సంతోషించు; ~*ing* HYENA, JACKASS; ~ *on wrong side of mouth*, నవ్వులు ఏడ్పు లగు, విరగబడి నవ్వు; *he ~s best who ~ last*, అంత్యసంతోషమే అత్యంతసంతోషము-ఆరంభ శూరులకు హెచ్చరిక); నీరు, ప్రకృతి, పైరు మొ. వి కదలాడుచు కలకలలాడు; నవ్వుచు మాట్లాడు; పరిహసించు; ~ *at*, ఆటలు పట్టించు, ఎగతాళిచేయు; చిరునవ్వు నవ్వు, వేళాకోళ మాడి అభ్యాసము,విశ్వాసము మొ. వాని నుండి మార్చు (~ person, opinion, etc., *out of court*, వేళాకోళమాడి మాటతప్పించు); ~ *away*, త్రోసిపుచ్చు, కబుర్లతో ప్రొద్దుపుచ్చు; ~ *down*, నవ్వి నోరుమూయించు; ~ *off*, ఆందోళన మొ. వి నవ్వివేయు; ~ *over*, నవ్వుచు చర్చించు; ~ER[1] n., ~ING[2] a., ~ingLY[2] adv. 2. n. నవ్వు (*join in the* ~, పరిహాసమును సహృదయముతో స్వీకరించి తానుగూడ పాల్గొను; *have, get, the ~ of*, ఎదురుదెబ్బతీయు, also *have the ~ on* one's *side*); ఒకవ్యక్తి నవ్వు తీరు.

laughab|le, a. నవ్వుపుట్టించు, వినోదకరమైన. ~LY[2] adv.

laughing, n. కృదర్థములలో; esp.: *no ~ matter*, కేళిక విషయము కానిది, ఆలోచించవలసినది; ~*-gas*, పీల్చినచో మత్తు గొలుపు నైట్రస్ ఆక్సైడ్, మత్తుమందు; ~*-stock*, హాస్యాస్పదమైన(ది) వాడు.

laughter, n. నవ్వు; HOMERIC ~, విరగబడి నవ్వెడి నవ్వు.

launce, n. పాముపలెనుండు ఒకరకము చేప.

launch[1], v.t. & i., & n. 1. ఆయుధము, నింద, బెదరింపు మొ. వానిని ప్రయోగించు; దుబారాచేయు, దురుసుగా మాట్లాడు మొ. (also ~ *out*, విచ్చలవిడిగా ఖర్చుపెట్టు, వివరముగా చెప్పు); ఓడను జలప్రవేశము చేయించు; సాగనంపు; ప్రారంభించు; తెగించి ముందుకుపోవు; ~*ing pad, site*, etc., రాకెట్లు విడుచుచోటు. 2. n. (ఓడ) జలప్రవేశ పద్ధతి.

launch[2], n. యుద్ధనౌక పైనుండు పెద్ద పడవ, తీరమునకును తక్కిన నౌకలవద్దకును పోవుట కుపయోగించునది (*admiral's* ~, పైన చాందినీగాని గదిగాని అమర్చిన నౌకాదళాధికారి పడవ); నదులు మొ. వానిపై యంత్ర సహాయమున నడుచు విహారనౌక.

launder, v.t. & i. (chiefly as p.p.) గుడ్డలు ఉతికి చలువచేయు; ఉతుకుకు మన్ను, నిలుచు. ~ETTE n. యంత్రములతో ఉతుకు చాకలి దుకాణము.

laundress, n. చాకిత; || లండన్‌లోని న్యాయ సభాభవన పరిచారిక.

laundry, n. చాకలి దుకాణము; చాకలికి వేయు ఒక ఉతుకు బట్టలు.

laureate, a. & n. గౌరవసూచక తమాల మాలాలంకృతుడైన, తమాలపత్రనిర్మితమైన (మాల); కవిగా గౌరవనీయుడైన (*poet* ~, or ~ as n., ఆస్థాన కవి; ~SHIP n.).

laurel, n. **1.** పొన్నచెట్టు వంటి చెట్టు, తమాల వృక్షము (*Portugal* ~, తళతళలాడు పెద్ద ఆకులు గలది); విజయసూచకమైన కవితావైశిష్ట్య సూచకమైన తమాల పత్ర గుచ్ఛము (collect. sing. or pl.; *reap, win,* ~*s*, విజయ విశిష్టతలు సాధించు; *rest on* one's ~*s*, ప్రాతప్రతిష్ఠతో తృప్తిపడు, ఇతోధిక ప్రతిష్ఠకై ప్రయత్నము మాను; *look to* one's ~*s*, ప్రాముఖ్యము కోల్పోకుండ జాగ్రత్తపడు); ~*-bottle*, క్రిమికీట కాలను చంపుటకై తమాల పత్రము అమర్చిన పాత్ర. **2.** v.t. తమాల మాలతో అలంకరించు.

laurustinus, -res-, n. నిత్యహరితమైన ఒకానొక పూలచెట్టు.

lava, n. లావా, అగ్నిపర్వతము మండునప్పుడు రాళ్ళు కరగి ప్రవహించు ద్రవము; దాని చిట్టెము; (w. pl.) లావా రకము, లావా ప్రవాహాగర్భము.

lavabo, n. (pl. ~*s*). దైవ నివేదనానంతరము హస్తప్రక్షాళనము; ఇందుకుపయోగించు తుండుగుడ్డ, పళ్లెము; ఆశ్రమములో చేతులు కడిగికొను తొట్టి; చేతులు కడిగికొను పళ్లెము; (pl.) స్నానపు గది, మరుగుదొడ్డి. [F]

lavation, n. కడిగికొనుట, ప్రక్షాళనము.

lavatory, n. ప్రక్షాళన పాత్ర (arch.); స్నానపు గది; (euphem.) మరుగుదొడ్డి.

lave, v.t. (poet.). కడుగు, స్నానముచేయించు; (ఏరు మొ.) ఒడ్డులనొరయు, ప్రవహించు.

lavement, n. (med.). అంతఃసేవనము, సూదితో మందెక్కించుట; వస్తికర్మ.

lavender, n., & v.t. **1.** దానవపు పూలవంటి పూలు, సన్నని ఆకులు గల మరువము వంటి సుగంధపు మొక్క; సువాసన కోసము బట్టల మధ్య పెట్టుకొను దాని పూలు, కాడలు; (*lay up in* ~, often fig., భవిష్యదుపయోగమునకై పవిత్రముగా పదిలపరచు); ఎరుపు ఛాయ గల లేత నీలము; ~*-water*, లావెండరు అత్తరు; అంబరు సారాయము. **2.** v.t. సువాసన కోసము లావెండరు పూలను కాడలను (బట్టల మధ్య) పెట్టు.

laver¹, n. తినుట కుపయోగించు సముద్రపు నాచు. [L]

laver², n. (Bibl.) యూదు మతాచార్యుల ఇత్తడి ప్రక్షాళనపాత్ర; (arch.) పెద్దతొట్టి.

laverock. See LARK¹.

lavish, a., & v.t. **1.** విచ్చలవిడిగా వ్యయించునట్టి, పుష్కలమైన; ~LY² adv., ~NESS n. **2.** (ధనము, శ్రమ మొ) విచ్చలవిడిగా వ్యయించు. ~MENT n.

law¹, n. **1.** సమాజముచేత విధిగా గుర్తింపబడిన సంప్రదాయకములైన లేదా అనుశాసింపబడిన నియమాల సముదాయము; ధర్మదేవత, (*the* ~ *forbids, allows*; often *the* ~ *of the land*; *the* ~ *of the Medes & Persians*, మార్పురాని ధర్మము, see *Dan.* vi. 12; *lay down the* ~, సాధికారముగా మాట్లాడు, గద్దించు). **2.** ఈ నియమాలలో ఒకటి. **3.** ధర్మసూత్రాల అధికార ప్రభావము, ధర్మబద్ధమైన సమాజస్థితి, (often ~ & *order*, శాంతిభద్రతలు; *necessity knows no* ~, అవసరము వచ్చినప్పుడు న్యాయప్రస్తావన లేదు, అవసరము న్యాయమును అధిగమించును; *be a* ~ *unto* oneself, సంప్రదాయమును తిరస్కరించి యథేచ్ఛగా వర్తించు); న్యాయ విధానము (COURT *of* ~, న్యాయస్థానము; so SON-*in*-~ etc.); న్యాయశాస్త్రము (*learned in the* ~, న్యాయశాస్త్ర పండితుడు; *read* ~, న్యాయశాస్త్రము చదువు), ధర్మశాస్త్రము. **4.** అవశ్యము అనుసరించవలసిన ఆదేశములు (*give the* ~ *to*, తన అభిప్రాయముల నితరులపై రుద్దు; *his word is* ~). **5.** (With defining word) న్యాయశాస్త్రములో ఒక శాఖ, ఒక ప్రత్యేక శాఖకు చెందిన న్యాయసూత్రములు (*commercial* ~; *the* ~ *of evidence*; CANON CIVIL, COMMON¹, MARTIAL, ~; *international* ~, ~ *of nations*, వివిధ దేశముల మధ్యగల సంబంధములకు సంబంధించిన న్యాయము). **6.** చట్టము, ఆచారము (opp. EQUITY). **7.** (In pred. use, of decisions, opinions, etc.; also *good, bad,* etc., ~); న్యాయసూత్రముల ననుసరించినది, లేనిది (*it may be common sense, but it is not* ~). **8.** న్యాయవాద వృత్తి (usu. *the* ~; *bred to the* ~); న్యాయశాస్త్ర పరిజ్ఞానము. **9.** చట్ట సమ్మతమైన పరిష్కారము, అట్లు పరిష్కరించు న్యాయస్థానములు, వ్యాజ్యము (*go to* ~; *have, take, the* ~ *of* person; *take the* ~ *into* one's *own hands*, స్వాతంత్ర్యముతో పరిహారము పొందు); *the Law Courts*, ‖ (esp.) the ROYAL *Courts of Justice*. **10.** (Also ~ *of Moses*) మోసెస్ విగా చెప్పబడు ఓల్డు టెస్టమెంట్ (పాత నిబంధన)లోని తొలి ఐదు అధ్యాయములందలి ఆదేశములు. **11.** కళా క్రీడా జీవితాదులందలి ప్రవర్తన నియమములు. **12.** (Also ~ *of nature* or *natural* ~) ప్రకృతి నియమము (~*s of motion*, న్యూటన్ ప్రతిపాదించిన మూడు గతి సూత్రములు; *Gresham's* ~, రెండు రకముల నాణెములు చెలామణిలో నున్నప్పుడు తక్కువ రకము నాణెములు చెలామణిలోనుండి, మంచి రకము నాణెములు దాచుట మొ. వాని వలన చెలామణినుండి పోవునను సూత్రము; *Kepler's* ~, గ్రహాగతులకు సంబంధించిన మూడు సూత్రములు; *Grimm's, Verner's,* ~, జెర్మానిక్ భాషలలోని హల్ పరిణామ సూత్రములు; *Parkinson's* ~, కాలవ్యవధి ఉన్నంతవరకు పని పెరుగుచుండు ననియు, చేసిన పనితో నిమిత్తము లేకుండ నియత ప్రకారము క్రింది ఉద్యోగులు పెరుగుచుందురనియు). **13.** ప్రకృతి నియమములు, ప్రకృతి యందలి క్రమపద్ధతి (*where they saw chance, we see* ~, పూర్వులు యాదృచ్ఛికతను చూచినచోట మనము ఒక నియత క్రమము కన్గొందుము); *Law of Nature* (see also above) or *Reason*, భగవంతునకు ప్రియమైన, హేతుబద్ధముగా ఉచితమైన ప్రవర్తన నియమాలు. **14.** (Sport) వేటలో, పరుగు పందెములో కాలమునందు గాని దూరమునందు గాని ముందుగా ఇచ్చు అవకాశము **15.** ~*-abiding(ness)*, న్యాయవిధేయమైన, న్యాయవిధేయత; ~ *calf*, పుస్తకములు జిల్దు చేయుటలో (అట్టలుకట్టుటలో) ఉపయోగించు ఆవుదూడ చర్మము; ~COURT¹; ~ *French*, 'లా'పుస్తకాలలో 'లా' లో వాడబడు ఆంగ్లో-నార్మన్ పారిభాషికాలు; ~ *giver*, ధర్మశాస్త్ర కర్త; ‖~*-hand*, దస్తావేజుల దస్తూరి; ~ *Latin*, ప్రాచీనాంగ్ల శాసనాల కాలూకు అనాగరికమైన లాటిన్ భాష; ‖ *Law Lord*, న్యాయ నిర్ణయాధికారముగల ప్రభువుల సభసభ్యుడు;

~ *maker*, శాసనసభాసభ్యుడు, శాసనకర్త; ~ *merchant*, వాణిజ్య న్యాయశాస్త్రము; ~ *officer*, ప్రభుత్వ న్యాయవాది; ~*-stationer*, న్యాయవాదుల కవసరమైన లేఖనసామగ్రి అమ్మువాడు, ‖దస్తావేజులు మొ. పెద్ద అక్షరములతో వ్రాసిపెట్టువాడు; ~ *suit*, కోర్టు వ్యాజ్యము, దావా; ~*-term*, న్యాయ పరిభాష; కోర్టు పనిచేయు కాలము; ~ *writer*, న్యాయశాస్త్ర విషయములను గూర్చి వ్రాయువాడు, ‖దస్తావేజుల లేఖకుడు.

law², **laws**, int. (vulg) ఆశ్చర్యార్థకము.

lawful, a. చట్టసమ్మతమైన; చట్టవిరుద్ధము కాని (బిడ్డ). ~LY² adv., ~NESS n.

lawk(s), int. (vulg) ఆశ్చర్యార్థకము; *lawk-a-mussy* (vulg), = భగవంతుడు కనికరించుగాక.

lawless, a. కట్టుబాట్లు లేని, శాసనవిధేయము కాని (దేశము మొ.), విచ్చలవిడిగా వర్తించు. ~NESS n.

lawn¹, n. క్రైస్తవమతాచార్యుల దుస్తుల కుపయోగించు రవసెల్లా; ~ *sieve*, సన్నని గుడ్డజల్లెడ. ~Y² a.

lawn², n. ‖అడవి చెట్ల నడిమి డొంక, బయలు (arch.); పచ్చికబయలు, మైదానము; ~Y² a.; ~*-mower*, పచ్చిక కత్తిరించు యంత్రము; ~*-sprinkler*, పచ్చికబయళ్లలో నీరు చల్లు యంత్రము మొ.; ~ *tennis*, ఆవరణ లేని సమతల ప్రదేశములో ఆడు టెన్నిస్ ఆట.

lawyer, n. న్యాయవాది, న్యాయశాస్త్ర పండితుడు (*good*, *no*, etc., ~); *Penang* ~, ఈటి చేవతో చేసిన చేతికర్ర. SEA ~.

lax¹, a. వదులైన, సడలిన, బిగిలేని, చిల్లులు గల, (rare); శ్రద్ధ లేని, జాగ్రత్త లేని, ఖచ్చితముకాని, అస్పష్టమైన. ~ITY n., ~LY² adv.

lax², n. స్వీడన్, నార్వేలలో దొరకు సాల్మన్ చేప.

laxative, a. & n. భేదిమందు.

lay¹, n. ఖండగీతి, ఖండకావ్యము; (poet.) పాట, పద్యము, పిట్టలకూత.

lay², a. క్రైస్తవ మతతత్త్వ మెరుగని(వారు), లౌకికులు, ఆచార్య పరంపరకు చెందని (వారు), ఆచార్య పరంపరకు చెందని కేవల అనుయాయి; (esp. w. ref. to law or medicine) వృత్తి శిక్షణపొందనివాడు; ~ *brother*, *sister*, మఠముద్ర పొందియును, కాయకష్టమువరకే నియమింపబడి తక్కిన విధులనుండి మన్నింపబడినవాడు, మన్నింపబడినది; సన్యాసి చేతిక్రింది ఏకాంగి(ని); ~ *clerk*, క్రైస్తవ దేవాలయ గాయకుడు, చర్చి గుమాస్తా; ~ *communion*, చర్చి సభ్యత్వము, మహాప్రసాదమునకు క్రైస్తవ మతానుయాయుల సమీకరణము; ~ *deacon*, చర్చిలో మూడవ తరగతి ఫాదిరీగా పనిచేయుచు వేరొక లౌకికోద్యోగముకూడ చేయువాడు; ‖ ~ *lord*, న్యాయవిచారణాధికారములేని ప్రభువు; ~*man*, లౌకికుడు; వృత్తిలోగాని కళలోగాని శాస్త్రములోగాని (esp. law or medicine) శిక్షితుడు కానివాడు; ~ *reader*, మతబోధచేయుట కనుమతింపబడిన లౌకికుడు.

lay³, v t. & i. (*laid*), & n. **1.** సాగిలపడ జేయు (~ *low*, వంచు, లోబరచు); (గాలి వానలు పైరులను పడగొట్టు (సముద్రము, గాలి, దుమ్ము, అపోహ, దయ్యములను) అణచివేయు. **2.** ఒక చోటపెట్టు, ఉంచు; పండుకొనబెట్టు (~ *to sleep* or *rest*, lit., & fig. = సమాధిచేయు; ~ one's *bones*, ఒక ప్రత్యేక స్థలమున సమాధిచేయబడు); (కోడి పెట్ట మొ. వని గ్రుడ్లు) పెట్టు; (ధనము మొ. వని పందెము) పెట్టు; పందెమునకు సంసిద్ధత ప్రకటించు (*that*). **3.** కూర్చు, (~ *to* HEART; ~ *heads together*, సంప్రదించు; *laid a spark to the train*; ~ *hounds on scent*; ~ *hold on* or *of*, పట్టుకొను; fig. ఎదుటివాని దౌర్బల్యము మొ. వానిని వినియోగించుకొను; ~ one's *hopes on*; ~ *great store upon*, మిక్కిలి విలువ ఇచ్చు; ~ *snare*, *trap*, *ambush*; ~ WAIT²; ~ *siege to*, ముట్టడించు, నిర్బంధించు); స్థలమును నిర్దేశించు (*scene of tale is laid in London*); అవయవాదులను ఒకస్థితిలో ఉంచు (*horse laid his ears back*; ~ *hands on*, పట్టుకొను, వాడుకొను, ముఖ్యముగా తనకు తాను హానిచేసికొను, ఆత్మహత్య చేసికొను; కనుగొను, as *cannot* ~ *my hands upon it*, చేతితో తట్టిచెప్పి ధ్రువపరచు, ఆజ్ఞాపించు); (without compl.) ఒక స్థితిలో ఉంచు (~ *land fallow*, *under water*; ~ person *under obligation*, మొగమోటములోపెట్టు; *under necessity*, బలవంతపెట్టు; *under contribution*, సహాయపడునట్లు చేయు; ~ *bare*, నగ్నముచేయు, బట్టబయలుచేయు; ~ *waste*, వ్యర్థముచేయు, నాశముచేయు; ~ *open*, వెల్లడించు, వివరించు, పైతోలు తీయు; ~ *fast*, *by the heels*, నిర్బంధించు, ఖైదుచేయు; ~ ABOARD). **4.** నివేదించు, తెలుపు, (ముఖ్యముగా ఒకదాని కోర్టుకు హక్కు కోరు; ~ *an information*, చట్ట ప్రకారము నేరమారోపించు); (విషయాలనుగాని, సమస్యనుగాని) విచారణకై ఒకని ఎదుట నుంచు; (Parl.) *Foreign Secretary* etc. *will* ~ *papers* (అంటే పార్లమెంటుకు సమాచారమునందించుటకై వలసిన పత్రాలను సభముందుంచు); వాది తనకు రావలసిన నష్టపరిహారము మొత్తమును నిర్ణయించు; (arch.) ఒకరిపై నేరమారోపించు or (mod) ఒకరిపై మోపు, కీడుకు హేతువారోపించు. **5.** (పన్ను, జరిమానా, బాధ్యత, నింద మొ.) వేయు, మోపు; (~ *stress*, *weight*, *emphasis*, *on*, నొక్కిచెప్పు, ముఖ్యముగా తలచు); (కర్ర మొ. తో) కొట్టు (also ~ *blows*, or *it on* adv.; & abs. ~ *into*, sl., కొట్టు, ~ *about one*, అన్నివైపులనుండి కొట్టు). **6.** (పునాది, నేల, ఇటుకలు, జలాంతర్గామి, తీగ మొ. అడ్డముగా సమమట్టముగా) అమర్చు; ~ *table*, *cloth*, or *breakfast* etc., బల్లపై భోజన పదార్థాలు అమర్చు; ప్రాడుపేను; స్థూల స్వరూపముతీర్చు, పథకమువేయు; (~ one's ACCOUNT²); (రంగు మొ. పొరలు పొరలుగావేయు; ఉపరితలముపై (తివాసి, రేకు, గడ్డి మొ.) పరచు, కప్పు; *laid paper*, లోపల తీగలుఅమర్చి తయారుచేయుటవలన ఎత్తు పల్లాలుగానుండు కాగితము. **7.** v.i. (vulg., also naut.). = LIE³; ~ *on your oars*, తెడ్లువేయుట మాని తెడ్లు పైకెత్తు; ~*about*, n., తిరుగుబోతు, దిమ్మరి. **8.** ~ *aside* or *by*, దూరముగానుంచు, వాడుటగాని, ఆచరించుటగాని, ఆలోచించుటగాని మాను, విడిచిపెట్టు, (డబ్బు మొ.) భవిష్యద్వినియోగమునకై దాచిపెట్టు; ~ *down*, క్రిందపెట్టు (~ *down* one's *arms*, లొంగిపోవు), (పదవి, ఆశ) వదలుకొను, డబ్బు చెల్లించు, (జీవితము) త్యాగముచేయు, (నౌక, రైలు మార్గము) నిర్మించు, (సూత్రము, నియమము, మార్గము) నిర్ధరించు; (~ *down the* LAW¹), పట్టిక మొ. వని కాగితముపైపెట్టు, పొలమును పచ్చిక బీడుగా మార్చు, బీడుపెట్టు (*in*, *to*, *under*, *with*, grass, clover, etc.), నేల పూతికలో

సారాయము నిలువచేయు: ~ *in*, నిల్వచేసి కొను, (also, colloq.) దెబ్బలవర్షము కురి పించు; ~ *off*, పని లేక తాత్కాలికముగా పనివానిని తొలగించు, (colloq.) మాను కొను; ~ *on*, పన్ను మొ. విధించు, కొట్టు, కొరడావిసరు, రంగు మొ. ఒక పూతపూయు; (~ *it on thick* or *with a trowel*, ముఖ స్తుతిచేయు), (గ్యాసు, నీరు, విద్యుత్తు) సరఫరాచేయుటకు గొట్టములు మొ. వి వేయు, (వినోదము ప్రయాణసౌకర్యము మొ.) కల్పించు; ~ *out*, వ్యాప్తిచేయు, బహిరంగపరచు, (శరీరమును) ఖననమునకు సిద్ధపరచు, (sl.) చంపు, (colloq.) ఫుట్ బాల్ మొ. ఆటలోనుండి ఒకరిని తాత్కాలికముగా మాన్పించు, (డబ్బు) ఖర్చుపెట్టు, (refl.) శ్రమపడు, స్థలాలు, తోటలు మొ.వి ఒక పథకము ప్రకారము తీర్చు; ~ *up*, నిల్వచేయు, దాచు, (ఓడను) నియామకమునుండి తొలగించు, (pass.) మంచముపట్టు, ఇంటిపట్టునసే ఉండు. 9. n. వ్యాపారము, వృత్తి, ప్రయత్నము, (sl.); త్రాడు పేటలలోని పురితీరు, తెన్ను; ఏదేని ఒకటి (ముఖ్యముగా దేశము) ఉన్న మార్గము, స్థానము, దిశ, చోటు; ~-*by*, రోడ్డుప్రక్క బండ్లు ఆగుటకై ప్రత్యేకించిన ప్రదేశము; ~*out*, (స్థలము మొ. వానిని) ఒక పద్ధతిలో అమర్చుట; ఆయా ఏర్పాట్లతో (ప్లానులు మొ.) గీయుట, పుస్తకము, పత్రిక, ప్రకటన మొ. వాని కూర్పు తీర్పు; ~ *shaft*, శక్తి ప్రసారమునకు సంబంధించిన ప్రధాన యంత్రభాగమునకు చెందని అప్రధానభాగము.

lay[4]. See LIE[3].

layer, n., & v.t. & i. కృదర్థములలో; also: పొర, ఉపరితలముపై నున్న (పొరలలో ఒక దాని) మందము; (gardening) అంటుతొక్కిన కొమ్మ (v.t. అంటుకట్టి వృద్ధిచేయు); (pl.) వాలిపోయిన వరి మళ్ళు (v.i., పెంపు సరిగా లేక పైరు నేలకు వ్రాలు); సముద్రములో గుల్లచేపలు గ్రుడ్లుపెట్టు చోటు; *good, bad,* etc., ~ (of fowls); ~*s & backers*, గుర్రములపై పందెముకాయు, పందెగాండ్రు; ~-*stool*, అంట్లు పుట్టు వేరు. ~ED[2] a.

layette, n. అప్పుడే పుట్టిన బిడ్డకు అవసరమైన దుస్తులు, ముస్తాబు వస్తువులు, పక్కబట్టలు. [F]

lay figure, n. దుస్తులు మొ.వి ప్రదర్శించుట కేర్పరచిన కొయ్యబొమ్మ; అనామకుడు; నవల మొ. వానిలోని అవాస్తవిక పాత్ర.

laylock, n. (Dial. for) LILAC.

lay-off, n. కార్మికుడు తాత్కాలికముగా పని నుండి తొలగింపబడిన కాలము; గిరాకీ లేని కాలము.

|| **laystall,** n. పెంటపోగు.

lazar, n. (arch.). నిరుపేద రోగి, ముఖ్యముగా కుష్ఠరోగి; ~-*house*, = foll.

lazaret, -etto, (pl. -*os*), n. ముఖ్యముగా కుష్ఠరోగులు మొ. నిరుపేద రోగుల కోసము (ప్రధానంగా విదేశాలలో) కట్టిన ఆస్పత్రి; అంటురోగాలు వ్యాపించకుండ, అంటురోగుల కొరకు ప్రత్యేకించిన భవనము లేదా ఓడ; ఓడలో సరకులను భద్రపరచు భాగము.

Lazarus, n. బిచ్చగాడు, నిరుపేద, (esp. in contrasts, ~ & *Dives* etc.). [see LAZAR].

laze, v.i. & t., & n. (colloq.). 1. సోమరిగా నుండు; సోమరితనముతో ప్రొద్దుపుచ్చు. 2. n. సోమరిగా గడపిన కాలము.

lazuli, n. = LAPIS LAZULI.

lazy, a., & v.i. & t. 1. పనికి బద్ధకించెడి, ఒడలు వంగని, సోమరియైన: సోమరితనమునకు తగినట్టి, సోమరితనమును ప్రేరేపించెడి; ~-*bed*, ఆరు అడుగుల వెడల్పు అటునిటు కందకములు గల బంగాళాదుంప పైరు మడి; ~-*bones*, సోమరి; ~ *pinion*, తక్కిన చక్రాలకు, పళ్లచక్రాలకు యాంత్రికచలనము నందించు పళ్లచక్రము; ~-*tongs*, దూరపు వస్తువులను అందుకొనుటకు అడ్డదిడ్డముగా అమర్చిన (లీవర్లు) పట్టు కార్లు. laziNESS n. 2. vb. = LAZE.

lazzarone, n. (pl.-*ni*). చిల్లర మల్లర పనులు చేసి బిచ్చమెత్తి కొని జీవించుచు (నేపిల్స్) వీథులలో తిరుగువాడు. [It.]

'ld, abbr. of *would* (now rare, cf. 'D).

-le, -el, suf. 1. f. ME -*le*, -*el*, f. OE -*el*, -*ela*, -(*e*)*le* in nn. (Gmc *-*ila*-), -*ol*, -*ul*, -*el*, in adjj.; *ch*, soft *g*, *n*, *r*, *sh*, *th*, *v* ల తర్వాత -*el* ఉండును, *m* తర్వాత -*ble* అగును. నామధాతువులపై ఏర్పడిన నామవాచకములు, అల్పార్థసూచకములు (*bramble*), లేదా పరికర సూచకములు (*thimble, handle*); క్రియా ధాతువులపై ఏర్పడిన నామవాచకములు కార్యకర్తను (*beadle*), సాధనమును (*bridle, girdle*), లేదా అస్పష్ట సంబంధములను (*bundle*); క్రియాధాతువులపై ఏర్పడిన adjj. క్రియార్థోచితమైన అర్థమునిచ్చును (*brittle, nimble*). 2. Occas. repr. ME -*el*, -*elle*, in nn. f. OF -*el* (mod. F usu. -*eau*) f. L -*ellus*, -*ellum* (*bowel, tunnel, castle, mantle*), OF -*ele* (mod. -*elle*) f. L -*ella* (*chapel; novel*); also f. other sources, as L -*ate* (*cattle*); f. F -*aille* f. L -*alia* see -AL (*battle*), or F -*eille*, f L -*icula*, (*bottle*); f. L -*ulus*, -*ula*, -*ulum*, (*angle*); లాటిన్ సామ్యాన కొన్ని ఆధునిక శాస్త్ర పారిభాషికాలపై -*el* (*carpel*). 3. Verbal, f. ME -(*e*)*len* f. OE -*lian* f. Gmc. *-*ilojan*, అవిరళంగా వచ్చెడి పదము లేదా అల్పార్థసూచకము (*nestle, twinkle, wrestle, crumple, dazzle*).

lea[1], n. (poet.). బహిరంగ ప్రదేశము, ముఖ్యముగా పచ్చికబయలు.

lea[2], n. నూలుకొలత (వేర్వేరు జిల్లాలలో వేర్వేరుగా 300, 200, 120, 80 గజాలు).

leach, v.t. (ద్రవము) వడియగట్టు; (చెట్టు బెరడు, ఖనిజము మొ. వానిని) వడబోత ద్వారా శుద్ధిచేయు, వడబోతద్వారా (ద్రావణీయ మాలిన్యములను) తొలగించు.

lead[1], n., & v.t. & i. 1. సీసము (*red* ~; సిందూరము; *white* ~, సజలీకృత కర్బన మిశ్ర సీసభస్మము, తెల్లరంగు; = BLACK[1]-~, పెన్సిల్ ముక్కుగా ఉపయోగించెడి గ్రాఫైట్ పుల్ల; *ounce of* ~, తుపాకిగుండు). 2. నీటిలోతు కొలుచుటకై నీటిలో దింపు సీసపుదిమ్మె (*cast, heave, the* ~; *arm the* ~, అడుగుభాగము స్వభావము తెలిసికొనుటకై బోలు ప్రదేశమును క్రొవ్వుపదార్థముతో నింపు; || *swing the* ~, sl., పని ఎగగొట్టుటకై లేని జబ్బు నటించు, పని ఎగగొట్టు). 3. || pl. ఇంటికప్పుకు వాడెడి సీసపు రేకులు, సీసపు రేకులతో (ముఖ్యముగా అడ్డముగా) కప్పిన భాగము, అద్దము మొ. బిగించిన కిటికీ చట్రము. 4. (print.). అచ్చుకూర్పులో రెండు పంక్తుల మధ్య ఎడము కోసము ఉపయోగించు సీసపుబద్ద. 5. ~ *comb*, జుట్టు నల్లబరచుటకై సీసముతోచేసిన దువ్వెన; ~ *pencil*, దేవదారు పుల్లలో అమర్చిన సీసపు ములికి; ~-*poisoning*, శరీరములోనికి సీసము పుచ్చుకొనుటవలన కలిగిన తీవ్రమైన లేదా దీర్ఘకాలికమైన విషాక్తత; ~*s'man*, సీసపుదిమ్మ సముద్రములోనికి దింపి లోతుకొలుచు నావికుడు; ~-

wool, నీటిగొట్టములు మొ. వానిని అతుకుట కుపయోగించు సీసపుగార; ~*-work*, సీసపు పని; ~*-works*, సీసపుకార్ఖానా; ~*wort*, నల్లసీసము; ~LESS a. 6. vb. (గాజుపలక లకు) సీసపు పూతపూయు, బరువుకట్టు, అంచు కూర్చు, (print.) అచ్చుకూర్చిన పంక్తులను సీసపురేకులతో వేరుచేయు; (of gun-barrel) తుపాకిగొట్టము సీసపు పూతవలన చిలుము పట్టు, చెడిపోవు.

lead² v.t. & i. **1.** వెంటరమ్మని బలవంత పెట్టు (~ *captive*, బందీగా పట్టుకొనిపోవు). **2.** (ఒక మనిషి, ఉద్దేశ్యము, పరిస్థితి మొ.వి) ముందుండి నడిపించు; (*curiosity, chance, led him to Rome*; ~ one a DANCE²; ~ one *a life*, నిరంతరము వేధించు; ~ *the way*, దారితీయు, ముందునడుచు lit. or fig.). **3.** (సేనాని) గమన నిర్దేశముచేయు. **4.** మనిషినిచేయి మొ. పట్టుకొని నడిపించు, జంతువును కట్టు త్రాడు మొ. పట్టుకొని నడి పించు, (*led horse*, గుర్రపువాడు మొ.వాడు తెచ్చు అదనపు గుర్రము; *led captain*, పరోప జీవి, ఇతరులపై ఆధారపడువాడు; ~ woman *to altar*, పెండ్లాడు); (Sc.) ధాన్యము మొ. బండ్లతో తోలు; నచ్చజెప్పి నడిపించు (*is easier led than driven*; ~ *astray*, ముఖ్యముగా పాపము మొ.వానికి పురికొల్పు; ~ *by the nose*, ఎదుటివాని చేత వాని ఇష్టానిష్టములతో నిమిత్తము లేకుండ తన కిష్టమైనవి చేయించు). **5.** ఆలోచ నకుగాని ఆచరణకుగాని దారిచూపు, తర్కించి ఒక నిర్ణయమునకు తెచ్చు, ప్రేరేపించు (~ one *to suppose* etc., భ్రాంతి కల్పించు, ఆశపెట్టు); కావలసిన జవాబు రాబట్టు ప్రశ్న లతో సాధించి తికమకపెట్టు. **6.** (రోడ్డు మొ.వి) ఒక చోటికి తీసికొనిపోవు (*all roads ~ to Rome*; also fig. = పర్యవసించు, *this led to confusion*). **7.** త్రాటిని గిలక మీదుగా, నీటిని కాలువగుండ నడిపించు. **8.** (జీవితము మొ.) గడుపు (esp. w. epithet as ~ *a miserable existence, a double life*). **9.** (నృత్యములో, సేనాముఖములో) అగ్రస్థానము వహించు; (abs.) ముందు నడుచు (~*off*, ఆరంభమగు intr.), పరుగులో, ఆటలో ముందునిలుచు (*Kent led on the first innings*). **10.** (వాద్యబృందమునుగాని, బృందగానమునుగాని) మాదిరిచూపి నడుపు, మాదిరిచూపు, (ఒక వర్గమునకు) ఆధిపత్యము వహించు, || ప్రధాన న్యాయవాదిగా వ్యవ హరించు. **11.** (పేకాటలో) ముక్కదిగు, ఆట వరుస మొదలుపెట్టు (~ *up to*, తరువాతి ఆటగాని చేతినుండి పెద్దముక్క పడునట్లు ఆడు), ముందువాడు దిగిన రంగుముక్కనే వేయు. **12.** ~ *away*, (usu. in pass.) అనాలోచితముగ అనుసరింపజేయు; ~ *off*, (నృత్యము, సంభాషణ మొ.) మొదలుపెట్టు; ~ *on*, అనుకొన్నదానికంటె ముందుకు పోవు నట్లు పురికొల్పు; ~ *up the* GARDEN (*path*); ~ *up to*, ప్రాతిపదికయగు, (ఒక విషయముపైకి) సంభాషణ మరలించు. ~-ABLE a.

lead³, n. ముందుండి దారిచూపుట, ఆదర్శము, (*follow the ~ of*; *give* one *a* ~, వేటాడు నప్పుడు ముందు కంచెదూకుట మొ. ఒక పని చేయుటద్వారా పురికొల్పు); నాయకపదవి, నాయకత్వము, (*take the* ~); యంత్రము లోనికి పోవు కృత్రిమ జలప్రవాహము; (electr.) విద్యుత్తును ఉత్పత్తి స్థానమునుండి వినియోగస్థానమునకు కొనిపోవు వాహకము (~*-in*, వైర్‌లెస్ రిసీవరును బయటి ఏరి యల్‌తో కలుపు తీగ); మంచు నేలలోని కాలువ; కుక్కగొలుసు; (పేకాటలో) ముక్క దిగుడు, దిగుహక్కు (*return* ~, తోడి ఆట గాడు దిగిన రంగుముక్కనే వేయుట; (theatr.) ప్రధానపాత్ర (ధారి); ~*-off*, ప్రారంభము.

leaden, a. సీసపు, సీసమువంటి (*sleep's ~ sceptre*, సమ్మోహన శక్తి; ~ *sword*, పనికి రాని); బరువైన, కదలని, భారమైన, (~ *limbs*); నిశ్చేతనమైన, మొద్దుబారజేసెడి, (~ *rule*); సీసపు రంగుగల.

Leadenhall, n. (లండనులోని) మాంసము, కోళ్లు అమ్మే మార్కెట్టు.

leader, n. LEAD² కృదర్థములలో (FOLLOW *my* ~); also or esp.: ~ *of House of Commons & House of Lords*, వ్యవహారము లలో అధికారికముగా చొరవగల ప్రభుత్వ సభ్యుడు; || ప్రధాన న్యాయవాది, రాణిగారి న్యాయ సలహాదారు, సంచార న్యాయ స్థానమునందలి ఎక్కువ అనుభవముగల న్యాయ వాది; వరుసలుగా బండికి కట్టిన గుర్రములలో మొదటి వరుస గుర్రము(లు) (opp. WHEELER); వాద్యబృందములో సూత్రధారి; మొవ్వు; స్నాయు బంధనము; || = LEADING² *article*; (print.) విషయసూచకముగా ముద్రించు చుక్కల లేదా అడ్డగీతల వరుస. ~LESS a., ~SHIP (1, 3) n.

|| **leaderette**, n. సంపాదకీయము తరువాతి లఘువ్యాఖ్య.

leading¹, n. కృదర్థములలో; esp.: *men of light &* ~, తగినంత ప్రభావము కలవారు; ~*-business*, ప్రధాననటుడు మామూలుగా ధరించు పాత్రలు; ~*-rein*, గుర్రమును తీసి కొనిపోవు కళ్లెపుత్రాడు; ~*-staff*, ఎద్దు ముక్కు కొక్కెమునకు తగిలించినది; ~*-strings*, పసిపిల్లలు నడక నేర్చుకొనుట కుపయోగించు త్రాళ్లు (*in ~-strings*, నేర్చు కొను దశలో, బాల్యదశలో).

leading², a. కృదర్థములలో; || ~ *article*, సంపాదకీయ వ్యాసము, (commerc.) తక్కిన వస్తువులకు బేరము కల్పించుటకై ఆకర్షణ కొరకు తక్కువ ధరకు అమ్మే వ్యాపార వస్తువు; ~ *case* (law), తక్కిన వ్యవహార ములకు పూర్వాధారముగా ఉపయోగించు నది; ~ *edge*, విమానపు రెక్క ముందరి అంచు, opp. *trailing edge*; ~ *lady, man*, ప్రధాన పాత్రధారి(ణి); ~ *motive*, transl. of LEITMOTIV; ~ *note*, సప్తమస్వరము; ~ *question*, జవాబు స్ఫురింపజేయు ప్రశ్న.

leaf, n. (pl. *leaves*), & v.i. & t. **1.** చెట్టు ఆకు; (pop.) పూవురేకు (esp. *rose-~*); ఆకు గుబురు (*fall of the ~*, ఆకు రాలు కాలము; *in ~*, ఆకువేయు దశలో), పొగాకు లేదా తేయాకు ఆకులు. **2.** పుస్తకములో ఒక కాగి తము (= 2 పుటలు) (*take a ~ out of* person's BOOK¹; *turn over a new ~*, తన పద్ధతులు సరిదిద్దుకొను). **3.** (బంగారు, వెండి మొ.వాని) పల్చని రేకు. **4.** తలుపు రెక్క, మేజా బల్లచెక్క, మధ్య ఒక ఆధా రముపై నిలిచి పైకి క్రిందికి కదలుటకు వీలైన వంతెన (= bascule), గురిచూచుటకై తుపాకి కమర్చు పరికరము. **5.** చిన్న పళ్ల చక్రపు పల్లు. **6.** ~ *brass*, పల్చని ఇత్తడిరేకు; ~ *insect* (మొక్క ఆకులవంటి రెక్కలుగల పురుగు); ~*-lard* (పంది మూత్రపిండముల చుట్టుగల క్రొవ్వు పొరలనుండి చేయబడినది); ~*-mould*, ప్రధానంగా క్రుళ్లిన ఆకులతో కూడిన మన్ను. ~AGE(1) n., (-)~ED², ~LESS, aa., ~lessNESS n., ~Y² a., ~INESS n. **7.** vb. ఆకువేయు; (పుస్తకము మొ.వానిలోని) పుటలు త్రిప్పు.

leaflet, n. (Bot.) ఆకులోభాగము; చిగురు; అచ్చువేసిన ఒంటికాగితపు కరపత్రము.

league¹, n. సుమారు మూడుమైళ్ల దూరము.

league², n., & v.t. & i. **1.** పరస్పర రక్షణ కొరకు లేదా సహాయముకొరకు లేదా సామాన్య ప్రయోజన సాధనకు ఏర్పడిన సంఘము; అట్టి సంఘమునందలి భాగస్వాములు (రాజ్యములుగాని, వ్యక్తులుగాని), (*Solemn L~* & COVENANT; PRIMROSE *L~*; *in ~ with*, ఒకరితో కలిసి); || *L~ football*, ఒక క్రీడాసంఘము లోని వివిధ సంస్థల ప్రావీణ్య నిర్ణయము నకై ఆడు పోటీ ఆట); *L~ of Nations*, (యుద్ధనివారణకై 1919 శాంతిసంధి మూలమున ఏర్పడిన) నానాజాతి సమితి, దీని ప్రస్తుత ప్రత్యామ్నాయము UNITED *Nations*. **2.** vb. ఒక సంఘముగా చేరు, చేర్చు; (t. & i.) in ~ (esp. in p.p. *~d together* or *with*).

|| **leaguer¹**, n., & v.t. & i. = LAAGER.

leaguer², n. LEAGUE² లో సభ్యుడు.

leak, n., & v.i. & t. **1.** చిల్లి, కన్నము. గండి (*spring a ~*, చిల్లిపడు, గండిపడు). **2.** vb. చిల్లి నుండి కారు, కార్చు; గుట్టు మొ. నవి బయటపడు, బయటపెట్టు; ~AGE(3) n., కారునది, గుట్టు మొ. వాని వెల్లడి, లెక్కకు రాని దుర్వ్యయము; (రహస్యము మొ. వానిని) వెల్లడించు.

leaky, a. చిల్లు(లు) గల; కారిపోవునట్టి; గుట్టు బయటపెట్టునట్టి. ~INESS n.

|| **leal**, a. (Sc. & literary). విశ్వాసముగల, నిజాయితీగల (LAND¹ *of the ~*).

lean¹, a. & n. **1.** సన్నని, బక్కపలచని (మనిషి); అల్పము, తక్కువరకము, పోషకముకాని, (*~ crops, diet*; *~ years*, కరవు సంవత్సరాలు); ప్రతిఫల శూన్యమైన; క్రొవ్వులేని (మాంసము). **2.** n. క్రొవ్వులేని మాంసము. ~NESS n.

lean², v.i. & t. (past & p p. *~ed*, or *~t*). & n. **1.** (దేనిపైన ఆధారముగా చేసి కొని) ఆను, ఆనుకొను, ఆనించు; ఏటవాలు స్థితిలో దేనిపైనైన ఆనియుండు (mil., *~ upon*, పార్శ్వ బలముపై ఆధారపడు); ఆధారపడు; వంగు, వ్రాలు (*~ over backwards*, మరొక చివరకుపోవు, అంగీకారము నకై ఆత్రపడు; వంకరగా నిలుచు, ఏటవాలుగా నిలుచు (*~ing tower*); జాలిపడు స్వభావము కలిగియుండు, ఒక ఆదర్శము వ్యక్తి మొ. వానిపట్ల పక్షపాతము వహించు, ~ING¹(1) n.; పక్షపాతము, ఏటవాలుగా నిల పెట్టు; *~-to*, ఒక సరంబి పార్శ్వముపై ఆధారపడిన వాసములతో కట్టిన ఇల్లు, పంచపాళి. **2.** n. వాలు, వంపు, మొగ్గు; (*has a decided ~ to the right*).

leap¹, v.i. & t. (past & p.p. ~t).=JUMP (LOOK¹ *before you ~*). *~-frog*, (n.): ఒకనిని వంగబెట్టి వానిమీదుగా రెండుకాళ్ళు విప్పుకొని దూకు ఆట, (vb) ఆవిధముగా దూకు, మీదుగాదూకు. ~ER¹ n.

leap², n. గంతు, దూకు; (*~ in the dark*, సంశయాస్పద విషయమును గురించిన సాహస ప్రయత్నము; *by ~s & bounds*, అద్భుత సత్వరాభివృద్ధితో); దూకింపవలసిన వస్తువు; *~-day*, ఫిబ్రవరి 29; *~-year*, ఫిబ్రవరిలో 29 రోజులుగల (నాలుగేండ్లకొకసారివచ్చు) సంవత్సరము; *~-year proposal* (joc., అట్టి సంవత్సరమున మాత్రమే స్త్రీ పురుషునకు చేయదగిన ప్రతిపాదన).

learn, v.t. & i. (past & p p *~t*, *~ed*). అధ్యయనంవల్ల గాని, అనుభవంవల్ల గాని, గురుశిక్షణవల్లగాని ఒక విషయంలో పరిజ్ఞానం లేక ఒక కళలో నేర్పు సంపాదించు, (*from, of*); అప్పగించు, కంఠస్థము చేయు (esp. *~ by heart* or *rote*); ఇతరులు చెప్పుటవల్లగాని పరిశీలనవల్ల గాని గ్రహించు (*I am* or *have yet to ~*, నాకుతెలియదు; సాధారణముగా అవిశ్వాసద్యోతకము), తెలిసియుండు, నిరూపించుకొను; నేర్చుకొను; (arch., joc., or vulg.) బోధించు, నేర్పు. ~ABLE a., ~ER¹ n.

learned, a. బాగుగాచదివిన, నేర్చిన, సంపూర్ణ జ్ఞానము గల; || (న్యాయస్థానములలో ఒక న్యాయవాదిని గూర్చి సాంప్రదాయకముగా ప్రస్తావించునప్పుడు) న్యాయశాస్త్రములో ప్రవీణుడు (esp. *my ~ friend* or *brother*); అధ్యయనస్తమైన (భాష, వృత్తి మొ.); పండితులచే ప్రయుక్తములైన (పదములు). ~LY² adv.

learning, n. కృదర్థములలో; ముఖ్యముగా భాషాసారస్వత చరిత్ర శాస్త్రములలో అధ్యయనమువలన సంపాదించిన జ్ఞానసంచయము; (*the new ~*, 16వ శతాబ్దిలో ఇంగ్లాండులో ప్రవేశించిన గ్రీకువిజ్ఞానము, పునరుజ్జీవనము).

lease¹, n., & v.t. **1.** కౌలు, గుత్త, ఇజారా, బాడుగకు ఇచ్చుట (*put out to ~*; *by* or *on ~*; *a new ~ of life*, ఆరోగ్యము కోలుకొని గాని, దిగులుతీరి గాని జీవితము కొనసాగు ఆశ); *~ hold(er)*, కౌలు (దారుడు), పట్టా(దారుడు); *L~-Lend* (later *Lend-L~*), డిస్ట్రాయర్లు మొ.వి అరువుగా ఇచ్చినందుకు బదులుగా 1941 లో బ్రిటన్ తన వలసలలో అమెరికాకు స్థావరములిచ్చునట్లు చేసికొనిన ఒప్పందము, తరువాత ఇది ఐక్యరాజ్యసమితి సభ్యులకు సైతము వర్తించినది, also attrib. & as v.t. **2.** v.t. కౌలుకిచ్చు, కౌలుకు తీసికొను.

lease², n. మగ్గములో పడుగుదారములలో నుండి పేకదారము పోవుట; = foll. (weaving). [LEASH కు తప్పుబ్బువలన ఏర్పడిన రూపాంతరం కావచ్చు]

leash, n., & v t. **1.** వేటకుక్కలు మొ.వానిని కట్టువారు లేదా త్రాడు (*hold in ~*, అదుపులో పెట్టు); వేటకుక్కలు, కుందేళ్లు మొ. వాని త్రయము; (weaving) మగ్గములో పడుగు దారాలను అతుకు ఉచ్చుతంతువు. **2.** v.t. కలుపు, ఉచ్చుతంతువుతో పట్టియుంచు; వారుతో లేదా త్రాటితో కట్టివేయు.

leasing, n. (bibl.). అసత్యమాడుట, అసత్యము.

least, a., n., & adv. **1.** మిక్కిలి చిన్న, మిక్కిలి కొంచెము (*the ~*, esp. after neg., ఏ కొంచెమైనను; *~ common* MULTIPLE; *line of ~*RESISTANCE). **2.** n. మిక్కిలి కొద్ది మొత్తము (*to say the ~ of it*, దానిని గూర్చి ఎంత తక్కువ చెప్పవలెనన్నను; *~ said soonest mended*, మిక్కిలి తక్కువగా చెప్పిన మాట మిక్కిలి శీఘ్రముగా సవరించుకోవచ్చు, అతిచర్చ వలన విషయములు విషమములగునని భావము); *at ~*, కనీసము, ఏ పరిస్థితులలో నయినను, (also *at the ~*) మిక్కిలి తక్కువలో చూచినను; (*in*) *the ~*, అధమముగా, మిక్కిలి తక్కువలో, బొత్తిగా. **3.** adv. మిక్కిలితక్కువలో.

leastways (vulg.), **leastwise** (rare), advv. లేదా కనీసముగా, లేదా ఈపాటి యైనను.

|| **leat**, n. కర్మాగారము మొ. వానికి నీరు అందజేయు కాలువ.

leather, n., & v.t. **1.** పదును చేయబడిన తోలు (*patent ~*, పై భాగమున నల్లని మెరుగుమాని, వార్నీసు, పూసిన తోలు; || *American ~*, ఒకరకము మైనపుగుడ్డ; *~ &* (prop. *or*) *prunella*, కేవలము దుస్తులలోని భేదము; *nothing like ~*, తన సొంత సరకు అన్ని అవసరములకును పనికి

వచ్చును; vb, తోలుతో కప్పు). **2.** తోలుతో చేసిన వస్తువు లేదా అందలి భాగము, మెరుగు పెట్టుట కుపయోగించు తోలుముక్క; వారు (esp. *stirrup-*~; రికాబు వారు; vb, తోలు వారుతో కొట్టు, ~ING^1(1) n.); (sl.) క్రికెట్ బంతి (~*-hunting*, ఫీల్డు చేయుట) లేదా ఫుట్ బాల్; (pl) చీలమండ నుండి మోకాలివరకు వేసికొను తోలుతొడుగు లేదా చల్లడము. **3.** ~*-back*, ఒకరకము తాబేలు; ~*-head*, మట్టిబుర్ర; ~*-jacket*, చేపల రకాలు, || పొడుగైన కాళ్ళుగల పెద్ద పురుగు; ~*-neck*, (తోలు మెడపట్టీ ఉండుటను బట్టి) నౌకాదళ సైనికుడు; ~*-wood*, గట్టి బెరడుగల వృక్షజాతి. ~ETTE (2) n.; ~n [-EN^5], ~Y^2 (ముఖ్యముగా గట్టి, కొరుకుడుపడని మాంసము మొ.), aa.

leatheroid, n. రాసాయనిక ప్రక్రియ ద్వారా గుడ్డనుండి చేయబడి, ముడితోలు వలె నుండు కాగితము.

leave^1, n. అనుమతి (ఏదియైన చేయుటకు; *by your* ~, చనవు తీసికొనినందుకు, అవాంఛిత విషయప్రకటనకు, ముఖ్యముగా తనకు తన సామానుకు దారి యిమ్మని కూలివాడు అడ్డు ఉన్న పెద్దమనిషి నడుగుటకు మర్యాదకొరకు చెప్పు క్షమాపణ, ఒకొక్కప్పుడు వ్యంగ్యముగా; *without a 'with your* ~' or '*by your* ~', colloq., అనుమతి అడుగకుండకూడ); (ఉద్యోగములలో, కార్యాలయములలో, విద్యాలయములలో) ~ (*of absence*), హాజరు కాకుండుటకు అనుమతి, అట్లు అనుమతింపబడిన సెలవు కాలము (*on* ~, ఆ విధముగా హాజరుకాని, సెలవు మీద; ~*-breaker*, సెలవుకాలము దాటిన తర్వాత హాజరు కానివాడు; || TICKET *of* ~); *take* (one's) ~ (*of*), వీడ్కోలు చెప్పు, సెలవు పుచ్చుకొను; (*take* ~ *of* one's *senses*, పిచ్చివాడగు), ~-takING^1(1)n.; FRENCH ~; WAY ~.

leave^2, v.t., & n. **1.** ఉండనిచ్చు, ఉంచు, వదలిపెట్టిపోవు, (~*s a wife & three sons; six from seven* ~*s one;* ~*s much* etc. *to be desired*, అసంతృప్తికరమయినది; *left his gloves*); మరణ శాసనపూర్వకముగా నిచ్చు. **2.** వినియోగించుకొనకుండు, వ్యవహరించకుండు; (pass.) మిగిలియుండు. **3.** నిర్దిష్ట స్థితిలోనుంచు (*this* ~*s me cool, cold*, ఉత్తేజపరచుటలేదు; ~ *it at that*, colloq., ఒక విషయముపై అంతటితో చర్చగాని, చర్యగాని మానివేయు; *be well* etc. *left*, సంక్రమించిన సంపద కలిగియుండు; ~ *undone, unsaid*, etc). **4.** మరొకరికి వదలిపెట్టు (~ *it to you, sir*, fix my pay yourself; *nothing was left to accident;* ~ *him to himself*, అదుపులోపెట్ట యత్నించకు). **5.** ఏదైన నిరాటంకముగా చేయనిచ్చు. **6.** పని మొ. అప్పగించు, ఒప్పగించు (~ *card on* person, స్వయముగా కలియుటకు తుల్యముగా). **7.** వెళ్లిపోవు, విడిచిపోవు, (*left him quite well an hour ago;* ~ *this* or *here;* ~ *the track, room*); (abs) బయలుదేరు (*we* ~ *to-morrow*, తరచు *for* గమ్యము). **8.** ఒకవస్తువొక నిర్దిష్ట సాపేక్షదిశలో నుండునట్లు పోవు (~ *the church on the left*). **9.** (నివాసము) మాను (బడి, సంఘమునుండి) మాను, (ఉద్యోగము) మాను, (also abs. as *I am leaving at Christmas*). **10.** త్యజించు (esp. ~ *in the lurch; get left*, colloq., త్యజింపబడు, వదలివేయబడు). **11.** ~ *alone*, కలిగించుకొనకుండు, స్వేచ్ఛగా వదలు; ~ *behind*, వదలిపెట్టి వెళ్లు, ఫలితముగా గుర్తుగా వదలిపెట్టి వెళ్లు, ముందుకుసాగు; ~ *go* (vulg.), పట్టు సడలించు; ~ *hold of*, తనకు గల భూమి మొ.వాని హక్కు వదలుకొను; ~ *off*, (దుస్తులు) విడుచు, (అలవాట్లు మొ.) మాను, (intr.) చివరకువచ్చు, అంతమొందు; ~ *out*, తొలగించు, తీసివేయు; ~ *over*, తాత్కాలికముగా నిలువనిచ్చు. **12.** n. (billiards.) ఆటగాడు బంతులనుంచు స్థానము. (usu. pl.) leavING^1(2) n.

(-)leaved, a. ఆకులుగల (rare); —ఆకులుగల (*one-*~ *table; red-*~).

leaven, n, & v.t. **1.** పిండిని పులియబెట్టుటకు కలుపు పదార్థము, పిండి పులియబెట్టుట; (fig.) ప్రభావ ప్రచారము, ప్రసారము, ఒకానొక స్వభావచ్ఛాయ లేదా సమ్మేళనము; *the old* ~, పునరుత్థానమునకు పూర్వపు గుర్తులు. **2.** v.t. పులుపు పదార్థము కలిపి పిండి పులియబెట్టు; చొచ్చుకొనిపోవు, వ్యాపించు, మార్చు, పరిణమింపజేయు.

leaves. See LEAF.

***lebensraum*,** n. నివాసప్రదేశము, జర్మన్లు తన సహజాభివృద్ధికి అవసరమని నమ్మిన భూభాగము. [G]

lecher, n. (arch.). వ్యభిచారి. ~OUS a., ~ousLY^2 adv., lechERY(4) n.

lectern, n. చర్చిలో చదువునపుడు, పాడునపుడు ఉపయోగించు ఏటవాలు బల్ల.

lectionary, n. నిత్యప్రార్థన గ్రంథము.

lectur|e, n., & v.i. & t. **1.** ఒక నిర్దిష్ట విషయము మీద ఉపన్యాసము, సాధారణముగా విద్యాబోధ కొరకు; మందలించుట కొరకు, (*read* one *a* ~*e*, అతనిని మందలించు) **2.** ఒక విషయముపై ఉపన్యసించు, ఉపన్యాసము చేసి ఒక తరగతికి బోధించు; మందలించు, చివాట్లు పెట్టు. ~ER^1 n.

lectureship, (rare) -urership, n. అధ్యాపకత్వము, ఉపన్యాసక పదవి.

led. See LEAD^2.

ledge, n. గోడ మొ. వాని ప్రక్కకు పొడుచుకొనివచ్చు చదునైన అంచు, కొండపై ప్రక్కకు అంచుకట్టినట్లుండు చట్టు, నీటి అడుగున ఉన్నెత్తు రాతిచట్టు; (mining) లోహపు రాతిపొర. ledgY^2, ledgED^2, aa.

ledger, n. & a. **1.** వ్యాపార వ్యవహారములలో జమాఖర్చు లెక్కలువ్రాయు పుస్తకములలో ముఖ్యమైనది, ఆవర్జా పుస్తకము; పరువంజా (సారువ) నిలువుకర్రలకు నడుమకట్టిన అడ్డవాసము; సమమట్టమైన సమాధిరాయి; ~*-blade*, గుడ్డలు కత్తిరించు యంత్రము లోని కదలని కత్తి; ~*-tackle*, చేపలుపట్టు సాధన విశేషము. **2.** adj. (mus.). ~ (or *leger*) *line*, స్వరబోధకై (గేయ) చరణమునకు పైనను, క్రిందను గీయు గీత.

lee, n. ఆశ్రయము, నీడ; (*under the* ~ *of*); (also ~ *side*) ఆశ్రయమున్నవైపు, గాలితగులనివైపు, (opp. *windward, weather side*; often attrib. ~ or ~-, = ఓడ యొక్క గాలితగులని వైపుది, మరి ఏ వస్తువు యొక్కగాని గాలితగులని వైపుది, ~MOST a.); ~*-board*, అడుగుభాగము చదునుగా గల పడవలకు ప్రక్కన అమర్చి గాలిదెబ్బ తగ్గించుటకై నీటిలోవిడుచు బల్లవంటి చట్రము; ~ *shore*, ఓడకు గాలిత్రాకిడి లేని వైపు తీరము; ~*way*, గాలితాకిడిచే గాలి తాకనివైపునకు పడవ అడ్డముతిరుగుట (*make up* ~*way*, fig., చిక్కుపరిస్థితినుండి బయటపడు, often *much* ~*way to make up*).

|| **leech^1,** n. (arch., poet., or joc.). వైద్యుడు, చికిత్సకుడు; ~*craft*, వైద్య విద్య.

leech², n. జలగ (*stick like a* ~, జలగవలె పట్టుకొను, పట్టువిడువకుండు); ఇతరులనుండి లాభము గుంజువాడు.

|| **leech³**, n. తెరచాప నిలువు లేదా ఏటవాలు వైపు.

leek, n. వంటకములలో ఉల్లిపాయవలె వాడబడు ఒక రకము స్థూపాకారపు గడ్డ; ఇది వేల్సు దేశీయుల జాతీయచిహ్నం (cf. ROSE; *eat the* ~, అవమానమును దిగమింగుకొను).

leer¹, v.i., & n. కపటముతోగాని కామముతోగాని, ద్వేషముతోగాని క్రీగంటచూచు. ~ingLY² adv.

leer², n. గాజు కరిగించి చల్లార్చి గట్టిపరచు కొలిమి.

leery, a. తెలిసిన, జిత్తులమారియైన.

lees, n. pl. సారాయము మొ. వాని మడ్డి; (*drink, drain, to the* ~, lit. & fig.).

leet¹, n. (hist). కొందరు భూస్వాములు సంవత్సరమునకు లేదా అర్ధసంవత్సరమునకు సమావేశపరచు న్యాయసభ (also *court* ~); దాని అధికార పరిధి, మండలము.

|| **leet²**, n. (Sc.). ఒక ఉద్యోగమున కెన్నిక చేయబడిన అభ్యర్థుల పట్టిక: *short* ~, తుది నిర్ణయమునకై సిద్ధపరచిన పట్టిక.

leeward (*or, esp. naut.*), a., adv., & n. గాలికొట్టని వైపుగా, గాలి తాకిడినుండి రక్షణగల వైపుగా, గాలికెదురుటి వైపుగా, (opp. *windward*); (n.) గాలికెదురుటివైపు (*to* ~, *on the* ~ *of*). ~MOST a.

leewardly (See prec.), a. వాయురక్షిత దిశ కొరుగనున్న (ఓడ). (opp. *weatherly*).

left¹, a., adv., & n. 1. ఎడమ, ఉత్తరముఖముగా ఉన్నవాని వెనుకవైపు, ఎడమచేతి వైపు; (~ *wing* or *flank* of army, సేనాముఖమున కెడమభాగము; ~ *bank* of river, నీటివాలు కెడమగట్టు); వక్త ఎడమచేతివైపు; ~ *hand*, lit., & = ఎడమచేతికి దగ్గరి ప్రదేశము లేదా దిక్కు; (*on the* ~ *hand of*, ఎడమచేతివైపున; *marry with the* ~ *hand*, తక్కువస్థితిలో ఉన్న స్త్రీని పెండ్లాడు; ~-*hand blow*, పుర్రచేతి దెబ్బ; ~-*hand man*, తనకెడమప్రక్కనున్నవాడు; ~-*hand rope*, కుడినుండి ఎడమకు పేనిన త్రాడు; *over the* ~ (*shoulder* now rare), sl. phr. చెప్పినమాటను విపరీతార్థములో గ్రహించవలెననుటకు; ~ *turn*, తన ఎడమవైపుకు తిరుగుట. ~MOST a., ~WARD a. & adv., ~WARDS adv. 2. adv. ఎడమవైపున, ఎడమవైపునకు. 3. n. ఎడమచేయి (lit. ముష్టియుద్ధంలో, as *got in one with his* ~; *cannon to* ~ *of them*); సైన్యములో వామభాగము; (pol., *L*~) శాసనసభాధ్యక్షుని కెడమవైపు కూర్చుండు తీవ్రవాది వర్గము, అతివాద రాజకీయవర్గము; మత దార్శనిక రంగములలో నూతనాభ్యుదయ భావములను ప్రవేశపెట్టు వర్గము; (colloq.). ~ISM(3) n. రాజకీయ వామపక్ష సిద్ధాంతము, విధానము. ~IST(2) n. & a.

left². See LEAVE².

left-handed, a. ఎడమచేతి వాటముగల; మోటు, మొరటు; సందిగ్ధమైన, రెండంచులు గల, సందేహాస్పదమైన నిజాయితీగల, సందేహాస్పదమైన ప్రామాణ్యముగల, (esp. ~ *compliment*; also occas. of marriage= కల్పితమైన, ఉత్తుత్తి పెండ్లి, cf. correct sense below); (arch.) అశుభంకరమైన, అమంగళకరమైన; ఎక్కువ స్థితిలోని వరుడు తక్కువ స్థితిలోని వధువును - ఆమె స్థితి అట్లే ఉండునట్లును సంతానమునకు తండ్రి స్థితిగాని ఆస్తిగాని సంక్రమించకుండునట్లును చేసికొను నట్టి (పెండ్లి) (జర్మను ఆచారము ప్రకారము పెండ్లిలో వరుడు వధువునకు ఎడమచేతి నందిచ్చునట్టి పెండ్లి); ఎడమచేతి (దెబ్బ). ~LY² adv., ~NESS n.

left-hander, n. ఎడమచేతి వాటము గలవాడు, వామహస్తుడు.

leg, n., & v.i. & t. 1. జంతువులలో, మనుష్యులలో, నిలుచుటకు నడుచుటకు ఉపయోగించు అవయవము, తుంటినుండి చీలమండవరకు గల భాగము, కాలు, (*all* ~*s*, అతిగా పెరిగిన; BOOT² *is on other* ~; *pull* one's ~, colloq., ఆటలు పట్టించు, ఎగతాళి పట్టించు, *give* one *a* ~ *up*, అడ్డంకుల నధిగమించుటకు తోడ్పడు, చేయూత ఇచ్చు; BONE *in* one's ~; *have the* ~*s of*, ఒకనికంటె వడిగా పోగలిగియుండు; *put* one's BEST¹ ~ *foremost*; *shake a* ~, నృత్యముచేయు; *show a* ~, ప్రక్కమీదనుండి లేచు; *stretch* one's ~*s*, వాహ్యాళిపోవు; *take to* one's ~*s*, పారిపోవు; *on* one's ~*s*, also joc. *hind* ~*s*, ఉపన్యసించుటకు లేచి నిలబడు, తనకాళ్లపై తాను నిలువగలిగి యుండు, సంపన్న స్థితిలో ఉన్నత స్థితిలో ఉండు, esp. *set* one *on* his ~*s*, *stand on* one's *own* ~*s*, తనపై తాను ఆధారపడియుండు, తన కాళ్లపై తాను నిలుచు, ఒకరిపై ఆధారపడకుండు; FALL¹ *on* one's ~*s*: *has not a* ~ *to stand on*, వాస్తవములతో గాని, బలమైన హేతువులతో గాని తన వాదమును తాను సమర్థించుకొనజాలకపోవు; *on* one's *last* ~*s*, మృత్యుముఖాన; *walk* etc., one *off* his ~*s*, నడక మొ.వానిలో అలయించు, బడలించు; *feel, find*, one's ~*s*, నిలబడుటకుగాని నడచుటకుగాని శక్తిపొందు; *keep* one's ~*s*, పడకుండు, కాలు నిలద్రొక్కుకొను; ~ *before wicket*, abbr. *l.b.w.*, క్రికెట్ బంతిని బాట్‌మన్ అక్రమముగా కాలితో అపుట; SEA-~*s*). 2. ఆహారముగా ఉపయోగించు జంతువు కాలి మాంసము (~ *of mutton*; ~-*of-mutton sail, sleeve*, ఆ ఆకృతి గలది). 3. ఒక కాలు వెనుకకుపెట్టి ముందుకు వంగి చేయు నమస్కారము (usu. *make a* ~; arch). 4. || మోసగాడు (for BLACK¹-~). 5. (crick.). తన స్థానములో నున్న బాట్‌మన్‌కు కుడివైపు వెనుకనున్న క్రీడారంగభాగము (~ *stump*, దానికి మిక్కిలి దగ్గరి స్టంపు; *long, short, square*, ~, అందు వేర్వేరుచోట్ల నియమితులైన ఫీల్డర్లు; *hit to* ~). 6. కృత్రిమమైన కాలు (*cork, wooden*, etc., ~). 7. లాగు మొ.వాని కాలు. 8. యంత్రము మొ.వాని కాధారమైన కాలు; కుర్చీ, బల్ల, మంచము మొ.వాని కాలు; వంగులర్ర మొ.వాని ఒక చీలిక; త్రిభుజములో భూభుజముకాని భుజము. 9. (naut.). గాలి వాలును బట్టి ఒకే దిక్కున చేయు ప్రయాణము (usu. *long, short*, ~). 10. (colloq.). రెండు వరుసలు గల ఆటలో ఒక వరుస; ప్రయాణములో మజిలీ. 11. *Give* ~-*bail*, తప్పించుకొనిపారిపోవు; ~-BYE; ~-*guard*, క్రికెట్ ఆటలో చీలమండకు మోకాలి ఎముకకు మోకాలి చిప్పకు దెబ్బ తగులకుండ కట్టుకొను మెత్త; ~-*pull* (colloq.), ఎదుటివానిని తెలివితక్కువవానిని చేయుప్రయత్నము; ~-*rest*, కాలు ఆనించుకొను చోటు; ~ *theory* (cricket), క్షేత్రపాలకులకు చిక్కుగా బంతి కొట్టువాని కాళ్లవైపునకు బంతి విసరు పద్ధతి. (-)~gED², ~LESS, aa. 12. v.i. ~ *it*, గట్టిగా నడుచు, పరుగెత్తు; (v.t.) తూము గోడలకు కాళ్ళు తాటించి పడవను మెల్లగా తూము

నుండి నడుపు. ~gER[1] n.

legacy, n. మరణశాసనము ద్వారా ఈయ బడిన ధనము లేదా వస్తువు; పిత్రార్జితముగా సంక్రమించిన ఆస్తి, వారసత్వము; ~-*hunter*, వారసత్వము కొరకు మరొకరిని ఆశ్రయించువాడు.

legal, a. చట్టమునకు సంబంధించిన, చట్టము పై ఆధారపడిన, చట్టము పరిధిలో నున్న, చట్టబద్ధమైన (~ *aid*, కోర్టు ఖర్చులు భరించలేనివారికి కొన్ని షరతులపై ప్రభుత్వముచేయు సహాయము); చట్టసమ్మతమైన, నియమితమైన (~-*tender*, ఋణదాత విధిగా పుచ్చుకోవలసిన డబ్బు); *~(bank) *holiday*; ధర్మముకంటె భిన్నముగా చట్టముచే గుర్తింపబడిన; న్యాయమైన; ~IZE(3) v.t., ~izATION n.; (theol.) మోసెస్ చెప్పిన విధులకు సంబంధించిన, ఆస్తిక్యముచే గాక సత్కార్యాచరణచేగలుగు ముక్తికి సంబంధించిన. ~LY[2] adv.

legal|ism, n. (Theol.) వేదముకంటె ధర్మ ప్రాధాన్యము, కర్మ ప్రధాన సిద్ధాంతము; న్యాయశాస్త్రాధిక్యము, కేవల నియమబద్ధత. ~IST(2) n.

legality, n. ధర్మప్రాధాన్యము, చట్టబద్ధత.

legate[1], n. పోపు ప్రతినిధిగా నియమితుడైన మతగురువు (~ *a latere*, అత్యున్నత వర్గమునకుచెంది పూర్తి అధికారములుగల ప్రతినిధి), legatINE[1] a.; (arch.) రాయబారి, ప్రతినిధి. ~SHIP n.

legat|e[2], v.t. మరణశాసనము ద్వారా సంక్రమింపజేయు (often *give* & ~*e*). ~OR n.

legatee, n. మరణశాసనము ద్వారా ఆస్తి పొందినవాడు.

legation, n. ప్రతినిధిని పంపుట; అట్టి ప్రతినిధి వర్గము; రాయబారికంటె తక్కువ హోదా గల దౌత్యప్రతినిధి, అతని అనుయాయి వర్గము, అతని అధికారిక నివాసము; ప్రతినిధిత్వము.

legato, mus. direction. మృదువుగా, నిర్విరామముగా. [It.]

legend, n. భక్తులు మొ. వారి చరిత్ర, పురాణము, esp. *the* (*Golden*) *L*~, 13 వ శతాబ్దినాటి అట్టి కథాసంపుటి (hist.); చారిత్రకముగా ప్రసిద్ధమైన పరంపరాగత గాథ, పుక్కిటి పురాణము, అట్టి సాహిత్యము లేదా సంప్రదాయము (so *in* ~); ~ARY[1] a.; వాడెముపై గాని పతకముపై గాని ముద్రితమైన సూక్తి; (print.) చిత్రముక్రింది పేరు. ~RY[5] n.

leger. Var. of LEDGER a.

legerdemain, n. హస్తలాఘవము, ఇంద్రజాలము, గారడీవిద్య; వంచన, కుతంత్రము.

legging, n. (usu. pl.). మోకాలినుండి చీలమండవరకు ధరించు తోలు మొ. వాని తొడుగు.

legg|y, a. సన్నని పొడుగైన కాళ్ళుగల (esp. of boy, colt, puppy). ~iNESS n.

leghorn, n. టోపీలు మొ. వాని చేతలో ఉపయోగించు ఒకరకమైన ఎండుగడ్డి; ఒక జాతి పెంపుడుకోడి.

leg|ible, a. స్పష్టముగా చదువుటకు వీలైన (దస్తూరి లేదా అచ్చు). ~iBILITY n., ~ibLY[2] adv.

legion, n. కొంత గుర్రపు దళముతోకూడి 3000 నుండి 6000 సైనికులు గల ప్రాచీన రోమక సేనా విభాగము; || *British L*~, 1921 లో ఏర్పడిన మాజీసైనికుల జాతీయ సంఘము; *foreign* ~, ఆధునిక (ఫ్రెంచి మొ.) సేనలలోని విదేశీ స్వచ్ఛంద సైనిక దళము; పెద్ద గుంపు (*their name is L*~, వారు అసంఖ్యాకులు); *L*~ *of Honour*, ఫ్రెంచి వీరబిరుదము.

legionary, a. & n. ఒక దళమునకు చెందిన (సైనికుడు).

legioned, a. (poet.). గుంపులు గుంపులైన.

legislation, n. శాసననిర్మాణము, శాసనము. legislATIVE a., legislativeLY[2] adv.

legisl|ator, n. శాసకుడు, శాసనసభా సభ్యుడు. ~ate (by back formation) v.i., ~atorIAL a. (rare), ~atrESS[1] n.

legislature, n. శాసనసభ.

legist, n. న్యాయశాస్త్ర నిపుణుడు.

legitim|ate[1], a. న్యాయసమ్మతముగా వివాహితులైన తలిదండ్రులకు పుట్టిన (also said of parent, birth, descent, etc.); న్యాయసమ్మతమైన, తగిన, సక్రమమైన, ఉన్నత స్థాయికి చెందిన (*the* ~*ate drama*, ప్రహసనాదులకంటె భిన్నమై, సాంప్రదాయకమైన షేక్స్పియర్ మొ. ప్రసిద్ధకవుల నాటక సాహిత్యము, also ellipt., sl., *the* ~*ate*); (of sovereign's title) ఖచ్చితమైన వంశ పారంపర్యపు హక్కుగల; తర్కసహమైన. ~ACY n., ~ateLY[2] adv., ~atIZE(3) v.t.

legitim|ate[2], v.t. తీర్పుచేగాని, శాసనముచే గాని చట్టబద్ధముచేయు; సమర్థించు, ప్రమాణీకరించు, ప్రమాణముగా నుపకరించు. ~ATION n.

legitim|ism, n. వంశక్రమాన వారసుడైన రాజును గాని పారంపర్యపు హక్కు తనకుకల దను వానిని గాని అనుసరించుట (esp. in Spanish & French politics). ~IST(2) n. & a.

legitimiz|e, -is|e, v.t. చట్టసమ్మతముచేయు. ~ATION n.

legum, n. genit. pl. (abbr. LL.). న్యాయశాస్త్రమునకు సంబంధించిన (LL. B. మొ. న్యాయ విద్యా యోగ్యతలలో). [L]

legume, legumen, n. కాయధాన్యములలో గింజ, తినదగిన భాగము, పప్పు; ఆహారముగా నుపయోగించు శాకము.

leguminous, a. కాయధాన్యముల జాతికి చెందిన, లేదా అటువంటి.

lei, n. పూలమాల. [Hawaiian]

Leibnitzian, a. & n. జి. డబ్ల్యు. లిబ్నిజ్ (d. 1716) యొక్కగాని, అతని సిద్ధాంతము యొక్కగాని (అనుయాయి).

leister, n., & v.t. సాల్మన్ చేపలను చంపు ముళ్ల ఈటె; (vb) ఆ ఈటెతో పొడుచు.

leisur|e, n. విరామము, తీరికకాలము, తన అధీనములోనున్న కాలము (*wait* etc. one's ~*e*, తీరికయగువరకు వేచియుండు; *at* ~*e*, తీరికగా, బుద్ధిపూర్వకముగా, నిదానముగా; *at* one's ~*e*, తీరిక అయినప్పుడు). ~ED[2], ~eLESS, aa.

leisurel|y, a. & adv. తీరికగల, తీరికగా చేసిన, తీరికగా చేయబడిన, బుద్ధిపూర్వకమైన. ~iNESS a.; (adv.) బుద్ధిపూర్వకముగా, నిదానముగా.

leit-motive, -if, n. (mus.). అంతటను ఒక వ్యక్తికిగా నన్నివేశమునకుగాని రసమునకు గాని ప్రాధాన్యముగల ఇతివృత్తము. [G]

|| **leman**, n. (arch.). ప్రియుడు, ప్రేయసి; విటుడు, విటురాలు (usu. in mod. archaistic use).

lemma, n. (pl. ~*ta*, ~*s*). తర్కమునగాని సిద్ధాంతమునగాని చేయు ప్రమేయకము; కావ్యావతారిక, ముఖబంధము; చిత్రము మొ.వానికి జతపరచిన ఆదర్శవాక్యము. [L]

lemming, n. ఉత్తర ధ్రువప్రాంతపు చుంచెలుక జాతి జంతువు. [Norw.]

lemon[1], n. నిమ్మపండు; ~ADE(1) n. నిమ్మరసముతో చేసిన పానీయము; SALT *of* ~, నిమ్మఉప్పు; నిమ్మచెట్టు; లేతపసుపు రంగు; (sl.) అందముగాలేని అమ్మాయి (cf. PEACH[1]); ~*-drop*, నిమ్మరసము కలిపిన మిఠాయి; ~ *kali*, టార్టారిక్ ఆమ్లము, సోడా బై కార్బనేటు నీరు కలిసిన నురుగులు దేరు పానీయము; ~*-plant*, నిమ్మవాసనగల ఒకజాతి చెట్టు; ~ *pudding*, (నిమ్మరుచి వాసనగల పిండివంట); ~ ‖ *squash*, నిమ్మరసము, సోడా కలిపిన పానీయము; ~*-squeezer*, నిమ్మరసముతీయు పరికరము. ~Y[2] a.

lemon[2], n. (Usu. ~*dab*, ~*sole*) వాలుగ చేపవంటి ఒకరకము చేప.

lemur, n. మూతి ముందుకు పొడుచుకొనివచ్చెడి కోతి జాతికి చెందిన (మెడగాస్కర్‌లోని) రాత్రించరమైన క్షీరద జంతువు; నిశాకపి. **lemurINE**[1] a., **lemurOID** a. & n.

lend, v.t. ఆ వస్తువునుగాని తత్తుల్యమైనదానిని గాని తిరిగి ఇచ్చు షరతులపై ఒక వస్తువును వాడుకొననిచ్చు; డబ్బు వడ్డీకి ఇచ్చు, (books etc.; so ~*ing-library*) అద్దెకిచ్చు; ఇచ్చు, సహాయపడు, (తాత్కాలిక ప్రయోజనము గలది, as *enchantment, aid, dignity*; ~*ear, an ear*, one's *ears*, విను; ~ *a hand* or *helping hand*, సహాయపడు; arch., ~ person *a box on the ear*); ఒక పద్ధతికి గాని ప్రయోజనమునకు గాని తోడ్పడు (*thing* ~*s itself to*, ఉపయోగపడును); *Lend-Lease*, (later form of) LEASE[1]*-Lend*. ~ABLE a., **lendER**[1], **lendING**[1](1,4), nn.

length, n. 1. పొడవు, నిడివి (*know* ~ *of* person's FOOT). 2. కాలవ్యవధి (*a stay of some* ~; *the* ~ *of a speech*). 3. ఒక వస్తువున్న దూరము (*at arm's* ~, చేతి కందెడు దూరము; *keep* one *at arm's* ~, సాన్నిహిత్యము మాను, దూరముగానుంచు; *ships a cable's* ~ *apart*; *horse, boat, wins by three* etc. ~*s*, తనమూడంతల (మూడు నిలువుల) దూరముతో). 4. (With *go*), ఒక పనికి సిద్ధపడిన మేర (*prepared to go all* ~*s, went to great* ~*s, will not go the* ~ *of asserting*). 5. (pros.). స్వర దీర్ఘత్వము. 6. (crick.). వికెట్‌నుండి బంతి నేలకు తాకు దూరము (*bowler keeps a good* ~; ~ or *good-*~ *ball*, సరియైన దూరములో నేలకు తాకు బంతి). 7. దీర్ఘ ప్రమాణము. కొంత పొడవుగల గుడ్డ మొ. 8. *At* ~, సవివరముగా (also *at full, great, some*, ~), చివరకు, చాలకాలము తర్వాత; *at full* ~ (see above; also) ఒళ్లు చాపుకొని పడుకొనుట. ~WAYS adv., ~WISE adv. & a.

lengthen, v.t. & i. పొడిగించు, పొడవగు; (pros.) స్వరమును దీర్ఘీకరించు.

length|y, a. అతిదీర్ఘమైన, విసుగు పుట్టించెడి (ఉపన్యాసము, రచన, శైలి, ఉపన్యాసకుడు, మొ.). ~ILY[2] adv., ~INESS n.

leni|ent, a. మార్దవకరమైన (arch.); ఓర్పు గల, సౌమ్యమైన, కఠినముకాని; (దండన మొ.) మృదువైన. ~ENCE, ~ENCY nn., ~entLY[2] adv.

Lenin|ism, n. 1917 నాటి రష్యన్ విప్లవాధి నేత అయిన (వి.ఐ. ఉలియనోవ్ అను) లెనిన్ (d. 1924) సిద్ధాంతము, ఆర్థిక సూత్రములు. ~IST n. & a., ~ITE[1] n. & a.

lenitive, a. & n. ఉపశాంతి కలిగించు (ఔషధము మొ.).

lenity, n. దయాళుత, దయ.

lens, n. (pl. ~*es*). కాంతికిరణములను కేంద్రీకరించుటకు గాని వికేంద్రీకరించుటకు గాని ఒక వైపున లేదా రెండు వైపుల వంపు గల గాజు (పారదర్శకమైన) బిళ్ల, కటకము; ఛాయాగ్రహణములో అట్టి కటకముల సంయోజనము; (anat.) = CRYSTALLINE ~, అనేక ముఖినమైన కంటిలో ఒకముఖము. ~ED[2], ~LESS, aa.

Lent[1], n. క్రీస్తు అజ్ఞాతవాస ఉపవాస స్మృతి చిహ్నముగా 'యాష్' బుధవారమునుండి ఈస్టరు వరకు క్రైస్తవులు ఉపవసించు 40 రోజుల కాలము; ‖ (pl., at Cambridge) లెంట్ కాలపు పడవ పందెములు; ‖ ~ *lily*, డాఫొడిల్ అను అడవి పూవు; ‖ ~ *term*, లెంట్ వ్రతము వచ్చు విద్యాకాలము (కొన్ని విశ్వవిద్యాలయములలో దీనిని HILARY అందురు).

lent[2]. See LEND.

-lent, suf. in adjj. f. L-*lentus*, approx. = -FUL; లాటిన్ ప్రత్యయమునకు ముందు సాధారణముగా *-u-* వచ్చును (*turbulentus*); కాని *pestilentus, violentus* అను రూపములు కలవు.

Lenten, l-, a. (Lent) లెంట్ వ్రతమునకు సంబంధించిన, తగిన (~ *fare*, మాంసము లేని; ~ *face*, దైన్యము, దిగాలుపడిన ముఖము).

lenticular, a. ద్వికుంభకటకాకారముగల; నేత్ర కటక (గోళ)మునకు సంబంధించిన.

lentil, n. రెండు కుంభాకార కటకములవంటి బద్దలుగల చిక్కుడు మొ.వాని గింజ.

lentisk, n. వృక్షవిశేషము. పిల్లి కళ్ల గుగ్గిలము.

lentitude, n. సోమరితనము.

lento, mus. direction. నిదానము(గా).[It.]

lentoid, a. కటకాకారము గల.

Leo, n. సింహరాశి, భచక్రములో అయిదవది.

Leonid, n. సింహరాశిలో ప్రకాశించుచున్నట్లనిపించు ఒకానొక ఉల్క.

leonine[1], a. సింహమువంటి, సింహములకు సంబంధించిన.

Leonine[2], a. & n. పోపులలో నొకడైన లియో అనువానిచేత కట్టించబడిన, చేయబడిన, అతనికి సంబంధించిన; ~ *City*, రోములో నాల్గవ లియోచేత సురక్షిత మొనర్చబడిన వాటికాన్ చుట్టుగల భాగము; ~ *verse*, మధ్యయుగపు లాటిన్ కవిత్వములోని ఎలిజియాక్ ఛందస్సులో అంతర్లయతో వ్రాయబడిన పంక్తి లేక పంక్తులు (e.g. *Daemon languebat, monachus tunc esse volebat*).

leopard, n. చిరుతపులి, (*black* ~, నల్ల చిరుతపులి; *American* ~, దక్షిణ అమెరికాలో కన్పించు ఒకజాతి చిరుతపులి; *hunting* ~, సివంగి; *snow* ~, చిరుతపులివలె నుండు కొద్ది జంతువు; *can the* ~ *change his spots?*, స్వభావము దురతిక్రమము); (her.) కుడిపంజా ఎత్తి కుడివైపు పోవుచున్నట్లు చిత్రితమైన సింహము; ~-(జంతువు మొ. వాని పేరు), చిరుతపులివలె మచ్చలు గల; ~*'s bane*, కుసుమ (థిజిల్) జాతికి చెందిన పొద. ~ESS[1] n.

leotard, n. ఒంటికి అతుకుకొని యుండునట్లు నాట్యకత్తెలు సాముగరిడీలవారు ధరించు పొట్టి ఉడుపు.

Lepcha, n. సిక్కింలోను టిబెట్‌లోని కొన్ని ప్రాంతములలోను నివసించు ఒకజాతి మనిషి.

leper, n. కుష్ఠరోగి.

lepidopter|ous, a. సీతాకోకచిలుకలు, చిమ్మటలు, మిడుతలు మొ. పొరల రెక్కలుగల. కీటకజాతికి సంబంధించిన. ~IST(3) n.

leporine, a. కుందేలు జాతికి చెందిన.

leprechaun, n. (Irish). దయ్యము, పిశాచము.

leprosy, n. కుష్ఠరోగము; (arch.) అసహ్యమైన రోగము; (fig.) నైతిక పతనము, అంటు, మైల.

leprous, a. కుష్ఠరోగము గల, కుష్ఠరోగము వంటి, కుష్ఠరోగమునకు సంబంధించిన.

lepto-, comb. form of Gk *leptos* సన్నని, చిన్న, పల్చని, సున్నితమైన, in zool. & bot. terms, as *~cephalic*, సన్నని పుర్రె గల, *~dactyl* n. & a., సన్నని పొడవైన కాలి వ్రేళ్లుగల (పక్షి).

Lesbian, a. & n. లెస్బాస్ అను గ్రీకు దీవికి సంబంధించిన (~ *vice*, SAPPHISM); (n.) మరొక స్త్రీతో రమించు స్త్రీ. ~ISM n.

lese-majeste, n. = foll. (తరచు విదేశము లను గూర్చి, వేళాకోళముగా అహంకారులైన అల్పాధికారులను గూర్చి ప్రయుక్తము). [F]

lese-majesty, n. (civil law). ద్రోహము, రాజద్రోహము.

lesion, n. నష్టము, హాని, గాయము, దెబ్బ, ముఖ్యముగా (path.) అవయవ చలనములోగాని నిర్మాణములోగాని దుష్పరిణామము.

less, a., prep., n., & adv. **1.** adj. (పరిమాణము తారతమ్యము కాలము, సంఖ్య మొ. వాని కొలతలలో) అల్పతరమైన, తక్కువ (opp. *greater*; *in a ~ degree, of ~ magnitude* or *importance*); తక్కువ పరిమాణముగల, అంత ఎక్కువ కాని, (opp. *more*; *find ~ difficulty*; *eat ~ meat*; *of two evils choose the ~*; *may your shadow never be ~*, నీవు సన్నబడకుందువు గాక); తక్కువ తరగతి మొ. వానికి చెందిన, (rare; *no ~ a person than*; *James, Ajax, the L~*). **2.** prep. తగ్గించి, తీసివేసి; (*a year ~ three days*, మూడు రోజులు తక్కువగా సంవత్సరము). **3.** n. తక్కువ మొత్తము, రాశి, లేదా సంఖ్య; (*cannot take ~*; *in ~ than no time*, joc. అతిత్వరగా; (colloq.) *~ of your lip!*; often *far, little, much, nothing, something*, ~; *expected nothing ~ than an attack*, దాడి జరుగునని తలచితిమిగాని మరొకటి కాదు, but see under the adv.). **4.** adv. కొద్దిలో, తక్కువస్థాయిలో; (often *none the, no, not the*, ~; ~ *known* etc. or *~-known* etc.; *do not suspect him of equivocation, still ~* or *much ~ of lying*; *nothing ~*, ఏదో ఒకటి; *expected nothing ~ than an attack*, దాడిజరుగునని తలచనేలేదు, but see the now usu. sense under n).

-less, suf. (లేని అను అర్థములో adj. గాను suf. గాను ప్రయుక్తము) forming adjj. (*guileless, homeless*) & advv. (doubtless) f. nn. క్రియ పరూపములోనుండునో అదే రూపములోనున్న విశేష్యములతో కలిసి (*countless, dauntless, numberless*), మరియు శక్యముకాని అను అర్థములో క్రియలతో కలిసి (*resistless, describeless, tireless*).

lessee, n. (ఇల్లు, నాటకశాల మొ.) అద్దెకు తీసికొనినవాడు. ~SHIP n.

lessen, v.i. & t. తగ్గు, తగ్గించు.

lesser, a. (attrib. only). తక్కినవానియంత పెద్దదికాని, అల్పమైన, చిన్నదైన, (*the L~ Bear*; *~ evils of life*).

lesson, n., v.t. **1.** బైబిల్‌లోని అధ్యాయము, విద్యార్థి పఠింపదగినది, ఒకసారిచెప్పు పాఠము, దానికి నియమితకాలము, (pl.) ఒక విషయముపై సక్రమమైన బోధ; *give, take, ~s in*); హెచ్చరికగా గాని, ప్రోత్సాహకముగా గాని ఉపయోగించు సంఘటన, నిదర్శనము, మందలింపు, దండనము. **2.** v.t. మందలించు, తిట్టు, బుద్ధిచెప్పు.

lessor, n. అద్దెకిచ్చువాడు.

lest, conj. అట్లుగాకుండ, అవునేమో అను భయముతో.

let[1], v.t. (arch.), & n. **1.** అడ్డగించు, నిరోధించు. **2.** n. నిరోధము, అవరోధము, అడ్డు, (arch.); (rackets, lawn tennis, etc.) ఆ వరుస మరల ఆడవలసి వచ్చునట్లు బంతికిగాని ఆటగానికిగాని కొన్నివిధాల అవరోధము.

let[2], v.t. & aux., & n. **1.** v.t. (ద్రవమును, గాలిని) పోనిచ్చు (~BLOOD); అద్దెకిచ్చు (also intr. in pass. sense, as *the rooms ~ well*; *to ~*, అద్దెకీయబడు; || n., *~ting*, as *cannot get a ~ for the rooms*); అనుమతించు, అంగీకరించు, (*we ~ them go*; *I was ~ see him*; pass. now rare, & occas. followed by *to*); చేయించు (only in ~ one *know* etc., inform him). **2.** ~ *alone*, జోక్యము పెట్టుకొనకుండు, స్వేచ్ఛగా వదలిపెట్టు, కలిగించుకొనకుండు (~WELL[3] *alone*; ~ one *alone to* do, ఒకడు ఒక పని చేయునని నమ్ము; ~ *alone* imperat., ప్రస్తావించకు, దానిమాటేల దానిని వదలు); ~ *be*, కలిగించుకొనకుండు, ఉండనీ; ~ *down*, కించపరుచు, ఆపదలో (స్నేహితుని) వదలివేయు, ఆశాభంగముచేయు (~ *him down gently*, అకస్మాత్తుగా కించపరచక, నెమ్మదిగా వదలివేయు), (n., *~-down*) ఆశాభంగము; ~ DRIVE[1]; ~ *fall*, (lit., & fig. hint, significant word) బుద్ధిపూర్వకముగా గాని పొరపాటునగాని జారవిడుచు, వదలిపెట్టు, (geom.) బాహ్యబిందువునుండి ఒక రేఖకు లంబము గీయు; ~ FLY[2]; ~ *go*, విడిచిపుచ్చు, స్వేచ్ఛగా వదలు, వదలుకొను, త్యజించు, మనస్సునుండి తీసివేయు, అదుపు తప్పు (~ *oneself go*, ఉత్సాహావేశములకు తావిచ్చు); ~ *in*, లోనికి ప్రవేశపెట్టు, స్థానిచ్చు (~ *in a flood of light*; *this would ~ in all sorts of evils*; ~ *oneself in*, బయటి తాళపుచెవి మొ. వానితో) లోనికి జొనుపు, కష్టనష్టములకు లోనగు (often *for*); ~ (trans.) *into*, ప్రవేశపెట్టు, లోనికి చొనుపు, రహస్యము మొ. చెప్పు; ~ (intr. or abs.) *into*, తిట్లతో దెబ్బలతో మీదపడు; ~ *loose*, (కుక్క మొ.వాని) కట్టువిప్పు, (కోపము మొ.) నిగ్రహము లేకుండ వెల్లడించు; ~ *off* adv. (తుపాకి & fig. చెణుకు మొ.) విడుచు, ప్రయోగించు, దండించక నిర్బంధపెట్టక వదలిపెట్టు, తేలికగా శిక్షించు, (ఆవిరి, ద్రవము మొ.వానిని) పోనిచ్చు, (n., *~-off*) తప్పించుకోనిచ్చుట (ముఖ్యముగా క్రికెట్‌లో పట్టుబడు అవకాశ ముండియు పట్టుపడకుండుట); ~ *off* prep., క్షమించు; ~ *on*, sl., రహస్యము, గుట్టు బయటపెట్టు; ~ (trans.) *out*, తలుపుతీసి బయటికి పోనిచ్చు, నిందనుండి తప్పించు, తప్పించుకోనిచ్చు (~ *the cat out of the* BAG[1]), దుస్తులు వదులుచేయు, పెక్కుమందికి అద్దెకిచ్చు, వెల్లడించు (often *that*); ~ (intr. or abs.) *out*, పిడికిలితో గుద్దు, మడమతో తన్ను, దుర్భాషలాడు; ~ *slip*, విడిచిపెట్టు, జారవిడుచు; ~ *up* (colloq.), తీవ్రత తగ్గు, తగ్గు; *~-up* n., ఆపుదల, తగ్గుదల. **3.** v. aux. ఉత్తమ ప్రథమ పురుషలలో ప్రార్థనార్థకము (~ *us pray*; ~ *you & me try now*), విధ్యర్థకము (~ *it be done*, ~ *him do it, at once*), ఊహ (~ *AB be*

equal to CD), & అనుజ్ఞ (~ *him do his worst*).

-let, suf. అల్పార్థకము (*ringlet, streamlet*), కాని అప్పుడప్పుడు ఆహార్యాది బోధకము (*armlet, frontlet*).

lethal, a. మరణహేతువైన, మారకమైన (~ *chamber,* బాధ లేకుండ జంతువులను చంపు గది). **lethalITY** n.

letharg|y, n. జబ్బు మైకము, అసహజమైన అతినిద్ర; జడత్వము, నిరుత్సాహము, ఔదాసీన్యము. **lethargIC** a., **lethargICALLY** adv., ~IZE(3) v.t.

Lethe, n. గతస్మృతి లేకుండచేయు నరకము నందలి నది. **LetheAN** a. [L]

Lett, n. బాల్టిక్ ప్రాంతవాసి; =LETTISH n.

letter, n., & v.t. **1.** ధ్వనిసూచక సంకేతము, వర్ణమాలలో ఒక వర్ణము, (*capital* ~, A, B, మొ. పెద్ద అక్షరము, opp. *small* a, b, మొ.: ROMAN, ITALIC, ~); (print. type,) ఒకరకము అచ్చక్షరముల కూటము (now chiefly in *return of* ~ for DISTRIBUTION; (pl.) అక్షరములు చెక్కుట, శిలాశాసనము, (now only in PROOF[1] *before* ~*s*). **2.** లేఖ, సమాచారము, (~ *of advice,* వస్తువుల బట్వాడా మొ.వానిని గూర్చిన జాబు; ~ *of attorney,* = POWER *of attorney*); (pl.) న్యాయ సంబంధమైన, ఇతర వ్యవహార సంబంధమైన లేఖ (~*s* PATENT, *of* ADMINISTRATION, etc.; || ~*s of business,* ఒక విషయమునుగూర్చి సమావేశపరచు రాజాధికారము. **3.** ఒక వాక్యముయొక్క అక్షరశః అర్థము (*to the* ~, ప్రతి వివరమును అనుసరించి, యథాతథము), ఖచితమైన శబ్దార్థము (opp. SPIRIT; esp. *in* ~ & *in spirit,* ఆకారములోను అంతర్యములోను, అర్థములోను భావములోను). **4.** pl. సాహిత్యము, గ్రంథపరిచయము, పాండిత్యము; (*man of* ~*s,* పండితుడు, గ్రంథకర్త; *commonwealth* or *republic of* ~*s,* గ్రంథకర్తల సంఘము; *the profession of* ~*s,* గ్రంథరచనావృత్తి, గ్రంథకర్తృత్వము). ~ED[2] a. **5.** ~*-balance,* ఉత్తరములకు ఎన్ని తపాలాబిళ్లలు అంటించవలెనో తూచిచెప్పు త్రాసు; ~*-book,* ఉత్తర ప్రత్యుత్తరముల నకళ్ళు ఉంచు పుస్తకము; || ~*-box,* తపాలాపెట్టె; || ~*-card,* తపాలాద్వారా సమాచార మందించుటకై మడిచి అంచులతికించెడి కార్డు; ~*-case,* ఉత్తరాలు పెట్టుకొను జేబు(చిన్న) పుస్తకము; ~*-lock,* వివిధ అక్షరములుగల నాలుగైదు చుట్లుగలిగి, ఒక క్రమములో ఆ అక్షరములు వచ్చునట్లు ఆ చుట్లు త్రిప్పినచో తెరుచుకొను తాళము; ~*-paper,* ఉత్తరాలు వ్రాయు కాగితము; ~*-perfect* (theatr.), తన పాత్ర తాను పూర్తిగా నేర్చియుండుట; ~*press,* బొమ్మలు కాక పుస్తకములోని తక్కిన భాగము, బొమ్మలను గూర్చిన వివరణ; ~*-weight,* = ~*-balance,*occas. = కాగితములు లేవకుండ వానిపై పెట్టు బరువు, పేపర్ వెయిట్; ~*-worship,* గ్రంథస్థమైన అక్షరము మీది అమిత ప్రేమ; ~*-writer,* lit., లేఖారచనావిధానమును తెలుపు గ్రంథము పేరు; ~LESS a. **6.** v.t. పుస్తకము అట్టపై పుస్తకము పేరు మొ. ముద్రించు, అక్షరక్రమమున వర్గీకరించు. ~ING[1](1,6) n.

Lettic, a. & n. = foll.; లెట్టిష్, లిథువేనియన్, ఓల్డ్ ప్రష్యన్ భాషాసముదాయమునకు, లేదా ఆ ప్రజలకు సంబంధించిన(ది).

Lettish, a. & n. లెట్ జాతివారి యొక్క భాష.

lettuce, n. తోటకూర జాతి మొక్క (*cabbage,* COS, ~, ఆ మొక్క రకాలు).

leuco-, comb. form of Gk *leukos* తెల్లని, as ~*cyte,* రంగు లేని రక్తకణము మొ.; ~*pathy,* పాలిపోవుట, వైవర్ణ్యము, albinism; ~*rrhoea,* స్త్రీల తెల్ల బట్ట, కుసుమవ్యాధి; ~*tomy,* మనోవైకల్యమునకు సంబంధించిన కొన్ని కేసులలో మెదడు ఎదుటి లంబికలోనికి సూది (~ *tome*) గుచ్చి చేయు చికిత్స.

leukaemia, n. (med.). రక్తములో తెల్ల కణములు ఎక్కువ అగుటవలన వచ్చు వ్యాధి.

lev, n. (pl. ~*a*). బల్గేరియా నాణెము.

Levant[1], n. చుట్టుపట్ల దేశములతో లంకలతో కూడిన మధ్యధరా సముద్రపు తూర్పు భాగము. ~ MOROCCO [F]

|| **levant[2],** v.i. జూదములో ఓడి పందెము ఎగవేసి పారిపోవు. **levanter[1]** [-ER[1]] n.

levanter[2], n. (*L*~) లివాంట్ నివాసి; మధ్యధరా సముద్రపు ప్రచండమైన తూర్పు గాలి.

Levantine, a. & n. లివాంటుకు సంబంధించిన, లివాంట్ నివాసి.

levator, n. (Also ~*-muscle*) శరీరమునందలి ఒక నిర్మాణమును గాని అవయవమును గాని ఎత్తిపట్టు కండరము.

levee, n. (Formerly) నిద్ర లేవగానే తన దర్శనము కొరకు వచ్చినవారి కిచ్చు స్వాగతము; రాజు గాని రాజప్రతినిధి గాని పురుషులను మాత్రమే ఆహ్వానించి జరుపు సభ; దర్శనార్థము వచ్చినవారి కూటము. [F]

***levee[2],** n. నది వరదలను అరికట్టుటకై కట్టిన కట్ట, కరకట్ట.

level, n., a., & v.t. **1.** వస్తువుల సమమట్టమును తెలుపు పనిముట్టు, మట్టపలక, క్షితిజ సమాంతరరేఖ, క్షితిజ సమతలము (*on a* ~ *with,* అదేమట్టములో, as *find* one's ~, ఇతరులతో పోల్చినపుడు తనకు ఉచితమైన స్థానమును పొందు; *water finds its* ~, నీరుమట్టమెరుగు); సాంఘిక నైతిక వైజ్ఞానిక స్థాయి; ఇంచుమించు సమమట్టముగా నున్న ఉపరితలము; చదును ప్రదేశము; *on the* ~ (colloq.), వాస్తవమైన, వాస్తవముగా, నిజాయితీగల, నిజాయితీగా. **2.** adj. పడంబమునకు సమాంతరముగా నున్న, లంబముగా నున్న; సమాన స్థాయిలో నున్న (*with,* or abs.; ~ *race,* సమస్కంధుల మధ్య పోటీ; || ~(CROSSING); స్వభావములో, శైలిలో, మనోవృత్తిలో, వివేచనలో సమత్వము గల, ఒడుదొడుకులు లేని (~*-headed; do* one's ~ *best,* పరాకు లేకుండ, శాయశక్తుల చేయు); ~LY[2] adv. (rare), ~NESS n. **3.** v.t. సమమట్టము చేయు, సమానము చేయు; సమస్థితిలోనుంచు, సమస్థితికి తెచ్చుటకై హెచ్చులొచ్చులు సరిచేయు; నేలమట్టము చేయు, (*to* or *with the ground, in the dust,* or abs.); (rarely) ఒక మనిషిని పడగొట్టు; వ్యత్యాసములు రూపుమాపు, తుపాకి మొ. గురిపెట్టు, వ్యంగ్యాదులలోకరిపై లక్షించు, (*at* or *against*); ~*ling-screw,* యంత్రభాగములను సరియైన మట్టములో నుంచు మరచీల, స్క్రూ.

leveller, n. కృదర్థములలో; ముఖ్యముగా సాంఘిక వ్యత్యాసములు రూపుమాపువాడు, సమతావాది.

lever, n., & v.i. & t. **1.** బరువైన లేదా స్థిరమైన వస్తువు నెత్తుట కుపయోగించు కడ్డీ, గునపము మొ., లివరు; (mech.) తులాదండము, ఒక బిందువు వద్ద స్థిరమైన ఆధారము, ఒక బిందువు వద్ద భారము, వేరొక బిందువు వద్ద శక్తి కల దండము (ఆధారభార

శక్తులలో ఆధారము తక్కిన రెంటిమధ్య గలది మొదటి రకము, భారము మధ్య గలది రెండవ రకము, శక్తిమధ్య గలది మూడవ రకము); తుపాకి గొట్టము తెరచు మీట; = లీవర్ గడియారము; ~-, లీవరు వలె లేదా లీవర్‌చే పనిచేయునది; ~ *escapement*, చలనశక్తికిని నియంత్రకమునకు నడుమ జమిలిలీవర్ల వలని యాంత్రిక నికాసము; ~ *watch*, లీవర్ వలని నికాసము గలది. **2.** vb. మీటనుపయోగించు; లీవర్‌తో ఎత్తు, కదల్చు, పనిచేయు (often *along*, *away*, *out*, *over*, *up*, etc.).

leverage, n. లీవరు చేయు పని, లీవరు నుపయోగించు పద్ధతి; లీవర్ల సముదాయము, అమరిక; లీవరు వలని యాంత్రిక లాభము; ప్రయోజన సాధక సాధనము; అధికారము, పలుకుబడి.

leveret, n. (ఏడాది వయసుగల) కుందేటిపిల్ల.

leviathan, n. కవికల్పితమైన బ్రహ్మాండమైన మొసలి వంటి సముద్ర జంతువు; పెద్ద ఓడ; బ్రహ్మాండమైనది; అత్యంత శక్తిసామర్థ్యములు సంపద కల వ్యక్తి; (హాబ్స్ దృష్టిలో) నిరంకుశ ప్రభువు, రాజ్యము.

levig|ate, v.t. పొడిపొడి చేయు, జావజావ చేయు. ~ATION n.

levin, n. (poet.). మెరపు, తటిత్కాంతి.

levir|ate, n. చచ్చినవాని భార్యను అతని సోదరుడో ఆతర్వాతి వారసుడో వివాహమాడు యూదు ఆచారము. ~atIC(AL) aa.

levit|ate, v.i. & t. యోగవిద్యచే గాలిలో లేచు, తేలిపోవు; లేచునట్లు, తేలిపోవునట్లు చేయు. ~ATION n.

Levite, n. యూదు దేవాలయ పూజావిధానమున పూజారులకు సహచారులైన లెవీ తెగకు చెందిన వ్యక్తి.

Levitic|al, a. లెవీ తెగవారికి చెందిన, లెవీ తెగకు చెందిన; లెవీ తెగవారి కర్మకాండకు చెందిన, లెవైటికస్ అను ప్రాత నిబంధన మూడవగ్రంథమునకు చెందిన. ~ISM(3) n.

Leviticus, n. (abbr. *Lev.*). లెవీ తెగవారి స్మృత్యాచారములతోగూడిన ప్రాత నిబంధన (గ్రంథపంచకము) లోని మూడవ గ్రంథము.

levity, n. లఘుత్వము, తేలికదనము (rare); భావదారిద్ర్యము, అల్పత్వము, అసమయ పరిహాసము, చాపల్యము, నీచప్రవర్తన.

levulose. See LAEVULOSE.

levy, n., & v.t. **1.** పన్ను మొ. వసూలు చేయుట (*capital* ~, దేశీయ సంపద అంతలో గాని కొంతలోగాని ఒక నిర్ణీత ప్రమాణమును ప్రభుత్వము తీసికొనుట); యుద్ధాదులకు జనులను చేర్చుకొనుట (~ *in mass*, శరీర దార్ఢ్యము గల వారినందరిని చేర్చుకొనుట); వసూలుచేసిన మొత్తము, చేర్చుకొనినవారి సంఖ్య (also pl.). **2.** v.t. (చందాలు, పన్నులు); వసూలుచేయు, (పన్ను మొ.) విధించు; leviABLE a.; ఆస్తి మొ. జప్తుచేసి డబ్బు వసూలుచేయు; బలవంతముగా తీసికొను, గుంజు (~ *blackmail*); (సైనికులను) చేర్చుకొను; సైనికులను ఆయుధములను ప్రోగుచేయు, యుద్ధము చేయుటకు బోవు. (usu. *upon*, *against*).

lewd, a. నీచమైన, నిరర్థకమైన, (bibl.); కామాతురత గల, వ్యభిచరించునట్టి, అశ్లీలమైన. ~LY² adv., ~NESS n.

lewis, n. బరువైన రాతిబండలను పైకెత్తుటకై ఆ బండలలో తొలిచిన రంధ్రములలో చొచ్చి పట్టుకొను సాధనము; ఒక రహస్య సమాజ సభ్యుని కుమారుడు, son of a freemason.

Lewis gun, n. ఒకరకము చిన్న మర తుపాకి, (ఐ.ఎన్. లూయిస్ కనిపెట్టినది).

lewisite, n. రాసాయనిక యుద్ధములో ఒళ్ళు బొబ్బలెత్తునట్లు చేయు విషవాయువు (డబ్ల్యు. ఎల్. లూయిస్ తయారు చేసినది).

lexical, a. ఒక భాషలోని శబ్దములకు సంబంధించిన (opp. *grammatical*); (as) నిఘంటు సంబంధమైన. ~LY² adv.

lexicography, n. నిఘంటు రచన. lexicoGRAPHER n., lexicoGRAPHICAL a.

lexicon, n. (ముఖ్యముగా గ్రీకు, హీబ్రూ, సిరియాక్, లేదా అరబ్బీ) నిఘంటువు.

lexigraphy, n. ఒక్కొక్క అక్షరము (లిపి సంకేతము) ఒక్కొక్క మాటను తెలుపునట్లు వ్రాయు పద్ధతి.

lex talionis, n. ప్రతీకార సిద్ధాంతము, దెబ్బకుదెబ్బ సిద్ధాంతము. [L]

ley, n. తాత్కాలికమైన పచ్చికబీడు.

Leyden, n. ఒక డచ్చినగరము (~ *jar*, 1745 లో లీడన్‌లో కనిపెట్టబడిన (ఎలెక్ట్రికల్ కండెన్సరు) విద్యుద్గ్రాహకము; ~ *battery*, అట్టి విద్యుద్గ్రాహకములనేకము కూడినది).

li, n. చైనాదేశపు మైలు (సుమారు 633 గ.); చైనా దేశస్థుల తూనిక రాయి (సుమారు 3/5 గ్రా.). [Chin.]

liability, n. బాధ్యత ‖ (*limited* ~, అప్పులలో కొంత నియమితమైన మొత్తమునకు మాత్రమే వ్యాపారసంస్థ బాధ్యత కలిగి యుండుట; so *limited-~ company*, or ellipt. *limited company*); అచ్చుకొన్న మొత్తము, (pl.) అప్పులు, డబ్బుకు సంబంధించిన బాధ్యతలు.

liable, a. చట్టరీత్యా బాధ్యతగల, జవాబుదారీగల, పన్నులకు జరిమానాలు విధింపబడదగిన, ఒక పనిచేయవలసిన కర్తవ్యముగల, అస్పదమైన, అవాంఛనీయమైన దాని చేయుటకు అనుభవించుటకు మొగ్గుగల (*difficulties are ~ to occcur*).

liaison, n. **1.** స్త్రీపురుషుల మధ్య అక్రమ సంబంధము. **2.** మామూలుగా ఉచ్చరింపబడని అంత్యహల్లు అచ్చునకుగాని అనుచ్చరితమైన ఎచ్‌కి గాని ముందుండి ఫ్రెంచిభాషలో ఉచ్చరింపబడుట. **3.** (mil. etc.). సంబంధము, అనుసంధానము; (~ *officer*, వివిధ దళముల మధ్య అనుసంధానముచేయు ఉద్యోగి). **liaise,** v.i., సంబంధము పెట్టుకొను, సంబంధము కొనసాగించు.

liana, liane, n. ఉష్ణమండలారణ్యములందలి లతాభేదములు, కరలత.

liar, n. (అలవాటుగా) అబద్ధాలు చెప్పువాడు, అసత్యవాది.

lias, n. కొన్ని నైరృతి దేశములలో దొరకు నీలి సున్నపురాయి; (geol.) జూరా పర్వత శ్రేణిలోని అడుగుపొర, శిలాజములు మిక్కిలిగా గల (కుమ్మరి మట్టివంటి) నీలి సున్నపురాయి. liassIC a.

libation, n. భగవంతునకు సమర్పించు ద్రవద్రవ్యము, జలాంజలి, తర్పణము; (joc.) త్రాగుడు, మద్యము.

libel, n., & v.t. **1.** (Civil & eccl. law) అభియోగపత్రము; (law) ఒకరికి పరువు నష్టము కలిగించు ప్రకటన, అట్లు ప్రకటించుట (*the greater the truth; the greater the ~*); (pop.) నీలాపనింద, (transf.) చేతకాని చిత్రణవలన ఆ చిత్రిత వ్యక్తికి అపఖ్యాతి కలిగించు చిత్రము మొ. (*the portrait is a ~ on him; the book, play, is a ~ on human nature*; ~-llST(1) n., ~lOUS a., ~lousLY² adv. **2.** v.t. నీలాప నిందలువేసి అపఖ్యాతి పాలుచేయు, అసత్యముగా దురుద్దేశముతో ఆరోపించు, (law) ఒకరిపై నిందలు ప్రకటించు; ~lER¹ n ; (eccl. & Admiralty

law) వ్యాజ్యముచేయు, దావా వేయు. ~IANT(1), ~IEE, nn.

liberal, a. & n. **1.** పెద్దమనిషికి తగిన (now rare exc. in ~ *education*, i.e వృత్తిపర మైనది, సాంకేతిక మైనది కాక చిత్తవిస్తృతికి ఉద్దిష్టమైన విద్య); ~ *arts* (dist. from science & technology), ఉదారమైన, దాన గుణముగల; సమృద్ధమైన, పుష్కలమైన, కఠినముకాని, యథాతథముకాని; నిష్కపట మైన, స్వచ్ఛమైన, పక్షపాతములేని; (pol.) ప్రత్యేక సౌకర్యముల రద్దుకు ప్రజాస్వామిక సంస్కరణములకు అనుకూలమైన (esp. ~*party*; cf. CONSERVATIVE: *L~ Conservative*, సంస్కరణలకు వ్యతిరేకి కాని మితవాద (కన్సర్వేటివ్) పక్ష సభ్యుడు; *L~ Unionist*, 1886 లో లిబరల్ పార్టీ నుండి స్వపరిపాలన సమస్యపై విడిపోయిన వర్గములోని సభ్యుడు), ~ISM(3) n., ~IST(2) n. & a., ~istIC a., ~IZE(3) v.t. & (rarely) i., ~izATION n.; ~LY² adv. **2.** n. (*L~*) (ముఖ్యముగా బ్రిటన్) లిబరల్ పార్టీ సభ్యుడు.

liberality, n. దాతృత్వము, ఔదార్యము, ఈవి; పక్షపాతము లేకుండుట, హృదయవైశాల్యము.

liberat|e, v.t. స్వేచ్ఛగా విడిచిపెట్టు, విడుదల చేయు; (chem.) ఒక మిశ్రమమునుండి వేరు చేయు. ~OR n.

liberation, n. విముక్తి, విడుదల; ‖ *L~ Society*, చర్చి అధికారమును తొలగించవలె నను సంఘము, చర్చి అధికారమునుండి విముక్తికోరు సంఘము ~ISM(3) n, ~IST(2) n. & a.

libertarian, n. & a. స్వతంత్ర బుద్ధిలో నమ్మకము కలవాడు, అట్టి నమ్మకము గల (opp. *necessitarian*); స్వేచ్ఛావాది, స్వాతంత్ర్య వాది.

liberticide, n. & a. స్వాతంత్ర్య వినాశకమైన (వాడు).

libertin|e, n. & a. మతవిషయమున స్వతంత్ర బుద్ధి కలవాడు; విచ్చలవిడిగా తిరుగువాడు, వ్యభిచారి; స్వతంత్రాలోచన, నీతి సూత్రము లకు వ్యతిరేకి, నీతిబాహ్యుడు: *chartered ~e*, ఇష్టము వచ్చినట్లు నడుచుకొనుటకు అనుమతింపబడినవాడు. ~ISM(2) & (in same sense) ~AGE, nn.

liberty, n. **1.** చెర, దాస్యము, నిరంకుశాధికారము మొ.వానినుండి విముక్తి, స్వేచ్ఛ (CAP¹ *of ~*; *natural ~*, న్యాయ శాసనములులేని రాజ్యము; *civil ~*, సమాజ పక్షమున చేయబడిన చట్టములకు లోబడిన సహజ స్వాతంత్ర్యము; *~ of conscience*, మత స్వాతంత్ర్యము; *~ of the press*, నిందాపూర్వకమైన దోషభూయిష్ఠములైన విషయములు ప్రకటించినచో శిక్షార్హుడై, ఎవడైనను అట్టివి కానివానిని ముందుగా అనుమతి పొందకయే అచ్చువేసి ప్రకటించు స్వాతంత్ర్యము, పత్రికాస్వాతంత్ర్యము). **2.** యథేచ్ఛగా ప్రవర్తించు హక్కు, అధికారము; (philos.) విధి నిర్ణయమునుండి నియతినుండి విముక్తి. **3.** నియమోల్లంఘనము, విశృంఖలత్వము, (*take the ~ to do, of doing*, స్వతంత్రించు, చనవు తీసికొను; *take liberties*, అలుసు తీసికొను, నియమములపట్ల వాస్తవములపట్ల స్వేచ్ఛగా వ్యవహరించు). **4.** రూపొందిన నిరంకుశ పరిపాలన నుండి స్వాతంత్ర్యము. **5.** pl. ప్రత్యేక సౌకర్యములు, మినహాయింపులు, హక్కులు. **6.** *At ~*, స్వతంత్రమైన (*set at ~*, విడుదలచేయు, స్వేచ్ఛగా విడిచిపెట్టు), హక్కుగల, అనిబద్ధమైన; ~ HALL; *~ man*, తీరము చేరుటకు అనుజ్ఞాతుడైన నావికుడు.

libidinous, a. విషయాసక్తిగల, కామాతురత గల. ~LY² adv.

libido, n. (psych.). మానవుని (లైంగిక) ప్రవృత్తిని ప్రకోపింపజేయు తీవ్రవాంఛ. [L]

libra, n. (pl. *-ae*). **1.** ఒక పౌను తూకము (used only in abbr. *lb.*, as 1 lb., 10 lb.); పౌను నాణెము (used only in abbr. *£. s. d.*, & *l.* placed after figure as 50 *l*). **2.** (astron.; *L~*) రాశిచక్రములో పడవది, తులారాశి. [L]

librarian, n గ్రంథాలయాధికారి. ~SHIP (1) n.

library, n. గ్రంథాలయము, పఠన పర్యవేక్షణముల కుపయోగించు గ్రంథములు గల గది లేదా భవనము; ఇంటిలోని పుస్తకముల గది, ప్రజోపయోగము కొరకైన గ్రంథ సంచయము, అట్టిదానిలో కొంతభాగము, గ్రంథాలయ సంఘసభ్యులు, గ్రంథాలయ నిర్వహణ బాధ్యతగల ప్రభుత్వ సంస్థ సభ్యులు (*lending ~*, చందాపైగాని ఊరకగాని ఇంటికి పుస్తకములు అరువిచ్చు గ్రంథాలయము; *reference ~*, అక్కడే కూర్చొని చదువుకొనుటకు పుస్తకము లిచ్చు గ్రంథాలయము; *free ~*, *public ~*, ప్రజాధనముచే నిర్వహింపబడుచు, చందా చెల్లించ నక్కరలేకుండ ప్రజల కుపయోగపడు గ్రంథాలయము; *circulating ~*, లాభముకోసము పుస్తకములు అద్దెకిచ్చునది); ఒక వ్యక్తి యొక్క గ్రంథసంచయము; దాదాపు ఒకే రకపు అట్టకట్టుతో ఒకే ప్రచురణకర్త ప్రచురించిన గ్రంథమాల; *walking ~*, గొప్ప పండితుడు; *~ edition*, మేలిప్రతి, మంచి ముద్రణ ఆకృతి కలది.

librate, v i. ఊగులాడు, నిలద్రొక్కుకొను, చలించు, కంపించు. libratORY a.

libration, n. చలనము, ఊగిసలాట, కంపము; (*~ of moon*, చంద్రబింబపు అంచుదగ్గరి భాగములు ఒకప్పుడు కనిపించి ఒకప్పుడు కనిపించక పోవుటకు కారణమైనట్లు కన్పించు చలనము).

librett|o, n. (pl. *-ti*). సంగీత రూపకము, అందలి మాటలు. ~IST(1) n. [It.]

Libyan, a. & n. ప్రాచీన లిబియా (నివాసి); (poet.) ఉత్తర ఆఫ్రికాకు చెందిన; బర్బర భాషకు చెందిన, ఆ భాష శాఖకు ఆధునిక హమిటిక్ భాషాసమూహమునకు చెందిన.

lice. See LOUSE.

licence¹, n. **1.** అనుజ్ఞ, అనుమతి, (*have I your ~ to remove the fence?*); పెండ్లాడుటకు, ఏదైన ముద్రించుటకు, ప్రబోధించుటకు, సారాయి (మొ.) వ్యాపారము చేయుటకు ప్రభుత్వమువారి అనుజ్ఞాపత్రము. **2.** ఏదో ఒక శాఖలో విశ్వవిద్యాలయపు యోగ్యతాపత్రము. **3.** అపరిమిత క్రియా స్వాతంత్ర్యము, స్వాతంత్ర్య దుర్వినియోగము, ధర్మాది వ్యతిక్రమము, యథేచ్ఛాప్రవృత్తి. **4.** ఛందోవ్యాకరణాదులలో కవి కళాకారుల సమయాతిక్రమము (usu. *poetic ~*).

license,- ce², v.t. (ఒక పనిచేయుటకు, చేయబడుటకు) అనుమతించు (rare); (in p.p.) సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చు (*a ~d satirist*); అధికారమిచ్చు (see prec.); (‖ *~d* VICTUALLER); ఒక నిర్దిష్ట ప్రదేశమును ఒక నిర్దిష్ట ప్రయోజనమునకై ఉపయోగించుకొను అధికారమిచ్చు; (పుస్తకము మొ.) ప్రచురించుటకు, (నాటక) ప్రదర్శనమునకు అనుమతించు. licensEE n.

licenser, n. కృదర్థములలో; esp. *~ of the press* (hist.), *~ of plays*, నీతి, న్యాయ,

మర్యాదలకు విరుద్ధముకాకుండజూచి ప్రచురణ, ప్రదర్శనముల ననుమతించు ధికారి.

licentiate, n. విశ్వవిద్యాలయమునుండి ఒక విషయమునందలి సామర్థ్యమును గూర్చిన యోగ్యతాపత్రము పొందినవాడు (chiefly in abbr. L. as part of title); ముఖ్యముగా ప్రెస్బిటేరియన్ చర్చిలో నియమితుడు కాక ముందే మతప్రచారము చేయుటకు అను జ్ఞాతుడు.

licentious, a. ప్రామాణిక వ్యాకరణ శైలీ నియమములను తిరస్కరించునట్టి (rare); విషయలాలసమైన, స్వేచ్ఛాప్రవృత్తిగల, నీతి బాహ్యమైన. ~LY² adv., ~NESS n.

lich, lych, lyke, n. (obs.) ‖ శవము, మృత కళేబరము, *-ch-gate*, మతాచార్యుడు వచ్చు వరకు శవపేటికనుంచు కప్పుగల ప్రవేశ ద్వారము; *-ch-house*, శ్మశానము; ‖ *-ch--owl*, చావును సూచించుచు కూయు ఒకజాతి గుడ్లగూబ; *-ch-stone*, బయటి ద్వారము వద్ద శవపేటికనుంచు బండ; ‖ *lyke-wake*, శవజాగరణ.

lichen, n. పాచి, పాకుడుజాతి మొక్క, శిలా వల్క. ~ED² a., ~oLOGY n.; ఎర్రని దద్దుర్లు కలుగు చర్మవ్యాధి. ~OUS a.

licit, a. చట్టసమ్మతిమైన, ఆమోదయోగ్య మైన. ~LY² adv.

lick, v.t. & i., & n. **1.** (నాలుకతో) నాకు (~ one's *chops* or *lips*, తినుబండార ములు చూచిగాని, రుచిచూచిగాని పెదవులు చప్పరించు, గుటకలుమ్రింగు; ~ *into shape*, రూపకల్పనచేయు, చక్కగా తీర్చిదిద్దు; ~ one's *shoes*, ఒకని కాళ్ళునాకు, ఒకనికి తన దాస్యభావమునుచూపు; ~ *the dust*, పడి పోవు, ఓడిపోవు); నాకి శుభ్రముచేయు; (అలలు, మంటలు మొ.) నెమ్మదిగా తాకు, (మంట) ఆవరించు; (sl.) ఒక మనిషినికొట్టు, ఒక మనిషినుండి అతడు చేసిన తప్పు రాబట్టు, పోరాటములోగాని పోటీలోగాని జయించు, అతిశయించు, (~*s creation*, సర్వాతి శాయి), ~ING¹(1) n.; (sl.) ఊహ నధిగ మించు, తికమక పెట్టు (*this* ~*s me*); (sl.) పోవు, త్వరపడు, (*as hard as he could* ~); ~*spittle*, కాకారాయుడు. **2.** n. నాలుకతో నాకుట; (also *salt-*~) ఉప్పు కోసము జంతువులు పోవు చోటు; గట్టి కర్ర దెబ్బ మొ.; (sl.) అంగ, వేగము (*at a grate* ~; *full* or *at full* ~).

lickerish, liquorish, a. భోజనప్రియులైగల, నోరూరునట్టి; పేరాసగల, తీవ్ర వాంఛగల; కాములాలసగల, కాములాలస కలిగించు.

licorice. See LIQUORICE.

licorous. Var. of *lickcrous*, LICKERISH.

lictor, n. ప్రాచీన రోమక న్యాయాధికారి అయిన నియంత వద్ద దండధారియై శిక్షల నమలుజరుపు ఉద్యోగి.

lid, n. మూత, ఆచ్ఛాదనము; *with the* ~ *off*, అన్ని ఘోరకృత్యములు మొ. బట్ట బయలై; ‖ *put the* ~ *on* (sl.), ఆ విష యము అంతటితో ముగించు, అత్యంత దురంతమగు; = EYE¹ *-lid*, కంటిరెప్ప; (bot., conch.) చేప మొప్పల మీది మూత, నత్తలోనికి ముడుచుకొన్నప్పుడు గుల్ల ద్వారము మూయు చర్మము, మొక్కలలోను కొన్ని పురుగుల గుడ్లలోను గల ఇటువంటి మూత వంటి నిర్మాణము. (-)~dED², ~LESS aa.

‖Lido, n. అందరు ఉపయోగించదగిన బహి రంగమైన ఈత కొలను.

lie¹, n. బుద్ధిపూర్వకమైన అసత్య ప్రకటన (*tell a* ~, అబద్ధము చెప్పు; *act a* ~, నోటితో అబద్ధముచెప్పక క్రియలో వంచించు; *white* ~, చెప్పిన ఉద్దేశ్యమునుబట్టి క్షమింప బడిన లేదా సమ్మతమైన అబద్ధము; *give* one *the* ~, ఒకనిపై అబద్ధమాడినట్లు ఆరోపించు; *give the* ~ *to* supposition etc., దాని అసత్యత్వమునుగూర్చి నిరూపించు): వంచన, మిథ్యావిశ్వాసము, మిథ్యాచారము, (*worship, maintain, a* ~).

lie², v.i. & t. (*lying*). అబద్ధమాడు, (*you* ~ *in your teeth, throat*, arch or joc. forms of accusation); అబద్ధమాడి గొరవా దులను పోగొట్టు, చిక్కులలో పడు, తప్పించు కొను. (of things) మోసగించు (part., సందిగ్ధమైన, మిథ్యయైన).

lie³, v i. (*lying*, past *lay*; p.p. *lain* & bibl. *lien*). **1.** పండుకొను, పరుండు (often *asleep, sick*, etc.; ~ DOGGO; *let sleeping dogs* ~, వివాదాస్పద విషయము లను తప్పించుకొను; ~ *on the bed*, one *has made*, తాను తీసికొన్న గోతిలో తానే పడు, తన పురాకర్మఫలమనుభవించు; సంభో గించు; (of the dead) సమాధిలోనుండు, ~ *in* STATE; వాలు, ఒరగు, (usu. *down, back*, etc.); ఒక నిర్దిష్ట స్థితిలో నుండు (~ *in prison, at the mercy of, helpless, idle*, CLOSE¹, LOW¹, PERDU, *in ambush*, in WAIT²; ~ *out of* one's *money*, చెల్లించకుండు); (of game-birds) లేచకుండు: (of troops) విడిసియుండు. **2.** Of things: నేలపై అడ్డముగా కదల కుండు (~ *in ruins* or *the dust*, పడి యుండు; ~ *heavy*, కడుపులోగాని మనస్సులో గాని భారముగానుండు); నిల్వఉండు (*money lying at the bank*); ఒక నిర్దిష్టస్థితిలోనుండు esp. *idle, hid, barren*; ఒక స్థితి పొంది యుండు (*land lying high, to the east, round*; *find out how the land* ~*s*, fig., పరిస్థితులెట్లున్నది తెలియు); దృశ్యమాన ముగానుండు (~*s on the surface, before us, open*); (of road) పోవు; (of ship) రేవులో నిలచియుండు, లంగరు వేసియుండు; (of abstracts) ఒక స్థితిలో లేదా ఒక పద్ధ తిలో ఉండు, కన్పడు, నివసించు, కూర్చొబడి యుండు, సంబంధించియుండు (*the choice* ~*s between*—; *his acquaintance lay among*—, *knows where his interest* ~*s*; *how do they* ~ *to each other?*; *as far as in me* ~*s*, నా శాయశక్తుల; ~*s with you to* do, నీ పని, నీ హక్కు; *the remedy* ~*s in education*; *her strength lay in her weakness*; ~*s in a* NUT*shell*); (law) చెల్లు, అనుమతింపబడు, నిలుచు (*action, appeal, objection, will not* ~). **3.** With advv.: ~ *by*, అనుపయుక్తముగా నుండు, నిశ్చలముగానుండు, ప్రశాంతముగా నుండు; ~ *down* in part, నీచముగా ప్రవర్తించుట, ఎదిరిని ఎదుర్కొనకుండుట మొ., (*take* defeat, chastisement, & esp. *it, lying down*); ~ *in*, పురిటి మంచమెక్కు (*lying-in hospital*); ~ *off* (naut.), తీరము నుండి గాని మరొక ఓడనుండి గాని కొంత దూరముననుండు; ~ *over*, పునరాలోచనకై నిలిపి యుంచబడు; ~ *to* (naut.), తెరచాప ముడిచి ఆగు; ~ *up*, విశ్రమించు, పండు కొను, (of ship) రేవులోనికి పోవు, ఆగి యుండు. **4.** ~*-abed*, ఆలస్యముగా నిద్ర లేచువాడు.

lie⁴, n. ఒక వస్తువు ఉన్న విధము, దిక్కు, స్థితి. ~ *of the land*, (fig.) పరిస్థితులతీరు; జంతువు, పక్షి, లేదా చేప అలవాటుగా విశ్ర మించు చోటు.

Liebig('s extract of beef), n. స్రవిత ధాతువు, జాంతవసము, క్రొవ్వు తీసివేసిన సాంద్రీకృత గోమాంస సంధానము.

lied, n. (pl. ~*er*). జర్మన్ జానపదగీతము లేదా జానపద కావ్యము. [G]

lief, adv. (comp. ~*er*, rare). సంతోష ముగా, ఇచ్ఛికముగా, (usu. *I would* as ~ do something out of the question as).

liege, a. & n **1.** సామంతుల సేవలందుకొదగిన (ప్రభువు), సేవ చేయవలసిన (సామంతుడు); (~ *lord,* ప్రభువు, సార్వభౌముడు; ~-*man,* సామంతుడు, విశ్వాసపాత్రుడైన అనుయాయి). **2.** n ప్రభువు (esp. *my* ~ voc); సామంతుడు, అధీనుడు, (usu. *the* ~s).

lien[1], n. ఒక ఆస్తిపై అప్పు తీర్చువరకు ఆ ఆస్తిని ఆధీనములో నుంచుకొను హక్కు (usu. *a* ~ *on* or *upon*).

lien[2]. See LIL[3].

lierne, n. విలువంపు కట్టడములలో సంబంధ సంధులను, గుబ్బలను కలుపు అడ్డదూలు.

lieu, n. *In* ~, ఒకదాని స్థానములో, ఒక దానికి బదులుగా. [F]

lieutenant, n. (*abbr.* Lieut. & *in comb.* Lt-). క్రింది ఉద్యోగి, పై ఉద్యోగికి బదులుగా అతని తరఫున పనిచేయువాడు (still as formal title in *L~ of the Tower,* లండన్ టవర్ తాత్కాలిక సైనికాధికారి; & see LORD *L~*, DEPUTY *L~*); ~, ~-*colonel,* ~-*commander,* ~-*general,* OFFICER of navy & army, నౌకా సైనిక అధికారులు; ~-*governor(ship),* మండలాధిపతి, రాజప్రతినిధికి లోబడి ఒక మండలమును పాలించువాడు. lieutenANCY n.

life, n. (pl. *lives*). **1.** సేంద్రియ పదార్థమునకు విశిష్టమైన క్రియాత్మక స్థితి, మరణమునకు పూర్వము ఒక జంతు లేదా వృక్ష రూపమునున్న అట్టి పదార్థమునకు విశిష్టమైన క్రియాత్మక, సచేతన స్థితి, బ్రతికియుండుట; (*a matter of* ~ & *death,* జీవన్మరణ సమస్య; NECESSARY, STAFF *of* ~; *come, bring, to* ~, (i. & t.), మూర్ఛనుండి తేరుకొను, తేర్చు; *lose, save, lay down,* one's ~; *safe in, escape with,* ~ & *limb*; SELL one's ~ *dear*(*ly*); *great sacrifice of* ~, బహుజనవధ; *have no regard for human* ~, నిర్లక్ష్యముగా జనులను చంపుట, చావనిచ్చుట; *for one's, for dear,* ~, చావు తప్పించుకొనుటకు; *cannot for the* ~ *of me* etc. by exag., నా జీవితము దానిపై ఆధారపడినచో అసాధ్యము; '*pon my* ~, ప్రమాణముచేసి చెప్పుట). **2.** శక్తి, ఉల్లాసము, ఉత్సాహము, సజీవత్వము; ఉత్తేజము (*was the* ~, or ~ & *soul, of the party*; *my* ~, ప్రేమపూర్వక సంబోధనము). **3.** జీవరాశి, వాని కదలికలు (*very little* ~ *to be seen*); సజీవాకృతి లేదా ప్రతికృతి ఒక జీవికి సమపరిమాణముగల చిత్రము మొ., (*taken from the* ~; *as large as* ~, ~-size, also joc. as *here he is as large as* ~, తానే స్వయముగా; *portray* etc. *to the* ~ మూలానుసారంగా; ~ LIKE a. **4.** జనన మరణముల మధ్య కాలము, పుట్టుకనుండి ఇప్పటివరకు గల కాలము, ఇప్పటినుండి చచ్చువరకు గల కాలము (*have done it all my* ~; *have the time of* one's ~, sl., ఇదివరకటికంటె అధికముగా జీవితమును అనుభవించు; ~ *sentence, rent, annuity,* జీవితవిశేషమున కంతటికి వర్తించునట్టిది; || *lease for three* etc. *lives,* ముగ్గురు మొ.వారిలో చివరివాని జీవితాంతమువరకు వర్తించునది; ~ ASSURANCE; INSURE one's ~; *expectation of* ~, ఒక వయస్సు వ్యక్తి ఇంకను బ్రతుకగలనని తలచు సగటుకాలము; *a good, bad,* ~, ఈ సగటు దాటి బ్రతుకునట్టి లేదా ఈ సగటుకు కొరవడు వ్యక్తి; *new* LEASE[1] *of* ~). **5.** చావుతప్పి బ్రతుకుట (*cat has nine lives,* తొమ్మిదిసార్లు చచ్చి బ్రతుకును, సులభముగా చావదు; *batsman was given a* ~, మరొక అవకాశమీయబడి, ఆడుట కనుమతింపబడుట; *pool-player has three lives,* వరుసగా ముమ్మారు ఆడు అవకాశములు). **6.** వ్యక్తి చర్యలు, అదృష్టములు, జీవన విధానము, (*with all the pleasure in* ~, సాధ్యమైనంత ఎక్కువ; *nothing in* ~, బొత్తిగాలేనిది; *this* ~, ఐహిక జీవితము; *the other, future, eternal, everlasting,* ~, ఆముష్మిక జీవితము, మరణానంతర జీవితము; *the* SIMPLE ~; *has led a good* etc. ~); జీవిత చరిత్రము. **7.** జీవితములో ప్రవృత్తిలో ప్రారంభిక సుఖానుభూతిలో ఉత్తేజవంతమైన కాలము, (*see* ~, నలుగురితో కలసిమెలసి తిరుగు; *high, low,* ~, గొప్ప, కొద్ది తరగతులవారి సాంఘిక పర్యావరణము). **8.** (theol). మోక్షము, పునర్జన్మ స్థితి, (also *eternal, everlasting,* ~, see above also) **9.** ~ *belt,* మునిగి పోకుండ కాపాడు గుండ్రని రబ్బరు గొట్టము; ~ *blood,* జీవించుటకు కావలసిన రక్తము, చైతన్యమందించునట్టి ప్రభావము, కళ్లు అదురుట మొ. అసంకల్పిత హఠాత్ స్పందన; ~*boat,* ఓడలను ప్రమాదములో ప్రాణరక్షణకు ఉపయోగించు చిన్న నౌక; ~-*breath,* ఉత్తేజక ప్రభావము, ఆధారసూత్రము; ~ BUOY[1], ~ *estate,* జీవితకాలము అనుభవించు హక్కు మాత్రమే గల ఆస్తి; ~-*giving,* ప్రాణము పోయునట్టి; ~-*guard,* అంగరక్షకులు, || *L~ Guards,* బ్రిటిష్ ప్రభువు అంగరక్షకులైన ఆశ్విక దళము; || *L~-Guardsman,* సైనికుడు; ~ *interest,* జీవితకాలము అనుభవించు హక్కు; ~-*jacket,* as ~*belt*; ~*line,* నీటిలో పడినవానిని కాపాడుటకు విసరు తాడు, గుడ్డల యందు త్రాడు, నీటిలో మునిగి పని చేయువారికి అవసరసమాచారములు తెలుపు త్రాడు, (palmistry) = జీవితరేఖ; ~*long,* జీవిత పర్యంతము, ~-*office,* జీవితబీమా కార్యాలయము; ~ *peer(age),* జీవితాంతము వరకు ఉండు స్థానము, పదవి కలవాడు; ~-*preserver,* మునిగిపోకుండ కాపాడు పరికరము, బరువైన కొనగల పొట్టి కర్ర; ~-*spring,* ప్రాణాధారము; ~-*strings,* జీవిత పాశములు, జీవిత సూత్రములు (~-*strings are cut* or *broken,* మరణించెను); ~-*table,* జీవిత కాలాల అంచనాల పట్టిక; ~*time,* జీవితకాలము; ~-*work,* జీవిత కర్తవ్యము. ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS n., (-)liveD[2] a. (esp. *long-, short-*).

lifer, n. (sl.). యావజ్జీవ కారాగారశిక్ష విధింపబడినవాడు, యావజ్జీవ కారాగారశిక్ష.

lift, v.t & i., & n. **1.** పైకెత్తు, పైకిలేపు, ఎత్తు, (often *up, off, out*), ఉన్నత భావ ప్రపంచమునకు లేవనెత్తు, (కళ్లు, ముఖము) పైకెత్తు (~ *up* or ~ one's *hands* or *heart,* in prayer etc.; ప్రార్థనాదులలో చేతులు లేదా హృదయము పైకెత్తు; ~ one's *hand,* (శపథముచేయు); ~ *a hand,* అత్యల్ప ప్రయత్నముచేయు, సాధారణముగా చేయు; *never* ~*ed a hand against* one,

ఎప్పుడు ఎవ్వరిని కొట్టలేదు; ~ *up* one's *head*, కోలుకొను, తేరుకొను; ~ *up* another's *head*, bibl., స్వేచ్ఛాగౌరవములు తిరిగి సంపాదించు; ~ *up* one's *heel*, తన్ను; ~ *up* one's *horn*, ఆత్మాభిమానాని, గర్వముగాని కలిగియుండు; ~ *up a cry*, one's *voice*, అరచు); ఎత్తుగా నుంచుకొను (*church ~s its spire*); (ముఖ్యముగా పశువులను) దొంగిలించు, (మరొకని రచన, మరొకడు సేకరించిన సమాచారము) తనదిగా ప్రకటించుకొను. (గుడారములు మొ.) ఎత్తివేయు (బంగాళదుంపలు మొ.) త్రవ్వితీయు; (క్రికెట్ బంతిని) గాలిలోకి కొట్టు; (తేలుచున్న ఓడ) కెరటముపై లేచు; పైకెత్తుట కనువగు (*window will not* ~); (మేఘము, మంచు, చీకటి) తేలిపోవు, విచ్చిపోవు; (నేల) ఉబ్బెత్తుగాలేచు. 2. n. పైకెత్తుట, తీసికొని పోవుట (DEAD ~; *give* one *a* ~, బండిలో ఎక్కించుకొని కొంతదూరము కొనిపోవు, also fig. చేయూతనిచ్చు, సాయపడు); AIR¹-~; బూటు మడమభాగమునందలి ఒక తోలుపొర; ఒక అంతస్తునుండి మరొక అంతస్తుకు తీసికొనిపోవు సాధనము, లిఫ్టు, బరువులను పైకెత్తు యంత్రము, క్రేను; మిద్దు; గురుత్వాకర్షణ శక్తిని ప్రతిఘటించి విమానమును పైకిలేపు గాలిపీడనము, ఊర్ధ్వపీడనము.

ligament, n. బంధనము, సంబంధము, (rare); (anat.) ఎముకలను కలిపికట్టు స్నాయుతంతుబంధనము, ఒక అవయవమును దాని స్థానములోనుంచి పట్టు స్నాయుబంధము, అల్పజీవులలో అట్టి భాగము. ~AL, ~ARY¹, ~OUS, aa.

ligate, v.t. (surg.). రక్తము స్రవించుచున్న ధమని మొ.వానిని బిగించికట్టు. ~ATION n.

ligature, n., & v.t. కట్టు కుపయోగించు వస్తువు, ముఖ్యముగా రక్తము స్రవించుచున్న ధమనికి వేయు పట్టీ, లేదా కట్టు దారము, గ్రంథి మొ. వానికి బిగించికట్టు దారము (vb, కట్టుకట్టు); కలిపికట్టునది, బంధము; కట్టుట, కట్టు; (mus.) మట్టుతాళము వేయుట, రెండు స్వరముల నొక్కటిగా పాడవలెనని సూచించు వక్రరేఖ; (print.) రెండు లేదా ఎక్కువ అక్షరములు కలిసిన దిమ్మ (fi etc.).

liger, n. సింహమునకు, వ్యాఘ్రికి కల్గిన సంతానము.

light¹, n. 1. దృగింద్రియమును ప్రేరేపించు ప్రకృతిసాధనము. 2. చూచుటకు అనువైన అంతరాళ పరిస్థితి, కాంతి (opp. *darkness*). 3. కాంతిప్రకాశము (NORTHERN ~s; ZODIACAL ~; *saw a distant* ~). 4. దృష్టినాడి యొక్క విశిష్ట చైతన్యము. 5. ఒకచోటి యందలి దీప్తకాంతి (*in a good* ~, తేలికగా చూడసాధ్యమైన); ఇందులో ఒకని వంతు (*stand in* one's ~, ఒకనిని దానికి దూరము చేయు, (fig.) అతని అవకాశములు చెడగొట్టు). 6. కళ్ళలోని కాంతి. 7. అనుగ్రహము (~ *of* one's *countenance*, అతని అనుగ్రహము, సాదర సన్నిధానము లేదా అనుజ్ఞ, often iron.). 8. సూర్యకాంతి, ఎండ, (*see the* ~, పుట్టు). 9. కాంత వచ్చు, బయల్పడు (*come, bring, to* ~, వెల్లడియగు, వెల్లడించు). 10. (Poet.) కంటిచూపు; (sl., pl.) కళ్ళు. 11. కాంతి ప్రసారక వస్తువు (~ *of* one's *eyes*, ప్రేమపాత్రుడైన వ్యక్తి), సూర్యుడు, చంద్రుడు, నక్షత్రము మొ., వెలిగించిన క్రొవ్వువత్తి, దీపము మొ. (*see the* RED ~); (collect.) కాంతిప్రసార కేంద్రము, ఓడ మీద లేదా దీపగృహమునందుగల సంకేతసూచకమైన దీపము, దీపగృహము, లైట్ హౌస్; (fig.) ప్రసిద్ధ వ్యక్తి, తేజశ్శాలి (often *shining* ~). 12. మానసిక ప్రబోధము, విశదీకరణము (*throw, shed,* ~ *upon*, విశదీకరించు), పరిజ్ఞానము (*by the* ~ *of nature*, ఒకరు చెప్పవలసిన అవసరము లేకుండ; *men of* ~ & LEADING¹); (pl.) ఒక విషయమును వివరించు వాస్తవములు లేదా నిరూపణములు, పరిశోధనలు (*we have many new* ~*s upon it since them*); (pl.) ఒకని ప్రకృతిసిద్ధము లైన ప్రయత్నసాధ్యములైన మానసికశక్తులు (usu. *do* one's *best* etc. *according to* one's ~*s*); (sing.) ఒక వస్తువును చూచిన దృక్కోణము (*in the* ~ *of these facts*, ఈ వాస్తవముల దృష్ట్యా, వీని సహాయమున; *appeared in the* ~ *of a scoundrel*, అట్లు కన్పించినాడు; *place thing in a good* ~, అనుకూలముగా చెప్పు); (in acrostic puzzles) మొదటి తుది అక్షరములు సమాధానముగా నగు మాట. 13. (theol.) దివ్యకాంతి, దివ్యజ్ఞానమువలని ఆత్మతేజము. 14. కాంతిని చొరనిచ్చు కిటికీ మొ., కిటికీ చువ్వల మధ్య భాగము, గవాక్షి. 15. (paint.). కాంతిమంతముగాచిత్రితమైనభాగము,తలము. 16. (law). కిటికీల పై బడు సూర్యకాంతి (పొరుగువాడు దీనికి ఆటంకము కల్గించుట న్యాయసమ్మతము కాదు) (*Ancient L~s*, ఈ విషయము తెలుపు శాసనము). 17. మరొకదానిని ముట్టించుటకు అనువైన చిన్న మంట లేదా నిప్పురవ్వ (*strike a* ~, నిప్పుపుల్ల మొ. గీయు); నిప్పు అంటించుట కుపయోగపడు వస్తువు, అగ్గిపుల్ల, మైనపు వత్తి మొ. 18. ~ *due, duty*, లైట్ హౌస్‌లు మొ. నిర్వహించుటకై ఓడలనుండి వసూలుచేయు సుంకము. ~LESS a.

light², a. ప్రకాశవంతమైన; లేతరంగుగల (often prefixed to adjj. & nn. of colour, as *a* ~*-blue ribbon, I prefer* ~ *blue, the* ~ BLUE²*s*).

light³, v.t. & i. (*lit* or ~*ed*, as attrib. adj., ~*ed* is usu.). దీపము, నిప్పు మొ. ముట్టించు, మండునట్లు చేయు (often *up*; ~ *up*, abs., పైపు మొ. కాల్చు, మునిమాపు వేళ వీధిలో లేదా ఇంటిలో దీపములు ముట్టించు). (కట్టెలు, దీపము మొ.) మండు; గది వీధి మొ. వానికి కాంతినిచ్చు; (~ *up*, మిక్కిలి కాంతిమంతముగాచేయు, స్పష్టముగా ప్రధానముగా కన్పించునట్లు చేయు); మెరయించు, మెరయు (t. & i., with *eyes, face*, etc., as obj. or subj.); దీపముతో దారి మొ. చూపు. (-)~er¹, see -ER¹(1,2) n., ముఖ్యముగా సిగరెట్లు మొ. ముట్టించు లైటరు.

light⁴, a. & adv. 1. తేలికైన, ఎక్కువ బరువు లేని; (~*-armed*, తక్కువ సన్నాహము, తక్కువ ఆయుధములుగల); బరువు తక్కువైన (~ *coin, gold*, etc.). 2. తక్కువ సాంద్రతగల. 3. తక్కువ బరువు మోయుట కుద్దేశింపబడిన (~ *ship*, బరువుదించిన ఓడ; ~ *waterline* etc., ఓడ తేలికగానున్నప్పటి జలనిమగ్న రేఖ; ~ *engine*, పెట్టెలు తగిలించని ఇంజను; ~ *railway*, తక్కువ వ్యాపారముగలది; ~ *porter*; ~ *horse*, తేలిక ఆయుధములుగల గుర్రపుదళము, & so ~ *horseman*, ~ *infantry*; ~ *marching order*, ఆయుధములు మందుగుండు సామగ్రి మాత్రమే తీసికొనిపోవునట్టిది); ఎక్కువ వేగముతో తక్కువ బరువులు తీసికొని పోవుటకై తేలికగా తయారుచేయబడిన (ఓడ, బండి మొ.). 4. భారముగా కన్పించని, సుందరమైన, మనోజ్ఞమైన (భవనము). 5. నెమ్మదిగా చేయునట్టి, సున్నితముగా వర్తింప

చేయబడిన, శీఘ్రముకాని; (~ *hand*, lit., & fig. = సమయస్ఫూర్తిగల నిర్వహణ, ~-**handED**[2] a., ~-**handedLY**[2] adv., ~-**handedNESS** n.; ~ *touch, blow, wind, step*, etc.). **6.** దట్టముగాలేని, ఒత్తుగాలేని, సచ్ఛిద్రమైన, చిల్లులుగల, తేలికగా విచ్చి పోవునట్టి, (~ *soil, pastry*). **7.** తేలికగా జీర్ణమగునట్టి; ఎక్కువ మాదకముకాని (మద్యము). **8.** అనుదాత్తమైన (స్వరము). **9.** అప్రధానమైన (*make ~ of*, తేలిక పరచు, కించపరచు), స్వల్పమైన, అముఖ్యమైన, ఉంతవ్యమైన, భయంకరముకాని, హాస్యమునకైన, అనాలోచితమైన, నీచమైన. ~-**mindED**[2] a., (~-**mindedNESS** n.). **10.** విచ్చలవిడిగా తిరుగునట్టి, వ్యభిచరించునట్టి (స్త్రీలు, వారి ప్రవర్తన). **11.** చురుకైన, త్వరగా పనిచేయునట్టి, (~ *of foot*; ~ *heels*, ~-**heelED**[2] a.; ~ *movements*; ~ *rhythym*; ~ *fingers*, నుకరముగా దొంగిలించగలవి. ~**fingerED**[2] a.). **12.** చలచిత్తముగల, అస్థిరమైన. **13.** తేలికగా భరించగల; (~ *punishment, taxation, rule, expense*), లేదా చేయగల (~ *work, task*). **14.** కేవలము కాలక్షేపమునకు లేదా వినోదమునకు ఉద్దేశింపబడిన (~ *literature, writer, comedy, comedian, programme*). **15.** గాఢముకాని, మగత(నిద్ర), (~ *sleeper*). **16.** నిర్విచారమైన, ఉల్లాసవంతమైన, ఉత్సాహముగల, (~ *heart*; *did it with a ~ heart*, ధైర్యముగా, పెంపుగా; ~-**heartED**[2] a., ~-**heartedLY**[2] adv., ~-**heartedNESS** n.). **17.** ఉద్భ్రాంతమైన (now only in ~-**headED**[2] a., ~-**headedNESS** n.) **18.** || ~-BOB[5]; ~*foot*, త్వరగా, చురుకుగా; ~ *heavy* (BOX[5]); ~-*o'-love*, చపల, జారిణి; ~-*weight* a., ~ *weight* n., నగటుబరువులేని (మనిషి లేదా జంతువు), అప్రధాన వ్యక్తి; ~LY[2] adv., ~NESS n. **19.** adv. తేలికగా (esp. *tread, sleep*, ~; ~ *come* ~ *go*, తేలికగా వచ్చినది తేలికగానే పోవును).

light[5], v.t. & i. (*lit* or ~*ed*). (Naut.) (తాళ్ళు మొ. లాగు, తాళ్ళువదిలించి కట్టుటలో సాయపడు; (arch.) దిగు, క్రిందకు వచ్చు; తటస్థపడు, యాదృచ్ఛికముగా వచ్చు.

lighten[1], v.t. & i. పడవ మొ. వాని బరువు తగ్గించు, (పడవ) బరువు తగ్గించుకొను; హృదయంభారము తగ్గించు, మనస్సు తేలికపడు; తేలికపరచు. (fig.) ఉపశమింపచేయు; తేలికయగు.

lighten[2], v.t. & i. కాంతిప్రసరించు, కాంతిమంతముచేయు, (also fig., as ~ *our darkness*); (ముఖము, కళ్ళు, ఆకాశము మొ.) కలకలలాడు, మెరయు, ప్రకాశించు; (ఆకాశము, మేఘములు) మెరయు (also fig. of scorn etc.).

lighter[2], (for *lighter*[1] see LIGHT[3]), n., & v.t. **1.** రేవులోనికి గాని ఓడలనుండి సరకులు దింపుటకు వానికి సరకు ఎక్కించుటకు, రేవులో సరకుల సంభరాకు ఉపయోగించు తరాలువు, తరాంధువు (అడుగు చదునుగల పడవ). **2.** v.t. తరాలువు ద్వారా సరకులను సరఫరా చేయు. ~AGE(4) n.

lightish[1,2], aa. అల్పకాంతిగల. లేత రంగుగల; కొంచెము తేలికైన.

lightning, n. మేఘముల నుండి భూమికి తాకు దృశ్యమానమైన విద్యుదుత్సర్గము, మెరుపు (*forked, chain*, or *chained* ~, వంకరటింకరగా లేదా గొలుసు కట్టువలె నుండు మెరుపు; *sheet* ~, దూరపు మెరుపుయొక్క విస్తృతకాంతి; *summer, heat*, ~, ఉరుము వినరాని దూరపు తుపానువలని మెరుపు కాంతి; *like* ~, ఊహించుటకు సాధ్యమైనంత వేగముతో, మెరుపువలె; *with ~ speed*); ~-*rod* or -*conductor*, తటిద్వాహకము, (మెరుపు) విద్యుత్తును నేలలోనికి గాని సముద్రములోనికి గాని ప్రవహింపచేయుటకై భవనముల పై భాగమున లోహపు కొయ్యాస్తంభమునకు గాని అమర్చు కడ్డీ లేదా తీగ; ~ *strike*, తక్కువ వ్యవధిలో అకస్మాత్తుగా చేయు కార్మికుల సమ్మె.

lights, n. pl. ముఖ్యముగా పిల్లులకు కుక్కలకు ఆహారముగా నుపయోగించు గొర్రెలు, పందులు ఎద్దు మొ.వాని ఊపిరితిత్తులు.

lightsome[1], a. (rare & poet.). చూడచక్కనైన, మనోహరమైన, సొగసైన; ఉల్లాసము కల, ఉత్సాహవంతమైన, చురుకైన. ~LY[2] adv., ~NESS n.

lightsome[2], a. (rare). కాంతి ప్రసారకమైన, తేజోమయమైన; సుప్రకాశితమైన, కాంతిమంతమైన.

lightwood, n. తేలిక కలపనిచ్చు వృక్షజాతులు; బాగుగా మండు కలపనిచ్చు వృక్షజాతులు.

lign-aloes, n. ముసాంబ్రము, అగరుచెక్క, మెక్సికోలో దొరకు ఒకరకపు సుగంధపు చెక్క.

ligneous, a. దారుభూతమైన (opp. *herbaceous*).

ligni-, comb. form of L *lignum*, చెక్క. ~FEROUS, ~FORM, aa., ~FY v.t. & i., ~FICATION n.

lignite, n. దృఢదారు నిర్మాణచ్ఛాయలు గల గోధుమరంగు బొగ్గు.

lignum vitae, n. ఇనుము వంటి ఒకవిధమైన మ్రాను. [L]

ligulate, a. (bot.). జిహ్వాకారముగల, సన్నని పట్టీల వంటి పొరలుగల.

like[1], a. (often governing noun trans. part.: *more, most*, rarely or poet. ~*r*, ~*st*), prep., adv. (arch.), conj. (colloq.), & n. **1.** adj. సదృశమైన, పోలిన, (*in ~ manner* or *wise*; *on this & the ~ subjects*; *the two letters are very ~*; *as ~ as two peas*; ~ *father ~ son*, ~ *master ~ man*, తండ్రి వలెనే కొడుకు, దొర వలెనే బంటు, ఒకరి వలెనే రెండవవారు; *the picture is not ~*; in alg., ~ *signs*, రెండును ధనసంజ్ఞలు లేదా ఋణసంజ్ఞలు, ~ *quantities*, ఒకే అక్షర (బీజ)ములచే సూచింపబడినవి; occas. with *with*, as *beings of ~ passions with us*; now rarely in comp. ~*r*, with *to*, as ~*r to God than man*); అటువంటి, (*nothing* ~ LEATHER, అంతమంచిది; *what is he, it, ~?* వాడు ఎటువంటివాడు? అది ఎటువంటిది? *look* ~, ఒకదాని వలె కన్పించు; ~ *that*, ఇంతకుముందు చూపిన లేదా చెప్పినదానివలె; *a critic ~ you*, నీ స్థాయికి చెందిన, నీ అంతటి; *something ~ £ 1,000*, ఇంచుమించు, దాదాపు; *something ~ a day*, ఆదర్శప్రాయమైన దినము వంటిది; ఇక్కడ దినము లక్ష్యము, గణనీయమైనంత చక్కనిది లేదా ఇతరత్రా సంతృప్తికరమైనది; so abs., *this is something ~*; *nothing ~ as good*; ఇంచుమించుకాని); స్వభావ సూచకమైన (*that is ~ your impudence*; *it was ~ him to think of himself last*); ఒక స్థితిలో ఉన్నట్టు గాని ఒకటి చేయుటకు తగు మనస్థితిలో ఉన్నట్టు గాని అనిపించునట్టి, తోచునట్టి (*looks ~ lasting*; *feel ~ working* or

stopping work; also *looks* ~ with n., = ఒక నిరూపణమును లేదా ఒక కారణమును తోపించునట్టి. as *looks* ~ *rabbits*); (arch.) ప్రాయశః, బహుశః, (arch. & colloq.) అయియుండవలసిన, చేసియుండవలసిన (*had*, = ఉండెను, ~ *to have done*, చేసియుండవలసినదే కాని కొద్దిలో తప్పిపోయినది): ~*-minded*, ఒకే అభిరుచులు, అభిప్రాయములు మొ.గల. 2. prep. ఒకనిమాదిరిగా, ఒకడు చేసినట్లుగా, (*cannot do it* ~ *you*, *do not talk* ~ *that*; ~ *a shot*, నిరభ్యంతరముగా, ఇష్టపూర్తిగా, లాభనష్టములను లెక్క చేయకుండ; ~ *fun*, *blazes*, *one o'clock*, *anything*, MAD, etc., పూర్తి శక్తితో); (in proverbial or joc. pseudo--proverbial phrr.; emphasizing vbs) *blush* ~ *a peony*, *drink* ~ *a fish*, *fit* ~ *a glove*, *get on* ~ *a house on fire*, *smoke* i.e. tobacco ~ *a chimney*, *spread* ~ *wildfire*, *swear* ~ *a trooper*, *swim* ~ *a duck*; less usu. w. noun in objective relation, *hate* person etc. ~ *poison*, *scatter them* ~ *chaff*). 3. adv. అదేమాదిరిగా (arch.); బహుశః, మామూలుగా జరగదగిన రీతిగా (now only in *very* ~, ~ *enough*, usu. parenthetic); (illit.) చెప్పవలెనంటే (*by way of argument* ~). 4. conj. (for arch. ~ *as*; colloq.). వలె (*cannot do it* ~ *you do*, *snow is falling* ~ *in January*). 5. n. సరి, సాటి, ఉద్ది, సాటియగు వస్తువు లేక మనిషి, (*mix with your* ~*s*; *shall not see his* ~ *again*; *did you ever see the* ~ *of it?*; ~ *cures* ~; *the* ~*s of me*, colloq., నావంటి అల్పులు; *the* ~*s of you*, colloq., తమవంటి మహాపురుషులు); (golf) ఇరుపక్షముల వారి దెబ్బల సంఖ్యను సరిసమానముచేయు దెబ్బ; (ellipt. use of adj. with pl. ~) ఒకేరకమైనవి (*will never do the* ~ *again*; & *the* ~ often as pl. = వగైరా, ఇత్యాదులు, as *music*, *painting & the* ~, or లేదా అదేరకము ఇతర వస్తువు(లు).

like², v.t. & i., & n. 1. అభిమానించు (arch. or joc.; chiefly impers *it* ~*s me not*, *well*, etc.; వర్ధిల్లు (obs. exc. in *well-liking*); నమ్మకముగా, అనుకూలముగా లేదా సంతృప్తికరముగా తలచు, ఆకృష్టముగా భావించు, కోరు, (*I* ~ *you*, *the offer*, *his visits*, (iron.) *his impudence*, *her to be within reach*, *to see them now & then*; *do not* ~ *such subjects discussed*; *should much* ~ *to come*; *should* ~ *to know* or *see* (iron.), చెప్పుటకు నీవు ఇబ్బంది పడుదువని తలంతును, బహుశః చూచుట కుదురదు; *should* ~ *time to consider it*; *how do you* ~ *it?*, అది నీకు ఎక్కువ ఇష్టమా లేదా కొంచెమిష్టమా లేదా అనిష్టమా?; likABLE a., likableNESS n.; *if you* ~, (అడుగుటకు అనుమతి గోరుటను తెలుపును, as *you will come if you* ~, లేదా ఒకపాటి సమ్మతి, as *I am* shy *if you* ~, i.e. కాని ద్వేషమువలన అతిశయమువలన కాదు, as I *am shy if you* ~, కాని మరెవరో అట్లుకాదు); సరిపడు (only in *I* ~ *it*, i.e. ఒక ప్రత్యేకమైన ఆహారము, *but it does not* ~ *me*). 2. n. (Usu. pl.) అభీష్టము(లు), అభిమాన విషయము(లు) (esp. ~ & *dislikes*).

-like, suf. (i.e. LIKE a. & adv. in comp.). 1. Appended to nn. ~ forms adjj.(*god*~, *woman*~, *plumbago* -~వంటి advv. of similar form are perh. arch., & in mod. use possible advv. can usu. be explained as adjj. (*he, coward*~, *refused*). 2. Appended to adjj. it forms adjj. chiefly Sc. (*human*~, *auld*~) & Sc. advv.

likelihood, n. సంభావ్యత, జరుగదగిన స్థితి, (esp. *in all* ~, ప్రాయశః, బహుశః).

likely, a. & adv. (*more, most, -ier, -iest*). 1. సంభావ్యమైన, జరుగదగినట్టి, వాస్తవము కాదగినట్టి. పేర్కొనబడిన వస్తువుగా తేలదగినట్టి, (*a* ~ *story*, often iron.; *it is not* ~ *he will come*, *his most* ~ *halting-place is*—); ఎదురు చూడదగిన (*he, this, is* or *was not* ~ *to come, happen*; ఆశావహమైన, తగినట్లు కన్పించెడి, సమర్థముగా కన్పించునట్టి, (*called at every* ~ *house*; *six* ~ *young fellows*; *the likeliest place for smugglers* or *to find him in*). 2. adv. ప్రాయశః, బహుశః (usu. *most* or *very* ~,.

liken, v.t. పోల్చు, పోల్చుకొను; (rare) సదృశ మొనర్చు (*its arbitrary character* ~*s it to a despotism*).

likeness, n. పోలిక, సాదృశ్యము (*between*, *to*): పైరూపము, ఆకారము (*enemy in* ~ *of friend*); ప్రతిరూపము ప్రతి, ప్రతిమ (*take one's* ~, ఒకనిని వర్ణించు, చిత్రీకరించు); మనిషినిపోలిన మనిషి, వస్తువును పోలిన వస్తువు.

likewise, adv. & conj. అదేవిధముగా (bibl.); అంతేకాక, మరియును, కూడ.

likin, n. చైనాలో రాష్ట్రాంతరములకు పోవు సరకులపై వేయు సుంకము. [Chin.]

liking, n. ఇష్టము, అభిరుచి (*is it to your* ~?); గౌరవము, ప్రేమాతిశయము, ఆసక్తి, మోజు (*have a* ~ *for him*, *for precise statement*, *no* ~ *for flattery*).

***lil**, Dial. var. of LITTLE.

lilac, n. & a. ఊదారంగుగల లేత ఊదా లేదా తెల్లని సుగంధి పుష్పములుగల పొద: లేత పంగపండు రంగుగల.

liliaceous, a. లిలిజాతికి చెందిన.

Lillibullero, n. రచయితలచే తరచు పేర్కొనబడునది, 17 వ శతాబ్దాంతమున ప్రాచుర్యమున నుండినది అగు ఒక పాట.

Lilliputian, a. & n. గలివర్స్ ట్రావెల్స్ అను నవలలో కల్పితమైన లిల్లీపుట్ అను దేశమున నివసించువాడు, పొట్టివాడు, పొట్టిది.

lilt, v.t. & i., & n. 1. శ్రావ్యముగా లయాన్వితముగా పాడు. 2. లయబద్ధమైన మూర్ఛన (తోడిగానము).

lily, n. తెలుపు, ఎరుపు లేదా ఊదారంగుగల కలువజాతి (పూవు), ముఖ్యముగా తెల్లనిది (*orange*, *tiger*, *turk's cap*, etc. ~); ఈ జాతికి చెందిన తక్కిన మొక్కల రకములు; (*belladonna*, *calla*, *Guernsey*, *Lent*, *water*, etc., ~); ~ *of the valley*, తెల్లని గంట ఆకారముగల సువాసన పూలు రెండాకులతో రేకులతోగూడిన వసంతకాలపు మొక్క; తెల్లని లేదా స్వచ్ఛమైన మనిషి లేదా వస్తువు (*lilies & roses*, చక్కని శరీర వర్ణము); వంశచిహ్నముగాధరించుపూవువంటి ఫ్రెంచిఅలంకారము; (*the lilies*, బోర్బన్ వంశమునకు చెందిన పురాతన ఫ్రెంచి చక్రవర్తుల ఆయుధములు) (attrib.) నాజూకుగా తెల్లనైన (~ *maid*, *hand*, etc.) పాలిపోయిన ~*-iron*, కొమ్మునొర్ర బొంత చేపలను

చంపుట కుపయోగించు రుప్పటీకు; ~ *livered*, పిరికి; ~ *white*, లిలీవలె తెల్లని. liliED² a.

limb¹, n., & v.t. **1.** కాలు, చేయి, రెక్క; (*escape with life & ~*, పెద్ద ఉపద్రవము లేకుండ); (orig. ~ *of the devil* or *Satan*) కొంటెబిడ్డ; ~ *of the law*, న్యాయవాది, పోలీసు, మొ.; చెట్టుయొక్క పెద్ద కొమ్మ; (*out on a ~*, ఏకాకియైన. ఒడ్డు పట్టిన), సిలువయొక్క నాలుగు శాఖలలో నొకటి, ఉపవాక్యము, కొండకొమ్ము; (-) ~ED², ~LESS, aa. **2.** v.t. (మనిషిని గాని, జంతువునుగాని) అవిటిగాచేయు, కుంటిగాచేయు, అంగవిహీనముచేయు.

limb², n. (scient.). ఉపరితలపు అంచు; అంశాంకిత వృత్తపాదము మొ. వానియొక్క అంచు; (*eastern, lower*, etc.,~) సూర్యుడు, చంద్రుడు మొ. వానియొక్క అంచు; రేకు తొడిమలేదా ఆకుయొక్క విస్ఫారిత భాగము.

limbate, a. (biol., bot.). స్ఫుటమైన లేదా వేరొక రంగు అంచుగల.

limbec, n. (arch.). = ALEMBIC.

limber¹, n., & v.t. **1.** ఫిరంగి బండినుండి విడదీయదగిన ముందరిభాగము(రెండు చక్రాలు, ఇరుసు, కాడి, మందుగుండు పెట్టె). **2.** v.t. దీనిని ఫిరంగికి తగిలించు, ఫిరంగి బండి రెండు భాగములను కలిపికట్టు; (also abs.), (usu. *up*).

limber², n (naut) నీరుపోవుటకై ఓడ క్రింది చెక్కలలో తొలిచిన రంధ్రములలో నొకటి.

limber³, a., & v.t. **1.** వశ్యమైన, వంగెడి, మృదువైన, చురుకైన. **2.** v.t. వంగునట్లు చేయు, వంచు; also abs.

limbo, n. (pl. ~s). క్రైస్తవ మతమునకు పూర్వము సత్పురుషులు, జ్ఞానస్నానమునకు పూర్వమే మరణించిన శిశువులు బంధింపబడు నరకలోకపు సరిహద్దు ప్రదేశము; కారాగారము, కారాబంధనము, అజ్ఞాతవాసము.

lime¹, n., & v.t. **1.** పక్షులను పట్టుకొనుటకై మోదుగవంటి ఒక చెట్టు బెరడునుండి తీసిన బంక (usu. *bird ~*). **2.** సున్నము (కాల్షియమ్ ఆక్సైడ్), ప్రధానముగా కాల్షియం కార్బొనేట్ కలిగి ఎరువులు మొ. వానిని తయారుచేయుట కుపయోగించు చట్టు (also *quick-~*; *slaked ~*, నీరుకలిపిన సున్నము, కాల్షియమ్ హైడ్రేట్). ~LESS, limY², aa. **3.** *~-burner*, సున్నపు బట్టీవాడు; *~-cast*, ఇంటికి కొట్టిన సున్నము పైపొర; *~kiln*, సున్నపుబట్టీ, ఆవము; *~light*, సున్నపు కడ్డీని ఆక్సి హైడ్రోజెన్ మంటలో కాల్చుటవలన వచ్చు అతితీక్ష్ణమైన తెల్లని కాంతి (*the ~ light*, fig., w. ref. to use in theatre, పూర్తిప్రాచుర్యము); *~-pit*, పై బొచ్చు రాలిపోవుటకై తోళ్ళను నానబెట్టునది; *~-twig*, పక్షులను పట్టు జిగురు పూసిన రెమ్మ. **4.** v.t (రెమ్మలకు) జిగురు పూయు, ఆ జిగురుతో పిట్టలను పట్టు (also fig.); సున్నపు ఎరువుతో (భూమి) సారవంతము చేయు; సున్నపు నీటిలో తోళ్ళు నానబెట్టు.

lime², n. నిమ్మపండు; *~-juice*, నిమ్మరసము, ప్రతిస్కర్విగా (antiscorbutic) ఉపయోగించు పానీయము; **~-juicer* (naut. sl.) బ్రిటిష్ నావికుడు (also **limey*) లేదా ఓడ (ఓడలో నున్నవారు నిమ్మరసము త్రాగునట్లు విధించబడుటచేత ఆ పేరు); **limey*, (also, sl.) బ్రిటిష్‌వాడు.

lime³, n. గుండె ఆకారపు ఆకులు సువాసనగల పసుపుపచ్చని పూలు గల ఒక ఉద్యానవన వృక్షము, అలంకారార్థము పెంచు చెట్టు (often *~-tree*).

limen, n. (psych.). దేహళి, ప్రేరణ ఏ ప్రమాణమునకు తక్కువలో ఇంద్రియగోచరము కాదో అది, ఇంద్రియ జ్ఞానమునకు కావలసిన కనిష్ఠ నాడీప్రరోచనము. liminAL a.

limerick, n. అర్థరహితమైన ఒకరకపు పద్యము (లియర్ వ్రాసిన బాలగేయాల పద్ధతిలోని నేటి ఐదు చరణాల ప్రక్రియకే సామాన్యముగా వర్తించును).

|| lime-wort, limp-, n. = BROOK¹*lime*.

limit¹, n. హద్దు, అవధి (*superior, inferior, ~* గరిష్ఠ, కనిష్ఠ, వ్యవధి; మిక్కిలి ఎక్కువ మిక్కిలి తక్కువ సాధ్యమైన లేదా అనుమతింపబడిన మొత్తము), దాటగూడని లేదా దాటజాలని హద్దు, (*without ~*, హద్దులేని; *is the ~*, sl., చిట్టచివరి పరిమితి, సహింపరానిది మొ.; *~ man*, పరుగు పందెములో మిక్కిలి దూరము గాని కాలము గాని, ఏదో ఒక ప్రతిబంధకము కారణముగా, అనుమతింపబడినవాడు, opp. *scratch*). ~LESS a.

limit², v.t. హద్దులలోనుంచు, హద్దులు (usu. immaterial) పెట్టు, నియమించు, హద్దుగా వర్తిచేయు; (p.p.) ఖాళీఖాలని, కొద్దిపాటి; ||*~ed company*, see LIABILITY; *~ed mail*, కొద్దిమంది (నియమితసంఖ్యగల) ప్రయాణికులను మాత్రమే తీసికొనిపోవునది; *~ed monarchy* etc., రాజ్యాంగ నిబంధనలకు లోబడినది (opp. *absolute*). ~-ATIVE a.

limitarian, n. & a. మానవజాతిలో కొందరికి మాత్రమే మోక్షము లభించవలెనను సిద్ధాంతము ననుసరించువాడు, పై పరిమిత ముక్తి సిద్ధాంత సంబంధి.

limitary, a. నియమ నిబంధనలకు లోబడిన; హద్దుగా వర్తించునట్టి.

limitation, n. హద్దుపెట్టుట; పరిమిత పరిస్థితి, అంగవైకల్యము లేదా అశక్తత, (*has his ~s*, సర్వతోముఖ ప్రతిభాశాలికాదు); పరిమితి విధించు సూత్రము లేదా పరిస్థితి; ఏ కాలపరిమితి తర్వాత చర్యతీసికొనరాదో హక్కుగాని, న్యాయముగాని కొనసాగదో, చట్టరీత్యా స్పష్టపరచబడిన అట్టి పరిమితి, కాలదోషము (*statute of ~s*, అట్టి కాలమును నిర్ణయించునది).

limitrophe, a. సరిహద్దులోనున్న, పొరుగున నున్న (జిల్లా మొ.).

|| limn, v.t. (arch). రంగులతో బొమ్మవేయు; వర్ణించు, చిత్రించు. limnER¹ n.

limnology, n. సరోవర భౌతిక విజ్ఞానము; సరోవర జీవశాస్త్రము.

limousine, n. నలువైపుల శాశ్వతముగా మూసివేయబడిన మోటారుకారు (cf. *cabriolet*).

limp¹, v.i , & n. **1.** కుంటిగానడుచు, (పద్యము) కుంటినడక నడుచు; (చెడిపోయిన ఓడ, విమానము మొ) నెమ్మదిగా లేదా కష్టముమీద నడుచు. **2.** n. కుంటినడక. ~ingLY² adv.

limp², a. గట్టికాని, వంగునట్టి, (of book-bindings) గట్టి అట్టవేయని; (fig.) శక్తిలేని. ~LY² adv., ~NESS n.

limpet, n. శంకు ఆకారపు గుల్లకలిగి రాళ్లకు గట్టిగా అంటుకొనియుండు (నత్తజాతి)పురుగు; (fig.) ఆఫీసుకు అంటిపెట్టుకొనియుండు ప్రభుత్వోద్యోగి; *~ mine*, ఓడ అడుగు భాగమునకు తగిలించునది.

limpid, a. పారదర్శకమైన, స్వచ్ఛమైన, నిర్మలమైన (ద్రవములు, వాతావరణము, కళ్ళు, సారస్వతశైలి). or cogn. ~LY² adv., ~ITY, ~NESS, nn.

limpkin, n. కొంగకు వెన్నముద్దకోడికి నడుమ నున్న పక్షిజాతులు.

|| **limp-wort.** See LIME-WORT.

linage, n. అచ్చువేసిన దాని పుటసంఖ్య; దీనిని బట్టి డబ్బుచెల్లింపు.

linchpin, n. చక్రము జారిపోకుండ ఇరుసు కొనను బిగించునట్టి చీల, అక్షాగ్ర కీల.

Lincoln green, n. ఒకప్పుడు లింకన్ పట్టణములో తయారుచేయబడిన ముదురాకుపచ్చ రంగుబట్ట; ఆ రంగు.

linctus, n. లేహ్యము, ఉపశాంతినిచ్చు దగ్గు మందు.

linden, n. నిమ్మచెట్టు.

line¹, n. తెల్లగిసె మొ. వాని నారనుండి ముతకభాగము తీసివేసి తయారుచేసిన పొడుగాటి దారము.

line², n. (Order of main senses) 1. త్రాడు, దారము; 2. పొడుగాటి సన్నని గీత; 3. వరుస; 4. పరంపర; 5. దిశ. **1.** త్రాడు (esp. naut., e.g. లోతుకొలుచు త్రాడు; prob. *hard ~s,* దురదృష్టము, కష్టము; also = CLOTHES-~); తంతితీగ (*hold the ~; the ~ is bad; ~man,* తంతి మార్గములు మరమ్మతుచేయు బాధ్యతగల ఉద్యోగి), తంతిమార్గము; గాలపుత్రాడు; (*~-fishing,* opp. *net-fishing;* HOOK¹, *~ & sinker; give one ~ enough,* తరువాత పట్టుకొని కనిపెట్టుటకు వీలుగా కొంత కాలము ఒకనిని యథేచ్ఛగా పోనిచ్చు); కొలతత్రాడు, మట్టపుత్రాడు మొ. (PLUMB-~; *by rule & ~,* కచ్చితముగా); (pl.) అదృష్టరేఖలు, అదృష్టము; నియమము, విధి (obs. exc. in *~ upon ~,* నింపాదిగా, నిరంతరాభివృద్ధితో). **2.** ఉపరితలముపై గీయబడిన పొడుగాటి సన్నని గీత, రేఖ; నమూనాలు గీయుటలో ఈ రేఖల ఉపయోగము (*boldness, purity, of ~; translate life* etc. *into ~ & colour; ~-drawing,* కలముతోగాని, పెన్సిలుతో గాని వేసినది; *~-engraving,* లోతుగా చెక్కిన గీతలతో తయారుచేసినది, as opp. *etching & mezzotint; ~-work,* కుంచెతో గాక కలముతోగాని, పెన్సిలుతోగాని చేసినది; *~ of beauty,* ఎదురెదురు వంపులుగల సాగదీసిన S వంటి రేఖ; దూరదర్శి ప్రసారిత దృశ్యములను ఛాయాచిత్రములుగాతీసి ప్రత్యుత్పాదించు మిక్కిలి సన్నని అంచ విభాగములతో నొకటి; (games) ఆటస్థలపు హద్దులనుగాని, ప్రత్యేక విభాగములనుగాని గుర్తించు రేఖ, అనురేఖితమైన గుర్తును పోలినది, రంగుపట్టీ, రంగుబద్దె, రెండంచులు కలిపికుట్టిన కుట్టు, అతుకు, నాగటిచాలు, నొసటి ముడుత, ముడుత; (*~ of life, fortune,* etc., సాముద్రికములో ప్రధానములైన అరచేతిలోని గీతలు); (math.) మందములేని నిరంతర దైర్ఘ్యసూచకమైన సరళ, వక్రరేఖ, బిందువుయొక్క చలనమార్గము, (with defining word, as *isothermal ~*) నిర్దిష్ట సామాన్య లక్షణముగల బిందువుల నన్నిటిని కలుపు వక్రరేఖ; *the L~,* భూమధ్యరేఖ; సరళరేఖ (*~ of* FIRE¹, *force,* etc,. *picture hung on the ~,* కనుచూపు ఎత్తున కట్టిన బొమ్మ; *go as straight as a ~*); ఆకారరేఖ, రూపరేఖ (*the savage ~s of his mouth*), (pl.) (ముఖ్యముగా ఓడయొక్క అడ్డము, నిలువు, ఏటవాలు విభాగముల) నమూనా లేదా కార్యాచరణపద్ధతి (*on conservative, political, the same,* etc , *~s; on the ~s laid down by* someone); (as measure) అంగుళములో పన్రెండవ వంతు; హద్దు, పరిహద్దు, (DRAW¹ *the ~; dividing ~; on the ~,* అటు నిటు కాని). **3.** మనుష్యుల లేదా వస్తువుల వరుస, శ్రేణి (*come, bring, into ~,* సహకరించుటకు సమ్మతించు, సమ్మతింపజేయు; *toe the ~,* fig., పార్టీ కార్యక్రమము మొ. వానిని ఆమోదించు); (mil.) అనుసంధిత తాత్కాలిక దుర్గశ్రేణి (GO¹ *up the ~*); || also శిబిరమునందలి గుడారముల లేదా గుడిసెల వరుస; (naut.) *~ abreast,* పరస్పరము సమాంతరముగా ఒక వరుసలోపోవు ఓడల మొత్తము, *~ahead,* ఒక దానికి వెనుక ఒకటిగా ఒక వరుసలోపోవు ఓడలు, *~ of* BATTLE¹, *ship of the ~*or *~-of* -BATTLE¹ *ship;* (mil.) ప్రక్క ప్రక్కనే నిలుచున్న సైనికుల జంట వరుస, ఒకదాని ప్రక్క నొకటిగా రెండు దళముల ఏర్పాటు (opp. COLUMN; *drawn up in, form, wheel into, ~; all along the ~,* ప్రతిచోట, అంతట, often fig. విజయము మొ. వాని విషయమున); (army) *the ~,* శాశ్వత నియత సేనాదళములు (గార్డులు, ఇంజనీర్లు, ఫిరంగి దళము, occas. గుర్రపు దళము కాక); పుటలోని మాటల వరుస, పంక్తి; (*read between the ~s,* ఒకమాట యందలి అంతర్యమును కనిపెట్టు, గుప్తార్థమును కనుగొను; *~-filling,* వ్రాతప్రతిలో పంక్తి చివర మిగిలిన భాగమున గల అలంకరణ); (by exag.) చిన్న లేఖ (*just a ~ to tell you that—*); ఒకేఒక పద్యము; (pl.) కావ్యఖండము (often *upon* subject or *to* person); || (pl.) బడిపిల్లలకు శిక్షగా ఇన్నేసి పంక్తులు లేదా ఇన్నేసిసార్లు వ్రాయుమనిఇచ్చు పని; (pl., also *marriage ~s*), వివాహము జరిగినట్లు ధ్రువపత్రము; (pl.) నాటకములో ఒక పాత్ర వచనములు. **4.** కొన్ని ఊళ్ల మధ్య తిరుగు ఓడలు, బస్సులు, విమానములు మొ. వాని పరంపర; కాలానుగతముగా వచ్చు మనుష్యుల లేదా వస్తువుల అనుక్రమము (*can show a long ~ of heroes*), ముఖ్యముగా ఒక కుటుంబములోని అనేక తరములు, వంశపరంపర (*male, female, direct,* etc., *~*); కుటుంబము, వంశము, జాతి (*comes of a good ~*). **5.** దిశ, మార్గము, (*~ of march, communication,* etc.); (Railways) ఒంటి రైలు మార్గము; (*up, down, ~,* ప్రధాన గమ్యస్థానమునకు వచ్చు, అటనుండి పోవు, మార్గము), రైల్వే యంత్రాంగములోని ఒక శాఖ (*main, branch, loop, ~*); లేదా ఒకే ఆధిపత్యము క్రింది మొత్తము యంత్రాంగము (*Southern* etc. *~*); వేటమార్గము (*take keep, to,* one's *own, ~,* often also fig); కార్యపద్ధతి, ప్రవర్తన తీరు, ఆలోచనా విధానము మొ.; కార్యరంగము, రాష్ట్రము, వర్తక విభాగము (*something in, out of,* one's *~,* ఒకనికి ఇష్టమైన లేదా ఇష్టముకాని; *in the banking, oil-&-colour,* etc., *~*); (commerc.) సరకుల రకము, సరకులకొరకు అభ్యర్థన, సరకుల నిల్వ.

line³, v.t. & i. కాగితము మొ. వానిపై రేఖలతో గుర్తించు (*~ in, off, out*); రేఖావృతమగు (*a face ~d with pain*); *~ through,* కొట్టివేయు; (మనుష్యులను లేదా వస్తువులను) వరుసలో పెట్టు; వరుసగా నిలుచు; సేనలు మొ. వానిని (బాట, కంచె, మొ. వాని పొడవున) వరుసగా నిలబెట్టు; (సేనలు) ఎడమెడముగా గాని దగ్గర దగ్గరగా గాని ఒక వరుసలో నిలుచు, (వస్తువులు) ఒక దాని ప్రక్క నొకటి ఎడమెడముగానుండు.

line[4], v.t. (దుస్తులు, పెట్టె, పాత్ర, సంచి, మొ.వాని) లో భాగమున (సాధారణముగా వేరొక) పదార్థముతో పొరవేయు; (పర్సు, జేబు, పొట్ట, మొ.) నింపు; అస్తరు(లో పొర) గా నుపయోగపడు. **liner**[1] [-ER[1]] n., ముఖ్యముగా పిస్టనులు, యంత్రములు మొ. వానిలో అరుగుదల లేకుండుటకై లోపట్టున వేయు రేకు పొర), **linING**[1](4) n. (*every cloud has a silver lining*, ప్రతి చీకటిలోను ఒక మేలు కలదు).

line[5], v.t. వ్యాపించు.

lineage, n. వంశపారంపర్యము, వంశావళి, వంశవృక్షము, సంప్రదాయము.

lineal, a. పారంపర్యమైన, వంశపరంపరలో జన్మించిన (cp. *collateral*); (rare) రేఖా సంబంధమైన. ~LY[2] adv.

lineament, n. (Usu. pl.) రూపురేఖలు, ముఖ లక్షణములు, (sing. chiefly in *every* ~).

linear, a. రేఖలకు సంబంధించిన, రేఖలలో నున్న (~ PERSPECTIVE); (math., physics) పొడుగు, వెడల్పు, ఎత్తు అను మూడు పరిమాణములలో ఒకదాని యొక్క కొలత మాత్రమే కల, ఏకఘాతమైన (~-*equation*, ఏకఘాత సమీకరణము, ఋజు సమీకరణము); పొడుగైన సన్నని ఒకే వెడల్పు గల. ~LY[2] adv.

lineation, n. రేఖలతో గీయుట, గుర్తించుట, రేఖావిన్యాసము.

linen, a. & n. 1. నారతో చేసిన (~ *cloth*). 2. n. నారతో చేసిన బట్ట, (with pl.) ఇండ్లలో వేర్వేరు రకములు; (collect.) నార చొక్కాలు, దుప్పట్లు మొ. (*wash* one's *dirty* ~ *at home, in public*, ఇంటిగుట్టు ఇంటిలోనే అణచుకొను, బయటపెట్టు); ‖ ~-*draper*, నారబట్టలు, చీటి బట్టలు మొ. అమ్మే వర్తకుడు; ~-*fold*, బట్టమడత వలె చెక్కిన లేదా పోతపోసిన అలంకరణము; ~ETTE(2) n.

liner[2] (for *liner*[1] see LINE[4]), n. ఓడ, పొగ ఓడ, రహదారి ఓడ, ముఖ్యముగా ప్రయాణికులను చేరవేయు రహదారి విమానము.

linesman, n. ‖ రణరంగమున తొలిశ్రేణిలోని సైనికుడు; (lawn tennis, football) బంతి ఎక్కడ రేఖ తాకినదో, దాటినదో లేదో నిర్ణయించుటలో క్రీడా ధర్మ నిర్ణేత (umpire) కు తోడ్పడు ఉద్యోగి.

ling[1], n. ఉత్తర ఐరోపా దేశములలో దొరకు సన్నని పొడుగైన, (సాధారణముగా ఎండబెట్టి) ఆహారమున కుపయోగించు, ఒక జాతి సముద్రపు చేప.

ling[2], n. అడవి పొదల జాతులు.

-ling[1], suf. forming nn. 1. In OE, ME, & mod. E, ప్రాతిపదిక విశేష్యములకు సంబంధించిన వ్యక్తిని లేదా వస్తువును తెలుపు నామవాచకముల నేర్పరచుటకై ఆ విశేష్యములకు చేర్చబడునది (*hire*~, *nurs*~, *sap*~), & విశేష్యముల నేర్పరచుటకై విశేషణములకు (*gray*~, *dar*~, *young* ~); so also f. adv., *under* ~, *nurs* ~, మున్నగువాని సామ్యమున పూర్వపదము సందిగ్ధమగుచోట్ల క్రియాపదములపై. *shave*~, *starve*~. 2. కూన, పిల్ల (*cod*~, *duck*~); పై అర్థమునవే నిరసన పూర్వకముగా (*lord*~, *prince*~).

-ling[2], **-lings**, suf. forming advv.; used in OE added to nn. to form advv. of direction, as *baecling* వెనుక, *andlang* ALONG, *grundlunga*, నేలకు, క్రిందికి; in other wds the suf. forms advv. of condition or situation (*darkling*), usu. now dial. only; see-LONG.

linga(m), n. లింగము (ముఖ్యముగా శివలింగము). [Skr.]

linger, v.i. & t. పోవుటకిష్టములేక జాగు చేయు; తారాడు, సకాలమున నిశ్చితకాలమున రాకుండు, పోకుండు; ఒకేచోట వ్యర్థముగా తిరుగు, ఒకేవిషయముపై ప్రొద్దుపుచ్చు; (అశక్తులు, శిథిలాచారములు) నిస్సారముగా బ్రతుకునీడ్చు; ఎంతకును వదలకుండు (~*ing disease, agonies*); ప్రాలుమాలు, జాగుచేయు; కాలక్షేపముచేయు. ~ER[1] n., ~ingLY[2] adv.

lingerie n. నారబట్టలు, స్త్రీలు చీరె మొ. వానికి లోపల ధరించు దుస్తులు. [F]

lingo, n. (pl. ~*es*). (Derog. for) పరభాష, ఒక వ్యక్తి యొక్క లేదా ఒక వర్గము యొక్క విలక్షణమైన పదజాలము. [It., Pg.]

-lings. See -LING[2].

lingua franca, n. లెవాంట్‌లో వాడుకలో నున్న ఇటాలియన్, ఫ్రెంచి గ్రీక్ స్పానిష్ భాషామిశ్రమము, వివిధ భాషలవారి మధ్య వ్యవహారయోగ్యమైన భాష (also fig. సమాచారాభిప్రాయములు మొ. వానికి సంబంధించినది). [It.]

lingual, a. & n. (Anat.) జిహ్వాసంబంధి; (phonet.) జిహ్వీయము, ప్రతివేష్టితము (n., జిహ్వీయధ్వని; both a. & n. now rare); ~IZE(3) v.t.; భాషాభాషణములకు సంబంధించిన (~ *studies*).

linguiform, a. (bot., anat., zool.). జిహ్వాకారముగల.

linguist, n. పరభాషలలో ప్రవీణుడు (*good, bad, no*, ~); భాషాశాస్త్రవేత్త.

linguist|ic, a. & n. 1. భాషాధ్యయనమునకు సంబంధించిన; భాషాసంబంధి. 2 n. pl. భాషాశాస్త్రము. ~ICALLY adv.

lingulate, a. జిహ్వాకారముగల.

linguo-, comb. form of L *lingua*, నాలుక, as ~*dental*, నాలుకతో దంతములతో నుచ్చరింపబడు (ధ్వనులు).

‖ **linhay, linn(e)y**, n. (S.-W. Eng. dial.). పొలములో వేయబడిన పాక.

liniment, n. కీళ్లనొప్పులు, బెణుకులు మొ. వానికి శరీరముపై మర్దనచేయు తైలము.

lining. See LINE[3].

link[1], n., & v.t. & i. 1. గొలుసులోని కొక్కెము, (as measure, పొలముకొలుచు గొలుసులో నూరవవంతు లేదా 7.92 అం.); = SLEEVE-~; అల్లిక మొ. వానిలో ఒక ఉచ్చు; అతుకు, అనుసంధానముచేయు వస్తువు లేదా వ్యక్తి, ఛేదపూరకము, వరుసలో నొకటి (MISSING ~). 2. vb. (వస్తువులను, మనుష్యులను) అతుకు, కలుపు, (చేతులు) జోడించు; చెట్టాపట్టాలువేయు; ఒక యంత్రాంగము, సంఘము, మొ. వానితో సంబంధము పెట్టుకొను. ~AGE(1,2) n.

link[2], n. వీధులలో వెలుతురుకొరకు పూర్వము వాడుకలోనుండిన పీచు-తారు దివిటీ; ~*boy*, ~*man*, దివిటీ పట్టువాడు.

links, n. pl. పచ్చికతో గూడిన సముద్రతీర మండలి చదునైన లేదా ఎగుడుదిగుడుగా నున్న ఇసుకప్రదేశము (Sc.); గోల్ఫ్ ఆట ఆడు మైదానము (also *a* ~ as sing.).

‖ **linn**, n. (chiefly Sc.). జలపాతము, దాని క్రింది మడుగు; నిట్టమైన కొండ, చరియ.

Linn(a)ean, a. & n. లిన్నేయస్‌ను లేదా ఆయన వృక్షజంతు వర్గీకరణ పద్ధతిని అనుసరించు(వాడు). [C. Linne (d. 1778)]

linnet, n. కోకిల వంటి ఒక పక్షి, ఒకమాదిరి వంపుల పక్షి; జీనువాయి పిట్ట.

linn(e)y. See LINHAY.

linocut, n. లినోలియం దిమ్మపై చెక్కిన రేఖా చిత్రము, దానితో ముద్రించిన ప్రతి.

linoleum, n. (also lino abbr.). నేలపై పరచు ఒకరకపు మైనపు గుడ్డ. ~ED[2] a.

linotype, n. ఒక్కొక్క అక్షరము చేతితో కూర్చుటకు బదులు పంక్తులు ఒకేసారిగా కూర్చు యంత్రము (వార్తాపత్రికలను ముద్రించుట కిది ఎక్కువగా వాడబడుచున్నది).

linsang, n. బోర్నియో, జావాలలోని ఒక జాతి పునుగుపిల్లి. [Javanese]

linseed, n. అవిసె గింజలు; ~ *cake*, నూనె తీయగా మిగిలిన అగిసెపిప్పి (పశువుల కాహారముగా నుపయుక్తము); ~ *meal*, అగిసె పిండి; ~ *poultice*, పుండ్లు పగులుటకై కట్టెడి ఉడకబెట్టిన అగిసెపిండి కట్టు.

linsey-woolsey, n. నూలు ముతకరకపు ఉన్ని కలిపి నేసిన బట్ట (orig. ఉన్నికి నారకు సంబంధించినది); (fig.) వింత కలగలుపు, కలగూర గంప, అర్థరహితము.

linstock, n. (hist.). పూర్వము ఫిరంగికి నిప్పంటించు కర్ర.

lint, n. గాయములకు, పుండ్లకు కట్టుకట్టుటకు దూదివలె పీకిన నారపీచు.

lintel, n. ద్వారబంధము కిటికీ మొ. వానిపై చెక్క లేదా రాయి. ~IED[2] a.

liny, a. రేఖాంకితమైన, ముడుతలుపడిన; (art) రేఖలను ఎక్కువగా ఉపయోగించునట్టి. liniNESS n.

lion, n. 1. సింహము (~ *in the way* or *path*, అవరోధము, ప్రతిబంధకము, ముఖ్యముగా ఊహాకల్పితము; ~*'s mouth*, విపత్కర పరిస్థితి, గడ్డు స్థితి; ~*'s share*, పెద్ద భాగము, మంచి భాగము; ~ *& unicorn*, రాజసైన్యమును బలపరచువారు; ~*'s skin*, లేని ధైర్యము తెచ్చుకొనుట, మేకపోతు గాంభీర్యము; *twist* ~*'s tail*, గ్రేట్ బ్రిటనును ప్రతిఘటించుచు లేదా అవమానించుచు విదేశ (ముఖ్యముగా అమెరికా) పాత్రికేయులు,వక్తలు అన్నమాట, (బ్రిటిష్) 'సింహము తోక మెలిపెట్టండి' అని. 2. ధైర్యశాలి, సాహసి; ~heartED[2] a. 3. pl. ‖నగరమునందలి దర్శనీయ ప్రదేశములు (పల్లెలనుండి చూడవచ్చిన వారికి వెనుక లండన్ టవర్‌లోని సింహములను జూపు నాచారమును బట్టి ఏర్పడిన అర్థము; *see*, *show*, *the* ~*s*). 4. సాంఘిక సమావేశములలో ప్రజలు చూడగోరు సుప్రసిద్ధ సాహితీ వేత్త మొ. (~-*hunter*, గొప్పగొప్ప అతిథులను రాబట్టు గృహస్థు లేదా గృహిణి); ~HOOD, ~SHIP, nn. 5. గ్రేట్ బ్రిటన్ జాతీయ చిహ్నము (*the British L*~; బ్రిటిష్ జాతి (ధర్మారోపము). 6. (*L*~) నక్షత్రసముదాయము, సింహరాశి. ~LIKE a., ~ESS[1], ~ET[1], nn

lion|ize, -ise, v.t. & i. దర్శనీయ స్థలములను చూచు, చూపు; చూడవచ్చినవారికి వానిని చూపు;దృశ్యములు చూచు; గొప్పవానినిగా, ప్రసిద్ధునిగా గౌరవించు, ఒకనిని ప్రసిద్ధుని చేయు. ~ISM(1) n.

lip, n., & v.t. 1. పెదవి, ఓష్ఠము (*upper*, *lower*, or *under*, ~; *bite* one's ~, విసుగుచేతగాని ఉద్రేకము నణచుకొనుటకు గాని నవ్వు ఆపుకొనుటకు గాని పెదవి కొరుకుకొను; *stiff upper* ~, ధైర్యము, పట్టుదల; *curl* one's ~, పెదవి విరుచు, నిరసించు; *hang* one's ~, అవమానముతో; *lick*, *smack*, one's ~*s*, భోజన సుఖముచేగాని నోరూరుటచేగాని పెదవులు చప్పరించు or fig.; *hang on* one's ~*s*, ఎదుటివాడు చెప్పు ప్రతిమాట భక్తి శ్రద్ధలతో విను; *word* etc. *escapes* one's ~*s*, అనాలోచితముగా చెప్పబడును). 2. అధిక ప్రసంగము, అవినయము (sl., esp. *none of your* ~ *!*). 3. గిన్నె, పాత్ర, రంధ్రము, గాయము మొ. వాని అంచు 4. ~-, పెదవులనుండి మాత్రమే వచ్చినది, పైకి చెప్పినదేగాని మనస్సులో లేనిది, కృత్రిమమైనది, (~-*homage*, -*religion*, -*Christian*, -*service*, -*worship*); ~-*deep*, పైపై మాట, అయథార్థము; ~-*language*, -*reading*, -*speaking*, చెవిటివారికి గాని మూగవారికి గాని పెదవుల కదలికల నుపయోగించి చెప్పుట, వారును అట్లే చెప్పుట; ~*salve*, పెదవుల పగుళ్లకు పూయు లేపము, (fig.) పొగడ్త; ~ *stick*, పెదవులకు రంగువేయు రంజన శలాక; (-)-~pED[2], ~LESS, aa. 5. v.t. పెదవులతో తాకు, (నీరు) కొద్దిగా తగులు, అంటు; (golf) సరిగా రంధ్రపు అంచువరకు పోవునట్లు బంతిని కొట్టు, (బంతి)రంధ్రము అంచువరకు పోయి, అందు పడకుండు; సణుగు, గుసగుసలాడు, నెమ్మదిగా చెప్పు.

lipography, n. వ్రాతలో అక్షరలోపము, పదలోపము.

lipper, n. (naut.). సముద్రోపరితల క్షుబ్ధత, కెరటముల తీవ్రత.

liquate, v.t. లోహములను కరగించి వేరు చేయు, శుద్ధిచేయు. liquATION n.

lique|fy, v.t. & i. ఘన లేదా వాయుపదార్థములను ద్రవీకరించు, (ఆ పదార్థములు) ద్రవీభవించు. ~FACIENT a. & n. ~-FACTION n., ~factIVE, ~fiABLE, aa., ~fiER[1](1, 2) n.

liquescent, a. ద్రవీభవించెడి, ద్రవణశీలమైన.

liqueur, n. మధురీకృతమై సుగంధ ద్రవ్యములచే సుగంధిలమైన తీక్ష్ణమైన మద్యము (సాధారణముగా కొద్దికొద్దిగా త్రాగునది); షాంపేనును సుగంధిలమొనర్చుట కుపయోగించు పంచదార మద్యసారము లేదా సారాయముల మిశ్రమము. ~ v.t.; ~ *brandy*, పై మద్యమువలె త్రాగదగు ఒక ప్రత్యేకమైన బ్రాందీ; ~-*glass*, మద్యపానమున కుపయోగించు చాల చిన్న గ్లాసు; ~-*frame*, ~-*stand*, సీసాలు పెట్టుకొనునది.

liquid, a. & n. 1. సంపీడన సహముకాని ఆకార పరివర్తన నిరోధకముకాని ఘన, వాయుస్థితులలో లేని సాధారణస్థితిలో జల, తైలరూపమైన వాయుస్థితిలోగాక ద్రవస్థితిలోనున్న పదార్థము (~ *air*, అతిశీతముచే ద్రవస్థితిలోనికి మార్చబడిన వాయువు; ~ *fire*, జ్వాలా ప్రక్షేపకమునుండి విసరబడిన మంట); జలప్రాయమైన. 2. నీటియొక్క ద్రాక్షసారాయముయొక్క పారదర్శకత, స్వచ్ఛత, కాంతికల (~*lustre*, *eyes*, *sky*, *air*, *blue*). 3. (Of sounds) ధారాశుద్ధిగల, అవర్గకమైన స్వచ్ఛమైన, శ్రుతికటువుకాని, అసంగతముకాని, కంఠ్యముకాని, అచ్చులవంటి, (*blackbird's* ~ *notes*; *in his* ~ *Italian*; n, *l*, *r*, & occas. *m*, *n* అను అక్షరములలో ఒకటి). 4. అనిశ్చితమైన, అస్థిరమైన, (*has very* ~ *convictions* or *principles*). 5. సులభముగా డబ్బుగా మార్చుకొనదగిన (స్థిర చరాస్తులు). ~ITY, ~NESS, nn., ~-IZE(3) v.t., ~LY[2] adv.

liquid|ate, v.t. & i. (అప్పు) చెల్లించు, తీర్చివేయు; (తరచు హింసాపద్ధతులద్వారా) అంతమొందించు, అణచు, వదిలించుకొను; (ఒక వ్యాపారసంస్థ) పరిసమాప్తిచేయు, శాశ్వతముగా మూసివేయు, అప్పులుచెల్లించి ఆస్తులుపంచు; ~atOR n.; (intr. వ్యాపారసంస్థ) పరిసమాప్తియగు. ~ATION n. (*go into* ~*ation*, వ్యవహారములు ముగించుకొను, దివాలాతీయు).

liquor, n., & v.t. & i. **1.** ద్రావములోని ద్రవభాగము లేదా శస్త్రచికిత్స చేసినపుడు కారిన చీము మొ.; సారాకాపులో ఉపయోగించు నీరు; (సాధారణముగా పులియపెట్టిన, బట్టిపట్టిన) పానీయము; (*malt* ~, ఏల్, బీరు, పోర్టరు మొ.; *spirituous* ~, మద్యము, సారాయి; DISGUISED *with* ~; *in* ~, *the worse for* ~, ఇంచుమించు చిత్తుగా త్రాగిన; *a* ~ or ~*-up*, sl., ఉపాహారముగా సారాయము సేవించుట); అన్నమువండిన నీరు, గంజి, (pharmacy) ఔషధ ద్రావణము; (~ *ammoniae* etc.). **2.** vb. (తోలు, చెప్పులు) గ్రీజుతో గాని, నూనెతోగాని మెరుగుపెట్టు; (పిండి మొ.) నీటిలో నానబెట్టు; (sl.) ~ *up* or ~, సారాయము త్రాగు.

liquorice, licorice, n. మధుమాష్టికము లేదా యష్టిమధుకము; *Glycyrrhiza glabra* అను మొక్కవేరు, (దీనినుండి మందులలోను, మిఠాయిలలోను వాడబడు నల్లపదార్థము తయారుచేయబడును); మధుమాష్టికము మొక్క.

liquorish, a. మద్యమునందిష్టముగల, అట్టి ఇష్టమునుదెలుపు. ~LY² adv., ~NESS n.

lira, n. (pl. *lire*, ~*s*; abbr. *L.*). ఇటలీ టర్కీలలోని ఒక నాణెము. [It.]

lisle thread, n. మొదట ఫ్రాంసులో Lisle (ఇప్పటి Lille) పట్టణములో తయారుచేయబడిన గట్టి పురిగల సన్నని దారము.

lisp, v.i. & t., & n. **1.** మాట్లాడుటలో ఉష్మములస్థానే 'థ' కార ధ్వనుల నుచ్చరించు; (చిన్నపిల్లలు) తొక్కుపలుకులు పలుకు; అస్ఫుటముగాపలుకు. ~ingLY² adv. **2.** n. అస్ఫుటోచ్చారణము; అలల గలగల ధ్వని, ఆకుల మర్మరధ్వని.

lissom(e), a. ఎటుకావలెననిన అటు వంగునట్టి, మెత్తని, లాఘవముగల. ~NESS n.

list¹, n., & v.t. & i. **1.** (సాధారణముగా వేరొక పదార్థముతో) గుడ్డకువేసిన అంచు; ~ING¹(3) n.; చించివేసి, ఆ పదార్థముగా ఉపయోగింపబడు అట్టి అంచులు; (~ *slippers*; *line edges of door with* ~, గాలిదెబ్బ లేకుండచేయు; vb, ద్వార బంధములకు అంచుకట్టు, as *have* ~*ed my doors*). **2.** pl. క్రీడారంగము చుట్టును పాతిన గుంజలు; (fig) పోటీజరుగుచోటు; (*enter the* ~*s against*, (సాధారణముగా వివాదమునకు) తలపడు, ఇయ్యకొను). **3.** ఒకేతరగతికి చెందిన మనుష్యుల వస్తువుల పేర్ల యొక్క, ఒకరితో వస్తువులయొక్క, చేయవలసిన పనులయొక్క పట్టిక; (*active* ~, యుద్ధరంగమునకు పిలువబడు సైనిక, నావిక వైమానికాధికారుల పట్టిక; *free* ~, నాటకశాల మొ. వానికి ఉచిత ప్రవేశముగల వారి పట్టిక, నుంకము విధింపబడని వస్తువులు; ARMY, CIVIL, SICK-~); (vb) ఒక పట్టికలో చేర్చు, (now rare or vulg.) సైన్యములో చేరు, చేర్చు.

|| **list²,** v.t. (arch., 3 sing pres. ~ or ~*eth*, past ~ or ~*ed*). ఆహ్లాదకరముగానుండు (*shall do what him* ~*eth*); కోరు, ఎన్నుకొను (*to do or abs.*; *ye who* ~ *to hear*; *wind bloweth where it* ~*eth*).

list³, n., & v.i (బిగినడుట, సరుకులు అటు నిటు మార్చుట మొ. వాని వలన ఓడ) ఒక వైపుకు ఒరుగు(ట) (cf HEEL³, ఇల్లు, కంచె, మొ. ఒక వైపుకు ఒరగు).

|| **list⁴,** v.i. & t. (arch.). విను.

listen, v.i. & t. ఏదేని వినుటకు యత్నించు, ఒకరు చెప్పినది శ్రద్ధగా విను, చెవియొగ్గి విను; ప్రలోభమునకు అభ్యర్థనకు లోబడు; ~ *in*, టెలిఫోనులో ఇతరుల సంభాషణను రహస్యముగా మధ్యలో విను, రేడియో ఉపయోగించు; ~*ing-post*, శత్రుసేనల కదలికలను ఆయా ధ్వనులను బట్టి కనిపెట్టుటకై శత్రుశ్రేణులకు చేరువలో నేర్పరచిన రహస్య కేంద్రము. ~ER¹ n. (*good* ~*er*, శ్రద్ధతో లేదా సానుభూతితో వినువాడు). (also) రేడియో కార్యక్రమములు వినువాడు.

listerine, n. కుళ్లిపోకుండ చేయు ఒక ద్రావణము, లిస్టర్ ప్రభువు కనిపెట్టిన పూతినివారక ద్రావణము. [P]

listerize, -ise, v.t. లిస్టర్ ప్రభువు కనిపెట్టిన పూతిరోధక పద్ధతులపై (గాయమునకు) చికిత్స చేయు. listerIAN a.

listless, a. పనిపట్ల అలసమైన, ఉదాసీనమైన, ఆసక్తి లేని, ఇష్టములేని. ~LY² adv., ~NESS n.

lit. See LIGHT³,⁵; ~ *up* (sl.), తప్ప త్రాగిన.

litany, n. చర్చిలోను ఊరేగింపులలోను ముందు మతాచార్యులు సంత చెప్పగా ప్రజలు వంత పలుకు ప్రార్థన పరంపర (*the L*~, స్తోత్ర గ్రంథములోని ప్రార్థన ప్రకరణము); ~*-desk*, *-stool*, మతాచార్యుడు మోకరిల్లి చదువు చోటు.

litchi, n. బెంగాల్‌లో పెంచబడుచున్న చీనా దేశపు ఫలవృక్షము, దాని పండు. [Chin.]

-lite, suf. forming names of minerals; F, f. Gk *lithos* stone; usu. preceded by -o-. ఖనిజ నామముల తుదిని చేరు పదాంశము.

literacy, n. చదువను, వ్రాయను నేర్చి యుండుట, అక్షరాస్యత.

||*literae humaniores*, n.(abbr. *Lit Hum.*). మానవ శాస్త్రములు, ఉత్తమ సాహిత్యము, ముఖ్యముగా ఆక్స్‌ఫర్డ్‌లోని క్లాసికల్ స్కూలు పేరు, బి.ఏ. డిగ్రీ పరీక్ష పేరు. [L]

literal, a. & n. **1.** వర్ణమాల యందలి వర్ణము (ల) కు సంబంధించిన, వర్ణము (ల) లోని, వర్ణము (ల) చే తెలుపబడిన (~ *error*, also ~ as n. అచ్చుతప్పు, ముద్రాదోషము). **2.** యథాతథము, యథా మూలము, మక్కికి మక్కి (~ *translation, transcript*, etc.); ~ISM(4) n. **3.** లక్షణ, వ్యంగ్యములు కాక వాచ్యమైన (~ *interpretation*; *I hear nothing in the* ~ *sense of the word*, నా చెవులతో నేను విన లేదు); ~ISM(3), ~IST(2), nn.; నరసులు కాని (మనుష్యులు). **4.** అతిశయోక్తి కాని (~ *decimation*; often incorrectly used, as *a* ~ *flood of pamphlets*). ~ITY, ~NESS, nn., ~LY² adv.

literalize, -ise, v.t. రూపకాదులను వాచ్యముగా గ్రహించు.

literarum doctor, n. డాక్టర్ ఆఫ్ లిటరేచర్, విశ్వవిద్యాలయ పట్టము. [L]

literar|y, a. సాహిత్యవిషయికమైన, సాహిత్య కళాసంబంధి, సాహిత్యము యొక్క (~*y history of a thing*, సాహిత్యములో ఒక వస్తువు ప్రస్తావనను గూర్చిన చరిత్ర; ~*y property*, పుస్తకములు మొ. వాని ప్రచురణ హక్కు; ~*y man*, సాహిత్యవేత్త); వ్యావహారికము కాని, కవిప్రయుక్తమైన, గ్రాంథికమైన (పదము, జాతీయము). ~ILY² adv., ~INESS n.

literate, a. & n. సాహిత్యముతో కొద్ది పరిచయముగల (వ్యక్తి), (now usu.) చదువను వ్రాయను నేర్చిన (వ్యక్తి); || విశ్వవిద్యాలయ పట్టము లేకున్నను ఆంగ్లికన్ చర్చి ఉద్యోగిగా తీసికోబడినవాడు.

literati, n. pl. సాహిత్యవేత్తలు, విద్వాంసులు, విద్వద్వర్గము. [L]

literatim, adv. యథాక్షరము, యథా మూలము, వాచ్యముగా. [L]

literator, n. సాహిత్యవేత్త.

literature, n. సాహితీ సంస్కారము (arch.). సాహిత్యరచన; (*engaged in* ~), సాహితీ వృత్తి (~ *was represented by*—); సాహిత్య ప్రపంచము, ఒకదేశము లేదా ఒక కాలపు రచనలు; శైలి సౌందర్యమునకు రస స్ఫూర్తికి ప్రాధాన్యముగలరచనలు (LIGHT[4] ~); ఒక విషయమునుగురించి వ్రాయబడిన గ్రంథములు; (colloq.) అచ్చయిన విషయము.

-lith, suf. repr. Gk *lithos* రాయి (*aerolith, monolith*); cf. -LITE.

litharge, n. లెడ్ మోనాక్సైడ్, ఒక రసాయన పదార్థము; ముర్దారుసింగు అను మందుదినుసు.

lithe, a. వంగునట్టి, మృదువైన, మెత్తని. ~NESS n., ~SOME a.

lithia, n. లిథియం ఆక్సైడ్, ఒక రసాయన పదార్థము; ~-*water*, లిథ్లవాతమున కుపయోగించు మందు.

lithic, a. శిలా సంబంధమైన, మూత్రకోశములో నేర్పడు రాళ్ళకు సంబంధించిన; రాతి.

lithium, n. సోడియమును పోలిన లోహపదార్థము.

lith(o)-, comb. form of Gk *lithos*, రాయి; ముఖ్యముగా మూత్రకోశములో గాని, మూత్రపిండములోగాని ఏర్పడు రాళ్ల చికిత్స విషయములోను, అచ్చులో ఉపయోగించు రాతిపలకల విషయములోను ప్రయుక్తము.

lithograph, n., & v.t. 1. రాతిపలకల సాయమున చేయు అచ్చు. 2. v.t. శిలాఫలక పద్ధతి ద్వారా ముద్రించు; రాతిపైవ్రాయు లేదా చెక్కు.

lithography, n. పసుపువన్నెగల ఒకరకపు సున్నపురాతి పలకలమీద తరువాత సిరాతో ప్రతులుతీయుటకై, చిత్రములుగీయుట లేదా ఏదేని విషయము వ్రాయుట. lithoGRAPHER n., lithoGRAPHIC a.

lithology, n. శిలా శైల స్వభావ సంయోజనములను గూర్చిన శాస్త్రము, అశ్మ విజ్ఞానము; lithologICAL a.; మూత్ర కృచ్ఛ్రమును గూర్చిన వైద్యశాస్త్ర విభాగసంబంధి.

lithontriptic, a. & n. మూత్రకోశములో నేర్పడిన రాతిని కరగించెడి (ఔషధము), మూత్రాశ్మ నాశకము.

lithophyte, n. (Zool.) కొన్ని పగడములవలె శార్కరీయమైన (సున్నముతోగూడిన) ఒక జలజంతువు, పాలిప్; (bot.) రాతిపై పెరుగు మొక్క.

lithotom|y, n. మూత్రకోశములోని రాతిని కత్తిరించుటకై చేయు శస్త్రచికిత్స. lithotomIC(AL) aa., ~IST(1) n., ~IZE(1) v.t.

lithotrit|y, n. మూత్రకోశములోని రాతిని, మూత్రనాళము ద్వారా బయటకు పోవుటకు వీలుగా, నలిపి పొడిపొడి చేయుటకై చేయు శస్త్రచికిత్స. ~IST(1) n., ~IZE(1) v.t.

Lithuanian, a. & n. లిథువేనియా దేశపు (భాష, మనిషి).

Litig|ate, v.i. & t. కోర్టుకెక్కు, వాదిగాని, ప్రతివాదిగాని అగు; న్యాయస్థానములో ఒక అంశముపై వివాదపడు. ~ABLE a., ~ANT(1) n. & a., ~ATION n.

litigious, a. వ్యాజ్యాలమారి అయిన, కోర్టు పిచ్చిగల; న్యాయస్థానములో తేల్చుకో వలసిన, వ్యాజ్యమునకు విషయము సమకూర్చునట్టి; వ్యాజ్యమునకు సంబంధించిన. ~LY[2] adv., ~NESS n.

litmus, n. ఆమ్లస్పర్శచే ఎర్రనై, మరల క్షార స్పర్శచే నిజవర్ణమును పొందునట్టి శిలా వల్కల (లైకెన్ల) నుండి తీయబడిన నీల వర్ణముగల రంగు పదార్థము, లిట్మస్; ~-*paper*, ఆమ్లములను పరీక్షించుటకై లిట్మస్ పూసిన కాగితము.

litotes, n. తరచుగా వ్యంగ్యాత్మకమైన న్యూనోక్తి (as '*scoundrel*' *is* rather *a rude word*), ముఖ్యముగా ఒక విషయమును తద్వ్యతిరేకార్థకమునకు వ్యతిరేకముగా చెప్పుట, as *no small* for *great*, (అనూనము).

litre, n. మెట్రిక్ పద్ధతిలోని ద్రవపరిమాణ ప్రమాణము, = 1/10 ఘన మీటరు, సుమారు 1¾ పింట్లు. [F]

litter, n., & v.t. & i. 1. అటునిటు తెరలు మధ్య పడకగల పల్లకి, శిబిక, డోలి, పెట్టె బండి, మనుష్యులు భుజములపై మోయు లేదా జంతువులు లాగు వాహనము; రోగులను క్షతగాత్రులను ఒకచోటనుండి వేరొక చోటకు కొంపోవుటకై మధ్య పడక అమర్చిన సాధనము; గుర్రములు మొ.వానికి పడక క్రింద వేయు రెల్లు గడ్డి మొ.; గొడ్ల దొడ్డిలోని పెంటగడ్డి; చెత్త చెదారము, ఉచ్ఛిష్టములు, వికృత స్థితి, చెల్లాచెదరుగా నున్న కాగితములు మొ. తుక్కు; ~LY[2] a.; ఒక కాన్పులో పుట్టిన పిల్లలు. 2. vb. గుర్రము మొ.వానికి చెత్తతో పడక అమర్చు (usu. *down*); నేలమీద, గుర్రపుశాలలో గడ్డి మొ. పరచు (usu. *down*); (చెల్లాచెదరుగా పడియుండి వస్తువులు, అట్లే మనుష్యులు) ఒక ప్రదేశమును వికృతముగా చేయు; చెల్లాచెదరుగా పడవేసి వదలివేయు; (కుక్క, పులి, సింహము మొ. క్రూర జంతువులు) పిల్లలు పెట్టు.

litterae, -rarum. See lite-.

litterateur, n. సాహిత్యవేత్త. [F]

little, a. (LESS, LESSER, LEAST; also *smaller, smallest*), n. & adv. (LESS, LEAST). 1. కొద్ది (often with emotional implications not given by *small*, cf. GREAT), గొప్పకాని, పెద్దకాని (the idiomatic antitheses are *great* & ~, *big* & ~, *great* & *small*, *large* & *small*, not *large* & ~ nor *big* & *small*); (as distinctive epithet) అల్పతర లేదా అల్పతమ ప్రమాణము మొ. కల (*the L ~ Auk, L~ Malvern, the L ~* BEAR[1], *the ~ finger* or *toe*). 2. అల్ప వయస్కమైన (*the ~ Joneses*, జోన్సు అను పేరుగలవాని పిల్లలు; ~ *man* or *woman*, బాలుడు లేదా బాలిక, esp. as voc.; *his, her, its, our, ~ ones*, పిల్లలు లేదా కూనలు మొ.). 3. ముద్దు ముచ్చట కలిగించు శిశువుయొక్క (*her poor ~ efforts to please, we know his ~ ways; so that is your ~ game*, పట్టుపడకుండ నీవు చేయ దలచినది). 4. దూరములో, కాలములో, లేదా (మనిషి) ఎత్తులో కురుచయైన; కొద్ది, పొట్టి (*a ~ man; the ~ people*, దేవ జాతులు; *will go a ~ way with you; wait a ~ while*). 5. స్వల్పమైన, అప్రధానమైన, (*every ~ difficulty*); నీచమైన, తుచ్ఛమైన, హేయమైన, అల్పమైన (*with the ~ cunning of ~ minds*). 6. ఎక్కువ కాని, కొంచెము (*gained ~ advantage from it*; often *but* or *very* ~). 7. *A ~*, కాస్త, కొంచెమైన, (prob. f. the n. use

with ellipse of *of*. *give me a ~ butter; a ~ care would have prevented it*); (abs.) *the ~*, అల్పమైన అధికారము లేదా ప్రాముఖ్యముగల వ్యక్తులు, అల్పమైనది; *in ~*, కొద్ది ఎత్తున; *~-ease* (hist.), పూర్తిగా నిలబెట్టుకుగాని పరుండుటకుగాని చాలని జైలుగది; *~-Englander, -dism* (hist.), గ్రేట్ బ్రిటను తనకు వలస రాజ్యములలోను అధీన దేశములలోను గల బాధ్యతలను తగ్గించుకోవలెనను సిద్ధాంతముకల (వ్యక్తి) (opp) IMPERIALIST, -ISM); || *~-go* (colloq.), కేంబ్రిడ్జిలో బి.ఎ. డిగ్రీ మొదటి పరీక్ష; || *~Mary* (colloq.), పొట్ట; *L~ Masters*, తమ అచ్చుల పరిమాణమును బట్టి ఆ పేరు పొందిన, డూరర్ అనువాని అనుయాయులైన 16వ శతాబ్దినాటి జర్మన్ దేశపు చెక్కడపు పనివారు ~NESS n. 8. చాల కొంచెము, కేవలము అల్పము, (*~ or nothing*, శూన్యము; *did not a ~ for the cause*, ఎక్కువ; *got but, very, rather ~ out of it, a ~ makes us laugh; gives me ~ of his company; did what ~ he could, the ~ of his work that remains*); కొంత (*knows a ~ of everything; a ~*, ఏ కొంచెమో; *not a ~*, మిక్కిలి, చాల); కొద్ది కాలము లేదా దూరము (వరకు) (*after, for, a ~; leave me here a ~; ~ by ~, by ~ & ~*, కొంచెము కొంచెముగా). 9. adv. కొంచెము వరకు మాత్రమే (*I like him ~; ~-known authors; is ~ more than a cento*); ఎంత మాత్రమును కాదు (*he ~ knows, dreams*, etc.).

littoral, a. & n. 1. తీర సంబంధి, తీరస్థమైన, 2. n. తీరప్రాంతము.

liturgy, n. ఈస్టరన్ చర్చియొక్క ఆధ్యాత్మిక సేవ, సామూహిక పూజా పద్ధతి, ఆ పూజా సూత్రములు, ప్రార్థనగ్రంథము; (Gk ant.) ధనవంతులైన ఏథీనియన్ల చే చేయబడిన ప్రజా సేవ. **liturgICAL** a., **liturgicalLY**[2] adv.

livable, a. నివాసయోగ్యమైన, (ఇల్లు, గది మొ.), జీవించదగిన (శీతోష్ణస్థితి మొ.); సార్థకమైన (జీవితము); సహవాసయోగ్యమైన, సుఖముగా కలిసి బ్రతుకదగిన. ~-NESS n.

live[1], a. (attrib.). సజీవమైన, జీవించుచున్న; (joc.) వాస్తవమైన, అకృత్రిమమైన, ప్రతిమారూపము కాని, వినోదముకాని (*a real ~ burglar, steam-engine, mountain*); రికార్డు చేసినది కాక వక్తలు మొ.వారు స్వయముగా పాల్గొనుచున్నప్పుడు చేసిన (రేడియో ప్రసారము); శక్తిపూరితమైన, ప్రధానమైన, కాలాంతరితము కాని, శక్తిహీనముకాని, (*make the question a ~ issue*); కణకణమండుచున్న (*~ embers*); ప్రేల్చబడని (తుపాకి గుండు), రగిలించని (అగ్గిపుల్ల), విద్యుత్తు నింపిన (తీగె); భూగర్భములో భాగముగా నిల్చియుండుచున్న, చెక్కబడని (శిల), కదలుచున్న, కదలుచున్న (యంత్రమునందలి చక్రములు మొ.); *~-bait*, (చేపలకు ఎరగా ఉపయోగించు) బ్రతికియున్న (చేప, ఎర్ర); *~ load*, (వంతెనపై పోవు రైలు మొ.) బరువుల కదలికవలని ప్రతిబలము, చలభారము; *~-oak*, అమెరికాలోని ఒక నిత్య హరిత వృక్షము; *~stock*, ఉపయోగమునకు గాని లాభదృష్టితో గాని పెంచు పశువులు; *~ wire* (fig.), అత్యంత శక్తి సామర్థ్యములు గల వ్యక్తి.

live[2], v.i. & t. 1. జీవించియుండు, ప్రాణము కలిగియుండు. 2. (పండ్లు మొ. వానిపై) జీవించు, (తిని) బ్రతుకు; (*~ on fruit*), జీవనముకొరకు ఒకరిపై ఆధారపడు, (*~s upon his wife, wife's earnings*, etc.; living WAGE[1]); (fig.) ఒకదానిపై తన పదవి ప్రతిష్ఠ నిలుపుకొను (*~s on his name*), తెలివితేటలచేగాని లేదా పనిచేసిగాని జీవనోపాధి సంపాదించు, (*~ & let ~*, ఇతరులు తన లోటుపాట్లను మన్నించుటకై వారి లోటుపాట్లను మన్నించు; *~ from* HAND[1] *to mouth*). 3. (న్యాయముగా, దుష్టముగా, మునివలె మొ.) నడుచుకొను, ప్రవర్తించు; (*~ up to* one's *principles, faith*, etc., వానిని ఆచరణలో పెట్టు). 4. అలవాట్లు, ఖర్చు, తిండి మొ. అమర్చుకొను (~ FAST[4], *in* CLOVER; *~ well*, మంచి ఆహారముపై; *~ on air*, గాలిమీద, తిండి తినక (ఉన్నట్లు); *~ in a small way*, చౌకగా, ప్రశాంతముగా, నిరాడంబరముగా; *~ a double life*, ద్వంద్వస్వభావము కలిగియుండు, జీవితములో రెండు భిన్నపాత్రలు నటించు; *~ to oneself*, ఒంటరితనముతో). 5. (With cogn. obj.) గడుపు, అనుభవించు, (*~ a virtuous life; he ~d what he narrated*). 6. నిష్కళంకమైన జీవితపద్ధతి నవలంబించి (తన మునుపటి దోషముల వలన కలిగిన కళంకము మొ. వానిని) మాపుకొను. 7. బ్రదుకులో వెల్లడించు (*~ a lie*) 8. జీవితమును గాఢముగా అనుభవించు. 9. జీవితము కొనసాగించు, (*patient cannot ~; ~d to see his children's children; ~ & learn !*, అనుభవముద్వారా క్రొత్తవి నేర్చుకొనుటను ఉద్దేశించి; *~ out the night*, రాత్రి అంతయు బ్రతికియుండు); (వస్తువులు) నిలుచు; (*his memory ~s*); (ఓడ) వినాశమునుండి తప్పించుకొను (*nothing could ~ afloat*); నివసించు (|| *~ in, out*, కొట్టు గుమాస్తాలు ఇంటి పనివాండ్రు ఆవరణలో లేదా బయట నివసించు), పగలు గదిలో గడుపు (*room does not seem to be ~d in*).

livelihood, n. జీవనోపాయము, జీవనాధారము.

livelong, a. (poet., rhet.). సుదీర్ఘమైన సంపూర్ణమైన; (*the ~ day, night, summer*, నిస్సారముగా, లేదా సంతోషముగా అను అర్థధ్వనితో).

lively, a. యథాతథ, వాస్తవికమైన (*a ~y description; give a ~y idea of*); జీవము గల, శక్తిమంతమైన, ఉత్సాహవంతమైన, చురుకైన, స్పష్టమైన, మనోహరమైన; (joc.) ఉత్తేజకమైన, అపాయకరమైన, క్లిష్టమైన, (*police had a ~y time; press is making it* or *things ~y for—*); (of colour) కాంతిమంతమైన; శోభావంతమైన, చాకచక్యముగల; (of boat etc.) కెరటములతోపాటు తేలికగా పైకి లేచుచున్న. ~-iLY[2] adv., ~iNESS n. (*a certain ~-iness*, sl., తీవ్రమైన తుపాకికాల్పులు).

liven, v.t. & i. చైతన్యవంతముచేయు, ఉల్లాసపరచు, (usu. *up*).

liver[1], n. సకశేరుక జంతువులలో పైత్యరసము నుత్పాదించి రక్తశుద్ధిచేయు తిత్తివంటి ఒక అవయవము, కాలేయము, పిత్తకోశము; (also *~-complaint*), కాలేయము యొక్క అనారోగ్యస్థితి; ~ISH[1] a.; (also *~-colour*), ముదురుఎరుపు కలిసిన గోధుమ; ఆహారముగా నుపయోగించు కొన్ని జంతువుల కాలేయమాంసము; (arch.) ఉద్రేక స్థానము (*hot ~*, కామోద్రేక ప్రవృత్తి; *white or lily ~*, పిరికితనము; ~ED[2] a.); *~-line*, సాముద్రిక ప్రాముఖ్యముగల ఒక

హస్తరేఖ; ~*wing*, పండిన కోడియొక్క కాలేయముతో కూడిన కుడిరెక్క; ~*wort*, కాలేయాకృతిగల భాగములుగల వృక్షజాతి, కాలేయవ్యాధిలో నుపయోగించు ఓషధి. ~LESS a.

liver², n. ఒక విశిష్ట విధానములో జీవించువాడు (*clean, loose,* ~; *good* ~, గుణవంతుడు, సాధుపురుషుడు, also సుఖజీవనమున కలవాటుపడినవాడు).

Liverpudlian, a. & n. లివర్‌పూల్ నగరమునకు చెందిన, లివర్‌పూల్ నివాసి.

livery¹, n. **1.** అనుచరులు, ఆశ్రితులు మొ వారికిచ్చు అన్నవస్త్రాదులు (hist.); గుర్రములు దాణాక్రింద ఇచ్చు బత్తెము; (*at* ~, యజమానిను డి కొంత మూల్యమునకు మరొకనిచే మేపబడి మాలీసుచేయబడి పెంచబడిన (గుర్రము). **2.** ఒక వ్యాపారసంస్థ (లండన్ సిటీకంపెనీ) సభ్యునియొక్క, లేదా ఒకరి సేవకునియొక్క ఆయా స్థానములను తెలుపు దుస్తులు (*in, out of,* ~, అట్టి దుస్తులు ధరించిన (సేవకుడు), సాదాదుస్తులు ధరించిన (సేవకుడు)); also fig. *birds in their winter* ~, *the* ~ *of grief, of other men's opinions*, etc.); liverIED² a. **3.** వ్యాపారసంస్థ (సిటీకంపెనీ) సభ్యత్వము; (*take up* one's ~, ఆ సంస్థానసభ్యుడగు). **4.** (law). న్యాయప్రకారము ఆస్తి అప్పగించుట (|| *sue* one's ~, ఆస్తి స్వాధీనతకై వారసుడుగా కోర్టులో దావావేయు). దీనిని అనుమతించు కోర్టువారి ఆజ్ఞాపత్రము. **5.** || ~ *company*, పూర్వము ప్రత్యేకమైన గుర్తింపు దుస్తులుగల లండన్ సిటీకంపెనీలలో ఒకటి; || ~ *fine*, అట్టి కంపెనీలో సభ్యుడగుటకు చెల్లింపవలసిన రుసుము; ~*man*, అట్టి కంపెనీ సభ్యుడు, కూలికి గుర్రాలను మేపు గుర్రపుశాలవాడు లేదా వాని పరిచారకుడు; ~ *servant*, నౌకరీ దుస్తులు ధరించు సేవకుడు; ~ *stable*, కూలికి గుర్రాలను మేపు శాల, లేదా గుర్రాలను బాడుగకిచ్చు చోటు.

livery², a. కాలేయమువలె దృఢత్వము లేదా కాలేయ వర్ణముకల; || దృఢమైన(మృత్తిక); కాలేయ వ్యాధిగల, కొద్ది అస్వస్థత గల, చిరచిరలాడు నట్టి.

livid, a. నీలకృష్ణ వర్ణముగల; దెబ్బ మొ. వానివలన కమలి వివర్ణమయిన; || (colloq.) తీవ్రకోపము గల. lividITY n., ~LY² adv.

living¹, n. కృదర్థములలో; also or esp.: జీవనాధారము, బ్రతుకుతెరువు, (*make* one's ~); || (eccl.) దేవమాన్యము, అర్చక మాన్యము; *good* ~, సుఖభోజనము; *plain* ~ & *high thinking*, నిరాడంబరమైన తాత్త్విక జీవితము; ~-*room* (పగటిపూట మామూలుగా ఉపయోగించు గది); ~-*space*, transl. of LEBENSRAUM; ~ *wage*, ఒక కార్మికుడు ప్రాణము నిలబెట్టుకొనుటకు మాత్రమే కాక సుఖముగా జీవించుటకు కావలసిన కూలి (opp. *subsistence wage*).

living², a. కృదర్థములలో; ముఖ్యముగా సమకాలీనమైన, ఇప్పుడు జీవించియున్న, (*no man* ~ *could do better*; *the greatest* ~ *master of irony*; *the first of* ~ *artists*; *the* ~, ఇప్పుడు జీవించియున్నవారు; *in the land of the* ~, జీవించియున్నవారిలో; (of likeness) సరిఅయిన, కచ్చితమైన; ~ILY² adv.; ~ *water*, నిరంతర ప్రవాహము గల; ~ *rock, coal*, = LIVE¹; ~ *language*, సజీవభాష, వర్తమాన వ్యవహార భాష; ~ *death*, జీవన్మరణము, దుర్భరమైన దుర్దశ; *within* ~ *memory*, ఇంకను బ్రతికి యున్నవారిని గూర్చిన.

livre, n. 20 సౌల విలువగల పురాతన ఫ్రెంచి నాణెము. [F]

lixivi|ate, v.t. నీటిలో వడియగట్టి (ఒక పదార్థమునందలి) ద్రావణీయ, ద్రావణీయేతర భాగములను వేరుచేయు. ~-ATION n.

lizard, n. పొడుగాటి శరీరము, తోక, నాలుగు కాళ్లు, పొలుసులు పొలుసులుగా గాని నూకలుమూకలుగాగాని చర్మము గల సరీసృప జాతి; బల్లి, తొండ మొ.; వినోదకరమైన ఒకరకము పెంపుడు పిట్ట.

'll, contr. of WILL in *I'll, he'll, that'll*, etc.

llama, n. పరిమాణములో చిన్నది, మూపురము లేనిది, ఉన్నివంటి బొచ్చుగలది అయిన, దక్షిణ అమెరికాకు చెందిన ఒంటెవంటి బరువులు మోయు జంతువు; దాని ఉన్నితో తయారుచేసిన దుస్తులు. [Sp.]

llano, n. దక్షిణ అమెరికాలోని చెట్టు చేమలేని మైదానము. llanero n., అట్టి మైదానములలో నివసించువాడు. [Sp.]

Lloyd's, n. లండన్‌లో స్థాపించబడిన భీమా వర్తకసంఘము; ~ *list*, సముద్ర విజ్ఞానమునకు సంబంధించిన పత్రిక; ~ *register*, వివిధ వర్గములుగా విభజించబడిన ఓడల యొక్క అకారాది వార్షిక పట్టిక.

lo, int. (arch.). అదిగో!, చూడు!, (freq. *lo and behold!*, చూడు చూడు!).

loach, n. ఆహారముగా నుపయోగించు చిన్న మంచినీటి చేప.

load¹, n. మోయవలసినది, బరువు; మామూలుగా మోసెడి మొత్తము (*cart*-~ etc.), కొన్ని పదార్థముల కొలతలో లేదా బరువులో గుర్తించబడిన ప్రమాణము; భారముగా గాని అవరోధముగాగాని పనిచేయు వస్తువు లేదా శక్తి, చాలకశక్తికి యాంత్రిక నిరోధము, విలువంపు సరంబిపైని పైకట్టడపు ఒత్తిడి మొ.; (electr.) ఒక నిర్దిష్ట కాలమున ఒక dynamo గాని విద్యుదుత్పాదక కేంద్రము గాని సరఫరాచేయు విద్యుత్ప్రవాహపు మొత్తము (see PEAK¹); కార్యభారము, రక్షణభారము, దుఃఖభారము మొ.; (*take a* ~ *off* one's *mind*, మనస్సులోని విచారము తొలగించు); (pl., colloq.) సమృద్ధి, అపరిమితము, కుప్పతెప్పలు; ~-*displacement*; -*draught*, బరువుతో నింపబడిన ఓడ తొలగించెడి నీటి కొలత; ~-*shedding*, విద్యుదుత్పాదక యంత్రముపై మితిమీరిన భారము పడకుండ ఒక ప్రత్యేక ప్రాంతమునకు తాత్కాలికముగా విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేయుట. ~ *stone, lodestone*, అయస్కాంతము సూదంటురాయి. దానిమూలకముగ ఆకర్షించు వస్తువు. (= way stone, త్రోవ చూపెడి గుర్తుగల రాయి); ~-(*water*) *line*, ఓడ ఎంతమాత్రము మునుగువరకు బరువు వేయవచ్చునో సూచించుటకు గల పార్శ్వరేఖ, Plimsoll గుర్తు.

load², v.t. & i. (మనిషికి, వాహనము, ఓడ మొ. వానిపైన) బరువెత్తు, (సామాను) నింపు, (ఓడ, వాహనము, మనిషి) బరువెత్తుకొను; ఓడమీదగాని వాహనముమీదగాని బరువులు వేయు, ఉంచు; బరువు ఎక్కువచేయు, భారమగు, అమితమైన భారమువేయు; (*stomach* ~*ed with food*), సీసముతో నింపి బరువగునట్లుచేయు; (*a* ~*ed cane*; ~*ed dice*, ఒకవైపు పైకి వచ్చునట్లు రెండవ వైపు సీసముతో నింపబడినట్టిది), భారవహనశక్తి (*table* ~*ed with food*); బరువుగాని, (సారాయి) సాంద్రతగాని అధికముచేయుటకై

మరొక పదార్థము చేర్చి కల్తీచేయు, ముంచెత్తు (~*ed her with gifts, praise, abuse*; *air ~ed with carbon*); తుపాకి మొ. వి దట్టించు, బారుచేయు); (*am ~ed*, నా తుపాకి మొ. వి దట్టించినాను, బారుచేసినాను); (camera లో) film అమర్చు; ఒక గూఢమైన అర్థధ్వనితో నింపు (esp. in p.p., *a ~ed question*); (Stock-Exch.) ఎక్కువగా stock కొను (*~ed up with*, చేతిలో పెద్ద మొత్తముల అప్పుపత్రములు కలిగియున్న); (life-insurance) ప్రత్యేక కారణములచే (premium) మొత్తమును హెచ్చించు. ~ING[1] n.

loader, n. కృదర్థములలో; ముఖ్యముగా వేటగాని తుపాకిలో గుండ్లునింపు పరిచారకుడు; బరువునింపు యంత్రము; -~, ఒక ప్రత్యేక పద్ధతిలో గుండ్లునింపిన తుపాకి (*breech, muzzle, single*, -~). -loadING[2] a.

loaf[1], n. (pl. *loaves*). రొట్టెముక్క-(COTTAGE, *household, tinned*, ~, వివిధ ఆకారములలోనున్న రొట్టె; QUARTERN ~; *brown* ~, BROWN breadకు సంబంధించినట్టి; *white* ~, FIRSTS కు సంబంధించినట్టి; *loaves & fishes*, మతాచార్య వ్యక్తిగాని, ప్రజాసేవకుగాని ప్రేరకమైన స్వలాభము; *half a ~ is better than no bread*, అసలు రొట్టె లేకుండుటకంటె ముక్క మేలు-రాబట్టుట మంచిది అని భావము, (opp. *all* or *nothing*); (sl.) తలకాయ (*use* one's ~, తన తలకాయ (బుద్ధి) ఉపయోగించు); (also *sugar-~*), శంక్వాకారపు చక్కెర అచ్చు; (~ *sugar*, శంక్వాకారపు చక్కెరఅచ్చు, లేదా ఆ అచ్చులోని ముక్కలు); ‖ cabbage, లేటకుర మొ. వాని దృఢమైన శీర్షము. loavED[2] a.

‖ **loaf[2]**, **loave**, v.t. (కాబేజి మొ.) తల పర్చడు, ముద్దకట్టు.

loaf[3], v.i. & t., & n. 1. సోమరిగా ప్రొద్దుపుచ్చు, ఊరక తిరుగు, బలాదూరుగా తిరుగు; ~ (time) *away*, ఊరక తిరుగుచు ప్రొద్దుపుచ్చు; ~ER[1] n. 2. n. ఊరక తిరుగుట (*going to have a, on the*, ~).

loam, n. బంకమన్ను నీరు కలిసిన అడుసు, తడి బంకమన్ను, ఇసుక, సన్నని ముక్కలుగా నరకిన గడ్డి మొ.వి కలిపి ఇటుకలు చేయుటకు, గోడలు మెత్తుటకు ఉపయోగించు అడుసు; ముఖ్యముగా రేగడమన్ను, ఇసుక కలిసి ప్రకుళ్లిన కసవుతోకూడిన సారవంతమైన నేల. ~Y[2] a.

loan[1], n., & v.t. 1. వడ్డికి గాని, వడ్డి లేకుండ గాని తిరిగిఇచ్చు షరతుమీద అప్పుగా ఇచ్చిన వస్తువు, ముఖ్యముగా డబ్బు; ఒక జాతి మరొక జాతినుండి ఎరువుతెచ్చుకొన్న పదము, ఆచారము మొ.వి (~*-god, -myth, -word*); బదులుగా ఇచ్చుట లేదా పుచ్చుకొనుట (*on ~*; *may I have the ~ of —?*, నేను దానిని అప్పుగా పుచ్చుకోవచ్చునా?; వ్యక్తులు, సంస్థలు ప్రభుత్వమునకు అప్పుగా ఇచ్చు మొత్తము; ఒక నిర్ణీతమైన వడ్డీపై ప్రభుత్వము అప్పు తీసికొను ఏర్పాటు లేదా ఒప్పందము. 2. ~ *collection*, ప్రదర్శనార్థము సొంతదారులు అరువుగా ఇచ్చిన చిత్రములు మొ.వి; ~*-holder*, ఋణదాత, తాకట్టు పెట్టుకొన్నవాడు; ~*-office*, వ్యక్తులకు అప్పులిచ్చు కార్యాలయము, ప్రభుత్వమునకు ఋణములు సేకరించు కార్యాలయము; ~*-society*, నియమిత కాలము లలో సభ్యులు చెల్లించు డబ్బును అవసరము వచ్చినప్పుడు సభ్యులకే అప్పులిచ్చు సంఘము; ~*-translation*, ఒక భాషనుండి మరియొక భాషలోనికి ముక్కకిముక్కగా అనువదించుకొన్న ప్రయోగము (e.g. *reason of State* f. F *raison d'etat*, *marriage of convenience* f. F *mariage de convenance*). 3. v.t. (now chiefly U.S.) అప్పు ఇచ్చు. ~ABLE a., ~EE, ~ER[1], nn.

loan[2], **loaning**, nn. (Sc.). సందు; ఆవుపాలు పితుకు బహిరంగ ప్రదేశము.

loath, loth, a. (pred. only). ఇష్టములేని (usu. *to* do or abs., also *for* person *to* do, or *that*; *nothing ~*, పూర్తి ఇష్టముతో కూడినది); ~*-to-depart*, వీడ్కోలును సూచించు రాగము.

loathe, v.t. రోయు, అసహ్యించుకొను, చీదరించుకొను. ~ING[1](l) n., ~ingLY[2] adv.

loathly, a. (Arch. & literary for) అసహ్యకరమైన, రోతయైన. ~INESS n.

loathsome, a. అసహ్యకరమైన, విసుగు పుట్టించు, జుగుప్సాకరమైన, చీదర కలిగించు, అప్రియమైన. ~LY[2] adv., ~NESS n.

loaves. See LOAF[1].

lob, v.i. & t., & n. 1. నిదానముగా లేదా వికారముగా కాళ్లీడ్చుకొనుచు నడుచు, పరుగెత్తు లేదా కదలు; (బంతిని) నిదానముగా, లేదా ఎత్తునుండి పోవునట్లు విసరు, కొట్టు, bowl చేయు. 2. n. cricket లో క్రిందుగా నెమ్మదిగా విసరిన బంతి, lawn tennis లో పైకి ఎత్తుగా కొట్టిన బంతి.

lobate, a. (nat. hist.). గుండ్రని భాగములు కల. ~ATION n.

lobby, n., & v.t. & i. 1. వసారా, ముందరి గది, నడవ; (House of Commons మొ. వానిలో) సభ్యులు ఇతరులతో సంభాషించుటకై ఉపయోగించు విశాలమైన ముందిరము, (also *division* ~) సభ్యులు వోటు చేయుటకై పోవు వసారా; *లోపాయికారీ చర్చలు జరుపువారి బృందము. 2. vb. (chiefly U.S.). చర్చలు మొ. వానిద్వారా శాసనసభ సభ్యులను లోబరచుకొను, ఒక చట్టము మొ. ఆమోదింపజేయు; శాసనసభ వర్గమును తరచు కలసికొను, సభ్యుల వోట్లు అర్థించు. ~IST(l) n.

lobe, n. ముందుకు పొడుచుకొనివచ్చు, లేదా వ్రేలాడునట్టి గుండ్రని చదునైన భాగము, పిండిక; తరచు చీలిపోయి విభక్తములైన అట్టి ఒకటి రెండు మూడు మొ. భాగములు (~ *of liver* or *lungs*; ~*s of brain*; ~ *of ear*, చెవి తమ్మె). lobAR[1] a. (esp. ఊపిరితిత్తులకు సంబంధించిన, as *lobar pneumonia*). ~lobED[2], ~LESS, aa.

lobectomy, n. (med.). ఊపిరితిత్తులు, అవటు గ్రంథి మొ. అవయవముల నుండి పిండికను కోసివేయుట.

lobelia, n. పైకి పొడుచుకొనిరాక లోపలికి లోతుగానున్న ఆకర్షణ పత్రములు గల నీలి ఎరుపు ఊదా పూలుపూయు ఓషధి జాతులు.

loblolly man, boy, nn. (naut.). ఓడలో శస్త్రవైద్యుని అనుచరుడు, పరిచారికుడు.

lobotomy, n. (med.). = LEUCO*tomy*.

lobscouse, n. గుంరగాయలు బిస్కత్తులతో కలిపి వండిన నావికుని మాంసపు కూర.

lobster, n. మిడిగ్రుడ్లు, పది కాళ్లు, పెద్ద తోక, ముందరిజత కాళ్లకు గోళ్లు, వండక ముందు నీలకృష్ణ వర్ణము కలిగి, వండిన తర్వాత రక్తవర్ణమునకు వచ్చు ఒకజాతి పెద్ద సముద్రపు పీత; ఆహారముగా వినియోగించు దాని మాంసము; ~*-eyed*, మిడిగ్రుడ్లు కల; ~ *joint* (ముడుచుటకు వీలైన గొట్టము); ~*-pot*, ఈ పీతలను పట్టుకొను బుట్ట.

lobule, n. ఒక అవయవము తాలూకు చిన్న పిండిక. ~AR[1] a.

lobworm, n. చేపలను ఎరగా ఉపయోగించు పెద్ద ఎఱ్ఱ; అట్లు ఉపయోగపడు సముద్రపు పురుగు (also *lug*).

local¹, locale, n. కార్యరంగము, సంఘటన స్థలము.

local², a. & n. **1.** స్థానికమైన (~ *habitation*, ప్రదేశములో ఒక వస్తువు ఉన్న చోటు; *London is a ~ name*; ~ *adverb*). **2.** ఒక చోటికి చెందిన, ఒకచోటనున్న, ఒక చోటికి ప్రత్యేకమైన (~ *time*, మధ్యాహ్నరేఖపై సూర్యుని గమనమును బట్టి నిర్ణయించు స్థానిక కాలము; *the ~ lawyer*, *globe-flower is very ~*, అంతటను వ్యాపించినది కాదు, కేవలము స్థానికము; ~ *government*, స్థానిక స్వపరిపాలనము; || *L~ Government Board*, ఆరోగ్య మంత్రిత్వశాఖలో విలీన మొనర్పబడిన ప్రభుత్వశాఖ; || ~ *examination*, విశ్వవిద్యాలయముచేత వివిధ కేంద్రములలో నిర్వహించు పరీక్ష; ~ *preacher*, తన ప్రాంతములో మతబోధ చేయుటకై అనుమతింపబడిన Methodist లౌకికుడు; ~ *option*, *veto*, ఒక జిల్లావారు తమ జిల్లాలో మద్యవిక్రయమును నిషేధించునట్టి శాసనము గల పద్ధతి; ~ *colour*, నవల మొ. సాహిత్య ప్రక్రియలలో ప్రతిబింబితమైన కాలస్థలముల వాస్తవిక స్వరూప స్వభావ వర్ణనము, & see below). **3.** ఏకదేశ బాధిత మైన, ఏకదేశమునకు చెందిన (~ *disease*, *pain*, *remedy*; ~ *colour*, సాధారణ వర్ణ విన్యాసమునకు ప్రత్యేక వస్తువుల భిన్నవర్ణ చిత్రణము, & see above). **4.** బిందు పథమునకు సంబంధించిన. **5.** || (Post.) అదే పట్టణములో, లేదా జిల్లాలో బట్వాడా చేయవలసినదిగా తపాలా ఉద్యోగులను హెచ్చరించుచు కవరుమీద వ్రాయబడినది. ~LY² adv. **6.** n. ఒక ప్రత్యేక మండలములో నివసించువాడు, వృత్తిచేయువాడు; స్థానిక మత ప్రచారకుడు; వార్తాపత్రికలోని స్థానిక వార్త; ఒక నియమిత ప్రాంతములో మాత్రమే చెల్లు బడియగు తపాలాబిళ్ల; ఒక ప్రాంతమునందే రాకపోకలు చేయు రైలుబండి; || (colloq.) స్థానిక పానశాల; || (pl.) స్థానిక పరీక్ష(లు).

localism, n. స్వస్థలాభిమానము; దానివలన భావములు మొ. వానిలో కలుగు సంకుచితత్వము; స్థానికాభిమానము; స్థానికమైన జాతీయము, ఆచారము మొ.వి.

locality, n. ఒక వస్తువు ఉన్న స్థితి, స్థానము; ఒక సంఘటన జరిగిన చోటు, లేదా రంగము; ఆయా స్థలములను గుర్తుపెట్టుకొని గుర్తుపట్టగల నేర్పు, తనదారి కనుగొనగల నేర్పు, మొ. వి.

localiz|e, -is|e, v.t. ఒక ప్రత్యేక స్థలము యొక్క విశిష్ట లక్షణములను ఆరోపించు; ఒక ప్రత్యేక స్థలమునకు మాత్రమే పరిమితము చేయు; జిల్లాలకు అనుబంధించు, వికేంద్రీకరించు; (మనస్సును) కేంద్రీకరించు; (rare) = LOCATE. ~ABLE a., ~ATION n.

locate, v.t. *ఒకచోట నెలకొల్పు, (pass.) *ఉండు; (ఏదైనా ఒకటి) ఉన్న చోటు తెలుపు; (ఏదైనా ఒకటి) ఉన్న కచ్చితమైన చోటు కనిపెట్టు (~ *the enemy's camp*). locATION n., (also, cinemat.) studio లో కాక బయట చిత్రీకరించిన ప్రదేశము (esp. *on location*).

locative, a. & n. (gram.). అధికరణ కారకము, సప్తమీవిభక్తి.

|| **loch,** n. Scotland లోని సరస్సు; సముద్రపు కయ్య. [Gael.]

lock¹, n. జడకుచ్చు, పాయ; (pl.) తలవెండ్రుకలు, జుట్టు; నూలు, లేదా ఉన్నికుచ్చు. ~ED² a.

lock², n. **1.** తలుపులు మొ. వానికి వేయు తాళము (*under ~ & key*, తాళము వేయబడినది); చక్రము తిరుగకుండ నిరోధించు పరికరము. **2.** తుపాకిలో మందు ప్రేలునట్లు చేయు యంత్రభాగము (~, *stock*, & *barrel*, అంతయును, పూర్తిగా). **3.** రెండు కాలువల నీటిమట్టములలోని మార్పులకు అనుగుణముగా పడవలను లేపుటకు దింపుటకు వీలుగాం తూములు గల తలుపులతో గూడిన (పై రెండుకాలువలను కలుపు) చిన్న కాలువ, లాకు. **4.** సంపీడిత వాయువులో ఇంజనీరింగ్ పనులు చేయు గదికి ముందరి గది. **5.** పరస్పర అవరోధము, e.g. వీధులలో బండ్లు ఒకదాని కొకటి అడ్డుపడి నిలిచిపోవుట. **6** ముందు చక్రము మట్టము వెనుక చక్రము మట్టమును మించగల మేర. **7.** (Also *L~Hospital*) సుఖవ్యాధుల ఆసుపత్రి. **8.** *~fast*, తాళము వేసి భద్రపరచబడిన; *~-keeper*, = ~*sman*; *~man*, Man ద్వీపములో హత్యలను విచారించు ఉద్యోగి వద్ద సేవకుడు; ~*sman*, కాలువ లాకులను కాపాడువాడు; ~*smith*, తాళములను చేయువాడు, వాటిని మరమ్మతు చేయువాడు. ~LESS a.

lock³, v.t. & i. **1.** (తలుపు, పెట్టె. మొ. వి) తాళము వేయు, (ఇల్లు మొ. వాని) తలుపులను మూసి తాళము వేయు, (తలుపు మొ. వి) తాళము వేయననువుగానుండు, తాళము కలిగియుండు; (మనిషిని, వస్తువును) లోపల పెట్టి తాళము వేయు, మూసివేయు (*up*, *in*, or *into*); ~ *the stable door after the horse has been stolen*, గుఱ్ఱము దొంగిలించబడిన తర్వాత గుఱ్ఱపుసాల తలుపు తాళము వేయు, గతజలసేతు బంధనము. **2.** (భూమి, కొండలు మొ. వి) ఆవరించు, క్రమ్మివేయు (usu. in pass.). **3.** (fig.) అందుబాటులో లేకుండ దాచివేయు, (*up* or *away*) (*facts ~ed up in hieroglyphics*; *capital ~ed up in land*); ఖైదుచేయు, బంధించు; (*senses ~ed in sleep*). **4.** (ముఖ్యముగా యజమాని కార్మికులకు పనిచూపక కర్మాగారమునకు) తాళము వేసి (వారిని) బయటఉంచు; (~ *out* n. కార్మికులను బయటఉంచి కర్మాగారము కట్టివేయుట, cf. STRIKE). **5.** స్థిరస్థితిలోనికి తెచ్చు లేదా వచ్చు, స్థిరపరచు, పట్టుకొను, ఆయా భాగములను కలిపి కట్టు, చిక్కుపడు, చిక్కుపరచు; (p.p.) శత్రువు కౌగిట చిక్కిన, కౌగిలించుకొనిన. **6.** (mil.). వెనుక శ్రేణి సైనికులు అగ్రశ్రేణి మడమలు త్రొక్కునట్లు నడచు. **7.** బండి మొ. వాని ముందరి చక్రములు వెనుక చక్రములకంటె వేరు మట్టములో నడుపుట కనుపడు. **8.** కాలువ మొ. వానికి 'లాకు'లు కట్టు; 'లాకు' ద్వారా పడవను పైకి క్రిందికి పంపు; 'లాకు' ద్వారా పోవు. **9.** ~*-chain*, బండి చక్రములకు తాళమువేయు గొలుసు; ~*-jaw*, ~*ed-jaw*, దౌడలు కరచుకొని పోవునట్లుచేయు వ్యాధి, ధనుర్వాతము; ~*-nut*, ఒక 'నట్టు' జారిపోకుండ దానిపైన వేసిన వేరొక 'నట్టు'; ~*-spring*, నొక్కివేసిన బిగిసిపోవు గడియారపు డిస్క; ~*-stitch*, రెండు దారములు మెలిపడు మిషను కుట్టు; ~*-up*, బడి మొ. సాయంత్రము మూసివేయుట, మూసెడివేళ, పెట్టుబడిపెట్టిన డబ్బు తిరిగి చేతికిరాని స్థితి, ఆ స్థితిలోనున్న పెట్టుబడి మొత్తము, తాత్కాలికముగా ఖైదీలను నిర్బంధించు గృహము లేదా గది, (attrib.) తాళము వేయదగినది (~*-up garage*).

lockage, n. కాలువ 'లాకు'ల వలన కలుగు హెచ్చుతగ్గుల మొత్తము; లాకు ఉపయోగించుకొనుటకు సుంకము; లాకుల వినియోగము, సంఖ్య.

locker, n. కృదర్థములలో; also: బడి మొ. వానిలో ఒక్కొక్కరు విడివిడిగా వినియోగించుకొను అలమర లేదా అర; (naut.) దుస్తులు, వస్తువులు, మందుగుండు సామగ్రి, మొ. భద్రపరుచు పెట్టె, సొరుగు, లేదా అర; (*not a shot in the* ~, జేబులో చిల్లిగవ్వలేదు; DAVY JONES'S LOCKER).

locket, n కత్తి ఒరమీది లోహఫలకము, లేదా పట్టీ; మనిషి చిత్తరువు మొ.వి అమర్చి, మెడలో వేసికొను బంగారు, లేదా వెండిబిళ్ల; పతకము, తాయెత్తు.

Lock|ian, a. John Locke (d. 1704) కు, లేదా అతని దర్శనమునకు, లేదా అతని అనుయాయులకు సంబంధించిన ~IST(2) n.

loco[1], n. స్వయంచాలక యంత్రము. [abbr.]

loco[2], n. ద్వివిదారక ఫల జాతికి చెందిన విషపు మొక్క, (~*-disease*, దీనిని తినుట వలన పశువులకు వచ్చు మెదడు వ్యాధి). *~, *~ED[2], aa., స్థిరబుద్ధిలేని. [Sp.]

loco citato, adv. (abbr. *loc. cit.* or *l.c.*). ఇదివరకే ఉదాహరించబడిన భాగములో. [L]

locomotion, n. ఒక చోటినుండ వేరొక చోటికి పోవు శక్తి, చలనశక్తి, గమనశక్తి; ప్రయాణము, (ముఖ్యముగా కృత్రిమ) ప్రయాణ సాధనము, ప్రయాణమార్గము.

locomotive, a. & n. 1. గమనశక్తికి సంబంధించిన (~ *faculty, power*), (joc.) ప్రయాణమునకు సంబంధించిన (*in these ~ days*); గమనశక్తిగల, గమనశీలమైన, స్థిరమైనది కాని, (*the ~ bivalves; a ~ person*, joc., నిరంతరము ప్రయాణము చేయువాడు; ~ *engine*, స్వయంచాలకశక్తితో ఒకచోటినుండి వేరొక చోటికి పోవునది), (ముఖ్యముగా రైలు ఇంజను); చలనశక్తినిచ్చెడి (*the ~ organs*). 2. n. రైలు ఇంజను, స్వయంచాలక యంత్రము; జంగమ ప్రాణి, చలనశక్తి గల జంతువు.

locomotor, n. & a. 1. చలనశక్తిగల వ్యక్తి, లేదా వస్తువు. 2. చలనశక్తికి సంబంధించిన (~ATAXY).

locomotory, a. చలనశక్తికి సంబంధించిన, చలనశక్తిగల.

locul|us, n. (zool., anat., bot.; pl. ~*i*). వేరువేరుగానుండు చిన్నచిన్న కోష్ఠకములలో నొకటి. ~AR[1] a.

locum tenens (also colloq. **locum**), n. మఠాచార్యునకు, లేదా వైద్యునకు బదులు తాత్కాలికముగా పనిచేయు ప్రతినిధి. **locum-tenenCY** n. [med. L]

locus, n. (pl.-*ci*). ఒక వస్తువుఉన్న ప్రాంతము, లేదా కచ్చితమైన చోటు; (math.) బిందుపథము, నిరూపకముల మధ్యగల సంబంధమును దెలుపు సమీకరణము ననుసరించిన బిందువులన్నిటి వలన, లేదా గణితశాస్త్రరీత్యా నిర్వచింపబడిన నియమములను బట్టి చలించు బిందువు, రేఖ, లేదా తలము వలన ఏర్పడు వక్రరేఖ మొ.వి; ~ *classicus*, ఒక విషయముపై అత్యంత ప్రఖ్యాతమైన, లేదా అత్యంత ప్రామాణికమైన రచన; ~ *in quo*, సంఘటనరంగము; ~ *poenitentiae*, నిశ్చయాత్మకమైన చర్య తీసికొనకముందు వెనుకకు తగ్గుటకై ఇచ్చు అవకాశము; ~ *standi*, అంగీకృత స్థానము, జోక్యము కలుగచేసికొనుట, కోర్టులో హాజరగుట మొ. వానికి హక్కు. [L]

locust, n. దండులుదండులుగా వచ్చి విశాల ప్రదేశములలో పైరుపచ్చలను తినివేయునట్టి, మానవభోజ్యమైన, Asia, Africa ఖండములకుచెందిన రెక్కలపురుగు, మిడుత; విధ్వంసక స్వభావము గల వ్యక్తి; సిన్నికాఫలము; కసిందకాయ; (also ~*-tree*) కసిందజాతి వృక్షము; ~*-bird, -eater*, మిడుతలను తిను పక్షి జాతులు.

locution, n. సంభాషణశైలి; శైలిదృష్ట్యా పరిగణింపబడిన పదము, లేదా పదబంధము, జాతీయము, (*a barbarous ~; to use the Greek ~*).

locutory, n. ఆశ్రమములో మాట్లాడుకొను గది, ఉపవేశనశాల; ఆశ్రమవాసులు పరస్పరము గాని, ఇతరులను గాని కలిసికొను గది.

lode, n. || వాగు, పల్లపు నేలలలో మురుగు ప్రవాహము; ధాతురేఖ, శిరానిక్షేపము; ~*star, loadstar*, ధ్రువతార, (fig.) మార్గదర్శకసూత్రము, లక్ష్యము; ~*stone* see LOAD[1] *stone.*

lodge[1], n. 1. చిన్న ఇల్లు (arch.). 2. ఉపవనము యొక్క, భవనము యొక్క ద్వారము వద్ద తోటమాలి, లేదా పరిచారకుడు నివసించు కుటీరము; వేట సమయమున వేటకాండ్రు ఉండు విడిది. 3. కళాశాల కర్మాగారము, సత్రము మొ. వాని ద్వారమువద్ద కావలివాడు నివసించు గది. 4. (Freemasonry etc) స్వతంత్ర శిలాశిల్పి సంఘసభ్యుల సమావేశ స్థలము, ఆ సంఘశాఖ సభ్యులు; *grand ~*, స్వతంత్రశిలాశిల్పి సంఘము యొక్క, దానినను సరించు నితర సంఘముల యొక్క పాలక వర్గము. 5. Cambridge కళాశాలాధ్యక్షుని నివాస భవనము. cf. LODGINGS. 6. నీటికుక్క, లేదా నీటిపిల్లి నివసించు చోటు. 7. N.- America లోని Red Indian ల గుడారము, లేదా కుటీరము.

lodge[2], v.t. & i. 1. నిద్రించుటకు వసతి సమకూర్చు; అతిథిగా, లేదా కుటుంబ సభ్యునిగా ఆదరించు; ఇంటిలో, లేదా గదిలో బస చేయించు, (pass.) మంచి సౌకర్యము కలిగి యుండు, లేకయుండు. 2. నివాసముగా నుపయోగించు, ఇమిడ్చుకొనియుండు, (pass.) ఇమిడియుండు. 3. ఒకచోట గాని, ఒకనివద్ద గాని భద్రముగా నుంచు. 4. న్యాయస్థానములో గాని, అధికారి వద్ద గాని ఫిర్యాదు మొ.వి దాఖలు చేయు; (pop.) అభ్యంతరము మొ.వి చెప్పు. 5. అధికారము మొ. వానిని (ఒకని చేతిలో) పెట్టు. 6. (గాలి) పైరులను పడగొట్టు. 7. పడిపోకుండ ముందుకుపోకుండ నిలబెట్టు, ఆపు (~*d bullet, bullet ~d, in his brain; tide ~s mud in the cavities*). 8. నివసించు, ఉండు; || మరొకరి యింటిలో అద్దెకుండు. **lodgER**[1] n. (~*r franchise*, 1918 విస్తృతికి పూర్వము ఒక వర్గము వసతిగృహవాసులకు గల పార్లమెంటు వోటు హక్కు).

lodging, n. కృదర్థములలో; ముఖ్యముగా అద్దె గదులలో వసతి; నివాసస్థానము, ఇల్లు, (pl.) హోటలులలో కాక ఇతరత్ర అద్దెకు తీసికొన్న గదులు, Oxford లో కళాశాలాధ్యక్షుని నివాసము (cf. LODGE[1]); ~-*house*, గదులు అద్దెకిచ్చు గృహము (|| *common ~-house*, పడకలు అద్దెకిచ్చు పడకటిల్లు); ~ *turn*, మధ్యలో ఒక రాత్రి నిద్రతోగూడిన రైల్వే ఉద్యోగుల పని కాలము.

lodgement, -gment, n. (Mil.) శత్రువులనుండి స్వాధీనము చేసికొన్న ప్రాంతములలో తాత్కాలిక రక్షణ ఏర్పాటు, సాధించిన సుస్థిరస్థానము, ఆధారభూమి, (*make, effect, a ~*); (law) డబ్బు ధరావతు, ధరావతుగా నుంచుట; పతనాతిక్రమణములలో అవరుద్ధమైన ద్రవ్యరాశి.

loess, n. Rhine మొ. నదీ లోయలలో పేరుకొన్న లేత పసుపువన్నె ఒండ్రుమట్టి.

loft, n., & v.t. 1. అటక, మిద్దెమీది గది;

అశ్వశాల పై గది; పావురముల గూడు; పావురాల గుంపు; church లో, లేదా మందిరములో అంచెలంచెలుగా కట్టిన బల్లల వరుస; (golf) బంతిని కొట్టు కర్రపిడి యందలి వెనుకవాలు, వంపు; బంతిని ఎత్తుగా పైకికొట్టు దెబ్బ. 2. v.t. (golf బంతిని) ఎత్తుగా పైకి కొట్టు, అట్లు అడ్డు తొలగించుకొను; (పావురాలను) గూటిలో ఉంచు.

lofter, n. బంతిని పైకి కొట్టు golf కర్ర.

loftly, a. సమున్నతమైన, ఉత్కృష్టమైన, (~*y mountain, flight, stature*; మనుష్య విషయికము కాదు); ఉద్ధతమైన, అహంకారముతోకూడిన (~*y contempt, good humour*); ఉన్నతమైన, ప్రసిద్ధమైన, గంభీరమైన, ఉదాత్తమైన, దేదీప్యమానమైన. ~iLY[2] adv., ~iNESS n.

log[1], n., & v.t. 1. కొయ్యదుంగ, మొద్దు (*in the* ~, కోయబడని కొయ్యదుంగ రూపములో; *float, lie, fall, like a* ~, నిస్సహాయమైన జడస్థితిలో; *roll my* ~ & *I'll roll yours*, పరస్పర సహాయ సూచకము, ముఖ్యముగా నియమరహితమైన రాజకీయ కూటములు & విమర్శకులైన గ్రంథకర్తల పరస్పర స్తోత్రపాఠములు. ~-roll v.i., ~-rollING[1],[2] n. & a.; *King Log* నిరర్థకుడైన ప్రభువు, సోమరి ప్రభువు, w. ref. to fable of Jupiter & the frogs, cf. STORK). 2. ఓడ వేగము కొలుచుటకై తీగ చుట్టిన తెప్పకొయ్య, అదే ప్రయోజనమునకైన వేరొక పరికరము, (*heave, throw, the* ~, దీనిని ఉపయోగించు; *sail by the* ~, దీనిని బట్టి ఓడ స్థానమును లెక్కగట్టు); = ~-book, ఓడ ప్రయాణ విశేషములను నమోదుచేయు పుస్తకము. 3. ‖ నావిక సొచికుని పనిరాలను లెక్కగట్టుటకు తోడ్పడు పట్టిక. 4. ~-*board*, తర్వాత log-book లోనికి ఎక్కించుటకై ముందుగా ప్రయాణ విశేషములను వ్రాయు బల్ల; ~-*book*, ఓడ పురోగమనము మొ. సమస్త ప్రయాణ విశేషములు దినదినము వ్రాయు పుస్తకము, (also) ప్రయాణికుని దినచర్య మొ.వి వ్రాయు పుస్తకము; ~ *cabin*, దుంగలతో కట్టిన కుటీరము; ~-*line*, తెప్పకొయ్యకు కట్టిన తీగె; ~*wood*, అద్దకమునకు ఉపయోగించు (America దేశపు) చెట్టు (కొయ్య). 5. v.t. దుంగలుగా కోయు; ఓడ నడిచిన దూరము మొ.వి log-book లో నమోదుచేయు, (ఓడ కొంతదూరము) పోవు; (నావికుని పేరు అతడు చేసిన నేరము) log-book లో నమోదు చేయు; (నేరస్థునకు) జుర్మానా వేయు.

log[2], = (సంఖ్యకుగాని బీజీయ సంజ్ఞకు గాని ముందుంచబడిన) LOGARITHM (సంవర్గమానము)కు చెందిన.

loganberry, n. కోరింద కలిపెంద (raspberry & blackberry) అను రెండు అడవిచెట్ల సాంకర్యమునపుట్టినచెట్టుపండు. [J.H. *Logan*]

logan(-stone), n. తాకినంతనే ఊగులాడు బరువైన బండ, ఊగుడుబండ.

logaoedic, a. & n. భగణ హగణముల (dactyls & trochees) తో కూర్చిన ఛందస్సులోని (పద్య పాదము).

logarithm, n. గణనము సంక్షిప్త పరుచుటకును, computer గుణకార భాగహారము లకు బదులుగా సంకలన వ్యవకలనములను, ఘాతక్రియా మూలకలనములకు బదులుగా గుణకార భాగహారములను వినియోగపరుచుటకును సరణి బద్ధములు చేయబడిన ఒక తరగతి గణిత ప్రమేయములలో నొకటి; దత్త సంఖ్య వచ్చుటకై మూలసంఖ్యను పెంచెడి ఘాతాంకము;(*the* ~ *of1000is 3*; *common* ~*s*, 10 మూలసంఖ్యగా గలవి). logorithmIC a., logorithmICALLY adv.

loge, n. నాటకశాల మొ. వానిలో ఇద్దరు కలిసి కూర్చొను విడిసోఫా, ప్రేక్షణ కక్ష. [F]

-loger, suf. repr. L -*logus* or Gk -*logos*. ఈ విధమైన అతిపురాతన శబ్దము *Astrologer*; ఇది బహుశః L *astrologus* + -ER[1] (తర్వాత ఇది పదనిర్మాణములో సాధారణమైనది) నుండిగాని; *astrology* + -ER[1] (cf. -GRAPHER) నుండి గాని వచ్చియుండవచ్చు. -LOGY తో కూడిన మాటలనుండి వ్యక్తి నామనిర్మాణములో ~ సజీవ ప్రత్యయముగా నున్నది, కాని ఇప్పుడు -LOGIST దీనిస్థానము నాక్రమించినది.

loggerhead, n. 1. మూర్ఖుడు, బుద్ధిహీనుడు, (arch.; *We three* ~*s be*, సచిత్రచిహ్నము మీది రెండు కొయ్యతలల క్రిందిలేఖ్యము). 2. కొనవద్ద బంతి ఆకారము కలిగి కీలుతారు మొ. వి కరగించుట కుపయోగించు ఇనుప పరికరము; పడవలో త్రాడుకట్టు గుంజ, పెద్ద తలగల సముద్రపు తాబేలు జాతులు, పక్షి జాతులు. 3. *At* ~*s* (*with*), విభేదించుచు, వివాదించుచు, (బహుశః ఎవరితల గట్టిదో చూడవలెనను ఉద్దేశ్యముతో).

loggia, n. (pl. ~*s* or *loggie*). బహిరంగమైన పంచపాళి. [It.]

logic, n. తర్కము, ప్రమాణము, అనుమానము ఆధారముగా గల శాస్త్రము, తర్కశాస్త్రము; హేతువాద పరంపర; తప్పో ఒప్పో వాదించుట, వాదపటిమ, వాదములు (CHOP[4] ~; *argues with great learning* & ~; *is not governed by* ~); (with purposely perverted sense) మార్చివేయగల శక్తి, బలాత్కారము; (*the* ~ *of events, facts, necessity, war,* etc.). logICIAN n.

-logic, -logical, suf. -*logy* అంతమందుగల శబ్దాల విశేషణ ప్రత్యయాలు.

logical, a. తార్కికమైన; హేతువిరుద్ధము కాని, సహేతుకమైన; అనుమేయమైన, అవిరుద్ధతచే సమర్థనీయమైన, సహేతుకముగా నమ్మదగిన, ఆచరింపదగిన; యథార్థ వాద సామర్థ్యముగల. ~ITY n., ~LY[2] adv.

logie, n. నాటక ప్రదర్శనాదులలో ఉపయోగించు రత్నమువలె ప్రకాశించు తుత్తునాగపు నగ. [D. *Logie*]

logion, n. (pl. -*ia*). క్రైస్తవ సువార్తలో లిఖితముకాక, అన్యత్ర పరిరక్షితమైన క్రీస్తు సందేశము. [Gk]

-logist, suf. forming nn. = -*logy* లో ప్రవీణుడు, f. -LOGY, -IST.

logistics, n. pl. సేనాతంత్రము, సేనల కదలికకు వ్యూహానిర్మాణమునకు నౌకాదళ నిర్వహణమునకు సంబంధించిన కళ (cf. STRATEGY, TACTICS). logistic a.

logogram, n. సంక్షిప్తలిపిలో ఒక పదమును తెలుపు సంకేతము.

logograph, n. = prec.; = LOGOTYPE.

logographer, n. (Gk ant). Herodotus కు పూర్వపు Greek (వచన) చరిత్రకారుడు; పురాతన Greek న్యాయస్థానములలో భాషా రచన వృత్తిగా గలవాడు.

logogriph, n. పదవ్యతిక్రమముతో కూడిన సమస్య, శబ్దప్రహేళిక. [F]

logomachy, n. (literary). శబ్దములను గూర్చిన వివాదము, శుష్కవాగ్వాదము. [Gk]

logos, n. (no pl.). భగవద్వాక్యము; తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ అను మూర్తిత్రయములో రెండవవాడు [Gk]

logotype, n. ఒక మాట, లేదా ఒకటికంటె ఎక్కువ అక్షరములు కలిపి పోతపోసిన అచ్చు దిమ్మ.

-logue, suf. ముఖ్యముగా ఫ్రెంచినుండి వచ్చిన

(*cata* ~, *dia* ~) లలో; -LOGY లో నిపుణుడు (now rare). -LOGER or -LOGIST వ్యవహృతములు.

-logy, suf f. Gk *-logia* (in early instances, thr. F *-logie* f. med. L *-logia*). **1.** చాల మాటలలో *-log-* అనునది Gk *leg-* (మాట్లాడు) యొక్క *o* రూపము. *-logia* ఒక విధముగా మాట్లాడు ఒక వ్యక్తి స్వభావమును, ప్రవృత్తిని, లేదా విజ్ఞాన విభాగమును సూచించునది (*brachy*~, *tauto*~, *eu*~) లేదా ఒక విషయము వివరించునది (*theo*~, *astro*~). సర్వదా విశేష్యము పూర్వపదముగాగల E లో గూడిన సమష్టి రూపములు కొన్ని అపవాదములతో -o- ను గ్రహించును (*genea*~, *minera*~). *Socio*~, *termino*~, మిశ్రమములు. **2.** కొద్ది పదములలో *-log-* = Gk *logos* = సంభాషణ (*tri*~, *tetra*~).

loin, n. (Pl.) నడుము, రొండి, [illegible] కలకు [illegible] మధ్య వెన్నుపాముకు ఇరుపార్శ్వములగల భాగము (*gird up* one's ~*s*, నడుముకట్టు, ప్రయాణాదులకు సిద్ధపడు; *fruit, child*, etc., *of, sprung from*, etc., one's ~*s*, కన్న సంతానము); నడుము వద్ద [illegible] కండరము; ~*-cloth*, కటివస్త్రము. ~ED² a.

loir, n. [illegible]

loiter, v.i. & t. త్రోవలో జాగుచేయు, తారాడు; మెల్లమెల్లగా [illegible] పయనించు; ఇటునటు తిరుగాడుచు ప్రొద్దుపుచ్చు. ~ER¹ n., ~ingLY² adv.

loll, v.t. & i. నాలుక వ్రేలవేయు (*out*), నాలుక వ్రేలాడు (usu. *out*); అలసముగా నిల్చొను, కూర్చొను, లేదా చేరగిలబడు; తల, కాళ్ళు, చేతులు ఒకదానిపై అలసముగా ఆనించు. ~ingLY² adv.

Lollard, n. 14 వ శతాబ్దిలో John Wyclif ను అతని సిద్ధాంతములను అనుసరించిన క్రైస్తవ మతభక్తులలో నొకడు. ~ISM(3) n.

lollipop, n. (usu. pl.) మిఠాయి(లు), ఉక్కెర.

lollop, v.i. (colloq.). తూలుచు పోవు; [illegible] భారముగా కదలు, ముందుకు పోవు.

lolly, n. (colloq.) మిఠాయి; (sl.) డబ్బు.

Lombard, n. & a. **1.** 6 వ శతాబ్దిలో Italy ని ఆక్రమించిన Germanic తెగకు చెందిన విజేతలలో నొకడు. Lombardy నివాసి. **2.** adj. Lombard లకు, లేదా Lombardy కి చెందిన. ~ *street*, London లో పూర్వము Lombardy కి చెందిన వడ్డీ వ్యాపారస్థులు ఏర్పాటుచేసిన, ఇప్పటికిని ముఖ్యమైన London బ్యాంకులు గల వీధి. (transf.) ద్రవ్య మార్కెట్టు, [illegible] సంఘము (~ *Street to a china orange*, [illegible]).

Lombardic, a. Lombard లకు, లేదా Lombardy కి చెందిన (ముఖ్యముగా [illegible] Italy కి చెందిన 7-13 శతాబ్దాల వాస్తు శిల్పము, 15-16 శతాబ్దాల [illegible] 'తంబూరా').

loment, n. (bot.). [illegible] ~ACEOUS a.

London, attrib. a. ~ *clay*, England ఆగ్నేయ భాగమున [illegible]; ~ *ivy*, London లోని పొగమంచు, లేదా పొగ; ~ *particular*, colloq., London లో మాత్రమే కనిపించు [illegible]; ~ *pride*, [illegible]; ~ *smoke*, బూడిదరంగు. ~ER¹(4), ~ISM(4), nn., ~IZE(3) v.t.

lone, attrib. a. ఏకాంతమైన, తోడులేని, జన సంచారము లేని, నిర్జనమైన, ఒంటరిదైన, (poet. or rhet., exc. in ~ *hand*, ఆటలో తక్కినవారికి ప్రతిగా ఆడునట్టి చేయి, ఆటగాడు, also fig.); ఒంటరిగా నున్నట్లు తలచుట, తలపించుట. ~SOME a., ~someLY² adv., ~someNESS n.; అవివాహిత, విధవ.

lonely, a. ఏకాంతమైన, తోడులేని, వేరు చేయబడిన; జనసంచారములేని. ~INESS n.

long¹, a. & n. **1.** దేశకాలములలో ఈ చివర నుండి ఆ చివర వరకు ఎక్కువ కొలతగల, దీర్ఘమైన, పొడవైన (~ *line, distance, journey*; ~ *life*; ~*-livED²* a.; *make a* ~ *arm*, చేయిజాపి అందుకొను; *has a* ~ *arm*, చాలదూరము తన అధికారము తోచునట్లు చేయు; ~ *face*, శోకపూరితమైన ముఖము; ~ *head*, మామూలుకంటె పొడవైన తల, (fig.) సూక్ష్మబుద్ధి, లేదా దూరదృష్టి; ~*-headED²* a., ~*-headedNESS* n., lit. & fig.; *make a* ~ *nose*, [illegible]; ~ *tongue*, [illegible]; *two* etc. ~ *miles* etc., అంతకు పైన; *by a* ~ CHALK¹; *grievance* etc. *of* ~ *standing*, ఇప్పటిదికాక, చిరకాలమునుండి ఉన్నది) (prefixed to name; colloq.) పొడుగైన (*L~ Tom*, ఎక్కువ పొడవుగలిగి [illegible]). **2.** సుదూర వ్యాప్తిగల, కొంతదూరమున పనిచేయు, చాల [illegible], లేదా వ్యత్యాసముగల (~ *sight*, దగ్గరి వస్తువులను కాక దూరపు వస్తువులను చూడగల దృష్టి, (fig.) బుద్ధి [illegible], ~-sightED² a., ~-sightedNESS n., lit. & fig., *little* PITCHER*s have* ~ *ears*; *take* ~ *views*, సుదూర ఫలితములను ఆలోచించు; ~ *odds* in betting, చాల అసమమైన; ~ *bowls*, దూరమున నుండి పోరాటము, opp. *close quarters*; ~ *date*, బిల్లులు మొ.వాని చెల్లింపునకు దూరపు తేదీ; ~ *waist* in dress, చాల క్రిందికి కుట్టబడిన). **3.** (Usu. appended to measurement) స్పష్టమైన పొడవు, లేదా వ్యవధి గల (*tail 6 in.* ~; *vacation is two months* ~; *as* BROAD *as it is* ~). **4.** పొడవైన ఆకృతిగల, పొడవునకు వ్యవధికి సంబంధించిన, వానిచే ప్రసిద్ధమైన, వానివలన విశిష్టమైన (~ *clay*, churchwarden పొగత్రాగు గొట్టము; ~ DIVISION; ~ *drink*, పొడుగాటి గ్లాసులో ఈయబడిన; ~ *ears*, గాడిదకు వలె బుద్ధిమాంద్యము, ~-earED² a.; ~ *finger*, పొడవు వ్రేలు; ~ *jump*, దూరము దూకుట, opp. *high jump*; ~ *measure*, మైళ్ళు, గజములు, అంగుళములు, మొ. దైర్ఘ్యమానము; ~ *metre*, ఎనిమిదేసి మాత్రలు గల నాల్గు పాదముల ప్రార్థన పద్యము; *L~ Parliament*, 1640 లో ఎన్నుకోబడి 1660 లో రద్దుచేయబడిన పార్లమెంటు; ~ PRIMER; ~ *robe*, న్యాయవాది దుస్తులు, esp. *gentlemen of the* ~ *robe*, న్యాయవాదులు; *in the* ~ *run*, చిట్టచివరకు; || ~ *service*, చాల సంవత్సరములు (ఉదా. 12 సం.) పనిచేయు షరతుమీద military మొ.వానిలో చేర్చుకొను పద్ధతి; || ~ *vacation*, న్యాయస్థానములకు, విశ్వవిద్యాలయములకు ఇచ్చు వేసవి సెలవు; ~ *wind*, ఆగకుండ ఎక్కువ దూరము పరుగెత్తు శక్తి, or fig. చాలసేపు మాట్లాడగల, లేదా

ప్రాయగల శక్తి; ~windED² a., ~-windedNESS n.). 5. పెక్కు- సున్నలతో చెప్పబడినది, పెక్కు- మంది తో కూడినది (figure or price ఎక్కువ సంఖ్య; ~ family పెక్కుమంది పిల్లలు గల కుటుంబము ~ bill. పెక్కు- అంశములతో కూడినది. ~ suit, చీట్లాటలలో చేతిలోనికి ఎక్కువగా వచ్చిన ఒక రంగుముక్కలు. also colloq., ఒకడు తక్కినవారిని మించిపోవు విషయము). 6. అతిదీర్ఘమైన, విసుగు పుట్టించునట్టి, చిరాకు కలిగించునట్టి 7. మామూలు అంకెల మొత్తము నకు మించిన (~ DOZEN, HUNDRED). 8. చిరస్థాయి అయిన, చాలా కాలమునుండి గాని చాలకాలము వరకు గాని ఉన్నట్టునంటి, ఉండునట్టి. (a ~ custom, memory, farewell). 9. (phonet., pros.). దీర్ఘము, గురువు, (also, of vowel) దాని పేరులో నీయబడిన ఉచ్చారణగలది (e.g. pate & lucre have ~, pat & put or but short a & u). 10. ~-bill, పక్షి విశేషము, ముఖ్యముగా ఉల్లాముపిట్ట; ~ boat, ప్రయాణపు నౌకకు సంబంధించిన పెద్ద పడవ (cf. LAUNCH²); ~-bow, చేతితో లాగి పెద్ద అమ్ము వదలు విల్లు (cf. CROSS-BOW); draw the ~-bow, అతిశయోక్తులు, లేదా కల్పనా కథలు చెప్పు; ~ butt, దూరమున నున్న billiard బంతిని అందుకొను పొడుగాటి పొగటూస్త్రము; ~ cloth, పొడుగాటి ముక్కలుగా తయారుచేసిన తెల్లని చీటి గుడ్డ; ~-clothes. & arch. -coats, వంటి బిడ్డ దుస్తులు; ~-distance, (of weather forecast) చాల రోజుల ముందుగా చేయబడినది; ~ field, ~ off or on (see below), also bowler కు వెనుక నున్న ఆట స్థలము; || ~ FIRM¹; ~ hand, మామూలు వ్రాత (opp. SHORThand); ~ hop, cricket లో గీతకు చాల ఇవతల నేలతాకు బంతి; (daddy-) ~-legs, పొడుగాటి కాళ్లు గల ఈగ; ~ off, on, bowler కు ఎడమ, ప్రక్క న వెనుక వైపున field చేయుచున్న ఆటకాడు; ~ pig, నరమాంస భక్షకులు నరమాంసమునకు పెట్టిన పేర్లకు నావికుల అనువాదము); || ~ pull, ఖాతాదార్లను రాబట్టుటకై కల్లు అంగళ్ల వాళ్లు మామూలు కొలతకు మించి ఇచ్చు మద్యము; ~ shanks, పొడుగాటి కాళ్లు గల ఉల్లంకి పిట్ట, దానివలెనే మూడు వ్రేళ్లతోకూడిన కాళ్లు గల పక్షి విశేషము; ~ stop, wicketkeeper కు వెనుక సూటిగా field చేయు ఆటగాడు. (vb) అక్కడ field చేయు; ~ wave (radio), ఇంచుమించు 800 మీటర్లు తరంగదైర్ఘ్యము గల; ~WISE (2) a., ~WAYS, ~WISE, adv. 11. n. దీర్ఘ వ్యవధి, దీర్ఘకాలము (shall see you before ~; shall not be away for ~; will not take ~, it is ~ since I saw him; at ~est, సాధ్యమైనంత దూరపు తేదీ చెప్పవలెననగా); సుదీర్ఘ కథనము (the ~ & the short of it, చెప్పగలిగినది చెప్ప వలసినది అంతయు, సారాంశము): దీర్ఘ స్వరము (~s & shorts ముఖ్యముగా సాంప్రదాయకమైన పద్యము); (circuit) ~s & shorts, పర్యాయముగా పేర్చెడి పొడుగు పొట్టి రాళ్లు; || = పేపర్ సెలవు.

long², adv. (~er, ~est). చాలకాలము వరకు (have ~ thought so; nor wants that little ~; so or as ~ as, transf. అయిన, అయినచో; be ~ doing, & prob. adj. తో adv. ను తారుమారు చేయుటవలన: in doing, చాలకాలముపట్టు, నెమ్మదిగా చేయు, as he was ~ finding it out, the chance was ~ in coming; not be ~ for this world, కొద్దికాలము మాత్రమే జీవించు నవకాశము కలిగియుండు; ~-liver, దీర్ఘకాలజీవి); చాలకాలమునకు(~ before, after, since, ago); కాలవ్యవధిని తెలుపు nn. తో కలిసి) చెప్పబడిన కాలమంతయు (all day ~, his life ~); (comp. with no, any, much, etc.) సూచింపబడిన నిమిషము తర్వాత (shall not wait any ~er; no ~er, ఇదివరకువలె అటువిమ్మట కాదు); ~-ago a. & n. చాలపూర్వము; ~-drawn, అనుచితముగా సాగదీసిన; ~-standing, చాలకాలమునుండి యున్న; ~-suffering n. & a., కోపకారణమును ఓర్పుతో సహించుట, అట్టి సహనముగల.

long³, v.i. అపేక్షించు, శీఘ్రముగా వాంఛించు. ~ING¹(1) n., ~ingLY² adv.

-long, suf. f. LONG¹; పర్యంతము దాక, వరకు; ఇది side ~, head ~ లలో -LING² ను తొలగించినది. END ~ f. ON endlangr adj. (orig. meaning ఈ చివరినుండి ఆచివర వరకు వ్యాపించిన) ఇంగ్లీషులో endwise అను నర్థమున ప్రయోగింపబడినది. అందువలన ~ను -ling కు రూపాంతరముగా తలంతురు.

longanimity, n. (rare) చిరకాలము సహించు ఓర్పు.

longeron, n. (usu. in pl.). విమాన చట్రములో ప్రధానమైన పరిని కమ్మి [F]

longeval, -gae-, a. చిరంజీవియైన, బహుకాల జీవియైన.

longevity, n. దీర్ఘాయుర్దాయము.

longi-, comb. form of L longus (పొడవైన) in scientific terms, as ~ caudate, పొడుగు తోకగల; ~ corn, పొడుగాటి స్పర్శశృంగములు (మీసములు) గల కుమ్మరి పురుగు లేదా పురుగు.

longitude, n. పొడుగు (now joc.); (geog.) Greenwich వంటి ఒక ప్రమాణిత మధ్యాహ్న రేఖనుండి ఏ ప్రదేశపు మధ్యాహ్న రేఖకైనను తూర్పు పడమరల 180° లకు గణింపబడిన ప్రాక్పశ్చిమ కోణీయ దూరము, రేఖాంశము (abbr. long.); (astron.) వసంత విషువద్బిందువునుండి ఒక ఖగోళము (నక్షత్రము) యొక్క, లేదా బిందువుయొక్క అక్షాంశ వృత్తపాదమునకు క్రాంతి వృత్తమున పూర్వాభిముఖ కోణీయ దూరము, ఖగోళ రేఖాంశము.

longitudinal, a. దైర్ఘ్యమునకు సంబంధించిన, దైర్ఘ్యములో; అనుదైర్ఘ్యమైన, నిడివిగా సాగిన; రేఖాంశ సంబంధమైన. ~LY² adv.

Longobard, n. = LOMBARD (1st sense).

long-shore, a. సముద్రతీరమున నుండు, కని పించు, పనిచేయు లేదా సంచరించునట్టి: ~-man, ఓడలకు బరువులెత్తువాడు, తీరమున చేపలువట్టుట మొ. వి చేయువాడు.

longue haleine, n. నిరంతర సుదీర్ఘ పరిశ్రమ అవసరమైన (పని మొ.) (esp. of books). [F]

longueur, n. పుస్తకములో సినిమాలో, లేదా నాటకములో విసుగుపుట్టించు భాగము (usu. pl.). [F]

loo, n., & v.t. పందెపు మొత్తమునకు అపరాధములు చెల్లించునట్టి మూడు లేదా అయిదు ముక్కలాట; ఈ అపరాధము (చెల్లింపవలసియుండుట); unlimited ~, అప్పటికున్న పందెపు మొత్తమునకు సమముగా అపరాధము చెల్లించవలసిన ఆట.

looby, n. అమాయకుడు, మూర్ఖుడు.

loofah, n. అనపమొక్క జాతికి చెందిన (ఉష్ణదేశములందు పెరుగు) ఒకజాతి మొక్క, రక్త

ప్రసరణమును ఉత్తేజపరచుటకై చర్మముమీద రుద్దుట కుపయోగించు ఆ మొక్క పండులోని సార.

look, v.i. & t., & n. 1. చూచు (*fair* etc. *to ~ at*, చూడచక్కని, చూచుటకు అందముగా కనిపించెడి; *~ before you leap*, తొందరపాటు పని మానుకో; *to ~ at him* etc., అతని ఆకృతినిబట్టి నిర్ణయించు; *will not ~ at*, నిరాకరించును, తిరస్కరించును). 2. పరిశీలించు, పరీక్షించు, (*~ed me through & through*; *~ a gift* HORSE[1] *in the month*; *~* one, *death*, etc., *in the face*, ధైర్యముగా ముఖాముఖి ఎదుర్కొను). 3. చూపులతో వెల్లడించు, బెదరించు, చూపు (*~ compassion, death, daggers*, etc.). 4. ఎవరు, ఏమిటి, ఎట్లు, మొ. వి చూపులతో పరిశీలించుట, నిర్ధారణ చేసికొనుట. 5. (fig.). మనస్సుతో అన్వేషించు (*let him ~ at home*); విచారించు, విమర్శించు (*when one ~s deeper*); శ్రద్ధవహించి ఆలోచించు (*way of ~ing at things*; *what I ~ at is the comfort of it*); జాగ్రత్తపడు, నిశ్చయము చేసికొను, చేయనాశించు; (*~ you*)!, చూడు, ఆలోచించుకో; *~ here !*, ఇదిగో, ఇటుచూడు; ఎదుటివాని దృష్టి నాకర్షించునట్టి, వానిని మందలించునట్టి సూత్రము; *~ sharp*, (orig.) గట్టి కాపలాపెట్టు, (now) త్వరపడు, ఉత్సహించు). 6. (Of things) ఏదో ఒక దిక్కుకు అభిముఖముగానుండు, ఏదో ఒకవైపు తిరిగియుండు, ఒకవైపునుండి కన్పించు (*towards, on to, into, down*, etc.). 7. ఒక ఆకృతి కలిగియుండు, కన్పించు, (*~ grave* etc.; *~*ING[2] a.; *~ a fool, every inch a king*, BLACK[1], BLUE[1]; *~ small*, నీచముగా బయటపడు; *~ alive!*, త్వరపడు; *~ well* or *ill*, ఆరోగ్యముగా, లేదా అనారోగ్యముగా కన్పించు, (also of things), ఒకవిధముగా కన్పించు; *~s to be*, కన్పించును; *~ as if*, అయినట్లు కనిపించు, నమ్మకము కలుగజేయు; *~ like*, ఉన్నట్లు, బెదరించునట్లు, ఆశపెట్టునట్లు, కన్పించు, as *it ~s like rain, he ~s like biting* or *winning*); ఉన్నట్లు కన్పించు; (*~s his age*, అతని వయస్సు ఉన్నది ఉన్నట్లు కనిపించును, *~ oneself again*, కోలుకొన్నట్లు కన్పించును). 8. *~-in*, ఎప్పుడో ఒకప్పుడు కన్పించుట, (sport) *will have a ~-in*, గెలుపు దరిదాపులకు వచ్చు, బహుశః గెలుచు; *~-ing-glass*, అద్దము, అద్దముఉకు పనికివచ్చు పాదరసపు కళాయివేసిన గాజుపలక; *~-out*, కనిపెట్టియుండుట, బయటికి చూచుట, (*keep a good ~-out*; *on the ~-out for* or *to* do), పరిశీలన స్థానము, కనిపెట్టియుండుటకై ఒకచోట నిలబెట్టబడిన మనిషి, దః ము, లేదా పడవ; కనుచూపు మేర దృష్టి, అదృష్టముమీది ఆశ; (*it's a bad ~-out for him*), స్వంతవిషయము; (*that is his ~-out*, ఆ విషయము అతడే చూసికొనవలయును); || *~-see* (sl.), పరిశోధన, పరీక్ష. 9. (With prepp.); *~ about* one, తన పరిసరములను పరికించు, పథకములు వేయుటకు వ్యవధికోసికొను; *~ after*, చూపులతో అనుసరించు, ఎదురుచూచు, పరిచర్యచేయు, శ్రద్ధవహించు; *~ down* one's *nose at* (colloq.), గూఢమైన అప్రియముతో చూచు; *~ for*, ఎదురుచూచు, ఆశించు, కనిపెట్టుకొనియుండు, వెదకు (*~ for* TROUBLE); *~ into*, (పెట్టె మొ. వాని) లోపల వెదకు, (పుస్తక పఠన)ములో మునుగు, పరిశోధించు; *~ on*, పరిగణించు, అపనమ్మకముతో చూచు; *~ over*, పరీక్షించు, గమనించకుండు, క్షమించు; *~ through*, (కిటికీ మొ. వానిద్వారా) చూచు, ముసుగు మొ. వానిద్వారా చూపులతో లేదా కపటి లోచూపుతో చొచ్చుకొనిపోవు, ఒకదానిద్వారా దృశ్యమానమగు (*his greed ~s through his eyes*); (పుస్తకము మొ. వాని ద్వారా) చూచు; *~ to*, ఆలోచించు, శ్రద్ధవహించు, జాగ్రత్తగానుండు, (*~ to your manners*; *~ to it that*), కాపలిడుంచు, ఒకరిపై ఆధారపడు, ఎదురుచూచు, నమ్మకొనియుండు, లక్షించు; *~ towards* (colloq.), ఒకరి ఆరోగ్యముకొరకు త్రాగు; *~ upon*, ఒక ప్రత్యేక భావముతో చూచు, (also with adv., as *favourably*), పరిగణించు. 10. (With advv.); *~ about*, కనిపెట్టియుండు, వెదకుచుండు, నలుదిక్కుల దృక్కులు ప్రసరించనిచ్చు; *~ ahead*, (పడవవాడు) కానెక్కడకు పోవుచున్నది చూచుటకై వెనుదిరుగు (esp. imperat.); *~ back*, వెనుకాడు (usu. w. neg.), గతస్మృతులపై మనను త్రిప్పు, ముందుకుపోవుట మాను (usu. w. neg.), మరల కన్పించు, వెనుకకు మరలించు, *~ down*, చూపుతో అధఃకరించు, చిన్నచూపుచూచు, (commerc.) ధరతగ్గు, *~ down (up)on*, ఒకరికంటె తన్ను తాను అధికునిగా ఎంచు; *~ forward to*, ఎదురుచూచు, (usu. with pleasure, also *with apprehension* etc.); *~ in*, ఎప్పుడో కొద్ది సేపుకన్పించు; *~ on*, కేవలము సాక్షిగా నుండు; *~*ER[1]-on n.; *~ on with*, మరొకరితో పాటు ఒకే సమయమున పుస్తకము మొ.వి చదువు; *~ out*, కిటికీ మొ. వానినుండి బయటకు చూచు, జాగరూకతతోనుండు, రావలసిన మనిషి కొరకు కళ్ళు తెరచుకొనియుండు, ఆపదలకు సిద్ధపడియుండు, ఒక దృశ్యభాగము కలిగియుండు, పరీక్షించి ఎన్నుకొను; *~ over*, ఒకరి తర్వాత ఒకరిని, లేదా ఒక భాగము తర్వాత మరియొక భాగమును పరీక్షించు *~ round*, ముఖ్యముగా కార్యాచరణ విధానము నిశ్చయించుకొనుటకై సాధ్యాసాధ్యములను పరీక్షించు; *~ through*, అన్వేషణ దృష్టితో చూచు (*~ed him through*), పూర్తిగా, లేదా వెంటవెంటనే పరీక్షించు; *~ up*, (esp. commerc.) ధరలో, లేదా ఐశ్వర్యములో పెరుగు, (నిఘంటువులో పదము మొ.వాని కొరకు) వెదకు, ఒకనిని సందర్శించు, కనులెత్తి చూచు (*~ up to*, గౌరవించు, పూజించు), *~* one *up & down*, ఎగదిగ చూచు, శ్రద్ధగా పరికించు; *~*ER[1] n., (ముఖ్యముగా)*చక్కని మనిషి (colloq.: also *good-~er*). 11. n. చూచుట, దృక్కోణము, చూపు (*a kind, scornful, ~*); (sing. or pl.) ముఖ భావ, వైయక్తిక ఆకృతి, (*good ~s*, అందము); (of things) తీరు, వైఖరి (*the place has a European ~*).

loom[1], n. దారము తీయు, లేదా బట్టలు నేయు యంత్రము, మగ్గము; పడవతెడ్డు పిడి.

loom[2], v.i., & n. 1. అస్పష్టముగా కనిపించు, మసకమసకగా తరచు అధికీకృతమయిన, లేదా భయంకరమయిన ఆకారములో కనబడు, (lit. & fig.; often *~ large* etc.). 2. n. సముద్రము మొ. వానినుండి కన్పించు మొట్టమొదటి అస్పష్టమైన భూమి ఆకారము.

loom[3], n. జలపక్షి జాతులు. *~*ERY(3) n.

loon[1], n. (Sc. & arch.). పోకిరి, సోమరి, మోటువాడు; పిల్లకాయ.

loon[2], n. జలపక్షిజాతులు; నీటికోడి, మానుగుడి కోడి మొ.వి.

loony, lu-, n. & a. (sl.). పిచ్చివాడు, పిచ్చిది,

esp. ~*-bin*. పిచ్చి ఆసుపత్రి.

loop¹, n., & v.t. & i. 1. తననుతాను దాటు వక్రరేఖచే నేర్పడిన బొమ్మ, వంపు గల దారము, లేదా చుచ్చు; తన్నుతాను దాటుచు ఆ దాటుచోట ముడివేయబడిన త్రాడు, లేదా దారముతో చేయబడిన ఉచ్చు, లేదా అక్షరణము; చేతి పిడిగా నుపయోగించు వలయము, లేదా వంపు తిరిగిన లోహపు ముక్క; (also ~*-line*), ప్రధాన మార్గమునుండి విడివడి మరల దానిలో కలియు రైలు, లేదా తంతి మార్గము; పైకి వచ్చినప్పుడు ప్రయాణికుడు తలక్రిందుగా ప్రయాణించు కేంద్రోద్గామి యైన రైల్వే వలయాకార భ్రమణము (~*-ing the* ~, పైకిలు త్రొక్కు-వాడు, వైమానికుడు చేయు అట్టి అద్భుతకృత్యము); (skating) ఒకేఅంచుతో తననుతాను ఖండించు వంపు: ‖~ Y² a. (sl.). 2. vb. (దారము మొ.వానిని) ఉచ్చుగానేర్పరుచు; ఉచ్చునడు, ఉచ్చులుగా నేర్పడు (esp. of LOOPER larvae); ఉచ్చుతో వలె మూసివేయు; ఉచ్చులతో కలిపికట్టు.

loop², n. (rare). = LOOP-HOLE.

looper, n. ఉచ్చువలె శరీరమును ముడుచు కొనుచు సాగు గొంగళిపురుగు మొ.వి; కుట్టు యంత్రము మొ. వానిలో ఉచ్చులువేయు సాధనము.

loop-hole, n., & v.t. 1. తుపాకి కాల్చుటకు వెలుపలికి చూచుటకు గాలి వెలుతురు రానిచ్చుటకు గోడలో ఏర్పరచిన సన్నని నిలువుకోత; నిర్గమన మార్గము, నిబంధనలు మొ.వానిని తప్పించుకొను ఉపాయము. 2. v.t. (గోడ మొ.వానిలో) నిలువుకోతలు కోయు.

loose¹, a. 1. బంధమునుండి, లేదా నిగ్రహము నుండి విముక్తమైన. 2. తన స్థానమునుండి పృథక్కరింపబడిన, పృథక్కరణీయమైన, (*come, get*, ~; *play* FAST² & ~); (chem.) విడిగానున్న, దేనితో కలియని; కొంత భాగము స్వతంత్రముగా వ్రేలాడుచున్న (esp. ~ *end*: *at a* ~ *end*, స్థిరమైన వృత్తిలేని); గట్టిగా బిగించని, మార్చుటకు అనువైన, (*have a* SCREW ~). 3. సడలిన, వదులైన, బిగుతుగాలేని (*with a* ~ *rein*, (lit. of riding & fig.) యథేచ్ఛగా; ~ *tongue*, వదరునట్టి, వాగుటకు అలవాటు పడిన; ~ *bowels*, అతిసార స్వభావముగల; ~ *clothes*; ~ *build* or *make*, వికారమైనఆకారము).4.గట్టిగాలేని,దట్టముగాలేని, కాని (~ *soil*, ~ *fabric*; ~ *order*, విశాలములైన అంతరములతోకూడిన సేనా వ్యూహము; ~ *handwriting*, వంకర టింకరగా నున్న; ‖~ *play* or *game*, ఆటగాండ్రు పరస్పరము కలిసియుండని football ఆట). 5. (Of statements, ideas etc.) కచ్చితముకాని, అస్పష్టమైన, అయోమయమైన, అసమంజసమైన; (అనువాదము) మూలానుసారికాని, మూలవిధేయముకాని; (శైలి) వ్యాకరణ విరుద్ధమైన; (of agent) ఆషామాషీగా పనిచేసెడు (~ *thinker*). 6. (crick.). ~ *bowling*, కచ్చితముగా తగుల వలసినచోట నేలకు తగులని విధమైన, ~ *fielding*, లక్ష్యములేని, అయోమయమైన. 7. నైతికముగా దుర్బలమైన, అవినీతి పూర్వకమైన, బాధ్యతారహితమైన మాట, లేదా పని, (~ *fish*, నీతిలేని వ్యక్తి, వ్యభిచారి; *on the* ~, త్రాగి తందనాలాడు). 8. ~ BOX²; ~*-leaf*, (of ledgers, notebooks, etc.) వేరుచేయుటకు వీలుగా విడివిడి కాగితములతోకూర్చిన; ~-, ~*ly*, as ~*-flowing*, *-fitting*. ~LY² adv., ~NESS n., loosISH¹(2) a.

loose², v.t., & n. 1. విడుదలచేయు, స్వేచ్ఛగా వదలు, మనోనిగ్రహము పోగొట్టు (*wine* ~*d his tongue*); (ముడి, సంకెళ్ళు, లక్క-సీలు, జట్టు) ఊడదీయు, విప్పు; లంగరు వదలివేయు, (బాణము)వేయు, వదలు, (abs.) ఒకనిపై తుపాకి కాల్చు; సడలించు (now only in ~ *hold*). 2. n. బయటకు పోవు దారి, స్వేచ్ఛాభివ్యక్తి, (*give* ~ or *a* ~ *to* one's *feelings* etc.); ‖ఆషామాషీ ఆట (see prec.).

loosen, v.t. & i. సోరుజారు; వదులుచేయు, వదులగు; మలావరోధమునుండి ప్రేగులను సడలించు, గొంతు అర్చుకొనిపోవుటనుండి దగ్గు తెచ్చుకొను; క్రమశిక్షణ మొ.వానినిసడలించు.

loosestrife, n. ఒకానొక ఓషధి యొక్క రెండు రకములు (*golden* or *yellow*, & *red* or *purple* or *spiked*, ~).

loot, n., & v.t. & i. 1. శత్రువునుండి తీసికొన్న సామగ్రి, దోపిడిసొత్తు; కొల్లసొమ్ము, అధికారి అక్రమముగా ఆర్జించిన ఆదాయము. 2. vb. దోచు, కొల్లగొట్టు, (city etc., or abs.), కొల్లగొనిపోవు. ~ER¹ n.

lop¹, n., & v.t. & i. చెట్ల చిరుకొమ్మలు, లేదా రెమ్మలు (~ & *top*, ~ & *crop*, అందముగా కత్తిరించిన కొమ్మలు రెమ్మలు). 2. vb. కొమ్మలు రెమ్మలు (అరుదుగా చెట్టు పైభాగము) కత్తిరించు, కొమ్మలు కత్తిరించి మోడుగాచేయు (often *off, away*). ~*-pings* [-ING¹(2)] n. pl.; (మనిషి కాలు, చేయి లేదా తల) నరకివేయు; నరుకు, దెబ్బలు వేయు.

lop², v.i. & t., & n. 1. వదులుగా వ్రేలాడు; చెవులు వ్రేలవేయు; తల వ్రేలవేసికొను, ఊరక తిరుగు, తారాడు; = LOPE; ~*-ears*, క్రిందికి వ్రేలాడు చెవులు; ~*-ear*-ED² a.; ~*-ear*, ఒకరకము సీమకుందేలు. ~pY² a. 2. n. వ్రేలాడు చెవులుగల సీమకుందేలు.

lop³, v.i., & n. 1. (నీరు) చిన్నచిన్న అలలుగా విరుగు. 2. అట్లు అలలు అలలుగా విరుగుచున్న జలప్రవాహము.

lope, v.i., & n. (ముఖ్యముగా జంతువులు) పెద్ద అంగ(తో పరుగెత్తు).

lopho-, comb. form of Gk *lophos* (కొన), in scientific wds as: ~*dont*, దంతముల కొనలు అడ్డముగా చీలియుండు (జంతువు), కటకదంతి; ~ *branchiate*, కుచ్చులవంటి పువ్వార (మొప్ప)లుగల (చేప).

lopsided, a. రెండవవైపుకంటె ఒకవైపు క్రిందుగా, లేదా చిన్నదిగానున్న; సమతూకములేని. ~LY² adv., ~NESS n.

loquacious, a. అధికముగా మాట్లాడునట్టి; (of birds, water) (కిలకిల, జలజల) అస్పష్ట ధ్వనులు చేయునట్టి. ~LY² adv., ~NESS, loquACITY, nn.

loquat, n. దక్షిణ Europe, Australia మొ. చోట్ల పెంచబడుచున్న ఒకానొక చీనీ, జపానీయ వృక్షము, దాని పండు. [Chin.]

loquitur, v.i. 3 sing. pres. (abbr. *loq.*). (రంగస్థల నిర్దేశము, లేదా పాఠకునకు చేయు ప్రకటనవలె తన పేరు చెప్పుకొని) మాట్లాడును. [L]

‖ **lor, lor'**, int. గా ఉపయోగించు LORD యొక్క రూపము (vulg.).

loral, a. Of the LORE².

lorcha, n. చట్రము ఐరోపీయ రూపములోను త్రాళ్ళు (మోకులు) చైనీయ పద్ధతిలోను గల ఓడ.

lord, n. & int., & v.i. & t. 1. ప్రభువు, పరిపాలకుడు, ముఖ్యుడు, యువరాజు, సర్వాధికారి (*our sovereign* ~ *the King*; ~*s of*

creation, మానవజాతి, also joc. పురుషులు as opp. women): (poet.) స్వంతదారుడు, స్వామి (~ *of few acres*, cf. *landlord*); ఒక వృత్తిలో ప్రముఖుడు (*the cotton ~s*; cf. *king*). 2. భూస్వామ్య యజమాని ప్రభువు (MESNE ~; ~ *of the* MANOR; ~ PARAMOUNT). 3. (poet. & joc.. భర్త (also ~ *& master*). 4. (astrol.) ప్రబలమైన గ్రహము. 5. (Usu. *the L~* exc. in voc.; also with *God*), భగవంతుడు; (*L~ knows who, how*, etc. ఎవరో ఏమో ఆ దేవునికే తెలియును; *L~ have mercy*; *L~ bless me* or *us* or *my soul* or *you*, excl. of surprise etc.; also *L~!* alone as excl.); క్రీస్తు (*the* or more usu. *our L~*; *in the year of our L~*, క్రీస్తుశక వత్సరములో; *L~'s day*, ఆదివారము); *L~'s prayer*, the *Our Father*; *L~'s supper*, ప్రభువు భోజనము; *L~'s table*, క్రైస్తవ సభావేదిక. 6. ప్రభువు, జమీందారు, ప్రభు బిరుదము పొందినవాడు; (*live, treat, like a ~*, గొప్పగా బ్రతుకు, గొప్పగా ఆదరించు; *drunk as, swear like, a ~*, అధికముగా; *L~ in waiting, of the Bedchamber*, సార్వభౌమ పరిచారకుడైన ప్రభువు (రాణి పరిపాలించునప్పుడు మొదటి బిరుదముతోను, రాజు పరిపాలించునప్పుడు రెండవ బిరుదముతోను పిలువబడును); (pl., *the L~s*), Parliament లోని లౌకిక పారలౌకిక విషయ నిష్ణులైన ప్రభువులు; (*House of L~s*, England లోని ఉన్నత శాసనసభ, ఈ సభ యందలి విశేషయోగ్యతలు గల సభ్యులతో ఏర్పరుపబడి అత్యున్నత న్యాయస్థానముగా పనిచేయు సంఘము). 7. (Also in full *L~s Commissioners*, రాజకార్యములందు నియుక్తులైన సంఘసభ్యులు; (*L~s of the Admiralty, Treasury*, etc.; *First L~*, ఆ సంఘాధ్యక్షుడు; *Civil L~*, నౌకాపరిపాలక సంఘములోని పౌరసభ్యుడు, opp. *Sea L~s*); *L~s of Session*, Scotland లోని *court of* SESSION న్యాయమూర్తులు. 8. అనేక అధికార సూచక బిరుదముల మొదటి మాట (*L~* CHAMBERLAIN, CHANCELLOR, *Chief Justice, High Commissioner; L~ Justice General, L~ Justice Clerk*, Scotland న్యాయస్థాన అధ్యక్ష ఉపాధ్యక్షులు. *L~ Lieutenant*, 1922 వరకు Ireland లోని రాజప్రతినిధి, ప్రతిదేశము లోను ప్రధాన శాంతి నిర్వాహకాధికారి, పౌర న్యాయమూర్తుల నియామకాధికారి; *L~ Rector*, Scotland University Court కు మూడేండ్ల కొకసారి ఎన్నుకోబడు గౌరవాధ్యక్షుడు; *L~* MAYOR; *L~ Bishop* క్రైస్తవమతాచార్యుని సంబోధన). 9. వ్యక్తి పేరులో భాగముగా పేరుకు ముందు చేర్చునది) marquis, earl, viscount, or baron; e.g. *Earl of*, or *L~, Derby*. 10. *My ~* (voc), duke, bishop, lord mayor supreme court judge లను తర్కించి పలికెడు గౌరవ సంబోధన. సంభాషణలో విడువదగిన పద్ధతి; *~s & ladies*, ఒక జాతి అడవి మొక్క, ~LESS a., ~LING[1](2), ~-oLATRY, nn. 11. vb. పెత్తనముచేయు (usu. in pass. *will not be ~ed over*; or with *it*, as *~ing it over his household*); ప్రభుస్థానమిచ్చు, ప్రభు బిరుదమునిచ్చు.

lordly, a. అహంకారము గల, గర్వము గల, గంభీరమైన, తిరస్కారదృష్టి గల; గొప్ప, దివ్యమైన, ప్రభుయోగ్యమైన, ప్రభుసంబంధమైన. ~INESS n.

lordosis, n. (med). వెన్నెముక ముందుపైపునకు విలువంపుగా వంగు వ్యాధి.

Lord's, n. London లోని Thomas Lord పేరిటి cricket ఆట స్థలము, M.C.C., English cricket సంస్థల కేంద్ర కార్యాలయము.

lordship, n. ఒక దేశముపై అధికారము, పరిపాలన, స్వామిత్వము; దేశము, సంస్థానము; ప్రభువ్యక్తి గౌరవవాచకము (*your ~*, తమరు: *his ~*, మరొక ప్రభువు); also joc. ఇతరులను గూర్చి జంతువులను గూర్చి కూడ ప్రయుక్తము.

lore[1], n. 1. (arch.). సిద్ధాంతము, సూత్రము; పాండిత్యము. 2. ఒక విషయమును గూర్చిన సంప్రదాయముల వాస్తవముల సమూహము (*ghost, bird, animal, fairy*, etc., ~).

lore[2], n. (nat. hist.). పక్షులలో కంటికి ముక్కుపై భాగమునకు; పాములలో కంటికి ముక్కురంధ్రములకు, నడుమనున్న పట్టీ వంటి భాగము.

lorgnette, n. పొడుగాటి పిడికి అమర్చిన కళ్ళద్దాలజోడు; నాటకములు మొ.వి చూచుటకుపయోగించు రెండద్దాల దుర్భిణి. [F]

loricate, a. (zool.). ఎముక, పట్టీలు, పొలుసులు మొ.వి రక్షణ కవచముగా గల.

lorikeet, n. Polynesia లోని తళతళలాడు రంగులు గల చిన్న చిలుక.

loriner, -iner, n. (hist.). గుర్రపు జీను మొ.వి చేయువాడు. (now only in title of a livery company).

loris, n. లంకకు చెందినట్టి రాత్రులు చెట్లపై సంచరించు, నాలుగు చేతులు గలిగిన తోకలేని సన్నని చిన్న స్తనంధయము; lemur జాతులు.

lorn, a. (poet. & joc.). దిక్కులేని, నిరాధారమైన, (often *lone ~*).

‖ **lorry**, n. నేల వరుసలో నున్న పొడుగాటి బల్లపరుపు పెట్టె; రైళ్ళలోను, tram లలోను ఉపయోగించు సరకుల బండి; సరకులు సైన్యము మొ.వి చేరవేయు మోటారుబండి.

lory, n. తళతళలాడు రంగుల రెక్కలు గల చిలుక జాతి పిట్ట. [Malay]

lose, v.t. & i. (*lost*). 1. కోల్పోవు, పోగొట్టుకొను, నిర్లక్ష్యము దుస్స్వభావము వియోగము వ్యాధి మొ. వానివలన ఆస్తి ప్రాణము గుణము అవయవము తండ్రి స్నేహితుడు మొ.వానిని పోగొట్టుకొను; *doctor ~s patient*, వైద్యుడు రోగిని బ్రతికించలేకపోవుట వలన గాని, ఆ రోగి మరొక వైద్యుని వద్దకు పోవుటవలన గాని అతనిని కోల్పోవు; ~*-patience*, one's *temper*, ఓర్పు పోగొట్టుకొను, కోపించు; ~ one's HEAD[1]; ~ one's HEART; ~HEART; ~*ground*, నిలద్రొక్కుకొనలేకపోవు, వెనుకకు తగ్గు, తగ్గు; *have lost my cold*, జలుబు పోయినది; ~ *interest*, (మనిషి) ఆసక్తి కోల్పోవు, (వస్తువు) ఆసక్తిజనకము కాకుండ పోవు; (pass.) మాయమగు, నశించు, చచ్చు, చచ్చియుండు, (*letter-writing is a lost art*; *the ship & all hands were lost*; *lost to sense of duty, shame*, etc., వాని వలన బాధితుడు కాని; *lost soul*, పతితుడు). 2. నష్టపడు, కీడ్పడు, అపాయము పొందు, వ్యవహారములో ధనాదులు కోల్పోవు (*the publisher lost by it*); *the army lost heavily*; *story does not ~ in the telling*, అతిశయమునే పొందినది). 3. కనుగొనలేక పోవు, చూడను అనుసరించను లేదా మనసా గ్రహించనులేకపోవు, (~ *a document*, one's *way, the thread of a discourse, a person* etc. under observation). 4. (కాలము,

అవకాశము, (శ్రమ) వృథా చేయు, (pass. *be lost upon,* ఎదుటివానిని కదలించలేక పోవు లేదా వాని దృష్టిని ఆకర్షించలేక పోవు). **5.** సంపాదించలేక పోవు, పట్టుకొనలేకపోవు, చూడలేకపోవు, వినలేక పోవు (~ one's *train, a legacy, a word* or *remark, a fox*). **6.** (పందెము)ఓడిపోవు, (ఆట, యుద్ధము, వ్యాజ్యము, (or abs.) లో). ఓటమి పొందు; (*losing battle, game,* ఓటమి తప్పనిసరిగా తోచునది; *cannot play a losing game,* ధైర్యము పట్టుదలలు కోల్పోవును); (ప్రతిపాదన) నెగ్గించ లేకపోవు. **7.** నష్టపరుచు, (*will ~ you your place*); (refl. & pass.) దారితప్పి పోవు, లీనమైపోవు, ఊరుపేరు లేకయుండు; || *losing* HAZARD. losABLE a.

|| **losel,** n. (arch.). పోకిరి, తుంటరి, పనికి మాలినవాడు.

loser, n. కృదర్థములలో; ముఖ్యముగా పరాజితుడగు, నష్టపడు; *good ~,* ఆట మొ. వానిలో ఓడియు నిస్పృహ చెందనివాడు, కోపించనివాడు; పందెము మొ. వానిలో ఓడెడు మనిషి, గుర్రము మొ.వి; || (billiards) losing HAZARD.

loss, n. కోల్పోవుట, లేదా పోగొట్టుకొనుట (see LOSE); కోల్పోయిన మనిషి, వస్తువు, లేదా మొత్తము (CUT² *a* or *the ~*); కోల్పోవుటవలని హాని, అసౌకర్యము (person etc. *is a great, no little,* etc., ~, ఆ నష్టము పెద్ద దెబ్బ, కొంచెపు నష్టము); PROFIT¹ & ~; *at a ~* (*for, to discover,* etc.), కలవరపడిన, తప్పుచేసిన; *~ *leader,* కొనుగోలుదారులను ఆకర్షించుటకై నష్టమునకు అమ్మిన వస్తువు.

löss (G), n. = LOESS.

lost. See LOSE.

lot, n., & v.t. **1.** సరకులను పంచుకొనుట లేదా ఉద్యోగులను ఎన్నుకొనుటలోను అదృష్ట నిర్ణయము చేయుటకై ఉపయోగించు వస్తువర్గములో నొకటి, కొయ్యముక్క, గడ్డిపరక మొ.వి (now only in *draw, cast, ~s,* usu. *between, for, who,* etc., & in *throw* or *cast in* one's *~ with,* ఒకరి అదృష్టము పంచుకొను); నిర్ణయించుటలోని ఈ పద్ధతి (*the ~, by ~*); ఈ పద్ధతిలో జరిగిన ఎంపిక (*the ~ fell upon me*). **2.** అదృష్టవశాత్తు లభించినది, భాగము (*have no part nor ~ in*); భాగధేయము, భాగ్యము, స్థితి, (*the ~ falls to me, it falls to my ~, it falls to me as my ~ to do*). **3.** || సుంకము, బాకీ, (SCOT¹ & ~) **4.** భూఖండము, వంతు. **5.** ప్రత్యేకముగా అమ్మజూపిన వస్తువు, లేదా వస్తువర్గము, వేలములోని ఒక కూటు, (*bad ~,* చెడ్డపేరు గలవాడు, దుర్మార్గుడు). **6.** ఒకే జాతికి చెందిన, లేదా ఏదోవిధముగా కూడియున్న మనుష్యుల, లేదా వస్తువుల సంఖ్య, లేదా రాశి (*the ~,* మొత్తము సంఖ్య, లేదా రాశి); (colloq.) ఆలోచించదగిన సంఖ్య, లేదా మొత్తము, ఎక్కువ భాగము (also in pl., *has ~s of friends*). **7.** v.t. అమ్మజూపు భూమి భాగములుగాను సరకు కూటులుగాను విభజించు.

loth. See LOATH.

Lothario, n. (pl. *~s*). వ్యభిచారి, పోకిరి (Rowe వ్రాసిన *Fair Penitent* లోని ఒక పాత్ర).

lotion, n. గాయము నయముచేయుట, చర్మవ్యాధి చికిత్స, ముఖవర్చస్సు పెంచుట మొ. వానికై ధావనమున కుపయోగించు ద్రవ రూపమైన ఔషధము.

lottery, n. టిక్కెట్లు కొన్నవారిలో కొందరికి అదృష్టము ఆధారముగా బహుమతులు పంచిపెట్టు పద్ధతి, ప్రచారయిక; *~-wheel,* టికెట్ల మీది సంఖ్యలతో సరియైన సంఖ్యలను కలగలుపు చేయుట కుపయోగించు పెట్టెతో కూడిన చక్రము; (fig.) తెక్క ప్రకారము నిర్ణయించరాని విషయము (*life, marriage, is a ~*).

lotto, n. lottery లో వలె సంబర్లలియు ఒక అదృష్టపు ఆట. [It]

lotus, n. విలాసవంతమైన స్వాప్నికతను వాస్తవిక జీవితముపట్ల అనాసక్తిని కలిగించునదిగా Greek పురాణములలో పేర్కొనబడిన మొక్క; (*~-eater,* అలస విలాస లాలసుడు; *~ eating* a. & n.); Egypt, Asiaలలోని పద్మము; *~-land,* విలాసభూమి.

loud, a. & adv. **1.** గట్టిగా కన్పించు, పెద్ద ధ్వనిగల; (*~ speaker,* (naut.) *~ hailer,* విద్యుచ్ఛక్తి ప్రచోదనలను కొంత దూరమువరకు వినిపించునంత పెద్ద ధ్వనులుగా మార్చు పరికరము, లౌడ్‌స్పీకర్); అరుచు, ధ్వనిచేయు; (of colour, dress, pattern, manners) అధిక ప్రసంగియైన, స్ఫుటముగా కన్పించు, తళతళలాడు. *~*EN⁶ v.i., *~*ISH(2) a., *~*LY² adv., *~*NESS n. **2.** adv. బిగ్గరగా (*don't talk so ~; laughed ~ & long*); *~*-SPOKEN.

lough, n. సరస్సు, సముద్రపుకయ్య. [Anglo-Ir.]

Louis, n. (pl. *Louis*). పెక్కుమంది French రాజుల పేరు; *louis* or *louis-d'or,* పదమూడవ లూయీనుండి పదునారవ లూయీవరకు చెలామణిలో నుండిన ఇంచుమించు 20 ఫ్రాంకుల విలువగల బంగారు నాణెము; *~ Treize, Quatorze, Quinze, Seize,* ఆయారాజుల పరిపాలన కాలములందలి గృహోపకరణశైలి విశేషములు.

loung|e, v.i. & t., & n. **1.** సోమరిగాతిరుగు, పచారుచేయు; వ్రేలబడు, ఒరగు, ఆనుకొను; ప్రొద్దుపుచ్చు (intr. & *~e away time* etc.). *~*ER¹ n., *~*ingLY² adv. **2.** సోమరిగా ప్రొద్దుపుచ్చు కాలము, చోటు, వసారా మొ. వి; (*~e-lizard,* sl., హోటలులలో ఊసుపోక నృత్యములలోపాల్గొనుట వృత్తిగా స్వీకరించిన నర్తకి); ఇంటిలో కూర్చొని ముచ్చటలాడుకొను గది; సోఫా, లేదా పడక కుర్చీ. || *~e suit,* పురుషులు పగటిపూట ధరించు సూటు.

lour, lower, v i., & n. **1.** కోపముతో చూచు, బొమముడివేయు, చిరచిరలాడు, (*on, upon at*); (of clouds, sky, storm) నల్లగా భయంకరముగా కన్పించు, ముంచుకొనివచ్చు, భయముగొల్పు *~*ingLY² adv. **2.** n. చిరాకుపడుట, బొమముడి వేయుట, చిరచిరలాడుట. (ఆకాశము మొ. వి.) మూసికొనియుండుట, ముసురు. *~*Y² a.

louse, n. (pl. *lice*). మానవ శరీరమునకు వెంట్రుకలకు పట్టు పరోపజీవియగు పురుగు, పేను; పరోపజీవులైన రకరకాల నన్నని జంతువులు, పశులు, చేపలు, మొక్కలు; *~-wort,* చిత్తడినేలలో పెరుగు ఎరుపు గులాబి రంగు పూలుగల ఒకజాతి మొక్క. lousY² a., (also sl.), విసుగుపుట్టించు; పుష్కలముగా డబ్బుగల. lousiNESS n.

lout¹, n. మోటువాడు, పల్లెటూరివాడు. *~*ISH¹ a., *~*ishLY² adv., *~*ishNESS n.

lout², v.i. (arch.). నమస్కరించు; వందనము చేయు.

louver, -vre, n. లోపలిపొగ బైటకి పోవుటకు బయటిగాలి లోనికి వచ్చుటకు వీలుగా ప్రక్క కంతలతో గది కప్పుమీద నిర్మించిన విలువంపు

మూతగల గోపురమువంటి కట్టడము, పొగ గూడు; (pl., also *~-boards*), గాలి లోనికి వచ్చునట్లు వానజల్లు పడకుండునట్లు పటవాలుగా ఒకదానిపై నొకటిగా అమర్చిన గాజుపలకల కూర్పు. louverED^2 a.

Louvre, n. *The* ~, Paris లో పూర్వపు రాజభవనము, ఇప్పటి కళాప్రదర్శనశాల. [F]

lovab|le, a. ప్రేమించదగిన, స్నేహపాత్రమైన. ~LY^2 adv., ~leNESS n.

lovage, n. ఒకజాతి మొక్క, శాక విశేషము.

love^1, n. 1. ప్రేమ, అనురాగము, ప్రీతి, మోహము, వాత్సల్యము, ప్రేమతోకూడిన భక్తి (*of, for, to,* or *towards* person, *for* or *to* thing; *give* ~, ప్రేమ సందేశమిచ్చు; *send* one's ~ *to*, ప్రేమ సందేశము పంపు; *for the ~ of*, ఒకరిమీద (ఒట్టు పెట్టుట); *for ~ or money*, ఏ విధముగానైనను, esp. *cannot get it* etc. *for ~ or money*; *labour of ~*, తన ఆనందము కోసము మరొకరి ప్రేమకోసము చేయు పని; *there's no ~ lost between them*, వారికి పరస్పరము పడదు; *play for ~*, పందెము కొరకు కాక వినోదముకొరకు జూదమాడు). 2. స్త్రీ పురుష ప్రేమ, ప్రేమికుల అనుబంధము, సాహిత్య విషయకమైన ప్రేమ భావము, మూర్తిమంతమైన ప్రేమ భావము, (మన్మథుడు, రెక్కలుగల దిస్సమొల శిశువు, (in pl.) ప్రేమకు సంకేతములైన శిశువులు), (*in ~*, ప్రేమచే ఆవహించబడిన; *in ~ with*, ఒకరిపై ప్రేమగల, (also transf.) ఒక వ్యాపారము, వస్తువు మొ. వానియందు అనక్తిగల; *fall in ~*, ప్రేమలోపడు, ప్రేమించు; *all's* FAIR^2 *in ~ & war*; *~ in a cottage*, పేదపెళ్లి; *make ~*, ఎదుటివారి ప్రేమ సంపాదించుటకై ప్రయత్నించు; ~-makING^1 n.). 3. ప్రేమపాత్రమైన వ్యక్తి, ప్రియమైన వ్యక్తి, (esp. of woman, ప్రేయసి, ప్రియురాలు, cf. LOVER; ~Y^3 n.; *my ~*, భార్యాభర్తల పరస్పర సామాన్య సంబోధన); (colloq.) ఆహ్లాదకరమైన వ్యక్తి, చక్కని వస్తువు (*he is an old ~; what ~s of teacups!*). 4. (ఆటలలో) score లేమి, శూన్యము, (*~ all*, ఏ పక్షమునకును point లేదు; *~ game*, ఓడిపోయినవానికి ఒక్క point కూడ లేని ఆట). 5. *~-affair*, ప్రేమ కలాపము; *~-apple*, టొమాటో (పూర్వపు పేరు); *~-begotten*, స్త్రీ పురుషుల అక్రమ సంబంధము వలన కలిగిన సంతానము; *~-bird*, జంటలో ఒకటి చనిపోయిన రెండవది వియోగముచే క్రుంగి కృశించు (చిలుక జాతికి చెందిన) చిన్న పిట్ట; *~-child*, స్త్రీ పురుషుల అక్రమ సంబంధమువలన కలిగిన సంతానము; *~-feast*, ఆది క్రైస్తవుల సౌభ్రాత్ర సూచకమైన విందు, దీనిని పోలిన Methodist ఆచారము; *~-in-a-mist*, ఒక జాతి (పెద్ద జిలకర, సోపు) పూవు; *~-in-idleness*, ఒకానొక పుష్పము; *~-knot*, ఒకరకము రిబ్బను ముడి; *~-letter*, ప్రేమ లేఖ; *~-lies-bleeding*, ఉద్యానవన లత; *~lock*, చెక్కిటగాని నుదుటగాని పడు ముంగురులు; *~lorn*, విరహతాపము గల, వియోగ విధురమైన; *~-match*, ప్రేమ వివాహము; *~-philtre*, వలపుమందు; *~-seat*, పడక కుర్చీ, ఇద్దరు కూర్చొను సోఫా; *~sick*, విరహతాపము గల; *~-song*, ప్రేమగీతము; *~-story*, శృంగార రసప్రధానమైన నవల, వాస్తవ ప్రేమగాథ; *~-token*, ప్రేమ కానుక. ~WORTHY a., ~worthiNESS n.

love^2, v.t. & i. ప్రియముగా నెంచు, ప్రేమగా నుండు, ప్రేమ కలిగియుండు, అపేక్ష కలిగియుండు, (*~ me, ~ my* DOG^1; *Lord ~ you!*, ఒకని తప్పు మొ.వానిపై ఆశ్చర్య సూచక వచనము; *~* one's *love with an A, a B*, etc., ఒక క్రీడా విధానము); ప్రేమించు, వదలకుండు, రమించు, భోగించు, మరగియుండు, అభినందించు, సంతోషించు (life, honour, comfort, golf, *doing*, virtue, man who knows his own mind, etc.); (w. inf.) అభిలషించు (*children ~ to ape their elders*); (colloq.) ఇష్టపడు, ఆనందించు, (*he simply ~s to find mistakes; will you come?—I should ~ to*).

Lovelace, n. వ్యభిచారి, రసికుడు (Richardson వ్రాసిన *Clarissa Harlowe* లో ఒక పాత్ర).

loveless, a. ప్రేమించని; ప్రేమించబడని. ~LY^2 adv., ~NESS n.

lovel|y, a. & n. ఆకర్షణీయముగా, లేదా అభినందనీయముగా సుందరమైన; *నైతికముగా మనోహరమైన; (colloq.) రమ్యమైన, అతిప్రసన్నమైన, మనోరంజకమైన; (n., sl.) చక్కని యువతి. ~ILY^2 adv. (rare), ~INESS n.

lover, n. ప్రియుడు, ప్రణయి (*it was a ~ and his lass*), (pl.) ప్రేమికుల జంట; ప్రియుడు, విటుడు; (ఒక వస్తువు, క్రియ లేదా భావము మొ.) ప్రశంసకుడు, భక్తుడు; *~s' knot*, LOVE^1-knot. ~LESS a., ~LIKE, ~LY^{1,2}, aa. & advv.

loving, a. ప్రేమించు, అపేక్షగల, (*our ~ subjects*, రాజప్రకటన పద్ధతి; *your ~ friend*, etc., లేఖ ముగించు పద్ధతి; ప్రేమ ద్యోతకమైన, లేదా ప్రేమజన్యమైన (*~-cup*, విందులో ఒకరికొకరు అందించుకొను పెద్ద పానపాత్ర; *~-kindness*, మెత్తని మనసు. ~LY^2 adv., ~NESS n.

low^1, a. & adv. (*~er, ~est*, as aa. & advv.), & n. 1. ఎక్కువ ఎత్తు లేని, ఎత్తు కాని లేదా పొడుగు కాని, (*~ house, forehead, stature*; మనుష్యుల విషయమున ప్రయుక్తము కాదు); *~ dress*, మెడ, భుజములలో కొంత భాగము, రొమ్ము కనిపించునట్లుండు ఉడుపు, *~ neck*; *~ relief*, ఉబ్బెత్తుతక్కువగల చిత్రము, నకషణము). 2. భౌగోళిక స్థితిలో మెరకకాని (*Low Countries*, నెదర్లాండ్స్; *Low* GERMAN^2, DUTCH; *Lower Egypt* etc.; *~ moon* etc., దిక్చక్రమునకు చేరువగానున్న; *~ tide* or *water*, ఆటులో సముద్రపు మట్టము, మిక్కిలి ఎక్కువ ఆటు కాలము; *~-watermark*, ఆటులో మిక్కిలి ఎక్కువ తగ్గిన నీటిమట్టపు గుర్తు, & fig.; *in ~ water*, డబ్బు లేకుండ). 3. తక్కువ స్థానములో, లేదా స్థితిలోనున్న (*the ~er orders* or *classes*; *~ birth*; *high & ~*, ప్రతిఒక్కరు). 4. ఉన్నతము కాని, సాధారణమైన, ఉదాత్తము కాని, నాగరికముకాని, సుసంఘటితము కాని; అల్పమైన, నీచమైన, హీనస్థితికి వచ్చిన, ముతక, అసభ్యమైన, (*~ cunning*). 5. పుష్టిలేని, పుష్టికరము కాని, పోషణలోప సూచకమైన, శక్తిలేని, అణచబడిన, నిబిడముకాని, (*~-condition, diet, fever*; *~ spirits*; ~-spiritED^2 a.). 6. పరిమాణమునుబట్టి గాని, అంశమునుబట్టి గాని తక్కువమొత్తము గల (*~ price, wages, rates, temperature*; *have ~ opinion of*, గొప్ప అంచనా వేయకుండు; *at ~est*, సాధ్యమైనంత అత్యల్పమైన మొత్తము చెప్పవలెనన్న; *~ latitudes*,

భూమధ్యరేఖకు దగ్గర). 7. (Of sounds) కర్కశము ఉదాత్తము కాని, మందకంపనముల వలన కలిగిన, (also) ప్రబలము కాని, బిగ్గరగా కాని. 8. దాదాపు అయిపోయిన, ఖాళీ అయిన (ద్రవము, పాత్ర, సామగ్రి, esp. fig. పర్సు, డబ్బు (often *run* ~). 9. ఇటీవలి (chiefly in compar. & superl.; *belongs to a ~er date*). 10. (Also *~-church*) మతాచారములకు ఆచార్యులకు కర్మకాండకు తక్కువ స్థాన మిచ్చునది; (*Low Church*, England లోని క్రైస్తవులలో పై భావములు గల వర్గము; *Low Churchman*, ఆ వర్గ సభ్యుడు). 11. ఆరోగ్యములో భాగ్యములో, లేదా స్థితిలో క్రిందికి తెచ్చు, అణచు, తక్కువ చేయు; *lay ~*, పడగొట్టు; *lie~*, సాగిలబడు, నక్కియుండు; నశించు, నీచపడు; కదలక మెదలక యుండు, ఉలుకక పలుకక యుండు, తొలగియుండు; సమయము కొరకు వేచియుండు; BURN[2] ~. 12. *~brow* (colloq.), గొప్ప మేధావి, సంస్కారవంతుడు కానివాడు (opp. HIGH-*brow*); *~ browed*, lit., also (of rocks) ముందుకు వంగియున్న, (of buildings etc.) ఎత్తు తక్కువ ద్వారముగల, చీకటిగానున్న; *~ celebration* of Eucharist, మేళములు, మతగురువులు లేనిది; *~ comedian*, ప్రహసనములలోని నటుడు, *~-down*, నీచమైన, అల్పమైన, అగౌరవకరమైన; **~-down* n. (sl.), వాస్తవ విషయములు, లోపలి వర్తమానము || *~er boy*, ప్రాథమిక పాఠశాల బాలుడు; *~er* CASE[2]; *~er chamber*, = *~er House*; *~er critic(ism)*, పాఠరూపమైన తాత్పర్యరూపమైన విమర్శ; *~er deck*, ఓడలో సామాను వేయు భాగముపైని అనంతరభాగము (|| *the ~er deck*, నౌకాదళమునందలి, లేదా ఓడ యందలి చిన్న అధికారులు, నావికులు); *~er Empire*, అనంతర రోమక సామ్రాజ్యము, usu. Constantine నాటినుండి; *~er House*, శాసనసభలో క్రింది శాఖ, e.g. House of Commons; *~er school*, in public schools, usu. ఐదవ ఫారమునకు క్రింది ఫారములు; *~er world*, భూమి, (also) నరకము; *~land*, (usu. pl.) పల్లపు ప్రదేశము, adj. అట్టి ప్రదేశమునకు సంబంధించిన, అట్టి ప్రదేశములోని; *Lowlands*, Scotland లోని మిట్టప్రదేశములకు తూర్పున దక్షిణమున గల పల్లపు ప్రదేశములు; LowlandER[1](4) n.; *Lowland* (adj.), దానియొక్క, అందులోని; *~*LATIN; *~ life*, క్రిందివర్గముల వారిది; *~*livED[2] a.; *~*MASS[1]; *~ pitch*, తక్కువ స్థాయి, లేదా తక్కువ స్వరము; కొంచెము ఏటవాలుగా పైకి లేచిన ఇంటి కప్పు; *~*-pitchED[2] a.; *~*PRESSURE; *Low Sunday, Week*, Easter దినము తర్వాతిది, తర్వాతి వారము. *~*-WING; *~*erMOST, *~*ISH[1](2), aa., *~*NESS n. 13. adv. క్రింది స్థాయిలో, నీచస్థితిలో, క్రింది స్థాయికి, నీచస్థితికి (*hangs ~*; *aim* or *shoot ~* or *~er*; *tackle ~* in football, నడుముకు క్రింది ఎత్తులో బంతి పట్టుకొనుట; *bowed ~*; *never fell so ~ as that*; నాసిరకపు తిండిమీద (*live ~ for a time*); కొద్ది పందెముల కొరకు (*play ~*); కొద్దిగొంతుతో, లోస్వరముపై, లోస్వరముగా, (*talk ~*; *cannot get so ~*); (of date) ఆలస్యముగా (*find it as ~ as the 18th century*); *~-born*, నీచజన్మ గల; *~-bred*, సంస్కారములేని; *~ down*, చాల క్రింద, నీచమైన అనుదాత్త మార్గములో (esp. *play it ~ down*, or *~*, *upon*, నీచముగాచూచు). 14. n. క్రిందిది; తక్కువ వాయుపీడనము గల ప్రదేశము; తక్కువ స్థానము, లేదా సంఖ్య.

low², v.i. & t., & n. 1. (ఆవు) అరచు, అంభా అను; అట్టి ధ్వనితో చెప్పు, పలుకు. 2. n. ఆవు అరపు, అంభారవము.

lower¹, v.t. & i. క్రిందికి దించు, వదలిపెట్టు; (naut., abs.) పడవను దిగువకు పోనిమ్ము, తెరచాప మొ.వి క్రిందికి దించు, (freq. *~ away*); ఎత్తు తగ్గించు; మునుగు, దిగు, దిగజారు; ధర మొ.వి తగ్గించు, తగ్గు; నిబిడతలో గాని స్థాయిలోగాని తగ్గు; తక్కువచేయు, అవమానించు; శరీర దార్ఢ్యము తగ్గించు (*a ~ing diet*).

lower². See LOUR.

lowl|y, a. & adv. 1. మనస్సులో వర్తనలలో పరిస్థితిలో తక్కువదైన, వినయముగల, నిష్కపటమైన. 2. adv. వినయముగా, నమ్రముగా. *~*ILY[2] adv., *~*INESS n.

loxodrom|ic, a. & n. ఐమూలగా, లేదా RHUMB రేఖ మీదుగా చేయు నౌకాయానమునకు సంబంధించిన; (n.) మధ్యాహ్నరేఖలపై ఐమూలగా గీయబడిన రేఖ] లేదా సూచిక. *~*ICS n.

loyal, a. & n. 1. కర్తవ్యము, ప్రేమ లేదా బాధ్యతపట్ల సత్యసంధత గల, విశ్వాసము గల (*to*); ప్రభువు, ప్రభుత్వము, లేదా మాతృదేశము పట్ల భక్తిగల; రాజుపట్ల, రాజకుటుంబముపట్ల అభినివేశముతో శ్రద్ధాసక్తులుగల; భక్తివిశ్వాసములు చూపునట్టి. *~*ISM(3), *~*IST(2), nn., *~*IZE(3) v.t., *~*LY[2] adv. 2. n. విపరీత పరిస్థితులలో సైతము భక్తివిశ్వాసములు విడువనివాడు.

loyalty, n. విశ్వాసపాత్రమైన స్వభావము, ప్రవర్తన.

lozenge, n. తిర్యక్సమాంతర సమచతుర్భుజము, RHOMB, చీట్లపేకలో డైమను ఆకారము, ముఖ్యముగా రాజదూతలు భుజముపై ధరించు చిహ్నము; కన్యలు, వితంతువులు భుజముపై ధరించు ముద్రిక; అట్టి ఆకృతిలో సానబట్టిన వజ్రముఖము; (orig. అట్టి ఆకృతి గల) పంచదార పాకము; మందు, మాంససారము, మొ. వానితో చేసిన, నోటిలో కరగిపోవు చిన్న బిళ్ల; డైమన్ ఆకారముగల, కిటికీ మొ. వాని గాజుపలక.

lozenged, a. ఏకాంతర వర్ణములుగల డైమన్ ఆకారపు పలక (బిళ్ల)లతో కూడిన; డైమను ఆకారపు గాజుపలకలు గల.

£.s.d., n. పౌన్లు, షిల్లింగులు, పెన్నీలు; డబ్బు, సంపద; *L.S. Deism* (joc.), ధనపూజ. [L *libre, solidi, dinarii*]

'll. See WILL¹.

lubber, n. మడ్డి మనిషి, మోటుమనిషి; నేర్పు లేని నావికుడు; *~'s hole* (naut.), (నావికులు పైకెక్కుటకు వీలుగాచేసిన) ఓడపై భాగమందలి రంధ్రము; *~'s line*, ఓడ పోవుచున్న దిక్కును సూచించు దిక్సూచిపైనున్న రేఖ. *~*LIKE a., *~*LY[1,2] a. & adv., *~*liNESS n.

lubric|ate, v.t. ద్రవపదార్థము, లేదా తైలముపూసి నున్నగ జారునట్లుచేయు;కందెన (గ్రీజ్) వేసి, యంత్రము రాపిడి సాధ్యమైనంత తగ్గించు (also fig.). *~*ANT(2) a. & n., *~*atOR, *~*ATION, nn.

lubrici|ty, n. జారుడు, నునుపు, జిడ్డు, (lit. & fig.); కామాతురత, విచ్చలవిడితనము. *~*-OUS, lubricOUS, aa.

Lucan, a. St Luke కు సంబంధించిన.

Lucca, n. *~ oil*, olive నూనెలో మేలి రకము.

luce, n. (పరుగాపెరిగిన) గండుమీను.

lucent, a. ప్రకాశించుచున్న, కాంతిమంత మైన; పారభాసకమైన. lucENCY n.

|| **lucern(e)**, n. పశుగ్రాసముగ ఉపయోగించు జనుమువంటి మొక్క.

Lucianic, a. Lucian అను Greek కవి రీతిలో, చమత్కార వ్యంగ్య ప్రధానమైన.

lucid, a. ప్రకాశవంతమైన (poet.); (entom., bot.) నున్నగా నిగనిగలాడు ఉపరితలముగల; స్పష్టమైన, తేటయైన (usu. fig. of reasoning, literary style, etc.); ~ *interval*, ఉన్మాదపు తెరలలో సుస్థమనస్క ఉండినట్టు కాలము, లేదా అల్లకల్లోలముల నడుమ ప్రశాంతి. lucidITY n., ~LY² adv.

Lucifer, n. 1. (శుక్రగ్రహము) వేగుచుక్క. 2. భగవంతునిపై తిరుగుబాటుచేసిన దేవతలలో ముఖ్యుడు, సైతాను, దయ్యము, (as *proud as* ~). 3. L~ (*match*), రాపిడిచే మండు గంధకపు పుల్ల (now rare).

lucifugous, a. (naut., hist.). పగటివెలుగు చూడలేని, ప్రకాశభీరువైన.

luck, n. 1. అదృష్టము, లేదా దురదృష్టము (నిమ్ము దైవయోగము), ఒకని ప్రయోజనములపై ప్రభావముగల అదృష్ట సంఘటనలు, (దుర్) అదృష్టవంతునిగునట్లు కన్పించు వైఖరి, (అన్) అనుకూల సంఘటన పరంపరను కొనివచ్చునట్లు తోచు దైవయోగము; (*bad* ~ *to him* etc.!, గిట్టు తీరు; as ~ *would have it*, అదృష్టవశాత్తు, లేదా దురదృష్టవశాత్తు *down on one's* ~, దురదృష్టముచే క్రుంగిపోయిన, తాత్కాలికముగా దురదృష్టవంతుడైన; *try one's* ~, జూదములో గాని, మరొకదానిలో గాని సాహసముచేయు; *just my* ~, usu. = నేను మామూలుగానే దురదృష్టవంతుడను; *worse* ~, parenth., మరియు దయనీయము, నా దురదృష్టవశాత్తు). 2. అదృష్టము, దైవయోగము వలని విజయము; (*have the* ~, తగినంత అదృష్టవంతుడైయుండు; *for* ~, అదృష్టము చేకూర్చుటకు; *in, out of*, ~; *have no* ~). ~LESS a., ~lessNESS n. 3. ~-*money*, -*penny*, అదృష్టము కొరకు ఉంచిన డబ్బు, నాణెము, also పశువుల అమ్మకములో అమ్మినవాడు కొన్నవానికి తిరిగి ఇచ్చిన మొత్తము.

luckily, adv. (As ordinary adv.) అదృష్ట వశాత్తు (rare); (as qualification of sentence or clause) దైవాధీనముగా, (~ *for me I was* ...; *on a snow-slope which was* ~ *in good order*).

lucky¹, a. ... అదృష్టముగల, ఒక ... అదృష్టము ... తన యోగ్యతకు ... లేదా ... కార్యసిద్ధి లేదా ...ముగల, (*you're a* ~ *dog*, ప్రియుని ... ; ~ *beggar*, ~ *bargee*, అదృష్ట ... ; అదృష్టముచే సిద్ధియైన, ... (~ *guess*, *hit*, *shot*); ... అదృష్టము ... అదృష్టముకొరకు ... ; శుభసూచనలు గల (~ *penny*, *stone*, *day*); ~-*bag*, -*tub*, కొద్ది మొత్తమిచ్చి, చిట్టి ... ఒక చీటి తీసికొని, ఆ గడిలో గల వివిధ ముల్యములు గల ... లో ఆ చీటి సంఖ్య గల వస్తువులను తీసికొను lottery. luckiNESS n.

lucky², n. (sl.). గమనము, *cut one's* ~, గబ్బయ్యముగా పారిపోవు.

lucrative, a. లాభదాయకమైన, లాభసాటి. ~LY² adv., ~NESS n.

lucre, n. (అక్రమమైన) ఆర్థికలాభము, ధన సంపాదన; FILTHY ~.

Lucretia, n. ఆదర్శ పతివ్రత, ప్రాణముకంటె శీలము ప్రధానముగా ఎంచు స్త్రీ.

lucubrat|e, v.i. ... పూర్వక ముగా ... గ్రంథ రచన చేయు. ~OR n.

lucubration, n. నిశాధ్యయనము, లేదా నిశాధ్యానము; పాండిత్యప్రకర్ష, లేదా వైపుల్యము గల సాహిత్యరచన.

luculent, a. (rare). స్పష్టమైన, విశ్వాస పాత్రమైన, స్వచ్ఛమైన, (~ *proof*, *instance*, *explanation*). ~LY² adv.

lucus a non lucendo, n. అసంగత వ్యుత్పత్తి; (transf.) విరుద్ధ కారణముచే కార్యము కలిగినట్లు చెప్పుట, విరుద్ధ విషయములచే వివరించుట. [L]

|| **lud**. *My* ~, = న్యాయవాది న్యాయమూర్తిని సంబోధించు 'my lord' ఉచ్చారణ భేదము.

Luddite, n. & a. యంత్ర నిర్మూలనకై (1811–16 లో) అల్లరులు లేవదీసిన యంత్రకారుల వర్గమునకు చెందిన (వ్యక్తుడు).

ludicrous, a. అసంగతమైన, హాస్యాస్పదమైన, తిరస్కారయోగ్యమైన. ~LY² adv., ~NESS n., ludicro-, comb. form.

ludo, n. ఒక ప్రసిద్ధమైన పలకపై పాచికల ఆట. [L]

lues, n. ప్లేగు, అంటువ్యాధి, అంటు, సోకుడు, (~ *Boswelliana*, అతియోక్తులపట్ల జీవిత చరిత్రకారుని ఆసక్తి, see BOSWELL); (also ~ *venerea*) సవామేహము. (irreg.) luETIC a. [L]

luff, n., & v.t. & i. (naut.). 1. తెరచాపలో పొడవైనభాగము, ఓడ ముఖభాగమున, ప్రక్కలు ముడుచుకు వంగు మిక్కిలి విశాల మైన చోటు. 2. vb. నౌకాశీర్షమును గాలి వాలుకు త్రిప్పు, అందుకై చుక్కాని త్రిప్పు; (yacht-racing) పోటీ పడువానికి గాలి పోటు పైపునకు వచ్చు, దానిపై పెనగులాడు.

Luftwaffe, n. German వైమానిక దళము. [G]

lug¹, n. ఎరగా ఉపయోగించు పెద్ద సముద్రపు పురుగు.

lug², n. = LUG-SAIL.

lug³, v.t. & i., & n. 1. (బరువైన వస్తువును) గట్టిగా లాగు, గుంజు; (intr.) గుంజుకొను; అప్రస్తుత ప్రసంగము తెచ్చు; బలవంతముగా ఈడ్చు. 2. n. గట్టిగా, లేదా మోటుగా లాగుట.

lug⁴, n. || (Sc.) చెవి; (mech.) ఒకచోట పెట్టుటకు వీలుగా మూత మొ.వానికి బిగించిన పిడి.

luge, n., & v.i. 1. Switzerland లో మంచుగడ్డపై క్రీడా... ఉపయోగించు జారుడు బల్ల. 2. v.i. ఈ బల్లతో జారు. [Swiss dial. wd]

luggage, n. || ప్రయాణికుని సామగ్రి, మూట ముల్లె, పెట్టె బేడ, మొ.వి.

lugger, n. నాల్గు మూలలుగల తెరచాపలను ముందు వెనుకల అమర్చిన చిన్న ఓడ.

lugsail, n. ... పొడవులో మూడవ లేదా నాల్గవవంతు పొడవుగల ... ఆధారపడియుండు నాల్గుమూలలు గల తెరచాప.

lugubrious, a. దుఃఖకరమైన, విషణ్ణమైన, విచారకరమైన. ~LY² adv., ~NESS n.

lukewarm, a. & n. గోరువెచ్చని, నులివెచ్చని; పట్టుదలలేని, ఉదాసీనమైన, (n., ~ మనిషి). ~LY² adv., ~NESS n.

lull, v.t. & i., & n. 1. జోలపాడి, లేదా లాలించి నిద్రపుచ్చు, మాయమాటలు చెప్పి చల్లబరచు; (usu. pass.) (సముద్రము, తుపాను) శాంతపడు; (తుపాను, పోరు)

తగ్గు, ఉపశమించు; ~ingLY² adv. 2. n. తుపానులో శాంతి (lit. & fig.)

lullaby, n., & v.t. జోలపాట, లాలిపాట; (vb.) నిద్రపుచ్చుటకై జోలపాడు.

lumbago, n. (pl. ~s). వాతమువలన వచ్చు నడుమునొప్పి. lumbagiNOUS a.

lumbar, a. & n. నడుమునకు సంబంధించిన, అందలి (ధమని, శిర, నాడి, వెన్నుపూస).

lumber¹, v.i. అసహ్యముగా ఘూరుచు ధ్వని చేయుచు నడుచు (*along, past, by,* etc.). ~ING² a., ~ingLY² adv., ~SOME a.

lumber², n., & v.t. & i. 1. పనికిమాలిన సామగ్రి (*~-room*, ఉట్టి సామగ్రి ఉంచు గది), పనికిమాలిన తుక్కు-సామాను; అదనపు క్రొవ్వు; మోటుగా తయారుచేసిన కలప (*~-carrier*, కలప పడవ; *~jack*, = *~-*man; *~-mill*, కలపకోత మిల్లు; *~man*, చెట్లు కొట్టువాడు, కలప చెక్కువాడు, కలప సరఫరాచేయువాడు; *~-scaler*, కలప కొలుచువాడు). 2. vb. (గది, చోటు) వస్తువులతో అడ్డదిడ్డముగా నింపు, అడ్డగించు (often *up, over*); పనికిమాలిన వస్తువులు ఒక చోట పడవేయు, పనికిమాలినవిగా చూచు; అడవి చెట్లుకొట్టి కలప తయారుచేయు. ~ER¹ n.

lumbo-, comb. form of L *lumbus* నడుము, *~-abdominal*, నడుమునకు పొత్తికడుపునకు సంబంధించిన.

lumbrical, a. & n. ~ *muscle* or ~, చేతి, లేదా కాలివ్రేళ్లను కదలించుటకు తోడ్పడు కండరములలో నొకటి.

luminary, n. సహజ తేజోమూర్తి, ముఖ్యముగా సూర్యుడు, లేదా చంద్రుడు; బౌద్ధిక, నైతిక, లేదా ఆధ్యాత్మిక ఔన్నత్యముగల వ్యక్తి, ప్రతిభావంతుడు, మహాత్ముడు, మార్గదర్శి.

luminiferous, a. ప్రకాశజనకము, ప్రకాశవాహకము అయిన.

luminous, a. ప్రకాశమానమైన, తేజోమయమైన, ఉజ్జ్వలమైన, తళతళలాడెడు, నిగనిగలాడెడు, (~ *paint*, రాత్రిపూట సైతము వస్తువును స్పష్టముగా కన్పింపజేయు స్ఫురద్దీప్తిమైన రంగు); **luminosITY** n.; (of writers etc.) ఒక విషయముపై వెలుగు ప్రసరింపజేయగల, వివరీకరించగల. ~NESS n., ~LY² adv.

lumme, int. (vulg.). ఆశ్చర్యార్థకము, అవధారణార్థకము. [= (Lord) love me].

lump¹, n., & v.t. & i. 1. ఆకృతిలేని, లేదా విస్తృతమైన ఉండ (~ *in throat*, భావోద్వేగముచే బరువుపెట్టి పట్టుకొనుట, *is a ~ of selfishness*, పూర్తిగా స్వార్థపరుడు); గొప్ప పరిమాణము, మొత్తము, రాశి; అమ్ము పోయుటకు, లేదా కాల్చుటకు సిద్ధముగా నున్న బంకమన్ను, లేదా పిండి, వాపు, బుడిపె, కణితి, ఉబ్బు, గాయము; మొద్దు మనిషి; *in the ~*, మొత్తముమీద, మొత్తముగా, టోకుగా; ~ *sugar*, అచ్చుపోసిన చక్కెర ముక్కలు; ~ *sum*, అనేకాంశములతో కూడిన, ఒక్కసారిగా ఒక్క మొత్తముగా చెల్లింపబడిన (opp. *instalments*). 2. vb. ఒక్కరాశిగా చేయు, ప్రోగుచేసి అంతా ఒకటిగా పరిగణించు, భేదములను అపగణించు, (*together, with, in with, under* title etc.); పందెము మొత్తము ఒకే గుర్రముమీద, ఒకే ఆటమీద కాయు; ముద్దయగు (intr.); కదలలేక కదలు, కూలబడు.

lump², n. ముళ్ల రెక్కలుగల ఒక జాతి చేప.

lump³, v.t. అసంతృప్తిచెందు, సర్దుకొనిపోవు; (now only in *if you don't like it you may ~ it*).

lumper, n. ఓడదగ్గర సరుకులుమోయు కూలివాడు; || ఒక పనిని మొత్తముగా తీసికొని, దానిని తన క్రిందివారికి వేర్వేరు విభాగములుగా కేటాయించి ఇచ్చి చేయించు చిన్న గుత్తదారు; సూక్ష్మవర్గీకరణమును నిగ్రహించి స్థూలవర్గీకరణ మొనర్చువాడు.

lumping, a. (colloq.). పెద్ద, అధికమైన; (~ *weight*, మంచి బరువు).

lumpish, a. బరువుగా మోటుగాఉన్న; మూర్ఖమైన, సోమరియైన. ~LY² adv., ~NESS n.

lumpy, a. ఉండలుఉండలుగానున్న, బొర్కులు పొక్కులుగాఉన్న; గాలిచే చిన్నచిన్న అలలుగా చెదరిన (నీరు). ~iLY² adv., ~iNESS n.

lunacy, n. పిచ్చిగానుండుట, పిచ్చి (చంద్రకళల వలన కలుగునదిగా తలంపబడు. వదిన పిచ్చి), (law) పౌరస్వామ్యములకు, వ్యవహారములకు అనర్హత కలిగించు చిత్తవైకల్యము; || (*Commission of ~*, ఒకని చిత్తస్వాస్థ్యమును గూర్చి విచారించు అధికారము; *Commissioner in ~*, పిచ్చి ఆస్పత్రులు మొ. వాని పర్యవేక్షక సంఘములోని పదిమంది సభ్యులలో నొకరు; *Master in ~*, పిచ్చియెత్తినట్లు చెప్పబడినవారిని పరిశీలించి నిర్ణయించు అధికారి); గొప్ప తప్పిదము, పెద్ద పొరపాటు.

lunar, a. & n 1. చంద్రునియొక్క, లోని, వంటి (~ CYCLE; ~ *distance*, సముద్రముపై రేఖాంశమును కనుగొనుటకుపయోగించునట్టి (చంద్రునకు, సూర్యునకు, చంద్రునకు గ్రహమునకు లేదా నక్షత్రమునకు మధ్యగల) చాంద్రదూరము; ~ *month*, రెండు అమావాస్యల మధ్యకాలము, దాదాపు 29½ రోజులు, (pop.) నాలుగు వారాల కాలము; *~-nodes*, చంద్రకక్ష్య క్రాంతివృత్తమును ఖండించు (పాత) బిందువులు; ~ *observation*, చాంద్రదూరమునుబట్టి రేఖాంశము కనుగొనుట; ~ *politics*, నిరర్థక సమస్యలు; ~ *rainbow*, చంద్రకిరణముల వలన నేర్పడినది; (కాంతి, కీర్తి మొ. వి) సన్నగిలిన, క్షీణించిన; అర్ధచంద్రాకృతి గల, (esp. ~ *bone*, మణికట్టులోనిది); (రసవాదులు *luna* (చంద్ర) పదము వెండికి పర్యాయముగా వ్యవహరించుటనుబట్టి) వెండికి సంబంధించిన, వెండితోకూడిన; ~ *caustic*, సంఘటిత silver nitrate. 2. n. చాంద్రదూరము, దానినిబట్టి రేఖాంశమును కనుగొనుట; మణికట్టులోని అర్ధచంద్రాకారపు ఎముక.

lunarian, n. చంద్రమండలవాసి, చంద్రుని గూర్చిన విశిష్ట విజ్ఞానముగల జ్యోతిశ్శాస్త్రవేత్త, లేదా వైమానికుడు, లేదా నావికుడు.

lunate, a. (nat., hist.). అర్ధచంద్రాకారముగల.

lunatic, a. & n. చిత్తస్వాస్థ్యములేని (వాడు; see LUNACY), పిచ్చి(వాడు); (చేష్టలు మొ. వి) బొత్తిగా వివేకములేని, ఉద్రిక్తమైన, ఉన్మత్తమైన; విచిత్రమైన, వివేకములేని, (వాడు); *~asylum*, పిచ్చి ఆస్పత్రి (now *mental home* or *hospital*); ~ *fringe*, రాజకీయాది ఉద్యమాల తాలూకు అత్యుద్రేక పూరితులైన, లేదా అవాస్తవిక భావనాశీలురైన అనుయాయులు.

lunation, n. రెండు అమావాస్యల మధ్య కాలము, చాంద్రమానమాసము.

lunch, n., & v.i. & t., **luncheon**, n., (*-ch* now usu. exc. in formal or ceremonious use.). 1. మధ్యాహ్న భోజనము, ఉదయపు సాయంత్రపు భోజనాల మధ్య అల్పాహారము. 2. vb. (*-ch*). మధ్యాహ్న భోజనము, లేదా అల్పాహారముచేయు, వానిని ఏర్పాటుచేయు.

lune, n. (geom.). గోళాకృతిపైగాని సమ తలముపైగాని రెండు వృత్తచాపములచే ఆవృతమైన ప్రదేశముచూపు చిత్రము, ఇందు కము.

lunette, n. లోవంపుగానున్న పైకప్పులో వెలుతురుకొరకేర్పరచిన విలువంపు గవాక్షి, అర్ధచంద్రాకార వాతాయనము: పైకప్పులో, లేదా గుమ్మటములో అర్ధచంద్రాకారముగా వృత్తాకారముగానుండి వర్ణచిత్రాదులచే అలంకృతమైన ప్రదేశము; (fortif.) రెండు ముఖములు, రెండు పార్శ్వములు గలిగి బహిఃక్షేపి కోణముగల తాత్కాలికమైన మట్టికట్ట;చేతిగడియారపు బల్ల పరుపు అద్దము; ఉరికంబములో తలదూర్చు కంత. [F]

lung, n. శ్వాసకోశము (*good ~s*, గట్టి గొంతు); IRON[1] ~; ~*s of London* etc., మహానగరము లోపల, బయట, చుట్టు ప్రక్కల గల బహిరంగ ప్రదేశములు; ~*s of oak*, శ్వాసకోశ వ్యాధుల చికిత్సకు పనికి వచ్చు ఒక మొక్క; ~*-fish*, మొప్పలతో పాటు శ్వాసకోశములు గల చేప; ~*-power*, గళశక్తి, గొంతు బలము; ~*wort*, శ్వాసకోశవ్యాధి చికిత్సకు పనికివచ్చు, తెల్లమచ్చల ఆకులు గల, ఒక మొక్క, (|| also ~ *of oak*) శ్వాసకోశవ్యాధి చికిత్సకు పనికివచ్చు నమకొను శైక (lichen) మొక్క. -~ED[2], ~LESS, aa.

lunge[1], **longe**, n., & v.t. 1. గుర్రమును వలయాకారముగా నడుపునప్పుడు కేంద్రస్థానమున ఉండి సవారి నేర్పువాడు పట్టుకొను పొడుగాటిత్రాడు; గుర్రములకు శిక్షణ ఇచ్చుటకు ఏర్పాటు చేసిన గుండ్రని మైదానము. 2. v.t. త్రాడు పట్టుకొని గాని గుండ్రని మైదానములో గాని (గుర్రమునకు) శిక్షణ ఇచ్చు, అభ్యాసము చేయించు.

lunge[2], n., & v.i. & t. 1. (ముఖ్యముగా కత్తిసాములో) కత్తితో పొడుచుట, కత్తిపోటు; అకస్మాత్తుగా ముందుకు దూకుట, దూసికొని పోవుట, చొచ్చుకొని పోవుట. 2. సాములో కత్తితో పొడుచు, ముష్టియుద్ధములో భుజముతో కుమ్ము (*at, out*); (గుర్రము) తన్ను; (ఆయుధము, ముల్లు, మొ. వానితో) బలముగా పొడుచు; చొచ్చుకొనిపోవు, హఠాత్తుగా ఒకవైపు సాగు.

lunisolar, a. సూర్యచంద్రులకు సంబంధించిన (~ *period*, చాంద్రసౌరచక్రములు కలియుటకు మధ్యకాలము, 532 సంవత్సరములు; ~ *year*, చాంద్రసౌర సంవత్సరము).

lunkah, n. పొగచుట్ట, లంకాకు చుట్ట. [Hind.]

luny. See LOONY.

lupin(e[1]), n. నీలము, ధూమ్రము, తెలుపు, లేదా పసుపు పూలువున్నులు గలిగి పశుగ్రాసమునకు పనికివచ్చు వనలతా జాతి.

lupine[2], a. తోడేలు(ళ్ల)కు సంబంధించిన, తోడేలు వంటి.

lup|us, n. కురుపులతో గూడిన చర్మవ్యాధి. ~OID, ~OUS, aa.

lurch[1], n. *Leave in the* ~, కష్టాలలో (స్నేహితుని) వదలిపెట్టు.

lurch[2], n., & v.i. 1. అకస్మాత్తుగా ఒకవైపు ఒరుగుట, తూలుట. 2. ఒరుగు, తూలు.

lurcher, n. పొంచున్న దొంగ, మోసగాడు; గూఢచారి; సంకరజాతి కుక్క.

lure, n., & v.t. 1. డేగ వేటకాడు డేగను వెనుకకు పిలుచుట కుపయోగించు సాధనము (ఈకల గుత్తి); ప్రలోభపెట్టుటకుపయోగించు వస్తువు; అనుసరించుట మొ. వానిలో ప్రలోభ పెట్టు లక్షణము. 2. v.t. (డేగను) ప్రలోభపెట్టి వెనుకకు పిలుచు, రప్పించు; (మనిషిని, జంతువును) ప్రలోభపెట్టి వశపరచుకొను (usu. *away* or *into*).

lurid, a. (శరీరచ్ఛాయ, ప్రకృతి దృశ్యము, ఆకాశము, మెరపు, గర్జన్మేఘములు, పొగతో గూడిన అగ్ని, చూపు మొ.వి) వర్ణములో గాని వర్ణసమ్మిశ్రణములో గాని ఘోరమైన, వివర్ణమైన, అసహజమైన, ప్రకోపించిన, భయంకరమైన; (*casts a* ~ *light on* facts or character, వానిని భయంకరముగా వివరించు, లేదా బయటపెట్టు); (bot. etc.) మసక పసుపు గోధుమరంగు గల. ~LY[2] adv., ~NESS n.

lurk, v.i., & n. నక్కియుండు (*in, under, about*, etc.); కనిపించకుండ నుండు, దాగియుండు; (n.) *on the* ~, వేగుచూచుచు, రహస్యపరిశోధన చేయుచు; ~*ing-place*, దాగియుండు చోటు, మరుగు.

luscious, a. రుచిలో, లేదా వాసనలో మిక్కిలి మధురమైన; మొగము మొత్తునంత తీపిగల, వెక్కసమైన; (భాష, లేదా శైలి) శబ్దాలంకారముతో, భావచిత్రణతో, లేదా శృంగారరసధ్వనితో సుసంపన్నమైన. ~LY[2] adv., ~NESS n.

lush[1], a. పచ్చగా పెరిగిన (మొక్కలు, ముఖ్యముగా గడ్డి).

lush[2], n., & v.t. & i. (sl.). 1. సారాయము, మద్యము. 2. vb. సారాయి త్రాగ బోయు; త్రాగు.

lushy, a. (sl.). త్రాగిన, మత్తెక్కిన.

lust, n., & v.i. 1. (Bibl., theol.) పాపముగా పరిగణింపబడు ఇంద్రియవాంఛ, లైంగిక వ్యాపారముపట్ల పశు ప్రవృత్తి, కామోద్రేకము; ~FUL a., ~fulNESS n.; ఉద్రేకపూరితమైన అనుభూతి, లేదా కోరిక (~ *of battle, conquest, accumulation, applause*). 2. v i. ప్రబలమైన, లేదా అత్యంతమైన వాంఛ కలిగియుండు (usu. *after* or *for*).

lustral, a. సమంత్రక పవిత్రీకరణమునకు సంబంధించిన, అందుకు వినియోగించునట్టి.

lustr|ate, v.t. ప్రాయశ్చిత్తకర్మచే, పావనోదక సేచనముచే, లేదా అటువంటి వేరొక కర్మచే పవిత్రీకరించు. ~ATION n.

lustre[1], n., & v.t. 1. మెరుగు, కాంతి, నిగనిగలాడు తలము, ప్రకాశము, ప్రదీప్తమైన కాంతి, సముజ్జ్వల సౌందర్యము; ~LESS, **lustrOUS**, aa., **lustrousLY[2]** adv.; శోభ, కీర్తి, ఘనత, (*add* ~ *to, throw* or *shed* ~ *on*). 2. వ్రేలాడు గాజు దీపముల గుత్తి. 3. నూలు పడుగు పేకగా ఉన్నిపేక పేకగా కలిగి తళతళలాడు వస్త్రవిశేషము; తళతళలాడు ఒకరకపు ఉన్ని. 4. v.t. (వస్త్రము, మట్టిపాత్రలు, మొ.వానికి) మెరుగుపెట్టు.

lustre[2], n. = LUSTRUM.

lustrine, ***lustring**, nn. తళతళలాడు పట్టు వస్త్రము.

lustrum, n. (pl. *-a, -ums*). ఐదుసంవత్సరాల కాలము. [L]

lust|y, a. ఆరోగ్యవంతము శక్తిమంతము నైన, వీర్యవంతమైన, చురుకైన. ~iHOOD, ~iNESS, nn., ~iLY[2] adv.

lusus naturae, n. ప్రకృతి విలాసము, లేదా వైపరీత్యము. [L]

lutanist, n. వైణికుడు; lute వాయించువాడు.

lute[1], n. 14-17 శతాబ్దులలో వాడుకలో నుండిన వీణ వంటి వాద్యవిశేషము (RIFT *within the* ~).

lute[2], n., & v.t. 1. కన్నము మూయుటకు, గాలి చొరకుండ అతుకుటకు, మూసకు పూత పూయుటకు, అంటుకట్టుటకు ఉపయోగించు బంకమట్టి, లేదా cement. 2. v.t. బంకమన్ను లేదా cement వేయు. **lutING[1](3)** n.

luteo-, comb. form of L *luteus* నారింజ రంగుగల (*lutum*, పసుపుపచ్చ రంగు నిచ్చు మొక్క); ~*fulvous*, కిర్మిరకపిలవర్ణముగల.

luteous, a. (nat., hist.). నారింజపసుపు కలిసిన ముదురురంగు గల.

lutestring, n. తళతళ మెరయు పట్టుబట్ట.

Lutetian, a. Paris నగరమునకు చెందిన.

Lutheran, a. & n. Martin Luther (d. 1546) యొక్క (అనుయాయి), Augsburg సిద్ధాంతము నంగీకరించు క్రైస్తవమత వర్గములోని (సభ్యుడు). ~ISM(3) n., ~IZE(2) v.i., (3) v.t.

lux|ate, v.t. (కీలు మొ. వి) తొలగించు. ~ATION n

luxuri|ant, a. బహూత్పాదకమైన, అవంధ్యమైన (lit., & of imagination etc); అత్యంతాభివృద్ధిగల, పుష్కలమైన, మిక్కిలి పెంపుగల; అలంకారభరితమైన. అత్యంతాలంకృతమైన. ~ANCE n., ~antLY[2] adv.

luxuriate, v.i. ఉల్లాసముగానుండు, విలాసములలో మునిగితేలు (*in* or *on*); విలాసముగా గడుపు.

luxurious, a. విలాసలాలసమైన, స్వేచ్ఛావర్తియైన, విషయాసక్తమైన, అతిసౌఖ్యవంతమైన. ~LY[2] adv., ~NESS n.

luxury, n. ఉత్తమమైన, లేదా విలువైన ఆహారము, దుస్తులు, సామగ్రి మొ. (వానిని నిరంతరము ఉపయోగించుట); భోగవస్తువు; వాంఛనీయమయ్యును ఆవశ్యకము కాని వస్తువు, విలాస వస్తువు; సుఖోపభోగము.

-ly[1], suf. f. OE *-lic*, = OS *-lik*, OHG *-lich*, ON *-ligr*, Goth. *-leiks* f. Gmc **-liko-* (*likam* రూపము). ఈ ప్రత్యయము 'లక్షణములుగల' అనునర్థములో విశేష్యముల నుండి విశేషణములనురూపొందించును (*kingly, scholarly, soldierly*); లేదా పునరావృత్తి తెలుపును (*daily, hourly*).

-ly[2], suf. forming advv., f. OE *-lice*, = OS *-liko*, OHG *-licho*, ON *-liga*, *-lega*, Goth. *-leiko* f. Gmc **-liko-* (prec.) + adv. suf. *-o*. Gmc లో *-ly* తోడి adv., *-ly*[1] తోడి a. యొక్క ఉనికిని తెలుపును. కాని OE లో సైతము ఈ suf. (*-lice* రూపములో) తక్కిన adjj. కు చేర్చబడెడిది; అనంతరము advv. కు అంత్యప్రత్యయము అయినది. 17 వ శతాబ్ది వరకు *-ly* తోడి adjj. కు కూడ adv. *-ly* వాడబడెడిది. ఇట్లు మూలప్రత్యయము *-liko* ద్విరుక్తమైనది. *-lily* తో కూడిన ఈ advv. విక్రుతములుగా తోచుటచే ఇప్పుడు ప్రయుక్తములు కావు. adj. ను adv. గా ఉపయోగించుట (*to live godly*) కూడ పరిహరింపబడినది. *-ly* తోడి adjj. కు సరియైన advv. ప్రయోగములో లేవు. *Partly* అనునది ఒక్కటే n. మీద ఏర్పడిన రూపము. *-le* తోడి పదములు *-lely* కు బదులు *-ly* ని గ్రహించును (*feebly, supply*, not *feeblely, supplely*).

lycanthropy, n. మంత్రగత్తె తోడేలుగా మారుట; తానొక జంతువుగా భావించుకొని, పిచ్చి ఆకలిని గొంతుమార్పును ప్రదర్శించు ఒకరకము పిచ్చి, వృకోన్మాదము.

lycee, n. France లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల. [F]

Lyceum, n. Aristotle Athens లో తన తత్త్వశాస్త్రమును బోధించిన తోట, అతని సిద్ధాంతము, అనుయాయివర్గము (cf. ACADEMY, GARDEN, PORCH); సారస్వత సంస్థ, ఉపన్యాస మందిరము, బోధనశాల. [L]

lych. See LICH.

Lychnis, n. ఎర్రని పూలుపూయు ఒక వృక్షజాతి.

lycopod, -podium, n. నాచుజాతి మొక్క; (*-ium* only), శస్త్రచికిత్సలో శోషకముగా, బాణాసంచాలో జ్వలనశీలముగా ఉపయోగించు మెత్తని పొడి.

lyddite, n. ఫిరంగిగుండ్లలో వాడెడు picric ఆమ్ల ప్రధానమైన విస్ఫోటక ద్రవ్యము.

Lydian, a. & n. Asia Minor లోని ప్రాచీన విభాగమైన Lydia కు సంబంధించిన (భాష, వ్యక్తి); ~ *mode*, ప్రాచీన Greek సంగీతరీతి, స్త్రీజనోచితముగా ప్రసిద్ధము; Athenian ల బదులీతులలో మొదటిది.

lye, n. గాఢక్షార ద్రావణము, కల్మషహారిగా నుపయోగించు వస్తువు.

lying[1], n. LIE[2,3] ల కృదర్థములలో; also పండుకొనుచోటు (*soft, dry*, ~); ~ *in*, శిశుప్రసవములోనున్న (also attrib., ~*-in hospital*).

lying[2], a. LIE[2,3] ల కృదర్థములలో; ముఖ్యముగా వంచనతో కూడిన, అసత్యమైన, కపటమైన. ~LY[2] adv.; -~, ఉపహితమైన, ఉనికిగల, as *low-~ land*.

|| **lyke-wake**, n. శవజాగరణము; రాత్రివేళ శవమునకు పెట్టిన కావలి.

lyme-grass, n. ఇసుక కొట్టుకొనిపోకుండ ఇసుకపై నాటిన ఒకరకము గడ్డి.

lymph, n. (poet.) నిర్మలమైన జలము; (physiol.) మేదస్సు, వస, ఉదకధాతువు; పుండ్లనుండి కారు చీము; (also *vaccine* ~), గోమారితోనున్న ఆవుల పొక్కులనుండి తీసి, టీకాలువేయుట కుపయోగించు ద్రవము, ఈ విధముగా వాడబడు మలినద్రవ్యము. ~-OUS a.

lymphatic, a. & n. 1. మేదస్సంబంధమైన, మేదస్సు స్రవించు, మేదస్సు ప్రసరింపజేయు; (~ *gland, vessel*; ~ *system*, ఈగ్రంథులు, నాళములు); నడలిన కండరములుగల, పాలిపోయిన, మందకొడియైన (మనుష్యులు, లేదా స్వభావము). 2. n. మేదస్సును కొనిపోవు శిరవంటి నాళము.

lyncean, a. పిల్లి కళ్ల వంటి కన్నుగల, తీక్ష్ణదృష్టిగల.

lynch, n., & v.t. 1. ~ (or *L*~) *law*, స్వయంనియుక్తమై, చట్టసమ్మతముకాని, న్యాయస్థానము ‑ ప్రత్యక్షముగా ఘోరమైన నేరము చేసినట్లు ఆరోపింపబడిన వానికి తక్షణము ఉరిశిక్ష విధించుచు‑తీసికొను చర్య; *Judge L*~, అట్టి తీర్పులు చెప్పునట్టి వట్టి అధికారి. 2. v.t. ఈవిధముగా మనిషిని ఉరితీయు.

lynchpin. Var. of LINCHPIN.

lynx, n. చెవి చివరల కుచ్చు, పొట్టితోక, మచ్చలబొచ్చు, వాసుడిగా తీక్ష్ణదృష్టిగల పిల్లిజాతి జంతువు; దాని బొచ్చు; ~*-eyed*, తీక్ష్ణదృష్టిగల.

Lyon, n. (Also ~ *King of Arms*) Scotland ప్రధానదూత.

Lyra, n. ఉత్తరదిక్కునందలి నక్షత్రరాశి. [L]

Lyraid, Lyrid, n. (usu. pl.). April 20 ప్రాంతములో Lyra నుండి కిరణప్రసారము చేయు ఉల్క(లు).

lyrate, a. (nat. hist.) Lyre ఆకారముగల.

lyre, n. ప్రధానముగా పాటకు శ్రుతికలుపుటకై పూర్వకాలమున నుపయోగింపబడిన సితారువంటి తంత్రీ వాద్యము; ~*-bird*, lyre వంటి తోకగల Australia పక్షి. lyrIST(3) n., lyre వాయించువాడు, గేయకవి.

lyric, a. & n. 1. lyre కు సంబంధించిన, lyre కొరకైన, పాడుటకు ఉద్దిష్టమైన, పాటలో చెప్పదగిన స్వభావముకల; (~ *drama*, సంగీతరూపకము; కవిభావములను ప్రవృత్తులను

కొద్ది గేయములలో వెల్లడించు (కావ్యము), అవిధముగా వ్రాయు (గేయకవి). 2. గేయ కావ్యము, (pl.) అట్టి కావ్యఖండికలు. ~o- comb. form.

lyrical, a.=prec.; గేయకవిత్వమును పోలిన, దానికి తగిన భాషలో కూర్చబడిన కవిత్వము. ~LY² adv.

lyricism, n. గేయకావ్య స్వభావము, లేదా (w. pl.) ఉక్తిరీతి; ఉదాత్త భావములు.

lysol, n. Cresol (See CREOSOTE), నూనె కలిపి చేసిన నవనీతమువంటి, నీటిలో కలిసి పోయెడి క్రిమిసంహారక పదార్థము. [P]

M

M, m, అక్షరము (pl. *Ms*, M's). (సంఖ్యా వాచకముగా) 1,000, as MMCI 2,101, MCMLI 1,951; (Print., m), = EM.

-m, -ma, -me, suf. Gk (*-ma -matos*) నుండి గ్రహించబడిన కృదంత ప్రత్యయము; as *phlegm, poem, comma, coma, scheme, theme*. వీనినుండి ఏర్పడిన విశేషణములలో గ్రీకు ప్రాతిపదిక *-at-* కనిపించును (*phlegmatic, comatose*).

ma, n. (vulg.). = MAMMA¹.

ma'am, n అమ్మగారు (ముఖ్యముగా దర్బారులో రాణినిగాని యువరాణినిగాని లేదా సేవకులు యజమానురాలినిగాని సంబోధించు పదము).

macabre, a. *Danse* ~, మృత్యునాట్యము; దారుణమైన, అసహ్యమైన.

macaco¹, n. మకాకస్ జాతి కోతి. [Port]

macaco², n. లెమర్ కోతి జాతికి చెందిన రకము, నక్తంచరమైన ఒకజాతి కోతి. [F]

macadam, a. & n. 1. ఒకేసైజు కంకర పొరలు పొరలుగా పేర్చి, ప్రతి పొర దిమ్మిసచేయుచు, మెక్ ఆడమ్ చెప్పిన పద్ధతిలో ఆయా పదార్థములతో తయారుచేసిన (రోడ్డు). 2. n. అట్టి పదార్థము; TAR~; TARMAC. ~IZE v.t., ~izATION n.

macaron|i, n. 1. గోధుమపిండి జంతికలవంటి వంటకము; ~*i cheese*, గోధుమపిండి జున్ను కలిపి వండిన తినుబండాలు. 2. (hist.). యూరోప్ ఖండమందలి వేషభాషలను అనుకరించిన 18 వ శతాబ్దపు ఇంగ్లీషు సోకుగాడు. [It.]

macaronic, a. & n. pl. లాటిన్ పదములతో కూడిన దేశీయ పదములతోను, లాటిన్ ప్రత్యయములతో కూడిన అన్యభాషా పదములతోను కూర్చిన (పద్యములు), కలగూర గంప, సంగరము.

macaroon, n. బాదం పప్పు, కొబ్బరి ... పొన, ... వానితో చేసిన చిన్న రొట్టె లేదా బిస్కట్టు. [F]

macassar, a. & n. ~ (*oil*), ... ము ... నూనె.

macaw¹, n. ... పొడుగు ... చిలుక జాతిలో ఒకటి. [Port.]

macaw², n. ... ము ...

Maccabean, a. క్రీ. పూ. 163 లో ... ఎపిఫేన్స్ పాలనను ... బాధను ... 'మకాబీ'లు అను యూదు రాజ పుత్రులకు సంబంధించిన.

maccaboy, -baw, n. ... పొడుము, సాధారణముగా గులాబి ... ...

mace¹, n. (Hist.) లోహపు ... ముళ్ళుగల ... గద; అధికార చిహ్నము; ~*-bearer*, ...

mace², n. జాజికాయ పై పొరనుండి తీసిన సుగంధ ద్రవ్యము, జాపత్రి.

macedoine, n. (... ముగాను, ... ముగాను) ... పాకములో ... పండ్లు, కూరగాయలు. [F]

macer|ate, v.t. & i. నానబెట్టి మెత్తబరచు; ఉపవసించి కృశించు. ~ATION n.

mach. See MACH (NUMBERS).

machan, n. (Anglo-Ind.) పులుల వేట కుప యోగించు మంచె.

machete, n. See MATCHET.

Machiavell|i, n. నీతి నియమములేని రాజ్య తంత్రజ్ఞుడు, రాజ్యపాలనలో స్వలాభపరుడై ... ~IAN a., ~ISM n.

machicol|ate, v.t. కట్టడములపై రాళ్లు ... కు వీలుగా పిట్టగోడ ... రంధ్రము తొలుచు. ~ATION n.

machicoulis, n. పై రంధ్రము తొలచుట.

machin|ate, v.i. ఎత్తులువేయు, కుట్రపన్ను. ~ATION, ~atOR, nn.

machine, n., & v.t. & i. 1. ... పనులు చేయు వేర్వేరు భాగములు కలిగి, యాంత్రిక శక్తి నుపయోగించుట కనువైన పరికరము (as *sewing, printing-*~); రెండు చక్రాల సైకిలు, మూడు చక్రాల సైకిలు; *bathing-*~, (see BATHE¹); ... లేక యంత్రము వలె ప్రవర్తించు మనిషి, లేదా క్రమముతప్పక యథావిధిగా ప్రవర్తించు మనిషి; (mech.) శక్త్యుత్పాదకమైన లేదా శక్తివినిమయ నిర్దేశకమైన సాధనము, as *simple* ~, వేర్వేరు భాగములు లేనిది, ఉదా. ఉత్తోలకము, ...; నియంత్రకమైన రాజకీయ సంస్థ; ~*-gun*; మనిషి ... ఒక ఆధారముపై నుండి యాంత్రికముగా గుండ్లు ఎక్కించుకొనుచు ... కాల్చగల తుపాకి; (v.t.) మర ... కాల్చు; ~*-made*, యంత్రనిర్మితము (occas. derog.); ~ *tool* లోహము పై, కొయ్యపై, ప్లాస్టిక్కులపై పనిచేయు యంత్రచలితమైన పరికరము. 2. vb. యంత్రముపై పనిచేయు, యంత్రముతో చేయించు (esp. of కుట్టు & అచ్చు యంత్రములు); యంత్రము నుపయోగించు.

machinery, n. యంత్రములు; యంత్రము పని, యంత్ర నిర్మాణము; కల్పనలు, ముఖ్యముగా ... అస్వాభావిక వ్యక్తులు, ...

machinist, n. యంత్రనిర్మాత, లేదా చోదకుడు; (కుట్టుమిషను) పనిచేయువాడు.

mach (number), n. పరిసర వాతావరణము లోని శబ్దవేగమునకు ఒక వస్తువు వేగమునకు గల నిష్పత్తి. [E. *Mach*, (d. 1916)]

mac(k), n. (colloq.). Mackintosh. [abbr.]

mackerel, n. గ్రుడ్లు పెట్టుటకై వేసవిలో గుంపులుగుంపులుగా తీరమునకు వచ్చునట్టి, ఆహారముగా నుపయోగించునట్టి సముద్రపు చేప; ~ *breeze, gale* (చేపల వేటకు అనుకూలమైన తీవ్రమైన గాలి); ~ *sky*, తెల్లని చిన్నచిన్న మబ్బుపింజలతో గూడిన ఆకాశము.

mac(k)intosh, n. ముఖ్యముగా సి. మాకింటాష్ (d. 1843) కనిపెట్టిన, రబ్బరు నూలు కలిపి చేసిన, దుస్తుల కుపయోగించు జలసహమైన పదార్థము; దానితో తయారు చేయబడిన పెద్ద అంగీ లేదా కోటు.

macle, n. యమళస్ఫటికము, జోడి; ఖనిజము నందలి నల్లని మచ్చ. [F]

Macon, n. ఫ్రాన్సులోని 'మాకాన్' ప్రాంతములలో తయారగు ద్రాక్షాసవము.

macrame, n. ముడులు వేసిన త్రాటితో లేదా దారముతో కుట్టిన అంచు లేదా జాలరు. [Turk.]

macro-, comb. form of Gk *makros*, పొడవైన, పెద్ద, as; ~*cephalic*, పొడవైన, పెద్ద, తలగల; ~*cosm*, స్థూలప్రపంచము, విశ్వము, (cf. MICROCOSM), పెద్దైనా ఒక మహా పదార్థము; ~*meter*, దూరపు వస్తువు లను కొలుచు సాధనము; ~*scopic*, స్థూల

రూపమైన, నేత్రగోచరమైన.

macron, n. దీర్ఘమును సూచించుటకై అచ్చు తలపై నుంచు గుర్తు (ā). [Gk]

macul|a, n. (pl ~*ae*).సూర్యునిలోని మచ్చ; ఖనిజమునందలి మచ్చ; చర్మముపై శాశ్వతముగానుండు మచ్చ, పుట్టుమచ్చ మొ. ~AR[1] a.,~ATION n. [L]

mad[1], a. మతిలేని, మతి స్తిమితములేని; అతి మూర్ఖమైన (మనిషి లేదా నడవడి); *like* ~, పిచ్చి ఆవేశముతో, as *I ran like* ~; ఉద్రిక్తమైన, వ్యామోహితమైన (*after, about, for, on,* thing, subject, etc.);(colloq.) వ్యగ్రచెందిన, as *I was rather* ~ *at missing my train*; పిచ్చి ఎత్తిన (జంతువు); (prov.) ~ *as a March* HARE, *as a hatter*; సంతోషాతిశయము గల; ~*cap,* అతి ఆవేశముగల వ్యక్తి; ~*-doctor* (పిచ్చిని కుదుర్చు వైద్యుడు); ~*house,*పిచ్చాసుపత్రి; ~*man,*~*woman,* పిచ్చిమనిషి. ~LY[2] adv., ~NESS n.

mad[2], v.t. & i. పిచ్చెత్తించు; పిచ్చివాడగు, పిచ్చిగా ప్రవర్తించు, as *the* ~*ding crowd.*

madam, n. గౌరవపూర్వకమైన స్త్రీ సంబోధన; యజమానురాలు; (euphem.) వ్యభిచార గృహనిర్వాహకురాలు.

madame, (pl. *mesdames*). పై పదమునకు ఫ్రెంచి పర్యాయము; బిరుదపదము లేదా సంబోధన రూపము; *M*~ *Tussaud's,* లండన్‌లోని ప్రఖ్యాతిగాంచిన అపఖ్యాతిగాంచిన పొందినవారి మైనపు బొమ్మల ప్రదర్శనము (often w. ref. to the chamber of HORRORS in it).

madden, v.t. & i. పిచ్చెత్తించు, పిచ్చివాడగు; రెచ్చగొట్టు. ~ingLY[2] adv.

madder, n. పసుపుపచ్చ పూలుగల ఒకానొక ఓషధిలత, మంజిష్ఠ, (చిరువేరువంటి చాయ వేరు); దీనినుండి తీసిన రంగు (ఎరుపు).

made, a. P.p. of MAKE. Special uses: ~ *dish,* (కలగూర వంటకము,ఉప్పు పులుసు కారము వేసిన అన్నము లేదా కూర); ~ *gravy,* (కృత్రిమముగా తయారుచేసిన వంటకము, మాంససారముతో చేసిన వంటకము); *a* ~ *man,* జీవితములో విజయము నిశ్చయమైనవాడు, అదృష్టశాలి; (of person etc.) *well, stoutly, loosely, powerfully,* -~ (శరీర నిర్మాణముగల).

Madeira, n. అట్లాంటిక్ మహాసముద్రములోని ఒక ద్వీపము; అక్కడ తయారగు తెల్లని ద్రాక్షాసవము; ~ *cake,* ఒకరకము గుల్ల రొట్టె.

mademoiselle, n. (pl. *mesdemoiselles*). ఫ్రెంచి కన్య; ఫ్రెంచి ఉపాధ్యాయిని. [F]

madia, n. ప్రొద్దుతిరుగుడు పువ్వు జాతికి చెందిన మొక్క; ~ *oil,* పశుగ్రాసమునకు తెలకపిండి వంటిది చేయుట కుపయోగించు, దాని గింజలనుండి తీసిన నూనె.[Chil.]

madonna, n. మేరీకన్య (చిత్రము, విగ్రహము); ~ *lily* (మేరీ కన్య చిత్రము లందలి దానివలె తెల్లనిది). [It.]

madrasah, medresseh, n. మహమ్మదీయుల పాఠశాల; మదర్సా. [Arab.]

madre|pore, n. చిల్లులుగల ఒకరకము పగడములు; వీనిని తయారుచేయు జంతువు. ~-porIC, ~poriFORM,aa.

madrig|al, n. చిన్న ప్రణయగీతము; పక్కవాద్యములులేకుండ, పెక్కుమంది పాడెడు ఖండగీతము. ~alIAN a.

maduro, a. ఘాటైన (పొగచుట్టలు) [Sp.]

Maecenas, n. ఉదార సాహితీ కళాపోషకుడు.

maelstrom, n. నార్వే పశ్చిమ తీరములోని సుడిగుండము; పెద్ద సుడిగుండము. (lit. & fig.).

maenad, n. గ్రీకు మద్యాధిదేవుని భక్తురాలు. మద్యప్రియ.[L]

maestoso, adv. (mus). గంభీరముగా. [It.]

maestro,n. (pl.-*ri*). గొప్ప వాగ్గేయకారుడు, సంగీతదర్శకుడు, సంగీతోపాధ్యాయుడు.[It.]

Mae West, n. (sl.) వైమానికులు ప్రాణరక్షణకై ధరించు ఉడుపు.

maffick, v.i. విచ్చలవిడిగా వినోదించు.

mafia, n. తరచు నేరములు చేయుటలో ప్రదర్శితమగు సిసిలీ ద్వీపవాసుల చట్టవ్యతిరేక ప్రవృత్తి; ఈ ప్రవృత్తి కలవారు. [Sicil.]

|| **mag[1],** n. అరపెన్నీ.

mag[2], n. (Short for) MAGNETO (esp. in comb., as ~*-generator*).

magazine, n. **1.** యుద్ధసమయమున ఆయుధములు, మందుగుండు సామగ్రి, ఆహార పదార్థములు మొ. వాని గిడ్డంగి; తుపాకి మందు మొ. ప్రేలుడు పదార్థముల గిడ్డంగి; ~ *gun,* (తూటాలు నిలువ ఉండు అరగలిగి, అక్కడినుండి ఒక్కొక్క తూటా కుండాలోనికి వచ్చు ఏర్పాటుగలది). **2.** వివిధ రచయితల వ్యాసములతో (now usu. సచిత్రముగా) నియమిత కాలములలో వెలువడు పత్రిక, సంచిక.

Magdalen, -lene, n. సంస్కారదృష్టితో వృత్తిమానిన వేశ్య.

Magdalenian, a. (archaeol.). ఫ్రాన్సులో డార్డోన్‌లోలా మాడ్‌లీన్‌లో బయలుపడిన శిథిలములచే నిరూపితమైన ప్రాత రాతియుగ మునకు చెందిన.

mage, n. (arch.) ఇంద్రజాలికుడు; విద్వాంసుడు.

magenta, n. & a. **1.** ఉత్తర ఇటలీలో మెజెంటా యుద్ధము (1859) తర్వాత కనుగొనబడిన ఒక రంగుపదార్థము; దాని రంగు, ముదురుఎరుపు. **2.** adj. దానిచే లేదా అటువంటిదానిచే రంజితమైన.

maggot, n. (ఈగజాతి) డింభకము: *red* ~, గోధుమపిండిలో పుట్టు క్రిమి; పిచ్చిఊహ, esp. ~ *in* one's *head.* ~Y[2] a.

Magi. See MAGUS.

Magian, a. & n. శిశుక్రీస్తుకు అప్పనలిచ్చుటకు తూర్పునుండి వచ్చిన ముగ్గురు విజ్ఞులలో నొకడు; ఇంద్రజాలికుడు. ~ISM(3) n.

magic, a. & n. మంత్రమహిమచేత ప్రకృతిని అలౌకిక శక్తులను వశీకరించికొని భవిష్యత్సంఘటనలను ప్రభావితము చేయవచ్చునెడి కుహనా విద్య (శాలూకు,యొక్క) మంత్రవిద్య; *black, white, natural,* ~, (క్షుద్ర దేవతలను, దేవతలను, నిరాకార శక్తులను ఆవాహనముచేయు మంత్రవిద్యలు); అద్భుత ఫలితాలను సాధించు అనిర్వచనీయమైన అపూర్వ ప్రభావము; ~ *square,* చిరుచదరములుగా విభజింపబడి, వానియందలి అంకెల నిలువు, అడ్డము,ఐమూల మొత్తములుసమానములగు పెద్ద చదరము; ~ *lantern,* గాజు పలకమీది బొమ్మను పెద్దదిగా చీకటిగదిలో తెరపై చూపు దీపము, మాయాదీపము; ~ *mirror* (భవిష్యత్తులో జరుగబోవు దృశ్యములు చూపు దర్పణము, మంత్రదర్పణము). ~AL a., ~alLY[2] adv.

magician, n. మంత్రవిద్యలో నిపుణుడు, మాంత్రికుడు, గారడీవాడు.

magilp See MEGILP.

Maginot line, n. ద్వితీయ ప్రపంచయుద్ధమునకు (1939-45) వకు పూర్వము ఫ్రాన్సు-జర్మనీ సరిహద్దు పొడవున గల దుర్గశ్రేణి, రక్షణ ప్రాకారము.

magisterial, a. న్యాయాధికారికి సంబంధించిన, అధికారి నిర్వహింపబడిన; సాధికార మైన, నిర్దేశకమైన, ప్రమాణభూతమైన, ఆధికారికమైన, ప్రామాణికమైన (అభిప్రాయములు). ~LY² adv.

magistral, a. అధ్యాపక సంబంధమైన, as *the~staff* (పాఠశాలా సంబంధి); (pharm., of remedy etc.) ఒక ప్రత్యేక వ్యాధికై వైద్యుడు తయారుచేసిన, ఔషధయోగ గ్రంథములో లేని (cf. OFFICINAL).

magistr|ate, n. న్యాయపరిపాలనాధికారి; మాండలిక శాంతి సంరక్షకాధికారి, JUSTICE of peace. ~ACY, ~ateSHIP, ~atURE nn.

Maglemosian, a. డెన్మార్కు లోని మాగ్లిమోజ్‌లో దొరికిన వస్తువులచే నిరూపితమైన ఆదిమ ఐరోపీయ సంస్కృతికి సంబంధించిన.

magma, n. (pl. *~ta*, *~s*). ముద్దగానుండు ఖనిజ లేదా కార్బనిక ముడిపదార్థములు; ఘన భూపటలము క్రింద నున్నట్లు తలంపబడుచున్న ప్రవాహి స్తరాలు. [L]

Magna C(h)arta, n. 1215 లో జాన్ రాజు నుండి ఆంగ్లప్రజలు సాధించిన వైయక్తిక రాజకీయ స్వాతంత్ర్యనువాశాసనము [med.L]

magnalium, n. మెగ్నీషియమ్ అల్యూమినియమ్ కలిసిన బరువులేని దృఢమైన మిశ్రలోహము.

magnanimous, a. ఉదాత్తమైన, ఉదారమైన, గొప్పబుద్ధి గల; అల్పబుద్ధులకు అతీతమైన. magnanimITY n., ~LY² adv.

magnate, n. గొప్పవాడు; ధనవంతుడు లేదా ప్రముఖుడు.

magnes|ia, n. మెగ్నీషియమ్ భస్మము; (pop.) ఆర్ద్రీకృత మెగ్నీషియమ్ కార్బొనేట్, ఆమ్లహరముగాను విరేచనకారిగాను పనికివచ్చు తెల్లని చూర్ణము. ~AN a.

magnesium, n. మెగ్నీషియాలోని లోహ పదార్థము; ~ *flare, light*, మెగ్నీషియమ్ తీగెను మండించుటవలన కలుగు కళ్లు చెదరు కాంతి.

magnet, n. ఇనుమును ఆకర్షించు స్వభావము కలిగి, వ్రేలాడగట్టినపుడు ఉత్తర దక్షిణములను చూపు ఇనుపముక్క. లేదా ఖనిజము, load-stone వలె సహజమైనది లేదా ఒక అయస్కాంత సంబంధముచేగాని, ప్రేరణచే లేదా విద్యుత్ప్రవాహముచేత అట్టి ధర్మమును పొందినది; అయస్కాంతము, సూదంటురాయి; *horse-shoe ~*, (గుర్రపు నాడా ఆకారముగల సూదంటురాయి): LOAD¹-*stone*, (fig.) ఆకర్షించు వస్తువు.

magnetic, a. & n. **1.** అయస్కాంత లక్షణములు గల; ఆకర్షణ శక్తిని ఉత్పాదించునది, ఆ శక్తిచే ఉత్పాదితము, ఆ శక్తివలన పనిచేయునది, ~ *equator*, ACLINIC line, అనతిక రేఖ; ~ *mine*, ఓడలు మొ. దగ్గరకు వచ్చినప్పుడు పెద్ద ధ్వనితో ప్రేలు జలాంతర్గతమైన మందుపాతర; ~ NEEDLE, NORTH; అయస్కాంత లక్షణములను పొందగల, లేదా అయస్కాంతముచే ఆకృష్టమైన; (fig.) అత్యాకర్షకమైన; సమ్మోహకమైన. **2.** n. pl. అయస్కాంత శాస్త్రము. magnetICALLY adv.

magnetism, n. అయస్కాంతత్వము; ఈ శక్తినుత్పాదించు సహజ వస్తువు; *terrestrial ~*, భూమియొక్క అయస్కాంతత్వము; *animal ~*,=MESMERISM; సమ్మోహనశక్తి, వశీకరణశక్తి;(fig.)ఆకర్షణ,వ్యక్తిగతమైన ఆకర్షణ శక్తి. magnetIST(3) n.

magnetite, n. అయస్కాంత లోహభస్మము.

magnetiz|e, -is|e, v.t. అయస్కాంత లక్షణములనిచ్చు; అయస్కాంతము వలె ఆకర్షించు (lit. & fig.); సమ్మోహింపజేయు. ~ATION n.

magneto, n. (pl. *~s*). ఉత్పన్నవిద్యుత్ప్రవాహముతో సంబంధము లేని అయస్కాంతముల నుపయోగించు విద్యుదుత్పాదక యంత్రము (ముఖ్యముగా బ్యాటరీతో సంబంధములేకయే కావలసిన అంతరాయక అధికతనావప్రవాహము నుత్పాదించు అంతర్దహన యంత్రముల యొక్క ప్రజ్వాలక ఉపకరణము వంటిది). [abbr. of magneto-electric]

magneto-, comb. form of Gk *magnes magnet-* MAGNET, as: *~-electric*, ఉత్పన్న విద్యుత్ప్రవాహముతో సంబంధము లేని అయస్కాంతములనుపయోగించు (విద్యుదుత్పాదక యంత్రము); *~-electricity*; *~graph*, చుంబకత్వ లేఖ, చుంబకత్వ మాపి యొక్క కదలికలను గుర్తించు పరికరము; *~meter*, చుంబకత్వమాపి, అయస్కాంత శక్తులను(ముఖ్యముగా భూమ్యాకర్షణశక్తిని) కొలుచు పరికరము.

magnetron, n.(phys.). అత్యధికావృత్తి డోలనములనుత్పాదించు తాపాయనిక నాళిక.

magnific(al), aa. (arch.). ఘనమైన, ఉదాత్తమైన.

magnificat, n. మేరీకన్య స్తోత్రగీతము. [L]

magnific|ent, a. దివ్యమైన, గంభీరమైన; అతి ధనవ్యయముతో నిర్మితమైన లేదా అలంకృతమైన; అత్యుదారమైన; (colloq.) చక్కని, శ్రేష్ఠమైన. ~ENCE n., ~entLY² adv.

magnifico, n. వెనిస్ పట్టణములోని శ్రీమంతుడు; ప్రభువు. [It.]

magni|fy, v.t. ఒక వస్తువు యొక్క సహజ పరిమాణమును కటకముతో గాని, సూక్ష్మదర్శినితో గాని పెద్దది చేయు, గోరంతలు కొండంతలు చేయు; (rare) వృద్ధి చేయు; (arch.) శ్లాఘించు. ~FICATION, ~fiER¹(2), nn.

magniloqu|ent, a. వాగాడంబరము గల, బడాయికోరు. ~ENCE n., ~ent-LY² adv.

magnitude, n. విస్తారత; పరిమాణము; ప్రాముఖ్యము; *first, seventh*, etc., ~, తేజః పరిమాణమును బట్టి చేసిన నక్షత్రవర్గములు; (fig.) *of the first ~*, (ప్రాముఖ్యము).

Magnolia, n. పత్రపుష్పసంపద్ కై పెంచబడు తరుగుల్మజాతులు.[P. *Magnol* (d. 1715)]

magnum, n. రెండు క్వార్టులు లేదా 80 ఔన్సులు (ద్రాక్ష సారాయము మొ. వాని బుడ్డి). [L]

magnum bonum, n. వంటకముకుపయోగించు పసుపువన్నె పెద్ద రేగుపండు; ఒక రకము బంగాళదుంప. [L]

magnum opus. See OPUS.

magpie, n. **1.** కొనదేలిన పొడుగుతోక తెలుపు నలుపు ఈకలు కల ఒక యూరోపుఖండపు పక్షి; వనపిట్ట; ఒక జాతి పావురము. **2.** లక్ష్యమునందలి బాహ్యతమ భాగము (నకు తాకు తుపాకి దెబ్బ).

magus, n. (pl. *-gi*). ప్రాచీన పారశీకపురోహిత వంశమునకు చెందిన వ్యక్తి; మాంత్రికుడు; *the (three) Magi*, శిశుక్రీస్తునకు అర్పణలిచ్చుటకు తూర్పునుండి వచ్చిన ముగ్గురు విజ్ఞులు. [L]

Magyar, n. & a. **1.** హంగరీ దేశములోని ప్రధాన జాతి (వ్యక్తి, భాష). **2.** ~ (*blouse*), చేతుల వద్ద అతుకు లేని అఖండమైన జాకెట్టు.

Mahabharata, n హైందవభారతేతిహాసము. [Skr.]

Maharaja(h), n. కొందరు సంస్థానాధిపతుల బిరుదము. [Hind.]

Maharanee, n. మహారాజు భార్య. [Hind.]

Mahatma, n. (esoteric Buddhism). భారత టిబెట్ దేశములలో నున్నట్లు తలంపబడు అద్భుత శక్తులు గలవారిలో నొకడు; pop. గాంధీవంటి మహాపురుషులఉపనామము. [Skr.]

Mahdi, n. మహమ్మదీయుల అవతార పురుషుడు; సూడాన్‌లో విప్లవ వీరులకు వర్తించు బిరుదము. Mahd(i)ISM(3) n. [Arab.]

mah-jong(g), n. చైనీయులు 144 పావులతో నలుగురు కలిసి ఆడు ఆట, 1920 ప్రాంతములో యూరోప్ అమెరికాలకు వ్యాపించినది. [Chin.]

mahlstick. See MAULSTICK.

mahogany, n. ఉష్ణ అమెరికాలోని ఉష్ణమండల వృక్షపు కలప; కొయ్యసామగ్రి చేయుటకు ఈ చెక్కను ఎర్రు పగా, బాగుగా పాలిష్ పెట్టి ఉపయోగింతురు: ఆ చెట్టు నందిక వృక్షము; భోజనాల బల్ల; (*have* one's *knees under* person's ~, అతనితో కలిసి భోజనముచేయు); ఆ చెక్కరంగు, ఆ రక్తపింగ వర్ణము, ఎరుపునలిపిన గోధుమరంగు, (often attrib.).

Mahometan. See MOHAMMEDAN.

Mahound, n. (arch., joc.). మహమ్మదు.

mahout, n. మావంతుడు, మావటీవాడు. [Hind.]

Mahratta, n. భారతదేశములోని యుద్ధప్రియులైన మహారాష్ట్ర జాతివాడు, మహారాష్ట్రుడు. [Hind.]

mahseer, n భారతదేశములోని ఒక పెద్ద మంచినీటి చేప. [Hind.]

maid, n. బాలిక, అవివాహిత యువతి, కన్య: *old* ~, వయసుచెల్లిన కన్య, (also) ఒక రకము పేకాట; (also ~*servant*), పని కత్తె, పరిచారిక, as *house-, nurse-, lady's-,* ~, ~ *of all work*; ~ *of honour,* రాణి వద్దగాని, రాకుమారివద్దగాని ఉండెడి అవివాహిత పరిచారిక, చెలికత్తె, (also) ఒక రకము మిఠాయి. ~ISH[1] a., ~Y[3] n.

maidan, n. (Anglo-Ind.). పట్టణములోని బహిరంగ ప్రదేశము: కవాతుచేయు ప్రదేశము; మైదానము. [Pers.]

maiden, n. & a 1. బాలిక; అవివాహిత; ఎడిన్‌బరోలో ఉపయోగించు ఉరికొయ్య; = ~ *over.* 2. adj. అవివాహితయైన; ~ *name,* (పెండ్లికి పూర్వపు పేరు); దాటబడని (అడుజంతువు), బహుమతిపొందని (గుర్రము), అట్టి గుర్రములకేర్పాటుచేసిన పరుగుపందెము; గింజనుండి మొలిచిన (మొక్క); యుద్ధములో పరీక్షింపబడని (సైనికుడు, కత్తి, మొ.); || ~ *assize,* విచారణాంశములులేని న్యాయస్థానము; (crick.) ~ *over,* (ఒక్క పరుగు కూడ చేయనిది); ~ *speech,* లోకసభలో సభ్యుని తొలిప్రసంగము; ~*hair,* ఒకజాతి అడవిమొక్క; ~*head,* కన్యాత్వము. ~-HOOD n., ~ISH[1], ~LIKE, ~LY[1], aa.

maieutic, a. (సోక్రటిస్ విచార ధోరణిలో) ప్రసూతి వైద్యసంబంధి, నిద్రాణములైన భావములను వెలికితెచ్చుటకు తోడ్పడునట్టి, బౌద్ధిక బాలతంత్ర సంబంధి.

mail[1], n లోహవలయములతోగాని, గొలుసులతోగాని చేయబడిన కవచము, శరీరానికి రక్షణగా ఉపయోగించు కవచము (దేహకవచము), as *chain, plate, ring,* -~.

mail[2], v.t కవచము(వలె) ధరించు; *the* ~*ed fist,* (fig.) శారీరక బలము.

mail[3], n., & v.t. 1. తపాలాసంచి; (ముఖ్యముగా విదేశలేఖలను) ఈవిధముగా బట్వాడా చేయు పద్ధతి, పోస్టు: *the* ~, ఆవిధముగా ఒక్కసారి బట్వాడా చేయబడిన అన్ని ఉత్తరములు; ~ (*train*), తపాలా తెచ్చు రైలు; || ~*-cart,* రోడ్డున తపాలా తెచ్చు బండి, (also) పిల్లలను తీసుకొనిపోవు తేలికబండి; ~*-coach,* (now) = ~*-cart,* (formerly) పూర్తితపాలా సరఫరాకు ఉపయోగించు అంచెబండి, తపాలాబండి; ~ *order,* ఫలానా వస్తువులు కావలెనని పోస్టుద్వారా చేసిన ఆదేశము (~*-order firm,* పోస్టు ద్వారా వ్యాపారముచేయు సంస్థ); FAN[2] ~. 2. v.t. పోస్టుద్వారా (ఉత్తరములు మొ.)పంపు.

maim, v.t. వికలాంగునిచేయు, కుంటిగాచేయు (lit. & fig.).

main[1], n. (In game of hazard) పాచికలు వేయుటకు ముందు ఆటగాడు(5,6,7, 8 లేదా 9 అని) చెప్పు సంఖ్య; కోడిపోరు.

main[2], n. శారీరక బలము (only in *with might &* ~); SPANISH ~; (poet.) తీరమునకు మూడు మైళ్లు అవలి సముద్రము; *in the* ~, ఎక్కువ భాగము, ప్రధానముగా; తల్లి కాలువ, మురికికాలువ, మొ.

main[3], a. 1. పూర్తిగా ఉపయోగించిన, as *by* ~ *force*; పరిమాణములోగాని విస్తృతిలో గాని ప్రధానమైన, as *the* ~ *body* (of army etc.): ప్రధానమైన, అత్యంత ముఖ్యమైన, as *the* ~ *point* (in argument); || ~ *line* (of railway); ~LY[2] adv.; *have an eye to the* ~ *chance,* స్వప్రయోజనములపై కన్నుంచు). 2. (naut.). ~ *brace* (ముఖ్యమైన తెరచాప కొయ్యకు కట్టినది, esp. *splice the* ~ *brace,* మరింత సారా పోయు); ~ *deck,* (in man-of-war) ఓడ ఉపరితమ భాగమునకు తరువాతి క్రింది భాగము, (in merchantman) ముందు నావికులుండు భాగమునకు వెనుక భాగమునకు నడిమి పై భాగము; ~*mast,* ముఖ్యమైన ఓడ స్తంభము; ~*sail,* (in square-rigged vessel) ముఖ్యమైన తెరచాప కొయ్యపై వ్రాలిన తెరచాప, (in fore-&-aft rigged vessel) ప్రధాన స్తంభమునకు కట్టిన తెరచాప; ~ *stay,* ఓడ ముందరి స్తంభమునకు పై నుండి క్రిందివరకు కట్టిన త్రాడు, (fig.) ప్రధానాధారము; ~ *top,* క్రింది స్తంభము పై భాగమున కట్టిన మంచె, వేదిక; ~ *yard,* ముఖ్యమైన తెరచాప, వ్రేలాడగట్టిన కొయ్య, దూలము. 3. ~*land,* పరిసర ద్వీపములు కాక ప్రధాన భూభాగము; ~ *spring,* గడియారము మొ.వానిలోని ముఖ్యమైన స్ప్రింగు, (fig.) ప్రధానమైన ప్రేరకశక్తి లేదా ప్రోత్సాహకము; **M*~ *Street,* బస్తీలోని పెద్ద బజారు (esp. allus., as *M*~*-street ideals*).

maintain, v.t. (యుద్ధము, పోటీ, వ్యాజ్యము, పరిస్థితి, వైఖరి, సంబంధ బాంధవ్యాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు) కొనసాగించు, నిలబెట్టుకొను; (ఒక మనిషిని ఒక స్థితిలో, ఒక స్వామ్యము మొ. వానిలో) కొనసాగించు; పోషించిగాని ఖర్చుపెట్టిగాని (ఒకనిని) ఆదుకొను; (తనను, పిల్లలను జీవనోపాధి కల్పించి) కాపాడుకొను; (రోడ్డు మొ.) మరమ్మతు చేయు; (ఆశయమునుగాని పక్షమునుగాని) బలపరుచు, (అభిప్రాయమును) ఉద్ఘాటించు, వాస్తవముగా నొక్కిచెప్పు. ~ABLE a.

maintenance, n. పోషణ, జీవనాధారము; *cap of* ~, అధికారచిహ్నమైన టోపీ మొ., ఆస్థాన మర్యాదకై ధరించు టోపీ మొ.; (law) న్యాయ్యమైన కారణము లేకుండ ఒక పక్షమునకు సహాయపడుట అను నేరము, పక్షపాతము.

maison(n)ette, n. చిన్న ఇల్లు; అద్దెకిచ్చిన భాగము.

maître d'hotel, n రాచనగరి ప్రధానోద్యోగి;

హోటలు మేనేజరు. [F]

|| **maize**, n. జొన్న, మొక్కజొన్న. [Sp.]

majest|ic, a. గంభీరమైన, రాచఠీవిగల. ~ ICALLY adv.

majesty, n. (దృక్పథము, ప్రవర్తన, భాష మొ.వానిలోని) గాంభీర్యము; సార్వభౌమాధికారము; (సార్వభౌమునితోగాని ఆయనను గురించిగాని మాట్లాడునప్పుడు) *Your, His, Her, M~*, తమరు, వారు, ఆమెగారు, as *Your M~ forgets that with the best of intentions it is scarcely in your M~'s* (or *your*) *power to miss your train*); ప్రభామండలమునందు సింహాసనస్థుడైన దేవుని లేదా దేవదూత ప్రతిరూపము.

Majlis, n. పారశీక ప్రజాప్రతినిధి సభ. [Pers.]

majolica, maio-, n. అలంకృతమునై మెరుగు దిద్దిన (ఇటాలియన్) మట్టి పాత్ర సామగ్రి; వాని ఇప్పటి అనుకరణములు.

major¹, n. లెఫ్టినెంట్ కల్నల్‌కు క్రింది కెప్టెనుకు పై అధికారి (also in army sl. సార్జెంటు మేజరు). ~SHIP n.

major², a. & n., & v.i. 1. రెండు వస్తువులు, వర్గములు మొ.వానిలో ఒకదానికంటె గొప్ప (not foll. by *than*); ~PROPHETs; ~ *epilepsy*, అసలు మూర్ఛరోగము; ~ *suit* (bridge), ఇస్పేటు ఆటిన్ రంగులు; (log.) ~*term*, (ముఖ్యపదము, సాధ్యము); ~ *premiss*, (ముఖ్యపదముతో గూడినది, ముఖ్యాంగము); ~ *axis*, శంకుఖండములో (నాభిబిందువుల ద్వారా పోవు అక్షము); ~ *part*, ఎక్కువ భాగము; (mil.) ~-*general* (see OFFICER), SERGEANT -~; *bugle, drum, pipe, trumpet*, ~ (ఆయా విభాగములలో ముఖ్యుడు); || (in schools) *Brown, Smith*, ~ (ఒకే పేరు గల ఇద్దరిలో పెద్ద, లేదా ముందు బడిలో చేరిన); నిండు వయస్సు గల. 2. n. యుక్తవయస్కుడు, వయసు వచ్చినవాడు; (log., ellipt. for) major term or premiss, ముఖ్యపదము లేదా ముఖ్యాంగము (*I deny your* ~); *విద్యార్థి ఎన్నుకొను ప్రత్యేక విషయము లేదా అధ్యయనక్రమము (v.i., అట్టిది తీసికొను లేదా అందులో పట్టము పొందు); ~-*domo* (pl. -*os*), ఇటలీ లేక స్పెయిన్ రాచనగరి ప్రధానాధికారి.

majority, n. 1. అధికసంఖ్య, అధికభాగము, *the (great)* ~, చనిపోయినవారు, esp. *join the (great)* ~, మరణించు; *absolute* ~ *of votes*, వోటర్లలోగాని వోటుహక్కు కలవారిలోగాని సగముకంటె ఎక్కువమంది; రెండవ పక్షము వానికంటె ఒకనికి వచ్చిన ఎక్కువ వోట్ల సంఖ్య. 2. నిండువయస్సు, యుక్తవయస్సు, as *attained his* ~. 3. మేజరు పదవి.

majuscul|e, a. & n. (palaeogr.). పెద్ద (అక్షరము). ~AR¹ a.

make¹, v.t. & i. (*made*). 1. నిర్మించు, రూపుకల్పించు, as *God made man* (*a rational creature*), *bees* ~ *cells of wax, you were made for this work; pipes are made* (consist) *of clay*. 2. ~ GOOD, SURE. 3. కూర్చు, రచించు, (book, will). 4. (tea, coffee, beds) తయారుచేయు, సిద్ధముచేయు; ~HAY; నిప్పుచేయు. 5. (disturbance, sport, noise, one's mark in the world, a corner in wheat) చేయు, కల్పించు; ~ *no* BONES; ~ *fun, game, of*, ఎగతాళిచేయు; ~ *peace*, సంధిచేయు; ~ *place, room, way*, చోటిచ్చు; ~ one's *way*, పురోగమించు. 6. పర్యవసించు, అగు, as *it* ~*s a difference*; *'find'* ~*s* (becomes) *in the past tense 'found'*. 7. (distinction, rules, laws) స్థాపించు, శాసించు; ~ FRIENDS. 8. సమావేశమగు (a HOUSE¹, quorum); ~ *a bag*, పెక్కు జంతువులను వేటాడు; ~ *a book*, ఒకదానిపై పెక్కు పందెములుపెట్టు; ~ WATER¹. 9. ~ *a habit of it*, భావించు, భావించుకొను, చేయు, చేసికొను; ~ *an* EXAMPLE¹, *exhibition, fool, beast* (of oneself, person); ~ *a night of it*, తెల్లవార్లు (జల్సా) చేయు. 10. ~ *of*, అర్థములేక స్వభావము తెల్పుకొను (*can you* ~ *anything of it?*; *what am I to* ~ *of your behaviour?*); ~ *much, little, the best*, etc., *of*, ఎక్కువ మొ. లాభము సాధించు, (also) ఎక్కువ మొ. ప్రాధాన్యమిచ్చు; ~ LIGHT⁴ *of*; ~ *a* HASH² *of*. 11. (అనుమానము, సందేహము, శంక, ధర్మసందేహము) మనస్సులో పెట్టుకొను (*of, about*); ~ HEAD or *tail of*. 12. (Naut.) కంటికి కనిపించు; (also) చేరు; (sl.) రైలు మొ. అందుకొను; *~ *it*, అడ్డదిడ్డపు మార్గమున కొంతదూరము నౌకాప్రయాణము చేయుటలో విజయము సాధించు, (fig.) కృతకృత్యుడగు. 13. మొత్తమగు, as *2 & 2* ~ *4*; ఏర్పరుచు, ఈవిధముగా లెక్కించు, as *one swallow does not* ~ *a summer*, ఏర్పడు, (*this* ~*s the tenth time*; *will you* ~ *one of the party?*); ఉపయోగపడు, as *this* ~*s pleasant reading*. 14. అగు, రూపొందు, as *she will* ~ *a good wife*. 15. (ధనము, జీవనము, అదృష్టము) పొందు, సంపాదించు; (cards) ఒక వరుసలో గెలుచు, తన ప్రయోజనమునకై ముక్కవేయు, (also) కలుపు (cards. or abs.). 16. ముందుకుపోవు, సాగు (*towards* etc.); also w. *for* (~ *for home*). 17. ~ *sail*, ఓడప్రయాణము చేయు, (also) మరొక తెరచాప ఎత్తు. 18. అభివృద్ధి సాధించు, cf. MADE; ~ *or mar*, విజయమో, వినాశమో కలిగించు. 19. ఒక విధముగా ఉండునట్లుచేయు, as ~ *it* HOT, ~ *oneself a martyr*, ~ *oneself* SCARCE, ~ *him a duke*; మార్చు, పరిణమింపజేయు. 20. పరిగణించు, (*what do you* ~ *the time?*; *I* ~ *it 5 miles*). 21. చేయించు, బలవంతపెట్టు; (without *to* in act.), as ~ *him repeat it*, but *he was made to repeat it*. 22. ~ *believe*, నమ్మించు (*to do, that*); ~ *do*, తాత్కాలికముగా జరుపుకొను; *what bird do you* ~ (consider) *that to be?*; *he* ~*s Richard die* (అతడు చనిపోయినట్లుగా చెప్పు) *in 1026*. 23. యుద్ధము చేయు, దండెత్తు. 24. శరీరావయవములను కదలించు (bodily movement, bow, FACE¹, LEG). 25. ప్రయాణము మొ. చేయు (with many nn. expr. vbl. action, as *acquisition, attempt, blunder, start, venture*); ~ (eat) *a good breakfast*; ~ HEAD¹, LOVE. 26. సాధించు (distance, knots, etc.). 27. ~ *as if one had*, ఉన్నట్లు నటించు; ~ BOLD, FREE¹, MERRY. 28. (వరద, సముద్రపుపోటు మొ.) తగ్గుముఖముపట్టు. 29. ~ *after*, వెంబడించు; ~ *against*, ప్రతికూలముగా నుండు; ~ (hasten) *away*; ~ *away with*, వదలించుకొను, చంపు, వృథాచేయు; ~ *for*, (సుఖాదులకు) కారణమగు, (అభిప్రాయమును) స్థిరపరచు, ముందుకుసాగు, ముట్టడించు; ~ *off*, పారిపోవు, (దొంగసొమ్ముతో) పరారగు;

~*out*, (list, document, cheque) వ్రాయు, తయారుచేయు, కష్టముమీద చేరు, as *articles put in to ~ out a volume*, (నిరూపించ) యత్నించు, as *how do you ~ that out ?, you ~ me out (to be) a hypocrite*, అర్థముచేసికొను, as *I can't ~ him out, can't ~ out what he wants*,(గొలుసు కట్టు దస్తూరి మొ.) విడదీసి చదువు, చూచి వివేచించు, as *I made out a figure in the distance*; ~ *over*, ఒప్పందము ద్వారా తన హక్కు మరొకరికి దత్తముచేయు; ~ *up*, (లోటు) భర్తీచేయు, (amount, party) పూరించు, నష్టమును పరిహరించు, as ~ *up lost ground*, ~ *up for lost time*; *we must ~ it up to* (compensate) *him somehow*, కలుపు, కలిపికట్టు (medicine, hay *into* bundles, butter, etc.), (కోటు మొ.) కలిపికుట్టు, కలియు, కూర్చిన అచ్చు అక్షరములు పేజీలుగా అమర్చు, (list, account, document) కూర్చు, (కట్టుకథ) కల్పించు, (విడిభాగములను) ఒకటిగా కూర్చు, (నటునకు) వేషముచేయు విగ్గు మొ. పెట్టు, సౌందర్య పోషక వస్తువులు ఉపయోగించు, (పెండ్లి మొ.) కుదుర్చు, (వివాదములు) పరిష్కరించు; ~ *it up*, సరిపుచ్చుకొను; ~ *up* one's *mind to*, నిశ్చయించుకొను; ~ *up to*, మంచి చేసికొను. 30. || ~*bate* (arch.), జగడాలమారి; ~-*believe*, నటన; ~*peace*, శాంతిదూత; ~*shift*, తాత్కాలికపు ఏర్పాటు; ~-*up*, వేషము, దీనికై ఉపయోగించు సౌందర్యపోషక పదార్థములు మొ., (అచ్చు) కూర్చిన అక్షరములను పుటలుగా అమర్చుట, అట్లు అమర్చిన అచ్చులు; స్త్రీ ముఖాలంకారమునకైన పదార్థములు; వ్యక్తి ప్రకృతి ప్రవృత్తులు; ~*weight*, ఉన్న బరువు పెంచుటకై కలిపిన కొద్ది మొత్తము, (also fig. of persons), (fig.) వాదము బలవత్తరముగా కన్పించుటకై కలిపిన ప్రధానమైన అంశము.

make², n. (Of natural or manufactured thing) నిర్మాణరీతి; మానసిక నైతిక స్వభావము; *American ~*, అమెరికాలో చేయబడినది; *is this your own ~?*, నీచే చేయబడినదా ?; *on the ~* (sl.), లాభైక దృష్టి; (electr.) అనుబంధించుట, ఇది జరిగినచోటు, esp. *at ~*; || ~ *& mend* (naut.), విశ్రాంతి కాలము, నిర్ణీతమైన పనిలేని కాలము (orig. దుస్తులు తయారుచేసికొను కాలము).

maker, n. కృదర్థములలో, esp. *the, our*, etc., *M~*, సృష్టికర్త; (arch.) కవి.

making, n. కృదర్థములలో, esp.: *be the ~ of*, విజయమును లేదా అనుకూల పరిణామమును నిశ్చయముచేయు; (pl.) ఆదాయములు, లాభములు; (pl.) ప్రధాన లక్షణములు, as *he has the ~s of a general*; *(pl.) సిగరెట్టు చుట్టుకొను కాగితము & పొగాకు.

mal- pref. = F *mal* f. L *male* చెడ్డగా, (1) bad(ly) అను అర్థములో, as *maltreat*, (2) un- అను అర్థములో *maladroit*.

Malacca, n. మలే ద్వీపకల్పములోని ఒక పట్టణము, జిల్లా; ~ *cane*, తాటిచేవతో తయారుచేసిన చేతికర్ర.

malachite, n. తామ్ర హైడ్రస్ కార్బొనేటు, మేలకైట్; మిక్కిలి మెరుగుదేరునట్టి ఆకుపచ్చని ఖనిజము.

malaco-, comb. form of Gk *malakos* మెత్తని, as: ~ *derm*, మృదువైన చర్మము గల జంతువు (ముఖ్యముగా సముద్రపు మొక్కలు, ఒకజాతి సరీసృపములు); ~ *logist*, ~ *logy*, నత్తలు మొ.వానిని గురించి పరిశోధించు విద్యార్థి, వానిని గురించిన శాస్త్రము; ~*pterygian* a. & n., మెత్తని రెక్కలు గల (చేప).

maladjustment, n. అక్రమసంధానము, అక్రమ సమాయోగము, విషమయోజనము.

maladministration, n. దుష్పరిపాలనము.

maladroit, a. మొరటు, తబ్బిబ్బయిన. ~LY² adv., ~NESS n.

malady, n. వ్యాధి, జబ్బు, (lit. & fig.). [F]

malafide, adv. & a. దుర్బుద్ధితో (చేసిన, ప్రవర్తించునట్టి). [L]

Malaga, n. దక్షిణ స్పెయిన్‌లోని ఒక రేవు పట్టణము; అక్కడ దొరకు స్వచ్ఛమైన సారాయము.

Malagasy, a. & n. మడగాస్కర్‌లోని (భాష, వ్యక్తి).

malaise, n. ప్రత్యేక రోగలక్షణములు కానరాని శారీరక అస్వస్థత; also fig. [F]

malamute, male-, n. ఎస్కిమో కుక్క.

malanders, mallen-, n. pl. గుర్రములకు మోకాలి వెనుకభాగములో వచ్చు కీట.

malapert, a. & n. (arch.). సిగ్గుమాలిన, వినయము లేని.

malaprop(ism), n. సదృశ పదములలో ఒకదానికి బదులు వేరొకదానిని తడబాటుగా ప్రయోగించుట (e.g. *a nice derangement of epitaphs* for *arrangement of epithets*). malapropIAN a. [Mrs *Malaprop*]

malapropos, adv., a., & n. అనుచితముగా, అసందర్భముగా (చెప్పిన, చేసిన, జరుగు) (విషయము). [F]

malar, a. & n. దవుడ యొక్క (ఎముక).

malar|ia, n. మలేరియా క్రిములను వ్యాపింపజేయు దోమ కాటువలన వచ్చు హెచ్చు తగ్గుల వరుస జ్వరము; ఈ జ్వరము వచ్చుటకు హేతువుగా పూర్వము పేర్కొనబడిన చిత్తడినేలల దుర్గంధముతో కూడిన అసహ్యమైన వాతావరణము. ~IAL, ~iAN, ~iOUS, aa.

Malay, a. & n. మలయాలోను, తూర్పు ఆర్కిపెలాగోలోను ప్రధానమైన జాతి తాలూకు (భాష, వ్యక్తి); ~ *fowl*, పెద్దజాతి పెంపుడు కోడి. ~AN a. & n.

Malayalam, n. మలబారులో మాట్లాడు భాష, మలయాళము.

malcontent, a. & n. అసంతృప్తుడైన(వ్యక్తి), తిరుగుబాటుకు సుముఖుడైన (వ్యక్తి).

mal de mer, n. సముద్ర ప్రయాణములో వచ్చు పైత్య వ్యాధి. [F]

male, a. & n. 1. గర్భాధాన సమర్థమైన పురుష జాతికి సంబంధించిన (మనుషులు, జంతువులు, పరాగసేకరసమర్థములైన చెట్లు, రంగు మొ. వానిని బట్టి ఒకప్పుడు మగవిగా తలంపబడిన చెట్లు, as ~ *fern*, వల్లిపు నేలలో నుండు అడవి మొక్క); పురుషులకు, పోతులకు సంబంధించిన; స్త్రీ భాగము (FEMALE part) లోనికి చొచ్చు పురుషభాగ (యంత్రపరికరము యొక్క), as ~ *screw*; ~(MASCULINE) *rhyme*. 2. n. పురుషుడు లేదా పోతు.

male- in comb. = L *male* చెడ్డ.

maledict|ion, n. శాపము, తిట్టు. ~ORY a.

malefactor, n. నేరస్థుడు; కీడు చేయువాడు. ~malefactION n.

malefic, a. హానికరమైన, దుఃఖమయమైన (మంత్ర విద్యలు మొ.).

malefic|ent, a. హానికరమైన, పాపిష్ఠియైన. ~ENCE n.

malevol|ent, a. కీడు చేయవలెనను తలంపుగల, ద్రోహబుద్ధి గల. or cogn. ~ENCE n., ~entLY² adv.

malfeas|ance, n. (law). కీడు చేయుట, దుష్కార్యము, ముఖ్యముగా అధికారములో దుష్ప్రవర్తన. ~ANT a. & n.

malform|ation, n. వికారాకారము, వికృత నిర్మాణము. ~ED[1] a.

malic, a. (chem.). ~ *acid,* (సీమరేగు మొ. పండ్లనుండి తీసినది) మేలిక్ ఆమ్లము.

malice, n. తీవ్రమైన ద్వేషము; పీడింపవలెనను కోరిక; *bear* ~ *(to),* ఒకరిపట్ల పగబూను; (law) హత్య మొ. చేయవలెనను దురుద్దేశము; ~PREPENSE. **malici-OUS** a., **maliciousLY**[2] adv.

malign[1], a. హానికరమైన (వస్తువులు); (of diseases) = MALIGNANT; ద్రోహబుద్ధి గల. ~LY[2] adv.

malign[2], v.t. ఇతరులను గురించి చెడ్డగా చెప్పు, నిందించు.

malign|ant, a. & n. **1.** మిక్కిలి తీవ్రమైన అంటు(వ్యాధి) (now usu. నిర్దిష్టమైన వ్యాధిని తెలుపునది, as ~*ant cholera*); హానికరమైన; తీవ్రమైన ద్వేషముకల, తీవ్రమైన ద్వేషము చూపెడి. **2.** (hist.). పార్లమెంటుకు వ్యతిరేకముగా మొదటి ఛార్లెస్‌ను బలపరిచినవాడు. ~ANCY n., ~antLY[2] adv.

malignity, n. గాఢమైన ద్వేషము; (రోగముల) అపాయకర స్వభావము.

malinger, v.i. (ముఖ్యముగా సైనికులు, నావికులు మొ.) పని తప్పించుకొనుటకు జబ్బుగా నున్నట్లు నటించు. ~ER n.

malism, n. లోకము చెడ్డది అను సిద్ధాంతము.

malison, n. (arch.)శాపము, తిట్టు.

mall, n. (ఉద్యానవనములో) పైకప్పుగల నడబాటి, ‖esp. *the M*~, లండన్‌లోని సెయింట్ జేమ్స్ పార్కులోనిది, orig. PALL-MALL ఆట ఆడు పొడుగాటి సన్నని బాట; (hist.) పాల్‌మాల్ ఆట, దాని బాట, దానిలో ఉపయోగించు కొయ్యసుత్తి.

mallard, n. అడవిబాతు, దాని మాంసము.

malleable, a. విరిగిపోకుండ సాగగొట్టుటకు వీలైన (లోహములు మొ.); (fig.) అనుకూలన శీలమైన, అనమ్యమైన. **malleaBILITY** n.

mallemuck, mollymawk, n. సముద్రపు కాకి మొ. సముద్రపు పక్షి.

mallet, n. సమ్మెట (సాధారణముగా కొయ్యదది); క్రోకెట్ లేదా పోలో బంతిని కొట్టు సాధనము.

malleus, n. ముద్గరాస్థి, చెవి గూబకు తాకు ధ్వని కంపనములను దాటి ఎముకకు ప్రసారము చేయు సుత్తి యెముక. [L]

mallow, n. నూగుగల కాడలు ఆకులు, ఊదా పూలుగల ఒకజాతి మొక్క, బెల్లపాకు చెట్టు; ఈ చెట్లుగల తోట.

malm, n. మెత్తని సుద్దరాయి; దీనినుండి ఏర్పడిన బంకమట్టి నేల; ఈ మట్టితో తయారు చేయబడిన మేలిరకము ఇటుక, సుద్ద కలిసిన బంకమట్టి.

malmaison, n. ఒకరకము పుష్పము. [*M*~, జోసెఫైన్ రాణి ప్రాసాదము]

malmsey, n. గ్రీసు, స్పెయిన్ మొ. దేశముల నుండి వచ్చు ఘాటైన తియ్యని ద్రాక్ష సారాయము.

malnutrition, n. పోషకాహార లోపము, కుపోషణ, తగిన పోషణలేమి.

malodorous, a. దుర్గంధపూరితమైన.

malpractice, n. దుష్కార్యము; (law) రోగికి వైద్యుని అనుచితమైన లేదా అశ్రద్ధతోకూడిన చికిత్స; (law) ధర్మకర్తగా నుండియు తన లాభముకొరకు చేయు చట్టవిరుద్ధ చర్య.

malt[1], n. సారాయి వండుటకు పడగట్టుటకు తయారుచేసిన బార్లీ మొ. ధాన్యపు పిండి; *extract of* ~ (తేపతేనివారికి ఆహారముగా ఉపయుక్తము); ~ *liquor* (బట్టీ పెట్టికాక పులియబెట్టి తయారుచేసిన సారాయము, e.g. beer, stout); ~*-house* (మాల్టు తయారుచేయు, నిల్వచేయు గృహము); ~*-worm,* (fig.) త్రాగుబోతు.

malt[2], v.t. & i. ధాన్యమును పిండిగాచేయు, అనావృష్టివలన గింజలు పెట్టిపోయి పిండియగు.

Malta, n. మధ్యధరా సముద్రములోని ఒక దీవి; ~ *fever,* మాల్టాలో మామూలుగా వచ్చు విషజ్వరము.

Maltese, a. & n. (pl. same). మాల్టాకు చెందిన (భాష, వ్యక్తి); ~ *cat, dog,* నాజూకు రకములు; ~CROSS[1].

maltha, n. తారు, మైనము మొ. పదార్థములు కలిసిన సిమెంటు. [L]

Malthusian, a. & n. జనాభా పెరుగుదల నరికట్టుటకు నైతిక నిగ్రహము (పెండ్లిండ్లు మానివేయుట) మార్గమనెడి వాదమును ప్రతిపాదించిన టి. ఆర్. మాల్‌థ్యూస్ అనుయాయి. ~ISM n.

malting, n. కృదర్థములలో, also మాల్టు తయారుచేయు, నిల్వచేయు గృహము.

maltose, n. (chem.). యవశర్కర.

maltreat, v.t. అవమానించు, అగౌరవించు. ~MENT n.

maltster, n. మాల్టు తయారుచేయువాడు.

malvaceous, a. తెండ జాతికి చెందిన.

malversation, n. ధర్మకర్తగానుండి అక్రమముగా ప్రవర్తించుట; (ప్రజాధనాదుల వినియోగమున) దుష్ప్రవర్తన.

malvoisie, n. = MALMSEY.

mamba, n. ఆఫ్రికాలోని విషసర్ప జాతి. [Kaffir]

mamelon, n. చిన్న గుండ్రని కొండ, గుబ్బ. [F]

Mameluke, n. (hist.). 1811 లో ఈజిప్టు సింహాసనము స్వాధీనమొనరించిన సైనిక వర్గము (orig. కాకేషియన్ బానిసలు) లో సభ్యుడు; (మహమ్మదీయ దేశములలో) బానిస.

mamill|a, n. స్త్రీ కుచాగ్రము, చనుమొన; ఆ ఆకృతిగల అవయవము మొ. **mamillARY**[1], **mamillATE**[2](2), **mamillatED**[1], ~**i-FORM,** aa.[L]

mam(m)a[1], n. అమ్మ (ముఖ్యముగా పిల్లలుపయోగించు మాట).

mamm|a[2], n. (pl. ~*ae*). ఆడు జంతువుల చన్ను; మగజంతువులను గల అటువంటి అవయవము. ~ARY[1], **mammiFEROUS,** ~IFORM, aa [L]

mammal, n. స్తన్య జంతువు; క్షీరదము; క్రింది జాతులలో సంగటి.

Mammalia, n. pl క్షీరదాలు, స్తన్యజాతి జంతువులు. **mammalIAN** a. & n. **mamma-LOGIST, mammaLOGY,** nn.

mammaliferous, a. (geol.). క్షీరదాల అవశేషములతో కూడిన.

mammee, n. అమెరికాలో ఉష్ణప్రదేశములలో పెరుగునట్టి, పసుపుపచ్చని గుజ్జు గల పెద్ద పండ్లు గల చెట్టు. [Sp.]

mammon, n. ధనపిశాచి; ఇహసంపదలవాడు, *the* ~ *of unrighteousness,* అక్రమముగా వినియోగింపబడు లేక అక్రమముగా సంపాదింపబడిన ధనము. ~ISH[1] a., ~ISM, ~IST, ~ITE, nn.

mammoth, n. & a. **1.** ప్రాచీనకాలపు పెద్ద ఏనుగు. **2.** adj. బ్రహ్మాండమైన, పెద్ద. [Russ.]

mammy, n. అమ్మ (పిల్లల భాష); *శ్వేతజాతి పిల్లలను పెంచు రంగుజాతి దాది.

man[1], n. (pl. *men*). **1.** మానవుడు (*a* ~ *& a brother,* సాటి మనిషి); (in indefinite

or general application) వ్యక్తి, as *any, no, ~, some, few, men*: (*all*) *to a* ~, మినహాయింపు లేకుండ అందరును. **2.** మానవ జాతి (~ *is born unto trouble*' ~ *is a political animal*). **3.** *Inner, outer,* ~, మనిషిలోని ఆధ్యాత్మిక భౌతిక విభాగములు, (joc.) మనిషి యొక్క లోపలి భాగము (ముఖ్యముగా పొట్ట), బైటి భాగము; NEW, OLD, ~. **4.** పురుషుడు (opp. to *woman, boy*, or both); ~ & *boy* (adv.), చిన్ననాటినుండి ఇప్పటివరకు. **5.** (అవమానమును గాని ఉత్సాహమును గాని సూచించు సంబోధన) *nonsense,* ~*! hurry up,* ~ (*alive*)!; (joc. or ప్రేమసూచకమైన) *little* ~, చిన్నపిల్లవాడు. **6.** ఒకడు, as *what can a* ~ *do in such a case?*. **7.** విశి (పురుష) వ్యక్తి, ఒక్కొక్కడు, as ~ *for* ~, *between* ~ & ~, *5/- per* ~; *as a* ~, వ్యక్తిగత స్వభావమునుబట్టి చూచినచో; *if you want noise, he is your* ~ (నీకు వానిని తెచ్చిపెట్టగలను); *I'm your* ~ (నీ ప్రతిపాదన నంగీకరింతును మొ.); *be one's own* ~, స్వతంత్రముగా వర్తించగలిగియుండు, (also) తన తెలివితేటలు మొ. తన అధీనములో నుంచుకొనియుండు; *every* ~ JACK¹. **8.** (In comb., ఆయా వృత్తులకు పనిపాటలకు సంబంధించిన వ్యక్తులను సూచించును) *clergy~, post~, brake-~, pen~, rag-&-bone-~*; BEST¹, HANDY, ~. **9** పూర్తిమగటిమి (పౌరుషము)గల వ్యక్తి, as *be a* ~, *play the* ~. **10.** భర్త, in ~ & *wife*. **11.** (Hist.) సామంతుడు; సేవకుడు, పరిచారకుడు, కార్మికుడు, as *the employers locked out the men*. **12.** (Usu. pl.) సైనికులు. **13.** చదరంగము మొ. ఆటలలోని బంటు. **14.** ~ *of* STRAW. **15.** (In comb.) ఓడ, as ~*-of-war*, ఒక దేశము నౌకాదళమునకు చెందిన సాయుధ నౌక, INDIA ~, MERCHANT~. **16.** ~ *of the* WORLD; ~ *Friday*, నమ్మినబంటు, అన్నిపనులు చేయువాడు, (రాబిన్సన్ క్రూసో తన సేవకునకు పెట్టుకొన్న పేరు); ~ *about town*, || లండన్‌లోని కాలక్షేపరాయుడు; ~*-at-arms*, యోధుడు, ముఖ్యముగా బలమైన ఆయుధములు ధరించిన, తేలి వాహనారూఢుడైన యోధుడు; ~*-child*, పురుష శిశువు; ~*-eater*, నరభక్షకుడు, కరచెడి గుర్రము, మనుష్యులను తిను సొరచేప, లేదా పులి; ~*handle*, చేయిచేసికొను, (sl.) మోటుగా పట్టుకొను, కొట్టు; ~*hole*, సొరంగము మొ.వానిలోనికి పైనుండి మనిషి పోవు దారి; ~*-hour*, ఒక మనిషి ఒక గంటలో చేయు పని; ~ *in the moon*, చందమామలో మనిషి ఆకారములో కన్పించు మచ్చ; *the* ~ *in* (*or *on*) *the street*, మామూలు మనిషి, పామరుడు, పండితుడు కానివాడు; ~-MILLINER; ~ *of Kent* (see KENTISH); ~ *of* LETTERS; ~*power*, సైన్యము తదితర సంస్థలకు లభించు వారి మొత్తము; ~*servant*, సేవకుడు; ~*slaughter*, నరవధ, (Law) పూర్వద్వేషము లేకయే నిష్కారణముగా మందిని చంపు నేరము, ~*-trap*, (హద్దుమీరి నడుచువారిని) పట్టుకొను సాధనము. ~LESS a.

man², v.t. (కోట, ఓడ మొ. వాని) రక్షణకు పనికి మనుష్యులను సమకూర్చు; (naut.) ఓడలో వివిధ భాగములయందు మనుష్యులను నియమించు; (పదవిలో) నియమించు; ధైర్యము తెచ్చుకొను.

manacle, n. (usu. pl.), & v.t. **1.** సంకెల (prop. చేతికి వేయునది; also fig.). **2.** v.t. సంకెళ్ళు వేయు.

manage¹, n. (arch.). అశ్వశిక్షణ; శిక్షితాశ్వ సంచారములు; గుర్రపుస్వారి నేర్పు పాఠశాల.

manage², v.t. & i. (పనిముట్టు మొ.వానిని) ఉపయోగించు, వాడు; (ఉద్యమము మొ.) నడుపు; (కుటుంబము, సంస్థ, ప్రభుత్వము) పరిపాలించు, నిర్వహించు; (పశువులను) కాయు; (మనిషిని, జంతువును) వశపరచుకొను; ఇతరులను స్తుతించి, ఆజ్ఞాపించి తన పనులు నెరవేర్చుకొను; managING² a., (ఒక పని చేయుటకు) యుక్తి పన్ను, (often iron. as *he* ~*d to muddle it*); (కావలసిన సాధన సామగ్రి లేకయు) తన లక్ష్యము సాధించు; (with *can* or *be able to*), సరిపోవు, తగువిధమున వినియోగించ గలుగు, as *can you* ~ *another slice?* ~aBILITY, ~ableNESS, nn., ~ABLE a., ~abLY² adv.

management, n. కృదర్థములలో; also or esp.: కపటోపాయము, కుయుక్తి: *the* ~, నిర్వాహక వర్గము, పాలకవర్గము.

manager, n. వ్యాపారసంస్థ మొ. నిర్వహించు వ్యక్తి, నిర్వాహకుడు, సంచాలకుడు (esp. *general*~); || పార్లమెంటు ఉభయసభలకు సంబంధించిన ఒక ప్రత్యేక కార్యమును నిర్వహించుటకై నియుక్తులైన సభ్యులలో నొకడు; *good, bad*, etc., ~ (వంట, ఇంటివిషయాలు మొ. వానిలో); || (law) అప్పులు పెట్టినవారికి అన్యాయము జరుగకుండ ఒక వ్యాపారసంస్థను నిర్వహించుటకై న్యాయస్థానముచే నియమితుడైన వ్యక్తి. ~ESS¹, ~SHIP, nn., managerIAL a.

manakin, n. అమెరికా ఉష్ణప్రాంతములలోని రంగురంగుల పక్షిజాతి.

manatee, n. క్షీరదజాతికి చెందిన ఒక పెద్ద సముద్రపు జంతువు, సముద్రపు ఆవు.

Manchester, n. || ~ *goods*, మాంచెస్టరులో తయారైన నూలువస్త్రములు: ~ *School*, స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతమునకు అనుయాయులు (కాబ్డెన్, బ్రైటులకు వారి అనుయాయులకు డిజ్రేలీ పెట్టిన పేరు).

manchineel, n. విషపు పాలు కటుఫలముగల వెస్ట్ ఇండీస్‌లోని ఒకజాతి చెట్టు. [F]

manciple, n. (కళాశాల మొ. వానికి)భోజన పదార్థములు కొనితెచ్చు ఉద్యోగి.

Mancunian, a. & n. మాంచెస్టరు (నివాసి).

-mancy, suf. f. OF *-mancie* f. LL f. Gk *manteia* భవిష్యత్సూచనము, = (పక్షిగతి, హస్తరేఖా, శకునాదులచేత) భవిష్యత్సూచనము.

Mandaean, a. & n. ఇరాక్‌లోని వర్తమాన నాస్తిక మతసంఘమునకు చెందిన (సభ్యుడు, భాష). [Aram.]

mandamus, n. ప్రధాన న్యాయస్థానము తన క్రింది న్యాయస్థానమునకు జారీచేయు ఆజ్ఞాపత్రము. [L]

mandarin¹, n. 9 తరగతులలో ఏతరగతికైనను చెందిన చైనా ఉద్యోగి; చైనీయుల శిష్టవ్యావహారికభాష; ఆధునిక పరిణామములను గమనించని పార్టీ నాయకుడు; చైనా దుస్తులలో నుండి తలఆడించు బొమ్మ; ~ *duck*, రంగు రంగు ఈకలుగల చైనాదేశపు చిన్న బాతు.

mandarin², -ine, n. ముదురు రంగుగల చిన్న రకము నారింజపండు, దాని రంగు (కోల్తారు నుండి తయారుచేసినది); ఒకరకము మద్యము.

mandatary, n. (law). ఆజ్ఞాపత్రము జారీ చేయబడిన వ్యక్తి (for spec. sense see foll.); ఆదిష్ట వ్యక్తి.

mandate¹, n. పై అధికారినుండి చట్టబద్ధమైన

ఆదేశము; మరొకరిస్థానే పనిచేయుటకు ఆదేశము, ముఖ్యముగా స్వాతంత్ర్యమునకు అర్హులు కాని ప్రజలను పాలించుటకై నానాజాతి సమితి (League of Nations) ఒక దేశమునకు ఇచ్చిన (the *mandatary*) ఆజ్ఞాపత్రము; (poet.) ఆజ్ఞ, అధికారము; పోపు ఆదేశము; (law) తనకు అప్పగించిన పని చేయుటకై ఆదిష్టవ్యక్తి పొందు అంగీకార పత్రము; (after F *mandat*) పార్లమెంటు (లోని ఒక పక్షము)కు వోటర్లు ఇచ్చినట్లు భావింపబడు రాజకీయాధికారము.

mandate², v.t. ఆదిష్టవ్యక్తికి లేక దేశమునకు కొంత ప్రాంతము మొ. అప్పగించు.

mandatory, a. & n. **1.** ఆజ్ఞకు సంబంధించిన, ఆజ్ఞను తెలుపునట్టి, తప్పనిసరిఅయిన. **2.** n. = MANDATARY.

mandible, n. దౌడ, ముఖ్యముగా స్తన జంతువులకు చేపలకు క్రింది దవుడ; పక్షి ముక్కు పై భాగము లేదా క్రింది భాగము; (పురుగులకు) పై దౌడల జంటలో ఏ సగమైనను. **mandibulAR¹**, **mandibulATE²** (2), aa.

mandola, -ora, n. ఒకరకము తంత్రీవాద్యము, వీణ వంటిది. [It.]

mandolin(e), n. దంతపు పుల్లతో వాయించు జతలోహపు తీగలు గల ఒకరకపు వీణ వంటి తంత్రీవాద్యము. [F]

mandragora, n. = foll. ముఖ్యముగా మాదక పదార్థము.

mandrake, n. మత్తు వికారము కలిగించు ఒక రకము విషపు మొక్క, (దీని వేరు మానవాకృతిలో నుండునని, పీకినప్పుడు కీచుమని ధ్వని చేయునని తలంతురు).

mandrel, -il, n. (In lathe) తరిమెనపట్టునప్పుడు వస్తువును తగిలించు ఇరుసు; లోహము మొ. పదార్థములను చెక్కునప్పుడు వానిని తగిలించు గుండ్రని కడ్డీ; (dial.) గనికార్మికుని చేతి త్రవ్వు కోల, గునపము.

mandrill, n. క్రూరమైన, భయంకరమైన పెద్ద కోతి (బబూన్).

manduc|ate, v.t. నమలు, తిను. **~ATION** n., **~atORY** a.

mane, n. గుర్రము, సింహము మొ. వాని మెడ జూలు (also fig. మనిషి జూలు). **(-)manED²**, **~LESS**, aa.

manège, -ege, n. గుర్రపు స్వారి నేర్పు పాఠశాల; శిక్షితాశ్వభారములు; అశ్వారోహణ కళాకౌశలము. [F]

manes, n. pl. పితృదేవతలు; గౌరవనీయ వస్తువుగా చనిపోయిన వ్యక్తి ఛాయ.

manful, a. ధైర్యముగల, దృఢసంకల్పము గల. **~LY²** adv., **~NESS** n.

mangabey, n. ఆఫ్రికా జాతి కోతి.

manganese, n. గాజు తయారీ మొ. వానిలో నుపయోగించు నల్లని ఖనిజము (కృష్ణాభ్రక మందురు), మాంగనీసు; మాంగనీసు భస్మము యొక్క మూల లోహము. **manganesIAN**, **manganIC**, aa.

mange, n. చర్మముపై బొచ్చుగల జంతువులకు వచ్చు ఒకానొక చర్మవ్యాధి; (loosely) చర్మము యొక్క అపరిశుభ్ర స్థితి.

‖**mangel (-wurzel)**, **mangold (-wurzel)**, n. పశువులకు ఆహారముగా నుపయోగించు పెద్ద జాతి బీటుదుంప.

manger, n. (గుర్రపుసాల మొ. వానిలోని) మేతతొట్టి, గాడి; కుడితితొట్టి; DOG *in the ~*.

mangle¹, n., & v.t. **1.** ఉతికిన దుస్తులను సాపుచేసి మడతపెట్టు రెండుగాని ఎక్కువగాని సిలిండర్లు (వర్తుల స్తంభములు) గల యంత్రము. **2.** ఆ యంత్రములో దుస్తులను సాపుచేయు.

mangle², v.t. ముక్కలు ముక్కలుగా నరకు; వికృతముగా కోసివేయు, వికారాకారమగునట్లు కోయు; (ఉట్టంగించబడినది, మూలము మొ.) తప్పులతడకగా చేసి పాడుచేయు, తప్పుగా ఉచ్చరించి (మాటలకు) మారురూపు కల్పించు.

mango, n. (pl. *~es*). మామిడికాయ, పండు; *~-fish*, బంగారు రంగుగల చేప; *~ trick*, కొద్ది గంటలలో మామిడిమొక్క మొలిచి, కాయలుకాసి, పండునట్లు చూపు ఇంద్రజాలము. [Port.]

mangold (-wurzel). See MANGEL.

mangonel, n. (hist.). శత్రువులపై రాళ్ళు మొ. విసరుటకు సైనికు లుపయోగించెడి యంత్రము.

mangosteen, n. ఎర్రతోలు తెల్లని రసవంతమైన గుజ్జుగల పండ్లు (కాయు ఈస్ట్ ఇండియన్ వృక్షము). [Malay]

mangrove, n. ఔషధములలోను తోళ్ళు పదను చేయుటలోను ఉపయోగించు త్వక్కుగల ఉష్ణమండల వృక్షము లేదా పొద.

mangly, a. గజ్జిపట్టిన, మురికియైన, అసహ్యమైన. **~iLY²** adv., **~iNESS** n.

manhattan, n. తెల్లని ద్రాక్షరసము విస్కీ మొ. కలిసి తయారుచేసిన మాదక పానీయము.

manhood, n. పురుషత్వము (ఏ అర్థములోనైనను); *~ suffrage*, (నేరము చేసియుండుట పిచ్చి మొ. కారణములచేత అనర్హులుకాని, యుక్తవయస్కులైన పురుషపౌరులందరికి అనుమతింపబడిన వోటుహక్కు); మగటిమి, ధైర్యము: దేశమందలి పురుషులు.

mania, n. ఉద్రేకము, భ్రాంతి, హింసాప్రవృత్తులు లక్షణములుగాగల మనోవైకల్యము; వెంవెర్రి, పిచ్చిఉత్సాహము. **manIC** a., సై మనో వైకల్యమునకు సంబంధించిన, సై -మనోవైకల్యముగల (*manic-depressive psychosis*, అమితసంతోషము, అమిత దుఃఖము ప్రదర్శించుచు మధ్యమధ్య స్వస్థతకలుగు ఒకరకము మనుతిభ్రమణము).[LL]

-mania, suf. ఒక ప్రత్యేక రకమైన పిచ్చిని తెలుపు ప్రత్యయము (*klepto~*, *megalo-~*, *nympho~*); also (pop.) ఆత్రము (*biblio~*) లేదా అభిమానము (*Anglo~*). personal suf. *-maniac* (cf. -PHOBE, -PHOBIA).

maniac, a. & n. మనోవైకల్యము (mania) గల(వాడు), ప్రలాపముచేయు పిచ్చిగల (వాడు). **maniacAL** a., **maniacalLY²** adv.

-maniac, suf. See -MANIA.

Manichee, n. భగవంతునితోపాటు సైతాను కూడ ఆద్యంతరహితుడు నిత్యుడు అనెడి మతపద్ధతికి (3-5 శతాబ్దులు) చెందినవాడు. **Manich(a)eAN** a. & n., **Manich(a)eISM** n. [LL]

manicur|e, n., & v.t. **1.** చేతులకు, గోళ్ళకు చికిత్సచేయు వైద్యుడు; ఆ వైద్యము. **2.** v.t. చేతులకు, గోళ్ళకు చికిత్సచేయు. **~IST** n.

manifest¹, n. కస్టమ్స్ అధికారుల ఉపయోగముకొరకు తయారుచేయు (ఓడలోనున్న) సరకుల పట్టీ.

manifest², a. కంటికి, మనస్సుకు స్పష్టమైన; విశదమైన. **~LY²** adv.

manifest³, v.t. & i. కంటికిగాని, మనస్సునకుగాని స్పష్టముగాచూపు; ప్రత్యక్ష సాక్షియగు, ఋజువుచేయు; చేతలు మొ. వాని ద్వారా (గుణము, భావము) ప్రదర్శించు, కనబరచు; స్వయంవ్యక్తమగు; ఓడ సరకుల

పట్టికలో వ్రాయు: (దయ్యము) కన్పించు. ~ATION n., ~atIVE a.

manifesto, n. (pl. ~s). ప్రభువు, ప్రభుత్వము లేదా కొందరు వ్యక్తుల సంఘము చేయు బహిరంగ విధాన ప్రకటన.

manifold[1], a. & n. **1.** వివిధ రూపములు ప్రయోజనములు మొ. కల; ఒకే పర్యాయము అనేక కార్యములు చేయునట్టి; అనేకములు, వివిధములు, as ~ *vexations*; ~ *writer*, కార్బన్ ప్రతులు తీయు పరికరము. **2.** n. (mech.). అనేక ద్వారములు గల గొట్టము లేదా అర. ~LY[2] adv., ~NESS n.

manifold[2], v.t. కార్బన్ ప్రతులు తీయు యంత్రముతో పత్రె (ఉత్తరములు మొ.) పెక్కు ప్రతులు తీయు.

manikin, n. పొట్టివాడు, మరుగుజ్జు; గుడ్డలు కట్టి ప్రదర్శనముకొరకు పెట్టిన (కొయ్య మొ.వానితో చేసిన) బొమ్మ; అస్థిపంజరము నమూనా; అమెరికా ఉష్ణమండలములోని ఒక చిన్న పక్షి.

manilla[1], n. ఆఫ్రికన్ తెగలవారు వినిమయ మాధ్యమముగా నుపయోగించు లోహపు కడియము.

Manilla[2], -ila, n. ఫిలిప్పీన్ ద్వీపముల రాజధాని; (also ~ *hemp*) త్రాళ్లకు, చాపలకు పనికివచ్చు నార పదార్థము; మనిలాలో తయారైన పొగచుట్ట; ~ *paper*, మనిలా నారతో తయారుచేసిన గోధుమవన్నె అట్టకాగితము.

manille, n. క్వాడ్రిల్లీ, ఓంబర్ అను పేకాట లలో రెండవ పెద్ద తురుపు ముక్క.

manioc, n. 'కాసవా' అను దుంప, మండశిఫ; దానినుండి తీసిన పిండి.

maniple, n. **1.** (Rom. ant.) 120 లేదా 60 మంది సైనికులు గల సేనా విభాగము. **2.** ఎడమ భుజముపై వ్రేలాడు చిహ్నపు పీలిక గల మహాప్రసాద వినియోగవేళ ధరించు దుస్తులు.

manipul|ate, v.t. (ఒక వస్తువును, సమస్యను) నేర్పుతో ఉపయోగించు, సమాధానించు; పలుకుబడి మొ.వానిని (ముఖ్యముగా అక్రమమైన) నేర్పుతో ఉపయోగించి (ఒక వ్యక్తిని) లోబరచుకొను. ~ATION, ~atOR, nn., ~atIVE, ~atORY, aa.

manitou, n. (Amer. Ind.). దేవత, దయ్యము; అతిలోకశక్తిగల వస్తువు.

mankind, n. **1.** మానవజాతి. **2.** పురుషజాతి.

manlike, a. మానవసహజములైన సద్గుణములు గల; మగరాయని వంటి (స్త్రీ).

man|ly, a. ధైర్యసాహసములు, ఔదార్యము మొ. పురుషధర్మములు గల; పురుషలక్షణములు గల (స్త్రీ); పురుషయోగ్యమైన (వస్తువులు, లక్షణములు మొ.).

manna, n. ఇస్రాయేలీలకు ఆహారముగా నిచ్చు పదార్థము; దివ్యప్రసాదము, మహాప్రసాదము; మేనాయాష్ మొ. మొక్కలనుండి తీసిన, భేదిమందుగా ఉపయోగించు, తీయని రసము (~ *in tears, in sorts*, పై భేది మందులో మేలి, నాసి రకములు); ~*-croup*, ముతకగోధుమ పిండి.

mannequin, n. మేలిదుస్తులు ధరింపజేసి వస్త్రకారులు ప్రదర్శనకై నియమించిన మనిషి. సాధారణముగా స్త్రీ. [F]

manner, n. ఒక పని చేసిన, జరిగిన విధము, as *in, after, this* ~; (arch.) *in a* ~ *of speaking*, మాటవరుసకు; (gram.) *adverb of* ~, ఎట్లో ప్రశ్నించునది, సమాధానించునది; *to the* ~ *born*, పుట్టుకతోనే ఆచారమునకు అధీనమగునట్లు విధిచే నిర్ణయింపబడిన, (pop.) సహజముగా స్థానమునకు తగిన; (pl.) జీవితపద్ధతులు, సంఘ పరిస్థితులు; బాహ్యరూపము; *the grand* ~, ప్రాతకాలపు దర్జా; (pl.) సాంఘికసంబంధములలో (*good, bad*, etc.) ప్రవర్తన, మంచి సంస్కారమును తెలుపు అలవాట్లు, as *he has no* ~*s*. ~LESS a.; సాహిత్య, కళా, శైలి; పిచ్చి అలవాటు, ఊతపదములు వాడుట, కనులు ఆర్పుట మొ.; (arch.) విధము, రకము, as *what* ~ *of man is he ?*; *all* ~ *of*, ప్రతి రకమునకు చెందిన; *no* ~ *of right*, ఏవిధమైన హక్కు లేదు; *in a* ~, ఒకవిధముగా, కొంతవరకు.

mannered, a. *Ill, well, rough*, ~, చెడు, మంచి, మొరటు అలవాట్లుగల; పిచ్చి అలవాట్లను ప్రదర్శించు (శైలి, చిత్రకారుడు, రచయిత).

manner|ism, n. కళలో లేదా సాహిత్యములో ఒక ప్రత్యేక రీతిపట్ల విపరీతమైన ఆసక్తి; శైలీ చమత్కృతి; ముఖ్యముగా నటుని యొక్క హావభావములందలి వాచకమునందలి చమత్కృతి. ~IST n., ~istIC(AL), aa.

manner|ly, a. మంచి మర్యాదలుగల; వినయముగల. ~lNESS n.

mannish, a. పురుష లక్షణములుగల స్త్రీ; స్త్రీ విరుద్ధమైన పురుష లక్షణములుగల, as *what a* ~ *way to thread a needle!*. ~NESS n.

mannite, n. (Also ~*-sugar*) మేనా (manna) నుండి తీసిన పదార్థము. [mannitOSE[2] n.

manœuvre[1], *-euver, n. సేనల యుద్ధనావల వ్యూహాత్మకమైన గమనము; శత్రువును వంచించుటకు లేదా కన్నుగప్పుటకు చేయు గమనము; నిపుణమైన వ్యూహము; MASS[2] *of* ~.

manœuvr|e[2], *euver, (as prec.), v.i. & t. వ్యూహము ప్రకారము నడచు, సేనలను నడిపించు; కుతంత్రమున్ను; ఉపాయముతో (వ్యక్తిని, వస్తువును; *into, out, away*, etc.) నెట్టివేయు, పారద్రోలు; నేర్పుతో పనిచేయు. ~ER[1] n.

manometer, n. వాయుపదార్థముల అవిరుల పీడనశక్తిని కొలుచు యంత్రము, మానోమీటరు. manometrIC a.

***ma non troppo*,** mus. అను నిర్దేశము, ఒక నిర్దేశముచేసి దాని కనుబంధముగా చేయు మరొక నిర్దేశము. [It.]

manor, n. ఇంగ్లాండులోని భూమి ప్రమాణము, orig. భూస్వామ్య స్వభావముకలది, ఇప్పుడు భూస్వామి స్వాధీనములోని భూమి. అతనికి శిస్తు వసూలుచేయు అధికారముగల, రైతులు సాగుచేయు భూమి; *lord of the* ~, భూస్వామ్యము గల వ్యక్తి లేదా సంఘము; ~*-house*, భూస్వామి (ప్రభు) భవనము. manorIAL a.

***manqué*,** a. (after its n.). కావలసినదే కాని, కాక తప్పిపోయిన, (*a Napoleon, comic actor*, ~). [F]

mansard, n. (Usu. ~ *roof*) ప్రతిప్రక్కన రెండు వాటాలు అంచెలు గలిగి పై అంచె కంటె క్రిందిది లోతుగానుండు ఇంటికప్పు.

manse, n. క్రైస్తవ మతాచార్యుని నివాసగృహము, ముఖ్యముగా స్కాట్లాండులోని ప్రెస్బిటేరియన్ మతాచార్యుని గృహము.

mansion, n. పెద్ద ఇల్లు; (|| in pl. అనేక భాగములుగా విభజింపబడినది); || ~*-house*, ప్రభువుయొక్క, భూస్వామియొక్క నివాస భవనము, esp. (*the M~-house*), లండన్ లోని లార్డ్ మేయర్ అధికారిక నివాసము.

mansuetude, n. (rare). నమ్రత, విధేయత.

mantel, n. (Now usu. ~*piece*). నిప్పు గూడుచుట్టు పైనముందు కొయ్య లేదా పాల

రాతి కట్టడము: (usu. ~ *shelf*), నిప్పు గూడు పైన గోడలో ముందుకు పొడుచుకు వచ్చినట్లుండు అలమర; ~*-board*, దీనిపై నమర్చిన కొయ్య అర; ~*-tree*, నిప్పు గూడు ఎదుటిభాగము మీది అడ్డకమ్మి.

mant(e)lat, n. ఉత్తరీయము, పైట; తుపాకి సైనికులు ధరించు తుపాకీగుండు దూరని కవచము.

mantic, a. భవిష్యత్ జ్ఞానసంబంధమైన.

mantilla, n. మేలిముసుగు, శైత్యవాసము: చేతులులేని, వదులుగా వ్రేలాడు చిన్న అంగీ.

mantis, n. మిడుతజాతి పురుగు; *praying* ~, ప్రార్థనలో చేతులు జోడించినట్లు ముందరి కాళ్ళను పైకెత్తి పట్టియుంచు ఒకరకము మాంటిసు.

mantissa, n. అపూర్ణాంశ, సంవర్గమానములో దశాంశ భాగము.

mantle¹, n. స్త్రీల చేతులులేని వదులు అంగీ; (fig.) ఆచ్ఛాదనము, కప్పు; గాస్‌లైటు వత్తి; నత్త మొ. జంతువుల లోపలి అవయవములను కప్పియుండు పైచర్మపు పొర.

mantle², v.t. & i. అంగీ(వలె) ధరించు; కప్పు, మరుగుపరచు, మూయు; (ద్రవపదార్థములు) తెట్టెకట్టు; (రక్తము) బుగ్గలను రంజించు, ఎర్రబారునట్లుచేయు; (ముఖము) సిగ్గుతో మెరయు.

mantlet. See MANTELET.

mantua, n. 17, 18 శతాబ్దులనాటి స్త్రీల వదులుగౌను; ~*-maker*, వస్త్రకారుడు.

manual, a. & n. **1.** చేతులకు సంబంధించిన, చేతులతో చేసిన, as ~ *labour*; (mil.) ~ (*exercise*), రైఫిల్ పట్టుకొనుటలో శిక్షణ; ~*fire-engine* (ఆవిరితోకాక చేతితో నడుపునది); ~ *alphabet*, మూగచెవిటివారు అక్షరములకు బదులుగా చేయు చేతిసైగలు; SIGN¹ ~. **2.** n. చేతితో పట్టుకొని పోవుటకు వీలైన చిన్న నిర్దేశక గ్రంథము; వ్రేళ్ళతో నొక్కి వాయించు వాద్యపుమెట్లు; (hist.) మతసంస్కారముల నిర్వహణలో మతగురువు లుపయోగించు విధానగ్రంథము. ~LY² adv.

manufactory, n. కర్మాగారము, కార్ఖానా.

manufacture¹, n. శరీరశ్రమతోగాని (ముఖ్యముగా పెద్దఎత్తున) వస్తువుల నుత్పాదించుట; అట్టి పరిశ్రమశాఖ, as *woollen* ~; *of home, English,* etc., ~, ఇంటిలో, ఇంగ్లాండులో, మొ. చోట్ల తయారైనవి; (derog.) (సాహిత్యము మొ.వాని) యాంత్రికోత్పత్తి.

manufactur|e², v.t. (ముడిసరుకును) ఉపయుక్తముగా తయారుచేయు; శ్రమతో (ముఖ్యముగా పెద్ద ఎత్తున) వస్తువుల నుత్పాదించు; (derog.) సాహిత్యాదులను యంత్రము వలె ఉత్పాదించు; (కథ) కట్టు, కల్పించు. ~ER¹ n.

manumit, v.t. (hist.). (బానిసను) స్వేచ్ఛగా విడిచిపెట్టు. manumissION n.

manure¹, n. భూమిని సారవంతము చేయుటకుపయోగించు పేడ, కంపోస్టు మొ. ఎరువు. manurIAL a.

manure², v.t. (పొలమునకు) ఎరువువేయు, బలముపెట్టు (or abs., also fig.).

manuscript, a. & n. (abbr. *MS*, pl. *MSS*) చేతితో వ్రాసిన (పుస్తకము, పత్రము), అచ్చు కానిది; ముద్రణచేయుటకై రచయిత తయారుచేసిన వ్రాతప్రతి.

manward, a. మానవునిగూర్చిన.

Manx, a. & n. **1.** మాన్ ద్వీపమునకు సంబంధించిన, as ~ *cat*, తోకలేని జాతి పిల్లి; ~ *man*, మాన్ ద్వీపవాసి. **2.** n. తోకలేని మాన్క్స్‌జాతి పిల్లి, మాన్క్స్ భాష; (as pl. *Manx*) మాన్క్స్ ప్రజలు.

many, a. & n. అనేకమైన, పెక్కు, as ~ *times*, (poet., rhet.) ~ *a time* (& *oft*), ~ & ~ *a time*, ~ *people wish*, ~ *wish*, ~ *of us wish, how* ~ (*of them*) *can I have?, as* ~ *as you like*, (pred., rare) *his reasons were* ~ *and good, six mistakes in as* ~ (six) *lines*; ~*'s the*, చాలా (~*'s the tale he has told us*); ~*'s the time*, తరచు (~*'s the time I have seen you do it*); *the* ~, సమూహము, గుంపు; *the one & the* ~ (philos.), ఏకత్వ నానాత్వములు; *one too* ~, అక్కరలేని, అడ్డముగా నున్న; *he was* (*one*) *too* ~ *for us* (మనలను ఓడగొట్టినాడు, తలదన్నినాడు); *a good, great,* ~, ఎక్కువ మంది, చాలామంది; ~*-headed beast, monster*, జనసామాన్యము; ~*plies*, (dial. for) *third* STOMACH; ~*-sided*, బహుముఖములు, రూపములు, ప్రజలు మొ. కల, ~*-sidedness*.

Maori, n. న్యూజిలాండులోని గోధుమవన్నె జాతి భాష, వ్యక్తి.

map¹, n. భూమియొక్క నైసర్గిక రాజకీయ రూపములను తెలుపుచు సమతలముపై గీయబడిన పటము (cf. GLOBE), ఆకాశపు పటము; *off the* ~ (colloq.), పరిగణనీయముకాని, వ్యవహారదూరమైన, *on the* ~ (colloq.), పరిగణనీయమైన, ప్రాముఖ్యము గల. ~LESS a.

map², v.t. పటముపై నిరూపించు, ~ *out*, (నడవడిని, కాలమును) ఒక పద్ధతిలో నియమించుకొను) వివరముగా ఏర్పరచుకొను.

maple, n. నీడకొరకు, అలంకారముకొరకు, కలపకొరకు, లేదా చక్కెరకొరకు పెంచబడు చెట్లు, పొదలు; వీని కలప; ~*-leaf*, కెనడా ప్రభుత్వ చిహ్నము.

Maquis n., 1939-45 యుద్ధములో ఫ్రెంచి దేశ భక్తుల రహస్యసైన్యము.

mar, v.t. చావుదెబ్బకొట్టు, శిథిలముచేయు, esp. *make* (or *mend*) or ~; చెడగొట్టు, వికృతముచేయు; ~*plot*, ఇతరుల పనులలో అనవసరముగా జోక్యము కలిగించుకొని ఆటంకపెట్టువాడు.

marabou, n. పశ్చిమాఫ్రికాలోని పెద్దజాతి కొంగ; టోపీకుచ్చులకై దాని రెక్కల, తోక, క్రిందనుండి తీసిన బొచ్చు.

marabout, n. ముఖ్యముగా ఉత్తర ఆఫ్రికాలోని మహమ్మదీయ సన్యాసి; అతని సమాధి స్థలమున స్మృతిచిహ్నముగా కట్టిన ఆలయము.

maraschino, n. (pl. ~*s*). నల్లచెర్రీ పండ్లనుండి తీయు సారాయము.

marasm|us, n. శరీర కార్శ్యము, శరీరము కృశించిపోవుట. ~IC a.

Marathon, n. ~ (rare), అతిదీర్ఘ పరుగుల జాతి (క్రీ.పూ. 490 లో మారథాన్ యుద్ధములో ఏథీనియన్లకు స్పార్టాన్ తోడ్పాటు సంపాదించుటకై 150 మైళ్లు పరుగెత్తుకొని వెళ్లిన ఫిడిప్పిడీస్‌ను దృష్టిలో పెట్టుకొని); (attrib.) (రకరకముల పోటీలలో) అతిసహనము అవశ్యకమైన.

maraud, v.i. & t. కొల్లగొట్టుటకై దాడి చేయు (*on*); విచ్చలవిడిగా సంచరించు; కొల్లగొట్టు. ~ER¹ n.

maravedi, n (hist.). స్పెయిన్‌దేశపు బంగారు, వెండి నాణెములు.

marble, n., & v.t. చలువరాయి, పాలరాయి (స్ఫటికాకారములో గరుకుగా నుండి కావలసినంత మెరుగుకు రాగలిగి, వాస్తుశిల్పములలో

నుపయోగించునది); గట్టికి మన్నికకు మెత్తదనమునకు చిహ్నము (often attrib.): (pl.) శిల్పసంచయము, as *Elgin* ~*s*; మట్టి, గాజు, మొ. వానితో చేసిన గోలికాయ. 2. v.t. రంగురంగుల పాలరాతివలె కన్పించునట్లు (కాగితము, పుస్తకము, అంచులు, సబ్బు మొ. వానికి) రంగువేయు (esp. in p.p.). marblY² a.

marc, n. పండు రసము పిండినతర్వాత మిగిలిన పిప్పి.

Marcan, a. సెయింట్ మార్కుకు సంబంధించిన.

marcasite, n. ఇనుము భాస్వరము కలిసిన ఒక రకము ఖనిజము.

marcel, n., & v.t. ~ (*wave*), తలవెంట్రుకలలో కృత్రిమముగా ఏర్పరచిన వంపు. 2. v.t. వెంట్రుకలను వంపులుత్రిప్పు.

marcesc|ent, a. వాడిపోయినను రాలిపోని. ~ENCE n.

March¹, n. (abbr. *Mar.*). సంవత్సరములో మూడవనెల; ~ *brown*, గాలముతో చేపలు పట్టుటకు ఎరగా నుపయోగించు ఈగ. ~-HARE.

march², n. (hist.). సరిహద్దు, ఎల్లలు (often pl.,) (ముఖ్యముగా ఇంగ్లాండు స్కాట్లాండుల, ఇంగ్లాండు వేల్సుల మధ్యగల సరిహద్దు ప్రదేశము); రెండుదేశముల మధ్య వివాదాస్పదమైన సరిహద్దుప్రాంతము.

march³, v.i. (దేశములు, సంస్థానములు మొ.) సరిహద్దులుగానుండు, ఒకేసరిహద్దు గలిగి యుండు.

march⁴, n. (Mil.) సేనాగమనము, కవాతు; *line* (మార్గము) *of* ~; క్రమసాధ్యమైన సుదీర్ఘగమనము,(సంఘటనలు,కాలము,మేధ, మనస్సు-యొక్క) ప్రగతి,పురోగమనము; ఒక రోజులో సేనలు ప్రయాణముచేసిన దూరము; FORCED ~; క్రమబద్ధమైన సేనా పదఘట్టనము, as QUICK, SLOW, ~; ~ *past*, సైనిక వందనము చేయుచోటు దాటి సేనాశ్రేణీ గమనము; సైనిక గమనమునకు అనుగుణమగు సంగీతము, as DEAD ~.

march⁵, v.i & t. క్రమబద్ధముగా అడుగులు వేయుచు నడుచు, *away*, *forth*, *past* (reviewing officer or sovereign), *out*, etc., గంభీరముగా నడుచు, ముందుకు సాగు; ~*ing orders*, యుద్ధము మొ.వానికి బయలుదేరుటకై ఇచ్చు ఆదేశము; (as gallicism) పురోగతి సాధించు; (trans.) నడుపు *on*, *off*, etc.

marchioness, n. సామంత ప్రభువు (marquis) భార్య, విధవ, సామంతునికి సమానస్థాయిలో సొంత ఆస్తిగల దొరసాని, రాణి.

marchpane, marzipan, n. చిన్న చిన్న రొట్టెలు (కేకులు) చేయుటకై బాదంపప్పు పొడి, పంచదార మొ. కలిపి చేసిన మెత్తని ముద్ద; దానితో చేసిన రొట్టె (కేకు).

marconi, n., & v.i. & t. (hist.). 1. = foll. 2. vb. నిస్తంత్రీ మార్గమున వార్తపంపు.

marconigram, n. (hist.). మార్కోనీ కనిపెట్టిన నిస్తంత్రీమార్గమునపంపిన సందేశము.

Mardi gras, n. ఈస్టర్ పండుగ దినములలో వచ్చు మంగళవారము; ఉత్సవము చివరిరోజు.

***mare*¹**, n. ~ *clausum*, ఒక దేశపు అధికారము క్రిందనున్న సముద్రము; ~ *liberum*, అన్ని దేశములకు హక్కుగల సముద్రము. [L]

mare², n. ఆడు గుర్రము, గోడిగ; GREY¹ ~; SHANKS's ~; ~*'s-nest*, కుందేటి కొమ్మువంటి కల్పన; ~*'s-tail*, ఒకరకమైన నీటిమొక్క, గుర్రపు తోకవంటి తీగలు.

Marechal Niel, n. తీగ గులాబీజాతి.

maremma, n. సముద్రతీరమందలి అనారోగ్యకరమైన అనూపదేశము. [It.]

margarine, n. వంటనూనెలు, క్రొవ్వు నీటితో గాని పాలతోగాని కలిపి చేసిన వెన్నవంటి పదార్థము, నవనీతము; రొట్టెలపై పూయుటకు, వంటకు పనికివచ్చునది, కృత్రిమమైన వెన్న.

margay, n. దక్షిణ అమెరికాలోని పెద్దపులి లక్షణములుగల ఒక జాతి పిల్లి.

marge¹, n. (poet.). అంచు, హద్దు.

marge², n. (colloq.). కృత్రిమమైన వెన్న. [abbr.]

margin, n., & v.t. 1. ఒక తలముయొక్క అంచు, హద్దు; ~ATE²(2), ~ated, aa.; ఏ హద్దుకు క్రిందగాని పైనగాని ఒక వస్తువు ఉనికి ఉండదో, ఆ హద్దు, పరిమితి; అవసరమైన దానికంటె అదనముగా ఇచ్చిన కాలము, ధనము మొ.; (commerc.) వ్యాపార వ్యవహారములలో కలుగగల నష్టపరిహారమునకై స్టాక్ బ్రోకరువద్ద ధరావతుగా ఉంచిన మొత్తము; పుట చుట్టును వ్రాయక వదలిపెట్టిన స్థలము. 2. v.t. పుట అంచు వదలిపెట్టు, పుట అంచున వివరణలు వ్రాయు; (స్టాక్‌మీద) ధరావతుపెట్టు.

marginal, a. ఉపాంత మార్జినుకు సంబంధించిన, మార్జినులో వ్రాసిన; మార్జిన్‌లో వివరణలు గల; అంచుకు సంబంధించిన, అంచున ఉన్న; సాగుచేయుటకు కష్టసాధ్యమైన, అతివ్యయకారణమైన (పొలము); హద్దుకు సమీపమున నున్న. ~LY² adv.

marginalia, n. pl. మార్జిన్‌లో వ్రాసిన వివరణలు.

margrave, n.(hist.). పవిత్రరోమక సామ్రాజ్యమునకు చెందిన కొందరు రాకుమారులకు గల జర్మన్ బిరుదము, orig. సరిహద్దు రాష్ట్రపు సైనిక పరిపాలకుని బిరుదము.

margravine, n. మార్గ్రేవ్ భార్య.

marguerite, n. ఒకజాతి చిన్న పువ్వు, అతీపుష్పము.

mariage de convenance, n. ప్రయోజనాపేక్షతో చేసికొను పెండ్లి. [F]

Marian, a. & n. 1. మేరీ కన్యకు, ఇంగ్లాండులోని మేరీ రాణికి (orig. మేరీ ట్యూడరుకు), లేదా స్కాట్లాండు మేరీ రాణికి సంబంధించిన. 2. స్కాట్లాండు రాణి మేరీ పక్షమవలంబించినవాడు.

marid, n. మహా శక్తిమంతమైన (మహమ్మదీయుల) భూతము. [Arab.]

marigold, n. బంగారు లేదా పసుపు పూలుగల మొక్కలు; CORN ~; MARSH ~.

marijuana, -huana, n. మైకము కల్గించు సిగరెట్లు చేయుట కుపయోగించునట్టి ఎండిన గంజాయి ఆకు.

marimba, n. ఆఫ్రికాలోని ప్రాచీనకాలపు డోలువంటి వాద్యము; దీనినుండి పరిణతమైన ఆధునిక వాద్యము.

marinade, n., & (also -*te*) v.t. ద్రాక్షతో పెట్టిన ఊరుగాయ,కాడి,మసాలా ద్రవ్యములు కలిపిచేసిన ఊరుగాయ, చేపలు మాంసము కలిపి చేసిన ఊరుగాయ; (v.t.) ఊరుగాయపెట్టు.

marine, a. & n. 1. సముద్ర సంబంధమైన, సముద్రములో దొరకు, సముద్రమునుండి ఉత్పత్తియగు; రవాణా, నౌకా సంబంధమైన, as ~ *insurance*; ‖ ~ *stores*, పాత ఓడల శాలూకు విడి భాగములు అమ్మెడి కొట్టు; సముద్రములో ఉపయోగించునట్టి; నౌకాదళములో పనిచేయు (సైనికుడు). 2. n. దేశమునందలి రవాణా, నౌకలు, నౌకా సమూహము, esp. *mercantile*, *merchant*, ~; యుద్ధనౌకమీది సైనికుడు (*blue*, *red*, ~*s*, hist., ఫిరంగిదళము, తేలిక కాల్బలము);

స్థల జలయుద్ధ నిపుణుడు; *tell that to the* (HORSE[1])~*s*.

mariner, n. నావికుడు, ఓడవాడు; *master* ~, వర్తకనౌక కెప్టెను.

Marin|ism, n. ఇటలీదేశపు కవి మారినీ కృతక శైలి. ~IST n.

Mariolatry, n. (derog.). మేరీకన్య ఆరాధన.

marionette, n. త్రాళ్ల సాయముతో ఆడించెడి కీలుబొమ్మ. [F]

marish, n. & a. (poet.). చిత్తడి (యైన).

Marist, n. రోమన్ కాథలిక్ సొసైటీ ఆఫ్ మేరీ అను సంఘములోని సభ్యుడు.

marital, a. భర్తృ సంబంధమైన, వివాహ సంబంధమైన. ~LY[2] adv.

maritime, a. సముద్ర ప్రాంతమున నివసించు, లభించు; సముద్రముతో సంబంధముకల, as ~ *insurance.*

marjoram, n. వంటకములలో నుపయోగించు సువాసనగల మొక్క.

mark[1], n. **1.** లక్ష్యము లేదా లక్షింపబడిన మరొక వస్తువు; *beside, wide of, the* ~, గురితాకని, (fig.) అప్రస్తుతమైన, అసందర్భమైన. **2.** (boxing) డొక్క. **3.** అభీష్ట వస్తువు, as *hit, miss, the* ~. **4.** గుర్తువలెని సూచన, (*of* quality, character, etc.), esp. ~ *of the month,* గుర్రముయొక్క వయస్సును తెలుపు దాని పళ్లలోతు. **5.** వేయబడిన లేదా నొక్కబడిన ముద్ర, గుర్తు మొ.; EAR[1], HALL, TRADE, -~. **6.** నిరక్షరాస్యునిచే సంతకము బదులు వేయబడిన స్వస్తిక మొ. గుర్తు. **7.** మంచి, చెడు నడతలకు గుర్తుగా లిఖిత సంకేతము. **8.** పరీక్షలో యోగ్యతను సూచించు అంకె, as *he gained 46* ~*s*. **9.** స్థితిసూచకమైన రేఖ; *Plimsoll's* ~, బరువెత్తినప్పుడు ఓడ ఎంతవరకు నీటిలో మునుగవచ్చునో తెలుపు రేఖ; *below, up to,* etc., *the* ~ (ప్రమాణము). **10.** (footb.). ఎదుటిఆటగాడు తన్నిన,కొట్టిన,విసిరిన, బంతిని పట్టుకొనిన ఆటగాని మడమగుర్తు. **11.** మరక, మచ్చ, మొ., esp. BIRTH-~, పుట్టు మచ్చ. **12.** *Make* one's ~, తన ముద్ర వేయు, తన విశిష్టత చూపు; *of* ~, గుర్తింప దగిన. **13.** (దారుణమైన విషయము మొ. వానిని ప్రస్తావించినందుకు క్షమాపణగా) (*God*) *save the* ~ (freq. sarcastic). **14.** (hist.). ట్యుటానిక్ జాతికి చెందిన గ్రామీణ సంఘమునకు సమష్టిగా చెందిన భూమి. **15.** (athletics). ఆరంభ బిందువును సూచించు రేఖ (*get off the* ~, బయలుదేరు). **16.** *Easy* ~ (orig. U.S., sl.), తేలికగా వంచింపబడు వ్యక్తి.

mark[2], v.t. **1.** ముద్రవేసి, చెక్కి, వ్రాసి, ఒక వస్తువుపై గుర్తువేయు; (వస్త్రములపై) గుర్తుగాని పేరుగాని వేయు; సరకులపై ధరలు తెలుపు అంకెలు వేయు; (pass.) సహజమైన గుర్తులు కలిగియుండు, as ~*ed with silver spots*. **2.** ~ *out,* (స్థలమునకు) హద్దులు గీయు, గమనమార్గమును గీయు; నియమించు, as ~*ed out for slaughter*; ~ *off,* ఒక వస్తువును మరొకదానినుండి వేరుచేయు. **3.** సంకేతములచేత గుర్తులచేత (పటముపై ఒక స్థలమును, ఒక అక్షరముయొక్క దైర్ఘ్యమును) పేర్కొను లేదా సూచించు. **4.** (ఆటలో గెలిచిన పాయింట్లను) నమోదుచేయు. **5.** (అసంతృప్తి మొ.వానిని) ప్రకటించు, *by*; (pass.) *this tendency is strongly* ~*ed* (గమనింపదగియున్నది); *a* ~*ed difference*; ~edLY[2] adv., ~edNESS n. **6.** అనుసరించు, as *no triumph* ~*s her manner*. **7.** ~ *time,* ముందుకు సాగకుండ ఉన్నచోటనే ఉండి సైన్యగతిలో వలె అడుగు వేయు (often fig.). **8.** కన్గొను, కనిపెట్టు; మనసా పరిశీలించు, as ~ *my words*; *a* ~*ed man,* సంశయద్వేషములతో తన ప్రవర్తన పరిశీలింపబడినవాడు, (also) ప్రాముఖ్యము పొందగలడని ఆకాంక్షింపబడువాడు. **9.** (Also ~ *down*) పక్షి మొ. వ్రాలినచోటు గుర్తించి గుర్తుపెట్టుకొను. **10.** ‖ (footb.). బంతి వచ్చినచో ఎదుటివాడు కొట్టకుండ ఆటంకపరచుటకు వెన్నాడియుండు. **11.** ~ *down,* (also) తక్కువధర గుర్తించు; ~ *up,* ఎక్కువధర గుర్తించు; ~-*up* n., పైఖర్చులు లాభము కలిసి వచ్చునట్లు కొన్నవెలకు వర్తకులు కలుపు మొత్తము.

mark[3], n. బంగారు, వెండియొక్క భారమాన ప్రమాణము, సాధారణముగా 8 ఔన్సులు (ఇప్పుడు ఖండాంతర భారమానముగా మాత్రమే); ఒక జర్మన్ నాణెము; (hist.) ఇంగ్లీషు నాణెముల పేర్లు శాఖ 'గినీ' వంటి మొత్తముల పేరు.

marker, n. కృదర్థములలో; ముఖ్యముగా ఆట గుర్తించువాడు, ఆటలలో స్కోరు నమోదుచేయువాడు, ముఖ్యముగా బిల్లియార్డ్సులో; విమానదాడిలో సహాయపడుటకు విమానములనుండి నేలపై విసరు దహ్యపదార్థము; = BOOK[1]-~.

market[1], n. వస్తువులను, పశువులను కొనుటకు అమ్ముటకు ఒకచోచేరిన జనసమూహము; దీని కాలము; *bring* one's *eggs* or *hogs to a bad* ~, ప్రయత్నములలో విఫలుడగు; పశువులు మొ. వాని అమ్మకమునకు బహిరంగ ప్రదేశము లేదా ఆచ్ఛాదిత భవనము; *make a* ~ *of,* (fig.) మారకముచేయు; ఒక వస్తువుకు గిరాకీ; *the corn* ~, ధాన్యవిపణి; *come into the* ~, అమ్మకమునకు పెట్టబడు; *put on the* ~, అమ్మకమునకు పెట్టు; BLACK[1] ~; (*European*) *common M*~, ఆంతరంగిక స్వేచ్ఛా వాణిజ్యము సామాన్య విదేశ సుంకములతో ఒక సంఘటనగా ఏర్పడిన కొన్ని యూరోపు దేశముల ఆర్థిక రాజకీయ సంఘము; MONEY-~; STOCK-~; అమ్మకపు ధర, కొనుగోలు ధర; మార్కెటు ధర, as *the* ~ *fell*; వ్యాపారకేంద్రము; ~ *cross,* విపణి ప్రదేశములో నెలకొల్పబడినది; ~-*day,* సంతరోజు, మార్కెట్ పని చేయురోజు; ‖ ~ *garden,* వ్యాపారము కొరకు కూరగాయలు పండించు తోట; ~-*place,* కూడలి, సంతజరుగు బహిరంగ ప్రదేశము; ‖ ~-*town,* సంతజరుగు పట్టణము; ~ *value,* అమ్మకపుధర (కొన్నవెలకంటె గుర్తింపు ధరకంటె భిన్నమైనది).

market[2], v.i. & t. మార్కెట్లో కొను లేదా అమ్ము; వస్తువులను మార్కెట్లోగాని మరొకచోటగాని అమ్ము. ~ABLE a., ~abLY[2] adv.

markhor, n. ఉత్తర భారతదేశములోని మెలితిరిగిన కొమ్ములుగల పెద్దజాతి అడవిమేక. [Pers.]

marking, n. కృదర్థములలో; ముఖ్యముగా ఈకలు, చర్మము మొ. వానికి రంగువేయు; ~-*ink,* (గుడ్డలపై గుర్తించు చెరగని సిరా).

marksman, n. (pl. -*men*). ఒక గుర్తుకు గురిపెట్టుటలో శిక్షణ పొందినవాడు, నేర్పరి, ముఖ్యముగా తుపాకి కాల్చుటలో ఒకస్థాయికి వచ్చినవాడు. ~SHIP(1,3) n.

Mark Tapley, n. ఉల్లాస పురుషుడు.

marl, n., & v.t. **1.** పాటిసేల, ఎరువుగా పనికి వచ్చు పాటిమన్ను. **2.** v.t. పాటిమన్ను ఎరువుగా వేయు. ~Y[2] a.

Marlborough House, n. లండన్‌లోని రాజప్రాసాదము.

marline, n. (naut.). రెండుపేటల చిన్న

త్రాడు; *~-spike, marlinspike,* త్రాడు పేటలను విడదీయుట కుపయోగించు మొన గల గట్టి కర్రతో లేదా ఇనుముతో చేసిన పరికరము.

marlite, n. వాయుచర్యను నిరోధించు పాటి మన్ను.

marmalade, n. నారింజ మొ.పండ్ల మురబ్బా.

marmite, n. కాపుసారా నురుగుతో తయారు చేసిన రసాయనము. [P]

marmolite, n. లేత ఆకుపచ్చ వన్నె పొరల రాయి.

marmoreal, a. (poet.). పాలరాతియొక్క, పాలరాతివంటి.

marmoset, n. అమెరికాలోని కుచ్చుతోకగల, ఉష్ణ మండలపు చిన్నజాతి కోతి.

marmot, n. ఉడుతజాతి జంతువు, హిమమూషికము.

marocain, n. పట్టు మొ. వానితో తయారు చేసిన గుడ్డ.

Maronite, n. లెబనాన్‌లో నివసించు సిరియన్ క్రైస్తవ వర్గమునకు చెందిన వ్యక్తి.

maroon¹, n. & a. **1.** కపిశలోహిత వర్ణము (గల). **2.** పెద్ద ధ్వనితో ప్రేలు బాణసంచా.

maroon², n. మొదట డచ్‌గియానా వెస్ట్ ఇండీస్ కొండకోనలలో దాగుకొనిన బానిస అయిన నీగ్రోల వర్గమునందలి వ్యక్తి; శిక్షగా నిర్జన ద్వీపములో వదలివేయబడినవాడు.

maroon³, v.t. & i. ఒక వ్యక్తిని తీరమునకు చేర్చి శిక్షక్రింద నిర్జన ద్వీపములో గాని,తీరమున గాని వదలివేయు; వ్యర్థముగా ప్రొద్దుపుచ్చు, తారాడు.

marque, n. (hist.). *Letter(s) of ~ (& reprisal),* యుద్ధనౌకను పంపి శత్రువాణిజ్య నౌకలను పట్టుకొనుట కిచ్చు ఆజ్ఞాపత్రము; (sing.) అట్టి అనుమతిగల నౌక.

marquee, n. పెద్ద గుడారము.

marquetry, -terie, n. చెక్కడపు పని.

marquis, -quess, n. డ్యూక్‌కు ఎర్ల్‌కు (ఇతర దేశములలో కౌంటుకు) మధ్యస్థితిలోనున్న ప్రభువు. **marquisATE¹(1)** n.

marquise, n. **1.** మార్క్విస్ ప్రభు భార్య. **2.** కోడిగ్రుడ్డు ఆకారములోనున్న మొనదేలిన రాళ్ళుతాపిన ఉంగరము. **3.** (arch.). గుడారము. [F]

marquois, n. *~scale,* హెచ్చుతగ్గులు లేకుండ సమాంతర రేఖలుగీయు పరికరము.

marram, n. వేలాతృణము, ఒడ్డునగల ఇసుకను నీటిలోకి కొట్టుకొనిపోకుండ ఆపు గడ్డి.

marriage, n. వివాహితుల మధ్యగల సంబంధము, వివాహబంధము; *give, take, in ~* (భార్యగా లేదా భర్తగా); *communal ~,* ఒక చిన్న సమాజములోని పురుషులందరును ఆ సమాజములోని స్త్రీలందరితోను వివాహితులగు పద్ధతి, సామూహిక వివాహము; *companionate ~,* see COMPANION¹; వివాహోత్సవము; *civil ~* (మత సంబంధమైన కర్మకాండ లేకుండ ప్రభుత్వోద్యోగి చట్టసమ్మతముగా చేయు వివాహము); (fig.) సన్నిహిత సంబంధము (*the ~ of true minds*); (cards) ఒకేరంగు రాజు రాణి ఒకే చేతిలో కలిసియుండుట; *~ articles,* ఆస్తి వారసత్వపు హక్కులను గూర్చిన పెండ్లికి పూర్వపు ఒడంబడిక; *~-bed,* (fig.) భార్యాభర్తృ సంగమము; ~ LICENCE¹; || *~ lines,* వివాహ ధ్రువపత్రము; *~ market,* పెండ్లికి తగిన యువతీయువకుల సప్లయి, గిరాకీ, వివాహ విపణి; *~ settlement,* భార్యకు, ఒక్కొక్కప్పుడు పిల్లలకు ఆస్తి వ్రాయు ఏర్పాటు.

marriageable, a. వివాహయోగ్యమైన వయస్సుగల; వివాహయోగ్యమైన(వయస్సు).

married, a. వివాహితుడైన, వివాహితయైన; వివాహితులకు సంబంధించిన, as *~ life.*

marron glacé, n. పంచదారకలిపి మంచులో నిలువచేసి యుంచిన సీమబాదము పప్పు. [F]

marrow¹, n. మూలుగ, మజ్జ, ఎముకలలోని మెత్తని క్రొవ్వువంటి పదార్థము (*chilled to the ~,* పూర్తిగా); *spinal ~,* వెన్నుపాములోని మజ్జ; ప్రధానభాగము, చేవ, as *pith & ~*; *vegetable ~,* ఒకరకము గుమ్మడికాయ; *~bone,* తినదగిన వెనడుగల ఎముక, (pl., joc.) మోకాళ్లు; *~(fat),* ఒక రకము పెద్ద చిక్కుడు; *~-spoon,* ఎముకలలోనుండి వెనడు తీయుట కుపయోగించునది. ~LESS, ~Y², aa.

|| **marrow²,** n. (dial.). సహచరుడు, సహవాసి, ఉజ్జీ, కేవల ప్రతిరూపము.

marry¹, v.t. & i. (పురోహితుడు మొ.) పెండ్లిచేయు; (తండ్రి, సంరక్షకుడు) తన బిడ్డను వివాహపూర్వకముగా మరొకరికిచ్చు (also *~ off,* పెండ్లిచేసివేయు); (వధూవరులు ఒకరినొకరు) పెండ్లాడు; (fig.) ఏకమగు, సన్నిహిత సంబంధము కలిగియుండు; (naut.) చుట్టు కొలత (లావు) పెరగకుండ త్రాళ్ల చివరలు పేని ఒకదానితో నొకటి జతచేయు; (intr.) వివాహిత లేదా వివాహితుడగు.

marry², int. (arch.). ఆశ్చర్య ప్రతిజ్ఞా క్రోధాదులను తెలుపునది; *~ come up* (జుగుప్సా కోపసూచకము).

Mars, n. రోమన్ల యుద్ధదేవత; యుద్ధము; దూరమును బట్టి సూర్యునినుండి నాల్గవ గ్రహము, అంగారకుడు. [L]

Marsala, n. (సిసిలీలోని మార్సలా రేవునుండి వచ్చు) తెల్లని ద్రాక్షాసవము. [F]

Marseillaise, n. మొట్టమొదట మార్సలేజ్ దేశభక్తులచే పాడబడిన ఫ్రెంచిరిపబ్లిక్ జాతీయ గీతము.

Marseilles, n. దక్షిణ ఫ్రాన్సులోని ఓడరేవు; ముతకనూలుగుడ్డ.

marsh, n. చిత్తడినేల, బాడువ; *~ gas,* బొగ్గుతో సంయోగము పొందిన తేలిక ఉదజని; *~ mallow,* ఉప్పునీటి చిత్తడి నేలలో పెరుగు తుత్తిచెట్టు, నూగుబెండ; (దాని వేరునుండి తయారుచేయు తినుబండారము), *~ marigold,* చిత్తడి నేలలలో పెరుగు బంగారు రంగు పూలుపూయు మొక్క, బంతి. ~iNESS n , ~Y² a.

marshal¹, n. || EARL ~; కొన్ని దేశముల సైన్యములలో అత్యున్నతాధికారి; PROVOST ~; FIELD ~, ~ *of the Royal* AIR¹ *Force,* AIR¹ ~; (hist.) *knight ~,* న్యాయవిచారణాధికారములు గల రాచనగరి ఉద్యోగి;|| (*judge's*) ~, సంచార న్యాయమూర్తి వెంటనుండు లేఖకోద్యోగి; ఉత్సవాదుల నేర్పాటుచేయు ఉద్యోగి. ~SHIP n.

marshal², v.t. & i. (విందు మొ. వానిలో ఆహూతులను, సైనికులను, విషయములను మొ.) ఉచితక్రమములోనుంచు; (her.) (వీర చిహ్నములు గల పై అంగీ) జతచేయు; లాంఛనపూర్వకముగా (ఒకనిని) తీసికొని వచ్చు (*into etc.*); *~ling yard,* గూడ్సు పెట్టెలు మొ. వి బండికి అమర్చు రైల్వే చోటు.

marshalsea, n. (hist.). నైట్ మార్షల్ విచారించు న్యాయస్థానము, అతని అధీనములోని సౌత్‌వార్క్‌లోని జైలు.

marsupial, a. & n. (anat., zool.). **1.** కోష్ఠకమునకు సంబంధించిన, కోష్ఠకమువంటి, as *~muscle.* **2.** సరిగా ఎదుగకుండపుట్టినపిల్లలను

మోయు కోష్ఠము (లో కడుపు) గల స్తనజాతి జంతువు.

mart, n. అంగడివీధి; వేలమువేయు గది; వ్యాపారకేంద్రము.

martello, n. (hist.; pl. ~*s*). ~ (*tower*), శత్రువులు తీరముపై దిగకుండ నిరోధించుటకై ఏర్పాటుచేసిన గుండ్రని చిన్న దుర్గము.

marten, n. అడవిపిల్లివంటి, విలువైన ఉన్ని నిచ్చు జంతువు.

martial, a. యుద్ధమునకు సంబంధించిన, యోగ్యమైన, ఉచితమైన, ~IZE v.t.; ~ *law*, పౌరచట్టమును రద్దుచేసిన సైనిక ప్రభుత్వము; ధైర్యముగల; యుద్ధప్రియమైన; (*M*~) కుజగ్రహ సంబంధమైన. ~LY² adv.

Martian, n. కుజగ్రహ నివాసి.

martin, n. 1. *St M*~, 4 వ శతాబ్ది 'టూర్స్'లోని క్రైస్తవ ప్రధాన గురువు; *M~ mas*, *St M~'s day*, నవంబరు 11; || *St M~'s summer*, అప్పటికి వచ్చు సుఖమైన కాలము. 2. భరద్వాజ జాతిపక్షి, esp. *house*-~, ఇంటిగోడలపై గూడుకట్టు పక్షి; SAND-~.

martinet, n. (సైనిక లేదా నౌకాదళము లందలి) చండశాసనుడు. ~tISM n., ~tISH¹ a.

martingale, n. 1. గుర్రము ముక్కుపట్టీని నడుముపట్టీతో కలుపు తోలుపట్టీ, లేదా అట్టి పట్టీల సముదాయము; (naut.) జిబ్బూమ్ అను తెరచాపను క్రిందికి లాగిపట్టు త్రాడు. 2. అదృష్టమును నమ్మి తడవతడవకు రెట్టింపు పందెముపెట్టు జూదము. [F]

martini¹, n. మార్టినీ హెన్రీ కనిపెట్టిన కుందా క్రియగల తుపాకి.

martini², n. జిన్ను, ద్రాక్షరసము మొ. కలిపి తయారుచేసిన మద్యము, మార్టినీ కనిపెట్టిన మిశ్రిత మదిర.

martlet, n. పిట్టింతజాతి పక్షి; (her.) కాళ్ళు లేని పక్షి.

martyr, n., & v.t. 1. క్రైస్తవమత విశ్వాసము కలిగియున్నందుకు, లేదా క్రైస్తవాచారములకు విధేయుడై యున్నందుకు మరణ దండన విధింపబడినవాడు, లేదా ఏ మహా కార్యమునకైనను మరణమును గాని, బాధనుగాని పొందినవాడు, స్వతనుత్యాగి, అమరవీరుడు; ~ *to gout* etc., ఆ వ్యాధిచే చిరపీడితుడు; *make a ~ of oneself*, పేరు ప్రతిష్ఠలకొరకు తన అభీష్టములను త్యాగము చేయు (నట్లు నటించు). 2. v.t. మతాభిమానము కలిగియున్నందుకు వధించు, లేదా బాధించు.

martyrdom, n. స్వధర్మార్థమై తనుత్యాగము చేసినవాడు పొందిన బాధలు, మరణము; హింస.

martyrize, -ise, v.t. (తనను తాను) బలి చేసికొను, (మరొకరిని) బలిచేయు.

martyr|o-, comb. form of Gk *martur -uros*, as: ~*olatry*, స్వధర్మార్థము తనుత్యాగముచేసిన అమరవీరుల ఆరాధన; ~*ology*, అమరవీరుల పట్టిక, చరిత్ర; ~*ological*.

martyry, n. అమరవీరుని స్మృత్యర్థముగా కట్టిన ఆలయము.

marvel¹, n. అద్భుత విషయము; ఒక గుణము యొక్క అద్భుతమైన ఉదాహరణము; (arch.) ఆశ్చర్యము, విస్మయము; ~ *of Peru*, మధ్యాహ్నము వికసించు పూలుగల ఒక చక్కని మొక్క.

marvel², v.i ఆశ్చర్యపడు (*at*, *that*); (*how*, *why*, etc.) అక్కజమొందు.

marvellous, a. ఆశ్చర్యకరమైన, అత్యంతము అసంభావ్యమైన, esp. *the* ~. ~LY² adv., ~NESS n.

Marx|ian, a. & n. జర్మన్ సామ్యవాది, కార్ల్ మార్క్స్ (1818–83) సిద్ధాంతముల (అనుయాయి). ~ISM(3) n., ~IST(2) n. & a.

marzipan. See MARCHPANE.

mascara, n. కనురెప్పలకు మరింత నలుపుదనమునకై వేసికొను రంగు. [It.]

mascot, n. అదృష్టమునకు కారణమైన వ్యక్తి, వస్తువు. [F]

masculine, a. & n. 1. పురుషనామములు ప్రాయికముగా నుండు లింగమునకు సంబంధించిన; ~ *rhyme*, ఫ్రెంచి పద్యములలో ఊనికగల అక్షరములమధ్య అనుప్రాసము; ~ *ending*, పద్యపాదము ఊనికగల అక్షరములతో అంతమగుట; పురుషజాతికి సంబంధించిన; పౌరుషముగల, వీర్యవంతమైన; పురుష లక్షణములు గల (స్త్రీ). 2. n. పుంలింగము, పుంలింగపదము. ~NESS, masculinITY, nn.

mash¹, n. వేడినీటిలో పిండి కలిపి చేయు అంబలి వంటి ద్రావణము; (also *bran* ~) గుర్రములకు పెట్టు గుగ్గిళ్ళు తవుడు కలిపిన మిశ్రమము; నీరు మొ. కలిపి నలగకొట్టి చేసిన గుజ్జు; (sl.) ఉడుకబెట్టిన ఉర్లగడ్డలు (*sausage* & ~); కలగాపులగము, చౌచౌ; ~-*tub*, పిండి కలుపు తొట్టి.

mash², v.t. (పిండి) వేడినీటితో కలుపు; నలగగొట్టు, పిండిగొట్టు, గుజ్జుగాచేయు; (బంగాళదుంపలు మొ.వానిని) నలగగొట్టి ముద్దగా చేయు.

mash³, v.t., & n. (obsolesc sl.). 1. లైంగిక వ్యామోహము కలిగించు; *be* ~*ed on*, వ్యామోహము చెందియుండు. 2. n. వ్యామోహము కలిగించు వ్యక్తి.

masher, n (obsolesc. sl.). స్త్రీలు తనను వలచినారని చెప్పుకొను పోకిరిగాడు.

mashie, -y, n. బంతిని పైకి కొట్టుటకు, ఒక పాటి దూరము కొట్టుటకు ఉపయోగించు ఇనుప గోల్ఫ్ గుదియ; ~ *niblick*, నిబ్లిక్ కు మాషీకి మధ్యరకము గుదియ.

masjid, n. మసీదు. [Arab.]

mask¹, n. ముఖమునకు వేసికొను ముసుగు; నృత్యము సమయమున ముఖము కనిపించకుండ వేసికొను మేలిముసుగు; ముఖరక్షణ కొరకు ధరించు తీగ మొ. ముసుగు; పురాతన గ్రీకు రోమక నటులు ధరించెడి బుట్టబొమ్మ తల, మట్టితోగాని లక్కతోగాని చేసిన మానవ శిరస్సు ప్రతిరూపము, ముఖ్యముగా (also *death*-~) ముఖమునుండి అచ్చుతీసి చేసిన ప్రతిరూపము; (fig.) ముసుగు, వేషము, as *throw off the* ~; ముసుగుమనిషి; నక్క ముఖము, తల.

mask², v.t. ముఖమునకు ముసుగువేసికొను; (pass.) ముసుగు ధరించుటచే మరుగుపడి యుండు; (mil.) బురుజులు, ఫిరంగులు మొ. శత్రువు కంటబడకుండ మాటుపరచు; (మిత్ర సైన్యమును) దాని దహనరేఖలో నిలిచి నిరోధించు; (భావాదులు) మరుగుపరచు; ~*ed ball*, ముసుగుధరించి చేయు నృత్యము.

masker, -quer, n. ముసుగు నృత్యములో లేదా మూకనృత్యములో పాల్గొను వ్యక్తి.

maskinonge, n. ఉత్తర అమెరికా సరస్సులలోని పెద్ద చేప. [Odjibwa]

masochism, n. తాను బాధపడుటవలన, అవమానము పొందుటవలన, ఆనందము కలుగు ఒకానొక (లైంగిక సంబంధమైన) మనోవైపరీత్యము (opp. SADISM).

mason, n., & v.t. 1. తాపీపనివాడు, రాతి

పనివాడు, శిల్పి; (~'s mark, శిల్పిచే రాతిపై చెక్కబడిన చిహ్నము); శిల్పి సౌభ్రాత్ర సంఘసభ్యుడు. masonIC a. 2. v.t. రాతితో కట్టు, బలపరచు.

masonry, n. రాతికట్టడపు పని, తాపీపని.

Mas(s)ora(h), n. హీబ్రూ బైబిల్ మూల గ్రంథముపై సాంప్రదాయక వివరణము; మసోరా.

Mas(s)orete, -ite, n. మసోరా సంకలన కర్త యగు యూదుపండితుడు. mas(s)oretIC a.

masque, n. ఔత్సాహిక సంగీత నాటకప్రదర్శనము, orig. మూకాభినయములోను, పద్యాల ఛందోమయ సంభాషణలతోను ఏర్పడిన రూపము; దీని నాటకీకరణము.

masquerade[1], n. ముసుగునృత్యము; ఛద్మవేషము, నటన. [Sp.]

masquerade[2], v.i. రహస్యవేషము కనిపించు; మారువేషము ధరించు.

mass[1], n. (రోమన్ లేదా ఆంగ్లో కాథలిక్కుల) యూకేరిస్ట్‌ల 'పుదివిందు' పండుగ; ఆ సందర్భమున చదువు స్తోత్రములు, చేయు ఆరాధన మొ., as *~ was said, we attend, go to, hear, ~, ~es were said for his soul*; దీనికుపయోగించు స్తోత్రగ్రంథము; ఇందులోని కొన్ని భాగములకు సంగీతరచన; *high ~*, (సువాసన ద్రవ్యములతో, సంగీతముతో, మతగురువుల సహాకారముతో జరుగునది); *low ~*, సంగీతాదులు లేదా నిరాడంబరముగా జరుగునది).

mass[2], n., & v.t. & i. 1. నిర్దిష్టమైన ఆకృతి లేని పదార్థ సంచయము, రాశి, ముద్ద; దట్టముగానున్న వస్తుసమూహము, as *a ~ of fibres*; పెద్ద సంఖ్య; *he is a ~ of bruises*, గాయాలపుట్ట; అవిచ్ఛిన్నమైన (కాంతి మొ. వాని) విస్తృతి; *the (great) ~*, అధికసంఖ్య; *the ~es*, సామాన్యప్రజలు, cf. CLASSes; *in the ~*, మొత్తముమీద; (phys.) ఒక వస్తువులోని పదార్థపరిమాణము, ద్రవ్యరాశి; ~ ENERGY; *~ meeting*, పెద్ద (సాధారణముగా రాజకీయమైన) బహిరంగసభ; *~ observation*, సామాన్యజనుల సాంఘికాచారములు మొ. వాని పరిశీలనము; *~ of manœuvre*, వ్యూహసంబంధమైన అవసరములకై విడిగాఉంచిన సైన్యవిభాగము; *~ production*, (స్థిరీకరింపబడిన వస్తువు, స్థిరీకరింపబడిన యాంత్రిక పద్ధతుల ద్వారా పెద్ద ఎత్తునచేయు ఉత్పత్తి); *~ spectograph*, ద్రవ్యరాశి వర్ణపట గ్రాహకము, విద్యుదయస్కాంత మండలముల ద్వారా పరమాణూత్సర్గముచే ఐసోటోపులను వేరుచేయు పరికరము. 2. v.t. & i. రాశిగా, గుంపుగా, చేరు, చేర్చు; (mil.) (సైన్యము లను) కేంద్రీకరించు.

massacre, n., & v.t. 1. సామూహిక సంహారము, రక్తపాతము (of persons, occas. of animals). 2. v.t. సామూహికముగా వధించు; చిత్రవధచేయు.

massage, n., & v.t. 1. కండరములను, కీళ్ళను చేతితో రుద్దుట, పిసుకుట, ఒడలుపట్టుట, తలంటు మొ. 2. v.t. రుద్దు, పిసుకు, ఒడలు పట్టు మొ.

masse, n. (billiards). కర్ర నిలువుగా పట్టుకొని కొట్టిన దెబ్బ. [F]

masseur, masseuse, nn. ఒడలుపట్టు పురుషుడు, లేదా స్త్రీ. massER[1], massOR, nn. [F]

massif, n. ఒక మొత్తముగా ఏర్పడిన పర్వత శిఖరములు. [F]

massive, a. పెద్దదైన, బరువైన, గట్టి; పెద్దగా తీర్చిదిద్దిన (కళవళికలు, తల మొ.); (fig.) దృఢమైన, బలమైన; ఆకర్షణీయమైన, గంభీరమైన; (psych.) అతిప్రమాణమైన, అతిమాత్రమైన (ఇంద్రియ జ్ఞానము) కల. ~LY[2] adv., ~NESS n.

massy, a. గట్టి, బరువైన. ~iNESS n.

mast[1], n. 1. తెరచాపలు కట్టుటకై ఓడ వెన్నుదూలముపై మోపి నిలబెట్టిన పెద్ద (కొయ్య లేదా ఇనుప) స్తంభము, తెరచాప కొయ్య; BEFORE *the* ~; HALF-~ *high*; (of ship) -~ED[2] a., -~ER[1] n.; *~-head*, తెరచాప కొయ్య అగ్రము, ముఖ్యముగా క్రిందిదాని అగ్రము పరిశీలన స్థానము, దండనస్థానము, (v.t.) అక్కడకు నావికునిపంపు, తెరచాప ఎత్తు. 2. వైర్‌లెస్ ఏరియల్ తగిలించు నిలువు స్తంభము; (also *mooring-~*) విమానమును నిలిపియుంచుటకు వీలైన గట్టి ఉక్కుగోపురము.

mast[2], n. పందులకు ఆహారముగా పనికివచ్చు బీచి, ఓకు మొ. అడవిచెట్టు పండు.

mastaba, n. (archaeol.). వలుచదరపు కప్పు, ఏటవాలు పార్శ్వములుగల ప్రాచీన (ఈజిప్టు) సమాధి. [Arab.]

master[1], n. 1. అధికారము కలవాడు, నియంత; (naut.) వ్యాపార నౌక కెప్టెను; సంస్థ యజమాని; కుక్క, గుర్రము మొ.వాని యజమాని, ఇంటిపెద్ద, as *~ of the house*; *be ~ of*, తన అధీనములో నుంచుకొను; *be one's own ~*, స్వతంత్రముగా తన ఇష్టప్రకారము చేయగలిగియుండు; *make oneself ~ of*, విజ్ఞానములో పనితనములో నేర్పరియగు; పైచేయిగల వ్యక్తి, as *we will see which of us is ~*. 2. ఉపాధ్యాయుడు; HOUSE[1]-~; ఆచార్యుడు, ప్రవక్త మొ. 3. *The M~*, క్రీస్తు; *M~ of Arts* (abbr. *M.A.*) orig. విశ్వవిద్యాలయములో బోధించు యోగ్యతనిచ్చు విశ్వవిద్యాలయ పట్టము. 4. పనివాడు, పనితనము గలవాడు, తనరంగములో నిపుణుడు, as *~ carpenter*. 5. గొప్ప కళాకారుడు, esp. *old ~* (ముఖ్యముగా 13-17 శతాబ్దులనాటి వర్ణచిత్రకారుడు), అతని చిత్రము. 6. కొన్ని కళాశాలల అధిపతి. 7. ‖ (As title of legal functionaries) *M~ in Chancery* etc.; *M ~ of Ceremonies* (see CEREMONY). MISRULE, *the* ROLLs; *M~* (organizer, leader, esp. in Royal Household & Inns of Court) *of the revels*; *M~ of the Horse*, ఆంగ్ల రాచనగరి అధికారి; *M~* (one who has control) *of foxhounds* (abbr. *M.F.H*), *beagles*, etc. 8. (సేవకులు యజమానుల పిల్లల పేర్లకు ముందు తగిలించు గౌరవవాచకము) *M~ Tom, M~ Jones*. 9. attrib. గంభీరమైన, శ్రేష్ఠమైన (*a ~ mind*). 10. *~-at-arms*, యుద్ధనౌకమీది పోలీసు అధికారి; *~-key*, వేరు వేరు తాళపుచెవులతో తెరువబడు అనేక తాళములను తీయుటకు పనికివచ్చు తాళపుచెవి; *~ mason*, (as above, also) మూడవ పట్టము నొందిన సౌభ్రాత్ర సంఘసభ్యుడు; *~ piece*, ఉత్తమ కళాఖండము; *~-stroke*, (విధానాదులలో) అద్భుతమైన ఎత్తుగడ. ~DOM, ~HOOD, nn., ~LESS a.

master[2], v.t. జయించు, ఓడించు; లోగొను, వశపరచుకొను; సంపూర్ణ విజ్ఞానమును లేదా పనితనమును సంపాదించు; నియంతవలె పాలించు.

masterful, a. దృఢ సంకల్పముగల, అధికార దర్పముగల. ~LY[2] adv., ~NESS n.

masterly, a. అధికారి యోగ్యమైన, మిక్కిలి నేర్పుగల. ~iNESS n.

mastership, n. ఆధిపత్యము; ఉపాధ్యాయ పదవి, అధ్యాపకత్వము.

mastery, n. అధికారము, ఆధిపత్యము: పై చేయి; గొప్ప నేర్పు; గొప్ప పనితనము, విజ్ఞానము.

mastic, n. వార్నీసు తయారుచేయుటలో నుపయోగించు చెట్టు బంక; ఈ బంకనిచ్చు చెట్లు; సిమెంటు రకములు; గ్రీసు టర్కీలలో నుపయోగించు ఈబంకతో సుగంధిలమైన సారాయము; లేత పసుపు రంగు.

mastic|ate, v.t. నములు. ~aBILITY, ~ATION, ~atOR, nn., ~atORY a.

mastiff, n. వాలు చెవులు వ్రేలు పెదవులు గల బలిష్ఠమైన పెద్ద కుక్క.

mastitis, n. స్త్రీ రొమ్మువాపు.

mastodon, n. నామమాత్రావశేషమైన ఏనుగు వంటి పెద్ద జంతువు, శంకు దంతము.

mastoid, a. & n. (anat.). **1.** స్త్రీ స్తనాకృతి గల; ~ *operation*, చెవిగూబకు చేయు శస్త్రచికిత్స; ~ *process*, కణత ఎముకమీది ఉబ్బు. **2.** n. కణత ఎముకమీది వాపు; (colloq.) ఆ వాపుమీది పుండు.

masturb|ate, v.i. హస్తప్రయోగము చేసికొని లైంగికానందమునొందు. ~ATION n.

mat¹, n. చాప, పీచుపట్టె, esp. *door*-~; *on the* ~ (army sl.), చిక్కులో.

mat², v.t. & i. చాపపరచు, కప్పు; జడకట్టు, అట్టకట్టు (esp. in p.p., as ~*ted hair*); అట్టకట్టుకొనిపోవు.

mat³, matt, a., n., & v.t. **1.** కాంతిహీనమైన, వెలవెలపోవు (రంగులు, తలములు మొ.). **2.** పటము చట్రము చుట్టునున్న బంగారువన్నె; మెరుగుపెట్టని బంగారువన్నె; ఎగుడుదిగుడు నేల. **3.** v.t. (gilding etc.) మాయునట్లుచేయు; అద్దమును మసకపరచు.

matador, a. ఎద్దుపోరులో ఎద్దును చంపుటకై నియమించబడినవాడు; కొన్ని చీట్లాటలలో ముఖ్యమైన కార్డు. [Sp.]

match¹, n. **1.** సరిజోడు, as *find, meet*, one's ~, *be* (*more than*) *a* ~ *for*; ఏదో ఒక లక్షణములో మరొకనితో సమానుడు, as *we shall never see his* ~; సరిపోలు వ్యక్తి, లేదా వస్తువు. **2.** పోటీ, as *cricket*-~. **3.** వివాహసంబంధము; *make a* ~, వివాహము కుదురునట్లుచేయు; స్థితిగతులనుబట్టి వ్యక్తి వివాహసంబంధమైన యోగ్యత; as *he is an excellent* ~, **4.** ~-*board*, ప్రక్కపలకలతో అతుకుటకు వీలుగా గాడికొట్టిన పలక; ~ *maker*, పెండ్లిపెద్ద, పెళ్ళిళ్ళు కుదుర్చువాడు; ~ *play* (golf), గెలుచుకొనిన రంధ్రములనుబట్టి స్కోరు నిర్ణయించు ఆట; ~ *point*(*s*), ఇంకొక పాయింటు వచ్చినచో ఒకపక్షము గెలుపు సాధించు స్థితి (occas. ~ *ball*).

match², v.t. & i. పెండ్లిచేసికొను; సాటియగు; పురికొల్పు; *well* ~*ed*, అనుగుణమైన; అనురూపమైన పోటీపెట్టు; మరియొక వస్తువుతో పరిమాణములో గుణములో రంగు మొ.వానిలోసమానమగు(also intr. *with*)as *the carpets* ~ *the wallpaper, these ribbons do not* ~, *do not* ~ *with your hat, trimmed with velvet to* ~; మరొకదానితో అనుగుణమైనదానిని కన్గొను, as *can you* ~ *me this silk*.

match³, n. అగ్గిపుల్ల, ఫిరంగి మొ. అంటించు వత్తి లేదా త్రాడు; ~-*box*, అగ్గిపెట్టె; ~*lock*, వత్తిసాయమున మందు అంటుకొను ఫిరంగి; ~*wood*, అగ్గిపుల్లల తయారీకి పనికి వచ్చు కొయ్య, సన్నని పుల్లలు, (*make* ~-*wood of*, చితుకగొట్టు).

matchet, n. అమెరికా మొ. దేశములలో పని ముట్టుగాను, ఆయుధముగాను ఉపయోగించు పెద్ద బరువైన కత్తి.

matchless, a. సాటిలేని. ~LY² adv.

mate¹, n., & v.t. (Chess). = CHECKMATE; *fool's* ~ (ఎదుటి ఆటగాడు వేయు రెండవ ఎత్తులోనే కట్టు ఆట). STALE¹ ~.

mate², n. **1.** (కార్మిక వర్గములలో) సహచరుడు, సాటికార్మికుడు, సంబోధనలోకూడ ప్రయుక్తము). **2.** (ముఖ్యముగా పక్షుల) జంటలో నొకటి; వివాహములో యోగ్యతగల భాగస్వామి(ని). **3.** (naut.). వాణిజ్య నౌకపై కెప్టెన్ ఆజ్ఞలను అమలుజరుపుచు, అతడు లేనప్పుడు ఆ అధికారము తీసికొను అధికారి, (also) సహాయకోద్యోగి, as *cook's, gunner's, surgeon's*, ~. ~LESS a., mat(e)Y² a., కలుపుగోలు, పలుకుబడిగల, చొరవగల.

mate³, v.t. & i. దంపతులను జతకూర్చు; పెండ్లాడు, పక్షులను జతచేయు; జతగూడు; జతగానుండు, తోడుగానుండు.

mate, n. పెరుగ్వే టేయాకు కషాయము, ఆ కషాయము పోయు పాత్ర; ఆ మొక్క.

matelot, ‖ **matlo(w),** n. (naut. sl.). నావికుడు. [F]

matelote, n. చేపలు, ద్రాక్షసారాయము, ఉల్లిగడ్డలు మొ.వానితో చేసిన వంటకము. [F]

mater, n. ‖ తల్లి (sl.); DURA MATER, PIA MATER; ~*familias*, గృహమాత. [L]

material, a. & n. **1.** యుక్తిలోని రూపమునకు గాక విషయమునకు సంబంధించిన; భౌతికమైన; ~ *theory* of heat (అది ఉష్ణద్రవ్యమను భావము); ఆధ్యాత్మికముకాని (నడవడి, దృక్పథము); శారీరక సుఖసంబంధమైన, as ~ *well-being*; ముఖ్యమైన, ప్రధానమైన, (*to*, or abs.; *at the* ~ *dates*). **2.** n. ద్రవ్యము, ముడిపదార్థము, as *raw* (తయారు చేయబడని) ~; మూలపదార్థములు, అంతర్గత భాగములు, *writing* ~*s* (వ్రాత పరికరములు). ~ITY n., ~LY² adv.

material|ism, n. భౌతికవాదము, నిరీశ్వరవాదము, అనాత్మవాదము, ద్రవ్య ప్రాధాన్యవాదము; (Art) వాస్తవికతకు ప్రాధాన్యమిచ్చు స్వభావము. ~IST n., ~istIC a., ~istICALLY adv.

materializ|e, -is|e, v.t. & i. వాస్తవికము చేయు, వాస్తవముగా ప్రతిపాదించు; (ఆత్మను) కన్పడునట్లుచేయు; (ఆత్మ) సశరీరముగా కనిపించు; వాస్తవమగు; వాస్తవికమొనర్చు. ~ATION n.

materia medica, n. వైద్యములో నుపయోగించు ఔషధ పదార్థములు, వస్తుగుణ దీపిక. [med. L]

materiel, n. మొత్తము సరకు, అందుబాటులోనున్న సాధనము(opp. personnel). [F]

maternal, a. మాతృసంబంధమైన; మాతృసహజమైన; తల్లి వంశ(వారు), as ~ *uncle*, తల్లి సోదరుడు; (joc.) తన తల్లి తాలూకు. ~LY² adv.

maternity, n. మాతృత్వము; మాతృస్వభావము; ~ *hospital, nurse, ward*, (ప్రసూతి సంబంధి); ~ *robe, skirt*, (గర్భిణి ధరించదగినవి).

mathematical, a. గణితశాస్త్ర సంబంధమైన; (సాక్ష్యాధారములు మొ. వానికి సంబంధించి) హెచ్చుతగ్గులు, న్యూనాధిక్యములు లేకుండ కచ్చితమైన. ~LY² adv.

mathematics, n. pl. (మామూలుగా ఏకవచనముగానే పరిగణింపబడును). గణితశాస్త్రము; (Also *pure* ~) దూరము, రాశి మున్నగువానికి సంబంధించిన అమిశ్రితమైన లేదా శుద్ధమైన గణితము, అమూర్త

గణితశాస్త్రము; (also *mixed, applied,* ~) సమ్మిశ్రితము లేదా అనువర్తితము అయిన గణితశాస్త్రము, ఇది భౌతికశాస్త్ర పరిశోధనలకు సంబంధించినది. ఉదా. ఖగోళ శాస్త్రము. mathematICIAN n.

matico, n. పెరూ దేశములోని ఒక పొద; దీని ఆకులు రక్తస్రావమును అరికట్టుటకు ఉపయోగించును. [Sp.]

matin, *n.* (Pl.). ప్రతిదినము పాటింపదగిన ప్రార్థనా సమయములలో ఒకటి, అర్ధ రాత్రమున పఠింపదగినది, ప్రాతఃకాలమున గూడ పఠించునది; (pl.) Church of England ప్రాతఃకాల ప్రార్థన. (poet., sing. or pl.) ఉదయ సమయమునందలి విహంగగానము.

matinee, n. మధ్యాహ్నపు నాటిక ప్రదర్శనము లేదా సంగీత కచేరీ (*the ~ hat,* అట్టి సమయములలో స్త్రీలు ధరించు hat, రంగస్థలము కనబడునట్లు గాని కనబడనట్లు గాని తయారుచేయబడునది). [F]

matlo, -low. See MATELOT.

matrass, n. ద్రవములను బట్టిపెట్టుటకు ఉపయోగించు పొడుగు మెడకల గుండ్రని లేదా కోలగా ఉండు గాజు రూజా.

matriarch, n. పోలాలో కుటుంబ యజమాని లేదా వంశకర్తతో సమాన స్థాయిగల స్త్రీ, వంశకర్త్రి (usu. joc.)

matriarchy, n. తల్లియే కుటుంబమునకు అధికారిణిగా ఉండు సమాజ వ్యవస్థ. **matriarch -AL** a.

matricid|e, n. మాతృహంతకుడు, మాతృవధ. ~AL a.

matricul|ate, v. t. & i. విశ్వవిద్యాలయములలో ప్రవేశించుటకు అధికారమిచ్చు; (intr.) అట్లు ప్రవేశార్హత కలిగియుండు. ~ATION n., ~atORY a.

matrimony, n. 1. వివాహ కర్మకాండ, వివాహిత స్థితి. 2. ఒక రకపు చీట్లాట; కొన్ని ఆటలలో తురుపు ముక్కలలో రాజు - రాణి బొమ్మలు కలిసి ఉండుట. **matrimoniAL** a. **matrimonialLY**^{2} adv.

matrix, n. (pl. *-ices*). గర్భము, గర్భాశయము; జీవి రూపొందెడి శరీర భాగము; రూపము ఇచ్చు జంతువు అవయవము; రత్నములను కప్పిఉంచెడి శిలలు మొదలైనవాని దిబ్బ; (biol.) జీవాణువుల మధ్య ఉండు పదార్థము; అక్షరములు మొదలైనవి పోతపోయుటకు వాడు మూస.

matron, n. వివాహిత స్త్రీ; ఆసుపత్రి; పాఠశాల మొ. వానికి సంబంధించిన గృహ వ్యవహారములు చక్కబెట్టెడి ఆడుది. ~AGE(1,2), ~HOOD, ~SHIP, nn., ~AL, ~LY^{1}, aa.

matt. Var. of MAT^{3} (esp. photogr.).

mattamore, n. భూగర్భమునందలి నివాసము లేదా ఉగ్రాణము; వస్తువులు ఉంచుకొను కొట్టడి.

matter^{1}, n. **1.** భౌతికవస్తువు ఏర్పడుటలో చేరు పదార్థము(లు), ద్రవ్యము. **2.** చీము పట్టిన భౌతిక ద్రవ్యము. ~Y^{2} a., చీము కారుచున్న, పుండయిన. **3.** మనస్సు, ఆత్మ మొ. వానికి భిన్నమైన భౌతికపదార్థము. **4.** (log.). వాదమునందలి ఆకారభిన్నమైన సారభూత ప్రతిపాదనము. **5.** ఆలోచనకు, వ్యక్తీకరణమునకు అనువైన విషయము; గ్రంథము ఉపన్యాసము మొ. వాని సారాంశము, (ప్రతిపాదనరీతి లేదా రూపమునకు భిన్నమైనది). **6.** (ఆక్షేపణ, ఫిర్యాదు, పశ్చాత్తాపము మొ. వాని) సందర్భము, వానికి అవకాశమిచ్చునది. **7.** వస్తువు(లు); *printed* ~, అచ్చయిన భాగము); *postal* ~, తపాలా ద్వారా పంపించు వస్తుజాతము; *no* ~, అదియంత ముఖ్యముకాదు; *what* ~?, మనమంత భయపడవలసిన అంశమేమీ కాదు. **8.** వ్యవహారము; *a hanging* ~, ఉరిశిక్ష విధించదగిన అంశము; *no laughing* ~, అది పరిహాసవిషయము కాదు; *money* ~s, ద్రవ్యవిషయము, ధనవిషయకము; *that is a* ~ (case, question) *of habit* etc., అది యొక అలవాటు మొ. విషయము; *for that* ~, దానికి సంబంధించినంతవరకు; *a* ~ *of* (about) *40 years,* అది 40 ఏండ్ల నాటి మాట, అది జరిగిన 40 ఏళ్ళు అయిఉండును; *what is the* ~?, ఏమయినది?, ఏమిజరిగినది?; *in the* ~ *of,* ఆవిషయములో. **9.** ~ *of course,* సహజ క్రమములో (అది అట్లా జరుగునని) ఊహించినదే; ~ *of fact,* యాథార్థ్య పరిధికి సంబంధించిన (అభిప్రాయము మొ. వానికి వ్యతిరేకము), esp. *as a* ~ *of fact,* (law) న్యాయవిచారణలో యాథార్థ్యములుగా చెప్పబడుచాని నిత్య సంశోధనకు సంబంధించిన భాగము (opp. to ~ *of law*); (adj., with hyphens), భావనాశూన్యమైన, రసవిహీనమైన.

matter^{2}, v. i. **1.** ప్రాముఖ్యము కలిగిఉండు, సూచించు, ప్రదర్శించు. **2.** చీముకారు, చీము వెడలించు.

matting, n. కృదర్థములలో (MAT^{2}), ముఖ్యముగా నార, గడ్డి మొ. వానితో అల్లిన చాప వంటిది, as *coco-nut* ~, కొబ్బరిపీచుతో అల్లిన చాప.

mattins. See MATIN.

mattock, n. ఒక రకపు త్రవ్వుకోల, ఖనిత్రము.

mattoid, n. చలచిత్తపు మనిషి. అవ్యవస్థితచిత్తుడు, మేధాశక్తి మూర్ఖత్వము కలిసిన మనిషి.

mattress, n. దూది, వట్టిగడ్డి, ఈకలు మొ. వానితో దట్టించిన కాన్వాసు పరుపు; (usu. *spring* ~), స్ప్రింగుల మధ్యలో అమర్చి తయారుచేసిన పరుపు.

maturate, v.i. (med.). కురుపు మొ. పక్వమునకు వచ్చు, చితుకబారు.

maturation, n. వ్యాధికారకమైన పదార్థము పక్వమునకు వచ్చుట, ముఖ్యముగా కన్ను నీరుగారు వ్యాధి;వ్యాధిని పక్వదశకు తెచ్చుట; **maturatIVE** a.; పండ్లను పక్వదశకు తెచ్చునట్టి, అభివృద్ధి నందించు.

mature^{1}, a. సంపూర్ణమైన సహజ వికాసము పొందిన; ~ *deliberation*, పరిణతమైన ఆలోచన; ~ *plans,* బాగుగా ఆలోచించి తయారుచేసిన పథకములు; చెల్లింపునకు వచ్చిన (బిల్లుకు సంబంధించి). ~LY^{2} adv., ~NESS, maturITY, nn.

mature^{2}, v.t. & i. సంపూర్ణముగా అభివృద్ధి చెందు; పరిపక్వదశను పొందు; (ప్రణాళిక మొదలైనవి) నిర్దుష్టముచేయు; (బిల్లు లేదా హుండీ) చెల్లింపునకు సిద్ధమగు; యుక్త వయస్సుకు వచ్చు.

matutinal, a. ప్రాతఃకాల సంబంధమైన; ఉదయమున జరిగెడి; శీఘ్ర.

maud, n. స్కాట్లండులో గొర్రెల కాపరులు ధరించు పెద్ద చారల రుమాలు; ప్రయాణములలో ఉపయోగించు అట్టి కంబళి.

maudlin, a. & n. త్రాగిన మత్తులో దుర్బలావేశముతో గూడిన; మత్తులో కన్నీళ్లు కార్చుదశ; (n.) దుర్బలావేశము, లేని ఆవేశము ప్రదర్శించుట.

|| **maugre**, prep. (arch.). అయినప్పటికీ, అట్లు జరిగినప్పటికి.

maul^{1}, **mall**, n. కొయ్య సమ్మెటలో రకములు.

maul^{2}, v.t. కొట్టి గాయముచేయు; (ఒక

పదార్థమునుగాని, విషయమునుగాని, ఉద్ధారమునుగాని, సూక్తినిగాని) మొరటుగావాడు, లేదా నిర్లక్ష్యముగా వినియోగించు; విమర్శచేత అప్రతిష్ఠ కలిగించు; చీల్చి చెండాడు.

maulstick, mahl-, n. ఒక కొనను తోలుకప్పిన బంతికలిగి, కుడిచేతికి సహాయముగా (ఊతము కొరకు) చిత్రకారుడు ఎడమచేతితో పట్టుకొను తేలికయైన కర్ర.

maund, n. వేర్వేరు తూనికలు గలిగి ఆసియా ఖండమున వాడుకలో ఉండు భారమానము (భారతదేశపు ప్రామాణికమైన మణుగు = 82 2/7 పౌండ్లు). [Hind. & Pers.]

maunder, v.i. నిర్లక్ష్యముగా తిరుగు లేదా పనిచేయు; నిద్రలో ఉన్నట్లు (తూగుచు) మాట్లాడు, అసందర్భముగ ప్రలాపించు.

maundy, n. (రోమనుకాథలిక్కు దేశములలో) బీదవారి కాళ్లుకడుగు ఆచారము (*John* xiii. 14); ~ *money*, ప్రత్యేకముగా ముద్రించిన చిన్నచిన్న వెండి నాణెములను మాండీ గురువారమునాడు పేదలకు పంచిపెట్టు ఆచారము.

Mauser, n. ఒకరకపు పిస్తోలు లేదా తుపాకి.

mausoleum, n. అద్భుతమైన సమాధిగృహము, క్రీ.పూ. 4వ శతాబ్దిలో Caria దేశపు రాజు Mausolus కొరకు ఆయన రాణి Artemisia నిర్మాణము చేయించిన దానినిబట్టి ఏర్పడిన వాడుక.

mauvais, a. ~ *sujet*, black sheep, దుష్టుడు; ~ *quart d'heure*, సంతోషదాయకముకాని అనుభవము లేదా సందర్భము, భేటీ. [F]

mauvaise honte, n. కృత్రిమమైన సిగ్గు, తెచ్చికోలు బిడియము; బాధాకరమైన అతివినయము, అధైర్యము. [F]

mauve, n. & a. 1. గనిబొగ్గు తారునుండి తీసిన నీలలోహిత వర్ణద్రవ్యము; ఇది ప్రకాశవంతము గను సున్నితముగనుఉండును. 2. adj. దీని రంగుగల.

***maverick,** n., & v.i. ముద్రవేయని దూడ, ఒక సంవత్సరము వయస్సుగలది; (transf.) యజమానిలేని వ్యక్తి, స్వేచ్ఛగా తిరుగువాడు, తిరుగుబోతు; (v.i.) యథేచ్ఛగా తిరుగు, పారుగు కంచెలలో పడు (1850 సంవత్సర ప్రాంతమున Texas లో నివసించిన Maverick అను ఇంజనీరుకు అచ్చుపోయని పశువులు ఉండెడివి, వానినుండి ఈ పేరు వచ్చియుండును).

mavis, n. (poet.). పాటపాడెడి ఒకజాతి పక్షి.

mavourneen, n. & int. ఓ నా ప్రియా, ప్రియతమా. [Ir.]

maw, n. కడుపు, పొట్ట (పురుషుల విషయములో మాత్రము పరిహాసమునకు వాడుక) ముఖ్యముగా నెమరువేయు జంతువుల నాలుగు పొట్టలలో చివరిది; ~*worm*, ప్రేగులలోని క్రిమి.

mawkish, a. చికాకు (వాంతి) తెప్పించెడి వాసన; దుర్బల ఉద్రేకములు గల. ~LY[2] adv., ~NESS n.

mawseed, n. గసగసాలు.

maxill|a, n.(pl. ~*ae*). దౌడ ఎముక, ముఖ్యముగా జంతువులకు, వెన్నెముకగల అనేక ప్రాణులకు ఉండు పై దౌడ. ~ARY[1], ~IFORM, aa.

maxim[1], n. విజ్ఞానశాస్త్రమునుండి కాని అనుభవమునుండి కాని గ్రహించిన సామాన్య సత్యము; సూత్రము, ప్రవర్తన నియమము, సూక్తి, నీతివాక్యము.

Maxim[2], n. ఒకే గొట్టముకలిగి, శీఘ్రముగా ప్రేల్చుటకు వీలైన యంత్ర శతఘ్ని; దీని భాగములను చల్లగా ఉంచుటకు water-casing ఉండును. [H. ~, inventor (d. 1916)]

maximalist, n. తాను కోరినదంతయు పూర్తిగా రావలెనని పట్టుబట్టుచు రాజీకి ఒప్పుకొనని వాడు.

maximiz|e, -is|e, v. t. వృద్ధిపొందించు, గోరంతలు కొండంతలు చేయు, పెద్దదిచేయు, (శిఖర పర్యంతము) పొడిగించు; (వాదము మొ. వానిని) తీవ్రముగా సమర్థించు, లేదా వ్యాఖ్యానించు. ~ATION n.

maximum, n. (pl. usu. -*ima*), & a. గరిష్ఠత, అత్యధిక ప్రమాణము, పరమావధి; ~ *price*, గరిష్ఠధర (అవధిని దాటి పోరానిది); ~ *thermometer*, నిర్దిష్ట కాలములో అత్యధి కోష్ణతను చూపు థర్మామీటరు, తావ మాపని; (adj.) ఎక్కువ, వీలైనంత ఎక్కువ, అత్యధికమైన.

‖**maximus,** a. (పాఠశాలలో) ఒక పేరుగల విద్యార్థులలో పెద్దవానికి సంకేతము, as *Jones* ~.

may[1], v. auxil. (ప్రథమ పురుషైక వచనమున రూపము *may*; భూతార్థము *might*, inf. part. gerund రూపములు లేవు). 1. సంభావ్యతను సూచించుటకు, as *it* ~ *be true*, అది నిజము కావచ్చును (neg. *it cannot be*, అది నిజము కాకపోవచ్చును), *you* ~ *walk miles without seeing one*, ఒక్కని కూడ చూడకుండ నీవు మైళ్లు నడవవచ్చును, *he* ~ *or might lose his way*, వాడు దారి తప్పవచ్చును (బహుశః తప్పును); *I was afraid he might lose his way*, వాడు దారి (బహుశః) తప్పునేమోయని అనుకొంటిని, *I* ~ *have been wrong*, నేను పొరబడియుండవచ్చును (బహుశః పొరబడితిని), *afraid he might have lost it*, అతడు దానిని పోగొట్టుకొనియుండునని అనుకొనుచున్నాను. 2. Expr. permission, as *you* ~ *go*, నీవు వెళ్లవచ్చును (neg. MUST[4] *not* or *cannot go*, నీవు వెళ్లగూడదు, వెళ్లలేవు); *I wish I might call at the baker's*, నేను రొట్టెల దుకాణమునకు పోదుననుకొందును, *I wish you might call at the baker's*, నీవు రొట్టెల దుకాణమునకు పోవలెనని కోరుచున్నాను; *you might offer to help*, సహాయము చేయుదునని నీవు చెప్పవలసి ఉన్నది (చెప్పతగియుండియు చెప్పవు), *you might have offered*, నీవు చెప్పియుండి ఉండవలసినది. 3. (వాక్యాంత గత ఉపవాక్యము లందును *wish, fear* అనువాని తరువాత *take, took) such a course as* ~, *might, avert the danger*, ప్రమాదమును తప్పించు విధానమును అవలంబించవచ్చును, అవలంబించియుండును; *I hope he* ~, *hoped he might, succeed*, అతడు జయించవచ్చునని నేను ఆశింతును, జయించవచ్చునని ఆశించితిని. 4. (Expr. wish) ~ *you live to repent it!*, పశ్చాత్తాపము పొందుటకు బ్రతుకుదువు గాక! 5. (అనిశ్చయగను నొక్కిచెప్పు ప్రశ్నలలో) *who* ~ *you be*, నీవెవ్వరవయినను. 6. ~ *be* (also arch. ~*hap*), బహుశః; *might have been*, అట్లు అయియుండవచ్చును (గతములో సంభవించి యుండదగినది).

may[2], n. (poet.). కన్యక, పెండ్లికాని పిల్ల.

may[3], n. 1. క్రైస్తవ సంవత్సరమునందలి ఐదవ నెల; (fig.) పుష్పితమై యున్నది, ఉచ్ఛస్థితియందున్నది, నడివయస్సున నున్నది; *Queen of (the)* ~, May Day (నెల మొదటి దినము) ఉత్సవపు ఆటలకు రాణిగా (ప్రథమురాలిగా) ఎన్నికయైన పడుచు. 2. (*may*). హాథారన్ అను ఒక దినుసు పూవు. 3. ‖ (Camb. Univ., pl.) (కేంబ్రిడ్జి విశ్వ

విద్యాలయమునందలి) మేపరీక్ష; ~ *Week* (మే నెల కడపటివారము గాని, జూన్ నెల మొదటివారము గాని) జరుగు పడవ పందెములు. 4. ~ *Day*, మే నెల మొదటి తేది (*may*ING[1], దినిని పాటించుట; ఎంపిక చేయుట); || *Mayfair*, లండను నగరము పశ్చిమభాగమునందలి జిల్లా (ఈ బస్తీయందు పూర్వము ఒక సంత, ఉత్సవము జరుగుచుండుటచే ఈ పేరు వచ్చినది); *mayfly*, క్షణజీవియైన ఒక క్రిమి; ~ *games*, మే నెల మొదటి దినమున ఆడు క్రీడోత్సవములు; *maypole*, మే దినోత్సవమునాడు చుట్టును చేరి నృత్యములు చేయుటకు ఉద్దేశింపబడిన ఒక స్తంభము, దీనికి రంగులువేసి పూవులతో అలంకరింతురు; || ~ *meetings* (లండను నగరమున మే నెలలో ఏర్పాటగు మతసంఘముల, మానవ ప్రేమసమాజముల సమావేశములు).

maya, n. (Hind. philos.). మాయ, భ్రాంతి, అవిద్య. [Skr.]

Mayan, a. TOLTECS అనువారిచే జయింపబడక పూర్వము మయజాతివారి ప్రాచీన సంస్కృతికి సంబంధించిన.

mayday, n. ఓడలవారు, విమానములవారు ఆపత్సమయములో పంపు అంతర్జాతీయ రేడియో-టెలిఫోనిక్ సంకేతము.

mayhem, n. (hist.). ఒక వ్యక్తిని కొంతవరకు గాని, పూర్తిగా గాని రక్షణరహితుని కావించుటకై అంగవిచ్ఛేదనచేయుట అనెడి నేరము.

mayonnaise, n. కోడిగ్రుడ్లు, నూనె, మీగడ, ద్రాక్షసారాయి మొదలైనవి కలిపిచేయు ఒక వంటకము. [F]

mayor, n. నగరపాలక సంస్థకుగాని, borough వంటి వాని పాలకసంస్థకుగాని అధ్యక్షుడు, మేయరు (లండను మొదలైన కొన్ని పెద్ద నగరములలో ఈతనిని *Lord M*~ అందురు); ~ *of the palace*, పేరునకు మాత్రము అధికారిగా ఉన్నవాని అధికారమును ఆపుకొన్న నామమాత్రపు క్రింది ఉద్యోగి. mayorAL a.

mayoralty, n. మేయరు పదవీకాలము.

mayoress, n. మేయరు భార్య; మేయరుగానున్న మహిళ; ఉత్సవాదులలో మేయరు నిర్వహించవలసిన ధర్మములనుపూను మహిళ.

mazard, -zz- n. (Arch.) శిరస్సు, ముఖము; యూరప్‌లో లభించు తియ్యని అడవిచెర్రీ పండు.

mazarine, n. & a. ముదురు నీలపురంగు, గాఢనీలము.

Mazdaism, n. జొరాస్ట్రియన్ మతము.

maze, n., & v.t. 1. చిక్కుత్రోవ, దుర్గమమార్గము, క్లిష్టవ్యూహము; కలగలుపుగా పడిఉన్న ప్రోవు, రాశి మొ. 2. చిక్కుపడచేయు, కలవరపెట్టు, దిగ్భ్రమకలిగించు (esp. in p.p.). maziLY[2] adv., maziNESS n., mazY[2] a.

mazer, n. (hist.). గట్టి కొయ్యతోచేసిన పానపాత్ర, సాధారణముగా వెండితాపడము చేసినది.

mazurka, n. సుందరమైన పోలెండు నృత్యము; దానికి అనుగుణమగు triple time వాదనము.

mazzard, n. Var. of MAZARD.

***McCarthy|ism**, n. కమ్యూనిష్టులుగా అనుమానితులైనవారిని వెదకి వేటాడి ముఖ్యముగా ప్రభుత్వ స్థానములనుండి వారిని తొలగించు విధానము. ~ITE[1] a. & n. [~ (d. 1957)]

me[1], pron. ఉత్తమ పురుష సర్వనామమగు నేను అని దాని ద్వితీయావిభక్తి. (colloq. subjective, as *it's only me*, నేనే అనుటకు); (arch. & poet., reflexive) myself, *I laid me down*, నాయంతట నేను క్రిందకు వ్రాలితిని; (in intt.) *ah me!*, *dear me!*, అయ్యో నారాత! అన్నట్లు.

me[2]. See MI.

mead[1], n. పులియబెట్టిన తేనెతోను, నీళ్లతోను తయారుచేసిన సారా.

mead[2], n. (poet.). = foll. [see foll].

meadow, n. పచ్చిక మైదానము, ముఖ్యముగా పశువులమేతకై గడ్డిని ఎండబెట్టు స్థలము; నదిఒడ్డున ఉండి నీటిపాలు బాగుగాగల పల్లపునేల; ~ *brown*, సాధారణమగు గోధుమవన్నె సీతాకోకచిలుక; ~ *pipit*, titlark, ఒకజాతి చిన్న పిట్ట; ~ *saffron*, పచ్చిక బయళ్లలో ఎల్లప్పుడును పెరుగు ఒకజాతి పూలమొక్క; ~*-sweet*, తేమగల బయళ్లలో పెరిగెడి గులాబీజాతి పూలమొక్క, దీని పువ్వులు మీగడవలె తెల్లనై సువాసన కలిగియుండును. ~Y[2] a.

meagre, a. (వ్యక్తులు మొ. వాని విషయములో) బక్కగాఉన్న, పల్చనైన; నీరసమైన, నిస్సారమైన, అరుదైన, (esp. of meals, as ~ *fare*, చాలీచాలని తిండి); (సాహిత్యరచనలు, భావములు మొ. వానికి సంబంధించి) సంపూర్ణతలేని, నిండుదనము కొరవడిన. ~LY[2] adv., ~NESS n.

meal[1], n. పిండిగా విసిరిన ధాన్యము, పప్పు దినుసులు మొ.వానిలో తినదగిన భాగము; WHOLE ~.

meal[2], n., & v.i. ఆచారప్రకారము (మరొకవిధముగా గాని) భోజనముచేయు సందర్భము; ఆ విధముగా చేయు భోజనము, ఆహారము (*make a ~ of*, భక్షించు); || ఒక మాటు పితికినపుడు ఆవు ఇచ్చు పాలు; ~ *time*, భోజనపువేళ; (v.i.) eat a ~, భోజనము చేయు.

mealie, n. దక్షిణ ఆఫ్రికాలో మొక్కజొన్న, (usu. pl.).

mealy, a. పిండికి సంబంధించిన పిండివలె, పిండిగల; (ఉడుకబెట్టిన ఆలుగడ్డలకు సంబంధించి) పొడిగా పిండివలె ఉన్న; ~*-bug*, ద్రాక్షతోటలు మొ. వానిని పాడుచేసెడి పురుగు; ~ *primrose*, ఎర్రని పూలు, నూగు ఉండెడి కాండముకల ఒకరకము పూలమొక్క, (గుర్రములకు సంబంధించి) మచ్చలుకల, పొడలుకల; (దేహచ్ఛాయకు సంబంధించి) వెలవెలపోయిన; (usu. ~*-mouthed*) విషయమును ఖండించుటలో మర్యాదగ వ్యక్తము చేసెడి, ఉన్నమాట ఉన్నట్లు చెప్పలేని, మృదువుగా మాట్లాడెడి. mealiNESS n.

mean[1], n. 1. (సాధారణముగా, నింద్యములైన ఒకదానికొకటి దూరములైన రెండు ప్రతికూల స్థానములకు మధ్యగాఉండు పరిస్థితి, గుణము, శీలము, కార్యపద్ధతి, అతివాదమునకు దూరమైనది, esp. *the golden*, *happy*, ~, ప్రశంసనీయమైన, సంతోషదాయకమైన, మధ్యేమార్గము. 2. (math.). అంకగణిత గుణశ్రేఢి, జ్యామితి గుణశ్రేఢుల మొదటి-తుది పదముల నడుమఉన్న పదము. 3. pl. (*a ~s* గా, తరచు ఏకవచనముగా వ్యవహరింపబడునది) కార్యసాధనలో తోడ్పడునది, as *it has been the ~s of extending our trade*, మా వ్యాపారమును విస్తరింపచేయుటకది సాధనభూతమైనది, *by fair ~s*, యోగ్యమైన మార్గములద్వారా, WAYs & ~s, మార్గములు, సాధనములు, *~s of grace* (మతప్రోక్తమైన సంస్కారములు. మొ.). 4. (ఆర్థికమైన వనరులు) *he lives beyond his*, *on his own*, *~s*, వాడు తన ఆర్థికస్థితులను మించి జీవించుచున్నాడు, వాడు తన కున్నంతలో సరిపుచ్చుకొనుచున్నాడు (also attrib., as ~*s test*, ధనసహాయము చేయుటకు ముందు ఒక వ్యక్తికి వాస్తవముగా ధనాభావము కలదని నిరూపించవలసిన

సబబు); సంపత్తి, *a man of ~s,* కలవాడు, ధనవంతుడు. 5. *By all (manner of) ~s,* ఏ విధముగా చూచినను, ఏది ఏమైనను, ఎంత వ్యయమైనను లేదా ఎన్ని కష్టనష్టము లెదురైనను, తప్పకుండ, నిశ్చయముగా; *by no (manner of) ~s,* ఏమాత్రమును కాదు; *by ~s of,* (వ్యక్తి, వస్తువు, క్రియ) ద్వారా మూలకముగా (ఉపకరణత్వము).

mean², a. (Math.). రెండు అత్యంత వ్యతిరేక స్థానముల (ధ్రువముల) మధ్యభాగమున ఉన్న, *5 is the ~ quantity between 2 & 8;* రెండు ఎనిమిది సంఖ్యల మధ్యరాశి అగు 5 వీనికి సమదూరమున ఉన్నది; *~ sea level,* సముద్ర జలముల రెండు మట్టముల మధ్యనున్న, ఉచ్చ నీచస్థానముల (ఆటు పోటుల) నడిమి మట్టమున ఉన్న; *~ sun,* ఖగోళ మధ్యరేఖపై వాస్తవ సూర్యుని సరాసరి వేగముతో తిరుగుచున్నట్లు కల్పింపబడిన కల్పితసూర్యుడు; *~ proportional,* మూడు రాసులలో రెండవరాశి, ఇది మూడవరాశికి ఎట్లుండునో మొదటిరాశి దీని కట్టి నిష్పత్తిలో ఉండును; *in the ~ time, while,* ఈ మధ్య కాలములో, నడిమి సమయమున; *~ time, ~ while,* advv., ఇంతలో.

mean³, a. (సామర్థ్యము, బుద్ధికుశలత లేదా గ్రహణశక్తి మొ. వానికి సంబంధించి) న్యూనమైన, తక్కువదైన, నాతినిశితమైన; (hist.) *~ white,* అమెరికా సంయుక్తరాష్ట్రముల దక్షిణప్రాంతమున నివసించు భూమిపుట్రలేని తెల్లవాడు, శ్వేతజాతీయుడు, ఆకృతిగాంభీర్యములేని వ్యక్తి, చింపిరిదుస్తుల మనిషి; *he is no ~ (a good) scholar,* అతడు తక్కువ విద్వాంసుడుకాడు; నీచమైన, కృపణుడైన, అల్పబుద్ధికల, పిసినాసి(రి)యగు; స్థైర్యము లేని, అన్యాయాపరమైన, కోపధారియగు, చిరుబురుమనునట్టి; *(colloq.) చాటుగా లజ్జితుడైన, రహస్యముగా సిగ్గుపడునట్టి; (*feel ~*). ~LY² adv., ~NESS n.

mean⁴, v.t. (~*t*). ఊహించు, ఉద్దేశించు, మనస్సులో తలపోయు (వక్రచేష్ట, వ్యాపారముచేయుటకు); (ఒకలక్ష్యము మొ. వానికి) పథకమువేయు, ప్రణాళికకల్పించు, విధివిహితమగు; *~ it to be used,* అది వాడబడవలెనని నిర్దేశించు, నిర్ణయించు; *~ it for a stopgap,* అదియొక తాత్కాలికమైన ఏర్పాటుగా సంభావించు; *he was ~t for a soldier,* అతడు సైనికుడు కావలెనని (తల్లిదండ్రుల సంకల్పముచే లేదా దైవనిర్ణయముచే, విధివిధానముచే) ఉద్దేశింపబడినాడు; *I ~ you to go,* నీవు వెళ్ళిపోవలెనని నా నిర్ణయము, గట్టి సంకల్పము; *~ well to, by,* ఒకరియెడ అభిముఖ్యముతో, సౌమనస్యముతో ఉండు, (ఒక ప్రత్యేక భావమును) సూచించుటకు ఉద్దేశించు లేదా (వస్తువును) సూచించు; *I ~ that he is stingy,* వాడు పిసినారియని చెప్పుట నా ఉద్దేశము; *I ~ his father,* అతని తండ్రియని నా ఉద్దేశము; *what do you ~ by it?* అట్లా చెప్పుటలో నీ ఉద్దేశమేమి, నీ భావమేమి, దానిని నీవెట్లు సమర్థింతువు.

meander, n., & v.i. 1. (Pl.) పాముమెలికల వంటి నదీప్రవాహము, వంకరదారులు; (pl.) వక్రతమమార్గములు; (usu. pl.) డొంకతిరుగుడు ప్రయాణము; చుట్టిచుట్టి చేయు యాత్ర, మెలికలుతిరిగిన గీతలతోకూడిన అలంకారమైన ముగ్గు, జట్టి రేఖాచిత్రము. 2. v.i. (ప్రవాహవిషయములో) స్వేచ్ఛగా వంకరటింకరలు పోవుచు ప్రవహించు, మెలికలుతిరుగు.

meandrine, a. పూర్తిగా మెలికలతోను, చుట్లతోను కూడినది (ముఖ్యముగా మానవ మస్తిష్కమువలె అల్లిబిల్లిగా అల్లుకొనిన ఉపరితలముగల ఒకజాతి పవడములు).

meaning¹, n. అర్థము, ఉద్దిష్టమైన భావము; *with ~,* అర్థవంతముగా, భావగర్భితముగా. ~LESS, a.

meaning², a. అర్థస్ఫోరకమైన, ప్రశ్నార్థకాభిప్రాయ సూచకమైన. ~LY² adv.; *well-~* మంచి ఉద్దేశముకల (ఆచరణకురానిది).

measles, n. pl. మనుష్యులకు వచ్చు ఒక అంటువ్యాధి; పొంగు, చర్మముపై ఎర్రని మచ్చలు పడుట, దద్దురులు లేచుట జరుగును; అటువంటి మచ్చలు; పందులకు వచ్చు వ్యాధి, GERMAN² ~, ఒక రకము పొంగు.

measly, a. పొంగు తగిలిన, పొంగుకు సంబంధించిన; (sl.) హేయమైన, నికృష్టమైన.

measure¹, n. 1. కొలుచుటవలన తెలిసిన పరిమాణము, రాశి. ~LESS a., కొలతకు మించిన, అపరిమితమైన, అనంతమైన; *short, full, ~,* నిర్దిష్టమైన పరిమాణము కంటె తక్కువ పరిమాణము, పూర్తి పరిమాణము; ‖*clothes made to ~* (తీసుకొన్న కొలతల ప్రకారము) కుట్టిన దుస్తులు; *take* (persons) ~, బట్టలు కుట్టుట మొ. వానికి కొలతలు తీసుకొనుట, (fig.) ఒకని స్వభావము, శీలము, సామర్థ్యాదులు అంచనావేయుట. 2. క్షేత్ర వ్యాప్తి లేదా మొత్తము (*in a* or *some ~,* పాక్షికముగా, కొంతవరకు) 3. ద్రవపదార్థములు మొ. కొలుచుటకు ఉపయోగించు నిర్దిష్టమైన పరిమాణముగల పాత్ర, as *pint ~,* (గ్యాలనులో నాల్గవ భాగము). 4. కొలుచుటకుపయోగించు బద్ద, గజ, టేపు మొ., as *tape -~, yard -~,* టేపు కొలత, గజము కొలత. 5. రాసులు కొలుచుట కుపయోగించు బుషెల్ (కుంచము; తూము వంటివి), as *20 ~s of wheat.* 6. కొలతపద్ధతి, ద్రవమానము, దైర్ఘ్యమానము, దూరమానము, ఘనమానము. 7. వస్తుశక్తిని ఊహించుటకును లెక్కకట్టుటకును తోడ్పడునది, గొలుసులోని దుర్బలతమమైన లంకె గొలుసు బలిష్ఠతకు ప్రమాణము. 8. ఒక రాశిలో నిశ్శేషముగా కొన్నిసార్లుండు మరొక రాశి; *greatest common ~* (ఇచ్చిన రాసులలో ప్రతి ఒక్కదానిని భాగించు వానిలో గరిష్ఠమైనది, G. C. M.). 9. విధింపబడిన పరిమాణము లేదా రాశి, *set ~s to,* హద్దులు నియమించు, పరిమితముచేయు; *beyond ~,* హద్దుమీరి, అతిశయితముగా. 10. లయ; ఛందస్సు; సంగీతములో కాలము; (mus.) తాళసూచకమగు నిలువుగీత; (arch.) నృత్యము, చిందు, as *tread a ~,* పదము వేయు. 11. ఉచిత చర్య, తగిన చర్య, as *take ~s,* తగిన చర్యలు తీసుకొను. 12. శాసనము, చట్టము.

measur|e², v. t. & i. 1. నిపుణులు చేయబడిన మానముతో గాని స్థిరపరిమాణముగల మరొక వస్తువుతో గాని పోల్చి వస్తువు విస్తృతి, రాశి, నిర్ణయించు; బట్టలు కుట్టుటకై వ్యక్తి ఒడ్డు పొడవులు మొదలైనవి కొలుచుకొను. 2. వ్యక్తిని చూపులతో క్రిందుమీదు పరికించు. ఎగదిగ చూచు. 3. (ఉద్దిష్టమైన పొడవు ఉండునట్లు గీతపై) గుర్తుపెట్టు. 4. *~e one's length,* నిలువునపడు, సాగిలపడు, సాష్టాంగముపడు; *~e swords,* (ద్వంద్వ యుద్ధము చేయువానికి సంబంధించి) కత్తులు సమానమైన పొడవులో నుండునట్లు చూచు; (fig.) (ఒక వ్యక్తితో తలపడి) తన బలమును పరీక్షించుకొను. 5. (అభౌతిక వస్తువును, వ్యక్తి శీలము మొ. వానిని) ఒక నిర్దిష్ట ప్రమాణముద్వారా కాని ఒక సూత్రమును బట్టి కాని అంచనావేయు. 6. ఒకనికి

ము ను కొలిచియిచ్చు. 7. పరుని బలశక్తులతో తనవి పోటీకి పెట్టు. 8. (poet.). దూరము ను అధిగమించు, ప్రయాణించు. 9. v. i. కొలతలు తీయు; నిర్దిష్ట పరిమాణము కలిగియుండు (*it* ~*es six inches*, అది ఆరంగుళముల పొడవు ఉన్నది) *~*e up to*, ఒక దానికై అవసరమైన అర్హతలు కలిగియుండు. ~ABLE a. కొలువదగిన, సన్నిహితమైన (*within* ~*able distance of* ruin, etc., వాడు సర్వనాశనమునకు మిక్కిలి సమీపములో ఉన్నాడు, సమీపించుచున్నాడు). ~abLY² adv., ~eMENT n. (esp. pl. సంపూర్ణమైన కొలతలు, వివరములతో గూడిన కొలతలు).

measured, a. ఛందర్థములలో, లయబద్ధమైన, సక్రమ చలనముగల), ~ *tread*, కొలచినట్లు అడుగు వేయుట, క్రమబద్ధ పాదవిన్యాసము; (భాషావిషయములో) పదములు చక్కగా తూచి ప్రయోగించు.

meat, n. ఆహారముగా ఉపయోగించు జంతు మాంసము, సాధారణముగా, (also *butcher's* ~), చేపలు, కోళ్ళు, బాతులు మినహాగా; *green* ~, ఆహారమున కుపయోగించు గడ్డి, పచ్చికూరలు; (arch.) ఘనమైన ఆహారమైనను, (as *full as an egg is of* ~, గ్రుడ్డుమాంస భరితమగు మాదిరిగా, సంపూర్ణముగా; *one man's* ~ *is another man's poison*, ఒకనికి భక్ష్యమగునది మరియొకనికి విషముకావచ్చును); *this was* ~ & *drink to him*, ఇది అతనికి ఎంతో సంతోష కారకమైనది; (arch.) భోజనము, as *before*, *after*, ~, భోజనమునకు ముందు, పరమందు; ~*-safe*, మాంసము భద్రపరచు గూడు లేదా బీరువావంటిది, మామూలుగా దోమతెర గుడ్డమాదిరి ఇనపరేకు మొ.ఉన్నది; (bibl.) ~*-offering*, పిండితోను, నూనెతోను చేయబడిన పదార్థపు సమర్పణ. ~-LESS a.

meatus, n. (anat.: pl. *-us*, *-uses*). శరీరములోని వాహిక, మార్గము; *auditory-*~, చెవిత్రోవ, చెవిలోపలి రంధ్రము. [L]

meaty, a. మాంసభరితమైన, మాంసలమైన; (fig.) పదార్థముతో నిండియున్న; మాంసమునకు సంబంధించిన, మాంసమువంటి.

Mecca, n. మొహమ్మదు జన్మస్థానము; (fig.) దర్శనీయమని భావించు ప్రదేశము, ఒక మతము, నీతి, వ్యాపార్తి మొ. పుట్టిన స్థలము.

meccano, n. ఇంజనీరింగు నమూనాలు తయారు చేయుట కుపయోగించు చిన్నచిన్న భాగముల సెట్టు. [P]

mechanic, n. 1. చేతిపనులలో నేర్పరి, కౌశలము గల పనివాడు, ముఖ్యముగా యంత్రకారుడు లేదా యంత్రములతో పనిచేయువాడు. 2. pl. గతి లేదా చలనప్రవృత్తులకు సంబంధించిన అనువర్తిత గణితశాస్త్ర విభాగము; యంత్రశాస్త్రము.

mechanical, a. యంత్రములకు లేదా యంత్ర నిర్మాణమునకు సంబంధించిన; *the* ~ *powers*, యంత్రచలన సాధనములు – లివర్, చక్రము, ఇరుసు, గిలక, వాలుసమతలము, అడ్డకీల, మరమేకు, వగైరా; చేతిపనులకు సంబంధించిన; యంత్రనిర్మితమైన; ~ *drawing* (కంపస్ మున్నగు పరికరములను ఉపయోగించు చిత్రలేఖనము); ~ *transport* (abbr. M.T.), R.A.S.C. వారి మోటారు బ్రాంచి; యంత్ర రవాణా; యంత్రమువలె స్వతంత్రభావన, ప్రేరణ లేకుండ గతానుగతికముగా ఉండు (వ్యక్తులకు, అట్టి చర్యలకు సంబంధించి); యంత్రశాస్త్ర సంబంధమైన (ప్రవృత్తులకు, సూత్రములకు సంబంధించి); (సిద్ధాంతములు మొ.వానికి సంబంధించి) యాంత్రిక ప్రవృత్తి ఆధారమున దృగ్విషయములను వివరించుట. ~ISM n.; ఒక శాస్త్రప్రమేయముగా యాంత్రిక విజ్ఞానమునకు సంబంధించి. ~-LY² adv., ~NESS a.

mechanician, n. యంత్ర నిర్మాణమునందు ప్రవీణుడు.

mechanism, n. అవయవ నిర్మాణము, యంత్ర భాగములు ఒకదానికొకటి పొందికగా నుండునట్లు కూర్చుట (lit. & fig.); యంత్రములో వలె భాగములన్నియు కలిసి ఒకదానికొకటి అనుగుణముగా పనిచేయు వ్యవస్థ; (art) యంత్రసహాయముతో రూపకల్పనచేయుట, నిర్మాణ విధానము, శిల్పము.

mechan|ist, n. యంత్రములతో పనిచేయువాడు (ఇప్పుడు అరుదు); యంత్రనిర్మాణ నిపుణుడు, యంత్రశాస్త్ర ప్రవీణుడు; (philos.) ప్రకృతి దృగ్విషయము లన్నియును యాంత్రికముగ వివరింపదగినవని అభిప్రాయపడువాడు (opp. VITALIST), ~istIC a.

mechaniz|e, -is|e, v.t. యంత్రప్రవృత్తిని కలిగించు, యంత్రసహాయముతో నిర్వర్తించు. ~ATION n., ముఖ్యముగా గుర్రములు లాగు బండ్ల స్థానములో మోటరు రవాణాను ప్రవేశపెట్టుట, ఆశ్విక సైన్యము స్థానములో టాంకులు, కవచిత శకటములు మొ.వాడుట.

Mechlin, n. (Also ~ *lace*) బెల్జియమునందలి ~ (now *Mechenel* or *Malines*) అను చోట తయారగు లేసు.

medal, n. పతకము, లోహపు బిళ్ళ, ఒక ముఖ్య సందర్భమునకు జ్ఞాపకార్థముగా ఒక నాణెము రూపములో అక్షరములు, చిత్రములు చెక్కిన లేదా పోతపోసిన లోహపు బిళ్ళ, ప్రశస్తసేవ, పాండిత్యము మొ. వానికి గుర్తింపుగా సైనికులు, విద్వాంసులు మొ.వారికి బహూకరించుటకూడ కలదు; *the reverse of the* ~, ఒక సమస్య యొక్క ప్రతివాదము, మరియొక దృక్కోణమునుండి చూచుట; ~ *play* (golf), కొట్టిన దెబ్బలను బట్టి స్కోరు లెక్కించు పద్ధతి, opp. *match play.* ~IED², medallIC, aa.

medallion, n. పెద్ద పతకము, అట్టి ఆకారము కలిగినది, ఉదా. అలంకృత ఫలకము, వ్యక్తి, చిత్రము మొ.

medallist, n. బహుమాన పతకముల చెక్కడపు పనివాడు, ఆకృతి రచయిత, పతకమును పొందు వ్యక్తి, as *gold* ~.

meddl|e, v.i. ఇతరుల విషయములలో అనుచితముగ జోక్యముచేసుకొను, చేయిచేసుకొను, మధ్యలో ప్రవేశించు. ~ER¹, ~-esomeNESS, nn., ~esome a.

media, n. (pl. *-ae*). నాదాత్మకములు, సరళములు అయిన స్పర్శవర్ణములు (బ,ద,గ), cf. TENUIS; రక్తనాళములలోని మధ్యస్థమగు పొర. [L]

mediaeval, -dieval, a. మధ్యయుగ సంబంధియైన, ఆ యుగమును అనుకరించు. ~-ISM(2), ~IST(2), nn., ~IZE(2,3) v.t. & i., ~LY² adv.

medial, a. మధ్యలోఉన్న, నడుమనిలిచిన, సగటు కొలతలు లేదా పరిమాణములుగల. ~LY² adv.

median, a. & n. 1. మధ్యస్థానమునందున్న, మధ్యగతమైన. 2. n. (Anat.) ~ artery, vein, nerve, etc., మధ్యస్థమగు శుద్ధరక్త నాళము లేదా ధమని, సిర (నల్లరక్తమును హృదయమునకు గొనిపోవునది), నరము వగైరా, (math.) త్రిభుజములో ఒక కోణమునుండి దానికెదురుగానుండు భుజము యొక్క మధ్యభాగమునకు గీసిన సరళరేఖ.

mediant, n. (mus.). మధ్యమస్వరము, మూడవ స్వరము.

mediastin|um, n. (anat.). రెండు అరలకు (ముఖ్యముగా ఊపిరితిత్తులకు) నడుమ విభాజకముగా ఉండెడి పల్చని పొర. ~AL a.

mediate^1, a. ప్రత్యక్ష సంబంధము లేదా మరొకవ్యక్తి మూలకముగనో వస్తువు ద్వారానో సంబంధము కలిగియున్న; మధ్యవర్తి ప్రమేయమున్న. ~LY adv., మధ్యవర్తి మూలకముగా.

medi|ate^2, v.i. & t. ఇద్దరు వ్యక్తులను, రెండు వస్తువులను కలుపు లింకుగాపనిచేయు; సంధాన కర్తగా వ్యవహరించు; ఇద్దరు వ్యక్తులనడుమ అనుకూల్యము కలిగించుటకు మధ్యనిలుచు, అట్లు కృషిచేయు; (ఫలితమును) సాధించుటకు మధ్య సాధనముగా ఉపచరించు, (బహుమతి మొ. వి) అందించుటకు వాహికగా నుండు. ~ATION n.

mediatiz|e, -is|e, v.t. (సంస్థానమును లేదా జమీందారీని) ఒక రాజ్యములో చేర్చివేయు, కలుపుకొను, అట్టి స్థితిలో పూర్వపరిపాలకునకు అధిపతి నామమును కొద్దిపాటి పరిపాలనాధికారములును మాత్రము మిగిలియుండును. ~ATION n.

mediator, n. మధ్యవర్తిత్వము చేయువాడు, ముఖ్యముగా ఏసుక్రీస్తు. **mediatorIAL, mediatORY,** aa., **mediaTRIX,** n. స్త్రీయైన మధ్యవర్తి.

medicable, a. వైద్యచికిత్సకు అర్హమైన, యోగ్యమైన, వీలయిన.

medical, a. & n. **1.** రోగనివారణ కళకు సంబంధించిన; ~ *man*, వైద్యుడు లేదా చికిత్సకుడు, శస్త్రచికిత్స; ప్రసూతి చికిత్స మొ. వానికి భిన్నమైన వైద్యమునకు సంబంధించిన; కేవలము ఔషధసేవయే కాని శస్త్రచికిత్స అవసరములేని; ~ *jurisprudence*, ఒక వైద్యునికి ఉండవలసిన న్యాయశాస్త్రజ్ఞానము. **2.** (colloq.). ~ student. ~LY^2 adv.

medicament, n. రోగచికిత్స చేయునప్పుడు వాడునట్టి పదార్థము, ఓషధి ద్రవ్యము.

medicaster, n. తెలిసీయు తెలియని వైద్యుడు; వైద్యుడనని చెప్పుకొనువాడు.

medic|ate, v. t. మందిచ్చి చికిత్సచేయు, (రోగి దేహములోనికి) మందు ఎక్కించు, నింపు. ~ATION n., ~ atIVE a.

Medicean, a. మెడిసీ కుటుంబమునకు చెందిన, ఈ వంశమువారు ఫ్లారెన్సు నగరమును క్రీ. శ. 15వ శతాబ్దమునందు పాలించిరి.

medicinal, a. వైద్యమునకు సంబంధించిన, రోగచికిత్స చేయు గుణములు కల. ~LY^2 adv.

medicine, n., & v.t. **1.** ఆరోగ్యమును బాగుపరచుటకును కాపాడుటకును సంబంధించిన శాస్త్రము, ముఖ్యముగా రోగమునకు విరుగుడు, మందులు వాడుటవల్లను పథ్యపానముల వల్లను సాధింపబడునది, శస్త్రచికిత్సకును ప్రసూతి వైద్యమునకు భిన్నమైనది; దీనిలో ఉపయోగించు మందు, ముఖ్యముగా కడుపులోనికి తీసికొనునది; (అనాగరిక ప్రజలలో) మంత్రము, మాయ, దంభము; ~*-man*, మాంత్రికుడు; *take* one's ~, అనిష్టమైన దానికి ఒడబడు, ~ *ball*, చెత్తనింపిన తోలు బంతి, దానిని ఇటునటు విసరుచు వ్యాయామము చేయుదురు. **2.** v.t. (arch.). Give ~ to, మందులవలన రోగనివారణ చేయు.

medico, n. (colloq.; pl. ~*s*). వైద్యుడు. [It.]

medico-, irreg. comb. form of L *medicus*, వైద్యుడు, వైద్యసంబంధమైన, as ~-*botanical*, ~*galvanic*, ~*judicial*.

medieval. See MEDIAEVAL.

mediocre, a. సామాన్య సామర్థ్యము గల, విశేషములేని, మంచిది చెడ్డది కాకుండ సామాన్యపు తరహాకు చెందినది. **mediocrITY** n. (in adj. senses, & esp. ~ person).

meditat|e, v.t. & i. మనస్సులో ప్రణాళిక వేసుకొను, మార్గము ఆలోచించు; (intr.) మనస్సుకు (ఆధ్యాత్మిక) చింతనను అభ్యాసము కావించు (*on*, *upon*, subject). **medit-ATION,** ~OR, ~iveNESS, nn., ~-IVE a. ~iveLY^2 adv.

mediterranean, a. & n. (భూమికి సంబంధించి) సముద్రతీరమునుండి దూరముగ (rare); (జలప్రాంతములకు సంబంధించి) భూభాగముచే ఆవరింపబడియున్న; *M*~ (*Sea*), ఆఫ్రికా ఖండమును ఐరోపాఖండమునుండి వేరుచేయు (సముద్రము).

medium, n. (pl. *-a*, *-ums*). **1.** మధ్యతరహా, మధ్యస్థాయి; ఇంద్రియములు మొ. వానికి స్ఫురణలు కలిగించు వాహక పదార్థము, ఉదా. గాలి; (fig.) పరిసర వాతావరణము, జీవిత పరిస్థితులు; మార్గము, సాధనము, as *by*, *through*, *the* ~ *of*, సాధనముద్వారా; ~ *of circulation*, వ్యాపారపు లావాదేవీలకు సాధనముగ ఉపయోగించునది, ఉదా. నాణెము; రంగులను కలుపుటకై వాహకముగ ఉపయోగించునట్టి ద్రవపదార్థము, ఉదా. నూనె, నీరు; అసామాన్యములగు విషయగ్రహణ శక్తులు తనకు కలవని చెప్పి ఆ ఫలితములను ఇతరులకు తెల్పువాడు. ~ISM n., ~istIC a., ~IZE(3) v. t. **2.** adj. రెండు తరహాల మొత్తములకు నడుమ ఉండునట్టి, సగటు, సామాన్యపు, ఒకపాటిగానున్న; ~ *bowler* (అతివేగముగ కాని నెమ్మదిగ కాని కాకుండ సామాన్యవేగముతో క్రికెట్టు బంతిని విసరు ఆటగాడు); ~ *wave* (radio), 100 నుండి 800 మీటర్ల దైర్ఘ్యము గల రేడియో తరంగము.

medlar, n. బూడిదరంగు కల్గిన చిన్న ఆపిలు వంటి పండ్లను కల్గిన చెట్టు, ఈ పండు కుళ్లించిన తరువాత తినుట కుపయోగపడును.

medley, n. (pl. ~*s*) వివిధ పదార్థముల మిశ్రణము, నానావర్ణములుగల; మిశ్రిత సమూహము; సాహిత్య సంకలన గ్రంథము; (adj.) కలిసిపోయిన, కలగాపులగపు.

Medoc, n. ఫ్రాన్సుదేశపు నైరృతిభాగమునందలి Medoc జిల్లానుండి వచ్చు ఎర్రని మద్యము.

medulla, n. అస్థిసారము, మజ్జ; వెన్నెముకయందలి జీవసారము; ~ (*oblongata* పొడుగైన) మెదడులో అన్నిటికి వెనుకనుండు భాగము; కొన్ని అవయవములలోని నడుమ భాగము, ముఖ్యముగా, మూత్రపిండము; వెంట్రుకలలోని అంతర్భాగము; మొక్కలలోని లోపలి కణజాలము. **medullARY^2** a. [L]

medus|a, n. **1.** గ్రీకు పురాణగాథలలోని GORGONS అనబడు ముగ్గురు రాక్షస స్త్రీలలో నొకతె, దీని తలవెంట్రుకలు పాములు. **2.** (zool.). ఒకరకపు చేప, jelly-fish. ~AL, ~AN, aa., ~OID a. & n.

meed, n. (poet.). బహుమానము, పారితోషికము; (పారితోషికములో) అర్హత ఉన్న భాగము (*of* praise etc.).

meek, a. భగవద్భక్తితో కూడిన నమ్రత, విధేయతగల; తనకు కావింపబడిన హాని మొ. వానికి సాధుత్వముతో తలయొగ్గునట్టి; (provv.) *as* ~ *as a lamb*, *as Moses*, మేకపిల్లవలె, మోజెస్ వలె సాధువు. ~LY^2 adv., ~NESS n.

meerkat, n. దక్షిణాఫ్రికాలోని కీరద సదృశ

మగు ichneumon వంటి చిన్న జంతువు, ఇది మాంసాహారి, మొసలిగ్రుడ్లను నాశనము చేయును. [Du.]

meerschaum, n. మెత్తని తెల్లని మట్టిలో లభించు ఒకరకపు ఇసుక; దీనితో తయారు చేయబడినట్టియు, పొగ త్రాగుట కుపయుక్తమగునట్టియు పొగగొట్టము. [G]

meet¹, n. వేటకుక్కలు, వేటగాండ్రు లేదా సైకిలుపై స్వారిచేయువారు మొ. వారి సమావేశము.

meet², v.t. & i. **1.** (ఎదురుదిక్కునుండి వచ్చు వ్యక్తిని) ముఖాముఖిగ కలిసికొనుట; (ఒక వ్యక్తి, బండి మొ.) వచ్చి చేరువేళకు ఆ ప్రదేశమునకు పోవు; ఒకరితో పరిచయ మేర్పరుచుకొను (imperat., U.-S. form of introduction, as ~ *Dr Smith*); ~ (person) *half-way*, మైత్రీభావమునకు సుముఖత చూపు, ఒడంబడిక లేదా రాజీచేసికొను. **2.** (రేఖ, రోడ్డు మొ.వానికి సంబంధించి) స్పర్శబిందువును (మరొక రేఖ మొ. వానితో) చేరు. **3.** ~ *the eye, ear,* కన్పించు, వినునట్లు చేయు; ఒకరిని చూచుచున్నట్లు కన్గొను, దృష్టులు కలియజేయు. **4.** యుద్ధభూమిలో కాని ద్వంద్వయుద్ధములో కాని పాల్గొను, (దుష్టశక్తులు, మొ.వానితో పెనగులాడు. **5.** యాదృచ్ఛికముగగాని, బుద్ధిపూర్వకముగ కాని, ఒకనితో సమావేశమగు. **6.** (వ్యక్తి, అతని కోరికల విషయములో) అంగీకారమునకు వచ్చు. **7.** తృప్తిపరచు (కోరికను: ~ *the case*, సరిపోవు, తగినట్లుగా ఉండు); ఒక బిల్లు యొక్క గడువు దినమున నాటికి (బిల్లు) సొమ్మునిచ్చు. **8.** (ఇద్దరికి లేదా హెచ్చు మందికి సంబంధించి) ఎదురుపడు, కలిసికొను, as *they had* or *were met together*, వారు కలిసికొనిరి; సమాలోచన, వ్యవహారము మొ. వానికొరకు సమావేశమగు. **9.** ఒకదానితో ఒకటి కలుసుకొను (*waistcoat won't* ~, వెయిస్టు కోటు చాల చిన్నది, అందుచేత దాని రెండుప్రక్కలు ఒకదానితోఒకటి కలుసుకొనవు); (గుణములగూర్చి) ఒకే వ్యక్తియందు సంఘటన అగు. **10.** ~ *with*, ఎదుర్కొను (వ్యక్తులు, ఆటంకములు మొ. వానిని), అనుభవించు (ఆదరణ, నిరాదరణ మొ.).

meet³, a. (arch.). సరిపడిన, యుక్తమైన, ఉచితమైన, (*for* thing, *to* do, *to* be done); *it is* ~ *that,* అది యుక్తమైనది. ~LY² adv., ~NESS n.

meeting, n. కృదర్థములలో, ముఖ్యముగా: ద్వంద్వయుద్ధము; race-~, పందెపు సమావేశము, వినోదము, ఉల్లాసము మొ.వాని కొరకు ఏర్పరచుకొను సమావేశము; దైవ ప్రార్థనమునకై సమావేశము; సమావేశమైన జనులు, as *address the* ~; ~*-house*, ప్రార్థనలు లేదా పూజలు జరుపు స్థలము, ~*-place*, సమావేశమునకై ఏర్పరుపబడిన ప్రదేశము.

mega-, comb. form of Gk *megas* great, as: ~*cephalic*, పెద్దతల గల్గిన; ~*lith*, పెద్దబండ, ముఖ్యముగ నిర్మాణ విషయములో; ~*lithic*, పెద్ద రాళ్లతో చేయబడిన, వానిచే గుర్తింపదగిన; ~*phone*, దూర శ్రవణ సాధనము, మన కంఠధ్వనిని పెద్దదిగ చేయునట్టి బూరావంటి సాధనము (v.t., శబ్ద విస్తరణ యంత్రములో ప్రకటనచేయు, announce with ~phone); ~*pode*, ~*pod*, ఎత్తైన గూళ్లు కట్టునట్టి పక్షులు (lit., పెద్ద పాదములు కల); ~*scope*, ఒక విధమగు యక్షిణీ దీపము, మాజిక్ లాంతరు; ~*scopic*, మామూలుగా కంటికి కనుపించునట్టి, ~*therium*, ఇప్పుడు నామమాత్రావశిష్టమైన పెద్ద శాకాహార జంతువు; ~*ton*, పదిలక్షల టన్నులు; ~*watt*, 1000 కిలోవాట్లు.

megalo-, comb. form of Gk *megas megal* great, as: ~*mania*, పిచ్చిగ ఆత్మస్తుతి చేసికొనుట, గొప్పపనులు చేయవలెనను పిచ్చి ఉత్సాహము; ఇప్పుడు నామమాత్రావశిష్టమైన మాంసాహారియైన పెద్ద బల్లుల రకము.

megass(e), n. చెరకులోని రసమును పిండిన తరువాత మిగులునట్టి పిప్పి.

megger, n. (electr.) విద్యుత్ప్రవాహ నిరోధక శక్తిమాపకము.

megilp, n. తైలవర్ణములు కలిపెడి నూనె, (కర్పూరతైలము, వల్లిగిసెనూనె).

megohm, n. (electr.). నిరోధకశక్తినికొలుచు మానము (unit of resistance, 10,00,000 ohms).

megrim¹, n. తీవ్రమగు తలనొప్పి, సాధారణముగ ఒక పార్శ్వముననే వచ్చునది; పిచ్చి పట్టుదల, మోజు; (pl.) నిరుత్సాహము, vapours; (pl.) staggers, గుర్రములు మొ. వానికి వచ్చునట్టి తలతిరుగుడు రోగము.

megrim², n. వాలుగచేప, జెర్రెచేప, బల్లపరువుగా ఉండునట్టి చేప.

meiosis, n. =LITOTES; (biol.) క్షీణకణములోని పరమాణువుయొక్క పరిణామములో ఒక దశ.

***meistersinger*,** n. pl. & sing. 14 - 16 శతాబ్దములలో వృత్తిసంఘము లేర్పరచుకొని విస్తృత కార్యకలాపములు నిర్వహించుచుండిన జర్మనీదేశపు భావకవులు, సంగీత విద్వాంసులు; (sing). అట్టి వృత్తిసంఘములో ఒక సభ్యుడు. [G (*master*)]

mekometer, n. సైనికులు చేతితో తీసుకొనిపోవుటకు వీలయినట్టి దూరమాపకము

melancholia, n. భావోద్వేగముతో కూడిన మానసికమగు విషణ్ణత, ఇది నిరాధారమగు భయమువలన ఉద్భవించును.

melancholic, a. విషణ్ణమగు, విషణ్ణతకు గురియగు లక్షణములుగల.

melancholy, n. & a. **1.** విచారము, నిరుత్సాహమునకు లొంగిపోవునట్టి సహజ లక్షణము; ఆలోచనతో కూడిన విచారము. **2.** (మనుష్యులకు సంబంధించి) విచారము, నిరుత్సాహముతో కూడిన; (వస్తువులకు సంబంధించి) విచారము కల్గించు, విషణ్ణతచేకూర్చు.

Melanes|ia, n. ఆస్ట్రేలియా ఖండమునకు ఈశాన్య భాగమున ఉండు కొన్ని ద్వీపముల సముదాయము, ఇచ్చట నివసించు జనులు నల్లని దేహచ్ఛాయయు, ఉంగరముల జుట్టును కలవారు. ~IAN a. & n., ఈ ద్వీపములకు సంబంధించిన (జనుడు భాష).

***melange*,** n. సమ్మేళనము, కలగాపులగము. [F]

melanism, n. నల్లని దేహచ్ఛాయ, చర్మమందును, జుట్టులోను విస్తారమగు నల్లదనము వృద్ధిచెందుటవలన ఈ దేహచ్ఛాయ వచ్చును.

melanochroi, n. pl. (anthrop.). నిడుపు, నల్లరంగును, నల్లజుట్టు, వెలవెల బోయెడి దేహచ్ఛాయగల ఒకజాతి ప్రజలు.

melan|osis, n. దేహములో అసాధారణముగ నల్లరంగును పెంచునట్టి అంతర్గతమగు ఒక వ్యాధి, నల్లపుట్టకురుపు వ్యాధి. ~OTIC a.

Melba, n. ~ *toast* (also *toast* ~), నిప్పుమీదకాల్చిన కరకరలాడెడిరొట్టె; PECHE~.

***meld¹*,** v.t.&i. ముంచు, మునుగు, నిమగ్నమగు.

meld², v. t. & i., & n. (కొన్ని పేకాటలలో) ముక్కలను చూపి స్కోరు ప్రకటించు; (n.) act of ~ing, group of cards (to be) ~ed, అట్టి ప్రకటనము.

***melee*,** n. దొమ్మి కొట్లాట, చిన్నయుద్ధము, ఉత్సాహపూరితమగు వాగ్వాదము. [F]

melic, a. పాడుటకు యోగ్యమైన గ్రీకు భావ గీతము.

melinite, n. ఫ్రాన్సుదేశీయులు కనిపెట్టిన ఒక ప్రేలుడు పదార్థము.

melior|ate, v. t. & i. అభివృద్ధిపరచు. ~ATION n.

melior|ism, n. మానవ ప్రయత్నమువలన ప్రపంచము అభివృద్ధిచెందగలదను సిద్ధాంతము ~IST n.

mellay, n. (arch.). = MELEE.

melliferous, a. తేనె ఇచ్చునట్టి, ఉత్పత్తి చేయునట్టి.

melliflu|ous, a. (స్వరమునకు, మాటలకు సంబంధించి) తేనెవలె మధురమైన. ~ENCE n., ~ENT a.

mellow, a., & v.t. & i. 1.(ఫలములనుగూర్చి) మెత్తని, తీయని, రసముకల; (మద్యమును గూర్చి) బాగుగా నిలువయున్న; (భూమిని గూర్చి) సారవంతమైన; వంద్రుమట్టిగల; (గుణగణముల గూర్చి) వయస్సువలన అనుభవము వలన కాఠిన్యము సడలిన; (శబ్దము, రంగు, కాంతిని గూర్చి) నిండైన పరిశుభ్రమై ఎట్టి కాఠిన్యము లేకుండ; ఉత్సాహపూరితమగు, సంతోషపూర్ణమగు; ఇంచుక మత్తెక్కియున్న. 2. vb. Make, become, ~, సాత్త్వికము అగు, చేయు. ~LY² adv., ~NESS n.

melodeon, -dion, -dium, n. ఒక సంగీత వాద్యము, ఇందులోని సంగీతపు మెట్లు గాలి పీల్చుటవలన పనిచేయును; ఒక విధమగు accordion.

melodic, a. శ్రావ్యత లేదా మాధుర్యమునకు సంబంధించిన.

melodious, a. శ్రావ్యతను కల్గించు; చెవికి ఇంపైన, ~LY² adv., ~NESS n.

melodist, n. గాయకుడు, మధుర స్వరకల్పన చేయు వాగ్గేయకారుడు.

melodize, -ise, v.i. & t. మాధుర్యమును సృష్టించు; మధురముగా చేయు.

melodrama, n. భావోద్రేకములను రెచ్చగొట్టి సుఖాంతమగునట్టి సంచలనాత్మక నాటిక; దీని సూచించు భాష, నడవడి; (పూర్వకాలమున) పాత్రల నటనకు తోడగునట్లు అచ్చటచ్చట పాటలతోను, వాద్య సంగీతముతోను కూడిన నాటకము. melodramat-IC a., melodramatICALLY adv., melodramatIST n., melodramatIZE v.t.

melody, n. శ్రావ్యమగు సంగీతము; సంగీతమున అనుకూలమగు పదముల కూర్పు; మధుర స్వరసమ్మేళనము; చక్కగ కూర్చబడిన సంగీతమునందు ముఖ్యభాగము.

melon, n. kinds of gourd esp. WATER ~, పుచ్చకాయ; ~-*cutting* (sl.), లాభములను, దోపిడిసొమ్మును పంచుకొనుట.

Melpomene, n. దుఃఖాంత నాటకములకు అధిష్ఠాత్రియగు కరుణరసాధి దేవత. [Gk]

melt¹, n. కరిగింపబడిన లోహము, ఒక పర్యాయము కరిగింపబడిన మొత్తము.

melt², v.i. & t. (p.p. ~*ed* &, as adj. of metal, *molten*). వేడిచే ద్రవముగామారు; ~ *away*, ఈవిధముగ అదృశ్యమగు; (colloq. ఒక వ్యక్తినిగూర్చి) చాల హెచ్చు వేడిమికి లోనగు; (సాత్త్వికాహారమునకు సంబంధించి); *it ~s in the mouth*, (సులభముగ కరిగిపోవును); (మేఘములగూర్చి) వర్షముగ పరిణమించు; (వ్యక్తి హృదయము, భావములగూర్చి) ప్రేమ లేదా దయవలన మెత్తబడు; కన్నీళ్లలోనికి పరిణమించు, esp. *the ~ing mood*, meltingLY² adv.; క్షీణించుట, తగ్గిపోవుట; (శబ్దమునుగూర్చి) మృదువుగ ద్రవస్థితినున్న; తెలియకుండునట్లుగా సులభముగ (మరొక రూపములోనికి) మారు; (లోహము మొ. వానికి సంబంధించి) వేడిమి వలన ద్రవస్థితిలోనికి మారుట; ~ *down*, (ముడివస్తువుగ ఉపయోగించుటకు పళ్ళెము మొ. వానిని కరగించు); *go into the ~ing-pot*, (fig.), విప్లవాత్మకముగ మారిపోవు; (వ్యక్తిని, భావములనుగూర్చి) మెత్తబరచు.

melton, n. పురుషుల దుస్తులకొరకై వాడు ఒకతరహా బట్ట; || *M~ Mowbray pie*, ఒక విధమైన (pasty) తినుబండారము.

member, n. దేహములోని భాగము, ఒక అంగము, ముఖ్యముగా, కాలుచేతులలో ఒకటి; *unruly ~*, నాలుక; (fig.) *~ of Christ*, క్రైస్తవుడు, సంకీర్ణ నిర్మాణములో అంగమువంటి భాగము; ఒకసంఘము మొ. వానికి చెందిన వ్యక్తి; *M~ of Parliament*, (కార్యక్రమములో పాల్గొనుటకొరకై లాంఛన ప్రకారము ఎన్నుకొనబడినవాడు), (abbr. *M.P.*, pl. *M.M.P.* or *M.P.s*); Order of the British Empire అను బిరుదు పొందినవాడు, 5th class (M.B.E.), లేదా Royal Victorian Order, 4th or 5th class (M.V.O.); ఒక రాజకీయ సంఘము యొక్క శాఖ, భాగము; వాక్యములో ఒక విభాగము, వాక్యాంశము (clause); సంఖ్యల సమూహములో ఒక విభాగము. ~ED², ~LESS, aa.

membership, n. సభ్యుడుగా నుండుట లేదా సభ్యత్వము; మొత్తము సభ్యుల సంఖ్య.

membrane, n. జంతువుల లేదా వృక్షముల శరీరములోని పల్చనిపొర; కొన్ని వ్యాధులు కారణముగ దేహములో పెరుగు దుష్టపదార్థము; skin of parchment, forming part of a roll. membranACEOUS, membranEOUS, membranOUS, aa.

membrum virile, n. = PENIS. [L]

memento, n. (pl. ~*es*, ~*s*). జ్ఞాపకము, చిహ్నము, హెచ్చరికగా కాని ఒకవ్యక్తి లేదా సంఘటనకు గుర్తుగాకాని ఉంచుకొను వస్తువు; ~ *mori* (నీవు మరణింతువని జ్ఞాపకముంచుకొనుము), మృత్యువునుగూర్చి హెచ్చరిక లేదా జ్ఞాపకము చేయుట. [L]

memoir, n. సొంతముగా ఎరుకపరచుకొనియుండుటవలన కాని, ప్రత్యక్షమైన సాధనములవలన కాని రచించిన సంఘటనల జాబితా, చరిత్ర; (స్వీయ) చరిత్ర; రచయిత బాగుగా పఠనము కావించిన విజ్ఞానప్రదమగు నొక విషయమును గూర్చిన వ్యాసము.

memorabilia, n. pl. జ్ఞాపకముంచుకొనదగిన యంశములు. [L]

memor|able, a. జ్ఞాపకముంచుకొనదగిన, మరువరాని, సులభముగా జ్ఞాపకముంచుకొనెడి. ~aBILITY n., ~abLY² adv.

memorandum, n. (pl. -*da*, -*dums*; abbr. *mem.*, *memo.*). విషయములను జ్ఞాపకముంచుకొనుటకు సాయపడెడి జ్ఞాపిక; భవిష్యత్కాలముకొరకు వ్రాసియుంచిన సంఘటనల జాబితా; (law) ఒప్పందము మొ. వానియందలి షరతుల చూపునట్టి దస్తావేజు; లాంఛనములు, వ్రాలు వగైరాలు లేని ఉత్తరము, దీనిపై *M~* అని వ్రాయబడియుండును.

memorial, a. & n. 1. (విగ్రహము, ఉత్సవము మొ. వానికి సంబంధించి) స్మారక చిహ్నముగా నుండు; జ్ఞాపకమునకు సంబంధించిన. 2. n. వస్తువు, ఆచారము మొ.; రికార్డు, చరిత్ర, (usu. pl.); ఒక రాజ్యమునకు సంబంధించిన లాంఛనరహితమగు పత్రముల రకములు; మహజరు మొ. వానికి ఆధారమైన యథార్థ విషయప్రకటనము. ~IST n.

memorialize, -ise, v.t. జ్ఞాపక చిహ్నము

నేర్పాటుచేయు, ఒక వ్యక్తికి మహాజరను సమర్పించు.

memoria technica, n. జ్ఞాపకశక్తికి సహాయపడు విధానము, సాధనము. [L]

memorize, -ise, v.t. లిఖితపూర్వకముగ నిల్పియుంచు, కంఠతః పఠించు; మనస్సులో నిల్పియుంచుకొను.

memory, n. జ్ఞాపకశక్తి; ఒక వ్యక్తి యొక్క జ్ఞాపకశక్తి విషయములో, *a good, bad*, ~ (*convenient* or *accommodating* ~, ఇట్టి జ్ఞాపకశక్తి స్వలాభమున కుపయుక్తమైన అంశముల మాత్రమే మనస్సులో నిల్పియుంచుకొనును); జ్ఞప్తికి తెచ్చుకొనుట; electronic computer లో విషయాలను భోగట్టాను సేకరణచేసి యుంచుకొను విధానము; *in ~of*, ఒకరి జ్ఞాపకార్థము; ఒకరి మరణానంతరము లభించు ప్రతిష్ఠ, as *his~has been censured*, ఆతని స్మృతి నిందకు గురయైనది; *of blessed, happy*, etc., ~, ఆతని స్మృతి సంతోష దాయకము, ఆమోదదాయకము మొ., జ్ఞాపకముంచుకొనదగిన కాలము, as *beyond, within, the ~ of men, within living ~*, మానవుల జ్ఞాపకమునకు అతీతమై, లేదా లోబడి, నేటివారి జ్ఞాపకములో నిలచియున్నది.

mem-sahib, n. (భారతదేశములో వాడుక) వివాహితయైన ఐరోపా స్త్రీ.

-men, suf. in L wds as *acumen, gravamen, albumen*.

menace¹, n. (literary). ప్రమాదము, భయము.

menac|e², v.t. భయపెట్టు. ~ingLY² adv.

menage, n. గృహనిర్వహణము; సంసారపు ఏర్పాటు. ~*a trois*, భర్త, భార్య, వారిలో ఒకరికి ప్రేమపాత్రమగు వ్యక్తితో కూడిన సంసారము. [OF]

menagerie, n. బోనులలో నిర్బంధింపబడిన అడవి జంతువుల సమూహము. [F]

mend¹, n. పర్దైన వస్తువులో మరమ్మతు చేయబడిన చిల్లి మొ.; *on the ~*, స్వవిషయములలో ఆరోగ్యములో మెరుగగుట.

mend², v.t. & i. (పగిలిపోయిన వస్తువులు, చినిగిపోయిన బట్టలు, చెడిపోయిన రోడ్లు మున్నగువానిని) సరియైన స్థితికి తీసికొని వచ్చు, మరమ్మతుచేయు; ~ (correct) one's *ways*, తన నడవడిని చక్కబరచుకొను; *least said soonest ~ed*, తప్పుడుమాటలు ఎంత తక్కువఉన్న అంత సులభముగ వానిని సరిదిద్దుకొనవచ్చును; (భావికాలము) కోరిన ఆకారముగ వచ్చునట్లు చెక్కు; (intr.) ఆరోగ్యమును మరల పొందు; ~ *matters*, పరిస్థితుల చక్కబరచు; ~ one's *pace*, తన నడక వేగమును హెచ్చించు, ~ *or end*; అభివృద్ధి చేయు లేదా రద్దుచేయు. ~ABLE a.

mendacious, a. అబద్ధపు, సత్యదూరమైన. ~LY² adv., mendACITY n.

Mendelism, n. వంశపారంపర్యముగ కొన్ని లక్షణములు మరల మరల కనుపించునని గణిత శాస్త్ర పద్ధతిగ రుజువైన సిద్ధాంతము. **Mendelian** a. & n. [G. J. *Mendel*]

mendic|ant, a.&n. 1. బిచ్చమెత్తు(ట); ~*ant friars*, ఇతరులిచ్చు దానములు లేదా భిక్షపై సంపూర్ణముగ ఆధారపడియుండు సన్యాసులు. 2. భిక్షుకుడు. ~ANCY, mendicITY, nn.

menhaden, n. herring కుటుంబమునకు చెందిన చేప, దీనిని పొలములకు ఎరువుగ వాడుదురు, ఈ చేపనుండి విలువగల తైలము లభించును.

menhir, n. (archaed.). పొడవుగ, నిటారుగ ఉన్న ఒక రాయి. ఇది ఐరోపా ఖండపు స్మారకచిహ్నపు నిర్మాణములలో కానవచ్చును. [Breton]

menial, a. & n. 1. (సేవకు సంబంధించి) హీనమైన, నికృష్టమైన, చిల్లరపనులు చేసెడి; (of servant, usu. derog.) గృహసంబంధమైన. 2. n. సేవకుడు. ~LY² adv.

meninx, n. (usu. in pl. *meninges*). మెదడు, వెన్నెముకలను కప్పియుండెడి మూడు పొరలలో ఒకటి. meningeAL a., meningITIS, meningoCELE, nn. [Gk.]

meniscus, n. (pl. *-ci*). ఒకవైపు పుటాకారముగను(concave)మరొకవైపు కుంభాకారముగను (convex) ఉండుకటకము; చంద్రరేఖాకృతిలో నున్న చిత్రము; (phys.) నాళికలోని ద్రవపదార్థపు వక్ర ఉపరితలము.

Mennonite, n. స్విట్జర్లాండులో 1525 వ సంవత్సరమున నెలకొల్పబడిన ఒక ప్రొటెస్టెంటుతెగ, వీరి సిద్ధాంతములు; Quaker లు, Baptist తెగలవారి సిద్ధాంతములలో ఏకీభవించును. [*Menno* Simons, founder]

meno-, comb. form of Gk *men meno* month, as: ~*pause*, ఋతుస్రావము పూర్తిగ ఆగిపోవుట, ~*rrhagia*, విశేష స్రావము, ~*rrhoea*, ఋతుకాలమున జరుగు సామాన్యస్రావము.

menology, n. గ్రీకు (క్రైస్తవ మతశాఖ) చర్చివారి కాలండరు లేదా పంచాంగము, ఋషుల గాథలుకూడ చేరియుండునది.

mens conscia, recti, L phr. = a clear conscience, స్వచ్ఛమగు అంతఃకరణము.

menses, n. నెలనెలకు స్త్రీలకు సంభవించు ఋతుస్రావము. [L, pl.]

Menshevik, n. మితవాద వర్గమునకు చెందిన రష్యా సోషలిస్టులు, బోల్షివిక్కులలో అల్పసంఖ్యాకులగు పార్టీవారు (cf. BOLSHEVIK). [Russ.]

mens sana in corpore sano, L phr = sound mind in sound body, దృఢమగు దేహములో దార్ఢ్యమగు మనస్సు, ముఖ్యముగా విద్యయొక్క ఆదర్శమును వ్యక్తము చేయునప్పుడు ప్రయోగింతురు.

menstru|al, a. ఋతుసంబంధమైన, ~OUS a.; (astron.) నెలనెల.

menstru|ate, v.i. ఋతుస్రావమగు. ~ATION n.

menstruum, n. (pl. *-rua*). Solvent, ద్రావణి (lit. & fig.).

mensurable, a. కొలువదగిన, నిర్ణీతమగు హద్దులుకల; (mus.) క్రమబద్ధమైన, లయగల.

mensural, a. కొలతకు సంబంధించిన; (mus.) = prec.

mensuration, n. కొలుచుట; (math.) పొడవు, వైశాల్యము, ఘనపరిమాణము కనుగొనుట కుపయోగించు సూత్రములు.

-ment, suf. *amaze~*, ఆశ్చర్యము; *better ~*, అభివృద్ధి, మెరుగుదల; *bereave ~*, నష్టపడుట, కోల్పోవుట.

mental¹, a. & n. మానసికమైన, మనస్సులో జరుగునట్టి; ~ *arthmetic*, (నోటిలెక్కలు, వ్రాతకోతలు లేకుండ మనస్సులో చేసుకొనునవి); (colloq.) మనోవైకల్యము కలిగిన; ~ *patient*, (మనశ్చాంచల్యమునకై చికిత్స పొందుచున్న); ~ RESERVATION, మనస్సులోని గూఢభావముతో; ~ *home*, hospital, ASYLUM, వైద్యశాల, చికిత్సాలయము; (n., colloq.) ~case or patient, మానసికవ్యాధి లేదా రోగి. ~LY² adv.

mental², a. గడ్డమునకు సంబంధించిన, చుబుకసంబంధమైన.

mentality, n. మనస్తత్వము, మనఃప్రవృత్తి, మానసికశక్తి; (loosely) మనస్సు, స్వభావము, శీలము.

mentation, n. మానసికచర్య, మనస్సు యొక్క స్థితి.

menthol, n. పుదీనాపువ్వు, పిప్పరమెంటు పువ్వు, పిప్పరమెంటు తైలము మున్నగువాని నుండి లభ్యపడు కర్పూరమువంటి వస్తువు, ఘాటైన పదార్థము, (స్పృహతెప్పించుటకు వాడునది).

mention^1, n. నిర్దేశించుట, ప్రస్తావించుట; ప్రభుత్వపు రిపోర్టులలో పేర్కొనుట; *honourable ~*, ఒక అభ్యర్థికి పరీక్షానంతరము ఆతని కళాప్రదర్శనమునకు ఇచ్చు యోగ్యతా చిహ్నము, బహుమాన మిచ్చుటకు అవకాశము లేనప్పుడు (యోగ్యతమాత్రము గుర్తింపబడును).

mention^2, v.t. సూచించు, ప్రసంగించు, ఒక విషయము ప్రత్యేకముగ అవసరము లేకపోయినను, ప్రత్యేకించిచెప్పు; (*this was expressly ~ed; that*); *don't ~ it*, (ఎవరైన క్షమార్పణ కోరినప్పుడు లేదా ధన్యవాదము లర్పించినప్పుడు దానిని తిరస్కరించుచు పల్కుటలో) *don't ~ it*; (ఏదైన అముఖ్య విషయమునుకాని, ఆలంకారిక పదమునుకాని ప్రవేశపెట్టునప్పుడు, *not to ~*.

mentor, n. అనుభవశాలి, విశ్వాసపాత్రుడైన సలహాదారు.

menu, n. ఖాద్యముల పట్టిక, భోజనపదార్థముల పట్టిక. [F]

mepacrine, n. మలేరియా వ్యాధులకు విరుగుడుగ వాడునట్టి వాసనలేని పసుపుపచ్చని రసాయన పదార్థము.

Mephist|opheles, n. రాక్షసవ్యక్తి, జర్మని దేశపు గాథలలో ఒక దుష్టభూతము; ఫాస్టు అను మానవుడు తన ఆత్మను ఈ భూతమునకమ్మివైచెను. **~ophelEAN, ~ophelIAN,** aa.

mephitis, n. బయల్వెడలు దుర్గంధము దుర్వాసన, ముఖ్యముగా భూమిలోనుండి వచ్చునది; అసహ్యకరమైన లేదా విషపూరిత గంధము. **mephitIC** a. [L]

mercantil|e, a. వ్యాపారమునకు సంబంధించిన, వర్తకమునకు సంబంధించిన; *~e theory* (డబ్బు ఒక్కటే సంపత్తి అను సిద్ధాంతము); *~e marine*, వ్యాపారములో ఉపయోగించు ఓడలు; ధనముకొరకై పాటుపడు, ధనమునకే హెచ్చు ప్రాముఖ్యమిచ్చు, వేరమాడుటయం దుత్సాహముకల. **~ISM, ~IST,** nn.

Mercator. See PROJECTION

mercenar|y, a. & n. **1.** డబ్బుకొరకు లేదా ఇతర ప్రతిఫలముకొరకు పనిచేయువాడు; కొలువు ఉంచుకొనిన. **2.** జీతము తీసికొని సైనికుడుగా విదేశీయ ప్రభుత్వమును సేవించువాడు. **~iNESS** n.

||**merc|er,** n. సిల్కు మొదలైన ఖరీదుగల వస్త్రముల వ్యాపారము చేయువాడు. **~ERY(1)** n.

mercerize, -ise, v.t. (ప్రత్తితో నేసిన వస్త్రములను, నూలును) దాహక క్షారముతో సంయోగపరచి వస్త్రమునకు ఎక్కుడు బలమును, కాంతిని కల్గించు. [J. *Mercer*]

merchandise, n. వ్యాపార వస్తువులు, అమ్మకపు వస్తువులు.

merchant, n. & a. టోకు వ్యాపారము, ముఖ్యముగ విదేశములలో సాగించువాడు; *~ prince*, ధనవంతుడైన వర్తకుడు; LAW^1 ~; *~ship, ~ man*, (వ్యాపారపు సరకులను తీసికొనిపోవు ఓడ; ~ (mercantile marine) *service*, వ్యాపార నౌకల సేవ; -~ (sl.), one given to — (*speed-~*, వేగముగ తన మోటారు నడుపవలెనను ఉబలాటము కలవాడు; *lob-~*, క్రికెటు బంతిని మెల్లగ విసరెడి ఆటగాడు).

merchantable, a. అమ్ముటకు అనువైన, మార్కెటులోనికి తెచ్చుటకు వీలైన.

merciful, a. దయగల, దయచూపు, మనస్సులో దయాగుణము కల్గియుండు. **~LY^2** adv., **~NESS** n.

merciless, a. కనికరము లేకుండ, దయావిహీనముగ. **~LY^2** adv., **~NESS** n.

mercurial, a. & n. **1.** చురుకైన, సమయస్ఫూర్తిగల, సమయానుకూలముగ మార్పుచెందు; **~ITY** n.; పాదరసమునకు సంబంధించిన, పాదరసముగల; (*M~*) బుధగ్రహ సంబంధమైన. **2.** n. ~ drug, పాదరసము కలసిన మందు. **~ISM(5)** n., **~IZE(5)** v.t., **~LY^2** adv.

mercury, a. **1.** (*M~*) వాగ్ధాటి, నేర్పు, దొంగతనము మొ. లక్షణములుగల రోమను దేవత, దేవతల వార్తాహరుడు, వార్తాహరుడు (వార్తాపత్రికల శీర్షికలలో ఈ యుద్ధము సూచింపబడుచుండును). **2.** (*M~*) అన్నిగ్రహములకంటె సూర్యునికి దగ్గరనున్న బుధగ్రహము. **3.** సామాన్యముగా ద్రవరూపములోనుండి ఒక తెల్లని లోహము, పాదరసము, బెరోమీటరులలోను, థర్మామీటరులలోను అర్ధములకును వాడుదురు; (*the ~ is rising*, ఉష్ణోగ్రత హెచ్చుచున్నది), quick-silver. **mercurIC, mercurOUS,** aa. (chem.); (fig.) ఉత్సాహము; *has no ~ in him*, ఆతనిలో ఉత్సాహము కానరాదు.

mercy, n. తన అధికారమునకు లోబడియుండి తననుండి దాక్షిణ్యముకోరు హక్కులేనట్టి వ్యక్తిపై ఒకడుచూపు సానుభూతి, దయ, (*have ~ on* or *upon, show ~ to*; ~!, *~ on* or *upon us!*, ఇట్టి ప్రార్థనలు, భయము, పరిహాసము, ఆశ్చర్యములను సూచించును); దయాగుణము; *at the ~ of*, ఎవరైన ఒకరి అధికారమునకు లోబడి, భయప్రమాదములకు గురియగు స్థితిలోనుండు; *that is a ~*, (అదృష్టము, కృతజ్ఞులై యుండవలసిన విషయము); *left to the tender mercies of*, కేవలము ఒకరి దయపై ఆధారపడియుండు, వారి కాఠిన్యమునకు గురియగు ప్రమాదముతో; *~-seat*, golden covering of Ark of Covenant, భగవంతుని సింహాసనము; (attrib., passing into adj.) బాధపడుచున్న ఒక వ్యక్తిపట్ల దయాదాక్షిణ్యములచే చేయు పని (*~ killing*).

mere^1, n. సరస్సు, గుంట, (poet., exc. in place names).

mere^2, a. నామమాత్రముచే సూచింపబడినది, మాత్రము; as *a ~ swindler*, కేవలము మోసగాడు, *the ~st buffoonery*, కేవలము పరిహాసము మాత్రము; (law) *~ right*, (స్వాధీనములోనుండని ఆస్తిపై) హక్కు. **~LY^2** adv.

mere^3, n. Newzealand లోని Maori జాతివారు వాడెడి ఆకుపచ్చరాతితో చేసిన గద. [Maori]

meretricious, a. వేశ్యకు సంబంధించిన, వేశ్యకు ఉచితమైన; (నగలు, భాషాశైలి మొ.) ఆడంబరముతో కూడిన ఆకర్షణకలవి. **~LY^2** adv., **~NESS** n.

merganser, n. నీటిలోమునిగి చేపలుతినెడి బాతు.

merge, v.t. & i. పోగొట్టుకొనుట, పోగొట్టుకొనునట్లు చేయుట, (తన లక్షణములు, వ్యక్తిత్వమును కోల్పోయి మరొకదానిలో కలిసిపోవుట), ముఖ్యముగా తన ఆస్తిని, హక్కును అంతకంటె పెద్ద స్థాయిగలదానిలో కలిపివేయుట. **mergENCE** n.

merger, n. లీనమైపోవుట, కలిసిపోవుట.

meridian, n.&a. **1.** మన భూగోళపు ధ్రువముల

ద్వారాను, భూమండలములోని ఏ ప్రదేశమునకు సంబంధించినదైనను, దానికి ఆకాశమార్గమున అత్యున్నత బిందువు ద్వారాను పోవునట్టి వలయము; ఈ తలము పైన ఉండి మనము కోరిన ప్రదేశము (దాని బిందువు) ధ్రువములద్వారాను పోవునట్టి వలయము; ~*of Greenwich* (బ్రిటను దేశపు పటములలో 0° రేఖాంశముచే Greenwich సూచింపబడును);సూర్యుడును నక్షత్రములును ఆకాశపథమునందు అత్యున్నత స్థానము; శ్రేష్ఠతమ సంపూర్ణ దీప్తి; *calculated for the* ~, అచ్చటి ప్రదేశమునకును ప్రజలకును వారి అభిరుచులు మొ. వానికి అనుగుణమగునట్లు. 2. adj. మధ్యాహ్నమునకు సంబంధించిన; (fig.) ఒక ప్రదేశపు చరిత్రయందలి శ్రేష్ఠతమ వికాసము, ఖ్యాతి, పటిమగల కాలము మొ. వానికి సంబంధించిన.

meridional, a. & n. దక్షిణ ఐరోపాఖండపు ప్రజలకు సంబంధించిన; రేఖాంశమునకు సంబంధించిన; n. దక్షిణప్రాంతము, అందును ముఖ్యముగా ఫ్రాన్సుదేశ నివాసి.

meringue, n. చక్కెర, గ్రుడ్లతో తయారు చేసిన ఒక ఖాద్యపదార్థము. [F]

merino, n. (pl. ~*s*). (Also ~*sheep*) మెత్తని ఉన్నిగల ఒక రకపు గొర్రె; మెత్తని ఉన్ని; ఉన్ని-ప్రత్తి కలసిన వస్త్రము; ఫ్రెంచి కాశ్మీర వస్త్రము; మెత్తని ఉన్నిదారము.

merit, n.,& v.t. 1. యోగ్యత; అర్హత, శ్రేష్ఠత, బహుమానము;(usu. pl.) కృతజ్ఞతకు యోగ్యమైనది; *make a* ~ *of,* (తన నడవడి) యోగ్యమైనదని తలంచు, ప్రదర్శించు; *the* ~*s,* (of case etc., esp. law) సహజమేలు కీళ్ళు; *judge* (proposal etc.,) *on its* ~*s* (ఒక అంశమున నంతర్గతమగు మంచి లక్షణములు దృష్టిలో నుంచుకొని). 2. v.t. (బహుమానమునకు, శిక్షకు) పాత్రమగు.

meritorius, a. (ఒక వ్యక్తికి, ఒక పనికి సంబంధించి) బహుమానము, పొగడ్త, కృతజ్ఞతలకు అర్హమైయుండు (తరచుగా, పరిమితమును, సదుద్దేశ పూర్వకమునగు పొగడ్తకు సంబంధించినది). ~LY² adv., ~NESS n.

merle, n. (arch., Sc.). నల్లని పక్షి.

merlin, n. ఒక రకమైన డేగ.

merlon, n. ఫిరంగుల నుంచుటకై కోట బురుజులలో ఏర్పరచిన రెండు సందులకు మధ్య నుండు గట్టి పిట్టగోడ.

mermaid, n. దేహమునందలి పై భాగము(తల-నడుమువరకు గల భాగము) మానవాకృతిలోను, అధోభాగము చేపవలెను, ఉండునట్టి అర్థమానవాకృతికల జీవి, మత్స్యకన్య, మత్స్యాంగన. merMAN n.

mero-, comb. form of Gk *meros* part, in senses 'partly', 'partial', as: ~*blast,* పాక్షికముగ ఉత్పాదకశక్తిగల అండము, ~*hedral,* (స్ఫటికమునకు సంబంధించి) ఉండదగిన ముఖముల కంటె తక్కువ ముఖములు కలిగిన.

-merous, suf. (bot.)=భాగములుగల, రెండు భాగములు గల, as *dimerous.*

Merovingian, a. & n. Clovis అను నాతనిచే నెలకొల్పబడి Gaul & Germany దేశములలో సుమారు క్రీ.శ. 500-750 మధ్యకాలములో పరిపాలనచేసిన ఒక రాజవంశము, అందొక రాజు.

merriment, n. నవ్వుల పువ్వులతోగూడిన వినోదము, వేడుక, తమాషా.

merry¹, n. ఒకరకపు నల్లని చెర్రిపండు.

merry², a. సంతోషప్రదమైన, ఉల్లాసముతో కూడిన; ~ (pleasant) *England*; *the* ~ *monarch,* నిత్యసంతోషియైన ప్రభువు, రెండవఛార్లెసు రాజు; ఇంచుకమత్తెక్కియున్న; *make* ~, ఉత్సవముచేసికొను; *make* ~ *over,* పరిహాసముచేయు; ~ *andrew,* హాస్యగానికి మద్దతుఇచ్చువాడు, నవ్వుపుట్టించువాడు (also fig.); ~ DANCERs, సంతోషముతో నృత్యముచేయువారు; ~*-go-round,* కొయ్యతోచేసిన గుర్రములు, కార్లు మొ. వానితో కూడిన గుండ్రముగాతిరుగు యంత్రము, రంగులరాట్నము; ~*-making,* ఉత్సవము; ~*thought,* పక్షి మెడకు, రొమ్ముకు మధ్య వంగిఉరిన ఎముక. merriLY² adv., merriNESS n. (rare).

***mesa,** n. ఎత్తైన రాతినేలగల పీఠభూమి, దీని ప్రక్కలు చాల ఏటవాలుగనుండును. [Sp.]

mesalliance, n. సమాజమునందు తనకంటె తక్కువ స్థాయిగలవారితో వివాహము. [F]

mesdames, mesdemoiselles, See MADAME, MADEMOISELLE.

meseems, v.i. (arch.). నాకు కానవచ్చుచున్నది, తోచుచున్నది.

mesembrianthemum, -bry-, n. మెరయునట్టి పూలుగల్గి, రసము నిండియుండెడి ఛిన్న పత్రముల మొక్కలజాతి.

mesentery, n. అంత్రయోజని, చిన్నప్రేగులను గర్భకుహరపు వెనుక భాగమునకు అనుసంధించు చర్మపు పొర. mesenterIC a., mesenterITIS n.

mesh¹, n. జాలిస్థలము, వలలో రంధ్రము; (pl.) అల్లికపని, (fig.) బంధనము; (physiol., pl.) ఒకదానితో ఒకటి అల్లుకొనిపోయిన నిర్మాణము (చక్రముల పండ్లకు సంబంధించి); *in* ~, నిమగ్నమై యుండుట.

mesh², v.t. & i. వలవన్ని పట్టుకొను, (lit. & fig.); (చక్రము పండ్లకు సంబంధించి ఇతర వ్యక్తులతో) వనిలో చిక్కుకొనియుండు.

mesial, a. ఏదైన వస్తువునందలి నడుమభాగమునకు సంబంధించిన, ఆ భాగములో, ఆ భాగమువైపు సూచించునట్టి, చూపునట్టి. ~LY² adv.

mesmer|ism, n. సమ్మోహనస్థితి, ఈస్థితిలో మానవుడు దేహమునకు కల్గు బాధనుకూడ గుర్తింపలేడు, ఈస్థితిలో నరములు బిగుసుకొనిపోవును, సమ్మోహనస్థితిని కల్గించు వానికావలవ్యక్తి మనస్సు, నరములపైకల ప్రభావమువలన ఈ పరిస్థితి యేర్పడును; ఇట్టి స్థితిని కల్పించు ప్రభావమునకు సంబంధించిన సిద్ధాంతము. mesmerIC a., ~IST, ~izATION, nn., ~IZE(4) v.t. [F. A. *Mesmer*, d. 1815]

mesne, n. నడుమకాలపు, మధ్యకాలపు; ~ *profits,* (హక్కులేని రైతు రెండు తేదీల మధ్య ఒక భూమినుండి పొందు ఫలసాయము), ~ *process,* ఒకదానిలో ప్రథమ దశకును, తుదిదశకును నడుమకాలమున సాగునట్టి వ్యవహారకాండ; (feud.) ~ *lord,* తన కంటె పెద్దయైనవాని భూమిని కౌలుకుతీసికొని వ్యవసాయముచేయు భూస్వామి.

meso-, comb. form of Gk *mesos* middle, intermediate, మధ్యస్థ,నడుమదశకు చెందిన; ~*cephalic,* (పుర్రెకు సంబంధించి) BRACHYCEPHALIC కు, DOLICHOCEPHALIC కు మధ్యదశకు చెందిన పుర్రె; ~*gaster,* గర్భకుహరపు వెనుక గోడతో జఠరమును కలుపు పొర, ~*lithic,* రాతి యుగమునకు చెందిన, పాతరాతి యుగమునకును క్రొత్త రాతియుగమునకును నడుమగల కాలము, ~*phyll,* ఆకులోపలి భాగమునందలి కణజాలము; ~*tron,* negative కాని positive కాని అయినట్టియు, పరమాణువు కంటె చిన్నది అయినట్టియు కణము, ఈ కణమునందు electron కంటె 200 రెట్లు

ద్రవ్యముండును; *M~zoic*, రెండవ భాగోశిక యుగమునకు సంబంధించిన.

meson, n. (phys.). (విశ్వకిరణములలోను, పరమాణు కేంద్రకములలోను కానవచ్చెడి) proton & electron లకు మధ్యస్థపు పరిమాణముగల మౌలికకణము.

Mespot, n. (sl.). Mesopotamia, మెసపొటేమియా రాజ్యము. [abbr.]

mesquit(e), n. ఉత్తర అమెరికాలో పెరుగునట్టియు కాయధాన్యమువంటి పంటగలయట్టియు చెట్టు: (also *~-grass*) ఈ చెట్ల సమీపమున పెరుగు గడ్డి. [Mex. Sp.]

mess¹, n. 1. ద్రవము లేదా గుజ్జువంటి ఆహారపదార్థము (freq. *savoury ~*); *~ of pottage*, ఉన్నతమగు లక్ష్యమును త్రోసిపుచ్చి సంపాదించు భౌతిక సుఖము మొ.; వేటకుక్కలు మొ.వానికి పెట్టు ద్రవరూపకమైన లేదా మిశ్రితమైన ఆహారము కలగాపులగము. 2. అసహ్యకరమైన అపరిశుభ్రమైన పరిస్థితులు; *make a ~ of*, పనైన ఒక వ్యవహారమును పాడుచేయు. 3. అందరును ఒకేచోటకలిసి భోజనము చేయువారు, ముఖ్యముగా సైనికులలో; ఆ విధముగ తీసికొనబడిన ఆహారము, *at ~, go to ~, ~-jacket*, భోజనము చేయునపుడు ధరించు కోటు; *~mate*, అటువంటివాడే మరొకడు (ముఖ్యముగా ఓడలో, ఒకే ఓడలో ఉండువాడు, సహభోక్త). ~Y² a. (*~y floor, food, job*), ~ILY² adv., ~INESS n.

mess², v.t. & i. కలగాపులగముచేయు, అపరిశుభ్రముచేయు, freq. *~ up*, పనైన ఒక వ్యవహారమును తలక్రిందులుచేయు; ఇతరులతో కలసి భోజనముచేయు.

message¹, n. ఒక వ్యక్తి మరొకనికి పంపిన నోటిమాట లేదా లిఖిత సందేశము, ఒక ప్రవక్త, రచయిత, మతబోధకుడు మున్నగువారు భగవత్ప్రేరణవల్ల ఇచ్చిన సందేశము.

message², v.t. సందేశమువలె పంపు; తన పథకమును గుర్తులద్వారా ఇతరులకు తెల్పు.

messenger, n. సందేశమును తీసికొనిపోవువాడు; గాలిపటము ఎగురవేయువాడు దారము మీదుగ గాలిపటమువద్దకు పంపిన కాగితము; అంతములేని ఒక త్రాడు, ఓడలలో capstan అనబడు పెద్ద పీపా చుట్టును చుట్టబడి దానిని నడపుటలో ఉపయోగపడునది.

Messiah, n. యూదులకు విముక్తి నిచ్చునట్లు జోస్యము చెప్పబడిన అవతారపురుషుడు, ఇట్టి అవతారపురుషుడు ఏసుక్రీస్తు, బాధలు పడుచున్న ప్రజలు, దేశములకు విముక్తి కల్గించువాడు. ~SHIP n.

Messianic, a. అవతారపురుషుడు రాగలడను విశ్వాసముచే ప్రేరేపితులైన, ఆ విశ్వాసమునకు సంబంధించిన.

messieurs, n. pl. MONSIEUR లేదా Mr. అను గౌరవపదముయొక్క బహువచనరూపము. దీని సంక్షిప్తరూపమును *Messrs*, సంస్థల పేర్లకు ముందును పలువురు వ్యక్తుల పేర్ల జాబితాకు ముందును వాడుదురు.

messuage, n. (law). నివాసగృహము, దానికి సంబంధించిన ఉపగృహములు, ఇంటిలోనివారి ఉపయోగమునకై ప్రత్యేకింపబడిన భూమి.

mestizo, n. (pl. *~s*). స్పెయిను, పోర్చుగీసు జాతులకు చెందిన సంకరమానవుడు, అమెరికా ఇండియనులు, స్పెయినుజాతుల స్త్రీ పురుషుల సంతానము. [Sp.]

met¹. See MEET².

met², a. (colloq.). Meteorological etc. [abbr.]. వాతావరణ శాస్త్రసంబంధమైన.

meta- in comb. (అచ్చుకు ముందు *met-*, మహాప్రాణధ్వనికి ముందు *meth-*) = Gk *meta* with, after, అనంతరము, పరిణత; occas. w. sense 'change'.

metabolism, n. జీవులలోగాని జీవకణములలోగాని జరుగుచుండు మార్పు, దీనివలన ఆహారవస్తువులు జీవపదార్థముగ మారును (ఇది *constructive ~*) లేదా protoplasm సరళమగు పదార్థములోనికి మారును (ఇది *destructive ~*). **metabolIC** a., **metabolIZE(3)** v.t.

metacarpus, n. మణికట్టు వ్రేళ్లకు నడుమనుండునట్టి చేతిభాగము.

metage, n. బొగ్గు బరువును అధికారికముగ తూచి చెప్పుట; అట్లు చెప్పినందుకు చెల్లింపవలసిన రుసుము.

metagenesis, n. లైంగికోత్పాదనము, అలైంగికోత్పాదనము ఒక్కొక్కసారి ఒక్కొక్కటి చొప్పున జరుగు మార్పు. **metagenETIC** a.

metal, n., & v.t. 1. బంగారము, వెండి, రాగి, ఇనుము, సీసము, తగరము మొదలైన వస్తువులు. ఘనపదార్థములుగా నున్నప్పు డివి స్ఫటికములవలె గట్టిగ నుండును; వీనిలో చాలవరకు కాంతిని లోనుండి చొరనీయవు; ఇవి వంచుటకు, కరగుటకు అనుకూలములు; వీని specific gravity, హెచ్చు; ఇవి వేడిమిని, విద్యుచ్ఛక్తిని లోనికి గైకొని నిలిపియుంచుకొనును; ఇందు విలక్షణమగు నొక కాంతి యుండును; BELL¹, BRITANNIA, GUN, WHITE, YELLOW, ~; HEAVY ~; (mil.) టాంకులు, లోహ సంరక్షణగల శకటములు మొ.; గాజు తయారుచేయుట కుపయోగించు పదార్థము, కరిగించినది; (also *road-~*) రోడ్లు, రైలు దారులు వేయుటకు వాడునట్టి రాతిముక్కలు; ‖ (pl.) *train leaves the ~s*, రైలుబండి పట్టాలు తప్పి పడిపోయినది. 2. v.t. Furnish, fit, with ~; mend (road) with ~, రోడ్డును కంకర వేసి బాగుచేయుట.

metallic, a. లోహములకు సంబంధించిన; *~ currency*, బంగారము, వెండి, రాగి మొ. లోహములతో చేసిన నాణెములు, cf. PAPER; లోహముల ప్రత్యేక లక్షణమైన కాంతి, as *~ lustre* (లోహముల కొక విలక్షణమైన ప్రకాశముండును), *~ sound*, లోహములు కావించు శబ్దము. **metallINE¹** a.

metalliz|e, -is|e, v.t. లోహమునవలె చేయు; పల్చని లోహపు పొరతో కప్పివేయు; vulcanize (rubber), వేడిచేసి ఒక భాగమును వేరొక భాగముతో అతుకుట. ~ATION n.

metallography, n. లోహముల అంతర్నిర్మాణమును వర్ణించు శాస్త్రము.

metalloid, a. & n. 1. లోహములయొక్క ఆకృతి కల్గియుండుట. 2. లోహములు, లోహేతరములు, ఈ రెండింటి లక్షణములు కలపదార్థము.

metallurgy, n. లోహములను తయారుచేయు కళ, ముఖ్యముగా ముడిఖనిజముల నుండి లోహమును వెల్వరుచుట. **metallurgIC(AL)** aa., **metallurgIST** n.,

metamere, n. (zool.). శరీరములోని సదృశఖండములలో నొకటి.

metameric, a. (Chem.) నిర్మాణమును పరమాణు భారమును సమానముగ నుండి భిన్న రసాయనిక ధర్మములుగల; metamere కు సంబంధించిన. **metamerISM** n. (chem., zool.).

metamorphic, a. రూపము మారునట్టి, (రాయి) ప్రకృతి శక్తులవలన రూపాంతరము పొందిన. ~ISM n.

metamorphose, v.t. రూపములోమార్పుచెందు, క్రొత్తరూపములోనికి మారు; స్వభావమును మార్చు.

metamorphosis, n. (pl. *-oses*). (గారడీవలన కాని, సహజమగు పరిణామము మొ. వాని వలన కాని) రూపముచెందు మార్పు; మారిన రూపము: లక్షణములు, స్థితిగతులు మొ. వానితో మార్పు.

metaphor, n. రూపకాలంకారము, ఏదైన ఒక వస్తువుకు పదతః వర్తించని పేరును గాని, వర్ణనాత్మక పదమును గాని వర్తింపజేయుట. (e.g. *a glaring error*); ఈ మాదిరి సందర్భము; *mixed* ~, combination of inconsistent ~. metaphorICAL a., metaphoricalLY² adv.

metaphrase, n. & v.t. మాటకు మాట తర్జుమా; (v.t.) ఇతర పదములతో తెల్పు. metaphrastIC a.

metaphysical, a. & n. **1.** metaphysics (కేవల భావాత్మక చర్చలకు సంబంధించిన)కు సంబంధముకల; ఆధ్యాత్మిక అమూర్త విషయక చర్చకు సంబంధించిన; వానిపై ఆధారపడిన, అతిసూక్ష్మ, భౌతిక వస్తువులకు సంబంధించని, ఆధ్యాత్మికమైన, కేవల ఊహా సంబంధములైన (17 వ శతాబ్దపు ఆంగ్ల కవులలో Donne అను నాతడు metaphysical poet అని విమర్శకుల అభిప్రాయము; ఈతడు చిత్ర విచిత్రమగు భావనలు, ఊహాచిత్రములకు పెట్టినది పేరు) **2.** n. (esp. pl.) *The M~s*, ~poets. ~LY² adv.

metaphys|ics, n. అస్తిత్వము, జ్ఞానమునకు సంబంధించిన సైద్ధాంతిక తత్వవిచారము, కేవలము ఊహాలతోకూడిన తత్వచర్చ, అమూర్త అతిసూక్ష్మవిషయముల చర్చ, కేవల సిద్ధాంతము. ~icIAN n., ~icIZE(2) v.i.

metaplasm, n. (biol.). protoplasm లో ఒక భాగము ఇందలి ద్రవ్యము సృష్టినిర్మాణమునకు తోడ్పడును.

metapolitics, n. pl. సైద్ధాంతిక రాజకీయ శాస్త్రము, (ఇది నిరసన పదముగ వాడబడుచున్నది). metapoliticAL a., metapolitICIAN n.

metapsychics, n. pl. భౌతికేతర విషయముల గూర్చిన పరిశోధన.

metastasis, n. (pl. *-ses*). దేహమునందలి అంగములలో ఒక అంగముచేయు పనిని మరొకదానికిని, అట్లే రుగ్మతలను మార్పిడి చేయుట; ప్రాణి ఆహారమును జీర్ణముచేసికొను ప్రక్రియలో ఒక రాసాయనిక సంయోగము మరొక రాసాయనిక సంయోగముగా మారుట. metastatIC a.

metatars|us, n. (anat.) పాదములో చీలమండకు, కాలివ్రేళ్ళకు మధ్యభాగము(ఇచ్చటి 5 పొడవైన ఎముకల సముదాయము ఈ పదమున సూచింపబడినది).

metathesis, n. (pl. *-ses*). (Gram.) ధ్వని వ్యత్యయము, వర్ణవ్యత్యయము; రెండుఅణువులలోని పరమాణువులు ఒకదానిలోనివి మరొకదానిలోనికి మారుట.

metayage, n. వ్యవసాయదారుడు ఫలసాయములో సగముభాగము భూమికామందుకు ఇచ్చునట్లుగను, భూస్వామి వ్యవసాయమునకై పశువులు, విత్తనములు ఏర్పాటు చేయునట్లుగను ఉండు భూమి కౌలువిధానము. [F]

metayer, n. పైన తెలుపబడిన విధానమున భూమి కౌలుకు తీసికొను రైతు. [F]

mete¹, n. సరిహద్దు, సరిహద్దురాయి, esp. (law) ~*s & bounds*, సరిహద్దులు, ఎల్లలు.

mete², v.t. (literary). (Poet.) కొలుచు, పంచియిచ్చు, కేటాయించు, (శిక్ష, బహూకృతి); ‖ ~*-wand*, *-yard*, (fig.) యోగ్యతను నిర్ణయించు కొలబద్ద.

metempiric, n. (Also ~s) మన అనుభవములోనికిరాని వస్తువుల తత్త్వవిజ్ఞానము, దీనియందు నమ్మకము కలవాడు. ~AL a., ~IST n.

metempsychos|is, n. (pl. ~*es*). ఒక మానవునియొక్కకాని, జంతువుయొక్కకాని, ఆత్మ మరణాంతరము అదేతరహా జీవులలోనికికాని, ఇతరములలోనికికాని, మారుట.

meteor, n. (వాతావరణ సంబంధమైన ఏదో ఒక దృగ్విషయము) ఉల్క, ఆకాశమునుండి నేలపైపడుచు భూమియొక్క వాతావరణముతో సంయోగమువలన కాంతిమంతమగు (భౌతిక) పదార్థపు ముద్ద.

meteoric, a. వాతావరణ సంబంధమైన; వాతావరణ స్థితికి అధీనమైన; తోకచుక్కలకు సంబంధించిన; (fig.) మిరుమిట్లుగొలుపు, వేగవంతమైన.

meteor|ite, n. విచ్ఛిన్నమైన ఉల్క, ఉల్కాసంబంధమైన శిల. ~oLITE n.

meteorograph, n. వాతావరణ స్థితిని నమోదుచేయు సాధనము, పరికరములు.

meteor|oid, n. విశాలాకాశములో సంచారము చేయు ద్రవ్యరాశి, భూసంబంధమైన వాతావరణములో సంఘర్షణవలన ఉల్కలుగా కనబడు ద్రవ్యజాతికి చెందినది. ~iodAL a.

meteor|ology, n. ఉల్కాశాస్త్రము, వాతావరణ శాస్త్రము, (esp.) వాతావరణ భేదసూచనకు ఉపయోగించునది; (ఒక ప్రదేశపు) వాతావరణ స్వభావము. ~ologIC(AL) aa., ~ologicalLY² adv., ~ologIST n.

meter, n. గ్యాసు, నీరు మొదలైనవి కొలుచు మానము, సరఫరా చేసిన గ్యాసు మున్నగువాటిని కొలుచు పరికరము, సాధనము, కొలుచు వ్యక్తి.

-meter, suf. మానార్థక పదార్థములకు చేరునది, కొలత సాధనములైన వస్తువులను సూచించునది, as *barometer*, వాతావరణ మాపకము; *calorimeter*, కేలరీలను కొలుచునది; *gasometer*, గ్యాసు కొలుచునది.

methane, n. (chem.). రంగుగాని వాసనగాని లేకుండునట్టియు, తొందరగా మండునట్టియు గ్యాసు రూపమైన హైడ్రోకార్బను.

metheglin, n. (hist., dial.). సువాసన ద్రవ్యములు కలిసిన మద్యము; ఒకరకపు మధువు.

methinks, v.i. (arch.; భూతకాలము *methought*). నాకు ఇట్లనిపించుచున్నది, తోచుచున్నది.

method, n. కార్యాచరణలో ప్రత్యేక విధానము, పద్ధతి, ముఖ్యముగా మానసిక వ్యాపారములో ఏ శాఖలోనైనను. ~oLOGY n.; భావముల క్రమసంధానము; క్రమబద్ధత, క్రమము పాటించు అలవాట్లు; *there's ~ in his* etc. *madness*, (joc.) వాని ప్రవర్తనము లేదా ప్రతిపాదన ఇతరు లనుకొన్నంత పిచ్చిపిచ్చిగా లేదు; (nat. hist.) వర్గీకరణ విధానము. methodICAL a. methodicalLY² adv.

methodist, n. **1.** (*M~*) ఛార్లెస్, జాన్ వెస్లీ, జార్జ్ వైట్‌ఫీల్డ్ అనువారి సువార్తి కోద్యమములో పుట్టిన వివిధమతసంస్థలలో (ఇప్పుడు సమైక్యమైనవి) ఏదైన ఒక దానిలో సభ్యుడు. methodistIC(AL) aa., methodisticalLY² adv. **2.** (derog.). ఛాదస్తపు మతాభిప్రాయములు గలవాడు, కచ్చితమైన మత సిద్ధాంతములు గల వ్యక్తి. **3.** క్రమపద్ధతిని పాటించువాడు, esp. in nat. hist. MethodISM n.

methodize, -ise, v.t. క్రమపద్ధతిలోనికితెచ్చు; క్రమరీతిలో పర్చరించు.

methought. See METHINKS.

Methuselah, n. నోవాకంటె పూర్వుడైన

ఒకానొక ప్రాచీన మహాపురుషుడు, ఇతడు 969 సంవత్సరములు జీవించినట్లు చెప్పుదురు, దీర్ఘకాలజీవితమునకు ఉదాహరణము. [Heb.]

methyl, n. కాష్ఠాసవము, సేంద్రియ యౌగికములలో నుండు ప్రధానపదార్థము. **methylIC** a.

methylate, v.t. కలుపు, (సారాయిమీద పన్నులు పడకుండ తప్పించుటకు దానిని త్రాగుటకు వీలులేనిదిగా చేయుటకు, దానిలో) మెథిల్ సారాయిని కలుపు, as ~*d spirit*.

meticulous, a. సూక్ష్మాతి సూక్ష్మాంశములపై పట్టుదల గలిగియుండు; (pop.) మిక్కిలి జాగరూకత వహించు; న్యూనాధిక్యములు లేని, కచ్చితమైన. ~LY^{2} adv.

metier, n. ఒకని వృత్తి, వ్యాపారము, జీవిక. [F]

metis, n. తెల్లవారినికి అమెరికా ఇండియన్లకును పుట్టిన సంతానము, ముఖ్యముగా కెనడాలో.

Metonic, a. ~ *cycle*, (235 చాంద్రమాసముల పరిమితిగలిగి) చంద్రునికి సంబంధించిన అన్ని పరివర్తనములను ప్రదర్శించు 19 సంవత్సరముల కాలము. [*Meton*]

metonymy, n. ఉద్దిష్ట నామమునకు బదులు దాని విశేషణమును పేర్కొనుట, విశేష్య స్థానములో విశేషణ ప్రయోగము, (*king* అనుటకు బదులు *crown* అని చెప్పుట). **metonymICAL** a., **metonymicalLY**^{2} adv.

metope, n. (archit..). గ్రీకు శిల్పములోని డోరిక్ స్తంభముమీది డోరియాల మధ్య వదలు చదరపు స్థలము.

metre^{1}, n. పద్యఛందస్సు, పద్యగమకము, స్వభావమునుబట్టియు, పాదములనుబట్టియు నిర్ణయింపబడునది. **metrICIAN**, **metrICS**, **metrIST**, nn.

metre^{2}, n. మెట్రిక పద్ధతిలో దైర్ఘ్యమానపు యూనిట్టు (39.37 అంగుళములు).

metric, a. METRE^{2} (కొలత)కు సంబంధించిన; ~ *system*, దశాంశ పద్ధతిలో నిర్ణయింపబడిన మీటరు, లిటరు, గ్రాము అను వానికి సంబంధించిన మానము, ఇవి దైర్ఘ్యమానము, ద్రవమానము, భారమానము సూచించునవి; *metre* కు ముందు గ్రీకు ఉపపదములైన *deca-*, *hecto-*, *kilo-* చేర్చినచో 10, 100, 1000 అను దశగుణితమును తెలుపును, (కిలోమీటరు అనగా 1,000 మీటర్లు అగును); లాటిన్ భాషాశబ్దములైన *deci-*, *centi-*, *milli-* అనునవి ముందు చేర్చినచో 10, 100, 1000 విభాజకమును చెప్పును, *decilitre* (అనగా లీటరులో పదవభాగము అగును).

metrical, a. ఛందస్సంబంధమైన, ఛందస్సు లేదా పద్యములతోకూడిన, esp. ~ *psalms*, క్రైస్తవప్రార్థన గీతములు; కొలతలకు సంబంధించిన; ~ *geometry*, దశాంశ రేఖాగణిత శాస్త్రము. ~LY^{2} adv.

metrology, n. భారమానము, కొలమానము, వీటికి సంబంధించిన శాస్త్రము, మాపన శాస్త్రము. **metrologICAL** a.

metronome, n. (mus.). గంటలుకొట్టెడి లోలకము (pendulum), కడ్డీలద్వారా తాళమును సూచించు వాద్యసాధనము. **metronomIC** a.

metropolis, n. ఒకదేశపు రాజధాని, ముఖ్య పట్టణము; ‖ *the* ~, లండను నగరము, రాజధాని మతాధికారి కార్యక్షేత్రము.

metropolitan, a. & n. రాజధానికి సంబంధించిన; దాని తాలూకు ముఖ్యపట్టణమునకు చెందిన, వలస ప్రదేశములకు గాక మాతృదేశమునకు సంబంధించిన; మతాధికారి కేంద్ర స్థానమునకు చెందిన; ~ (*bishop*), ఒక మండలమునందలి బిషప్పుల మీద అధికారముగల మతాధికారి, పశ్చిమ దేశములందు ఆర్చిబిషప్ అనబడువాడు, గ్రీకుదేశపు చర్చిలో ఆర్చిబిషప్ పై యధికారి, patriarch క్రిందివాడు. ~ATE^{1} n.; ~ *magistrate*, జీతము పుచ్చుకొను లండను మాజిస్ట్రేటు, cf. STIPENDIARY; రాజధానిలో నివసించు వ్యక్తి.

-metry, suf. శాస్త్రపదములకు చేర్చబడునది, GEOMETRY, రేఖాగణితశాస్త్రము; సంకీర్ణ పదములకును చేర్చబడును, as *alkalimetry*.

mettl|e, n. స్వభావధర్మము, సహజ స్థైర్యము లేదా కార్యోత్సాహము; చురుకుదనము, ధైర్యము, *be on* one's ~*e*, శక్తివంచన లేదా పనిచేయు, సర్వశక్తులు వినియోగించు. ~eSOME a.

meum, n. ~ & *tuum*, మదీయము, త్వదీయము (ఆస్తి హక్కునుగూర్చి ప్రయోగింపబడునవి). [L]

mew^{1}, n. (Also *sea-*~) నీటికాకి.

mew^{2}, n., & v.t. 1. ఈకలు రాల్చునప్పుడు డేగలనుపెట్టు పంజరము. 2. v.t. డేగలను పంజరములో ఉంచు; (fig.) బంధించు, నిర్బంధములో పెట్టు.

mew^{3}, v.t. (arch.). (డేగ) ఈకలు ఊడ్చు, రాల్చు.

mew^{4}, v.i. & n. 1. (పిల్లి, సముద్రపు పక్షులు) మ్యావుమను ధ్వనిచేయు. 2. n. మ్యావుమను పిల్లి అరుపు.

mewl, mule, v.i. దుర్బలముగా ధ్వనిచేయు, మూలుగు, సన్నగా అరుచు; పిల్లివలె అరుచు.

‖**mews**, n. దొడ్డిలో గుండ్రముగా తీర్చబడిన అశ్వశాలలు, పూర్వము రాజుల డేగశాలలకు వాడబడెడిది.

mezzanine, n. రెండు అంతస్తులకు మధ్య ఎత్తు తక్కువగానున్న చిన్న అంతస్తు, మియానీ; (theatr.) నాటక రంగస్థలమునకు క్రిందనున్న ప్రదేశము. [F]

mezzo, adv. (Mus.) సగము, మంద్రముగా, as ~FORTE^{2}, PIANO^{1}; సంగీతమున స్థాయి భేదములలో వాడబడునది, మధ్యస్వరము, ఉబ్బెత్తు చిత్రములలో బొమ్మలు తమ సహజ పరిమాణములలో సగభాగమును ప్రదర్శించుట. [It.]

mezzotint, n., & v.t. 1. చెక్కడపు పనియందు ఫలకమును గరుకుగా తీర్చి వెలుగు, సగము వెలుగు స్థితులను గరుకు ప్రదేశమును రుద్ది వేయుటచే ప్రదర్శించు; ఉన్నది యున్నట్లు నిలుపుటచే గాఢమైన నీడలు చూపబడును; అట్టి ఫలకములో ముద్రించిన చిత్రము. 2. v.t. మెజో పద్ధతిలో చెక్కడము చేయు.

mi, me, n. (mus.) Octave లోని మూడవ స్వరము.

miaow, n., & v.i. పిల్లికూతను అనుకరించు.

miasm|a, n. (pl. ~*ata*, ~*as*). పుండు మొ. వానినుండి కారు దుర్గంధపూరితమగు రసి, చీము, సాంక్రామిక లక్షణముగలది. ~AL, ~atIC, aa.

miaul, v.i. పిల్లివలె అరుచు.

mica, n. అభ్రకము, కాకిబంగారము, అల్యూమినియము సిలికేటుతోను ఇతర సిలికేట్లతోను ఏర్పడు లోహములలో నొకటి, ఇది గండశిలలో తళుకుగల చిన్నచిన్న చుట్టలుగా లభించును లేదా పలకలుగా కనబడును, విద్యుత్తునకు బంధక పదార్థముగా వాడబడునది. ~-*schist*, -*slate*, పలకలు కట్టిన స్ఫటిక అభ్రక సమ్మిశ్రమైన శిల. **micaCEOUS** a. [L].

Micawber, n. అదృష్టము ఆకాశమునుండి ఊడిపడునని విశ్వసించు సోమరి వ్యక్తి, ఎట్లో అట్లు శుభము జరుగునని నమ్మువాడు. ~ISM n. [*Wilkins* ~]

mice. See MOUSE^{1}.

Michael, n. ఒక ప్రధాన దేవదూత, *Order of St.* ~ & *St George*, ఆంగ్ల గౌరవర్గము

లోను సైనికవర్గములోను ఈయబడు బిరుదు, ఈ కాలమున ఇది దేశాంతరములలో చేసిన విశిష్ట సేవకై ఇవ్వబడుచున్నది; ~*mas*, దేవదూత మైఖేలు పేర సెప్టెంబరు 29 నాడు జరుగు ఉత్సవము.

|| **mickle, muc-,** a. & n. (arch., Sc.). ఎక్కువ, చాల, విస్తారము. (సామెతలలో *many a little*, or *pickle*, *makes a* ~, కొంచెము కొంచెములు కలిసి గొప్ప రాశియగును).

micro-[1], comb. చిన్న అను నర్థమిచ్చు గ్రీకు ప్రత్యయము. ~*cephalic* a. & n., అసహజముగా చిన్న తలకాయగల వ్యక్తి; ~-*cephalous* a. పిట్టతల గలిగిన; ~*film* n. P, (సన్నని ఫిలిముమీద ఛాయాచిత్రము తీయుట); (v.t. & i.) మైక్రో ఫిలిముమీద ఛాయాచిత్రము ముద్రించు; ~*lithic*, చిన్న చిన్న రాళ్లతో కట్టబడిన, అట్లు నిర్మితమైన స్మారకభవనములతో గూడిన; ~*logy*, hair-splitting, నిరర్థకమైన సూక్ష్మములు అన్వేషించుట; ~*meter*, అతి సూక్ష్మపదార్థములను కొలుచు సాధనము, (astron.) సూక్ష్మదూరములను కొలుచు పరికరము; ~-*metrical*; ~*metry*, సూక్ష్మపదార్థ మాపకము; ~-*organism*, అత్యంత సూక్ష్మదేహముగల జీవి; ~*photograph*, అత్యంత సూక్ష్మపదార్థమును పెద్దదిచేసి ఛాయా చిత్రములు తీయుట; ~*phyte*, మిక్కిలి సూక్ష్మమైన మొక్క., esp. bacterium, సూక్ష్మజీవి; ~*seism*, స్వల్ప భూకంపలేఖనము; ~*seismic*; ~*seismograph*, స్వల్పభూకంపలేఖనము; ~*seismology*, దానికి సంబంధించిన భూకంప విజ్ఞానము; ~*spore*, అన్యోన్యపజీవియగు శిలింధ్ర క్రిమి; ~*tome*, సూక్ష్మదర్శిని కొరకు పొరలుగా కోయు సాధనము; ~*tone*, mus. semitone కంటె స్వల్ప వ్యవధానము; ~-*wave*, 1 సెం. మీ. కును 5 సెం. మీ. కును మధ్య దీర్ఘతగల హెర్ట్జియన్ తరంగము; ~*zyme*, పులిసిన పదార్థములో పర్పడు సూక్ష్మక్రిమి.

micro-[2], భౌతికశాస్త్రమునందు యూనిటు పేర్లకు చేర్చబడునది, యూనిటులో పదిలక్షల వంతు; ~*ampere*, విద్యుచ్ఛక్తిప్రవాహపు కొలమానము; ~*coulomb*, కులామ్, ఒక ampere current ఒక సెకండు కాలములో పంపు విద్యుత్తు పరిమాణము; ~*farad*, ఎలక్ట్రో మాగ్నెటిక్ మానము; ~*gramme*, ~-*litre*, ~*metre*, ~*millimetre*, ~*microhm*, ~*volt*.

microbe, n. వృక్ష, జంతుజాతులకు చెందిన అతిసూక్ష్మజీవి (ముఖ్యముగా రోగకారకములు, పులియుటకు హేతువులగు బాక్టీరియా). **microbiAL** a., **microbioLOGY** n.

microsm, n. సూక్ష్మజగత్తు, మానవుడు విశ్వము యొక్క సంగ్రహరూపముగా భావింపబడుట; ఒక సంఘము కాని, సంశ్లిష్ట వ్యవస్థగాని అట్లు భావింపబడుట; సంక్షిప్తరూపత. **microcosmIC** a.

micron, n. మీటరులో 10 లక్షల వంతు.

microphone, n. ధ్వనివిస్తరణ యంత్రము, చిన్న ధ్వనులను బిగ్గరగా అగునట్లు మార్చు సాధనము, ధ్వనితరంగములను విద్యుత్ శక్తిగా మార్చి వాటిని తంత్రీమార్గమున గాని, నిస్తంత్రీపద్ధతినిగాని ప్రేషణచేసి తిరిగి ధ్వనితరంగములుగా మార్చు సాధన విశేషము-టెలిఫోను ట్రాన్స్‌మిటరువలె పనిచేయునది, (colloq. abbr. *mike*), ప్రసారము చేయునప్పుడు మాట్లాడుట కుపయోగించు భాగము.

microscope, n. సూక్ష్మదర్శిని, మామూలు దృష్టికి చూడరాని సూక్ష్మపదార్థములను కటకములద్వారా పెద్దవిచేసి వాటిలోని సూక్ష్మవివరములనుగూడ ప్రదర్శించు సాధనము.

microscopic, a. సూక్ష్మదర్శనికి సంబంధించిన; ~**AL** a.; సూక్ష్మాతి సూక్ష్మమైన, సూక్ష్మదర్శిని సహాయము లేక కనబడని అంశములు. ~**alLY**[2] adv.

microscopy, n. సూక్ష్మదర్శినిని ఉపయోగించు విధానము. ~**IST** n.

micturition, n. వెంటవెంటనే మూత్రవిసర్జన చేయవలెనను ప్రవృత్తి; (improp.) అతిగా మూత్రవిసర్జనచేయుట.

mid[1], a. (sup. *most*). మధ్యతమమైన, మధ్యభాగము; (*in* ~ *air*, వాయుమండలము నడిమిభాగమున; ~*career*, ఉద్యోగ కాలమున; ~ *Channel*, కాలువ; ~*course*, ప్రవాహము; ~*stream*, వాహిని; ~*winter*, శీతకాలము మొ. పదములకు ముందును ఇట్లే వాడదగును; *from*, *to* వంటివానితోను వాడవచ్చును, as *from* ~ *June to* ~ *August*, జూన్‌నెల మధ్యనుండి ఆగస్టు మధ్యవరకు; పదబంధములలో *a* ~ *winter day*, శీతకాలపు నడిమిదినము), నగటు, నగము అను అర్థమిచ్చు పదబంధములలో, ~ *iron*, గోల్ఫులోవాడు ఇనుము; ~*rib*, ఆకునడుమ ఉండు ఈనె; ~ *way* adv. = దూరములో రెండు స్థానములకు నడిమిప్రదేశము; ~-WING.

mid[2], prep. (poet.). = AMID.

midday, n. మధ్యాహ్నము (తరుచు విశేషణ స్థానము.)

midden, n. పేడకుప్ప; *kitchen* ~, గుల్లలు, ఎముకలు మొ. వానితో కూడిన చరిత్ర పూర్వయుగమునాటి చెత్తకుప్ప.

middle[1], a. (not pred.; rare sup. ~ *most*) & n. **1.** (ఒక గుంపులోని వస్తువుకు) ఇరుప్రక్కలను సమానసంఖ్య వస్తువులున్నది, అంతములనుండి సమాన దూరములోనుండు స్థానము, శ్రేణిలో లేదా నాణ్యము మొ. వానిలో మధ్యరకమునకు చెందినది; ~ *course*, *way*, రెండు అతివాదముల నడుమ రాజీమార్గము, సమాధానపద్ధతి; (gram.) ముఖ్యముగా గ్రీకుభాషలో కర్త్రర్థకరూపములో ఉండియు కర్మార్థమును బోధించుచునే కర్త్రర్థమును, అర్థఆత్మార్థమును నిలుపుకొను క్రియలకు వర్తించునది; *M*~ ENGLISH; ~*age*, యౌవనమునకును, వార్ధకమునకును మధ్యఉండు దశ; ~-*aged*, అట్టి వయస్సుకల; *the M*~ *Ages*, సుమారు క్రీ.శ. 1000-1400 కాని విస్తృతార్థములో క్రీ.శ. 600-1500 కాని); || ~ *article*, వారపత్రిక లలోగాని ఇతర సామయిక రచనలలోగాని ప్రకటింపబడు చిన్న సారస్వత వ్యాసము, రాజకీయ వ్యాసములకును పుస్తకసమీక్షలకును నడుమ ప్రకటితమగునది; (often attrib., ~-*class*, సంఘములో ఉన్నత తరగతులకును సాధారణశ్రేణి జనులకును నడుమనుండు వర్గము); *M*~ EAST, మధ్యప్రాచ్యము; ~ (second) *finger*, మధ్యవ్రేలు, (రెండవది); *M*~ *Kingdom*, చీనాకు వర్తించును (Honan రాష్ట్రమునకు వాడెడివారు, ఇది దేశ మధ్యమందుండి స్వతంత్రప్రతిపత్తి కలిగిఉండెను); ~ *life*, జీవితపు నడిమిభాగము, నడిమివయస్సు; *in the* ~ *of*, ఒకపని మధ్యలో, అది జరుగుచుండగా; (log.) ~ *term*, ఉభయ వాదములకును సమానముగా వర్తించు పదము; *principle of excluded* ~, (భావమునకును, అభావమునకును మధ్యస్థమగు తత్త్వము లేదను సూత్రము); ~*man*, ఉత్పత్తిదారునుండి వినియోగదారునివరకు వస్తువు మార్పిడిలో ప్రమేయముగల వ్యాపారవర్గములోని వ్యక్తి;

~ *passage*, పశ్చిమాఫ్రికా-పశ్చిమఇండియా దీవులనడుమ సముద్రయానము, (బానిస వ్యాపారమునకు సంబంధించిన పదము); ~ *watch*, అర్ధరాత్రినుండి 4 గంటల వరకు నడుచు పహరా (పారా). 2. n. ~ point, నడుములోని మధ్యస్థానము లేదా బిందువు; ~voice; || ~article అనియు మాటలు కలవు.

middle², v.t. (Footb.) ఫుట్ బాల్ ఆటలో బంతిని ఒక పక్షమునుండి రంగము మధ్యకు అనగా గోలుకు ఎదురుగా పెట్టునట్లు తన్ను; (crick.) బ్యాటు మధ్యభాగముతో (బంతిని) కొట్టు; (techn.) నడిమిస్థానమున ఉంచు; (naut.) మధ్యకు మడతపెట్టు.

middling, a. & adv. 1. (Commerc., సరకు లకు సంబంధించి) మూడు శ్రేణులుగా విభజించిన వస్తు సంచయములో మధ్యశ్రేణి వస్తువు; ~s n. pl. (మెత్తదనములో మధ్య రకమైన పిండి లేదా సన్నబారు); సగటుగా మంచిది; పూర్తిగా కాదనుట; రెండవరకము; (colloq.) (ఆరోగ్యము విషయములో) ఒక మోస్తరుగా బాగుండు,as *I am only* ~. 2. adv. సామాన్యముగా, సాధారణముగా, ~ *good, fast*, ఒక మోస్తరు మంచిగా, వేగముగా.

middy. n. See MIDSHIP.

midge, n. దోమల మాదిరి కీటకముల రకములు; పొట్టివాడు, పురుగుజ్జువాడు.

midget, n. మిక్కిలి మరుగుజ్జు, వేడుకకొరకు ప్రదర్శించిన అట్టి మనిషి; క్షుద్రవస్తువు.

midinette, n. పారిసు నగరము దుకాణపు పడుచు, అమ్మకముచేయు బాలిక (ముఖ్యముగ స్త్రీల హాట్లు తయారుచేయు వర్తకురాలికి సహాయముచేయు యువతి). [F]

midland, n. & a. 1. దేశ మధ్యభాగము; (pl.) ఇంగ్లండులోని దేశ మధ్యగతమైన జిల్లాలు. 2. adj. Of, in, the ~ or ~s.

midnight, n. అర్ధరాత్రము; 12 గంటల సమయము; కటిక చీకటి, సాంద్రతమము (తరచు attrib. గా).

midrash, n. (pl. ~*im*). హీబ్రూ పవిత్ర గ్రంథముల మీద ప్రాచీన యూదులు వ్రాసిన వ్యాఖ్యానములు. [Heb.]

midriff, n. డయాఫ్రమ్, రొమ్మును ఉదరమును వేరుచేయు మాంసపు పొర.

midship, n. ఓడ లేదా పడవ మధ్యభాగము; ~*man* abbr. *middy* — నాయక సేవిలాకు వాడరు), నేవల్ కేడట్‌కును సబ్-లెఫ్టినెంటుకును మధ్యశ్రేణి; ~*s*, ఓడలమధ్య.

midst, n., adv., & prep. *In the* ~ *of*, దాని మధ్యలో, అంతటను, వెనువెంటది జరుగుచుండగనే మరొకటి ఆరంభించుట; *in our, your*, ~, మనమధ్య, మీ నడుమ; (adv., పదబంధములలో మాత్రము) *first*, ~, & *last*, మొదలు, నడిమి, తుది.

midsummer, n. వేసవిలోని సంక్రమణ సమయమున, జూన్ 21 ప్రాంతము; *M~day*, జూన్ 24; ~ *madness*. గడ్డుస్థితికి చేరిన ఉన్మాదము, ఉన్మాద పరాకాష్ఠ.

midwife, n. (pl. -*wives*). కానుపు సమయములో ఇతర స్త్రీలకు తోడ్పడు స్త్రీ, మంత్రసాని. **midwifERY(2)** n., ప్రసూతిశాస్త్రము.

mien, n. (literary). ఆకారము, రూపురేఖలు, ముఖవైఖరి, ముఖకవళిక, వ్యక్తి స్వభావము, ధోరణి దీనిచే సూచితములు కావచ్చును.

miff, n., & v.i. & t. (colloq.). చిన్న కలహము, పేచీ; చీటికి మాటికి తప్పుపట్టుకొను; (v.t.) ఆగ్రహము తెప్పించు, కోపగింపజేయు.

might, n. మహోన్నతమైన (శారీరక, లేదా మానసిక) బలము; తన ఆజ్ఞను పాటింపజేయు బల సామర్థ్యములు (opp. *right*); *with* ~ & MAIN².

might². See MAY¹.

mightly, a. & adv. 1. మిక్కిలి శక్తివంతమైన, శారీరకముగను మానసికముగను అత్యధిక బలముగల; (bibl.) ~*y works*, అద్భుతచర్యలు, అమానుషకృత్యములు; బ్రహ్మాండమైన, మహీయమైన; (colloq.) గొప్ప, విస్తారమైన; HIGH & ~*y*. 2. adv. (colloq.). చాలా, విస్తారముగా, *that is* ~*y easy*, అది చాలా సులభము. ~ILY² adv., ~INESS n.

mignon, a. చిన్నదైన, లఘుతరమైన, సుకుమారముగా ఏర్పడిన, నాజూకైన. [F]

mignonette, n. 1. సువాసన పుష్పములున్న ఒక మొక్క, ఈ పూవులకుగల బూడిద ఛాయతో కూడిన ఆకుపచ్చ రంగు. 2. lace రకములు, అందమైన వల. [F]

migraine, n. = MEGRIM (first sense).

migrate, v.i. వలసపోవు (ఒక దేశము, నగరము, శాల, గృహము నుండి) మరియొక ప్రదేశమునకు వెళ్లిపోవు; (of birds & fishes) ఆయా ఋతువులలో స్థలముమార్చు. migrANT a. & n., migrATION, migratOR, nn., migratORY a.

mikado, n. (pl. ~*s*). జపానుదేశపు చక్రవర్తి.

||**mike¹**, v.i., & n. (sl.). పని తప్పించుకొను, సోమరియగు; (n.) సోమరిపోతు (*on the* ~).

mike², n. (colloq.). మైక్రోఫోను, ధ్వనివర్ధక సాధనము. [abbr. of microphone]

mil, n. వేయి, సహస్రము, (*per*~, వేయింటికి, as *per cent*); (pharm., MILLIlitre అను పదమునకు సంక్షిప్తరూపము; తీగె మొ.వాని వ్యాసమును కొలుచుటకు ప్రమాణము 1/1000. in.

milage, n. MILEAGE అను పదమునకు రూపాంతరము.

Milanese, a. & n. (pl. same). లాంబార్డీ ముఖ్యపట్టణమైన మిలాన్ నగరమునకు చెందిన (వ్యక్తి); *the* ~, పూర్వపు సంస్థానమైన మిలానుకు చెందిన భూమి. [It.]

milch, a. (Of domestic mammals) పాలిచ్చెడు, పాలకొరకు పోషింపబడెడి; ~ *cow*, (fig.) లాభదాయకమైనది, ముఖ్యముగా డబ్బు సులభముగా వాడుకొనుటకు ఉపయోగించు వ్యక్తి.

mild, a. వ్యక్తులపట్ల సంభాషణపడు స్వభావముగల (నియమము, శిక్ష, మొ.వి) నాతి కఠినమైన, తీవ్రముకాని; (వాతావరణము) సమశీతోష్ణమైన, సులిపెచ్చని; (ఔషధము) సమపాళముగా పనిచేయు; (ఆహారము, పొగాకు వగైరా) గాఢమైన రుచులులేని, ఆస్వాదయోగ్యమైన, ఎక్కువ ఘాటులేని; (సారాయము) నాణ్యమైన (opp. to *bitter*); ~ *steel*, కార్బను మిశ్రణము తక్కువగా కలిగిఉండి పూర్తిగా పెళుసు చేయబడని స్వచ్ఛమైన గట్టి ఉక్కు. ~EN⁶ v.t. & i., ~LY² adv., ~NESS n.

mildew, n., & v.t. & i. 1. మొక్కలమీద పెరిగి వాటిని నాశనముచేయు సూక్ష్మమైన శిలీంధ్రజాతి; తేమలోవున్న కాగితము మీదను, తోళ్ళమీదను అట్లు పెరిగెడి బూజు, పాచి. 2. vb. మచ్చచేయు, మచ్చపడు. ~Y² a.

mile, n. దైర్ఘ్యమానము, పొడవుకొలుచుటకు ఒక ప్రమాణము, మైలు బ్రిటనులో ఇదిఇప్పుడు 1,760 గజములు (orig. రోమనులు నిర్ణయించుకున్న 1,000 అంగలులెక్క, సుమారు 1,618 గజముల నిడివి); *geographical, nautical*, ~, భూగోళముమీది గురువృత్త

మానములో ఒక డిగ్రీలో 6,080 అడుగులు అని British Admiralty వారు నిర్ణయించిరి; మైలుపందెము; *not 100 ~s from,* ఇక్కడికి నూరుమైళ్ళలోపు; *~stone,* మైలురాయి, (fig.) జీవితములో ముఖ్యమైనదశ, ఘట్టము, అధ్యాయము. ~AGE n.

miler, n. (colloq.). ఒక మైలు పరుగెత్తుటకు శక్తిగల మనిషి, లేదా తరిఫీదు చేయబడిన గుర్రము also in comb..as *three ~*, ఏకథాటిగా మూడుమైళ్ళు పరుగెత్తగలవాడు.

Milesian, a. & n. (joc.). ఐర్లండుదేశపు (మనిషి).

milfoil, n. ఒకజాతి మొక్క, సహస్రపర్ణి.

miliary, a. (path.). పరిమాణములో, ఆకృతిలో జొన్నగింజవలె నుండెడి, as *~ gland, tubercle,* అట్టి గ్రంథి; *~ fever,* పొంగు వ్యాధిలోవలె శరీరముపై జొన్నగింజలంత బొబ్బలతోపాటు వచ్చు జ్వరము.

milieu, n. పరిసరములు, జీవనస్థితి, సాంఘిక వాతావరణము. [F]

militant, a. యుద్ధములో నిమగ్నమైన, as *the Church ~*; పోరాడెడు (స్వభావముగల). militANCY n., ~LY² adv.

militar|ism, n. క్షాత్రభావము, సైనికునిగా జీవితము గడుపువాని ప్రవృత్తి, స్వభావము, యుద్ధమనస్కత. ~izATION n., ~IZE(3) v.t.

militarist, n. యుద్ధశాస్త్రజ్ఞుడు, క్షాత్రభావములకు లోనైనవాడు.

military, a. & n. 1. సైనికులకు సంబంధించిన, సైన్యముచే చేయబడినదానికి మాత్రము అర్హమైన, సముచితమైన; సేన, సైనికదళము; *~ band,* రణభేరీ మొ. వాద్యములు; *~ chest,* రణ లేదా సైన్యభాండారము, యుద్ధనిధి; *~ fever,* సన్నిపాత జ్వరము; *~ testament,* సైనికుని మరణవాఙ్మూలము. 2. n. (Usu. *the ~*) సైనిక సమూహము, లేదా పటాలములు, సైన్యము. militarILY adv.

militate, v.i. యుద్ధములో పాల్గొను (usu. fig.); (సంఘటనలు, సాక్ష్యము మొ. వి) (నిర్ణయమునకు విరుద్ధముగా ప్రతికూలముగా) బలవత్తరమైయుండు.

militia, n. సేన, ముఖ్యముగా పౌరసేన; పూర్వము ఇంగ్లండులో ఆయా మండలముల వారు సమకూర్చు పటాలములు, ఇది ప్రధాన సైన్యములో ఒక భాగముగ పరిగణింపబడెడిది- ఇది నిర్బంధ సైన్యము కాక స్వేచ్ఛా సంఘటితమైనది, సాధారణముగా వాలంటరీ బలము; || 1939 లో బ్రిటనులో నిర్బంధముగా ఏర్పాటైన సైన్యము; *~man,* వాలంటరీ సైన్యములోని వ్యక్తి.

milk¹, n. 1. పాలు, క్షీరము, క్షీరదములైన ఆడ జంతువులు సంతాన పోషణకై స్రవించు నిష్ప్రకాశమైన తెల్లని ద్రవము; (fig.) *~ for babes,* మిక్కిలి ప్రాథమికమైన వాఙ్మయము, సిద్ధాంతము మొ., opp. to *strong meat*; CONDENSED*d ~*; *~ & honey,* భోగ్యవస్తు సమృద్ధి, ధనధాన్యసమృద్ధి; *~ of human kindness,* మానవ సహజమైన కారుణ్యము, *no use crying over spilt ~,* గడచిన దానికి వగచి ప్రయోజనము లేదు, గతజలసేతుబంధనము; ~-like juice of plants, మూలికలు, ఓషధులనుండి తీయబడిన పాలవంటి పదార్థము; *~ of almonds,* బాదముపాలు. 2. *~-&-water,* దుర్బలమైనది, కపటముతోకూడినది అగు ప్రసంగము, లేదా చిత్తవృత్తి; *~-bar,* పాలనుండి తీసిన సారాయి. (ఆల్కహాలు కలవని, ఇతర పదార్థములు, ఐస్ క్రీము మొ. అమ్మెడు దుకాణము); *~-crust,* పిల్లలకు వచ్చు ఒక చర్మవ్యాధి; *~fever,* బిడ్డపుట్టిన తరువాత తల్లులకు వచ్చు పాలజ్వరము; *~-leg,* ప్రసూతి తరువాత వచ్చు కాళ్లవాపు; || *~-float,* పాలు సరఫరా చేయుటకు వాడెడు చిన్న బండి; *~maid,* ఆవుల మందలలో పాలు పితికెడి, లేదా పనిచేసెడి యువతి; *~man,* పాలు అమ్మువాడు; *~-powder,* నీరు తీసివేసి పొడిచేసిన పాలు, పాలపొడి; *~sop,* పౌరుషములేని మనిషి, లేదా యువకుడు; *~-tooth,* పిల్లల పాలపండ్లు; *~weed,* పాలవంటి రసికారు అడవిమొక్క; *~wort,* పాల ఉత్పత్తిని పెంచునని భావింపబడెడి మైదానపు మొక్క, పచ్చగడ్డి, బీమమొక్క.

milk², v.t. (ఆవు, గొర్రె, మేక మొ. వాని) పాలు పితుకు; *~ the ram or bull* (పొట్టేలును ఎద్దును పితుకునట్లు - అనగా నిష్ప్రయోజనమైన వ్యాపారములో ప్రవేశించు): ఒక వ్యక్తినుండి ధనము గుంజు, వాని దౌర్బల్యమును స్వార్థమున కుపయోగించు; (sl.) తంతి వార్తాతీగలనుండి సందేశమును దొంగతనముగా తెలుసుకొను,పాము మొ.వానినుండి రసిని, లేదా గరళమును పిండు.

milk|y, a. పాలసంబంధమైన; పాలవంటి, పాలలో కలిసిన, (ద్రవము) మడ్డిగాఉన్న, తేటగాలేని; నీరసమైన, దుర్బలమైన; *M~y Way,* పాలపుంత, ఉజ్జ్వల కాంతిగల అసంఖ్యాక తారాగణము. ~iNESS n.

mill¹, n. ధాన్యము మరపట్టుటకు యంత్రములు అమర్చిన భవనము, మిల్లు; *water~,* నీటి శక్తితో నడుచు మర; *wind~,* గాలి శక్తితో నడుచు యంత్రము. *put, go, through the ~,* శిక్షణపొందు, తర్ఫీదుపొందు, అనుభవము సంపాదించు; *the ~s of God grind slowly,* పాపమునకు శిక్ష తరచు ఆలస్యముగా లభించును. 2. ధాన్యము దంచుటకు ఉపయోగించు యంత్రసాధనము, ఏదైన ఘనపదార్థమును పిండిగాగాని ముద్దగాగాని చేయు యంత్రము (కాఫీ పెప్పరు, కాగితమువంటివి). 3. వస్త్రోత్పాదనకు యంత్రము లమర్చిన భవనము, లేదా యంత్రము; *saw, cotton, silk, -~* రంపపు మిల్లు, ప్రత్తి గిర్ని, సిల్కుమర; *~-hand,* కర్మాగారములో పనిచేయు కార్మికుడు. 4. ఘర్షణ, తగాదా. 5. *~-board,* పుస్తకాల బైండింగులో వాడెడు దళసరి అట్ట; *~-dam,* మిల్లుకు నీటి సప్లై కొరకై నదికి కట్టబడిన ఆనకట్ట; *~-pond,* మిల్లు నీరు ప్రవహించు గుంట; (*like a ~-pond,* ప్రశాంతముగాఉన్న సముద్రమును గూర్చిన ప్రయోగము), (joc.)=HERRING-*pond*, చేపలపడియ; *~-race,* మిల్లు చక్రములను త్రిప్పెడి నీటిప్రవాహము, *~-stone,* ధాన్యమును మరపట్టు రెండు గుండ్రని తిరుగలి దిమ్మలలో ఒకటి, as NETHER *~-stone, see far into a ~stone,* (usu. iron.) మిక్కిలి జాగరూకత కలిగియుండుము అనుట; *between upper & nether ~stone,* దుర్నివార్యమైన ఒత్తిడికు లోనగుట; *~stone grit,* కఠినమైన ఇసుకరాయి, అట్టి స్థైర్యము; *~-wheel,* నీటిసహాయముతో మరలను త్రిప్పు చక్రము; *~wright,* యంత్రశాలల నమూనాలు గీయువాడు, లేదా వాటిని నిర్మించువాడు.

mill², v.t. & i. బట్టను దళసరిగా చేయు; ధాన్యమును మరపట్టి బియ్యముచేయు, పిండి తయారుచేయు; నాణెముల అంచులను గొగ్గులుగా చేయు; chocolate ను నురుగు వచ్చునట్లు గిలకొట్టు; (మనిషిని) కొట్టు, కలహించు; (పశువులు, మనుష్యులు) మిల్లువలె గిరగిర తిరుగు; *~ing machine,* లోహపు రేకులపై గాడులు,సొట్టలుచేయు యంత్రము.

*mill³, n. డాలరు నాణెములో 1/1000 వంతు; లెక్కలోకి రాదగిన సొమ్ము.

millenarian, a. & n. వేయి సంవత్సరములకు సంబంధించినట్టి(ది), యుగములకు సంబంధించిన(ది), (కృత)యుగ సిద్ధాంతమును నమ్మెడు (వ్యక్తి). ~ISM n.

millenary, a. & n. వెయ్యి సంవత్సరముల కాలము; స్వర్ణయుగము రాగలదని విశ్వసించు పురుషుడు.

millennium, n. సహస్రాబ్ది కాలము, (ముఖ్యముగా) ఏసుక్రీస్తు సశరీరముగా భూమిపై పరిపాలనచేయు యుగము, (fig.) భూమిమీద సుపరిపాలనము, మహానందము, సర్వసమృద్ధి చెల్లుబడియగునని భావింపబడెడి కాలము ~AL a.

millepede, milli-, n. రోకలిబండ, సహస్రపాది యైన పురుగుల జాతి — ఈ పురుగుల కాళ్లు జతలుజతలుగా ఏర్పడియుండును: ఎండ్రకాయ జాతి పురుగు, చిప్పవంటి వెన్నుకల కీటకజాతి.

miller, n. ధాన్యపుమర యజమాని, పవులుదారు, మిల్లులు నడుపువాడు; తెల్లని లేదా తెల్లని పొడిగలిగిన పురుగు, కుమ్మరిపురుగు; ~'s thumb, ఒకరకము చేపజాతి.

millesimal, a. & n. వేయవవంతు, సహస్రాంశములుగల.

millet, n. ఇండియాలో పెరిగెడు జొన్న మొక్క; జొన్నగింజ; ~-grass, చొప్ప. అందముగా సీటారుగా పెరిగెడు గడ్డి.

milli-, comb. form of L *mille* వేయి, సహస్రము = వేయవభాగము (in metric system), ~*gramme*, ~*litre*, ~*metre*.

|| milliard, n. నూరుకోట్లు.

milliner, n. స్త్రీల శిరోవేష్టనములను, టోపీలను తయారుచేయు వ్యక్తి (సాధారణముగా స్త్రీ); *man* ~*er*, (fig.) ఆకున పోకను పొందని పనులు చేయువాడు. ~ERY(1) n.

million, n. & a. పదిలక్షల వస్తువులు; a ~ pounds or *dollars, పదిలక్షల పౌండ్లు, *డాలర్లు; *the* ~, జనాభాలోని అత్యధిక సంఖ్య. ~FOLD a. & adv., ~TH² a. & n.

millionaire, n. పదిలక్షల పౌండ్ల, డాలర్ల, రూపాయల ధనముకలవాడు, చాల సంపన్నుడు.

millipede. See MILLEPEDE.

Mills bomb, n. కోడిగుడ్డువన్న చేతిబాంబు.

milor(d), n. ఇంగ్లాండులోని ఐశ్వర్యవంతుడగు ఆంగ్లేయునిగూర్చి ఫ్రెంచివారు వాడెడు పదము.

milreis, n. పూర్వము పోర్చుగీసువారు వాడుచుండిన బంగారునాణెము.

milt, n., & v.t. సస్తనజాతి జంతువుల ప్లీహము; వెన్నెముకగల ఇతర జంతువులలో అట్టి పోలికగల అంగము మగచేప రజస్సు. 2. v.t. (ఆడుచేప రజస్సును) గర్భము ధరింపజేయు.

milter, n. ఋతుకాలములో మగచేప.

Miltonic, a. మిల్టను కవి (శైలి)కి సంబంధించిన. MiltonIAL a.

mime, n., & v.i. 1. (Gk or Rom. ant.) వెక్కిరింపు, అనుకరణముతో కూడిన ఒక హాస్యనాటిక; ఇట్టి నాటకములో నటుడు; మూగనాటకములో ఆటగాడు, హాస్యగాడు. 2. v.i. ఒకరిని పరిహాసముగా అనుకరించుచు (సాధారణముగా మూగగా) నటించు.

mimeograph, n., & v.t. లిఖితములైన నూనెకాగితములను (stencils) పట్టియుంచి నకళ్ళు తీయుటకు ఉపయోగించు సాధనము.

mimesis, n. (biol.). ఒక జంతువునకు మరొక జంతువునకు, లేదా ఒక జంతువునకు, ఒక జడ వస్తువునకు బాహ్యరూపములో గల గాఢ సామ్యము.

mimetic, a. అనుకరణకు సంబంధించిన, అలవాటుపడిన. ~ICALLY adv.

mimic¹, a. & n. 1. అనుకరించెడి, అనుకరించునట్టి(ది), అనుకరణమైన (opp. *to real*). 2. n. నవ్వుపుట్టించునట్లు అనుకరించుటలో నిపుణుడు.

mimic², v.t. (~*ked*, ~*king*). (వ్యక్తిని, పద్ధతిని) అనుకరించి అపహాస్యముచేయు; ప్రత్యక్షముగా దానివలె అనుకరించు; (వస్తువులు) ఒకదానితో ఒకటి పోలియుండు.

mimicry, n. అనుకరించుట, మరొకదానిని అనుకరించునది; (zool.) = MIMESIS.

miminy-piminy, a. అమితమగు నాజూకుతనముగల, అతిపొగసైన, లేదా మెరుగులు దేరిన.

mimosa, n. (అత్తపత్తి మొక్క జాతికిచెందిన) ద్విదళబీజ సస్యజాతి.

mimulus, n. పూలుపూచెడి ఒకరకపు మొక్కల జాతులు (including monkey flower).

mina¹, n. (pl. -*ae*). పూర్వకాలపు గ్రీకు నాణెము, ఈజిప్టు గ్రీకుదేశములలో ప్రాచీన కాలపు తూకము (సుమారు ఒక పౌను).

mina², n. గోరువంక, తూర్పుదేశములలోని passerine అను పక్షి.

minacious, a. భయపెట్టునట్టి. ~LY² adv. minACITY n.

||minar, n. దీపపుస్తంభము; చిన్న గోపురము. [Arab.]

minaret, n. మసీదులోని చిన్న గోపురము-ఇచ్చటినుండి muezzin అను మసీదు ఉద్యోగి మహమ్మదీయులను ప్రార్థననిమిత్తము ఆహ్వానించును [Arab.]

minatory, a. భయపెట్టునట్టి, భయపెట్టెడు.

mince¹, n. చిన్నచిన్న ముక్కలు చేయబడిన మాంసము; ~*meat*, చక్కెర, ఆపిలుపండ్లు, ద్రాక్షపళ్లు,సన్నని మాంసపుముక్కలు కలిపి చేసిన మిశ్రణము; ~*pie*, పై వస్తువులన్నియు పూరణముగా లోపలుంచి తయారుచేసిన గుండ్రని చిన్న భక్ష్యము; *make* ~*meat of*, (వ్యక్తిని, వాదమును) నాశనము చేయు, ఛిన్నభిన్నము చేయు.

mince², v.t. & i. (మాంసము మొ. వానిని) సన్నని ముక్కలుగచేయు; (usu. w. negative) ~ *matters*, ఇతరులను ఖండించునప్పుడు తన భావములను మర్యాదగ ప్రకటించు; (తన మాటలను లేదా సంభాషణను) హద్దుమీరనీయకుండు; నడకలో, సంభాషణలో అసహజమగు నాజూకుతనము చూపు. mincingLY² adv.

|| Mincing Lane, n. తేయాకు మొ. దిగుమతి సరకుల టోకు వ్యాపారము(నకు ప్రయోగము). [లండన్‌లో ఒక వీధి].

mind¹, n. 1. జ్ఞాపకము as *have* or *keep in* ~, మనస్సులో ఉంచుకో; *bring* or *call to* ~, జ్ఞాపకముంచుకో; *go* or *pass out of* ~, మరచిపోవు, విస్మరించు; TIME¹ *out of* ~, స్మృతిపథములోలేని కాలము. 2. విస్పష్టముగ తన భావము తెల్పుట, *speak* one's ~, *tell* (person) one's ~, తోచిన మాట చెప్పివేయు, *give* him *a piece of* one's ~, ఆక్షేపించు. 3. *Be of* (person's) ~, (అతని) అభిప్రాయముతో ఏకీభవించు; *to my* ~, నా అభిప్రాయములో, నా మనస్సుకు, *be of a* or *one* ~, అంగీకరించు; *know* one's *own* ~, ఒక అభిప్రాయము ఏర్పరుచుకొని దానికి కట్టుబడియుండు; *make up* one's ~, నిర్ధారణ చేసికొను, నిశ్చయించుకొను (*the crop is ruined, we must make up our* ~*s to that*, పంట పాడైనది, మనస్సు గట్టి చేసికొని నష్టమును భరించుటకు సిద్ధపడ

వలెను); *change* one's ~, అభిప్రాయము మార్చుకొను. *have a good* or *great* ~, ఒక పని చేయవలెనని గట్టి సంకల్పము కలిగి యుండు; *half a* ~, ఒక పని చేయుటకు ఉత్సహించు, లేదా ఉద్దేశముకలిగియుండు; *be in two* ~*s*, ముందు వెనుకలు ఆడు, అనిశ్చయముగా ఉండు; MONTH'S ~. 4. ఆలోచనలు కోర్కెలు ఒకవైపున లగ్నముచేయుట, as *set* one's ~ *on*, ఒక విషయమును సాధింపవలెనని కాంక్షించు; *give* one's ~, ఒక పనిపై తన దృష్టిని లగ్నముచేయు; *to* one's ~, తన ఉద్దేశము ప్రకారము. 5 ఆలోచించు విధము, లేదా భావించు విధము, as *frame, state, of* ~, మనస్సు యొక్క స్థితిగతులు. 6. జ్ఞానము లేదా ఎరుక, ఆలోచన, ఇచ్ఛ, భావన- వీటి ఉనికి. స్థానము. 7. ఆత్మ, opp. *to body*; ~*'s eye*, మనోనేత్రము. అంతర్దృష్టి, మానసిక చదువు. 8. మానసిక లక్షణములుగల వ్యక్తి. 9. నిశ్చయము, భావోద్రేకములకు భిన్నమగు మానసిక శక్తులు, ఆలోచనా శక్తి, ~LESS a. 10. ABSENCE, PRESENCE, *of* ~; ~*-stuff* (philos.) అంతర్గతమైన మానసిక లక్షణము, బాహ్య దృష్టికి కనిపించు భౌతిక ద్రవ్యము (జడ పదార్థము) నకు ఆధారమని భావించబడి మూల వస్తువు. మనోద్రవ్యము.

mind², v.t. & i. 1. మనస్సులో ఉంచుకొను (chiefly imperat.) లక్ష్యపెట్టు, శ్రద్ధ వహించు, *never* ~ *the expense*, ఖర్చును లక్ష్యపెట్టకుము. 2. సంబంధము పెట్టుకొను, (*never* ~ imperat., తొందరపడకు! ఫరవాలేదు!). 3. (వ్యాపారము, పని మొ. వానిలో) తనను లగ్నము కావించుకొను (~ *your own business*, నీపని నీవు చూసుకో). 4. (Chiefly in neg. or quasi-neg sentences) అభ్యంతరము కలిగియుండు, as *would you* ~ *ringing ?*, గంటవాయించుటకు అభ్యంతరమున్నదా ?, *I should not* ~ *a cup of tea*, ఒక కప్పు తేనీరు అయినచో నాకు అభ్యంతరములేదు, అది నా కిష్టమే; *if you don't* ~ (నీకు అభ్యంతరము లేకపోయినచో). 5. జ్ఞాపకముంచుకొను, శ్రద్ధవహించు. 6. ~ *you* or ~ (parenth. imperat.). ఈ విషయము దయచేసి గుర్తుంచుకొనుము (*but I have no objection*, ~ *you*, నాకేమీ అభ్యంతరంలేదు, గుర్తుంచుకో; *now* ~, *not a word till I give the signal*, గుర్తుంచుకో, నేను అంగీకారము తెలుపువరకు ఎవ్వరికి ఒక్కమాట చెప్పవద్దు); (sl.) ~ *your eye*, కన్నువేసి ఉంచు, శ్రద్ధగ గమనించు; ~ one's *P's & Q's*, తాను అనునట్టి మాటలు, నడవడిగూర్చి శ్రద్ధవహించు. 7. జాగ్రత్తపడు, as ~ *the step*, ఇంకా ఒక మెట్టు ఉన్నదని జ్ఞాపకముంచుకో, జాగ్రత్తపడు!. 8. బాధ్యత వహించు, పూచీపడు. ~ER¹ n., machine-~er, యంత్రమునుగూర్చి శ్రద్ధవహించు వాడు.

minded, a. చేయుట కిచ్ఛగల, మనస్సుగల, *high*, *small*, -~ [-ED²], ఉదాత్తమగు, (లేదా) సంకుచితమగు మనస్సుగల.

mindful, a. ఆలోచనగల, శ్రద్ధగల. ~LY² adv., ~NESS n.

mine¹, n. 1. గనిలోహములు, బొగ్గు ఉప్పు మొ. వానికొరకై భూమిని త్రవ్వుట, (fig.) (ఒక విషయమునుగూర్చి భోగట్టా మొ.వి) పుష్కలముగ దొరుకు తావు, ముడిఖనిజము లభించు తావు. 2. (Mil. etc.) భూగర్భములోని మెట్ల వరుస - ఇచ్చట కోటగోడలు మొ.వానిని పడగొట్టుటకై ప్రేలుడు పదార్థములు వగైరాలు చేర్చి ఉంచబడును, (పూర్వము) ముట్టడి వేయబడిన కోటగోడల అడుగుభాగమున త్రవ్వబడిన సొరంగము; శత్రుసైనికులను, వారి వస్తుసామగ్రి మొ.వానిని నాశనము చేయుటకై భూమిలోపలకాని, భూమిమీద కాని ప్రేలుడుమందు నింపిఉంచెడి పాత్ర, శత్రువుల ఓడలను నాశనము చేయుటకు, లేదా నిరోధించుటకు నీటిమీదకాని, నీటిలోపల కాని నిల్పి యుంచబడిన మందుగని; ACOUSTIC, MAGNETIC, ~; ~*field*. ప్రేలుడు పదార్థములు పరుపబడిన భూభాగము లేదా జలభాగము; ~*layer*, బాంబులను నిక్షేపించునట్టి ఓడ, లేదా విమానము; ~*sweeper* సముద్రము నీటిపైనగాని, నీటిలోపలకాని నెలకొనియున్న మందుగనులను తొలగించునట్టి ఓడ; ~*thrower*, బాంబులను విసరెడి యంత్రము.

mine², v.t & i. సొరంగము త్రవ్వు. రంధ్రము చేయు, భూగర్భములో సొరంగముచేయు; (fig.) బలము క్షీణింపజేయు; (mil. etc.) మందుగనులు వగైరా స్థాపించు; భూమినుండి ధాతువులు, ముడిలోహములు తీయు minING¹(1) n., *coal*, *gold*. *-mining*, బొగ్గు, బంగారు, గనుల త్రవ్వకము; *mining engineer*, గనుల త్రవ్వకము తెలిసిన ఇంజనీరు.

mine³, poss. pron. & a. MY అను దాని పర్యాయముగా వచ్చునది; *it is* ~, అది నాది; *I have lost* ~, నా వస్తువును పోగొట్టుకున్నాను; *me &* ~, నా బంధువులు, నావాళ్లు; *is a friend of* ~, అతడు నా మిత్రుడు; (arch., poet.) ~ *eyes*, నా కండ్లు

miner, n. గనులలో పనిచేయువాడు, మందుగనులను పాతు సైనికుడు; SAPPERS & ~*s*.

mineral, a. & n. గనినుండి తీసిన (పదార్థము), ఖనిజము; నిరింద్రియ పదార్థములలో ఒక తెగ లేదా రకము; ~ KINGDOM, ధాతు ప్రపంచము; ~ *water*, (ఖనిజపదార్థములు కలిసియుండెడి) భూగర్భములోని నీరు, ఖనిజజలము – కృత్రిమముగా తయారుచేయబడిన అట్టినీరు || esp in pl.)సో డానీరు, ginger-beer మొ.వి; ~ WOOL, కృత్రిమమైన ఉన్ని. ~izATION n., ~IZE(3) v.t. & i.

miner|alogy, n. ధాతువులకు సంబంధించిన శాస్త్రము. ~alogICAL a., ~alogical-LY² adv., ~alogIST n.

Minerva, n. వివేకమునకధిష్ఠాత్రియైన రోమను దేవత; ~ *press*, లండనులో ఒక ముద్రాక్షరశాల, ఇచ్చట ముద్రింపబడిన అతి ఆవేశముతో కూడిన నవలలు. [L]

miniver, -iver, n. కర్మకాండలకు ధరించు దుస్తులకు వాడెడు ఒక రకపు జంతుచర్మము.

mingle, v.t. & i. కలియు, కలుపు; ~ *their* etc. *tears*, కలిసి రోదనము చేయు; ~ *with*, కలిసి సంచరించు.

|| **mingy**, a. (colloq.). నీచమైన, లోభియైన, పిసినారితనముగల.

miniate, v.t. కుంకుమ లేదా సింధూరము పూయు; (వ్రాతపనిని) చిత్రములతో అలంకరించు.

miniature, n. & a., & v.t. 1. అలంకృతమైన వ్రాతప్రతిలోని చిత్రము; (సాధారణముగా దంతముపైనగాని, ఒకరకపు సన్నని తోలుపైనగాని) అన్ని వివరములతో చిత్రితమైన చిన్నసైజు చిత్రము, అట్టి చిత్రలేఖనము, as *portrait in* ~, సూక్ష్మరూపమునను్న చిత్రము; చిన్నది చేయబడిన చిత్రము; *in* ~, చిన్నపరిమాణములో. 2. adj. చిన్న పరిమాణములో ప్రదర్శింపబడిన; 3. v.t సూక్ష్మముగా చిన్నసైజులో చిత్రించు. miniaturIST n.

minicab, n. చిన్న టాక్సీ (అద్దెకారు).

minify, v.t. సహజముగ ఉన్నదానికంటె చిన్నదిగ, తక్కువ ప్రాముఖ్యముకలదిగ చూపు, పరిమాణములోకాని, ప్రాముఖ్యములోకాని తక్కువగచేయు.

minikin, n. & a. హ్రస్వ(ప్రాణి); క్షుద్ర (ప్రాణి). అసహజమైన, సంభాషణలో కృత్రిమ మర్యాదను పాటించెడి. [Du]

minim, n. (Mus.) SEMIbreve లో సగము విలువగల స్వరము; కలముతో ఒక్కసారిగ దిగువకు గీయబడిన గీత; మిక్కిలి చిన్న పరిమాణము ప్రాముఖ్యముగల ప్రాణి; డ్రాము ద్రవములో 60వ వంతు.

minimal, a. అతిసూక్ష్మమైన; అతిస్వల్పమైన, కనిష్ఠ.

minimalist, n. శాశ్వతికముగ రాజీకొరకు మిక్కిలి తక్కువ (షరతులకు) అంగీకరించువాడు. (opp. MAXIMALIST).

minimiz|e, -is|e, v.t. మిక్కిలి తక్కువ మొత్తమునకుగాని, స్థాయికిగాని తగ్గించు, లేదా అట్లు విలువను నిర్ణయించు. ~ATION n.

minimum, n. (pl. *-ima*), & a. నిర్ణయింపదగిన అతిస్వల్ప మొత్తము, ప్రమాణము, కనిష్ఠసంఖ్య; ~ *thermometer* (ఒక నిర్ణీత సమయములోగల కనిష్ఠ ఉష్ణోగ్రతను తనంతతాను సూచించు కనిష్ఠ ఉష్ణమాపకము); ~ *wage*, కనిష్ఠవేతనము, మిక్కిలి తక్కువకూలి; (adj.) మిక్కిలి తక్కువయైన, స్వల్పమైన.

‖ **minimus,** a. (In schools) ఒక పేరుగల వారిలో మిక్కిలి చిన్నవాడైన, as *Jones* ~, అందరిలో మిక్కిలి చిన్నవాడైన జోన్సు. [L]

minion, n. ప్రీతిపాత్రమైన శిశువు, సేవకుడు, లేదా జంతువు; (నీచార్థములో) రాజునకు ప్రీతిపాత్రుడు, శానిసి; ~*s of the law*, జైలు నౌకరులు, పోలీసులు మొ. వారు; (print.) అక్షరముయొక్క అచ్చుదిమ్మ పరిమాణము.

minish, v.t. & i. (arch.). తగ్గించు; (t. & i.) అధికారము తగ్గించు, తగ్గు.

minister¹, n. మంత్రి, అమాత్యుడు; ఒక లక్ష్యము ను ఉద్దేశ్యమును సాధించుటకై నియోగింపబడినవాడు; ప్రభుత్వములో ఒక ప్రత్యేకశాఖను నడిపించు ఉద్యోగి; PRIME~, ప్రధానమంత్రి; ఒక రాజ్యమువారిచే ఇంకొక రాజ్యమునకు ప్రతినిధిగ నియోగింపబడినవాడు; cf. AMBASSADOR; ముఖ్యముగ Presbyterian and Nonconformist మత సంఘములకు సంబంధించిన) పాదరి; ~ *general*, మతప్రచార సంఘములకు పెద్ద; *M~ of State*, ఒక శాఖాధ్యక్షునకును జూనియరు మంత్రికిని మధ్యస్థముగానుండు ఉద్యోగి.

minister², v.i. & t. ఒక మనుష్యునికికాని, ఉద్యమమునకుకాని సహాయము, లేదా సేవ చేయు; ~*ing angel* (సహాయమునిచ్చు దేవదూత); రోగులకు సేవచేయు నర్సు, దాది; సహాయముగనుండు, తోడ్పడు; (arch.) (సహాయము) ఇచ్చు, సరఫరాచేయు.

ministerial, a. శాసనములను అమలుపరచుటకు సంబంధించిన; సహాయకమైన, సాధనభూతమైన; ఒక పాదరికి, లేదా అతని ఉద్యోగమునకు సంబంధించిన; ఒక రాష్ట్రపు మంత్రికి సంబంధించిన; ప్రతిపక్షమునకు విరుద్ధముగ మంత్రివర్గమును సమర్థించునట్టి. ~IST n., ~LY² adv.

ministration, n. ముఖ్యముగ మతవిషయములలో సహాయపడుట, సేవచేయుట, సహాయము అందజేయుట. ministrANT a. & n., ministratIVE a.

ministry, n సహాయపడుట; ప్రభుత్వ మంత్రుల, లేదా పాదరీల సమూహము; మతాధికారుల వృత్తి; ప్రభుత్వశాఖ, as *M~ of Agriculture, Fisheries, and Food, of Aviation, of Defence*, etc.

minium, n. సిందూరము; ఇంగిలీకము. [L]

miniver. See MINEVER.

mink, n. (అడవిపిల్లివంటి) ఒక ఉభయచరము; దాని చర్మము. [Sw]

minnesinger, n. జర్మనీదేశపు భావకవి, గాయకుడు. (12-14 శ.)

Minnie, n. (army sl.). సైనికులు దాగెడు కందకముపై విసరు చేతిబాంబు.

minnow, n. చిన్న మంచినీటి చేప, (loosely) అట్టి చేపల తెగలు (esp. stickleback); *Triton among the ~s*, ఇతరుల అల్పత్వము వలన తాను ఘనుడుగ కనిపించువాడు (చెట్టులేనిచోట ఆముదపు చెట్టువలె).

Minoan, a. (archaeol.). క్రీటు నాగరికతకు సంబంధించిన (క్రీ.పూ. 3000-1500) Minos అను రాజు పాలించుటవలన Minoan అను పేరు వచ్చినది. [Gk *Minos*]

minor, a. & n. 1. తక్కువయైన(ది), అల్పమైనట్టి(ది), అప్రధానమైనట్టి(ది), అముఖ్యమైన(ది), as ~ PROPHET*s*, అముఖ్యులగు మతప్రవక్తలు; ~ *canon*, ఒక చర్చిలోని నిత్యపూజా దినములో సహాయపడు పాదరీలు. వీరు ఆ చర్చికి చెందిన సామాన్య మతసభలో (chapter) సభ్యులుగ నుండరు - ఇతరులతో పోల్చినప్పుడు అముఖ్యులు; ~ *poet*, తక్కువ స్థాయి కవి; (log.) ~ *term*, ఘంటాపథముగ చేయబడిన ప్రతిపాదన వాక్యముల పర్యవసానమునందలి యంశము, subject of conclusion of categorical syllogism, ~ *premiss*, (ఈ యంశము గల భాగము); (mus.) ~ *interval*, see MAJOR², ~ *key* (in which scale has ~ third), (fig.) *conversation in a ~ key*, విషాదభరితమైన సంభాషణ; ~ *suit* (bridge), పేకలో హైముందు కళావరు రంగులు; (in schools) *Jones ~*, (చిన్నవాడు). 2. n. St Francis వర్గమునకు, లేదా మతమునకు చెందిన ఒక సన్యాసి; ~ term or premiss, తర్కశాస్త్రములోని ఒక సంకేతపదము; యుక్తవయస్కుడు కానివాడు.

Minorca, n. (మధ్యధరా సముద్రమునందలి) Balearic దీవులలో ఒకటి; ~ *(fowl)*, స్పెయిన్నుండి దిగుమతియైన ఒక నల్లని కోడి. [Sp.]

minority, n. అప్రాప్తవయస్కత, ఆ వయస్సు; తక్కువ సంఖ్య, చిన్నభాగము, ముఖ్యముగా బహుళ సంఖ్యాకుల పక్షమునకు విరుద్ధముగ వోటువేయు అల్పసంఖ్యాకుల పక్షమువారు; అట్లు వేయబడిన వోట్లు.

Minotaur, n. *The ~*, (Gk) పౌరాణిక గాథలలో సగము వృషభాకృతి సగము మానవాకృతి కలిగి నరమాంసము భక్షించునని వర్ణింపబడిన రాక్షసుడు.

minster, n. ఒక క్రైస్తవ మఠమునకు సంబంధముగల చర్చి; కొన్ని ముఖ్యమైన పెద్ద క్రైస్తవ దేవాలయముల కొసంగబడెడి పేరు.

minstrel, n. మధ్యయుగపు గాయకుడు, లేదా సంగీత విద్వాంసుడు (తాను వ్రాసిన కవితనే గానము చేసెడివాడు); (hist.) తన పోషకులైనవారిని సంగీత, హాస్యములచే ఆనందింపజేయువాడు; (pl.) ముఖములకు నల్లరంగు పూసికొని పాటలు పాడుచు తిరుగుచు ప్రజాసామాన్యమునకు ఆనందము చేకూర్చెడివారు (వీరు బహుళః నీగ్రోజాతివారు కావచ్చును).

minstrelsy, n అట్టి (పైన పేర్కొన్న) గాయకుల కళ, ఆ గాయకులు, వారి కవిత.

mint¹, n. నాణెములు ముద్రించు చోటు, టంకశాల – ఇది సాధారణముగ ప్రభుత్వము అధీనములో ఉండును; (fig.) పెద్దైన నవ

నిర్మాణమున కాధారభూతమైనది, ఉత్పత్తి స్థానము; (transf.) ~ *state, condition*, (పుస్తకములు, ముద్రణములు, తపాలాబిళ్ళలు) తాజాయైన, కళంకములేని, నిర్దుష్టమైన; పెద్ద మొత్తము ధనము; ~*-mark*, ఏ టంకసాలలో తయారుచేయబడినదో తెలియుటకై నాణెముపై వేసెడు గుర్తు; ~*-master*, టంకసాలలో నాణెముల తయారీని పర్యవేక్షించువాడు.

mint², v.t. లోహముపై ముద్రవేసి నాణెములు తయారుచేయు, (పదము, పదబంధము మొ. వానిని) క్రొత్తగ కనిపెట్టు, సృష్టించు. mintAGE (3, 4) n.

mint³, n. వంటకములలో తరచు వాడెడి ఒక సువాసనగల మొక్క (పుదీనా మొక్క); ~ *sauce*, ఆహారముగ తీసికొను ఒక ద్రవ పదార్థము – ఇందు చక్కెర, సెనగపులుసు (vinegar) చేర్చి కాల్చిన మేకపిల్ల మాంసముతో భుజింతురు, || also, with pun on *mint¹*, ధనము.

minuet, n. ఇద్దరు వ్యక్తులు త్రిగతులతో చేయునట్టి విలంబితమై గాంభీర్యముగల నాట్యము; దానికి అనుగుణమగు సంగీతము.

minus, quasi-prep. & a. మినహాయింపుతో (— మినహాయింపు గుర్తు), as *7 ~ 4 is equal to 3*; (colloq.) పోగొట్టుకొని, *he came back ~ an arm*, అతడొక చేతిని పోగొట్టుకొని తిరిగి వచ్చెను; *a* ~ (negative) *quantity*, అభావమైన రాశి, లేదా మొత్తము.

minuscule, a. & n. ఏడవ శతాబ్దిలో అభివృద్ధి కావింపబడిన ఒక కలిపివ్రాత, ఆంగ్ల వర్ణమాలలోని చిన్న అక్షరము.

minute¹, n. **1.** గంటలో 60వ భాగము, నిమిషము; (స్వల్పకాలము, క్షణము; కాలవాహినిలో ఒక స్పష్టమైన బిందువు), as *the ~ (that)*, ఆ నిమిషమున, అది జరుగగనే. **2.** (కొలతలో) కోణమందలి ఒక డిగ్రీలో 60వ వంతు. **3.** చిత్తు ముసాయిదా, నివేదిక; (pl.) సభలో కాని, సమావేశములో కాని జరిగిన కార్యకలాపముల సంగ్రహ వివరణము, అధికారికమగు నివేదిక, ఒక కార్య విధానము నవలంబింపవలెనని చేయు సిఫారసు, లేదా అధికారపూర్వకపు ఉత్తరువు; as *a Treasury ~*, ఖజానానుండి వచ్చిన ఉత్తరువు. **4.** ~*book*, (సభాకార్యక్రమమును వ్రాసియుంచెడి పుస్తకము; ~*-gun*, నిమిషమునకొకమారు ప్రేలెడు తుపాకి; ~*-hand*, గడియారములో నిమిషములు చూపు ముల్లు; *~*-man* (hist.), విప్లవకాలమునాటి అమెరికా సైనికుడు — అతడు ఒక నిమిషమున ముందుచెప్పిన చాలును, మరొకచోటికి పోవుటకు సిద్ధముగా ఉండెడివాడు; ~*-mark* (cf. SECOND-mark).

minute², v.t. ఏదైన ఒక సంఘటన యథార్థ కాలము కన్గొను, (ముసాయిదా దస్తావేజు, ప్రణాళిక) సిద్ధముచేయు; సభాకార్యక్రమము నివేదికలో వ్రాయు; ~ *down*, (ఒక అంశమును) వ్రాసి ఉంచుకొను.

minute³, a. చాలా చిన్నదైన, అముఖ్యమైన, అల్పమైన(దర్యాప్తు, దర్యాప్తుచేయువ్యక్తి); తుచ, తప్పని, సిసలైన, నిర్దుష్టమైన. ~lY¹ [-LY²] adv., ~NESS n.

minute|ly², a. నిమిష నిమిషమునకు సంభవించెడి. ~LY² adv.

minutia, n. (usu. in pl. *-ae*). ఖచ్చితము, అముఖ్యము అయిన వివరములు.

minx, n. పొగరుబోతు యువతి, హీనమైన నైతిక వర్తనముగల స్త్రీ, అందరితో ప్రేమకలాపములు సాగించునట్టి పడచు.

Miocene, a. & n. (geol.). Pliocene కు పూర్వము వచ్చెడి మూడవదశలో ఒక భాగము pliocene భూమియొక్క పొరలలో మూడవ పొరలోని అతినూతనభాగము.

mir, n. రష్యాదేశమునందలి ఒక గ్రామప్రజల సంఘము. [Russ.]

miracle, n. ఒక దైవిక, అలౌకిక సాధనము ద్వారా సంభవించిన అద్భుత సంఘటన, ఆశ్చర్యకరమైన సంఘటన; బుద్ధి సూక్ష్మతకు, మూర్ఖత్వమునకు ఉత్తమమగు ఉదాహరణము; *to a ~*, ఆశ్చర్యముకల్గించునంత బాగుగ; ~ *play*, మధ్యయుగమునకు సంబంధించిన ఒక నాటకప్రదర్శనము— ఇందు ఏసుక్రీస్తు క్రైస్తవ సాధువుల జీవితగాథలు చూపబడెడివి.

miraculous, a. మానవాతీతమైన; ఆశ్చర్యము కల్గించునట్టి. ~LY² adv., ~NESS n.

mirage, n. ఎండమావి, ఎడారి ప్రదేశములలో పెద్ద జలప్రదేశమున్నట్లు కనులకు కల్గు భ్రాంతి.

mire¹, n. బురదనేల, చిత్తడినేల; *stick, find oneself in the ~*, కష్టములలో చిక్కుకొను; బురద, ధూళి.

mire², v.t. బురదలో చిక్కుకొను; కష్టములలో ఇరుకుకొను; అపరిశుభ్రముచేయు; బురద దేహముపై చిందు.

mirror, n., & v.t. **1.** అద్దము, వస్తు ప్రతిబింబమును ప్రతిఫలించునట్టి, మెరుగుపెట్టబడిన వస్తువు - ముఖ్యముగా గాజు; ఒక వస్తువుయొక్క నిజమైన వర్ణనకు సత్యమైన ప్రతిరూపము. **2.** v.t. అద్దములోవలె ప్రతిఫలించు.

mirth, n. సంతోషము, నవ్వు. ~FUL, ~LESS, aa., ~fulLY² adv., ~fulNESS n.

miry, a. బురదతోకూడిన, అసహ్యమైన

mirza, n. (In Persia) రాజకుమారుల పేరు తరువాతను, ఉద్యోగులు, విద్వాంసుల పేర్లకు ముందును వాడబడు పదము, గౌరవవాచకము.

mis-¹, pref. క్రియలు, క్రియావిశేష్యములకు చేర్చబడు పదము, దీనికి "చెడ్డ", "తప్పుడు" "అననుకూలము" అను అర్థములు ఉండును.

mis-², pref. క్రియలు, వానినుండి లభించు విశేషణములు, నామవాచకములు — వీనికి పూర్వము చేర్చెదరు. ఇందువలన పై పదము వలెనే అర్థము భేదించును.

misadventure, n. దురదృష్టము, దౌర్భాగ్యము; (law) *homicide by ~*, తలవని తలంపుగ జరిగిన హత్య, దురదృష్టవశమున కల్గిన మృతి.

misalliance, n. అననుకూలమగు బాంధవ్యము-ముఖ్యముగ వివాహము.

misanthrope, n. మానవులను ద్వేషించువాడు, మానవసమాజమునుండి తప్పుకొని తిరుగువాడు. **misanthropIC(AL)**, aa., **misanthropIST**, **misanthropY¹**, nn., **misanthropIZE(2)** v.i.

misapplication, n. తప్పుగ ఉపయోగించుట, తప్పు ఉపయోగము

misapply, v.t. తప్పుగ వినియోగించు, తప్పుగ అమలుచేయు.

misappreh|end, v.t. (వ్యక్తిని, మాటలను) అపార్థముచేసికొను. **~ension** n., **~ensive** a.

misappropri|ate, v.t. ఇతరుల సొమ్మును తప్పుగ వినియోగించు (ఆ సొమ్మును తాను వాడుకొను). ~ATION n.

misbecome, v.t. సరిపడకపోవు, అనుకూలముగఉండు.

misbegotten, a. అధర్మమైన, జారత్వమున పుట్టిన, (సాధారణముగ ఈ పదము హేయభావమును సూచించును).

misbehave, v t. తప్పుగ ప్రవర్తించు. **misbehaviour** n.

misbelief, n. మతసంబంధమగు తప్పుడు విశ్వాసములు, భ్రాంతిమూలకమైన అభిప్రాయములు.

misbeseem, v.t. ఉచితముకాకపోవు, అర్హము కాకపోవు, తగకుండు, నప్పకుండు.

miscalculate, v.t. & i. (మొత్తములు, ఫలితములు మొ. వి) తప్పుగ లెక్కకట్టు, అంచనావేయు. ~ATION n.

miscall, v t. తప్పుపేరు వర్తింపజేయు, పిలుచు; || (dial.) నిందించు, పేర్లుపెట్టు.

miscarriage, n. (జాబు) తన గమ్యస్థానమును చేరకపోవుట; ~ *of justice,* న్యాయస్థానము ధర్మముయొక్క లక్ష్యమును చేరజాలకపోవుట; స్త్రీ సమయమునకు పూర్వమే ప్రసవించుట, గర్భస్రావము; ఒక కార్యము విఫలమగుట.

miscarry, v.i. (ఒక మనుష్యుడు, ఒక కార్యము) చెడిపోవు, పరాజయముచెందు; (స్త్రీ) నిర్ణీతకాలమునకు పూర్వమే ప్రసవించు;(జాబు) తన గమ్యస్థానము చేరకపోవు.

miscasting, n. లెక్కలు తప్పుగకూడుట; నటులను తప్పుగ నిర్ణయించుకొనుట.

miscegenation, n. జాతులు కలిసిపోవుట, తెల్లజాతి, నీగ్రోజాతి స్త్రీపురుషుల సమాగమము, లేదా సంయోగము.

miscellanea, n. సాహిత్యరచనాసంకలనము.

miscellaneous, a. వివిధములైన, కలగూరగంపఅయిన; ఒండొంటితో కలిసిపోయిన వేర్వేరు తరహాలుగల; (వ్యక్తులు) బహుముఖములైన. ~LY² adv., ~NESS n.

miscellany, n. కలయిక, కలగాపులగము; ఒక సంపుటముగాఉన్న సాహిత్యరచనల సంకలనము. miscellanIST(3) n.

mischance, n. దురదృష్టము; esp.*by* ~,దురదృష్టమువలన.

mischief, n. హాని, ఆఘాతము, ఇతరులవలన కలిగిన అపకారము, (*do* one *a* ~, vulg., గాయపరచు లేదా చంపు); *make* ~, హానిచేయు; ~*-maker, -making,* హానిచేయువాడు, హానిచేయుట; *the* ~ *of it is that,* అందు చికాకు కల్గించునదేమనగా; (కొంటెపనులు) చేయువాడు, హాని, చికాకులకు కారణభూతమైనది; చికాకుకల్గించు నడవడి (ముఖ్యముగ చిన్నపిల్లల) కొంటెపనులు; (*get into, keep out of,* ~), చిలిపి చేష్ట, కొంటెతనము, అపహాస్యము, (*eyes full of* ~); *where the* ~ (devil) *have you been?*, దౌర్భాగ్యుడా, సైతానా! ఎక్కడికి పోయినావు?

mischievous, a. (వస్తువులు) హానికరమైన; (మనుష్యులు, నడవడి) కొంటెపనులుచేసెడి, చికాకుకల్గించెడి. ~LY² adv., ~NESS n.

miscible, a. (ఒకదానితో) కలుపదగిన, కలిసెడి, మిశ్రయోగ్యమైన. ~BILITY n.

misconceive, v.i. & t. తప్పుడుఅభిప్రాయము కల్గియుండు, అపార్థముచేసికొను. **misconception** n.

misconduct, n. అనుచితమగు నడవడి-ముఖ్యముగా వ్యభిచారము; వ్యవహారములను అవకతవకగా నడిపించుట. **misconduct** v.t.

misconstrue, v.t. (పనులకు, మాటలకు) తప్పుడు అర్థముచెప్పు, (ఎదుటివాని) ఉద్దేశమును తప్పుగ అర్థముచేసికొను. **misconstruction** n.

miscount, n., & v.t. & i. (ముఖ్యముగ) వోట్లను తప్పుగ లెక్కించు(ట), వస్తువులను తప్పుగ లెక్కించు(ట); తప్పుడులెక్క.

miscreant, a. & n. 1. (Arch.) మతవిరోధి(యైన), పాషండి(యైన); హీనస్థితిగల. 2. n. (arch.). మతవిరుద్ధముగ వర్తించువాడు, నీచవర్తనము కలవాడు, అధముడు.

miscreated, a. అంగవైకల్యముకల (నిందార్థక పదముగ వాడబడుచున్నది). ~ATION n.

mis-cue, n., & v.i. (billiards). 1. కర్రతో బంతిని సరిగ కొట్టలేకపోవుట. 2. v.i. తప్పు విధముగకొట్టు.

misdate, v.t. తప్పుతేదీవేయు.

misdeal, v.t. & i., & n. 1. (ముఖ్యముగ పేకముక్కలను) తప్పుగా పంచు. 2. n. ఇట్టి పొరపాటు.

misdeed, n. చెడ్డపని, నేరము.

misdeem, v.t. & i. (arch., poet.). తప్పుడు అభిప్రాయము కల్గియుండు; (ఒక వ్యక్తిని, వస్తువును) మరొకవ్యక్తిగ, వస్తువుగ పొరపాటుపడి భావించు; తప్పుడు నిర్ణయము కావించుకొను.

misdemeanant, n. అనుచితప్రవర్తన, ఇతర నేరములు చేసినట్లు (న్యాయాధికారులచే) నిర్ణయింపబడినవాడు; *first, second, -class* ~, మొదటి, రెండవతరగతి నేరస్థుడు, (ఆ నేరస్థుని దయాదాక్షిణ్యములతో ఉపలక్షింపవలెనా లేదా అను అంశమును నిర్ణయించుటకై విధములు భేదములు కావలెను).

misdemeanour, n. (Law) నరహత్యకంటె తక్కువ నేరములకు చెందినట్టియు, న్యాయస్థానములవారు శిక్షింపదగినట్టియు; దుష్ప్రవర్తన, నేరము: చెడ్డపనులు.

misdirect, v.t. తప్పుడుమార్గమునకు త్రిప్పు, మరలించు. **misdirection** n.

misdoing, n. తప్పుపని.

misdoubt, v.t. (arch). ఒక అంశముయొక్క నిజానిజములనుగూర్చియు, దాని ఉనికినిగూర్చియు సంశయించు; అపనమ్మకము కల్గియుండు, అనుమానము కల్గియుండు; అనుమానించు.

mise, n. (Hist.) అన్యోన్యాంగీకారముతో ఒడంబడిక కావించుకొనుట, as *M*~*of Lewes* (మూడవ హెన్రీరాజు, ఆంగ్ల జమీందారుల నడుమ జరిగిన ఒడంబడిక, 1264); ~ *en scene*(F), ప్రదర్శింపబడిన నాటకముయొక్క ఆస్తిపాస్తులు, తెరలు మున్నగునవి, (fig.) ఒక సంఘటనయొక్క పరిసరములు.

miser¹, n. ధనమును కూడబెట్టి, మిక్కిలి హీనముగ జీవించువాడు, లోభి; అత్యాశాపరుడు.

miser², n. బావులు త్రవ్వుటకొరకై భూమిలో రంధ్రములు చేయునట్టి ఒక పనిముట్టు, సాధనము.

miserable, a. మిక్కిలి గడంగమైన, దుఃఖములలో మునిగిన, దుఃఖము కల్గించునట్టి, నిరసనకు పాత్రమైన, హీనమైన, as a ~*le hovel,* నికృష్టమైన గుడిసె. ~LY² adv.

'*miserere,* n. బైబిల్‌లోని 51వ స్తోత్రగీతము (*M*~ *mei Deus*); దయాభిక్షకై అభ్యర్థనము. [L]

misericord, n. 1. క్రైస్తవ మఠములలో కొన్ని విషయములలో క్రైస్తవసన్యాసులు సామాన్య నియమముల ననుసరింపవలసిన నిబంధనలేని ప్రత్యేకమగునది 2. తుదిదెబ్బ కొట్టుటకు వాడునట్టి బాకు 3. క్రైస్తవ దేవాలయములలో భక్తి సంగీతము పాడునట్టి ప్రదేశమున ఏర్పాటు చేయబడిన ఒక ఆసనము - ఇందలి కొయ్యపలకలను ముందువెనుకలకు జరుపవచ్చును - ఇచ్చట కూర్చుండనట్టి ఆసనమును పైకి ఎత్తినచో నిలబడియుండువానికి ఆసరా ఏర్పడును.

miserly, a. లోభివలె, లోభముగల. ~I-NESS a.

misery, n. మానసికస్థితి, లేదా బాహ్యస్థితి

మిక్కిలి హీనముగ నుండుట, దైన్యము; పేకాటలో పాటపాడినవాడు ఒకపట్టు కూడ తీసికొనబోనని ప్రకటించుట.

misfeasance, n. (Law) ఉల్లంఘించుట, తనకు గల న్యాయమగు హక్కును తప్పుడు విధముగ వినియోగించుట.

misfire, v.i., & n. (తుపాకి) ప్రేలక పోవు(ట), మోటారుఇంజను పనిచేయక పోవు(ట).

misfit, n. ఒకనికై సిద్ధముచేయబడిన దుస్తు లాతనికి సరిపడకపోవుట: ఇతరులతో కలసి మెలసి యుండలేని వ్యక్తి.

misfortune, n. దురదృష్టము, (*more his ~ than his fault*, ఇచ్చట ఆతని లోపముకంటె అతని దురదృష్టమే హెచ్చుగ కాననగును).

misgive, v t. (Person's) *mind ~s him*, అనుమానము, అపశకునములతో ఒకని మనస్సు నింపు; ధైర్యము సడలించు.

misgiving, n. అనుమాన భయములతో నిండిన భావపరంపర, భయసందేహములు.

misgovern, v.t. ఒక రాజ్యము మొ. వానిని చెడ్డగ పరిపాలించు. ~MENT n.

misguid|e, v t. (chiefly in p.p.). తప్పు మార్గము పట్టించు, భావము లోకాని పనిలో కాని త్రోవతప్పునట్లుచేయు. ~edLY[2] adv.

mishandle, v.t. (వ్యక్తిపట్ల) కాఠిన్యము చూపు. (వస్తువును) మోటుగా వాడుకొను, మోటుగ అవమానపరచు.

mishap, n దురదృష్టపు సంఘటన.

mishear, v.t. తప్పుగ కాని అసంపూర్ణముగ కాని విను.

mishit, n., & v.t. **1.** తప్పుడు దెబ్బ, లేదా చెడ్డదెబ్బ. **2.** v.t. ఒక బంతిని తప్పుగ కొట్టు, గురితప్పికొట్టు.

mishmash, n. కలగలుపు, మిశ్రమము, కలగూరగంప.

mishn|a(h), n. యూదుల మతగ్రంథమగు Talmud కు ఆధారభూతమగు ప్రధాన ధర్మముల సంకలనము. ~IC a.

misin|form, v.t. తప్పు సమాచారమును ఇచ్చు, తప్పుత్రోవపట్టించు. **~formation** n.

misinterpret, v.t. తప్పు అర్థముచెప్పు, తప్పుగా అన్వయించు, తప్పుడుఫలితార్థమును గైకొను. ~ATION n.

misjudge, v.t. & i. తప్పు అభిప్రాయముపడు, తప్పుడు అభిప్రాయము కల్గియుండు.

mislay, v.t. ఏదైన ఒక వస్తువును మనము సులభముగా కనుగొనజాలని ప్రదేశమునపెట్టు.

mislead, v.t. తప్పుమార్గమును పట్టించు, తప్పు మార్గమును అవలంబించునట్లుచేయు. దురభిప్రాయమును కల్గించు.

mislike, v t. (arch.). ఇష్టపడకుండు.

mismanage, v.t. చెడ్డగకాని, తప్పుగకాని కార్యనిర్వహణము చేయు. ~MENT n.

misname, v.t. తప్పుపేరుతో పిలచు.

misnomer, n. తప్పుపేరు ఉపయోగించుట, ఒక పదమును తప్పుగవాడుట.

miso-, comb. form (irreg.) of Gk *miseo* అసహ్యించుకొను; hate; *~logist ~logy*, హేతువాదము, విద్యను అసహ్యించుకొనువాడు, వానియెడల అసహ్యము; *~neism, ~neist*, క్రొత్తదనముపట్ల ద్వేషము, దానిని ద్వేషించుకొనువాడు.

misogam|y, n వివాహముపట్ల ద్వేషము. ~IST n.

misogynist, n. స్త్రీలను ద్వేషించువాడు. **misogynIC** a.

mispickel, n. (min.). విషపాషాణము. [G]

misplace, v.t. తప్పు ప్రదేశములోకాని, అనర్హుల చేతిలోకాని పెట్టు; తప్పు వ్యక్తులపై ప్రేమను నిల్పు; కూడనివారిని నమ్ము; పను లను మాటలను అనుచితసమయమున ఉపయోగించు. ~MENT n.

misprint, n., & v.t. **1.** అచ్చులో తప్పు. **2.** v.t. తప్పుగా అచ్చువేయు.

misprision[1], n. (law). తప్పుపని చేయుట,లేదా తనపని, లేదా ధర్మమును చేయకపోవుట, esp. *~ of treason* or *felony*, (రాజద్రోహ నేరములను దాచియుంచుటకు మాత్రమే ఇప్పుడు పరిమితమైయున్నది).

‖ **misprision[2],** n. (arch.). నిరసనము, ఒక వ్యక్తి, లేదా వస్తువుయొక్క విలువను తెలిసికొనలేకపోవుట.

misprize, v.t. నిరసించు, విలువ తెలిసికొనలేకపోవు.

mispro|nounce, v.t. తప్పుగా ఉచ్చరించు. **~nunciation** n.

misquote, v.t. తప్పుగా ఉదహరించు. **misquotation** n.

misread, v.t. తప్పుగా చదువు, వ్యాఖ్యానించు.

misrepresent, v.t. తప్పుగా నిరూపించు, తెలియజేయు, నివేదించు, తప్పు వర్ణనము కావించు. **~ation** n.

misrule, n. అస్తవ్యస్త పరిపాలన, అవకతవక పరిపాలన; *Lord, Abbot, Master, of M~* (hist.), క్రిస్టమసు వేడుకలకు అధ్యక్షుడుగ ఉండువాడు.

miss[1], n. పొందలేకపోవుట, గురితప్పుట; *a ~ is as good as a mile*, ఎంతకొద్దిలో తప్పినను ప్రమాదము తప్పుట తప్పుటయే; గమ్యమును చేరకపోవుట; NEAR[2]~, ఇంచుమించు తప్పుట; (billiards) *give a ~*, తన బంతిని క్షేమమగుస్థితిలో ఉంచుటకై కొట్టవలసిన బంతిని కొట్టకుండుట; *give* (something) *a ~*, పరిహరించుట, విడచిపెట్టుట; (*I shall give the party, the prunes, a~*, ఈ సమావేశమును నేను పరిహరించగలను, విడచిపెట్టగలను).

miss[2], v.t. & i. (Of person or missile) లక్ష్యమునకు తగులకపోవు, కనుగొనలేకపోవు, పొందలేకపోవు, కలిసికొనలేకపోవు; అవకాశమును పోగొట్టుకొను; రైలుబండిని అందుకొనలేకపోవు; *~ the* BUS; ఆవలివారి మాటలను వినలేకపోవు, అర్థము చేసికొనలేకపోవు; (*~ out*) leave out (words etc. in reading, writing, etc.), చదువుట లేదా వ్రాయుటలో కొన్ని పదములు మొ.వానిని మరచు, విడచిపెట్టు; ఒక చోటికి "వచ్చెదను" మొదలైన వాగ్దానములను నిలుపుకొనలేకపోవు, చెప్పిన పని చేయలేకపోవు: మనము ఆశించినవారు కాకపోవుటను విచారముతో గుర్తించు: ఒకరు రాకపోవుటను గూర్చి వ్యసనపడు: మోటారు బండిలోని ఇంజను పనిచేయుట ప్రారంభింపక పోవు; *~ fire*, తుపాకి ప్రేలకపోవు: **~ out (on)*, ఒకదానిని పొందలేకపోవు; (naut.) *~ stays*, తెరచాప త్రాళ్లను ఒకటితరువాత మరొక్కటిగ అందుకొనలేకపోవు.

miss[3], n. కన్య, అవివాహిత (యైన స్త్రీకి గౌరవ వాచకము), *M~ Smith, M~* 1963 or current year, ఆధునిక యువతి, ఆ సంవత్సరము అందరికంటె అందగత్తెగా ఎన్నుకొనబడిన యువతి; *M~ Great Britain* etc., గ్రేట్ బ్రిటన్ సుందరీమణులలో శ్రేష్ఠురాలు; (నిరసన, లేదా పరిహాసము కొరకు) బడికిపోవు అల్లరిపిల్ల, as *a pert ~*, తల బిరుసుతనము గల పడుచు. ~ISH[1] a., ~ishNESS n. (సేవకులు, లేదా వ్యాపార సంస్థల భాషలో) పడుచు. [abbr. of MISTRESS]

missal, n. ఒక పూర్తి సంవత్సరములో క్రైస్తవ దేవాలయమందు)వాడబడు ప్రార్థనాంశములు

రోమను కాథలిక్కుల ప్రార్థనగ్రంథము (ముఖ్యముగా రంగులతో కూడిన అక్షరములు కలది).

missel, n. (Usu. ~-*thrush*) mistletoe అను మొక్కను, రేగిపండ్లను తినునట్టి ఒక పక్షి.

mis-shapen, a. వికారమగు ఆకృతిగల. అంగ వికారముగల.

missile, a. & n. ఒక యంత్రమునుండి కాని, ఇంజనునుండి కాని విసరివేయుటకు వీలైన ఒక వస్తువు, లేదా ఆయుధము; = GUIDE²*d*~.

missing, a. కృదర్థములలో; also: లోపించిన, తన నిజస్థానములో లేని, *there is a page* ~, ఒక పుట ఉండవలసిన స్థానములో లేదు; *the* ~, యుద్ధానంతరము హాజరుకానట్టియు, చనిపోయినట్లు కాని, గాయపడినట్లు కాని తెలియనట్టియు సైనికులు; ~ *link,* ఆ వరుసను పూర్తిచేయుటకు కొరతగా ఉన్న వస్తువు, (zool.)ముఖ్యముగా మానవునకు,మానవాకృతి గల వానరమునకు మధ్యమస్థితిలో నుండి యుండెనని ఊహింపబడుచున్న జీవి.

mission, n. 1. రాయబారము సాగించుటకు విదేశమునకు పంపబడిన ఒక సంఘము, రాయబారము. 2. మతములేనట్టి ఇతరులను తమ మతములో చేర్చుకొనుటకు ఒక మత సంఘము వారిచే పంపబడిన ప్రచారకులు; ఈ మతప్రచారకుల కార్యరంగము; మతప్రచారకస్థానము; ఇతరులను తమ మతములో చేర్చుకొనుటకై ఒక జిల్లాలో ఏర్పడిన సంస్థ; ఈ విధముగ ఇతరులను తమ మతములో చేర్చుకొనునప్పుడు సాగించునట్టి మతక్రియా కలాపములు. 3. రాజకీయము కాని తదితరము కాని అగు లక్ష్యము సాధించుటకొరకు చేయునట్టి చిన్న యాత్ర; యుద్ధకాలమున జరుపబడు విమాన యాత్ర, లేదా దాడి. 4. ఒక మానవుని వృత్తి, లేదా ఒకని జీవితములో భగవంతునిచే ఆతని కొరకై నిర్ణయింపబడిన ధర్మము, లేదా కర్తవ్యము.

missionary, a. & n. 1. మతప్రచార సంస్థలకు సంబంధించిన; ~-*box* (మతప్రచారమునకు సంబంధించిన విరాళములకై ఏర్పాటు చేసిన పెట్టె). 2. మతప్రచారమునకై పోవువాడు; ‖ న్యాయాధికారి కార్యస్థానములలో నేరస్థులగు వారికిని, తదితరులకును, మత విషయకమగు, సహాయము చేయునట్టి ఉద్యోగి, లేదా ఫాదరీ.

missioner, n. ఫాదరీ, లేదా మతప్రచారకుడు; ఏదైన ఒక స్థానిక మతసంఘమును నడుపు అధికారి.

missis, -us, n (సేవకుల భాషలో) యజమానురాలు; (vulg , joc.) *the* ~, తనభార్య. లేదా ఇతరుని భార్య; see also MRS.

missive, a. & n. 1. *Letter(s)* ~, ఒక వ్యక్తిని విషయము ఎన్నుకొనవలసినదని మత సంఘమునకు, మతాధికారికి రాజు పంపెడి లేఖ(లు), లేదా శాఖీదు(లు). 2 ముఖ్యముగ ప్రభుత్వ కార్యాలయములకు సంబంధించిన ఉత్తరము.

mis-spell, v.t. వర్ణక్రమము తప్పుగవ్రాయు.

mis-spend, v.t తప్పుగకాని, దుబారాగకాని ధనమును వ్యయపరచు.

mis-state, v.t. తప్పుగా తెల్పుడుజేయు. ~-MENT n., తప్పువాఙ్మూలము, లేదా తప్పు భోగట్టానిచ్చుట.

missy, n. (ప్రేమ, పరిహాసము, నిరసనభావ ముతోకూడిన పదము) అవివాహితయైన స్త్రీ. = MISS³.

mist, n., & v.i. & t. 1. పొగమంచు, వర్షపు బిందువులకంటె చిన్న బిందువుల రూపమున భూమిపై పడు నీటఆవిరి-దీనివలన వాతావరణము మసకగఅగును; *Scotch* ~, సన్నని వానవంటి మంచు-ఇట్టివాన స్కాట్లండు దేశపు కొండలలో కురియును; దేహమందలి అస్వస్థతవలనకాని, కన్నీటివలనకాని కన్నులపై ఏర్పడు తెరవంటిది; ~-*net,* సన్నని దారములతో నేయబడిన వల-దీనితో పక్షులను పట్టుకొందురు. 2. vb. మూయు, మూసి యుంచు, మూతయున్న రీతిగనుండు. ~-FUL a., ~LIKE a. & adv.

mistake¹, n. తప్పు పొరపాటు, ఒక పదము యొక్క అర్థమును తప్పుగ అవగాహన చేసికొనుట, స్ఖాలిత్యము, మాటలోకాని, చేతలోకాని తప్పు; (emphasizing preceding statement) *and* or *make, no* ~, (ఇంతకు పూర్వము తెలుపబడిన అంశమును బలపరచుచు) నిస్సంశయముగ.

mistak|e², v.t. & i. (వ్యక్తిని, ప్రకటనను, ఉద్దేశమును) అపార్థముచేసికొను, (p.p.) పొరపాటుగ అభిప్రాయబడునట్టి, తప్పుగ నిర్ణయించుకొనినట్టి, as *you are* ~*en,* నీవు పొరపాటుపడినావు కనుక; ~*en kindness,* అనర్హునియెడ చూపబడిన దయ; ~enLY² adv., ~enNESS n.; ~*e A for* (think he is) *B,* A అనువానిని పొరపాటున B అని తలంచుట; *there is no* ~*ing,* (వ్యక్తిని, సత్యమును) గుర్తింపకుండ మానలేరు, పొరపాటుపడుటకు అవకాశములేదు. ~ABLE a., పొరపాటుపడుటకు అవకాశముగల.

mister, n. (pl. *Messrs*), & v.t. 1. ఒక మనుష్యునియొక్క పేరునకుకాని, హోదాకుగాని చేర్చునట్టి గౌరవవాచక పదము; (*Mr*), as *Mr Jones, Mr Secretary, Mr Speaker; Mr Right* (joc), దైవముచే నిర్ణయింపబడిన భర్త,(alone as voc., vulg.) = *sir,* అయ్యా; (Mister) అనునది గౌరవవాచకముగకూడ వాడబడును; *please don't call me* ~, నన్ను గౌరవించి మాట్లాడనక్కరలేదు; బిరుదులు లేనివాడు; *be he prince* or *mere* ~, ఆతడు రాజకుమారుడైననుసరే, సామాన్య పౌరుడైననుసరే. 2. v.t. Mr అని పిలుచు; *don't* ~ *me,* నన్ను Mr అని పిలువవద్దు, గౌరవ వాచకముతో సంబోధింపవద్దు.

mistigris, n. (cards). ఒక విధమైన పేకాటలో (ఖాళీముక్క).

mistime, v.t. సమయముకాని సమయములో మాట్లాడు, లేదా చేయు.

mistletoe, n. ఆపిల్ చెట్టు మొ.వానిపై పెరిగెడి పరాన్నభుక్కుఅగు మొక్క - దీని పండ్లనుండి ఒక విధమగు జిగురు తయారుచేయుదురు; *kiss under the* ~, (ఈ మొక్కను క్రిస్టమస్ అలంకరణములలో విస్తారముగా వాడుదురు - ఈ మొక్క క్రింద నిలువబడిన బాలికను, ఆమెను కనుగొన్న యువకుడు ముద్దు పెట్టుకొనవచ్చును ఒక ఆచారముకలదు).

mistral, n. ఫ్రాన్సుదేశమునకు చెందిన మధ్యధరా సముద్రప్రాంతపు పల్లపు లోయలలో వీచునట్టి శీతలవాయవ్య పవనములు.

mistrans|late, v.t. తప్పుగ భాషాంతరీకరణము చేయు. ~lATION n.

mistreat, v.t. అనాదరముచేయు, చెడ్డగా చూచు. ~MENT n.

mistress, n. 1.సేవకులపై అధికారముగల స్త్రీ, కుటుంబమునకు అధికారిణియైన స్త్రీ. 2. (ఆస్తివగైరాలను) తన అధికారములో ఉంచుకొనుటకును, లేదా అమ్మివేయుటకును అధికారముగల స్త్రీ, as *you are* ~ *of the situation,* ఈ పరిస్థితిలో నీవు అధికారముగలదానవు, *you are your own* ~, నీ సర్వస్వమునకు నీవే అధికారిణివి,నీవు సర్వస్వతంత్రురాలవు అనుట; (fig. of countries) ~ *of the world* etc., ప్రపంచమునకుఅధికారిణి. 3. ఏదైన ఒక విషయమును గూర్చి సంపూర్ణ జ్ఞానముగల స్త్రీ. 4. ఒక పురుషునిచే ప్రేమింపబడి, వివాహము

చేసికొనవలసినదిగా కోరుచున్న స్త్రీ, ఒక పురుషునికి భార్యవలె వర్తించెడి లేదా అతనితో అక్రమ సంబంధముగల స్త్రీ. 5. ఏదైన ఒక పాఠశాలలో ఉపాధ్యాయినిగ పనిచేయుచున్న స్త్రీ, లేదా సంగీతమువంటి ప్రత్యేక విషయమునుబోధించు స్త్రీ.6.|| *M~ of the Robes*, ఒక రాణియొక్క దుస్తులు వగైరాలనుగూర్చి జాగ్రత్త వహించు శ్రీమతి. 7. ~-SHIP n.

mistrial, n. తప్పుగా చేయబడిన న్యాయవిచారణ.

mistrust, v.t., & n. 1. (ఒక వ్యక్తికి, తాను, తన శక్తిసామర్థ్యములయందు) విశ్వాసము లేకపోవు(ట). 2. n. నమ్మకము లేకపోవు(ట). ~FUL a., ~fulLY^2 adv., ~fulNESS n.

mist|y, a. మంచుకు సంబంధించిన, మంచుచే కప్పబడిన, ఆకారములో స్పష్టముగాలేని, చక్కగ కానరాని, ఇదమిత్థమని చెప్పుటకు వీలులేని, as *a ~y idea*, అస్పష్టభావము. ~iLY^2 adv., ~iNESS n.

misunderstand, v.t. పదములను తప్పుగ అర్థము చేసికొను మనుష్యులు వారి మాటలకు తప్పు వ్యాఖ్యానముచేయు. ~ing n.

misuse, v.t. తప్పుగవాడు, తప్పు పనికై ఉపయోగించు; నిరాదరణచేయు. misuse n.

mite, n. సాలెపురుగు, తేలు, ఇతర కీటకములు-వీని జాతికి చెందిన కీటకము; *cheese ~*, జున్ను మీగడలలో కానవచ్చు ఒక పురుగు; mitY^2 a.; (orig.) ఫ్లాండర్సు దేశమున చెలామణి యగుచుండిన తక్కువ విలువకల చిన్న రాగి నాణెము, (pop.) ఫార్తింగ్ (విలువ) లో సగము (as in *Mark* xii. 42); అత్యల్పమైన సాహాయ్యము, యథాశక్తి చేయగలిగిన ఉపకారము,as *let me offer my ~ of comfort*, నేను చేయగల్గిన అత్యల్పమైన సాహాయ్యము చేయనిమ్ము; (colloq.) *not a ~*, ఎంత మాత్రము కాదు; చిన్న వస్తువు, ముఖ్యముగా చిన్న బిడ్డ; *a ~ of a* (a tiny) child, చిన్న బిడ్డ.

Mith|ras, -ra, n. పారసీకుల భావమున సూర్యదేవుడు. ~raic a., ~raISM, ~-raIST(2), nn.

mithridat|ize, -|ise, v.t. చిన్న చిన్న మోతాదులలో విషమును ఎక్కించుచు దేహమునకు విషము అలవాటుచేయు. mithridatIC a., ~ISM n.

mitig|ate, v.t. (కోపము మొ. వానిని) తగ్గించు; (బాధ, దుఃఖము) ఉపశమింపజేయు; శిక్షలో కాఠిన్యము తగ్గించు (వేడిమి, చల్లదనము, తీవ్రత మొ. వానిని తక్కువ చేయు). ~ATION n., ~atORY a.

mitosis, n. (biol.; pl.*-oses*). జీవకణము తంతువులుగా విభక్తమగు ప్రక్రియ. mitotIC a.

mitrailleuse, n. చాల గొట్టములు కలిగియుండి ఒకే పర్యాయముకాని, వెంటవెంటనే గాని గుండ్లను ప్రేల్చుటకు వీలుగానుండు మరఫిరంగి. [F]

mitral, a. & n. mitre కు సంబంధించిన, mitre వలె నుండెడి; ~ *(valve)*, హృదయమునందలి ఒక కవాటము.

mitre^1, n. బిషప్పు మొ. మతాధికారులు అధికార చిహ్నముగా ధరించెడి (పై భాగమున చీలియుండు) టోపి, mitrED^2 a.; 90° కోణము చేయుచు ఆ కోణమును రెండుగా విభజించునట్లు కలియు రెండు కొయ్యముక్కల కలయిక; *~-block, -board, -box*, mitre అతుకులను కోయుటలో రంపపు నడకకై ఏర్పడిన గుర్తు లేదా చిహ్నము; *~-wheels*, పళ్లు 45° కోణములోను, అక్షములు 90° కోణములోను ఉండునట్లు కూర్చిన పళ్లచక్రముల జంట.

mitre^2, v.t. మతాధికారి టోపీని ప్రసాదించు; మిటర్‌తో రెండు కొయ్యపలకలను అతికించు, కలుపు; కొయ్యచివర భాగమును కోసుగా రూపొందించు; *mitring-machine*, ఇట్లు రూపొందించు యంత్రము.

mitten, mitt, n. (*Mitten*) వెచ్చదనమునకు, రక్షణకొరకు కంచెలునిర్మించు పనివాండ్రు వాడెడు బొటనవ్రేలుమాత్రమేగల ఒకరకపు చేతితొడుగు; (pl., sl.) ముష్టియుద్ధము చేయువారు వాడెడి చేతితొడుగులు, (now usu. *mitt*) లేసుతోకాని, అల్లికపనితోకాని తయారుచేయబడి వ్రేళ్లనుమాత్రము కప్పివేయకుండా ముంజేతికి, లేదా చేతిలో కొంత భాగమునకు వేసికొనెడి స్త్రీల చేతితొడుగు; *frozen ~* (sl.), ఆదరణలేని స్వాగతము; *give, get the mitten* (sl.), (ప్రేమికుని) త్రోసిపుచ్చు, త్రోసివేయబడు, (gen.) ఉద్యోగమునుండి తొలగింపబడు. mittenED^2 a.

mittimus, n. ఒక మనుష్యుని ఖైదుకు పంపునప్పుడు న్యాయాధికారి జారీచేసెడి ఆజ్ఞ; (colloq.) ఉద్యోగమునుండి తొలగింపబడుట; *get* one's ~, బర్తరఫు ఆజ్ఞపొందుట. [L]

mix, v.t. & i. రెండు పదార్థములనుగాని అంతకంటె ఎక్కువ వానినికాని కలుపు (ఈ విధముగ రెండు పదార్థములలోని కణములను కలిసిపోవును); కొన్ని పదార్థములు కలిపి ఒక మిశ్రణమును సిద్ధముచేయు, కలుపు, కలియు, కలపబడు; *oil will not ~ with water*, తైలము నీటితో కలియదు; *they* (persons) *do not ~ well*, వారు కలసిమెలసి యుండలేరు; ఇతరులతో సంబంధముకల్గియుండు; *~ up*, పూర్తిగా కలిసిపోవు, also ఆలోచన గందరగోళమైపోవు, చిక్కుపడిపోవు; *be ~ed up (in, with* shady dealings), న్యాయవిరుద్ధమగు పనులలో చిక్కుకొనిపోవు. ~ER^1 n.; మాట్లాడు సినిమాలను సిద్ధముచేయుటలోను, నాటకములు మొ. వానిని రేడియోద్వారా ప్రసారముచేయునప్పుడును వివిధ ధ్వనులు, శబ్దములు మొ. వానిని సమ్మేళనముచేయు పనిని నిర్వర్తించు సాధనసామగ్రి; (U.S. colloq.) *good, bad, ~er*, ఇతరుల (సంఘములో వివిధ తరగతుల)తో కలిసిమెలసి ఉండగలవాడు, ఉండలేనివాడు.

mixed, a. కృదర్థములలో; ముఖ్యముగా వివిధ లక్షణములు, విభాగములుకల; (of company) శ్రేష్ఠమైనవికాక ఇతరములు, అనుమానాస్పదమగు సాంఘిక హోదాకల; (colloq.) మానసికముగ చికాకుపడుచున్నట్టి, అస్పష్ట భావములుగల; కుదుటపడియుండని, *~-up* adj.; స్త్రీపురుషులిరువురకు,as *~ school*, బాలబాలికల పాఠశాల; *~ bathing*, స్త్రీపురుషులు ఒకేస్థలమున స్నానముచేయుట; ~ MATHEMATICS, వివిధ భాగములతోకూడిన గణితశాస్త్రము mixedNESS n.

|| **mixen,** n. (dial). పేడకుప్ప.

mixture, n. కలిసిపోవుట, కలిసిపోయినది, మిశ్రణము, ఔషధద్రావకము; (*the ~ as before*, also transf.); HEATHER ~; సహజగుణములలో మార్పురాకుండ రెండు పదార్థములను కలుపుట, opp. to *chemical combination*; ఈ వాయుపదార్థము, లేదా గ్యాసుగమారి వాయువుతో కలిసిపోయిన తైలము, ఈ వాయువుయొక్క మిశ్రణము సంపర్కమువలన మోటారు ఇంజనులు మొ. వానిలో చలనము కలుగును.

Mizpah, n. ~ *ring*, మిజ్పా అను మాటచెక్కి ప్రేమసూచకముగా ఇవ్వబడిన ఉంగరము.

miz(z)en, n. (naut.). (Also *~-sail*) మూడు తెరచాప కొయ్యలుగల ఓడ అగ్రభాగమునను వెనుకభాగమునను ఎత్తబడు చిన్నదైన తెరచాప; *~ yard*, ఇట్టి తెరచాప ఎత్తబడు ఓడ భాగము.

|| **mizzle**[1], v. impers., & n. తుంపరగా వాన పడు, చిన్న జల్లుపడు. mizzlY[2] a.

mizzle[2], v.i. (sl.) వెళ్లిపోవు, మకాము ఎత్తివేయు, పరారిఅగు.

mnemonic, a. & n. 1. జ్ఞాపకశక్తికి సహాయపడు, తోడ్పడు. 2. n. pl. జ్ఞాపకశక్తికి తోడ్పడు ప్రక్రియ. mnemonIST n.

mnemotechn|y, n. జ్ఞాపకశక్తిని వృద్ధిచేయు పద్ధతి, ప్రక్రియ. ~IC a.

mo, abbr. (colloq.) for *moment* ఒకక్షణము (esp. *wait in, half a mo*, ఒకక్షణము ఆగుము, క్షణములో, అరక్షణములో).

moa, n. = DINORNIS. [Maori]

moan[1], n. శారీరకమైన, లేదా మానసికమైన బాధతో మూల్గుట; (arch.) *make* (one's) ~, దోషారోపణచేయు. ~FUL a.

moan[2], v.i. & t. బాధచే మూలుగు, మౌనముగా రోదించు; మూల్గుచు మాటలాడుచుండు; దురదృష్టమునకై వగచు, మరణించినవారికై దుఃఖించు, వ్యసనపడు.

moat, n., & v.t. ఇంటిచుట్టు, లేదా దుర్గము చుట్టుగల, నీళ్లతోనిండిన లోతైన వెడల్పు గొయ్యి, కందకము, అగడ్త; (v.t.) కందకము వలె చుట్టియుండు.

mob[1], n. అలగాజనము, మూక, మంది, అల్లరి మూక, సంకుల జనసమావేశము; ~ *law* (అల్లరిమూకలు విధించు శాసనము); ~*s-man*, నేర్పరియైన జేబుదొంగ; *swell* ~, పెద్దమనుష్యులవలె వేషము వేసికొని తిరుగు జేబుదొంగల ముఠా. ~bISH[1] a., ~o-CRACY n.

mob[2], v.t. & i. (Of mob) మూకలు దాడి చేయు, దోపిడీచేయు, దోచుకొను; మూకలుగా గుమికూడు, మూక ఏర్పడు.

mob-cap, n. స్త్రీలు తల అంతయు కప్పునట్లు ఇండ్లలో ఉన్నప్పుడు తొడుగుకొను టోపీ (18, 19వ శతాబ్దులలో ఇది వాడుచుండిరి).

mobile, a. కదలెడి, అచలస్థితికానిది, కదలుటకు స్వేచ్ఛకల; (వ్యక్తి, లేదా మనస్సు) సులభముగను అతిత్వరితముగను మార్పునొందెడి; (సైన్యములు) శీఘ్రముగాను సులభముగాను ఒకచోటునుండి మరియొక చోటునకు తరలించుటకు వీలైన. mobilITY n.

mobiliz|e, -is|e, v.t. ప్రయాణమునకు సన్నద్ధముచేయు; సిద్ధపరచు; చలామణిలోనికి తెచ్చు; సైన్యములను యుద్ధమునకు తయారుచేయు; రెండవశ్రేణి యుద్ధభటులను సిద్ధముచేయు. ~ABLE a., ~ATION n.

moccasin, n. ఉత్తర అమెరికా ఇండియనులు, మాటువేసి జంతువులను పట్టుకొను వేటగాండ్రు మొ. వారు కాళ్లకు తొడుగుకొను జింకచర్మపు పాదరక్షలు.

mocha[1], n. మేలిరకపు రత్నము.

mocha[2], n. (Also *M*~ *coffee*) మేలిరకపు కాఫీ (ఈ పేరు ఎర్రసముద్ర ముఖము నందున్న మోకా అను అరేబ్యా రేవువలన వచ్చినది).

mock[1], n. (arch.). తిరస్కారపూర్వక పరిహాసము, గేలిచేయుట, అవహాస్యము; అనుకరణము, నకిలీ; ఆభాసము.

mock[2], a. కృత్రిమమైన, కల్పితమైన, ~ *sun, moon*, కృత్రిమ సూర్యుడు, కృత్రిమ చంద్రుడు. = PARHELION, PARASELENE; ~ *duck, goose*, బాతు మాంసము రూపుగా పెట్టి వండిన పందిమాంసము; ~-*turtle soup*, తాబేటి మాంసమని తోచునట్లు దూడతల మాంసముతో వండిన పులుసు; ~-*heroic* a. & n., పరిహాసపూర్వకముగా అనుకరించు, పరిహాసాత్మక అనుకరణము, వెక్కిరింపుకై అనుకరించుట; వీరవేషమును అపహాస్యముగా తాల్చుట.

mock[3], v.t. & i. అవహాస్యముచేయు; పరిహాసపూర్వకముగా ఎదిరించు, ధిక్కరించు; మోసగించు, కన్నుకప్పు, వంచించు; పరిహాసము కొరకు అనుకరించు; నకిలీ తయారుచేయు; వెక్కిరించు; ధిక్కారముచేయు; ~*ing-bird*, ఇతర పక్షుల రవములను అనుకరించి కూయు అమెరికాలోని పాటపాడు పక్షి; ఇట్లుచేయు ఇతర పక్షులు; ~-*up* n., తయారుచేయుటకు ఉద్దేశించిన యంత్రపు నమూనాలో నిర్మింపబడిన మాదిరి యంత్రము. ~ingLY[2] adv.

mockery, n. అవహాస్యము; ఇట్టిదానికి గురియైన విషయము, సమయము; ఆభాసాత్మక చిత్రణము, రూపకల్పనము; హేయముగా కాని, నిందాగర్భముగాకాని ఉన్న వ్యర్థ చర్య; నిరర్థక వ్యాపారము.

modal, a. ద్రవ్యమునకు భిన్నమైన పదార్థాకృతి, లేదా రీతి; ~ *legacy*, (వారసత్వ హక్కును ఏవిధముగ వినియోగించవలెనో సూచించు పత్రము); (gram.) క్రియయొక్క అర్థజాతము (విధ్యర్థము మొ. వి); అట్టి యర్థమును ప్రదర్శించు ప్రత్యయము, లేదా వర్ణకము; (log.) ~ *proposition*, కొన్ని విధులకు లోబడి ఆఖ్యాతము విశేష్యనంబంధిగా చేయు ప్రతిపాదనము, కర్తకు క్రియ అన్వయించునట్లు చెప్పు వాక్యము, మరియు సాధ్యతానిశ్చయము, అసాధ్యత్వము, ఆవశ్యకత, లేదా అధీనతతెలుపు ప్రతిపాదనము. modalITY n., ~LY[2] adv.

mode, n. 1. పనిచేయబడిన మార్గము, విధము; ప్రచలితమైన ఆచారము, ఫాషను, (arch.) *the* ~, వేషధారణ రీతి మొ. వి. 2. (mus.). ప్రాచీన గ్రీకు సంగీత (స్వర) రీతులు, DORIAN, LYDIAN, PHRYGIAN, ~; మధ్యయుగపు సంగీతములో అట్టి రీతులు; ఆధునిక సంగీతములో ద్వివిధమైన రీతులు. (MAJOR[2], MINOR ~). 3. (log.). సంభావ్యతాది నిర్దేశక వాక్యలక్షణము.

model[1], n. ఉద్దిష్ట నిర్మాణముయొక్క మూడు పరిమాణములుగల ఆకృతి, నమూనా; *working* ~, (ప్రతికృతి యంత్రముయొక్క సంచలనరీతిని అనుకరించునది) రేగడిమట్టితో కాని, మైనముతోకాని చేయబడిన ఆకృతి, ఇతర ద్రవ్యములతోకూడ తయారుచేయదగినది, నమూనా, నిర్మాణశైలి; అనుకరించుటకు ఉద్దేశింపబడిన వ్యక్తి, లేదా వస్తువు; కళాకారుల చిత్రలేఖనమునకు కూర్చొను వ్యక్తి; బట్టలదుకాణములో గిరాకీదారులకు వస్త్రముల మేలిమిచూపుటకై దుస్తులు ధరించి కూర్చుండు స్త్రీ; *The New M*~, 1644-5 సంవత్సరములలో ఆదర్శప్రాయముగను అత్యుత్తమశ్రేణికి వచ్చునట్లుగను పార్లమెంటు సైన్యములను పునర్వ్యవస్థీకరించు పథకము.

model[2], v.t. & i. బంకమట్టితోకాని, మైనముతోగాని ఆకృతిని తయారుచేయు, రూపమొందించు; (దస్తావేజు, వాదము మొ. వానికి) రూపుదిద్దు, స్వరూపమునకల్పించు; ఇవ్వబడిన నమూనాప్రకారము మరొక వస్తువును రూపొందించు, నమూనాగా నిలబెట్టిన ఆడుది, దుస్తుల విక్రేతలు వాటి మేలిమి చూపుటకై దుస్తులు ధరింపజేసి కూర్చుండబెట్టు వనిత); తొడిగికొని దుస్తుల మెరుపు చూపు; (v.i.) కళాకారునకు నమూనాగా కూర్చుండు, లేదా నమూనాగా వ్యవహరించు.

modena, n. ముదురు ఊదారంగు; [*M*~, ఇటలీలోని ఒక నగరము].

moderat|e[1], a. & n. 1. అతిస్థితిని విసర్జించు, మాటలలోను నడతలోను మితస్వభావముగల, (గాలి) మధ్యవేగముతో వీచునట్టి, విసురు

తక్కువఅయిన; తగుమాత్రము విస్తీర్ణము గల, మంచితనము గల, ~*e prices*, సరసమైన ధరలు, తక్కువ ధరలు (ప్రకటనలలో ఉన్నట్లు ధరలు నిక్కచ్చిగా తక్కువయైన). **2.** n. రాజకీయములు మొ.వానిలో మితవాద స్వభావము కలవాడు. ~ISM n., ~eLY^2 adv., ~eNESS n.

modera te^2, v.t. & i. తీవ్రతను, సాంద్రతను, జోరును తగ్గించు; (క్రోధము, తుఫాను మొ. వాని) తీవ్రతసన్నగిల్లు; సామరస్యము కుదురు, సమాధానకర్తగా వ్యవహరించు.

moderation, n. మితవాద స్వభావము; తక్కువడిగ్రీ తీవ్రత; *in* ~, సమరసపద్ధతిలో; || (Oxf. Univ., pl.) *M~s*, B A. డిగ్రీకోసము జరుగు మొదటి పబ్లికు పరీక్ష (abbr. *mods*).

moderator, n. పరిష్కారము చేయువాడు, మధ్యవర్తి; అధ్యక్షతవహించు ఉద్యోగి, పర్యవేక్షకుడు; || కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయము గణితశాస్త్ర ట్రైపాస్ డిగ్రీ పర్యవేక్షకద్వయములో ఒక ఆచార్యుడు; || మాడరేషన్ల పరీక్షకుడు; మతసంబంధి సభాసమావేశము లందు అధ్యక్షతవహించు ప్రెస్‌బిటేరియను గురువు; ~ *lamp*, నూనెరాకను హెచ్చు తగ్గింపులు చేయుటకు వీలగు సాధనముకల దీపము. ~SHIP n.

modern, a. & n. **1.** ఆధునికమైన, నిన్న మొన్నటి, వర్తమాన కాలసంబంధియైన; ~ *English* (1500 సంవత్సరములనుండి); ~ *history*, మధ్యయుగానంతర చరిత్ర; ~ *school*, ~ *side*, ఆధునిక శాస్త్రములు ముఖ్యముగానో ప్రత్యేకముగానో బోధించు పాఠశాల; నూతనమైన, క్రొత్తదనముకల, ప్రాతగిల్లినది కానట్టి. **2.** n. ఆధునిక యుగములో జీవించు వ్యక్తి. **modernITY**, ~NESS, ~izATION, nn., ~IZE(3) v.t. & i., ~LY^2 adv.

modern|ism, n. ఆధునిక భావములు, లేదా పద్ధతులు, ముఖ్యముగా మతవిశ్వాసములలో సంప్రదాయ ప్రభావమును వర్తమాన ఆలోచనా పద్ధతికి అధీనముచేయు, సమన్వయపరచు.

modest, a. వినయముతోకూడిన, తన యోగ్యతలను గురించి సంకోచముతోకూడిన అభిప్రాయముగల; పదిమందిలోనికి రానివ్వ గింపని; వెనుకకు ఉండగోరు; సిగ్గుపడు; (ముఖ్యముగా స్త్రీలనుగూర్చి) చేష్టలలోను ప్రవర్తనలోను మర్యాద పాటించు; నిస్సందేహముగ శీలవతిఅయిన, సచ్ఛరిత్రగల; (వాంఛలు, వక్కాణములు మొ. వానిలో) తీవ్రతను పరిహరించు; (freq. iron. తరుచు ఆక్షేపార్థమున) (వస్తువుల విషయమున) ఆకృతిలో ఆడంబరములేని; హెచ్చుకాని. ~LY^2 adv., ~Y^1 n.

modicum, n. (ఆహారము మొ.వాని) స్వల్పపరిమాణము.

modi|fy, v.t. తీవ్రత తగ్గించు; నిశ్చితత్వము సడలించు; పారుష్యము, లేదా కాఠిన్యము తగ్గించు; కొంతభాగము మార్పుచేయు; (gram.) మాటయొక్క అర్థమును విశేషణవంతముచేయు, మార్చు; పదమునందలి అచ్చుల భేదముచే అర్థభేదములు కల్పించు. ~fiaBILITY, ~FICATION, nn., ~fiABLE, ~ficatORY, aa.

modillion, n. (archit.). Corinthian శిల్ప సంప్రదాయములో స్తంభాగ్రమున క్రింద పొడుచుకొనివచ్చు భాగము. [It]

modish, a. నాగరకమైన, నాజూకైన. ~LY^2 adv., ~NESS n.

modiste, n. దుస్తులు తయారుచేయు వ్యక్తి, టోపీలు మొ.వి కుట్టువాడు.

modul|ate, v.t. & i. సరిపరచు, తుల్యముగా చేయు; ఒకదానికి అనుకూలమొనరించు; మాట్లాడునప్పుడు ధ్వనిస్థాయిని హెచ్చుతగ్గులు కావించు; (mus.) ఒక స్వరస్థాయినుండి మరొక స్వరస్థాయికిపోవు; గొంతుమార్చు. ~ATION n., ~atOR n.

module, n. ప్రమాణము, కొలమానము; (archit.) నిష్పత్తులు తెలుపుటకు వాడు వైశాల్యమానము, (సాధారణముగా) స్తంభమూలమందలి వ్యాసార్థము.

modulus, n. (pl. *-li*). నియతగుణకము, భౌతికశక్తికి అది ఉత్పాదించు ఫలితమునకు నడుమగల సంబంధమును సూచించు స్థిరరాశి.

modus, n. ~ *operandi*, ఒకవ్యక్తి పనిచేయు విధానము, వస్తువు పనిచేయు పద్ధతి; ~ *vivendi*, జీవితసరణి, వాదపరిష్కార పర్యంతము వివాదకుల (ఇరుపక్షముల) నడుమ చేసికొన్న ఏర్పాటు, విభేదములున్నవని అంగీకరించువారు చేసికొను తాత్కాలికపు ఒప్పందము; దశాంశ భూమిశిస్తుకు బదులు చెల్లించు పైకము (orig. ~ decimandi). [L]

mofette, n. దుర్గంధవాయువు వెడలుటకు భూమిలో ఏర్పడిన బీట; భూమినుండి వెడలు దుర్గంధవాయువు. [F]

mofussil, n. (Anglo-Ind.). నగర పరిసర ప్రాంతము, నగరమునుచుట్టు ఉండు పల్లెప్రాంతము. [Hind.]

Mogul, n. & a. మంగోలియాకు చెందిన; *the* (*Great* or *Grand*) ~, ఢిల్లీ చక్రవర్తి; *M~*, జపానుదేశపు కోట్ల వ్యాపారి. [Pers.]

mohair, n. అంగోరా మేకఉన్ని (తయారుచేసిన దారము, నున్నితమైన వస్త్రము).

Mohammedan, n. & a. ఇస్లాము మతస్థాపకుడైన మహమ్మదు అనుయాయి. ~ISM(3) n., ~IZE(3) v.t.

Moharram, Mu-, n. మహమ్మదీయ సంవత్సరముయొక్క మొదటినెల, ఆనెల మొదటి పదిదినములలో ముసల్మానులు చేయు ఉపవాసము. [Arab.]

Mohawk, n. ఉత్తర అమెరికాకుచెందిన ఒక ఇండియన్ తెగ; వారి భాష; (skating) మంచుదిబ్బలపై జారుటలో గతివిశేషము, ఒకవైపు అంచునుండి ఎదురు అంచునకు మరియొక కాలుతో జారుట. (cf. CHOCTAW).

Mohock, n. (hist.). 18వ శతాబ్దమున లండను వీధులలో రాత్రులందు దుండగములు చేయు ఉన్నత వంశసంభూతుల ధూర్తగణము.

mohur, n. (Also *gold* ~) హిందూదేశమునందు చలామణీ అగుచుండిన పూర్వకాలపు బంగారునాణెము, దీని విలువ 15. రూ. లు.

|| **moider,** v.t. (dial.) ఆశ్చర్యముకలిగించు; దిగ్భ్రాంతినొందించు; తికమకపెట్టు; చికాకు కలిగించు.

moidore, n. పోర్చుగల్ దేశమునందలి ప్రాచీనకాలపు బంగారునాణెము.

moiety, n. సగము (ముఖ్యముగా, చట్టములలో వాడబడు పదము); (loosely) ఒక వస్తువు విభజింపబడిన రెండుభాగములలో ఒకటి.

moil, v.i. చాకిరీచేయు, esp. *toil* & ~, కష్టించు, బండపనిచేయు.

moire, n. (Also ~ *antique*) వెలవెల బోవుచున్నట్లుండు ఒకరకపు డోరియావస్త్రము-సిల్కుతో తయారుచేసినది. (orig.) అంగోరా మేక (mohair) ఉన్నితోచేసినది.

moire, a. & n. (సిల్కు) డోరియాలుకలది; (లోహములు) డోరియా సిల్కువలె వెలవెల బోవుచు కన్పించు; (n.) వెలవెలబోవుచున్నట్లు కన్పించుట.

moist, a. కొంచెము తడిసిన, తేమగాఉన్న; (ఋతువు) వర్షముకురిసెడి; (వ్యాధి) చీము కారెడు. ~NESS n.

moisten, v.t. & i. చెమ్మగిలునట్లుచేయు, తడుపు; తేమగాఉండు, తడియు.

moisture, n. తేమ, చెమ్మ, నీరు, లేదా మరొక ద్రవపదార్థము సన్నసన్నగా ఆవిరిరూపమున వ్యాపించుట; ఉపరిభాగమున పొరకట్టుట. ~LESS n.

moke, n. (sl.). గాడిద.

moko, n. న్యూజిలాండుకు చెందిన మయోరి జాతివారు పచ్చబొట్టు పొడిపించుకొను పద్ధతి.

molar¹, a. & n. 1. (సాధారణముగా స్తన్య జాతి జీవుల వెనుకవరుస పండ్లు) నమలుటకు ఉపయోగించు దంతములు. 2. n. దంతము, దవడపన్ను.

molar², a. ద్రవ్యరాశి సంబంధమైన; పెద్ద రాసులద్వారా పనిచేయునది; freq. opp. MOLECULAR.

molasses, n. pl. (ఏకవచనముగా వాడబడునది) శుద్ధిచేయని చక్కెరనుండి వడియగట్టబడు పానకము, శుద్ధిచేయు ప్రక్రియలో చక్కెర నుండి వచ్చు ద్రావకము; బెల్లపు పాకము.

mole¹, n. పుట్టుమచ్చ; కళంకము; మనిషి శరీరముమీద కన్పించు చిన్న కణితి, పులిపిరి కాయ.

mole², n. నేల బొరియలలో ఉండెడి చిన్న జంతువు, నల్లని ముఖమల్ వంటి చర్మము మిక్కిలి చిన్న కండ్లు కలది, ఈ జాతికి చెందిన ఇతర చిన్న జంతువులు; *blind as a ~*, అట్టి జంతువువలె గుడ్డియైన; *~-cricket,* రాత్రి సంచరించుచు బొరియలుచేయు పురుగు; *~-hill,* బొరియలుచేయు పురుగులు త్రవ్విపోయు చిన్న దిబ్బ; (*make mountains out of ~-hills,* అవాంతరములను గోరంతలు కొండంత చేయు, అతిశయోక్తిగా వర్ణించు); *~skin,* మోల్‌పురుగు బొచ్చుకల చర్మము; రంగు వేయుటకు ముందు పైభాగము రుద్దివేసిన ఒక రకము నూలుబట్ట, (pl.) ఇట్టి బట్టతో తయారగు పంట్లాములు.

mole³, n. నీటిచే వేరుపడిన రెండు స్థలములను కలుపుటకుగాని, నీటి తాకుడును తగ్గించుటకు గాని బండరాళ్లతో ఏర్పరచిన బలవత్తరమైన అడ్డకట్టడము, నిర్మాణము; కృత్రిమముగా నిర్మించిన రేవుస్థానము, ఓడరేవు.

molecular, a. సూక్ష్మాణువులకు సంబంధించిన, వానితోకూడిన; *~ weight,* హైడ్రోజను ఒక అణువు భారముతో పోల్చినప్పుడు సూక్ష్మాణువు భారము. ~ITY n., ~LY² adv.

molecule, n. (Physics, chem.) అత్యంత సూక్ష్మమైన అణువుల సముదాయములో ఒకటి, (కొన్ని పదార్థములలో ముఖ్యముగ జడవాయువులలో ఒక అణువు) పదార్థములు మోలిక్యూల్సు సహాయమున ఏర్పడును; రాసాయనిక ధర్మము చెడకుండ ఒక పదార్థమును భేదించగా వచ్చిన సూక్ష్మతమ అణువు; పరమాణువు; (loosely) చిన్న అంశము, సూక్ష్మాంశము.

molest, v.t. శత్రుభావముతోగాని, ఘాత కలిగించునట్లుగాని ఒక వ్యక్తిని తాకు; హింసించు, పీడించు. molestATION n.

Molin|ism, n. లూయీ మోలీను (d. 1600) అనునాతని మతము. భగవత్కటాక్ష ప్రభావము దానిని ప్రసన్నబుద్ధితో గ్రహించువాని చిత్తముపై ఆధారపడియుండుననెడి వాదము; మిగ్యూల్ డి మోలినాస్ (d. 1696) అనునాతని సిద్ధాంతము, ప్రశాంతతావాదము, అహంకారత్యాగము మొ. వానిచేత మనశ్శాంతి లభించగలదను వాదము. ~IST n.

moll, n. వేశ్య, వ్యభిచారిణి; దోపిడీగాని ఉంపుడుగత్తె. [pet form of *Mary*]

molli|fy, v.t. దైన్యముతో సమాధానపరచు, లంచమువంటిదిచ్చి అనుకూలుని చేసికొను, మెత్తబడజేయు. ~FICATION n.

mollusc, n. (నత్త, cuttle చేప, oyster మొ. జీవులవలె) మెత్తని శరీరముపైన కఠినమైన చిప్పకలిగిఉండు ప్రాణి (*Mollusca* జాతిలో ఉపజాతికి చెందినట్టిది). molluscAN, mollusc-OUS, aa., molluscOID a. & n.

molly, n. ఆడంగిలేతిమగవాడు, లేదా బాలుడు, పౌరుషహీనుడు; *~-coddle,* (n.) పాలకూచి; v.t. మిక్కిలి ముద్దుచేయు, గారాబముచేయు. [pet form of *Mary*]

Moloch, n. బిడ్డలను బలిగాఇచ్చు సెమిటిక్ దేవతావిగ్రహము, (often fig.) ముళ్లబల్లి, ఆస్ట్రేలియాలోని భయంకర సరీసృపము.

molossus, n. మూడు గురువుల గణము, మగణము. (- - -). [Gk]

Molotov, సోవియటు ప్రభుత్వ శాఖాధిపతులలో ఒకడగు మోలటావు, ఈపేరు విశేషణముగా కొన్నియెడల వాడబడుచున్నది; *~ cocktail* (sl.), 1939-45 ప్రపంచయుద్ధములో టాంకులను భేదించుటకు వాడిన మండెడి చేతిబాంబు.

molten. See MELT.

molto, adv. అధికము (సంగీతములో వాడబడు ఒక పదము; *~ espressivo*) [It.]

moly, n. తెల్లని పూవులు, నల్లని వేళ్ళుకలిగి మాంత్రికశక్తులు కలదిగా విశ్వసింపబడెడి ఒక కల్పిత ఓషధి, అడవి వెల్లుల్లి మొ. మొక్కలు.

molybdenum, n. వెండివలె తెల్లనైన పెళుసు లోహ పదార్థము - దీనిని ఉక్కులోకలిపి మిక్కిలి వేగవంతమైన పరికరములు నిర్మించుటకు ఉపయోగింతురు.

moment, n. 1. క్షణము, రెప్పపాటు కాలము, (కాలవిభాగములలో మిక్కిలిసూక్ష్మబిందువు); *one ~, half a ~,* ఒక్కక్షణము, అరక్షణము, (colloq.) *half a mo,* (ellipt.) ఒక్కక్షణము ఆగుము; *come here this ~,* వెంటనేరా, ఈక్షణమేరా; *came the very ~,* నేనావిషయము వినగానే వచ్చినాను; *timed to the ~,* హెచ్చుతగ్గులు ఏమాత్రము లేకుండ ఆ క్షణమువరకు నిర్ణీతమైన, ఆక్షణమువరకు సిసలుచేసిన; *the ~,* ఇది మంచి అవకాశము కలిగించు సమయము; *am, was busy at the ~,* ఆక్షణములో నేను అన్యకార్య వ్యాపృతుడనై యుంటిని; *men of the ~;* తత్కాలమున మిక్కిలి ప్రాముఖ్యమువహించు వ్యక్తులు, PSYCHOLOGICAL ~. 2. (mech.). *~ of a force about a point,* భ్రామకశక్తి ప్రమాణము 3. *of great, little, no, ~,* ఎక్కువ ప్రాముఖ్యము, తక్కువ ప్రాముఖ్యము, ప్రాముఖ్యము లొత్తిగాలేని. momentOUS a., momentousLY² adv., momentousNESS n.

momentar|y, a. క్షణికమైన; అల్పకాలికమైన; చంచలమైన, క్షణభంగురమైన. ~ILY² adv., ~INESS n.

momently, adv. క్షణక్షణము, ప్రతిక్షణము, క్షణముమాత్రము, క్షణముపాటు.

momentum, n. (pl. *-ta*). (Mech.) చలనములో ఉన్న వస్తువు గతిపరిమాణము; పదార్థ ద్రవ్యరాశిని దాని వేగముతో గుణించగా వచ్చిన లబ్ధము; (pop.) చలనముచే సిద్ధించిన బలము, లేదా ప్రచోదన (lit. & fig.).

Momus, n. గ్రీకు సంప్రదాయములో అపహాస్య దేవత; తప్పులెన్నువాడు, రంధ్రాన్వేషి.

monac(h)al, a. క్రైస్తవ చర్చికి సంబంధించిన. monachISM n.

monad, n. ఒకటినంఖ్య, ఏకాంకము; జీవము యొక్క ప్రారంభదశ, మూలతత్త్వము,(e.g. ఆత్మ); అణువు, ఒకవ్యక్తి, పరమాత్మ, (ముఖ్యముగా లీబ్నిట్జు అను తత్త్వవేత్త సిద్ధాంతము ప్రకారము). ~ISM(3), ~-ology, nn.; (biol.) జీవసృష్టి అనువంశక్రమములో మొట్టమొదటిదశగా భావింపబడిన జీవాణువు; (chem.) ఒక ఉదజని పరమాణువుతో కలియు శక్తిగల మూలపదార్థము. monadIC a.

monadelphous, a. (bot.). (Of stamens) మిళిత కేసరతంతువులుగల, (of plants) మిళిత తంతు కేసరములు గల.

monandrous, a. (bot.). ఏకకేసరము గల.

monandry, n. ఒకే భర్తను కలిగియుండు సంప్రదాయము, ఏకపతిత్వము.

monarch, n. 1. రాజు, రాణి, చక్రవర్తి, చక్రవర్తిని, తత్సదృశమైన బిరుదులుకల సార్వభౌముడు, సర్వాధికారయుతుడైన ప్రభువు, (often fig., తరుచు అలంకారికము). 2. నారింజ, లేదా నల్లని రంగులుగల పెద్ద సీతాకోకచిలుక. monarchAL, monarchIC(AL), aa., monarchalLY[2], monarchICALLY, advv.

monarch|ism, n. రాజరిక సిద్ధాంతము, రాజభక్తి, ప్రభుభక్తి. ~IST n.

monarchy, n. సర్వస్వతంత్ర ప్రభుసత్తాక రాజ్యము; *constitutional, limited,* ~, రాజ్యాంగబద్ధుడైన రాజు ఏలుబడి, నియమిత స్వాతంత్ర్యముగల రాజు పరిపాలన, పరిమితాధికార రాజత్వము.

monastery, n. మతనియమబద్ధులై సంఘమునకు దూరమై ఏకాకిగా నివసించు క్రైస్తవ సన్యాసులు నివసించు మఠము.

monast|ic, a. క్రైస్తవ సన్యాసులు లేదా వారి మఠమునకు సంబంధించిన; (bookbind.) బంగారు అక్షరములు మొదలైనవి లేని సాధారణ బైండింగు(also *antique*). ~ICALLY adv., ~icISM(3) n., ~icIZE(3) v.t.

mondaine, n. నవనాగరిక స్త్రీ, వేషాలమారి; లోకపు పోకడలు తెలిసిన వనిత. [F]

Monday, n. వారములోని రెండవదినము, సోమవారము; *Black* ~ (school sl.), పాఠములు ప్రారంభించు term మొదటిదినము, సెలవుల తరువాత పాఠశాల తెరచు మొదటి దినము; || *St* ~, పని తక్కువగాఉండు సోమవారము (సిద్ధపురుషుల గౌరవార్థము ఇచ్చు సెలవుల తరువాత వచ్చు సోమవారము).

Mondayish, a. ఆదివారము ఎక్కువ పనిచేయుటచే సోమవారము బద్ధకముగాఉన్న మత కార్యకర్తలకు సంబంధించిన (ఇతరుల విషయమున) ఆదివారము సెలవగుటచే సోమవారము పనికి బద్ధకించునట్టి; మందకొడిగాఉన్న, అలసత్వము వహించెడి.

monde, n. నవనాగరకతతోగూడిన ప్రపంచము, సరిక్రొత్త నాగరకతకల సమాజము; ఒకని సహవాసుల బృందము. [F]

mondial, a. ప్రపంచవ్యాప్తమైన.

monetary, a. నాణెములకు, ధనమునకు సంబంధించిన.

monetiz|e, -is|e, v.t. (లోహములను) ధనముగా మార్చి చలామణిలోనికి తెచ్చు. ~-ATION n.

money, n. (pl. ~s). 1. తత్కాలమున చలామణి అగు నాణెములు, కరెన్సీనోట్లు మొ.వి (నాణెములకు బదులుగా చలామణి అగునవి), దీనిని *paper* ~ అందురు, (ముఖ్యముగా) గవర్నమెంటువారును బ్యాంకులును ఇచ్చు నోట్లు; sums of ~, డబ్బు మొత్తము. ~ *of* ACCOUNT[2]; CONSCIENCE ~; ధనరూపముగా మార్చుకొనుటకు వీలుగా పరిగణింపబడు ఆస్తి, కొనుగోలు శక్తిగల నాణెము (prov.) ~ *makes the mare to go*, డబ్బుతో అన్ని పనులు జరుగును, "డబ్బుంటే కొండమీది కోతి వస్తుంది"; *time is* ~, కాలము డబ్బంత విలువకలది, కాలమే ధనము; *for* LOVE[1] *or* ~; *make* ~, ధన మార్జించుపు; *coin* ~, వెంటనే డబ్బుచేసుకొనుము; || ~ *for jam* or *for old rope* (sl.), కొంచెము శ్రమతోగాని శ్రమ ఏమియు లేకుండగాని లాభసాటి బేరము; *not every man's* ~, ఖరీదునుబట్టి ప్రతివారికిని ఉపయోగించునదికాదు, అందరికిని ధర కిట్టుబాటు లేనిది. 2. ~-*bag*, డబ్బు పెట్టుకొను సంచీ, (pl.) సంపత్తు ఉంచుకొను స్థానము; ~-*bags*, ధనవంతుడు, లేదా ఆశ్యాశగల వ్యక్తి; ~-*box*, మూతవేసిన పెట్టె (పైనుండు చిల్లిద్వారా నిలువధనము గాని విరాళములుగాని లోపల వేయుదురు); ~-*changer*, వివిధ దేశ ధనములను వట్టము పుచ్చుకొని మారకముచేయు వ్యాపారస్థుడు; ~-*grubber*, నీచమార్గములనైనను ధనము ప్రోగుచేయవలెనను దురాశాపరుడు; ~-*grubbing* a. & n., ఇట్టి అలవాటుకు మరగుట; ~-*lender* (derog.), వడ్డీ వ్యాపారస్థుడు; ~-*market*, స్టాక్సు మున్నగు వాటితో వ్యాపారస్థులు క్రయవిక్రయములు సాగించు రంగము; ~ ORDER[1](3); ~-*spinner*, అదృష్టసూచకమగు చిన్న సాలీడు, పెద్ద లాభములను సమకూర్చు చిన్న అంశము, ఉదా. పుస్తకము, ఫిల్ము, నాటకము మొ.వి; ~-*wort*, గుండ్రని మెరుగు ఆకులుగల మొక్క; ~'*s-worth*, డబ్బుతో సమానమైన విలువకలదిగా చూడబడు వస్తువు. ~LESS a.

moneyed, a. డబ్బుగల, ధనాఢ్యుడైన; ధనముతోగూడిన; as ~ *resources, assistance*, ధనసంపద, ధనరూపమగు సహాయము; ~ *interest*, ధనికవర్గము, ధనమును పొత్తుగా చూచుకొను జనము, లేదా వర్గము.

monger, n. వ్యాపారస్థుడు, క్రయవిక్రయములు చేయువాడు; (chiefly in comb., as *cheese*~, జున్ను అమ్మువాడు; *fish*~, చేపలవ్యాపారి; *iron*~, ఇనుము వర్తకుడు; *coster*~, పళ్లు, చేపలు మొ.వి అమ్మువాడు; fig. *scandal*~, ఛిద్రములు వెతికి ప్రచారముచేయువాడు).

Mongol, n. & a. చైనా, సైబీరియాల మధ్యగల మంగోలియాదేశమునకుచెందిన(వ్యక్తి). ~OID a. (also, n.=MONGOLIAN).

Mongolian, a. & n. = prec.; (anthrop.) పసుపుపచ్చ చర్మము, నిక్కపొడుచుకొను వెంట్రుకలుగల ఒక మానవజాతి.

mongoose, mungoose, n. (pl. ~s). ముంగిస, నకులము; ichneumon జాతికిచెందిన నాలుగు కాళ్ళ చిన్న జంతువు, ఇది విషసర్పములను సంహరించును; కోతిజాతికి చెందిన ఒక జంతువు.

mongrel, n. & a. 1. ఏ ఉపజాతికి చెందినదో నిర్వచించుటకు వీలులేని కుక్క, ఆయా తెగల సంకరముచే పరిణమించిన జంతువు, మొక్క; సంకీర్ణ జాతి మనిషి, శుద్ధజాతికిచెందని వ్యక్తి. 2. adj. జన్మ, స్వభావాదులందు సాంకర్యము కల. ~ISM(3) n., ~IZE(3) v.t., ~LY[1] a.

|| **monial**, n. కిటికీనిలువు కమ్మి.

moniliform, a. కంఠహారము, లేదా పూసల పేరును పోలిన.

mon|ism, n. పరతత్త్వము ఏకము అను వాదము; మనశ్శరీరముల ద్వైతమును నిరాకరించు సిద్ధాంతములు. ~IST n., monistIC a.

monition, n. (అపాయమును గూర్చిన) హెచ్చరిక; బిషప్ అను క్రైస్తవ మఠాధి

కారినుండికాని, అట్టి న్యాయస్థానమునుండి కాని ఫలాని తప్పుపని చేయవద్దని మందలించుచు ఒక వ్యక్తికి పంపు హెచ్చరిక పత్రము; సివిలుకోర్టులలో వ్యక్తి హాజరగుటకు జారీచేయు ఆజ్ఞాపత్రము, సమనులు.

monitor, n., & v.t. & i. 1. (arch.). మందలించువాడు. 2. బడిలో పిల్లలను శిక్షణలో ఉంచు బాధ్యతగల తరగతి పెద్దయైన పిల్లవాడు, మానీటరు. **monitorIAL** a., ~-SHIP n. 3. మొసళ్ళ రాకనుగూర్చి హెచ్చరికచేయునని భావింపబడు బల్లి. 4. బరువైన ఫిరంగులతో లోతుతక్కువ నీళ్ళలో సంచరించు యుద్ధనౌక. 5. విదేశముల రేడియో ప్రసారములు ఉద్యోగసంబంధి టెలిఫోనుల దుర్వినియోగము విని (ప్రైవేటి) నివేదించు ఉద్యోగి 6. అణుశక్తి కేంద్రములోని కార్మికులలో కలుగు ప్రచోదిత రేడియో ధార్మిక శక్తిని కనిపెట్టు యంత్రము. 7. vb. Act as ~, మానీటరుగా వ్యవహరించు (6వ అర్థము). act as ~ of, అట్లు పనిచేయు. **monitrESS**[1] n.

monitory, a. & n. 1. హెచ్చరిక, మందలింపు. 2. బిషప్పు, లేదా పోప్ జారీచేయు మందలింపుపత్రము.

monk, n. క్రైస్తవసన్యాసి, వినయము బ్రహ్మచర్యము దారిద్ర్యము మొ. నియమములు పాటించుచు సమాజములో కలియక వేరుగా నివసించు నియమశీలుర సంఘవ్యక్తి; ~'s-*hood*, అట్టి సన్యాసి ధరించు టోపీ; ఆ ఆకారములోనుండు పూవులుపూయు ఒకజాతి మొక్క. ~HOOD, ~SHIP, nn.

monk|ery, n. (colloq.). చర్చిజీవితము, చర్చి, అచ్చట నివసించు నియమవ్రతులు, వారి సదాచారములు. ~DOM n.

monkey, n. (pl. ~*s*), & v.t. & i. 1. వానరము, కోతి, మనుష్యుని పోలియుండి, నర జాతికి అతిసన్నిహితముగావచ్చు స్తనజాతి జంతువు, (anthropoid apes నుండి marmosets కోతులవరకు ఉండు జాతి); (వ్యక్తిని గురించి వేళాకోళముగా అనుమాటగా) *young* ~, కోతివంటి పిల్లవాడు. 2. దూలములు మొ. వి భూమిలో దిగగొట్టు యాంత్రికమైన సుత్తి; గుండ్రని కడుపు; నిలువు మెడగలిగిన నీళ్ళకుండ. 3. (sl.) || *Put his* ~ *up*, ఒకనికి కోపముతెప్పించు; *get* one's ~ *up*), కోపగించు; ఆగ్రహము తెచ్చుకొను. 4. || 500 పౌండ్లు (sl.). 5. ~-*bread*, బూరుగుజాతికి చెందిన ఒకరకపు చెట్టు కాయ, పండు; ~-*cup*, కుండరూపు ఆకులుగల ఒక తీగ మొక్క; ~-*flower*, ఒకపువ్వన్ని పూలుపూయు ఒక జాతి మొక్క; ~-*jacket*, నావికులుధరించు పొట్టి బిగుతుఅంగీ; || ~-*nut*, ఒకరకపు సెనగకాయ; ~-*puzzle*, *puzzle*-~, *Araucaria* జాతికి చెందిన ఒకరకము ముండ్ల చెట్టు; ~-*wrench*, కావలసినట్టు అమర్చుటకు వీలైన దవడలుకల wrench. 6. v.t. అనుకరించు, వెక్కిరించు; (v.i.) కుచేష్టలు చేయు, కోతిపనులుచేయు. ~ISH[1] a., ~-ishNESS n.

monkish, a. క్రైస్తవ సన్యాసులకు సంబంధించిన; వారి ఆచారములకు లోనైన; క్రైస్తవ మోనుకుల వలె (usu in bad sense).

mono-, comb. form (అచ్చులకు ముందు *mon-*) of Gk *monos*, ఒంటరిగా, ఏకాకిగా; ఏకైక, ఏక; ~*basic* (chem.), ఒకే ఆధార భూమికగల, అణుభూమికగల; ~*carpic*, ~*carpous*, ఒక్కమాటు మాత్రమే ఫలము లిచ్చు; ~*cephalous* (bot.), ఒకేశిరస్సుగల ~*clinal*, (of strata) భూమిపొర ఒకే వైపునకు వాలియున్న, ఒరిగియున్న; ~*cotyledon(ous)*, (మొక్క) ఒక్కటే బీజదళము గల; *monocracy*, ఏకవ్యక్తి ప్రభుత్వము; *monocular*, ఒకే నేత్రమునకు అలవడిన; ~-*cycle*, ఒకచక్రపు బండి; ~*dactylous*, ఒక వ్రేలు, ఒకకాలి బొటనవ్రేలు, కొమ్మవంటి ఒకే గోరుకల; ~*drama*, ఏకపాత్ర కుద్దేశింపబడిన నాటకము *monoecious*, (bot.) ద్విలింగాశ్రయమైన మొక్కజాతులు; ఒకే మొక్కకు ఆసమగ్ర అంగములుగల; (zool.) (మనిషిలో, జంతువులో) ద్విలింగ చిహ్నములుగల; ~*genesis*, ఒకేకణమునుండి సర్వ జంతుజాతి పరిణమించుట; ~*genetic* a., అట్టి పరిణామముగల; *monogeny*, మానవ సంఘమంతయు ఒకే ఆదిదంపతుల జంటనుండి ఆవిర్భవించుట; ~*glot* a. & n., ఒకేభాష మాట్లాడెడి వ్యక్తి; *monogynous*, ఏకాండకోశముగల, (ఏకైక) స్త్రీ అవయవముగల పుష్పజాతి, *monogyny*, ఒక్క స్త్రీతో మాత్రము సంతానార్థమై కలియు; ~*ideism*, ఒకేభావముపై కేంద్రీకరించుట, ముఖ్యముగా ఒకేభావముపై పిచ్చిఆలోచన; *monolatry*, అన్యదేవతలను నిరాకరించకుండ ఒకే దేవత నుపాసించుట; ~*mania*, ఒకే భావోన్మాదము; ~*maniac* n., ఏక భావోన్మాదముగల వ్యక్తి; ~-*maniacal* a., ~*mer*, అణుపుంజముగల సూక్ష్మాణువులోని ఒక యూనిటు, (also) అణుపుంజముగా విడదీయదగిన ద్రవ్యసమ్మేళనము; ~ *metallism*, ఒకే లోహము మీద ఆధారపడిన నాణె విధానము; ~*metallic* a., ఏకలోహ నాణక పద్ధతికి సంబంధించిన; ~*morphic*, ~*morphous*, అభివృద్ధి దశయందు, లేదా పెరుగుదల కాలమున రూపము మార్చుకొననట్టి; ~*petalous*, అకర్షణ పత్రావళి ఒకేఘటన యందుకల, లేదా రేకులన్నియు ఒక గొట్టముగా ఏర్పడిన; ~*phthong*, ఒక్కటే అచ్చుగల ధ్వని; ~*plane*, ఒకే plane గల విమానము; ~*psychism*, ఆత్మలన్నియు ఒక్కటి అను సిద్ధాంతము; ~*rail*, ఒక్కటే పట్టాగల రైలుమార్గము; ~*rhyme*, అన్ని పాదములలోను ఒకేఛందస్సుగల పద్యము, లేదా కావ్యము; ~*spermous* (bot.), ఒక్కటే విత్తనముగల; *monostichous* (bot., zool.) ఒకేపొర లేక వరుసగల; ~*strophic*, strophe ఛందస్సుమాత్రమే గల గేయసంబంధమైన; ~*tint*, ఒకేరంగుగల చిత్రము, లేదా ప్రతికృతి; ~*treme*; స్తన జంతువులలో కడగొట్టుజాతి, వీనికి మూత్ర, ప్రసవ, జీర్ణ క్రియలకు ఒకేద్వారమునుండును; ~*type*, ఏఅచ్చు కాఅచ్చు విడిగా తయారుచేయు యంత్రము (P); ~*typic*, ఒకేమైపుగల అచ్చు రూపు; (2) chem. ఒకే అణువుకలది అని సూచించునట్టి పదములు, శక్తుల్యము కలది అనికూడ సూచించును; ~*bromide*, ~-*carbon*, ~*chloride*, *monovalent*, *mon-oxide*.

monochord, n. సంగీతములో మధ్య విరామ కాలమును నిర్ణయించుటకు ఉపయోగించు సాధనము.

monochromatic, a. (కాంతి) ఒకే వర్ణమును ప్రదర్శించెడి; ఒకే వర్ణములో చిత్రింపబడిన (చిత్రము).

monochrome, n. & a. 1. ఒకే వర్ణముయొక్క పలుఛాయలలో తయారుచేయబడిన(చిత్రము); ఒకే రంగులో ప్రదర్శింపబడిన(ది). 2. adj. ఒకేరంగు కల్గిన.

monocle, n. ఒకే కంటికైన సులోచనము.

monod|y, n. గ్రీకు విషాదాంత నాటకములలో ఒకే నటుడు పాడెడు గీతము ఒకని మరణమునకై విషాదముతో పాడిన గీతము. **monodIC** a., ~IST n.

monogam|y, n. ఒకే భర్త, లేదా ఒకే భార్యను కలిగియుండుట; (rare) ఒకే పర్యాయము వివాహము చేసికొనుట; (zool.) ఒకే జంటతో ఉండు అలవాటు. ~IST n., ~OUS a.

monogram, n. ఒక వ్యక్తి పేరులోని మొదటి అక్షరములు రెండింటిని కలిపి దానితో తయారు చేసిన ఒక ముద్ర. monogrammatIC a.

monograph, n., & v.t ఒక ప్రత్యేక విషయమును గూర్చిన, లేదా విషయ సముదాయమును గూర్చిన చిన్నపుస్తకము (వ్రాయు). monographER[1], monographIST, nn., monographIC a., monographICALLY adv.

monolith, n. స్తంభము, లేదా నిర్మాణ రూపమున ఉన్న అభిన్నమైన (ఏకాండ) శిల. monolithIC a.

monologue, n. ఏకపాత్రాభినయము; నాటకములో ఒకే నటుడు సంభాషించు దృశ్యము; ఒకే నటునికై ఉద్దేశించి వ్రాయబడిన నాటకము; (ఒక గోష్ఠిలో) ఒకే వ్యక్తి కావించు దీర్ఘప్రసంగము; స్వగతము. monologICAL a., monologIST, monologuIST,nn., monologIZE(2) v.i.

||**monomark,** n. సరుకులు, వస్తువులు, చిరునామాలు మొ.వానిపై ప్రత్యేకము ఒకేగుర్తు ఉండుటకు నమోదు చేయించెడు కొన్ని అక్షరముల, లేదా బొమ్మల కలయిక; అట్లు వేసిన గుర్తు.

monomial, n. & a. (alg.). బీజగణితమునందు ఒకే పదముగల రాశి.

Monophysite, n. ఏసుక్రీస్తులో ఒకే విధమగు ప్రకృతి గలదని నమ్మువాడు, ఏకప్రకృతివాది.

monopolist, n. ఏకస్వామ్యవాది, ఏకస్వామ్యమును సమర్థించువాడు; గుత్తవ్యాపారి; ఏకైక అధికారము స్వామ్యము కలవాడు.

monopoliz|e, -is|e, v.t. (వ్యాపారము, వస్తుజాలము, సంభాషణ, ఒకరి ఆదరణ మొ. వానిని) గుత్తగొను; వశపరచుకొను; గుత్తకు పుచ్చుకున్నట్లు వ్యవహరించు. ~ATION n.

monopoly, n. ఏకైన ఒక సరకుతో వ్యాపారము చేయుటలో ఏకస్వామ్యము; అట్లు ప్రభుత్వము ఒక్కనికే ఇచ్చెడి సంపూర్ణాధికారము, ఏకస్వామ్యత, గుత్తహక్కు, ఏకస్వామ్యముగల వస్తువు.

monosyll|able, n. ఒక అచ్చుతో కూడిన పదము, ఏకాచ్కపదము; *speak in ~ables*, ముక్తసరిగ భాషించుటకై "అవును", "కాదు" అని మాత్రము సమాధానమిచ్చుట. ~abIC a , ~abICALLY adv., abISM(2) n., ~abIZE(3) v.t.

monothe|ism, n. భగవంతు డొక్కడే యను సిద్ధాంతము. ~IST n., ~istIC a.

monotone, a. & n., & v.t. 1. స్థాయిలో మార్పు లేకుండ ఒకే రాగములో పాడుట. monotonIC a. (mus); రచనలో ఒకే విధమగు పద్ధతి నవలంబించుట. 2. v.t. ఒకే రాగములో పాడు, ఒకే శైలిలో రచించు; ఒకే స్వరములో సంభాషించు.

monoton|ous, a. (ధ్వని, ఉచ్చారణ) హెచ్చు తగ్గులు లేకుండా ఒకే స్థాయిలో ఒకే రాగములో నున్న, వైవిధ్యములేని, విసుగు పుట్టించెడి. ~IZE(3) v.t., ~ousLY[2] adv., ~-ousNESS, ~Y[1], nn.

Monroe|ism, n. మన్రో సిద్ధాంతము. ~IST n.

monseigneur, n. ప్రసిద్ధ పురుషులకు అనగా రాజవంశీకులు, కార్డినల్సు, ఆర్చిబిషప్పులు, బిషప్పులు మొ. మతాధికారులకు ఫ్రెంచివారొసంగునట్టి బిరుదు. [F]

monsieur, n. ఇంగ్లీషు భాషలోని MR కు ఫ్రెంచిభాషలో సమానమగు పదము, (ఒకని నామమునకు బదులుగ కూడ ఈ పదమును వాడుదురు) *did M~ ring?*, దొరగారు గంట వాయించినారా?; ఫ్రాన్సు దేశీయుడు; ఫ్రాన్సుదేశపు రాజు రెండవ కుమారుడు, లేదా అతని తరువాతవాని విషయములో వాడెడు బిరుదు. [F]

monsignor(e), n. రోమను కాథలిక్కు మతములోని కొందరు మతాధికారులకు వాడెడు బిరుదు; పోప్ దర్బారులోని కొందరు ఉద్యోగులు, లేదా ఇతరులు. [It.]

monsoon, n. ఆసియాఖండపు దక్షిణభాగమున, ముఖ్యముగా హిందూమహాసముద్రమునందు, నైఋతి దిక్కునుండి వీచు పవనములు; వేసవిలో ఇవి ఆర్ద్రపవనములు (*wet ~*), చలికాలములో ఇవి ఈశాన్యమునుండి (NE) వీచు పొడిగాలులు (*dry ~*); వర్షాకాలము; ఆయా కాలములలో మార్పుచెందునట్టి ఇతర ములగు పవనములు.

monster, n. & a. 1. వికారమైన ఆకృతిగల జంతువు, మొక్క; మరుగుజ్జు; అన్యోన్య సంబంధములేని అంగములతో జనించిన ఊహాకల్పిత ప్రాణి, పాశ్చాత్య సంప్రదాయములోని centaur, sphinx, griffin వంటి జంతువులు మున్నగునవి; క్రౌర్యములో అమానుష వ్యక్తి; కొండంత ఆకారముగల జంతువు, లేదా వస్తువు. 2. adj. చాల పెద్దదైన, బృహదాకారము కలిగిన.

monstrance, n. రోమను కాథలిక్కు దేవాలయములలో ప్రసాదమును నిక్షిప్తము చేయు బంగారు, లేదా వెండిపాత్ర — ఈ ప్రసాదము అందరికి కన్పడునట్లు పాత్ర స్వరూపము, అందలి పదార్థములు అమరియుండును.

monstrosity, n. రాక్షస లక్షణము, వికారమగు ఆకృతి, ఊహాకల్పితమగు రాక్షసాకృతి; జుగుప్సాకరమగు ఆకారము.

monstrous, a. & adv. 1. అసామాన్యముగ ఏర్పడిన; రాక్షస ప్రకృతిగల; చాల పెద్ద; జుగుప్సాకరమగు పద్ధతిలో తప్పుగను, అవిశ్వసనీయముగను, క్రూరముగను ఉండునట్టి. 2. adv. (arch.). విపరీతముగా,ప్రగాఢముగ, as *~ good friends*, చాలా మంచి మిత్రులు, గాఢమైత్రి కలవారు. ~LY[2] adv , ~-NESS n.

montage, n. (cinemat.). ఒక ఫిల్మును తీయునప్పుడు గ్రహింపబడిన వేర్వేరు ఫోటోలను ఎన్నికచేసి, కత్తిరించి, అనుస్యూతముగ ఒకచోట జతపరచుట.

montane, a. ఒక పర్వతమయమైన ప్రదేశమున నివసించువాడు; అట్టి ప్రదేశమునకు సంబంధించిన.

montbretia, n. నారింజరంగుగల ప్రకాశవంతమగు పూవులుపూయు మొక్క. [after A.F. E.D. de *Montbret*]

monte, n. 45 పేకముక్కలతో స్పెయిన్ దేశమున ఆడెడు ఒక పేకాట; *three-card ~*, మెక్సికోదేశపు పేకాట. [Sp.]

Montenegrin, n. & a. (ఇప్పుడు యుగోస్లావియా దేశమందున్న) Montenegro కు చెందిన (వ్యక్తి).

Montessori system, n. మామూలు తెలివితేటలు గల శిశువులకు, వెనుకబడినవారికి చదువు నేర్పెడు ఒక విద్యావిధానము, రోమ్ నగరవాసినియగు Dr. Maria Montessoriఅను విద్యావేత్తి 1900 వ సం. న పిల్లలను కట్టుదిట్టములో నుంచుటకాక, వారి సహజ ప్రవృత్తులను ప్రోత్సహించి విద్య నేర్పవలెనని ప్రారంభించిన పద్ధతి.

month, n. నెల, సంవత్సరములో పండ్రెండవ భాగము, (*calender ~*, కాలెండరు నెల); *lunar ~*, చంద్రుడొక పర్యాయము పూర్తిగ

భూమిచుట్టు తిరుగు మాసము, చాంద్ర మాసము. ఒక నెలలో ఒక దినమునుండి మరి యొక నెలలో అదే దినమునకు నడుమగల కాలము; 28 రోజుల కాలము; ~ *of Sundays,* నిర్ధారణకాని కాలము; *this day* ~, ఈనాటినుండి ఒకనెల, ~*'s mind,* ఒక మానవుడు చనిపోయిన తరువాత ఒకనెల; మృతుని జ్ఞాపకార్థము కావింపబడు ప్రార్థన; ‖ అభిరుచి, ఇష్టము.

monthly, a. & n. **1.** ఒకనెలలో చేసెడి, సంభవించెడి, ఇవ్వవలసిన; నెలసరి, నెలకొకసారి; ~ *nurse,* బిడ్డపుట్టిన తరువాత మొదటి నెలలో బాలింతరాలివద్ద సేవచేయు ఆయా; ~ *rose,* నెలకొక పర్యాయము పూచునట్టి గులాబీపువ్వు. **2.** మాసపత్రిక; (pl.) స్త్రీల బుతుకాలము. monthLY² adv.

monticule, n. చిన్నకొండ; అగ్నిపర్వతము పగులుటవలన ఏర్పడిన చిన్న మంటిదిబ్బ; ఒక జంతువు దేహముపై ఏర్పడిన కణితి.

monument, n. వ్రాతమూలకముగు ఒకని దర్శనము, లేదా చిహ్నము; స్మారక చిహ్నముగు నిర్మాణము, లేదా భవనము; ‖ *the M*~, 1666 వ సం.న లండన్‌లో సంభవించిన అగ్ని ప్రమాదమునకు చిహ్నముగ నెలకొల్పబడిన స్మారక స్తంభము; మరణించిన వ్యక్తి జ్ఞాపక చిహ్నముగ అతని సమాధిపైకాని, చర్చిలో కాని నెలకొల్పబడిన రాయి, లేదా నిర్మాణము.

monumental, a. స్మృతిచిహ్నముగ ఉపయోగపడునట్టి; ~ *mason,* గోరీలపై నిల్పునట్టి రాళ్లను సిద్ధపరచువాడు; (సాహిత్య గ్రంథములు) బృహత్తరమైన, శాశ్వతమైన, ఆశ్చర్యదాయకమైన. as ~ *ignorance,* ఆశ్చర్యకరమగు అజ్ఞానము. కొండంత తెలివితక్కువ. ~LY² adv.

monumentalize, -ise, v.t. నమోదు చేసిఉంచు, ఏదైన ఒక స్మృతిచిహ్నముద్వారా శాశ్వతరూపము కల్పించు.

-mony, suf. ఒక ప్రత్యయము. L *-monia, monium,* as *matri*~, *patri*~, *cere*~. (సంస్కారము), పిత్రీయమైన ఆస్తి, మనోవృత్తి, nn.

moo, v i., & n. ఆవు లేదా ఎద్దు కావించు అంబా అను శబ్దము లేదా రంకె.

mooch, mouch, v i. & t. (sl.). పనిలేకుండ తిరుగు; కాళ్లీడ్చుకొనుచు తిరుగు; దొంగిలించు.

mood¹, n. మానసికస్థితి భావము యొక్క స్థితి; *in the* ~, ఒక పనిచేయుటకు అనుగుణమగు మనస్థితి; *in no* ~. అనుగుణము కాని మనస్థితి లేదా చిత్తవృత్తి.

mood², n. (Gram.) క్రియయొక్క రీతి, తీరు. దీనివలన క్రియ యెట్టి పనిని నిర్దేశించుచున్నదో తెలియవచ్చును, as *indicative, imperative, subjunctive,* ~; (mus.) = MODE, పద్ధతి; (log.) హేతువాక్యము (syllogism) విభాగింపబడిన ఉపవిభాగములు.

moody, a. విచారముతో కూడిన, విషణ్ణమైన. ~iLY² adv., ~iNESS n.

moollah. See MULLAH.

moolvi(e), mou-, n. మహమ్మదీయ ధర్మశాస్త్రమున పండితుడు, విద్వాంసుడు, గురువు (ముఖ్యముగ భారతీయ మహమ్మదీయులలో మౌల్వీకి చాల గౌరవముకలదు). [Hind., Arab.]

moon¹, n. **1** చంద్రుడు, భూమియొక్క ఉపగ్రహము. ఇది నెలకొక్క పర్యాయము భూ ప్రదక్షిణము చేయును. దీనికి సూర్యునినుండి కాంతి లభించును. ఆ కాంతి భూమిపై ప్రతిఫలించును. ఈ ప్రతిఫలించుట సంవత్సరము నందలి ఇతరములైన నెలలలో కంటె ఒక నెలలో భిన్నముగ ఉండును; *age of the* ~, *new* ~, అమావాస్య; *full* ~, పూర్ణిమ; HARVEST, HUNTER'S, ~; (poet.) month (*where summer is but three* ~*s long*); *once in a* BLUE¹ ~, ఎప్పుడైన ఒక మారు అపురూపముగ; *old* ~ *in new* ~*'s arms,* నెలలోని మొదటి వారములో, చంద్రమండలపు కాంతిహీనమగు భాగముపై భూమి యొక్క కాంతి ప్రతిఫలించి, దానిని ప్రకాశవంతము కావించినప్పుడు. **2.** ~*beam,* చంద్రుని కిరణములు; ~*calf,* జన్మతః మూర్ఖుడు; ~*flower,* oxeye daisy అను ఒక పువ్వు; ~ *light,* వెన్నెల; ~ *light flitting,* కిరాయి ఇవ్వనక్కరలేకుండ అద్దెఇంటిలోనుండి సామానులను రాత్రివేళ తెచ్చివేసికొనుట; ~*lighter*(hist.), ఐర్లండు దేశీయుడు, (Land League అను సంఘమువారికి విరుద్ధముగ వర్తించిన రైతులపై ఐర్లండు దేశీయులు) రాత్రులందు ఘోరమగు అత్యాచారములు జరిపెడివారు; ~*lit,* చంద్రునిచే ప్రకాశవంతము చేయబడిన; ~*raker,* ‖ Wiltshire జిల్లాలో నివసించువాడు, క్షితిజముపైన కానవచ్చు తెరచాప భాగము; ~*raking,* పగటికలలు గనుట, నిరర్థకమగు ఆలోచనలు, వాస్తవ విరుద్ధము; ~*shine,* ఊహాలోకపు టాలోచనలు, భావనము; *~*shiner* (sl.), దొంగతనముగ దేశములోనికి మద్యము కొనివచ్చువాడు; సారాబట్టీ పట్టువాడు, దొంగతనముగ సారాయమును సిద్ధముచేయువాడు, దొంగతనముగ సారాయమును దేశములోనికి కొనితెచ్చువాడు; ~*shiny,* వెన్నెలచే ప్రకాశితమైన, ఊహాలోకమున జీవించువాడు; ~*stone,* చంద్రకాంతశిల; ~*struck,* మతిస్థిరములేని. ~LESS a.

moon², v.i. & t. నిరర్థకముగ ఇటునటు తిరుగుచు చూచుచుండు; కాలమును వ్యర్థముగ గడపు.

moonshee, munshi, n. హిందూదేశములోని భాషాబోధకుడగు ఒక ఉపాధ్యాయుడు, కార్యదర్శి లేదా కార్యనిర్వాహకుడు. [Hind.]

moony, a. చంద్రుని యొక్క, చంద్రునివలె; ఏమియు పనితోచని, శ్రద్ధలేని, మూఢునివలె పగటికలలు కనెడి.

moor¹, n. గయాళుగా ఉన్న మైదాన ప్రదేశము, ఆరుబయలు, సాధారణముగ ఇది గడ్డితో నిండియుండును (కార్న్‌వాల్ ప్రాంతములో) తగరము లభించెడి బంజరుభూమి; ~ *game,* ఎర్రని (అరుదుగా నల్లని) అడవికోడి; ~*cock,* ఈ జాతి మగపక్షి; ~*hen,* వీటిలో ఆడుపక్షి, నీటికోడి; ~*land,* గడ్డితోనిండిన మైదానపుభూమి; ~*stone,* ఒకవిధమగు కఠినశిల. ~ISH¹, ~Y², aa.

Moor², n. ఒక తెగ మహమ్మదీయ ప్రజలు, వీరు బర్బర అరబ్బు జాతుల కలయికచే ఉద్భవించినవారు, ఆఫ్రికా ఖండపు వాయవ్య భాగము వీరి నివాసము. ~ISH¹ a.

moor³, v.t. (ఒక పడవ లేదా తెప్పను) లంగరు ప్రదేశమునకు బంధించు; ~*ing*-MAST¹, పడవలను బంధించు ఒక కొయ్య లేదా స్తంభము. ~AGE(3, 4) n.

mooring, n. (Usu. pl.). పడవలను కట్టివేయుటకై శాశ్వతముగ ఏర్పాటు చేయబడిన లంగరులు. గొలుసులు మున్నగునవి, నీటిలో తేలునట్టి పడవలు మున్నగువానిని బంధించునది; (pl.) పడవలను ఆపి, బంధించిఉంచు చోటు.

moose, n. (pl. ~). ఉత్తర అమెరికాలో కానవచ్చు ఒక జంతువు. ఇది ఐరోపాఖండములోని elk (కణితి) అను జంతువును చాలవరకు పోలియుండును.

moot, n., a., & v.t. **1.** (Hist.) సమావేశము లేదా సభ; (Law) అనుభవము సంపాదించుటకై విద్యార్థులు వాదోపవాదములు కావించునట్టి ఒక కల్పిత అభియోగము. **2.** adj. వివాదాస్పదమైన (~ *point,* చర్చింపదగిన

విషయము, పరిగణింపబడిన అంశము). 3. v.t. చర్చనీయమైన ఒక విషయమును ప్రతిపాదించు.

mop[1], n. ఒక కఱ్ఱ చివరభాగమున కట్టబడిన మోటుదారపు ముద్ద, లేదా బట్ట—దీనిని నేల తుడుచు నిమిత్తము వాడుదురు; ఇతరములగు పెక్కు పనులు చేయుటకై వాడు ఈవిధమగు పనిముట్టు; ~*head*, (fig.) చీపురుకట్టవలె దట్టమైన జుట్టుగల, ఇట్టి తలకట్టుకల మనుష్యుడు లేదా ఆడుది. ~PY[2] a.

mop[2], v.t. చీపురు లేదా తుడుపు గుడ్డతో తుడుచు, శుభ్రపరచు; నుదుటినుండి స్వేదమును లేదా కన్నీళ్లను తుడుచుకొను; (sl.) ~ *the floor with*, ప్రత్యర్థి లేదా పోటీదారు విషయమున తనకుగల మిక్కిలి అనుకూలపద్ధతిని పూర్తిగ వాడుకొను, వినియోగించుకొను; ~ *up*, చీపురుతోవలె తుడిచివేయు, (sl.) లాభములన్నిటిని తీసివేసికొను, తొలగించు, పరిమార్చు, (mil.) ఒక ప్రాంతములో విడిచిపెట్టబడిన సైనికులను చెరపట్టియో లేదా చంపియో, ఆ జిల్లా మొత్తము ఆక్రమించుకొను, వెనుక చిక్కుపడినవారిని చెరపట్టు, చంపు.

mop[3], v.i. & n. ~ & *mow*, వికారచేష్టలుచేయు, వెక్కిరించు; ~*s* & *mows*, వికారచేష్టలు, వెక్కిరింపులు, ఇకిలింపులు.

|| **mop**[4], n. ఆకురాలు కాలములో జరుగునట్టి ఒక సంత లేదా సమావేశము, ఇచ్చట వ్యవసాయ కూలీలు, ఇంటినౌకరులు మున్నగు వారిని కొలువు కుదుర్చుకొనుట జరుగును.

mope, v.i. & t., & n. 1. ఎట్టి పనిపాటలు లేనట్టి స్థితికి దిగజారిపోవు; (refl. or pass.) తగినట్టి వ్యాపారములేని కారణమున మానసికమగు అలసటకు గురియగు. 2. One who ~*s*, వ్యర్థముగ కాలముపుచ్చువాడు; *the* ~*s*, నిరుత్సాహస్థితి. mopISH[1] a., mopishLY[2] adv., mopishNESS n.,

moped, n. మోటారుసైకిలు. [*mo(torized) ped(al)*]

mopoke, morepork, n. న్యూజీలాండులో గుడ్లగూబ; టాస్మేనియాలో (nightjar) రాత్రితిరుగు పక్షి; ఆస్ట్రేలియాలో వివిధ పక్షులకు వాడబడు పదము.

moquette, n. తివాసీలు, పరదాబట్టలు మొ. వానిని నేయుటకు ఉపయోగించు ఉన్ని, జనుము, నూలు మొదలైన వస్తువులు.

mora, -rra, n. ఇటలీదేశములో ఒక ఆట, ఇందు ఎదుటివారు తమకు తోచినట్లు వ్రేళ్ళను చూపగా ఆటగాడు ఆ వ్రేళ్ళసంఖ్యను ఊహించుట దీనిలో ముఖ్యాంశము. [It.]

moraine, n. హిమానీనదముద్వారా కొట్టుకొనివచ్చి ప్రోగుపడిన రాళ్లు, మన్ను మొదలైనవి. [F]

moral, a. & n. 1. గుణగణములు స్వభావముతో సంబంధించినది, లేదా ధర్మాధర్మముల భేదముతో సంబంధించినది; ~ *sense*, మంచిచెడ్డల విషయములలో విచక్షణచేయు శక్తి; (of literary work, etc.) నడవడిని నిర్ణయించి తీర్చిదిద్దుటతో సంబంధించిన; ~ *science*, నైతికశాస్త్రము; ~ *philosophy*, నైతిక తత్త్వవిమర్శ; ~ *law*, సక్రమమైన నడవడి, పాటించవలసిన నియమములు లేదా సూత్రములు, (హక్కులు మొ. వానితో సంబంధించిన); founded on ~ law, నైతిక శాసనములపై ఆధారపడిన; capable of ~ action, నైతికవర్తనము నవలంబింపగల సమర్థత; ~ *victory*, ఓటమి, అనిశ్చితమైన పర్యవసానము, (చివరకిది విజయ లాభము వలన కల్గు నైతిక సత్ఫలితాముల కలుగజేయును; ~ *courage*, నైతికధైర్యము, ఇతరుల ఏవగింపును, నిరసనభావమును ధైర్యముగా ఎదుర్కొనుట, న్యాయమార్గమును విడనాడకుండుట; ~ly good, నైతిక సూత్రములకు అనుకూలముగ నడచుట, సామాన్యపు నడవడిలో ధర్మమునకు అనుగుణముగ వ్యవహరించుట; ~ *certainty*, నిస్సందేహముగా సంభవమైనది. 2. n. The ~ teaching of a fable, story, event, etc., ఒక నీతికథ, కథ లేదా ఇతర సంఘటనయందలి నీతిని గ్రహించి, అది ఎట్టిదో చూపుట; ~ maxim or principle, (నీతిని ప్రదర్శించి, దానికుదాహరణ మొసంగి, దానిని జీవితమునకు వర్తింపజేయుట; (pl.) ~ habits, నైతికవర్తనము, ముఖ్యముగ లింగసంబంధమైన నడవడి. ~LY[2] adv.

morale, n. (ముఖ్యముగ) సైనికుల) వర్తనము, క్రమశిక్షణము, ఆత్మవిశ్వాసమునకు సంబంధించినట్టిది. [F]

moralism, n. నైతిక వర్తనమునకు సంబంధించిన సహజమగు విధానము; కేవల నైతిక వర్తనముగ మార్పుకావింపబడిన మతధర్మము.

moral|ist, n. నైతికవర్తనమును బోధించువాడు లేదా దానిని అనుసరించువాడు; కేవల నీతిపరుడుగ జీవించువాడు. ~istIC a.

morality, n. నైతికశాస్త్రము; (pl.) నైతిక సూత్రములు, నైతికమగు నడవడిలోని అంశములు; ఏదైన ఒక జీవిత విభాగమునకు సంబంధించిన నీతినియమములు, as *commercial* ~, వ్యాపారసంబంధమగు నైతిక వర్తనము; conduct, నీతిబద్ధమగు నడవడి; moralizing, నీతివిశేషముల వివరించుట; (hist.) ఒకవిధమగు నాటకము, 16వ శతాబ్దిలో ప్రజాదరమును పొందినది; ఇందు నీతిబోధ కావింపబడుచుండెను.

moraliz|e, -is|e, v.i. & t. నైతిక భావనల గూర్చి చింతించు లేదా ఆ విషయములగూర్చి అతిగ ప్రసంగించు, నైతికముగ వ్యాఖ్యానించు, నీతిని తెలియజెప్పు, నైతిక గుణములను అభివృద్ధిచేయు. ~ATION n., నైతికముగ వ్యాఖ్యానించుట.

morass, n. (literary). బురద, ఊబి, చిత్తడి నేల. [Du.]

morat, n. (hist.). మల్బరీపండ్లు, తేనెతో చేసిన పానీయము.

moratorium, n. అప్పు తీర్చుటకు శాసనరీత్యా ఇవ్వబడిన గడువుకాలము. [L]

Moravian, a. & n. మొరేవియా ప్రాంతములో నివసించువాడు, వీరు ప్రాటస్టెంటు మతములోని Hussite సిద్ధాంతములను అంగీకరింతురు. మొరేవియానుండి వలసవచ్చిన ప్రజలీ నూతన పంథాను సాక్సనీలో నెలకొల్పిరి. [*Moravia*]

morbid, a. (మనస్సు, భావములు మున్నగు వానికి సంబంధించిన) అనారోగ్యమగు, వ్యాధిగ్రస్తమగు, విచారపూరితములగు భావములనే ఎల్లప్పుడు చింతించుచుండు; (med.) వ్యాధి స్వభావము, లక్షణములుగల; ~ *anatomy*, రోగగ్రస్తమగు అంగములుగల. ~LY[2] adv., ~NESS n.

morbidezza, n. (painting). జీవవస్తువుల చిత్రణలో దేహవర్ణములు చూపుటయందు కల నాజూకుతనము, మానసిక జీవకళ. [It.]

morbidity, n. అనారోగ్యస్థితి (ఒక ప్రాంతములో) రోగవ్యాప్తి.

morbific, a. వ్యాధులను కల్గించునట్టి.

morceau, n. ఒక చిన్న సాహిత్యరచన లేదా సంగీతపు కూర్పు. [F]

mord|ant, a. & n. 1. (అధిక్షేపణను గూర్చి) ఘాటైన, బాధకల్గించునట్టి. ~ACIOUS a., ~ACITY, ~ANCY, nn., కటుత్వము, బాధాజనకము. 2. (ఆమ్లములు) పుండుచేయు

నది, క్షుభపరచునది. 3. (Substance) రంగు వస్తువులు లేదా బంగారుపూతను మరొక దానికి అతుకుకొని ఉండునట్లు చేయునది.

mordent, n. (mus.). ఒక స్వరమును, దానికి తక్కువస్థాయి స్వరమును శీఘ్రముగ ఒకదాని తరువాత ఒకటి మార్చుటచేత ఏర్పడిన నాజూకైన స్వరసమ్మేళనము, లేదా మిశ్రణము. [G]

more, a. & adv. 1. ఎక్కువ మొత్తము, ఎక్కువ స్థాయిలో ఉన్నట్టి, as *there is ~ truth in it than you think,* నీవు అనుకున్న దానికంటె అందులో హెచ్చు నిజము కలదు; *10 is 2 ~ than 8,* ఎనిమిదికంటె పదిరెండు చేత హెచ్చు; *bring some ~ water,* మరి కొంతనీటిని తెమ్ము; (abs.) ఎక్కువమొత్తము, as *~ is meant than meets the ear,* మన చెవికి సోకిన దానికంటె అందు హెచ్చుగు లేదా ఎక్కువ (అర్థము) కలదు; *hope to see ~ of you,* నిన్ను ఇంతకంటె తరచుగ లేదా సన్నిహితముగ చూడగోరెదను; *what is ~,* ఇంతకంటె ముఖ్యమైన దేమిటి; *~ than one person has* (not *have*) *found it so,* చాల మంది దాని నావిధముగనే గ్రహించినారు, అర్థము చేసికొనినారు. 2. adv. అధిక స్థాయిలో, as *you must attend ~ to details,* నీవు వివరముల విషయమున హెచ్చు శ్రద్ధ వహింపవలెను; *~ in sorrow than in anger,* కోపముతోకంటె విచారముతో (నేను దీనిని హెచ్చుగ ఉపలక్షించినాను); *~ frightened than hurt,* దీనివలన హానికంటె భయము ఎక్కువ కలిగినది (most అను పదము యొక్క comparative degree గా more వాడబడును, advv.) *~ absurd(ly),* ఎక్కువ అర్థశూన్యముగ, *~ curious,* ఎక్కువ విచిత్రమైన; *~ ea.ily,* ఎక్కువ సులభముగ; *~ truely,* విశేషసత్యముతో; *~ & ~,* హెచ్చుచున్న స్థాయిలో; *~ or less,* ఎక్కువగానో, తక్కువగానో లేదా రమారమి అంతయో; THE *~,* హెచ్చు; *be no ~,* చనిపోవుట; *once, twice, never, ~,* ఒక మారు, రెండుమార్లుకాని అంతకుమించి కాదు; *neither ~ nor less than absurd* etc., ఆ అంశము అక్షరాల, స్పష్టముగ, అర్థశూన్యమైనది.

moreen, n. మోటైన (ముతక) ఉన్ని లేదా ఉన్నినూలు కలిసిన వస్తువు (దాగము)తో సిద్ధము చేయబడిన పరదాలు.

morel[1], n. విషపుపండ్లు గల ఒక మొక్క, తరచుగ ఈ మొక్క నల్లగ ఉండును.

morel[2], n. ఆహారముగ ఉపయోగించు ఒక రకపు పుట్టగొడుగు.

morello, n. మిక్కిలి చేదైన ఒక పండు. [It.]

moreover, adv. మరియు, అదియుకాక (ఒక క్రొత్త అంశమును ప్రవేశపెట్టునప్పుడీ పదమును వాడుదురు).

morepork. See MOPOKE.

mores, n. pl. ఒక సంఘము యొక్క ఉనికికి అత్యావశ్యకములని భావింపబడు ఆచారములు, సంప్రదాయములు. [L]

Moresque, a. శైలి, ఆకారములలో Moor ప్రజలకు చెందినట్లు కానవగు. [F]

morganat|ic, a. *~ic marriage,* గొప్ప హోదాకల్గిన పురుషునికిని, సామాన్య స్థాయిలోని స్త్రీకిని వివాహము, వివాహము తరువాతకూడ స్త్రీయొక్క హోదా ఏవిధముగను మారదు, ఈ దంపతుల సంతానమునకు తండ్రి యొక్క ఆస్తిని పొందుటకు ఎట్టి హక్కును ఉండదు; *~ic wife,* పై విధముగ భార్యయైన స్త్రీ. ~ICALLY adv. (OHG **morgan-geba,* పై విధమగు వివాహము జరగిన మరునాడు ఉదయము భర్త భార్యకిచ్చునట్టి బహుమానము, భర్తయొక్క ఆస్తిలో భార్యకింతకు మించి ఎట్టి హక్కును ఉండదు).

morgue[1], n. (పూర్వకాలమున ప్యారిస్ నగరములో ఇట్టి భవనముండెను); ఈ భవనములలో నేడు అజ్ఞాతవ్యక్తుల మృతదేహములు గుర్తుపట్టుటకై ప్రదర్శింపబడును; (journalism) ఇచ్చట వివిధాంశములకు సంబంధించిన పరామర్శ విషయజాలము లేదా సంప్రతింపు గ్రంథములో (reference material) సేకరించి ఉంచబడును. [F]

morgue[2], n. అహంకార వర్తనము, అభిజాత్యము (*~anglaise,* దీనిని ఇంగ్లీషువారి స్వభావముగ భావింతురు). [F]

moribund, a. మరణోన్ముఖమైన (lit. & fig).

morion, n. (hist.). ముఖము నాచ్ఛాదింపని ఒకరకపు శిరస్త్రాణము.

Morisco, a. & n. 1. Moor జాతి సంబంధమైన. 2. n. స్పెయిన్‌దేశపు మూరుల ఒకతరహా నృత్యము (morris dance). [Sp.]

Mormon, n. 1880 వ సంవత్సరమున Joseph Smith అనువాడు New York నగరమున నెలకొల్పిన ఒక మతసంఘమునందు సభ్యుడు, భగవంతుని ఉద్బోధనవలన సమకూర్చబడిన *Book of ~* నందలి యంశముల ఆధారముపై ఈ మతసిద్ధాంతము లేర్పడినవి (ఈ గ్రంథరచయిత కల్పితవ్యక్తి); బహుభార్యలు కలవాడు, ఈ ఆచారమే ఈ నూతన మతపంథాకు ముఖ్యలక్షణముగ మొట్టమొదట భావింపబడుచుండెను

morn, n. (poet.). ఉదయము.

morning, n. దినమునందలి పూర్వభాగము, మధ్యాహ్నముతో ఇది పూర్తిఅగును; *good ~,* సుప్రభాతము, ఒక విధమగు అభివాదనము; (poet.) ప్రాతఃకాలము, అరుణోదయము; (attrib. of clothes) ఉదయమున ధరించవలసిన దుస్తులు, as *~ coat,* tail-coat with front sloped away, పూర్వాహ్నమున ధరించు ఒకతరహా కోటు; *~ draught,* ప్రాతఃకాల భోజనమునకు పూర్వము సేవించు మద్యము; *~ gift* (see MORGANATIC); *~ glory,* ఒకవిధమగు తీగె, పూల మొక్క; *~ performance,* సినిమాలో మ్యాటినీవంటిది; *~ prayer,* ఆంగ్లికన్ దేవాలయములలో ఉదయము జరుపు ప్రార్థన; *~-room,* ఉదయపుపూట కూర్చుండుటకు వాడునట్టి గది; *~ star,* శుక్రనక్షత్రము, వేగుచుక్క, సూర్యోదయమునకు పూర్వము ఇది తూర్పుదిక్కున కానవచ్చును; *~ watch,* (naut. నౌకా సంబంధమైన) తెల్లవారుజామున 4 గంటలు మొదలు ఉదయము 8 గంటలవరకు.

morocco, n. (pl. *~s*). పదునుచేయబడిన మేకచర్మము, ఒకానొకప్పుడిది Morocco దేశమునమాత్రము సిద్ధమగుచుండెను, ఇప్పుడిది ఐరోపాఖండములో సర్వత్ర సిద్ధమగుచున్నది; *French ~,* తక్కువరకము మేకచర్మము, చిన్న అణువులు కలది.

moron, n. 9-12 సంవత్సరముల నడుమ ఒక బాలునిలో కానరావలసిన మనోవికాసము మాత్రము పొంది, ఆపైన ఎట్టి అభివృద్ధిలేనివాడు; హీనదశకు జారిపోయిన వకుప్రాయుడు, మూర్ఖుడు. moronIC a.,

morose, a. అసంతృప్తికల, విచారగ్రస్తుడైన, నలుగురితో కలసిమెలసి తిరుగని. ~LY[2] adv., ~NESS n.

morpheme, n. (philol.). ఒకభాషలో అర్థవంతమగు కనిష్ఠభాగము, పదాంశము, పదము.

Morpheus, n. నిద్రాదేవి లేదా కలలకు అధిదేవత; *in the arms of ~,* నిద్రాదేవి ఒడి

లోకి జారిపోవుచున్న; నిద్రపోవుచున్న.

morphine, morphia, nn. బాధను తప్పించుటకొరకై ఉపయోగించు నల్లమందుగల క్షారము. morphinISM(5) n.

morpholog|y, (Biol.) జంతువులయొక్కయు, మొక్కలయొక్కయు స్వరూపమును విశదముగ పరిశీలించుట; (philol.) పదముల స్వరూపమును వివరముగ తెలిసికొనుట. morphologICAL a., morphologicalLY[2] adv., ~IST n.(biol.).

morris, a. & n. ~ (*dance*), వికటమైన దుస్తుల ధరించి వికారముగువిధమున నృత్యము చేయు పద్ధతి, రాబిన్‌హుడ్ గాథలయందలి పాత్రలదుస్తులు ధరించి నృత్యముచేయుదురు; (ఈగాథ మధ్యయుగమునకు చెందినదై ఇప్పుడు పునరుద్ధరణ చెందుచున్నది; ~*-pike*, (hist.) Moor లవద్దనుండి పుట్టిన ఒకతరహా శూలము.

morris tube, n. సన్నని రంధ్రముగల తుపాకీ గొట్టము, కొలది దూరములోనున్న వస్తువులను గురిచూచి కొట్టుటకై ఇది వాడబడును, తుపాకీ శిక్షణమునందిది ఉపయోగింతురు.

morrow, n. (literary). *The* ~, మరునటి దినము; (fig.) *on the* ~ *of a long war*, ఒక దీర్ఘయుద్ధము తర్వాత.

morse[1], n. ఒక ఉభయచరమగు జంతువు, నీటి గుర్రము, walrus అనునది. [Lapp.]

Morse[2], n. & a. S.F.B. Morse (1872)అనునాతడు కనిపెట్టిన ఒకవిధమగు టెలిగ్రాఫు (తంత్రీ వార్తావిధానము); ~ *alphabet*, ఇందు అక్షరముల స్థానమున గుర్తులు-పొడవు గుర్తు, పొట్టిగుర్తును భిన్నభిన్న సంయోగములలో వాడుదురు; చుక్క, గీతవంటివి.

morse[3], n. క్రైస్తవమత గురువులు ఊరేగింపులో ధరించెడి బాగా పొడవైన అంగీని బిగించుటకై వాడునట్టి రాళ్లుపొదిగిన కొక్కెము.

morsel, n. ఒక ముద్దకబళము, బుక్కెడు ఆహారము, ఒక చిన్న తునక.

mort[1], n. ఒక లేడికాని, అడవిపందికాని చనిపోయినప్పుడు కొమ్ముబూరాపై చేయునట్టి ధ్వని.

mort[2], n. మూడుసంవత్సరముల ప్రాయముగల salmon చేప.

mort[3], n.(dial.). పెద్ద సంఖ్య, పెద్దమొత్తము (*a* ~ *of*).

mortal, a. & n. **1.** చనిపోవునట్టి, మరణము కల్గించు, ప్రాణాంతకమైన; (యుద్ధమునకు సంబంధించి) మరణము సిద్ధించువరకు, ఆమరణాంతయుద్ధము, (శత్రువులకు సంబంధించి) ఎడతెగని శత్రువు; (నొప్పి, భయము మొ. వాటికి సంబంధించి) భయంకరమగు, మరణాంతకమైన; (పాపమునకు సంబంధించి) పుణ్యములు నాశనముకావించునట్టి, ఆధ్యాత్మిక జీవితమును నిర్మూలించునట్టి, భయానకమగు, సన్నిహిత మృత్యువగు; ~ *agony*, (sl.) చాలహెచ్చుబాధ; *in a* ~ *hurry* (sl.), చావు దగ్గరపడినంత తొందరపాటు; *for two* ~ *hours*, దీర్ఘములును, విసువు కల్గించునట్టియునగు రెండు గంటలవరకు, అంతులేని వ్యవధి. **2.** n. ~, (ముఖ్యముగ) మానవుడు, (joc.)as *a thirsty* ~. ~LY[2] adv.

mortality, n. నశ్వర లక్షణము, మరణించు లక్షణము; పెద్దఎత్తున ప్రాణనష్టము; ఒక నిర్ణీతకాలములో సంభవించిన మరణములు; మరణశాతము; BILL[4]*s of* ~, మరణములకు సంబంధించిన రసీదులు; ~ *tables*, (మరణముల పట్టికలు, ఒక్కొక వయస్సునందు ఎన్నిమరణములు సంభవించునో చూపునట్టి జాబితాలు).

mortar, n., & v.t. **1.** కల్వము, ఇది చలువరాతితోగాని, ఇతర కఠినశిలతోగాని చేయబడును; ఇందు వివిధములగు మందుచూర్ణములనువేసి కల్వపురాయితో ఒకటియగునట్లు నూరుదురు. **2.** ఎత్తుగను, దూరముగను ఫిరంగి గుండ్లను విసరుట కుపయోగించు యుద్ధసాధనము; బాణసంచాల ప్రదర్శనములో తూటాలను ప్రేల్చుట కుపయోగించు సాధనము. **3.** రాళ్లను, ఇటుకలను అతుకుటకై ఉపయోగించు సున్నము, ఇసుక,నీరు- వీటిమిశ్రణము. ~LESS, ~Y[2], aa., ~*-board*, సున్నము వగైరాలను కలుపుటకై వాడునట్టి కొయ్యపలకలు, బల్లలు, (pop.) కాలేజీవిద్యార్థులు ధరించు చతురస్రపు టోపీలు. **4.** v.t. గిలాబా చేయు; join with ~, మెత్తని సున్నముతో జోడించు; mortar లతో ముట్టడించు, ఎదుర్కొను.

mortgage[1], n. తనఖా, గిరివి, తాకట్టుపెట్టుట; అప్పుతీసికొనిన వ్యక్తి (*mortgager, -or*) ఋణదాతకు (*mortgagee*) తన ఆస్తిని హామీగాఉంచుట; ఇచ్చట ఆస్తి, తీసికొనిన అప్పునకు హామీగ తలంపబడును; ఒక నియమితకాలములో అప్పు తీర్చివేసిన పక్షమున హామీగ ఈయబడిన ఆస్తిని ఋణదాత అప్పు తీసికొనినవానికి మరల ఇచ్చివేయవలెనని షరతు, తనఖాపత్రము.

mortgage[2], v.t. తనఖాద్వారా ఆస్తిని వశపరచు, ఒక ఆశయప్రాప్తికై తనను, తనశక్తులను అర్పణకావించు. mortgagEE, mortgagER[1], mortgagOR, nn.

***mortician,** n. పరలోక క్రియలకై ఏర్పాటు చేయువాడు.

morti|fy, v.t. & i. కోర్కెలను అణచుకొనుట వలన, క్రమశిక్షణవలన దేహమును, కోర్కెలను అదుపులోనికి తెచ్చుకొను; ఒకవ్యక్తి అవమానమునకు గురియైనట్లు, తలంచునట్లు కావించు; మనస్సును గాయపరచు, ~fyING[2] a., (intr., of flesh.) క్షీణదశకు గురియగు, కుళ్లిపోవు. ~FICATION n.

mortise, -ice, n., & v.t. **1.** కుసి బిగించు రంధ్రము; ~ *chisel*, ఇట్టి రంధ్రములను చేయుటకై వాడునట్టి వెడల్పు అంచుగల ఉలి; ~ *lock*, తలుపుచట్రము మొ. వానిలో తాపటముచేసినది. **2.** v.t. Join securely, esp. by tenon & ~, వస్తువులను ఒకదానితోఒకటి లేదా ఒకదానిలోనికి ఒకటి గట్టిగా బిగించు.

mortmain, n. (law). మతసంఘముల యొక్కయు లేదా ఇతర స్థానిక సంఘముల యొక్కయు అధికారములో శాశ్వతముగ నున్నభూములు, నివాసస్థలములు,స్థితిగతులు; (fig.) *in* ~, మరణించినవాని అధికారములో నున్న.

mortuary, a. & n. **1.** మృతి లేదా ఖననమునకు సంబంధించిన. **2.** n. కొలదికాలమువరకు శవములను ఉంచునట్టి భవనము.

mosaic[1], a., n., & v.t. **1.** (కళాస్వరూపము, కళాత్మకమైన పని)ఈ కళయందు రంగురంగుల చిన్న గాజుముక్కలు, రాళ్లముక్కలును జోడించి వివిధ రీతుల బొమ్మలు సిద్ధము చేయబడును (వివిధ వర్ణములు కలిసి ఒకటిగ అయినట్టిది); ~ *disease*, ముఖ్యముగ పొగాకు, మొక్కజొన్న, చెరకు మొదలగు మొక్కలకు సంభవించునట్టి తెగులు; ~ *woolwork*, ఉన్నితో చేయబడి mosaic పనివంటి ప్రభావమును కలుగచేయునట్టిది; ~ *gold*, చౌకబారు నగలను సిద్ధము చేయుటలో వాడునట్టి రాగి, తుత్తునాగముల మిశ్రలోహము. **2.** v.t. చిన్న గాజుముక్కలు మొదలైనవానితో

అలంకరించు; combine (as) into ~, బొమ్మల స్వరూపములో జతపరచు. ~-IST(3) n. [F]

Mosaic², a. Moses ప్రవక్తకు సంబంధించిన; ~ *Law*, Moses ప్రవక్త కావించిన శాసనములు.

mosasaurus, n. (pl. *-ri*). ప్రస్తుతము పూర్తిగ నశించిన ఒక విధమగు పెద్ద శరీరముగల సముద్రపు సరీసృపము-మొట్టమొదట ఇది Meuse నదిఒడ్డున Maestricht సమీపమున కాన వచ్చినది.

moschatel, n. లేత ఆకుపచ్చని పూలుపూయు, కస్తూరి వాసనగల ఒకజాతి చిన్న మొక్క.

moselle, n. జర్మనీ దేశమునందలి M~ నదీ తీరమున సిద్ధము చేయబడునట్టి ఒక విధమగు తెల్లని పొడిమద్యము.

Moslem, Muslim, a. & n. (pl. *-ms.*, *-min*); మహమ్మదీయ, మహమ్మదీయుడు. MoslemISM n. [Arab.]

mosque, n. మసీదు, మహమ్మదీయుల ప్రార్థన మందిరము. [F]

mosquito, n. (pl. ~*es*). దోమ, వీనిలో ఆడు దోమలు ప్రాణుల దేహములలోనికి ఒక పొడవైన ముల్లువంటి దానిని గ్రుచ్చి వాని రక్తమును పీల్చుకొనును; ~*-net, -curtain*, దోమతెర; ~*-craft*, చిన్న తేలిక పడవలు, వీని నేవిధముగ కావలసిన ఆ విధముగ సులభముగ త్రిప్పవచ్చును.

moss, n., & v.t. 1. తడిగాను, మెత్తగాను ఉన్న నేల; అట్టి నేలలో పెరుగునట్టి నాచు జాతి మొక్క; పాచి; ఈ నాచు బురద నేలల లోను, భూమి, చెట్లు, రాళ్లు వీనిమీదను, దట్టముగ ఉన్నచోట పెరుగును; ~INESS n., ~Y² a.; *rolling stone gathers no* ~, తన ఉనికిని, ఉద్యోగమును తరచుగ మార్చువాడు ధనసంపాదన చేయలేడు. 2. ~ *bunker*, = MENHADEN, ఒకజాతి చేప; ~*-grown*, నాచు బాగుగా పెరిగిన; ‖ ~*-hag*, దున్నబడినట్టియు, నాచు తీసివేయబడినట్టియు స్థలము; ~*-rose*, దట్టముగ పెరుగునట్టియు, నూగు దట్టముగ కల్గినట్టియు ఒక విధమగు (cabbage) తోటగులాబీ; ~*trooper*, 17 శతాబ్దములో దేశముల సరిహద్దులలో నివసించు దోపిడిగాండ్రు. 3. v.t. Cover with ~, నాచుతో కప్పివేయు.

most, a. & adv. 1. ఎక్కువ మొత్తములోకాని సంఖ్యలోకాని ఉన్న, as *you have made* ~ *mistakes*, నీవు అందరికంటె చాల తప్పులు చేసినావు, *see who can make* ~ *noise*, అందరికంటె ఎక్కువ శబ్దము ఎవరు చేయగలరో చూతము, (abs., quasi-noun) *this is the* ~ *I can do*, నేను చేయగల్గిన దానికి పరమావధి ఇంతయే, *make the* ~ *of it*, ఒక వస్తువును మిక్కిలి లాభదాయకముగ ఉపయోగించుట, ఒక వస్తువును సర్వోత్తమముగనో, అత్యుత్తమముగనో ప్రదర్శించుట; అధిక సంఖ్యాకులు, as ~ *people think so*, అధిక సంఖ్యాకులిట్లు భావించుచున్నారు, (quasi-n.) ~ *of them are broken*, వారిలో చాలమంది నష్టము పాలైనారు; *for the* ~ *part*, ముఖ్యముగ, తరచుగ. ~LY² adv. 2. అత్యధికముగ, *what* ~ *annoys me*, నాకు మిక్కిలి చికాకు కల్గించున దేమన, (most అను పదము ఒకటి కంటె హెచ్చు syllables కల విశేషణములలోను చాల అవ్యయములలోను, superlative degree (తమ - శ్రేష్ఠతమము) రూపమునందు వాడబడును). ~ *ludicrous(ly)*, మిక్కిలి హాస్యాస్పదముగ; ~ *certain(ly)*, మిక్కిలి నిశ్చితముగ; ~ *callous(ly)*, మిక్కిలి నిర్దాక్షిణ్యముగ; *ten at* ~, ఎక్కువలో ఎక్కువ పదికి మించదు; *this is at* ~ *a make shift*, ఇది తాత్కాలికపు ఏర్పాటు కాని మరేదియు కాదు.

-most, suf. forming superl. adjj. formed not on adjj. but on prep. stems (*after* ~, అన్నిటికన్న కడపట; *fore*~, అన్నిటికన్న ముందు; *in*~, అన్నిటికన్న లోపల; *ut* ~) స్థానము, కాలము, వరుస, బోధించు పదముల తరువాత వచ్చుట, (*back*~, *top*~, *centre*~, & the compar. *upper*~, *utter*~, *furthur*~, etc.) అన్నిటికన్న పైన, మధ్యన, ఊర్ధ్వతమ, దూరతమ.

mot, n. (pl. ~*s*). హాస్యోక్తి; BON MOT; ~ *juste*, ఒక పదసముదాయము- ఇది తెలుపవలసిన అర్థచ్ఛాయను ఇతర పదబంధముల కంటె ఎక్కువ స్ఫుటముగ తెలుపగలదు. [F]

mote, n. ధూళికణము; ~ *in* (another's) *eye*, ఇతరుల లోపములు తన తప్పులతో పోల్చి చూచినచో నామమాత్రమైనవి.

motel, n. హోటలు, అన్ని సదుపాయములు గల చిన్నచిన్న గదులు, కాటకు ప్రక్కగ ఉండెడి ఈ నివాసములలో మోటారు ప్రయాణికులు రాత్రులు గడపవచ్చును.

motet, n. (mus.). Roman Catholic చర్చిలలో కాని Lutheran చర్చిలలో కాని పాడునట్టి గీతము. (ఇందు ప్రక్క-వాద్యము లుండవు); మతసంబంధములేని ఇతరములైన గానమునకు కూడ ఇది వర్తించును.

moth, n. (Also *clothes*-~) రాత్రులందు చరించెడి చిన్న పురుగు (చిమ్మట)- ఇది బట్టలలో గ్రుడ్లను పెట్టును, ఈ పురుగులు బట్టలనే తినివేయును; ~Y² a ; శలభము లేదా దీపపు పురుగు (*Lepidoptera*) జాతికి చెందినది, ఇది దీపపు మంటచుట్టును ప్రదక్షిణము చేయుచు అందులోపడి కాలిపోవును; (fig.) వ్యామోహములో పడిన వ్యక్తి, ఆకర్షణలకు లొంగిపోవు మానవుడు; ~*-ball*, చిమ్మటలు రాకుండ చేయునట్టి రసాయనిక వస్తువు, ఓడమీది ఫిరంగులు నిలువబెట్టునట్టి స్థలముపైనను, యంత్ర భాగములపైనను కప్పునట్టి గాలిచొరని ప్లాస్టిక్ కప్పుబట్ట; (v.t.) ఈ విధముగ కప్పు; ~*-eaten*, చిమ్మటలచే కొట్టివేయబడిన, (fig.) పాతబడిపోయిన, జీర్ణమైన.

mother¹, n. 1. తల్లి. 2. మరియొక పరిస్థితిని కల్పించుటకు హేతువైన లక్షణము, పరిస్థితి, as *necessity is the* ~ *of invention*, క్రొత్త నిర్మాణములకు మన అవసరములే కారణభూతములు. 3. స్త్రీల మతసంఘముపై అధికారిణి (*M*~ *Superior*). 4. సమాజములో తక్కువ స్థాయికి చెందిన, వయస్సు ముదిరిన స్త్రీని సంబోధించు విధము. 5. (Also *artifi. cial* ~) కోడిపిల్లలను పెంచుటకై ఉపయోగించెడి కృత్రిమమైన (శాస్త్రీయ) సాధన సామగ్రి. 6. (Arch., f. obs. sense *womb*) hysteria (నరములకు సంబంధించిన వ్యాధి). 7. *M*~ *Carey's* CHICKEN; *M*~ *Church*, తల్లియొక్క అధికారముగల; *M*~*-Church*, ఇతర చర్చిలు తల యెత్తుటకు కారణమైనది-తల్లిసంస్థ; ~ *country*, వలస స్థానములకు భిన్నమగు మాతృదేశము; ~*-craft*, చిన్నబిడ్డలను పెంచుటయందు నేర్పు; ~ *earth*, ఒక ప్రదేశమున నివసించు ప్రజలకా ప్రదేశము తల్లియను భావముతో; *M*~ *Hubbard*, చిన్నబిడ్డల పాటలలో వినవచ్చునట్టి ఒక స్త్రీ పేరు, దేహమునంతను కప్పునట్టి ఒక విధమగు ఉడుపు; ~*-in-law*, భార్యయొక్క గాని భర్తయొక్క గాని తల్లి; ~*-land*, జన్మభూమి; ~ *lodge*, ఉపదేశము పొందిన masonic lodge అను భవనము; ~

of pearl, కొన్ని ముత్యపు చిప్పలలోని ప్రకాశవంతమగు అంతర్భాగము: ~ *of thousands* or *millions*, ఒక విధమగు మొక్క (ivy-leaved toadflax); || ~ *ship* (శత్రు విధ్వంసకములగు torpedo పడవలకును, జలాంతర్గాములకును సంరక్షకత్వము వహించు పడవ); ~*'s son*, ఒక మానవుడు, తల్లి కడుపున పుట్టినవాడు; ~ *tongue*, మాతృభాష, ఇతర భాషలకు మాతృకయైన భాష; ~ *wit*, సహజమగు బుద్ధికుశలత, లౌకిక జ్ఞానము. ~HOOD n., ~LESS, ~-LIKE, aa.

mother^2, v.t. ప్రసవించు; తల్లివలె రక్షించు; తాను తల్లినని అంగీకరించు, ప్రకటించు; || ~*ing Sunday*, Lent పుణ్యకాలములో 4వ ఆదివారము, ఈ కాలమున బిడ్డలు బహుమానములు వగైరాలు తీసికొని తల్లిదండ్రులను సందర్శింతురు.

mother^3, n. (Also ~ *of vinegar*) vinegar పులిసినప్పుడు దాని అడుగుభాగమున ఏర్పడునట్టి మడ్డి వంటిది. ~Y^2 a.

motherl|y, a. తల్లి యొక్క సద్గుణముల కల్గినవానిని ప్రదర్శించునట్టి. ~INESS n.

motif, n. అంగియగు విశిష్టలక్షణము, ముఖ్యోద్దేశము (కళాత్మక రచనలో) ఉడుపులపై lace తో కుట్టబడిన నగిషీపని.

motile, a. (zool., bot.). చలనశక్తిగల. motILITY n.

motion, n. 1. కదలిక, స్థానమును మార్చుట; నడచునప్పుడు దేహమును కదలుచు విధానము మొ.; అంగవిన్యాసములో మార్పు; *in* ~, కదలుచున్నట్టి, విశ్రాంతిగ ఉండనట్టి; *put in* ~, కదలునట్లు, పనిచేయునట్లు చేయు; *~ *picture*, చలనచిత్రము, సినిమా. 2. చర్చలను సాగించునట్టి సంఘములో చేయబడిన లాంఛనయుతమగు ప్రతిపాదన; (law) కోర్టువారిని ఒక ఆజ్ఞను జారీచేయుటకు కక్షిదారులు మొ. వారు సమర్పించిన విన్నపము. 3. విరేచనము. 4. చలనములో ఉన్న ఒక యంత్ర సాధనము. ~AL, ~LESS, aa.

motion^2, v.t & i. సంజ్ఞలచే కాని, గుర్తులచే కాని (తన వద్దకు రమ్మని కాని, పొమ్మని కాని) ఆదేశించు; ఒక పని చేయవలెనని ఒకరికి నిర్దేశించు.

motive^1, a. & n. 1. ప్రేరేపించునట్టి, చలనమును ప్రోత్సహించెడి, కదల్చెడి, motivITY n.; ~ *power*, చలనము కల్గించు, ప్రేరేపణ కల్గించు, యంత్రములను నడుపు ఆవిరి, విద్యుత్తు మొదలైనవాని చాలకశక్తి, చలనముతో సంబంధించిన. 2. ప్రేరకము ప్రవర్తకము, మానవుని పనిచేయుటకు ప్రోత్సాహము కల్పించునది, ఉదా. కోరిక, భయము, పరిస్థితులు. ~LESS a.

motive^2, motivate, vv. t. ఉద్దేశమును ఏర్పరుచు, ఉద్దేశముగానుండు. motivATION n.

motley, a. & n. 1. వేర్వేరు రంగులుకల, వివిధలక్షణములుకల, as ~ *assembly*, కలగూరగంప సమాజము, రకరకాల జనులు కలిసినది. 2. n. అన్యోన్యసంబంధములేని మిశ్రణము; (hist.) హాస్యగాని దుస్తులు, (వేర్వేరు వర్ణముల గుడ్డలతో కూడినది). *wear* ~, హాస్యగానివలె వర్తించు, విదూషకుడుగా నటించు.

motor, n., a., & v.i. & t. 1. మోటారు; చలనము కల్గించునది, బండ్లకును, పడవలకును ప్రేరకశక్తిని ఇచ్చునట్టి యంత్రము. (internal-combustion engine), as (attrib.) ~*(bi)cycle, cab, (omni)bus, boat, mower, ship*, మోటరు పదము ముందు చేర్చి వాడునది; || ~*-car*, మోటారుకారు; ~ *bandit*, తన దోపిడులకొరకు మోటారుకారును వాడునట్టి దొంగ; || ~*-car*, మోటారు సహాయముచే నడపబడునట్టి బండి, (సామాన్యమగు రహదారులలో ప్రయాణము చేయునది), ~IST(3) n.; ~ *cycle*, మోటారు(ఇంజను) సహాయముతో నడుపబడు సైకిలు; ~*way*, తొందరగ ప్రయాణము చేయునట్టి మోటారు బండ్లు నడచునట్టి రహదారి. 2. (anat.). దేహమునందలి ఒక భాగమును కదలిక కల్గించు కండరము; (nerve) కండరముల చలనమును ప్రేరేపణ కావించు నరము. motorIAL, motORY, aa. 3. vb. మోటారుకారులో ప్రయాణముచేయు, లేదా వస్తువులను తీసికొని పోవు.

***motorcade**, n. మోటారుకారుల ప్రదర్శనము లేదా ఊరేగింపు.

motoriz|e, -is|e, v.t. (సైనికులకు) మోటారు యాన సౌకర్యము కలిగించు; ఏర్పాటుచేయు, సమకూర్చు. ~ATION n.

mottle, n., & v.t. 1. పలురంగుల చుక్కల అమరిక; అట్టి చుక్క, మచ్చ, వివిధ వర్ణములు గల ఉన్ని, 2.v.t. (సబ్బుపై) మచ్చలు ఏర్పరుచు.

motto, n. (pl. ~*es*). ముఖవాక్యము, ఏదైన ఒక వస్తువుపై చెక్కబడినట్టియు దానికి ఉచితమగు భావమును వ్యక్తీకరించునట్టియు వాక్యము; ఒకరి ప్రత్యేక దుస్తులపై కాని రాజచిహ్నములపై కాని చిత్రింపబడిన పదము లేదా వాక్యము; నడవడికి అనుగుణముగ నుండదగిన సూక్తి లేదా నీతివాక్యము; ఒక పుస్తకమునకు గాని, అధ్యాయమునకు గాని ఉపోద్ఘాతముగ ఉదాహరింపబడిన పద్యము, శ్లోకము; (mus.) చిహ్నపూర్వకముగ ప్రాముఖ్యమున్న పునశ్చరిత స్వరగుచ్ఛము.

moue, n. POUT^2. ఒకవిధమైన చేష్ట. [F; see Mow^2]

moufflon, n. దక్షిణ ఐరోపా కొండలలోని అడవి గొర్రె. [F]

moujik, muzhik, n. రష్యాదేశపు వ్యవసాయదారుడు; స్త్రీలు ధరించునట్టి వదులైన చేతులులేని ఒక ఉన్ని అంగీ. [Russ.]

mould^1, n. మెత్తని మట్టి; సేద్యము చేసిన భూమియందలి పై భాగము; *man of* ~, సామాన్య మానవుడు, కేవల మర్త్యుడు; ~*-board*, నాగలిలోని కఱ్ఱపలక, ఈ పలక నాగలి చాలులోని మట్టిని ఎత్తి తిరుగ త్రోయును.

mould^2, n. నమోనా, మూస, అచ్చు, తాపీ పనివాండ్రు, ఇటుక పనివాండ్రు మొదలైన వారు దీనిని నమూనా కొరకు వాడుదురు; కరగిన లోహమును పోయునట్టి ఖాళీ మూస లేదా అచ్చు, ఇచ్చట వేడిగనున్న లోహ ద్రవము కోరిన రూపములో ఘనీభవించును; తినుబండారములను సిద్ధముచేయుటకై వాడునట్టి ఒక మట్టిపాత్ర లేదా లోహపాత్ర (ఇడ్లీ పాత్ర వంటిది), ఈ విధముగ సిద్ధమైన తినుబండారము; (fig.) *cast in heroic* etc. ~; శైర్యశాలిగ రూపొందింపబడిన, అట్టి లక్షణములుగల, జంతువుల ఆకృతి, స్వరూపము; (archit.) నమూనాల గుంపు; ~ *candle*, మూసలో చేయబడిన క్రొవ్వువత్తి; ~*-loft*, ఒక గదిలోని నేల, ఇచ్చట ఓడల యొక్క ఆకృతులు పూర్తిస్వరూపములో చిత్రింపబడును.

mould^3, v.t. పదార్థములనుండి ఒక ప్రత్యేకపు ఆకారముగల వస్తువులను సిద్ధపరచు, లేదా నమూనా వస్తువును సిద్ధపరచు, lit. & fig.; ఒక ఆకారములోనికి తీసికొనివచ్చు, రొట్టెను loaf ఆకారములో తయారుచేయు.

mould^4, n. బూజుపట్టుట, తేమ వేడిమియుగల గాలిలో విడువబడిన వస్తువులపై ఏర్పడునట్టి శిలీంధ్ర పదార్థము (ఉన్ని లేదా బొమ్మవలె ఉండునది).

moulder[1], n. పోతపోయువాడు, వస్తువులకు (ప్రత్యేక) ఆకారము కల్పించువాడు, అచ్చు పోయుటకు మూసలు తయారుచేయువాడు.

moulder[2], v.t. ధూళిగ జీర్ణించు, క్షీణమగు, కుళ్ళిపోవు. (often fig.).

moulding, n. కృదర్థములో; పోతపోయబడిన వస్తువు, భవనముల లోపలిభాగమున గోడలో నుండి వెలుపలికి చొచ్చుకొనివచ్చు అలంకార నిర్మాణము, అలంకృతమగు కట్టెపని; ~-*board*, రొట్టెలపిండిని మద్దించు పలక; *picture-*~, చిత్తరువులకు బిగించు చట్రము లను పోతపోయుట.

mould|y[1], a. బూజుపట్టిన; (fig.) నీరసమైన, ప్రాతబడిపోయిన,వెనుకటి కాలమునకుచెందిన: (sl.) మందమైన, విసువు కల్గించు, చికాకు కల్గించు. ~iNESS n.

mouldy[2], n. (nav. sl.). ఓడలను భగ్నము చేయు బాంబు లేదా ఆయుధము, టార్పెడో.

moulin, n. మంచుబండ, హిమానీనదముపై ఏర్పడిన నిటారు కంబము—మంచుదిబ్బపై నుండి నీళ్లు ఒక కన్నముద్వారా క్రిందకు బొట్లు బొట్లుగా పడుటవలన ఈ బండ లేదా కంబము ఏర్పడును. [F]

moult, v.t. & i., & n. **1.** (పక్షులకు సంబంధించి) రాల్చు, ఈకలురాల్చు, క్రొత్త ఈకలు పుట్టుటకు ముందు ప్రాతఈకలు రాల్చు (also fig.); (జంతువులకు సంబంధించి) వెండ్రుకలు రాల్చు. **2.** n. ~ing, ఈకలు, వెండ్రుకలు మొదలగునవి రాల్చుట.

mound[1], n. బంగారము మొదలైనవానితో చేయబడిన భూమండలమునకు చిహ్నముగ ఇది రాజకిరీటములపై చూపబడును. వంశ లాంఛనములలో భూమికి ప్రతిరూపముగ ఈ బంగారు బంతి చిత్రింపబడును.

mound[2], n., & v.t. మట్టి లేదా రాళ్ల దిబ్బ, ముఖ్యముగ గోరీలపై ఎత్తుగ పోయబడిన మట్టి, చిన్న గుట్ట; ~-*builder*, చరిత్ర పూర్వయుగములో ఇట్టి దిబ్బలను నిర్మాణము కావించుచుండెడి ఉత్తర అమెరికా ఇండియను జాతి మానవుడు; మట్టిదిబ్బలలో తన గ్రుడ్లను దాచిపెట్టెడి ఒక పక్షి; (v.t.) చుట్టును మట్టి దిబ్బలు ఏర్పాటుచేసి, ఆవరణ చేకూర్చు (16వ శతాబ్దిలో (1)కంచె, సరిహద్దు, అనుఅర్థములో ఈ పదము వాడబడుచుండెను; (2) ఎత్తుగ పోయబడి రక్షణార్థమైన గోడ,అడ్డుకట్ట).

mount[1], n. పర్వతము, కొండ (Mountain అను పదమునకు *Mt.* హ్రస్వరూపము): (palmistry) అరచేతిలోని ఎత్తైన మాంసల మగు భాగము.

mount[2], v.i. & t. **1.** కొండలు మొ.వి ఎక్కు; పైకిపోవు; (రక్తము) బుగ్గలలోనికి ఎక్కి వచ్చు. **2.** హోదా, అధికారము, గాఢత్వము హెచ్చు స్థాయికి చేరు; ~ *up*, మొత్తము హెచ్చు, అప్పు పెరిగిపోవు. **3.** స్వారిచేయుటకై గుర్రము మొ. వానిపై ఎక్కు; గుర్రమెక్కు; గుర్రముపై కూర్చుండ బెట్టు, గుర్రమును సమకూర్చు లేదా ఇచ్చు. **4.** ఒక స్థిరమైన ప్రదేశమున తుపాకులు, ఫిరంగులు నెలకొల్పు; నేతమగ్గము మొద లైనవానిని పనిచేయు స్థితిలోఉంచు; కాగి తపు చట్రముపై బొమ్మ మున్నగువానిని బిగించు, బంగారము మున్నగువానిని తాప టముచేయు, సూక్ష్మదర్శినిపై బొమ్మను అమర్చు. **5.** నాటకమును రంగముపై ఏర్పాటుచేయు; ప్రదర్శించు (అలంకరణ సామగ్రి). **6.** ~ *an offensive* (mil.), దాడి స్వయముగ ప్రారంభించు, తొలి తాకుడు పద్ధతిపై యుద్ధముచేయు, (ఏదైన ఒక వస్తువును రక్షించు నిమిత్తము);~ *guard*, కావలికాయుట కుపక్రమించు.

mount[3], n. బొమ్మగల ఒక కార్డును అట్టపై అమర్చునప్పుడు దాని చుట్టుఉండు కాళీ భాగము, మార్జిను; ఒక వస్తువునకు చుట్టును ఉండు అలంకారపు లోహపుచట్రము; స్వారి చేయుటకై గుర్రము; స్వారిచేయు అవ కాశము, esp. as jockey (పందెపు గుర్ర ముపై స్వారిచేయువాడుగ).

mountain, n. భూమిపైన సహజముగ ఏర్పడిన ఎత్తైనప్రదేశము; పెద్ద ఎత్తైన, నిటారుగఉన్న కొండ; *waves ran* ~*s high*, అలలు కొండంత ఎత్తుగ లేచెను; ~-*high*, పెద్దకుప్ప, రాశి; (also ~ *wine*), అడవి ద్రాక్షపండ్లనుండి లభించునట్టి Malaga మద్యము; *the M*~, మొదటి ఫ్రెంచి విప్లవములోని అతివాద పక్షమువారు; వీరు ఫ్రెంచి పార్లమెంటునందు ఉన్నతస్థానము నాక్రమించెడివారు; ~ *ash*, దొంతర ఆకులును ఎర్రటి పండ్లునుకల ఒక కొండచెట్టు; ~ *chain*, పర్వతశ్రేణి; ~ *dew* (colloq.), స్కాట్లండుదేశపు విస్కీ; ~ *sickness*, ఎత్తైన కొండలపై వాయుపీడ నము తక్కువగ ఉండుటచే కలుగునట్టి వ్యాధి; ~ *tobacco*, ఒకజాతి arnica మొక్క.

mountaineer, n. పర్వతములలో నివసించు వాడు, పర్వతారోహణములో నిపుణుడు. ~ING[1] n.,

mountainous, a. పర్వతములు విశేషముగకల (ప్రదేశము); చాల పెద్దదైన, పర్వత సన్నిభ మైన.

mountebank, n.సంచారవైద్యుడు, బూటకపు వైద్యుడు, ఎత్తైన వేదికపై నిలువబడి మందుల ప్రచారము చేయువాడు, బూటకపు మను ష్యుడు. ~ERY(4) n.

mourn, v.i. & t. విచారము, సంతాపము అనుభవించు (ఒకవ్యక్తి మరణము, కలిగిన నష్టము, దురదృష్టము మున్నగువానిని గూర్చి); ఒకవ్యక్తి మరణించినప్పుడు సంప్ర దాయము ప్రకారము కొంతకాలముపాటు విచారచిహ్నములను చూపు; చనిపోయిన మానవులు, ప్రాణులగూర్చి విచారము.

mourner, n. విచారించువాడు, ఒక బంధువు, లేదా స్నేహితుని అంతిమయాత్రలో పాల్గొను వాడు; అంత్యక్రియలలో పాల్గొనుటకై ధన మిచ్చి తేబడినవాడు.

mournful, a. విచారపూరితమగు, దుఃఖపూరిత మగు. ~LY[2] adv., ~NESS n.

mourning, n. (కృదర్థములలోకూడ వాడ బడును), విచారసూచకముగ ధరించు నల్లని వస్త్రములు; DEEP[1], ~, నిండుదుఃఖము; HALF, ~, సగముదుఃఖము; *complimentary* ~, (బంధువులుకానివారిస్మృతికై కూడ కేవల గౌరవార్థము ధరించు నల్లని విచారసూచకపు దుస్తులు); *in* ~, నల్లని వస్త్రములు (విచారసూచకములు) ధరించుట; (sl., of the eye) కొట్లాటలో కండ్లకు దెబ్బలుతగిలి నల్లబడుట, (sl., of finger--nails) అపరిశుభ్రముగ; ~-*coach*, అంత్య క్రియల సందర్భములో వాడునట్టి గుర్రపు బగ్గీ; ~-*paper*, నల్లని అంచులుగల వ్రాత కాగితము; ~-*ring*, మరణించిన వ్యక్తి జ్ఞాపకార్థము ధరింపబడిన ఉంగరము.

mouse[1], n. (pl. *mice*). ఎలుక, చిట్టెలుక, చుంచెలుక, rodents జాతికి చెందిన చిన్న రకము జంతువు; (ముఖ్యముగా ఇంటిఎలుక, పొలము, మార్పిడిరకములు), ~; పిరికి వాడైన వ్యక్తి, సిగ్గరి, బిడియపడు వ్యక్తి, వెనుక వెనుక ఉండువాడు, pulley (గిలక)మీద లాగు త్రాడు; (sl.) నల్లపడిన కన్ను; ~-*colour*, పసుపు జీరగల ధూమ్రవర్ణము; ~-*ear*, కలుపుజాతి మొక్క; ~*trap*, ఎలుకల బోను; ~*trap cheese*, నాసిరకము జున్ను.

mousY² a.,

mouse², v.i. & t. (పిల్లి లేదా గుడ్లగూబకు సంబంధించి) ఎలుకలు మొ. వానికై వేటాడు, పట్టుకొను; **mousER¹** n.; మిక్కిలి శ్రద్ధతో వెదకు, శోధించు, గాలించు; ఒకదానిని పట్టుకొనుటకై దొంగవలె తిరుగు; (naut) కొక్కెము చుట్టు పేనిన దారము కొన్నిచుట్లు చుట్టి ఉంచు.

mousse, n. గడ్డకట్టిన పాలమీగడతోచేసిన తినుబండారము, వంటకము. [F]

mousseline, n. ఫ్రాన్సులో నేసిన సన్నని వస్త్రము, వలిపము, మజ్లిను; *~-de-laine*, ఉన్ని నూలు కలిసిన బట్ట; *~-de-soie*, పల్చని సిల్కువస్త్రము, మజ్లిను వంటిది. [F]

moustache, *mus-, n. మీసములు, పురుషుని పై పెదవిమీద ఇరుపైపులనున్న వెంట్రుకలు (usu. in pl.), ఇట్టివి కొన్ని జంతువులకును మూతిమీద ఉండును; *~-cup*, త్రాగునప్పుడు మీసములు తడువకుండ కట్టుకొను అచ్ఛాదనము.

Mousterian, a. (archaeol.). ఫ్రాన్స్‌దేశమునకు చెందిన Moustier గుహలో కనబడిన పూర్వ శిలాయుగపు అవశేషములకు సంబంధించిన.

mouth¹, n. 1. మూతి, నోరు, తలయందలి బహిర్ద్వారము, దీని వెనుక చిన్న అఘాతముండును, ఆహారము నములుటకును, వాక్కును వెలువరించుటకును సాధనమైన అంగములు దీనిలో ఉండును; (sl.) పొగరుబోతు సంభాషణము, పెంకితనము; (గుర్రమునకు సంబంధించి కళ్లెపు నొక్కులను సులభముగా గ్రహించు లక్షణమును బట్టి) *good, bad, hard,* ~, కళ్లెమునకు సులభముగా లొంగునది, అట్లు లొంగనిది, చాల పెంకితనముచేయునది; *~ waters at* (food), నోరూరుట, తినబోవుముందు ఆహారమును తలచుకొని లాలాజలము ఊరుట; *useless ~*, తిండి దండుగ అయిన మనిషి, పనికి ఉపయోగింపనివాడు; *this sounds strange in your ~*, ఈ మాట నీవు చెప్పుట వింతగా ఉన్నది; *put words into his ~*, వాడేమి మాట్లాడవలెనో వానికి బోధించుము; put (speech) *into* person's *~*, ఒకడు వాఙ్మూలము చేసినట్లు ప్రకటించు; *take the words out of* person's *~*, ఒకడు పలుకబోవునది ముందే చెప్పివేయు; (of dog) *give ~*, మొరుగు, కవ్వించు; *down in the ~*, క్రుంగిపోవు; నిరుత్సాహముతో ఉండు; *laugh on wrong side of* one's *~*, కోపము ప్రదర్శించు, మూతి విరుచు, పెదవి విరుచు; *make a wry ~*, అసమ్మతి సూచకముగా మూతి త్రిప్పు; అసమ్మతిని మూతివిరుపుచే సూచించు. 2. (సంచి, బస్తా, గుహ, కొలిమి) మొ. వాని ముఖము, ద్వారము; నదీముఖము, సముద్రము మొ.వానిలో చేరునప్పుడు నదియొక్క ముఖము. 3. *~-filling*, ఆడంబర పదజాలము, భావముకన్న పదాడంబరము ఎక్కువ అగుట, భాషోల్బణము; *~-organ*, నోటి హార్మోనియము, సారంగము (ఒక్కొక్క స్థాయికి కూర్చబడిన లోహపు ఆకులు కలిగి చతురస్రాకారముగనుండు వాద్యము); *~-piece*, ఇతరుల తరపున మాట్లాడు వ్యక్తి; సన్నాయివంటి వాద్యములలోనిపీకె. ~ED², ~LESS, aa., ~FUL n.

mouth², v.t. & i. ఆర్భాటముగా ఉచ్చరించు; స్వచ్ఛముగపలుకు; గుక్కత్రిప్పుకొనకుండ ప్రసంగించు; నాటకరీతిలో సంభాషించు; ఆహారము లోనికిగొను, నోటితో స్పృశించు; గుర్రమునోటికి కళ్లెము అలవాటుచేయు; వెక్కిరింపు చేష్టలుచేయు.

mouthy, a. దుర్భాషలాడెడి; ఒకే ధోరణిలో వాగు; వాగాడంబరముతో గూడిన.

movable, a. & n. 1. కదలించదగిన; (ఆస్తి) చరాస్తి; (real ఆస్తి అనగా స్థిరాస్తికి వ్యతిరేకమైనది); వైయక్తికమైన ఆస్తి; *~ feast*, తేదీ నియమములేని విందు; (joc.) వేళకాని వేళ తీసికొనబడు ఆహారము. 2. n. ఇంటి నుండి తీసికొనిపోవుటకు వీలైన కర్రసామాను వగైరా (ఫర్నిచరు), అట్లు తీసికొనిపోవుటకు వీలులేనిదానికి (*fixture*) భిన్నమైనది; (pl.) వైయక్తికమైన సామానులు. movaBILITY, ~NESS, nn.

move¹, n. చదరంగము మొ. ఆటలలో పావులను కదల్చుట, ఎత్తువేయుట; నివాసస్థానము, వ్యాపార కార్యాలయము మొ. వానిని మార్చుట; ఒక ఉద్దేశమును సాధించుటకు ఉపాయము లేదా మార్గము; *on the ~*, సంచారముమీద, కదలికలో; *make a ~*, వెళ్లిపోవు, ముఖ్యముగా విందుబల్లనుండి కదలిపోవు; *get a ~ on* (sl.), త్వరపడుట, చైతన్యము కలిగిఉండుట, ఉపేక్షాభావమును వీడుట.

move², v.t. & i. 1. స్థానమునుమార్చు; చదరంగపు పావును కదల్చు; చలనములోపెట్టు, కదలికలోఉంచు, స్తబ్ధత వీడునట్లుచేయు; మేల్కొల్పు; *~ heaven & earth*, ఒకపనిని సాధించుటకై సర్వప్రయత్నములునుచేయు, శరీరావయవములను గాని, శరీరమును గాని ఒక స్థితినుండి మరియొకస్థితికి మార్చు. 2. ప్రేగులను కదల్చు. 3. కోపము, నవ్వు మొ.వి రేపు, పుట్టించు; కరుణాత్మక భావమును ఒకరిలో ప్రేరేపించు, దయ మొ మృదుభావములు పుట్టించు. movING², movingLY² adv. 4. ప్రేరేపించు; ఒక వ్యక్తిని కార్యమునకై ప్రరోచనచేయు; *the spirit* (orig. in Quaker use, = Holy Spirit) *~s me*, దైవము నన్నిట్లు ప్రేరేపించినది; అట్లుచేయుటకు నామనస్సు మొగ్గుచున్నది. 5. కోర్టువారికి చర్యకై దరఖాస్తుచేయు; అట్లు జరుగవలెనని శాసనసభలో ప్రశ్న ప్రవేశపెట్టు, తీర్మానము ప్రతిపాదించు. 6. ఒక ప్రదేశమునుండి మరియొకచోటికివెళ్లు, కదలిపోవు; కార్యముసాగించు; *the work ~s slowly*, ఆపని మెల్ల మెల్లగా నడుచుచున్నది; చదరంగములో ఎత్తువేయు మొ. నవి. 7. బసమార్చు; *~ about*, ఇట్లుతరుచు మార్చు; *~ in*, క్రొత్తబసలో ప్రవేశించు. 8. *~ on*, (ఒకస్థలములో చాలసేపుఉన్న వ్యక్తిని కదలిపొమ్మని రక్షకభటుడు ఆదేశించుట); (trans.) ఇట్లు ఆదేశమిచ్చి ఒక వ్యక్తిని తరల్చు. 9. (వ్యక్తి లేదా శరీరాంగమునకు సంబంధించి) స్థితినిమార్చు, ఒత్తిగిలు; (జడవస్తువులు) స్థితి మార్పునుపొందు; *moving staircase*, కదలెడి మెట్లవరుస, గొలుసుపద్ధతిగా క్రిందికి మీదికి తిరుగునవి, escalator, మెట్లమీద పోవువారిని పైకి క్రిందికి తీసుకొనిపోవు ఏర్పాటు. 10. be ~d, మలాశయపు ప్రేగులు కదలిక నొందు. 11. అభ్యర్థనచేయు, ప్రార్థించు, చర్యతీసుకొను; ఒక వ్యవహారములో ముందు చర్యగైకొను. ~LESS a.

movement, n. చలనము, కదలిక; సైనిక పరివర్తనము, ఒక యంత్రముయొక్క చలనముగల భాగములు (గడియారము, చేతివాచీ మొ.వి), వీటి ప్రత్యేక సమూహము; మానసిక ప్రేరణము; కావ్యము, కథ, మొ.వాని పురోగతి, కథాప్రగతి, (mus.) గీతములోని విశిష్ట ఖండము (e g. suite, sonata, symphony), ఒక లక్ష్యమును సాధించుటకు కొందరు వ్యక్తులు కలిసిచేయు క్రియాకలాపము, ఉద్యమము, as *the* OXFORD *~*, *the Labour ~*; ఒక వస్తుప్రాప్తికై విపణిలో కలుగు సంచలనము, యత్నము.

mover, n. కృత్యర్థములలో; ముఖ్యముగా ఒక ప్రతిపాదనను చేయువాడు; *prime* ~, ప్రధాన లేదా ముఖ్య ప్రతిపాదకుడు; ప్రాథమిక ఆధారము,(సహజమైన లేదా యాంత్రికమైన) ప్రేరకశక్తి, (also) ప్రయోజనాత్మకమైన భావమును ప్రచలితము చేసిన వ్యక్తి.

movies, n. సినిమాచిత్రములు [= మూగ సినీమాలు].

mow¹, n. గడ్డిమేటి,ధాన్యము మొ.వాని రాశి; గడ్డి మొ.వాని కుప్పవేయు స్థలము; ~*burnt*, గాదెలో అతివేడిచేత పాడయినది.

mow², n., & v.i. See MOP³.

mow³, v.t. కొడవలి, యంత్రము మొ.వానితో కోయబడిన గడ్డి; పొలము పంటనుకోయు; ఊచకోతగా నిర్మూలించు; అధిక సంఖ్యలో ఖండించి వైచు. ~ER¹ n.

moxa, n. ఒకరకపు మొక్క ఎండుటాకులనుండి తీయు నూగు, కీళ్లవాతమునకు ప్రతిక్రియగా దీనిని చర్మముపై మండింతురు. [Jap.]

moya, n. అగ్నిపర్వతమునుండి లావా ద్రవముతోపాటు వచ్చు బురద. [S.-Amer.Sp.]

Mozarab, n. (hist). Moorish రాజులకు విధేయుడగు క్రైస్తవ మతానుయాయి, తన మతము ననుసరించుటకు ఇతనికి అనుమతి కలదు. ~IC a. [Sp.]

Mpret, n. Albania దేశపు రాజు. [L]

Mr. See MISTER.

Mrs, n. వివాహిత అయిన స్త్రీ పేరునకు ముందు చేర్చు పదము (ఇంతకు పెద్ద బిరుదము కామెకు అర్హత లేనప్పుడు); *Mrs Grundy*. [abbr. MISTRESS]

mu, n. గ్రీకుభాషలోని M (*M*, μ) అను అక్షరము. [Gk]

much, a. & adv. 1. హెచ్చు మొత్తము లేదా స్థాయిలోఉన్న, అధిక పరిమాణములోఉన్న; *as ~ trouble*, ఎక్కువశ్రమ; *too ~ noise*, ఎక్కువ గందరగోళము లేదా గొడవ; *not ~ rain*, పెద్దవర్షమేమీలేదు (abs., quasi-n.) *I have stood ~*, నేను చాలాసేపు నిలబడినాను, నేను చాలా అనుభవించితిని; *~ of what you say is true*, నీవు చెప్పినది చాలాభాగము నిజము; *too ~*, సహింపరానిది, ఉన్నదానితో ఉజ్జీకానిది; THINK, MAKE, *~ of*, ఉన్నదానికంటె ఎక్కువగా సంభావించుట; *he is not ~ of a scholar*, అతడు విశేషముగా విద్వాంసుడు కాడు, తగుమాత్రము అనుట; *how ~ is it ?*, దాని ధర యెంత ?; *how ~ do I owe you?*, నేను నీకు ఎంత బాకీ ?. 2. adv అధిక పరిమాణములో (qualifying vb or p.p ,cf.VERY), as *I ~ regret the mistake*, ఆ పొరపాటుకు నేను చాలా చింతించుచున్నాను; *was ~ annoyed*, చాలా చికాకుపడినాడు; (qualifying compar. or superl. adj.) *~ better*, చాలా నయము, చాలా మేలు; *~ the most likely*, అదియే అత్యంత సంభావ్యమై యుండును, చాలావరకు అదియే సరియై యుండును; *~ of a size*, అదే పరిమాణము కలదై యుండును. ~LY² adv. (joc.).

muchness, n. పెద్దపెద్ద పరిమాణము లేదా స్థాయి, పృథుత్వము; *much of a ~*, తత్తుల్యము, దానిని చాలవరకు పోలియుండును.

mucilage, n. పెక్కు మొక్కలనుండి వచ్చు జిగురుపదార్థము. బంక, జంతుదేహములలోని బంకవంటి ద్రవము, e.g.. mucus. **mucilaginOUS** a.

muck¹, a. పొలము ఎరువు; పెంట, చెత్త; (colloq.) అసహ్యకరమైనదేదియైన; (colloq.) శుభ్రతలేని, మురికిగాఉన్న; *~-rake*, చెత్త ప్రోగు చేయుటకు వాడెడి చీపురువంటి పనిముట్టు; *~worm*, పెంటపురుగు, (fig.) డబ్బు ప్రోగుచేయువాడు, డబ్బుకై గడ్డితినువాడు; అనాథబాలుడు, రోడ్లమీద జీవించువాడు. ~Y² a.

muck², v.t. & i. అపరిశుభ్రముచేయు, మురికి కావించు; మాలిన్యము లేదా కల్మషము తొలగించు; పెంటను ఎరువుగా తోలు; (sl.) ఒక పనిని పాడుచేయు; (sl.) ఒకఉద్దేశములేకుండ తిరుగు, గాలికి తిరుగు.

|| **mucker**, n. (sl.). ప్రమాదముగా పడుట (lit. & fig.); *came a ~*, అట్టిదానిని అనుభవించు; *go a ~*, వస్తువులు కొనుటలో అత్యధిక వ్యయముచేయు, దుబారాకు పోవు.

muckle. See MICKLE.

mucous, a. జిగురుపదార్థమునకు సంబంధించిన, mucus (పొర)కు చెందిన, దానిలో కప్పబడిన; *~membrane*, బంకవంటి పదార్థములో చుట్టుకొన్న చర్మపులోపలి భాగము. **mucosITY** n. అట్టి బంకద్రవము విస్తారముగా కలిగియుండుట.

mucro, n. (bot.,& zool.; pl. *~nes*). కోసుగాఉండు అంగము. **mucronATE²**. (2)a. [L]

mucus, n. (mucous membrane) చర్మపు లోపలిభాగపు పొరలనుండి స్రవించు జారుడు ద్రవము, కఫము, శ్లేష్మము; అన్ని మొక్కలలోను కనబడు జిగురుపదార్థము; కొన్ని జంతువులు, ముఖ్యముగా చేపలు, కార్చు శ్లేష్మ ద్రవము.

mud, n బురద, రొంపి, తడిమట్టి; (fig.) వ్యర్థమైనది, కాలుష్యమును కలిగించునది; *his name is ~*, అతని పేరుతోనే మైల అంటును; *fling, throw ~*, బురదచిమ్ము, మచ్చ కలిగించు, అపకీర్తిపాలు చేయు; *here's ~ in your eye!*, నీ కంటిలో బురద ఉన్నది, ఇట్టి అభూతకల్పన చేయుట; (sl.) ఒకని గౌరవార్థమై త్రాగుట; STICK *in the ~*, *~-bath*, వాతపునొప్పులు పోవుటకై ధాతుమయ జలములుగల ఊటల బురదలో స్నానము చేయుట; *~guard*, చక్రములనుండి బురద పైకి చిమ్ముకుండుటకై సైకిలు మున్నగు వాహనములకు ఏర్పరచు లోహపు రేకు; *~lark*, పనులలో అనవసరపు జోక్యము కలిగించుకొనువాడు; బురదలో బ్రతుకువాడు అనగా రోడ్లమీద జీవించు అనాథబాలుడు. *~ pie*, పిల్లలు బురదను అట్టురూపములో చేయుట. *~ volcano*, బురదను పైకిచిమ్ము అగ్నిపర్వత వివరము.

mudar,ma-,n.E.-Ind. లోని ఒకరకపుమొక్క, దీని వేరు బెరడు మందులలోను, లోపలి బెరడును సిల్కుదారము తీయుటకును వాడుదురు. [Hind.]

muddle¹, n. గజిబిజి, ఒకక్రమము లేకపోవుట; *make a ~ of*, పరిస్థితులను ఒక వ్యవస్థ లేకుండచేయుట, గందరగోళము సృష్టించుట; *~-headed(ness)*, మూర్ఖత్వము, క్రమబద్ధముగ ఆలోచింపలేకపోవుట.

muddle², v.t. & i. త్రాగుటచే పనులను గజిబిజిచేయు; (వస్తువులను) కలగాపులగము చేయు; (వ్యవహారమును) తప్పుదారినిపెట్టు, గజిబిజిపద్ధతిలో అసమర్థతతో వ్యవహరించుచు తీరికలేకఉండు; *~ on*, అస్తవ్యస్తముగ పని సాగించు; *~ through*, నేర్పుచేగాక, పట్టుదలచే తన లక్ష్యమును సాధించు.

muddy, a., & v.t. 1. బురదవలె, బురద కప్పిన; (ద్రవవస్తువు) నిర్మలముగాలేని; (వెలుతురు) మందముగాఉన్న, కాంతిమంతము కాని; (గొంతుక, ధ్వని) ముద్దగాఉన్న, మానసికముగా కలవరముపడిన, సామరూపములు లేని. 2. v.t. బురదచేయు, కశ్మలముచేయు. ~ILY² adv., ~INESS n.

mudir, n. టర్కీదేశములో గ్రామాధికారి, ఈజిప్టుదేశపు మండలాధికారి. [Turk.]

muezzin, n. ముసల్మానుడు, గోపురాగ్రము నుండి ప్రార్థనా సమయసూచకముగా అరచు వాడు [Arab.]

muff^{1}, n. స్త్రీలు పైనకప్పుకొను బొచ్చుతో చేసిన పటము లేదా ఇతర ఆచ్ఛాదనము, చలిని తట్టుకొనుటకై దీని జేబులలోనికి చేతులు పెట్టుకొందురు; *foot-~,* కాళ్లకు అదే ప్రయోజనముకొరకైన ఆచ్ఛాదనము.

muff^{2}, n., & v.t. 1. బుద్ధిహీనుడు, దద్దమ్మ, వికారముగా ప్రవర్తించువాడు. ఇది మొదట దేహబలమును ప్రదర్శించు క్రీడలలో పనికి రానివానికి వాడబడుచుండెను. ముఖ్యముగా క్రికెట్టు ఆటలో బంతి పట్టుకొనలేని ఆటకాడు. 2. v.t. పాడుచేయు, కరాబుచేయు, బంతిపట్టు కొనలేకపోవు. ~ISH^{1} a.

||**muffetee,** n. ముంజేతికి కట్టుకొను ఉన్నిపట్టీ.

muffin, n. || వెన్నరాచుకొని తిను ఒకవిధమగు రొట్టె; || *~-bell,* ఇట్టి భక్ష్యమును అమ్ము వాడు వాయించు గంట.

muffineer, n. పైన వర్ణించిన భక్ష్యముమీద ఉప్పు, పంచదార చల్లుకొనుటకు వాడు పాత్ర.

muffle^{1}, n. ఆవు, ఎలుక మొదలైన జంతువుల దళసరియైన పై పెదవి, ముక్కు.

muffle^{2}, n. 1. పిచ్చివారు బట్టలు చింపుకొనకుండ చేతులకుతొడుగు తోలు హస్తకవచము, (glove). 2. అగ్నిసంపర్కము లేకుండ వస్తువులను వేడిపెట్టుటకు ఉపయోగించు కొలిమి లోని పెనము; కుమ్మరి ఆవములో కుండలు కాల్చుటకు ఏర్పాటయిన అర.

muffle^{3}, v.t. చుట్టు వారకప్పు, (గొంతు మొ. వానిని) వెచ్చదనమునకై పూర్తిగా కప్పుకొను: మాటరాకుండ చేయుటకై వ్యక్తి శిరోభాగమును కప్పివేయు; శబ్దము రాకుండ చేయుటకై (తెడ్లు, గంట, దుందుభి, గుర్రపు డెక్కలు) ఆచ్ఛాదితముచేయు, అణచిపెట్టు; ధ్వనిని బొత్తిగారాకుండ కావించు, (శాపము మొ. వి).

muffler, n. కప్పుడుబట్ట, అవగుంఠనము, రుమాలు మొ. వి వెచ్చదనముకొరకై వాడబడునవి, ముష్టియుద్ధము (Boxing) చేయునప్పుడు వాడబడు హస్తకవచము, దళసరియైన చేతితొడుగు, శబ్దమును మందగించుటకువాడు సాధనములు, ముఖ్యముగ పియానోలోని ఫెల్టుదిండు

mufti, n. 1. మహమ్మదీయ పురోహితుడు, ముస్లిము న్యాయశాస్త్రమును వివరించు వాడు. 2. || అధికారసంబంధమైన యూనిఫారమ్ వాడుట కర్హతగల వ్యక్తి సాధారణ దుస్తులు ధరించుట, esp. *in ~.* [Arab.]

mug^{1}, n. పానపాత్ర, చెంబు, గుండ్రముగా నుండి చేతిపట్టుకలది, లేనిది; దానిలోని పానీయము; చల్లని పానీయము; (sl.) ముఖము, నోరు.

|| **mug^{2},** n. (sl.). బుద్ధిహీనుడు, జడుడు.

|| **mug^{3},** v.i. & t., & n. (sl.). 1. బట్టీపట్టి చదువు, పుస్తకములునూరు; (also ~ *up*), ముఖస్థముచేయు, కష్టించిచదువు. 2. n. అట్లు చదువువాడు, పరీక్ష.

mugger, n. వెడల్పైన ముట్టెగల హిందూ దేశపు మొసలి, మకరము.

muggins, n. తెలివితక్కువవాడు, మూఢుడు; పిల్లల చీట్లాట; ఒక క్రీడ, (ఇటుకరూపులో ఉన్న 28 బిళ్లలతో ఆడునది).

Muggletonian, a. & n. మగ్గిల్టన్ & జాన్ రీవు అనువారు (1650) ప్రతిపాదించిన సిద్ధాంతమును అనుసరించు తెగకు సంబంధించిన వ్యక్తి, వీరు వ్యక్తిగత దివ్యానుభూతిని విశ్వసింతురు.

muggy, a. (వాతావరణము, దినము మొ. వాటికి సంబంధించి) తడి, పొడిగాఉండు గాలి, తేమ, ఉక్కకలది. ~INESS n.

mugwump, n. గొప్పవ్యక్తి, ఘరానామనిషి; దొర; పక్షరాజకీయములకు దూరముగా ఉండువాడు, తటస్థుడు; గోడమీది పిల్లివాటముగ ఉండువాడు.

Muhammadan. See MOHAMMEDAN.

mulatto, n. (pl. ~*s*), & a. 1. యూరోపియనుకు, నీగ్రోకు కలిగిన సంతానము. 2. adj. of ~ colour, కపిలవర్ణముగల. [Sp.]

mulberry, n. 1. మల్బరీచెట్టు, దీని ఆకులను పట్టుపురుగుల పెంపకమునందు విస్తారముగ వాడుదురు, మల్బరీపండు; ~ *bush,* చిన్న పిల్లల ఆట, దీనిని ఆడుచు వీరు 'మేము మల్బరీ పొదచుట్టు తిరుగుదుము' అను పల్లవిని పాడుదురు. 2. (*M~*) (D-DAY-జూన్ 6, 1944) నాడును అపిమ్మటను జరిగిన దాడులలో వాడుకకువచ్చిన నౌకాశ్రయ సాంకేతికనామము.

mulch, n., & v.t. 1. క్రొత్తగా నాటబడిన మొక్కల వేళ్లను కాపాడుటకు వాడబడెడి తడిపిన ఎండుగడ్డి —ఆకులు కలిపి చేసిన ఎరువు. 2. అట్టి ఎరువును సమకూర్చు.

mulct, n., & v.t. 1. నేరమునకు విధించిన జరిమానా, 2. v.t. జరిమానా విధించు (జరిమానా మొత్తము ద్వితీయ కర్మవాచకముగా వచ్చును), వ్యక్తినుండి ఒక వస్తువును హరించు, లేకుండచేయు.

mule^{1}, n. 1. కంచరగాడిద, మగ గాడిదకును ఆడు గుర్రమునకును పుట్టిన సంకర జంతువు; (pop.) ఆడు గాడిదకును విత్తుకొట్టిన మగ గుర్రమునకును పుట్టిన జంతువు అని లోకపు వాడుక; ఇది బరువులు మోయుటకును బండి, నాగలి మొ. నవి లాగుటకును విస్తారముగా ఉపయోగించును; మొండితనమునకు ప్రసిద్ధి, మూర్ఖుడు, మొండిమనిషి; సంకీర్ణజాతి మొక్క లేదా జంతువు; ~ *canary,* సంకరజాతి పిట్ట-canary-finch పక్షుల కలయికచే జనించినది. 2. ఒక రకము నూలుతీయు యంత్రము. **mul**ISH^{1} a., **mulish**LY^{2} adv., **mulish**NESS n.

mule^{2}, v.i. = MEWL.

mule^{3}, n. మడమను కప్పని ఒక రకము పాదరక్ష. [F]

muleteer, n. కంచరగాడిదను నడుపువాడు, తోలువాడు.

muliebrity, n. స్త్రీత్వము; స్త్రీ సాధారణ లక్షణములు. (పౌరుషలక్షణమునకు భిన్నము) మార్దవము, అడంగితనము.

mull^{1}, n. మల్లుబట్ట, పల్చని మజ్లిను.

|| **mull^{2},** n., & v.t. 1. కలగాపులగము, గందరగోళము, esp. *make a ~ of,* గంపచిక్కుచేయు. 2. v.t. బంతి పట్టుకొనలేకపోవు, దీర్ఘముగా ఆలోచనచేయు.

mull^{3}, v.t. సుగంధద్రవ్యములు, చక్కెర, (కోడి)గ్రుడ్డు సొన (చందమామ) చేర్చి బీర్‌ను (మద్యమును) వేడి పానీయముగా చేయు.

|| **mull^{4},** n. (Sc.) సముద్రములోనికి చొచ్చుకొని పోయిన కొండభాగము. (*M ~ of Cantyre*).

mull^{5}, n. (Sc.) పొడుము డబ్బీ, పొడుముకాయ.

mullah, moollah, n. ముస్లిము న్యాయ శాస్త్రములోను, మత సిద్ధాంతములోను విద్వాంసుడైన మహమ్మదీయుడు. [Pers.]

mullein, n. మెత్తని ఆకులు కలిగి పసుపుపచ్చని పూవులుపూయు ఒక మొక్క.

muller, n. పాత్రము, బల్లపరుపు రాయిమీద వస్తువులను నూరుట కుపయోగించు పనిముట్టు.

mullet, n. ఒకజాతి చేప; *red & grey ~,* వీనిలోని తెగలు.

mulligatawny, n. సుగంధద్రవ్యములతో ఘాటైన ఒక రకము చారు; ~ *paste,* దీనిని తయారుచేయుటకు వాడెడి కూర. [Tamil]

mulligrubs, n. pl. ఉత్సాహ శూన్యత, విషాదము, ఖిన్నత; కడుపునొప్పి.

mullion, n. కిటికీలో రంగుటద్దములను వేరుచేయు నిలువుపట్టీ లేదా ఊచ. ~ED² a.

mullock, n. (Austral.) బంగారము దొరకని పర్వతము, బంగారము తీసివేయబడిన మట్టి అవశేషము; (dial.) వట్టిచెత్త, తుక్కు, అర్థరహితము.

multangular, a. పెక్కు కోణములుగల.

multeity, n. పెక్కురెట్లు ఆధిక్యము, వైవిధ్యము.

multi-, comb. form (అచ్చులకు ముందు *mult-*) L *multus* ఎక్కువ సంఖ్యలో; ~-*colour(ed),* పెక్కు రంగులుగల; ~*fid* (bot., zool.), పెక్కు భాగములుగా చీలిన; ~*florous,* (కాడకు సంబంధించి) మూడుకంటె ఎక్కువ పూలుపూచెడి; ~*foil* (archit.), ఐదుకంటె ఎక్కువ చాపములుగల అలంకరణ రీతి; ~*form,* పెక్కు రూపములుగల, ~-*formity* n., రూపనానాత్వము, రూపవైవిధ్యము; ~*lateral,* అనేక పక్షములుగల (ముగ్గురు లేదా అంతకంటె ఎక్కువ పక్షములు - వ్యక్తులు, దేశములు - కలిసి సంతకముచేయు ఖరారునామా లేదా సంధిపత్రము); ~*lingual,* అనేకభాషలలో; ~-*millionaire,* కోటీశ్వరుడు, అనేక లక్షల కధిపతి; ~*nomial* a. & n. (alg.), రెండుకంటె ఎక్కువ పదములుగల సమాసము; *multiparous,* ఒక్క ప్రసవమునందే పెక్కు సంతానమును ఇచ్చు; (స్త్రీకి సంబంధించి) ఒక శిశువు కంటె ఎక్కువమందిని ప్రసవించిన; ~*partite,* పెక్కు భాగములుగా విభజింపబడిన; ~-*racial,* పెక్కుజాతులు కలిసి ఏర్పడిన; ~-*valve* a. & n., (బొరుసు లేదా చిప్ప, అట్టి చిప్పగల జీవి) పెక్కు valves కల; *multivocal* a. & n., (పదము) అనేకార్థములు ఇచ్చుటకు సమర్థమైన; *multocular,* పెక్కు కళ్లుగల; *multungulate* a. & n., (జంతువు) రెండుకంటె ఎక్కువ ప్రయోజకములైన డెక్కలుగల.

multifarious, a. నానాత్వముగల, పెక్కు రూపములైన; వైవిధ్యముగల. ~LY² adv., ~NESS n.

multiple, a. & n. 1. పెక్కు అవాంతరభాగములు, మూలద్రవ్యములు, వ్యక్తి, సముదాయముగల (~ *shop,* పెక్కు బ్రాంచీలుగల వ్యాపారసంస్థ); (w. pl. n.) అనేకత్వము, వైవిధ్యము; ~ PERSONALITY, బహుముఖమైన మూర్తిమత్వముగల. 2. n. ఒక రాశిని పెక్కు గుణకములుగా శేషములేకుండ ఇముడ్చుకొన్న మరియొక రాశి, as *14 is a ~ of 7,* 14 సంఖ్య 7 యొక్క గుణకము; *least common ~,* (abbr. L.C.M.) కనిష్ఠ సామాన్య గుణిజము (క.సా.గు.), రెండు లేదా దానికంటె ఎక్కువ దత్తరాసులను శేషము లేకుండ తనలో ఇముడ్చుకొను కనిష్ఠరాశి; ~ shop or store, పెక్కు బ్రాంచీలు లేదా పెక్కురకముల వస్తువులు గల దుకాణము, కొట్టు.

multiplex, a. అత్యధిక విభాగములు, ముఖములు గల, పెక్కు మౌలికపదార్థములు గల.

multiplicable, a గుణించదగిన, గుణకారమునకు అర్హమైన.

multiplicand, n. గుణింపబడు సంఖ్య లేదా రాశి, గుణ్యము.

multiplication, n. గుణకారము, గుణనము, ముఖ్యముగా అంకగణిత పద్ధతి (గుణనచిహ్నము ×, 2 × 3); ~ *table,* కారణాంకములు రెండురెండుగా గుణనము చేయవచ్చు లబ్ధము. multiplicatIVE a.

multiplicity, n. బాహుళ్యము, అధికసంఖ్యాకరమైన వైవిధ్యము, బహుత్వము; *a, the ~ of,* అధికసంఖ్యగల.

multiplier, n. కృదర్థములలో; ముఖ్యముగా గుణ్యమును హెచ్చుచేయు గుణకరాశి, గుణించు సంఖ్య; (econ.) ఆదాయములో పెరుగుదల కారణముగా నిలువధనము, పెట్టుబడి ధనములో ఏర్పడు ఆధిక్యము, ఎంత ఎక్కువగానున్నదో తెలుపు కారణాంకము (electr., magn.) (ప్రవాహము, శక్తి మొ. వాని) సాంద్రతను గుర్తింప వీలగునంతగా హెచ్చించు సాధనము.

multipl|y, v.t. & i. (ఉదాహరణములను) పెక్కింటినిచూపు; (జంతుసంతానము) అభివృద్ధియగు; (మొక్కలు) పెంచు; వృద్ధిచేయు (intr.); సంతానోత్పత్తిచే సంఖ్య పెరుగు; (math.) (దత్తసంఖ్యకు పర్యాయమైనది; the ~*icand*), గుణ్యమును గుణకముతో హెచ్చువేయు, గుణించు, 6×4= లబ్ధము 24 లేదా 6 ~*ied by* 4 *is* 24, 6 ను 4తో హెచ్చవేయగావచ్చిన లబ్ధము 24. ~IABLE a.

multi|tude, n. బహుళసంఖ్య; మూక, గుంపు, బాహుళ్యము; *the ~tude,* సామాన్యజనము, పామరజనము. ~tudinOUS a., ~tudinousLY² adv., ~tudinousNESS n.

multitudin|ism, n. వ్యక్తుల సంక్షేమముకన్న బహుళ సంఖ్యాకవర్గ సంక్షేమము ముఖ్యమను సిద్ధాంతము. ~IST n.

multum in parvo, n. సంగ్రహములో విస్తారము, సూక్ష్మములో విస్తృతి; చిన్నదైనను సర్వతోముఖమైనది, స్వల్పమయ్యు సమగ్రమైన. [L]

|| **multure,** n. బియ్యము లేదా పిండి మరపట్టి నప్పుడు గిర్నీవానికి ఇచ్చు వంతు.

mum¹, int. & a. 1. మూకీభావము, గప్‌చిప్‌గానున్న; esp. *~'s the word,* మాట మింగివేయును, త్రుంచివేయును. 2. adj. నిశ్శబ్దమైన, సద్దులేని.

mum², v.i. మూకనృత్యములో లేదా ప్రదర్శనములో పాత్రవహించు.

mum³, n. (hist.). Brunswick అను ప్రదేశములో బట్టీ పట్టిన ఒకరకమైన బీరు (beer).

|| **mum⁴,** n. చంటిపిల్లల భాషలో మమ్మీ లేదా తల్లి. = MUMMY².

mumble, v.t. & i., & n. 1. స్వచ్ఛతలేకుండ మాట్లాడు; మాటతెలియకుండ ఉచ్చరించు; మాటలు నమిలివేయు, కొరుకు, నమలు (బోసినోటితో, పళ్ళులేని చిగుళ్ళతో). 2. అస్పష్టోచ్చారణము.

Mumbo Jumbo, n. (pl. ~*s*). కొన్నిజాతులు ఆరాధించెడు వికృతపు విగ్రహము; (fig.) అర్థరహితమైన పూజ్యభావముతో చూడబడు వస్తువు; అర్థశూన్యమైన మతక్రియా కలాపము, కర్మకాండ.

mummer, n. నాటక పాత్రధారి, వేషము వేయువాడు; జానపద నాటకములో వేషగాడు.

mummery, n. నాటకములో వేషధారుల నటన, హాస్యాస్పదమైన (మత) కర్మాచరణము.

mummi|fy, v.t. తైలముపూసి ఎండబెట్టి మృతశరీరమును భద్రపరచు, (శరీర ధాతువులు మొ. వి) కుష్కించచేయు, ఆరిపోవునట్లు చేయు. ~FICATION n.

mummy¹, n. ఖననముకొరకు తైలాదులుపూసి సిద్ధముచేయబడిన మానవ లేదా జంతుశవము; ఎండబెట్టబడిన శరీరము. 2. పల్పని ముద్ద పదార్థము; *beat* (thing) *to a ~,* ముద్ద అగు

నట్లు చితుకకొట్టు. 3. ముదురు గోధుమవన్నె రంగు పదార్థము.

|| **mummy²**, n. తల్లి (శిశుభాషలో MA-MMA¹ కు పర్యాయపదము).

mump¹, v.i. నిశ్శబ్దముగా ఉండు, కోపముచే మౌనము వహించు, గాంభీర్యము ప్రదర్శించు. ~ING² a.

mump², v.i. బిచ్చమెత్తు, యాచించు, భిక్షము కొరకై తిరుగు.

mumps, n. pl. (treated as sing.). గవద బిళ్లలు అను వ్యాధి, చెవిక్రిందమాంసగ్రంథులు లాలాద్రవగ్రంథులు ఉబ్బుట, ముఖము ముడుచుట, చిరచిరలాడుట దీని లక్షణములు. mumpISH¹ a.

munch, v.t. & i. ఆహారమును దవడల కదలికలో బాగుగా నమలుట, పశువులు గ్రాసమును నమిలినట్లు.

Munchausen, n. *Baron* ~, R. E. Raspe, అను జర్మను దేశీయుడు (1785) ఆంగ్లములో వ్రాసిన అభూతకల్పనలుగల 'సాహస వృత్తాంత' గ్రంథములోని నాయకుడు; ఈ కథ అబద్ధాల పుట్ట.

mundane, a. ఇహలోక సంబంధమైన, ఐహికమైన, విశ్వసంబంధమైన. ~LY² adv., ~NESS n.

mungo, n. మిక్కిలి నాసిరకమైన బట్ట తయారుచేయుటలో వాడబడు పదార్థము, ద్రవ్యము.

Munich, n. దేశములమధ్య దౌర్జన్యశక్తుల సంతృప్తి లేదా సమాధానమునకై చేసికొనబడు ఒడంబడిక (Czechoslovakia ను విచ్ఛిన్నము చేయుటకు హిట్లరుతో దక్షిణజర్మనీలోని Munich నగరమువద్ద 1938 లో చేసుకొనబడిన ఒప్పందము వంటిది).

municipal, a. నగర లేదా పట్టణ పరిపాలనకు సంబంధించిన, స్థానిక స్వపరిపాలన, పౌర సంఘ ప్రభుత్వము-వీనికి చెందిన. ~ISM(2) ~IST(2, 3), nn., ~IZE(3) v.t., పౌర పరిపాలనలోనికి మార్చు; మునిసిపల్ సభచే నిర్వహింపబడిన, (~ *debt*, పురపాలక సంఘమువారి అప్పు; ~ *kitchen*, పురపాలక సంఘమువారి వంటసాల, భోజనశాల; ~ *trading*, పురపాలక సంఘమువారి వ్యాపారము; ~ *undertaking*, పురపాలక సంఘమువారు చేపట్టిన కార్యక్రమము); ~ *law*, పురపాలక చట్టము, అంతర్జాతీయ న్యాయముకంటె భిన్నమైన వైయక్తిక దేశ న్యాయము. ~LY² adv.

municipality, n. స్థానికస్వపరిపాలనాధికారము గల నగరము లేదా మండలము' పురపాలక సంఘము.

munific|ent, a. మిక్కిలి ఔదార్యముకల, వితరణశీలుడయిన, గొప్పదాతృత్వముచూపు. ~ENCE n., ~entLY² adv.

muniment, n. (usu. pl.). సామాన్యహక్కులు, ప్రత్యేకహక్కులు మొ. వానికి సాక్ష్యముగా పెట్టుకొనబడిన దస్తావేజు లేదా పత్రము, ప్రాత దస్తావేజులు భద్రపరచు కార్యాలయము (esp. in ~-*room*).

munition, n., & v.t. 1. యుద్ధ ఆయుధములు, మందుగుండు సామగ్రి, సామానులు ఉంచు కొట్టు, స్టోర్సు (*Ministry* etc. *of* ~*s*, ఆయుధసామగ్రికై ఏర్పడిన మంత్రాంగము; ~-*factory*, ఆయుధాలు నిర్మించు ఫ్యాక్టరి); (arch.) ~, or ~*s*, *of war*, యుద్ధపరికరము. ~ER¹ n. 2. v.t. యుద్ధ సామగ్రి సరఫరాచేయు.

munnion. = MULLION.

munshi. See MOONSHEE.

muntjak, n. ఆసియాఖండపు చిన్నలేడి.

Muntz, n. (Also ~ *metal*), మిశ్రలోహము, (60% రాగి, 40% తుత్తునాగము). ఓడలకు కవచము నిర్మించుటకై దీనిని వాడుదురు. [G.F. ~, inventor]

murage, n. (hist.). నగరప్రాకార నిర్మాణము నకుగాని మరమ్మతులకుగాని విధించు పన్ను.

mural, a. & n. 1. కుడ్యమునకు, గోడకు సంబంధించిన; ~ *paintings*, కుడ్యచిత్రములు; (Rom. ant.) ~ *crown*, ముట్టడి వేసిన కోటగోడలకు ప్రథమముగా ఎగబ్రాకిన సైనికులకు బహూకరించిన హారము, దండ. 2. n. ~ *painting* etc., గోడలమీద రంగు చిత్తరువులు వ్రాయుట.

Muratorian, a. Muratori (d. 1750) అను ఇటలీ విద్వాంసునకు సంబంధించిన; ~ *fragment* or *canon*, మొట్టమొదట పాశ్చాత్య దేశములలో New Testament మీద కూర్పబడిన నిబంధనగ్రంథము.

murder¹, n. హత్య; ఈర్ష్యలోభము, పూర్వాలోచితముగను, న్యాయవిరుద్ధముగ మనుష్యుని చంపుట, (తరచు) ఉద్దేశపూర్వకముగ; JUDICIAL ~, న్యాయరీత్యా హత్య చేయుట; (prov.) ~ *will out*, హత్య దాగదు, కప్పిపుచ్చుట సాధ్యముకాదు; *the* ~ *is out*, హాత్యార్థ రహస్యము బయటపడినది; అందలి నిగూఢవిషయములు తెల్లమైనవి, (as int. of alarm ఆపత్సూచకమగు కేక) ~!: *cry blue* ~, అసాధారణముగ ఆక్రోశము చేయు (ఘోరహత్య అని).

murder², v.t. హత్యచేయు, క్రూరముగను, అమానుషముగను చంపు, ఒక కార్యమును లోపభూయిష్ఠ నిర్వహణముచే అంతమొందించు; దుష్టోచ్చారణము, తప్పుగా ఉచ్చరించుట. ~ER¹, ~ESS¹, nn.

murderous, a. (వ్యక్తి, ఆయుధము, చర్య మొ. సంబంధించి) హత్యకు ఉద్యుక్తమైన, పాల్పడిన, అందుకు ఉపయోగింపబడిన. ~LY² adv.

mure, v.t. కారాగారములోపల నిర్బంధించు, మూసివేయు.

murex, n. (pl. -*ices*, -*exes*). ఎర్రరంగు నిచ్చు ఒకరకపు చేప. [L]

muriate, n. (now commerc.). Chloride, వస్తువుల రంగు పోగొట్టి తెల్ల బరచునది.

muriatic, a. (now commerce.). (hydrochloric) ~*acid*. ఆమ్లము.

murk, mirk, a. (రాత్రి, పగలు, స్థలము మొ. సంబంధించి) చీకటిగాఉన్న, మంచుకప్పి ఉన్న, దట్టమైన.

murk|y, a. అంధకారమయిన; నిరుత్సాహకరముగాఉన్న, విషాదాచ్ఛన్నమైన; (చీకటికి సంబంధించి) దట్టమైన, సాంద్రమయిన. ~iLY² adv., ~iNESS n.

murmur¹, n. గొణుగుడు, కెరటముల యొక్కగాని, సెలయేరు యొక్క గాని నిరంతరమై సంఛన్నమైన శబ్దమువంటిది; అసంతృప్తిని అదిమి ప్రకటించుట; (బాహాటముగా కాదనుట), మృదువుగాపలికిన మాట, చేసిన సంభాషణ. ~OUS a., ~ousLY² adv.

murmur², v.t. & i. గొణుగుడు ధ్వనిచేయు, గొణుగు, జలజల ధ్వనిచేయు; సన్నగా ఫిర్యాదుచేయు, అసంతృప్తితోమూలుగు, గుసగుసలుగా మాట్లాడు.

murphy, n. (sl.). ఆలుగడ్డ, బంగాళాదుంప.

murrain, n. పశువులకువచ్చు ఒక అంటువ్యాధి; (arch.) *a* ~ *on you!*, నీకు రోగము రాను! (వచ్చుగాక).

murrey, a. & n. (arch.). mulberry పండు రంగు లేదా రంగుకల, ఊదా కలిపిన ఎరుపు.

murrhine, a. ~ *glass*, తూర్పుదేశముల నుండి వచ్చునట్టి నాజూకైన గాజుసామాను, సులభముగ పగులునట్టి ఒకవిధమగు లోహముతో సిద్ధముచేయబడును.

muscadine, n. కస్తూరి వాసన వచ్చునట్టి ద్రాక్షపండ్లు.

muscardine, n. సస్యకీటకములవలన పట్టు పురుగులకు వచ్చునట్టి ఒక వ్యాధి. [F]

muscat, muscatel, -del, nn. Muscadine ద్రాక్షపండ్లనుండి తీయబడిన ఘాటైన తీయని మద్యము, muscadine నుండి లభించు ఎండు ద్రాక్ష.

muscle, n., & v.i. **1.** కండరములు. ఇవి జంతువుల శరీరములో కుంచించుటకు వీలైన, నార పోలికలో ఉండు మాంసఖండములు; *not move a* ~, ఏ మాత్రము చలనము లేకుండ ఉండుట; కండరములతోకూడిన దేహభాగము; ~ *bound*, కండరములు ఎక్కువ పరిశ్రమ వలనను, ఎక్కువ తర్ఫీదువలనను బిగుసుకొని పోయి, వంగకుండ ఉండుట. ~LESS a. **2.** v.i. *(sl.). ~ *in*, దౌర్జన్యముగ లోనికి చొచ్చుకొనివచ్చు, (ఒక దోపిడీదారుడు మరియొకని ఆవరణలోనికి వచ్చినట్లు).

musc|ology, n. శైవలశాస్త్రము. ~oLOGIST n.

muscovado, n. చెరకురసమునుండి తయారైన మోటురకపు చక్కెర. ఇందు ద్రవపదార్థము ఆవిరియగును. బెల్లపుమడ్డి వేరుచేయబడును. [Sp.]

muscovite[1], n. సామాన్యరకపు అభ్రకము, కాకి బంగారము.

Muscovite[2], n. రష్యాదేశీయుడు; మాస్కో నగర నివాసి.

Muscovy, n. (Arch.) రష్యా (దేశము); ~-*duck*, MUSK-duck, ఒక రకపు బాతు.

muscular, a. కండరములకు సంబంధించిన, కండరములను ప్రభావితముచేయు, బాగుగ అభివృద్ధిచెందిన కండరములుగల; ~ *Christianity*, C. Kingsley అను రచయిత గ్రంథములలో ప్రదర్శింపబడిన ఆదర్శ క్రైస్తవుడు. muscularITY n.

musculature, n. దేహము లేదా దేహాంగము యొక్క కండరముల నిర్మాణము, లేదా రచన.

muse[1], n. *The Muses*, Zeus దేవుడు, Mnemosyne దేవి. వీరియొక్క సంతానమైన తొమ్మండుగురు దేవతా స్త్రీలు. వీరు కవిత్వము, సంగీతము మున్నగు విద్యలకు అధిదైవతములు (*Calliope, Clio, Erato, Euterpe, Melpomene, Polyhymnia, Terpsichore, Thalia, Urania*, ఐతిహాసికకవిత్వము, చరిత్ర, భావకవిత, సంగీతము, విషాదాంత నాటకము, పవిత్ర గీతములు, నాట్యము, సుఖాంతనాటకము, ఖగోళశాస్త్రము అను విద్యల కధిదైవతములు); *the* ~, కవికి భావావేశము కల్గించు వాగ్దేవత, కవియొక్క గొప్ప ప్రతిభ; కవి.

muse[2], v.i., & n. **1.** ఆలోచించు, యోచన చేయు, ఆలోచనా పూర్వకముగ దృష్టిని కేంద్రీకరించు. **2.** n. (arch.).పరధ్యానముగ ఉండుట.

musette, n. ఒక గాలితిత్తి కల్గిన సంగీత సాధనము; ఆ వాద్య ధ్వనిని అనుకరించు మధురమగు జానపద గీతము; ఈ సంగీతమునకు అనుకూలముగనుండెడి ఒక నాట్యము, organ వాద్యములో ఒకరకపు మెట్టు.

museum, n. పురాతన వస్తుప్రదర్శనశాల, ఇందు ప్రాచీనవస్తువులు, ప్రకృతిశాస్త్రములు కళలు మొ. వానికి సంబంధించిన అపూర్వ వస్తువులు సేకరించి నిలువచేయబడును; ~-*piece*, ఒక పురాతన వస్తుప్రదర్శనశాలయందు చూపుటకు యోగ్యమైనట్టి కళలు, పరిశ్రమల నమోనాలు (ఇది న్యూనతను చూపించు అర్థములో కూడ వాడబడును. ప్రాతకాలపు మనుష్యుడు, ప్రాత నమూనా యంత్రము మొదలైనవి).

mush[1], n. మెత్తని గుజ్జు; ఒక విధమైన గంజి, ~INESS n., ~Y[2] a. (also sl., దుర్బలావేశములు గలవాడు, చేతకానివాడు).

mush[2], v.i., & n. (U.S. & Canada) మంచుపై కుక్కకు పూన్చబడిన స్లెడ్జిబండి (చక్రములు లేని బండి)పై ప్రయాణము; అట్లు ప్రయాణము చేయు.

mushroom, n., & v.i. **1.** ఆహారముగ ఉపయోగించునట్టి ఒకవిధమగు కుక్కగొడుగు; శీఘ్రముగ పెరుగునట్టివానికి మారుపేరు (~ *growth*, అతివేగముగ వృద్ధిపొందుట, అట్లు వృద్ధిపొందిన వస్తువు); (fig.) నడమంత్రపు సిరిని పొందినవాడు; అంచులు క్రిందికి మడువబడిన స్త్రీలయొక్క టోపీ. **2.** v.i. Gather ~s; కుక్కగొడుగులను సమకూర్చు; వేగముగ పెరుగు, కుక్కగొడుగువలె శీఘ్రముగ వ్యాపించు.

music, n. సంగీతము, అందమగు విధముగను భావప్రకటనము బాగుగజరుగు విధముగను ధ్వనులను కలుపునట్టి కళ; ఆ విధముగ ఉత్పత్తియైన ధ్వనులు; ఆహ్లాదకరమగు ధ్వనులు, పక్షుల శబ్దములు, సెలయేళ్ల గలగల ధ్వనులు, వేటకుక్కల భౌభౌ ధ్వనులు; ఒక గీతమును స్వరపరచుచు, పాటకు కూర్చిన స్వరపాఠము-ఈ స్వరముతో ఆ పాటను పాడవచ్చును; వ్రాయబడిన లేదా అచ్చువేయబడిన స్వర చిహ్నములు మున్నగునవి కల యొక గీతము; *face the* ~, విమర్శకులను ఎట్టి జంకు కొంకులు లేదా ఎదుర్కొనుట; *rough* ~, శబ్దముతోకూడిన కోలాహలము, ఇది ఆవలివారిని చికాకు పెట్టుటకై కావింపబడు అల్లరి; *~ *box*, = MUSICAL *box*, సంగీతపు పెట్టె; ~-*hall*, ‖ గానము, నృత్యము ఇతర వినోదములకొరకు వాడబడునట్టి సభా మందిరము; ~-*stool*, పియానో వాయించువాడు సుఖముగ కూర్చుండు పీఠము, అవసరమైనట్లు త్రిప్పుకొనుటకు వీలైనది.

musical, a. & n. **1.** సంగీతమునకు సంబంధించిన; శబ్దములు, స్వరములు మొ.వానికి సంబంధించిన,శ్రావ్యమైన, ఇంపైన; సంగీతము నందు నేర్పు, ఇష్టముకల్గిన; సంగీతమునకు స్వరపరచబడిన, సంగీతముతో కూడునట్టి; ~ *box*, ఒక యంత్రసాధనము - దీనియందు పండ్లుకలిగిన ఒక కంబము నెలకొనియుండును. ఆ పండ్లు దువ్వెనవంటి లోహపురేకులో ప్రవేశించుచు పోయినందువలన సంగీతము ఉత్పన్నమగును; ~ *chairs*, ఇది ఇంటిలో ఆడునట్టి ఒక ఆట, ఇందు పియానో మ్రోగుచున్నంత వరకును ఆటలో పాల్గొనువారు గదిలో అమర్చబడిన కుర్చీలచుట్టును తిరుగుచుందురు. ఆటలో పాల్గొనువారికంటె కుర్చీలసంఖ్య ఒకటి తక్కువగ నుండును, పియానో శబ్దము ఆగిపోయినప్పుడు ఆటగాండ్రు వేగిరమువచ్చి కుర్చీలలో కూర్చుండవలెను. అప్పుడొక ఆటగానికి కూర్చుండుటకు కుర్చీ యుండదు. అత డోడిపోయినట్లు భావించి, అతనిని ఆటలోనుండి తొలగింతురు. అప్పుడు మరియొక్క కుర్చీని తీసివేసి మిగిలిన ఆటగాండ్రతో ఆట సాగింతురు; ~ *comedy*, లఘువైన ఇతివృత్తము గల ఒక నాటకప్రదర్శనము—ఇందు పాటలు, సంభాషణ, నృత్యము మొదలైనవి చేరియుండి నాటకమునకు ఏకత్వము చేకూర్చును; ~ *film*, (సంగీతము ముఖ్యాంశముగా నున్న చలనచిత్రము); ~ *glasses*, సంగీత సాధనములు,—ఇందు గాజుపాత్రలనుండియు, గొట్టములనుండియు సంగీతధ్వనులు వెలువడును; ~ *ride*, సైన్యములో చేయబడు గుర్రముల నృత్యమువంటి ఒక వ్యాయామము — వ్యాయామముతోపాటు సంగీతము కూడ సాగుచుండును. **2.** n. (colloq.), ~ film or comedy, సంగీతనాటకము లేదా

ప్రదర్శనము. musicalITY, ~NESS, nn., ~LY^2 adv.

***musicale,** n. సంగీత కార్యక్రమముగల సభ. [F]

musician, n. సంగీతశాస్త్రమునందును, సంగీత సాధనయందును నిపుణుడు, సంగీత విద్వాంసుడు.

musicolog|y, n. సంగీతము పాడుటయందును, సంకృతుల రచనయందును తక్క మిగిలిన అన్ని సంగీతశాఖలలో పాండిత్యం లేదా పరిశోధన. ~IST n., musicologICAL a.

musk, n. కస్తూరి - ఇది మగకస్తూరి మృగము యొక్క కడుపులోని ఒక తిత్తినుండి లభించు సువాసన ద్రవ్యము - రంగు ఎరుపుబూడిద రంగుల కలయిక - దీనిని సువాసన ద్రవ్యములలోను, ఉత్తేజము కల్గించుటకొరకును వాడుదురు; కస్తూరి వాసనగల మొక్కలు; ~*deer,* కస్తూరిమృగము. ఇది మధ్య ఆసియాలోని కొమ్ములులేని, నెమరువేయు నట్టి చిన్న మృగము; ~*duck* (also *Muscovy duck*), అమెరికా ఖండమందలి వేడి ప్రాంతములలోని ఒక బాతు, ఆస్ట్రేలియా ఖండమునందలి వేడిప్రదేశములలో కానవచ్చు కస్తూరి వాసనగల మగబాతులకుకూడ ఇది వర్తించును; ~ *melon,* సామాన్యమగు పుచ్చపండు; ~*ox,* అమెరికా ఖండము నందలి ఆర్కిటిక్ ప్రాంతములలోని వంకర కొమ్ములుగల ఎద్దు;~ *rat,* (also *musquash*), ఉత్తర అమెరికాలోని వాడి పండ్లుగల ఒక జలచరము, దాని ఉన్నిలోనుండిన చర్మము; ~*rose,* తెల్లని సువాసన పూవులుగల సామాన్యరకము గులాబి; ~*tree, wood,* కస్తూరి వాసనగల వృక్షము, చెక్క. muskY^2 a.

musket, n. పదాతిసైనికుని చేతితుపాకి, (ఇప్పుడిది పాతకాలమునాటి రైఫిలుగ భావింపబడుచున్నది); ~*-shot,* musket నుండి ప్రేల్చబడిన గుండు; range of ~. ఈ తుపాకీ గుండు పోగలిగిన దూరము.

musketeer, n. (hist.). మస్కెట్ అను తుపాకిని ధరించి పోరాడెడి సైనికుడు.

musketry, n. తుపాకులు; ఇట్టి తుపాకులు ధరించి పోరాడు సైనికులను నడుపుటలో నేర్పరితనము.

muslim. See MOSLEM.

muslin, n. నాజూకుగ నేయబడి స్త్రీల దుస్తులకును, తెరలకును ఉపయోగించునట్టి నూలు వస్త్రము; (sl.) *bit of* ~, స్త్రీ, బాలిక; ~*de-lain.* See MOUSSELINE. ~-ED^2 a.

muslinet, n. దట్టమైన మజ్లినుబట్ట.

musmon, n. = MOUFFLON, దక్షిణయూరోపా ఖండమందలి కొండజాతి అడవి గొర్రె.

musquash, n. MUSK-rat అను జలచరము యొక్క బొచ్చుతో కూడిన చర్మము.

***muss,** v.t., & n. (colloq.). 1. అమరికను చెరచు, అస్తవ్యస్తముచేయు. 2. n. చికాకు పరిస్థితి, అపరిశుభ్రత, కలగాపులగము. ~-Y^2 a.

mussal, n. (Anglo-Ind.). కాగడా (also ~*chee*), కాగడా వేయువాడు. [Arab.]

mussel, n. (*sea, freshwater,* ~) నత్త జాతికి చెందిన ఒక పురుగు లేదా చేప, (జోడు చిప్పలు గలది); ~ *plum,* ముదురు ఎరుపు రంగుకల plum జాతి పండు.

mussuck, n. (Anglo-Ind.). తోలుతో సిద్ధము చేయబడిన నీటి సంచి.

Mussulman, n. & a. మహమ్మదీయుడు. (pl. ~*s*).

must^1, n. క్రొత్త మద్యము; పూర్తిగ పులిసి పోవుటకు పూర్వము ద్రాక్షరసము.

must^2, n. మట్టివాసన, బూజు.

must^3, a. & n. 1. (మగ ఏనుగులు, ఒంటెలను గూర్చి) ఉన్మత్తమైన, మదించిన. 2. n. మదించిన స్థితి.

must^4, v. auxil. (3rd sing *must*; past *must*; no infin. or part. or gerund), & n. 1. చేయవలసియుండు, as *you* ~ (neg. *need not*) *find it, it* ~ *be found,* నీవు దానిని కనుగొనవలెను, అది ఎక్కడఉన్నది కనిపెట్టితీరవలెను; *we* ~ *see what can be done,* మనమేమిచేయగలమో చూడవలసి యున్నది; *I* ~ *ask you to retract that,* దానిని వెనుకకు తీసికొనవలసినదని ఉపసంహరించుకొనవలసినదని నిన్ను అడుగవలసి యున్నది; *you* ~ *know,* నీకు తెలిసి యుండవలెను, నేను అట్లు చెప్పుచున్నాను; *you* ~ *lose whichever happens,* ఏది సంభవించినను నీవు నష్టపడక తప్పదు; *you* ~ *be aware of this,* ఇది నీకు తెలిసి యుండవలెను; *he* ~*be mad,* అతడు నిస్సంశయముగ పిచ్చివాడు; *it was too late now to retract, he* ~ *make good his word or incur lasting disgrace,* ఇప్పుడుపసంహరణకు చాల కాలాతీతమైనది, అతడు తన మాట నిలుపబెట్టుకొనవలెను నిలుపబెట్టుకొనవలెను లేదా శాశ్వతమగు అపఖ్యాతికి గురియైన కావలెను; *just as I was getting better, what* ~ *I do but break my leg?,* దురదృష్టవశమున నా ఆరోగ్యము బాగుపడుచున్న కాలములో, నా కాలు విరుగకొట్టుకొని నాను; *just as I was busiest, he* ~ *come worrying,* నేను చాల పని తొందరలోఉన్న సమయములో అతడు వచ్చి వేధించుట దురదృష్టము; ~ *have* done అనునర్థములు. (1), as *you* ~ *have known quite well what I meant,* నేను ఉద్దేశించినదని నీవు తప్పక ఎరిగియుందువు, (2) *you* ~ *have caught it if you had run,* నీవు పరుగెత్తినచో దానిని పట్టుకొనగలిగి యుందువు; *you* ~ *not infer,* నీవు అవిధమైన ఊహకు రాకూడదు, అట్టి పర్యవసానమునకు రాకూడదు; *you* ~ *never contradict,* నీవెప్పుడు విరుద్ధము చెప్పవద్దు. 2. n. *A*~, అది నిర్ణయము, దానిని పొరబడవలదు.

***mustache.** See MOUSTACHE.

mustachio, n. (arch.; pl. ~*s*). Moustache.

mustang, n. Mexico & California లలోని అడవిగుర్రములు; ~ *grape,* Texas ప్రాంతపు చిన్నని, ఎర్రని ద్రాక్ష.

mustard, n. ఆవాలు (తెలుపు-నలుపు), ఈ గింజలను నూరి, ముద్దచేసి, వంటకములలోను, పట్టువేయుటకును వాడెదరు; (fig.) ఉత్సాహముగల వ్యక్తి, చురుకుతనముగల వస్తువు; *grain of* ~ *seed,* చాల అభివృద్ధిపొందుటకు అవకాశమున్న చిన్న వస్తువు; *field* ~, charlock, కలుపు గడ్డిమొక్క; *French* ~, vinegar లో కలుపునది; ~ *gas,* ఒక విధమైన విషవాయువు - ద్రవరూపమున నున్నది, చాల బాధకల్గించునట్టిది, పుండ్లు చేయునది; ~ *pot,* భోజనపు బల్లపై పెట్టుకొని వాడునది.

muster^1, n. పరీక్షకొరకై జనులను సమావేశపరచుట మొ. (*pass* ~, అర్హమైనదిగ అంగీకరింపబడుట), సమావేశము, కూటమి; ~ *book,* (సైన్యముల రిజిష్టరులో వ్రాసికొనుట); ~*-roll,* ఉద్యోగులు, సైన్యమందలి భటులు, ఓడమీది నావికులు మున్నగు వారియొక్క పేర్లు, మున్నగువాని అధికారిక మగు జాబితా.

muster^2, v.t. & i. పరీక్షార్థము లెక్కకొరకును సమావేశపరచు, (సైనికులను) జమ

చేయు, ప్రోవుచేయు; ధైర్యము, బలము కూడగట్టుకొను.

mustly, a. బూజుపట్టిన, పాసిపోయిన, (fig.) పాతబడిన, పురాతనమైన. ~iNESS n.

mutable, a. మార్పుచెందునట్టి, చంచలమైన. mutaBILITY, n.

mutation, n. మార్పు, పరివర్తన; (biol.) జాతి పరివర్తన - ఈ మార్పు ఒకజీవి సంతాన మునకు సంక్రమించినప్పుడు ఆ మార్పు వంశ పారంపర్యముగ కలుగుచు పోవును; (mus) ~ *stop*, సంగీతములో ఒక విరామస్థానము - ఈ విరామములో సంగీతముయొక్క స్థాయిలో కూడ మార్పుకల్గును.

mutatis mutandis, adv. వివరములలో తగిన మార్పులతో. [L]

||**mutch,** n. (Sc.). స్త్రీలు, చిన్నబిడ్డలు ధరించు ఒక రకపు గుడ్డటోపి.

mute[1], a. & n. **1.** నిశ్శబ్దమైన, స్పష్టమైన ధ్వనులను కావింపని; (law) *stand ~ of malice*, బుద్ధిపూర్వకముగ వాదించుటకు నిరాకరించిన; (మనిషికి, జంతువుకు సంబంధించిన) మూగ; (కుక్కలకు సంబంధించి) మొరుగని, వాక్కు ద్వారా ప్రకటింపబడని, as ~ *appeal*, నిశ్శబ్దమైన వేడికోలు; ~ *adoration*, అప్రకటితమైన పూజ్యభావము; తాత్కాలికముగ మూగవోయిన; (హల్లులకు సంబంధించి) స్పర్శములు, ముఖము నందు నిశ్శ్వాస వాయువుయొక్క సంపూర్ణావరోధముచేతగాని, ఉచ్చారణావయవ ములు పూర్తిగా మూయబడుటచేతగాని పలుక బడునవి; నిశ్వాస వాయువుయొక్క నిరోధముచే ఉచ్చరింపబడునవి, (usu. applied to *b p f d t th k g*); (అక్షరమునకు సంబంధించి) ఉచ్చరింపబడని, as *the* "e" *in* late *or in French* aime *is* ~. **2.** n. ~ consonant, స్పర్శములైన హల్లులు; మూగ వాడు; మూకనాటకములోని పాత్ర; ప్రాగ్దేశ ములలో నియమింపబడు మూగసేవకులు; ధనముతీసికొని ఒకని మృతికై సంతాపము ప్రకటించువాడు; ఫిడేలు తీగెలయొక్క ప్రతి ధ్వని వినిపించకుండుటకై తగిలించు క్లిప్పు, వాయుసహాయముతో పనిచేయు సాధనము యొక్క ధ్వనిని పూర్తిగ అణగగొట్టుటకై వాడునట్టి ఒక దిండు. ~LY[2] adv., ~NESS n.

mute[2], v.t. నశింపజేయు, ఏదైన ఒక శబ్దమును అణచివేయు (ముఖ్యముగ సంగీత సాధనముల యొక్క శబ్దమును).

mute[3], v.i. & t. (పక్షులకు సంబంధించి) రెట్ట వేయు, మలవిసర్జనముచేయు.

mutil|ate, v.t. (మనిషి మొ.) అవయవ విహీనునిచేయు, ఖండించు, దేహాంగములను వశింప జేయు; కొన్ని కాగితములు మొదలైనవి తీసి వేయుటవలన (పుస్తకము మొ.) అసంపూర్ణము కావించు, అసమగ్రముచేయు. ~ATION, ~atOR, nn.

mutineer, n. తిరుగుబాటు చేయువాడు. [F]

mutinous, a. తిరుగుబాటుచేయు. ~LY[2] adv.

mutiny, n., & v.i. **1.** సక్రమముగ నెలకొనిన అధికారముపై తిరుగుబాటు చేయుట, ముఖ్యముగ సైనికులు తమ అధికారులపై తిరుగబడుట; *Indian M~*, బంగాళాదేశపు స్థానిక సిపాయీల తిరుగుబాటు; 1857-8 సిపాయీల తిరుగుబాటు; *M~ Act*,(సైనిక, నౌకా క్రమశిక్షణను భంగముచేసిన నేరములకు సంబంధించిన చట్టము, ఇప్పుడిది 1881 సంవత్సరపు సైనిక శాసనములో అంతర్భవించినది). **2.** v.i. తిరుగుబాటుచేయు, తిరుగబడు.

mutism, n. మౌనము; నిశ్శబ్దము; మూగతనము.

muto-, comb. form, as *~graph*, చలించు చున్న వస్తువుల ప్రతిరూపములను వరుసగ తీసికొనుటకై ఒక సాధనము, చలనచిత్రముల తీయు కెమెరా, (v.t.) దానితో చిత్రముల తీయు; *~scope*, ~graph ద్వారా తీసిన చిత్రములను ప్రదర్శించు సాధనము; *~scopic* a.

mutt, n. (sl.). అవివేకి, తప్పులుకావించు వాడు, జడుడు, ఒక చిన్న కుక్క.

mutter, v.i. & t., & n. **1.** నెమ్మదిగ, ఇంచుమించు వినబడకుండ మాట్లాడు; గొణుగుకొను, సణుగుకొను, తక్కువ ధ్వనిలో మాటలాడు; (fig.) రహస్యముగ తెల్పు. **2.** n. ~ing, చాలానెమ్మదిగ మాట్లాడుట; ~ed words, గొణుగుడుమాటలు.

mutton, n. ఆహారముగ తీసికొను గొర్రె మాంసము; (joc.) గొర్రె; (*to our ~s*, gallicism = మరల మనము మాట్లాడుచున్న విషయమునకు వత్తము); *dead as ~*, పూర్తిగ చనిపోయిన; *eat* one's ~, కలిసి భుజించుట; ~ *chop*, మాంసపుముక్క, (వేయించుటకుగాను), side whisker shaped like this; ~ *dressed like lamb* (colloq.), పడుచుపిల్లవలె కానవచ్చుటకై దుస్తులు ధరించిన వయస్సుమళ్లిన స్త్రీ; ~-*head* (colloq.), మందబుద్ధిగలవాడు, బుద్ధిహీనుడు. ~Y[2] a.

mutual, a. (Of feelings, actions, etc.) ఒక విషయములో ఒకరు అనుభూతిచెంది, చేసినవి, ~ *affection*, అన్యోన్య ప్రేమ; ~ *benefit*, అన్యోన్య లాభము; ~ *suspicion*, ఒకరి యెడ మరొకరికి అనుమానము; standing in (specified) ~ relation, as ~ *well-wishers*, అన్యోన్య శ్రేయోభిలాషులు; ~ *admiration society*, తమలో ఉండెడి యోగ్యతలను ఉన్నవానికంటె హెచ్చుగ అన్యోన్యము భావించువారు; ~ *insurance company*, (ఇందు లభించు లాభములు అంతయుకాని, ఒకభాగముకాని, పాలసీదారు లందరును పంచుకొందురు); (commerc.) ~ *terms*, (ఈ ఏర్పాటులో రొక్కము మార్పిడికి మారు అన్యోన్యము సేవల కావించుకొందురు); (improp.) ఇద్దరు, అంతకంటె ఎక్కువ వ్యక్తులందరికి సంబంధించినవాడు; *our ~ friend*, మాకన్యోన్యమిత్రుడు, మా ఉభయులకు స్నేహితుడు. mutualITY n., ~LY[2] adv.

mutual|ism, n. అన్యోన్యము ఆధారపడి యుండుట మన క్షేమమున కావశ్యకమను సిద్ధాంతము.

mutule, n. (archit.). Doric శైలిలో స్తంభాగ్రముమీద corona క్రింద ముందుకు పొడుచుకొనివచ్చు ఫలకము. [F]

muzhik. See MOUJIK.

||**muzz,** v.t. (sl.). మాంద్యము, మౌఢ్యము కల్గించు.

muzzle[1], n. పశువుల ముట్టె, ఒక జంతువు దేహములో ముందుకు పొడుచుకొనివచ్చు భాగము; ఇందు ముక్కుమూతియు చేరి యుండును; తుపాకి, పిస్తోలు మొదలైనవాని యొక్క వివృతమగు కొన; జంతువు మూతిపై అమర్చునట్టి చిక్కము - ఆ జంతువు ఎవరిని కరచుటకును, ఏదైన తినుటకును వీలులేకుండ చేయునది - ఇది ఇనుపతీగ లేదా తోలుపట్టీతో చేయబడును; *~-loader*, మూతిభాగము గుండ్లతోనింపబడు తుపాకి.

muzzle[2], v.t. జంతువుల నోటికి చిక్కము తగిలించు, (fig.) మనుష్యుని నోరు కట్టివేయు,

ఒకరిపై నిశ్శబ్దమును విధించు; పడవ తెర చాపను దించు.

muzzly, a. మందముగఉన్న, ఉత్సాహములేని; త్రాగుడువలన జడుడుగ అయినట్టి. ~ILY² adv., ~iNESS n.

my, poss. adj. ఉత్తమపురుష ఏకవచనము యొక్క షష్ఠీప్రత్యయ రూపము. MINE అను పదమునకు రూపాంతరము, *my boy, friend, man, son, daughter* అను ప్రయోగములందును *my dear, darling, love* అను వానియందును కూడ కానవచ్చును. ఆశ్చర్యార్థకములలో *my! my eye!* అని ప్రయోగములు. my అనుటకు ప్రాకృతులభాషలో *mine* వాడబడును.

myalgia, n. (path.). కండరములకుసంబంధించిన వాతరోగము.

myalism, n. West Indies దీవుల ప్రజలలోగల ఒక మంత్రవిద్య, చేతబడి.

myall, n. Australia ఖండములోని ఒక కసింద చెట్టు, సువాసనగల దీని కట్టెను పొగత్రాగు గొట్టములకై ఉపయోగింతురు.

mycelilum, n. (bot.). నాచుయొక్క మొలక. ~AL a.

Mycenaean, a. (archaeol.). Hellenic, Achaean సభ్యతలకంటె ప్రాచీనమగు సభ్యతకు సంబంధించిన. ఈ ప్రాచీనావశేషములు గ్రీసు దేశములోని Mycenae ప్రాంతములో కానవచ్చును. హోమరు కవి దీనిని వర్ణించినాడు.

mycetoma, n. పాదములుకాని అరచేతులుకాని ఎక్కువ తడివలన పాలిపోయినచో వచ్చునట్టి చర్మవ్యాధి; ఒరుసుకొనిపోవుట.

mycologly, n. కుక్కగొడుగులు, పాచి మొదలైన వానిని గూర్చిన పరిశోధన, శిలీంధ్ర విజ్ఞానము. ~IST n.

mycosis, n. పరోపజీవులైన బూజు క్రిములు దేహములో ప్రవేశించుటవలన కల్గునట్టి వ్యాధి.

myelitis, n. వెన్నెముక యొక్క వాపు.

Mylodon, n. ఇప్పుడు నశించిన దేవాంగపిల్లి జాతి జంతువు, దీని దంతములు గుండ్రముగా నుండును.

myna(h). = MINA².

mynheer, n. హాలండు దేశీయుడు. [Du.]

myo-, comb. form of GK *mus muos* muscle, as; *~cardium*, గుండెకాయ తాలూకు కండరము; *~cardITIS*: *myology*, కండరముల గూర్చిన విజ్ఞానము.

myope, n. హ్రస్వదృష్టిగలవాడు. myopIA¹, myopY¹, nn., myopIC a.

myosis, n. కనుపాప సంకోచించుట. myOTIC a.

myosote, n. Forget-me-not అను ఒక జాతి ఇంగ్లీషు పువ్వు, పూలమొక్క.

Myosotis, n. ఒకరకపు చిన్న మొక్క, దీని పూవులు నీలము, గాఢమైన గులాబి, తెలుపు రంగులలో ఉండును.

myriad, a. & n. పదివేలు, చాల పెద్దసంఖ్య.

myriapod, a & n. చాల కాళ్లుగల జంతువు; రోకలిబండ, జెర్రి మొ. పురుగుల జాతికి చెందిన.

myriorama, n. అనేక దృశ్యములతో కూడిన ఒక వినోద కార్యక్రమము.

myrmidon, n. Achilles వీరునితో కలసి యుద్ధమునకుపోయిన యుద్ధప్రియులైన Thessalian జాతి ప్రజలు; ధనమునకమ్ముడుపోయిన ధూర్తుడు, క్రూరకార్యములు చేయువాడు; నీచజాతి, తక్కువజాతి సేవకుడు; *~ of the law*, పోలీసు జవాను, వారంటు బంట్రోతు.

myrobalan, n. ఉసిరికాయవంటి ఫలము — రంగుల అద్దకములోను, తోళ్లను పదను చేయుటలోను ఉపయోగపడును.

myrrh¹, n. గుగ్గిలమువంటి పదార్థము—సువాసన ద్రవ్యములలోను ఔషధములందును ధూపము వేయుటకు వాడుదురు. ~IC, ~y², aa.

myrrh², n. సువాసనగల ఒకజాతి మొక్క.

Myrtle, n. ఒక విధమగు మొక్క, ముఖ్యముగ *common ~* అనునది. ఇది ప్రకాశవంతములును సతతహరితములును అగు ఆకులతోడను, తెల్లని సువాసనగల పూలతోడను కానవచ్చునట్టి ఒక పొద. దీని పువ్వులు Venus దేవతకు చాల ప్రియమైనవి. myrtACEOUS a., మర్టిలుకు సంబంధించిన ఈ పొద *Myrtaceae* కుటుంబమునకు చెందినది.

myself, pron. నొక్కిచెప్పునట్టి, కవితయందు వాడునట్టి, తనను తాను సూచించునట్టి (reflexive) ఆత్మార్థక మనబడు సర్వనామము, దీనికి ఉత్తమ పురుష ఏకవచనము *I* తో సంబంధము, as *I saw it ~*, నేనే స్వయముగ చూచితిని; *I ~ am doubtful*, నామట్టుకు నేను దీనిని శంకించుచున్నాను; *I have hurt ~*, నాకునేనే దెబ్బకొట్టుకొనినాను; *I am not ~*, నేను సామాన్యమైన భౌతిక, మానసిక స్థితిలో లేను, నేను నేను కాను.

mystagogue, n. శిష్యులకు ఆశ్చర్యకరములగు ఆధ్యాత్మిక విషయముల నేర్పు గురువు. గ్రీసు దేశమునందలి Eleusis అను ప్రదేశమునందలి Demeter అను దేవునికి సంబంధించిన ఆధ్యాత్మిక రహస్యములను గ్రహింపగోరువారిట్టి గురువులను సేవింతురు. mystagogIC(AL) aa. (పైన తెలుపబడిన గురువులకును వారి విద్యలకును సంబంధించినవి, తరచు నింద్యార్థములలో వాడబడును).

mysterious, a. అద్భుతావహమైన, అద్భుతావహమగు అంశములయందు ఆసక్తి కలవారు. ~LY² adv., ~NESS n.

mystery¹, n. రహస్యమును, వివరించుటకు సాధ్యముకానిదియు అగు అంశము; *make a ~ of*, రహస్యముగ పరిగణించు; రహస్యము స్పష్టమైనది, as *is wrapped in ~*, ఆశ్చర్య విషయములచే పరివృతమైయున్నది; అముఖ్య విషయములను రహస్యముగ ఉంచుట; మత సంబంధమగు కార్యక్రమము, భగవంతునిచే ప్రకాశితము చేయబడినది, మానవ బుద్ధి కతీతమైనది; మతసంబంధము; రహస్య క్రియాకలాపము, (Eucharist); గ్రీకులు, రోమనుల రహస్య మతకాండ; మధ్యయుగము నాటి ఒక నాటక రచన; *~-ship*, 1914-18 నాటి ప్రపంచ మహాసంగ్రామములో పాల్గొనిన ఒక నౌక. ఇది పైకి సామాన్యపు ఓడవలె కానవచ్చెడిది. ఈ విధముగ జలాంతర్గాములను ఆకర్షించి ఈ ఓడ వానిని నాశనము కావించెడిది.

‖**mystery²,** n. (arch.). చేతిపని, వృత్తి లేక వ్యాపారము.

mystic, a. & n. 1. ఆధ్యాత్మికమగు అంతరార్థముగల, రహస్యమైన, తత్త్వ సంబంధమైన, అంతరార్థము గల, ఆశ్చర్యకరమైన భయ విభ్రమములు కల్గించునట్టి. 2. n. గాఢమగు తత్వవిచారమువలనను, ఆత్మార్పణము వలనను, భగవంతునితో ఐక్యముచెంది లేదా ఆయనలో లీనమైపోవుట; ఆధ్యాత్మికశక్తుల వలన విషయ పరిజ్ఞానమును సాధించవచ్చుననియు ఇది సామాన్యశక్తుల కతీతమైనదనియు భావించువాడు. ~ISM n., ~AL a., ~alLY² adv.

mystilfy, v.t. బూటకముచేయు, నమ్మకపు స్వభావమును ఊతగకొని మోసగించు; దిగ్భ్రాంతికల్గించు; ఆశ్చర్యము కల్గించునట్లు చేయు. ~FICATION n.

mystique, n. కొన్ని మతవిశ్వాసములు,

సిద్ధాంతములు, కళలు, వృత్తులు, వ్యక్తులు మున్నగువానిని పరివేష్టించి, వానియందు భయవిభ్రమములు, గౌరవమును కల్గించునట్టి వాతావరణము; ఏదైన ఒక వృత్తియందు నేర్పు, పరిజ్ఞానము — ఇది మన కాశ్చర్యమును కల్గించి, సామాన్య మానవులను ప్రభావితము చేయును. [F]

myth, n. కేవల కల్పితమగు కథనము — ఇందు మానవాతీతులగు వ్యక్తులను గూర్చియు, ప్రకృతి దృశ్యములనుగూర్చి సామాన్య మానవులలోనుండు భావములను గూర్చియు తెలుపబడును; అంతరార్థముకల ఒక ప్రత్యేక కథనము; *Platonic* ~, కల్పితమానవుడు లేదా వస్తువు. **mythIC(AL)** aa., **mythicalLY²** adv.

mythic|ize, -|ise, v.t. కల్పితగాథగ పరిగణించు, కల్పిత విషయముగ వ్యాఖ్యానించు. ~ISM n., ~IST n.

mytho-, comb. form of Gk *muthos* myth, ఉదా: ~*grapher*, కల్పిత గాథలను వ్రాయువాడు; ~*graphy*, పురాణకథలను శిల్పాదికళలలో కూర్చు; ~*pœic*, ~*poetic*, గాథలను సృష్టించు, కల్పించు; ~*poet*, కవితాధోరణిగల రచయిత; ~*poetry*, కల్పిత గాథలకు సంబంధించిన కవిత.

mytholog|y, n. కల్పిత గాథల లేదా పురాణ గాథల సమూహము (ఒక వ్యక్తికికాని, విషయమునకు గాని సంబంధించినవి); పురాణ గాథల పరిశీలన. ~ER¹, ~IST, nn., **mythologIC(AL)** aa., **mythologicalLY²** adv.

mythus, n. పురాణగాథ. [mod. L]

myxoedema, n. thyroid గ్రంథి మందముగ పనిచేయుటవలనను, లేదా చెడిపోవుటవలనను సంభవించు వ్యాధి. దీనివలన చర్మము దళసరి యగును. శారీరక మానసిక శక్తులు క్షీణత నొందును.

myxoma, n. (path.; pl. ~*ta*). mucous చీమువంటి జిగట రసితోకూడిన కణితి. ~tOSIS n., సీమకుందేళ్లకు వచ్చునట్టి అంటు వ్యాధి. [mod. L]

N

N, ఒక అక్షరము (pl. *Ns*, *N's*). (Print.) *n* కొలతకు ఒక మానము; (math.) నిర్దిష్టముకాని ఒక సంఖ్య (*to the nth*, కోరిన ఏ శక్తికైనను), fig. సర్వశక్తులతోను: *N-rays*, *N¹-rays*, ప్రసరణ రూపములు. కాంతి

nab, v.t. (sl.). దొంగను గుర్తించు; చెరపట్టు, తప్పు చేయుచుండగా పట్టుకొను.

nabob, n. (Hist). నవాబు; మొగలు రాజ్యములో ఒక ఉద్యోగి; ఒక ప్రాంతమునకు పరిపాలకుడు. ధనము, భోగభాగ్యములు కలవాడు; హిందూదేశమునుండి గొప్ప ధన సంపదతో మరలివచ్చినవాడు. [Port.]

Naboth's vineyard, n. ఏ వస్తువును సంపాదించుటకై వ్యక్తి ఎట్టి అకృత్యములనైన చేయుటకు వెనుదీయడో అట్టి వస్తువు.

nacarat, n. ప్రకాశవంతమగు నారింజ ఎరుపు రంగు. [F]

nacelle, n. విమానము ఇంజనుమీది ఆచ్ఛాదనము; విమాననౌక యొక్క వాహనము. [F]

nacre, n. ముత్యపుచిప్పను లభింపజేయునట్టి ఒక తరహా చేప లేదా పురుగు. **nacreOUS, nacrOUS,** aa. [F]

nadir, n. అధోబిందువు, పాదబిందువు, ఆకాశ పరిశీలకునకు సూటిగా క్రిందనుండు స్థానము (ZENITH కు వ్యతిరిక్తము); (transf.) మానవుడు అతి హీనస్థితిని చేరునట్టి ప్రదేశము, కాలము [Arab.]

nag¹, n. చిన్న స్వారీగుర్రము, లేదా చిన్న గుర్రము; గుర్రము (colloq.).

nag², v i. & t. తరచుగ తప్పులుపట్టు, వివాదాలు పెట్టు; ఈ విధముగ చికాకుపెట్టు. ~gING¹ n.

nagana, n. దక్షిణాఫ్రికాయందలి tsetse ఈగలవలన సంక్రమించు ఒకరకపు పశువుల వ్యాధి [Zulu]

nagor, n. Senegal రాష్ట్రములోని ఒక రకపు దుప్పి. [wd made by Buffon]

naiad, n. (pl. ~*s*, ~*es*). జలదేవత. [L]

naif, a. = NAÏVE. [F]

nail¹, n. 1. కాలిమీదను వ్రేళ్లమీదను ఉండు గోళ్లు (~-*brush*, గోళ్లను శుభ్రముగా ఉంచు కుంచె; ~-*scissors*, గోళ్లు కత్తిరించు కొను కత్తెర; TOOTH & ~, పట్టుదలతో, కాఠిన్యముతో (ప్రతిఘటించు)). ~ED² a; (మేకు కొట్టబడిన); కోరలు, పశుల గోళ్లు, పక్షుల చంచువులయందలి పై భాగమున కంటుకొనియుండు కఠినపదార్థము. 2. మేకు, ఇనుముతో చేయబడిన చీలకు తలపై బొడిపె వంటిది ఉండును, దీనిని సుత్తితో ఇతర వస్తువులలోనికి దిగగొట్టి కట్టెపలకలు మొదలగు వానిని దగ్గరకు పట్టియుంచుటకును, ఒక్కొక్కప్పుడు అందముకొరకును వాడుదురు; *hit* ~, or *right* ~, *on head*, సరియైన వ్యాఖ్యానమిచ్చు, సక్రమమగు పనిని చేయుట కుద్దేశించు, చేయు, సరియైన లక్ష్యమునుకొట్టు, సాధించు; ~ *in* one's COFFIN, తన వినాశనమున కొక యంగము; *on the* ~, డబ్బు ఇచ్చుటలో ఎట్టి ఆలస్యమును చేయకపోవు; *hard as* ~*s*, సుశిక్షిత స్థితి, (మంచి యోగ్యత) కష్టనష్టములకు తట్టుకొనిన; *right as* ~*s*, చక్కగ క్రమబద్ధమైన; ~-*head*, గృహనిర్మాణకళలో ఒక అలంకారము 3. పూర్వకాలమునాటి ఒక కొలమానము (2¼ అం.). ~LESS a.

nail², v.t. Fasten with nails (*on*, ఒక వస్తువుమీద; *to*, వస్తువునకు; *together*, వస్తువుతో; *down*, వస్తువుక్రింద; *in* వస్తువులో) మేకులతో బిగించు: ~ *colours to mast*, ఒక కార్యవిధానమును విడువకుండ అవలంబించు; ~ (usu. *lie*) *to counter*, *barn-door*, ఒక అంశము తప్పనియు, నీచమైనదనియు తెలియచెప్పు; ~ *up*, ఎత్తైన ప్రదేశమున మేకులుకొట్టి నిలువబెట్టు, (ఒక మనుష్యుని కాని, అతని దృష్టినికాని) ఒకచోట నిల్పు, నిల్పియుంచు; పొందు, పట్టుకొను, పని కల్పించు (ఒక వస్తువునుకాని మనుష్యునికాని) స్వాధీనములో ఉంచుకొను, అందు కృతార్థుడగు. ~ING² a.

nailer, n. మేకులు చేయువాడు. **nailERY(3)** n.

nainsook, n. అందమైన నూలువస్త్రము, (మౌలికముగ భారతదేశమునకు సంబంధించినది). [Hind]

naïve, naive, a. అకృత్రిమము, సహజము; ఆహ్లాదము; ఆహ్లాదజనకముగ సరళమైనది. **naïveLY², naively** adv., **naivety** n. [F]

naked, a. దుస్తులులేని, దిగంబర. (*as* ~ *as my mother bore me*, ప్రసవకాలమున నా తల్లి నన్ను కనినట్లు); అరక్షితమైన; ఆచ్ఛాదనము లేని; సరళమైన, చాటుమాటలు లేని, (*the* ~ *truth*, స్వచ్ఛమైన సత్యము, మిథ లేని సత్యము; ~ *facts* చాపరికములేని అంశములు; *in its* ~ *absurdity*, సహజమగు అర్థహీనత్వములో); పరీక్షకొరకు సంపూర్ణముగ వెల్లడించబడినది (*his* ~ *heart*, నిష్కల్మషమైన అతని హృదయము), ఏమియులేని,

చెట్లు లేని, ఆకులు లేని, సారహీనమైన (పర్వతమునకు సంబంధించి); బట్టబయలు; చెట్లుచేమలు లేని; (గృహమునకు సంబంధించి) వసతులు లేని, అలంకరణములు లేని; (దీపములు మొ. సంబంధించి) గాలిలో పెట్టిన; ఆకులు లేని; జుట్టు లేని; పొలుసులు లేని; ఆచ్ఛాదనము లేని; ఎట్టి చేర్పునులేని; విమర్శ, సహాయము, నిదర్శనము లేని; (~ *faith* అకుంఠిత విశ్వాసము; ~ *quotations*, కేవల ఉదాహరణలు; ~ *word*, అలంకారము లేని పలుకు, ~ *assertion*, సహాయము లేని ప్రకటన); సహాయములేనట్టి(~ *eye*, దుర్భిణీ సహాయములేని కన్ను): ~ *lady*, ~ *boys* మైదానములలోని ఒక తరహా పువ్వులు. ~LY[2] adv., ~NESS n. (*the ~ness of the land*, ఒక మానవుడు, సంస్థ, రాజ్యము ను తగిన రాబడి లేకుండుట, అభివృద్ధికి వనరులు లేకుండుట, శత్రువుల దాడికి గురియై యుండుట).

naker, n. (hist.). భేరీ.

namby-pamby, a. & n. 1. అవ్యక్తమధురమైన; సాధు, దుర్బల భావములకు లోనైన. 2. n. ఈ విధమగు సంభాషణ.

name[1], n. 1. ఒక వ్యక్తి, జంతువు, ప్రదేశము, వస్తువు మున్నగువానిని సూచించు పేరు (*mention* person *by* ~, ఒక మనుష్యుని పేరుతో సూచించు; *Tom by* ~, *by* ~ *Tom*, టామ్ అని పిలువబడు; *know by* ~, ఒక పేరుతో అందరికి ఎరుకబడిన, వ్యక్తిగతముగను,వినికిడివలనను;*of* or *by the*~ *of*,పిలువబడెడి·*put* one's ~ *down for*,అభ్యర్థిగ తన పేరువ్రాయు. చందా ఇచ్చుటకు అంగీకరించు; *keep* one's ~ *on*, *take* one's ~ *off*, ఒక కాలేజి, క్లబ్బు, (సంఘము)లో సభ్యుడుగ ఉండు, ఉండకపోవు). 2. మనము ఆలోచించు అంశములకు సంబంధించిన, అనేక వ్యక్తులకు వర్తించెడి (*call* person ~*s*, ఒక వ్యక్తిని అమర్యాద పదములతో వర్ణించు; *give it a* ~, (colloq.) నీకు కావలసిన పానీయము, బహుమానమును ఉదాహరించు); PROPER ~, సంజ్ఞానామము. 3. అందరికి తెలిసినట్టి, ప్రఖ్యాతి గనినట్టి, వాడుకలలో ఉన్నట్టి, పేరు(*adore the* ~ *of God*,భగవన్నామమును గౌరవించుము; *Nelson himself and many great* ~*s were there*, నెల్సన్, అతడుకాక ఇతర ప్రసిద్ధ వ్యక్తులు ఎందరో ఉండిరి). 4. All who go under one ~, ఒకే పేరు గల వారు — కుటుంబము, తెగ, ప్రజలు. 5. కీర్తి, ప్రశస్తి (|| *as an ill, a good*,~, సత్కీర్తి, దుష్కీర్తి కల్గియుండు; *has a* ~ *for honesty*,నిజాయతీకి పేరుమోసియుండు; *the* ~ *of being honest*, నిజాయితీ కలవాడను పేరు; *win oneself a* ~, తనకు మంచిపేరు తెచ్చుకొను; *bequeath a great* ~, తన తరువాతివారికి సత్కీర్తిని వారసత్వముగా విడచిపోవు; *persons of* ~, ప్రఖ్యాత పురుషులు: one's *good* ~, తన పేరు ప్రఖ్యాతులు. 6. నామమాత్రమునకు ఉనికి, ఇంచుమించుగ లేనట్టి వస్తువు (opp. *fact, reality, deed*, సత్యము, అస్తిత్వము, కార్యములు మున్నగువానికి విరుద్ధము; *virtuous in* ~, పేరుకు మాత్రము యోగ్యతగల; *honour had become a* ~, మర్యాద, యోగ్యత అనునవి నామమాత్రముగ పరిణమించు). 7. *In* person's ~, ఒకని పేరున ఆహ్వానించి, ఆధారపడి, సాక్షిగ పెట్టుకొని, (*in God's*~, భగవంతుని పేరున; *in the* ~ *of goodness, fortune,common sense*,ధర్మము పేరున,అదృష్టము పేరున, లౌకికజ్ఞానము పేరున); ఒకనికి ప్రతినిధిగాను, లేదా ఒకని క్షేమము కొరకును (స్వయముగ తన పేరున, స్వతంత్రముగ, ఎట్టి అధికారము లేకుండ); ~-*child*, వేరొకరి పేరు పెట్టుకొనిన బిడ్డ (*my* etc. ~-*child*, నా పేరు పెట్టిన బిడ్డ); ~-*day*, ఒక ఋషిపేరు పెట్టుకొనినప్పుడు ఆ ఋషి వాసరము (ముఖ్యముగ ఐరోపా ఖండమునందలి రాజుల పేర్లను బట్టి); ~-*part*. ఒక నాటకమునకు పేరు పెట్టునప్పుడు దాని ముఖ్యభాగము,title role,నాటకములో ముఖ్యపాత్ర; ~ *sake*, ఒకే పేరుగల వస్తువు. మనుష్యుడు (*his* etc. ~*sake*, ఆతని పేరు గలవాడు).

name[2], v.t. Give name to (*after, from*), పేరుపెట్టు, నామకరణముచేయు; call so-&-so(ఒకనిర్దిష్టమగు పేరుపెట్టు):call (person, thing)byright name, సరియైనపేరుతోపిలుచు; ఒకరినినిర్దేశించు,ఒకరినిఒకఉద్యోగములోనియమించు; ఉదాహరించు; ప్రత్యేకముగ చెప్పు: (*not to be* ~*d on* or *in same day with*, ఇంకొకరితోపాటు అందును ముఖ్యముగ ఒకే దినము ఉదాహరింపబడకుండు, మిక్కిలి నాసియైన; ~*your price*, నీవు ఉదాహరించిన ధరయెంత? నీ వెలయెంత?); || (of Speaker) ఒక పార్లమెంటు సభ్యుడు సభాధ్యక్షుని కవిధేయుడుగ మున్నట్లు ఉదాహరించు; (~! vb or n.) ఈ విధముగ ఉదాహరింపవలెనని కోరుట లేదా ఉపన్యాసములో ఉదాహరింపబడిన యాతని పేరును తెలుపవలసినదని కోరుట; ఒక ఉదాహరణగా తెల్పుట, వాంఛింపబడినదిగ ఉదాహరించు; (~ *the day*, ఒక స్త్రీని తన వివాహదినమును తెలుపవలసినదిగ కోరు). namABLE a.

nameless, a. ఊరుపేరులేని, ప్రఖ్యాతిలేని; పేరుచే ఉదాహరింపబడని, బుద్ధిపూర్వకముగ పేరు తెలుపబడని (esp. *who shall be* ~); గుప్తనామముకల, తెలియరాని;పేరులేని, పేరు చెక్కబడనట్టి, వ్యక్తీకరించుటకు వీలుకాని; ఉదాహరించుటకు వీలుకానంత చెడ్డదైన, ఏహ్యమైన, అసహ్యకరమైన (ముఖ్యముగ దుర్గుణములు).

namely, adv. అనగా, viz.

||**nammet**. Var. of NUMMET.

nancy, n. & a. (sl.). చాల దుర్బలుడైన బాలుడు, లేదా మనుష్యుడు; స్వలింగ వ్యక్తులతో శారీరక సౌఖ్యము నభిలషించు.

nankeen, n. ఒక విధమైన నూలువస్త్రము, మొట్టమొదట ఇది పసుపుపచ్చని ప్రత్తితో (ఈ రంగు సహజము) సిద్ధము చేయబడుచుండెడిది. ఈ బట్టతో కుట్టబడిన పంట్లాము; పసుపుపచ్చ; లేతకైన పచ్చరంగు.

nanny, n. ఆడుమేక, చంటిబిడ్డయొక్క దాది.

nap[1], v.i , & n. 1. స్వల్పకాలము కునుకు తీయు (*catch* ~*ping*, నిద్రపోవుచున్నట్లు కన్గొను; ఏమరుపాటుగ నున్నప్పుడు కన్గొను, అశ్రద్ధగా నున్నప్పుడు కాని పొరపాటుచేయుచున్నప్పుడు కాని కన్గొను). 2. n. స్వల్పకాలపు నిద్ర; కునుకు, కునికిపాట్లు (ముఖ్యముగ పగటినిద్ర). (*take a* ~, స్వల్పముగా నిద్రించుట).

nap[2], n., & v.t. 1. ఒక బట్టయొక్క ఒక వైపును పైకి లేవదీసి, పోగులు కత్తిరించి, ఆ భాగమును నున్నగచేయుట లేదా నూగు తలము ఏర్పాటుచేయుట (~LESS a , సమతలములేని); మెత్తని, నున్నని సమతలము. 2. v t. (ఒక బట్టపై) సమతలమును కల్పించు.

nap[3], n , & v.t. 1. ఒకవిధమగు పేకాట; ~ *hand*, (fig.)కొంచెము సాహసము చూపినచో ఆటలో తప్పక నెగ్గగలమను ఆశను కల్పించు పరిస్థితి; *go* ~, అతి ఉన్నతమైన విజయమును సాధించుటకై చేయునట్టి సాహసము; ఒకే ఎత్తులో తనవద్ద నున్న డబ్బు నంతను కాయుట లేదా ఒడ్డుట; ఆట

రహస్యములు తెలిసిన యాతడు ఒడ్డునట్టి పందెము. 2. v.t. ఒక గుర్రము పందెములో నెగ్గగలదని ఊహించి, దానిని సూచించు.

napalm, n. naphthalene మరియు కొబ్బరి నూనె రెండు కలిసిన మిశ్రణము (~ *bomb*, చిక్కగ చేయబడిన పెట్రోలుతో కలసినది).

nape, n. మెడ వెనుకభాగము.

napery, n. ఇంటిలో వాడునట్టి, ముఖ్యముగ భోజనపు బల్లలపై వాడు, వస్త్రములు.

naphtha, n. గనిబొగ్గు, పెట్రోలియము మొ. సేంద్రియ పదార్థములనుండి వడపోతవలన లభించిన నూనె. ఇది అతిశీఘ్రముగ నిప్పు అంటుకొనును.

naphthal|ene, -ine, n పలుకులు స్ఫటికముల వలె ఉండెడి తెల్లని పదార్థము. ఇది coal-tar నుండి లభించును. రంగులు తయారుచేయుటకు దీనిని వాడుదురు. ~IZE(5) v.t.

napkin, n. చదరపు బట్ట, భోజనపు బల్లవద్ద చేయి, పెదవులు తుడుచుకొనుటకు, చేపలు మొదలైనవి పెట్టుకొనుటకును వాడబడును; చిన్నబిడ్డల ఉపయోగముకొరకై వాడు బట్ట, శిశువుల పొత్తిగుడ్డ, *lay up* etc. *in a* ~, వస్తువులను వాడుకొనకుండ దాచి ఉంచుటకు బట్ట; ~*-ring*, ఇది ఒకరికొరకు ప్రత్యేకింప బడిన బల్లయని తెలుపునట్టిది.

Naples yellow, n. చిత్రకారులువాడు ప్రకాశవంతమగు పసుపుపచ్చని రంగు.

napoleon, n. Napoleon I బొమ్మ ముద్రించిన, ఫ్రాన్సుదేశములో వాడెడి 20 franc బంగారపు నాణెము; (*double* ~, 40 franc ల బంగారు నాణెము; ఒక విధమగు ఎత్తైన బూటు; NAP[3] అను ఒక విధమైన చీట్ల ఆట.

Napoleon|ic, a. Napoleon I కు సంబంధించిన; Napoleon, ఆయన కుటుంబమునకు సంబంధించిన. ~ICALLY[2] adv., **Napoleon-ISM(3), NapoleonIST(2)** nn., **Napoleon-IZE(4)** v.t. & i.

‖**napoo,** int. (obs. army sl.). అదృశ్యమై పోయినది! పోగొట్టుకొన్నది! పాడై పోయినది! పూర్తియైపోయినది! లేదు వెళ్ళిపో! [F]

nappy[1], a. (arch.). నురుగులుక్రక్కుచున్న, నిషాకల్గించునట్టి, ఘాటైన (మద్యము).

‖**nappy[2],** n. (colloq.). చిన్నపిల్లవాని లేదా తువ్వాలు పొత్తిగుడ్డ.

napu, n. జావా సుమత్రా దీవులలోని కస్తూరి మృగము.

narceine, n. నల్లమందునుండి తయారగు క్షార పదార్థము, దీనిని morphine కు బదులుగ వాడుదురు.

narciss|ism, n. (psycho - anal.). తనను శ్లాఘించుకొను స్వభావము, తనలోనున్న మంచిగుణములు లెక్కించుకొనుచు అందు నిమగ్నుడగుట. ~istIC a.

narciss|us, n. (pl. ~*uses*, ~*i*). ఒక విధమగు మొక్క, లశునజాతికి చెందిన ముఖ్యముగ దీని పూలు తెల్లగను ఘాటైన వాసన కలవిగను ఉండును, ఈ పూవులు గాఢమైన ఎరుపురంగు, పసుపుపచ్చరంగు కలిసిన రంగు లలో ఉండును.

narcolepsy, n. అతి నిద్రపోవు ఒక రకపు వ్యాధి, ఒక రకపు మూర్ఛరోగము.

narcosis, n. మత్తుపదార్థములు సేవించుటచే కల్గునట్టి మైకము; చైతన్యశూన్యత.

narcot|ic, a. & n. బధిరము, నిద్ర, చైతన్యశూన్యత మున్నగువానిని కల్గించునట్టి పదార్థము; మత్తుపదార్థమునకు సంబంధించిన. ~ICALLY adv., **narcotIZE** (3, 5) v.t., **narcotizATION, narcotISM(5), narcot-IST(2),** nn.

nard, n. ఒక రకపు సుగంధపు బంక, దీనిని పుట్టించునట్టి మొక్క.

narghile, n. హుక్కా, ఇందు త్రాగెడి పొగ నీటిలోనుండి వెల్వడి హుక్కా త్రాగువాని నోటిలోనికి ప్రవేశించును. [Pers.]

nark, n. (sl.). పోలీసువారి గూఢచారి.

narr|ate, v.t. చెప్పు, వర్ణించు; తెల్పు, సవివరముగ కథ తెలియజేయు, ఒక గాథను తెల్పు లేదా వ్రాయు. ~ATION, ~atOR, ~atrESS[1], nn.

narrative, n. & a. 1. గాథ, కథ, కల్పితగాథ యందలి వివరములను తెలియజేయుట; ఉత్తమ పురుషమునందు కథను చెప్పుట; ఈ యంశము లకు పరిమితమైన రచన లేదా కథనము. 2. adj. కథాకథనమువలె, కథాకథనముతో సంబంధించిన. ~LY[2] adv.

narrow, a. (~*er*, ~*est*) & n., v.i. & t. 1. పొడవుతో పోల్చినప్పుడు వెడల్పు తక్కువైన, వెడల్పు తక్కువ అయిన, ఇరుకైన (*the* ~ *way*, ధర్మమార్గము; ~ *vowels*, made with tongue & uvula tense); చిన్న పరిమాణము కల, పరిమితమైన, పరిమితముచేయు, (*the* ~ *bed, cell, house*, grave, ఇరుకైన పడక, చిన్న గుహ, ఇల్లు, గోరి; *within* ~ *bounds*, etc. ఇరుకైన హద్దులలో); పరిమితమగువ్యాప్తి గల, పరిధిగల, నిర్బంధితమగు (*in the* ~*est sense*, మిక్కిలి సంకుచితమగు అర్థములో; ~ *circumstances*, పేదరికము); చాలా తక్కువ అవకాశముతో, (*a* ~ *majority*, చాల తక్కువయైన ఆధిక్యము, ~ *escape*, వెంట్రుకవాసిలో తప్పించుకొనుట), విశాల భావములు, సానుభూతిలేనట్టి, సంకుచితమైన, అనిష్టతగల, కలుపుగోలుతనము లేని; ఆత్మ కేంద్రకము. ~-mindED[2] a., ~-minded-LY[2] adv., ~-mindedNESS n., పరిశీలించునది, సరియైనది, సక్రమమైనది (*after a* ~ *examination*, జాగ్రత్తగ పరిశీలించినపిమ్మట); ~ *cloth*, 52 అంగుళములకంటె తక్కువ వెడల్పుగల, (single width usu. about a yard); ~ *goods*, రిబ్బన్లు, ... మొ. నవి; ~ GAUGE on railway, 4 అడుగుల 8½ అంగుళముల కంటె తక్కువ GAUGE); ‖ ~ *seas*, ఇంగ్లీషు, ఐరిష్ సముద్రములు (Channels). ~ISH[1] a., ~LY[2] adv., ~NESS n. 2. n. (usu. pl.) ~ part of a sound, strait, river, pass, or street, ఇరుకైన జలసంధి, కనుమ, నది, వీధి మొదలైనవి. 3. vb. Make or become ~er, సన్నగఅగుట, తగ్గు, తక్కువఅగు, సంకుచితమగు.

narthex, n. ప్రాచీనకాలమునాటి చర్చిలలో కటకటాలుగల పశ్చిమభాగపు వసారా- ఇచ్చట స్త్రీలు, పశ్చాత్తాపతప్తులు, క్రైస్తవ మతములో నూతనముగా ప్రవేశించువారు ఉందురు. [Gk]

narwhal, n. దంతముల్లెట్టి ఒకటి రెండు కొమ్ములు పెరిగిన ఆర్కిటిక్ సముద్రప్రాంతపు తిమింగిలము.

nasal, a. & n. 1. ముక్కునకు సంబంధించిన. 2. (Of letters or sounds), అనునాసిక వర్ణము, ముక్కుతో పలుకు ధ్వని, (ఈ శబ్దములు పలుకుటకై నాసారంధ్రము తెరచి యుండవలెను) అనునాసికశబ్దము. ~IZE (2, 3) v.i. & t., ~izaTION n. **nasal-ITY** n., ~LY[2] adv.

nascent, a. జన్మించుచున్న, జీవిత ప్రారంభ మందున్న, (మొలకెత్తుచున్న) పరిపక్వము ఈదునుచేరని. **nascENCY** n.

naseberry, n. సేరేడుజాతి పండ్ల చెట్టు. [Sp.]

naso-, comb. form of L *nasus* nose, as ~*-frontal*, of nose & forehead, ముక్కు, నుదురుభాగములకు చెందిన.

nasturtium, n. (Bot.) ఒకవిధమగు కూరాకు; ఘాటైన రుచిగల మొక్క; తోటలలో పెంచునట్టి మొక్క; ప్రకాశవంతమగు పసుపుపచ్చ, ఎరుపు రంగుల పూవులు గలది.

nast|y, a. అసహ్యకరముగను, అపరిశుభ్రముగను, మురికిగ, హీనమగు పనులలో ఉత్సాహమునుచూపు; వాసన, రుచి రెండింటియందును అంగీకార యోగ్యముకానిది; lit. & fig., విసువు కల్గించునది, అభ్యంతకరమైనది; (colloq. *a ~y bit* or *piece of work,* అసహ్యకరమగు పని); (of weather etc.) ప్రతికూలము, తడియైన, తుఫాను గాలితో కూడిన వాతావరణము; వ్యవహరించుటకును, వదలించుకొనుటకును కష్టసాధ్యమైనది; ప్రమాదకరమైనది (*a ~y sea, fence, blow, illness,* బాధను లేదా నష్టమును కల్గించు సముద్రము, కంచె, దెబ్బ, వ్యాధి మొదలైనవి); (*a ~y one,* ఎదురుదెబ్బ, మొట్టికాయ, శరీరము నిపక్షము కావించు దెబ్బ), దుష్టస్వభావముగల, ద్వేషముగల. ~iLY² adv., ~iNESS n.

natal, a. పుట్టుకకు సంబంధించిన, పుట్టుకనుండి.

natality, n. జనన సంఖ్యాప్రమాణము.

natation, n. ఈదునట్టి, నీటిపై తేలునట్టి. [L]

natatorial, natatory, aa. ఈదునట్టి, ఈదుటకు సంబంధించిన.

nates, n. pl. (anat.). పిరుదులు, నితంబము; దృష్టికి సంబంధించి, మెదడులోనున్న ముందరి దృగ్గోళముల జంట. [L]

nath(e)less, adv. (arch.). అయినప్పటికి, ఏది ఎట్లున్నను.

nation, n. జాతి, ప్రజానీకము, వీరు వివిధ తెగలవారైన కావచ్చును లేదా ఒకే మూల జాతికి చెందినవారుగను, ఒకేభాషను మాట్లాడువారగను, సామూహిక చరిత్ర కలిగిన వారుగను ఉండవచ్చును. వీరు విస్పష్టముగ ప్రకటితములగు సరిహద్దులుగల భూభాగములో నివసించువారు; (*most favoured ~,* ఒకదేశ ప్రభుత్వము పదేశముపై చాల తక్కువ దిగుమతి సుంకముల విధింతురో ఆదేశము); ||(మధ్యయుగ సంప్రదాయములను బట్టియు, కొన్ని స్కాట్లండు విశ్వవిద్యాలయములయందును) ఒక ప్రత్యేక దేశమునకును, జిల్లాకును సంబంధించిన విద్యార్థులు; LAW *of ~s,* అంతర్జాతీయ న్యాయము; LEAGUE² *of N~s,* నానాజాతి సమితి; UNITED *N~s,* అంతర్జాతీయ సమితి. ~HOOD n.

national, a. & n. 1. ఒకజాతికి చెందిన, మొత్తము జాతికి సామాన్యమైన, ఒకే జాతికి సంబంధించి దాని యొక్క ప్రత్యేక లక్షణముగ స్థాపింపదగిన; ~ *anthem,* జాతీయగీతము, 'జనగణమన' వంటి గీతము, దీనితో పోల్చదగిన ఇతర జాతుల గీతములు; ~ DEBT, జాతీయ ఋణము; || *N~ Gallery,* జాతీయ వస్తుప్రదర్శనశాల; || *N~ Potrait Gallery,* లండను నగరములోని చిత్ర ప్రదర్శనశాలలు-ఇందు జాతికి చెందిన ప్రతిమలు, చిత్రపటములు మున్నగునవి శాశ్వతముగ ప్రదర్శింపబడును; *N~ Government,* అన్ని పక్షములు కలిసిన జాతీయ ప్రభుత్వము; *N~* INSURANCE, జాతీయ భీమా; ~ *newspapers,* యావద్దేశ వార్తాపత్రికలు; *N~ Socialist,* నాజీ పక్షము; || *N~ Society,* పేద ప్రజలలో విద్యావ్యాప్తి కావించుటకొరకు 1811 వ సంవత్సరమున స్థాపితమైనది; || *Grand N~ (Steeplechase),* ప్రతి సంవత్సరము మార్చి నెలలో జరుగునట్టి ఒక గొప్ప జాతీయ గుర్రపు పందెపు పోటీ. 2. n. pl. ఒకనితో సజాతీయులైన (స్వదేశీయులైన) ప్రజలు విదేశములలో ఉన్న రాయబారికి ఆ దేశమునందున్న తన దేశపు ప్రజలపై గల యధికారము; ప్రత్యేకముగ నిర్దిష్టమైన ఒక దేశపు ప్రజలు. ~LY² adv.

national|ism, n. దేశాభిమానము, జాతీయ భావసిద్ధాంతములు, తత్సంబంధమైన కృషి; జాతీయ స్వాతంత్ర్యమునకు సంబంధించిన రాజనీతి. ~IST(2) n.

nationalit|y, n. జాతీయ భావములు కల్గియుండుట, జాతీయ లక్షణము; జాతీయ భావము; తన జాతి (*what is his ~y ?,* అతడేజాతివాడు ?); ఒక జాతి (*men of all ~ies,* అన్ని జాతుల ప్రజలు); ఒక జాతివలెమనుగడ; రాజకీయముగ ఒకటిగకాని పెక్కుగకాని ఉన్న జాతులలో ఒక ఉపజాతి లేక తెగ.

nationaliz|e, -is|e, v.t. జాతీయముకావించు, ఒకజాతిగ చేయు, (ఒక విదేశీయుని) దేశీయునిగ చేయు; (భూమి, అయోమార్గములు, బొగ్గుగనులు మొ.వానిని) జాతీయముచేయు. ~ATION n.

native¹, n. 1. ఒక దేశమున జన్మించినవాడు లేదా వాని తల్లిదండ్రులు లాదేశమున శాశ్వత నివాస మేర్పరుచుకొనినవారై యుందురు; స్థానికనివాసి; (Austral.) Australia లో జననమందిన శ్వేతజాతీయుడు. 2. ఐరోపా జాతులకు చెందని అనాగరిక జాతి మనుష్యుడు. 3. స్థానికమగు జంతువు, లేదా మొక్క; కొంత వరకుకాని పూర్తిగకాని బ్రిటను సముద్రములో పెరిగిన నత్తజాతి జంతువు లేదా ఆలిపురుగు, లేదా అది కృత్రిమమగు పెంపక స్థలములలో పెరిగినదైనను కావచ్చును.

native², a. 1. ప్రకృతిసిద్ధముగ ఒక మనుష్యునికికాని వస్తువునకుకాని చెందిన, ప్రకృతిసిద్ధమైన, అంతర్గతమైన, సహజమైన. ~LY² adv. 2. అనలంకృతమైన, సరళమైన, అకృత్రిమమైన. 3. ఒకని జననమునకు సంబంధించిన, ఒకడు జన్మించిన ప్రదేశమునకు చెందిన; పుట్టుకవలన కల్గు హక్కుచే సంక్రమించిన. 4. (లోహములకు సంబంధించి) పరిశుద్ధమైన, మిశ్రమముకాని స్థితిలో (~ *rock,* సహజస్థలములలో తేచిన కొండ). 5. ఒక ప్రదేశమున పుట్టిన (ముఖ్యముగా ఐరోపీయులుకాని వారియెడల) స్థానికమగు, విదేశీయముకాని, ఒక ప్రదేశపు స్థానిక ప్రజలకు చెందిన.

nativ|ism, n. (philos.). అంతర్గత భావములకు సంబంధించిన సిద్ధాంతము. ~IST(2) n.

nativity, n. ఏసుక్రీస్తు, మేరీకన్య, జాన్ బాప్టిస్టు — వీరి జననము; ఏసుక్రీస్తు జననమునకు సంబంధించిన చిత్రపటము; క్రీస్తు జననమునకు సంబంధించిన పండుగ, క్రిస్ట్‌మస్, లేదా మేరీకన్య జన్మదినము (8వ సెప్టెంబరు) లేదా St. John జన్మదినము (June 24); (astrol.) జాతకము.

natron, n. SESQUIcarbonate of Soda ఖనిజము.

natter, v.i. (colloq.). అనవసరముగా వాగు; గొణుగుకొను, చిరచిరలాడుచు మాట్లాడు. ~ed, ~y, aa.

|| **natterjack,** n. బ్రిటను దేశమునకు సంబంధించిన బోదురుకప్ప, వీపుపై పచ్చ చారకలది.

nattier blue, n. ఫ్రాన్సుదేశపు చిత్రకారుడు J.M. Nattier (d. 1766) చే వాడబడిన తేలికయైన నీలపురంగు.

natt|y, a. నీటైన, నాజూకైన, శుభ్రమైన. ~iLY² adv., ~iNESS n.

natural, a. & n. 1. అంతర్గతమగు నైతిక భావములపై ఆధారపడిన, సహజమైన, (~ *law,* ప్రకృతిసిద్ధమగు న్యాయము; ~ *justice* ప్రకృతి సిద్ధమగు ధర్మము). 2.

ప్రకృతిచే ఏర్పాటు చేయబడినది; (~DAY, *year*, ప్రకృతిసిద్ధమగు దినము, సంవత్సరము). 3. (mus.). ~ *note* or *key*, సహజస్వరము, కీచుగనుండునది, మొద్దుగ ఉండునది కాదు. 4. (sci.). ~ *classification*, సహజ స్థితులనుబట్టి చేసిన విభాగము, జీవజంతువుల విభజనము, Jussieu అను శాస్త్రజ్ఞుడు చేసినది, ఆకార సామ్యముపై ఆధారపడునట్టిది. ఇది Linnaeus అను శాస్త్రజ్ఞుడు లింగవిభేదములపై ఆధారపడి చేసిన విభాగమునకు భిన్నమైనది. 5. సామాన్యమైనది, ప్రకృతియందలి సామాన్యమగు వస్తువులకు అనుగుణమైనది; ప్రత్యేకము, అద్భుతము, అసహజము అయినది కాదు (~MAGIC; ~ *death*, వయస్సువలన కాని, వ్యాధివలన కాని మృతి, ప్రమాదము, విషప్రయోగము, దౌర్జన్యమువలన జరిగినది కాదు. 6. బాహ్యశక్తుల ప్రభావమువలనను లేదా అలౌకికమగు శక్తులు ప్రదర్శించుట వలనను కల్గినది కాదు; (*the* ~ *man*, సహజమగు మానవుడు; ~ *religion*, సహజమగు మతము; ~ *theology*, ఆధ్యాత్మిక విజ్ఞానము). 7. భౌతికముగ ఉన్నట్టి, ఆధ్యాత్మికము, మానసికము, కల్పితము కానిది, భౌతిక వస్తువులతో సంబంధించిన; (*the* ~ *world*, సహజ ప్రపంచము; ఒకని సహజజీవితము, భూమిపై మానవుని జీవితకాలము; ~ *law*, సహజన్యాయము). 8. ప్రకృతిసిద్ధముగ ప్రకృతియందు ఉండునది, కృత్రిమమైనది కాదు, అంతర్గతము, సహజము అయినది, తనంతటతాను పెరుగునది; మరొకరు పెంచినది కాదు. 9. సహజమైన; అకృత్రిమమైన, సహజమగు నడవడిగల, విచారము కావింపబడని, మారువేషములేని. 10. ఆశ్చర్యకరము కాని, ఆశించదగిన. 11. సహజము, సులభము అయిన (*comes* ~ *to him*, అది అతనికి సహజముగ అమరునట్టిది). 12. ఈ విధముగ ఉండవలెనని ప్రకృతిచే విధింపబడినది; (~ *enemies*, సహజ శత్రువులు; ~ *antithesis*, సహజమైన అన్యోన్య విరుద్ధత). 13. ప్రకృతిచేతనే సంబంధము ఏర్పాటుచేయబడినది, ధర్మవిరుద్ధమైనది; (~ *son*, ఉంపుడుకత్తె కుమారుడు; ~ *child*, ఉంపుడుకత్తె బిడ్డడు; ~ *brother*, అట్లే పుట్టిన సోదరుడు మొ). 14. ప్రకృతిని ఒక విజ్ఞాన సాధనముగ ఉపయోగించుకొనుట; (~ *history*, జంతువులు వృక్షాదులు మున్నగు వాని జీవితమును పరిశీలించుట, ముఖ్యముగ జనసామాన్యమున కుపయోగపడునట్టి పద్ధతిగ లేదా ఒక ప్రదేశము ఒక కూటమి యొక్క ప్రజలనుగూర్చియు, అచ్చటి వస్తువులు మున్నగువానిని గూర్చిన మొత్తము విషయములు; ~ *historian*, ప్రకృతి పదార్థములను గూర్చి రచన కావించువాడు; ~ *philosophy*, పదార్థ విజ్ఞానశాస్త్రము; ~ *philosopher*, పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త; ~ SCIENCE, ప్రకృతివిజ్ఞానము). 15. ~-*born*, జన్మచేత ఒక ప్రదేశమునకు చెందిన లక్షణములు స్థితిగతులు కల్గియుండుట; ~NESS n., సహజత్వము. 16. n. పుట్టుక నుండియు బుద్ధిమాంద్యము కలవాడు, ఒక ప్రత్యేక విషయమున అసామాన్య ప్రజ్ఞ కలవాడు. ప్రకృతి లక్షణములనే పొందియుండునట్టి నొక వస్తువు, యథార్థవిషయము. 17. (mus.). ~ note, సహజమగు ధ్వని. పియానోయందలి తెల్ల మెట్టు. 18. చేతులతో చేయబడినది; 21 vingt-et-un అను చీట్లాటలో ఆట మొదట ఏర్పాటుచేయబడిన విధమున.

naturalism, n. సహజ ప్రవృత్తులమీద ఆధారపడి చేయు పని; సహజ ప్రకృతిమూలమైన నైతిక, ధార్మికవిధానము; (philos.) ఆధ్యాత్మిక, అలౌకికశక్తులను మినహాయించి చేయు ప్రపంచ భావన; వాస్తవిక విధానము, వాఙ్మయమునందును కళలయందును ప్రకృతిని అనుసరించు పద్ధతి, సంప్రదాయముల ఎడ ఉపేక్ష.

naturalist, n. & a. 1. భౌతికవాది, ఈవాదము ననుసరించువాడు. ఉదా, వృక్ష ప్రకృతిని అధ్యయనము చేయువాడు; || (shop) పంజరములో పెట్టబడు జంతువులు, || కుక్కలు మున్నగువానితో వ్యాపారము చేయువాడు. 2. చర్మములతో జంతువు సజీవాకృతులు నిర్మించువాడు, అట్లు కత్తిరించువాడు.

naturalist|ic, a. భౌతికానుసరణమునకు సంబంధించిన; ప్రకృతిపదార్థచరిత్రకు సంబంధించిన. ~ICALLY adv.

naturaliz|e, -is|e, v.t. & i. విదేశీయునికి దేశపౌరసత్వము నొసగు; విదేశ ఆచారములను, పదములను తనవిగా చేసికొను; అన్యదేశములోనికి (జంతువు, వృక్షజాతి మొ॥వి) ప్రవేశపెట్టు; దేశీయతను సంపాదించు; సంప్రదాయములకు దూరమగు; సహజముగాచేయు; అద్భుత, అలౌకిక వృత్తాంతములను పరిహరించు; ప్రకృత్యాధారముపై ప్రతిష్ఠించు; ప్రకృతి పదార్థవిజ్ఞానమును అనుశీలించు; ~ATION n.

naturally, adv. as might be expected, ఉద్దేశించినట్లే, ఎదురుచూచినట్లే అను నర్థములలో వచ్చును.

nature, n. 1. ప్రకృతి, పదార్థము యొక్క ముఖ్య లక్షణములు, ధర్మములు, (*in* or *by* or *from the* ~ *of the case* or *of things*, నదరు లక్షణములనుబట్టి ఒక కార్యము అనివార్యము అనుట); వ్యక్తి యొక్క, జంతువు యొక్క సహజ ప్రకృతి లక్షణములు, స్వభావము. naturED²a., (స్వభావము కల); *by* ~, ప్రకృతినిబట్టి, సహజ స్వభావమునుబట్టి; (GOOD, ILL ~, మంచి, చెడ్డస్వభావము; SECOND ~, రెండవ ప్రకృతి అయినది); మానవజాతి స్వభావధర్మములు, భావములు (తరచుగా *human* ~, మనుష్య స్వభావము, TOUCH² *of* ~, ప్రకృతిస్పర్శ కలదు); మానవ స్వభావగతమైన విశిష్టలక్షణములు (*the rational, animal, moral* ~, వివేకవంతమైన, పశుప్రాయమైన, నైతికమైన-ప్రకృతి); వ్యక్తిగతమైన విశిష్ట స్వభావము (*sanguine* ~*s do not feel this*, ఆశావాది స్వభావము కలవారు దీనిని పట్టించుకొనరు; *there are* ~*s who can never* —, కొన్ని ప్రకృతులు దీనిని ఎప్పుడును సహించలేవు). 2. రకము, విధము, తరగతి, (*things of this* ~, ఇట్టి ప్రకృతిగల వస్తువులు; *is in* or *of the* ~ *of a command*, ఆజ్ఞ లేదా శాసనస్వభావములో ఉన్నది). 3. కార్యజాతమును గాని స్వభావమును గాని నిర్ణయించు సహజ ప్రకృతి (*against* ~, ప్రకృతికి విరుద్ధము, అవినీతికరము). 4. జీవశక్తి, విధులు, అవసరములు (~ *is exhausted*, జీవశక్తి అలిసిపోయినది, వ్యయమై పోయినది; *such a diet will not support* ~, అట్టి ఆహారము ప్రకృతిధర్మములకు పోషణ ఒసగదు, దోహదమీయదు; *ease* ~, మలమూత్ర విసర్జనచే శరీరమునకు లాఘవము కలిగించు). 5. వృక్షములలోని చేవ పదార్థము లేదా బంకపదార్థము (*full of* ~, ఇంకను దానిలో resin ఉన్నది). 6. భౌతిక ప్రపంచ దృశ్యములను సృజించు ప్రకృతి శక్తి. భౌతిక దృశ్యజాతము (*N* ~, ఆకృతి దాల్చిన ప్రకృతి దృశ్యములు; *N*~*'s engineering*, అంతయు ప్రకృతి లీల లేదా విలసనము; *all* ~ *looks gay*, ప్రకృతి యంతయు కళకళలాడుచున్నది; *N*~ *is the best physician* ~, ప్రకృతియే ప్రశస్త

వైద్యుడు; LAW[1] *of* ~, ప్రకృతి నియమము; *in the course of* ~, మామూలు లేదా సాధారణ ప్రకృతిసరణిలో; *debt of* ~, ప్రకృతి ఋణము, మరణము; *in* ~, వాస్తవముగా ప్రకృతిలో ఉన్న, మరెక్కడైన ఉన్న; *against* or *contrary to* ~, ప్రకృతికి వ్యతిరేకము, భౌతిక విరుద్ధము, అపూర్వ సంఘటనముగ, అద్భుతావహముగ). 7. కళా విషయమున సహజత్వము, ప్రకృతికి సన్నిహితముగ ఉండుట, వాస్తవికత. 8. *State of* ~, మతపరముగ పునర్జన్మ నొందని స్థితి (opp. *state of* GRACE[1], దివ్యానుగ్రహమును పొందినదానికి వ్యతిరేకము), సంఘ నిర్మాణము జరగకముందు మానవుని స్థితి; సంస్కారశిక్షణము పొందని, గృహవాతావరణమునకు అలవాటుపడని జంతువుల, వృక్షముల స్థితి, నిర్భయముగా నగ్నత్వములో ఉండుట. 9. ~*-printing*, తయారుచేసిన ఫలకముమీద ఒత్తుటచే ఆకుల మొ. వాని ఆకారమును ముద్రించుట; ~ *study*, పాఠశాల ప్రణాళికలో ప్రకృతిశాస్త్రపాఠములు, జంతు వృక్షజాతుల జీవితమును, ప్రకృతి దృశ్యములు వాస్తవముగా పరిశీలించుట.

naught, n. & pred. a. (arch.). 1. లేదు, (*set at* ~, ఏమియు ఖాతరు చెయ్యలేదు); (arith.) సున్న, శూన్యము. 2. adj. పనికి మాలిన, నిరుపయోగమైన, గవ్వకుకొరగాని.

naught|y, a. (పిల్లలను గూర్చియు, పిల్లల భాషను అనుకరించుచు వాడబడు నది); అల్లరి చిల్లరిగా ప్రవర్తించు, విధేయతలేని; చెడ్డనడత గల, క్రూరమైన, నింద్యమైన, అసభ్యమైన. ~ILY[2] adv., ~INESS n.

nausea, n. వికారముగా ఉన్నట్లు తోచుట; సముద్రపు పైత్యము; ఏహ్యభావము.

nauseat|e, v.t. & i. డోకు వచ్చుచుండుటచే ఆహారము నిరాకరించుట; ~ING[2] a.; పైత్యముగా భావించుట. ఆహారము, స్వప్రవృత్తి - వీనిని అసహ్యభావముతో చూచుట.

nauseous, a. వికారము కలిగించు, డోకు తెప్పించు, రుచికిని, వాసనకును వెగటైన, సహింపరాని, చూడవికారమైన, ఏహ్యత కలిగించు. ~LY[2] adv., ~NESS n.

nautch, n. వృత్తివేశ్యల నృత్యప్రదర్శనము (~*-girl*, వేశ్యవృత్తిచేయు నాట్యకత్తె). [Hind.]

nautical, a. నావికులకు లేదా నౌకాయానమునకు సంబంధించినది, నౌకలకు చెందిన, సముద్ర సంబంధమైన; ~ *almanac*, సముద్రయాత్రికుల ఉపయోగార్థమై ఖగోళ విషయములును, సముద్రపు ఆటుపోట్లను గురించియు సమాచారముగల సంవత్సర జాబితా. ~LY[2] adv.

nautilus, n. (pl. *-lesses*, *-li*). *Paper* ~, ఒకరకపు చిన్న నత్తగుల్ల, cephalopod దీని గుల్లలో అరలు ఉండును. [L]

naval, a. నౌకలకు సంబంధించిన, నౌకాసైన్యమునకు చెందిన (~ *stores*, ఓడలకు వాడు సమస్తసామగ్రి; ~ *officer*, నౌకా ఉద్యోగి); యుద్ధనౌకలతో జరిగిన, లేదా జయింపబడిన. ~LY[2] adv.

nave[1], n. బండి కుండ, బండి కుంచము, చక్రనాభి; చక్రపు ఆకులు దీనిపై ఆధారపడి తిరుగును. ఇరుసు దీనిని పట్టియుండును.

nave[2], n. చర్చిలో మధ్యభాగము - తూర్పు, పశ్చిమ ద్వారముల నడుమ ఉండునది.

navel, n. బొడ్డు, పొక్కిలి; గర్భనాళికను వేరు చేయుటచే ఏర్పడునది ఏ వస్తువుకైన కేంద్ర స్థానము; ~ *orange*, నెత్తిమీద బొడ్డువంటి నిమ్నతగల పెద్ద నారింజ; ~*-string*, గర్భనాళిక పిండమును, జరాయువును కలుపునది; ~*wort*, ఒకరకపు మొక్క.

navicert, n. యుద్ధనిషిద్ధ వస్తువులు లేవని నౌకల సామగ్రికి ఇచ్చు సర్టిఫికేటు, ధ్రువీకరణ పత్రము; ఒక విడత రవాణా సరకును ఇచ్చు వాణిజ్య అనుమతిపత్రము.

navicular, a. & n. పడవ ఆకారములో ఉన్న (గర్భగృహములు, వృక్షభాగములు, దేహభాగములు మొ.వి; ~ *bone*, హస్తపాద సంబంధమైన ఎముక; ~ *disease*, గుర్రముల ద్రోణాస్థికి వచ్చు రోగము).

navigab|le, a. (నది, సముద్రము మొ.వి) ఓడలకు ప్రయాణానుకూలమైనవి, సముద్రయానానుకూలమైన (*in* ~*ble condition*); (of balloon) నడిపించదగినది, కోరిన దిక్కునకు త్రిప్పుటకు వీలైనది. ~BILITY n., సముద్రయాన యోగ్యత.

navigate, v.i. & t. సముద్రయానముచేయు; ఓడ నడిపించు; నదిమీదను, సముద్రముమీదను ఎగువకును దిగువకును ఓడ ప్రయాణముచేయు; ఓడ కాని విమానమును కాని నడిపించు, దాని మార్గమును నిర్దేశించు.

navigation, n. ఓడ నడపుట, జలమార్గ యానము (*inland* ~, కాలువలు, నదుల ద్వారా ప్రయాణము; *aerial* ~ విమాన నౌకను గాని, సాధారణ విమానమును గాని త్రిప్పు); జ్యామితి శాస్త్రమునుబట్టి కాని, సముద్ర ఖగోళ శాస్త్రమునుబట్టి కాని ఓడ, విమానము - యొక్క స్థితిస్థానమును, యాన దిక్కును నిర్ణయించు పద్ధతులు; నావిక ప్రావీణ్యము, యానము; ~*-coal*, గనిబొగ్గు.

navigator, n. సముద్రయాన నియుక్తుడు లేదా నిపుణుడు; సముద్రయానముచేసి క్రొత్తప్రదేశములకనిపెట్టువాడు.

navvy, n. || రోడ్లు, రైల్వేలు, కాలువలు మొ. వానికై త్రవ్వకముచేయు కార్మికుడు, కూలి; (also *steam-*~) యాంత్రిక పద్ధతుల త్రవ్వకము చేయు పనివాడు.

navy, n. నౌకాబలము; (poet.) ఒక దేశము యొక్క సమస్త యుద్ధనౌకా సమూహము, వాటి నావికులు, వాటి నిర్వహణను పర్యవేక్షించు ఉద్యోగి వర్గము మొ.వి నౌకాసైన్యము యొక్క ఉద్యోగులు, నావికులు మొ.వారు; || ~ *bill*, నగదు చెల్లింపు ప్రత్యామ్నాయముగ నౌకాదళ నిర్వహణాధికారము వారు (Admiralty) ఇచ్చు బిల్లు; ~ *blue* n., ~*-blue* a, నావిక దుస్తులకు వాడు ముదురు నీలిరంగు; || *cut*, సన్నగా కత్తిరించబడిన పొగాకు; ~ *league*, దేశ ప్రజలలో నౌకాదళ విషయమై శ్రద్ధను ప్రోత్సహించుట కేర్పడిన సంస్థ; ~ *list*, నౌకాదళ ఉద్యోగుల పేర్లు, ఇతర భోగట్టాలు నమోదుచేయబడిన ప్రభుత్వ జాబితా.

nawab, n. నవాబు, ఇండియాలో రాష్ట్రపాలకుడు లేదా ప్రభువంశీయుడు; (rare) ఉపకార వేతనము పొందిన ధనాఢ్యుడగు ఆంగ్లో ఇండియన్ జాతి వ్యక్తి; నబాబు అనియు రూపము. [Hind.]

nay, particle, వ్యతిరేకార్థక వాక్య స్ఫూర్తి కలది, & n. 1. లేదు (arch.); ఎందుకు, అయిన నేమి (ఇతరులు చెప్పిన దానిమీద వ్యాఖ్య ఆరంభించుచు వాడునది); అది కాక పోయిన, దానికంటె ఎక్కువగా, (*weighty*, ~ *unanswerable*, సమాధానము చెప్పుటకు వీలు లేని నిరాకరణము. 2. n. *will not take* ~, లేదు, కాదు అనుటను, నిరాకరణమును ఒప్పుకొనడు: *yea &* ~, ఔను - కాదు అను బేరము; *say* ~, అత్యంత నిరాకృతి, వ్యతిరేకించు, ప్రతి సమాధానమిచ్చు, as *cannot say him* ~, అతనికి లేదని చెప్పలేము, నిరాకరించలేను.

Nazarene, n. & a. నాజరెత్ నగరవాసి (యూదులు, మహమ్మదీయులు వాడు

రూపము; క్రైస్తవుడు. ప్రాచీనస్మైన యూదు క్రైస్తవశాఖకు చెందిన వ్యక్తి.

Nazarite[1], n. నాజరెత్ నివాసి.

Nazarite[2], -zir-, n. కొన్ని నిషేధముల విషయమై ప్రతిజ్ఞపూనిన హీబ్రూజాతి మనిషి, కఠోర నియమములు పాలించు హీబ్రూ సన్యాసి.

naze, n. సముద్రములోనికి చొచ్చుకొని ఉండు భూభాగము; అంతరీపము.

nazi, n. & a. జర్మన్ నేషనల్ సోషలిస్టు పార్టీ సభ్యుడు. ~DOM, Naz(i)ISM, nn., ~FY v.t.

Nean dertal, a. ప్రాచీన శిలాయుగములో యూరపు ఖండమున విరివిగా వ్యాపించిన పురాతన మానవజాతికి చెందిన (f. Rhine నదీ రాష్ట్రమునకు చెందిన ~ లోయలో 1857 సంవత్సరమున ఇట్టి పురాతన మానవ శరీరావశేషములు కనుగొనబడినవి).

neap, a. & n., & v.t. & i. 1. ~-*tide*, చాంద్రమాన మాసము ప్రథమ, తృతీయ పాదాంతమునకు కలుగు సముద్రపు దిగుపోటు, ఇదివరలో అత్యున్నతముగా ఉండిన సముద్రపు నీటిమట్టము ఇప్పుడు నిమ్నతమ స్థితికి వచ్చును, cf. SPRING[2]*tide*, ఎగుపోటు. 2. vb. tend towards ~, దిగుపోటు వాలులో ఉండు; ~ పోటు అత్యున్నత మట్టము ప్రదర్శించు; (ఓడల విషయము) సముద్రజలము అటుపోట్లచే రేవుస్థానము విడిచి వెళ్ళకయుండు, కదలలేకుండు.

Neapolitan, a. & n. Naples నగరవాసి (~ *ice*, విభిన్న రుచులతోను, రంగులతోను మెట్లు మెట్లుగా చేయబడు ice-cream, అట్లు అమర్చబడిన మిఠాయిసరకు; ~ *violet*, రెండు రకముల సువాసనగల ఒకజాతి మొక్క.

near[1], adv. & prep. (~*er*, ~*est*). 1. దగ్గర, సమీపము, నాతి దూరములో, దేశకాలములలో సన్నిహితమైన; *far* & ~, దరిదాపు, అన్ని ప్రదేశములలోను; ~ *at hand*, అందుబాటులో ఉన్నది, సులభముగాఅందుకొనదగిన దూర భవిష్యత్తులో లేదు; ~ *by*, దూరము కాని; ~ *upon*, సమీపకాలములో; (now usu. *nearly*; (*was* ~ *dead with fright*, భయముతో మరణమునకు దగ్గర అయినాడు; చచ్చినంత స్థితికి వచ్చినాడు; *lasted* ~ *a century*, దగ్గరగా ఒక శతాబ్దము కాలము గడచినది; ~ *upon*, దగ్గరలో; *not* ~ *so numerous*, బహుళసంఖ్యలో లేదు); దగ్గరగా, (*as* ~ *as one can guess*, ఊహించగలిగినంత సన్నిహితముగా; *the* ~*er it resembles him the less I like it* అది యాతనికి ఎంత దగ్గర అయిన నాకుదానిపై అంత అయిష్టము); (మితవ్యయముగా, పొదుపుగా) *lives very* ~; *go* ~ *to do*, *come* or *go* ~ *doing*, (ఒకపని) చేయుటకు దగ్గరగా వెళ్లు లేదా వచ్చు, చేసినంత స్థితికి చేరు. 2. Prep. (దేశము, కాలము, పరిస్థితి పోలిక, వీనిలో) (*comes no* ~*er the end*, (కార్యము) సమాప్తి దగ్గరగా ఎంతమాత్రము రాలేదు; *lies* ~ *his heart*, హృదయమునకు అత్యంత సన్నిహితమైనది; *the time draws* ~ *Christmas*, క్రిస్టమసు దగ్గరగా వచ్చుచున్నది; *sun is* ~ *setting*, సూర్యుడు అస్తమయమునకు సమీపముగా ఉన్నాడు; *hope came* ~ *fulfilment*, ఆశ లేదా అభిలాష ఫలస్థితికి దగ్గరగా వచ్చినది; *who comes* ~*est him in wit?*, బుద్ధి చమత్కారములో అతనికి సన్నిహితముగా వచ్చువారెవరు?); (in comb.) పోలియుండు, ప్రత్యామ్నాయముగా పనికివచ్చు; ~-*beer*, మద్యప్రత్యామ్నాయము, మద్యమునకు దరిదాపు.

near[2], a. (often governing n. in pred. use; so also in comp. & superl.). దగ్గర బాంధవ్యము (~ *relation*; *is* ~ *akin to*, దగ్గర దగ్గర దానివలె ఉన్నది; *is* ~ *me in blood*, నాకు సన్నిహిత రక్తబంధువు; ~ & *dear*, బంధువులు, స్నేహితులు) చాలా దగ్గరవారు, ఆత్మీయులు (*a* ~ *friend*); జంతువులు, వాహనములు, గుర్రములు మొ.వాని విషయమున గుంపులుగ; *the* ~ *fore leg*, దగ్గరగా ఉన్న ముందరికాలు; ~ *wheel*, దగ్గరి చక్రము; *the* ~ *wheeler*, వరుసల గుర్రములలో వెనుక భాగమున కడపటిది); చేతికి దగ్గరగా ఉండునది, దేశకాలములలో సన్నిహితమైన, esp. U.S., ~*by*, దగ్గరలో ఉన్న; *the* ~*est man*, అత్యంత సమీప మనుష్యుడు; *on a* ~ *day*, దగ్గరలో ఉన్న ఒక దినమున; *the man* ~ or ~*est you*; నీకు దగ్గరలోకాని చాలా సమీపమునగాని ఉన్న వ్యక్తి; ~ *work*, మిక్కిలి త్వరలో కనుగలిగి ఉండి చేయవలసిన పని, దగ్గరపని; *the* ~ *distance*, సన్నిహిత దూరము, ఒక దృశ్యముయొక్క పూర్వ పశ్చిమ (ముందు వెనుక) భాగముల నడుమఉన్న (*the* ~ *prospect of reward*), బహుమానము సమీపములో ఉండు అవకాశము; (రోడ్డు లేదా త్రోవ) తిన్నగ, లేదామూటిగా, దగ్గరిగా, ఇరుకుగా, (*a* ~ *guess, resemblance, translation, race, escape*, దగ్గరఊహ, పోలిక, అనువాదము, జాతి లేదా వెగ, విముక్తి, (తప్పించుకొనుట)); పినాసిగా, దగ్గర దగ్గరగా; ~ *miss*, రవంతలో తప్పిన దెబ్బ, ప్రత్యక్ష ఆఘాతము కాదు కాని లక్ష్యమునకు బాగుగా నష్టము కలిగించినది-ముఖ్యముగా బాంబుల ప్రయోగములో వాడబడునది; ~-*sighted*, దగ్గరి దృష్టిలోపము. ~ISH[1](2) a., ~NESS n.

near[3], v.i. & t. దగ్గరకు లాగు, సమీపమునకు చేరు, సమీపించు.

Nearctic, a. (zool.). ఉత్తర అమెరికాకు చెందిన ఆర్కిటిక్, (మంచుకప్పిన) సమశీతోష్ణ ప్రదేశములు.

nearly, adv. దగ్గరగా, నిశితముగా (*examine it* ~, దానిని నిశితముగా పరీక్షింపుము, కంటిలో కన్నుపెట్టుకొని చూడుము; ~ *related*, సన్నిహితముగా సాంధవ్యముగల; *concerns me* ~, అది నాకు చాల సన్నిహిత విషయము, చాలా దగ్గరి ప్రమేయము కలది; *approached the place* ~, ఆ స్థలమును దగ్గరదగ్గరగా సమీపించెను, చేరుకొనెను; *correspond, resemble*, ~, చాల సన్నిహితముగా సంవదించు); చాలవరకు పోలియుండు; *not* ~, దానికి ఎంతమాత్రము దగ్గరకాదు, పోలియుండలేదు, దానికి చాలదూరము.

neat[1], n. (sing. & collect. as pl.). వృషభ జాతికి చెందిన పెద్దైన జంతువు; (collect.) పశుజాతి; ~*herd*, గొల్లవాడు, ఆవులకాపరి; ~-*house*, గోష్ఠము, పశువులచావడి; ~'*s-foot*, ~'*s-tongue*, ఎద్దుకాలు, నాలుక, ఆహారపదార్థములుగ; ~'*s-leather*, ఎద్దు తోలు.

neat[2], a. (మద్యము విషయమున, ముఖ్యముగ ఆల్కహాలు విషయమున) కల్తీలేని; శుద్ధమైన, స్వచ్ఛమైన; ఆకృతిలోగాని అమరికలోగాని ఇంపయిన, సౌష్ఠవముకల చక్కని లేదా నమపాళ్లలో తీర్చబడిన; (భాష, శైలి, సూక్తులకు సంబంధించి) సంక్షిప్తమైన, సుస్పష్టమైన, సూటియైన, చక్కని పదబంధములుకల, సూక్తిప్రాయమైన, నేర్పైన, కుశలమైన, పనితనముగల, తెలివియైన, విమలమైన (చెరిపివేతలు, కొట్టివేతలు లేకుండ, హంసపాదులు

శేషించు) క్రమబద్ధమైన; ~-*handed*, చక్కని పనితనముగల, సిద్ధహస్తుడైన. ~LY[2] adv., ~NESS n.

neath, prep. (poet.). క్రింద.

neb, n. (Sc.). పక్షిముక్కు, ముక్కు, ముట్టె, అంచు, ఘూరికొమ్ము, అగ్రము, చివరి భాగము.

nebula, n. (pl. -*lae*). కంటిగ్రుడ్డుమీది పూవు, ఇది దృష్టి లోపమును కలిగించును; (astron.) సౌరకుటుంబము వెలుపల ఉన్న నక్షత్ర పదార్థముచేగాని, వాయుపదార్థములచేగాని, దూరమందున్న నక్షత్రపుంజముచేగాని కల్పింపబడిన కాంతిమండలము; నీహారిక, మబ్బువంటి మసకప్రకాశము.

nebular, a. Nebula(e) సంబంధించిన; నీహారికా సంబంధి. ~ *theory* or *hypothesis*, సౌరకుటుంబము; నక్షత్రకుటుంబము, నీహారిక నుండి ఉత్పత్తియైనదనెడి సిద్ధాంతము లేదా ఊహ.

nebulium, n. మబ్బువలెఉండు మూలద్రవ్యము, నీహారికా పదార్థము. ఇది వాయు లేదా ధూమ రూపములో ఉండుననియు, సప్తవర్ణ (spectrum) లోని ఆకుపచ్చరంగు భాగములో కనబడు కాంతిరేఖలు దీనివలననే ఏర్పడుననియు పూర్వము వైజ్ఞానికులు భావించిరి (ఇప్పుడీ కాంతిరేఖలు భూగోళమునందలి విజ్ఞానముతెలిసిన మూలద్రవ్య ప్రభావమున ఏర్పడుననియు, భూమిమీద లభించు గ్యాసు రూప పదార్థములన్న శుద్ధరూపములో కన్పించు వాయుద్రవ్య సంజాతములనియు భావింపబడుచున్నవి).

nebulous, a. (Astron.) నీహారికా సదృశమైన; ~ *star*, అస్పష్టమైన చిన్న నక్షత్ర సమూహము, లేదా ప్రకాశవంతమైన పరివేషముగల ఒక నక్షత్రము; మబ్బువంటి; అస్పష్టమైన; విశదముకాని, స్ఫుటరూపము లేని; నిరాకారమైన; మేఘావృతమైన, మసక మసకగా ఉన్న, మడ్డిగాడున్న. nebulOSITY n. అస్పష్ట రేఖత్వము.

necessarian, n. & a. = NECESSITARIAN. ~ISM(3) n.

necessarily, adv. తప్పకుండ, ఆవశ్యకముగా, తప్పని.

necessary, a. & n. 1. ఆవశ్యకమైనది, త్రోసిపుచ్చరానిది, అవసరమైనది, (*it is ~y that*, అదిచేయుట అతనికి తప్పనిసరి); చేయవలసిఉండు, తప్పక చేయవలసినది, భౌతిక సూత్రములచేగాని పూర్వవిధిచేగాని నిర్ణయింపబడి ఉన్నది; మానవబుద్ధిచే కాదనుట; నిర్బంధముచే జరుగు లేదా వర్తించు; (of concept or mental process) పరిస్థితులచేగాని పూర్వ మనస్థితిచేగాని అట్లు తప్పక జరుగు సర్వవసానము, కార్యము, తత్పూర్వ సన్నివేశములచే జరుగు నిర్బంధ పరిణామము;(of agent, కార్యకర్త) స్వతంత్ర క్రియాశక్తి లేనట్టి. 2. n. అదిలేక జీవిత నిర్వహణము జరుగని వస్తువు (often *the ~ies of life*, నిత్య జీవితావసర వస్తువులు); (loosely) భోగ్య వస్తువుగా పరిగణింపబడని కోరదగిన వస్తువు; (abs. use of adj.) *the ~y* (sl.), ఉద్దేశ సాధనకు అవసరమగు ధనము, చర్య మొ.వి (*provide, find, do, the ~y*) అవసర వస్తువును సమకూర్చు, కనుగొను, చేయు.

necessitarian, n. & a. (Person) మానవునకు స్వతంత్ర సంకల్పము లేదనియు, కార్యములన్నియు తత్పూర్వ సంఘటనల నిర్బంధముచే జరుగుననియు విశ్వసించు వ్యక్తి, కారణములచే కార్య మనివార్యము అనువాడు; పురుష ప్రయత్నము లేదనువాడు.

necessitate, v.t. బలవంతపెట్టు, నిర్బంధించు, ఆవశ్యకము కావించు; ఫలితముగా కాని, సహాయకుడుగా కాని, షరతుగాకాని ప్రమేయము కల్పించు, ఇరికించు.

necessitous, a. పేదయైన, బీద, అడుగుకొనునట్టి, యాచించునట్టి.

necessity, n. అనివార్యత, నిర్బంధము, భౌతిక ప్రపంచములో ఇవి ప్రకృతి శాసనము లని భావింపబడుట, మానవక్రియా కలాపమంతయు వీటికి అధీనములని తలచుట, (*physical ~, logical ~*, భౌతికావశ్యకత, తార్కికావశ్యకత, నిర్బంధము, అనివార్యత, తద్భిన్నస్థితి, ఒక వస్తువు విషయములో అనూహ్యమని నమ్ముట; *absolute, moral, natural* etc., ~); అత్యంతావశ్యకత, నైతిక నిర్బంధము, ప్రకృతిచే అనివార్యత, పరిస్థితులను లొంగదీయు స్వభావము, నిర్దిష్ట కార్యవిధానమునే విధించు సన్నివేశముల స్థితి; (*of ~*, అనివార్యస్థితి) *make a virtue of ~*, తప్పనిసరిగా చేయవలసివచ్చిన కార్యమును తనకు గౌరవహేతువుగా ప్రకటించుకొనుట; అనిష్టమైన ఒక పనిని సాజూకుతనముతో చేయుట; *am under the ~ of doing*, అది చేయవలసిన ఆవశ్యకతలో పడితిని; ~ *knows no law*, ఆవశ్యకతను నిరోధించు శాసనములు లేవు, ప్రాణావసరముచే చేసిన దోషపుణ్యమును కుమార్గము అనుట, అతిక్రమించరాని కొంత లేదా ప్రయోజనము (~ *is the mother of invention*, ఆవశ్యకతయే నూతన నిర్మాణ ప్రాతిపదిక); అనివార్యత, త్రోసివేయరానిది; (*the ~ of protecting life & property*, ప్రాణములను, ఆస్తిని సంరక్షించవలసిన ముఖ్య కర్తవ్యము); త్రోసిపుచ్చరాని వస్తువు, ఆవశ్యకము; (usu. pl.) అభావము, దారిద్ర్యము; ఒత్తిడి కలిగించు వాంఛితము లేదా అవసరము.

neck[1], n., & v.i. & t. 1. మెడ, తలకాయను బుజములతో కలుపు దేహభాగము; *break* one's ~, మెడ ఎముకను విరుచుకొను చంపబడు; *break ~ of* task etc., ఒక పని యొక్క కష్టతమ దశను అధిగమించు; పూర్తిచేయు: *save* one's ~, ఉరిశిక్షను తప్పించుకొను; ~ *& crop*, తలక్రిందుగా, నిట్టనిలువున, శరీరమంతయు; *get it in the ~*, sl., చావుదెబ్బతిను; *stick* or *shoot* one's ~ *out* sl., దాడిని కొనితెచ్చుకొను; *talk through (the back of)* one's ~, sl., మూర్ఖముగా లేదా దురాగ్రహముతో మాట్లాడు; ~ or *nothing*, చావుకు తెగించి నట్లుగా మొండితెగింపుతో, చావో విజయమో అను రీతిగా, ప్రాణాంతకమైన ప్రయత్నములైనను చేయదగిన కార్యము; ~ *& ~*, పోటీ లేదా పందెములో బుజము బుజము రాసుకొనునట్లు పరుగెత్తు, సమ ఉజ్జీగా పరుగెత్తు; (sl.) నిర్లక్ష్యము, అత్యంతావిధేయత; ఆహార వస్తువుగా జంతువుల మెడ, మెడమీదికివచ్చు వస్త్ర (అంగీ) భాగము. 2. పాత్ర మూతివద్ద సీసావలె సన్నమైన భాగము; నిష్క్రమణమార్గము, త్రోవ, కనుమ; ఇరుకు సముద్ర సంధి, భూసంధి: రెండు పెద్ద వస్తువులను కలుపు ఇరుకుసంధి ప్రదేశము; (archit.) స్తంభము క్రిందిభాగము. 3. ~-*band*, మెడచుట్టు ఉండు దుస్తుల భాగము; ~*cloth*, cravat: ~*erchief*, మెడచుట్టు కట్టుకొను రుమాలు: ~*lace*, విలువైన రాళ్ళు, పూసలు మొదలైనవాటితోను చేసిన కంఠాభరణము; ~*tie*, వస్త్ర కాలరును బిగించిఉంచు సిల్కు లేదా ఇతర వస్త్రములతో చేసిన చిన్న పట్టీ; ~-*verse*, psalm. క్రైస్తవ ప్రార్థనా గీతములకు ఉపోద్ఘాతముగా ఉండు Latin భాషాపదము; ~*wear* (shop),

మెడకు కట్టుకొను రుమాలు మొ. వానిని అమ్ము అంగడి, దుకాణము. (-)~ED[2] a. 4. vb. *(sl). (దంపతులకు సంబంధించి) కంఠాలింగనము చేసికొను, (వ్యక్తిని) రొమ్మునకు హత్తుకొను, కౌగిలించుకొను; ~*ing* party, యువతీయువకులు కలిసి చుంబనాలింగనాదులు చేసుకొను సాంఘిక సమావేశము.

||**neck**[2], n పైరుకోతలో చివరకోసిన కట్ట.

necking, n. (archit.). స్తంభములో నిలువు కమ్మికిని పై శిఖరమునకును నడిమిభాగము.

necklet, n. ఆభరణము, మెడను కాపాడుటకు బొచ్చుతోచేసిన పట్టీ.

necro-, comb. form of Gk *nekros*, శవము నుండి వచ్చినది, as ~*genic*, మృతదేహము లతో సంబంధమువలన పుట్టినది, ఉద్భవించినది; ~PHIL(E); ~*phore*, burying beetle, శవఖనన సాధనము; ~*biosis*, శరీర ధాతువుల శోషణము; ~LATRY; ~*logy*, మృతుల పట్టిక లేదా మరణసూచన; ~*phagous*, శవమాంస భక్షణము, కుళ్లినమాంసము తినుట; ~*polis*, శ్మశానము; *necropsy* or ~*scopy*, శవపరీక్ష.

necromanc|y, n. మృతులను ఆవాహనముచేసి జోస్యముచెప్పు విద్య; మంత్రవిద్య, ఇంద్రజాలము, సమ్మోహవిద్య. ~ER[1] n., **necromantIC** a.

necrosis, n. (path.; pl. *-oses*). ఇరుకునబడిన దేహధాతువు నిర్జీవమగుట, చచ్చుట; ముఖ్యముగా ఎముకలు నిశ్చైతన్యములగుట. **necrOTIC** a., **necrotIZE(3)** v.i.

nectar, n. (Gk myth.) అమృతము, దేవతల ఆహారము; మిక్కిలి రుచికరమైన పానీయము; మొక్కలు స్రవించు తియ్యని ద్రవము లేదా తేనె; ఒక విధమైన సోడా. **nectarEAN**, **nectarEOUS**, aa., ~IFEROUS a.

nectarine, n. నూగులేని పల్చని చర్మముకలిగి, కండకట్టిన గుజ్జుతోఉండు ఒక రకము peach పండు.

nectary, n. పుష్పము లేదా మొక్కయొక్క తేనె స్రవించు అంగము.

Neddy, n. గాడిద; ఖరము. [dim. of Edward]

née, a. పుట్టిన (కుటుంబినియైన) స్త్రీ కన్యానామమును చేర్చునప్పుడు వాడబడునది, (*Mrs Smith*, ~ *Jones*). [F]

need[1], n. అవసరము, అక్కర, ఒక కార్యపద్ధతి అవసరమగు పరిస్థితులు (*if* ~ *be* or *were*, *there is no* etc. ~, పరిస్థితులవలన ఆవశ్యకత ఏర్పడినచో దాని అవసరము లేదు; *have* ~, అవసరమున్నది; *had* ~, చేయవలసి ఉండెను; వస్తువు ఉనికి, స్వామ్యము; (*the* ~ *of further securities*, ఇంతకంటె ఎక్కువ హామీలు; *have* ~ *of*, కావలెను); అత్యవసర పరిస్థితి, విషమదశ, ఆపత్కాలము, (*a friend in* ~ *is a friend indeed*, కష్టకాలములో ఆదుకొన్నవాడే నిజమైన స్నేహితుడు; *good at* ~, అవసరమైనప్పుడు ఉపయోగించుట, సహాయపడుట; *failed him in his* ~, వాని అవసరమునకు అక్కరకు రాలేదు);గొడ్డు పేదరికము, నిత్యావసరముల లేమి, దారిద్ర్యము; ~Y[2] a., ~INESS n.; అపేక్ష, కోరబడిన వస్తువు, అభావమునకు గురియైన పదార్థము, అక్కర; (*my* ~*s are few*, నా అవసరములు పరిమితములు); (pl.) కాలకృత్యములు (*do* one's ~*s*), వాటిని తీర్చు; ~ *fire*, శుష్కకాష్ఠములనుండి రాపిడిచే పుట్టించిన నిప్పు, సంకేతము కొరకైన దీపము, అగిడిమంట.

need[2], v.i. & t. sing. pres. ~*s*, & ~). అవసరమగు, ఆవశ్యకమగు, అక్కరపడు (arch); *it* ~*s not*, దాని అవసరము లేదు; *there* ~*s*, అది ఆవశ్యకము; *more than* ~*s*, కావలసిన దానికంటె ఎక్కువ, అవసరమునకు మించి; *what* or ~*s?*, వాడు ఆ పని ఎందుకు చేయవలెను? అక్కరతోఉండు, కావలసియుండు; (intr.) చేయవలసిన బాధ్యత వానిపై ఉన్నది, ఆవశ్యకత ఉన్నది (వ్యతిరేకార్థక, ప్రశ్నార్థకములలో విడువబడుట); *he* ~ *not trouble himself*, వాడుదానికై బాధపడవలసిన పనిలేదు; *it* ~*s to be done with care*, అది మిక్కిలి జాగ్రత్తతో చేయవలసియున్నది; *why* ~ *he have come tonight ?*, అతడు ఈ రాత్రి రావలసిన అగత్యమేమి? రానక్కరలేదు అనుట; *don't be longer away than you* ~, అవసరమైన దానికంటె దీర్ఘకాలము నీవు తడయవలదు.

needful, a. ఆవశ్యకమైన, అగత్యమైన, అపరిహార్యమైన; (*it is* ~ *to do*, అది చేయవలసిన అగత్యము;*the* ~, అవసరమైనదంతయు; sl., ఆవశ్యకమైన డబ్బు, క్రియాకలాపము; *do the* ~, ఫుట్‌బాలు ఆటలో గోలు కొట్టుము అనుట). ~NESS n.

needle, n., & v.t. & i. **1.** సూది, సూచి; (*knitting, darning, packing, crochet*, etc.,-~, ఈ మొదలైన కుట్టురీతులు, వివిధ ప్రయోజనములకై మార్పునొందిన దాని ఆకారములు; *sharp as a* ~, lit. & fig., సునిశితమైన తీక్ష్ణమైన పరిశీలనాశక్తి కలిగియుండు; *look for* ~ *in* BOTTLE[3] etc. *of hay*, గడ్డి మోపులో సూదికొరకు వెదకుట, వ్యర్థప్రయత్నమనుట; PINS & ~*s*, గుండుసూదులు, సూదులు; ~*'s eye*, సూది బెజ్జమంత చిన్న సందు అనుట). **2.** దిక్సూచిమీది డయల్‌లో అమర్చిన నిర్దేశిని. ఇది అయస్కాంతీకరణము నొందిన ఉక్కు ముక్కతో చేయబడును. అయస్కాంత లక్షణము, విద్యుత్ లక్షణముగల పరికరము, ముఖ్యముగా తంతివార్తలో వాడబడునది; గీటురాయి నమూనాతో పోల్చుటకు వాడబడు ప్రామాణికమైన బంగారు లేదా వెండి కడ్డీ. **3.** మొనతేరిన చెక్కడపు పని సాధనము; మెత్తని కంటిపూపును శస్త్రచికిత్సద్వారా తీసివేయుటలో వాడబడు మొనతేలిన శస్త్రసాధనము; ఇంజక్షన్ ఇచ్చుటకు వాడు సూది; గ్రామఫోను రికార్డుమీద ఆనించు ముల్లు. ఇది వాడి మొనగలిగి లోహముతో గాని, కర్రతో గాని, నారతోగాని చేయబడును. పొడవైన ముల్లైన కావచ్చును. తిరుగుచున్న గ్రామఫోను రికార్డు ఉత్పాదన చేయు ధ్వని కంపనములను ఇదిగ్రహించి ప్రసారము చేయును;ఒకరకముతుపాకీలోనిగుండును ప్రేల్చుటకు ఉపయోగించు ఉక్కు సూది. **4.** ఉన్నతమై కూచిగాఉండు స్తంభము, మొనతేరిన పర్వతము, కొండశిఖరము. **5.** నిరాశ్రయమునందు తాత్కాలిక ఆధారముగా పెట్టబడు దూలము. **6.** సూదివంటి ఆకారముగల స్ఫటికములు. **7.** Fir or pine చెట్ల ఆకులు. **8.** ||*the* ~ (sl.), నరముల దౌర్బల్యము, భయకంపనము. **9.** ~*-bath*, జడివానవలె ప్రక్కలనుండి పడు స్నాన విధానము, shower-bath; ~*-book*, పుస్తకాకారములో ఉన్న సూదులపెట్టె; ~*-fish*, ఒక రకము చేప, ముఖ్యముగా garfish; ~ *ful*, సూదిలో ఎక్కించదగినంత దారము; ~ *game, match*, etc., ఇరువైపుల సమానమైన ఉజ్జీలుండి విజయావకాశములు ఇరువైపులకును సమానముగాఉన్న పోటీ, ఆట కాండ్రలో మనస్తాపమును రేపునది; ~

~-*point*, సన్నని వాడి మొన; ~*woman*, కుట్టకముస్త్రీ, సూదిని సమర్థతతో లేదా అసమర్థతతో నడపగల వ్యక్తి; ~*work*, కుట్టుడు పని, జరీ అంచుపని, బుటేదారుపని. 10. vb. సూదితోకుట్టు, గ్రుచ్చు; శస్త్రచికిత్సచేయు; సూదిలో దారమువలె మార్గము చేసుకొని పోవు, ఇరుకు పరిస్థితులగుండ చొచ్చుకొని పోవు; సూదివంటి స్ఫటికములను నిర్మాణము చేయు; దారిచేసికొను; పురికొల్పు, కోపము తెప్పించు, ముల్లుతో పొడిచినట్లు కార్యమునకు ప్రోత్సహించు.

needless, a. అనవసరము, అడుగబడనిది, (~ *to say*, నేను వేరే చెప్పనక్కరలేదు). ~LY^{2} adv., ~NESS n.

|| **needments,** n. pl. అవసరమైన వస్తువులు, ముఖ్యముగా ప్రయాణ సందర్భమున వెంట గొనిపోవు వస్తుసముదాయము.

needs, adv. తప్పని సరిగా, విధిగా (ఇప్పుడు *must* పదము ముందు వెనుకల మాత్రమే ప్రయోగము); ~ *must* do, చేయకతీరదు, తప్పించుకొనిపోవుటకు వీలులేదు; *must* ~ do, తప్పక చేయవలెను;=~ *must* do అన్నప్పుడు మూర్ఖత్వముతో చేయుటకు నిర్బంధించు అను భావము కలదు.

ne'er, adv. (Poet.). never అనుటకు కవిత్వ రూపము; ~ *a*, ఒక్కటైనను లేని; ~-*do-weel*, ~-*do-well*, ఎందుకును పనికిరాని మనిషి.

nefarious, a. క్రూరమైన, అన్యాయమైన, దారుణమైన. ~LY^{2} adv., ~NESS n.

negate, v.t. అస్తిత్వములేదను, కాదను, ఖండించు; శూన్యమను, అభావమును ప్రకటించు.

negation, n. అస్తిత్వము లేదనుట; అభావ వాదము; శూన్యతావాదము; నిరాకరణము, వ్యతిరేక సిద్ధాంతము, ఖండనము;(log.) భేద లేక అభేద ప్రతిపాదనము; వస్తుతః ఉన్నదానిని ప్రతిషేధించుట, అసద్వస్తువు, సత్తాలేనిది.

negationist, n. నాస్తికుడు, ప్రత్యామ్నాయ సిద్ధాంతమును ప్రతిపాదించకుండు నలుగురు పాటించు నమ్మకములను ఖండించువాడు.

negative^{1}, a. 1. వ్యతిరేకమును ప్రత్యక్షముగాగాని, గర్భితముగాగాని ప్రకటించు, నిషేధము, నిరాకరణము (~ *proposition* in logic, తర్కములో పూర్వవాదముతో భేదమునుగాని, లోపమునుగాని ప్రదర్శించు ప్రతిపాదన; ~ *statute, vote, answer,* వ్యతిరేకాత్మక చట్టము, వోటు, సమాధానము; ~ *voice*, వీటోచేయు హక్కు). 2. ఉండవలసిన గుణములులేని, గుణాభావము కల, ధనాత్మకగుణములు లేని (~ *virtue*, దోషాచరణమునుండి విరమించు రూపమైన గుణము, తప్పుచేయకుండుట; ~ *instance, evidence*, వ్యతిరేక నిదర్శనము, నిషేధరూప సాక్ష్యము). 3. (Alg.) శూన్యాంకమునుండి కాని ఇతరములనుండికాని తీసివేయవలసిన రాసులు (~ *sign*, —); (colloq., joc.) ~ *quantity*, ఏమియులేదు, శూన్యము. 4. (electr.). ఋణాత్మకమైన resin మీద రుద్దుటచేపుట్టు విద్యుత్తు (*glass* మీద ఒరపిడిచే పుట్టు దానికి వ్యతిరేకము, ఇది ధనాత్మకము) ఋణవిద్యుత్తు గలిగియున్న. 5. భావాత్మకమని తలపబడుదానికి భిన్నము (*debt is* ~ *capital*, ఋణము అభావరూపధనము; *capital* ~ *debt*, మూలధనము ఋణమునకు వ్యతిరేకము). 6. (photog.). మూలవస్తువు నందలి వెలుగు నీడలను వ్యత్యస్తముగా ప్రదర్శించునది. ~LY^{2} adv., ~NESS, negativITY, nn.

negative^{2}, n. 1. వ్యతిరేక వాఙ్మూలము, సమాధానము లేదా మాట (*it is hard to prove a* ~, వ్యతిరేకమును రుజువుచేయుట కష్టము; *he returned a* ~, అతడు వ్యతిరేక సమాధానమిచ్చెను, లేదు అని చెప్పెననుట; *two* ~*s make an affirmative*, రెండు నిషేధములు భావార్థమును ప్రకటించును, ఔను అని చెప్పును); వీటోచేయు హక్కు; *in the* ~, వ్యతిరేకముగా, నిషేధాత్మకముగా (పార్లమెంటులో మంత్రులు ప్రకటనలు చేయునప్పుడు); *the answer is in the* ~, లేదు, కాదు అని సమాధానమిచ్చిరనుట; *it was decided in the* ~, ప్రతిపాదనము నిరాకరింపబడినది). 2. వ్యతిరేక లక్షణము, ఉండవలసినది లేకుండుట, (*his character is made up of* ~*s*, వాని స్వభావము నకారములతో నిండియున్నది). 3. (alg.). తీసివేయదగిన సంఖ్య లేదా రాశి, మినహాయింపు చేయవలసినది. 4. (photog.). గ్లాసుమీద వెలుగు నీడలు వ్యత్యస్తముగా (తలక్రిందుగా) పడు ప్రతిబింబము. దీనినుండి positive ప్రతిబింబమును తీయుదురు. 5. volta విద్యుద్ఘటములోని ఋణఫలకము.

negative^{3}, v.t. వీటోచేయు, త్రోసిపుచ్చు, అంగీకరించుటకు లేదా ఆమోదించుటకు తిరస్కరించు; (ఊహను, అనుమానమును) అప్రమాణమని నిరూపించు; (వక్కాణమును) ప్రతిషేధించు, కాదనిచెప్పు; (ప్రభావమును) తటస్థము కావించు, విరుగుడుచేయు.

negativ|ism, n. వ్యతిరేకవాది చిత్తవృత్తి, నాస్తిక దృక్పథము. ~IST(2) n.

neglect, v.t., & n. 1. చిన్నచూపుచూచు, ఉపేక్షించు; కాతరుచేయకుండు, అశ్రద్ధచేయు; పూర్తిచేయకుండు, ఉపేక్షాభావమువహించు; నెరవేర్చకుండు; ~ABLE a (rare). 2. n. ~ing or being ~ed, ఉపేక్ష, ఉపేక్షింపబడినది, గౌరవముతో చూడకుండుట, అశ్రద్ధ, అవజ్ఞ, నిరాదరణము. ~FUL a., ~fulLY^{2} adv., ~fulNESS n.

neglige, n. స్వచ్ఛందవేషము, సాదాదుస్తులు, సభా మర్యాదలను పాటించని వేషము. [F]

negligeable, a. (rare). నిర్లక్ష్యము చేయదగిన, ఉపేక్షింపదగిన, సరకు సేయనక్కరలేని.

neglig|ence, n. తగిన శ్రద్ధలేకుండుట, అనవధానత, నిర్లక్ష్యము; *contributory* ~*ence*, ఒక వ్యక్తి అనుభవించు హానికి తానే కారకుడై యుండుట; స్వయంకృతాపరాధము, సాహిత్యమునందు; కళయందు సంయమ రాహిత్యము; కృతకత్వము. ~ENT a., జాగరూకతలేని (విధుల విషయమున). ~ent-LY^{2} adv.

negligible, a. పరిగణింపనక్కరలేని, ఉపేక్షింపదగిన (esp ~ *quantity*, లెక్కపెట్టనవసరములేని చిన్న మొత్తము లేదా రాశి).

negoti|ate, v.i. & t. 1. ఒప్పందమునుగాని, రాజీనిగాని కుదుర్చుకొనుటకు మరొకనితో సంప్రతించు, రాజీ ప్రయత్నముచేయు. 2. వ్యవహారమును పరిపరచు, సర్దుబాటుచేయు, ఉద్దిష్ట ప్రయోజనమును సాధించు. 3. ప్రతిఫలము పుచ్చుకొని బిల్లును ఇంకొకరికి మార్పిడి చేయు; నగదులోనికిగాని, కరెన్సీనోట్లలోనికి గాని పరివర్తనముచేయు (బిల్లు లేదా చెక్కు) ప్రత్యామ్నాయముగా నగదు చెల్లించు లేదా పుచ్చుకొను. 4. (కంచె, అవరోధము, క్లేశము) తొలగించు; అధిగమించు; పరిష్కారముచేయు. ~ABLE a., ~ANT(1), ~ATION, ~aTOR, ~atrESS^{1}, ~aTRIX, nn.

Negress. n. See NEGRO.

negrillo, n. (pl. ~*s*). నీగ్రోలలో చిన్నవాడు; మధ్య ఆఫ్రికాలోను, దక్షిణ ఆఫ్రికాలోను నివసించు పొట్టి నీగ్రోజాతికి చెందినవాడు.

negrito, n. (pl. ~*s*). Malayo-Polynesian

ప్రాంతపు పొట్టి నీగ్రోజాతి వ్యక్తి.

Negro, n. (pl. ~*es*, fem. *Negress*) & a. **1.** నీగ్రోజాతి పురుషుడు. ఈ జాతివారికి నల్లని దేహవర్ణము, ఉన్నివంటి జుత్తు, చదును ముక్కు, దళసరి పెదిమెలు ఉండును. **2.** adj. ఈ జాతికి చెందిన నల్లని రంగుగల, (*n ~ minstrels*, నీగ్రోజాతి పాటలు పాడునట్టి, వారి నృత్యములు సలుపునట్టి నీగ్రో వేషమువారు లేదా ఆవేషధారణచేసిన ఇతరులు); నీగ్రోలు ఆక్రమించిన, నీగ్రోలకు సంబంధించిన, నల్లని లేదా కాటుకవలుపైన; (*n~ ant, bat, monkey*, చీమ, గబ్బిలము, కోతి జాతులలోని చీకటి నలుపురంగుకలవి). **3.** *n~-head*, కారముగాఉండు నల్ల పొగాకు, నాసిరకపు ఇండియా రబ్బరు. **negrOID** a. & n., **negroidAL** a., **negroPHIL** a. & n., **negrophilISM** n., **negroPHOBIA** n.

Negus¹, n. Abyssinia రాజు(స్వదేశీయుడు).

negus², n. వేడియైన తీపిమద్యము లేదా నీరు. [Col. F. *N~*, d. 1732].

neigh, v.i., & n. గుర్రమువలె సకిలించు.

neighbour, n., & v.t. & i. **1.** పొరుగువాడు, ప్రక్కఇంటిలో ఉండువాడు, లేదా దగ్గర ఒకేవీధిలో, ఒకేగ్రామములో, జిల్లాలో, లేదా పొరుగుదేశములో నివసించువాడు; (*my ~ Jones*, మా పొరుగువాడు Jones; *are next - door ~s*, ఇరుగుపొరుగున ఉండు వారము; *his nearest ~ is 12 miles off*, ఆతనికి మిక్కిలి సమీపములో నివసించువాడు పండ్రెండు మైళ్ళ దూరములో ఉన్నాడు; *our ~s across the Channel*, ఛానలు (సన్నని సముద్రము) కావల ఉండునట్టి మన మిత్రులు — ముఖ్యముగా ఈ సమీపవాసులు మనతో స్నేహముగా ఉండవలెను; (*good, bad, ~s*, మంచి లేదా చెడ్డ పొరుగువారు. ~**LY**¹ a., ~**liNESS** n.), అవలివారి స్నేహమునకు హక్కు గలవారు; (*duty to* one's ~, తన పొరుగువారియెడ తన ధర్మము లేదా విధి) తన ప్రక్కనున్న మానవుడు లేదా ఒక వ్యక్తి వ్యవధానముతో ఉండువాడు; (*my ~ at dinner*, భోజన సందర్భమున నాకు ప్రక్కన కూర్చున్నవాడు; *falling tree brought down its ~*, చెట్టు పడిపోవుచు తన ప్రక్కచెట్టునుకూడ క్రిందకుకూల్చినది); (arttrib.) ~ing, ~**LESS** a., ~**SHIP** n. **2.** vb. అనుకొనియుండు, సమీపములోనుండు, border *upon*, (chiefly now in ~ING² a. సమీపమందలి).

neighboured, a. ఇరుగుపొరుగుగల, ఒక ప్రత్యేక పరిసరములుగల; (*ill ~*, చెడ్డ పొరుగుగల; *a beautifully ~ town*, మంచి శోభా సదివాసులుగల లేదా మంచి పరిసరములుగల పట్టణము).

neighbourhood, n. ఇరుగుపొరుగు జనుల, (స్నేహ) భావము లేదా నడవడి, (usu. *good ~*, మంచి పొరుగు), సన్నిహితత్వము, సామీప్యము; (*in the ~ of £ 100* about, సుమారు నూరు పౌండ్లు): సమీపములోకాని ఒకే జిల్లాలోకాని ఉండువారు.

neither, adv., conj., a., & pron. **1.** adv. ఒక పనియును గాని, ఉపవాక్యమును గాని ప్రవేశపెట్టును; దానికిని, ఇంకొకదాని పను) '*nor*' అను పదముతో అన్వయించు ఉపవాక్యము నకును రెండింటికిని వ్యతిరేకార్థము కల్పించు వాక్యవిన్యాసము. ఇదియును కాదు, ఏ పరిస్థితి లోనూ కాదు, (*~ knowing nor caring*, ఎరుగను ఎరుగకుండ, లక్ష్యమును చేయకుండ; *~ you nor I know*, నీవుకాని, నేనుకాని ఎరుగము; *~ he nor I know*, అతడుకాని నేనుకాని ఎరుగము; *~ I nor he knows*, నేనుకాని ఆతడుకాని ఎరుగము; also often vulg., *~ he nor she know*, ఆతడుకాని ఆమెకాని ఎరుగరు; *~ does cowardice ensure nor courage preclude defeat*, పిరికితనముపలన విధిగా పరాజయము రూఢమని కాదు, ధైర్యము పరాజయమును వారించు నని కాదు; *~* HERE *nor there*, ఇక్కడ కాదు అక్కడకాదు); (colloq. ఇంతకు పూర్వము చెప్పబడిన వ్యతిరేకార్థకమును బల పరచుటకై వాక్యము చివర వాడబడును). ఇతరులకంటె ఎక్కువ అను భావము వచ్చును, (*I don't know that ~*, నేనుకూడ ఇతరులను మించి దానిని ఎరుగను); (in apodosis after negative protasis, వ్యతిరేకార్థక చేదర్థక వాక్యముతో వచ్చు నిశ్చయార్థక వాక్యము) not either, నేనుకూడ అను భావము వచ్చును (*if you do not go, ~ shall I*, నువ్వు వెళ్ళకపోయిన నేనుకూడ వెళ్ళను); (bibl.) not even, అట్లా అయినప్పటికి (*but ~ so did their witness agree*, ఆ విధముగ అయి నప్పటికి వారి సాక్షులు ఏకీభవింపలేదు). **2.** conj. (arch.). Nor, nor yet. (*I know not, ~ can I guess*, నేనా విషయమును ఎరుగను, దానిని నేను ఊహించుట కూడ చేయలేను). **3.** adj & pron రెండింటిలో ఒక్కటియు కాదు, ఇది కాని అదికాని కాదు, (*~ accusation*, *~ of the accusations, is true*, ఈ రెండు ఆరోపణలును అసత్యము, ఈ రెండు ఆరోపణలలో ఏ ఒక్కటియు నిజము కాదు; *~ of them knows*, ఆ ఇద్దరిలో ఒక్కరును ఎరుగరు); (loosely) none of any number of specified things, చెప్పబడిన మొత్తములోని అంశములలో ఒక్కటికూడ కాదు.

nek, n. (S.-Afr.). =COL. [Du., =NECK¹]

nekton, n. (biol.). సముద్రము యొక్క వేర్వేరు లోతులలోను, సరస్సులలోను ధారా ళముగ ఈదునట్టి జీవజంతువులకు వర్తించు సముదాయవాచకపదము. [Gk]

nelly, n. పెద్ద సముద్రపు పక్షులజాతి.

nemat(o)-, comb. form of Gk *nema -atos* thread, దారము; *~ ocyst*, దారపు చుట్ట వంటి జీవాణువు; jelly చేప దేహములో దారపు చుట్టవలె ఉండు భాగము. దానిని తొడిగించిన కొండెమువలె కుట్టుటకు ఉపయో గించును దారమువలె ఉండెడి వానపాము.

Nemesis, n. శిక్షా దేవత, శిక్షా రూపమున నున్న న్యాయము, ఈ భావమును కల్పించు నట్టి పతనము.

nemine, abl. of L *nemo* ఎవరును లేదు; *~ contradicente* or *dissentiente*: (abbr.) *nem. con.* or *diss.*, ఏకగ్రీవముగా (కాదు అని ఒక్కరును అనకుండ), వ్యతిరేకమైన వోటు లేకుండ. [L]

nemo me impune lacessit, sent. నాపై దాడి సల్పినవాడెవ్వడును గూడ శిక్ష తప్పించు కొనజాలడు. [L]

nenuphar, n. అల్లిపువ్వుగల కలువ.

neo-, comb. form of Gk *neos* new, used as living pref. to adjj. & nn., & adding the notions *new* (క్రొత్త), *modern* (ఆధునిక), *later* (తరువాతికాలపు), *recast* (పునః నిర్మింపబడిన), *lately found* (క్రొత్తగ కనుగొనబడిన) or *invented* (కనుగొనబడిన) (*~-Catholic*, నూతన catholic మతము; *~-paganism*, నూతనమగు క్రైస్తవేతర మతము; *~-Cambrian*, geol., తరువాతి కాలపు Cambrian యుగమునకు చెంది యున్న; *~-classic(ism)*, నూతనమగు ప్రామాణిక సారస్వత తత్త్వము; *~-Hellenism*, గ్రీకు ఆదర్శముల పునరుద్ధరణ; *~-Malthusianism*, గర్భధారణను నిరోధించు

నట్టి సాధనములు; ~-*Platonism*, ప్లేటో౯ తత్త్వజ్ఞుని (మూడవశతాబ్ది) భావములు, ప్రాగ్దేశీయుల యిందలి భక్తి భావనలు — వీని సమ్మేళనము; *neodoxy*, నూతనభావములు, దృక్పథములు; *neontology*, ప్రస్తుతము జీవించియున్న జంతువుల పరిశీలన, విమర్శనము; ~*zoic*,geol.,భూగర్భ చరిత్రయొక్క తరువాతి యుగమునకు సంబంధించిన, ప్రాచీన దశకు అనంతరదశ.

neolithic, a. క్రొత్త రాతియుగము, నూతన శిలాయుగమునకు సంబంధించిన (ఈ కాలమున చక్కగ నూరి మెరుగుపెట్టబడిన రాతి ఆయుధములు, పనిముట్లు వాడబడెడివి.)

neologian, a. & n. 1. ధార్మిక విషయములలో నూతనములును, హేయబద్ధములును, అగు భావములకు సంబంధించిన. 2.n. ధార్మిక విషయములలో నూతన సహేతుక భావములను అంగీకరించువాడు.

neolog|ism, neolog|y, nn. నూతన పదముల సృష్టించి వాడుట, నూతనముగ సృష్టింపబడిన పదము; ధార్మిక విషయములలో నూతనములును, హేతుబద్ధములును అగు భావములను అంగీకరించుట లేదా తత్సంబంధమగు లక్షణము. ~IST(1) n., ~IZE(2) v.i.

neon, n. (chem.). వాతావరణము నందుండెడి జడమైన వాయురూపమగు ఒక మూలపదార్థము, కాంతిగల్గిన గుర్తులు సిద్ధముచేయుటకుపయోగించునట్టిది (~ *lights*), పూర్తిగా మూయబడి తక్కువ వాయుపీడనముకల్గి దీనిద్వారా విద్యుచ్ఛక్తి ప్రవేశించినప్పుడు రంగుగల కాంతినిచ్చును.

neophron, n. ఈజిప్టు దేశపు తెల్లని రాబందు, ఆ జాతికి సంబంధించిన పక్షులు (రాబందుగ మార్చబడిన ఈ పేరుగల ఒక మనుష్యుని గూర్చి పురాణగాథలు పేర్కొనుచున్నవి).

neophyte, n. అనాదికాలపు క్రైస్తవులు, రోమను కాథలిక్కులలో క్రొత్తగ మతమును స్వీకరించినవాడు; క్రొత్తగ దీక్షపొందిన ఒక రోమను కాథలిక్కు ఫాదరీ; మతసంఘములలో క్రొత్తగ చేరినవాడు; ప్రారంభదశలోని వాడు, క్రొత్తవాడు, అనుభవము లేనివాడు.

neoteric, a. ఇటీవలి, క్రొత్తగ ఆవిర్భవించిన, ఆధునిక.

neotropical, a. ఉష్ణమండలములు, దక్షిణ అమెరికాలలో కానవచ్చెడి.

nepenthe(s), n. దుఃఖమును మరపించునట్టి ఒక ఓషధి, (poet.) కుండ లేదా జాడీ ఆకారపు ఆకులుగల ఒక మొక్క, pitcher-plant.

nephew, n. సోదరుడు లేదా సోదరి కుమారుడు.

nephology, n. మేఘములకు సంబంధించిన పరిశీలన, విజ్ఞానము.

nephritic, a. మూత్రపిండములకు సంబంధించిన, మూత్రపిండములలోని.

nephritis, n. మూత్రపిండములు వాచుట.

nephr|(o)-, comb. form of Gk *nephros* kidney, as ~ *ectomy*, మూత్రపిండమును కత్తిరించుట. ~oLOGY, ~oTOMY, మూత్రపిండశాస్త్రము.

ne plus ultra, n. పురోగమనమునకు నిరోధము, దాటుటకు వీలుకాని అవరోధము; మనము చేరిన, చేరగల ప్రదేశమునకు తుది పరిమితి లేదా అవధి; మిక్కిలి ఉన్నతమైన ప్రదేశము, అత్యున్నతస్థానము. [L., = ఈ ప్రదేశమును దాటిపోకూడదు, Pillars of Hercules మీద ఉన్నట్లు భావింపబడు ఒక శాసనము].

nepot|ism, n. ఆశ్రిత పక్షపాతము, అధికారములో ఉండునాతడు తన బంధువులయెడ చూపు అమిత పక్షపాతము, (పోపు మతాధికారి అక్రమ సంతానమును ఆయన nephews అని వర్ణించెడివారు. వారిపట్ల ఆయన చూపుచుండిన పక్షపాతమును ~ అనెడివారు. ఈ పదము వాడుకలోనికి వచ్చుటకిది కారణము).

Neptune, n. 1. సముద్రాధిష్ఠాన దేవత (~'s *cup*, ఒక విధమగు పగడపురాయి).2. సూర్య కుటుంబములో మిక్కిలి దూరమునయున్న ఒక గ్రహము, వరుణగ్రహము.

Neptunian, a. & n. (Geol.) నీటి చర్యవలన కల్గిన; (person) కొన్ని రాళ్లు నీటిచర్యచే ఉద్భవించినవని వాదించువాడు. NeptunIST (2) n. (opp. *Vulcanist*), వరుణగ్రహ సంబంధమైన.

neptunium, n. Uranium పరమాణువులు bombarding neutron లను లోనికి ఇముడ్చుకొని plutonium పరమాణువులుగ మారునప్పుడు పర్చడు అస్థిరమగు మూలపదార్థము.

nereid, n. జలదేవత; (zool.) పొడమైన నీటి పురుగు లేదా జెర్రి.

nero antico, n.రోము శిథిలములలో కానవచ్చునట్టి ఒక విధమగు నల్లని శిల. [It.]

neroli, n. నారింజ పువ్వులనుండి గ్రహింపబడు ఒక ముఖ్యమగు తైలము, ఇది సువాసన ద్రవ్యముల సిద్ధము చేయుటలో వాడబడును.

Neronian, a. రోమను చక్రవర్తియగు Nero లేదా ఆయన కాలమునకు సంబంధించినట్లుగ ఉన్న, క్రూరమైన, నీతినియమములు లేని, దుష్పరిపాలనతో కూడిన.

nervate, a. (bot.). ఈనెలుగల. **nervATION** n.

nerve, n., & v.t. 1. స్నాయుతంతువు, నరము, నాడి, (now poet., *strain every* ~, సర్వవిధముల కృషిచేయు; also in pl. fig., *good laws are the ~s of a State*, మంచి శాసనములు రాజ్యమునకు ఆయువుపట్లు). 2. ఉత్సాహము, శక్తి, దృఢస్థితి. 3. (bot.). ఈనె, ముఖ్యముగ ఆకుమొక్క నడిమి ఈనె. 4. (anat.). నాడి, లేదా నాడుల చుట్ట. ఇవి మెదడును లేదా వెన్నెముకను కలుపుచు ఇంద్రియానుభూతులను కదలికను అందించును. లేదా నరముల కూడలినుండి దేహమందలి ఇతర భాగములకు కూడ భావస్ఫురణముల నందజేయును. 5. pl. భౌతిక స్ఫురణముల గ్రహించుటకు అనుకూలమైన దేహస్థితి, మెదడుకును దేహమందలి యితర భాగములకును నడుమ అన్యోన్య వర్తనము, వీనిలో విషమస్థితి; అత్యధికమగు సుకుమారత, నరముల దౌర్బల్యము; (*does not know what ~s are*, ఉద్రిక్తత చెందని స్వభావము; *a fit of ~s*, ఉద్రిక్తస్థితి; *get on* one's *~s*, చికాకుకల్గించు; *has iron ~s, ~s of steel*, etc., సులభముగా భయపడడు, మనోధైర్యమును గోల్పోవడు, ఉక్కునరములు కలవాడు; WAR[1] *of ~s*, ధైర్యము నిర్భీకతల విషయమున ఒకరికొకరితో పోటీ). 6. నరముల గట్టితనము. 7. ప్రమాదకాలమున కంగారుపడకుండ ఉండుట, ధైర్యము, ఆత్మవిశ్వాసము; (*lose* one's ~, పిరికితనము పొందుట, మనోదార్ఢ్యమును కోల్పోవుట), మొండి సాహసము, పొగరుబోతుదనము. 8. ~ *centre*, చాల సన్నిహితముగ కలిసికొనియున్న నాడీసంధి కణముల సముదాయము; ~ *knot*, నాడీసంధి, నరముల ముడి. (-)nervED[2] a., nervo- comb. form. 9. v.t. బలము,శక్తి, ధైర్యమునిచ్చు; ప్రమాదము, బాధలను ఎదుర్కొనుటకు తన శక్తులను కూడగట్టుకొను.

nerveless, a. జడమైన, చలనములేని, శక్తి, ఉత్సాహములేని, పేలవమైన; (of style

ప్రధిమలేని, కేంద్రీకరణములేని; (bot., entom.) ఈనెలులేని; (anat., zool.) నరములు లేని. ~LY[2] adv., ~NESS n.

nervine, a. & n. (med.). నరముల జబ్బులను తగ్గించునట్టి.

nervous, a. బలముగల, దార్ఢ్యముగల, (arch.); (of literary style) పటిష్ఠమైన, మంచి బంధముగల; సూక్ష్మతగల; బలముగల, నరములకు సంబంధించిన; (~ *system*, నాడీ వ్యవస్థ); నరములు, నరముల కూడలులకు సంబంధించిన, నరములపై ప్రభావము చూపు చికాకుపడిన, సున్నితమైన నరములు గల; సులభముగ ఉద్రేకముచెందు, ఉద్రిక్తత చెందియున్న, సులభముగ కంగారుపడునట్టి, పిరికితనముగల. ~LY[2] adv., ~NESS n.

nervure, n. కీటకముల రెక్కలచుట్టును ఉండు నట్టి గొట్టములలో ఒకటి; రక్తనాళము; ఆకులలోని ప్రధానమగు ఈనె.

nervy, a. దార్ఢ్యముగల, బలముగల (poet.); (sl.) ఉద్రిక్తతచెందని, ఆత్మవిశ్వాసముగల, పొగరుబోతుతనముగల; విదలించుకొను లక్షణముగల, ధైర్యమును కోల్పోయిన; (sl.) నరములకు బాధకల్గించు.

nescience, n. తెలియకపోవుట, ఒక అంశమునుగూర్చిన జ్ఞానము లేకపోవుట; అవిద్య.

nescient, a. & n. అజ్ఞానభరితమగు, భగవంతుని ఉనికినిగూర్చి అవిశ్వాసము గలవాడు, నాస్తికుడైన.

ness, n. సముద్రములోనికి చొచ్చుకొనిఉన్న ఉన్నత భూమి, అగ్రము.

-ness, suf. విశేషణములు మున్నగువానికి చేర్చబడునట్టి పదము: (*bitter*~, చేదుతనము); participles (*loving*~, ప్రేమ కల్గియుండుట; *tired*~, అలసియుండుట); (*tongue-tied*~, నోటమాట రాకుండుట), & adj.phrr. (*up-to-date*~, ఆధునికతత్వము లేదా లక్షణము కలిగియుండుట); ఈవిధముగ 'ness' అను పదము, దశ, స్థితి అను నర్థములలో నామవాచకముల సృష్టించుటకు ఉపయోగపడును.

nest, n., & v.t. & i. 1. *గూడు*, తాను నిర్మించినది లేదా ఎన్నుకొన్నది; ఇచ్చట పక్షి తన గ్రుడ్లనుపెట్టి, పిల్లలను జాగ్రత్త పెట్టుకొనును; (*it's an ill bird that fouls its own* ~, తన గూడును తాను పాడుచేసుకొను తెలివితక్కువ పక్షి, ఎవరునుకూడ తమ స్వంత ఇంటినిగూర్చి చెడ్డగ ప్రసంగించరాదు అనుట; FEATHER[2] one's ~, తన నివాసమునకు సౌకర్యములను చేకూర్చుకొనుట); జంతువులు, పురుగులు నివాసముగఉండు ప్రదేశము, ప్రసవించునట్టి, గ్రుడ్లుపెట్టునట్టి ప్రదేశము; సౌఖ్యము ఏకాంతము అయిన ప్రదేశము; నివసించు, విశ్రాంతితీసికొను ప్రదేశము, వస్తువులు దాచుకొను ప్రదేశము; దొంగల మకాము, దుర్మార్గులు వర్ధిల్లు స్థానము; చెడ్డప్రాణుల మంద, గుంపు, సమూహము, జమయగు స్థానము; బల్లయందలి సొరుగు; ~*-egg*, నిజమైన లేదా కృత్రిమమైన గ్రుడ్డు. దీనిని గూటిలో దిగవిడచి ఇతర కోడిపెట్టను అచ్చట గ్రుడ్లుపెట్టునట్లు ఆకర్షించుదురు; దాచియుంచిన ధనము లేదా మూలద్రవ్యముగ వాడు ధనము. ~FUL (2) n., ~LIKE a. 2. vb. ఒక నిర్ణీత స్థలములో గూటిని వెలకొల్పు, గూటిని నిర్మించుకొను, గూటిలోవలె స్థిరముగ నెలకొనియుండు; ఒకదానిలో ఒకటి అమర్చియుండు, గూళ్లను గ్రుడ్లను సంగ్రహించు.

nestle, v.i. & t. స్థిరపడు, సర్దుకొను; ఒక ప్రదేశమందుకాని, ఒకరిప్రక్కనకాని ప్రేమతో ఇరుకుకొను; ఆకులు, దుప్పట్లు, కుర్చీ మొదలైనవానిలోకాని సుఖముగా సర్దుకొను; సగము దాగుకొని లేదా ప్రక్కలో మునిగి పోయియుండు, (తల, ముఖము, భుజములు) పరొకరి దేహములోనికి చొప్పించి ప్రేమతో సుఖముగఉండు, కౌగలించుకొనియుండు.

nestling, n. గూటినివిడచి బయటకు పోజాలని పక్షిపిల్ల.

Nestor, n. వృద్ధుడు వివేకవంతుడు అయిన వాడు. ఒక సంఘములోకెల్ల పెద్ద (హోమరుకవి వ్రాసిన ఇలియడ్ కావ్యములో ఒక పాత్ర పేరు).

Nestorian, a. & n. క్రీ. శ. 428 ప్రాంతములో కాన్‌స్టాంటినోపులు నగరములో జీవించిన Nestorius అను కులపతి సిద్ధాంతములను అంగీకరించువాడు, ఈ కులపతి ఏసుక్రీస్తుకు వేరువేరు మానవ స్వరూపమును, దేవస్వరూపమును ఉండినట్లు ఒక సిద్ధాంతము కావించెను. ~ISM(3) n.

net[1], n, & v.t. & i. 1. *త్రాడు* దారము, త్రాళ్లు, వెంద్రుకలు మొదలైనవానితో అల్లిన వల, చేపలను పట్టుటకై ఉపయోగించునట్టి సాధనము; (ఈ వలలో భేదములు) పండ్లు, వెంద్రుకలు మొదలగు వానిని దాచిపెట్టి కాపాడి తీసికొనిపోవుటకును (*tennis, cricket* మొదలైన ఆటలలోను) ఉపయోగించునది; నైతికము లేదా మానసికమగు వలలో చిక్కించుట; సాలెగూడు, చిన్నచిన్న గూళ్లుగా ఏర్పరుచుట; ~ *work*, వల ఆకారముగాఉన్న అల్లిక; ~*ball*, ఇది బాలికల ఆట. ఇందు ఆటగత్తెలు బంతిని పైకి ఎగురవేసినప్పుడు అది ఒక స్తంభమునకు కట్టబడిన వలసంచియందు పడవలెను; అయోమార్గములు, నదులు, కాలువలు మొ. వాని సంకీర్ణపు ఏర్పాటు, ఒకదాని నొకటి అంటుచు, దాటుచు వలవలె నుండును; broadcasting (శబ్దవ్యాపనము కావించు) కేంద్రముల సమూహము. ఇది ఒండొంటితో సంబంధము కల్గియున్న కారణమున, ఒక సందేశమును ఒకే పర్యాయము వాతావరణములోనికి పంపగలవు; ~FUL (2) n, ఒక వల నిండునట్టి వస్తువులు. 2. vb. మూసియుంచు, నిర్బంధించు, పట్టుకొను (వలలతో), నదిలో వలలతో చేపలుపట్టు, నదిలో వలలను పన్ను, వలలు అల్లు, పర్సులు (చిన్న సంచులు) చిక్కములు మొదలైనవి అల్లు, వలవంటి నమోనాను కల్పించు, వలలోని రంధ్రములు సరిహద్దుల గీతలు మొదలైనవి సిద్ధముచేయు.

net[2], a., & v.t. 1. నికరమైనది, మినహాయింపు లేని, మినహాయింపులు పోయిన తర్వాత మిగిలినది, (~ *profit*, నికరపు లాభము, ఆ వ్యాపారము, వ్యాపారమునకు సంబంధించిన ఖర్చులు తీసివేసిన పిమ్మట మిగులునది, GROSS, స్థూలలాభమునకు వ్యతిరేకము. ~ *price*, అసలు ఖరీదు, దీనినుండి వ్యాపారస్థులకు కూడ ఎట్టి కమీషను ఇవ్వబడదు; *nominal, publisher's, price*, ప్రకటనకర్త ఖర్చులు కలుపుకొని సూచించిన ధర అనునది net price కు విరుద్ధము. 2. నిజమైన లాభమును పొందు, నికరలాభము గడించు.

ne temere, n. 1907 వ సంవత్సరమున పోపు మఠాధికారిచే జారిచేయబడిన ఆజ్ఞ ప్రకారము Roman Catholic క్రైస్తవులకును, తదితరులకును వివాహములు సాధారణముగ చెల్లవు. ఒక Roman Catholic Bishop కాని ఆయన ప్రతినిధికాని ఈ వివాహముల జరిపించినప్పుడే అవి సక్రమముగ పరిగణింపబడును. [L]

nether, a. (arch. or joc.). Lower (~ *lip* or *jaw*, క్రింది పెదవి లేదా దౌడ; ~ *garments* etc. దిగువభాగపు దుస్తులు, పంట్లాము; ~ *man* or *person*, కాళ్ళు మొదలైనవి; ~ *millstone*, కఠినహృదయమునకు ఉప

మానము మొ.; ~ *world*, తరుచుగభూమి అను అర్థములో వాడబడును, నరకము అని కూడ అర్థము; also ~ *regions*, దిగువ భాగములు). ~MOST a.

Netherlander, n., **Netherlandish,** a., Netherlands నివాసి.

netsuke, n. గుండీవలె చెక్కబడిన ఒక ఆభరణము, దీనిని జపానువారు ధరింతురు. [Jap.]

netting, n. ఇది క్రియార్థకములో వాడబడును; వలగ చేయబడిన త్రాడు, దారము; తీగె, వేరువేరు పనులకై ఉపయోగింపబడు వల సాధనము.

nettle, n., & v.t. 1. దురదగొండిజాతి మొక్క. ఇందులో కొన్ని పెద్దవి కొన్నిచిన్నవి ఉండును. ఇవి పనికిరాని నేలలలో విస్తారముగ పెరుగును. దీనిపైనుండు కేసరములు కుట్టినట్లును, దురదకల్గించునట్లును ఉండును; ~ తో పోలిన ఇతర మొక్కలుకూడ ఉండును, వానిలో DEAD-~ఒకటి; GRASP *the* ~, దురదగొండి మొక్కను తాకుము; ~*-rash*, దురదగొండి మొక్కను ముట్టుకొనినప్పుడు దేహముపై లేచునట్టి దద్దుర్లు. 2. v.t. దురదగొండి మొక్కతోకొట్టు, (ఒక శిక్ష) get one*self* stung with ~s, దురదగొండి మొక్కను తాకించుకొని బాధకు లోనగు; విసుగు కల్గించు, కోపము తెప్పించు, చికాకు కల్గించు.

neum(e), n. (mus.). ఒక అక్షర కాలములో పలికింపవలసిన స్వరములను సూచించు గుర్తు.

neural, a నరములకు సంబంధించిన, నరముల కేంద్రమందలి కూడలికి సంబంధించిన.

neuration, n. నాళముల విభాగము, ఆకులు మొ.వానిలో ఈనెల విన్యాసము, అమరిక.

neur|(o)-, comb. form of Gk *neuron* nerve, నరము; ~*algia*, నరములు ప్రభావితమగుట, రోగగ్రస్తమగుట. దీనిచే తరచుగ తలపైనను, ముఖముపైనను అగిఅగి తీవ్రమగు బాధ కల్గును; ~*algic* a.; ~*asthenia*, నరముల దౌర్బల్యము; ~*asthenic* a.; ~*-ectomy*, నరములు తెగుట,కత్తిరించుట; ~*-ine*, నాడీ కణజాలము; ~ITIS n.; ~*o*-LOGY, నాడీశాస్త్రము; ~*olog*IST, నాడీ శాస్త్రజ్ఞుడు; ~*olog*ICAL, ~*o-muscular*, నరములకు కండరములకు సంబంధించిన; ~*opath*, మిక్కిలి సున్నితమైన నరములుగల లేదా నరముల జబ్బుచే బాధపడు వ్యక్తి; ~*-opath*IC a., ~*opatho*LOGY, ~*opath*Y[1], ~*opathist*, నరముల వ్యాధుల నివారణలో నిపుణుడు; ~*ophysiology*, నాడీ విధానమునకు సంబంధించిన జీవశాస్త్రము; ~*o.psychic*, నరములు, మానసికములు అగు ధర్మములు; ~*opterous*, of the *Neuroptera*, ఒకజాతి కీటకములు. నాలుగు పల్చని రెక్కలు గల్గినవి. ఈ రెక్కలు చిల్లులుచిల్లులుగ నుండును; ~*otomy*, నరములను కోసి తాత్కాలికముగ ఇంద్రియ జ్ఞానమును లుప్తము కావించుట; ~*ypnology*, సమ్మోహన శాస్త్రము (science of hypnotism).

neuroma, n. (pl. ~*ta*). నాడులు లేదా నాడీ కణజాలముమీద కణితి.

neurosis, n (pl. ~*-oses*). నాడీరుగ్మత, నాడీ విధానములోని అవ్యవస్థలవలన కలుగు మనో వైకల్యము, నరముల నిర్మాణములో అవ్యవస్థవలన వాని ధర్మములు తారుమారగుట, మానసిక కార్యకలాపములకు పూర్వమే మెదడులోని నరముల కణములలో మార్పు.

neurotic, a. & n. నాడీ విధానమును ప్రభావితము కావించు (ఓషధి); నాడీ అవ్యవస్థకు గురిఅయిన (వ్యక్తి), అసాధారణమగు ఇంద్రియ జ్ఞానమునకు సంబంధించిన.

neuter, a. & n. 1. (Gram.) పుంలింగముకాని స్త్రీలింగముకాని కానిది, నపుంసకము, (cf. EPICENE, COMMON[1], (of verb) అకర్మకము, ఏపక్షమునకు చెందని, యుద్ధములోకాని, వాదములోకాని, అభిప్రాయములోకాని, ఒక పక్షములోకాని, మరొక పక్షములోకాని చేరనట్టి; (*stand* ~, మధ్యస్థముగ ఉండు, తాను మధ్యస్థముగ నున్నట్లు ప్రకటించు; (bot.) పూవులలో స్త్రీ పురుష లక్షణము లేవియులేని, లింగభేదములేని, లైంగికముగ అభివృద్ధి చెందని, వంధ్యాత్వముగల. 2. n. ~ noun, నపుంసక నామవాచకము, విశేషణము, క్రియ, లింగము మధ్యస్థముగ ఉన్న వ్యక్తి లైంగికముగ అభివృద్ధి పొందనట్టి ఆడుకీటకము, ముఖ్యముగ తేనెటీగ, చీమ; వృషణములు తీసివేయబడిన జంతువు.

neutral, a. & n. 1. తటస్థమైన, అన్యోన్యము యుద్ధము చేయుచున్న రెండు రాజ్యములలో ఏ ఒక్కదానికి సహాయముచేయని, ఈ రెండు రాజ్యములకు దూరముగనున్న పక్షమునకు చెందిన, యుద్ధచర్యలనుండి ప్రత్యక్షముగగాని పరోక్షముగగాని విరమించిన; అట్లు చేయబడిన భేదాభిప్రాయములలోను, వాదములలోను, ఏ ఒక్క పక్షములోను చేరని, నిర్లక్ష్యబుద్ధిగల, పక్షపాతములేని. 2. ప్రత్యేకమగు గుర్తులు కాని, రంగుకాని లేనట్టి, స్పష్టముకాని, సందిగ్ధమైన, నిర్ణీతముకాని, (~ *tint*, బూడిదరంగు లేదా పలకరంగు; ~**-tintED**[2] a., బూడిద రంగుకల, lit.& fig.). 3. (Chem.) క్షారము, ఆమ్లము ఈ రెండింటిలో ఏ ఒక్కటియుకాని; (electr.) ధనవిద్యుత్తు, ఋణవిద్యుత్తు కాని; (entom., bot.) లైంగికముగ వికాసముపొందని, లింగభేదములేని; తాటస్థ్యము, నిష్పాక్షికత్వము; **neutralITY** n., ~LY[2] adv., నిష్పాక్షికముగ 4.n. ఒక రాజ్యము లేదా పౌరుడు; మధ్యస్థముగ ఉన్న ఒక రాజ్యమునందలి పౌరుడు లేదా పాలితుడు. 5. చోదకశక్తి సహాయములేని gear mechanism లోనిభాగముల స్థితి, చలనశక్తిలేని.

neutraliz|e, -is|e, v.t. ఒక శక్తికి విరుగుడు ఉత్పాదించు, విరుద్ధమగు శక్తి లేదా ఫలితము వలన నిరర్థకము కావించు, ఒక ప్రదేశము రణరంగము కాకుండ మినహాయింపుఇచ్చు లేదా బహిష్కరించు. ~ATION n.

neutron, n. ప్రోటాన్కు సమాన ద్రవ్య పరిమాణము కలిగి విద్యుదావేశములేని తటస్థ విద్యుత్కణము, బహుశః దీనిలో ఎలక్ట్రాను, ప్రోటానులు రెండును బాగుగా మిళితమై యుండవచ్చును.

neve, n. హిమానీనదము ప్రారంభదశలో నుండు నూకవలెనున్న మంచుతుంపులు. ఈ తుంపులు ఘనీభవించి ఇంకను గట్టి మంచు గడ్డగా మారియుండవు. [F]

never, adv. ఏకాలమందునుకూడ, ఏ సందర్భములోనుకూడ, ఎప్పుడుకూడ; (often ~ *before, since, after, yet*; also repeated for emphasis; NOW *or* ~, ఇప్పుడుతప్పిన ఎప్పుడును కాదు; ఇంతకుముందెప్పుడును, అప్పటినుండి ఎప్పుడు, దాని తరువాత ఎప్పుడు, ఇంతవరకు ఎప్పుడు జరుగలేదు; ఎప్పుడును ఇట్టి అంశము సంభవింపదను విషయమును తెల్పుటకై ప్రయోగములు కావింపబడును; ~ *is a long word* or *day*, ఒక మాట ఒకదినము శాశ్వతముగాఉండవుఅనుట, తొందరపడి త్యజించుట, నిరుత్సాహము చెందుట, ఒక సంఘటన ముందు జరుగదని నిరాశచెందుటను గూర్చిన వ్యాఖ్యానము; *it is* ~ *too late to mend*, సంస్కరణమెల్లప్పుడును సాధ్యమే); (colloq. ఆశ్చర్యమును కాని, అవిశ్వాసమును గాని ప్రకటించుటకై

ఈ పదము నిత్యవ్యవహారము నందు వాడబడును), surely not, you do not mean it, (*you ~ left the key in the lock!;'He ate the whole turkey'-'Never!'; I ~ did!, Well, I ~!*, i.e heard of such a thing, etc.), ఇట్టి సందర్భములలో కూడ '*never*' అను పదము ప్రయోగింపబడును, ఎంతమాత్రమును కాదు; (~ *fear*; ~ *mind*, ఎంతమాత్రము దిగులుచెందకుము); ~ *a*, not a, no — at all, ఎంతమాత్రమును కాదు; ~ *a one*, none; (in condit. clauses) ~ *so*, to unlimited extent, ever so; (with compar.) ~ *the*, none the; (with particles etc.) ~*-enough-to-be-regretted*, ~ *to-be-forgotten*; ~*-ceasing*, *-dying*, *-ending*, *-fading*, *-failing*; ~*-more*, ఇట్టి పదసంబంధములలో 'never' అను పదము వాడబడును; (మనము విచారింపవలసినంతగ విచారింపని, ఎన్నటికి మరువరాని, ఎన్నడును చెడిపోవని మున్నగు అర్థములలో) ~*theless* adv. & conj., అట్లు యునప్పటికి, for all that, అంత చేసినప్పటికి, notwithstanding, అట్లైనప్పటికి.

new[1], a. **1.** క్రొత్త, నూతనమైన, నవ్యమైన, ఇంతకుపూర్వము ఉండని, ఇప్పుడు క్రొత్తగ చేయబడిన, సృష్టిలోనికి తేబడిన, సృష్టింపబడిన; ప్రవేశపెట్టబడిన, తెలియవచ్చిన, వినవచ్చిన, అనుభవింపబడిన లేక కనుగొనబడిన, (*New* TESTAMENT, బైబిలుగ్రంథము); పరిచితముకాని. **2.** పునఃప్రారంభింపబడిన, తాజాయైన, ఇంకను అదనమైన; భిన్నమైన, మార్పుచెందిన, (*a ~ morality*, క్రొత్త నైతికవర్తనము; ~ *man*, క్రొత్తమానవుడు, theol., క్రైస్తవమతములోనికి క్రొత్తగా మార్చబడినవాడు; *put on the ~ man*, మత పరివర్తనముచేత గాక ప్రవర్తనముచే క్రొత్తదనము చూపుము అనుట; *a ~ fashion*, క్రొత్తపద్ధతి; fashionED[2] a., *my ~ tailor*; *lead a ~ life*, క్రొత్త జీవితమును గడపుట; ~ STYLE, నవ్యరీతి; *turn over a ~* LEAF, ఒక నూతనాధ్యాయమును ప్రారంభించు, ప్రాతత్రోవలను విడిచెను అనుట). **3.** (With *the*, as distinctive epithet, ఇంతకుముందు లేనిది అనుట) later, తరువాత వచ్చునట్టి; modern, ఆధునిక; ~fangled, క్రొత్తగ సిద్ధముచేయబడిన, (*the ~* LEARNING, నూతన విజ్ఞానము, ~MODEL, COMEDY, క్రొత్తి నమూనా, క్రొత్తతరహా సుఖాంత నాటకము; *the ~ diplomacy*, క్రొత్త రాజనీతి; ~ *journalism, theology*, పత్రికారచన, ధార్మికతత్వము మొదలైనవానిలో క్రొత్తపద్ధతి, మార్గము, usu. derog; *the ~ poor, rich*, క్రొత్తగ దారిద్ర్యదశకు లేదా ధనవంతుల దశకు వచ్చినవారు; *the ~ women*, స్వేచ్ఛ, స్వతంత్రత కోరు స్త్రీలు, వీరు ప్రాత సంప్రదాయముల తిరస్కరింతురు; *the New World*, అమెరికా. **4.** క్రొత్తగ ఉత్పత్తిచేయబడిన, పెరిగిన, దిగివచ్చిన, తయారుచేయబడిన; ఇప్పుడే మొదటిసారి వాడబడిన, అరిగిపోవని, శక్తిని కోల్పోవని, (~ *red sandstone*; ~ *potatoes, wine, cheese*; ~ *furniture, clothes*; ~ *countries, soil* క్రొత్తగా కనుగొనబడిన దేశములు, భూమి; *a heart pleasures ever ~*, ఎప్పుడును ఆర్ద్రమైనమనస్సు; క్రొత్త వేషుకలు; ~ CHUM, క్రొత్త అభిమానపాత్రుడు; ~ *members* of Parliament etc.; ~ *look*, స్త్రీల వేషములో నూతనరీతులు, (colloq) up-to-date appearance); not yet accustomed *to*, fresh *from* అలవాటులేని, తాజాయైన. **5.** (Of family or person) lately risen in position, క్రొత్తగా ఉచ్చస్థితికి వచ్చిన. **6.** ~ *comer*, క్రొత్తగావచ్చి చేరిన యాత్రికుడు; ~ DEAL[2], క్రొత్త ఒప్పందము; *New Englander*, న్యూ ఇంగ్లాండులో నివసించువాడు; U. S. A. యందలి ఈశాన్య ప్రాంతమున ఆరు రాష్ట్రములు; ~*fangled*, నూతనత్వము వెడల ప్రీతిగల, ప్రాచీన పద్ధతులకంటె భిన్నమైన, మన మత్యంతముగ పెట్టగల్గినంత క్రొత్తదైన; ~ *moon*, అమావాస్య, సూర్యేందుసంగమము సంభవించు సమయము, (bibl.) యూదుల పండుగ; ~ *year*, వచ్చుచున్న లేదా ఇప్పుడే ప్రారంభమైన సంవత్సరము, క్రొత్త సంవత్సరములో మొదటి కొన్ని దినములు; (~*-year's gift, wishes*, etc.; ~*-year's day*, 1 Jan.; ~*-year's eve*, 31 Dec.; నూతన సంవత్సరపు కానుక, అభినందనలు); *New Zealander*, న్యూజీలాండులో నివసించు మావోరి లేదా అచ్చట నివసించు ఐరోపాజాతివాడు. ~ISH[1] a., ~NESS n.

new[2], adv. (preceding, & now usu. hyphened with, qualified word). **1.** క్రొత్తగ, ఇటీవలనే, ఇప్పుడే; (~*-blown*, ఇప్పుడే వికాసము పొందుచున్న, lit. & fig.; ~*-born*; ~*-built*; ~*-coined*, ముఖ్యముగ నూతనముగ సృష్టింపబడిన (పదములు); ~*-come*, క్రొత్తగ వచ్చిన; ~*comer*, క్రొత్తగ వచ్చినవాడు; ~*-fallen snow*, క్రొత్తగపడిన మంచు; ~*-fledged*, క్రొత్తగా రెక్కలువచ్చిన; ~*-found*, క్రొత్తగా కనుగొనబడిన; ~*-laid eggs*, క్రొత్తగ పెట్టిన గ్రుడ్లు; ~*-made*, క్రొత్తగ చేయబడిన; ~*-mown hay* or *lawn*, క్రొత్తగ కోయబడిన గడ్డి, లేదా కత్తిరింపబడిన lawn (పచ్చికనేల). **2.** Anew, afresh, re- (క్రొత్తగ), (~*-born*, పునరుజ్జీవితమైన; ~*-build*, క్రొత్తగా నిర్మాణమయిన; ~*-create*, నవసృష్టియైన; ~*-front*, ముందరభాగమును పునః ఏర్పాటుచేయబడిన; ~*-furnish*, క్రొత్తగా ఆసనాదులు ఉంచబడిన; ~*-model*, క్రొత్తనమూనా.

newel, n. మెలికతిరిగిన మెట్లవరుసకు మధ్య ఉండునట్టి స్తంభము, మెట్లకు ప్రక్కన ఉండి నడచువారు పడిపోకుండ కాపాడు కమ్ములకు ఆధారముగ ఉండు స్తంభము.

Newfoundland, n. St. Lawrence నదీముఖమున ఉండ నట్టి ద్వీపము; (~ *dog* or ~, ~*er*, న్యూ ఫౌండులాండుకు చెందిన ఒక పెద్దజాతి spaniel (పెంపుడుకుక్క). ఈ జాతి ఈత ఈదుటలో చాల ప్రఖ్యాతి వహించినది. ~ER[1](4) n.

Newgate, n. ప్రసిద్ధిచెందిన లండను కారాగారము. (~ *Calender*, న్యూగేటు చెరసాలలో ఖైదీలుగ ఉన్నవారిని గూర్చిన అంశములలో కూడిన ప్రచురణ; ~ *fringe, frill*, చుబుకముక్రింద పెంచుకొనబడిన గడ్డము, కాని ఈ గడ్డము పెంచుకొనువారు ముఖమును వపనము చేయించుకొందురు; || ~ *knocker*, బుర్రపై వెండ్రు, చేపలు అమ్ముకొనువారు ఉంగరములుగ జుట్టు పెంచుకొను పద్ధతి.

newly, adv. ఇటీవల; *the ~ discovered country*, క్రొత్తగ కన్గొనబడిన దేశము; ~*-wed* a. & n., క్రొత్తగ వివాహితులైన; *a guest ~ arrived*, క్రొత్తగవచ్చిన అతిథి.

Newmarket, n. గుర్రపు పందెములకు ప్రసిద్ధిచెందిన ఒక పట్టణము; (~ *coat* or ~, స్త్రీలు పురుషులును తొడుగుకొను బిగువైన కోటు): చీట్లముక్కలతో ఒక ఆట.

news, n. pl. (usu. followed by sing. vb.). **1.** వర్తమానము, వార్తలు. క్రొత్తగ తెలియ

వచ్చిన అంశము, తెలుపబడు చేయబడిన క్రొత్త అంశములు: (*have you heard the this*, or rarely *these*, ~? (మనము వార్తలు (news) అను శబ్దముతోపాటు ఏకవచనమునే కాని బహువచనమును వాడము); *ill* ~ *flies apace*, దుర్వార్త రెక్కలు కట్టుకొని ఎగురును; *no* ~ *is good* ~, ఏవార్తయు లేకపోవుటే మంచివార్త; *that is no* ~, ఆవిషయము ఈవరికే బాగుగా తెలియవచ్చినది; *is there any, what is the*, ~? ఏదైన విశేషమున్నదా?|క్రొత్తవిశేషములేమి?,ఆసక్తికరమైన సమాచారము; (*N*~) ఒక వార్తాపత్రిక పేరులో కొంతభాగము, as *Evening N*~.2. || ~*-agent*,వార్తాపత్రికలు అమ్మువాడు, మొ.; ~*-boy*, వీధులలో వార్తాపత్రికలు అమ్మువాడు; ~*cast(er)*, సంభవించుచున్న సంఘటనలను రేడియోద్వారా ప్రకటించువాడు; ~*-letter*, అప్పుడప్పుడు దేశములోని పల్లె ప్రాంతపు నగరములకు విశేషములతో పంపబడు ఒక జాబువంటిది; ~*monger*, ముచ్చటలు చెప్పువాడు, ఉబుసుపోని వార్తలు ప్రోగుచేయువాడు; ~*paper*, దినదినముకాని, వారమున కొకమారు కాని వార్తలను అచ్చువేసి ప్రకటించు పత్రిక; ~*print*, వార్తాపత్రికలను ప్రకటించుటకై కాగితము; ~*-reel*, ఈనాటి విశేషములను తెలియచెప్పు సినిమా వార్తావాహిని; ~*-room*, ||వార్తాపత్రికలు చదువుకొనుటకై ప్రత్యేకించబడిన గది; ~*-sheet*, సరళమైన వార్తాపత్రిక; ~*-stand*, వార్తాపత్రికలు అమ్మునట్టి దుకాణము; ~*-vendor*, వార్తాపత్రికలు అమ్మువాడు. ~LESS, ~Y², aa., ~INESS n.

newt, n. నలికండ్ల పామువంటి ఉభయచరజీవి, చిన్నతోకగలది, నీరుడుము.

Newtonian, a. & n. 1. న్యూటను (విజ్ఞానవేత్త)కు సంబంధించిన, ఆయన ప్రపంచమును గూర్చి కావించిన సిద్ధాంతమునకు సంబంధించిన, న్యూటనుచే సిద్ధము చేయబడిన. 2. n. న్యూటనును అనుసరించువాడు; ~ *telescope or reflector*,దూరదర్శిని. [Sir Isaac *Newton* (1642—1727)]

next, a. (occas. governing noun), adv., prep. & n. 1. adj. తరువాతి, అనంతరమైన, దగ్గరకుకాని, చాల దగ్గరిగకాని పడియుండు లేదా జీవించునట్టి (*in the* ~ *house*, తరువాతి (ప్రక్క) ఇంటిలో; *my* ~ *neighbour*, నా ఇంటి తరువాతి ఇంటిలో ఉండువాడు; *lives* ~ *door*, మా ప్రక్కఇంటిలో నివసించును; *in the* ~ *house*, తరువాతి ఇంటిలో; ~*-door neighbours*, ఆవలి ఇంటిలోనుండు పొరుగువారు; ~*-door to felony, to blasphemous*, ఘోరమైన నేరమునకు,పవిత్ర విషయముల తిరస్కారమునకు సమానమైన, మిక్కిలి సమీపమైన; ~ *to nothing, none, impossible*, బొత్తిగ ఏమియులేని, అసాధ్యమైన; *the chair* ~ *the fire*, చలి కాచుకొను సెగడుకు ఇంచుమించు సమీపమునను న్న; *the skin with the flesh* ~ *it*, చర్మమునకు, మాంసమునకు నడుమ ఏమియులేని; *the shop* ~ *to the corner*, ఆ మూలకు ఆవలగానే ఉన్న దుకాణము); త్వరగా చేసునట్టి, మొట్టమొదట వచ్చునట్టి, తక్షణమే వచ్చునట్టి, ఈ వరసలో మిక్కిలి సమీపమున ఉన్నట్టి, దీనికి తక్షణము వెనుక ఉన్నట్టి,(*will ask the* ~ *man I see*, నాకు తర్వాత కన్పించు మొట్టమొదటివానిని అడిగెదను; *the* ~ *policeman*, ఆ తరువాతనే ఉన్న పోలీసువాడు; *shall return* ~ *year*, మరుసటి సంవత్సరము ఇయ్యనలెను; ~ *Friday*, మరుసటి శుక్రవారము; *on Friday* ~, ఆ తరువాత శుక్రవారము; *what is the* ~ *article?*, ఆ తరువాత వస్తువు ఏమిటి? (ఇంకేమి కావలెను అనుట), shopman's formula; *the Sunday* ~ *before Easter*, ఈస్టరు పండుగకు ముందు వచ్చునట్టి ఆదివారము; *what is true one day may be false the* ~, ఒకరోజు నిజమైన అంశము ఆ మరునాడు కాకపోవచ్చును; *not till* ~ *time*, joc. మళ్లీ పర్యాయమువరకు కాదు, addition to promise of abstention; *the* ~ *town to London in size*, పరిమాణములో లండనుకు తరువాతవచ్చు పట్టణము; ~*-best*, ఉత్తమమైనవానిలో రెండవది; *the person* ~ *him*, అతని తరువాత మనుష్యుడు, or ~ *to him*,in rank లేదా హోదాలో అతనికి తరువాత వచ్చువాడు).2.adv.in the ~ place or degree, తరువాత స్థానములోకాని స్థాయిలోకాని; on the ~ occasion, ఆ తరువాత అవకాశములో; (*in the week* ~ *ensuing*, రేపు వచ్చువారము తరువాతి వారము; ~ *came a strange figure*, ఆ పిమ్మట ఒక విచిత్రవ్యక్తి వచ్చెను; *what* ~?, ఆ పిమ్మట ఏమి జరిగెను? దీనికంటె అధ్వాన్నమైనది మరేదియు ఆ పిమ్మట జరుగుట సంభవమా? అర్థశూన్యతలో దీనిని మించగల్గినది మరేదైన సంభవించి యుండునా?; *placed his chair* ~ *to hers*,ఆమె కుర్చీతరువాత, లేదా ప్రక్కవక్కనే తన కుర్చీ వేసికొనెను; *New York is the largest city* ~ *to London*, లండను తరువాత న్యూయార్కే పెద్ద పట్టణము; *when I* ~ *saw him he was lame*, ఆ పిమ్మట లేదా అనంతరము నేను అతనిని చూచినప్పుడు అతనికి కుంటితనము వచ్చెను). 3. prep. ఆ తరువాతి స్థానములోనికి, ఆ తరువాతి సందర్భమున, ఆ తరువాతి స్థాయి లేదా స్థానము (*I was standing* ~ *him*, నేను అతని తరువాతనే నిల్చుంటిని; *placed his chair* ~ *hers*, తన కుర్చీని ఆమె ప్రక్కనే చేర్చుకొను; *loves him* ~ *her own child*, తన బిడ్డ తరువాత అతనినే ఆమె ప్రేమించును; *wear flannel* ~ *your skin*, నీ దేహముపై మొట్టమొదట ఫ్లానలు బట్టను ధరింపుము). 4. n. తరువాత వ్యక్తి లేదా వస్తువు (~ *of kin*, బాంధవ్యములో మిక్కిలి దగ్గరివాడు, అనంతరుడు, *will tell you in my* ~, i.e. letter, నేను వ్రాయబోవు తరువాతి ఉత్తరములో నీకు తెలుపగలను; *to be continued in our* ~, i.e. issue of magazine etc., మా పత్రికయొక్క తరువాతి సంచికలో కొనసాగింపబడును; *her* ~, i.e husband, *was a greengrocer*, i.e. child, *was a girl*, ఆమె భర్తయైన తరువాతి వాడు ఒక కూరల వర్తకుడు, లేదా తరువాతి బిడ్డ ఆడుపిల్ల; ~ *please*; ask your ~ question, నీవు అడగదలచిన తరువాతి ప్రశ్న అడుగుము; let the ~ man come, ఆ తరువాతి మనుష్యుడు లోనికి రావలెను).

nexus, n.బంధము లింకు లేదా లంకె,(fig.); *the cash* ~, సొమ్ము ఇచ్చి పుచ్చుకొను సంబంధము.

Niagara, n. జలపాతము, వడియైన ప్రవాహము, కుంభవృష్టి, పెద్ద రొద, (*shoot* ~, భయంకరమగు ప్రమాదములను ఎదుర్కొను).

nib, n., & v.t. 1. కట్టె లేదా గ్రద్దకలము యొక్క కొన, పనిముట్టు కొనభాగము. 2.పిత్తుకగొట్టబడిన కోకో గింజలయొక్క తునుకలు. 3. v.t. (కలమునకు సంబంధించి) పాళీని చేయు, బాగుచేయు, చొనుపు, అమర్చు.

nibble, v.t. & i., & n. 1. కొంచెము కొంచెముగా కొరుకు; మెల్లగా కాని, జాగ్రత్తతో

కాని, వేడుకకొరకు గాని కొరుకు, (ముఖ్యముగా చేపలు ఎరను కొరుకునట్లు, సీమకుంచేళ్ల వలె; often ~ *at*, lit., & fig. అళగొల్పు, దానితో ముట్టీముట్టకుండు; బేరముతో అట్లు చేయు); రవంతరవంత తిను; పలిక విమర్శ చేయు, తప్పులుపట్టు. **2.** n. రవంత రవంత కొరుకుట (చేపలు ఎరను ముట్టినట్లు); నెమ్మదిగా కొరుకుటకు తగినంత గడ్డియుండుట (పుష్కలముగా మేయుటకు కాదనుట).

niblick, n. Golf దండము (కట్టె), పెద్ద గుండ్రని బరువైన తలగల golf కట్టె; ఇసుకగోతిలోనుండి golf బంతిని బయటకు కొట్టుటకు తగినది.

nibs, n. (sl.). పరిహాసపు బిరుదు, *His* etc. ~, *His Grace* అనునట్లు పరిహాస వాచక సంబోధనము (బిరుదు).

nice, a. & adv. **1.** సులభముగ మెప్పించుటకు వీలుకాని, నాజూకైన, సంతోషపెట్టుటకు కష్టసాధ్యమైన, నాజూకై విమర్శనాత్మకమైన అభిరుచులుగల, నిర్దుష్టమైన ప్రమాణములగూర్చి పట్టుదలగల, నియమములుగల, విచక్షణలుగల; (*must not be too* ~ *about the means*, సాధనములగూర్చి విశేషము పట్టుదల, విచక్షణయు పనికిరాదు). **2.** నిర్దుష్టత, జాగ్రత్త, నేర్పు, విచక్షణత కావలసిన (*a* ~ *experiment, question, point, negotiation*, ఒక సున్నితమైన ప్రయోగము, సమస్య, అంశము, రాయబారము). **3.** సూక్ష్మమైన నాజూకు విభేదములుగల (*a* ~ *distinction, shade of meaning*, ఒక సూక్ష్మమైన విభేదము, సున్నితమైన అర్థచ్ఛాయ). **4.** దృష్టిని కేంద్రీకరించు, సూక్ష్మమైన (*a* ~ *inquiry, observer*, సూక్ష్మమగు పరిశీలన, సూక్ష్మ పరిశీలకుడు. **5.** నాజూకైన స్పర్శజ్ఞానముగల, విచక్షణ జ్ఞానముగల, నేర్పరితనముగల (*a* ~ *ear, judgement, hand*; *weighed, in the* ~*st scales*, lit. or fig., సూక్ష్మమైన శ్రుతిజ్ఞానము, తీర్పరితనము, హస్తనైపుణి; మిక్కిలి నాజూకైన, త్రాసులో తూచబడిన). **6.** (colloq.). అందమైన, ఆకర్షకమైన, ఆనందదాయకమైన, రుచిమంతమైన, సంతృప్తికరమైన, దయగల, స్నేహభావముగల, అభిమానముగల, మొత్తముమీద ప్రస్తుతింపదగిన (ఒక్కొక్కప్పుడు వికృతార్థములలో కూడ వాడబడును, as *here is a* ~ *mess*, ఇక్కడ చాల చక్కగ అధ్వానము చేసినారు) చిక్కులపరచినారు అనుట. **7.** ~ (*and*), satisfactorily చక్కగ, సంతృప్తికరముగ, as *the house stands* ~ & *high*, ఆ ఇల్లు అందముగ ఎత్తుమీద ఉన్నది; *car is going* ~ & *fast*, ఆ మోటారు చక్కగను, వేగముగను పోవుచున్నది; *this is a* ~ *long one*, ఇది అందమైన పొడవైన వస్తువు; ~ *looking*, అందమైన, ఆకర్షకమైన ఆకారము కల్గిన. ~LY[2] adv., ~NESS n., nicISH[1](2).

Nicene, a. నైకాసియా అను ప్రదేశమునకు సంబంధించిన, (ఇచ్చట క్రీ. శ. 325, 787 సంవత్సరములలో వివాదపరిష్కారముకొరకై క్రైస్తవ మహాసభలు జరిగెను. Arian వివాదము, విగ్రహములను గూర్చిన వివాదము ఇందు చర్చింపబడెను ~ *Creed*, మొదటి ~ కౌన్సిలువారు అంగీకరించిన తీర్మానముల ననుసరించి పరిష్కరింపబడిన క్రైస్తవ మత విశ్వాసము. [LL]

nicety, n. సక్రమపద్ధతుల గూర్చి చాల పట్టుదల, నిర్దుష్టత, న్యూనాతిరిక్తములు లేకుండుట, తప్పులేకుండ ఉండుట; (*to a* ~, సక్రమముగ, నిర్దుష్టముగ): చిక్కుగాఉన్న, సూక్ష్మాతి సూక్ష్మలక్షణము: (*a point of great* ~, సూక్ష్మలక్షణములు గల అంశము), సూక్ష్మమగు విభేదము, సూక్ష్మము, అముఖ్యమునగు వివరము

niche, n., & v.t. **1.** గూడు, గోడలో ఏర్పాటుచేయు నిలువైన ఖాళీప్రదేశము, దీనిలో ప్రతిమలు, అందమైన పాత్రలు అమర్తురు; (fig.) ఒక వ్యక్తి ఆక్రమించు నిమిత్తము భగవంతునిచే నిర్ణీతమగు ప్రదేశము, దైవనిర్దిష్టమైన జీవితస్థానము; esp. ~ *in the temple of fame*, కీర్తియను దేవాలయమునందు తాను సాధించిన ఘనకార్యముల మూలమున (లోకులచే) జ్ఞప్తియందుంచుకొనుట కర్హత. **2.** v.t. ప్రతిమలు మొదలైనవి గూటిలో నిలబెట్టు, ప్రతిష్ఠించు, తనను తాను నెలకొల్పుకొను, (ఒక మూలలోకాని, ఖాళీస్థలములోకాని).

nick[1], n. చేతితో పట్టుకొనుటకు సాధనముగా ఉండు ఒక గంటు, నరుకు, త్రోవచూపునది, గుర్తు; (print.) అచ్చు అక్షరములో ఒక వైపున ఉండు సన్నని కాలువవంటిది లేదా గాడి; పాచికల ఆటలో జూదపు ఆటలో వేయునట్టి ఒక ఎత్తు; *in the* ~ (*of time*), చక్కగ సరియైన సమయము.

nick[2], v.t. & i. గంట్లు లేదా గాడులుచేయు, నరుకులు ఏర్పాటుచేయు, గుర్రపుతోక మూలములో గంటుచేయు (ఈ విధముగ గుర్రము తన తోకను పైకెత్తి పోగలదని ఉద్దేశ్యము), తెలిసికొను, సరిగా ఊహించు; (~ *it, the truth*, etc., సరిగా పట్టుకొను); అందుకొను (కాలము, రైలు, మొ.); catch, nab, దొరికించుకొను, ఉపాయముగ పట్టుకొను; (నేరస్తులు మొదలైనవారిని) జూదమువంటి ఆటలో గెలుపుపొందునట్టి కొన్ని పాచికల విసురులు లేదా ఎత్తులు; అడ్డత్రోవ వచ్చిచేరుకొను (వేటలోకాని పందెములోకాని) జంతువుల పెంపకములో ఇతర జంతువులతో చక్కగ కలియునట్టి.

nickel, n., & v.t. **1.** ఇది ఒకరకము లోహము, గట్టిగ వెండివలె తెల్లగ కాంతిమంతముగనుండి వంచుటకు వీలుగనుండును, మిశ్రలోహములలో విస్తారముగ వాడబడును; అమెరికా రాష్ట్రములోని 5 సెంట్ల నాణెము; ఇంగ్లాండు ఫ్రాన్సుదేశములలోని రాగి నాణెముల విలువగల, ఐరోపాఖండపు ఇతర నాణెములలోను (ఈ లోహము వాడబడును); ~ *brass*, రాగి మిశ్రమము; ~, & zinc; ~ *silver*, జర్మను సిల్వరువంటి మిశ్రమము; ~ *steel*, నికెల్, ఇనుము మిశ్రమము. **2.** v.t. నికెల్‌తో పూత పూయు.

nick-nack. See KNICK-KNACK.

nickname, n., & v.t. **1.** ఒక మనుష్యుడు, ప్రదేశము, వస్తువు, లేదా ఒక వస్తువుయొక్క నిజమైన పేరునకు మారుగ వాడునట్టి వాడుక పేరు, లేదా ఆ పేరునకు చేర్చునట్టి పేరు, ఒకనియొక్క పేరును క్లుప్తపరచి కాని, చనువుతో కాని వాడునట్టి పేరు. **2** v.t. Call (person or thing a ~, ఒక మనుష్యుని కాని వస్తువునుకాని మారుపేరు లేదా వెక్కిరింపుపేరుతో పిలచు); give ~ to, (*some people are never* ~*d*, కొంతమందికి ఎప్పుడును మారుపేర్లు పెట్టరు; *they* ~ *patience cowardice*, కొందరు ఓరిమికి పిరికితనమని వెక్కిరింపు పేరు పెట్టుకొందురు; *Cumberland*, ~*d Butcher*, కంబర్లండు అను రాజవంశీయునకు కసాయివాడను వెక్కిరింపు పేరు వాడబడెను).

nicotian, a. & n. పొగాకుకు సంబంధించిన; (n.) పొగత్రాగువాడు.

nicotin|e, n. పొగాకునుండి సార రూపముగ తీయబడిన నూనెవంటి ద్రావకము, ఇది విష

లక్షణములుగల ఘారము. ~ISM(5) n., ~-IZE(5) v.t.

nictate, nictitate, vv.i. కండ్లు మూసుకొని తెరచు, ఓరగచూచు, కన్నుకొట్టు, (పెక్కు జంతువులలో కానవచ్చు మూడవ కనురెప్పను, లోపల ఉండెడి కనురెప్పను). nictATION, nictitATION, nn.,

nicy, n. (nursery). ఒక తరహా మిఠాయి.

nidamental, a. సత్త్వజాతి పురుగులు గ్రుడ్లు పెట్టుటకు ఉపయోగించెడి (~ *gland, capsule, ribbon*).

nid(d)ering, n. & a. (pseudo-arch.). నీచుడు, పిరికివాడు అయిన మానవుడు.

niddle-noddle, a., & v.i. & t. 1. ఊపునట్టి, కదలుచున్నట్టి, నిలుకడలేని. 2. vb. తలనాడించుచు ఉండు. తూలిపోవు, ఇటునటు ఊగు.

|| **nide,** n. దేగజాతి పిట్ట, పిల్లలను పొదుగు గూడు.

nidificate, nidify, vv.i. గూళ్లుకట్టు. nidificATION n.

nid-nod, v.i. & t. ఎప్పుడు (తలను) ఆడించుచుండు.

nidus, n. (pl. *-di, -duses*). కీటకములు తమ గ్రుడ్లను పెట్టు చోటు; గింజలనుండి మొక్కలు మొలుచునట్టి చోటు; రోగము అంకురించి అభివృద్ధియగు ప్రదేశము, లేదా కొన్ని గుణములు, సిద్ధాంతములు ఉత్పన్నమగు చోటు; సహజముగు ఉనికిపట్టు; గ్రుడ్లు, మొటిమలు మున్నగువాని సమూహము.

niece, n. సోదరి లేదా సోదరుని కుమార్తె.

niello, n. (pl. *-li, -los*). వెండి మొ. లోహములమీది చెక్కడపుపనిలో అనగా రేఖలు మొదలైనవానిలో పోయు నల్లని మిశ్రణము (అట్టి నగిషీపని యొక్క నమూనా). ~ED[2] a.

Niersteiner, n. Nierstein నుండి వచ్చు rhenish మద్యము. [G]

Nietzschean, a. & n. Nietzsche (d. 1900) అను జర్మను తత్త్వజ్ఞుని సిద్ధాంతములను అనుసరించువాడు, వానిని ప్రశంసించువాడు; ఈ సిద్ధాంతములను బలపరచువాడు.

***nifty,** a. (sl.). సొంపైన, అందమైన, నాణ్యతగల; సువాసనగల.

niggard, n. & a. లోభి, గిచిగిచి విసుగుకొనుచు స్వల్పముగా ఇచ్చువాడు.

niggardl|y, a. & adv. లోభిత్వముగల, తక్కువైన, ఇష్టములేకుండగను, చాల చిన్న మొత్తములోను ఇచ్చునట్టి, ఇచ్చిన. ~I-NESS n.; (adv.) in ~y manner.

nigger, n. నీగ్రో (సాధారణముగా నిందార్థములో; *~ *in the woodpile* or *fence*, sl., అనుమానాస్పదమైన పరిస్థితి, పరైన ఒక మంచిదానిని పాడుచేయునట్టి); *work like a* ~, చాల కష్టించి పనిచేయు; సామాన్యార్థములో నల్లని దేహచ్ఛాయగల జాతులకు చెందిన మనుష్యుడు, సాధారణముగా E. -Indian, తూర్పు ఇండియా దీవులకు చెందిన మనుష్యుడు; native Australian, ఆస్ట్రేలియాయందు నివసించు స్వదేశీయుడైన వ్యక్తి; ~(*-brown*), దట్టమైన బూడిదవర్ణము గల; ~*minstrel*, see NEGRO; ~ *melody, song*, etc., అమెరికా నీగ్రోలలో వాడుకలో ఉండునట్టి పాటలు వగైరాలు; ~*head*, = NEGRO-*head* ~DOM=n., నీగ్రోజాతి జనము. [Sp.]

|| **niggle,** v.i. కాలముపుచ్చు, అముఖ్యమైన వివరములనుగూర్చి మిక్కిలి విస్తారముగ శ్రద్ధపూను.

niggling, a. అముఖ్యమైన, మిక్కిలి చిన్నదైన, విస్తృతి, ఘనత, గంభీరత కొరవడినట్టి, (చేతివ్రాత) మిక్కిలి కుదించిన.

nigh, adv., prep., & a., (comp. & sup. formerly *near, next*, now ~*er*, ~*est*, also as advv., prepp. & aa., cf. NEAR-[1,2]) = NEAR[1,2] (arch., poet., or dial.).

night, n. 1. రాత్రి, (దినమునకును దినమునకును నడుమనుండు చీకటిభాగము, 6 p.m. to 6 a.m. వరకు, సూర్యాస్తమయమునుండి సూర్యోదయమువరకు, అప్పుడు వ్యాపించియుండు చీకటి, the dark, (also ~*fall*) end of daylight, పగటికాంతికి తుది చీకటి, రాత్రియందలి వాతావరణము, అనుభవములు, పనిపాటలు, (*black, dark, as* ~, రాత్రివలె నల్లగ; *went forth into the* ~, రాత్రి చీకటిలోనికి వెళ్లెను, పోయెను; *the* ~ *of ignorance* or *barbarism*, అజ్ఞానము, అనాగరకత అను అంధకారము; *stayed three* ~*s with them*, వారిదగ్గర మూడు రాత్రులు గడిపితిని; *a dirty* ~, తుఫాను లేదా వానతోకూడిన రాత్రి; *have a good, bad,* ~, రాత్రి బాగుగా నిద్రించుట, నిద్రింపకపోవుట, సుఖముగానో లేదా బాధతోడనో రాత్రి గడుపుట, cf. GOOD-~, పీడోక్కలుపడము; *make a* ~ *of it*, రాత్రిని సౌఖ్యముగ, కేళింతలతో గడపు; ~ *out*, సౌఖ్యవంతమగు రాత్రి, లేదా సేవకునికి ఒక రాత్రి రాకుండ నుండుటకు అనుమతినిచ్చిన రాత్రి; ~ & *day*, ఎల్లప్పుడు, ఎప్పుడు ఆగకుండ; *all* ~, *all* ~ *long*, రాత్రియంతయు; *by* ~, రాత్రియందు, రాత్రి చీకటిచాటున; *at* ~, at ~ fall సాయంకాలము (దీనికి సాయంకాలము ఆరునుండి అర్ధరాత్రివరకు గల కాలమును చేర్చవలెను; *cannot sleep o'* ~*s for thinking of*, ఈ ఆలోచనలవలన రాత్రులందు నిద్రింపలేకున్నాను); ~-, by, like, during, రాత్రివేళ, రాత్రివలె, రాత్రులయందు, appropriate to, (రాత్రికి) అనుకూలమైన, employed for (రాత్రియందు మాత్రము) నియోగింపబడిన, active in (రాత్రియందు) పనిపాటలు చేయునట్టి; *the*~ (*-veil-ed*, రాత్రిచే కప్పబడిన; ~*-black*, రాత్రివలె చీకటిగనున్న; ~*-walking*, నిద్రలో నడచునట్టి; ~*-haunted*, రాత్రులందు భయము కల్గించునట్టి; ~*brawl*, రాత్రి కలహములు, కొట్లాటలు; ~*-attire*, రాత్రిదుస్తులు; ~*-porter*, రాత్రి పనిచేయు సేవకుడు; ~*-moth*). 2. ~*-bird*, గ్రుడ్లగూబ లేదా nightingale అను పక్షి, లేదా రాత్రులందు అచ్చటచ్చట సంచరించుచు గౌరవప్రదముకాని గుణగణములు కలవాడు; ~*-blindness*, రేజీకటి; ~*-boat*, రాత్రివేళ ప్రయాణికులను రేవుదాటించు పడవ; ~*cap*, పండుకొనినప్పుడు ధరించు టోపీ, నిద్రించుటకు పూర్వము సేవించు మద్యము; || ~*-cellar*, నేల మాళిగలలో ఏర్పాటు చేయబడిన తక్కువ తరగతి పానశాల; ~*-chair*, = ~-stool; ~*-clothes*, పండుకొనునప్పుడు ధరించు దుస్తులు; ~*-club*, (సభ్యులు రాత్రులందు భోజనముచేయుటకును, నృత్యముచేయుటకును వసతికల్పించు సమాజము); ~*-dress*, ~*-gown*, స్త్రీ లేదా చిన్నబిడ్డయొక్క రాత్రిదుస్తులు; (~Y[3] n.); ~*flower*, ఒక పుష్పము, ఇది రాత్రి వికసించి, పగటివేళ ముడుచుకొనిపోవును; ~*-glass*, రాత్రులందు సముద్రముమీద చూచుటకు ఉపయోగించు ఒక చిన్న దూరదర్శిని; ~*-hag*, రాత్రులందు గాలిలో సంచరించు ఒక ఆడురాక్షసి; ~mare, పీడకల; ~*-hawk*, దొంగతనము లేదా ఇతర దుష్కార్యములు

చేయుటకై రాత్రులందు తిరుగాడువాడు; ~*jar*, రాత్రులందు తిరుగు ఒకవిధమైన పక్షి, the GOAT*sucker*; ~*-light*, పొట్టియు, లావును అయిన ఒక క్రొవ్వువత్తి, ఇది అనారోగ్యముగా నున్నవారికి రాత్రియంతయు వెల్తురునిచ్చుటకై వాడబడును; ~*-line*, రాత్రులందు చేపలను పట్టుటకై ఎరలు తగిలించి నీటిలో విడువబడిన గాలములు; ~*-long*, రాత్రియంతయు ఉండునట్టి; ~*man*, మరుగుదొడ్లను శుభ్రపరచుటకై నియమింపబడినవాడు; ~*mare*, ఒక ఆడురాక్షసి, ఇది నిద్రించు మనుష్యుని ఛాతిపై కూర్చుండి అతనికి ఊపిరి సలుపకుండచేయుచు గుండెలపై బరువు బాధకల్గించుచు సర్వశక్తులను స్తంభింపజేయుచు భయము కల్గించుచుండు వికృతము, భయానకము అయిన కల, (~*-marISH*[1] a.), ఇంకను ఎప్పుడును మనస్సులో నుండి, భయముకల్గించునట్టి (భావము); ~*-piece*, (చిత్రీకరించిన రాత్రిదృశ్యము లేదా ఏదైన ఇతర ఆకర్షక దృశ్యము); ~*-school*, కార్మికులకు వారిపని పూర్తియైన తరువాత చదువుచెప్పునట్టి పాఠశాల; ~ *season*, రాత్రికాలము, (poet., rhet.); ~*-shirt*, పిల్లవాండ్లుకాని, పెద్దవారుకాని రాత్రి పండుకొనునప్పుడు తొడిగికొను పొడవైన చొక్కా; ~*-soil*, మూత్రపురీషములు, రాత్రివేళ తీసివేయబడునట్టివి; ~*-stool*, దేహబాధనివర్తించుకొనుటకై రాత్రివేళ ఉపయోగించు స్టూలు లేదా కూర్చుండు పీటము; ~*-suit*, రాత్రి ధరించు పైజామాలు; ~*-time*, రాత్రి ఒక పరిస్థితిగను, అవకాశముగను; (*in the ~-time*, by ~); ~*-watch*, రాత్రివేళయందు కావలాకాయువాడు లేదా అట్టి బృందము, Hebrew or Roman division, (one of three or four) of the ~, రాత్రివేళలందు కావలాకాయునట్టి మూడునాల్గు యామ లేదా రోమను విభాగములలో ఒకటి (*in the ~ watches*, ఆందోళన, అలసట కల్గించుచు, మేల్కొనియుండు రాత్రి); ~*-work*, రాత్రియందు చేయునట్టి, లేదా చేయవలసిన పని. ~LESS a.

nightingale, n. ఇది ఎరుపు బూడిదరంగును కల్గి ఇతర ప్రాంతములకు వలసపోవు ఒక చిన్న పక్షి. ఈ పక్షి శ్రావ్యముగను, రక్తిమంతముగను రాత్రులు పగలు కూడా పాడుచుండును.

nightly[1], a. రాత్రిపూట సంభవించు, జరుగు, కలుగు; ప్రతి రాత్రియందు సంభవించునట్టి; (poet.) రాత్రికి సంబంధించిన, రాత్రికి అనుకూలమైన.

nightly[2], adv. ప్రతిరాత్రియందు.

nightshade, n. ఒక విధమగు మొక్క, ముఖ్యముగ *black ~* అనునది. దీని పువ్వులు తెల్లగా ఉండును. పండ్లు నల్లగానుండి విషముతో నిండియుండును; *woody ~*, దీని పువ్వులు గాఢమైన ఎరుపురంగులో (ఇది ఎరుపు నీలిరంగుల మిశ్రణము) నుండును. పండ్లు ఎర్రగను కాంతిమంతముగను ఉండును. (also *bitter-sweet*), & *deadly ~* or BELLADONNA.

nigresc|ent, a. నలుపెక్కిన. ~ENCE n.

nigritude, n. కృష్ణవర్ణము. (lit. & fig.).

***nihil ad rem*,** pred. a. అసందర్భమైన. [L]

nihil|ism, n. నాస్త్యర్థక సిద్ధాంతములు (negative doctrines), ప్రస్తుతము అమలులో లేదా వాడుకలోఉన్న నమ్మకములు, మతము, నైతిక సిద్ధాంతములు తిరస్కరించుట; (philos.) అస్తిత్వమే లేదని వాదించు అవిశ్వాసము, లేదా అపనమ్మకము. 19 వ శతాబ్దిలో రష్యాదేశమున వ్యాపించిన గాఢ విప్లవ భావములుగల పక్షమువారి తలంపులు. ఆ కాలమున అమలులోనున్న ఏ విషయమును అంగీకార యోగ్యముకాదని వారి విశ్వాసము. ~IST(2) n., ~istIC a.

nihility, n. లేకపోవుట — శూన్యము, కేవల శూన్యము; మిక్కిలి చిన్నది, ఉనికిలేనిది.

nil, n. శూన్యము, ఏ సంఖ్యయు మొత్తము లేకుండుట, (esp. ఆటలలో, as *three goals to ~*, ఒకరు మూడుగోలులు కొట్టగారెండవ పక్షమునకు ఏమియు లేదనుట); ~*admirari*, దేనిని గూర్చియు ఆశ్చర్యపడకుండుట, దేనిని ప్రశంసింపకుండుట, నిర్లిప్తత. [L]

nilgai, n. Var. of NYLGHAU, పొట్టికొమ్ములుకల భారతదేశపు దుప్పి.

||**nill,** v.i. 3rd sing. pres. condit. *Will he ~ he*, అతడు దీనిని చూచి ఇష్టపడినను లేకపోయినను (now usu. *willy-nilly*).

Nilometer, n. గుర్తులు కల్గిన ఒక స్తంభము; ఆఫ్రికా ఖండమందలి నైలు అనెడి నదినీరు ఎంతవరకు పైకి వచ్చినది ఈ స్తంభము చూపును.

Nilotic, a. నైలునది, దాని తీరము, అచ్చట నివసించువారికి సంబంధించిన.

nimble, a. శీఘ్రచలనముగల, చురుకైన, వేగమైన (*the ~ shilling*, or *ninepence*, arch, శీఘ్రముగా చేతులుమారు షిల్లింగు వగైరా); (of the mind etc.) బహుముఖ ప్రజ్ఞగల, తెలివిగల, చురుకుగ గ్రహించునట్టి, నేర్పరితనముగల, కుశలుడైన. ~NESS n., nimbLY[2] adv.

nimbus, n. (pl. *-bi*, *-buses*). ఏదైన ఒక దైవతము, వ్యక్తి, వస్తువుచుట్టును ఉండునట్టి ప్రకాశవంతమైన పరివేషము లేదా కాంతివలయము, ఒక పటములోని మహాపురుషుని శిరస్సు చుట్టు ఉండునట్టి ప్రకాశవంతమగు పరివేషమండలము; (meteorol.) వర్షమేఘము. ~ED[2] a.

nimiety, n. (rare). అతిసమృద్ధి, మిక్కిలి ఎక్కువ.

niminy-piminy, a. అసహజమైన, జంకుగల, మిక్కిలి బిడియపడు.

Nimrod, n. గొప్ప వేటకాడు లేదా ఆటగాడు.

nincompoop, n, మూర్ఖుడు, వివేకము, యోగ్యతలేని మనుష్యుడు.

nine, a. & n. 1. ఎనిమిదికంటె ఒకటి ఎక్కువ, 9, ix, IX, (లోపించియున్న నామవాచకముతో అన్వయించును, as *~ of the men*, *~ of them*, *~ o'clock* or ~, *cost ~ & six*; *will be ~ next birthday*, మళ్ళీ పుట్టినరోజుకు ఇతని వయస్సు తొమ్మిది ఏళ్లు ఉండును; *~-o'clock wind*, blowing from rifleman's left hand; *twenty-~* etc.; *the N~*, గ్రీకు పురాణములలో వర్ణింపబడిన దేవతలు, వీరు వేర్వేరు లలితకళలు మున్నగువానికి అధిష్ఠాన దైవతములుగ నుందురు; *~ days' wonder*, కొద్ది దినములు మాత్రమే వింతగా చూడబడు విశేషము, త్వరలో విస్మరింపబడునది, మూడునాళ్ల ముచ్చట; *~ times out of ten*, సర్వసాధారణముగ; *possession is ~* POINTs *of the law*, ఏదైన ఒక వస్తువు నీ స్వాధీనములోనున్న పక్షమున న్యాయప్రకారమది యుంచుమించుగ నీదే; *cat has ~ lives*, పిల్లిని మనము సులభముగ చంపలేము, see LIFE); (|| *~pins*, పిల్లల ఆట, *~ tenths*, ఇంచుమించుగ అంతయు; ~FOLD a. & adv., తొమ్మిదింతలు. 2. The number ~; card of ~ pips; *to the ~s*, సమగ్రముగ; *dressed*

up to the ~*s*, సంపూర్ణముగ లేదా ఆర్భాటముగ దుస్తులు ధరించుట).

nineteen, a. & n. పదునెనిమిది కంటె ఒకటి ఎక్కువ, 19, xix, XIX, (*is nearly* ~, ఇంచుమించు పందొమ్మిది సంవత్సరముల వయస్సుగలవాడు; *twice* ~ *is 38*, రెండు పందొమ్మిదులు ముప్పది యెనిమిది; *a* ~-&- *sixpenny pair of shoes*, పందొమ్మిది షిల్లింగుల ఆరుపెన్నీల బూట్లజత; ~ *to the* DOZEN, ఒక డజనుపేరిట 19 వస్తువులు ఇచ్చుట). ~TH² a. (~*the hole*, పందొమ్మిదవ రంధ్రము, golf ఆటగాండ్ర సమాజపు పానశాల)- & n.

ninet|y, a. & n. 1. తొమ్మిది పదులు తొంబది 90, xc, XC, (~*y- one* etc., or *one* etc. & ~*y*; ~*y-first* etc.; ~*y-nine out of a hundred*, ఇంచుమించుగ అన్ని); ~ieTH² a. & n. 2. n. The number ~y, తొంబది సంఖ్య; (pl.) *the* ~*ies*, ధర్మామీటరుమీద డిగ్రీలు, ఒక శతాబ్దములో కాని మానవుని జీవితములోకాని సంవత్సరములు, 89 & 100 నడుమ వచ్చునవి.

Ninevite, n. నైనివా పట్టణములో నివసించువాడు.

ninny, n. అమాయకుడు, మూర్ఖుడు, దుర్బలమగు లక్షణములు, మనస్సు కలవాడు.

ninon, n. తేలికయైన సిల్కుబట్టతో తయారైన దుస్తులు. [F]

ninth, a. & n. 1. ఎనిమిదవ (సంఖ్య) తరువాతి సంఖ్య (*on the* ~, day of month, నెలలో తొమ్మిదవరోజు; ~ *part*, ఏదైన ఒక వస్తువు తొమ్మిది సమాన భాగములుగ విభజింప బడినప్పుడు తొమ్మిదవ భాగము; ~ *part of a man*, బట్టలు కుట్టువాడు). 2. n. (తొమ్మిదవ భాగము); (mus.) interval of octave & second.

ninthly, adv. తొమ్మిదవస్థానములో (లెక్కించునప్పుడు).

Niobe, n. సమీప బంధువుల పోగొట్టుకొని, నివారణ చేయుటకు వీలుకాని దుఃఖములో నున్న స్త్రీ. NiobeAN a. [చాల దుఃఖితురాలైన గ్రీకు పురాణగాథలలోని వ్యక్తి. ఈమె సంతానమంతయు సంహరింపబడగా దుఃఖితురాలైన ఈమె రాయిగా మారిపోయినది.]

niob|ium, n. (chem.). ఒక అపూర్వమైన లోహరూపమగు మూలపదార్థము, ఇది tantalum తో తరచుగ కలిసికానవచ్చును. ~IC, (chem.), ~OUS (chem.), aa.

nip¹, v.t. & i, & n. 1. గిల్లు, గట్టిగా నొక్కు, కొరుకు, మొగ్గను త్రుంచివేయు, వృద్ధిని నిరోధించు, నష్టదాయకముగ ప్రభావితముచేయు; ~pING² a., ~pingLY² adv.; తొందరగకాని, ఇతరులు చూడకుండగకాని తీసికొను, తీసివేయు, చురుకుగ లోనికి ప్రవేశించు. 2. n. గిల్లుట, గట్టిగ పిండుట, కొరుకుట, బాధకల్గించు మాట; ఆక్షేపణపదము, ఎత్తిపొడుపు మాట; పంటలు మొ. వానికి చలివలన పెరుగుదల కుంటుపడుట.

nip², n., & v.i. & t. ఉత్సాహమును కల్గించుటకై సేవించునట్టి కొలదిపాటి మద్యము, (vb.) కొలదిపాటి మద్యము సేవించు.

nipa, n. తూర్పు భారతమున పెరుగునట్టి ఒక విధమైన తాడిచెట్టు. [Malay]

nipper, n. In vbl senses of NIP¹,²; (NIP యొక్క క్రియార్థకములోకూడవాడబడును); ఒకవిధమైన చేప, || వీధి వర్తకునికి సహాయము చేయు పిల్లవాడు; (pl.) వస్తువులను పట్టుకొనుటకును, కత్తిరించుటకును వాడెడి ఒక పనిముట్టు. దీనికి పండ్లు ఉండును; చిమ్టా, పట్టుకారు మొదలైన సాధనములు; (pl.) ప్రక్కకాడలులేని కళ్లజోడు; గుర్రముయొక్క కొరుకుడుపన్ను; ఎండ్రకాయ మొ. వాని డెక్క.

nipple, n. చనుమొనలు, చూచుకములు (బిడ్డలకు పాలిచ్చి పెంచునట్టి జంతువుల దేహములలో పాలు స్రవించు నరములు ఇచ్చటికివచ్చి చేరును); చిన్నబిడ్డలు వీటినుండి పాలు త్రావుదురు; దానిపై చిన్నపిల్లలు పాలుత్రాగు గాజుసీసాకు తగిలించు రబ్బరు పీక, ఆచ్ఛాదనము; ఒక కొండపై నుండెడి నున్నని చిన్న ఎత్తు ప్రదేశము; తుపాకిలో తూటా అమర్చెడి చిల్లులుగల భాగము; || ~*wort*, పసుపువన్నె పూలుపూయు ఒకరకపు కలుపు మొక్క.

Nippon, n. జపాను. NipponIAN a., జపానుకు సంబంధించిన [f. Dai ~, native name of Japan, జపానుయొక్క స్థానికనామము, ఉదయభాస్కరుని గొప్పదేశము).

nirvana, n. బౌద్ధుల నిర్వాణము, శాశ్వతానందము, జీవి ప్రత్యేకతనణించి పరమాత్మయందు లీనమగుట. [Skr.]

nisi, conj. (legal). అట్లు కాకపోయినచో (తీర్పు, ఆజ్ఞ, నియమము - ఇవి చెల్లుబడియగును. అంతకు పూర్వమే వానిని రద్దు చేయవలసిన కారణము చూపలేకపోయినచో నై తీర్పు ఖాయమగును: || ~ *prius*, సంచారము చేయునట్టి న్యాయాధీశులచే సివిలునేరములు విచారింపబడుట. [L; ~ *prius*, అంతకు పూర్వమే సంభవింపకపోయినచో - ఈ ప్రభుత్వాజ్ఞలో పేరిపు అనబడు జిల్లా అధికారి ఒక నిర్ణీతమగు తేదీ నాటికి, జ్యూరీసభ్యుల నేర్పాటు చేయవలెనని తెలుపబడినది; న్యాయాధికారు అంతకు పూర్వమే వచ్చినచో జ్యూరీసభ్య లంతకుముందే యేర్పాటు కావలెను].

Nissen hut, n. సిమెంటు నేల, ఇనుపరేకుల కప్పు, సొరంగము ఆకారము గల ఒక గుడిసె.

nit, n. పేలు, తదితరములగు అన్యోన్యపజీవులగు పురుగుల గ్రుడ్లు.

niton, n. (Orig. name of) RADON.

nitrate¹, n. నైట్రిక్ ఆమ్లముతో మరొక పదార్థము కలియుటవలన ఏర్పడు లవణము, లేదా నైట్రిక్ ఆమ్లము, ఆల్కోహాలు కలుపుటచే ఏర్పడునది; (short for) *potassium* or *sodium* ~.

nitr|ate², v.t. నత్రికామ్లముతో కలుపు-దానిచే తడుపు, లేదా నింపు. ~ATION n.,

nitre, n. పెట్లుప్పు, పటాసు; *cubic* ~, సోడియమ్ నైట్రేటు.

nitric, a. నైట్రోజనుకు సంబంధించు; నైట్రోజను కల; ~ *acid*, నైట్రికు ఆమ్లము. ఇదీ స్వచ్ఛమై, రంగులేనిదై, ఘాటయి, గాఢముగ పుండుచేయు ద్రావకము; aquafortis, నైట్రిక్ ఆమ్లము.

nitri|fy, v.t. నైట్రోజను వాయువుతో సమ్మిశ్రణము చేయు, నైట్రిక్ ఆమ్లముగా పరివర్తనముచేయు. ~FICATION n.

nitrite, n. ఆల్కోహాలుతోగాని మరియొక మూలపదార్థముతోగాని నైట్రసు ఆమ్లమును సమ్మిశ్రణము చేయుటచే ఏర్పడు లవణము.

nitro-, comb. form. నైట్రిక్ ఆమ్లమునకు సంబంధించిన, అది కలిసిన, దానితో తయారైన, అను నర్థములలో వాడబడును; ~-*acid*, నైట్రికు ఆమ్లము organic ఆమ్లముల సంయోగపదార్థము; ~-*compound*, నైట్రిక్ ఆమ్ల చర్యచే ఏర్పడు సమ్మిశ్రణము; ~-*explosive*, నైట్రిక్ ఆమ్ల సహాయముతో

తయారుచేసిన ప్రేలుడు పదార్థము; ~-*glycerin(e)*, నైట్రికు ఆమ్లము, సల్ఫరు ఆమ్లము లకు గ్లిసరైను చేర్చుటవలన ఏర్పడు భయంకరమైన ప్రేలుడు పదార్థము; ఇది పసుపు రంగు కలిగి నూనెవలె నుండును; ~-*powder*, నైట్రికు ఆమ్లముతో చేయబడిన తుపాకిమందు; ~-*sulphuric*, నైట్రికు ఆమ్లము, సల్ఫరు ఆమ్లముల సమ్మేళనముచే ఏర్పడినది; *nitroxyl*, నైట్రోజను — ఆక్సిజను వాయువులను రాసాయనిక పద్ధతిచే కలుపుట.

nitrogen, n. రంగు, రుచి, వాసనలేనిదై వాతావరణములో ఐదింట నాలుగు వంతులు వ్యాపించియున్న వాయువు; నైట్రోజన్. **nitrogenOUS** a.

nitrous, a. సురేకారమునకు సంబంధించిన, దానివలె ఉన్న, దానితో నిండిన (~ *acid*, నైట్రసు ఆమ్లము, నైట్రిక్ ఆమ్లములోకన్న దీనిలో ప్రాణవాయువు తక్కువ ఉండును; ~ *oxide*, మత్తుకలిగించుటకై ఇచ్చు ఒక వాయువు, హాసకరవాయువు).

nitwit, n. తెలివితక్కువవాడు. ~tED[2] a.

|| **nix**[1], int. (sl.) యజమాని వచ్చుచున్నాడని తోటపనివారికి హెచ్చరిక ఇచ్చు.

nix[2], n. (fem. ~*ie*). జలపిశాచము. [G]

nix[3], n. (sl.). ఏమియులేదు, శూన్యము.[Du.]

Nizam, n. పూర్వపు హైదరాబాదు పరిపాలకులు వహించిన బిరుదము; టర్కీదేశపుస్థాయీ సైన్యమునకుచెందినవాడు. [Hind.]

no[1], a. 1. నఞర్థకము, లేదు, లేని, ఏదియును కాదు (*no circumstances could justify it*, ఎట్టి పరిస్థితులలోను అది న్యాయముకాదు; *no date*, హ్రస్వరూపము, *n.d.*, = తేదీ లేనిది, గ్రంథాలయ పట్టికలో పుస్తకములు, ఉత్తరములు వగైరా తారీఖులేనివి; *no song no supper*, నీవు పాడిననే భోజనము దొరుకును; *no* END[1], అంతులేనిది; *by no* MEAN[1]*s*, ఏ విధముగ చూచినను). 2. ఉద్దేశించిన దానికి భిన్నము (గౌరవప్రదమైన సేవకాదు; *is no part of my plan*, అది నా పథకము లేదా ప్రణాళికలో చేరినది కాదు; *is no genius*, పెద్ద తెలివికలవాడేమియు కాదు, అసాధారణ బుద్ధిమంతుడు కాదు; *is no distance*, పెద్ద దూరమేమీ కాదు, సమీపమే; *did it in no time*, క్షణములో ఆ పని ముగించినాడు; *there's no accounting for tastes*, రుచిభేదములకు హేతు [illegible]; *there was no mistaking* [illegible] ఉద్దేశించిన దానితో సందేహములేదు). 3. హీనమైన స్థానాపన్నము, అభావము; (*these opinions or rather no opinions*, ఈ భావములు ఉన్నను, లేకున్నను; *his faith or no-faith*, అతనికి విశ్వాసము ఏర్పడినను, ఏర్పడకపోయినను). 4. వాక్యములో అధ్యాహారము, అట్టిది జరుగకుండుగాక (*no-Popery, surrender*, పోప్ మతాధికార వ్యవస్థవలదు, లొంగిపోవుట అసంభవము, అచింత్యము; *no-Popery riots*, పోప్ మతాధికార వ్యవస్థ వలదను దొమ్మీలు, కల్లోలములు; *a no-confidence vote*, విశ్వాసరాహిత్యపు వోటు; *now no mistake*, నేను చెప్పినది తప్పుగా అర్థము చేసికొనవద్దు, నిక్కచ్చిగా తెలిసికొనుము, *no cards, no flowers*, మృతుని అపరకర్మలకై ఎవరిని ఆహ్వానించుట లేదు, పుష్పసమర్పణము మొదలైనవి ఉద్దిష్టములు కావు; *no* DOUBT[1]; *no* FEAR[1]; *no* WONDER[1], సందేహమునకు తావులేదు, అట్లే భయము, ఆశ్చర్యము). 5. *No ball*, 'తప్పుడుబంతి' అని క్రికెట్టు ఆటలో మధ్యవర్తి తీర్పుచెప్పుట, అట్లే bowler (బంతిని విసురు ఆటకాడు) రూడ పొరబాటు బంతి అని ప్రకటించుట; *no-being*, అదొక బ్రతుకుకాదు; *nobody*, ఏవ్యక్తి కాదు, బాధ్యతగల వ్యక్తి కాదనుట, (*everybody's* BUSINESS *is nobody's business*, పదిమందికి సంబంధించిన కార్యము ఏ ఒక్కనికిని పట్టదు (ఉమ్మడి గొడ్డు మురిగిచచ్చినదనినట్లు); *nobody ever did his*, or irreg. *their, work better*, ఏ వ్యక్తియు తన సొంతపనిని ఇంతకంటె మేలుగా చేసికొనలేదు), (w. pl.) ప్రాముఖ్యము, అధికారము, వహోదా మొ.వి బొత్తిగాలేని వ్యక్తి; *no bon* (army sl.), నిరుపయోగము. పనికిరానిది; *nohow*, ఏ విధముగాను కాదు; *nohow*, పాడైనది, పని చేయు స్థితిలో లేదు; *no man*, ఎవరును కాదు, హక్కుదారు కానినుట; *no man's land*, ఎవరికిని హక్కైన స్థలము కాదు, ఏ పక్షమునకును చెందని భూమి, మరుభూమి, వివాదాస్పదమైన ప్రదేశము, (mil.) యుద్ధ గతులైన పక్షముల trenches (రక్షణ గర్తములు) మధ్య విడిచిన ఖాళీప్రదేశము; *no meaning*, అర్థములేని మాట, వ్యర్థభాషణము; *no one man could lift it*, ఏ ఒక్క వ్యక్తియు దానిని ఎత్తలేకుండెను; *no side*, football క్రీడలో ఆట ముగిసినదని umpire ప్రకటించుట; *no thoroughfare*, ఒకదారి, వీధి రెండవకొనను మూసియుండును అని ప్రకటన, రాజమార్గముకాదు; *no trump(s)*, బ్రిడ్జి ఆటలో తురుఫు లేదని ప్రకటన; *no-trumper*, అట్లు ఆడువాడు; *noway(s)*, *nowise*, ఏ విధముగను కాదు; *no whit*, ఎంతమాత్రమును కాదు.

no[2], adv. (*whether or no*, ఎటుజూచినను, ఏపద్ధతిలోనైనను, *tell me whether or no*, అట్లు అగునోకాదో చెప్పుము; *pleasant or no, it is true*).

no[3], adv. 1. (Also with compar.) ఏవిధముగనుకాదు, బొత్తిగాకాదు, (*no better than before*, ఇంతకుముందుకంటె ఏమియు మేలుకాదు; *is no better than she should be*, ఎక్కువ మర్యాదస్థురాలు కాదు; *no sooner had he said it than*, అతడీమాట చెప్పినవెంటనే, ఈమాట చెప్పినాడోలేదో; *no sooner said than done*, చెప్పుటయే తడవుగా పని జరిగిపోయినది; *no* LONG[1]*er*, ఇకమీదకాదు). 2. *No less* (*than*), as much (n., a., adv.) తక్కువకాకుండ; (*gave me £ 50 no less, no less than £ 50*, అతడు నాకు 50 పౌండ్లకు తక్కువకాకుండ ఇచ్చెను, 50 పౌండ్లవరకును ఇచ్చెను; *no less than ten people have told me*, పదిమందికి తక్కువకాకుండ నాకది చెప్పిరి; *did it no less for my warning*, నేను హెచ్చరిక చేసినప్పటికిని అది చేసినాడు; *is no less than a scandal*, అపకీర్తికర ప్రవర్తనకేమియు తక్కువకాదు; *a no less fatal victory*, ఇంత ప్రాణాపాయకరమైన విజయము మరొకటిలేదు). 3. *No more*, (n.) ఇంతకుమించి; (*have no more to say*, ఇంతకుమించి చెప్పవలసినది లేదు; *want no more of it*, దానికంటె మించి ఏమియు కోరను; *say no more* or *let us have no more of it*, ఇంతకుమించి ఏమియు చెప్పవలదు, ఇంతటితో చాలును, ఇంతటితో ముగింతము); (adj.) *no more wine?*, మద్యమింకేమియు వలదు; (adv. *is no more*, ఆయన ఇంక లేడు, మరణించెను; *is no more a lord than I am*, నేనెంత ప్రభువునో వాడును అంతియే, నేను కాను, వాడునుకాడు అనుట; *could no more help laughing than I could fly*, నేను ఎగురగల్గుట ఎంతయో, అతడు నవ్వు ఆపుకొనగల్గుట అంత, రెండును సాధ్యముకావు;

you did not come, no more did he, నీవు ఎంతవచ్చితివో వాడును అంతియే, ఇద్దరును రాలేదు.

no⁴, నకారార్థ సూచక వాక్యభావమును ఇచ్చు వర్ణకముగాను. n. (pl. *noes*). **1.** నీ ప్రశ్నకు సమాధానము వ్యతిరేకమునందు లేదు, కాదు అనుట; నీ ప్రార్థన లేదా నీ ఆజ్ఞ మన్నింపబడదు, నీవుచేసిన కథనము, ఉద్దేశించిన పద్ధతి, వచ్చిన పర్యవసానము సరి కాదు, as *a man could not lift it, no, nor half a dozen,* ఒక మనిషి దానిని ఎత్త లేడు సరికదా అరడజను మందికూడ ఎత్తలేరు, ఒకడుకాదుగదా అరడజను మందికూడ దానిని ఎత్తలేకుండిరి. **2.** n. లేదు, నాస్తి, కాదనుట, నిరాకరణము; (*two noes make a yes,* రెండు వ్యతిరేకార్థకములు ఒక భావార్థకమగును, రెండు 'కాదులు' ఒక 'అవును' అగును; *will not take no for an answer,* సమాధానముగా వ్యతిరేకమును ఒప్పుకొనడు, జరిగితీరవలెనని అనును); (pl.) ప్రతిపాదనకు వ్యతిరేకులు; (*the noes have it,* వ్యతిరేకులు నెగ్గినారు, అధికసంఖ్యలో ఉన్నారు).

no⁵, noh, n. నృత్యము, పాటలతో గూడిన ఒకరకము జపానుదేశపు నాటకరీతి; (మొదట మతపరమైనది). [Jap.]

Noachian, Noachic, aa. నోవాకు లేదా ఆతని కాలమునకు సంబంధించినది.

Noah, n. హీబ్రూజాతి మూలపురుషుడు; *~'s ark,* ప్రళయ కాలమున నహోవాయు, ఆతని కుటుంబము, పశువులు, ప్రాణములు కాపాడుకొన్న ఓడ (*Gen.* vi), దాని ననుకరించుచు చేయబడిన పిల్లల క్రీడావస్తువు; పెద్దదియు, మోయరానిదియు, పూర్వకాలపు నమోనా వాహనము- రెండు valves కలది; విడివడిన మబ్బుపింజ; *~'s nightcap,* పసుపు పచ్చని పూలుపూయు ఒకజాతి మొక్క.

nob¹, n., & v.t. (sl.). తల; పేకాటలో జాకీ బొమ్మ,(*one for his ~,* జాకీ ఉన్నవాడు గెల్చుకొన్న పాయంటు).

nob², n. (sl.). పైతరగతుల వ్యక్తి, కులీనుడు.

‖**nobble,** v.t. (sl.). పందెము గుర్రము నెగ్గకుండుటకై దానికి వైకల్యము కలిగించు; మాయోపాయములచే ఒకరి అభిమానము సంపాదించు; ధనము మొ. వి అన్యాయ మార్గమున చేజిక్కించుకొను; నేరస్థుని పట్టుకొను.

nobby, a. (sl.). NOB², అర్థమునకు సరిపడు, ఒప్పిదమైన, చురుకైన, చక్కని, తెలివైన.

Nobel prize, n. డైనమైటు (ప్రేలుడువస్తువు) కనిపెట్టిన స్వీడను దేశీయుడైన ఆల్ఫ్రెడు నోబెల్ (d. 1896) అను నాతడు దానము చేసిన ధనమునుండి ప్రతి సంవత్సరము ఇచ్చు బహుమానము (ఇది భౌతికశాస్త్రము, రసాయన శాస్త్రము, వైద్యశాస్త్రము, వాఙ్మయము, శాంతిదోహదము — వీనికి ఈయ బడును).

nobiliary, a. కులీనతకు, ఉన్నత వర్గమునకు సంబంధించిన (*~ particle,* బిరుదులకు ముందు గౌరవసూచకముగావాడు ఉపపదము, ఫ్రెంచి *de,* జర్మన్ *von,* మొ. గా; *~ pride, rank,* etc. కులీనతాగర్వము, ఆభిజాత్యము). [F]

nobility, n. ఉదాత్తశీలము, ఉన్నత మనస్సు. జన్మము, శ్రేణి; శ్రీమంతుల వర్గము.

noble, a. & n. **1.** ప్రభువర్గమునకు చెందిన; ఉన్నతవంశమునకు పుట్టిన; ఉదాత్తశీలము, ఆదర్శములుకల;(~**-mindED²** a., ~**-mindedNESS** n.); శీలౌన్నత్యము చూపు; ఔదార్యముగల; నైతికముగా సమున్నతుడైన, ప్రశస్తమైన, మిక్కిలి గొప్పదైన, దేదీప్యమాన మయిన, వైభవోపేతమైన; ఆశ్చర్యకరమైన, అద్భుతావహమైన, శ్రేష్ఠమైన; ప్రశంసావహమైన, (*a ~ horse,cellar,* etc., ప్రశస్తమైన అశ్వము, నేలమాళిగ); బంగారము, వెండి, ప్లాటినమ్‌వంటి లోహము లకు విశేషణమైనప్పుడు — ప్రశస్తలోహము —రాసాయనిక క్రియలకు సులభముగా లొంగని,మార్పుచెందని,గాలికి గాని నీటికిగాని రంగుమారని, త్రుప్పుపట్టని, ఆమ్లచర్యలకు సులభముగా పరిణామము చెందని; *~man,* ఉదార పురుషుడు, peer, ఔదార్యముగల ప్రభువర్గీయుడు; *~women,* ఉన్నతవంశ సంభూతయైన స్త్రీ. ~**NESS** n., **nobLY²** adv. **2.** n. ~man; ఒక రకము ప్రాత నాణెము.

noblesse, n. (అన్యదేశమునకు చెందిన) ప్రభువర్గము; *~ oblige,* విశేషాధికారము ప్రత్యేక బాధ్యతలను తెచ్చిపెట్టును. [F]

nock¹, n., & v.t. **1.** అల్లెత్రాటిని పట్టుకొనుటకు విల్లు చివరఉండు గంటు లేదా గాడి, వింటి నారిని గ్రహించుటకు బాణము చివర ఉండు గాడి. **2.** v.t. బాణమును నాటిమీద అమర్చుట.

nock², n. కొన్ని తెరచాపలలో ముందుభాగపు పై మూల.

noct(i)-,comb.form.,(by)night,as *~umbulant,* రాత్రియందు సంచరించు, నిద్రలో నడచెడి: *~iflorous,* రాత్రులుపూచునట్టి; *~iluca,* రాత్రి వెలుగునిచ్చు ఒక ప్రాణి, మిణుగురు పురుగువంటిది; *~ivagant, ~ivagous,* రాత్రించరమైన, నక్తంచరమైన.

noctule, n. బ్రిటనులో కనబడు మిక్కిలి పెద్ద జాతిదైన గబ్బిలము.

nocturnal, a. నిశాసంచారముగల, రాత్రియందు చేయబడిన.

nocturne, n. రాత్రిపూట పాడు భక్తిగీతము, స్వాప్నిక జగత్తులోనికి కొనిపోవు గీతము; (paint) రాత్రిదృశ్యము. [F]

nod, v.i. & t., & n. **1.** తలఊచు, శిరఃకంపనముచేయు, వందన సూచకముగా తల కొంచెము ముందుకువంచు; (*~ding acquaintance,* ఒక వ్యక్తితోగాని, విషయముతోగాని స్వల్పపరిచయ సూచకముగా తలఊచు), అంగీకారము తెల్పు; అధికారసూచకముగా శిరఃకంపనముచేయు; నిద్రమత్తుచే తల ముందుకు వాల్చుట, కునికిపాట్లుపడు; నిద్ర మాంద్యముచే పొరపాట్లుచేయు, ప్రమాద పడు; (*Homer sometimes ~s,* హోమరు మహాకవికూడ ఒక్కొక్కప్పుడు కునుకునురచనలో పొరపడును); ప్రజ్ఞావంతులుకూడ ఒక్కొక్కప్పుడుమాంద్యము ప్రదర్శింతురు, స్ఖాలిత్యములు చేయుదురు, 'ప్రమాదో ధీమతామ్ అపి' అన్నట్లు;(భవనముల విషయము, also fig.), నిటారుగా నిలబడక ఒరిగి యుండుట, (పక్షుల ఈకలు) పైకి క్రిందికి ఆడు, నృత్యముచేయు, అంగీకార సూచకముగా తల వంకించు, ఊపు. **2.** n. ~ding of the head, శిరఃకంపనము, నిరంకుశమైన అధికారసూచకముగా; (*the empire was at* or *dependent on his ~,* సామ్రాజ్యము ఆయన శిరఃకంపనముమీద లేదా తల యూచుటమీద ఆధారపడియున్నది); *land of Nod,* నిద్రాదేశము (with ref. to Phr. in *Gen.* iv. 16).

noddle¹, n. (colloq.). తల, శీర్షము.

noddle², v.t. తలయూచు, కదలుచు.

noddy, n. మందబుద్ధి, తెలివితక్కువవాడు; ఉష్ణమండలపు సముద్రపక్షి.

node, n. కణుపు, చెట్టుకొమ్మ మొ. వానిమీద ముడి; ఆకులుమొలచు స్థానము; కీళ్లవాత వ్యాధిచే సంధులమీద లేచు గట్టి కణి; ఒకతి

గ్రహము యొక్క కక్ష్య, దీర్ఘవృత్తము ఖండించుకొను స్థానము, పాతబిందువు; **nodICAL** a., కంపమానమగు వస్తువుయొక్క నిష్పందబిందువు లేదా రేఖ, వక్రరేఖ తనను తాను ఖండించుకొను బిందువు. **nodAL** a.

nodose, a. ముడులుగల, కణుతులు తేలిన.

nodosity, n. ముడులు కలిగియుండుట, చిక్కులుపడియుండుట; కణితితేరుట, బుడిపి.

nodul|e, n. గోళాకారపు ముద్ద, మొక్కమీది చిన్న బుడిపి; ముడులుపడిన చిన్న కంతి, నాడీకేంద్రముమీది కణితి లేదా వాపు. ~AR[1], ~ated, ~OSE[1], ~OUS, aa., ~ATION n.

nodus, n. (pl. *-di*). చిక్కుపడిన బిందువు, కృచ్ఛ్రము, కష్టము, సమస్య, కావ్యము ఇతివృత్తములో లేదా కథావస్తువులో సంకీర్ణత. [L]

Noel. = NOWEL.

noetic, a. & n. 1. బుద్ధి సంబంధమైన; కేవల బౌద్ధిక—నిరాకారమైన; బుద్ధిమాత్ర గ్రాహ్యమైన ఊహాలు చేయుట, ఊహాచింతనము; తత్వచింతకుడైన. 2. n. (Sing. or pl.) బుద్ధి విషయకశాస్త్రము, విజ్ఞానము.

nog[1], n., & v.t. 1. గుండుమూది, కొయ్యచీల, నరికిన తరువాత చెట్టుమీద మిగులు మొండెము. 2. v.t. చీలలతో బిగించు; ఇటుక, కాంక్రీటు, రాయి మొ. వానితో కట్టు. ~gING[1] n.

nog[2], n. E.-Anglia లో తయారుచేయు ఒక విధము ఘాటైన మద్యము.

noggin, n. ఒక రకము గిన్నె, చషకము; చిన్న కొలపాత్ర; ¼ pint, of liquor.

noil, n. (Sing. or pl.) ఉన్నిని చిక్కుతీయగా మిగులు చిన్న ముక్కలు.

noise, n., & v.t. & i. 1. పెద్ద గోల, అలజడి, సందడి, అరుపులు, జనము యొక్క మాటలు, కదలికల సంకుల ధ్వని, కర్కశధ్వని, సద్దు. ~LESS a.; ~lessLY[2] adv., ~lessNESS n.; *big* ~ (colloq., orig. U. S.), ప్రముఖవ్యక్తి; *make* ~, lit., అధిక ప్రసంగముచేయు, నలుగురి నోళ్లలో పడు, ప్రఖ్యాతిశాలగు. 2. vb. బహిరంగముచేయు; వెల్లడించు, విశేషములతో ప్రత్యేకించు (ఒక [illegible] [illegible] ఇష్టముము విదేశములలో [illegible] (abroad) [illegible]; హాస్యాపుడి [illegible]).

noisette[1], n. ఒక రకపు గులాబీ పువ్వు, చీనా జాతికిని కస్తూరి జాతికిని ఏర్పడిన సంకరజాతి. [*N*~, grower, 1817].

noisette[2], n. (Usu.pl.) ఒక విధముగా వండబడిన చిన్నచిన్న మాంసపుముక్కల వంటకము. [F]

noisome, a. హానికరమైన, అసహ్యకరమైన; చెడువాసనగల; ఆక్షేపణీయమైన, కోపము తెప్పించెడు, బాధాకరమగు. ~NESS n.

nois|y, a. అరచెడి, గలాభాచేసెడి, పెద్ద సందడి చేయు; (రంగు, దుస్తులు, సాహిత్యశైలి) ఆడంబరమైన ప్రాముఖ్యము వహించు, విప్లవాత్మకమైన, దౌర్జన్యపూరితమైన, కొట్టవచ్చినట్లున్న. ~ILY[2] adv., ~INESS n.

nolens volens, adv. అయినను కాకపోయినను, ఇష్టమున్నను లేకున్నను, బలవంతముగా. [L]

nolimetangere, n. రాచపుండు, కంతిరోగము వంటి రోగము; జోక్యము కలిగించుకొనకుండ, సమీపించకుండ హెచ్చరిక (*carries a* ~ *in his face*, సమీపించరాదు, ముట్టరాదను హెచ్చరిక ఆతని ముఖమునందున్నది); మాగ్ధలీనుకు కన్పించిన క్రీస్తు రూపము. [L]

||**noll,** n. (now dial.). నడినెత్తి, శీర్షము.

nolle pros equi, n. (legal). అభియోగము ఉపసంహరించనైనది అని కోర్టు రికార్డుపై వ్రాయు మాట, అభియోగము నిలుపుదల. [L]

nolo episcopari, n. బాధ్యతతోగూడిన పదవిని అంగీకరించనని ప్రకటించు మాటలు (=నాకు బిషప్పు పదవి వలదు అని ప్రకటించుట). [L]

nomad, n. & a. పశుగ్రాసమునకై స్థలము నుండి స్థలాంతరములకు పోవు సంచారజాతి మనుష్యుడు; దేశద్రిమ్మరి; సంచారశీలత. **nomadIC** a., **nomadICALLY** adv., ~ISM (2) n., ~IZE(2) v.i.

nomade, Var. (now rare) of prec. పూర్వపదము రూపాంతరము, ఇప్పుడు అరుదు.

nom de guerre, n. గుప్తనామము, మారుపేరు. [F]

nom de plume, n. రచయితలు పెట్టుకొను మారుపేరు, కలముపేరు, రచనలు ప్రకటించునప్పుడు అతడు వహించు నామాంతరము పొడిపేరు, కలంపేరు. [F]

nomenclator, n. ప్రాచీన రోము దేశములో విందుకువచ్చు అతిథుల పేర్లు చెప్పి, వారి ఆసనములను నిర్దేశించు జానిసేవకుడు (ఇప్పుడును ఈ కృత్యముల సందర్భమున ఇది వాడుకలో ఉన్నది); పేర్లు పెట్టువాడు, కల్పించువాడు; ముఖ్యముగా విజ్ఞానశాస్త్రమునందు, వర్గీకరణము.

nomencl|ature, n. నామముల పట్టిక, జాబితా, రిజిస్టరు (ఇప్పుడు వాడుక అరుదు); ఒక వ్యక్తి లేదా సంఘము వస్తువులకు పేర్లుపెట్టు విధానము, ఒక శాస్త్రపు పారిభాషిక పదావళి, క్రమపద్ధతిపై పేర్లు పెట్టుట. ~ATIVE a.

nominal, a. నామవాచక సంబంధమైన, దానివలె (~ & *verbal roots*, నామధాతువులు - క్రియాధాతువులు); (~ & *essential distinctions*, నామభేదములు - వాస్తవిక భేదములు); ~ *definition*, పేరులోగాని తత్సంబంధి భావములోగాని ఉద్దేశింపబడిన గుర్తుల కథనము లేదా వర్ణనము సర్వలక్షణములను పేర్కొను నిర్వచనము; నామమాత్రమైన, వాస్తవముకాని, అస్తిత్వములేని (~ & *real price*, నామమాత్రపు ధర, వాస్తవిక ధర; ~ *ruler*, నామమాత్రపు రాజు; ~ *sum, rent*, etc., లాంఛనప్రాయమైన మొత్తము అద్దె, కిరాయి); ~LY[2] adv.; (~ *list of officers* etc.; ~ *roll*, ఉద్యోగుల పేర్లుగల పట్టిక, జాబితా).

nominal|ism, n. (philos.). విశ్వాధికృతములు, అమూర్తములు అగు భావనలు నామమాత్రములు (opp. *realism*) అను సిద్ధాంతము. ~IST(2) n., ~ISTIC a.

nominat|e, v.t. పేరుపెట్టి పిలుచు; పేరెత్తి చెప్పు సమావేశమునకై తారీఖు, స్థలము మొ.వి ఉదాహరించు, (now rare); నియామకముచేయు, ఎన్నికలకు నిలబెట్టు (*a board of six* ~*ed & six elected members*, 6 గురు నియామకము అయిన సభ్యులు, 6 గురు ఎన్నికైన సభ్యులుగల బోర్డు లేదా సంఘము; *the candidates were* ~*ed today*, అభ్యర్థుల నియామకము ఈ దినము జరిగినది). ~OR, **nominEE,** nn.

nomination, n. కృదర్థములలో; also, ఉద్యోగమునకు నియామకముచేయు హక్కు; (*have a* ~ *at your service*, నీకు తోడ్పడుటకై ఒక ఉపపాదనమును సంపాదించుకొనుము).

nominative, a. & n. 1. ప్రథమావిభక్తి, క్రియకు కర్తగా వాడబడు పదముతో సంబంధించునది; (~ *absolute*, లాటినునందలి

పంచమీవిభక్తివలె స్వతంత్రాన్వయము, as *this being so, I did nothing,* ఇది ఇట్లు ఉండుటచేత నేనేమియు చేయలేదు); (~-*ending, form,* ప్రథమావిభక్తి ప్రత్యయముతోగూడిన, అట్టిరూపము); ప్రథమావిభక్తిలోఉన్న పదము. **nominativAL a. 2.** నియామక పద్ధతిని ఉపపాదింపబడిన: (*the* ~ *& the elective principles, members,* నియామక సూత్రములు, అట్టి సభ్యులు).

non, Latin adv. = లేదు, కాదు, నకారార్థకము, పదబంధములలో కూర్చబడునది: ~-*assumpsit,* ముద్దాయి ఎట్టి వాగ్దానమును చేయలేదను వాదము; ~ *compos* (*mentis*), మనస్సు వశమునందు లేనివాడు, ఉన్మాదుడు, పిచ్చివాడు; ~*esse,* అభావము, లేకుండుట; ~*est, inventus,* వాడు కనుగొనబడ లేదు; ~*est,* or ~ *inventus,* ముద్దాయి నా అధీన ప్రదేశములో కనబడుటలేదని షెరిఫు కోర్టు ఆజ్ఞను త్రిప్పి పంపుట; ~*liquet,* అది విశదముగా లేదు — అనుమానాస్పదమైన సమయములోజూరీవారు అభియోగమును మరొక దినమునకు వాయిదావేయుచుపలుకుమాటలు; ~ *nobis,* విజయము ద్వైవాధీనముకాని మామీద ఆధారపడి యుండలేదనునప్పుడు వాడునది, విజయగీతము; ~ *placet,* అది నాకు సంతృప్తిని కలిగించదు, మతసభలలోను, విశ్వవిద్యాలయములందును వ్యతిరేక తీర్మానము; (also as v.t., తొలగద్రోయు), ~ *plus ultra,* = NE PLUS ULTRA; ~ *possumus,* అశక్తతతెలుపు పదబంధము, మేము చేయలేము అనుట — అశక్తత, నిరాకరణ సూచించును; ~*sequitur,* అసందర్భమగు ఊహ, లోకవిశ్వాసమునకు విరుద్ధమైన పరిణామము.

non-, pref. **1.** నఞర్థక ప్రత్యయము, ఒక పనిచేయకుండుట, చేయుటనుండి విరమించుట మొ. అర్థముల నిచ్చును; ~-*acceptance,* ఆమోద నిరాకరణము; ~-*access,* దాంపత్యవిధులకు అందరాకుండుట; ~-*acquaintance,* పరిచయరాహిత్యము ~-*appearance,* కనబడకుండుట, ముఖ్యముగ న్యాయస్థానములో సాక్షిగా హాజరుకాకుండుట; ~-*attendance,* గైరుహాజరి; ~-*claim,* చట్టప్రకారమైన వ్యవధిలో రావలసినది అడుగకుండుట; ~-*committal,* ఒక ప్రత్యేక కార్యవిధానమునకు తనను బద్ధుని కావించుకొనకుండుట, గోడమీది పిల్లి వాటము, as ~-*committal answer*; ~-*compliance,* ఆజ్ఞాపాలన చేయకుండుట; ~-*co-operation,* సహాయ నిరాకరణము, (భారతదేశ రాజకీయములలో) బ్రిటిషు ప్రభుత్వముతో సహకరించుటకు తిరస్కరించుట; ~-*feasance* (legal), చేయవలసిన పని చేయకుండుట, కర్తవ్యభంగము; ~-*interference, -intervention,* రాజకీయములలోను, అంతర్జాతీయ వ్యవహారములలోను, ఇతరుల వివాదములలో పాల్గొనకుండుట, తలదూర్చకుండుట; ~-*intrusion,* (స్కాట్లండుచర్చి) సభ్యులకు అంగీకారము కాని క్రైస్తవ పురోహితుని సభమీద రుద్దరాదను విధానము; ~-*joinder* (legal), ఒక దావాలో భాగస్వామియగుటకు భాగస్వామ్యములోని ఒకడు నిరాకరించుట; ~-*payment,* చెల్లింపు నిరాకరణము లేదా చెల్లింపకుండుట; ~-*perception,* దర్శనాభావము; ~-*performance,* ఆచరణలో పెట్టకుండుట, నిర్వహణకు తిరస్కారము; ~-*resistance,* (hist.), అక్రమముగా ప్రవర్తించినను అధికారమును నిరోధించకూడదను 17వ శతాబ్ది సిద్ధాంతము; ~-*success,* విజయాభావము; ~-*usage* ప్రయోగాభావము; ~-*use,* ~-*user,* (legal), ఒక హక్కును అమలులో ఉంచుకొనకుండుటచే అది రద్దగుట. **2.** నిర్దిష్ట వ్యక్తి లేదా వస్తువు అది కాదనుట; ~-*abstainer,* మద్యనిషేధమును పాటించువాడు కాడు; ~-*ego* (metaphys.), అంతయు చైతన్యపదార్థముకాదు, అహం ప్రత్యయము - పరప్రత్యయము; ~-*member,* ~-*membership,* సభ్యేతరుడు, సభ్యత్వము లేకుండుట; ~-*metal,* లోహేతరము, (chem.); ~-*metallic,* లోహధర్మములులేని. **3.** ఒకదానితో సంబంధములేని, దాని ప్రమేయములేని; ~-*jury,* జ్యూరీలేకుండ విచారణము; ~-*party,* ఏ పక్షముతోను ప్రమేయములేకుండ పరిష్కరించదగినది; ~-*skid,* మోటర్ల విషయము, బురదనేలపై జారని, అట్టి రక్షణకలవి; ~-*society,* ~-*union,* ~-*unionist,* కార్మిక వర్గ సంఘములకు, యూనియన్లకు చెందని వ్యక్తి; ~-*stop,* (రైలు, బస్సు మొ. వి) మధ్యమధ్య మజిలీలలో ఆగక ఏకాయెకి పయనించునవి: (n.) ~-stop train, ఎక్కడను ఆగక గమ్యస్థానమునకు పరుగెత్తు రైలు బండి. **4.** ~-*belligerent,* a & n. (దేశము) యుద్ధములో పాల్గొననిది; ~-*collegiate,* (విద్యార్థి) కళాశాలలో విద్యాభ్యాసము చేయనివాడు, (విశ్వవిద్యాలయము విషయమున) అనుబంధకళాశాలలులేని; ~-*combatant,* (వ్యక్తి, ముఖ్యముగ సైన్యములో) యుద్ధముచేయ నవసరములేని సర్జను, క్రైస్తవ పురోహితుడు, రోగుల మోటార్లను నడుపువాడు వంటివారు, పౌరవర్గ సభ్యుడు, సైనికేతరుడు; ~-*commissioned,* సైనిక సనదు పొందనివాడు, సార్జంటు, కార్పొరల్ వంటి సైన్యోద్యోగి; ~-*communicant,* కమ్యూనియన్ ప్రార్థనలలో పాల్గొననివ్యక్తి; ~-*conducting,* ఉష్ణశక్తిని, విద్యుచ్ఛక్తిని తనద్వారా ప్రసరింపజేయని; ~-*conductor,* అట్టి పదార్థము లేదా వాహకము; ~-*conductibility,* వాహకత్వ శూన్యత; || ~-*content*; ప్రభువుల సభలో ప్రతిపాదనమును వ్యతిరేకించు సభ్యుడు; ~-*essential,* a. & n.; ప్రాముఖ్యములేని, ఆవశ్యకతలేని; ~-*Euclidean,* యూక్లిడు క్షేత్రగణితము కావించిన ఊహనములను నిరాకరించు లేదా ఉపేక్షించు; ~-*existent,* ~-*existence,* స్థితిలేని, అభావమైన, అభావస్థితి; ~-*flammable,* మంటలురాని, ఫ్లానలు బట్ట వంటిది; ~-*juring, -juror,* రాజు విలియమ్, రాణి మేరీలపట్ల స్వామిభక్తి ప్రమాణము చేయుటకు నిరాకరించిన క్రైస్తవమతవర్గ సభ్యుడు; ~-*nuclear,* అణుశక్తి వర్జితమైన యుద్ధతంత్రము, ఆయుధములు, (సంప్రదాయకమైన) పూర్వపద్ధతి యుద్ధవిధానము; ~-*office-holding* etc., ఉద్యోగము స్వీకరింపని; || ~-*provided,* ప్రభుత్వసహాయము పొందని పాఠశాలలు. **5.** విశేషణపదములకు ముందువచ్చి సామాన్యమైన వ్యతిరేకార్థమును సూచించును; *in-, un-,* వంటి ప్రత్యయములు చేరినప్పుడువలె గర్హ్యము అను భావము కల్గించదు; ~-*effective,* (సైనికుడు, నావికుడు) అట్టి విధులు నిర్వహించుటకు తగడు; ~-*human,* మానవేతరమైన (cf. INHUMAN); ~-*logical,* తర్కపద్ధతులమీద సాగని, (cf. ILLOGICAL); ~-*moral,* నైతిక సూత్రములతో సంబంధించని, (cf. IMMORAL); ~-*natural,* ప్రకృతిచేసిన ఏర్పాటుకంటెవ్యతిరిక్తమైన, (cf. UNNATURAL). **6.** To adv., as ~ *contentiously,* వివాదాస్పదము కాకుండగా.

nonage, n. వయసు తక్కువై యుండుట, మైనరుతనము, అనుభవశూన్యత, ప్రాథమిక దశ.

nonagenarian, a. & n. 89-100 సంవత్స రముల నడుమ వయస్సుగల వ్యక్తి.

nonary, a. & n. (Arith. of SCALE[3] of notation) 9 సంఖ్య ఆధారముగా గల; (n.) నవకము, నవసంఖ్యాకవర్గము, 9 వస్తువులు లేదా వ్యక్తుల సమూహము.

nonce, n. అప్పటికి; సద్యఃకాలమునకు, ప్రస్తుతము, (only in *for the ~*, ఆ క్షణమునకు); *~-word*, ఒక ప్రత్యేక సందర్భములో వాడుటకై కనిపెట్టిన పదము.

nonchal|ant, a. ఉద్రేకము చెందని, ఉదాసీనమైన, నిర్వికారమైన, ఉపేక్షాయుతమైన. ~-ANCE n., ~antLY[2] adv.

nonconformist, n. Church లో రూఢమైన సంప్రదాయములకు కట్టుబడి యుండనివాడు, esp. Anglican Church తో ఏకీభవించని వర్గమునకు చెందినవాడు; వీరిలో రోమను కాథలిక్కులు చేరరు; protestant తెగకు చేరినవాడై దానితో ఏకీభవించని వ్యక్తి (*the ~ conscience*, nonconformist లలో ధర్మాధర్మములను గురించి ఉన్న భావములు, ముఖ్యముగా వారి రాజకీయ విధులు, బాధ్యతలను గురించిన దృక్పథము).

nonconformity, n. non-conformist ల సిద్ధాంతములు, ఆచరణ, సంఘము వీనిని గూర్చి protestant లలో వ్యతిరేకవాదులు నియమములకు కట్టుబడకుండుట; వస్తువుల నడుమ విసంవాదము, పొంతన లేకుండుట.

nondescript, a. & n. (వ్యక్తి, వస్తువు) వర్గీకరణము చేయుటకు వీలులేని, సంకరజాతి.

none, pron., a., & adv. 1. ఎవరునుకాదు, (*~ of them came*, వారిలో ఎవడును, ఏ ఒక్కడును రాలేదు; *~ of this concerns me*, దీనిలో ఏదియు నాకు సంబంధించినది కాదు; *~ of your impudence !*, నీ పొగరుబోతుతనము లేక మొండితనము ఏమియు సాగదు); 2. adj. లేదు, ఏ మాత్రమును ఎంత మాత్రము లెక్కింపదగినదికాదు, *you have money & I have ~*, నీ దగ్గర డబ్బు ఉన్నది, నా వద్ద ఏమియు లేదు; *he is ~ of* [illegible] అతడు నా మిత్రవర్గములో [illegible]; *~ of your cant-ing hypocrites*, వక్రభాషణములతోడి నీ ధూర్తత్వముతో పనిలేదు, చాలింపుము అనుట; *his understanding is ~ of the clearest*, వాని బుద్ధి లేదా ఆలోచనాశక్తి ఏమంత విశదమైనది కాదు; *this is ~ other but the house of God*, ఇది దేవుని మందిరము కంటె అన్యముకాదు, సాక్షాత్తు దేవాలయము అనుట; *seeking rest & finding ~*, విశ్రాంతి వెదకుకొనుచును ఏమియు పొందలేకపోవుట; *if a linguist is wanted, I am ~*, భాషా తత్త్వవేత్త అవసరమయినచో అందుకు నేను కాదు, ఉపయోగింపను; *would rather have a bad reputation than ~ at all*, అపఖ్యాతికైన ఒడంబడుదునుగాని ఏ ఖ్యాతియు లేకుండుట సహింపను; *poetry we have almost ~*, కవిత్వమందమా మనకు నామమాత్రమునకైన లేదు, ఇంచుమించు లేనట్లే; 3. adv. ఎంతమాత్రము కాదు, కించిత్తైనను లేదు; *am ~ the better for it*, దానివలన నాకేమియు మేలు కలగలేదు, ఎక్కువ గుణమును పొందలేదు; *~ the less*, = NEVER*theless*, అట్లు జరిగినప్పటికిని; *are ~ so fond of him*, అతడన్న అంతగా ప్రియపడువాడు లేడు; (*the pay is ~ too high*, ఆ జీతమేమంత ఎక్కువగా లేదు, సాధారణముగనో, తక్కువగనో ఉన్నదనుట).

nonentity, n. 1. లేకుండుట, అభావస్థితి, అస్తిత్వము లేని వస్తువు, కల్పితము. 2. ప్రాధాన్యములేని వ్యక్తి లేదా వస్తువు, శూన్యము, సున్న; ఊరుపేరు లేనివాడు.

nones, a. pl. 1. (Rom. ant.). IDES అను ప్రత్యేక దానమునకు తొమ్మిది రోజులు ముందు, ఉభయ దినములును కలిపి లెక్కపెట్టబడును. ఇట్లు చేయగా మార్చి, మే, జూలై, అక్టోబరు నెలలలో 7 వ తారీఖును, తక్కిన నెలలలో 5 వ తారీఖును అగును. 2. (eccl.). ఉదయాది తొమ్మిది గంటలకు చేయబడు దైనికప్రార్థన అనగా మధ్యాహ్నము 3 గంటలకు చేసెడిది.

nonesuch. See NONSUCH.

nonet, n. (mus.). 9 వాద్యములకొరకు లేదా 9 గాత్రములకు కూర్చిన గీతము.

nonillion, n. ||మిలియనుకు 9 వ ఘాతము, ఒకటికి ప్రక్కన 54 సున్నలు పెట్టినచో వచ్చు సంఖ్య.

nonius, n. గణితోపకరణములలో సమవిభాగము చేయు గురుతులు పెట్టు సాధనము. వీటిలో VERNIER అనునది మేలైన సాధనము.

nonpareil, a. & n. సాటిలేని - ప్రత్యేక విశిష్టతగల వ్యక్తి లేదా వస్తువు; (print.) అచ్చు దిమ్మెలసైజు; ఒకరకము మిఠాయి; సేపు పండు; పక్షి, గోధుమ, చిమ్మట మొ.వి.

nonplus, n., & v.t. 1. కలవరముచెందిన స్థితి, స్తంభీభూతమగుట, నిలిచినది నిలిచినట్లుండిపోవుట; *at a ~*, దిగ్భ్రాంతి చెందిన స్థితి. 2. v.t. అమితముగా కలవరపాటు కలిగించు, నిరుత్తరునిచేయు.

non-resid|ent, a. & n. తన విధులమేరకు ఉండవలసిన స్థానములో ఉండని క్రైస్తవ పురోహితుడు; గైరుహాజరు ఉద్యోగి; ఒక స్థలములో కొలదికాలము మాత్రము బసచేయువాడు, స్థలాంతరమున నివసించు వ్యక్తి. ~-ENCE n.

nonsense, n. & int. 1. అర్థములేని మాటలు, అసందర్భపు పలుకులు, భావములు, వివేకహీనమైన ప్రవర్తనము, హద్దుమీరిన నడత, ఆమోదయోగ్యముకాని ఏర్పాటు. 2. int. నీవు అర్థశూన్యమైనది మాట్లాడుచున్నావు, ప్రతిపాదించుచున్నావు. అది వాస్తవముకాదు. 3. *~-book*, అసందర్భపు కల్పనలచే వినోదము కలిగించు గ్రంథము; *~ verses*, అర్థశూన్యము, వికృతము అయిన పద్యరచన. nonsensICAL a., nonsensicalLY[2] adv.

nonsuch, nonesuch, n. సాటిలేని వ్యక్తి లేదా వస్తువు నిరుపమానమైనది, సర్వశ్రేష్ఠమైన వ్యక్తి లేదా వస్తువు, ఒకరకపు గడ్డిమొక్క.

nonsuit, n., & v.t. 1. వాదియైన వ్యక్తి తన అభియోగమును నిలుపుకొనుట లేదా తగినంత సాక్ష్యము సమీకరించుట చేయలేనప్పుడు న్యాయాధికుడు అభియోగమును కొట్టివేయుట. 2. v.t. ఇది ఉచితమైన అభియోగము కాదని వాదికి ప్రకటించు.

nonus. See PRIMUS[1].

noodle[1], n. అవివేకి, మూర్ఖుడు. ~DOM n.

noodle[2], n. పిండి, గ్రుడ్లు మొ. వాని కలిపి చేసిన ముద్ద, దీనిని ఎండబెట్టి పులుసు మొ. వానిలో వాడుదురు.

nook, n. మారుమూల ప్రదేశము, గొంది, ఏకాంతస్థలము, నిర్జనప్రదేశము.

noon, n. పగలు 12 గంటల సమయము; మధ్యాహ్నము; *~day*, *~tide*, మధ్యాహ్న కాలము, వేళ.

noose, n., & v.t. **1.** త్రాడుమీద గాని లోహపుతీగమీద గాని వేయు జారుముడి, గంటు. త్రాటిని, తీగను లాగిన కొలదిని ఇది బిగుసుకొనును. ముఖ్యముగా వలలలో వేయు నది; అమెరికాలో పశువులను పట్టుకొనుటకు పడునుచేయని తోలుమీద వేయు ముడి, ఉరి తీయువాడు వేయు గంటు; వివాహబంధము; పశులను జంతువులను పట్టుకొనుటకు పన్నెడి వల, ఉంకె. **2.** v.t. ముడితో బంధించు, పట్టు కొను, త్రాడు ముడివేయు; కంఠము చుట్టు త్రాటిని బిగించు.

nopal, n. అమెరికాలోని ముండ్లజెముడు. దీనిపై ఆరుద్రపురుగులు పెరుగును. ~-RY(3) n. [Sp.]

nor, adv. & conj. **1.** (arch.). Neither (as the first *nor in* ~, *gold* ~ *silver*, అది బంగారముకాదు, వెండియుకాదు), **2.** conj. (*had neither arms* ~ *provisions*, ఆయు ధములు లేవు, వస్తుసామగ్రియు లేదు; *not a man* ~ *a child was to be seen*, అక్కడ ఒక మనుష్యుడుగాని శిశువుగాని కంటబడ లేదు; *I said I had not seen it,* ~ *had I*, నేను దానిని చూడలేదు అని చెప్పితిని, వాస్త వానికి చూడనులేదు; *all that is true*, ~ *must we forget*, అది యంతయు నిజమే, మనము దానిని మరువనుకూడదు; also poet. & arch., *thou* ~ *I have made the world*, ఈ ప్రపంచమును నేనుకాదు నీవును చేయ లేదు, నీవుగాని నేనుగాని ఈ సృష్టి చేయలేదు).

nor'-. NORTH అను పదమునకు సంక్షిప్త రూపము.

Nordic, a. (ethnol.). పొడుగు తలలు, బంగారురంగు వెంట్రుకలు, శ్వేతవర్ణ దేహ ములు కలిగి యూరపు ఉత్తరభాగమున, ముఖ్యముగా స్కాండినేవియాలో నివసించు మానవజాతికి చెందిన (ట్యూటానిక్ అను పదముకన్న సంకుచిత వ్యాప్తిగలది). [F]

Norfolk, n. ఇంగ్లండులోని ఒక మండలము (|| ~ *capon*, ఎర్రనిచేప; || ~ *dumpling, turkey*, పిండితో చేయబడిన వంటకము, ఒక పక్షి; ఆ మండలములో నివసించు వ్యక్తి; ~ *jacket*, నడుము పట్టీగల వదులు జాకెట్టు లేదా అంగీ.

|| **norland,** n. ఉత్తర ప్రాంతము.

norm, n. ప్రమాణము, మాదిరి, నమూనా.

normal, a. & n. **1.** (Geom.) సమకోణస్థితిలో ఉన్న, నిలువుగా ఉన్న, క్రమబద్ధమైన; సాధా రణమైన, మాదిరిగా ఉన్న, ఒక తెగకు ప్రతి నిధిగా ఉన్న; ~ *school*, ఉపాధ్యాయుల శిక్షణ పాఠశాల; normalITY (also irreg. ~CY) n., ~IZE(3) v.t., ~IZATION n., ~LY[2] adv. **2.** n. (Geom.) ~ line, సాధారణరేఖ, లంబరేఖ; (phys.) పరిశీలించిన రాసులలో సరాసరి లేదా సగటు, మధ్యస్థితి, సాధారణ స్థితి, సమమట్టము మొ.వి; ~ temperature, మానవ శరీరముయొక్క సాధారణ ఉష్ణత లేదా తాపము (98.4° F.).

Norman, n. & a. **1.** నార్మండి రాష్ట్ర పౌరుడు లేదా అక్కడ నివసించువాడు, ఆరాష్ట్రములో శాశ్వతనివాస మేర్పరుచుకొనిన స్కాండి నేవియా - ఫ్రాంకిష్ మిశ్రజాతి వంశములో జన్మించినవాడు; = ~ *French* below; = ~ *style* below (దిగువ లేదా దక్షిణభాగ మందలి ఉత్తరప్రాంతపు మార్గము). **2.** adj. నార్మనులయొక్క (~ *Conquest*, క్రీ.శ. 1066 వ సంవత్సరమున ఇంగ్లాండు దేశముపై నార్మనుల విజయము; ~ *English*, నార్మ నుల వాడుకలోని లేదా వారిచేత ప్రభావిత మైన ఇంగ్లీషుభాష; ~ *French*, నార్మనులు మాట్లాడుచుండిన లేదా తరువాత కాలమున ఇంగ్లాండులోని న్యాయస్థానము అవలంబించిన ఫ్రెంచిభాష; ~ STYLE in architecture, నార్మనుల వాస్తుశైలి; ~ESQUE, నార్మను లకు సంబంధించిన. ~ISM(2, 4) n., ~IZE (3, 4) v.t. & i., ~IZATION n.

Norn, n. స్కాండినేవియా పురాణములలోని ఒక స్త్రీ దైవతము. [ON]

|| **Norroy,** n. బ్రిటను దేశమున ట్రెంట్ నది కుత్తరమున నున్న ప్రాంతముపై అధికారము గల పెద్ద ఉద్యోగి. (Third KING *of Arms*).

Norse, n. & a. **1.** నార్వేదేశపు భాష (*Old* ~, 14వ శతాబ్దమువరకును నార్వేవారును, వారి వలన ప్రాంతములలోను వాడిన భాష). **2.** adj. నార్వే దేశమునకు సంబంధించిన; ~*land*, నార్వేదేశము; ~*man*, నార్వే దేశీయుడు.

Norsk, n. & a. = prec. [Scand.]

north, adv., n., & a. (abbr. N.; in compp. & derivv. often shortened to *nor'*-). **1.** ఉత్తరము, సూర్యుడు అస్తమించు నప్పుడు భూమధ్యరేఖపై సూర్యుని కభిముఖ ముగ నిలుచువానికి కుడిచేతివైపు ఉండునట్టి దిశ (~ BY *east* etc.); ~-*east*, ఈశా న్యము; ~-*west*, వాయవ్యము (abbr. NE.,NW.), advv., nn., & aa., (regions) midway between ~ & east, west, ~-~-*east*, ~-~-*west*, (abbr. NNE., NNW.). advv., nn., & aa., ఉత్తరము నకును ఈశాన్యమునకు మధ్యస్థమైన లేదా ఉత్తరమునకును వాయవ్యమునకు మధ్యస్థ మైన ప్రాంతములు (with uses & derivatives corresponding to those of *north*; so esp. ~-*easterly*, ఈశాన్య దిక్కునుండి; -*westerly*, వాయవ్య దిక్కునుండి; -*eastern*, ఈశాన్య దిక్కువైపు; -*western*, వాయవ్య దిక్కువైపు; -*eastward*, ఈశాన్యమువైపు, -*westward*, వాయవ్యమువైపు; -*eastwardly*, ఈశాన్యదిక్కుగా; -*westwardly*, వాయవ్యదిక్కుగా, see NORTHERLY etc.; ~-*east*, ~-*west*, *passage*, ఈశాన్య మార్గము, వాయవ్యమార్గము).**2.**n. ముఖ్య మైన స్థానము (ఉత్తరదిక్కున ఉండునది) (*magnetic* ~, Mariner's compass అను దిక్సూచిలో ముల్లుచే సూచింపబడిన దిక్కు); ఇంగ్లండు దేశముయొక్క ఉత్తరభాగము (హంబర్ నది కావల); గ్రేట్ బ్రిటను, స్కాట్లండు, ఐర్లండు, లేదా ఐరోపా; బానిస తనము లేనట్టి ఉత్తరరాష్ట్రములు; ఏ దేశమున కైన ఉత్తరభాగము; ఉత్తరపు గాలి. **3.** adj. ఉత్తర దిశయందు, ఉత్తరమువైపు నెల కొని అక్కడ నివాసము చేయుచున్న (ఉత్తర జర్మని, వేల్సు, అమెరికాలు; ~ *latitude*, ఉత్తర అక్షాంశము; ~ POLE[2], ఉత్తర ధ్రువము, ఉత్తరధ్రువ సంబంధమైన; ~-polAR a.; ~ *transept*, శిలువ ఆకారపు చర్చి భవనముయొక్క కుడిభుజము); facing ~ (ఉత్తరపు కిటికి, ఉత్తరపు దృశ్యము); coming from the ~ (~ *wind*, ఉత్తరపు గాలి; ~ *light*, ఉత్తరపు వెలుతురు—ముఖ్య ముగా, చిత్రకారులును ఫ్యాక్టరీ ప్లానులు సిద్ధముచేయువారును కోరునది); *N*~ *Britain*, ఉత్తర బ్రిటను, స్కాట్లండు (abbr. N.B. in addresses); *N*~ *Briton*, స్కాట్లండు దేశీయుడు; || ~ *country*, ఇంగ్లాండు, గ్రేట్ బ్రిటనుల ఉత్తరభాగము (~-*countryman*, ఉత్తర ఇంగ్లాండులో ఉండువాడు; ~-*country*, ఉత్తరపు దేశము లేదా ఆ లక్షణములు గల దేశము); *N*~-*land* (poet.), ఉత్తర భూములు, ఒకదేశపు ఉత్తర భాగము; ~ *light*, Aurora Borealis, ఉత్తర ధ్రువజ్యోతి; *N*~*man*, నార్వే

లేదా స్కాండినేవియా దేశీయుడు; *N~ Sea*, బ్రిటను, నెదర్లాండ్సు, జర్మనీ, స్కాండినేవియాల నడుమ ఉండు సముద్రము; *N~ star*, ధ్రువనక్షత్రము.

north-easter, nor-, n. ఈశాన్యపవనము.

***norther,** n. Texas, Florida, & Gulf of Mexico ల మీదుగ హేమంత శిశిరఋతువు లందు వీచునట్టి బలమైన చలిగాలి.

northerly, a. & adv. ఉత్తరమువైపు, ఉత్తరము తత్ప్రాంతములనుండి వచ్చునట్టి (గాలి).

northern, a. & n. ఇంగ్లండు, ఐరోపాఖండపు ఉత్తర ప్రాంతములలో ఉన్నట్టి, నివసించుచున్నట్టి లేదా ఆ ప్రాంతములకు చెందినట్టి; ఉత్తరదిశకు సంబంధించిన, ఉత్తరమువైపు, ఉత్తరప్రాంతపు లక్షణములుగల; *~ lights*, Aurora Borealis, ఉత్తర ధ్రువజ్యోతి. ~ER[1](4) n., ~MOST a.

northing, n. ఉత్తరమువైపు పురోగమనము, ఓడప్రయాణములోను, ఇతర ప్రయాణములోను సరియైన త్రోవనుండి ప్రక్కకుపోవుట (*two miles ~*, ఉత్తరమువైపు రెండుమైళ్ల పురోగమనము; *have made very little ~*, ఉత్తరమువైపు చాల తక్కువ దూరము సాగుట జరిగెను).

Northumbrian, a & n ప్రాచీన నార్తంబ్రియా రాష్ట్రము యొక్క స్థానిక భాష. (నార్తంబ్రియా అనగా హంబరునదికి ఉత్తరముననున్న ఇంగ్లాండు దేశము, ప్రస్తుతము దీనిని నార్తంబర్లండు అనుచున్నారు).

northwardly, adv. & a. ఉత్తరమువైపు; ఉత్తరప్రాంతములనుండి వీచునట్టి (గాలి).

north-wester, nor-, n. వాయవ్యపవనము.

norward(s). = NORTH*ward(s)*.

Norwegian, a. & n. నార్వేదేశ భాష.

nor'-wester, n. వాయవ్యమునకు సంబంధించినది; ఘాటైన మద్యపుగ్లాసు; మైనపుగుడ్డతో చేయబడిన టోపీ, sou'-wester, నైఋతి దిక్కునకు సంబంధించినది.

nose, n., & v.t. & i. **1.** ముఖమునందు నోటి పై భాగమునుండి రెండు రంధ్రములు కలిగి వాసన తెలిసికొను అవయవముగా పని చేయునది, ముక్కు (*as plain as the ~ in your face*, మిక్కిలి సులభముగా చూడదగినది; *bite* or *snap* one's *~ off*, ఎవరినైన కోపముతోను చిరాకుతోను మాట్లాడకుండ అపు(ట); *count* or *tell ~s*, సహాయకులగు వారిని లెక్కించు, చిక్కైన ఒక సమస్యను అందు పాల్గొనెడివారి సంఖ్యాబలముచే నిర్ణయించు; *cut off* one's *~ to spite* one's *face*, కోపముచేత తనకుతానే హాని కల్గించుకొను, (ఈగ వ్రాలినదని ముక్కు కోసివేసికొను); *follow* one's ~, సూటిగ పోవు(ట), అంతఃప్రేరణలచే నడుపబడు(ట); *keep* one's *~ to the* GRIND*stone*; LEAD[1] *by the ~*, ఆవలివానిని సంపూర్ణముగ వశపరచుకొని ఆతని తన యిష్టమువచ్చిన చొప్పున నడపించు; *look down* one's ~ (with disdain) *at*, ఒకరియెడల నిరసన భావముతో చూచు; *make a* LONG[1] ~, ఛీదరించుకొను; *~ of wax*, సులభముగా ప్రభావితుడగువాడు, ఇతరుల చెప్పుచేతలలో ఉండువాడు; *parson's or pope's ~*, కాల్చిన కోడి వెనుక మొండెము; *pay through the ~*, ఎక్కువధర ఈయవలసియుండు, మిక్కిలి హెచ్చుధర చెల్లింపవలసియుండు; *poke, thrust*, etc., one's ~, అనవసర విషయములలో కలుగజేసికొను; *put* one's *~ out of joint*, ఒకరికి దిగులు కల్గించు, పరాభవము కల్గించు; *speak through* one's ~, ముక్కు మాటలతో ఉచ్చరించు; *turn up* one's *~ at*, నిరసనభావముచూపు; *under* one's ~, ఒకనికి కోపమువచ్చినను వాని కనుల ముందరనే జరుపునట్టి). **2.** వాసనచే తెలిసికొను శక్తి (*has a good ~*, వాసనచే పసిగట్టుటలో మంచి నేర్పుకల్గియుండు, ముఖ్యముగ కుక్కలను గూర్చి, fig. డిటెక్టివులు మున్నగువారిని గూర్చి). **3.** ||వాసన, సువాసన, (గడ్డి, టీ మొ.వి). **4.** ఇనుపగొట్టము, రబ్బరుగొట్టము, కొలిమితిత్తులు, గాజుబుడ్డి మొ. వాని యొక్క తెరచియున్న మూతి లేదా ద్వారము. **5.** పడవయొక్క అగ్రభాగము, ముందుకు పొడుచుకొని వచ్చినది. **6.** *~-ape*, పొడవైన మూతిగల కోతి, proboscis-monkey; *~bag*, గుర్రము తలకు తగిలించునట్టి దాణా సంచి; కళ్ళెముయొక్క దిగువ భాగమునందుండు తోలుపట్టీ—ఇది గుర్రము ముక్కు మీదుగ పోయి, దవడమీద ఉండునట్టి తోలు పట్టీలకు కట్టబడును; *~ dive*, విమానము క్రిందికి దిగివచ్చుట (v.i. ఈ విధముగ విమానము అకస్మాత్తుగ దిగివచ్చు); *~-flute*, సయాము, ఫిజీవాసులు ముక్కుతో వాయించునట్టి సంగీతవాద్యము, ఒక రకమగు వేణువు; *~ gay*, సువాసనగల పువ్వుల గుత్తి; *~-monkey*, పొడవైన మూతిగల కోతి, proboscis-monkey; *~-piece*, ముక్కుత్రాడు, సూక్ష్మదర్శినిలో object-glass చేర్పబడియున్న భాగము యందుండును; *~ pipe*, జంతువుల మూతికి తగిలించునట్టి ఒక గొట్టము; *~ rag* (sl.), జేబురుమాలు; *~ ring*, ఎద్దు మొ. జంతువులను నడుపుటకు ముక్కుకు వేసిన చిన్న ఇనుప కడియము, అనాగరికులు ధరించునట్టి ఒక ఆభరణము; *~ warmer* (sl.), చిన్న గొట్టము. (-)nosED[2], ~LESS, aa. **7.** vb. వాసనపసిగట్టు, వాసనవలన కనిపెట్టు; గుర్తించు, (*~s a job in everything*, ఆఘ్రాణించి గ్రహించు); rub with the ~, అన్నిటిలో కలుగజేసికొను, వాసనచూచు, తొంగిచూచు, వెదకు, చొచ్చుకొనిపోవు, (ముఖ్యముగా పడవలకు సంబంధించి) చొచ్చుకొను; పెల్లగించు.

noser, n. ప్రతికూలముగ వీచు బలమైన గాలి.

nosing, n. గుండ్రముగ చేయబడిన ఒక మెట్టు యొక్క కొన, దానిపై వేసిన లోహపు తొడుగు.

noso-, comb. form, as *noso*GRAPHY వ్యాధుల క్రమబద్ధ వివరణము; *noso*LOGY, వ్యాధుల వర్గీకరణము(నకు సంబంధించిన వైద్యశాస్త్ర విభాగము). (*noso*LOGICAL, *noso*LOGIST).

nostalgia, n. ఇంటినిగూర్చి బెంగ, దిగులు, మనోవ్యాధి, లేదా స్వదేశమునుగూర్చిగాని గతమునందలి ఒక ఘట్టమునుగూర్చిగాని ఎప్పుడును విచారముతో స్మరణచేయుట. ~IC a.

nostoc, n. జిగటగానుండు ఒకవిధమగు నాచు, నీటిపాచి; (నీలిమ, ఆకుపచ్చ రంగుకలది).

Nostradamus, n. జోస్యముచెప్పువాడు, భవిష్యజ్ఞానము కలవాడు [M. de *Nostredame*]

nostril, n. ఊపిరితిత్తులలోనికి పోవు గాలిని ఘ్రాణనాడులకు వాసనలను చేరనిచ్చు ముక్కురంధ్రములలో నొకటి; (*stink in* one's *~s*, అసహ్యకరముగను, అనిష్టముగను ఉండు). (-)~IED[2] a.

nostrum, n. సిఫార్సుచేయువాడు తయారుచేసిన మందు, అతని నాటువైద్యుని చికిత్స, బజారులో అమ్మెడి ఒక సామాన్యపు మందు; రాజకీయ సామాజిక సంస్కరణలకు సంబంధించి కొందరికి ప్రీతిదాయకమగు కార్యక్రమ విధానము, ప్రత్యేక కార్యక్రమము.

nosy, a. & n. పెద్ద ముక్కుగల (వ్యక్తి: ముఖ్యముగ, వెల్లింగ్టను ప్రభువునుగూర్చి);

దుర్వాసనగల; మంచి వాసనగల (పోయాకుకు సంబంధించి); చెడ్డ వాసనలను సులభముగ తెలిసికొనునట్టి; (sl.), విశేషముగ దర్యాప్తు చేయు, (|| esp. *N~ Parker*, అన్నివిషయములు తెలిసికొనగోరువాడు, అనవసరమైన పనులు తనమీద వేసికొనువాడు).

not, n't, (see below), adv. **1.** Not అను పదము ఎన్నివిధములుగ, ఏఅర్థములలో వాడబడునో ఈ దిగువ చూపబడుచున్నది; *I know ~*, నేను ఎరుగను; *I doubt ~*, నేను శంకించను; *say ~ so*, అట్లు చెప్పవద్దు; *fear ~*, భయపడకుము; *saidst thou ~?*, నీవు అనలేదా?). **2.** *I cannot* or *can't, say*, నేను చెప్పజాలను; *he will ~* or *won't*, or arch. *he'll~, come*, అతడు రాడు; *she is ~, isn't*, or vulg. *ain't, here*, ఆమె ఇక్కడలేదు; *do ~*, or usu. *don't stir*, కదలకుము; *didn't you* or formally *did you ~, tell me?*, నీవు చెప్పలేదా?; *am I ~*, or *ain't I, aren't we, smart?*, నేను చురుకుగలేనా? మేము చురుకుగ లేమా?. **3.** *~ knowing, I cannot say*, నాకు తెలియనందున చెప్పజాలను; *begged him ~ to move*, అతనిని కదలవద్దని ప్రార్థించితిని. **4.** (*Are you ill? Not at all*, నీవు అస్వస్థతగ ఉన్నావా? ఎంతమాత్రముకాదు; *Not so*, అది నిజముకాదు; *If it clears, we will go out, if ~, ~*, (మేఘములు తొలగి) తెరపిఇచ్చినచో, బయటకు పోవుదము, లేనిచో వద్దు; *popular* or *~, it is right*, అందరకు అంగీకారమైనను, కాకపోయినను, అది న్యాయము; *I would as soon do it as ~*, నేను అవిధముగ చేయగలను; చేయకయుపోగలను); *If he said so—~ that he ever did — he lied*, అతడు అవిధముగ అనియుండిన పక్షమున- ఆ విధముగ అతడెన్నడును అనియుండలేదు- అతడసత్యము పల్కెను; *I cannot do it; ~ but what* etc. *a stronger man might*, నేను అపని చేయజాలను, నాకంటె బలవంతుడైనవాడుకూడ చేయలేడేమో). **5.** (*He is ~ my son, but yours*, or *but my nephew*, అతడు నాకొడుకుకాడు, నీకొడుకు లేదా నా అన్నకొడుకు; *He is your son, ~* or *& ~ mine*, అతడు నీ కుమారుడు, నావాడుకాడు). **6.** *The Chinese will ~ fight, ~ they*, చీనావాండ్రు యుద్ధము చేయరు, వాళ్లు యుద్ధముచేయువారుకారు. **7.** (*~ a hare of your head shall be touched*, నీకు తలవెండ్రుక వాసి నష్టముకూడ కలుగదు). **8.** (*~ a few*, తక్కువమంది కానివారు అనగా చాలమంది; *~ seldom*, తరచుగ; *~ once or*, or *nor twice*, చాలమార్లు; *~ too well*, తప్పుగ, చెడ్డగ; *~ unconnected with*, సంబంధములేనిదికాదు, అనగా సంబంధముగల; *~ reluctant*, సంతోషపూర్వకముగ).**9.** *~ at* HOME, ఇంటిలో లేకపోవుట; నేర్పులేకపోవుట; *~-being*, ఉనికిలో లేకపోవుట; || *~ half* (adv. sl.), చాలతక్కువగ; (*was he annoyed? 'Not half'*, అతనికి కోపమువచ్చినదా? ఔను, చాల విస్తారముగ వచ్చినది); ~OUT, ఆటలలో ఔటు కాలేదు; *~-self*, = NON.*ego*, ఆత్మవిషయముకాదు; *~ sufficient*, or usu. *N.S.*, తాము అంగీకరింపని చెక్కులపై బ్యాంకర్లు ఇట్లు వ్రాయుదురు.

nota bene, vb. imperat. (abbr. N.B.). రాబోవు అంశమును జాగ్రత్తగ గుర్తించుము, జ్ఞాపకముంచుకొనుము (ఇంతకు పూర్వము తెలుపబడిన యంశమునకు గల పరతువైపు దృష్టిని మరల్చుట). [L]

notability, n. ప్రముఖవ్యక్తి, (అరుదు) గుర్తుంచుకొనదగిన, లేదా చూచుట కర్హతగల; మనము చూచుటకు యోగ్యత; (*names of no historical ~*, చారిత్రక ప్రసిద్ధిగాంచిన పేర్లుకావు; || (arch.) ఇంటిఇల్లాలి నేర్పు.

notable, a. & n. **1.** గుర్తుంచుకొనుట కర్హమైన, గణనచేయదగిన, దృష్టిని ఆకర్షించునట్టి, ప్రసిద్ధి వహించిన; (chem.) గుర్తించదగిన (*a ~ quantity of*, గుర్తుపెట్టుకొనదగినంత పరిమాణము); (of women; *occas*) సమర్థతగల, కోలాహలము చేయునట్టి, ఇల్లాండ్రకు సంబంధించిన. notabLY[2] adv. **2.** ప్రసిద్ధ పురుషుడు (esp. *Assembly of N~s*, అసాధారణ పరిస్థితులలో తాత్కాలిక పార్లమెంటుగ వ్యవహరించునట్టి క్రమబద్ధము కాని సంఘము).

notary, n. ఒప్పందములు మొ. వానిని సిద్ధముచేసి వానిపై గుర్తింపు ముద్ర వేయుటకై బహిరంగముగ అధికారమీయబడిన వ్యక్తి. ఈతడు bills of exchange పై కూడ ముద్రవేసి ఈయవచ్చును. ఇట్టి లాంఛనయుక్తమైన ఇతర వ్యాపారములను కూడ ఈతడు జరుపవచ్చును. notariAL a., notariaLY[2] adv.

notation, n. గుర్తులద్వారా సంఖ్యలు, మొత్తములు, (సంగీతములో) స్థాయి, శబ్దము ధ్వనించు కాలము మొదలైనవి చూపుట లేదా ప్రదర్శించుట; పైవాని కొరకై వాడబడిన పరిమైన ఒక గుర్తుల సమూహము—ముఖ్యముగా గణితము, బీజగణితము, సంగీతము, వ్యాఖ్యానములలో; SCALE[3] *of ~*.

notch, n., & v.t. **1.** V- ఆకారములో ఉన్న కోతగుర్తు (ఒక వస్తువు అంచుమీద కాని, గుండ్రని ఉపరితలముపై కాని); ఒక కఱ్ఱ మొదలైన వానిపై చేయబడిన గంటు; సన్నని మార్గము, లోయ; *~-wing*, ఒక విధమగు రెక్కలపురుగు ~Y[2], ~ED[2](bot., zool.), aa..2. v.t. గంట్లుచేయు; రంపముపలె చేయు; మార్చు(గంట్లులేదా నరుకులుచేయుటద్వారా) లెక్కించు; (గంట్లు చేయుటచే) మెట్లవరసలో నరుకులుచేసి ఆ విధముగ కాలికిపట్టు ఏర్పాటు చేసికొను.

note[1], n. **1.** సంగీత ధ్వనియొక్క కాలము స్థాయి మొ.వానిని సూచించు లిఖిత సంకేతము; సంగీత స్వరము; సంగీత వాద్యముచే పల్కింపబడిన ఒకే స్వరము, స్థాయి, కంఠధ్వని; పక్షి కూతలోని స్వరము, దాని స్థాయి; తన భావముల వ్యక్తీకరించునట్టి ప్రత్యేక విధానము (*there is a ~ of self-complacency in his voice*, అతని కంఠధ్వనిలో ఆత్మసంతృప్తి ధ్వనించుచున్నది: *sound the ~ of war*, యుద్ధప్రకటనము చేయుము). **2.** గుర్తు, చిహ్నము, లక్షణము, ప్రత్యేకముగ నుండునట్టి చిహ్నము, నిజాయితీకి చిహ్నము, కొన్ని లక్షణములుగల హోమీ (*these are the ~s of Neopaganism*, నూతన నిరీశ్వరతత్వమునకివి చిహ్నములు; *catholicity is one ~ of the Church*, విశాల దృక్పథము చర్చి లక్షణములలో నొకటి; *has the ~ of catholicity*, విశాలదృక్పథముయొక్క లక్షణ మిందు గలదు); నల్లగుర్తు, ప్రతికూల విమర్శకు గుర్తు (*on which the law has set a ~ of infamy*, శాసనము దీనిని అమర్యాదకు లక్షణముగ చిహ్నితము కావించినది); ఆశ్చర్య ప్రకటనము, గౌరవ ప్రకటనము; ప్రశ్నార్థకము. **3.** యథార్థములు, భావములు లేదా విషయములు, ఉపన్యాస, వ్యాసనంగ్రహము (usu. pl.; *make* or *take a ~ of, ~s*,

ఏదైన ఒక విషయము(ల)ను గూర్చి వ్రాసికొను, గుర్తుపెట్టుకొను; COMPARE *~s*, ఒండొరుల వ్రాతలను భావములను పోల్చి చూచుకొను; *preaches from ~s*, తాను వ్రాసియుంచుకొన్న విషయముల చూచి ధర్మోపన్యాసము చేయుట; *spoke for an hour without a ~*, ఎట్టి లిఖితవిషయముల సహాయమును లేకుండ ఒక గంట కాలము ప్రసంగించెను); ఏదైన ఒక పుస్తకము మొ. వానిలోని ఒక ఘట్టమునకు టిప్పణము; స్నేహపూర్వకమగు ఒక చిన్న లేఖ; రాజకీయ వ్యవహారముల గూర్చిన లాంఛనప్రాయమైన సందేశము; (usu. *~ of hand*) ఒక నిర్ణీత కాలమునాటికి కొంత సొమ్ము ఈయగలనని ఇచ్చు వాగ్దానపత్రము; || BANK³.~, కరెన్సీ కాగితము, ప్రామిసరీనోటు; CIRCULAR ~, అవసరమగు వ్యక్తులకు పంపునట్టి పత్రము, 4. శ్రేష్ఠత్వము (ప్రసిద్ధి చెందిన విమర్శకుడు, తత్త్వవేత్త, వ్యక్తి); గుర్తు, అవధానత, (*worthy of ~*, గుర్తుంచుకొనుట కర్హమగు; *take ~ of*, గుర్తుపెట్టుకొను). ~ WORTHY a. 5. *~ book*, ఏదైన విషయములు వ్రాసికొను చిన్న పుస్తకము; *~ case*, కరెన్సీ నోట్లను దాచుకొని జేబులో పెట్టుకొను చిన్న పెట్టెవంటిది; *~-paper*, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకై (ముఖ్యముగా అంతరంగికము) వాడు కాగితము.

note², v.t. చూచు, గుర్తించు, శ్రద్ధతో కన్గొను; వ్రాసిపెట్టు, జ్ఞాపకముంచుకొనుటకు గాని, ఆచరించుటకొరకు గాని వ్రాసిపెట్టుకొను; వ్యాఖ్యానించు (పుస్తకము మొ.వి); (p.p.) ప్రసిద్ధిచెందిన, అందరకు తెలిసిన.

nothing, n. & adv. 1. ఏమియులేదు, (with adj. following, as *~ great is easy*, గొప్పవిషయమేమియు సులభముకాదు). 2. ఏదియుకాదు, శూన్యము; (*has ~ in him*, ఏదియు ప్రాముఖ్యములేదు, వ్యక్తిత్వము లేదు; *there is ~ in it*, అది అబద్ధము, అముఖ్యము, see IN¹; *~ doing*, sl. పరాజయమును ప్రకటించు, కోరికను తిరస్కరించు; *~ venture ~ have*, ఏదైన సాహసకృత్యము చేయుటకు ప్రోత్సాహము లేదా సాకు, సాహసమున్ననే లక్ష్మి వరించునుట; *~ like* LEATHER; NECK *or ~*, ప్రాణమైన పోవలెను లేదా ఏదియు ఫలితము సంభవింపదు; *dance on ~*, ఉరితీయబడుట; *fade away* etc. *to ~*, క్రమముగ అదృశ్యమగుట; *no ~*, colloq., లేనివస్తువుల పట్టిక అంతమందు; *no bread, no butter, no cheese, no ~*, రొట్టెకాని, వెన్నకాని, జున్నుకాని ఏమియులేవు; ~, *else than* or *but*, అదితప్ప మరేదియులేదు; *~ but, force* etc., బలప్రయోగము మొ.వి మాత్రమే, పొరపాటుపడుటకు వీలులేని శక్తిప్రయోగము మొ. వి మాత్రమే, *there is ~ for it but to*, దానికి మార్గాంతరములేదు; *~ if not critical* etc., విమర్శించుటయే ముఖ్యలక్షణముగాల, అది విమర్శ కాకున్నచో ఏమియుకాదు, *get thing for ~*, ఏమియు ప్రతిఫలమీయకుండ వస్తువును పొందుట; *have endured it for ~*, నిష్ప్రయోజనముగ సహించినాము; *it was not for ~ that he read Plato*, అతడు ప్లేటో రచనలను చదువుట నిరర్థకముకాలేదు; *that is ~ to you*, నీకు దానితో ఎట్టి సంబంధమునులేదు; *make ~ of*, అముఖ్యమైనదిగ భావించు, పరిగణించు; *make ~ of doing*, ఎట్టి సంశయమును లేకుండచేయు(ట) లేదా సామాన్యవిషయముగ చేయు(ట); *can make ~ of*, అర్థముచేసికొనలేను, దానికి పరిష్కారము ప్రయోజనము గ్రహించలేను, అభివృద్ధిచేయు(ట),వ్యవహరించు(ట) కావింపలేను; *come to ~*, వ్యర్థముగ పరిణమించు(ట), అపజయముగాంచు(ట), ఎట్టి విలువయు లేకుండు(ట); *have ~ to do with*, ఎట్టి సంబంధమును లేకుండు(ట), ఏదైన ఒక సంఘముతోగాని, వ్యక్తితోగాని ఎట్టి వ్యవహారమును లేకుండు(ట); *all to ~*, ప్రయత్నమంతయు నిరర్థకము. 3. మిక్కిలి చిన్నది, మిక్కిలి నిరర్థకమైన వస్తువు; (*that is ~*, అనగా, నేను చెప్పబోవుదానితో పోల్చినచో అది ఏమాత్రమును ముఖ్యము కాదు; *he is ~ without his money*, ధనములేని పక్షమున అతనికెట్టి విలువయు లేదు; *learning is ~ to*, i.e. compared with, *genius*, సహజ మేధాసంపత్తితో పోల్చినచో కేవల పాండిత్యములో ఎట్టి విశేషము లేదు). 4. (arith.). ఎట్టి మొత్తము లేదు, శూన్యము లేదా సున్న; (*multiply 6 by ~, & the result is ~*, సున్నను 6 చే గుణించినచో ఫలితము సున్న వచ్చును). 5. ఉండకుండుట, ఉనికిలో లేనిది. 6. (With *a* & pl.) అముఖ్యమైన వస్తువు, సంఘటన, పలుకు లేదా వ్యక్తి; (*the little ~s of life*, జీవితమందలి అముఖ్యమైన చిన్న విషయములు; *whisper soft ~s*, విలువలేని వ్యర్థవిషయములగూర్చి గుసగుసలాడు(ట); *the new commander-in-chief was a ~*, క్రొత్త సర్వసేనానికెట్టి ఘనతయు లేదు).7. (Of religious belief) *be ~*, ఏమియు లేకుండుట, belong to no denomination, ఏ ఒక్క మతసంబంధమునందును చేరియుండకుండుట, ఒక నిరీశ్వరవాదికాని సంశయవాదికాని అయియుండుట. 8. adv. ఎంత మాత్రమునుకాదు, ఏవిధముగను; (*differs ~ from*, ఆవలిదానినుండి ఏవిధముగను భేదించి యుండలేదు; *is ~ less than monstrous*, పైశాచికమైన దానికంటె ఏవిధముగను తక్కువకాదు; *helps us ~*, మాకే విధముగను సహాయపడదు. *avails ~*, నిరుపయోగము; *is ~ like as* or *so good* etc., ఆవలిదానివలె లేదు, అంతబాగుగాను లేదు; *is ~ near so extensive*, దాని అంత విశాలముగ ఉన్నట్లుకూడ చెప్పలేము; ~LO(A)TH, ఏమాత్రము అసమ్మతిగలేదు); not at all, ఎంతమాత్రముకాదు; (*Is it gold? Gold ~; it's pinchbeck*, అది బంగారమా? బంగారమేమాత్రముకాదు, అది రాగి కల్తీతో కూడిన బంగారము).

nothingness, n. ఉండకపోవుట, ఉనికిలో లేనిది, నిరర్థకత; విలువలేనిది, ప్రాముఖ్యము లేనిది, సత్తువలేనిది, వ్యర్థమైనది.

notice, n., & v.t. 1. నోటీసు తెల్పుట, వార్త పంపుట, ఎరుకచేయుట, హెచ్చరిక (*give, have ~*, హెచ్చరికచేయు, ఎరుకఉండు; *at short, ten minutes'*, etc., ~, స్వల్పమైన వ్యవధిలో, పదినిమిషముల వ్యవధిలో మొ., సంసిద్ధమగుటకు అట్టి వ్యవధితో); ప్రకటన లేదా నోటీసుబోర్డు (ప్రకటన బల్ల)పై అతికింపబడిన నిర్దేశములు. 2. ఏదైన ఒక విషయమును గూర్చి లాంఛన పూర్వకముగ తెలియచేయుట, ఏదైన ఒక పని చేయవలెనను హెచ్చరిక (*~ to* QUIT, ఖాళీ చేయవలెనని హెచ్చరిక; *till* FURTHER¹ ~, తరువాత తెలియచేయువరకు, మరియొక నోటీసు ఇచ్చువరకు); ఒప్పందము కావించుకొనినవారిలో ఒక పక్షమువారు ఆ ఒప్పందము నిర్ణీతకాలమున రద్దగువని చేయు ప్రకటనము (esp. between landlord & tenant or employer & employed, గృహయజమానికిని కిరాయ

ఏదైన ఒక విషయము(ల)ను గూర్చి వ్రాసి కొను, గుర్తుపెట్టుకొను; COMPARE *~s*, ఒండొరుల వ్రాతలను భావములను పోల్చి చూచుకొను; *preaches from ~s*, తాను వ్రాసియుంచుకొన్న విషయముల చూచి ధర్మోపన్యాసము చేయుట; *spoke for an hour without a ~*, ఎట్టి లిఖితవిషయముల సహాయమును లేకుండ ఒక గంట కాలము ప్రసంగించెను); ఏదైన ఒక పుస్తకము మొ. వానిలోని ఒక ఘట్టమునకు టిప్పణము; స్నేహపూర్వక మగు ఒక చిన్న లేఖ; రాజకీయ వ్యవహారముల గూర్చిన లాంఛనప్రాయమైన సందేశము; (usu. *~ of hand*) ఒక నిర్ణీత కాలమునాటికి కొంత సొమ్ము ఈయగలనని ఇచ్చు వాగ్దానపత్రము; || BANK³-~, కరెన్సీ కాగితము, ప్రామిసరీనోటు; CIRCULAR ~, అవసరమగు వ్యక్తులకు పంపునట్టి పత్రము. 4. శ్రేష్ఠత్వము (ప్రసిద్ధి చెందిన విమర్శకుడు, తత్త్వవేత్త, వ్యక్తి); గుర్తు, అవధానత, (*worthy of ~*, గుర్తుంచుకొనుట కర్తవ్యమగు; *take ~ of*, గుర్తుపెట్టుకొను). ~ WORTHY a. 5. *~ book*, ఏదైన విషయములు వ్రాసికొను చిన్న పుస్తకము; *~ case*, కరెన్సీ నోట్లను దాచుకొని జేబులో పెట్టుకొను చిన్న పెట్టెవంటిది; *~-paper*, ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాయుటకై (ముఖ్యముగా అంతరంగికము) వాడు కాగితము.

note², v.t. చూచు,గుర్తించు, శ్రద్ధతో కన్గొను; వ్రాసిపెట్టు, జ్ఞాపకముంచుకొనుటకు గాని, ఆచరించుటకొరకు గాని వ్రాసిపెట్టుకొను; వ్యాఖ్యానించు (పుస్తకము మొ.వి); (p.p.) ప్రసిద్ధిచెందిన, అందరికు తెలిసిన.

nothing, n. & adv. 1. ఏమియులేదు, (with adj. following, as *~ great is easy*, గొప్పవిషయమేమియు సులభముకాదు). 2. ఏదియుకాదు, శూన్యము; (*has ~ in him*, ఏదియు ప్రాముఖ్యములేదు, వ్యక్తిత్వము లేదు; *there is ~ in it*, అది అబద్ధము, అముఖ్యము, see IN¹; *~ doing*, sl. పరాజయమును ప్రకటించు, కోరికను తిరస్కరించు; *~ venture ~ have*, ఏదైన సాహసకృత్యము చేయుటకు ప్రోత్సాహము లేదా సాకు, సాహసమున్ననే లక్ష్మి వరించునుట; *~ like* LEATHER; NECK *or ~*, ప్రాణమైన పోవలెను లేదా ఏదియు ఫలితము సంభవింపవలె; *dance on ~*, ఉరితీయబడుట; *fade away* etc. *to ~*, క్రమముగ అదృశ్యమగుట; *no ~*, colloq., లేనివస్తువుల పట్టిక అంతమందు; *no bread, no butter, no cheese, no ~*, రొట్టెకాని, వెన్నకాని, జున్నుకాని ఏమియులేవు; *~, else than* or *but*, అదితప్ప మరేదియులేదు; *~ but, force* etc., బలప్రయోగము మొ.వి మాత్రమే, పొరపాటుపడుటకు వీలులేని శక్తి ప్రయోగము మొ. వి మాత్రమే, *there is ~ for it but to*, దానికి మార్గాంతరములేదు; *~ if not critical* etc., విమర్శించుటయే ముఖ్యలక్షణముగా గల, అది విమర్శ కాకున్నచో ఏమియుకాదు, *get thing for ~*, ఏమియు ప్రతిఫలమీయకుండ వస్తువును పొందుట; *have endured it for ~*, నిష్ప్రయోజనముగ సహించినాము; *it was not for ~ that he read Plato*, ఆతడు ప్లేటో రచనలను చదువుట నిరర్థకముకాలేదు; *that is ~ to you*, నీకు దానితో ఎట్టి సంబంధము లేదు; *make ~ of*, అముఖ్యమైనదిగ భావించు, పరిగణించు; *make ~ of doing*, ఎట్టి సంశయమును లేకుండచేయు(ట) లేదా సామాన్యవిషయముగ చేయు(ట); *can make ~ of*, అర్థముచేసికొనలేను, దానికి పరిష్కారము ప్రయోజనము గ్రహించలేను, అభివృద్ధిచేయు(ట),వ్యవహరించు(ట) కావింపలేను; *come to ~*, వ్యర్థముగ పరిణమించు(ట), అపజయముగాంచు(ట), ఎట్టి విలువయు లేకుండు(ట); *have ~ to do with*, ఎట్టి సంబంధమును లేకుండు(ట), ఏదైన ఒక సంఘముతోగాని, వ్యక్తితోగాని ఎట్టి వ్యవహారమును లేకుండు(ట); *all to ~*, ప్రయత్నమంతయు నిరర్థకము. 3. మిక్కిలి చిన్నది, మిక్కిలి నిరర్థకమైన వస్తువు; (*that is ~*, అనగా, నేను చెప్పబోవుదానితో పోల్చినచో అది ఏమాత్రమును ముఖ్యము కాదు; *he is ~ without his money*, ధనములేని పక్షమున అతనికెట్టి విలువయు లేదు; *learning is ~ to*, i.e. compared with, *genius*, సహజ మేధాసంపత్తితో పోల్చినచో కేవల పాండిత్యములో ఎట్టి విశేషము లేదు). 4. (arith.). ఎట్టి మొత్తము లేదు, శూన్యము లేదా సున్న; (*multiply 6 by ~, & the result is ~*, సున్నను 6 చే గుణించినచో ఫలితము సున్న వచ్చును). 5. ఉండకుండుట, ఉనికిలో లేనిది. 6. (With *a* & pl.) అముఖ్యమైన వస్తువు, సంఘటన, పలుకు లేదా వ్యక్తి; (*the little ~s of life*, జీవితమందలి అముఖ్యమైన చిన్న విషయములు; *whisper soft ~s*, విలువలేని వ్యర్థవిషయములగూర్చి గుసగుసలాడు(ట); *the new commander-in-chief was a ~*, క్రొత్త సర్వసేనానికెట్టి ఘనతయు లేదు).7. (Of religious belief) *be ~*, ఏమియు లేకుండుట, belong to no denomination, ఏ ఒక్క మతసంబంధమునందును చేరియుండకుండుట, ఒక నిరీశ్వరవాదికాని సంశయవాదికాని అయియుండుట. 8. adv. ఎంత మాత్రమునుకాదు, ఏవిధముగను; (*differs ~ from*, ఆవలిదానినుండి ఏవిధముగను భేదించి యుండలేదు; *is ~ less than monstrous*, పైశాచికమైన దానికంటె ఏవిధముగను తక్కువకాదు; *helps us ~*, మాకే విధముగను సహాయపడదు, *avails ~*, నిరుపయోగము; *is ~ like as* or *so good* etc., ఆవలిదానివలె లేదు, అంతబాగుగాను లేదు; *is ~ near so extensive*, దాని అంత విశాలముగ ఉన్నట్లుకూడ చెప్పలేము; ~LO(A)TH, ఏమాత్రము అసమ్మతిగలేదు); not at all, ఎంతమాత్రముకాదు; (*Is it gold? Gold ~; it's pinchbeck*, అది బంగారమా? బంగారమేమాత్రముకాదు, అది రాగి కల్తీతో కూడిన బంగారము).

nothingness, n. ఉండకపోవుట, ఉనికిలో లేనిది, నిరర్థకత; విలువలేనిది, ప్రాముఖ్యము లేనిది, సత్తువలేనిది, వ్యర్థమైనది.

notice, n., & v.t. 1. నోటీసు తెల్పుట, వార్త పంపుట, ఎరుకచేయుట, హెచ్చరిక (*give, have ~*, హెచ్చరికచేయు, ఎరుకఉండు; *at short, ten minutes'*, etc., *~*, స్వల్పమైన వ్యవధిలో, పదినిమిషముల వ్యవధిలో మొ., సంసిద్ధమగుటకు అట్టి వ్యవధితో); ప్రకటన లేదా నోటీసుబోర్డు (ప్రకటన బల్ల)పై అతికింపబడిన నిర్దేశములు. 2. ఏదైన ఒక విషయమును గూర్చి లాంఛన పూర్వకముగ తెలియచేయుట, ఏదైన ఒక పని చేయవలెనను హెచ్చరిక (*~ to* QUIT, ఖాళీ చేయవలెనని హెచ్చరిక; *till* FURTHER¹ *~*, తరువాత తెలియచేయువరకు, మరియొక నోటీసు ఇచ్చువరకు); ఒప్పందము కావించుకొనినవారిలో ఒక పక్షమువారు ఆ ఒప్పందము నిర్ణీతకాలమున రద్దగునని చేయు ప్రకటనము (esp. between landlord & tenant or employer & employed, గృహయజమానికిని కిరాయ

దారుకును, యుగమునికిని ఉద్యోగమిని నష్టము జరుగు ఏర్పాటు; *give a week's* etc. ~, ఒక వారము దినములు గడువునిచ్చు; *take my* ~, నా హెచ్చరికను గమనింపుడు). 3. శ్రద్ధ, దృష్టి, ఎరుక, గుర్తు (*came into* ~, దృష్టిలోనికి వచ్చుట; *takes no* ~ *of it*, దానిని చూడడు లేదా దానిని చూచుటవలన కావింపదగిన చర్యలను చేయడు, ఉపేక్షించును; *brought it to his* ~, అతని దృష్టికి తెచ్చినాము; *take* ~ *that*, I warn you that, నేను నిన్ను హెచ్చరించుచున్నాను, నేను నీకు గుర్తుచేయుచున్నాను; *baby takes* ~, చిన్నబిడ్డ హెచ్చరికను గుర్తించుచున్నది, తెలివిని కనబరుచుచున్నది. 4. ఒక వార్తా పత్రికలోని వ్యాసవిభాగము (paragraph) లేదా వ్యాసము, క్రొత్త పుస్తకమును నాటకమును గూర్చిన విమర్శ. 5. v.t. ~*-board*, bearing ~ or provided for ~s to be posted on. హెచ్చరికలుగల నోటీసుబల్ల, లేదా హెచ్చరికలను లిఖిత పూర్వకముగ వ్రాసి అంటించుట కేర్పడిన బల్ల. 6. v.t. Remark upon, పైన భావము లను ప్రకటించు, ప్రసంగించు. 7. గమనించు, take ~ of, హెచ్చరికను గుర్తించు, మర్యాదతోకాని అనుగ్రహ భావముతోకాని ప్రవర్తించు. 8. హెచ్చరికచేయు లేదా నోటీసు ఇచ్చు, (*was* ~*d to quit*, ఖాళీ చేయవలసిన దని హెచ్చరించు). ~ABLE a., ~abLY[2] adv.

notifiable, a. (వ్యాధులను సంబంధించి) ప్రజారోగ్యశాఖ వారికి తెలియజేయవలసిన (వ్యాధులు).

notify, v.t. తెలియజేయు, ప్రకటించు, తెలియ జెప్పు; సమాచారమందించు. notiFICATION n.

notion, n. 1. ఒక ప్రత్యేక విషయముగ చేర్చ బడదగిన సామాన్యభావము (in philos., *first, second,* ~, = *first, second,* INTENTION). 2. భావము, ఊహ (*the* ~ *of my doing it is absurd*, నేను ఆ పనిని చేసెదనను భావము అర్థశూన్యమైనది; *what he means I have not the haziest* ~, అతని భావమేమిటో నేను మిక్కిలి అస్పష్టముగా కూడ ఊహింపలేకున్నాను); దృక్పథము, అభిప్రాయము, సిద్ధాంతము, అస్పష్టముగా ఊహింపబడి, బలమైన ఆధారములేనిది (*has a* ~ *that*, ఈ విధముగు భావముకల్గి యున్నాడు; *such is the common* ~, ఇది సామాన్యమైన భావము లేదా ఊహ). 3. శక్తి, సామర్థ్యము, ఉద్దేశ్యముగల (*has no* ~ *of obeying, obedience, discipline, letting himself be made a fool of*, అతనికి అణగియుండుట, అడకువ, క్రమశిక్షణ, తానొక మూర్ఖునివలె పరిగణింపబడుటను గూర్చి ఏ మాత్రమును తెలియనే తెలియదు). 4. *వేర్వేరు రకముల వస్తువులకు సంబంధించినది, ముఖ్యముగా చౌక అయినవి, విచిత్రమైనట్టివి వస్తువులు. 5. ||వింతైన రకరకాల ..., సాంప్రదాయకమైనట్టియు, ప్రత్యేకమైనట్టియు వంటకాలము.

notional, a. (జ్ఞానము మొ. వానికి సంబంధించి) ఊహాత్మకమైన, ప్రయోగము లేదా ప్రదర్శనములపై ఆధారపడని. ~IST(2) n, ~LY[2] adv., (వస్తువులు, సంబంధములు మొ. వానినిగూర్చి) భావప్రపంచములో మాత్రము ఉన్నట్టి, ఊహాత్మకమైన; (వ్యక్తులకు సంబంధించి) విచిత్రమైన.

noto-, comb. form of Gk *noton* back (వెనుక) in scientific terms, as ~*branchiate*, వెనుక మొప్పలుగల; *notochord*, పృష్ఠదండముకల, మృదులాస్థిబంధనముగల, పృష్ఠజలశ్వాసనిర్మాణముకల; ~ *necta*, వెన్నుమీద ఈదు నీటిప్రాణి.

Notogaea, n. ఆస్ట్రేలియా, న్యూజీలాండు, సమశీతోష్ణమండల ప్రాంతములకు సంబంధించిన జంతుశాస్త్రీయవిభాగము.

notorious, a. (యథార్థములకు సంబంధించి) బాగుగాను, సార్వత్రికము గాను తెలిసిన (esp. *it is* ~ *that*, అను విషయము సర్వవిదితము); గర్హించుటకు తగినట్టివైన మనుష్యుల విషయములు నడవడి మొదలైనవి; రహస్యముకాని, అందరు ప్రసంగించుకొను, దుష్కీర్తికలదని అందరకు తెలిసిన (~ *smuggler, offender, vice*, చాల చెడ్డ పేరుగల దొంగవ్యాపారస్థుడు, నేరములు కావించినవాడు, అధర్మము); అనుకూలముగు పేరు మోసిన (పదైన ఒక లక్షణము, ప్రవర్తన విషయమున సంపూర్ణముగ); *a ship* ~ *for ill-luck*, దురదృష్టమునకు పెడ్డపేరు సంపాదించుకొనిన; *the* ~ *Titus Oates*, దుష్కీర్తి పాలైన టైటస్ ఓట్స్ అనువాడు. notorieTY n., ~LY[2] adv.

Notornis, n. (zool.). అపూర్వమైన, ఎగురజాలనట్టి, ఒక రకపు పక్షులు, ముఖ్యముగా న్యూజీలాండులో కానవచ్చునవి.

Notre-Dame, n. ప్యారిసు నగరములోని క్రైస్తవ దేవాలయము.

notwithstanding, prep., adv., & conj. 1. అయినప్పటికి, దానివల్ల ఏ విధముగాను తక్కువకాక, (~ *his resistance*, అతని ప్రతిఘటన సంభవించినప్పటికిని); *this* ~, ఇది సంభవించినప్పటికిని. 2. adv. అయినను, అట్లయినప్పటికిని. 3. conj. (arch.). అయినను, ఆ అంశమున్నప్పటికిని.

nougat, n. చక్కెర, జీడిపప్పులుకులు మొదలైన వానితో గూడిన మిఠాయి. [F]

nought, n. శూన్యము. (poet., arch., & arith.; *come, bring to,* ~, శూన్యమగుట, నశించుట, విఫలమగుట, కంగారుపెట్టు; *set at* ~, నిర్లక్ష్యము చేయు, అపహాస్యము చేయు; (~*s & crosses*, చిన్నపిల్లల ఆట).

noumen|on, n. (pl ~*a*). భౌతికమైన ఎట్టి అవయవాదులులేని ఒక తత్త్వమునుగూర్చిన కేవల మానసిక ఉద్బోధము, అంతస్తత్త్వము, పారమార్థిక విషయము. ~AL a., ~alLY[2] adv.

noun, n. (gram.). ఒక మనుష్యుడు, వస్తువు, అస్తిత్వమునకు పేరుగ వాడబడుచున్నది; (formerly) అస్తిత్వము, గుణగణములుకలది. ~AL a. (rare).

nourish, v.t. ఆహారముచే పోషించు; ~ING[2] a.; అభివృద్ధిచేయు, అభిమానించు, పెంపకము చేయు (ఒకని హృదయములో భావము, ఆశ మొ. వానిని).

nourishment, n. పోషక పదార్థము, ఆహారము; పెంపకముచేయుట.

nous, n. (Gk philos.) మనస్సు, బుద్ధి; (colloq.) ప్రపంచజ్ఞానము, ఉత్సాహవంతము.

nouveau riche, n. పేదరికము, అధోగతి నుండి హఠాత్తుగ ధనమును, ఐశ్వర్యమును పొందినవాడు. [F]

nouvelle, n. చిన్న నవల. [F]

novel[1], n. 1. Boccaccio వ్రాసిన *Decameron* కథల సంపుటివంటి సంకలనముల లోని ఒక కథ. 2. కల్పితమైన ఒక వచన రచన, గ్రంథపరిమాణము కలిగి పకక థా వస్తువుగల ఒక రచన, నిజమైన జీవితమందుండెడి పాత్రలు వారి వ్యవహారములను చిత్రించునది, నవల; ఈ తరహా వాఙ్మయము. ~ESE n. 3. (Rom. law). ప్రాచీన

శాసనముల కనుబంధముగ చేయబడిన సహా యక శాసనము.

novel², a. క్రొత్తతరహాయైన, స్వభావము గల, విచిత్రమైన; ఇంతవరకు తెలియనట్టి.

novelette, n. చిన్ననవల, సామాన్య పరిమితి గల కథ, (freq. derog.); (mus.) పియానో మీద వాయించు ఒకరకపుగీతము,విషయములు పెక్కుతరహాలుగ నుండునది.

novel|ist, n. నవలలు వ్రాయువాడు. ~-istIC a.

novelizl|e, -is|e, v.t. (నాటకములు, యథార్థములు మొ॥ అంశములను) నవలగమార్చు. ~ATION n.

novelty, n. క్రొత్త లేదా అసాధారణవస్తువు లేదా సంఘటన; ఏదైన ఒక వస్తువు యొక్క క్రొత్తదనము.

November, n. పదకొండవనెల.

novena, n. (R.-C. Church). తొమ్మిది దినములు వరుసగ ప్రత్యేక ప్రార్థనాదికముతో కూడిన ఒక వ్రతము లేదా ధార్మికమగు అనుష్ఠానము.

novercal, a. సవతితల్లి సంబంధమైన.

novice, n. ఒక మతసంస్థలో దీక్షపొందుటకు పూర్వము తాత్కాలికముగ ఉమేద్వారుగ ప్రవేశపెట్టబడినవాడు; క్రొత్తగ మతము స్వీకరించినవాడు; ప్రారంభకుడు.

noviciate, -tiate, n. క్రొత్తవాని యొక్క ఉమేద్వారీ కాలము, ఉపదేశము పొందు కాలము, శిక్షణపొందు కాలము; క్రొత్తవాడు; క్రొత్తవారికి ఇవ్వబడెడి ఇండ్లు లేదా మకాము.

novocaine, n. (pharm.). స్థానికప్రభావముగల మత్తుమందు. [P]

now, adv., conj., & n. 1. adv. ఇప్పుడు; ఈపాటికి; ఇప్పటి పరిస్థితులలో (*I cannot ~ ever believe you again*, ఈ పరిస్థితులలో నేను నిన్ను ముందెప్పుడును నమ్మజాలను; *~ that I know you, it is different*, ఇప్పుడు నేను నిన్ను ఎరుగుదును కనుక ఆ పరిస్థితి వేరు); తక్షణము (*must go ~*, ఇప్పుడు వెళ్ళిపోవలెను); in the immediate past (*just ~*, & arch *even, but, ~*, ఇంతకు పూర్వమే; (in narrative) అప్పుడు, ఆ తరువాత, ఆ సమయమునకు (*Caesar ~ marched east*, సీజరు అప్పుడు తూర్పువైపు సాగిపోయెను; *it was ~ clear*, ఆ తరువాత స్పష్టపడెను); (*every*) *~ & then* or *again*, అప్పుడప్పుడు, అడపతడప; *~...~, ~...then, ~...& again*, ఒక్క క్షణములో, మరొక క్షణములో; *~ or never!*, ఇది సరియైన సమయము. 2. (వివిధములగు కంఠధ్వనులతో పల్కునది) ప్రార్థించు, వేడికొను, నేను నిర్బంధించుచున్నాను, నిన్ను హెచ్చరించుచున్నాను, అయినను నీకు తెలిసియుండవలసినది, దీనిని అంగీకరించవలెను, తప్పక, (*Now what do you mean by it?*, ఇట్లు అనుటలో నీ ఉద్దేశమేమి?; *Oh, come ~!, No nonsense ~!*, నీవు రహస్యమును బయటపెట్టినావు; *~ you were paid to keep it*, దీనిని (రహస్యమును) కాపాడుటకే కదా నీవు నియమితుడవైనావు; *Now Barabas was a robber*, ఈ బారాబాస్ ఒక దొంగయని తెలిసినది; *Now this was bad enough, but—*, ప్రస్తుతాంశమే చాల చెడ్డగ ఉన్నది, ఇంక; *Now then, what mischief are you at?*, నీవు ఇంకేమి తుంటరితనము చేయబూనుచున్నావు? *You don't mean it ~*, అది నీ ఉద్దేశము కాదు, ఇంక). 3. conj. (Orig., as often still, *now* adv. followed by *that*) consequently upon or simultaneously with the fact that, అందువలన, ఈ అంశముతోపాటు (*Now I am a man I think otherwise*, నేనిప్పుడు పెద్దవాడనైనాను కాబట్టి మరొకలాగున తలచుచున్నాను; *Now you mention it, I do remember*, నీవిప్పుడు చెప్పినావుకాన నాకు జ్ఞాపకము వచ్చుచున్నది). 4. n. This time, the present, ఇప్పుడు, ప్రస్తుతము (chiefly after prepp.; *is there by, ere, till, ~, from ~ till*, etc. -ఇచ్చట now అను పదమును భావ్యర్థసూచకముగ గ్రహింపవలయును).

nowaday, a. ఈ కాలము యొక్క, ఆధునిక.

nowadays, adv. & n. ప్రస్తుతకాలమున, అభివృద్ధి చెందిన, క్రొత్త ఫక్కికిచెందిన ఈ కాలమున.

Nowel, int. expr. క్రిస్టమస్ పండుగ ఆటపాటలలోని సంతోషమును వెలిబుచ్చు పదము.

nowhere, adv. ఏ ప్రదేశమునందు, ప్రదేశమునకు, ప్రదేశమువద్ద (*~ near*, దరిదాపులో లేదు; *be, come, in ~*, ఏ విధముగను పోటీకి రాకుండు).

noxious, a. నష్టదాయకమైన, అనారోగ్యకరమైన. ~LY² adv., ~NESS n.

noyade, n. సంపూర్ణముగ నీటిలోముంచి ఆవిధముగ మరణశిక్ష విధించుట. [F]

noyau, n. పండ్ల గింజలను సువాసనకొరకై బ్రాందిలోవేసి తయారుచేసిన మద్యము. [F]

nozzle, n. ముందుకు పొడుచుకొనివచ్చు ముట్టె వంటి భాగము, మూతిసంచి.

n't. See NOT.

nu, n. గ్రీకు వర్ణములలో ఒక అక్షరము (N, ν) = n. [Gk]

nuance, n. భావము, ఉద్దేశ్యము, రంగు మొ. వానిలో సూక్ష్మమైన భేదము.

parameter, n. (math.). ప్రసక్త సందర్భము నియతముగాఉండి ఇతర సందర్భములందు మార్పుచెందు పరిమాణము, ప్రసక్త నియతాంకము, పరామితి, సమష్టి జము.

paramo, n. (pl. ~*s*). దక్షిణ అమెరికా ఉష్ణమండలములోని వృక్షరహిత పీఠభూమి.

paramount, a. సర్వోత్కృష్టమైన, పరమ; *lord, lady* ~, సర్వాధికారములుగల ప్రభువు, ప్రభ్వి; అత్యధికమైన; *of* ~ *importance*; ప్రముఖమైన; అద్వితీయమైన. ~CY n., ~LY² adv.

paramour, n. (rhet.). ఉపపతి, ప్రియుడు, విటుడు; ఉపపత్ని, ప్రేయసి, జారిణి.

parang, n. మలయాకు చెందిన ఒక బరువైన ఒరకత్తి. [Malay]

paranoia, -noea, n. ఒకరకపు ఉన్మాదము, చిత్తభ్రమ. ~paranoIAC a. & n.

parapet, n. పిట్టగోడ, పిల్లగోడ; (mil.) కందకము ముందుండు మట్టిదిబ్బ. ~ED[2] a.

paraph, n. చేవ్రాలుక్రింద అందముగా గీయబడు గీత.

paraphernalia, n. pl. సొంతసామాను; వసన భూషణాదులు, సొంత సరంజామా; (formerly) స్త్రీ ధనము, సారె.

paraphrase, n., & v.t. **1.** దండాన్వయము; భావానువాదము; తాత్పర్యము. **2.** v.t. దండాన్వయము చెప్పు. ~**paraphrastIC** a., ~**paraphrastICALLY** adv.

parapleg|ia, n. కాళ్ళకు, నడుముకు వచ్చు పక్షవాతము. ~**IC** a.

parasang, n. పర్షియాలో ప్రాచీనకాలమున దూరమును కొలుచుటకు వాడుచుండిన కొలత (సుమారు 3½ మైళ్లు). [L]

paraselene, n. (pl. *-ae*). చంద్రపరివేష ములో కానవచ్చు కాంతిప్రదేశము; మాయ చంద్రుడు, mock-moon.

parasit|e, n. పరాన్నభుక్కు, ఇచ్ఛకములమారి; వేరొక జంతువు శరీరము నాశ్రయించి జీవించు పురుగు మొ., పరోపజీవి; వేరొక చెట్టుపై ప్రాకు మొక్క, బదనిక. ~**parasitIC(AL)** aa., ~**ISM(2)**, ~**oLOGY**, nn.

parasiticide, n. పరోపజీవిని నాశనముచేయు మందు, కీటకనాశని.

parasitize, -ise, v.t. పరోపజీవివలె పీడించు, బాధించు (chiefly in p.p.).

parasol, n. స్త్రీలు ఉపయోగించు గొడుగు, ఆతపత్రము, sunshade. [F]

parasynthesis, n. (philol.). సమాసమునుండి సాధించిన పదము. **parasynthetIC** a.

parataxis, n. (gram.). సంబంధ సూచక పదములు ఉపయోగింపకయే క్లాజులను ఒకదాని వెంబడి మరొకటి ప్రయోగించుట; అసంబద్ధ వాక్యవిన్యాసము. ~**paratactIC** a., ~**paratactICALLY** adv.

paratroop|s, n. pl. విమానములనుండి అవతరణ ఛత్రములద్వారా క్రిందికిదిగు సైనికులు (~*er*, ఈ దళ సైనికుడు, ఛత్రసైనికుడు).

paratyphoid, n. పేరాటైఫాయిడ్, టైఫాయిడును పోలిన విషజ్వరము.

paravane, n. సముద్రములోపల పరచిన ప్రేలుడు బాంబులనుండి ఓడలను రక్షించు యంత్రము.

par avion, phr. విమాన టపాద్వారా. [F]

parboil, v.t. కొద్దిగా ఉడికించు, boil partially; (fig.) ఎక్కువగా వేడిచేయు, over heat.

parbuckle, n., & v.t. **1.** పీపాలు మొ.వానిని ఎత్తుటకు, దించుటకు ఉపయోగపడు ఉచ్చు పగ్గము. **2.** v.t. అట్టి పగ్గముతో ఎత్తు లేదా దించు.

parcel[1], n. & adv. **1.** (Arch.) భాగము (PART[1] & ~); భూఖండము, part of estate; సరుకులు మొ. చేర్చికట్టిన మూట, బంగీ, పార్సిలు; ~ *post*, పోస్టాఫీసులో బంగీల విభాగము; (commerc.) ఒక తడవ పరిష్కరించు మొత్తము. **2.** adv. (arch.) పాక్షికముగా, ~ *blind*, *drunk*; ~ *gilt*, కొంతవరకు మెరుగుపెట్టిన.

parcel[2], v t. (Usu. *out*). విభజించు, పాళ్లు పెట్టు, పంచు; (naut.) త్రాళ్ళకు కాన్వాసు గుడ్డచుట్టు.

parcelling, n. కృదర్థములలో; esp. (naut.) పగ్గములకు చుట్టుటకు వాడు కాన్వాసుగుడ్డ.

parcenary, n. సమష్టి వారసత్వము.

parcener, n. సమష్టి వారసుడు.

parch, v.t. & i. (బటాని గింజలు మొ.వానిని) కొద్దిగా వేయించు, (నేలను) ఎండగట్టు, (మనిషిని) శుష్కింపజేయు, వేడెక్కు, ఎండిపోవు, శుష్కించు.

parchment, n. వ్రాతకు, చిత్రలేఖనమునకు అనువగునట్లు పదునుచేసిన గొర్రెతోలు; చర్మపత్రము, చర్మపత్ర వ్రాతప్రతి; కాఫీగింజల పొట్టు. ~**Y[2]** a.

|| **pard[1]**, n. (arch.). చిరుతపులి.

***pard[2]**, n. (sl.). భాగస్వామి.

pardon[1], n. సైరణ, క్షమ, క్షమార్పణ; (eccl.) = INDULGENCE, క్షమాభిక్ష ఒసగు ఉత్సవము; (law) శిక్ష రద్దుచేయుట, తగ్గించుట; *general* ~, సార్వజనిక క్షమ; *I beg your* ~, క్షమించండి! (తప్పుచేసినపుడు; అభిప్రాయ భేదమును వెల్లడించునపుడు, చెప్పినది సరిగా విననపుడు, అర్థముచేసికొననపుడు, క్షమార్పణ కోరుచు మర్యాదగా పలుకు వాక్యము).

pardon[2], v.t. క్షమించు; సైచు. ~**ABLE** a., ~**ableNESS** n., ~**abLY[2]** adv.

pardoner, n. (hist.). క్రైస్తవ మతసంబంధమైన క్షమాపత్రములను, పాపవిమోచన పత్రములను విక్రయించు అధికారమును పొందినవాడు; క్షమాపకుడు.

pare, v.t. హెచ్చుతగ్గులు లేకుండ కత్తిరించు, సవరించు; (కాయలు, పండ్లు మొ. వాని) పై చెక్కుతీయు; ~ (nails etc.) *to the quick* (గోళ్లు మొ. వానిని) ఇగురువరకు లోతునకు కత్తిరించు; shave, cut, *off*, *away*, అంచులు మొ. వానిని కత్తిరించు. **parER[1]**(2), **parING[1]**(1, 2), nn.

paregoric, a. & n. ~ (*elixir*), కర్పూరము, నల్లమందు మొ.పదార్థసారములతో చేసిన ఉపశామక ఔషధము.

pareira, n. (బ్రెజిల్ దేశపు ఒక ఓషధినుండి తయారుచేసిన) మూత్రవ్యాధి మందు. [Port.]

parenchym|a, n. (Anat.) గ్రంథి పదార్థము; (bot.) సమానమైన పొడవు, వెడల్పు కలిగి ప్రక్కప్రక్కనఉండు జీవకణములలోని ధాతు పదార్థము. ~**AL**, **parenchymatOUS**, aa.

parent, n. తండ్రి లేదా తల్లి; మూలపురుషుడు, esp. *our first* ~*s*, Adam & Eve; (~-*bird*, మూలపక్షి; ~ *tree*, మూలవృక్షము); (fig.) (*of* evils etc.) మూలము, ఆది కారణము. **parentAL** a., **parentalLY[2]** adv., ~**HOOD** n.

parentage, n. తల్లిదండ్రుల వివరము, జనకత్వము, వంశము, *his* ~ *is unknown*, వాని కులగోత్రములు తెలియవు.

parenthesis, n. (pl. *-theses*). స్పష్టతకొరకు వాక్యము నడుమ ప్రత్యేకముగా చేర్చిన మాట లేదా ఉపవాక్యము (ఇది కుండలీకరణములు, చిన్న అడ్డగీతలు, లేదా కామాలు మొ. వానిచే గుర్తింపబడును); (sing. or pl.) కుండలీకరణ చిహ్నములు ( ); (fig.) విరామము, ఉపవేళము.

parenthesize, -ise, v.t. వాక్యము మధ్య చొనుపు, నిక్షిప్తపదమును లేదా వాక్యమును కుండలీకరణాది చిహ్నములచే గుర్తించు.

parenthetic, a. ప్రక్షిప్తమైన, (fig.) నడుమ చేర్చిన. ~**AL** a., ~**alLY[2]** adv.

parergon, n. (pl. *-erga*). ఉపవృత్తి. [L]

paresis, n. (med.). (స్పర్శజ్ఞానమును పోగొట్టక స్నాయు చలనశక్తిని మాత్రము నశింపజేసెడి) పాక్షిక పక్షవాతము.

par excellence, adv. ఉత్తమోత్తమముగా, సర్వోత్కృష్టముగా; *Mayfair was the fashionable quarter* ~. [F]

parget, v.t., & n. **1.** (గోడ మొ. వానికి) ప్లాస్టరుచేయు. **2.** n. ప్లాస్టరు.

parhel|ion, n. (pl. ~*ia*). సూర్యపరివేషము

లోని ఉజ్జ్వల కాంతి ప్రదేశము; మాయ సూర్యుడు. ~iACAL, ~IC, aa.

pariah, n. అంత్యజుడు; (fig.) సంఘబహిష్కృతుడు; ~*-dog,* ఊరుతిరిగెడి (తిరుగుబోతు) కుక్క. [Tamil]

Parian, a. & n. **1.** పెరాస్ దీవికి సంబంధించిన (ఈ దీవి తెల్ల చలువరాయికి ప్రసిద్ధి), **2.** n. తెల్ల పింగాణి. [L]

parietal, a. శరీర కుహరములకు సంబంధించిన; ~ *bones,* కపాలముమీది ఎముకల జంట; (bot.) గుల్లగఉండు నిర్మాణపు ప్రక్కలకు సంబంధించిన.

pari mutuel, n. ఓడినవారి సొమ్మును గెల్చినవారు పంచుకొను పందెము. [F]

pari passu, adv. సమగతితో; ఒకేసమయమున, సరిసమానముగా. [L]

Paris, n. ఫ్రాన్సు రాజధాని; ~ ***blue,*** ఒక విధమైన నీలవర్ణము; ~***-doll,*** దర్జీవాని కొట్టులోఉండు నమూనాబొమ్మ; ~ ***green,*** క్రిమిసంహారిగాను, వర్ణద్రవ్యముగాను ఉపయోగపడు ఒక రసాయనిక విషపదార్థము; ~ ***white,*** మెరుగుపెట్టుటకు వాడెడి తెల్లని పొడి.

parish, n. కౌంటిలోని ఉపభాగము; ప్రత్యేకమైన చర్చి, మతబోధకుడు ఉన్నది; || (also *civil* ~), Poor law మొ. వాని అమలుకుగాను ఏర్పరచిన ప్రాంతము; *go on the* ~, స్థానిక సహాయముపొందు; ~ *clerk;* || ~ *council,* స్థానిక స్వపరిపాలన సంఘము; ~ LANTERN; ~ *register.*

parishioner, n. కౌంటినివాసి.

Parisian, a. & n. పారిస్ నగరమునకు సంబంధించిన (వ్యక్తి).

parisyllabic, a. (Of Gk & L nouns) గ్రీకు, లాటిన్ నామవాచక పదములలో ఏకవచనమునందు ప్రథమ, ప్రథమేతర విభక్తి రూపములలో అక్షరముల సంఖ్య సమానముగాగల.

parity, n. (ఒక చర్చికి సంబంధించిన అధికారుల లేదా సభ్యులమధ్య) సమానత; సామ్యము, పోలిక; (~ *of reasoning*); (commerc.) అన్యదేశపు ఛెలామణి ద్రవ్యముయొక్క మూల్యముతో సమత.

park[1], n. **1.** గృహోపవనము; ప్రాకోద్యానము, పార్కు. **2.** సైనిక శిబిరములలో ఫిరంగులు మొ.నవి ఉంచుచోటు; మోటారు బండ్లు మొ.వి నిలిపెడు స్థలము. **3.** *Oyster-*~, సముద్రతీరములో గుల్ల చేపలను; నత్తలను పెంచు తావు. ~ISH[1] a.

park[2], v.t. పార్కును ఏర్పరచు; ఉద్యానవనమునకు ఆవరణ ఏర్పరచు; సైనికశిబిరములోని పార్కులో ఫిరంగులు మొ.నవి అమర్చు; మోటారు మొ. బండ్లను ఒకచోట నిలిపిపెట్టు; (colloq.) ఉంచిపోవు; ~*ing-meter,* వీధిప్రక్క కారును నిలిపినందుకు ఛార్జి వసూలుచేయు యంత్రము.

parka, n. ఎస్కిమోలు ధరించెడి చర్మపు అంగీ.

|| **Parkhurst,** n. ~ (*prison*), ఖైదీల (చెర) సాల.

|| **parkin,** n. (dial.). Oat ధాన్యపుపిండితో చేసిన రొట్టె.

Parkinson's law. See LAW[1].

|| **parky,** a. (sl.). మిక్కిలి చలిగాఉన్న.

parlance, n. మాట్లాడుతీరు, సంభాషణ, *common, legal,* etc., ~ లో మాదిరిగా.

Parlement, n. (hist.). ఫ్రాన్సుదేశపు న్యాయస్థానము (1792లో రద్దు చేయబడినది). [F]

Parlementaire, n. యుద్ధవిరమణ ఒప్పందమును సూచించు జెండాను ఎత్తువాడు. [F]

parley[1], n. (pl. ~*s*). (వివాదాంశములను చర్చించుటకు సమావేశమగు) చర్చాగోష్ఠి; సంధి షరతులు చర్చకై జరుగు సమావేశము; *beat, sound, a* ~, సంధి సమావేశమునకు భేరీ మ్రోగించు; బాకా ఊదు.

parley[2], v.i. & t. (శత్రువులు మొ. వారితో) సంధి షరతులు చర్చించు; (విదేశభాష) మాట్లాడు; సంభాషించు.

parleyvoo, n., & v.i. (joc.). **1.** ఫ్రెంచి భాష; ఫ్రాన్సుదేశీయుడు. **2.** v.i. ఫ్రెంచి భాష మాట్లాడు. [F]

parliament, n. **1.** ఇంగ్లండులో రాజునకు సలహానిచ్చు సర్వోన్నత ప్రతినిధి సభ, బ్రిటిషు పార్లమెంటు; ఇండియాలో లోక్‌సభ, రాజ్యసభ చేరిన పార్లమెంటు; LONG[1] *P*~, ఇంగ్లండులో 1640 నుండి 1660 వరకు సాగిన పార్లమెంటు. **2.** (Also ~*-cake*) ఒకరకపు అల్లపురొట్టె.

parliamentarian, n. & a. **1.** పార్లమెంటులో వాదచతురుడు; ఇంగ్లండులో 17 వ శతాబ్దిలో అంతర్యుద్ధ సమయమున పార్లమెంటు పక్షమును వహించినవాడు. **2.** adj. = foll.

parliamentary, a. పార్లమెంటు సంబంధమైన (*old* ~ HAND[1], పార్లమెంటు ఆమోదమున పొందిన); || ~ *train,* పూర్వము మైలుకు ఒక పెన్నీకి మించని ఛార్జితో ప్రయాణికులను చేరవేయుచుండిన రైలు; సభ్యమైన (భాష); (colloq.) నాగరకమైన.

parlour, n. కుటుంబములోనివారు కూర్చుండెడి ముందుగది, చావడి, మొగసాల; ఏకాంత సంభాషణలకు ప్రత్యేకింపబడిన గది; ~*-boarder,* ప్రధానోపాధ్యాయుని ఇంట బస చేయు విద్యార్థి; *~ *car,* విలాసముతోకూడిన సర్వసౌకర్యములు అమర్చిన రైలుపెట్టె; || ~*maid,* వడ్డనచేయు పరిచారిక.

parlous, a. & adv. (arch., joc.). అపాయకరమైన; వ్యవహారకష్టమైన; అద్భుతమైన తెలివిగల; (adv.) అత్యధికముగా, extremely.

Parmesan, a. & n. ~ (*cheese*), (ఇటలీలోని Parma మొ. స్థలములలో తయారుచేయు) ఒకవిధమైన జున్ను. [F]

Parnass|us, n. మధ్య గ్రీసులోని ఒక పర్వతము (పూర్వము కళాధిదేవతలకు పవిత్రమైనది); *grass of* ~, చిత్తడినేలలో పెరుగు తెల్లని పూలగడ్డి; ~IAN a. & n. 19 వ శతాబ్దపు ఫ్రెంచి కవుల కోవకుచెందిన (వ్యక్తి). [L]

Parnell|ism, n. 1880 నుండి 1891 వరకు C.S. Parnell నాయకత్వము వహించిన ఐర్లాండు స్వరాజ్య పక్షముయొక్క రాజనీతి విధానము. ~ITE[1] n.

parochial, a. పారిష్‌కు సంబంధించిన; (fig.) ప్రాంతీయమైన, సంకుచిత ప్రాంతమునకు పరిమితమైన. ~ISM, parochialITY, nn., ~IZE(3) v.t., ~LY[2] adv.

parod|y, n., & v.t. **1.** ఒక కవి రచనావిధానములను అనుకరించి వెక్కిరించుచు చేసిన రచన; పరిహాసకృతి; వికటకవిత్వము; నిస్సారమైన అనుకరణము; వికటత్వము. **2.** v.t. అనుకరణచే (కవితాశైలి మొ. వానిని) హాస్యాస్పదముచేయు. ~IST(3) n.

parole, n., & v.t. **1.** (Also ~ *of honour, F*~ *d'honneur*) మాటనమ్మకము; పెరోలు; వాగ్దానము; esp. (mil.) ఖైదీ తాను తప్పించుకొని పారిపోననియు, లేదా విడిచిపెట్టినచో నిర్ణీత కాలమునకు వచ్చి చేరుదుననియు, లేదా జయించినవారిపై తాను మరల కత్తి దూయననియు ఇచ్చెడి హామీ; *on* ~, అట్టి ఒడంబడికపై విడుదల చేయబడిన; (mil.) సైనిక శిబిరములలో అధికారులు, కావలివారు వాడెడి సంకేతపదము. **2.** v.t. ఖైదీని షరతుపై విడుదలచేయు. [F]

paronomasia, n. శబ్దచమత్కారము, శబ్దక్రీడ.

paroquet. See PARAKEET.

parotid, a. & n. **1.** కర్ణోపాంత, కర్ణపూర్వ, చెవి సమీపమున ఉన్న. **2.** n. కర్ణమూల గ్రంథి, లాలాజలము ఊరుటకు కారణమగు గ్రంథి.

parotitis, n. గవదబిళ్ళలు, ఒకవ్యాధి.

paroxysm, n. వ్యాధిముమ్మరము, ప్రవేగము, ప్రకోపము; హఠాత్తుగావచ్చు కోపోద్రేకము మొ. వి. paroxysmAL a.

paroxytone, a. & n. (Gk gram.). ఉపధాక్షరముపై ఊనికగల (పదము).

parpen, n. గోడమధ్య అమర్చిన రాయి.

parquet, n., & v.t. **1.** గదిలో చిత్రములైన కొయ్యపలకల కూర్పు. **2.** v.t. గదికి అట్టి పలకలను కూర్చు. ~RY(1) n.

parr, par, n. సాల్మన్ చేపపిల్ల. [Sc.]

parri|cide, n. **1.** తండ్రిని లేదా దగ్గర బంధువును లేదా పూజ్యుని హత్యచేయువాడు; పితృహంతకుడు. దేశద్రోహి. **2.** పై నేరములలో ఏదేని ఒకటి. ~cidAL a.

parrot, n., & v.t. చిలుక; ఇతరుల మాటలను చేష్టలను అనుకరించు వ్యక్తి; v.t. చిలుకవలె ఇతరుల మాటలను అట్లే తిరిగి పలుకు; అట్లు పలుకుటకు వ్యక్తిని తర్ఫీదుచేయు; ~RY(4) n.; ~*-fish*, చిలుకముక్కువంటి నోరు లేదా తళతళ మెరయు రంగులుగల మత్స్యజాతులు.

parry, v.t., & n. **1.** (ఆయుధము, దెబ్బ, అనిష్టమగు ప్రశ్ననుండి) తప్పించుకొను. **2.** n. తప్పించుకొనుట.

parse, v.t. శబ్దలక్షణసమన్వయాదులను వివరించు; వాక్యములోని పదములను విభజించి వాటి మధ్యగల సంబంధమును తెలుపు.

Parsee, n. **1.** ఏడు, ఎనిమిది శతాబ్దములలో మహమ్మదీయుల హింసలనుండి పారివచ్చి హిందూదేశమున స్థిరపడిన పర్షియా దేశీయుడు, పార్సీ; ZOROASTRIAN మతానుయాయి. ~ISM(3) n.

parsim|ony, n. అల్పవిషయములపట్ల శ్రద్ధ; ధనవినియోగమున జాగరూకత; పిసినిగొట్టుతనము, లుబ్ధత్వము; *law of ~ony*, విషయ సమర్థనకు అవసరమైనవానికంటె ఎక్కువ కారణములను ఊహింపరాదను న్యాయము. ~oniOUS a., ~oniousLY^2 adv., ~oniousNESS n.

parsley, n. ఒకజాతి కొత్తిమిర, వంటకములలో సువాసనకై చేర్చెడి ఒక మొక్క; ~ *fern*, సువాసనదళములుగల వనస్పతి.

parsnip, n. వంటకు పనికివచ్చు ఒక మొక్క; *fine words* BUTTER^2 *no ~s*, శుష్కప్రియాలు.

parson, n. క్రైస్తవ మతగురువు, ఫాదరి; (colloq.) చర్చికి సంబంధించిన సేవకుడు; ~*-bird*, నల్లని ఈకలు తెల్లని మెడగల న్యూజీలాండు దేశపు ఒక పక్షి; *~'s nose*, కోడి మొ. వాని పృష్ఠభాగము. parsonIC a.

parsonage, n. ఫాదరి ఇల్లు.

part^1, n. & adv. **1.** భాగము, వంతు, అంశము. (*a*) ~ *of it was spoilt*, దానిలో కొంత భాగము పాడయినది; *most ~ of them failed*, అధికభాగము ఉత్తీర్ణులు కాలేదు. **2.** గ్రంథ అధ్యాయము, పర్వము, పరిచ్ఛేదము. **3.** జంతు శరీరభాగము; *the* (privy) *~s*. **4.** మొత్తము సమభాగములలో ప్రతి ఒకటి. **5.** వంతు, as *I have done my ~, it was not my ~ to interfere*. **6.** నాటకములోని పాత్ర; ఆ పాత్ర చెప్పవలసిన మాటలు; (fig.) *play a noble ~*, ఉదారముగా వర్తించు; *play* a ~, వంచనచేయు. **7.** (mus.). ఒక కంఠస్వరమునకు లేదా వాద్యమునకు నిర్ణయింపబడిన శ్రుతి లేదా రాగవిన్యాసము. **8.** pl. (arch.). శక్తి, as *a man of* (*good*) *~s*. **9.** pl. ప్రాంతము (*a stranger in these ~s*). **10.** ఒక పక్షము. **11.** ~ & *parcel*, ప్రధానభాగము; ~ *of speech*, భాషాభాగము; *for the most ~*, చాలవరకు; *take ~*, (పనిలోగాని చర్చలోగాని) సహాయపడు, పాల్గొను; *take the ~ of*, మద్దతుఇచ్చు; *for my ~*, నామట్టుకు; *in ~*, కొంతవరకు, పాక్షికముగా; *take in good ~*, (ఒక మాటను, పనిని) సద్భావముతో స్వీకరించు; *there was no objection on my ~*, నా తరఫునుండి ఎట్టి అభ్యంతరము లేదు; ~*-owner*, పాక్షిక యజమాని, వాటాదారు; ~*-song*, నలుగురైదుగురు కలిసి పాడదగు పాట; ~ *time*, పరిమితకాల సంబంధమైన, less than full time; ~*-timer* (colloq.), ~-time worker. **12.** adv. In ~, పాక్షికముగా, కొంతవరకు (*made ~ of iron & ~ of wood*, కొంత ఇనుముతోను కొంత కొయ్యతోను చేయబడినది; *a lie that is ~ truth*, పాక్షికముగా సత్యమగు అబద్ధము.

part^2, v.t. & i. **1.** భాగములుగా విభజించు, విభక్తమగు, as *the crowd ~ed & let him through*, గుంపు చీలిపోయి వానిని పోనిచ్చినది. **2.** దుర్వేదనతో పాపటతీయు; (కొట్లాడు వారిని లేదా మిత్రులను) విడదీయు; ~ *company with*, స్నేహము మానుకొను. **3.** విడిపోవు, as *let us ~ friends*, మిత్రులుగా విడిపోవుదము; ~ *from* or *with*, సెలవుతీసుకొను; ~ *with*, వదలుకొను, give up, surrender. **4.** (colloq.). ~ with one's money, చెల్లించు. **5.** (arch.). వాటాలుగా విభజించి ఇచ్చు.

partake, v.t. & i. (*-took, -taken*). పాల్గొను; పంచుకొను; (గుణము మొ. వి) కొంచెముగా కలిగియుండు, as *his manner ~s of insolence*, అతని ప్రవర్తనలో కొంత దురహంకారము కలదు.

|| **partan,** n. (Sc.). ఎండ్రకాయ. [Celt.]

parterre, n. తోటలో పూలమడి, పుష్పవాటిక నాటకశాలలో గాయక బృందమునకు వెనుక నుండు స్థలము. [F]

partheno|genesis, n. (biol.). లైంగిక సంయోగము లేకనే కలుగు సంతానోత్పత్తి. ~genETIC a.

Parthian, a. పశ్చిమాసియాలోని ప్రాచీన పార్థియా (రాజ్యమున)కు సంబంధించిన; ~ *shaft, glance* etc. (విడిపోవు క్షణములో ప్రయోగించుటకొరకు నిలిపి పెట్టుకొన్న) వాడి మాట, చూపు మొ. వి.

parti, n. వివాహార్హతకల వ్యక్తి (*is quite a, a desirable, an unsuitable, ~*); ~ *pris*, ముందుగానే నిర్ణయించుకొన్న అభిప్రాయము, పక్షపాతము. [F]

partial, a. & n. **1.** పక్షపాతముగల, అన్యాయమైన, unfair; ~ *to*, ఒక వ్యక్తిపై లేదా వస్తువుపై మోజుగల; పాక్షికమైన, అసంపూర్ణమైన, as *a ~ success*; ~ *eclipse*, అసంపూర్ణ గ్రహణము. **2.** n. (mus.). A ~ note, అనుగ్రస్వరము; *upper ~s*. ~LY^2 adv.

partiality, n. పక్షపాతము; స్వజనాభిమానము; విశేషప్రీతి.

partible, a. విభజింపదగిన, విభజింపవలసిన.

particip|ate, v.i. & t. పాల్గొను, భాగమనుభవించు; వంతు లేదా వాటాపుచ్చుకొను, as *his poems ~ of the nature of satire*. ~ANT, ~participATION, ~atOR, nn.

participle, n. క్రియావిశేషణము, ధాతుజ విశేషణము. **~d, participiAL,** aa., **participialLY**² adv.

particle, n. రేణువు; కణము; *has not a ~ of sense,* అవ్యయము; ప్రత్యయము లేదా అనుబంధభాగము, as *un-, out-, -ness, -ship.*

particoloured, party-, a. కొంత ఒక రంగు తక్కినది మరొక రంగుగల, వివిధ వర్ణములు గల, రంగురంగుల.

particular, a. & n. **1.** విశిష్టమైన, ప్రత్యేక మైన; *P~ Baptists,* ఒక క్రైస్తవమత ప్రత్యేకశాఖ; వైయక్తికమైన; *this ~ tax is no worse than others,* చెప్పుకొనదగిన, *for no ~ reason;* సూక్ష్మాంశముతో కూడిన, *full & ~ account; in ~,* ముఖ్య ముగా. **2.** n. వివరము, అంశము; (pl.) detailed account, వివరములు. **~ITY** n., **~LY**² adv.

particular|ism, n. అందరికిగాక కొందరికే మోక్షము కలుగునను (క్రైస్తవ) సిద్ధాంతము: ఒకపక్షమునే అంటిపెట్టుకొనిఉండు పద్ధతి; సామ్రాజ్యములోని విడిరాజ్యములకు రాజకీయస్వాతంత్ర్య మీయవలెననెడివాదము. **~IST** n.

particulariz|e, -is|e, v.t. ప్రత్యేకించి పేర్కొను; నిర్దేశించు; వివరించు. **~ATION** n.

parting, n. కృదర్థములలో; ఎడబాయుట, సెలవుతీసుకొనుట,వీడ్కోలు, leave taking; పాపట; *~ of the ways,* బాటలు చీలుట; (fig. మార్గములు వేరగుట).

partisan¹, **-zan,** n. **1.** ఒకపక్షమును అవలంబించువాడు (తరచు గ్రుడ్డిగా); అంధాభిమానుల యొయి, పక్షపాతి, as *in a ~ spirit.* **2.** (mil.). ప్రత్యేకమైన పనులలో నియమింపబడు సైనికుడు; (in recent use) గొరిల్లా సైనికుడు. **~SHIP** n.

partisan², **-zan,** n. (hist.). ఒకవిధమైన బల్లెము.

partite, n. (bot., entom.). విభక్తమైన.

partition, n., & v.t. **1.** విభజన, విభాగము; విభజించు అడ్డుగోడ; **~ED**² a.; దేశవిభజన; (law) స్థిరాస్తి పంపకము. **2.** v.t. భాగములుగ విభజించు; *~ off,* గదిని అడ్డుగోడచే విభాగములుచేయు.

partitive, a. & n. మొత్తములోని భాగమును సూచించెడి పదము, (e.g. *some, any*); *~ genitive,* నిర్ధారణషష్ఠి, as *in most of us.* **~LY**² adv.

Partlet, n. (arch.). కోడికిపెట్టిన పేరు, *Dame ~* (also applied to women).

partly, adv. ఒక భాగమునుగూర్చి; కొంత మట్టుకు.

partner, n., & v.t. **1.** భాగస్వామి; వ్యాపారము మొ.వానిలో వాటాదారు; || SLEEP²-*ing ~,* జోక్యములేని భాగస్థుడు; భార్య లేదా భర్త; కలిసి నాట్యముచేయు వ్యక్తి, (*dancing ~*); తోడి ఆటగాడు; (naut., pl.) డెక్కుమీది రంధ్రముచుట్టుఉండు బల్లల కూర్పు. **2.** v.t. భాగస్వాములనుచేయు. **~-LESS** a., **~SHIP** n.

partridge, n. కౌజు, తిత్తిరిపిట్ట, *common* or *gray ~; ~-wood,* ఒకరకపు ఎర్రని కలప.

parturient, a. ప్రసవోన్ముఖమైన; (fig.) సృజనోన్ముఖమైన.

parturition, n. ప్రసవము, కాన్పు; సృజన.[LL]

parturiunt montes, (nascetur ridiculus mus), sent. (నిరర్థక కార్యమునకు మహాప్రయత్నముచేయు సందర్భమున వాడు సామెత) కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు (అనుట). [Hor.]

party¹, n. పక్షము, పార్టీ; *~ spirit,* స్వపక్షాభిమానము (freq. derog.); బృందము, as *fishing, reading,-~;* విందు, as *dinner ~, tea ~.* **2.** న్యాయసంబంధమగు చర్యలో ఒక్కొక్క పక్షమునకు చెందినవాడు (వారు); (now vulg. or joc.) వ్యక్తి, as *an old ~ with spectacles.* **3.** *~-coloured,* see PARTICOLOURED; *~-wall,* ఉమ్మడి గోడ.

party², a. (her.). విభజింపబడిన.

parvenu, n. నడమంత్రపుసిరి పడసినవాడు, అకస్మాత్తుగా ఉన్నతస్థితికి వచ్చినవాడు. [F]

parvis, n. చర్చి ముందుండు ఆవరణ.

pas, n. అగ్రగామిత, ప్రాధాన్యము, *dispute, give, take, the ~;* నాట్యములో పదవిన్యాసము; నాట్యము, as *~ seul, ~ de deux,* ఒకరు, ఇద్దరు చేయు నాట్యము. [F]

paschal, a. యూదుల పాసోవర్ పండుగ సంబంధమైన; ఈస్టరు పండుగకు సంబంధించిన.

pash, n. (sl.). చిత్తవికారము, ఉద్రేకము. [abbr. of passion.]

pasha, -cha, n. (hist.). ఉన్నతపదవి నలంకరించిన Turkish అధికారి, ఉదా. సేనాధిపతి, మండలాధిపతి, గవర్నరు మొ. వారు; అట్టి అధికారుల పేర్ల చివర వ్రాయు బిరుదు; పాషా.

pashalic, -ch-, n. (hist.). పాషా పాలనలోని ప్రాంతము.

pashm, n. టిబెట్ మొ. దేశములోని చతుష్పాత్తుల మెత్తని బొచ్చు; కాశ్మీరు శాలువలకు వాడు మేర ఉన్ని.

pasque-flower, n. ఘంటాకారపు ఎర్రని పూవులుపూయు మొక్క.

pasquinade, n. వ్యంగ్యరచన, ఎత్తిపొడుపు కావ్యము (orig. బహిరంగస్థలములలో ప్రదర్శింపబడునట్టిది).

pass¹, v.i. & t. (p.p. *~ed* or as adj. *past*). **1.** intr. ముందుకుపోవు, వ్యాపించు, *~ for,* చెలామణి అగు; *~ by the name of;* చనిపోవు; కడచిపోవు; సాగిపోవు, మారిపోవు (ఒక స్థితినుండి మరియొక స్థితికి మారిపోవు) as *saw the procession ~, time ~es rapidly, remarks ~ unnoticed;* అంతరించిపోవు, as *kingdoms & nations ~;* (పార్లమెంట్‌లో బిల్లు మొ. నవి) ఆమోదముద్ర పొందు; (విద్యార్థి) పరీక్షకుని సంతృప్తిపరచు, జరుగు, సంభవించు, as *I saw* or *heard what was ~ing,* తీర్పుచెప్పు; *~ed pawn* (chess), ప్రతిఘటనలేని బంటు. **2.** trans. (పడైన వస్తువు మొ. వానిని) ప్రక్కనుగాని వెనుకనుగాని విడిచి ముందుకుసాగు (*has ~ed the chair,* chairman, president, mayor); నది, సముద్రము మొ. నవి దాటు, (బిల్లుకు సంబంధించి) (House of Commons మొదలైన సభలు) పరిశీలించి ఆమోదించు; పరీక్ష పాసగు; *~* MUSTER¹; అధిగమించు,కదల్చు,as *~ed his hand across his forehead, ~ your eye* (glance) *over this letter;* ఆటలో బంతిని తన్నిగాని, చేతితోగాని తన పక్షము వైపున్న ఆటగానికి అందించు; *read this & ~ it on,* ఇది చదివి, ఇతరులకు అందచేయుము; *~ water,* మూత్రవిసర్జనచేయు. **3.** *~ away,* చనిపోవు, అంతరించు; *~ by* (adv. or prep.), విడిచిపెట్టు, అలక్ష్యము చేయు, నడచు మొ.; *~ out* (colloq.), చనిపోవు, త్రాగి ఒళ్లుతెలియకుండు; *~-through,* అనుభవించు, శోధించు, పరీక్షించు, *~ up,* ముందుముందు వ్యవహార బాంధవ్యాలు విరమించుకొను.

pass², n. 1. (పరీక్షలలో) ఉత్తీర్ణత; 2. *Bring to* ~, నిర్వర్తించు, సాధించు; *come to* ~, జరుగు, సంభవించు. 3. క్లిష్టపరిస్థితి, as *things have come to a (strange)* ~, పరిస్థితులు విషమముగా తయారయినవి. 4. ఒకచోటునుండి బయటకు వెళ్ళుటకు, లోపలికి వచ్చుటకు ఇచ్చు లిఖితపూర్వకమైన అనుమతి పత్రము; (usu.) *free* ~, (రైల్వే సౌకర్యములు మొ. వి అనుభవించుటకు) ఉచితముగా ఇచ్చిన టికెట్టు. 5. *make a* ~ *at* (sl.), అతి చనువు తీసికొను. 6. స్వపక్షపు ఆటగానికి బంతిని (football etc.) అందించుట. 7. ~-*book*, బాంకువారు ఖాతాదారునికి ఇచ్చు అకౌంటు పుస్తకము; ~*key*, (also) master-key, ప్రత్యేక అవసరములకు వాడుకొను తాళపుచెవి; ‖~*man*, విశ్వవిద్యాలయములో పట్టభద్రుడైన వ్యక్తి; ~*word*, శత్రువెవరో మిత్రుడెవరో గుర్తించుటకు పర్చు రచుకొన్న సంకేతపదము.

pass³, n. కొండల మధ్యనుండు ఇరుకుదారి, కనుము; (mil.) దేశరక్షణకు కీలకమైన అట్టి మార్గము; (*sell the* ~, fig., ద్రోహము చేయు); ముఖ్యముగా నదీ ముఖద్వారము వద్ద నౌకాయానమునకు అనువైన జల మార్గము.

passab|le, a. కృదర్థములలో; పరీక్షకు నిలిచెడి, జాగైన, ఫరవాలేదనిపించెడి. ~-LY² adv.

passage¹, n. యాత్ర, ప్రయాణము, సంచారము (BIRD *of* ~); ఒక స్థితినుండి మరియొకస్థితికి అవస్థాంతరముపొందుట; ఒకదాని ద్వారా వెళ్ళుటకు స్వేచ్ఛ,హక్కు; మార్గము, త్రోవ;వసారా,వరండా, నడవ; (pl.) ఇరువురి మధ్యగల గహస్యము; ~ (*of* or *at arms*), పోరాటము (often fig.); గ్రంథములో ఒక భాగము, as *famous, difficult, corrupt,* ~; పాటలో ఒక చరణము.

passage², v.i. & t. (గుర్రమునకు, రౌతుకు సంబంధించి) గుర్రమునకు కళ్ళెము బిగపట్టి ప్రక్కకు నడిపించు, రౌతు కాళ్ళు వ్యతిరేక దిశలో ప్రక్కకుతిరుగు.

passant, a. (her.). మూడుకాళ్ళను (పంజాలను) భూమిమీదఉంచి ముందు కుడికాలి పంజాను పైకెత్తి కుడివైపుకు చూచుచున్న, నడచుచున్న.

passe, a. (fem. ~*e*). ప్రాయముచెల్లిన; వయస్సుమీరిన, (స్త్రీకి సంబంధించి) ఉత్కృత్తమ సౌందర్య దశను దాటిన, గతకాలమునకు చెందిన, పురాతనమైన. [F]

passementerie, n. ఉపులుల అంచులందలి జరిగ, లేసు, పూసలు మొ. అలంకరణ. [F]

passenger, n. బాటసారి, ప్రయాణికుడు; (colloq.) ఒక జట్టులోని (గుంపు)వాడు,*foot*-~, పాదచారి, పాంథుడు; ~-*pigeon*, ఉత్తర అమెరికా దేశమునందలి చాలా దూరము ప్రయాణముచేయగల అడవి పావురము.

passe-partout, n. అన్నితాళములను తెరువగల తాళపుచెవి, మాస్టర్ కీ; ఛాయాచిత్రము మొ. వాని ఫ్రేము, చట్రము. [F]

passer, n. కృదర్థములలో; ~-*by*, దాటిన పోవువాడు, పథికుడు.

passerine, a. & n. ఒకజాతి పిచ్చుక; దాని సంబంధమైన.

pass|ible, a. (theol.). కనికరముగల, వేదన పొందగల. ~IBILITY n.

passim, adv. (గ్రంథములలో లేదా రచనలలో) అక్కడక్కడ, సకృత్తుగా, as *this occurs in Milton* ~. [L]

passing¹, n. కృదర్థములలో; ~-*bell*, (మరణ సమయమున చర్చిలో మ్రోగించెడు గంట, చావుగంట); ~-*note*, (రాగమాలికలో ఒక రాగము ఇంకొక రాగమునకు సులభముగా మారుటకు చేర్చు) పరశస్వరము.

passing², a. & adv. కృదర్థములలో; జరుగుచున్న, తాత్కాలికమైన, పయిపయిన (అంతపరాగతలేని), క్షణభంగురమైన, నడుమ నడుమ; (arch.).

passion¹, n. 1. గాఢావేశము, తీవ్రోద్రేకము; ఆవేగము; వెర్రికోపము; కామవాంఛ; తీవ్రోత్సాహము (ఒక విషయముపట్ల, ఒక పనిపట్ల). 2. *The P*~, సిలువపై ఏసుక్రీస్తు అనుభవించిన యాతన; ~-*flower*, (ముఖ్యముగా లతలుగా ప్రాకెడి) ఒకజాతి పూల మొక్క; *P*~ *Sunday*, క్రైస్తవులు ఉపవాసముగా ఉండెడి నలుబది రోజులలో (మార్చి ఏప్రిల్ నెలలలో)వచ్చు ఐదవఆదివారము; Lent రోజులలోవచ్చు ఐదవఆదివారము;*P*~*Week*, *P*~ *Sunday* కు PALM *Sunday* కు మధ్య వచ్చు వారము = పవిత్రవారము. ~LESS a., ~lessLY² adv., ~lessNESS n.

passion², v.i. (poet.). ఉద్రేకము పొందు లేదా వెల్లడించు.

passional¹, n. భక్తులు, త్యాగమూర్తులు అనుభవించిన కష్టములను వర్ణించు గ్రంథము.

passional², a. ఉద్రేకసంబంధమైన.

passionate, a. భావావేశముగల; తీవ్రోద్రేకమును పొందెడి. ~LY² adv., ~NESS n.

Passionist, n. ఏసుక్రీస్తు సిలువపై పడిన వేదనను మానవులు మరువకుండ చేయుటకు దీక్షవూనిన ఒక రోమన్ కేథలిక్ మతవ్యక్తి.

passive, a. & n. 1. సహించెడి; ~ *voice*, కర్మణ్యర్థకము; చలించని; ఎదిరించని; ఉదాసీనమైన; ~RESISTANCE; చురుకుగాలేని, జడమైన; ~ *debt*, (వడ్డీలేని అప్పు). 2. n. (gram.). ~ voice, కర్మణ్యర్థకము. ~-LY² adv., ~NESS, passivITY, nn.

passover, n. (*P*~) ఈజిప్టునుంచి పొందిన దాస్యవిముక్తి జ్ఞాపకార్థము యూదులు చేసుకొను పండుగ; ఆ పండుగనాడు బలిఇచ్చెడు గొర్రెపిల్ల, Paschal lamb, (fig.) ఏసుక్రీస్తు.

passport, n. విదేశములలో పయనించుటకు ప్రభుత్వము ఇచ్చు అనుమతిపత్రము; ప్రయాణపత్రము, పాస్‌పోర్టు; (fig.) జయము సంపాదించుకొను మార్గము, as *flattery is the sole* ~ *to his favour.*

past¹, a. & n. 1. p.p. or adj. PASS¹ కృదర్థములలో; పోయిన, గత, క్రిందటి, గడచిన, as *his prime is* ~, అతని యౌవనము గడిచిపోయినది; *our* ~ *years*, మన గతించిన సంవత్సరాలు (మన చిన్నతనము); *the* ~ *month*, క్రిందటినెల; *for some time* ~, కొంతకాలమునుండి; (gram.) గతించిన చర్యను, స్థితిని తెలియజేయునది,as ~ *tense*, భూతకాలము; ~ *participle*, క్త్వార్థకము; ~ *master*, అనుభవజ్ఞుడు, అందెవేసిన చేయి. 2. n. ~ time, గతకాలము; ముఖ్యముగా *the* ~, గతకాల వృత్తాంతము; as *cannot undo the* ~, గతమును చెరిపివేయలేము; as *a woman with a* ~, (చెడ్డ) నడతగల స్త్రీ.

past², prep. & adv. 1. మించి, పైబడి, as *stayed till* ~ *two o'clock*, రెండు గంటలు దాటువరకు ఉండెను; *half* ~ *three*, మూడు దాటి అరగంట (మూడున్నర); *old man* ~ *seventy*, 70 ఏళ్లు పైబడిన ముదుసలి; *ran* ~ *the house*, ఇంటిమీదుగా పరుగెత్తెను; పరిధి అవరణము వీటికిపైబడి, as ~ *endurance, bearing, praying for.* 2. adv. దాటి పోవుటకు, *hastens* ~.

paste¹, n. పిండిముద్ద, పిష్టము; కాగితములు

మొ. వి అంటించు జిగురు, గుజ్జుగాఉండు మిఠాయి, as *anchovy* ~, ఏదైన మెత్తని ప్లాస్టిక్ మిశ్రమము; కృత్రిమ రత్నములు తయారుచేయు బంక; ~*board*, అట్ట, (attrib., fig.) దార్ఢ్యములేని, నిస్సారమైన, దుర్బలమైన; (sl.) దర్శనముకోరుచు పంపు చీటి, రైల్వేటికెట్టు.

paste², v.t. జిగురుతో అతికించు, గోడకు అంటించు; జిగురుతో అంటించి (కాగితము మొ. వానితో) మూసివేయు (sl.) కొట్టు, తాడించు.

pastel, n. Woad మొక్క; ఆ మొక్కనుండి లభించు నీలవర్ణము; చిత్రకారులు వాడు రంగు కడ్డీ; రంగు కడ్డీలతో చిత్రించిన చిత్రము. ~(l)IST n.

pastern, n. గుర్రపు కాలి చీలమండకు వెనుక వైపు కుచ్చుగా ఉండు వెంట్రుకలకు, గిట్టకు మధ్యనుండు కాలిభాగము.

pasteurism, n. జలభీతికి (వెర్రికుక్క కాటుకు) ప్రతిక్రియగా Louis Pasteur కనిపెట్టిన చికిత్స; అందుకు సూదిమందును వాడు పద్ధతి.

pasteuriz|e, -is|e, v.t. పాలను వేడిచేసి క్రిములను తొలగించు; Pasteur పద్ధతి ప్రకారము చికిత్సచేయు. ~ATION n.

pasticcio, pastiche, nn. అనుకరణ చిత్రము; ముఖ్యముగా సంగీత స్వరమేళనము అను కృతి; మరొకరి రచనాశైలి ననుకరించి వ్రాయబడినట్టిది.

pastil, pastille, n. సాంబ్రాణి పుల్ల.

pastime, n. వినోదక్రీడ; కాలక్షేపము; సరదా పని.

pastor, n. 1. క్రైస్తవమత గురువు, ఫాదరీ. ~SHIP n.; ఆధ్యాత్మిక మార్గదర్శి. 2. Starling జాతి పక్షి.

pastoral, a. & n. 1. గొల్లల సంబంధమైన; పచ్చిక మైదానమునకు సంబంధించిన, గ్రామీణ ప్రకృతి సౌందర్యమును వర్ణించునట్టి. ~ISM n.; క్రైస్తవమత గురువునకు సంబంధించిన. 2. n. ~ play, poem, picture, గ్రామీణ జీవితమును వివరించు నాటకము, కావ్యము, చిత్రము; క్రైస్తవమత గురువు తన అనుయాయులకు వ్రాయు లేఖ. ~ITY n., ~LY² adv.

pastorale, n. (pl. *-ali* or *-ales*). గ్రామీణ జీవితము కథావస్తువుగా గల సంగీత నాటకము; వాద్యసంగీత సమ్మేళనము.

pastorate, n. ఫాదరీయొక్క అధికారపరిధి; క్రైస్తవ మతాధికారుల మండలి.

pastry, n. ఉడికించిన పిండిముద్ద; దానితో చేసిన భక్ష్యములు, (కేకులు, రొట్టె మొ. నవి); || ~-*cook*, అట్టి భక్ష్యములను అమ్మకమునకై తయారుచేయువాడు.

pasturage, n. మేపుట; పశువులు మొ. వాని మేత; పశువులు మేయు పచ్చిక మైదానము.

pasture, n., & v.t. & i. 1. పచ్చిక; పచ్చిక బయలు. 2. v.t. పశువులను పచ్చిక బీడునకు తోలుకొనిపోవు; అవి మేయు; వాటిని మేపు. pasturABLE a. 3. v.i. పచ్చికమేయు.

pasty¹, n. మాంసము, శాకము మొ. వానిని పూర్ణముగాపెట్టి వండిన బూరె, బోండా.

pasty², a. పేస్టువంటి, పేస్టు సంబంధమైన; (~-*faced*), వెలవెలబోయెడి ముఖముగల.

pat¹, n. లాలనగా చేతితో కొట్టిన చిన్న దెబ్బ; తట్టిచేసిన పిండిముద్ద, వెన్నముద్ద మొ. వి; దేనినైనను తట్టినపుడు కలుగు చప్పుడు.

pat², v.t. & i. మెల్లగాతట్టు; (~ *ball*,|| ఒక రకపు lawn tennis బంతి ఆట); ~-*a-cake*, ఆంగ్ల దేశపు ఒక పిల్లలక్రీడలకు సంబంధించిన పాటలో ఆరంభపదము, తట్టి చదునుగా చేయు; (fig.) ~ *on the back*, వెన్నుతట్టు, మెచ్చుకొను, ఆమోదము తెలుపు.

pat³, adv. & a. సమయోచితముగా, సమయానుకూలముగా, as *story came* ~ *to his purpose*, దేనికైనను సిద్ధముగా, *has the story* ~, (fig.) మానుటకు నిరాకరించు; ~ *stand*, తన నిర్ణయమునకు కట్టుబడియుండు.

Pat⁴, n. Ireland దేశీయునికి ఎగతాళి పేరు. [abbr. of *Patrick*]

patagium, n. (zool.; pl. *-ia*). గబ్బిలము మొ. పక్షుల రెక్క పొర, చర్మపంఖము. [L]

patavinity, n. Livy's Latin లో కనిపించు Patavium (Padua) యొక్క మాండలిక లక్షణము; దేశ్యము.

patch¹. n. 1. అతుకు, టంకము, మాసిక; పలాస్త్రి పట్టీ; నేత్రరోగి కంటిపై కట్టుకొను కట్టు; *not a* ~ *on*, పోలికలేని. 2. 17, 18 శతాబ్దాలలో అలంకరణకొరకు చెంపలకు కట్టుకొను నల్లని పట్టుగుడ్డ అతికించిన చిన్న గుండ్రని బిళ్ళ. 3. మచ్చ, గోయి, గతుకు. 4. చిన్న భూభాగము, ఈ భూభాగముమీద పెరిగిన చెట్ల వరస, as *brier* ~. 5. తునక, అవశేషము. 6. *Strike a bad* ~, దుర్దశ కాలమును అనుభవించు; ~-*pocket*, మాసిక జేబు; ~*work*, దుస్తులు, గోడలు మొ. వానిపై చేయు మరమ్మతుపని. ~ERY(1), ~INESS, nn., ~ILY² adv., ~Y² a.

patch², v.t. అతుకులువేయు, మాసికలువేయు; || ~ *up*, అతుకులువేసి బాగుచేయు, సరిచేయు, సర్దుబాటుచేయు, (fig., usu. ~ *up*); (lit. or fig.) మాసికలు మాసికలుగా కన్పించు.

patchouli, n. భారతదేశములోని ఒకజాతి సువాసన మొక్క; దానినుండి తయారగు పరిమళ ద్రవ్యము.

pate, n. (now colloq.). తల, నెత్తి, బుర్ర. -patED² a.

pate, n. ఒక భక్ష్యము; ~ *de foie gras*, బలిసిన బాతు కాలేయముతో వండిన భక్ష్యము. [F]

patella, n. (pl. *-ae*). మోకాలిచిప్ప; patellAR¹, patellATE²(2), aa.; (Rom. ant.) చిప్ప, గిన్నె. [L]

paten, n. (క్రైస్తవులు దేవుని నైవేద్యమునకు రొట్టెను ఉంచు) గిన్నె, పళ్లెము.

patent¹, a. || *Letters* ~, హక్కు, అధికారము మొ.వాటిని దఖలు పరచుటకు చక్రవర్తి ఇచ్చు బహిరంగ లేఖా పత్రము, క్రొత్తగా కనిపెట్టిన వానిమీద గల పూర్తి హక్కును తెలియజేయుటకు వాడు పదము; ~ LEATHER; ~ *log*, ఓడ వేగమును నమోదుచేయు యంత్రభాగము; (fig.) సర్వస్వామ్యపు హక్కు; (colloq.) ప్రత్యేకత; (fig.) బహిరంగమైన, స్పష్టమైన. patENCY n., ~LY² adv.

patent², n. || = *letters* PATENT¹; క్రొత్త వానిని కనిపెట్టిన వానికి వాని ఉత్పత్తి విక్రయము మొ. వానికై ప్రభుత్వము జారీచేయు సర్వస్వామ్యాధికార పత్రము; అట్టి అధికార పత్రముచే రక్షింపబడు నూతన కల్పన; (fig.) ఒకనికి హక్కు కలదనుటకు, ఒక గుణము కలదనుటకు గుర్తు,as *a* ~ *of gentility*; ~ *office*, పేటెంటు హక్కు పత్రము జారీచేయు ప్రభుత్వ కార్యాలయము; || ~-*roll*, ఇంగ్లండులో ఒక సంవత్సరములో జారీచేసిన హక్కు పత్రముల జాబితా.

patent³, v.t. పేటెంటు హక్కును పొందు.

patentee, n. పేటెంటు హక్కుదారు.

pater, n. తండ్రి (sl.); *P*~, *peccavi*, = PECCAVI. [L]

paterfamilias, n. (Rom. law & joc.) కుటుంబమునకు పెద్ద. [L]

paternal, a. పైతృకమైన; తండ్రికి ఉండదగిన; తండ్రివైపు చుట్టమైన; ~*grandmother*, పితామహి; ~ *government*, పితృస్వామ్య ప్రభుత్వము; ~*legislation*, etc. పితృస్వామిక శాసన నిర్మాణము. ~LY^{2} adv.

paternity, n. పితృత్వము; పైతృక వంశమూలము; (fig.) గ్రంథ కర్తృత్వము, మూలము.

paternoster, n. లాటిన్ భాషలో దైవప్రార్థన; *black, white*, ~, మంత్రములలోని రకములు; *devil's* ~, గొణుగు శాపము; గొణుగుచు తిట్టుట; జపమాలలో మంత్రపూస; ~ *line*, మధ్యమధ్య కొక్కెములు తగిలించిన గాలపు త్రాడు.

path, n. కాలిబాట, దారి, త్రోవ, (~*way*); పరుగు పందెమునకు లేదా సైకిల్ పందెములకు గాను నిర్మింపబడిన దారి, *cinder* ~; వ్యక్తి లేదా వస్తువు చరించునట్టి తెరువు; ~*finder*, మార్గాన్వేషి; బాంబర్లకు దారిచూపి ధ్వంసము చేయవలసిన లక్ష్యములను గుర్తించు విమానము, లేదా విమాన చోదకుడు. ~LESS a.

Pathan, n. భారతదేశంలోను, లేదా పాకిస్తాన్ లోను నివాస మేర్పరచుకున్న ఆఫ్ఘన్ జాతీయుడు; పఠాను.

pathet|ic, a. & n. జాలిపుట్టించెడి; ఉద్వేగములతో కూడిన; (~*ic fallacy*, మానవోద్వేగములు ప్రకృతికారోపించుట); (n. pl.) ఉద్వేగములకు లోనగుట; ఉద్వేగముల పరిశీలనము; ఉద్వేగముల ప్రకటనము. ~ICALLY adv.

pathic, n. CATAMITE.

patho-, comb. form of Gk *pathos*, బాధ, వ్యాధి, మోహావేశము; ~*genesis*, ~*geny*, రోగోత్పత్తి; ~*genetic*, ~*genic*, ~*genous*, aa.; ~*gnomonic*, ఒక వ్యాధిలక్షణము; ~*gnomy*, మనోభావములను గూర్చిన శాస్త్రము, ~*gnomic* a.; ~*logy*, వ్యాధి విజ్ఞానశాస్త్రము, ~*logical* a.; ~*logically* adv.; ~*logist* n.

pathos, n. కరుణరసము; (రచన, వాక్కు, నటనలలో) మనుష్యులకు జాలిని, విచారమును పుట్టింపగల ఒక లక్షణము.

-pathy, suf. repr. Gk *-patheia*, వేదన; భావచలనము; HOMOEOPATHY, ALLOPATHY వంటి శబ్దములలో ఉత్తరపదము, as *hydro*~, *kinesi*~, *electro*~, etc.

patience, n. 1. ఓర్పు, సహిష్ణుత; *have no* ~ *with*, (ఒక వ్యక్తితో) చిరాకుపుట్టు; *out of* ~ *with*; (*the* ~ *of job*), ఇక ముందు ఎంతమాత్రము సహించలేని సహనానికి చివరి పరిహద్దులు. 2. ఒకరే ఆడుకొను పేకాట. 3. ~*-dock*, ఒకజాతి మొక్క.

patient, a. & n. 1. ఓర్పుగల, ఓర్పుచూపెడి; ~ *of*, ఓర్పుతో సహించియుండు; అవకాశమొసగెడి, పొసగియుండెడి; *the facts are* ~ *of two interpretations*, ఈ విషయములు రెండు అర్థములకు అవకాశమొసగుచున్నవి. 2. చికిత్సను పొందుచున్న వ్యక్తి, రోగి. ~LY^{2} adv.

patin|a, n. కంచుపాత్రలపై ఏర్పడెడి ఆకుపచ్చని మాలిన్యము, చిలుము; కొయ్యపని మీద కాలక్రమమున ఏర్పడు మెరుపు. ~*ated*, ~OUS, aa., ~ATION n.

patio, n. (pl. ~*s*). Spanish లేదా Span--American ల ఇళ్ళలోపలి బహిరంగస్థలము, మండువా. [Sp.]

patois, n. గ్రాంథిక భాషకంటె భిన్నమై, సామాన్య జనులు వాడునట్టి మాండలిక భాష. [F]

patriarch, n. 1. ఒక కుటుంబమునకు లేదా తెగకు మూలపురుషుడు, కూటస్థుడు; (pl.) Jacob పుత్రులు; Abraham, Isaac, Jacob ల పూర్వికులు. 2. పూర్వపు ప్రాచ్య క్రైస్తవ దేవాలయములలో బిషప్. 3. ఒక సంస్థ, విధానము మొ. వాని స్థాపకుడు; పూజ్యుడైన వృద్ధుడు. patriarchAL a.

patriarchate, n. క్రైస్తవ గురుపీఠము, మతగురు నివాసము; ఒకతెగకు చెందిన మతగురువు పదవి.

patriarch|y, n. కుటుంబములో తండ్రికి ఆధిపత్యముగల సాంఘిక వ్యవస్థ, పితృస్వామికము; అట్టి వ్యవస్థగల సంఘము. ~ISM n.

patrician, n. & a. 1. పూర్వకాలపు రోమన్ ప్రభువు (cf. PLEBEIAN); రోమన్ సామ్రాజ్యములో ప్రభు వర్గమునకు లేదా పాలక వర్గమునకు చెందినవాడు; ఇటలీ, ఆఫ్రికా సామంత రాజ్యములలో రోమన్ చక్రవర్తి ప్రతినిధి, ముఖ్యముగా ఇటలీదేశపు కొన్ని రిపబ్లికులలో నియమింపబడిన చక్రవర్తి ప్రతినిధి. 2. adj. ప్రభుసంబంధమైన, ధనికవర్గపు. ~SHIP n.

patriciate, n. కులీనవర్గము, ధనికవర్గము, ప్రభుపదవి. [L]

patricide, n. పితృహత్య. patricidal n.

patrimony, n. పిత్రార్జితము; అనువంశికమైన ఆస్తి; చర్చికి చెందిన మాన్యము. patrimoniAL a.

patriot, n. స్వదేశాభిమాని, దేశభక్తుడు. patriotIC a., patriotICALLY adv., ~ISM n.

patristic, a. మతాచార్య సంబంధమైన; మతాచార్యుల రచనల పఠనకు సంబంధించిన.

patrol, n., & v.i. & t. 1. పహరా, గస్తీ, కావలి; సంరక్షణకై పోలీసులు నగరము చుట్టు తిరుగుట; (*~*man*, గస్తీజవాను; *~ *wagon*, ఖైదీలను తీసుకొనిపోయెడి బండి). 2. vb. act as ~, గస్తీతిరుగు; పహరాఇచ్చు, కావలికాయు.

patron, n. (వ్యక్తి, ఉదాత్తకారణము, కళ మొ. వాని) పోషకుడు; (shop) ఖాతాదారు; (~ *saint*), రక్షక ఋషి, (దాస్యవిముక్తి చెందిన బానిసయొక్క పూర్వపు యజమాని); || మడి మాన్యములు దానముచేయు హక్కుగలవాడు. patronESS^{1} n.

patronage, n. (పోషకుడు ఇచ్చు) ప్రాపకము, పోషణ, ప్రోత్సాహము; || మడిమాన్యములు లేదా ఉద్యోగముఇచ్చు శక్తి, (as *has a great deal of* ~ *in his hands*); తాను పోషకుడనను అహంభావము; ఖాతాదారుల ఆదరణ.

patronal, a. రక్షకఋషి సంబంధమైన, (*the* ~ *festival* etc.).

patroniz|e, -is|e, v.t. పోషకుడుగా వ్యవహరించు, పోషించు; ప్రోత్సహించు; అనుగ్రహించు. ~ingLY^{2} adv.

patronymic, a. & n. పైతృక, గోత్రీయ (నామము); ఇంటిపేరు (సంబంధమైన).

***patroon**, n. (hist.). New York & New Jersey ల యొక్క Dutch ప్రభుత్వాల అధీనంలో ఉన్న manorial హక్కులనుభవించెడి (1850 ప్రాంతములో రద్దయినవి) భూస్వామి.

patten, n. ఒకరకపు కర్ర చెప్పులు.

patter^{1}, n. ఒక వృత్తికి, లేదా వర్గమునకు చెందిన పరిభాష; గబగబ మాట్లాడుట, లేదా వల్లించుట; పాటలో చేర్చిన శీఘ్ర భాషణ.

patter^{2}, v.t. & i. (ప్రార్థనగీతములు మొ.వి) వేగముగా వల్లించు; గబగబ మాట్లాడు.

patter^{3}, v.i. & t., & n. 1. కిటికీ రెక్కమీద వానచినుకులు చప్పుడు చేసినట్లుగా టపటపమని ధ్వనిచేయు; వేగముగా అడుగులు వేయుచు పరుగెత్తు; cause to ~, (నీరు మొ.వి) టపటప మను ధ్వనితో పడునట్లు చేయు. 2. n. టపటప ధ్వని.

pattern, n., & v.t. **1.** నమూనా, ఒజ్జ బంతి, ఆదర్శము, as *she is a* ~ *of domestic virtues*; (attrib.) ఆదర్శప్రాయమైన, పరిపూర్ణమైన, as ~ *wife*, ఆదర్శప్రాయమైన భార్య, ~ *father*, ఆదర్శప్రాయుడైన తండ్రి; మూస, మాదిరి, మూలప్రతి; మచ్చు; (తివాచీలు మొ. వానిమీది లతలు మొ.) అలంకార చిత్రణ; ~*-room*, *-shop*, పోత పోయు కర్మాగారములో నమూనాలు తయారు చేయు శాల; లక్ష్యముపై తుపాకి గుండ్లు చేసిన గురుతు. **2.** v t. అనుకరించు, నమూనా తయారుచేయు, అలంకరించు.

patty, n. బూరెవంటి భక్ష్యము; ~*pan*, అట్టి బూరెలు వండెడి బాణలి, పెనము. [F]

patulous, a. విచ్చిన, విప్పారిన, విరిసిన; (చెట్టు కొమ్మలు మొ.వి) విస్తరించిన. ~LY[2] adv., ~NESS n.

paucity, n. (సంఖ్యలోగాని, పరిమాణములో గాని) స్వల్పత, తక్కువ, లోపము.

Paul, n. *Rob* PETER[1] *to pay* ~, కాకులను కొట్టి గ్రద్దలకు వేయు; ~ *Pry*, (J. Poole నాటకములోని పాత్ర), ఇతరుల రహస్యము లను తెలిసికొనుటకు ఆతురపడు అస్వప్రసంగి.

Pauline, a. & n. **1.** St Paul సంబంధమైన, as *the* ~ *epistles*. **2.** n. ‖ లండన్‌లోని St Paul విద్యాశాల సభ్యుడు.

paulo-post-future, n. (Gk gram.) future perfect; (joc.) ఆసన్న భవిష్యత్తు.

paunch, n., & v.t. **1.** ఉదరము, బొజ్జ, పొట్ట; నెమరుతిత్తి; (naut.) ముతకచాప. **2.** v.t. ప్రేగులు బయటికి లాగు.

pauper, n. లేదవాడు, ఆస్తిపాస్తు లన్నిటిని పోగొట్టుకొన్నవాడు, పాపరు; బిచ్చగాడు; IN[5] *forma pauperis*, శాసనమువలన సాయము పొందువాడు, దివాళాకోరు. ~DOM, ~ISM(2), ~izATION, nn., ~IZE(3) v.t.

pause, n., & v.i. **1.** విరతి, విరామము, నిలుపుదల; తాత్కాలిక విరమణ; వ్యవధానము, అవకాశము; *give* ~ *to*, (వ్యక్తి) సంకోచించుటకు కారణము, చదువునప్పుడు, వ్రాయునప్పుడు ఇచ్చు వ్యవధానము; (mus.) జాగా, ప్లుతము, (⌢ or ⌣) గుర్తు. **2.** v.t. Make a ~, నిలుపుదల చేయు, ఆగు; మాటలు వెదుకుకొను.

pavage, n. వీధులలో రాళ్ళు మొ. వి పరచుట, చపటావని; అందుకు విధించెడి పన్ను.

pavan, n. సరసకులు ఆడంబరముగా ఉడుపులు ధరించి చేయు నృత్యము, రాజనృత్యము. [F]

pave, v t. (వీధి, నేల మొ. వానికి) రాళ్ళు పరచి చపటాచేయు; (fig.) (as ~*d with flowers, with good intentions*); (fig.) ~ (prepare) *the way*, (సంస్కరణ మొ. వానికి) దారి ఏర్పరచు, మార్గము సరిచేయు. pavER[1], pavIOUR, nn.

pavé, n. రోడ్డుప్రక్కగా ఎత్తుగా కట్టిన కాలిబాట; రత్నాల అమరిక. [F]

pavement, n. వీధినేల మొ. వానికి రాళ్ళు మొ. నవి పరచి, ‖ చపటాచేసిన కాలిదారి; (*crazy* ~, తోటలో ఎగుడుదిగుడు రాళ్ళతో చేసిన బాట మొ. నవి); ‖ ~ *artist*, వీధులలో బొమ్మలుగీసి బాటసారులనుండి డబ్బులు తీసికొని బ్రతుకు చిత్రకారుడు; (zool.) పేవ్‌మెంట్‌లోవలె చక్కగా రాళ్ళుపేర్చినట్లుగా ఉండెడి చక్కటి పలువరస మొ. నవి.

pavilion, n., & v.t. **1.** పెద్ద గుడారము; ప్రక్కగోడలు లేకుండ పైకప్పు కలిగిన కట్టడము; క్రీడారంగములవద్ద ఆటగాండ్రకు, ప్రేక్షకులకు నిర్మించిన డేరా లేదా మంటపము, సానపెట్టిన రత్నముయొక్క నడికట్టునకు క్రిందిభాగము. **2.** v.t. గుడారము నిర్మించు, సమకూర్చు.

pavonazzo, a. & n. నెమలి రంగులవంటి మచ్చలుగల (చలువరాయి). [It.]

pavonine, a. నెమలికి సంబంధించిన; నెమలి వంటి.

paw[1], n. జంతువుయొక్క అరకాలు, పంజా, (opp. to HOOF); (colloq.) చేయి; చేతి వ్రాత.

paw[2], v.t. & i. పంజాతో కొట్టు; (గుర్రమునకు సంబంధించి) గిట్టలతో నేలనుగీరు; (colloq.) మోటుగా పట్టుకొను, వ్యవహరించు.

‖ **pawky,** a. (Sc., dial.). విరస హాస్యముతో కూడిన; కుయుక్తిగల. ~ILY[2] adv., ~INESS n.

pawl, n., & v.t. **1.** చక్రము మొ. నవి పళ్ళతోకలిసి తిరిగెడి గ్రాహకము, మీట, lever; (naut.) తెరచాప త్రాడు మొ. నవి చుట్టు విడకుండ నిరోధించెడి అడ్డుకర్ర. **2.** v.t. మీటతో నిరోధించు.

pawn[1], n. చదరంగములో బంటు, చిన్నపావు; (often fig. of persons).

pawn[2], n. కుదువపెట్టిన సొత్తు; జామీనులో నున్న వ్యక్తి; కుదువ, తాకట్టు; ~ *broker*, వస్తువులు, ఆస్తి కుదువపెట్టుకొని వడ్డీకి అప్పిచ్చువాడు, ~*broking*, కుదువపెట్టుకొని డబ్బిచ్చు వ్యాపారము; ~*shop*, వస్తువులు కుదువపెట్టుకొను అంగడి, తాకట్టుషాపు.

pawn[3], v.t. కుదువపెట్టు, తాకట్టుపెట్టు; (fig.) మానప్రాణములను కుదువపెట్టు.

pawnee, n. తాకట్టు పెట్టినవాడు.

pawpaw. Var. of PAPAW.

pax, n. **1.** Mass పండుగనాడు క్రైస్తవ మత గురువులు, సభ్యులు ముద్దుపెట్టుకొను సిలువ బిళ్ళ; శాంతిచుంబన. **2.** ~ *Romana, Britannica*, రోమనుల పరిపాలన వలన ఏర్పడిన శాంతి; ~ *vobis, vobiscum*, నీకు శాంతి చేకూరుగాక, (మతాచార్యులు ఇచ్చు ఆశీర్వాదము). **3.** ‖ (int.) శాంతి! శాంతి!

paxwax, n. (dial., colloq.). (మానవుని యొక్క, ఇతర క్షీరదాల యొక్క వెన్నెముక నుండి అనుగపాలము వరకు వ్యాపించి యుండు) స్నాయువు.

pay[1], n. చెల్లింపు; *in the* ~ *of*, (వారి) నౌకరిలో; వేతనము, జీవితము; ~*-day*, జీతపు రోజు; ~ *load*, విమానములోని రుసుము చెల్లించు సామాను; ~*master*, జీతములు పంచు ఉద్యోగి (often fig.); ~ *master general*, ‖ ఖజానా శాఖ అధిపతి.

pay[2], v.t. & i. (*paid*). **1.** (బాకీ, జీవితము మొ.వి) చెల్లించు; ~ *off*, పూర్తిగా చెల్లించు; (fig.) బహూకరించు, ముట్టచెప్పు; ~ *out*, దండించు; ~ *him in his own* COIN, తగిన జవాబు చెప్పు. **2.** ప్రతిఫలము చెల్లించు. **3.** (బాకీ మొ.వి) తీర్చు. **4.** ~ *in*, బ్యాంకు అకౌంటులో జమకట్టు; ~ *through the* NOSE, ~ *the* PIPER; ~ *up*, బకాయి పూర్తిగా చెల్లించు. **5.** ఇచ్చు (attention, respect, court, compliment, *to*). **6.** (వ్యాపారము మొదలైన వానికి సంబంధించి) మంచి లాభము నందించు (వ్యక్తికి). **7.** ~ *for*, ధర చెల్లించు, (~ *for* one's WHISTLE), (fig.) చేసిన తప్పునకు తగిన శిక్ష పొందు; ~ *off*, ఫలితము నిచ్చు; (naut.) ~ *out*, *away*, త్రాడు మొ. వానిని వదలు. **8.** ‖ ~*-as-you-earn* (abbr. *P.A.Y.E.*), జీతము ఇచ్చునప్పుడే ఆదాయపు పన్నును మినహాయించుకొను. ~EE, ~ER[1], nn.

‖ **pay[3],** v.t. (naut.). (చెమ్మనుండి రక్షణగా) తారు, రంగు మొ.వి పూయు.

payable, a. చెల్లింపవలసిన, చెల్లింపదగిన; (of mine etc.) లాభకరమైన.

payment, n. చెల్లింపు; చెల్లించిన మొత్తము; (fig.) ప్రతిఫలము.

paynim, n. (arch.). క్రైస్తవేతరుడు; ముఖ్యముగా మహమ్మదీయుడు (often attrib.).

paysage, n. గ్రామీణ దృశ్యము, ప్రకృతి దృశ్యము; ప్రకృతిదృశ్య పటము. **paysag-IST**, n. [F]

pea, n. 1. బటానిమొక్క; బటానిగింజ; *green ~s*, పచ్చిబటానీలు; SPILT *~s*; SWEET ~; *as like as two ~s*, భేదము తెలిసికొనుటకు వీలులేని, ఒకేవిధమైన. 2. *~-nut*, వేరుసెనగ గింజ; *~shooter*, గింజ గొట్టము, పొపిడిగొట్టము; *~ soup*, బటాని పులుసు; *~ souper* (colloq.), దట్టమైన పసుపుపచ్చని పొగమంచు.

peace, n. 1. యుద్ధ రాహిత్యము, యుద్ధ విరమణము, శాంతి, as *~ with honour*, గౌరవభంగములేని సంధి; *~ at any price*, *make ~*, సంధిచేయు, రెండు రాజ్యముల మధ్య సంధి ఒడంబడిక. 2. ప్రజలలో క్రమరాహిత్యము లేకుండుట; BREACH¹ *of the ~*, శాంతిభంగము; *be sworn of the ~*, మెజిస్ట్రేటుగా పదవీ స్వీకారము చేయు. 3. నెమ్మది, ప్రశాంతి; (in & after bibl. use) *~ be with you*, సుఖశాంతులు కలిగియుండుదురుగాక; *~ of mind, conscience*, మనశ్శాంతి; 4. *At ~*, స్నేహసంబంధము కలిగి; *hold* one's *~*, మౌనముగా ఉండు; *keep the ~*, శాంతిని కాపాడు; *~maker*, సంధిచేయువాడు, శాంతిని నెలకొల్పువాడు; ~OFFENSIVE; *~-offering*, శాంతి కానుక; *~-pipe*, CALUMET, (N.-America, India లలో) శాంతి చిహ్నముగు పొగత్రాగు గొట్టము.

peaceab|le, a. శాంత మనస్కుడైన, శాంత భావముగల; కలతచెందని, శాంతియుతుడైన. ~leNESS, ~LY² adv.

peaceful, a. శాంతితోనిండిన, శాంతమైన, ప్రశాంతమైన; ~ COEXISTENCE. ~LY² adv., ~NESS n.

peach¹, n. పీచ్‌పండు, అత్తిపండు; (also *~-tree*, అత్తిచెట్టు); (sl.) విశేష సామర్థ్యము గల వస్తువు, చాల ఆకర్షణీయముగానున్న బాలిక; *~-blow*, పసుపు కలిసిన ఎరుపురంగు; *~ brandy*, అత్తిపండ్ల రసమునుండి తయారు చేసిన బ్రాంది; *~-colour(ed)*, వెలిసిపోయిన ఎరుపురంగు; *~ Melba*, = PECHE MELBA.

peach², v.i. (now. sl.). తోడివాని నేరమును వెలిపుచ్చు, ద్రోహము తలపెట్టు.

pea-chick, n. నెమలిపిల్ల.

peach|y, a. అత్తిపండువంటి (ముఖ్యముగా రంగులో). ~iNESS n.

peacock, n., & v.t. & i. 1. మగనెమలి, మయూరము; (*proud as ~*, దంబమును ప్రదర్శించు తరహా); *~ blue*, నెమలి కంఠపు నీలిరంగు, నెమలి నీలిమ; *~ butterfly*, ఒక జాతి సీతాకోకచిలుక; ||*~ coal* (iridescent), రంగురంగుల బొగ్గు; *~-fish*, రంగురంగుల (ప్రకాశవంతమైన ఆకుపచ్చ, నీలము, ఎరుపు, తెలుపు రంగులు) చేప. 2. vb. ఈకలతో అలంకరించుకొను, ప్రదర్శించుకొను; ఆడంబరముగా తిరుగు. ~ERY(4) n., ~ISH¹, ~LIKE, aa.

peafowl, n. మగనెమలి లేదా ఆడునెమలి.

peahen, n. ఆడునెమలి, మయూరి.

pea-jacket, n. నావికుడు ధరించు పొట్టి ఉన్ని కోటు.

peak¹, n. 1. ముందుకు పొడుచుకొని వచ్చు టోపి అంచు. 2. (naut.). ఓడలో ముందు లేదా వెనుక భాగము; తెరచాప శిఖ. 3. పర్వత శిఖరము; గడ్డపుకొన. 4. వక్రరేఖలో అత్యున్నత బిందువు; (*~-load*, విద్యుచ్ఛక్తి ప్రసరణలో గరిష్ఠ పరిమాణము; *~ traffic*, రోడ్లమీద వాహనములు, జనసమ్మర్దము ఎక్కువగాఉండుట). ~ED², ~Y², aa.

peak², v.t. కృశించు, *~ & pine*; (p.p.) నిశితమైన రూపుగల, కొట్టవచ్చినట్లుండు రూపురేఖలున్న. ~Y² a.

peak³, v.t. & i. (naut.). ఓడ తెరచాప కొయ్యలను పైకెత్తు, పడవ తెడ్లను నిలువుగా పట్టుకొను; తిమింగిలము సూటిగా మునుగునపుడు తోకను పైకెత్తు.

peaky. See PEAK¹, PEAK².

peal¹, n., & v.i. & t. 1. గంట(ల) మ్రోత; గంటల వరుస; పెళపెళమను మహాధ్వని, ఉరుము, అట్టహాస ధ్వని. 2. v.i. ధనధనమని ధ్వనించు. 3. v.t. బిగ్గరగా పలుకు; *~ bells*, గణగణమని గంటలు మ్రోగించు, ring them in ~s.

peal², peel, n. (In Ireland) సాల్మన్ చేప పిల్ల; (in England) సముద్రపు తెల్ల చేప.

pear, n. బేడి మామిడిపండు ఆకారముగల ఒక విధమైన పండు, బేరిఫలము జాతి పండు; *~-shaped*, *~-tree*; PRICKLY ~.

pearl¹, n. 1. ముత్యము; MOTHER¹*-of-~*; SEED ~. 2. అమూల్యవస్తువు; *cast ~s before swine*, ఒక మంచి వస్తువును, దానిని మెచ్చుకొననివానికి ఇచ్చినట్లు (నపుంసకునికి కంథ నిచ్చినట్లు). 3. ~-like thing, ముత్యము వంటి మంచుబొట్టు, కన్నీటిబొట్టు, దంతము. 4. అచ్చు టైపుసైజు. 5. చిన్న ముక్క, కణము. 6. *~-ash*, యవక్షారము, పొటాషియమ్ కార్బొనేట్; *~-barley*, *-sago*, etc. బార్లీ నూక, సగ్గుబియ్యము; *~-diver*, ముత్యపు చిప్పలకొరకు సముద్రములో మునుగువాడు; *~-fisher*, ముత్యపు చిప్పలను వలవేసి తీయువాడు; *~-fishery*, ముత్యపు చిప్పలనుతీయు వృత్తి, కేంద్రము; *~-powder*, *~-white*, అంగరాగద్రవ్యము; *~-shell*, ముత్యపుచిప్ప. ~ED², ~Y², aa., ~iNESS n.

pearl², v.t. & i. ముత్యములవంటి నీటి బిందువులను చిలుకరించు; ముత్యమువలె తెల్లగాచేయు; (బార్లీ మొ. వానిని) నూకచేయు; ముత్యపు చిప్పలను వెదకు.

pearl³, n. లేసు అంచునపడ్డ అలంకారార్థము వేయు గళ్ళలో ఒకటి.

||**pearlies**, n. pl. ముత్యపుచిప్ప గుండీలు కుట్టిన దుస్తులు.

pearmain, n. ఒకరకపు యాపిలుపండు.

peasant, n. పల్లెటూరివాడు, కృషీవలుడు, రైతు.

peasantry, n. కర్షకవర్గము, రైతాంగము.

pease, n. బటానీగింజలు, esp. in *~-pudding*; (arch.) *~cod*, బటానీకాయ.

peat¹, n. (నేలబొగ్గువలె) బొగ్గుగామారిన చెట్లు చేమలు; *~bog*, *~moss*, కుళ్ళిన చెట్లతో కలిసిన బురదనేల; *~reek*, బొగ్గుబట్టీపై వండిన విస్కీమీద పొగ. ~ERY(3) n., ~Y² a.

peat², n. (arch.). బాలిక, అందగత్తె (ముఖ్యముగా *proud ~*).

pebble, n. గులకరాయి; కళ్ళజోడుకు వాడెడి ఒకరకపు స్ఫటికము, దాని లెన్సు; agate రత్నము లేదా ఒకరకపు రత్నము. **pebblY²** a.

pebrine, n. పట్టు పురుగులకు వచ్చెడి ఒక తెగులు. [F]

pecan, n. Mississippi నదీ ప్రాంతపు అక్రోట్ వృక్షజాతి; ఆ చెట్టు కాయ. [Algonkin]

pecc|able, a. పాపము చేయగలిగిన. ~a-BILITY n.

peccadillo, n. (pl. *~es*). అల్పదోషము, చిన్నతప్పు. [Sp.]

pecc|ant, a. పాపము చేసెడి; (med.) అనారోగ్యమైన, రోగము కలిగించెడి. ~ANCY n.

peccary, n. (అమెరికాదేశపు) పందివంటి చతుష్పాత్తు.

peccavi, sent. & n. నేను పాపిని అని చెప్పు మాట, *cry ~*; (n.) నేను పాపిని అని ఒప్పుకొనుట. [L]

peche Melba, n. (Also *peach Melba*) పాలు, పండ్లు, ఐస్‌క్రీమ్ కలిపి చేసిన ఒకరకపు భక్ష్యము. [F]

peck[1], n. పొడి వస్తువులను కొలుచుటకు ఏర్పరచిన ఒక కొలత, = రెండు గాలనులు; కొలత పాత్ర; *a ~ of troubles,* కష్టపరంపర; *a ~ of dirt,* అధికమైన మురికి.

peck[2], v.t. & i., & n. 1. (పక్షి) ముక్కుతో పొడుచు: *~ out,* అట్లు పొడిచి ఎత్తు; అట్లు పొడిచి రంధ్రము చేయు; చెక్కిలిని ముద్దు పెట్టుకొను; (fig.) తప్పులెన్ను; (colloq.) కొంచెము కొంచెముగా కొరికి తిను; నేల, గోడ, మొ. వానిని కూచి పరికరముతో త్రవ్వు. 2. n. పక్షి ముక్కుతో పొడిచిన పోటు, దానివలన ఏర్పడిన గుర్తు; తొందరలో పెట్టుకొన్న ముద్దు; (sl.) తిండిపదార్థములు.

peck[3], v.t. & i. (sl.). (రాయి) విసరివేయు, రాళ్ళతో కొట్టు.

pecker, n. ముక్కుతో పొడుచు పక్షి, (ముఖ్యముగా WOOD~, వడ్రంగిపిట్ట); ఒక విధమైన పార; || (sl.) *keep your ~,* ఉత్సాహముతో ఉండు, దిగులుపడకుండ ఉండు.

peckish, a. (colloq.). ఆకలితోఉన్న, క్షుధార్తమైన.

Pecksniff, n. కపట ధర్మోపన్యాసకుడు;ఆషాఢభూతి.

pect|en, n. (zool.; pl. *~ines,*జంతుదేహములలో దువ్వెన పండ్లవంటి నిర్మాణ విశేషము. ~inATE[2], ~inated, aa., ~inATION n.

pect|in, n. (chem.). కరిగిపోవు జిగటవంటి కార్బోహైడ్రేట్, నీళ్ళలో కరిగిపోవు పండ్ల గుజ్జు. ~IC a.

pectoral, n. & a. 1. వక్షస్త్రాణము; *~ fin,* కండరము. 2. adj. హృదయసంబంధమైన; గుండె రోగములకు మంచిదైన; వక్షస్థలమున ధరించెడి (*~ cross,* క్రైస్తవ మతగురువులు వక్షస్థలమున ధరించెడి సిలువ).

pectose, n. (chem.). పచ్చికాయలలో ఉండు cellulose కు సంబంధించిన ఒక పదార్థము.

pecul|ate, v.t. & i. (నమ్మి తన దగ్గర ఉంచిన ధనమును) అపహరించు, (ప్రభుత్వపు ధనమును) సొంతమునకు ఉపయోగించుకొను. ~ATION, ~atOR, nn.

peculiar, a. & n. 1. ఒకనికి మాత్రమే ప్రత్యేకముగా చెందిన; విలక్షణమైన, ప్రత్యేకమైన, అసాధారణమైన, as *a point of ~ interest*; వింతయైన, విచిత్రమైన, *a ~ flavour, he has always been a little ~*; *~ people,* యూదులు, (*P~ People*) 1838 లో స్థాపితమైన రోగనివారణకు భగవదనుగ్రహమునే నమ్ము క్రైస్తవమతము. 2. n. ~ property, ప్రత్యేకమైన లేదా విశిష్టమైన ఆస్తి హక్కు; తాను ఏ diocese లో ఉన్నదో దాని అధికార పరిధినుండి మినహాయింపబడిన parish లేదా church; (*P~*) one of the P~ People.

peculiarity, n. విశిష్టత, వైలక్షణ్యము; ప్రత్యేకత.

peculiarly, adv. (ఒకనినిగూర్చి మాత్రమే) ప్రత్యేకముగా, as *does not affect him ~*; ముఖ్యముగ, అసాధారణముగా, as *~ annoying*; విచిత్రముగా, వింతగా, as *they dress ~*.

pecuniar|y, a. ఆర్థికమైన, as *~y aid, considerations*; *~* penalty, జరిమానా. ~iLY[2] adv.

pedagogue, n. బడిపంతులు, ఉపాధ్యాయుడు, (usu. derog.). pedagogIC(AL) aa., pedagogicalLY[2] adv., pedagog(u)ISM(1) n.

pedagog|y, n. బోధనశాస్త్రము. ~ICS n.

pedal[1], n., & v.i. & t. 1. పియానోవంటి వాద్యాలలో కాళ్ళతో త్రొక్కి పలికించు మెట్లలో ఒకటి: (*loud ~, soft ~,* ధ్వనిని నియంత్రించు మీట) సైకిలువంటి శకటములలో కాలితో త్రొక్కు భాగము, పెడల్. 2. vb. వాద్యమును వాయించు; సైకిలు పెడల్‌ను కాలితో త్రొక్కు.

pedal[2], a. (zool.). కాలి సంబంధమైన (esp. of mollusc).

pedant, n. పుస్తక పాండిత్యమును గొప్పదిగా భావించువాడు, శాస్త్రవిధులను తప్పక పాటించువాడు; ఒక సిద్ధాంతమునందే మూఢవిశ్వాసము కలవాడు, ఛాందసుడు, శుష్కవాది. pedantIC a., pedantiCALLY adv., ~IZE(2, 3) v.t. & i., ~OCRACY, ~RY(1, 4, 5), nn.

pedate, a. (Zool.). పాదములుగల; (bot., ఆకులకు సంబంధించి) కాలివ్రేళ్ళు లేదా పక్షి గోళ్ళవంటి చీలికలతో కూడిన ఆకులుగల.

peddle, v.t. & i. చిల్లర వస్తువులను వీధిలో అమ్ముకొను; అల్పవిషయములందు ఆసక్తి చూపు; (usu. fig.).

pederasty. See PAEDERASTY.

pedestal, n., & v.t. స్తంభపీఠము; విగ్రహముల పాదపీఠము; పునాది (lit. & fig.); సామగ్రి బల్ల; (v.t.) పీఠముపై ఉంచు, ఆధారముగాచేయు.

pedestrain, a. & n. 1. పాదచారియైన, నడిచిపోయెడి; నడకకు సంబంధించిన; సామాన్యమైన, నీరసమైన, ఉత్సాహరహితమైన. 2. n. పాదచారి; వ్యాయామ పద్ధతిలో నడచువాడు. ~ISM(2) n., ~IZE(2) v.i.

pedicel, pedicle, nn. (bot., zool.). జంతువులోగాని, మొక్కలోగాని ఒక చిన్న వెన్ను (కాడ) వంటి భాగము. pedicellATE[2], pediculATE[2], aa.

pedicular, -lous, aa. పేను సంబంధమైన. pediculOSIS n.

pedicure, n., & v.t. 1. పాదచికిత్స; పాదచికిత్సకుడు. 2. v.t. ఆనెలు మొ. వానిని తొలగించి పాదములకు చికిత్సచేయు.

pedigree, n. వంశవృక్షము; (మనుష్యుని లేదా జంతువు) యొక్క వంశావళి; (పదమునకు సంబంధించి) ఉత్పత్తి; వంశప్రాచీనత; (attrib.) ప్రసిద్ధిచెందిన వంశము; *~ cattle,* ఉత్తమజాతి వంశమునకు చెందిన పశువు. pedigreED a.

pediment, n. గృహ ముఖ మంటపమునకు పైభాగమున ఉండు త్రిభుజాకారపు నిర్మాణము. pedimentAL, ~ED[2], aa.

pedlar, n. ఊరూరు తిరిగి సరకులు అమ్ముకొను చిల్లర వర్తకుడు; (fig.) పనికిరాని మాటలు మాట్లాడువాడు, కబుర్లప్రోగు; *~'s French,* దొంగల సాంకేతిక భాష. pedlaRY n.

pedo-. See PAEDO-.

pedo|logy, n. మట్టి లక్షణములను వివరించు శాస్త్రము, మృత్తికాశాస్త్రము. ~LO-GIST n.

pedometer, n. యానమాపకము, అంగలను

తెక్కగట్టి నడచిన దూరమును తెలుపు యంత్రము.

pedrail, n. కాలిబద్దె, బరువు బండ్లు ఎగుడు దిగుడు బాటలో సాఫీగా పోవుటకు చక్రపు ఓరలకు అమర్చు ఒక సాధనము.

peduncle, n. (Bot.) (పూవు, కాయ, గుత్తి మొ.వాని) కాడ; (zool.) జంతు శరీరములో అట్టి కాడవంటి నిర్మాణము. ~ulAR[1], ~ulATE[2], aa.

pee, v.i., & n. (colloq.). మూత్ర విసర్జన చేయు; మూత్రవిసర్జనము.

peek, v.i. తొంగిచూచు, పొంచిచూచు, (*in*, *out*, etc.); ~*-a-boo* (now U.S.), = BO-PEEP.

peel[1], n. (hist.). 16 వ శతాబ్దములో England & Scotland ల సరిహద్దులలో నిర్మింపబడిన చిన్న గోపురము.

peel[2], n. రొట్టెలు చేయువాడు పొయ్యివద్ద ఉపయోగించు సాధనము, రొట్టెల త్రెడ్డు.

peel[3], v.t. & i., & n. 1. Strip the ~, (కాయలు, పండ్లు మొ.వాని) తోలు లేదా పెచ్చు ఒలుచు; పట్ట లేదా బెరడు ఊడదీయు; *scattered* & ~*ed*, కొల్లగొట్టిన, దోపిడి చేసిన; v.i. పట్ట, బెరడు, తోలు, పెచ్చుడుడు; ఊడివచ్చు; (sl.) వ్యాయామము మొ.వానికై ఉడుపులు విడుచు. 2. n. తోలు, తొక్క, పెచ్చు; *candied* ~ (usu. of citron). ~er[1] n., ~ING[1](2) n. (esp. *potato* ~*ings*).

peel[4], n. See PEAL[2].

peeler[2], n. ||రక్షకభటుడు (sl.); Irish పోలీసు దళమునకు చెందినవాడు.

Peelite, n. Sir R. Peel 1846 లో ధాన్య శాసనముల రద్దుకై చట్టమును ప్రవేశపెట్టి నప్పుడు, అతనిని బలపరచిన Conservative పార్టీకి చెందిన వ్యక్తి.

peen, n. సుత్తి మొన (opp. *face*).

peep[1], v.i., & n. పక్షులు, ఎలుకపిల్లలు చేయు కిచకిచ ధ్వని; కిచకిచమను.

peep[2], v.i. (సన్నని రంధ్రముద్వారా)రహస్య ముగా చూచు, తొంగిచూచు, పొంచిచూచు; ~*ing Tom*, దొంగచాటుగా పొంచిచూచు వ్యక్తి; కొంచెము కొంచెముగ దృష్టి గోచర మగు; (fig.) (గుణములు) అప్రయత్నముగ బయల్పడు.

peep[3], n. దొంగచూపు, క్రీగంటిచూపు; ప్రథమ దర్శనము; esp. *of dawn*, అరుణోదయము, సూర్యోదయము; ~*-of-day boys*, ప్రతి పక్షమువారి ఇండ్లలో ఆయుధములకొరకు వెదకుటకు Ireland లో (1784-95) వెలసిన ఒక protestant సంస్థ; ~*-show*, సన్నని రంధ్రము లేదా భూతఅద్దముద్వారా చిత్ర ములు చూపు ప్రదర్శనము (also fig.); ~ *sight*, కొన్ని తుపాకులలోని గురి గుర్తు.

peeper, n. తొంగిచూచువాడు; (sl.) కన్ను.

peepul, pipal, n. రావిచెట్టు, అశ్వత్థవృక్షము. [Hind.]

peer[1], n. 1. సమస్థాయికల వ్యక్తి, సమా నుడు, తుల్యుడు. ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS n. 2. బ్రిటనులో duke, marquis, earl, viscount, baron అను ప్రభు పదవులలో ఏదోఒకటి పొందిన వ్యక్తి, ప్రభువు. ~ESS n.

peer[2], v.t. & i. ప్రభువుగా చేయు; సమాన మగు, తులతూగు.

peer[3], v.i. సంకుచితముగా చూచు, కనపడు; తొంగిచూచు; దృష్టి గోచరమగు.

peerage, n. ప్రభువులు; ప్రభువర్గము; ప్రభు పదవి; ప్రభువుల వంశావళి.

peeved, a. (sl.). చిరచిరలాడెడి, చిరాకుకలి గిన.

peevish, a. విసిగెడి, ముక్కోపియైన, సహ నములేని; ఈర్ష్యాళువైన. ~LY adv., ~NESS n.

peewit. See PEWIT.

peg[1], n. కొయ్య మొ. వానితో చేసిన మేకు, సీల, గూటము, గసిక; *round* ~ *in square* HOLE[1]; CLOTHES ~; (fig.) *a* ~ *to hang* (discourse etc.) *on*, మేకు, వంకీ; సారాయము కొలత, 'పెగ్గు; ||*put* (a man) *on the* ~, (army. sl.) శిక్షకొరకు (ఒక మనిషిని) హాజరుపరచు; *take* (person) *down a* ~ *or two*, అవమానపరచు; ~ *top trousers*, తుంటిభాగమున వదులుగను సీలమండలము వద్ద బిగువుగను ఉండు పంట్లాము.

peg[2], v.t. & i. సీలతో బిగించు; గసికకొట్టు; ~ *down*, నియమ నిబంధనలకు లోబరచు; ధరలు నిలకడగ ఉండునట్లుచూచు; సీలతో కొట్టు; (sl.) రాయి మొ. వానిని విసరు; (ఆటలలోని స్కోరును) సీలలతో గుర్తించు; (సరిహద్దులను) గుంజలతో గుర్తించు; ~ (*away*), నిర్విరామముగా పనిచేయు; (sl.) ~ *out*, చనిపోవు, నాశనమగు.

Pegasus, n. గ్రీకు పురాణములందలి రెక్కల గుర్రము; (fig.) కవితా ప్రతిభ. [L]

peignoir, n. స్త్రీలు ధరించు వదులు గౌను. [F]

peine forte et dure, n. కఠోరశిక్ష, నొక్కి చంపు శిక్ష, (సమాధాన మొసగుటకు నిరాక రించు దేశద్రోహ నేరస్థునికి విధింపబడు నట్టిది). [F]

pejorative, a. & n. నికృష్టార్థక (పదము), as *the* ~ *suffix -aster*.

pekan, n. ఉత్తర అమెరికాలో weasel కుటుం బమునకు చెందిన ఒక జంతువు.

peke, n. PEKIN(G)ESE dog.

pekin, n. ఒకరకమైన పట్టుబట్ట, చీనాంబరము.

Pekin(g)ese, n. & a. Peking కు చెందిన (వాడు); పొట్టికాళ్ళు, చప్పిడిముక్కు, పట్టు వలెనుండు పొడుగు వెండ్రుకలుకల పెంపుడు కుక్క.

Peking-man, n. Peking వద్ద లభించిన శల్యావశేషములనుబట్టి కనిపెట్టబడిన చరిత్ర పూర్వయుగ మానవుడు.

pekoe, మేలురకపు నల్ల తేయాకు.

pelage, n. చతుష్పాత్తుల శరీరముపై గల రోమ ములు, ఉన్ని, తోలు మొ.వి.

Pelagian[1], a. & n. మూలపాప సిద్ధాంతమును ఖండించిన Pelagius (4–5 శతాబ్దము) సన్యాసియొక్క అనుయాయి. ~ISM n.

pelagian[2], a. & n. సముద్రవాసి; సాగర వాసమునకు సంబంధించిన. [L]

pelagic, a. సముద్రసంబంధమైన, సాగరీయ మైన, ~ *sealing*, *whaling*.

Pelargonium, n. పెద్దపూవులు,సువాసన ఆకులు గల ఒకజాతి మొక్క.

Pelasgic, a. పూర్వము తూర్పు మధ్యధరా సముద్ర దీవులలోను, తీరమునందును కల; ~ *architecture*, గ్రీసులో కనబడు చాల పురా తన కాలపు శాసపని. [L]

pelerine, n. పైట, అంగోత్తరీయము. [L]

pelf, n. విత్తము, (పాపిష్ఠి) సొమ్ము, (తుచ్ఛ) సంపద.

pelican, n. ఒకరకపు నీటిపక్షి, గూడకొంగ, గూడ బాతు.

pelisse, n. స్త్రీల పొడుగు గౌను, బిడ్డల ఉడు పులపై ధరించు అంగీ.

pellagra, n. ఆహారము మొ. వాటి లోపము వల్ల వచ్చు వ్యాధి, చర్మము పగిలి ఉండటం దీని లక్షణము, ఇది మతి భ్రమణమునకు దారి తీయు ఒక వ్యాధి. ~OUS a.

pellet, n., & v.t. కాగితము, రొట్టె మొ.వాని చిన్న ఉండ; మాత్రగుళిక; చిన్న తుపాకి గుండు; నాణెము మొ.వానిపై ఉండు వలయాకారపు గుబ్బ; (vb) కాగితపు ఉండలతో కొట్టు.

pellicle, n. సన్నతోలు; పొర; పీలిక. pelliculAR¹ a.

pellitory, n. **1.** (~ *of Spain*) దురద కలిగించు వేరుగల ఒక మొక్క. **2.** (~ *of the wall*) గోడలమీద, ప్రక్కన పెరిగి పచ్చని పూలుపూయు పొద.

pell-mell, adv., a, & n. **1.** గందరగోళముగా, అల్లకల్లోలముగా, అడ్డదిడ్డముగా, అలక్ష్యముగా. 2. adj. గందరగోళమైన, తారుమారుగా ఉన్న, అల్లకల్లోలమైన. **3.** n. గందరగోళము, కలవరము, సంకటము, కలగూరగంప, దొమ్మియుద్ధము.

pellucid, a. పారదర్శకమైన, తేటయైన; శైలిలో లేదా వివరణలో స్పష్టమైన; మానసికముగా నిర్మలమైన. pellucidITY n., ~LY² adv.

Pelmanism, n. 20వ శతాబ్దపు మానసిక శిక్షణ పద్ధతి. [P]

pelmet, n. గుమ్మములకు, కిటికీలకు. తెరల కర్రలు కనిపించకుండ అలంకరించు అంచు.

pelorus, n. నావికులు ఉపయోగించు ఒక దిక్సూచి పరికరము. [*P*~]

pelota, n. Basque బంతి ఆట. [Sp., = ball, see PELLET]

pelt¹, n. గొర్రె లేదా మేక చర్మము; పదును చేయని బొచ్చు చర్మము; ఒచ్చుగల జంతువు యొక్క పదునుచేయని చర్మము. peltRY(1)n.

pelt², v.t. & i., & n. **1.** శస్త్రాస్త్రములతో పైబడు (also fig.); (intr., of rain etc.) తీవ్రముగ కొట్టు; విసుపక తుపాకి ప్రేల్చు, రాళ్ళు మొ. వానితో కొట్టు; జడివాన కురియు. **2.** n. ~ing; ఎడతెగని బాణ పరంపర.

pelt|a, n. (pl. ~*ae*). పూర్వకాలపు గ్రీకులు, రోమనులు ఉపయోగించిన తేలిక డాలు; (bot.) డాలువంటి నిర్మాణము. ~ATE² (2) a.

pelv|is, n. (anat.). పొత్తికడుపు చుట్టుఉండు అస్థిపంజరము, వస్తికము. ~IC a.; మూత్రపిండములో ఉండు గిన్నెవంటి భాగము. [L]

Pembroke, n. Wales లోని ఒక పట్టణము; ~ *table*, *p*~, మడత మేజాబల్ల.

pemmican, n. ఉత్తర అమెరికా ఇండియనుల మాంసపు రొట్టె; (fig) సాహిత్య సారాంశము.

pemphigus, n. (path.). చర్మముమీద లేమ నీటి పొక్కులు, గుల్లలు. ~OID, ~OUS, aa.

pen¹, n. గొర్రెలు, కోళ్ళు మొ. పెంపుడు జంతువుల కొట్టము, పశువుల దొడ్డి; (W.-Ind.) పొలము, తోట; *submarine* ~, జలాంతర్గాములను నిలుపు ఆవరణము.

pen², v.t. ఆవరణమేర్పరచు, లోపల ఉంచి మూయు; పశువులను కొట్టములోనికి త్రోలు.

pen³, n., & v.t. **1.** కలము, లేఖక సాధనము, పెన్ను; ఉక్కు, బంగారము మొ. వానితో తయారుచేసిన లేఖిని (~*holder*); రచన, as *made a living with his* ~, గ్రంథ రచనచే జీవమును గడుపు; *wields a formidable* ~; శైలి. **2.** ~ & *ink*, లేఖనము, లేఖన సాధనాలు; ~-&-*ink* a., లేఖన సాధనములతో వ్రాసిన; ~-*feather*, కలముగా వాడు పక్షి ఈక; ~*knife*, చురకత్తి; ~-*man*, వ్రాతగాడు, గ్రంథకర్త; ~*manship*, రచనాకౌశలము, వ్రాత, కవితనము; ~-*name*, రచయిత వాడుకొను మారుపేరు, కలముపేరు; ~*wiper*, కలమును ఉపయోగించిన తరువాత తుడుచుటకు ఉపయోగించు చిన్న గుడ్డపీలిక. **3.** v.t. వ్రాయు, కూర్చి లేదా కల్పనచేసి వ్రాయు. ~FUL n.

pen⁴, n. ఆడుహంస, హంసి.

penal, a. దండనకు సంబంధించిన; శిక్షవిధించుటకు సంబంధించిన; ~ *laws*, చట్టములు; ~ *servitude*, కఠిన కారాగారశిక్ష; ~ *colony*, నేరస్థులను దండనకొరకు ఉంచెడి ప్రవాస స్థలము. ~LY² adv.

penalize, -ise, v.t. నేరమని నిర్ధరించు, నేరముమోపు; దండనార్హునిచేయు; (sport.) ఆటగానిని దండనార్హునిచేయు.

penalty, n. చట్టము మొ. వానిని ఉల్లంఘించినపుడు విధింపబడు దండన, జుల్మానా; *the* ~ *of*, (అవగుణము మొ. వాని) వలన కలుగు నష్టము; (sport) నియమాతిక్రమణ ఫలితముగ ఆటగానికి విధించు శిక్ష; (foot-ball) ~ *area*, goal ముందుభాగము; ~ *kick* etc.

penance, n., & v.t. పశ్చాత్తాపము, పాపవిమోచన సంస్కారము, పాపపరిహారార్థము మతగురువుచే విధింపబడు కాయక్లేశము; *do* ~, తపస్సుచేయు, ప్రాయశ్చిత్తము చేసికొను; v.t. impose ~ on, ఒక వ్యక్తికి ప్రాయశ్చిత్తము విధించు.

penannular, a. వృత్తాకార సదృశమైన.

Penates, n. pl. (Rom. myth.). ఇలవేల్పులు, గృహదేవతలు. [L]

pence. See PENNY.

penchant, n. అభిరుచి, ఇష్టము, ప్రీతి. [F]

pencil¹, n. (Arch.) కళాకారుని కుంచె, తూలిక, as *sable* -, *camelhair*, ~; (fig.) నమూనా, శిల్పి యొక్క బాణి; వ్రాయుటకు వాడు పెన్సిల్, సీసపుపుల్ల; (optics) ఒక బిందువువద్ద కలియు కిరణ పుంజము; (geom.) ఒక బిందువువద్ద కలియు సరళరేఖలచే ఏర్పడు రూపము; పెన్సిల్ ఆకారపు వస్తువు.

pencil², v.t. పెన్సిల్‌తో, లేదా సీసపు పుల్లతో గీయు, వ్రాయు, గుర్తించు; పెన్సిల్‌తో టూకీగా వ్రాసికొను; పందెపు పుస్తకములో గుర్రము పేరును వ్రాయు; ~IER¹ n. (racing sl.), పందెపు స్థలములలోని బుకీ, బుక్కీ గుమాస్తా.

pendant¹, -ent¹, n. **1.** చెంతవేలాడము మొ. వానినుండి వ్రేలాడు పతకము, పెండెంట్. **2.** (naut.). తెరచాప కొయ్య మొ. వానినుండి వ్రేలాడు చిన్న పగ్గము, (*pennant*); గడియారములోని పెండెంట్. **3.** తోడు, జోడు, సమాంతర, జంట.

pendent², -ant², a. వ్రేలాడు; అపరిష్కృతముగా ఉన్న, pendENCY n.; (gram.) న్యూనాన్వయముగల, esp. ~ *nominative*; (క్రియలేని).

pendente lite, adv. దావా పెండింగులో ఉండగా. [L]

pendentive, n. (archit.). గుమ్మటములోని గోళాకార త్రిభుజములలో ఒకటి.

pending, a. & prep. **1.** అనిశ్చితమైన, తీర్పు చెప్పని, తీర్పునకు రాచుకొనియున్న, పెండింగులోఉన్న, as *a suit, a treaty, was then* ~. **2.** prep. తీర్పుచెప్పువరకు, ఆ నడుమ కాలములో; ~ *these negotiations* (orig. = while these negotiations are ~); వరకు, పర్యంతము, as ~ *his return.*

pendragon, n. పూర్వకాలపు British లేదా Welsh రాజకుమారుడు, యువరాజు.

pendulate, v.i. లోలకమువలె ఊగు; (fig.) ఒక నిశ్చయమునకు రాకయుండు, డోలాయమానమగు, ఊగులాడు.

penduline, a. (Of nest) వ్రేలాడెడి; (of bird) వ్రేలాడు గూడు కట్టెడి.

pendulous, a. వ్రేలాడుచున్న, (గూడు, పుష్పగుచ్ఛము మొ. వని) ఊగుచున్న. ~LY[2] adv.

pendulum, n. లోలకము, పెండ్యులము; *swing of the* ~, రాజకీయ పక్షములమధ్య అధికారము మార్పు; (lit. & fig.). నిలుకడ లేని వ్యక్తి.

Penelope, n. పెనిలొపి (గ్రీకు పురాణములో Odysseus భార్య).

peneplain, n. (geol.). దాదాపు మైదానముగానున్న ప్రదేశము, సమతలము.

penetralia, n. pl. గర్భగృహము, మూల స్థానము. [L]

penetr|ate, v.t. & i. చొచ్చుకొనిపోవు, ఛేదించుకొనిపోవు, చూచు (దృష్టి, చీకటి మొ. వానిని) తెలుసుకొనిపోవు; (వ్యక్తిని, వస్తువులు)...లోనికి పోవు; (fig.) అంతరార్థమును గ్రహించు, చూచు; (part.) సునిశిత దృష్టి గల, (of voice) బిగ్గర స్పష్టముగ వినిపించు. ~aBILITY, ~ATION, ~atOR, nn., ~aBLE, ~atIVE, aa., ~atingLY[2], ~ativeLY[2], advv.

penguin, దక్షిణ ధ్రువ సముద్రపు పక్షి, పెంగ్విన్ పక్షి.

penial, a. శిశ్నసంబంధమైన.

penicillate, a. (nat. hist.). చిన్న కుచ్చులతో ఏర్పడిన, లేదా అమరియున్న; పెన్సిల్ తో లేదా కుంచెతో గుర్తుంచబడిన.

penicillin, n. కొన్ని రోగక్రిములను నివారించుటకు కనిపెట్టబడిన ఔషధము, పెన్సిలిన్.

peninsula, n. ద్వీపకల్పము; *the P*~, స్పెయిను, పోర్చుగలులతో కూడిన భూభాగము, పెనిన్సులా.

peninsular, a. & n. 1. ద్వీపకల్పసంబంధమైన; 1808-14 లో ఆంగ్లేయులకు, ఫ్రెంచివారికి మధ్య పెనిన్సులాలో జరిగిన యుద్ధమునకు సంబంధించిన. 2. ద్వీపకల్పవాసి; (*P*~) యుద్ధములో పాల్గొన్న సైనికుడు.

peninsulate, v.t. ఒక ప్రదేశమును ద్వీపకల్పముగా మార్చు.

penis, n. (pl. *-nes*). శిశ్నము, మగగురి.

penit|ent, a. & n. 1. పశ్చాత్తాపపడెడి, అనుతాపముగల. 2. n. పశ్చాత్తప్తుడు; పాపపరిహారార్థము శిక్షను స్వీకరించువాడు; (pl.) పరస్పర క్రమశిక్షణ మొ. వానికై ఒకటిగా చేరిన వివిధ రోమన్ కాథలిక్ వ్యవస్థలు. ~ENCE n., ~entLY[2] adv.

penitential, a పశ్చాత్తాపము లేదా ప్రాయశ్చిత్త సంబంధమైన; *the* ~ *psalms.* ~LY[2] adv.

penitentiary, n. & a. 1. Pope న్యాయస్థానములో ప్రాయశ్చిత్తము, పాపవిముక్తి మొ. వానిని నిర్ణయించు కార్యాలయము; *Grand P*~, ఆ కార్యాలయపు ప్రధాన మతగురువు; ‖పశ్చాత్తాపపడు వ్యభిచారిణుల ఆశ్రయము; సంస్కరణ కారాగారము. 2. adj. ప్రాయశ్చిత్త సంబంధమైన, సంస్కరణ శిక్షకు చెందిన.

pennant, n. = PENDANT[1] (naut.); = n. PENNON.

penniform. a. (nat., hist.). ఈక ఆకారము గల. penniFEROUS a.

penniless, a. పైసాలేని, డబ్బులేని, బీదయైన; ఏ ఆధారమునులేని.

pennill, n. (pl. ~*ion*). harp వాద్యమును మీటుచు ఆశువుగా పాడెడి పద్యపాదము.

pennon, n. త్రికోణాకారపు ధ్వజము, పతాకము. ~ED[2] a.

penny, n. (pl. *pence* exc. as below). 1. షిల్లింగులో 1/12 వ భాగము; after numeral written *d.* = DENARIUS, పెన్నీ; 6*d*, ఆరు పెన్నీలు; *(colloq.) డబ్బు, కాసు; (bibl.) = DENARIUS. 2. ధనము, *A pretty* ~, పెద్ద మొత్తము; *take care of the pence*, పైసల విషయములో జాగ్రత్త పడు; *turn an honest* ~, పనిచేసి డబ్బు సంపాదించు; *a* ~ *plain & two pence coloured*, అలంకరించు టెక్కువ ఖరీదు ఎక్కువ అని అపహాస్యము. 3. ~*-a-line*, a., చౌకబారు సాహిత్యము, ~*-a-liner*, చౌకబారు రచయిత; ‖~ *blood* (sl.), = DREADFUL; ~ *wise & pound foolish*, అల్పవిషయములలో జాగ్రత్త చూపుచు, పెద్దవిషయములలో అజాగ్రత్త వహించెడి.

pennyroyal, n. సువాసనగల ఆకులతో మూలికగా ఉపయోగపడు ఒకరకపు మొక్క.

penolog|y, n. శిక్షావిజ్ఞానము, కారాగృహ నిర్వహణశాస్త్రము. penologICAL a. ~IST n.

pensile, a. వ్రేలాడెడు; వ్రేలాడు గూడు కట్టెడి, ~ *nest.*

pension, n., & v.t. & i. 1. ఉపకార వేతనము; రాజుగారు మొ. వారిచ్చు సహాయము, పింఛను, భరణము; *old-age* ~, వృద్ధాప్య భరణము. 2. ‖Gray's Inn సభ్యులు సమావేశమగు అసెంబ్లీ భవనము. 3. పూటకూళ్ళ ఇల్లు. 4. v.t. భరణమిచ్చు; ~ *off*, భరణముతో పదవినుండి తొలగించు. ~LESS a.

pensionable, a. పెన్షన్ (పింఛన్) హక్కుగల, విశ్రాంతి వేతనపు హక్కును వ్యక్తికి కలుగజేసెడి.

pensionary, a. & n. పింఛన్ పుచ్చుకొనెడి; కూలికివచ్చిన; *Grand P* ~ (hist.),(1619-1794 లో Holland & Zealand ల ప్రథమ మంత్రి).

pensioner, n. పింఛన్ పుచ్చుకొను వ్యక్తి, పెన్షన్ జీతగాడు; ‖Cambridge విశ్వవిద్యాలయములో సొంతడబ్బుతో చదువుకొను విద్యార్థి. (= COMMONER at Oxf. Univ.).

pensive, a. ఆలోచనా నిమగ్నుడైన, చింతాక్రాంతుడైన. ~LY[2] adv., ~NESS n.

penstock, n. జలనిర్గమ మార్గము, వరదనీటి తూము.

pent, a. మూసివేయబడిన, బంధింపబడియున్న.

pent|a-, comb. form of Gk *pente*, అయిదు -, పంచ—; *pentachord*, పంచతంత్రి, అయిదు తీగలుగల వాద్యవిశేషము; ~*adactyl* a. & n., చేతులకు, కాళ్ళకు అయిదేసి వ్రేళ్ళుగల (ప్రాణి); ~*agynous*, అయిదు కేసరములుగల; ~*ahedron*, అయిదు ముఖములుగల ఘనము, ~*ahedral* a.; ~*apetalous*, అయిదు పత్రములుగల; ~*apody*, పద్యములోని అయిదు పాదముల భాగము; ~*avalent*, అయిదు పరమాణువుల సమష్టి శక్తిగల.

pentacle, n. ఇంద్రజాలము (గారడి) మొ. వానిలో సంకేతముగా వాడు పంచకోణాకృతి. (= PENTAGRAM).

pentad, n. అయిదుసంఖ్య; అయిదింటి సముదాయము, పంచకము, పంచాహము; అయిదు రోజుల కాలము.

pentagon, n. పంచభుజము, పంచకోణాకారము; **the P*~, అమెరికాదేశపు సైనిక ప్రధాన కార్యాలయము. pentagonAL a.

pentagram, n. పంచకోణాకార, పంచభుజ నక్షత్రాకృతి.

pentameter, n. (Gk & Lat. pros.). అయిదు గణములు (పది అక్షరములు) గల పద్యము.

pentane, n. ప్రతికణములోను అయిదు carbon పరమాణువులుగల paraffin Hydrocarbon ద్రావణము.

Pentateuch, n. బైబిలు ప్రాత నిబంధనము లోని (O.T.) మొదటి అయిదు కాండలు, ఆదిపంచకము. **pentateuchAL** a.

pentathlon, n. (Gk ant.). అయిదు రకముల పోటీలతో కూడిన వ్యాయామ క్రీడల పందెము.

Pentecost, n. యూదుల పంట నూర్పుల పండుగ, Sinai ధర్మోపదేశ వార్షికోత్సవము; పెంతెకోస్టు ఉద్యమము. **pentecostAL** a.

penthouse, (arch.) **pentice**, n. చంచాపాళి, వసారా, తాటాకుటిము, చ ...పీది కుటీరము.

pentode, a. (Of wireless valves) అయిదు విద్యుద్గ్రములుగల.

|| **Pentonville**, n. లండనులో ఖైదీలకు ఒక్కొక్కరికి ప్రత్యేకమైన గదిగల ఒక చెరసాల.

pentstemon, n. రంగురంగు పూలు పూయు ఒక మొక్క.

penult, penultimate, aa. & nn. కట్టకడపటి దానికి పూర్వపుది; ఉపాంత్యమైన.

penumbr|a, n. మసకనీడ, ఉపచ్ఛాయ, సూర్య చంద్రాది గ్రహణసంబంధమైన లేనీడ, పెనం బ్రా. **~AL** a.

penurious, a. బీద, స్వల్పమైన, పిసినిగొట్టైన, లోభియైన. **~LY**[2] adv., **~NESS** n.

penury, n. పేదరికము, లేమి; తక్కువ, కరువు.

peon, n. ప్యూను; బంట్రోతు, జవాను, చప్రాసీ; (Span. Amer.) రోజు కూలీ; (Mex.) ఋణ గ్రస్తుడై జానిన అయినవాడు, వెట్టి (hist.).

peonage, n. బంట్రోతుతనము, చాకిరి, సేవ.

peony, n. గుండ్రని ఎరుపు లేదా తెలుపురంగుల పూలుపూయు మొక్క.

people, n., & v.t. 1. సంఘము, జాతి, తెగ, as *the English ~, English-speaking ~s*; ఒక స్థలమునందు నివసించువారు, ఒక తెగ లేదా సంఘమునకు చెందినవారు (*the ~ of the western counties were in revolt, the ~ here are furious*), ఒక రాజు పాలుబడిలోని వారు, ప్రజ, ప్రజలు (as pl.); CHOSEN, PECULIAR ~; తల్లిదండ్రులు లేదా బంధు వర్గము, as *his ~ are sure to hear of it*; సామాన్యజనులు, లోకులు (as pl.) *~ don't like to be kept waiting*; ఓటుహక్కుగల పౌర సముదాయము (as sing. or pl.). 2. v.t. ప్రజలతో నింపు; జనము నివసించు; (in p p., *a thickly ~d country*).

pep**, n (sl.). బలము, సారము, సత్తువ, చురుకు; *~ pill*, శక్తినిచ్చు మాట మాత్ర; *~ talk*, ఉద్బోధ.~pY**[2] a. (sl.), సారము గల.

peperino, n. ఇసుక, బొగ్గు కలిసి ఏర్పడిన పేలిక శిల లావా రాయి. [It.]

pepper[1], n. 1. మిరియము; *black ~*, నల్ల మిరియము; CAYENNE ~; (fig.) ఘాటైనది 2. *~-&-salt*, నలుపు, తెలుపు ఉన్నితో అల్లిన ఒకరకపు గుడ్డ; *~ box, ~-castor, ~-pot*, మిరియపుపొడి డబ్బి; *~mint*, పిప్పరమెంటు; (nickname) జమైకా దేశీయుడు.

pepper[2], v t మిరియపుపొడి చల్లు, మిరియాల పొడి చేర్చి తయారుచేయు, విరియజల్లు; శస్త్రాస్త్రములు ప్రయోగించు (lit. or fig.); కఠినముగా దండించు.

peppery, a. మిరియాల సంబంధమైన, మిరియాల పొడితో కూడిన; (fig.) కారముగల; మనస్సు నొప్పించెడి, చిరచిరలాడెడి.

pepsin, n. కాలకము, పాచకరసము, జఠరరసములోని పులిసిన పదార్థము, జీర్ణకారి, పెప్సిను.

peptic, a. & n. జీర్ణసంబంధమైన, జీర్ణకారియైన; *~ glands*, జఠరగ్రంథి; (n. pl. joc.) జీర్ణావయవములు.

pept|one, a. ఆహారజీర్ణప్రక్రియలో పెప్సిన్‌తో కలిసి మాంసకృత్తులు పొందు రూపము. **~oniZE**(3) v.t.

per, prep. ద్వారా, గుండా, వలన, కి, కు. 1. In L phrr. (usu. ital.); *~ annum*, వార్షికముగా; *~ capita*, తల ఒక్కింటికి; *~ mensem*, నెలకు; *~ saltum*, వెంటనే, ఒక్కసారిగా. 2. As E prep. ద్వారా, as *~ post* etc.: as *a shilling ~ man*, మనిషికి ఒక షిల్లింగుచొప్పున. [L]

per-, pref. *per* (prec.). 1. గుండా, అంతటను: (*~forate, ~vade*), పూర్తిగా, చాలా; (*~turb*), చెడుకు; (*~vert*). 2. (chem.). మిశ్రమములో మూలపదార్థ గరిష్ఠ పరిమితిని తెలుపునట్టిది, as *~chloride, ~oxide, ~iodic, ~manganic; ~chlorate, ~sulphate* etc.

peradventure, adv. & n. (arch. or joc.). 1. బహుశః; ఒకవేళ, దైవవశమున; (*If, lest, ~*), ఒకవేళ అది అట్లు జరిగినయెడల. 2. n. అనిశ్చయత, భ్రాంతి; *beyond, without, (all) ~* (doubt).

perai, piraya, n. ఒక మంచినీటి చేప.

perambul|ate, v.t. తిరుగు, పరిభ్రమించు, సంచరించు; దేశమంతటను తిరిగి తనిఖీచేయు; మండలముల చుట్టును తిరిగి వాని ఎల్లలు నిర్ణయించు. **~ATION** n., **~atoRY** a.

|| **perambulator**, n. బిడ్డలను త్రిప్పు త్రోపుడు బండి (colloq. abbr. *pram*).

percale, n. దట్టముగా నేసిన నూలువస్త్రము.

perceive, v.t. మనస్సుచేత తెలుసుకొను గ్రహించు, జ్ఞానేంద్రియములలో ఒకదానితో తెలిసికొను, కనుగొను.

pe.centage, n. శాతము; భాగము, as *only a small ~ of books are worth reading*.

percept, n. (philos.) గ్రాహ్యవిషయము; మానసికానుభూతి.

percept|ible, a. ఇంద్రియ గ్రాహ్యమైన, మనో గోచరమైన. **~iBILITY** n., **~ibLY**[2] adv.

percept|ion, n. గ్రహణము, గ్రహణశక్తి, (సత్యము, సౌందర్యము మొ. వాని) స్ఫురణము, స్ఫూర్తి; (philos.) ఇంద్రియ జ్ఞానము, (law) పన్ను మొ. వాని వసూలు. **~ionAL, ~IVE**, aa., **~iveLY**[2] adv., **~iveNESS, perceptivITY**, nn.

perch[1], n. ముళ్లవంటి పొలుసులుగల ఒకరకపు చేప.

perch[2], n. 1. పక్షి కూర్చుండుటకు పెట్టిన అడ్డకొయ్య, ఆధారము, as *bird takes its ~* (alights); (fig.) ఉన్నతమైన లేదా సురక్షితమైన ప్రాంతము; *hop the ~, knock* (person) *off his ~*, నాశనముచేయు; నాల్గు చక్రముల బండి నడిమికడ్డీ. 2. భూమి కొలబద్ద (5½ గజములు); *square ~*, 30¼ చ. గ.).

perch[3], v.i. & t. (పక్షి, కొమ్మ మొ. వాని మీద) వాలు, కూర్చుండు; (మనిషి) కుదుటపడు, కుదురుకొను; పెట్టుకొను, నెలకొల్పు; (esp. in p.p., *town ~ed on a hill*). **~ER**[1] n., కొమ్మలు మొ. వానిపై కూర్చుండుటకు అనువైన పాదములు గల పక్షి.

perchance, adv. (arch.). By chance, బహుశః, కావచ్చు.

percheron, n. ఫ్రాన్సుదేశములో perche మండలములో పుట్టిన ఒక మేలుజాతి గుర్రము. [F]

percipi|ent, a. & n. 1. గ్రహించెడి, స్ఫూర్తి గల. 2. n. (దూర శ్రవణాది అతీంద్రియ) జ్ఞానశక్తి కల వ్యక్తి, దైవజ్ఞుడు. ~ENCE n.

percol|ate, v.i. & t. వడియకట్టు, వడపోయు; ఇంకు (also fig.); సన్నని రంధ్రముల ద్వారా ఊరు, స్రవించు. ~ATION, ~atOR, nn.

percuss, v.t. (med.). రోగకారణము కను గొనుటకై వ్రేలితో లేక సాధనముతో మెల్లగా తట్టు, కొట్టు.

percussion, n. ఘనపదార్థముల పరస్పర ఘట్టన; (med.) వ్రేలితో మెల్లగా తట్టుట; (mus.) వ్రేళ్ళతో మ్రోగించుట (మద్దెల, పియానో మొ. వానిని); ~ *cap*, తుపాకి సీల. percussIVE a.

percutaneous, a. చర్మముద్వారా సెి వేర్పడి, చాగ్మిక మైన.

perdition, n. దైవశాపము, వినాశము, దుర్గతి.

perdu(e), a. (Mil.) దాగియుండెడి, నిగూఢ మైన (పదంగా), *lie* ~; దాగియున్న, hidden.

perdur|able, a. శాశ్వతమైన, నిత్యమైన; విచ్ఛిత్తిలేని, మన్నికగల. ~aBILITY n. abLY² adv.

pere, n. తండ్రి, (తండ్రికి కుమారునకు నామ సాదృశ్యమున్నప్పుడు తండ్రిపేరునకు చేర్పు పదము). [F]

peregrin|ate, v.i. (now joc). దేశాటనము చేయు, పయనించు. ~ATION, ~atOR, nn.

peregrin(e), a. & n. 1. (arch.). విదేశీయ మైన, పరదేశమునుండి దిగుమతి అయిన, అన్య దేశీయమైన. 2. ~ (*falcon*), వేటకు అత్యు త్తమమైన ఒక జాతి డేగ.

peremptor|y, a. తిరుగులేని, (law) ~*y mandamus*, అనుల్లంఘనీయమైన ఆదేశము, ~*y writ*, ప్రతివాది తప్పనిసరిగ కోర్టుకు హాజరై తీరవలెనని విధించు చీట్టు; ఖండితమైన, నిర్దిష్ట మైన; దాటరాని, ఆవశ్యకమైన; నియంతృత్వ ధోరణిగల, ఖచ్చితమైన. ~iLY² adv., ~iNESS n.

perennial, a. & n. 1. సార్వకాలికమైన, నిరం తరమైన, ఎడతెగక పారెడి (ఏరు); శాశ్వతమై ఉండెడి; (of plant) చాలకాలము జీవించెడి. (cf. ANNUAL). 2. n. ~ plant, చాల కాలము జీవించెడి మొక్క. ~perenniallTY n., ~LY² adv.

perfect¹, a. & n. 1. సమగ్రమైన, లోపరహిత మైన; నిర్దుష్టమైన; తుణ్ణముగా చదివిన (పాఠము మొ.); సంపూర్ణ కౌశలము సాధిం చిన; ఖచ్చితమైన, సంపూర్ణమైన, ~ *circle*; పూర్తిగా అపరిచితుడు, as *a* ~ *stranger*; (gram., of tense) అద్యతన భూతకాలీనమైన. 2. n. ~ tense, అద్యతన భూతకాలము. ~LY² adv., బాగుగా, పూర్తిగా, ~NESS n.

perfect², v.t. పూర్తిచేయు; సంపూర్ణత కలుగ జేయు; మెరుగు పరచు, సంస్కరించు. ~iBILITY n., perfectiBLE a.

perfection, n. పరిపూర్ణత; పరిపక్వత; దోష రాహిత్యము; పోలికలో ఉత్కృష్టత; ఉత్త మోత్తమ వ్యక్తి, వస్తువు; పరాకాష్ఠ, ఉత్కృ ష్టాదర్శము; (w. pl.) కౌశలము, ప్రవీణత, సిద్ధి.

perfection|ist, n. పరిపూర్ణతావాది; మత విషయమున లేక నైతిక ప్రవర్తనమున పరి పూర్ణత సాధింపవచ్చుననే సిద్ధాంతము కల వాడు; తన పనిలో పూర్ణత్వమును లక్షించు వాడు పూర్ణకర్తవ్యతావాది (freq. derog.); *P~ist*, ఒక కమ్యూనిస్టిక్ వర్గ సభ్యుడు. ~ISM n.

perfervid, a. తీవ్రోత్సాహముగల, ప్రచండ మైన, very fervid.

perfidy, n. విశ్వాసఘాతుకత్వము, నమ్మక ద్రోహము, వంచన, కృతఘ్నత. perfidiOUS a., perfidiousLY² adv., perfidiousNESS n.

perfoliate, a. (bot.). ఆకుద్వారా కాడ పోవు నట్లు అగపడు, కాడచుట్టును ఆకు వ్యాపించి యున్నట్లు కనబడెడి.

perfor|ate, v.t. & i. బెజ్జములుచేయు; వరు సగా రంధ్రములువేయు; వ్యాపించు; (intr.) చొచ్చు. ~ATION, ~atOR, nn., ~atIVE a.

perforce, adv. & n. అవసరముగా, అవ శ్యము; (n., rare) తప్పనిసరి, as *of, by,* ~.

perform, v.t. & i. ఆజ్ఞను పాలించు; చేయు, నిర్వహించు; ఆడు, (సంగీతము) పాడు; (intr.) నటించు, ప్రదర్శించు; జంతువులను ఆడించు. ~ING² a., ~ABLE a. ~ER¹ n.

performence, n. (ఆజ్ఞ మొ. వాని) నిర్వ హణము; ఆచరణము; నృత్య సంగీతాది కళా ప్రదర్శనము, *the afternoon* ~.

perfume¹, n. సుగంధము; పరిమళము; సువా సన; అత్తరు మొ. పరిమళద్రవ్యము, సెంటు. ~LESS a.

perfume², v.t. పరిమళింపజేయు, సువాసనతో నింపు, (esp. in p.p.).

perfum|er, n. సుగంధ ద్రవ్యములను చేయు వాడు, అమ్మువాడు. ~ERY(1,2,3) n.

perfunctor|y, a. విధిగా పనిచేసెడి, కృతక మైన, యాంత్రికమైన; as *a* ~*y inspection, inquirer, in a* ~*y manner*, నామమాత్రపు తనిఖీ, పైపై విచారణకర్త, యాంత్రికమైన పద్ధతిలో. ~iLY² adv., ~iNESS n.

perfuse, v.t. (నీరు మొ. వానిని) చల్లు; పోయు; (కాంతిని) ప్రసరింపజేయు, వ్యాపింప జేయు. perfusION n., perfusIVE a.

pergameneous, a. చర్మపత్రసంబంధమైన.

pergola, n. పొదరిల్లు, లతామండపము: నికుంజ పథము, ఆర్చిలపై అల్లించిన పూతీగల క్రిందిగల దారి. [It.]

pergunnah, -gana, n. భారతదేశమునందలి ప్రాంతీయ విభాగము, పరగణా. [Pers.]

perhaps, (colloq. praps), adv. బహుశః, ఒకవేళ.

peri, n. (Pers. myth.). (పర్షియన్ పురాణ ములననుసరించి) దేవకన్య, దేవత; సుందర వ్యక్తి. [Pers.]

peri-, pref. = Gk *peri* పరితః–, పరి–, గుండ్రని–, as: *perianth*, పరిపత్రము; ~*carditis* n., గుండెచుట్టునుండు మాంసపు పొర వాచుటవలన వచ్చు జబ్బు; ~*cardium*, గుండెసంచి; ~*cardiac*, ~*cardial* aa.; *pericarp*, బీజకోశము, విత్తనము పైపొర; ~*chondrium*, మృదులాస్థి ఇతరత్ర ఉండు cartilages చుట్టు ఉండెడి పొర; ~*clinal*, (geol.), శిఖనుండి అన్నివైపుల ఏట వాలుగ క్రిందికిదిగెడి; ~*gynous*, పూవు నడుమగల అండకోశమునకు చుట్టు ఉండెడి (కేసరములు); ~*osteum*, ఎముకల చుట్టు ఉండు పొర, ~*osteal* a., ~*ost*ITIS n.; ~*pteral*, ఏకశ్రేణి స్తంభాలతో అలంకరించ బడిన (గుడి); ~*typhlitis*, caecum చుట్టును గల ఒక భాగమునకు కలుగు వాపు, e.g. appendicitis.

periapt, n. రక్ష, తాయెత్తు. [F]

periclase, n. Vesuvius పర్వత ప్రాంతమున దొరుకు (magnesia మరియు protoxide of iron కలిసిన) ఒక మిశ్రమ ఖనిజము.

pericope, n. వ్యాసమునందలి భాగము, పేరా; చర్చిలో ప్రార్థన సమయమున చదివెడి బైబిలు భాగము.

pericranium, n. కపాలమును ఆవరించియున్న పొర; (joc.) కపాలము, మెదడు, బుద్ధి.

peridot, n. (Jeweller's name for) ఒకజాతి రత్నాలను అమ్మె వ్యాపారి పేరు.

perigee, n. (చంద్ర)గ్రహ మార్గములో భూమికి అత్యంత దగ్గరగా ఉండు బిందువు. (cf. APOGEE). perigeAN a.

perihelion, n. గ్రహపథమందు సూర్యునికి అత్యంత సమీపబిందువు. (cf. APHELION).

peril, n., & v.t. 1. ఆపద, అపాయము, గండము; *in* ~ *of* one's *life,* ప్రాణాపాయస్థితిలో; *you do it at your* ~, అపాయమునకు సిద్ధపడి చేయుము; *keep off at your* ~, అపాయము తప్పవలెనన్న ఆపని జోలికి పోకుము. 2. v.t. ఆపదపాలుచేయు, విపత్కరస్థితిలో పెట్టు. ~OUS a., ~ousLY[2] adv., ~ousNESS n.

perimeter, n. పరిధి, చుట్టుకొలత, కైవారము; అట్టిదాని పొడవు; శిబిరము లేదా కోట యొక్క వెలుపలి ఎల్ల; దృష్టి క్షేత్రమును కొలుచు యంత్రము, పెరిమీటరు.

perine|um, n. (anat). గుదస్థానమునకు, వృషణములకు లేదా స్త్రీ మర్మస్థానమునకు మధ్యభాగము. ~AL a.

period, n. & a. 1. ఆవృత్తి; గ్రహపరిభ్రమణ కాలము, పీరీడు. 2. రోగావధి; (usu. pl.) ఋతుకాలము. 3. చరిత్ర, జీవితము మొ వానిలో యుగము, దశ; *of the* ~, ఈకాలపు. 4. పూర్తి వాక్యము; (pl.) ఆడంబరమైన లేదా అలంకార యుక్తమైన భాష. 5. వాక్యము చివర విరామము, విరామచిహ్నము, full stop (.); *put a* ~ *to,* ముగించు 6. కొన్ని అంకెల సమూహము. 7. adj. ఒక కాలమునకు చెందిన.

periodic, a. ఒక ఆవృత్తికి సంబంధించిన, as ~ *motion*; పునః పునఃవచ్చెడి. periodicITY n.; ~ *table* (chem.), పరమాణుసంఖ్య అనుసరించిన మూలపదార్థముల విభాగపట్టిక, పీరీడుల రూపములో ప్రకటించిన.

periodical, a. & n. 1. = prec. (not in last sense). 2. నియమితకాలములో వచ్చెడి పత్రిక, మాసపత్రిక మొ. వి. ~LY[2] adv.

peripatet|ic, a. & n. 1. (*P~ic*). Aristotle కు సంబంధించిన, Aristotle అనుయాయి. 2. స్వకార్యార్థము లేదా వ్యాపారార్థము ఊరూరు తిరిగెడి(వాడు). ~ICALLY adv. 3. n. (chiefly joc.). ఊరూరు తిరిగి వ్యాపారము చేయువాడు. ~icISM(2, 3) n.

peripeteia, -tia, n. నాటకకథలోగాని జీవితములోగాని కలుగు ఆకస్మికపరిణామము [Gk]

peripher|y, n. పరిధి, చుట్టుగీత; పరిసరము; బాహ్యసీమ లేదా ఉపరితలము. ~AL a., ~alLY[2] adv.

periphras|is, n. (pl. ~*es*). డొంకతిరుగుడు మాటలు, సాగదీసి చెప్పుట; వక్రోక్తి. periphrastIC a., periphrastICALLY adv.

perique, n. Louisiana లో పండెడి శ్రేష్ఠమైన పొగాకు.

periscope, n. కందకములోగాని జలాంతర్గామిలోగాని ఉండువారు పైనున్న వస్తువులను చూచుటకు అనువైన గొట్టపుటద్దము, పరివీక్షణ యంత్రము. ఒకరకమైన ఫోటోగ్లాసు. పెరిస్కోపు. periscopIC a.

perish, v.i. & t. నశించు, ప్రాణములు కోల్పోవు, అకాలముగ ముగియు; (usu. in pass.) పాడుచేయు, *the heat had* ~*ed all vegetation*; ~ingLY[2] adv.; *we were* ~*ed with cold, hunger,* etc.; ‖ ~ER[1] n. (sl.) పీడించు వ్యక్తి; ~ING[2] a. (sl.), పశుప్రాయమైన, క్రూరమైన.

perishable, a. & n. 1. నశ్వరమైన; శీఘ్రముగా చెడిపోయెడి. 2. n. pl. అట్లు చెడిపోయెడి సరకులు, వస్తువులు. ~NESS n.

perispomenon, (pl. -*ena*), a. & n. (Gk gram.). అంతిమాక్షరముపై ఊనికగల (పదము).

perisso- in comb. = (Gk *perissos*) సరిలేని, బేసి: ~*dactylate* (zool.), ఒక్కొక్క పాదమున బేసిసంఖ్య వ్రేళ్ళుగల.

pēristalith, n. (archaeol.). గోరీ లేదా సమాధి చుట్టు నాటబడిన రాళ్ళవరుస.

peristal|tic, a. (physiol.). అన్నవాహికలో పదార్థములు దిగుటకు తోడ్పడు కండర చలనములకు సంబంధించిన, క్రమాకుంచకమైన. ~sis n., ~tICALLY adv.

peristyle, n. ఆలయము, కోర్టు మొ. వాని చుట్టు నిల్పిన స్తంభశ్రేణి; అట్టి స్తంభశ్రేణిచే పరివృతమైన స్థలము. [F]

periton|eum, -n|aeum, n. (anat.). ఉదర కుహర కుడ్యమునకు అంటియుండు సన్నని పొర, వప. ~eAL a., ~ITIS n.

periwig, n. Wig, విగ్గు, కృత్రిమ కేశపాశము. ~gED[2] a.

periwinkle[1], n. ఒకవిధమైన లేత నీలిరంగు పూలమొక్క.

periwinkle[2], n. (ఆహారపదార్థముగ ఉపయోగింపబడిన) ఒకజాతి నత్త.

perjur|e, v. refl. ~*e* one*self,* అసత్య ప్రమాణముచేయు, ప్రమాణముచేసి అసత్యము చెప్పు, కూటసాక్ష్య దోషముగల; (p.p.) guilty of perjury. ~ER[1] n.

perjury, n. అసత్య వాఙ్మూలము; సత్యమని ప్రమాణముచేసి అసత్యము చెప్పుట; ప్రమాణభంగము. perjuriOUS a., perjuriousLY[2] adv.

perk[1], v.i. & t., & a. (Also ~ *up*) ముందుకు నిగుడు, తల ఎగురవేయు; (trans.) పెంపొందు, ధైర్యముగా నిలుచు, దర్పముచూపు; (adj., rare) మంట నగ్గించుకొనెడి.

perk[2], n. (sl.) (Usu. pl.). జీతమునుమించిన ఇనాము, perquisite. [abbr.]

perk|y, a. అహంభావముగల, ఆత్మవిశ్వాసముగల. ~iLY[2] adv., ~iNESS n.

perlite, n. పింగాణి గోలీలవలె నుండు రాయి.

perm, n. (colloq.). అలలుగా దువ్విన జుట్టులోని ఒక అల; permutation. [abbr.]

permalloy, n. ఇనుము, నత్తు కలిసిన ఒక మిశ్రమలోహము.

permanent, a. చిరకాలము ఉండగల, స్థిరమైన, శాశ్వతమైన (cf. TEMPORARY); ~ *set,* పండికకు నిలిచిన లోహపు స్థితి; ~ *wave,* శిరోజములకు కృత్రిమముగా కల్పింపబడిన అలవంటి వంపు. permanENCE, permanENCY, nn., ~LY[2] adv.

permanganate, n. (chem.). permanganic ఆమ్ల లవణము; *potassium* ~, ~ *of potash,* క్రిమిసంహారకముగా వాడు ఒక లవణము.

permanganic, a. (chem.). ~ *acid,* మాంగనీసునుండి తయారైన ఒక ఆమ్లము.

perme|ate, v.t. & i. చొచ్చుకొనిపోవు, వ్యాపించు, కరిగిపోవు; అంతటను ప్రసరించు. ~aBILITY, ~ANCE, ~ATION, nn., ~aBLE, ~ANT, aa.

Permian, a. ఎర్ర ఇసుకరాయి, సున్నపురాయి కల పొరలకు చెందిన. [*Perm,* E. Russian province]

permissib|le, a. అంగీకరింపదగిన, అనుమతింపదగిన. ~LY[2] adv.

permission, n. అనుమతి, అనుజ్ఞ.

permissive, a. అనుజ్ఞ యిచ్చెడు, అనుమతి ఒసగెడు; ~ *legislation,* శాసనము. ~LY[2] adv., ~NESS n.

permit[1], v.t. & i. అనుమతించు, as ~ *me to remark*; అంగీకరించు, *appeals are ~ted,* అవకాశమిచ్చు; *weather ~ting*; (intr.) (మార్పు మొ.) సమ్మతించు, ఒప్పుకొను.

permit[2], n. అనుమతి; అనుమతిపత్రము; పర్మిట్టు.

permutation, n. (Math.) వరుసలో వచ్చు మార్పు, ప్రస్తారము; (rare) పరివర్తనము, మార్పు.

permute, v.t. వ్యత్యయముచేయు, వరుసల మార్పు, వినిమయముచేయు, ఒకదానికి మరియొకటి బదలాయించు.

pern, n. HONEY-buzzard, ఒకజాతి డేగ.

pernicious, a. ఉపద్రవకరమైన, హానికరమైన, ప్రాణాపాయకరమైన; ~ *anaemia,* రక్తహీనత, పాండువు. ~LY[2] adv., ~NESS n.

pernickety, a. (colloq.). మిక్కిలి సున్నితమైన; జాగ్రత్తతో వ్యవహరించవలసిన.

pernoctation, n. రాత్రి గడపుట; (eccl.) జాగారము, జాగరణ.

peror|ate, v.i. (ఉపన్యాసమును) సంగ్రహించి ముగించు. ~ATION n.; దీర్ఘముగా ప్రసంగించు.

peroxide, n., & v.t. 1. (Chem.) ప్రాణవాయువు హెచ్చుగాగల ఒక యౌగికము; (pop.) = ~ *of hydrozen,* క్రిమిసంహారకను, శిరోజములశుభ్రకారిగనువాడు ఒక ద్రవ్యము. 2. v.t. దీనితో శిరోజములను శుభ్రముచేయు.

perpend[1], v.t. (arch.). ఆలోచించు, బాగుగా పరిశీలించు.

perpend[2], n. Var. of PARPEN.

perpendicular, a. & n. 1. దిక్చక్రతలమునకు లంబముగానున్న; (loosely, ఆరోహణము మొ. వానిని గురించి) చాల నిడుపు; నిలువుగానున్న; తిన్నగా పైకిలేచిన; (joc.) నిలువబడియున్న; (geom.) (నిర్దిష్టమైన రేఖ, సమతలము, ఉపరితలము మొదలైనవానికి) లంబముగానున్న; ~STYLE, ఇంగ్లండులో క్రీ. శ. 1350 - 1800 మధ్య ముఖ్యముగా మతసంబంధమైన కట్టడములకు సంబంధించి వ్యాప్తిలోఉన్న భవననిర్మాణ శైలి. 2. n. లంబరేఖను చూపుటకు వాడు plumb-rule అను పరికరము, అందులకు వాడు మరియేదైన పరికరము; (pl.) ఓడకు రూపకల్పన చేయునప్పుడును, దాని సామర్థ్యపు హెచ్చును నిర్ణయించునప్పుడును వాడు రెండు దత్తాంశరేఖలు (*between ~s,* అట్టి రేఖల నడుమ); ~ line, లంబరేఖ; *the ~,* లంబ రేఖ లేదా దిక్కు (*is out of ~* or *the ~,* ఉత్థాన పతనములలో సరళముగాలేని); || (sl.) అతిథులు నిలిచియుండి ఆరగించు భోజనము మొదలైనవి. ~ITY n., ~LY[2] adv.

perpetr|ate, v.t. దారుణమైనదని పరిగణించు (నేరము, తప్పు, శ్లేష మొ.) ఆచరించు. ~ATION, ~atOR, nn.

perpetual, a. నిత్యము, శాశ్వతము; బ్రతికినంత కాలము ఉండెడి; కలకాలము గాని, అనిశ్చితవ్యవధివరకుగాని వర్తించెడి, చెల్లుబడియగునట్టి; ~ *motion,* శాశ్వతచలనము (అరిగిపోవుటచేతనో, లేదా బాహ్యశక్తి ఏదైన అడ్డుపడుటచేతనో తప్ప, శాశ్వతముగా నడచుచుండవలసిన యంత్రమును గూర్చి); నిరంతరాయము; (colloq.) తరచు, తిరిగి తిరిగి సంభవించు, as *this ~ nagging,* ఈ ఆగని సణుగుడు; ~ *calendar,* శాశ్వతముగ కాని చాలకాలముకాని ఉపయోగించుటకు వీలైన తేదీలు చూపు పట్టిక; ~ *curate* (hist.), ఇప్పుడు VICAR అను పేరుతో వ్యవహరింపబడుచున్న క్రైస్తవమతోద్యోగి. ~LY[2] adv.

perpetu|ate, v.t. శాశ్వతముగ ఉండునట్లు చేయు; విస్మృతినుండి, లేదా నిర్లక్ష్యతనుండి కాపాడి నిలబెట్టు. ~ANCE, ~ATION, ~atOR, nn.

perpetuity, n. శాశ్వతత్వము, నిరంతరత్వము; *in, to, for ~,* కలకాలము, ఎల్లప్పటికి; శాశ్వతాధికారభోగము, శాశ్వతస్థితి; శాశ్వత వర్షాశనము.

perplex, v.t. (వ్యక్తిని, లేదా అతని మనస్సును) కలవరపెట్టు, సందేహముకలుగునట్లు చేయు; (విషయమును) క్లిష్టముచేయు సందిగ్ధము చేయు; చిక్కులో తగిలించు, ఒకదానితో నొకటి కలిపి అల్లు (esp. in p.p.). ~edLY[2], ~ingLY[2], advv.

perplexity. n. జటిలత, సందిగ్ధత; ఈ స్థితిని కలిగించునది; చిక్కుపడిన స్థితి.

perquisite, n. (sl. abbr. *perk*). ఆనుషంగిక లాభము, || (law) మిరాసి భూమియున్న భూస్వామికి మామూలుగావచ్చు రాబడిగాక పైనవచ్చు లాభము; ముఖ్యోద్దేశము తీరిన తరువాత వస్తువుపై శాబేదారు లేదా నౌకరుకు గల సాంప్రదాయకమైన హక్కు; సాంప్రదాయక పారితోషికము.

perron, n. చర్చి లేదా మరియేదైన పెద్ద భవనపు ద్వారము ముందు మెట్లెక్కి చేరవలసిన తిన్నె.

perry, n. అత్తి (pear) పండ్ల రసముతోచేసిన మద్యము.

perse, a. & n (arch.). నీలవర్ణము కలిసిన బూడిదరంగు.

persec|ute, v.t. (ఆమోదయోగ్యముకాని అభిప్రాయము కలిగియుండు వ్యక్తిని ముఖ్యముగ) పగబట్టి హింసించు; పీడించు, బాధించు; (వ్యక్తిని ప్రశ్నలు మొ. వానితో) వేధించు. ~utION, n., (~*ution mania,* తాను వేధింపబడుచున్నానన్న వెర్రిభ్రాంతి). ~utOR n.

persever|ance, n. లక్ష్యసాధనకై ఏకదీక్ష, ఏమాత్రము వీడని పట్టుదల, ~ANT, a. (rare); (theol.) అవిచ్ఛిన్న దైవానుగ్రహానుభూతి.

persever|e, v.i. పట్టుదలతోనుండు, కార్యసాధనలో పట్టువిడవకుండు. ~ingLY[2] adv.

Persian, a. & n. పర్షియాకుచెందిన (పౌరుడు, భాష), as ~ *carpet,* పర్షియాదేశపు తివాసీ; ~ *cat,* పొడుగైన పట్టువంటి వెండ్రుకలు, ఒత్తుగానుండు తోకగల పర్షియా దేశపు పిల్లి.

persiennes, n. pl. తెరిచగానుండి, అడ్డముగా అమర్చిన కొయ్య బద్దెలతో బయట బిగించిన కిటికీ తలుపులు. [F]

persiflage, n. ఎగతాళి, చతురోక్తి. [F]

persimmon, n. పసుపు వన్నెతోనుండి, మంచు వల్ల మెత్తనగుటచే తీయబడునట్టి అమెరికా దేశపు ఖర్జూరజాతి పండు.

persist, v.i. ముఖ్యముగా కూడదని వాదించినను వినక (అభిప్రాయములోనో, పనిలోనో, పనిచేయుచున్న తీరులోనో) దృఢముగాగాని, మూర్ఖముగాగాని తన పట్టుదల సాగించు; (సంస్థలు, ఆచారములు మొ.) ఉనికి కొనసాగు, అంతరించక నిలిచియుండు. ~ENCE, ~ENCY, nn., ~ENT a. (esp. in zool. & bot., కొమ్ములు, వెండ్రుకలు, ఆకులు మొ. వానిని గూర్చి) స్థిరమైన, శాశ్వతమైన (opp. DECIDUOUS), ~entLY[2] adv.

person, n. 1. వ్యక్తి, మనుష్యుడు; *who is this ~?* అను ప్రయోగములో ఈ పదము న్యూనతాసూచకము; *young ~,* యువకుడు లేదా (తరచుగా) యువతి; సజీవ

మానవశరీరము, ఉదా: *he had a fine* ~, అతనికి అంగసౌష్ఠవముగల రూపముండెను; *attracted by her fortune not her* ~, ఆమె రూపముచేగాక ఐశ్వర్యముచే ఆకర్షితుడై; *acting, appearing, in his own* ~ or *in* ~, తానే స్వయముగా చేయు, పోలుగు; *found a friend in (the* ~ *of) his landlord*, ఇంటి యజమాని (లేదా భూస్వామి) అతనికి మిత్రునిగా వ్యవహరించెను; (law) మానవుడు, గుర్తింపబడిన హక్కులు, విధులుగల; (*natural* ~, వ్యక్తి) లేదా (*artificial* ~, కొందరు వ్యక్తులు కలిసి ఏర్పడిన సంస్థ); నాటకము లేదా కథలో పాత్ర. 2. *The three* ~*s*, క్రైస్తవమతములో దేవుడు, దేవుని కుమారుడు, పరిశుద్ధాత్మ అను మూడు రూపములుగల ఈశ్వర స్వరూపము. 3. (gram.). పురుష; (*first* ~, ఉత్తమ పురుష); (*second* ~, మధ్యమ పురుష); (*third* ~, ప్రథమ పురుష). 4. (zool.). సంకీర్ణమైన లేదా ఉపనివేశకమైన సజీవ పదార్థములోని ప్రత్యేక జీవి.

persona, n. వ్యక్తి. ఉదా: ~ *grata*, ఇష్టుడు, ఆమోదయోగ్యుడు; ~ *non grata*, నమ్మతముకాని వ్యక్తి, తన కిష్టములేనివాడు.

personable, a. అందమైన, సొగసుగానున్న.

personage, n. హోదా లేక ప్రాముఖ్యముగల వ్యక్తి; వ్యక్తి; నాటకము మొ. వానిలో పాత్ర.

personal, a. & n. 1. సొంత, వ్యక్తిగత, స్వకీయ, ఉదా: *to suit his* ~ *convenience*, వ్యక్తిగతముగా తనకు సదుపాయముగా నుండుటకు; *this is* ~ *to myself*, ఇది కేవలము నా వ్యక్తిగతము; స్వయముగా చేసినది, ఉదా: ~ *service*, స్వయముగా చేయు సేవ; ~ *acquaintance*, వ్యక్తిగత పరిచయము, ~ *interview*, ముఖాముఖ సంభాషణ; ఒక వ్యక్తి నుద్దేశించి(ముఖ్యముగా వ్యతిరేకముగా) చేయు, ఉదా: ~ *abuse*, వ్యక్తిగతదూషణ; ~ *remarks*, వ్యక్తిని గూర్చి ఆడు మాటలు; ~ (also AGONY) *column*, వార్తాపత్రికలలో వ్యక్తిగతమైన చిన్న ప్రకటనలకు కేటాయింపబడిన భాగము; వ్యక్తిగత విమర్శచేయు, అట్టి విమర్శచేయు స్వభావముగల, ఉదా: *do not let us become* ~, మనము వ్యక్తిగత విమర్శకు దిగవద్దు; (law) ~ *property, estate*, చరాస్తి, భూమియును, భూమిలో తన వారసునకు సంక్రమించు హక్కు భుక్తములను తప్ప మిగిలిన ఆస్తి, (cf. REAL). (gram.) పురుష వాచక, esp. ~ *pronouns*, పురుషవాచక సర్వనామములు. 2. n. (usu. pl.) *ప్రత్యేకముగా ఒక వ్యక్తి లేదా వ్యక్తులను గూర్చి వార్తాపత్రికలలో అచ్చగు సంగ్రహించిన.

personalit|y, n. వ్యక్తిత్వము; వ్యక్తిగతమైన అస్తిత్వము; పృథక్త్వము; వ్యక్తి; ఒక వ్యక్తిని గూర్చి ఉద్దేశించుట; (usu. pl.) అట్టి వ్యక్తిగత విమర్శలు; (rare) = PERSONALTY; *multiple* ~*y* (psych.) చుంచుటకు ఒకే వ్యక్తిలో స్పష్టముగను ఒకదాని వెనుక ఒకటిగను రెండుగాని, అంతకు మించిగాని వ్యక్తిత్వముల ఉనికి; ~*y cult*, ఒక వ్యక్తిని అత్యధికముగా పొగడుట.

personaliz|e, -is|e, v.t. వ్యక్తిస్వభావము నారోపించు, వ్యక్తిత్వారోపణచేయు. ~ATION. n.

personally, adv. స్వయముగ, as *he conducted them* ~, అతడు వారిని స్వయముగ వెంటనుండి తీసికొనిపోయెను; తనకు సంబంధించినంతవరకు, as ~ *I see no objection*, నాకు సంబంధించినంతవరకు అభ్యంతర మేమియు లేదు.

personalty, n. వ్యక్తిగతమైన ఆస్తి.

personate[1], a. (bot.). Snapdragon వంటి మొక్కల పువ్వులలో పెదవులను పోలిన మూతగల.

person|ate[2], v.t. పాత్ర నభినయించు (నాటకములో పాత్ర, also fig.); ముఖ్యముగా మోసగించుటకై ఒక వ్యక్తిగా నటించు. ~ATION, ~atOR, nn.

personification, n. వ్యక్తిత్వారోపణము. వ్యక్తిని లేదా పదార్థమును (ఏదైన గుణము మొ. వాని) మూర్తీభావముగాగాని గమనార్హమైన లక్ష్యముగాగాని పరిగణించు.

personify, v.t. మానవధర్మము నారోపించు, (ఏదైన లక్షణమును) మానవాకృతిగల చిత్రమును సంకేతముగాచేసి చూపు; (ఒక లక్షణమును) తన వ్యక్తిలో కలిగియుండు, ఉదాహరణాత్మకముగా విశదముచేయు (esp. in p.p.).

personnel, n. ఏదైన ప్రభుత్వోద్యోగములో గాని, కర్మాగారములోగాని, కార్యాలయములో గాని పనిచేయు ఉద్యోగుల సముదాయము, సిబ్బంది (opp. MATERIEL). [F]

perspective, n. & a. 1. ఒక చోటునుండి చూచినప్పుడు ఘనపరిమాణముగల వస్తువుల పరిమాణము, నడిమి దూరము సహజముగ కనిపించునట్లు సమతలముపై చిత్రించు కళ, దూరానుగత చిత్రణము; అట్లు వ్రాసిన చిత్రము; స్థితి, దూరము మొ. వానికి సంబంధించి దృశ్యమానవస్తువుల నడుమ కనిపించు సంబంధము; *linear* ~ (వస్తువుల దృశ్యమాన రూపము, పరిమాణము, స్థితికి సంబంధించిన); (fig.) ఒక వస్తువుయొక్క భాగముల నడిమి సంబంధమును మనస్సు చూచు విధము, దృశ్యము, దృగ్గోచరప్రదేశము (lit. & fig.); *in* ~, దూరానుగత చిత్రణ సూత్రముల ననుసరించి చిత్రించిన. 2. adj. దూరానుగత చిత్రణ సంబంధమైన, అట్లున్న ~LY[2] adv.

perspex, n. గాజుకంటె చాల తేలికగానుండి, విమానములు మొ. వానిలో పారదర్శక భాగములకు వాడునట్టి విటలువారని గట్టి plastic పదార్థము. [P]

perspicacious, a. కుశాగ్రబుద్ధిగాని తీక్ష్ణదృష్టిగాని కలిగియుండు. ~LY[2] adv., perspicaCITY n.

perspicuous, a. సులభగ్రాహ్యము, స్పష్టముగ వ్యక్తముచేయబడిన; (of person) స్పష్టముగా భావప్రకటనచేయు. perspicuITY, ~NESS, nn., ~LY[2] adv.

perspirable, a. చెమటపట్టనిచ్చునట్టి; చెమటలో బయటకు త్రోసివేయుటకు వీలైన.

perspiration, n. చెమర్చుట, చెమట. perspiratORY a.

perspire, v.i. & t. చెమర్చు; (trans.) సన్నని రంధ్రములద్వారా ఆవిరి లేదా చెమ్మ రూపములో (ద్రవపదార్థమును) వెలికిత్రోయు.

persuad|e, v.t. (ఒక వ్యక్తిని, లేదా తనను ఇది ఇట్టిదని) నచ్చచెప్పు; (ఒక వ్యక్తిని ఏదైన పనికి) ఒప్పించు; (p.p.) (దేనినిగూర్చియైన) నమ్మిక కుదిరిన. ~ABLE a., ~ER[1] n., persuasIBLE a., persuasiBILITY n.

persuasion, n. ఒప్పించుట; ఒప్పించగల నేర్పు, దృఢవిశ్వాసము, as *it is my private* ~ *that he is mad*, అతడు పిచ్చివాడని నా అంతరంగిక విశ్వాసము; ధార్మికవిశ్వాసము; అట్టి విశ్వాసముగల మతశాఖ, as *he is of the Roman Catholic* ~, అతడు Roman Catholic మతశాఖకుచెందినవాడు; (joc.) జాతి, తెగ, రకము, as *a man of the Jewish* ~,

అతడు యాదుగాతీయుడు; *no one of the male ~ was there*, అక్కడ మగవాడెవ్వడును లేకుండెను.

persuasive, a. & n. ఒప్పించు శక్తిగల, తన వైపునకు మరల్చుకొనగల; (n.) ఉద్దేశ్యము, ప్రలోభనము. ~LY² adv., ~NESS n.

pert, a. మాటలాడుటలోగాని, ప్రవర్తనలోగాని దుడుకుగా, పొగరుబోతుగానుండు. ~LY² adv., ~NESS n.

pertain, v.i. ఒకభాగముగా గాని, అనుబంధముగా గాని ఆనుషంగికముగా గాని (ఒకదానికి) చెందియుండు; (ఒకదానికి) తగియుండు; సంబంధించియుండు.

pertinacious, a. మొండి పట్టుదల గల, పట్టు విడువని, మూర్ఖపు పట్టుగల. ~LY² adv., ~NESS, pertinacITY, nn.

pertin|ent, a. & n. (చేతనున్న అంశము మొ. వానికి) సంబంధించిన, సంగతమైన, యుక్తమైన; ప్రస్తుత విషయమునకు చాలినంత; || (n. usu. pl.) ఉపకరణములు. ~ENCE, ENCY, nn., ~entLY² adv.

perturb, v.t. (భౌతికముగా) చిందరవందర చేయు; మానసికముగా సంచలింపజేయు, కలవరపెట్టు. **perturbATION**, n., ~atIVE a.

peruke, n. రోమములతో చేసిన కుళ్ళాయి, wig. [F]

peruse, v.t. పూర్తిగాగాని, శ్రద్ధతోగాని చదువు; పఠించు; (fig.) (వ్యక్తి ముఖము మొ.) శ్రద్ధగా పరిశీలించు. **peruSAL** n.

peruvian, a. & n. 1. Peru దేశమునకు సంబంధించిన; ~ *bark*, CINCHONA చెట్టు బెరడు. 2. Peru దేశస్థుడు.

pervade, v.t. వ్యాపించు, రంధ్రములద్వారా లోపలికి చొచ్చు, పూర్తిగనిండు (తరచుగా ప్రభావములు మొ. వానినిగూర్చి ఆలంకారికముగ). **pervasION, pervasiveNESS**, nn., **pervasIVE** a., **pervasiveLY²** adv.

perverse, a. విడువకుండ తప్పుచేసెడి; కావలసినదానికంటె లేదా న్యాయసమ్మతమైనదానికంటె భిన్నమైనట్టి; కుటిలమైన; కొరకొరలాడు; వక్రబుద్ధిగల, దుశ్శీలమైన; (తీర్పును గూర్చి) సాక్ష్యపు బలమునకు లేదా న్యాయాధికారి సూచనకు వ్యతిరేకమైన. ~LY² adv., ~NESS, **perversITY**, nn.

pervert¹, v.t. (దేనినైన) సక్రమమైన ఉపయోగమునుండి ప్రక్కకు మరల్చు, పెడదారిపట్టించు; (మాటలు మొదలైనవానిని) తప్పుగా అన్వయించు, అపార్థము వచ్చునట్లు వాడు; (వ్యక్తిని, మనస్సును) సరియైన అభిప్రాయమునుండి, లేదా సత్ప్రవర్తననుండి, లేదా ముఖ్యముగా ధార్మిక విశ్వాసమునుండి తప్పుదారి పట్టించు. **perverSION** n., **perversIVE** a.

pervert², n. వక్రబుద్ధిగలవాడు, స్వధర్మభ్రష్టుడు; (psych.) స్త్రీపురుష లైంగిక సంబంధములో అసహ్యముగ ప్రవర్తించువాడు.

pervious, a. ప్రవేశమునకు వీలిచ్చు, దారినిచ్చు; (fig.) (హేతువాదముతో నచ్చజెప్పుట మొ. వానికి) అనుకూలముగానుండు. ~NESS n.

peseta, n. Spain దేశపు వెండినాణెము ఆ దేశపు ద్రవ్యమానములో గరిష్ఠ ప్రమాణము.

Peshito, -tta, n. బైబిల్ లోని ప్రాతనిబంధన, క్రొత్తనిబంధనలకు సిరియాక్ భాషలోని ప్రధానమైన ప్రాచీనానువాదము.

peshwa, n. (hist.) వంశ పారంపర్యముగ అధికారములోనికి వచ్చు మహారాష్ట్ర దేశపు ప్రభువు (అంతకుపూర్వము, ప్రధానమంత్రికి ఈ పేరుండెడిది). [Pers.]

***pesky**, a. (colloq.). పేచీలుపెట్టెడి, కలవరపడినట్టి, విసిగించెడి, పీడించెడి.

peso, n. దక్షిణ అమెరికాలోని పెక్కు ప్రజాతంత్ర రాజ్యములలో వాడుకలోనున్న వెండినాణెము. [Sp.]

pessary, n. (med.). గర్భాశయము కదలిపోకుండ అపుటకు స్త్రీలు భగఛిద్రములో ధరించు సాధనము; భగఛిద్రములో ఉంచగా క్రమముగా కరిగిపోవు మందు కణిక.

pessim|ism, n. ప్రతివిషయమునందును చెడును మాత్రమే చూచు స్వభావము (cf. OPTIMISM); ఈ లోకముకంటె అధమమైనది అసంభవమునిగాని, ప్రతివిషయమును చెడుగునకే దారితీయుననిగాని చాటు సిద్ధాంతము. ~IST n., ~istIC a., ~istICALLY adv.

pest, n. వేధించు లేదా ధ్వంసముచేయు వ్యక్తి జంతువు, లేదా వస్తువు; (now rare) మహామారి, తెగులు; ~ *house*, మహామారివంటి అంటురోగములకు చికిత్సజరుగు వైద్యశాల.

pester, v.t. వేధించు, పీడించు.

pestiferous, a. హానికరమైన, తెగులు పుట్టించునట్టి; (fig.) దుర్నీతి వ్యాపింపజేయునట్టి, వినాశకరమైన.

pestilence, n. మరణకారకమైన ఏ సాంక్రామిక రోగమైనను, ముఖ్యముగా మహామారి రోగము. **pestilentIAL** a.

pestilent, a. ప్రాణాంతకమైన, సాంఘాతికమైన; (fig.) నీతి మొ. వానికి భంగకరమైన; (colloq.) పేచీలుపెట్టెడి, పీడించెడి ~LY² adv.

pestle, n. & v.t. & i. రోకలి; దంచుటకు వాడు పరికరములు; (v.t.) రోకలితో గాని, అదేవిధముగాగాని దంచు, (v.i.) రోకలిని ఉపయోగించు.

pestology, n. చీడ, తెగులు మొ. వాని లక్షణములను, వానిని నివారించు పద్ధతులనుగూర్చిన శాస్త్రము.

pet¹, n., & v.t. 1. మచ్చికచేసి గారాబముతో పెంచు జంతువు; ప్రీతిపాత్రమైనది, అభిమానపాత్రమైనది (often attrib.); one's ~ *aversion*, ఒకడు ప్రత్యేకించి ఏవగించుకొనునది; ~-*cock*, నీటిని పూర్తిగా వెలుపలికి పంపుటకు, ఆవిరి మొ. వానిని వదలుటకు వాడునట్టి చిన్న కవాటము; ~ *name*, చనువును, సాన్నిహిత్యమును సూచించు ముద్దుపేరు. 2. v.t. గారాబముచేయు, లాలించు; *~*ting party* (colloq.), ఆలింగన చుంబనాదులు సాగించుటకై చేరిన యువజన సమావేశము.

pet², n. తిరస్కరింపబడుటచే కలుగు రోషము; చికాకు, esp. *take* (usu. *the*) ~, రోషము చెందు; *be in a* ~, అవమానము జరిగినదని కోపముతోనుండు.

petal, n పుష్పదళము, పువ్వురేకు. ~INE, (-)(l)ED², ~OID, aa.

petalon, n. యూదుజాతి ప్రధాన మతాధిపతి మకుటములోని బంగారు పట్టము.

petard, n. పూర్వము ద్వారములను ఛేదించుటకు వాడుచుండిన చిన్న ఫిరంగి; ఒక రకము బాణసంచా; HOIST² *with his own* ~, ఇతరులకు చెరుపుచేయుటకు తాను చేసిన పన్నాగమువల్ల తానే చెడు, తాను త్రవ్విన గోతిలో తానే పడు.

petasus, n. ప్రాచీనకాలమున గ్రీస్ దేశములో వాడుకలో నుండిన తక్కువ ఎత్తు విశాలమైన అంచుగల తలటోపీ, ముఖ్యముగా Hermes అను దేవత ధరించిన టోపీ వంటిది; Hermes ధరించిన రెక్కలుగల తలటోపీ. [L]

petaurist, n. *Petaurista* వర్గమునకు చెంది తన పిల్లలను మోయుటకు శరీరములో సంచిని, ఎగిరి గంతులువేయుటకు రెక్కపొరను కలిగియున్న జంతువు.

Peter¹, n. క్రైస్తవమతస్థులలో పురుష నామము; *St ~*, క్రీస్తు శిష్యులలో ఒకడు; *rob ~ to pay Paul*, ఒకరి కిచ్చుటకు మరియొకరినుండి బలాత్కారముగా తీసికొను (కాకులను కొట్టి గద్దలకు వేయు), ఒక అప్పు తీర్చుటకు మరియొక అప్పుచేయు; BLUE ~, ఓడవలపై ప్రయాణమునకు ముందు ఎగురవేయునట్టి తెల్లని చదరముగల నీలపురంగు జెండా; *~'s fish*, St Peter వ్రేళ్ళ గుర్తులని భావింపబడు గుర్తులుగల haddock జాతి లేదా ఇతరజాతి చేప; *~-penny*, *~'s-penny*, or *pence*, (hist.) ఏటేట Pope సంస్థానమునకు కప్పముగా చెల్లించు penny (1800 నుండి Pope ఖజానాకు ఇచ్చికముగా చెల్లించు ద్రవ్యము).

peter², v.i. (sl.). (వాగు, ఖనిజపు పొర మొ. వానినిగూర్చి, అలంకారికముగ కూడ) ~ *out*, అయిపోవు, ముగియు.

petersham, n. దళసరి ప్రోగులుగల పట్టుపీలిక; పూర్వము వాడుకలోనుండిన బరువైన overcoat లేదా breeches (చెడ్డీ); వీనికి వాడు బట్ట.

petiole, n. (bot.). ఆకు కాడ. ~AR¹, ~ATE²(2), aa.

petit, a. (pl. *~s*). *~ four* (foor), ఆకర్షణీయమైన చిన్న biscuit; *~s-chevaux*, ఒక జూదపు ఆట; *~-maitre*, విలాసపురుషుడు, పోగరుకాడు; *~mal*, కొద్దిపాటి మూర్ఛరోగము; *~ souper*, కొద్దిమంది సన్నిహితులకు లాంఛనహీనమైన రాత్రివిందు; *~s soins*, అల్పమైన సేవలు; *~ verre*, ఒక మద్యపు గ్లాసు. [F]

petite, a. (స్త్రీనిగూర్చి) ఎక్కువ ఎత్తు, లావు లేదా చూడముచ్చటగనున్న. [F]

petitio, n. *~ principii*, సాధింపవలసిన విషయము సిద్ధమని గ్రహించుట. [L]

petition, n., & v.t. & i. 1. అర్థించుట, విజ్ఞాపనము, ప్రార్థన; ప్రభువు మొ. వారికి ఒకడుగాని, కొందరు కలిసికాని లిఖితపూర్వకముగా చేయు అర్జీ; *P~ & Advice* (hist.) 1657 లో Cromwell కు British Parliament చేసిన ప్రత్యాదేశము; *P~ of Right* (hist.), Parliament చే చేయబడి 1628 లో Charles I ఆమోదించిన ప్రజల హక్కుల, స్వేచ్ఛల ప్రకటన; (law) న్యాయస్థానమునకు లాంఛనప్రాయముగా లిఖితపూర్వకముగానవర్పించు వివిధములగు దరఖాస్తులు. 2. v.t. (దేనినిగూర్చియైన రాజు మొ. వారికి) విజ్ఞప్తి చేయు 3. (ఒకదానినిగూర్చి, ఏదైన చేయుటకు అనుమతినిగూర్చి) వినయపూర్వకముగ అర్థించు. ~ARY¹ a., ~ER¹s n (ముఖ్యముగా విడాకుల దావాలో వాది).

petrel, n. దాదాపు జీవితమంతయు సముద్రముమీదనే గడుపు పక్షిజాతులు; (also *storm-~*, *stormy ~*), నల్లని, తెల్లని ఈకలను, పొడుగైన రెక్కలను కలిగిన చిన్న సముద్రపు పక్షి.

petrifaction, n. శిలయగుట: శిలగామారిన పదార్థము లేదా రాశి.

petrify, v.t. & i. శిలగామార్చు; (fig.) ఆశ్చర్యము, భయము మొ. వానితో నిశ్చేష్టుని చేయు, స్తంభింపజేయు (*~ied with fear*, భయముతో నిశ్చేష్టితుడగుట); (మనస్సు, సిద్ధాంతము మొ. వానిని) నిర్వీర్యము కావించు. స్తబ్ధముగావించు; (intr.) శిలగా మారు (lit. & fig.).

petro-, Gk *petra* (= శిల) నుండి comb. form, as *~ glyph*, శిలపై చెక్కడము; *~ graph*, శిలాశాసనము; *~graphy*, శిలల ఉత్పత్తి, నిర్మాణముల శాస్త్రీయ వివరణము; *~grapher*, n., *~graphic(al)*, aa., *~logy*, శిలల ఉత్పత్తి, నిర్మాణము మొ. తెలుపు శాస్త్రము. *~ logic(al)* aa., *~logically* adv., *~ logist* n.

||**petrol**, n. మోటారుకార్లు, విమానములు మొ. వానిలో వాడునట్టి శుద్ధిచేసిన petroleum. [F]

petroleum, n. వేడిచేయుటకును, లోపల జ్వలనముగల యంత్రములలో వాడుటకును ఉపయోగించునట్టి, భూమి పై పొరలలో లభించు ఖనిజతైలము.[med. L]

petroleur, n. (fem. *-euse*). petroleum తో ఇండ్లు తగులబెట్టువాడు. [F]

petrolic, a. petrol లేదా petroleum సంబంధమైన.

petronel, n. (hist.). ముఖ్యముగా 16-17 శతాబ్దులలో అశ్విక సైనికుల ఉపయోగించిన పెద్ద పిస్తోలు. [F]

petrous, a. శిలాసంబంధమైన, శిలవంటి, esp. (anat.) కణత ఎముకలోని గట్టి భాగమును గూర్చిన.

petticoat, n. స్త్రీలు తమ బట్టలక్రింద ధరించు లంగా (*have known him since he was in ~s*, అతనిని చిన్ననాటినుండి నేనెరుగుదును; *she is a Cromwell in ~s*, ఆమె స్వభావమునకు స్త్రీయేకాని స్వభావముచే మగ రాయుడు) స్త్రీ, బాలిక, (pl.) స్త్రీజాతి; (attrib.) స్త్రీ సంబంధమైన, esp. *~ government*, ఇంటిలోగాని, రాజకీయములలోగాని స్త్రీ పెత్తనము. ~ED², ~LESS, aa.

pettifog, v.i. వ్యాజ్యములలో కుయుక్తితో వాదించు. అల్పవిషయములలో కుతర్కము చేయు జగడమాడు.

pettifogger, n. అల్పస్థాయి న్యాయవాది; కుయుక్తులు పన్ను attorney; వ్యాజ్యములోనైన అధమస్థాయిలో పనిచేయువాడు. ~ERY (4) n., ~ING² a.

pettish, a. చిరచిరలాడు, ముంగోపియైన, శీఘ్రకోపియైన. ~LY² adv., ~NESS n.

pettitoes, n. pl. భుజించుటకు ఉపయోగించు పందికాళ్ళు.

petto, n. *In ~*, తన రొమ్ములోనే, రహస్యముగా. [It.]

pett|y, a. అప్రధానమైన, అల్పమైన; అల్పబుద్ధిగల, స్వల్పమైన, తక్కువస్థాయికిచెందిన, తక్కువ పరిమాణములోని, as *~y princes*, తక్కువ హోదాకు చెందిన రాజులు; *~y cash*, చిల్లర ఖర్చునకు సంబంధించిన లావాదేవీలు; *~ officer*, నౌకాదళములో N.C.O. హోదాకు సమానమైన అధికారి; *~y* JURY, 12 మందితో ఏర్పడు న్యాయవిచారణకు సంబంధించిన సలహాసంఘము. *~y* LARCENY, చిన్నదొంగతనము, ||SESSION, కొన్ని నేరములు విచారించుటకు ఇద్దరుగాని, ఇంకను ఎక్కువమందిగాని justices of the peace కలిసి జరుపు సమావేశము. ~ILY² adv., ~INESS n.

petul|ant, a. చాల అసహన బుద్ధిగల, లేదా అత్యల్ప విషయములకు శీఘ్రముగా చిరాకుపడు. ~ANCE n., ~antLY² adv.

petunia, n. గరాట గొట్టపు ఆకారముగల తెల్లని, ధూమ్రవర్ణపు, లేదా ఊదారంగు పువ్వులనుపూయు మొక్క; ముదురు ఊదా, ధూమ్రవర్ణపు, (esp. attrib.).

petuntse, n. పింగాణీ వస్తువులు చేయుటకు చైనాలో వాడు తెల్లని మన్ను. [Chin.]

pew, n., & v.t. చర్చిలో నలుపైపుల మూసి ప్రత్యేకించినచోటు, లేదా అనుకొలటకు ఏర్పాటుండి క్రింద బిగించిన బల్ల; (colloq.) ఆసనము, as *find a ~*, కూర్చొనుటకు ఆసనము చూచుకొను; *~-rent*, చర్చిలో

కూర్పును ఆసనములపై చెల్లించు అద్దె; (v.t.) అట్టి ఆసనములను అమర్చు, ఆవరణ సర్పరచు. ~AGE n., ~LESS a.

pewit, peewit, n. తీతువుపిట్ట; దాని కూత; ~ (*gull*), నల్లని తలగల gull అను సము ద్రపు పక్షి.

pewter, n. తగరము, సీసము లేదా మరియొక లోహము కలిసిన బూడిదరంగు మిశ్ర లోహము; ఆ లోహముతో చేసిన పాత్రలు; ~ pot, ఆ లోహపు బిందె; ‖(sl.) బహు మతిగా లభించిన ధనము.

pfennig, -ing, n. Mark అను German నాణె ములో నూరవవంతు విలువగల చిన్న రాగి నాణెము. [G]

phaeton, n. సాధారణముగా జోడుగుర్రములు లాగునట్టి, పైకప్పులేని తేలికయైన నాలుగు చక్రముల బండి. [F]

phaged|aena, -dlena, n. వ్యాపించునట్టి వ్రణము. ~aenIC, ~enIC, aa.

phagocyte, n. రోగబీజాణువులను లీనము చేసి కొని అంటురోగము రాకుండ శరీరమును రక్షించగల శ్వేతరక్తకణము.

-phagous, in comb. = Gk *-phagos*, భక్షించు + -OUS. *-phagy*.

phalange, n. See PHALANX.

phalangeal, a. (anat.). అంగుళాస్థి సంబంధ మైన.

phalanger, n. కడుపులో సంచిని కలిగియుండి, చెట్లపై వసించు Australia దేశపు జంతువుల జాతులు.

phalanstery, n. సామూహిక జీవనమునకై ఏర్పడిన సామ్యవాద సంస్థ (యొక్క భవ నములు). ~erIAN, a. & n.

phalan|x, n. 1. (Gk ant.) సేనావ్యూహము, పంక్తి, ముఖ్యముగా దగ్గరగా కూర్చిన Macedonian పదాతి దళము. 2. ఒకే లక్ష్య ముతోకూడిన వ్యక్తుల సమితి; Fourier సూచించిన విధముగా సామూహిక సామ్య వాద జీవనమునకై చేరిన సుమారు 1800 మందిగల సంఘము. 3. (Anat., also ~*ge*) చేతులు, కాళ్ళ వ్రేలి ఎముక, అంగుళాస్థి; (bot.) కేసరముల కుచ్చు.

phalarope, n. సాధుత్వమునకు గణనీయమై నీటిలో నడచుచు, ఈదుచునుండు చిన్న పక్షి జాతులు.

phall|us, n. (pl. ~*i*). ప్రకృతిలోని సృజన శక్తి సంకేతముగా మతవర్గము లారాధించు శిశ్నపు ప్రతిమ. ~IC a., ~(ic)ISM(3) nn.

phanariot, n. Constantinople నగరములోని Phanar పేటలో నివసించువాడు; Turks ఆధి పత్యముక్రింద పనిచేసిన Greek ప్రభుత్వో ద్యోగివర్గ సభ్యుడు [mod. Gk]

phaner|ogam, n. (bot.). కేసరములు, కలా కలు గల మొక్క, పూలమొక్క. (cf. CRYPTOGAM). ~ogamIC, ~ogam-OUS, aa.

phansigar, n. థగ్గులను బందిపోటు దొంగల ముఠా సభ్యుడు. [Hind.]

phantasm, n. దృష్టివిభ్రమము, భూతము; భ్రాంతిజనక సాదృశ్యము; (psychics) పరోక్ష ముందున్న సజీవ వ్యక్తి లేదా నిర్జీవ వ్యక్తి యొక్క అనుమిత దర్శనము. phantasmAL, phantasmIC, aa., phantasmalLY[2] adv.

phantasmag|oria, n. London లో 1802 లో జరిగిన కనుకట్టు విద్యాప్రదర్శనము; నిజమైన, లేదా కల్పితమైన మూర్తుల యొక్క మారి పోవు దృశ్యము. ~orIC a.

phantasy. See FANTASY (the *ph-* form is used esp. for the first sense there given).

phantom, n. భూతము, దయ్యము; (ఒక దాని) ప్రతిరూపము; నిరర్థక ప్రదర్శనము, అవాస్తవికమైన రూపము; మానసిక భ్రాంతి; (attrib.) మీదికి కనిపించు, దృష్టి విభ్రమజన్య మైన, as ~ *tumour*, తాత్కాలికమైన వాపు.

Pharaoh, n. ప్రాచీనకాలపు Egypt దేశపు రాజుల జాతిగత నామము; ~'*s serpent*, కాల్చినప్పుడు పాము ఆకారమువచ్చు రసాయ నికపు ఆటవస్తువు. [LL]

Pharisee, n. ప్రాచీనకాలమున యూదులలో సాంప్రదాయికమైన, లిఖితమైన మతధర్మ మును నిష్ఠతో పాటించుచు, పవిత్రతతో నున్నట్లు నటించు ఒక తెగకుచెందిన వ్యక్తి; నీతిపరుడనని భావించువాడు: బాహ్యాచార నిష్ఠుడు, వంచకుడు. PharisaIC(AL) aa., PharisaicalLY[2] adv., PharisaISM n.

pharmaceut|ical, a. మందుల ఉత్పత్తి, పంపి ణీకి సంబంధించిన, ఆ వృత్తిలోనున్న; మందుల వాడుక లేదా అమ్మకమునకు సంబంధించిన. ~icalLY[2] adv., ~ICS n.

pharmacolog|y, n. శరీరముపై మందులు పని చేయు తీరును వర్ణించు శాస్త్రము. ~IST, n.

pharmacopoe|ia, n. మందుల పట్టికను,వానిని వాడు విధానమును తెలియున్న (ముఖ్య ముగా అధికార పూర్వకముగా ప్రకటించిన) గ్రంథము, మందుల నిలువ. ~iAL a.

pharmacy, n. మందుల ఉత్పత్తియు, వైద్య రీత్యా వినియోగమును; మందులదుకాణము, వైద్యశాల.

pharos, n. నావికులకు దారిచూపుటకు నెల కొల్పిన దీపగృహము, లేదా ఆలోక సంకే తము. [L]

pharyngo- in comb. = foll., సప్తపథ.

pharynx, n. సప్తపథ, గళబిలము. pharyng-AL, pharyngeAL, aa., pharyngITIS n.

phase, n., & v.t. 1. చంద్రాదిగ్రహముల రీతి, ప్రకాశవంతమగు భాగమునుబట్టి నిర్ణ యించు దశ; మార్పు లేదా క్రమవికాస మందలి దశ; (వర్తమానస్థితి లేదా సమస్య యొక్క) అవస్థ; (phys.) తిరిగితిరిగి జరుగు కదలికలు లేదా మార్పుల పరంపరలోని నిర్దిష్ట దశ (ముఖ్యముగా ఒకదానివెనుక ఒకటిగా వచ్చు విద్యుత్ప్రవాహములలో); *three-*~, (electric generators, motors మొ వానిని గూర్చి) ఏకకాలమున సమానమైన voltage కలిగి, 120° వేరుగా వికల్ప విద్యుత్ప్రవాహ మును ఉత్పాదన చేయుటకుగాని, వాడుటకు గాని వీలగునట్లు రూపొందించిన. 2. v.t. (కార్యక్రమము మొ. వానిని) దశల వారిగా సాగించు. phasIC a.

pheasant, n. Britian లోను, Europe లోని ఇతర ప్రాంతములలోను స్థిరపడిన ఒకజాతి వేటపక్షి; ~*-eyed,* (పువ్వులనుగూర్చి) ఆ పక్షి కన్నులవలె మచ్చలుగల.

phen(o)-, వాడకీలునుండి తీయబడు పదార్థముల రసాయనిక నామములలో Gk *phainein* = ప్రకాశించు అను పదమునుండి గ్రహించిన యౌగికాంశము (formative element).

phenology, n. ముఖ్యముగా శీతోష్ణ స్థితిగతుల ననుసరించి ప్రకృతిలో తిరిగితిరిగి జరుగు అంశ ముల కాలముల అధ్యయనము. phenolog-ICAL a.

phenomenal, a. ఇంద్రియ గోచర విషయపు స్వభావమునకు సంబంధించిన; ఇంద్రియ ములచే గుర్తింపగలిగిన, ఇంద్రియములకు మాత్రమే తెలిసిన; ఇంద్రియ గోచర విష యములకు సంబంధించిన; అద్భుతమైన, అసా ధారణమైన. ~LY[2] adv., ~IZE v.t., ఇంద్రియ గోచరమైనదిగాచేయు, ఇంద్రియ గోచర విషయమని వర్ణించు.

phenomen(al)ism, n. ప్రత్యక్ష ప్రమాణ వాదము, ఇంద్రియ గోచరములు మాత్రమే జ్ఞానవిషయములనెడి సిద్ధాంతము. ~IST n., ~istIC a.

phenomenon, n. దృగ్గోచర విషయము, ఇంద్రియ గ్రాహ్యవస్తువు (ముఖ్యముగా దాని ఉత్పత్తి హేతువునుగూర్చి చర్చింపబడుచున్న వస్తువు); (philos.) ఏదైన ఒక ఇంద్రియము గాని, మనస్సుగాని సూటిగా గుర్తించునట్టిది, వెంటనే గ్రహింపవలసియున్న విషయము, అసాధారణవ్యక్తి, వస్తువు, సంఘటన మొ.వి.

phew, int. విసుగును, ఏవగింపును సూచించుటకు ఉచ్చరించు మాట.

phi, n. Greek వర్ణమాలలోని ఒక అక్షరము. (Φ, φ) = ph. [Gk]

phial, n. ముఖ్యముగా ద్రవరూపమున నున్న మందుకొరకు చిన్న గాజుసీసా.

phil- in comb.=PHILO-ప్రేమిక, ~ప్రియ.

-phil, phile, suf.

philander, v.i. కామించు (ముఖ్యముగా చులకనగా), స్త్రీని వెన్నాడు. ~ER¹ n.

philanthrope, n. = PHILANTHROPIST.

philanthrop|ic, a. తోడివారిని ప్రేమించు, జనహితైషియైన, దయాళువైన. ~-iCALLY adv.

philanthrop|ist, n. మానవజాతిని ప్రేమించు వ్యక్తి; తోడిమానవుల మేలుకొరకు పాటుపడు వ్యక్తి. ~ISM n.

philanthropize, -ise, v.i. & t. పరహితమును పాటించు; (వ్యక్తులను) తన పరహితకార్యముల ఫలభోక్తలుగాచేయు; పరోపకార బుద్ధి కలిగించు.

philanthropy, n. మానవజాతిపట్ల ప్రేమ, ఆచరణలో వ్యక్తమగు పరోపకార శీలము.

philatel|y, n. తపాలాబిళ్ళలసేకరణ. philatel-IC a., ~IST n.

philharmonic, a. & n. సంగీతముపట్ల ప్రీతిగల (వ్యక్తి).

philhellene, a. & n. Greek దేశస్థులపట్ల సఖ్యబుద్ధి లేదా ప్రేమ కలిగియుండు(వ్యక్తి), Greek స్వాతంత్ర్యోద్యమమునకు తోడ్పాటునిచ్చు (వ్యక్తి). philhellenIC a., philhel-lenISM, philhellenIST, nn.

Philippi. *Thou shalt see me at* ~, *meet at* ~, ప్రతీకారము జరిగి తీరునని బెదిరించు పదబంధములు (w. ref. to Shakes., *J.C.*, IV. iii. 283).

philippic, n. (pl.) Macedon ప్రభువైన Philip కు వ్యతిరేకముగా Demosthenes చేసిన గంభీరోపన్యాసములు, Antony కి వ్యతిరేకముగా Cicero చేసిన గంభీరోపన్యాసములు; తీవ్ర దూషణము.

philippina, -pine, philopoena, *-opena, n. రెండు పప్పులుగల బాదము లేదా మరియేదైన కాయ, విందులో భోజనానంతరము వడ్డించు మృష్టపదార్థములో అట్లు రెండు పప్పులున్న కాయ వచ్చిన వ్యక్తి మరియొకరితో దానిని పంచుకొన్నప్పుడు, వారు తిరిగి కలిసికొన్నప్పుడు ఏదైన బహుమతి ఇచ్చుటయో, పుచ్చుకొనుటయో జరుగవలెనను సంప్రదాయము; అట్లిచ్చు బహుమతి; ఆ సంప్రదాయము.

Philistine, n. & a. **1.** అన్యప్రాంతములనుండి S. Palestine చేరి Israelite జాతివారిని వేధించిన యుద్ధప్రియజాతికి చెందిన వ్యక్తి; (joc.) నిర్బంధించుటకు వచ్చిన అధికారి, విమర్శకుడు మొదలైన, తాను చిక్కుకొనుటకు పిలైన విరోధి; (in German univv., after G *philister*) విద్యార్థి కానివాడు, ఆ సంస్థకు చెందనివాడు; సంస్కారము లేనివాడు, కేవలము భౌతికమైన, సామాన్యమైన ఆశయములు, అభిరుచులు గలవాడు. philistinISM n. **2.** adj. సంస్కృతిహీనమైన, అతిసామాన్యమైన, రసహీనమైన.

phillumenist, n. అగ్గిపెట్టె అట్టలమీది బొమ్మలను సేకరించువాడు, వానిని పరిశీలించువాడు.

philo-, comb. form of root *phil-* in Gk *philein* = ప్రేమించు, *philos* = స్నేహితుడు.

philolog|y, n. భాషాశాస్త్రము; (now rare) పాండిత్యము, సాహిత్యముపట్ల ప్రేమ. ~-ER, philologIAN, ~IST, nn., philolo-gICAL a., philologicalLY², adv., ~-IZE(2) v.i.

Philomel, Philomela, nn. (poet.). The nightingale అను ఒక జాతి పక్షి.

philop(o)ena. See PHILIPPINA.

philosopher, n. జ్ఞానసంపాదనశక్తి గలవాడు; *natural, moral,* ~, ప్రకృతితత్త్వవిద్యార్థి, నైతికతత్త్వవిద్యార్థి; తత్త్వశాస్త్రానుసారము తన జీవితమును సరిదిద్దుకొనువాడు; తాత్త్వికబుద్ధితో క్లేశములేర్పడినప్పుడు ప్రశాంతముగ నుండువాడు; ~*s' stone,* స్పర్శవేది.

philosophic|(al), aa. తత్త్వశాస్త్ర సంబంధమైన, తత్త్వశాస్త్రానుగుణమైన; తత్త్వశాస్త్రములో నిపుణతగల,తత్త్వశాస్త్రమునందాసక్తిగల (ముఖ్యముగా సంఘముల పేర్లలో); విజ్ఞతగల, ప్రశాంతబుద్ధిగల, సంయతబుద్ధిగల. ~aLLY² adv.

philosoph|ism, n. (ముఖ్యముగా French Encyclopaedists రూపొందించిన దానిని గూర్చి అవహేళనాత్మకముగా) తాత్త్వికపద్ధతి. ~IST n.

philosophize, -ise, v-i. & t. తత్త్వశాస్త్రవేత్తగా వర్తించు; తత్త్వవిచారణచేయు, సిద్ధాంతీకరించు; నీతిబోధచేయు, తాత్త్వికగతమును సంఘటించు.

philosophy, n. జిజ్ఞాస, తత్త్వజ్ఞానమునందాసక్తి; *natural* ~, ప్రకృతిలోని పదార్థముల, ఇంద్రియగ్రాహ్యవిషయముల అధ్యయనము; *moral* ~, మానవ ప్రవర్తన నియమముల అధ్యయనము; (w. pl.) తాత్త్వికపద్ధతి; నిర్దిష్టజీవితవిధానము; శాంతభావము, వైరాగ్యము.

philtre, -ter, n. వశీకరణౌషధము. [F]

phiz, n. (colloq.). ముఖము, ముఖకవళిక. [abbr. of PHYSIOGNOMY]

phleblitis, n. రక్తనాళముల వాపు, శిరాశోథ.

phlebo-, comb. form of Gk *phleps phlebos,* శిర.

phlebotom|ize, -ise, v.i. & t. Phlebotomy విధానమును అచరించు; (వ్యక్తి, శరీరభాగము నుండి) రక్తము స్రవింపజేయు. ~IST n.

phlebotomy, n. ఒక వైద్యవిధానముగా శరీరమునుండి నెత్తురుకారునట్లు చేయుట, రక్తస్రావణ చికిత్స.

phlegm, n. **1.** కఫము, శ్లేష్మము (శరీరములో ప్రకోపించుచుండు వీటైన నాలుగు తత్త్వములలో ఇది ఎక్కువగా ఉన్నప్పుడు పరిగణింపబడినది). ~Y² a. **2.** (కఫోద్రేకఫలమని భావింపబడు) స్తబ్ధత, మందకొడి స్వభావము, ఉదాసీనత. phlegmatIC a., phlegmat-ICALLY adv.

phlegmon, n. వాపువల్ల ఏర్పడు గడ్డ, కురుపు.

phlegmonIC, ~OUS, aa.

phloem, n. (bot.). నారపేశి.

phlogistic, a. Phlogiston సంబంధమైన; (med.) వాచునట్టి.

phlogiston, n. బాహ్యపదార్థములలో ఉండునని పూర్వమూహింపబడిన దహనగుణ సిద్ధాంతము.

phlorizin, n. (chem.). Apple మొదలైన చెట్ల ప్రేళ్ళ బెరడునుండి తీయు చేదుపదార్థము.

Phlox, n. గుత్తులుగా రంగురంగుల పువ్వులను పూయు మొక్కల జాతి.

-phobe, suf. forming aa. & nn., = భయపడు, భయపడు వ్యక్తి.

phobia, n (వ్యాధిగా మారిన) భయము లేదా అసహ్యము.

-phobia, suf. f. L f. Gk *-phobia*, forming abstract nn. f. adjj. in -PHOBE, as *hydro*~, *Anglo*~, *xeno*~.

Phoebus, n. గ్రీకుజాతివారి సూర్యదేవత; (poet.) సూర్యుడు.

Phoenician, a. & n. Phoenicia (Syria తీరములోని కొంత భాగమునకు ప్రాచీన నామము) లో కాని, దాని వలసరాష్ట్రము లలో కాని నివసించువాడు.

phoenix, *phe-*, n. (Myth.) Arabia దేశపు ఎడారిలో ఐదారు శతాబ్దములపాటు జీవించిన తరువాత చితిలో తనంతట దహనమైపోయి, తన చితాభస్మమునుండి పునర్నవీకృత యౌవనముతో ఉదయించి మరల ఐదారు శతాబ్దములపాటు జీవించు అద్వితీయ పక్షి; సర్వ శ్రేష్ఠమైనది.

phon, n. (phys.). ధ్వనితీవ్రతామాపక మూల ప్రమాణము. [Gk]

phon|ate, v.i. కంఠధ్వనిచేయు (usu. opp. to *articulate*). **phonATION** n., ~**atORY** a.

phonautograph, n. ధ్వని ప్రకంపనములను తనంతట గ్రహించి లిఖించు యంత్రము.

phone[1], n., &vi. & t. (colloq.). Telephone, దూరశ్రవణ యంత్రము.

phone[2], n. సామాన్యమైన అచ్చు లేదా హల్లు ధ్వని.

phoneme, n. (philol.). ఏభాషలోనైన సార్థక ధ్వని ప్రమాణము, వర్ణము. **phonemIC** a.

phonendoscope, n. (ముఖ్యముగా మానవ శరీరములో) స్పష్టముగా వినబడునట్టి చిన్న ధ్వనులను చేయుటకుపయోగించు సాధనము.

phonetic, a. & n. **1.** ముఖ్యముగ ఒక ధ్వనికి ఒకే సంకేతమును వాడుచు ధ్వనులను సూచించు. ~**ISM,** ~**IST,** nn, ~**IZE** (3) v.t.; వాక్సంబంధమైన. **2.** n. pl. భాషా ధ్వనుల (అధ్యయనము). **phonetICALLY** adv., **phonetICIAN** n.

phonetist, n. భాషా ధ్వనిశాస్త్రవేత్త; ధ్వనులను వ్రాతలో అసందిగ్ధముగ సూచించుటకు వీలుగా లిపిని సంస్కరించవలెనని వాదించువాడు.

***phoney,** -**ny,** a. (sl.). వంచనతోకూడిన, నకిలీదైన, కల్పితమైన.

phonic, a. ధ్వనిసంబంధమైన, శ్రవణ సంబంధమైన; భాషాధ్వనులకు సంబంధించిన.

phono-, comb. form of Gk *phone* = ధ్వని, used in many modern technical terms, as ~ *lite*, కొట్టినప్పుడు ఖంగునమ్రోగు అగ్నిపర్వత శిలాజాతులు; *phonology*, ధ్వని శాస్త్రము, భాషలో వర్ణనిర్మాణము; ~*logic(al)* aa., ~*logically* adv., *phonologist* n.; *phonometer*, ధ్వనితరంగముల సంఖ్యనుగాని, వడినిగాని నమోదుచేయు యంత్రము; ~*pore*, telegraph సందేశములు తీసికొనివెళ్ళు విద్యుత్ప్రవాహముతో జోక్యము చేసికొనకుండ telegraph తీగలపై telephone సందేశములను పంపు పరికరము, ~*poric* a.; ~*scope*, వాద్యతంత్రులను పరీక్షించుట కుపయోగపడు పరికరము, (also) ధ్వని ప్రకంపనములను దృశ్యరూపమున చూపు యంత్రము; ~*type*, ధ్వనులను సూచించు సంకేతములతోకూడిన ముద్రణ, ఈ ముద్రణలో వాడు అక్షరము; ~*typic(al)* aa., ~*typist*, ~*typy*, nn.

phonogram, n. ఉచ్చరింపబడిన ధ్వనిని సూచించు సంకేతము (ముఖ్యముగా Pitman రూపొందించిన phonetic shorthand లో); phonograph యంత్రముచే చేయబడిన ధ్వని లేఖనము.

phonograph, n., & v.t. || గొట్టములనుపయోగించి నిర్మించిన gramophone అను ధ్వని గ్రాహకయంత్రపు పూర్వరూపము; *ధ్వని గ్రాహకయంత్రము; (v.t.) ఈ యంత్రముతో ధ్వనిగ్రహణముచేయు, గ్రహించిన ధ్వనులను తిరిగి పలికించు.

phonograph|y, n. Pitman రూపొందించిన ధ్వనిసంకేతాత్మక సంక్షిప్త లేఖనము. ~**ER**[1], ~**IST,** nn.; phonograph యంత్రముతో చేసినట్లు, స్వతశ్చలనముతో ధ్వనులను గ్రహించుట. **phonographIC** a., **phonographICALLY** adv.

-phore, suf. = bearer, వాహకుడు.

phormium, n. వస్త్రకరిత్రీగా వాడు నారను ఇచ్చు lily (కలువ)జాతి మొక్క (రకములు); New Zealand దేశపు జనుము.

phosgene, n. 1914-18 యుద్ధములో వాడబడిన carbon oxychloride అను విష వాయువు.

phosphate, n. భాస్వరద్రావకమునుండి ఏర్పడు లవణము, ముఖ్యముగా (pl.) ధాన్యములలో అంతర్భాగముగా నుండు సున్నపు, లేదా ఇనుము, alumina సంబంధమైన భాస్వర లవణము. **phosphatIC** a.

phosphene, n. కనుగ్రుడ్డు ఒత్తినప్పుడు లోపలి పొర కదలికవల్ల కనబడు కాంతివలయములు.

phosphide, n. (chem.). ఇతర మూల ధాతువుతో చేరిన భాస్వరయౌగికము.

phosphine, n. రంగులేని ఒక దుర్గంధవాయువు, భాస్వరముయొక్క hydride, నత్రజనికి బదులుగా భాస్వరమును కలిగియుండు amine నిర్మాణముగల ఒక యౌగికము. **phosphinIC** a.

phosphite, n. (chem.). భాస్వరద్రావకము నుండి ఏర్పడు ఒక లవణము.

phosph(o)- in comb. = PHOSPHORUS, భాస్వరము.

phosphorate, v.t. భాస్వరముతో కలుపు, నింపు.

phosphor-bronze, n. కొంచెము భాస్వరము కలిసిన గట్టి కంచు, ముఖ్యముగా రాపిడినిభరించు యంత్రభాగములను చేయుటకు వాడునది.

phosphor|esce, v.i. జ్వలనము లేకుండ గాని, వేడిమి ఉన్నట్లనిపించని కొద్దిపాటి మంటతో గాని వెలుగునిచ్చు. ~**escENCE** n., ~**escENT** a.

phosphorite, n. స్ఫటికరూపము పొందని సున్నపు భాస్వరలవణము.

phosphor|o- in comb. = phosphorous, భాస్వరము, as ~*ogenic*, భాస్వరత్వమును కలిగించెడి; ~*ograph*, భాస్వరమండలముపై ఏర్పడు విలీయమానచిత్రము; ~*ographic*, a., ~*ography* n; ~*oscope*, భాస్వరత్వ కాలవ్యవధిని కొలుచు పరికరము, (also) వివిధ భాస్వరత్వ పదార్థములుండి వివిధములైన రంగులతో ప్రకాశించు ఆటవస్తువు.

phosphor|us, n. భాస్వరము; ~*us necrosis* (colloq. *phossy jaw*), ముఖ్యముగా అగ్గిపుల్లలు చేయునప్పుడు భాస్వరపు పొగవల్ల ఏర్పడు దవడపుండు. **phosphorIC,** ~**OUS,** aa., ~**ISM**(5) n. (path.).

phossy. See PHOSPHORUS.

photism, n. మతిభ్రమవల్ల కలుగు అనుభూతి లేదా కాంతిదర్శనము.

photo, n. (pl. ~*s*), & v.t. = PHOTOGRAPH, ఛాయాచిత్రము; ~ *finish*, గుర్రపు పందెములలో చివరకు ఏ గుర్రము ఏ స్థానములో నున్నదో తేల్చుటలో న్యాయనిర్ణేతకు తోడ్పడుటకుతీసిన ఛాయాచిత్రము.

photo-, comb. form of Gk *phos photos* light = వెలుగు (occas. = photographic), as *~-chromy*, రంగుల ఛాయాచిత్ర గ్రహణము; *~-electric* a., తగిన తరంగ దైర్ఘ్యములు గల కాంతి ప్రసరించినప్పుడు ఘన, ద్రవ, లేదా వాయుపదార్థములనుండి electrons వెలువడు లక్షణముగల, లేదా వానిని ఉపయోగించునట్టి; *~-electric cell*, విద్యుచ్ఛక్తి తరంగమును ఉత్పాదనచేయుటకు *~-electric* ఫలమును వాడు విద్యుద్ఘటము; *~-electricity* n.; *~gen*, ఒకరకము paraffin తైలము; *~genic*, కాంతిని ఉత్పాదన చేయునట్టి లేదా ప్రసరింపజేయునట్టి, (also) ఛాయాచిత్రగ్రహణమున కనుకూలమైన; *~glyph*, *~glyphy*, కాంతిప్రసారమువల్ల చెక్కబడిన రేకు, అట్టి రేకులను తయారుచేయు కళ; *photometer*, కాంతి సాంద్రతను కొలుచు పరికరము; *~metric, photometry*; *~micrograph*, భూతద్దముక్రింద పెద్దదిగా చేయబడినట్టి వస్తువుయొక్క ఛాయాచిత్రము; *~phobia* (path.), వెలుగువల్ల భయము; *~phone*, కాంతివల్ల ధ్వనులు ప్రసారితమగు యంత్రము; *~sphere*, సూర్యుని లేదా నక్షత్రమును ఆచ్ఛాదించియుండి దానికాంతిని ఉష్ణతను వ్యాపింపజేయు తేజోమండలము; *~spheric* a.; *~stat* (P), లిఖిత పత్రములు, రేఖాచిత్రములు మొ.వాని నకళ్ళను యథాతథముగా సూటిగా తీయునట్టి యంత్రము, అట్లు తీసిన నకలు; ~SYNTHESIS, కిరణజన్యసంయోగక్రియ; *~telegraphy*, కొంతదూరమునుండి విద్యుత్సాహాయ్యమున చిత్రములు, వ్రాత మొ.వాని పునర్ఘటనము (cf. TELEPHOTOGRAPHY); *~type*, ఛాయాచిత్రగ్రహణవిధానముచే తయారుచేయబడి ముద్రణకు వాడు పలక, దీనినుండి ముద్రించిన చిత్రము మొ. వి; *~zincography*, తగరపు రేకుమీద ఏర్పడిన నమూనాను ఛాయాచిత్రగ్రహణ విధానముద్వారా దించుట.

photograph, n., & v.t. 1. ఛాయాచిత్రము. 2. v.t. (వ్యక్తి మొ. వాని) ఛాయా చిత్రమును తీయు; (quasi-pass.) *I always ~ badly*, ఛాయాచిత్రములలో నా రూపమెప్పుడును బాగుగా రాదు. **photographER**[1], **photographY**[1], nn., **photographIC** a., **photographICALLY** adv.

photogravure, n., & v.t. 1. లోహఫలకము మీదికి photographic negative ను మార్పిడి చేసి చెక్కి దానినుండి తీసిన చిత్రము; ఈ ప్రక్రియ. 2. v.t. ఈవిధముగా పునర్ఘటన చేయు.

phrase, n., & v.t. 1. వాగ్విశేషము, శైలి, as *in simple ~*, సులభశైలిలో; *felicity of ~*, ఆహ్లాదకరమైన శైలి; నుడికారము; పదబంధము; (pl.) కేవలము మాటలు, as *we have had enough of ~s*, ఇప్పటికైన ఈ ప్రసంగము చాలును; (mus.) పూర్తి సంగీత రచనలోకాని, దానిలోని దీర్ఘభాగములో గాని చేరియున్న దాదాపు స్వతంత్రమైన హ్రస్వఖండము; *~-monger*, ఆకర్షణీయమైన నుడులతో మాటలాడుట కలవాటుపడ్డ వ్యక్తి. 2. v.t. మాటలలో వ్యక్తముచేయు, as *thus he ~d it*, అతడా భావమును ఈ మాటలలో వ్యక్తముచేసెను.

phraseogram, n. ముఖ్యముగా సంక్షిప్త లేఖనములో ఒక పదబంధమును సూచించు లిఖిత సంకేతము.

phraseograph, n. సంక్షిప్త లేఖనములో వాడుటకు లిఖితసంకేతముగల పదబంధము.

phraseology, n. మాటల ఎంపిక లేదా కూర్పు; ప్రయోగరీతి. ~**ologICAL** a., ~**ologicalLY**[2] adv.

phratry, n. (Gk hist.). రక్తసంబంధముగల వర్గము, ముఖ్యముగా (Athens నగరములో) ఏర్పడిన తెగలోని మూడు విభాగములలో ఒకటి; ఆదిమజాతివారిలో తెగల వేర్పాటు.

phrenetic, a. పిచ్చియెత్తిన, తీవ్రవాదియైన.

phrenic, a. (anat.). డొక్కకు సంబంధించిన.

phrenology, n. కపాలపు స్వరూపమునుబట్టి వివిధ మానసిక శక్తుల స్థానమును వికాసమును నిర్ణయించు శాస్త్రము, కపాల స్వరూపమునుబట్టి చెప్పు సాముద్రిక శాస్త్రము. **phrenologICAL**, a., **phrenologicalLY**[2], adv., ~**IST** n.

phrontistery, n. (joc.). ఆలోచించుట కుద్దిష్టమైనచోటు, ఆలోచనామందిరము.

Phrygian, a. Asia Minor లోని Phrygia అను ప్రాచీన దేశమునకు సంబంధించిన; (mus.) *~ mode*, ప్రాచీన Greek జాతికి చెందిన యుద్ధానుకూలమైన సంగీతపద్ధతి; *~ cap*, ఇప్పుడు స్వేచ్ఛాసూచకమైన ప్రాచీన కాలపు శంకు ఆకారముగల టోపీ.

phthisis, n. నానాటికి క్షీణింపజేయు రోగము, ముఖ్యముగా శ్వాసకోశ సంబంధమైన క్షయవ్యాధి. **phthisical** a., ఆ వ్యాధికి సంబంధించిన, ఆ వ్యాధిగల.

phut, n. & adv. ముడుచుకొని పోవుచున్న తిత్తి, దూసికొనిపోవుచున్న తుపాకిగుండు మొ. వి చేయు ధ్వని; (adv., esp.) *go ~*, కుంగిపోవు (also fig., ఎత్తుగడ మొ. వానిని గూర్చి).

phylactery, n. తమ ధర్మమును పాటించవలెనని తమకు జ్ఞప్తిచేయుటకు యూదులు తమ మత సూక్తులను వ్రాసిన తోలుకాగితముపై వ్రాసి దానిని లోపలఉంచి ధరించు చిన్న తోలుపెట్టె; (*make broad* one's *~y* or *~ies*, తమ ధర్మనిష్ఠను ప్రదర్శించు); (తరచుగా ఆడంబరముతోకూడిన) ధార్మిక స్మారకచిహ్నము, రక్షరేకు, తాయెత్తు.

phyletic, a. (biol.). తెగకు, జాతికి, చెందిన.

phyllo-, comb. form of Gk *phullon* = వర్ణము, ఆకు, as *~ophagan*, ఆకులుతిని జీవించు జంతువు; *~ophagous* a.; *~opod* a. & n., ఆకువంటి అడుగులుగల (పీత, నత్తజాతి ప్రాణి); *~ostome*, ఆకువంటి ముక్కుగల గబ్బిలము; *~otaxis*, అక్షము లేదా కాడమీద ఆకుల అమరిక; *~oxera*, మొక్కలకునష్టము చేయు పురుగుల జాతులు, ద్రాక్షతీగకు పట్టు పీడ.

phylo-, comb. form of Gk *phulon*, జాతి, తెగ, in biol. wds, as *~genesis*, *~geny*, జంతు లేక వృక్షజాతుల క్రమవికాసము, దీని చరిత్ర; *~genetic*, *~genic*, aa., *~genetically* adv.

phylum, n. (biol.). జాతులువారీగా జంతువుల వర్గీకరణము.

physic, n., & v.t. 1. వైద్యవిద్య; వైద్యవృత్తి; (colloq.) మందు, as *a dose of ~*, ఒక మోతాదు మందు. 2. pl. (usu. treated as sing.) పదార్థ విజ్ఞానశాస్త్రము. 3. v.t. మందునిచ్చు (lit. & fig.).

physical, as ప్రకృతి సంబంధమైన, భౌతికమైన, as *~ force*, భౌతికబలము (opp. to *moral*, నైతికబలము); ప్రకృతి తత్త్వశాస్త్రసూత్రములకుసంబంధించిన, వానిననుసరించిన, as *~ explanations of miracles*, అలౌకిక ఘటనలకు భౌతిక కారణముల వివరణలు; *a ~ impossibility*, భౌతికముగా అసంభవమైనది; పదార్థ విజ్ఞానశాస్త్రమునకు చెందిన; శారీరకమైన, as *~ exercise*, శారీరక వ్యాయామము; *~ geography*, నైసర్గిక

స్వరూపమును వర్ణించు భూగోళశాస్త్రము. ~LY² adv., physico-, comb. form.

physician, n. ఔషధ, శస్త్రచికిత్సలతోసహా వైద్యముచేయు వ్యక్తి; చట్టరీత్యా ఔషధ, శస్త్రచికిత్సలు రెండింటిలోను యోగ్యతకల వాడు; (fig.) రోగనివారణ చేయువాడు.

physic|ist, n. పదార్థ విజ్ఞానశాస్త్రములో లేదా ప్రకృతి శాస్త్రములో స్థూలముగా ప్రావీణ్యముగల వ్యక్తి; ప్రాణోత్పత్తికి మూలము భౌతికశక్తియని విశ్వసించువాడు (cf. VITALIST). ~ISM n.

phssicky, a. వైద్యవిద్యను, మందును, స్ఫురింప జేయు.

physi|o-, comb. form of Gk *phusis* nature, ప్రకృతి, as ~*ocracy*, ప్రకృతి క్రమానుగుణ ప్రభుత్వము; *physiocrat*, దీనిని సమర్థించువాడు, ముఖ్యముగా 18 వ శతాబ్దిలో France లోని Quesnay's school సభ్యుడు; ~*ogeny*, జీవి ప్రధాన ప్రవృత్తుల ఆవిర్భావము; ~*olatry*, ప్రకృతిపూజ; ~-*otherapy*, విద్యుచ్చికిత్స. అంగమర్దనము; ~*otherapist*, దీనిలో ప్రావీణ్యముగల వ్యక్తి.

physiognom|y, n. ముఖలక్షణములనుబట్టిగాని, శరీర స్వరూపమునుబట్టిగాని వ్యక్తి శీలమును నిర్ణయించు విద్య, సాముద్రిక శాస్త్రము; ~IST(3) n.; అవయవముల అమరిక, ముఖాకృతి; (vulg.) ముఖము; దేశము మొ. వాని బాహ్యలక్షణములు; (నైతికమైన లేదా ఇతరమైన) విలక్షణత, ప్రత్యేకత. physiognomIC(AL) aa., physiognomicalLY² adv.

physiograph|y, n. ప్రకృతి, లేదా ప్రకృతిలోని దృగ్గోచర విషయములు, లేదా ఒక వర్గము నకు చెందిన వస్తువుల వర్ణన; భౌతిక భూగోళము. ~ER¹ n., physiographIC(AL) aa.

physiolog|y, n. దేహధర్మశాస్త్రము, శారీర క్రియా విజ్ఞానము (జంతు, వృక్షభాగములతో కూడినది). physiologIC(AL) aa., physiologicalLY² adv., ~IST n.

physique, n. శారీరఘటన, దేహనిర్మాణము, వికాసము.

-phyte, suf. repr. Gk *phuton* plant, మొక్క, denoting a vegetable organism.

phyt|o-, comb. form of Gk *phuton* plant, మొక్క, as ~*ogenesis*, ~*ogeny*, మొక్కల ఉత్పత్తి లేదా క్రమవికాసము; ~-*ography*, వివరణాత్మక వృక్షశాస్త్రము; *phytomer*, వృక్షబీజము; ~*ophagous*, మొక్కలను తిని జీవించునట్టి; ~*otomy*, పరిశీలనకై మొక్కల ఛేదనము; ~*ozoon*, మొక్కవంటి జంతువు.

pi¹, n. p (Π, π) అను Greek అక్షరము, ముఖ్యముగా (math.) వృత్తపువ్యాసపరిధుల నిష్పత్తిని సూచించు సంకేతముగా వాడునట్టిది.

|| **pi²**, a. (school sl.). = పవిత్రమైన; *pi jaw*, నీతిబోధ, ధార్మికప్రసంగము. [abbr.]

piacular, a. పాపపరిహారకము.

piaffe, v i. (గుర్రము మొ. వానిని గూర్చి) కొంచెము మెల్లగా కదముత్రొక్కు.

piaffer, n. మెల్లగా కదముత్రొక్కు కదలిక.

piamater, n. (anat.). మెదడును ఆవరించియుండు మూడు పటలములలో క్రింది పటలము.

pianette, n. ఎక్కువ ఎత్తులేక, చిన్నగా, నిటారుగా ఉండు piano అను వాద్యము.

pianino, n. (pl. ~s). చిన్నగా, నిటారుగాఉండు piano అను వాద్యము. [It.]

pianissimo, adv. & n. (mus.). చాల తక్కువ స్థాయిలో(వాయించవలసిన గీతభాగము). [It.]

pianist, n. Piano వాద్యమును వాయించువాడు.

piano¹, adv. & n. (mus.). తక్కువస్థాయిలో (వాయించవలసిన గీతభాగము); (fig.) మృదువుగా. [It.]

piano², n. లోహతంత్రులపై సుత్తుల తాడనము వల్ల ధ్వనులనుచేయు ఒక వాద్యము; *grand* ~, ఉచ్చస్వరయుక్తమై ఉన్నత పరిమాణమును, అడ్డుమెట్లనుగల piano వాద్యము; *upright* ~, నిటారైన ~; *cottage* ~, చిన్నదై నిటారుగా ఉండు ~; ~ *organ*, barrel-organ వలె నిర్మింపబడిన యాంత్రిక ~; ~-*player*, piano వాద్యమును యాంత్రికముగ వాయించుటకు తోడ్పడు పరికరము.

pianoforte, n. (ఇప్పుడు శాస్త్రోక్త ప్రయోగములలో తప్ప వాడుకలో లేని piano శబ్దపు పూర్తిరూపము).

pianola, n. Piano వాద్యమును యాంత్రికముగ వాయించు ఒకరకము పరికరము. [P]

piastre, -ter, n. Spain దేశపు వెండినాణెము; Turkey, Egypt దేశములలోని చిన్న నాణెము. [F]

piazza, n. ముఖ్యముగా Italy దేశపు పట్టణములలో చౌకు, వీధుల కూడలి, లేదా అంగడి; *ఇంటి వరండా.

pibroch, n. Bagpipe వాద్యముతో వాయించుటకు ఒక ఇతివృత్తముపై, ముఖ్యముగా యుద్ధసంబంధమైన అంశముపై, వివిధ గీతముల పరంపర.

pica, n. ఒక ముద్రాక్షరపు పరిమాణము.

picador, n. ఎద్దుతో జరుపు పోట్లాటలో చేత ఈటెను ధరించిన అశ్వికుడు. [Sp.]

picamar, n. చెట్ల తారునుంచి తీయు చేదు నూనె.

picaresque, a. (ఒక కల్పనా కథాపద్ధతిని గూర్చి) దుర్జనుల సాహస కృత్యములను గూర్చిన. [F]

picaroon, n., & v.i. దుర్జనుడు; దొంగ; ఓడదొంగ; ఓడదొంగల నౌక; (v.i) ఓడదొంగగా గాని, దారిదోపిడిగాడుగాగాని వర్తించు. [Sp.]

***picayune**, n. & a. 1. చిన్న నాణెము, ముఖ్యముగా 5-cent నాణెము; (colloq.) అప్రధానవ్యక్తి లేదా వస్తువు. 2. adj. క్షుద్రము, హేయము.

piccalilli, n. తరిగిన కూరగాయలతోను, కారముగానుండు సుగంధ ద్రవ్యములతోను పట్టిన ఊరుగాయ.

piccaninny, pick-, n. & a. శిశువు. ముఖ్యముగా Negro లేదా S. Africa లేదా Australia స్థానికప్రజల శిశువు; (adj.) చాల చిన్న బిడ్డ. [Sp.]

piccolo, n. చిన్న వేణువు. [It.]

pice, n. Pakistan దేశపు నాణెము. [Hind.]

pichiciago, n. Armadillos జాతికి చెందినట్టి, Chili దేశపు, రంధ్రములు త్రవ్వి వసించు చిన్న జంతువు. [Sp.]

pick¹, n. గడ్డపార; పలుగు; త్రవ్వుటకువాడు పరికరము; TOOTH~, పల్లు కుట్టుకొను పుల్ల.

pick², v.t. & i. 1. (భూమి మొ.వాని ఉపరిభాగమును గడ్డపారతోగాని, దానితోపాటె గాని పలుగులోట్టు, త్రవ్వు; ఆ విధముగా (రంధ్రము మొ.) చేయు; (fig.) రంధ్రాన్వేషణము చేయు. 2. చిక్కుకొన్న పదార్థములను తొలగించుటకు వాడిగానున్న పరికరముతో (పల్లు మొ. వానిని) కుట్టు. 3. (ఎముక, కళేబరము మొ. వానినుండి) అంటుకొనియున్న మాంసమును తీసివేయు; కాడ మొ. వానినుండి (పువ్వు, పండు మొ.) కోయు. 4. (పక్షులను గూర్చి) ముక్కుతో (ధాన్యపుగింజలు

మొ.) పట్టుకొను; (వ్యక్తులను గూర్చి) కొంచెము కొంచెముగా (ఆహారము) తిను; (colloq.) భుజించు (t. & i.). 5 జాగ్రత్తగా ఎన్నికచేయు, as ~ one's *words*, మాటలను తూచివాడు, ~ one's *way*, జాగ్రత్తగా దారిని నిర్ణయించుకొను, ~ one's *steps*, అడుగులను జాగ్రత్తగా వేయు; ~ & *choose*, చాల శ్రద్ధతో ఎంపికచేయు; ~ *a quarrel with*, కోరి జగడము తెచ్చికొను. 6. ~ (person's) *brains*, తన ఉపయోగమునకు (ఒక వ్యక్తి) భావములను సంగ్రహించు; ~ (person's) *pocket*, (ఒక వ్యక్తి) జేబు కొట్టు, జేబులోని వస్తువులను దొంగిలించు; (intr.) ~ & *steal*, చిల్లర దొంగతనము చేయు; ~ *a lock*, (ముఖ్యముగా దొంగతనము చేయు ఉద్దేశముతో) తాళమును పదునైన పనిముట్టుతోగాని, మారుతాళపుచెవి మొ. వానితో కాని తెరచు. 7. విడిపోవునట్లు లాగు, esp. ~ *oakum*; ~ *to pieces*, విడిపోవునట్లు లాగు, (fig.) పగతో (వ్యక్తి మొ. వానిని) విమర్శించు, ఖండించు, 8. *~ *at*, పోరుపెట్టు, వెక్కిరించు; ~ *off*, పుడికివేయు, (also) బుద్ధిపూర్వకముగా (వ్యక్తులు మొ. వానిని) ఒకరి తరువాత ఒకరిని కాల్చివేయు; *~ *on*, = ~ *at*; ~ *out*, ఎంచు, చుట్టునున్న వస్తువులనుండి వేరుచేయు, (మొదట పూసిన రంగును మరియొక రంగుతో) విభిన్నముచేయు; (ఒక రచన అర్థము మొ. వి) గ్రహించు; వినికిడిచే piano మొ. వానిపై స్వరమును వాయించు; ~ *up*, (భూమి మొ. నవి) పారతో పగులగొట్టు, పట్టు చిక్కించుకొని పైకెత్తు; (golf, ellipt.) తన బంతిని పైకితీయు, క్రిందపడిన తరువాత లేచు; (జీవికను లాభమును, జీతములను, సమాచారమును) గడించు, పొందు, అన్వేషణకుపయోగించు అత్యంత కాంతిమంతమైన దీపముతోగాని, radio తో గాని, చూచుటలోనో, వినుటలోనో సాఫల్యము పొందు, (నడుమ ఎదురగు వ్యక్తి లేక వస్తువును) తనవెంట తీసికొనిపోవు, esp. *train stops to ~ up passengers*, ప్రయాణికులను ఎక్కించుకొనుటకు రైలుబండి ఆగును; (ఒక వ్యక్తితో) అప్రయత్నముగా పరిచయమేర్పడు (~*-up* n., అట్టి వ్యక్తి), (తప్పిపోయిన దారి, దేహపుష్టి, ఉత్సాహము) తిరిగి లభించు, కోల్పోయిన ఆరోగ్యమును గడించు, (ఒకరితో) పరిచయ మేర్పరచుకొను, (of motor engine) త్వరగా వేగమధికమగు; (games) ఒక జట్టు తరువాత మరియొక జట్టు చొప్పున ఎన్నికచేయు (~*-up* n., అట్టి జట్ల మధ్య ఆట). 9. దొంగతనముగా తాళములను తీయు వ్యక్తి, అట్లు తాళములు తీయుటకు వాడు పరికరము; ~*-me-up*, నిరుత్సాహముగా నున్నప్పుడు ఉత్తేజపరచు పానీయము (also fig.); ~*pocket*, జేబుదొంగ; ‖~*thank* (arch.), ముఖస్తుతిచేయువాడు; ~*-up*, (ముఖ్యముగా cricket ఆటలో బంతిని) పట్టి ఎత్తుట; gramophone లో sound-box బదులుగా loudspeaker ద్వారా record వినుటకు వీలిచ్చు సాధనము.

pick³, n. ఏరుట; ఎంపిక; దేనిలోనైన సర్వశ్రేష్ఠమైన భాగము (*the ~ of the bunch*, గుత్తిలో, రాశిలో అన్నిటికంటె మంచిది).

pick-a-back, adv. (వ్యక్తినో, వస్తువునో మోయు విధమును గూర్చి) మూటవలె భుజములమీద లేక వీపుమీద.

pickax(e), n., & v.t. & i. = PICK¹; (v.t.) గడ్డపలుగుతో (నేల మొ. వి) పగులగొట్టు; (v.i.) గడ్డపారతో, పలుగుతో పనిచేయు.

pickelhaube, n. వాడి చీలలుగల German శిరస్త్రాణము. [G]

picker, n. కోయువాడు, ఏరువాడు, ప్రోగుచేయువాడు, as *hop-~*, మద్యము కాచుటలో వాడు సూచ్యాకారపు hop పండ్లను కోయువాడు; *rag-~*, చెత్తప్రోగులనుండి గుడ్డపీలికలు మొదలైనవి ఏరుకొనువాడు; ఏరుట, కోయుట, ప్రోగుచేయుట మొదలగు పనులకు వాడు వివిధ యంత్రములు.

pickerel, n. చిన్న pike జాతి చేప.

picket, n., & v.t. & i. 1. కంచెగా పాతుటకు గాని, గుర్రము మొ.వానిని కట్టివేయుటకు గాని భూమిలో పాతిన వాడిగా చెక్కబడిన కొయ్య, రాట, గుంజ; (hist.) సైన్యములో నేరము చేసినవానికి (వాడిగా చెక్కిన కొయ్యపై నిలబెట్టు) దండన. 2. (mil.) (Also *piquet*, *picquet*) శత్రువుల రాకను కనిపెట్టుటకు గాని (*outlying ~*), యుద్ధమునకు సంసిద్ధముగా విడిసినచోట గాని (*in-lying ~*) ఉండు పరిమితసంఖ్యగల సేన, గస్తీదళము, ముఖ్యసేనకు స్వల్పదూరములో కొద్దిమంది సైనికులను నిలిపియుంచు చోటు; (in mod. use, chiefly) భద్రతకై సైన్యమును నిలిపియుంచిన పట్టణము మొ.వానిలో సేన విడిసినచోట రక్షకభటుల విధి నిర్వర్తించు గస్తీదళము. 3. (Usu. pl.) సమ్మె మొదలైనవి జరుగునప్పుడు పనివారిని పనిలో చేరవద్దని ఒప్పించుటకు కార్మికసంఘము విడివిడిగా కాని ఒట్టుగా కాని నిలిపియుంచిన మనుష్యులు. 4. vb. (స్థలమునకు) వాడి లిని కొయ్యల కంచెతో భద్రత చేకూర్చు, గుంజకు కట్టు, (మనుష్యులను) గస్తీపనికి గాని, పనివారు పనిలో ప్రవేశించకుండ ఒప్పించుటకు గాని నిలిపియుంచు; అట్టివారితో పనివారిని చుట్టుముట్టు; picket గా పనిచేయు.

picking, n. కృత్యర్థములలో, esp.: ~ & *stealing*, చిన్న దొంగతనములు చేయుట; (pl.) పరిన పరిగ, మిగిలిన తునుకలు; (pl.) అనుషంగిక లాభములు, చిల్లరగా దొంగిలించిన వస్తువులు.

pickle, n., & v.t. 1. మాంసము, కూరగాయలు మొ. వానిని నిలవయుంచుటకు వాడు ఉప్పునీరు, ద్రాక్షసారాయి, లేదా అట్టి ఇతర ద్రవము; ROD *in ~*, సమయము వచ్చినప్పుడు శిక్షించుటకుసంసిద్ధత; ఆహారము, ముఖ్యముగా (pl.) ఊరబెట్టిన కూరగాయలు; శుభ్రముచేయుట మొదలగు పనులకు వాడు ఆమ్లద్రావణము; *sad*, *sorry*, *nice*, etc. ~ (స్థితి); దుస్థితి. 2. v.t. ఊరవేయు (esp. in p.p.), ఉప్పునీరు మొ. వానితో కడుగు; (naut.) కొరడాదెబ్బలుతిన్న వ్యక్తి వీపుమీద ఉప్పునుగాని ద్రాక్షసారాయినిగాని రుద్దు; ~*d* (sl.) మద్యపానమువల్ల మత్తెక్కిన.

Pickwickian, a. (joc.). (మాటలను గూర్చి) *used in a ~ sense* (సాంకేతిక, నిరాత్మకాత్మక, లేదా గూఢ) అర్థములో ప్రయోగించు.

picnic, n., & v.i. 1. వనభోజనము, ఉద్యానములో భోజనముతోకూడిన విహారయాత్ర; (colloq.) అత్యంతము సమ్మతమైనది లేదా సులభసాధ్యమైనది (*no ~*, సులభసాధ్యమైన పని కాదు). 2. v.i. వనవిహారయాత్రలో పాల్గొను, ~kER¹ n., ~kY² a. (colloq.).

picot, n. lace మొ. వాని అంచులో మెలివేసిన దారముతో అమర్చిన ఉంగరమువంటి మడత.

picotee, n. వసుమ లేతవన్నెయు, దళముల అంచులవద్ద ముదురురంగునుగల పువ్వులు పూయు carnation అను పూలమొక్క.

picquet. See PICKET.

picric, a. ~ *acid*, అద్దకము, శస్త్రచికిత్స, ప్రేలుడుపదార్థములలో ఉపయోగించు పసుపు రంగుగల చాల చేదైన పదార్థము.

Pict, n. N. Britain లో వసించిన ప్రాచీన

జాతులకు చెందిన వ్యక్తి. PictISH a.

pictograph, n. చిత్రరూపక సంకేతము; ఇట్టి వానితోకూడిన ఆదికాలపు లిఖిత వృత్తాంతము. pictographIC a., pictographY[1] n.

pictorial, a. & n. **1.** చిత్ర(ముల) సంబంధమైన, చిత్ర(ముల) రూపమున వ్యక్తమైన; సచిత్రమైన, చిత్రమువంటి, చిత్రించదగిన. **2.** n. చిత్రములే ప్రధానమైన పత్రిక. ~LY[2] adv.

picture, n., & v.t. **1.** ముఖ్యముగా ఒక కళగా, వస్తువులను చిత్రించుట, గీయుట; ప్రతికృతి; చలనచిత్రము; అందమైన వస్తువు, as *her hat is a* ~, ఆమె తలటోపి అందమైన వస్తువు; దృశ్యము, దృష్టికి కలిగిన పూర్తి అనుభూతి; (fig.) ఊహ, కావ్యము; (*out of the* ~, ప్రమేయములేని: *come into the* ~, ఆసక్తి దాయకమగు); *she looks the very* ~ (సమగ్రస్వరూపము) *of health*. **2.** ~*-book*, (పూర్తిగాకాని, చాలవరకుగాని బొమ్మలుగల పుస్తకము); ~*-card*, చీట్లపేకలో రాజు, రాణి, జాకీ; ~*-gallery*, చిత్రప్రదర్శనశాల; ~*hat*, Reynolds, Gainsborough అను చిత్రకారుల చిత్రములలోవలె వెడల్పు అంచును, ఎక్కువ అలంకరణమునుగల స్త్రీ తలటోపి; ~ *postcard*, వెనుకవైపు చిత్రము ముద్రించిన postcard; ~*-writing*, ప్రాచీనకాలపు చిత్రలిపివలె సంఘటనలు మొ. వానిని చిత్రరూపమున జ్ఞాపకార్థము రచించియుంచుట; ‖ *moving* ~*s* or ellipt. *the* ~*s*, చలనచిత్రములు; ‖ ~*-palace*, *-theatre*, *-drome*, చలనచిత్రములను ప్రదర్శించు భవనము మొ. వి. **3.** v.t. చిత్రముల రూపమున చూపు, కండ్లకు కట్టినట్లు వర్ణించు, (తనకు తాను) ఊహించు. picturIZE, v.t., = FILM v., సినిమాతీయు.

picturesque, a. ఆకర్షణీయ చిత్రమువంటి, ఆకర్షణీయ చిత్రరచనకు విషయము కాదగిన; (భాష మొ. వానిని గూర్చి) కండ్లకు కట్టినట్లు విశదముచేయు, జీవకళగల. ~LY[2] adv., ~NESS n.

picul, n. China దేశపు తూనిక (133⅓ పౌనులు); ~*-stick*, బరువులను భుజముల మీద మోయుటకు వాడు దండము. [Malay]

piddle, v.i. (Arch.) చిన్నతనపు చేష్టలు చేయు, తేలికగా ప్రవర్తించు; (colloq. or childish) మూత్రవిసర్జనచేయు.

piddock, n. ఎరగావాడు నత్తవంటి జంతువు.

pidgin, pigeon, a. & n. **1.** ~ *English*, ముఖ్యముగా English మాటలతో కూడియుండి China దేశీయుల, European దేశీయుల నడుమ వాడుకలోనున్న అపభ్రంశ భాష. **2.** n. ‖ (colloq.). (ఒక వ్యక్తి యొక్క) వ్యాపారము, వృత్తి.

pie[1], n. = MAGPIE; *French*, *rain-*, *wood-*, ~, వడ్రంగిపిట్ట జాతులు; SEA-~, సముద్రతీరమున వసించు ఒకజాతి పక్షి.

pie[2], n. మాంసము, పండు మొ. వానిని లోపెట్టుంచి లేదా పైన పిండినిపూసి కాల్చిన తినుబండారము; *Apple-*~, (fig.); *have a finger in the* ~, (ముఖ్యముగా తనకు జోక్యములేని) వ్యవహారములో ప్రమేయము కలిగియున్న; *bran* ~, Christmas వేడుకలు మొ. సందర్భములలో యాదృచ్ఛికముగా తీయుటకు ఆటవస్తువులు మొ. వి ఊకలో దాచియుంచిన తొట్టె; MUD ~, పిల్లలు pie వలె రూపొందించిన బురద; ~*-crust*, pie మీది కాల్చిన పెచ్చు; (prov.) *promises are like* ~*crust, made to be broken*, వాగ్దానములు pie మీది కాల్చిన పూతవంటివి, భంగముచేయుటకు చేసినవి. ~*-man*, pies అమ్మువాడు.

pie[3], n., & v.t. (print.). (Also *printers'* ~), అస్తవ్యస్తముగా కలిసిపోయిన ముద్రాక్షరములు; (fig.) గందరగోళము; (v.t.) (అక్షరములను) కలుపు.

pie[4], n. Pakistan దేశపు నాణెము. [Hind.]

piebald, a. క్రమహీనముగా కలిసిన రెండు రంగులకు సంబంధించిన, ముఖ్యముగా నలుపు తెలుపులు (సాధారణముగా పకైన జంతువు, ముఖ్యముగా గుర్రమును గురించి), cf. SKEWBALD; (fig.) వివిధ వర్ణములుగల, సంకరమైన.

piece[1], n. **1.** ఒక వస్తువులోని నిర్దిష్టభాగములలో ఒకటి; *in* ~*s*, పగిలిన; *break to* ~*s*, ముక్కలగు; *go to* ~*s* (fig.), కూలిపోవు; *pick up the* ~*s*, (క్రిందపడిన బిడ్డ మొ. వారితో అను మాట). **2.** ఆవరణ పర్చడిన (భూమి) భాగము. **3.** (ఒక పదార్థములో) విడివడిన భాగము; *a* ~ *of* one's *mind*, మొగమోటమి లేకుండ వ్యక్తము చేయు అభిప్రాయము, మందలింపు. **4.** నిర్దిష్ట పరిమాణములో సిద్ధపరచిన వస్తువు. **5.** వేరువేరు కొలతలుగల ద్రాక్షసారాయి మొ. వాని పీపా. **6.** ~ *of work*, కృషిఫలము; ఉదాహరణము, నమూనా, as *a* ~ *of impudence*, పొగరుబోతుతనమునకొక ఉదాహరణము; *fine* ~ *of painting*, పేర్కొనదగిన చక్కని చిత్రము, etc.; ~ *of* GOODs, (joc.) వ్యక్తి. **7.** మందుగుండు వాడు ఆయుధము, ఫిరంగి (గొట్టము). **8.** చదరంగము, draughts మొ. ఆటలలో వాడు పావు. **9.** నాణెము, as *crown* ~, crown నాణెము; ~ *of eight* (i.e. REAL's), Spain దేశపు dollar నాణెము. **10.** చిత్రము; సాహిత్య సంగీత రచన, సాధారణముగా లఘుకృతి; నాటకము. **11.** *Paid by the* ~, చేసిన పనినిబట్టి వేతనమిచ్చుట; *of a* ~, ఏకరూపము, సంగతము; ~*-goods*, సునిర్ణీత పరిమాణములలో చేసిన నూలుబట్టలు (esp. Lancashire cotton goods); ~*-work*, చేసిన మేరకు వేతనము లభించు పని.

piece[2], v.t. కలుపు, ఒకటిగాచేర్చు; నూలు వడకుటలో ప్రోగులను కలుపు. piecER[1] n.; (ఒక వస్తువును మరియొకదానితో) అమర్చు; పొడిగించు; వివిధ భాగముల ననుసంధించుటచే (కథ, సిద్ధాంతము, సాక్ష్యపరంపర) గ్రహించు; రెండిటిని చేర్చు, అతికించు.

piece de resistance, n. భోజనములో ప్రధానమైన పదార్థము (also fig.). [F]

piecemeal, adv., a. & n. (Also *by* ~) తునక తునకగా, ఒక్కొక్కసారి ఒక్కొక్క భాగముచొప్పున; (adj.) క్రమక్రమముగా చేయబడిన.

pied, a. వివిధభాగములలో వివిధవర్ణములుగల.

pied a terre, n. తన అరికాలికి (పాదమునకు) విశ్రాంతి, ఆగుటకు అనువైన బస. [F]

pi(e)-dog. See PYEDOG.

pier, n. తరంగముల తీవ్రతను తగ్గించుటకు కట్టిన రాతికట్టడము; విహారమునకును, ఓడనుండి క్రిందికి దిగుటకును అనుకూలముగా సముద్రములోనికి కొంత దూరమువరకు ఇనుముతో కాని కొయ్యతో కాని నిర్మించిన కట్టడము, ~AGE(4) n.; వంతెన యొక్క తూముల ఆధారము; స్తంభము; కిటికీలు మొ. వాని మధ్య గట్టి రాతి నిర్మాణము; ~*-glass*, ఈ భాగమును నింపుటకు మొదట అమర్చుచుండిన పెద్ద అద్దము.

pierce, v.t. & i. (వాడిగానుండు పరికరము మొ. వానిని గూర్చి) చలి, నొప్పి, దుఃఖము, చూపు, గ్రహణశక్తి, అట్టి శక్తిగల వ్యక్తి;

కేక మొ. వానిని గూర్చి అలంకారికముగా కూడ) చొచ్చుకొనిపోవు; పొడుచు (వస్తువును సూది మొ. వానితో); (పిపా మొ. వానిలో) రంధ్రముచేయు; బలవంతముగా చొరబడు. **piercingLY**² adv.

Pierian, a. కళల అధిష్ఠానదేవతల నివాసస్థానమని పేరుపొందిన N. Thessaly లోని Pieria కు చెందిన.

pierrot, n. French మూకాభినయనాటకములోని పాత్ర; ముఖమునకు తెల్లని రంగు అద్దుకొని, వదులుగా నుండు తెల్లని దుస్తులు ధరించి సంచారము చేయుచుండు జానపద గాయకుడు.

pieta, n. క్రీస్తు మృతదేహమును తన ఒడిలో ఉంచుకొన్న Virgin Mary యొక్క చిత్రము లేదా శిల్పము. [It.]

pietism, n. 17 వ శతాబ్దములో Lutheran Church లో ధర్మనిష్ఠను పునరుద్ధరించుటకు Spencer సాగించిన ఉద్యమము; భక్తిభావము, అతిశయభక్తి లేదా భక్తియున్నట్లునటించుట. ~**IST** n., ~**istIC(AL)** aa.

piety, n. ధర్మనిష్ఠ, దైవభక్తి.

piezometer, n. పీడనవహాపక యంత్రపు రకములు, పీడనను గూర్చిన గ్రహణశక్తిని గుర్తించు యంత్రము.

piffle, v.i., & n. 1. (sl.). నీరసముగా మాటలాడు, ప్రవర్తించు, వ్యర్థముగ పలుకు. 2. n. నీరసపు, నిరర్థకపు ప్రసంగము. ~**ER**¹ n., ~**ing** a., చౌకబారు, పనికిమాలిన.

pig, n., & v.i. & t. 1. పంది, వరాహము; ఆహారము నిమిత్తము పంది (సాధారణముగా పందిపిల్ల, ఇంకను పాలుత్రాగు పిల్ల) మాంసము, ముఖ్యముగా వేయించిన పంది మాంసము; GUINEA-~ (lit. & fig.), Europe లో కొంతవరకు మచ్చిక జంతువుగా మారిన S. America పందికొక్కు జాతి జంతువు; Guinea విలువగల సొమ్మును తన రుసుముగా పొందు ఉద్యోగి, వైద్యపరిశోధన కుపయోగించు వ్యక్తి. 2. (colloq.) దురాశాపరుడు, శుభ్రతలేనివాడు, చిరచిరలాడువాడు, పెంకెవాడు, లేదా పీడించువాడు. ~**gISH**¹ a., ~**gishLY**² adv., ~**gishNESS** n. 3. ధాతుశుద్ధి యంత్రమునుండి వచ్చు నిడుపువాటు లోహపు (సాధారణముగా ఇనుము pig-iron) ముద్ద. 4. నారింజ తునక. 5. *Buy a ~ in a poke*, వస్తువును చూడకుండ, లేదా విలువ తెలియకుండ కొనుట; *bring* one's ~*s to a fine, a pretty, the wrong, market*, సాహసిక కార్యములో విఫలమగు; ~*s might fly*, అద్భుతమైన సంఘటనలు జరుగవచ్చును; *please the* ~*s*, joc. substitute for *please God*. 6. ~*headed*, మొండి, బుద్ధిలేని; ~*headedly*, adv., ~*headedness* n.; ~-*jump*, (గుర్రమునుగూర్చి) నాలుగుకాళ్ళు పైకెత్తి, కాళ్ళను దగ్గరకు చేర్చి కదే పోలగా గెంతు; ~*nut*, ఒక దుంప. ~*skin*, పందితోలు, (sl.) జీను; ~*sticking*, అడవిపందిని బల్లెముతో వేటాడు, పందిని కోయు; ~*sticker* n., (also, మడచి జేబులో నుంచుకొను పొడుగైన కత్తి); ~*sty*, పందులదొడ్డి, (fig.) మురికికొంప; ~*'s wash*, ~*wash*, సారాయి కాచుచోటను, వంటఇంటిలోను మిగిలిన పానీయము, పందులకు పోయునది; ~*weed*, పందులు మేయు ఒకజాతి మొక్క. 7. v.t. & i. పందులను ఈను. 8. v.i. సంగులవలె గుంపుగాకూడు (also ~ *it*). ~ **LET**, ~**LING**¹, nn., ~**LIKE** a.

pigeon, n., & v.t. 1. పావురము; *carrier* ~, *homing* ~, మెడకు కట్టిన సందేశము అను ఇంటికి తీసికొనిపోవునట్లు శిక్షణ పొందిన పావురములు. 2. అమాయకుడు, సులభముగా మోసగింపబడువాడు,as PLUCK² *a* ~, తెలివి మాలినవానిని వంచించు. 3. *Clay* ~, తుపాకి గురిగా బోనునుండి గాలిలోనికి విసురు పట్టి పళ్ళెరము; ~-*breast*, పార్శ్వమున కుంచించుకొనియున్న, నక్రముముగా ఏర్పడని మానవవక్షము; ~-*breasted*; ~ *English*, See PIDGIN; ~-*hole*, పావురాల గూడు, కాగితములు మొదలైనవి పెట్టుకొనుటకు అరలుగల బీరువ, (v.t.) లిఖితపత్రమును దినిలో నుంచు. విషయమును తరువాత పరిశీలించుటకు గాని అలక్ష్యముచేయుటకు గాని ప్రక్కకు నెట్టు, మనస్సులో ఒక విషయమునకు సునిశ్చితస్థానమునిచ్చు; ~ *pair*, కవలుగా పుట్టిన బాలుడు, బాలిక, లేదా దంపతులకు ఒక బాలుడు, బాలిక మాత్రమే పిల్లలుగా నుండు; ~*'s milk*, పావురములు తమ పిల్లలకిచ్చు కొంత భాగము జీర్ణమైన ఆహారము, || హాస్యమునకు పిల్లలను వెదకి తెమ్మని పంపు కల్పితవస్తువు; ~-*toed*, లోపలికి మణిగి ఉన్న కాలివేళ్ళుగల. 4. v.t. (వ్యక్తిని) వంచించి (వస్తువును) కాజేయు.

pigeonry, n. పావురములగూడు.

piggery, n. పందులను పెంచు చోటు; పందుల దొడ్డి; మురికిస్థలము; పేరాస, అశుభ్రత, మొండితనము, పీడించు స్వభావము.

piggy, పందిపిల్ల; (nursery) ~-*wiggy*, పందిపిల్ల. మురికిగానున్న బిడ్డ; || tip-cat అను ఆట.

pigment, n. వర్ణద్రవ్యము, రంగు, శరీరమునకు రంగునిచ్చు ఒక స్వాభావికద్రవ్యము. ~**AL**, ~**ARY**¹, aa., ~**ATION** n., వర్ణద్రవ్యపు చేరిక వల్ల చర్మమునకు రంగు వచ్చుట.

pigmy. See PYGMY.

pigtail, n. సన్నని పురిగా చుట్టిన పొగాకు; జడ. esp Manchu ప్రభుత్వకాలములో China దేశస్థులు, ఆటగాళ్లు, నావికులు ధరించిన జడ.

pike¹, n., & v.t. 1. బల్లెము, ఈటె, శూలము; || (dial.) గునపము, || ~*man*, గునపమును వాడు గని కార్మికుడు. 2. || కొండశిఖరము (Lake district లోని కొండల పేర్లలో). 3. ఎక్కువగా ఆహారము తిను పెద్ద మంచినీటి చేప. 4. v.t. బల్లెము గుచ్చు, బల్లెముతో పొడిచి చంపు.

pike², n. సుంకముకొరకు దారికి అడ్డముగా వేయు దూలము; సుంకము; సుంకము కొరకు మూయు ద్వారముగల బాట; ~-*man*, సుంకపు ద్వారముదగ్గర ఉండు కాపలా వాడు.[abbr. of TURNPIKE]

pikelet, n. వేడిగా నుండగనే తిను ఒక రకము cake.

***piker**, n. (colloq.). జాగ్రత్తపరుడు, లేదా భయస్థుడైన జూదరి, సాహసంలేని వ్యక్తి.

pikestaff, n. ఈటెకు అమర్చిన కర్ర; *plain as a* ~, సుస్పష్టమైన.

pilaster, n. ముఖ్యముగా గోడలో కలిసి నట్లు కట్టిన చతురస్రాకార స్తంభము.

pilau, -aw, -aff, n. ప్రాచ్యదేశములలో అన్నముతో మాంసము, సుగంధ ద్రవ్యములు మొ. వి కలిపిన ఒక వంటకము, పులావు

pilch, n. శిశువునకు లంగోటీపైన చుట్టు వస్త్రము.

pilchard, n. Herring జాతికి చెందిన చిన్న సముద్రపు చేప.

pilcorn, n. గింజకు పొట్టు అంటుకొనియుండని ఒకజాతి oat ధాన్యము.

pile¹, n., & v.t. 1. నేలలోకొట్టిన వాడి

కొయ్య, గూటము; వంతెన మొ. వానికి ఆధారముగా నదిలో అడుగునగాని అడుగులు దిగబడు నేలలోగాని అడ్డముగా నాటుదూలము; *~-driver*, ఈ కొయ్యలను నేలలోనాటు యంత్రము. **2.** v.t. గూటముల నేర్పరచు, నేలలోనికి గూటములను దించు.

pile[2], n. **1.** దొంతర, కుప్ప, ప్రోగు; *funeral ~*, చితి; ధనరాశి, సంపద, as *make a ~*, *make* one's *~*, కూడబెట్టు, కోరినంత గడించు. **2.** ఉన్నత భవన సముదాయము. **3.** విద్యుత్ప్రవాహమును ఉత్పత్తిచేయుటకు ఒకదానిపై నొకటి పర్యాయక్రమమున పేర్చిన లోహంఫలకముల దొంతి; (also *atomic ~*), అణుశక్తిని పరిశోధించుటకుగాని, ఉపయోగములోనికి తెచ్చుటకు గాని uranium ను, సంయమన సాధకమును ఉంచు పరికరము.

pile[3], v.t. పేర్చు, కుప్పవేయు; *~ arms*, కొనలను ఒకదానితో ఒకటి సంధించి, మొద్దు భాగములను నేలతాకించి (తరచుగా నాలుగు) తుపాకులను నిలబెట్టు; *~ up* (naut.), ఓడను కదలక నిలిచిపోవునట్లు రాతిబండలమీదగాని, నేలను తాకినట్లుగాని నడుపు; (colloq.) *~ up* (or *on*) *the agony*, బాధలు మొ. వానిని మరింత గాఢముగ వర్ణించు; *~ it on*, గోరంతలు కొండంతలుగాచేసి చెప్పు; (బల్ల మొ. వానిపై) పేర్చు.

|| **pile**[4], n. (arch.). నాణము యొక్క వెనుక వైపు; *cross or ~*, బొమ్మ కాని, బొరుసు కాని.

pile[5], n. మెత్తని వెంట్రుకలు, మెత్తని పక్షుల ఈకలు, గొర్రె ఉన్ని; ముఖ్యముగా velvet, plush మొ బట్టలపైగాని, తివాచీపైగాని ఉండు మెత్తని నూగు; *~ carpet*, మెత్తని నూగుగల తివాచీ. pilY[2] a.

pile[6], n. (Pl.) మూలవ్యాధి, మొలలవ్యాధి; (sing.) ఒట్టి మొల (పుండు); *~wort*, మూలవ్యాధిని పోగొట్టునని ప్రసిద్ధికెక్కిన lesser celandine అను పసుపుపచ్చని పువ్వులుపూయు మొక్క.

pilfer, v.t. & i. కొంచెము కొంచెముగా (ఏదైన వస్తువు) దొంగిలించు. ~AGE(3), ~ER[1], nn.

pilgarlic, n. (arch.). బట్టతల; బట్టతల గలవాడు; దయనీయస్థితిలో నున్నవాడు.

pilgrim, n., & v.t. పుణ్యక్షేత్రమును దర్శించు యాత్రికుడు; కైవల్యపథగామి అని భావింపబడువాడు; ప్రయాణికుడు; *the P~s of Gt Britain. of the U.S.*, పరస్పరాతిథ్యము మొ. వాని ద్వారా England, America దేశములమధ్య స్నేహాభివృద్ధికి కృషిచేయు సమాజములు; *P~ Fathers*, 1620 లో America లోని Massachusetts రాష్ట్రములో Plymouth వద్ద వలసప్రాంతమును స్థాపించిన English జాతి Puritan మత శాఖానుయాయులు; (v.i.) యాత్రికునివలె తిరుగు. ~IZE(2) v.i.

pilgrimage, n., & v.i. తీర్థయాత్ర; *go on (as) ~*, తీర్థయాత్రచేయు; (fig.) యాత్రగా గణింపబడు ఐహిక జీవితము; (v.i.) తీర్థయాత్రచేయు.

piliferous, a. రోమములుగల (esp. in bot.). piliFORM a.

pill[1], n., & v.t. **1.** మందు మాత్ర (*a ~ to cure an earthquake*, నివారణకు సరిపోని అల్పప్రయత్నములు); (fig.) చేయవలసి వచ్చిన పని; అవమానము మొదలైనవి (*swallow the ~*, *a bitter ~*, చేదు మాత్ర మ్రింగినట్లు అవమానమును దిగమ్రింగు, ఇష్టములేని పనిచేయు); *~box*, మందుమాత్రల డబ్బి, (joc.) ఇరుకైన శకటము లేదా కట్టడము, (mil.) దూరమున వేరుగా, ముఖ్యముగా భూగర్భమున, నిర్మించిన చిన్న శిలాదుర్గము; GILD[1] *the ~*, అప్రియమైన పనిని కొంతవరకు అనుకూలముగ నుండునట్లు మార్చు; (sl. or joc.) బంతి, e.g. cannon-ball, tennis-ball, ||(pl.) billiards; *~wort*, చిన్న గోళాకారపు కప్పుగల ఒకజాతిమొక్క. **2.** v.t. (sl.). ఎన్నికచేయక నిరాకరించు, ఓడించు.

|| **pill**[2], v.t. (arch.). దోచుకొను. కొల్లగొట్టు; (dial.) = PEEL[3].

pillag|e, n., & v.t. **1.** ముఖ్యముగా యుద్ధమునందు కొల్లగొట్టుట. **2.** v.t. దోపిడి (వ్యక్తిని, ప్రదేశములు, or abs.). ~ER[1] n.

pillar, n., & v.t. **1.** రాయి, కలప, లేదా లోహము మొ. వానితో ఆధారముగా కాని, అలంకారార్థముగా కాని నిర్మించిన స్తంభము; రాట, వేదిక; (fig.) ప్రధాన సమర్థనకారియైన వ్యక్తి, as *a ~ of the faith*, ఈ ధర్మమునకు ముఖ్యాధారమైనవాడు; నిలువున నున్న గాలి, నీరు మొ. వాని పరిమాణము; (mining) త్రవ్వకము సాగుచున్న గని పైకప్పునకు ఆధారముగా దట్టముగా పేర్చిన బొగ్గు మొ. వాని రాశి; *driven from ~ to post*, ఇటునటు ఒక ఆధారమునుండి మరొక ఆధారముదగ్గరకు పోవలసివచ్చు; || *~-box*, ఉత్తరాలువేయు డబ్బా. **2.** v.t. స్తంభములతోవలె ఆధారమిచ్చు. ~ET[1] n.

pillion, n. (Hist.) స్త్రీకొరకు తేలికగానుండు జీను, గుర్రముమీద రెండవవ్యక్తి, సాధారణముగా స్త్రీ కూర్చొనుట కనుకూలముగా జీనుకు తగిలించిన మెత్త; (mod.) motor-cycle మొ. శకటములపై నడుపువాని వెనుక మరియొక వ్యక్తి కూర్చొనుట కమర్చిన ఆసనము.

pilliwinks, n. (hist.). వ్రేళ్ళను గట్టిగా నొక్కి హింసించు సాధనము.

pillory, n., & v.t. **1.** బొండకొయ్య, నేరము చేసినవానిని ప్రజల హేళన మొ. వానికి గురిచేయుటకు వాని తలను, చేతులను రంధ్రములలో బిగించి బహిరంగస్థలమున ప్రదర్శించు కొయ్య చట్రము. **2.** v.t. దీనిలో (వ్యక్తిని) బిగించు. (fig.) అవహేళనపాలు చేయు.

pillow, n., & v.t. & i. **1.** తలగడ, దిండు; *take counsel of* one's *~*, యోచించుట. ఒక రాత్రి పట్టు; (techn.) తలగడ ఆకారము గల దుంగ లేదా ఆధారము; *~-case*, *-slip*, తలగడ గలీబు; *~-fight*, = BOLSTER[2] *-fight*, బడిపిల్లలు దిండ్లతో కొట్టుకొనుట. **2.** vb. తలగడనానుకొని విశ్రమించు; తలగడమీద విశ్రమించు. ~Y[2] a.

pilose, -ous, aa. వెంట్రుకలతో కప్పబడిన. pilosITY n.

pilot, n., & v.t. **1.** నౌకాశ్రయములోనికి వచ్చు, లేదా అచ్చటినుండి పోవు ఓడలను నడుపు అర్హతగల వ్యక్తి (*drop the ~*, విశ్వాసపాత్రుడైన సలహాదారును విడనాడు); చుక్కాని త్రిప్పువాడు (arch.); (aeronaut.) విమాన చోదకుడు లేదా విమానము నడుపు అర్హతగలవాడు, (now) విమానయానమును అదుపులోనుంచు యంత్రములను నడుపువాడు (*P~ Officer*, వైమానికదళములో ఒక ఉద్యోగస్థాయి); (fig.) మార్గదర్శి, ముఖ్యముగా వేటాడుచున్నచోట. **2.** *~ balloon*, గాలిలో ఎగురునప్పుడు వేర్వేరు ఎత్తులలో వాయువు ప్రసరించుచున్న దిక్కులను, వాయువేగమును తెలిసికొనుటకు ఎగురవేయు చిన్న గాలిగుమ్మటము; *~-cloth*, overcoat కుట్టించుకొనుటకు నావికులు వాడు గాఢ

చోంనీయని నిలిపంగు ఉన్నిబట్ట; ~ *engine*, మరియొక engine వచ్చుటకు రైలుమార్గము తగినట్లున్నదో, లేదో పరీక్షించుటకును, మార్గమును సిద్ధముచేయుటకును ముందు వెళ్ళు engine; ~*-jacket*= PEA-JACKET, ముతక ఉన్నిబట్టతో కుట్టిన నావికుల పొట్టి overcoat; ~*-fish*, సొరచేపకు మార్గానుకూల్యమును పరిశీలించుటకు ముందు పోవునని చెప్ప బడు చిన్న చేప; ~*-light*, మరియొక వాయువాహక దీపమును వెలిగించుటకొరకు వెలిగించి యుంచిన వాయువాహక దీపము (also ~*-jet*), విద్యుచ్ఛక్తితో వెలుగుసూచక దీపము, లేదా శాసనిక దీపము; ~ *scheme*, పరిశోధనకై మొదట చిన్నఎత్తున నడుపు పథకము. 3. v t. పథప్రదర్శనచేయు (lit. & fig.); (ఖాటపై, జలముపై) పథప్రదర్శకుడుగా వర్తించు; విమానచోదకుడుగా నుండు. ~AGE(3, 4) n., ~LESS a.

Piltdown, n. Sussex లోని కుగ్రామము; ~ *skull*, 1913 లో ~ లో లభించి, 1953వరకు ప్రాక్చారిత్రకయుగ మానవునిదని విశ్వసింప బడిన కపాలము.

pilule, pill-, n. మందుమాత్ర, చిన్నమాత్ర. **pilulAR**[1], **pilulOUS**, aa. [F]

|| **pimelode,** n. ఒక జాతి చేప.

pimento, n. ఒక చెట్టునకు కాయు సుగంధ యుక్తమైన ఎండిన కాయలు, Jamaica మిరియాలు; ఆ కాయలు కాయు చెట్టు.

pimp, n., & v.i. కుంటెనకాడు; v.i. తార్చు.

pimpernel, n. మేఘావృతమైన లేదా వర్షము కురియు వేళ ముడుచుకొను రక్తవర్ణపు (నీలపు, తెలుపు వన్నెలలోకూడ) పువ్వులు సంవత్సరమునకొకసారి పూయుచు పొలముల లోను, బంజరు నేలలలోను మొలుచు చిన్న మొక్క.

pimping, a. చిన్న, నీచమైన; రోగగ్రస్త మైన.

pimpl|e, n. మొటిమ. ~ED[2], ~Y[2], aa.

pin[1], n. 1. గుండుసూది. 2. వేరువేరు ప్రయోజనముల కుపయోగించునట్టి కొయ్య లేదా లోహపు గూటము, గసిక (*split* ~, చీలిఉన్న సీల); తంత్రీ వాద్యములలో తీగలనుమట్టు కొయ్యలు; నావలో త్రెడ్డునకు ఆధారముగా దించిన సీల; BELAY*ing*-~, పడవపగ్గ మును చుట్టుట కుపయోగించు గసిక; DRAWING-~, రేఖాచిత్ర రచనకు కాగితమును బల్లకు బిగించియుంచు సూది; HAIR~, తలవెంట్రుకలను బిగించుటకు వాడు ~; || NINEPIN, ఒక ఆటలో వాడు తొమ్మిది కొయ్యలలో ఒకటి; *don't care a* ~, ఏమాత్రము లక్ష్యముచేయకపోవు. 3. pl. (colloq.). కాళ్ళు, as *quick on his* ~*s*, వడిగానడచు. 4. ~*s & needles*, తిమ్మిరిపట్టి పోవునప్పుడు కాలిలోగాని, చేతిలోగాని కలుగు నొప్పి అను భూతి. 5. 4½ gallons పరిమాణముగల చిన్న పీపా. 6. ~*cushion*, వాడుకకు సిద్ధముగా నుండునట్లు గుండుసూదులుగుచ్చిన మెత్త; ~*-feather*, ఎదుగని ఈక; ~*-fire cartridge*, సూది తోడ్పాటుతో ప్రేల్చు తూటా; ~*-head*, (fig.) సూదిగుండువలె సూక్ష్మమైనది; ~*-hole*, సూదితో చేసిన రంధ్రము లేదా గూటము పట్టునట్టి రంధ్రము; ~*-money*, వస్త్రములు మొ. ఖర్చులకొరకు ఏటేట స్త్రీకి ఇచ్చు డబ్బు, సొంతఖర్చుల నిమిత్తము భార్యకు నిర్దేశించిన డబ్బు; ~*-point*, సూదిమొన, (fig.) అతి సూక్ష్మమైనది, (attrib. గురిచూడవలసిన వానినిగూర్చి) చిన్నవి, మరియు బాంబులు ప్రేల్చుటకాని, ఫిరంగులతో కాల్చుటగాని చాల కచ్చితముగా చేయవలసినవి; (v.t.) అట్టి గురిని గుర్తించి అవసరమైనంత కచ్చితముగా దానిపై బాంబులువేయు, కచ్చితముగ పేర్కొను, నిర్దేశించు; ~*prick*, (fig.) అల్పవిషయములవల్ల కలుగు బాధ; ~*-table*, వినోదమునకు, జూదమునకు అమర్చిన బల్ల రకములు; ~*tail*, కొనతేలిన తోకగల బాతుల, నీటిపతుల జాతులు; ~*-tuck*, అలంకారార్థము చాల సన్నని మడత; ~*-wheel*, చిన్న విష్ణుచక్రమువంటి బాణ సంచా.

pin[2], v.t. సూది(దుల)తో ఒకదానిని మరియొకదానితో కట్టు; ~ *up* (archit.), = UNDERPIN, దన్నుగా స్తంభమును నిలుపు; సూది, ఈటె మొ. వానితో దూయగుచ్చు; ~ one's *faith on*, (వ్యక్తి మొ. వానిపై) అంతరంగమున విశ్వాసము కలిగియుండు, పట్టుకొని (గోడ మొ. వానికి) నొక్కియుంచు; (వాగ్దానము, ఏర్పాటు మొ. వానికి) (వ్యక్తి మొ. వానిని) బద్ధముచేయు; ఊచలు మొ. వానితో ఆవరణ కల్పించు; ~*-up*, గోడ మొ. వానికి సూదులతో తగిలించిన అభిమాన పాత్రమైన లేదా ప్రసిద్ధమైన వ్యక్తి చిత్రము; (also attrib. esp. ~*-up girl*, గోడపై తగిలించదగినంతటి ఆకర్షణీయమైన చిత్రము నందలి యువతి).

pinafor|e, n. బిడ్డ దుస్తు మురికికాకుండ దానిపై ధరించు బట్ట. ~ED[2] a.

pinaster, n. SW. Europe ప్రాంతమున పెరుగు ఒకజాతి దేవదారు వృక్షము.

pince-nez, n. ముక్కును పట్టుకొని యుండుటకు స్థితిస్థాపకపు కమానుగలకండ్లజోడు. [F]

pincers, n. pl. (Also *a pair of* ~) శ్రావణము, పటకారు; గుల్లగల ప్రాణులు మొ. వానికి ఉండు పటకారువంటి అవయవము; ~ *movement*, (mil.) ఇరుపైపులనుండి శత్రు సైన్యమును సమీపించుట (also *pincer movement, attack*, etc.).

pincette, n. చిన్న పటకారు, చిమటా [F]

pinch[1], n. గిల్లుట, పిండుట; (fig.) (దారిద్ర్యము మొదలైనవాని) ఒత్తిడి; *at a* ~, క్లిష్టసమయములో; చిటికెడు, as *a* ~ *of snuff, salt*, చిటికెడు నస్యము, ఉప్పు.

pinch[2], v.t. & i. గిల్లు, పిండు, ముఖ్యముగా బొటనవ్రేలు, మిగిలిన వ్రేళ్ళనడుమ (also fig. of cold, hunger, etc., esp. ~*ed with cold*, చలితో కొంకరులు పోవుచున్న; *that is where the shoe* ~*es*, అదియే చిక్కు లేదా బాధ; (వ్యక్తి మొ. వానినుండి ధనము మొ. వానిని) గుంజు; (వ్యక్తి మొ. వానికి ఆహారము మొ. వానిని) తగినంత ఇవ్వకపోవు; లోభిగనుండు; || (గుర్రమును ముఖ్యముగా పందెములో) పురికొల్పు; (బుద్ధిపూర్వకముగగాని, లేకుండగాని) గాలిపాటుగా నావనడుపు; (sl.) (వస్తువును) దొంగిలించు, (వ్యక్తిని) దోచుకొను, బంధించు, అధీనము లోనికి తీసికొను.

pinchbeck, n. & a. 1. బంగారమువలె నుండి చౌకబారు నగలు మొదలైనవి చేయుట కుపయోగించు రాగి, తుత్తునాగముల మిశ్రమము. 2. a. నకిలీ, మోసపు.

Pindari, n. భారతదేశములో క్రీ.శ. 17, 18 శతాబ్దములలో గుర్రముపై సెక్కి దోపిడి చేయు బందిపోటు దొంగ. [Hind.]

Pindaric, a. & n. 1. Greek కవి Pindar సంబంధమైన; Pindar తో పోల్చనగునని భావింపబడిన. 2. n. (usu. pl.). Pindar రచించిన Odes అను గీతములు, ~ వాడిన ఛందము, ~ కవితలు.

pine[1], n. దేవదారు వృక్షజాతులు; *Chile* ~, Araucaria వంశమునకు చెందిన ముండ్ల చెట్టు; ~*apple*, అనాసపండు, (sl.) చేతితో

విసరు శాంబు; ~*-beauty*, ~ *carpet*, pine చెట్లపై పెరుగు చిమ్మెట జాతులు; ~*-cone*, pine ఫలము; ~ *marten*, Britain లో నుండు ముదురుగోధుమవన్నె గల ముంగిసజాతి జంతువు.

pine^2, v.i. శోకము, వ్యాధి మొ. వానివల్ల క్షీణించు, కృశించు; (ఒకదానిని, ఒక పని చేయవలెనని) గాఢముగ వాంఛించు.

pineal, a. (anat.). దేవదారుఫలము ఆకారము గల; ~ *gland*, మెదడులోని మూడవపొర వెనుక ఉండి, చేయు పని తెలియని ఒక మాంస గ్రంథి.

pinery, n. అనాసచెట్లు పెంచు స్థలము; దేవదారు వనము.

pinfold, n., & v.t. బందెందొడ్డి; (v.t.) ఈ దొడ్డిలో (పశువులను) బంధించు.

ping, n., & v.i. 1. గాలిలోనికి తుపాకిగుండు దూసికొనిపోవునప్పుడగు ధ్వనివంటి గింగురుమను ఆకస్మికధ్వని. 2. v.i. అట్టి ధ్వనిచేయు, అట్టి ధ్వనిచేయుచు గాలిలోనికి దూసికొనిపోవు.

ping-pong, n. Table-tennis ఆట, బల్లమీద celluloid బంతులతోను, చర్మము లేదా చెక్కతో చేసిన bats తోను ఆడు tennis వంటి ఆట.

pinguid, a. (usu joc.). క్రొవ్విన, నూనె కారుచున్న, జిడ్డుగానున్న.

pinguin, n. అనాసజాతికి చెందిన W.-Indian మొక్క; దాని కాయ.

pinion^1, n. పక్షి రెక్క కొన; (poet.) రెక్క; రెక్కలో ఎగురుటకు తోడ్పడు ఏ ఈక యైనను; (in carving) ముందేతికి ప్రతిగా నుండు రెక్క భాగము.

pinion^2, v.t. ఎగురనీయకుండ రెక్క కొనను కత్తిరించివేయు; (వ్యక్తి) చేతులను కట్టివేయు, కట్టు (చేతులను); (వ్యక్తి మొ.వానిని దేనికైన) గట్టిగా కట్టివేయు.

pinion^3, n. పెద్ద కక్కుల చక్రముతో కలియు చిన్నకక్కుల చక్రము; చక్రమునకు అమర్చిన కక్కులుగల కుదురు.

pink^1, n. & a. 1. తోటలలో పెంచెడి సువాసనగల, తెల్లని, గులాబిరంగు, కెంపువన్నె, లేదా బహువర్ణముల పువ్వులుపూయు పూల మొక్క. 2. *The* ~, (మూర్తీభవించిన పరిపూర్ణత) *of elegance* etc.; *the* ~ (పరిపూర్ణ స్థితి) *of health* etc. (also sl., *in the* ~, abs. బాగుగా, మంచిస్థితిలో). 3. పాటల వర్ణము. 4. నక్కలనువేటాడు వ్యక్తి ధరించు ఎరుపురంగు coat, దాని బట్ట; నక్కల వేటగాడు. 5. adj. వేరువేరు రకముల గులాబి రంగు, as *rose*, *salmon*, -~. ~ISH^1, ~Y^2, aa., ~NESS n.; (pol.) ఎరుపురంగు సంకేతమైన రాజకీయ వర్గముపట్ల మొగ్గు చూపు; ~*-eye*, గుర్రములకు అంటు వ్యాధిగావచ్చు జ్వరము, (మనుష్యుల) కంటి కలకజబ్బు.

pink^2, n. పచ్చైన తెలుపురంగు మూలముతో వృక్షసంబంధమైన రంగు పదార్థమును కలిపి చేయు పసుపుపచ్చని వర్ణద్రవ్యము, (*brown*, *French*, *Dutch*, etc. ~).

pink^3, n. (hist.). ముఖ్యముగా వెనుక భాగము ఇరుకుగానుండు నావ (orig. చిన్నదిగా, చదునైన అడుగుతో ఉండునట్టిది).

pink^4, v.t. కత్తి మొ. వానితో కొద్దిగా గ్రుచ్చు; (also ~ *out*), (చర్మము మొ. వానిని) అలంకారముకొరకు రంధ్రములు చేయు; అలంకరించు, సింగారించు.

||**pink^5**, n. Salmon చేపపిల్ల; (dial.) minnow అను మంచినీటి చేప.

pink^6, v.i. (motor-engine గురించి) నూనె సరిగా కాలకపోవుటవలన బిగ్గరగా ప్రేలుడు ధ్వనుల పరంపరనుచేయు.

***Pinkster**, n. Whitsuntide అను క్రైస్తవ పర్వదినము; *P~ flower*, గులాబి రంగుగల azalea. [Du.]

pinna, n. చెవిలోని వెడల్పైన పై భాగము; సంకీర్ణ పత్రములోని ప్రాథమిక విభాగము; చేప పొలుసు, చేప పొలుసువంటి నిర్మాణము.

pinnace, n. యుద్ధనౌకకు చెంది (సాధారణముగా ఎనిమిది త్రెడ్లతో నడచు) రెండు గట్టులుగల పడవ, ఇప్పుడు తరచుగా ఆవిరితో గాని, petrol తో గాని నడుపబడుచున్నది.

pinnacle, n., & v.t. బురుజు, పైకప్పు మొ. వానిపై అలంకారార్థము నిర్మించిన సాధారణముగా చివర కొనదేలిన చిన్న గోపురము; సహజశిఖరము, శృంగము; (fig.) సర్వోచ్చ స్థానము, పరాకాష్ఠ; (v.t.) గోపురము(వలె) ఏర్పరచు, గోపురముగా ఏర్పడు, గోపురముల నమర్చు.

pinnate, a. (Bot., సంకీర్ణపత్రమునుగూర్చి) ఈనెకు ఇరుప్రక్కల చిన్న ఆకుల శ్రేణులుగల; (zool.) ఇరుసునకు రెండువైపుల శాఖలు, పొడుగు మీసములు మొదలైనవిగల. **pinnated** a., ~LY^2 adv.

pinner, n. కృదర్థములలో, also, రెండువైపుల పొడుగుగా వ్రేలాడు భాగములను సూదులతో చేర్చిన టోపీ.

pinni-, comb. form of L *pinna*, *penia*, wing, రెక్క, పొలుసు, as: ~*grade*, ~*ped*, aa. & nn.

pinnothere, -tere, n. ముత్యపుచిప్పలు, నత్తగుల్లలు మొ. వానిలోని ప్రాణులతో ఆహారమును పంచుకొనుచు కలిసి వసించు చిన్న పీతలు.

pinnule, n. (Bot.) సంకీర్ణపత్రములోని అప్రధాన విభాగము; (zool.) చిన్న రెక్క లేదా పొలుసువంటి భాగము, అవయవము; ఎత్తులను కొలుచు యంత్రము మొ.వాని సూచిక చివర నుండి కనిపించు దృశ్యము. ~AR^1 a.

pinny, n. PINAFORE అను మాటకు పిల్లల కుదింపు మాట.

†**pinoc(h)le**, n. ఒక రకము పేకాట.

***pinole**, n. పేలపిండి. [Aztec]

pint, n ద్రవములు మొదలైనవి నింపుటకు కొలత, gallon లో ⅛ వంతు.

pintado, n. (Now usu. ~ *bird*, *petrel*) petrel జాతికి చెందిన పక్షి; గినికోడి. [Port.]

pintle, n. పీల రకములు, ముఖ్యముగా దానిపై మరొకదాని భాగము తిరుగునట్టి పీల.

***pinto**, a. & n. క్రమములేకుండ రెండు రంగులు, ముఖ్యముగా నలుపు తెలుపు రంగులు గల (గుర్రము). [Sp.]

pinxit, pinxerunt, v.t. చిత్రించిన కళాకారుడు (చిత్రపటముమీద చేవ్రాలుతో చేర్చు మాట), as FECIT. [L]

piny, a. దేవదారు సంబంధమైన, దేవదారు వృక్షములవంటి, దేవదారువృక్షములు సమృద్ధిగానున్న.

piolet, n. Alps పర్వతములనధిరోహించువాడు మంచును పగులగొట్టుటకువాడు గొడ్డలి. [F]

pioneer, n., & v.i. & t. 1. (Mil.) సైన్యము నడచునప్పుడు పారలు మొ. వానితో ముందుగా వెళ్ళి దారి నేర్పరచు పదాతిదళములో నొకడు; ఉద్యమము నారంభించువాడు, మొదటి అన్వేషకుడు మొదలైనవారు. 2. v.i. అగ్రగామిగా వర్తించు. 3. v.t. అగ్రగామిగా (దారి మొదలైనవి) ఏర్పరచు; (ఒక బృందమునకు) అగ్రగామిగా వ్యవహరించు, దారి చూపు, వెంటకొనిపోవు.

piou-piou, n. (Pop.) French సైనికుని ప్రతిరూపము, మువ్వ. [F]

pious, a. భక్తిగల, మతధర్మాసక్తి గల;

~ *founder* (ఈశ్వరుని ఘనత చాటుటకును, మానవుల మేలు కొరకును కళాశాల మొ. వానిని) నెలకొల్పువాడు; (arch.) తన విధి నిర్వహణమున శ్రద్ధకలిగిన; ~ FRAUD, మోసపోయినవాని లాభముకోరి, ముఖ్యముగా అతని మతవిశ్వాసమును దృఢము కావించుటకు చేయు మోసము. ~LY² adv.

pip¹, n. గొంతులో చిక్కని కఫము, తరచుగా నాలుక కొనను తెల్లని పొర లక్షణములుగా గలిగి కోళ్ళు, డేగలు మొ.వానికి వచ్చు ఒక వ్యాధి; || (sl.) హఠాత్తుగా క్రుంగిపోవుట, చిరచిరలాడుట; (*he has the* ~, వాడు చిరచిరలాడుచున్నాడు, లేదా క్రుంగిపోయియున్నాడు; *he gives me the* ~, అతనిని చూచినచో నాకు నిరుత్సాహముగానుండును).

pip², n. పేకముక్కలు, పాచికలు, domino ఆటలో వాడు ఇటుక ఆకారపు పాచికలు మొ. వానిలో ప్రతి గుర్తు; సైన్యాధికారి భుజముపై (హోదాను సూచించు) నక్షత్ర చిహ్నము; గుత్తులుగాపూయు పువ్వులలో విడి పువ్వు; అనానసపండు పైనుండు గడులలో ఒకటి.

|| **pip³**, v.t. (colloq.). club ఎన్నికలో అభ్యర్థిని తిరస్కరించు; ఓడించు; తుపాకితో కాల్చు.

pip⁴, n. సీమరేగు, ఆత్తి, నారింజ మొ. పండ్లలోనిగింజ. ~LESS a.[app.abbr.of PIPPIN]

|| **pip⁵**, n. సంగీతములద్వారా సందేశములు పంపువారి వ్యవహారములో 'P' అను అక్షరము. as in ~*emma, O.* ~.

|| **pip⁶**, n. హ్రస్వమైన పెద్ద ధ్వని, సాధారణముగా, యాంత్రికముగా చేయునట్టిది (*the six* ~*s of the time-signal,* గంటను సూచించుటకు వరుసగా వినిపింపజేయు ఆరు ధ్వనులు).

pipal. See PEEPUL.

pipe¹, n. 1. ముఖ్యముగా నీరు, సూక్ష్మవాయువు మొ. వి కొనిపోవుటకు కొయ్య, లోహము మొ. వానితో చేసిన గొట్టము. 2. ఒక గొట్టముమాత్రమే గల వాయుపూరక వాద్యము, organ అను వాద్యములో ధ్వని ఉత్పత్తిచేయు ప్రతి నాళము; (pl.) = BAG¹-~*s*, గొట్టములు, తిత్తి అమర్చిన ఒక వాయుపూరక వాద్యము; ఓడమీద తెరచాపల పర్యవేక్షకోద్యోగి ఊదుబూర, దానిని ధ్వనింపజేయుట. 3. కంఠస్వరము, ముఖ్యముగా పాడునప్పుడు; పక్షిపాట, స్వరము. 4. జంతుదేహములో గొట్టమువంటి అవయవము, నాళము మొ. వి. 5. వస్తుల స్తంభాకారమునసున్న ఖనిజపు పొర. 6. అడవి జాతులను తప్పుదారిపట్టించి పట్టుకొనుట కేర్పరచిన తూము. 7. (Also *tobacco*-~) పొగత్రాగుటకు మట్టి, కొయ్య మొ. వానితో చేసిన గొట్టము; దానిలో కూరిన పొగాకు. as *light* ~, కొద్దిపాటి పొగాకు; *a* ~, ఒక్కసారి త్రాగుటకు వీలయినంత పొగాకు; PEACE-~, N. American India(n) వారిలో శాంతిచిహ్నముగా పొగాకుతో పొగత్రాగు గొట్టము; || *King's* or *Queen's* ~, London ఓడరేవులో ఒకప్పుడు దొంగరవాణా పొగాకును తగులబెట్టుటకు ఉపయోగించుచుండిన కొలిమి; *put that in your* ~ *& smoke it,* చెప్పినచో ఈ వాస్తవమును జీర్ణించుకొనుము. 8. ద్రాక్షసారాయి నిలువచేయు పీపా, ముఖ్యముగా కొలతగా, సాధారణముగా 105 గాలన్ల పరిమాణము. 9. ~-*clay*, పొగత్రాగు గొట్టములు చేయుటకును, (ముఖ్యముగా సైనికులచే) తెల్లని లాగులు, పటకాలు మొ. వానిని శుభ్రముచేయుటకును ఉపయోగించు తెల్లని నున్నని మట్టి; (fig.) దండులో దుస్తులు మొ. వానికి సంబంధించిన అత్యల్ప విషయములపట్ల అతిశ్రద్ధ; (v.t.) తెల్లని మట్టితో తెలుపుచేయు; *~ *dream*, నల్లమందు పొగత్రాగుటచే వచ్చు కలవంటి విపరీతమైన ఊహ; ~-*fish*, పొడుగైన మూతిగల సన్నని, పొడుగు చేప (జాతులు); ~-*light*, పొగత్రాగు గొట్టమునకు నిప్పంటించుటకు కాగితముతోగాని, సన్నని చెక్కతోగాని చేసిన సాధనము; ~*line*, ముఖ్యముగా దూరప్రాంతమునకు petroleum పంపుటకుపయోగించు గొట్టము, (fig.) ఉత్పత్తిదారుని నుండి దుకాణదారునికి లేదా (పారిశ్రామిక) వినియోగదారునికి సరుకు నిరంతరాయముగ రవాణా అగుట; ~ *major*, పటాలములో గొట్టపువాద్యము ఊదువారిపై non-commissioned అధికారి; ~-*rack*, పొగత్రాగు గొట్టములను నిలబెట్టు అరలుగల గోడపలక; ~-*rolls* (hist.), Britain ప్రభుత్వపు ఆర్థిక శాఖాకార్యాలయపు ప్రాచీన పత్రములు (అప్రధాన పత్రములను గొట్టము ఆకారములో చుట్టియుంచుటవల్ల ఈ నుడికారము ఏర్పడి యుండవచ్చును); ~-*stone*, American-Indians పొగత్రాగు గొట్టములను చేయుటకు వాడు గట్టి, ఎర్రని మట్టి. ~-FUL n., ~ LESS, pipY², aa.

pipe², v.i. & t. 1. గొట్టపు వాద్యముపై (స్వరము మొదలైనవి) పలికించు, ఈ ధ్వనితో (వ్యక్తి మొ. వానిని) వెంటకొనిపోవు, కొనిపోవు; బూరా ఊది (నావికులను పని, భోజనము మొ. వానికి) ఆజ్ఞాపూర్వకముగా పిలుచు (~ *away*, నావ బయలుదేరుటకు శబ్ద సంకేతము చేయు); బూరా ఊదు; కీచుగొంతుకలో పలుకు; ~ *down*, (naut.) కర్తవ్యమునుండి తొలగించు, (sl.) ఆర్భాటము తగ్గించు, దృఢవిశ్వాసము సడలు; ~ *up*, వాయించుట లేదా పాడుట ప్రారంభించు; ~ *one's eye(s)*, ఏడ్చు. 2. (Pink మొదలగు పూల మొక్కల) రెమ్మలను కణుపుల దగ్గర కత్తిరించి అంట్లు నాటు. 3. దుస్తులు, cakes మొ. వానికి అలంకారార్థము అంచులనుకుట్టు. 4. గొట్టములను అమర్చు; గొట్టములద్వారా (ద్రవము, నీరు, సూక్ష్మవాయువు మొదలైనవి) కొనిపోవు.

|| **pip emma**, adv. (colloq.). అపరాహ్ణము.

piper, n. గొట్టపువాద్యము ఊదువాడు, ముఖ్యముగా ఊరూరు తిరుగు వాద్యగాడు; తిత్తి వాద్యగాడు; *pay the* ~ *(& call the tune)*, ఖర్చు భరించి కార్యక్రమమును (తన అభిమతానుసారము) నడుపు; గేసుజాతులు; బలము కోల్పోయిన గుర్రము; || వంచనచే ఇతర జంతువులను వశపరచుకొనుటకు తోడ్పడు కుక్క..

pipette, n. ముఖ్యముగా రసాయన శాస్త్రములో కొలది ప్రమాణములో ద్రవములను మార్చుటకు వాడు సన్నని నాళిక. [F]

piping¹, n. పూర్వార్థములలో కూడ; గొట్టమువంటి మడతలో దప్పిన నాడాతో దుస్తులకు చేయు అలంకరణము; cake పై చక్కెరతో నాడాలవలె అమర్చిన అలంకరణము.

piping², a. పూర్వార్థములలో; *the* ~ *time(s) of peace*, (యుద్ధకాల వాద్యములకు మారుగా వేణువాద్యము వినిపించు ప్రశాంత కాలము); ~ *hot*, మిక్కిలి వేడిగానున్న.

pipistrel(le), n. చిన్నజాతి గబ్బిలము. [F]

pipit, n. భరతపక్షి (lark) వంటి పక్షి.

pipkin, n. చట్టి కుండ, చిన్న మట్టి మూకుడు.

pippin, n. Apple పండు జాతులు.

pip-squeak, n. (sl.). గాలిలో దూసికొని పోవునప్పుడు pip అను ధ్వనిచేయు ఫిరంగి గుండు; ఉపేక్షింపదగిన లేదా తుచ్ఛమైన వ్యక్తి లేదా వస్తువు.

piquant, a. హితవుగా నుండునంతటి కారము గల, చురుకును, ఆకలిపుట్టించునట్టి; (fig.)

మనస్సునకు ఆహ్లాదకరమైన ఉత్తేజమునుగాని, క్షోభనుగాని కలిగించునట్టి. piquANCY n., ~LY² adv.

pique¹, v.t., & n. 1. చిరాకుపరచు, పరాభవించు; (జిజ్ఞాసను, ఆసక్తిని) రేకెత్తించు;అహమహమికతోనుండు. 2. n. ద్వేషము, విరోధము, క్రోధము, as *in a fit of* ~, కోపావేశములో; *took a ~ against me*, నాపై కోపముతోనున్నాడు.

pique², n., & v.t. & i. పేక ఆటలో ఎదుటి ఆటగానికి ఓకులు రాకముందే తాను 30 ఓకులు గెలుచుట; (v.t.) ఎదుటి ఆటగానిపై 30 ఓకులు గెలుచు: (v.i.) 30 ఓకులు గెలుచుకొను.

pique³, n. గట్టి అంచుగల నూలువస్త్రము.

piquet¹, n. 2 మొదలు 6 వంతుల ముక్కలను తొలగించి, మిగిలిన 32 ముక్కలతో ఇద్దరు ఆడు పేకాట.

piquet². See PICKET.

piragua, periagua, n. ఒక్క చెట్టు మ్రానినే తొలిచి చేసిన పొడుగైన, ఇరుకైన డోనె: రెండు తెరచాప స్తంభములుగల పడవ.

pirate, n., & v.t. & i. 1. ఓడదొంగ (ఉపయోగించు ఓడ); బందిపోటు దొంగ; ఇతరుని గ్రంథస్వామ్యమును ఉల్లంఘించువాడు; అధికారికమైన అనుమతిలేకుండ రేడియో ప్రసారము చేయువాడు (freq. attrib., as *a ~ broadcast*, అధికారికమైన అనుమతి లేకుండ దొంగచాటుగా చేయు రేడియో ప్రసారము); ‖ ఇతరులు హక్కు పొందిన మార్గములో అనుమతిలేకయే నడచునట్టి, లేదా నిర్ణీతమైన రుసుముకంటె ఎక్కువ వసూలుచేయునట్టి, లేదా ప్రయాణికులను వేధించునట్టి bus. 2. v.t. కొల్లగొట్టు; స్వలాభమునకై అనుమతిలేకుండ (పుస్తకము మొ. వానిని) పునర్ముద్రించు. 3. v.i. ఇట్టి చౌర్యమునకు పాలుపడు. pirACY n., piratIC(AL) aa., piraticalLY² adv.

pirogue, n. = PIRAGUA. [F]

pirouette, n., & v.i. 1. ఒక ఇతివృత్తముతో ప్రదర్శితమగు సామూహిక నృత్యములో నర్తకుడు ఒక్కకాలిపై, లేదా కాలివ్రేలిపై గిరగిర తిరుగుట. 2. v.i. ఈవిధముగ నృత్యముచేయు.

pis aller, n. అంతకంటె మంచిది లేనందున అనుసరించు మార్గము మొ.వి. [F]

piscary, n. *Common of ~*, ఇతరునికి చెందిన నీటిలో యజమాని (తదితరుల)తోపాటు చేపలుపట్టు హక్కు.

piscatory, a. జాలరులకు, లేదా చేపలు పట్టుటకు సంబంధించిన; piscatoriAL a., చేపలు పట్టుటకు అలవాటుపడిన.

Pisces, n. pl. రాశిచక్రములో 12వ నక్షత్ర కూటము; మీనరాశి. [L]

pisciculture, n. కృత్రిమమైన చేపల పెంపకము. piscicultur AL a., piscicultur IST n.

piscina, n. (pl. *-ae*, *-as*). చేపలను పెంచు చెరువు, ప్రాచీనకాలమున Rome నగరములో స్నానతటాకము; (eccl.) Church లో పూజాపాత్ర మొ. వి కడిగిన నీటిని తీసికొనిపోవుటకుపయోగించునట్టి చిల్లులుగల రాతి పాత్ర.

piscine¹, n. స్నానమునకు వాడు మడుగు. [F]

piscine², a. మత్స్యసంబంధమైన.

piscivorous, a. చేపలను తినెడి.

pise, n. భవననిర్మాణమునకై చిక్కబడునట్లు కలపబడిన బంకమన్ను (మరియు గులకరాళ్ళు లేదా కంకర). [F]

Pisgah, n. యూదులకు దైవము వాగ్దానము చేసిన దేశమును చూచుటకు Moses ఎక్కిన పర్వతము; (fig.) ~ *glance, prospect, sight*, etc. పర్వతాగ్రమునుండి అవలోకనము మొ. వి. [Heb.]

pish, int. తిరస్కారము, అసహిష్ణుత, లేదా చీదర వ్యక్తముచేయుటకు అను మాట; (v.i) ఈ మాటను అను.

‖ **pishogue**, n. (Ir.). మంత్రవిద్య; కనుకట్టు; వశీకరణవిద్య.

pisiform, a. బటానీగింజవంటి; ~ *bone*, మణికట్టుపై వరుసలోని చిన్న ఎముక.

pismire, n. చీమ.

piss, v.i. & t., & n. (not now in polite use). 1. మూత్రము విసర్జించు; మూత్రముతో (రక్తము మొ. నవి) పడు; మూత్రముతో తడియు; (p.p., sl.) మద్యము త్రాగి మత్తెక్కిన. 2. n. మూత్రము.

pistachio, n. తినుట కనువైన లేత ఆకుపచ్చ రంగు పప్పుగల కాయ (కాయునట్టి చెట్టు), పిస్తాకాయ; ఈ కాయ రంగు. [It.]

pistil, n. పువ్వు నడిమి దిమ్మె, గర్భకేసరము, పుష్ప స్త్రైణాంగము. ~lARY¹, ~lATE²(2), ~lIFEROUS, ~lINE¹, aa.

pistol, n., & v.t. 1. పిస్తోలు; *within ~-shot*, పిస్తోలుతో ప్రేల్చుటకుతగినంత దూరములోనున్న; *beyond ~-shot*, పిస్తోలుతో ప్రేల్చుటకు వీలుకానంత దూరములోనున్న; *~-grip*, తుపాకుల పిడి. 2. v.t. పిస్తోలుతో కాల్చు.

pistole, n. (hist.). విదేశీయమైన బంగారు నాణెము, ముఖ్యముగా Spain దేశపు నాణెము. [F]

piston, n. ముసలకము, ఆవిరితోగాని, petrol తో గాని నడచు యంత్రపు గొట్టములో అమర్చబడి, చలనము కలిగించుటకై పైకి, క్రిందికి కదలు బిరడా వంటిది; సన్నాయి, కొమ్ము మొ. వాద్యములలో జారునట్టి విధానము. [F]

pit¹, n. 1. భూమిలో సహజముగ ఏర్పడిన బిలము; ఖనిజములు మొ.వి త్రవ్వుటకుగాని, పారిశ్రామిక ప్రయోజనములకొరకు గాని త్రవ్విన రంధ్రము, as *chalk* ~, సుద్ద గని బిలము; క్రూరమృగములను లేదా (esp. bibl.) శత్రువులను వంచనతో బంధించుటకు పైన కప్పియుంచిన రంధ్రము (*dig a ~ for*, fig., వంచనతో పట్టుకొనుటకు ప్రయత్నించు); *the ~ (of hell)*, నరకము; కోడిపందెముల కేర్పరచిన స్థలము. 2. జంతువుల లేదా వృక్షముల దేహములో గుల్లగానుండు భాగము, పక్షైన ఉపరితలముమీది పల్లపుభాగము; ~ *of the stomach*, డొక్క; స్ఫోటకపు మచ్చ, ఆ విధముగనే గుంటపడిన మచ్చ. 3. ‖ నాటక ప్రదర్శనశాలలో నేలపైనుండు భాగము; ‖ దీనిలో కూర్చొను ప్రేక్షకులు. 4. (In motor racing) మోటారుకార్లకు తిరిగి ఇంధనమును సమకూర్చుట, తిరిగి tyres వేయుట మొ. చేయు చోటు. 5. *వస్తు వినిమయ విపణిలో ఒక వస్తువు విక్రయమునకు కేటాయించిన స్థలము (*wheat-~*, గోధుమల విక్రయమునకు కేటాయించిన చోటు). 6. ~-*fall*, జంతువులు మొ. వానిని పట్టుకొనుటకు కప్పియుంచిన గొయ్యి, (fig.) ముందుగా ఊహించని చిక్కు లేదా అపద; ~*man*, బొగ్గుగనిలో పనిచేయు కార్మికుడు, *యంత్రములో భాగములను కలుపు కడ్డీ; ‖ ~ *pony*, బొగ్గు గనులలో భూగర్భమున నుంచిన గుర్రము.

pit², v.t. & i. గోతిలోపెట్టు (ముఖ్యముగా కూరగాయలు మొ. వానిని నిలువ కొరకు); గోతిలో (మరియొకదానితో) పోరాడుటకు కోడి, కుక్క మొ. వానిని పురికొల్పు, (fig.) వ్యక్తిని (మరియొకనిపై) పోటీకి నిలబెట్టు; గుంటలను ముఖ్యముగా మచ్చలను చేయు;

(path., of flesh etc.) తాకినప్పుడు [వ్రేళ్ళు] మొ. వాని నొక్కులు నిలిచియుండు.

pit-(a)-pat, adv. & n. ~ ధ్వనితో కూడిన; అదురుపాటుతో, తొట్రుపాటుతో, as *his heart went ~*, అతని గుండెలు కంపించినవి; n. ~ అను ధ్వని.

pitch¹, n., & v.t. **1.** ఓడలు మొ. వానిలో ఏర్పడిన సందులను పూడ్చుటకు తారు లేదా కర్పూర తైలమును బట్టి పెట్టి తయారుచేసిన నల్లని బంకపదార్థము, కీలు; (*~-black*, ~వలె నల్లని; *~-darkness*, కారుచీకటి): *~blende*, తారువంటి ముద్దలలో దొరుకు uranium యొక్క ఖనిజము, Radium అను ధాతువు ముఖ్యముగా దీనినుండి లభించును; *~-cap*, చిత్రహింస చేయుటకు ధరింపజేయునట్టి తారుపూసిన టోపీ; *~-pine*, ప్రత్యేకించి జిగురు కార్చునట్టి దేవదారు వృక్ష జాతులు; *~stone*, అగ్నిపర్వతమునుండి వెలువడి, కీలువలె నుండు ప్రాచీన శిల. **2.** v.t. కీలుపైన పూయు, కీలుతోకప్పు.

pitch², v.t. & i. **1.** (డేరా, మకాము మొ. వి) అమర్చు, నిర్మించు; (abs.) మకాము చేయు. **2.** (Crick.) ~ *wickets*, నేలలో మూడు కొయ్యలను నాటి వానిపై bails ఉంచు; నిశ్చితస్థానములో (వస్తువును)అమర్చు, నాటు; అంగడి మొ. వానిలో (సరకులను) అమ్మకమునకు ప్రదర్శించు. **3.** (road మీద) రాళ్ళుపరచి చదునుచేయు. **4.** *~ed battle*, యాదృచ్ఛికముగకాక సునిర్ణీతముగ జరుగు యుద్ధము. **5.** (Mus.). శ్రుతిచేయు; (fig.) ప్రత్యేకశైలిలో వ్యక్తముచేయు. **6.** విసరు, పారవేయు; (in games) చదునుగానున్న వస్తువును గురిపైపు విసరు; (sl.) (కల్పనా కథను) చెప్పు. **7.** (golf). ఎత్తుగా ఎగిరి, భూమిని తాకినతరువాత ఎక్కువదూరము పోకుండ బంతినికొట్టు. **8.** (వ్యక్తి నెత్తిపై, లేదా దేనిలోనికైన) బరువుగాపడు; (of ship) ప్రక్కకు ఒరుగు. **9.** ~ *in* (colloq.), చురుకుగా పనిచేయుటకు సిద్ధమగు; ~ *into* (colloq.), దెబ్బలు, మాటలు మొ. వానితో బలాత్కారముగా కలియబడు, (వ్యక్తి, ఆహారము మొ. వానిపై) చురుకుగా కలియబడు; ~ *upon*, ఎంపికచేయు; *~-&-toss*, కొంత నైపుణ్యము, కొంత అదృష్టముపై ఆధారపడినట్టి, లక్ష్యముమీదికి నాణెములను విసరు ఆట; *~-farthing*, ఇనుప చట్రముపై నాణెములతో ఆడు ఒక ఆట.

pitch³, n. **1.** (ఓడ మొ. వి) ఒరుగుట. **2.** cricket ఆటలో బంతి విసరుటలో తీరు; (golf, also ~ *shot*), ఎత్తుగా ఎగిరి, భూమినితాకిన తరువాత ఎక్కువదూరము పోకుండ బంతిని కొట్టుట. **3.** అంగడిలో అమ్మకమునకు ప్రదర్శించిన సరకు మొత్తము. **4.** ||(దారి ప్రక్కను తన కళను ప్రదర్శించువాడు పందెములను స్వీకరించువాడు మొ వారు) ఎంచుకొన్న స్థానము; (crick.) wickets నడుమను, దగ్గరను ఉండుచోటు **5.** ఆవరణము కొంతకు ఒక ప్రాణిమీదికి హఠాత్తుగా వాలుటకు ముందు డేగ మొ. వి ఆకాశములోనికి ఎగురు ఎత్తు, as *fly a high ~*, చాల ఎత్తునకు ఎగురు (also fig.). **6.** (గుణము, శ్రేష్ఠత మొ. వానిని గురించి) ఔన్నత్యము, పరిమాణము, తీవ్రత; (mus.) (కంపనము యొక్క పరిమితినిచూపు) స్థాయి. **7.** వాలుదనపు పరిమితి; పైకప్పు వాలుయొక్క నిర్దిష్టమైన స్థితి; వరుస బిందువులు లేదా రేఖల మధ్య దూరము (ఉదా. పళ్ళ చట్రపు పళ్ళ మధ్య దూరము.**8.** *~-pipe*, శ్రుతివాద్యము; *~-wheel*, మరియొక చక్రముతో జోడు కలియు పళ్ళచక్రము.

pitcher¹, n. ద్రవపదార్థములకొరకు పిడిగలిగి సాధారణముగ మట్టితో చేయబడిన పెద్ద పాత్ర; కూజా; *little ~s have long ears*, చెప్పుచున్న మాటలు పిల్లల చెవిలోపడు అవకాశమున్నది; (bot.) జాడీ ఆకారమునకు మారిన ఆకు; *~-plant*, అట్టి ఆకులుగల మొక్క. ~FUL n.

pitcher², n ముఖ్యముగా PITCH² యొక్క కృదర్థములలో; ముఖ్యముగా baseball ఆటలో బంతినివేయు ఆటగాడు; || నిర్ణీత స్థలములో దుకాణము నమర్చుకొను వీధి వ్యాపారి; నేలపై తాపడము చేయుటకు వాడు రాయి.

pitchfork, n., & v.t. **1.** గడ్డి మొ. వానిని ఎండబెట్టుటకు, త్రిప్పుటకు ఉపయోగించు పంగలకొయ్య. **2.** v.t. పంగల కొయ్యతో (వలె) త్రిప్పివిసరు; (fig.) (వ్యక్తిని పదవి, ఉద్యోగము మొ. వానిలో) బలవంతముగా నిలుపు.

pitchy, a. తారు, లేదా కీలుకు సంబంధించిన, తారువంటి; తారువలె నల్లని.

piteous, a. దయనీయమైన, జాలికలిగించెడి. ~LY² adv., ~NESS n.

pith, n., & v.t. దవ్వ, బెండు; నారింజ మొ. వాని తోలు లోపలి పొర; వెన్నుపూస; (fig.) సారభూతమగు పదార్థము, చేవ; (often ~ & *marrow of*, సారభూతమైన); దేహదార్ఢ్యము, బలము; శక్తి; త్రాణ; *of ~ & moment*, ప్రాముఖ్యముగల; (v.t.) వెన్నుపూసను ఛేదించి (జంతువును) చంపు, లేదా కదలలేకుండచేయు. ~LESS a.

pithecanthrope, n. మానవ స్వరూప వికాసములో తోకలేని కోతికి, మనుష్యునకు నడుమ ఉండినట్లు భావింపబడు ప్రాణి. [Gk]

pithecoid, a. Ape అను తోకలేని కోతివంటి.

pith|y, a. బెండునకు సంబంధించిన, బెండువంటి, బెండు సమృద్ధముగా లభించునట్టి; చిక్కగా చేయబడిన, బలవంతపు, క్లిష్టమైన. ~ILY² adv., ~INESS n.

pitiab|le, a. జాలిపడదగిన లేదా ఉపేక్షింపదగిన. ~leNESS n., ~LY² adv.

pitiful, a. కారుణ్యబుద్ధిగల; (స్థితిగతులను గూర్చి) జాలి గొలుపు; ఉపేక్షింపదగిన. ~LY² adv., ~NESS n.

pitiless, a. ఏ మాత్రము దయచూపని. ~LY² adv., ~NESS n.

pitpan, n. Central America లో వాడునట్టి దూలము తొలిచి చేసిన పడవ.

pittance, n. (hist.).మరికొంత ఆహారము మొ. వాని కొరకు మతసంస్థకు చేయు దానము; ఉపవేతనము, భత్యా, ముఖ్యముగా అతి స్వల్పమైనది, as *a mere ~*, చాల కొద్ది మొత్తము; అల్పసంఖ్య లేదా కొద్దిపాటి ధనము.

|| **pittite,** n. నాటకప్రదర్శనశాలలో పల్లపు స్థలములో కూర్చొను ప్రేక్షకుడు.

pituitary, a. శ్లేష్మసంబంధమైన, శ్లేష్మమును స్రవింపజేసెడి, రసికారునట్టి; ~ *gland, body*, మెదడు అడుగునుండి, శరీరపు పెరుగుదలపై ముఖ్యప్రభావముగల చిన్న నిర్నాళగ్రంథి. **pituitOUS** a., **pituitrIN** n., ఈ గ్రంథి ఉత్పత్తిచేయు పోషకపదార్థము, దీనిని చేర్చి ఔషధముగా వాడు ద్రావణము.

pity, n., & v.t. **1.** జాలి, దయ; *take ~ on*, (ఒకరిపై) జాలిపడు, లేదా దయచూపు; *for ~'s sake*, దీనముగా అర్థించునపుడు వాడు పదబంధము; శోచనీయమైన విషయము; పశ్చాత్తాపహేతువు; (arch.) *it is* or *was ~ of them*, వారిని తలచుకొన్నచో జాలి కలుగును. **2.** v.t. (తరచు తిరస్కార భావముతో) జాలిపడు. ~ingLY² adv.

pityriasis, n. (path.). పొలుసులు రాలు లక్షణముగల ఒక చర్మవ్యాధి.

pivot, n., & v.t. & i. 1. ఉతక, గొడిద; కీలు తిరుగు చీల; (fig.) ప్రధానమైన లేదా కీలకమైన అంశము. 2. vb. ఉతకను అమర్చు, ఉతకతో కలుపు; ఉతకపై తిరుగునట్లు తిరుగు (often fig.). ~AL a. [F]

pixy, -xie, n. అలౌకికజీవి, యక్షిణి వంటిది.

***pixilated,** a. (dial.), కొంచెం వెర్రిగల.

pizzicato, adv., a., & n. (mus.). violin మొ. వాని తీగెను కమానుతో గాక ప్రేలితో వాయించు, (n.) అట్లువాయించుచు ఆలపించు స్వరము, గీతభాగము. [It].

pizzle, n. (now vulg.). కొరడాగా ఒకప్పుడు ఉపయోగించిన పశు (ముఖ్యముగా వృషభ) శిశ్నము.

plac|able, a. సులభముగా నచ్చజెప్పదగిన, సాధువైన, క్షమించు స్వభావముగల. ~aBILITY n., ~abLY² adv.

placard, n., & v.t. 1. (గోడపై) అంటించుటకు వీలుగా ఒకే కాగితముపై ఒకవైపునే ముద్రించిన ప్రకటనపత్రము. 2. v.t. (గోడ మొ. వానిపై) ప్రకటన పత్రములను అంటించు, అట్టి ప్రకటన పత్రములద్వారా (సరకులు మొ. వానిని గురించి) ప్రచారము చేయు, ప్రకటనపత్రములను ప్రదర్శించు.

placate, v.t. శాంతింపజేయు, అనునయించు. placatORY a., శాంతికలిగించునట్టి.

place¹, n. ప్రత్యేక ప్రాంతము, స్థలము, వ్యక్తి లేదా వస్తువు ఆక్రమించినచోటు, as *it has changed its ~,* అది దానిచోటు మార్చుకొన్నది. 2. నగరము, పట్టణము, పల్లె మొ. వి; భవనముల సామూహిక నామములో, ఉదా. *Ely* etc. *P~*, నివాసస్థలము; పరిసరములతో కూడిన గ్రామీణ వాసస్థానము. 3. ఒక ప్రత్యేక లక్ష్యమునకు ఏర్పరచిన భవనము, చోటు, as ~ *of amusement,* వినోదశాల; ~ *of worship,* ప్రార్థనామందిరము; *bathing-~,* స్నానముచేయుచోటు; || (H. of Commons) *another~,* British Parliament లో H. of Lords; అట్లే హాస్యమునకు Cambridge విశ్వవిద్యాలయములో Oxford విశ్వవిద్యాలయమును గూర్చి, Oxford లో Cambridge గూర్చియు. 4. ఉపరితలము మొ. వానిపై ప్రత్యేకమైన చోటు, as *a sore ~ on his wrist,* అతని మణికట్టుపై పుండు ఉన్న చోటు. 5. పుస్తకము మొ. వానిలో ఒక ఘట్టము. 6. హోదా, స్థానము; as *servants must know their ~,* సౌకరులు తమ మితిని గ్రహించి తదనుగుణముగా ప్రవర్తింపవలెను; *keep him in his ~,* అతనిని అతని హోదాకు తగినట్లు ఉంచుము 7. (In racing) నిలబెట్టిన పోటీదారుల స్థానము. 8. దశాంశము మొ. పద్ధతులలో శ్రేణిలో దాని విలువను సూచించునట్లు అంకె ఆక్రమించిన స్థానము. 9. వాదము, ప్రకటన మొ. వానిలో క్రమములో ఒక మెట్టు, as *in the first ~,* ప్రథమముగా; *second ~,* ద్వితీయముగా. 10. అర్హమైన లేదా సహజమైన స్థానము, as *take your ~s,* మీమీ స్థానముల నాక్రమించుడు; *there is no ~ for doubt,* సందేహమునకు చోటులేదు, బల్ల దగ్గర, వాహనము మొ. వానిలో వ్యక్తికి చోటు, ఆసనము, వసతి, as *take two ~s in the coach,* శకటములో రెండు స్థానములను, ఆసనములను, తీసికొను; *always a ~ for you at our table,* మా భోజనపు బల్లదగ్గర నీకెప్పుడైనను చోటు ఉండితీరును, నీకు కోరినప్పుడెల్ల మా ఆతిథ్యము లభింపగలదు' *in ~ of,* ఒకదానికి బదులుగా; *take the ~ of,* ఒకదాని బదులు మరియొకటి ఆ స్థానము నాక్రమించు. 11. ఉద్యోగము, పదవి, ముఖ్యముగా ప్రభుత్వోద్యోగము; పదవి మొ. వానికి సంబంధించిన బాధ్యతలు, as *it is not my ~ to inquire into that,* దానిని గురించి అడుగు బాధ్యత నాదికాదు. 12. *In ~,* తగినది, అనుకూలమైనది; *out of ~,* తగనిది, అనుకూలము కానిది; *give ~ to,* ఒకటితొలగి మరియొక దానికి చోటిచ్చు, ఒకటిపోయి దాని స్థానములో మరియొకటి వచ్చు; *take ~,* సంభవించు. 13. *~-brick,* ఆవములో గాలి వాటున ఉండుటచే సరిగా కాలని ఇటుక; ~ (*-kick*) (footb.) తన్నుటకై బంతిని నేలమీద ఉంచినప్పుడు దానిని తన్నుట; ~ *man,* ప్రభుత్వపరమైన పదవిలోనున్నవాడు, ముఖ్యముగా ఎవరో అభిమానించి పదవిలో నియమించినవాడు.

place², v.t. 1. (వస్తువు మొ. వానిని) నిర్దిష్ట స్థానములో ఉంచు; (వస్తుసముదాయమును) వానికి తగిన చోటులలో అమర్చు. 2. (వ్యక్తిని ముఖ్యముగా మతాధికారిని) పదవిలో నియమించు; (ఒకనికి) ఉద్యోగము, జీవిక మొ. వి కుదుర్చు. 3. (డబ్బు) పెట్టుబడిపెట్టు; (సరకులను) ఖాతాదారునకు ఇచ్చివేయు; విక్రయించు సంస్థకు (సరకులు మొ. వాని కొరకు) ఉత్తరువు వేయు. 4. (ఒకదానిపై విశ్వాసము మొ.) ఉంచు. 5. తగిన హోదాను నిర్దేశించు; సరియైన స్థానమును గుర్తించు, (ఒకరితో) పూర్వము కలిసికొన్న పరిస్థితులను జ్ఞప్తికి తెచ్చుకొను, పూర్తిగా గుర్తుపట్టు (*I know that man's face but I can't ~ him,* అతని ముఖము పరిచితమైనదే కాని మనిషిని గుర్తుపట్టలేకున్నాను). 6. పందెములో (సాధారణముగా పరుగెత్తినవారిలో, గుర్రములలో మొదటి మూడు స్థానముల నాక్రమించిన వారి) స్థానమును తెలుపు; *be ~d,* మొదటి మూడు స్థానములలో ఒకదానిలో ఉండు. 7. నేలమీద తన్నుటకై ఉంచిన బంతిని తన్ని goal చేయు.

placebo, n. (Eccl.) మరణించినవానికై సాయంసమయమున చేయు ప్రార్థనలోని ఆరంభసూక్తము; (med.) రోగనివారణకుగాక రోగి మనస్సు తృప్తిచెందుటకిచ్చు మందు. [L]

placent|a, n. (pl. *~ae*). జరాయువు, గర్భవేష్టనము మావి; (bot.) బీజాండపు ఆధారము, పుష్పకేసరము. ~AL a.

placer, n. నదీగర్భము మొ వానిలో అణురూపమున ప్రశస్త ఖనిజములతో కూడిన ఇసుక, గులకరాళ్ళు మొ. వాని నిక్షేపము.

||*placet,* sentence & n. (Univv.) *~, non ~,* (ఒక విధానముపై వోటుచేయునప్పుడు ఇష్టానిష్టములను తెలియజేయుటకు వాడు మాటలు) ఇది నాకు సమ్మతము (కాదు); (n.) అట్టి వోటు. [L]

placid, a. సౌమ్యము, శాంతము, ప్రసన్నము placidITY n., ~LY² adv.

placket, n. జేబు, ముఖ్యముగా స్త్రీలు నడుము క్రింద ధరించు దుస్తులో ఉండు జేబు; *~-hole,* ఈ జేబులోనికి చేయిదూర్చుటకు వీలుగా వదలిన భాగము. [var. of PLACARD]

placoid, a. (పొలుసులను గూర్చి) పళ్ళెరపు ఆకారముగల; (చేపలను గూర్చి) అట్టి పొలుసులు గల.

plafond, n. లోకప్పు, ముఖ్యముగా వర్ణచిత్రములతో అలంకరించినట్టిది; అట్టి చిత్రము. [F]

plagal, a. (mus.). (Of ecclesiastical modes) నిర్దిష్ట శ్రుతుల మధ్యనుండు స్వరములతో కూడిన; ~ *cadence,* అట్టి స్వరముల ఉత్థానపతనములు. Cf. AUTHENTIC.

plage, n. సముద్రతీరము (ముఖ్యముగా విహారస్థలములలోనిది). [F]

plagiar|ize, -ise, v.t ఇతరుని (భావములు, రచనలు కనిపెట్టిన సంగతులు) తనవిగా గ్రహించి వాడు, గ్రంథచౌర్యము చేయు. ~ISM, IST, nn.

plagiary, n. (arch.) = PLAGIARISM; = PLAGIARIST.

plagio-, comb. form of Gk *plagios*, ఓర, ప్రక్కకు వ్రాలుట, as ~*cephalic*, ఎగుడు దిగుడుగానున్న పుర్రెగల; ~*clastic* (min.), వంకరగానున్న చీలికగల; ~*stome*, వంకర మూతిగల చేప.

plague, n., & v.t. 1.సంకటము,ఉపద్రవము, ముఖ్యముగా పాపమునకు శిక్ష; (colloq.) పీడ, ఇబ్బంది, బొబ్బలరోగము, మహామారి వ్యాధి (*the* ~); (శాపముగా) ~ *on it!*, నాశముకాను!; ~*-spot*, మహామారి వ్యాధి వల్ల చర్మముపై ఏర్పడిన మచ్చ, మహామారి వ్యాధి వ్యాపించిన ప్రాంతము, (fig.) నైతిక చ్యుతికి మూలము లేదా లక్షణము. 2. v.t. ఉపద్రవముతో వేధించు; (colloq.) పీడించు, వేధించు. ~SOME a. (colloq.).

plagu|y, a. & adv. (arch.). పీడాకరము(గా), అత్యధికముగా, as *was ~y glad to get back again*, తిరిగి వెళ్ళగలిగినందు కత్యధిక ముగా సంతసించు. ~ILY² adv.

plaice, n. ఆహారమునకు ఎక్కువగా ఉపయో గించు European చేపజాతి.

plaid, n. సాధారణముగా చిత్రవర్ణములు గలి గిన ఉన్ని వస్త్రపు పొడుగుపాటి ముసుక, Scotland లోని Highland ప్రాంతవాసుల పైన ధరించు దుస్తు; దీనికి వాడు వస్త్రము. ~ED² a.

plain¹, a., adv., & n. 1. స్పష్టము, విది తము; సరళము, సులభగ్రాహ్యము, as ~ *words*, తేలికమాటలు; సాంకేతిక భాషలో లేనిది; క్లిష్టముకానిది, as ~ *sewing*, తేలిక యైన కుట్టుపని; అనలంకృతము (చిత్రములు మొ. వానిని గూర్చి), రంగులులేనిది; (ఆహా రమును గూర్చి) మసాలా దినుసులు మొ. ఎక్కువగా లేని; విలాసభోగరహితమైన, as ~ *living*, నిరాడంబరమైన జీవనవిధానము; సూటిగా; ఉన్నది ఉన్నట్లుగా మాటలాడు నట్టి (esp. *be ~ with*, నిస్సంకోచముగా ఒక వ్యక్తికి సంబంధించిన అప్రియమైన అంశము అతనికి చెప్పు); శౌక్యము నెరుగని, సరళస్వభావముగల; నిరాడంబరమైన ప్రవ ర్తన, వేషము, లేదా రూపముగల; వికార ముగానున్న, as *a pity the poor girl is so* ~, పాపము ఆ పిల్ల కురూపి; ~ *as a* PIKESTAFF, సువిదితము, పొంబడుటకు వీలులేని. 2. adv. స్పష్టముగా, as *learn to speak* ~, స్పష్టముగా మాటలాడుట నేర్చు కొను. 3. ~ *cards*, పేకలో రాజు, రాణి, జాకీ తప్ప మిగిలిన ముక్కలు; ~*-chant*, = ~*-song*; ~ *clothes*, మఫ్టీదుస్తులు; ~ *dealing*, ఋజువర్తన; ~ *sailing*, సూటిగా నున్న దారిలో నౌకాయానము, (fig.) సులభ మైన కార్యాచరణ విధానము; ~*-song*, సామూహికముగా కలిసిపాడు గాత్ర సంగీ తము; ~*-spoken*, ఉన్నది ఉన్నట్లు మొగ మోటమి లేకుండ మాట్లాడునట్టి; ~ *suit*, పేకాటలో తురుపు కాక మిగిలిన రంగుల ముక్కలు; ~ *tile*, పైకప్పునకు వాడు చదు నైన పెంకు. 4. మైదానము, సమతలము; ~*sman*, మైదానములో వసించువాడు. ~LY² adv., ~NESS n.

||**plain²,** v.i. (arch., poet.). శోకించు; మొర పెట్టు; ఆర్తనాదముచేయు.

plaint, n. || (Law) నిందారోపణము, నేరము మోపుట; (poet.) శోకించుట, మొర.

plaintiff, n. వాది, న్యాయస్థానములో మరి యొకనిపై ఫిర్యాదుచేయువాడు (opp. *defendant*).

plaintive, a. దుఃఖమును వ్యక్తముచేయునట్టి; శోకభరమైన. ~LY² adv., ~NESS n.

plait, n., & v.t. 1. (Now usu. PLEAT) మడత, ముఖ్యముగా వస్త్రమును సరిసమాన ముగా మడచుటచే ఏర్పడు పొర; v.t. (బట్టలు మొ. వానిని) ఇట్లు మడచు. 2. (Now rarely PLAT²) మూడు లేదా అంతకు మించిన పాయలతో అల్లిన జడ, ribbon, వరి గడ్డి పురి మొ.; v.t. (తలవెంట్రుకలు, వరి గడ్డి మొ.) పాయలు కలిపి అల్లు.

plan, n., & v.t. & i. సమతలముపై గీచిన రేఖాచిత్రము, నమూనాపటము, ముఖ్య ముగా భవనములో ఒక అంతస్థులోని వివిధ భాగముల ఉనికిని, పరస్పర సంబంధమును, చూపునది; పట్నము లేదా జిల్లాయొక్క విస్తృత వివరణాత్మక పటము; కార్యప్రణా ళిక; పథకము; నమూనా; పనిచేయవలసిన పద్ధతి, as *the better ~ is to peel them after boiling*, ఉడికించిన తరువాత పొట్టు ఒలుచుట శ్రేష్ఠమైన పద్ధతి; ~ *of* CAMPAIGN, యుద్ధపథకము; చిత్రములోని వస్తు వులద్వారా దృష్టిపథమునకు నిట్టనిలువుగా పోవు ఊహాకల్పిత సమతలములలో ఏదైన నొకటి. 2. vb. (భూమి, కట్టబడియున్న భవ నముయొక్క) నమూనాపటమును గీయు; (కట్టదలచిన భవనపు) స్వరూపమును నిర్ణ యించు; పథకముచేయు, (కార్యాచరణ విధా నము మొ.) ముందుగా ఏర్పాటుచేయు, as ~*ned economy*, ముందుగా ప్రణాళికవేసిన ఆర్థిక విధానము, పథకములువేయు. ~LESS a.

||**planch,** n. లోహపు లేదా రాతిపలక, ముఖ్య ముగా పింగాణీ పూతలో ఉపయోగించునట్టి కాల్చిన మట్టిపలక.

planchet, n. నాణెమునుచేయు చదునైన లోహపురేకు.

planchette, n.అప్రయత్న లేఖనమున కుపయో గించునని భావింపబడునట్టి, సాధారణముగా హృదయాకారమున నుండు చిన్న బల్ల. [F]

plane¹, n. ఎత్తుగా ఎదిగి, విశాలమైన కొబ్బరి ఆకులవంటి ఆకులతోనుండు *Platanus* జాతి వృక్షము, ~*-tree* (ఈ వృక్షజాతికి చెందిన చెట్టు).

plane², n., & v.t. 1. కొయ్య ఉపరితలమును నునుపుచేయు చిత్రిక; లోహమును నునుపు చేయుటకు వాడునట్టి చిత్రికవంటి ఉపకర ణము; *smoothing-*~, ఉపరితలమును నునుపుచేయుటకువాడు పనిముట్టు; *moulding-*~, పోతపోయు వస్తువులను తయారుచేయు టకు వాడు పనిముట్టు. 2. v.t. చిత్రికతో (కొయ్యను, లోహమును) నునుపుచేయు. చిత్రికతో (ఎగుడు దిగుడులను) చెక్కివేయు; (arch.) చదునుచేయు, ముఖ్యముగా బాటను చదునుచేయు.

plane³, n., & v.i. సమతలము; భౌతిక దేహములో బిందువులు లేదా రేఖలు ఇమిడి యుండునట్టి ఇట్టి కాల్పనిక సమతలము; చదునుగానున్న ఉపరితలము; విమానము లోని కొంతభాగమునకు ఆధారముగాఉండు బల్ల ఉపరితలమువంటి చదునైన, పలుచని వస్తువు; (also plane), విమానము; INCLINE¹*d* ~, యంత్రసంబంధమైన శక్తులలో ఒకటి; స్ఫటికపు సహజ ముఖములలో ఏదైన ఒకటి. 2. గనిలోని ప్రధానమార్గము. 3. (fig.). (ఊహ, జ్ఞానము మొ. వాని) అంతస్తు, as *his superstition places him on the same* ~ *as the savage*, అతని మూఢవిశ్వాసము అతనిని అటవిక మానవుని అంతస్తునకు చెందు నట్లు చేయుచున్నది. 4. ~ *sailing*, ఓడ

సమతలముపై సయనించుచున్నదను సిద్ధాంతము ననుసరించి ఓడ సముద్రములో ఎక్కడ ఉన్నదో నిర్ణయించు నేర్పు. (fig., now usu PLAIN[1] *sailing*), సరళమార్గము. 5. v.i. విమానములో ప్రయాణముచేయు, విమానములో ఎత్తునుండి క్రిందివైపు పోవు.

plane[4], a. సమతలమువలె పూర్తిగా చదునైన; (కోణము, ఆకృతి మొ. వానిని గూర్చి) సమతలముగానున్న; ~ *chart*, plane sailing లో ఉపయోగించెడి సమాంతర రేఖాంశములు గల పటము; ~*-table*, సూటిగా భూమి కొలతలు వేయుట కుపయోగించు survey పరికరము.

planet[1], n. (Hist.) ధ్రువనక్షత్రములకు భిన్నముగా చారము కలిగినట్లు కనిపించు గ్రహము (చంద్ర, బుధ, శుక్ర, సూర్య, కుజ, గురు, శనులు), ముఖ్యముగా (జ్యోతిష శాస్త్రములో) వ్యక్తులపై, సంఘటనలపై ప్రభావము కలదని భావింపబడునట్టిది; (astron.) *primary* ~*s*, సూర్యునిచుట్టు దాదాపు గుండ్రని గ్రహమార్గములలో పరిభ్రమించు గ్రహములు (*major* ~*s*, బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు, గురువు, శని, Uranus, Neptune, Pluto; *minor* ~*s*, కుజ గురు గ్రహముల మధ్య తమ గ్రహమార్గములుగల సహస్రాకృతిలోనుండు చిన్న గ్రహములు); *secondary* ~*s* (also *satellites*), primary గ్రహములచుట్టు పరిభ్రమించు ఉపగ్రహములు; SUN & ~, gearing లో ఒక పద్ధతి; ~*-struck*, *-stricken*, దిగ్భ్రాంతిచెందిన, భయవిహ్వలుడైన.

planet[2], n. క్రైస్తవమందిరములో కొన్ని పూజలు చేయునపుడు అర్చకుడు ధరించు ఉడుపు.

planetarium, n. గ్రహస్థితిని దృష్టాంతముగా చూపుటకు యుక్తప్రమాణములుగల గోళములను తీగలతో కూర్చిన యంత్రము.

planetary, a. గ్రహసంబంధమైన, as ~ *influence*, గ్రహప్రభావము, ~ *motions*, గ్రహచారములు; ~ *hour*, సహజమైన దినము లేదా రాత్రిలో 12వ భాగము; ~ (solar) *system*, గ్రహవ్యూహము; భౌతికము, ఐహికము; లక్ష్యహీనముగ తిరుగునట్టి, క్రమములేని.

planetesimal, n. ~ *hypothesis* ప్రకారము చల్లారిన స్థితిలో పరస్పరము కలిసిపోవుటచేత గ్రహములుగా రూపొందినవని భావింపబడు అసంఖ్యాకమైన, అతిసూక్ష్మమైన గ్రహములలో ఒకటి.

planetoid, n. అల్పగ్రహము.

plang|ent, a. (ధ్వనినిగూర్చి) గగుర్పాటు కలిగించునట్టి, ప్రకంపనముతో కూడినట్టి, శోకసూచకమైన, తెంపులేని. ~ENCY n.

plan|i-, comb. form of L *planus*, చదును, నునుపు, సమతలము, as: ~*imeter*, అసమతలముగల ఆకృతి పరిమాణమును యాంత్రికముగా కొలుచు సాధనము; ~*imetry*, సమతలముగల ఉపరితలముల కొలత; *planimetric(al)* aa.; *planipetalous*, చదునుగా నున్న రేకలుగల; *planisphere*, గోళము లేదా సమతలము (భాగమును) సాగదీయుటచే ఏర్పడు (భూగోళ) పటము, (*revolving* ~*-isphere*, నిర్ణీతస్థల కాలములలో కనిపించు ఖగోళ భాగమును ప్రదర్శించు ఏర్పాటు, *planispheric* a.

planish, v.t. నున్నని అడుగుగల సుత్తితోగాని మరొకవిధముగా గాని (లోహపు రేకు మొ. ని) చదునుచేయు; (నాణెమును తయారుచేయు లోహమును) పొత్తరములమధ్య ఉంచి పూర్తిగా చదునుచేయు; పొత్తరము మొ. వానితో (ఛాయాచిత్రము మొ. వానికి) మెరుగువచ్చునట్లు చేయు. ~ER[1](1, 2) n.

plank[1], n. 2 నుండి 6 అంగుళముల మందము, 9 కాని అంతకుమించి కాని అంగుళముల వెడల్పుగల పొడుగుపాటి చదునైన కొయ్యముక్క (cf. BOARD[1]); రాజకీయమైన లేదా ఇతరమైన కార్యక్రమములో అంశము (cf. PLATFORM); *walk the* ~ (సముద్రపు దొంగలకు పట్టుబడ్డ ఖైదీ మొ.) ఓడ పార్శ్వమున నిలబెట్టిన కొయ్యపలక మీదుగా కళ్ళకు గంతలతో సముద్రములోనికి నడచు; ~ *bed*, జైలులో క్రమశిక్షణ మొ. వాని నిమిత్తము పరుపులేకుండ ఖైదీలకు ఇచ్చు కొయ్యపలకల పడక.

plank[2], v.t. నేలపై కొయ్యపలకలను అమర్చు, పరచు; ~ING[1](2, 3) n.; (colloq.) మోటుగా లేదా బలాత్కారముగా క్రింద నుంచు, అణచు, ముఖ్యముగా (డబ్బు మొ.వి) వెంటనే చెల్లించు.

plankton, n. (biol.). సముద్రములు, సరస్సులు, నదులు మొ. వానిలో వేరువేరు లోతులలో తేలియుండు లేదా కొట్టుకొనిపోవుచుండు సూక్ష్మజీవులు, సామూహికముగా (cf. BENTHOS & NEKTON).

plano-, comb. form of L *planus*, చదును, సమము, as ~ *concave*, ~ *convex* (lens మొ. వానిని గూర్చి) ఒకవైపు సమతలము గను, మరొకవైపు పల్లముగనో, ఉబ్బెత్తుగనో ఉన్న; *planometer*, సమతలములను కొలుచుటకు వాడు చదునైన లోహఫలకము.

plant[1], n. 1. మొక్క. 2. పైరు; పెరుగుదల, as *in* ~, ఎదుగుచున్న; *lose* ~, ఎండిపోవు; *miss* ~, విత్తనము మొలక ఎత్తక పోవు. 3. వ్యక్తి నిల్చొక్కుకొను తీరు. 4. పారిశ్రామిక వ్యవస్థలో ఉపయోగించు స్థావర వస్తువులు, పరికరములు, యంత్రములు మొ. వి; కర్మాగారము; (fig.) మేధాశక్తితో చేయు పనికి కావలసిన సాధన సంపత్తి. 5. (sl.). ముందుగా పథకమువేసి చేయు వంచన లేదా ఇంటి దొంగతనము, హాస్యమునకు చేయు మోసము. 6. ~*-louse*, మొక్కలకు పట్టు చీడపురుగుల జాతులు. ~LET n., ~LIKE a.

plant[2], v.t. 1. (చెట్టు, రెమ్మ, దుంప, విత్తు, నారు మొ. వి) నాటు; (చిన్నచేపలు, చేపగ్రుడ్లు, గుల్లచేపలు) నది మొ. వానిలో వదలు; ~ *out*, (మొక్కను) తొట్టెనుండి భూమిలోనికి మార్చు, నారును దూరదూరముగ నాటు. 2. (భూమిలో, భూమిమీద మొ.), దృఢముగా అమర్చు; (వ్యక్తిని) ముఖ్యముగా గూఢచారిగా ఒకచోట ఉండునట్లుచేయు; ~ *oneself*, నిశ్చితస్థానము నాక్రమించు. 3. (సమాజమును, నగరమును, దేవాలయమును) స్థాపించు, నెలకొల్పు; (వ్యక్తిని) ఒకచోట వలసపోయినవానినిగా మొ. స్థిరపరచు; (భావము మొ. వానిని) మనస్సులో నాటుకొనునట్లుచేయు (భూమికి మొక్కలు, ప్రదేశమునకు నివాసమేర్పరచుకొనుటకు వచ్చినవారు మొ. వానిని) సమకూర్చు. 4. స్పష్టముగా గురిచూచి దెబ్బవేయు, త్రోయు. 5. (sl.). (దొంగసరుకు మొ.) దాచు; పాతిపెట్టు; కొనదలచినవానిని ప్రోత్సహించుటకై గనిలో (బంగారపు చూర, మిశ్రలోహము) వేయు, cf. SALT v.; (వంచనతోకూడిన పథకము) పన్ను. 6. పరిత్యజించు. ~ABLE a.

Plantagenet, n. & a. Geoffrey of Anjou మూలపురుషుడైన వంశము(నకు చెందిన వ్యక్తులు), ముఖ్యముగా Henry II నుండి Richard II వరకు సాగిన English రాజులలో ఎవరైనను.

plantain[1], n. మొక్కల జాతులు, ముఖ్యముగా *greater* ~, విశాలము, చదునైన ఆకులు భూమికి దగ్గరగా విస్తరించి, గింజలు పంజరములలో పెంచు పక్షులకు ఆహారముగా ఎక్కువగా ఉపయోగపడు కురుచగానుండు ఓషధి.

plantain[2], n. అరటిచెట్టు; దాని కాయ.

plantar, a. (anat.). అరికాలికి సంబంధించిన.

plantation, n. నాటిన, ఎదుగుచున్న మొక్కల, ముఖ్యముగా చెట్ల, క్షేత్రము; (ఒకప్పుడు బానిసల కాయకష్టముతో) ప్రత్తి, పొగాకు మొ. వి పండించు భూస్థితి; ~ *song*, (American తోటలలో Negroes పాడుచుండు పాటలవంటి) పాట; (hist.) వలసపోయి ఒకచోట స్థిరపడుట; అట్లు స్థిర పడిన చోటు.

planter, n. భూమి సాగుచేయువాడు; (Ireland లో) 17 వ శతాబ్దములో కోల్పోయిన భూములలో స్థిరపడిన England దేశీయుడు; (19th c.) వెళ్ళగొట్టబడిన కౌలుదారు అధీన ములోనుండిన భూమిలో స్థిరపడినవాడు; వ్యవసాయ క్షేత్రమును అధీనము చేసికొన్న వాడు, ముఖ్యముగా ఉష్ణ దేశములలో కాఫీ, ప్రత్తి మొ. వి పండించు క్షేత్రములలో; నాటుటకు వాడు యంత్రము. ~SHIP.

plantigrade, a. & n. అరికాళ్ళపై నడచు నట్టి (జంతువు). (cf. DIGITIGRADE).

planxty, n. (Ir. mus.). తంత్రీవాద్యముపై వాయింపదగిన చైతన్యపూర్ణమైన స్వరము.

plaque, n. అలంకారార్థము లోహము, పింగాణీ మొ. వానితో చేయబడి, సాదాగా కాని, అలంకరణముతోగాని ఉండు ఫల కము; గౌరవార్థమైన పదవిలో హోదాను సూచించుటకు ధరించు చిన్న ఫలకము; (path.) పొక్కు మొ. వి లేచిన భాగము plaquETTE n. [F]

plash[1], n. బురదగుంట, పల్లములో నిలుచు బురదనీరు. ~Y[2] a.

plash[2], v.t. & i., & n. 1. విడునట్లు చేయు టకు (నీటి) ఉపరిభాగమునుకొట్టు; నీటిని కది లించు; (t. & i.). 2. n. కదిలి చిందునీళ్ళు, మునుక. ~Y[2] a.

plash[3], v.t. కంచెగా పెరుగుటకై (కొమ్మలు, రెమ్మలు) వంచి ఒకదానితో నొకటి పెనవేసు కొనునట్లు అల్లు; ఇట్లు (కంచెను) ఏర్పరచు, తిరిగి క్రొత్తగా ఏర్పడునట్లుచేయు.

plasm, n. జీవాణువులోని జీవపదార్థము, జీవసాధార పదార్థము.

plasm|a, n. 1. పచ్చస్ఫటికము. 2. ప్లావిక, రక్తము, శోషరసము, పాలు మొ. వానిలో వానిని ఘనీభవింపజేయు నిర్వర్ణ పదార్థము. ~atIC a. 3. = prec., ~IC a.

plasmodium, n. (biol.; pl. *-ia*). amoeboid జీవకణముల చేరికచే ఏర్పడిన మూల జీవ ద్రవము; రక్తములో ప్రవేశించి త్వరగా వృద్ధిచెందుటచే మనుష్యునకు malaria వ్యాధి కలిగించు సూక్ష్మక్రిమి.

plasmolysis, n. జీవాణువులోని రసముకంటె తీక్ష్ణమైన ద్రవద్రవ్యములో ముంచుటచే శాక జీవాణువులోని జీవద్రవ్యము జలమును కోల్పోయి పొందు సంకోచము. plasmolyse v.t., plasmolysis ప్రక్రియకు గురి చేయు.

plaster[1], n. 1. పాలాస్త్రిపట్టీ. 2. ముఖ్య ముగా సున్నము, ఇసుక, వెండ్రుకలు కలిపి గచ్చుచేయుటకు వాడు మిశ్రమము; ~ *of Paris*, విగ్రహములు పోతపోయుటకును, cement మొ.వి గాను వాడు మెత్తని, తెల్లని సీమసున్నపు మిశ్రమము. ~Y[2] a.

plaster[2], v.t. 1. (గోడ మొ. వానిపై) సున్నము మొ. వి పూయు. ~ER[1] n.; పూతపూయు, మెత్తు; (fig.) (పొగడ్త మొ. వానిని) మితిమీరి మీద కుమ్మరించు. 2. చికిత్స కొరకు పట్టీ వేయు, (joc.) (దెబ్బ, గాయము కలిగించినందుకు) నష్టపరిహారముగా ఇచ్చు; గచ్చు పూతవలె ఉపరిభాగముపై అంటించు, తగిలించు. 3. పులుపు తగ్గించుటకు ద్రాక్ష సారాయిలో gypsum మొ. వి చేర్చు.

plastic, a. పోతపోయు, మట్టి, మైనము మొ. వానికి ఆకారము చేర్పరచు; ~ *arts*, నమూనాలు తయారుచేయుటలో ప్రమేయ మున్న కళలు, ఉదా. శిల్పము, పింగాణీ పరి శ్రమ; ~ *surgery*, అవయవలోపమును సరి దిద్దుటకు చేయు శస్త్రచికిత్స; నిరాకార వస్తు వులకు రూపమునిచ్చు సహజరూపముల పెంపు కలిగించు; పోతపోయుటవల్ల తయారగు (సుల భముగా) మలచుటకు వీలైన; ~ *bomb*, చేతితో మలచుటకు వీలయిన ప్రేలుడు పదా ర్థముగల bomb; ~*clay* (geol.), తృతీయ భాగోళకయుగపు భూమి పొరలలో నడిమి భాగము; (fig.) వంచుటకు వీలైన, మృదు వైన; (biol.) జీవధాతువు ఏర్పడుట సాధ్య మైన, (also) ఈ ప్రక్రియతోకూడిన, as ~ *bronchitis*, జీవధాతువేర్పడు క్రియతో కూడిన bronchitis వ్యాధి. plastiCALLY adv., plasticITY n.; ~IZE(3) v.t. నమ్రముకావించు, plastics n. pl., కోరిన రూపములో మలచుటకు వీలుగా కృత్రిమముగా ఉత్పత్తిచేసినట్టి జిగురుకలిగిన లేదా ఇతరమైన పదార్థములు.

plasticine, n. నమూనా వస్తువులనుచేయు మట్టికి బదులుగావాడు plastic పదార్థము.

plastron, n. కత్తిసాము చేయువాడు ధరించు చర్మావృత వక్షస్త్రాణము; ఈటెకాడు ధరించు దుస్తులో వక్షమునుకప్పు భాగము; స్త్రీ రవికెలో అలంకారముతోకూడిన ముందు భాగము; పురుషుని చొక్కాలో గంజిపెట్టం చిన ముందుభాగము, తాబేటిచిప్ప కడుపులో అడుగుభాగము, ఇతరజంతువుల దేహములో అట్టి భాగము; (hist.) ఉక్కు తోచేసిన రొమ్ముకవచము.

plat[1], n. (arch.). భూమిఖండము, క్షేత్ర ములో ఒక తునుక, as *grass-*~, క్షేత్ర ములో గడ్డికై కేటాయించిన తునుక.

plat[2], n., & v.t. = PLAIT (2nd sense).

plat[3], n. ఆహారపదార్థముకల పళ్ళెరము. [F]

platan, n. Plane చెట్టు.

plate[1], n. 1. సమమైన ఉపరిభాగమును, ఇంచుమించు సమానమైన మందమును గలిగి, చదునుగ, పలుచగా, బిగువుగాఉండు లోహము మొ. వాని పత్రము, యంత్ర నిర్మాణములో ఒక భాగముగా ఇట్టి ఫల కము. 2. చెక్కుటకు వాడు లోహము. మొ. వాని నున్నని ముక్క: దీనినుండి తీసిన ముద్ర; = BOOK[1]-~, పుస్తకములలో అంటించుటకై యజమాని పేరు, వంశలాంఛ నము మొ. వి ముద్రించిన ఉల్లాకు, చీటీ. 3. తలుపు మొ. వానిపై బిగించుటకై వ్యక్తి పేరు, మొ. వివరములు చెక్కిన లోహఫల కము. 4. ఛాయాచిత్రగ్రహణమున కుపయో గించునట్టి సన్నని పైపూతగల గాజు, లోహము మొ. వాని పలక. 5. ముద్రించు టకు ఉద్దేశించిన అక్షరములుకూర్చిన పుట యొక్క లోహపు పోత. 6. ఇంటి వాసము లకు ఆధారముగా ఒక గోడమీదినుండి మరి యొక గోడమీదికి వేసిన దూలము. 7. (Also ~*-rail*) రైలుమార్గము యొక్క తొలి రూపము. 8. (collect. sing.). || వెండి, బంగారు లేదా ఇతర లోహముతో చేసిన పాత్రసామగ్రి, మరియు వానినుండు బల్ల. 9. (orig.) గుర్రపుపందెములోగాని, మరియొక

పందెములోగాని విజేతకు బహుమతిగా ఇచ్చు వెండి లేదా బంగారపు cup; *selling* ~, గెలిచిన గుర్రమును ముందుగా నిర్ణయించిన ధరకు అమ్ముటకు ఒప్పుకొని ఆడు గుర్రపు పందెము. **10.** భోజనమున కుపయోగించు పళ్ళెరము, ఇప్పుడు సాధారణముగా మట్టితోనో, పింగాణీతోనో చేయబడినది; అట్టి పళ్ళెరములోని దినుసులు; churches మొ. వానిలో పూజ ముగిసిన తరువాత కానుకగా ఇచ్చు డబ్బు ప్రోగుచేయుటకు వాడు పళ్ళెరము. **11.** కృత్రిమదంతము లతికించుటకు పంటిచిగుళ్ళ ఆకారములో పోతపోసిన పలుచని plastic చట్రము. **12.** **Home, pitcher's* ~, base ball ఆటలో bat తో బంతికొట్టువాడు, విసరువాడు నిలుచు స్థానములు. **13.** పందెములో పాల్గొను గుర్రమునకు తొడుగు తేలికగానుండు పాదరక్ష. **14.** || ~*-basket*, గరిటెలు, ముళ్ళచెంచాలు మొ. వి ఉంచు బుట్ట; ~*-glass*, దుకాణములలో సరకులను ప్రదర్శించు కిటికీలు మొ. వానికి వాడు శ్రేష్ఠమైన దళసరి గాజుపలక; || ~*layer*, రైలుమార్గమును వేయుటకును, మరమ్మతు చేయుటకును నియుక్తుడైన ఉద్యోగి; ~*-mark*, = HALL*-mark*, వెండి, బంగారముల నాణ్యమును తెలుపుటకు అధికారపూర్వకముగా వానిపై వేయు ముద్ర; (also) చెక్కడపు అంచుపై ~ బరువువల్ల ఏర్పడు ముద్ర; ~*-powder*, వెండి వస్తువులను తోముటకు వాడు చూర్ణము; || ~*-rack*, పళ్ళెరములు ఉంచుటకు లేదా తడి ఆర్పుటకు వాడు చట్రము, గోడపలక. ~FUL(2) n., ~LESS a.

plate², v.t. (ముఖ్యముగా ఓడను) రక్షణ, అలంకారము మొ.వాని నిమిత్తము లోహపు పలకలతో కప్పు; (ఇతర లోహముపై) వెండి, బంగారము లేదా తగరముతో సన్నని పూత పూయు; (కూర్చిన అక్షరముల) ఫలకమును ముద్రణకొరకు తయారుచేయు.

plateau, n. (pl. ~*x*, ~*s*). పీఠభూమి; నగిషీ చెక్కిన తట్ట లేదా పాత్ర; అలంకారార్థమైన ఫలకము; మీదిభాగము సమముగానుండు స్త్రీల టోపీ.

platen, -tt-, n. ముద్రణయంత్రములో అచ్చు దిమ్మెను కాగితముపై ఒత్తు పలక; type-writers మొ. వానిలో అట్టిభాగము.

plater, n. వెండి మొ. వానితో మలాము చేయువాడు; నౌకానిర్మాణములో పలకలు చేయువాడు లేదా అమర్చువాడు; ముఖ్యముగా plates కొరకై పోటీలో పాల్గొను తక్కువజాతికి చెందిన పందెపుగుర్రము.

platform, n., & v.t. & i. **1.** తిన్నె, స్వాభావికమైన లేదా కృతకమైన వేదిక; || rail-way station లో పట్టాలప్రక్కగా ఎత్తుగా నిర్మించిన ప్రదేశము; ఉపన్యాసవేదిక, (fig.) *the* ~, వేదికపై నుండి చేయు అనర్గళ ప్రసంగము; (fig.) పక్షైన పక్షము మొ.వాని రాజకీయ ప్రాతిపదిక, రాజకీయపక్షపు ప్రకటిత విధానము. **2.** vb. వేదికపై (వలె) ఉంచు; వేదికమీదినుండి ప్రసంగించు.

plating, n. కృదర్థములలో; also or esp.: వెండి, బంగారు మొ.వాని పూత; బహుమాన ఫలకమునకై జరుపు పందెము.

platinize, -ise, v.t. platinum తో పూత పూయు.

platinoid, n. రాగి, తుత్తునాగము, nickel, tungsten కలిసిన మిశ్రలోహము; platinum తో సంబంధము కలిగినట్లు గుర్తింపబడిన లోహజాతులు.

platinotype, n. మసివంటి పొడిరూపమున నున్న platinum తో జరుగు ఛాయాచిత్ర ముద్రణక్రియ.

platin|um, n. తెల్లదనము, బరువు, కొట్టుటవల్ల తీగగా సాగుట, సామాన్య రసాయనముల వల్ల మార్పుచెందక పోవుట, అత్యధికోష్ణోగ్రత ఉన్నప్పుడే కరుగుట అను లక్షణములుగల ఒక లోహ మూలపదార్థము; ~*um black*, దీపపు మసివంటి పొడిరూపములో ~; ~*um blonde*, (colloq., orig. U.S.), బంగారు, బూడిదవన్నె కలిసిన రంగుజుట్టుగల స్త్రీ; ~*-um metals*, ~ తో సంబంధము కలిగినట్లు గుర్తింపబడిన లోహజాతులు. **platinIC, ~-iFEROUS**, aa.

platit|ude, n. సాధారణత్వము; సాధారణమైన భావము; ముఖ్యముగా గంభీరముగా పలికినట్టిది. **~udinIZE(2)** v.i., **~-udinOUS** a., **~udinousLY²** adv.

platitudinarian, n. & a. అందరికి విదితమైన భావములనే విశేషములవలె పలుకువాడు; (adj.) సాధారణత్వలక్షణమునకు సంబంధించిన.

Platonic, a. Plato అను Greek తత్త్వవేత్తకు లేదా అతని సిద్ధాంతములకు సంబంధించిన; ~ *love*, స్త్రీ పురుషుల నడుమ కేవలాధ్యాత్మిక ప్రేమ (*p~s*, అట్టి ప్రేమికుల సల్లాపము లేదా సంబంధము); (pop.) కేవలము మాటలకు లేదా తాత్త్వికవాదమునకు మాత్రమే పరిమితమైనది, ఆచరణకు రానిది, నిరపాయకరమైనది; ~ *year*, ఖగోళములు తమ భ్రమణములన్నిటిని ముగించుకొని స్వస్థానములకు వచ్చి చేరుటకు పట్టునని భావింపబడిన కాలచక్రము. **PlatonICALLY** adv., **PlatonISM, PlatonIST**, nn., **PlatonIZE** (2, 3) v.i. & t.

platoon, n. (Hist.) చిన్న పదాతిదళపుభాగము, ముఖ్యముగా గుండ్లను ప్రేల్చుట మొ. పని చేయుట కేర్పరచిన దళము; అది ప్రేల్చిన గుండ్ల మొత్తము; (in mod. use) పదాతిదళ విభాగము, వ్యూహారచనలో ఒక lieutenant అధీనములో ఉండి, సాధారణముగా మూడు భాగములుగా విభక్తమైన సైనికదళము.

platter, n. (chiefly arch. exc. U.S.) తరచుగా కొయ్యతో చేయబడిన చదునుగానుండు పళ్ళెము, తట్ట.

platy-, comb. form of Gk *platus*, వెడల్పుగానున్న, చదునైన, as ~*pus*, Australia లోని జలమునందు చరించు క్షీరదము; దూరదూరముగానుండి ముందునకుగాని ప్రక్కవాటుగా గాని తిరిగిన నాసారంధ్రములుగల (కోతి).

plaudit, n. (usu. in pl.). హర్షధ్వానము; గట్టిగా వ్యక్తముచేయబడిన ఆమోదము.

plaus|ible, a. (వాదములు, ప్రకటనలు మొ. వానిని గూర్చి) పైకి యుక్తముగా తోచునట్టి, హేతుబద్ధము లేదా సంభవమని అనిపించునట్టి; (వ్యక్తులనుగూర్చి) న్యాయముగా మాట్లాడు (తరచుగా, వంచన ఉన్నట్లు సూచించు అర్థములో). **~IBILITY** n., **~ibLY²** adv.

play¹, v.i. & t. **1.** ఆడు, గంతులువేయు, సులభముగా కదిలిపోవు, ఊగు, సుకుమారముగా చరించు; (*around, about*, etc.), మెల్లగా తాకు (*upon* etc.), త్వరగా (స్థానము) మారు, as *bees ~ about flowers*, తేనెటీగలు పూలపై వ్రాలుచు, ఎగిరిపోవుచు నుండును. **2.** (యంత్రభాగము మొ. వానిని గూర్చి), స్వేచ్ఛగా కదలికగల. **3.** ధారాళముగా, నిరాటంకముగా వాడు, as ~ *a good knife & fork*, తృప్తిగాభుజించు; ~ *a good stick*, నేర్పుగా సాముచేయు. **4.** గాలమునకు గ్రుచ్చుకొన్న చేప పూర్తిగా అలసిపోవునట్లుచేయు. **5.** (తుపాకులు మొ. వానిని) ప్రేల్చు, (intr., of guns) ప్రేలు.

6. (వెలుగును) ఒకదానిమీదికి ప్రసరింపజేయు. 7. (ఒక వ్యక్తిపై) కపటోపాయము, జిత్తు ప్రయోగించు. 8. వినోదించు, ఆడు, త్రుళ్ళు; ~*boy*, విలాసపురుషుడు; ~ *with*, ఒకదానితో వినోదముపొందు, హేళంగా ఆడు, వేళికగా చూచు; ~ *upon words*, శ్లేష. 9. (dial.). (ముఖ్యముగా సమ్మెచేయుచున్న పనివారిని గురించి) పనికి వెళ్ళక యుండు. 10. (cricket. మొ.) ఆటలో నిమగ్నమైయుండు. 11. ~*ed out*, శక్తి లేదా బలము లేదా ప్రయోజకత్వము పూర్తిగా కోల్పోయిన (*our horses were ~ed out*, మా గుర్రములు పూర్తిగా బలము కోల్పోయినవి); ~ *up*, ఆట మొ. వానిలో పూర్తిగా తన శక్తిని వినియోగించు; ~ DUCK[1]*s & drakes*, దుర్వ్యయముచేయు, వ్యర్థముచేయు; ~ FAST[3] *& loose*, బాధ్యత అను నిర్లక్ష్యముచేయు, నమ్మదగినట్లు ప్రవర్తించకపోవు. 12. (In cricket, lawn tennis, etc., బంతి వేయువాడు batsman కు చేయు హెచ్చరిక) ~! 13. వినోదమునకై నటించు (*that we are gipsies* etc., సోదెచెప్పు జాతి వారము మొ. అని నటించు). 14. (crick.). (of ground) ~ *well* etc., ఆటకు అనుకూలము మొ.గా ఉండు. 15. ~*-or-pay bet*, (గుర్రము పరుగెత్తినను లేకున్నను పందెము నిలచుట). 16. ఆట, జూదము, లాభమునకై సాహసముతో కూడిన వ్యాపార వ్యవహారము; *~ *the market*, లాభము కోరి stocks మొ. వాని కొనుగోలు, అమ్మకము మొ. వి వెగుపతో చేయు. 17. ~ BOOTY తనపక్షపువారితో లాలూచీపడు; ~ *fair, foul*, ~ or (fig.) క్రమముగా, అక్రమముగా ఆడు, వ్యవహరించు; ~ *the game*, ఆట నియమములను పాటించు (also fig. ధర్మబుద్ధితో వర్తించు); ~ *into the hands of*, (విరోధి లేదా భాగస్వామికి) లాభసాటియగునట్లు వ్యవహరించు; (sl.) ~ *it on*; ~ *it low on*, ~ (*low*) *down on*, హేయమైన రీతిలో (ఒక వ్యక్తిపై) ఆధిక్యముపొందు; ~ *upon the* SQUARE న్యాయముగా ఆడు; ~ *at*, యథాలాపముగ (ఆటలో) పాల్గొను; (fig.) (పోట్లాట మొ. వానిలో) చౌకబారుగా లేదా ఉదాసీనముగా పాల్గొను. 18. ఆటలో (ఒక వ్యక్తితో) పోటీపడు; (ఒక వ్యక్తిని) ఆటలో పాల్గొనుటకు నియోగించు, జట్టులో చేర్చుకొను 19. (చదరంగములో పావు మొ. వి) కదుపు; ఆటలో (పేకముక్కను) తనవంతు వచ్చినప్పుడు చేతినుంచి తీసి బల్లపై వేయు; (fig.) ~ one's *cards well*, అవకాశములను చక్కగా వినియోగించుకొను. 20. (crick. etc.) (బంతిని) సూచింపబడిన పద్ధతిలో, ముఖ్యముగా తన ఆట కాచుకొనుటకు, కొట్టు; (crick.) ~ *on* (abs.), తన wicket మీదికే బంతినికొట్టి తనకు తానై out అగు. 21. ~ *off*, ముఖ్యముగా తనకు లాభసాటిగా నుండునట్లు (ఒక వ్యక్తిపై మరియొకనిని) పోటీపెట్టు; (వ్యక్తిని) తనను ప్రతికూలముగునట్లు ప్రవర్తింపజేయు; (వస్తువును) మరియొక వస్తువుగా చలామణీచేయు; ~*-off*, n., సమ ఉజ్జీలయినప్పుడు గెలుపు నిర్ణయించుటకు అదనముగా ఆడు ఆట. 22. (వాద్యమును లేదా abs.) వాయించు; (వాద్యము) వాయించు; ~ *back*, magnetic tape మొ. వానినుండి ధ్వనిని కాని, చిత్రమునుకాని తిరిగి వినిపించు, చూపు; ~ *by ear*, సంగీత శాస్త్రజ్ఞానము లేకుండ (వాద్యమును) వాయించు; (వాద్యముపై సంగీతమును) వాయించు. 23. ~ *in, out*, జనము వచ్చునప్పుడు, మరలిపోవునప్పుడు వాద్యము వాయించు; ~ (*up*)*on*, (వ్యక్తి భయాందోళనలను, సులభముగ నమ్ము స్వభావము మొ. వానిని) ఉపయోగించుకొను; ~ *first* FIDDLE ప్రధానబాధ్యత వహించు; ~ *second* FIDDLE, అప్రధాన బాధ్యత వహించు. 24. (నాటకము లేదా abs.) రంగస్థలముపై ఆడు. (నాటకములో) నటించు; నాటకములో (పాత్రను) అభినయించు; (fig.) నిజజీవితములో నాటకపాత్రవలె వర్తించు, also ~ one's *part well*, తన బాధ్యతను సక్రమముగా నిర్వహించు; ~ *up to*, నాటకములో (మరియొక నటునకు) మద్దతు ఇచ్చునట్లు నటించు; (fig.) సమర్థించు, పొగడు, ఇచ్చకములాడు. ~ABLE a.

play[2], n. 1. చురుకైన, తేలికయైన, లేదా చంచలమైన కదలిక. 2. చేత, కార్యము; *make* ~, ఫలప్రదమగునట్లు వర్తించు, ముఖ్యముగా (racing, hunting) వెన్నాడువారిని లేదా అనుసరించువారిని ప్రయోగించు. 3. కదలుటకు స్వేచ్ఛ, ఇందుకు కావలసిన అంతరము, పనిచేయుటకు తగిన అవకాశము. 4. వినోదము, as *at* ~, ఆటలో నిమగ్నమైఉండు; *said it only in* ~, నవ్వులాటకు అన్నమాటయే కాని నిజముగా అన్నది కాదు; ~ *of words*, (మాటలతో) చమత్కరించుట; ~ *on words*, శ్లేష. 5. ఆట ఆడుట; ఆడు పద్ధతి; (crick., footb., etc.) *ball is in* ~, (బంతి మామూలుగా ఆటలో వాడబడుచున్నది); *is out of* ~ (నియమావళి ప్రకారము తాత్కాలికముగా ఆటనుండి తొలగించబడినది); ~, సునిశ్చితమైన హద్దులనుండు భూభాగము. 6. CHILD'*s*-~, సులభమైన కార్యము; FAIR[2] ~, అందరికి సమానమైన షరతులు; FOUL ~, ఆటలో వంచన, (fig.) ద్రోహము, హత్య లేదా హింస. 7. (సమ్మె చేయుచున్న కార్మికులు మొ. వారిని గూర్చి) పని విరమణము. 8. రూపకము, నాటకము. 9. జూదము. 10. ~*-actor*, నటుడు (usu. derog.); ~*bill*, నాటక ప్రదర్శనమును గూర్చి ప్రకటించు పత్రము; ~*-day*, బడికి సెలవుదినము, ‖ వారములో గని కార్మికులు మొ. వారు పనికివెళ్ళని రోజు; ~*-debt*, జూదములో పడిన బాకీ; ~*fellow*, (సాధారణముగా పిల్లల) ఆటలలో సహచరుడు; ~*-game*, భయంకరమైన వాస్తవము లేదా మరియొకరి అనుభవముకంటె కొంత నయముగా నుండునది; ~*goer*, తరచుగా నాటక ప్రదర్శనములకు వెళ్ళువాడు; ~*ground*, (ముఖ్యముగా పాఠశాలలో) ఆటలాడుటకు కేటాయించిన స్థలము (*the ~ground of Europe*, Switzerland); ~*house*, నాటక ప్రదర్శనశాల; ~*mate*, ఆటలో జతగాడు; ~*thing*, ఆటవస్తువు, (fig.) కేవలము ఆటబొమ్మగా చూడబడు వ్యక్తి; ~*time*, నాటక ప్రదర్శన వేళ; ~*wright*, నాటకకర్త.

player, n. కృదర్థములలో, ముఖ్యముగా ఒక ఆట ఆడుచున్నవాడు, ఆటలో నేర్పరియైనవాడు; వాద్యమును వాయించువాడు; ‖ cricket మొ. వానిలో వృత్తిగా ఆడు క్రీడాకారుడు; నటుడు; (pool, croquet) అప్పుడు ఆడుచున్నవాడు విశ్రాంతి మొ.వి ముగియగానే తన మీదికివేయు బంతి; ~*-piano*, తనంతటతానే మ్రోగుటకు వీలుగా యంత్రము నమర్చిన ~ వాద్యము.

playful, a. ఆటలాడు, ఉల్లాసముతోనున్న; హాస్యముచేయు, పరిహాసమాడు. ~LY[2], adv., ~NESS n.

playing, n. కృదర్థములలో; ~*-cards*, చీట్ల పేక.

plaza, n. అంగడి, నలువైపుల భవనములుగల ఆరుబయలు ప్రదేశము (ముఖ్యముగా Spain దేశపు పట్టణములలో). [Sp.]

plea, n. ప్రతిమాలుట, వాదము, లోపమునకు సమాధానము; (law) ప్రతివాది కాని అతని పక్షమున మరియొకరుగాని ఇచ్చు వాఙ్మూలము, ముద్దాయిని సమర్థించుచు చేయు వాదము, *special* ~, క్రొత్తసంగతి బయట పడినదను నెపముతో చేయు వాదము; (hist.) న్యాయస్థానములో జరుపు చర్చ, వ్యాజ్యము.

pleach, v.t. మెలివేయు, ఒకదానితో మరియొకదానిని కలిపి అల్లు; esp. = PLASH[3].

plead, v.i. & t. న్యాయస్థానములో వాదితరపునగాని, ప్రతివాది తరపునగాని న్యాయవాదిగా వాదించు; ~ER[1] n.; న్యాయస్థానములో దావా నడిపించు; అధికారికముగా ప్రతివాది పక్షమున సమర్థించుచు వాదించు; (fig.) క్షమాపణగా కారణముచెప్పు, as *I can only* ~ *inexperience*, అనుభవము లేకపోవుటయే ఈ తప్పు జరిగినందుకు కారణమని విన్నవించుకొనుచున్నాను; ~ABLE a.; ~ *guilty*, నేరమును, బాధ్యతను ఒప్పుకొను; ~ *not guilty*, బాధ్యతలేదని, నేరము చేయలేదని వాదించు; ~ *with*, (ఒక వ్యక్తి పున, ఒక సంగతికి, నిర్ణయమునకు అనుకూలముగ గాని, ప్రతికూలముగ గాని) హృదయపూర్వకముగ అర్థించు. ~ingLY[2] adv.

pleading, n. కృతర్థములలో; ముఖ్యముగా (usu. pl.) (ఇప్పుడు తరచుగా లిఖితపూర్వకమైన) వాఙ్మూలము; SPECIAL ~, ఎదుటి పక్షపు వాదమునకు జవాబుగా క్రొత్త అంశము లతో చేయు వాదము.

pleasance, n. (arch.). సౌఖ్యము, సుఖానుభూతి; విహారస్థలము, ముఖ్యముగా పెద్ద భవనమునకు అంటియుండునది.

pleasant, a. మనస్సునకు, అనుభూతికి, ఇంద్రియములకు ఆహ్లాదకరమైన; ‖ (arch.) హాస్య ప్రియత్వముతో కూడిన, పరిహాస పూరితమైన. ~LY[2] adv., ~NESS n.

pleasantry, n. పరిహాసము; హాస్యప్రసంగము, ఎగతాళి.

please, v.t. & i. 1. సంతోషకరముగానుండు, as *meant only to* ~ *the eye*, కంటికి ఇంపుగానుండుటకు మాత్రమే ఉద్దేశింపబడినది; ~ *yourself*, నీ చిత్తమువచ్చినట్లు చేయుము; *I shall* (or *will*) *be* ~*d to*, మర్యాదతో సమ్మతిని, కోరికను వ్యక్తము చేయుమాట. 2. యుక్తమని భావించు, as *take as many as you* ~, నీకెన్ని తగునని (కావలెనని) తోచునో, అన్ని తీసికొనుము; (లాంఛన పూర్వకముగ గాని, వ్యంగ్యముగ గాని గౌరవమును వ్యక్తముచేయునప్పుడు) *His Majesty has been graciously* ~*d to confer*, ఏలినవారు అనుగ్రహబుద్ధితో నాకు సంతోషపూర్వకముగా దయచేసిన; *your lordship was* ~*d to doubt my veracity*, ప్రభువు వారు నా నిజాయితీని శంకించుట కిష్టపడిరి. 4. (With *it* as subject, now chiefly as in last use) *it has never* ~*d him to explain*, కారణము వివరించుట అతనికి సమ్మతము కాలేదు. 5. సంతోషింపజేయు, as *he was anxious to* ~, మెప్పించవలెనని, సంతసపరచవలెనని అతడు ఉబలాటపడుచుండెను. 6.(ముఖ్యముగా సామాన్యమైన ఉపకారమును కోరునప్పుడు మర్యాదకు వాడు పదము) *if you* ~, మీరనుమతించినచో; (imperat.) *ring the bell*, ~, దయచేసి గంట వాయింపుము. pleasED[1], pleasING[2], aa., pleasingLY[2] adv.

pleasurab|le, a. సంతోషము నొసగునట్టి. ~-leNESS n., ~LY[2] adv.

pleasure, n., & v.t. & i. 1. సుఖానుభూతి, ఆహ్లాదము; జీవితపు ప్రధానలక్ష్యముగా భౌతిక సుఖానుభవము, as *man of* ~, భోగి; సంకల్పము, ఇచ్ఛ, (as *can be altered at* ~, మన ఇచ్ఛననుసరించి మార్చుకొనవచ్చును) (royal formula) *it is our* ~ *to*, రాజులు చేయు ప్రకటనలో (ఈవిధముగా చేయవలెనని) "మే మనుగ్రహంబుద్ధితో" (సంకల్పించితిమి) అనునప్పుడు వాడు పదబంధము; *to converse with him is a* ~, అతనితో మాటలాడుట ఆనందదాయకము; *do me the* ~ *of dining with me*, నాతో కలిసి భోజనముచేసి నన్ను తృప్తిపరచుము; *he takes* (*a*) ~ *in* (likes) *contradicting* or *contradiction*, కాదని ఖండించుట అతనికిష్టము; (arch.) *are now taking their* ~ *at Bath*, ఇప్పుడు వారు Bath అనుచోట వినోద కాలక్షేపము చేయుచున్నారు; ~ *boat*, etc., వ్యవహారమునకు గాక వినోదమున కుపయోగించు పడవ మొ. వి; ~-*ground*, వినోద విహారమునకు రూపొందించిన భూమి. 2. vb. (arch.). సంతోషమునొసగు; (వస్తువులో, చేయుటలో) సంతోషము పొందు.

pleat, n., & v.t. = PLAIT (1st sense).

pleb, n. (sl.). సామాన్య పౌరుడు, సమాజములో అట్టడుగు వర్గములకు చెందినవాడు.

***plebe**, n. (colloq.). U. S. A. లోని Naval Academy లేదా Military Academy లో అన్నిటికంటె తక్కువ తరగతిలో సభ్యుడు.

plebeian, n & a 1. ప్రాచీనకాలమున Rome లో సామాన్య పౌరుడు (cf. PATRICIAN); సామాన్యుడు. 2. adj. హీనజాతికి చెందిన, సామాన్యప్రజలకు సంబంధించిన, మోటు, తుచ్ఛము, నీచము. ~NESS n., ~IZE(3) v.t.

plebiscite, n. (Rom. hist.) *comitia tributa* లో సామాన్యులచే చేయబడిన చట్టము; (mod.) ప్రజాజీవితమునకు సంబంధించిన ముఖ్యమైన సమస్యపై దేశములో వోటు హక్కు గలవారందరు సూటిగా తమ అభిప్రాయము తెలుపుటకు వేయు వోటు; ప్రభుత్వము మన్నించితీరవలెనని ఉన్నను, లేకున్నను(పరైన సమస్యపై) ఒక ప్రాంతమునకు చెందిన ప్రజల అభిప్రాయమును బహిరంగముగా వ్యక్తముచేయుట. plebiscitARY[1] a.

plectrum, n. (pl. -*ra*). zither మొ. తంత్రీ వాద్యముల తీగలు బిగించుటకు దంతము, ఈక మొ. వానితో చేసిన చిన్న సాధనము.

pled. See PLEAD.

pledge[1], n. ఒప్పందము పూర్తిచేయుట, అప్పు తీర్చుట మొ.వాని నిమిత్తము, అట్లు చేయక పోయినచో తిరిగి ఈయకుండు అవకాశము గలిగి ఒక వ్యక్తికిచ్చు ధరావతు; కుదువపెట్టిన వస్తువు; (fig.) తన బిడ్డ; అనుగ్రహసూచకముగా గాని, రాబోవుదానికి సూచనగా గాని ఇచ్చిన వస్తువు; ఒకని ఆరోగ్యము కోరుచు త్రాగుట; వాగ్దానము, as *under* ~ *of secrecy*, రహస్యము వెల్లడించనను వాగ్దానమునకు కట్టుబడి, మాదకద్రవ్యములను విడిచివేయుదునని చిత్తశుద్ధితో చేయు వాగ్దానము; (pol.) ఒక మార్గమును అనుసరింతునని కాని, అనుసరించనని కాని నాయకుడు బహిరంగముగా చేయు వాగ్దానము; హామీగా ఈయబడిన స్థితి, as *goods lying in* ~, ధరావతుగా పడియున్న సరకులు.

pledge[2], v.t. ధరావతుగా జమకట్టు, కుదువబెట్టు; (fig.) (తన గౌరవము మొ. వానిని) పణముపెట్టు; ఒకరి ఆరోగ్యమును కోరుచు త్రాగు. ~ABLE a.

pledgee, n. ధరావతు తీసుకొన్న వ్యక్తి, తాకట్టుపెట్టుకొన్నవాడు. pledgER[1] n.

pledget, n. వ్రణముపై వేయు వస్త్రపు పట్టీ మొ. వి.

ponder, v.t. & i. వివేచనచేయు, చింతించు; యోచించు, మననముచేయు. ~ingLY[2] adv.

ponder|able, a. గణనీయమైన బరువుగల (lit. & fig.). ~ABILITY n.

ponderation, n. తూకముచేయుట, సరితూగునట్లు చేయుట (lit. & fig.).

ponderous, a. బరువైన, మోయ వీలులేని; శ్రమతో కూడినట్టి; (శైలిని గురించి) నీరసముగ నున్న, విసుగుపుట్టించునట్టి. **ponder**OSITY, ~NESS nn., ~LY[2] adv

pone[1], n. కొన్ని పేకాటలలో మొదట ఆడెడి వాడు, అతని భాగస్వామి.

pone[2], n. ముఖ్యముగా N.-America లోని Indians చేయు మొక్కజొన్న రొట్టె; పాలు, గ్రుడ్లు మొ. వానితో తయారుచేయు మెత్తని, బరువులేని రొట్టె; దీనితో చేయు cake, loaf.

pongee, n. China దేశమునకు చెందినట్టి సహజమైన రంగు తీసివేయని మెత్తని పట్టు.

pongo, n. Africa లో మనుష్యుని ఆకారము గల పెద్ద కోతి (తొలిపేరు); (improp.) Borneo, Sumatra ద్వీపములందు మనుష్యుని పోలిన ఒకజాతి కోతి.

poniard, n., & v.t. బాకు; (v.t.) బాకుతో పొడుచు.

pons, n. ~ *asinorum*, Euclid రేఖాగణిత గ్రంథపు ప్రథమాధ్యాయములోని 5వ సిద్ధాంతము, ప్రారంభకులకు క్లిష్టముగాతోచు ఏ అంశమైనను. ~ (*Varolii*) మెదడులోని నాడీ తంతుబంధము. [L]

pontifex, n. (pl. *-ifices*). (Rom. ant.) Rome లోని క్రైస్తవ మతాచార్యుల సంస్థలో సభ్యుడు; *P~ maximus*, ఆ సంస్థ ప్రధానాధికారి.

pontiff, n. (Also *sovereign* ~), పోప్ అను ప్రధాన మతాధికారి, బిషప్ అను పదవిగల మతాధికారి, ముఖ్యార్చకుడు.

pontifical, a. & n. **1.** Pontiff సంబంధమైన, pontiff కు అర్హమైన; తన వాదము నిశ్చితమని ఎంచునట్టి, ఆడంబరముతో మొండిగా వాదము చేయునట్టి. **2.** n. Western Church లో bishops నిర్వహించవలసిన కర్మకాండ విధానము వివరించు అధికారిక గ్రంథము; (pl.) bishop ధరించవలసిన దుస్తులను, లాంఛనములను. ~LY[2] adv.

pontificalia, n. pl. Pontificals. [L]

pontificate, n., & v.i. క్రైస్తవ మతాధికారి (pontifex, bishop, లేదా pope) పదవి; (v.i.) క్రిందిమాటకిచ్చిన అర్థము.

pontify, v.i. మతాధికారిగా నటించు, తన మాట తిరుగులేనిదన్నట్లు ప్రవర్తించు.

pont-levis, n. ఎత్తివేయుటకు వీలుగా అగడ్తపై వేయు వంతెన, కదిలెడి వంతెన. [F]

pontoneer, -nier, n. ప్రవాహము దాటించు బల్లకట్లపై అజమాయిషీ చేయువాడు, తాత్కాలికమగు వంతెనకు ఊతగా బల్లకట్లను పేర్చు పనిచేయించువాడు. [F]

pontoon[1], n., & v.t. ప్రవాహము దాటించు బల్లకట్టు; తాత్కాలికోపయోగమునకై నిర్మించిన వంతెనకు ఊతగా వాడబడు పడవలు, లోహపు గొట్టములు మొ. వి; = CAISSON (not in first sense); (v.t.) బల్లకట్ల సహాయముతో నదినిదాటు.

|| **pontoon[2],** n. = ఒకరకము పేకాట.

pony, n. పొట్టిజాతి గుర్రము; || (sl.) 25 పౌండ్లు. [Sc.]

pood, n. Russian తూకము, avoirdupois, 36 పౌనులు.

poodle, n., & v.t. మెలికలు తిరిగిన పొడుగు పాటి వెంట్రుకలుకల వెంపుడుకుక్క జాతులు; (v.t.) (కుక్క) బొచ్చును కత్తిరించు.

poodle-fak|er, n. (sl.). ఎక్కువగా తేనీటి విందులలోను, స్త్రీల దగ్గరను గడుపు యువకుడు. ~ing vbl n.

pooh, int. అసహిష్ణుతను గాని తిరస్కారమును గాని సూచించుటకు ఉచ్చరించు పదము.

Pooh-Bah, n. ఏకకాలమున అనేక పదవులను నిర్వహించువాడు.

pooh-pooh, v.t. తిరస్కారభావము ప్రకటించు, చులకనచేయు.

pooja, Var. of PUJA.

|| **pooka,** n. దయ్యము, భూతము. [Ir.]

pookoo, puku, n. S. Central Africa లో నుండు ఎఱ్ఱని జింక, లేడి. [Zulu]

pool[1], n., & v.t. **1.** సాధారణముగా సహజముగ ఏర్పడిన చిన్న నీటిమడుగు, ఏదైన ద్రవపదార్థపు మడుగు; నదిలో నీటి కదలిక లేని లోతైన చోటు. **2.** v.t. గనిలో రాళ్ళు పగులగొట్టుటకై కొయ్యనాటుటకు(రంధ్రము) చేయు, (బొగ్గు తీయుటకు) సొరంగముచేయు.

pool[2], n., & v.t. **1.** (పేకాటలో) ఆటగాండ్రందరు ఒడ్డిన మొత్తము; ఈ మొత్తమును ఉంచు పళ్ళెరము. **2.** || billiard-table మీద వేరువేరు రంగుల బంతులతో ఆడు ఒక ఆట. **3.** సామూహికమైన జూదము (లో ప్రోగైన పందెపు మొత్తము) (*football* ~, పోటీ ప్రవేశ రుసుముతో కొంతభాగమును కొన్ని

football పందెములలో ఫలితములను ముందుగా సరిగా చెప్పినవారికి ఇచ్చునట్టి ఒక జూదము). 4. పరస్పరము పోటీ లేకుండ ఉండుటకై వ్యాపారమును పంచుకొని ధరలను నిర్ణయించుటకు వ్యాపారులమధ్య జరుగు ఒడంబడిక. 5. ఉమ్మడి నిధి, (ఉదా. వేరువేరు వ్యాపారసంస్థల లాభముతో); వ్యక్తులు, వస్తువులు మొ. వాని ఉమ్మడి సరఫరా (also attrib., as ~ *petrol*, ఉమ్మడి వాడుకకు ఉద్దిష్టమైన petrol). 6. v.t. ఉమ్మడి నిధిలో వేయు, ఇతరులతో పాలుపంచుకొను; (of transport organizations etc.) (వ్యాపారమును, రాబడిని) తమమధ్య పంచుకొను.

poon, n. E.-Indian చెట్టు; ~*-oil*, దీని గింజలనుండి తీసిన నూనె, మందులోను, దీపములకును వాడునట్టిది. [Sinhalese]

poonah, a. ~ *painting* (ఒక చెట్టు బెరడుతో తయారగు కాగితముమీద గాని, మరియేదైన పలుచని కాగితముమీద గాని ప్రాచ్యకళకు అనుకరణముగా చేయు చిత్రలేఖనము); ~ *brush*, *paper* (ఇందులకు వాడు కుంచె, కాగితము). [*Poona*, Indian City]

poop[1], n., & v.t. 1. ఓడ వెనుకభాగము; ఓడ వెనుకభాగపు తట్టులలో అన్నిటిలో మీదిది. 2. v.t. (కెరటమును గూర్చి) ఓడ వెనుక భాగమును కొట్టు; (ఓడను గూర్చి) వెనుక భాగమున (కెరటపు) తాకిడి పొందు. (-)~-ED[2] a.

poop[2]. See POPE[3].

|| **poop**[3], n. (sl.). బుద్ధిహీనుడును, అల్పుడును అగు వ్యక్తి. [abbr. NINCOMPOOP]

poor, a. 1. పేద; (ఒక వస్తువు, లేదా గుణము) చాలినంత లేని; (భూమిని గూర్చి) ఫలవంతము కాని; కొద్దిపాటి, చాలని, ఊహించినంత కంటె తక్కువయైన; (కనిపించుటను గూర్చి) అస్పష్టమైన; హీనమైన, స్వల్పమైన; ఉత్సాహము లేని, తిరస్కారయోగ్యమైన; వినమ్రమైన, గణనీయముకాని (often iron. or joc., as *in my opinion*, గణనీయముకాని నా అభిప్రాయమేమనగా); (జాలిని, సానుభూతిని ప్రకటించుటకు) దురదృష్టవంతుడైన, అభాగ్యుడైన; *the* ~, పేదవాడు, ముఖ్యముగా ధార్మికసంస్థలపై ఆధారపడి జీవించువారు. 2. ~*-box*, ముఖ్యముగా church లో పేదల సాయమునకై డబ్బు ప్రోగుచేయుటకు ఉంచిన పెట్టె; ~*-house*, పేదలకు పని కల్పించి, పోషించు పునరావాసగృహము; ~*-law*, (దివాలా తీసిన వారికి ఆశ్రయమిచ్చుటను గూర్చి చేసిన శాసనము; hist.); ~ *man's weather-glass*, మబ్బు పట్టినప్పుడును, వాన కురియునప్పుడును ముడుచుకొను ఎర్రని పువ్వులుపూయునట్టి ఒక మొక్క; || ~*-rate*, పేదలకు సహాయముచేయుటకై వసూలుచేయు పన్ను; ~*-spirited*, పిరికియైన, జంకునట్టి.

poorly, adv. & pred. a. 1. చాలనంతగా, లోపముతో; ఎక్కువ ఫలములేని, హీనముగా, చులకనగా. 2. adj. అస్వస్థమైన, as *he is looking very* ~, అతడు చాల నీరసముగా కనబడుచున్నాడు.

poorness, n. లోపము కలిగియుండుట; ఏదైన మంచి లక్షణముగాని, భాగముగాని లోపించుట.

|| ***poort***, n. (S.-Afr.). పర్వతశ్రేణిలో ఇరుకైన కనుమ. [Du.]

pop[1], v.i. & t. బిరడా తీసినప్పటివలె పడిగా చిన్న ప్రేలుడు ధ్వనిచేయు; (తుపాకి మొ.) ప్రయోగించు; (పిట్ట మొ. వానిని) తుపాకితో కాల్చు; (వస్తువును) వేగముగా లేదా హఠాత్తుగాపెట్టు; ఇట్లు కదలు, వెళ్ళు, వచ్చు; ఆకస్మికముగా ప్రశ్నించు, esp. (colloq.) ~ *the question*, పెండ్లి చేసికొనుమని అడుగు; || (sl.) తాకట్టుపెట్టు; *మొక్కజొన్నలు ప్రేలాలగునట్లు వేయించు; ~*corn*, ప్రేలాలు; ~*gun*, పిల్లల ఆట తుపాకి, (derog.) ప్రేలని తుపాకి; || ~*shop*, సామానులు తాకట్టుపెట్టుకొను దుకాణము.

pop[2], n., adv., & int. 1. హఠాత్తుగా వినవచ్చు ప్రేలుడు ధ్వని; ముఖ్యముగా గొర్రెలు మొ. వానికి గుర్తుగావేయు చుక్క, మచ్చ; (colloq.). పొంగునట్టి పానీయము, ముఖ్యముగా ginger-beer లేదా champagne; || (sl.) తాకట్టుపెట్టుట, esp. *in* ~, తాకట్టుపెట్టినట్టి. 2. int. or adv. *Heard it go* ~*!*, ప్రేలుడు ధ్వనిచేయు; ~ *goes the weasel*, ఇతరుల చేతుల క్రిందుగా హఠాత్తుగా దూరి తన భాగస్వామిని చేరునట్టి ఒక జానపద నృత్యము.

pop[3], n. (colloq.). ప్రజాదరణ పాత్రమైన పాటకచేరి; ప్రజాదరణపాత్రమైన (gramophone) record మొ.

|| **Pop**[4], n. Eton లో సాంఘికమును, వాగ్వివాదములు జరుపునట్టిదియు నగు club.

pop[5]. See POPPA.

pope[1], n. 1. Roman Catholic Church ప్రధాన మతాధికారియైన Rome నగరపు bishop; (fig.) అమోఘవచస్సు మొ. ఆపాదించుకొన్న, లేదా కలవని భావింపబడు వ్యక్తి. 2. P~ *Joan*, గాథలలో ఇట్టి లక్షణములుగల స్త్రీ, ఒకరకము పేకాట; ~*'s eye*, గొర్రెకాలు మధ్యనుండు కండలోని శోషవాహిక గ్రంథి, ~*'s head*, పొడుగుపాటి పిడిగల గుండ్రని చీపురు; ~*'s nose*, = PERSON'*s nose*, కోడి మొ. వాని పిరుదు. ~DOM n., ~LESS a.

pope[2], n. Russia మొ. దేశములలోని Greek Church లో ఒక క్రైస్తవ మతాధికారి.

pope[3], **poop**, n., & v.t. తొడలో దెబ్బతగిలినచో నొప్పిగాని, పక్షవాతముగాని వచ్చు భాగము, esp. *take* person's ~, దీనిని కొట్టు; (v.i.) తొడలోని ఆయువు పట్టుపై కొట్టు.

popery, n. Pope పాలక వ్యవస్థ, Roman Catholic మతము, (in hostile use, esp. *no* ~ *!*, మనకా మతము వద్దు!).

***pop-eyed**, a. (colloq.). మిడిగుడ్లుగల; (ఆశ్చర్యము మొ. వానివల్ల) కండ్లు పెద్దవిగా తెరచుకొన్న.

popinjay, n. (Arch.) చిలుక; (hist.) ప్రేల్చుటకు గురిగా గుంజపై అమర్చిన చిలుకబొమ్మ; గర్వముగల వ్యక్తి; || (dial.) ఆకుపచ్చని వడ్రంగిపిట్ట.

popish, a. Posh పాలకవ్యవస్థ సంబంధమైన; Pope సర్వాధికారమును సమర్థించునట్టి. ~LY[2] adv.

poplar, n. తిన్నని మ్రాకు కలిగి త్వరగా పెరుగునట్టి పెద్ద వృక్షజాతులు; *trembling* ~, aspen అను చెట్టు.

|| **Poplarism**, n. సంస్థ ఆవరణలో నివసించని వారికి అత్యధికముగా ధనసహాయము చేయు విధానము, అట్లు పన్నులను పెంచునట్టి మరియే విధానమైనను.

poplin, n. (ఒకప్పుడు) నూలు, పట్టు పడుగు పేకలుగా వేసి నేసిన వస్త్రము; (now usu.) పట్టువలె నుండునట్లు చేసిన నూలువస్త్రము.

popliteal, a. తొడ వెనుకభాగమునకు సంబంధించిన, మోకాలి వెనుకభాగమునకు సంబంధించిన.

***poppa**, ***pop**, n. తండ్రి.

poppet, n. || (Colloq.) చిన్న మనుష్యుడు, ముఖ్యముగా ముద్దుగావాడు మాట; యంత్రపు పిడి; (naut.) అనేక ప్రయోజనములకు

అక్కరకు వచ్చు చిన్న కొయ్యముక్క; ~-*head*, యంత్రపు పిడి, || (mining) క్రిందినుండి పదార్థమును పైకి త్రాళ్ళతో లాగుటకు వాడు గిలకలకు ఆధారముగ గని పై భాగమున నుండు చట్రము; ~-*valve*, ఒక రకపు విధానము, మడత తలుపు.

popping, n. కృదర్థములలో; (crick.) ~-*crease*, wicket కు సమాంతరముగా 4 అడుగుల దూరమున ఆటగాని హద్దును సూచించు గీత.

popple, v.i., & n. (నీటిని గూర్చి) అటునిటు దొరలు, ముందు వెనుకలకు కొట్టుకొను; (n.) దొరలుట, అటునిటు కొట్టుకొనుట, అలలు లేచుట. **popplY**² a.

poppy, n. గసగసాల జాతి మొక్కలు; *opium* ~, నల్లమందు లభించు జాతి మొక్క; *Flanders poppies*, 1914-18 యుద్ధములో మరణించినవారి స్మృతికి పవిత్రమైన ఈ జాతి మొక్కలు; *Poppy Day* (11 వ November తేదీకి సమీపమున నుండి శనివారము) నాడు చేసి అమ్మునవి; ~-*head*, దీని బీజకోశము, (archit.) church ఆసనము చివర అలంకారముగా అమర్చిన పై భాగము; *Shirley* ~, సాగులో ఉన్న మామూలు గసగసాల మొక్క. **poppiED**² a.

***poppycock,** n. (sl.). అర్థములేని మాట.

popsy (-wopsy), n. ఆడుపిల్లకు ముద్దుపేరు.

populace, n. జనసామాన్యము, పామర జనము.

popular, a. ప్రజలకు సంబంధించిన, ప్రజలచే పొగిడబడునట్టి; ప్రజల అవగాహనకు, అభిరుచికి, తాహతునకు అనుకూలముగా రూపొందించినట్టి; ప్రజలకు నచ్చిన, ప్రజలు మెచ్చిన, జనసామాన్యముగాని, ఒక వర్గమునకు చెందిన జనముగాని హర్షించునట్టి; **popularITY** n., ప్రజలలో వ్యాప్తిలోనున్న; ~ *front* (pol.). వామపక్షీయులకు ప్రాతినిధ్యము వహించు రాజకీయపక్షము. ~**LY**² adv.

populariz|e, -is|e, v.t. ప్రజలలో వ్యాపింపచేయు, (వ్యక్తి, సిద్ధాంతము మొ. వానిని) ప్రజలకు తెలియునట్లుగాని, వారి ఆదరమునకు పాత్రమగునట్లుగానిచేయు; (వోటుహక్కు మొ. వానిని) సామాన్య ప్రజలకు కూడ లభించునట్లు చేయు, (సాంకేతిక విషయము మొ.) సామాన్యజనులకు సుబోధకమగునట్లు తెలుపరించు. ~**ATION** n.

populate, v.t. నివసింపచేయు, (దేశము, పట్టణము మొ. వాని) జనాభా నేర్పరచు; జనముతో నింపు.

population, n. ఒక స్థలమునందలి జనసాంద్రత; జనసంఖ్య, ఒక దేశము మొ. వాని జనాభా; ఒక ప్రదేశమున నివసించువారు.

popul|ist, n. రైలుమార్గములను జాతీయము చేయవలెనను వాదముతో 1892 లో U.S.A. లో ఏర్పడిన ఒక రాజకీయపక్షపు అనుయాయి; సామూహిక జీవన విధానమును ప్రబోధించు Russian రాజకీయపక్షపు అనుయాయి. ~**ISM** n., ~**istIC** a.

populous, a. అధిక జనసాంద్రతగల. ~**NESS** n.

porbeagle, n. ఒకజాతి సముద్రపుచేప.

porcelain, n. పింగాణి; దీనితో చేసిన వస్తువు; (fig., attrib.) సున్నితమైన, పెళుసైన; ~-*shell*, గవ్వ; ~ *clay*, మెత్తని తెల్ల బంకమన్ను. ~**OUS**, **porcellanEOUS**. **porcellanIC, porcellanEOUS,** aa.

porcelainize, -ise, v.t. (బంకమన్ను మొ. వానిని) పింగాణిగా లేదా దానివంటి పదార్థముగా మార్చు.

porch, n. మొగసాల, ముఖద్వారము ముందుండు వసారా; *the P*~, Athens లో Zeno, ఆయన శిష్యులు చేరుచుండిన స్తంభములతోకూడిన ప్రదేశము, (కాగా) Stoic సిద్ధాంతము.

porcine, a. పందికి సంబంధించిన, పందివంటి.

porcupin|e, n. || ముండ్లపంది, ఏదుపంది; చాల ఇనుపచీలలు లేదా పళ్ళుగల యంత్రము; (attrib.) ముండ్లుగల జంతువులకు పేర్ల ముందు చేర్చబడును, ఉదా. ~*e fish*, ముండ్లచేప. ~**ISH**¹, ~**Y**², aa.

pore¹, n. రోమకూపము, ద్రవములు ప్రసరించుట కవకాశముగల సూక్ష్మరంధ్రము.

pore², v.i. & t. ~ *over*, (పుస్తకము మొ. వాని) అధ్యయనములో లీనమైయుండు; (fig.) (ఒక విషయమునుగూర్చి) ధ్యానించు, గాఢముగా యోచించు; (arch.) ఏకాగ్రతతో చూచు; ~ one's *eyes out*, నిర్విరామ పఠనముచే కండ్లకు అలసట కలిగించు.

porge, v.t. (Jew. ritual). చంపిన జంతువు స్నాయువులు మొ. వానిని తొలగించి శాస్త్రోక్తముగా శుద్ధముగావించు. **porgER**¹ n.

***porgy,** n. Perch వంటి ఉప్పునీటి చేప; ఒక జాతి సముద్రపు చేప.

porism, n. (math.). ఒక నిర్దిష్టసమస్యకు అసంఖ్యాకమైన పరిష్కారములు గలుగునట్లు చేయు షరతులకు సంబంధించిన ప్రతిపాదనము; ఉపసిద్ధాంతము. **porismatIC, poristIC,** aa.

pork, n. ఆహారమునకు వాడునట్టి (ముఖ్యముగ తాజా) పందిమాంసము; ~-*butcher*, పందులనుచంపి మాంసమును విక్రయించువాడు; ~-*pie*, చిన్న చిన్న ముక్కలుగా తరిగిన పందిమాంసము మొ. వానితో చేయు తియ్యని భక్ష్యము; || ~-*pie hat*, అంచులు అన్నివైపుల పైకి తిరిగియుండు ఒకరకపు టోపి.

porker, n. ఆహారార్థముకొరకు పెంచబడుపంది; బలియునట్లు మేపిన పందిపిల్ల. **porkET**¹ n.

porkling, n. పందిపిల్ల లేదా చిన్నపంది.

porky, a. పందిమాంసమునకు సంబంధించిన. దానివంటి, esp. (colloq.) కండగల, బలిసిన.

porn|o-, comb. form of Gk *porne*, వేశ్య. as ~*ocracy*, వేశ్యలకు విస్తారమైన పలుకుబడి, ముఖ్యముగా 10 వ శతాబ్దమున Rome ప్రభుత్వములో; ~*ography*, వేశ్యల జీవిత విధాన వర్ణన, సాహిత్యములో అశ్లీలమైన ఇతివృత్తములపై రచన, సంచలనాత్మక సాహిత్యము; ~*ographer* n., ~*ographic* a.

poroplastic, a. (surg.). రంధ్రములు కలిగి మృదువుగానుండునట్టి.

porous, a. సూక్ష్మరంధ్రములతో నిండిన (lit. & fig.). **porOSITY**, ~**NESS**, nn.

porphyry, n. ప్రాచీనకాలమున Egypt లో త్రవ్వబడుచుండిన ఒకరంగు చలువరాయి; (geol.) భిన్నఖనిజములు గలిగి వేరువేరు పొరలులేని ఒకజాతి రాయి.

porpoise, n. తిమింగిలము జాతికి చెందిన, సుమారు ఐదు అడుగుల పొడవు మొద్దుబారిన గుండ్రని మూతిగల ఒక సముద్రజంతువు.

porraceous, a. ఒకరకపు ఆకుపచ్చ రంగుగల.

porrect, v.t. (Nat. hist.) (శరీరభాగమును) చాచు, (eccl. law) (అధికారపత్రమును) అప్పగించు, దాఖలుచేయు.

||porridge, n. నీళ్ళలోగాని, పాలలోగాని పిండినివేసి కాచు జావ; *keep* one's *breath to cool* one's ~, తన సలహా మొ. వానిని తన వాడుకకే ఉంచుకొను.

porrigo, n. (path.). తలపై పొలుసులు కట్టుట. **porrigiNOUS** a. [L]

porringer, n. ముఖ్యముగా పిల్లలచే soup

మొ. వి తినుటకు వాడబడు చిన్న గిన్నె.

port^1, n. నౌకాశ్రయము, ఓడరేవు (lit. & fig.); ఓడరేవుగల పట్టణము, ప్రదేశము, ముఖ్యముగా సుంకము వసూలుచేయు అధికారుల స్థావరము గలది; (in proper names) *P~ Arthur, Said,* etc.; *P~ of London Authority*, 1908 నాటి P~-of-London శాసనము ననుసరించి ఓడరేవులపైనను, నౌకానిర్మాణ స్థానములపైనను అజమాయిషీ చేయుటకు నెలకొల్పబడిన సంస్థ; *free~*, ఎగుమతి దిగుమతులకు అన్ని దేశముల వర్తకులను అనుమతించు ఓడరేవు, (also) ఎగుమతి దిగుమతి సుంకములనుండి మినహాయింపుగల ఓడరేవు; *close ~*, నదికి ఎగువగానుండు రేవు; CINQUE PORTS, కొన్ని ప్రత్యేక హక్కులు చిరకాలముగా అనుభవించునట్టి England దేశపు ఆగ్నేయదిక్కునగల కొన్ని (మొదట ఐదు) ఓడరేవులు; *~ admiral*, సైనిక నౌకాశ్రయమునకు అధిపతి.

port^2, n. || ముఖ్యముగా చుట్టును ప్రహరీ గల పట్టణపు ద్వారము, ప్రవేశమార్గము (chiefly Sc.); (naut.) ఓడ గర్భములో ప్రవేశించుటకును, సరుకులు నింపుటకును వీలుగానుండు రంధ్రము, (also) = *~-hole*; (mech.) ఆవిరి, నీరు మొ. పోవుట కేర్పరచిన క్రంత; కొన్నిరకముల కళ్ళెములలో వంపుతిరిగిన కడ్డీ; *~hole*, ఓడ ప్రక్కభాగమున గాలి, వెలుతురు లోనికి వచ్చుట కమర్చిన రంధ్రము, or (formerly) ఫిరంగిని బయటకు గురిపెట్టుట కుద్దేశింపబడినది.

port^3, n. బాహ్యవైఖరి, నడక, హావభావము; (mil.) తుపాకిని మోయునప్పుడు నడచు భంగిమ.

port^4, v.t. (mil.). తుపాకి లేదా మరియొక ఆయుధమును భుజముపై ప్రత్యేకరీతిని ధరించి నడచు, esp. *~ arms!*, ఇట్లు నడువుమను ఆదేశము.

port^5, n., & v.t. & i. (naut.). 1. ఓడ పోవుచున్నవైపు తిరిగియున్నప్పుడు ఓడయొక్క ఎడమభాగము (cf. STARBOARD); (attrib.) *on your ~ bow*, etc., నీ ఎడమ ప్రక్కను మొ. 2. v.t. (ఓడ చుక్కాని or abs.) ఓడ ఎడమవైపునకు త్రిప్పు; (v.i., of ship) తన ఎడమప్రక్కకు తిరుగు.

port^6, n. Portugal దేశమునందలి ఘాటు, తియ్యదనముగల ముదురు ఎరుపు (అరుదుగా తెలుపు) రంగు ద్రాక్షసారాయి.

portable, a. & n. కదల్చుటకు వీలైన (వస్తువు), మోయుట కనుకూలమైన. porta-BILITY n.

portage, n., & v.t. 1. మోయుట, ఇందు కగు వ్యయము; *mariner's ~*, సొంత వ్యాపారమునకు సరకునుంచుకొనుటకుగాని, వేతనమునకు బదులుగా ఇతరుల సరుకును అద్దెకు కొనిపోవుటకుగాని నావికునకు అనుమతించు స్థలము; రెండు రేవులమధ్య నౌకలను నడపుట లేదా సరకులను తీసికొనిపోవుట, ఇది అవసరమైన స్థలము. 2. v.t. అట్టి స్థలమునకు (ఓడను, సరకులను) తీసికొనిపోవు.

portal^1, n. రాజద్వారము, ప్రవేశద్వారము, ముఖ్యముగా పెద్ద ఎత్తున అమర్చినట్టిది.

portal^2, a. (anat.). కాలేయములో అడ్డముగా ఉన్న చిన్న ఖాళీప్రదేశమునకు సంబంధించినట్టి.

portamento, n. (mus.). ఒక శ్రుతినుంచి మరియొక శ్రుతికి నిర్విరామముగా అవరోహణము చేయుచుండుట; సాధారణ స్థాయికిని, తారస్థాయికిని మధ్యస్థముగ (వాయింపదగినది). [It.]

portative, a. మోయుటకుగాని, మద్దతునిచ్చుటకుగాని ఉపయోగపడునట్టి.

portcullis, n. కోట మొ. వాని ప్రధాన ద్వారము ప్రక్కలందు పైనుండి క్రిందికి జారవిడుచుటకు వీలుగా అమర్చబడిన దృఢమైన, బరువైన తలుపు. ~ED^2 a.

Porte, n. *The (Sublime* or *Ottoman) ~* (hist.), Constantinople నగరములోని Ottoman రాజాస్థానము, 1923 వరకు Turkish ప్రభుత్వము.

porte-, comb. form of F *porte-* imperat. of *porter*, మోసికొనిపోవు, in wds meaning '-case' (పెట్టె), '-holder' (వాహకము), as: *~feuille*, portfolio.

porte-cochere, n. భవనమునుండి నడిమి అంగణములోనికి శకటములుపోవు ద్వారమును, మార్గమును. [F]

portend, v.t. (శకునమువలె) భవిష్యత్తును సూచించు, ఊహించు; రాబోవు అనర్థమును గూర్చి హెచ్చరికచేయు.

portent, n. శకునము; గమనార్హమైన సూచన; అద్భుత విషయము, అలౌకికఘటన. portentOUS a., portentousLY^2 adv.

porter^1, n. వాకిటి కావలివాడు, ద్వారపాలకుడు.

porter^2, n. 1. బరువులు మోయుటకు నియుక్తుడైన వ్యక్తి; ముఖ్యముగా railway station లో సామానును మోయు సేవకుడు, ~AGE(4) n. 2. నానబెట్టిన బార్లీగింజలు మొ. వానిని మాడ్చి తయారుచేయునట్టి చేదుగను, ముదురు గోధుమరంగులోను ఉండు beer, మద్యపానీయము. 3. * *~-house*, అట్టి మద్యము మొ. వానిని చిల్లరగా విక్రయించు గృహము, (also) మాంసపు వంటకములను అమ్మె భోజనశాల (*~-house steak*, శ్రేష్ఠమైన గోమాంసఖండము); || *~'s knot*, బరువుమోయు కూలీలు బరువును భుజముల మీది కుదురుపై నిలిపి దానిని నుదుటికి గట్టిగా కట్టుకొను ముడి.

portfire, n. rockets ప్రేల్చుటకును, గనులు మొ. వానిలో ప్రేలుడు మందునకు నిప్పంటించుటకును వాడు సాధనము.

portfolio, n. (pl. *~s*). విడికాగితములు, రేఖాచిత్రములు మొ. వాని నుంచు దస్త్రము; company మొ. వాని పెట్టుబడుల పట్టిక (fig.) ప్రభుత్వపు మంత్రిపదవి; *Minister without ~*, ప్రత్యేకించి ఒక శాఖ పాలనా బాధ్యతలేని మంత్రి.

portico, n (pl. *~s*). స్తంభముల వరుస, సమాన దూరములలోనున్న స్తంభములు ఆధారముగానున్న కప్పు, సామాన్యముగా భవనమునకు మంటపముగా నిర్మింపబడినది.

portiere, n. ద్వారముపై వ్రేలాడదీయు పరదా. [F]

portion, n., & v.t. 1. భాగము, వంతు; (ఆహార శాలలలో) భోజనము చేయువానికి పదార్థములో వడ్డించు భాగము, కట్నము; ~LESS a.; వ్యక్తి అదృష్టము, వ్యక్తికి నిర్ణీతమైన విధి; *a ~*, (దేనిలోనైన) కొంత. 2. v.t. (వస్తువును) భాగములుగా పంచు, పంచిపెట్టు, (వ్యక్తికి వస్తువును) వంతు వేయు; కట్నమిచ్చు.

Portland, n. ~ చెరసాల(కు వాడబడును); *~ cement*, Isle of ~ లో లభ్యమగు ప్రశస్తమగు కట్టడపు సున్నపురాతిని రంగులో పోలి, సుద్ద, బంకమట్టి మిశ్రమముతో తయారుచేయు కృత్రిమపు cement.

portly, a. స్థూలము, లావైన, గంభీరమైన ఆకృతిగల. ~INESS n.

portmanteau, n. (pl. *~s*, *~x*). || రెండు

సమాన భాగములుగా తెంచుకొనుము, బట్టలు మొ. వి పెట్టుకొనుటకు వాడు తోలుపెట్టె; (fig.) రెండు మాటల ధ్వనులయు, అర్థములయు చేరికచే ఏర్పడు కృతకపదము. [F]

portolano, n. (hist.). ఓడరేవులు మొ. వాని వర్ణనతోకూడినట్టి నౌకాయాన మార్గసూచక గ్రంథము. [It.]

portrait, n. రేఖా, వర్ణ చిత్రలేఖనము, ఛాయాచిత్ర గ్రహణము మొ. వానితో చేసిన వ్యక్తి లేదా జంతువు చిత్రము, ప్రతికృతి; (fig.) నమూనా, సాదృశ్యము; మాటలతో చిత్రీకరణము, సుస్పష్టమైన వర్ణన.

portraitist, n. వ్యక్తుల ప్రతికృతులను చిత్రించువాడు లేదా ఛాయాగ్రహణ యంత్రముతో తీయువాడు.

portraiture, n. చిత్రీకరణము; చిత్తరువు; సుస్పష్ట వర్ణన.

portray, v.t. పోలికను చిత్రించు; సుస్పష్టముగా వర్ణించు. ~AL(2) n.

portreeve, n. (Hist.) పట్టణము లేదా స్వయంపాలనాధికారముగల పట్టణము యొక్క ప్రధానాధికారి; (now) కొన్ని పట్టణములలో mayor కంటె క్రిందిస్థాయి అధికారి.

portress, n. PORTER పనిచేయు స్త్రీ.

Portuguese, a. & n. Portugal దేశపు (పౌరుడు, భాష); ~ *man-of-war,* ఉష్ణమండల ప్రాంత సముద్ర జలములలో నుండునట్టి ఓడ తెరచాపవంటి శిఖయు, విషపూరితమైన కొండియు గల ప్రమాదకరమైన చేప.

pose¹, v.t. & i., & n. 1. (నిశ్చితాభిప్రాయము, హక్కు మొ. వి) ఎదుటనుంచు; (ప్రశ్నను) ప్రతిపాదించు; చిత్రకారుని (నమూనా మొ. వానిని) ప్రత్యేక భంగిమలో నుంచు; ముఖ్యముగా చిత్రీకరణముకొరకు ప్రత్యేక భంగిమ నవలంబించు; (గుణగ్రహణ కౌశలము మొ. వి కలవానిగా) ప్రకటించుకొను; (in dominoes) మొదటి domino ను బల్లమీదనుంచు. 2. n. శారీరక లేదా మానసిక రీతి, ముఖ్యముగా లోకపు గుర్తింపు కొరకు అవలంబించునది, as *his philanthropy is a mere* ~, అతడు చేయు దానధర్మములు కేవలము డంబమునకే, మొదటి పాచికను వేయుట, అట్లువేయు హక్కు.

pose², v.t. ప్రశ్నతోగాని, సమస్యతోగాని (కలవరపెట్టి) తికమకపెట్టు, తోచకుండచేయు. [illegible] చేయబడిన మాట యొక్క కృతర్థములలో, ముఖ్యముగా తికమకపెట్టు ప్రశ్న లేదా సమస్య.

poseur, n. కృత్రిమ ప్రవర్తనగల వ్యక్తి. [F]

|| **posh,** a. (sl.). ఉత్కృష్టమైన, చక్కగా అలంకరింపబడిన.

posit, v.t. వాస్తవమని ఊహించు, ప్రమాణములేనిదే స్వీకరించు; తగినచోట అమర్చు, ఉంచు, as ~*ed by natural agency,* ప్రకృతి శక్తిచే ఉంచబడినది.

position, n., & v.t. 1. ప్రతిపాదన, ప్రతిపాదించుట. 2. శరీర భంగిమ; *eastward* ~, క్రైస్తవ మందిరములో eucharist కర్మనిర్వహణ కాలమున అర్చకుడు పూర్వాభిముఖముగ నిలుచుట. 3. మానసిక వైఖరి, ప్రశ్నను పరికించు దృక్పథము. 4. ఒక వస్తువు ఉన్న స్థానము; *in* ~, యథాస్థానములో; *out of* ~, తన కుదిష్టమైన చోటులోలేని; (mil.) వ్యూహరచన ననుసరించి సైన్యమును నిలుపు స్థానము, అనుకూల స్థానములో నిలువబడుట; *in a* ~ *to do,* పరిస్థితులు లేదా వనరులు లేదా పరిజ్ఞానము కారణముగా చేయగలిగియుండు. 5. ముఖ్యముగా Greek, Latin ఛందములలో రెండు హల్లులకు ముందు అచ్చు ఉండు స్థానము. 6. (fig.) ఇతర వ్యక్తులు లేదా వస్తువులతోనున్న సంబంధములో ఒకస్థితి. 7. హోదా, అంతస్తు; (*people of* ~, ముఖ్యముగా సమాజములోని ధనిక వర్గము); ప్రభుత్వపదవి. 8. v.t. స్థానములో నుంచు, స్థానమును నిర్ణయించు; (mil.) సేనలను స్థావరములలో నిలుపు. ~AL a.

positive, a. & n. 1. లాంఛనప్రాయముగా ప్రతిపాదించినట్టి, కృతకముగా నెలకొల్పినట్టి (opp. to *natural*). 2. ఖండితముగా విధింపబడిన, సునిశ్చితమైన, తిరుగులేని. 3. (వ్యక్తినిగూర్చి) గట్టి నమ్మకముగల, దృఢ ప్రత్యయముగల. 4. (gram.) పోలిక (తర, తమ భావములు) లేకుండ గుణమును సామాన్య స్థాయిలో వర్ణించు రూపము. 5. కేవలము, అన్యాపేక్షరహితము; (colloq.) పూర్తిగా, పూర్తిగా, as *he is a* ~ *nuisance,* వాడు పూర్తిగా సంకటము, రోత, చికాకు కలిగించు వ్యక్తి. 6. కేవలము వాస్తవికాంశములతో వ్యవహరించు, కార్యశీలియైన. 7. గుణయుక్తమైన (cf. NEGATIVE). 8. (Alg.) సున్న కంటె అధికమైన (cf. NEGATIVE), ~ *sign* (+) సంకలనముగ గాని, ప్రయత్నపూర్వకముగ గాని వర్ధమానమైన, అధిక దయాత్మకమైన. 9. ~ *electricity,* అర్ధమును పట్టుబట్టలో రుద్దినప్పుడు పుట్టునట్టి విద్యుచ్ఛక్తి, కాచవిద్యుత్తు; ~ *pole,* (అయస్కాంతములో) ఉత్తరదిక్కు చూపు ముల్లు, (భూమి మొ. క్కు) దక్షిణధ్రువము. 10. (photog.) వెలుగు నీడలను ప్రకృతిలో కనిపించు తీరున చూపునట్టి (opp. NEGATIVE¹). 11. ~ *organ,* church లో పెద్ద వాద్యమునకు అనుబంధముగా ఉపయోగింపబడు చిన్న (మొరటు, మోయవీలైనట్టి) వాద్యము. 12. n. ~, ధనరాశి, సాధారణాంశ [illegible] మొ. ~LY² adv., ~NESS, positivITY, nn.

positivism, n. వాస్తవ సిద్ధాంతము, ఇంద్రియగ్రాహ్య వస్తువులను మాత్రమే గుర్తించునట్టి Auguste Comte ప్రతిపాదించిన తాత్త్వికసిద్ధాంతము; దీనిపై ఏర్పడిన మతధర్మవ్యవస్థ. ~IST n., ~istIC a.

positron, n. ధనవిద్యుత్తులోని ఒక విద్యుత్కణము.

posology, n. ఔషధముల మోతాదులను తెలుపు వైద్యశాస్త్రభాగము; గణితశాస్త్రము(నకు Bentham వాడిన పదము). posologICAL a.

posse, n. (పోలీసు భటుల) సమూహము; శక్తిమంతమైన దళము లేదా సంఘము; ~ *comitatus,* జిల్లాలో అల్లరులను అణచుట మొ. పనులకు నియోగించుటకు sheriff పిలువ నంపదగిన 15 ఏండ్ల పైబడిన పురుషుల దళము. IN⁵ ~, సంభవించుటకు వీలైన.

possess, v.t. ఆస్తిగా కలిగియుండు, యాజమాన్యమువహించు; (సామర్థ్యము, లక్షణము మొ.) కలిగియుండు; నిర్వహించు (తన్ను తాను, తన మనస్సు మొ.వానిని); (భూతము, దయ్యము మొ. వానిని గూర్చి) ఆవహించు, వశమునందుంచుకొను; **like all* ~*ed,* అత్యంత తీవ్రతతో లేదా శక్తితో; ~ *oneself of,* సొంతము చేసికొను; *be* ~*ed of,* సొంతమునకు కలిగియుండు. ~OR n., ~ORY a.

possession, n. కలిగియుండుట; నిజముగా స్వాధీనము నందుండుట లేదా ఆక్రమించియుండుట; (law) భుక్తము, అనుభవము; *in* ~, (of thing) అధీనములోనున్న, (of person) కలిగియున్న; ~ *is nine* POINTS *of the law,* ఒక వస్తువు అధీనములో

ఉండుటయే చట్టరీత్యా పదింట తొమ్మిది వంతులు దానిపై హక్కును కలిగించును; *in the* ~ *of*, అధీనములో ఉండు; *rejoice in the* ~ *of*, కలిగియుండు భాగ్యముగల; కలిగియున్న వస్తువు:(pl.)ఆస్తి,సంపద;అధీనములో నున్న రాజ్యము, ముఖ్యముగా విదేశ రాజ్యములు; DEMONIAC ~, దయ్యముపట్టుట; SELF-~, చిత్తస్థైర్యము.

possessive, a. & n. **1.** కలిగియుండుటకు సంబంధించిన; కలిగియుండవలెనను వాంఛ ప్రకటించుచున్న; (gram.) సంబంధసూచకమైన, as ~ *pronoun* (e g., *my, mine*, నా, నాదొక్క). **2.** n. సంబంధవాచకము, లేదా అట్టి పదము. ~LY[2] adv., ~NESS n.

posset, n. ఒకప్పుడు పడిసెము మొ. వానికి ఔషధముగా ఎక్కువగా వాడుకలో నుండినట్ట వేడపాలలో మద్యము, సుగంధ ద్రవ్యములు మొ.వి వేసి చేయు పానీయము.

possibilist, n. వెంటనే కార్యాచరణలో పెట్టుటకు వీలైన సంస్కరణలను మాత్రమే చేపట్టగోరు రాజకీయపక్షమునకు (esp. Spanish republican or French socialist) చెందిన సభ్యుడు.

possibilit|y, n. సాధ్యత, సంభావ్యత; ఉపయోగించుట, మెరుగుపరచుట మొ. వి సాధ్యము కాగలుగుట; ఉండియుండునని భావింపబడు వస్తువు, సంభవించుట సాధ్యమైనది.

possible, a. & n. **1.** సంభావ్యము, సాధ్యము, శక్యము; వ్యవహరించుట సహ్యమైన, సబబైన, సుబోధమైన మొ. **2.** n. ముఖ్యముగ తుపాకికాల్పు శిక్షణలో, ప్రేల్చగల అత్యధిక దూరము; అభ్యర్థిగా, జట్టులో ఆటగాడుగా నియమింపబడుటకు అవకాశమున్న వ్యక్తి; *do one's* ~, శక్తిమేరకు చేయు.

possibly, adv. సంభావ్యత ననుసరించి: బహుశః.

possum, n. (colloq.). = OPOSSUM; *play* ~, స్పృహతప్పినట్లు నటించు.[abbr.]

post[1], n., & v.t. **1.** కట్టడములో ప్రాపుగా నిలబెట్టు లావుపాటి గుండ్రని లేదా నలుపలకల ఎత్తైన గుంజ; అనేకోపయోగములకు వాడు లావుపాటి గుంజ; BED[1]-~, పరుపునకు ప్రాపుగా నిలువునునుండు కోడు, DOOR-~, ద్వారబంధము; GOAL-~, క్రీడా రంగపు హద్దు సూచించుటకు రంగమునకు రెండు చివరల నాటిన కంబములు; KING[1]-~, నిట్ట, నిట్రాడు; LAMP-~, దీపస్తంభము; SIGN[1]-~, త్రోవ మొ. వి చూపు గుర్తుస్తంభము; *starting, winning*-~, పందెములో బయలుదేరుచోటు, చేరవలసినచోటు సూచించు గుంజ. **2.** నిట్రాయి; బొగ్గుగనిలో ప్రాపుగా త్రవ్వకుండ వదలిన బొగ్గు స్తంభము. **3.** v.t. అందరికి కనిపించినట్లు (కాగితము మొ. వి) కంబమునకు అంటించు, ప్రకటనపత్రము ద్వారా (వాస్తవము, సంగతి, వ్యక్తినిగూర్చి) ప్రకటించు; ‖(in colleges) (విజయముపొందని విద్యార్థుల) పేర్ల పట్టికలో చేర్చు; (ఓడ) చేరవలసిన కాలము దాటిపోయినదనిగాని, కనిపించుటలేదనిగాని ప్రకటించు; (గోడ మొ. వానిపై) ప్రకటనపత్రము అంటించు.

post[2], n. & adv. **1.** (hist.). ఒక మజిలీనుండి మరియొకదానికి ఉత్తరములను గుర్రముపై తీసికొనిపోవుటకు దారులవెంట కొన్ని అంతరములవద్ద నిలిపియుంచు మనుష్యులలో నొకడు; వార్తావహుడు, ఉత్తరములను తీసికొని వెళ్ళువాడు, ఉత్తరముల శకటము. **2.** ‖ఏకకాలమున కట్టగా ఉత్తరములను పంపుట; అట్లు పంపబడిన ఉత్తరములు; ఒక్కసారి post-office నుండిగాని post-box నుండిగాని తీసిన ఉత్తరములు; ‖ఒక్కసారి ఒక్క-ఇంటిలో ఇవ్వబడిన ఉత్తరములు; ‖ఉత్తరములు, బంగీలు మొ. వానిని అధికారముగా తీసికొనిపోవుట; GENERAL ~, ఉత్తరముల ఉదయపు, మొదటి, బట్వాడా; PARCEL ~, post లో బంగీనిపంపు ఏర్పాటు; PENNY ~, దూరముతో నిమిత్తములేకుండ పూర్వము ఒక penny ధరకే ఉత్తరమును పంపు ఏర్పాటు; తపాలా కార్యాలయము లేదా ఉత్తరములను వేయు పెట్టె; *by return of* ~, (orig.) ఉత్తరముతెచ్చిన వార్తాహరునితోనే సమాధానము పంపుట, (now) తిరుగు టపాలో సమాధానము పంపుట. **3.** (వార్తాపత్రిక పేరులో ఒక భాగము); *Evening P*~ etc. **4.** వ్రాతకు వాడు కాగితముల కొలతలను (సుమారు 20×16 అంగుళములు), రకములును. **5.** adv. (ఉత్తరములను తీసికొనిపోవు గుర్రములతో), అతివేగముగా, అతిశీఘ్రముగా. **6.** ‖~-*bag*, ఉత్తరముల సంచి; ‖~-*boat*, ఉత్తరములను తీసికొనిపోవు ఓడ, (also) కొన్ని నిర్ణీత స్థానములనడుమ ప్రయాణికులను తీసికొనిపోవు ఓడ; ‖~-*boy*, ఉత్తరములను మోయువాడు, (also) బండికి కట్టబడిన గుర్రములలో ఒకదానిపై స్వారిచేయువాడు; ‖~*card*, అంటించబడిన ఉత్తరముకంటె తక్కువధరకు post లో పంపబడు card; ~-*chaise*, (hist.) ఒక అంచెనుండి మరియొక అంచెకు అద్దెకుతీసికొను గుర్రపుబండి; ‖~-*free*, రుసుము అక్కరలేకుండగాని, ముందుగానే రుసుము చెల్లింపబడుటవలనగాని ~లో తీసికొనిపోవు ఉత్తరములు మొ. వి; ~-*haste*, n. (arch.) & adv., అతిత్వరితము(గా); ~-*horse*, inns మొ. చోట post కొరకుగాని, ప్రయాణికులకొరకుగాని ఉంచబడు గుర్రము; ~*man*, ఉత్తరములు మొ. వి పంచువాడు లేదా ప్రోగుచేయువాడు; ~*mark*, (n.) ఉత్తరముచేరిన లేదా పంపిన వేళ, రోజు, స్థలము సూచించుచు stamp వాడబడినట్లు చూపుచు అధికారముగా stamp మీద వేయు ముద్ర; (v.t.) ఉత్తరము మొ. వానిని దీనిని ముద్రించు; ~*master*[1], తపాలా కార్యాలయపు అధికారి; *P*~*master General*, తపాలాశాఖ ప్రధానాధికారి; ~*mastership*, ~master పదవి; ~*mistress*, ~office పై ఆధిపత్యము వహించు స్త్రీ; ~-*office*, తంతి తపాలాశాఖ, తపాలాపని జరుగు గృహము లేదా దుకాణము, (GENERAL *P*~-*office*, ‖London లో ప్రధాన తపాలా కార్యాలయము; ~-*office* ORDER, డబ్బు పంపుటకు తపాలా కార్యాలయములో అమ్మబడు పత్రము, *savings-bank*, see SAVE[1]); ~-*paid*, తపాలారుసుము చెల్లింపబడినట్టిది; ~-*town*, తపాలా కార్యాలయముగల పట్టణము.

post[3], v.i. & t. ‖అంచెలుగా గుర్రముల తోడ్పాటుతో ప్రయాణముచేయు; త్వరగా ప్రయాణముచేయు, త్వరపడు; ‖మరియొక చోటికి పంపు నిమిత్తము ఉత్తరము మొ. వానిని ~-*office* లో గాని తపాలాపెట్టెలో గాని వేయు; (~*ప్రకటన పత్రములను) అంటించు; (book-keep.) తాత్కాలికముగ వ్రాసికొన్న పుస్తకమునుండి పద్దును ముఖ్యమైన చిట్టాలోని కెక్కించు, (also ~ *up*) ఈ విధముగా (చిట్టా మొ. వానిని) పూర్తి చేయు, (fig., esp. in p.p., also ~ *up*) వ్యక్తికి పూర్తి భోగట్టా అందించు.

post[4], n., & v.t. **1.** సైనికుని నిలుపు స్థావరము, (fig.) కర్తవ్యము నిర్వహించవలసిన

స్థానము; సైనికదళము ఆక్రమించిన స్థానము, దీని నాక్రమించిన సేన; దుర్గము. 2. (Also *trading-~*) ముఖ్యముగా అనాగరక దేశములో వ్యాపారమునకై ఆక్రమించుకొన్న స్థానము. 3. స్థానము, ఉద్యోగము. 4. (Naval, hist.) 20 లేదా అంతకు మించిన తుపాకులుగల ఓడపై అధికారిగా పదవి; || ~ *captain*, అట్టి అధికారము కలిగియున్న వ్యక్తి. 5. (mil.). *First, last*, ~, రాత్రికి విశ్రమించు గంటయైనదని హెచ్చరికచేయు బూరాధ్వని (*last* ~, mil. అంత్యక్రియలలో కూడ ఊదబడు బూరాధ్వని). 6. v.t. (సైనికులు మొ. వానిని) ఒక స్థానమున నిలుపు; || (mil., nav.) ఒక అధికార పదవిని, స్థానముపై అధికారమును ఇచ్చు.

post-, comb. form of L *post* after, behind, తరువాత, వెనుక, in wds f. L; & as living E prefix, as: ~-*classical*, ప్రాచీన యుగానంతరపు (esp. Greek & Roman) భాష, సాహిత్యము, లేదా కళ; ~-*communion*, క్రైస్తవ ఆరాధనలో communion ఐన తరువాత జరుపు తతంగము; ~-*costal*, ప్రక్కఎముక వెనుకనున్న; ~-*date* (v.t.) (అధికారపత్రము, సంఘటన మొ. వానికి) జరిగిన తేదీకంటె తరువాతి తేదీ నొసగు. (n., ~-*date*) అట్టి తేదీ; ~-*diluvian* a. & n., ప్రళయము తరువాత నున్న, సంభవించిన (వ్యక్తి); ~-*entry*, (గుర్రపు పందెమునకు, పద్దులు వ్రాయుటలో మొ.) ఆలస్యముగ చేరుట; ~-*exilian*, ~-*exilic*, యూదులు Babylon లో ప్రవాసులైన అనంతరపు; ~-*fix*, (v.t.) మాట చివర (అక్షరములు) చేర్చు, (n., ~-*fix*, ప్రత్యయము); ~-*glacial*, భూగోళపు ఉత్తరార్ధము మంచుతో కప్పబడియుండిన కాలపు అనంతరపు; ~-*graduate*, ప్రథమపట్టము తీసికొన్న తరువాత సాగించు (విద్య); ~-*impressionism*, సామాన్య ప్రేక్షకుని దృష్టికి వస్తువు కనిపించు తీరుగాక చిత్రకారుని వైయక్తిక దృష్టికి గోచరించునట్లు చిత్రించు విధమును, అట్లు చిత్రించు పద్ధతులును; ~*lude*, పాశ్చాత్య సంగీతములలో చివరకు ఆలపించు భాగము; ~-*millennial*, ఒక వేయియేండ్ల కాలము (ముఖ్యముగా ఈ భూమిపై క్రీస్తు ప్రత్యక్షపాలన జరుగు కాలము, స్వర్ణ యుగము) తరువాత ~-*millennialism*, వేయియేండ్ల కాలము తరువాత క్రీస్తు రెండవసారి భూమి మీదికి వచ్చునను సిద్ధాంతము; ~-*millennialist*, n. ~-*natal*, పుట్టుక తరువాత సంభవించునట్టి; ~-*nuptial*, వివాహానంతరపు; ~-*oral*, నోటి వెనుకనున్న; ~-*Pliocene*, Pliocene తరువాత వెంటనే మీద ఏర్పడినట్టి; ~-*postscript* (abbr. P.P.S.), తాజా కలము వ్రాసిన తరువాత చేర్చు వ్రాత; ~-*Tertiary*, Tertiary తరువాత ఏర్పడినట్టి.

postage, n. తపాలాశాఖ ఉత్తరములు మొ. వానిని తీసికొనిపోవుటకు వసూలుచేయు రుసుము, ఇప్పుడు సాధారణముగా దీనిని ~ *stamp* (పోస్టేజి స్టాంప్) ద్వారా ముందుగా వసూలుచేయుదురు.

postal, a. & n. POST[2] సంబంధమైన; ~ ORDER[1](3), డబ్బుపంపుటకు తపాలాశాఖ అమ్మె పత్రము; ~ *union*, అంతర్జాతీయ తపాలా వ్యవహారముల సక్రమ నిర్వహణకై వివిధ దేశ ప్రభుత్వముల సమాఖ్య; *(n., also ~ *card*, పోస్ట్ కార్డు).

posteen, n. Afganistan లో గొర్రెతోలుతో తయారుచేసి దుస్తులమీద కప్పుకొనుటకు వాడు పెద్ద కోటు.

poster, n. (Also *bill-~*) ప్రకటన పత్రములను అంటించువాడు; బహిరంగ స్థలములో ప్రదర్శింపబడు ప్రకటనపత్రము; (rugby ftb.) గుంజలమీదుగా తిన్నగా బంతితో goal కొట్టు ప్రయత్నము.

poste restante, a. వచ్చి అడుగువరకు ఉత్తరములను నిలువయుంచుటకు post-office లో ఒక శాఖ. [F]

posterior, a. & n. 1. అనంతరపు, శ్రేణిలో, వరుసలో లేదా కాలక్రమమున తరువాత వచ్చునట్టి; ~ITY n.; వెనుకభాగపు; ~LY[2] adv., వెనుకనుండి చూడగా కనిపించునట్లు. 2. n. (in sing., or arch. in pl.) పిరుదులు.

posterity, n. ఒక వ్యక్తి సంతతి, వంశము; రాబోవు తరములన్నియు.

postern, n. (arch.). వెనుకతలుపు; ప్రక్కపైపునుండి దారి; (attrib.) ~ *door, gate*, వెనుకతలుపు, వెనుకనున్న gate.

post hoc ergo propter hoc, L phr. (దీని తరువాత, కనుక దీని మూలమున) ఒకదాని వెనుక వచ్చినది గనుక దాని ఫలితముగనే వచ్చినదని భ్రాంతి చెందుటను పరిహసించు మాట.

posthumous, a. (బిడ్డలనుగూర్చి) తండ్రి మరణానంతరము పుట్టిన; (పుస్తకము మొ. వానిని గూర్చి) రచయిత మరణానంతరము ప్రకటితమైన; చావు తరువాత జరుగునట్టి. ~LY[2] adv.

postiche, n. & a. 1. ఒక పని పూర్తియైన తరువాత దానికి చేర్చునది (ముఖ్యముగా ఏదైన శిల్పము లేదా వాస్తు నిర్మాణమునకు వ్యర్థమైన లేదా అనుచితమైన అతుకు); (shop) కృత్రిమమైన కేశముల చుట్ట, కృత్రిమ పురోభాగము. 2. adj. నకిలీ, కృత్రిమము.

posticous, a. (bot.). వెనుకభాగపు, వెనుకటి.

postil, n. (hist.). ముఖ్యముగా మతగ్రంథపు వ్రాతకు లఘువ్యాఖ్య, జ్ఞాపిక, వ్యాఖ్యానము.

postilion, -llion, n. గుర్రపుబండికి కట్టిన గుర్రములలో ఒకదానిపై స్వారిచేయువాడు.

postliminy, n. (Rom. law) దేశబహిష్కారము లేదా నిర్బంధమును శిక్షగా అనుభవించినవాడు తిరిగి వచ్చిన తరువాత పౌర హక్కుల ననుభవించుటకు చట్టరీత్యా అతనికి గల హక్కు; (internat. law) యుద్ధములో పట్టుబడిన వ్యక్తులకును, వస్తువులకును, వారి స్వదేశపు అధికారములోనికి తిరిగివచ్చిన తరువాత పూర్వపు స్థితిని కలిగించుట.

postmaster[1], n. See POST[2].

|| **postmaster[2]**, n. Oxford లోని Merton College విద్యార్థి. ~SHIP n.

post meridiem, adv. (usu. abbr. *p.m.*) మధ్యాహ్నము తరువాత. [L]

post mortem, adv., **post-mortem**, a. & n. మరణానంతరము చేయు (పరీక్ష), శవపరీక్ష; (colloq.) (ముఖ్యముగా పేక) ఆట ముగిసిన తరువాత సాగు చర్చ. [L]

post-obit, a. & n. 1. మరణానంతరము ఫలించునట్టి. 2. n. ఋణదాతకు ఒక వ్యక్తి మరణానంతరము నిర్ణీత ధనము లభింపజేయు పత్రము, దస్తావేజు.

postpone, v.t. & i. వాయిదావేయు, తాత్కాలికముగ నిలిపివేయు; (ఒక వస్తువును) ప్రాధాన్యములో (మరియొక దానికంటె) తక్కువదిగా గణించు; (intr., path., of ague etc.) తరువాత వచ్చునట్టి. ~MENT n.

postposition, n. ప్రత్యయము, ఒక పదము తరువాత చేర్చి వాడు పదము. ~AL, post-positIVE, aa.

postprandial, a. (usu. joc.). భోజనానంతరపు.

postscript, n. (abbr. P.S.). ముఖ్యముగా ఉత్తరము చివర చేవ్రాలు తరువాత చేర్చు అదనపు వ్రాత, తాజాకలము; ‖ B. B. C. వార్తా ప్రసారములలో కొన్నిటి చివర చేర్చబడు ప్రసంగము.

postulant, n. అభ్యర్థి, ముఖ్యముగా మతాధికారుల వ్యవస్థలో ప్రవేశము నర్థించువాడు.

postulate[1], n. వాదమునకు ప్రాతిపదికగా అంగీకరింపబడిన విషయము, ప్రాథమికమైన షరతు; (geom.) అభ్యూహ, స్వీకార్యము.

postul|ate[2], v.t. & i. తప్పనిసరి షరతుగా కోరు, కావలసియుండు, ప్రమాణ రహితముగనే స్వీకరించు; ఒడంబడిక చేసికొను, (eccl. law) పై అధికారి అనుమతి లభించవలెనను షరతుతో ప్రతిపాదించు లేదా ఎన్నుకొను. ~ATION, ~atOR, nn.

postur|e, n., & v.t. & i. **1.** అంగవిన్యాసము, భంగిమ, శారీరక లేదా మానసిక స్థితి; (వ్యవహారములు మొ. వాని) తీరు, స్థితి; *~e-maker*, దొమ్మరి, మెలికలు తిరుగువాడు; *~e-master*, సౌందర్య సౌష్ఠవ ప్రాప్తికి వ్యాయామక్రీడలు నేర్పు గురువు. **2.** vb. (వ్యక్తి) అవయవములను ప్రత్యేక భంగిమలో నిలుపు; భంగిమ నలవరచుకొను (lit. & fig.). ~AL a., ~ER[1] n.

posy, n. (arch.). ఉంగరముపై చెక్కబడిన చిన్న నీతివాక్యము, పద్యపాదము మొ. (*~-ring*, పూలగుత్తి). [= POESY]

pot[1], n. **1.** మట్టి, లోహము, లేదా గాజుతో తయారుచేసిన కుండ, బిందె, పాత్ర; వంట పాత్ర; సత్తు మొ. లోహములతో చేసిన పాన పాత్ర; పాత్రలోని ద్రవము, as *a ~ of honey*, పాత్రలో తేనె; COFFEE-~, TEA~, కాచిన కాఫీ, టీపోయు పాత్ర; (also, childish) = CHAMBER-~, మూత్రవిసర్జనమునకు వాడు కుండ; = FLOWER-~, పూలతొట్టె; క్రీడల పోటీలో బహుమతిగా ఇచ్చునట్టి, సాధారణముగా వెండితో చేయబడిన పాత్ర; (sl.) క్రీడల పోటీలలో ఏదైన బహుమతి **2.** *~ paper* or ~ (also *pott*), 15½″×12½″ పరిమాణముతో వ్రాతకు లేదా ముద్రణకు వాడు కాగితము, పూర్వము కుండబొమ్మ అస్పష్టముగా ఈ కాగితములో water-mark గా వేయబడుటచే ఈ పేరు వచ్చినది. **3.** LOBSTER-~, ఆహారముగా వాడునట్టి ఎండ్రకాయవంటి జలచరమును పట్టుటకుపయోగించు బుట్ట; CHIMNEY-~, పొగగొట్టముమీద అమర్చు మట్టి లేదా లోహపు గొట్టము. **4.** చాల ధనము, as *made a ~*, చాల డబ్బు గడించెను; (racing sl.) పందెము కాచిన పెద్ద మొత్తము; ‖ (also) తప్పక గెలుచునని భావింపబడు గుర్రము మొ. వి. **5.** *Big ~*, ముఖ్యుడైన వ్యక్తి, ప్రముఖుడు; *the ~ calls the kettle black*, తనలోకూడ ఉన్న లోపము ఇతరునిలో ఉన్నందుకు వ్యక్తి ఆక్షేపించుట; *go to ~* (vulg.), భ్రష్టమగు లేదా నాశనమగు; *make the ~ boil*, పొట్టపోసికొను, జీవిక గడించు, దేనినైన చురుకుగా నడిపించు; *watched ~ never boils*, (తొందరపడుట వలన పనులు జరుగవని బోధించు సామెత). **6.** *~-ale*, కాచుటలోనే పూర్తిగా పులిసిన మద్యము; *~-belly*, బానకడుపు, బొజ్జ (ఉన్న వ్యక్తి); *~-boiler*, కేవలము పొట్టగడుపుకొనుటకొరకే రచించు సాహిత్యము లేదా కళ, ఈ పనిచేయు రచయిత లేదా కళాకారుడు; *~-bound*, (మొక్కనుగూర్చి) వ్రేళ్ళు పూలతొట్టెలో నిండిపోయి ఎదుగుటకు స్థలము నపేక్షించునట్టి (also fig.); *~-boy*, *~man*, పానశాలలోని సేవకుడు; *~ hat*, ఒకరకము టోపీ; *~-herb*, పెరటితోటలో పెంచు మందుచెట్లలో ఏదైనను; *~-hole*, (geol.) పెద్ద బండరాళ్ళలోని లోతైన వర్తులాకార రంధ్రము, జనసంచారపు రద్దీ మొ. వాని వల్ల బాటలో ఏర్పడు గుంట; *~-hook*, గదికి వెచ్చదనమునిచ్చు నిప్పు గూడు మీది పాత్రలను వ్రేలాడదీయుటకు అమర్చిన కొక్కెము లేదా వేడిపాత్రను పైకెత్తుటకు వాడునది, చేతివ్రాతలో, ముఖ్యముగా వ్రాత నేర్చుకొనునప్పుడు, వ్రాయు మెలిక గీత (cf. HANGER[2]); *~-house*, (derog.) పానశాల; *~-hunter*, ఎదుట బడిన దేనినైనను వేటాడు వేటగాడు, ‖ కేవలము బహుమతికొరకే పోటీలో పాల్గొను వ్యక్తి; *~-hunting* n. & a.; *~ lead*, ముఖ్యముగా పందెపు పడవయొక్క స్థూల భాగపు నిర్మాణములో వాడునట్టి నల్లని సీసము; *~ luck*, భోజనమునకు లభ్యమైన దేదైనను, as *come & take ~ luck with us*, మాతోవచ్చి మాదగ్గర సిద్ధముగానున్న పదార్థమేదో భుజింపుము; *~-metal*, వేడి కుండలో కరిగించునప్పుడు రంగు అంతటను పాకు రంగుగాజు; *~-roast*, (n.) పాత్ర క్రింద సెగ, పైన మగ్గుచున్న బొగ్గులు పెట్టి ఉడికించిన మాంసఖండము; (v.t.) ఇట్లు మాంసము నుడికించు, *~-shot*, కేవలము ఆహారము నిమిత్తము జంతువును వేటాడుట, సులభముగా పేల్చదగిన దూరములోనున్న జంతువుపై జరుపు కాల్పు, గురిలేకుండ జరిపిన కాల్పు; *~-still*, సూటిగా వేడిమి తగులునట్లుచేయు ఒకరకము బట్టీ (opp. *patent still*); *~stone*, చిన్న కణములుగల ఒకరకపు సున్నపురాయి; *~-valiant*, త్రాగి మైమరచియుండుటవలన శౌర్యము చూపునట్టి; *~valour*; *~wall(op)er*, వోటు హక్కుగల గృహస్థుడు (before 1832), (naut., *~-walloper*), వంటవాని చేతిక్రింది పనివాడు. ~FUL n.

pot[2], v.t. & i. (వెన్న, చేపలు, సన్నగా తరిగిన మాంసము మొ. వానిని సాధారణముగా ఉప్పుగాని వేరు దినుసులుగాని చేర్చి) నిలువయుంచుటకై కుండలోగాని, వేరు పాత్రలోగాని ఉంచు (esp. in p.p.); తొట్టెలో (మొక్కను) నాటు; (billiards) బంతిని సంచీలో వేయు; సంగ్రహపరచు, సారాంశము వ్రాయు; జంతువును వేటలో చంపు, గురిపెట్టకుండ (జంతువును) కాల్చి చంపు, (intr.) తుపాకితో కాల్చు; పట్టుకొను; బంధించు.

potable, a. & n. (usu. joc.). త్రాగుట కనువైన; (n. pl.) త్రాగుటకు యోగ్యమైన పానీయములు.

potamic, a. నదులకు సంబంధించిన. **potamo**-LOGY n.

potash, (arch.) **potass**, n. ఒక క్షార పదార్థము, potassium carbonate యొక్క శుద్ధి చేయని స్థితి; *caustic ~*, potassium యొక్క hydroxide లేదా hydrate; PERMANGANATE *of ~*, క్రిమినాశనిగా వాడు permanganic ఆమ్లపు లవణము; *~-water*, అంగారామ్లము కలిసిన ఒక పానీయము.

potassium, n. మెత్తని, తెల్లని లోహధాతువు, ప్రధానముగా యౌగికములో వాడెడి క్షార ధాతువులలో ఒకటి; *~ cyanide*, పలుకులుగా ఉండి నీటిలో కరుగునట్టి అత్యంత విషపూరితమైన తెల్లని లవణము; ~ PERMANGANATE, క్రిమినాశనిగా వాడు permanganic ఆమ్ల లవణము. **potassIC** a.

potation, n. త్రాగుట; (usu. pl.) మద్యపానము; ఒక పర్యాయము త్రాగు పానీయపు కొలత. **potatORY** a.

potato, n. (pl ~*es*). బంగాళాదుంప, ఉర్లగడ్డ, ఆలుగడ్డ చెట్టు మొక్క; దాని దుంప; *sweet, Spanish,* ~, చిలగడదుంప; ~*es* & POINT[1]. భుజించుటకు బంగాళదుంపలును, చూచుటకు ఎదుట పందిమాంసము మొ. వియు; ~*-ring,* Ireland లో గిన్నె మొ. నవి నిలబెట్టుటకు (సాధారణముగా వెండితో చేయబడిన) గుండని చక్రము.

poteen, -theen, n. Ireland లో దొంగచాటుగా కాచిన whiskey మద్యము.

potent, a. (Chiefly poet. or rhet.) శక్తిమంతము, బలమైన; (కారణములు మొ. వానిని గూర్చి) సబలైన; (ఔషధములు మొ. వానిని గూర్చి) ఘాటైన. ~ENCE, ~ENCY, nn., ~entLY[2] adv.

potentate, n. రాజు, పాలకుడు.

potential, a & n. 1. రూపొందదగిన శక్యమైన, కార్యరూపముదాల్చు శక్తిగల, అంతర్నిహితమైన; (med.) ~ *cautery, corrosive,* (చర్మముపై నిజమైన పదార్థము కలిగించు ఫలమును కలిగించు మారువస్తువు); (gram.) ~ *mood,* శక్త్యర్థక, సంభావ్యతా సూచక కాలము; (electr.) ~ *difference,* విద్యుత్ భేదము; ~ *energy,* చలనముగా గాక సంభావ్యతారూపమునయున్న శక్తి; (rare) శక్తిమంతము. 2. n. సంభావ్యతా సూచక కాలము; (electr.) విద్యుదీకరణ పరిమాణము, విద్యుత్ పీడనము; సంభావ్యత; లభ్యమగునని ఊహింపబడు వనరులు. ~ITY n., ~LY[2] adv.

potentialize, -ise, v.t. సంభావ్యత కలిగించు; (శక్తిని) సంభావ్యతాస్థితికి మార్చు.

potentiate, v t. శక్తిమంతము కావించు; సాధ్యమగునట్లు చేయు.

potentiometer, n. విద్యుత్ సంభావ్యతను కొలుచునట్టి లేదా సరిచేయునట్టి పరికరము.

potheen. See POTEEN.

pother, n., & v.t. & i. ఊపిరిసలుపకుండ చేయు పొగ లేదా మీదికి లేచిన దుమ్ము; ధ్వని, కోలాహలము; దుఃఖప్రదర్శనము; (v.t.) కలవరపెట్టు, వేధించు; (v.i.) గొడవచేయు.

potion, n. ద్రవరూపమునయున్న ఔషధము లేదా విషము మొక్క మోతాదు, ఒక పర్యాయము త్రాగు పరిమాణము.

potlatch, -lach(e), n. N.-Amer. Indian జాతివారిలో నాయకుడు కాగోరువాడు తన తెగవారికి చేయు విందు.

pot-pourri, n. పరిమళము కొరకు జాడీలో వేసియుంచిన ఎండిన పూలరేకులయు, సుగంధ ద్రవ్యములయు మిశ్రమము; సంగీతపు లేదా సాహిత్యపు మిశ్రమము. [F]

|| **potsherd,** n. కుండపెంకు.

pott, n. కాగితమునకు వర్తించునట్టి POT[1] శబ్దపు రూపాంతరము.

|| **pottage,** n. (arch.). కట్టుచారు, ఉడికించి తయారుచేసిన చారు; (fig.) MESS[1] *of* ~, అంతకంటె శ్రేష్ఠమైన దానిని విడనాడి దానికి మారుగా అనుభవించు ప్రాపంచిక సౌఖ్యము.

potter[1], n. కుమ్మరి; ~'*s wheel,* కుమ్మరి సారె; ~'*s asthma, bronchitis* etc. మృణ్మయపాత్రల పరిశ్రమలో దుమ్ము పీల్చుటవలన వచ్చు వ్యాధులు.

potter[2], v.t. & i. అశ్రద్ధగా లేదా నిలకడ లేకుండ పనిచేయు; కాలము వ్యర్థముచేయు, కాలయాపనముచేయు. (తన కాలము మొ. వానిని) అల్పవిషయములలో వ్యయము చేయు. ~ER[1] n.

pottery, n. మృణ్మయపాత్రలు; కుమ్మరిపని, పనిచేయు కర్మాగారము; || *the P~ies,* England లోని N. Staffordshire లో మృణ్మయపాత్రల పరిశ్రమకు నిలయమైన జిల్లా.

pottle, n. || (Arch.) ద్రవములకు కొలత, సగము gallon, దీనిని కలిగియున్న కుండ మొ. వి. strawberries మొ. పండ్ల కొరకు పేముతో లేదా పేడులతో అల్లిన బుట్ట.

potto, n. (pl. ~*s*). W. -Africa లో కోతి జాతికి చెంది రాత్రులు తిరుగు వన్యమృగపు జాతి; పొదరిండ్లలో ఉండు ఒక జంతువు.

potty, a. (sl.). అప్రధానమైన, అల్పమైన; అవివేకమైన, మతిభ్రమణముగల, పిచ్చి.

pouch[1], n. చిన్న సంచి లేదా తీసివేయుటకు వీలైన బయటిజేబు; (arch.) డబ్బుసంచి; సైనికునియొద్ద మందుగుండు సామగ్రిగల తోలుసంచి; జంతువుల పొట్టలోఉండు సంచి; సంచివంటి సందు, ముఖ్యముగా మొక్కలో బీజకోశము. ~ED[2], ~Y[2], aa.

pouch[2], v.t. & i. సంచిలో వేయు; స్వాధీనము గావించుకొను, జేబులో వేసికొను; || (sl.) డబ్బునిచ్చు, ఇనామునిచ్చు; (దుస్తులో ఒక భాగము) సంచివలె వ్రేలాడునట్లుచేయు; (intr. of such part) ఇట్లు వ్రేలాడదీయు.

poudrette, n. మురుగుగుంటలోని పెంట, బొగ్గు మొ.వి కలిసి తయారుచేయు ఎరువు.

pouf(fe), n. చిన్న కుదురు లేదా మెత్తతో చుట్టిన స్త్రీల కేశాలంకరణరీతి; ఎక్కువ ఎత్తు లేని ఆసనముగా వాడు పెద్ద దిండు; మెత్తని పరుపు, పడక. [F]

poulp(e), n. అష్టభుజములు గల సముద్ర ప్రాణి లేదా నత్తజాతి జంతువు. [F]

poult, n. పెంపుడుకోడి మొ. పక్షుల పిల్ల.

poult-de-soie, సన్నని పోగు గలిగిన (ఇప్పుడు సాధారణముగా రంగుఅద్దిన) పట్టుబట్ట. [F]

poulterer, n. కోళ్ళు, బాతులు మొ. వానిని విక్రయించువాడు.

poultice, n., & v.t. 1. పుండుమీద వేసి కట్టునట్టి ఉడుకబెట్టిన పిండి మొ. వి 2. v.t. దీనిని వాపుపై వేయు.

poultry n. పెంపుడు పక్షులు (కోళ్ళు, బాతులు మొ. వి).

pounce[1], n., & v.t. & i. 1. ప్రాణులను చంపి తిను పక్షిగోరు; హఠాత్తుగా పైబడుట, ఆకస్మికముగా పైనబడి పట్టుకొనుట, esp. *make a* ~, హఠాత్తుగా మీదపడి పట్టుకొను. 2. v.t. మీదపడి పట్టుకొను; (v.i.) హఠాత్తుగా (ఒకదానిపై) దెబ్బతీయు, (fig.) ఆతురతతో (తప్పు మొ.వి) పట్టుకొను.

pounce[2], n., & v.t. 1. మెరుగుపెట్టని కాగితము మొ. వానిపై సిరా ప్రాకకుండ అద్దుటకు వాడు మెత్తని చూర్ణము; క్రిందనున్న వస్తువుపై నగిషీ దించుటకు రంధ్రములుగల నమూనామీద చల్లు బొగ్గుపొడి మొ. 2. v.t. కాగితము, టోపీ పైభాగము మొ. వానిని ఈ పొడితోగాని, pumice తో గాని నునుపు చేయు,నమూనాను పొడితో మరియొక వస్తువు మీద దించు, నమూనాపై బొగ్గుపొడి చల్లు.

pouncet-box, n. (arch.). అత్తరు ఉంచుకొనుటకు రంధ్రములున్న మూతగల చిన్న పెట్టె.

pound[1], n., & v.i. 1. ఒక తూనిక, 16 ఔన్సుల బరువు; ~ *of flesh* (fig.) చట్టరీత్యా చెల్లుబాటైనను క్రూరమైనట్టి అధికారముతో అడుగుట; (also ~ *sterling*) England లో 20 shillings విలువగల డబ్బు, ఇందుకు పూర్వము బంగారు sovereign అను నాణెము ఉండెడిది; (hist.) ~ *Scots,* 1*s.* 8*d.*; *pay* 5*s. in the* ~, అప్పున్న ప్రతి pound కు 5*s.* ఇచ్చు); PENNY *wise &* ~ *foolish,* చిన్న వ్యవహారములలో జాగ్రత్త, పెద్ద వ్యవహారములలో అవివేకముగ ప్రవ

త్రించుట; ~. *five-~*, *note*, ఒక poundకు, 5 pounds కు కరెన్సీనోటు; *~-cake*,ముఖ్య పదార్థములన్నియు ఒక్కొక్కటి ఒక pound బరువుతో నుండునట్లు కొలిచి చేసిన రొట్టె; *~-day*, (కొన్ని ధర్మసంస్థలు వచ్చిన ప్రతి వ్యక్తినుండి ఒక pound డబ్బుగాని, ఒక pound బరువుగల తేయాకు మొ. ఏదైన వస్తువుగాని దానముగా గ్రహించు దినము). 2. v.i. ||ఒక pound బరువునకు తూగవలసినన్ని నాణెము లను త్రాసులోవేసి నాణెముల బరువు పరి క్షించు.

pound², n., & v.t. 1. బందెలదొడ్డి, సొమ్ము చెల్లించువరకు సరకును నిర్బంధించియుంచు స్థలము; పశువులనుంచు ఆవరణ; (fig.) బందిఖానా, (hunt.) చిక్కులతో కూడిన స్థితి; *~-lock* (రెండు ద్వారములుగల ~, opp. *flash-lock*, ఒక ద్వారము గలిగినది). 2. v.t. బందెలదొడ్డిలో (పశువులు మొ. వానిని) బంధించు; (hunt.) ~ *the field*, (అడ్డును గూర్చి) చొరనీయనిదై యుండు, (అశ్వికుని గూర్చి) ఇతరు లుల్లంఘింపలేనికంచెను దాటు.

pound³, v.t. & i. రోకలితోవలె దంచు, నలుగ గొట్టు; పిడికిలి మొ. వానితో మొత్తు, గ్రుద్దు; కొట్టు, బాదు (వస్తువు ముక్కలుగా పగులు నట్లు, గుజ్జు అగునట్లు మొ.); గట్టిగా దెబ్బలు కొట్టు, పెద్దగా కాల్పులు సాగించు; బరువుగా నడచు, జోరుగా పరుగెత్తు, స్వారిచేయు, దారిచేసికొనుచు పోవు.

poundage, n. ఒక pound sterling కు ఇంత అను లెక్క చొప్పున ఇచ్చు వట్టము, రుసుము; వ్యాపారపు రాబడి మొత్తములో జీతము లుగా ఇచ్చు శాతము; ఒక pound బరువునకు ఇంత అని చెల్లించు పైకము; postal order మొ. వానిపై వేయు రుసుము; TONNAGE & ~, విదేశములతో సాగించు ఎగుమతి దిగుమతులపై England లో ఒకప్పుడు విధింప బడుచుండిన సుంకము.

pounder¹, n. కృదర్థములలో; ముఖ్యముగా దంచుటకు వాడు ఉపకరణములు, రోలు, రోకలి.

pounder², n. ఒక pound లేదా కొన్ని pounds (-~) బరువుగల వస్తువు లేదా తూటాతో కూడిన తుపాకి, as *a three-~*, మూడు pounds బరువుగల వస్తువు; (-~) నిర్దిష్ట సంఖ్యలో pounds sterling విలువగల వస్తువు కలిగియున్న వ్యక్తి.

pour, v.t. & i., & n. 1. (ద్రవము, ఇసుక, వెలుగు మొ. వి) జారునట్లు, ప్రవహించునట్లు చేయు, సమృద్ధిగా విసర్జించు; ~ *oil upon the troubled waters*, (fig.) శాంతివచనములు మొ. వానితో అలజడిని అణచు; ~ *cold water on*, (fig.) (వ్యక్తిని, ఆసక్తిని, ప్రణాళికను) నిరుత్సాహపరచు; సమృద్ధిగా లేదా ఒకరివెంట ఒకరు త్వరత్వరగా పోవునట్లు (ఆయుధములను, భవనమునుండి వ్యక్తులను) నిర్గమింపజేయు; వెలువరించు (మాటలు, సంగీతము మొ.వి); (intr., ద్రవపదార్థములు మొ. వానిని గూర్చి) వాగుగా ప్రవహించు, (వానను గూర్చి) తీవ్రముగా పడు; ~ING² a.; *it never rains but it ~s*, (fig.) సంఘటనలు, ముఖ్యముగా విపత్తులు, తరచుగా ఒక్కమారే కలిసివచ్చును. (fig.) కుప్పతెప్పలుగా వచ్చు, వెళ్ళు. 2. n. కుంభవృష్టి; (found.) ఒక్క పర్యాయము పోయునట్టి కరగించిన లోహము మొ. వి.

pourboire, n. పారితోషికము, ఇనాము. [F]

pourparler, n. (usu. pl.). కార్యసంధానము నకు ముందు నడుపు అనధికార ప్రారంభ చర్చ. [F]

pourpoint, pur-, n. (hist.). పురుషులు పైన ధరించుటకు దూది నింపి బొంతవలె కుట్టిన దుస్తు.

poussette, v.i., & n. గ్రామీణ నృత్యములో ఇద్దరు జంటలు చేయునట్లు చేతులు పట్టుకొని ఒకరిచుట్టు ఒకరు నృత్యముచేయు, (n.) అట్టి చేత.

pou sto, n. నిలుచు చోటు, క్రియకు ఆధారము, ఆధారస్థానము. FULCRUM. [Gk]

pout¹, n. చేపల జాతులు.

pout², v.t. & i., & n. 1. (పెదవులు) ముందునకు పొడుచుకొనివచ్చునట్లు చేయు. (పెదవులను గూర్చి) ముందునకు పొడుచుకొనివచ్చి యుండు, ముఖ్యముగా (తెచ్చిపెట్టుకొన్న) అసంతృప్తి సూచకముగ. ~ingLY² adv. 2. n. అట్టి మూతిముడుపు; *in the ~s*, చిరచిరలాడుచున్న.

pouter, n. ముఖ్యముగా, కృదర్థములలో; జఠరమును ఉబ్బునట్లు చేయు శక్తి అధికముగా గల ఒక జాతి పావురము; (also *whiting--pout*) ఒక జాతి చేప.

poverty, n. దారిద్ర్యము, లేమి; అభావము, లోటు; నిమ్నత, తక్కువ, నైచ్యము; *~--stricken*, పేద, esp. fig., as a *~--stricken language*, పదజాలము సమృద్ధిగా లేని భాష.

powder, n., & v.t. 1. పొడి, పిండి; చూర్ణము రూపములోనున్న మందు; ముఖము, చర్మము లేదా జుట్టునకు అందమునకై వాడు చూర్ణము; తుపాకిమందు, as *smell of ~*, పోరాటములో అనుభవము; FOOD *for ~*, సైనికులు; *not worth ~ and shot*, తుపాకితో కాల్చుటకు, లేదా పోరాడుటకు లేదా సాధింపగోరుటకు అనర్హమైన 2. v t. మీద పొడి చల్లు, (పొడి మొ. వానితో) కప్పు; (ముక్కు, తల మొ. వానికి or abs.) పొడి పూయు; (ఉపరితలమును) చుక్కలతోగాని, చిన్న చిత్రములతోగాని అలంకరించు; (esp. in p.p.) పొడిగామార్చు. 3. ~ *blue*, ముఖ్యముగా బట్టలు చలువచేయుటకు పొడి చేసిన నీలిమందు, దీనివల్ల వచ్చిన నీలిరంగు (also attrib.); *~-down*, కొన్ని పక్షుల రెక్కలక్రింద అతుకుగా ఉండు చిన్న ఈకలు; *~-flask* (hist.) తుపాకిమందు మోసికొని పోవుటకు పెట్టె; *~-horn* (hist.), మొదట, ముఖ్యముగా కొమ్ముతో చేయబడిన; ~--flask; *~-magazine*, తుపాకిమందు నిలువ యుంచు చోటు; *~-monkey* (hist.), ఓడ మీద తుపాకులకు మందు మోసికొనివెళ్ళు కుర్రవాడు; *~-puff*, సాధారణముగ ఈకలతో చేయబడి ముఖమునకు ~ అద్దుకొనుటకు వాడు మెత్త; *~(ing)-room*, స్త్రీలు అలంకరించుకొను గది. ~INESS n., ~Y² a.

power, n., & v t. 1. ఏదైన చేయగల సామర్థ్యము, శారీరకమైన లేదా మానసికమైన ప్రత్యేక ప్రజ్ఞ. 2. సత్తువ, బలము, as *more ~ to your elbow!* (ప్రోత్సహించుటకుగాని, ఆమోద సూచకముగ గాని అను మాట). 3. క్రియాశీలమైన లక్షణము, as *has a high heating ~*, ఎక్కువగా వేడి ఎక్కించు లక్షణము గలది. 4. ప్రభుత్వము, పలుకుబడి, అధికారము; *in* one's ~, తన అధీనము నందున్న; (ఒకదానిపై) వ్యక్తిగతమైన ఆధిక్యము; రాజకీయమైన ప్రాబల్యము, as *the party now in ~*, ఇప్పుడు అధికారములో నున్న పక్షము. 5. అధికార ప్రదానము, ప్రతినిధికి ఇచ్చిన అధికారము; ~ *of* ATTORNEY², తన అధికారమును మరియొకనికి మార్చియుచ్చుట. 6. పలుకుబడిగల వ్యక్తి, సంస్థ, లేదా వస్తువు; *the ~s that be*, నియుక్తులైన అధికారులు; అంతర్జాతీయ ప్రాభవముగల రాజ్యము. 7. దైవము;

క్రైస్తవ పౌరాణిక సాహిత్యములో దేవదూతల విభాగములో ఆరవది. 8. (vulg.) అధిక సంఖ్య లేదా పరిమాణము. 9. (math.) ఘాతము. 10. శక్తిని యాంత్రిక క్రియలకు వాడుట కుపయోగించు సాధనము, esp. *the* MECHANICAL ~*s*, యంత్రములలోని నిర్దిష్ట భాగములు. 11. చేతితో చేయు పనికి పోటీగా యాంత్రికశక్తి, as ~*-loom*, విద్యుచ్ఛక్తితో నడచు మగ్గము; ~*-station*, సరఫరాకొరకు విద్యుచ్ఛక్తిని ఉత్పాదన చేయు చోటు. 12. యాంత్రికశక్తిని ప్రయోగించు సామర్థ్యము, esp. HORSE[1]-~, పని జరుగుచున్న పరిమాణమును కొలుచు ప్రమాపకాంశము. (-)~ED[2] a. 13.(భూతద్దమునకు) వస్తువును పెద్దదిగా కనిపించునట్లు చేయగల శక్తి. 14. ~*-dive* n. & v.i., (విమానమునుగూర్చి) ఇంజను(ల)ను నిలిపి వేయకుండ క్రిందికి దిగు; ~ *politics*, బలము (ప్రయోగించగలమను బెదిరింపు) తోడ్పాటుతో సాగించు రాజకీయ మంత్రాంగము. 15. v.t. (వాహనము, నౌక మొ. వానికి ముఖ్యముగా యాంత్రికమైన) శక్తినందించు.

powerful, a. అధికముగ (భౌతికమైన లేదా ఇతరమైన) శక్తిని గాని పలుకుబడిని గాని కలిగియుండు. ~LY[2] adv.

powerless, a. శక్తిహీనము; (సహాయము మొ. వి చేయుటకు) ఏ మాత్రము సామర్థ్యము లేని. ~LY[2] adv., ~NESS n.

pow'wow, pawaw, n., **powwow',** v.i & t.1. N.-Amer. -Indian జాతి మాంత్రికుడు, భూత వైద్యుడు; N.-Amer. - Indians యొక్క మాంత్రిక కర్మకలాపసంబంధమైన సమావేశము; *రాజకీయమైన లేదా ఇతరమైన సమావేశము; ‖(sl.) సైనిక విన్యాసములు మొ. వి జరుగు కాలమున అధికారుల సమావేశము. 2. v.i. వైద్యము లేదా మాంత్రిక వృత్తి చేయు, మాంత్రికకర్మలతో కూడిన సమావేశము జరుపు, *సమాలోచన జరుపు, చర్చించు; (v.t.) వైద్యముచేయు, మంత్రశక్తితో చికిత్సచేయు.

pox, n. సవామేహము (colloq.); CHICKEN-~, పొంగువ్యాధి; COWPOX, ఆవులకు సోకునట్టి వ్యాధి; SMALL-~, స్ఫోటకము, మశూచికము.

pozz(u)olana, n. జలయంత్రసంబంధమైన cement లో ఎక్కువగ ఉపయోగింపబడునట్టి Pozzuoli సమీపమున లభించునట్టి అగ్నిపర్వత సంబంధమైన భస్మము. [It]

praam. See PRAM[1].

practic|able, a. ఆచరణసాధ్యము, అలవియైన; (దారి, రేవు మొ. వానిని గూర్చి) వాడదగినట్టి, నడచిపోవుటకు వీలైనట్టి; (theatr., కిటికీలు మొ. వానిని గూర్చి) నిజమైనట్టి, వాడుటకు వీలైనట్టి. ~aBILITY, ~ableNESS, nn., ~abLY[2] adv.

practical, a ఆచరణ సంబంధమైన, ఆచరణతో ప్రమేయముగల, ఆచరణలో చూపబడు (cf. THEORETICAL): ~ JOKE[1], ఒక వ్యక్తిని ఎగతాళి చేయుటకు చేయు పన్నుగడ; ఆచరణలోనున్న, ఆచరణలో ఉపయోగకరమైన; ఆచరించుటలో నిమగ్నమైన, ఆచరించుచున్న; ఊహకంటె చేతవైపు మొగ్గుచూపునట్టి; (derog.) భావనాశూన్యమైన; పేరునకు గాకున్నను క్రియకు అట్లుండు, వాస్తవమైన, as *has* ~ *control*, వాస్తవమైన అధికారము కలిగియుండు; సంభావ్యము. ~ITY, ~NESS, nn.

practically, adv. క్రియాత్మకముగ; వాస్తవముగా, దాదాపు.

practice, n. 1. వాడుకగా చేయు పని; చట్టరీత్యా ఆచరించవలసిన విధానము; అలవాటు, రివాజు. 2. కళ, చేతిపని మొ. వాని అభ్యాసము, as *in* ~, నిత్యము అభ్యాసములో నున్న, *out of* ~, అభ్యాసములో లేని; *is good* ~, నైపుణ్యము నభివృద్ధి చేయును; ఇట్లు వరుసగా అభ్యసించుట. 3. న్యాయవాది లేదా వైద్యుని వృత్తి, వ్యవహారము, సంబంధము. 4. (arch.). కుతంత్రము, ఎత్తుగడ, యుక్తి. 5. (arith.). ఒక వస్తువు విలువ ఇచ్చినప్పుడు పలువస్తువుల విలువ కట్టించు పద్ధతి. 6. *In* ~, ఆచరణలో; *put in (to)* ~, ఆచరించు, ఆచరణలో సాధించు.

practician, n. పనిచేయువాడు, (వృత్తిని) ఆచరించువాడు.

practis|e, v.t. & i. అలవాటుగా చేయు, ఆచరణలో సాధించు; (వృత్తిని) అవలంబించు, సాగించు;(~*ing doctor*, వాస్తవముగ వైద్యవృత్తిలో నున్నవాడు, వృత్తివిరమణ చేయనివాడు, కేవలము వైద్యవృత్తి నవలంబించుటకు విద్యార్హత మాత్రము కలిగియున్నవాడు కాడు): (ఏదైన కళ, వాదనము మొ.) సాధనచేయు; క్రియలో ఉపయోగపరచు; ~ED[1] a.; (arch.) కుట్రపన్ను, ఎత్తుగడ వేయు; ~*e (up)on*, వంచించు, అవకాశము నుపయోగించుకొను.

practitioner, n. ఏదైన వృత్తిని, ముఖ్యముగా వైద్యవృత్తిని, అవలంబించిన వ్యక్తి; *general* ~, (వైద్యమును, శస్త్రచికిత్సను; రెండిటిని వృత్తిగా చేయువాడు;abbr. G.P., opp., *consultant, specialist*, etc.

prae-, pref., the L form of PRE-, కొన్ని పదములలో మాత్రమే నిలిచియున్నది.

praecocial, a. (పక్షులనుగూర్చి) పొదుగబడిన వెంటనే తమ్ముతాము పోషించుకొనగలిగినట్టి పిల్లలుగల.

praemunire, n. (law). England లో Pope అధికారక్షేత్రము కలదని వాదించునట్టి లేదా దానిని పాటించునట్టి నేరముచేసిన నిందితుని sheriff న్యాయస్థానమున హాజరు పరచవలెనను శాసనము; *Statute of* ~, ఈ శాసనము ఆధారపడినట్టి 16 వ Richard II చేసిన చట్టము. [L]

praenomen, n. (Rom. ant.). వ్యక్తికిపెట్టిన పేరు.

‖ **praeposter, pre-,** n. (pub. school). = PREFECT, MONITOR.

praetor, n. (Rom. hist.). (Orig.) Rome నగరపు దండనాయకుడైన న్యాయాధికారి లేదా రాజప్రతినిధి; (later) consul విధులను కొన్నిటిని నిర్వహించునట్టి ఏటేట ఎన్నుకొనబడు న్యాయాధికారి. praetorIAL a., ~SHIP n.

praetorian, pre-, a. & n. 1. Praetor సంబంధమైన; Rome నగరపు సర్వసేనాధిపతి లేదా చక్రవర్తి యొక్క అంగరక్షకులకు సంబంధించిన. 2. n. ఆ హోదాగల పురుషుడు, ఆ అంగరక్షక దళములోని సైనికుడు.

pragmat|ic(al), aa. అనావశ్యకముగా జోక్యము చేసికొనునట్టి; పిడివాదము చేయునట్టి, pragmatism సంబంధమైన; (~*ic*), చారిత్రక వాస్తవములను వానినుండి ఆచరణకు నేర్చుకొనదగ్గ సత్యముల దృష్ట్యా వ్యవహరించునట్టి; (~*ic*), ఒకరాజ్యపు వ్యవహారములకు సంబంధించిన (~*ic sanction*, ప్రాథమిక చట్టముగా విధింపబడిన రాజశాసనము). ~icalITY n., ~icalLY[2] adv.

pragmat|ism, n. అనవసరముగా తనకు సంబంధించని వ్యవహారములలో జోక్యము చేసికొను బుద్ధి; అనావశ్యక పాండితీ ప్రదర్శనము; వస్తువులను వాస్తవికదృష్టితో చూచుట; (philos.)ఉపయోగితావాదము, ఏ నిశ్చితోక్తి

నైనను క్రియలో మానవుల కెంతవరకు ఉపయోగపడు నను దృష్టితో నిర్ణయించు సిద్ధాంతము. ~IST n., ~istIC a.

pragmatize, -ise, v.t. వాస్తవమని చాటు; (పౌరాణిక గాథను) హేతువాదముచే సమర్థించు.

prairie, n. చెట్టుచేమలు లేకుండ, సమమైన లేదా ఎత్తుపల్లములుగల విశాలమైన పచ్చిక బయలు; ~*-chicken, -hen,* N.-America లోని ఒక జాతి కోడి; ~*-dog,* N.-America లో కుక్కవలె మొరుగు పందికొక్కుజాతి జంతువు; ~ *oyster,* పూర్తిగా మ్రింగివేయునట్టి పచ్చి గ్రుడ్డు; *~*-schooner,* పచ్చిక బయళ్ళను దాటుటకు తొలుత వలసవచ్చిన వారు వాడుచుండిన తెల్లని గూడుగల బండి.

praise, v.t., & n. **1.** (వ్యక్తి, వస్తువుపట్ల) హార్దికమైన మెప్పును ప్రకటించు, గుణములను శ్లాఘించు; (దైవము మొ. వారిని) స్తుతించు, గుణగానముచేయు. **2.** n. ప్రశంస, మెప్పు. ~FUL a., ~fulNESS n.

praiseworth|y, a. ప్రశంసార్హమైన; మెచ్చదగిన (తరచుగా ఆశ్రితులపట్ల ప్రకటించునది). ~ILY^{2} adv., ~iNESS n.

Prakrit, n. ప్రాకృతభాష. [Skr.]

praline, n. ఉడుకుచున్న చక్కెరలో బాదము వంటి పప్పులను వేసి చేయు మిఠాయి.

pram^{1}, praam, n. సరకులు మొ. వానిని రవాణా చేయుటకు Baltic సముద్రము మొ. వానిపై వాడునట్టి చదునైన అడుగు భాగముగల పడవ; తుపాకులను అమర్చినట్టి చదునైన అడుగుగల పడవ; Scandinavian ఓడపైనుండు డింగీవంటి పడవ.

pram^{2}, n. (colloq.). || చిన్నపిల్లలకొరకు చేసిన త్రోపుడుబండి; పాలు సరఫరా చేయువాడు ఉపయోగించు త్రోపుడుబండి.

pranc|e, v.i. & t., & n. **1.** (గుర్రమును గూర్చి) వెనుకకాళ్ళతో కుప్పించి లేచు; (గుర్రమును) ఇట్లు చేయించు; (fig.) ఉత్సాహముతో లేదా పొగరుతో నడచు, వర్తించు. **2.** n. ఇట్లు చేయుట, ఇట్టి కదలిక.

prandial, a. (joc.). భోజన సంబంధమైన.

|| **prang,** v.t. (R.A.F. sl.). (గురిమీద) విజయవంతముగ బాంబులువేయు; (విమానమును) పగులునట్లు చేయు.

prank^{1}, n. పిచ్చిగా వినోదించుట, ఎవరినైన ఎగతాళిచేయుటకు చాటుగా పన్నిన ఎత్తు; (fig. యంత్రములు మొ. వానిని గూర్చి) అనియతచలనము. ~FUL, ~ISH^{1}, aa., ~ishNESS n.

prank^{2}, v.t. & i. (వ్యక్తిని, తన్నుతాను, వస్తువును) అలంకరించు; సుశోభితముకావించు, ప్రకాశింపజేయు (క్షేత్రమును పువ్వులు మొ. వానితో); (v.i.) ఆడంబరముగా వర్తించు.

prase, n. leek అను కూరగాయవంటి ఆకుపచ్చ రంగుగల ఈషత్ స్వచ్ఛమైన ఒక శిలాస్ఫటికము. [F]

prat|e, v.i. & t., & n. **1.** వాగు; అధికముగ మాట్లాడు; ఆలోచన లేకుండ వదరు; ఈ విధముగ (ఒక విషయమును) చెప్పు, అను. **2.** n. అసందర్భప్రలాపము, అర్థములేని ప్రసంగము. ~ER^{1} n., ~ING^{2} a.

|| **praties,** n. (Anglo-Ir. colloq.). బంగాళదుంపలు.

pratincole, n. plover జాతికి సంబంధించి ఆకారములోను, అలవాట్లలోను పిచ్చుకవంటిదైన పక్షి.

pratique, n. కొంతకాలముపాటు రేవులోనికి రాక నిషేధించిన తరువాతగాని, ఓడపైనున్నవారి కెవ్వరికిని అంటురోగములు లేవని ఆరోగ్యపత్రమును చూపిన తరువాతగాని రేవుతో సంబంధము పెట్టుకొనుటకిచ్చు అనుమతిపత్రము.

prattle, v.i. & t., & n. **1.** చిన్నపిల్లలవలె గాని, అమాయకముగాగాని మాటలాడు; (ఏదైన) ఈ విధముగ చెప్పు. **2.** n. పిల్లల పలుకులు, పిచ్చాపాటి. **prattlER^{1}** n., **prattlING^{2}** a.

pravity, n. (rare). దుష్టవర్తన; || (ఆహారము మొ. వాని) చెడిన స్థితి, కలితీ కలిసి యుండుట.

prawn, n., & v.i. పెద్దరొయ్య; (v.i.) వీనిని పట్టు. ~ING^{1} n.

praxis, n. అంగీకృతమైన ఆచారము, రివాజు; (gram.) అభ్యాసముకొరకిచ్చు ఉదాహరణముల పట్టిక. [Gk]

pray, v.t. & i. (దేవుని, ఆరాధ్యవస్తువును) ప్రార్థించు; (దేనికొరకైన దైవమును, వ్యక్తిని) గాఢముగా అర్థించు; (అనుమతి మొ. వానికొరకు) మిక్కిలిగా అడుగు; ప్రార్థనచేయు, (దైవమునకు, వ్యక్తికి, ఒక దానికొరకు, ఒకని పక్షమున, ఏదైన చేయుమని) విన్నవించుకొను; ~ *consider,* చిత్తగింపుమని నేనర్థించుచున్నాను; *what is the use of that,* ~?, దానివలన ప్రయోజనమేమి, చెప్పుము; ~ *in aid of* (arch.; *in* adv., not prep.), ఒకనికి మద్దతుగా పిలువనంపు.

prayer^{1}, n. దైవమునకు లేదా ఆరాధ్య వస్తువునకు చిత్తశుద్ధితోడి ప్రార్థన; ప్రార్థనకు వాడు స్తోత్రము, e.g., LORD's ~, the Bible లో క్రీస్తు బోధించిన ప్రార్థన; ప్రార్థనలతోకూడిన ఆరాధన; ప్రార్థించుట, ప్రార్థించు అభ్యాసము; ఒక వ్యక్తికి చేయు విన్నపము; అర్థింపబడిన వస్తువు; ~*-book,* స్తోత్రసంకలనము, esp. Book of Common P~, Church of England సామూహిక ప్రార్థనలలో ఉపయోగించు స్తోత్రసంకలనము: ~*-meeting,* పలువురు ప్రార్థనలు సలుపు ధార్మిక సమావేశము; ~*-wheel,* ముఖ్యముగా Tibet లోని బౌద్ధులు ఉపయోగించునట్టి ప్రార్థనలు చెక్కబడిన లేదా కలిగియున్న గుండ్రముగ తిరుగు వర్తులాకార పేటిక. ~FUL, LESS, aa., ~fulLY^{2}, ~lessLY^{2}, advv., ~fulNESS, ~lessNESS, nn.

prayer^{2}, n. ప్రార్థించువాడు.

pre-, pref., = med. L *pre-,* L *prae-,* పూర్వము (కాలము, స్థలము, వరుస, పరిమాణము లేదా ప్రాముఖ్యములో), e.g., || ~*-audience,* ఇంకొకనికంటె ముందు తాను వాదించు హక్కు; ~*-condition,* ముందుగా పూర్తిచేసి తీరవలసిన షరతు; ~ *decease,* (v.t.), (ఒక వ్యక్తికంటె) ముందు చచ్చు; (n.) అట్టి చావు; ~*digest,* భుజించుటకు ముందే ఆహారమును సులభముగ జీర్ణమగునట్లుచేయు (also fig.), ~*-digestion,* ఈ ప్రక్రియ; ~*motion,* ముందుగనే నిర్ణీతమైన జీవి వర్తన. ~*-ordain,* ముందుగనే నిర్దేశించు; ~*-Christian,* క్రైస్తవ మత స్థాపనకు పూర్వము; ~*-cordial,* గుండెకు ముందుభాగమున.

preach, v.i., & n. మతబోధచేయు, ప్రవచనమునొసగు; బోధకృత్యముచేసికొని నీతిబోధచేయు; (ఏదైన తత్త్వమును) బహిరంగముగ చాటు; ఇట్లు (గుణము, వర్తన, సిద్ధాంతము మొ. వి) బోధించు, ప్రచారముచేయు; ~ *up,* శ్లాఘించు, మెచ్చుకొను; ~ *down,* చులకనచేయు, ఖండించు, ప్రసంగముతోగాని, బోధతోగాని అణచివేయు; (n., colloq.) బోధించుట, ప్రవచనము, ఉపన్యాసము. ~ABLE a., ~ER^{1}, ~erSHIP, ~MENT (usu. derog.), nn.

preachify, v.i. విసుగుపుట్టునట్లు బోధించు, నీతులుచెప్పు, ఉపన్యసించు.

preach|y, a. (colloq.). మతబోధ చేయుట లేదా ఉపన్యసించుటయం దాసక్తిగల. ~iNESS n.

preamble, n., & v.i. ప్రసంగము లేదా వ్రాతలో భూమిక, ప్రస్తావన, మొదటిమాట, చట్టము, వీలునామా మొ. వాని ఉపోద్ఘాతము; (v.i.) అట్టి ప్రస్తావనచేయు.

prebend, n. క్రైస్తవ పూజామందిరపు ఆదాయములో మతోద్యోగికి జీవికగా ఇచ్చు భాగము; భూమిలోగాని పన్నుపై చెల్లించు పన్నులోగాని ఈ మొత్తమును గ్రహించుట కేర్పడిన భాగము: = foll. ~AL a.

prebendary, n. దేవాలయ మాన్యము ననుభవించు మతోద్యోగి, ~*-stall,* క్రైస్తవాలయములో అతనికి కేటాయించిన పీఠము. ~SHIP n.

precarious, a. మరియొకని ఇచ్ఛ యున్నంత కాలము అనుభవించునట్టి; సంశయాత్మకము, సందిగ్ధము; దైవాధీనము, అనిశ్చితము; అపాయకరము, as *the ~ life of a fisherman,* అపాయకరమైన బెస్తవాని జీవితము. ~LY² adv., ~NESS n.

precatory, a. (Gram., of word or form) ప్రార్థనను వ్యక్తముచేయునట్టి; (in wills) ~ *words,* ఒక పనిచేయుడని ప్రార్థించు మాటలు, ~ *trust,* ఉల్లంఘించుటకు వీలు లేదని భావింపబడు ప్రార్థన మాటలు. **precatIVE** a.

precaution, n. దూరదృష్టి, చెడుగును నివారించుటకు లేదా మంచి ఫలితము తప్పక లభించునట్లు చేయుటకు ముందుగా తీసికొను జాగ్రత్త. ~ARY¹ a.

precede, v.t. & i. (వ్యక్తి లేదా వస్తువును గూర్చి) హోదాలో లేదా ప్రాముఖ్యములో ముందుండు; క్రమములో ముందువచ్చు, ముందు నడచు; కాలక్రమమున ముందువచ్చు; ఒక వస్తువును మరియొకదానికంటె ముందు పోవునట్లు చేయు.

precedence, (rarely) **-cy,** nn. కాలములో గాని, వరుసలోగాని మరియొకదాని కంటె ముందు స్థానము; ఆధిక్యము, ఒకదానికంటె ఉన్నతస్థానము; ధార్మికకర్మలలోను, సాంఘిక లాంఛనములలోను ఇతరులకంటె ముందుండు హక్కు.

precedent¹, n. తరువాత వచ్చు విషయములకు లక్ష్యముగ లేదా సమర్థకముగ చూపబడు పూర్వ నిదర్శనము, దృష్టాంతము; (law) మూలసూత్రముగ, నమూనాగా ఉపయోగపడు తీర్పు లేదా కార్యాచరణ విధానము.

precedent², a. (now rare). కాలము, వరుస, హోదా మొ. వానిలో ముందువచ్చునట్టి. ~LY² adv.

precedented, a. పూర్వలక్ష్యముగల, దృష్టాంతపు తోడ్పాటుగల.

precent, v.i. & t. సామూహిక గానములో ముందు పాడునట్టి మతోద్యోగిగా వ్యవహరించు; (స్తోత్ర) గానములో ముందు పాడు.

precentor, n. (కొన్ని Presbyterian churches మొ. వానిలో) సామూహిక గానములో ముందు పాడునట్టి వ్యక్తి; (English cathedrals లో) గానసంబంధమైన ఏర్పాట్లు చూచుకొను మతోద్యోగి. ~SHIP, **precenTRIX,** nn.

precept, n. ఆజ్ఞ, నీతివాక్యము, సూక్తి. **preceptIVE** a.; ధర్మసూత్రము; దైవాదేశము; ఆజ్ఞాపత్రము, ఆదేశపత్రము; ఎన్నికకు ఏర్పాటుచేసి జరుపవలెనని లిఖితాదేశము; ఒక పన్నుగా డబ్బు వసూలు లేదా చెల్లింపు కొరకు ఆజ్ఞ.

precept|or, n. గురువు, దేశికుడు. **preceptorIAL** a.; ~orSHIP, ~rESS¹, nn.

preceptory, n. (hist.). Knights Templars అను మతయోధుల అనుచరవర్గము; వీరికి చెందిన ఆస్తి, భవనములు.

precession, n. (astron.). ~ *of the equinoxes,* క్రాంతిపాతగతి, అయనగతి, అయనచలనము. ~AL a.

precinct, n. ప్రహరీగోడలు మొ. వాని నడిమి ఆవరణ, ముఖ్యముగా దేవాలయమునకు సంబంధించినది; పరిసరములు; సరిహద్దు; *ఎన్నికకు, రక్షకభటులను నియమించుటకు, జిల్లా, లేదా నగరము లేదా పేటలోని విభాగము.

precious, a. & adv., **1.** ఎక్కువ ఖరీదైన, విలువగల; ~ *metals,* వెండి, బంగారము, (అరుదుగా) platinum; ~ *stone,* రత్నము, మణి; భౌతికముకాని గొప్ప విలువగల, as ~ *words,* అమూల్యవచనములు; భాష వాడుట, వనితనము మొ. వానిలో తెచ్చిపెట్టుకొన్న నాజూకుగల; **preciOSITY** n., (colloq., as intensive, తీవ్రతను సూచించుటకు) *made a ~ mess of it,* పూర్తిగా పాడుచేసినాడు; (ellipt.) *my* ~, (ప్రియతమ మొ.). **2.** adv. (colloq.). అసామాన్యముగా. ~LY² adv., ~NESS n.

precipice, n. నిడివిగానున్న మిట్ట, కొండ చరియ, ప్రపాతము మొ. వి.

precipit|ate¹, n. (chem.). ద్రావణములో అడుగున చేరుకొన్న మడ్డి; ~aBILITY, ~ANT(2), nn., ~ABLE a.; (phys.) ఆవిరిని చల్లబరచుటచే ఏర్పడు ఆర్ద్రత, ఉదా. వాన, మంచు.

precipit|ate², a. తలక్రిందులగునట్టి; తీవ్రమైన తొందరపాటుతో కూడినట్టి; (వ్యక్తి లేదా చేతనుగూర్చి) ఆతురతతో కూడిన, తొందరగల, అనాలోచితమైన. ~ANCE, ~ANCY, ~ateNESS, nn., ~ateLY² adv.

precipitat|e³, v.t. తలక్రిందుగా త్రోయు; (fig.) (వ్యక్తి మొ. వానిని స్థితి మొ. వానిలోనికి) త్రోయు, విసరు; (కార్యగతి మొ. వానిని) త్వరపెట్టు, ప్రోత్సహించు; త్వరగా సంభవించునట్లుచేయు; (chem.) (ద్రావణములోని పదార్థమును) ఘనపదార్థముగా అడుగున చేరుకొనునట్లుచేయు; (ఆవిరిని) బిందురూపముగా అడుగున చేరునట్లుచేయు. **precipitATION,** ~OR, nn.

precipitous, a. మిక్కిలి ఏటవాలుగానున్న స్థలమునకు సంబంధించిన, అట్టి స్థలమువంటి; అపాయకరముగా నిట్టనిలువైన; (rare) = PRECIPITATE². ~LY² adv., ~NESS n.

precis, n., & v.t. **1.** సారాంశము, సంగ్రహము. **2.** v.t. సారాంశమును వ్రాయు. [F]

precise, a. యథార్థముగా వ్యక్తముచేయబడిన, ఖండితమైన; స్పష్టమైన; నియమానువర్తియైన, నియమములు మొ. వానిని పాటించుటలో నిష్ఠగల; *the ~ moment* etc., నికరమైన క్షణము మొ. వి. ~NESS n.

precisely, adv. ఖండితమైన రీతిలో; (in emphatic or formal assent) ఔను, నిజమే.

precisian, n. నిష్ఠాగరిష్ఠుడు, ముఖ్యముగా మతాచార పాలనలో. ~ISM n.

precision, n. కచ్చితము, ఏమాత్రము ఎచ్చు తగ్గులులేమి; *arm of* ~, గురితప్పకుండుటకై దృష్టిసహాయక సాధనము మొ. వి అమర్చిన తుపాకి; (attrib.) కచ్చితముగ

నుండు లక్షణముగల, కచ్చితముగ నుండునట్లు రూపొందించిన; (~ *tools,* అట్టి పనిముట్లు). ~IST n.

preclude, v.t. వర్జించు, నివారించు, అశక్యముగావించు, as *so as to ~ all doubt,* ఎట్టి సందేహము కలుగకుండ నివారించునట్లు. **precluSIVE** a.

precocious, a. (మొక్కనుగూర్చి) శీఘ్రముగా పూలుపూయు లేదా పండ్లు కాయునట్టి; (వ్యక్తినిగూర్చి) తగిన వయస్సు రాకముందే సరైన ప్రజ్ఞ పెంపొందినట్టి; (చేతలు మొ. వానిని గూర్చి) అట్టి పెంపును సూచించునట్టి. ~LY² adv., ~NESS, **precocITY,** nn.

precognition, n. ముందు ఎరుక, పూర్వ జ్ఞానము; || (Sc. law) ముఖ్యముగా విచారణ చేయుటకు తగిన ఆధారమున్నదో, లేదో తెలిసికొనుటకు సాక్షులు మొ. వారిని ముందుగా పరీక్షించుట.

preconceive, v.t. ముందుగా ఊహించు, రాబోవునది ముందుగా యోచించు. **preconcepTION** n. (esp. = **prejudice**).

preconiz|e, is|e, v.t. బహిరంగముగ చాటు, బహిరంగముగ ప్రశంసించు; పేరుపెట్టి రావలసినదిగా పిలుచు; (Rom. Cath. of pope) bishop నియామకమును బహిరంగముగా ఆమోదించు. ~ATION n.

precursor, n. అగ్రగామి, esp. John the Baptist; ఉద్యోగము, పదవి మొ. వానిలో (ఒకనికంటె) ముందువాడు.

precurs|ory, a. ప్రాథమికము, పరిచయము చేయుట కుద్దేశింపబడినట్టి, (రాబోవుదానికి) అగ్రగామిగా వ్యవహరించుచున్నట్టి. ~IVE a.

predacious, a. (జంతువులనుగూర్చి) స్వాభావికముగా ఇతర జంతువులను చంపి తిని జీవించునట్టి; అట్టి జంతువులకు సంబంధించినట్టి. **predACITY** n.

predate, v.t. కడచిన తేదీనివేయు.

predator, n. ఇతర జంతువులను చంపి తిను జంతువు.

predatory, a. కొల్లగొట్టుట లేదా దారిదోపిడికి సంబంధించిన, కొల్లగొట్టుట కలవాటుపడిన; (జంతువులను గూర్చి) ఇతర జంతువులను చంపి తినునట్టి.

predecessor, n. సరైన పదవి లేదా ఉద్యోగములో పూర్వముండిన వ్యక్తి; దాని తరువాత మరియొకటి వచ్చినట్టి వస్తువు: పూర్వికుడు.

predella, n. (Church లో) పూజావేదిక మెట్టు (మీది వర్ణచిత్రము); పూజావేదిక వెనుకభాగమున ఎత్తైన అర (పైనున్న చిత్రము, శిల్పము).

predestinarian, n. & a. Predestination సిద్ధాంతమునకు సంబంధించిన, దానియందు విశ్వాసముగల వ్యక్తి.

predestin|ate, v.t. (ఈశ్వరునిగూర్చి) ఒక వ్యక్తికి ముక్తినిచ్చుటకు లేదా మరియేదైన దశ కలిగించుటకు లేదా అతడొక పనిచేయునట్లు ముందుగనే విధించు; ముందుగనే నిర్ణయించు. ~ATE² a.

predestination, n. అనాదిగా మానవులలో కొందరికి ముక్తిని, శాశ్వత జీవితమును ప్రసాదించు ఈశ్వర శాసనము; భవిష్యత్తులో జరుగబోవునదంతయు ఈశ్వరుడు ముందుగనే నిర్ణయించుట; విధి, దైవము.

predestine, v.t. ముందుగనే నిర్ణయించు, విధి నిర్ణయమువలె నియమించు; (theol.) = PREDESTINATE.

predetermin|e, v.t. ముందుగనే నిర్ధారణ చేయు, ముందుగనే ఫలము నిర్ణయించు; ~ATE² a.; (ఉద్దేశము మొ. వానిని గూర్చి) ముందుగనే (ఒక వ్యక్తిని ఒక పని చేయునట్టు మొ.) ప్రేరణచేయు. ~ATION n.

predial, a. & n. **1.** భూమి లేదా వ్యవసాయ క్షేత్రములకు సంబంధించిన; గ్రామీణము, కృషి విషయకము; (బానిసలనుగూర్చి) వ్యవసాయపు పనులుచేసెడి. **2.** n. వ్యవసాయ క్షేత్రములో పనిచేయు బానిస.

predic|able, a. & n. **1.** నిశ్చయముగా చెప్పదగినట్టి. ~aBILITY n. **2.** n. నిశ్చయముగా చెప్పదగిన విషయము, ముఖ్యముగా (pl.) Aristotle చేసిన వర్గీకరణము.

predicament, n. సమర్థింపబడిన విషయము, ముఖ్యముగా (pl.) Aristotle నిర్వచించిన పది వర్గములు, **predicamentAL** a.; అప్రీతికరమైన, బాధాకరమైన, లేదా ప్రమాదకరమైన పరిస్థితి.

predicant, a. & n. **1.** (మతవ్యవస్థను, ముఖ్యముగా Dominican వ్యవస్థనుగూర్చి) తత్త్వబోధలో నిమగ్నమైన. **2.** n. = PREDIKANT.

predicate¹, n. (log.) విధేయము, కర్తను ఆఖ్యాతమును కలుపు పదముద్వారా కర్తనుగూర్చి నిశ్చయముగా ఔననిగాని కాదనిగాని చెప్పబడినది; (gram.) కర్తను, ఆఖ్యాతమును కలుపు పదముతోసహా కర్తనుగూర్చి చెప్పునది; గుణము, విశేషణము.

predicate², v.t. సత్యమని లేదా ఉన్నదని దృఢముగాచెప్పు, నిశ్చయముగచెప్పు: (log.) కర్తనుగూర్చి (ఒక విషయము) నిశ్చయముగ చెప్పు. **predicATION** n.

predicative, a. కర్తనుగూర్చి ఒక విషయము నిశ్చయముగ చెప్పునట్టి; (gram., of adj. or n., opp. *attributive*) కర్తనుగూర్చి చెప్పునట్టి క్రియాపదము లేదా దానితో కూడిన వాక్యభాగము. ~LY² adv.

predicatory, a. బోధకు సంబంధించిన, బోధించుట అలవాటుగాగల, బోధించు లక్షణము కనిపించునట్టి.

predict, v.t. భవిష్యత్తును సూచించు, జరుగబోవుదానిని ముందుగనేచెప్పు. ~aBILITY, **predictION,** nn., ~ABLE, ~IVE, aa., ~iveLY² adv.

predictor, n. కృదర్థములలో; also, విమానము పోవుచున్న ఎత్తు, దిశ, వేగము, శత్రు విమానమును తుపాకులతో ధ్వంసముచేయుటకు ఉండవలసిన దూరము మొ.వి సూచించు యంత్రము.

predikant, n. ముఖ్యముగా S. Africa లో Dutch Protestant church లోని మతగురువు. [Du.] as PREDICANT.

predilection, n. ముందుగనే ఏర్పడిన మానసికమైన ఇష్టత, పక్షపాతము.

predispose, v.t. (మనోభావము, రోగము, ఆచారవ్యవహారము మొ. వానికి) ఆయత్తపరచు, సిద్ధపరచు, గురిచేయు.

predisposition, n. దేనికైన అనుకూలముగ నున్న మానసికమైన లేదా శారీరకమైన స్థితి.

predomin|ate, v.i. అధికారము కలిగియుండు లేదా చెలాయించు, అధికుడైయుండు, ప్రధానాంశముగ లేదా ప్రబలాంశముగనుండు, విరివిగానుండు. ~ANCE n., ~ANT a., ~antLY², ~atingLY² advv.

pre-emin|ent, a. ఇతరులను మించిన; ఏదో గుణములో మిగిలినవానికి అందరాని విశేషము కలిగియుండు. ~ENCE n., ~entLY² adv.

pre-empt, v.t. & i. ముందుగ పొందునట్టి హక్కుద్వారా సంపాదించు; *మొదట పొందునట్టి హక్కు గడించుటకొరకై (ప్రభుత్వపు అధీనములోనున్న భూమిని) ఆక్రమించు; (fig.) ముందుగనే స్వాధీనము చేసికొను;

(bridge) ఇతరులు పాడలేనంత హెచ్చుగా తాను అడుగు.

pre-empt|ion, n. ఇతరుల కవకాశమిచ్చుటకు ముందే ఒకవ్యక్తి మొ. కొనుగోలు చేయుట; అట్లు కొను హక్కు. ~IVE a. (~*ive bid*, bridge ఆటలో ఇతరులు పైపాట పాడుటకు వీలులేకుండ హెచ్చు పాటపాడు).

preen, v.t. పక్షి తన ముక్కుతో ఈకలను సవరించుకొను; (వ్యక్తిని గూర్చి) తన్ను తాను సింగారించుకొను.

prefab, n. (colloq.). ముందే నిర్మింపబడిన విడిభాగములను జోడించి కట్టిన ఇల్లు. [Abbr.]

prefabric|ate, v.t. ఒక స్థలములో జోడించుటకు ముందుగా (ఇల్లు మొ. వాని) విడిభాగములను నిర్మించు. ~ATION n.

preface, n., & v.t. & i. 1. పుస్తక పీఠిక; ఉపన్యాసములో మొదటిమాటలు; క్రైస్తవుల పూజలో నైవేద్యము సమర్పించు ఘట్టములోని ముఖ్యభాగము. 2. v.t. (పుస్తకము మొ. వానికి) ఉపోద్ఘాతము సమకూర్చు; (ప్రసంగము, చేత మొ. వానిని) ఒకదానితో ఆరంభించు; (సంఘటన మొ. మరియొక సంఘటనకు) దారితీయు; (v.i.) ఉపోద్ఘాతపు మాటలు పలుకు. prefatorIAL, prefatORY, aa.

prefect, n. (Rom. ant.) పౌరసంబంధమైనట్టియు, సైనిక సంబంధమైనట్టియు కొందరు అధికారుల బిరుదు; French శాఖ ప్రధాన పాలనాధికారి; ~ *of police*, Paris నగరపు పోలీసుశాఖ ముఖ్యాధికారి; (కొన్ని public schools లో) క్రమశిక్షణ నిర్వహించు అధికారముగల పైతరగతి విద్యార్థి. prefectorAL, ~orIAL, aa.

prefecture, n. Prefect పదవి (సాగుకాలము), ఆతని అధికారిక నివాసము, ఏలుబడిలోనున్న మండలము. prefecturAL a.

prefer, v.t. (వ్యక్తిని) ఉన్నతపదవికిమార్చు; ~MENT n.; (అధికారములోనున్న వ్యక్తి దృష్టికి నేరముచేసినవానికి వ్యతిరేకముగ మొ.) ప్రకటన, ఆచూకీ మొ. వి తీసికొనివచ్చు; కొన్నిటిలో ఒకదానిని ఎన్నికచేయు; ఎక్కువగా మెచ్చు. preferABLE a., preferabLY² adv.

preference, n. ఒక వస్తువును మరియొకదానికంటె ఎక్కువగా మెచ్చుట; వ్యక్తి అభిమానించు వస్తువు; ముఖ్యముగా అప్పులు చెల్లించుటలో ఒకరికంటె ముందు హక్కు; || ~ *bond, share, stock*, సామాన్యమైన పెట్టుబడులమీదకంటె ముందుగ లాభము చెల్లింపబడు వాటాపత్రము; వ్యాపార వ్యవహారములలో ఒక వ్యక్తి లేదా దేశమునకు మిగిలినవానికంటె ఎక్కువ అనుకూల్యము కలిగించు, ముఖ్యముగా ఒక దేశమునుండి దిగుమతియగు సరుకుపై తక్కువ సుంకమువిధించి దానిని అభిమానించు.

preferential, a. ప్రత్యేకాదరమునకు సంబంధించిన, ప్రత్యేకాదరము చూపు, పొందు; (సుంకములు మొ. వాని విషయములో) కొన్ని దేశములకు అధికమైన పీళ్ళు కల్పించు. ~ISM, ~IST, nn. ~LY² adv.

preferred, a. కృదర్థములలో; ~ *shares, stock*, etc., సామాన్యమైన పెట్టుబడులకంటె ముందుగా లాభము చెల్లింపబడు వాటాలు, పెట్టుబడులు మొ.వి.

prefigure, v.t. ఆకృతి లేదా నమూనాచేత ముందుగనే తెలియజేయు, ముందుగనే మనస్సులో చిత్రించుకొను. prefigurATION, ~MENT, nn., prefiguratIVE a.

prefix¹, n. ఉపసర్గ, పూర్వసర్గ, ఒక పదముయొక్క అర్థమును విశేషించి చెప్పుటకు వాడు పూర్వ ప్రత్యయము; పేరునకు ముందు చేర్చు బిరుదు.

prefix², v.t. (పుస్తకము మొ. వానికి ప్రకరణము, పరిచ్ఛేదము మొ. వి) ఉపోద్ఘాతముగా చేర్చు; (పదమునకు) మొదట (పదము లేదా ప్రత్యయమును) చేర్చు. prefixION, preFIXTURE, nn.

preform, v.t. ముందుగనే ఏర్పరచు, కూర్చు.

preformation, n. ముందుగనే ఏర్పడుట; (biol.) *theory of* ~, పరిపూర్ణమైన అంగక్రమముగల నిర్మాణములోని భాగములన్నియు జీవకణములో ఉండుననియు తరువాత అవి కేవలము క్రమాభివృద్ధి చెందుననియు చెప్పు సిద్ధాంతము.

preformative, a. & n. ముందుగనే ఏర్పడునట్టి; పూర్వప్రత్యయముగా చేర్చునట్టి (అక్షరము, పదభాగము).

pregnable, a. జయించుటకు సాధ్యమైన.

pregnant, a. (స్త్రీ లేదా ఆడుజంతువును గూర్చి) గర్భముతాల్చిన; ఊహలతో నిండిన, భావనతోకూడిన, సృజనాత్మకమైన; ఫలప్రదమైన; (మాటలు లేదా చేతలనుగూర్చి) గూఢార్థముగల, అర్థగర్భితమైన, ధ్వన్యాత్మకమైన. ~LY² adv., (gram.) ~ *construction*, వాచ్యముకంటె అధికమైన భావము ఇమిడియుండు వాక్యనిర్మాణము. pregnANCY n.

prehensile, a. (zool.). (తోక లేదా అవయవమునుగూర్చి) పట్టుకొనగలిగిన. prehensilITY n.

prehension, n. పట్టుకొనుట, పరిగ్రహణము; మనస్సుయొక్క గ్రహణశక్తి.

prehistor|ic, a. చరిత్రకు పూర్వయుగమునకు సంబంధించిన; (colloq.). జలప్రళయమునకు పూర్వపు. ~ICALLY adv.

prehistory, n. ప్రాగైతిహాసిక యుగమునకు సంబంధించిన సంగతులు లేదా అప్పటి కాలము.

pre-ignition, n. లోపల జ్వలనముగల యంత్రములో నిర్ణీతకాలమునకు ముందే ఇంధనము మండుట.

prejudge, v.t. న్యాయవిచారణ లేదా తగిన దర్యాప్తు జరుపకముందే (వ్యక్తిపై) తీర్పు చెప్పు; (వ్యక్తి, హేతువు, చేత మొ. వానిని గూర్చి) పరిశీలన లేకుండగనే అభిప్రాయమేర్పరచుకొను. ~MENT, prejudicATION, nn.

prejudice, n., & v.t. 1. పరిశీలన చేయకయే ఏర్పరచుకొను అభిప్రాయము, పక్షపాతము; ఏదైన చేతవల్లగాని, తీర్పువల్లగాని, కలుగు లేదా కలుగగల హాని; *without* ~, ప్రస్తుతమున్న హక్కు లేదా స్వామ్యాధికారమునకు ఏ విధముగను నష్టము కలుగకుండునట్లు. 2. v.t. (హక్కు, స్వామ్యాధికారము, ప్రకటన మొ. వాని) చెల్లుబాటును భంగపరచు; వ్యక్తి అనుకూలముగ గాని, ప్రతికూలముగ గాని పరిశీలన లేకయే అభిప్రాయ మేర్పరచుకొనునట్లు చేయు.

prejudicial, a. అనిష్టకరమైన, (హక్కులు మొ. వానికి) భంగము కలిగించునట్టి. ~LY² adv.

prelacy, n. క్రైస్తవమత వ్యవస్థలో prelate అను మతాధికారి ఉద్యోగము, హోదా, పాలనలో నున్న ప్రాంతము; ఆ అధికారులచే church నిర్వహణ.

prelate, n. క్రైస్తవమత వ్యవస్థలో ఉన్నత మతాధికారి. prelatIC(AL), aa., prelaticalLY² adv.

prelatess, n. క్రైస్తవ సన్యాసినీ మఠాధ్యక్షురాలు; (joc.) prelate భార్య.

prelatize, -ise, v.t. (church) prelates పాలన క్రిందికి తెచ్చు.

prelature, n. Prelate ఉద్యోగము; *the* prelates.

prelect, v.i. (ముఖ్యముగా విశ్వవిద్యాలయములలో ఒక అంశముపై సభాసదుల యెదుట) ప్రసంగించు; ఉపన్యసించు. **prelectION, prelectOR**, nn.

prelibation, n. ముందుగా రుచిచూచుట (usu. fig.).

prelim, n. (colloq.). ప్రాథమికపరీక్ష; (pl.; print.) గ్రంథములోని ప్రధాన రచనకు ముందున్న పుటలు [abbr.]

preliminar|y, a. & n. **1.** పరిచయాత్మకమైన, సంసిద్ధముచేయుట కుద్దేశింపబడిన. **2.** n. ముందు ఏర్పాటు (usu. in pl.). ~iLY² adv.

prelude¹, n. (మరియొకదానికి) ఉపోద్ఘాత ప్రాయమైన సంపాదనము, చేత, ఘటన, స్థితి; కావ్యము మొ.వాని అవతారిక; (mus.) ప్రాథమికాలాపన. **preludIAL** a., **preludIZE(2)** v.i.

prelude², v.t. & i. అవతారికగా ఉపయోగపడు, పరిచయముచేయు, ముందుగా సూచించు; అవతారికగా ఉండు, అవతారికను చేర్చు; (mus.) ఆలాపనచేయు. **prelusION** n., **prelusIVE** a.

premature, a. & n. మామూలు లేదా తగిన కాలమునకు ముందే సంభవించునట్టి, చేసినట్టి, చాల ముందుగా, తొందరపాటుతో కూడినట్టి; (n.) తూటా నిర్ణీతకాలమునకు ముందుగనే ప్రేలుట. ~LY² adv., ~NESS, **prematurITY**, nn.

premedit|ate, v.t. ముందుగనే (కార్యము మొ. వానిని) ఆలోచించు, సంకల్పించు. ~atedLY² adv., ~ATION n.

premier, a. & n. **1.** (Now chiefly sl.) స్థానము, ప్రాముఖ్యము, క్రమము లేదా కాలములో మొదటి. **2.** n. Great Britian లేదా British dominionsలో ప్రధానమంత్రి. ~SHIP n.

premiere, n. నాటకము యొక్క మొదటి ప్రదర్శనము. [F]

premise¹, -ss, n. **1.** (log.). అనుమాన వాక్యము. **2.** (pl.). పైన చెప్పబడిన ముఖ్యముగా (law.) పైనచెప్పబడిన ఇండ్లు, భూములు, బాడుగ ఇండ్లు. **3.** (pl.). భూమి స్థలము, చేరికలు గల ఇల్లు, కట్టడము.

premise², v.t. ఉపోద్ఘాత రూపమున చెప్పు, వ్రాయు.

premium, n. బహుమానము, పారితోషికము (chiefly now in *put a ~ on*, ప్రేరకముగా ఉండు; *P~ (Savings) Bond*, వడ్డీకి బదులు నెలకొకసారి చీట్లుతీసి బహుమతులిచ్చు ఏర్పాటుతో జారీచేయబడిన ప్రభుత్వపు హామీ పత్రము; భీమా ఒప్పందము ప్రకారము ఒక్కొక్క వాయిదాకు చెల్లించు మొత్తము; కూలి, వడ్డీ మొ. వానితోబాటు అదనపు మొత్తము, లాభములో వంతు; వృత్తి మొ. వానిలో శిక్షణకై ఇచ్చు శుల్కము; కరెన్సీ నోట్లను అంతకంటె పెద్ద నోట్లలోనికి మార్చుటకు తీసికొను రుసుము; *at a ~*, ప్రకటిత మూల్యముకంటె అధికముగ (cf. DISCOUNT¹), (fig.) అధిక గౌరవముతో.

premolar, n. దవడ పండ్లకు ముందుభాగమున మొలుచు పల్లు.

premonition, n. ముందుగనే హెచ్చరిక. **premonitOR** n.; **premonitoriLY²** adv., **premonitORY** a.

Premonstratensian, a. & n. 1119 లో Premontre లో నెలకొల్పబడ్డ క్రైస్తవ మఠాచార్య వ్యవస్థ యొక్క (సభ్యుడు) లేదా అట్టి క్రైస్తవ సన్న్యాసినీ సంఘపు (సభ్యురాలు).

premorse, a. (bot., entom.). హఠాత్తుగా నరికినట్లున్న కొనగల.

prentice, n., & v.t. (arch.). = APPRENTICE, esp. *~ hand*, క్రొత్తగా పనినేర్చుకొనుచున్నవాడు ~SHIP n. (arch.).

preoccupation, n. పూర్వాక్రమణము, పరిశీలన చేయకయే అభిప్రాయ మేర్పరచుకొనుట; ఒక స్థలమును ముందుగనే ఆక్రమించుట; మిగిలినవానికంటె ప్రథమ స్థానమును పొందు వృత్తి, వ్యవహారము మొ. వి; మానసిక నిమగ్నత.

preoccup|y, v.t. ముందుగనే ఆక్రమించు, (మనస్సు మొ. వానిని) నిమగ్నముచేయు; (p.p., esp.) అన్యథా చింత కలిగియుండెడి; ~iedLY² adv.; ముందే స్వాధీనపరచుకొను.

prep, n. (school sl.). || పాఠశాలలో నిత్య కార్యక్రమ భాగముగా ముందుగనే పాఠములు చదువుకొని వచ్చుట. [abbr.]

preparation, n. సన్నద్ధము చేయుట; (usu. pl.) సన్నాహము, ఏర్పాట్లు; *make ~s*, సన్నద్ధముచేయు; || (abbr. *prep.*) పాఠశాలలోని దైనందిన శిక్షణలో భాగముగా పాఠములు చదువుట; ప్రత్యేకముగ తయారు చేసిన ఆహారము లేదా ఔషధము; (mus.) మేళనలేని స్వరముల వాదనమును కూర్పు.

preparative, a. & n. సిద్ధపరచునట్టి; *~ act*, సిద్ధముచేయుటకు చేయు పని, (mil., naut.) సిద్ధముచేయుమను ఆజ్ఞగా డంకా లేదా బాకాపై ధ్వనించు సంకేతము.

preparator|y, a. & n. సిద్ధపరచుట కుపయోగపడునట్టి, పరిచయాత్మకమైనట్టి; *~y (school)*, || ఉన్నత పాఠశాలలలో చేరుటకు శిక్షణనిచ్చు చిన్న తరగతుల పాఠశాల; (quasi-adv.) *am packing it up ~y to sending it by post*, పోస్టులో పంపుటకు సిద్ధమగునట్లు కట్టుచున్నాను. ~iLY² adv.

prepare, v t. & i. (వ్యక్తిని, వస్తువును) సిద్ధపరచు; భుజించుటకు (ఆహారమును) సిద్ధముచేయు; (వ్యక్తిని వార్త మొ. వినుట మొ. వానికి) మానసికముగా సిద్ధముచేయు; ముందు చదివి (పాఠము, ఉపన్యాసము, ప్రవచనము) సిద్ధముచేయు, (కళాశాలలో ప్రవేశము, పరీక్ష, సైన్యములో చేరుట మొ. వానికి వ్యక్తిని) బోధించి సిద్ధముచేయు; ఏర్పాట్లుచేయు; *be ~d*, (చేయుటకు) సిద్ధముగానుండు లేదా సమ్మతించు, క్రమవిధానముతో (రసాయనిక పదార్థము మొ.వి) తయారుచేయు; (mus.) మేళనలేని స్వరవాదనకు దారితీయు. **preparedNESS** n., సంసిద్ధత (ఎదుర్కొనవలసి రావచ్చు శత్రువుల దాడికి సైనిక నౌకా బలములు ముందుగా చేయు ప్రయత్నములు).

prepay, v t. (రుసుము) ముందే చెల్లించు; తపాలా ఖర్చులు తపాలాబిళ్ళ అంటించుట మొ. వానిద్వారా ముందుగనే చెల్లించు. ~ABLE a., ~MENT n.

prepense, a. బుద్ధిపూర్వకము, ఉద్దేశపూర్వకము, chiefly in *malice ~*, అపకారము చేయవలెనను ఉద్దేశము, *of malice ~*, అపకారము చేయు ఉద్దేశముతో. ~LY² adv.

preponder|ate, v.i. అధికముగ తూగు, బరువు మించు; *~ate over*, సంఖ్య, పరిమాణము మొ. వానిలో మించు; గురుతరమైన నైతికపు లేదా బుద్ధిబలము కలిగియుండు; ముఖ్యాంశముగ నుండు, ప్రాబల్యము కలిగియుండు; (త్రాసును గూర్చి) ఒక వైపునకు మొగ్గు. ~ANCE n., ~ANT a., ~antLY² adv.

preposition, n. విభక్త్యర్థ సూచకముగా ఒక మాటకు సాధారణముగా ముందు చేర్చు పదము. ~AL a., ~alLY² adv.

prepositive, a. (gram.). (మాట, ప్రత్యయము మొ. వానిని గూర్చి) ముందు చేర్చదగిన, పూర్వపదముగా నుండదగిన.

prepositor. See PRAEPOSTOR.

prepossess, v.t. (వ్యక్తికి ఊహ, భావము మొ. వి) మనస్సున కెక్కునట్లు చేయు, ఉత్తేజపరచు; (అభిప్రాయము మొ.వి వ్యక్తిని) పూర్తిగా వశముచేసికొను; సాధారణముగా అనుకూలముగ ముందే అభిప్రాయమేర్పరచు. ~ING² a., ~ingLY² adv., ~ingNESS, prepossessION, nn.

preposterous, a. ప్రకృతికి, తర్కమునకు, లోకజ్ఞానమునకు విరుద్ధమైన; అస్వాభావికమైన; వికృత స్వభావముగల, అవివేకమైన; అసంగతమైన. ~LY² adv., ~NESS n.

prepot|ent, a. అత్యంత శక్తిమంతమైన; ఇతరుల కంటె ఎక్కువ శక్తిగల; (biol.) సంతానోత్పత్తికి అనుకూలతను లేదా వంశానుగత లక్షణములను సంక్రమింపజేయు శక్తిని బలవత్తరముగా కలిగియుండు. ~ENCE, ~ENCY, nn.

‖ **pre-preference,** a. (వాటాలు, స్వామ్యాధికారము మొ.వానిని గూర్చి) సామాన్యమైన పెట్టుబడులమీద కంటె ముందు లాభమును పంచవలసిన వాటాలముందు గణింపబడవలసినట్టి.

prepuce, n. శిశ్నాగ్ర చర్మము. preputIAL a.

Pre-Raphaelite, n. Raphael అను చిత్రకారుని కాలమునకు ముందు వ్యాప్తిలోనున్న శైలిలో చిత్రరచన చేయు లక్ష్యముగల చిత్రకారుడు; ~ *Brotherhood* (abbr. *P.R.B.*), England దేశమునందలి Holman Hunt, Millais, D.G. Rossetti మొ. చిత్రకారుల వర్గము. pre-Raphael a., Pre-Raphael(it)ISM n.

prerequisite, a. & n. ముందు షరతుగా ముందుగానే కావలసియున్న, పూర్వాకాంక్షితమైన (విషయము).

prerogative, n. & a. 1. (Also *royal* ~) సిద్ధాంతరీత్యా నిర్నిబంధమైనట్టి రాజు యొక్క ప్రత్యేకాధికారము; విశేషాధికారము, ప్రత్యేకమైన హక్కు; సహజమైన లేదా దైవదత్తమైన వీలు, ప్రత్యేకాధికారము లేదా ప్రజ్ఞ; ‖ (pedantic) మొదటి వోటు వేసి దానిద్వారా తరువాత వోటు వేయువారికై ప్రభావముచూపుటకు వీలిచ్చు హక్కు; (hist.) ~ *court,* archbishop అధ్యక్షతలో వీలునామాల ధ్రువీకరణ మొ. వానిపై తీర్పునిచ్చు న్యాయస్థానము. 2. adj. ప్రత్యేకాధికారము కలిగినట్టి, ప్రత్యేకాధికారమువల్ల అనుభవించునట్టి. (Rom. hist) మొదట వోటువేయు వంశ్యుకలిగినట్టి.

presage¹, n. శకునము; భవిష్యత్సూచన; రాబోవు ఆపదకు సూచన, దుర్నిమిత్తము. presageFUL a.

presage², v.t. భావిని సూచించు, రాబోవు దానిని ఊహించు, సహజమార్గములద్వారా (రానున్న ఘటన మొ. వానిని గూర్చి) హెచ్చరికచేయు; (వ్యక్తినిగూర్చి) భవిష్యత్తును చెప్పు, (also) జరుగబోవుదానిని గూర్చి ముందుగా సూచనగా తెలియు.

presby|opia, n. వృద్ధాప్యమువల్ల ఏర్పడు దూరదృష్టి దోషము. ~opIC a.

presbyter. n. (In early Church) స్థానిక church వ్యవహారములను నిర్వహించు వివిధాధికారులలో ఒకడు; (in Episcopal church) రెండవ శ్రేణికి చెందిన మతాచార్యుడు; (in Presbyterian church) పెద్ద. presbyterAL, presbyterIAL, aa., presbyterATE¹, ~SHIP, nn.

Presbyterian, a. & n. 1. ~ *Church,* మతాధికారులతోసహా అందరు సమానమైన హోదాగల పెద్దలు నిర్వహించు church; *United* ~ *Church,* 1847 లో నెలకొల్పబడి, 1929 లో Church of Scotland లో కలిసిపోయిన church. 2. n. ~ పాలనవిధానము నవలంబించు వ్యక్తి, ఆ Church సభ్యుడు. ~ISM n., ~IZE(3) v.t.

presbytery, n. క్రైస్తవాలయములో పూజావేదికపై తూర్పుదిక్కున ఒక భాగము, దైవపీఠముండు స్థలము; presbyters యొక్క వర్గము, వారి అధీనమునందుండు మండలము; (R.C. Ch.) మతాచార్యుని నివాసగృహము.

prescient, a. జరుగబోవునది ముందుగనే తెలిసినట్టి, ముందుచూపుగల. presciENCE n., ~LY² adv.

prescind, v.t. & i. (పూర్తిగా నున్నదాని నుండి ఒక భాగమును) ముఖ్యముగా అకాలమున లేదా హఠాత్తుగా కోసివేయు; ~ *from,* గమనించకుండ విడిచివేయు.

prescribe, v.t. & i. అధికారపూర్వకముగా శాసించు, లేదా విధించు; (med.) (మందు మొ. వానిని) వాడవలసినదని సలహానిచ్చు; రోగికి, రోగమునకు, మందును నిర్దేశించు, (also fig.) విధించు అధికారము లేదా హక్కును పట్టుదలతో ఉపయోగించు.

prescript, n. శాసనము, చట్టము, ఆజ్ఞ.

prescription, n. అధికారపూర్వకముగ విధించుట; (సాధారణముగ లిఖితపూర్వకముగ) వైద్యుడు మందు పేరు వాడవలసిన పద్ధతి మొ. వి గూర్చి చేయు సూచన; (law) (*positive*) ~, చిరకాలమునుండి గాని శాసనము నిర్దేశించిన గడువు వరకు గాని ఒక వస్తువును అధీనమునందుంచుకొనుట లేదాఅనుభవించుట, అందుకు అధికారము; *negative* ~, వ్యాజ్యము వేయుటకు లేదా స్వామ్యాధికారము నిరూపించుకొనుటకు ఇచ్చు గడువు; (fig.) ప్రామాణికమని ఎంచబడు ప్రాచీన సంప్రదాయము, చిరకాలానుభవమువలన కలుగు స్వామ్యాధికారము.

prescriptive, a. అధికారపూర్వకముగా విధించునట్టి; అట్టి అధికారముపై ఆధారపడినట్టి; సంప్రదాయవిహితమైనట్టి. ~LY² adv.

preselective, a. (Of motor-car gears) ముందుగనే ఎన్నికచేసి అమర్చుటకు వీలైనట్టి.

presence, n. సమక్షము, ఉనికి, హాజరు; REAL² ~, నివేదితమైన రొట్టెలోను, మధువులోను క్రీస్తు మాంసము, రక్తము నిజముగ నున్నవను విశ్వాసము; వ్యక్తి ఉన్న చోటు; ‖ *the* ~, ఉన్నతపదవికి చెందిన వ్యక్తి ముఖ్యముగ రాజు సన్నిధానములో లాంఛనప్రాయముగ సేవచేయుటకు హాజరై యుండుట; భంగిమ, వైఖరి; ~ *of mind,* హఠాత్తుగా విపత్కర పరిస్థితు లేర్పడినప్పుడు చిత్తస్థైర్యమును, ఆత్మనిగ్రహమును కలిగియుండుట; ~*-chamber,* ఉన్నతస్థాయి వ్యక్తి అతిథులు మొ. వారిని కలిసికొను గది.

present¹, a. నిర్దిష్ట స్థలమున హాజరైయుండు; ప్రస్తుతము వ్యవహరింపబడుచున్న, చర్చింపబడుచున్న మొ.; ~ *to the mind, the imagination,* మానసికముగ అనుభవింపబడిన, ఊహకు స్ఫురించిన; ‖ (arch.) అందుబాటులో నున్న, సహాయముతో సంసిద్ధముగానున్న; ఉనికిగల, సంభవించుచున్న, అట్లున్న, ఇప్పుడు; *the* ~ *worth,* ప్రస్తుతపు విలువ; (gram.) ~ *tense,* వర్తమానకాలము.

present², n. వర్తమాన సమయము, జరుగుచున్న కాలము; *at* ~, ప్రస్తుతము, ఇప్పుడు; *for the* ~, ప్రస్తుతమునకు, ఇప్పటికి; = ~*tense,* వర్తమానకాలము; (*know all men etc.*) *by these* ~*s,* ఈ అధికారపత్రము ద్వారా (now legal or joc.).

present³, n. కానుక; *make a* ~ *of* (వస్తువును వ్యక్తికి) కానుకగా ఇచ్చు.

present[4], v.t. & i. & n. 1. (ఒక వ్యక్తిని మరియొకనికి) పరిచయము చేయు; ఆస్థానములో రాజునకు (వ్యక్తిని) పరిచయము చేయు; ~ one*self*, హాజరగు, ముఖ్యముగా పరీక్ష మొ. వానిలో అభ్యర్థిగా. 2. (సూత్రధారుని గూర్చి) (నటుని) నాటకములో పాల్గొనునట్లు చేయు, (నాటకమును) ప్రదర్శించు. 3. మతాధికారి (మాన్యము ననుభవించుట కర్హుడని) bishop తో సిఫారసు చేయు. 4. (వస్తువును వ్యక్తికి మొ.) ప్రదర్శించు; (గుణము, లక్షణము మొ.వి) చూపు. 5. (mil.). గురిచూచుటకు వీలుగా తుపాకిని పట్టుకొనియుండు; (also ~ *arms*) సలాము చేయునప్పుడు గౌరవ సూచకమైన భంగిమలో తుపాకి మొ. వానిని పట్టుకొను. 6. (ఊహ మొ. వానిని గూర్చి) సూచించు, తోచు. 7. (law). (ఫిర్యాదు, నేరము మొ. వానిని అధికారి దృష్టికి లాంఛనప్రాయముగా తెచ్చు. 8. గురిపెట్టు, గురిచూచుటకు వీలుగా ఆయుధమును పట్టుకొనియుండు (also abs. ~ *!*, ఆయుధమును గౌరవ సూచక భంగిమలో పట్టుకొనుమని ఆజ్ఞ). 9. (వస్తువును వ్యక్తికి) కానుకగా అర్పించు, ఇచ్చు; (అభివాదనములు, వందనములు) సమర్పించు; అంగీకారము మొ. వాని కొరకై (వ్యక్తి మొ. వారికి bill మొ.వి) అందించు, వ్యక్తికి వస్తువునిచ్చు. 10. n. ముఖ్యముగా తుపాకిని గురిపెట్టుట, గురి పెట్టినప్పుడు తుపాకి స్థానము, సైనికుల వందన సమర్పణలో తుపాకిని పట్టుకొను భంగిమ.

present|able, a. చూచుటకు చక్కగానున్న, పరిచయము చేయుటకు లేదా నలుగురి నడుమకు వెళ్ళుటకు తగినట్లున్న; కానుకగా మొ. ఇచ్చుటకు తగియున్న. ~aBILITY n., ~abLY[2] adv.

presentation, n. సమర్పణము, బహూకరించుట; ఉచితముగా ఇచ్చిన పుస్తకము మొ. వాని ప్రతి, ముఖ్యముగా ఆస్థానములో లాంఛనప్రాయముగా చేయు పరిచయము; (philos.) క్షణకాలపు ప్రభావములో ఒక వస్తువునుగూర్చి తెలిసికొనుటలో చైతన్యములో కలుగు సమస్త పరిణామము, సాక్షాత్కారము. ~AL a.

presentation|ism, n. (philos.). సాక్షాత్కార వాదము. ~(al)IST, nn.

presentative, a. (మాన్యమునుగూర్చి) ఎవరికియవలెనో నిర్ణయించు అధికారము పోషకునకున్నట్టి: మనస్సునకు భావమును స్ఫురింపజేసెడి; (philos.) ప్రత్యక్షాత్మకమైన.

presentee, n. మాన్యము పొందదగిన క్రైస్తవ మతాచార్యుడు; ఉద్యోగమునకు సిఫారసు చేయబడిన వ్యక్తి; ఆస్థానములో పరిచయము చేయబడిన వ్యక్తి: బహుమతి పొందినవాడు.

presentient, a. (జరుగబోవు సంఘటనను గూర్చి) ముందుగనే సూచన తెలిసినట్టి.

presentiment, n. (జరుగబోవు ఘటన, ముఖ్యముగా కీడునుగురించి) అస్పష్టమైన ఊహ, శంక.

presentive, a. (మాటనుగూర్చి) మనస్సునకు సూటిగా ఒక వస్తువును లేదా ఊహను ప్రదర్శించునట్టి (opp. to *symbolic*).

presently, adv. త్వరలో, కొద్ది సేపటిలో; (chiefly Sc.) వర్తమాన సమయమున, ఇప్పుడు.

presentment, n. (Law) తమకు తెలిసిన యథార్థమును గూర్చి పంచాయతీదారులు ప్రమాణపూర్వకముగా చేయు ప్రకటన; bishop గాని, archdeacon గాని తమ ప్రాంతమునకు విచ్చేసినప్పుడు అచ్చటి మతాధికారులు నేరమునుగూర్చి అధికారికముగా చేయు ఫిర్యాదు; నాటక ప్రదర్శనము; చిత్రణము, రూపచిత్రణము; కథనము, వర్ణన; మనస్సునకు ప్రత్యక్షముచేయు కార్యము, విధము.

preservation, n. హానినుండి లేదా వినాశము నుండి రక్షించుట, రక్షింపబడుట; భద్రతతో గాని, భద్రతలేకుండగాని నిలువయుంచుట.

preservat|ive, a. & n. చెడిపోకుండ ఉంచగల (మందు, ప్రక్రియ మొ.) త్వరగా చెడిపోవు ఆహారపదార్థములను పాడుగాకుండ భద్రపరచుటకు వాడు రసాయనిక పదార్థము. ~IZE(5) v.t.

preserve[1], n. మురబ్బ; వన్యమృగ రక్షణ ప్రాంతము (often fig.); చేపలకొరకైన జలాశయము; (pl.) దుమ్ము మొ. వాని నుండి రక్షణకు వాడు సులోచనములు.

preserv|e[2], v.t. (అపాయము మొ. వాని నుండి) భద్రముగనుంచు; (పేరు, స్మృతి మొ. వి) నిలిపియుంచు; (వస్తువుల స్థితిగతులు) యథాస్థితిలోఉంచు; (గుణము, స్థితి) నిలిపియుంచు; కుళ్ళిపోకుండ, లేదా పులియకుండ (పండ్లు, మాంసము మొ. వానిని) చక్కెరతో ఉడకబెట్టి, ఉప్పులో ఊరవేసి నిలువయుంచు; రసాయనిక ప్రక్రియ మొ. వానిద్వారా చెడిపోకుండ నిలువు. (పండ్లు తువ్వలు, వేట స్థలము, నది మొ. ఇతరులు అంటకుండ) స్వోపయోగమునకు కాపాడుకొను; *well ~ed*, (వృద్ధులనుగూర్చి) వార్ధక్య లక్షణములు కనిపించని ~ABLE a., ~ER[1] n.

preside, v.i. సమాజము లేదా వ్యాపారసంస్థ యొక్క సభకు అధ్యక్షతవహించు, భోజనపు బల్లదగ్గర ముఖ్యస్థానమున కూర్చొను; అధీనములో ఉంచుకొను, నిరాఘాటముగ పలుబడి సాగించు, (often fig.); ~ *at the organ, piano*, etc., piano వాద్యమును వాయించు.

presidency, n. అధ్యక్షపదవి, ఆ పదవీకాలము; అధ్యక్షుని పాలనలోనున్న మండలము, ముఖ్యముగా (పూర్వము) E India Company అధీనములో భూభాగపు విభాగము (*Bengal, Madras, Bombay, P~*).

president, n. తాత్కాలికమైన లేదా శాశ్వతమైన సంస్థ సమావేశములను, కార్యకలాపములను పర్యవేక్షించు అధ్యక్షుడు; కొన్ని కళాశాలలకు, U.S. విశ్వవిద్యాలయములకు ప్రధానాధికారి; సాహిత్య, విజ్ఞాన శాస్త్ర సంబంధమైన సంస్థల సమావేశములకు అధ్యక్షతవహించు వ్యక్తి; *bank లేదా company వ్యవహారములకు అధ్యక్షత పూనిన వ్యక్తి; సలహాదారుల సంఘము మొ. వాని అధ్యక్షుడు; *Lord P~ of the Council*, Privy Council సమావేశములకు అధ్యక్షత వహించునట్టి మంత్రిమండలి సభ్యుడు; అమెరికా లోను, వేరు ఆధునిక ప్రజాస్వామ్య దేశముల లోను ఎన్నుకొనబడిన రాష్ట్రపతి; (hist.) రాష్ట్రము, వలసరాజ్యము మొ. వాని పాలకుడు. presidentiAL a., presidentialLY[2] adv., ~SHIP n.

presidentess, n. అధ్యక్షపదవిలోనున్న స్త్రీ; అధ్యక్షుని భార్య.

presidiary, a. దుర్గ రక్షకసైన్యమునకు సంబంధించిన, అట్టి సైన్యముగల, అట్టి సైన్యముగా వర్తించెడి.

presidio, n. (pl. ~*s*). (Spain లోను, Sp. America లోను) కోట, దుర్గ రక్షకసైన్యము వసించు పట్టణము. [Sp.]

presidium, n. Communist వ్యవస్థలోని అనేక సంస్థలలో స్థాయీ సంఘము. [L]

press[1], n. 1. సమ్మర్దము; (జనులు మొ.వాని) గుంపు; సంకుల సమరము; వ్యవహారముల ఒత్తిడి, తొందర. 2. ఒత్తుట, నొక్కుట. 3.

(naut.). ~ *of sail, canvas,* గాలి తీవ్రత మొ. వి వీలిచ్చినంతగా తెరచాప వంపు. **4.** కుదించుట, చదునుచేయుట, రూపేర్పరచుట లేదా రసము మొ. వి పిండుట కొరకు వాడు యంత్రముల రకములు. **5.** (Also *printing-~*), ముద్రణయంత్రము, ముద్రాశాల; గ్రంథప్రచురణసంస్థ, esp. *University P~*; ముద్రణకళ, అచ్చుపని; *in the ~,* అచ్చులో నున్నది; *send, go, come, to (the) ~,* ముద్రింపబడనున్న; *correct the ~,* అచ్చు తప్పులను దిద్దు; *freedom of the ~,* ప్రచురణ స్వాతంత్ర్యము; స్థూలముగా వార్తా పత్రికలు, (as *have a good ~,* పత్రికలు అనుకూలముగా ప్రకటించినవి) *the* GUTTER ~, చౌకబారు అభిరుచులకు తృప్తికలిగించు ప్రచురణ, YELLOW ~, అలజడి కలిగించు వార్తలను, ఆవేశము తెచ్చు గొట్టు వ్రాతలను ప్రకటించు పత్రికలు; ~ *campaign* or *stunt,* రాజకీయమైన, తదితరమైన లక్ష్యములను వార్తాపత్రికలలో లేఖలద్వారా, వ్యాసములద్వారా సాధించుటకు చేయు కృషి; వార్తాపత్రిక పేరులో భాగము, ఉదా: *Aberdeen P~ and Journal.* **6.** ముఖ్యముగా గోడలో లోపల బట్టలు, పుస్తకములు మొ. వాని నుంచుకొనుటకమర్చినట్టి, సాధారణముగా అరలుగలిగినట్టి, అలమర. **7.** ~ *agent,* ప్రకటనలు చేయుటకు, ముఖ్యముగా వార్తాపత్రికలలో ప్రచారము నకు నాటకశాల, నటుడు మొ. వారు నియమించిన వ్యక్తి; *~-box,* cricket match మొ. వాని దగ్గర పత్రికా విలేఖరికి కేటాయించిన ప్రత్యేక స్థానము; *~conference,* ఏదైన విషయము ప్రకటించుటకు గాని, ప్రశ్నలకు సమాధానము లిచ్చుటకుగాని ఒక వ్యక్తి పత్రికావిలేఖరులతో జరుపు గోష్ఠి; ‖ ~ CUTTING, వార్తాపత్రికనుండి కత్తిరించినట్టి వార్త మొ. వి అచ్చైన తునక; *~-gallery,* పత్రికా విలేఖరులకు కేటాయించిన ఆసనములు మెట్లుగా అమర్చిన చోటు, esp. in House of Commons; *~-man,* పత్రికా రచయిత, ముద్రణయంత్రము నడుపువాడు; *~mark,* గ్రంథాలయములో దాని స్థానమును సూచించుటకు పుస్తకములో వేసిన గుర్తు, అంకె (now usu. *shelf-mark*).

press[2], v.t. & i. **1.** నిలకడగా బలముతో నొక్కు; ~ *the button,* విద్యుద్యంత్రమును పనిచేయునట్లు చేయు, (fig.) ఉపక్రమించు, సాధించు సంకల్పముతో మొదలుపెట్టు; *~-button warfare,* మీట నొక్కుటద్వారా ఖండాంతర వేధులను పంపి సాగించు యుద్ధము; అనురాగ సూచకముగా (వ్యక్తిని) నొక్కు; ఒత్తుటద్వారా (వస్తువును మీదికి, క్రిందికి మొ.) కదుపు. **2.** బలప్రయోగముచేయు; బరువుతో లేదా శక్తితో తాకు. **3.** (రసము మొ. వి) పిండు; (వస్తువును) చదునుచేయుటకు గాని, రూపేర్పరచుటకు గాని, నునుపు చేయుటకు గాని, లేదా దానినుండి రసము మొ.వి తీయుటకు గాని ఒత్తు, పిండు. **4.** (శత్రువు, దాడి చేయుచున్న సైన్యము మొ. వానిని గూర్చి) ఒత్తిడితెచ్చు, (మనోభావములను, మనస్సును; ఉత్సాహమును) అణచివేయు, క్రుంగదీయు; (pass.) *am ~ed for,* బొత్తిగా చాలనంతగా కలిగియున్నాను, as *am ~ed for time,* ఏ మాత్రము తీరికలేకుండ ఉన్నాను. **5.** గాఢముగా మానసికమైన లేదా నైతికమైన ప్రభావము చూపు, ముఖ్యముగా మనస్సును వ్యక్తిని క్రుంగదీయు. **6.** త్వరపెట్టు, వెంటనే చేయుమని ఒత్తిడిచేయు. **7.** అర్థించు, ప్రాధేయపడు. **8.** (పదములు, రూపకాలంకార ప్రయోగము) యొక్క వివరణమును కచ్చితముగ చేయవలెనని పట్టుబట్టు. **9.** (వ్యక్తి కార్యాచరణ మార్గము, అభిప్రాయము స్వీకరించునట్లు) నొక్కి చెప్పు; బలవంతపెట్టు (కానుక మొ. వి) స్వీకరించునట్లు. **10.** గుమిగూడు; త్వరపడు, ముందునకు చొచ్చుకొనిపోవు.

press[3], v.t., & n. (hist., exc. fig.). (వ్యక్తిని) సైన్యములోగాని, నావికవృత్తిలో గాని చేరునట్లు నిర్బంధించు (also fig.); (గుర్రములు, నావలు మొ. వానిని) రాజసేవ కొరకుగాని, ప్రజల ఉపయోగముకొరకు గాని స్వాధీనపరచుకొను; (n. hist.) నావిక వృత్తిలోకాని, సకృత్తుగా సేవలోగాని నిర్బంధముగా చేర్చుకొనుట; *~-gang,* వ్యక్తులను నావికులుగనో, సైనికులుగనో చేరునట్లు ఒత్తిడిచేయుటకు నియోగింపబడిన వ్యక్తుల సమూహము.

pressing, a. కృదర్థములలో; ముఖ్యముగా జరూరైన, as *~ing need,* వెంటనే తీరవలసిన అవసరము; బలవంతముతోకూడిన, పట్టుదలతోకూడిన. ~LY[2] adv.

pressure, n. **1.** అవిచ్ఛిన్నమైన ఒత్తిడి, క్షేపము; ఒక ఏకాంకముమీది ఒత్తిడి పరిమాణము. **2.** *Atmospheric ~,* వాతావరణ క్షేపము; *high, low, ~,* స్థానిక వాతావరణ స్థితి; *blood-~,* రోగనిదానముకొరకు కొలువబడు రక్తనాళముల బిగువులోని వైవిధ్యము. **3.** క్లేశము, ఉత్పీడనము; చిక్కు, ఇబ్బంది, as *financial ~,* డబ్బునకు ఇబ్బంది. **4.** మిక్కిలి తొందర; బలాత్కారము, ఒత్తిడితో లొంగదీయుట. **5.** *High ~,* (orig.) వాతావరణ క్షేపముకంటె అధికముగనున్న; ~ (now indefinite), *low ~*), (fig.) చురుకుగా సాగుచున్న పని, అతివేగము మొ.; *~-cooker,* ఎక్కువ ఆవిరి ఒత్తిడివలన వంటచేయు సాధనము; *~-cooking,* అట్లు వండుట; ~ *group,* తమ సొంత ప్రయోజనముకొరకు ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చుచున్న వర్గము. **pressurIZE** v.t. (esp. in p.p.) విమానము మొ. వాని లోపలి వాయుక్షేపమును నియంత్రింపజాలునట్లు నిర్మించు.

Prester John, n. మధ్యయుగములో Abyssinia లేదా మరియొక ప్రాచ్యదేశము నందు రాజుగను, క్రైస్తవ మతగురువుగను ఉండెనని భావింపబడు వ్యక్తి.

prestidigitator, n. గారడివాడు, కనుకట్టు విద్యచేయువాడు. **prestidigitATION** n.

prestige, n. వెనుక సాధించిన పనులు, వ్యక్తులతో సంబంధములు మొ. వాని వలన లభించెడి పలుకుబడి, ప్రఖ్యాతి.

prestissimo, a., adv., & n. (mus.). బహు ద్రుతగతితో (కూడిన కృతి). [It.]

presto[1], a., adv., & n. (mus.). ద్రుతగతితో (కూడిన కృతి). [It.]

presto[2], adv. & a. (కనుకట్టు విద్య చూపు వాని ఆజ్ఞాసూచక పదములో) త్వరగా; (adj.) శీఘ్రమైన, గారడి చేయుచున్నట్టి.

presum|e, v.t. & i. (ఒక పనిచేయ) స్వాతంత్ర్యము వహించు, చొరవచేయు, అనుకొను, అట్లని అంగీకరించు; ~ABLE a., ~abLY[2] advv.; *~e (up)on,* (వ్యక్తి మంచితనము, అతనితో తనకుగల పరిచయము మొ. వానిని) స్వప్రయోజనము నకు వాడుకొను, దుర్వినియోగముచేయు. ~ingLY[2] adv.

presumption, n. పొగరు, ఆత్మవిశ్వాసము; అంగీకారము, అంగీకృత విషయము; ఊహించుటకు ఆధారము; (law) ~ *of fact,* తెలిసిన సంగతులనుబట్టి వాస్తవమునూహించుట; ~ *of law,* (1) ఒక అంశము అసత్యమని నిరూపింపబడువరకు సత్యమని భావించుట,

(2) ధర్మశాస్త్రము స్థాపించిన ఊహ కొన్ని పరిస్థితులకు సర్వత్ర అన్వయించుట.

presumptive, a. ఊహించుట కాస్కారమిచ్చునట్టి, as ~ *evidence,* ఊహించుట కాస్కారమిచ్చు సాక్ష్యము; *heir* ~, తన కంటె దగ్గర వారసుడు పుట్టినచో తన వారసత్వపు హక్కును కోల్పోయెడి వారసుడు, (cf. APPARENT).

presumptuous, a. మితిమీరిన ఆత్మవిశ్వాసము గల, దురహంకారముతో కూడిన, దుస్సాహసముగల. ~LY² adv., ~NESS n.

presuppose, v.t. ముందుగా భావించు; అంతర్గతమైఉండు, ముందు సూచించు, as *effects* ~ *causes,* కార్యములలోనే కారణము అంతర్గతమై యుండును.

presupposition, n. ముందు భావించుట; వాదము మొ. వానికి ఆధారముగా ముందుగా గ్రహించిన అంశము, అనుమానము.

pretence, n. (యోగ్యత మొ. వి కలవని) అధికారము చాటుట; ఆడంబరము, ప్రదర్శనము; నెపము, వ్యాజము; నటించుట, లేనిది ఉన్నట్లు నమ్మకము పుట్టునట్లుచేయుట.

pretend, v.t. & i. నటించు, కపటవేషము వేయు; ఆటలో నమ్మిక పుట్టించుటకు నటించు; వంచనతో లేనిది ఉన్నట్లు చాటు; తప్పుగా ఆరోపించు; (చేయుటకు) సాహసించు, అపేక్షించు; ఊహించు; (హక్కు, బిరుదు మొ. వి) తనకు చెందవలెనని చాటు; ~ *to* (arch.), (వ్యక్తిని) వివాహమాడగోరు; ~ *to,* (గుణము మొ. వి) తనకు ఉన్నవని చెప్పుకొను. ~edLY² adv.

pretender, n. (బిరుదు మొ. వానికి) నిరాధారముగ హక్కు కలదని వాదించువాడు; *Old, Young, P*~, British సింహాసనముపై తమకు హక్కు కలదని వాదించిన James II కుమారుడును, మనుమడును.

pretension, n. (వస్తువు మొ. వానికి) హక్కు కలదని గట్టిగా ప్రకటించుట; సమర్థనీయమైన హక్కు; మిథ్యా ప్రాముఖ్యారోపణము.

pretentious, a. (వ్యక్తి, పుస్తకము, ఉపన్యాసము మొ. వానినిగూర్చి) గొప్ప యోగ్యత లేదా ప్రాముఖ్యము కలదని చాటుకొను; డాంబికమైన.

preter-, pref. = L *praeter,* ఆవల, పరిధికి వెలుపల, అంతకంటె అధికమైన, as ~-*human,* మానవాతీతమైన; ~*natural,* సామాన్య ప్రకృతిగతి కతీతమైన, (also) అలౌకికమైన, ~*naturally,* adv.; ~-*naturalism,* ప్రకృత్యతీత సిద్ధాంతము, వ్యవస్థ; ~*sensual,* అతీంద్రియము.

preterite, -it, a. & n. (Gram.) ~ (*tense*), పూర్ణభూతము; ~-*present* (*tense*), పూర్వము భూతకాలార్థములో వాడబడుచుండి, ఇప్పుడు వర్తమానకాలార్థములో వాడబడుచున్నది, (e.g. *can, may, shall*); (joc.) కడచిన, గతించిన. ~NESS n.

preterition, n. విడిచివేయుట, ఉపేక్ష; (theol.) మోక్షార్హులుగా ఎన్నికచేయని వారిని గమనించక వదలివేయుట.

preter|mit, v.t. (వాస్తవము మొ. వానిని) చెప్పక వదలివేయు; చేయక విడుచు, ఉపేక్షించు; (ఆచారము, అవిచ్ఛిన్నముగ సాగు పని) కొంతకాలముపాటు విడిచివేయు; (improp.) విడిచిపెట్టు. ~missION n.

pretext¹, n. మిష, నెపము, సాకు; తన లక్ష్యమని వంకపెట్టుట.

pretext², v.t. సాకుగాచెప్పు.

pretone, n. ఊనికగల గుణితాక్షరమునకు ముందుండు గుణితాక్షరము, స్వరము.

pretor etc. See PRAETOR etc.

prettify, v.t. సొంపుగూర్చు, మిక్కిలి అందముతో నున్నట్లు వర్ణించు.

prettily, adv. కంటికి, చెవికి, సౌందర్య భావనకు ఇంపుగా నుండునట్లు; (nursery) *eat, ask, behave,* ~ (ఆమోదించిన తీరులో ప్రవర్తించు).

prettiness, n. లాలిత్యముతో కూడిన చక్కదనము; అందమైన వస్తువు, ఆభరణము మొ. వి; సాహిత్యము లేదా చిత్రకళయొక్క కృతకమైన లేదా పేలవమైన అందము. prettyISM n.

pretty, a., adv., & n. 1. (స్త్రీ లేదా శిశువును గూర్చి) అందమైన, నాజూకైన, కంటికి, చెవికి, లేదా సౌందర్యభావనకు ఆకర్షణీయమైన; ఉత్తమమైన, శ్రేష్ఠమైన; ‖ (arch.) లావైన, as *a* ~ *fellow,* ఒత్తరి మనుష్యుడు; ‖ (arch.) లెక్కకుగాని, వ్యాప్తిలో గాని చెప్పుకోదగినంతటి; (ellipt.) *my* ~, నా ముద్దుబిడ్డ. 2. adv. చక్కగా, తగుమాత్రముగా; *sitting* ~ (colloq.), కడుపులో చల్ల కదలకుండ, నిశ్చింతగా. 3. n. ‖ మధువు త్రాగు గ్లాసులో నరదగల భాగము; (golf) చదునుచేసిన భూభాగము, (colloq.). 4. ~-~, అందముగ నుండుటకు అమితముగ కృషిచేయు, అందముకొరకు మితిమీరి యత్నించు; (n. pl.) ~-*pretties,* ఆభరణములు, అలంకరణసామగ్రి. ~ISH¹ a.

pretzel, b-, n. ముఖ్యముగా German దేశస్థులు beer త్రాగునపుడు నంజుడుగా తినునట్టి ఉప్పు చేర్చినట్టి ముడిని పోలిన ఆకారము గల biscuit. [G]

preux chevalier, n. పరాక్రమశాలియైన వీరుడు. [F]

prevail, v.i. ఆధిక్యము గడించు, విజయము సాధించు; ~*(up)on,* ఒప్పించు; సహజము లేదా ప్రధానమైయుండు, ప్రాబల్యముతో నుండు; సాధారణ ప్రవృత్తి లేదా అనుభవములో ఉండు, సంభవించు, వాడుకలోనుండు. ~ingLY², prevalentLY² advv., prevalENCE n., prevalENT a.

prevaric|ate, v.i. సందిగ్ధముగ మాట్లాడు, వర్తించు; రెండర్థములు వచ్చునట్లు మాట్లాడు; డొంకతిరుగుడుగా చెప్పు. ~ATION, ~atOR, nn.

prevenient, a. ఇంతకుపూర్వపు, కడచిన; నివారణోద్దేశముతో కూడిన; (theol.) ~ *grace,* పశ్చాత్తాపమునకు పూర్వము హృదయమును దైవోన్ముఖము చేయుటకు చూపు అనుగ్రహము.

prevent, v.t. అడ్డుపెట్టు, ఆపు; ‖ (arch.) అడుగబోవు కోరిక, వేయబోవు ప్రశ్న మొ. వి వ్యక్తముచేయకముందే గ్రహించి వ్యవహరించు; (theol.) *God* ~*s us with His grace,* దైవము తన అనుగ్రహముతో మనకు దారిచూపును. ~ABLE, ~IBLE, aa., preventION n.

preventer, n. కృదర్థములలో, also; (naut.) మరియొకదానికి జతగా చేర్చు పగ్గము, గొలుసు, గొళ్ళెము మొ. వి.

preventive, a. & n. 1. నిరోధించుట కుపయోగపడు, esp. (med.) రోగము రాకుండ చేయునట్టి; ‖ ~ *detention,* మరల మరల నేరముచేయు వ్యక్తిని నిరోధించుటకు 5 ఏండ్లకు తక్కువకాకుండ, 14 ఏండ్లకు మించకుండ నిర్బంధించుట; ‖ *P*~ (Coastguard) *Service,* సముద్రతీర రక్షకదళపు కొలువు. 2. n. నిరోధక సాధనము, ఔషధము మొ. వి. preventATIVE a. & n., ~LY² adv.

preview, n., & v.t. ప్రజలకు విడుదలచేయుటకు ముందు చలనచిత్రము, నాటకము,

పుస్తకము మొ. వానిని చూచుట లేదా పరిశీలించుట; (v.i.) ప్రజలకు ప్రదర్శించుటకు ముందే చూచు.

previous, a. & adv. 1. కాలమునందుగాని, వరుసలోగాని ఒకదానికంటె ముందరి, పూర్వపు; అంతకుముందు; తొందరపాటుతో చేసిన లేదా వ్యవహరించుచున్న. ~NESS n.; (Parl.) ~ *question*, ప్రధాన ప్రతిపాదనను వోటుకు పెట్టవలెనా, లేదా అను విషయము తేల్చెడి ఉపప్రతిపాదన; ‖*P*~ *Examination*, = LITTLE-go, B.A. degree కొరకు Cambridge విశ్వవిద్యాలయము జరుపు మొదటి పరీక్ష. 2. adv. ~ *to*, ముందుగా, as *had called* ~ *to writing*, వ్రాయుటకు ముందు వచ్చి కలిసికొనెను. ~LY[2] adv.

previse, v.t. (జరుగబోవు ఘటన మొ. వి) ముందుగనే తెలిసికొను, మొదటనే జరుగబోవునది చెప్పు. **previsION** n., **provisionAL** a., **provisionalLY**[2] adv.

prey[1], n. ఆహారముకొరకు మరియొక జంతువుచే చంపబడు జంతువు (also fig.); *beast, bird, fish, of* ~, ఇతర జంతువులను చంపి తిను జంతువు, పక్షి, చేప; (bibl.) పోటీ మొ. వానినుండి భద్రముగా తీసికొని రాగలిగినది; (శత్రువు, వ్యాధి,భీతి మొ. వానికి) గురియైన వ్యక్తి, వస్తువు.

prey[2], v.i. ~ *upon*, ఆహారముగా (జంతువు మొ. వానిని) వెదకు, పట్టుకొను, (మనుష్యులను) దోచుకొను; (రోగము, భావోద్వేగము మొ. వానిని గూర్చి) కృశింపజేయునట్టి లేదా హాని కలిగించునట్టి.

priapism, n. విశృంఖలత, కాముక ప్రవృత్తి; (path.) శిశ్నము ఎప్పుడును నిగిడియుండుట.

price, n., & v.t. 1. వెల, ఖరీదు, ధర; ~ *current*, ~*-list*, వస్తువులయొక్క ప్రస్తుతపు ధరలపట్టిక;LONG[1] ~, చాల ఎక్కువ ధర;COST[1]~, వర్తకుడు కొన్నధర; *above, beyond, without*, ~, వెల ఇంతయని చెప్పుటకు సాధ్యముకానంతటి ప్రశస్తమైనది, అమూల్యము; *at a* ~, కొంత ఎక్కువ ధరకు; *set a* ~ *on* person's *head*, (ఒకనిని) పట్టియిచ్చినను, చంపినను బహుమతి ఇచ్చెదమని ప్రకటించు; (betting) ఏదైన లోపముగల వానికితక్కినవారితో సరితూగుట కిచ్చు అవకాశము; (fig.) ఒక వస్తువును పొందుటకు ఇచ్చితీరవలసినది, చేయక తప్పనిది, త్యాగముచేయవలసినది, as *must be done at any* ~, ఎంతఖరైనను ఏమి చేయవలసి వచ్చినను వెనుకాడక దీనిని సాధించవలెను; *peace at any price*, ఏ త్యాగము చేసియైన శాంతిని నిలబెట్టవలెను; *everyman has his price*, ఏదోఒక ప్రలోభము చూపి ప్రతివ్యక్తిని వశముచేసికొనవచ్చును; *would not have it, do it*, etc.; *at any* ~, ఏ షరతులమీదనైనను, ఏమి చెప్పినను ఇందుకు సమ్మతించను, ఈ పని చేయను మొ.; ‖*what* ~ *the Concert of Europe* etc., (sl.) గొప్పగా చాటుకొన్నది విఫలమైనప్పుడు అను వెక్కిరింపుమాట; ‖(arch.) ప్రాశస్త్యము, విలువ, as *a pearl of (great)* ~, గొప్ప విలువగల ముత్యము. 2. v.t. (అమ్మకమునకు పెట్టిన వస్తువు) ధర నిర్ణయించు, అడుగు; (fig.) విలువను అంచనావేయు; ~ one*self out of the market*, విపరీతమైన ధర తీసికొను.

priced, a. ధర నిర్ణయింపబడినట్టి, esp. in comb.; ~ *catalogue*, etc., ధరల పట్టిక.

priceless, a. అమూల్యము; (sl.) హాస్యాస్పదమైన, నమ్మరానంతటి అసంగతమైన. ~NESS n.

prick[1], n. పొడుచుట, గ్రుచ్చుట, రంధ్రము; (fig.) ~*s of conscience*, అంతఃకరణము బాధించుట, అనుతాపము; గ్రుచ్చుకొనుట వలన ఏర్పడిన మచ్చ; ‖ (arch.) ఎద్దులను తోలుటకు వాడు ముల్లుగర్ర, esp. (fig.) *kick against the* ~*s*, ప్రయోజనములేని ప్రతిఘటనతో తన్నుతాను హింసించుకొను; (vulg.) శిశ్నము; ~*-ears*, కొన్నిజాతుల కుక్కలు మొ. వాని నిక్కబొడుచుకొన్న చెవులు, మనుష్యునికి పెద్దవిగానున్న చెవులు, esp. of Roundheads; ~*-eared*, అట్టి చెవులుగల.

prick[2], v.t. & i. 1. కొంచెము గీరు, చిన్న రంధ్రముచేయు; ~ *a* or *the bladder* or *bubble*, ముఖ్యుడని పేరుపొందిన వ్యక్తి లేదా వస్తువు నిజమునకు వట్టి గుల్లయని నిరూపించు; (fig.) చురుకుపోటు కలిగించు, as *my conscience* ~*ed me*, నా అంతఃకరణము నన్ను మిక్కిలి బాధించినది. 2. తోయు. 3. (arch.). (గుర్రములు) ముల్లుతో పొడిచి, వేగముగా తోలు; (intr.) గుర్రపుస్వారి చేయుచు ముందునకు సాగిపోవు. 4. (పట్టికలో పేరు మొ. వి) గంటుపెట్టి గుర్తించు, ‖she-riff అను పౌరవ్యవహారాధికారిని ఆ విధముగ ఎన్నికచేయు; చుక్కలతో (నమూనా) గుర్తుపెట్టు. 5. ~ *in, out, off*, భూమిలో పొడిచిన చిన్న రంధ్రములలో (నారు మొ. వి) నాటు; ~ *up* one's *ears*, (కుక్కను గూర్చి) జాగరూకతతో నున్నప్పుడు చెవులు రిక్కించు, (fig., వ్యక్తినిగూర్చి) హఠాత్తుగా శ్రద్ధతో ఆలకించు.

pricker, n. కృదర్థములలో, ముఖ్యముగా; పొడుచునట్టి సాధనము, ఉదా. ఆరె, కదురు.

pricket, n. ‖ నిలువుకొమ్ములుగల రెండేండ్ల మగలేడి;‖ ~*'s sister*, రెండేండ్ల వయస్సులో నున్న ఆడు సీమదుప్పి; క్రొవ్వువత్తి గ్రుచ్చుటకు వాడు పదునైన ఇనుపకొయ్య.

prickle[1], n., & v.t. & i. 1. మొక్కయొక్క తోలుపై ఒలుచుటకు వీలైన చిన్న ముండ్ల నిర్మాణము; (pop.) చిన్నముల్లు; అడవిపంది మొ. వాని వెన్నుమీద వాడియైన ముల్లు. 2. vb. ముండ్లు గ్రుచ్చుకొన్నట్లుచేయు, అట్లు ఉండు. **prickliNG**[1] n., **prickliNG**[2] a.

‖ **prickle**[2], n. ప్రేముతో అల్లిన బుట్ట లేదా కొలబుట్ట రకములు.

prickly, a. రఠుణకై చిన్న ముండ్లుగల(ముఖ్యముగా మొక్కల, జంతువుల పేళ్ళలో); (fig., వ్యక్తినిగూర్చి) ఎల్లప్పుడు ఇతరులను నొప్పించు లేదా తాను నొచ్చుకొనునట్టి; జలదరించునట్టి; ~ *heat*, చెమటపొక్కులు; ~ *pear*, అత్తిపండు ఆకారములోనుండి తినదగిన ఒక పండు (కాయుచెట్టు). **prickliNESS** n.

pride, n., & v. refl. 1. గర్వము, క్రైస్తవ మతములో మోక్షప్రాప్తికి అర్హతను తొలగించు సప్తమహాపాతకములలో ఒకటి; పొగరుబోతు నడక లేదా ప్రవర్తన; ~ *of place*, ఉన్నతస్థానము, అట్టి స్థానములో నున్నాననను అహంభావము, పొగరు; (also *proper* ~) ఆభిజాత్యము, *false* ~, ఆభిజాత్యాభాస; సంతుష్టి, (వ్యక్తి, వస్తువు, చేత గూర్చి) గర్వపడు; సంతుష్టిహేతువు, గర్వకారణము, ముఖ్యముగా మొక్కల పేళ్ళలో, as LONDON ~; (her.) *peacock in his* ~, పురివిప్పిన నెమలి; (సింహముల) సమూహము; సర్వోత్కృష్టస్థితి, esp. ~ *of* GREASE[1], చంపదగిన బలసిన లేళ్ళు మొ. వి.; ~ *of the morning*, సూర్యోదయవేళ కురియు మంచు లేదా వానజల్లు. 2. v. refl. ~ oneself (*up*)*on*, (ఒకదానిని) గూర్చి గర్వపడు. ~-

FUL (chiefly Sc.), ~LESS, aa. ~-fulLY[2] adv.

prie-dieu, n. మోకరిల్లుట కుపయోగించు బల్ల; (also ~ *chair*) పొడుగైన, ఏటవాలుగానున్న వెనుకభాగముతోనుండి ప్రార్థన కుపయోగించు కుర్చీ. [F]

priest, n., & v.t. 1. R. C., Anglican churches లో శాస్త్రోక్తముగా నియుక్తుడైన మతగురువు; Established church లో deacon కంటె పై స్థానమునకు, bishop కంటె క్రింది స్థానమునకు చెందిన మతగురువు; (fig.) ~ *of nature* etc., ప్రకృతి నారాధించువాడు, మొ. పూజాపీఠముదగ్గర అర్చనకార్యము నిర్వహించువాడు; HIGH ~, ప్రధాన మతగురువు. ముఖ్యముగా యూదులకు; క్రైస్తవేతర మతములలో అధికారికముగా నియుక్తుడైన అర్చకుడు. ~ESS[1] n. 2. ‖ (ముఖ్యముగా Ireland లో) చేపను చంపుటకువాడు కొయ్యగూటము. 3. ~*craft*, మతాచార్యుల ప్రాపంచికాభ్యుదయేచ్ఛ లేదా లౌకిక నీతి; ~'*s hood*, ~-*in-the-pulpit*, arum అను అడవిచెట్టు; ~-*ridden*, మతగురువుల అధికారమునకు లోబడిన; ‖ ~ *vicar*, తక్కువ స్థాయికి చెందిన క్రైస్తవ మతగురువు. 4. v.t. (వ్యక్తిని) మతగురువుగా చేయు. ~HOOD, ~LING[1], nn., ~LESS, ~LIKE, aa.

priestly, a. మతగురువు సంబంధమైన, మతగురువువలె, మతగురువునకు తగినట్టి; (O. T. criticism) ~*y code*, Bible లోని మొదటి ఆరు ప్రకరణములకు అంగమైన ధర్మశాస్త్రము; ~*y writer*, దీని రచయిత. ~INESS n.

prig, n., & v.t. 1. మాట్లాడుటలో లేదా నీతిలో లేదా సభ్యతా సంప్రదాయపాలనలో కచ్చితముగ నుండువాడు, గర్విష్ఠి, నీతులు చెప్పువాడు. ~gERY(2), ~gishNESS, ~gISM, nn., ~gISH a., ~gishLY[2] adv.; (sl.) దొంగ. 2. v.t. (sl.) దొంగిలించు.

prim, a., & v.i. & t. (వ్యక్తులు, నడత, మాట మొ. వానిని గూర్చి) యథోచితమైన, వినీతమైన; (ముఖ్యముగా స్త్రీలనుగూర్చి) అతివినయము చూపెడి; (v.i.) అట్టి నడత నవలంబించు, (ముఖము, పెదవులు మొ. వానిని) వినయ ద్యోతకముగ పెట్టు. ~LY[2] adv., ~ NESS n.

prima, a. మొదటి, ప్రధానమైన, as ~-*buffa*, ప్రధాన హాస్యగాయకురాలు లేదా నటి; ~ *donna*, సంగీత నాటకప్రదర్శనములో ప్రధాన గాయకురాలు, (ఇంగ్లీ.) చంచలస్వభావముగల స్త్రీ.

primacy, n. Archbishop పదవి; సర్వోత్కృష్టత.

prima facie, adv. & a. ప్రథమదృష్టి పారమునందే, మొదటిచూపులో ఏర్పడిన అభిప్రాయముపై ఆధారపడినట్టి.

primage[1], n. ఓడ యజమానులు లేదా గుత్తదారులకు సరకులపై చెల్లించు కూలితోపాటు ఇంత శాతమని చెల్లించు అదనపు సొమ్ము.

primage[2], n. నీళ్ళు కాగునప్పుడు ఆవిరి విలంబిత రూపమున పోవు నీటి పరిమాణము.

primal, a. ఆదిమము, ప్రాక్తనము; ముఖ్యమైన, మూలాధారమైన. ~LY[2] adv.

primary, a. & n. 1. ప్రాథమికమైన, మౌలికమైన; ఒక శ్రేణిలో ప్రథమస్థానమునకు చెందిన; ప్రథమ ప్రాముఖ్యముగల, ముఖ్యమైన; (geol.) అట్టడుగు స్తరమునకు చెందిన; (biol.) పరిణామములో ప్రథమ దశకు సంబంధించిన; ~ *amputation*, వాచుట ఆరంభించకముందే జరుపు శస్త్రచికిత్స; ~ *education*, ప్రాథమిక విద్య; ~ *school*, ప్రాథమిక పాఠశాల; ~ *scholar*, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థి (cf. SECONDARY); (Lat. & Gk gram.) ~ *tenses*, present, future, perfect, & future perfect, (cf. HISTORIC); ~ *assembly*, *meeting*, ఎన్నికకు నిలువు అభ్యర్థులను ఎంచుకొను సమావేశము; ~ COLOUR, ఎరుపు, ఆకుపచ్చ, ఊదా రంగులలో ఏదైన ఒకటి; ~ *planets*, సూర్యుని కేంద్రముగా చేసికొని చుట్టు తిరుగు గ్రహములు; ~ *battery*, విద్యుత్ప్రవాహము నుత్పాదించు battery. 2. n. ~ planet, meeting, etc. primariLY[2] adv.

primate, n. Archbishop అను క్రైస్తవమత గురువు; *P*~ *of England*, Archbishop of York, *P*~ *of all England*, Archbishop of Canterbury; (zool.) sing. of foll. primatiAL a.

primates, n. pl. (zool.). మనుష్యుడు, కోతులు, తోకలేని కోతులు చేరిన క్షీరద జీవుల సర్వోత్కృష్ట దశ.

prime[1], n. పరిపూర్ణ వికాసస్థితి, ప్రౌఢత; (ఒక వస్తువులో) సర్వోత్తమ భాగము; ఆరంభదశ, ప్రథమావస్థ; దైవప్రార్థనకై నిర్ణీతమైన ఉదయము 6 గంటల వేళ; (ప్రాచీ.) ఈ సమయము; (arch.) క్రీస్తు పునరుత్థాన పర్వదినమును నిర్ణయించుటకు తోడ్పడు సంవత్సరపు సంఖ్య; అవిభక్తసంఖ్య; (chem.) సంయోజనమున మూలప్రమాణముగ పరిగణింపబడునట్టి ఒక్క పరమాణువు; కత్తియుద్ధములో ఒక పట్టు.

prime[2], a. ప్రధానమైన, అతిముఖ్యమైన; అత్యుత్తమమైన (ముఖ్యముగ పశువులను, ఆహార పదార్థములను గూర్చి), సర్వోత్కృష్టమైన; ~LY[2] adv, ~NESS n.; ప్రాథమికమైన, మూలాధారమైన; (arith., ఒక సంఖ్యనుగూర్చి), ఆ సంఖ్యచేతను, ఒకటి చేతను తప్ప నిశ్శేషముగ భాగింపబడని, (సంఖ్యలనుగూర్చి) ఒకటితప్ప వేరు సామాన్య ప్రమాణములేని; ~ COST[1], వ్యాపారి కొన్నవెల; ~ MOVER, చాలక శక్తియొక్క ప్రథమ చాలకము; ~ *vertical* (*circle*), దిఙ్మండలపు పూర్వపశ్చిమ బిందువులు, ఖమధ్యబిందువుద్వారా పోవుచు, ఖమధ్యబిందువువద్ద మధ్యాహ్నరేఖను సమకోణములుగ ఖండించు బృహద్వృత్తరేఖ, గురువృత్తము; ~ *minister*, ప్రధానమంత్రి, ప్రధాని.

prime[3], v.t. & i. (Hist.) తుపాకి ఫైరు చేయుటకై దానికి మందుగుండు సమకూర్చు; నీళ్ళుతోడు యంత్రము పనిచేయుటకై ఆ యంత్రపు గొట్టములో మొదట నీళ్ళుపోయు; అంతర్ జ్వలనయంత్రపు గొట్టములోనికి petrol ఎక్కించు; (వ్యక్తికి కావలసిన సమాచారము మొ.) సమకూర్చు; (వ్యక్తితో మద్యమును) తప్పత్రాగించు; రంగు పీల్చబడకుండ నుండుటకు (చెక్క మొ. వానిపై) మొదటి పూతపూయు; (యంత్రపు నీటి కాగులోని) నీటిని తుంపురుల రూపముగ ఆవిరితో కూడ గొట్టములోనికి విడుచు.

primer[1], n. 1. బాలశిక్ష, మొదటి పాఠ్యపుస్తకము; ప్రాథమిక పరిచయాత్మక పుస్తకము; (hist.) ముఖ్యముగా Reformation కు పూర్వము సామాన్యప్రజల ఉపయోగార్థము కూర్చబడిన ప్రార్థనగ్రంథము. 2. *Great*, *long*, ~, అచ్చు అక్షరముల దిమ్మెల కొలతలు.

primer[2], n. PRIME[3] యొక్క కృదర్థములలో; ముఖ్యముగా తుపాకిమందు ముట్టించుటకు అమర్చిన గొట్టము మొ.వి.

primero, n. (hist.). 16, 17 శతాబ్దములలో నాగరకులలో వ్యాప్తిలో నుండిన జూదపు పేకాట. [Sp.]

primeval, -aeval, a. ప్రపంచపు ఆదియుగపు; ప్రాచీనము, ప్రాక్తనము. ~LY² adv.

priming¹, n. PRIME³ యొక్క కృదర్థములలో; also or esp.; తుపాకిలో దట్టించిన మందు; బండరాళ్ళను పగులగొట్టుటకు దట్టించిన మందునకును, వత్తికిని మధ్య దారుగా తీర్చిన మందు; రంగు మొదటిపూతకు వాడు మిశ్రణము, beer లో కలుపు చక్కెరపాకము; సమాచారము తెలుపుట.

priming², n. పూర్ణిమకు, అమావాస్యకు సముద్రపుటలల విజృంభణము (cf. LAG¹).

primiparous, a. తొలిసారి చూలాలైన.

primitive, a. & n. **1.** పూర్వపు, ప్రాచీన కాలపు, as *the P~ Church*, ఆరంభదశలోని Christian Church; ప్రాతకాలపు, సరళమైన, మోటైన; అనాగరకమైన లేదా ప్రాథమిక నాగరకతగల; మౌలికమైన, ప్రాథమికమైన; (gram., పదములనుగూర్చి) అవ్యుత్పన్న, ప్రాతిపదిక; (math., రేఖ, చిత్రము మొ. వానినిగూర్చి) ఆధారభూతమైన;(రంగులను గూర్చి) ప్రాథమికము, ఎరుపు, ఆకుపచ్చ, ఊదారంగులలో ఒకటి; (geol.) అత్యంత ప్రాచీన యుగమునకు చెందిన; (biol.) పరిణామారంభదశలో పొడసూపునట్టి; *P~ Methodist Connexion*, 1810 లో మూలవ్యవస్థనుండి విడిపోయి Hugh Bourne నెలకొల్పిన Methodist క్రైస్తవుల సమాజము; *P~ Methodist, Methodism*, దీని సభ్యుడు, సిద్ధాంతములు. **2.** n. Renaissance కాలమునకు పూర్వమునందుండిన చిత్రకారుడు, అట్టి చిత్రకారుడు వ్రాసిన చిత్తరువు; అవ్యుత్పన్న శబ్దము, ఆధారభూతరేఖ మొ. వి; P~ METHODIST. ~LY² adv., ~NESS n.

primo¹, n. (mus.). యుగళగీతము మొ. వానిలోని పూర్వభాగము. [It.]

primo², adv. ప్రథమస్థానమున. [L]

primogenitor, n. వంశమునకు మూలపురుషుడు; (loosely) పూర్వికుడు.

primogenit|ure, n. జ్యేష్ఠత్వము; (*right of*) *~ure*, జ్యేష్ఠపుత్రునకు పాలనాధికారము సంక్రమించు హక్కు, ముఖ్యముగా భూస్వామ్య వ్యవస్థలో. ~AL, ~ARY¹, aa.

primordial, a. ఆదిలో లేదా ఆదినుండి ఉన్న, ఆదిమమైన; ఆధారభూతమైన, మౌలికమైన. ~ITY n., ~LY² adv.

primrose, n. వసంతారంభములో లేతపసుపు పువ్వులుపూయు మొక్క; దీని పువ్వు; (attrib.) ఈ పువ్వు వన్నెగల; *the ~ path*, భోగపరాయణత; || *P~ Day, League*, 19వ ఏప్రిల్, 1881, Benjamin Disraeli మరణించిన దినమునకు స్మారక దినము, అతని స్మృత్యర్థము నెలకొల్పిన సంఘము; *P~ dame, knight, habitation*, ఆ సంఘపు సభ్యురాలు, సభ్యుడు, కార్యాలయము; *~ peerless*, జంట పువ్వులు పూయు narcissus మొక్క.

primula, n. వివిధ వర్ణ పుష్పములను నిత్యము పూయు ఒకజాతి ఓషధి.

primum mobile, n. మధ్యయుగములో Ptolemaic ఖగోళ సిద్ధాంతమున చేర్చబడిన బాహిరగోళము; (fig.) కదలికకు లేదా కార్యాచరణకు ప్రధానాధారము. [L]

primus¹, a. & n. **1.** || (మగపిల్లల బడిలో) ఒకే పేరుగల పిల్లలలో అందరికంటె పెద్దవాడు లేదా అందరికంటె ఎక్కువ కాలము నుండి చదువుచున్నవాడు; (L) *~ inter pares*, సమానులలో ప్రథముడు, సహోద్యోగుల మండలిలో పెద్ద లేదా మండలి పక్షమున మాట్లాడువాడు. **2.** n. || Scottish Episcopal Church లో ప్రధాన మత గురువు. [L]

primus², n. వంట మొ. వానికి వాడు ఒక stove పేరు. [P]

prince, n. **1.** (Now rhet.) రాజు, చక్రవర్తి; *P~ Peace*, క్రీస్తు; *~of darkness, the air, the world*, etc., సైతాను. **2.** సామంతరాజు. **3.** యువరాజు, రాజకుమారుడు. **4.** *P~ of Wales*, British యువరాజు(న కొసగబడు బిరుదు); *P~ of Wales's feathers*, ఉష్ట్రపక్షి ఈకలు మూడింటితో చేసిన కుచ్చు; *P~ Consort*, రాజ్యపాలనచేయు రాణి యొక్క భర్త(కొసగబడు బిరుదు); *P~ of Denmark*, Hamlet (*Hamlet without the P~ of Denmark*, సారము తొలగింపబడిన వస్తువు, కర్ణుడులేని భారతమువంటి మడి). **5.** Duke తరువాతనుండు స్థాయికి చెందినట్టి రాజపట్టముగల వ్యక్తి; అట్టి వ్యక్తుల పేళ్ళ ముందు గౌరవార్థము చేర్చు పదము; *P~ of the (Holy Roman) Church*, Cardinal యొక్క బిరుదు. **6.** (fig.) ముఖ్యుడు, అగ్రగణ్యుడు. **7.** **P~ Albert* (colloq.), పురుషులు ధరించునట్టి పొడుగుగానుండు coat; *~ bishop*, రాజవంశీయుడైన bishop; *P~ Regent*, రాజు చిన్నవాడైనప్పుడుగాని, అస్వస్థుడైనప్పుడుగాని అతని తరపున రాజ్యవ్యవహారములను చూచుటకు నియుక్తుడైన రాజవంశీయుడు; *~ royal*, ప్రస్తుతపు దేశము పాలించుచున్న రాజుయొక్క జ్యేష్ఠ పుత్రుడు; *P~ Rupert's drops*, సన్నని కొనలను విడగొట్టినప్పుడు ముక్కలుగా పగులునట్టి అత్తిపండు ఆకృతిలోనుండు గాజు ముద్దలు; *~'s feather*, పూలమొక్క జాతులు, ముఖ్యముగా ఈకలవంటి ఎరుపు రంగు పువ్వులు పూయునట్టి పొడుగుగా ఎదుగు మొక్క; *~'s metal*; రాగి, తగరముల మిశ్రలోహము. ~DOM, ~KIN, ~LET, LING¹(2) ~, nn., ~LIKE a.

princely, a. (యువ) రాజ సంబంధమైన, రాజోచితమైన; సమృద్ధమైన, వైభవోపేతమైన. ~INESS n.

princess, n. (Arch.). రాణి; యువరాజు భార్య; (also *~ of the blood*), రాజకుమార్తె, మనుమరాలు; *~ royal*, రాజు పెద్దకుమార్తె(కిచ్చుటకవకాశముగల బిరుదు); *P~ Regent*, రాజు తరపున రాజ్యవ్యవహారములను చూచుచున్న రాజవంశీయురాలు, (also) Prince regent యొక్క భార్య; *~ dress, petticoat, slip*, నడుము వద్ద అతుకులేని దుస్తులు.

principal, a. & n. **1.** క్రమములోగాని, ప్రాధాన్యములోగాని మొదటిదైన, ముఖ్యమైన; *~ boy, girl*, మూకాభినయములో ప్రధాన పురుష, స్త్రీ, పాత్ర ధరించునట్టి; ప్రధానమైన. **2.** (డబ్బునుగూర్చి) మూలధనము, అసలు. **3.** (gram.). *~ sentence, ~ clause*, ప్రధానవాక్యము, వాక్యభాగము, మరియొకటి దీనికి చేరి అప్రధానమై ఉండును; *~ parts* of verb, మూలధాతు రూపములు. **4.** n. అధిపతి, అధికారి; కొన్ని కళాశాలల, విశ్వవిద్యాలయముల ప్రధానాధికారి. ~SHIP n. **5.** ప్రతినిధిద్వారా వ్యవహరించు వ్యక్తి; నేరమునకు ప్రత్యక్షముగ బాధ్యుడైన వ్యక్తి, either (*~ in the first degree*, స్వయముగ నేరము చేసినవాడు), or *~ in the second degree*, నేరము చేయుటలో తోడ్పడినవాడు); తన

తరఫున మరియొకడు పూచీగా ఉండు వ్యక్తి; మల్లయుద్ధములో శెట్టి (opp. *second*). **6.** ప్రధానాధారముగ నుండు దూలము. **7.** వడ్డీ లేదా రాబడికి భిన్నమైన మూలధనము. **8.** Organ వాద్యములో ఒక మెట్టు.

principality, n. ఆధిపత్యము, ప్రభుత్వము; యువరాజు పాలనలోని రాష్ట్రము; ‖*the P~*, Wales; (pl.) క్రైస్తవ మతములో స్వర్గమునందలి దేవదూతలలో ఒక శాఖ.

principally, adv. చాలవరకు, ముఖ్యముగా.

principate, n. (Rom. hist.) కొన్ని ప్రజాస్వామిక పద్ధతులను నిలిపియుంచి తొలి చక్రవర్తులు సాగించిన పాలన; యువరాజు పాలించు రాష్ట్రము.

principle, n. **1.** మూలకారణము, ప్రధాన తత్త్వము. **2.** యోచనకు ప్రాతిపదికయైన ఆధారసూత్రము; (phys.) సాధారణ సిద్ధాంతము; కార్యాచరణకు మార్గదర్శకమైన సాధారణసూత్రము; **-principlED²** a.; *in ~*, తత్త్వతః; (pl. & collect. sing.) వ్యక్తి నైతికవర్తనను నిర్దేశించు సూత్ర సముదాయము; *on ~*, నీతికి కట్టుబడుటవల్ల. **3.** ప్రకృతి నియమము. **4.** (chem.). ముఖ్యముగా ఏదైన గుణాపాదకమైనట్టి ఒక వస్తువు లోని భాగము.

prink, v.t. & i. శుభ్రముగా నుండునట్లు అలంకరించు(కొను); ఆకర్షణీయముగా నుండునట్లు వస్త్రధారణచేయు; (పక్షిని గూర్చి) ఈకలు సవరించుకొను: ముస్తాబు చేసికొను.

print¹, n. **1.** ఉపరితలముపై నొక్కుటవలన పడు ముద్ర, as *finger-print*, వేలిముద్ర. **~LESS** a. **2.** అద్దకము చేసిన నూలు వస్త్రము, as (attrib.) *~ dress*. **3.** ముద్రితరూపమునందున్న భాష; ముద్రింపబడుచున్న స్థితి; *book is in ~*, (1) పుస్తకము ముద్రితరూపములో నున్నది, (2) అమ్మకములో ఉన్నది; *out of print*, ప్రతులన్నియు అమ్ముడైపోయినవి; (రచయితను గూర్చి) *rush into ~*, తగిన హేతువు లేకయే పుస్తకము ప్రకటించు, వార్తాపత్రికకు వ్రాయు మొ.; (chiefly U.S.) ముద్రిత ప్రచురణము, ముఖ్యముగా వార్తాపత్రిక; అచ్చుదిమ్మనుండి ముద్రించిన చిత్రము, నమూనా; (photog.) negative నుండి తీసిన ఛాయాచిత్రము. **4.** *~ hand, letters*, అచ్చు అక్షరముల ననుకరించు దస్తూరి; *~-seller*, చెక్కడపు పనిగల బొమ్మలు మొ. వానిని అమ్మువాడు. *~-shop*, అతని దుకాణము; *~-works*, నూలుబట్టలకు అద్దకము వేయు కర్మాగారము.

print², v.t. **1.** ముద్రించు, గుర్తుపడునట్లు చేయు; (fig.) (మనస్సులో, స్మృతిలో ఊహ, దృశ్యము మొ. వానిని) హత్తుకొనునట్లు చేయు. **2.** (పుస్తకము, చిత్రము మొ.వానిని) అచ్చువేయు: (రచయిత లేదా సంపాదకుని గూర్చి) పుస్తకము మొ. వానిని అట్లు అచ్చు వేయించు; అచ్చులో ప్రకటించు; అచ్చువలె వ్రాయు. **3.** (నూలుబట్టపై) రంగులలో అలంకరణకై నమూనా ముద్రించు; మెరుగుపెట్టని మృణ్మయపాత్రల ఉపరితలముమీదికి (రంగుల నమూనాను) కాగితము మొ. వాని నుండి ఎక్కించు. **4.** (photog.). (Also *~ out, off*) negative మీద కాంతిని ప్రసరింపజేయుటద్వారా ఛాయాచిత్రమును రూపొందించు. **~ABLE** a.

printer, n. కృదర్థములలో; ముఖ్యముగా పుస్తకములను ముద్రించువాడు; ముద్రణ వ్యాపారపు యజమాని; ముద్రణ పరికరము; *P~s' Bible*, Princes అను మాటకు మారుగా Printers అని తప్పుగా అచ్చైన Bible; *~'s* DEVIL, (hist.) ముద్రణాలయములో చిల్లరపనులు చేయు పరిచారకుడు; *~'s mark*, ముద్రణాలయపు వ్యాపారముద్ర, లాంఛనము; *~'s pie*, క్రమహీనముగా కలిసిపోయిన ముద్రాక్షరములు = PIE³ n.

printing, n. కృదర్థములలో; *~-ink, ~-press*, కాగితము మొ. వానిపై ముద్రాక్షరములు మొ. వానితో అచ్చువేయుటకు వాడు సిరా, యంత్రము.

prior¹, n. మఠాధిపతి. **~ESS¹** n. **~-ATE(1), ~SHIP,** nn.

prior², a. & adv. **1.** ముందరి; కాలము, వరుస, లేదా ప్రాముఖ్యములో (ఒకదాని కంటె) ముందువచ్చునట్టి. **2.** adv. *~ to*, అంతకుముందు. **priorITY** n. (also, ముందుగా గణింపబడవలసిన కారణము గలది, in recent use freq. with qualification, as *a first, top, ~ity*).

priory, n. Prior(ess) పాలనలోనున్న క్రైస్తవ సన్యాసుల, సన్యాసినుల మఠము; *alien ~*, *~ alien*, విదేశములోనున్న abbey పై ఆధారపడినట్టి మఠము.

‖**prise.** See PRIZE³.

prism, n. పట్టకము; పారదర్శకమైన సమపార్శ్వకాచకము; (loosely) పట్టకముద్వారా కిరణ వక్రీభవనమువల్ల ఏర్పడు వర్ణానుక్రమము; (pl.) సప్తవర్ణములు; *~-glasses*, *binoculars*, కురుచగా నిర్మించుటకై మూడు ప్రక్కలుగల పట్టకముల నమర్చిన దూరదర్శిని; PRUNE¹*s* & *~*, నగమునగముగా మాట్లాడు తీరు. **prismAL** a.

prismatic, a. పట్టకమునకు సంబంధించిన, దాని వంటి; *~ compass*, సమపార్శ్వక దిక్సూచిక; *~ powder*, షట్కోణాకార పట్టక రూపమునందుండు రవ్వలుగల తుపాకిమందు; (రంగులను గూర్చి) పారదర్శక పట్టకము వల్ల ఏర్పడిన, విభక్తమైన, (also) ప్రకాశవంతమైన; **prismY²** a.; *the ~ colours*, కాంతికిరణము పట్టకమువల్ల విభక్తమగుటచే ఏర్పడు ఏడురంగులు. **prismatICALLY** adv.

prismoid, n. అసమ బహుపార్శ్వపట్టకము వంటిది. **prismoidAL** a.

prison, n., & v.t. **1.** చెరసాల, ఖైదు, కారాగృహము, నిర్బంధము; *~-bird* = GAOL--*bird*; *~-breaking*, చెరనుండి తప్పించుకొని పోవుట; *~-breaker*; *~ editor* (hist.), పత్రికలో ప్రకటింపబడు విషయములకు చట్టరీత్యా బాధ్యత వహించి, అపరాధము జరిగినచో విధింపబడు ఖైదుశిక్ష ననుభవించుటకు సిద్ధపడు పత్రికా సంపాదకుడు; *~-house*; (usu. rhet.) చెరసాల, ఖైదు. **2.** v.t. (poet.) చెరలో బంధించు.

prisoner, n. ఖైదీ; *~ (at the bar)*, నేరమారోపింపబడి నిర్బంధములోనుండి విచారణ జరుగుచున్న వ్యక్తి; *~ of State, State ~*, రాజకీయ కారణమువలన నిర్బంధింపబడిన వ్యక్తి; (also *~ of war*, abbr. *P.O.W.*), యుద్ధములో పట్టుబడ్డ ఖైదీ; *take* (person) *~*, (వ్యక్తిని) పట్టుకొని ఖైదీగా ఉంచు; (fig.) స్వేచ్ఛ లేకపోవు; *~s' bar, base*, రెండు జట్లుగా బాలురు మొ. వారు ఆడెడు ఆట.

pristine, a. ప్రాచీనకాలపు, పురాతనమైన, గతించిన మంచికాలపు.

‖**prithee,** int. (arch.). "కృపతో," "దయచేసి" అను అర్థమిచ్చు ఊతపదము, as *tell me, ~*, [Pray thee, నిన్నర్థించుచున్నాను, అను మాటల సంక్షిప్తరూపము].

privacy, n. ఏకాంతవాసము, వివిక్తత; ప్రచారముకాకుండ, నలుగురికి తెలియకుండ ఉంచుట.

privat-docent, -zent, n. (German విశ్వ విద్యాలయములలో; విశ్వ విద్యాలయము నుండి వేతనము లభించు అధ్యాపక వర్గమునకు చెందక, దాని అమోదమును మాత్రము పొంది బోధించు అధ్యాపకుడు.

private, a. & n. 1. (వ్యక్తినిగూర్చి) ప్రభుత్వ పదవిలో లేని; || ~ (*soldier*), ఉన్నత శ్రేణికి చెందని సామాన్య సైనికుడు (freq. prefixed, as *P~ smith*); ~ *member*, House of Commons లో సామాన్యసభ్యుడు (ప్రభుత్వసభ్యుడు కాని వాడు). 2. ప్రజలదృష్టికి రాకుండ ఉంచినది, తొలగించినది, as *the matter was kept ~*, ఈ విషయమును అందరికి వెల్లడికాకుండ ఉంచబడినది. 3. అందరికి ఉద్దేశింపబడని, as ~ *door*, అందరు ప్రవేశించుటకు వీలులేని ప్రత్యేకద్వారము; ~ *view*, చిత్రప్రదర్శనము మొ. వి ప్రజలందరు వచ్చి చూచుటకు ముందు కొందరుమాత్రము ప్రత్యేకముగ చూచుట. 4. ~ *eye*, ప్రభుత్వ సంస్థలో గాక సొంతముగా పనిచేయు అపరాధ పరిశోధకుడు; ~ *house*, వ్యక్తి నివాసగృహము (అతని దుకాణము, పనిచేయు కార్యాలయము మొ. వానికి భిన్నమైనది); ~ *parts*, గుహ్యావయవములు; (~*-protector*, cricket మొ. ఆటలలో గుహ్యావయవములకు దెబ్బతగులకుండుటకు ధరించు దట్టీ; ~ *school*, || యజమాని లాభమునకై నిర్వహింపబడు పాఠశాల, cf. PUBLIC; ~ *school-master*, అట్టి పాఠశాల యొక్క లేదా దాని లోని ఉపాధ్యాయుడు. 5. సొంత, as *my ~ property*, నా సొంత ఆస్తి; వైయక్తికమైన, వ్యక్తిగతమైన, సంఘమునకు ప్రమేయము లేని; (Parl.) ~ *bill, act*, ఒక వ్యక్తికి, సంస్థకు మాత్రమే సంబంధించినట్టిది. 6. రహస్యమైన. 7. (ప్రదేశమును గూర్చి) ఏకాంతముగనున్న, జనసమ్మర్దమునకు దూరముగనున్న; (arch., వ్యక్తినిగూర్చి) ఏకాంతమునందుండుట కిష్టపడునట్టి. 8. *In ~*, ఏకాంతమున, విడిగా, రహస్యముగా. 9. n. pl. ~ parts. ~LY[2] adv.

privateer, n. శత్రువుల వాణిజ్య నౌకలను పట్టుకొనుటకు ప్రభుత్వాధికారము పొందిన ప్రత్యేక నౌకావ్యాపారసంస్థకు చెందిన యుద్ధనౌక; ~ING[1](1) n.; దీని అధికారి, (pl.) కళాసులు.

privation, n. (గుణముయొక్క) లోపము, అభావము; జీవితములో సౌకర్యముల లేదా నిత్యావసరముల లేమి.

privative, a. గుణాభావముతో కూడిన, గుణమును కోల్పోవుట లక్షణముగనున్న, అనస్తిత్వవాచి; (of terms) గుణము యొక్క కొరత లేదా లేమిని సూచించునట్టి; (gram. of particles etc.) అభావార్థకమైన. ~-LY[2] adv.

privet, n. చిన్న తెల్లనిపూలు, మెరుపుగల చిన్న నల్లని కాయలుగలిగి, కంచెలకు ఎక్కువగా వాడునట్టి, పొదగా పెరుగు సతతహరిత గుల్మము, ~*-hawk*, ఈ చెట్టుపై గ్రుడ్లు పెట్టు పెద్ద చిమ్మటపురుగు.

privilege, n., & v.t. 1. వ్యక్తికి, వర్గమునకు, పదవికి చెందిన ప్రత్యేకమైన హక్కు, అదనపు సౌకర్యము, రక్షణ (~ *of Parliament*, Parliament ఉభయసభల సభ్యుల హక్కు; *breach of ~*, ముఖ్యముగా ఈ హక్కుల భంగము); ప్రత్యేక సదుపాయము లేదా లాభము ~ (BENEFIT[1]) *of clergy*, మతోద్యోగులను పౌరన్యాయస్థాయపు విచారణ నుండి తప్పించు హక్కు; *bill of ~*, రాజునుండి పట్టముపొందిన ఉన్నత వంశీయుడు తన సమానులే తనపై విచారణ జరుపవలెనని చేయు అర్జీ; *writ of ~*, ప్రత్యేకపు హక్కుగల వ్యక్తి సివిల్ దావాలో నిర్బంధింపబడినప్పుడు అతని విడుదలకై దాఖలుచేయు అర్జీ; వ్యక్తి, వ్యాపారసంస్థ మొ.వానికి మంజూరు చేసిన ఏకస్వత్వము; || ~ *cab*, railway station మొ. చోట్ల కిరాయికి తోలుకొను హక్కుగల బండి. 2. v.t. ప్రత్యేకపు హక్కు నొసగు, (వ్యక్తిని) ప్రత్యేక హక్కుగా (ఒక పని) చేయనిచ్చు; (వ్యక్తిని భారము మొ. వానినుండి) తప్పించు. **privilegED[1]** a.

privity, n. (Law) ఇరువురిమధ్యగల చట్టసమ్మతమైన సంబంధము, ఉదా: రక్తసంబంధము, కౌలు ఇచ్చు, పుచ్చుకొనువారి సంబంధము, స్వామి భృత్యసంబంధము; (వస్తుగడలు మొ. వానిలో) సహకరించుట, సహజ్ఞానము.

privy, a. & n. 1. (వస్తువులు, ప్రదేశములు మొ. వానిని గూర్చి) గుప్తము, నిర్జనము; ~ *parts*, గుహ్యావయవములు; (చర్యను గూర్చి) రహస్యము; **priviLY[2]** adv.; ~ *to*, (వ్యక్తి వస్తుగడలు మొ. వానిని గూర్చి) రహస్యజ్ఞానముగల. 2. || *P~ Council*, రాజుయొక్క ప్రత్యేక సలహాదారుల సంఘము; || ~ *counsellor, -cillor*, వ్యక్తిగత సలహాదారు, esp. (abbr. *P. C.*) P~ Council సభ్యుడు; || ~ *purse*, రాజు వ్యక్తిగత వ్యయముకొరకు ప్రభుత్వాదాయము నుండి ఇచ్చు సొమ్ము, ఈ సొమ్ముపై అజమాయిషీ చూచు అధికారి; || ~ *seal*, Great Seal వేయవలసిన ఆవశ్యకతలేని, లేదా తరువాత Great Seal వేయవలసిన, పత్రములపై వేయు రాజముద్ర; *Lord P~ Seal*, ఈ ముద్రవేయు అధికారి. 3. n. పాకీదొడ్డి (arch. exc. U S.); (law) ఒక చర్య లేదా విషయములో జోక్యమున్న వ్యక్తి.

prize[1], n., & v.t. బడి లేదా కళాశాలలో ఇతరులకంటె అధికమైన ప్రతిభ చూపిన విద్యార్థికి, వ్యాయామక్రీడలలో పోటీదారునకు, వస్తుప్రదర్శనములో అత్యుత్తమ వస్తునిర్మాతకు ఆధిక్యము లేదా విజయముయొక్క చిహ్నముగా ఇచ్చు బహుమతి; (fig.) పొందుటకు విశేషముగ కృషిచేసిన లేదా చేయదగిన దేదైనను; lottery మొ. వానిలో గెలిచిన వ్యక్తికి ఇచ్చు సొమ్ము లేదా సొమ్మునకు సమానమైన వస్తువు. 2. (attrib.) ~ *ox*, ~ *poem*, etc. ప్రదర్శనము, పోటీ మొ. వానిలో ఉత్తమమైనదానికి బహుమతి లభించు ఎద్దు, కావ్యము మొ. వి. 3. || ~ *fellowship*, పరీక్షలో ఆధిక్యము చూపినందుకిచ్చు ఉపకారవేతనము; ~ *fellow*, ఇది లభించిన వాడు; ~*-fight*, డబ్బుకొరకు పట్టు కుస్తీ; ~*-fighter*, ~*-fighting*, nn.; ~ *man*, (తరచుగ పేరుతో సూచింపబడు) బహుమతి గెలిచినవాడు, as *Smith's ~ man*, Smith బహుమతి గెలిచినవాడు; ~*-ring*, పోటీ కుస్తీలు జరుగు రంగము, (fig.) పోటీ కుస్తీ (అభ్యసించుట). 4. v.t. ప్రశస్తమైనదిగా ఎంచు. ~LESS a. [a. diff. sp. of PRICE.]

prize[2], n., & v.t. యుద్ధపు హక్కులమూలమున సముద్ర జలములపై వశపరచుకొన్న ఓడ, సామగ్రి; || ~*-court*, వీనితో ప్రమేయముగల నౌకాశాఖా న్యాయస్థానము; || ~*-money*, సముద్రముపై పట్టుబడ్డ సామగ్రిని విక్రయించుటవల్ల లభించిన సొమ్ము, esp. hist. సామగ్రిని పట్టుకొన్న ఓడమీది నావికులకు పంచియిచ్చునట్టి ఆ సొమ్ము; *make ~ of* (cargo, ship, etc), (ఓడ, సరకు మొ. వానిని) ఈవిధముగా పట్టుకొను; *become* (*lawful* etc.) ~, ఇట్లు పట్టుబడు;

(fig.) అనుకోనకుండ లేదా హఠాత్తుగా లభించిన సొమ్ము; (v.t.) ఓడ, సరకు మొ. వానిని యుద్ధములో గెలుచుటచే స్వాధీనము చేసికొను.

|| **prize³, -se,** v.t., & n. మీటసహాయముతో సీసా బిరడా మొ. వానిని బలప్రయోగముతో తీయు; (n.) తులాదండమువంటి సాధనము, కొనుగోలు.

pro¹, prep. ~ *bono publico,* ప్రజాక్షేమము కొరకు; ~ *forma,* adv. & a. ఆచారము కొరకు (చేయనది); ~ *hac vice,* ఈ సందర్భమునకు మాత్రమే; ~ *rata,* adv. & a. పాలు సరియగునట్లుగా; ~*re nata* adv.& a. సందర్భము వచ్చినప్పుడు దానికొరకు; ~ *tanto,* ఇంతవరకు, అంతమట్టుకు; ~ *tempore,* adv. & a. (abbr. *pro tem*), ఆ సమయమునకు, అప్పటికి.

pro², n. (colloq.; pl. ~*s*). A PROFESSIONAL, వృత్తిగా ఏర్పైన పనిచేయువాడు. [abbr.]

pro-¹, pref. (before vowel) = L *pro,* ఎదుట, కొరకు, తరఫున, బదులుగా, వలన. As living E. pref. 1. ప్రతిగా, మారుగా, as ~*-cathedral,* a.& n. cathedral ప్రతిగా వాడబడుచున్న church; || ~*-proctor,* విశ్వవిద్యాలయములలో proctor యొక్క సహాయకుడు, అతనికి ప్రతిగా వ్యవహరించువాడు; ~*-rector,* vice-rector, etc.; ~*-leg,* గంబళిపురుగు మొ. వాని మెత్తని ఉదరభాగము. 2. అభిమానించు లేదా బలపరచు (వ్యక్తి) (cf. ANTI-), as ~*-Boer,* a. & n. బోయర్ల పక్షమును బలపరచు(వ్యక్తి).

pro-², pref. = Gk *pro* (కాలము, స్థలము, వరుస మొ. వానిలో) 'ముందు', 'పూర్వము' అను అర్థము. Greek భాషనుండి గ్రహించిన పదములలోను, ఆధునిక శాస్త్రసంబంధి పదములలోను వాడబడుచున్నది.

proa, n. Malay దేశపు పడవ, ముఖ్యముగా తెరచాపతో కూడినది.

pro and con, adv. & n. 1. (వాదములు లేదా కారణములను గూర్చి) అనుకూలముగను, ప్రతికూలముగను. ఉభయపక్షముల తరఫున. 2. n. pl. *Pros & cons,* సాధక బాధకములు, అనుకూల ప్రతికూలపక్ష కారణములు.

probabilior|ism, n. (R.-C. casuistry). ప్రబల సాక్ష్యమున్న పక్షమునే అనుసరింపవలెనను సిద్ధాంతము (cf. foll.). ~IST n.

probabil|ism, n. పరస్పర విరుద్ధ ప్రమాణములు కనిపించు అంశముపై గుర్తింపబడిన ఏ మత ధర్మశాస్త్రకారుని వ్రాతనైన అనుసరింపవచ్చునని చెప్పు సిద్ధాంతము (cf. prec.); నిశ్చితజ్ఞానము లేదనియు, నిత్యజీవితమునకు సరిపోవు విశ్వాసమున కాధారము లుండవచ్చుననియు చెప్పు వాదము. ~IST n.

probabilit|y, n. సంభావ్యత; *in all ~y,* ప్రాయశః, బహుశః; *there is no ~y of his coming,* బహుశః అతడు రాడు; జరుగవచ్చునని భావింపబడు ఘటన; (math.) పక్ష్యము, అవకాశము.

probable, a. & n. 1. బహుశః కాదగిన, ప్రాయశః విశ్వసించదగిన, సంభావ్యమైన, ప్రాయికమైన. 2. n. బహుశః జరుగునట్టి ఎన్నిక, బహుశః కాగల అభ్యర్థి, సభ్యుడు మొ. probabLY² adv.

probang, n. శస్త్రచికిత్సచేయు వైద్యుడు గొంతులోనికి పంపు సాధనము.

probate, n. మరణశాసన నిరూపణము; ప్రమాణిత మరణశాసనము; ~ *duty,* మరణించిన మరణశాసన కర్తయొక్క వ్యక్తిగతమైన ఆస్తిపై వేయు పన్ను.

probation, n. వ్యక్తి వర్తన లేదా శీలము యొక్క పరీక్ష, ముఖ్యముగా మతవ్యవస్థ మొ. వానిలో సభ్యత్వము నర్హించు వ్యక్తి పరీక్ష (*on ~,* పూర్తిగా చేర్చుకొనబడుటకు పూర్వము అట్లు పరీక్షింపబడుచున్నట్టి); నైతికపరీక్ష లేదా శిక్షణ; బాల నేరస్థులు, ముఖ్యముగా మొదటిసారి నేరము చేసినవారు సత్ప్రవర్తన కలిగియున్నచో వారికి స్నేహితుడుగను, సలహాదారుగను వ్యవహరించు వ్యక్తి (~ *officer,* ~ అధికారి) పర్యవేక్షణలో వారి శిక్ష సడలించుట.

probation|ary, a. పర్యవేక్షణ సంబంధమైన, పర్యవేక్షణలోనున్న, పర్యవేక్షణ నిమిత్తము చేసిన. ~AL a.; అర్హతను గూర్చి పరీక్షింపబడుచున్న.

probationer, n. అర్హతను గూర్చి పర్యవేక్షణలో నున్న వ్యక్తి, ఉదా. శిక్షణలోని తొలిదశలో hospital nurse; సత్ప్రవర్తననుబట్టి అధికారి పర్యవేక్షణలో ముందువట్లు ఖైదునుండి విడుదలచేయబడిన నేరముచేసిన వ్యక్తి. ~SHIP n.

probative, a. నిరూపకమైన, సాక్ష్యముతో రుజువుచేయగల.

probe, n., & v.t. 1. పుండు మొ. వానిని శోధించుటకు సాధారణముగ వెండితో చేయబడి చివర మొండిగనుండు శస్త్రచికిత్సా పరికరము; *(fig ; f. vb.) సోదా, పరీక్ష. 2. v.t. (పుండు మొ. వానిని) శస్త్రచికిత్సా పరికరముతో శోధించు, వాడియైన పరికరమును లోనికి జొనుపు; (fig.) సూక్ష్మముగ పరీక్షించు, తరచిచూచు.

probity, n. నిజాయితీ, ఋజువర్తన.

problem, n. 1. సమస్య, సందిగ్ధప్రశ్న; (attrib.) ~ *child,* అదుపు చేయుటకు వీలుగాని అల్లరి పిల్లవాడు; ~ *play, novel,* సాంఘికమైన లేదా ఇతరమైన సమస్యను చిత్రించు నాటకము, నవల. 2. దుర్గ్రాహ్యమైన విషయము. 3. (Geom.) రేఖాఘటము చిత్రించి పరిష్కరించవలసినది (cf. THEOREM); (phys., math.) దత్తాంశములనుండి అజ్ఞాతాంశముల జ్ఞానమునకు దారితీయు విచారణ (chess) ఒక చదరంగపు ఎత్తు.

problematic(al), aa. సందిగ్ధము, అనిశ్చితము; (log.) వాస్తవమై తీరకపోయినను సాధ్యమైనదానిని ప్రతిపాదించునట్టి లేదా సమర్థించునట్టి. problematicalLY² adv.

problem(at)ist, nn. (ముఖ్యముగా చదరంగమునకు సంబంధించినట్టి) సమస్యలను పరిశీలించు లేదా కూర్చు వ్యక్తి.

proboscidean, -ian, aa. & nn. తొండము గలిగియుండు; తొండమునకు సంబంధించిన. తొండమువంటి; ఏనుగు మరియు అంతరించిన దాని అనుయాయులతో కూడిన *Proboscidea* వర్గమునకు చెందిన (క్షీరదము).

proboscis, n. ఏనుగు తుండము; tapir మొ. జంతువులకుండు పొడుగుగా ముడిచుటకు వీలైన ముట్టె; కొన్ని పురుగుల నోటియొక్క పొడుగుకలిన భాగము; కొన్ని క్రిములలో పీల్చునట్టి అవయవము; (joc.) మనుష్యుని ముక్కు; ~*-monkey,* నోటిమీదికి పొడుచుకొనివచ్చిన ముక్కుగల కోతి. proboscidiFEROUS, proboscidiFORM, aa.

procedur|e, n. క్రమము; (ముఖ్యముగా parliament లో) వ్యవహారము లేదా న్యాయశాస్త్రరీత్యా చర్యజరుపు తీరు. ~AL a., కార్యసరళికి సంబంధించిన.

proceed, v.i. (ఒకచోటునకు) సాగిపోవు, దారి చేసికొనిపోవు; కార్యాచరణ, సోదా, మొ. వానిలో, మరియొక విషయములోనికి సాగు, కార్యాచరణ విధానము నవలంబించు;

(వ్యక్తిపై) చట్టరీత్యా చర్యతీసికొను; (abs.) ప్రసంగములో ముందునకు సాగుచు చెప్పు; || ~ to the degree of M A., M A. degree పొందు; (కార్యమునుగూర్చి) సాగింపబడు, జరుగు; ముందునకువచ్చు, ఉదయించు, ఉత్పన్నమగు.

proceeding, n. కృత్యములలో ముఖ్యముగా; చర్య, వర్తన; *legal ~s*, న్యాయశాస్త్రానుసారము జరుపు చర్యలు; (as title) *P~s of Royal Society* etc., శీర్షికలో జరిగిన కార్యకలాపములు అను అర్థములో ఉపయోగింపబడు మాట.

proceeds, n. pl. పంట, ఫలము, లాభము.

proceleusmatic, a. & n. (prosody). ~ (*foot*), నాలుగు లఘువులుగల గణము.

procellarian, a. & n. Petrel పక్షుల వంశమునకు చెందిన (పక్షి).

process[1], n., & v.t. 1. గతి, క్రమణము, సాగుదల, esp. *in ~ of construction*, నిర్మాణములోనున్న; *in ~ of time*, కాలక్రమేణ; ప్రక్రియ, కార్యాచరణక్రమము, ముఖ్యముగా ఉత్పత్తి; ముద్రణ, photography మొ. వానిలో కార్యాచరణక్రమము; సహజమైన లేదా ప్రయత్నరహితమైన వర్తన, ఒకదానివెనుక మరియొకటిగా వచ్చు మార్పులు. 2. చేతితో చెక్కుటగాక మరియొక పద్ధతిలో తయారైన దిమ్మెతో వేసిన ముద్ర. 3. చట్టరీత్యా చర్య, లాంఛనప్రాయముగా ఈ చర్య ప్రారంభము, దీనికి సంబంధించిన సమను లేదా ఆదేశపత్రము; (*~-server*, అమీనా). 4. (anat., zool. bot.). అదనపు పెరుగుదల, ఉబ్బు. 5. v.t. (వ్యక్తిపై) చట్టరీత్యా చర్య జరిపించు; పదార్థమును, ఆహారమును ప్రత్యేక ప్రక్రియకు లోనుచేయు, ప్రక్రియద్వారా రేఖాచిత్రపు నకలుతీయు. ~ER[1], ~OR, nn.

process[2], v.i. (colloq.). ఊరేగింపుగా నడచు.

procession, n., & v.i. & t. మనుష్యులు (లేదా పడవలు మొ. వి) బారులుతీరి ముందునకు సాగుట, ముఖ్యముగా మతసంబంధమైన ఊరేగింపు లేదా ఉత్సవదినమున సాగు ఊరేగింపు; ఇట్లు ఊరేగుచున్న జనసమూహము; (fig.) సక్రమముగ పోటీజరుగని పరుగుపందెము; (theol.) పరిశుద్ధాత్మ నిర్గమనము; *~ caterpillars*, బారులుకట్టి పోవు గొంగడిపురుగు రకములు, ఇట్లే *~ moth*, ~ARY[1] a.; (v.i.) ఊరేగింపుగాపోవు; (v.t.) వీధివెంట ఊరేగింపులో నడచివెళ్ళు.

processional, a. & n. 1. ఊరేగింపునకు సంబంధించిన; ఊరేగింపులలో వాడునట్టి, మోసికొనిపోవునట్టి, పాడునట్టి. 2. n. ఊరేగింపులో పాడు భజనగీతము; (eccl.) ఊరేగింపులో పాడు కీర్తనల అధికారికగ్రంథము.

procession|ist, n. ఊరేగింపులో పోవువాడు. ~IZE v.i.

proces verbal, n. సభాకార్యకలాపముల లిఖిత నివేదిక; (Fr. law) నేరము ఆరోపించుట కాధారభూతమైన వాస్తవములను తెలుపు లిఖితపత్రము. [F]

prochronism, n. ఘటన మొ. వానిని నిజముగ జరిగిన తేదీకంటె పూర్వపు తేదీలో జరిగినట్లు వ్యవహరించుట, as *races held in June & called by a ~ the Mays*, జూన్ నెలలో జరుగు పరుగు పందెములను ~ మూలమున Mays అని పిలుచుట.

proclaim, v.t. బహిరంగముగను, అధికారికముగను ప్రకటించు, చాటిచెప్పు; (యుద్ధమును, శాంతిని) ప్రకటించు; రాజునకు సింహాసనము సంక్రమించుట అధికారికముగ ప్రకటించు; (వ్యక్తి, వస్తువు) అధికారపూర్వకముగా (రాజద్రోహి మొ.) అని ప్రకటించు; (విషయము మొ.) బహిరంగముగా ప్రకటించు; (జిల్లా మొ. వానిని) చట్టరీత్యా కొన్ని కట్టుబాట్లకు లోనుచేయు, ప్రకటనద్వారా (సమావేశము మొ.) నిషేధించు. proclamATION n., proclamatORY a.

proclitic, a. & n. (gram.). ఉచ్చారణలో తరువాతి పదముతో కలిపి ఉచ్చరించునట్టి ఊనికలేని (ఏకాక్షరము).

proclivity, n. (కర్మపట్ల, ముఖ్యముగా చెడు పనిపట్ల) చిత్తాభిముఖ్యము, ప్రవణత.

proconsul, n. (Rom. hist.) Roman రాష్ట్రమును పాలించు రాజప్రతినిధి; (సామ్రాజ్యములో) senate ఉన్న రాష్ట్రపు పాలకుడు; || (rhet) ఆధునిక యుగమున వలసరాజ్యము మొ. వాని పాలకుడు; (*pro-consul*) deputy consul, ఉపరాజ్య ప్రతినిధి. ~AR[1] a., ~ATE[1](1), ~SHIP, nn.

procrastin|ate, v.i. & t. కాల విలంబనము చేయు, జాప్యముచేయు; (rare) (పని) వాయిదావేయు; ~atingLY[2] adv., ~ATION, ~atOR, nn., ~atIVE, ~atORY, aa.

procre|ate, v.t. పుట్టించు, ఉత్పత్తిచేయు (సంతానము లేదా abs.). ~ANT, ~atIVE, aa., ~ATION n.

Procrustean, a. బలాత్కారపు పద్ధతులలో ఏకరూపత కలిగింపజూచెడి.

|| **proctor,** n. (Camb. & Oxf. Univv.) ఏటేట నియమింపబడి, వివిధ బాధ్యతలు, ముఖ్యముగా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగునట్లు చూచు బాధ్యత, అప్పగింపబడిన ఇద్దరు ఉద్యోగుల (*senior, junior ~*, పెద్ద, చిన్న ~)లో ఏ ఒకరైనను; (law) పౌరచట్టము లేదా మతసంబంధమైన చట్టము అమలుపరచుచు న్యాయస్థానములో కొన్ని విధముల వ్యాజ్యములను విచారించు ఉద్యోగి; *King's, Queen's P~*, వారసత్వము, విడాకులు మొ. వానికి సంబంధించిన వ్యాజ్యములలో కుట్ర లేదా వాస్తవములను దాచుట జరిగినదని ఆరోపింపబడినప్పుడు జోక్యము చేసికొను అధికారముగల ఉద్యోగి. proctorIAL a., ~SHIP n.

|| **proctoriz|e, -is|e,** v.t. (ఇంకను పట్టము పొందని విద్యార్థి మొ. వానిపై) proctor యొక్క అధికారము చెలాయించు. ~ATION n.

procumbent, a. సాగిలిపడిన, బోరగిలపడిన. (bot.) నేలబారుగ ఎదిగెడి.

procuration, n. సేకరణ, సంపాదనము, తెచ్చుట, procurAL(2), procurANCE nn; attorney యొక్క విధి, అనుమతింపబడిన చర్య; || (eccl.) Bishop కాని, మరియొకడు కాని విచ్చేసినప్పుడు అతనికి కావలసిన ఆహారము మొ. వానిని లభింపజేయుట, ఇప్పుడు అందుకు బదులుగా కొంత సొమ్ము చెల్లించు ఏర్పాటు జరిగినది; అప్పుకుదిర్చినందుకు ఇవ్వవలసిన రుసుము; తార్పుడు వృత్తి లేదా ఆ నేరము.

procurator, n. (Rom. hist.). అధినివేశము లోని ఖజానా అధికారి; ప్రతినిధి, ముఖ్యముగా చట్టరీత్యా ఒకని పక్షమున వ్యవహరించు అధికారము కలవాడు; కొన్ని Italian నగరములలో న్యాయాధికారి; || *~ fiscal*, Scotland లో జిల్లా స్థాయి ప్రభుత్వ న్యాయవాది. procuratorIAL a.; ~SHIP n.

procuratory, n. ఒకని తరపున వ్యవహరించుటకు అధికారికమైన అనుమతి, esp. *letters of ~*, అట్టి అనుమతిపత్రము.

procuratrix, n. సన్న్యాసినుల మఠములో

సనించుట వానికి సంబంధించిన లౌకిక వ్యవహారములను నిర్వహించు క్రైస్తవ సన్యాసి.

procure, v.t. & i. శ్రద్ధ లేదా ప్రయత్నము వల్ల సేకరించు, సంపాదించు; (arch.) సాధించు, జరుగునట్లుచేయు; తార్పుగాడు లేదా తార్పుగత్తెగా వ్యవహరించు. procurABLE a., ~MENT n.

procurer, n. వ్యభిచారములలో, ముఖ్యముగా; స్త్రీలను తార్పు పురుషుడు లేదా స్త్రీ. ~ESS[1] n.

prod, v.t. & i., & n. 1. ముల్లుగర్ర, కట్టె చివర మొ. వానితో పొడుచు; (fig.) కార్యాచరణకు ప్రోత్సహించు; ... 2. n. ... వాడి కొనగల పరికరము.

prodelision, n. తొలి అచ్చులోపము (as in *I'm* for *I am*).

prodigal, a & n. నిర్లక్ష్యముగా దుబారా ఖర్చుచేయు (వ్యక్తి); సమృద్ధిగా; ~ *son,* పశ్చాత్తప్తుడైన పాపి, సంచారము చేసి తిరిగి వచ్చినవాడు మొ. (*Luke* xv. 11-32). ~ITY n., ~LY[2] adv.

prodigalize, -ise, v.t దుబారాగ వ్యయముచేయు.

prodigious, a. అద్భుతమైన, విభ్రాంతికరమైన; గురుతరమైన, అసాధారణమైన. ~LY[2] adv., ~NESS n.

prodigy, n. అద్భుత విషయము, ముఖ్యముగా ప్రకృతిగతికి ... (ఏదైన గుణము మున్నగు) ఆశ్చర్యకరమైన లక్ష్యము; అసాధారణ ప్రజ్ఞలుగల వ్యక్తి, ముఖ్యముగా వయస్సుకు మించిన బుద్ధికౌశలముగల బిడ్డ; as (attrib) *a ~ violinist,* చిన్ననాడే violin వాదనలో గొప్ప నైపుణ్యము ప్రదర్శించిన వ్యక్తి.

prodrom|e, n. మరియొక పుస్తకమునకు సంబంధించిన ప్రాథమిక పుస్తకము లేదా పూర్వఖండము; (med.) రాగల వ్యాధికి మొదటిసూచన. ~AL, prodromIC, aa.

produce[1], n. ఉత్పత్తిచేసిన మొత్తము, ఫలము, ముఖ్యముగా ఖనిజపు మేలిమిని పరీక్షించుటలో మొదట లభించినది; (also *raw* ~) సామూహికముగా వ్యావసాయికమైన, ప్రకృతిసహజమైన ఫలసాయము; (శ్రమ, కృషి మొ. వాని) ఫలితము.

produce[2], v.t. పరీక్షించుటకు లేదా గమనించుటకొరకు ముందుంచు; (నాటకము నటులు, పుస్తకము మొ. వానిని) ప్రదర్శించు ...; (geom) పొడిగించు (రేఖను బిందువు వరకు) సాగించు; ముడిసరుకు మొ. వాని నుండి (వస్తువులు) ఉత్పత్తిచేయు, (సంచలనము మొ. వి) కలిగించు, (భూమి మొ. వానిని గూర్చి) (పంట) పండు; (జంతువు) పిల్లలను పెట్టు; (మొక్క) కాయలుకాయు. producIBILITY n., producIBLE a.

producer, n. వ్యవహారములలో; esp.: (pol. econ.) ఉత్పత్తిదారుడు (cf. CONSUMER); (cinemat) చలనచిత్ర నిర్మాత; ~ *gas,* మండెడి వాయువు.

product, n. సహజప్రక్రియవల్ల గాని, ఉత్పత్తి చేయుటవల్ల గాని ... వస్తువు; ఫలితము; (math) ... లబ్ధము (chem) ఒక పదార్థములో మొదట లేకుండ, దాని విశ్లేషణదశలో సంభవించు యౌగికము.

production, n. ఉత్పాదనము, ఉత్పత్తిచేయుట; మొత్తము ఫలసాయము. సృజించిన వస్తువు, ముఖ్యముగా సాహిత్యము లేదా చిత్రలేఖనములో చేసిన సృష్టి.

productive, a. ఉత్పాదకము, ఉత్పత్తిచేయు ప్రవృత్తిగల; (pol. econ.) వినిమయము చేయుటకు వీలైన సరకును ఉత్పత్తిచేసెడి; విస్తారముగా ఫలించునట్టి, ఉత్పత్తిచేయునట్టి. ~LY[2] adv., ~NESS n., productivITY n., ఉత్పత్తిచేయగల సామర్థ్యము, ఉత్పత్తి చేయబడగల లక్షణము లేదా ఉత్పత్తిచేయబడుదశ; గంటకు ... చేయు ఉత్పత్తి, (loosely) అధికము కావింపబడిన ఉత్పత్తి.

proem, n. పుస్తకము లేదా ప్రసంగమునకు పీఠిక, అవతారిక, ఆరంభము, పరిచయాత్మక ప్రాథమిక రచన. proemIAL a.

profane[1], v.t. (పవిత్ర వస్తువును) భక్తిహీనముగా లేదా నిర్లక్ష్యముగా చూచు; (గౌరవార్హమైన దానిని) అగౌరవపరచు, మైలపరచు. profanATION n.

profane[2], a. పవిత్రమైనదానికి లేదా Bible కు చెందని; మతసంస్కారములు లేదా రహస్యోపదేశము పొందని; (పూజలు మొ. వానిని గూర్చి) క్రైస్తవేతరమైన; భక్తిహీనమైన, దైవభావముపట్ల తిరస్కారముగల. profanITY n., LY[2] adv., ~NESS n.

profess, v.t & i. (గుణము, భావము) తనకు కలదని చెప్పుకొను, కపటనటన చేయు; బహిరంగముగా చాటు; (మతము, దైవము, క్రీస్తు) పట్ల తన విశ్వాసమును, అనుసరణమును నొక్కిచెప్పు; (న్యాయవాదము, వైద్యము మొ. వానిని) తన వృత్తిగా చేసికొను; ఆచార్యత్వము వహించి బోధించు; ఆచార్యునిగా విధులను నిర్వహించు.

professed, a. స్వయముగ ఒప్పుకొన్న; అని భావింపబడు, పైకి చెప్పిన; professedLY[2] adv. తాను అట్టివాడనని చెప్పుకొను; ~ *monk, nun,* సన్యాసదీక్ష వహించిన పురుషుడు, స్త్రీ.

profession, n. ప్రకటన, చెప్పుకొనుట; ఒక మతముపట్ల తన విశ్వాసమును ప్రకటించుట; మతదీక్షా శపథము, మతదీక్ష పొందియుండుట; వృత్తి, ముఖ్యముగా అధ్యయన విజ్ఞానశాస్త్ర సంబంధమైనది: *the learned ~s,* మతోద్యోగము, న్యాయశాస్త్రము, వైద్యము; ~LESS a ; ఈ వృత్తి నవలంబించిన వ్యక్తుల సమూహము. esp. (theatr. sl.) నటులు.

professional, a. & n. 1. వృత్తికి సంబంధించిన, చెందిన, దానితో సంబంధముగల; ~ *politician, etc.* వ్యాపారముగా రాజకీయములలో నున్న మొ.; ~ *cricketer,* etc., డబ్బుకొరకు cricket మొ.,ఆడెడువాడు (cf. AMATEUR). 2. n. వృత్తిగా అవలంబించిన పురుషుడు, esp. (abbr. *pro*) డబ్బు కొరకు cricket, golf మొ. వి ఆడువాడు. ~LY[2] adv

professionalism, n. వృత్తి లక్షణము, ధర్మము; వృత్తిగా ఆడెడు క్రీడాకారులను నియమించు విధానము. ~IZE(3) v.t.

professor, n ‖ (ఒక మతధర్మము)అనుసరించుచున్నట్లు చెప్పుకొనువాడు; ఉన్నతస్థాయికి చెందిన అధ్యాపకుడు, ముఖ్యముగా విశ్వవిద్యాలయములలో ఆచార్యుడు (prefixed as title, abbr. *Prof.*); ~ATE[1](1), ~LESS[1], professoriATE[1](1), ~SHIP nn., professorIAL a., professorialLY[2] adv.; డాబునకు పేరు ముందుచేర్చుకొను బిరుదు; (sl.) డబ్బుకొరకు వృత్తి చేపట్టినవాడు.

proffer, v.t., & n. 1. (కానుక, సేవ మొ.) అర్పించు; (arch) చేయుటకు సంసిద్ధుడగు. 2. n. అర్పించు.

proficient, a. & n. ఆరితేరినవాడు, ప్రవీణుడు. proficiENCY n., ~LY[2] adv.

profile, n . & v.t (ముఖ్యముగా వ్యక్తి ముఖము యొక్క) ప్రక్కభాగము యొక్క రేఖాచిత్రము, పూర్తిగా నల్లనిచిత్రము

లేదా ఇతరమైన చిత్రణము; ~IST n.; *drawn* etc. *in* ~*e*, ఒకవైపునుండి కనిపించిన తీరున గీయబడినది మొ., ముఖ్యముగా మానవ ముఖముయొక్క పార్శ్వభాగపు స్థూలచిత్రణము; (journalism) వ్యక్తి యొక్క జీవితమును లేదా శీలమును చిత్రించు లఘురచన; (fortif.) కోటయొక్క శిఖరమున అడ్డుగానుండు భాగము, మట్టితోకట్టిన అడ్డుకట్టయొక్క మందము మొ, రంగస్థలముమీద దృశ్యము చిత్రింపబడిన చదునైన అట్ట. 2. v.t. పార్శ్వచిత్రములో చూపు, పార్శ్వచిత్రము ననుసంధించు.

profit¹, n. ప్రయోజనము, లాభము, ఆర్థిక లాభము, పెట్టుబడిపై అంతకుమించి లభించునది; (book-keep.) ~ & *loss account*, ఆయవ్యయములను చూపి నికరలాభమునో, నష్టమునో తేల్చు లెక్క; ~-*sharing*, లాభము పంచుకొనుట, ముఖ్యముగా ఉద్యోగములో నియమించిన యజమాని, అతని ఉద్యోగులు తమమధ్య పంచుకొనునది. ~LESS a., ~lessLY² adv., ~lessNESS n.

profit², v.t. & i. (వస్తువునుగూర్చి) ప్రయోజనకారిగనుండు; ఉపయోగదాయకముగ నుండు; (వ్యక్తి మొ. వానినిగూర్చి) లాభము లేదా సహాయముపొందు.

profitable, a. లాభదాయకము, ఉపయుక్తము; లాభమునిచ్చునట్టి, డబ్బును సమకూర్చునట్టి. ~NESS n., profitabLY² adv.

profiteer, v.i., & n. 1. ప్రభుత్వము లేదా వినియోగదారుని ఇబ్బందులను ఆధారముగాచేసికొని విపరీతలాభముల నార్జించు (ముఖ్యముగా ఏవస్తువున కొరత ఏర్పడినప్పుడట్లు చేయు గుత్తదారులు, మరియు వ్యాపారులనుగూర్చి). 2. n. అట్లు విపరీత లాభము నార్జించువాడు.

profilg|ate, a. & n. 1. విశృంఖలముగ వర్తించు, నీతిభ్రష్టమగు, నిర్లక్ష్యముగ ధనవ్యయముచేయు. 2. n. అట్లు వర్తించు వ్యక్తి. ~ACY n., ~ateLY² adv.

profound, a. & n. 1. అపారజ్ఞానము లేదా బుద్ధిసూక్ష్మత కలిగినట్టి, చూపునట్టి; దీర్ఘముగ చదువవలసినట్టి లేదా యోచింపవలసినట్టి; (స్థితి లేదా లక్షణమునుగూర్చి) లోతైన, గాఢమైన, అపారమైన; చాలలోతున్న, లోతుమండి వచ్చిన, లోతునకు విస్తరించిన. 2. n. (poet.) అగాధము. ~LY² adv., ~NESS, profoundITY, nn.

profuse, a. ధారాళము, అతి; (వస్తువులనుగూర్చి) మిక్కిలి సమృద్ధము; పుష్కలము ~LY² adv., ~NESS, profusION, nn.

prog¹, n. (sl.). (ముఖ్యముగా ప్రయాణము లేదా విహారయాత్రలో తినుటకై) ఆహారము.

‖ **prog²**, ‖ **proggins**, nn. & vv.t. (sl.). Oxford లేదా Cambridge విశ్వవిద్యాలయములో proctor; (v.t.) proctor అధికారము చెలాయించు. [abbr.]

progenitive, a. సంతానోత్పత్తి చేయగల, సంతానోత్పత్తితో సంబంధముగల.

progenit|or, n. వ్యక్తి, జంతువు, లేదా మొక్కయొక్క పూర్వికుడు, మూలము; (fig.) రాజకీయములలో లేదా యోచనలో ముందునడచి దారిచూపినవాడు, నకలునకు మూలము. ~orIAL a., ~orSHIP, ~rESS¹, nn.

progeniture, n. సంతతి (ఉత్పాదనము).

progeny, n. వ్యక్తి, జంతువు లేదా మొక్కయొక్క సంతతి, వంశస్థులు; (fig.) ఫలితము

‖ **proggins**. See PROG².

proglott|is, n. (pl. ~*ides*). ఏలికపాము ఖండము.

prognath|ous, a. పొడుచుకొనివచ్చిన దౌడలుగల; (దౌడలనుగూర్చి) పొడుచుకొనివచ్చిన. prognathIC a., ~ISM n.

prognosis, n. పూర్వనిరూపణము, esp. (med.) వ్యాధిపరిణామమును ముందుగా సూచించుట.

prognostic, n. & a. 1. పూర్వసూచన, శకునము; జోస్యము, భవిష్యత్తుచెప్పుట. 2. adj. ముందుగాచెప్పునట్టి, రాబోవునది తెలుపునట్టి.

prognostic|ate, v.t. (ఘటన మొ.) ముందుగానే ఊహించిచెప్పు, (వస్తువులనుగూర్చి) భవిష్యత్సూచనచేయు, సూచించు. ~ABLE, ~atIVE, ~atORY, aa., ~ATION, ~atOR nn.

programme, -am, n., & v.t. 1. ఘటనల క్రమమునుగూర్చిన వర్ణనాత్మక ప్రకటన; జరుపబోవు కార్యకలాపములయొక్క సునిశ్చిత ప్రణాళిక, కార్యక్రమము; (colloq.) *what is the* ~ *for today?*, ఈరోజు మనమేమి చేయబోవుచున్నాము?; ~-*music*, దృశ్యముల లేదా సంఘటనల పరంపరను సూచించుట కుద్దేశింపబడిన సంగీతము; ~ *picture* (cinemat.), కార్యక్రమములో భాగముగా చూపబడు చలనచిత్రములలో ప్రధాన చిత్రము కాక మరియొకచిత్రము. 2. v.t. కార్యక్రమమును లేదా నిశ్చిత ప్రణాళికను తయారుచేయు.

progress¹, n. పురోగమనము, ముందునకు సాగుట; *an inquiry is now in* ~, విచారణ ఇప్పుడు సాగుచున్నది; అభివృద్ధి, వికాసము, as *made no* ~ *in his studies*, అతడు చదువులో ముందునకు సాగుటలేదు; ‖ (arch.) అధికారిక ప్రయాణము, సంచారము, ముఖ్యముగా *royal* ~, రాజుగారి అధికారిక ప్రయాణము.

progress², v.i. ముందునకు కదలు; కొనసాగింపబడు, as *the controversy still* ~*es*, ఆ వివాదమింకను సాగుచున్నది; అభివృద్ధిచెందు, పెరుగు, as *science* ~*es*, విజ్ఞానశాస్త్రము అభివృద్ధిచెందుచున్నది.

progression, n పురోగతి; (math.) *arithmetical* ~, సంకలనశ్రేఢి; *geometrical* ~, గుణాత్మకశ్రేఢి; *hormonic* ~, అంశశ్రేఢి; (mus.) ఒక స్వరమునుండి లేదా ఒక తంత్రినుండి మరియొకదానికి పోవుట. ~AL a.

progressionist, n. పురోగతి కావలెనని వాదించువాడు (ఉదా. రాజకీయమైన లేదా సాంఘిక విషయములలో), (also progressIST n.); భూమిమీద ప్రాణికోటి అల్పజీవులనుండి పెద్ద ప్రాణులుగా క్రమవికాసము చెందెనని విశ్వసించువాడు, క్రమపరిణామవాది.

progressive, a. & n. 1. పురోగామి, ముందునకు సాగెడి; ఒక్కొక్క అడుగు చొప్పున సాగుచున్న, క్రమానుసారి; ~ *whist*, etc. వేరువేరు బల్లలవద్ద వేర్వేరు జట్ల ఆటగాళ్ళు కూర్చొని ఆడుచు ఒక తడవ ఆట పూర్తి కాగానే కొందరు మరియొక బల్లదగ్గరకు మారుచు ఆడు పేకాట మొ.; సాంఘిక స్థితులు, నడత, సామర్థ్యము మొ. వానిలో ముందంజవేయుచున్న; (వ్యాధిని గూర్చి) క్రమముగా ముదురుచున్న; అభ్యుదయమును లేదా సంస్కరణను అభిలషించు. progressivISM n. 2. n. అభ్యుదయ విధానము కావలెననువాడు. ~LY² adv., ~NESS n.

prohibit, v.t. నిషేధించు, కూడదను. ~ER¹, ~OR, nn.

prohibition, n. నిషేధము; నిషేధించు

ఉత్తరువు, శాసనము; చట్టరీత్యా మద్యనిషేధాజ్ఞ: ~IST n.; (law) ఒక దావా విచారణ జరుపు అధికారము దానికి లేదని క్రింది కోర్టును ఉన్నత న్యాయస్థానము నిషేధించుచు చేసిన ఉత్తరువు.

prohibitive, a. నిషేధాత్మకమైన; ఒక వస్తువును క్రమముగా గాని, అక్రమముగా గాని వాడుట లేదా కొనుటను నివారించుట కుపయోగపడునట్టి, as ~ *tax,* భరింపరాని ఎక్కువ పన్ను. ~LY^2 adv., ~NESS n., prohibitORY a.

project^1, v.t. & i. పథకము వేయు; విసరు; ~ one*self,* తననుండి ఇతరుల మనోభావములలోనికి, భవిష్యత్తులోనికి మొ. పోవు, (spirit.) దూరమునందున్న వ్యక్తికి కనబడునట్లు తన్నుతాను ఛాయారూపముగ మార్చుకొను; (chem.) అచ్చులుపోయు; ఉపరితలము మీదికి (వెలుగు, నీడ) పడునట్లు చేయు; (fig.) (భావము మొ. వాని) రూపకల్పన చేయు; (geom.) ఒక కేంద్రమునుండి దత్తపటములోని ప్రతి బిందువుద్వారా పోవునట్లు సరళరేఖలు గీచి, ఉపరితలముపై దానిని సంధించునట్టి తుల్యచిత్రమును రూపొందించు, ప్రక్షేపించు, (అట్టి రేఖలు) గీయు, (అట్టి తుల్యచిత్రము) రూపొందించు; (భూమి, ఆకాశము మొ.వాని) ప్రతిరూపముల్రాయు; (intr.) ముందునకు పొడుచుకొని వచ్చు.

project^2, n. పథకము, ప్రణాళిక.

projectile, a. & n. **1.** ముందునకు త్రోసెడి; బలప్రయోగముతో ముందునకు విసరబడుటకు వీలిచ్చునట్టి, ముఖ్యముగా తుపాకినుండి. **2.** n. ప్రక్షేప్యాస్త్రము, ప్రక్షేపించుటకు వీలైన ఆయుధము, తుపాకి.

projection, n. **1.** విసరుట. **2.** ఒక లోహమును మరియొక లోహముగా మార్చుట, as *powder of* ~, పరుసవేది చూర్ణము. **3.** పథకము వేయుట. **4.** ముందునకు పొడుచుకొని వచ్చుట; పొడుచుకొని వచ్చిన వస్తువు ముందునకు త్రోయుట. **5.** (geom.) రేఖాచిత్రమును ప్రక్షేపించుట (see PROJECT^1); ~ *of a point,* మూలపటములోని బిందువునకు తుల్యమగు కల్పితపటములోని బిందువు. **6.** భూగోళము లేదా ఖగోళముయొక్క ఉపరితలము(లోని ఏదైన భాగము)ను సమతలముపై చిత్రించుట, as *Mercator's* ~. **7.** మనస్సులోని కల్పితరూపమును బాహ్యవాస్తవముగా చూచుట. **8.** (cinemat.). తెరపై బొమ్మపడునట్లు చేసి చలనచిత్రము లను ప్రదర్శించుట. ~IST n.

projective, a. (Geom.) ప్రక్షేపణకు సంబంధించిన, దానినుండి ఏర్పడిన; ~ *property,* ప్రక్షేపణవల్ల మార్పురాని రేఖాచిత్రపు లక్షణము; మానసికముగ రూపకల్పనచేసెడి లేదా చేసిన. ~LY^2 adv.

projector, n. పథకము రూపొందించువాడు; లాభదృష్టితో వ్యాపారసంస్థలు స్థాపించువాడు; కాంతికిరణములను ఉపరితలముపై పడునట్లు లేదా తెరపై చలనచిత్రములు పడునట్లుచేయు యంత్రము.

prolapse, v.i., & n. (path.). తన స్థానము నుండి ముందునకు లేదా క్రిందికిజారు, భ్రంశమగు; (n.) = foll.

prolapsus, n. (path.). అవయవములో భాగము ముందునకు లేదా క్రిందికిజారుట, భ్రంశము, ముఖ్యముగా గర్భకోశము లేదా పురీషనాళము అట్లు భ్రంశమగుట. [L]

prolate, a. (Geom., of spheroid) ధ్రువవ్యాసరేఖ దిక్కుగా పొడిగింపబడిన (cf. OBLATE); వెడల్పుగా పెరుగుచున్న, వ్యాపించుచున్న; (fig.) విస్తారముగా వ్యాపించిన; (gram.) = foll. ~LY^2 adv.

prolative, a. (gram.). అభిధానమును విస్తరించుటకు లేదా పూరించుటకు ఉపయోగపడునట్టి.

prolegomen|on, n. (usu. in pl. ~*a*). పుస్తకము మొ. వానికి ముందుచేర్చు ప్రస్తావన, అవతారిక. ~ARY, ~OUS, aa.

prolepsis, n. (pl. *-pses*). పూర్వగ్రహణము, పూర్వసూచన; (gram.) పూర్వభావనతో విశేషణములను ప్రయోగించుట. proleptIC a., proleptICALLY adv.

proletaire, n. = foll. n. proletairISM(2) n. [F]

proletarian, a. & n. సమాజములో అట్టడుగు తరగతి (సభ్యుడు). ~ISM n., proletARY^1 n.

proletariat(e), n. (Rom. hist.; & mod., freq. derog.) సమాజములోని అట్టడుగు తరగతి; (pol. econ.) నిరుపేదలైన కూలిచేసి జీవించువారు, శ్రామిక వర్గమునకు చెందిన వారు; *dictatorship of the* ~, పెట్టుబడిదారుల, మధ్యతరగతివారి అణచివేత తరువాత శ్రామిక వర్గమువారి ఆధిపత్యము రావలెనను Communist ఆదర్శము.

prolicide, n. సంతానమును చంపుట, ముఖ్యముగా పుట్టకముందుగాని, పుట్టిన వెంటనే గాని. prolicidAL a.

proliferate, v.i. & t. ప్రాథమిక భాగముల గుణనమువల్ల తన్నుతాను పునరుత్పత్తిచేసికొను, వృద్ధిచెందు; (జీవాణువులు మొ. వానిని) ఇట్లు ఉత్పత్తిచేయు; శీఘ్రముగా పెంపొందు ~ATION n., ~atIVE a.

proliferous, a. (bot.). ఆకు లేదా పువ్వునుండి ఆకు లేదా మొగ్గలను ఉత్పత్తిచేయునట్టి; (also) మొగ్గలనుండి క్రొత్త మొగ్గలను ఉత్పత్తిచేయునట్టి, (zool.) ఒకదానినుండి మరియొకటి వేరగుట ద్వారా సంఖ్యలో విస్తరించు; (path.) జీవకణముల గుణము ద్వారా వ్యాపించునట్టి.

prolific, a. (అధిక) సంతతిని ఉత్పత్తిచేయునట్టి; విస్తారముగ ఉత్పత్తిచేయగలిగినట్టి, సమృద్ధిగా కలిగియున్నట్టి. ~ACY, prolifiCITY, ~NESS, nn.

proligerous, a. బిడ్డలను కనునట్టి.

prolix, a. సుదీర్ఘమైన, విసుగుపుట్టించునంతటి వాచాలతతోకూడిన, as ~ *speech,* సుదీర్ఘమైన ఉపన్యాసము. prolixITY n., ~LY^2 adv.

prolocutor, n. అధ్యక్షుడు, ముఖ్యముగా Church of England మతవ్యవస్థలోని కొన్ని సభలకు. ~SHIP n.

prologize, -guize, -ise, vv. i. ఉపోద్ఘాతము వ్రాయు లేదా చెప్పు.

prologue, n., & v t. ముఖ్యముగా నాటకమును పరిచయముచేయునట్టి తొలి ప్రసంగము, గీతము మొ , పూర్వరంగము, ప్రస్తావన; (fig) ఒకదానికి పరిచయాత్మకమైనదిగా ఉపయోగపడు చర్య, ఘటన; (v.t.) ఉపోద్ఘాతముతో పరిచయముచేయు, ఉపోద్ఘాతమును చేర్చు.

prolong, v.t. (పని, స్థితి మొ. వాని) కాలవ్యవధి పెంచు; స్థలపరిమాణమును పెంచు; పదముల ఉచ్చారణ పొడిగించు. ~ABLE a., prolongATION n.

prolusion, n. ప్రాథమిక వ్యాసము, లేదా ప్రయత్నము. prolusORY a.

prom, n. (colloq.). = PROMENADE concert. [abbr.]

promenade, n., & v.i. & t. **1.** వ్యాయామము, వినోదము, లేదా ప్రదర్శనముకొరకు గాని, సాంఘికాచారముగా గాని, జరుపు నడక, స్వారి, లేదా బండిపై సంచారము;

ఇందు కుద్దేశింపబడిన స్థలము, ముఖ్యముగా రాళ్ళు పరచిన బహిరంగమార్గము; ~ *concert*, శ్రోతలు క్రొత్తగా అనేకమునకు కూర్చొనక తిరుగుచు వినగలిగే సంగీతపు కచేరి, ~ ... ప్రయాణికుల వాహ్యాళి కనుకూలమైన పై బల్లలు. 2. v.i. వాహ్యాళిపోవు; promenadER n. 3. v.t. ఒక చోటుద్వారా వాహ్యాళి పోవు; వ్యక్తిని, ముఖ్యముగా ప్రదర్శనార్థము, ఒకచోట త్రిప్పు.

Promethean, a. సైపుణ్యములోను, శిక్షలోను Prometheus యొక్క, Prometheus వంటి

promin|ent, a. బయటకు పొడుచుకొనివచ్చిన; స్ఫుటముగా కనిపించు; ప్రత్యేకతగల. ~ENCE, ~ENCY, nn., ~entLY² adv.

promiscuous, a. వివిధములు క్రమరహితముగ కలిసిన కూర్పు, (w. pl. n.) వేరువేరు రకములు కలిసియున్నట్టి; విచక్షణ రహితమైన; ~ *bathing*, స్త్రీ పురుషులు కలిసి స్నానమాడుట; ~ *sexual relations*, వివాహముతో, సహవాసముతో బద్ధముకాని లైంగిక సంబంధములు; (colloq.). యాదృచ్ఛికమైన. promiscuITY n., ~LY² adv.

promise¹, n. వాగ్దానము; వాగ్దానము చేయబడిన విషయము; *breach of* ~, వాగ్దానము భంగముచేయుట; *land of* ~, (see foll.): (fig.) భావికాలమున కార్యసిద్ధి లేదా సత్ఫలితములు కలుగునను ఆశకు ఆధారము.

promise², v.t. & i. (వ్యక్తికి) వాగ్దానము చేయు; (abs.) *cannot positively* ~, నిశ్చయముగా వాగ్దానము చేయలేను; ~ *oneself*, లభించునని ఆశించు: (colloq.) నమ్మించు, as *I* ~ *you, it will not be so easy*, అది అంత సులభముకాదు, నామాట నమ్ముము; (fig.) జరుగునని భావించుట కవకాశమిచ్చు, as *these discussions* ~ *future storms*, ఈ వాగ్వాదములు మును ముందు ఘర్షణలకు దారితీయునని తోచుచున్నది, సంభవమని తోచు; (abs.) ~ *well*, etc., మంచి మొ. ఫలితములు కలుగునని సూచించు; ~*d land* (also *land of* ~), Canaan దేశము, (Bible లోని book of Genesis కథలో) దేవుడు తాను ఎంచుకొన్న తన అనుయాయులకు వాగ్దానము చేసినట్టిది, స్వర్గము, ఆనందము లభ్యమగునని ఆశించు ప్రదేశమైనను. promisER n.

promisee, n. (law). వాగ్దానము చేయబడిన వ్యక్తి. promisOR n.

promising, a. పురోభివృద్ధి సూచనగల, ఆశతో కూడిన, ఆశాజనకమైన. ~LY² adv

promissory, a. వాగ్దానము తెలుపునట్టి లేదా నిశ్చయమైనట్టి ... ఒకరికి ఇచ్చునట్టి; ~ *note*, ప్రామిసరీపత్రము, వాగ్దానపత్రము.

promontor|y, n. సముద్రములోనికి చొచ్చుకొనియున్న ఉన్నత భూభాగపు అగ్రము, భూశిరము, (anat.) శరీరములో ఉబ్బెత్తుగా నుండు భాగములు. ~iED² a.

promote, v.t. వ్యక్తికి ఉన్నత పదవిని, స్థానమును, ఇచ్చు; (ప్రక్రియ. ఫలము) సాధించుటకు తోడ్పడు, ప్రోత్సహించు (చట్టము) అమలులోనికి వచ్చుటకు చురుకుగా తోడ్పాటు నిచ్చు, parliament లో ప్రభుత్వేతర శాసనము సభ్యుల ఆమోదము పొందుటకు తగు ప్రయత్నముచేయు; *(ఉత్పత్తిచేసిన సరకును) ప్రచారముచేసి అమ్ము; (chess) బంటును మంత్రి మొ. పావుల స్థానమునకు తెచ్చు. promotION n., promotIVE a.

promoter, n. కృతకర్మములలో; esp. (also *company* ~), ఉమ్మడివ్యాపారసంస్థ ఏర్పాటుకై ప్రచారము, కృషిచేయువాడు; (freq. derog. ~ISM n).

prompt¹, a & n. పనిలో చురుకైన, చురుకుగా పనిచేయు, త్వరగాకాని వెంటనేగాని చేయబడిన, జరిగిన మొ., as ~ *payment*, వెంటనే డబ్బు చెల్లించుట; ~ITUDE, ~NESS, nn., ~LY² adv.; *for* ~ *cash*, ఉన్నచోటుననే డబ్బు చెల్లించినచో; (commerc., of goods) వెంటనే రవాణా చేయుటకును, పైకము చెల్లించుటకును. 2. n. డబ్బు చెల్లింపునకు ~-*note* లో చేర్కొన బడినట్టి గడువు.

prompt², v.t., & n 1. (వ్యక్తి మొ. వానిని పనికి) పురికొల్పు, ప్రేరేపించు: (నటుడు, వాక్యములు చదువువాడు మొ. వారికి) రాబోవు మాట అందించు, (సంకోచపడుచున్న ఉపన్యాసకునకు) మాట సూచించి సహాయపడు; (భావము. యోచన, క్రియ) ప్రోత్సహించు, కలుగునట్లుచేయు. 2. n. ముఖ్యముగా నటునకు జ్ఞప్తిచేయుటకు చెప్పునది; ~-*book*; prompter ఉపయోగార్థము ఉండు నాటకపు ప్రతి. ~-*box*, రంగస్థలముపై prompter కూర్చొనుచోటు; ~*side*, రంగస్థలముపై prompter ఉండువైపు, సాధారణముగ ఎడమవైపు, (abbr. *p.s*).

prompter, n. ప్రేరేపణనిచ్చువాడు. esp. (theatr) ప్రేక్షకులకు కనిపించకుండ కూర్చొని నటునికి జ్ఞప్తికి సహాయముగా వాక్యములు, రాబోవుమాట అందించువాడు.

prompting, n. హృదయములో esp. *the* ~*s of conscience* etc., అంతఃకరణముయొక్క ప్రేరణలు మొ.

promulgate, v.t. ప్రజలకు వెల్లడిచేయు, (మత ధర్మము మొ.) ప్రచారముచేయు, (శాసనము, వార్త) చాటిచెప్పు. ~ATION, ~atOR, nn.

promulge, v t. (arch.), = prom.

pronaos, n. (Gk ant.). దేవాలయముకు ముందుభాగమున ద్వారమండపముచేతను, ముందునకు వచ్చిన ప్రక్క గోడలచేతను చుట్టబడియున్న స్థలము.

pronate, v.t. (physiol.). చెయ్యి, మోకాలు బోర్లగిలవేయు (cf. SUPINATE). ~ATION n.; అవతానము.

pronator, n. చేయి, కాలు బోర్లగిలవేయునట్టి లేదా బోర్లగిల వేయుటకు తోడ్పడునట్టి స్నాయువు, అవతానిక.

prone, a. ముందునకు వంగిన, బోర్లగిలబడిన, (loosely) పూర్తిగా పడియున్న, సాగిలబడిన; ~LY² adv.: (భూమిని గూర్చి) వాలియున్న, (loosely) పల్లపాలుగనున్న, తలక్రిందుగ; ఇచ్చగించు, ఉన్ముఖమైన, (గుణము, చేత లేదా స్థితి మొ. వానికి) ఆస్పదమైన. ~NESS n.

proneur, n. స్తుతించువాడు, వంది. [F]

prong, n., & v.t. ముల్లుకోల; ముండ్ల గరిటెలోని వాడిగనుండు ప్రతిముల్లు; ~ED² a.; (v.t.) చీలిన ముల్లుపంగలుగల పనిముట్టుతో చీల్చు, పొడుచు, (మట్టి మొ. వానిని) త్రవ్వు; ~-*buck*, -*horn*, -*horned antelope*, N. America లో గున్నిని పోలినట్టి నెమరువేయు జంతువు.

pronominal, a. సర్వనామ (స్వభావ) సంబంధమైన. ~LY² adv.

pronoun, n. సర్వనామము, నామవాచకమునకు మారుగా వాడు పదము; *personal* ~*s*, పురుషవాచక సర్వనామములు; *interrogative* ~*s*, ప్రశ్నార్థక సర్వనామములు; *relative* ~*s*, సంబంధివాచకములు; *possessive* ~*s*, షష్ఠ్యర్థక సర్వనామములు; *demonstrative* ~*s*, నిర్దేశక సర్వనామములు; *distributive* ~*s*, వ్యక్తివాచక

సర్వనామములు: *indefinite ~s*, అనిర్దేశక సర్వనామములు.

pronounce, v.t. & i. 1. లాంఛనప్రాయముగా లేదా గంభీరముగా (తీర్పు, శిక్ష, శాపము మొ.) పలుకు, అభిప్రాయము ప్రకటించు; ~MENT n. 2. తీర్పుచెప్పు, తన అభిప్రాయముగా చెప్పు. 3. ఉచ్చరించు (శబ్దము మొ). ~ABLE a.

pronounced, a. కృదర్థములలో; also స్పష్టమైన, నిశ్చితమైన. pronouncedLY[2] adv.

pronouncing, n. కృదర్థములలో; (attrib.) ~ *dictionary*, శబ్దముల ఉచ్చారణను సూచించు నిఘంటువు.

***pronto,** adv. (sl.). సత్వరము, త్వరగా.

prontosil, n. Sulphonamide వర్గమునకు చెందిన ఒక మందు. [P]

pronunciamento, n. ప్రకటనపత్రము, esp. (Spanish భాష మాట్లాడు దేశములలో) తిరుగుబాటుదారుల ప్రకటనపత్రము. [Sp.]

pronunciation, n. మాటను ఉచ్చరించు విధము, ఒక వ్యక్తి మాటలను ఉచ్చరించు తీరు.

proof[1], n. 1. ఒక విషయము వాస్తవమని నిర్ధారణచేయుటకు తగిన లేదా తోడ్పడు ఆధారము, సాక్ష్యము; ~LESS a.; న్యాయశాస్త్ర సంబంధమైన లిఖితసాక్ష్యము లేదా మౌఖికసాక్ష్యము. 2. నిరూపించుట, రుజువుచేయుట. 3. || (Sc. law). పంచాయతీదారులు లేకుండ న్యాయాధికారులు జరుపు విచారణ. 4. పరీక్ష. 5. తుపాకులు మొ. వాని పరీక్ష (చేయు చోటు). 6. (arch.). చొరరాని, దుష్ప్రవేశత. 7. బట్టీ సార గుణ ప్రమాణము. 8. (*First*) ~, అచ్చుకూర్చిన తరువాత తప్పులు దిద్దుటకు తీయు (మొదటి) నకలు (cf. REVISE); ~*-reader*, అచ్చు నకలు సరిదిద్దువాడు; ~*-sheet*, అచ్చు నకలు కాగితము. 9. చెక్కబడిన దిమ్మెనుండి సాదా ప్రతులను ముద్రించుటకు ముందు పరిమితసంఖ్యలో జాగ్రత్తగా తీసిన నకళ్ళు & usu. (also ~ *before letters*), మాటలు చేర్చకముందు తీసినట్టివి; *artist's, engraver's* ~, చిత్రకారుడు, ఫలకముపై చెక్కినవాడు పరీక్షించుటకు లేదా సవరించుటకు తీసిన నకలు; *signed* ~, చిత్రకారుడు చేవ్రాలుచేసిన మొదటి నకళ్ళలో ఒకటి. 10. శోధనశాళిక. 11. ~*-plane*, విద్యుత్ ప్రసార పరిమితిని కొలుచుటకు వాడు పరికరము.

proof[2], a., & v.t. 1. (కవచమునుగూర్చి) దార్ఢ్యము పరీక్షింపబడినది; దుర్భేద్యము, esp. in comb., as *bullet-*~, తుపాకి గుండు చొరరానిది. 2. v.t. చొరరానీయకుండచేయు. ముఖ్యముగా (బట్ట మొ. వానిని) నీరు చొరరానీయకుండచేయు.

prop[1], n., & v.t. & i. 1. బలమైన ఊత, ఆసరా, ముఖ్యముగా నిర్మింపబడుచున్న దానిలో ఒకభాగము కానిది, ఉదా. గుంజ; || *clothes* ~, ఉతికిన బట్టలను ఆరవేయు త్రాడు; (fig.) సంస్థ మొ. వానికి మూలాధారభూతుడైన వ్యక్తి మొ. 2. v.t. ఆసరా ఇచ్చు; (lit. & fig.), ఇట్లు నిలబెట్టు. 3. v i. (గుర్రములు మొ. వానినిగూర్చి) ముందుకాళ్ళు వంగక బిగిసి ముందునకు పోలేక పూర్తిగా ఆగిపోవు.

prop[2]. See PROPOSITION.

prop[3], n. (colloq.). విమాన చోదక యంత్రము. [abbr.]

prop[4], n. (theatr.). రంగస్థల సంబంధమైన వస్తుసామగ్రి. [abbr.]

propaedeutic, a. & n. ఉన్నత విద్యకు పరిచయప్రాయమైన (విషయము, అధ్యయనము); (n. pl.) ప్రాథమికవిద్య. ~AL a.

propaganda, n. 1. (*Congregation, College, of*) *the P*~, విదేశములలోని మతప్రచారక సంఘముల వ్యవహారములను చూచు cardinals యొక్క సంఘము. 2. ఒక సిద్ధాంతము లేదా ఆచారమును ప్రచారముచేయుట కేర్పడిన సమాజము, క్రమబద్ధమైన ప్రణాళిక; అట్లు ప్రచారముచేయబడు సిద్ధాంతములు, సమాచారము మొ. ప్రచార ప్రయత్నములు, ప్రణాళికలు, సూత్రములు.

propagandist, n. (మత) ప్రచారసంస్థ సభ్యుడు, ప్రతినిధి; ~ISM n., ~istIC a., ~IZE v.i. & t., అన్యమతస్థులను తన మతములో కలుపుకొనువాడు; ప్రచారము చేయు మతబోధకుడు, ప్రచారము మూలమున మతము మార్చుకొన్నవాడు.

propagalte, v.t. 1. (మొక్క, జంతువు, వ్యాధి మొ. వానికి) సహజ ప్రక్రియద్వారా వంశవృద్ధి కలిగించు; (మొక్క మొ. వానిని గూర్చి) (తనను తాను) పునరుత్పాదనచేయు. 2. ఒకతరమునుండి మరియొక తరమునకు (గుణము మొ.) సంక్రమింపజేయు. 3. (భావ ప్రకటన, విశ్వాసము, ఆచారముగూర్చి) వ్యాపింపజేయు, పరివ్యాప్తికలిగించు. 4. (ప్రకంపనము, భూకంపము మొ. వానిని) ఇతర ప్రాంతములకు ప్రసరింపజేయు. ATION, ~atOR, nn., ~atIVE a.

proparoxytone, a. & n. (Gk gram.). ఉపధకు పూర్వమున్న వర్ణముపై ఊనికగల (పదము).

propel, v.t ముందరకుత్రోయు, ముందునకు పోవునట్లు చలనముకలిగించు (lit. & fig.); *jet-~led*, ధారగా వెలువడు ధూమికద్వారా ముందునకు త్రోయబడు (విమానము).

propellant, -ent, a. & n. ముందునకుత్రోయు (యంత్రము); తుపాకి మొ. వానిలో ప్రేలి గుండును ముందునకు త్రోయు మందు.

propeller, n. కృదర్థములలో; ముఖ్యముగా ఓడ లేదా విమానమును ముందునకు నడుపు సాధనము; ~ *turbine* or *prop-jet engine*, గాలివల్ల తిరుగు ~ అమర్చిన విమానము.

propensity, n. ఉన్ముఖత, ఆసక్తి (స్థితి, గుణము మొ. వానికి).

proper, a. 1. (arch.). (Usu. w. possesive pron. & occas. w. *own*) సొంత, as *with my own ~ eyes*, నా సొంతకండ్లతో). 2. (astron.). ~ *motion*, నక్షత్రము మొ.వాని దృశ్యమాన చలనములోని వాస్తవిక చలనాంశము. 3. ప్రత్యేకముగ ఒకదానికి చెందిన, సంబంధించిన. 4. (gram.) ~ *noun, name*, వ్యక్తి నామము, సంజ్ఞావాచకము. 5. సరియైన, కచ్చితమైన, as *in the ~ sense of the word*, ఆ మాటయొక్క సరియైన అర్థములో. 6. (Usu foll. its noun) వాస్తవికమైన, విశుద్ధమైన; ~ *fraction*, ఒకటికంటె తక్కువ భిన్నము. 7. (colloq.) ఆమూలము, పూర్తిగా. 8. (arch.). అందమైన, as *a ~ man*, అందగాడు. 9. తగిన, ఉచితమైన, యుక్తమైన, as *choose the ~ time*, తగిన సమయమునెంచు. 10. సంఘమర్యాద కనుగుణమైన. మర్యాదతోకూడిన, గౌరవనీయమైన. 11.(her.). లోకరూఢియైన రంగులలోగాక, సహజ వర్ణములలో.

properispomenon, a. & n. (Gk gram.). ఉపధావర్ణముపై స్వరితోచ్చారణ గల పదము.

properly, adv. యుక్తముగా, తగినట్లు; సరిగా, సక్రమముగా, యథోచితముగా; మంచి నడతతో, మర్యాదగా; (colloq.) ఆమూలము, పూర్తిగా.

property, n. 1. కలిగియుండుట, చెంది

యుండుట; ఆస్తి, స్వత్వము; *personal* ~, వారసునకు సంక్రమించు వ్యక్తిగతమైన ఆస్తి, *real*~, స్థిరాస్తి; ~ *qualification*, ఆస్తి కలిగియుండుటనుబట్టి ఏర్పడు అర్హత; ~-*tax*, ఆస్తిపై విధించు పన్ను. 2. (theatr.; abbr. *prop*.) రంగస్థలముపై ఉపయోగించు దుస్తులు, ఆసనములు మొ. వస్తువులు; ~-*man*, -*master*, రంగస్థల సామగ్రిపై పర్యవేక్షకుడు. 3. గుణము, ధర్మము, as *has the* ~ *of dissolving grease*, క్రొవ్వును కరగించు గుణముకలదు; (log.) ఒకజాతి అంతటికి సమానమైన, ఐనను ఇతరజాతుల నుండి వేరుపరచుటకు అవసరములేని ధర్మము, cf. DIFFERENTIA.

prophecy, n. కాలజ్ఞానముగల వ్యక్తికిగల పరిజ్ఞానము, as *the gift of* ~, భవిష్యత్తును చెప్పగల ప్రజ్ఞ; భవిష్యత్సూచకమైన పలుకు; జరుగబోవు ఘటనలను ముందుగా చెప్పుట.

prophesy, v.i. & t. ప్రవక్తగా మాట్లాడు; భవిష్యద్ఘటనలను ముందుగా తెలుపు; (arch.) మతగ్రంథములను విశదపరచు; ముందుగా చెప్పు.

prophet, n. దైవప్రేరితుడైన బోధకుడు, ఈశ్వర సంకల్పమును వెల్లడించు లేదా వ్యాఖ్యానించువాడు; *the* ~*s*, క్రైస్తవమత గ్రంథములోని ప్రాతనిబంధనలో భవిష్యత్తును గూర్చిన వ్రాతల రచయితలు; *the* ~, మహమ్మదు ప్రవక్త, (also) Mormon మత శాఖాస్థాపకుడైన Joseph Smith; *Saul among the* ~*s*, ఊహించని ప్రజ్ఞలను లేదా సహానుభూతులను ప్రదర్శించు వ్యక్తి; (సిద్ధాంతము మొ. వానికి) ప్రచారకుడు, సమర్థించు వ్యక్తి; దైవజ్ఞుడు; (sl.) పందెములు మొ. వానిలో గెలువబోవుదానిని గూర్చి ముందుసూచన చేయువాడు. ~ESS[1], ~HOOD, ~SHIP, nn.

prophetic, a. ప్రవక్తకు సంబంధించిన; (ఘటన మొ. వానిని) ముందుగా సూచించునట్టి, అట్టి సూచనతో కూడినట్టి. ~AL a., ~alLY[2] adv.

prophylactic, a. & n. రోగమును నివారించుటకు కారకమగు (ఔషధము, చర్య).

prophylaxis, n. వ్యాధినిరోధక చికిత్స.

propinquity, n. స్థలసామీప్యము; దగ్గర బంధుత్వము; పోలిక.

propitiate, v.t. (నొచ్చుకొన్నవాడు మొ.) శాంతింపజేయు, అనుకూలముగ నుండునట్లు చేయు.

propitiation, n. శాంతింపజేయుట, శమనము; ప్రాయశ్చిత్తము; (arch.) శమింపజేయుటకుద్దేశింపబడిన కానుక మొ. వి.

propitiator|y, a. & n. శమింపజేయుటకుపయోగపడునట్టి, ఉద్దేశింపబడినట్టి; (n.) దైవపీఠము (ముఖ్యముగా క్రీస్తు ప్రతిమ). ~ILY[2] adv.

propitious, a. సుముఖముగనున్న, అనుకూలముగనున్న; (శకునములు మొ. వానిని గూర్చి) అనుకూలమైన, శుభసూచకమైన; (వాతావరణము, సందర్భము మొ. వానిని గూర్చి) తగిన, అనుకూలించునట్టి. ~LY[2] adv.

propolis, n. పగుళ్ళను పూడ్చుటకు మొగ్గల నుండి తేనెటీగలు గ్రహించు ఎర్రని జిగురు పదార్థము. [L]

proponent, a. & n. ఏదైన తీర్మానము, సిద్ధాంతము, లేదా సూచనను ప్రతిపాదించు (వ్యక్తి).

proportion, n., & v.t. 1. భాగము, పాలు, వంతు; నిష్పత్తి, తులనాత్మక సంబంధము; అనురూప సంబంధము, సామ్యము, పొత్తు; ~-LESS a.; *was out of* (*all*) ~ *to*, (అంతకు) మిక్కిలి అధికమైన; (pl.) కొలతలు; (math.) రూపనిష్పత్తులు, అట్టి నిష్పత్తుల గణము; (arith.) త్రైరాశికము. 2. v.t. అనుగుణముగ ఉండునట్లుచేయు. (-)ED[1] a., ~MENT n.

proportion|al, a. & n. 1. అనురూపమైన, తగు ప్రమాణములోనున్న; ~ *representation*, అల్పసంఖ్యాక వర్గములవారికి, వారి బలమున కనుగుణముగ స్థానములనిచ్చు ఎన్నికల విధానము. ~ABLE, ~ATE, aa., ~abLY[2], advv. 2. n. సంబంధసామ్యము నందొక రాశి. ~alITY n., ~alLY[2] adv.

proportionalist, n. అనురూప సంబంధముల పద్ధతి ఏర్పరచువాడు; ఎన్నికలలో అల్ప సంఖ్యాక వర్గములవారికి, వారి సంఖ్యాబలములనుబట్టి స్థానములను కేటాయించవలెనని వాదించువాడు.

proposal, n. 1. ఏదైన ప్రతిపాదించుట; పెండ్లి ప్రస్తావన; సూచింపబడిన కార్యాచరణ పథకము మొ.వి.

propose, v.t. & i. యోచించవలసినదిగా ముందుంచు, ప్రతిపాదించు; లక్ష్యముగా ఎదుటనుంచు; (వ్యక్తిని) సంఘములో సభ్యత్వము మొ. వానికి సూచించు, పేర్కొను; విందులో ఒక వ్యక్తి ఆరోగ్యము, క్షేమము కొరకు అని చెప్పు; పెండ్లి ప్రస్తావనచేయు; ఒక ప్రణాళికగా సూచించు; చేయగోరు, ఉద్దేశించు; (abs.) *man* ~*s*, *God disposes*, సంకల్పించునది మానవుడు, నిర్ణయించునది ఈశ్వరుడు.

proposition, n. వర్ణన, నిశ్చితోక్తి, esp. (log.) క్రియ, కర్తగల పదముల రూపము; (math. abbr. *prop*) సిద్ధాంతవాక్యము, ప్రతిజ్ఞావాక్యము; ప్రతిపాదన, ప్రతిపాదింపబడిన పథకము; (sl.) కర్తవ్యము, పని, సమస్య, లక్ష్యము, వృత్తి, వ్యాపారము, ప్రతిస్పర్ధి, ఆశ మొ.వి. ~AL a.

propound, v.t. యోచించవలసినదని ఎదుట నుంచు, ప్రతిపాదించు, వీలునామా న్యాయసమ్మతమని నిరూపించుటకు తగిన అధికారి ఎదుటనుంచు. ~ER[1] n.

propraetor, n. (Rom. hist.). సైనిక పాలనలో లేని రాష్ట్రముపై అధికారము నిర్వహించు రాజప్రతినిధి.

proprietary, a. & n. 1. యజమానికి సంబంధించిన, as ~ *rights*, యజమానికిగల హక్కులు; ఆస్తిని కలిగియుండు; వ్యక్తిగతమైన యాజమాన్యము కలిగియున్నట్టి. 2. n. యాజమాన్యము, స్వామ్యము; యజమానుల సంఘము.

propriet|or, n. యజమాని, సొంతదారు. ~orIAL a., ~orialLY[2] adv., ~orSHIP, ~rESS[1], nn.

propriet|y, n. యోగ్యత, ఔచిత్యము; ప్రవర్తనలో లేదా నీతిలో న్యాయముగ నుండుట, as *a breach of* ~*y*, మర్యాద నుల్లంఘించుట; (pl.) యోగ్యవర్తనకు సంబంధించిన వివరములు.

proprio motu (or *motu proprio*), n. Pope అధికారముక్రింద అధికారముద్రలేకుండ జారీచేయు ఆజ్ఞాపత్రము. [L]

proptos|is, n. (path.). ముందునకు త్రోసికొని వచ్చుట, ఉబ్బుట, ముఖ్యముగా కంటికి సంబంధించినట్టిది. ~ED a.

propuls|ion, n. ముందునకు నడుపుట లేదా త్రోయుట; JET[2] ~*ion*, ధారగా వెలువడు ధూమికద్వారా ముందునకు నడపుట, (fig.) ముందునకు త్రోయు ప్రేరణ. ~IVE a.

propylae|um, n. దేవాలయపు ప్రవేశద్వారము; *the P*~*a*, Athens లోని Acropolis యొక్క ప్రవేశద్వారము.

propyl|ite, n. వెండిగనులుగల కొన్ని ప్రాంతములలో కనిపించు అగ్నిపర్వతశిల. ~itIC a.

propylon, n. = PROPYLAEUM.

prorogue, v.t. & i. (British Parliament మొ. శాసనసభలను) రద్దుచేయకుండ సమావేశములను నిలిపివేయు; (of Parliament etc.) సమావేశములు నిలిపివేయబడు. **prorogATION** n.

pros- in comb. = Gk *pros* to, towards, in addition, —కు, వైపు, అదనముగ.

prosaic, a. వచనమువంటి, కవితా సౌందర్యము లోపించినట్టి; భావనలో రమ్యతలేని, సామాన్యమైన, రసహీనమైన. **prosaICALLY** adv., ~NESS n.

prosa|ist, n. వచన రచయిత; రసికతలేని వ్యక్తి. ~ISM(4) n.

proscenium, n. (ప్రాచీనకాలపు నాటకశాలలో) రంగస్థలము; (mod.) తెరకును, గాయక వాద్యబృందము కూర్చొను స్థలమునకును నడిమి ప్రదేశము.

proscribe, v.t. (వ్యక్తిని) శాసనపు రక్షణ నుండి బహిష్కరించు; దేశబహిష్కరణము చేయు (esp. fig.); (ఆచారము మొ. వానిని) ప్రమాదకరము మొ. వి అని నిరాకరించు, ఖండించు. **proscriptION** n., **proscriptIVE** a.

prose, n., & v.i. & t. 1. గద్యము, వచనము; (eccl.) Gospel చదువుటకు ముందు, Alleluia అనునట్టి దైవస్తుతి గీతము పాడిన తరువాత చదువు స్తోత్రము; ~ *poem*, కవితాశైలిలో రచింపబడిన వచనకావ్యము; సామాన్య రసహీన గుణము; విసుగుపుట్టించు ప్రసంగము. 2. v.i. పేలవముగ మాట్లాడు. **prosER** n. 3. v.t. (కవిత మొ. వానిని) వచనములోనికి మార్చు.

prosector, n. శారీర శాస్త్రోపన్యాసము మొ. వానికి పూర్వాంగముగ శవవిచ్ఛేదన చేయువాడు.

prosecute, v.t. (విచారణ, అధ్యయనము) సాగించు, అనుసరించు; (వ్యాపారము, వృత్తి) నడపు, నిర్వహించు; (ఒక వ్యక్తిపై) అభియోగము తెచ్చు, దావావేయు.

prosecution, n. సాగించుట (వృత్తి మొ. వి); (law) న్యాయస్థానములో నేరముమోపి చర్య జరిపించుట; వ్యక్తిపై చర్యలు కొనసాగించుట; అభియోగము తెచ్చిన పక్షము; || *director of public ~s*, ప్రభుత్వము తరపున అభియోగములను నిర్వహించుటకు నియుక్తుడైన న్యాయవాది.

prosecutor, n. న్యాయస్థానములో అభియోగము నడపువాడు; *public ~*, ప్రభుత్వము పక్షమున అభియోగములను నిర్వహించుటకు నియుక్తుడైన న్యాయవాది. **prosecutRIX** n.

prosely|te, n., & v.t. 1. ఒక అభిప్రాయము, మతము లేదా పక్షమునుండి మరియొకదానిలోనికి మారినవాడు; ఇతర మతమునుండి యూదుమతములోనికి మారినవాడు; ~*e of the gate*, (సున్నతి మొ. వానికి ఒప్పుకొననివాడు). 2. v.t. (now rare) మతము మార్చుకొనునట్లుచేయు. ~ISM, (1, 2) ~IZER¹, nn., ~IZE(2) v.t. (often abs.).

prosenchyma, n. (bot.). ఒకదానితో నొకటి పెనవేసికొన్న కొనలుగల లంబజీవాణువుల అంగాంశము, దీర్ఘ ఊతకము (cf. PARENCHYMA). ~tOUS a.

prosify, v.t. & i. వచనములోనికి మార్చు, పేలవముగ నుండునట్లుచేయు; వచనమును వ్రాయు.

prosit, int. పానీయమును సేవించునపుడు వ్యక్తి ఆరోగ్యమును, జయమును అర్థించుచు పలుకు మాట; lit.=నీకు లాభమగు గాక! [G]

prosod|y, n. ఛందశ్శాస్త్రము. ~iACAL, **prosodiAL, prosodIC**, aa., ~IST n.

prosopopoeia, n. (rhet.). ఊహాకల్పితమైన ఉపన్యాసకుని పరిచయముచేయుట; అమూర్తమైన వస్తువునకు మానవత్వము నారోపించుట. [L]

prospect, n., & v.i. & t. 1. దృగ్గోచర ప్రదేశపు విశాలదృశ్యము; మనోగత దృశ్యము; అపేక్ష, ఆశ; ~LESS a.; (mining) ఖనిజ నిక్షేపమున్న సూచనగల ప్రదేశము; పరీక్షించుటకై శుద్ధముచేయని ఖనిజపు మచ్చు, లభించు ఖనిజపు పరిమాణము; ఖాతాదారు లేదా చందాదారు అగుటకు అవకాశమున్న వ్యక్తి. 2. v.i. (బంగారు మొ. వానికొరకు) ప్రదేశమును పరీక్షించు, **prospectOR** n.; (fig.) ఒకదానికై వెదకు, (గనినిగూర్చి) (ఎక్కువ, తక్కువ) దిగుబడి సూచనచేయు; (v.t.) బంగారు మొ. వాని కొరకు (ప్రదేశమును) శోధించు, పరిశోధనకై గని త్రవ్వకముచేయు, (గనినిగూర్చి) (నిశ్చితమైన దిగుబడిని) ఇచ్చు ఆశగొలుపు.

prospective, a. భవిష్యత్తులో ప్రమేయముగల, భవిష్యత్తునకు వర్తించునట్టి (cf. RETROSPECTIVE); నిరీక్షిత, భావి, ఒకనాటికి జరుగబోవునట్టి. ~LY² adv., ~NESS n.

prospectus, n. పాఠశాల, వ్యాపారోద్యమము, రాబోవు గ్రంథము మొ. వాని ముఖ్య స్వరూప లక్షణములను వర్ణించు ప్రకటనరూపమైన పత్రిక, పుస్తిక.

prosper, v.i. & t. జయముపొందు, బాగుపడు, వర్ధిల్లు, as *cheats never ~*, వంచకు లెన్నటికిని బాగుపడరు; *nothing will ever ~ in his hands*, అతని చేతిలో ఏదియు వృద్ధిచెందదు; జయప్రదముచేయు, as *Heaven ~ our attempt*, దైవము మన ప్రయత్నమును జయప్రదముగావించుగాత.

prosperous, a. వర్ధిల్లుచున్న, విజయవంతమైన, వృద్ధిపొందుచున్న, **prosperITY** n., ~LY² adv.; శుభప్రదమైన, మంగళకరమైన, as *a ~ gale*, శుభదాయకమైన పెనుగాలి; *in a ~ hour*, మంగళకరమైన వేళలో.

prostate, n. పెద్దగ్రంథి, క్షీరదములలో మగజాతి జననేంద్రియాంగముల కనుబంధితము లగు ఇట్టి కొన్ని చిన్నచిన్న గ్రంథులతో కూడియుండునది. **prostatIC** a. [F]

prosthesis, n. (Gram.) పదాదిన చేరునట్టి అక్షరము లేదా అక్షరాంశము; (surg.) లోపపూరణము (ఉదా. కట్టుడుపళ్ళు లేదా కొయ్యకాలు మొ. అనుసంధించుట). **prosthetIC** a.

prostitute, n., & v.t. 1. వెలయాలు, పడుపుకత్తె. 2. v.t. పడుపువృత్తిని స్వీకరించు; (fig.) హీనమైన ప్రయోజనమునకై అమ్ముడుపోవు (స్వీయ గౌరవమును, మర్యాదను పోగొట్టుకొను మొ.), (శక్తిసామర్థ్యములు మొ.) నింద్యప్రయోజనములకై వినియోగించు. **prostitutION** n.

prostrate¹, a. సాగిలపడిన, సాష్టాంగపడిన, ముఖ్యముగా సమర్పణపూర్వకముగా, వినీతిస్ఫోరకముగా; భూమిమీద పూర్తిగా సాగిలపడినట్టి; అధిగమించిన, విసరికొట్టిన, as *had laid the Tory party ~*, టోరీ పక్షమును పూర్తిగా లొంగదీసుకొనిన, చిత్తుచేసిన; శారీరకముగా (భౌతికముగా) పూర్తిగా అలసటనొందిన; వేసటనొందిన; (bot.) నేల మీద అడ్డముగా పడియుండిన.

prostrate², v.t. సాగిలపడవేయు; సాష్టాంగపడజేయు; సాగిలపడు, సాష్టాంగపడు; (fig.) ఓడించు, లోబరచుకొను; (బడలికకు సంబంధించి) కుంగజేయు, బలహీనపరచు. **prostratION** n.

prostyle, n. & a. నాలుగు స్తంభములకు మించని గ్రీకుదేవాలయ ముఖమంటపము; (adj.) అట్టి ముఖమంటపముగల.

prosy, a. సాధారణమైన, విసుగు పుట్టించెడు, పేలవమైన, as *~y talk(er)*, నీరసపుమాటలు (ఆడువాడు). ~iLY² adv., ~iNESS n.

protagonist, n. నాటకములో లేదా కథలో వచ్చు ముఖ్యపాత్ర, cf. DEUTERAGONIST; పోటీలో అగ్రేసరుడు, ముఖ్యాభినేత; (erron.) ఒక ఆచారము, పద్ధతి మొదలగు వాని విషయమై అనుకూలముగా వాదించు వాడు, లేదా సమర్థించువాడు.

protasis, n. (pl. *-ases*). చేదర్థకమయిన ఉపవాక్యము (cf. APODOSIS). **protatIC** a.

protean, a. పరివర్తనశీలమైన, సర్వతోముఖమైన, కామరూపియైన; PROTEUS సంబంధమైన, పోలిన.

protect, v.t. (అపాయము, కీడునుండి వ్యక్తిని, వస్తువును) రక్షించు, కాపాడు, కావలికాయు; (pol. econ.) విదేశ వస్తువులపై హెచ్చు సుంకము విధించి పోటీనుండి (స్వదేశ పరిశ్రమలను) రక్షించు; (commerc.) హుండీ మొ. వానికి చెల్లించుటకు కావలసిన మొత్తమును బాంకులో కూడబెట్టు; యంత్రములు మొ. వానినుండి అపాయము సంభవించకుండునట్లు వానికి తగు రక్షణసాధనము అమర్చు. as *~ed rifles*.

protection, n. రక్షణ, కాపు, as *is safe under your ~*, నీ రక్షణలో భద్రముగా ఉన్నాడు; *affords ~ against weather*, శీతాతపములనుండి రక్షణమును కల్పించును; పోషణ, ఆదరణ, కాపాడుట, సంరక్షణ; *live under X's ~*, క్రీస్తు సంరక్షణలో ఉన్న స్త్రీ; అభయపత్రిక, రహదారిచీటి; నావికులకు అమెరికన్ పౌరసత్వమును నిరూపించు అభయపత్రము, రక్షణపత్రము; (pol. econ.) స్వదేశ పరిశ్రమలను రక్షించు పద్ధతి. ~ISM(3), ~IST(2), nn.

protective, a. రక్షించెడు, కాపాడెడు, పోషకము; శక్తిని క్షీణింపజేసెడి రోగములనుండి (వ్యక్తిని) కాపాడెడి (ఆహార పదార్థములు); *~ custody*, సాధారణముగా విద్రోహ వర్గములనుండి ప్రభుత్వమును కాపాడుటకై వ్యక్తులకు విధించెడు నిర్బంధము. ~LY² adv., ~NESS n.

protector, n. రక్షకుడు, పోషకుడు, త్రాత, కాపాడువాడు; రాజు అప్రాప్తవయస్కుడైనప్పుడు, దేశములో లేనప్పుడు రాజకార్యములు నిర్వహించు రాజప్రతినిధి; *Lord P~ of the Common Wealth*, ఆలివర్ క్రాంవెల్ (1653-58) మరియు రిచర్డ్ క్రాంవెల్ (1658-59) లకు గల బిరుదము; ~AL a., ~SHIP n.; రక్షించు వస్తువు, సాధనము, త్రాణము; CHEST-~, ఉరస్త్రాణము; *point-~*, పెన్సిల్ ములికిని రక్షించు తొడుగు. **protectrESS¹** n.

protectorate, n. రాజప్రతినిధి పదవి, ఆ పదవి అవధి; బలిష్ఠమైన రాజ్యము దుర్బలరాజ్యముపై నడపు రక్షణాధికారము, అట్టి రక్షిత రాజ్యము, సాధారణముగా వెనుకబడిన జాతులుండు ప్రదేశము.

protectory, n. (Rom. Cath.). అనాథ లేదా పతిత బాలబాలికల శరణాలయము.

protege, n. (fem. *~e*). ఒకని సంరక్షణలో ఉండువాడు, ఆశ్రితుడు, పోష్యుడు, పాలితుడు.

proteid, n. = PROTEIN (1st sense).

proteiform, a. తేలికగా అనేక రూపములు పొందెడి, కామరూపియైన, బహురూప పరివర్తనగల.

protein, n. (chem.). మాంసకృత్తు; ససారజనక పదార్థము, కార్బన్, హైడ్రోజన్, ఆక్సిజన్, నైట్రోజన్; తరచుగా సల్ఫర్ అప్పుడప్పుడు ఫాస్ఫరస్ రసాయనిక పదార్థములుండు కార్బనిక సంయోగపదార్థము. ఇది సజీవముల కత్యవసర పదార్థము. ~ACEOUS, **proteinIC**, **proteinOUS**, aa.

proter|(o)-, comb. form of Gk *proteros* మొదటి, పూర్వ; ముందరి, ఎదుటి; *~androus*, పూవునందు స్త్రీకేసరమునకు ముందే పురుషకేసరములు పరిపాకము చెందునట్టి, పుంప్రథమము; *~ogynous*, (పూవునందు) పురుషకేసరములకంటె ముందు స్త్రీకేసరములు పరిపాకముచెందెడి, స్త్రీపూర్వ.

protest¹, n. దృఢాంగీకారము, అసమ్మతి, as *made a ~*, అసమ్మతి ప్రకటించినాడు; *paid it under ~*, అసమ్మతి తెలుపుచు (డబ్బు) చెల్లించెను; ‖ ఇంగ్లాండు H. of Lords సభలో ఆమోదింపబడిన తీర్మానమునకు అల్పసంఖ్యాక వర్గమునుండి యెవరైన ఒక పీర్ (peer) సంతకముచేసిన లిఖితపూర్వక అసమ్మతి ప్రకటనపత్రము; (hist.) ప్రమాణపూర్వక ప్రకటన.

protest², v.t. & i. (ఒకడు) తన నిర్దోషిత్వమును రూఢికై ప్రమాణపూర్వకముగా చెప్పు; (ఒక కార్యమునకు లేదా ప్రతిపాదనకు) లిఖితపూర్వకముగా అసమ్మతితెలుపు. ~ER¹, ~OR nn., ~ingLY² adv.

protestant, P-, n. & a. పదునారవ శతాబ్దమునాటి (Reformation) మతసంస్కరణలో రోమన్ కాథలిక్ మండలినుండి వేరుపడి ప్రతిగా ఏర్పడిన క్రైస్తవసంఘముల అనుయాయి; P~ISM(3) n., P~IZE(3) v.t. & i.; (hist., pl.) Diet of Spires (1529) నిర్ణయము నామోదింపనివారు, జర్మనీలోని మతసంస్కరణ సిద్ధాంతముల నవలంబించువారు; కాదనెడువాడు, వ్యతిరేకి; a. ~, క్రైస్తవ సంఘసంబంధమైన, వ్యతిరేకాభిప్రాయము తెలిపెడి.

protestation, n. దృఢముగను, ప్రమాణపూర్వకముగను వ్యతిరేకతను చెప్పుట, ప్రతికూలపుటసమ్మతి.

Proteus, n. మాటిమాటికి మార్పుచెందెడి అస్థిర స్వభావముగల వ్యక్తి లేదా వస్తువు; amoeba (కు పూర్వపుపేరు); సూక్ష్మజీవుల తెగలు; పాముచంటి చేప (ములుగుచేప)కుండు దేహమును నాలుగు పొట్టి కాళ్ళను తోకయు గల ఉభయచర జాతులు; [గ్రీకు రోమన్ పురాణములలో కామరూపియగు ఒక సముద్ర దేవత].

prothalamium, -ion, n. (pl. *-ia*). వివాహ ప్రసంగగీతము, పెండ్లిపాట.

prothesis, n. ప్రభువునకు నైవేద్యమొసంగు బల్ల, చర్చిలో అట్టి బల్లయుంచు చోటు; (gram.) = PROSTHESIS, ఆద్యాగమము, టత్తు. **prothetIC** a.

protista, n. pl. జంతుజాతికి గాని వృక్షజాతికి గాని చెందని వ్యవస్థిత ఆద్యజీవకోటి. [Gk]

protium, n. (chem.). ఖార ఉదజని (DEUTERIUM) కంటె భిన్నమైన సామాన్య ఉదజని.

proto-, comb. form of Gk *protos*, ఆదిమ. 1. = ముఖ్య, మౌలిక, ఆదిమ, (*~-Arabic*, *~-Celtic*, మొదలైన): *~genetic*, *~genic*, సృష్ట్యాదిమయుగ సంబంధమైన; *protogine*, ఆల్ప్సు పర్వతములలో దొరకు అత్యంత ప్రాచీనమైన నల్లరాయి; *~hippus*, నశించిపోయిన గుర్రపుజాతి చతుష్పాత్తు; *protomartyr*, తొలి మృతవీరుడు (esp. of Christians, St Stephen); *protophyta*

n. pl., ఏకకణజాతి మొక్కలు; *protophyte*, ఏకకణజాతిమొక్క; ~*theria* n. pl., క్షీర గ్రముులగు జంతువులలో అన్నిటికంటె దిగువ స్థ్రము. ఊహింపబడిన ఆ జంతువుల పూర్వి కులు; ~*zoa* n. pl., అతిసూక్ష్మములగు ఏకకణ క్రిమిజాతి, ~*zoon*, అట్టి జంతువు; ~*zool* a., ~*zoan* a. & n., ~*zoic*, (geol.) జీవ కోటికి సంబంధించిన అత్యంత ప్రాచీనావ శేషములు లభించెడి భూస్తరము, (also) = ~*zoal*: ~*zoology*, ~zoa ను గూర్చి పరిశోధించు శాస్త్రము. 2. (chem) మూల ధాతువు కనిష్ఠ పరిమాణములలో కలియు యౌగికము, as ~*chloride*, ~-*sulphide*, *protoxide*, వీనిలో chlorine, sulphur, oxygen లు కనిష్ఠాంశలో ఉండును.

protocol, n., & v.i. & t. 1. రాయబార సంబంధమైన అసలు పత్రము, ఇరుపక్షములు చేసికొన్న ఒప్పందములను వ్రాసి చేవ్రాలు చేసినది; ఒక వ్యవహారమున విధ్యుక్త కథ నము; (in France etc.) రాజప్రతినిధుల యెడ రాయబారులయెడ ప్రభుత్వము పాటించు గౌరవమర్యాదల క్రమము; పోప్ ఆజ్ఞాపత్రములోని వక్కాణమున ఆద్యంత భాగములు. 2. vb. రాయబారసంబంధమైన అసలు పత్రమును తయారుచేయు; ఆ పత్రము నందు ఒప్పందములను నమోదుచేయు.

proton, n. (phys.). ధనవిద్యుత్ కనిష్ఠ ప్రమా ణము (cf. ELECTRON).

protonotar|y, protho-, n. కొన్ని న్యాయ స్థానములలో ముఖ్యముగా (hist.)Chancery, Common Pleas, & King's Bench- వీని యందును (పూర్వపు Byzantine court లోను) ఉండు ముఖ్యగుమాస్తా, కాయస్థుడు; *P~ies Apostolic(al)*, పోప్ శాసనములను రిజిష్టరు చేయు పండ్రెండుగురు మతాచార్యులు, సిద్ధ పురుషులను ప్రత్యక్షముగా దేవతలుగా పూజింప నిర్ణయించుట.

protoplasm, n. ప్రాణవాయువు, జలవాయువు, బొగ్గు, నత్రజని వీనితో కలసి వృక్షములకు జంతువులకు ప్రాణాధారమైయుండు అర్ధద్రవ అర్ధపారదర్శక నిర్వర్ణ పదార్థము, జీవనాధార పదార్థము, జీవద్రవ్యము. protoplasmatIC, protoplasmIC, aa.

protoplast, n. సృష్ట్యాదిమానవుడు; మూలము, ఆదర్శరూపము; జీవద్రవ్యమూలపరిమాణము, జీవద్రవ్యకము. protoplastIC a.

proto|type, n. (నకలు, అనుకరణము మొ. వాని) మూలము, మూలవ్యక్తి, మూల వస్తువు, నమూనా, మేలుబంతి, మాదిరి. ~-typAL, ~typIC(AL), aa.

protract, v.t. పొడిగించు, పెంచు; విలంబము చేయు, జాగుచేయు, ఆలస్యముచేయు, as ~*ed their stay for some weeks*, వీరు ఉనికిని కొన్నివారములు పొడిగించిరి; ~ed-LY² adv.; (భూమిపటము మొ వాని) ఉద్దిష్ట పరిమాణమునకు గీయు.

protractile, a. (zool.). పొడిగింపదగిన (అవ యవము మొ. వానికి సంబంధించి).

protraction, n. జాగుచేయుట, పొడిగించుట; అంగము మొ. వాని పొడిగించుటకు సహాయ పడు స్నాయువుకార్యము, విస్తారక స్నాయు క్రియ; ఉద్దిష్ట పరిమాణమునకు గీయుట.

protractor, n. (అర్ధవృత్తాకృతిగల్గి మాపక రేఖలతోనుండు) కోణమానిని, కోణమాప కము; అవయవములను పొడిగించుటకు సహా యకమగు స్నాయువు, విస్తారకస్నాయువు.

protrude, v.t. & i. ముందరికిత్రోయు, ముందుకు వచ్చునట్లుచేయు, ముందుకుచాచు; v.i. ముందరికి త్రోసికొనివచ్చు, వెలుపలికి పొడుచుకొనివచ్చు; (fig.) పిలువని యే జోక్యము కలుగజేసికొను, ముందుకువచ్చు, దూసికొనివచ్చు. protrudENT, protrus-IBLE, protrusIVE, aa., protrusION n.

protrusile, a. చాచదగిన (చేయి, కాలు మొ), పొడిగించదగిన (అవయవము).

protuber|ant, a. ఉబికియున్న, ముందుకు పొడుచుకొనివచ్చిన, చుట్టునుండు భాగముల కంటె ఎత్తుగానున్న (lit. & fig.). ~-ANCE n.

protyle, n. (chem.). (రాసాయనిక మూల ధాతువులు దానినుండి యేర్పడినవని ఊహింప బడు) ఆద్యవ్యత్యాసరహిత పదార్థము, అవ్యాకృత ద్రవ్యము.

proud, a. & adv. 1. గర్వముగల, అతిశయము గల, అభిమానముగల (also ~-*hearted*) దురహంకారముగల, తల బిరుసైన; తననే ఎక్కువగా గౌరవించినట్లు భావించు, as *am ~ of his acquaintance, of knowing him, to know him*; అభిజాత్యముగల, ఆత్మాభిమానముగల, as *too ~ to complain*, ఫిర్యాదుచేయుటకు ఆత్మాభిమాన మడ్డుగాగలవాడు; HOUSE¹-~, గృహ శోభాతిశయముచే మిక్కిలి అభిమానముగల; గొప్ప యైన (ప్రతి ఫలము (గౌరవము మొ. వ). గొప్ప శోభాయమానమైన కీర్తి, as *a ~ day for us*, ~ *sight*, మనోహరమైన, అంద మైన (వస్తువులు); ఉప్పొంగిన వరదలు పారు చున్న (నది); ~ *flesh*, మానుచున్న పుండు చుట్టు పెరుగు కండ. 2. adv. (colloq.). *You do me ~*, నన్ను చాల గౌరవించు చున్నావు. ~LY² adv.

prov|e, v.t. & i. ((arch. p p. ~*en*). (arch.) గుణములను పరీక్షించు, ప్రయ త్నించు, విచారించు; (తుపాకి మొ. వాని) పరీక్షించు, (arith.) (లెక్క) సరిచూచు; *the* EXCEPTION ~*es the rule*, అప వాదము సూత్రమును నిరూపించును, ముద్ర ణమున చిత్తుప్రతిలీయు; నిరూపించు, రుజువు చేయు; ~ABLE a., ~ableNESS n , ~ablY² adv., (Sc. law, *not proven*, నిరూపింపబడని); నిజాయితీని ప్రామాణి కత్వమును రుజువుచేయు; (intr.) పరిణమించు, ఏర్పడు, as *will ~e (to be) the heir*, వారసుడని తేలును, వీలునామాసంగతి తెలియ కుండుట.

proveditor, provedore, nn. వెనిస్ ప్రజా సత్తాక రాజ్యమునందు ఒక అధికారి; ఆహార పదార్థములను సరఫరాచేయువాడు, భోజన సామగ్రి నమ్మువాడు.

provenance, n. జన్మభూమి, మూలస్థానము, ఉద్గమస్థానము, as *vases of doubtful ~*.

Provençal, a. & n. Provence వాని, భాష.

provender, n. పశువుల మేత; (joc) మాన వుల తిండి, మేత.

provenience, n. = PROVENANCE.

proverb, n. లోకోక్తి, సామెత, నానుడి; *ignorant* etc., *to a ~*, అతని అజ్ఞానము లోకప్రసిద్ధము; *their fickleness is a ~*, వారి చపలత్వము లోకప్రసిద్ధము, *he is a ~ for inaccuracy*, అవకతవకలనగా అతడే; సామెతల ఆధారముతో రచించిన (French) నాటకము; (pl.) గుండ్రబల్లచుట్టు చేరి ఆడుకొను క్రీడావిశేషములు; (*Book of*) *P~s*, ప్రాతనిబంధన బైబిలులో ఈ పేరుగల ఒక అధ్యాయము.

proverbial, a. సామెతల రూపమునగల; సామెత చెప్పినట్లు, as ~ *wisdom*, లోక ప్రసిద్ధమైన విజ్ఞానము; సామెతగా అయిన, అపకీర్తిపాలైన. ~ITY n., ~LY² adv.

proviant, n. (సైన్యమునకు) ఆహార వస్తువుల సరఫరా.

provid|e, v.i. & t. 1. (ముందుచూపుతో) ఆయత్తముచేయు, ఏర్పాటుచేయు, అమర్చు; షరతు విధించు; సమకూర్చు; అవసర పదార్థములను చేకూర్చు, as *you must ~e yourselves,* మీ వసతులను మీరే సమకూర్చుకొనవలెను; భరణమును చేకూర్చు(కొను). 2. (hist.). (మాన్యముపై హక్కుదారును) నియమించు. 3. *~ing (that)* conj., = foll.

provided, a. & conj. 1. కృదర్థములలో; as ‖ *~ school,* స్థానిక పరిపాలకులచే నడపబడు సార్వజనిక ప్రాథమిక పాఠశాల. 2. conj. అట్టి సందర్భమున; అట్టి పక్షమున, అయినచో, as *~(that) all is safe,* అంతయు సురక్షితముగానున్న పక్షమున; *~ (that) he does no harm,* ఆతడు కీడుచేయని పక్షమున.

providence, n. దూరదృష్టి, ముందుచూపు, సామయిక జాగ్రత; పొదుపు, ముందు జాగ్రత; భగవత్కటాక్షము; *special ~,* భగవత్కృపకు ప్రత్యేక దృష్టాంతము; *(P~)* భగవంతుడు.

provident, a. దూరదృష్టిగల, ముందు జాగ్రత గల; మితవ్యయముచేసెడి, పొదుపు చేసెడి. ~LY² adv.

providential, a. దైవికమైన, దైవాధీనమైన; సమయోచితమైన, అదృష్టవశమైన. ~LY² adv.

provider, n. కృదర్థములలో; జాగ్రత, సిద్ధము చేయువాడు; *lion's ~,* నక్క (lit. & fig); ‖ *universal ~,* సర్వ లేదా బహు సంఖ్యాకమైన వస్తువుల వ్యాపారి.

province, n. (Rom. hist.). రోమన్ గవర్నర్ పాలనక్రిందనున్న ఇటలీ వెలుపలి ప్రాంతము; నాడు, మండలము, సీమ; (eccl.) ఆర్చిబిషప్ అధికారమండలము; *the ~s,* రాజధాని కాక దేశమంతయును; కార్యక్షేత్రము, వ్యవహారక్షేత్రము, as *(is not within) my ~,* స్వాపర్యవేక్షణలో (లేనిది); విజ్ఞాన విభాగము, శాఖ, as *in the ~ of polite letters,* ఇంపైన రచనల శాఖలో.

provincial, a. & n. 1. ప్రాంతీయమైన; వివిధ ప్రాంతములకు సంబంధించిన; మాండలిక వేషభాషలు ప్రాంతీయ భావనలుగల. ~ITY n. 2. n. ప్రాంతీయుడు, ప్రాంతవాసి (also ~IST, n.); గ్రామీణుడు, జానపదుడు, అనాగరకుడు; (eccl.) ఒక మండలపు ప్రధానాచార్యుడు లేదా మతాధిపతి. ~IZE v.t., ~LY² adv.

provincialism, n. ప్రాంతీయ వేషభాషలు ఆచారవ్యవహారములు, భావనలు మొ. వి; ఒక మండలములో ప్రత్యేకముగా వాడెడి పదము, జాతీయము, మాండలికము; దేశాభిమానమును మించిన ప్రాంతీయాభిమానము.

provision, n., & v.t. 1. ముందుగాచేసిన ఏర్పాటు; *make ~,* ముందే ఏర్పాటు చేయు; సిద్ధముంచిన వస్తుసామగ్రి. 2. pl. సంగ్రహించియుంచిన భోజన పదార్థములు; ~LESS a.; తినుబండారములు కూర్చియుంచని. 3. చట్టనిబంధన, అందలి భాగము. 4. (hist.). దేవమాన్యము ఒకని యధీనమందుండగనే మరొకని ముందుగా నియమించుట; *P~s of Oxford,* రాజు దుష్పరిపాలనము నరికట్టుటకు 1258 లో Simon de Montfort నాయకత్వమున జమీందారులు రూపొందించిన నిబంధనావళి. 5. v.t. భోజన సామగ్రి ఇచ్చు, సరఫరాచేయు. ~MENT n.

provisional, a. తాత్కాలికమైన, తాత్కాలికపు. provisionalITY, ~NESS, nn., ~LY² adv.

proviso, n. (pl. *~s*). షరతు, నిబంధన; ఒడంబడికలో ఒక నిబంధనను లేదా కాల పరిమితిని నిర్దేశించు భాగము.

provisor, n. 1. (hist.). దేవమాన్యము ఒకని యధీనమందుండగానే ముందుగా నియమింపబడిన మరొక వ్యక్తి: *statute of P~s,* దేవమాన్యమునకు అట్లు ముందుగా వేరొకని నియమింపకుండ Pope ను నిరోధించు నిబంధన. 2. (R.-C.Ch.) సహాయాధికారి, vicar general.

provisor|y, a. నియమనసహితమైన, షరతుతో కూడిన; తాత్కాలికపు ఏర్పాటుచేయబడిన as *~y care,* తాత్కాలికపు భద్రత. ~ILY² adv.

provocation, n. ప్రేరేపణ, రెచ్చగొట్టుట, కోపము పుట్టించుట, as *did it under severe ~,* బాగా రెచ్చగొట్టుటచేత ఆ పని చేసెను.

provocative, a. & n. ప్రేరేపకమైన, బుద్ధిపూర్వకముగా రెచ్చగొట్టునట్టి ప్రేరేపకము, ప్రబోధకము.

provok|e, v.t. పురికొల్పు, రెచ్చకొట్టు, కోపము తెప్పించు; దుర్బోధచేయు, దుష్కార్యమునకై పురికొల్పు, ఆశకొలుపు; కోపము పుట్టించు, విచారణ జరుపునట్లుచేయు, తుఫాను కల్పించు; కలిగించు, as *will ~e fermentation,* పులిసి పొంగునట్లుచేయు. ~ING² a., ~ingLY² adv.

provost, *(in mil. senses* provo), n. 1. ‖ (Oxford, Cambridge విశ్వవిద్యాలయములలో) కొన్ని కళాశాలల అధిపతి. (hist.) ఒక మతవర్గాధ్యక్షుడు. 2. ‖ (Scot.) పురపాలక సంఘాధ్యక్షుడు *(Lord P~).* 3. జర్మనీలో పట్టణములోని ప్రధాన చర్చిలోని Protestant మతాచార్యుడు. 4. *~ marshal,* సైనిక పోలీసు దళాధిపతి (hist.) French semi-military officer; *~ sergeant,* సైనిక పోలీసు సార్జంటు. ~SHIP n.

prow¹, n. ఓడ లేదా పడవయొక్క ముఖభాగము; (zool., also *prora)* ముందుకు పొడుచుకొని వచ్చిన భాగము.

‖**prow²,** a. (arch.). యోగ్యమైన, పరాక్రమముగల, శౌర్యముగల.

prowess, n. పరాక్రమము, శౌర్యము, వీరత్వము.

prowl, v.i. & t., & n. 1. కొల్లగొట్టుటకు గాని ఆహారముకొరకుగాని పొంచి సంతరించు, తారాడు (also fig.); అందుకై (వీధులు, ఇతర స్థలములు) తిరుగాడు. 2. n. ~ing, esp. *on the ~,* (ఆహారార్థమై) తారాటమున నుండుట. ~ER¹ n.

proximal, a. (anat.). దేహ మధ్యభాగమున అమరియున్న, అవయవసంధి స్థానముతో చేరియున్న. (cf. DISTAL). ~LY² adv.

proximate, a. (స్థలము, వరుస, కాలము, ఆలోచనాసరణి మొదలగు వాని విషయమున) సమీపపు, నికట, సన్నిహితమైన, ముందు వెనుకల దగ్గరగా నుండెడి; ఇంచుమించు, రమారమి. ~LY² adv.

‖***proxime accessit,*** sent., & n. (pl. *esserunt*). (బహుమతి పొందవలసినవాని పేరుతో పాటు చేర్చబడిన వేరొకని పేరు) కొద్దిలో గెలుపు తప్పినవాడు, ఇంచుమించు గెలిచిన వాడు;(n.) *I was ~,* నేను కొద్దిలో గెలుపు తప్పితిని; *he got a ~,* ఆత ఇంచుమించు గెలుపొందెను, ఊన విశేత.

proximity, n. చేరువ, సామీప్యము, ఆసన్నత; *~ of blood,* రక్తసంబంధము; *~ fuse,* లక్ష్యమును సమీపింపగనే రేడియో సంకేతము ద్వారా బాంబు పేలునట్లుచేయు విధానము.

proximo, a. (abbr. *prox.*), రాబోవు నెలకు

సంబంధించిన, వచ్చేడి నెలలో, as *the 3rd prox*, వచ్చేనెల మూడవ తేది. [L]

proxy, n. ప్రాతినిధ్యము, ప్రతినిధి, బదులు, as *married, voted, by* ~; ఒక పనిని నిర్వహించుటకు (మరియొకని పక్షమున) అధికారము పొందినవాడు, as *made me his* ~ తనకు బదులుగా ఓటుచేయుటకు వేరొకని కిచ్చిన అధికారపత్రిక, ఆ విధముగా ఇచ్చిన వోటు; (attrib.) ఒకనికి బదులుగా నిర్వహించిన, ఇచ్చిన, చేసిన.

prud|e, n. అతి వినయము నటించెడి స్త్రీ, మిథ్యావినయముగలది, వంగనాచి. ~ERY(4), ~ishNESS n., ~ISH^1 a., ~ishLY^2 adv.

prud|ent, a. వివేకముగల, యుక్తాయుక్త పరిజ్ఞానముగల, లోకజ్ఞానముగల. ~ENCE n., ~entLY^2 adv.

prudential, a. & n. వివేకముతో కూడిన, వివేకముగల, వివేకమును ప్రకటించెడి, (n. pl.) వివేకముతోచేయు కార్యాలోచనలు, పనులు. ~ISM(2), ~IST(2), nn., ~LY^2 adv.

pruinose, a. (nat. hist.). తెల్లని చూర్ణముతో కప్పబడిన, శ్వేతచూర్ణావృత, పొగమంచు ఆవరించిన.

prune^1, n. ఎండిన plum పండు (నెల్లికాయ వంటిది); ఆ పండు రసము రంగు (ముదురు ఎరుపుతో కూడిన ఊదా); ~*s & prism*, నీళ్ళునమలుచు మాట్లాడు, కొంకుట.

prune^2, v.t. చెట్ల కొమ్మలు కత్తిరించు, నవరించు; **prunER^1** n.; చెట్లకొమ్మలు నరికివేయు; (fig.) అనావశ్యకమైన తొలగించు; కొమ్మలు కత్తిరించుట కుపయోగించు సాధనము, *pruning-hook*: గ్రంథమందలి యనవసర విషయములను తొలగించి పరిష్కరించు.

prune^3, v.t. (now rare). = PREEN.

prunella^1, n. పూర్వము న్యాయవాదుల గౌనులకు, తరువాత స్త్రీ పాదరక్షల పై భాగమునకు వాడుచుండిన పట్టు లేదా ఉన్నితో నేసిన గట్టివస్త్రము. LEATHER & ~.

prunella^2, n. గొంతునొప్పితోడి ఒకరకపు జ్వరము; ~ *salt*, ఈ వ్యాధికి ఔషధముగా వాడు లవణవిశేషము; ఈ వ్యాధిని కుదుర్చు ఒక ఓషధి.

prunello, n. (pl. ~*s*). శ్రేష్ఠమైన plum పండు.

prunt, n. అలంకరణ కలశములపై నుంచు కాచగోళము, ఆ గోళమునమర్చుటకు వాడు ఉపకరణము.

prurilent, a. కామాతురుడైన, కండూతిగల; (rare) దుర్వాంఛలుగల, చెడ్డవిషయములను తెలిసికొనవలెననెడి కుతూహలముగల. ~ENCE, ~ENCY, nn., ~entLY^2 adv.

prurigo, -itus, nn. అతికండూతిగల చర్మరోగము, తీవ్రమైన తీట. **pruriginOUS** a.

Prussian, a. & n. ప్రష్యాదేశస్థుడు, ప్రష్యాకు సంబంధించిన; ~ *blue*, ముదురు నీలపురంగు, (~ *brown*, ~ *green*); ~ *carp*, చిన్న మంచినీటిచేప. ~IZE(3) v.t.; దేశక్షేమమునకై వ్యక్తి స్వార్థత్యాగము చేయు పద్ధతిని అలవరచుకొను.

prussic, a. ప్రష్యన్ నీలిరంగునుండి తయారైన లేదా దానికి సంబంధించిన; ~*acid*, (HYDRO*cyanic*). [F]

pry^1, v.i. కుతూహలముతో పొంచిచూచు, తొంగిచూచు; (ఇతరుల వ్యయములు నడవడి మొ. వానిలో) అనవసరముగా జోక్యము కలిగించుకొను. ~ING^2 a., ~ingLY^2 adv.

pry^2, v.t. PRIZE^3 అను పదమునకు రూపాంతరము.

prytaneum, n. (Gk ant.). రాయబారులను శిష్టసభాధ్యక్షులను ప్రముఖ నాగరకులను వినోదింపజేయుటకై ప్రత్యేకింపబడిన ఏథెన్సు లోని సార్వజనిక భవనము లేదా రంగమంటపము.

psalm, n. ప్రార్థనగీతము, స్తోత్రసంకీర్తన; *the (book of) P~s*, (pop.) the *P~s of David*, బైబిల్ ప్రాతనిబంధనలోని స్తోత్రభాగము; ~-*book*, భక్తికీర్తనల గ్రంథము.

psalmist, n. సంకీర్తనకారుడు, భక్తిగేయ రచయిత; *the P~*, స్తోత్రరచయిత డేవిడ్.

psalmod|y, n. (సార్వజనిక ఆరాధనలో) స్తోత్రగీతములు సంకీర్తనలు పాడెడి పద్ధతి, విధానము; **psalmodIC** a., ~IST n., ~IZE(2) v.i.; పాడుటకై భక్తిగేయములను ఏర్పరచిన క్రమము, అట్లు ఏర్పరచిన భక్తిగేయములు.

psalter, n. కీర్తనల పుస్తకము, దాని అనువాదము; (*Latin, English Prayer-book, Scotch Metrical P~*); సార్వజనిక ఉపాసనార్థ భక్తిగేయ ప్రతి.

psaltery, n. ప్రాచీనకాలపు తంత్రీవాద్యము (వ్రేళ్ళతో మీటి వాయించునది).

psephism, n. (Gk ant.). Athens ప్రజాసభయందు వోటుద్వారా చేయబడిన శాసనము.

psephlology, n. ఎన్నికలు, వోటుచేయుట మొ. వానినిగూర్చి పరిశీలన. ~oLOGIST n.

pseudechis, n. (zool.). విషసర్పజాతులు, as ~ *poisoning*.

pseudepigraph|a, n. pl. బైబిల్ ప్రాతనిబంధనలో ప్రవక్తల కృతములని చెప్పబడు దొంగ రచనలు ముఖ్యముగా యూదులవి. ~AL, **preudepigraphIC(AL)**, aa.

pseud|(o)-, comb. form F. stem of Gk *pseudes*, మిథ్యా, కపట, ఆభాస, as *the ~o penitent*, కపట పశ్చాత్తప్తుడు; ~*o-archaic*, కృతక ప్రాచీనశైలితోకూడిన; ~*ocarp* (bot.), అండములనుండియేకాక ఇతర భాగములనుండికూడ ఏర్పడు పండు; (~*o-catholic*; ~*o-Christ*, ~*o-Christian*; ~*o-classic*; ~*o-Gothic*; ~*o-martyr*; ~*o-prophet*).

pseudograph, n. కూటసాహిత్యసృష్టి, వేరొకని పేర ప్రకటితమైన గ్రంథము.

pseudologler, n. (joc.). శుద్ధ అసత్యవాది, ఎల్లపుడు అబద్ధములాడువాడు. **pseudologICAL** a., ~IST n.

pseudo|morph, n. కూటరూపము, వేరొక ఖనిజరూపముగల ఖనిజముతో కూడిన స్ఫటికము మొ. నవి. ~**morphIC**, ~**morphOUS**, aa., ~**morphISM(2)**, ~**morphOSIS**, nn.

pseudonym, n. మారుపేరు, ప్రచ్ఛన్ననామము, గ్రంథకర్త వాడుకొను గుప్తనామము.

pseud|onymous, a. మారుపేరుతో రచింపబడిన (రచన). ~**onymITY** n.

pseudo|scope, n. పుటాకార వస్తువును కుంభాకారము గలదిగను కుంభాకారవస్తువును పుటాకారము గలదిగను కనపరచు దృక్సాధనము, విపరీత రూపదర్శకము. ~**scopIC** a.

pshaw, int., & n., & v.i. & t. Int. expr. అసహ్యమును లేదా అసహనమును సూచించు పదము (ఛీ! ఛీ!), (n.) ఇట్టి ఆశ్చర్యార్థకము; (v.i.) ఛీ అను; (v.t.) ఈ రీతిగా తిరస్కారమును వెల్లడించు.

psi, n. గ్రీక్ వర్ణమాలలో ఒక అక్షరము (Ψ, ψ) = ps.

psilanthrop|ism, n. ఏసుక్రీస్తు మానవమాత్రుడే కాని దేవుడు కాదను వాదము,

psilanthropIC, a., ~IST n.

psilosis, n. (path.). శిరోజములు రాలి పోవుట, కేశపతనము చర్మము పొరలు పొరలుగా ఊడిపోవుట; = SPRUE².

psittacine, a. చిలుకలకు సంబంధించిన, చిలుకవంటి, శుకసదృశమైన, శుకసంబంధి.

psittacosis, n. చిలుకలనుండి మానవులకు సంక్రమించునని తలంపబడెడి typhoid fever మరియు pneumonia వంటి వ్యాధి.

psoas, n. ~ *magnus*, *parvus* అను రెండు నితంబ కండరములు, తుంటి కండలు.

psora, n. ఒక సాంక్రామిక చర్మవ్యాధి, గజ్జి.

psoriasis, n. ఎర్రమచ్చలేర్పడి పక్కులు కట్టెడి ఒక చర్మవ్యాధి. [Gk]

psyche, n. **1.** ఆత్మ, జీవతత్త్వము, మనస్సు, (Gk myth. Eros అను దేవతకు ప్రేయసి గాను సీతాకోకచిలుక రెక్కలుగలదిగాను నిరూపింపబడిన ఒక స్త్రీ దేవత). **2.** పగలు ఎగిరెడి చిమ్మటపురుగుల తెగలు.

psychiatr|ist, n. మనోవ్యాధుల వైద్యుడు. **psychiatrIC(AL)**, aa., ~Y¹ n.

psychic, a. & n. **1.** = foll.; ~ *force*, మానసికశక్తి, ఆత్మశక్తి, ఆధ్యాత్మిక దర్శనము ను తెలివిడి చేయునని భావింపబడు అభౌతిక శక్తి. **2.** n. ఆత్మప్రభావమునకు లోనగు వాడు, భూతప్రేతావిష్టుడు; (pl.) మనస్తత్వ శాస్త్రము; మనస్తత్వ పరిశోధన.

psychical, a. మనస్సంబంధమైన, మానసిక మైన; ~LY² adv.; మానవుని పాశవజీవిత సంబంధమైన, ప్రకృతి నియమములకు అతీత మైన; ~ *research*, ప్రకృత్యతీతాంశ పరి శోధన. **psychicISM**, **psychiCIST**, nn.

psych|o-, comb. (form of Gk *psukhe* soul, mind, మానసిక, as ~*o-analysis*, మనో విశ్లేషణము, Freud, Jung, & Adler ప్రభృ తులు మనస్సును చేతనాచేతనాంశములుగా విభజించి వాని పరస్పర ప్రభావములగూర్చి పరిశీలించిన మనోవిజ్ఞానము (~*o-analyse* v.t., ~*o-analyst* n., ~*o-analytic* a.); ~*o-dynamic(s)*, మనశ్శక్తిశాస్త్రము; ~*ogenesis*, ~*ogony*, మనస్సుయొక్క జన్మము; ~*ogenetic(al)*, ~*ogonical*, aa.; ~*ogram*, భూతము వ్రాసినదిగా ఊహింపబడు వ్రాత; ~*ograph*, అట్టి వ్రాతవ్రాయు సాధనము; ~*ography*, మనశ్శాస్త్రములో వర్ణనాత్మక విభాగము, భూత లేఖనము; ~*omancy*, ప్రేతాత్మ లేదా మనస్సుల పరస్పర సంపర్కము; ~*ometry*, భౌతిక సంపర్కముతో వస్తుస్వభావము నూహించు శక్తి, మనోమాపనము; ~*ometric(al)*, aa., ~*ometrics* n. pl.; ~*omotor* a., మన శ్చాలక ప్రేరణము; ~*oneurosis*, సహజ ప్రేరణలకు సంయమమునకు పొత్తుకుదురని మానసికవ్యాధి; ~*opath*, మనోవైకల్యము పొందినవాడు, (~*opathic*, ~*opathist*, ~*opathology*, ~*opathy*); ~*ophysics*, (మనశ్శరీర సంబంధములను పరిశీలించు) మనో భౌతికశాస్త్రము; ~*ophysical* a., ~*ophysicist* n.; ~*ophysiology*, మనస్థితు లను పరిశీలించు శరీరశాస్త్రభాగము; ~*ophysiological* a., ~*ophysiologist* n.; ~*osomatic* a., మనశ్శరీరసంబంధమైన; ~*otherapeutic*, ~*otherapy*, మానసిక వ్యాధుల చికిత్స.

psychological, a. మానసికమైన; మనశ్శాస్త్ర సంబంధమైన; ~ *moment*, మానసిక పరి వర్తనము కలిగించు కీలక సమయము, మనో విజ్ఞానదృష్ట్యా తగిన సమయము; కార్య సాధనకు అనువైన సమయము. ~LY² adv.

psycholog|y, n. మనస్తత్వశాస్త్రము, మన స్తత్వశాస్త్ర గ్రంథము, పద్ధతి. ~IST n., ~IZE(2,3) v.t. & i.

phychosis, n. (pl. *-oses*). తీవ్రమైన ఉన్మా దము; మనోవ్యాధి; మనోవిభ్రాంతి; **psychOTIC** a. & n., మనోవ్యాధితో బాధపడు వ్యక్తికి సంబంధించిన(డు).

psychrometer, n. ఆర్ద్రార్ద్రగోళతాపమాని.

ptarmigan, n. వేసవికాలమున నల్లని ఈకలు శీతకాలమున తెల్లని ఈకలు దాల్చియుండు ఒకరకపు పక్షి. [Gaelic]

pterid|ology, n. ఒక రకపు మొక్కలకు (ferns) సంబంధించిన విజ్ఞాన(శాస్త్ర)ము. ~*ologICAL* a., ~*ologIST* n.

pter|o-, comb. form of Gk *pteron* wing, as ~*odactyl*, సృష్టిలో ఇప్పుడు నశించిపోయిన రెక్కల సరీసృపము; ~*ography*, ఈకల వర్ణన; ~*ographic(al)*, aa.; ~*opod*, జాలపాదమధ్యభాగముగల నత్త; ~*osaur*, సృష్టిలో ఇప్పుడంతరించిన రెక్కలబల్లి జాతి.

pteropus, n. (pl. *-pi*). FLYING fox, ఫలములను తిను పెద్ద గబ్బిలపుజాతి.

pterygoid, a. (anat.). ~*process*, మధ్యస్థ మగు గోళాస్థినుండి వాలుగా (రెక్కవలె) పొడుచుకొనివచ్చు రెంటిలో నొకటి; ఆ అస్థిభాగ సంబంధమైన. **pterygo-** comb. form.

ptisan, n. బలవర్ధకమగు గంజి. జావ (ముఖ్య ముగా బార్లీగంజి).

Ptolemaic, a. (Alexandria లో క్రీ.శ. 2వ శతాబ్దపు ఖగోళ శాస్త్రజ్ఞుడైన) టాలెమి యొక్క; ~ *system*, భూమి అచలమనియు దానిచుట్టు సూర్యాది గ్రహములు నక్షత్ర ములు పరిభ్రమించుచుండుననియు భావించిన టాలెమి ఖగోళ సిద్ధాంతము, cf. COPERNICAN; అలెక్జాండరు మరణానంతరము క్లియోపాత్రా రాణివరకు ఈజిప్టు దేశమును పాలించిన టాలెమి రాజవంశీయులకు సంబం ధించిన.

ptomaine, n. కుళ్ళుచున్న మృగజంతు పదార్థ ములందును, సస్యపదార్థము లందును ఏర్పడు విషప్రాయమైన క్షారద్రవ్యము; ~ *poisoning*.

ptosis, n. ఒక స్నాయువుయొక్క పక్ష వాతమువలన కంటిపై రెప్ప ఎప్పుడు వాలి యుండు జబ్బు.

‖ **pub**, n. (colloq.). పానశాల. [abbr. public house]

puberty, n. యౌవనము, ఈడు, సంతానము కలుగు వయస్సు; *age of* ~, యౌవనారంభ దశ; (ఇంగ్లాండులో చట్టప్రకారము బాలు రకు 14, బాలికలకు 12 సంవత్సరములు).

pubesc|ence, n. యౌవనారంభము, యౌవ నారంభదశ; చెట్ల ఆకులపైన కొమ్మలపైన ఉండు నూగు, జంతువుల శరీరముపైన కీట కములపైన ఉండు నూగుబొచ్చు. ~ENT a.

public, a. & n. **1.** ప్రజాసంబంధమైన; (~ *offence*, ప్రజలపట్ల నేరము; ~ *holiday*, అందరికి సెలవుదినము; (Parl.) ~ *act*, ప్రజ లకై ప్రభుత్వము చేసిన చట్టము, ~ *bill*; ~ *utility*, సార్వజనికోపయోగి వసతి. **2.** ప్రజలచేత, ప్రజలకొరకు, ప్రజల పక్షమున చేయబడిన; (~ *prosecution*, *presecutor*, *assembly*, ప్రజల పక్ష మున నేరారోపణము, ప్రజలతరపు న్యాయ వాది, ప్రజాపరిషత్తు). **3.** ‖ (Univv.) విశ్వవిద్యాలయ సంబంధమైన, as ~*orator*, *lecture*, *examination*. **4.** సర్వజనుల కుప యోగపడు, as ~ *baths*, సార్వజనిక స్నాన ఘట్టము; ~ *library*, సార్వజనిక గ్రంథా లయము; ~ *road*, రహదారి. **5.** ‖ ~ *house*, వసతిగృహము, మద్యశాల; ~

education, బడికివెళ్ళి చదువుకొను విద్య; ~*school,* ప్రజాప్రభుత్వము నడపు పాఠశాల. **6.** బహిరంగమైన, వెల్లడియైన, బాహాటమైన, as *made a ~ protest,* బహిరంగ నిరసనముచేసెను; *gave it ~ utterance,* దాని గూర్చి బహిరంగముగా వాకొనెను). ~LY² adv. **7.** ప్రజాహిత సంబంధమైన, as ~ *life, a ~ man,* ~*notary;* ~ *relations,* ప్రజాసంబంధశాఖ; ~ *spirit,* దేశభక్తి; ~*-spirited* a., ~*-spiritedly* adv., ~*-spiritedness* n. **8.** జాతులకు సంబంధించిన, అంతర్జాతీయ, as ~*enemy,* ప్రజావిరోధి. **9.** n. లోకులు, ప్రజానీకము, లోకము, as *the ~ is the best judge, are the best judges, the British, American ~, the Indian ~,* భారతీయ ప్రజానీకము; ప్రజలలో ఒక వర్గము, as *the reading ~,* చదువరులు; *the most gullible of ~s,* అమాయక ప్రజానీకము, సులభముగా మోసగింపబడువారు, వంచితులు; ‖ ~ house (colloq.) సత్రము, నలుగురుచేరెడి మద్యశాల; *in ~,* బహిరంగముగా. ~lY.

publican, n. (Rom. hist., & in N.T.) కొన్ని పన్నులు వసూలుచేసికొను హక్కును ప్రభుత్వమునుండి క్రయమునకు తీసికొన్నవాడు, సుంకరి, పన్నులు వసూలుచేయువాడు; ‖ పూటకూటింటి యజమాని, పానశాలాధికారి.

publication, n. బహిరంగపరచుట, ప్రకటించుట, ప్రచురించుట; ప్రచురణ, పుస్తకము సంగీతకృతి మొ. వాని ప్రచురణ; ప్రచురిత గ్రంథము మొదలైనవి.

public|ist, n. అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్త; పత్రికా విలేఖరి, పత్రికారచయిత. ~ISM n., ~istIC a., ~IZE v.t.

publicity, n. బహిరంగము, బహిరంగ ప్రకటనము, వెల్లడి, దుష్కీర్తి, as *avoid, court,* ~; *give ~ to;* (సరకులను వ్యక్తులను గూర్చి) ప్రకటనముచేయు లేదా ప్రచారముచేయు వృత్తి; ~ *agent,* ప్రచారకోద్యోగి.

publish, v.t. ప్రకటించు, వెల్లడించు, (శాసనము మొ. వాని) బహిరంగముగ చాటించు; క్రైస్తవుల వివాహామునకు పూర్వము వధూవరులను ప్రజలను అడుగవలసిన ప్రశ్నలు అడుగు, చదువు; ప్రచురించు. ~ABLE a.

publisher, n. కృదర్థములలో; గ్రంథ ప్రకాశకుడు, గ్రంథప్రచురణకర్త, పుస్తకవిక్రేతలకు పంపిణీ చేయువాడు.

puccoon, n. ఎరుపు లేదా పసుపు వర్ణద్రవ్యము నొసగు అమెరికాదేశపు మొక్క.

puce, a. తుప్పుపురుగు (మిణ్ణల్లి) రంగుగల, ఇటుకవన్నెగల. [F]

puck¹, n. (P~) *Robin Goodfellow* లేదా *Hobgoblin* అను తుంటరి వికార పిశాచము; తుంటరి దయ్యము; (fig.) తుంటరి బాలుడు. ~ISH¹, ~LIKE, aa.

puck², n. ఆసకప్పైరగాడు లేదా గుండు ములుపుగాడు అను పక్షివలన సంక్రమించునని విశ్వసింపబడు ఒక పశువ్యాధి.

puck³, n. గడ్డకట్టిన మంచునేలపై హాకీ ఆపు నప్పుడు వాడెడి గుండ్రని రబ్బరుబిళ్ళ.

pucka, pukka, a. (Anglo-Ind.). పూర్ణ భారముగల; సిసలైన, అసలైన, అప్పటమైన; చెక్కుచెదరని, స్థిరమైన, దృఢమైన; సున్నముతో కట్టిన, రాతితో కట్టిన, గట్టిగా కట్టిన.

pucker, v.i. & t., & n. **1.** కనుబొమలు చిట్లించు, ముడుతలుపడునట్లు చేయు; ముఖ్యముగా కుట్టుపనియందు ఉద్దేశపూర్వకముగా గాని పొరపాటున గాని ముడుతలుపడునట్లు చేయు. **2.** n. అట్ట ముడుత, చీదర. ~Y² a.

pud, n. (nursery). శిశుహస్తము, పాపచెయ్యి; కొన్ని జంతువుల ముందుపాదము.

pudding, n. మాంసము లేదా కూరగాయల పూరణముతో వండిన మెత్తని భక్ష్యము; *more praise than ~,* 'శుష్కప్రియాలు శూన్యహస్తాలు', కంచిమర్యాద; *the* PROOF¹ *of the ~,* 'తింటే తెలుస్తుంది'; ~ *face,* ముద్దకుడుమువంటి ఉబ్బిన ముఖము; ~*-head,* ఛీరువు, పిరికిపంద; ‖ ~ *pie,* పేస్ట్రీ రకములు; ~*-stone,* చిన్నరాతిగుండ్లుగల ఇసుకరాయి. ~Y² a.

puddle¹, n. బురదనీటి చిన్నగుంట, పడియ; (colloq.) గందరగోళము, కలగాపులగము; గట్టు మొదలగువానికి పూయు ఇసుక బంకమన్ను కలిపిన మిశ్రమము. puddLY¹ a.

puddle², v.i. & t. బురదలో లేదా లోతులేని నీటిలో పొరలాడు, ఆడు; మడ్డితనముగా తిరుగాడు, సంచరించు; (నీళ్ళు మొ. వాని) మురికిచేయు (fig.); కాలువ మొ. వాని గట్టు అంచులకు పూయుటకై ఇసుక బంకమన్ను పిసికి ముద్దచేయు; బొగ్గును తీసివేసి మెత్తదనము కలిగించుటకై కరిగిన ఇనుమును ఇటునటు కలియబెట్టు. puddlER¹(1, 3) n.

pudency, n. సిగ్గు, బిడియము; అణకువ.

pudendum, n. (usu. in pl. *-da*). గుహ్యాంగము(లు), బాహ్య జననేంద్రియములు. pudendAL, pudIC, aa. [L]

pudge, n. (colloq.). పొట్టిగను లావుగను ఉండు మనుష్యుడు, జంతువు, వస్తువు. pudgY² a.

pudsy, a. బొద్దుగాఉన్న, లావైన.

pueblo, n. (pl. ~*s*). Spanish (-Amer.) పట్టణము, గ్రామము; అమెరికాలో రెడ్ ఇండియన్ల వాడ లేదా గూడెము వలస. [Sp.]

puerile, a. పసితనపు; కుర్రతనపు, బాల్య; స్వల్పమైన, అల్పమైన; ~LY² adv., puerilITY n; ~ *breathing,* (పిల్లలు గురకుతో శ్వాసపీల్చుట, శ్వాసకోశ వ్యాధి కలవారి "పిల్లికూతలు)". [F]

puerperal, a. ప్రసవసంబంధమైన, శిశుజననమునకు సంబంధించిన; ~ *fever,* ప్రసూతి జ్వరము, బాలింతజ్వరము. [L]

puff¹, n. **1.** ధ్వానము, ఊపిరి లేదా గాలి విసురు; గుఫ్, ఉఫ్, రయ్, బుస్ అను గాలిధ్వని. **2.** దుస్తులు, కేశపాశము మొ. వానిలోని ఉబుకు **3.** *Powder ~,* పౌడరద్దుకొను పువ్వు. **4.** మెత్తటి మిఠాయిముక్క. **5.** ఉబ్బించుచు అతిగాపొగడు పుస్తకసమీక్ష లేదా పత్రికాప్రకటన మొ. వి. **6.** ~*-adder,* (Africa) పెద్ద విషసర్పము. ఉద్రేకము కలిగినప్పుడు దీని శరీరపు పైభాగము ఉబ్బును; ~*-ball,* సిద్ధబీజ పుటికగల గోళాకారపు తలయందు ఒకరకపు కుక్కగొడుగు; ~*-box,* పౌడరు దానినద్దుకొను పువ్వుగల పౌడరు డబ్బా; ~ *paste,* పీచుమిఠాయివంటి మెత్తని పదార్థము; ‖ ~-~ (nursery) ఆవిరి యంత్రము, రైలు.

puff², v.i. & t. **1.** వడిగా శ్వాసమువదలు, ఊదు; ఉఫ్‌మను; రొప్పు; (~ & *blow,* రొప్పుచు, రోజుచు), as *was rather ~ed,* ఊపిరిపీల్చలేనట్లుగా అలసిపోవు; ~ *out,* రొప్పుచు మాటలాడు; ఆవిరియంత్రము, చుట్టకాల్చు వ్యక్తి గుప్పుగుప్పున పొగవదలు. **2.** ధూళి, పొగ, కాంతి మొ. వాని ఎగజేయు, విసరు, ధ్మానముచేయు. **3.** ఉబ్బించు, ఉబ్బు; ~ *up,* ఉబ్బిపోవు, గర్వించు, దర్పాధ్మాతుడగు. **4.** సరుకు అతిశ్రేష్ఠమైనదనిగాని, అసత్యముగాగాని ప్రచారముచేయు; ‖ వేలం పాటలో ధర పెంచుటకై పాడు. ~ER¹ n.

puffery, n. ప్రకటన, ప్రచారము; అతిశయప్రశంస; ఉబ్బెత్తుగావచ్చిన కుచ్చెళ్ళు; గాలిబుడగలు.

puffin, n. ఉత్తర అట్లాంటిక్ జలపక్షి (దీని పెద్ద ముక్కుపై చాళ్ళుండును కొంతభాగము రంగుగాఉండును).

puff|y, a. ప్రచండ వాయువుగల, ఉబ్బిన, గాలితోనింపబడిన; లావైన, బలిసిన, వాత శరీరముగల. ~iNESS n.

pug¹, n. 1. (Also *-dog*). చప్పిడిముఖముగల ఒకజాతి పొట్టికుక్క (బుల్‌డాగ్‌వంటిది); ~gISH, ~gY², aa.: ~*-nose(d)*, చప్పిడి ముక్కు(గల). 2. ‖ ప్రధానసేవకుడు (పెద్ద కార్యాలయములందలి సేవక వర్గములో ప్రధానసేవకుడు). 3. నక్క (మరొకపేరు, కరటక దమనకులవలె). 4. ‖ షంటింగ్ చేయుట కుపయోగపడు చిన్న ఇంజను.

pug², n., & v.t. ఇటుకలు మొ. వి చేయుటకు కలిపిన బంకమన్ను, అడుసు; (v.t.) బంక మట్టిని అట్లు తయారుచేయు, చప్పుడు కాకుండుటకు నేలక్రింద బంకమట్టి, రంపపు పొడి మొ. వానితో ఆ ప్రదేశమును పూయు, మెత్తు; ~*-mill*, ఆట్టి బంకమన్ను తయారు చేయు యంత్రసాధనము. ~gING¹(3) n.

pug³, n., & v.t. (Anglo-Ind.). మృగము అడుగుజాడ; (v.t.) మృగము అడుగుజాడ ననుబట్టి వెంటాడు. [Hind.]

pug⁴, n. (sl.). ముష్టియోధుడు, జెట్టి .[abbr.]

pugg(a)ree, n. భారతీయుల తలపాగ, పగ్డీ ; టోపిపై చుట్టుకొను రవసెల్లా, రుమాలు. pugg(a)reeED² a. [Hind.]

pugil|ist, n. ముష్టియుద్ధముచేయువాడు, మల్లుడు, జెట్టి; (fig.) భయంకరవాది, ప్రబల వాది. ~ISM n., ~istIC a., ~istICALLY adv.

pugnacious, a. జగడగొండియైన, కయ్యము నకు కాలుద్రవ్వునట్టి. ~LY² adv.,pugnacITY n.

puisne, a. & n. ~ (*judge*), ప్రధాన న్యాయ స్థానమున ప్రధాన న్యాయమూర్తి తరువాత స్థానమునుండు న్యాయమూర్తి; (law) తరువాతి, అనంతరపు, పిమ్మటి; ~ *mortgagees*, రెండవ కుదువదారులు, *mortgagees* ~ *to the plaintiff*, వాది తరువాతి కుదువదారులు.

puiss|ant, (arch.). గొప్ప శక్తి లేదా పలుకు బడిగల, బలిష్ఠమైన, స్తోమతగల. ~ANCE n., ~antLY² adv.

puja, pooja, n. పూజ; (Anglo-Ind. sl., usu. pl.) ప్రార్థన. [Skr.]

puke, v.i. & t., & n. వాంతిచేయు, కక్కు; వమనము.

pukka(h). = PUCKA.

pulchritude, n. సౌందర్యము, అందము, రామణీయకము, శోభ.

pule, v.i. మూలుగుచుపడు, రచ్చచేయు, లొల్లిపెట్టు, పోరుపెట్టు. pulingLY² adv.

pull¹, v.t. & i. 1. పూనిలాగు, పీకు, గుంజు, as *don't* ~ *my hair*, నా జుట్టుపట్టి గుంజకు; ~ *his ears* or *him by the ear*, వాని చెవులు పిండు; ~ *his nose* or *him by the nose*,వానిముక్కుపట్టుకొనిఈడ్చుము; ~ *his sleeve* or *him by the sleeve*, (దృష్టి నాక ర్షించుటకై) వాని కొంగులాగు; ~ *the bell*, త్రాడులాగి గంటవాయించు; ~ person's LEG, ఎగతాళి పట్టించుటకై కాలు లాగు: ~ (= *draw*) *the* LONG¹ *-bow*, దీర్ఘకోదండ మెక్కుపెట్టుము; ~ *the* STRINGs, WIREs, తనకొరకై మరి యొకరు కార్యముచేయ పురికొల్పు, పైరవీ చేయు). 2. తన వైపునకుగాని మరొక దిశకు గాని ఈడ్చు, as ~ *it nearer*, దానిని దగ్గరికి లాగు; ~ *him into the room*, వానిని గది లోనికి లాగు; (~ *your cap over your ears*, చెవులమీదికి టోపీ లాగుకో!, ~*off* ones' *hat* (నమస్కార సూచకముగా) టోపీ తొలగించు; ~ *on* one's *stockings*, మేజోళ్ళెక్కించు). 3. ఆకర్షించు. 4. ~ *to pieces*, ఈకకు ఈక తోకకుతోక పీకు, (fig.) అననుకూలముగా దోషదృష్టితో విమర్శించు. 5. బలముగా లాగు; వ్యక్తి కనుకూలముగా పలుకుబడి వినియోగించు. 6. కష్టములలో ముందుకుసాగు (కొండపైకి); (గుర్రము) కవికలాగినను అలవాటుచొప్పున(తనయిష్టము వచ్చినట్లు) ప్రయాసపడు; ~ *devil*, ~-BAKER, ఉభయపక్షములను ఎగదనద్రోయు, ప్రోత్సహించు. 7. పీల్చు. 8. ప్రేళ్ళతో పెరుకు. 9. ~*ed*, అనారోగ్యముతో గాని మానసికముగా గాని క్రుంగిన; ~*ed bread*, రొట్టె లోపలిభాగమును తీసి మరల వేయించి కరకరలాడునట్లు చేసిన ముక్కలు. 10. ~ *caps*, *wigs*, కొట్లాడు, కలహించు. 11. చించు, పెరుకు, చీల్చు. 12. ముద్రించు, అచ్చొత్తు (కాపీ, ప్రూపులు మొ.నవి). 13. (త్రెడ్లువేసి) పడవ నడపు; పడవ ముందుకు సాగించు, as *she* ~*ed inshore*, పడవ తీరమునకుచేరినది; తన బరువుకు సమతూకముగా తెడ్డువేయు. 14. (sl.). బంధించు; (జూదగృహములపై) దాడిచేయు. 15. (గుర్రమును) కళ్ళెములాగి పందెములో గెలువకుండ నిరోధించు; ~ one's *punches*, (ముష్టియుద్ధములో) సంపూర్ణశక్తి తగ్గించి కొట్టు, పసలేని దెబ్బ కొట్టు (also fig.). 16. (Crick) విసరిన బంతిని కుడిప్రక్కనుండి ఎడమప్రక్కకు కొట్టు; (golf) (కుడిచేయి వాటముగల ఆట కాడు) ఎడమవైపునకు బంతిని కొట్టు. 17. ~ *a* FACE¹, గంభీర ముఖవైఖరి దాల్చు, చింతాగ్రస్త ముఖవైఖరి ధరించు; ~ *a sanctimonious* etc. *face*, పవిత్ర ముఖ వైఖరిని ఆరోపించుకొను. 18. ~ *about*, ఇటునటు పొరలించు, మొరటుగా వర్తించు; ~ *down*, (ఇల్లు మొ. వాని) కూలగొట్టు, చిక్కిపోవు, తగ్గు, దిగజారు; ~ *in*, (రైలు) స్టేషన్‌లోనికి ప్రవేశించు; ~ *off*, పోటీ మొ. వానిలో) గెల్చు; ~ *out*, (పడవ) సాగి పోవు, (రైలు) స్టేషన్‌ను వదలిపోవు; ~ *out of the fire*, (ఆట మొ. వానిలో) ఓటమి నుండి కాపాడు; ~*-out* n., గ్రంథము లందుండు లోనకు మడచిన పెద్ద పుట లేదా పటము; ~*-over* n., స్వెట్టరు (తలదూర్చి తొడుగుకొనునది); ~ *through* abv. & prep., (ప్రమాదము, జబ్బు మొ. వానినుండి) గట్టెక్కించు, బయటపడు, భద్రముగా దాటు; ~*-through* n., తుపాకిగొట్టములో భాగము శుభ్రపరచుటకు వాడు గుడ్డకు కట్టిన త్రాడు; ~ oneself *together*, పుంజుకొను, కుదుట పడు, తేరుకొను; ~ *together*, కలిసికట్టుగ పనిచేయు; ~ *up*, (వ్యక్తిని, గుర్రమును, బండిని) నిలుచునట్లుచేయు, మందలించు, సంయమించుకొను, పందెము మొ. వానిలో తన తావును సాపేక్షముగా ముందుకుసాగించు; ~*-up* n., ప్రయాణికుల వసతిగృహము, పాంథుల మజిలీగృహము, పాంథశాల. 19. ~*-back*, ప్రతిరోధశక్తి, అవరోధము, స్త్రీల గౌనును పూర్తి వెనుకకులాగు సాధనము.

pull², n. 1. లాగుట, ఈడ్చుట, ఈడ్పు; అట్లు చేయుటకు వినియోగించు శక్తి; (fig.) శక్తిని ప్రయోగించు సాధనము, అధికారులతో సంబంధము. 2. (print.). చిత్తుప్రూఫు. 3. పందెములో గుర్రపు వేగమును నిరోధించుటకు కళ్ళెమును లాగుట. 4. పడవ త్రెడ్లువేయుట. 5. (rick. golf.). బంతిని కుడినుండి ఎడమకు కొట్టు దెబ్బ. 6. ‖ (మద్యశాల మొ.వానిలో) కోరినదానికంటె అతిగాచేయు సరఫరా. 7. *Have the* ~, (వ్యక్తి) సహకారము

పొందుట. 8. మద్యపు పెద్దగుక్క. 9. పిడి, as BEER[1], BELL[1], -~.

puller, n. కృద్ధర్థములలో, ముఖ్యముగా; లాగెడు యంత్రము ఉపకరణము మొ. వి; (కళ్లెము బిగించినను) లాగెడి గుర్రము; లాగువాడు.

pullet, n. లేత కోడిపెట్ట.

pulley, n. (pl. ~s), & v.t. 1. కప్పీ, గిలక, గిరక, చక్రము. 2. v.t. కప్పీ (గిరక)తో పైకెత్తు, కప్పీతో అమర్చు, పనిచేయు.

Pullman, a. & n. ~ (*car*), ప్రయాణికులు నిద్రపోవుటకు వసతిగానుండు రైలుపెట్టె.

pullul|ate, v.i. (మొలక, మొగ్గ) అంకురించు; (విత్తనము, గింజ) మొలకెత్తు, మొలచు; (fig. సిద్ధాంతములు మొ. నవి) పుట్టు, ఉద్భవించు, వృద్ధియగు. ~ANT a., ~-ATION n.

|| **pully-hauly,** a. & n. (colloq.). బలముగా లాగుట లేదా ఈడ్చుటకు సంబంధించిన. **pully-haul** v.t. & i.

pulm|o-, shortened f. *pulmoni-*, comb. form of L *pulmo -monis* lung, శ్వాసకోశ-, as ~*-obranchiate*, గాలి పీల్చుటకు వీలుగా మలచబడిన పొలుసులుగల; ~*ometer*, శ్వాసకోశశక్తిని కొలుచు పరికరము. ~*ometry*.

pulmonary, a. శ్వాసకోశసంబంధమైన, ఊపిరితిత్తులకు సంబంధించిన, as ~ *artery*, గుండెనుండి ఊపిరితిత్తులకు రక్తముగొనిపోవు ముఖ్యధమనులు, శుద్ధరక్తనాళములు; ~ *disease*, శ్వాసకోశములకు సంబంధించిన వ్యాధి; శ్వాసకోశములు లేదా అట్టి అవయవములుగల. **pulmonATE**[2] a.; శ్వాసకోశవ్యాధికి గురియైన. **pulmonIC** a.

pulp, n., & v.t. & i. 1. పండులోని గుజ్జు; జంతువు శరీరములోని మెత్తని కండ లేదా మాంసము, పల్లు మూలభాగమున నరములతో కూడియుండు మెత్తని చిగురు; గుడ్డపేలికలు, కలప మొ.వాని పిప్పిచేసిన మెత్తటి గుజ్జు (కాగితము చేయుట కుపయోగించునది); చూర్ణముచేసి నీటితో కలిపిన ముడికళనిజము. 2. vb. గుజ్జుగాచేయు, (కాఫీగింజలు మొ. వానినుండి) గుజ్జు తీసివేయు. ~ER[1](2) n.; గుజ్జగు, గుజ్జుగామారు. ~IFY v.t., ~-INESS n., ~LESS, ~OUS, ~Y[2], aa.

pulpit, n. ఆసనముబల్ల అమర్చిన చర్చిలోని మతబోధకుని వేదిక; మతోపదేశవృత్తి; మతబోధకులు; ఉపదేశవాక్య సంకలనము. (attrib.) ~ *eloquence, orator, style*.

pulpit|eer, n., & v.i. మతప్రచారము వృత్తిగా గలవాడు (నిందార్థమున); ~-ARIAN a. & n.; (v.i.) బోధించు, ఉపదేశించు. ~eerING[1] n.

pulque, n. మెక్సికోలో agave మొదలగు ఓషధులను పులియబెట్టి చేసెడు పానీయము; ~ *brandy*, దానినుండి చేసిన మత్తు పానీయము. [Sp., Amer.]

pulsate, v.t. & i. లయాత్మకముగా సంకోచవ్యాకోచములు పొందు, కొట్టుకొను, ఆడు (lit. & fig.); కంపించు, వణకు, జలదరించు; ముడివ్రజములను మట్టినుండి వేరుచేయుటకు యంత్రములో గులకరించు (pulsatOR n.). **pulsATION** n., **pulsatORY** a.

pulsatile, a. స్పందించెడి గుణముకల, స్పందనశీలమైన, కంపించు స్వభావముగల, (సంగీతవాద్యవిషయమున) మీటుటవలన స్పందించెడి.

pulsatilla, n. వాయువేపపుష్పము (దీని సారమును ఔషధములలో ఉపయోగింతురు); pasque-flower. [med. L]

pulse[1], n., & v.i. & t. 1. నాడి, రక్తప్రసరణము వలన రక్తనాళములలో కలుగు స్పందనము; *feel* person's ~, (నాడినిదానము వలన దేహస్థితి గుర్తించు; (fig.) మనిషి ఉద్దేశములను గ్రహించు); గుండె శుద్ధరక్తనాళముల స్పందనముల వరుసక్రమము; (fig.) జీవితపు ఉత్తేజము లేదా మానసికపు పులకరింత; తెడ్లు మొ. వాని లయాన్విత తాడనములు; (mus.) లయ; కాంతి ధ్వని మొ.వాని ఏకస్పందనము లేదా తాళము. 2. v.i. స్పందించు (lit. & fig.); (v.t.) లయతాళయుతముగా బాహ్యాభ్యంతరములకు పంపు. ~LESS a., ~lessNESS n.

pulse[2], n. (Collective sing., sometimes with pl. vb) తినదగిన కాయధాన్యములు, ద్విదళధాన్యములు (చిక్కుడు, బఠాణి మొ. నవి); (with pl.) అట్టి కాయధాన్యములు.

pulsimeter, n. నాడి వేగమును లేదా బలమును కొలుచు సాధనము, నాడిమితి.

pulsometer, n. బాష్పసంకోచకనిర్వాతో త్తోలనాళి, కొంతవరకు ఆవిరిని ద్రవీకరించుట వలనను, కొంతవరకు వాయుపీడనశక్తి వలనను కలుగునట్టి చలనముచే కవాటముల (మడత తలుపుల, వాల్వుల) ద్వారా నీటిని పైకెత్తు పంపురూపకమయిన సాధనము.

pultaceous, a. ఉడకబెట్టిన మెత్తని పిండివంటి, మెత్తని, గుజ్జువలెనున్న.

pulveriz|e, -is|e, v.t. & i. పొడిచేయు, చూర్ణముచేయు, ద్రవమును తుంపురులుగా విరజిమ్ము; ~atOR, ~ER[1](2), nn.; (fig.) నాశనముచేయు, నలగగొట్టు, చితుకగొట్టు; (intr.) పొడిగా రాలిపోవు, నుసియైపోవు. ~ABLE a., ~ATION n.

pulverulent, a. పొడియైన, చూర్ణమైన, ధూళికి సంబంధించిన; చూర్ణధూసరితమైన, పొడిచే కప్పబడిన; కొద్దిగా అంటుకొనియున్న, కూలిపోవుటకు సిద్ధముగానున్న (రాయి మొ. నవి).

pulvinate, -ated, aa. (Archit., *-ed*) ఉబ్బెత్తుగానున్న (స్తంభముపై అర్ధశిల్పము); (bot., entom.) ఉబ్బెత్తుగానున్న, దిండువలె ఉబ్బెత్తుగానున్న.

puma, n. = COUGAR, అమెరికాలోని వ్యాఘ్రవిశేషము, దాని చర్మము.

pumice(-stone), n & v.t. అగ్నిపర్వత లావా ద్రవము ఘనీభవించగా ఏర్పడిన స్పాంజ్ వంటి పదార్థము - దీనిని చేతుల మురికిని మరకలను తుడిచివేయుటకును వస్తువులకు మెరుగుపెట్టుటకును ఉపయోగింతురు; (v.t.) pumice తో తోము, రుద్దు, శుభ్రపరచు; ~ *hoof*, వ్యాధి వలన స్పాంజ్ వలె మెత్తబడిన గుర్రపు గిట్ట - డెక్క. **pumiceOUS** a.

pummel, v.t. మరలమరల ముష్టిప్రహారము చేయు, పదేపదే పిడికిలితో గ్రుద్దు.

pum(m)elo. POMELO అను పదమునకు రూపాంతరము.

pump[1], n. 1. ద్రవములను గాని, వాయు పదార్థములనుగాని పీల్చి బయటికి పంపు యంత్రము, పిచికారి, ఉత్తోలన నాళికా యంత్రము; AIR[1], FORCE[1], STOMACH,-~; *bicycle*-~, సైకిల్ ట్యూబులో గాలినింపు పంపు; ఉబ్బించుట, పొగడుట; stroke of ~, పంపుకొట్టుట; ఇతరుల నుబ్బించు యత్నము, ఇతరులను ఉబ్బించు లేదా పొగడు నేర్పుకలవాడు. 2. ~*-brake*, ఓడమీది పెద్దపంపు పొడుగైన పిడి - చాలామంది ఒకేసారి పనిచేయ వీలుగా నుండునది; ~*-handle* v.t. (colloq.), (వ్యక్తి చేతిని) బలముగా కుదుపు; ~*-room*, పంపు యంత్రము పనిచేయు భవనము- మందు నీటి కూపమునుండి ఆ జలమును వెదజల్లు చోటు,

pump[2], v.i. & t. పంపుకొట్టు; ~ *out*, (నీటిని) బయటికి లాగు, ~ *up*, నీరు మొ. వాని సమకూర్చు; *dry* by ~ing, పంపుతో లేమను పీల్చివేయు; ~ *up*, టైరులను గాలితోనింపు; (దూషణములతో) నింపు; (వ్యక్తినుండి) తెలివైన ప్రశ్నలతో సమాచారము రాబట్టు; అలసిపోజేయు; (భారమితిలోని పాదరసము) ఒక్కసారిగ పైకిలేచు లేదా దిగిపోవు; ~-*ship* (not in polite use), (v.i.) మూత్రవిసర్జనచేయు, (n) మూత్రవిసర్జనము. ~-ER[1] n. (esp., rail TROLLEY).

pump[3], n. తేలికైన కాలిజోళ్ళు (కట్టు దారములు లేకుండ సాయంసమయపు వేషముతోను మరియు నాట్యముచేయుటకును ధరించునవి).

pumpernickel, n. జర్మనీలో rye ధాన్యపు పిండితో చేయు రొట్టె.

pumpkin, n. గుమ్మడి (తీగ, కాయ, పండు), కూష్మాండము, బహుబీజము.

pun[1], n , & v.i. 1. శ్లేష, ఒకే పదమునకు అనేకార్థములు స్ఫురించునట్లుచేయు చమత్కార పదప్రయోగము, శబ్దక్రీడ. 2. v.i. శ్లేషను ప్రయోగించు. ~ningLY[2] adv.

|| **pun[2]**, v.t. (మట్టిని, కంకరరాళ్ళను) వలగ గొట్టి దిమ్మిసచేయు, గట్టి చేయు; దిమ్మిసతో నేలను చదునుచేయు.

puna, n. Peru ప్రాంతపు Andes పర్వత ప్రదేశమందలి ఎత్తైన చలి పీఠభూమి, గాలి విరళీకరణమగుటచే ఊపిరిపీల్చుట కష్టమగుట. [Peruv.]

punch[1], n. తోలు, రేకు, కాగితము మొ.వానికి చిల్లులుపొడుచు యంత్రము, ఛిద్రకము; చీలలను రంధ్రమునుండి బయటికి తీయునది. (*starting*-~), రంధ్రమును పెద్దదిచేసి మేకును లోనికి దిగగొట్టునది (*driving*-~), వస్తువులపై డిజైన్లను ముద్రించుటకు లేదా రంగులనద్దుటకు ఉపకరించు పనిముట్టు లేదా యంత్రము; *bell* ~, బస్సు కండక్టరు వాడు వట్టి టికెట్‌పంచ్.

punch[2], v.t , & n. 1. పిడికిలితో గ్రుద్దు, ముష్టిప్రహారముచేయు,as ~ *his head*,వాని తలపై గ్రుద్దుము; ~*ing-ball*, వ్యాయామములో ముష్టిప్రహారక్రీడకై యుపయోగించు వ్రేలాడగట్టిన బంతి; *ములుగర్రతో పశువులను అదలించు; టికెట్లు మొ. వానికి రంధ్రము వేయు; పంచ్‌తో మేకును దిగగొట్టు లేదా పైకిలాగు. 2. n. పిడికిలి గుద్దు (*a* ~ *on the head*, నెత్తిపై పిడికిలిపోటు; PULL[1] one's ~*es*, ముష్టియుద్ధములో పసలేని దెబ్బకొట్టు; ~-*drunk*, ముష్టిప్రహారములతో తల దిమ్మెక్కిన, also transf.); (sl.) సంవేగము, ఉద్వేగము. ~ER[1](1, 2) n.

punch[3], n. వేడినీళ్ళు లేదా పాలు చక్కెర నిమ్మపండ్లరసము సువాసన ద్రవ్యములు మొ.వి కలిపిన ద్రాక్షాసవము లేదా సారాయి, as *brandy, rum, milk*, ~; అట్టి పానీయముతో నింపిన పాత్ర; అట్టి పానీయముతో జరిపెడి విందు; ~-*bowl*, అట్టి పానీయమును కలిపి ఉంచెడి పాత్ర, కొండలలో లోతుగాను వృత్తాకారముగాను ఉండు శూన్యప్రదేశము.

punch[4], n. 1. || (*Suffolk*) ~, పొట్టి కాళ్ళు, దొప్ప శరీరము కలిగి ఎక్కువ భారము మోసెడి గుర్రము; || (dial.) పొట్టిగా లావుగా నుండు వ్యక్తి లేదా వస్తువు. 2. *P*~, (*P*~ & *Judy* అను) తోలుబొమ్మలాటలో వికారముగా కనిపించు గూనివాని పాత్ర; లండన్‌లో (హాస్య రచనలకు ప్రాధాన్యమిచ్చు)ఒక వార పత్రిక పేరు; *as pleased, as proud, as P*~, అధిక సంతోషము, అత్యంత గర్వము).

puncheon[1], n. బొగ్గుగనిలో పైకప్పుకు ఆధారముగానుండు పొట్టి స్తంభము; (now rare)= PUNCH[1].

puncheon[2], n. (hist.). 72 నుండి 120 గాలన్ల వరకు ద్రవపదార్థములు పట్టెడి పెద్ద పీపా; (రాగి మొ. వాని రేకులకు బెజ్జమువేసెడి మొల).

Punchinello, n. (pl. ~*s*). ఇటలీదేశపు బొమ్మలాటలో ప్రధానపాత్ర; పొట్టిగా లావుగాఉండు వ్యక్తి.

punct|ate, a. (nat., hist., path.). చుక్కలతో, గుర్తులతో అమర్చిన బిందుచిహ్నిత. ~ATION n.

punctilio, n. (pl. ~*s*). ఉత్సవము లేదా గౌరవములోని సున్నితాంశము; సామాన్య లాంఛనము. [It.]

punctilious, a. నడవడిలోను, మర్యాదలోను అతిసూక్ష్మ విషయములందు కూడ శ్రద్ధ చూపెడు, మర్యాద లాంఛనములకోసమై ఉబలాటపడు. ~LY[2] adv., ~NESS n.

punctual, a. నిర్ణీత సమయమును కచ్చితముగా పాటించెడి, సకాలములో, ఆలస్యముచేయని; (arch.) స్వల్పవిషయములందుకూడ శ్రద్ధ చూపెడి; (geom.) ఒక బిందువునకు సంబంధించిన. ~ITY n., ~LY[2] adv.

punctuat|e, v.t. (వ్రాతలో) విరామ చిహ్నము లుంచు, విరామ చిహ్నములతో గుర్తుపెట్టు లేదా విభజించు; (fig.) (ఉపన్యాసమును) ఆశ్చర్యార్థకములు మొ. వానితో అపుచు కొనసాగించు; (improp.) నొక్కి వక్కాణించు, గట్టిగాచెప్పు, as *flung it on the ground to* ~*e his refusal*. ~IVE a., ~OR n.

punctuation, n. వ్రాతలో విరామస్థానములందు క్రమమైన గుర్తులుపెట్టుట; వ్రాతలో విరామ చిహ్నములుంచు అభ్యాసము, కళ.

punct|um, n. (pl. ~*a*). ఉపరితలమున కనిపించు చుక్క, మచ్చ, గుర్తు, రంగుమచ్చ లేదా హెచ్చుతగ్గుల చిహ్నము. ~ULE n., ~ulATE[2](2) a., ~ulATION n.

puncture, n., & v.t. & i. 1. గ్రుచ్చుట, గిల్లుట, వేధ; అట్లు గ్రుచ్చగా ఏర్పడిన బెజ్జము. 2. v.t. గ్రుచ్చు, పొడుచు; (v.i. సైకిలు ట్యూబునకు రంధ్రమగు, బెజ్జము పడు).

pundit, n. పండితుడు, విద్వాంసుడు; (joc.) అధ్యాపకుడు, గురువు. [Hind]

pungent, a. (Nat. hist.) వాడి మొనగల; పరుషమైన, కటువైన, మనసునొప్పించెడి; మానసోత్తేజకమగు, చురుకైన, తీక్ష్ణమైన; ఘాటైన, కారమైన, as ~ *gas, smoke, sauce*. pungENCY n., ~LY[2] adv.

Punic, a. & n. Carthage వాసి, Carthage సంబంధమైన; ~ *Wars*, రోము కార్తేజుల మధ్య జరిగిన యుద్ధములు; ~ FAITH, విశ్వాసఘాతుకత్వము; (n.) కార్తేజ్‌వాసుల భాష. [L]

punish, v.t. (అపరాధిని) శిక్షించు; దండించు; బాగుచేయుటకై శిక్షించు; అపరాధికి దండన విధించు. 2. (colloq.). (ముష్టియుద్ధములో ఎదుటివానిని) తీవ్రముగా గ్రుద్దు; పందెములో ప్రతిస్పర్ధికి శక్తికి తీవ్రమైన ఒత్తిడి కలిగించు; ప్రతిస్పర్ధి బలహీనతను పూర్తిగ వినియోగించుకొను; ఒకరూపాయి ఇచ్చి నాలుగు రూపాయల తిండితిను, కరవది తిండితిను. ~ING[2] a., ~aBILITY, ~ER[1], ~MENT, nn., ~ABLE a , ~abLY[2] adv.

punitive, a. శిక్షవిధించెడి, దండనరూపమైన; as ~ *justice, expedition*; ~ *police* (India), ఒక ప్రాంతములో భగ్నమైన శాంతి భద్రతలు నెలకొల్పుటకు ఆ ప్రాంతపు ప్రజలకు విధించు శిక్షగా వారి ఖర్చుమీద

నియమింపబడు పోలీసుదళము. punitORY a.

|| **punk**[1], n. (arch.). వేశ్య, వారాంగన.

***punk**[2], n. & a. **1.** కుళ్ళి చెడిపోయిన కలప, కొయ్యపై పెరిగెడి పుట్టగొడుగు లేదా బూజు (నిప్పంటించుట కుపయోగించునది); పనికి రాని పదార్థము, చెత్తచెదారము. **2.** adj. (sl.). పనికిరాని, కుళ్ళిన.

punka(h), n. (E.-Ind.). విసనకర్ర, తాళవృంతము; గాలివిసరుటకు పైన వ్రేలాడగట్టి త్రాళ్ళతోలాగెడి బట్టపంకా. [Hind.]

punner, n. స్తంభపుపాతు చుట్టు దిమ్మిస చేయుట కుపయోగపడు సాధనము.

punnet, n. పండ్లు లేదా కూరగాయలుంచెడు చిన్న బుట్ట.

punster, n. శ్లేష ప్రయోగించుటలో నేర్పరి, శ్లేషను ధ్వనింపజేయుటలో నిపుణుడు.

punt[1], n., & v.t. & i **1.** గడవేసి నడిపెడి చిన్న పడవ, తెప్ప. **2.** vb. గడవేసి పడవ నడుపు, గడవేయు; తెప్పలో తరలించు, చేర్చు. **punter**[1], **puntIST,** nn.

punt[2], v.t., & n. **1.** (football ఆటలో) చేతితోవిసరిన బంతిని నేలపై పడకముందే తన్ను. **2.** n. అట్లు తన్నిన తన్ను. ~*-about,* అభ్యాసముకొరకు అట్లు బంతిని కాలితో తన్నుట, అందు కుపయోగించెడి కాలిబంతి.

punt[3], v.i., & n. **1.** (పేకాటలో) గెలిచిన వ్యక్తివద్ద పేకముక్కలను అప్పుతీసికొని వాటిపై పందెముకట్టు, (colloq.) గుర్రముపై పందెముకట్టు. **2.** n. అట్లు పందెము కట్టెడి ఆటగాడు; faro అను ఒకరకపు పేకాటలో ఒక్కొక్కరికి వచ్చెడి ఓటలు. **punter**[2] n.

punty, po-, n. గాజువస్తువులు తయారుచేయునపుడు వాడెడు ఇనుప శలాక.

pun|y, a. పొట్టి, ఉండవలసిన ప్రమాణము కంటె చిన్నదైన, ఊన; బలహీనమైన, దుర్బలమైన; అల్పమైన, స్వల్పమైన. ~-INESS n.

pup, n., & v.t. & i. **1.** కుక్కపిల్ల, చిన్న కుక్క; *in* ~, చూడిదియగు; *conceited* etc. ~, (పిల్లవాడు, యువకుడు); *sell* person *a* ~, ఒక వస్తువును లాభమునకు అమ్మి ఎదుటివ్యక్తిని మోసగించు. **2.** vb. ఈను, పిల్లలుపెట్టు, కూనలుపెట్టు.

pup|a, n. (pl. ~*ae*). కొన్ని పురుగులకు రెక్కలు రాకముందుండెడి కోశస్థదశ; కోశస్థకీటకము. ~AL a. [L]

pup|ate, v.i. కోశస్థకీటకమగు. ~ATION n.

pupil, n. **1.** శిష్యుడు, విద్యార్థి, విద్యాంసుడు; (law) బాల్యదశలో ఉండి ఒకరి సంరక్షణలో ఉండవలసినవాడు, మైనరు; ~-*-teacher,* విద్యార్థిదశలోనే అధ్యాపకధర్మమునుకూడ నిర్వర్తించు బాలుడు లేదా బాలిక. **2.** కనుపాప, తారక, కనీనిక. ~-(l)AR[1], ~(l)ARY[2], aa.

pupil(l)|age, n. అప్రాప్త వ్యవహారదశ, బాల్యావస్థ, శిష్యత్వము, మైనారిటి; (fig. of country, language, etc.). ~arITY n. (law) మైనారిటీదశ; విద్యార్థిదశలో నుండుట. **pupilSHIP** n.

pupil(l)ize, -ise, v.t. & i. విద్యార్థులను చేర్చుకొను; (విద్యార్థికి) శిక్షణగరపు.

pupiparous, a. (entom.). కోశస్థదశలో నుండు కీటకములను ప్రసవించెడి.

puppet, n. కీలుబొమ్మ, తోలుబొమ్మ, బొమ్మలాటలోని బొమ్మ, జంత్రపుబొమ్మ; ఇతరుల చేతిలోనాడు వ్యక్తిత్వములేనివాడు (కీలుబొమ్మవంటివాడు); ~*-play, -show,* బొమ్మలాట; ~*-clack, -valve,* స్విచ్ ఆకారములోనుండి పైకి క్రిందికి ఆడెడి విధానమున చరించు valve; ~ *state,* స్వతంత్రరాష్ట్రమని చాటుకొనుచున్నను నిజమునకు మరొక ప్రబలమైన రాజ్యాధికారమునకు లొంగియుండు దేశము; ~ *king, ruler,* కీలుబొమ్మవంటి రాజు, పరిపాలకుడు. ~-RY(4, 5) n.

puppy, n. కుక్కపిల్ల, కుక్కకూన (also కుర్రతనము, పసితనము, ~*-dog*); డాంబికుడు, కుంఠమైన యువకుడు, బడాయికోరు. ~ISM n. ~DOM, ~HOOD, nn., ~ISH[1] a.

pur-, pref. AF form of OF *por-, pur-,* f. L *por-,* PRO-[1] (*purchase, purport, pursue*).

purana, n. పురాణము. **puranIC** a. [Skr.]

Purbeck, a. ~ *stone,* Dorset లోని Purbeck లో లభించునట్టి సున్నపురాయి; ~ *marble,* పైదాని మేలిరకపు రాయి.

purblind, a., & v.t. దృష్టిమాంద్యముగల, చూపు ఆనని; (fig.) జడుడైన, మందబుద్ధిగల; (v.t.) దృష్టిమాంద్యము కలిగించు. ~NESS n.

purchase[1], n. **1.** కొనుట; ~*-money,* క్రయధనము, వెల; (hist.) సైన్యములో పదవు లను కొనుపద్ధతి; కొన్న వస్తువు; భూమిపై వచ్చు సంవత్సరపు రాబడి, as *sold at 20 years'* ~; (fig) *life is not worth an hour's* ~, మరియొక గంటసేపు జీవింతుమను నమ్మకము లేదు, జీవితము క్షణభంగురము; (law) స్వార్జితమైన ఆస్తి. **2.** యాంత్రిక లాభము, మీటకప్పీ మొ. నవి ఉపయోగించుట వలన కలిగెడి లాభము (often fig.); ఇట్టి లాభమును పొందుట కుపయోగించు సాధనము (naut.) యాంత్రిక లాభమునకై ఉపయోగించెడు పగ్గములు, కప్పీలు మొ. ఉపకరణములు (*single, double, treble,* -~ *pully,* with 1, 2, 3, sheaves).

purchas|e[2], v.t. **1.** కొను (విజయము, స్వాతంత్ర్యము మొ. వాని తన రక్తము చిందించి శ్రమించి) సాధించు, సంపాదించు. **2.** (naut). లంగరును కప్పీ, మీట మొదలగు వానిచే పైకిలాగు. ~ABLE a., ~ER[1] n.

purdah, n. (E.-Ind.). పరదా, తెర; (fig.) కులీనులగు స్త్రీలు పరులకంట బడకుండుటకై ధరించు అవగుంఠనము, ముసుగు; పరదాల కుపయోగించు చారలగుడ్డ, తెరపటము. [Hind. & Pers.]

pure, a. **1.** శుద్ధమైన, కల్తీలేని, నిర్మలమైన, as ~ *white, air, alcohol, water;* (ధ్వనుల, స్వరముల విషయమున) అపశ్రుతులులేని, ముఖ్యముగా (mus.) శ్రుతిసుభగమైన. **2.** సంకరముకాని, మిశ్రమముకాని, ~-blooded, అభిజాత్యముగల; ~ *mathematics,* శుద్ధగణితము (అనువర్తిత, మిశ్రగణితశాస్త్రముల కంటె భిన్నమైనది); (gram.) పూర్వమున అచ్చుగల వేరొక అచ్చుసంబంధి, అజంతధాతు సంబంధి, వేరొక హల్లుతో కూడని హల్సంబంధి. **3.** కేవల, మాత్రమైన, as *knowledge* ~ *& simple,* ~ *nonsense, prejudice.* **4.** నిర్దుష్టమైన, as *his taste was severe &* ~; పవిత్రమైన, నిష్కళంకమైన, నిష్కపటమైన, నిజాయితీగల; పవిత్రశీలముగల. ~-LY[2] adv., ~NESS n.

puree, n. కాయగూరలు మాంసము మొ.వి గుజ్జుగా వండి వడబోసిన చారు. [F]

purfle, n., & v.t. (arch.). **1.** అంచు, పూవులు, బొమ్మలు కుట్టిన ఉడుపు యొక్క అంచు **2.** v.t. ఉడుపుల అంచులు బొమ్మలతో లతలతో అలంకరించు; కట్టడపు అంచులను (ఆకులు, మొగ్గలు మొదలగు చిత్రములతో) అలంకరించు; సుందరముగాజేయు. **purfl-ING**[1] n., ముఖ్యముగా ఫిడేలువాద్యము

యొక్క ముందువెనుకల చేయబడిన నగిషీపని.

purgation, n. శుద్ధీకరణము శోధనము; భేది, విరేచనము: ఆధ్యాత్మికముగా శోధన మొనరుచుట, (R.-C. Ch.) ఆధ్యాత్మికమైన శుద్ధికరణము, జీవుల పాపశోధనము; (hist.) శపథము లేదా అగ్నిపరీక్షమూలమున తాను నిర్దోషి అని ప్రమాణపూర్వకముగా నిరూపించుకొనుట.

purgative, a. & n. విరేచనకారియైన (ఔషధము); పరిశుద్ధముచేయునట్టి.

purgatory, n. & a. 1. పాపవిమోచనస్థానము, (R.-C. Ch.) భగవదనుగ్రహపాత్రులై ఇహలోకమును విడిచిన జీవుల పాపవిమోచనము కలిగించు స్థానము; పాపానుభవమును తద్విముక్తిని కలిగించు తాత్కాలిక స్థానము. 2. adj. పరిశుద్ధము చేయునట్టి. **purgatorIAL** a.

purge, v.t. & n. 1. భౌతికముగాగాని, ఆధ్యాత్మికముగాగాని మాలిన్యములను, పాపములను పోద్రోలి పరిశుద్ధముచేయు; శోధనముద్వారా పోగొట్టు; (lit. & fig.) విరేచనమగునట్లుచేయు; నేరారోపణలు, శంకలు మొ. వానినుండి వ్యక్తికి విముక్తికలిగించు; (law) ప్రాయశ్చిత్తమువలన, పశ్చాత్తాపమువలన (అపరాధమునుండి, శిక్షనుండి) విముక్తుడగు; (రాజకీయపక్షము, సైన్యము మొ. వానినుండి) అవాంఛనీయులని తలంపబడు వారిని తొలగించు. 2. n. అట్టి శోధనము, తొలగింపు; (*Pride's P~*, hist.,Col., Pride అనువానిచే Long Parliament (1600-1660) నుండి Presbyterian & Royalist సభ్యుల తొలగింపు); భేదిమందు, విరేచకౌషధము.

purification, n. శుద్ధి; శాస్త్రోక్తముగా శుద్ధిచేయుట, స్త్రీల పురిటి శుద్ధి, as *the P~ (of the Virgin Mary)*, ఫిబ్రవరి 2 వ తేదీ (Luke ii. 22). **purificatORY** a.

purificator, n. (eccl.). మతగురువు Eucharist సమయమున వాడెడి చషకమును, పళ్ళెమును తన వ్రేళ్ళను, పెదవులను తుడుచుట కుపయోగించెడి వస్త్రము.

puri|fy, v.t. పరిశుద్ధముచేయు, శోధనము చేయు; విధివిధానమున పునీతముచేయు; తదితర పదార్థములను తొలగించు. **~-IER[1](2)** n.

Purim, n. Haman కుట్ర భగ్నమైనందుకు జ్ఞాపకార్థము యూదులాచరించు పండుగ.[Heb.]

pur|ist, n. పవిత్రతను కోరువాడు, భాషముఖ్యముగా శైలి మొ. వాని విశుద్ధతను కోరువాడు. **~ISM** n., **~istIC(AL)** aa.

puritan, n. & a. 1. (Hist.; *P~*) Elizabeth రాణికాలపు క్రైస్తవమత సంస్కరణను వ్యతిరేకించిన English Protestant మతానుయాయులలో ఒక పక్షమునకు చెందినవాడు; మతసంబంధము లేదా పరిశుద్ధతను బోధించు పక్షపు సభ్యుడు; మతము లేదా నీతివిషయమున కఠోర నియమములు పాటించువాడు. 2. adj. P~s కు సంబంధించిన; మతము లేదా నీతులను నిష్ఠతో పాటించెడి. **puritanIC(AL)** aa., **puritanicalLY[2]** adv., **~ISM** n., **~IZE(2, 3)** v.i. & t.

purity, n. పవిత్రత, పరిశుద్ధత, శౌచము; శారీరక లేదా నైతిక మాలిన్యరాహిత్యము.

purl[1], n., & v.t. & i. 1. అంచుల కుపయోగించు వెండి లేదా బంగారు సరిగ, జరీ; సన్నని ఉచ్చులగొలుసు; ఆ గొలుసులో ఒక ఉచ్చు; (lace, ribbon మొ.వాని) డిజైనుగల అంచు; ఉబ్బెత్తుగావచ్చు కుట్టు, ముద్దకుట్టు. 2. vb. సరిగతో అంచువేయు; ఉబ్బెత్తుగవచ్చునట్లు కుట్టు.

purl[2], v.i.,& n. 1. సుళ్ళుతిరుగుచు గలగలధ్వని చేయుచు వేగముగా ప్రవహించు. 2. n. అట్టి ప్రవాహగతి లేదా గలగల ధ్వని.

purl[3], n. (hist.). సువాసనగల worm-wood సానవేసిన బీర్ మొ. మత్తుపానీయము; ప్రాతఃకాలమున వాడెడు beer, gin అను సారాయముల మిశ్రమము (దీనినే dog's-nose అందురు).

purl[4], v.t. & i., & n. (colloq.). 1. తలక్రిందులుచేయు, తలక్రిందులగు (t. & i.). 2. n. పృథుపాతము, తీవ్రపతనము.

purler, n. (colloq.). (తలక్రిందులు పడునట్లుగా) త్రోపు, దెబ్బ, (*come, take, a ~*, తలక్రిందులుగా పడు).

purlieu, n. అడవి సరిహద్దులో ఉన్న ప్రదేశము (పూర్వము అడవికే చేరియుండి ఇప్పుడు కొంతవరకు ఇంగ్లాండు ఆటవిక చట్టమునకు లోబడియుండునది); (pl.) సరిహద్దులు, ఎల్లలు, పొలిమేరలు; (lit. & fig.) పట్టణము లోని మురికివాడ.

purlin, n. (ఇంటికప్పు పొడుగునను ఉండు) అడ్డదూలము, దంతె.

purloin, v.t. దొంగిలించు, అపహరించు. **~-ER[1]** n.

purple, n., a., & v.t. & i. 1. రక్తనీలవర్ణము, నీలలోహితవర్ణము, ధూమ్రవర్ణము: (anciently, also *Tyrian ~*, ముదురుకెంపు వర్ణము); *~-red*, ఊదారంగుకు మొగ్గుచున్న రక్తవర్ణము. 2.~ robe,ముఖ్యముగా చక్రవర్తి, రాజు, రాయబారి మొ. వారి ముదురు కెంపువన్నె ఉడుపు. as *born in the ~*, కులీన వంశజాత, as *raised to the ~*, cardinal, మతపదవికి పట్టాభిషిక్తుడగు. 3. pl. సూకరజ్వరము, గోధుమపైరు తెగులు. 4. *~ emperor*, సీతాకోకచిలుక; *~ patch*, సాహిత్య రచనలో అలంకారయుక్తమైన మేలిభాగము. 5. vb. నీలారుణవర్ణముగా చేయు, అగు. **purplISH[1]**, **purplY[2]**, aa.

purpoint. See POURPOINT.

purport[1], n. (దస్తావేజు లేదా ఉపన్యాసము) అర్థము, భావము, క్రమము, ఆశయము; (rare) ఉద్దేశము, సంకల్పము.

purport[2], v.t. (దస్తావేజు, ఉపన్యాసముల విషయమున) అర్థమిచ్చు, భావమొసగు, తెలియజేయు, వివరించు; భావార్థముగాచెప్పు, ఉద్దేశించు, as *a letter ~ing to be written by you, to contain your decision*, మీ నిర్ణయమును తెలియజేయుచు మీరు వ్రాయబోవు జాబు. **~edLY[2]** adv., భావార్థముగా.

purpose[1], n. ఉద్దేశము, తలచినది, as *could not effect my ~*, నేను తలచినది చేయలేకపోతిని; *this will answer our ~*, ఇది మన యుద్దేశమును తీర్చును; *what was the ~ of this law?*, ఈ చేసిన చట్టము యొక్క ఉద్దేశమేమి?; వాస్తవము, ఒక విషయమై తీర్మానించు శక్తి,as *honesty of ~*,ఉద్దేశపు నిజాయితీ; *is wanting in ~*, ఉద్దేశరహితమైనది; *novel with a ~*, ఒక లక్ష్యముతో రచింపబడిన నవల (*~-novel*); *on ~*, లక్ష్యముతో, ఉద్దేశపూర్వకముగా; (abs., also *of set ~*, నిర్ణీతలక్ష్యముతో);**~LY[2]** adv.; *to the ~*, తనకు ప్రయోజనకరముగా; *to little ~*, *to no ~*, నిష్ప్రయోజనముగ, వ్యర్థముగ; *to some ~*, కొంతవరకు ప్రయోజనకరముగ. **~FUL**, **~LESS**, aa., **~fulLY[2]**, **~lessLY[2]**, advv., **~fulNESS**, **~lessNESS**, nn.

purpose[2], v.t. ఉద్దేశించు, సంకల్పించు, అనుకొను, as *I ~ (arranging or to arrange) an interview*, నేనొక సంప్రదింపుల ఏర్పాటు

నుద్దేశించితిని: (arch.) *am ~d*, ఉద్దేశించితిని.

purposive, a. ఉద్దేశపూర్వకమైన, కార్య సాధకమైన, ప్రయోజనాత్మకమైన; (వ్యక్తి, నడవడి) లక్ష్యముగల, దృఢనిశ్చయముగల.

purpura, n. చర్మముపై నీలారుణవర్ణపు మచ్చలేర్పడు ఒక వ్యాధి; నీలారుణవర్ణ ద్రవ్యమును తీసిన ఒకజాతి సముద్రపు నత్తగుల్లలు.

purpuric, a. Purpura వ్యాధికి సంబంధించిన (~ *fever*); ~ *acid*. నీలారుణవర్ణ లవణము లేర్పడు ఒక ఆమ్లము.

purpurin, n. మంజిష్ఠ మొక్కనుండి తీయబడిన కెంపు వర్ణ ద్రవ్యము.

purr, v.i. & t., & n. **1.** (పిల్లి లేదా పిల్లి జాతికి చెందిన జంతువులు, fig. మనుష్యుడు) సంతోషసూచకముగా మంద్రకంపనధ్వని చేయు; అట్టి ధ్వనితో మాట్లాడు, సంతృప్తిని తెలుపు. **2.** n. అట్టి ధ్వని.

purree, n. ఇండియా చైనా దేశములనుండి ఉత్పత్తియగు పసుపువర్ణ ద్రవ్యము. [Hindi]

pur sang, adv. (appended to classifying n. or adj.). సాంకర్యములేని, శుద్ధరక్తము గల, సంపూర్ణమైన, స్వచ్ఛమైన, అప్పటమైన, సిసలైన, అసలైన (*is Welsh* or *a Welshman, militarist, a cynic,* ~; *the artist ~ is a rarity,* స్వచ్ఛమైన కళాకారుడు దుర్లభుడు). [F]

purse¹, n. **1.** డబ్బువేసికొను తోలుసంచి; (fig.) డబ్బు. నిధి, as *a common ~* (fund), సర్వోపయోగి నిధి, సాముదాయిక నిధి; *heavy* or *long ~*, సంపద; *light ~*, పేదరికము; *the public ~*, జాతీయనిధి; || PRIVY ~, రాజభరణము; బహుమతికై చందాలుగా సేకరించిన లేదా ఇచ్చిన ధనము, as *will any gentleman give* or *put up a ~?*; ప్రకృతిసిద్ధముగా శరీరమందు ఏర్పడు సంచివంటి తిత్తి (కస్తూరి మృగము, పునుగు పిల్లి, కోతి మొ. వాని కుండునది). **2.** *~-bearer*, ఒక వ్యక్తి లేదా సంస్థయొక్క నిధి యోజకుడు, || British Parliament లో రాజముద్రను తీసికొని కోశాధ్యక్షుని ముందు నడచువాడు; *~-net*, కుందేళ్ళు మొ. వాని పట్టుట కుపయోగించెడి సంచి ఆకారపు వల (దాని మూతి త్రాళ్ళతో బిగించుటకు వీలైనది); *~-proud*, ధనగర్వి; *~-seine*, చేపలు పట్టు వలసంచి; *~-strings*, సంచి మూతి బిగించుటకుండు దారములు, (*hold the ~-strings*, వ్యయముపై అదుపుంచు; *tighten, loosen, the ~-strings*, పైకపు సంచి బిగించు, పైకపు సంచి సడలించు లేదా మిత వ్యయముచేయు, ధారాళముగా వ్యయము చేయు). ~FUL n., ~LESS a.

purse², v.t. & i. (పెదవులు, బొమలు) ముడి పెట్టు, ముడుచుకొను; (rare) put (often *up*) into one's purse.

purser, n. ప్రయాణికుల ఓడలో లెక్కలు వ్రాయు ఉద్యోగి. ~SHIP n.

purslane, n. ఊరగాయవేసెడు ఆకుకూర మొక్క.

pursuance, n. (పర్యాటు, ఉద్దేశము, తలంపు మొ. వాని) ఆచరణము, అనుసరణము, జరిగించుట; esp. *in ~ of*, అనుసరించి, ప్రకారము, చొప్పున.

pursuant, a. & adv. అనుసరించెడి; (adv.) చట్టము మొ. వానికి అనుగుణముగా, అనుసరించి, చొప్పున, ప్రకారము; *~ to the Act*, చట్టముననుసరించి. ~LY² adv.

pursue, v.t. & i. పట్టుకొను లేదా చంపు ఉద్దేశముతో వెంటాడు; (fig., ఫలితము రాగా, శిక్ష, వ్యాధి మొ. వి) విడువక వెంటాడు; విడువక వెన్నంటివచ్చు, (సుఖము మొ. వానిని, తన లక్ష్యమును) ధ్యేయముగా అన్వేషించుచుపోవు; (పథకమును) నిర్వర్తించుటకై సాగిపోవు; (దారి, విచారణ, నడవడి) అనుసరించి సాగిపోవు; (విద్యను, వృత్తిని) అనుసరించు; అన్వేషించు. pursuABLE a.

pursuer, n. కృత్యర్థములలో; మరియు || (Civil & Sc. law) చట్టముప్రకారము జరిపించువాడు; వాది, అభియోగి, (తరిమెడివాడు, వెన్నంటువాడు).

pursuit, n. వెంటాడుట, ముఖ్యముగా *in ~ of* (animal, person, one's object, జంతువును, వ్యక్తిని, తన లక్ష్యమును) వెంటాడుట, అన్వేషించుట; *~ plane*, యుద్ధవిమానము; వృత్తి, ఉద్యోగము, వినోదము.

|| **pursuivant,** n. సైనిక విద్యాలయమందు herald క్రింది ఉద్యోగి, హర్కారా; (poet.) అనుయాయి, సేవకుడు.

purs|y¹, a. గాలితో నింపబడిన, ఉబ్బిన; లావుగాను, పొట్టిగాను ఉన్న, రొంజువట్టి. ~-INESS n.

pursy², a. ముడతలుపడిన, ముడతపెట్టిన, కుచ్చెళ్ళుపోసిన, చెంగులుపోసిన.

purtenance, n. (arch.). జంతుదేహము లోపలి అవయవములు (హృదయము, శ్వాసకోశములు, కాలేయము).

purul|ent, a. చీముపట్టిన, చీముకారెడు, చీముసంబంధమైన. ~ENCE, ~ENCY, nn., ~entLY² adv.

purvey, v.t. & i. (ఆహారపదార్థములను) సమకూర్చు, సరఫరాచేయు; (వ్యక్తికి, సైన్యమునకు) భోజనపదార్థములను సమకూర్చు, సరఫరాచేయు; (వ్యక్తికి, సైన్యమునకు) భోజన పదార్థములు సరఫరాచేయు, సరఫరా చేయు వృత్తి నవలంబించు.

purveyance, n. ఆహారపదార్థములను సమకూర్చుట; || నిర్ణీతమైన వెలకు ఆహారసామగ్రిని తీసికొనుటకును, ఇతరుల గుర్రములు మొ. వానిని ఉపయోగించుకొనుటకు గల రాచరికపు హక్కు.

purveyor, n. (గొప్ప విందులు మొ. వానికి) ఆహారపదార్థములు సరఫరాచేయు వ్యాపారి, as *P~ to the Royal Household*; (hist.) చక్రవర్తికి ఆహారపదార్థములు సరఫరాచేయు అధికారి.

purview, n. చట్టములోని విధివాక్యములు; (చట్టము, దస్తావేజు, పథకము, గ్రంథము, వృత్తి మొ. వాని) వ్యాప్తి, మేర, దృష్టిపథము, ఆశయము; మనోవ్యాపారావధి లేదా చూపు మేర.

pus, n. చీము, రసి.

Pusey|ism, n. TRACTARIANISM కు వ్యతిరేకపదము. ~ITE¹ n. [E. B. *Pussey*]

push¹, v.t. & i. **1.** త్రోయు, నెట్టు, గెంటు, నూకు (body *up, down, away, back* etc.), as *do not ~ against the fence*, దడిపైకి (ప్రాకారము) పైకి త్రోయకుము; (billiards) త్రోసికొట్టు; (పడవలోని వ్యక్తి) గడతో (త్రెడ్డుతో) గట్టునుతట్టి పడవను ప్రవాహ మధ్యమునకు గొనిపోవు. **2.** (bibl.). (t. & i.) కొమ్ములతో క్రుమ్ము. **3.** చొచ్చుకొని వచ్చునట్లుచేయు, ప్రసరింప చేయు, as *plants ~ out new roots*, మొక్కలు క్రొత్తవేరులను ప్రసరింపచేయును; *cape ~es out into sea*, అంతరీపము సముద్రములోనికి చొచ్చుకొనియుండును. **4.** త్రోసికొని ముందుకుసాగు, ఆవిధముగా సాగిపోవు. **5.** వ్యాపారము మొ. వానిలో ఇతరులను అధిగమించిపోవు. ~ING² a., ~ingLY² adv. **6.** (తరచుగా చేయుటకు, ప్రయత్నించుటకు) ప్రేరేపించు, ప్రబోధనము చేయు. **7.** (హక్కుకోసమై) పట్టుదలతో

అనుసరించు; (జీవితములో) పైకివచ్చు: (విజయములను) విస్తరింపజేయు; ~ (matter) *through*, పరిసమాప్తిచేయు, పూర్తిచేయు. 8. ప్రచారముతో సరుకులకు చెల్లుబడి కల్పించు. 9. బలవంతముచేయు, ఒత్తిడి చేయు, (as *do not wish to* ~ *him for payment*, పైకము చెల్లించుటకై అతని ఒత్తిడి చేయుట కిష్టములేదు, esp. in pass., as *am* ~*ed for time*, నాకు తీరిక చిక్కుటలేదు; as *am* ~*ed for money*, నేను డబ్బుకై ఇరకటపడుచున్నాను). 10. ~*-button war*, = PRESS[2] *-button war*, మీటనొక్కి నియంత్రించు ఊపజేయుద్ధము; *~*over* n., తేలికగా ఓడింపబడు ప్రతిస్పర్ధి, అమాయకుడు, తేలికసమస్య; ~*-pin*, చిన్నపిల్లల ఆట, *drawing-pin. ~ER[1](1, 2) n., (~*er aeroplane*, air-screw వెనుకభాగమున ఉండునది. opp. *tractor*).

push[2], n. 1. త్రోపు, పోటు; (billiards) బంతి త్రోపుదెబ్బ; వ్యక్తి అభ్యున్నతికై పలుకుబడిని ప్రయోగించుట. 2. ఆయుధపు లేదా పశువు కొమ్ముపోటు. 3. తీవ్రప్రయత్నము, as *must make a* ~ *to get it done*, ఆ పని నిర్వర్తించుటకు తీవ్రప్రయత్నము చేయవలెను, as *must make a* ~ *for home*, ఇంటికి చేరుకొనుటకు తీవ్రప్రయత్నము చేయవలెను, (mil.) బలమైన దాడి. 4. కమాను మొ. వాని నిరంతరపు ఒత్తిడి లేదా పీడనము, పరిస్థితుల ఒత్తిడి, కష్టసమయము. 5. చొరవ, ముందుకు సాగిపోవు పట్టుదల, ఆత్మసమర్థనము. ~FUL a. 6. (sl.). దొంగల, నేరస్థుల, ముఠా. 7. (sl.) *Give, get, the* ~, ఉత్తరవు చేయు, ఉత్తరవుచేయబడు, గెంటు, గెంటింపబడు. 8. ~*-ball*, పెద్ద బంతిని త్రోయుచు, దొరలించుచు ఆడు ఆట; || ~*-bike* (sl.), పెడల్ త్రొక్కి నడిపించు సైకిలు (opp. *motorbike*).

Pushtoo, -tu, n. పుష్తో, అఫ్ఘనిస్తాను దేశభాష. [Pers.]

pusillanimous, a. పిరికిపందయైన, నీచస్వభావముగల. **pusillanimITY** n., ~LY[2] adv.

puss, n. పిల్లి (కి ముద్దుపేరు); (quasi-proper-name for) కుందేలు, పులి; (colloq.) బాలిక, as *sly*~; ~ *moth*, పెద్ద బరోపా కీటకము.

pussy, n. (nursery). ~*(-cat)*, పిల్లి; (nursery) మృదువైన నూగుగల వస్తువు, ఉదా. willow catkin; (sl.) ~*foot*, మద్యపాననిషేధము, *P*~*foot*, మద్యపాననిషేధవాది, *(v i.) దొంగవలె చప్పుడుచేయకుండ నడచు, సంచరించు, మెలకువతో వర్తించు.

pustul|ate, v.t. & i. పొక్కులేచు, బొబ్బలేచు. ~ATE[2] a., ~ATION n.

pustul|e, n. బొటిమ, మొటిమ, అవగండము; *malignant* ~*e*, anthrax విషమువలన గలుగు పశువ్యాధి; (bot., zool.) ముడి, గ్రంథిస్ఫోటము. ~AR[1], ~OUS, aa.

put[1], v.t. & i. I. (సామాన్యార్థములందు) 1. విసరు; త్రోయు. 2. (కత్తితో) పొడుచు, వేయు, (~ *a knife into*, పొడుచు; ~ *a bullet through*, తుపాకితో కాల్చు). 3. (coal-mining) త్రోయు. 4. (naut.). తీరము లేదా రేవుకుగాని వానినుండిగాని పడవలో సాగిపోవు. 5. పెట్టు, ఒకచోటినుండి మరియొకచోటికి చేర్చు, (lit. & fig.), as ~ *it in your pocket, on the table, up the chimney, down the well*; ~ *your signature to it*, దానిమీద సంతకము పెట్టుము; ~ *the horse to (the cart)*, గుర్రమును బండికి కట్టుము; ~ *bull to cow* or *cow to bull*, ఆవును కోడెచేత దాటించుము; ~ *him across the river*, అతనిని నది దాటించుము; ~ *the children to bed* పిల్లలను నిద్రపుచ్చుము; ~ *him in prison*, అతని చెరలో పెట్టుము; *has* ~ *new life into him*, వానిలో నూతన చైతన్యము రగుల్కొల్పెను; *will* ~ *the matter clearly before her*, విషయమును స్పష్టముగా ఆమె ముందుంచెదను; ~ *a* SPOKE *in his wheel*, వాని పనికి భంగము కలిగించెను; ~ *the words into his* MOUTH[1], వాడెట్లు మాట్లాడవలెనో బోధించుము, (చిలుక పలుకులు నేర్పుట); ~ one's FOOT[1] *in it*, పప్పులో కాలు వేయుట, పొరపాటుచేయుట; ~ one's SHOULDER *to the wheel*, ఉద్ధరించు, దిగబడిన బండిచక్రమునకు భుజమునొప్పు; ~ *hand to the* PLOUGH[1], కార్యభారము వహించు; ~ *the* LID *on*, పరాకాష్ఠనందుకొను. 6. అప్పగించు, చేర్చు, as ~ *yourself, the matter, in(to) my hands*, నీవు నా స్వాధీనము కమ్ము, ఆ విషయము నా కప్పగించుము; *time he was* ~ *to school*, అలవాటుచొప్పున బడికిపోవుటకు (ఆ బాలునకు) సమయము వచ్చినది; ~ *it to sale*, దానిని విపణిలో అమ్మచూపుము; ~ '*Othello*' *on (the stage)*, ఒథెల్లో నాటకమును ప్రదర్శింపుము; ~ *milk to your tea*, మీ తేనీరులో పాలు కలుపుకొనుడు; *should* ~ *it at 2/6*, దాని వెల 2/6 నిర్ణయింపుడు; ~*s the circulation at 60,000*, దాని సర్క్యులేషన్ అంచనా 60,000; ~ *it into Dutch*, దానిని Dutch భాషలోని కనువదింపుము; *cannot* ~ *it into words*, దానిని చెప్పుటకు మాటలు చాలవు; *what a way you have of* ~*ing things !*, విషయమును ఎంత బాగుగా చెప్పినావు !; ~*s no value on my advice*, నా సలహాను ఖాతరుచేయడు; *I* ~ *my decision on the grounds stated*, ఈ పేర్కొన్న కారణాలపై నా నిర్ణయము ఆధారపడినది; ~ *it to a good use*, దానిని మంచి ప్రయోజనమునకై ఉపయోగించుము; ~ *yourself in his place*, వాని స్థానములో నీ వున్నట్లు ఊహించుకో; ~ *the will for the deed*, దస్తావేజుకు ప్రత్యామ్నాయముగా వీలునామా నుంచుము; ~ *a good* FACE[1] *on it*, దాని నందముగా తీర్చుము; ~ *an end, period, stop, to it*, దాని నంతటితో ముగించుము, దాని కాలవ్యవధి నిర్ణయించుము, దాని నాపుము; ~ *a check* or *stopper on it, a veto on it*, దానిని నిరోధింపుము, దానిని నిషేధింపుము; ~ *an end to himself* or *his life*, తన జీవితము నంతమొందించుకొన్నాడు; ~ *the wind up* one (sl.), అతని భయపెట్టుము; ~ *money on a horse*, గుర్రముపై పణమొడ్డుము; ~ *& take*, బొంగరముతో ఆడు ఒక విధమైన జూదము; ~ *the case to him*, ఆ కేసు అతని అధీనమున కప్పగించుము; ~ *the case to the vote*, ఆ కేసును వోటుచేయుట కప్పగించుము; *I* ~ *it to you*, నేను మీకు విన్నపము చేసికొనుచున్నాను, (సాక్షిని వకీలు పరీక్షించునపుడు) మీరెందుకును పనికిరానివారని గ్రహించవలసినదిగా మీ దృష్టికి తెచ్చుచున్నాను; *dues were* ~ *on cattle*, పశువులపై పన్ను బాకీలు విధించిరి; *every insult was* ~ *on him*, అతనిపై అన్ని విధముల అవమానములను మోపినారు; *don't be* ~ *upon by him*, నీ వాతనికి బలి కాకుము; ~ *the blame on me*, నాపై నింద మోపుము; ~ *him at his ease*, అతడు హాయిగా ఉండునట్లు చేయుము; ~

him in fear of his life, వానికి ప్రాణభీతి కలుగునట్లు చేయుము; ~ *him out of temper,* వానికి కోపమువచ్చునట్లు చేయుము; ~ *him on his guard,* వాని నప్రమత్తుడుగా నుండునట్లు చేయుము; ~ *him on his mettle,* వాని శక్తిని చూపునట్లు చేయుము; ~ *him on* (*his*) *oath,* వానితో శపథము చేయించు; ~ *the servants on board wages,* బోర్డు నిర్ణయించిన వేతనములు సేవకుల కియ్యకొనుము; ~ *the proposal into shape,* ప్రతిపాదనమునకు రూపకల్పన చేయుము; ~ *his* NOSE[1] *out of joint,* వానిని నిరాశోపహతుని చేయుము; ~ *thing out of court,* దాని ప్రసక్తి రాకుండ త్రోసివేయుము; ~ thing *out of* one's *head,* వాడు దానిని మరచునట్లు చేయుము; *a few words will* ~ *the matter right,* కొద్ది మాటలతో ఆ విషయమును సరిదిద్దవచ్చు; *always manages to* ~ *me in the wrong,* ఎప్పుడును నాదే తప్పైనట్లుగా చేసెదరు; ~ *out of* COUNTENANCE[1], భంగపరచు, వ్యాకులపరచు; *must have* ~ *the clock fast,* గడియారమును (ముండ్లు త్రిప్పి) ఎక్కువ పెట్టి ఉండును; *~ *wise* (sl.), తెలియజేయు; ~ *them to death, torture, ransom, expense, inconvenience, the test* or *trial, the rack, the sword, confusion, shame,* గురిచేయు; *land was* ~ *into* or *under turnips,* భూమిలో turnip దుంపలు సాగుచేసినారు; ~ *him to mind the furnace,* అతని కొలిమి పనికి నియోగించుము; ~ *my horse to* or *at the fence,* నా గుర్రమును కంచెదూకించ తెచ్చినాడు; (of horse & fig. of person) *must be* ~ *through his paces,* గుర్రమును గతి విశేషములు ప్రదర్శించునట్లు చేయవలెను, వ్యక్తిని సరిగా నడచునట్లు చేయవలెను; ~ *him through a book of Livy,* అతని Livy గ్రంథము చదువునట్లు చేయుము; *was* ~ *to flight,* వాడు పారిపోవునట్లు చేసిరి; *was* ~ *to his shifts,* వానిని అగచాట్లపాలు చేసినారు; *was* ~ *to the* BLUSH[2], అవమానముతో వాని ముఖము కందగడ్డయైనది; *was* ~ *to his trumps,* వానికి తురుపు ఆడక తప్పలేదు; *surprising what he can do when he's* ~ *to it,* వానిని అందుకై ఒత్తిడిచేసిన వాడేమి చేయునో!; *was hard* ~ *to it to keep them off,* వారిని దూరముగా ఉంచుట తలకుమించిన పని. II. (విశేషార్థములందు with advv.) **1.** ~ *about,* గుర్రము, ఓడ, మనుష్య పంక్తిని వెనుకకు మళ్ళించు; (chiefly Sc) సంకటముగా. **2.** ~ *across,* విజయవంతముగా నిర్వహించు లేదా స్థాపించు (~ *it across,* దానిని విజయవంతముగా చేసెను). **3.** ~ *away;* (arch.) తెగదెంపులు చేసికొను; భవిష్యత్తుకొరకు డబ్బు మొ. వానిని జాగ్రత్తపరచు; (sl.) (ఆహారము, పానీయము) సేవించు; (sl.) బందీ చేయు; (sl.) తాకట్టుపెట్టు. **4.** ~ *back,* నిరోధించు, అభ్యంతరపరచు; గడియారపు ముండ్లు వెనుకకు త్రిప్పు; యథాస్థానమున నుంచు. **5.** ~ *by:* (ప్రశ్న, వాదము) దాటవేయు, తప్పించుకొను; ~ *off,* (వ్యక్తి) ముఖము తప్పించుకొను; భవిష్యత్తుకోసము తీసిపెట్టు (భద్రపరచు). **6.** ~ *down:* బలము లేదా అధికారముతో అణచివేయు; దబాయించు, నోరుమూయించు; (వ్యయకరమగు వస్తువును) వాడుకనుండి తొలగించు; లెక్కపెట్టు, ఎంచు (*I* ~ *him down for nine years old, at nine, as a fool, for a fool,* వానికి తొమ్మిదేండ్ల వయస్సని ఎంచినాను, వానిని మూర్ఖునిక్రింద జమకట్టినాను); ~ one's FOOT[1] *down,* దృఢస్థానమున నిలుచుట. **7.** ~ *forth:* (బలము, ప్రయత్నము, వక్తృత్వము) పూనికతో వినియోగించు; వ్యాప్తి కలిగించు; (మొక్క) ఆకు మొగ్గతొడుగు, పూవులుపూయు. **8.** ~ *forward:* ప్రముఖముగా ముందుకు త్రోసికొని వచ్చు; ముందుకు సాగిపోవు, (సిద్ధాంతము) ప్రతిపాదించు. **9.** ~ *in:* పదవిలో స్థాపించుట మొ.వి, as ~ *in a caretaker, bailiff,* కేర్‌టేకర్‌గా, బెలిఫ్‌గా అమలు చేయుటకై నియమితుడగు; (దస్తావేజు, సాక్ష్యము, వాదము, హక్కు, జమానత్) కోర్టులో దాఖలుచేయు లేదా సమర్పించు; ~ *in an appearance,* హాజరగుట; (ఎన్నికలు మొదలైనవాని కోసము) స్వాధికారమును ప్రతిపాదించుట; (దెబ్బ, అభిప్రాయము, ఉద్ధృతవాక్యము) మధ్యలో చేర్చు; ~ *in* one's OAR, జోక్యము కల్పించుకొను; (అధికముగా) చేర్చు; మొత్తము పనిలో కొంతభాగము మాత్రమే చేయు; (colloq.) (కాలము) గడపు. **10.** ~ *off:* వాయిదావేయు, ముల్తవీవేయు, కాలాంతరితముచేయు, కలిసికొనుటకైన సమయమును ముందుకు పొడిగించు; తప్పించుకొను; ఆపుచేయు, ఒకదానినుండి మరలించు; ఆరోపించు; (దుస్తులు) విప్పివేయు; (నౌక, నావికులు) తీరమును వదలు; ~-*off* n., ఎగవేత, ముల్తవీ, కాలాంతరీకరణము. **11.** ~ *on:* దుస్తులు ధరించు, తొడుగు; (colloq.) ~ *it on,* నటించు; పాత్ర ధరించు, వేషమువేయు; ఒప్పుచేయు, లావెక్కు; (ధర, పరుగులు) పెంచు, అధికముచేయు; పందెము ఒడ్డు; (గడియారపు ముండ్లు) ముందునకు జరుపు; ఆచరణలోనికి తెచ్చు, (బలము, పీడనము, వేగము, STEAM[1], *the* SCREW[1]) పూన్చి ప్రయోగించు; నియమించు, ఏర్పరచు, బౌల్ చేయించు, (పొగబండి) నడిపించు. **12.** ~ *out:* (భుజము మొ. నవి) కీలు తొలగించు; (క్రికెట్ క్రీడలో) బంతికొట్టువాని ఔటు చేయు; (దీపము, మంట, గాస్) ఆర్పు; చికాకుపరచు, చిందరవందరచేయు; వేధించు, ప్రకోపింపజేయు; అసౌకర్యము కలిగించు; (బలము మొ. వాని) ప్రయోగించు; వడ్డీకి (ధనము) అప్పుగానిచ్చు; పెట్టుబడిపెట్టు; కార్యాలయావరణము వెలుపల చేయుటకు పని ఒప్పగించు. **13.** ~ *over,* (నాటకము, సినిమా మొ. వానికి) ప్రశంసలు సంపాదించు; ~ (*oneself*) *over,* ప్రేక్షకుల మెప్పు గడించు. **14.** ~ *through:* (కార్యము) కొనసాగించు, నిర్వహించు: టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ద్వారా ఒకరికి మరియొకరితో సంభాషించుటకు ఏర్పాటుచేయు. **15.** ~ *together:* వివిధ భాగములను కూర్చి మొత్తమును రూపొందించు; ~ TWO & *two together,* కలుపు; ~ (*our* etc) *heads together,* కలిసి ఆలోచించు; (crick.) స్కోరును మొత్తముగా గుణించు. **16.** ~ *up:* కోపము తెప్పించు; (~ one's HAIR *up,* (బాలిక) స్త్రీలవలె కేశాలంకరణముచేయు); (వ్యక్తిని) జాకీగా నియమించు; రంగస్థలముపై నాటకము ప్రయోగించు; ధర పెంచు; ప్రార్థించు; విన్నపము దాఖలుచేయు; ఎన్నికకు అభ్యర్థిగా ప్రతిపాదించు, (నిషేధాజ్ఞలు) ప్రకటించు; వేలముద్వారా అమ్మజూపు; పార్సిలుగా కట్టు, భద్రముగా నుండుటకై మంజూషికలో నుంచు; ఒరలోపెట్టు; వసతి సౌకర్యము కలిగించు; బసచేయు; ~ *up a* (*good* etc.) *fight,* బాగుగా పోరాటము సల్పు; ~ *up with* (arch. ~ *up*), సహించు.

ఓర్చుకొను; ~ (person) *up to*, తెలియజేయు, ప్రేరేపించు; నిర్మించు, కట్టు; కూట సృష్టిచేయు; ~*-up* a., మోసముతో కల్పించిన, కూటకల్పనచేసిన. **puttER^1** n.

put^2, n. **1.** వేటు, వేత (బరువునుగాని, రాయినిగాని). **2.** ఒక గడువులోపల నిర్ణీతమైన ధరకు నిర్ణీతమైన సరుకు అప్పగించు అవకాశమును కల్పించు ఇచ్ఛ.

put^3, putt, v.i. & t., & n. **1.** Golf ఆటలో బంతిని గుంటలో పడునట్లు మెల్లగా కొట్టుట. **2.** n. అట్టి దెబ్బ. **puttER^1(1, 2)** n.

put^4, n. (old sl.). పనికిమాలినవాడు, విచిత్ర వ్యక్తి, పల్లెటూరివాడు.

putative, a. ప్రసిద్ధమైన, ప్రఖ్యాతమైన, సంభావనీయమైన, ఊహింపబడిన, as *his ~ father*, అతని తండ్రియని తలచబడువాడు. **~LY^2** adv.

pute, a. (arch.). *Pure* (&) ~, కేవలమైన, మాత్రము, శుద్ధమైన.

puteal, n. (Rom. ant.). బావిచుట్టుఉండు రాతిగోడ, బావిచుట్టు, బావికుండెన.

putlog, -lock, n. (తాపీపనివారు నిలుచు) పలకలక్రిందవేయు అడ్డదూలములు, గోవ తడకలక్రింది అడ్డకర్రలు.

putre|fy, v.i. & t. క్రుళ్ళిపోవు, మురుగు, చెడు; చీముపట్టు; భ్రష్టుడగు. (rare) క్రుళ్ళబెట్టు. **~FACTION** n., **~factIVE** a.

putresc|ent, a. క్రుళ్ళుచున్న, క్రుళ్ళెడు, క్రుళ్ళుటకు సంబంధించిన, క్రుళ్ళుటవలన కలిగెడు. **~ENCE** n., **~IBILE** a.

putrid, a. క్రుళ్ళిన, మురిగిన; దుర్గంధముతో కూడిన, కంపుకొట్టెడి; (fig.) భ్రష్టమైన, చెడిన; (sl.) అధమ తరగతికి చెందిన, మిక్కిలి అసహ్యమైన; ~ *fever*, టైఫస్ జ్వరము; ~ *soar throat*, కంఠరోహిణి,కంఠవాయువు, గొంతుకట్టువ్యాధి, పక్కిళ్ళు. **~ITY, ~NESS,** nn., **~LY^2** adv.

putsch, n. విప్లవోద్యమము. [G (Swiss).]

putt. See **PUT^3**.

puttee, n. చీలమండలమండి మోకాలివరకు పోలీసులు (రక్షణకొరకు) చుట్టుకొను గుడ్డ పట్టీ, కాలిపట్టీ. [Hind.]

puttoo, n. (Anglo-Ind.). కాశ్మీరపు మేక ముతక ఉన్నితో తయారగు వస్త్రము.

putty, n., & v.t. **1.** అప్పము, (Also *Jewellers'* ~, గాజును, లోహమును మెరుగు పెట్టుటకు వాడు ఒకవిధమైన సున్నపుపొడి); (also *plasterers'* ~, ఇసుకకలపని సున్నపు ముద్ద); (also *glaziers'* ~, అప్పము, మక్కు); ~ *medal*, స్వల్పసేవకు తగిన బహుమానము; (*you deserve a ~ medal*, నీవు ~medal బహుమతికి అర్హుడవు). **2.** v.t. అప్పముతో సమతలముచేయు, కలుపు, కూర్చు, నింపు.

puy, n. శంకు ఆకారపు అగ్నిపర్వతశిఖరము (esp. in Auvergne). [F]

puzzle^1, n. దిగ్భ్రమ, తబ్బిబ్బు; చిక్కుప్రశ్న, ప్రహేళిక, పొడుపుకథ; బుద్ధిచాతుర్యమును, ఓర్పును పరీక్షించు క్లిష్టసమస్య, ఆటవస్తువు, as *Chinese* ~; ~*-head(ed), -pate(d)*, అస్తవ్యస్త భావములు కలవాడు; ‖ ~*-peg*, కుక్క తన ముక్కుతో నేలను తాకకుండుటకై దాని క్రింది దవడకు కట్టు కొయ్యముక్క.

puzzle^2, v.t. & i. కలవరపెట్టు, చికాకుపరచు, దిగ్భ్రమకలిగించు, తబ్బిబ్బుచేయు; కలవరపడు, తబ్బిబ్బగు; MONKEY-~ Chile Pine వృక్షము. **~DOM, ~MENT, puzzlER^1(2),** nn., **puzzlingLY^2** adv.

puzzolana. See POZZOLANA.

pyaem|ia, n. చీముపుట్టించు విషాక్త రక్త దోషము. **~IC** a.

pycno-, comb. form Gk *puknos*, సాంద్ర, దట్టమైన, as ~ *style* a. & n., దగ్గర దగ్గరగ అమర్చిన స్తంభములుగల (కట్టడము).

pyedog, pi(e)-, n. ఊరకుక్క, వీధికుక్క, ఒకరి పెంపకములోలేని సంకరజాతి కుక్క. [Anglo- Ind]

pygm|y, pi-, n. & a. **1.** పూర్వము Ethiopia లేదా India లో కొన్ని ప్రాంతములందు నివసించుచుండిరని చెప్పబడు మరుగుజ్జు జాతికి చెందినవాడు; *the P~ies*, ఆఫ్రికా భూమధ్యరేఖ సమీప ప్రదేశమున నివసించు వామనజాతి; మరుగుజ్జు, కుబ్జ; (fig. అపరిణత బుద్ధి); పొట్టి దేవకన్యక, గంధర్వులు. **2.** adj. మరుగుజ్జులకు సంబంధించిన, పొట్టి. **pygm(a)eAN** a.

‖ **pyjamas, *paj,** n. pl. పైజామా, ముసల్మానులలో స్త్రీలును, పురుషులును ధరించు వదులు లాగు; యూరోపియన్లు రాత్రులు తొడుగుకొను షరాయి; పరుండునపుడు ధరించు వదులైన ఇజారు. [Pers.]

pyknic, a. & n. (anthrop.). లావు మెడ, పెద్దపొట్ట, కురుచ కాళ్ళుగల (వ్యక్తి).

pylon, n. Egyptian దేవాలయ సింహద్వారము; ఎత్తైన ఆవరణ నిర్మాణము, విద్యుద్వాహక తంత్రుల కూతగా లేదా పొలిమేరగా లేదా అలంకరణార్థమైన నిర్మాణము, (స్మారకార్థము ప్రతిష్ఠించిన స్తంభము).

pylorus, n. (anat.). జీర్ణాశయమునుండి గ్రహణికి పోవు ద్వారము; ఈ భాగముండు జఠరకోశభాగము, అంత్రముఖము. **pylorIC** a.

pyo-, comb. form of Gk *puon*, చీము; ~ *genesis*, చీము ఏర్పడుట; ~*rrhoea*, చీము, రక్తము స్రవించెడి దంతవ్యాధి. **pyOID** a.

pyracanth, n. తెల్లనిపూలు, ఎర్రని కాయలు, ముండ్లుగల సదాహరిత గుల్మము.

pyramid, n. **1.** ప్రాచీన ఈజిప్టులో స్మారకార్థము కట్టిన పునాదివద్ద చౌకముగానుండి అగ్రమున కోణాకారముగా కలుసుకొనునట్టి పెద్ద రాతికట్టడము, సూచ్యగ్ర స్తూపము, పిరమిడ్. **2.** మూడు లేదా నాల్గు పార్శ్వముల ఇట్టి ఆకృతిగల నిర్మాణము. **3.** పిరమిడ్ ఆకారపు వస్తువు లేదా అట్టి ఆకారమున పేర్చిన వస్తుసముదాయము; పిరమిడ్ ఆకారమున కత్తిరించిన పండ్లచెట్టు. **4.** చరణములు వరుసగా పెరుగుచుగాని, తరుగుచుగాని పిరమిడ్ ఆకారమును ధరించు పద్యము. **5.** ‖ pl. (billiards). ఒక క్యూబంతి, 15 రంగుల బంతులతో ఆడు బిలియర్డ్స్ క్రీడా విశేషము. **pyramidAL** a., **pyramidalLY^2, ~WISE** advv.

pyramidist, n. ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణము, చరిత్రల పరిశోధకుడు.

pyre, n. చితి, కాష్ఠము, ఒలికి.

pyrethrum, n. సంయుక్త పుష్పజాతి.

pyretic, a. జ్వరసంబంధమైన, జ్వరకారక, జ్వరార్థకమైన విశేషణము.

pyrex|ia, n. (path.). జ్వరము. **~IAL, ~IC(AL),** aa.

pyrheliometer, n. సూర్యోష్ణతా మాపకము, సూర్యరశ్మి వేడిమిని కొలుచు సాధనము.

pyridine, n. (chem.). bone-oil నుండి తయారుచేయు తేలికగా ఆవిరగు ద్రవరూప క్షారము (ఉబ్బసమున కుపయోగపడునది).

pyrites, n. (Also *iron* ~) లోహగంధకిదములు రెండింటిలో నొకటి, (అగ్నిశిల, స్వర్ణమాక్షికము); *copper* ~, రాగి, లోహ గంధకిదములు రెండింటితో తయారగు ద్విగంధకితము. pyritiC, pyritiFEROUS, pyritOUS, aa., pyritIZE v.t.

pyro. See PYRO*gallic*.

pyr|o-, comb. form of Gk *pur*, అగ్ని, (~*o-electric*, తాపవిద్యుత్ సంబంధి; ~*o-electricity*, తాపవిద్యుత్; ~*ogallic acid* (abbr. *pyro*), ఫోటోగ్రఫీలో వాడు ఒక ఆమ్లము; ~*ogenetic*, (also ~*ogenic*) ఉత్తాపజనిక; ~*ogenous*; ఉత్తాపజ; ~*ography* = POKER^1-*work*, అంగార కళాకతో నగిషీచెక్కు విద్య; ~*ogravure*, అట్లు చెక్కి రూపొందించిన కళాఖండము; ~*olatry*, అగ్న్యారాధనము; ~*oligneous*, కలపపై అగ్నిగాని, ఉష్ణముగాని ప్రసారమైనపుడు పుట్టెడి; ~*oligneous acid*, పైరాలిగ్నియస్ ఆమ్లము; ~*omania*, నిప్పనిన భయము; ~*omaniac* n., ~*omaniacal* a., ~*ometer*, అత్యధికోష్ణతలను కొలుచు సాధనము, ఉత్తాపమాపి; ~*ometric(al)* aa., ~*ometrically* adv., ~*ometry* n.; ~*ophorus*, గాలి తగిలినచో మండెడి వస్తువు; ~*ophoric*, ~*ophorous*, aa.; ~*ophotograph*, (అద్దము) గ్లాసు లేదా పింగాణిపై కాల్చుటవలన తయారగునట్టిది; ~*ophotographic* a., ~*ophotography* n. ఇంకను విజ్ఞానశాస్త్ర పరిభాషలో (chem.) విధ్వంసాత్మక స్వేదనమువలన ఏర్పడిన నూతన ద్రవ్యమును చెప్పునప్పుడు, (min.) తాపనముచే ఏదేని గుణమునుగాని, మార్పునుగాని ప్రదర్శించు ఖనిజములగూర్చిగాని లేదా అగ్న్యరుణ వర్ణము పీతవర్ణములు ధరించినప్పుడుగానిచెప్పునప్పుడు ప్రయోగింపబడును.

pyrope, n. గాఢరక్త వర్ణముగల పద్మరాగము.

pyrosis, n. (med.). కడుపుమంట జబ్బు, ఆమ్లపిత్తము, పుల్లిత్రేనుపులతో వచ్చు కడుపు మంట.

pyrotechn|ic, a. & n. 1. అగ్నిక్రీడ, బాణాసంచా సంబంధమైన, as ~*ic display*, అగ్నిక్రీడా ప్రదర్శనము, మందులుకాల్పు ఆట; (fig., of wit etc.) ఉజ్జ్వలమైన, ఆశ్చర్యము, విభ్రాంతి గొలిపెడు. 2. n. pl. బాణాసంచా మందులు తయారుచేయు లేదా కాల్పులు ప్రదర్శించు కళ; (lit. & fig.) ఉజ్జ్వల ప్రదర్శనము. ~icAL a., ~icalLY^2 adv., ~IST, pyrotechnY^1, nn.

pyroxene, n. Silicates of calcium మరియు magnesium లతో కూడిన ఖనిజము, చెకుముకి రాయిలోని ప్రధాన ద్రవ్యము.

pyroxylin, n. ప్రేలెడు nitrates of cellulose, వార్నిషులు, కృత్రిమ చర్మము మొ. వాని తయారీలో వాడు ఒక రసాయన పదార్థము.

Pyrrhic^1, p-, n. & a. 1. ~ (*dance*), ప్రాచీన గ్రీకుల యుద్ధనృత్యము. 2. రెండు లఘువుల గణము; (adj.) అట్టి గణములతో కూడిన.

Pyrrhic^2, a. ~ *victory*, ఎక్కువ నష్టపడి పొందిన గెలుపు (క్రీ.పూ. 279 లో Pyrrhus రాజు రోమనులపై Asculum వద్ద సాధించిన విజయమువంటిది).

Pyrrhon|ism, n. Greece లోని Elis ప్రాంతపు Pyrroh (క్రీ.పూ. 300) బోధించిన సంశయవాదము, వస్తుయథార్థజ్ఞానము అనుపలబ్ధమని చెప్పు తత్వము; సంశయవాదము, తత్వశంక. PyrrhonIAN, PyrrhonIC, aa. & nn., ~IST n.

Pyrus, n. Pear, apple వృక్షాదులు, గులాబీ పొదలకు చెందిన జాతి; ~ *japonica*, ఎరుపు వన్నెగలది.

Pythagorean, a. & n. పైథాగరస్ అనుయాయి; Samos ద్వీపమునకు చెందిన (6th c. B.C.) పునర్జన్మ సిద్ధాంతమును నమ్మిన వేదాంతి; ~ *proposition*, Euclid I. 47.

Pythian, a. & n. Delphi లోని Apollo గ్రీకుదేవుని పూజారిణి దేవవాక్కు సంబంధమైన; *the* ~, Apollo దేవుడు,Delphi లోని ఆయన పూజారిణి. [L]

python^1, n. (Gk myth.). Delphi సమీపమున Apollo దేవునిచేత హతమైన పెద్ద పాము; కొండచిలువవంటి పెద్ద పాము. **Pythonic^1** a. [L]

python^2, n. మంత్రగాని . వశవర్తియైన భూతము, అట్టి భూతముపట్టిన వ్యక్తి. ~ESS^1 n., **pythonic^2** a. [LL]

pyx, n., & v.t. 1. (eccl.). క్రైస్తవులు పవిత్రమైన రొట్టెనుంచు పాత్ర. 2. || Royal Mint లో బంగారము, వెండి, మచ్చు నాణెములు భద్రముచేయు పెట్టె (*trial of the* ~ by jury of Goldsmiths' Company వారు ఏటేట జరుపు పరీక్షార్థమై భద్రపరుపబడిన నాణెములు); || (v.t.) Royal Mint లోని ఆ పెట్టెలో నాణెములుంచు; గీటురాయిపై గీసియు, తూకముతూచియు ఆ నాణెములను పరీక్షించు.

pyxidium, n. (bot.; pl. *-ia*). మూతగల బీజకోశము.

pyxis, n. చిన్నపెట్టె, భరిణె; = prec. [L]

Q

Q, (pl. *Q*s, Q's). ఆంగ్లవర్ణమాలలో 17 వ అక్షరము, (Skating) ప్రక్కకు తిరిగి అంచు మారుట (*reverse Q*, అంచుమారి ప్రక్కకు తిరుగుట); *mind* one's Ps & Qs, మర్యాద విషయమున జాగ్రత్తతోనుండు, చూడుడు P; *Q-boat*, *Q-ship*, = MYSTERY^1-*ship*, ప్రథమ ప్రపంచ మహాసంగ్రామములో శత్రువులను వంచించుటకై ప్రయాణికుల ఓడవలె అమర్చబడిన యుద్ధనౌక; *Q department*, Q.M.G , సైనికోద్యోగి శాఖ.

qua, conj. అని, (గా) కా, కావున, కనుక, (*objects to the Church not* ~ *Church, but* ~ *Establishment*, చర్చి ఆదర్శములు చర్చివనికాదు, కాని వ్యవస్థకు చెందినవని). [L]

quack^1, v.i., & n. (బాతు) క్వాక్ క్వాక్ అని అరచు; అవివేకముగా అరచుచు మాట్లాడు; ~-~ (nursery), బాతు.

quack^2, n., & v.i. & t. 1. బూటకపు వైద్యుడు, వైద్యశాస్త్రము తెలియని చికిత్సకుడు, చిటుకా వైద్యుడు, as ~ *doctor*, నాటువైద్యుడు; ~ *remedies*, నాటు వైద్యము; పండితమ్మన్యుడు. ~ERY(4) n., ~ISH^1 a. 2. vb. భిషగ్వరునివలె నటించు; ప్రగల్భములు పలుకు; ఉబ్బించు, మందులు మొ.వాని మితిమీరి పొగడుచు ప్రకటించు.

quacksalver, n. QUACK^2 పదమునకు పూర్వరూపము (now rare).

quad, n. See QUADRANGLE, QUADRAT, QUADRUPLET.

quadrable, a. (math.). సరిసమానమైన సమచతురస్రముతో నిరూపింపదగిన లేదా బీజగణిత పరిమితపదసంఖ్యతో నిరూపింపదగిన, క్షేత్రకలనీయ.

quadragenarian, a. & n. నలుబదియేండ్లు వయస్సుగల (వ్యక్తి).

Quadragesima, n. (Also ~ *Sunday*) క్రైస్తవులు ఆచరించెడి Lent అను 40 దినముల ఉపవాసవ్రతకాలములో మొదటిఆదివారము.

quadragesimal, a. 40 దినముల ఉపవాసవ్రత సంబంధమైన; Lent సంబంధమైన.

quadrangle, n. చతుర్భుజాకృతి, సమచతురస్రము లేదా దీర్ఘచతురస్రము; **quadrangulAR**[1] a., **quadrangularLY**[2] adv.; ||నాలుగుప్రక్కలనుండు ఇండ్లనడిమి ప్రదేశము.

quadrant, n. వృత్తపరిధిలో నాల్గవభాగము, వృత్తపాదము; వృత్తములో సమకోణిక వ్యాసార్ధములు రెండును వాని మధ్యనుండు చాపమును చేరి యేర్పడు సమతలాకృతి; గోళ చతుర్థాంశము; కోణపరిమాణములను కొలుచుటకు కొలతగుర్తులుగల పాదవృత్తాకార లోహఫలకము, పాదవృత్తాకార కోణమాపకము. **quadrantAL** a.

quadrat, n. (Also *quad*) ముద్రణములో మధ్యమధ్య స్థలము విడుచుటకై వాడు లోహపు దిమ్మె (*em* ~, ఎక్కువ ఎడము కూర్చు దిమ్మె *en* ~, తక్కువ ఎడము కూర్చు దిమ్మె), వర్గజాలిక.

quadrate[1], a. & n. **1.** సమచతురస్రము, దీర్ఘచతురస్రము, (anat. as ~ *bone*, పక్షి సరీసృపముల తలలోని ఎముక, హనుసంధిక; ~ *muscle*, నడుము, తొడ, ముంజేయి—స్నాయువు). **2.** n. దీర్ఘచతురస్రాకారపు దిమ్మె లేదా ఫలకము; చతురస్రాకారపు ఎముక లేదా స్నాయువు.

quadrate[2], v.t. & i. (rare). చతురస్రము చేయు; (math.) వృత్తము మొ.వాని సమచతురస్రముగచేయు; పొందికగా లేదా అనుగుణముగా నుండునట్లుచేయు; తగియుండు, పొందికగానుండు, అనుగుణమగు.

quadratic, a. & n. **1.** సమచతురస్రమైన (rare); (math.) అవ్యక్తపరిమాణ లేదా చలపరిమాణ సంబంధమైన ద్వితీయఘాతమునకు హెచ్చుని పదములు చేరియున్న; వర్గ, ద్విఘాత, (~ *equation*, వర్గసమీకరణము, ద్విఘాత సమీకరణము). **2.** n. వర్గ సమీకరణము; (pl.) బీజగణితములో ఈ సమీకరణములకు సంబంధించిన శాఖ.

quadrature, n. (Math.) ఒక వక్రరేఖాకృతి వైశాల్యమునకు సరిసమానమైన సమచతురస్రమును కనుగొనుట, క్షేత్రకలనము; (~ *of the circle*; వృత్తక్షేత్ర కలనము); (astron.) అంతరిక్షమునగాని, కాలమునగాని ఏదేని ఒకదానిలో సూర్యునినుండి చంద్రుడు 90° కోణములో ఉండుట, గ్రహములు ఒకదానికొకటి 90° కోణములోనుండు స్థితి.

quadrennial, a. నాలుగేండ్లకొకసారి వచ్చెడి, నాలుగేండ్ల కాలముండెడి, చతుర్వార్షికమైన.

quadri- (bef. a vowel *quadr-*; in a few wds *quadru-* bef. *p*) L comb. form = చతుః, నాలుగు (*quadriduum*, నాలుగు దినముల కాలము, *quadripartitus* ~partite చతుర్భాగి); **~fid,** a., నాలుగుగా చీలిన, నాలుగు చీలికలైన; **~-lateral,** a. & n., చతుర్భుజము, నాలుగు ప్రక్కలుగల (చిత్రము లేదా ప్రదేశము); *the* ~ *lateral*, ఉత్తర ఇటలీ మండలమును రక్షించు నాలుగు కోటలు; **~lingual** a., నాలుగు భాషలు వాడెడి, నాలుగు భాషలలో ఉన్న; **quadrillion** n., ||పదిలక్షలకు 4 వ ఘాతము (1 ప్రక్కన 24 సున్నలను చేర్చిన వచ్చు సంఖ్య); *వేయికి 5 వ ఘాతము (cf. BILLION); **~nomial** a., నాలుగు భాజ్యాంకములుగల; **~partite,** a., నలుగురిలో విభక్తమైన; **~reme,** n., నాలుగు తెడ్లుగల ప్రాచీనమైన పడవ; **~syllabic,** a., నాలుగు అక్షరముల, చతురక్షర; **~syllable,** n., నాలుగు అక్షరముల మాట, చతురక్షరి: **quadrivalent,** a. (chem.), నాలుగు పరమాణువులతో చేరగల; **quadrivium,** n. (hist.), మధ్యయుగపు విశ్వవిద్యాలయమందలి గణితము, జ్యామితి, ఖగోళశాస్త్రము, సంగీతము అను నాలుగంశముల బోధనము. (cf. TRIVIUM).

quadric, a. & n. (solid geom.). ద్విఘాతి, ద్విఘాత, ద్విఘాత పరిమాణ(తలము).

quadriga, n. (pl. *-ae*). ప్రక్కప్రక్కన వరుసగానుండు నాలుగు గుర్రముల ప్రాచీన రథము.

quadrille[1], n. 18 వ శతాబ్దిలో 40 పేక ముక్కలతో నలుగురాడుచుండిన నాగరకమైన పేకాట.

quadrille[2], n. నాలుగు జంటల వ్యక్తులుచేయు నృత్యము; ఈ నృత్యములో పాడెడి సంగీతము.

quadroon, n. తెల్లజాతి వ్యక్తికి నీగ్రో సంకర జాతి వ్యక్తికి పుట్టినవాడు, నాలుగవవంతు నీగ్రోరక్తము కలవాడు, ఇదే ప్రమాణములో సాంకర్యముగల ఇతర మనుష్యజాతి, ప్రాణిజాతి, సస్యజాతి.

quadrumanous, a. నాలుగు చేతులు ఎదురెదురుగా ప్రేళ్ళుండుటకు వీలుగల గణుపులుగల నాలుగు కాళ్ళతోకూడిన క్షీరదముల జీవివర్గమునకు చెందిన.

quadruped, n. & a. **1.** నాలుగు పాదములుగల (జంతువు); చతుష్పాదజంతువు. **quadrupedAL** a. **2.** adj. చతుష్పాది, నాలుగు కాళ్ళ.

quadruple, a., n, & v.t. & i. **1.** నాలుగింతలైన, నాలుగురెట్ల, నాలుగు భాగముల, నాలుగు వర్గముల. (~ *algebra*, నాలుగు బీజసంఖ్యలతో కూడినది; ~ *rhythm* or *time*; చతురశ్రతాళము; ~ *alliance*, నాలుగు వర్గాల కూటమి); నాల్మడి, చతుర్గుణము. **quadrupLY**[2] adv. **2.** n. నాలుగింతలు, నాలుగురెట్లు. **3.** vb. నాలుగుతో గుణించు, నాల్గింతలగు (t. & i.).

quadruplet, n. ఒక్కప్రసవమున కలిగిన నలుగురు శిశువులు (colloq. *quads*); పొందికతో ఒకటిగా పనిచేయు నాలుగు సాధనములు; నలుగురు కూర్చొను సైకిలు.

quadruplicate[1], a. & n. **1.** నాలుగింతలైన; నాలుగుమార్లు చెప్పిన లేదా వ్రాసిన; నాలుగు ప్రతులు వ్రాసిన, చేసిన. **2.** n. *In* ~, (సమానమైన) నాలుగు ఉదాహరణములు లేదా ప్రతులు; (pl.) అట్లు తయారుచేసిన నాలుగు ప్రతులు.

quardruplic|ate[2], v.t. నాలుగుతో గుణించు; సమానమైన నాలుగు ప్రతులను తయారుచేయు. ~ATION n.

quadruplicity, n. నాలుగురకముల స్వభావము, నాలుగు విధములుగా ఉన్న స్థితి.

quaere, v.t. imperat., & n. (abbr. *qu.*). **1.** విచారించుము, భోగట్టా చేయుము; (imperat.), ఇది ఒక ప్రశ్న తెలిసికొనగోరుచున్నాను, (*most interesting, no doubt*; *but* ~, *is it true ?*). **2.** n. ఒక ప్రశ్న. [L]

quaestor, n. ప్రాచీన రోమన్ ప్రభుత్వాధికారి, ప్రభుత్వ కోశాధ్యక్షుడు, వేతనములిచ్చు అధికారి; కోశాధ్యక్షుడు. **quaestorIAL** a., ~SHIP n.

quaff, v.i. & t. అధికముగా త్రాగు, గుటగుట త్రాగు, గుక్కపట్టి త్రాగు.

quag, n. బురదనేల, చిత్తడినేల. **~gY**[1] a.

quagga, n. చారలగుర్రము, గాడిద ఈ రెంటి లక్షణములు కలిగి చారలగుర్రముకంటె తక్కువ చారలుగల ఒక దక్షిణ ఆఫ్రికా చతుష్పాత్తు. [S. -Afr.]

quagmire, n. బురదనేల, చిత్తడినేల, ఊబి (lit. & fig).

***quahog, -haug**, n. ఉత్తర అమెరికాలో అట్లాంటిక్ తీరప్రాంతమున కనిపించెడి భక్షయోగ్యమైన నత్త. [abbr. of Amer. -Ind. *poquauhock*]

|| **quaich, quaigh**, n. (Sc). కొయ్యతోచేసిన రెండు చెవుల పానపాత్ర. [Gael.]

Quai d'Orsay, n. ఫ్రెంచి విదేశీ కార్యాలయమునకు వాచకమయిన పదము.

quail¹, n. కౌజువంటి పిట్ట; *~-call*, ఆ పక్షులను ఆకర్షించు ఈల; *~-pipe*, ఆ పక్షులను ఆకర్షించు ఈలపీక. ~ERY(3) n.

quail², v.i. & t. భయముచే కంపించు, తత్తరించు, క్రుంగు, బిత్తరపోవు; v.t. (rare) బెదరించు, లొంగదీయు, నిరుత్సాహపరచు.

quaint, a. వింతైన, విచిత్రమైన, ప్రాతకాలపు వింతలకుచెందిన, చాతుర్యముగల, సుందరమైన; చమత్కారమైన, చోద్యమైన. ~LY² adv., ~NESS n.

quak|e, v.i., & n. 1. (భూమి) కంపించు, (భయముచే, చలిచే వ్యక్తి) వణకు, (త్రొక్కినపుడు బురద) చెదరు; *~ing-grass*, గాలికి తూగియాడు తృణజాతులు. 2. n. కంపనము; (colloq.) భూకంపము. ~ingLY² adv., ~Y² a.

quaker, n. 1. (*Q~*). 1648-50 లో George Fox స్థాపించిన Society of Friends కు చెందిన సభ్యుడు, క్రైస్తవమతములో ఒకానొక శాఖకు చెందినవాడు. 2. *ఓడలో లేదా కోటలోనుంచెడి బొమ్మఫిరంగి. 3. *~-bird, -moth*, సాదారంగుగల సముద్రపక్షి, చిమ్మటపురుగు. 4. *~*, or *~s', -meeting*, తమలో ఒక సభ్యునికి దైవమావేశించువంత వరకు మౌనములోనుండెడి Society of Friends సమావేశము, మౌనసమావేశము, చవియు సారములేని సంభాషణగోష్ఠి. ~-DOM, ~ESS¹, ~ISM(3,4), nn., ~-ISH¹, ~LY¹, aa.

qualification, n. 1. రూపాంతరీకరణము, ఆగంతుకములను గుర్తించుట, సందర్భములను, పరిస్థితులను పరిమితముచేయుట; సంపూర్ణత్వము లేదా పరిపూర్ణత్వమునుండి వైదొలగుట, (*statement with many ~s*, చాల పరిమితులతోకూడిన వాఙ్మూలము; *hedged with ~s*, పరిమితులతో నియతమైనది; *requires ~*, నియమాకాంక్షితము; *his delight had one ~*, అతని సంతోషమునకొక కారణమున్నది. 2. అర్హత, యోగ్యత, సామర్థ్యము, పాత్రత (*the ~ for citizenship may be a certain income*, ఆదాయము స్థాయినిబట్టి పౌరసత్వమునకు అర్హత కలుగును) అట్టి యోగ్యతను ప్రమాణీకరించు పత్రము. 3. గుణాపాదనము (*the ~ of his policy as opportunist is unfair*, అవకాశవాదిగా ఆతడనుసరించు విధానమందలి గుణము తగనిది) qualificatORY a.

qualify, v.t. & i. 1. గుణమును ఆరోపించు, వర్ణించు, (*~ documents as heretical*, మతవిరుద్ధమైన పత్రములుగా వర్ణించు; *~ person as a scoundrel*, ఒక వ్యక్తిని నీచుడుగా వర్ణించు; *~ proposal as iniquitous*, ప్రతిపాదనము అన్యాయమైనదిగా వర్ణించు; *adjectives ~ nouns*, విశేష్యములను వర్ణించునది విశేషణము). 2. యోగ్యతను కలుగజేయు, అర్హతను కలిగించు, చట్టప్రకారము హక్కు కలుగజేయు; *~ing examination*, అర్హతను కనుగొనుటకై జరిపెడి పరీక్ష; (intr.) (ఉద్యోగమునకు లేదా పదవికి) అర్హతను లేదా యోగ్యతను సంపాదించు, సమర్థతను పాత్రతను సాధించు; పరీక్షలో ఉత్తీర్ణుడగు, ప్రమాణస్వీకారముచేయు. 3. (అభిప్రాయమును, ప్రకటనమును) రూపాంతరీకరించు, పరిమితముచేయు. 4. మితముచేయు, తగ్గించు, ఉపశమింపజేయు, ఇష్టానిష్టములను మితముగాచేయు; (మద్యము మొ. వానిలో నీళ్ళుకలిపి) దాని శక్తిని, రుచిని తగ్గించు.

qualitative, a. గుణములకు సంబంధించిన, గుణములపై ఆధారపడిన, (opp. QUANTITATIVE; *~ analysis*, పరిమాణాత్మక విశ్లేషణము, గుణాత్మక విశ్లేషణము).

qualit|y, n. 1. గుణశ్రేష్ఠతాక్రమము, పారస్పరిక ప్రకృతి లేదా విధము లేదా శీలము, (opp. QUANTITY; *of good, high, poor*, etc., *~y*, మంచి, ఉన్నత, అధమ మొదలైన గుణము; *is made in three ~ies*, మూడు గుణములతో చేసినది; *~y matters more than quantity*, పరిమాణముకన్న గుణమే ప్రధానము); సాధారణ శ్రేష్ఠత్వము (*has ~y*, శ్రేష్ఠమైనది). 2. ప్రభావము, కౌశలము, కృతకృత్యత, లక్షణము, ధర్మము, మానసిక లేదా నైతికగుణము, (*give a taste of* one's *~y*, ఒకని నిర్వహణశక్తిని చూపుట; *has many good ~ies*, బహుగుణయుతుడు, గుణి; *the* DEFECTs *of his ~ies*, అతని గుణములు లేదా స్వభావములోని లోపములు; *the ~ies of a ruler*, పరిపాలకుని గుణములు; *the ~y of inspiring confidence* or *of courage*, నమ్మకము లేదా ధైర్యమును ఉత్తేజపరచు గుణము; *the ~y of mercy*, దయాగుణము). 3. (arch. or vulg.). ఉన్నతపదవి లేదా సంఘములో ఉన్నతస్థితి (*people of, the, ~y*, కులీనులు, ఉన్నత (ఉచ్చ) తరగతికి చెందినవారు). 4. (log.). ఔను లేదా కాదను ప్రతిజ్ఞ. 5. (ధ్వని, గాత్రము మొ. వాని విషయమున) స్థాయి, పెద్దగొంతుకంటె విశిష్టమైన గుణము, ధ్వనిగుణత.

qualm, n. క్షణికమైన అస్వస్థత, వమన వికారము, డోకు, వేవిళ్ళు, సొమ్మసిలుట; అనుతాపము, కలవరము, పరితాపము, గ్లాని. ~-ISH¹ a.

quandary, n. విషమపరిస్థితి, చిక్కు; క్లిష్టస్థితి, సందిగ్ధావస్థ, ఇక్కట్టు, (*am in a ~*, నేను సందిగ్ధావస్థలో పడినాను, కింకర్తవ్యతామూఢుడనైనాను).

quand meme, adv. ఫలితమును లక్ష్యపెట్టక, అట్లయినప్పటికిని, ఎట్లైనను. [F]

|| **quant**, n., & v.t. & i. తూర్పుతీరపు పడవవాండ్లుపయోగించు పంగలకొయ్య, బురదలో దిగబడకుండుటకై దీనినుపయోగింతురు; (vb) (పడవ)నడపు, పంగలకొయ్యతో పడవనడపు.

quantic, n. (math.). రెండు లేదా ఎక్కువ చలరాశులలో అకరణీయ పూర్ణాంక సమఘాతీయ ప్రమేయము.

quanti|fy, v.t. (Log.) *all* అన్ని, *some* కొన్ని మొ. విశేషములుచేర్చి (పదము, ప్రతిపాదనయొక్క) వ్యాప్తిని, వినియోగమును నిర్దేశించు; పరిమాణము మొత్తము నిశ్చయించు, పరిమాణముగ నిరూపించు. ~fiABLE a., ~FICATION n.

quantitative, a. పరిమాణగణకమైన, పరిమాణమాపనీయ, పరిమాణ సంబంధమైన (opp. QUALITATIVE; *~ analysis*, పరిమాణాత్మక విశ్లేషణము, రాశిపృథక్కరణము); స్వరసంఖ్యా మూలకమైన, మాత్రాత్మకమైన, మాత్రాసంబంధమైన (*~ scansion*,

గణవిభజనము). ~LY² adv.

quantitive, a. = prec. (rare).

quantit|y, n. **1.** పరిమాణము, పరిమాణము వ్యాప్తి, బరువు మొత్తము లేదా సంఖ్య మొ. విగా నిర్ణయించుటకు, కొలుచుటకు, లెక్కపెట్టుటకు వీలగు వస్తుగుణము; (*mathematics is the science of pure ~y*, గణితశాస్త్రము కేవలము పరిమాణమునకు సంబంధించినది; *stated in terms ~y*, పరిమాణవిషయముగా చెప్పినది). **2.** మొత్తము, రాశి, (*the ~y of the current depends on the size of the plates*, విద్యుచ్ఛక్తి యొక్క మొత్తము రేకుల ఆకారమితి (సైజు)పై ఆధారపడి యుండును). **3.** వస్తువుయొక్క నిర్ణీత లేదా చెప్పుకోదగిన భాగము లేదా సంఖ్య లేదా రాశి, ప్రస్తుతమున్న వస్తువు మొత్తము, (*a small ~y of blood*, కొంచెము నెత్తురు; *a ~y of baskets*, బుట్టలరాశి; *buys in large ~ies*, పెద్దమొత్తములలో కొనును; *the ~y of heat in an animal body*, జంతుశరీరమునగల ఉష్ణ పరిమాణము); (pl.) పెద్ద మొత్తముల సంఖ్యలు, సమృద్ధి, (*is found in ~ies on the shore*, తీరమున పెద్ద రాశులుగానుండును). **4.** (అచ్చుల) స్వరధ్వనుల దీర్ఘత్వము లేదా హ్రస్వత్వము (see LONG¹; *~y-mark*, అచ్చుపై దాని దైర్ఘ్యమును తెలుపుటకైయుంచు గుర్తు; FALSE *~y*, దొంగపరిమాణము, కూటపరిమాణము). **5.** (log.). ఉద్దేశవ్యాప్తి. **6.** (math.). పరిమాణము, ఆకారము లేదా సంకేతము సూచించు వస్తువు, (*incommensurable ~ies have no aliquot parts*, అనమేయరాశులకు అశేష భాజకఖండము లుండవు; *unknown ~y*, అవ్యక్తరాశి, transf., వ్యక్తి లేదా వస్తువుయొక్క ఊహింపరాని చర్య; *negligible ~y*, transf., ఉపేక్షింపదగిన వ్యక్తి మొ. వి). **7.** ||BILL⁴ *of ~ies*, భవననిర్మాణమునకు సంబంధించిన పని, ధరలు, కొలతలు మొ. వాని వివరముల పట్టిక; || *~y surveyor*, పైన పేర్కొన్న వివరములు తయారుచేయు సర్వేక్షకుడు.

quantivalence, n. (chem.). ఒక మూలపదార్థపు అణువు ఇతర అణువులను లోగొనగల క్రమానుగత సంయోగశక్తి, సంయోగ క్షమత; సంయోజకత.

quantum, n. (pl. *-a*, rare). మొత్తము; భాగము, పాలు; కావలసిన, కోరిన లేదా అంగీకరించిన మొత్తము పరిమాణము; ~ *libet* or *placet* abbr. *q.l.*, *q.p.*, (in prescriptions) కోరినంత; *~ sufficit*, abbr. *quant. suff.*, or *q.s.*, (in prescriptions) చాలినంత; (gen.) చాలినంత పరిమాణము, చాలినంతమట్టుకు; ~ *theory* (phys.), క్వాంటమ్ సిద్ధాంతము, ఊర్జాణు సిద్ధాంతము.

quaquaversal, a (geol.). కేంద్రాపగామియైన, సర్వతోముఖమైన.

quarantine, n., & v.t. **1.** సాంక్రామికవ్యాధి నివారణకై ఓడను దానియందలి ప్రయాణికులను రేవునకు రాకుండ 40 దినములు విడిగా వెలిగా ఉంచుట; ఇట్టి ప్రతిబంధముగల కాలావధి. **2.** v.t. ఇట్టి ప్రతిబంధముతో వెలిగా ఉంచు, (క్వారంటైన్ ఆసుపత్రి) అంటురోగముల ఆసుపత్రిలో ఉంచు.

quare impedit, n. చర్చిలో నివసించుటకు అందలి ఆస్తి మొదలైనవాని అనుభవమును అందలి ఉద్యోగులు పొందు విషయమున ఆక్షేపణ వచ్చినపుడు అట్లాక్షేపించువానిపై జారీ చేయబడు ఆజ్ఞాపత్రము. [L]

||**quarenden, -der**, n. Devonshire & Somerset ప్రదేశముల ఆపిల్‌పండు రకము.

quarrel¹, n. (hist.). దీర్ఘచతురస్రాకారపు రాతికొనను బిగించి crossbow లేదా arbalest ల ద్వారా ప్రయోగించు అమ్ము.

quarrel², n. **1.** ఆక్షేపణ, తప్పుపట్టుట (*I have no ~ against* or *with him*, ఆతనితో నాకేమియు పేచీలేదు; *find ~ in a straw*, గోరంతలు కొండంతలుచేయు; *pick a ~*, కయ్యమునకు కాలుద్రవ్వు; *espouse* one's ~, *fight* one's *~s for him*, ఒకనిని (తగవులందు సహాయపడి) కష్టములనుండి గట్టెక్కించు; *in a good ~*, ధర్మసమ్మతమైన కలహములో. **2.** ఇరువురిమధ్య తీవ్రవివాదము, స్నేహభంగము, కయ్యము, విరోధము. ~SOME a., ~someLY² adv., ~someNESS n.

quarrel³, v.i. ఆక్షేపించు, తప్పుతెన్ను (*I never ~ with Providence*, నేనెప్పుడు దైవమును ఆక్షేపించను; *~ with one's bread & butter*, జీవనాధారపు వృత్తిని విడిచిపెట్టు); (ఏదేని విషయమై ఒకరితో) తీవ్రముగా విరోధించు; విడిపోవు, జగడముపెట్టుకొను; స్నేహసంబంధమును తెగతెంపులుచేయు.

quarry¹, n. వేటపక్షి, వేటకుక్క, వేటకాడు, వెన్నంటిపోవు జంతువు; వేటకు ఎరఅయిన ప్రాణి, ఎర.

quarry², n., & v.t. & i. **1.** భవన నిర్మాణాదులకై గనినుండి రాళ్ళు త్రవ్వితీయుట; గని, (fig.) సమాచారము రాబట్టు స్థలము; నేలలో తాపటముచేయు చతురస్రాకారపు రాయి; *~man*, రాళ్ళగనిలో పనిచేయువాడు, వడ్డెవాడు. **2.** vb. గనినుండి రాళ్ళు తీయు; గ్రంథములనుండి శ్రమించి విషయములు సేకరించు; కష్టపడి వెదకి దస్తావేజులు వెలికితీయు (*~ing in the Harleian MSS.*, Robert Harley (d. 1724) వ్రాతపతుల గ్రంథాలయమునుండి కష్టపడి బయటికి తీయు).

quarry³, n. జాలకిటికీలకు వాడు వజ్రాకృతి కాచఫలకము.

quart¹, n. ఒక కొలతపాత్ర, గాలనులో నాలుగవ భాగము లేదా రెండు పింట్లు (*put ~ into pint pot*, సోలలో కుంచమును దించునట్లు); ఈ మోతాదు ద్రవముపట్టు పాత్ర లేదా సీసా (~ *bottle* of wine or spirit, ¼ గాలను); *~-pot*, క్వార్ట్ కొలతపాత్ర.

quart², n., & v.i. & t. **1.** కర్ర కత్తిసాములో ఒక స్థితి లేదా ఒక పట్టు, CARTE, (~ & *tierce*, ఖడ్గవిద్యాభ్యాసము); piquet మొ. పేకాటలలో నాలుగు పేకముక్కల వరుస (~ *major*, ఆసు, రాజు, రాణి, జాకి). **2.** vb. ఆటలో వరుసగా ఆ పేకముక్కలను ఉపయోగించు; దానిలో పెద్దముక్కను తిరిగి రాబట్టుకొను.

quartan, a. & n. నాలుగు దినముల కొకసారి యైన; నాలుగు దినముల కొకసారివచ్చెడు వరుసజ్వరము.

quartation, n. బంగారమును శుద్ధిచేయుటకై ముందుగా ఒకవంతు బంగారములో మూడు వంతులు వెండిని కలుపుట.

quarte. Var. of QUART². ఈ పదమునకు రూపాంతరము.

quarter¹, n. **1.** నాల్గవవంతు, పావు, పాదము (*devide the apples into ~s*, ఆపిల్‌పండును నాల్గు సమభాగములుగా విభజించు; *~ of a century*, 25 ఏండ్ల కాలము; etc. *second ~ of the century*, 26 నుండి 50 ఏండ్లవరకు, లేదా శతాబ్దపు రెండవపాదము; *~ of an hour*, పావుగంట; *bad ~ of an hour*, కొద్ది సేపు మనస్తాపము కలిగించు అనుభవము;

దేశ, కాల, పరిమాణ, మూల్యేత్యాద్యులలో నాల్గవవంతు సూచించుటకు వాడునది. 2. (U.S., Can.). 25 సెంట్లు లేదా ¼ డాలరు. 3. జంతు లేదా పక్షి శవములో ¼ వంతు— ఆ భాగములో ఒక కాలుగాని చేయిగాని చేరి యుండవలెను (*fore, hind* ~, జంతు శరీర మందలి ముందు లేదా వెనుకభాగములో నాల్గవవంతు); (pl.) చంపిన తరువాత దేశ ద్రోహి శరీరమును నాల్గు సమభాగములుగా విభజించినవానిలోని భాగములు; (usu. in pl., often *hind-*~*s*) మనుషుల లేదా మృగ ముల పిరుదులు కటిభాగము. 4. ఓడ వెనుక భాగములో సగము (*on the* ~, వెనుక భాగమునకు లంగరుదూలమునకు మధ్యనుండు స్థలము). 5. (her.). డాలులో నాల్గవభాగము, నాల్గుభాగములుగా ఏర్పరుపబడిన డాలులో ఒక భాగము (*dexter & sinister chief*, డాలుయొక్క మూడవవంతు పై భాగములో కుడి యెడమలు; *dexter & sinister base*, డాలుయొక్క దిగువభాగమున కుడి యెడ మలు): charge occupying ~ placed in chief. 6. ‖ ధాన్యపు కొలమానము 8 bushels (abbr. *qr*) ¼ cwt, 28 పౌనులు. 7. పాతిక నిలువు (*& a* ~ *five*, 5¼ నిలువులు; *a* ~ *less five*, 4¾ నిలువులు). 8. ఏడాదిలో ¼వ వంతు, ఆ గడవు చివర పైకము చెల్లించవలసిన దినము; వర్ష పాదమునకు చెల్లించవలసిన మొత్తము; స్కూలుటర్మ్. 9. చాంద్రమానమున నాల్గవభాగము; చాంద్రమానమున ఏడవనాడు ఇరువది యొకటవనాడు (శుద్ధసప్తమి, బహుళసప్తమి) చంద్రుని స్థానము. 10. పావుగంట (*at a* ~ *to six*, 5¾ గంటలకు; *at a* ~ *to, past, six*, ఆరుంబావు గంటలకు; *it is not the* ~ *yet*, ఇంకను పావుగంట కాలేదు; *strikes the hours, half-hours, &* ~*s*, గంటలు, అరగంటలు, పావుగంటలు కొట్టు; *it has gone the* ~, పావుగంట కొట్టినది). 11. ‖ (Channel I.). పన్నులు మొ.వి విధించుటకు గాను ఆస్తిని లేదా ఆదాయమును 25 పౌను లుగా గణించు భాగము. 12. దిక్కు, దిశ (*wind blows from all four* ~*s at once*, నాలుగువైపులనుంచి ఒకేసారి గాలి వీచును; *what* ~ *is the wind in?* lit., & fig. గాలి వాటము ఏవైపున్నది?; *flocked in from all* ~*s*, అన్నిదిశలనుండి కూడినారు; *no help to be looked for in that* ~, ఆ దిక్కు నుండి ఎటువంటి సహాయము అపేక్షింపరాదు; (*had the news from a good* ~, మంచి దిశ నుండి వార్త అందినది). 13. నగరములో ఒక ప్రత్యేకమైన వాడ (*the Jewish* ~, యూదులవాడ. *manufacturing* ~, పరిశ్రమలవాడ, *residential* ~, నివాసప్రాంతము). 14. pl. బస, ముఖ్యముగా సైనికస్థావరము, స్కంధావారము, (HEAD~*s*, ముఖ్యస్థావరము; *winter* ~*s*, శీతాకాలస్థావరము; *take up* one's ~*s*, బసచేయుట; BEAT[1] *up* ~*s of*, దర్శించుట, పోవుట; *beat to* ~*s*, naut., నావికులను నిర్ణీతస్థలమునకు రమ్మని ఆదేశించు; *at* CLOSE[1] ~*s*, దగ్గరగా, సమీప మున. సాన్నిధ్యమున). 15. శరణాగత రక్షణము, అభయప్రదానము (*give* ~, అభయమిచ్చు, ఆశ్రయమిచ్చు, *receive* ~, ఆశ్రయముపొందు; *ask for* or *cry* ~, అభయములేదు, ఆశ్రయముకోరు; *no* ~ *to be given*, ఆశ్రయమివ్వకుండు, లేకుండు). 16. ¼ మైలు పరుగుపందెము (*won the* ~, ¼ మైలు పరుగుపందెము గెలిచినాడు; *has done the* ~ *in 50″*, 50 సెకండ్లలో ¼ మైలు పరుగుపందెము పూర్తిచేసినాడు). 17. ~-*-bell*, పావుగంటలు కొట్టుట; ~ *binding* of book, వెనుకప్రక్క మాత్రము తోలువేసి మూలలకు వేయక బైండుచేయుట; ~*-bound* a.; ~*-butt*, billiards ఆటలో half-butt కంటె తక్కువైన cue; ‖ ~*-day*, మూడు నెలలకొకసారి ఈయవలసిన చెల్లింపుల దినము (Lady Day 25 Mar., Midsummer Day 24 June, Michaelmas 29 Sep., & Christmas 25 Dec.; in Scotland, Candlemas 2 Feb., Whitsunday 15 May, Lammas 1 Aug., Martinmas 11 Nov.); ~*-deck*, ఓడ deck మీది వెనుకభాగము, నౌకాధికారులు (cf. LOW[1]*er deck*); ~*-ill*, పశువులకు, గొర్రెలకు వచ్చు ఒక ప్రకుప్పు జబ్బు; ~ *left, right*, (mil.), ఎడమ, కుడికి సమకోణములో ¼ వంతు; ~*-light*, తలుపులు మూసియున్న (వాహనము) పెట్టె తలుపు లోని కిటికీకాక మరొక కిటికీ; ~*-line* (naut.); ~*master*, (naut.) ఓడమీది పనులు చూచు ఉద్యోగి (కర్ణధారి), (mil., abbr. Q.M.) ఒక సైనికదళమునకు బస మొ. నవి ఏర్పాటుచేయు ఉద్యోగి (*Q*~*master-General*, abbr. Q.M.G.; ~*-miler*, ¼ మైలు పరుగెత్తువాడు; ~*-plate*, $3\frac{1}{4}'' \times 4\frac{1}{4}$ కొలత గల ఫొటోప్లేటు, ఆ ప్లేటుపైన తీసిన ఫొటో; ‖ ~ *sessions*, ఒక తరగతి న్యాయస్థానము; ~ *staff*, పూర్వము రైతుల చేతులందుండెడి 6′–8′ పొడవుగల దుడ్డుకర్ర; ~*-tone*, (mus.) స్వరస్థాయి విశేషము, semitone లో సగము; ~*-wind*, ఓడమీద ~ పై వీచు గాలి (నౌకాయాత్రకు అనుకూలమైన గాలి).

quarter², v.t. 1. నాలుగు సమభాగములు చేయు, (దేశద్రోహి శరీరమును) నాలుగు తుండెములుచేయు. 2. (her.). వంశలాంఛనములను డాలు నాలుగు మూలలయందుంచు; వేరొకని కవచాదులను తన వంశలాంఛనము లందు చేర్చు; ఒకదాని విడిచి మరొకదానిలో చేర్చు; (డాలును) నిలువు అడ్డగీతలతోగాని నాలుగు సమభాగములుగాగాని విభజించు. 3. (సైనికులను) శిబిరములలో లేదా నిర్ణీత స్థలములలో నివసింపజేయు. 4. (కుక్కలు) వేటాడు ప్రదేశమన్నిదిక్కులను కలియదిరుగు.

quarterage, n. మూడు మాసముల వెచ్చమున కిచ్చెడు పైకము, కూలిజీతము, విశ్రాంతివేతనము మొ. వి.

quartering, n. కృదర్థములలో; ముఖ్యముగా (her., pl.) శ్రీమంతుల వారసురాండ్రైన పుత్రికలతో వివాహ సంబంధమును సూచించుటకు డాలుపై ప్రదర్శించు చిహ్నములు; కలపను కోయగా ఏర్పడిన నాలుగు చతురస్ర భాగములు.

quarterly, a., n., & adv. 1. త్రైమాసికమైన. 2. n. త్రైమాసిక పత్రిక లేదా సంచిక. 3. adv. మూడుమాసములకొకసారి; (her.) డాలుమీది నాలుగుమూలల; (~*-quartered*, ఒకటిగాని అంతకన్న ఎక్కువగాని మూలలు నాలుగు భాగములుగా విభజింపబడిన).

‖ **quartern**, n. (Also ~*-loaf*) నాలుగు పౌండ్ల తూకముగల రొట్టె.

quartet(te), n. నాలుగు కంఠములకు లేదా సంగీత వాద్యములకు తగినట్లు రచించిన గీతము, ఆ గీతమాలపించెడు నలుగురు గాయకులు లేదా వాద్యగాండ్రు; (*piano* ~, పియానో తోడి మూడుతంత్రుల వాద్యములు); చతుష్టయము.

quartile, a. & n. (astrol.). 1. చతుర్గ్రహ మాలికాయోగమైన ఒకదానికొకటి కేంద్రములలో (90° డిగ్రీలలో) ఉన్న (రెండు గ్రహములు). 2. n. అట్టి గ్రహయోగము, చతుర్థ కేంద్రదృష్టి.

quarto, n. (also written 4 to, 4°; pl. ~*s*). కాగితమును నిలువుగా ఒకసారి అడ్డ

ముగా ఒకసారి మడవగా ఏర్పడు ఆకారము; అట్టి కాగితములతో కుట్టిన పుస్తకము; ~ *paper*, పావుటావు, ¼ కాగితము.

|| **quartus.** See PRIMUS[1].

quartz, n. ఒకవిధమైన ఖనిజము, ఇసుక బంగారము కలిసిన షడ్భుజాకారపు ఖనిజ స్ఫటికము, శిలాస్ఫటికము.

quash, v.t. శాసన సమ్మతముకాదని త్రోసివేయు, కొట్టివేయు, రద్దుచేయు, తిరస్కరించు, అంతమొందించు; కర్బూజాపండు.

Quashee, n. నీగ్రో (మారుపేరు).

quasi, conj. & pref. 1. (abbr. *qu.*) వ్యుత్పత్తిని వివరించు పట్ల) అనగా, అదే అన్నట్లుగా. **2.** (Hyphened esp. to noun or adj.) పైకి కనబడునట్లు(గా), వాస్తవము కానిది(గా), ఆచరణ యోగ్యమైనది(గా), అర్ధ, దాదాపుగ; (*engaged in a ~-war*, దాదాపుగ యుద్ధమునకు సన్నద్ధమై).

quassia, n. దక్షిణ అమెరికాలోని ఒక చెట్టు (దీని బెరడు లేదా వేరుతోచేయు) చేదుమందు కషాయము.

quatercentenary, n. చతుశ్శతవార్షికము, నన్నూరేండ్లకు జరుపు స్మరణదినము.

quaternary, a. & n. 1. నాలుగు భాగములు గల నాలుగు రాసాయనిక మూలధాతువుల మిశ్రమమైన, చతుష్క; నాలుగు సంఖ్యకు సంబంధించిన; (geol.) మూడవ భౌగోళిక యుగము తరువాతిదగు అత్యంత ఆధునిక యుగమునకు సంబంధించిన. **2.** n. నాల్గు వస్తువుల సముదాయము, చతుష్కము, నాలుగు సంఖ్య; *the Pythagorean ~*, 1+2+3+4=10 పైథాగరస్ సిద్ధాంతము ప్రకారము ఈ సంఖ్యలలో మార్మిక వైశిష్ట్యమున్నది.

quaternion, n. నాల్గింటి సమాహారము, చతుష్టయము; రెండుగా మడచిన నాలుగు కాగితముల బొత్తి; పైథాగరస్ సిద్ధాంతప్రకారము 4 లేదా 10 యొక్క మార్మికసంఖ్య; (math.) రెండు సదిశ పరిమాణముల భాగలబ్ధము, ఒక సదిశ పరిమాణమును రెండవ దానిగా మార్చు గణకావయవము; (pl.) ఇట్టి గణకావయవములను వాడుకచేయు ఒక రకపు సదిశ కలనగణితము.

quaternity, n. చతుస్సమూహము, నాలుగగు; చతుష్టయము, నలుగురి సమూహము, క్రైస్తవ సిద్ధాంతమునగల త్రిమూర్తిత్వమునకు భిన్నమైన చతుర్మూర్తిత్వము. [LL]

quatorzain, n. పదునాలుగు చరణముల పద్యము; క్రమవిరహితమైన సానెట్. [F]

quatrain, n. పర్యాయ పాదములందు అంత్యానుప్రాసగల నాలుగు పాదముల పద్యము. [F]

quatre, n. = CATER[1].

quatrefoil, n. వాస్తువాలంకార నిర్మాణముల ప్రవేశములందమర్చిన సమానమైన చతుర్దళ పుష్పము లేదా పత్రమును పోలిన నాలుగు మొనల ఆకృతి.

quattrocentist, n. & a. 15వ శతాబ్దపు (కళాకారుడు మొ. వారు).

quattrocento, n. ఇటలీ కళలో ఒక దశగా పరిగణింపబడు 15వ శతాబ్దము.

quaver[1], v.i. & t. (కంఠస్వరము లేదా సంగీతధ్వని) వణకు, కంపించు; స్వరకంపనముచేయు; కంపిత స్వరముతో గీతమాలాపించు; గద్గదస్వరముతో చెప్పు, డగ్గుత్తికపడు. ~ingLY[2] adv.

quaver[2], n. గానములో స్వరకంపనము, గద్గదస్వరము, వణుకుపలుకు, మాటలలో వణకుట; ~Y[1] a.; || (mus.) మధ్యమతాళములో సగమునకు సమానమైన స్వరము.

quay, n. సరుకులు ఎక్కించుటకు, దించుటకు వీలుగా రాళ్ళతోగాని, ఇనుముతోగాని నీటిలోనికి చొచ్చుకొని యుండునట్లు తీరమున కట్టిన కట్టడము, ఘట్టము. ~AGE(1,4) n.

quean, n. (arch.). చెడ్డముండ, సిగ్గుమాలినది, గయ్యాళి, పుంశ్చలి.

queasy, a. కడుపును కలచివేసెడి (ఆహారము), అజీర్ణవికారము కలిగించునట్టి, అసహ్యమైన; సులభముగా వికారమునకు లోనగునట్టి (వ్యక్తి, కడుపు, అంతఃకరణము), జీర్ణశక్తి లోపించిన, అమితముగా సంశయించెడి లేదా సున్నితమైన, దేనిని సులభముగా మెచ్చని, దేనికి సమ్మతించని. ~INESS n.

quebracho, n. గట్టి కలప, మందుల కుపయోగించెడి బెరడుగల అమెరికాదేశపు వృక్ష జాతులు; ఆ చెట్టు బెరడు. [Sp.]

queen[1], n. 1. రాణి, రాజపత్ని (also ~ *consort*, పట్టమహిషి; ~ *dowager*, చనిపోయిన రాజుభార్య; ~*mother*, రాజమాత, as *Q~ Elizabeth*, పూర్వనామముగా చేర్చబడు బిరుదము). **2.** ప్రభ్విణి, స్వయముగా రాజ్యపాలనముచేయు రాజ్ఞి (~ *mother*, సంతానముగల అట్టి రాజ్ఞి; as *Q~ Victoria*, పూర్వనామముగా చేర్చబడు బిరుదము; *Q~ Anne is dead*, ప్రాతవార్తయని హేళనగా త్రిప్పికొట్టుట, ఎదురాడుట; *Q~ Anne's* BOUNTY, పేద మతసంస్థల సహాయనిధులను ఆ రాణి పేరుతో వృద్ధిచేయు ధర్మము; *Q~-Anne*, ఆమెకాలపు వాస్తునిర్మాణాలంకార కళారీతిలో; *Q~ of Scots*, Mary Stuart). **3.** ఆరాధింపబడు స్త్రీ; ఉదాహరణకు, మేరికన్య (*Q~ of grace* etc.); గ్రీకు దేవత; (*Q~ of heaven*, Juno అను స్వర్గ దేవత; *Q~ of love*, Venus అను ప్రణయ దేవత; *Q~ of might*, Diana అను రాత్రి దేవత); హృదయేశ్వరి; రాచఠీవిగల స్త్రీ; మతల్లిక, ఒక్కొక్కప్పుడు కృత్రిమరాణి; (*Q~ of the* MAY[3] etc., 'మే' మాసోత్సవ క్రీడలకై ఎన్నుకొనబడు కన్య). **4.** శ్రేష్ఠమైనది, మతల్లిక (*the ~ of watering-places, roses, nurses*, ప్రపామతల్లిక, రోజారాణి, ధాత్రీమతల్లిక). **5.** ఒక రంగమున ఆధిపత్యము వహించు ప్రముఖవ్యక్తి లేదా ప్రదేశము (~ *of hearts*, అంతమైన స్త్రీ; ~ *of the Adriatic*, వెనిసునగరము; ~ *of the seas*, గ్రేట్ బ్రిటన్; ~ *of the meadows*, గులాబిజాతి పూలమొక్క). **6.** (Also ~*bee*, తేనెటీగలరాణి; ~ *wasp*, కందిరీగరాణి; ~*ant*, చీమరాణి, ఈ కీటకములలో పరిపూర్ణ స్త్రీత్వముకలవి). **7.** చదరంగములో రాణిపావు (~*'s bishop, knight, pawn*, ఆట ఆరంభమున రాణిపావు దగ్గరగానుండునవి; ~'s GAMBIT, చదరంగపు ఆట ప్రారంభములో ముందుముందు లాభము పొందుటకు తన పావులను ఎరగా నిచ్చు ఒక ఎత్తుగడ). **8.** పేకాటలో ఒక పట్టులోని రాణి. **9.** ~*-cake*, హృదయాకారమున నుండు ఒకరకపు మెత్తని రొట్టె; ~*-posts*, ఇంటికప్పు కత్తెరవాసపు చట్రమున కాధారమైన రెండు నిలువుగుంజలు, నిట్టాళ్ళు; || *Q~'s* BENCH, ఉన్నత న్యాయస్థానము; *Q~'s* BOUNTY, ఒకేకాన్పులో ముగ్గురిని కన్న తల్లికిచ్చెడు రాణిగారి ధర్మము; || *Q~'s* COLOUR[1], ఒకానొక సైనిక దుస్తులపైనుండు బిరుదచిహ్నము; *Q~'s* COUNSEL[1], ప్రభుత్వపు వకీలు; *Q~'s* ENGLISH[1], ప్రమాణాంగ్ల భాష; *Q~'s* EVIDENCE, తోడి నేరముచేసిన వారికి వ్యతిరేకమైన సాక్ష్యము (అప్రూవర్ ఎవిడెన్స్); *Q~'s* HEAD[1], నాణెములపై

ఒకప్రక్కనుండు రాణిగారి ముఖపుబొమ్మ; *~'s pincushion*, ఒకజాతి గులాబిపువ్వు; ‖ ~'s SHILLING, సైనికదళములో చేర్పుకొనుట; *~-stitch*, ఎంబ్రాయిడరీలో ఒక చిత్రమైన కుట్టు; *~'s-ware*, మీగడ వన్నె దారుపాత్ర; ‖ *~'s weather*, నీరెండ. ~DOM, ~HOOD, ~SHIP, nn., ~-LESS, ~LIKE, aa.

queen², v.t. & i. (స్త్రీని) రాణిగాచేయు; *~ it*, రాణిగా నటించు; (chess) బంటును 8వ గడికి తీసికొనిపోయి రాణిగా లేదా ఇతర పావుగామార్చు; (intr.) అట్లు మారు.

‖ **queening**, n. ఒక రకపు ఆపిల్ పండు.

queenly, a. రాణికి తగిన, రాణికి యోగ్యమైన, రాణికివిగల, రాణివంటి. ~INESS n.

Queensberry, n. *~ Rules*, 8వ Marquis 1867లో ఏర్పరచిన ముష్టియుద్ధపు ప్రామాణిక నియమములు.

queer, a., n., & v.t. 1. వింతయైన, విలక్షణమైన, విపరీతమైన, వికారమైన; సందేహాస్పద శీలముగల, అనుమానింపదగిన; సమానలింగ కామియైన (also as n.); వివశమైన; మూర్ఛపోవుచున్న (*feel ~*, వికారముగానున్న); ‖ (sl.) త్రాగిన; *in Q~ street* (sl.), కష్టములో ఉన్న; అప్పులలో, బాధలలో లేదా అపఖ్యాతి పాలై యున్న. ~ISH¹ a., ~LY² adv., ~NESS n. 2. v.t. (sl.). చెరచు, పాడుచేయు, పనికిరాకుండచేయు, (‖ esp. *~ the pitch for* one, ఒకనికి రాబోవు సదవకాశమును పాడుచేయు; వికారము కలుగునట్లు చేయు).

quell, v.t. (poet. & rhet.). అణచు, బలాత్కారముగా నిగ్రహించు, హతమార్చు, అణగద్రొక్కు, జయించు, లొంగదీసికొను. ~ER¹ n.

quench, v.t. (నిప్పు, దీపము, కనుచూపు) చల్లార్చు, ఆర్పివేయు, నశింపజేయు; *~ smoking flax*, అభివృద్ధి అవకాశమును తగ్గించు (see *Is.* xlii. 3); (వేడిని, వేడి వస్తువును నీటితో) చల్లార్చు; (కోరిక, వేగము, గతి మొ. వాని) అణచు; (దాహమును) చల్లార్చు, తీర్చు, ఆర్చు; (sl.) (ప్రతిస్పర్థిని) నోరుమూయించు, మాట్లాడకుండునట్లుచేయు; (వేడి లోహమును) నీటిలో చల్లార్చు. ~-ABLE, ~LESS, aa.

quencher, n. ద్రవద్రవ్యములలో; ముఖ్యముగా (sl.) దాహముతీర్చు పానీయము (*a modest ~*, సాధారణ పానీయము).

quenelle, n. చేపలు లేదా మాంసము పచనము చేయగా తయారైన మెత్తని ముద్ద.

querist, n. ప్రశ్నమడుగువాడు, పృచ్ఛకుడు, ప్రశ్నించువాడు.

quern, n. తిరుగలి, విసురురాయి, ధాన్యము పిండిచేయు చేతిమర; మిరియాలు పొడిచేయు చేతిమర; *~-stone*, ఆ మరలోని రాయి.

querulous, a. గొణిగెడు లేదా సణిగెడు స్వభావముగల, నసపెట్టునట్టి, అసంతృప్తి పడెడి, చిరచిరలాడెడు. ~LY² adv., ~-NESS n.

query, n., & v.t. & i. 1. (abbr. *qu.*) చూడండి! ఇదుగో! (అని ప్రశ్న అడుగు, ముందు అనుమాట), (*Q~* or *qu*, *was the money ever paid?*, ఇదుగో! ఎప్పుడైన డబ్బు చెల్లించినావా?). 2. ప్రశ్న, అభ్యంతరము (*was prepared to suppress all queries*, అభ్యంతరము లన్నిటిని అణచివేయుటకు సిద్ధమైనాడు); ప్రశ్నార్థకము. 3. vb. అడుగు, ప్రశ్నించు; ప్రశ్నవేయు; ఉపన్యాసములో రచనలో సవాలుచేయు, యాదార్థ్యమును సవాలుచేయు.

quest¹, n. 1. ‖ ప్రభుత్వమువారి అధికారపూర్వక విచారణ, అట్టి విచారణ జరిపెడు పంచాయతి సభ్యులు. 2. విచారణ అన్వేషణ వలన తెలియనగు వస్తువు లేదా విషయము; మధ్యయుగ యోధుని ఉద్యమోద్దేశము; (*in ~ of*, అన్వేషణ ప్రయత్నములో).

quest², v.i. & t. (కుక్కలు) వేటలో వెదకు, అన్వేషించు, పనిపట్టుచుపోవు; వస్తువుకొరకై అన్వేషించుచుపోవు; (poet.) వెదకు, అన్వేషించు.

question¹, n. 1. ప్రశ్న, ప్రత్యుత్తరము రాబట్టుటకై కూర్చిన వాక్యము, ప్రశ్న వాక్యము; (*put a ~ to* one, అడుగు; *~ & answer*, ప్రశ్నోత్తరములు, ప్రశ్నోత్తర విధానము; LEADING² ~, ప్రశ్నార్థకమైన సంపాదకీయము లేదా వ్యాసము; RHETORICAL ~, సమాచారమునకై కాక ప్రభావముకొరకై వేసెడు అలంకారిక ప్రశ్న, ఉదా. లెక్కపెట్టెడివెవరు? ఎవ్వరు కూడ లెక్కపెట్టరనుటకు; *indirect ~*, పరోక్షమైన ప్రశ్న, ముక్కుసూటిగాలేని ప్రశ్న; *oblique ~*, వక్రప్రశ్న, ఆధేయ వాక్యముగాచేయు; *~-mark* or *-stop*, ప్రశ్నార్థకము). 2. ఆక్షేపణ, అభ్యంతరము; (*allowed it without ~*, నిరాక్షేపముగా ఆమోదించుట జరిగినది; *beyond all* or *beyond, out of, past, without, ~*, రూఢిగా, ప్రసక్తియేలేకుండ, ప్రశ్నించుటకు వీలులేకుండ, నిశ్శంకముగా; *call in ~*, అభ్యంతరము తెలుపు; *make no ~ of fact*, అంగీకరించుట; *there is no ~ but that*, అదితప్ప వేరేప్రశ్న లేదు. ~LESS adv. & a. 3. పరిష్కారమునుగోరు సమస్య (*a, difficult ~*, గడ్డుసమస్య; BEG *the ~*, వివాదాస్పదమైన విషయమును నిజమనుకొనుట; *success is merely a ~ of time*, ముందువెనుకలుగా విజయము తథ్యము). 4. చర్చావిషయము, వోటుచేయదగిన అంశము; *the* person *in ~*, అనుకొన్న వ్యక్తి; *come into ~*, చర్చనీయము ప్రయోగాత్మక ప్రాధాన్యము వహించు; *that is not the ~*, అసలువిషయము అదికాదు, అది సమస్య కాదు, అది అనవసరము; *the ~ is*, విషయమేమిటనగా, సమస్య ఏమిటనగా; *Q~!*, శాఖాచంక్రమణముచేయు వక్తను శ్రోతలు హెచ్చరించు సంబుద్ధి; *the* PREVIOUS ~, (parl.) ప్రధానాంశముపై వోటు తీసికొనవలయునా అను ప్రశ్న (అనగా ప్రధానాంశమును దాటివేయనీయకుండ వేయు ప్రశ్న); *out of the ~*, చర్చించి ప్రయోజనములేనిది; *put the ~*, ప్రతిపాదనమున కనుకూలముగాను, వ్యతిరేకముగాను ఉన్న వారి వోట్లు తీసికొను, సభను విభజించు; (OPEN~, నవ్యమైన అభిప్రాయభేదములు గల విషయము). 5. (arch.). తప్పు ఒప్పించుటకై చేయు చిత్రహింస (*was put to the ~*, ఒప్పించుటకై చిత్రహింస చేసినారు).

question², v.t. ప్రశ్నలడుగు, పృచ్ఛచేయు, ప్రశ్నించు, (వ్యక్తిని) పరీక్షించు; (వాస్తవిక విషయముల) పరిశీలనవలన సమాచారమన్వేషించు; వివదించు, శంకించు, ఆక్షేపించు, (*~ the honesty of*, నిజాయితీని ప్రశ్నించు; *~ the accuracy of*, యాథార్థ్యమును శంకించు; *~ the fitness of*, అర్హతను ఆక్షేపించు; *it cannot be ~ed but that* or *but*, తప్పక అగునని); ~-ABLE a., సత్యము సందేహాస్పదమైన, నిజాయితీ, గౌరవము, జ్ఞానము మొ. వానితో సరిగా పొంతనలేని. ~abLY² adv. ~-ingLY² adv.

questionnaire, **questionary** (rare), n.

ప్రశ్నావళి, ప్రశ్నల పరంపర. [F]

quetzal, n. మధ్య అమెరికాలోనుండు ఒక అందమైన పక్షి. [Sp., Aztec]

queue, n., & v.t. & i. 1. జుట్టు, శిఖ, పిలక; క్రమముగా వేచియుండు వరుస. 2. vb. కేశములను దువ్వి వాలుజడవేయు, వరుసక్రమములో నిలిచి వేచియుండు. [F]

quibble, n., & v.i. 1. శబ్దచమత్కారము, శ్లేష; సందిగ్ధత, తప్పించుకొనుట, కేవల శబ్దాడంబరముతోకూడిన వాదము, పదముల ద్వంద్వార్థమును సందిగ్ధార్థతను ఉపయోగించెడి కుతర్కము. 2. v.i. శ్లేషను ప్రయోగించు. **quibblER**[1] n., **quibblING**[2] a.

quick, a., n., & adv. 1. (arch.) జీవత్, సజీవ (*the ~ & the dead,* సజీవులు మరియు మృతిచెందినవారు; *go down ~ into hell,* సశరీరముగా నరకమునకు పోవు; *~ with child,* orig. *with ~ child,* చలించు గర్భస్థ పిండముగల). 2. శక్తిమంతమైన, ప్రాణవంతమైన, సిద్ధముగానున్న, చైతన్యవంతమైన, సున్నితమైన, చురుకుగా పనిచేయు, చూచు, గమనించు, ప్రభావితమగు, నేర్చుకొను, ఆలోచించు, కనుగొను (*a ~ child,* చురుకైన బిడ్డ; *~ temper,* ముక్కోపము, సులభ కోపము; *~*temperED[2] a.; *~ sight,* నిశితదృష్టి; *~*sightED[2] a.; *has a ~ eye, ear,* etc., చూపులోను వినుటలోను నిశిత గుణముగల; *~*-eyED[2], *~*-earED[2], aa.; *is ~ to take offence,* శీఘ్రముగా మనస్తాపముచెందు; *has ~ wits,* ఝుటితిస్ఫూర్తి కలవాడు; *~*wittED[2] a., ఝుటితిస్ఫూర్తిగల). 3. వేగముగా కదలు, శీఘ్ర, తొందరగా, అతిశీఘ్రకాలములో జరిగిన, విరామము లేకుండ జరిపిన (*~ succession,* వెంటవెంటనే, వరుసగా; *at a ~ trot,* శీఘ్రాశ్వగతితో; *a ~ way of doing it,* దానిని శీఘ్రముగా నిర్వర్తించు మార్గము; *his ~ growth,* వాని శీఘ్రాభివృద్ధి; *a ~ one,* చురుకైనవాడు; a *~* drink, చురుకుపుట్టించు పానీయము; *be ~,* త్వరపడుము; *did a ~ mile,* వేగవు మైలుపరుగు చేసినాడు; *was followed by ~ vengeance,* వెంటనే కసిదీర్చుకొనుట). *~*-LY[2] adv. 4. *~-change,* (నటుడు మొ. వారి) శీఘ్రమైన ఆహార్యాదులలో మార్పు; *~*LIME[1], కాల్చి విరియబోయని సున్నము; *~ march* (mil.), శీఘ్రచలనము, అందుకైన ఆజ్ఞ; *~sand,* దొంగ ఇసుక లేదా

భూమిపుండు; *~ set,* (adj., of hedge) పచ్చి వెలుగు, పచ్చికొమ్మల దడి, పచ్చి కంచె; *~silver,* (n.) పాదరసము, (fig.) చంచలత్వము, (v.t.) అద్దముచేయుటకై కాచమునకు కళాయిపూయు; *~ time* (mil.), వేగగమనము; *~step* (dancing), అడుగులు. 5. n. పైచర్మముక్రింది లేదా గోళ్ళక్రింది చిగురుచర్మము లేదా మాంసపుపొర, ఆరోగ్యకరమైన కండపెరుగునట్టి పుండునందలి సున్నితభాగము, భావోద్వేగస్థానము (*bites his nails to the ~; probed it to the ~; the insult stung him to the ~,* అవమానము అతనిలో గాఢముగా తీవ్రముగా నాటుకొన్నది; *is a Tory to the ~,* అతడు నూటికి నూరుపాళ్ళు టోరీ; = *~set* n. & n. 6. adv. (*~er, ~est,* always after vb). వేగముగా, త్వరగా, శీఘ్రముగా (*ran as ~ I could,* సాధ్యమైనంత వేగముగా పరుగెత్తినాను; *who will be there ~est?,* వేగముగా అక్కడికి ఎవరు చేరుకొంటారు?); (ellipt. for imperat. of *go, come, be, ~,* తొందరగా); త్వరపడు; *~*- (prefixed to partt. esp. in *-ing*) *~*ly, త్వరగా, (*~-fading, -forgotten,* etc., తొందరగా మాసిపోవు, తొందరగా మరచిపోయిన మొదలైన; *~-firing gun,* వడివడిగా, వెనువెంటనే ప్రేల్చు తుపాకి or *~*-firER[1] n., వెంటవెంట ప్రేల్చుటకు వీలైన యంత్ర సాధనముగల తుపాకి); *~-freeze,* ఆహార పదార్థములను సహజలక్షణములు కోల్పోకుండునట్లు త్వరగా శీతలీకరించు (also as n. & attrib.).

quicken, v.t. & i. జీవముపోయు, ఆధ్యాత్మిక శక్తినిచ్చు, బలమిచ్చు, ప్రాణమిచ్చు, చైతన్యమిచ్చు, ఉద్రేకపరచు, ప్రోత్సహించు, రగిలించు; *~*ING[2] a.; సజీవమగు, చైతన్యముపొందు (స్త్రీగర్భమందలి పిండము), సచేతనమగు; త్వరితమగు, వేగమగు.

quickie, n. (colloq.). Films Quota Act సంతృప్తికై తయారుచేసిన చౌకరకపు ఫిల్ము.

quickness, n. సూక్ష్మగ్రాహ్యత, కుశాగ్రబుద్ధికలిగియుండుట, చురుకుదనము; వేగము, వడి, త్వర, ఆకస్మికత (rare: ఒక సూచన లేదా ఒక కదలికకు సంబంధించిన): (స్వభావములో) తొందరపాటు.

quicunquevult, n. *The ~,* క్రైస్తవమున Athanasius సిద్ధాంతము. [L]

‖ **quid**[1], n. (sl.; pl. *~*). ఒక సవరను, ఒక పౌను; (*at two ~ a week,* వారానికి రెండు సవరనుల చొప్పున).

quid[2], n. ఒకసారి నములుటకు తగినంత పొగాకు మోతాదు, తమ్మ. [var. of CUD]

quiddity, n. వస్తుతత్త్వము, వస్తువు మూల గుణము; శ్లేష, వక్రోక్తి, శబ్దచమత్కారము.

quidnunc, n. వార్తలు, మాటలు చేరవేయుటలో ఆసక్తిగలవాడు, బాతాఖానారాయుడు, కబుర్లరాయుడు.

quid pro quo, n. ఒకదానికి బదులు మరియొకటి ఉపయోగించుటవలన లేదా ఒకటి చేయబోయి మరియొకటి చేయుటవలన ఏర్పడిన ప్రమాదము (now rare); పరిహారము, ప్రతిఫలము; (*must get, must find him, a ~*). [L]

quiesc|ent, a. చలనములేని, జడమైన, నిశ్శబ్దముగానున్న, నిద్రాణముగానున్న, ప్రచ్ఛన్నముగానున్న, అణగియున్న. *~*ENCE, *~*-ENCY, nn., *~*entLY[2] adv.

quiet[1], n. కలతలులేని రాజకీయస్థితి, ప్రశాంత పరిస్థితి; నిశ్శబ్దత, నిశ్చలత; అలజడులు, ఆందోళనలు ఏమాత్రములేని స్థితి, విశ్రాంతి, మనశ్శాంతి; కలతపడని మానసికస్థితి, ప్రశాంతత.

quiet[2], a. (*~er, ~est*). నిశ్శబ్దమైన లేదా నిశ్చలమైన; శాంత లేదా నిర్వ్యాపారస్వభావముగల; (రంగులందు, దుస్తులందు) నిరాడంబరమైన; బాహిరముకాని, ఏకాంతమైన, ప్రచ్ఛన్నమైన, (*~ resentment,* ప్రచ్ఛన్న ద్వేషము; *had a ~ dig at him,* అతనిని ఏకాంతముగా విమర్శించినాడు); కలతపడని, ఇతరజోక్యములు లేదా అవరోధములులేని, కలహములకు, అల్లరులకు దూరమైన; సాధారణమైన; (*a ~ dinner-party,* సాధారణమైన విందు); ప్రశాంతమైన, ఆతురత లేదా అనుతాపములేని. *~*LY[2] adv., *~*NESS, quieTUDE, nn.

quiet[3], v.t. & i. శాంతపరచు, నెమ్మది చేకూర్చు, ప్రశాంతతను కలిగించు; శాంతించు (rare; usu. *~ down,* తగ్గిపోవు).

quieten, v.t. & i. = prec.

quiet|ism, n. వైరాగ్యము, విరక్తి, ధ్యాన యోగము; శాంతిమార్గము. *~*IST(2) n. & a., *~*istIC a.

quietus, n. డబ్బుచెల్లించిన తరువాత ఇచ్చెడి ఋణవిమోచన పత్రము లేదా రసీదు (now

rare); జీవోత్క్రమణము, చావు, మరణము, లయము, చరమ విమోచనము; (*got, gave him, his* ~, మోక్షముపొందెను, మోక్షము ప్రసాదించెను).

|| **quiff,** n. ఫాలమున నతికించు కొనకురులు, ముంగురులు.

quill¹, n. పక్షిఈక (also ~-*feather*), తోకలోగాని, రెక్కలోగాని ఉండు పెద్దఈక; ఈ యీకతోచేసిన కలము (also ~ *pen*); తంత్రీవాద్యములను మీటుట కుపయోగించు దంతము లేదా ఈకతోచేసిన సాధనము, చేపల గాలమునకుండు బెండుముక్క, ఈకతోచేసిన పండ్లుకుట్టుకొను పుల్ల; పిరుకొయ్య; గొట్టముతోచేయు వాద్యము; చుట్టగాదిరిగిన లవంగపట్టా లేదా దాల్చిన చెక్కపట్టా; ~-*coverts*, రెక్కలోపలి చిన్న యీకలు; ~-*driver*, గుమాస్తా, పత్రికారచయిత, గ్రంథకర్త.

quill², v.t. & i. ఈకలవలె మడతలుపడు, తరంగరూపిగా చేయు. ~ING¹(2) n.; కండెకు దారముచుట్టు.

|| **quillet,** n. (arch.). శ్లేష, శబ్దచమత్కారము, అతిసూక్ష్మభేదము.

quilt, n., & v.t. **1.** లోపల దూది ఉంచి కుట్టెడు బొంత, రజాయి; మూత, కప్పు (PATCH*work* ~). **2.** v.t. దూది మొ. వానితో నింపు; రజాయివలె కుట్టు; (నాణెములు, జాబులు మొ. నవియుంచి) బొంతలో కుట్టు; || ఇతరుల భావములను లేదా గ్రంథ భాగములను సంగ్రహించి సాహిత్య సంకలనముచేయు; (sl.) పంజకొట్టు, చితుకగొట్టు. ~ING¹(1, 3) n.

quinary, a. అయిదు సంఖ్యకు సంబంధించిన, పంచక, ఐదువస్తువులుగల.

quinate, a. (bot.). అయిదుపత్రములుగల, పంచదళ.

quince, n. సీమదానిమ్మపండు లేదా చెట్టు.

quincentenary, irreg. for quing-.

quincunx, n. చతురస్రాకారపు లేదా దీర్ఘచతురస్రాకారపు నాలుగు మూలల నాలుగు వస్తువులుంచి అయిదవ వస్తువును మధ్యగా నుంచెడి అయిదు వస్తువుల ఏర్పాటు (ఉదా. పేకముక్కల నాల్గు మూలలపై మరియు మధ్యన చిహ్నములుగల 5 చిహ్నములు; *plantation is laid out in* ~*es*, ఐమూలగా మొక్కలను నాటుట). **quincuncial** a., **quincuncialLY²** adv.

quingentenary, a. & n. 500 వ సంవత్సరము నకు సంబంధించిన, 500 వ సంవత్సరములో, పంచశతాబ్ది; 500 వ వార్షికోత్సవము, పంచ శతమానోత్సవము.

quinia, n. (med.). = QUININE.

quinine, n. Cinchona చెట్టు బెరడుయొక్క సత్తు (దీనిని ఔషధములలో వాడెదరు); (pop.) *sulphate of* ~, క్వైనాసత్తు ఈ రూపములో (మలేరియా) ఔషధముగా సేవింతురు. **quinIZE**(4) v.t., **quinISM**(5) n [Sp.]

quinquagenarian, a. & n. ఏబది సంవత్సరముల వయసుగల (వ్యక్తి).

quinquagenary, a. & n. = prec. a. & n.; ఏబదియవ వార్షికోత్సవము.

Quinquagesima, n. (Also ~ *Sunday*) క్రైస్తవుల Lent పండుగకు ముందువచ్చు ఆదివారము. [LL]

quinqu|(e)-, comb. form of L *quinque*, పంచ, అయిదు, esp. bot. & zool., formations; ~-**angular,** పంచకోణములుగల; ~**ecostate,** అయిదు బరిబద్దఎముకలు (పార్శ్వాస్థికలు)గల; ~**enniad,** ~**ennium,** (pl. -*a*), ఐదేండ్లకాలము, పంచవర్షకాలము; ~**ennial,** పంచవార్షిక, ఐదేండ్లకొకసారి, ఐదేండ్లకాలము; ~**ennialLY²** adv.; ~-**elateral** a. & n., పంచభుజ (ఆకృతి లేదా వస్తువు); ~**elobate,** ఐదు తమ్మెలుగల; ~**epartite,** పంచధా విభక్త, పంచావయవ; **quinquereme,** ఐదుజతల త్రెడ్లుగల ప్రాచీన కాలపు పడవ; ~**evalvular,** అయిదు కీటకములుగల, అయిదు కవాటములుగల, అయిదు వాల్వులు; **quinquifid,** ఐదుగా చీలిన; ~-**ivalent,** ఐదు ఏకసంయోజకాణువులతో చేరగల.

quinquina, n. క్వైనను ఇచ్చు బెరడుగల Peru దేశపు చెట్టు, ఆ చెట్టుబెరడు. [Peruv.]

quins, n. pl. (colloq.). ఒకే కాన్పున పుట్టిన ఐదుగురు బిడ్డలు.

quins|y, n. గళగ్రంథులు చీముపట్టుట, గొంతువాపు, గళశోథ. ~**IED²** a.

quint, n. **1.** సంగీతమున ఐదవతాళము తరువాతి విరామము, సాధారణస్థాయికంటె 1/5 ఎక్కువైన స్వరముగల organ-stop. **2.** పికెటు అను పేకాటలో ఒకేరంగులో ఐదు వరుస ముక్కల జట్టు; (~ *major*, ఆసునుండి పదివరకు అనగా ఆసు, రాజా, రాణి, జాకి, పది; ~ *minor*, జాకీనుండి ఏడువరకు అనగా జాకీ, పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు.

quintain, n. (hist). మధ్యయుగపు సైనిక శిక్షణలో లక్ష్యశుద్ధికై గురిగా నిలిపిన స్తంభము లేదా దానికి వ్రేలాడు ఇసుక మూట.

quintal, kin-, n. 100 పౌండ్లు 112 పౌండ్లు లేదా హండ్రెడ్ వెయిట్,C.W.T.; 100 కిలోగ్రాములు.

quintan, a. & n. నాలుగు దినములకొకసారి తీవ్రముగా వచ్చెడు (చలిజ్వరము).

quinte, n. కత్తి కర్రసాముల ఎనిమిది రక్షణోపాయములలో ఐదవ గతిభేదము లేదా స్థానకము.

quintessence, n. **1.** (Ancient philos.) గ్రహనక్షత్రాదులందును మిగిలిన అన్నివస్తువుల లోను నిండియున్న పంచమ భూతమైన ఆకాశము. **2.** సర్వపదార్థముల సారము, సారము; స్వచ్ఛము పూర్ణముఐన రూపము, ఏదేని గుణము లేదా వర్గముయొక్క వ్యక్తీకరణము, రూపావతరణము. **quintessentiAL** a.

quintet(te), n. అయిదు గాత్రములకు లేదా వాద్యములకు అనువుగానున్న గీతము; ఆ గీతమును గానముచేసెడి అయిదుగురు నాయకులు లేదా ఐదు వాద్యములు, పంచమేళ. [F]

quintillion n. || 10 లక్షలకు 5 వ ఘాతము (ఒకటియు ముప్పది సున్నలునుగల సంఖ్య); (U.S. & France) 10 లక్షలకు మూడవ ఘాతము (ఒకటియు పదునెనిమిది సున్నలును గల సంఖ్య).

quintup|le, n., a., & v.t. & i., ~**ly** adv.; ~**let,** n, **quintuplicate** a. & n., v.t.; **quintuplication,** n., అయిదింతలైన; పంచగుణిత.

|| **quintus.** See PRIMUS¹.

quip, n., & v.i. ఎత్తిపొడుపుమాట, చమత్కారదూషణము, వ్యంగోక్తి, వక్రోక్తి, శబ్దచమత్కారము; సందిగ్ధవచనము, శ్లేష; (v.i.) ఆ విధముగా మాట్లాడు.

quipu, n. ప్రాచీన పెరూవియనులు వివిధ వర్ణముల త్రాళ్ళకు వివిధ రకముల ముడులువేసి వ్రాతకు లేదా లిపికి ప్రత్యామ్నాయముగా అవలంబించిన పద్ధతి. [Peruv.]

quire¹, n మధ్యయుగపు వ్రాతపతులవలె ఎనిమిది పుటలగునట్లుగా మడచిన నాల్గు కాగితముల బొత్తు; వ్రాతప్రతిలో లేదా పుస్తకములో ఒకదానితో నొకటిగా అమర్చిన కాగి

తములు దొంతి, బొత్తి (*in ~s*, బైండు చేయని విడికాగితములుగా ఉన్న); 24 కాగితములున్న దొంతి, దస్తా.

quire², n., & v.t. & i. See CHOIR.

Quirinal, n. ఇటలీ ప్రభుత్వమున కుపయోగించెడి పదము (opp. VATICAN).

quirk, n. శ్లేష, వక్రోక్తి, శబ్దచమత్కారము; చేతలో లేదా ప్రవర్తనలో ఇంద్రజాలము; చిత్రలేఖనము లేదా వ్రాతలో ఒక ఒడుపైన చెణుకు; (archit.) కుంభాకారమునకు దాని తలమునకు మధ్యన నుండు బోలు.

***quirt**, n., & v.t. స్వారిచేయువా రుపయోగించు చిన్న పిడిగల తోలు కొరడా, (v t.) అట్టి కొరడాతో కొట్టు.

quisling, n. పంచమాంగదళ సభ్యుడు, (pop.) దేశద్రోహి. **~ITE¹** a., & n., తన దేశము నాక్రమించిన శత్రువులతో చేతులు కలుపు నట్టి(వాడు). [*Q~*, Norwegian]

quit¹, pred. a. స్వతంత్రమైన, విముక్తి పొందిన, నివృత్తిపొందిన, (arch.; *the others can go ~*, ఇతరులు నివృత్తి పొంద వచ్చు; *was ~ for a ducking*, మునిగి తేలి బయటపడినాడు); పీడవదలిన (*glad to be ~ of the trouble*, క్లేశము విరుగడ అయిపోయి నందుకు సంతోషముగా ఉన్నది); *~ claim*, (n.) హక్కువిడుపు,(v.t.) హక్కు వదలుకొను, విడిచిపెట్టు; *~ rent*, కౌలుకు తీసికొనువారు చెల్లించు స్వల్పమైన శిస్తు.

quit², v.t. (*~ted*, rarely ~ exc. U.S.). **1.** (arch.). తప్పించుకొని బయటపడు, వదలించుకొని బయటపడు. **2.** (refl.). (Usu. w. archaic refl. pron. without *self*) సక్రమముగా నడచుకొను (esp. *~ you like men*; arch.). **3.** వదలుకొను, త్యజించు, విసర్జించు, (*~ hold of*, పట్టు సడలించు; *~ office*, పదవి వదలిపెట్టు); విరమించు, మానుకొను; *~ grumbling*, గొణుగుడు విరమించుకొన్నాడు. **4.** (స్థలమును,వ్యక్తిని) వదలిపోవు, (*~ted Paris at midnight*, మధ్యరాత్రి పారిస్ వదలిపోయినాడు; *~ted him in anger*, కోపమున అతని వదలిపోయినాడు); వైదొలగు. **5.** (poet.). పరిహారము చెల్లించు, నివృత్తిచేయు, బదులుచెల్లించు (*~ love with hate*, ద్వేషముతో ప్రేమను తొలగద్రోయు; *death ~s all scores*, చావుతో అన్ని వ్యాపకములు నివృత్తి యగును. ***~tER¹** n., చెప్పకచేయక వదలిని వదలిపోవువాడు, పనిదొంగ, పట్టి పిరికిపంద.

qui tam, n. (legal). వ్యాజ్యమువేసెడువాడు, వాది. [L]

quitch, n. (Also *~-grass*) = COUCH³-*grass*.

quite, adv. సంపూర్ణముగా, పూర్తిగా, సర్వము, అంతయు, ఉన్నంతమేరకు, ఏమియు మిగులకుండ, తప్పకుండ, కేవలముగా, (*~ covers it*, దానిని పూర్తిగా ఆచ్ఛాదించును; *was ~ by myself*, పూర్తిగా స్వస్థముగా ఉంటిని; *~ other*, పూర్తిగా వేరు; *~ another*, పూర్తిగా వేరొకటి; *I ~ like him*, అతడనిన నాకు చాల ఇష్టము; *is ~ a hero*, వాడు సంపూర్ణ నాయకుడు; *is ~ disappointment*, అది అంతయు ఒక ఆశాభంగము; *is ~ a good thing*, అది చాల మంచి విషయము; *is ~ too delightful*, colloq., వాచా న్యాయము చేకూర్చుట; *is ~ the thing*, చాల నాగరకమైనది, సొగసైనది; *not ~ proper*, ఏ మాత్రము సముచితమైనది కాదు); కొంతవరకు, సుమారు (*it took ~ a long time*, కొంతవరకు దీర్ఘకాలమే పట్టినది; *~ a few*, సుమారు ఎక్కువసంఖ్యలోనే); || (ellipt., colloq.) *he, she, isn't ~*, అతడు, ఆమె అంత సరసులుగాదు; *~ so* (& improp. ~), అది నిజమే, ఔను.

quits, pred. a. ప్రతీకారముచేసి లేదా బాకీ చెల్లించివేసి సమఉజ్జీయైన, సమాన స్థాయిని పొందిన, (*will be ~ with him yet*, ప్రతీకారము జరుగును; *now we are ~*, నీదారి నీది నాదారి నాది; *cry ~*, బదులుకు బదులు తీరిపోయినదని ఒప్పుకొను, ఇకముందు కలహించమని ఒప్పుకొను; DOUBLE² *or ~*, ఒక వ్యక్తి తాను చెల్లించవలసిన బాకీ మొత్తమును గాని తనకు కలిగిన నష్టమును గాని రెండింతలుగా చెల్లించవలెనా లేదా ఏమియు చెల్లించనవసరములేదా అని తేల్చుకొనుటకై టాస్ వేసి లేదా చీటీలువేసి ఆడెడు ఆట).

quittance, n. (arch., poet.). ఒకదానినుండి విమోచన, విడుదల; బాకీ చెల్లినట్లు రసీదు, (*omittence is no ~*, బాకీగురించి ఒత్తిడి చేయనందువలన బాకీ చెల్లిపోయినట్లు తలంచరాదు); ప్రతీకారము, చెల్లు, ప్రతిక్రియ.

quiver¹, n. అమ్ములపొది, తూణీరము (*have an arrow in* one's *~*, ఎల్లప్పుడు సన్నద్ధముగా ఉండుట; *have a shaft, left in* one's ~, ఆధారము లేకుండ ఉండనట్టి; *~ full of children*, పెద్ద కుటుంబము). **~FUL(2)** n.

quiver², v.i. & t., & n. **1.** వణకు, స్పందించు, కంపించు, అదరు, అల్లాడు; పక్షులు రెక్కలు టపటప కొట్టుకొను. **~ingLY²** adv. **2.** n. కంపనము, కంపనధ్వని, స్పందనము, స్పందన ధ్వని.

qui vive. *On the ~*, మెలకువతో, ఏమి సంభవింపనున్నదోయని జాగరూకతతో నిరీక్షించుచున్న. [F]

Quixote, n. కేవలము ఉత్సాహవంతుడు, ఆచరించుటకు నిలుకాని ఉదాత్తమైన ఆశయములు కలవాడు, గౌరవముకొరకు, నిష్ఠ కొరకు తన ఐహిక భోగభాగ్యములను నిర్లక్ష్యము చేయువాడు; వింతస్వభావము కలవాడు. **quixotIC** a., (*quixotics* n. pl., వింతనమ్మకములు). **quixotICALLY** adv., **quixotISM(2), quixotRY(4)**, nn., **quixotIZE(2,3)** v.t. & i. [hero of Cervantes's *Don ~*]

quiz, n., & v.t. **1.** || వింతమనిషి, వికారమైన వ్యక్తి (now rare); నిరంతరము ప్రశ్నించువాడు; (orig. U.S.) ప్రశ్నించుట, ప్రశ్నావళి, పరీక్ష; రేడియో టెలివిజన్ కార్యక్రమములలో జరుపు లోకజ్ఞాన పరీక్ష; బూటకము, అవహేళనము, ఇతరుల వింత అలవాట్లను బహిరంగముచేయుటకు లేదా అవహేళనము చేయుటకు ఉద్దేశించిన పని (now rare). **~zicAL** a., **~zicalLY²** adv. **2.** v.t. వేళాకోళముచేయు, ఎగతాళిచేయు, వెక్కిరించు; **~zABLE** a.; హేళనగాచూచు; వింతగాచూచు, వింతలు విశేషములు గమనించు, అద్దముద్వారా సర్వేక్షణచేయు (now rare) లేదా *~zing-glass* ద్వారా చూచు; ప్రశ్నలువేసి పరీక్షించు. **~zingLY²** adv. [n. 1782, vb 1796]

quoad, prep. (ఫలానా) విషయమునుగురించి, (ఈ) విషయములో; *~hoc*, ఈవిధముగా, ఈ సందర్భములో, ఇది జరుగునంతవరకు, ఇది పోవునంతవరకు. [L]

quod¹, n., & v.t. (sl.; *-dd-*). కారాగృహము, ఖైదు, జైలు; (*in, out of, ~*, కారాగారములో, కారాగారము వెలుపల); (v t.) బంధించు; ఖైదుచేయు.

quod², neut. of L *qui* which, వస్తువు, విష, విషయము; (*~erat demonstrandum*, abbr. Q.E.D., రుజువుచేసినది; *~ erat faciendum* abb. Q.E.F., రుజువుచేయవలసి

నది; ~ *erat inveniendum* abbr. Q.E.I., కనుగొనవలసినది; జామితీయములను గణించుటయందు ప్రదర్శించు సూత్రములు; (~ *vide*, abbr. *q.v.*, చూడుము).

quoin, n., & v.t. 1. భవనపు బాహ్యకోణము; కోణమును ఏర్పరచు రాయి లేదా యిటుక, కోణశిల, మూలరాయి; ~ING[1](3) n.; గదిలోపలి ఒక మూల; ముద్రణలో అక్షరముల దిమ్మలు కూర్చి బిగించుటకును,తుపాకి మట్టమును పెంచుటకును, పీపా దొర్లిపోకుండ ఆపుటకును ఉపయోగించెడి ఉలి కొనవంటి మెద్దు, తరము. 2. v.t. కోణశిలతో (గోడను) ఎత్తగునట్లుచేయు.

quoit, n., & v.t. & i. నడుమ కన్నము, వాడియైన అంచులుగల దళసరి ఇనుపచక్రము, (ఆటలో ఈ చక్రమును ఒక పాతుకొయ్యకు తగులుకొనునట్లు విసరుదురు); (vb; rare) ఆ యినుపచక్రమునువలె విసరు, ఈ ఆట ఆడు.

quondam, a. ఒక విశిష్టగుణము మునుపుండి ప్రస్తుతము లేనట్టి, ప్రధ్వంసా భావముగల, మునుపటి, పూర్వపు; (*a ~ friend of mine*, ఒకప్పుడు స్నేహితుడు). [L]

quorum, n. గణపూర్తి, కార్యనిర్వాహ క్షమ సంఖ్య, కార్య సాధకావసరసంఖ్య. [L]

quota, n. వాటా, వంతు, నియతాంశము; కేటాయించినది; U.S. లోనికి ఏడాదికి ఒక దేశమునుండి వలసవచ్చుటకు వీలగువారి గరిష్ఠ సంఖ్య; ~ QUICKIE, చౌకరకపు ఫిల్ము.

quotation, n. (Print.) అక్షరములమధ్య ఖాళీలను నింపుటకు వాడు ఇనుపముక్క; ఉదాహరించుట, ఉదాహృత రచనాభాగము, ఉద్ధరణము, ఉద్ధృతవాక్యము; బజారుధర, వర్తకుడుచెప్పు ధర; ~*-marks*, ఉదాహృత భాగమును సూచించుటకు వాడు తలక్రిందులు చేసిన కామాగుర్తులు (single – ' '; double " ").

quotative, a. ఉదాహరణ సంబంధమైన; ఉదాహరించెడి.

quote, v.t., & n. 1. ఉదాహరించు, మరొక గ్రంథభాగమును యథాతథముగ గ్రహించు, కొటేషన్ గుర్తులుంచి కాపీచేయు లేదా మరల వ్రాయు; ధరచెప్పు. quotABLE, ~-WORTHY, aa. 2. n. (colloq.). ఉదాహృతభాగము; (usu. pl.) కొటేషన్‌గుర్తులు.

quoth, v.t. 1st & 3rd pers. past indic. (arch) అంటిని, అనెను; (rarely) అంటిమి, అనిరి; *quotha*, (arch.) వాడు చెప్పెను.

quotidian, a. & n. 1. దైనిక, దైనందిన; (~ *fever*, దినదినము వచ్చెడి (వడు)జ్వరము); సర్వసాధారణమైన, అల్పమైన, సామాన్యమైన. 2. ప్రతిరోజు వచ్చు జ్వరము.

quotient, n. భాగహార లబ్ధము, భాగఫలము, భాగలబ్ధము; INTELLIGENCE ~, (I.Q.) ప్రజ్ఞాలబ్ధి.

quo warranto, a. (hist.). ఒక వ్యక్తిని అతని అధికారమునకు ఆధారపత్రమును చూపుమని అడుగుచు King's Bench Division వారు పంపుచుండిన తాకీదు. [Med. L]

R

R, (pl. *Rs*, R's). ఇంగ్లీ వర్ణమాలలోని 18 వ అక్షరము; *the r months*, ఇంగ్లీషు నెలల పేర్లలో *r* అను అక్షరముగలవి (సెప్టెంబరు మొదలు ఏప్రిల్ వరకు); *the three Rs*, చదువుట, వ్రాయుట, గణితము— ఈ మూడింటిని బోధించు ప్రాథమిక విద్య, అక్షరాస్యత.

rabbet, n., & v.t. 1. కొయ్యపలకలు మొ. వానిని జోడించుటకు పలక అంచున కోయు కుసికోత. 2. దెబ్బగొట్టెడు సమ్మెటకు ఎగవు నిచ్చుటకై యేర్పరచు స్థితిస్థాపక గుణముగల దూలము. 3. v.t. కుసిఅతికించు, కుసికోయు.

rabbi, n. యూదుల ధర్మశాస్త్రవేత్త లేదా గురువు (ఇది సంబోధనమున వ్యస్తముగా గాని, పేరుకు ముందుగాగాని లేదా సాధారణ నామవాచకమునకు ముందుగాగాని వాడుదురు), యూదుల శాసనములను, మతధర్మములను ఇతర కార్యక్రమములను నెరవుట కధికారముగల వ్యక్తి; *Chief R~*, బ్రిటన్ లోని యూదుల సంఘములకు ముఖ్యాధిపతి.

rabbin, n. యూదుల ప్రధాన మతగురువు; (*the ~s*, ప్రాచీనకాలపు యూదుధర్మశాస్త్రవేత్తలు — వీరిలో చాలమంది 2-13 శతాబ్దముల మధ్యకాలమునకు చెందినవారు). ~ATE[1], ~ISM(3), ~IST(2,3), nn., rabbinICAL a., rabbinicalLY[2] adv.

rabbit[1], n., & v.i. 1. సీమకుందేలు, చెవులపిల్లి; ‖ (colloq.) క్రికెట్ మొ. ఆటలలో నాసిరకపు ఆటగాడు; ~*-hutch*, కుందేలుగూడు; ~*-warren*, కుందేలుదొడ్డి, WELSH[1] ~= *rarebit*, వేయించిన జున్ను. 2. v.i. సీమకుందేళ్ళను వేటాడు.

rabbit[2], v.t. (vulg.). *Odd ~ it*, తిట్టుగా వాడు మాట, శాపార్థకము.

rabble[1], n. అల్లరిమూక, గుంపు; అలగా జనము, నిమ్నతరగతి ప్రజలు.

rabble[2], n. కరిగిన లోహమును కలియబెట్టుట కుపయోగించు ఒకకొన వంపుగల ఇనుపకడ్డీ.

rabblement, n. (now rare) (అల్లరిమూక చేసెడి) గోల, దొమ్మి, గలభా.

Rabelaisian, -aesian, a. & n. 1. Rabelais (d. 1553) వంటి లేదా ఆయన రచనలకు సంబంధించిన, ఆడంబరమైన ఊహలు పద జాలముమరియు మోటుహాస్యము వ్యంగ్యము గల రచనలకు సంబంధించిన. 2. Rabelais అభిమాని లేదా అనుయాయి లేదా శిష్యుడు.

rabid, a. ఉగ్ర, ప్రచండ, తీవ్ర, (~ *hate*. తీవ్రాపసహ్యము); విచక్షణలేని, వివేకములేని, మూర్ఖపు, పెడసరమైన, తలబిరుసైన, (~ *democrat*, తీవ్ర ప్రజాస్వామ్యవాది); (కుక్కలవిషయమున) పిచ్చెక్కిన, పిచ్చిరేగిన; పిచ్చికుక్క కరచుటవలన వచ్చెడి పిచ్చికి సంబంధించిన. rabidITY, ~NESS, nn., ~LY[2] adv.

rabies, n. పిచ్చికుక్క, తోడేలు మొ.వి కరచుటవలన వచ్చెడి ఉన్మాదరోగము. [L]

race[1], n. 1. అగ్రగతి, సముద్రము లేదా నదిలోని ప్రబల ప్రవాహము (*tide set with a strong ~*, ఉద్ధృత ప్రవాహముతోడి ఆటు; *the R~ of Alderney*, ఛానెల్ దీవుల ప్రబల ప్రవాహము). 2. సూర్యచంద్రాదుల గతి, జీవిత గమనము, (*ere he had run half his ~*, సగముజీవితము గడవకముందే). 3. ప్రవాహమార్గము, as *mill-~*, జలయంత్రమున కుపయోగపడు ప్రవాహము. 4. పరుగుపందెము; పోటీ, మోడి; (pl.) గుర్రపు పందెములు (SELL*ing* ~, గెలిచిన గుర్రము ఎక్కువ పాటపాడినవాని కమ్మెడు గుర్రపు పందెము); ~ *ball*, గుర్రపు పందెములను పురస్కరించుకొని ఏర్పాటైన నృత్యము; ~*-card*, పందెముల కార్యక్రమ వివరములు; ~*course*, గుర్రపు పందెములు జరుగు ప్రదేశము; ~*horse*, పందెపుగుర్రము; ~*-meeting*, గుర్రపుపందెములు జరుగుటకు నిర్ణయింపబడిన కాలము.

race[2], v.i. & t. వేగములో పోటీపడు; గుర్రపు పందెములో పాల్గొను, (*a racing man*, పందెములో పాల్గొనువాడు; *the racing world*, గుర్రపు పందెములకోసమై సిద్ధముచేయబడిన పచ్చికబయలు); ప్రబలవేగముతో పరుగెత్తు,

ద్విగుణీకృతవేగముతో తిరుగు; పందెము వేయు, వేగములో అధిగమించుటకుయత్నించు; (గుర్రము మొ. వాని) పందెమునకు వదలు (~*d his bicycle against a motor-car*, మోటారుకారు వేగముతో తన సైకిలును పోటీగా పరుగెత్తించెను); (మనిషిని, వస్తువును) సంపూర్ణవేగముతో కదలించు, (~*d me along at five miles an hour*, గంటకు ఐదుమైళ్ళ వేగముతో నన్ను పరుగెత్తించెను; ~*d the Bill through the House*, శాసనసభలో బిల్లును అతివేగముగా తీర్మానించిరి).

race[3], n. **1.** నర, పశు, వృక్ష, పక్ష్యాదుల వంశము, సంతతి; ఒకే కుదురునుండి పుట్టిన కుటుంబము, తెగ, జాతి లేదా వర్గము, ఆకారాదులను బట్టి విశిష్టమైన జాతి (*the Caucasian, Mongolian*, etc. ~, కాకేసియను మంగోలియను మొ. జాతి); పశు లేదా వృక్ష లేదా ఇతర ప్రాణివర్గముల ప్రజాతి లేదా రకము (*the human* ~, నరజాతి; *the feathered* ~, పక్షిజాతి; *the four-footed* ~, చతుష్పాదజాతి; *the finny* ~, జాలపాదజాతి లేదా మత్స్యజాతి). **2.** వంశపరంపర, సాజాత్యము, (*of noble, Oriental*, etc. ~, కులీన, ప్రాచ్య మొదలైన వంశపరంపర; *separate in language & ~*, భాషలో జాతిలో వేరైన). **3.** సమాన లక్షణముగల వ్యక్తుల వర్గము (*the ~ of poets*, కవిజాతి; *the ~ of dandies*, సొగ్గాళ్ళజాతి).

race[4], n. (అల్లపు) వేరు.

raceme, n. (bot.). మధ్యకాడకు సమాన దూరమునన్న చిన్నచిన్న కాడలకు పూసిన వేరువేరు పూలుగల పుష్పగుచ్ఛము. **racem-OSE**[1] a.

racer, n. కృత్యర్థములలో; పందెపు గుర్రము, పడవ, సైకిలు మొ.వి; పెద్ద ఫిరంగి తిరుగుటకై ప్లాట్‌ఫారంవెంట నమర్చిన ఊర్ధ్వ సమాంతర వలయాకారమునున్న పట్టాలు.

rachis, rha-, n. (pl. *-ides*). విన్యాసాక్షము, ప్రాక్షము, పుష్పగుచ్ఛకాండము, తొడిమ; పత్రముల ప్రధానఅక్షము; వెన్నెముక. **rachi(O)** comb. form; పక్షి ఈక నడిమిపుల్ల.

rachitis, n. బాలాస్థిరోగము. RICKETS అను పదమునకు ప్రౌఢవ్యవహార రూపాంతరము.

racial, a. జాతికి సంబంధించిన, జాతీయ; ~-ISM n., జాతిభేదప్రాధాన్యము, జాతులమధ్య ద్వేషము, జాతులమధ్య విరోధము. ~LY[2] adv.

rack[1], n., & v.i. **1.** మేఘ సంచలనము, మబ్బులు పరుగెత్తుట. **2.** v.i. గాలికి మబ్బులు కదలు.

rack[2], n., & v.t.&i. **1.** పశుగ్రాసమును భద్రపరచుట కుపయోగపడు కొయ్య లేదా ఇనుప శలాకలతో చేసిన అరలుగానుండు చట్రము; వస్తువులుంచుటకు కొయ్యతోగాని ఇనుప రేకులతోగాని పట్టెలుగా, అరలుగా, గూళ్లుగా తయారుచేసిన బీరువా (*plate, hat, tool, pipe*, etc.,-~); ఏదేని వస్తువుయొక్క స్థానమును అమర్చుట కుపయోగించు గొగ్గులకడ్డీ; ~*-railway*, రెండు ఇనుప పట్టాలమధ్య మరొక పండ్ల పట్టా ఉండు రైలుమార్గము (ఉదకమండలమునకు పోవు రైలు దారి వంటిది); ~*-wheel*, పండ్లచక్రము. **2.** vb. చట్రపు అరలను గడ్డితో నింపు (also trans., ~ *up horse*, గుర్రమునకు అవిధముగా గడ్డి మేత కూర్చు); గడ్డి అరకు దగ్గరగా (గుర్రమును) కట్టివేయు; అరలో ఉంచు.

rack[3], v.t., & n. **1.** వ్యక్తిని కీళ్ళుతొలగునట్లు (అందుకే ప్రత్యేకముగా చేసిన సాధనములతో) లాగి హింసించు; (వ్యాధి లేదా మానసిక వ్యథ) దారుణ వేదనకు గురిచేయు, (*a ~ing headache*, తీవ్ర శిరోవేదనము; ~*ed with pain*, తీవ్రమైన నొప్పితో వేదనపడు); గట్టిగా కుదుపు, ఆయాసపరచు, తీవ్రముగా దండించు, (*cough that seemed to ~ his whole body*, ఆపాదమస్తకము కుదిపెడు దగ్గు; ~ one's *brains for something to say*, ఫలానావిషయము చెప్పుటకు తల బద్దలుకొట్టుకొను). **2.** వీలైనంత ఎక్కువ శిస్తుగుంజు, శిస్తుభారముతో కౌలుదారును పీడించు, భూమిలోని సారమంతటిని దున్ని దున్ని పాడుచేయు; ~*-rent*, (n.) భారమైన శిస్తు, భరించలేని శిస్తు; (v.t.) అట్టి శిస్తు (కౌలుదారునుండి) లేదా (భూమివలన) వసూలుచేయు; ~*-renter*; అట్టి శిస్తు చెల్లించు కౌలుదారు లేదా గుంజెడు భూస్వామి. **3.** n. మనిషికీళ్ళు సడలించి చిత్రహింసచేయు సాధనము (*on the* ~, lit. & fig. నానాయాతనలు పడుచున్న).

rack[4], n. సారాయి (~ *punch*). [for ARRACK]

rack[5], n., & v.i. **1.** అశ్వగతి విశేషము (ఈ గతిలో గుర్రము ఒకప్రక్కగల ముందువెనుక కాళ్ళను ఒకేసారి యెత్తును, పరుగులో నాలుగుకాళ్ళు ఒకేమారు భూమిపైనుండి పైకి లేచును). **2.** v.i. అట్లు ముందుకు సాగిపోవు.

rack[6], v.t. (ద్రాక్షాసవము మొ. వాని) మడ్డి నుండి వేరుచేయు.

rack[7], n. నాశము, విధ్వంసము (*go to rack & ruin*, సర్వనాశమగు). [Var. of WRACK, WRECK]

racket[1], **racquet**, n. టెన్నిస్ మొ. ఆటలలో బంతినికొట్టెడు నరముల జాలరు అల్లిక చట్రముగల బాట్; (pl.) బాట్లతో నాల్గుగోడల ఆవరణములో ఇద్దరు లేదా నలుగురు ఆడెడి బంతిఆట; రాకెట్ ఆకారముగల్గి మంచుపై నడచుట కుపయోగపడు కాలిజోడు: ~*-ball*, కార్కు బెండు దారము మొ. వానితో చేసి మేకతోలు పొదిగిన గట్టి చిన్న బంతి; ~*-press*, రాకెట్లను వంగిపోకుండ భద్రపరచు చట్రము; ~*-tail*, రాకెట్ ఆకారపు తోకగల చిన్న పక్షిజాతి.

racket[2], n., & v.i. **1.** సద్దు, సందడి, అల్లరి, కోలాహలము, కేకలు; జనసందోహపు అల్లరి, అలజడి, దుష్ప్రవర్తన. **2.** (sl.). మోసము, క్రీడ, వ్యాపారకూటము; (orig. U.S.) స్వలాభముకొరకు ఒక కూటముగా చేరి దౌర్జన్యముతో చేయు కుట్రవ్యాపారము; ~eer-ING[1] n., సంఘటితులైన అట్టి వ్యాపారులు చేయు దౌర్జన్యపు మోసము; ~EER n., అట్టి పనిచేయువాడు. **3.** విషమపరిస్థితి, శ్రమతోకూడిన అనుభవము (*stand the ~*, విషమపరిస్థితినుండి విజయవంతముగా బయటపడు, కర్మఫలమును అనుభవించు లేదా ఎదుర్కొను). ~Y[2] a. **4.** v.i. విలాసముగా జీవించు, సందడిచేయుచు తిరుగు.

raconteur n. (fem. *-euse*). కథకుడు; కథలు చెప్పుటలో నేర్పరి, (*good, skilful*, etc., ~ కథాకథన కుశలుడు. [F]

rac(c)oon, n. అమెరికాలోని రాత్రించర మాంసాహార జంతువు. దీనికి పొడుగైన ముట్టె, కుచ్చుతోక ఉండును.

racy, a. స్వీయవిలక్షణతను హెచ్చుగా ప్రదర్శించెడి, (~*y flavour*, దండిగాఉన్న రుచి); ప్రత్యేక లక్షణమునకు లేదా శక్తికి సంబంధించిన, అసాధారణమైన, ఆదిచిహ్నములుగల, (~*y of the soil*, మోటైన, మూటిదనముగల, చైతన్యవంతమైన, ప్రాణవంతమైన, తీక్ష్ణమైన, చురుకైన). ~ILY[2] adv., ~INESS n.

‖ **rad.** See RADICAL n.

radar, n. విమానములు ఓడలు మొ. వాని

గమనమార్గమును తెలిసికొనుటకు వానివలన గలుగు విద్యుదయస్కాంత తరంగములను వినియోగించు పద్ధతి; దీని కుపయోగపడు యంత్రసాధనము [*Ra*dio *d*etection *a*nd *r*anging అను పదబంధములోని ప్రథమాక్షరములతో కల్పించిన పదము].

raddle, n., & v.t. **1.** జేగురుమన్ను, ఎర్రమన్ను. **2.** v.t. జేగురుమన్ను పూయు; (చెక్కిళ్ళకు పెదవులకు) రంగు పూయు.

radial, a. & n. **1.** కిరణసంబంధమైన, కిరణములలోని; వ్యాసార్ధమువలె కూర్చిన కిరణములు గల, (~ *axle,* కారు మొ. వానికి వంపు తిరుగుటకు వీలుకలిగించు ఇరుసు లేదా అక్షము); కేంద్రము చుట్టును వ్యాసార్ధముల వంటి ఊచలుగల; ~**ized** a., ~**ization** n.; కేంద్రమునుండి బయటకిపోయెడి రేఖలవెంట చరించెడి; ముంజేతి బహిఃప్రకోష్ఠికాశల్య సంబంధమైన (~ *artery,* ప్రకోష్ఠధమని). ~**LY**^{2} adv. **2.** n. ప్రకోష్ఠనాడి లేదా ధమని.

radian, n. సమత్రిజ్యాకోణము.

radiant, a. & n. **1.** కాంతికిరణములను ప్రసరింపజేసెడి, కాంతిమంతమైన, వెలిగెడి, ప్రజ్వలించెడి (కండ్లు, చూపులు) సంతోషముతో ఆశతో ప్రేమతో వెలుగుచున్న, తేజోమయమైన; (దీపము) కిరణములను ప్రసరింపజేసెడి, ప్రకాశమానమైన, (అందము) అద్భుతమైన లేదా కండ్లు మిరుమిట్లుగొల్పెడి; radi**ANCE**, radi**ANCY** (rare), nn., ~**LY**^{2} adv.; కిరణములను ప్రసరించుచు తీక్ష్ణముగా వెలిగెడి (esp. ~ *heat,* అట్లు ప్రసరించెడి ఉష్ణము); (bot. etc.) అన్నివైపుల వ్యాపించెడి; ~ *point,* కిరణప్రసారము లేదా త్రిజ్యాలు ప్రారంభమయ్యెడు బిందువు లేదా కేంద్రము; (astron.) ఉల్కాపాతమునకు మూలముగా కనిపించెడి కేంద్రబిందువు. **2.** n. కాంత్యుష్ణ ప్రసారక కేంద్రము; (astron.) కాంతికిరణ ప్రసారక బిందుకేంద్రము.

radiate^1, a. వికిరణయుక్త, వికిరణ కేంద్రమునుండి అన్నివైపులకు ప్రసరించెడి, ప్రకాశించెడి, వెలిగెడి. ~**LY**^{2} adv.

radi|ate^2, v.i. & t. కాంతికిరణములను లేదా వేడిని ప్రసరింపజేయు, (కాంతి, వేడిమి) కిరణములుగా వ్యాపించు; విద్యుదయస్కాంత తరంగములను ప్రసరించు; కేంద్రమునుండి వికిరణమగు; (వెలుగును లేదా వేడిమిని) కేంద్రమునుండి అన్నివైపులకు ప్రసరింపజేయు: (జీవమును, ప్రేమను, సంతోషమును) వ్యాప్తిచేయు. ~**ATION** n., ~**ATIVE** a.

radiator, n. కృదర్థములలో, ముఖ్యముగా గది మొ. వానిని వేడిగా ఉంచుటకు లేదా ఉష్ణోగ్రతను పెంచుటకు వేడినీళ్ళు తిరుగు గొట్టపుచుట్టలుండు ఏర్పాటుగల లోహపు పెట్టె; తేలికగా తీసికొనిపోవుటకు వీలైన చమురుతోగాని విద్యుచ్ఛక్తితోగాని పనిచేయు కుంపటి; మోటారుకారు ఇంజనును చల్లబరచు సాధనము.

radical, a. & n. **1.** మౌలిక. **2.** స్వతస్సిద్ధముగా అంతరమైన, ముఖ్యమైన, ప్రాతిపదికమైన, (~ *humour, heat,* etc., మధ్యయుగపు పాశ్చాత్య వేదాంతులు నమ్మిన మానవుని జీవితమున కవసరమైన తేమ వేడి మొదలైనవి; *a ~ error,* మౌలికమైన తప్పు; *the ~ rottenness of human nature,* మానవునిలోని స్వతస్సిద్ధమైన దుష్టత). **3.** ఆధారభూతమైన, ప్రాథమిక, (*the ~ idea* or *principles of a system,* ఒక వ్యవస్థయొక్క ఆధారభూతమైన భావము లేదా ఆధారభూత సూత్రములు). **4.** ఆధారమును ప్రభావితముచేసెడి, మూలమువరకు పోయెడి, ఆమూలాగ్రము, (~ *change, cure, reform,* ఆమూలాగ్రమైన మార్పు, కుదిరింపు, సంస్కరణము); (రాజకీయజ్ఞుల విషయమై) అట్టి సంస్కరణములు కోరు, ‖(hist.) లిబరల్ పార్టీకి చెందిన అతివాదవర్గ సంబంధమైన, అతివాద రాజకీయవేత్తలు ప్రతిపాదించు చర్యలకు సంబంధించిన. ~**ISM**(2) n., ~**IZE**(3) v.t. & i., ~**iz-ATION** n. **5.** (math.). సంఖ్య లేదా రాశియొక్క మూలమును సూచించెడి (~ *sign,* $\sqrt{}$, ^{3}, ^{4}, etc.). **6.** (philol.). పదముల మూలములకు సంబంధించిన (~ *word,* అవ్యుత్పన్నపదము). **7.** (mus.). తంత్రీమూలమునకు సంబంధించిన. **8.** (bot.) వేరు లేదా మూలమునకు సంబంధించిన. ~**LY**^{2} adv. **9.** n. (Philol.) మూలధాతువు, ధాత్వంశము; ప్రాతిపదిక సూత్రము; (math.) మూలరాశి, మూలమును సూచించెడి గుర్తు; (chem.) యౌగికములోని మౌలిక పదార్థము; (pol.) రాడికల్ భావములుగల రాజకీయవాది.

radicle, n. కాలాంతరమున కూకటి వేరుగా పెరుగుటకు చిన్న మొక్కలోనున్న అత్యల్ప మూలము, ప్రథమమూలము; పిల్ల వేరు; (anat.) నరముతో లేదా ధమనితో చేరియుండు చిన్నసరము, ఉపనాడి; (chem.) = prec. n. radicul**AR**^{1} a.

radio, n. (pl. ~*s*), & v.t. & i. (orig. U.S.). ఆకాశవాణి నిస్తంత్రీ ధ్వని ప్రసారము; ఆ మార్గమున పంపిన వార్త; అట్లు ప్రసారము చేయుట; అట్టి ప్రసారమును స్వీకరించు యంత్రము, రేడియో. **2.** (attrib.). రేడియో సంబంధమైన, (~ *altimeter, beacon, compass,* నావికుల కుపకరించు యంత్రములు; ~ *cab, car,* రేడియో సెట్ అమర్చిన వాహనములు; ~ *direction--finder,* abbr. R.D.F., ప్రసారకయంత్రమునుండి బయలుదేరిన రేడియో తరంగములను దిశను గుర్తించు యంత్రము); రేడియో తరంగములు ప్రసరించు నక్షత్ర లేదా ఖగోళేతర కేంద్రములు మొ. వానికి సంబంధించిన, (~ *source*); ~ *telescope,* ఇతర గ్రహముల నుండివచ్చు రేడియో తరంగములను పరిశీలించు రేడియో ఖగోళశాస్త్రమున వినియోగపడు దూరదర్శిని, (~ *astronomer,* రేడియో ఖగోళశాస్త్రజ్ఞుడు). **3.** vb. రేడియోద్వారా వార్తపంపు, రేడియోద్వారా వ్యక్తికి సమాచార మందజేయు, రేడియోద్వారా ధ్వని ప్రసారముచేయు. [short for *radio-tele--graphy*]

radi|o-, comb. form of RADIUS. **1.** (anat.). రేడియస్ అను ముంజేతి ఎముకకు ఇతర ఎముకలతోడి సంబంధముగల, ఉదా. ~*o-carpal,* ముంజేతి ఎముక మణిబంధపు ఎముకతో కలిసినచోటి (~*o-digital,* ~*o--ulnar*). **2.** (phys.). కిరణసంబంధమైన, ~*o-balance,* ఉష్ణతాకిరణసాంద్రతను కొలుచు యంత్రము; ~*o-caesium,* ~*o-cobalt,* కృత్రిమముగా తయారుచేసిన రేడియోధార్మిక శక్తిగల ఐసొటోపులు; ~*o-carbon,* రేడియోధార్మిక శక్తిగల కర్బనపు ఐసోటోపు = C 14, ఇది సేంద్రియ మృతవస్తుజాతమున ఒక నిర్ణీతకాలము ప్రకారము క్షయమగుచుండును. దీనిని పురావస్తుశాస్త్రజ్ఞులు ప్రాచీనావశేషముల కాలనిర్ణయమున కుపయోగింతురు; ~*o-* (radio-active) *element,* రేడియోధార్మిక శక్తిగల మూలకము; ~*o-frequency,* రేడియోతరంగ పౌనఃపున్య సంబంధమైన; ~*ogenic,* రేడియోధార్మిక శక్తివలన ఉత్పన్నమైన, రేడియోప్రసారానుగుణమైన; ~*ogonimeter,* ఓడలు, విమానములు పంపు రేడియో సంకేతములను బట్టి వాని యునికిని గుర్తించు యంత్రము; ~-

ogram, X- కిరణచిత్రము, రేడియోద్వారా పంపు టెలిగ్రాం; *~o-gramophone,* రేడియో సెట్టు మరియు గ్రామఫోను కలిసియున్న యంత్రము; *~ograph,* ఎండ తీవ్రతను వ్యవధిని నమోదుచేయు యంత్రము, X- కిరణమువలన ఏర్పడు చిత్రము; (v.t.) అట్టి బింబమును తీయు; *~ographer, ~ography,* nn., *~ographic(ally)* adv., *~o-isotope,* రేడియోధార్మిక శక్తిగల ఐసోటోపు; *~o-location* = RADAR యంత్రము; *~ology,* X- కిరణములు రేడియోధార్మికశక్తి మొ. వాని గూర్చిన శాస్త్రీయ పరిశోధన; *~ologist* n., *~ological* a., *~ometer,* వికిరణశక్తి యాంత్రిక బలముగా మారుటను తెలుపు యంత్రము, కిరణ సాంద్రతను కొలుచు యంత్రము; *~ophony,* కాంతి లేదా ఉష్ణ తావికిరణములచే ధ్వన్యుత్పాదనము; *~oscopy,* X- కిరణములద్వారా జరుపు పరీక్ష; *~osonde,* గాలిగుమ్మటములో పైకిపంపగా పైన వివిధ స్తరములలోనుండు పీడనము, ఉష్ణోగ్రత, తేమ మొ.వాని గూర్చి ప్రసారముచేసి పారాచ్యూట్‌ద్వారా అవతరించు చిన్న రేడియోప్రసారక యంత్రము; *~o-telegram,* నిస్తంత్రి, టెలిగ్రాం, నిస్తంత్రి వార్తాప్రసారము; *~o-therapy,* X- కిరణములు లేదా రేడియోధార్మిక కిరణముల ద్వారా జబ్బులు నయముచేయు చికిత్సా విధానము; *~o-therapeutic(s),* ఆ శాస్త్రము.

radio(-)active, a. రేడియోధార్మిక శక్తిగల. **radio(-)activity** n.

radish, n. ముల్లంగి (దుంప), మూలకము.

radium, n. Pitchblende అను ఖనిజమునుండి లభించు రేడియోధార్మిక శక్తిగల లోహాంశము, దీనిని X-ray చికిత్సలో విరివిగా వాడుదురు; *~ emanation,* RADON; *~-therapy,* రేడియంద్వారా లేదా దాని నుండి ఉత్పన్న మగువానిద్వారా చేయు వ్యాధుల చికిత్స, రేడియం చికిత్స.

radius, n. (pl. *-ii*). 1. ముంజేతిలోని లావైన పొట్టిఎముక, ప్రకోష్ఠిక, జంతువుల ముంగాలి ఎముకను, పక్షుల రెక్క ఎముకను దీనికి సమానముగా ఎన్నవచ్చును. 2. (math.). కేంద్రమునుండి వృత్తముయొక్క గాని లేదా గోళముయొక్క గాని పరిధికి గీయు సరళరేఖ, వ్యాసార్ధము, త్రిజ్య; వక్రతా వ్యాసార్ధము (*~ vector,* వ్యాసార్ధ సదిశ; సదిశాఖండము). 3. కేంద్రమునుండి వికిరణమగు ఏదేని రేఖా సముదాయము; చక్రము లోని ఆరె, సైకిలుచక్రములో ఊచ మొ నవి. 4. వృత్తాకారప్రాంతము, (*knows everyone within a ~ of 20 miles,* చుట్టును 20 మైళ్ళ ప్రదేశములోఉన్న ప్రతివ్యక్తిని ఎరుగును; || *the four-mile ~,* లండన్‌లోని Charing Cross చుట్టుసుగల నాల్గుమైళ్ళ ప్రదేశము). 5. (bot.). సంయుక్త పుష్పము కాడ, ఉదా. daisy.

radix, n. (pl. *-ices*). సంఖ్యామానములో ఆధారముగా పెట్టుకొన్న సంఖ్య లేదా మానము, మూలాంకము; (*ten is the ~ of decimal numeration, & of common logarithms,* దశాంశ మానములోను లఘుగణక లేదా సంవర్గ మానములోను 10 మూలాంకము); ఆధారము, మూలము. [L]

radome, n. రాడార్ యంత్రమునకు రక్షణగనుండు విమానము వెలుపలిభాగపు ఉపరితలముపై గుమ్మటమువలెనుండు పైకప్పు. [RA(DAR), DOME]

radon, n. రేడియంధాతువు శిథిలమైపోవునపుడు దానినుండి ఉత్పన్నమగు ఒక మూలధాతువు (ఇది రేడియో ధార్మిక శక్తిగల అనిలరూప ధాతువు. పూర్వము దానిని *niton* అని వ్యవహరించిరి).

raff. = RIFF-RAFF.

raffaelesque. = RAPHAELESQUE.

raffia, n. Madagascar లోని తాళవృక్షజాతి; చాపలు, బుట్టలు, టోపీలు అల్లుటకుపయోగపడు ఈ చెట్టు ఆకుల నార.

raffish, a. అవమానకరమైన, పోకిరియైన, దుష్టమైన, చపలతగల. ~LY² adv., ~NESS n.

raffle¹, n., & v.i. & t. 1. లాటరీ పద్ధతిలో వస్తువులనమ్మట; లాటరీ. 2. vb. వస్తువు కొరకు లాటరీలో ఒకని పేరు చేర్చు, లాటరీ పద్ధతిలో విక్రయించు.

raffle², n. చెత్తచెదారము, పనికిరాని వస్తువులు, పనికిమాలిన సరుకులు.

raft, n., & v.t. & i. 1. తెప్ప, కొయ్యతెప్ప; పడవలకు మారుగా ఉపయోగపడు బల్లకట్టు; ప్రవాహముపై తేలుచుపోయెడి చెట్లు, మంచుగడ్డ మొ. వి; *~sman,* అట్టి తెప్పలపై పనిచేయువాడు. 2. vb. తెప్పపై తీసికొనిపోవు; తెప్పగా ఏర్పడు (ఏర్పరచు); ప్రవాహమును దాటు (తరించు); తెప్పను తయారుచేయు.

rafter¹, n. కొయ్యతో తెప్పను బల్లకట్టును తయారుచేయువాడు.

rafter², n., & v.t. 1. వాసము, ఇంటికప్పు వాసము, త్రావి, సరంబి. 2. v.t. (usu. in p.p.) వాసములమర్చు, వాసపోయు, కూర్చు; || నాగటిచాలు మట్టి ప్రక్కనున్న అంతే స్థలములో పడునట్లుగా దున్నుట, సగము చాలుగా దున్నుట.

rag¹, n. 1. గుడ్డపేలిక, చింపిగుడ్డ, (*in ~s,* పేలికలు); (pl.) చింపిరి దుస్తులు, (*in ~s,* ప్రాతదుస్తులు); GLAD *~s,* (క్రైస్తవుల) ఆదివారపు దుస్తులు; (usu. with neg.) చిన్న పేలిక, (*not a ~ to cover him,* అతనికి కట్టుకొను కాపినమైనలేదు; *spread every ~ of sail,* ఉన్న గుడ్డముక్కలన్ని తెరచాప కెత్తుడి); (collect.) కాగితపు తయారీకి ఉపయోగపడు గుడ్డపేలికల ముడిసరుకు. 2. తునక, మిగిలిన ముక్క, (*flying ~s of cloud,* చలించు మబ్బుతునకలు; *cooked to ~s,* ముక్కలు ముక్కలగునట్లు వండుట; *not a ~ of evidence,* కించిత్తైన సాక్ష్యము లేదు). 3. (derog.). జెండా, ధ్వజము, చేతిరుమాలు, వస్త్రీ, తెరపటము, వార్తాపత్రిక. 4. ముందుకు పొడుచుకొనివచ్చు గొగ్గులుగా ఉండు భాగము (rare). 5. *~-baby,* గుడ్డపేలికలతో చేసిన బొమ్మ; *~-bag,* గుడ్డపేలికలుంచు సంచి; *~-bolt* (n.), బిగువుగా ఉండుటకు వీలుగా ప్రక్కన ముండ్లుండు గడియ; (v.t.) అట్టి గడియలతో బిగించు, *~ paper,* పేలికలతో తయారైన కాగితము; *~tag, ~tag & bob-tail,* అలగాజనము, అల్పులు, కొంచెపు జనము; *~ time,* U.S. లో ఒక రకపు నీగ్రో సంగీతము; (attrib.) అవహేళనాత్మకమైన (*a ~ time army*); *~-wheel,* గొలుసు తగిలించు ముండ్ల చక్రము; *~ wort,* చీలిన ఆకులు, పసుపురంగు పూలుగల ఒక మొక్క.

rag², n. పైకప్పు కుపయోగించెడి పెద్ద దళసరి పలక(రాయి); || దళసరి పలకలుగా చీలు పెద్ద బండరాళ్ళు (CORAL-~, మాడిపోయిన పగడపు స్తరములుండు సున్నపు రాయి; *Kentish, Rowley, ~,* ఆయా ప్రదేశములందు లభించు నాపరాయి).

||**rag³,** v.t. & i., & n. (sl.). 1. చీవాట్లు పెట్టు, తీవ్రముగా నిందించు, తిట్టు; పీడించు, హింసపెట్టు, మొరటు హాస్యమాడు, (ఒక వ్యక్తి గదిలోని వస్తువులను) హాస్యముపట్టించు

టకై చిందరవందరచేయు; ఏడ్పించుటకై అల్లరిచేయు, సందడిగా రౌడీతనముచేయు. 2. n. అల్లరితోకూడిన గందరగోళము.

ragamuffin, n. చినిగిన పేలికలు ధరించి అపరిశుభ్రముగా నున్నవాడు, దిక్కుమాలినవాడు. ~LY[1] a.

rage[1], n. 1. క్రోధావేశము, కోపోద్రేకము; పంచభూతముల తీవ్ర విజృంభణము లేదా భావోద్రేకపు తీవ్రత (*the* ~ *of the wind,* వాయు విజృంభణము; *the* ~ *of the action,* కార్యవిజృంభణము). 2. ప్రబల వాంఛ, తీవ్రాభిలాష (*has a* ~ *for,* or *for collecting first editions,* ప్రథమ ముద్రణములు సేకరించుటకై తీవ్రాభిలాష); బహుళ వ్యాప్తమైన తాత్కాలికోత్సాహమునకు కారణము లేదా రీతి, 'నాగరికము' (*Mrs. Siddons, the open-air cure, was the* or *all the* ~). 3. కవికి లేదా ప్రవక్తకు లేదా వీరునికి కలిగెడు ఆవేశము.

rage[2], v.i. & refl. ఉద్రేకముతో వదరు, రెచ్చిపోవు, పిచ్చిగా లేదా ఉద్రేకముతో అరచు, పూర్తిగా కోపావిష్టుడగు, (గాలి, సముద్రము, మోహము. భావము,యుద్ధము, బాధ, వ్యాధి) తీవ్రమగు, అత్యుగ్రమగు, ప్రబలమగు. ప్రచండమగు; **ragingLY[2]** adv.; refl., esp. తుఫాను మొ వానికి సంబంధించిన) ~ *itself out,* తీవ్రత నిలిచిపోవు.

ragged, a. ముతక, మోటైన, రోమములతో నిండియున్న, కుచ్చులు కుచ్చులుగా వ్రేలాడుచున్న; వంకరటింకర ఉపరితలము లేదా అవరణ రేఖగల, గొగ్గులు గొగ్గులుగానున్న; దోషముగల, అసంపూర్ణమైన, లోపభూయిష్ఠమైన, (~ *rhymes,* విషమాంత్యప్రాసలు; ~ *time in rowing,* అస్తవ్యస్తముగా తెడ్లు వేయుట); తూట్లుపడిన, చింపిన, చీల్చిన, చింపిరిగుడ్డల (వ్యక్తి); ~ *robin,* కెంపు రంగు చీలికరేకుల పూలుగల మొక్క; || ~ *school* (obs.), పేదపిల్లలకుద్దేశింపబడిన ఉచిత పాఠశాల. ~LY[2] adv., ~NESS n.

rag(g)ee, n. రాగులు, తమిదలు. [Hindi]

Raglan, n. భుజములవద్ద అతుకులేకుండ తయారుచేసిన పెద్ద కోటు (చేతులు ఏకాండముగా మెడవరకు కలిసియుండెడిది); also attrib. ~ *sleeve.*

ragout, n., & v.t. కాయకూరలతో కలిసి కొంచెము ఉడికించి బాగుగా సువాసన ద్రవ్యములతో భావనచేసిన మాంసపుముక్కలు; (vb.) అట్లు పచనముచేయు, వండు.

raid, n., & v.i. & t. 1. సైనికుల ఆకస్మికమైన దాడి, (పూర్వము అశ్వికుల) నౌకాదళము, విమానదళము దాడి; ఆకస్మికపు దోపిడి,దురాక్రమణ, పిండారీదండు, చొచ్చుకొనిపోవుట; సందేహాస్పదమైన ప్రదేశములను అక్రమ వ్యాపార కేంద్రములను హఠాత్తుగా రక్షకభట దళము ముట్టడించుట లేదా దాడిచేయుట. 2. vb. దాడిచేయు, కొల్లగొట్టు (జనులపై, స్థలముపై, పశువులపై) హఠాత్తుగా పైబడు. ~ER[1] n.

rail[1], n., & v.t & i. 1. వ్రేలాడగట్టుటకు గాని, గదిలోని భాగములుగాగాని పైవస్తువులు క్రిందపడకుండ రక్షణకై గాని అడ్డముగా కట్టబడిన కర్రలు లేదా లోహశలాకలు, బద్దలు మొ. 2. ద్వారమునకుండు అడ్డు కొయ్య, పనగడి అడ్డుకర్ర (cf. STILE[2]) 3. రైలుదారి కొరకై పునగాని, సగమువరకు గాని భూమిపై పరచిన ఇనుప కమ్మి లేదా కమ్మీల వరుస (*off the* ~*s,* పట్టాలు తప్పిన, గాడితప్పిన, చెడిపోయిన, అస్తవ్యస్తమైన, సరిగా పనిచేయని; *by* ~, రైల్వే ద్వారా). 4. ~*-chair,* రైలుపట్టాను స్లీపర్లకు సంబంధించిఉంచు ఇనుప కొక్కెము; ~ *head,* రైలుమార్గపు కొన; (mil.) రోడ్డు బండ్ల ద్వారా రవాణా ప్రారంభమగు రైలు మార్గములోని స్థలము; ~*-motor,* (ఇంజను లేకుండ) స్వయంచాలక రైలుపెట్టె; *~ *road* (n.), రైలుమార్గము; (v t.) రైలు ద్వారా రవాణాచేయు; || రైలుమార్గము; *at* ~*way speed,* అతివేగముగా; ~, *(way) man,* రైల్వేవాడు; ~wayLESS a., v.i. రైలుప్రయాణముచేయు. ~AGE(4) n., ~LESS a. 5. vb. స్థలముచుట్టు అడ్డకర్రలుకట్టు, బెంచికి అడ్డకర్ర బిగించు, ~-ing[1] n.; రైలుమార్గము నిర్మించు; రైలు మీదపోవు, రైలుద్వారా పంపు.

rail[2], n. ఒకవిధమైన పక్షిజాతి, LAND[1] ~, *water-*~.

rail[3], v.i. తిట్టు, దూషించు, నిందించు, దుర్భాషలాడు. ~ER[1] n., ~ing[2] n., ~ing[3] a., ~ingLY[2] adv.

raillery, n. స్నేహపూర్వక పరిహాసము, హాస్యమాడుట.

raiment, n. (poet. & rhet.). దుస్తులు, ఉడుపులు, వస్త్రాలంకరణ.

rain[1], n. 1. వాన, వర్షము; (~ or *shine,* వాన కురిసినను కురవకపోయినను); (pl.) వానలు, వానజల్లులు, వర్షఋతువు; *the R*~*s,* అట్లాంటిక్ మహాసముద్రములో వాన ఎక్కువగ కురియు ప్రాంతము (4-10° N. lat.); ద్రవపదార్థముగాగాని ఘనపదార్థపు కణములుగాని వర్షమువలె కురియు (*a* ~ *of ashes, frogs, pearls, rice, fire,* భస్మవర్షము, కప్పలవాన, ముత్యాలవాన, బియ్యపువర్షము, అగ్నివర్షము; fig. ~ *of melody, kisses, congratulations,* మధురస్వరవర్షము, ముద్దులవర్షము, అభినందనలవర్షము). 2. ~*-bird,* ఆకుపచ్చ వడ్రంగిపిట్ట; ~*-box,* నాటకములో వర్షధ్వని ననుకరించు యంత్రము; ~ *coat,* నీటిలో తడవనికోటు, వానకోటు; ~*-doctor,* మంత్రశక్తిచే వర్షము కురిపించు వ్యక్తి; ~*drop,* వానచినుకు; ~ *fall,* వర్షపాతము; ~*-guage,* వర్షపాతమును కొలుచు యంత్రము; ~*-water,* వర్షపునీరు; ~*-worm,* వానపాము, ఎర్ర. ~LESS, ~PROOF[2], ~TIGHT, aa.

rain[2], v i. t. *It* ~*s,* వానకురియును, వర్షించును (*it* ~*ed blood, frogs, invitations,* etc., ఇవి జల్లువలె పడియున్నవి; *it* ~*s cat's & dogs,* కుండపోతగా కురియు; *it never* ~*s but it pours,* సంఘటనలు ఒక్కుమ్మడిగా వచ్చిపడును; *it* ~*s in,* వర్షము ఇంటిలోకూడ కురియును; *it has* ~*ed itself out,* వాన వెలిసినది); *God, the sky, the clouds,* ~, వర్షము కురిపించు, వర్షించు; వర్షపుజల్లువలె లేదా వర్షమువలె పడు, రాలు, కురియు (*flowers* ~*ed from their hands,* వారి చేతులనుండి పుష్పములు కురిసినవి; *tears* ~*ed down her cheeks,* ఆమె చెక్కిళ్ళమీదుగా కన్నీరు కురిసినది; *blows* ~ *upon him,* వానిపై దెబ్బలవర్షము పడును; *his eyes* ~ *tears,* వాని కండ్లు అశ్రువులు కురిసినవి; ~ *influence,* ప్రభావమును కురిపించును; *he* ~*ed benefits upon us,* ఆతడు మాపై మేళ్ళు కురిపించినాడు).

rainbow, n. ఇంద్రధనుస్సు, ఇంద్రచాపము, సింగిణి (*lunar* ~, వర్షపు చినుకులపై చంద్రకిరణములు ప్రసరించుటవలన ఏర్పడునది- ఇది చాల అరుదు; *sea* ~, సముద్రపు నీటి తుంపరలపై సూర్యకిరణములు ప్రసరించుటవలన ఏర్పడునది; *secondary* ~, ఇంద్రధనుస్సు లోపలిభాగమునగాని, వెలుపలి

భాగమునగాని వ్యత్యయ వర్ణములతో ఏర్పడెడి మరియొక ఇంద్రధనుస్సు; *all the colours of the* ~, పెక్కు వర్ణములు, శబల వర్ణము(లు); (attrib.) శబలవర్ణముగల, పెక్కు రంగులు కలిసిన; ~ *trout*, California లో దొరకు జెల్ల చేపజాతి.

rainy, a. వర్షముగల, వానకురిసెడి, వర్షముగా నున్న, వాన కురియుచున్న, (~*y weather, climate, day, month, country* etc., వానకాలము, వర్షవాతావరణము, వానదినము, వర్షమాసము, వానదేశము మొ.నవి; ~ *day*, fig., డబ్బు అత్యవసరముగా నున్న చిక్కుపరిస్థితి, దరిద్రపు దినము; *provide against a* ~*y day*, రానున్న చిక్కుపరిస్థితుల నెదురుకొనుటకై ముందు జాగ్రత్తపడు); (మబ్బులు, గాలి) వర్షాగమమును సూచించెడి. ~iLY[2] adv., ~iNESS n.

raise, v.t. (often ~*up*). **1.** లేవదీయు, లేవనెత్తు, నిలబెట్టు; లేపు, నిటారుగా నిలబెట్టు, (~*d him from his knees*, మోకాళ్ళపై నమస్కరించినవాని లేవనెత్తెను; ~ *the standard of revolt*, విప్లవధ్వజమెత్తెను; ~*d pastry, pie*, etc., అంచుకు ప్రక్కభక్ష్యములులేని కేవల పదార్థములు; ~ one *from the dead*, పునరుజ్జీవితుని చేసెను; ~ *the country, city*, etc., దేశ లేదా పట్టణ ప్రజలను ఉద్రిక్తపరచు; *the danger* ~*d his spirits*, అపాయ మాతనిలో ధైర్యము రేకెత్తించెను; ~ *the wind*, (fig.), ఒక కార్యార్థమై ధనము సేకరించు; ~ *a dust*, (lit. & fig.), దుమారము లేవతీయు, సత్యము మరుగుపరచు). **2.** నిర్మించు, కట్టు, సృష్టించు, ఉత్పాదించు, పెంచు, పలుకు, ప్రకటపరచు, మొదలుపెట్టు, అవకాశమును కలిగించు, రాజట్టు, నిలబెట్టు, సాగు, (~ *palace, large, family, blister*, one's *own vegetables, storm, shout, hymn, controversy, prejudice, claim, demand, objection, question*; *a deliverer was* ~*d up*, మోక్షము ప్రసాదించువాడు అవతరించెను; ~ *a laugh*, నవ్వుపుట్టించు; *no one* ~*d his voice*, ఎవ్వడును నోరెత్తలేదు). **3.** పైకి లేవనెత్తు, పై పదవిలోనికి తీసికొను, భూమినుండితీయు, పైకి పంపించు, పదోన్నతునిచేయు; ఉన్నతము లేదా ఉదాత్తముచేయు, అధిరోహింపచునట్లు చేయు, (కంఠధ్వని) హెచ్చించు లేదా శాఖ స్థాయికి పెంచు, (naut.) (భూమి, ఓడ) దృష్టిగోచరమగు, మొత్తమునుపెంచు, మట్టమును పెంచు, (~ one's *hat*, నతిచేయు; ~ one's *glass to*, మరొకరి ఆరోగ్యముకై పానీయము సేవించు; *thousands of tons of coal were* ~*d*, వేలకొలది టన్నుల బొగ్గు వెలికితీసిరి; ~ one's *eyes*, పైకిచూచు; ~ one's *eyebrows*, అహంకారము ప్రదర్శించు లేదా నిర్విణ్ణత ప్రకటించు; ~*d him to the see of York*, ఆతనిని York అర్చిబిషప్ పదోన్నతుని చేసిరి; *trying to* ~ *a degraded class*, పతితోద్ధరణము చేయు ప్రయత్నము; *undertook to* ~ *the spirit of King Solomon*, సాలమన్ రాజు ఆత్మను ఆహ్వానించుటకు సంకల్పించెను, cf. LAY[3]; ~ *Cain, hell, the devil, the mischief*, etc., అల్లరిచేయు, గలభాచేయు; *their voices were* ~*d as in anger*, కోపమువచ్చినట్టు బిగ్గరగా అరచిరి; ~ *income-tax*, ఆదాయపుపన్ను పెంచు; ~ *cloth*, గుడ్డకు మఖ్మల్ వంటి ఉపరితలము కల్పించు; ~ *bread*, రొట్టె పులిసి పొంగునట్లు చేయు; ~ one's *reputation*, కీర్తిని పెంచు; ~ *colour*, రంగు ముదురుచేయు). **4.** విధించు, వసూలుచేయు, ప్రోగుచేయు, సేకరించు, పాటుపడి సంపాదించు, (~ *tax, loan, subscription, money, army, fleet*). **5.** వదలు, విరమించు, శత్రువు ముట్టడిని మాన్పించు; (ఎగుమతి దిగుమతుల) పన్ను ఎత్తివేయు. **6.** p.p. *(vulg.). పెంచి పెద్దజేయబడిన, విద్యాగరపిన. **7. n.** జీతములో పెరుగుదల, పెంపు, పోకర్ జూదము పణము పెరుగుదల, (vb.) బ్రిడ్జి ఆటలో పాట పెంచు.

raisin, n. కొలదిగా ఎండిన ద్రాక్ష.

***raison d'etre*, n.** అస్తిత్వమునకు హేతువు, సమర్థన కారణము, మూలోద్దేశము. [F]

rait. See RET.

raj, n. (Anglo-Ind.; hist.). సార్వభౌమత్వము (*the British* ~ *in India*, భారతదేశములో బ్రిటిషు సార్వభౌమత్వము). [Hindi]

raja(h), n. రాజు లేదా యువరాజు (భారతదేశము, మలయా, జావా మొ. చోట్ల ప్రభువుల బిరుదు). **rajahSHIP n.**

Rajpoot, -put, n. క్షత్రియుడు, రాజపుత్రుడు.

rake[1], n. పండ్లకోల, గొర్రు, దంతె; అట్లు ఉపయోగించెడి చక్రములుగల సాధనము; ఆటబల్లపై డబ్బును ఒకవైపు ప్రోగుచేయుట కుపయోగించు పండ్లకోలవంటి సాధనము.

rake[2], v.t. & i. దంతెతో కుప్పచేయు, ఒకచో చేర్చు, ప్రోగుచేయు, త్రోసివేయు, ఏరివేయు, శుభ్రముచేయు (~ *out the fire*, మంటను ఎగద్రోయు; ~ *up* or *together all possible charges*, వీలైనన్ని అభియోగములు ప్రోగుచేయుడు; ~ *off the leaves*, ఆకులన్నియు త్రోసివేయుడు); పండ్లకోలతో చదునుచేయు లేదా శుభ్రముచేయు; పండ్లకోలతోవలె కెలికి వెదకు, మూలమూలల గాలించి వెదకు, (*has* ~*d all history for proofs*, ఆధారములకోసము చరిత్ర అంతయు గాలించినాడు). మట్టముచేయు, సమతలముగాచేయు; గీకు, గీరు; దెబ్బతో తుడిచిపెట్టవేయు, ప్రేల్చి పొడుగున తుడిచివేయు, (ఓడను) ఈ కొననుండి ఆ కొనవరకు ప్రేల్చు, తేరిపార జూచు, (కిటికీ మొ.) విశాలదృశ్యమును ప్రదర్శించు; త్రుళ్ళగించి, పెళ్ళగించి వెదకు, (*have been raking among* or *in* or *into old records*, పాతదస్త్రాలు గాలించుచుండినాము); ~*off* (colloq.), వాటాను లేదా లాభమును కొట్టివేయు, హరించు, కాజేయు (usu. in bad sense).

rake[3], n. విటుడు, విలాసపరుడు, అవినీతిపరుడు. [for RAKEHELL]

rake[4], v.i. & t., & n. **1.** (ఓడ లేదా దాని ముందుభాగము లేదా దానివెనుక భాగము) వెన్నుదూలముకంటె ముందుకు పొడుచుకొని వచ్చు; (ఓడ స్తంభములు పొగగొట్టములు) ఓడ వెనుకభాగమునకు వాలియుండు; వెనుకకు వంచియుంచు (*bicycle's front forks are* ~*d*, సైకిలు ముందటి ఫోర్కులు వెనుకకు వంగియుండును). **2. n.** వాలుభాగము, వాలియున్న స్థితి లేదా కట్టడము; రంగస్థలపు వేదిక లేదా సభాస్థలి వాలు.

|| **rakehell, n.** (arch.). = RAKE[3]. ~Y[2] a. (arch.).

rakish[1], a. దుర్మార్గపు, దురాచారియైన, పోకిరివంటి. ~LY[2] adv., ~NESS n.

rakish[2], a. (ఓడ) వడిగా ప్రయాణముచేసెడి, వేగముగా పయనించుటకు తయారుచేసిన (కనుక సముద్రపుదొంగల ఓడ అని అనుమానించుట కవకాశముగల).

rale, n. (path.). అనారోగ్యవంతుల శ్వాస కోశములనుండి వినిపించు పిల్లికూతల ధ్వని.

rallentando, (mus.). క్రమముగా తగ్గించెడి. [It.]

||**rallicar(t)**, n. నలుగురు కూర్చుండుటకు అనువైన రెండుచక్రముల బండి.

rally[1], v.t. & i., & n. **1.** మరల కూర్చు, మరల గుమికూడు (t. & i.) చెదరిన సేనలను కూడదీయు, సేనలు కూడుకొను; మరల కయ్యమునకు కారణమగు; కేంద్రీకృత కార్య సాధనకై సహాయముగాచేరు లేదా ఒకటిగా కూర్చు (*rallied his party, his party rallied, round* or *to him*, ఆతని వర్గము మరల ఆతనిచుట్టు చేరినది): సంకల్ప శక్తిచే నవచైతన్యము కూర్చు లేదా పొందు, పుంజుకొను, నవశక్తిని తాల్చు లేదా ఉత్తేజపరచు; అనారోగ్యమును భయమును త్రోసిపుచ్చు, ఆరోగ్యమును స్మృతిని మరల పొందు, పునరుద్ధరించు. **2.** n. కూడుకొనుట (intr.), పునఃప్రయత్నమునకు ఒకటిగా కూడుట; వ్యాధి లేదా బడలిక తరువాత లేదా మధ్యలో కుదుటపడుట, తెప్పరిల్లుట; (tennis, rackets) point సాధించుటకు ముందు ప్రదర్శించు క్రీడావిన్యాసము (వరుసగా కొట్టు దెబ్బలు).

rally[2], v.t. పరిహసించు, ఎగతాళిచేయు, గేలి చేయు. **~ingLY**[2] adv.

ram[1], n. **1.** విత్తులుకొట్టని పొట్టేలు, గొర్రె పోతు. **2.** మేషరాశి. **3.** = BATTER[1]-*ing-~*, కోటగోడలు పడగొట్టు సాధనము; శత్రునావల పార్శ్వములు బ్రద్దలుకొట్టుటకు అనువైన అగ్రభాగముగల యుద్ధనావ; స్తంభములు భూమిలో నాటు యంత్రము పనిచేయుట కనువైన బరువు; నీళ్ళుతోడు యంత్రము; జలపీడనయంత్రపు పిస్టన్; ఫోర్స్పంపు యొక్క నిమజ్జకము. **4.** *~'s-horn*, lit., పొట్టేలు కొమ్ములవంటి ఒక భూషణము.

ram[2], v.t. దిమ్మిసచేయు, (abs.) దిమ్మిస ఉపయోగించు; (స్తంభము,మొక్క మొ.వాని) చుట్టును మట్టి దట్టించి కదలకుండ నిలుపు, పాతుకొలుపు; గట్టి దెబ్బలతో భూమిలోనికి దిగగొట్టు; ఇనుప శలాకతో తుపాకిలో మందు దట్టించు; క్రుక్కు (*~med his clothes into a bag, his hat down his head*, వాని గుడ్డలు ఒక సంచిలో క్రుక్కినాడు, వాని టోపీ తలపై దిగవేసినాడు; *had the list ~med into me by repetition*, చెప్పిచెప్పి ఆపట్టిక అంతయు నాలో క్రుక్కినాడు; *~ the argument home*, వాదమును దట్టించిచెప్పు); కూరు, క్రుక్కు; (ఓడ) ముందుభాగముతో ఢీకొట్టు; (ఒక వస్తువును) తీవ్రముగా మోదు లేదా ఢీకొట్టు (*~med his head against the wall*, తలను గోడకు కొట్టుకొన్నాడు, *~med his horse at a fence*, తన గుర్రముతో దడిని ఢీకొట్టించినాడు); *~ rod*, తుపాకిలో మందు దట్టించు ఇనుపశలాక. **~mER**[1](2) n.

ram[3], n. (naut.). నావ మొత్తము పొడవు.

Ramadan, n. మహమ్మదీయుల సంవత్సరపు 9 వ నెల, రంజాన్ (ఈ నెలలో పగటిపూట ఉపవాసముందురు),రమ్జాన్ పండుగ. [Arab.]

ramal, a. (bot.). శాఖాసంబంధమైన, శాఖనుండి చీలెడి.

ramble, v.i., & n.**1.** విహరించు; (n.) కేళీ విహారము. **2.** ప్రసంగమున శాఖాచంక్రమణము చేయు, అసంబద్ధముగా వ్రాయు లేదా మాట్లాడు,

rambler, n. కృదర్థములలో; పదరుబోతు, అధికప్రసంగి; ఎర్రని తీగగులాబి.

rambling, a. సంచరించెడి, ఇటునటు తిరిగెడి; అసంబద్ధమైన, ఒకదానికొకటి సంబంధము లేని; (మొక్కలు) చెదరి ప్రాకునట్టి, పైకి అల్లుకొనిపోయెడు; (ఇల్లు, వీధి) క్రమరహితమైన, అస్తవ్యస్తముగానున్న. **~LY**[2] adv.

rambutan, n. ఉపరిభాగమున నూగు, లోన రుచికరమైన గుజ్జుగల ఒకరకపు ప్రాగ్భారతదేశపు ఎర్రని పండు. [Malay]

ramekin, -quin, n. రొట్టెముక్కలు, జున్ను గ్రుడ్లు కలిపిఉడికించిన ఒకరకపు పిండివంట. [F]

ramie, n. చీనాలోను తూర్పుభారతములోను ఉండు ఒకరకపు చెట్టునుండి తీయు నార, ఆ నారతో నేసిన గట్టివస్త్రము. [Malay]

ramification, n. శాఖోపశాఖలగుట, వృక్షశాఖల నిర్మాణము; వృక్షశాఖలవలె శాఖోపశాఖలై యుండుట (*the ~s of a river*, నదియొక్క శాఖోపశాఖలు; *the ~s of society, trade, plot, inquiry*, etc.).

ramify, v.i. & t. శాఖోపశాఖలుగ విస్తరించు, శాఖలగు; (usu. pass.) శాఖలుగ విస్తరింపజేయు, శాఖలుగ అమర్చు (*railways were ~ied over the country*, దేశమంతటను రైలుమార్గములు శాఖోపశాఖలుగా నిర్మింపబడినవి).

rammish, a. గొర్రెకంపుగల, దుర్గంధమయమైన.

ramose, a. కొమ్మలుగల, శాఖలుగా చీలుచున్న.

ramp[1], n. ఏటవాలు, కోటగోడల నిర్మాణములో (లోపలివైపు) భూమి తలమునకు గోడ పై భాగమునకు కలుపు ఏటవాలు, చూరువంపు; ఎగుదిగుడుగానున్న ప్రాకారపు కమానుల పునాదులందుండు వ్యత్యాసము; సోపానపంక్తి సట్టుకమ్మీల పై వంపు.

ramp[2], v.i. & t. **1.** (సింహము) వెనుక కాళ్ళ భాగములపై నిలిచి నాలుగు పంజాలను పైకెత్తి భయంకరముగానుండు, అట్టి రూపమును తాల్చు; (now usu. joc.) రేగు, కోపించు, ఉద్రేకించు. **2.** (Archit., of wall) భిన్నతలమునకు ఆరోహించు లేదా అవరోహించు; (archit., mil.) ఏటవాలుతల ముండునట్లు నిర్మించు.

||**ramp**[3], n., & v.i. & t. (sl.). జూదము వృత్తిగాగలవానినుండి అసత్య ఋణమును వసూలుచేయు ప్రయత్నము; ధరలు అత్యధికముగా పెంచుట, *the black-market ~ in whisky*, విస్కీ మూల్యమును నల్ల బజారులో అధికముగా పెంచిన ధర; మోసము, వంచన; (vb) మోసగించు, వంచించి ద్రవ్యము లాగ ప్రయత్నించు, (వ్యక్తిని) మోసమునకు లోనుచేయు.

rampage, v.i., & n. **1.** తీవ్రముగా వర్తించు, రేగు, ప్రకోపించు, ఉద్రేకించు, ఆవేశపడు. **2.** n. తీవ్రవర్తన (esp. *be on the ~*, హింసించు). **~OUS** a., **~ousLY**[2] adv. **~ousNESS** n.

rampant, a. (రాజవంశ లాంఛనములమీద) ముంగాళ్ళపై లేచిన ఉగ్ర (సింహము) (*lion ~, the snob ~*); తీవ్రమైన, ఉగ్రమైన, విశృంఖలమైన, దుష్టమైన, ప్రబలమైన (*is a ~ theorist*, తీవ్ర సిద్ధాంతవాది; *popery is ~ among us*, మాలో పోపుతత్త్వము (రోమన్ కాథలిక్ తత్త్వము) ప్రబలముగా ఉన్నది); అతియైన, సమృద్ధమైన, (*a rich soil makes nasturtiums too ~*, సారవంతమైన భూమిలో కూరాకు సమృద్ధిగా మొలచును); వాలుగాఉన్న ఒక అంచుకన్న రెండవ అంచుపైకి ఉన్న, ఎక్కెడు. **rampANCY** n., **~LY**[2] adv.

rampart, n., & v.t. ప్రాకారము, వప్రము, ప్రహరి; (fig.) రక్షణ, కాపు; (vb) ప్రాకారమువలె రక్షణగా ఉండు.

rampion, n. భక్ష్యయోగ్యమగు తెల్లని నాళములవంటి వేర్లుగల ఘంటాకార పుష్పము.

||**rampire**, n., & v.t. (arch.). = RAMPART.

ramshackle, a. దల్కిందులైన, పిచ్చిగా, ఊగిసలాడు (ఇల్లు, బండి మొ.).

ramson, n వెడల్పు ఆకులుగల వెల్లుల్లి.

ran[1], n. క్రైవ్ దారపు కొలత, ఒక ప్రమాణపు దారము.

ran[2]. See RUN[1].

rance, n, నీలి తెలుపుచారలు చుక్కలుగల ఎర్ర చలువరాయి.

ranch, n.; & v i. **1.** అమెరికా కెనడాదేశము లందలి పశుపాలనక్షేత్రము, గోష్ఠము. **2.** v.i. పశుపాలనక్షేత్రము నిర్వహించు.

rancid, a. దుర్గంధపూరితమైన, కొవ్వుకంపు కొట్టేటి.

rancour, n. బద్ధవైరము, క్రూరద్వేషము, పగ. ~OUS a., ~ousLY[2] adv.

rand, n. **1.** కాలి మడమకు, పాదరక్షకుమధ్య పెట్టిన తోలు. **2.** (దక్షిణాఫ్రికా) నదిలోయ కిరువైపులనుండు మిట్టప్రదేశములు (*the R~,* Johannesburg పరిసర ప్రదేశము).

randan[1], n. ఒకడు చిన్న తెడ్డుతోను ఇద్దరు పెద్ద తెడ్లతోను పడవను నడపు రీతి; అట్లుప యోగించు పడవ.

randan[2], n. వినోద కోలాహలము, సందడి (*on the* ~) [Var. of RANDOM]

randem, adv. & n. ఒకటివెంబడి ఒకటిగా జీనువేసిన మూడు గుర్రములు పూన్చిన; (n) అట్లుపూన్చిన గుర్రములు లేదా బండి.

random, n. & a. **1.** *At* ~, క్రమరహిత (ముగా), గురిలేని, లక్ష్యరహితము (అయిన). **2.** adj. ఆలోచించకుండ చేసిన, గుడ్డిగా చేసిన (~ *sample, selection.* యథేచ్ఛగా తీసిన మచ్చు, ఊరకచేసిన ఎంపిక); (కట్టడమునకు సంబంధించి) ఒకేవిధమైన ఆకార పరిమాణాదులులేని వంకరటింకర రాళ్ళతో కట్టిన. ~LY[2] adv. (rare).

randly, a. ‖ పెద్ద గొంతుగల, గోలచేసెడి, కామోద్రేకముగల, బలిష్ఠమైన, (Sc.); (పశువులు మొ. వానికి సంబంధించి; dial.) దుష్టమైన, మొండి, కామాతురమైన, మదమెక్కిన. ~INESS n.

ranee, n. రాణి.

rang. See RING[2].

range[1], v.t. & i. **1.** వరుసగా లేదా పంక్తులుగా లేదా నిర్ణీతముగా లేదా క్రమముగా లేదా సమూహాముగా ఏర్పరచు లేదా అమర్చు, (usu. pass. or refl.; ~*d their troops,* సైన్యములు వ్యూహాముగా తీర్చిరి; ~*d themselves on each side,* పార్శ్వము లందు వరుసలుతీర్చిరి; *was* ~*d against, among, on the side of, with* etc., ఎదురుగా, గుంపులో, వైపున, వెంట అమర్చిరి; *trees* ~*d in an ascending scale of height,* చెట్లు సోపానక్రమమున నాటబడెను; ~ oneself, స్థిరపడు. **2.** పంక్తిగానుండు, వ్యాపించు, విస్తరించియుండు, ఆయా నిర్ణీత ప్రదేశములందు కనబడు, హద్దులమధ్య మారు (~*s north & south, along the sea,* సముద్ర తీరమువెంట ఉత్తర దక్షిణములుగా వ్యాపించియున్నది, *nightingale* ~*s from the Channel to Warwickshire,* నైటింగేలు పక్షి ఛానెల్ సముద్రతీరమునుండి వార్విక్‌షైర్ వరకు కానవచ్చును. **3.** సరిపడు, తులతూగు, ఈడగు (~*s with the great writers,* గొప్ప రచయితలతో తులతూగును). **4.** క్రుమ్మరు, తిరుగు, లక్ష్యరహితముగ సంచరించు: (*his thoughts* ~ *over past, present & future,* ఆతని భావములు త్రికాలములందు సంచరించును; *ranging fancy,* నిలుకడలేని వాత్సల్యము). **5.** (తుపాకి) గుండ్లను వదలు, (తుపాకిగుండ్లు) పయనించు, పోవు, (దూరము, ~*s over a mile,* మైలు దూరము పయనించును) **6.** అంతట తిరుగు, (తీరము, సముద్రము) వెంట నౌకలో పోవు.

range[2], n. **1.** వరుస, శ్రేణి, పంక్తి, అంతస్థులు (వస్తువులు, భవనములు, పర్వతములు మొ.). **2.** దిక్కు, దశ, (*the* ~ *of the strata is east & west,* స్తరములు (పొరలు) తూర్పుపడమర దిశలుగా విస్తరించియున్నవి; *keep the two buoys in* ~ *with the light house,* దీపస్తంభము దిశగా రెండు ప్లవనములనుంచుము). **3.** పశువులు మేయుటకు లేదా వేటాడుటకు అనువైన ప్రాంతము. **4.** తుపాకి కాల్పులకు లక్ష్యము లుంచిన స్థలము. **5.** ఒక మొక్క వ్యాపించి యున్న క్షేత్రము. ఒక వస్తువుకు సంబంధించిన పరిధి, రంగము. వ్యాపకత, మండలము, పంజిక, మార్పుల పరిధి, మితమానము, తుపాకిమేర, గురికి, తుపాకికి మధ్యస్థలము, (*gives the* ~*s of all species,* అన్నిజాతుల పరిధులను చెప్పును; *the thorniest question in the whole* ~ *of politics,* రాజకీయ రంగమున అత్యంత నిశితమైన ప్రశ్న; *the* ~ *of her voice is astonishing,* ఆమె గాత్రధ్వని విస్తారము, ఆశ్చర్యకరము: *his reading is of very wide* ~, ఆతని పుస్తక పఠనము చాల విస్తారమైనది; *the* ~ *of the barometer readings is about 2 in.,* భారమితి కొలమానము రెండంగుళముల మేర; *Hebrew is out of my* ~, యూదు భాష నా పరిధికి మించినది; *there is a lower* ~ *of prices today,* నేటి ధరలు కనిష్ఠ పరిమితిలోనున్నవి; *the enemy are out of* ~, శత్రువులు పరిధియవతల ఉన్నారు; *have found the* ~ *of our camp;* మన స్కంధావార ప్రదేశము కనుగొన్నారు). **6.** కుంపటులు మొ. ఉంచు వంటప్రదేశము, మహానసము. **7.** ~*-finder,* గురియంత్రము (లక్ష్యమెంత దూరమందున్నదో కొలుచు యంత్రము).

ranger, n. కృదర్థములలో; రాజోద్యాన పాలకుడు; ~SHIP n.; *(R~), అమెరికా COMMANDO సభ్యుడు; (pl.) అశ్వికా లేదా ఇతర సైనికదళము; జ్యేష్ఠ బాలసేవిక.

rank[1], n. **1.** వరుస, పంక్తి, క్రమమైన వరుస (నిలిచియున్న బండ్ల వరుస; చదరంగమున అడ్డగళ్ళ వరుస, opp. FILE[3]). **2.** ప్రక్క ప్రక్కగా నిలిచిన సైనికుల పంక్తి (*the* ~*s were broken,* సైన్యపంక్తులు చెదరిపోయినవి; *the* ~*s* or *the* ~ *& file,* సాధారణ సైనికులు, transf., సాధారణ ప్రజ; *rise from the* ~*s,* సామాన్య సైనికుడు స్వయంకృషిచే ఉన్నత పదవికి వచ్చినప్పుడాడు మాట). **3.** క్రమము, ఏర్పాటు; (*keep* ~, పంక్తిలో క్రమముగానుండు; *break* ~, పంక్తిలో క్రమము తప్పు). **4.** సంఘమందలి విశిష్టవర్గము, గౌరవస్థాయి, పదవి, ఉన్నతస్థానము (*people of all* ~*s,* అన్నివర్గముల ప్రజలు; *persons of* ~, కులీనవర్గము; ~ *& fashion,* అత్యంత నాగరకవర్గము; *the pride of* ~, పదవీ గౌరవము). **5.** మాపనిలో ఒక స్థానము.

rank[2], v.t. & i. (సైనికులను) వరుసగా నిలుపు; తరగతులుగా ఏర్పరచు, ఒక తరగతిలో చేర్చు; *పదవినసుసరించి (ఒక వ్యక్తికంటె) అగ్రత్వమును పొందు, పదవి లేదా స్థానమును కలిగియుండు (~*s among the Great Powers,* అగ్రరాజ్య శ్రేణికి చెందు; ~*s next to the king,* రాజుతరువాతి పదవికి చెందినవాడు); దివాలా ఆస్తిపైన హక్కుదారుల జాబితాలో న్యాయ

సమున్నతమైన స్థానమునుపొందు; (mil.) సైనిక వందనము చేయునప్పుడు వందనస్థానము మీదుగా క్రమవిన్యాసముతో నడచిపోవు.

rank³, a. సమృద్ధముగా పెరిగిన, మోటైన, ముతక, అధికోత్పత్తియగు, విపరీతముగ కలుపుమొక్కలు పెరిగిన, (*roses are growing* ~, రోజాపువ్వులు ఆకులకంటె ఎక్కువ పూసినవి; *land too* ~ *to grow corn*, పైరువేయుటకు సాధ్యముకానంత విపరీతముగ కలుపు పెరిగిన నేల); దుర్వాసనగల, అసహ్యమైన, క్రుళ్ళుకంపుగల; జుగుప్స కలిగించెడి, అసభ్యమైన, నీతిబాహ్యమైన; స్పష్టముగా గుర్తించగల, నిస్సందేహమైన, ప్రత్యక్షముగా అక్రమమని తెలియునట్టి, ఉగ్రమైన, స్పష్టమైన, ఘోరమైన, (~ *treason*, ఘోరమైన రాజద్రోహము; ~ *pedantry*, ఉత్కృష్టమైన ఆడంబరము; ~ *poison*, ఘోరవిషము; ~ *nonsense*, పచ్చి వ్యర్థప్రలాపము). ~LY² adv., ~-NESS n.

ranker, n. సామాన్య సైనిక స్థాయినుండి సైన్యములో ఉత్తమపదవి పొందిన అధికారి.

rankle, v.i. (గాయము, కురుపు) చీముపోయు, సలుపు (arch.); (అసూయ, నిరాశ మొ. వానివలన) కఠిన మనోవ్యథ కలిగించు, మనస్సుకు బాధకలిగించు.

ransack, v.t. (స్థలము, జేబు, అంతరాత్మ) గాలించు, వెదకు, పూర్తిగా శోధించు; (ఇల్లు, దేశము) కొల్లగొట్టు.

ransom, n., & v.t. 1.యుద్ధఖైదీ విడుదలకై యిచ్చు సొమ్ము లేదా ప్రతిఫలము (*hold one to* ~, ప్రతిఫలమునకై ఒక వ్యక్తిని అపహరించి బంధించియుంచు; *worth a king's* ~, అమూల్యమైన); లాభము లేదా మాఫీ మొ. వానికి ప్రతిఫలముగా రాబట్టు ధనము లేదా కుయుక్తి, (*graduated income-tax & death-duties are no more than a fair* ~ *paid by the rich*, క్రమవర్ధి ఆదాయపుపన్ను, చావుపన్నులు ధనికులు చెల్లించు సక్రమమైన ప్రతిఫలములే); ~-*bill*, -*bond*, పట్టుబడిన నౌకను విడిపించుకొనుటకై ప్రతిఫలమిచ్చుటకు వ్రాసిన కరారు నామా లేదా ఒడంబడిక పత్రము. ~LESS a. 2. v.t. విముక్తికలిగించు, ధనమిచ్చి స్వాతంత్ర్యమును లేదా పూర్వస్థితిని పొందు; పాపపరిహారము కావించు, ప్రాయశ్చిత్తము చేసికొను; ప్రతిఫలమునకై చెరపట్టు, ప్రతిఫలము తీసికొని చెరవిడిపించు; లట్టి సొమ్మును బలాత్కారముగ రాబట్టు.

rant, v.i. & t., & n. 1. శబ్దాడంబరముగల భాషనుపయోగించు; నాటకశైలిలో చదువు, ఉగ్గడించు; పెద్దగొంతుతో బోధించు (లొలినాళ్ళ మెథాడిస్టులవలె). ~ER¹ n. 2. n. శబ్దాడంబరముతోడి ఉపాలంభనము; అర్థము లేని ఆడంబర సంభాషణ.

ranuncul|us, n. (pl. ~*uses*, ~*i*). పూల మొక్కల రకములు, కాకపాదము. ~-ACEOUS a. [L]

ranz-des-vaches, n. స్విట్జర్‌లాండు పసుల కాపరులు కొమ్ము వాద్యములో ధ్వనింపజేయు మధురస్వరము.

rap¹, n., & v.t. & i. 1. చురుక్కుమను చిన్న దెబ్బ, మొట్టికాయ (*a* ~ *on the knuckles*, బాలులను శిక్షించుటకై చేతి కీళ్ళపై కొట్టుదెబ్బ, fig., చీవాట్లు); (sl.) (మరియొకనికి బదులుగా అనుభవించు) నింద, శిక్ష; *take the* ~, నింద అనుభవించు; తలుపుతట్టు శబ్దము, ఒకనికి దేవతావేశము కలుగునపుడు వేరొకడు మేజాబల్లను లేదా నేలను తట్టు శబ్దము. 2. vb. వ్యక్తి కీళ్ళపై కొట్టు; 'టప్' అను శబ్దముచేయు (~*ped at the door, on the table*, తలుపుపైన, బల్లపైన టపటప కొట్టెను); ~ *out*, ఉన్నట్లుండి లేదా తటాలున పలుకు; (v.i.) పరుషముగా భాషించు; ~ *out*, పూనకము వచ్చినప్పుడు వృత్తాంతము చెప్పివేయు.

rap², n. 120 గజముల నూలుచుట్టిన కండె.

rap³, n. అణువు, విభజించుటకు వీలుకాని తునక, లేశము, (*don't care a* ~, లేశమైనను లెక్కపెట్టను).

rapacious, a. బలవంతముగా అపహరించెడు, ధౌర్త్యముతో లాగెడి, కొల్లగొట్టెడు, క్రూరముగా ఇతర మృగములను పట్టి చంపి తినెడి. ~LY² adv., rapacITY n.

rape¹, v.t., & n. 1. బలాత్కారముగ తీసికొను; (poet.) స్త్రీని బలాత్కారముగ చెరచు, అనుభవించు. 2. n. (poet.). అపహరణము; బలాత్కారముగా స్త్రీ శీలమును చెరచుట, మానభంగము (fig. *the* ~ *of Austria*, ఆస్ట్రియాదేశపు కొల్ల).

||**rape²**, n. Sussex యొక్క ఆరు మండలములలో ఏదేనొకటి.

rape³, n. గొర్రెల ఆహారమునకై పెంచబడు మొక్కలు; నూనెగింజలకొరకు పైరు చేయబడు మొక్కలు: *wild* ~, ఒకరకపు అడవి మొక్క; ~-*cake*, రేప్ గానుగపిండి; ~-*oil*, కంచెన, సబ్బులు, ఇండియారబ్బరు, తయారుచేయుటకు వాడు రేప్‌గింజల నూనె.

rape⁴, n. ద్రాక్షసారా తయారుచేసిన వెనుక vinegar తయారుచేయుటకు ఉపయోగపడు ద్రాక్షపిప్పి: vinegar తయారుచేయుటకు వాడు పాత్ర.

Raphaelesque, Raff-, a. Raphael అను ఇటలీదేశపు చిత్రకారుని శైలికిచెందిన.

raphia, n. (Bot. name of) RAFFIA.

rapid, a. & n. 1. వడిగల, శీఘ్రమైన, వేగముగల; త్వరితముగా చేయుచున్న లేదా స్వల్పకాలములో ముగింపబడిన; నిటారుగా దిగుచున్న. rapidITY n., ~LY² adv. 2. n. (usu pl.). అతివేగముగా ప్రవహించు ఏటి ఏటవాలు పతనము.

rapier, n. పొడుచుటకు మాత్రముపయోగించు సన్నకత్తి, చిన్నకత్తి, (~-*thrust*, often fig. చాతుర్యముతో వెంటనే చెప్పిన ప్రత్యుత్తరము).

rapine, n. (rhet). కొల్ల దోపిడి; (v t.) కొల్లగొట్టు, దోచు.

rapparee, n. (hist.). 17వ శతాబ్ది Irish అనియతసైనికుడు లేదా దోపిడిగాడు. [Ir.]

rappee, n. మోటురకపు నస్యము. [F]

rapport, n. వార్తాసంబంధము, పత్రవ్యవహారము, వ్రాతకోతలు, సంబంధము (*be in* ~ *with*, సంబంధము కలిగియుండు, సమాచారము ఇచ్చిపుచ్చుకోలు కలిగియుండు).

rapprochement, n. రెండురాజ్యముల నడుమ సౌహార్దసంబంధములు పునఃస్థాపితమగుట, పునర్విశ్వాసారంభము.

rapscallion, n. (arch.). శఠుడు, ధూర్తుడు, మోసగాడు.

rapt, p p., & a. సశరీరముగా లేదా భావనలో, భూమినుండి గాని జీవితమునుండి గాని స్మృతినుండిగాని సాధారణమైన ఆలోచనలనుండిగాని ఇంద్రియజ్ఞానమునుండిగాని ఆకృష్టమైన లేదా తొలగింపబడిన (often *away, up*, etc.); లీనమైన, తన్మయమైన, ఏకాగ్రతతో కూడిన, (*listen with* ~ *attention*, ఏకాగ్రతతో లేదా శ్రద్ధతో వినుట).

raptorial, a. & n. (zool.). ఇతర పక్షులు క్షీరదములు మొ. వానిని తిను పెద్దపక్షి; గ్రద్ద, డేగ, గుడ్లగూబ మొ. పక్షి; క్రూర

మృగము లేదా పక్షి; వేటకై పెంచిన మృగ పక్షులు.

rapture, n. ఆనందపారవశ్యము, మానసికావేశము (*be in, go into ~s*, ఉత్సాహముతో నుండు, ఉత్సాహముతో మాట్లాడు; *~s*, అత్యానందము లేదా దాని ప్రకాశనము); (esp. theol.)వ్యక్తిని ఒక చోటినుండి మరొక చోటికి తీసికొనిపోవుట (esp. heaven). **raptur**OUS, a., **rapturous**LY² adv.

raptured, a. పరిమానందభరితుడైన, ఆనంద పరవశుడైన.

rara avis, n. అపూర్వవస్తువు, అపురూపముగా తటస్థపడు వ్యక్తి లేదా వస్తువు. [L]

rare¹, a. 1.వదులువదులుగా కూర్చిన వస్తువు, దట్టముగాలేని (*the ~ atmosphere of the mountain tops*, కొండశిఖరముపైని అసాంద్రవాతావరణము. 2. విరళమైన, అసాధారణమైన, అపూర్వమైన, అపవాదమైన, సకృత్తుగా కనబడెడి లేదా సంభవించెడి. 3. అసాధారణ విభూతిగల, ఆశ్చర్యకరముగ మంచిదగు, అతివినోదకరమైన, (*a miracle of ~ device; had ~ fun with him*). 4. *~ earths*, అపూర్వ ఖనిజములలో నుండు లోహపు ఆక్సైడ్లు (ఉదా. cerium, lanthanum, yttrium). ~LY² adv., అరుదుగా, తరచుగాని; సున్నితముగా, అపూర్వ పరిమాణములో. ~NESS n.

***rare²**, a. పూర్తిగా ఉడుకని (మాంసము), సగము ఉడికిన (గ్రుడ్లు).

rarebit, n. See WELSH¹ *rabbit*.

raree-show, n. పెట్టెలో కొనిపోవు బొమ్మల ప్రదర్శనము; ఏదేని ప్రదర్శనము, వింత దృశ్యము.

rare|fy, v.t. & i. (వాయు) సాంద్రతను లేదా ఘనత్వమును తగ్గించు; (వ్యక్తి స్వభావమును) దోషరహితముచేయు, సంస్కరించు; (భావమును) సూక్ష్మముచేయు; సాంద్రత తక్కువగు. ~FACTION, ~FICATION, nn., ~factIVE a.

rarity, n. అపూర్వత, అరుదు, దుర్లభత; అసాధారణ వస్తువు, అపూర్వవస్తువు, అపురూప వస్తువు.

rascal, n. & a. 1. శఠుడు, ధూర్తుడు, తులువ, తుంటరి, (often playfully to child etc.; *you lucky ~!*, తుంటరిపెధవ!). 2. adj. అల్లరిమూకకు చెందిన (arch.; *the ~ rout*, సామాన్య జనసమూహము). ~DOM, ~ISM(2), **rascal**ITY, nn., ~LY¹ a.

rase. See RAZE

rash¹, n. చర్మముమీద ఏర్పడు మచ్చలు లేదా దద్దులు.

rash², a. తొందరపాటుగల, దుడుకైన, అతిసాహసికమైన, ముందువెనుకలు గమనించని, సావధానతలేని కార్యము లేదా అవివేకపు పని. ~LY² adv., ~NESS n.

rasher, n. కాల్చిన పందిమాంసపు ముక్క, వల్లూరము ఊరవేసిన పందిమాంసపు ముక్క.

rasp, v.t & i., & n. మోటు ఆకురాయి (తో రాచు); మోటుగా గీకు, (వ్యక్తిని లేదా ఆతని మనసును) నొప్పించు, కోపము తెప్పించు; గోకివేయు; గీకు, చప్పుడుచేయు. **rasp**ER¹ n., (esp hunting) దాటుటకు శక్యముకాని ఎత్తైన కంచె.

raspatory, n. శస్త్రచికిత్సలో వాడు ఒకరకపు ఆకురాయి.

raspberry, n. 1. కోరింద(కాయ) చెట్టు. 2. (sl.) అసహ్యమును లేదా పరిహాసమును లేదా అసమ్మతిని తెలిపెడి ధ్వని లేదా సైగ లేదా చేష్ట; త్రోసివేయుట, తీసివేయుట. 3. *~-canes*, రాస్బరిమొక్కలు; *~ vinegar*, రాస్బరి షర్బతు.

rasse, n. ఒకవిధమైన పునుగుపిల్లి. [Javanese]

rat¹, n., & v.i. 1. ఎలుక, మూషికము, మొర్దనగాడు, పందికొక్కు (MUSK ~, చుంచుఎలుక, చుండెలుక; WATER-~, నీటియెలుక; *black* or *old-English ~*, ఒకప్పుడు ఇంగ్లాండులో ప్రచురముగ ఉండిన ఎలుకజాతి; *smell a ~*, శంకించు, అనుమానించు; *like a drowned ~*, తడిసి ముద్ద అయిన వ్యక్తి; *Rats!*, sl., సింగినాదం, చెత్త!). 2. (pol.). క్లిష్టకాలమున స్వపక్షమును విడిచిపోవు అవకాశవాది. 3. సమ్మెలో చేరని కార్మికుడు, కార్మికసంఘముకోరిన వేతనముకంటె తక్కువ వేతనమునకు పని చేయువాడు. 4. *~-catcher*, ఎలుకలు పట్టువాడు, (sl.) సంప్రదాయవిరుద్ధమైన వేట దుస్తులు; *~s' bane*, ఎలుకల విషము (now only in literary fig. use); *~ race*, తీవ్రమైన పోటీ; *~'s-tail*, ఎలుకతోక ఆకృతిగల వస్తువు, ఉదా. ఒకరకము ఆకురాయి; ~s tail, వెంట్రుకలులేని గుర్రపుతోక, అట్టి తోకగల గుర్రము; ~tailED² a. (*~-tail spoon*, ఎలుకతోకవంటి పిడిగల చెంచా లేదా గంటె); *~-trap*, ఎలుకబోను, పండ్లుగల రెండు ఇనుపరేకులను కలిపి చేసిన సైకిలు పెడల్; ~tY² a. (in n. senses & sl., చెడుపైన, చిరచిరలాడెడి, శీఘ్ర కోపియైన). 5. v.i. ఎలుకలను వేటాడిచంపు, రాజకీయములలో అవకాశవాదము ననుసరించు; *~ on*, (వ్యక్తిని) నట్టేట వదలు. ~tER¹ n.

rat², v.t. 3rd sing. pres. subj. (vulg.). = DRAT.

rata, n. New Zealand లోని ఎర్రచందనపు చెట్టువంటి పెద్దవృక్షము, దీని గట్టికలప, పూలు ఎర్రగానుండును. [Maori]

rat|able, a. అనురూప, యథానుపాత, తగినట్లుగా (arch.); || స్థానికమైన పన్నులు వేయదగిన. ~aBILITY n., ~abLY² adv.

ratafia, -fee, n. బాదము, ఆప్రికాట్, చెర్రీ మొ. వాని రుచి యెక్కించిన సారాయము; అట్టి రుచిపట్టించిన ఒకతీరు బిస్కెటు; ఒక విధమైన చెర్రి. [F]

ratal, n. రేట్లను లెక్కగట్టుటకు పరిగణించు రాశి, మొత్తము (also attrib., as *the ~ qualification for vestries*).

rataplan, n., & v.t. & i. 1. మృదంగధ్వని, మద్దెల చప్పుడు. 2. vb. మృదంగధ్వనిచేయు, మద్దెల వాయించు. [F]

ratchet, ratch, nn., & vv.t. 1. ఒకవంకకే కదలుటకు వీలగునట్లు శలాకకుగాని చక్రమునకు గాని అమర్చిన పండ్లవరుస లేదా పండ్ల అంచు; (*~-wheel*, పండ్లచక్రము). 2. v.t. పండ్ల అంచు సమర్చు, అట్టి ఆకృతి కలిగించు.

rate¹, n. 1. (రెండు రాసులమధ్య) నిష్పత్తి; ధర, వెల, మూల్యము, రేటువెల, పన్ను, సాపేక్ష వేగము, నియతప్రమాణము, (*going at the ~ of six miles an hour*, గంటకు ఆరుమైళ్ళ వేగముచొప్పున పోవుట; *can have them at the ~ of 1/- a thousand*, 1/-కి వేయి చొప్పున వాటిని తీసికోవచ్చును; *the death-~ was 19 per mile*, మైలుకు 19 చొప్పున చచ్చినారు; *the ~ of interest, wages, etc., is to be regulated*, వడ్డీ యొక్కయు వేతనముల యొక్కయు రేటు చట్టబద్ధము చేయబడవలెను; *the high ~s charged by the railways*, రైల్వేవారు విధించెడు అధికమూల్యములు; *at that ~*, (colloq.), ఆ ప్రకారముగా ఐనచో, ఆ ఊహ నిజమైనచో; *at any ~*, ఎట్లాగైనను, ఏ విధ

ముగా అయినను; *the low ~ at which you value it*, నీవు వెలకట్టెడి ఆ తక్కువ ధర చొప్పున ఐన; *sell at a high ~*, ఎక్కువ ధరచొప్పున అమ్ముము; *win success at an easy ~*, స్వల్పమూల్యముతో గెలుపొందుము; *went off at a great ~*, మిక్కిలి వేగముతో పోయెను; *pauperism increases at a fearful ~*, దారిద్ర్యము భయంకర వేగముతో పెరిగిపోవుచున్నది). **2.** ‖ స్థానిక అవసరములకై స్థానికప్రభుత్వము విధించు పన్ను (*~s & taxes*. శిస్తులు మరియు పన్నులు; *a 6d. ~ is raised for the public library service*, ప్రజాగ్రంథాలయ సేవకై 6 పెన్నీల రేటు పెరిగినది). **3.** శ్రేణి, తరగతి (in FIRST, SECOND, THIRD, etc., ~, ప్రథమ, ద్వితీయ, తృతీయశ్రేణిలో). **4.** ‖ ~ *payer*, నగరపాలిక విధించు పన్ను చెల్లించు పౌరుడు.

rate², v.t. & i. **1.** విలువకట్టు, మదింపుకట్టు, అంచనావేయు (*I do not ~ his merits high*, ఆయన యోగ్యతకు నేను ఎక్కువ విలువకట్టను; *each offence is ~d at a fixed sum by way of penalty*, ప్రతినేరమునకు నిర్ణీత ద్రవ్యము జుర్మానాగా అంచనా వేయబడినది; *over ~*, ఎక్కువ అంచనావేయు; *under ~*, తక్కువ అంచనా వేయు); (నాణెములకు, లోహములకు) నిర్ణీతమైన విలువను ఆపాదించు (*the copper coinage is ~d much above its real value*, రాగినాణెముల విలువ అందులోని రాగి విలువకంటె చాల ఎక్కువ); భావించు, పరిగణించు (*I ~ him among my benefactors*, ఆయనను నా శ్రేయోభిలాషులందొకనిగా పరిగణింతును). **2.** ‖ (Usu. in pass.) స్థానిక రేటు చెల్లింపునకు లోబడి విధించు, పన్నువిధించు, యోగ్యతా కారణమగు; (*we are highly ~d for education*, విద్యకొరకై మేము ఎక్కువ పన్ను చెల్లించవలెను; *houses are ~d at a sum smaller than the rent*, ఇండ్ల బాడుగ మొత్తముకంటె తక్కువ మొత్తముపై పన్నులు విధించుచున్నారు). **3.** ~ *up*, (ప్రమాదములకు ఎక్కువ గురియగు అవకాశమున్న వ్యక్తికి) భీమాలో ఎక్కువ ప్రీమియంను విధించు. **4.** (naut.). నౌకోద్యోగులలో ఒక అంతస్థు; (intr.) పరిగణనలోనికి వచ్చు.

rate³, v.t. & i. తిట్టు, చీవాట్లుపెట్టు, కోపముతో అదలించు; (rare)(కోపముతో) విరుచుకపడు.

rate⁴. See RET.

rateable. RATABLE అను పదమునకు రూపాంతరము.

ratel, n. ఆఫ్రికా, ఇండియా దేశములందు కానవచ్చు నేలబొరియలందుండు రాత్రించర స్తనజాతి క్రూరజంతువు. [Africaans]

-rater, n. నిర్దిష్టమైన టన్నుల బరువులను మోయుచు విహరించు పందెపునౌక (*10-~, 2½-~* etc.).

‖**rath**, n. (Ir. ant.). ప్రాగైతిహాసిక పర్వత దుర్గము. [Ir.]

‖**rathe**, a. (poet.). సంవత్సరారంభమున లేదా దినారంభమున వికసించెడి లేదా పచ్చెడి; *~-ripe, rathripe*, అకాల పక్వమయ్యెడి, త్వరగా వికసించెడి, ముందుగా పండిపోయెడి; (n.) అకాలమున పక్వమగు ఆపిల్ పండు, బఠాణి మొ.

rather, adv. **1.** వాస్తవముగా, ఎక్కువగా, బహుశః, ముఖ్యముగా, విశేషముగా, (*is ~ good than bad*, చెడుకంటె మంచియే ఎక్కువ; *derived ~ from imagination than reason*, చాలవరకు ఊహాజన్యమైనదే కాని హేతువాదజన్యము కాదు; *orderliness is not the result of law, ~ it is the cause of it*, సక్రమ వ్యవస్థ శాసనఫలితముకాదు, అది శాసనావిర్భావ హేతువనుటే ఎక్కువ సమంజసము. *late last night*, or *~ early this morning*, గతరాత్రి చివరన లేదా అంతకంటె ఈనాటి ప్రాతఃకాలాన); *the ~ that*, చాల ఎక్కువ ఎందువల్ల ననగా. **2.** ప్రకారాంతరమున, ఇంచుమించు, సుమారుగా, కొంతవరకు, (*I ~ think you know him*, మీరాతని ఎరుగుదురని నేను కొంతవరకనుకొనుచున్నాను; *the performance was ~ a failure*, ఆ ప్రదర్శనము ఇంచుమించు విఫలమే; *was ~ good*, కొంతవరకు మేలే; *fell ~ flat*, ఇంచుమించు చతికిలబడ్డట్లే). **3.** మరొకదానికంటె ఇష్టముగా, ఎంచుకొనుటకై, త్వరగా, వేరొక అట్టిదే వ్యాకరణ రూపముకన్న ముందే ఎన్నుకొన్న వైకల్పిక రూపముగా (*would much ~ not go*, అంతకంటె పోకపోవుటయే మేలు; *he would ~ have died than refused*, తిరస్కరించుటకంటె చావే మేలనుకొనెడివాడు; use *soft water ~ than hard*, కఠినజలముకంటె మృదుజలమే వాడుము; *the desire to seem clever ~ than honest*, నిజాయితీపరుడుగాకంటె తెలివికలవాడుగా కనపడవలెననెడి కోరిక; *he resigned ~ that stifle his conscience*, అంతరాత్మను చంపుకొని ఉండుటకంటె రాజీనామా చేసినాడు; *I had ~ err with Plato than be right with—*, ప్లేటోతో పాటు తప్పైన చేయుదునుగాని ఫలానివానితో ఒప్పుకూడ చేయను. **4.** ‖ (colloq.). (In answers) తప్పకుండ, ఏలాటి సంశయము లేకుండ, నిశ్చయముగా (*Have you been here before?— R~!*, ఇంతకుపూర్వము నీవిచ్చట ఉంటివా?—నిశ్చయముగా (ఉన్నాను)).

***rathskeller**, n. భూగర్భ గృహపు పానశాల. [G]

rati|fy, v.t. స్థిరపరచు, రూఢిపరచు, ఆమోదించు, (ఒకరి పేరుతోడి ఒడంబడికను) ఔపచారికముగా గాని, సంతకముద్వారా గాని అంగీకరించు. ~FICATION n.

ratine, n. స్పాంజి వస్త్రమును పోలిన దుస్తుల కొరకైన గుడ్డ. [F]

rating¹, n. RATE² యొక్క కృదర్థరూపములలో; ‖ నగరపాలిక రేటుగా నిర్ణయింపబడిన మొత్తము; (naut.) నౌకసిబ్బందిని గూర్చిన వివరములుండు పుస్తకములో ఉద్యోగియొక్క స్థానము, హోదా, ‖ ఉద్యోగాధికారములులేని నావికుడు; ‖ (collect.) ఒక అంతస్థుకు చెందిన వ్యక్తులందరు, మోసెడి బరువునుబట్టి వర్గీకరింపబడిన పందెపు నౌకల వర్గములలో ఒకటి.

rating², n. కోపముతో గద్దించుట, ఘాటుగా చీవాట్లుపెట్టుట.

ratio, n. (pl. ~s). నిష్పత్తి, రెండుసంఖ్యల విలువగల సంబంధము, అనుపాతము.

ratiocin|ate, v.i. తార్కిక పద్ధతులను అనుసరించు, ఔపచారిక హేతువాదముచేయు, న్యాయములు లేదా తర్కమాలలు ప్రయోగించు.

ration, n., & v.t. **1.** (usu. pl.). దినబత్తెము; కరవు సమయములందలి పరిమితాహార సామగ్రి; (*~ book, card*, రేషన్ కార్డు), అత్యవసరమైన సరుకులు; (pl.) సరుకులు. **2.** పరిమిత ప్రమాణపు దినబత్తెమునకు (వ్యక్తులను, ఆహారసామగ్రిని, దుస్తులను అనువుగ) పరిమితముచేయు.

rational, a. & n. **1.** వివేక విశిష్టమైన, వివేచించెడి; తెలివికల, స్వస్థచిత్తుడైన, న్యాయా

తిరి క్రమముకాని, చెలివిమాలని, అతికాని; హేతువాదముపై ఆధారపడు, మతము ఆచారముల విషయమున హేతువాద బద్ధము కాని వానిని విసర్జించువాడు, తర్కశీలుడు; (~ *dress*, స్త్రీల పూర్వకాలపు దుస్తులు; *has* ~ *leaning in religion*, సాక్షాత్కారము మహిమలు మొ. వాని విషయమై నమ్మకము లేకుండు). **2.** (math.). అకరణీయ పరిమేయ(ము) (opp. SURD). ~ITY n., ~LY^{2} adv. **3.** n. pl. స్త్రీల పూర్వకాలపు దుస్తులు.

rationale, n. హేతువాదపూర్వక వివరణ, కారణములు చెప్పుట, (now rare); మూల కారణము, తార్కికాధారము.

rational|ism, n. మతమునందలి ప్రకృత్యతీత విషయములను సహేతుకముగా వివరించు పద్ధతి లేదా ఇతరవిషయములందువలె మత విషయమునకూడ హేతువాదమును తుది ప్రమాణముగా సంభావించుట; జ్ఞానమునకు హేతువాదమే సత్యపు పునాదియను సిద్ధాంతము (opp. *empiricism, sensationalism*). ~IST(2) n. & a., ~istIC a., ~istICALLY adv.

rationaliz|e, -is|e, v.t. & i. హేతువాద పూర్వకముగా వివరించు, సహేతుకముగా రూఢిచేయు; హేతువాదియగు లేదా హేతువాదిగా వ్యవహరించు; (math.) పరిమేయీకరించు లేదా అకరణీయములుగా చేయు; (econ.) శ్రమ, కాలము, వస్తుసామగ్రి దుర్వినియోగము కాకుండునట్లు (ఒక పరిశ్రమను) చక్కబెట్టు లేదా చక్కదిద్దు. ~ATION n.

ratite, a. (ornith.). *Ratitae* జాతికి చెందిన, ఉష్ట్రపక్షి, emu పక్షి, cassowary పక్షి మొ. అడుగులేని వక్షశ్శల్యజాతికి చెందిన, (opp. CARINA*te*).

ratlin(e), -ling, n. (usu. pl.). ఓడ స్తంభముల కట్టుత్రాళ్ళకు అడ్డముగా మెట్లవలె కట్టిన చిన్నపగ్గము(లలో ఒకటి).

ratoon, n., & v.i. చెరుకు కోసిన తరువాత దాని వేరునుండి పుట్టు క్రొత్తమొలక; (vb) ఆ విధముగా క్రొత్తమొలకలు వేయు. [Sp.]

rat(t)an, n. వేత్రపుచెట్టు, బెత్తముచెట్టు, ప్రేముచెట్టు; బెత్తముల కుపయోగపడు కాడ; కట్టడపుపనులలోవాడు ప్రేముబద్దలు. [Malay]

rat-tat, ratatat, rat-tat-tat, n. ఒక వస్తువుపై తట్టుటవలన కలుగు తపతపధ్వని.

rattle^{1}, v.i. & t. టపటప చప్పుడుచేయు (*he* ~*d at the door*, ఆతడు టపటప తలుపు కొట్టెను); గలగల మాట్లాడు (often *on, away, along*); చప్పుడుచేయుచు కదలు లేదా పడు, వేగముగా బండిని త్రోలు లేదా స్వారి చేయు లేదా పరుగెత్తు (usu. *down, along, past*, etc.); (part.) వేగముతో కూడిన, ఉద్ధృతమైన, (*a rattling wind*, రివ్వుమని వీచు గాలి; *a rattling pace*, వేగపు చలనము, త్వరితగతి), ఎన్నతగిన, శ్రేష్ఠమైన, (preceding *good* etc.) (*had a rattling good dinner*, మృష్టాన్నపు విందు లభించెను); (గొలుసు, కిటికీ, పింగాణిపాత్రలు) గలగల మనిపించు; (~ *the sabre*, కత్తి ఝళిపించు లేదా యుద్ధము ప్రకటింతుమని బెదరించు); గబగబచెప్పు లేదా గడగడ వల్లించు (usu. *off, out, over, away*, etc.); ఉత్తేజపరచు, (sl.) ఉద్రేకపరచు లేదా ఉసికొలుపు, ఆందోళనచేయు, విభ్రమము కలిగించు, బలహీనపరచు, భయపెట్టు; గబగబ కదలునట్లుచేయు (~ *fox*, వెన్నంటి తరుము; ~ *up the anchor*, లంగరు లేవనెత్తు; ~ *bill through the House*, బిల్లును శాసనసభలో త్వరగా ఆమోదింపజేయు).

rattle^{2}, n. **1.** కరకర చప్పుడుచేయు గిరక లేదా గిలక; రాటిల్ సర్పము తోకయందుండు వలయాస్థుల వరుస; గింజలుపండి కాయలు గలగలమని చప్పుడుచేయు జాతి మొక్క; గలగలధ్వని, గందరగోళము, గలభా, ఆడంబరపు నడక, చప్పుడు, (*death*-~, చావుగురక; *the* ~*s*, పిల్లికూతల జబ్బు); వాగుడు, వట్టి మాటలు, పనికిమాలినమాటలు; వసపోసిన పిట్ట, వాగుడుకాయ. **2.** ~*-bag, -bladder, -box*, ఆ ఆకారములలో చేసిన గిలక్కాయలు; ~*-brain, -head, -pate*, మందబుద్ధి, బుద్ధిహీనుడు, ఖాళీబుర్ర; ~-brainED^{2}, ~headED^{2}, ~patED^{2}, aa.; ~ *snake*, తోకతో గలగల చప్పుడుచేయు సాధనమున్న అమెరికాదేశపు విషసర్పము; ~*trap* n. & a., డొక్కు (బండి మొ. వి); (pl.) కలగూరగంప, వింతలు విశేషాలు.

rattler, n. కృదర్థములలో; సర్వోత్కృష్టమైన మచ్చు; *rattle-snake, రాటిల్ సర్పము.

ratty. See RAT^{1}.

raucous, a. బొంగురుపోయిన, కర్కశ ధ్వనిగల. ~LY^{2} adv. [L]

|| **raughty.** See RORTY.

rauque, a. (rare). బొంగురుపోయిన. [F]

ravage, v.t. & i., & n. **1.** నాశముచేయు, దోచుకొను, (t. & i) కొల్లగొట్టు, ధ్వంసము చేయు. **2.** n. వినాశము, నష్టము, విధ్వంసము; (esp. pl.) విధ్వంసన ఫలితములు.

rave^{1}, n. బండియొక్క పార్శ్వభాగపు కమ్మీ; (pl.) బండికి రెండుప్రక్కల దాని క్షమతను పెంచుటకు అమర్చు శాశ్వతమైన లేదా తాత్కాలికమైన చట్రము. [also *rathe*(dial.)]

rave^{2}, v.i. & t., & n. **1.** సన్నిపాత రోగమున తీవ్రముగా ప్రలాపించు, అసంబద్ధముగా మాటలాడు, సలపరించు (often *about, against, at, of, for*; *raving mad*, అదుపు పెట్టరాని పిచ్చికూతలుకూయు); (సముద్రము, గాలి) ప్రచండముగా ఘోషించు; ఆనంద పారవశ్యముతో మెచ్చుకొను ఆనంద పరవశమగు, పిచ్చికేకలువేయు (~ one's *grief*, దుఃఖమును వెళ్ళబోసికొను); ~ one*self hoarse*, గొంతు బొంగురుపోవునట్లు అరచు; ~ one*self to sleep*, అరచి అరచి నిద్రపోవు; *storm* ~*s itself out*, తుఫాను రేగిరేగి శమించును. ravING^{1}(1) n. **2.** n. గాలి మొ. వాని ప్రచండఘోష; (సినిమా, నాటకము మొ.వాని) అత్యుత్సాహముతో కూడిన సమీక్ష; (sl.) అతిమోహము, కామోద్రేకము, కామోద్రేక లక్ష్యము.

ravel, v.t. & i., & n. **1.** చిక్కులోపెట్టు లేదా చిక్కులోపడు, చిక్కుచేసిపెట్టు, చిక్కగు, (దారము మొ. వాని లేదా ప్రశ్నను సమస్యను చిక్కుచేయు; p.p. *the* ~*led skein of life*, చిక్కుపడ్డ కండెవంటి జీవితము); (i. & t.) అంచులు చినిగిపోవు, అంచుదారముల చిక్కుతీయు; ~lING^{1}(2) n.; చిక్కు విడదీయు, చిక్కుతీయు, ప్రత్యేకమైన దారములను, పోగులను వేరుచేయు. **2.** n. చిక్కు, ముడి, క్లిష్టత; చిక్కు విడిపోయిన లేదా వదలైన అంచు.

ravelin, n. (fortif). దుర్గబహిర్వేష్టనము, కోట పరిఖ వెలుపల త్రిభుజాకారముననుండు కట్టడము. [F]

raven^{1}, n. & a. **1.** మాలకాకి, బొంతకాకి, కాకోలము, ద్రోణకాకము. **2.** adj. కాకి రెక్కలవలె నల్లనైన (~ *locks*, నల్లని ముంగురులు).

raven^{2}, v.i. & t. దోచుకొను; (intr.) దోపిడికి పోవు, ఆహారమును లేదా సొమ్మును బలాత్కారముగా దోచుకొనుటకై వెదకు, ఎరను

పట్టుటకై పొంచియుండు; (t. & abs.) ఆబతో (పుల్లె గండుగా) ఆత్రముగా తిను;ఎక్కువ ఆకలిగానుండు, కఠోరక్షుధార్తుడై యుండు.

ravenous, a. అత్యాశగల, క్రూరమైన (now rare); ఆశనాతురమైన, అన్నాతురమైన; (esp. ~ *hunger, eagerness,* అతిబుభుక్ష, అత్యాశ), అన్నపానములులేక చిక్కిపోయిన, క్షుధార్తమైన. ~LY² adv., ~NESS n. (rare).

ravin, n. (poet., rhet.). దోపిడి, దొంగతనము, కొల్ల; ఎరను బలాత్కారముగా పట్టుకొని తినుట, (*beast of* ~, క్రూరమృగము); లూటి, దోచుకొనబడినది.

ravine, n. ఇరుకుగా లోతుగానుండు త్రోవ, కొండలోని పగులు. ~ED² a.

ravish, v.t. 1. (వ్యక్తిని, వస్తువును) బలాత్కారముగ ఎత్తుకొనిపోవు లేదా అపహరించు (now rare); (మృత్యువు, పరిస్థితులు) ప్రాణము లపహరించు లేదా కనుమరుగు చేయు. 2. (స్త్రీని) బలాత్కారముగ చెరచు, శీలభంగముచేయు, చెరపట్టు. ~ER¹ n. 3. ఆనంద పరవశముచేయు, మోహింపజేయు, మైమరపించు, ఆనందము కలిగించు. ~ING² a., ~ingLY² adv., ~MENT n.

raw, a. & n., & v.t. 1. వండని, ఉడకని, అపక్వ, కాల్చని (~ *cream,* పచ్చిపాల నుండి తీసిన మీగడ; ~ *brick,* కాల్చని ఇటుక); వండని పచ్చి; ముడి (సరుకు), పూర్తిగా తయారుకానిది; (~ *silk,* పట్టు కాయలనుండి తీసినది; ~ *cloth,* శుభ్రపరచని గుడ్డ; ~ *hide,* పచ్చితోలు లేదా పదును చేసి శుభ్రపరచని తోలు, దానితో తయారు చేసిన త్రాడు లేదా కొరడా; ~ *spirit,* నీరుకలపని సారా; ~ *grain,* ముడి ధాన్యము, ఉప్పుడుచేయని బియ్యము; ~ *material,* ముడిసరుకు; *the finished product of one industry is the* ~ *material of another,* ఒక పరిశ్రమలోని పూర్తిగా తయారైన వస్తూత్పత్తి మరియొక పరిశ్రమకు ముడి సరుకు; *the* ~ *material of an army is men,* సైన్యమునకు పురుషులే ముడిసరుకు); ముతక, మెరుగుపట్టని లేదా తీర్చిదిద్దని; అనుభవములేని, అశిక్షితమైన, ప్రావీణ్యములేని, క్రొత్త పరిచయముగల, (*is a* ~ *lad,* అశిక్షిత బాలుడు; ~ *recruits,* క్రొత్తగా చేర్చుకొనబడినవారు); పైచర్మము ఒలువబడిన; ~ *edge* (of cloth), పోగులు వదలి వేయబడిన అంచు, లేదా బొద్దుదిద్దని; (వాతావరణము, దినము) మబ్బుబట్టిన, చలితో కూడిన, పొగమంచుపట్టిన; ~*-boned,* ఎముకలు కనిపించెడి, కళ్యావశిష్టముగా చిక్కిపోయిన; ~DEAL², అన్యాయపు టాదరణ; ~ *head & bloody bones,* చిన్నపిల్లలకు భయాశ్చర్యములు కొలుపుటకు చెప్పెడి బూచివృత్తాంతము, మృత్యుసూచక కపాలము మరియు X ఆకారముగా అమర్చిన ఎముకలు, (కథాకథనశైలి) మహా అసహ్యమైన, భయంకరమైన. ~ISH¹(2) a., ~NESS n. 2. n. దేహముపై చర్మమురేగిన ప్రదేశము; *touch one on the* ~, మర్మము నాటపలుకు, నొప్పించు. 3. v.t. (గుర్రము వీపును) చర్మము రేగునట్లు రుద్దు.

ray¹, n, 1. కిరణము; కాంతికిరణము (*Rontgen* or *X*~*s,* సాధారణ కాంతికిరణములు చొరజాలని వస్తువులనుకూడ చీల్చుకొని పోవునట్టి కిరణములు; *Becquerel* ~*s,* రేడియో ధార్మిక పదార్థములనుండి వెలువడు కిరణములు). 2. వేడి లేదా ప్రకాశమానము కాని ఇతర భౌతికశక్తినుండి ప్రసరించు అట్టిదే కిరణము లేదా రేఖ; (fig.) ఉత్తేజ కాంశము; (*a* ~ *of hope,* ఆశాకిరణము, ఆశాలేశము; *a* ~ *of truth,* సత్యలేశము; *a* ~ *of genius,* ప్రజ్ఞాలేశము). 3. (rare) వృత్తవ్యాసార్ధరేఖ, ఒకేబిందువుద్వారా పోవు రేఖలలో ఒకటి. 4. (Bot.) daisy వంటి సంయుక్త పుష్పపు ఉపాంతభాగము; చుక్కచేప లేదా తారామీనముయొక్క అరీయ విభాగము. ~ED², ~LESS, aa., ~LET n.

ray², v.i. & t. (వెలుతురు, భావము, ఆశము.) కిరణములవలె ప్రసరించు, బహిర్గతమగు, ప్రకటితమగు, వ్యాపించు; వికిరితమగు (t. & i.).

ray³, n. షార్క్ చేపజాతికి చెందిన ఒకరకపు పెద్ద సముద్రపు చేపజాతి (ఇది చదునుగాను, వెడల్పుగాను ఉండును), skete అను చేప.

ray⁴. See RE¹.

rayah, n. Ottoman సామ్రాజ్యములో ముస్లిమేతరుడైన వ్యక్తి. [Arab.]

rayon, n. కర్రనార (cellulose) నుండి తయారుచేసిన కృత్రిమ పట్టు, నకిలీపట్టు, మాయపట్టు. [P]

raze, rase, v.t. స్వల్పముగా గాయపరచు, కొద్దిగా ఒరసికొని (నాకి)పోవు (rare); తుడిచివేయు, గీకివేయు; (fig.) ~ *person's name from remembrance,* స్మృతిపథమునుండి పేరు తుడిచివేయు లేదా మరచిపోవు; పూర్తిగా ధ్వంసముచేయు. నేలమట్టముచేయు.

razee, n., & v.t. (hist.). మైకప్పును లేదా అంతస్థులను తొలగించి ఎత్తు తగ్గించబడిన ఓడ; (vb.) అట్టి ఓడగామార్చు [F]

razor, n., & v.t. 1. క్షవరకత్తి, మంగలికత్తి, ఛురిక, క్షౌరము చేసికొనెడి కత్తి (*safety* ~, గంట్లుపడకుండ క్షౌరము చేసికొనవీలగునది, సురక్షాఛురిక). 2. ~*-back,* కత్తిఅంచువెన్ను;(often attrib.), as ~*-back whale* or RORQUAL, ~*-back hill,* ఉపరిభాగము కత్తి అంచువలెనుండు పర్వతము); ~backED² a.; ~*-bill,* వాడి ముక్కుగల పక్షిజాతి; ~-billED² a.; ~*-edge,* కత్తివాదర, కత్తిఅంచువలె లేచిన పర్వతము, క్లిష్టపరిస్థితి; సూక్ష్మవిభేదకరేఖ; (*keep on the* ~*-edge of orthodoxy,* అసిధారగా నిష్ఠపాటించు; *be on a* ~*-edge* or ~*'s edge,* విపత్కర పరిస్థితిలోనుండు); ~*-fish, -shell,* మడతచేప,ఆ చేప ముడుచుకొను ఆలిచిప్ప; ~*-grinder,* కత్తివాదరకు పదనుపెట్టు యంత్రము; ‖ ఒకజాతి పక్షి; ~*-strop,* మంగలికత్తి నూరు తోలుబెల్ట్. 3. v.t. (rare). కొరుగు. క్షౌరముచేయు, సన్నగా కత్తిరించు.

razzia, n. దాడి, ఆఫ్రికా మహమ్మదీయుల దోపిడికి లేదా బానిసలను సంగ్రహించుటకు చేయు దండయాత్ర. [F]

razzle(-dazzle), n. (sl.). ఉద్రేకము, ప్రకోపనము, సద్దు, సంచలనము, గందరగోళము; అలలవలె చలించు రంగులరాట్నము.

R-boat, n. మందుగుండును ఊడ్చివేయు శీఘ్రగామి జర్మన్ యుద్ధనావ. [*R*]

re¹, ray, n. పాశ్చాత్య స్వరాష్టకములో రెండవది; (rare) D స్వరము, C major యొక్క సాధారణ స్వరముల వరుసలో రెండవది. [See GAMUT]

re², abl. of RES. (As prep.) (అ) విషయములో, (ఆ) విషయమై (చట్టసంబంధమైన విషయములను, వ్యాపార విషయములను వ్రాయునపుడు) శీర్షికలో ఫలానా (అముక) విషయము అని తెలుపుటకు వాడెడి మొదటి పదము; vulg. about, concerning (కూర్చి, గురించి) అను పదములకు ప్రత్యామ్నాయముగా వాడు పదము; *re infecta,*

స్వీయ ఆశయము సిద్ధించకనే, తన ఆశయము నెరవేరకనే (esp. *return re infecta*, స్వీయాశయము సిద్ధించకనే మరలుట).

re-, pref. (f. L *re-*, *red-*) ఈ ఉపసర్గ కున్న అర్థములు తొమ్మిది వర్గములుగా విభజింపవగును. ఇందులో 1-7 వర్గములలో ప్రత్యేకార్థములందు వాడబడును.

1. ప్రతిగా లేదా మారుగా, పరస్పరము (గా); ఉదా. *react*, ప్రతిక్రియించు; *reciprocal*, అన్యోన్య, పారస్పరిక; *recompense*, పునఃప్రతిపూరించు; *recrimination*, ప్రత్యభియోగము; *rejoinder*, ప్రతివాక్యము, *remunerate*, ప్రతిఫలమిచ్చు; *repartee*, సరస ప్రత్యుక్తి, *repay*, మరల ఇచ్చుట, మారుగా ఇచ్చుట; *requite*, ప్రతిదానముచేయు; *result*, ఫలితము, పరిణామము, *revenge*, ప్రతీకారము.

2. విరుద్ధముగా, ప్రతికూలముగా అను అర్థములలో; ఉదా. *rebel*, విద్రోహముచేయు, తిరుగుబాటుచేయు; *recalcitrant*; దుర్దమ్య, విప్రతీప; *recusant*, విమత; *reluctance*, అనిచ్ఛ, విముఖత్వము; *remonstrate*, ఆక్షేపించు; *repugnant*, ప్రతికూల; *resist*, ప్రతిఘటించు; *revolt*, ఎదురుతిరుగు, విప్లవము లేవదీయు.

3. అనంతరము, తరువాత, వెనుక, పశ్చాత్ అనుఅర్థములలో; ఉదా. *relic*, అవశేషము; *relinquish*, విసర్జనము; *relish*, ఆస్వాదించు అనుమోదించు; *remorse*, అనుతాపించు, పశ్చాత్తాపించు; REST 3,4, మిగులు, మిగిలిన, అవశిష్టము.

4. విరమణము, రహస్యము అను అర్థములలో; ఉదా. *recluse*, విరాగి, ఏకాంతవాసి; *recondite*, గూఢార్థమయ, నిగూఢ; *recourse*, ఉపాశ్రయము; *refuge*, ఆశ్రయము; *remote*, దూరస్థ, విప్రకృష్ట; *repository*, ఆగారము, భాజనము; *reticent*, వాక్సంయమముగల.

5. దూర, అప-, అవ-, అధస్, అను అర్థములలో; ఉదా. *rebate*, తగ్గింపు; *relax*, సడలించు, శ్లథనముచేయు; *release*, విడుదల, నిర్ముక్తి; *relegate*, త్రోసివుచ్చు; *remiss*, ఉపేక్షించు; *renounce*, పరిత్యజించు; *repress*, నిగ్రహించు, దమనముచేయు; *repudiate*, ప్రత్యాఖ్యానముచేయు; *rescind*, విఖండనముచేయు; *reside*, నివసించు; *resolve*, నిశ్చయించు, తీర్మానించు; *retail*, అల్పవిక్రయము లేదా ఖండవిక్రయము చేయు, ఒక్కొక్కటిగా జేయు.

6. పౌనఃపున్య, ప్రకర్ష, ఆధిక్యార్థము లలో; ఉదా. *redolent*, సువాసితము, ప్రకృష్టముగా ధ్వనించు, ఘాటైన వాసనగల; *redouble*, పునర్ద్విగుణీకరించు, అధికతరము చేయు; *redoubtable*, భీషణమైన, భయానకమైన; *redound*, అతిశయించిన; *reduplicate*, ఆమ్రేడించు; *refine*, స్వచ్ఛముచేయు, పరిశుద్ధము చేయు; *refulgent*, ఉజ్జ్వలమైన, విభ్రాజమానమైన; *regard*, ఆలక్షించు, సమ్మానించు; *rejoice*, ఆనందించు, సంతోషించు; *remark*, అవేక్షించు; *renown*, ప్రఖ్యాతమగు, ప్రఖ్యాతి; *repine*, వ్యథ జెందు, పరితపించు; *repute*, ప్రఖ్యాతి; *research*, పరిశోధనము, పరిశోధించు; *respect*, ఆదరము, గౌరవము, గౌరవించు, మన్నించు; *resplendent*, ప్రకాశమానము, దేదీప్యమానము; *revere*, గౌరవించు, పూజించు; *revile*, నిందించు, భర్త్సించు. ఉపాలంభించు; *revolve*, పరిభ్రమించు, వ్యాఘూర్ణమగు.

7. అభావ, నిషేధన వ్యతిరేక అర్థములలో; ఉదా. *reproach*, నింద, ఘృణ, నిందించు, ధిక్కరించు, గర్హించు; *reproof*, ధిక్కారము, తిట్టు, కోపపడు; *reprobate*, దురాచారుడు, దురాత్ముడు, గర్హించు; *resign*, త్యజించు, విరమించు; *reveal*, అపావృతముచేయు, మరుగు తొలగించు, ప్రకటించు.

8, 9 : వర్గములలో ఇది సాధారణమైన అర్థములలో ఉపసర్గగా వాడబడును.

8. ఇంకొకమారు, పునః, మరల, పునర్నవముగా; అభినవముగా, ప్రతినవముగా, తిరిగి (ఇతఃపూర్వమున్నది దోషభూయిష్ఠమనియో లేదా దానికి కొంత మార్పు లేదా సవరణ మవసరమనియో తెలుపుట కీయుపసర్గము ప్రయుక్తమగును. 8, 9 వర్గములందు పెక్కుపదము అభిన్నముగానే చేరిపోవును); *readdress* v.t., (జాబుపై) చిరునామా మార్చి వ్రాయు; *readjust* v.t. పునస్సంయోజనముచేయు, తిరిగి సర్దు; ~*ment* n.; *reaffirm* v.t. పునర్దృఢీకరించు; ~*ation* n.; *reapparel* v.t. తిరిగి దుస్తులను ధరించు; *reappeal* v.t. పునర్విచారణకై విన్నవించు లేదా మొరపెట్టుకొను; *reappraisal* n. రెండవమారు లేదా సరిక్రొత్తగా మూల్య నిరూపణము చేయుట, తిరిగి క్రొత్తగా మదింపు కట్టుట; *rearm* v.t. & i. (సైన్యములకు) క్రొత్తతీరు ఆయుధములు సమకూర్చు, (దేశము) సైనికబలాయత్తమగు; ~*ament* n.; *rearrange*, పునర్వ్యవస్థీకరించు, మరల సర్దు; ~*ment* n.; *reassert* v.t. మరల దృఢముగా చెప్పు; ~*ion* n.; *reassess* v.t. పునర్నిర్ధారణచేయు; ~*ment* n ; *reassign* v.t. పునర్నియోగించు, పునర్నియతముచేయు; *rebaptize* v.t., lit. & fig. క్రొత్త పేరు పెట్టు; *rebaptism* n.; *rebirth* n. పునర్జన్మ; *reborn* p.p.; *rebite* v.t. ద్రావకాదులచే పునర్ఘర్షితముచేయు; *rebuild* v.t. పునర్నిర్మించు; *recapitulate* v.t. శీర్షికాంశము లను సమీక్షించు, సారాంశము చెప్పు, మరల నొకసారి శీఘ్రముగా చదువు, పునశ్చరణము చేయు, పునఃస్మరణముచేయు; *recapitulation* n. (biol.) పునరావర్తనము; *recapitulative*, *recapitulatory*, aa.; *recast* v.t. & n. మరల పోతపోయుట, తిరిగి పోతపోసినది, సరిదిద్దుట, సరిదిద్దినది; *rechristen* v.t. = *rebaptize*, క్రొత్తపేరు పెట్టుట, పునర్నామకరణము; *reclothe* v.t. క్రొత్తవేషము వేయు, వేషము మార్చు; *recoal* v.t. మరల బొగ్గునింపు; *recoat* v.t. మరల రంగు పూతపూయు; *recoin* v.t. నాణెములను (కరగించి) మరల పోతపోయు; ~*age* n.; *recolonize* v.t. పునరుపనివేశనము లేర్పరచు, క్రొత్తవారితో పాత వలసను నింపు; *recolonization* n.; *recolour*, v.t. తిరిగి రంగువేయు, క్రొత్త వర్ణము వేయు, పునారంజితము చేయు; *recombine* v.t. మరల కలుపు, పునస్సంయోగముచేయు, పునస్సమ్మిశ్రణము చేయు; *recombination* n.; *recommence* v.t & i. మరల ప్రారంభముచేయు, మరల ప్రారంభమగు; ~*ment* n.; *recommit* v.t. బిల్లును పునరాలోచనముకై కమిటీకి తిరిగి పంపించు; ~*ment*, *recommittal*, nn.; *recompose* v.t. మరల కూర్చు, మరల కుదుటపడు; *recompound* v.t. మరల సంధానము, సంయోగము, సమాసము, సంశ్లేషము, సమ్మిశ్రము, చేయు; *reconsider* v.t. పునరాలోచించు, పునర్విచారించు; ~*ation* n.; *reconstituent* a. & n. సరిక్రొత్తగా నూతన శక్తినిగాని ధాతువునుగాని సమకూర్చెడి (చికిత్స); *reconstitute* v.t. ముక్కలను పునర్ఘటించు, జరిగిపోయిన సంఘటనలను) అర్థవంతముగా మరల కూర్చు; *reconstitution* n. *reconstruct* v.t. పునర్నిర్మాణము చేయు,

reconstruction n., *reconstructive* a.; *recount* v.t. మరల లెక్కపెట్టు, see RECOUNT[1]; *re-count* n.; *recover* v.t. పునరాచ్ఛాదనము చేయు. see RECOVER[1]; *recreate* v.t. మరల సృష్టించు, see RECREATE[1]; *recreation* n., see RECREATE[1]; *redirect* v.t. = *readdress*; *redirection* n.; *redistribute* v.t. పునర్విభజించు; *redistribution* n.; *redistributive* a.; *redivide* v.t. మరల పంచు; *redivision* n.; *redo* v.t. మరల చేయు; *redye*, మరల రంగువేయు, *re-edit* v.t. మరల పరిష్కరించు; *re-edition* n.; *re-enforce* v.t. ప్రబలితముచేయు, క్రొత్త బలము కూర్చు, ఉపబలము కూర్చు (cf. REINFORCE); *re-engine* v.t. (ఓడలు మొ. వానికి) క్రొత్త ఇంజను(లు) కూర్చు; *re-examine* v.t. ప్రతివాదులను అడ్డసవాలు పరీక్ష (సూక్ష్మ పరీక్ష) చేసిన తరువాత వాది సాక్ష్యములను పునర్విచారించు; *re-examination* n.; *reface* v.t. (ప్రాత భవనములకు, కట్టడములకు) క్రొత్త రూపు (ముఖము) కల్పించు; *refashion* v.t. క్రొత్తగా తీర్చిదిద్దు, క్రొత్తగా నిర్మించు; *refashionment* n.; *refit* v.t. మరల సంయోజించు, (పడవలను) బాగుచేయు లేదా జీర్ణోద్ధారముచేయు; *refit*, *refitment* nn., *refoot* v.t. (మేజోళ్ళకు) క్రొత్త పాదము అమర్చు; *refurnish* v.t., పునస్సజ్జీకరించు; *regenesis* n., పునస్సృష్టి ఆరంభము; *regroup* v.t. పునస్సమూహనముచేయు; *rehandle* v.t. సరిదిద్దు, మరల పోతపోయు; *rehang* v.t. (పటములు, తెరలు) మరల వ్రేలాడవేయు; *rehash* v.t., & n. చెడిపోయిన వస్తువులకు (ప్రత్యేకముగా సాహిత్యసంబంధి) క్రొత్త రూపమిచ్చు; *rehear* v.t. న్యాయస్థానము అందు కేసులు పునర్విచారణచేయు; *rehearing* n.; *rehouse* v.t. నూతన గృహము(లు) సమకూర్చు; *reincarnate* v.t., మరల అవతరించు; *reincarnation* n. పునరవతరణము, చనిపోయిన తరువాత ఆత్మ మరియొక శరీరమున ప్రవేశించుట; *reincarnate* a.; *reink* v.t. సిరా (మషి) మరలనింపు లేదా పూయు; *reinsure* v.i. & t. మరల భీమా అగు, మరల భీమాచేయు; *reinsurance* n.; *reinter* v.t. తిరిగి పాతిపెట్టు, తిరిగిపూడ్చు; *reinvest*[1] (see also sense 9) v.t. ఒక దానిలో పెట్టుబడిపెట్టిన డబ్బును ఇంకొక పెట్టుబడికి మార్చు; *reinvestment* n.; *reissue* v.t. మరల జారీచేయు, పునర్నిర్గమనము చేయు; *reissuable* a. మరల జారీచేయదగిన (బిల్లులు, నోట్లు); *reissue* n. ఇదివరకే ప్రకటితమైన గ్రంథమునుగాని, గ్రంథభాగమునుగాని వెల మార్చి లేదా రూపముమార్చి జారీచేయు లేదా విడుదలచేయు; *reiterate* v.t. మరలచెప్పు లేదా మరలమరల చేయు, పునరుక్తముచేయు; *reiteration* n.; *reiterative* a.; *relable*, v.t. క్రొత్త లేబిలు లేదా సూచకపత్రమంటించు; *relive* v.i. & t. మరలనిండు, మరలనింపు; *reload*, v.t. మరలనింపు; *remake* v.t. మరలచేయు, క్రొత్తదిగాచేయు; *reman*[1] (see also sense 9) vb. క్రొత్తవ్యక్తులను చేర్చు, క్రొత్త వారితో నింపు; *remargin* v.t. చినిగిన పుస్తకముల పుటల అంచులను బాగుచేసి సరిదిద్దు; *remarry* v.i. & t. పునర్వివాహితులగు, పునర్వివాహముచేయు; *remarriage* n.; *remast* v.t. (ఓడకు) క్రొత్త స్తంభములు కూర్చు, పునఃకూపకము అమర్చు; *remint* v.t. నాణెములు పునర్ముద్రించు; *remodel* v.t. క్రొత్త ఆకృతికల్పించు; *remould* v.t. క్రొత్తరూపమిచ్చు; *remount* (see also REMOUNT[2]) v.t తాజాగుర్రము సమకూర్చుట, మరల గుర్రమెక్కు; *remount* n. సైన్యమునకు తాజా గుర్రములు సమకూర్చుట, తాజాగుర్రము; *rename* v.t. పేరుమార్చు, క్రొత్తపేరు పెట్టు; *remember* v.t., ఒకవరుస లేదా శ్రేణియందలి సంఖ్యలను మార్చు, పునరంకనము; *reorganize* v.t. పునర్వ్యవస్థీకరించు; *reorganization*, *reorganizer*, nn.; *repaper* v.t. మరల కాగితముతోకప్పు, మరల కాగితములు కూర్చు; *repartition* v.t. పునర్విభజనము చేయు, దేశము, భూమి, గదులు మొ. వానిలో పునర్విభాగములుచేయు; *reperuse* v.t. పునర్విలోకించు, *reperusal* n.; *replant*, v.t. మరలనాటు, ఒకచో పెరిగిన మొక్కను తీసి మరొకచో నాటు; *replantation* n.; *repot* v.t. మొక్కనుతీసి మరొక పెద్ద కుండీలోనాటు; *reprint* v.t. పునర్ముద్రించు; *reprint* n. పునర్ముద్రణము లేదా పునర్ముద్రితము; *reproduce* v.t. & i. (trans.) ప్రతి వ్రాయు లేదా సిద్ధముచేయు, (intr.) బహుళోత్పత్తియగు; *reproduction* n., *reproduceable*, *reproducible*, *reproductive*, aa., *reproductively* adv., *reproductiveness* n.; *reprovision* v.t. మరల సమకూర్చు; *republish* v.t. (పుస్తకము మొ.) మరల ప్రచురించు లేదా ప్రకటించు, *republication* n.; *reread* v.t. మరల చదువు. పునఃపఠించు; *reseat* v.t. చర్చి, థియేటరు మొ. వానిలో మరల క్రొత్తగా లేదా తాజాగా (సీట్లు) ఆసనములమర్చు; మరల కూర్చుండబెట్టు; *reseek* v.t. మరలకోరు, ప్రార్థించు, అన్వేషించు, వెదకు, నిరూపించు, సంపాదించు; *reset* v.t. మరల (వజ్రములు) పొదుగు, కూర్చు; *resettle* v.t. పునఃపరిష్కారముచేయు, పునరావాసము కల్పించు, మరల కుదుటపడు, *resettlement* n.; *reshape* v.t. పునరాకృతి కల్పించు మరల తీర్చిదిద్దు, పూర్వరూపము మార్చు, పునర్విరచించు; *reshuffle* v.t, & n. మరల ఇటునటు మార్చు(ట), పేకముక్కలు మరల కలుపు(ట): *resole* v.t. పాదరక్షలకు క్రొత్త అడుగులు వేయు; *respell* v.t. ఉచ్చారణ విధేయముగా వ్రాయు; *restamp* v.t. మరల ముద్ర వేయు, క్రొత్త (మరల) తపాలాబిళ్ళ లంటించు; *restart* v.t. & i., & n. పునః ప్రారంభించు, పునఃప్రారంభమగు, పునః ప్రారంభము; *restate* v.t. మరల విశద పరచు, ఒప్పిదమగునట్లుగా మరలచెప్పు లేదా వివరించు; *restatement* n.; *restock* v.t. & i. మరల నిలువచేయు, మరల సరుకులునింపు లేదా సమకూర్చు(కొను), తాజా నిలువలు సమకూర్చు; *resummons* n. మరల పంపిన తాకీదులు; *resurvey* v.t. పునస్సర్వేక్షణ చేయు; *resurvey* n. పునస్సర్వేక్షణము; *retaste* v.t. మరల రుచిచూచు; *retell* v.t. మరల చెప్పు, పునఃకథనముచేయు; *retouch* v.t. పునఃపరిష్కరించు, అనుశోధించు, మరల రంగువేయు; *retouch* n. మరల చక్కదిద్దుట; *retrim* v.t. మరల కత్తిరించు, మరల సవరించు, మరల సంస్కరించు; *retry* v.t. = rehear; *retrial* n. పునర్విచారణ; *returf* v.t. పునశ్శాద్వలీకరించు; *reurge* v.t. పునః ప్రేరేచు; *revaccinate* v.t. మరల టీకాలు వేయు; *revaccination* n.; *revalue* v.t. పునర్మూల్యాంకనముచేయు, తాజాగా విలువ కట్టు లేదా నిర్ణయించు; *revaluation* n.; *revictual* v.t. మరల ఆహారపదార్థములు లేదా భోజనసామగ్రి సమకూర్చు; *revisit* v.t. పునర్దర్శించు, మరలవచ్చు; *reward* v.t. ఉన్నమాటలు తీసి క్రొత్తమాటలు చేర్చు, పద

ముల కూర్చు మార్చు; *rewrite* v.t. మరల వ్రాయు తిరిగివ్రాయు, పునర్లేఖనముచేయు.

9. పూర్వ, వెనుకటి, యథాస్థితి అనునర్థము అందుగూడ ఈ యుపసర్గ ముపయోగింప బడును. (DIS- or UN- లతోడి సమానార్థ ములకు సమానముగానుండును. దీనితోడి చెక్కు పదములు 9 లేదా 8 వర్గములందభిన్న ముగానే చేరిపోవును); *reafforest* v.t. (పూర్వమడవిగా నుండినచోట) తిరిగి యడ విని పెంచు; *reafforestation* n.; *reanimate* v.t. పునర్జీవింపజేయు; *reanimation* n.; *reappear* v.i. మరల కనబడు, *reappearance* n.; *reappoint* v.t. పునర్నియోగించు; *reappointment* n.; *rearise* v.i. మరల లేచు; *rearouse* v.t. మరల ఉత్తేజపరచు; *reascend* v.t. & i. పూర్వపు ఔన్నత్య మునకు వచ్చు, పునరారోహణము చేయు; *reassemble* v.i. & t. మరలకూడు, మరల కూర్చు; *reassume* v.t. (now rare, ousted by RESUME) మరల గ్రహించు లేదా ధరించు; *reassumption* n.; *reassure* v.t. పునరాశ్వాసనము కలిగించు, భయశంకాదు లను తొలగించు; *reassuring* a. (మాటలు, ప్రవర్తన మొ.) పునరాశ్వాసనము కలిగిం చెడు; *reassuringly* adv.; *rebarbarize* v.t. పునర్బర్బరముచేయు; *rebind* v.t. మరల అట్టలుకుట్టు; *recapture* v.t.. & n. పున రాక్రమించు, పునరాక్రమణము; *re-cede* v.t. వెనుకకుతగ్గు, తిరోగమించు; *recession* n.; *recharge* v.t. మరలదట్టించు, పునశ్శక్తి సంవలితముచేయు; *recharge* n. తుపాకిబారు చేయుటకు వాడు మందుగుండు మొత్తము, పునశ్శక్తి సంవలితముచేయుట కుపయుక్త మగు పదార్థము మొత్తము; *recivilize* v.t. మరల నాగరకులనుచేయు; *recivilization* n.; *recomfort* v.t. తిరిగి సాంత్వనపరచు; *reconduct* v.t. మరల ఐరిపించు, తిరిగి నడి పించు లేదా నిర్దేశించు; *reconquer* v.t. పునర్జ యించు; *reconquest* n.; *reconvert* v.t. వెనుకటి మతములోనికి మరలమార్చు, పూర్వ స్థితికిమార్చు; *reconversion* n.; *recross* v.t. మరలదాటు; *redescend* v.i. & t. మరల దిగు, పునరవరోహించు, మరల దించు; *rediscover* v.t. పునరన్వేషించు, మరల కనుగొను; *rediscovery* n.; *re-elect* v.t. మరల ఎన్ను కొను; *re-election* n.; *re-eligible* a. మరల అర్హతకలిగిన; *re-embark* v.i. & t. తిరిగి ఓడనెక్కు, ఎక్కించు, మరల ఉద్యమించు; *re-embarkation* n.: *re-emerge*, v.i. మరల పైకితేలు, పునర్నిర్గమించు, మరల బయటికి వచ్చు; *re-emergence* n.; *re-emergent* a.; *re-enable* v.t. మరల వీలుకలుగునట్లు చేయు; *re-enact* v.t. పునర్విధించు, మరల శాసించు: *re-enactment* n.; *re-enter* v.i. & t. మరల ప్రవేశించు,పునఃప్రవేశముచేయు, (part. occas. = RE-ENTRANT); *re-entrance* n.; *re-establish* v.t. పునః స్థాపించు, మరల నెలకొల్పు; *re-establishment* n.; *re-exist* v.i. పునర్జీవించు, మరల నుండు; *re-export* v.t. పునర్నిర్యాతము చేయు, మరల ఎగుమతిచేయు; *re-export* n. దిగుమతిచేసుకొన్న సరుకును అటులనే మరల ఎగుమతిచేయుట; *re-exportation* n.; *refill* v.t. మరలనింపు, పునఃపూరించు; *refill* n.= *recharge*,పూరణద్రవ్యము;*refloat* v.t. (దరిపట్టిన ఓడను) మరల నీటిపై నడపు; *reflux* n. పరావర్తవేల, ప్రవాహము వెను కకు మరలిపోవుట, వెనుదిరిగిన ప్రవాహము; *reforest* v.t. మరల అడవిగా మార్చు; *reforestation* n. పునర్వనరోపణము, మరల అడవిని పెంచుట; *refurbish* v.t. మరల త్రుప్పు దులుపు, మరల మెరుగుపెట్టు; *regerminate* v.i. పునరంకురించు, మరల మొల కెత్తు; *regermination* n.; *regild* v.t. మరల బంగరు పూతపూయు, పునస్స్వర్ణరంజితము చేయు; *rehabilitate* v.t. పునరావాసము కల్పించు, పునఃప్రతిష్ఠితముచేయు, తిరిగి గౌర వాధికారములు సమకూర్చు; *rehabilitation* n.; *rehumanize* v.t. పునర్మానవత్వము కలుగజేయు, మరల ఆర్యులుగా లేదా వినీ తులుగాజేయు; *reignite* v.t. & i. తిరిగి రగుల్కొల్పు, మరల రగులు; *reimport* v.t. ఎగుమతిచేసినవానినే మరల దిగుమతిచేసికొను; *reimpose* v.t. మరల విధించు; *reimposition* n.; *reincorporate* v.t. తిరిగి కలుపు, మరల ఒకటిగాచేయు; *reingratiate* v.t. మరల దయకలుగునట్లుచేయు; *reinsert* v.t. తిరిగి చొప్పించు, మరలదూర్చు; *reinsertion* n.; *reinvest*[2] (see also sense 8) v.t., విశే షాధికారములతో మరియొక పదవిలో నియో గించు; *reinvestiture* n.; *reinvigorate* v.t. తిరిగి శక్తికలిగించు, పునశ్చైతన్య మిచ్చు; *reinvigoration* n.; *rekindle* v.t. & i. పునఃప్రజ్వలితముచేయు, తిరిగి ప్రజ్వలించు; *reline* v.t. దుస్తులకు తిరిగి జమిలి అంచులు లేదా జమిలిబొద్దులు వేయు; *reman*[2] (see also sense 8) v.t., మగటిమి కలిగించు లేదా ధైర్యశాలిగచేయు; *remigrate* v.i., వలసనుండి తిరిగివచ్చు; *remigration* n.; *reoccupy* v.t. పునరాక్రమ ణముచేయు, తిరిగి స్వాధీనపరచుకొను; *reoccupation* n.; *reopen* v.t. & i. మరల తెరచు లేదా ప్రారంభించు, పునర్విచారించు, మరల తెరచుకొను; *repaganize* v.t. మరల యూదు ఇస్లాం క్రీస్తుమతేతరునిగా చేయు, అన్యదేవతారాధకుని చేయు; *repaint* v.t. వెనుకటిరంగు గలదిగాచేయు, మరల రంగు పూయు, యథాపూర్వ వర్ణరంజితముచేయు; *repass* v.t. & i. తిరిగిపోవునపుడు మరల ఆ ప్రదేశమునుండియే పోవు లేదా దాటు; *repassage* n.; *repeople* v.t. మరల జన ముతో నింపు; *repercussion* n. ప్రతిధ్వని, ఉత్పతనము, ఒక సంఘటనకు లేదా క్రియకు పరోక్షఫలము, ప్రతిక్రియ; *repercussive* a.; *repiece* v.t. తిరిగి ముక్కల నొకటిగాచేర్చు లేదా కలుపు, పునర్నిర్మించు; *repoint* v.t. మరల సున్నారముచేయు, తాపీపనిలో కోణ ములు మరల మెత్తు; *repolish* v.t. మరల మెరుగుపెట్టు; *repopulate* v.t. తిరిగి జనా వాసము చేయించు; *reposses* v.t. మరల పొందు, తిరిగి స్వాధీనము చేసికొను; *repossession* n.; *repurchase* v.t., & n. మరల కొను, తిరిగి కొన్నవస్తువు; *repurify* v.t. మరల పరిశుభ్రముచేయు, పునశ్శుచిచేయు; *requicken* v.t. మరల త్వరపెట్టు; *resaddle* v.t. & abs. గుర్రముపై తిరిగి జీను అమ ర్చు(ట); *resale* n. కొన్నదానిని మరల అమ్ముట; *resalable* a.; *reseize* v.t. పున రాక్రమించు, మరల లాగుకొను; *reseizure* n.; *resell* v.t. కొన్నవస్తువును మరల అమ్ము; *reship* v.t. & i. తిరిగి ఓడ ఎక్కించు, తిరిగి ఓడలో పయనించు; *reshipment* n.; *restuff* v.t. మరలనింపు, మరల కుక్కు; *retake* v.t. మరల తీసికొను లేదా పట్టు కొను; *retake* n. (cinemat.) దృశ్యమును మరల లేదా రెండవసారి ఫోటో (ఛాయా చిత్రము) తీయుట; *retransfer* v.t. మరల బదిలీచేయు; *retransfer* n.; *retransform*, మరల రూపాంతరణము లేదా రచనాంత రణము లేదా పరివర్తనముచేయు;*retranslate* v.t., మరల భాషాంతరీకరణముచేయు, ఏభాష

నుండి మరియొక భాషలోనికి అనువదింపబడి నదో ఆ యనూదితభాషనుండి మరల మొదటి భాషలోని కనువదించు; *retranslation* n.; *retread* v.t. అరిగిపోయిన టైరుకు క్రొత్త రబ్బరుపొర అతికించి నూతనముచేయు, (టైరుకు) క్రొత్త పాదతలము సమకూర్చు; *reunite* v.t. & i. మరల కలుపు లేదా ఒక టిగాచేయు, మరల కలిసిపోవు; *revitalize* v.t. మరల ప్రాణశక్తి కలిగించు; *rewin* v.t. మరల గెలుచుకొను.

're, colloq. *are* అను పదమునకు సంక్షిప్త రూపము. ఇది *we, you, & they* అనువాని కనుబంధముగా వచ్చును (ఉదా. *we're, you're, they're*).

reach[1], v.t. & i. **1.** సాగు, పరివ్యాప్తమగు, చాచు; ~*ed out his hand,* తన చేతిని చాచెను, (~*ed out its branches,* తన కొమ్మలు సాచినది; *a dominion* ~*ing from the Ebro to the Carpathians,* Ebro నుండి Carpathians వరకు పరివ్యాప్తమైన లేదా వ్యాపించిన రాజ్యము). **2.** చేయి మొ. వానిని విస్తరించు లేదా వ్యాపింపజేయు లేదా చాచు, వ్యాపించు ప్రయత్నముచేయు lit. or fig.; (*you must* ~ *out further,* నీవింకను వ్యాపించవలెను; *mind* ~*es forward to an ideal,* ఒక ఆదర్శమునకై మనస్సు ముందుకు సాగును; *ship* ~*es ahead in race,* పందెములో పడవ ముందుగా చేరును లేదా అందుకొనును). **3.** పర్యంత మందుకొను, పొందు, చేరుకొను, నిర్వహణ ములో విజయముగాంచు, (~BOTTOM[1], అడుగు అందుకొను); ~*ed land,* (ఓడ) భూమి చేరుకొనెను; *could not* ~ *his enemy,* శత్రువును ఎదుర్కొనలేకపోయెను. *how is her conscience to be* ~*ed?,* ఆమె అంతఃకరణమును అందుకొనుటెట్లు?; *libels that the ordinary law* ~*es,* మామూలు చట్టము ప్రకారముగా కూడ తప్పగు దూష ణలు; *the steps by which you* ~ *the entrance,* ప్రవేశద్వారము చేరుకొనుట కున్న మెట్లు; *your letter* ~*ed me today,* నీ జాబు నాకు ఈనాడందినది; *every syllable* ~*ed the audience,* శ్రోతలకు ప్రతిమాట వినబడినది; *has* ~*ed middle age,* మధ్య వయస్సుకు చేరినాడు; *has* ~*ed its eighth edition,* ఎనిమిదవ ముద్రణమునకు వచ్చినది; *cannot* ~ *so high,* అంత ఎత్తు అందుకో లేము; *cannot* ~ *so down,* అంత క్రిందికి చేరుకోలేము; *as far as eye could* ~, దృష్టికి లేదా చూపునకు అందినంత మేర; *my income will not* ~ *to it,* అది నా సంపా దనకు మించినది. **4.** అందించు, చేయిసాచి అందించు లేదా పుచ్చుకొను, (~*ed him the book,* అతనికి పుస్తకమందించెను; ~*ed down his hat,* తన టోపీ అందుకొనెను). **5.** (naut.). పడవ ఎదురుగాలికి ప్రయాణించు. **6.** ‖ ~*-me-down* a. & n. (sl.), రెడిమేడ్ (దుస్తులు), సిద్ధమైన(దుస్తులు). ~ABLE a.

reach[2], n. **1.** చేరుట. **2.** అందుబాటు, చేరిక, ప్రభావము, చలనము, బుద్ధిబలము మొ.వాని వ్యాప్తి, దూరము, అవకాశము, పరిధి, ఆయ తనము (*within, above, out of, beyond,* one's ~). **3.** అవిచ్ఛిన్నవ్యాప్తి, నదీ ప్రవా హము ఒక మలుపునుండి మరియొక మలుపు వరకు సాగు పర్యంతము, మేర. **4.** (naut.). ఓడ పోవు మార్గము పొడవు.

react, v.t. **1.** ప్రతిక్రియచేయు, ప్రతిస్పందించు, (*they* ~ *upon each other,* అవి పరస్పరము ప్రతిస్పందించును; *tyranny* ~*s upon the tyrant,* నిరంకుశత్వము నిరంకుశుని కూడ బాధించును); (chem.) మరియొక వస్తువుతో కలిసినపుడు అది ప్రతిక్రియ చూపునట్లు చేయు, (*nitrous oxide* ~*s upon the metal,* నైట్రస్ ఆక్సైడ్ లోహముపై ప్రతిక్రియ చేయును). **2.** ఉద్దీప్తమగు, ప్రేరితమగు, (అన్య వస్తు) ప్రభావితమై మార్పుచెందు. **3.** (mil.). ఎదురుదాడి చేయు. **4.** ఎదురుతిరుగు, ఎదురు తిన్నించు, వెనుదిరుగు. reactIVE a., reactivITY n., reactOR n., అణుశక్త్యుత్పాదక కేంద్రము (also *nuclear* ~*or*).

reactance, n. (electr.). ప్రతికార్యత, ప్రతి ఘాతము.

reaction, n. **1.** ప్రతి పరిణామము, ప్రతిక్రియ, ప్రతివర్తనము (*action &* ~, క్రియ & ప్రతిక్రియ); (chem.) ఒక పదార్థము మరి యొక పదార్థముతో కలిసినపుడు జరిగెడు రాసాయనిక కార్యము; CHAIN ~, ప్రతి క్రియాపరంపర. **2.** బాహ్యప్రేరణకు శరీ రావయవములలో కలిగెడి ప్రతి పరిణామము, ప్రతి వర్తనము, ప్రతి క్రియారూపమైన భావము, (*what was his* ~ *to this news?,* ఈ వార్తవలన అతనిలో కలిగిన ప్రతిపరిణామ మేమి?); వెంటనే కలిగెడు లేదా మొట్ట మొదట కలిగెడు అభిప్రాయము. **3.** వైరుధ్య వ్యవధానము తరువాత పూర్వస్థితికి వచ్చుట (ఉదా॥ చన్నీటిస్నానము తరువాత వేడిమి కలుగుట, ఉద్రేకము తరువాత ఉపశమనము కలుగుట). **4.** (mil.). ప్రత్యాఘాతము. **5.** రాజకీయములలో తిరోగమన విధానము, ప్రగతి నిరోధము; ~ARY[1] a. & n., ప్రగతి నిరోధి; ~IST(2) n. & a. **6.** దుర్బల సంకే తములను శక్తిమంతమైనవిగా చేయు విధా నము.

reactiv|ate, v.t. పునఃప్రేరణముచేయు, తిరిగి పనిచేయగల స్థితికితెచ్చు. ~ATION n.

read, v.t. & i. **1.** మానసికముగా వ్యాఖ్యా నించు, అర్థముచెప్పు, జోస్యముచెప్పు, (~ *dream,* స్వప్నార్థము వ్యాఖ్యానించు; ~ *riddle,* సమస్యార్థము చెప్పు; ~ *omen,* శకునఫలము చెప్పు; ~ *futurity,* భవిష్యము వివరించు; ~ *men's hearts* or *thoughts* or *faces,* వ్యక్తుల మనస్సులోని విషయములు లేదా వారి ఆలోచనలు చెప్పు లేదా ముఖ వైఖరినిబట్టి వ్యక్తి విషయమును చెప్పు; ~ person's *hand,* హస్తసాముద్రికము చెప్పు; ~ *the sky,* వాతావరణ విశేషములు చెప్పు. **2.** చదువు, పఠించు; (*can* ~ *hieroglyphs,* చిత్రలిపి చదువగలడు; *can* ~ *shorthand,* సంక్షిప్తలిపి చదువగలడు; *can* ~ *the clock,* గడియారము చూచి గంటలు చెప్పగలడు; *can* ~ *the Morse system,* టెలిగ్రాం సంకేతములు చదువగలడు; *can* ~ *music,* సంగీతస్వరములు చదువగలడు; *can* ~ *several languages,* పెక్కు భాషలు చదువ గలడు; *does not* ~ *or write,* చదువలేడు వ్రాయలేడు). **3.** మనసులో చదువుకొను, బిగ్గరగా పఠించు, ఉచ్చరించు, (~*s well,* మంచి ఉచ్చారణతో చదువును; *was* ~*ing Plato,* ప్లేటో రచనలు చదువుచుండెను; ~ *it through six times,* ఆసాంతము ఆరుసార్లు చదువుము; *does he preach extempore or* ~*?,* అతడు ఆశువుగా బోధించునా లేక (వ్రాసినది) చదువునా?; *have no time to* ~, చదువుటకు సమయము లేదు; *the Bible is the most* ~ *of all books,* గ్రంథము లన్నింటిలో ఎక్కువగా పఠింపబడినది బైబిలు ~ one *a lesson,* చీవాట్లుపెట్టు, మంద లించు; *the Bill was* ~ *for the first time,* బిల్లు చర్చకై ప్రవేశానుమతి లభించినది; *invalid is* ~ *to for several hours daily,* అశక్తునికోసమై ప్రతిదినము పెక్కుగంటలు

పఠించవలెను; *seldom* ~*s French*, ఫ్రెంచి భాషలో వ్రాసినదేదియు చదువ(లే)డు. 4. (t. & i.) అధ్యయనముచేయు, అధీతియగు; (*is* ~*ing law*, న్యాయశాస్త్రాధ్యయనము చేయుచున్నాడు; ‖ ~*ing man*, అధ్యయన పరుడు. ఎక్కువ కాలము చదువులో గడపు వాడు; *has* ~ *much*, విస్తారముగా చదివి నాడు); (p.p. in active sense as adj. with *well, deeply, slightly, little*, etc.) పారంగతుడు, నిష్ణాత. 5. ప్రకటనము లేదా ఉవాచ, (వ్రాతలో అచ్చులో) చూచు. కను గొను, తెలిసికొను, గ్రహించు (*revenge, we* ~, *is wild justice*, ప్రతీకారము ఆటవిక ధర్మమని తెలిసికొన్నాము; *I have* ~ *somewhere that*..., ...అని ఎక్కడో చూచి నాను). 6. (ప్రకటనము, ఉవాచ, క్రియ లను) ఒక నిశ్చితార్థమును వ్యాఖ్యానించు, (*may be* ~ *several ways*, పలుతీరుల వ్యాఖ్యానించవచ్చును; *my silence is not to be* ~ *as consent*, నా మౌనమును అంగీ కారముగా వ్యాఖ్యానింపరాదు లేదా భావింప రాదు). 7. ఊహించు, భావించు, అనుమా నించు, అపోహపడు, (*you* ~ *too much into the text*, ఆ పాఠములో లేనిదానిని మీరూహించుచున్నారు; *in their pleas for reform I* ~ *Protection*, వారు చెప్పెడి సంస్క రణపు సాకు రక్షణగా నేను అనుమానించుచు న్నాను లేదా ఊహించుచున్నాను; ~ *between the lines*, అంతరార్థము లేదా నిగూఢార్థము కనిపెట్టు. 8. పాఠనిర్ణయముచేయు, నిర్ధార ణము చేయు, (*Bentley* ~*s* peraeque; also joc. వక్తవ్యాంశమును దిద్దుటలో పూర్తిగా విరుద్ధమైన పాఠమును గ్రహించు). 9. చదివి నిర్దిష్టస్థితికి తెచ్చు లేదా లోబరచు, 10. ప్రద ర్శించు, చూపు, (*thermometer* ~*s* 33°). 11. చదువుటకు లేదా వినుటకు వీలుగానుండు లేదా బాగుగానుండు, (*play* ~*s better than it acts*, ఆ నాటకము ప్రయోగించుటకన్న చదువుకొనుటకు బాగుగా ఉన్నది; ~*s like a threat, translation*, అది బెదిరింపువలె ఉన్నది, అది అనువాదమువలె ఉన్నది). 12. n. అధ్యయనకాలము, చదువుటలో గడపు కాలము, పఠనవ్యవధి, (*have a short, long, good, quiet*, ~, స్వల్ప(కాలిక), దీర్ఘ, సుష్ఠు, ప్రశాంతపఠనము).

readab|le, a. పఠనయోగ్యమైన, చదువదగిన; (rare) స్పష్టముగా వ్రాయబడిన. **readaBILITY**, ~**leNESS**, nn., ~**LY**[2] adv.

readdress. See RE- 8.

reader, n. కృదర్థములలో; పాఠకుడు: ప్రక టనకై వచ్చు వ్రాతప్రతులను చదివి సలహా లిచ్చుటకు ప్రకాశకునిచే నియుక్తుడైనవాడు; ప్రకాశకుల చెంతనుండు ప్రూఫులు దిద్దువాడు; చర్చిలో ఆరాధన పాఠములను బిగ్గరగా చదు వుటకై నియోగింపబడినవాడు (*lay* ~); ‖ కొన్ని విశ్వవిద్యాలయములలో ఉపన్యాసక పదవి కంటె పై పదవిలోనివాడు, (~*in Roman law*, రోమక న్యాయశాస్త్రవిభాగమున రీడరు); వాచక పుస్తకము, వాచకము. ~**SHIP** n.

readily, adv. నిస్సంకోచముగా, ఇష్టముగా; వెంటనే, సత్వరముగా, కష్టములేకుండ, (*the facts may* ~ *be ascertained*, యథా ర్థములు అనాయాసముగా తెలిసికొనవచ్చును).

readiness, n. ఉద్యుక్తత, ప్రత్యుత్పన్నత, సమ్మతి; సౌలభ్యము, సమయస్ఫూర్తి, సిద్ధో పజ్ఞత; వాదనలో లేదా క్రియలో సత్వరత; సంసిద్ధత, (*all is in* ~, సర్వము సంసిద్ధ ముగా ఉన్నది).

reading, n. కృదర్థములలో; also or esp.; సాహిత్యజ్ఞానము, (*a man of vast* ~, విస్తా రముగా అధ్యయనము చేసినవాడు, మంచి పండితుడు); *first, second, third*, ~, బిల్లు శాసనసభవారి చర్చ మరియు ఆమోదమునకు సమర్పితమగుట (*first* ~, ప్రవేశానుమతి ఇచ్చుటకొరకు; *second* ~, ప్రధానాశ యము ఆమోదించుటకొరకు, *third* ~, వివ రముల చర్చకొరకు); పురాణ పఠన కాల క్షేపము (‖ *penny* ~, పూర్వము పేదవారి కొరకు ఏర్పాటుచేసెడి కాలక్షేపము); (ప్రతిలో) పాఠము, (*the right, true, best, MS.*, etc. ~, సరియైన పాఠము, సుబుద్ధ పాఠము, ఉత్తమ పాఠము; *various* ~*s*, పాఠభేదములు); పాఠ్యాంశము, (*is good, dull*, ~, మంచి యంశములున్న లేదా ఉత్సు కతతో చదువదగిన పాఠ్యము, మందకొడి పాఠ్యము; *there is plenty of* ~ *in it*, అందులో చదువదగిన యంశములు పెక్కు లున్నవి); గణనపట్టికమీది సంఖ్య, (*40° difference between day & night* ~*s*, పగలు మరియు రాత్రి గణనపట్టికలమధ్య 40° ల వ్యత్యాసము); వ్యాఖ్యానము, పరిగణితాభి ప్రాయము, భాషాంతరము, పాఠాంతరము, (*what is your* ~ *of the facts ?*, యథా ర్థము గూర్చి మీ యభిప్రాయమేమి ?; *his* ~ *of Iago was generally condemned*, ఇయాగో గూర్చి ఆతని యభిప్రాయములు అంగీకరింపబడలేదు); ~-*desk*, పుస్తక ముంచి చదువుకొనుట కుపయోగపడు బల్ల-వ్యాసపీఠమువంటిది, lectern; ~-*room*, వాచనాలయము, పఠనాలయము.

readjust etc. See RE- 8.

ready, a., adv., n., & v. t. 1. సిద్ధముగా ఉన్న, తగిన స్థితిగల, సన్నద్ధమైన, కృత నిశ్చయమైన, ఇష్టపడిన, ఉచితమైన, మొగ్గు గల, ప్రత్యుత్పన్నమైన, సత్వరమైన, ఝటితి స్ఫూర్తిగల, నిరాయాసమైన, ముందు ముందే సిద్ధముగా ఉంచబడిన, అందుబాటులో నున్న, సులభమైన, అనిష్టతలేని, సుకరమైన, సద్యోవినియోగమునకర్హమైన, (*Are you* ~? *Go!*, సిద్ధముగా ఉన్నారా ? హుఁ!, పందెము ప్రారంభించునప్పటి పద్ధతి; ~, *present, fire*, తుపాకి కాల్పులు జరుపునప్పటి ఆజ్ఞా క్రమములు, మొదటిదానికి తుపాకి ఎక్కు పెట్టుమనియు, రెండవదానికి కాల్చుమనియు అర్థము; *dinner is* ~, భోజనము సజ్జితము లేదా తయార్; *are* ~ *to march*, దాడికి (బయలుదేరుటకు) సన్నద్ధముగా ఉన్నారు; *am* ~ *to risk my life*, ప్రాణాలు ఒడ్డు టకు సిద్ధముగా ఉన్నాను; *a bud just* ~ *to burst*, విచ్చుకోనున్న మొగ్గ; *is* ~ *for death*, చచ్చుటకు సిద్ధముగా ఉన్నాడు; *the* ~ *ministers of vengeance*, ప్రతీకారము నకై మంతనముచేసి సిద్ధముగానున్నవారు; *is very* ~ *at excuses*, సాకులు చెప్పుటకు తయారు; *has a* ~ *pen, wit*, ఆశువుగా వ్రాయగలడు, ఝటితిస్ఫూర్తి, చమత్కా రము; ~-*wittED*[2] a.: *gave a* ~ *consent*, వెంటనే అంగీకరించినాడు; *found* ~ *acceptance*, ఇట్లే స్వీకరించినాడు లేదా ఒప్పు కొన్నాడు; *its* ~ *solubility in water*, నీళ్ళలో తేలికగా కరిగిపోయెడు దాని గుణము; *found an instrument* ~ *to hand*, అందు బాటులో చేతికి ఒక సాధనము లభించినది; *a* ~ *source of revenue*, రాబడికి ఒక సులభో పాయము; *the readiest way to do it*, అది చేయుటకు సులభమార్గము; *make* ~, సిద్ధము చేయుము, సిద్ధముగానుండుము (i. & t.), as *they made* ~ *for the attempt* or *to fight*, ప్రయత్నమునకు లేదా యుద్ధమునకు వారు సన్నద్ధులైనారు; *made everything* ~,

సిద్ధము సన్నద్ధము; ~ *money*, రొక్కపు రూకలు లేదా నాణెములు; ~ *reckoner*, ఆశు పరికరము, జంత్రి. 2. adv. (chiefly with p.p., usu. hyphened) ముందే, ముందు గానే, పర్యాప్తముగా, (*please pack everything* ~, అన్నియు ముందుగానే కట్టి ఉంచుడు; *boxes are* ~ *packed* or *packed* ~, పెట్టెలు ముందుగానే సర్ది ఉంచినారు; ~*-built house*, కట్టి సిద్ధముగాఉన్న ఇండ్లు, ముందే కట్టబడిన ఇండ్లు; ~*-made clothes*, సిద్ధంగా ముందే కుట్ట బడిన దుస్తులు; ~*-made shop*, ఇట్టి దుస్తులమ్మెడి కొట్టు); (rare exc. in comp. & superl.) అతిశీఘ్రముగా, ఆశు వుగా, (*the child that answers readiest*, టకీమని సమాధానముచెప్పెడి బాలుడు). 3. n. తుపాకిని అయత్తముగా ఉంచుకొను స్థితి (*come to the* ~); (sl.) నగదు, రొక్కము, (*planked down the* ~, నగదు పారవేసి నాడు,రొక్కము పడవేసినాడు). 4. v.t. సన్నద్ధము చేయు, అయత్తముచేయు.

reaffirm, etc., see RE- 8; **reafforest** etc., RE- 9.

reagency, n. ప్రతిక్రియాకారకశక్తి, ప్రతి పరిణామకార్యము (see REACT).

reagent, n. (Chem.) అధికర్మకము, అధి కారకము, పరీక్షకము, ప్రతిపరిణామ కార్య ముచే వేరొక పదార్థము కలిసియున్నదని తెలిసికొనుటకు సాధకమైన పదార్థము, సాధక ద్రవ్యము (see REACT).

real¹, n. స్పెయిన్‌లోను స్పానిష్ భాష మాట్లాడు దేశములలోను వాడుకలోనుండిన వెండినాణెము (the ~ *de plata*, 6¼ పెన్నీల విలువగల నాణెము, the ~ *de vellon*, 2½ పెన్నీల విలువగల తక్కువ లోహపు నాణెము). [Sp.]

real², a. 1. యథార్థమైన, వాస్తవమైన, సత్యమైన, సహజమైన, నిజాయితీగల, అక ల్పితమైన, అకృత్రిమమైన, మాయలేని, అవి తథమైన, (~ *money*, నగదు, నాణెములు, రొక్కము; *the* ~ *presence*, Eucharist విందులో ఏసుక్రీస్తు దేహరక్తముల వాస్తవ మైన ఉనికి; *a* ~ *object & its image*, యథార్థవస్తువు దాని నీడ లేదా ఊహ; ~ & *paper roses*, సహజమైన గులాబీలు మరియు కాగితపు గులాబీలు; *effected a* ~ *cure*, సరియైన చికిత్స జరిగినది; *should like a* ~ *fine day*, చాల మంచి వాతావరణముగల దిన మందరికి ఇష్టము; ~ *life*, వాస్తవ జీవితము, *there is no* ~ *doubt about it*, దానిగూర్చి నిజముగా శంకించునదేమియు లేదు; *who is the* ~ *manager?*, అసలైన (సిసలైన) మేనేజరు ఎవరు?; *is a* ~ *man*, (అతడు) సార్థకమైన మనుష్యుడు, అసలైన మనుష్యుడు; *the* ~ *thing*, నకిలీకాని అసలు సరుకు, అప్పటమైన వస్తువు). 2. (law: cf. PERSONAL). స్థిర (ఆస్తి), (~ *estate*, భూములు ఇండ్లు మొదలైన స్థిరాస్తి). 3. (philos.). స్వతస్సిద్ధమైన, కేవలమైన, పర మార్థమైన. 4. abs. *The* ~, సత్పదార్థము, opp. the ideal (rarely as n. with pl. = ~ thing, as *I deal only with* ~*s*, వాస్తవములైన వానితోనే నాకు సంబం ధము).

realgar, n. మనఃశిల, సింధూరము, arsenic disulphide అను నారింజ ఎరుపువర్ణముగల ఖనిజము, దీనిని అగ్నిద్రవ్యకళలో (pyrotechnics) వాడుదురు.

real|ism, n. 1. వాస్తవతావాదము, యథార్థ వాదము, సద్వాదము, జాతికి ప్రత్యేకాస్తి త్వము కలదను ఛాత్రసంప్రదాయమువారి వాదము (cf. *nominalism, conceptualism*). 2. ఇంద్రియగోచరమగు జగత్తునకు వాస్తవి కాస్తిత్వము గలదను నమ్మకము (cf. *idealism*). 3. యథార్థతా సంప్రదాయము, ఆచరణ యోగ్యమైన అభిప్రాయములు మరియు విధానము (cf. *idealism*). 4. వాస్త విక చిత్రణము, స్వభావోక్తి సంప్రదాయము, యథాతథనిరూపణము, సూక్ష్మాంశములు కూడ అవసరమనెడి వాదము. ~IST(2) n & a., ~istIC a., ~istICALLY adv.

reality, n. వాస్తవికత, సత్యము, అస్తిత్వము; మూలమునకు సరియైన పోలిక (*reproduced with startling* ~, ఆశ్చర్యకరముగా యథా తథ పునస్సృష్టిచేసినాడు); వాస్తవమైన అస్తి త్వము, యాథార్థ్యము, కంటికి కనిపించు నది, దృష్టము, (*in* ~, నిజముగా, వాస్తవ ముగా, opp. *in words, in appearance*, etc.); వాస్తవిక విషయము; తత్త్వము, నైజము.

realiz|e, -is|e, v.t. 1. (ఆశను, ఆలోచనను) వాస్తవముచేయు, కార్యరూపములోనికి లేదా అనుభవమునకు తెచ్చు (usu. pass.). 2. విస్పష్టవాస్తవరూపమిచ్చు, వాస్తవమైనదిగా చేయు, నిజమైనదిగా నిరూపించు, (*these details help to* ~*e the scene*, ఈ వివర ములు దృశ్యమును సాక్షాత్కరించు(కొను టకు తోడ్పడును); నిజమని తెలిసికొను, విస్పష్ట ముగా లేదా సవివరముగా గ్రహించు. 3. ఆస్తి, ప్రతిభూతులను డబ్బుగా మార్చు (often abs., = ఆస్తిని అమ్మివేయు); (ఐశ్వర్య మును నిర్దిష్టలాభమును) కూడబెట్టు, సంపా దించు; వెల రాబట్టుకొను. ~ABLE a., ATION n.

really, adv. యథార్థముగా, నిజముగా, వాస్త వముగా, (often ~ & *truely*);తప్పక, కచ్చి తముగా, రూఢిగా, ప్రమాణముగా, సత్య ముగా; ~?, అట్లాగా? అట్లా అనుకొనుచు న్నావా?

realm, n. రాజ్యము (chiefly rhet., & in some legal phrr., as *the laws of the* ~, రాజ్య శాసనములు, *persons who are out of the* ~, రాజ్యము బయటనున్న వ్యక్తులు); అధికారమునకు లోబడిన ప్రదేశము లేదా పరిధి, మండలము, రాష్ట్రము, (*the* ~*s of fancy*, కల్పనా జగత్తులు, *the* ~*s of poetry*, కవితాజగత్తులు).

real-politik, n. వాస్తవికతకు ప్రాధాన్య మిచ్చు రాజనీతి; స్వదేశ భౌతికమహత్త్వము నకు విజయమునకే ఇతర హేతువుల కన్నిటి కంటె ప్రాధాన్యమిచ్చెడు రాజనీతి. [G]

***realtor**, n. స్థిరాస్తి సంబంధమగు ప్రతినిధి లేదా ఏజెంటు (prop. National Association of Real Estate Boards సభ్యుడు).

realty, n. స్థిరాస్తి (cf. *personalty*).

ream¹, n. ఇరువది దస్తాలు లేదా 480 టావుల కాగితము (often 500, to allow for waste; *printers'* ~, 516 టావులు); (often pl.) కాగితపు పెద్దమొత్తము (*wrote* ~*s &* ~*s of verse*, రీములకొలది లేదా బండ్ల కొలది పద్యాలు వ్రాసినాడు).

ream², v.t. రంధ్రములుచేయు సాధనముతో (లోహవస్తువు) రంధ్రమును వెడల్పుచేయు; (తూటాలకోశము) అంచును పైకిమడచు; (naut.) పడవలకు సందులులేకుండ తారు పూయుటకు అతుకులు తీసివేయు, తెరచి వేయు.

||**ream³**, n. (dial., esp. SW. Eng.). పచ్చి మీగడ.

reanimate etc. See RE- 9.

reap, v.i. & t. (ధాన్యము, పంట) కోయు, కొడవలితో పంటచేను, పైరు మొ.వి కోయు; పంటను అట్లు ప్రోగుచేయు లేదా fig. ఫలము

అనుభవించు (~ *as* one *has sown*, చేసిన దానికి చేసినంత ఫలము, విత్తొకటి నాటిన చెట్టొకటి అగునా!, *sow wind* & ~ *whirlwind*, ఒకట తిట్టి నాలుగు పడుట; ~ *the fruits of*, చేసిన పనికి ఫలిత మనుభవించు; ~ *where* one *has not sown*, ఇతరుల శ్రమవలన తాను లాభము పొందు); (పొలము మొ.) పైరు పండించు; ~*ing*--*hook*, కొడవలి; ~*ing-machine*, శారీరక శ్రమ లేకుండ పంటకోసి కుప్పలు వేసెడి యంత్రము. ~ER^1(1, 2) n.

reapparel, see RE- 8; **reappear** etc., **reappoint** etc., RE- 9; **reappraisal**, RE-8.

rear^1, n. సైన్యము లేదా నౌకాబల సమూహములో వెనుకభాగము (*hang on the* ~, *of*, మార్కొనుటకై వెన్నాడు); సైన్యము లేదా శిబిరము లేదా వ్యక్తియొక్క వెన్ను వెనుకభాగము స్థలము (*bring, close, up the* ~, తుదిని వచ్చు; *take enemy in* ~, శత్రువును వెనుకనుండి మార్కొను; *saw them far in the* ~, చాల వెనుక ఉండి పోయినారు; *was sent to the* ~ *for safety*, భద్రతకోసమై వెనుక ఉంచినారు); పృష్ఠభాగము (*at the* ~ *of*, పృష్ఠభాగమున, వెనుక); || (colloq.) మరుగుదొడ్డి, పాకీదొడ్డి; ~-, ~ attrib., వెనుకటి, పృష్ఠ; ~ MOST a.; ~- *admiral*, యుద్ధనావ ఉపాధ్యక్షుని క్రింది అధికారి; ~*guard*, (esp. సైన్యములు వెన్నిచ్చిపారిపోవునపుడు లేదా తిరోగమనము చేయునపుడు) వెనుక శ్రేణిలోనున్న సైనికుల రక్షణార్థము ప్రత్యేకింపబడిన సైనికదళము; ~ *ward* n. [f. AF *rerewarde* = guard], ~ (esp. in prep. phrr., as *to* ~*ward of*, *in the* ~*ward*); ~*ward* a. & adv., ~*wards* adv., వెనుకవైపునకు.

rear^2, v. t. & i. 1. ఎత్తు, నిలబెట్టు, నిర్మించు, ఉద్ధరించు, పైకెత్తు (rhet.; ~ *a pillar*, *cathedral*, స్తంభము నిలుపు, గుడినిర్మించు; ~*ed his mighty stature*, తన బలిష్ఠమైన మూర్తిని (స్తంభమువలె) నిలిపినాడు; ~ one's *head*, one's *voice*, *a hand* తలయెత్తు, గొంతెత్తు, చేయెత్తు). 2. పెంచు, పోషించు, కను, పాలించు, అభివృద్ధిచేయు, చదివించు, పండించు, పైరుచేయు (పశువులు, వేట జంతువులు, శిశువులు, పైరులు మొ.). 3. (గుర్రము మొ.) వెనుకకాళ్ళపై నిలుచు, ~ER^1 n.

rear-arch, **rere-**, n. కిటికీ లేదా వాకిలి లోపలి కమాను.

rearise, see RE - 9; **rearm** etc., RE - 8; **re-arouse**, RE - 9; **rearrange** etc., RE - 2.

rear-vault, n. గవాక్షము లేదా వాకిలి బయటి విలువంపునకు మధ్యనున్నకప్పు.

reascend. see RE - 9.

reason^1, n. 1. (వాస్తవము నిరూపించుటకు లేదా దోహదముగా నుండుటకైన) వాదము, అభిప్రాయము, కారణము లేదా సమర్థనము, (*give* ~*s for*, కారణములు పేర్కొనుట; *prove with* ~*s*, సహేతుకముగా రుజువుచేయు; *the woman's* ~, చెప్పిన విషయమునే వివరణకోసముగూడ పునరుక్తిగా చెప్పుట, ఉదా. *I love him because I love him*, అతనిని ప్రేమించుచున్నాను ఎందుకనగా అతనిని ప్రేమించుచున్నాను గనుక; *for no other* ~ *that I forgot*, *but this*, నేను మరచినాను, ఇది తప్ప మరే కారణము లేదు; *there is no* ~ *to suppose*, ఊహించుటకు మరే కారణములేదు; ~*of State*, రాజకీయపు సమర్థన, ప్రభుత్వపు అవినీతికి రాజ్యాంగ మొసగు రాజకీయ కారణము; *the* ~ *of your isolation*, *of eclipses*, *is that* —, నిన్ను ఏకాకి చేయుటకు, గ్రహణములకు, కారణమేమనగా—; *failed by* ~ *of its bad organisation*, వైఫల్యమునకు దాని దుర్వ్యవస్థయే కారణము; *there was* ~ *to believe*, నమ్ముటకు కారణముండినది; *I saw* ~ *to suspect him*, అతని శంకించుటకు నాకు కారణము కనపడినది; *he complains with* ~, అతడు సహేతుకముగానే ఫిర్యాదు చేయును, అతడు నిష్కారణముగా ఫిర్యాదు చేయడు). 2. (log.) తర్కవాద్యములో ఒక ఉక్తి, న్యాయప్రయోగ గణాంగము. 3. న్యాయాంగమునుండి ఫలితాంశమును తేల్చు మానవుని బుద్ధిశక్తి లేదా ఆలోచనాశక్తి (*whether dogs have* ~ *is really a question of definition*, కుక్కలకు ఆలోచనాశక్తి కలదా యనునది నిజముగా నిర్వచింపదగిన ప్రశ్న; *there can be na opposition between* ~ & *common sense*, బుద్ధిశక్తికి లోకజ్ఞానమునకు వైరుధ్యముండదు). 4. మూర్తీభవించిన బుద్ధి లేదా శేముషి, (*God* & ~ *are identical*, భగవంతుడు మరియు బుద్ధి సమానము); జ్ఞానము, సహజావబోధ, అతీంద్రియజ్ఞానము. 5. వివేకము, తెలివి, (*has lost his*, *is restored to*, ~, వివేకము కోలుపోయినాడు, తెలివికి వచ్చినాడు). 6. బుద్ధి, తెలివిగలపని, విచక్షణ, మితము, (*without* RHYME *or* ~, పోలు పొందు లేకుండ; *bring to* ~, మొండి పట్టుదలను వదలునట్లుచేయు; *will do anything in* ~, ప్రతిది మితముగానే చేయును; *it stands to* ~, అది సబబైనది, అది సరియైనది, సాధారణము, అంగీకరింపదగినది; *hear* or *listen to* ~, బుద్ధివినుట; *as* ~ *was*, అంతఃకరణానుసారము; *have* ~, సవ్యముగా ఉండుము; *there is* ~ *in what you say*, నీవు చెప్పునది యుక్తముగా ఉన్నది. ~--LESS a.

reason^2, v.i. & t. 1. ఒప్పించుటకై వాదించు లేదా బోధించు. 2. సతర్కముగా లేదా క్రమబద్ధమైన ఊహాలతో నిర్ణయమునకు వచ్చు, ఊహించు, అనుమితిచేయు (*from* premisses; *about*, *of*, *upon*, subject); ~ER^1 n.; ఏమి- ఏమో- ఎట్లులగూర్చి చర్చించు; నిశ్చయించు, ఆకాంక్షించు, యుక్తిసహముగ ప్రకటించు. 3. తర్కసహితముగా లేదా వాదోపవాదములతోచెప్పు (*a* ~*ed exposition*, *manifesto*, *article*, తర్కసమ్మతమైన వివరణము, వాదోపవాదములతోడి ప్రకటనము, తర్కబద్ధమైన వ్యాసము; ~*ed amendment*, చర్చకు అనుకూలముగ హేతువులను కూడ పేర్కొను సవరణ). 4. వాదపూర్వకముగా నచ్చజెప్పు; *out of*, *into* (*tried to* ~ *him out of his fears*, వాని భయము నిరాధారమని నచ్చజెప్ప యత్నించితిని; ~*ed himself into perplexity*, వాదించుకొని తికమకపడినాడు). 5. పూర్వాపరములు ఆలోచించు. ~ING^1(1) n.

reasonab|le, a. 1. సహేతుకమైన, యుక్తియుక్తముగా (rare). 2. వివేకయుక్తమైన, మితమైన, అత్యధికముగా ఆశపడని, యుక్తాయుక్తమును గ్రహించుటకు సిద్ధముగానున్న. 3. హేతువును అంగీకరించెడు, అసంగతము కాని, సమంజసమైన, న్యూనాతిరిక్తముకాని, ఆశించినదానికి చాల హెచ్చు లేదా చాల తక్కువకాని, వ్యయములేని, బలవంతముగా గుంజుకొనని, సహింపదగిన లేదా భరింపదగిన, న్యాయమైన. ~leNESS n., ~LY^2 adv.

reassemble, see RE-9; **reassert, reassess** etc., **reassign**, RE-8; **reassume** etc., **reassure** etc., RE-9.

Reaumur, n. ఒక ఫ్రెంచి భౌతిక శాస్త్రజ్ఞుని పేరు (abbr. R.), నీరు గడ్డకట్టు శీతమును 0° అని నీరు సలసల కాగు వేడిమి 80° అని థర్మామీటర్‌మీద కొలతగీత లాతడే ప్రవేశ పెట్టెను, ఇప్పటికిని అట్లే *R* గుర్తును వాడుదురు. [F]

|| **reave, reive**, v.i. & t. (arch., poet.; *reft*) కొల్లగొట్టు, ధ్వంసముచేయు (usu. *reive*), అపహరించు (esp. in p.p.); బలాత్కారముగా గుంజుకొను, ఎత్తుకొనిపోవు. **reivER**[1] **n.**

rebaptize etc., see RE-8; **rebarbarize**, RE-9.

rebarbative, a. రోతకలిగించెడి, జుగుప్సాకరమైన, అనాకర్షకమైన.

|| **rebate**[1], v.t. (arch.). (ఒకదాని) శక్తిని లేదా ఫలితమును తగ్గించు; పదును పోగొట్టు, మొద్దుచేయు.

rebate[2], n. తగ్గింపు లేదా మినహాయింపు, ఇవ్వవలసిన మొత్తములో కొంత తగ్గింపు, తరుగు, వట్టము, ప్రత్యాహరణము.

rebate[3], n., & v.t. =RABBET.

rebec(k), n. మధ్యయుగపు త్రితంత్రీ వాద్యము, ఫిడేలు యొక్క పూర్వరూపము. [F]

rebel[1], n. ప్రభుత్వాధికారమును సాయుధముగా నెదురించువాడు, లేదా తిరుగుబాటు చేయువాడు; అధికారమును లేదా అదుపు అజ్ఞలను ధిక్కరించు వ్యక్తి లేదా వస్తువు; (attrib.) ఎదురించెడు, తిరుగుబాటుచేసెడు, లొంగని; తిరుగుబాటుదారులకు సంబంధించిన.

rebel[2], v.i. ప్రభుత్వమునెదురించు, రాజద్రోహముచేయు, అధికారమును ధిక్కరించు; ఆచారము మొ. వాని యెడల ప్రాతికూల్యము లేదా విరోధమునూను లేదా ప్రకటించు.

rebellion, n. ప్రభుత్వముపై వ్యవస్థీకృతమైన సాయుధపు తిరుగుబాటు; (*the Great R~*, ఇంగ్లీషు చరిత్రలో 1642-1660 మధ్య కాలము); ఎట్టి అధికారమునైనను బాహాటముగా ఎదిరించుట, విప్లవము, పితూరి.

rebellious, a. తిరుగబడెడు, తిరుగుబాటు చేసెడు, అవిధేయమైన, న్యాయబద్ధమైన అధికారమును ప్రతిఘటించెడి; (వ్యాధులు, విషయములు) చికిత్సకు లొంగని, కష్టసాధ్యమైన, ఎదురుతిరిగెడి, పెడసరమైన. ~LY[2] adv., ~NESS n.

rebellow, v.i. & t. (poet.). మరల బిగ్గరగా ప్రతిధ్వనించు.

rebind, see RE-9; **rebirth** etc., **rebite**, RE-8.

reboant, a. (poet.). గట్టిగా మరల మరల ప్రతిధ్వనించెడి, మారుమ్రోగెడి.

rebound[1], v.i. ఉత్ప్లవమగు, మరల పైకెగరు, బలమైన తాకిడివలన వెనుకకు ఎగురు, కర్మఫలము తిరిగి కర్తనే చుట్టుకొను, (*our evil example will ~ upon ourselves*, మన దుశ్చేష్టల ఫలము తిరిగి మనలనే చుట్టుకొనును).

rebound[2], n. ఉత్ప్లుతి, మరల పైకెగురుట, బలమైన తాకిడిచేత మరల వెనుకకెగురుట; పరావర్తనము, భావావేశపు ప్రతిక్రియ, (*take one on* or *at the ~*, అట్టి ప్రతిక్రియను విరుద్ధ కార్యకరణము మొ. వానికై ఉపయోగించుకొను).

rebuff, n., & v.t. 1. వ్యక్తియెడ చూపు నిరాదరణము, తిరస్కారము, చీవాట్లు. 2. v.t. ముందుకు వచ్చువారిని, సహాయపడ వచ్చువారిని లేదా సామభూతి కనపరచువారిని, జోక్యము కల్పించుకొనువారిని, ప్రార్థేయపడువారిని కాదని తృణీకరించు, వద్దని ముఖముత్రిప్పు.

rebuild, see RE-8.

rebuk|e, v.t., & n. 1. మందలించు, చీవాట్లు పెట్టు, కసరుకొను, నిందించు, అధికారపూర్వకముగా గద్దించు. **~ingLY**[2] adv. 2. n. మందలింపు; నిందించుట, చీవాట్లు.

rebus, n. చిత్రములద్వారా అక్షరములు సూచించుచు పేరు పదము మొ. వాని తెలియజేయు పద్ధతి, చిత్రప్రహేళిక.

rebut, v.t. వెనుకకు తిరుగగొట్టు, నిరోధించు; ప్రత్యాఖ్యానముచేయు, (సాక్ష్యము, ఆరోపణము) నిరాధారమని నిరూపించు, ఖండించు. ~tAL(2), ~MENT, ~tER[4] (see SURREBUT), nn.

recalcitr|ate, v.i. నియమ నిబంధనలు మొ. వాని నిరాకరించు, చెప్పినది చేయ నిరాకరించు, అవిధేయత చూపు. ~ANT(1) a. & n., ~ANCE, ~ATION, nn.

recal|esce, v.i. మరల వేడెక్కు. **~esc-ENCE n.**

recall[1], v.t. దేశాంతరమునుండి [illegible]నుండి వృత్తినుండి అనవధానత, పరధ్యానములనుండి తిరిగి రమ్మను లేదా ప్రత్యానయనముచేయు లేదా రప్పించు; (దూరదేశమునకు ప్రత్యేకముగా విదేశములకు పంపబడిన యుద్యోగి) నియామకమును రద్దుచేయు; జ్ఞప్తికి తెచ్చుకొను, జ్ఞాపకముచేయు, పునస్స్మరణచేయు, స్మృతికి తెచ్చునదిగా ఉపయోగపడు; పునరుజ్జీవింపజేయు, పునరుద్ధరించు; (కార్యమును, తీర్పును) రద్దుచేయు, ఖండనముచేయు, (దానమును) వెనుకకు తీసికొను. ~ABLE a.

recall[2], n. ప్రత్యానయనాజ్ఞ, మరలి రమ్మను తాకీదు; విదేశములో ఉద్యోగ నియామకమును రద్దుచేయుట; తిరిగి రాకకై ఓడ మొ. వాని కిచ్చు సంకేతము లేదా సైగ; ప్రతినివర్తనము చేయు అవకాశము (*beyond ~*, ప్రతినివర్తనాతీతమైన; *past ~*, ప్రతినివర్తన కాలాతీతమైన).

recant, v.t. & i. (అభిప్రాయము, ప్రకటనము మొ.వాని) (తప్పని లేదా వైధర్మ్యమని) ఉపసంహరించుకొని, విడిచిపెట్టు; బహిరంగముగ తప్పు నొప్పుకొని పూర్వాభిప్రాయమును వదలుకొను. **recantATION n.**

recap, v.t. & n. (colloq.). సంక్షేపపునరుక్తి చేయు, నెమరుకు తెచ్చుకొను; (n.) సంక్షేప పునరుక్తి, నెమరుకు తెచ్చుకొనుట.

recapitulate etc., see RE-8; **recapture**, RE-9; **recast**, RE-8.

recce, n. (mil. sl.). Reconnaissance, వేగు చూచుట. (abbr.)

recede, v.i. వెనుకకుపోవు, వెనుకకు దూరముగా తొలగిపోవు; చూపునుండి వెనుక వెనుకకు పోవు; (ఆమంత్రణము, అభిప్రాయము మొ. వాని నుండి) విరమించుకొను; శీలము లేదా విలువ పతనమగు లేదా పడిపోవు.

receipt, n., & v.t. 1. ఔషధయోగలేఖ. 2. (చేతికి) అందిన మొత్తము. 3. వ్యక్తికి హస్తగతమగుట లేదా స్వాధీనమగుట, (*on ~ of a postal order for 10/- the goods will be sent*, 10/- రూ. పోస్టల్ ఆర్డరు అందిన తరువాత సరుకులు పంపబడును; *beg to acknowledge ~ of your book*, మీ పుస్తకమందినట్లు తెలుప ప్రార్థన; *entrusted with the ~ of subscriptions*, విరాళాలందుకొనుపని అప్పగింపబడినది); చెల్లుచీటి లేదా రసీదు లేదా స్వీకారపత్రము, డబ్బు ముట్టినట్లు వ్రాసిఇచ్చు చీటి. 4. (arch.). అధికార

పూర్వకముగా పైకము పుచ్చుకొను స్థలము, ~ *of custom,* సుంకశాల. 5. v.t. (బిల్లు పైన) డబ్బు అందినట్టు వ్రాయు లేదా ముద్రవేయు.

receive, v.t. 1. స్వీకరించు, గ్రహించు, అందిపుచ్చుకొను, (*Lord, ~ my soul,* 'ప్రభూ నా ఆత్మను స్వీకరించుము' అను మరణకాల ప్రార్థనము; ~ *stolen goods,* దొంగ సరుకులు తీసికొను; వినుట కంగీకరించు లేదా చిత్తగించు, ఒప్పుకోలును ప్రమాణమును స్వీకరించు; ~ *a petition,* మనవి ఆలకించు; ~ *the sacraments,* క్రీస్తు నిర్దిష్ట ధర్మసంబంధ భోజన పానములను స్వీకరించు). 2. భరించు, వహించు, ఎదుర్కొను లేదా ప్రతిఘటించు, (~*d his body in their hands,* అతని శరీరమును తమ చేతులలోనికి తీసికొనిరి; *arch ~s weight of roof,* పైకప్పు భారమును కమాను మోయును లేదా వహించును; ~*d the sword-point with his shield,* కత్తిమొన పోటును డాలుతో ఎదుర్కొనెను లేదా ప్రతిఘటించెను; *prepare to ~ cavalry,* అశ్వికదళపు ధాటిని ఎదుర్కొనుడు అని పదాతిదళమున కిచ్చు ఆజ్ఞ). 3. ఒప్పుకొను, ప్రవేశమిచ్చు, భరించుట కంగీకరించు లేదా భరించు శక్తిని రుజువుచేయు, వసతి కల్పించు లేదా చేకూర్చు, వశమగు, పట్టుకొనుట కాధారమగు, (*had to ~ the visits of,* ఆగమనములను స్వాగతించెను; *had to ~ the attentions of,* శ్రద్ధలను స్వీకరింపవలసి వచ్చెను; ~ *an impression, stamp, mark,* గుర్తు, ముద్ర, చిహ్నములను సహించు లేదా ధరించు; *sensitive paper ~s the record of signals,* మన్నికమైన కాగితము సంజ్ఞల పట్టికను గ్రహించును లేదా స్వీకరించును లేదా గ్రంథస్థము చేయును; *the basin that ~d his blood,* అతని నెత్తురు పట్టిన పాత్ర; *the house ~d a new guest,* గృహము క్రొత్త అతిథికి స్వాగతమిచ్చెను; *hole large enough to ~ two men,* ఇద్దరు మనుష్యులు పట్టు రంధ్రము; *fitted to ~ the knowledge of God,* దైవజ్ఞానముపొంద వర్హుడు; *has ~d our yoke,* మా భారమును వహించినాడు; *town ~s a French garrison,* ఫ్రెంచి దళమును ఆ నగరము భరించును; *was ~d into the Church,* మతములో చేర్చుకొనబడెను లేదా మతసభ్యుడుగా చేర్చుకొనబడెను. 4. ఆతిథ్యమిచ్చు, అభినందించు, స్వాగతమిచ్చు; విశిష్టముగా స్వాగతమిచ్చు, (*shall not be ~d at my house,* అతనికి మా యింట ఆతిథ్యము లభించదు; *he that ~th me ~th him that sent me,* నన్ను ఆదరించిన నన్నంపినవాని నాదరించుటయే; *you stay here & ~ him,* నీవిచ్చట వేచియుండి అతనికి స్వాగతమిమ్ము; *how did she ~ his offer?,* అతని ఉపాయనమును (మాటను, కోరికను) ఆమె యెట్లాదరించినది?; *was ~d with cries of* Judas, జూడాస్ అరపులతో స్వాగతము లభించెను; *news was ~d with horror,* వార్తను ఘోరముగా అందుకొనిరి; *I ~ it as certain, as a prophecy,* అది నిజమని అంగీకరింతును, దానిని భవిష్యద్వాణిగా స్వీకరింతును); (abs.) సహవాసమామోదించు, స్వాగత మేర్పాటుచేయు. 5. విలువ ఇచ్చు, నిజమని ఆమోదించు, (*an axiom universally ~d,* సర్వత్ర ఆమోదింపబడిన మూలసిద్ధాంతము; *they ~ not our report,* మా రిపోర్టుకు విలువ ఈయరు); receivED a. (~*d pronunciation* abbr. *R.P.,* శిష్టోచ్చారణ, ప్రామాణికోచ్చారణ). 6. పొందు, సంపాదించు, తెచ్చుకొను, వచ్చు, ఇచ్చు, పంపించు, ఒసగు లేదా ప్రసాదించు, కలిగించు లేదా మోపు, (*have not yet ~d my dividend,* నా భాగము ఇంకను అందలేదు; ~ *a letter, news,* జాబు అందుకొనెను, వార్త అందుకొనెను; *a window that has not ~d a frame,* చట్టము అమర్చని గవాక్షము; ~*d the name of John,* జాన్ అను పేరు పొందెను; ~ *Christ in baptism,* శుద్ధిద్వారా క్రైస్తవము ప్రసాదింపబడెను; *pleasant to ~ sympathy,* సానుభూతి లభించుట ఆనందదాయకము; *deserves more attention than it ~s,* పొందుచున్న ఆదరణముకంటె ఎక్కువగా పొందుట కర్హమైనది; ~ *orders to march,* కదలిపోవుటకు ఆజ్ఞలు పొందవలెను; ~*d many insults, a thrust, a broken jaw, the contents of his pistol,* పెక్కు అవమానములు పొందినాడు, (కత్తి)పోటు తిన్నాడు, అతనికి హనుభంగము కలిగెను లేదా అతని దవడ ఎముక విరిగెను, అతని పిస్తోలుగుండ్లకు గురియయ్యెను లేదా గుండుదెబ్బతినెను); పాల్గొను. receivABLE a.

receiver, n. కృదర్థములలో; దివాలాతీసినవాని ఆస్తిని లేదా వ్యాజ్యములోఉన్న ఆస్తిని పాలించుటకు న్యాయాధిపతి ఉత్తరువుచే నియోగింపబడిన వ్యక్తి; ~-SHIP n.; దొంగసొమ్ము కొనువాడు, గ్రాహకము, ఆననము; యంత్రములో గ్రాహక సాధనము, దూరసంభాషక యంత్రములో శబ్దము వినిపించెడి భాగము; రేడియో ప్రసార తరంగములను శబ్దముగాను, కాంతిగాను మార్చునట్టి సాధనము, నిస్తంత్రీ శబ్దగ్రాహక యంత్రము; ఆసవన క్రియయందు బట్టీలో ఉగిన పదార్థమును గ్రహించెడి పాత్ర, గ్రాహి.

recension, n. మూలగ్రంథ పరిష్కరణము, పరిష్కృతగ్రంథము.

recent, a. అర్వాచీనమైన, ఇటీవలి, తరువాతి లేదా తాజా; పురాతనము కాని, ఆలస్యముగా ప్రారంభించిన, ఆధునికమైన, క్రొత్త. recENCY n., ~LY[2] adv., ~NESS n.

receptacle, n. ఒక పదార్థము చేరియుండు స్థలము, ఆధారము, ఆశ్రయ(స్థాన)ము, పాత్ర; (bot.) పుష్పాధానము, (పుష్పగుచ్ఛాధము).

reception, n. 1. సంభావనము, స్వాగతము (*the rooms were prepared for his ~,* అతని స్వాగతముకొరకై గదులను సిద్ధముచేసినారు; *was honoured by ~ into the Academy,* అకాడమీ సంభావనముచే లేదా స్వీకరణముచే గౌరవము పొందెను; ‖ ~ *order,* పిచ్చి ఆసుపత్రిలో పిచ్చివానిని చేర్చుకొనుటకై ఇచ్చు ఉత్తరువు). 2. స్వాగతోత్సవము (*the ~ of the delegates is arranged for Monday next,* ప్రతినిధుల స్వాగతోత్సవము రాబోవు సోమవారమునాడు ఏర్పాటుచేయనైనది); అతిథి సంభావన తరుణము, ఇందుకొరకు కూడిన సముదాయము లేదా ఏర్పడిన కూటమి, (*after the review there will be a ~,* సమీక్ష తరువాత స్వాగత సమారోహముండును; ~-*room,* అతిథులను ఆదరించు లేదా స్వాగతించు గది, esp. opp. *bedroom*). 3. భావాదులను మనస్సుద్వారా గ్రహించుట (*has a great faculty of ~, but little originative power,* గ్రహణశక్తి దొడ్డదేకాని సృజనాత్మకశక్తి శూన్యము); (rare) ఆమోదము, దేనినైనను నిజమనిగాని, ఉచితమనిగాని గ్రహించుట లేదా తెలిసికొనుట, (*the general ~ of the Newtonian hypothesis,* Newton ప్రాక్కల్పనయొక్క సర్వామోదము). 4. విశిష్టమైన స్వాగతము లేదా

అభినందనము, ఒక వ్యక్తి లేదా సరుకము నెడ భావాభివ్యక్తి, (*warm* ~, తీవ్రప్రతిఘటనము లేదా ఉత్సాహముతోడి స్వాగతము; *his ~ was frigid*, అతని భావప్రకటనము జడముగానుండెను; *proposal, book, had a favourable* ~, ప్రతిపాదనమునకు, గ్రంథమునకు అనుకూలమైన ఆమోదము లభించినది). **5.** నిస్తంత్రీ సంకేతములను గ్రహించుట లేదా వానిని గ్రహించు సామర్థ్యము; **~IST(3) n.,** అవసరముండి వచ్చువారిని మర్యాదగా ఆహ్వానించుటకై ఛాయాచిత్రకారుడు, దంతవైద్యుడు మొ. వారు నియోగించిన ఉద్యోగి.

receptive, a. భావములను లేదా అభిప్రాయములను సమర్థముగా లేదా శీఘ్రముగా గ్రహింపగల, తీవ్రమైన లేదా శీఘ్రమైన గ్రహణ సామర్థ్యముగల (*a mind more ~ than retentive* or *creative*, సృజన ధారణ శక్తులకంటె ఎక్కువ గ్రహణశక్తిగల మనస్సు); (rare) గ్రహించుటకు సంబంధించిన. **~LY² adv., ~NESS, receptivITY, nn.**

recess, n., & v.t. & i. 1. తాత్కాలిక కార్యనివృత్తి, ఆటవిడుపు, విశ్రాంతిసమయము, సెలవుకాలము (esp. of parliament); జలము, భూమి, హిమనదము మొ. తమ పూర్వపుటెల్లనుండి వెనుకకు పోవుట, అపసర్పణము, ప్రత్యావర్తనము, అవి వెనుకకు తగ్గిన స్థలము, వెనుకకుపోవుట (rare); విశ్రాంతిస్థానము లేదా గుప్తస్థానము (*in the inmost ~es of the* Alps, *of the heart*, ఆల్ప్సు పర్వతముల అంతరాంతర స్థానములందు, హృదయ కుహరాంతరము అందు); పర్వతశ్రేణి మొ. వాని పటవాలుగా నుండు వెనుకభాగము, గోడలోని గూడు లేదా గదిమూల; (anat.) అంగపు ముడుత లేదా గంటు. **2.** vb. గూటిలోనుంచు, వెనుకకుపెట్టు; గూడులమర్చు; *(v.i.) విరామము గొను, వాయిదావేయు.

recession, n. అపావర్తనము, ఒకచోటునుండి వెనుకకుపోవుట; ఒక వస్తువుయొక్క వెనుకకు పోవు భాగము, పృష్ఠభాగము; *వాణిజ్యమునందు మాంద్యము, **recessIVE a. & n.,** (also Mendalism) సంకరజాతి సంతానములో మొదటి తరమున తిరోహితమై రెండవ లేదా తరువాతి తరమున కనబడు మూల పితరుల లక్షణము, అంతర్గతము (cf. DOMINANT).

recessional, a. & n. ~ *hymn* or ~, ఆరాధనానంతరము చర్చిలలో పాడెడి స్తోత్రగీతము, నిర్గమన స్తోత్రగీతము; a., పార్లమెంటు విరామకాలపు.

Rechabite, n. మద్యమును పూర్తిగా వర్జించిన వాడు (బైబిలులో Rechub అనువాతని సంతతివారు మద్యమును త్యజించినవారు).

recharge. See RE- 9.

***rechauffe*, n.** మరల వెచ్చచేసిన ఆహారపదార్థము; ప్రాతగ్రంథములోని విషయములను గైకొని క్రొత్త ప్రబంధమును సృష్టించుట. [F]

***recherche*, a.** (esp. of meals or words) జాగరూకతతో లేదా ప్రయాసతో చేసిన లేదా కూర్చిన, పరికూర్చిన, దూరాన్వయముగల, బాగుగా యోచించిచేసిన. [F]

rechristen. See RE-8.

recidiv|ist, n. అభ్యస్తాపరాధి, అపరాధవ్యసని, (దండింపబడియు) మరలమరల అపరాధము చేయువాడు, నిత్యాపరాధి. **~ISM n.**

recipe, n. ఔషధ యోగలేఖ, వైద్యుడిచ్చు మందుచీటి లేదా ఆ చీటి ననుసరించి తయారు చేసినమందు; పాక విధానము లేదా పాకమున కవసరమైన వస్తువుల వివరణము; ఉపాయము గుప్తౌషధము, సాధనోపకరణము. (abbr. ℞)

recipi|ent, a. & n. 1. గ్రహణ శీలమైన. **~ENCY n. 2. n.** ప్రతిగ్రహీత, పుచ్చుకొనువాడు.

reciprocal, a. & n. 1. ప్రత్యామ్నాయ, తిరుగ (*if I helped him, I had ~ help from him*, నేనాతనికి సహాయపడియుండినచో అతడు తిరుగ నాకు సహాయపడియుండును) అన్యోన్య, పరస్పర, (~ *love, protection, injuries*, పరస్పరప్రేమ, రక్షణము, ప్రహారములు); విలోమానురూప్యముగల, పూరకమైన, (*I took the chamois for a man, & it made the ~ mistake*, అడవి దుప్పిని చూచి నేను మనిషి అనుకొంటిని, అటులే అది నన్ను దుప్పి అనుకొన్నది); (gram.) పరస్పరకార్యము లేదా సంబంధము తెలిపెడి ('*each other*' *is a ~ pronoun*, 'ఒకరి కొకరు' అనునది పారస్పరిక సర్వనామము), (formerly also) ఆత్మార్థక. **~LY² adv. 2. n.(math.).** విలోమరాశి, వ్యుత్క్రమము, రెండు సంఖ్యల లబ్ధము 1 అయినచో ఆ రెండును ఒకదాని కొకటి (విలోమరాశి) అనబడును (*1/5 is the ~ of 5*).

reciprocate, v. t. & i. (mech.) ముందు వెనుకకు ఆడు, ప్రత్యాగామియైన ('*~ating engine*, అట్టి [illegible] భాగముగల యంత్రము, opp. *rotatory*, see ROTATE²), అట్టి చలనము కలిగించు, ప్రత్యాగామిగతి కలదగు లేదా కలిగించు; ఉపకారము ఇచ్చి పుచ్చుకొను, పరస్పర దానప్రదానముచేయు, అన్యోన్య వినిమయముచేయు; [illegible] (వారి స్నేహము మొ.) తిరిగిచూపు, ప్రత్యుపకారము చేయు. **~ATION n.**

reciprocity, n. పరస్పరత, అన్యోన్య కార్యము; రాజ్యాలమధ్య ఆదానప్రదాన నీతి, రాజ్యాలమధ్య వినిమయసిద్ధాంతము.

recital, n. 1. క్రమబద్ధమైన విషయము లనేకము వివరముగా చెప్పుట, ఒక సంఘటనము మొదలగువాని వాస్తవముల సంబంధము; కథనము, అఖ్యానము, **2.** యథార్థములు వివరించు దస్తావేజులోని భాగము. **3.** పఠనము, కథనము, ఒప్పగించుట; ఒక్క గాయకుడే చేయు (గాత్ర, వాద్య) సంగీత కచ్చేరి.

recitative, n. (యక్షగానము, హరికథ, పురాణము, ఉపన్యాసము మొదలగువానిలో) సంగీతము తోడి ప్రసంగము, సస్వర ప్రసంగము లేదా కథనము అట్టి ప్రసంగములోని మాటలు, భాగము.

recite, v. t. & i. కంఠస్థముచేసిన పద్యము మొదలగువాని అప్పగించు, అప్పచెప్పు, (*reciting-note*, పద-క్రమ-ఘన-జట మొదలగు పద్ధతి); (law) దస్తావేజులోని అంశములను (సాక్షిచే న్యాయవాది) మరలమరల చెప్పించు లేదా చెప్పు; క్రమానుసారముగా లేదా వరుసగా చెప్పు, వివరించు. **recitATION n.**

reciter, n. పఠిత, అఖ్యాత, కథకుడు, అప్పచెప్పువాడు. అప్పగించదగిన భాగముటుగల పుస్తకము.

recivilize, etc. See RE- 9.

reck, v. i. & t. (rhet. poet., in neg. & interrog. sentences only). **~** *of*, గూర్చి లక్ష్యపెట్టు, గూర్చి లక్ష్యముచేయు; గూర్చి లెక్కపెట్టు, గూర్చి చింతించు; చింతించు, బాధపడు, విచారపడు (*if, though, that, how, whether*, etc. or abs.) as *what ~s it him that . . . ?*, వానికేమిచింత ?

reckless, a. జాగ్రతలేని, లక్ష్యపెట్టని, ప్రమత్తుడైన, దుస్సాహసియైన; రాబోవు అపాయము మొ. వాని లెక్కపెట్టని. **~LY² adv., ~NESS n.**

reckon, v.t. & i. 1. (సంఖ్య, మొత్తము) లెక్కపెట్టు, లెక్కించు, గణించు, పరిగణించు; లెక్కించుటలో ఒకదానినుండి ప్రారంభించి మరియొకదానివరకు పోవు; (t.& i.) శీలమును మదింపుచేయు; మొత్తముతేల్చు (*I* ~ 58 *of them*, వారిలో ఏబదిమున్గురిని లెక్కించితిని). 2. గణించుటలో చేర్చు, పరిగణించు; as ~ *him wise*, అతని జ్ఞానవంతుడుగా పరిగణించుము; ~ *beyond redemption*, విమోచనకు అతీతమైనదిగా పరిగణించుము. 3. లెక్కకట్టి తేల్చు, నమ్మకమైన అభిప్రాయముతో ఉండు. 4. లెక్కలుచేయు, గణనముచేయు, లెక్కలు లేదా మొత్తముతేల్చు, (~ *without* one's HOST²) ఒకరితో లెక్కలు తేల్చుకొను, ఋణసిద్ధిచేసికొను, బేబాకీ చేసికొను. 5. ఆధారపడు.

reckoner n. కృదర్థములలో, గణకుడు; READY ~, జంత్రి.

reckoning, n. కృదర్థములలో ముఖ్యముగా, పూటకూటింటి బిల్లు; *day of* ~, ప్రాయశ్చిత్తము పొందవలసిన లేదా పగతీర్చుకొనవలసిన సమయము; DEAD ~, ఇతరాధారములద్వారా తెలియనప్పుడు నౌక యున్న చోటును లెక్కలు అయస్కాంతసూచిద్వారా తెలిసికొనుట; *out in* one's ~, పరిగణనలో లేదా తలపులో పొరపాటు.

reclaim, v.t. & i., & n. 1. దుర్మార్గము నుండి లేదా తప్పునుండి లేదా ఆటవికత్వము నుండి లేదా పనికిమాలిన స్థితినుండి మరలించు లేదా వైముఖ్యము కలిగించు, సంస్కరించు, మాలిమిచేయు, నాగరకులను చేయు, సాగులోనికితెచ్చు, వరదలు ఉప్పెన చిత్తడి మొ. వాని పాలైన భూములను వ్యవసాయ యోగ్యముచేయు; ~ABLE a.; ఆక్షేపణ చేయు, నిరసించి పలుకు, (rare). reclamATION n. 2. n. సన్మార్గమునకు త్రిప్పుట, కృషియోగ్యముచేయుట, (rare, chiefly in *past* or *beyond* ~, బాగుచేయుటకు తరుణమిమించిన లేదా బాగుచేయ వీలులేని).

reclame, n. అపకీర్తి కలిగించు కళ లేదా పని. [F]

reclinate, a. (bot.). అధోముఖముగా వాలిన, క్రిందికి ఒరిగిన, అవనతమైన.

recline, v.t. & i. (తల, శరీరము, అవయవములు) వాల్చు, ఒరగవేయు (p.p. of person, lying thus); ఒరుగు, వాలు, వాలియుండు, చేరగిలబడు, అర్ధశయనుడగు, వెనుకకు లేదా ప్రక్కకు వాలి ఆనుకొను; (fig.) నమ్మి ఇతరులపై ఆధారపడు.

reclothe. See RE- 8.

recluse, a. & n. ఏకాంతముగా నివసించెడి (వ్యక్తి), ఋషి, తపస్వి, తపస్విని.

recoal, recoat. See RE- 8.

recognition, n. కృదర్థములలో (RECOGNIZE). అభిజ్ఞానము, గుర్తింపు. **recognit**ORY a. (rare).

recognizance, n. నియమములు (శాంతిభద్రతలు కాపాడుట, అప్పుచెల్లించుట, ఆజ్ఞాపించినప్పుడు హాజరగుటకు) పాలించునట్లు న్యాయస్థానమునందు వ్రాసియిచ్చిన ఒప్పందము లేదా పూచీకత్తు; దానిననుసరించి నడచుటకు హామీగాకుదువయుంచిన మొత్తము, పూటఉంచిన ధనము.

recognizant, a. (అనుగ్రహము మొ. వాని) అంగీకార సూచకమైన, ఎరిగియున్న, జ్ఞాపకముగల లేదా జ్ఞానసూచకమైన.

recogniz|e, is|e, v.t. 1. ప్రామాణికత లేదా నిజాయతీని లేదా శీలమును లేదా హక్కులను లేదా ఉనికిని గుర్తించు, తెలిసికొను లేదా విచారించు, స్వభావమును కనుగొను లేదా అనుభవమునకు తెచ్చికొను, ఆవిధముగా సంభావించు, ఎరిగినదానిగా గుర్తించు, అట్టిదిగా అనుభవమునకు తెచ్చుకొను లేదా గుర్తించు. 2. మరల తెలిసికొను, పూర్వమెరిగినదానిగా గుర్తించు, ఆనవాలుపట్టు. ~ABLE a., ~aBILITY n., ~abLY² adv.

recoil, v.i., & n. 1. శత్రువుకు వెన్నిచ్చి పారిపోవు (now rare); అకస్మాత్ వివర్తనముచెందు, భయజుగుప్సాదులచే మానసికముగా కుంగిపోవు లేదా జంకు; క్రిందికి కొట్టగానే పైకెగురు, పరావర్తనమగు, (తుపాకి) పేల్చినపుడు వెనుకకుతన్ను, వెనుకకెగురు, త్రుళ్ళు. 2. n. వెనుకంజ, సంకోచము, ప్రత్యాఘాతము.

recoin etc. See RE- 8.

recollect, v.t. జ్ఞప్తికి తెచ్చుకొను, స్మృతిపథమునకు తెచ్చుకొను, స్మరించు.

recollect|ion, n. జ్ఞాపకముచేసికొనుట, జ్ఞాపకశక్తి; జ్ఞాపకము తెచ్చుకొన్న విషయము, స్మరణమునకు వచ్చినది; వ్యక్తియొక్క జ్ఞప్తికి, స్మృతిఅవధి (*it is in my* ~*ion that,* అది నా స్మృతిపథమందున్నది; *happened within my* ~*ion,* నాస్మృతి అవధిలో జరిగినది, నా యెరుకలో జరిగినది). ~IVE a.

recolonize etc, recolour, recombine etc., see RE- 8; **recomfort,** RE- 9; **recommence** etc., RE- 8.

recommend, v.t. 1. అర్పించు, (తనను, ఆత్మను, బిడ్డను) భగవంతునికి సమర్పించు. 2. సిఫారసు చేయు, ఆదరించుమని చెప్పు లేదా వ్రాయు లేదా విన్నవించు (*can you* ~ *me a cook, a book ?,* నా కోసము ఒక వంటమనిషిని సిఫారసు చేయగలవా ?, ఒక పుస్తకమును సూచించగలవా ?). 3. (గుణశీలములను గూర్చి) అంగీకారయోగ్యుడని చెప్పు, ప్రశంసాపత్రముగా ఉపకరించు. 4. (చేయవలసిన కార్యవిధానముగూర్చి లేదా పరిచర్య గూర్చి వ్యక్తి ఏమిచేయవలెనో) సలహాచెప్పు లేదా ఉపదేశించు. ~ATION n., ~ABLE, ~atORY, aa.

recommit etc. See RE- 8.

recompense, v.t., & n. 1. ప్రతిక్రియచేయు, బహుమానమిచ్చు లేదా దండించు; పరిహారము చెల్లించు, ప్రాయశ్చిత్తము చేసికొను. 2. n. బహుమానము లేదా పారితోషికము, ప్రతీకారము, నష్టపరిహారము లేదా ప్రతిఫలము, ప్రతిక్రియ.

recompose, recompound. See RE- 8.

reconcil|e, v.t. 1. రాజీచేయు, తిరిగి మైత్రి చేకూర్చు, సమాధానపడు, పునరైక్యమగు. 2. సంప్రోక్షణము చేయు, మలినమైన పుణ్యస్థలమును పునఃపవిత్రముచేయు. 3. మనస్సు కుదుటబడునట్లు చేయు, ఒడబడునట్లు చేయు, (usu. in pass.). 4. మాన్పు, నయముచేయు. 5. అనుగుణ్యము చేకూర్చు, సామరస్యము కలిగించు, పొందికగా వాదించు, అనుగుణముగా చేయు, పరస్పర విరోధముగలవానిని సమన్వయించు లేదా ఏకవాక్యత కుదురునట్లు చేయు. ~ABLE a., ~aBILITY, ~e-MENT, reconciliATION, nn.

recondite, a. (వస్తువు లేదా విజ్ఞానముగూర్చి) దురవగాహమైన; గూఢమైన, పెడదారిపట్టిన, అప్రసిద్ధమైన; (శైలి మొ.వి) గూఢార్థముగల, దుర్జ్ఞేయమైన, ఐతిహ్యములతో నిండిన, ప్రాతవడ్డ, మారుమూల పదప్రయోగములుగల. ~LY² adv., ~NESS n.

recondition, v.t. శుభ్రపరచి తిరిగి సరిగా అమర్చు, పునరావాసము కల్పించు లేదా యథాస్థితికి తెచ్చు, జీర్ణోద్ధారముచేయు, తిరిగి

క్రొత్తదిగానుండునట్లు చేయు, బాగుపరచు.

reconduct. See RE- 9.

reconnaissance, n. సైనిక నావిక వైమానిక వర్గములవారు శత్రుస్థావరములను వ్యూహములను రహస్యముగా చేయు పూర్వ పర్యవేక్షణ (~ *in force,* బలమైన దళముచే చేయబడిన పర్యవేక్షణము); పర్యవేక్షక దళము; ఎందుకైనను ఎవరిచేనైనను చేయబడు పూర్వ సర్వేక్షణము. [F]

reconnoitr|e, v.t. & i., & n. 1. (శత్రు బలమును) పూర్వ సర్వేక్షణచేయు లేదా దగ్గరకు పోయి స్థితిగతులను గ్రహించు, వేగుచూచు; ముందుగా పరిశీలించు. 2. n. (rare) పూర్వ సర్వేక్షణ. ~ER[1] n. [F]

reconquer etc., see RE- 9; **reconsider** etc., **reconstitute** etc., **reconstruct** etc., RE- 8; **reconvert** etc., RE- 9.

record[1], v.t. 1. (పక్షులకు సంబంధించి) కంఠస్వరము స్థాయిని తగ్గించి కూయుట నభ్యసించు. 2. నమోదుచేయు లేదా గ్రంథస్థము చేయు, జ్ఞాపకార్థము లేదా ఆకరమునకై వ్రాసియుంచు, వ్రాత మూలకముగానుంచు లేదా రమ్యాక్షరములతో వ్రాయు, శాశ్వతమైన రూపముద్వారా ప్రాతినిధ్యము కల్పించు, (*his thoughts have been ~ed for us by himself, his features by Watts & his voice by the phonograph,* అతని రూపరేఖలు watts (విద్యుచ్ఛక్తి పరిమాణ సాధనము) ద్వారా, అతని ధ్వని ఫోనోగ్రాఫ్‌ద్వారా, అతని భావములను తానే స్వయముగా గ్రంథస్థము చేయుటద్వారా మనకొరకుంచెను; *~in angel,* మానవుని మంచిచెడ్డ కర్మలన్నింటిని నమోదుచేయు (చిత్రగుప్తునివంటి)దేవత; *minimum thermometre ~ed 10° below zero,* తాపమాపని చేసిన కనిష్ఠతాపము నమోదు శూన్యముకన్న 10° తక్కువ); (radio) కార్యక్రమాంశములను మరల ప్రసారము చేయుటకై రికార్డుచేయుట లేదా టేపులు మున్నగువానిపై నెక్కించుట. ~ABLE a.

record[2], n. 1. ప్రామాణిక న్యాయసాక్ష్యమట్లు లిఖితపూర్వకముగా గ్రంథస్థముచేయుట లేదా భద్రపరచుట, (*is on ~,* చట్టరీత్యా గ్రంథస్థమైనది లేదా నమోదైనది; *matter of ~,* గ్రంథస్థమగుటవలన యథార్థమని రుజువుచేయబడినది; *court of ~,* తమ కార్య కలాపములు చట్టసమ్మతములైన వాస్తవిక సాక్ష్యములుగా నమోదు చేసియుంచు న్యాయస్థానము). 2. Court of ~ లో జరుగు దావాలలోని కార్యకలాపములు మరియు తీర్పుల అధికారిక నివేదిక, న్యాయస్థానపు తీర్పుకొరకై (వాది ప్రతివాదులచే సమర్పింపబడిన) దావా, అర్జీ సమాధానము లేదా అన్సరు, సారాంశములు మొ. వాని ప్రతులు లేదా నకళ్ళు (*travel out of the ~,* అసందర్భ విషయమునుగూర్చి ప్రసంగించు; *keep to the ~,* ప్రస్తుతాంశమునకు పరిమితమైయుండు). 3. ‖ (*Public*) *R~ Office,* లండనులోని ప్రభుత్వ పత్రములను కాలక్రమము ననుసరించి పట్టికగా అమర్చి భద్రపరచు కార్యాలయ భవనము, ప్రభుత్వ అభిలేఖ కార్యాలయము. 4. గ్రంథస్థము చేయబడిన సాక్ష్యము లేదా సమాచారము, శాశ్వత రూపముగా భద్రపరచబడిన విషయ వర్ణనము, అట్టిదానిని భద్రపరచు, దస్తావేజు లేదా స్మారకము; **off the ~,* అధికారికము కానట్టి; స్మారక చిహ్నము, చిత్రపటము మొ. వి; రికార్డింగు సాధనముద్వారా లేదా ప్లేటుద్వారా పెట్టబడిన గుర్తుల వరుస మొ. వి (*second-hand gramophone ~s for sale,* పాత గ్రామఫోను రికార్డులు అమ్మకమునకున్నవి); *~-player,* విద్యుత్పరికరము ద్వారా పలికించెడి గ్రామఫోను. 5. వ్యక్తికి సంబంధించిన పూర్వచరిత్రాంశములు (*has an honourable ~ of service,* గౌరవనీయమైన ఉద్యోగ చరిత్రకలవాడు; *his ~ is against him,* అతని చరిత్ర అతనికి ప్రతికూలముగా ఉన్నది). 6. ఇంతకుముందు నమోదైన అత్యుత్తమ ప్రదర్శనము లేదా అట్టి వర్గములో మిక్కిలిగా పేర్కొనదగిన సంఘటన, (*break* or *cut* or *beat the ~,* వెనుకటివాని నన్నింటిని అధిగమించు); (attrib.) ఇప్పటివరకు నమోదైనవానిలో అత్యుత్తమమైన (*at ~ pace,* (పూర్వగతి వేగముల నన్నింటిని) మించిన త్వరితగతి; *the ~ height,* (ఇంతకు పూర్వపు ఎత్తులన్నింటిని) అధిగమించిన ఎత్తు.

recorder, n. కృదర్థములలో; ఇంగ్లాండులో నేరములను వ్యాజ్యములను విచారించు తాత్కాలిక న్యాయాధికారి, ~SHIP n.; ‖ యంత్రములందు నమోదుచేయు సాధనము; (ఇంగ్లాండులో) (భారతదేశమునకూడా జానపదులు వాడెడి) నిటారైన వేణువాద్యము.

recording, n. కృదర్థములలో; (radio) పునః ప్రసారమునకై ధ్వనిని నమోదు లేదా రికార్డు చేయుట, అట్లు ధ్వని రికార్డు చేసిన disc, film (ఫిల్ము), అయస్కాంతీకరించబడిన టేపు, magnetic steel tape లేదా plastic tape ప్లాస్టిక్ టేపు, అట్లు రికార్డుచేసి ప్రసారము చేయు కార్యక్రమము.

recount[1], v.t. కథనముచేయు, వివరముగా చెప్పు.

recount[2]. See RE- 8.

recoup, v.t. & i. (Law) తీసివేయు, ఇవ్వవలసిన మొత్తమునుండి కొంత మినహాయించు, అట్లు తగ్గింపుచేయు; వ్యక్తి నష్టమువలన కలిగిన నష్టపరిహారము చెల్లించు, వ్యక్తికి కలిగిన నష్టపరిహారము చెల్లించు, నష్టము కట్టియిచ్చు; ~ *oneself,* తాను వ్యయించినది లేదా కోల్పోయినది తిరిగి సంపాదించుకొను లేదా పూరించుకొను,స్వాస్థ్యముకూర్చుకొను. ~MENT n.

recourse, n. ఆశ్రయము, అవలంబనము (~ *to brandy is deprecated,* సురాపానము నాశ్రయించుట గర్హణీయము; usu. in phr. *have ~ to,* సలహాదారుడుగా సహాయకుడుగా లేదా అవసరోపాయముగా అంగీకరించు); ఆలంబనము, శరణ్యము (rare; *their usual ~ is perjury,* కూటసాక్ష్యము వారికి సర్వసాధారణము); *without ~* (commerce, law), బిల్లు మొ. వానిని ఇన్డార్సు చేయువాడు (పృష్ఠాంకనము చేయువాడు) అది చెల్లనిచో తనకు పూచీలేదని వ్రాయు సూత్రము లేదా పదబంధము.

recover[1], v.t. & i., & n. 1. తిరిగి పొందు లేదా తిరిగి వశపరచుకొను లేదా స్వాధీనము చేసికొను, సంపాదించు లేదా మరల కనుగొను, మరల రాబట్టుకొను, (*has ~ed his kingdom,* తన రాజ్యమును మరల రాబట్టుకొనెను; *has ~ed his friends' affection,* స్నేహితుల అనురాగమును మరల చూరగొనెను; *has ~ed the meaning of the hieroglyphs,* చిత్రలిపుల అన్వయమును కనుగొనెను. *has ~ed the track,* దారి గుర్తులను మరల కనుగొనెను, *has ~ed the health,* ఆరోగ్యమును కోలుకొనెను, *has ~ed his appetite,* ఆకలి (శక్తి)ని మరలపొందెను; *has ~ed his voice,* అతనికి (పోయిన) గొంతు మరల వచ్చెను, *has ~ed much land from the sea,* సముద్రముపాలైన లేదా ఉప్పెన పాలైన ఎక్కువ భూమిని మరల

వ్యవసాయయోగ్యము చేసెను; మరల పుంజు కొను లేదా స్వాస్థ్యముపొందు, స్పృహవచ్చు, తెలివివచ్చు, అవయవములు లేదా ఇంద్రియ ములు అధీనములోనికి తెచ్చుకొను; *horse ~s itself after stumble*, తాకి ముగ్గిన గుర్రము తానే మరల చక్కనిలుచును; ~ one's *legs*, పడినవాడు లేచి నిలుచుండు). 2. విడిపోయినవారు మరల కలిసికొను లేదా నష్టపరిహారము పొందు, కోర్టుద్వారా నష్ట పరిహారము పొందు (*plaintiff shall ~ according to verdict*, న్యాయస్థానపు తీర్మా నము ప్రకారము వాది నష్టపరిహారము పొందును: *his remedy is to ~ in a court of law*, న్యాయస్థానముద్వారా నష్టపరిహా రము పొందుటే అతనికి గత్యంతరము; *an action to ~ damages for false imprisonment*, అధర్మముగా బంధించినందుకు నష్ట పరిహారమునకై వేయు దావా). 3. మరల బ్రతుకు, పునర్జీవితుడగు, స్పృహవచ్చు, ఆరోగ్యము పుంజుకొను, తేరుకొను, యథా స్థితికి వచ్చు, పూర్వపు పదవిని పొందు (*he ~ed slowly*, అతడు మెల్లగా తేరుకొనెను; *the mention of a bucket of water ~ed her*, బకెటు నీళ్ళు అనగానే ఆమె స్పృహకు వచ్చెను; *I ~ed the heat of his body with fomentation*, కాపడము పెట్టి అతని శరీరమునకు యథాపూర్వపు వేడి కలిగించి నాను; *corpse cannot be ~ed to life*, పీనుగ పునర్జీవితము కాజాలదు; *~ed me from a lingering illness*, దీర్ఘరోగమునుండి నన్ను తేరుకొనజేసినాడు; *am quite ~ed from my cold*, జలుబునుండి పూర్తిగా తేరు కున్నాను; *sat down to ~ from his agitation*, ఉద్రేకస్థితినుండి యథాస్థితికి వచ్చు టకై చదికిలబడినాడు; ~ *sword*, పొడిచి కత్తిని వెనుకకులాగు, (mil.), పిడి నోటి కెదు రుగా ఉండునట్లు కత్తిని నిలువుగా పట్టుకొను). 4. మరల రాబట్టుకొను, భర్తీ చేసికొను, పూడ్చు, తెప్పరిల్లు, ప్రభావములకు వశము గాకుండు, (*must try to ~ lost time*, జరిగిన కాలహరణమును భర్తీచేయ యత్నించ వలెను; *never ~ed the blow*, దెబ్బనుండి తేరుకొననేలేదు; *never ~ed his losses*, జరిగిన నష్టములను పూడ్చుకొననే లేదు; *never ~ed this* faux pas, ఈ తప్పటడుగునుండి తెప్పరిల్లనేలేదు). 5. తిరిగి చేరు (rare; *~ed the shore with difficulty*, కష్టముతో దరి చేరుకొనెను). ~ABLE a. 6. n. కత్తి సాములో లేదా పోరాటములో దానిని యథాస్థితికి తెచ్చుట, అట్టి స్థితికి వచ్చునట్లు చేయుట.

re-cover^{2}. See RE- 8.

recovery, n. తిరిగి స్వాధీనము చేసికొనుట, స్వాధీనమగుట, మరల సంపాదించుట, పునః ప్రాప్తి; భర్తీచేయుట; పూర్వస్థితికి వచ్చుట; స్వస్థత, రోగమునుండి విముక్తి.

recre|ant, a. & n. (rhet., poet.). పిరికి, భీరువు, మతభ్రష్టుడు. ~ANCY n., ~antLY^{2} adv.

recre|ate^{1}, v.t. & i. (క్రీడ, విశ్రాంతి, సెలవు, ఉద్యోగము మొ. వానియందు వ్యసనుడగు వానిగూర్చి) శ్రమాపనోదనముపొందు, వినో దించు, కరిపడనట్లుగా నిమగ్నుడగు, (*it ~ates him to invent histories for his neighbours*, ప్రక్కవారిపై చరిత్రలు కల్పిం చుట వానికి వినోదముకూర్చును; *~ates himself with cricket, climbing, laying in a hammock, political argument*, క్రికెట్ ఆటతో, పర్వతారోహణముతో, డోలి కలో మాగుటతో, రాజకీయవాదనలతో వినో దము పొందును); వినోదించు, వినోదమున నిమగ్నుడగు. ~ATION n., ~ATIVE a.

re-create^{2} etc. RE- 8.

recrement, n. పనికిరాని సరకు, వ్యర్థపదా ర్థము, పిప్పి, ఉచ్ఛిష్టము, (now rare); (phisiol.) రక్తమునుండి వేరుచేయబడి తిరిగి రక్తములో కలిసిపోయెడి ద్రవము, ఉదా. లాలాజలము, పైత్యరసము. ~ITIOUS^{1} a.

recrimin|ate, v.i. ఆరోపణమును త్రిప్పికొట్టు, పరస్పరము దూషించుకొను లేదా ప్రత్యభి యోగముచేయు. ~ATION n., ~ATIVE, ~atORY, aa.

recross. See RE- 9.

recrud|esce, v.i. (కురుపు, వ్యాధి మొ.వి, fig. అసంతృప్తి మొ.వి) తిరిగి ప్రకోపించు, మరల ఏర్పడు. ~ESCENT a., ~esCENCE n.

recruit^{1}, n. ఇంకను శిక్షణపొందని నూతన సైనికుడు; సంఘము మొ. సంస్థలలో చేరిన వ్యక్తి, క్రొత్తగా చేరినవాడు, అనుభవము లేనివాడు (often *raw* ~, అశిక్షితుడు, ఆరంభ కుడు).

recruit^{2}, v.t. & i. 1. (సైన్యము, నౌకా దళము; సంఘము మొ. వానిలో) క్రొత్త వారిని చేర్చుకొను, (ఒక వ్యక్తిని) శిక్షణ పొందుటకై చేర్చుకొను, (esp. *~ing-sergeant*, అశిక్షితులైన వ్యక్తులను దళములో చేర్చుకొనుటకు కూడదీయు లేదా వెదకు). 2. మరల పూరించు, తరుగులను లేదా కొరత లను భర్తీచేయు లేదా నింపు, నవచైతన్యము కలిగించు, ఉత్సాహమునింపు. 3. తిరిగి స్వస్థత చెందు, తేరుకొను (*has gone to the country to ~*, స్వాస్థ్యము చేకూర్చుకొనుటకు దేశ మునకు పోయినాడు). ~AL(2) n., ~MENT n.

rectal, a. పురీషనాళమునకు సంబంధించిన లేదా పురీషనాళముద్వారా.

rectangle, n. దీర్ఘచతురస్రము, సమకోణచతు రస్రము, ఆయతము.

rectangular, a. దీర్ఘచతురస్రాకారముగల, దీర్ఘచతురస్రమైన, దీర్ఘచతురస్రమువలె; సమకోణ చతురస్రమైన, సమకోణ చతురస్ర భాగములు లేదా రేఖలుగల. ~ITY n., ~LY^{2} adv.

recti|fy, v.t. 1. చక్కజేయు, సరిదిద్దు, బాగు చేయు లేదా సవరించు, సంస్కరించు (వర్ధ తిని, లెక్కలను, ప్రకటనమును, స్థితిని, ఉప కరణమును) సవరించు లేదా సర్దుబాటుచేయు. 2. రూపుమాపు లేదా త్రోసివేయు, తొల గించు లేదా వదలుకొను, ప్రత్యామ్నాయ ముగా మంచిని చేర్చు (దుర్వినియోగము లేదా దూషణము, వైరుధ్యము, తప్పు, లోపము, ఆర్తి లేదా సంకటము మొ. వానిని తొలగించి మంచిచేయు). 3. (chem.). బట్టీలో వేసికాని ఇతర విధములుగా గాని తిరిగి శుద్ధి చేయు, శుభ్రపరచు. 4. (geom.). (వక్ర రేఖతో) సమానమగు సరళరేఖను కనుగొను. ~fiABLE a., ~fiCATION n., ~fiER^{1}(1,2) n., (also radio) పర్యాయ ప్రవాహమును ఏకముఖ ప్రవాహముగా మార్చెడి కవాటము, విధానము లేదా ఇతర సాధనము, దిష్టకారి.

rectilin|ear, -eal, aa. సరళ రేఖీయమైన, సరళరేఖగానున్న; సరళరేఖావృతమైన, సరళ రేఖలు లేదా భుజరేఖలు సరిహద్దులుగాగల, సరళరేఖాత్మకమైన. ~ earITY n., ~earLY^{2} adv.

rectitude, n. నైతికార్జవము, ఆర్జవము, ఋజు వృత్త; (rare) సరళత, తిన్నదనము.

recto, n. (pl. ~*s*). తెరచిన పుస్తకములోని కుడివైపు పుట; ఆకు, కమ్మ, పుటయొక్క

ముందుభాగము (opp. VERSO).

rector, n. 1. || క్రైస్తవ మతమునకు (parish) సంబంధించిన సొమ్ములో దశాంశమును ఇంకను అనుభవించుచున్న పాదిరి (cf. VICAR). 2. విశ్వవిద్యాలయము, కళాశాల, పాఠశాల, మతసంస్థ మొ. వాని అధిపతి; (LORD[1] ~, స్కాట్లాండ్ విశ్వవిద్యాలయ ధర్మసభకు మూడేండ్లకొకసారి ఎన్నికగు గౌరవాధ్యక్షుడు). rectrESS[1] n., ~ATE[1], ~SHIP, nn., rectoriAL a. (|| also as n. = రెక్టార్ ఎన్నికలు).

rectory, n. || రెక్టార్ మాన్యము; రెక్టార్ ఇల్లు.

rectum, n. గుదముతో సమాప్తమగు పెద్ద ప్రేవు చివరిభాగము.

recumb|ent, a. వాలియున్న, ఒరగి పండుకొని యున్న. ~ENCY n., ~entLY[2] adv.

recuper|ate, v.t. & i. పూర్వస్థితి తెచ్చు లేదా పొందు (అలసట, రోగము, నష్టము మొ. వానినుండి) తేరుకొను. ~ATION n., ~ATIVE a.

recur, v.i. ఒకప్పటి లేదా పూర్వపు భాగము లేదా మాటను మరల స్మృతిపథమునకు తెచ్చుకొను, పునఃప్రస్తావన చేయు; (భావము మొ. వి) తిరిగి మనస్సునకు తోచు, స్ఫురించు; (సమస్య మొ. వి) మరల తలయెత్తు, తిరిగి తిరిగి సంభవించు, (~ring desimals, ఆవర్త దశాంశములు); ~ring curve, ఆవర్తక వక్రరేఖ, ఉదా. వృత్తము. recurrENCE n.

recurrent, a. & n. 1. (నరము, ధమని, శాఖ మొ. వి) విరుద్ధమార్గమున వ్యాపించుటకై వెనుకకు మరలిన లేదా వంగిన, ప్రతికూల దిశాగమనముగల, మరలమరల లేదా తరచుగా లేదా నియమిత కాలమున వచ్చెడి), పునరావృత్తియయ్యెడి. ~LY[2] adv. 2. n. ప్రత్యావర్తితధమని లేదా నరము, ముఖ్యముగా కంఠములో స్వరపేటికను ఆవరించియుండు నరములందొకటి.

recurv|e, v.t. & i. వెనుకకు వంచు, వెనుకకు వంగు. ~ATE[2] a., ~atURE n.

recus|ant, n. & a. (Hist.) Church of England ఆరాధనలకు పోవుటకు నిరాకరించునట్టి (వ్యక్తి); చట్టము నిర్ణయించిన ఆజ్ఞలకు బద్ధుడుకాని (వ్యక్తి), అధికారమునకు లొంగక తిరస్కరించువాడు, తిరుగుబాటు చేయువాడు. ~ANCE, ~ANCY, nn.

recuse, v.t. (now rare).(వ్యక్తిని, అతని అధికారమును) తిరస్కరించు, ప్రతిఘటించు; (న్యాయాధిపతి) పక్షపాతి లేదా విచారణాపూర్వమే ఒక అభిప్రాయమునకు వచ్చినవాడని ఆక్షేపించు.

red, a. & n. 1. అపవర్తిత వర్ణపటము (refracted spectrum) వంటిగాని లేదా దాని చివరి రంగునకుగాని కనీసము దగ్గరగా నుండు వర్ణముగల, కెంపు కెరుపు మొదలుకొని ప్రకాశమాన పింగళవర్ణము మరియు నారింజ రంగువరకు గల వర్ణచ్ఛాయలుగల, రక్తము, సాయంమేఘములు, కెంపులు, కణకణమండు బొగ్గులు, మానవుల పెదవులు, నక్కకెంద్రుకలు మొ. వాని ఛాయగల, ఎర్రని, రక్తవర్ణపు, అరుణచ్ఛాయగల, (~ *as a rose* etc., గులాబి పువ్వువలె ఎర్రని మొ.; *blood, fiery, yellowish, deep,* etc. ~, నెత్తుటి ఎరుపు, అగ్గిఎరుపు, నారింజ యెరుపు, చిక్కని ఎరుపు మొ. వి; ~ *with anger,* కోపఘూర్ణిత రక్తనేత్రము లేదా ముఖముగలవాడు, ముఖము జేవురించిన; *with ~ hands,* రక్తార్ద్ర హస్తములతో; ||*all-~ route, line, cable,* etc., బ్రిటిష్ భూభాగము లేదా వారి యాజమాన్యము క్రిందనుండు భూభాగ పటమందలి త్రోవ, పొలిమేర, తంతిని సూచించు ఎర్రరంగు,పటము లందివి బ్రిటిష్‌వారి రంగగు ఎరుపులో సూచింపబడును; ~ *gold* (arch. & poet.), మేలిమి బంగారము, అపరంజి, ధనము; *~ *cent,* ఎర్రని ఏగాని; *don't care a ~ cent,* ఎర్రని ఏగానికి కొరగాని; ~ *eyes,* రక్తనేత్రములు, ఎర్రబారిన లేదా జేవురించిన కనులు; ~ *deer, partridge, mullet, ant,* ఎర్రజింక, ఎర్రకౌజు, ఎర్ర మదపచేప, ఎర్రచీమ; ~CURRANT, ఎర్రద్రాక్ష; ~ *campion,* ఎర్ర పూలమొక్క; ~ARSENIC, మనశ్శిల లేదా రక్తపాషాణము). 2. రక్తపాతము, దహనము, హింస లేదా విప్లవమునకు సంబంధించిన, (~ *battle, ruin,* రక్తప్రవాహములు పారిన యుద్ధము, రక్తసిక్త శిథిలములు; SEE[1] ~, రక్తవర్ణముగల ఎర్రని వస్తువులు, కోపఘూర్ణితమైన; *a ~ republican, radical, anarchist*). 3. రష్యాకు సంబంధించిన, సోవియట్‌కు సంబంధించిన, (*the Red Army, Air force,* (రష్యాదేశపు) ఎర్రసైన్యము, వైమానిక దళము). 4. ~ ADMIRAL, ఐరోపీయ ఎర్ర సీతాకోకచిలుక; ~ *bark,* మేలిరకపు cinchona; ~*-blind,* ఎర్రరంగును గుర్తింపలేని వర్ణాంధత; || ~ *book,* కులీన వంశావళి పట్టిక తెలుపు గ్రంథము; || ~ *box,* మంత్రులు అధికారికపత్రము లుంచుకొను మంజూషిక; ~ *breast,* రాబిన్‌పక్షి; ~ *brick,* ఆధునిక విశ్వవిద్యాలయము. (*Red-brick* opp. OXBRIDGE); ~ *cap,* || సైనిక రక్షకభటుడు; ~ *coat,* బ్రిటిష్ సైనికుడు; ~ *cross,* St. George యొక్క సిలువగుర్తు లేదా ఇంగ్లాండు జాతీయచిహ్నము, మత దండయాత్రలలో క్రైస్తవపక్షము, జెనీవా కన్వెన్షన్‌ను అనుసరించి ఏర్పాటైన అంతర్జాతీయ సేవాదళము; || ~ ENSIGN (also sl., ~ *duster*), ఆంగ్ల వాణిజ్య నౌకల టెక్కెము; ~*-eye,* rudd అను మంచినీటి ఎర్రచేప; ~*-fish,* గ్రుడ్లుపెట్టు కాలమందలి సాల్మన్ మగచేప, (opp. *white fish*); ~ *flag,* విప్లవధ్వజము (*the Red Flag,* ఒక ఆధునిక విప్లవగీతము); తుపాకి కాల్పులు, రైల్వేలు ఇతరములైన చోటులందు అపాయమును సూచించు చిహ్నము; ~ *gum,* పిల్లలకు పండ్లువచ్చు సమయమున చిగుళ్ళు కందిపోవుట. (యూకలిప్టస్ జంకకూడ), ఎర్రజంక లేదా జిగురు; ~*-handed,* ఆర్ద్రాపరాధిగా (*take ~-handed,* ఆర్ద్రాపరాధిగా పట్టుకొను); ~ *hat,* కార్డినల్ అను మతగురువు టోపీ, || British staff-officer యొక్క ఎగతాళి పేరు; ~ *heat,* lit. & fig. అత్యధికోష్ణత; ~ *herring,* పొగలో వచనముచేయగా ఎర్రనైన హెర్రింగ్ చేప (*neither fish, flesh nor good ~ herring,* ఇదమిత్థమని చెప్పరాని స్వభావముగల; *draw a ~ herring,* రామాయణములో పిడకలవేట; ~*-hot,* ఎర్రగా కాలిన, అత్యుద్రిక్తమైన, అత్యుత్సాహముగల, రౌద్రమైన; ~*-hot poker,* అరుణకీలలవంటి కేసరములుండు పూవుపూయు తోటమొక్క లేదా వనస్పతి; || ~ *lamp,* వైద్యుడు లేదా మందుల అంగడివాడు రాత్రులందు వాడెడు ఎర్రదీపము; ~ *lane,* (చిన్నపిల్లల పరిభాషలో) గొంతు; ~ *lead,* సీసము ప్రాణవాయువుతో యోగముపొంది ఏర్పడు రక్తభస్మము లేదా సిందూరము (v.t., సిందూర లేపనముచేయు); ~*-legged,* ఎర్రకాళ్ళుగల

(పిట్టలు) (ఫ్రాన్స్‌దేశపు కౌజు మొ. వి): ~*-legs*, పక్షిజాతి, ఎర్ర పూలుపూయు bistort మొక్క; ~*.letter*, కాలెండరులో ఎర్రరంగుతో చూపబడు పండుగదినము; (fig.) స్మరింపదగు ఉత్సవదినము; (v.t. సంతోషదాయకమని స్మరణకై గుర్తుగా వ్రాయు); ~ *light*, రైలుదారులు మొ. వానిపైనుంచు ప్రమాదసూచక అరుణదీపము (*see the* ~ *light*, fig., రానున్న ఆపదను గుర్తింపుము), వ్యభిచారగృహము; ~ *man*, ఉత్తర అమెరికా ఆదిమవాసి; ~ *meat*, ఆవు, గొర్రె మొ. వాని మాంసము (opp. veal & pork & chicken); ~ *mass*, ఎర్రని దుస్తులు ధరించి మతగురువు నిర్వహించు సామూహిక ప్రార్థన; ~ *poll*, ఎర్రని శిఖగల linnet వంటి పక్షిజాతి; ~ *rag*, ఎర్రని వస్తువు ఎద్దుకు బెదురుకలిగించునట్లు వ్యక్తిని కోపోద్రిక్తునిజేయు వస్తువు (*is a* ~ *rag to him*, అది వానికి కోపము తెప్పించునది); || ధాన్యములోని పుచ్చు; ~ *rattle*, చిత్తడిభూములందు పెరుగు నీరుకావి పొగరంగు పూలమొక్క; || ~ *ribbon*, Order of Bath లో సభ్యత్వము, తత్సూచనగ ధరించు ఎర్రని రిబ్బను; ~ *sanders*, రక్తచందనము కలప (ఇది రంగువేయుట కుపయోగపడును); ~ *shank*, ఒకజాతి పెద్ద పక్షి; ~*-short*, ఎర్రగా కాలినప్పుడు పెళుసగు ఇనుము; ~*skin* = ~ *man*, ఉత్తర అమెరికా ఆదిమవాసి; ~ *snow*, ఒకతీరు నాచుమూలముగా ఎర్రబడిన మంచు - ఇది ఆర్కిటిక్ మరియు ఆల్పైన్ ప్రదేశములందు విరివిగానుండును; ~ *soldier*, చర్మము ఎర్రబారెడు పందిజ్వరము, ఇట్టి జ్వరమునకు లోనైన పంది; ~ *spider*, ఉష్ణగృహము లందు పెంచబడునట్టి ముఖ్యముగా ద్రాక్ష తీగలకు పట్టు చీడపురుగు; ~ *start*, యూరపులోని ఎర్రని తోకగల ఒకజాతి పాటపాడు పిట్ట; ~*-streak*, మద్యముచేయుట కుపయోగపడు ఒకజాతి ఆపిల్ పండు; ~ *tape*, ప్రభుత్వ వ్యవహారములలో లాంఛనములకు విచ్చుమర్యాదలకు ఇచ్చెడు అమితప్రాధాన్యము; ~-tapERY, ~-tapISM, ~-tapIST, nn.; ~ *triangle*, Y.M.C.A. వారి ఎర్రత్రికోణపు లాంఛనము; ~*-water*, మూత్రము ఎర్రగావచ్చు పశువుల గొర్రెల జబ్బు; ~ *weed*, ఒకరకపు గసగసాలమొక్క; ~*-wing*, పక్షిజాతి; ~*wood*, వృక్షజాతి (esp. Californian *sequoia*); ~ *worm*, చేపల గాలమునకు గ్రుచ్చు ఎర్ర లేదా వాన పాము. ~dEN[6] v.t. & i., ~dISH[1](2), ~dY[2], aa., ~LY[2] adv. (rare), ~-NESS n. 5. n. ఎరుపురంగు, రక్తవర్ణము; ఎరుపుఛాయ; roulette & rouge-et-noir ద్యూతక్రీడలలోని ఎరుపు; బిల్లియర్డ్సు ఆటలోని ఎర్రబంతి; కాతాలో కర్చువైపు(*in the* ~, ఋణములో); ఎర్రగుడ్డ లేదా ఎర్రని దుస్తులు (*dressed in* ~, రక్తాంబరధారి); పూర్వపు బ్రిటిష్ నౌకాదళమందలి మూడు విభాగములలో నొకటి; తీవ్రవాది లేదా అరాజకవాది లేదా సామ్యవాది.

red-, pref. = RE-, only in wds of L origin.

redact, v.t. సాహిత్యరూపమిచ్చు, ప్రచురణకు సిద్ధముచేయు, సంస్కరించు, పరిష్కరించు. redactOR n.

redaction, n. ప్రచురణకు సిద్ధముచేయుట, సంస్కరణము, పరిష్కరణము, పునరుద్ధరణము; పరిష్కృతముద్రణము, నూతనముద్రణము.

redan, n. ముందుకు పొడుచుకొనివచ్చు కోణములతోడి రెండు ముఖములుగల ఒకవిధమైన కోటనిర్మాణము.

|| **redd**, v.t. (Sc.). క్రమముచేయు, క్రమములోనుంచు, పొంకముగాచేయు, సరిదిద్దు, పరిష్కరించు, రచించు, కూర్చు.

reddle n., & v.t. జేగురుమన్ను, ఎర్రమన్ను, కావిరాయి; (vb) కావిపూయు, జేగురు పూయు. [var. of RUDDLE]

|| **rede**[1], n (arch.). సలహా, ఆలోచనకు సాహాయ్యము, ఉపదేశము, మంత్రము; దృఢ నిశ్చయము, తీర్మానము, పన్నుగడ; ఆఖ్యానము. కథ.

|| **rede**[2], v.t. (arch.). సలహాచెప్పు; (సమస్యను, కలను) విప్పు లేదా వివరించి చెప్పు.

redeem, v.t. 1. తిరిగి కొను, కోరిన డబ్బిచ్చి విడిపించు లేదా ప్రయత్నించి విమోచనము కలిగించు, (~ one's *rights, position, honour, mortgaged land, pledged goods*, తన హక్కులు, పదవి, గౌరవము, కుదువ పెట్టిన భూమి, తాకట్టు పెట్టిన వస్తువులు తిరిగి సంపాదించుకొను - విడిపించుకొను), (ఆరోపణము లేదా బాధ్యత) పైకము చెల్లించి తీర్మానము చేసికొను లేదా వదలించుకొను. 2. (వాగ్దానము) నెరవేర్చు. 3. డబ్బు చెల్లించి (ఇతరుని, తన) స్వేచ్ఛను విలుచుకొను, డబ్బిచ్చి (ఒకరి ప్రాణములు) కాపాడు. 4. రక్షించు, విమోచనము కలిగించు, మరల బాగు చేయు; (భగవంతుడు లేదా క్రీస్తు) పాపము నుండి విమోచనము కలిగించు. 5. నిష్కృతి చేయు, (తప్పును) సవరించుకొను లేదా దిద్దుకొను, పరిహారముచేయు, (దోషమునకు, లోపమునకు) ప్రతి సంతులనముచేయు; *has one* ~*ing feature*, సవరించుకొనుటకు ఒకే గుణమున్నది); లోపమునుండి రక్షించు లేదా కాపాడు (*the eyes* ~ *the face from ugliness*, ముఖమును వికారము నుండి కండ్లు రక్షించినవి. ~ABLE a., (esp. of Christ, see above) ~ER[1] n.

redemption, n. 1. విముక్తి, నిష్కృతి, మోక్షము, విడుదల, ముఖ్యముగా ఏసుక్రీస్తు పొందిన ప్రాయశ్చిత్తముమూలమున పాపము నుండి నరకమునుండి కలుగు విమోచనము (*past, beyond, without*, ~, విమోచన అనునదేలేదు; *in the year of our* ~,మనకు విమోచనము కలిగిన సంవత్సరమున). 2. విముక్తి కలిగించునది (*that blow was* or *proved his* ~, ఆ దెబ్బతో వానికి మోక్షము కలిగినది). 3. || డబ్బిచ్చి కొనుట (*became a member of a livery company by* ~, డబ్బిచ్చి లండన్‌లోని విశిష్ట వస్త్రధారణము చేయు వివరి కంపెనీ సభ్యుడాయెను). redemptIVE a.

redeployment, n. కర్మాగారములలో ఉత్పత్తిని పెంచుటకుగాను చేసెడి తాత్కాలికమైన మెరుగైన ఏర్పాట్లు. [RE- 8]

redescend. See RE- 9.

redingote, n. స్త్రీలు దుస్తులపై ధరించు జమిలి కప్పులుగల పొడుగు కోటు - ఒక్కొక్కప్పుడు దీని ముందు భాగము కత్తిరించియుండును.[F]

redintegr|ate, v.t. మరల సంపూర్ణత్వము లేదా ఏకత్వము కలిగించు; సంయుక్త స్థితిలో పునర్నవము చేయు లేదా సమగ్రస్థితిలో తిరిగి స్థాపించు. ~ATION n.

redirect etc., see RE- 8; **rediscover** etc., RE- 9; **redistribute** etc., **redivide** etc., **redo**, RE- 8.

redol|ent, a. సువాసనగల (now rare); ఘాటైన వాసనగల, (fig.) ప్రగాఢముగా సూచించునట్టి లేదా జ్ఞాపకము చేయునట్టి. ~ENCE n.

redoubl|e, v.t. & i., & n. 1. తీవ్రముచేయు,

అధికముచేయు, తీవ్రమగు, అధికమగు, గొప్పగా లేదా తీవ్రతరముగా చేయు లేదా అసంఖ్యాకముచేయు లేదా అగు, (~*e one's efforts,* తన ప్రయత్నములు తీవ్రతరమొనర్చు; *the clamour ~ed,* అరపులు తీవ్రతరమైనవి). 2. (bridge). ప్రతిపక్షి double అనిన పందెముపై తాను తిరిగి double అను, (n.) ద్విగుణీకృతము చేయుట లేదా ద్విగుణీకృతోదాహరణము.

redoubt, n. (fortif.). కోట నడిమిభాగమున గాని, బయటగాని సాధారణముగా చతురస్రాకారముగాగాని లేదా బహుభుజి ఆకారముగా గాని పార్శ్వకుడ్యరహితముగా నిర్మింపబడు కట్టడము, బురుజు, ప్రాచీరము.

redoubtable, a. (ప్రతిస్పర్ధి, యోధుడు, వాదప్రతివాద నిపుణుడు మొదలగువారి) బలిష్ఠమైన, ప్రబలమైన, ఉగ్రమైన.

redoubted, a. (arch.). భయంకరమైన, ప్రబలమైన, ఉగ్రమైన.

redound, v.i. చివరికి సఫలమగు లేదా ఫలించు, తన లాభమునకుగా, మేలునకుగా మహా ఫల పర్యవసాయియగు లేదా పరిణమించు, (*this procedure will ~ to our advantage,* ఈ పద్ధతి మన మేలునకుగా పర్యవసించును; *the tale, fact, ~s to their credit,* కథ, వాస్తవము వారికి లాభముగా పరిణమించును); పర్యవసించు, తనపైకి తిరిగివచ్చు లేదా తిరిగి కొట్టు (*the benefits that ~ to us from his self-sacrifice,* ఆతని స్వార్థత్యాగము మూలముగా మన కతిశయించు లేదా పర్యవసించు లాభములు).

redress, v.t., & n. 1. తిరిగి సవరించు, మరల చక్కగా లేదా సమానముగా అమర్చు, (usu. *~ the balance,* తూకము సమానముగా నుండునట్లుచేయు); (దుఃఖము) చక్కదిద్దు, (అక్రమము) నయముచేయు, (నష్టము) పూరించు, పరిహారముచేయు, (సంకటము లేదా అసంతృప్తి) తొలగించు, (తప్పు) సరిదిద్దు. 2. n. తప్పిదమునకు పరిహారము, అసంతృప్తి నివారణము మొ. వి.

reduce, v.t., & n. 1. తిరిగి యథాస్థితికి తెచ్చు లేదా ఉచిత స్థితిలోనుంచు, ఆ విధముగా యథాస్థితికి తెచ్చుటద్వారా చికిత్సచేయు, (now only surg.; *had the shoulder, dislocation, ~d,* ఉండె తొలగిన భుజము యథాస్థితికి తేబడినది); పూర్వస్థితికి తెచ్చు (*~ person to discipline,* వ్యక్తిని తిరిగి క్రమశిక్షణలోనికి తెచ్చు). 2. భౌతికముగా మానసికముగా రూపాంతరము చేకూర్చు, అట్టి మార్పునకు లోబరచు, ఉచితమగునట్లుగా లేదా తగినట్లుగాచేయు, అనురూపముగా లేదా అనుగుణముగా నుండునట్లుచేయు, అనుకూలమగునట్లు లేదా సరిపడునట్లుచేయు, వర్గీకరణము ద్వారా లేదా విశ్లేషణము ద్వారా తేల్చు, (*~ rule to practice,* నియమమును అనుష్ఠించు; *observations taken at surface must be ~d to centre,* ఉపరితలమున కనుగొన్నవి కేంద్రమునకు తేవలెను; *~ anomalies to rule,* వైరుధ్యములను సరిపుచ్చుచు సూత్రీకరించు; *the facts may all be ~d to three heads,* విషయము లన్నింటిని మూడు శీర్షికలుగా సరిపుచ్చవచ్చును; *~ it to English orthography & spell it* employee, దానిని ఇంగ్లీషు లిపిలో వ్రాసి employee అని అక్షరగుణితము చేయుడు; *the unwritten customs were ~d to writing,* అలిఖితముగనుండిన ఆచారములకు లిఖితరూప మీయబడెను; *~ dissimilar quantities to one denomination,* అసమాన పరిమాణములను ఒకే అభిహితముగా (అభిహిత సంఖ్యగా) తేల్చుము లేదా భిన్నాంకములను పూర్ణాంకములుగా మార్చుము; *can we ~ these ripples to their mechanical elements?,* దంతెల పనిని యాంత్రికముగా సరిపుచ్చవచ్చునా?; *~ clods to powder,* మట్టిపెడ్డలను పొడిచేయుము; *~ syllogism of one form to another,* ఒకతీరు న్యాయవాక్యమును మరొకతీరుగా సరిపుచ్చుము). 3. చేయుటకు బలవంతపెట్టు (rare); బలాత్కారముగా లేదా అక్కరగా ఒక స్థితికిగాని కార్యమునకుగాని తెచ్చు, లొంగదీయు, దాసోహమనునట్లు చేయు, (*~ the Crown to submission,* సార్వభౌముని లొంగదీయు; *~d him to assert,* వానిని రూఢిగా చెప్పునట్లు చేసిరి); *was ~d to dispair,* నిరాశోపహతుడయ్యెను). 4. క్రిందికి తెచ్చు, క్రుంగతేయు, బలహీనపరచు, పేదపరచు, తగ్గించు, ముడుచుకొను, (*~ Pope to place of chief bishop,* Pope ను ముఖ్య bishop గా క్రిందికిలాగు; *is in a very ~d state,* చాల బలహీనస్థితిలో ఉన్నాడు; *~ liquid to two-thirds of its bulk,* ద్రవపరిమాణమును మూడింట రెండు వంతులకు తగ్గించుము; *this ~s the temperature,* ఇది ఉష్ణమును తగ్గించును; *he ~d himself into the least possible compass,* చాల తక్కువ స్థలములో అతడు సరిపెట్టుకొన్నాడు; *to be sold at ~d prices,* తగ్గించిన ధరలకు అమ్మబడును; *~d cicumstances,* బతికి చెడిన స్థితి; *~ the establishment,* అధికార సిబ్బందిని తొలగించు లేదా వ్యయము తగ్గించు; *~d officers,* అట్టి తగ్గింపులో పదవులు కోల్పోయిన ఉద్యోగులు). 5. intr. బరువు తగ్గు, చిక్కిపోవు. reducER[1] n., (esp. photog.) negatives సాంద్రతను తగ్గించుటకు వాడు రసాయనపదార్థము. reduc-IBLE a.

reductio ad absurdum, n. (చర్చను) అసంగతమగునంతవరకు దిగజార్చుట (see foll.). [L]

reduction, n. దించుట లేదా దిగజార్చబడుట; చిత్రము, దేశపటము మొ. వాని హ్రస్వప్రతి; *~ to absurdity,* ఒక వాదమును అది అసంగతమగునంతవరకు దిగలాగుట; (loosely) ఒక సూత్రమును ఆచరణయోగ్యము కాకుండునంత మేరకు పెంచుట.

reduit, n. (fortif.). అంతర్దుర్గము. [F]

redund|ant, a. అనవసరమైన, మితిమీరిన, అనవసరపు అధిక పదప్రయోగముతోకూడిన; విరివియైన, పుష్కలమైన, నిండైన. ~ANCE, ~ANCY, nn., ~antLY[2] adv.

reduplic|ate, v t. రెట్టింపుచేయు లేదా ద్విగుణీకరించు, మరలచెప్పు లేదా పునరావృత్తిచేయు; (gram.) (అక్షరమును, పదమును) పునరుక్తిచేయు లేదా ద్విరుక్తిచేయు, పునరుక్తిచే (కాలమును) కల్పించు. ~ATIVE a.

reduplication, n. రెట్టింపు, ద్విగుణము, పునరుక్తి, పునరావృత్తి; తుల్యప్రతి; (gram.) ద్విరుక్తి, పునరుక్తి, ద్విరుక్తమైన భాగము, ఆమ్రేడితము.

redye. See RE- 8.

ree. = REEVE[2].

reebok, n. దక్షిణ ఆఫ్రికాలోని వాడికొమ్ములు గల పొట్టి జింక. [Du.]

re-echo, v.i. & t. తిరిగి ప్రతిధ్వనించు, మరల మరల ప్రతిధ్వనింపజేయు, ప్రతిధ్వనించు. [RE- 6]

reed, n., & v.t. 1. రెల్లు, జమ్ము, వెదురు జాతి నీటిమొక్క (*broken ~,* నమ్మరాని వ్యక్తి లేదా వస్తువు; *lean on a ~,* దుర్బల వ్యక్తి లేదా వస్తువును నమ్ముకొనియుండు),

~ED² a.; (collect.) ఆవురుగడ్డి, కానె గడ్డి, || ఇంటికప్పుగావాడు గోధుమగడ్డి. 2. (poet.). బాణము, అమ్ము; పిల్లనగ్రోవి, గడ్డి బూర; పక్షి ఒకవిత్వము. 3. సుషిర వాద్యములందలి (సన్నాయి మొ. వాని) పీక; (usu. pl., cf. *strings, brass*) పూరక వాద్యములు. 4. పేకనాగపుకంటె నడచుటకు వీలుగా పడుగుదారముల మధ్య ఎత్తుపెట్టు మగ్గపు పరికరము; (usu. pl.) వెదురువును నిలువుగా సగమునకు చీల్చిన భాగములను ప్రక్క ప్రక్కగా అమర్చినట్లుండు పోతపోసిన కూర్పు. 5. ~*-babbler* or *-warbler* or *-wren,* పక్షివిశేషము; ~*-bunting* or *-sparrow,* పక్షివిశేషము; || ~*-mace,* ఒక రకపు రెల్లుమొక్కలు; ~*-pheasant.* గడ్డము, మీసాలు ఉండు ఒకజాతి పక్షి; ~*-pipe,* పిల్లనగ్రోవి, రెల్లుబూర. పీకె అమర్చిన organ-pipe; ~*-stop,* ~-pipes గల organ-stop వాద్యము. 6. v t. రెల్లుకప్పు వేయు; గడ్డి గొట్టములుచేయు; రెల్లు అచ్చులతో అలంకరించు; (వాద్యములకు) పీకె అమర్చు.

re-edify. v.t. (ఇల్లు మొ. వి) తిరిగి నిర్మించు; (ఆశలు) మరల పెంచుకొను, (చెడిపోయిన కణజాలము) తిరిగి బాగుచేయు.

re-edit etc. See RE- 8.

reedling, n. గడ్డముండు ఒకజాతి పక్షి.

reed|y, a. రెల్లుతో నిండియున్న; రెల్లుతో చేయబడిన, (chiefly poet., as ~*y pipe, couch*), సన్నగా బలహీనముగా రెల్లుపుల్లవలెనున్న, చీపురుపుల్ల లేదా పూచికపుల్లవలె సన్నగా, బలహీనముగానున్న; రెల్లుపొదవలె దట్టముగానున్న (గడ్డి మొ.); పీకెవాద్యమువంటి శ్రుతిగల (ధ్వని మొ.); కర్కశమైన, స్పష్టము కాని. ~INESS n.

reef¹, n., & v.t. 1. తెరచాపలో గాలిపోని కొను భాగమును తగ్గించుటకై ముడిచివేయబడిన భాగము (*take in a* ~, lit. & fig., జాగరూకతతో సాగిపోవు); ~*-knot,* ఉగ్గపు ముడి (opp. GRANNY); ~*-point,* మడచిన తెరచాపకు ముడిని బలపరచు త్రాటి చిన్న కొన. 2. v.t. తెరచాపలో కొంతభాగమును ముడుచు; (*single, double, treble,* ~*ed,* ఒక మడత ముడిచిన, రెండు మడతలు ముడిచిన, మూడుమడతలు ముడిచిన (తెరచాప); (topmast, bowsprit మొ. వానిని మధ్యకుజరిపి) పొట్టి చేయు.

reef², n. నీటిఉపరితలమునకు కొద్దిగా పైనగాని, క్రిందగాని ఉండు రాతి లేదా గులకరాళ్ళ లేదా ఇసుకగట్టు; స్వర్ణఖనిజపు శిలానిక్షేపము, స్వర్ణఖనిజపు ఆధారశిల.

reefer¹, n. తెరచాప ముడుచువాడు; (sl.) ఓడపై ఒక ఉద్యోగి; REEF¹-knot; బిగుతైన జమిలికప్పుల మందపు అంగి.

reefer², a. See MARIJUANA.

reek¹, n. పొగ (Sc. & literary); ఆవిరి, కంటికగుపించు ఉచ్ఛ్వాసము, (chiefly Sc. & lit.); దుర్వాసన, కుళ్ళువాసన (*the* ~ *of tobacco,* పొగాకు కంపు), దుర్గంధయుత వాతావరణము (*amid* ~ *& squalor,* కుళ్ళు, దారిద్ర్యాలమధ్య సతమతమగు). ~-Y² a. (chiefly Sc. & literary; *Auld Reekie* Edinburgh).

reek², v.i. (ఇండ్లు కాలినతరువాత, ఆరుబయట పడేసిన వస్తువులు కాలినతరువాత) పొగలేచు; ఆవిరిగ్రక్కు, ఆవిరివెడలు (వేడిపానీయములు భోజనాదులనుండి ఆవిరివెడలు, చెమటలు గ్రక్కు వ్యక్తి లేదా రక్తసిక్తాంగుడు ఆవిరి వదలు); కంపుగొట్టు (usu. *of*; ~*s of patchouli, tobacco, blood,* or fig. *of murder, affectation,* etc).

reel¹, n., & v.t. & i. 1. దారము, సిల్కు దారము, నూలు, కాగితము, తీగ మొ. వి చుట్టుట కుపయోగపడు కండె, పరిభ్రమణచక్రము, రీలు లేదా పంచెకోల మొ. వి; దారము చుట్టుటకు, మరియు విప్పుట కుపయోగపడు సాధనము, చరఖా లేదా చుట్టు లేదా పంచె, (*off the* ~, fig. ఆటంకములులేకుండ, తిన్నగా, శీఘ్రముగా, వెంటవెంట); || సౌకర్యముకొరకు కుట్టుదారమును చుట్టుటకు వీలగు చిన్న గొట్టము; వివిధ యంత్రములలో గిర్రునతిరుగు భాగము; (cinemat.) film చుట్ట (సుమారు 1000 అడుగుల పొడుగు కలది). 2. vb. కండెకు దారము మొ. వాని చుట్టు; పట్టుకాయనుండి దారమును విడదీయు, రీలుద్వారా (చేప, గాలపుదారము మొ.) వదలు లేదా లాగు; (కథ, పట్టిక, పద్యములు) గుక్కతిప్పుకొనకుండ చెప్పు లేదా ధారావాహికముగ ఏకరువుపెట్టు; రీలు తిరుగునప్పుడు వచ్చు శబ్దమువలె (గొల్లభామ మొ. వి) క్లిక్‌మని చప్పుడుచేయు.

reel², v.i., & n. 1. (కన్నులు, మనస్సు, తల) తిరుగు, గిర్రునతిరుగు, త్రిప్పు; ఊగు, తూలు, అస్థిరముగా నిలచు లేదా నడచు లేదా పరిగెత్తు, శారీరకముగా లేదా మానసికముగా అల్లాడు, ఒకవైపునుండి మరియొకవైపునకు ఊగు లేదా డోలనమగు. ఉద్ధృతముగా ఊగు, (*his mind, the front rank, the ship, the tower,* ~*ed under the shock,* ఆ దెబ్బతో వాని మనస్సు, సేనాముఖము, నౌక, గోపురము గిర్రుమన్నది లేదా అల్లాడినది. ~ *to & fro like a drunken man,* త్రాగిన వానివలె అటునిటు తూలు; *went* ~*ing down the street,* వీధివెంట తూలుచు పోయెను; *the State was* ~*ing to its foundations,* ప్రభుత్వము మూలముట్టుగ కదలాడుచుండెను లేదా ఊగులాడుచుండెను); వణకుచున్నట్లు కనిపించు (*the mountains* ~ *before his eyes,* వాని కండ్లకు పర్వతములు వణకుచున్నట్లుండెను). ~ingLY² adv. 2. n. తొట్రుపాటు, తూలుడు, lit. or fig. (*without a* ~ *or a stagger,* ఎటువంటి తొట్రుపాటు లేకుండ; *the* ~ *of vice & folly around us,* మనల చుట్టుకొనియున్న తప్పుల, పాపముల వలయము).

reel³, n., & v.i. 1. ఇరుజంటలవారు సరసగా నిలిచి 8 లేదా 0 ఆకారములో చేసెడి స్కాట్లాండ్ దేశపు నృత్యము. 2. v.i. పైన వర్ణించినవిధముగా నృత్యముచేయు.

re-elect etc., **re-embark** etc., **re-emerge** etc. See RE- 9.

reen, n. = RHINE¹.

re-enable, re-enact etc., See RE- 9; **re--engine,** RE- 8; **re-enter** etc., RE- 9.

re-entrant, a. & n. (కోటగట్టడములలో) లోపలివైపునకుండు (కోణము, అంతఃప్రవిష్ట కోణము (opp. SALIENT).

re-entry, n. (అంతరాళ నౌక; ఉపగ్రహ మొ. వి) భూవాతావరణములో పునః ప్రవేశము చేయుట; (law) తిరిగి స్వాధీనపరచుకొనుట; *card of* ~ (whist & bridge) పేకాటలలో పట్టుగెలిపించి తిరిగి ఆట ఆడినవానికి చేతికి వచ్చునట్లు చేయగల పెద్దముక్క.

re-establish, etc. See RE- 9.

reeve¹, n. (Hist.) పట్టణము లేదా మండలమునకు ముఖ్య దండనాధికారి; (Canada) గ్రామపంచాయతి లేదా పౌరసభకు అధ్యక్షుడు.

reeve², ree, n. RUFF² జాతి ఆడుపక్షి.

reeve³, v.t. (naut., past & p.p. *rove* or ~*d*). (పగ్గముకమ్మి మొ. ని) వలయము

లేదా ఇతర రంధ్రముద్వారా దూర్చు; (దుంగ మొ.వానిద్వారా) పగ్గమునుదూర్చు; (పగ్గము, దుంగ లేదా ఇతర వస్తువును) రంధ్రమునదూర్చి మరియొకదానికి బిగించి కట్టు; (లోతులేనిచోట మంచుగడ్డల నడుమ ఓడ) జాగ్రతగా దారిచేసికొనిపోవు.

re-examine etc., see RE- 8; **re-exist**, **re-export** etc., RE- 9, **reface**, **refashion** etc., RE- 8.

ref, n. (colloq.). foot ball ఆటలో మధ్యవర్తి. [abbr.]

refection, n. లఘు ఆహారము లేదా పానీయము, ఫలాహారము (*milk & eggs were offered for our* ~, పాలు, గ్రుడ్లు మాకు ఉపాహారముగా ఇచ్చిరి); అల్పాహారము, ఉపాహారము.

refectory (or *in monastic use* refi-), n. మఠములు మొ. వానిలో భోజనశాల.

refer, v.t. & i. 1. ఒక వ్యక్తి లేదా వస్తువు మూలము లేదా కారణము అని గుర్తించు లేదా ఆరోపించు, ఒకదానికి లేదా స్థలమునకు లేదా వర్గమునకు కేటాయించు లేదా నియతముచేయు, (~ one's *victories to Providence*, విజయములను దేవునికి ఆపాదించు; ~ *miraculous tales to ignorance*, అద్భుత కథలు అజ్ఞానమునకు అంటగట్టు; ~ *ill temper to indigestion*, కోపమును అజీర్ణమునకు ఆపాదించు; ~ *the lake-dwellings to the sixth century*, సరోవరావాసమును ఆరవ శతాబ్దమునకు ఆపాదించు; ~ *the origins of sculpture to Egypt*, శిల్పకళారంభమును ఈజిప్టు దేశమున కాపాదించు; ~ *barnacles to the molluscs*, నత్తగుల్లలను molluscs కు ఆపాదించు). **referABLE** a. 2. నివేదించు, విచారణకు అర్పించు, (*I* ~ *myself to your generosity*, నేను మీ ఔదార్యమునకు అధీనుడను; *let us* ~ *the dispute to Socrates*, ఈ వివాదమును Socrates (తీర్మానమునకు) నివేదింతముగాక; ~ *to drawer*, abbr. R.D., చెక్కువ్రాసిన ధనస్వామికే నివేదించుడని బాంక్‌వారు వ్రాయు మాట). 3. (వ్యక్తిని) పంపించు లేదా నిర్దేశించు, ఆ సమాచారపు ఆకరమును గాని, అధికారికమైనదానిగాని ఆశ్రయించు లేదా అభ్యర్థించు; (abs.) ప్రమాణమును పేర్కొను లేదా వాక్యము లుదాహరించు, (*for my proof I* ~ *to the facts of human nature*, నా రుజువుకోసము మానవ స్వభావపు వాస్తవములను ప్రమాణముగా పేర్కొందును, *to 1 Kings iii. 7*, బైబిలు నందలి I kings iii. 7 వాక్యములు ప్రమాణము; ~*red to his watch for the exact time*, సరియైన సమయము తెలిసికొనుటకు అతని గడియారముచూచెను). 4. (ప్రకటనము మొ. వి) సంబంధించియుండు, నిర్దేశితమగు, (వినువాడు, ప్రకటనము మొ.వాని) నిర్దేశించిన ప్రకారము అర్థముచెప్పు (*these remarks* ~ *only to only to deliberate*, ఈ అభిప్రాయములు కేవలము విచార విమర్శ కొరకే; *these remarks are not to be* ~*red to involuntary*, ఈ యభిప్రాయములు బుద్ధిపూర్వకముగాచేయని నేరముల కన్వయింపవు). 5. ప్రస్తావించు, ఉదాహరించు (*he several times* ~*red to the modern increase in expenditure*, ఈనాటి వ్యయపు పెరుగుదలనుగూర్చి ఆతడు పెక్కుమారులు ప్రస్తావించినాడు; *found myself on the peak* ~*red to*, ఉదాహృత శిఖరముపై నేను ఉన్నట్లు తెలిసికొన్నాను).

referee, n., & v.i. & t. 1. మధ్యవర్తి, తగవరి; *Official R*~, వాది ప్రతివాదుల అంగీకారము చొప్పున దావాలోని వివాదములను విచారించుటకై సుప్రీంకోర్టు అప్పగించు మధ్యస్థుడు; కాలి బంతి మొదలగు ఆటలలో తీర్పు చెప్పువాడు. 2. vb. ఆటలలో మధ్యవర్తిగా ఉండు.

reference, n., & v t. 1. తీర్పునకుగాని తీర్మానమునకుగాని ఆలోచించుటకుగాని ఒక విషయమును అధికారికమైనదానికి నివేదించుట, అట్టి అధికారపు పరిధి, (*the peerage was allowed without* ~ *to the House of Lords*, House of Lords కు నివేదింపకయే peerage (లార్డు హోదా) అంగీకరింపబడెను; *the* ~ *is very wide*, నివేదన పరిధి కడువిస్తారమైనది; *strictly limited*, నివేదనపరిధి చాల పరిమితమైనది; *the Commission must confine itself to the terms of* ~, కమీషను విచారణార్థ విషయములవరకే పరిమితమై (విచారణ) చేయవలెను; *that is a question outside, the terms of* ~, ఆ ప్రశ్న లేదా విషయము విచారణార్థ విషయ పరిధికి మించినది). 2. సంబంధము, విషయము, అనుగుణ్యము, (*the parts of a machine all have* ~ *to each other*, ఒక యంత్రపు భాగములన్నియు పరస్పరము సంబంధము లేదా అనుగుణ్యము గలవి; *success seems to have little* ~ *to merit*, విజయమునకు యోగ్యతతో సంబంధమున్నట్లు కానరాదు; *in, with,* ~ *to*, ఆ విషయముగూర్చి, గురించి; *without* ~ *to*, ఐనప్పటికిని, నిమిత్తము లేకుండ). 3. ఉదాహరణము, సూచన (*a* or *no* ~, *several* ~*s, to a previous conversation was* or *were made*, పూర్వము జరిగిన సంభాషణలకు ఒక ఉదాహరణము లేదా సూచనము, పూర్వపు సంభాషణలకు ఉదాహరణము లేదా సూచనము లేదు, పూర్వము జరిగిన సంభాషణలకు పెక్కు ఉదాహరణములు లేదా సూచనలు ఒసగబడెను లేదా చేయబడెను). 4. గ్రంథము మొదలగువానిలోని సమాచారము లభించు తావుయొక్క పుట మొ. వాని సూచన లేదా నిర్దేశము లేదా ఆకరము (*loads his pages with, does not give,* ~*s*, ఆతడు తన పుటలు ఆకరములతో నింపును, ఆతడు ఆకరములు చూపించడు; *cross* ~, ప్రతినిర్దేశము, ప్రత్యాకరము, పరస్పర నిర్దేశము; ~ *bible*, ఉపాంతములందు లేదా ప్రక్కలందు ప్రత్యాకరములుండు బైబిల్; ‖ *legislation by* ~, శాసనసభవారు బిల్లు తయారుచేయునపుడు పూర్వపు శాసనములను పునరుక్తము చేయక సూచించుట); చదువరికి పాఠ్యాంశముల లేదా చిత్రముల నిర్దేశించు సూచనచిహ్నము (usual ~ marks: asterisk *, obelisk †, double obelisk ‡, section §, parallel ‖, paragraph ¶). 5. సమాచారముకొరకై ఒక గ్రంథమందలి భాగమునుగాని వ్యక్తినిగాని సంప్రతించుట (~ or *a* ~ *to the dictionary would have enlightened him*, ఒకసారి నిఘంటువును సంప్రతించిన అతనికి జ్ఞానోదయమై యుండెడిది; *please give me a* ~, నాకొక ఆకరమును దయచేసి సూచింపుడు; *I should like to make* ~, *to your last employer*, నీ వింతకుపూర్వము పనిచేసిన యజమానిని సంప్రతించదలచినాను; *book of* ~, ఆకరగ్రంథము లేదా సమాలోచక గ్రంథాలయము, opp. *lending library*); ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టునప్పుడుగాని సరకు అమ్మజూపునపుడుగాని వాని యోగ్యత ను ప్రమాణీకరించుటకు పేర్కొనబడిన వ్యక్తి లేదా అనుమోదక వ్యక్తి (*who are your* ~*s ?*, నీ యోగ్యతనుగూర్చి చెప్పు అనుమోదక వ్యక్తులెవరు?; (loosely) యోగ్యతా

పత్రము. referentIAL a. 6. v.t. (గ్రంథమున) ప్రమాణాకరములు సమకూర్చు.

|| **referendary,** n. (rare). మధ్యవర్తి; commission నిర్ధారకుడు; ఎరుకచేయు అధికారి లేదా పునరీక్షణాధికారి.

referendum, n. ఏదేని ఒక రాజకీయ సమస్యను కొన్ని సందర్భములలో వోటర్ల ప్రత్యక్ష నిర్ణయమును సాధారణపు వోటు ద్వారా తెలిసికొను పద్ధతి, జనవాక్య సేకరణము, ప్రజాభిప్రాయ నిర్ధారణము, పరిపృచ్ఛ.

refill. See RE- 9.

refin|e, v.t. & i. లోపములు లేదా మాలిన్యములు లేకుండచేయు, శుద్ధిచేయు, తేటపరచు; సంస్కరించు, ఇంపైనదిగచేయు, లాలిత్యము నాగరక వైఖరి కలిగియుండునట్లు చేయు, నిర్మలమగు లేదా తేటపడు, కాంతిమంతమగు లేదా లలితమగు; సున్నితమైన భావములను లేదా భాషను ప్రయోగించు, సూక్ష్మభేదములను వివరించు, సున్నితముగా భాషించు, సంస్కరణలచే మెరుగుపరచు. ~edLY² adv.

refinement, n. శుద్ధియగుట, శుద్ధిచేయుట; భావము లేదా అభిరుచియొక్క శుచిత్వము, సభ్య ప్రవర్తనములు మొదలగునవి; సూక్ష్మబుద్ధి లేదా కౌశలముయొక్క ప్రకాశనము, విస్తారముగా తీర్చిన ఏర్పాటులోని భాగము, (*all the ~s of luxury,* సర్వోపభోగముల లాలిత్యములు; *a countermine was a ~ beyond their skill,* ప్రతి సురంగ కల్పనము వారి సాంకేతిక శక్తికి మించిన కౌశల ప్రకాశనము); సూక్ష్మతర్కాంశము, సూక్ష్మవ్యాఖ్యానము.

refin|er, n. కృదర్థములలో; ముఖ్యముగా నూనె, లోహము, శర్కర మొదలగువాని శుద్ధిచేయువాడు. ~ERY(3) n.

refit etc. See RE- 8.

reflation, n. చెలామణి విలువ తగ్గినపుడు దానిని యథాపూర్వ స్థితికి తెచ్చుటకు కల్పించు ద్రవ్యోల్బణము, ప్రత్యపస్ఫీతి.

reflect, v.t. & i. 1. (rare). వెనుకకు మడచు, (*~ the corner of the paper,* కాగితపు మూల కొనను వెనుకకు మడుపుము). 2. (ఒక వస్తువు ఉపరితలమునుండి) కాంతి వేడిమి ధ్వని మొ.ని తిరిగి ప్రసరించు, ప్రతిఫలించు, ప్రతిబింబించు, వెనుకకు వచ్చునట్లుచేయు (*shine with ~ed light,* పరావర్తిత కాంతితో వెలుగు, ఎరువు సొమ్ముతో కులుకు. 3. (అద్దము మొ.) ప్రతిబింబమును ప్రదర్శించు, కంటికి లేదా మనస్సుకు ప్రతిబింబింపజేయు, రూపమునకు లేదా ప్రభావమునకు సరిగా సంవదించు (*laws ~ the average moral attitude of a half century earlier,* శాసనములు అర్ధశతాబ్దికి పూర్వపు సగటు నైతిక వైఖరిని ప్రతిబింబించును). 4. (చేతలు, ఫలితములు మొ. వాటికి సంబంధించి) మర్యాదనో అమర్యాదనో తిరిగి ప్రతిఫలించు, (abs.) వ్యక్తికికాని విధానమునకుగాని అప్రతిష్ఠ తెచ్చు. 5. పూర్వస్మృతిలోనికి పోవు లేదా ఆలోచించు, చింతనచేయు లేదా అంతఃకరణముతో ఆలోచించు, స్మృతిపథమునకు తెచ్చుకొను. ~ingLY² adv. 6. అవజ్ఞ కలుగునట్లు మాట్లాడు, అపకర్షాపాదకమగునట్లు చేయు, కళంకమాపాదించు.

reflection, -exion, n. 1. ప్రతిఫలనము, ప్రతిబింబించుట, ప్రతిబింబింపజేయుట (*angle of ~,* పరావర్తనకోణము, తల లంబముతో ప్రతిఫలిత కిరణమువలన ఏర్పడు కోణము); ప్రతిఫలిత కాంతి లేదా ఉష్ణము లేదా వర్ణము లేదా బింబము. 2. సహజ ప్రతిక్రియ, ప్రతివర్తిక్రియ. 3. నింద; అప్రతిష్ఠ తెచ్చు అంశము. 4. పునఃపరిశీలనము, పునరాలోచనము (*on ~, I doubt whether I was right,* పునరాలోచింపగా నేను చేసినది సరియైనదేనా అని అనుమానము). 5. కర్మేంద్రియ జ్ఞానేంద్రియ విషయములకు సంబంధించిన మనశ్శక్తి. 6.మనస్సులో పుట్టు భావము, మానసిక లేదా వాచిక విమర్శ, సూత్రసూక్తి, సుభాషితము. ~AL, ~LESS, aa.

reflective, a. 1. (తలము మొ. వానికి సంబంధించి) ప్రతిఫలింపజేసెడి లేదా ప్రతిబింబింపజేసెడి; (కాంతి మొ. వి) ప్రతిఫలించిన లేదా ప్రతిబింబించిన (rare). 2. (gram.). ఆత్మనేపదార్థకమైన (now rare). 3. (చేతకు సంబంధించిన) అన్యోన్యమైన, ఇతరేతరమైన (now rare). 4. (మానసిక శక్తులకు సంబంధించిన) చింతనాశీలమైన, పర్యాలోచనగల; (వ్యక్తి, భావము మొ. వాని) చింతాశీలుడైన, ధ్యానమగ్నమైన. ~LY² adv.; ~NESS n.

reflector, n. 1. ప్రతిబింబకము, కిరణపరావర్తనముచేయు పుటాకార కాచఫలకము లేదా లోహఫలకము; (టెలిస్కోపు మొ.వాని కమర్చిన) మూర్తిపరావర్తక సాధనము. 2. దుర్గుణములు, అలవాట్లు మొ. వాని జ్ఞాతముగనో, అజ్ఞాతముగనో ప్రతిబింబించు వ్యక్తి లేదా గ్రంథము మొ. వి.

reflet, n. మృణ్మయ పాత్రలపైని కాంతి, కుండలపైని వివిధ వర్ణచ్ఛటాప్రకాశము. [F]

reflex¹, n. 1. పరావృత ప్రకాశము, ప్రతిప్రవర్ణము, ప్రతిబింబితకీర్తి (*the fame of Greece was a ~ from the glory of Athens,* ఏథెన్స్ మహానగర మహిమనుండి ప్రతిబింబించినదే గ్రీకుదేశపు కీర్తి); (paint.) వేరొకభాగపు కాంతి లేదా వర్ణ ప్రభావముచే మార్పుచెందినట్లు కనబడు చిత్తరువు భాగము. 2. అద్దము మొ. వానిలో కనబడు ప్రతిబింబము. 3. పునరుత్పత్తి, గౌణప్రకాశము, అనురూప పరిణతి, (*legislation should be a ~ of public opinion,* చట్టము జనాభిప్రాయమును ప్రతిబింబించునదిగా నుండవలెను). 4. ప్రతిక్షేపక్రియ, ప్రతివర్తన, ప్రతిక్రియ (*doctor tested patient's ~es,* వైద్యుడు రోగి ప్రతివర్తనలను పరీక్షించెను); CONDITIONED ~, ప్రతిబంధిత ప్రతివర్తనము, నిబంధిత ప్రతిక్రియ.

reflex², a. 1. (rare). వెనుకకువంగిన; (కాంతి మొ. వాటికి సంబంధించి) ప్రత్యావర్తితమైన, ప్రతిబింబితమైన. 2. (ఆలోచన మొ. వానికి సంబంధించి) ఆత్మపరీక్ష చేసికొనెడి, సొంత ఆలోచనలను, కార్యకలాపములను విమర్శించుకొనెడి, అంతర్ముఖమైన; (ప్రభావము, ప్రతిఫలము మొ.) ప్రతిక్రియాత్మకమైన, కర్తపై లేదా మూలముపై మరలునట్టి. 3.(physiol.). *~ action,* సంకల్పాధీనముకాక నరముల ఉద్రేకమువలన కలుగు నిరిచ్ఛాక్రియ. 4. (gram.). స్వార్థకమైన (now rare). 5. ~ (*camera*), ప్రతిఫలన సామర్థ్యముగల (చేతి కెమెరా). ~LY² adv.

reflexed, a. (bot.). పునఃప్రత్యావర్తితమైన, పునఃపరావృత్తమైన, వెనుకకు ముడచుకొన్న.

reflex|ible, a. ప్రతిబింబితమగుటకు యోగ్యమైన, ప్రతిఫలన సామర్థ్యముగల; ~I-BILITY n.

reflexion. See REFLECTION.

reflexive, a. & n. (gram.). స్వార్థక (పద, రూప)ము; కర్తకును, కర్మకును అభేదమును సూచించు (క్రియాపదము); కర్తకు సంబంధించిన, కర్తనుసూచించు, ఆత్మనేపదసంబంధమైన; *~ pronoun,* ఆత్మార్థక సర్వనామము. ~LY² adv.

refloat. See RE- 9.

refluent, a. వెనుకకుపారెడి, ప్రతిప్రవాహియైన (*~ tide blood,* వెనుదిరిగిన పోటు,

వెనుకకుపారెడి రక్తము). **reflu**ENCE n.

reflux, see RE- 9; **refoot**, RE- 8; **reforest** etc., RE- 9.

reform[1], v t. & i. న్యూనతలు, దోషములు లేదా తప్పులు తొలగించి (వ్యక్తిని, సంస్థను, పద్ధతిని, ప్రవర్తనను, తననుతాను) దిద్ది చక్కబెట్టు లేదా సంస్కరించు (~*ed churches*, సంస్కరింపబడిన క్రైస్తవ మందిరములు, see REFORMATION[2]); (దురాచారమును, దురభ్యాసమును, వామాచారమును) అంతమొందించు, మాన్పించు లేదా మాను. ~ABLE a.

reform[2], n. ముఖ్యముగా రాజకీయములలో అన్యాయములను, దుర్వినియోగములను, అక్రమములను తొలగించి సంస్కరించు (*R~ Bill, Act*, 1831-32 లో Parliamentary ప్రాతినిధ్య పద్ధతిని సంస్కరించిన బిల్లు లేదా శాసనము); చేసిన లేదా సూచించిన బాగు లేదా సవరణ.

reform[3], v.t. & i. పునర్నిర్మాణముచేయు, చక్కబరచు లేదా చక్కబడు, తిరిగి ఏర్పడు. **reformation**[1] n.

reformation[2], n. రాజకీయ మత సామాజిక వ్యవహారములను మెరుగుపరచుటకు అమూల పరివర్తనముచేయు పునరుజ్జీవనము లేదా సంస్కరణము; *the R~*, Roman Church వ్యవస్థయందలి దురాచారములను సంస్కరించి Protestant Church వ్యవస్థను స్థాపించిన 16 వ శతాబ్దపు ఉద్యమము. ~AL a.

reformative, a., **reformatory**, a. & n. 1. చక్కజేయునట్టి, సంస్కరించు ఉద్దేశముగల, పునరుద్ధరించునట్టి. 2. బాలాపరాధులను సన్మార్గమునకు తెచ్చుటకై పంపు సంస్థ, ఆమోదిత శిక్షణాలయము.

reformer, n. కృష్ణద్ధములలో; 16 వ శతాబ్దపు REFORMATION[2] ఉద్యమ నాయకుడు; REFORM[2] bill అనుకూలవాది, సంస్కర్త.

refract, v.t. (నీరు, గాలి, గాజు మొ. వానికి సంబంధించి) భిన్నసాంద్రతగల వేరొక వాహకము మూలముగావచ్చు కాంతికిరణము వంపు తిరుగు లేదా వక్రీకరించు (~*ing telescope*, వక్రీభవన దూరదర్శకము, అపవర్తక దూరదర్శకము, వక్రీభవన దూరదర్శిని). **refract**ION n., **refraction**AL, **refract**IVE. aa.

refractor, n. వక్రీకరించు వాహకము లేదా కటకము లేదా దూరదర్శిని.

refractor|y, a. & n. 1. మొండి, అసాధ్యమైన, తిరుగబడు స్వభావముగల; చికిత్సకులొంగని (వ్రణము, జబ్బు మొ.). 2. n. వేడిమి, త్రుప్పు, క్షయము మొ. వానికి ప్రతిరోధకమైన పదార్థము. ~ILY[2] adv., ~INESS n.

refrain[1], n. చరణాంతమున లేదా పద్యాంతమున వచ్చు పల్లవి లేదా మకుటము.

refrain[2], v.t. & i. నిగ్రహించు, ఆపు, అణచు, సంయమించుకొను (కన్నీళ్ళను దిగమ్రింగు, ఆత్మను నిగ్రహించు మొ.; arch); ఏదేని చేయుటకు వెనుదీయు, కార్యవిముఖుడగు.

refrang|ible, a. వంచదగిన, వక్రీకరించదగిన, పరావర్తనీయమైన. ~IBILITY n.

refresh, v.t. & i. మరల చల్లదనముకూర్చు (rare); పునర్జీవము కలిగించు, పునరుత్సాహము కలిగించు, (భోజనము, పానీయము, విశ్రాంతి, వినోదము మొ. వానిచే సేదతీర్చు కొను; ~*ing innocence*, సుఖాదులచే మోసము మొత్తినవానికి ఉల్లాసముకలిగించు అమాయకత్వము); (జ్ఞాపకశక్తికి) పునర్వికాసము కలిగించు; (అగ్నికి) ఆజ్యముపోసి తిరిగి ప్రజ్వలింపజేయు, (విద్యుచ్ఛక్తి టమాలను) మరల పూరించి శక్తినికూర్చు; అలసటతీర్చెడి పానీయమును త్రాగు. ~ingLY[2] adv.

refresher, n. కృష్ణద్ధములలో; ముఖ్యముగా దీర్ఘకాలము సాగిన వ్యాజ్యములో న్యాయవాదికి అదనముగా ఇచ్చు పైకము; (colloq.) పానీయము; attrib., as ~ *course*, నవీకరణ పాఠ్యబోధనక్రమము, పునశ్చరణ తరగతులు.

refreshment, n. మానసిక లేదా శారీరక పునర్వికాసము లేదా ఉత్తేజము కలిగించుట; (usu. in pl.) ఉత్సాహము కలిగించు భోజనపానీయములు (*the sight was a ~ to him*, ఆ దృశ్యము వానికి ఉల్లాసకారియైనది; *take some ~s*, ఉపాహారములు సేవించుము; ~ *room*, రైలు స్టేషనులోని లేదా బండిలోని ఉపాహారశాల); *R~ Sunday*, Lent పండుగ సమయములో నాల్గవ ఆదివారము.

refriger|ate, v.t. & i. 1. చల్లార్చు, చల్లబడజేయు, చల్లబడు. 2. (భోజ్య పదార్థములు) చెడకుండ కాపాడుటకై శీతలీకరించు. ~ator n., ~ANT(2) a. & n., ~ATION n.

refrigeratory, n. & a. 1. ఆవిరిని ద్రవీకరింపుటకు బట్టీకి అమర్చిన జలపాత్ర; ప్రశీతిత్రము, శీతలీకరణి. 2. ప్రశీతకము, శీతలకారి.

reft. See REAVE.

refuge, n., & v.t. & i. 1. వెంటాడువారి నుండి లేదా అపాయమునుండి లేదా కష్టము నుండి తప్పించుకొని తలదాచుకొను (స్థలము) (*seek ~*, రక్షణకై శరణుజొచ్చు; *has found a ~*, శరణు లభించినది; *take ~ in a cave*, గుహలో తలదాచుకొనుము; *city of ~*, see *Josh*, xx; *house of ~*, అనాథ శరణాలయము మొ.); క్లిష్ట పరిస్థితులందు ఆశ్రయమిచ్చు లేదా ఆశ్రయింపదగిన వ్యక్తి, వస్తువు, మార్గము (*he is the ~ of the distressed*, అతడు ఆపన్న రక్షకుడు; *books are the ~ of the destitute*, దిక్కులేని వానికి గ్రంథములే శరణ్యము); పాదచారులు అటునిటు దాటునప్పుడు అపదపాలు కాకుండ నిల్చుటకు సంచారసమ్మర్దమైన వీధి నడుమ కావించిన ఎత్తైన నిర్మాణభాగము. 2. vb (rare). ఆశ్రయమొసగు; ఆశ్రయముపొందు.

refugee, n. మత రాజకీయాదికారణముగా దేశాంతరమునకు తప్పించుకొని పారిపోయిన వాడు, శరణార్థి, వలసపోయినవాడు, కాందిశీకుడు.

refulg|ent, a. తళతళ మెరసెడు, సముజ్జ్వలమైన, దేదీప్యమానమైన. ~ENCE n., ~entLY[2] adv.

refund, v.t. & i., & n. 1. (తీసికొన్న పైకము, మరొకరు తనకై వ్యయముచేసిన డబ్బు) తిరిగి చెల్లించు, ప్రతిపూర్తిచేయు; వాపసుచేయు. ~MENT n. 2. n. తిరిగి చెల్లించుట, వాపసు.

refurbish, see RE- 9; **refurnish**, RE- 8.

refusal, n. కృష్ణద్ధములలో; (*will take no ~*, పీడించి అడుగు); ఇతరులకు ఇయ్యబోవుటకు ముందు తాను దానిని స్వీకరించుటయా నిరాకరించుటయా అని నిర్ణయించు హక్కు (*have, stipulate for, give* person, *the ~ of*, పై హక్కు కలిగియుండు, పై హక్కును ఒక వ్యక్తికి కలిగించు).

refus|e[1], v.t. & i. 1. వాక్కుద్వారా లేదా అంగవిన్యాసము ద్వారా వలదను, తిరస్కరించు, నిరాకరించు (~*e offer, gift, chance, office, candidate* etc., ప్రస్తావము లేదా నివేదనము, పురస్కారము, అవకాశము, పదవి, అభ్యర్థి మొ. వానిని నిరాకరించు లేదా వద్దను; *horse ~es fence*, గుర్రము కంచె దుముక నిరాకరించును; ~ER[1] n.; ~*e orders, control*, etc., ఆజ్ఞలను, నియంత్రణ

ముమ తిరస్కరించు; *~e obedience, compliance,* విధేయతను, అనుపాలనమును తిరస్కరించు; *~ed me satisfaction,* నన్ను తృప్తి పరచలేదు; *~ed tribute to suzerain,* సార్వభౌమునకు కప్పము చెల్లింప నిరాకరించెను; *~ed my request,* నా విన్నపమును త్రోసిపుచ్చెను; *~e* one, ఆతని విన్నపమును నిరాకరించు, *have never been ~ed,* ఆతని విన్నపము లెప్పుడును తిరస్కరింపబడలేదు; *~e to* do, చేయ నిరాకరించు). 2. నిరాకరణముచేయు; (పేకాటలో) తనకు వచ్చిన అవకాశమును వదలివేయు. ~ABLE a.

refuse², a. & n. పనికిరాదని త్రోసివేయబడిన(ది); ఉపయోగించిన పిదప మిగిలెడి (పిప్పి), n. చెత్త, పిప్పి, గసి, మడ్డి; ఉచ్ఛిష్టము.

re-fuse³, v.t. మరల ఫ్యూజువేయు; తిరిగి కరగించు.

refut|e, v.t. (వాఙ్మూలము, అభిప్రాయము, వాదము, వాది మొ. వాని) అప్రమాణత్వము లేదా తప్పును నిరూపించు, ప్రతివాదముచే ఖండించు లేదా పూర్వపక్షముచేయు. **refut**ABLE a., ~AL(2), **refut**ATION, nn.

regain, v.t. మరల పొందు, మరల స్వాధీనము చేసికొను (~ *consciousness,* తిరిగి స్పృహ వచ్చు); (విడిచిపెట్టిన స్థానమును) తిరిగి చేరు; మరల కాలు నిలద్రొక్కుకొను.

regal, a. రాజసంబంధమైన, రాజులచే నడుపబడు (~ *government title, office,* రాజ ప్రభుత్వము, రాజ బిరుదము లేదా వారసత్వపు అధికారము, రాజపదవి); రాజోచితమైన, వైభవముతోకూడిన (*lives in ~ splendour,* రాజభోగములతో వెలుగుచున్నాడు). ~LY² adv.

regale¹, n. రాజభోజనము (lit. or fig.), భోగ్యమైన విందు; రుచ్యపదార్థము (rare); ప్రశస్తమైన రుచి (rare; *viands of higher ~,* ఉత్కృష్టమైన భోజ్యపదార్థములు).

regale², v.t. & i. మృష్టాన్నము, మాటలు మొ. వానిద్వారా (తరచు వ్యంగ్యముగా) సంతృప్తిపరచు; (సౌందర్యము, పుష్పములు మొ.) ఆహ్లాదము కలిగించు, ఆనందముకలిగించు; రాజభోజన మారగించు. ~MENT n.

regalia¹, n. pl. రాజుల విశేషాధికారములు (now rare); పట్టాభిషేక సమయమున ఉపయోగించు రాజలాంఛనములు; ఏదేని వ్యవస్థయొక్క లాంఛనము, ఉదా. Freemasons లాంఛనము లేదా చిహ్నము. [med. L]

regalia², n. మేలురకపు పెద్ద పొగచుట్ట. [Sp]

regalism, n. మతవిషయములందు రాజుకు సర్వాధికారము కలదను సిద్ధాంతము.

regality, n. రాజత్వము, రాజగుట, (*things that touch his ~,* ఆతని రాజత్వమునకు సంబంధించిన వస్తుజాతము); రాజపాలిత రాష్ట్రము, రాజ్యము (rare); రాజవిశేషాధికారము.

regard¹, v.t. & i. **1.** చూచు (usu. with adv. phr. or adv.; *found him ~ing me with curiosity, intently,* ఆతడు నన్ను వింతగా, తదేకముగా చూచుచుండగా గమనించితిని). **2.** లక్ష్యపెట్టు, పరిగణించు (*fears not God nor ~s man,* భగవంతునికి భయపడడు, నరుని లక్ష్యపెట్టడు; *does not ~ my advice,* నా సలహాను లక్ష్యపెట్టడు లేదా పరిగణించడు); గమనించు, శ్రద్ధచూపు, తెలిసికొను. **3.** భక్తితో, భయముతో భావించు లేదా చూచు (*I still ~ him kindly,* ఇప్పటికి ఆతని దయతోచూతును). **4.** పరిగణించు, పాటించు లేదా భావించు (*is to be ~ed as a wild beast,* క్రూరజంతువుగా పరిగణింపదగును; *~ it as madness* or *indispensable,* దానిని పిచ్చితనముగా లేదా అపరిహార్యమైనదిగా పాటించుము; *~ him as among my friends,* ఆతని నా స్నేహితుల లోనివాడుగా పరిగణించుము). **5.** (వస్తువులకు సంబంధించి, సంబంధించియుండు (*does not ~ me* etc., నాకెట్టి సంబంధమును లేదు; esp. *as ~s,* or *~ing* as part. or prep., = గురించి, విషయమై, as *~s wheat, prices are rising,* గోధుమధరలు పెరుగుచున్నవి; *considerations ~ing peace,* శాంతినిగురించిన తలంపులు; *am innocent ~ing the former,* ముందటిదానిని గురించి నాకేమియు తెలియదు).

regard², n. **1.** నిరీక్షణము, నిలుకడగల చూపు. **2.** గూర్చిన విషయము, గూర్చిన అంశము (*in this ~,* ఈ విషయమై, *in ~ to* or *of,* ఈ విషయముగురించి, దీనిసంబంధముగా; *with ~ to,* గురించి, విషయమై; *in* one's *~,* అతనికి సంబంధించి). **3.** శ్రద్ధ, జాగ్రత, భద్రత (*to, for; ~ must be had* or *paid to general principles,* సాధారణ సూత్రములను గురించి శ్రద్ధచూపవలెను; *the next object of ~ is his conduct,* తరువాత జాగ్రత వహించవలసినది ఆతని ప్రవర్తనముగూర్చి; *act without ~ to* or *for decency,* శ్రద్ధలేకుండ లేదా మర్యాద పాటింపకుండ వర్తించు; *pays no ~ to expostulations* or *adviser,* యుక్తాయుక్త ప్రబోధ వాక్యములను లేదా హితకారిని లక్ష్యపెట్టడు); ~FUL a. (*of*); ~LESS a. & adv. (*of*; also sl. as ellipt. adv. = వ్యయమును లెక్కపెట్టకుండ, as *got up ~less,* విలువైన దుస్తులు ధరించెను); ~fulLY² (rare), ~lessLY² adv., ~fulNESS (rare), ~lessNESS, nn. **4.** గౌరవము, ఆదరము లేదా పూజ్యభావము. (*for; have little, a great, ~ for him,* ఆతనియెడ గౌరవమేలేదు, ఆతనియెడ గొప్ప గౌరవమున్నది. *no, a high, ~ for his judgement* or *advice,* ఆతని నిర్ణయముపట్ల లేదా హితబోధపైన గౌరవములేదు, అధిక గౌరవము కలదు); (pl.) జాబులు మొ. వానిలో సౌహార్ద ప్రకటనము, ప్రియోక్తులు, (*kind ~s to you all,* మీ అందరికి ఆదరములు; *give him my ~s,* వారికి నా ఆదరమును తెలుపుడు).

regardant, a. (Her.). వెనుకకుచూచు; పరిశీలనాత్మక దృష్టికల, నిశ్చలదృష్టితో చూచెడు.

regatta, n. పడవల పందెమునకైన సమావేశము. [It. (venetian)]

regel|ate, v.i. (మంచుముక్కలు, మంచుకుప్పలు మొ. వి) తాత్కాలికముగా తలములు కరిగి మొత్తముగా గడ్డకట్టు. ~ATION n.

regency, n. పలుబడి, ఆధిపత్యము, (rare); రాజప్రతినిధి పదవి; రాజప్రతినిధి మండలి; అట్టి రాజప్రతినిధి లేదా మండలియొక్క పదవీకాలము, (*the R~* in Eng. Hist., 1810-20).

regener|ate, v.t. & i. నూతనము మరియు ఉన్నతమునైన ఆధ్యాత్మిక తత్వమును సమకూర్చు; నైతికస్థితిని పెంపొందించు, (వ్యక్తి, సంస్థ మొ. వానికి) నూతనము సత్త్వతరము ఉన్నతమునైన జీవితము కలుగజేయు లేదా పోయు; పునఃసృష్టిచేయు, పునర్జన్మమెత్తు, (*must ~ate his self-respect,* ఆతని ఆత్మగౌరవమును పునరుద్దీపింపజేయవలెను లేదా పునఃసృష్టి చేయవలెను; *polypus ~ates after extraction,* నాగతంతువ్రణ మున్మూలింపబడిన తరువాత పునర్జన్మించును); తనను తాను సంస్కరించుకొను, చక్కదిద్దుకొను,

~ATE², ~ATIVE, aa., ~ATION n.

regenerator, n. కృదర్థములలో; కొలిమిలో ఇంధన ప్రమాణమును పరిమితము చేయుటకై కాలిన ఇటుకలను వాడు పద్ధతి.

regenesis. See RE- 8.

regent, n. & a. **1.** పరిపాలకుడు, ప్రధాన నత్త్వము (rare); రాజు అప్రాప్త వయస్కుడైనను, అనుపస్థితుడైనను, అశక్తుడైనను అతనికి మారుగా పాలించుటకు నియమితుడైన వ్యక్తి; || (Oxford మరియు Cambridge విశ్వవిద్యాలయములలో) శాస్త్రార్థముచేయు సభలలో అధ్యక్షత్వమువహించు ఒక Master of Arts (hist.); *ప్రభుత్వ విశ్వవిద్యాలయ పాలకవర్గ సభ్యుడు. **2.** adj.(following n.). రీజెంటుగా వర్తించెడు, (*Queen, Prince,* etc. *R~*).

regerminate etc. See RE- 9.

regicide, n. రాజహంతకుడు లేదా రాజ హత్యలో పాల్గొన్నవాడు,(*the ~s*, Charles I విచారణ చేయుటయందును, ఉరితీయుట యందును పాల్గొన్నవారు); రాజహత్య. **regicidAL** a.

regie, n. పొగాకు, ఉప్పు మొ. వానిపై ప్రభుత్వమునకుగల ఏకాధికారము లేదా సర్వాధికారము. [F]

regild. See RE- 9.

régime, regime, n. పరిపాలనా విధానము, వాడుకలోనున్న వ్యవస్థయొక్క పద్ధతి, (*ancient régime*, ఫ్రాన్సులో విప్లవమునకు ముందుండిన పరిపాలనా పద్ధతి, also transf., ఇప్పుడు అంతరించిన లేదా గతమైపోయిన పద్ధతి); *under the ~ of purchase, privilege, protection, competition, Tory ascendency,* etc. లాభదాయకమైన కొనుగోలు పద్ధతి క్రింద, హక్కు పద్ధతి క్రింద, రక్షణవిధానముక్రింద, పోటీ పద్ధతిక్రింద, టోరీల (రాజపక్షీయుల) ప్రాబల్యవిధానము క్రింద మొ.

regimen, n. రాజ్యపరిపాలన, పరిపాలన పద్ధతి, పరిపాలనా విధానము, (now rare); (med.) ఆరోగ్యముకొరకు వైద్యుడు విధించిన వ్యాయామము, జీవనవిధానము, ఆహారవిహార నియమములు, పథ్యము; (gram.) వాక్యమందలి శబ్దముల లేదా పదముల పరస్పరావలంబిక సంబంధము, అన్వయము.

regiment, n., & v.t. **1.** రాజ్యపాలనము, ప్రభుత్వము, (now rare). **2.** క్షేత్రవాదిని చేర్చుకొని వారికి శిక్షణనిచ్చెడి శాశ్వత సైనిక విభాగము - ఇందు కొన్ని Company లు, Troop లు, Battery లుగా నుండు విభాగములు చేరియుండును; యుద్ధమున పాల్గొను artillery, tanks, armoured cars మొ.వాని దళము; *Royal R~ (of Artillery)*, Royal Artillery; (often pl.) పెద్దగా బారులు తీరి యుండుట, అసంఖ్యాకముగా నుండుట; legion. **3.** v.t. సైనికులను దళములుగా తీర్చు; (శ్రామికులను) దళములుగా లేదా ఒక పద్ధతి ప్రకారము వ్యవస్థచేయు. **regimentATION** n.

regimental, a. & n. **1.** Regiment అను దళమునకు సంబంధించిన. ~LY² adv. **2.** n. pl. Regiment లోని సైనికులు ధరించెడి దుస్తులు, సైనికాహార్యము లేదా సిపాయిల దుస్తులు.

Regina, n. (abbr. *R.*). రాజ్యమేలెడి రాణి, సామ్రాజ్ఞి (ప్రకటన పత్రములలో *V.R.*, Victoria ~, దావా అర్జీలలో చూపు పార్టీల పేర్ల శీర్షిక, as *~ v. Jones*, రాణి ఎదిరి జోన్స్ మొ.).

reginal, a. (rare). రాణివలె, రాణికి తగిన, రాణికి యోగ్యమైన.

region, n. నాడు, ప్రాంతము, ప్రదేశము, భూభాగము, స్థలము, సీమా నిర్ణయము జరిగిన ప్రదేశము, (*a desert, fertile ~*, ఒక యెడారి ప్రదేశము, సారవంతమైన ప్రదేశము); ప్రపంచములో లేదా విశ్వములో విడి భాగము (often pl.; *lower ~s*, అధోలోకములు, నరకము, మృతుల లోకము; *upper ~s*, ఊర్ధ్వలోకములు, స్వర్గము; *the ~ beyond the grave*, మరణానంతర ప్రాప్య లోకము ; పరిధి, క్షేత్రము (*you are getting into the ~ of metaphysics*, మీరు వేదాంతము పరిధిలోనికి ప్రవేశించుచున్నారు);వాతావరణము లేదా సముద్రముయొక్క ఉపరి, మధ్య, అధస్తరము; ఒక అంగముచుట్టు లేదా సమీపముననుండు శరీరభాగము (the *lumbar, abdominal*, etc., ~, కటిభాగము, ఉదరభాగము మొ. వి; *the ~ of the eyes*, నేత్రసమీపభాగము). ~AL a.

register¹, n. **1.** పంజిక, గుర్తుకొరకు వివరములు వ్రాసిపెట్టుకొనెడు పుస్తకము; జనన మరణములు,వివాహములు,నౌకలకు ఎక్కించు లేదా దించు సరుకుల వివరములు, నియోజక వర్గమందలి వోటర్ల వివరములు వ్రాసి యుంచెడు అధికారికమైన పట్టిక (~ *office*, or in mod use ~, రెజిస్టరు చేయు...). **2.** Organ వాద్యములో స్వరస్థానము; కంఠస్వరపు లేదా వాద్యపు స్థాయిసరిది, కంఠస్వర పరిధి భాగము (*head, chest, throat, upper, middle, lower, ~*). **3.** రంధ్రముఖమును చిన్నదిగాగాని పెద్దదిగాగాని సవరించుట కుప యోగపడు రేకు; వేగమును శక్తిని తెలుపు సూచీయంత్రము. **4.** (Print.) కాగితమునకు ఇరుప్రక్కల అచ్చుమీద అచ్చు సరిగా పడుట లేదా చిహ్నిక (*in ~*, అట్లు సరిపోయిన); (photog.) focus చేయు తెరకు, plate లేదా film కు సరిపడుట.

register², v.t. & i. **1.** (పేరు ఇతర వివరములు మొ. వి) నమోదుచేయు లేదా వ్రాయు, లిఖితపూర్వకముగా నమోదుచేయు; (fig.) మనస్సులో గుర్తుపెట్టుకొను. **2.** ప్రత్యేకమైన register లో ఎక్కించు లేదా ఎక్కింపజేయు (*~ letter*, తపాలా శాఖాధికారులకు భద్రముగా పంపుమని ఒప్పగించు; || *~ luggage*, రైల్వే వారికి రవాణాకొరకు ఒప్పగించు; ~*oneself* or abs., వోటర్ల పట్టికలో తన పేరు చేర్పించుకొను). **3.** (పరికరమునకు సంబంధించి) స్వయముగా నమోదుచేయు, సూచించు; (cinemat.) (భావమును) ముఖము ద్వారా లేదా అంగవిన్యాసము ద్వారా వ్యక్తపరచు. **4.** (print. etc.). సరిపడు, సరిపడునట్లుచేయు. **registrABLE** a., **registrATION** n.

registrar, n. record చేయు అధికారి, register కు జవాబుదారీగానుండు అధికారి, రిజిస్ట్రారు, అభిలేఖకుడు లేదా పంజికాధికారి. ~SHIP n.

registrary, n. Cambridge విశ్వవిద్యాలయపు registrar.

registry, n. పంజికీకరణము, ఒకవిషయమును అధికారపూర్వకముగా పుస్తకములో నమోదు చేసియుంచుట; పంజికలు భద్రపరచెడు స్థలము లేదా కార్యాలయము; *married at a ~* or *~ office* or *register office*, మతకార్యకలాపము లేకుండ జరిగెడు రెజిస్టర్ వివాహము; *servants' ~ (office)*, ఉద్యోగాన్వేషుల పట్టికలు, ఖాళీలున్న ఉద్యోగముల పట్టికలుంచుచోటు (నేటి Employment exchange కార్యాలయము); పంజిక లేదా నమోదు పుస్తకము (rare).

||**Regius**, a. ~ *professor of Greek* etc.,

Oxford లేదా Cambridge విశ్వవిద్యాలయములలో Henry VIII స్థాపించిన విద్వత్ పీఠాధిపతులకు, (Scotland లో ప్రభువుచేత స్థాపింపబడిన పీఠము) లేదా తరువాత అట్టి పదవినే అధిరోహించినవాడు.

regnal, a. రాజ్యపాలనకు సంబంధించిన (~ *year*, సింహాసనారూఢుడైనప్పటినుండి లేదా రాజపదవిని స్వీకరించిన వార్షికోత్సవము నుండి ప్రారంభమయ్యేడి; ~*day*, పట్టము కట్టుకొన్న వార్షికోత్సవదినము).

regnant, a. పరిపాలించుచున్న (*Queen R*~, రాజ్యపాలనచేయు రాణి, తనకుగల హక్కు ప్రకారము అనగా రాజభార్య ఐనందువలననే కాక రాజ్యముచేయు రాజ్ఞి); (వస్తువులు, గుణములు, అభిప్రాయములు మొ.) ప్రధానమైన, ప్రబలమైన, ప్రచలమైన.

regorge, v.t. & i. తిరిగి వెనుకకుతెచ్చు, వెళ్ళగ్రక్కు, వమనముచేయు, వాంతిచేయు, కక్కు; కాలువనుండి లేదా గుంటనుండి ఒక్కుమ్మడి వెనుకకు ప్రవహించు; మరలమ్రింగు.

regrat|e, v.t. (hist.). (సరుకులను ప్రత్యేకముగా ఆహారపదార్థములను) లాభమునకు చిల్లరగా అమ్ముటకై కొనివేయు (పూర్వము ఈ వ్యాపారపద్ధతి నిషిద్ధము). ~ER[1], ~OR, nn.

regress[1], n. తిరోగమనము; వెనుకకుపోవుట, పరావర్తనము, తిరోగమన ధోరణి.

regress[2], v.i. వెనుకకు కదలు-చలించు (chiefly astron.)

regression, n. వెనుకకు పోవుట, తిరోగమనము; పరావర్తనము; వక్రరేఖ వెనుకకు మరలుట; తిరుగబెట్టుట లేదా పునఃప్రకోపనము, పదావనతి లేదా ప్రత్యావర్తనము; (math.) సమాశ్రయణము. **regressIVE** a., **regressiveLY[2]** adv., **regressiveNESS** n.

regret, v.t., & n. **1.** విఫలమైనందుకు ఖేదపడు లేదా వ్యాకులపడు లేదా విచారించు, మరల జరిగిన బాగుండునని చింత; (ఒక సంఘటన లేదా వాస్తవమునుగూర్చి) విచారించు లేదా చింతించు, దుఃఖించు, పశ్చాత్తాపపడు లేదా నొచ్చుకొను; చెప్పుటకు లేదా అనుటకు విచారించు (ఆహ్వానములు మొ. వి నిరాకరించు నప్పుడు సభ్యతకై చెప్పు మాటలందు). ~**tABLE** a., ~**tabLY[2]** adv. **2.** n. నష్టపోయిన వ్యక్తి లేదా వస్తువునకై దుఃఖము లేదా ఖేదము; జరిగినదానికి లేదా అసంపూర్ణముగా మిగిలిపోయినదానికై పశ్చాత్తాపము, అనుతాపము (*has no* ~*s*, ఎట్టి చింతయు లేదు; *express* ~ *for*, అనుతాపము ప్రకటించు లేదా క్షమార్పణము చెప్పుకొను); జరిగిన సంఘటన లేదా పరిస్థితుల మూలముగా కలుగు విసుగుదల, వ్యాకులత లేదా ఆశాభంగము (*hear with* ~ *of* or *that*, వినుటకు చింతించు లేదా విచారించు; *refuse with much* ~ or *many* ~*s*, నిరాకరించుటకు చాల విచారించు). ~**FUL** a., ~**fulLY[2]** adv.

regroup. See RE- 8.

regulable, a. నియమనమునకు కట్టుపడెడి.

regular, a. & n. **1.** (eccl.). మతనియమబద్ధమైన, మతమునకు లేదా ధర్మమునకు సంబంధించిన (cf. SECULAR, *the* ~ *clergy*, R.-C. దేశమండలి సన్న్యాసులు). **2.**(ఆకారము, నిర్మాణము, ఏర్పాటు లేదా వీని వస్తువులకు సంబంధించి) సూత్రానుగుణమైన, సమరసమైన, సంగతమైన, క్రమబద్ధమైన, పొంకమైన, (~ *nomenclature, formation, features, curve, figure, flower*, సరియైన పేరు లేదా అభిధానము, క్రమమైన నిర్మితి, సమరసమైన కళవళికలు, అచ్చమైన వక్రరేఖ, పొంకమైన ఆకారము, క్రమమైనపుష్పములేదా సహజమైన పుష్పము; *the five* ~ *solids*, అయిదు క్రమఘనాకృతులు, tetrahedron, hexahedron, octahedron, dodecahedron, icosahedron అనునవి). **3.** కార్యకారి,చేసిన, ఆవర్తియగు, సమయమునందు లేదా పద్ధతియందు సమానత్వమును లేదా లెక్కను పాటించెడి, అలవాటైన, నిలకడగల, చలచిత్తముకాని లేదా అలవోకగాకాని, నియమబద్ధమైన, (~ *working, steps, procedure, sequence, pulse, bowels, salary, orbit, bedtime, employ*, క్రమమైన కార్యాచరణ, సరియైన సోపానములు, క్రమపద్ధతి, సరియైన అనుపూర్వి, నిలుకడగల నాడి, అలవాటు ప్రకారము మలవిసర్జనము, క్రమమైన లేదా సరియైన జీతము, క్రమపథము, నియతమైన నిద్రవేళ, క్రమబద్ధమైన ఉద్యోగి; *keep* ~ *hours*, ప్రతిదినము అదేపని అదేవేళకు చేయుము; *a* ~*life*, నియమబద్ధమైన జీవితము; ~ *people*, నియమబద్ధ జీవితము గడుపు ప్రజలు; also vulg. as adv. *comes* ~, *happens* ~). **4.** మర్యాదా ప్రమాణమున కనుకూలమైన, సంప్రదాయము అతిక్రమింపని, క్రమమైన, (*had no* ~ *introduction*, మర్యాదోచితమైన పరిచయము కలుగలేదు; *the attitude of the Foreign Office has been quite* ~, విదేశాంగ కార్యాలయపు వైఖరి సక్రమముగానే యుండినది). **5.** (gram.). సర్వసాధారణ రూపముగల (క్రియలు, నామవాచకములు మొ.). **6.** ఉచిత సంవిధానముగల లేదా యోగ్యతగల, లోపరహితమైన అవిదగ్ధము కాని, సాధారణ కార్యమున తదేకముగున్నదైన, (*cooks as well as a* ~ *cook*, వంటల వృత్తివానివలెనే బాగావండును; *has no* ~ *profession*, స్థిరమైన వృత్తిలేదు; ~ *soldiers*, నియత సైనికులు; ~ *army*, స్థిరసైన్యము); (colloq.) సంపూర్ణమైన, సమగ్రమైన, నిస్సంశయమైన, (*is a* ~ *rascal*, పూర్తిగా దుర్మార్గుడు; *is a* ~ *brick*, పరిపూర్ణోదారుడు; *is a* ~ *hero*, సిసలైన లేదా నిస్సంశయమైన వీరుడు; *a* ~ *royal queen*, నిస్సంశయమైన రాజ్ఞి; *had a* ~ *smash*, సంపూర్ణముగా ఛిన్నభిన్నమైపోయినది; *had a* ~ *overhauling*, సమగ్రమైన శోధనము లేదా మరమ్మతు జరిగినది; also vulg. adv. *is* ~ *angry*, ఎల్లప్పుడు కోపముతోఉండును). **regularITY** n., ~**IZE**(3) v.t., ~**izATION** n., ~**LY[2]** adv. **7.** పాదిరీ వర్గమునకు చెందినవాడు; శాశ్వతసైనికుడు లేదా నియతసైనికుడు; (colloq.) పరిపాటియైన వాడుకవాడు లేదా గ్రాహకుడు, పరిపాటిగా వచ్చువాడు లేదా గ్రాహకుడు, పరిపాటిగా వచ్చువాడు లేదా అపరిపాటిగావచ్చు అతిథి; (colloq.) ఉద్యోగమున స్థిరముగా నియమింపబడిన వ్యక్తి.

regul|ate, v.t. నియమాధీనమొనర్చు, నిర్బంధములకు లోనుచేయు, న్యాయాతిక్రమములు లేకుండచేయు, ఆవశ్యకతలకు సరిపోవునట్లు చేయు; (యంత్రము, గడియారము మొ. వానిని) కచ్చితముగా లేదా సరిగా పనిచేయునట్లు క్రమపరచు లేదా సరిదిద్దు. ~**atOR** n., ~**ATIVE** a.

regulation, n. క్రమపరచుట; నిర్ణయించిన విధి లేదా నియమము, అధికారపూర్వకమైన ఆదేశము; (attrib.) విధింపబడిన నియమముల ననుసరించి పరిపూర్తిచేయుట; సాధారణమైనది, వాడుకైనది, లౌపచారికమైనది, (*of the* ~ *size*, నిర్ణీత పరిమాణము ప్రకారముగా; *exceed the* ~ *speed*, విధించిన వేగ

మును అతిక్రమించు; *a ~ sword, cap; the ~ mourning.*

regul|us, n. (pl. ~*i*). **1.** (*R~us*) సింహ రాశిలోని ఉజ్జ్వల నక్షత్రము - మఘా నక్షత్రము. **2.** (chem.). ఖనిజమునుండి వేరు చేయుటకు కరగించినప్పుడు మూస అడుగునకు దిగు స్వచ్ఛమైన లోహభాగము, వివిధము లైన ముడిఖనిజములను కరుగగా ఏర్పడు మలినలోహము. ~INE¹ a. **3.** స్వర్ణ చూడముగల ఒక పక్షి.

regurgit|ate, v.i. & t. ఉరవడిగా వెనుకకు ప్రవహించు లేదా మళ్ళు; వెళ్ళగ్రక్కు, పొర్లి పోవు, మరల బయటికివచ్చు. ~ATION n.

rehabilitate. (RE- 9, HABILITATE); **rehandle, rehang, rehash, rehear,** etc., RE- 8.

rehearsal, n. ఒద్దికలు దిద్దుట, పూర్వాభ్యాసము చేయుట; నాట్యము లేదా వినోద కార్యక్రమమున ప్రయోగించుటకు ముందు చేయు పూర్వాభినయము (*dress ~,* ఆహార్యాదికములతోడి పూర్వాభినయము).

rehearse, v.t. పఠించు, వల్లెవేయు, ఏకరువు పెట్టు, ఆద్యంతముగా ఒప్పజెప్పు, ఒకటి తరువాత మరొకటి వరుసగా చెప్పు, వివరించు, తిరిగిచెప్పు; (నాటకము మొ.) ప్రదర్శనకు ముందు అభ్యాసముచేయు.

rehouse, see RE- 8; **rehumanize,** RE- 8.

Reich, n. German సామ్రాజ్యము, (*First ~,* పవిత్ర రోమన్ సామ్రాజ్యము, 962-1806; *Second ~,* 1871-1918; *Third ~,* నాజీ పరిపాలనము, 1933-45); ~*s-wehr,* (formerly) German సాయుధ సైనిక దళములు. [G]

Reichstag, n. (hist.). The German విధాన సభ; గతించిన Transleithan Austria-Hungary విధానసభ. [G]

reify, v.t. (వ్యక్తి అమూర్తభావన)వస్తువుగా మార్చు, పదార్థీకరణముచేయు, మూర్తీకరించు. reiFICATION n.

reign¹, n. సార్వభౌమత్వము, ప్రభుత్వము, ఏలుబడి, ఆధిపత్యము, (*under the ~ of Queen Victoria,* విక్టోరియా రాజ్ఞి ఏలుబడిలో; *his ~ was a gentle one,* అతనిది సౌమ్య ప్రభుత్వము; *the ~ of law in nature,* ప్రకృతి యందలి న్యాయప్రభుత్వము; *night resumes her ~,* రాత్రి తన యేలుబడిని సాగించును; *R~ of* TERROR, ఫ్రెంచి విప్లవ (1793-4)కాలమందలి సంత్రాసక ప్రభుత్వము); రాజ్యము, క్షేత్రము, (rare); ఒక రాజు పరిపాలనాకాలము,(*in the ~ of John,* John పరిపాలనాకాలములో; *during five successive ~s,* వరుసగా ఐదు పరిపాలనాకాలములందు).

reign², v.i. రాజుపదవ మధిష్ఠించు లేదా పరిపాలించు, రాజుగా లేదా రాణిగానుండు, lit. or fig., (*~ed over Great Britain for 60 years,* 60 సంవత్సరములు Great Britainను పరిపాలించెను; *a king who desired to rule as well as ~,* శాసించుటతోపాటు ఏలగోరిన రాజు; *better to ~ in hell than serve in heaven,* స్వర్గమున సేవచేయుట కన్న నరకమున ఆధిపత్యము వహించుట మేలు; *~ing beauty,* తత్కాలమున అధికసౌందర్యవతిగా అంగీకరింపబడిన స్త్రీ); ఆధిపత్యము వహించు, ప్రబలమైయుండు, (*dissention & improvidence ~ed,* వైమత్యము మరియు హ్రస్వదృష్టి ప్రబలెను; *silence ~s,* అంతయు నిశ్శబ్దముగా నున్నది).

reignite. See Re- 9.

reimburse, v.t. (ఒకవ్యక్తి వ్యయముచేసిన డబ్బును) తిరిగి చెల్లించు, ప్రతిపూర్తిచేయు. ~MENT n.

reimport, reimpose etc. See RE- 9.

rein, n., & v.t. **1.** కళ్ళెపువగ్గము, వాగె; (fig.) నియంత్రణ సాధనము, (often pl. in same senses; *draw ~,* గుర్రమును ఆపు, బిగబట్టు, ప్రయత్నమును విరమించు, వ్యయమును తగ్గించు మొ. వి; *give horse the ~s* or *~,* గుర్రము యథేచ్ఛగా పోవుటకు కళ్ళెమును సడలించు; *throw the ~s,* కళ్ళెమును విడచు; *give ~* or *the ~s to one's imagination,* ఆలోచనలను విశృంఖల విహారము చేయనిచ్చు; *assume, drop, the ~s of government,* ప్రభుత్వ సారథ్యము స్వీకరించు, వదలుకొను). ~LESS a. **2.** v.t. కళ్ళెము బిగబట్టి ఆపు లేదా నిర్వహించు; (fig.) శాసించు, సంయమించు లేదా అదుపులో నుంచు, నియంత్రించు; కళ్ళెము బిగించినిలుపు, వశమందుంచుకొను, fig.

reincarnate etc., see RE- 8; **reincorporate,** RE- 9.

reindeer, n. (collect. sing. usu. for pl.). ఆర్కిటిక్ ప్రాంతములందు sledge బండ్లు లాగుట కుపయోగపడు దుప్పి, హిమసారంగము (పాలు, మాంసము, చర్మముకొరకు వినిని మందలుగా పెంచెదరు).

reinforce, v.t., & n. **1.** అదనపు బలగము (మంది) లేదా వస్తుసామగ్రి లేదా సంఖ్య, పరిమాణము, ఉరవు, మందము మొ. వాని పెంచి బలపరచు లేదా ఊతనిచ్చు, (*~ fortress, army, provisions, party,* కోటను బలపరచు, సైన్యమునకు అదనముగా బలములుకూర్చు, ఆహారసామగ్రిని పెంచు, పక్షమును బలపరచు లేదా పెంచు, ఆహారముతో ఆరోగ్యమునకు పుష్టికూర్చు, సరిక్రొత్త అంశములతో వాదమునకు బలముచేకూర్చు); *~d concrete,* ఇనుప ఊచలు, తంత్రులు మొ. వి పెట్టి పోతపోసిన కాంక్రీటు; (rare) తిరిగి అములుజరుపు. **2.** తుపాకికుంద ప్రక్కనుండు లావుపాటి భాగము, వస్తువు దృఢముగానుండుటకు చేర్పు, కట్టు లేదా పట్టి మొ. వి.

reinforcement, n. బలపరచుట లేదా బలపడుట; (often pl.) మార్బలము, సైన్యములో లేదా నౌకాదళములో అధికతర సైనికులను లేదా నౌకలను చేర్చుకొని బలపడుట లేదా బలపరచుట; ఉపబలకము.

reingratiate, see RE- 9; **reink,** RE- 8.

‖ **reins,** n. pl. (arch.). మూత్రపిండములు.

reinsert etc. See RE- 9.

reinstate, v.t. తిరిగి యథాస్థితి కలిగించు, పోయిన పదవిని హక్కులను తిరిగియిచ్చు, పునర్నియోగించు, పునఃస్థాపితముచేయు; పునఃస్వాస్థ్యము కలిగించు. ~MENT n.

reinsure etc., **reinter,** see RE- 8; **reinvest** etc, RE- 8, 9; **reinvigorate** etc., RE- 9.

reis, n. pl. Portugal, Brazil దేశములలో పూర్వము వాడుకలోనుండిన కొద్దిపాటి విలువ గల నాణెము.

reissue etc., **reiterate** etc. See RE- 8.

reiver. See REAVE.

reject, v.t., & n. **1.** త్రోసివేయు, నిరాకరించు, తిరస్కరించు, (*~ doctrine, custom, evidence, candidate, literary contribution, food, request, suitor, vote,* సిద్ధాంతమును, ఆచారమును, సాక్ష్యమును, అభ్యర్థిని, సాహిత్యయోగదానమును, భోజనమును, అభ్యర్థనమును, వ్యాజ్యగానిని, వోటును, తిరస్కరించు; *sorting-machine ~s all defective specimens,* ఏరివేయు యంత్రము లోపభూయిష్ఠమైన మచ్చు అన్నింటిని త్రోసి

వేయుము), మరల పారవేయు, లేదా విసరి వేయు, కక్కు, విసర్జించు. 2. n. తిరస్కృతము (ఉదా. సైనికవృత్తికి అనర్హుడు, నాసిరకమైన చౌకబారు వస్తువు). rejectABLE a., rejectER¹, rejectION, rejectOR, nn.

rejectamenta, n. pl. విసర్జింపబడిన, పనికిరాని వస్తువులు, చెత్త; సముద్రపుటలలు బయటికి త్రోసివేసెడు వస్తువులు; విసర్జితమలము మొ. వి. [mod. L]

rejoice, v.t. & i. సంతోషపెట్టు, సంతోషము కలిగించు, సంతోషపడు, (*the news ~d him,* ఆ వార్త లాతనికి సంతోషము కలిగించెను; *I am ~d to hear it,* అది వినుటకు సంతోషించుచున్నాను); పరమానందము పొందు; rejoicingLY² adv.; అట్లగుటకుగాని చేయుటకుగాని హర్షించు, ఉల్లాసముపొందు, (~ *in,* ఆనందించు); సంబరపడు, వేడుకజరుపు, rejoicings n. pl.

rejoin¹, v.i. & t. (Law) వాదియొక్క ఫిర్యాదుకు ప్రత్యుత్తరమిచ్చు; ప్రత్యుత్తరముచెప్పు, ప్రత్యాక్షేపము చేయు; (తన మిత్రుని, లేదా దళము మొ. వానిలో) తిరిగి చేరు.

rejoin², v.t. & i. తిరిగి ఒకటిగా చేర్చు, లేదా చేరు, తిరిగి కలుపు, లేదా కలియు, తిరిగి ఐక్యమగు, లేదా ఐక్యముచేయు.

rejoinder, n. వాదమునకు ప్రతివచనము, ప్రత్యుత్తరము, ప్రత్యాక్షేపము.

rejuven|ate, rejuven|ize, -|ise, vv.t. & i. తిరిగి యౌవనము ప్రాప్తించునట్లుచేయు, పునర్యౌవనము పొందు. ~ATION, ~atOR, nn.

rejuven|esce, v.i. & t. తిరిగి యౌవనుడగు, లేదా యువకుడగు; (biol., i. & t. of cells) సరిక్రొత్త జీవనము నింపుకొను. ~escENT a., ~escENCE n.

rekindle. See RE- 9.

-rel, also *-erel,* suf. of dim. & depreciating tendency, occas. repr. OF *-erel,* mod. F *-ereau,* but usu. in native wds of obscure origin.

relabel. See RE- 8.

relaps|e, v.i., & n. 1. పూర్వపుస్థితిలోపడు, పునరావర్తనముచెందు; తప్పుదారి, దోషము, పాపకార్యము, బలహీనత, అనారోగ్యస్థితి, సోమరితనము మొ. వానికి తిరిగి దిగజారు. 2. n. పునరావర్తనము, రోగము తిరుగబెట్టుట.

relat|e, v.t. & i. 1. కథనముచేయు, చెప్పు, వివరించు. ~ER¹ n. 2. సంబంధము కలిగించు, సంబంధము స్థాపించు, రూఢిచేయు, (*can not ~e the phenomena with* or *to anything we know* or *to each other,* మనకు తెలిసిన ఎద్దానితోడను ఈ దృగ్గోచర విషయమునకు, లేదా ఈ యద్భుతమునకు సంబంధము స్థాపించలేము లేదా ముడిపెట్టలేము); (p.p.) సంబంధించియున్న; తోడి, రక్త లేదా వైవాహిక సంబంధముగలిగిన, (*the law extends to several ~ed groups,* ఈ చట్టము పరస్పర సంబంధముగల అనేక సమూహములకు లేదా వర్గములకు వర్తించును; *is ~ed to the royal family,* రాజకుటుంబమునకు సంబంధించినవాడు). ~edNESS n. 3. సంబంధించు, సంబంధము కలిగియుండు, (*notices nothing but what ~es to himself,* తనకు సంబంధించినది తక్క ఇతరమెద్దియు గమనించడు; *how parts ~e to parts,* భాగభాగములకు భాగములతోడి సంబంధమెట్లో).

relation, n. 1. కథనము, కథ; (law) చర్య తీసికొనుటకై Attorney-General ముందు సమాచారముంచుట (*proceeding at the ~ of the Board of Trade*). 2. సంబంధము, (వ్యక్తికి లేదా వస్తువునకు మరొకవ్యక్తి లేదా వస్తువుతోడి సంబంధము), అనుబంధము, వస్తువులు లేదా వ్యక్తులమధ్య సాపేక్షముగానుండు సంబంధము లేదా సంవాదిత్వము (సామ్యము), లేదా వైషమ్యము, లేదా భావము, (*the ~s primarily expressed by prepositions are those of place & time,* ఉపసర్గలు ప్రధానముగా తెలుపు సంబంధములు దేశకాలములకు చెందినవి; *the outlay seems to bear no ~,* వ్యయమునకు సంబంధము పొందికైనట్లులేదు; *is out of all ~, to the object aimed at,* పెట్టుకొన్న లక్ష్యమునకెట్టి సంబంధమునులేదు; *the ~ between them is that of guardian & ward,* సంరక్షకునికి, సంరక్షితునికి మధ్యనుండునట్టిదే వారి సంబంధము; *~s are rather strained,* సంబంధములు చెడిపోయినవి, లేదా, అనుకూల్యము చెడిపోయినది; *the report has ~ to a state of things now past,* జరిగిపోయిన సంగతులకు సంబంధించినది వార్త; *in* or rarely *with ~ to,* -కి సంబంధించి, -విషయమై). AL a., ~allY² adv. 3. బాంధవ్యము, చుట్టరికము; lit. or fig. (rare, now usu. ~SHIP n.). 4. బంధువు, చుట్టము, (*is he any ~, what ~ is he, to you?,* అతడు మీకు చుట్టమా? అతడు మీకెట్లు చుట్టము?; *he is no ~,* అతడు చుట్టముకాడు). ~LESS a.

relative, a. & n. 1. (gram.). సంబంధవాచక, (~ *pronoun,* సంబంధవాచక సర్వనామము; ~ *adjective,* సంబంధవాచక విశేషణము; ~ *adverb,* సంబంధవాచక క్రియావిశేషణము); (of clause) సంబంధపదముద్వారా పూర్వాంగముతో నిబద్ధింపబడిన. 2. పరస్పర సంబంధముగల, ఏదో ఒక తీరుగా సామ్యముగల, ఒకదానికి మరొకటి సంబంధించియున్న, (*different yet ~ designs,* వేరువేరైనను సంబంధముకల అభికల్పనలు). 3. ప్రస్తుతమైన, ప్రసక్తమైన, విషయముతో సంబంధముగల, (*without some more ~ proof,* మరొక సంబంధాధారము లేకుండ). 4. తులనాత్మకమైన, (*what are the ~ merits of the two?,* రెండింటి తులనాత్మక గుణములు, లేదా యోగ్యతలు ఏమి?; *made the next attempt with ~ coolness,* తరువాతి ప్రయత్నము తులనాత్మకముగా (పూర్వముకంటె) ప్రశాంతముగా, లేదా నెమ్మదిగా చేసెను); వేరొకదానితో సంబంధముగల, అన్యోన్య సంబంధముగల (*their ~ positions are the same though they are miles apart,* వారి మధ్య మైళ్ళ ఎడమున్నను వారి అన్యోన్య స్థానములు సమానమే); అనుపాతికమైన, నైష్పత్తికమైన (*supply is ~ to demand,* సంభృతి లేదా సరఫరా అర్థనకు నైష్పత్తికము); సాదృశ్య ద్యోతకమైన, (heat, speed, strength, *are ~ words,* ఉష్ణము, వేగము, బలము అనునవి సాదృశ్యద్యోతక శబ్దములు); సత్త్వము వేరైనను భావనాత్మకమైన పోలికలుగల, (*the conceptions of husband & wife are ~ to each other,* భార్యభర్త అను భావనలు పరస్పరము పోలికలు గలవి); పరిమితమైన, లేదా ఆధారపడియున్న, (*she is beautiful to me, but beauty is ~ to the beholder's eye,* ఆమె నాకు అందముగా(నే)ఉన్నది, కాని అందమునది చూచువాని కంటిపై ఆధారపడునట్టిది). 5. విషయమున, సంబంధమున, (*detailed the facts ~ to the matter,* ఆ విషయమునకు సంబంధించిన వాస్తవములు విపులీకరించనైనవి; also loosely as adv., as *I wrote to him ~ to renewal of the lease,* కౌలు

తిరుగ వ్రాయించు విషయమై ఆతనికి వ్రాసినాను). ~LY² adv. 6. n. (Gram.) సంబంధ వాచకము, (*the principal ~s are* who, which, that, what, ఎవరు, ఏది, ఆ, ఏ అనునవి ప్రధానమైన సంబంధ వాచకములు); relativAL a.; (philos.) సంబంధ వస్తువు, లేదా పదము. 7. దాయాది, బంధువు, రక్తబంధువు, వైవాహిక సంబంధముద్వారా చుట్టము.

relativ|ism, n. జ్ఞాన సాపేక్షవాదము, జ్ఞానమనునది కేవలము పరస్పర సంబంధమును తెలుపునది మాత్రమే అనెడి వాదము. ~IST (2) n.

relativity, n. పరస్పర సంబంధత్వము, అన్యోన్యాశ్రయత్వము; (philos.) Einstein యొక్క సాపేక్ష సిద్ధాంతము.

relator, n. కథకుడు (now rare); (law) ముందు జరుగవలసిన కార్యక్రమ సంబంధ విషయములను వార్తలను న్యాయాధికారికి ఎప్పటికప్పుడు తెలియజేయువాడు.

relax, v.t. & i. సడలించు, సడలు; మందగిలజేయు, మందగించు; కుంటువడజేయు, కుంటు; బలహీనపరచు, దుర్బలమగు; తగ్గించు, తగ్గు; ఉపశమింపజేయు, ఉపశమించు, (~ *the bowels, the muscles,* one's *grasp, discipline, a rule,* one's *attention,* one's *efforts,* మలకోశము సడలించు, లేదా మలవిసర్జనముచేయు, కండరములు సడలించు, పట్టును సడలించు, క్రమశిక్షను సడలించు, ఒక నిబంధనము సడలించు, శ్రద్ధను మందగిలజేయు, ప్రయత్నము తగ్గించు; *~ed throat,* ఒకవిధమైన గొంతునస; *place has a ~ing climate,* ఆ ప్రదేశమున విశ్రాంతి వాతావరణమున్నది లేదా అలసటతీర్పు వాతావరణమున్నది, opp.bracing); బిగువు లేదా కర్కశత్వము లేదా కాఠిన్యము లేదా అత్యాదరము లేదా ఉత్సాహము లేదా పట్టుదల తగ్గించు (*his hold, hands, severity, features, manner, endeavours, ~ed,* ఆతని పట్టు, చేతులు, తీక్ష్ణత, కళవళికలు, తీరు, ప్రయత్నములు తగ్గెను, లేదా మందగించెను; *must not ~ in* one's *efforts,* తానుచేయు యత్నములను తగ్గించరాదు).

relaxation, n. శిక్ష, పన్ను మొ. వానిలో కొంత తగ్గింపు లేదా మినహాయింపు; పని నుండి విరామము, క్రీడా వినోద కాలక్షేపములు; బిగువు, కాఠిన్యము, కచ్చితముగా నుండుట మొ. వాని సడలింపు.

relay¹. n., & v.t. & i. 1. అంచెగుర్రముల మార్పిడి లేదా అలసిన గుర్రములకు బదులుగా వాడెడి క్రొత్తగుర్రములు; ఇట్లే ఒక గుంపు (కూలీలు మొ.) వస్తువుల సరఫరా స్థానే నియోగింపబడు మరియొకగుంపు లేదా వస్తువులు (~ *race,* అంచెల పందెము); (teleg.) దూరప్రాంతములకు పోవు current ను స్థానికమైన battery తో బలపరచు పరికరము. 2. vb. అంచెలు ఏర్పాటుచేయు, అంచెలమీద పంపు; (radio) మరొక కేంద్రమునుండి వచ్చు వార్త లేదా కార్యక్రమమును గ్రహించి తిరిగి ప్రసారముచేయు.

relay², v.t. తిరిగి ఉంచు లేదా పెట్టు లేదా వేయు.

releas|e¹, v.t. 1. (law). (అప్పు, హక్కు, ఆస్తి) విడిచిపెట్టు, వదలివేయు. ~EE, ~OR, nn. 2. స్వేచ్ఛగా వదలు, విమోచనము కలిగించు, అప్పగించు, కట్టువిప్పు లేదా విడిచిపెట్టు; (cinemat.) (చలనచిత్రమును ప్రదర్శనకై) విడుదలచేయు. ~ABLE a.

release², n. 1. విడుదల, కష్టము, దుఃఖము, జీవితము, బాధ్యత, చెర లేదా నియతస్థానము నుండి విముక్తి. 2. విడుదలపత్రము, రసీదు; హక్కును లేదా స్థిరాస్తిని ఇతరులకు చట్టము ప్రకారము వ్రాసియిచ్చుట, అట్లు వ్రాసెడి హక్కుపత్రము. 3. యంత్రములో ఒక భాగమును కదలించెడి లేదా పనిచేయించెడి పిడి మొ. వి.

releg|ate, v.t. దేశబహిష్కారముచేయు; హీనపదవికి లేదా స్థితికి త్రోసివేయు; (విషయమును) తీర్మానమునకు లేదా ఆచరణమునకు బదలాయించు లేదా మార్చు, సమాచారము తెలిసికొనుటకై (ఒక వ్యక్తిని) సంప్రదించు. ~ABLE a., ~ATION n.

relent, v.i. కాఠిన్యమునదలు, పారుష్యము తగ్గు, కఠినభావమును వదలు, దయతలచు లేదా కనికరించు. ~ingLY² adv , ~LESS a., ~lessLY² adv., ~lessNESS n.

relev|ant, a. సంబంధించిన, సంగతమైన, ప్రస్తుత విషయమునకు సంబంధించిన. ~ANCE, ~ANCY, nn., ~antLY² adv.

reli|able, a. నమ్మదగిన, విశ్వసనీయమైన, నమ్మదగిన గుణశీలములుగల; ~aBILITY n. (~ *ability trials,* వేగముకంటె విశ్వసనీయతను, మన్నిక మొ. వానిని తెలిసికొనుటకై మోటారుబండ్లు మొ. వానిపై దూరప్రయాణముచేసి తెలిసికొనుట). ~able-NESS n., ~abLY² adv.

reliance, n. నమ్మకము, విశ్వాసము (usu. *upon, on, in; have, place, feel, ~ upon* etc.; *my ~ is upon God,* నేను భగవంతునే విశ్వసించుచున్నాను); ఆధారము (*the well is our chief ~,* బావియే మాకు ముఖ్యాధారము). reliANT a.

relic, n. 1. మహాత్ములైన వ్యక్తుల మరణానంతరము మిగిలెడి అస్థికలు లేదా వారికి సంబంధించిన వస్తువులు పవిత్రముగాయెంచి స్మృతిచిహ్నములుగా భద్రపరచబడినవి; స్మారకచిహ్నము, జ్ఞాపకచిహ్నము. 2. pl. కళేబరము, వ్యక్తి అవశేషములు; నాశము కాకుండ మిగిలినవి; అవశేషములు, ఖండములు. 3. ప్రాచీనమైన సంప్రదాయము, నమ్మకము, కాలము, ప్రజలు మొ. వాని అవశేషభాగము లేదా స్మృతిచిహ్నము; కుతూహలకర జ్ఞాపకార్థావశేషము.

relict, n. విధవ (usu. *his* etc. ~, or ~ *of*); ప్రాచీనరూపములో మిగిలిన భూగర్భ సంబంధి లేదా ఇతర వస్తువు; జంతు లేదా వృక్షసంబంధి ప్రాచీనావశేషము; (rare) = prec.

relief¹, n. 1. నొప్పి, దుఃఖము, ఆందోళన మొ. వానినుండి విముక్తి లేదా తేరుకొనుట (*the medicine brought ~,* ఔషధము ఉపశమనము కలిగించినది; *it is a ~ to come across an optimist,* ఒక ఆశావాదిని కలిసికొన్నందుకు ఊరటకలిగినది). 2. ఏకరూపతను లేదా నరముల బిగువును తొలగించుటకు మార్పుద్వారా చేయు రూపకల్పనము (*a blank wall without ~,* మార్పులేని బోడగోడ లేదా సాదాగోడ; *a comic scene follows by way of ~,* మార్పుకోసమై వెంటనే హాస్యదృశ్యము వచ్చును); పేదలకిచ్చెడు సహాయము, ముఖ్యముగా || పూర్వము Poor Law క్రింద ఇచ్చెడి విరాళము (*recipients of public ~ shall not be eligible,* ప్రజాసహాయ గ్రహీతలు అర్హులు కాజాలరు), ప్రత్యేకమైన విపత్తులో, కష్టములోనున్నవారికిచ్చెడు సహాయము (*a ~ fund for the earthquake victims,* భూకంపబాధితుల సహాయనిధి; *~-works,* నిరుద్యోగులకు పని కల్పించుటకై ఆరంభించు కట్టడములు మొ. సహాయ కార్య(క్రమ)ములు). 4. ముట్టడింప

బడిన పట్టణమునకు తన్నివారణకై పంపబడు సహాయకార్థమైన అదనపు బలగములు, వస్తు సామగ్రి మొ. వి. 5. విధినిర్వహణమున వ్యక్తులవంతు మార్పిడి, అట్లు వంతుమారిన వ్యక్తి. 6. కష్టనివారణము లేదా దుఃఖోపశమనము.

relief², n. ఉబ్బెత్తు శిల్పవిధానము, అర్ధశిల్పము, ఉద్భూతిశిల్పము (*high, low,* ~; *the profile of Julius in* ~, జూలియస్ యొక్క ఉబ్బెత్తు పార్శ్వశిల్పము, అట్టి విధానములో సిద్ధమైన శిల్పఖండము); రేఖలతో, వర్ణముతో లేదా వెలుగునీడలతో రచించిన ఉబ్బెత్తుచిత్రము, ఆకార రేఖావైశిష్ట్యము, lit. or fig., స్ఫుటత్వము (*stands out in* ~, చిత్రమునందు ఆకారరేఖా విశిష్టముగా నున్నది: *bring out the facts in full* ~, వాస్తవములను సంపూర్ణ ఆకారరేఖలతో వెలార్చు); ~ *map*, నిమ్నోన్నతములను ప్రదర్శించు పటము, (also) కేవలము సమోచ్చ రేఖలతోనేగాక పర్వతములను, లోయలను వెలుగునీడలతోను, వర్ణములతోను, వాలురేఖలతోను సూచించు సామాన్య పటము.

reliev|e, v.t. 1. విముక్తికలిగించు (*town was* ~*ed*, పట్టణమునకు విముక్తి కలిగెను; *am much* ~*ed to hear it*, అది విని నా మనసు కుదుటపడినది; *devotes himself to* ~*ing distress* or *the distressed*, దుఃఖోపశమనమునకు లేదా దుఃఖితోపశాంతికి తనను తాను అంకితము చేసికొన్నాడు; ‖ ~*ing officer*, పేదసాదల సంక్షేమమునకై నియుక్తుడైన ఉద్యోగి; ~*ing arch*, గోడ క్రింది భాగమున భారము తగ్గించుటకు అందులో కట్టెడు ధనురాకార నిర్మాణము; ~*e one's feelings*, కఠినముగా మాట్లాడిగాని, ఇతర విధములుగా వెళ్ళగ్రక్కికొనిగాని ఉద్రేకోపశమనము చేసికొను; ~*e nature*, మలమూత్ర విసర్జనముచేయు; *a black bodice* ~*ed with lace*, వైవిధ్యము కూర్చుటకై తెల్లని లేసువేసిన నల్లని రవిక; ~*e guard*, వంతుపహారావాడు; *you shall be* ~*ed at 10.30*, పదిన్నర గంటలకు మీ వంతు ముగియును; ~*e one of load*, ఒకని బరువు దించుట, also joc., *a tramp* ~*ed him of his purse*, ఒక తిరుగుబోతు అతని పర్సు కాజేసెను). 2. ఉబ్బెత్తుగాచేయు, సంపూర్ణముగా లేదా విడిగానున్నట్లు ప్రదర్శించు (esp. in p.p., often *against* background). ~ABLE a.

relievo, n. (pl. ~*s*). = RELIEF² esp. in lit. sense (ALTO, BASSO, MEZZO, -~). [It.]

religion, n. 1. (క్రైస్తవాచారపు) సన్న్యాసము, దీక్ష, (*enter into, be in,* ~, దీక్ష పుచ్చుకొను, దీక్షలోనుండు); (rare) సన్న్యాసిమతసంప్రదాయము. 2. (rare) పవిత్ర కర్మాచరణము. 3. మతము (*the Christian, Mohammedan,* ~, క్రైస్తవమతము, మహమ్మదీయమతము; *established* ~, ప్రభుత్వ మంగీకరించిన క్రైస్తవమత వ్యవస్థ; NATURAL, REVEAL¹*ed*, ~, వేదాంత మతము, ప్రవక్త చెప్పిన మతము; *all* ~*s are the same to him*, అతనికి మతములన్నియు సమానమే). 4. దేవునిపై నమ్మకము, ఆస్తికత (*get* ~, vulg. or joc., ఆస్తికుడగు). 5. విధి, కర్తవ్యము (*make a* ~ *of doing*, కర్మాచరణమే మతము). ~LESS n.

religioner, n. క్రైస్తవ మతస్థుడు; మతావేశపరుడు.

religion|ism, n. మితిమీరిన మతావేశము. ~IST(2) n.

religionize, -ise, v t. & i. మతస్వీకారము చేయించు, చేయు, మతాభిమానము కలిగించు, మతాభిమానియగు మతావేశము ప్రదర్శించు.

religiose, a. మత దురహంకారముగల.

religiosity, n. ప్రగాఢ మతవిశ్వాసము కలిగియుండుట, మత దురహంకారత్వము.

religious, a. & n. 1. మతాభిమానపూరితుడైన, పవిత్రమైన, దైవభీతిగల, దైవభక్తిగల, మతమునకు సంబంధించిన; మతసంబంధమైన; న్యాయబుద్ధిగల, అంతఃకరణ శుద్ధిగల, (*with* ~ *care, exactitude*, మతధర్మ శ్రద్ధతో, మతనిష్ఠతో). ~LY² adv., ~NESS n. 2. n. (As sing. with *a* etc., & as pl. in same form with *the, some, several,* etc.) సన్న్యాస దీక్షితుడు.

reline. See RE- 9.

relinquish, v.t. త్యజించు, విడిచిపెట్టు, వదలివేయు, (అలవాటు, పథకము, ఆశ, నమ్మకము, హక్కు, స్వామ్యము వదలిపెట్టు; పట్టు వదలు, పట్టు సడలించు. ~MENT n.

reliquary, n. ప్రాచీనావశేషములు, లేదా వస్తువులు ఉంచు పేటిక.

relique, n. (arch.). ప్రాచీనావశేషము, లేదా వస్తుసముదాయము. [F]

reliquiae, n. pl. అవశేషములు; (geol.) శిలారూపమును చెందిన జంతువులు లేదా మొక్కలు, జీవాశ్మములు; (bot.) జీర్ణపర్ణావశేషములు. [L]

relish¹, n. 1. ఆస్వాదము, విశిష్టమైన రుచి; గుణలేశము. 2. ఆకలి రేకెత్తించు రుచి, నోరూరించు గుణము (*meat has no* ~ *when one is ill*, రోగికి అన్నము రుచించదు; *horseplay loses its* ~ *after childhood*, శైశవానంతరము రచ్చాటలు రక్తికట్టవు); వ్యంజనము. 3. భోజన కుతూహలము, ఉత్సాహము, ఇష్టము, లేదా అభిరుచి, (*eat, read, appreciate, jest, with great* ~, చాల ఇష్టముగా తిను, చదువు, శ్లాఘించు, వినోదించు; *has no* ~ *for poetry*, కవిత్వమందభిరుచిలేదు.

relish², v.t. & i. రుచికి దోహదముచేయు, సారస్యము కలిగించు; ఆనందముపొందు, ఇష్టపడు, సంతోషించు, (*thought he could* ~ *a lobster*, ఎండ్రచేప ఇష్టపడు తానను కొన్నాను; *does not* ~ *the prospect*, భవితవ్య మిష్టపడడు); ~ABLE a.; రుచించు, సాతాళించు, స్థితిని సూచించు, lit. or fig. రుచిని ప్రభావితముచేయు.

relive, reload. See RE- 8.

relucent, a. (rare). తళతళలాడెడి, మెరసెడి, దేదీప్యమైన.

reluct, v.i. (now rare) విముఖత్వముచూపు లేదా భావించు, ఎదిరించు, విరోధించు. ~-ATE² (in same sense) v.i., reluct-ATION n.

reluctant, a. పెనగులాడెడు, నిరోధించెడు, అసాధ్యమైన, కష్ట సాధ్యమైన (esp. poet.); అనిష్టమైన, అనమ్మకమైన; (*am very* ~ *to admit*, అంగీకరించుటకు నేను బొత్తిగా ఇష్టపడను; *gave me* ~ *assistance*, అసమ్మతితో నాకు సహాయముచేసెను). reluctANCE n., ~LY² adv.

relume, v.t. (poet.) (lit. or fig. దీపము, మంట) తిరిగి వెలిగించు లేదా జ్వలింపజేయు; (కనులు మొ. వి) మరల కాంతిగలవిగాచేయు; (ఆకాశము మొ. వి) మరల కాంతిమంతము చేయు.

rely, v.i. నమ్ముకొనియుండు, వ్యక్తిని లేదా వస్తువును విశ్వసించియుండు, (*is* ~*ing*

upon a broken reed, నమ్మతగనివాని నమ్ముకొనియుండు; *I ~ upon you to do it, its being done, today,* నీవది ఈనాడు చేసెదవని నమ్ముకొనియుండును;*you may ~ upon it that he will be here,* ఆతడిక్కడ ఉండునని నీవు నమ్మవచ్చును).

remain[1], v.i. **1.** మిగిలియుండు, శేషించు, (*the few pleasures that ~ to an old man,* వృద్ధునికి శేషించిన కొద్దిపాటి సుఖములు; *worse things ~ to be told,* ఇంకను చెడ్డవిషయములు చెప్పుటకు మిగిలియున్నవి; *nothing ~s but to draw the moral,* నీతిని గ్రహించుటతప్ప మరేమియు మిగులలేదు). **2.** అగు, అదే ప్రదేశమునకాని తీరునకాని నిలుచు, ఉండు, దక్కు, పడియుండు, (*~ three weeks in Paris,* పారిస్‌లో మూడువారములు అగుము; *let it ~ as it is,* ఉన్నదున్నట్లుగా ఉండనిమ్ము; *as things have been they ~,* ఇదివరకున్నట్లే యున్నవి; *the Parthenon ~s to attest* or *as a proof of it,* Parthenon దేవళము సాక్షిగా నిలిచియున్నది; *this visit will always ~ in my memory,* ఈ రాక నా స్మృతిలో సదా నిలిచియుండును; *the luggage unfortunately ~ed on the platform,* దురదృష్టమున సామాను ప్లాటుఫారంమీదనే ఉండిపోయినది; *victory ~ed with the Thebans,* జయము Thebans కే దక్కినది).**3.** (With compl.) ఉండుచునుండు, సాగుచుండు, (*one thing ~s certain,* ఒకటిమాత్రముతథ్యము;*~ faithful,*విశ్వాసముతో ఉండుము; *I ~ yours truly,* ఇట్లు మీ విశ్వాసపాత్రుడు అను లేఖయందలి ముగింపు వాక్యము).

remain[2], n. **1.** (Usu. pl.) అపైన శేషించినది, మిగిలినది, సజీవముగానున్న వ్యక్తులు, మిగిలియున్న భాగములు లేదా శేషించిన మొత్తము (*the ~s of a nation, family, meal, stock, building of* one's *conscience* or *strength,* మిగిలియున్న జాతి, కుటుంబము, భోజనము, సరుకు, భవనము, అంతఃకరణము లేదా బలము; also in pl. as sing., & in sing., as *here there is the ~s, a ~, of a temple,* ఇచ్చోట దేవాలయ శిథిలావశేషములున్నవి); (usu. pl.) పురావశేషములు లేదా వాడుకలోలేని ఆచారములు (*Roman ~s,* రోమకావశేష ములు). **2.** pl. రచయిత జీవితకాలములో ప్రచురితమైయుండని రచనలు (rarely in sing. of single work). **3.** pl. మృతశరీరము, పీనుగు, శవము.

remainder, n , & v.t. **1.** (law). ఆస్తిని పరాధీనము చేసినప్పుడు మిగుల్చుకొన్న భాగము (cf. REVERSION); (*~ man,* అట్లు మిగుల్చుకొన్నవాడు), యజమాని మరణానంతరము కలిగెడి వారసత్వపు హక్కు. **~-SHIP** n. **2.** శేషము, మిగిలిన వ్యక్తి, లేదా వస్తువులు; (arith.) శేషము, శిష్టము, వ్యవకలనము, లేదా భాగహారములో మిగిలిన సంఖ్య; (bookselling) గిరాకీ లేనప్పుడు అమ్మడుపోక తగ్గింపు వెలకు అమ్మజూపు పరిశిష్టప్రతులు, (vb) మిగిలిపోయిన ప్రతులను తగ్గింపు వెలకమ్ము; (attrib.) మిగిలిపోయిన.

remake, see RE- 8; **reman,** RE- 8, 9.

remand, v.t., & n. **1.** తిరిగి పంపివేయు, వాపసుచేయు, (now rare in gen. sense); ఇంకను పోలీసు విచారణ సాగించుటకై (ఖైదీని) కారాగారమునకు తిరిగి పంపు. **2.** n. తిరిగి నిర్బంధములో నుంచుట; *~ home,* నేరముచేసిన బాలబాలికలనుంచు తాత్కాలిక సంస్థ.

remanent, a. అవశేషమైన, మిగిలినట్టి, (now rare exc. in *~ magnetism,* విద్యుత్ప్రేరణానంతరము ఇనుములోని అయస్కాంతత్వావశేషము).

remanet, n. అవశేషభాగము, మిగిలినది; స్థగితమైన దావా,లేదా పర్యాలోచనకై వాయిదా పడిన పార్లమెంటరీ బిల్లు.

remargin. See RE- 8.

remark[1], v.t. & i. గమనించు, విశదముగా చూచు, శ్రద్ధతో సంభావించు, లేదా పరిగణించు, (వ్యక్తిని, విషయమును; వాస్తవమును) శ్రద్ధగా పర్యాలోకనముచేయు; వ్యాఖ్యానరూపముగా చెప్పు; వ్యాఖ్యానించు.

remark[2], n. గమనించుట, పర్యాలోకనము, (*worthy of ~,* గమనింపదగినది, అసాధారణమైనది), వ్యాఖ్యానించుట (*is the theme of general ~,* సార్వజనిక వ్యాఖ్యానార్హమైన వస్తువు; *let it pass without ~,* ఎటువంటి మాటయురాకుండ దానిని సాగనిండు); లిఖితరూపమైన,లేదా వాగ్రూపమైన వ్యాఖ్యానము, ఉక్తవిషయము, మాట, కూత, (*his ~s are often interesting,* అతని వ్యాఖ్యానములు తరచు [illegible]ముగా ఉం[illegible]ను, *make a ~,* మాటాడు, అను).

remarkab|**le,** a. గమనార్హమైన, అసాధారణమైన, మెచ్చుకోదగిన, వింతైన, సుస్పష్టమైన. **~leNESS** n., **~LY**[2] adv.

remarque, n. గురుతు, చిహ్నము, ఉపాంతమున లేదా అంచున సూచనార్థమై పెట్టుకొను గుర్తు, పరీక్షణార్థ చిత్రణము. [F]

remarry etc., **remast.** See RE- 8.

remblai, n. (Fortif.) కొత్తలములు, పిట్టగోడలు మొ.వాని నిర్మాణమునకు వాడు మన్ను; రైల్వేగట్లు పోయుటకు తెచ్చిన మన్ను.

Rembrandtesque, a. & n. చిత్రరచనమున వెలుగునీడల జాడలను సుస్పష్టముచేయు Rembrandt (d. 1669) శైలి (ని అనుకరించెడి).

remedy, n., & v.t. **1.** రోగచికిత్స, రోగము మాన్పెడి మందు, ఔషధము లేదా ఉపచారము, చెడుగును నివారించు ప్రతిక్రియ చేయు లేదా తగ్గించు పద్ధతి లేదా మార్గము, పరిహారము, శాసనోక్తమైన లేదా ఇతరమైన నష్టపరిహారము. **remedIAL** a., **remedial-LY**[2] adv., (now poet. or rhet.) **remedi-LESS** a., **remedilessLY**[2] adv. **2.** టంకసాలలో ముద్రించిన నాణెముల చొక్కము తూకములలోని స్వల్ప వ్యత్యాసము. **3.** వైద్యముతో కుదుర్చు (now rare); సరిదిద్దు, బాగుచేయు, చక్కజేయు. **remediABLE** a.

remember, v.t. **1.** జ్ఞాపకముంచుకొను, మరవకుండు, స్మృతికి తెచ్చుకొను, జ్ఞప్తికి తెచ్చుకొను, కంఠస్థముచేయు. **~ABLE** a. **2.** పారితోషికమిచ్చు, ఉత్కోచమిచ్చు (*~ed me in his will,* వీలునామా వ్రాసినప్పుడు నన్ను జ్ఞాపకముంచుకొన్నాడు; *~ the waiter,* సేవకుని జ్ఞప్తియందుంచుకొనుము లేదా పారితోషికమిమ్ము). **3.** ప్రార్థనలందు పేర్కొను. **4.** అడిగినట్లుచెప్పు, శుభాకాంక్ష లందించు (*~ me kindly to them,* దయచేసి వారి నడిగినానని చెప్పుడు; *begs to be ~ed to you,* ఇట్లు విన్నవించు భవదీయుడు).

remembrance, n. **1.** జ్ఞాపకము, సంస్మరణము, స్మృతి, (*has escaped my ~,* నా స్మృతినుండి తప్పెను; *have in, call to, ~,* జ్ఞాపకముంచుకొను, స్మృతికితెచ్చుకొను; *put in ~,* జ్ఞాపకముచేయు; *have no ~ of it,* జ్ఞాపకమేలేదు; *more than once within my*,

~, అనేక పర్యాయములు జ్ఞాపకము చేసి కొన్నాను; *a pillar in ~ of the exploit*, జ్ఞాపకార్థమైన జయ స్తంభము); *R~ Day*, 1914-18, 1939-45 యుద్ధములలో మరణించిన వీరుల జ్ఞాపకార్థము ఏటేట జరుపు స్మారకోత్సవదినము (తాత్కాలిక సంధి జరిగిన దినము నవంబరు 11 వ తేదీ లేదా దానికి ముందటి ఆదివారము). **2.** జ్ఞాపకచిహ్నము, స్మృతిచిహ్నము. **3.** pl. ఇతరులద్వారా అందజేయు శుభాకాంక్షలు.

remembrancer, n. **1.** ‖ *King's Queen's, R~*, రాజుకు, రాణికి రావలసిన బాకీలను వసూలుచేయు ఉద్యోగి; ‖ *City R~*, పార్లమెంటు సమితులలో లండన్ పౌరసభ ప్రతినిధి. **2.** జ్ఞాపకార్థమైనది, జ్ఞాపకచిహ్నము.

remigrate etc. See RE- 9.

remind, v.t. (వ్యక్తికి) జ్ఞాపకముచేయు, జ్ఞప్తికితెచ్చు (*of, to* do, *that, how*, etc., or abs.).

reminder, n. జ్ఞాపకముచేయునది, జ్ఞాపిక, అనుస్మారకము.

remindful, a. జ్ఞాపకముచేసెడి, జ్ఞప్తికితెచ్చెడి, స్మృతిచిహ్నమైన.

reminiscence, n. **1.** జ్ఞాపకముచేసికొనుట, జ్ఞప్తికితెచ్చుకొనుట, (*Platonic doctrine of ~*, పూర్వజన్మలలో జీవికితెలిసిన విషయములను స్మృతికి తెచ్చుకొనుటే జ్ఞానము అను Plato స్మరణసిద్ధాంతము, పూర్వజన్మ స్మృతి సిద్ధాంతము). **2.** జ్ఞప్తికితెచ్చుకొన్న (సంబంధి) విషయము లేదా సంఘటన, (pl.) వ్యక్తి తాను జ్ఞప్తియందుంచుకొన్న విషయములను, సంఘటనలను సాహిత్యరూపమున వెలువరించిన కథనము లేదా జ్ఞాపకాలు. **3.** ఒక వస్తువును చూచినపుడు వేరొక వస్తువును స్మృతిపథమునకుతెచ్చు లేదా తోపించు అంశము లేదా లక్షణము (*there is a ~ of the Greek type in her face*, ఆమె ముఖములో Greek తీరు స్ఫురించుచున్నది). reminiscentIAL a.

reminiscent, a. గతవిషయములను జ్ఞప్తికి తెచ్చెడి, గత విషయసింహావలోకనశీలమైన, జ్ఞాపకముచేసెడి లేదా జ్ఞాపకములుగల; మరల స్మరింపజేసెడి, తోపించెడి లేదా స్ఫురింపజేసెడి. ~LY[2] adv.

remint. See Re- 8.

remise[1], n., & v.i. **1.** (arch.). శకటశాల, శకటశాలనుండి అద్దెకుపుచ్చుకొన్న బండి లేదా బాడుగబండి. **2.** (fenc.). మొదటి దెబ్బ గురితప్పగా ప్రత్యర్థి మారుదెబ్బవేయులోపల రెండవసారివేయు దెబ్బ లేదా పోటు; (v.i.) మారుదెబ్బ కొట్టు, దెబ్బకుదెబ్బకొట్టు.

remise[2], v.t. (legal.). (హక్కును, ఆస్తిని) వదలుకొను ఇతరులకిచ్చు.

remiss, a. అశ్రద్ధగానుండెడి; అజాగ్రత్తగానుండెడి, అలసుడైన, ఉపేక్షతోనుండెడి; బలహీనమైన లేదా శక్తిలేని. ~LY[2] adv., ~NESS n.

remissible, a. మన్నింపదగిన; తగ్గింపదగిన; త్రోసివేయదగిన.

remission, n. **1.** పాపములు మొ. వానిని క్షమించుట పాపవిమోచనము; ఋణము అపరాధము మొ. వానిని త్రోసివేయుట. **2.** బలము, ప్రభావము, ప్రమాణము, తీవ్రత, లేదా హింస మొ. వాని తగ్గింపు. **3.** నివృత్తి (rare). remissIVE a.

remit, v.t. & i., & n. **1.** (Usu. of God) (పాపములు మొ. నవి) క్షమించు; (అప్పు, శిక్ష, దండనము) నిలిపిఉంచు, ఆపు లేదా ఒత్తిడి చేయకుండు. **2.** తగ్గించు, లేదా తగ్గు, మందగించు, ఉపశమింపజేయు, పూర్తిగా లేదా కొంతనిలుపు లేదా నిలుచు, (~ *one's anger or efforts*, కోపమును లేదా యత్నములను తగ్గించు; ~ *the siege*, ముట్టడినిలుపు; *pain, enthusiasm begins to ~*, బాధ, ఉత్సాహము తగ్గు ముఖము పట్టినది). **3.** తీర్పునకు త్రిప్పి పంపు, (కేసును) క్రింది కోర్టుకు త్రిప్పిపంపు. **4.** వెనుకటి స్థితికి మార్చు లేదా పూర్వస్థితికి చేర్చు; వాయిదావేయు, స్థగితముచేయు, మరొకసారికై మార్చు. **5.** తపాలాద్వారా డబ్బు పంపు. ~ter[1], ~tEE, nn., ~tAL (2) n. **6.** n. ఆలోచనకై పంపిన అంశము.

remittance, n. వ్యక్తికి పంపిన పైకము; పంపబడిన సరుకులు (rare); పైకమును పంపుట; *~-man*, స్వదేశమునుండి తెప్పించుకొను పైకముతో జీవించు ప్రవాసి, విదేశములో ఉండుటకై ధనసహాయము పొందు వ్యక్తి.

remittent, a. & n. నడుమనడుమ తగ్గుచు హెచ్చుచు ఉండెడి (జ్వరము), వంతుజ్వరము (cf. INTERMIT*tent*).

remitter[2], n. (legal; for *remitter*[1] see REMIT). ఒక ఆస్తిపై ఒక వ్యక్తికి దుర్బలమైన హక్కు ఒకటి ఉండగా మరొక ప్రబలమైన హక్కుతో ఆ ఆస్తిని అతడు స్వాధీనపరచుకొను సూత్రము; (తీర్పునకు కేసును) మరొక కోర్టుకు పంపుట; హక్కులను తిరిగి సంక్రమింపజేయుట, పునరావాసము (rare); డబ్బు పంపువాడు.

remnant, n. శేషాంశము, కొద్దిగా మిగిలిన పరిమాణము, ముక్క, లేదా జనుల సంఖ్య, లేదా వస్తువుల సంఖ్య; అవశేషచిహ్నము; వస్త్రపు తాను మొ. వానిలో అమ్మగా మిగిలిన చౌకగా అమ్మివేయబడు గుడ్డముక్క, తుంపు.

remodel. See RE- 8.

remonetiz|e, -is|e, v.t. (లోహము మొ. వానిని) పూర్వపు చెలామణి స్థితికి తెచ్చు. ~ATION n.

remonstrance, n. (Hist.) సార్వజనిక కష్టనివేదన (*the Grand R~*, 1641 లో House of Commons ఇంగ్లాండు రాజునకు సమర్పించిన విజ్ఞాపన పత్రము); ఆక్షేపించుట, సకారణముగా వాదించి మానుమని బతిమాలుట, అసమ్మతిని తెలుపుట.

remonstr|ate, v.i. & t. అసమ్మతిని తెలుపు, కీడు మేళ్ళను తెలిపి బుద్ధిచెప్పు; వద్దని వాదించు. ~ANT a. & n., ~antLY[2], ~atingLY[2], advv., ~atIVE a., ~atOR n.

remontant, a. & n. సంవత్సరములో ఒకటి కంటె ఎక్కువసారులు పుష్పించు (గులాబి).

remora, n. పూర్వము ఓడలకు అడ్డు తగిలి వానిని పెడమార్గమున పోవునట్లు చేయుచుండెడిదని భావింపబడు స్తన్యపాయిచేప; అవరోధము, లేదా అడ్డు, నిరోధము (now rare).

remorse, n. తీవ్ర పశ్చాత్తాపము. ~FUL a., ~fulLY[2] adv.; పరితాపము, కనికరము, జాలి (*without ~*, ఏమాత్రము జాలి లేకుండ). ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS n.

remote, a. (*~r, ~st*). **1.** మిక్కిలి ఎడమైన. **2.** సుదూరమైన, సుదీర్ఘమైన, సన్నిహిత సంబంధములేని, దూరపు, మిక్కిలిగా వేరైన, ప్రకృతి సిద్ధముగా వేరైన (*lies ~ from the road*, రోడ్డుకు సుదూరమున ఉన్నది; *came from the ~st parts of the earth*, దూరదేశములనుండి లేదా దిక్కుదిక్కులనుండి వచ్చిరి; *memorials of ~ ages*, ప్రాచీన యుగముల జ్ఞాపకచిహ్నములు; *a ~ ancestor*, ప్రాచీనపు పూర్వి

కుడు; ~ *descendant,* దూరపు వంశీయుడు; ~ *kinsman,* దూరపు బంధువు; ~ ~ *causes, effects,* దూరపు కారణములు, ప్రభావములు; *introduces considerations ~ from the subject,* ప్రస్తుత విషయమునకు సంబంధములేని సంగతులు ప్రవేశపెట్టును); ~ *control,* సుదూర నియంత్రణ, రేడియో తరంగములు లేదా విద్యుత్సాధనముతో సుదూరంమునుండియే యంత్రము మొ. వాని నియంత్రించుట. 3. మారుమూలనఉన్న, ఏకాంతముగా నుంచబడిన (*a ~ village,* ఒక మారుమూల గ్రామము; *lives ~,* ఏకాంతముగా ఉండును). 4. (Chiefly superl., of idea etc.) లేశ(తమ)మైన, హీన(తమ)మైన, కించిత్తైన, (*have not the ~st, have only a very ~, conception of what he means,* లేశమాత్రమును లేదు, అతని ఉద్దేశమేమిటో కించిత్తే బోధపడినది). ~LY² adv., ~NESS n.

remould, remount¹. See RE- 8.

remount², v.t. & i. (కొండ, నిచ్చెన, గుర్రము మొ.) తిరిగి ఎక్కు, మరల అధిరోహించు; మరల పైకిపోవు, తిరిగి గుర్రమెక్కు, మరల అధిరోహించు; నిర్దిష్టమైన తేది, కాలము ఆకరములకై వెనుకకు మరలు.

remov|able, a. కృద్ధర్మములలో; పదవినుండి తొలగింపదగిన, రాజు లేదా ఇతరమైన ప్రభుత్వ అనుగ్రహమునకు లోనైన పదవిని నిర్వహించెడి. ~aBILITY n.

remove¹, v.t. & i. 1. తొలగించు, ఉన్న స్థలమునుండి తీసివేయు, మరొకచోటికి చేర్చు, స్థలసన్నివేశములు మార్చు, వదలించుకొను, బర్తరఫ్‌చేయు లేదా ఊడబెరుకు, (~ one's *hat,* టోపీతీయు; ~ *the tea-things,* తేనీరు పాత్రలను లేదా టీసెట్టును తీసివేయుము; ~ *all traces,* గుర్తులన్నియు తొలగించుము; ~ *mountains,* అద్భుతములుచేయు (కొండను పిండిగొట్టు); *cardinal was ~d by poison,* cardinal ను విషప్రయోగము చేసి చంపిరి లేదా తమ అడ్డు తొలగించుకొనిరి; ~ *magistrate from office,* magistrate ను పదవీభ్రష్టునిచేయు; *boy is ~d from school,* పిల్లవానిని బడిమాన్పించిరి; *this will ~ all apprehension,* ఇది సందేహమంతయు తొలగించును లేదా ఉన్మూలించును; ~ *furniture,* నివాసము మారువారికై furniture ను ఒకచోటునుండి రెండవ చోటుకు మార్చు, RemovER¹ n.); || (pass., విందు మొ. వానిలో) ఒక పదార్థమువెంట మరొకటి వడ్డింపబడు (*boiled haddock ~d by hashed mutton,* ఉడికిన చేపల తరువాత కీమా వడ్డింపబడెను). 2. ఇల్లుమార్చు. మరొకచోటుకుపోవు, (*am removing from London to Oxford,* లండన్‌నుండి ఆక్స్‌ఫర్డ్‌కు మారుచున్నాను; *truth has ~d from earth.* ప్రపంచమునుండి సత్యము వెళ్ళిపోయినది). 3. p.p. దూరస్థ (*is not many degrees ~d from the brute,* పాశవిక స్థితినుండి ఎక్కువ దూరస్థపరిణామమునందలేదు); దూరపు (జ్ఞాతి మొ.) (*my first cousin once, twice ~d,* నా మొదటితరము జ్ఞాతి, రెండవతరము జ్ఞాతి). removAL n. (not of cousinship).

remove², n. 1. || విందులో ఒక పదార్థము వెంట వడ్డింపబడు మరొక పదార్థము 2. || పాఠశాలలలో పై తరగతికి పోవుట (*has not got his ~,* వాడు పై తరగతికి పోలేదు); || (కొన్ని పాఠశాలలలో) ఒక ప్రత్యేక తరగతి. 3. (rare). బసమార్పు, ప్రస్థానము, తొలగింపు; దూరము (*at a certain ~ its shape seems to change,* కొంత దూరమున దాని ఆకారము మారునట్లు తోచును). 4. శ్రేణీకరణమున ఒక మెట్టు, దశ లేదా అంశ (*is but one ~, few ~s from,* రక్తసంబంధముగల బంధుత్వములో ఒక తరము, కొన్ని తరములు).

remuner|ate, v.t. బహుమతిఇచ్చు, చేసిన సేవకు ప్రతిఫలమిచ్చు; (శ్రమ మొ. కొరకు) లేదా (వ్యక్తికి) ప్రతిఫలముఇచ్చు. ~ATION n., ~ATIVE a., ~ativeLY² adv., ~ativeNESS n.

renaissance, n. 14-16 శతాబ్దములలో గ్రీక్, రోమన్ కావ్యముల ప్రభావఫలితముగా ఏర్పడిన సాహిత్యాది లలిత కళాపునరుజ్జీవనము, పునరుద్ధరణము, ఆ పునరుజ్జీవన కాలము, అట్టి పునరుజ్జీవనముచే పరిణమించిన కళాశైలి, వాస్తుశైలి, (often attrib., ~ *painters, architecture, church,* పునరుజ్జీవన కాలపు చిత్రకారులు, వాస్తువు, చర్చి); అట్టి పునరుజ్జీవన మేదైనను.

renal, a. మూత్రపిండముల సంబంధమైన.

rename. See RE- 8.

renascence, n. పునర్జన్మము, పునర్నవీకరణము, పునరారంభము; =RENAISSANCE.

renascent, a. పునరుత్పన్నమయ్యెడి, మరల పుట్టెడి.

rencounter, rencontre, n. (now rare). పోట్లాట. యుద్ధము, పోరు, ద్వంద్వయుద్ధము; తలవని తలంపుగా ఒకరితో ఒకరు కలిసికొనుట, అనిరీక్షిత సమాగమము.[F]

rend, v.t & i 1. చీల్చు, చించు లేదా వడివేయు (*off away, out of, from, asunder, apart* etc., or abs.: arch. or rhet.; *a province rent from the empire,* సామ్రాజ్యమునుండి విచ్ఛేదింపబడిన ప్రదేశము; ~ one's *garments, hair* in sign of grief etc. దుఃఖాతిరేకము మొ. వాని సూచకముగా దుస్తులు చింపుకొనుట, జుట్టు పీకుకొనుట; *turn & ~* one, fig., ఉన్నట్టుండి తిట్టు). 2. రెండుగా లేదా ఛిన్నభిన్నముగాచేయు or usu. భిన్నశకలములుగా విభజించు (~ *laths,* కొయ్యను బద్దలుగాచీల్చు; *Europe was rent in two by the question,* (ఆ రాజకీయ) సమస్యపై యూరపు రెండుగా చీలిపోయెను; *shouts ~ the air,* కేకలు ఆకాశమును బద్దలుచేయును లేదా కేకలు దిక్కులు పిక్కటిల్లజేసినవి; *heart is rent by contending emotions,* పరస్పర విరుద్ధ భావోద్రేకములచే గుండె బద్దలయ్యెను; *the viel was rent,* అవగుంఠనము చీల్చబడెను).

render, v.t, & n. 1. ప్రతిగాఇచ్చు (~ *thanks,* ధన్యవాదములు ప్రతిసమర్పించుట; ~ *good for evil,* అపకారమునకు ప్రతిగా ఉపకారముచేయు). 2. (arch.). తిరిగిఇచ్చు; చేతికందించు, ఇచ్చు, వదలుకొను, సమర్పించు, (chiefly arch.; ~ *to Caesar the things that are Caesar's,* సార్వభౌమునికి చెందిన వస్తువులు సార్వభౌమునికే అర్పించుము; *grave ~s up its dead,* సమాధి తనలోని మృతుని (ఉత్థానదినమున) సమర్పించును లేదా వదలును; *fortress was ~ed on terms,* సంధిప్రకారము కోట సమర్పింపబడెను). 3. (కప్పము మొ.వి) చెల్లించు, (విధేయత మొ. వి) ప్రదర్శించు, (సేవ మొ. వి) చేయు, (usu. *to* or with ind. obj.). 4. పరిశీలనకై సమర్పించు, అప్పగించు, అర్పించు, పంపించు (account, reason,etc.; *will have to ~ an account of,* వివరములు సమర్పించవలెను లేదా దాఖలుచేయవలెను; *account ~ed,* దాఖలుచేయబడియు ఇంకను చెల్లింపబడని బిల్లు). 5. ప్రతిరూపణముచేయు, రూపించు. ప్రాతినిధ్యము ఇచ్చు, ప్రదర్శించు లేదా ఫలితమిచ్చు, అనుసరించు, (*painter*

has hardly ~*ed the expression*, చిత్రకారుడు భావప్రకటనమును సరిగా నిరూపించ లేదు: *the quartet, Iago, the dramatist's conception, were well* ~*ed*, quartet పాట, Iago పాత్ర, నాటక రచయిత సంకల్పము బాగుగా ప్రదర్శింపబడినవి: *How would you* ~ solvitur ambulando?, solvitur ambulando ను ఎట్లు అనువదింతువు?; *poetry can never be adequately* ~*ed in another language*, కవిత్వమును మరియొక భాషలోనికి పర్యాప్తముగా అనువదించుట కాని పని). ~ING[1](1,2) n. 6. (with. obj. compl.) చేయు, అగునట్లుచేయు, మార్చు, (*age had* ~*ed him peevish*, వృద్ధాప్యమే అతనిని చిరచిరలాడువానిగా చేసినది; *the tone* ~*ed it an insult*, అనిన తీరు దానిని (ఆ మాటను) తిట్టుగా మార్చినది). 7. కరగించు, కరగించి (సారము) తీయు, శుభ్రపరచు, తీర్చు. 8. గచ్చుచేయు, గారపూయు; ~*-set* v.t., (గోడ మొ. వానికి) రెండు పూతలుపూయు, n. & a. అట్లు రెండు పూతలుపూయుట. 9. n. (legal) కౌలుదారు యజమానికి రొక్కముగా గాని, వస్తురూపముగాగాని, సేవారూపముగా గాని ఇచ్చు ప్రతిఫలము.

rendezvous, n. (pl. same), & v.i. (~*es*, ~*ed*, ~*ing*). 1. సైనికదళములు, నౌకలు కూడుటకు ఏర్పరచుకొన్న సాంకేతిక స్థలము; సార్వజనిక విశ్రామస్థానము; కలిసికొనుటకు ఏర్పాటుచేసికొన్న స్థలము, అనుకొన్న ప్రకారము కలిసికొనుట (*place of* ~, సమాగమ స్థలము). 2. v.i. సార్వజనిక విశ్రామస్థలమున సమావేశమగు, లేదా అనుకొన్నచోట కలిసికొను.

rendition, n. 1. ప్రదేశమును లేదా వ్యక్తిని (మరియొకరి) స్వాధీనముచేయుట, అర్పించుట (now rare). 2. అనువాదము; అర్థవివరణము, నాటకపాత్ర, కీర్తనము మొ. వానిని అభినయించి ప్రదర్శించుట.

renegade, n. & v.i., **renegado** (arch.), n. 1. మతభ్రష్టుడు, ముఖ్యముగా క్రైస్తవ మతమును విడిచి మహమ్మదీయ మతములో చేరినవాడు; స్వపక్షమును, లేదా స్వధర్మమును విడిచిపెట్టినవాడు, స్వపక్షత్యాగి, లేదా అవకాశవాది. 2. v.i. మతమును మార్చుకొను, స్వపక్షమును పరిత్యజించు. **renegATION** n.

reneg(u)e, v.i. & t. (పేకముక్కలు) కోయు; (arch.) ఖండించు, త్యజించు, విడిచిపెట్టు.

renew, v.t. & i. 1. ఆరంభస్థితికి తెచ్చు, మరల క్రొత్తదిగా (కనిపించునట్లు) చేయు, పునర్జీవముపోయు, పునరుజ్జీవింపజేయు, పునర్జననము కలిగించు, (*nature dies & is* ~*ed*, ప్రకృతి చచ్చును మరల పుట్టును; ~ person's *life, sorrow, energy*, వ్యక్తి జీవితమును పొడిగించు, వ్యక్తి దుఃఖమును పెంచు, వ్యక్తి శక్తిని పెంపొందించు; ~ *the golden age*, స్వర్ణయుగమును పునరుజ్జీవింపజేయు; *rose from her knees* ~*ed by the Holy Spirit*, మోకరిల్లియుండిన ఆమెను Holy Spirit పునరుజ్జీవింపజేసి లేపెను. ~*ed by baptism*, బాప్టిజం ద్వారా నవీకరింపబడిన). 2. అతికించు, పూరించు, బలముకూర్చు, మార్చు, లేదా ప్రతిష్ఠాపించు (*coat* ~*ed in places*, (చినిగిన) చోటులందు సరిచేయబడిన కోటు; ~ *the water in the bowl*, పాత్రలో నీరు పూరించుము; ~ *garrison*, సైనిక దళమునకు అదనపు బలమును కూర్చుము; ~ *tires*, టైర్లు మార్చుము). 3. తెచ్చుకొను, ప్రారంభించు, చేయు, అను, ఇచ్చు, ప్రతినవముచేయు, కొంతకాల మాగిన తరువాత తిరిగి ప్రారంభించు, (~ one's *youth, strength*, etc., మరల యౌవనము, బలము మొ.వి కూర్చుకొను; ~ *attack, correspondence, speech, game, efforts*, మరల దాడిచేయు, ఉత్తర ప్రత్యుత్తరములు మరల ప్రారంభించు, భాషణము మరల కొనసాగించు, ఆట మరల సాగించు, ప్రయత్నములు పునరారంభించు; ~ one's *vows, statements*, etc., శపథములు, ప్రకటనలు మొ. వానిని పునర్నవముచేయు; ~ *lease, bill*, కౌలుకు, బిల్లుకు తిరిగి ప్రాణముపోయు లేదా పునర్నవీకరణముచేయు); (abs.) కౌలు, బిల్లు మరల పొడిగించు. 4. (rare). తిరిగి క్రొత్తగా అగు, పునర్నవమగు (*the clamour* ~*ed*, అల్లరి లేదా గలభా మరల మొదలైనది; *feel my youth* ~*ing*, నాకు పునర్యౌవనము కలిగినట్లనిపించుచున్నది). ~ABLE a., ~AL(2) n.

reniform, a. మూత్రపిండాకారముగల.

rennet[1], n. తల్లిపాలువిడువని దూడయొక్క కడుపులోని పేరిన పాలు, జున్ను మొ. వానికై పాలు పేరునట్లుచేయుటకు వాడునట్టి మొక్కజాతులు లేదా నెమరువేయు జంతువుల కడుపులోని ఒక భాగములో కప్పియుండు సన్నపు పొరనుండి తయారుచేసిన పదార్థము.

‖ **rennet[2]**, n. భోజనానంతరము తిను ఆపిల్ పండ్ల రకము. [F]

renounce, v.t. & i., & n. 1. వదలుకొనుట కంగీకరించు, అర్పణమగు, అర్పించు, (దావా, హక్కు, స్వాధీనము) పరిత్యజించు. 2. ప్రత్యాఖ్యానముచేయు, ఇంకను అంగీకరించుటకు నిరాకరించు, సంబంధమును వదలు లేదా సంబంధమును నిరాకరించు, ఉపసంహరించుకొను, సాగనీయకుండు, వదలిపెట్టు (~ *treaty, principles*, సంధిని నిరాకరించు, నీతిసూత్రములను పరిత్యజించు, ~ person's *authority*, ఒకరి అధికారమును ధిక్కరించు; ~ *all thought of*, ఆ భావనయే రానీయకుండు; ~ *design*, పథకమును వర్జించు; ~ *attempt*, ప్రయత్నమును విరమించు; ~ *son*, కొడుకును పరిత్యజించు; ~ *friend, friendship*, స్నేహితుని, స్నేహమును విసర్జించు; ~ *the world*, సన్న్యసించు). 3. (law) వారసుడుగా లేదా ధర్మకర్తగా ఉండుటకు నిరాకరించు. 4. (cards). ఆడిన రంగు పేకముక్క లేనందున మరొకరంగు పేకముక్కవేయు (cf. REVOKE); (n.) అట్లు ఆడుట, అట్లు ఆడు అవకాశముపొందుట. ~MENT n.

renov|ate, v.t. మరల క్రొత్తదిగాచేయు, బాగుచేయు, మరమ్మతుచేయు, పునరుద్ధరించు లేదా జీర్ణోద్ధారముచేయు. ~ATION, ~atOR, nn.

renown, n. ప్రసిద్ధి, కీర్తి, ఉత్తమఖ్యాతి (*man, town*, etc., *of* ~ or *great* etc. ~, ప్రసిద్ధపురుషుడు, ప్రసిద్ధపట్టణము మొ. వి లేదా గొప్ప ఖ్యాతి మొ. వి).

renowned, a. పేరుపొందిన, ప్రసిద్ధికెక్కిన, ప్రఖ్యాతమైన.

rent[1]. See REND.

rent[2], n. ఉడుపు మొ. వానిలోని పెద్ద చిరుగు; మబ్బులు మొ. వానిలో చిరుగునుపోలిన పెద్ద చీలిక; బీట, పగులు, గండి, రంధ్రము.

rent[3], n., & v.t. & i. 1. అద్దె, బాడుగ, ఇంటి యజమానికి లేదా భూస్వామికి ఇల్లు, భూమి వాడుకొన్నందుకు కౌలుదారు కాల నియమము ననుసరించి చెల్లించు సైకము; యంత్రములు మొ. వానికిచ్చు అద్దె; ~*-charge*, శిస్తు; ~*-free* a. & adv., అద్దె లేని; ~*-roll*, భూస్వామికి గల భూములను వాటికి చెల్లింపవలసిన శిస్తులను తెలుపు పట్టీ,

అద్దెలద్వారా వచ్చు ఆదాయము, రాబడి, వరుమానము; || ~*-service*, అద్దెక్రిందచేయు సేవ లేదా అద్దెగాక చేయు సేవ, (*low*, *high* etc. తక్కువ, ఎక్కువ మొ. వి).

rentED² a. 2. vb. అద్దెకుతీసికొను, కౌలుకు తీసికొను, బాడుగకుండు; అద్దెకిచ్చు, బాడుగ కిచ్చు, కౌలుకిచ్చు (~ *his tenants low*, తక్కువ అద్దెకిస్తాడు); ~ABLE a., rentER¹ n., ముఖ్యముగా చలనచిత్రములు టోకువ్యాపారము చేయువాడు.

rental, n. అద్దెలద్వారా వచ్చు రాబడి లేదా వరుమానము; బాడుగగాఇచ్చు లేదా పుచ్చు కొను పైకము.

rente, n. రాబడి, జీవిత పర్యంత వర్షాశనము లేదా లాభభాగము. [F]

rentier, n. వర్షాశనజీవి, లాభాంశజీవి, జీవనో పాయమునకై శ్రమపడనక్కరలేనివాడు.[F]

renumber. See RE- 8.

renunciation, n. పరిత్యాగము, విడిచిపెట్టుట, హక్కు విడుదలపత్రము; స్వార్థత్యాగము, ఐహిక సుఖములను, భోగభాగ్యములను త్యజించుట, నివృత్తి. **renunciANT(1)** n. & a., **renunciATIVE, renunciatORY,** aa.

reo- See RHEO.

reoccupy etc., **reopen,** see RE- 9; **reorganize** etc., RE- 8.

rep¹, repp, reps, n. కుర్చీలు మొ. వాని మెత్తలకును, జాలరులకును వాడెడు అల్లిక నూలువస్త్రము.

rep², n. (school sl.). కంఠస్థపద్యము మొ వి. [abbr. or *repetition*]

rep³, n. (sl.). దుశ్శీలుడు, నీతిబాహ్యుడు [perh. for REPROBATE²; cf. RIP¹]

rep⁴, n. (sl.). నాటకసమాజము, ఉగ్రాణము. [abbr. of REPERTORY]

repaganize etc., **repaint.** See RE- 9.

repair¹, v.i., & n. 1. ఆశ్రయించు, శరణు చొచ్చు, మాటిమాటికి లేదా అధికసంఖ్యలో పోవు. 2. n. (arch.). ఆశ్రయము, (*have ~ to*, ఆశ్రయముండు); మరల మరల సంచరించుచోటు లేదా విహారభూమి, పలువురు వెళ్ళెడుచోటు (*a place of great, little ~*, పెక్కుమంది వెళ్ళేచోటు, కొద్ది మంది వెళ్ళేచోటు).

repair², v.t. (కట్టడము, యంత్రము, ఉడుపు, పొర, బలము మొ. వాని) పూర్వమువలె మంచి స్థితికితెచ్చు, పునరుద్ధరించు, బాగుపరచు, చక్కజేయు, ~ABLE a., మరమ్మతుచేయు, మరల బాగుపరచు, (నష్టము, తప్పు, దోషము) సవరించు లేదా సరిదిద్దు.

repair³, n. మరల మంచిస్థితికితెచ్చుట (*health, bicycle, house, boots, need ~*, ఆరోగ్యము, సైకిలు, ఇల్లు, బూట్లు బాగుచేయుట అవసరము; *shop is closed during ~s*, మరమ్మతుచేయు కాలమున అంగడి మూసి యుండును; *~s done while you wait*, నీవు వేచియుండగా సవరింపుట జరిగెను; *running ~s*, అప్పటికప్పుడుచేయు చిన్న మరమ్మతులు); పనిచేయుటకు లేదా ఉపయోగించుటకు అనువైన సుస్థితి (*is in ~*, మరమ్మతులో ఉన్నది, *out of ~*, మరమ్మతు అవసరములేదు; *must be kept in good ~*, బాగుపరచి మంచిస్థితిలో ఉంచవలసినది; *is in bad ~*, చాల మరమ్మతు చేయవలసిన స్థితిలో ఉన్నది).

repand, a. (bot., zool.). అలలవలె ప్రక్కలకు వంగిన అంచుగల, తరంగితమైన; ~o- -comb. form.

repaper. See RE- 8.

reparable, a. పరిహారము చెల్లించదగిన, పూరించదగిన, బాగుచేయదగిన, మరమ్మతు చేయుటకు వీలైన.

reparation, n. 1. బాగుచేయుట, బాగుపడుట, మరమ్మతు, నష్టపరిహారము; (pl.) మరమ్మతులు (now usu. *repair, repairs*). 2. పరిహారము, (esp. pl. for war damages), యుద్ధనష్టమునకు పరిహారము చెల్లించుట. **reparATIVE** a.

repartee, n., & v.i. చతుర ప్రత్యుక్తి, చమత్కారోక్తి, తతణమిచ్చు నిపుణోత్తరము (*a great power, a storehouse, of ~*, గొప్ప చమత్కారోక్తిశక్తి, చతురోక్తినిధి లేదా గాదె); (vb. now rare) సమయస్ఫూర్తితో చతురోక్తులు ప్రయోగించు.

repartition. See RE- 8; **repass** etc., RE- 9.

repast, n. ఆహారము, భోజనము (usu. *rich, plentiful, slight, delicate, luxurious,* etc., ~, రాజభోజనము, పుష్కలాహారము, స్వల్పాహారము, స్వాదుభోజనము, భోగాన్నము లేదా మృష్టాన్నము మొ. వి).

repatri|ate, v.t. & i. స్వదేశమునకు తిరిగి వచ్చు లేదా తిరిగితెచ్చు. ~ATE¹ n., ~ATION n.

repay, v.t. & i. (పైకము) తిరిగి చెల్లించు, తిరిగి ఇచ్చు. పరిహారముగా లేదా ప్రతిఫలముగా ఇచ్చు, బదులుతీర్చు, ప్రతిక్రియచేయు; బాకీచెల్లించు, (వ్యక్తికి) బదులు చెల్లించు. ~ABLE a., ~MENT n.

repeal, v.t., & n. 1. కొట్టివేయు, త్రోసివేయు, (చట్టము మొ. వానిని) రద్దుచేయు. ~ABLE a. 2. n. కొట్టివేయుట, త్రోసివేయుట, రద్దుచేయుట; (Irish pol. O'Connel 1801 లో స్థాపించదలచిన సంఘమును రద్దుచేయుట మొ. వి. ~ER¹ n. (hist.).

repeat, v.t. & i., & n. 1. పునశ్చరణచేయు, ఒప్పజెప్పు, ఒద్దిక చెప్పు లేదా దిద్దు, వృత్తాంత కథనముచేయు లేదా విజ్ఞప్తిచేయు, అనువర్తనముచేయు, అనుకరించు (~ *action, statement, poem, conversation, attempt, pattern, signal,* అభినయము లేదా పనిని తిరిగిచేయు, పునర్విజ్ఞప్తిచేయు, పద్యమును ఒప్పజెప్పు, సంభాషణమును పునర్వచించు, మరల ప్రయత్నముచేయు, సవతును పునశ్చరణచేయు, సంకేతమును అనువర్తించు; *action was ~ed several times*, అభినయమును పెక్కుసారులు అనువర్తించిరి; ~edLY² adv.; *language will not bear ~ing*, ఆ మాటలు తిరిగి ఉచ్చరింపదగినవికావు); (of watch etc., abs. అవసరమున్నప్పుడు చివరి పావుగంట మొ. వి మరల ధ్వనింపజేయు (*~ing watch*, అట్లు ధ్వనించు గడియారము or ~ER¹ n.); (of fire arms), తిరిగి తూటాలు దట్టించ నక్కరలేకుండ చాల గుండ్లు ప్రేల్చు (*~ing rifle*, అట్లు ప్రేల్చునగు తుపాకి). 2. ఆవృత్తమగు, మరలవచ్చు, (*the last three figures ~*, చివరి మూడంకెలు పునరావృత్తమగును; *food ~s*, తిన్నతిండి కొంతసేపటివరకు రుచి కలిగించుచుండును). 3. (refl.) అదేవిధముగా పునరావృత్తమగు, చెప్పినదే మరలచెప్పు లేదా చేసినదే మరల చేయు, (*history ~s itself*, చరిత్ర పునరావృత్తమగును; *does nothing but ~ himself*, చెప్పినది మరలచెప్పుటేకాని మరేమియు చేయడు. ~ABLE a. 4. n. పునశ్చరణ, పునరావృత్తి (ముఖ్యముగా, నాటకాదులలో 'ఇంకొకసారి' లేదా వన్స్‌మోర్ అన్నప్పుడు పాట మొ. వి తిరిగి పాడుట; (radio) పునరావృత్తమైన కార్యక్రమము; (mus.) పాటలో తిరిగితిరిగి పాడవలసిన భాగము (పల్లవివలె),

అట్టి భాగమును సూచించు గుర్తు; ప్రకటనార్థము లేదా అలంకారార్థము గోడకు అంటించు కాగితము మొ. వానిలో పదేపదే వచ్చెడి డిజైను లేదా నవతు; (commerc.) పూర్వము పంపినట్టిదే మరల సరిక్రొత్తగా పంపు సరుకు, అట్లు పంపుమనిఇచ్చు ఆర్డరు.

repechage, n. (rowing). semi-final లో ఓడిపోయిన ఆటగానికి final లో ఆడెడు అవకాశము కల్పించుటకై ఏర్పరచు అదనపు పందెము. [F]

repel, v.t. 1. వెనుకకుకొట్టు, తిరుగకొట్టు, నివారించు, నిగ్రహించు, ప్రవేశించనీయకుండు, దగ్గరకు రానీయకుండు లేదా వికర్షించు (~ *assailant, attack, temptation, weapon, blow, suggestion, plea, offer,* person's *advances,* కొట్టవచ్చిన (శత్రువును) నిగ్రహించు, దాడిని త్రిప్పికొట్టు, ప్రలోభమును నివారించు, ఆయుధమును నిరోధించు, ప్రహారమును నివారించు, సూచనమును పెడచెవినిపెట్టు, సాకును, వాదమును, హేతువును కాదను, ఇచ్చుకోలును త్రోసిపుచ్చు, వలపుచేతలను వికర్షించు; *first attracts & then ~s the magnet,* అయస్కాంతము ప్రథమమున ఆకర్షించి అటు తరువాత వికర్షించును). 2. జుగుప్సకలిగించు, అసహ్యముగానుండు. ~lENT a. & n., ~lentLY² adv.

repent¹, a. (chiefly bot.). ప్రాకెడు, భూమిపైన లేదా భూమిలోపల పెరిగెడు.

repent², v.t. & i. 1. (arch.). (Refl., with arch. refl. pron.) పశ్చాత్తాపపడు, నొచ్చుకొను, అనుతాపమునొందు (*I now ~ me,* నేను ఇప్పుడు పశ్చాత్తాపపడుచున్నాను; *he ~eth him of the evil,* తన తప్పుకు అనుతాపపడుచున్నాడు); (impers) పశ్చాత్తాపము కలిగించు, విషాదమునకు లోనగునట్లు చేయు (*it ~s me that I did it,* అది నేను చేసినందుకు నాకు పశ్చాత్తాపము కలిగించినది). 2. చింతించు, వ్యసనపడు, అనుతాపపడు, మనస్తాపమునొందు, అది అట్లు చేయకుండ నుండినచో బాగుండునని బాధపడు (*you shall ~ this, of this,* దీనికై నీవు చింతించెదవు; *have nothing to ~ of,* బాధపడవలసినదేమియులేదు; *~ my kindness, setting off when I did,* నా దాక్షిణ్యము వమ్మైపోయినందుకు బాధకలిగినది). repentANCE n., repentANT a., repentantLY² adv.

repeople. See RE- 9.

repercussion etc. See RE- 9.

repertoire, n. ఒక ప్రదర్శక సంఘము, ఒక ప్రయోక్త, ఒక కళాకారుడు ఎరిగిన లేదా ప్రదర్శించుటకు సిద్ధపడిన అంశముల వివరణము, సంగ్రహము.

repertory, n. 1. భండారము, సమాచారము, ఉదాహరణలు, సంగతులు లేదా వాస్తవములు మొ. వాని సంకలనము, కోశము లేదా భాండాగారము. 2. = prec. (~ *theatre, company, system,* ఒకేనాటకమును పెక్కుసార్లు ప్రదర్శించుటకు బదులు సమర్థులైన వారిచేత విశిష్టమైన వేరువేరు నాటకములను ప్రదర్శించు సంఘము, అట్టి పద్ధతి).

reperuse etc. See RE- 8.

repetend, n. దశమాంశపు ఆవర్తకాంశములు; పునరావర్తక శబ్దము లేదా పదబంధము, పునరావృత్తి లేదా పల్లవి.

repetit|ion, n. పునరుక్తిచేయు లేదా పునరుక్తమగు; కంఠస్థముచేయవలసిన భాగము; ప్రతి, ప్రతిరూపము; ఒకసారి పలికిన స్వరమునే తిరిగి వెంటనే పలికెడి సంగీతవాద్య పునరావర్తనశక్తి. ~ionAL, ~ionARY¹, ~IOUS, repetitIVE, aa. (rare).

repiece. See RE- 9.

repin|e, v.i. వ్యాకులపడు లేదా చిరచిరలాడు, అసంతృప్తిచెందు. ~ingLY² adv.

repique, n., & v.t. & i. 1. 'పికెట్' అను చీట్లపేకాటలో ఆట ప్రారంభించుటకు ముందుగా ముక్కలపైననే 30 ఓకులు గెల్చుట. 2. vb. ఎదుటివానిపై పైపద్ధతిలో ఓకులు సంపాదించు; అట్లు ఆడు.

replace, v.t. స్థానమున తిరిగిఉంచు, పునఃస్థాపించు; స్థానమాక్రమించు, అనుక్రమించు లేదా ఉత్తరాధికారియగు, ప్రత్యామ్నాయమగు; (pass.) అనుగమింపబడు లేదా తన స్థానమున మరియొకడు లేదా మరియొకటి ఆక్రమించు, పదవీభ్రష్టతనుపొందు; (ఒకరి) స్థానమును భర్తీచేయు, ప్రతిస్థాపనముచేయు, (ఒకరి స్థానములో) బదులుగా మరొకరిని నియమించు. ~ABLE a., ~MENT n., (also) ఒకనికి లేదా ఒక వస్తువునకు బదులుగా వచ్చు వ్యక్తి లేదా వస్తువు.

replant etc. See RE- 8.

replay, v.t. (పోటీ) ఆటను తిరిగి ఆడు, మరల ఆడు; replay n., మరలఆడిన పోటీఆట.

replenish, v.t. తిరిగినింపు, మరల పూరించు; (p p.) నింపిన, భర్తీచేసిన, నిండిన. ~MENT n.

repl|ete, a. నింపబడిన, క్రుక్కిన, పూర్తిగా ప్రభావితమైన, పరిపూరితమైన; పూర్తిగా క్రుక్కబడిన, వెక్కసమైన. ~etION n., (esp. *full to ~etion,* అంచువరకు నిండిన).

replevin, n. జప్తుచేసిన వస్తువులను కోర్టు విచారణకు తీర్పుకు అప్పగించుటకు జమానతుపై విడిపించుకొనుట లేదా యజమానికి చెందచేయుట; అందుకై ఉన్నత న్యాయస్థానమిచ్చు ఉత్తరువు; దానిపై జరిగెడి వ్యవహారము.

replevy, v.t. జమానతుఇచ్చి జప్తునుండి విడిపించుకొను.

replica, n. చిత్రకారుడు తన చిత్రమునకు ప్రతిగా సిద్ధముచేసిన మరొక చిత్రము, ప్రతికృతి మొ. వి; చేవ్రాలు ప్రతికృతి, సిసలైన ప్రతిరూపము. [It.]

replicate¹, n. (mus.). ఒక స్వరభేదము.

replicate², a. (bot.). తనను లేదా తనపై వెనుకకు మడచుకొన్న.

replicate³, v.t. (rare). తిరిగిచెప్పు లేదా చేయు; ప్రతికృతి సిద్ధముచేయు; వెనుకకు మడచుకొను.

replication, n. 1. వెనుకకు మడచుకొనుట, మడత, (rare). 2. ప్రత్యుత్తరమిచ్చుట, ప్రతివాదము, ప్రతిసమాధానము; (law) ప్రతివాదిచేయు వాదమునకు వాది చెప్పు సమాధానము. 3. ప్రతిధ్వని. 4. ప్రతి, ప్రతివ్రాయుట.

reply, v.i. & t., & n. 1. ప్రత్యుత్తరమిచ్చు, మాటలద్వారా లేదా చేతలద్వారా సమాధానమిచ్చు (*to*; abs, *that* etc., or parenth.; *rose to ~ for the ladies,* శుభాకాంక్షలకు స్త్రీలపక్షమున వందనములు చెప్పుటకు లేచెను; *the batteries replied to our fire,* మా కాల్పులకు ఫిరంగులు ప్రతిసమాధానముగా కాల్పులు జరిపినవి; *he replied that I must please myself,* నన్ను నేనే సమాధానపరచుకొనవలెనని అతడు బదులుపలికెను; '*Please yourself*' *he replied,* "నిన్ను నీకే సమాధానపరచుకొమ్ము" అని అతడు ప్రత్యుత్తరమిచ్చెను). 2. n. ప్రత్యు

త్తరము చెప్పుట, సమాధానము, బదులు, (*what he says in ~*, అతడు జవాబుగా చెప్పునదేమనగా); ప్రత్యుత్తరము, జవాబు; *~ paid* (of telegram), బదులు తంతికి ముందుగానే పైకము చెల్లించినది.

repoint, repolish. See RE- 9.

repondez s'il vous plait, (abbr. *R.S.V.P.*) ఆహ్వాన పత్రములందు చివర చేర్చెడు వాక్యము (రాక సమాచారము దయచేసి తెలుపునది అని దీని అర్థము). [F]

repopulate. See RE- 9.

report¹, v.t. & i. **1.** (జరిగిన) సమాచారము తెచ్చు, వాస్తవమని గ్రహించినది నివేదించు, వార్తగాచెప్పు, సాకీగా కథనముచేయు, వర్ణించు లేదా మరలచెప్పు, ఇతరులు చెప్పినట్లుగా తెలియజేయు, అధికారికముగా లేదా ఔపచారికముగా ప్రకటించు, (నేరమును గూర్చి, నేరస్తునిగూర్చి) అధికారులకు నివేదించు, ఫిర్యాదుచేయు, వచ్చినట్లు లేదా చేరినట్లు నివేదించు, (*~s open water at pole, pole to be accessible, that he reached pole; it is ~ed,* అందరు అనుకొనుచున్నారు; *~ed all details of the scene to me,* దృశ్యపు వివరములన్నియు పూనగ్రుచ్చినట్లు నాకు తెలిపినాడు; *my actual words & those ~ed to you were quite different,* నేను చెప్పినదానికి వాడు మీకు చెప్పినదానికి హస్తిమశకాంతరము భేదమున్నది; *~ed speech,* పరోక్షకథనము; *chairman of committee ~s bill to House,* కమిటీ అధ్యక్షుడు తన నిర్ణయమును విధానసభకు బిల్లు యొక్క రెండవ, మూడవ పఠనముల మధ్యకాలములో నివేదించును; ‖ *~ progress,* అంతవరకు జరిగిన ప్రగతినిగూర్చి తెలుపుము; *move to ~ progress,* House of Commons లో అవరోధము కల్పించుటకై చర్చను ఆపుటకు ప్రతిపాదించు; *all variations are to be ~ed daily,* హెచ్చుతగ్గులన్నియు ప్రతిదినము ప్రకటించవలెను; *shall ~ you, your unpunctuality, to senior partner,* మీరు వేళకు సరిగా రాకపోవుటనుగురించి అగ్రభాగస్థునికి ఫిర్యాదుచేస్తాను). **2.** మాటకు మాట సరిగావ్రాయు లేదా సారాంశముల్రాయు లేదా ప్రచురణార్థమై వివరములను వ్రాయు (*~ law, case, proceedings, meeting,* కోర్టుకేసు వ్యవహారములు, కార్యవాహి చర్యలు, సమావేశ వివరములు వ్రాయుము; also abs., as *reports for* The Times, 'The Times' పత్రికకు (ప్రచురణార్థమై) విశేషించు). **3.** నివేదికపంపు **4.** పరిస్థితిని గూర్చి తెలుపు (*~s well of the prospects,* భావిశుభములగూర్చి మంచిగా తెలుపుచున్నాడు; *is badly ~ed of,* బాగుగాలేనట్లు తెలిపెను). *~*ABLE a., *~*AGE n., *~*ER¹ n.

report², n. **1.** వదంతి, వినికిడి, (*mere ~ is not enough to go upon,* కేవలము వదంతిని నమ్మి సాగిపోవుటకు వీలులేదు; *the ~ goes,* అని అనుకొనుచున్నారు): గురించి చెప్పెడి తీరు, ప్రసిద్ధి, (*things of good ~,* మంచివని చెప్పబడు విషయములు; *faithful through good & evil ~,* మంచిగాని, చెడుగాని నమ్మకముగా చెప్పును). **2.** విచారణానంతరము లేదా ఆలోచించిన తరువాత చెప్పెడు వృత్తాంత వివరణము లేదా అభిప్రాయము, పత్రికలలో ప్రచురణార్థమై ఒక దృశ్యము, సంభాషణము లేదా న్యాయస్థాన వ్యవహారముగురించి చేయు వర్ణనము, సారాంశము లేదా పునః కథనము, ‖(*~ stage,* కమిటీవారు నివేదికను సమర్పించిన తదుపరి House of Commons లో బిల్లుపై చర్చసాగించు దశ); పాఠశాలలో విద్యార్థి కృషి, నడత మొ. వానిని గురించి నియతకాలములందు తెలుపు వృత్తాంత వివరణము. **3.** ప్రేలుడుధ్వని (*went off with a loud ~,* గొప్ప గర్జనచేసి వెడలిపోయెను).

repos|e¹, v.t. (నమ్మకము మొ. వి) ఉంచు. *~*AL n.

repose², v.t. & i., & n. **1.** విశ్రాంతి తీసికొను; శయనించు; విశ్రాంతినిచ్చు, విశ్రమించి అలసట తీర్చుకొను; పరుండు, పరుండజేయు, అనుకొనియుండు, ఆధారపడు (*the whole system ~s on fear,* వ్యవస్థ అంతయు భయముపై ఆధారపడియున్నది); (of memory etc.) చాలసేపు ఆలోచించు, జ్ఞాపకముచేసికొను. **2.** n. విశ్రాంతి, ఆటవిడుపు లేదా విరామము, నిద్ర, నిశ్చలత, స్థాణుత్వము, ప్రశాంతత; ప్రశాంత ప్రభావము, చిత్రకళలో సమరసమైన పొందిక, స్థైర్యము, నెమ్మదిగల స్వభావము (esp. *lacks ~,* స్థైర్యహీనుడు). *~*FUL a., *~*fulLY² adv.

repository, n. **1.** ఉంచుచోటు లేదా పాత్ర; వస్తుభాండాగారము, వస్తుప్రదర్శన శాల, గిడ్డంగి, ఉగ్రాణము, అంగడి లేదా కొట్టు (*book, person etc., is a ~ of curious information,* విచిత్ర సమాచారము గల పుస్తకము, వ్యక్తి); స్మశానము. **2.** అంతరంగికుడు, నమ్మకస్థుడు.

repossess etc. See RE- 9.

repost. See REPOSTE.

repot. See RE- 8.

repousse, a. & n. పైకి ఉబ్బెత్తుగాను, లోపల బోలుగాను కొట్టిన అలంకారిక లోహ వస్తు సంబంధి (నిర్మాణము). [F]

rep. See REP¹.

repped, a. పొంత అల్లిక గుడ్డవంటి ఉపరితలముగల.

reprehlend, v t. చీవాట్లుపెట్టు, నిందించు, తప్పులెంచు లేదా దోషారోపణముచేయు. *~*hensIBLE a. *~*ensibLY² adv., *~*enSION n.

represent, v.t. **1.** వర్ణించు, చిత్రించు లేదా ఊహాకల్పనచేయు, రూపించు లేదా రూపకల్పనచేయు, పోలికను మనస్సున నిలుపు లేదా ఇంద్రియ గోచరముచేయు, ప్రతిరూపముగనిల్చు, (*can you ~ infinity to yourself?,* నీకై నీవే అనంతత్వమును భావించగలవా?, *can only ~ it to you by metaphors,* దృష్టాంతముల (రూపకములు, ఉపమలు) ద్వారా మాత్రమే నీకు నిరూపించగలము; *picture ~s murder of Abel,* Abel హత్యను చిత్రము నిరూపించుచున్నది; *is ~ed in hunting costumes,* వేటవేషముతో చిత్రింపబడినాడు). **2.** (నడవడిని ప్రభావితముచేయు వాస్తవములను) మనసుకెక్కింప ప్రయత్నించు, బుద్ధిచెప్పు లేదా హితోపదేశముచేయు, (*~ed the rashness of it, that it could not succeed,* వేగిరపాటు విజయముచేకూర్చదని బుద్ధిచెప్పెను). **3.** అగునట్లు నిరూపించు, చెప్పు, వలె వర్ణించు లేదా చిత్రించు (*am not what you ~ me to be* or *as,* నీవు చిత్రించినట్టి వాడను కాదు; *in the corner is the Pope ~ed as a beggar,* ఆ మూలన Pope ఒక బిచ్చగాడుగా చిత్రింపబడినాడు; *~s that he has* or *himself to have seen service*). **4.** (నాటకము మొ. వి) నటించు, రంగస్థలముపై పాత్రధరించు. **5.** ప్రతికగాచేయు, మూర్తిభవించినట్లు నటించు, ప్రాతినిధ్యమువహించు,

అనురూపమగు లేదా సంవదించు, మాదిరిగా నుండు, (*sovereign* ~*s majesty of State*, రాజ్యముయొక్క ఘనతకు రాజు ప్రతీక (గా నుండును); *inch of rain* ~*s 100 tons to acre*, ఒక అంగుళము వర్షము ఎకరానికి నూరు టన్నులతో సంవదించును; *globe* ~*s totality*, సామస్త్యమునకు భూగోళము ప్రాతినిధ్యము వహించును; *camels are* ~*ed in the New World by llamas*, దక్షిణ అమెరికాలో llama జంతువులు ఒంటెలకు ప్రాతినిధ్యము వహించును: *Welsh football is* ~*ed in the team by Morgan*, వేల్సుదేశము పాదకందుక క్రీడాబృందమునకు Morgan ప్రాతినిధ్యము వహించెను). 6. స్థానమును పూరించు, ప్రత్యామ్నాయమగు లేదా ప్రతినియోజితుడగు, ఒకరికి మారుగా మాట్లాడుటకు అధికారముగల వాడగు, House of Commons కు సభ్యుడుగా పంపబడు, (*King was* ~*ed by the Duke of Norfolk*, Duke of Norfolk రాజుగారికి మారుగా ప్రాతినిధ్యము వహించెను; *members* ~*ing urban constituencies*, పట్టణ నియోజక వర్గములకు ప్రాతినిధ్యము వహించు సభ్యులు). ~ABLE a., ~ATION n. (*proportional* ~*ation*, నైష్పత్తిక ప్రాతినిధ్యము). ~ationAL a.

representative, a. & n. 1. సూచకమైన, సంకేతాత్మకమైన, (*a group* ~ *of the theological virtues*, ధర్మశాస్త్రీయ గుణములను సూచించు సముదాయము); మనోగోచరమగునట్లుచేసెడి (*imagination is a* ~ *faculty*, కల్పన అనునది మనోగోచరమగునట్లుచేయు శక్తి); ఒక వర్గము లేదా వర్గములకు విశిష్ట ప్రాతినిధ్యము వహించెడు, మొత్తము లేదా అనేక వర్గములయొక్క విశిష్టమైన మాదిరులుగల, (*the truth of an allegory is* ~, *not literal*, సాధ్యవసాయపు సత్యము మాదిరికేకాని అక్షరముల కాదు; *call a meeting of* ~ *men*, విశిష్ట ప్రతినిధుల సమావేశము జరుపుము; *a very* ~ *selection*, కేవల విశిష్ట ప్రతినిధుల ఎంపిక); ఎన్నికైన ప్రతినిధులతో కూడిన (~ *chamber, house* etc.), అట్టి నియోజకుల ప్రాతినిధ్యముపై ఆధారపడిన (~ *government, institutions*). ~LY² adv., ~NESS n. 2. n. మచ్చు, నమూనా, విశిష్ట మూర్తిమత్త్వముగల సాదృశ్యము; ఒక వ్యక్తియొక్క ప్రతినిధి, ప్రత్యాయోజితుడు, ప్రత్యామ్నాయము, వారసుడు; U.S. ప్రతినిధి సభ్యుడు, (*House of R*~*s*, U.S. కాంగ్రెసు దిగువసభ).

repress, v.t. అపు, నిరోధించు, అణచు, క్రిందికి త్రొక్కు, హతమార్చు, అణగద్రొక్కు, ప్రబలకుండునట్లుచేయు, కల్లోలమునణచు. repressION n. (esp., in psych., of natural promotings, స్వాభావిక ప్రవృత్తుల నిగ్రహము లేదా ఇంద్రియ నిరోధము). ~IVE a.

repriev|e, v.t., & n. 1. (నేరముచేసిన వానిపై విధింపబడిన)మరణదండనమును కొంత కాలమువరకు నిలిపివేయు లేదా ఆలస్యము చేయు; (fig.) తాత్కాలికముగా విరామమును లేదా విశ్రాంతిని ఇచ్చు. 2. n. మరణ దండనమును తాత్కాలికముగా నిలిపివేయుట; మరణదండనము నిలుపుదల లేదా ఇతర శిక్షగామార్చు ఆజ్ఞాపత్రము; తాత్కాలిక విరామము లేదా విశ్రాంతికాలము.

reprimand, n.,& v.t.(చేసిన తప్పునకు)అధికార పూర్వకముగా నిందించు(ట), మందలించు(ట), చీవాట్లుపెట్టు(ట).

reprint. See RE- 8.

reprisal, n. 1. (hist.). ప్రతీకారమునకై పరదేశ ప్రజలను వారి ఆస్తులను బలాత్కారముగా స్వాధీనము చేసికొనుట, పరదేశ ప్రజలపై ప్రతీకారము (*letters of* ~, అందుకు ప్రభుత్వమిచ్చెడి ఆజ్ఞాపత్రము). 2. ప్రతీకార చర్య (usu. *make* ~*s* or ~, ప్రతీకారము తీసికొను).

reprise, n. 1. (law). భూమి ఆస్తినుండి ఏటేట చెల్లించవలసిన శుల్కము (*beyond, besides, above*, ~*s*, వన్నులన్నియు కట్టగా మిగిలిన ఆస్తి). 2. (rare). ఆపివేసిన పనిని తిరిగి ప్రారంభించుట, పునరారంభము, ఒకేసారి చేయుటకు వీలులేని పనికై నిర్ణయించిన కాలవిభాగములలో ఒకటి.

reproach, v.t., & n. 1. మందలించు, దూషించు లేదా నిందించు; తిట్టు, ఉరిమి చూచు (*his eyes* ~ *me*, అతని తీక్ష్ణ దృక్కులు నన్ను మందలించును); ~ingLY² adv. (rare) for ~*fully*). 2. n. అవమానము లేదా అపకీర్తి తెచ్చునది, కళంకము (*the state of the roads is a* ~ *to civilization*, రోడ్డుల దుస్థితి నాగరకతకే అవమానకరము); ~LESS a. (rare for *irreproachable*, వేలెత్తి చూపరానిది); అప్రతిష్ఠ లేదా దుర్భాషణము, అవమానకర పరిస్థితి, (*live in* ~ & *ignominy*, దూషణకు అపకీర్తికి లోనగు; *the things that had brought* ~ *upon him*, అతనికి అపకీర్తి తెచ్చిన విషయములు; *has taken away my* ~, నాపై నిందను తొలగించెను); దూషణము, తిట్టు, నింద (*abstain from* ~, దూషణమునకు దూరమగు. *heap* ~*es on*, తిట్లు ప్రోగుపోయు; *the mute* ~ *in his eyes*, అతని వీక్షణములందున్న మూగతిట్లు; *term of* ~, తిట్టుమాట). ~FUL a., ~fulLY² adv., ~fulNESS n.; (pl.) Good--Friday chiefly R.-C. set of antiphons & responses representing ~es of Christ to people.

reprob|ate¹, v.t. అసమ్మతముచూపు, అసంతృప్తిచెందు, తిరస్కరించు; దైవగర్హణపాత్రుడగు, మోక్షదూరుడగు. ~ATION n.

reprobate², a. & n. దైవముచే పరిత్యజింపబడిన (వాడు), కరడుగట్టిన పాపి, పతితుడైన, భ్రష్టుడైన, అనీతిపరుడైన.

reproduce etc. See RE- 8.

reproof¹, n. నిందించుట, మందలింపు (*a word, glance, of* ~, మందలింపుమాట, మందలింపుచూపు; *spoke in* ~ *of idleness*, సోమరితనముగూర్చి నిందించుచు ఉపన్యాసమిచ్చెను); గద్దింపు లేదా నిందా వాక్యము.

reproof², v.t. (కోటు మొ. వానిని) నీరు లోపలికి చొరకుండునట్లు తిరిగి బాగుచేయు.

reprov|e, v.t. గద్దించు, చీవాట్లుపెట్టు(person, rarely sin etc.). ~ingLY² adv.

reprovision. See RE- 8.

reps. See REP¹.

reptant, a. (nat. hist.). ప్రాకెడు.

reptile, n. & a. 1. ప్రాకెడు జంతువు లేదా సరీసృపము; సర్పములు, బల్లులు, మొసళ్ళు, తాబేళ్ళు మొ. ప్రాకెడు వర్గమునకు చెందిన ప్రాణి. reptilIAN a.& n., reptilIFEROUS, reptilIFORM, aa.; పరమనీచుడు లేదా పరమక్షుద్రుడు. 2. adj. (జంతువులకు సంబంధించిన) ప్రాకెడు; నీచమైన, క్షుద్రమైన (*the* ~ *press*, ప్రభుత్వమువారి తొత్తు వార్తాపత్రికలు).

republic, n. ప్రజాప్రభుత్వముగల రాజ్యము, గణతంత్రరాజ్యము, కామన్వెల్తు లేదా రాష్ట్రమండలి; (in France) *Third R~* 1817-1940, *Fourth R~* 1947-58, *Fifth R~*1958—; (fig.) సర్వసమానత్వము గల సభ్యులుగల మానవుల లేదా పశువులసమాజము (*the ~ of letters,* సాహిత్యవేత్తలు, సాహిత్యము).

republican, a. & n. **1.** ప్రజాప్రభుత్వ సంబంధమైన, గణతంత్ర రాజ్యము(లు)గా ఏర్పడిన. **2.** ప్రజాప్రభుత్వవాది. **3.** (*R~*). U.S. లోని Republican party అను రాజకీయపక్ష సభ్యుడు (opp. DEMOCRAT). **4.** గుంపులుగా నివసించెడి (పక్షులు). ~ISM(3) n., ~IZE(3) v.t.

republish etc. See RE- 8.

repudi|ate, v.t. & i. **1.** (భార్యను) పరిత్యజించు, విడిచిపెట్టు. **2.** సంబంధము వదలుకొను, బాధ్యతలేదను, త్రోసిపుచ్చు, జోక్యమును నిరాకరించు, కాదను. **3.** అధికారమును మన్నించకుండు, విధేయతను నిరాకరించు, బాధ్యతను తప్పుకొను, అప్పు ఎగవేయు; (ప్రభుత్వము) ప్రజాఋణమును ఎగవేయు. ~ATION, ~atOR, nn.

repugn, v.t. & i. (rare) ఎదిరించు లేదా ప్రతిఘటించు; విరుద్ధముగా ప్రవర్తించు; ఎదిరించి పోరాడు; విరోధముతో మెలగు, ప్రతికూలముగానుండు.

repugnance, n. అసంగతత్వము, భావముల-ప్రకటనల- స్వభావముల అసామంజస్యము, (*of, between, to, with*); విరోధము, అనిష్టము, అసహ్యము, (*to, against*).

repugnant, a. ప్రతికూలమైన, అసంగతమైన; (poet.) పెడసరమైన, లొంగని; ఎదుర్కొనెడి; అరుచికరమైన, అసహ్యమైన.

repullul|ate, v.i. (rare) తిరిగి మొలకెత్తు, తిరిగి అంకురించు; (వ్యాధి) తిరుగబెట్టు, మరల అగు. ~ATION n.

repuls|e, v.t., & n. **1.** వెనుకకు తరిమివేయు, (శత్రువును, దాడిని) ఆయుధబలముతో తిరుగగొట్టు; (fig.) వాదనలో ఓడించు; (స్నేహమును, స్నేహితుని) దూరముచేయు, నిరోధించు, (ప్రార్థనను, ఈవిని లేదా ప్రార్థించువానిని, ఇచ్చువానిని) నిరాకరించు. **2.** n. వెనుకకు తరిమికొట్టుట, వాదములో పరాస్తముచేయుట, దూరముచేయుట;నిరాకరించుట, (*inflict, meet with, suffer ~* or usu. *a ~e,* వెనుకకు పారిపోవునట్లుచేయుట, త్రిప్పికొట్టుట, ఎదుర్కొనుట, తరిమివేత లేదా ఓటమి పాలగుట).

repulsion, n. **1.** వెనుకకు త్రిప్పికొట్టుట (rare). **2.** (phys.). పరస్పరము వికర్షించుకొను లేదా దూరమును పెంచుకొను పదార్థముల ధర్మము, వికర్షణ (opp. ATTRACTION; also fig.); *capillary ~,* పాదరసమువంటి ద్రవముల ధర్మము (గొట్టపు అంచులకు అంటుకొనకుండ ఉపరితలము ఉబ్బెత్తుగ ఉండు లక్షణము). **3.** అనిష్టత, ద్వేషము, అసహ్యము.

repulsive, a. **1.** (poet.). ప్రతిఘటించెడి లేదా నిరోధించెడి. **2.** (phys.). వికర్షకమైన. **3.** (నడవడి మొ. వి) దగ్గరకు రానీయని, నిరాదరమైన, సానుభూతిలేని, (arch.). **4.** అసహ్యమును ఉద్దీపింపజేయునట్టి, జుగుప్సాకరమైన, అసహ్యమైన, విసుగుపుట్టించెడి. ~LY² adv., ~NESS n.

repurchase, repurify. See RE- 9.

reputabl|e, a. మంచి పేరుప్రతిష్ఠలుగల, గౌరవనీయమైన, పూజ్యమైన. ~LY² adv.

reputation, n. ఒక వ్యక్తి లేదా వస్తువు యొక్క శీలగుణములగూర్చి చెప్పుకొను కీర్తి (*has not justified his ~,* అతడు తన కీర్తికి తగిన న్యాయము చేయలేదు); ఖ్యాతి, మంచిపేరు, మాన్యత, గౌరవము, సత్కీర్తి (*persons of ~,* కీర్తిప్రతిష్ఠలుగల వ్యక్తులు; *has a ~ for integrity,* నిజాయితీకి ప్రఖ్యాతి గడించినవాడు); ఖ్యాతి లేదా అపఖ్యాతి (*has the ~ of racking his tenants,*తన బాడుగవాళ్ళను పీడించుకొనితిను అపఖ్యాతి అతనికి కలదు; *has the ~ of being* or *of the best shot in England,* ఇంగ్లాండు దేశములో ఉత్తమ లక్ష్యశుద్ధి కలవాడు లేదా గురికలవాడు అని అతనికి ప్రఖ్యాతికలదు).

repute, v.t., & n. **1.** (Rare in active) భావించు, ఎంచు, గణించు, (pass.) గణింపబడు, భావింపబడు, ఎంచబడు (with compl., *to* be, or *as*; *is ~ed the best doctor* or *to be* or rarely *as the best,* అందరికంటె ఉత్తముడైన వైద్యుడుగా గణింపబడెను); (pass.) మంచిపేరు లేదా చెడ్డపేరు కలిగియుండు, ఖ్యాతుడగు లేదా అపఖ్యాతుడగు; (p.p.) నిజమునకు కాకున్నను లోకరూఢమగు లేదా ప్రసిద్ధమగు (*his ~ed father,* అతని తండ్రిఅని రూఢియైనవాడు; *his ~ed clemency,* రూఢికెక్కిన అతని దాక్షిణ్యము; || *~d pint,* pint పరిమాణము గలదని చెప్పబడెడి (నిజముగా imperial pint కొలతకు సరితూగని). **reputedLY²** adv. **2.** కీర్తి, గౌరవము, యశస్సు, ఖ్యాతి.

request, n., & v.t. **1.** దేహియనుట, కోరుట, అభ్యర్థన, ప్రార్థన లేదా మనవి, కోరిన వస్తువు (*came at his ~,* అతని కోరికపై వచ్చెను; *shall make two ~s,* రెండు కోరికలు అడుగుదము; *you shal have your ~,* నీ కోరిక లేదా అభ్యర్థన తీరును; *make ~ for,* దానికై మనవిచేయు; *by ~,* అభ్యర్థనపై); అవసరమైన స్థితి లేదా కోరునట్టి స్థితి, ఆవశ్యకత లేదా అక్కర, (*is now in great, came into, ~,* దాని అక్కర అమితముగాఉన్నది). **2.** v.t. అనుమతించుమని అర్థించు, అడుగు, వేడు, కోరు, ప్రార్థించు, ప్రాధేయపడు, వేడుకొను (*~ candid consideration,* మనసువిప్పి విచారించుమనికోరు, *~* person's *presence,* వ్యక్తిని ఉండుమని ప్రాధేయపడు); అడుగు, చేయుమనికోరు.

requicken. See RE- 9.

requiem, n. మరణించినవారి ఆత్మశాంతికై పాడెడిప్రార్థనగీతము, ఆ గీతమునకుకూర్చెడి రాగము, శోకగీతము.

requiesc|at, n. మరణించిన వ్యక్తి ఆత్మశాంతికై ప్రార్థించుట; *~ at, ~ ant,in pace,* abbr. R.I.P., అతని లేదా ఆమె ఆత్మకు శాంతికలుగుగాక అని రోమన్ కాథొలిక్కుల సమాధి శిలలపైనుండు శాసనము. [L]

require, v.t. & i. **1.** (వ్యక్తిని) ఆదేశించు, (వ్యక్తిని) చేయుమని అడుగు, కోరు, అపేక్షించు, (*they ~ me* or *of me to appear,* వారు నా రాకను కోరుదురు); కర్తవ్యముగా అడుగు, కోరు (*they ~ my appearance, an oath of me, a gift at my hands, that I should appear,* వారు నన్ను రావలసినదని చెప్పిరి, నన్ను ప్రమాణము చేయవలసినదనిరి, నా చేతిమీదుగా బహుమతిని ఇమ్మనిరి, నన్ను తప్పనిసరిగా రావలసినదనిరి). **2.** నిర్దేశించు, విధించు, ఆజ్ఞాపించు (*had done all that was ~d by the Act,* చట్టము నిర్దేశించినదంతయు చేసెను). **3.** అవసరపడు, అపేక్షించు సిద్ధికై ఆధారపడు (*the emergency ~s it, that it should be done,*

దానిని తప్పనిసరిగా చేయుట అత్యాయిక పరిస్థితిలో అవసరమగును: *irony ~s care in its use,* వక్రోక్తి ప్రయోగమున జాగ్రత్త అవసరము; *land ~s 10 lb. of seed to the acre,* ఎకరము భూమికి 10 పౌనుల విత్తనము అవసరము; *place would ~ an army to take it,* ఆ ప్రదేశమును పట్టుకొనుటకు ఒక సైన్యము అవసరము; *machine ~s no attention,* యంత్రముపై శ్రద్ధచూప నవసరములేదు; *it ~d all his authority to keep them in hand,* వారిని వశముచేసికొనుటకు ఆతడు తన అధికారము సర్వము వినియోగింపవలసివచ్చెను). 4. (rare). || అవశ్యమగు (*do not tie it more tightly than ~s,* దానికి అవశ్యకమైనదానికంటె ఎక్కువగా బిగించి కట్టకుము). ~MENT n.

requisite, a. & n. 1. సందర్భము ననుసరించి అవశ్యకమైన, విజయమునకు లేదా నిర్వహణమునకు అగత్యమైన, అవసరమైన, వాంఛితమైన. ~NESS n. 2. n. అవశ్యకత, ఏదేని ఉద్దేశసిద్ధికి అవసరమైనది.

requisition, n., & v.t. 1. అవశ్యకతా నివేదనము, కోరిన కోరిక, లిఖితపూర్వకమైన ఆదేశము లేదా ప్రార్థన; సైనికావసరములు మొ. వానికై వస్తుసంభారములు సమకూర్చవలసినదిగా ఒక పట్టణముపై విధించిన ఆదేశము; వినియోగము (*is under* or *in ~,* వినియోగములో ఉన్నది; *put in, call into, ~,* వినియోగించు, వాడకముచేయు). 2. v.t. యుద్ధావసరములకు సరఫరాలడుగు; అట్టి సరఫరాలను పట్టణములు మొ. వానినుండి కోరు; వినియోగించు, అవసరమునకై అడుగు.

requit|e, v.t. ప్రతిఫలముగా లేదా ప్రతీకారముగా తిరిగి చెల్లించు; ప్రత్యుపకారముచేయు, ప్రత్యపకారముచేయు; బదులుకు బదులు చేయు (*~e like for like,* ప్రేమకు ప్రేమ బదులుగా చెల్లించు, సరిసమానమైనదానిని తిరిగి చెల్లించు. ~AL(2) n.

re-read. See RE- 8.

reredos, n. చర్చిలో - వేదిక వెనుక గోడపై అమర్చిన సాలంకృత యవనిక.

res, n. వస్తువు (*~ judicata,* = CHOSE JUGEE, ఇతఃపూర్వమే తీర్మానమైన కేసును మరొకమారు విచారించుట వృథా); ఆస్తి (*~ angusta domi,* దారిద్ర్యము, పేదరికము). [L]

resaddle, resale etc. See RE- 9.

rescind, v.t. తోసివేయు, కొట్టివేయు, రద్దుచేయు, నిరసించు. rescissION n.

rescript, n. 1. ధర్మవిషయమున మార్గనిర్దేశమునకై న్యాయాధిపతి చేసిన విన్నపమునకు రోమన్ చక్రవర్తి ఇచ్చు లిఖితరూపక సమాధానము; ఒక ప్రశ్నకు సమాధానముగా పోప్ ఇచ్చు తీర్పు, పోప్ చేసిన నిర్ణయము. 2. రాజశాసనము, ప్రభుత్వ ప్రకటనము. 3. పునర్లిఖితమైనది, పునర్లేఖనము; లేఖన సామగ్రి, మూలప్రతి.

rescu|e, v t., & n. 1. (దాడి, నిర్బంధము, అపాయములనుండి) రక్షించు, తప్పించు; (law) (వ్యక్తిని) చట్టవిరుద్ధముగా విడుదల చేయు, (సొత్తును) బలాత్కారముగా రాబట్టుకొను. ~ER[1] n. 2. n. అపహరణము, పరిత్రాణము, విముక్తి, చట్టవిరుద్ధమైన విడుదల, దౌర్జన్యముతో రాబట్టుకొనుట; *~e (bid),* bridge పేకాటలో స్వపక్షపు ఆటగానిని క్లిష్టస్థితినుండి తప్పించుటకై వేయు ఎత్తు.

research, n., & v.i. 1. ఏదైన ఒక విషయమును గూర్చి జాగరూకతతోచేయు అన్వేషణము లేదా విచారణ; (usu. pl.) ఒక విషయమునుగూర్చి శాస్త్రీయ అధ్యయనముచేసి క్రొత్త అంశములను కనుగొను ప్రయత్నము, విమర్శనాత్మక లేదా సూక్ష్మపరిశీలనము, పరిశోధన, (*his ~es have been fruitful,* ఆతని పరిశోధనలు సఫలీకృతమైనవి; *is engaged in ~,* పరిశోధనలో నిమగ్నుడై యున్నాడు). 2. v.i. పరిశోధించు. ~-ER[1] n.

reseat. See RE- 8.

resect, v.t. (surg.). (ఎముక, మృద్వస్థి మొ. వానిని) చెక్కి లేదా కత్తిరించి సరిచేయు లేదా పొందికపరచు. resectION n.

reseda, n. 1. ఒకరకపు పూలమొక్క, mignonette & dyer's weed మొ. వి. 2. mignonette వంటి లేత ఆకుపచ్చరంగు.

reseek, see RE- 8; **reseize** etc., **resell,** RE- 9.

resembl|e, v.t. పోలియుండు, సదృశమై యుండు లేదా సమరూపముగానుండు. ~ANCE (*to, between, of*) n., ~ANT (*to*) a. (rare); (arch.) అదేమాదిరిగానుండు.

resent, v.t. కోపపడు; ఆగ్రహించు లేదా (అవమానము, హాని జరిగినందుకు) అనిష్టము కలిగియుండు, అనిష్టమునుతెలుపు. ~FUL a., ~fulLY[2] adv., ~MENT n.

reservation, n. కృతధర్మములలో; (eccl.) క్రైస్తవమతమున ఖాళీఅయిన పదవియందు నియమించుటకు పోప్‌కు గల హక్కు, పాపవిముక్తిని ప్రసాదించుటకు మతాధ్యక్షునకు గల అధికారము, ప్రభుభోజన సంస్కారానంతరము నివేదిత ప్రసాదములలో (రొట్టెలో) కొంత భాగమును ఉద్దిష్ట ప్రయోజనమునకై మిగిల్చియుంచు ఆచారము; (law) ఇతరుల స్వాధీనానుభవమునకిచ్చు ఆస్తిలో తాను కొంత నిలుపుకొన్న హక్కు, (దస్తావేజులో) అట్టి హక్కును కలుగజేయు నిబంధనాంశము; దేశీయ జాతుల ఆక్రమణకై ప్రత్యేకింపబడిన భూప్రదేశము; మితి, పరిమితి లేదా అవధి (*mental ~,* కథనము, ప్రమాణము మొ. వాని విషయమున స్పష్టముగా తెలుపక వ్యంగ్యముగా సూచించు అభ్యంతరము); *(నౌకలో, హోటలులలో, రైలుబండిలో కూర్చొను స్థలమును ప్రత్యేకముగా) అరక్షితము చేసికొనుట.

reserv|e[1], v.t. 1. (వాడకము, అనుభోగము మొ. వానిని) నిలిపిఉంచు లేదా స్థగితము చేయు) ముల్తవీచేయు లేదా వాయిదావేయు, ముందు అవసరమునకై వెనుకవేయు, (*~e oneself for,* తన శక్తులు అంతవరకు వెచ్చింపకుండు). 2. చట్టమురీత్యా ముందుగా స్వామ్యమును ఆకట్టుకొను; *~ed seats,* వినోదశాలలు మొ. వానిలో అరక్షిత ఆసనములు; || *~ed list,* కార్యశీలి ఉద్యోగమునుండి తొలగించి అవసరమైనచో పిలుచువారి పట్టికలో చేర్చిన నౌకాదళోద్యోగులు); (pass.) విధినిర్దిష్టమగు. 3. ఒక ప్రత్యేకోపయోగమునకై లేదా విధికై నిర్దేశించు. 4. (p.p. as adj.). ముభావముగానుండెడి, ఊరకుండెడి, స్వాభిప్రాయము పలికగా ప్రకటింపని. ~edLY[2] adv.

reserve[2], n. 1. భవిష్యదుపయోగమునకై అదనపు నిలువలను లేదా రొక్కమును అట్టిపెట్టుట, (*banker's ~,* బ్యాంకరు ప్రత్యేకించిన నిలువను లేదా అవసరమునకుగాను చేతిలో నిలువఉంచుకొను డబ్బు; *has a great ~ of energy,* విస్తారమైన శక్తి నిలువ ఉన్నది; often attrib., as *his ~ strength,* ఆతని నిలువబలము). 2. (Mil., sing. or pl.) మార్బలముగాగాని, తిరోగమన సమయమున రక్షణకుగాని సైనిక

చర్యలనుండి నిలిపియుంచిన సైన్యము, అత్యయిక పరిస్థితులందు అవసరమైనచో వాడుకొనుటకు విమాన నౌకా సాధారణ నియమిత సైన్యములకు వెలిగానుండు మార్బలము, అట్టి దళముల సభ్యుడు (also reservIST n.); (in games) అవసరమైనచో వాడుకొన వీలుగా ఎంచుకొను అదనపు ఆటగాడు. 3. వాడకుండ చేతికందుబాటులో నుంచబడినది (*has it in* ~, దానిని అదనముగా ఉంచినారు). 4. ప్రత్యేక ప్రయోజనార్థము నిర్దిష్టమగు ప్రాంతము (*game* ~, వేటకై ప్రత్యేకించిన ప్రాంతము). 5. (ప్రదర్శనములందు) వేరొకటి అనర్హమైనచో ఆ ప్రదర్శన వస్తువునకు బహుమతికి అర్హమగునని తెలుపు విశేష యోగ్యత. 6. ఒక వస్తువునుగూర్చిన పరిధి అపవాదము, నిబంధన లేదా యోగ్యత (*I accept your statement without* ~, మీరు చెప్పినదానిని నిర్బంధముగా అనగా సంపూర్ణముగా ఆమోదించుచున్నాను; *sale* or *auction without* ~, ఒక కనీసపుధర పలికిన గాని అమ్మబోము లేదా వేలము వేయబోము అను నియమము లేకుండ: ~ *price*, కనీసపు ధర; *we publish this with all* ~, *all proper* ~*s*, ఆమోద నిరపేక్షముగా దీనిని మేము ప్రకటింతుము). 7. కళ లేదా సాహిత్యపు వ్యక్తీకరణమున ప్రయోగించు లేదా చూపు ఆత్మసంయమనము, అతిశయోక్తిని లేదా అనౌచిత్యములను పరిహరించుట; మూకీభావము, దాపరికము, కలుపుగోలుతనములేమి, ఆర్ద్రతారాహిత్యము; ఉద్దేశ పూర్వకముగా వాస్తవమును అణచిపెట్టుట.

reservoir, n., & v.t. 1. కట్టిన పెద్ద జలాశయము, జలాధారము. 2. స్వాభావికముగ ఏర్పడిన జలాశయము, ద్రవము మొ. వానిని నిలువచేయు కట్టడము, ద్రవము ఉండునట్టి యంత్రభాగము లేదా శరీరావయవము, ద్రవకోశము (~ *pen*, తనకుతాను సిరా సరఫరాచేయు కలము); జ్ఞానము మొ. వాని నిధి. 3. జలాశయము మొ. వానిలో నిలువ చేయు.

||**reset**¹, v.t. & i. (దొంగసొత్తును) తీసికొను; దొంగసొత్తును కొను. ~tER¹ n.

reset², **resettle** etc., **reshape**, See RE- 8; **reship** etc., RE- 9; **reshuffle**, RE- 8.

reside, v.i. నివసించు, శాశ్వతముగా కాపురముండు (*at, in, abroad etc.*); (ప్రభుత్వాధికారులు) నివాసములందుండు; (*of power, rights* etc.) వ్యక్తి మొ. వానియందు నెలకొనియుండు; (of qualities) అంతర్నిహితమైయుండు, సహజమైయుండు.

residence, n. 1. నివసించుట, కాపురముండుట (*have, take up* one's ~, నివసింప నారంభించు; *honoured the place with her* ~, తన నివాసముచే ఆ స్థలమునకు గౌరవము కూర్చినది: ~ *is required*, ఉద్యోగులు మొ. వారు తమ ఉద్యోగపుచోటనే ఎల్లప్పటికిగాని, కొంతకాలముగాని కాపురముండి తీరవలెను: *in* ~, వాసముండుట). 2. నివాస స్థానము, ఇల్లు, భవనము, సౌధము, (*desirable family* ~ *for sale*, కుటుంబమునకు యోగ్యమైన నివాస భవనము అమ్మబడును).

residency, n. (hist.). భారతదేశపు స్వదేశ రాజాస్థానమున బ్రిటిషు పాలనలో Governor-general ప్రతినిధిగానుండు అధికారి నివాసము.

resident, a. & n. 1. నివసించెడి (*whether* ~ *at home or abroad*, స్వదేశమునగాని, పరదేశమునగాని నివసించెడి: *the* ~ *population*, నివాసముండెడి ప్రజ); (*of birds* etc.) దేశాంతరమునకు పోని; నిర్ణీత వాసస్థానముననే ఉండవలసిన, కార్యస్థాన సమీపముననే బసగల (~ *surgeon, tutor, political agent*, ఆసుపత్రి ఆవరణమందే కాపురముండు వైద్యుడు లేదా ఆవాసిక వైద్యుడు, ఆవాసికోపాధ్యాయుడు, ఆవాసిక రాజప్రతినిధి); అంతర్నిహితముగా ఉండెడి, సహజముగా నెలకొనియుండెడి (*a right* ~ *in the nation*, జాతియందు నెలకొనియుండు హక్కు లేదా పౌరహక్కు; *powers of sensation* ~ *in the nerves*, నరములందు సహజముగా నెలకొనియుండు సంవేదన శక్తులు). 2. n. పట్టణము లేదా తత్పరిసర స్థిరనివాసి (opp. *visitor*); స్వదేశ రాజాస్థానమున ఇండియా Governor-general ప్రతినిధిగా నివసించు అధికారి (hist.), బ్రిటిష్ వలసరాజ్యములందుండు బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి. ~SHIP n.

residential, a. నివసింపదగిన లేదా సొంత ఇండ్లుగల (~ *estate, street, quarter*, ఆవాసితక్షేత్రము, ఆవాసితవీధి, ఆవాసిత గృహము); నివాస సంబంధమైన, వాసస్థాన సంబంధమైన (*the* ~ *qualification for voters*, వోటర్లకుండు వాసస్థాన సంబంధమైన అర్హత).

residentiary, n. & a. 1. స్థిరనివాసియగు పాదిరి. 2. adj. ప్రభుత్వాధికారులు నివసింపదగిన, ప్రభుత్వాధికారి నివాసమునకు సంబంధించిన (usu. after n.: *Canon, Canonry* ~, స్థిరనివాసియగు మతసంఘ సభ్యుడు, సంఘము; *at his* ~ *house*, ఆతని స్థిర నివాస గృహమున).

residual, a. & n. 1. (math.) తీసివేయగా మిగిలిన (n., వ్యవకలన ఫలము, శేషము). 2. మిగిలియున్న, అవశిష్టమైన, అవశిష్టముగా విడువబడిన, (n., మిగిలినది, అవశిష్టముగా విడువబడినది). 3. (గణన దోషవిషయమున) ఇంకను తేల్పని లేదా తొలగింపని.

residuary, a. ఒక ఆస్తిలో శేషాంశమైన (~ *bequest, clause, legatee*, వీలునామాద్వారా దత్తావశిష్టము, దత్తావశిష్టమునకు సంబంధించిన వీలునామాలోని అంశము, దత్తావశిష్ట గ్రహీత); శేషాంశ సంబంధమైన, అవశిష్టాంశమైన, ఇంకను మిగిలియున్న, (*mere* ~ *substances*, కేవలము శేషించియున్న పదార్థములు; *the* ~ *aberration*, మిగిలియున్న చిత్తభ్రమ; *some* ~ *odds and ends*, అవశిష్టముగా ఉండిపోయిన తుక్కుముక్కలు).

residue, n. శేషము, మిగత, పరిశిష్టము, అవశిష్టము; చార్జీలు,అప్పులు వీలునామాద్వారా ఈయబడినవి పోగా మిగిలిన ఆస్తి: (chem. etc.) కాలినతరువాత, కాచిన తరువాత, ఆవిరియైన పిదప మిగిలియున్న పదార్థము, అవశేషము.

residuum, n. (pl. -*dua*) అవశేషము. (chem. etc.) కాలిన తరువాత లేదా ఆవిరి అయిన పిదప మిగిలియుండు పదార్థము, (లెక్కలలో) ఇంకను తేల్పని మొత్తము లేదా పొరపాటున మిగిలిపోయినది; సంఘములో నిమ్నజాతికి లేదా స్తరమునకు చెందిన జనము; తుక్కు, పిప్పి.

resign¹, v.t. & i. 1. (పదవి, హక్కు, సొత్తు, కర్చు, కార్యము, జీవితము, ఆశ మొ. వానిని) వదలుకొను, త్యజించు, విడిచిపెట్టు, హస్తగతము చేయు; ~ *oneself to* another's *guidance to sleep, rest, meditation*, ఇతరుల మార్గదర్శకత్వమునకు లోనగు, నిద్రాపరవశుడగు, విశ్రాంతుడగు, ధ్యాననిమగ్నుడగు). 2. తన ప్రారబ్ధమునకు తనను తన మనస్సును సమాధానపరచుకొను లేదా సరిపుచ్చుకొను, అనివార్య సంభవములను దుఃఖరహితుడై పరిగ్రహించు. ~ED¹ a., ~ed-

LY² adv. 3. పదవిని త్యజించు, ఉద్యోగమును చాలించుకొను లేదా విరమించుకొను.

resign², v.t. & i. తిరిగి చేవ్రాలు లేదా సంతకముచేయు.

resignation, n. కృదర్థములలో (RESIGN¹); esp.: పదవీత్యాగము, రాజీనామా, పదవీ త్యాగపత్రము లేదా రాజీనామా కాగితము (*give, send in,* one's ~, త్యాగపత్రము సమర్పించు): తితిక్ష, దుఃఖాదులను నిరాక్షేపముగా సహించుట, మౌనముతో కష్టములను ఓర్చుకొనుట.

resile, v.i. (Of elastic bodies) వెనుకకు చుట్టుకొను, ప్రతిక్షేపముచేయు, ఎదురు భిన్నించు లేదా వెనుకకు త్రుళ్ళు, లాగిన లేదా అదిమిన తరువాత యథాపూర్వరూప పరిమాణములను పొందు; స్థితిస్థాపక శక్తి లేదా తేలెడుగుణము (అభిమాశక్తి), తేరుకొను గుణము (స్వాస్థ్యశక్తి) కలిగియుండు. **resiliENCE, resiliENCY**, nn., **resiliENT** a.

resin, n., & v.t. 1. చెట్లనుండి వచ్చు జిగురు, రాసాయనిక క్రియవలన లభ్యమగు జిగురు పదార్థము; గుగ్గిలము, సర్జరసము. 2. v.t. రెజిన్‌తో మర్దించు లేదా తోము. ~IFEROUS, ~IFORM, ~OUS, aa., ~OID a. & n., ~ATE¹(3) n., ~IFY v.t. & i., ~IFICATION n., ~o- comb. form.

resipiscence, n. తప్పును తెలిసికొనుట, వివేకస్థితికి మరలుట. ~ENT a.

resist, v.t. & i., & n. 1. నిరోధించు, విజయవంతముగా ఎదిరించు, దూరముగాఉంచు లేదా దూరమునకు కొట్టు, చొచ్చుకొని రాకుండ అడ్డగించు, తిరుగకొట్టు, ప్రతిరోధించు లేదా ప్రభావమునకుగాని హానికిగాని లోనుగాకుండు, (ప్రక్షేపకములకు లేదా విసరివేయబడువానికి, ఆయుధమునకు, కొనకు, చలికి, వేడికి, తడికి, దాడికి, ప్రలోభమునకు, శక్తికి, అంటుకు లేదా సాంక్రామికతకు, ప్రభావమునకు, సూచనకు- దూరముగాఉండు; *who can ~ God's will?*, భగవంతుడనుకొన్నదానిని ఎవడు అడ్డగించగలడు?; *cannot ~ a joke*, నవ్వు వాపలేము). ~IBLE a., ~LESS a. (poet.), ~lessLY² adv. 2. ప్రతిరోధించు, ఎదిరించు, ప్రతిఘటించు లేదా అడ్డగించు, చేయ నిరాకరించు; *~ arrest*, నిర్బంధమును నిరాకరించు. 3. ప్రతిఘటనముచేయు, ఎదురు (తీత) చేయు. ~ANT, ~ENT, ~IVE, aa., ~ER¹ n. (|| *passive ~er*, 1902 చట్టముద్వారా Britain లో విధించబడిన విద్య పన్నును అధర్మమని చెల్లింప నిరాకరించిన వ్యక్తి), ~OR n. విద్యున్నిరోధక పరికరము. 4. n. (కాలికో మొ.వానికి) రంజనగ పూయు పూత.

resistance, n. 1. నిరోధము, నిరోధకశక్తి (*passive ~*, సాత్త్విక నిరోధము లేదా ప్రశాంత నిరోధము; *something with greater ~ for its weight than steel*, దాని బరువు మోయుటకు ఉక్కుకంటె ఎక్కువ నిరోధకశక్తి గల మరొక వస్తువు); *~ movement*, విజిత దేశములోని అవిజిత ప్రజల నిరోధకోద్యమము. 2. ఆటంకము, అడ్డు, ఒక వస్తువు మరొక వస్తువుపై కలిగించు ప్రభావమును అడ్డగించునది (*overcome the ~ of the air*, వాయు ప్రతిఘటనను జయించు; *~ of fluids varies with their specific gravity*, ద్రవపదార్థముల నిరోధకశక్తి (ప్రతిరోధక శక్తి) వాటి విశిష్ట గురుత్వము (విశిష్ట ఘనత్వము) ను బట్టి మారుచుండును; *line of ~*, నిరోధకశక్తి పనిచేయు దిశ; *take line of least ~, fig.*, అతిసులభోపాయమును పాటించు, అంటిముట్టకయుండు). 3. (విద్యుత్తు, అయస్కాంతము., ఉష్ణముల) అవాహకత్వము; (electr.) విద్యుత్ప్రసారమును ఒకచోట తప్పనిసరిగా నిరోధించుటకు వాడెడు యంత్రభాగము.

resistibility, n. నిరోధక గుణము, నిరోధకత్వము; నిరోధక శక్తి.

resole. See RE- 8.

resoluble, a. కరగింపదగిన, విభజింపదగిన, విశ్లేషింపదగిన.

resolute, a. (of person or his temper or action) దృఢసంకల్పముగల, నిశ్చయమైన, దృఢమైన, స్థిరమైన లేదా అచంచలమైన, సంకోచము పొందని, స్థిరనిశ్చయము గల. ~LY² adv.

resolution, n. 1. అంగములుగా విశ్లేషించుట, విడివడునట్లు చేయుట, విశ్లేషణము, రూపాంతరము చేయుట; (med.) చీము పట్టకుండ వాపు తగ్గిపోవుట; (pros.) రెండు లఘువుల స్థానములో ఒక గురువును చేర్చుట; (mus.) అపశ్రుతినుండి శ్రుతికి మారుట లేదా సరళీకరణము; (mech.) రెండుమూడు కలిసిన శక్తులకు బదులు సమానమైన ఒకే శక్తిని ప్రయోగించుట లేదా వియోజనము. 2. శంక, సమస్య, ప్రశ్న మొ. వాని పరిష్కారము. 3. శాసనసభ యందు గాని ప్రజా సమావేశమున గాని చేయు అభిప్రాయ ప్రకటనము (cf. MOTION), ఇందుకై చేయు ప్రతిపాదనము. 4. నిర్ణయము, నిర్ణయింపబడిన విషయము (*good ~s*, మంచి నిర్ణయములు). 5. దృఢమైన స్వభావము లేదా శీలము, దృఢసంకల్పము, కార్యశూరత.

resolutive, a. & n. 1. (గడ్డకట్టిన చీము రక్తములను) కరగించు శక్తిగల, విశ్లేషణకారి అయిన; n. అట్టి ప్రయోగము, లేదా విశ్లేషణౌషధము. 2. (law). *~ condition*, ఏ అంశము నెరవేర్చిన ఒడంబడిక నిర్వహింపబడినదగునో ఆ అంశము లేదా ఉద్దిష్టాంశము.

resolve, v.t. & i., & n. 1. విభజించు, (t. & i.; *into*), విడదీయు, విశ్లేషించు, భాగములుగా విడిపోవు, విచ్చుకొనిపోవు, మారు లేదా మార్చబడు, మనసా నిర్ణయించు లేదా తీర్మానించు, (*used vinegar to ~ the rocks*, బండలను కరగించుటకు అమ్లద్రవమును లేదా శాక్తికమును వాడిరి; *blood first coagulates & then ~s*, రక్తము ముందుగా కరడుగట్టి అటుతరువాత కరిగిపోవును, *thing is ~d*, వస్తువు విశ్లేషణమైపోయినది; *telescope ~s nebula into stars*, దూరదర్శిని కాంతిమేఘమును నక్షత్రములుగా విడదీసి చూపును; *inflammation, tumour, is ~d*, వాపు, కరడు, తగ్గిపోయినది; *House ~s itself into a committee*, విధానసభ ఒక కమిటీ ఏర్పాటుతో ముగిసినది; *might ~ Christianity into a system of morality*, క్రైస్తవమతము నైతిక వ్యవస్థగా మారుటకు అవకాశమున్నది): (mus.) అపశ్రుతిని శ్రుతిలోనికి మార్చు లేదా సరళీకరణముచేయు. 2. పరిష్కరించు, వివరించు, విశదీకరించు, నిర్ధరించు, (*all doubts were ~d*, సందేహములన్నియు తీరినవి; *~ me this* (arch.), నాకీప్రశ్నకు సమాధానముచెప్పుము; *the problem of its origin has not yet been ~d*, దాని పుట్టుకనుగూర్చిన సమస్య ఇంకను పరిష్కృతము కాలేదు). 3. నిర్ణయించు(కొను), తీర్మానించు(కొను), శాసనసభయందుగాని ప్రజాసమావేశమునగాని తీర్మానముచేయు (*he ~d upon* or rarely *~d amendment*, అతడు తీర్మానించెను లేదా తీర్మానమును ప్రతిపాదించెను; *~d that nothing should induce him*, అతని

నేమియు ప్రలోభపెట్టజాలదని తీర్మానించుకొనెను; ~*d that he whould do*, చేయుదునని తీర్మానించుకొనెను; ~*d upon doing*, చేయుటకు నిర్ణయించెను: *the House began by resolving that* ... విధానసభ ... తీర్మానించుటతో ప్రారంభమైనది; *this discovery* ~*d us on going* or *to go*, ఇది కనుగొనుటతో మేము ప్రయాణమునకు తీర్మానించుకొంటిమి. p.p. ~*d*, ఈ క్రింది తీర్మానము చేయబడినది. **resolvedLY^{2}** adv.). **resolvABLE** a. **4.** n. నిశ్చయము, తీర్మానము (*she kept her* ~, ఆమె తన నిశ్చయముపై దృఢముగా నిలచినది); (poet.) దృఢ నిశ్చయము (*a mind, deeds, of high* ~, మహోన్నత దృఢ నిశ్చయముగల బుద్ధి, దృఢ సంకల్పిత కార్యములు).

resolvent, a. & n. (chiefly med. & chem.). కణితిగడ్డ మొ. వానిని కరగించెడి (లేపము, ఔషధము); ఘటక విభాగములుగా విడదీసెడి, విభాజక(ము), విశ్లేషక(ము).

reson|ant, a (Of sound) ప్రతిధ్వనించెడు, అనునదించెడు, మ్రోగుచునేయుండెడు; కంపనముద్వారా ధ్వనిని బలపరచునట్టి లేదా పొడిగించునట్టి, ప్రతిధ్వనితమైన. ~**ANCE** n., ~**antLY^{2}** adv.

resonator, n. ఏకనాదమునకు మాత్రమే ప్రతికంపించెడి యంత్రము (ఇతర నాదములతోడి కలయికలో దానిని కనుగొనుట కుపయోగపడునది), ప్రతిస్వనక యంత్రము, అనునాదక యంత్రము: అనుగుణనకారక యంత్రము.

resorb, v.t. తిరిగి లోగొను లేదా లీనము చేసికొను: తిరిగి పీల్చు, కొను లేదా ఆకర్షించు. ~**ENCE** n., ~**ENT** a.

resorcin, n resin తో potash యొక్క రాసాయనిక ప్రతిక్రియ వలన లభ్యమై వర్ణద్రవ్యముగా ఉపయోగపడు మిశ్రపదార్థము.

resorption, n లీనము చేసికొనుట, పునశ్చూషణము

resort^{1}, v.i **1.** సహాయమున కాశ్రయించు (~ *to force, experiment* etc., or rarely concrete object or person, బలము నాశ్రయించు, ప్రయోగము నాశ్రయించు మొ॥). **2.** ఒక్కుమ్మడిగా పోవు, తరచుగా పోవు (*visitors* ~*ed to him, to the shrine, by the hundred.* మార్లకొలది ఆగంతుకులు ఒక్కుమ్మడిగా ఆతని వద్దకు, పూజామందిరమునకు పోయిరి; *watched the inn to which he was known to* ~, ఆతడు తరచుగా పోయెడిపూటకూటింటిని కనిపెట్టియుంటిమి).

resort^{2}, n. **1.** ఆశ్రయము, సహాయకాధారము, ఉచితోపాయము, శరణ్యము (*a carriage, repetition of the experiment, was the only* ~, బండి, పునఃప్రయోగకరణము, ఒకటే శరణ్యమైనది.) **2.** అవలంబనము (*cannot be done without* ~ *to compulsion,* నిర్బంధము లేదా బలాత్కారమును అవలంబించకుండ చేయజాలము; *in the last* ~, చివరి శరణ్యము - అన్ని ప్రయత్నములు విఫలమైన పిదప చేసెడు చివరి యత్నము). **3.** తరచు కలిసికొనుచుండుట (*encouraged the* ~ *of scholars,* పండిత గోష్ఠులకు దోహదము చేసెను; *a place of great* ~, తరచుగా అందరు కలియు ప్రదేశము). **4.** నిర్దిష్ట ప్రయోజనార్థము గాని గుణమునకై గాని తరచుగా పోయెడు స్థలము (*health, holiday,* ~, ఆరోగ్య కేంద్రము, ఆటవిడుపు వాహ్యాళి కేంద్రము; *mountain, seaside,* ~, పర్వతవాహ్యాళి స్థలము, సముద్రతీరవాహ్యాళి స్థలము.

resort^{3}, v.t. తరగతివారీగా తిరిగి ఏర్పరచు, వేర్వేరు చేయు.

resound, v.i. & t. **1.** (of place) ప్రతిధ్వనించు, మారుమ్రోగు (*with*); (of voice, instrument, sound etc.) ప్రతిధ్వని కలుగజేయు, అవిచ్ఛిన్నముగా శబ్దించు, ధ్వనిపూరితము చేయు. **2.** (of fame, event, etc) మిక్కిలి కొనియాడబడు, కలకలముపుట్టించు. **3.** ఉచ్చైస్స్వరముతో పలుకు; (of place) మారుమ్రోగు. ~**ingLY^{2}** adv.

resource, n. **1.** (Usu. in pl.) అక్కరలను తీర్చు మార్గము, అవసర పదార్థములను సరఫరా చేయు ఉపాయము, అవసరమైనపుడు తీసికొనదగిన ధనము: (pl.) పోషణరక్షణలకై దేశమున గల సామూహిక సాధనసంపత్తి, వనరులు. **2.** (after French. now rare). సహాయసాధ్యత (*lost without* ~, సహాయసాధ్యత లేమి విఫలమయ్యెను). **3.** ఉపాయము, సాధనోపాయము, గతి, యుక్తి, (*flight was his only* ~, పారిపోవుటే వానికి ఏకోపాయమైనది; *am at the end of my* ~*s*, నాకు సాధనోపాయములేమియు మిగులలేదు). **4.** విశ్రాంతి సమయమందు అవలంబించు వృత్తి (*reading is a great* ~, గ్రంథపఠనము గొప్ప వ్యాపకము; *a man of no* ~*s*, ఎటువంటి వ్యాపకములు లేనివాడు. **5.** ఉపాయశాలిత్వము, అభ్యాసము వలన అలవడిన బుద్ధికుశలత, కుశాగ్రబుద్ధి, తీక్ష్ణబుద్ధి, (*is full of* ~, ఉపాయముల పుట్ట). ~**FUL**, ~**LESS**, aa. ~**fulNESS**, ~**lessNESS**, nn., ~**fulLY^{2}** adv.

respect^{1}, n. **1.** విషయము, సంబంధము, (*to; the terms have* ~ *to position alone; is true with* ~ *to the French; with* ~ *to possible routes, there are three; ablative, accusative, of* ~ in Lat. gram., *with* ~ or *as to* అనువాని యర్థము పొసగుచోట. **2.** ఆదరము, లక్ష్యము, అవధానము, (*have not had* or *paid* ~ *to anything but colour; did it quite without* ~ *to the results;* ~ *of persons,* బలవంతులపట్ల చూపు ఆదరణబుద్ధి లేదా పక్షపాతము). **3.** విశేషమైన వివరము, అంశము, విషయము, (*of; is admirable in* ~ *of style; in all, many, some,* ~*s; in one, this,* ~). **4.** (arch.). నిశ్చయము, Consideration *that* (*is out of the question, in* ~ *that it stultifies the whole plan*). **5.** ఒక వ్యక్తి యెడలగాని, అతని గుణమునెడలగాని కలిగియుండు గౌరవము, భక్తి, (*has won the* ~ *of all,* అందరి గౌరవము చూరగొనినాడు; *have the greatest* ~ *for him,* ఆతనిపట్ల మిక్కిలి గౌరవముకలదు; *is held in* ~; SELF-~). **6.** pl. (with *my, his,* etc.) వినయపూర్వకమైన సందేశము, విన్నపము, ప్రణామములు, (*give him my, sends his,* ~*s; went to pay his* ~*s to*).

respect^{2}, v.t. **1.** గమనించు, (arch ; ~ *persons,* ధనము (వంశము) మున్నగునవికల వ్యక్తులయెడ గ్రుడ్డిగా పక్షపాతముచూపు; ~**ER^{1}** n. *of persons*) **2.** సంబంధించిఉండు. (now rare exc. in part., as *legislation* ~*ing property,* also used as prep., as *am at a loss* ~*ing his whereabouts*). **3.** గౌరవించు, మన్నించు, ఒకరిని తగ్గించుట, అవమానించుట, నొప్పించుట లేదా ఒకరి విషయమున జోక్యముకలిగించుకొనుట, అడ్డుపడుట, చేయకుండు: ఔదార్యము వహించు, (~ *oneself,* యోగ్యమైన శీలముకలిగి ఆత్మగౌరవముతో వర్తించు; ~ *innocence* or *the innocent,* నొప్పించకపోవు, మోసగి

చుట, మళ్ళ్యపెట్టుట చేయకుండు; ~*ed my silence*, నన్ను మౌనముగ ఉండనిచ్చెను; ~ *privileges, property, natural territory*, etc.).

respectability, n. సంఘమున గౌరవార్హత, మాన్యత, పూజ్యత కలవాడు(/రు).

respectable, a. & n. **1.** మాననీయమైన, గౌరవింపదగిన, (*did it from* ~ *motives*). **2.** పరిగణనార్హతగల, తగినంత యోగ్యత లేదా ప్రాముఖ్యముగల; అధికమైన, చెప్పుకొనదగిన, సాధారణమైన, అంగీకరింపదగిన, (*a* ~ *hill, antiquity, painter, minority,* ~ *talents*). **3.** సంఘమునందు గౌరవ స్థానముగల, అట్టి స్థానమునకు తగిన సుగుణములుగల, చెడునడవడిలేని, గౌరవార్హమైన, న్యాయశీలముగల, పోకిరికాని, నిజాయితీగల, మర్యాదగల, (పూనిన యత్నము, వస్త్రధారణము మొ. వానియందు) గౌరవార్హులకు తగిన వేషము, పద్ధతులు మున్నగునవి. **respectabLY²** adv. **4.** n. గౌరవముగల వ్యక్తి, (usu. in pl.).

respectful, a. గౌరవము తోపజేయు; వినయముగల, (~ *behaviour*; *stood at a* ~ *distance*). ~LY² adv., ~NESS n.

respective, a. తన, తమ, వారివారి, దాని దాని, ఆయా, మామా, మీమీ, వైయక్తికమైన, వారివారికి తగిన, అనుక్రమమైన (*go to your, put them in their,* ~ *places*; *were given places according to their* ~ *rank* or *ranks*; *A & B contributed the* ~ *sums of 4d. & 3d*; *the election depends on the* ~ *popularity of the candidates*). ~LY² adv.

respell. See RE- 8.

respirable, a. శ్వాసింపదగిన, శ్వాసయోగ్యమైన (of air, gas, etc.).

respiration, n. శ్వాస, ఉచ్ఛ్వాస నిశ్వాసములు; వృక్షములు ప్రాణవాయువును పీల్చి బొగ్గుపులుసు వాయువును వదలుట.

respirator, n. పీల్చెడు గాలిని వెచ్చచేయుటకు లేదా శుద్ధముచేయుటకు నోటిపైన, ముక్కు మీద ధరించెడు వలవంటి వస్త్రము, అట్టి పరికరము; (mil.) విషవాయువు లోపల ప్రవేశించి హానికలిగింపకుండ వడబోయు రసాయన ద్రవ్యముగల పరికరము.

respire, v.i. & t. గాలిని పీల్చు, ఉచ్ఛ్వాస నిశ్వాసములు జరుపు; **respiratORY** a.; గాలి మున్నగువానిని పీల్చు; **respiratORY** a.: (rare) పరిమళము, సౌజన్యము మొ.ని వెదజల్లు; మరల శ్వాసపీల్చు, ఊపిరిపీల్చు, ధైర్యము లేదా ఉత్సాహముపొందు, విశ్రాంతి గొను, విరామము ననుభవించు.

respite, n., & v t. **1.** కర్తవ్య నిర్వహణ లేదా శిక్ష అనుభవించు విషయమున ఈయబడిన కాలవ్యవధి లేదా అవకాశము, విశ్రాంతి లేదా విరామదశ. **2.** v.t. విశ్రాంతినిచ్చు, తెరపిఇచ్చు, శిక్ష విధింపబడినవానికి దండన వెంటనే అమలుజరుపక కొంత వ్యవధిఇచ్చు; ఉరిశిక్షనుకాని, గడువును గూర్చి తొందరించుట కాని కొంతకాలము ఆపిఉంచు; బాధనుండి, బాధ్యతనుండి తాత్కాలికముగ ఊరటకలుగజేయు, ఉపశమింపజేయు.

resplend|ent, a. దేదీప్యమానమైన, అత్యుజ్జ్వలమైన. ~ENCE, ~ENCY, nn., ~ent-LY² adv.

respond¹, v.i. **1.** ప్రత్యుత్తరమిచ్చు, (esp. of congregation making set answers to priest etc.); జవాబుచెప్పు. ఉత్తర ప్రత్యుత్తరములు జరుపు; (~*ed with a drop-kick, left-hander*, etc.). **2.** ప్రవర్తనవల్ల కాని వైఖరిలోని మార్పుచేకాని నాజూకుగా భావమును సూచించు, (*does not* ~ *to kindness*; *nerve* ~*s to stimulus, string to note*, etc.). **3.** (rare). తగిన, సరిపడు, సరిపోలియుండు. ~ENCE, ~ENCY, nn.

respond², n. **1.** (eccl). = RESPONSARY, చర్చిలో పాడు ఒకరకపు గీతము; మతాచార్యుడుచ్చరించు చిన్న పద్యమునకు శ్రోతల పునశ్చరణ. **2.** (archit.). కమానుకు (arch కి) ఆధారముగా గోడ కానించి నిర్మించు అర్ధ స్తంభము.

respondent, a. & n. **1.** జవాబిచ్చెడు, పూచీబడు, ప్రతివాదిస్థానము వహించిన. **2.** n. జవాబిచ్చువాడు, సిద్ధాంతము మొ. వానిని బలపరచువాడు ప్రతివాది (ముఖ్యముగా విడాకుల దావాలో).

response, n. వాగ్రూపమైన లేదా క్రియారూపమైన ప్రత్యుత్తరము, సమాధానము, త్రిప్పికొట్టుట, బదులుకు బదులు పలుకుట (*in* ~ *to*; *made no* ~; *the* ~*s of the oracles*; *his* ~ *was the proclamation of martial law*; ప్రేరణ, ఉద్రేకము లేదా ప్రభావము వలన ఏర్పడు మనోభావము లేదా సంచలనము, (*called forth no* ~ *in his breast*); (eccl.) = RESPONSORY, చర్చిలో పురోహితుని ప్రశ్నలకు జవాబుగ పాడెడు గీతము.

responsibilit|y, n. బాధ్యత, జవాబుదారీ, పూచీ; *declines all* ~*y for it*; *will take the* ~*y of doing it*; *did it on his own* ~*y*, పైవారి ఉత్తరువు లేకుండనే స్వంత బాధ్యత పైన చేసెను; *is not afraid of* ~*y*, బాధ్యతకు జంకక చొరవతో చేయుట; విధి, ధర్మము, (*a family is a great* ~*y*; *asked to be relieved of his* ~*y* or ~*ies*).

responsib|le, a. జవాబుదారియైన, జవాబు చెప్పవలసిన, (*to* person, *for* thing, or abs.; ~*le ruler, government*, నిరంకుశము కాని), తన చర్యలకు నైతికముగా బాధ్యత వహించు, బాధ్యతతో కూడిన, పూచీ గల. విశ్వసనీయమైన (*a* ~*le office*). ~LY² adv.

|| **responsions,** n. pl. Oxford విశ్వవిద్యాలయములో బి. ఏ. డిగ్రీకి జరుపుచుండిన మూడు పరీక్షలలో మొదటిది. అది 1960 లో నిలిపివేయబడినది.

responsive, a. ప్రత్యుత్తరమిచ్చెడు, ప్రత్యుత్తర రూపమైన, సార్వజనిక ఆరాధన, పూజా విధానములలో ప్రత్యుత్తర గీతములను ఉపయోగించెడి; మనసున నాటుటకు వీలైన; సహానుభూతి సూచకమైన. ~LY² adv., ~NESS n.

responsory, n. బైబిలు పఠనానంతరము ఒక్కరు గాని లేదా ఎక్కువ మంది కలిసి గాని పాడెడి సంవాద గీతము.

rest¹, v.i. & t. **1.** కదలకుండు, విశ్రమించు, నిద్రించు, చనిపోవు, ప్రశాంతముగా ఒంటరిగా ఉండనిచ్చు, (*waves that never* ~; ~ *(up)on* one's *oars*, త్రెడ్లువేయుటకాని పైనక్రమించుటకాని కొంచెముసేపుమాను; *never let your enemy* ~; *let us* ~ *here*, నడచుట మొ.నవి మాను; ~ *from* one's *labours*; *actor is* ~*ing*, విశ్రాంతి తీసికొనుచున్నాడు; ~*s in the churchyard*, మృతిచెంది పాతిపెట్టబడినాడు; *let her* ~ *in peace*; *is too feverish to* ~; *could not* ~ *under an imputation, till he got his wish*; *land was allowed to* ~, బీడుగ వదలబడినది; *the matter cannot* ~ *here*, ఇంకను పరిశీలింపవలసి ఉన్నది); విశ్రాంతి

ఇచ్చు లేదా విశ్రాంతి తీసికొను (*stayed a day to ~ myself, ~ your men for an hour; says the goggles ~ his eyes; must ~ the ground; ~* or *God ~ his soul,* భగవంతుడు వాని ఆత్మకు శాంతి ప్రసాదించు గాక !); (p.p.). విశ్రాంతివలన క్రొత్తశక్తిచే నింపబడిన (*are you quite ~ed?*). 2. ఉండు, పరచుకొని ఉండు; ఆనుకొనిఉండు, ఆధారపడిఉండు; వాలు, దిగు, దృష్టి మున్నగు నవి నిమ్నముగా ప్రసరించు లేదా ప్రసరింప జేయు; (*up*)*on* (*shadow, light, ~s on his face; roof ~s on four arches; their left ~ed on the river; hand ~ing on the table; science ~s on phenomena; I ~ upon your promise; his gaze ~ed on a strange object*); దేనిపైనైన ఆను కొను, ఆధారపడు, విశ్వసించు; (*be content to ~ in God*); ఆన్చు, ఆనించు, (~ one's *elbow, load, on the table; ~* one's *case on equity, unimpeachable evidence*). 3. *~ing-place,* విశ్రాంతి కేర్పరిచిన తావు; (*last ~ing-place,* సమాధి).

rest[2], n. 1. (ముఖ్యముగా రాత్రులందు) విశ్రాంతి, నిద్ర, (*go, retire, to ~; take ~,* or one's *~*). 2. నిర్వ్యాపారత, అట్లు పనిలేని కాలము, (*day of ~,* ఆది వారము; *a ~ from work* etc.; *give person, horse, machine,* etc. *a ~; take a short ~; at ~,* నిశ్చలముగ, (often of the dead); *set question,* person's *mind, at ~,* పరిష్కరించు, విడుదలనొసగు, విశ్రాంతినిచ్చు; *lay to ~,* పూడ్చిపెట్టు). 3. నావికులు మొ. వారికి విశ్రాంతికై ఏర్పరిచిన బస. 4. దన్ను కర్ర, ఆధారము, ఉదా. గురిపెట్టునపుడు తుపాకి వెనుక నిలుపునది, సైకిలు త్రొక్కునపుడు కాలు పెట్టుకొను నది. 5. (Mus.) నిర్ణీతమైన విరామము, అట్టి విరామమును సూచించు గుర్తు; ప్రసంగము నందు విరామము, (పద్యము మొ. వానిలో) విరతి, యతిస్థానము. 6. *~-balk,* రెండు చాలుల నడుమ దున్నబడక విడిచిన గడ్డ; *~-cure,* కొన్ని వారములపాటు ప్రక్కపై నుండి కదలరాదని విధించు చికిత్స; *~-day,* విరామ దినము, సెలవు రోజు, (rare) ఆది వారము; *~-house,* (in India) రహదారి బంగళా.

rest[3], v.i. శేషించియుండు (arch.; *whatever ~s of hope*); *~ with,* హస్తగతమై లేదా వశమై యుండు, (*it ~s with you to propose terms; the management of affairs ~ed with Wolsey*); నిర్దిష్ట స్థితిలో ఉండు, (*the affair ~s a mystery; ~ assured, satisfied,* etc.; also (arch.) జాబును ముగించునపుడు వాడెడి ప్రయోగ ములు, as *I ~ your devoted friend.*

rest[4], n. 1. మొత్తమున మిగిలిన శేషభాగ ము(లు), ఇతరములు, (& *the* or *all the ~ of it,* చెప్పకుండ విడిచిన (మిగిలిన) ఇతరాంశములన్నియు; *for the ~,* ప్రత్యే కముగా చెప్పిన అంశములు పోగా ఇక ఇతరాంశముల విషయమై). 2. ‖ (Banking), మూలనిధి, (commerc.) stock లెక్కకట్టి జమా ఖర్చులను సరిచూచుట; (tennis etc.) ఆగకుండ బంతి తిరిగితిరిగి వచ్చుచుండుట, spell of continuous returns.

rest[5], n. (hist.). ఈటె పీఠము, ఈటె పిడి, (*with, lay,* or *set* one's, *lance in ~*).

restamp, restart, restate etc. See RE- 8.

restaurant, n. భోజనశాల, అల్పాహార శాల.

restaurateur, n. భోజనశాల లేదా అల్పా హారశాల యజమాని. [F]

restful, a. విశ్రాంతికి అనుకూలమైన, అలజడి లేని, విశ్రాంతి నిచ్చెడి, ప్రశాంతతను కలి గించెడి. ~LY[2] adv., ~NESS n.

rest-harrow, n. గట్టి వేర్లు కలిగి, గుబురుగా ఉన్న పొద, పసుపురంగు పూలు పూసెడి ఒక మొక్క (cammock.).

‖ **restiff**. See RESTIVE.

restitute, v.t. & i. (rare). యథాపూర్వ స్థితిలో ఉంచు.

restitution, n. ఒక వస్తువును దాని సొంత దారునికి అర్పించు, జరిగిన హానికి పరిహారము చేయు, (esp. *make ~; ~ of conjugal rights,* దాంపత్య జీవన సంబంధమైన ఒక అభియోగము); ఒక వస్తువును యథాపూర్వ స్థితికి తెచ్చుట (esp. theol. *the ~ of all things*); స్థితిస్థాపకత్వముచే పూర్వపు ఆకార మును లేదా పూర్వపు స్థితిని పొందుట.

restive, ‖ **restiff**, (arch.), a. (Of horse) ముందుకు అడుగు వేయుట కిష్టము లేని, మొండిగా కదలకయుండెడి లేదా వెనుకకు, ప్రక్కలకు పోయెడి; (of person) లొంగ దీయుటకు సాధ్యము కాని, మొండియైన, మూర్ఖమైన, వశముకాని; (erron.) విశ్రాంతి లేని. restiveLY[2] adv., restiveNESS n.

restless, a. విశ్రాంతి లేని, విశ్రాంతికి వీలు లేని, నిర్విరామమైన, నెమ్మదిలేని, వ్యాకులిత మైన; చంచలమైన, అస్థిరమైన, నిలుకడ లేని. ~LY[2] adv., ~NESS n.

restock. See RE- 8.

restoration, n. పూర్వస్థితికి తెచ్చుట, పునః స్థాపనము; క్రీ.శ. 1660 లో రాజ్యపాలన పునఃస్థాపన (కాలము), (*the R~*); (నశించి పోయిన జంతువు; శిథిలమైన భవనము మొ. వాని) అసలు స్వరూపమును ఊహించి చేసిన / గీసిన నమూనా లేదా చిత్రము.

restoration|ism, n. భవిష్యజ్జీవితములో చిట్ట చివరకు సర్వజనులు ఉద్ధరింపబడి సుఖులై యుందురను వాదము; సర్వజనోద్ధరణ వాదము. ~IST(2) n.

restorative, a. & n. 1. బలవర్ధకమైన, పున రారోగ్య దాయకమైన. 2. n. బలవర్ధకమైన ఆహారము, ఔషధము, బలకారకము. ~LY[2] adv.

restor|e, v.t. 1. తిరిగిఇచ్చు, పూర్వస్థితికి తెచ్చు. 2. ఊహతో పునర్నిర్మించుట, సరి చేయుట, మరల రంగువేయుట, పూరించుట మున్నగువానిద్వారా తొలుతటిస్థితి కలిగింప ప్రయత్నించు, (*Church, picture, text, has been ~ed, spoilt in ~ing, ~ed out of all recognition,* etc. ఒకప్పుడుండి నేడు పూర్తిగా అంతరించిపోయిన జంతువు, భవ నము మొ. వాని రూపములకు నమూనాలను ఊహించి నిర్మించు. 3. తిరిగి పదవిలో నిలుపు, తొలుతటి ఉన్నతస్థితికి తెచ్చు, పూర్వపు స్వస్థత కలిగించు. 4. తిరిగి నెలకొల్పు, వాడుక లోనికి తెచ్చు. 5. గ్రంథములో శిథిలమైన భాగములను, అంతరించిన జంతువుల అవ యవములను, ఊహతో పూరించు, నిర్మించు. 6. తిరిగి యథాస్థానమున ఉంచు. ~ABLE a., ~ER[1] n.

restrain[1], v.t. అదుపులోనుంచు, అణచు, నిరో ధించు, నిగ్రహించు, హద్దులోపెట్టు, నిర్బంధ ములోనుంచు. ~ABLE a., ~edLY[2] adv. (ముఖ్యముగా ఆత్మనిగ్రహముతో).

restrain[2], v.t. తిరిగి శ్రమించు.

restraint, n. నిగ్రహించుట, నిగ్రహింపబడుట, నిగ్రహశక్తి, ఆంక్ష, అదుపు, ప్రతిబంధము, నిర్బంధము, నిగ్రహము, (*without ~,* స్వేచ్ఛగా, అదుపులేకుండ; *is under ~,* ఉన్మాది, చికిత్సాలయములో నిర్బంధింపబడి

యుండు); గాంభీర్యము, ఆత్మనిగ్రహము, అతిశయము, ఆడంబరము లేకుండుట; (సాహిత్యములో) శబ్దసంయమముగల శైలి.

restrict, v.t. అదుపులోనుంచు, హద్దులో నుంచు, మేరమీరకుండచేయు, పరిమితము చేయు, (*has a very ~ed application; am ~ed to advising, is ~ed within narrow limits*). restrictION n., restrictIVE a. (*~ive practices,* పరిశ్రమలో ఉత్పత్తిని పరిమితముచేయుట. ~edLY[2], restrictiveLY[2], advv.

restuff. See RE- 9.

result, v.i., & n. 1. సహజముగా ఉద్భవించు, ఫలించు, సిద్ధించు, తార్కికముగా పరిణమించు, నిర్ణయించిన పద్ధతిలో ముఖ్యముగా అపజయము మొ. వి జరుగు, (*~ed badly, in a large profit*). 2. సందర్భానుసారము పరిణమించిన ఫలము, ఫలితము, ఉత్పత్తి, (*without ~,* వ్యర్థముగా, నిష్ఫలముగా). ~FUL, ~LESS, aa.; లెక్క ప్రకారము తేలిన మొత్తము, సూత్రము మొ. వి.

resultant, a. & n. 1. పరస్పర ప్రతికూల బలములైన బలములు సంఘటితమైన. 2. n. ఒకేబిందువునుండి వేర్వేరు దిక్కులకు ప్రయోగింపబడు రెండు లేదా అంతకంటె ఎక్కువ శక్తుల సంఘటితఫలము, లబ్ధము, (esp. in mech.).

resume, v.t. & i. 1. తిరిగిపొందు, మరల స్వాధీనముచేసికొను, తిరిగి ఆక్రమించు, (*~ one's spirits, sway, liberty, seat; ~ gift, grant, territory*). 2. (మధ్యలో ఆపివేసిన మాటను, పనిని) తిరిగి ప్రారంభించు, t. & i., (*the House ~d work* or *its labours,* or *~d; ~ thread of* one's *discourse; ~ pipe,* తిరిగి పొగపీల్చుట కొనసాగించు; '*No, it is hopeless' he ~d*). 3. తిరిగి సంగ్రహముగా చెప్పు. చెప్పిన దంతయు మరల సంక్షేపముగా చెప్పు,సారాంశము చెప్పు.

résumé, n. సారాంశము, సంగ్రహము, సంక్షిప్త వివరణ. [F]

resummons. See RE- 8.

resumpt|ion, n. తిరిగి తీసికొనుట, పునర్గ్రహణము, పునఃప్రాప్తి. ~IVE a., ~iveLY[2] adv.

resupin|ate, a. (bot.) (of leaf etc.). తిరుగబడియున్న, బోరగిలబడియున్న, క్రిందుమీదైయున్న. ~ATION n.

resurge, v. i. (rare). తిరిగిబ్రతుకు, పునరుజ్జీవించు, పునరుత్థానమగు, మరల తలయెత్తు. resurgENT(1) n. & a., resurgENCE n.

resurrect, v. t. (colloq.). చనిపోయినవారిని తిరిగి బ్రతికించు, సమాధినుండి తీయు (rare); పాతినదానిని త్రవ్వి యెత్తు; అలవాటును, జ్ఞాపకమును మరల గుర్తుకుతెచ్చుకొను.

resurrection, n. 1. (*R~*). ఏసుక్రీస్తు సమాధినుండి పునరుత్థానమగుట, (అందుకు చిహ్నముగా చేయుపండుగ), అంతిమ దినమున జనులెల్లరును తిరిగి జీవించుట, పునరుజ్జీవనము, పునరుత్థానము, 2. సమాధినుండి త్రవ్వితీయుట, (lit. or fig.) (*~man,* శస్త్రపరీక్షకై అమ్ముకొనుటకు శవములను సమాధులనుండి త్రవ్వి తీయువాడు. ~IST (1) n. 3. వాడుక తప్పినవానిని, పనికిరానివానిని, తమించినవానిని తిరిగి ప్రచారములోనికి, వాడుకలోనికి, ఉపయోగములోనికి తెచ్చుట, తిరిగి జ్ఞాపకమునకు తెచ్చుట. ~AL a.

resurvey. See RE - 8.

resuscit|ate, v.t. & i. తిరిగి బ్రతికించు, మరల బ్రతుకు, పునరుజ్జీవింపచేయు, తిరిగి సజీవమగు, చైతన్యముపొందు, చైతన్యము నిచ్చు; ఉద్ధరించు, తిరిగి వాడుకలోనికితెచ్చు, మరల శక్తిమంతముచేయు, శక్తిమంతమగు, సుస్పష్టముచేయు, సుస్పష్టమగు. ~ATION, ~atOR, nn., ~ATIVE a.

ret, rate, rait, v.t. & i. జనుము, కలమంద వంటివాని నారను నీటిలో నానవేసి లేదా తడిపి మెత్తబడునట్లు చేయు; (ఎండుగడ్డి మొ. నవి) తడిసి పాడైపోవు; చివికిపోవు.

retable, n. దైవపీఠమునకు వెనుక, పైభాగమున (సిలువ, దీపములు మొ.) అలంకార వస్తువులనుంచెడిచట్రము.

retail[1], n. చిల్లరబేరము, మారుబేరము, చిల్లర వ్యాపారము, (esp. *by ~,* or attrib., as *~ trading, dealer;* also adv., esp. in conjunction w. *wholesale,* as *do you buy wholesale or ~ ?*).

retail[2], v.t. & i. 1. (సరుకును) చిల్లరగా అమ్ము, చిల్లరగా అమ్మబడు, (esp. *at* or *for* specified price). 2. విశదముగా లేదా వివరముగా చెప్పు, వర్ణించు. ~ER[1] n.

retain, v.t. 1. యథాస్థానమున ఉంచు, నిలిపి ఉంచు, (*~ing wall,* మట్టి, నీరు మొ.వానిని నిరోధించు అడ్డుగోడ; *~ing force,* mil., శత్రుసైన్యములో కొంత భాగమును కదలకుండ ఆకట్టి ఉంచుటకు వాడు సైన్యవిభాగము. 2. ముందు కొంత రుసుమిచ్చి లాయరు మున్నగువారిని నియమించుకొను, (*~ing fee,* అందుకు చెల్లించు రుసుము). 3. అధీనములో ఉంచుకొను, యథాతథముగ ఉంచు, గుర్తించు, రద్దు చేయకుండు, మార్పకుండు. 4. జ్ఞాపకముంచుకొను. ~ABLE a.

retainer, n. 1. (Law) స్వంతమైనట్లు అధికారికముగ తన వద్ద ఉంచుకొనుట; అట్లు ఉంచుకొనుటకు అధికారము పొందుట; ఏదో ఒక సేవ చేయుటకు నిలుపుకొనబడుట. న్యాయవాది మొ. వారికి అవసరమైనప్పుడు వారిని ఉపయోగించుకొను పిలుగా చెల్లించు రుసుము. 2. (కృదర్థములలో) esp. (hist.). పరిచారకుడు, భృత్యుడు, అనుచరుడు; *old ~* (joc.), విశ్వాసపాత్రుడగు వృద్ధ సేవకుడు.

retake. See RE- 9.

retali|ate, v.t. & i. 1. ప్రతిక్రియ చేయు, సకృత్తుగా ప్రత్యుపకారము చేయు. బదులుకు బదులు చేయు, ప్రత్యపకారముచేయు, పగ తీర్చుకొను; (pol. econ.) స్వదేశమునుండి విదేశమునకు దిగుమతి యగు సరుకుపై విదేశీయులు విధించు సుంకమునకు ప్రతీకారముగ విదేశమునుండి స్వదేశమునకు దిగుమతి యగు సరకుపై సుంకము విధించు. ~ATION n., ~ATIVE, ~atORY, aa.

retard, v t. & i., & n. 1. ఆలస్యమగునట్లు చేయు, వేగము తగ్గించు, ఆటంకపరచు, అభివృద్ధిని మందగింపజేయు, విలంబము చేయు. 2. (అలల కదలికలు, ప్రవాహపు ఆటుపోటులు, గ్రహనక్షత్రాదుల చలనము) వేళ మీరి సంభవించు లేదా లెక్కించి చెప్పిన కాలమును మీరి ఆలస్యము జరుగు, సావకాశముగ జరుగు. retardATION, ~MENT, nn., ~ATIVE, ~atORY, aa. 3. n. ~ation (*~ of tide* or *high water,* పూర్ణిమనాటి చంద్రోదయమునకు తత్ఫలితముగ కలిగెడి సముద్రపు ఆటుపోట్లకు గల అంతరము, విరామము.

retaste. See RE- 8.

retch, v.i., & n. 1. అప్రయత్నముగా వాంతి చేయు లక్షణములు ప్రదర్శించు, ఓకిరించు, డోకు, వమనము చేయబోవు. 2. n. ఓకిరింపు,

వమనము చేయబోవు ప్రయత్నము, ధ్వని.

retell. See RE- 8.

retention, n. అవి ఉంచుట, మూత్రాదులు విసర్జింపబడక కట్టుబడిపోవుట.

retentive, a. జ్ఞాపకశక్తిగల, ధారణాశక్తి సంపన్నమైన, మరచిపోనట్టి; పదార్థములు తేమ మొ. వానిని పట్టిఉంచెడి, ఇగిరిపోకుండ నిలిపిఉంచెడి; (surg.), కట్టు మున్నగునవి జారిపోకుండ గట్టిగా అతికిఉండునట్లు చేసెడి. ~LY[2] adv., ~NESS n.

retenue, n. శాల్మి, సంయమము, ఆత్మనిగ్రహము. [F]

retiary, n. వలను అల్లుట లేదా జ్యామితి రేఖలలో సాలెగూడును పోలిన అల్లిక.

reticl|ence, n. మితభాషిత్వము; తనకు తెలిసిన, తాను భావించిన విషయములన్నియు చెప్పవలెనను ఉబలాటము లేమి; కళలలో ఉత్ప్రేక్షకు తావీయకుండుట; దాపరికము; మనసు విప్పి మాటాడకుండుట; మౌనశీలత, భాషణ విరక్తి. ~ENT a. (*on, upon, about*), ~entLY[2] adv.

reticle, n. దూరమునన్న వస్తువులు స్పష్టముగ కనిపించుటకై దూరదర్శినిలోని వస్తు కటకములో అతిసూక్ష్మమైన దారములతో లేదా రేఖలతో కూర్చిన వల.

reticul|ate, v.t. & i. నిజముగా లేదా పైకి వలవలె విభజించు, విభజింపబడు. ~ATE[2] a., ~ateLY[2] adv., ~ATION n.; ~-ato- comb. form.

reticule, n. 1. RETICLE. 2. స్త్రీలు ఉపయోగించెడి చిన్న (వల) సంచి. 3. (astron.). దక్షిణదిక్కునగల ఒక నక్షత్రపుంజము.

reticul|um, n. (pl. ~*a*). 1. నెమరువేయు జంతువుయొక్క రెండవ జఠరాశయము; తేనె తెట్టె. 2. వలవలెనున్న నిర్మాణము, వలవలె అల్లుకొనిన పొర మొ. వి. ~AR[1], ~-OSE[1], aa., ~o- comb. form.

retiform, a. వలవలెనున్న, వల ఆకారముగా చేయబడిన.

retin|a, n. (pl. ~*as*, ~*ae*). కనుగ్రుడ్డు వెనుక వెలుగును గ్రహించు పొర, దృష్టిపటలము. ~AL a., ~ITIS n.

retinue, n. పరివారము, అనుచరవర్గము, భృత్యవర్గము.

retire, v.i. & t., & n. 1. వెనుకకుపోవు, ఉపసంహరించుకొను, ఏకాంతమునుకోరు, శయనింపబోవు, పరుండు, (~ *from the world,* సన్యాసియగు; ~ *into* one*self,* కలుపుగోలుతనము చూపకుండు, అంటిముట్టనట్లుండు; retirING[2] a., retiringLY[2] adv., retiringNESS n.; *the ladies* ~, (స్త్రీలు) భోజనానంతరము భోజనశాల వదలిపోవుదురు; *always* ~*s before midnight,* often *to rest, to bed, for the night,* etc.; *general, army, was forced to* ~; ~*ed in good order,*often *from* position, *to* place, *before* enemy, etc.; *background does not* ~ *as it should*; *retiring-room,* విశ్రాంతిగది, ముఖ్యముగా మరుగుదొడ్డి మొ. వి ఉండుచోటు); (p.p.) సంఘమునుండి, ఇతరుల దృష్టినుండి తొలగిన, (*lives* ~*d*; *a* ~*d life*; *in a* ~*d valley*). ~dNESS n. 2. వృత్తి, ఉద్యోగము, అభ్యర్థిత్వము మున్నగువానినుండి విరమించు లేదా వానిని ఉద్దేశపూర్వకముగా త్యజించు; (crick.) ఉద్దేశపూర్వకముగా తాను innings పూర్తిఅయినట్లు ప్రకటించు; (ఉద్యోగి మొ. వాని) పదవినుండి విరమింప బలవంతముచేయు, (~ *from the army, from business, in a pension*; *batsman* ~*d hurt*; *was compulsorily* ~*d as incompetent*; *retiring age,* పదవి విరమణచేయనగు వయస్సు; *retiring pension,* కాలక్రమమున పదవి విరమణచేసిన వ్యక్తికి ఇచ్చు ఉపకారవేతనము); (p.p., see -ED[1](2) for sense) that has ~d (*a* ~*d general, grocer*; ~*d pay,* పింఛను; ~*d list,* పదవీ విరమణచేసిన ఉద్యోగుల జాబితా). 3. (Mil.) (సైనికులను) విశ్రమింప నాదేశించు; (finance) (bill, note, మొ. వి) అమలుజరుగకుండ ఉపసంహరించు. 4. n. (mil.). సైనికుల విరామసంకేతము, (usu. *sound the* ~).

retirement, n. కృదర్థములలో; also ఏకాంతవాసము, ఏకాంతము, నిర్జనస్థలము.

retort[1], v.t. & i., & n. 1. (అవమానము మొ. వానికి) తగిన పరిహారముచేయు; (ఛలోక్తి మొ.) త్రిప్పికొట్టు, మాటకుమాట అను; (p.p.) వెనుకకువంగిన. 2. n. నోరు మూయించు జవాబు; (వాదము మొ.) వాదికే ఎదురుతిరుగునట్లుచేయుట, శాస్తి.

retort[2], n., & v.t. 1. స్వేదనక్రియలో ఉపయోగించు క్రిందికివంగిన సన్నని పొడుగాటి మెడగల సీసా; పాదరసమును శుద్ధిచేయుట లోను, గాస్, ఉక్కు పదార్థముల తయారీలోను వాడు ప్రత్యేకమైన పాత్ర. 2. v.t. అట్టి పాత్రలో కాచి పాదరసమును శుద్ధిచేయు.

retortion, n. వెనుకకు వంగుట, (lit. or fig.); (Internat. law) ఒకరాజ్యము మరియొక రాజ్యములోని ప్రజలకుచేసెడి ప్రతీకారచర్య.

retouch. (RE- 8, TOUCH).

retrace, v.t. వచ్చిన స్థానమునకు తిరిగిపోవు, వెళ్ళు; వెనుకకుపంపు, వెనుకంజవేయు, వెనుకకు మరలిచూచు; మరల మొదటినుండి పరిశీలించు, పరీక్షించు; మరల జ్ఞాపకముచేసికొను; (fig.) (పనులు, ప్రయత్నములు మొ. వాని విషయములు) వెనుకంజవేయు, విడిచిపెట్టు.

retract, v.t. & i. 1. (దేహములోని ఒక భాగము మొ. వాని) వెనుకకు వంచు; సంకుచితము చేయు, వెనుకకు వంగు, ముడుచుకొను, వంప వీలైయుండు, (*snail* ~*s its horns*; *cat's claws* ~ or *can be* ~*ed*; *surgeon* ~*s skin with instrument, organ is* ~*ed by muscle, called* retractOR n.; *if the piston is suddenly* ~*ed*). retractable[1], retractILE aa., retractilITY n., retractIVE a., retraction[1] n. 2. రద్దుచేయు, ఉపసంహరించు; (అభిప్రాయము మొ. వాని)పరిత్యజించు. retractable[2] a., retractATION, retraction[2], nn.

retral, a. (nat. hist. etc.) వెనుకభాగమున నున్న, వెనుకనున్న.

retransfer, retransform, retranslate etc., **retread[1].** See RE- 9.

retread[2], v.t., & n. (చక్రమునకు) చుట్టు క్రొత్త యినుపపట్టా వేయు; (n.) క్రొత్త పట్టా వేసిన చక్రము.

retreat, v.i. & t., & n. 1. వెనుతిరుగు, వెనుకకు పోవు, (సైన్యము) స్థానము వదలి వెనుకకు తగ్గు; (chess) బలమును క్లిష్టమైన స్థానమునుండి వెనుకకు నడుపు; ముడుచుకొను, (*a* ~*ing chin, forehead*). 2. n. ఉపసంహరణము; (mil.) పలాయనసంకేతము, (*sound the* or *a* ~, mil.; *beat a* ~, ~, చేపట్టిన పని పరిత్యజించు; *make good* one's ~, సురక్షితముగ తప్పించుకొను, *intercept* ~ *of,* పలాయనమును అడ్డగించు; *are in full* ~); (mil.) సూర్యాస్తమయ వేళ ఊదు బూరా. 3. ఏకాంతస్థలము లేదా సురక్షిత స్థలము చేరుట; ఏకాంతస్థలము; (eccl.) మతవిషయికముగా

తక్కిన పనుల తాత్కాలిక విరమణ; (పిచ్చి వారు, వృద్ధులు మొ. వారికి) ఆశ్రయమిచ్చు కేంద్రము; దాగెడి స్థలము.

retrench, v t. & i. 1. (ఖర్చు మొ. వాని) తగ్గించు, తీసివేయు, కోతకోయు, (*~ed a year from the established period*); (గ్రంథ లేదా ప్రకరణ భాగములను) కత్తిరించు, తొలగించు; పొదుపుచేయు, ఖర్చులు తగ్గించు. 2. (fortif.) కందకము, ప్రహరి గోడ మొ. వానితో అంతరరక్షణ కల్పించు. ~MENT n.

retrial. See RE- 8.

retribution, n. ప్రతిఫలము, చెడునకు గాని లేదా అరుదుగా మంచికి గాని ప్రతిఫలముగా లభించెడి శిక్ష, దండన, బహుమానము మొ.వి.; ప్రతీకారము, పగ తీర్చుకొనుట, ప్రతిక్రియ, బదులుకు బదులు. retributIVE a., retributiveLY² adv.

retriev|e, v.t. & i., & n. 1. (మంచిజాతి వేటకుక్కలు, దెబ్బ తగిలిన జంతువును లేదా పిట్టను) వెదకి తెచ్చు. ~ER¹ n. 2. శోధనము ద్వారా గాని లేదా ప్రయత్నపూర్వకముగా గాని జ్ఞాపకము తెచ్చుకొను. 3. తిరిగి పొందు 4. (దుస్థితి మొ.వాని నుండి)కాపాడు, రక్షించు, ఉద్ధరించు, పునరుజ్జీవింపజేయు, (esp. one's fortunes etc.). 5. (తప్పు, నష్టము, ఆపద మొ.వాని)సరిదేయు. ~ABLE a., ~AL(2) n. 6. n. తిరిగి పొందగల అవకాశము, (*beyond, past, ~e*).

retrim. See RE- 8.

retro- pref. (f. L *retro*), (*~act, ~grade*), (*~flex, ~ject; ~sternal* a); వెనుకకు తిరిగి sternum (breast bone) అను ఎముకకు వెనుకనున్న.

retro|act, v.i. ప్రతిచర్య జరుపు, ప్రతిస్పందించు; వెనుక దిశనుండి పనిచేయు, వెనుకకు నడచు, వెనుకనుండి అన్వయించుకొను. ~actIVE a., ~activeLY² adv., ~activITY, ~actION, nn.

retro|cede¹, v.i. వెనుకకు కదులు, పోవు; ప్రత్యావర్తనము చేయు; (వాత రోగము) లోపలికి వ్యాపించు. ~cedENCE n , ~cedENT a.

retrocede², v.t. (ఒక ప్రాంతమును) తిరిగి అప్పగించు.

retrocession, n. **retrocessive** a. శబ్దార్థము లతో (RETROCEDE 1, 2).

retrochoir, n. చర్చిలోని ప్రధాన బలిపీఠమునకు వెనుకనున్న భాగము.

retroflected, retroflex, -flexed, aa. (anat , path., bot., etc.) వెనుకకు తిరిగిన. retroflexION n.

retrogradation, n. (Astron.)(రాశిచక్రములో గ్రహములందు గోచరించు) పశ్చాద్గతి, వెనుకకు పోవుట, వక్రగతి. ఖగోళీయ మండలము తూర్పుకై పునుండి పడమటకై పునకుచలనము, గ్రహణమునాటి చంద్రుని శృంగోన్నతుల వక్రత.

retrograde, a., n., & v.i. 1. (Astron.) RETROGRADATION లో ఉన్న లేదా చూపుచున్న, వెనుకకై పునకు ప్రసరించెడి, (*~motion*), వెనుకకు తగ్గెడి, క్షీణించెడి, దిగనాసిల్లెడి, వ్యత్యస్తమైన, తలక్రిందులైన, (*in ~ order*; *~imitation*, సంగీతములో స్వరమును తలక్రిందులుగ పునశ్చరణచేయుట). ~LY² adv. 2. n (rare). పతితుడు, భ్రష్టుడు, తగ్గుదల, backward tendency. 3. v.i. (Astron.) వెనుకకుపోవు, వక్రగతి చూపు; క్షీణించు, తగ్గు, దిగజారు.

retrogress, v.i. వెనుకకుకదలు, చలించు, వెనుకకుపోవు, అపకర్షముపొందు, తిరోగమించు, క్షీణగతికి మరలు. ~IVE, a., ~iveLY² adv.

retrogression, n. (Astron) రాశిచక్రములో గ్రహము వెనుకకుపోవుచున్నట్లు కనిపించెడి చలనరీతి; వక్రగతి, ప్రతీపగతి; తిరోగమనము, క్షీణగతి.

retroject, v.t. వెనుకకుత్రోయు, (as opposed to *project* in lit. sences).

retropulsion, n. (path.). శరీరము పై భాగమునందున్న వ్యాధి లోపలికి వ్యాపించుట.

retro-rocket, n. అంతరిక్షములోనికి పయనించిన ప్రధానమైన rocket మొ. తిరిగి భూమ్యుపరితలముపైకి చేరునపుడు వాని వేగములోని తీవ్రతను తగ్గించుటకై సహాయకారిగా చేర్చబడు మరియొక rocket.

retrorse, a. (nat. hist.). వెనుకకు తిరిగిన, తిరుగబడిన, వ్యత్యస్తమైన. ~LY² adv.

retrospect, n. పూర్వపు నిదర్శనమును, అధికారమును, పరిస్థితులను గూర్చిన సింహావలోకనము; (rare) గతమునకు అన్వయించెడి శక్తి; గతములో జరిగినదానికి అన్వయమగుట, గతావలోకనము, పునర్విమర్శ, వెనుకకైపు దృశ్యము; (rare) సింహావలోకనము, (*is pleasant in the ~, a short ~ is now necessary*).

retrospection, n. గడచినదానినిగూర్చి తిరిగి ఆలోచించుట, నిమగ్నమగుట.

retrospective, a. గడచినదానినిగూర్చి తిరిగి ఆలోచించెడి, పూర్వాన్వయముగల, సింహావలోకనమునకు సంబంధించిన; (చట్టములు మొ. వాని విషయములో) భవిష్యత్తులో మాత్రమే అమలు జరుపుటకు నిషేధములేని, భవిష్యత్తులోకూడా అమలు జరుపదగిన, గతములో జరిగిన వాటికి అనుమతిని లేదా శిక్షను విధించుట, గతమునకు అన్వయించునట్టి, పూర్వవ్యాప్తిగల; (దృశ్యములు) వెనుకకైపునగల, వెనుకనున్న. ~LY² adv.

retrousse, a. (ముక్కు) పైకితిరిగి (వంగి) యున్న. [F]

retrovert, v.t. వెనుకకు తిరుగు, తిరుగబడు, వ్యత్యస్తమగు. retroverSION n.

retry. etc. See RE - 8.

rettery, n. నారను నానబెట్టెడిస్థలము.

returf. See RE - 8.

return¹, v.i. & t. 1. తిరిగివచ్చు, మరలు, (*gone never to ~*; *~home, the way one came*; p.p. as in -ED¹(2),as *a ~ed emigrant, they are* or usu. *have ~ed.*) 2. తిరిగివచ్చు, (*shall ~ to the subject; unto dust shall thou~; ~ to one's old habits; property ~s to original owner*). 3. తెచ్చు, చేర్చు, ఇచ్చు, పంపు, చెల్లించు, తిరిగియిచ్చు, (*fish must be ~ed to the water; ~borrowed book* or *sum; investments ~ a profit; ~sword to scabbard,* or *~ swords* (mil.);*~ball*, tennis మొ. ఆటలలో బంతిని త్రిప్పికొట్టు; *~ like for like, the compliment, a blow, an answer; ~ thanks*,భోజనాదులతో సత్కరించినందుకు కృతజ్ఞతలు తెలుపు; ~ person's *love, greeting, etc.* ప్రతిసమర్పణము చేయు; *~ed empties,* ఖాళీపెట్టెలను వెనుకకు పంపు; *~ clubs* etc.,or *partner's lead* at cards, కళావరుముక్కనే తిరిగిడు). 4. తగిన ప్రత్యుత్తరమిచ్చు. 5. ప్రభుత్వాదేశమువనుసరించి (ఆదాయము మొ. వానిని) అధికారికముగా పేర్కొను, (*liabilities were ~ed at* Rs. 5000/-; *were all ~ed guilty, unfit for work*; ‖ *~ing officer*, ఎన్నిక నిర్వహించి, ఎన్నికైన అభ్యర్థిని ప్రకటించు

ఉద్యోగి), (నియోజకవర్గము) ప్రతినిధిగా ఎన్నుకొను. ~ABLE a.

return², n. 1. పునరాగమనము, (*his ~ was the signal for riots*; *~ of* POST²; ‖ *~ ticket* or ~, రానుపోను ఉపయోగపడు టిక్కెట్టు, as *took a first class ~ to New Delhi*; *~ passenger, voyage, cargo*, etc.; *many happy ~s of the day* or *~s*, జన్మదిన, పర్వదిన అభినందనము; *have had a, no, ~ of the symptoms*). 2. (archit.). ముందుభాగమునుండి వెనుకకు వంగు భాగము, ఇంటి ప్రక్కభాగమున లేదా కిటికీప్రక్కన వాలియుండు భాగము (*~ angle, side, wall*, etc.), చూరుకొన. 3. ఉద్యమమునకు ప్రతిఫలము, (often pl.; *the ~s were large*; *brings an adequate ~*; *small profits & quick ~s*, స్వల్పలాభముపై ఎక్కువ సరుకు అమ్ముటద్వారా వ్యాపారమును పెంచు సూత్రము). 4. వాపసు ఇచ్చుట, తిరిగి చెల్లించుట, అట్లు ఇవ్వబడిన మొ. వస్తువు; ‖writ పై sheriff నివేదన; అభ్యర్థి యొక్క ఎన్నిక ప్రకటించుట, (*sheriff made a ~ of* nulla bona; *secured his ~ for Colchester*; *table littered with ~s & pamphlets*; *must ask for the ~ of the book or loan*; *received a ticket in ~ for his fare, neglect in ~ for attention*; *fencer's ~*, (i.e. కర్రసాములో ఒక ప్రయోగము), *is slow*; *fielder has a good ~* (in cricket), బంతిని వేగముగాను, సూటిగాను అందించగలడు; *~ match* or *game* or ~, వెనుకటి జట్టుతోనే తిరిగి ఆపు ఆట). 5. pl. ‖ ఒకరకపు గొట్టపు పొగాకు. ~LESS a.

retuse, a. (bot., entom.). (ఆకు లేదా ఆకువంటి భాగము) మధ్య పల్లముగాను కొనను వెడల్పుగానుఉన్న.

reunion, n. 1. తిరిగి కలిసికొనుట, పునస్సంయోగము. 2. (సమానమైన అభిరుచులుగల వ్యక్తులు) ఒక్కచోట సమావేశమగుట.

reunionist, -ism, nn. పునస్సమాగమవాది, Roman Catholic శాఖకు Anglican Church శాఖకు పునస్సంయోగము చేయవలెనను ఇచ్ఛకలవాడు; పునస్సంయోగ వాంఛ, (అభిప్రాయము).

reunite, see RE- 9; **reurge, revaccinate** etc., RE- 8.

rev, n., & v.i. & t. (colloq.). 1. (engine కు సంబంధించిన) REVOLUTION. 2. vb. (with *up*), యంత్రము తిరుగుటలో వేగము హెచ్చించు; (often with *up*) (engine) బయలుదేరునపుడు వేగముగా తిరుగునట్లు లేదా పోవునట్లుచేయు. [abbr.]

revalenta, n. బార్లీపిండితో తయారుచేసిన ఆహారము.

revalorigation, -is, n. ఒక దేశములోని నాణెమునకు మరల పూర్వపు విలువతెచ్చుట (పునరుద్ధరించుట).

revalue etc. See RE- 8.

reveal¹, v.t. 1. (Esp. of God) అంతః ప్రేరణవలన లేదా అతీత శక్తులవలన తెలియచేయు (*~ed religion*, opp. *natural*). 2. వెల్లడిచేయు, బహిరంగముచేయు, బయటపెట్టు, చూపు, ప్రదర్శించు, కనిపింపజేయు, (*~ itself*, దృష్టిలోపడు, గోచరమగు, తెలియు, ప్రదర్శితమగు). ~ABLE a.

reveal², n. ద్వారము, కిటికీ, గోడ- వీని లోపలివైపు ప్రక్కగానుండెడి ఎత్తైన ఉపరి భాగము.

reveille, n. సైనికులను మేల్కొల్పుటకు మోగించు ప్రభాతభేరి, ప్రభాతకాహళధ్వని.

revel, v.i. & t., & n. 1. సంతోషాతిశయమునుపొందు, ఆనందోత్సాహములో మునుగు, తాగి తుళ్ళు. ~IER¹ n. 2. n. ~ling, విలాసోత్సవములందు హద్దుమీరి నడచు సందర్భము, often pl, *the ~s began*; *~ rout*, తాగి తందనాలాడువారి బృందము, f. obs. *~-root*); విలాసోత్సవము, మద్యపానోత్సవము. ~RY(4,5) n.

revelation, n. దైవశక్తి మూలక జ్ఞానోదయము, దివ్యజ్ఞానము (*the R~*, also prop. *R~s* or *the R~s*, abbr. *Rev.*, Bible క్రొత్తనిబంధన,(New Testament)లో కడపటి గ్రంథము, Apocalypse; ~AL a.; స్పష్టమైన అభివ్యక్తి, (*it was a ~ to me*; *what a ~!*); ఏదైన ఒక అంశము వ్యక్తమగుట.

revelationist, n. *The R~*, Apocalypse గ్రంథకర్త; ఉపశ్రుతియందు లేదా దైవవాణియందు విశ్వాసముగలవాడు.

revenant, n. ప్రేతలోకమునుండి తిరిగివచ్చిన వాడు; ప్రవాసమునుండి మరలివచ్చిన వాడు. [F]

revendication, n. (diplom.). పరాధీనమైన రాజ్యము, ప్రాంతము మొ. వి తమదని సక్రమముగా వాదించుట లేదా అట్టి హక్కును నిరూపించి స్వాధీనపరుచుకొనుట, రాజ్య ప్రత్యావర్తనము.

revenge¹, v.t. & i. పగతీర్చుకొను, కసితీర్చుకొను; (pass.) ప్రతీకారముతో తృప్తిపడు, (*for offence, on, upon, of,* offender); ప్రత్యపకారముచేయు, పగసాధించు, తగిన శాస్తిచేయు, (offence to oneself or another; *on, upon,* offender); వ్యక్తిపై పగతీర్చుకొను.

revenge², n. 1. పగ తీర్చుకొనుట, ప్రత్యపకారము; ప్రత్యపకారేచ్ఛ, ప్రత్యపకార భావము. ~FUL a., ~fulLY² adv., ~fulNESS n. 2. (In games) అంతకు పూర్వము ఆడిన ఆట ఫలితమును వ్యత్యస్తము చేయుటకు అవకాశమిచ్చెడి బదులు ఆట (*give one his ~*).

revenue, n. 1. ఏదైన ఒక మార్గమున అధికముగా వచ్చు ఆదాయము, (pl. అట్టి ఆదాయపు పద్దులు, *his ~s*). 2. రాజ్యాంగ వార్షికాదాయము (INLAND ~); *~-tax*, (వ్యాపారమునకు బాధ కలుగకుండునట్లు) కేవల ప్రభుత్వాదాయమునకై విధింపబడు పన్ను; opp. *protective*; *~ cutter, officer*, etc., శాసన నిషిద్ధ వస్తువులను ఎగుమతులు, దిగుమతులు చేయు దొంగ వ్యాపారమును అరికట్టుటకై నియుక్తమైన నౌక, అధికారి; పన్నులు వసూలుచేయు ప్రభుత్వ శాఖ.

reverber|ate, v.t. & i. 1. ప్రతిధ్వనించు, ప్రతిధ్వనింపజేయు; (కాంతి) ప్రతిబింబించు, ప్రతిబింబింపజేయు, (వేడిమి) ప్రతిక్షేపించు, ప్రతిక్షిప్తము చేయు; *~ating furnace* or *kiln*, కావలసిన వస్తువులపై వేడిమి ప్రతిక్షేపించునట్లు నిర్మించిన కొలిమి లేదా ఆవము. ~atORY a. & n. 2. (rare). (Of emotion etc.) ప్రభావితమగు, react *upon*; (of ball etc.) మరల పైకెగురు, వెనుకకు తుళ్ళు. ~ATION n.; ~ATIVE, ~ANT (poet.), aa.

reverberator, n. పరావర్తకము, ప్రతిబింబకము, ప్రతిఫలన దీపము.

revere, v.t. పవిత్రముగ భావించు, గౌరవించు, పూజించు, భక్తిభావము చూపు.

reverence, n., & v.t. 1. పూజ్యభావము, భక్తి; (*hold in, regard, with, ~*; *feel*

~ *for, pay* ~ *to*); గౌరవించు స్తోమత, (*the rising generation lacks* ~); (arch.) భక్తిని ప్రకటించు చేష్ట, వందనము, నమస్కారము. reverentIAL a., reverentialLY[2] adv. 2. గౌరవింపబడుట, (*saving your* ~, arch., పరుషముగ మాటాడినందుకు మన్నింప వేడికోలు; *your, his* ~, arch. or vulg. or joc., మతాచార్యులకు వాడు గౌరవ వాచకము). 3. v.t. మిక్కిలి గౌరవించు.

reverend, a. & n. 1. (ఫాదరీ, బిషప్ మొ. వారి పేర్లకు ముందు చేర్చు బిరుదు). పూజ్యుడైన, గౌరవనీయుడైన, మాన్యుడైన (abbr. *Rev.*, dean విషయమున *Very R*~; bishop విషయమున *Right R*~; archbishop విషయమున *Most R*~; *the Right R*~ *John Smith* or *the Right R*~ *the bishop of—*; *Rev.* or *the Rev. John* or *J. Smith*, or *the Rev. Mr. Smith*; *the* ~ *gentleman*, ప్రస్తుత విషయమునకు సంబంధించిన మతాచార్యుడు లేదా ఫాదిరీ; as n., usu. pl, = clergyman etc., as ~*s & right* ~*s*, ఫాదిరీలు, బిషప్పులు). 2. ఫాదిరీలకు సంబంధించిన (~ *utterances* etc.). 3. (arch.). = foll.

reverent, a. పూజ్యభావము గల, గౌరవము గల, భక్తితో కూడిన, శ్రద్ధాపూర్ణమైన, భక్తిని వెల్లడించెడి. ~LY[2] adv.

reverie, n. పరధ్యానము (యొక్క స్థితి), దివాస్వప్నము, పగటి కల, (*was lost in* ~ or *a* ~); (arch.) విపరీత భావము లేదా సిద్ధాంతము, భ్రాంతి; (mus.) మైమరపించెడి జంత్రవాద్య గీతము.

revers, n. (pl. the same). lining వెలుపలికి దివియునట్లు మడిచి కుట్టబడిన (coat, bodice మొ. వాని) అంచు. [F]

reverse[1], a. వ్యతిరిక్తమైన, విపర్యస్తమైన (శీలములో గాని, క్రమములో గాని) తలక్రిందులైన, ముందువెనుకలైన, (*in the* ~ *direction to the time before*; *the* ~ *side* etc. *of a coin, picture,* etc.; ~ *fire, battery,* etc, శత్రుసైన్యపు వెనుకవైపున ప్రయోగించు గుండ్లు, అట్టి గుండ్లు ప్రయోగించు ఫిరంగుల సమూహము; ~-*flank*, చక్రము తిరుగునపుడు దాని కేంద్రమునకు ఎదురువైపు కొన). ~LY[2] adv.

reverse[2], v.t. & i. 1. వెనుకకుత్రిప్పు, తలక్రిందుచేయు, లోపలిభాగము వెలుపలికి మడుచు, త్రోసిపుచ్చు, రెంటిస్థానములను పరస్పరము మార్చు; విరుద్ధస్వభావమునకు లేదా ఫలితమునకుమార్చు, (~*e arms*, తుపాకీ మడమభాగమును పైకిత్రిప్పి పట్టుకొను; ~*e motion, policy, order,* etc.; ~*e engine*, ఇంజను వెనుకకు నడచునట్లుచేయు; ~ *the charge*, telephone పిలుపునందుకొని విషయము వినువానిని రుసుము చెల్లింప బాధ్యుని చేయు. 2. (తీర్పు, రాజు ఆజ్ఞాపించిన బహిష్కారము మొ. వాని) రద్దుచేయు. 3. (నాట్యమున, esp. waltz అను నాట్యమున) ప్రతిముఖముగాచుట్టి తిరుగనారంభించు. ~-AL(2) n., ~IBLE a., ~IBILITY n.

reverse[3], n. 1. విరుద్ధమైనది, వ్యతిరిక్తమైనది, (*with others the* ~ *of this* or *the* ~ *happens*; *in* ~, మోటారుబండి వెనుకకు నడచుట, often w. adj. as periphr. for its opposite, as *made remarks the* ~ *of complimentary*). 2. నాణెము మొ. వాని వెనుకవైపు (ఉండు ముద్ర) (opp. OBVERSE; = VERSO, పృష్ఠభాగము, లైనువైపు. 3. = REVERSE[1] *side* (*take in* ~, శత్రువులను వెనుకనుండి మార్కొని కాల్చు). 4. దురదృష్టము, ఘోరవిపత్తు, ముఖ్యముగా యుద్ధములో ఓటమి, (*the* ~*s of fortune, suffered a* ~).

reversi, n. పైభాగము క్రిందిభాగము, భిన్న వర్ణములుగల చదరంగపు పలకలవంటి పలకపై ఆడు ఒకరకపు ఆట. [F]

reversion, n. 1. జీవితకాలపు హక్కు, అట్టి హక్కుదారుని మరణానంతరము ఆ హక్కు తిరిగి ఇచ్చినవానికి లేదా వాని వారసునకు చెందుట; పరావర్తనము, ప్రత్యాగమనము, అట్లు తిరిగిపోవుహక్కు, తదనంతరపు హక్కు, (*in* ~, అట్టి హక్కుకింద). 2. వ్యక్తి మరణానంతరము, (భీమాకంపెనీ మొ.) చెల్లింపవలసిన సొమ్ము. 3. తదనంతరపు హక్కు మాత్రమేగల ఆస్తి. 4. పూర్వస్థితి మొ.వానికి మరలవచ్చుట, esp. (biol.) తన పూర్వీక జీవిగా తిరిగిమారుట. ~AL, ~ARY[1], aa., ~alLY[2] adv.

revert, v.i. & t., & n. 1. (rare) వెనుకకు మరలు. 2. (ఆస్తి, పదవి మొ. వి తిరిగి పూర్వాధికారికి సంక్రమించు. ~ER[4] n. (legal). 3. పూర్వస్థితికివచ్చు; n. మతాంతర స్థితినుండి వ్యక్తి తన పూర్వమతమును స్వీకరించుట); (abs.) తిరిగి అనాగరకముగమారు. 4. సంభాషణలోగాని ఆలోచనలోగాని తిరిగి ప్రస్తుతాంశమునకువచ్చు. 5. (చూపులు, నక్షత్రగా అడుగులు) వెనుకకు మరలు.

revertible, a. (ఆస్తి, మొ. వి) దాతకుగాని వాని వారసులకుగాని తిరిగివచ్చెడి, పరావర్తనీయమైన, పూర్వస్థితికి మరలవచ్చెడి, తెచ్చెడి.

revet, v.t. (కోటగోడ మొ. వానికి) రాతికట్టడముతో ఉపరిభాగము ఏర్పరుచు.

revetment, n. అనురక్షణకుడ్యము, పోటీగోడ, మదురుగోడ.

revictual. See RE- 8.

review[1], n. 1. పునర్విమర్శ, పునర్విచారణ, (esp. legal; *is not subject to* ~; *court of* ~, తీర్పులు మొ. వాని పునర్విచారణ చేయు న్యాయస్థానము). 2. సైనిక, నౌకాదళములు మొ. వాని ప్రదర్శన, సాధారణ పర్యవేక్షణ, (~ *order*, ప్రదర్శన సమయమున సైనికులు ధరింపవలసిన దుస్తులు, ఆ సమయమున కావింపబడు ఏర్పాటు, transf., fig.; *pass in* ~, fig. t. & i., పరీక్షించు లేదా పరీక్షింపబడు. 3. సింహావలోకనము, గతమును స్మరించుట లేదా విమర్శించుట. 4. గ్రంథసమీక్ష; వర్తమాన సంఘటనలు, నూతన గ్రంథములు, కళలు మొ. వానిని గూర్చిన వ్యాసములతో ప్రకటింపబడు నిర్ణీతకాలిక పత్రిక. 5. రెండవసారి చూచుట.

review[2], v.t. & i. 1. పునఃపరిశీలనచేయు. 2. న్యాయస్థానమున పునర్విచారణకు లోనగు, లోనుచేయు. 3. పరికించు, త్వరత్వరగా చూచు, గతమును స్మరించు, సింహావలోకనముచేయు. 4. (సైనికదళములు మొ. వానిని) పరిశీలించు. 5. (గ్రంథము మొ. వాని) సమీక్షవ్రాయు, సమీక్షలువ్రాయు. ~ER[1] n, ~ABLE a., ~AL(2) n.

revile, v.t. & i. దూషించు, తిట్టు, నిందించు; నిందావాక్యములు పలుకు. ~-ER[1], ~ING[1](1), nn, ~ingLY[2] adv.

revis|e, v.t., & n. 1. (సారస్వత విషయము, ముద్రిత చిత్తుప్రతులు, న్యాయశాస్త్రము, రాజ్యాంగశాసనము మొ. వానిని) మరల చదివి సంస్కరించు, మార్చు, సరిచేయు, మరలచదువు; *R*~*ed version*, abbr. R.V., 1611 సంవత్సరమున ఆంగ్ల భాషలోనికి అనువదింపబడిన ప్రమాణీకృత Bible ను 1870-84 లో సంస్కరించి ప్రకటించిన పరిష్కృత పాఠము. ~ABLE, ~ORY, aa., ~-

AL(2), **revisION**, nn., **revisionAL** a., ~ER[1] n. (esp. in pl. of authors of R.V.). 2. n. పరిష్కరణ, పరిష్కరించుట, (rare); పరిష్కృతరూపము, (rare); (print.) పూర్వపు చిత్తుప్రతిలోని సవరణలతోకూడిన చిత్తుప్రతి.

revisit, see RE- 8; **revitalize**, RE- 9.

revival, n. 1. పునరుద్ధరణ, పునరుజ్జీవనము, (~ *of learning, letters*, etc., at Renaissance; ~ *of architecture*, 19 వ శతాబ్దిలో Gothic వాస్తుపద్ధతికి పరివర్తనము; ~ *of book, play, word, custom*, etc.). 2. ప్రజలయందు మతాభిమానమును ప్రబోధించుటకై (సమావేశములు మొ. వాని మూలముగా) చేయు ప్రయత్నము. ~ISM(3), ~IST(2), nn. 3. శారీరక లేదా మానసికశక్తిని యథాపూర్వస్థితికి తెచ్చుట; తిరిగి చైతన్యము కలిగించుట, మరల ప్రాణముపోయుట.

reviv|e, v.i. & t. మరలబ్రతుకు, బ్రతికించు, తిరిగి చైతన్యము కలుగజేయు, ఉద్ధరించు, మరల వృద్ధిపొందించు; (chem.)(లోహమును, ముఖ్యముగా పాదరసమును) స్వాభావిక రూపమునకుతెచ్చు. ~ABLE a.

reviver, n. క్రిందర్థములలో; esp. : (sl.) ఉత్తేజక పానీయము; వెలిసిపోయిన రంగు మొ. వానికి మరల వన్నెనిచ్చు మిశ్రమద్రవ్యము.

revivi|fy, v.t. తిరిగి ఉత్సాహము, చురుకుదనము లేదా శక్తి కలిగించు, తిరిగి ప్రాణము లేదా మరల చైతన్యము కలిగించు; (chem.) = REVIVE. ~FICATION n.

reviviscence, n., **reviviscent**, a. పునరుజ్జీవనము, నవజీవనము, నవశక్తి; తిరిగి జీవశక్తులను పొందిన, క్రొత్త శక్తులను పొందిన.

|| **revivor**, n. (law). ఒక కక్షిదారుని మరణము మొ. కారణములచే విచారణ ఆగిపోయిన దావాకు పునరుత్థాపన కార్యక్రమము.

revoke, v.t. & i., & n. 1. (తీర్పు, సమ్మతి, అనుమతి, వాగ్దానము మొ. వానిని) ఉపసంహరించు, రద్దుచేయు, వాపసు తీసికొను; also rarely abs., వాగ్దానమును ఉపసంహరించుకొను. **revocABLE**, **revocatORY**, aa., **revocATION** n.; పేకాటలో చేరి ముక్కను కోయు; make ~. 2. n; పేకాటలో ముందు వానిని అనుసరింపగలిగియుండియు అనుసరింపకపోవుట; (rare) రద్దు చేయుట (*beyond* ~).

revolt, v.i. & t., & n. 1. తిరుగుబాటు చేయు, విప్లవము లేవదీయు, ఎదిరిపక్షమున చేరు; *in* ~; p.p. as -ED[1](2), (as *his ~ed subjects*). 2. ఏవగించుకొను, అసహ్యపడు, (*common sense, nature*, one's *heart*, ~*s at* or *against* or *from it*; n., అసహ్యభావము, ఎదిరించు ధోరణి). 3. ఏవగింపు కలిగించు, అసహ్యము పుట్టించు. ~ING[2] a., ~ingLY[2] adv.

revolute[1], a. (bot. etc.). వెలుపలికి చుట్టుకొన్న అంచుగల.

revolute[2], v.i. (sl.). రాజకీయ విప్లవము నందు పాల్గొను.

revolution, n. 1. గుండ్రముగ తిరుగుట, ఆవృత్తి, దానికి పట్టు కాలము. 2. సమగ్ర పరిణామము, తలక్రిందులుగా తిరుగుట, పరిస్థితుల తారుమారు, (INDUSTRIAL ~), మౌలిక పునర్నిర్మాణము, ముఖ్యముగా ప్రాతను త్రోసి రాజని ప్రజలు పూర్వపాలకుని తొలగించి క్రొత్త పాలన నేర్పరుచుకొనుట (*the R~*, 1688 లో James II పదచ్యుతి; *French R~*, 1789 లో ఫ్రాన్సులో రాచరికమును కూలద్రోయుట; *American R~*, 1775 లో అమెరికాలో British పాలనకు స్వస్తి చెప్పుట). ~IZE(1,3) v.t., ~ISM(3), ~IST(2), nn.

revolutionary, a. & n. విప్లవసంబంధమైన (భావములను ప్రచారము చేయువాడు); అపూర్వము, తీవ్రములైన మార్పులతో కూడిన; (rare) చక్రభ్రమణము వంటి భ్రమణమునకు సంబంధించిన, ఘూర్ణనశీలమైన.

revolve, v.t. & i. గుండ్రముగా (t. & i.) చక్రము వలె తిరుగు, త్రిప్పు, చుట్టు తిరుగు, పరివర్తించు, (గ్రహము యొక్క) వలయాకార మార్గము ననుసరించి పోవు, చుట్టిచుట్టి దొరలిపోవు, (intr.), (~ *problem, fact, in the mind* etc. or abs., మనసులో ఒక సమస్యను గూర్చి ఒక విషయమును గూర్చి పర్యాలోచించు, దీర్ఘాలోచన చేయు; *mechanism for revolving the turntable*, తిరుగుడు మేజాకు అమర్చిన యంత్రసాధనము; *Earth ~s both round* or *about sun & on its axis*; *seasons, years*, ~).

revolver, n. పెక్కు గుండ్లు వెంటవెంటనే ప్రయోగింపదగిన చిన్న తుపాకి (*policy of the big* ~, ప్రతీకార సుంకము విధించుమని పరరాష్ట్రములను బెదిరించెడి రాజనీతి).

revue, n. వర్తమాన సంఘటనలను చిత్రించు ప్రహసనము లేదా వస్తైక్యము లేని ఒక సామాన్య రూపకము. [F]

revulsion, n. 1. ప్రత్యుద్రేకము, ప్రత్యుపదాహము, దేహములోని ఒక అంగము యొక్క వ్యాధికి ప్రతిక్రియగా వేరొక అంగమునకు ప్రత్యుద్రేకమూలకచికిత్స చేయుట, ప్రత్యుద్రేక చికిత్స. 2. (rare). ప్రతికర్షణము, drawing or being drawn away (*the* ~ *of capital from other trades*). 3. తటాలున కలుగు భావపరివర్తనము; అభిరుచి, అదృష్టము, వ్యాపారము మొ. వానిలో కలుగు ఆకస్మిక పరివర్తన.

revulsive, a. & n. (chiefly med.). 1. ప్రత్యుద్రేక సంబంధమైన,ప్రత్యుద్రేకకారకమైన. 2. n. ప్రత్యుద్రేక చికిత్స లేదా ఔషధము.

reward, n., & vt. 1. ప్రతిఫలము, బహుమానము, పారితోషికము, వేతనము, మేలుకు లేదా కీడుకు ప్రతీకారము, శాస్తి; అపరాధిని కనిపెట్టుటకు ఈయబడు ధనము, కోల్పోయిన సొత్తును సొంతదారునికి తిరిగి అప్పగించుట. ~LESS a. 2. v.t. (సేవకు) ప్రతిఫలమిచ్చు, బహుమానమిచ్చు; వేతనమిచ్చు; (అపరాధికి, అపరాధమునకు తగిన) శిక్ష వేయు, శాస్తిచేయు; ~ING[2] a. (of task, book, etc.). చేయదగిన, పఠింపదగిన.

rewin, see RE- 9; **reword**, **rewrite**, RE- 8.

Rex, n. (abbr. *R.*). పాలించుచున్న రాజు (in use as REGINA). [L]

Reynard, n. నక్క(కు సంజ్ఞానామము); నక్క.

rhabdomancy, n. భూగర్భమందు జలము, ముతకలోహము మొ. వానిని కనిపెట్టు దివ్యశక్తి దండప్రయోగము.

Rhadamanth|us, n. లంచములకు లొంగని నిర్దాక్షిణ్య న్యాయాధిపతి. ~INE[2] a.

Rhaetian, a. & n. ~ *Alps*, పర్వతము, Engadine ప్రాంతపు Alps పర్వతభాగము;= RHAETO-ROMANIC a. & n.

Rhaetic, a. & n. Rhaetian Alps ప్రాంతమున వ్యాపించియున్న (భూమియొక్క-సున్నపురాతి పొర), ఆ పొరకు సంబంధించిన.

Rhaeto-Romanic, **-ance**, aa. & nn. Switzerland లోని ఒక Romance మాండలికభాష, ఆ భాషకు సంబంధించిన.

rhapsode, n. ప్రాచీన గ్రీకుగాయకుడు లేదా

కవి; ఇతిహాస (కావ్య) గానము చేయువాడు, ఐతిహాసికుడు.

rhapsod|ize, -ise, v.t. & i. ఇతిహాస (కావ్య) గాయకునివలె అప్పగించు, ఆడంబర శైలిలో కావ్యరచనచేయు, పదాడంబరముగ భాషించు, (usu. *about*, *on*, etc.). ~-IST(1) n.

rhapsody, n. 1, (Gk ant.) ఒకపట్టున గానము చేయదగు గ్రీకు ఇతిహాసము లేదా అందలి భాగము. 2. అత్యుత్సాహపూరితమైన గంభీర భాషణము లేదా రచన, భావోద్రేకముతో గూడి అసంబద్ధ వాగ్విన్యాసముగల సంగీత కృతి. rhapsodICAL a , rhapsodicalLY[2] adv., rhapsodIC a.

rhatany, n. దక్షిణ అమెరికాలోని ఒకరకపు గుల్మము (పొద), ఔషధముగను, portwine తో మిశ్రముచేయుటకును వాడు ఆ గుల్మపు వేరుకషాయము. [Port.]

rhea, n. అమెరికాలో మూడువ్రేళ్ళుగల ఒక రకపు ఉష్ట్రపక్షి. [ఒక గ్రీకుదేవత పేరు].

Rhemish, a. Rheims పట్టణపు (~ *Bible*, *Testament*, *version*, *translation*, 1582లో Rheims వద్ద ఇంగ్లీషు కాలేజీకి సంబంధించిన Roman Catholics చే అనువదించబడిన క్రొత్త నిబంధన).

Rhenish, a. & n. (arch.). 1. Rhine నదికి, ఆ నదీ తీరప్రాంతములకు, మండలములకు సంబంధించిన (now usu. *Rhine* attrib.). 2. n. Rhine ప్రాంతమందు తయారగు సారా, (now usu. *Rhine wine* or *hock*). [MDu.]

rhenium, n. manganese (అభ్రకము) వర్గమునకుచెంది అరుదుగా లభించెడి ఒక లోహపు మూలధాతువు. 1925 లో కనుగొనబడినది.

rheo-, reo-, comb. form in chiefly electr. terms of Gk *rheos* stream. = current, as *rheo*LOGY, వస్తుప్రవాహ, వస్తుస్వరూప పరిణామ శాస్త్రము, ద్రవగతి శాస్త్రము; *rheostat*, విద్యుత్ నరఫరాను క్రమపరచు యంత్రపరికరము, esp. to electric motors when starting up, by introducing variable resistance.

rhesus, n. ఉత్తర హిందూస్థానములోని ఒక జాతి వానరము; *R~ factor* (abbr.) *Rh-factor*), చాలమంది వ్యక్తుల, జంతువుల రక్తమందలి ఎర్రకణములలోని ఒక పదార్థము, (rhesus కోతియందు మొదట కనుగొనబడినది); *Rh-positive*, Rh. *factor* ఉండుట; *Rh-negative*, అది లేకపోవుట.

rhetor, n. గ్రీకు లేదా రోమన్ అలంకారికుడు, లాక్షణికుడు; (కేవల) వక్త (rare).

rhetoric, n. అలంకారశాస్త్రము, సాహిత్య మీమాంస; ఉక్తివైచిత్రి, వాక్చాతుర్యము, ఆకర్షకభాషణము, అలంకారికభాష, అతిశయోక్తితోకూడిన కృత్రిమభాష; (చూపుల లేదా ఆకృతియొక్క) ప్రేరేపణశక్తి, ప్రభావము.

rhetorical, a. అలంకారికమైన, అలంకార పూర్ణమైన, అత్యుక్తిపూర్ణమైన, వాక్చాతుర్యముగల, ఉక్తివైచిత్రిగల, (~*question*, విషయము తెలిసికొనుటకుకాక, వాక్చాతుర్యము వ్యక్తము చేయుటకు ప్రయోగించెడిది; *who cares ?* for *nobody cares*); అలంకారశాస్త్ర సంవాదమైన; అలంకారికశైలిలో ఉపన్యసించుటయందు ఆసక్తిగల, వక్తృత్వ సంబంధమైన. ~LY[2] adv.

rhetorician, n. = RHETOR; అలంకారిక శైలిలో రచించువాడు, లేదా ఉపన్యసించువాడు.

|| **rheum,** n. (arch). కన్నీళ్ళు, లాలాజలము, లేదా శ్లేష్మము మొ.వి ఊరుట లేదా బహిర్గతమగుట; పడిశము, చీమిడి; (pl.) వాతపు నొప్పులు, కీళ్ళనొప్పులు, rheumatic pains.

rheumat|ic, a. & n. 1. వాతరోగ సంబంధమైన (~*ic fever*, కీళ్ళవాపు, కీళ్ళనొప్పులు మొ వానితో వచ్చుజ్వరము; ~*ic walk*,etc., కీళ్ళవాతము పట్టుగలవారు నడిచెడి నడక). ~ICALLY adv., ~ickY[2] a. (colloq.), rheumato- comb. form, rheumatOID a. 2. n. కీళ్ళవాతపు వ్యాధిగల వ్యక్తి, (pl., colloq.) వాతరోగము, కీళ్ళవాతము.

rheumatism, (vulg.) **-tiz,** n. వాతరోగము; కీళ్ళవాతము, (*acute*~, కీళ్ళవాతరోగ జ్వరము).

|| **rheumy,** a. (arch.). కఫసంబంధమైన, శ్లేష్మముతోకూడిన, తెమడగల; (గాలి) తేమగా లేదా చెమ్మగానున్న, చల్లని.

rhinal, a. (anat. etc.). నాసాపుటమునకు లేదా నాసికకు సంబంధించిన, ముక్కుకు సంబంధించిన.

|| **rhine**[1], (SW. dial.). కప్పులేని మురికినీటి కాలువ.

Rhine[2], n. జర్మనీలోని ఒకనది. (~*wine*, Rhine నదీప్రాంతపు ద్రాక్షతోటలలోని ద్రాక్షతో తయారగు తెల్లనిసారాయి; cf, RHENISH; ~ *stone*, ఒకరకపు శిలాస్ఫటికము, వజ్రమును పోలిన ఒకరకపు కాచము, ఒకరకపు కృత్రకవజ్రము).

rhino[1], n. (sl.). రొక్కము, పైకము (often *ready* ~).

rhino[2] n. (sl.; pl. ~*s*). (Short for) rhinoceros, ఖడ్గమృగము.

rhin|o-, comb. form. of Gk *rhis rhinos*, నాసాపుటము, నాసిక, as ~*opharyngeal*, నాసికకును, సప్తపథకును సంబంధించిన; ~*oplastic*, *rhinoplasty*, నాసికకు శస్త్రచికిత్సచేసి కృత్రకమైన plastic నాసికను అమర్చుపద్ధతి(కి సంబంధించిన); *rhino*SCOPE, ~*oscopic*, ~*oscop*Y[1].

rhinoceros, n. ఖడ్గమృగము, గండకమృగము (ముక్కుపై ఒకటి లేదా రెండు ఖడ్గములు గల మృగము). rhinocerotIC a.

rhizo-, comb. form. of GK *rhiza* root chiefly in bot. terms as ~*carp*, కొమ్మలు, రెమ్మలు మాటిమాటికి నశించు చున్నను వేళ్ళుమాత్రము చిరకాలము జీవించియుండెడి మొక్క లేదా చెట్టు.

rhizome, n. వేరువలె అడ్డముగాపెరిగి వేళ్ళు వేయునట్టి మూలకాండము, నేలబారుగా అడ్డముగా ప్రాకువేరు, వేరును పోలిన కాండము.

rho, n. Greek వర్ణమాలలో (*P*, ρ)=r. [Gk]

Rhode Island, Red, n. నలుపు, ఎరుపు వన్నెలు గల అమెరికా జాతి పెంపుడు కోడి.

Rhodes scholar, n. Oxford విశ్వవిద్యాలయమునందు Rhodes అనునతడు ఏర్పరిచిన విద్యార్థి వేతనము పొందిన విద్యార్థి, Rhodes విద్యార్థివేతనమును అనుభవించు విద్యార్థి, (ఇది కొన్ని Commonwealth దేశముల వారికి వర్తించును).

Rhodian, a. & n. Rhodes ద్వీపమునకు సంబంధించిన (వ్యక్తి).

rhodium[1], n. (Also ~-*wood*) Canary దీవులలో లభించు ఒకరకపు సుగంధపు కొయ్య; (*oil of* ~, ఆ కొయ్యనుండి తయారగు నూనె).

rhod|ium[2], n. Platinum వర్గమునకు చెందిన, కఠినమైన తెల్లని లోహ ధాతువు, (~*lum pen*, ఈ ధాతువు కొనను గల పాళీతో కూడిన కలము). ~IC, ~OUS, aa. (chem.).

rhodo-, comb. form of Gk *rhodon* rose (గులాబి), కొన్ని ఖనిజముల,రసాయనపదార్థ

ముల పేర్లలో ముందు చేర్చబడునది, as ~-*chrosite*, స్ఫటిక శకలముల రూపముగా ఎరుపువన్నె గులాబి రంగులోని carbonate of manganese.

rhododendron, n. Azalea వర్గమునకు చెందిన ఒక సతతహరిత గుల్మము, ఇది పెద్దపెద్ద పూవులు పూయును. [L]

rhomb, (-b usu. mute exc. before vowel), n. విషమకోణ సమబాహు చతుర్భుజము, చీట్ల పేకలో డైమండు acc, అట్టి ఆకారము గల వస్తువు; (cryst.) ఆరు సమడైమండు ముఖములు గల ఘనము. **rhombIC** a., **rhombo-** comb. form.

rhombohedr|on, n. (chiefly cryst.; pl. *~a*, *~ons*). ఆరు సమచతుర్భుజాకృతి ముఖములు గల ఘనము. ~AL a.

rhomboid, a. & n. **1.** విషమకోణ సమబాహు చతుర్భుజి ఆకృతి గల (*~ muscle*, భుజపు ఎముకను వెన్నెముకతో కలిపెడి కండరము). **2.** n. ఎదురెదురు బాహువులు, కోణములు సమానముగానుండు చతురస్రము; అట్టి ఆకృతి గల కండరము.

rhomboidal, a. విషమకోణ సమబాహు చతుర్భుజి ఆకృతి గల (prec., n.); = prec. (adj.). ~LY[2] adv.

rhombus, n. (pl. *-buses*, *-bi*). **1.** = RHOMB. **2.** చేపల జాతులలో turbot, brill మున్నగు పలుచని చేపల రకములు.

rhotacism, n., **rhotacize** (*or* -ise), v.i. '*r*' అను అక్షరమును ఉచ్చరించు(ట), రేఫమును ఒత్తి పలుకు(ట). రేఫోచ్చారణ; రేఫాగమము. [Gk]

rhubarb, n. **1.** చైనా, టిబెటు దేశములలోని ఒక మొక్కవేరు, ఆ వేరునుండి తయారగు విరేచకౌషధము, భేదిమందు; (usu. *Chinese*, *East Indian*, *Russia*, or *Turkey ~*. **2.** ఒకరకపు తోటకూర, (occas. *English*, *French*, *common*, or *garden ~*). **3.** attrib. (రంగుకు సంబంధించి) చివా రేవలచిన్ని వలె లేత పసుపువన్నె గల. ~Y[2] a.

rhumb, n. (naut.). (Also *~-line*). అన్ని మధ్యాహ్నరేఖలను ఒకే కోణములో స్పృశించెడి రేఖ, ఒకే దిక్కుగా ప్రయాణము చేసెడి ఓడ అనుసరించెడి రేఖ; దిక్సూచి యందు గుర్తించియున్నవానిలో ప్రక్కప్రక్కల గల రెండు బిందువుల మధ్య కోణ దూరము 11° 15′.

rhyme[1], **rime**, n. **1.** అంత్యప్రాసము, పాదాంతయమకము, రెండు పదముల లేదా రెండు పద్యపాదముల నడుమ వినిపించు అనుప్రాస ధ్వని, (great & deceit, shepherd & leopard, quality & frivolity, stationary & probationary, is it & visit, అను జంటలు అనుప్రాస గలవి. కాని seat & deceit, station & crustacean, visible & invisible, అనునవి కావు; *single* or *male* or *masculine*, *double* or *female* or FEMININE, *treble* or *triple*, *quadruple*, ~, ఏక, ద్వి, త్రి, చతుర్వర్ణాంత్య ప్రాస భేదములు; *imperfect ~*, అసమ గ్రాంత్యప్రాసము, as in *love* & *move*, *phase* & *race*; *without ~* or *reason*, తల తోక తెలియకుండ, quite unaccountable, -bly). **2.** అంత్యప్రాస నియమము గల పద్యము. (pl. or sing.), ఆ నియమమును పాటించుట, (*should be written in ~*; *prefer blank verse to ~*; *am sending you some ~s*; NURSERY ~; *was reading an old ~*; *~ royal*, పదేసి వర్ణములు గల పాదములు ఏడు కల పద్యము, ఇందలి ప్రాసక్రమము Chaucer వ్రాసిన *Clerke's Tale* మొ. వానిలో వలె నుండును. **3.** అంత్యప్రాసకు పనికివచ్చు పదము, (*to* another; *can't find a ~ to* teacups; *English is badly off for double ~s*). ~LESS a., ~lessNESS n.

rhyme[2], **rime**, v.i. & t. అంత్యప్రాసకూర్చు, పద్యరచనచేయు (intr.); **rhymER**[1], **rhymeSTER**, nn.; అంత్యప్రాసనియమముతో కథ మొ. వానిని వ్రాయు, (*~d verse*, opp. *blank verse*); ప్రాసక్రీడలతో ప్రొద్దుపుచ్చు; (పదములు లేదా పాదములు) అంత్యప్రాస కలిగియుండు (పదము), అంత్యప్రాసను సమకూర్చు (వ్యక్తి), అంత్యప్రాసలోకూర్చు, (*~s carelessly*; *~s* law *with* four; *rhym*ING[1]- *dictionary*, పద్యరచయితల ఉపయోగముకొరకు ప్రాస చెల్లు పదముల జంటలను ఇచ్చునట్టి కోశము). **rhymIST**(1) n.

rhythm, n. **1.** ఛందస్సునడక, ఛందోనియతి, ఛందోగతి, పద్యపు లేదా గద్యపు నడక. **2.** స్వరతరంగము, తాళగతి, లయ. **3.** (art.). భాగముల పరస్పర సామంజస్యము, పొందిక. **4.** (phys., physiol., & gen.). హృదయ, ఉచ్ఛ్వాస నిశ్వాసముల లయబద్ధమైన చలనము. **rhythmIC(AL)** aa., **rhythmical-LY**[2] adv., **rhythmLESS** a., **rhythm-IST(3)** n.

riant, a. కలకలలాడెడి, (ప్రఫుల్లమైన ముఖము, కన్నులు మొ., ముఖ్యముగా పరిసరములు). [F]

rib, n., & v.t. **1.** ప్రక్కయెముక; పార్శ్వాస్థి (*true*, *sternal*, ~, వెన్నెముకకు రొమ్ముఎముకకు రెండింటికి సంధింపబడినది, opp. *false*, *floating*, *short*, ~, రొమ్ము ఎముకతో కలియనిది; *poke* one *in the ~s*, ఉత్సాహముగా దృష్టిని ఆకర్షించు; *smite under fifth ~*, bibl., పొడిచిచంపు, ~ or *~s of beef* etc., మాంసపేశి కలిసిన దానివంటి; SPARE-~); (joc. w. ref. to *Gen.* ii. 21) భార్య, స్త్రీ. **2.** అడ్డపట్టె, వెన్నుపట్టె, ఆకునందలి యీనె, ఈకయందలి యీనె, మిట్టలు మిట్టలుగానుండు పర్వత భాగము; ముడిలోహములోని చార, నాగటి చాలు నడిమిగనిమ, ఇసుకలో అల తగులుట వలన ఏర్పడిన గుర్తు, కుట్టుపనివలన ఏర్పడిన గుర్తు, ఓడపలకలు కూర్చి బిగించిన వంకర దూలములలో నొకటి, వంతెనకాధారముగ నిర్మించిన కమాను, వంతెనకాధారముగ నిర్మించిన కర్ర లేదా యినుపదూలము, గొడుగుకామ మొ. వాని వంటిది. **3.** ~-*-grass*, *~ wort*, సన్నని పొడవైన ఆకులు గల అరటి. (-)~bED[2], ~LESS, aa. **4.** v.t. పార్శ్వాస్థులు సమకూర్చు, పార్శ్వాస్థులుగా ఉపయోగపడు; ~bING[1](3,6) n.; ఉబ్బెత్తు బద్దీల నేర్పరచు, అట్టి చారలేర్పడునట్లు దున్ను; (sl.) గేలిచేయు, పరిహాసముచేపడ్పించు.

ribald, n. & a. **1.** సభ్యతనుపాటించని హాస్యగాడు, అశ్లీలభాషి, మోటుహాస్యగాడు. ~-RY(4,5) n. **2.** adj. అసభ్యమైన, అశ్లీలమైన, అమర్యాదయైన లేదా అట్టులభాషించెడి.

riband, n., **ribanded**, a. = RIBBON(*ed*).

ribband, n. ఓడలు తయారుచేయునపుడు ప్రక్కపట్టెలను వాటి స్థానములో గట్టిగా పట్టి ఉంచుటకును, ఓడ నీటిలోనికి దిగునపుడు జారుపలకను జాగ్రతగా పట్టి ఉంచుటకును, ఫిరంగి ఉంచెడి ఎత్తైన స్థలము కట్టుటకును, బల్లకట్లతో వంతెనచేయుటకును ఉపయోగించెడి కొయ్యదూలము, అడ్డదిమ్మ.

ribbon, n. **1.** నాడా, నవారు, ఉడుపులపై అలంకారార్థముగావాడెడి సిల్కు, సాటిన్ మొ. వాని పట్టీ: ఒక ప్రత్యేక సంఘమందలి సభ్యత్వమును సూచించుటకై అలంకరించుకొను పట్టీ, (BLUE[1]~; *R~ Society* (hist.), 19 వ శతాబ్ది ఆరంభములో ఏర్పడిన Irish Roman Catholic క్రైస్తవుల రహస్య సంఘము. R~ISM n.). **2.** పీలిక, పట్టీ, అట్టిగుడ్డ, (pl.) కళ్ళెములు, driving-reins, (*hang in, torn to, ~s*, వ్రేలెడు పీలికలు; *handle, take, the ~s*, త్రోలు). **3.** *~ building, ~ development.* వీధిని పొడిగించి దానికిరుప్రక్కల మాత్రమే ఇండ్లుకట్టుచు ఊరును పెంచుట; *~ fish,* ఒకరకపు పొడుగాటి చదునుచేప; *~-grass,* పలుచని ఆకులు గల గడ్డిజాతి; *~-man,* R~ Society లోని సభ్యుడు. (-)~ED[2] a.

ribes, n. (bot.). మధ్యధరా సముద్రతీర ప్రాంతమునందు గింజలేని ఒకరకపు ద్రాక్ష చెట్టు, gooseberry plant.; (pop.) పువ్వులు పూచెడి అట్టి ద్రాక్షచెట్టు.

Ribston pippin, n. ఒకరకపు ఎడారి apple పండు.

Ricardian, a. & n. ఆర్థిక శాస్త్రవేత్తయగు Ricardo (d. 1823) యొక్క అనుయాయి, Ricardo సిద్ధాంతముల ననుసరించిన.

rice, n. బియ్యము; వరి; *~-bird,* జావా ద్వీపపు పిచ్చుక, ఊరపిచ్చుక, ఉత్తర అమెరికాలోని ఒకపక్షి; *~-milk,* బియ్యముతో ఉడికిన చిక్కనిపాలు; *~-paper,* ఫారోజ్ దీవులలోని ఒకచెట్టు బెరడునుండి తయారు చేసిన ఒకరకపు కాగితము- చీనాదేశపు చిత్రకారులు వర్ణచిత్రములు వేయుటకు ఉపయోగించెడిది. *~-paper,* ఈ పేరు పెట్టుటకు భ్రాంతి కారణము.

rich, a. **1.** ఐశ్వర్యవంతమైన, భాగ్యవంతమైన, (also as n. in *the ~, ~ & poor*). **2.** సమృద్ధమైన, సారవంతమైన, సుసంపన్నమైన, (దేశములకు, యుగములకు, భూసారమునకు సంబంధించి). **3.** విలువైన, (*~offerings, a ~ harvest*). **4.** అద్భుతమైన, బ్రహ్మాండమైన, (అల్లిక పనితనము, నగిషీ, శిల్పము గల ఉడుపులు, కర్రసామాను, భవనములు మొ.వి). **5.** పుష్టికరమైన (ఆహారము). **6.** దట్టముగాఉన్న, మృదువైన, ఘాటైన, (రంగులు, ధ్వనులు, పరిమళములు మొ.వి). **7.** సమృద్ధిమైన, తామరతంపరగ ఉన్న. **8.** హాస్యభరితమైన, మిక్కిలి వినోదకరమైన (సందర్భములు). **9.** అతిశీఘ్రముగా మండెడి అంతర్దహన యంత్రముల (యొక్క). **10.** *~-*, richly, (*~- clad, -bound, -glittering,* etc.). -~EN[6] v.i. & t. (rare), ~NESS n.

Richard, pers. name. *~Roe,* న్యాయశాస్త్రములోని కాల్పనికపాత్ర (cf. JOHN *Doe*); *~'s himself again* (f. interpolation in Cibber's version of Shaks. *~ III*), విషణ్ణాశయము, వ్యాధి మొ. వానినుండి తేరుకొనినవాడు, అట్టివానిని గురించి చెప్పు మాట.

riches, n. (usu. as pl.). ఐశ్వర్యము, ధనము, కలిమి, సంపద, భాగ్యము, సిరిసంపదలు, సంపన్నత.

richly, adv. In adj. senses; also (chiefly with *deserve*) పూర్తిగా, నిండుగా, సమృద్ధిగా, అధికముగా, (*~ deserves a thrashing, to succeed*).

rick[1], n., & v.t. **1.** గడ్డివామి, వడ్లగరిసె, ధాన్యరాశి, ధాన్యము, ఐటాణీలు మొ. వాని రాశి, గరిసె; ‖ *~-barton,* = *~-yard*; *~-cloth,* అసంపూర్తిగాఉన్న గరిసె మొ. వానిపై కప్పెడు canvas గుడ్డ; *~-stand,* వడ్లగరిసె మొ. వానిని ఎత్తుగాపెట్టి ఉంచుటకు వాడెడి గడమంచె, *~-yard,* వడ్లగరిసెలకై కట్టెడి ఆవరణ. **2.** v.t. వడ్లగరిసెలు కట్టు, వేయు.

rick[2]. See WRICK.

rickets, n. (as sing. or pl.: *-et* in comb. etc., as *ricket producing, rickety*). ఎముకలలో లేదా వెన్నెముకలో గట్టితనము బలములేకపోవుటచే పిల్లలకువచ్చెడి వ్యాధి, దొడ్డికాళ్ళు, rachitis.

ricket|y, a. **1.** ఎముకలకు సంబంధించిన వ్యాధిగల, ఆ వ్యాధికి సంబంధించిన, ఆ వ్యాధి లక్షణములకు సంబంధించిన. **2.** శిథిలమైన, దార్ఢ్యములేని, సడలిపోయిన, కీళ్ళలో సత్తువలేని, వ్రేలాడెడి, పట్టులేని, భద్రతలేని, (వ్యక్తులు, కర్రసామానులు మొ. వానికి సంబంధించి). ~iNESS n.

ricksha(w). See JINRICKSHA.

ricochet, n., & v.i. & t. **1.** నీళ్ళమీదగాని, నేలపైనగాని ఒడిసెలరాయి, ఫిరంగి లేదా తుపాకిగుండు అంచెలుగా దుముకుట, ఎగురుట, దాని తరువాతి వ్రేటు, విసురు, (often attrib., as *~ fire, shot*). **2.** vb. ఒడిసెలరాయి, తుపాకిగుండు మొ. వి దుముకు, ఎగురు; (తుపాకి మొ. వాని) గుండు దుముకుచు లేదా ఎగురుచుపోవునటుల వ్రేల్చు, గురిచూచు, విసరు, రువ్వు. [F]

rictus, n. తెరచిన నోరు, తెరచిన పక్షుల ముక్కు, అండాశయము చుట్టునుండు దళములు రెండు పక్షములుగా నున్న పుష్పము. flower with two-lipped corolla.

rid, v.t. (past *ridded, rid*; p.p. *rid*, rarely *ridded*). (వ్యక్తిని, చోటును) తప్పించు, విడుచు, విడుదల చేయు, విమోచనము కలిగించు, (usu. in p.p. with *be* or *get*; *glad to be, must get, ~ of him*); (arch.) త్రోసివేయు, తీసివేయు, రద్దుచేయు, పీడను వదిలించు. ~dANCE n. (esp. *a good ~dance*, as excl. of joy; person etc. *is a good ~dance*, better away).

rid(d)el, n. (eccl.). చర్చిలో దైవపీఠమున కుండు తెర; Altar-curtain.

ridden. See RIDE.

riddle[1], n., & v.i. & t. **1.** కఠిన సమస్య, చిక్కుప్రశ్న, పొడుపుకథ, విపరీతార్థకమగు వాక్యము, ప్రహేళిక, గూఢవాక్యము, గూఢప్రశ్న; తబ్బిబ్బు చేసెడి, లేదా నిగూఢమైన విషయము, అట్టి తత్త్వముగల వ్యక్తి. **2.** vb. చిక్కుగా మాటలాడు, చిక్కుప్రశ్న వేయు, కఠిన సమస్య నిచ్చు, పొడుపుకథ వేయు, (part.) చిక్కుసమస్యలుగా వ్యక్తము చేయబడిన; riddlingLY[2] adv.; సమస్య విడదీయు, (*~*; often *~ me* as challange).

riddle[2], n., & v.t. **1.** ధాన్యము, బియ్యము, కంకర, బూడిద, మొ. వానిని జల్లించెడి ముతక జల్లెడ; తీగను సరిచేయుటకు వాడెడు మేకులు గల రేకు. **2.** v.t. (ధాన్యము, బియ్యము మొ. వానిని జల్లించు, గాలించు, చేయు, (fig.) సాక్ష్యము, సత్యము మొ. వానిని శోధించు, పరీక్షించు; (ఓడను, మనిషిని) తుపాకి గుండ్లతో తూట్లుపడునట్లు చేయు, (fig.) ప్రశ్నల వర్షము కురిపించు, ఒక వ్యక్తిని, ఒక సిద్ధాంతమును) ఉదాహరణములు చూపి ఖండించు.

ride, v.i. & t. (*rode*, arch. *rid*; *ridden*, arch. *rid*), & n. **1.** గుర్రము మొ. వానిపై స్వారిచేయు, సైకిలు, బ్రెయిను మున్నగు వాహనములపై పయనించు (cf. DRIVE[1]),

పై వానిపై వలెనే ఇతరములపై గూడ కూర్చుండి స్వారిచేయు, (ఓడ) లంగరు వేసి నిలుచు, (నీటపై) తేలు: (సూర్యుడు మొ.వి) మబ్బులపై తేలు, (సమమట్టములో ఉండు వస్తువు) మరొకదాని పైక నిగుడు, project, overlap, (~ *a*-COCK-HORSE, BODKIN, ROUGH-*shod, 50 miles, full speed, a race*; ~ *to hounds.* వేటాడు; ~ *for a fall*; ~ or fig. నిర్లక్ష్యముగా వర్తించు, కోరి ఓటమిని వరించు; ~ *12 st.* etc., స్వారీ దుస్తులతో 12 st. ల బరువు తూగు; ~ *over*, సులభముగా అధిగమించు, in horse-racing as WALK *over*; ~ one *down*, వెనుక పడవేయు, దాటిపోవు; ~-one *off* at polo, పోలో ఆటలో దూరముగా త్రోసివుచ్చు; ~ *off on* a side issue, ప్రధానాంశమును మరపించుటకు అప్రధానాంశమును ప్రస్తావించు; ~ & *tie*, గుర్రముపై నొకడు కొంతదూరము స్వారి చేసి వెనుక వచ్చువాని కొరకు ఒకచో కట్టివేయు పద్ధతి, ఒకే గుర్రముపై పెక్కుమంది ప్రయాణికులు వంతులవారీగా పయనించు; *riding on his father's shoulders, back, knee, foot*; ~*s well, cannot* ~, *learn to* ~, *riding-lessons* or *-school*; *bird, ship,* ~*s on the wind, waves*; *ship rode at anchor*; ~ *out the storm* lit. & fig., క్షేమముగ గడచి బయటపడు; *moon was riding high*; *bone* ~*s* in fracture, (ఎముక యొక్క) ఒక భాగము రెండవ దానిపై కెక్కును; *rope* ~*s*, త్రాడులో ఒక పోగుపై మరొక పోగు అల్లుకొనును; గుర్రము మొ. వానిపై అడ్డదిడ్డముగాపోవు, (~ *the country, desert*, etc.; ~ *a ford*, దేశము, ఎడారి మున్నగువానిద్వారా గుర్రముపై పయనించు). 2. ~ on, నెత్తి మీద కూర్చుండు, వెన్నంటి పీడించు, oppress, haunt, (~ *horse*; ~ one's *horse at* fence or enemy, మీదికి తోలు లేదా నడపించు; ~ one's *horse*, & fig. మితిమీరి వర్తించు; *nightmare* ~*s* sleeper; ~*the whirlwind*, దానిని స్వాధీనపరచుకొను; direct it; *ship* ~*s the waves*; *ridden by fears, prejudices* etc.; *priest* etc. *-ridden*). 3. స్వారీ చేయించు, (~ *child on* one's *back*; ~one *on rail*, దండనగా కొయ్యపై ఎక్కించు). 4. (నేల) స్వారీకి తగియుండు (~*s well, soft, hard*, etc.).

ridABLE a. 5. n. సవారీవాహన విహారము; **take for a* ~ (sl.), హత్య చేయుటకు వ్యక్తిని కారులో వేసికొనిపోవు. 6. అడవి ప్రాంతములో స్వారికి అనుకూలమగు మార్గము. 7. (mil.). సైన్యములో చేర్చుకొనిన అశ్విక బృందము.

ridel. See RIDDEL.

rider, n. కృదర్థములలో; also or esp.: 1. (naut.). (Pl.). ఓడ చట్రమునకు బలము చేకూర్చు అదనపు కొయ్య లేదా ఇనుప పలకలు; (sing.) ఓడత్రాడు, overlying rope or rope-turn. 2. (curl.). ఒకరాయి స్థానే వచ్చు మరొకరాయి. 3. పార్లమెంటు బిల్లు మొ. అధికార పత్రములలో చేర్చు అదనపు నిబంధన, సవరణ, ఉపనియమము; అనుసిద్ధాంతము, ఉపసిద్ధాంతము; corollary, తీర్పుతో జతచేయు అభిప్రాయము, సిఫార్సు మొ. వి. 4. (math.). గణితశాస్త్రమున ఒక సిద్ధాంతము ఆధారముతో పరిష్కరింపదగు సమస్య, ప్రశ్న. 5. యంత్రము మున్నగువానిలో ఇతరభాగముల మీదుగ కూర్చబడినట్టి లేదా వానిపై పనిచేయునట్టి భాగము, రోహకము. ~LESS a.

ridge, n., & v.t. & i. 1. గట్టు రెండుతలములు ఏటవాలుగా పైకిలేచి కలిసికొను చోటు, (*the* ~ *of a roof, the nose*, etc.); ఇరుకుగా పొడవుగానున్న కొండ పైభాగము, కొండలవరుస, జలవిభాగప్రాంతము; (agric.) దున్నిన పొలములోని రెండు చాళ్ళనడిమి ఉబ్బెత్తుభాగము, గనిమ; (gard.) కర్బూజా మున్నగునవి పెంచుటకై యేర్పరిచిన ఎత్తైన పాది, ఏదేని ఉపరితలమునుండి పైకి మొన దేలిన భాగము; ~*-piece*, ఇంటికప్పు పై అంచు వెంబడివేయు అడ్డదూలము; ~*-pole*, పొడుగుపాటి డేరాకు వేయు అడ్డకర్ర; also = ~*-piece*; ~*-tile*, ఇంటికప్పు కొనకు వాడు పెంకు; ~*-tree*; = ~*-piece*; ~ *way*, గట్టుమీదవేసిన రోడ్డు. ridgY[2] a. 2. vb. నేలను సన్నని గట్లుగా విడగొట్టు; ఉబ్బెత్తు గట్లు సమకూర్చు; (గట్లపై దోస మొ. వానిని) నాటు; (t. & i. esp. of sea), ఉబ్బెత్తు కెరటములుగా లేచు.

ridicule, n., & v.t. 1. హాస్యాస్పదమైన వస్తువు, హాస్యాస్పదము; (arch.) పరిహాస మునకు పాత్రమగుట, పరిహాస భాజనముగా చేయబడుట, అసంబద్ధత, ఎగతాళి, గేలి, వెక్కిరింత. 2. v.t. ఎగతాళిచేయు, హాస్యాస్పదముచేయు, గేలిచేయు.

ridiculous, a. హాస్యాస్పదమైన, అసంగతమైన, పరిహాసాస్పదమైన, అసందర్భమైన. ~LY[2] adv., ~NESS n.

riding[1], n. కృదర్థములలో; also గుర్రపు స్వారి చేయువారికేర్పరిచిన మార్గము, ముఖ్యముగా అడవిమధ్య లేదా ప్రక్కగ పచ్చికతో నిండియుండు బాట; ~*-breaches*; ~-HABIT[1]; ~*-lamp, -light*, లంగరువేసిన ఓడలోని దీపము.

‖ **riding[2],** n. Yorkshire కౌంటీని వ్యవహారవర్గ విభాగములలో ఒకటి (*East, W.*, or *N., R*~); ఇంగ్లాండులోగాని లేదా ఇతర వలస రాజ్యములోగాని గల అట్టి విభాగము.

Riesling, n. ఒకరకపు తెల్లని ద్రాక్షాసవము.

rifacimento, n. (pl. *-ti*). పునఃపరిశీలనచేసి సంస్కరించి వ్రాసిన సాహిత్యగ్రంథము, పరిష్కృతకృతి. [It]

rife, pred. a. సర్వసాధారణమైన, సామాన్యమైన, బహుళవ్యాప్తిచెందిన, విస్తారమైన, అంతట నిండిఉన్న, అమలులోఉన్న, అసంఖ్యాకమైన, (usu. *be*, also *grow, wax*, etc., ~); పరిపూర్ణమైన (*language is* ~ *with maxims*). ~NESS n.

Riff, a. & n. మొరాకోదేశమునందలి *Rif* జిల్లాలోని ఆదిమవాసికి సంబంధించిన. ~-IAN a. & n.

riffle, n. (బంగారము శుద్ధిచేయుటలో) బంగారుపొడి నీటితోపాటు పోకుండ ఆపునట్లుగా చిన్న తొట్టెలో అమర్చబడిన గాడి.

riff-raff, n. అల్లరిమూక, నీచులు.

rifle[1], v.t. & i. 1. వెదకివెదకి ఖాళీచేయు, ముఖ్యముగా జేబులు మొ. స్థలములను గాలించి సర్వము అపహరించు; దోచు, కొల్లగొట్టు. 2. తుపాకి గొట్టములో గుండును గుండ్రముగా త్రిప్పునట్లు spring ఆకారముగా వల్లపు గాడీలు, నరదలు కల్పించు (p.p. of projectile, with projections fitting such grooves). 3. (t. & i.) తుపాకితో కాల్చు, తుపాకి ప్రేల్చు. riflING[1] n.

rifle[2], n. 1. (obs.). తుపాకికాల్చుటలో గొట్టములో నేర్పడిన ఒక నరద. 2. (Formerly ~*-gun*), నరదల గొట్టముగల ముఖ్యముగా భుజముపై పెట్టుకొని ప్రేల్చు పెద్ద తుపాకి; (pl.) తుపాకీదండు లేదా దళము. 3. ~*-bird*, ఆస్ట్రేలియాలోని ముదురాకు పచ్చ

రంగుపిట్ట; ||*R~ Brigade*, బ్రిటిషుసైన్యములో ఒక విభాగము: *~-corps*, స్వచ్ఛంద సైనికదళము; *~(-)green* n. & a., rifleman's uniform వంటి ముదురాకుపచ్చ రంగు; ~-GRENADE; *R~man*, తుపాకీదళ సైనికుడు, (బ్రిటిషు సైన్యమందలి ఒకానొక Regiment లోని సైనికుడు), also = *~-bird*, *~-pit*, తుపాకీదళ సైనికులు త్రవ్వుకొను మరుగుస్థానము; *~-range*, తుపాకీగుండు పారు దూరము, తుపాకీకాల్పులను సాధనచేయు చోటు; *~-shot*, తుపాకీగుండు పోవు దూరము; *good* etc. ~-marksman, తుపాకీదళ నిపుణసైనికుడు, తుపాకీతో పంపు గుండు.

rift, n., & v.t. **1.** నేల, రాయి మొ. వానిలోని పగులు, బీట; సందు చీలిక; మబ్బు మున్నగునవి విడిపోవునపుడు కనిపించు వరవలు (*little ~ within the lute*, often fig. కొంచెము మతిచలించిన; *~-valley*, భూమి మెరకభాగము లోపలికి క్రుంగిపోవుటచే ఏర్పడి నిటారుగానుండు లోయ. ~LESS, ~Y^2, aa. **2.** v.t. (usu. in p.p.). చీల్చు, పగులగొట్టు, బ్రద్దలు చేయు.

rig^1, v.t. & i., & n. **1.** అవసరమైన త్రాళ్ళు వస్త్రాలతో (ఓడను) ప్రయాణమునకు సన్నద్ధపరచు, (ఓడ) అట్లు సన్నద్ధపరుపబడు; ~gING^1(3) n., (t. & i.). ఓడ సముద్రయానమునకు సన్నద్ధమగు, విమానభాగములను సరిగా కూర్చు లేదా అతుకు, assemble & adjust; సరిపడజేయు, fit (*out*, *up* or rarely abs.), దుస్తులను పరికరములను తొడుగు, అమర్చు; విశ్వోడుగానున్న పరికరములతో త్వరత్వరగా లేదా హడావిడిగా నిర్మించు; *~ging-loft*, ఓడరేవులోని ఓడత్రాళ్ళు మొ. వానిని పరిపుచ్చు స్థలము, gallery in dockyard, (theatr.) నాటకరంగముపై తెరలను మార్చు జాగా. **2.** n. ఓడ తెరచాప స్తంభము మొ. వి అమర్చిన పద్ధతి; ~gED^2 a.; (transf.) దుస్తులు మొ. వాని వలన వ్యక్తి మొ. వాని కేర్పడు స్వరూపము లేదా హోదా, (*~-up*, *-out*, అట్లు రూపము కల్పించు వస్తువులు); *in full ~* (colloq.), అందమగు దుస్తులు ధరించిన, సింగారించుకొనిన.

rig^2, n., & v.t. **1.** తంత్రము, మోసము, కపటోపాయము (commerc.) = CORNER. **2.** v.t. మోసముతో వ్యవహరించు (*~ the market*, కృత్రిమముగా ధరలుపెంచు లేదా తగ్గించు).

||**rig**^{3}, n. పెరుగుదల సక్రమముగాలేని మగ జంతువు; పాక్షికముగా విత్తులు కొట్టబడిన మగజంతువు.

Riga, n. Baltic సముద్రతీరపు ఒక రేవుపట్టణము, (*~ deal, hemp*, etc.); *~ balsam*, ఒకరకపు దేవదారు చెట్లనుండి తీయబడిన మందుగా ఉపయోగపడు తైలము.

rigadoon, n. ఇద్దరువ్యక్తులు ఉల్లాసకరముగా చేసెడి ఒకరకపు నృత్యము; ఆ నృత్యమునకు సమకూర్చెడి సంగీతము. [F]

rigescent, a. కఠినమైన, గట్టిపడిన, జటిలమైన, బిరుసైన. ~ENCE n.

rigger, n. కృదర్థములలో (RIG^{1,2}); also or esp. విమానములలోని భాగములు, మరలు మొ. ని బిగించువాడు; (mech.) పట్టీ చక్రము, band-wheel; = OUTRIGGER; = THIMBLE-~; ~, ఒక నిర్దిష్ట విధానమున మరలు పగ్గములు లోపలి భాగములు మొ.వి కూర్చబడిన ఓడ.

right, a., v.t. & i., n., & adv. **1.** (arch.). తిన్నని, (now only in *~ line*, *~-lined*). **2.** (Of angle) సమ, లంబ, (కోణము), (*at ~ angles*, మధ్య లంబకోణ మేర్పడునట్లుగా); ~-anglED^2 a.; సమకోణములు కల, (*~ sailing*, ఉత్తరము, దక్షిణము, తూర్పు, పడమర- ఈ దిక్కులలో ఒకదాని వైపు నేరుగా ఓడ పయనించుట; ~-ASCENSION; *~ cone, cylinder, prism*, etc., తలములు కాని, అగ్రములు గాని, అక్షరేఖకు లంబముగా ఉండెడి వస్తువులు). **3.** (Of conduct etc.) న్యాయమైన, నీతిగల, సవ్యమైన, ఉచితమైన, (*acted a ~ part*; *it is only ~ to tell you, that you should know*). ~-mindED^2 a., ~-mindedNESS n. **4.** సరియైన, సత్యమైన, (*~ use of words*; *did not give a ~ account of the matter*; *your opinions are ~ enough*); అభిలషింపదగిన, మేలైన, (మిగులతగిన, శిష్టమైన, దుష్టము కాని *which is the ~ way to—?*; *the ~ man in the ~ place*; *does not do it the ~ way*; *the ~ heir*; *took the ~ way to offend us*; *a fault on the ~ side*; *the ~ side* of a fabric etc., ఉడుపులు మున్నగువాని సరియగు వైపు; *on the ~ side of forty* etc., 40 ఏండ్ల లోపు). **5.** స్వస్థమైన లేదా సాధారణమైన స్థితిలో నున్న, భద్రమైన, పవిత్రమైన; సంతృప్తిగల, చక్కగా ఉపదిష్టమైన, అపార్థము చేసికొనని, (*in* one's *~ mind*, ఉన్మాదము, భ్రమ మొ.వి లేని; *is not ~ in his head*; *are you ~ now?*, స్వస్థత చేకూరినదా? మొ.; *all's ~ with the world*; *is as ~ as a trivet, as rain*, etc., నిమ్మళమైన; *set* or *put ~*, యథాస్థితికి తెచ్చు, ఆరోగ్యము మున్నగువాని విషయమున స్వస్థత చేకూర్చు; అపోహలను తొలగించి సదభిప్రాయమును నెలకొల్పు; *get ~*, సరియైన స్థితికి వచ్చు లేదా తెచ్చు; ~, *~ you are, all ~*, అంగీకార సూచకములు, || *~ oh!* sl., (ఆమోదము తెలుపు పదము). ||~EN^6 v.t. (rare). **6.** (arch.). యథార్థమైన, veritable, (~WHALE; *~cognac* etc.). **7.** కుడి, (cf. LEFT^1; *~ side, eye*, etc.; *~ wing* or *flank* of army etc., సైన్యవిభాగము మొ.వి; *~ bank*, ప్రవాహము పోవు దిశకు తిరిగి నిలుచున్నప్పుడు కుడిచేతి వైపు గట్టు; ~CENTRE^1). **8.** *~ & left*: adv., ఎడ, పెడ, రెండు వైపులుగా, నానా విధములుగా, as *the crowd divided, he was abused, ~ & left*; adj., ఉభయవిధములైన, రెండువైపులైన, ద్విముఖమైన, as *a ~-&-left shot*, జోడుగొట్టాల గుండు దెబ్బ; *~-&-left screw*, ఇరువైపుల మర; n., ~-&-left shot, ఉభయవిధములైన దెబ్బ, also ఒకదాని తరువాత మరొకటిగా అతిత్వరగా రెండు చేతులతో మల్లుడు కొట్టిన రెండు దెబ్బలు. **9.** *~ arm*, (fig.) మిక్కిలి విశ్వసింపదగిన సహాయకుడు. **10.** *~ hand*: కుడిచేయి; *put* one's *~ hand to the work*, హృదయపూర్వకముగా పనిచేయు; కరచాలనమునకు సంబంధించి, as *give the ~ hand of fellowship*; ఒక వ్యక్తి కుడివైపునందలి ప్రదేశము లేదా దిక్కు, అను వానికి సంబంధించి, as *at, on, to*, one's *~ hand*, ముఖ్య సహాయకుడు; *~-hand*, కుడిచేతి మీద ఉన్న; *~-hand man*, కుడిచేతి వైపు వరుసలో ఉన్న సైనికుడు; *~-hand screw*, కుడివైపునకు తిరుగు చుట్లు (వరదలు) గలది; *~-handed*, కుడిచేతి వాటము గల; *~-handed blow* etc., కుడిచేతి దెబ్బ మొ.వి;

~-handed tool etc., కుడిచేతి కనువుగ తయారు చేయబడిన కొరముట్టు మొ. వి; *~-handed rotation*; *~-hander*, కుడిచేతి దెబ్బ లేదా కుడిచేతి వాటము గల వ్యక్తి; **11.** *~turn*, కుడివైపునకు తిరుగుట; *~-about turn* or *face*, కుడివైపుగా వెనుకకు తిరుగు, (see ABOUT[1] for mil. use); *~-about*, = *~*-about turn, వెనుకవైపు, త్వరగా తిరిగిపోవుటకు సంబంధించి, as in *send to the ~-about*, packing త్రిప్పి పంపివేయు, also as v.t. & i. = వెను దిరుగు, ముందుభాగము వెనుకయగునట్లు తిరుగు. **~NESS** n. **12.** vb. సరియైన స్థితికి లేదా నిటారు స్థితికి తెచ్చు, (*~ helm*, ఓడను, తక్కిన ఓడల మధ్యకు చేర్చు: (*boat ~s herself, could not ~ the boat, car*); *~ oneself*, నిలువద్రొక్కుకొను, (ఓడను) తిరిగి నిటారుగ నిలుచునట్లు చేయు. **13.** (అన్యాయమునకు లేదా అన్యాయమునకు గురియైన వ్యక్తికి) తగిన పరిహారము చేయు, న్యాయమును సమకూర్చు. **14.** (తప్పులు) దిద్దు, సవరించు, సరిచేయు, (often refl., as *that is a fault that will ~ itself*). **~ABLE** a. **15.** n. న్యాయము, ధర్మము, తగిన ఆదరణ, (*~ & might, ~ & wrong; do one ~*, వానికి న్యాయము చేయుము; *by ~* or now usu. *~s*, న్యాయమునకు; *if ~ were done; the ~*, ధర్మకార్యము, న్యాయవర్తనము, as *God defend the ~; be in the ~*, న్యాయము, సత్యము ఒకని వైపు కలిగి యుండు). **16.** న్యాయము, హక్కు, న్యాయమైన హక్కు, (*has a, the, no, ~ to* thing, *to do, of doing, of search*, etc.; *~ divine* or DIVINE*~*; *claims in ~ of his wife; reigns by ~ of worth; belongs to him of* or *by ~; ~s & duties; woman's ~s*, పురుషులతో సమానముగా ఉండుటకు స్త్రీల హక్కులు; *~ of way*, మొదటినుండి ఉన్న వాడుకను బట్టి ఒకరి స్థలములో ఇతరులకు ఏర్పడియున్న దారి హక్కు, అట్టి హక్కు గల దారి, అట్టి దారిలో అంతకుపూర్వము బండి మున్నగు వాహనములు నడచుటవలన ఏర్పడియున్న హక్కు; *Declaration* or *Bill of R~s*, || 1689 నాటి రాజ్యాంగపరమగు హక్కుల పత్రము; *assert* or *stand on* one's *~s*, ఒక వ్యక్తి తన హక్కులను వదలుకొనక నిష్టపడకుండుట; *peeress in her own ~*, వివాహము ద్వారా సంక్రమించని హక్కు, *admiration is her ~*). **~LESS** a. **17.** pl. సక్రమ పద్ధతి, వాస్తవ స్థితి; (*set* or *put to ~s*, క్రమముగా ఏర్పరుచు; *have not heard, do not know, the ~s of the case*). **18.** కుడిప్రక్క, కుడిచేతి ప్రాంతము లేదా దిశ, (*is on your* or *the, to the ~; to, from, ~ & left; work round the enemy's ~*); (pol., usu. *R~*), పార్లమెంటు మొ. వానిలోని మితవాది వర్గము. **~WARD** a. & adv., **~WARDS** adv.. **19.** adv. తిన్నగా, నేరుగా, (*wind was ~ behind us; go ~ on; went ~ at him; ~ off, away*, chiefly U.S. తక్షణమే). **20.** పూర్తిగా, (*sank ~ to the bottom veranda ~ round house; took gate ~ off hinges; turned ~ round*). **21.** కచ్చితముగా, (*~ in the middle*). **22.** మిక్కిలి, నిండుగా, (*know ~ well; banqueted ~ royally; was ~ glad to hear*; || *~* HONOURABLE, REVEREND; *~-down*, సమగ్రమైన, సమగ్రముగా, as *is a ~-down scoundrel, was ~-down sorry*). **23.** సరిగా, సముచితముగా, న్యాయ్యముగా, సత్యముగా, సంతృప్తిగా, (*whether they act ~ or wrong; does not hold his pen, do the sum, ~; serves him ~*, తగిన శాస్తి జరిగినది; (*nothing goes ~ with me; If I remember ~; guessed~*). **24.** కుడిచేతి వైపునకు (*eyes ~!*, దుస్తులు ధరించునపుడు సైనికుల కిచ్చు ఆజ్ఞ; (*looks neither ~ nor left*).

righteous, a. (వ్యక్తికి లేదా జీవితమునకు లేదా చర్యకు సంబంధించి) న్యాయబుద్ధిగల, ఋజుప్రవర్తనగల, ధర్మశీలముగల, న్యాయనిష్ఠగల. **~LY[2]** adv., **~NESS** n.

rightful, a. (చర్యలు మొ.) యుక్తమైన, న్యాయమైన; (వ్యక్తుల యొక్క) న్యాయమైన హక్కుగల, అధికారము మొ. వాని యెడల (*the ~king, heir, owner*), (అధికారము, ఆస్తి మొ.వానియొక్క); న్యాయముగ రావలసిన హక్కుప్రకారము సంక్రమింపవలసిన. **~LY[2]** adv., **~NESS** n.

rightly, adv. యుక్తముగా, న్యాయముగా, సరిగా, ధర్మముగా, న్యాయబద్ధముగా.

rigid, a. గట్టి, కఠినమైన, బిరుసైన, వంగని, (*a ~ bar, stem, frame, airship*); లొంగని, కఠినమైన, అతినిష్ఠగల, (*~ justice, principles, Catholics, adherence, to rules, economy*). **rigidITY** n., **~LY[2]** adv.

rigmarole, n. ఉబుసుపోక కబుర్లు, వ్యర్థాలాపము, అసంబద్ధ ప్రలాపము, అసంబద్ధమైన కథ; (attrib.) అసంబద్ధమైన, అసంగతమైన.

rigor, n. (path) జ్వరమునకు ముందు వచ్చెడి చలి వణకు మొ వి *~ mortis*, చనిపోయిన తరువాత శరీరము మొద్దుబారుట, కట్టెగామారుట. [L]

rigour, n. తీవ్రత, ఉగ్రత, కాఠిన్యము, పరుషత, కరకుదనము; (pl.) కఠినమైన పద్ధతులు, నియమములు మొ. వి కఠినముగా అమలులోనికి తెచ్చుట (*with the utmost ~ of the law*); వాతావరణస్థితి, కష్టము కరవు మొ. వాని తీవ్రత ఉగ్రత, వైపరీత్యము. ఘోరమైన కష్టము, దురవస్థ; (ప్రవర్తనియమాది విషయములలో) మిక్కిలి నిష్ఠ, అతినిష్కర్ష; **rigorISM(3), rigorIST(2),** nn తార్కికమైన నిష్కృష్టత, logical accuracy, exactitude **rigorOUS** a., **rigorousLY[2]** adv.

rigsdag, n. Danish రాజ్యాలోచనసభ (parliament) యొక్క మునుపటిపేరు. [Da.]

Rig-veda, n. ప్రధానమైన వేదము [Skr.]

riksdag, n. Sweeden రాజ్యాలోచనసభ-రాజప్రతినిధిసభ. [Sw.]

rile, v.t. (sl.). కోపముతెప్పించు, కోపము పుట్టించు, రేపు, నొప్పించు.

rilievo, n. = RELIEF[2], RELIEVO. [It.]

rill, n., & v.i. **1.** చిన్నప్రవాహము, ఏరు, కాలువ, runnel, చిన్నయేరు, rivulet. **~ET[1]** n. **2.** v.i. చిన్న కాలువవలె వెలువడు, స్రవించు, ప్రవహించు.

rille, n. (astron.). చంద్రమండలపు ఉపరిభాగమున పల్లముగాకనిపించు భాగము. [G]

rillets, -ettes, n. pl. చిన్న ముక్కలుగా కోసి ఉప్పులో ఊరవేసిన పంది తొడ మాంసము, కోడిమాంసము, కొవ్వు మొ. వి కలిపి తయారుచేసిన పదార్థము [F]

rim[1], n., & v.t. **1.** చక్రమునకు చుట్టు పైభాగమున ఉండెడి చట్రము, కట్టు, అంచు; జల్లెడచుట్టుఉండు రేకు కంట్లము;

(poet.) వర్తులాకారముగనుండు వస్తువు, ఉంగరము, వలయము, (*golden* ~, కిరీటము; (naut.) జలోపరిభాగము; (గుండ్రముగా ఉండు పాత్ర మొ. వానియొక్క) పై అంచు, కంఠము; ~-*brake*, చక్రపు అంచుపై తిరుగు. ~LESS, (-)~mED², aa. 2. v.t. చుట్టును చట్రమువేయు, అంచుగా ఉపయోగించు.

|| **rim²**, n. (arch.). ~ (*of the belly*), ఉదరకుహరము చుట్టును పరివేష్టించియున్న సూక్ష్మచర్మము, ఉదరపరివేష్టన పటలము, peritoneum).

rime¹, n., & v.t. & i. = RHYME¹,².

rime², n., & v t. (chiefly poet). 1. గడ్డ కట్టిన మంచు. rimY² a. 2. v.t. అట్టి మంచుతో కప్పు.

rimer, n. = REAM²er. [dial-*rime*]

Rimmon, n. Damascus లో ఆరాధింపబడెడి ఒక పురాతన దేవత, (*bow down in the house of* ~, తమ తప్పులను ఒప్పుకొనుట).

rimose, rimous, a. (bot. etc.). చీలికలతో, సందులతో నిండిన, ఛిద్రమయమైన.

rind, n., & v.t. చెట్టు లేదా మొక్కయొక్క బెరడు; (vb.) బెరడు ఒలుచు, తీసివేయు; కాయ, పండు మొ. వాని తోలు, పెచ్చు, తొక్క; జున్ను మొ. వానిపైనుండు గట్టి పదార్థము; పందిమాంసము మొ. వానిపై చర్మము; పైభాగము, పైపొర, ఉపరి భాగము. ~ED² a.

rinderpest, n. నెమరువేయు పశువుకు, ముఖ్యముగా ఎడ్లకువచ్చెడి ఒక వ్యాధి; (దొమ్మ), cattle-plague. [G]

ring¹, n., & v.i. & t. 1. వ్రేలి ఉంగరము మొ. వలయాకారపు ఆభరణము, (*nose*-~, నత్తు; *arm*-~, దండకడియము మొ.వి). 2. వలయము, circular appliance of any material & any size. 3. ఏదేనొక స్తూపాకృతి లేదా వృత్తాకారమునందలి గుండ్రని అంచు, వర, కంట్లము (గుండ్రని అంచు,కట్టు). 4. గుండ్రని మడత, చుట్ట, వంపు, భాగము లేదా గురుతు (~*s* of tree, చెట్టు వయస్సును తెలుపు కాండము మీది గుండ్రని రేఖలు; *has livid* ~*s round his eyes*; *puffing out of* ~*s smoke*; ~*s* in water, నీటిలో కలచిన చోటినుండి గుండ్రముగా వ్యాపించు చిరుతరంగములు). 5. వృత్తాకృతి ఏర్పడునట్లు తీరియున్న చెట్లు, వ్యక్తులు మొ. వి, అట్టి వృత్తాకారములు;(వర్తకము, రాజకీయములు మొ. వానిలో) వాణిజ్యము, సిద్ధాంతము మొ. వానిపై అదుపుకొరకు ఏర్పడు శ్రేణి, పక్షము, కూటమి. 6. పోటీ పందెములు మొ. వానికి ఏర్పరచు వృత్తాకారపు స్థలము, (PRIZE-~; ~ *side seat* or *view*, also fig.), గుర్రపు పందెములు మొ. వానిలో పందెముకాయుట (*the* ~, అట్లు పందెము కాయువారు), పశువుల ప్రదర్శనము మొ.వి. 7. వృత్తాకారమార్గము, circular or spiral course (*make* ~*s round*, ఒకరికంటె శీఘ్రముగా పోవు లేదా పనులు నిర్వహించు. 8. ~-*bark* v.t., చెట్టును ఎండగొట్టుటకు లేదా ఫలసాయమునకై పెరుగుదల నరికట్టుటకు దాని బెరడుపై గుండ్రని గంటు చెక్కు; ~-*bolt*, త్రాడు మొ. వానిని కట్టుటకు వీలుగా ఒక ring ను జోడించిన గడియ; ~-*bone*, గుర్రపు కాళ్ళలో ఏర్పడు ఒకరకపు జబ్బు; ~-*cartilage*, కాండమువద్ద నుండు వలయాస్థి, CRICOID; ~-*dove*, ఒకరకపు పావురము, wood-pigeon; ~-*fence*, చుట్టును పూర్తిగా మూసివేయు కంచె,also fig.; ~-*finger*, ఉంగరపు వ్రేలు (ముఖ్యముగా ఎడమ చేతి ఉంగరపు వ్రేలు); ~-*goal*, గుండ్రని కట్టును goal వైపునకు కర్రలతో త్రోయుచు ఆడెడి ఒకరకపు ఆట; ~-*hunt*, అగ్నివలయమునుండి మృగములను లోనికి తరుముచు ఆడెడి వేట; ~ *leader*, తిరుగుబాటుదారులముఠా ప్రధాన ప్రేరేపకులలో ఒకడు; ~-*lock*, రింగులతాళము; || ~-*man*, జూదములో పందెములు కాయువాడు, book-maker; ~-*master*, సర్కసు యజమాని; ~-*neck*, ఒకరకపు బాతు; ~-*necked*, మెడ చుట్టును రంగుపట్టీలుకల; ~-*net*, ఒకరకపు చేపలవల; ~ *ouzel*, blackbird వంటి ఒక జాతి పిట్ట; ~-*snake*, Europe లోని మామూలు గడ్డిపాము; ~-*stand*, వ్రేలి ఉంగరములు భద్రపరచునట్టిది; ~ *tail*, ఆడు డేగ, మూడేండ్లలోపున ఉన్న golden eagle అనుపక్షి; ~-*tailed*, రంగురంగుల వలయములు కలిగిన చివర గుండ్రముగా చుట్టుకొనిన ఒకరకపు ఉడుతయొక్క; ~-*taw*, గోలీలు గుండ్రముగా పేర్చి ఆడు ఒకరకపు ఆట; ~-*worm*, తామర అను చర్మవ్యాధి. (-)ED², ~LESS, aa. 9. vb. (డేగ మొ.వి) డింగిరీలు తిరుగుచు పైకి లేచు; (వేటలో నక్క మొ.వి) గుండ్రముగా తిరుగు. 10. చుట్టుకొను, ఆవరించు, encompass, (usu. *round. about in*: often in p.p.), పశువులను కొట్టుచు, తోలుచు, ఒక వలయము లోనికి తెచ్చు. 11. వలయము తగిలించు, (పంది, ఎద్దు)- వీనికి ముక్కుత్రాడు తగిలించు, (~-*the-bull*, ఎద్దును వలయము తగిలించి పడవేయు). 12. = ~-*bark* above. 13. (ఉల్లిపాయ,సీమరేగులను) గుండ్రని బిళ్ళలుగా తరుగు.

ring², v.i. & t. (*rang*, now rarely *rung*; *rung*.) & n. 1. మ్రోగు, ఖంగుమని ప్రతిధ్వనించు, (*bell, trumpet, coin, sound*, ~*s*, often *out* etc.; *with a* ~*ing laugh*, ఖంగుమనెడి నవ్వు; *a shot rang out*; *a* ~*ing frost*, దానిపై నడచునపుడు నేలనుండి ధ్వని వచ్చునట్టిది; ~ *true, false*, counter పై నాణెము ఘల్లుమని లేదా ఓటిగా మ్రోగు, & fig. of sentiments etc.); (ఘంటయొక్క) ~ *to* or *for*, prayers, dinner, etc, ఘంటకొట్టుటద్వారా ప్రార్థన, భోజనము మొ. వానికి ఆహ్వానించు, ఆజ్ఞాపించు; (స్థలము) ప్రతిధ్వనించు, (*with* sound, *to* sound, or its cause, *with* fame etc. or its theme, *with talk of*; often *again*). 3. (ఉచ్చారణ మొ. వి) చెవిలో మార్మ్రోగుచుండు, మరపురాకుండు, (మనస్సులో) మాటిమాటికి స్మృతికివచ్చు. 4. (చెవులు మొ. వి) ఘంటానాదమువంటి శబ్దము వినుచున్న భావనతో నింపబడియుండు, (*has a* ~*ing in the ears*), మ్రోగించు. 5. ఘంట వాయించి నౌకరును పిలుచు; ~ *the bell*, (colloq.) సామర్థ్యాతి సూచకముగా శబ్దింపజేయు, యంత్రము మొ. వానిని మ్రోగించి దాని నాణెమును, నైపుణ్యమును గుర్తించుటలో సఫలీకృతుడగు; ~ *up bell*, చర్చి ఘంటను దూలముమీదికెత్తి అచట మ్రోగించు; ~*ing engine*, గంటల ఘణఘణ ధ్వనివలె శబ్దించుచు పనిచేయు నొక యంత్రము, pile-driver worked by ropes like peal of bells); (నాణెమును) మ్రోగించు, పరీక్షించు. 6. ఆజ్ఞాసూచకముగా ఘంట మ్రోగించు, (~ *at door*, ప్రవేశానుమతి మొ. వానిని కోరు; సేవకుడు, కాఫీ మొ. వానికై ఘంటమ్రోగించు; *did you* ~, *sir?*). 7. గంటలు పలువిధములుగా మ్రోగించు; ~ *the knell of*, తొలగింపు, వినాశము మొ. వానిని గంటకొట్టుటద్వారా

సూచించు. **8.** గంట(ల) ధ్వనుల మూలముగా కాలమును ప్రకటించు. **9.** గంటకొట్టుట ద్వారా పిలుచు, (~ *up* on telephone, telephone ద్వారా వ్యక్తితో సమావేశము కోరు; ~ *off,* telephone లో సంభాషణ ముగించు; ~ *curtain up* or *down* in theatre, గంటమ్రోగించుటద్వారా నాటక శాలయందలి తెరను పైకి లేదా క్రిందికి కదల్పనాదేశించు. **10.** గంట మ్రోగించుట ద్వారా నూతన వత్సర ప్రవేశమున గత వత్సర నిష్క్రమణమును ప్రకటించు. **11.** n. (చర్చిలోని) గంటలు. **12.** గణగణమను మ్రోత, ఖంగుమను కంఠధ్వని, నాణెము లేదా పాత్ర యొక్క అనురణనధ్వని. **13.** గంట మ్రోగుట, అట్లు మ్రోగు నప్పటి ధ్వని, (*three ~s for the hall porter; give bell a ~; heard a loud ~ at the door*); telephone మీద పిలుపు; (*give me a ~*).

ringent, a. నోరు తెరుచుకొనియున్న, పండ్లికిలించుచున్న, (esp. bot. of wide labiate corolla).

ringer, n. **1.** ఒకానొక ఆటలోని ఇనుప చక్రము; వేటాడునప్పుడు గుండ్రముగా పరుగెత్తు నక్క. **2.** Bell-~, గంటగొట్టెడు సాధనము, (సదుపాయము).

ringlet, n. **1.** (rare). చిన్న ఉంగరము, వనదేవతలు విహరించు ప్రదేశములని విశ్వసింపబడు పచ్చికబయళ్ళలోని వర్తులాకారము. ఉంగరమువలె నున్న గుర్తు. **2.** ఉంగరములు తిరిగిన జుట్టు, ముంగురులు, అలకలు. ~ED^2, ~Y^2, aa.

rink, n., & v. i. **1.** Curling అను ఆట ఆడుట కుపయోగించు మంచు ప్రదేశము; సహజమైన లేదా కృత్రిమమైన మంచు ప్రదేశము (skating ఆటకు ఉపయోగించునది). **2.** v. i. అట్టి మంచుపై skating ఆట ఆడు. ~ER^1 n.

rinse, v.t. & n. **1.** (పాత్రను) శుభ్రము చేయు, (నోటిలో నీళ్ళుపోసికొని) పుక్కిలించు; కడిగి శుభ్రముచేయు, (గుడ్డలను సబ్బు నురగ పోవునట్లు) నీళ్ళతో జాడించు; జాడించి మురికిపోవునట్లు చేయు; సారాయితో ఆహారమును క్రిందికి దిగిపోవునట్లు చేయు; (శుద్ధి పరచు క్రియ). **2.** n. ప్రక్షాళన, (*give it a ~*); కేశముల కుండెడి ఒక రకపు లేతరంగు, లేత ఛాయ.

riot, n., & v.i. & t. **1.** యథేచ్ఛావర్తనము, వ్యభిచారము. **2.** ఆర్భాటము, త్రాగి చేయు అల్లరి, అట్టహాసము, (*a ~ of emotion, colour, sound*). **3.** (hunt.). ఎటు వాసన తగిలిన అటు విచక్షణ లేక పరుగెత్తుచుండుట, (*run ~,* orig. of hounds, నోటికడ్డము లేక మాటాడు, ఇచ్చవచ్చినట్లు విహరించు). **4.** కందరగోళము, కోలాహలము, సంక్షోభము, గుంపు యొక్క విచ్చలవిడితనము; || (*R~ Act,* ఆ చట్టములోని ఒక భాగము, చదివిన వెంటనే విడిపోని గుంపును దండనార్హముగ చేయు శాసనము; *read the R~ Act,* lit., & joc. సందడి మొ.వి వెంటనే ఆగిపోవలెనని ప్రకటించు, తండ్రి చిన్న పిల్లలను అల్లరి చేయవద్దని శాసించుట). ~OUS a., ~ousLY^2 adv., ~ousNESS, (rare) ~RY(2), nn. **5.** vb. అమితోత్సాహముతో వర్తించు, revel. **6.** (కాలము ధనము) నిర్లక్ష్యముగా వెచ్చించు, దుర్వ్యసనము వలన జీవితమును క్షీణింపజేయు. **7.** రాజకీయ విద్రోహములో పాల్గొను. R~ Act ను ఉల్లంఘించు. ~ER^2(4) n.

rip^1, n. స్వారికి పనికిరాని గుర్రము, పనికిరాని మరమేకు; తిరుగుబోతు, పోకిరి, కాముకుడు, దుర్మార్గుడు. [perh. var. of REP^3]

rip^2, v.t. & i. & n. **1.** చించు. చీల్చు, తటాలున చించివేయు, (~ *out the lining;* ~ *the boards off*); నిలువుగా కత్తిరించు, కోయు, (often *up; had his belly ~ped up*). **2.** (కలప, రాయి) చీల్చు, కలప నాణ్యముగా కోయు, (*~-saw,* అట్లు కోయుటకు వాడెడు రంపము). **3.** (ఇంటి కప్పుపై నుండి) పెంకులు, కొయ్యపలకలు మొ. వానిని తీసివేయు. **4.** చీల్చి సందు చేయు. **5.** (పుండు, తగాదా, దుఃఖము, గతము మొ. వానిని) తిరిగి కెలుకు, తిరగదోడు. **6.** హఠాత్తుగా విడిపోవు. **7.** (ఓడ) దూసికొనిపోవు, (transf.; *let her ~,* ఓడ వేగము తగ్గించవద్దు). **8.** || (part.; sl.; cf. *rattling*), శ్రేష్ఠమైన అద్భుతమైన, ఉదాత్తమైన, అనుభవింపదగిన, ఒకటవ రకపు, (also as adv. with *good* etc., as *a ~ping good time*). ~pingLY^2 adv. **9.** *~-cord* (aeron.), parachute అను గొడుగును ఊడదీసి విప్పు త్రాడు. **10.** n. చీల్చుట, పొడుగుపాటి చీలిక లేదా గంటు.

rip^3, n. సముద్రమునుండి లేదా నదినుండి ప్రక్కకు చీలిన పాయ, ప్రవాహము పొంగి పడుట.

riparian, a. & n. **1.** నదీతీరమునకు సంబంధించిన, నదీతీరము పైన, (esp. ~ *proprietor, rights*). **2.** n. నదీతీరముపై యజమాని, అధిపతి.

ripe, a., & v.t. & i. **1.** కోయుటకు సిద్ధముగ నున్న, పండిన, పరిపక్వమైన, మాగిన, పరిణతి చెందిన, (~ *corn, fruit, cheese, wine, seed,* ~ *lips,* బింబాధర యగు; ~*beauty,* పరిపూర్ణ యౌవనవతి; ~ *scholar, scholarship, judgement, experience understanding. die at a ~ age.* వార్ధక్యమున *persons of ~r years,* పరిణత వయస్కులు, వయోవృద్ధులు; *opportunity ~ to be seized; is ~ to hear the truth; mood* or *person, plan, disease, ~ for mischief, execution, treatment. soon ~ soon rotten,* prov. అకాలపక్వత కూడదని నిరసించుట. ripEN^6 v.t. & i., ~LY^2 adv., ~NESS n. **2.** vb. (chiefly poet.). పక్వమగు, పక్వము చేయు, = ~ n.

riposte, n., & v.i. **1.** కత్తియుద్ధమున శీఘ్ర ప్రతిప్రహారము. (transf.) మారుదెబ్బ, మారుత్తరము. **2.** v.i. మారుదెబ్బ కొట్టు.

ripper, n. కృద్దర్థములలో; ముఖ్యముగా ఇంటి కప్పును కూలద్రోయు సాధనము. కోత రంపము. (sl.) ఉత్తమ శ్రేణికి చెందిన వ్యక్తి లేదా వస్తువు.

ripple^1, n., & v.t. **1.** గోగు అవిసె, జనుము మొ. వాని కాండములనుండి కాయలను వేరుచేయుటకు వాడెడి, పండ్లు గల పరికరము; కర్లిమాను వంటిది. **2.** v.t. ఆ పరికరముతో కాయలను వేరుచేయు.

ripple^2, n., & v.i. & t. **1.** చిన్న అల(లు); శిరోజములు, రిబ్బనులు మొ. వాని యందలి వంపులు, తరంగాకృతి; ఆరోహణావరోహణలతో కూడిన మృదుమధుర ధ్వని. (esp. *a ~ of conversation*); *~-cloth* గౌనులు మొ. వాని కుపయోగించు మెత్తని ఉన్ని వస్త్రము *~-mark,* ఇసుక మన్ను, రాయి, వీనిపై నీటి వలన లేదా గాలివలన ఏర్పడిన తరంగాకృతి. rippLET^1 n., ripplY^2 a. **2.** vb. చిన్న అలలుగా ఏర్పడు, ప్రవహించు, అగపడు, అలల గుర్తు లేర్పడు, అలల వలె ధ్వనించు.

Ripuarian, a. పూర్వము Rhine నదీతీరమున (Meuse & Moselle లకు మధ్య) నివసించు చుండిన Frank అను జాతిప్రజలకు సంబం

ధించిన, (esp. ~ *law*, వారు అనుసరించిన న్యాయశాస్త్రము). [med. L]

Rip van Winkle, n. అతిప్రాతకాలపు(ఛాందస) భావములుగల వ్యక్తి, బూజుపట్టిన అభిప్రాయములుగల వ్యక్తి, (W. Irving వ్రాసిన పై కథలో 29 సం. నిద్రించిన కథానాయకుడు).

rise¹, v.i. & t. (*rose*, ~*n*; p.p.; see -ED¹(2), often with *is* etc.). **1.** లేచు, పడకనుండిలేచు, లేచినిలబడు, చేయుచున్న పనినుండి విరమించు, పునర్జీవితుడగు, పునరుత్థానముచెందు, (~ *from table*, భోజనము వదలిలేచు; *all rose to receive him*; *house*, i.e. theatre audience, ~*s at actress* etc., సార్వజనీనమైన అభినందనలో; *found he could not, was too weak to*, ~; ~, *Sir Thomas* etc., knighting లోని ఒక సూత్రము; ~ *betimes, at 5 a.m., with the lark*, ~ *up early*; *parliament will* ~ *next week*; *fell never to* ~ *again*; *the hair rose on his head*; *horse* ~*s on its hind-legs*; *horse* ~*s to a fence*, గుర్రము కంచెదాటు; *birds* ~ *well today*). **2.** ప్రశాంతతను వీడు, లొంగుబాటును త్యజించు, తిరుగుబాటుచేయు, (*if a wind should* ~; ~ *in arms, rebellion*, etc., *against oppression, oppressor*; *town rose on its garrison*; *gorge, stomach*, ~*s*, కోపముతో లేదా చీకాకుతో కడుపుదేవినట్లగు; *my whole soul* ~*s against it*, దుస్సహముగా భావించుటనుగూర్చి). **3.** పైకి వచ్చు, పైకిపోవు, పైకిపెరుగు, ఎక్కు, పైన అధిష్ఠించు, పైకి పొడుచుకొనివచ్చు, ఉబ్బు, పెద్దగాఅగు, ఉన్నతస్థితిని పై మెట్టమునుచేరు, ఎగబ్రాకు, ఉపరితలమునకువచ్చు, పరిసరములకు కనబడునట్లు ఉన్నతమగు, శక్తినిపెంచు, పురోభివృద్ధినొందు, (*sun, star, morning, down* ~*s*; *the* ~*n sun*; *rising cupboard*, వంటయింటినుండి పైకిపంప వీలగు బీరువావంటి సాధనము, kitchen lift; *the rising generation*, భావితరము; *smoke* ~*s straight up*; *tree* ~*s 20 feet*, ఆయెత్తునకు పెరుగును; *building rose like a dream*; *blisters* ~, ఏర్పడు; *bread will not* ~, yeast తోనే పొంగును, yeast లేక పొంగదు; *balloon* ~*s*; *should* ~ *above petty jealousies*, అల్పవిషయములలో అసూయకు అతీతుడుగా ఉండు; *picture, idea*, ~*s before the mind*; *river, tide, flood, level, rose 6 ft, is rising*; *the mercury, barometer* or *glass, is rising*; *spirits* ~, ఉత్సాహము పెరుగును; *prices, demands*, ~; *a rising lawyer*; *a man likely to* ~; ~ *in the world*, సంఘములో పైహోదాకు పెరుగు; ~ *to greatness*; *rising ground*, పోనుపోను ఎత్తగు ప్రదేశము; *in a rising series*; ~*s in a gentle curve*; *the interest* ~*s with each act*; *bubbles* ~; *fish* ~*s*, చేప ఆహారముకొరకు నీటిపైకివచ్చు; *drowning man* ~*s three times*; *in the foreground* ~*s a castle*; *does not* ~ *above mediocrity*, *the wind is rising*; *her colour rose*, ప్రకాశవంతముగా, సంతోషసూచకముగా మారెను; ‖*rising 5, 14*, ఆ వయస్సును చేరు. **4.** అనుగుణముగా శక్తులుపెరుగు, పెంచు (*does not* ~ *to an occasion*; *rose to the emergency, requirements*, etc.). **5.** పొడమ, ప్రారంభమగు, అంకురించు, ప్రవహించు, *from, in, at* etc., (*river* ~*s from a spring, in the Grampians*, etc.; *earth & heaven rose at His word*; *the difficulty* ~*s from misapprehension*). **6.** (rare, usu. poet.). ఉత్పన్నమగు, (*a feud, rumour, rose*). **7.** (Causative in spec. senses). లేచు, లేచునట్టుచూచు, (*did not* ~ *a fish, a bird, all day*; ~ *ship*, ఓడను సమీపించుటలో పై భాగమును క్రిందుగా కన్పించునట్లు చూచు.

rise², n. **1.** సూర్యుడు మొ.వాని ఉదయము, (rare; *at* ~ *of sun, day*; cf. *sun*~ etc.). **2.** మిట్ట, ఎగువ, knoll, (*came to a* ~ *in the road*; *chapel stands on a* ~). **3.** పెంపు, అభ్యుదయము, సాంఘికముగు పురోగమనము, శక్తి, హోదా, విలువ, మొత్తము ఎత్తు మొ. వానిలో అభివృద్ధి, ‖ కూలీలలో కూడ అభివృద్ధి, (*has had a* ~ *in life*; *the* ~ *& fall of statesmen*; *the* ~ *of the tide is 30 ft*; ‖ *asks for a* ~, జీతము పెంచుమని అడుగును; *prices are on the* ~, ధరలు పెరుగుచున్నవి). **4.** చేపలు నీటి పైకి వచ్చుట, (*not a sign of a* ~; fig., *get* or *take a* ~ *out of* one, ఒకరిని ఆవేశపడు స్థితికి తెచ్చు; లేనిపోని భ్రమతో గర్వించిన వానియందలి లోపము వెల్లడి యగునట్లు చేయు. **5.** మెట్టు, కమాను, వాలు తలము మొ.వాని నిలువుకొలత, vertical height (also risER¹ n. f. prec.) మెట్ల వరుసలో ఏ రెండింటికైన కలిపెడి నిలువుకడ్డీ. **6.** మూలము, ప్రారంభము, (*has, takes, its* ~ *in, from*; *give* ~ *to*, అవకాశము కలిగించు, సూచించు).

risible, a. హాస్యజనకమైన, హాస్యోద్దీపకమైన, హాస్యశీలమైన; risiBILITY n; నవ్వుకు సంబంధించిన, (~ *nerves, faculties*, etc.); (rare) హాస్యాస్పదమైన, అసంగతమైన.

rising, n. కృదర్థములలో; esp: ~(-*again*), పునరుజ్జీవనము, రాజు నెదిరించుట, తిరుగుబాటు; కురుపు, మొటిమ.

risk, n., & v.t. **1.** అపాయము, గండము, ప్రమాదము, సాహసము, తెగింపు; హఠాత్సంభవము, నష్టము, దురదృష్టము పాలగుట, (*there is the* ~ *of his catching cold*; *run* ~*s, a* ~, *the* ~, ఆపదలపాలగు, నష్టములపాలగు, అట్లు పాల్పరుపబడు; *take* ~*s*, ఆపదలు మొ. వానికి సిద్ధపడు; *at the* ~ *of his life*; *at owner's* etc. ~, నష్టమునకు సొంతదారుడు మొ.వారి బాధ్యతపైన); ~*-money*, హఠాత్తుగ సంభవించిన లోటును పూర్తి చేయుటకు కోశాధికారి కనుమతి యియ్యబడిన డబ్బు. ~FUL, ~LESS, aa. **2.** v.t. అకస్మాత్తుగా సంభవింపగల ఆపదకు లేదా నష్టమునకు గురిచేయు; తెగించు, సాహసించు, (~ *the jump, a battle, a sprained ankle*).

risk|y, a. **1.** అపాయకరమైన, ప్రమాదకరమైన. **2.** (Also, & after) (కథ, నాటకము మొ.వి) అసభ్యమైన, అనుచితమైన, అశ్లీలముగల, ఔచిత్య భంగకరమైన. ~ILY² adv., ~INESS n.

risotto, n. బియ్యము, కోడిమాంసము, ఉల్లిపాయలు మొ.వానితో తయారుచేసెడి ఒక వంటకము. [It.]

risque. See RISKY.

rissole, n. చేపలతో లేదా మాంసముతో రొట్టెముక్కలుచేర్చి వేయించిన భక్ష్యము. [F]

ritardando, ఇంకను నిదానముగా అని తెలుపు సంగీతదర్శకుని సూచన. [It.]

rite, n. మతసంబంధమైన ఆచారము; పవిత్ర కర్మాచరణము, (*the* ~*s of hospitality*; *the* ~ *of confirmation*; *burial* or *funeral* ~*s*; *conjugal* or *nuptial* ~*s*,

భార్యాభర్తల దాంపత్యధర్మము, sexual intercourse between husband & wife; *the Latin, Anglican*, etc., ~, ఆయా చర్చిలకు సంబంధించిన మతాచారములు. ~LESS a.

ritual, a. & n. **1.** మతకర్మలకు సంబంధించిన ఆచారముతోకూడిన, అనుష్ఠానికమైన. ~-LY[2] adv. **2.** n. మతాచరణమునకు ఏర్పరుపబడిన నియమములు, ఆ నియమములను వివరించు పుస్తకము; మతకర్మాచరణము. ~ISM(3), ~IST(2), nn., ~istIC a., ~istICALLY adv., ~IZE(2.3) v.i.& t.

|| **rivage,** n. (poet.). సముద్రతీరము, రేవు, ఒడ్డు, గట్టు.

rival, n., attrib. a., & v.t. & i. **1.** ప్రతిస్పర్ధి, ప్రతిద్వంద్వి, పోటీదారు, (ప్రేమవిషయమున), (also of things; *without a* ~, అద్వితీయమైన, అసమానమైన). ~RY-(2,4), ~SHIP, nn. **2.** adj. ప్రతిస్పర్ధియైన. **3.** vb. పోటీచేయు, స్పర్ధవహించు, ప్రతిస్పర్ధియగు, మంచితనములో పోటీపడు.

rive, v.t. & i. (~*d*; ~*n*, rarely ~*d*). చీల్చు, బద్దలు చేయు, లాగివేయు, వాలిపోవునట్లు కొట్టు, (arch., poet.); (of artisan) (కొయ్యను, బండను) చీల్చు, బద్దలు చేయు; river[1] n.; చీల్చబడు, చీలు; (కొయ్య మొ. నవి) చీల్పదగియుండు.

|| **rivel,** v.i. & t. (arch.; -ll-). ముడుతలు పడు, నలిపివేయు, ఎండి ముడుతలు పడిపోవు.

riven. See RIVE.

river[2], n. (for *river*[1] see RIVE). ఏరు, నది, (|| *the* ~, నది పేరునకు ముందు చేర్చు పదము, as *the* ~ *Thames*); జీవితప్రవాహము; మిక్కుటమైన ప్రవాహము; (*a* ~ *of lava*; ~*s of blood*, రక్తపుటేరులు, అతిరక్తపాతము); (attrib., నీటిలో పెరుగు జంతువులు, మొక్కలు, వస్తువులు మొ. వాని పేర్లకు ముందు చేర్చు పదము; ~-BED[1](2); ~-*god*, నదీ దేవత; ~-*horse*, నీటి గుర్రము, ఏటి గుర్రము; hippopotamus; ~-*side*, నదీతీరప్రాంత భూమి, (often attrib., as *a* ~*side villa*). (-)~ED[2], ~LESS, aa.

riverain, a. & n. **1.** నదీ సంబంధమైన, నదీతీర, నది పరిసర సంబంధమైన; నదీతీరమున నివసించుచున్న. **2.** n. నదీతీర నివాసి.

riverine, a. నదీ(తీర) సంబంధమైన, నదిపై లేదా నదీతీరమున ఉన్న, riparian.

rivet, n., & v.t. **1.** లోహపుచేకులు మొ. వానిని కూర్చి బిగించుటకు వాడు చీల లేదా మేకు. **2.** v.t. చీలకొట్టి గట్టిగా బిగించు, చీలలుకొట్టి జోడించు, దృఢముచేయు, కదలకు దునట్లుచేయు, (~*error* etc.); ఏకాగ్రచిత్తుడగు, తదేకదృష్టినిలుపు; ధ్యాననిమగ్నుడగు, ధ్యాననిమగ్నునిచేయు. ~ER[1](1,2)n.

riviere, n. ఒకటికంటె ఎక్కువ పేటలుగల రత్నహారము. [F]

rivulet, n. **1.** చిన్నప్రవాహము (ఏరు). **2.** చిమ్మటపురుగు రకములు.

rix-dollar, n. (hist.). 16-19 శతాబ్దముల మధ్యకాలమున కొన్ని యూరప్ రాజ్యములలో చలామణియందుండిన ఒక వెండి నాణెము [Du.]

roach[1], n. మంచినీటిలో పెరుగు చిరుచేప, carp ను పోలినది (*sound as a* ~, సంపూర్ణారోగ్యము కలిగియుండు); ~-*backed*, -*bellied*, ఉబ్బెత్తుగానున్న.

roach[2], n. (naut.). చచ్చౌకపు తెరచాప అంచు నుండి పైకిపోవు వంపు.

roach[3], n. COCKROACH. [abbr.].

road[1], n. **1.** (Usu. pl.; also ~*stead*), తీరమునకు సమీపముగ ఓడలు లంగరువేయుటకు వీలగు జలభాగము. **2.** మార్గము, దారి, బాట, (*on the* ~, ప్రయాణములో, ముఖ్యముగా వ్యాపారార్థము ప్రయాణముచేయువాడు; *take the* ~, బయలుదేరు; *the* ~, రాజవీధి, the highway; || *take to the* ~, arch., దారిదోపిడిగాడుగా మారు; *rule of the* ~, దారిలో పోవు రౌతులు, బండ్లు, ఓడలు మొ.వి పాటించవలసిన నిబంధన). **3.** దారితీయు సాధనము, (గమ్యముచేరు సాధనము), (*the* ~ *to York, ruin, success*); *royal* ~ *to*, సునాయాసముగ సాధించవనగు మార్గము. **4.** ఒకని మార్గము, పథము, (*in the, my*, etc., ~, colloq., obs., ఒకరిని లేదా ఒకదానిని అడ్డగించునది; *get out of the, my*, etc., ~, వారిదారికి అడ్డురాకు మొ.). **5.** ~-*bed*, రైలుమార్గపు పునాది, మామూలురోడ్డు వేయుటకు పరచిన రాయి మొ. సరంజామా; ~-*book*, దేశమందలి మార్గములను వివరించు పత్రము, itinerary; ~ *fund*, (రోడ్లకు, వంతెనలకు కేటాయించబడు నిధి); ~ *hog*, ఇతర ప్రయాణికుల, బండ్ల సంక్షేమము లెక్కించక నిర్లక్ష్యముగా దూకుడుగా బండ్లనునడపు మోటారు లేదా సైకిలు డ్రైవరు; ~ *house*, ప్రధాన మార్గముపై నున్న సత్రము మొ. వి; ~*man*, రోడ్డుకూలి; ~-*metal*, రోడ్డువేయుటకు కంకర; ~-*sense*, రోడ్డుమీదపోవు వాహనము సురక్షితముగ నడపు సామర్థ్యము; ~ *side*, రోడ్డుఅంచు, ప్రక్క, ఓర, (esp. attrib., as ~-*side plants, inn*); ~-*stead*, తీరమునకు......జలభాగము (see sence 1); ~*way*, రోడ్డు మధ్యభాగము, (opp. *side-path*), రాకపోకల కుపయోగించు వంతెన లేదా రైలు దారియొక్క భాగము (level crossing); ~ *worthy*, రోడ్డుపై పోదగిన, ప్రయాణయోగ్యమైన. (-)~ED[2], ~LESS, aa.

road[2], v.t. (కుక్కకు సంబంధించి) వాసనను పసికట్టి వెన్నాడు, (వేటపులుగు, or abs.) వెంటతరుము.

roadster, n. రేవులో లంగరువేసిన ఓడ; రస్తాపై స్వారిచేయుటకు వాడు గుర్రము, సైకిలు మొ. వి; అనుభవజ్ఞుడైన ప్రయాణికుడు.

roam, v.i. & t., & n. ఊరకతిరుగు, (v. & rarely n. as *a half hour's* ~), ఉద్దేశరహితముగ తిరుగు, (దేశము, సముద్రము మొ. వానియందు) సంచరించు, దేశద్రిమ్మరిగా తిరుగు.

roan[1], a. & n. **1.** (జంతువుయొక్క) రెండు వన్నెల చర్మముగల, (often with chief colour prefixed, as *black, blue, red,* ~). **2.** n. శబలాశ్వము, (రంగురంగుల) చిత్రవర్ణ ధేనువు.

roan[2], n. పుస్తకముల బైండింగుకు వాడెడు పదునుచేయబడిన మెత్తని గొర్రెచర్మము.

roar, v.i. & t., & n. **1.** గర్జించు, ఘోషించు, గాండ్రించు, వ్యక్తి లేదా గుంపు కోపముచే గాని నవ్వుటచేగాని అరచు, గొప్ప ధ్వని చేయు, సముద్రము, ఉరుము, ఫిరంగి, కొలిమి మొ. వి బొబ్బరించు, (*the* ~ *of the waves*; ~*s of laughter*; *lions* ~*ing after their prey*; ~*ed with pain* or *laughter & for mercy*; *you need not* ~, అంతబిగ్గరగా మాటాడనక్కరలేదు; *set table in a* ~, తోడివారందరను బిగ్గరగా విరగబడి నవ్వునట్లుచేయు). **2.** (గుర్రమునకు సంబంధించి) జబ్బువల్ల శ్వాసతీసికొను

నప్పుడు గురకపెట్టు. ~ER[1], ~ING[1], nn. 3. (స్థలమునకు సంబంధించి) మోతపుట్టు, మరలమరల ప్రతిధ్వని కల్గించు). 4. పదములు, బృందగానము, ప్రతిజ్ఞ మొ. వానిని బిగ్గరగా పలుకు, పాడు, ఉచ్చరించు. 5. చెవులు చిల్లులుపడునట్లుగా గొప్ప ధ్వనిచేయు. 6. (part.). కోలాహలముతో సంరంభముతో కూడిన, దొమ్మిగామైన, (*a ~ing night,* తుఫాను హోరుతోకూడిన రాత్రి; also అల్లరిగా, ఉల్లాసముగా గడపిన రాత్రి; *a ~ing blade,* arch., fast liver: *the ~ing game,* curling అను ఆట; *~ing forties,* see FORTY; *in ~ing health,* చెక్కుచెదరని ఆరోగ్యముతో; *drive a ~ing trade).*

roast, v.t. & i. (p p. in vb forms *~ed,* as adj. ~), & n. 1. (ముఖ్యముగ మాంసమును) నిప్పులపై కాల్చు లేదా పెనములో వేయించు, (*prefers ~ beef, his meat ~ed*); (ఖనిజమును) బట్టీలో కాల్చు లేదా భస్మముచేయు; (కాఫీగింజలను) పొడిచేయుటకు అనువుగా వేయించు, నేరస్థుని నిప్పుసెగ సోకించి చిత్రహింసపెట్టు, ఒడలుకాచుకొను, వేడిని సోకునట్లు చేయు; పరిహసించు, గేలిచేయు, chaff; roasting కు గురిచేయబడు; (part.) మిక్కిలి వేడిగాఉన్న; *~ing-jack,* మాంసము వేయించునపుడు కలియబెట్టు పనిముట్టు. 2. n. కాల్చిన మాంసము లేదా అట్టి మాంసముతోచేసిన వంటకము, (*rule the ~,* యాజమాన్యము వహించు), *joint of meat; కాల్చు, వేపుడు.

roaster, n. కృదర్థములలో; ముఖ్యముగా కాల్చి పక్వము చేయుటకు వాడు ప్రొయ్యి; ముడి లోహముల (ore) ను కరిగించెడు కొలిమి; కాఫీ గింజలను వేయించెడి సాధనము, కాల్చి పక్వము చేయదగిన పంది, బంగాళా దుంప మొ.వి.

rob, v.t. (వ్యక్తి మొ. వారిని) బలాత్కారముగా అపహరించు, దొంగిలించు, అన్యాయముగ దోచుకొను; ~PETER; (abs.). దోపిడి చేయు. **~ber, ~bERY** (2,4), nn.

robe, n., & v.t. & i. 1. వదులైన నిలువుటంగి, (rare, poet., metaph.); ఒకే తానుతో నిర్మింపబడిన స్త్రీల గౌను (కు వ్యాపారనామము); *dressing-gown; బిడ్డలు దుస్తులపై ధరించు పొడుగాటి అంగీ; (often pl.) పదవి, అధికారము, వృత్తి మొ. వానికి చిహ్నముగా ఉడుపులపై ధరించు పొడుకు అంగీ, (*the long ~,* న్యాయవాదులు ధరించు గౌను; *gentlemen of the ~;* న్యాయవాదులు); *~-de-chambre* (F), ముస్తీబు గౌను, ప్రసాధన వస్త్రము. 2. vb. (వ్యక్తికి) ఉడుపులు తొడుగు; పదవీ చిహ్నములగు ఉడుపులను తాల్చు.

|| **Robert,** n. (colloq.). రక్షక భటుడు, పోలీసు. [see BOBBY]

robin, R-, n. (Also *~ redbreast*) ఎర్రని రొమ్ముగల చిన్న పక్షి; అమెరికాలోను, వలస దేశములలోను, ఖాంతదేశములోను నివసించు ఒక జాతి పక్షి; ~-, ~'s-, మొక్కల పేర్లలో as || *R~-run-the-hedge,* నేలతంగేడువంటి మొక్క, || *~'s--eye,* geranium జాతికి చెందిన ఒక మొక్క; *R~ Goodfellow, Puck* అను మారుపేరు గల పరిహాసశీలి యైన తుంటరి దేవయోని వ్యక్తి; *R~ Hood,* శాసనబహిష్కృతుడై వనవాసి యైన ఒక పౌరుడు; ROUND[1] ~.

roborant, a. & n. (med.). బలవర్ధకమైన (ఔషధము).

robot, n. 1. మానవాకారము గల స్వయంచాలిత యంత్రము; (transf.) యంత్రతుల్య మానవుడు. 2. రస్తాపై బండ్లు మొ. వాని రాకపోకలను అదుపులోనుంచు స్వయంచాలక యంత్రసాధనము. 3. ఎగిరెడి ఫిరంగిగుండు లేదా అగ్నిగోళము.

roburite, n. జ్వాలావిహీనమై బలముగా పలాలున ప్రేలెడు ఆగ్నేయాస్త్రము.

robust, a. (*~er, ~est*). సంపూర్ణారోగ్యము, దేహదార్ఢ్యము కల, దుర్బలము కాని, బలహీనత లేని, (వ్యక్తులు, జంతువులు, మొక్కలు; దేహము, ఆరోగ్యము మొ. వి); (అభ్యాసము, క్రమశిక్షణ మొ. వానికి సంబంధించి) బలము కలిగించెడి, బలము కావలసిన, బలవర్ధకమైన, వీర్యవంతమైన; (బుద్ధిబలము మొ. వానికి సంబంధించి) వివేకముతో కూడిన, సరళప్రవర్తన గల, అల్ప విషయములకు ప్రాధాన్యమీయని, స్వల్పవిషయములకు కలవరపడని. ~LY[2] adv., ~NESS n.

robustious, a. ఉద్దండులైన, మూర్ఖముగా వాదించెడి, సందడి చేసెడి; గందరగోళము చేసెడి.

roc, n. ప్రాచ్యదేశపు కథలలోని భూతాకారపు పక్షి; గండభేరుండము. [Arab.]

rocambole, n. మసాలా దినుసుగా వాడు ఒకరకపు ఉల్లిపాయ. [F]

rochet, n. క్రైస్తవ గురువులు, సన్యాసులు ధరించెడి ఒకరకపు లుంగీ లేదా ఉత్తరీయము.

rock[1], n. 1. రాయి, శిల (*dug down to the living ~;* often *bed-~; built, founded, on the ~,* lit., & fig., భద్రముగా, బందోబస్తుగా; *R~ of ages,* Christ); గుట్ట, చిన్న కొండ, కొండ శిఖరము మొ.వి; లేదా సముద్రము అడుగునుండి పైకి లేచిన పర్వతాగ్రము మొ.వి (*the R~,* Gibraltar; *run upon the ~s, see ~s ahead,* etc., of lit. or fig. ఓడ పగిలి మునుగుట లేదా అట్టి అపాయము; *on the ~s,* sl., కష్టపరిస్థితిలో; *~ of water* etc., ref. to *Numb.* xx. 11). 2. రాతిపదార్థము, (*a mass, needle, of ~*); విడిగానున్న పెద్ద రాతిబండ, గండశిల; (geol.) మట్టి, ఇసుక మొ. వానితో కూడిన నేలలోని గట్టి పొర. 3. గట్టి మిఠాయి, (usu. *almond* etc. ~) 4. (Also *blue = ~-pigeon,* కొండ పావురము. 5. *~-bed,* గట్టిమట్టము లేదా రాతి అడుగు; *~-bird,* esp. puffin (ఒకరకపు కోడి); *~-bottom,* (colloq., of prices etc). అట్టడుగు, మిక్కిలితక్కువ; *~-cake,* పై భాగము గట్టిగా ఉండు బన్ రొట్టె; *~--cork,* సిమెంటు రేకులలోని (asbestos) భేదము; *~-crystal,* ఆరు భుజములు గల పట్టకముల తయారీలో ఉపయోగించు ఒకానొక స్వచ్ఛమైన శిల; *~-dove,* కొండపావురము; *~-drill,* రాళ్ళకు రంధ్రములు చేయు బరమా; *R~English,* జిబ్రాల్టరు రాష్ట్రములో మాటాడు ఒక సంకరభాష; *R~ fever,* జిబ్రాల్టరు రాష్ట్రములో వ్యాప్తిలో ఉన్న ఒకరకపు ప్రేగుల (టైఫాయిడు) జ్వరము; *~-fish,* ఒకరకపు చిన్న చేప, bass, wrasse, etc.; *~-garden,* రాళ్ళతో కట్టిన మిట్టపై పెంచిన ఒకరకపు తోట; *~-goat,* కొండమేక; *~-hawn,* రాళ్ళతో చెక్కిన; *~-leather,* as *~-cork; ~-ling,* ఒకరకపు చేప, esp. sea-loach; *~-oil,* రాతినూనె, పెట్రోలు; *~-paper,* as *~-cork; ~-pigeon,* రాతిప్రదేశములో నివసించు ఒకరకపు పావురము (పెంపుడు పావురమునకు మూలజాతిగా తలంపబడునది); *~-rabbit,* ఒకరకపు కుందేలు; *~-ribbed,* (భూమి, తీరము మొ.

rouse², v.t. & i., & n. **1.** (వేటజంతువులను) రెచ్చగొట్టి బయటకువచ్చునట్లుచేయు. **2.** నిద్ర, మందకొడితనము, అజాగ్రత, నమ్మకమునుండి మేల్కొలుపు, హెచ్చరించు, (often *up, from, out of, to* action; *to* energy, *to do*, etc.; ~ *oneself*, అలసత్వము మాని కార్యోన్ముఖుడగు; అలసుడుగానుండు; *wants rousing; a rousing cheer, song, sermon, lie*. **3.** ప్రోత్సహించు; ఆవేశము కలిగించు, పురికొల్పు, (*is terrible when* ~*d*). **4.** కరుణ మొ. భావములను కలిగించు. **5.** (బీరువంటి ద్రవమును ముఖ్యముగా కాచునపుడు) కలియబెట్టు. **6.** (naut.). చురుకుగా ఈడ్చు, లాగు. **7.** నిద్రనుండి తెప్పరిల్లు, చురుకగు, (usu. *up*). **8.** n. (mil.). || ఉదయకాలపు సైరను కూత.

rouse³, **roose**, v.t. (herring చేపలు మొ. వానిని) చెడిపోకుండ జాగ్రతచేసి ఉంచుటకు, ఊరబెట్టుటకు వానిపై ఉప్పుచల్లు.

rouser, n. ROUSE² యొక్క కృదర్థములలో; ముఖ్యముగా సారాయి కలియబెట్టు చెంచా లేదా అట్టి ఉపకరణము; పచ్చి అబద్ధము, సహించరాని అసత్యము.

Rousseau|ism, n. మతధర్మములు, రాజనీతి, విద్యాభ్యాసనము మొ. వానిని గూర్చి French రచయిత Jean-Jacques Rousseau అభిప్రాయము, ఆ అభిప్రాయములు, ఆ మతము మొ. వానిని గూర్చిన అంగీకారము, అనుసరణ, Rousseau సిద్ధాంతము. ~IAN, ~ISH¹, ~AN, aa., ~IST(2), ~ITE(1), nn. & aa.

roustabout, n. *రేవులలో పనిచేయు కూలి,

(Austral., also *rouseabout*) అత్యవసర సమయములలో సహాకరించు వ్యక్తి, handy man.

rout[1], n., & v.t. **1.** సమూహాము, ముఖ్యముగా త్రాగుబోతుల, పోకిరీల గుంపు, అల్లరిమూక; (law) చట్టవిరుద్ధముగ ప్రవర్తించు వ్యక్తుల సమూహాము, సమావేశము; అల్లరి, కోలాహలము, దొమ్మి. **2.** (arch.). ‖సాయంకాలమువేళ జరిపెడు పెద్ద గోష్ఠి, సంజగోష్ఠి లేదా సత్కారసభ, (~*-seat*, అట్టి సభలకు అద్దెకిచ్చు బల్ల). **3.** ఓడిపోయిన సేనలు చెల్లాచెదరై పారిపోవుట, (*put to* ~, పూర్తి ఓటమి). **4.** v.t. పూర్తిగా ఓడించు.

rout[2], v.i. & t. = ROOT[3]; also ఓడించు, ఓడించి తరిమివేయు, (పడక లేదా ఇల్లు లేదా దాగిన చోటినుండి తరిమివేయు).

route (*mil. freq.* rowt), n., & v.t. **1.** దారి, త్రోవ, మార్గము; (mil.) ముందుకు పోవుటకు ఉత్తరువు, (*get; give, the* ~), *column of* ~, సైనికదళముల ప్రయాణ వ్యూహాము; ~*-march*, సైనికదళములు మొ. వాని నడకలో శిక్షణ, *en* ~ (F) త్రోవలో, దారిలో, మార్గమున (*is, did it en*~). **2.** v.t. సామాను మొ. వి పట్టుటకు త్రోవ తెలియజేయు, మార్గము చెప్పు, ఒక త్రోవను పంపు.

routin|e, n. దినచర్య, నిత్యకృత్యము, దైనందిన కార్యక్రమము; (theatr.) నర్తకి లేదా హాస్యగాని చర్య; (attrib.) నియమానుసారము జరిగెడిది, చేసెడిది (~*e duties*). ~ISM(3), ~IST(2), nn.

rove[1], v.i. & t., & n. **1.** నిర్లక్ష్యముగా తిరుగు, సంచరించు, విహరించు, (*roving sailor*, kinds of creeper), (కళ్ళు) త్రిప్పుచు అన్నివైపులచూచు; పనిపాటలు లేక ఊరక తిరుగు; *roving commission*, విచారణకర్తలకు ఆవశ్యకతనుబట్టి సంచారముచేయుటకు ఇచ్చు అధికారము; (చేపలు పట్టుటలో) జీవముతోనున్న ఎరనుచూపి చేపలుపట్టు. **2.** n. లక్ష్యములేకుండ తిరుగుట, పనిపాట లేకుండ దేశద్రిమ్మరివలె తిరుగుట. (esp., *on the* ~).

rove[2], n., & v.t. **1.** ప్రత్తి, ఉన్ని మొ.వాని వత్తి. **2.** v.t. వత్తులు చేయు. rover[1].

rove[3], n. ఇనుప చీలను దూర్చి బిగించుటకు తయారుచేసెడి చిన్న లోహపు బిళ్ళ లేదా ఉంగరము.

rove[4]. See REEVE[3].

rover[2], (for *rover*[1] see ROVE[2]), n. **1.** (Archery) అనిర్దిష్ట దూరమున మనస్సుకు తోచినట్లు ఏర్పరచుకొను గురి, లక్ష్యము; దూరపు గురి, లక్ష్యము, (usu. *shoot at* ~*s*); తిరుగుబోతు; (croquet) అన్ని వలయములలోనుండి దూరివచ్చి దాని హద్దులో పడకుండ, ఇంకను ఎగిరి వచ్చెడు బంతి, అట్టి బంతి కలవాడు. **2.** సముద్రపు దొంగ, ఓడ దొంగ; పెద్ద బాలభటుడు, senior boy scout.

row[1], n. వరుస, శ్రేణి, పంక్తి, బారు, (*in a* ~, ~*s*) అట్లు తీర్చబడిన ఇండ్ల వరుస, ఇరుప్రక్కల లేదా ఒకప్రక్క ఇండ్ల వరుస గల వీథి, (‖often, వీధుల పేర్లలో); *~*-house*, మిద్దె, డాబా, మేడ; ‖ *the Row*, ROTTEN ROW; నాటకశాల మొ. వానిలోని పీఠపంక్తి, (*in the front, third,* etc., ~); తోటలో మొక్కల వరుస (**a hard* ~ *to hoe*, కష్టమైన పని).

row[2], v.i. & t, & n. **1.** పడవ నడచు, నడపు, (పడవను) ముందుకునడపు, (ప్రయాణికుని) పడవలో తీసికొనిపోవు, దోనెపై దాటించు, (~ *over*, పడవను పందెములో సులభముగా దాటిపోవు, గెలుచు; also with cogn. obj., as ~ *a race, a few strokes, a fast stroke, 30 to the minute*); పందెములో పడవ నడపు త్రెడ్లు వేయు; ~*down*, పడవల పందెములో ముందున్నవానిని దాటిపోవు, వెనుక పడవేయు, ముఖ్యముగా తాకి ఓడించుటలో, ~ *out*, పందెములో అలసిపోవు. (*the crew were completely* ~*ed out at the finish*); పడవ నడపువారిలో నిర్దిష్ట సంఖ్య గలవానిగా ఉండు, (~*s 5 in the Oxford crew*); నిర్దిష్ట సంఖ్యలో త్రెడ్లున్న (పడవ); ~*-boat*, త్రెడ్లు వేసి నడపు పడవ. **2.** n. విరామము లేకుండ పడవ నడపుట, పడవ షికారు. ~ER[1] n.

row[3], n, & v.t. (colloq.) **1.** కలత, అలజడి, అల్లరి, కలకలము, సంక్షోభము, శబ్దము, కలహాము, పోట్లాట, గలభా, సందడి, (*what is the* ~*?*, ఏమిటా సందడి?; *make, kick up, a* ~, అల్లరి చేయు, ప్రతిఘటించు); గలభా, పోట్లాట, (*town-&-*GOWN ~); కోపమునకు గురియగుట, చీవాట్లు తినుట, ఆక్షేపణకు గురియగుట, (*shall get into a* ~). **2.** v.t. కోపగించు, నిందించు, గద్దించు, తిట్టు. ~ING[1](1) n.

rowan, n. (Sc. & north.). కొండలపైన, అడవులలోను పెరిగెడి (Scarlet berry of) (also ~*-tree*), ఆ చెట్టునుండి లభించు ఎర్రని పండు. [Scand.]

row-de-dow, n. అరపులు, సందడి, అల్లరి, కోలాహలము, అలజడి, కలకలము.

rowd|y, n. & a. దుష్టుడు, దుర్మార్గుడు, పోకిరి, కలహాశీలుడు. ~*y-dowdy* a. ~I-NESS, ~yISM(2), nn., ~yISH[1](2) a.

rowel, n., & v.t. (-ll-) **1.** గుర్రపు స్వారీలో వేగము హెచ్చించుటకు గుర్రము ప్రక్కన తన్నెడు ముల్లుకు చివర గుండ్రముగా తిరుగుచుండెడి ముండ్లబిళ్ళ, (vb. అట్టి సాధనముతో గుర్రపు పరుగు వేగమును హెచ్చించు). **2.** శరీరములోని దుష్ట ద్రవములను వెలువరించుటకు, గుర్రము చర్మానికి కండకు నడుమ ఉంచెడి మధ్యరంధ్రము గల గుండ్రని తోలుముక్క మొ. వి, (vb, అట్టి వానిని గుర్రము శరీరములో ఉంచు).

rowlock, n. త్రెడ్డు వేయుటకు అనుకూలముగా పడవకు ప్రక్క అంచున గల ఊత.

Roxburghe, n. పుస్తకములు బైండు చేయుటలో ఒక పద్ధతి, తోలు వట్టిపై గిల్టు అక్షరములతో లోపలి కాగితములు cut చేయకుండ bind చేయు రీతి.

royal, a. & n. **1.** రాజవంశ సంబంధమైన, రాజవంశానుగుణమైన, రాజు లేదా రాణి యొక్క సేవయందున్న, పోషణయందున్న, (after its noun in some phrr., as *the blood* ~: రాజవంశము, RHYME[1]~; PRINCESS *R*~; cf. *R*~ *Princess*, ఏ రాజవంశమునకు సంబంధించిన కుటుంబమున జన్మించినవారికైనను వాడబడునది; ~ *charter, warrant*, etc.; *the* ~ *anger, hands*, etc., పరిపాలకుడైన రాజుయొక్క; *R*~ ACADEMY; *R*~ AIR[1] *Force*; *R*~ *Armoured Corps*, సాయుధశకట దళము; *R*~ *Army* ORDNANCE, సైనిక దళము; *R*~ *Army Service Corps*, దండుకు భోజనసామగ్రి మొ. సరఫరాలను చేయు సైనిక విభాగము; *R*~ *Artillery*; ~ *blue*, ముదురునీలము; ~ *burgh*, రాజు నుండి శాసనము పంపుట; ~ COMMISSION; *R*~ *Corps of Signals*, యుద్ధరంగమున సమాచారములను నిర్వహించు

సైనిక యంత్రాంగము; *R~ Courts of Justice*, ఎగువ కోర్టులనుండి వచ్చిన తగవులను, అప్పీళ్లను విచారించు నిమిత్తము లండను నగరమందలి Strand అనుచోట ఏర్పడిన న్యాయాలయము; *R~ Electrical & Mechanical Engineers*, R~ Army Ordnance Corps మరియు R~ Army Service Corps అంతకు ముందొనర్చిన పనిని నిర్వహించు నిమిత్తము 1942 లో ఏర్పరుపబడిన Engineers సంస్థ; *R~ Engineers*, ఆంగ్లసైన్యములో Engineering విభాగము; *~ evil*, = KING[1]'s *evil*; *R~ Exchange*, వర్తకులమధ్య లావాదేవీల నిమిత్తము లండను నగరమందలి Cornhill లో ఏర్పరుపబడిన కార్యాలయము; *R~ Flying Corps*, నేడు R~ Air Force లో లీనము గావింపబడిన వైమానికసంస్థ; *R~* HIGHNESS; *R~* HORSE[1] *Artillery*; *R~* HUMANE *Society*; *R~ Institution*, శాస్త్రీయ విజ్ఞాన ప్రచారము నిమిత్తము 1799 లో స్థాపింపబడిన శాస్త్రవేత్తల సంఘము; *R~ Irish Constabulary*, 1921 లో రద్దుచేయబడిన Ireland ప్రభుత్వ పోలీసు సైన్యము; *R~ Marine Artillery*, *R~ Marine Light Infantry*, సముద్రముపైనను, భూమిమీదను విధులను నిర్వర్తించుటకు శిక్షణ నొందినదియు, నేడు *R~ Marines* లో సంలీనమైనదియు అగు సైనిక విభాగము; *R~ Military Academy*, Engineers & Artillery cadets యొక్క శిక్షణ నిమిత్తమై Woolwich లో ఒకప్పుడుండిన సైనికసంస్థ; *R~ Military College*, పదాతి, అశ్విక, సైనికశిక్షణనిమిత్తము ఒకప్పుడు Sandhurst లో ఉండినది- అది నేడు *R~ Militery Academy* అను పేరుతో ఉన్నది; *R~ Naval Air Service*, R~ Air Force యొక్క మునుపటి నౌకాదళ శాఖ; *R~ Naval Division*, ఎక్కువగా మున్న నావికులచే 1914-18 యుద్ధకాలమున ఏర్పరుపబడిన సైనికదళము; *R~ Naval Reserve*, వ్యాపార నౌకా సిబ్బందినుండి ఏర్పరుపబడిన సంచితదళము; *R~ Naval Volunteer Reserve*, పదాతి సైనికులనుండి ఏర్పరిచిన సంచిత నావికాదళము; *R~ Navy*; *~ oak*, Worcester అనంతరము Charles II. దాగికొనిన oak చెట్టు; *R~ Observer Corps*, విమానచలనము, శేడియోధార్మిక శక్తి పతనములను గూర్చి తెలియజేయుటకు ఏర్పడిన పౌరసంస్థ; *~* ROAD *to*; *R~* SOCIETY; *~ standard*, ఆయుధ లాంఛనములతో కూడిన నలుచదరపు రాచ బావుటా). 2. కీర్తితోకూడిన, బ్రహ్మాండమైన, ఉత్తమమైన, etc., (*~ magnanimity*; *gave us ~ entertainment*,; *in ~ spirits*; *had a ~ time*; BATTLE[1] *~*; *~ paper*, వ్రాతకు 24 × 19 అంగుళముల సైజు, అచ్చుకు 25 × 20 అంగుళముల సైజుగల కాగితము; *~ octavo* etc., పై కాగితములో క్షేపవంతు; *~ fern*, ఒకరకపు పూలమొక్క, osmund; *~ stag*, 12 లేదా అంతకన్న ఎక్కువ శృంగములుగల దుప్పి; *~ sail*, *mast*, ఓడయొక్క పై భాగమందలి తెరచాప మరియు స్తంభము; *~ arch*, freemason నిర్మాణ వ్యవస్థలో ఒక అంతస్తు). ~LY[2] adv. 3. n. (colloq.) రాజవంశీకుడు; రాజహరిణము; ఓడపై తెరచాప లేదా పై స్తంభము; *the R~s*, R~ Scots మరియు, R~ Marines.

roya|list, n. 1. రాజ ప్రభుత్వవాది లేదా అంతర్యుద్ధము మొ. వానిలో రాజపక్షావలంబి (also attrib.). 2. *స్వసిద్ధాంతమునందు మిక్కిలి పట్టుదలగల (esp. in phr. *economic ~ist*). ~ISM(3) n., ~istIC a.

royalty, n. 1. రాజత్వము, రాచరికము, రాజపదవి, రాజు లేదా రాణియొక్క అధికారము, ప్రభుత్వము; రాజవంశస్థులు, రాచకుటుంబములోనివారు; (usu. in pl.) రాజునకుగల విశేషాధికారములు, హక్కులు (usu. in pl.). 2. రాజు వ్యక్తికి లేదా సంఘమునకు జారీచేసెడి రాజాధికారములు; (hist.) గనిత్రవ్వించెడు గుత్తదారు అందలి ఖనిజ వస్తువుల అనుభోగమునకై భూస్వామికి చెల్లించుకొనవలసిన మొత్తము; ఒకరి ప్రత్యేక స్వతంత్రహక్కును వాడుకొనుటలో ఆ హక్కుదారునకు, ప్రకటనకర్త, గ్రంథకర్త మొ. వారికి ఇచ్చు భాగము.

‖ **Royston crow**, n. టోపీవంటి తలగలిగి బూడిద వర్ణములోనుండు కాకి.

rub[1], v.t. & i., & n. 1. రాచు, రుద్దు, తోము (*~ one's hands*, తరచు తమ సంతృప్తిని సూచించుచు అట్లుచేయుదురు; *~ shoulders*, ఇతరులతో కలియు, భుజము భుజముకలుపు; *~ noses*, కొన్ని అనాగరక తెగలవారు, కొన్ని జంతువులు పరస్పరము కుశలప్రశ్న చేసికొను విధము; *~ the wrong way*, ఎదురుగా పైకిరుద్దు, as by stroking cat upwards, చీకాకుకలిగించు). 2. రుద్ది శుభ్రముచేయు, చర్మములేచునట్లు రుద్దు, ఒరపిడిచే వేడికలిగించు, పట్టిదిగాచేయు, రాయు మొ. వి. 3. సమాధిరాయి, లోహఫలకము, శిలాశాసనములు మొ. వాని మీది రచనకు ప్రతిరూపము తీయుటకై దానిమీద కాగితముంచి పైన రంగు, సీమసున్నము, మొ. వానితో రుద్దు. ~bING[1](2) n. 4. ఒక దానితో లేదా ఒకదానిపై మరొక వస్తువును ఘర్షణకలుగునట్లు (చేయు), రాచు, పెక్కు వస్తువులు కలియుటవలన రాచుకొను. 5. మరక మొ. వానిని తొలగించు, (నిద్ర మొ. వానిని or fig. క్రొత్తదనము, బిడియము మొ. వానిని) దూరము తొలగించు; మర్దన తైలము మొ. వానిని రుద్దు, రాయు, (or fig.) పాఠము మొ. వానిని కంఠస్థముచేయు, పిండిచేయు, జల్లించు, పరిమితిని మట్టమును తగ్గించు, తైలము మున్నగువానిని పూయు, గుర్రమును మాలిష్‌చేయు, ఒకరిని మాలిమిచేసి లొంగదీసికొను, కాంతితగ్గిన వస్తువును బ్రష్‌తో (కుంచెతో) తుడిచి క్రొత్తదనమును కలిగించు; (fig.) విస్మరించిన విషయమును Greek మొ. వానిని జ్ఞాపకమునకుతెచ్చు, fig. జ్ఞాపకశక్తి మున్నగువానికి దుమ్ముదులుపు; chocolate, pigment మొ. వానిని రుద్ది తడిముద్దగాచేయు, lit. or fig. 6. రాచుకొను, రాపుడుకల్లు స్థితిలోనుండు. 7. (పెద్దగుండు) దొరలింపబడు లేదా భూమి యొక్క ఎగుడుదిగుడుల వలన మరల్పబడు; (fig. వ్యక్తి, పద్ధతి మొ. వి) నిర్బంధమును, క్లిష్టతను ఎదుర్కొనుచుపోవు, కొనసాగు; *go on, along, through*, with more or less restraint or difficulty. 8. (వస్త్రము, చర్మము మొ. వానికి సంబంధించి) రాపిడికి జీర్ణమగు, ఒరుసుకొను. 9. *~-store*, పదును పెట్టుటకు, నునుపుచేయుటకు వాడు రాయి, సానరాయి. 10. n. తోముడు, రుద్దుడు, (*give it a ~*, *~up*, *~-down*, etc.). 11. (Bowls) ఎగుడుదిగుడు నేల పెద్ద గుండు యొక్క గమనమును ఆటంకపరచుట లేదా ప్రక్కకు మరలుచుట, అట్లు మరల్పబడినది మొ. వి (prov., *those who play at bowls must look for ~s*); (transf.) ఆటంకము, చిక్కు, ప్రతిబంధకము, (*there's the ~*, అక్కడ చిక్కేర్పడుచున్నది; *the ~s & worries of life*); (golf.) *~ of* or *on*

the green, (golf) ఆటలో అనుకోననిరీతిగా ఏర్పడు సన్నివేశము లేదా బంతితోడి అట్టి సంబంధము.

rub^2. See RUBBER^2.

rub-a-dub, n., & v.i. మద్దెలచప్పుడు (చేయు), మృదంగ ధ్వని(చేయు), పీపా దొరలునప్పటి ధ్వనికలిగించు.

rubato, a. & n. (mus.). (*Tempo*) ~, సంగీత స్వరగతులలోని విరామము.

rubber^1, n., & v.t. కృదర్థములలో; also or esp.; మాలీసుచేయు వ్యక్తి; Turkish-bath అను ఉష్ణవాయు స్నానమును చేయించు పరిచారకుడు; అందులకు వాడబడు, తుడుచు పరికరము; rubbing ద్వారా పనిచేయు యంత్రమందలి భాగము, pencil గుర్తులు చెరుపు రబ్బరు, (often attrib.); v.b., రబ్బరు పూత పూయు; వలసిన size నకు అరుగదీయ వీలైన మేలిరకపు ఇటుక; pl. చెప్పులమీది తొడుగులు; *~ *neck* (sl.), ప్రతిదానిని ఆసక్తితోచూచు వ్యక్తి.

rubber^2, n. Whist, bridge, cribbage, backgammon మొ. ఆటలలో అపేక్షముల మధ్య లేదా ఒకే ఆటగాళ్ళమధ్య వరుసగ సాగు మూడు ఆటలు, (*have a ~ of whist* etc. or *a ~*); *the ~* (also abbr. *the rub*), మూడు ఆటలలో రెండు ఆటలు గెలుచుట.

rubbish, n. & int. చెత్త, చెదారము, తొక్కు, పిప్పి, పనికిమాలిన పదార్థము, వస్తువులు మొ. వి, (*a good riddance of bad ~*, ముఖ్యముగా, పీడగా, బెడదగా ఉన్న వ్యక్తి వెళ్ళిపోగానే చెప్పుఒకమాట-శని విరుగుడైనది, పీడ వదలినది); అసంబద్ధము! అసంగతము! శుద్ధ అవివేకము! అర్థములేని పనికిమాలిన మాటలు. ~Y^2 & colloq. in same sense ~**ing,** aa.

rubble, n. ప్రాత కట్టడములు కూలిపోగా దొరికెడి విరిగిన రాళ్ళు, ఇటుకలు మొ. వి; గోడలు కట్టునపుడు, ఖాళీ ప్రదేశమును భర్తీ చేయుటకు వాడెడి చిన్నచిన్న రాళ్ళు, కంకర; (geol.) భూమిలో పెద్ద రాతి బండలను కప్పియుండు కోణములు తేలిన చిన్న విడిరాళ్ళు, ప్రవాహపు రాపిడిలో అరిగిపోయి నునుపు తేలిన గుళ్ళరాళ్ళు. rubblY^2 a.

***rube,** n. (colloq.). పల్లెటూరివాడు, మోటు మనిషి, అనాగరకుడు. [abbr. of *Reuben*]

rubefy, -ify, v.t. ఎరుపుచేయు, కెంపురంగుగా చేయు, (med., of counter-irritant) చర్మము మొ. వి కందిపోయి ఎరుపగునట్లు చేయు, rubeFACIENT a. &, see -ENT (2), n., rubeFACTION n.

rubecelle, n. నారింజ పొగుపురంగుగల ఒక ప్రశస్తమైన రాయి, ఒక విధమైన కెంపు, kind of spinel ruby. [F]

Rubicon, n., & v.t. 1. దాటుటవలన మరి తిరుగ వీలులేని సరిహద్దు, మేర, అవధి, (usu. *pass* or *cross the ~*). 2. (*r~*; piquet అను చీట్లాటలో) ప్రతిస్పర్థికి 100 ఒకులు వచ్చులోపల తాను ఆట గెలుచుట; (v.t.) అట్లు ప్రతిస్పర్థిని ఓడించు.

rubicund, a. (ముఖము, వర్చస్సు, వ్యక్తి మొ. వి) ఎర్రని, రక్తపుష్టిని తెలిపెడు గులాబి వర్ణముగల. ~ITY n. [F]

rubidium, n. caesium, lithium, potassium, & sodium లోహవర్గమునకు చేరిన మేడిరంగు గల ఒక మృదులోహము.

rubiginous, a. త్రుప్పురంగుగల, త్రుప్పుపట్టిన.

rubious, a. (poet). కెంపువర్ణముగల, ఎరుపుగా ఉన్న.

ruble, n. See ROUBLE.

rubric, n 1. ఎరుపురంగు అక్షరములలో లేదా పెద్ద అక్షరములలో వ్రాసిన లేదా ముద్రించిన అధ్యాయము, ప్రకరణము మొ. వాని శీర్షిక, also అట్టి ప్రత్యేక పరిచ్ఛేదము, వాక్యము. 2. చర్చిలోని పూజావిధానము వ్రాసియుండు పుస్తకములోని ఆరాధనా క్రమము, (prop) ఎర్రసిరాతో వ్రాయబడిన ప్రార్థనా పద్ధతి. ~AL a., ~alLY^2 adv., rubrICIAN, ~ISM(3), ~IST(2), nn. 3. సాధువుల పట్టి(లో ఎర్రని అక్షరములతో వ్రాసినది) (now rare).

rubric|ate, v.t ఎర్రగుర్తువేయు, ఎరుపురంగు అక్షరములు వ్రాయు, ముద్రించు, ఎర్రని అక్షరములతో శీర్షిక వ్రాయు, ముద్రించు. ~ATION, ~atOR, nn.

ruby, n. & a., & v.t. 1. పద్మరాగమణి, కెంపు, (also *true* or *Oriental ~*), (*balas, spinel, ~*, కెంపును పోలిన చౌకరకపురాళ్ళు; *above rubies*, అంచనావేయ వీలుపడని విలువ). 2. రక్తవర్ణమువలె ప్రకాశించెడు (నది). 3. ముక్కు లేదా ముఖముమీదగల మొటిమ, red pimple. 4. ఎర్రని ద్రాక్షసారా; (pugil.) మల్లయుద్ధమువంటి వానిలోని నెత్తురు. 5. ఒకరకపు అచ్చు, TYPE. 6. *~ glass*, రాగి, యినుము, సీసము, తగరము మొ. వాని oxides తో రంగు వేయబడినది; *~-tail*, పై భాగమున ముదురు నీలము ఆకుపచ్చ కలిసిన రంగు, అడుగున ఎరుపురంగు గల ఒకజాతి కీటకము (also *gold wasp*); *~ wedding*, (పెండ్లియైన పిదప) నలువది సంవత్సరములకు జరుపుకొను ఉత్సవము. 7. v.t. కెంపు రంగువేయు.

ruche, n. అలంకారమునకై వల ఆకారములో సరిగ మొ. వానితోను వేసెడి అంచు మొ. వి. ruchED^2 a. [F]

ruck^1, n. పరుగుపందెములోను, గుర్రపు పందెములోను పూర్తిగా వెనుకబడిపోయిన పోటీదారుల గుంపు.

ruck^2, ||**ruckle^1,** nn., & vv i. & t. ముడుత (పడు). మడత(పడు), (as vb usu. *~up*).

ruckle^2, v.i., & n. గురగురమను శబ్దము (చేయు), ముఖ్యముగా మరణించుచున్న వ్యక్తి గొంతునుండి వినిపించునది. [Norw.]

rucksack, n. ప్రయాణికులు లేదా పర్వతారోహకులు రెండు భుజములకు తగిలించుకొని గాని, వీపుపై వేసికొని గాని తీసికొనిపోయెడి అత్యావశ్యక వస్తువులు గల సంచి. [G]

ruction, n. (sl.). అల్లరి, కలహము, గలభా, గొడవ, దొమ్మి, (*there will be ~s*, ప్రశాంతముగా పనులు జరుగవు).

rudbeckia, n. aster అను జాతికి చెందిన ఉత్తర అమెరికాలోని పూలమొక్కలు

rudd, n. roach, red-eye అను చేపలను పోలిన ఒక మంచినీటి చేప.

rudder, n. పడవ చుక్కాని తిరుగుటకు అమర్చియుండు వెడల్పాటి చదునైన కొయ్య లేదా లోహపు పలక, (fig.) మార్గదర్శక తత్త్వము, సూత్రము మొ.వి; (సారాయి తయారు చేయుటకు) నానవేసిన ధాన్యమును కలియబెట్టెడి త్రెడ్డు, గరిటె; *~-fish*, ఓడల వెంటనే పోవుచుండెడి ఒకరకపు చేపల జాతులు, చుక్కాని చేప. ~LESS a.

ruddle, n., & v t. 1. గొర్రెలకు గుర్తు వేయుటకు వాడెడి జేగురు మన్ను, కావిమన్ను, ఎర్రమన్ను. 2. v.t. జేగురుమన్ను పూయు, జేగురు గుర్తు వేయు.

ruddock, n. నల్లకంచిగాడు అను పిట్టవంటి ఒక పిట్ట, robin పక్షి.

rudd|y, a., & v.t. & i. 1. (ముఖము, ఆ ముఖము గల వ్యక్తి) ఎర్రనైన, ఆరోగ్య సూచకమైన ఎరుపురంగుగల, గులాబీ వర్ణము

గల, (~*y health, youth*, etc., ruddiness తో కూడిన); (వెలుతురు, అగ్ని, ఆకసము, మొ.వి, ముఖ్యముగా జంతువుల పేర్లలో as ~*y plover, squirrel*), ఎర్రని, కెంపు వర్ణము గల, ‖(sl.) క్రూరమైన, పాపిష్ఠి యైన. ~ILY[2] adv., ~INESS n. 2. vb. ఎరుపు చేయు, అగు.

rude, a. 1. ఆదిమమైన, సహజమైన, నిరాడంబరమైన, అనాగరకమైన, మొరటు, విద్యావిహీనమైన, పనివాడితనము లేని, మొరటుగా చేయబడిన, (~ *times, men, simplicity, ignorance, chaos*; ~ *produce, ore*; ~ *scenery*; ~ *plough, beginnings, methods*; ~ *path, verses, drawing*; ~ *fare, plenty*; ~ *writer, style*; ~-*observer, version, classification*). 2. తీవ్రమైన, నెమ్మదికాని, అడ్డము లేని, స్వేచ్ఛతో కూడిన, ఆకస్మికమైన, (~ *passions, blast, shock, awakening, reminder*). 3. దృఢమైన, మనస్ఫూర్తియైన (~ *health*). 4. ధిక్కారముతో కూడిన, అవమానకరమైన, offensive, (~*remarks, say* ~ *things*; *be* ~ *to*, అవమానించు. ~LY[2] adv., ~NESS, (colloq.) rudERY(4) nn., rudISH[1](2) a.

Rudesheimer, n. Rhine నదీ ప్రాంతపు ద్రాక్ష తోటలలో తయారగు ఒకరకపు తెల్లని ద్రాక్షాసవము. [G]

rudiment, n. (Pl.). ఒకానొక విషయము యొక్క మూలసూత్రములు, ప్రాథమిక సిద్ధాంతములు, తత్త్వములు, మూలాధారములు; (pl.) ప్రాథమిక, అపరిపూర్ణ స్థితి, బీజము, మూలాంకురము, (sing.) సంపూర్ణ స్థితిపొందక నిరుపయోగమైన అవయవము, లేదా అవయవములోని భాగము, (e.g. పురుషుల వక్షస్థలము). rudimentAL (rare), rudimentARY[1], aa. [F]

rue[1], v.t., & n. 1. పశ్చాత్తాపపడు, వ్యథ చెందు, అనుతాపపడు, దుఃఖించు, తలంచి యేడ్చు, wish undone or non-existent, (*you shall* ~ *it*; ~ *the day, hour*, etc., *when—*). 2. n. (arch.). పశ్చాత్తాపము, విషాదము, దుఃఖము, వ్యథ, (in ordinary & esp. joc. use). ~FUL a. (*Knight of the* ~*ful countenance*, Don Quixote). ~fulLY[2] adv., ~fulNESS n. పశ్చాత్తాపము; కనికరము.

rue[2], n. ఘాటైన వాసన గల ఒక సతతహరిత గుల్మము, (దాని ఆకులను పూర్వము ఔషధములలో వాడెడివారు).

‖ **rue-raddy**, n. బరువైన వస్తువును లాగుటకు భుజముపై వేసికొను పటకా, పగ్గము, మోకు.

rufescent, a. (zool. etc.). ఎర్రని, కెంపు వర్ణపు.

ruff[1], n. 1. గంజిపెట్టి బిరుసుగా మడతలు నిగిడియుండునట్లు తీర్చి కంఠమున ధరించు వస్త్రపు ముడుత, (16వ శతాబ్దిలో వాడినది); పక్షి లేదా జంతువుయొక్క మెడచుట్టు పైకి నిక్కపొడుచుకున్నట్లున్న లేదా స్పష్టముగా కన్పించుచున్న రంగువెంట్రుకల ఉంగటము. (-)~ED[2] a. 2. ఒకరకపు పెంపుడు పావురము.

ruff[2], n. (fem. *reeve*). పటిగట్టు పిట్ట, (వీనిలో మగపక్షికి కంఠవేష్టితరేఖ, చెవికి కుచ్చులు, జతకట్టు ఋతువులో ఏర్పడును).

ruff[3], n. Perch అను చేపజాతికి చేరిన ఒక మంచినీటిచేప, (దీనికి ముళ్ళవంటి పొలుసు లుండును).

ruff[4], n., & v.i. & t. పేకాటలో తురుపు, తురుపుపెట్టి కోయు, (also *cross* or *double* ~), కక్షిదారులిద్దరును చెరొక రంగును కోయుచుండుట.

ruffian, n. దుష్టుడు, ఆకతాయి, క్రూరుడు, దుర్మార్గుడు, అనాగరికుడు. ~ISM(2) n.; ~LY[1] a.

ruffle, v.t. & i., & n. 1. (ఈకలు, జుట్టు, నీరు, వ్యక్తి స్వభావము మొ. వానియొక్క) నునుపుదనమును లేదా ప్రశాంత పరిస్థితిని, గజిబిజిచేయు, కలతపరచు, (*bird* ~*es up its feathers*, కోపమువచ్చినప్పుడుగాని, చల్లదనము సోకకుండ కాపాడుకొనుటకు గాని పక్షి అట్లు చేయును; *nothing ever* ~*ed him*, వానినేదియు ఎన్నడును కలవరపరచదు); (సముద్రము, జుట్టు, స్వభావము మొ. వి; rare) కలతపొందు, నున్నదనమును ప్రశాంతతను కోల్పోవు; దంబములు పలుకు, తలబిరుసుగా లేదా కలహశీలముగా ప్రవర్తించు, మొరటుగాప్రవర్తించు. ~ER[1] n. 2. n. కలవరము (rare; *without* ~*e* or *excitement*); నీటిపై చిరుతరగలేర్పడుట; మెడ, వక్షస్థలము, చేతి మణికట్టు మొ. వానికి అలంకారార్థము కుట్టు lace, పక్షి మెడచుట్టు కన్పించు వర్ణరేఖ మొ. వి. ~ED[2] a.; (now rare) వివాదము, కలహము; (mil.) భేరీనినాదము.

rufous, a. (chiefly nat.-hist.). ఎరుపు, గోధుమవర్ణము కలిసిన రంగుకల. ~I-, ~O-, comb. forms.

rug, n. 1. (ఉన్ని) కంబళి, గొంగళి, దుప్పటి. 2. ముడిఉన్నితో తయారుచేసిన నేల కంబళి, ముఖ్యముగా నిప్పుగూటి ముందుచోట పరుప బడునది, (*hearth* ~).

Rugbeian, n. & a. ఇంగ్లండులో Rugby పాఠశాలకుచెందిన (సభ్యుడు).

Rugby, r-, n. ~ *football* or ~, also ruggER[1] n. (sl.), ఆటగాళ్ళు బంతిని చేతితో తీసికొని పోవుటకు, అట్లు తీసికొనిపోవు ప్రతిస్పర్థిని పట్టుకొని ఆపుటకు అనుమతిగల ఒక ప్రత్యేకమైన football ఆట; ~ *union*, ~ football ఆట నియమములను అమలుజరిపెడి సంస్థలు.

rugged, a. మెరకపల్లములుగల, గరుకైన, (~ *bark*; ~ *ground, country*, ఎత్తుపల్లములుగాఉండెడి, సాఫీగాలేని, నిమ్నోన్నతమైన, అడవిచే కప్పబడిన; ~ *features*, ఒత్తుగా గుర్తింపబడిన, విషమమైన, అసమమైన); అపరిష్కృతమైన, అసంస్కృతమైన, మృదుత్వములేని, కర్కశమైన, లొంగని, బిరుసైన క్రమతోకూడిన, (~ *manners, grandeur, individualist, kindness, honesty, character, verse, times, life*), బలిష్ఠమైన, దృఢమైన. ~LY[2] adv., ~NESS n.

rugger. See RUGBY.

rugose, a. (chiefly nat.-hist.). ముడుతలు పడిన, గొగ్గులు గొగ్గులుగానున్న. ~LY[2] adv., rugATE[2], rugOUS, aa., rugOSITY n.

ruin, n., & v.t. & i. 1. lit. భవనము, నిర్మాణము మొ. వాని పతనము, జీర్ణావస్థ, (*the crash of* ~; *tumble, lie, lay, in* ~), or fig. (*the* ~ *of my hopes*; *bring to* ~, సర్వనాశముచేయు; *dates her* ~ *from his arrival*; RACK[1] & ~); (often pl). భవనము, పట్టణము, నిర్మాణము మొ. వాని శిథిలములు, అవశేషములు, or fig. పతనమైన వ్యక్తియొక్క శేషించినవి, (*the* ~*s of Rome*, Rome నగరము లేదా తత్సామ్రాజ్య విధానముయొక్క అవశేషములు; *is but the* ~ *of what he was*; *lies in* ~*s*, *is a* ~; *lives in an*

old ~); విధ్వంసకారకము, వినాశకరము, destroying agency, (*will be the* ~ *of us*; BLUE[1] ~; *rapine & red* ~). ruinATION n. 2. vb. (స్థలము మొ. వానిని) పాడుపెట్టు, శిథిలావస్థ కలిగించు, (esp. in p.p.); నాశముచేయు, (*her extravagance* ~*ed him*; ~ *oneself*; ~ *girl*, చెరచు, మానభంగముచేయు; ~ one's *new hat, prospects*); (poet.) నిట్టనిలువున కూలిపోవు, పతనమగు.

ruinous, a. నాశమైన, పాడైన, భగ్నమైన, ధ్వంసమైన, వినాశకరమైన, హానికరమైన, ధ్వంసము చేసెడి, నాశము తెచ్చెడి, (~*folly, expense*). ~LY[2] adv., ~NESS n.

rule, n., & v.t. & i. 1. నియమము, విధి, నిబంధన, ప్రసిద్ధాచారము, ప్రమాణము, సాధారణ స్థితి, (*deduce* ~*s of action*; *the* ~*s of decorum, cricket*, etc.; ~ *of the* ROAD[1]; *there was a* ~ *that* —; *standing* ~, సంస్థ, తన వ్యవహారనిర్వహణకై ఏర్పరచుకున్న నియమము; ~ *of thumb*, అనుభవము లేదా అలవాటును బట్టి గ్రహించిన నియమము, సిద్ధాంతము కానిది, often ~*-of-thumb* attrib.; ~ *of three*, త్రైరాశికము, also attrib., as ~*-of-three sum*, త్రైరాశికపు లెక్క; GOLDEN~; *by* ~, యాంత్రికముగా ఒకే క్రమములో; WORK[2] *to* ~, *hard & fast* ~, నిత్య సూత్రము, తప్పనిసరిగ పాటింపవలసినది; EXCEPTION *proves* ~; *large families are the exception & not the* ~; *as a* ~, సాధారణముగా. 2. పరిపాలన, ప్రభుత్వము, (*bear* ~, తన పాలనలో ఉంచుకొను; *under British* ~; *the* ~ *of force*; *entrusted with the* ~ *of half the tribe*). 3. (eccl.). మతసంస్థలో పాటింపవగు శిక్షణ నియమావళి. 4. (law). ఒక జడ్జి కాని, ఒక కోర్టు కాని, ఒక ప్రత్యేక వ్యాజ్యములో చేయు నియమము, (~ NISI; ~ *absolute*, ~ *nisi* ని అనిశ్చితముగా ఉంచక పోవుట). 5. (hist.). *The* ~*s*, బ్రిటనులోని Fleet & King's-Bench జైలు చేరువలో కొన్ని షరతులకు లోబడి ఖైదీలు నివసించుటకు అనుమతింపబడిన ప్రాంతము. 6. అడుగు బద్ద, వడ్రంగులు మొ. వారు వాడెడి మడత బద్ద, (often *foot*-~, *2 ft.* ~, etc.); SLIDE[1]-~). 7. (print.). column అను heading అను మొ. వానిని వేరుచేయుటకు వాడెడు పలుచని లోహపు ముక్క, also short (*en*~) or long (*em*~). punctuation లో చిన్న, పెద్ద గీత మొ.వి. 8. ~*-joint*, వడ్రంగులు మొ. వారు వాడెడు మడత అడుగుబద్ద యందలి అతుకు. ~LESS a. 9. vb. పాలించు, పెత్తనము చేయు, ప్రభుత్వము నెరపు, curb, (వ్యక్తి, గుణము, ఒకని భావములు; *ruling passion*, ఒకని చర్యలను స్వాభావికముగా నిర్దేశించు చాలక భావము); (pass.) పెత్తనమును ఆమోదించు. 10. అధికారము చలాయించు, ప్రభువై ఉండు, bear ~, (~ *the* ROAST; ~*s over many millions*; *kings should* ~ *by love*). 11. (వెలలు లేదా వస్తువులు వెలలు మొ.వాని కనుగుణముగా) చాలవరకు నిర్ణీతమైన, సామాన్య పరిమితిలో నుండు, (*corn, prices, the market*, ~*d high* etc.; *crops* ~ *good*; *ruling prices*, ప్రస్తుత ధరలు). 12. న్యాయసంబంధమైన, లేదా అధికారికమైన నిర్ణయము తెలుపు, (usu. *that*; also ~ person or thing *out of order*; ~ *out*, క్రమవిరుద్ధమని త్రోసిపుచ్చు). rulING[1](2) n. 13. రూళ్ళకర్రతో గాని, యంత్రసహాయమున గాని, (కాగితము పై) అడ్డముగా రూళ్ళు గీయు.

ruler, n. 1. ప్రభువు, పాలకుడు, అధిపతి, అధికారి, ఏలిక. ~SHIP n. 2. సరళరేఖలు గీయుటకు వాడెడు రూళ్ళకర్ర.

‖ **rulley, rol-,** n. (pl. ~*s*). నాలుగు చక్రములుగల చదునైన సామానుబండి, లారీ.

rum[1], n. 1. చెరకునుండి వండి తయారుచేయబడిన ఒకరకపు మద్యము; ~-SHRUB[2]. 2. *మాదకద్రవము (usu. with hostile sense); *~*-runner* (colloq.), నిషిద్ధ మాదకద్రవములను దొంగతనముగా సరఫరాచేయు వ్యక్తి, ఓడ; *~ *row* (colloq.), మాదకద్రవము లను దొంగతనముగా సరఫరాచేయు ఓడలు (నిషిద్ధ ప్రదేశములకు అవతల)నిలుచుస్థలము.

rum[2], rummy[1], aa.(sl.). విచిత్రమైన, విలక్షణమైన, విజాతీయమైన; ~ *customer*, (esp.) కలసిమెలసి ఉండుటకు అపాయకరమైన వ్యక్తి లేదా జంతువు; ~ *start* (sl.), ఆశ్చర్యకరమైన ఘటన. rumLY[2], rummILY[2], advv., rumNESS, rummiNESS, nn.

Rumanian, a. & n. See ROMANIAN.

Rumansh. See ROMANSH.

rumba, n. క్యూబా (Cuba) లోని నీగ్రోల నృత్యము; ఆ నృత్యమునకు అనుకరణయగు ballroom నాట్యము. [Sp.]

rumble[1], v.i. & t., & n. 1. ఉరుము ఉరిమినట్లు, భూకంపము వచ్చినట్లు, బరువుతో నిండిన బండి వేగముగా పోవుచున్నట్లు పెద్ద శబ్దము చేయు, గర్జించు, అట్టి శబ్దముచేయు బండితో పోవు; అట్లు గర్జించి మాటాడు, చెప్పు. 2. n. గర్జనము; సామాను వేయుటకు లేదా ప్రయాణికులు కూర్చుండుటకు ఉపయోగించెడి బండి వెనుకభాగము; ~*-tumble*, గడగడమని శబ్దముచేయు బండి, అట్టి బండి నడక.

‖ **rumble[2],** v.t. (sl.). అట్టడుగువరకు పోవు, ఆమూలాగ్రముగ పరిశీలించు, కనిపెట్టు, కనుగొను, పరిశోధించు.

rumbustious, a. (colloq.). మితిమీరి సందడి చేసెడి, అల్లరిచేసెడి; కోలాహలముగానున్న.

Rumeliote. See R(O)UMELIOTE.

rumen, n. నెమరువేయు జంతువుయొక్క మొదటి జీర్ణాశయము, ఆమాశయము, పొట్ట. [L, = throat]

ruminant, n. & a. 1. నెమరువేయు జంతువు. 2. adj. నెమరువేయు జంతువులకు సంబంధించిన; ధ్యానపరుడైన, చింతనాశీలుడైన, మననము చేసెడి, ఆలోచన చేసెడి, ధ్యాననిమగ్నమైన.

rumin|ate, v.i. & t. మేత నెమరువేయు; ధ్యానించు, మననము చేయు, ఆలోచించు, చింతనచేయు, యోచించు, (i., rarely t.; often *over, about, of, on*). ~ATIVE a., ~ativeLY[2] adv., ~atOR n., ~ATION n.

rummag|e, v.t. & i., & n. 1. (ఓడ, యిల్లు, జేబులు, కాగితములు, పుస్తకము) శోధించు, వెదకు, గాలించు; శోధించి బైటకుతీయు; వెదకుచు చెల్లాచెదరు చేయు, అడ్డదిడ్డముగా విసరివేయు. 2. n. వెదకి తీసిన వస్తువులు నానా విధములైన చిల్లరసామానులు; పరిశోధన, వెదకుట, (ముఖ్యముగా సుంకము విధించు అధికారులు ఓడలలో సరుకును పరిశోధించుట); ~*e sale*, నౌకా నిర్మాణ స్థలములు మొ. వానిలో సరుకు కొనకపోవుటచే నిలిచిపోయిన సామానుల పరిష్కారమునకై చేయు విక్రయము; ధర్మకార్యముల సహాయార్థము సేకరించిన అన్నిరకముల వస్తువులను కలిపిచేసెడి విక్రయము.

rummer, n. త్రాగుటకుపయోగించు పెద్ద లోటా, glass, పానపాత్ర. [WFlem.]

rummy¹. See RUM².

rummy², n. రెండు పేకదస్తాలతో ఆడెడి COON-CAN అను ఆటవంటి ఒక పేకాట.

rumour, n., & v.t. **1.** జనప్రవాదము, కింవదంతి, గాలివార్త; వినికిడి, ప్రవాదము; పరిశీలింపకయే నిర్ణయింపబడు వర్తమానము, సమాచారము (often *that, of*). **2.** v.t. (usu. in pass.). గాలివార్తలను వ్యాపింపచేయు, వదంతి వ్యాపింపజేయు, (*it is ~ed that—; he is ~ed to be* etc.; *the ~ed disaster*).

rump, n. **1.** జంతువు లేదా పక్షియొక్క తోక మొదలయ్యెడి భాగము, (rarely వ్యక్తియొక్క) పృష్ఠము, పిరుదులు, (తోక లేని కోళ్ళవిషయము). **~LESS** a. **2.** రాజ్యాలోచనసభ మొ. వానిలో శేషించిన అత్యల్ప సంఖ్యాక సభ్యులతోగూడి జనుల మనస్సులలో గౌరవభావమును (అల్పత్వము చేత) పోగొట్టుకొనిన, నామమాత్రముగా ఉండిన, esp. *the R~* (hist.), Long Parliament కు సంబంధించిన. **3.** *~ steak*, తోక కొననుండి కోయబడిన.

rumple, v.t. (వస్త్రము, ఆకులు, దుస్తులు, కేశములు మొ. వి) ముడుచు, ముడతచేయు, ముడుతలు పడునట్లుచేయు, చెల్లాచెదరుచేయు, చిక్కుబడునట్లు చేయు.

rumpus, n. (sl.). అల్లరి, కోలాహలము, కేకలు, కలహము, కలకలము, రచ్చ, సందడి, అలజడి.

|| **rumpy**, n. తోకలేని ఒకజాతి పిల్లి.

rum-tum, n. దిగువ Thames నదిలో త్రెడ్డు వేసి నడపు పెద్ద పడవ.

run¹, v.i. & t. (*ran, run*; p.p. rarely as -ED¹(2), as *a fresh-~ salmon*). **I.** General senses. **1.** (వ్యక్తులకు సంబంధించి) పరుగెత్తు, (cf. WALK¹; *~ning jump*, పరుగెత్తివచ్చి దుముకుట); (జంతువులకు సంబంధించి) నడకకన్న వేగముగా పోవుట. **2.** (cricket) ఆటలో ఒక పరుగును గడించుటకై pitch ని దాటుటకారంభించు. **3.** పారిపోవు, (chiefly now in *~ for it, cut or ~* sl., *~ning fight*, naut., ఓడ వెనుదిరిగిపోవుచుచేతన్నుతరుముచున్నదానితో పోరాడుట). **4.** హడావిడిగాపోవు, etc. (*~ to meet one's troubles*, బాధలో చిక్కులను ముందుగనే గుర్తించు, *~* RIOT; *~ to help* another; *~ over* or *down* or *up*, ఒక స్థలమునకు తాత్కాలిక యాత్రగాపోవు; *he who ~s may read*. తేలికగా అర్థమగు వివరణ మొ. వి). **5.** వృద్ధిచెందు అవకాశము పొందు లేదా ఆటవికముగా వర్తించు. **6.** పందెములో లేదా పోటీలో పాల్గొను, (*~ second* etc., రెండవ మొ. స్థానములలోవచ్చు); (పార్లమెంటుకు, ప్రెసిడెంటు (అధ్యక్ష) పదవి మొ. వానికి) ఎన్నిక మొ. నవి కోరు. **7.** (చేప, ఓడ మొ. వానికి సంబంధించి) సూటిగా, వడిగాపోవు, (*a ~ning whale; salmon ~*, సముద్రమునుండి నదిలోనికి ఎదురీదు; *ship ~s before the wind, into port, ashore, on the rocks*, ఎదురుగపోవు, మీదికెక్కు). **8.** దొరలుచుగాని లేదా చక్రములపైగాని ముందుకేగు, గుండ్రముగాగాని, ఋజువుగాగాని తిరుగు, ఇరుసుపై తిరుగు, జారుడుగా సున్నగా వరుసగా సరళముగా ముందుకుపోవు, చలనములోనుండు, స్వేచ్ఛగా పనిచేయు, అమలులోనుండు, పనిలో వినియోగపడదగియుండు, (*ball, carriage, wheel, spindle, sledge, time, ~s; rope ~s in pully; his life ~s smoothly; ~ning knot*, త్రాడువెంట జారుచు ఉచ్చును పెద్దదిగా లేదా చిన్నదిగా చేయు ముడి; *~ning hand*, ఎత్తకుండ వ్రాయు గొలుసువ్రాత; *how your tongue ~s!*, నిర్విరామముగా అనర్గళముగా భాషించుట, గ్రుక్కత్రిప్పుకోకుండ మాట్లాడు; *verse ~s*, పద్యము ధారాశుద్ధి కలిగియున్నది; *tune ~s in head*, తిరిగితిరిగి మనస్సులో మ్రోగు; *lease, contract, ~s for seven* etc. *years; play ran 100 nights*, వరుసగా 100 రాత్రులు ఆడినది; *courage ~s in the family*, ఆరంభములో అందరిలోను ధైర్యముకనిపించును; *the works have ceased ~-ning; place where writs do not ~*, ఆజ్ఞలు చెల్లనిచోటు). **9.** (నీటిపైగాని, నేలపైగాని పయనించు ప్రజా వాహనములకు సంబంధించి) ప్రయాణికులను చేరవేయు (*~ from, to, between*); (అగ్ని, వార్త, అభిమానము మొ. వి) ఒకచోటినుండి మరొకచోటికి త్వరగా వ్యాపించు, (*news ran like wildfire; a cheer ran down the line; ~ning fire*, వేర్వేరు దిశలనుండి వరుసగా ప్రయోగింపబడిన తుపాకిగుండ్ల వర్షము). **10.** (గుడ్డలరంగుకు సంబంధించి) వెలియు, రంగు కదలలేని భాగమును అంటుకొను, (సిరా) ఉన్నచోటనుండి అంతట వ్యాపించు. **11.** (ఆలోచన, కన్ను, జ్ఞాపకశక్తి మొ. వి) తాత్కాలికముగ పైపైన కదలు (*thoughts ~ through* one's *head; eyes ~ over object; ~ning commentary*, గచ్ఛద్వ్యాఖ్య, ప్రత్యక్షవ్యాఖ్యానము; *~ back over the past*, గతమును సింహావలోకనముచేయు **12.** (ద్రవము, ధాన్యము, ఇసుక మొ. వి, అదిగల పాత్ర లేదా దానిని వెలిగ్రక్కుచున్న వస్తువు మొ. వి, fig.) ప్రవహించు, తడిగాఉండు, స్రవించు, జారు, (*till the blood ran; ran blood; fountains ~ wine, is ~ning with oil; tide ~s strong; river ~s clear, thick; feeling ran high*; one's *blood ~s cold*, జడుసుకొనెను; *the sands are ~ning out*, దయపెట్టిన గడువు మొ. పూర్తికావచ్చుచున్నది; *~ning sore*, రసికారెడి కురుపు; *nose, eyes ~*, చీమిడి, కన్నీరు కారును; *~ at the nose; ~ with sweat; ~ dry*, ప్రవహింపక నిలిచిపోవు, ఎండిపోవు; *~ low, short*, తగ్గిపోవు; *candle ~s*, కరిగిపోవు). **13.** విస్తరిల్లు, క్రమపరంపరగానుండు, నియమిత గమనము, పద్ధతి కలిగియుండు, అభివృద్ధియగు, పురోగమించు, సమానమైన అభిప్రాయము లేదా సమాన స్వభావము లేదా సగటు మట్టము, సగటువిలువ కలిగియుండు, (*fence ~s round the house; ~ning headline, head,* or *title*, పుటయొక్క శీర్షిక; *whereof the memory of man ~-neth not to the contrary*, phr. పురాతన సంప్రదాయమునకు, ఆచారమునకు ఆస్పదమగు పదబంధము, phrase; *~ning account, = current* ACCOUNT²); *road ~s at right angles to, along, the ridge; story, title, document, ~s in these words; must not ~ to extremes; ~s to sentiment; our pears ~ big this year*, బేరిపండ్లు చాలవరకు ఈ సంవత్సరమంతటికి సరిపోవును; (*prices ~ high; oats ~ 44 lb. to the bushel*); (in part., placed after pl. n.) ఎడతెరపిలేకుండ, ఒకదానిపై నొకటిగా, (*happened three days, hit the bull's-eye seven times, ~ning*). **14.** (With cogn. obj.) అనుసరించు, వెంట

డించు, అంతట తిరుగు, త్వరిగాపోవు, నిర్వహించు, యత్నించు, ప్రదర్శింపబడుచున్నట్లుండు, సమర్పించుకొను, (విధానము, మార్గము, పందెము, ఒక మైలు, cricket లో పరుగిడు; *things must ~ their course*, వాని మానాన వానిని వదలి ఊరుకోవలసినదే; ~ *a scent*, వాసనపట్టి పోవు; ~ *the streets*, దిక్కులేని శిశువుగానుండు, be street arab; ~ *errands, messages*, వార్తావాహకుడుగా పనిచేయు; *the Derby was ~ in a snow-storm*; ~ *the* GAUNTLET²; ~ RISK*s*; ~*s a chance of being*, ఒకవేళ ఉండుట; ~ *rapids*, నీళ్ళు వడిగా పాకు చోట్లు; ~ *croquet-hoop*, దానిద్వారా బంతిని స్పష్టముగాపంపు; ~ BLOCKADE¹). **15.** (గుడ్డను) పైపైనకుట్టు. **16.** వెన్నంటి తరుము, వేటాడు, పరుగుపందెము కలిగి యుండు, (~ *fox five miles*; ~ *to earth*, అడుగుతగులువరకు వెదకు, often fig. = శ్రమపడి కనుగొను; *will ~ you for £50 a side*; ~ one *hard* or *close*, పందెము, పోటీ మొ. వానిలో తీవ్రముగా పోటీ ఒత్తిడిని కలిగించు). **17.** (In causative senses) పరువెత్తించు, నడపు (~ *cattle* etc., పశువులను మేపు, కాయు; ~ *brandy* etc., బ్రాందీ మొ. వానిని తీర రక్షకభటుల కన్నుగప్పి రహస్యముగ దిగుమతిచేయు; ~ *ship aground, to New York*; ~ *boat down to the water*; ~ *train through*; ~ one's *head against*; ~ *cart into wall*; ~ *sword, pin, into*; ~ one's *hand, eye, along, down, over*, something; ~ *rope through, eyelet*; ~ *coach, steamer, business, person*, బండి, పొగఓడ, వ్యాపారము మొ. వానిని నడిపించు, నిర్వహించు, అజమాయిషీచేయు; ~ *the show*, sl., నాటకమాడించు, తన మాటప్రకారము నడుపు మొ.వి; ~ *horse*, గుర్రమును పందెములో పాల్గొనజేయు, ~ *candidate*; ~ *metal into mould*; ~*the water off*; ~ *parallel, simile*, etc., *too far*; *ran his fingers, comb, through his hair*; ~ thing *fine*, సంబంధించిన కాలమునుగాని, మొత్తమును గాని సద్వినియోగపరచు. **18.** (కాతా, బాకీ) పెరుగనిచ్చు. **19.** ~*about*, (a.) తిరిగెడి, (n.) చిన్న మోటారుకారు; ~ *away*, n. & a., పారిపోయెడు, క్రింద పడవేసెడి (గుర్రము); ~ *away match* or *marriage*, లేచిపోయి చేసికొను పెళ్ళి; ~ *away ring* or *knock*, ఏమారుపుటకై తలుపుపైతట్టి వెంటనే పారిపోవు హాస్యకాడు, II. with prepp. **1.** ~ *across*, కలియు. **2.** ~ *after*, వెంటపడు, ప్రాథేయపడు, సహవాసమును వాంఛించు, చాలసేపు వెన్నంటి యుండు మొ. వి. **3.** ~ *against*, కలియు. **4.** ~ *at*, ఢీకొను, ఎదుర్కొను. **5.** ~ *in* (incur) *debt*, అప్పుల పాలగు. **6.** ~ *into*, (అలవాటు; మూఢత్వము మొ. వానిలో) పడు, క్రమముతప్పక లేదా ఏకీభావముతోఉండు, ప్రాప్తించు లేదా పొందు, (*some length, five editions*, etc.). **7.** ~ *on*, సంబంధించియుండు, (*take, mind*, ~*s on* a subject). **8.** ~ *over*, చదువు, సమీక్షించు, సింహావలోకనముచేయు; (పియానో యొక్క మెట్లను) అతిశీఘ్ర క్రమమున వ్రేళ్ళతో తాకు; (of vehicle) వ్యక్తిమీదుగా (కారు మొ. వి) పోవు. **9.** ~ *through*, ఆతురతతో పైపైన పరిశీలించు, వరుసగా నిర్వహించు; (ఆస్తి మొ. వానిని) విచ్చలవిడిగా ఖర్చుపెట్టి పాడుచేయు, వెదజల్లు. **10.** ~ *to*, మొత్తమును, (amount, number etc.) ఒకానొక కార్యము నిమిత్తము వెచ్చపెట్టదగిన సంపద, స్తోమత కలిగియుండు; పతనమగు (విత్తము) అభివృద్ధియగు; (వ్యక్తులు) మనస్సును ఇష్టప్రకారము అనాగకరముగా పోనిచ్చు. **11.** ~ *upon*, (ఆలోచనలు మొ. వానికి సంబంధించి) ఆవరింపబడియుండు, నెలకొనియుండు, ప్రసరించు, (వ్యక్తి) హఠాత్తుగా కలిసికొను. III. with advv. **1.** ~ *about*, పిల్లలు ఒకరి యొద్దనుండి మరియొకరి యొద్దకు అల్లరి చిల్లరిగా పరుగులుపెట్టు. **2.** ~ *away*, పారిపోవు, లేచిపోవు; (గుర్రమునకు సంబంధించి) ఉన్నట్టుండి బెదరి ప్రక్కకు దుముకు; (గుర్రము లేదా వ్యక్తికి సంబంధించి) పందెములో తక్కినవారికంటె దూరముగా అధిగమించు. **3.** ~ *away with*, (వ్యక్తి దొంగిలించిన సొమ్ము మొ. వానితో) ఉడాయించు; తొందరపడి (అభిప్రాయమును) ఒప్పుకొను, డబ్బు మొ. వానిని హరించివేయు; (రౌతు, బండి, ప్రయాణికులు మొ. వానితో) గుర్రము బెదరి చెంగున దుముకు. **4.** ~ *down*, (గడియారము మొ. వి) key అయిపోయి ఆగిపోవు, (వ్యక్తి లేదా ఆరోగ్యము మొ. వి) మితిమీరిన పని, నిస్సారపు తిండి మొ. వానివలన చిక్కిపోవు; కృశించిపోవు, (also in p.p. as *is, feels, much ~ down*); (వ్యక్తి, ఓడ మొ. వి) ఎదురుతాకిళ్ళు పొందు, ఢీకొట్టు; (వేట, వ్యక్తి) వెంటతరిమి పట్టుకొను, పరిశోధించు, కనుగొను; నిరాకరించు, తిరస్కరించు. **5.** ~ *in*, (కుస్తీలో) ప్రత్యర్థిని సమీపించు; (rugby football) ఎదిరిపక్షపు goal-line మీదుగా బంతిని కొనిపోయి క్రిందపడగొట్టు; (వ్యక్తిదగ్గరకు లేదా ఇంటికి) తొంగిచూచిపోవు; (colloq.) బందీని చేసి చెరసాలకు కొనిపోవు; (colloq.) (అభ్యర్థి) ఎన్నికయగు, (క్రొత్తయంత్రమును) ఆడించుటద్వారా బాగుగాపనిచేయు స్థితికితెచ్చు. **6.** ~ *off*, పారిపోవు, ప్రవహించిపోవు, ఉన్నట్లుండి వేరువిషయము ప్రస్తావించు, (పద్యము, పట్టి మొ. వానిని) గడగడచదువు, (ద్రవమును) మరొకసారి నిర్వహించుటద్వారా గెలుపు, ఓటములను నిర్ణయించు. **7.** ~ *on*, (వ్రాత అక్షరములు) ఒకదానితో ఒకటి కలిసియుండు; ఒకానొక నిర్వహణలో క్రమము తప్పకుండు, గడచిపోవు; వాగు; (print.) (t. & i.) వాక్యము మొ. వానిని అదేపంక్తిలో చేర్చు. **8.** ~ *out*, (నియమితకాలము, నిలువ, దాని సొంతదారు) ముగియు; ~ *out of*, పూర్తియై పోవు; పాత్రలో అయిపోవు, నిండుకొను; cricket లో బంతి stump లకు తగులువేళకు crease లో లేకుండు, ముందంజవేసియుండు; (త్రాడు) దూర్చు లేదా కట్టబడియుండు, ముందుకువచ్చియుండు; పోటీలో ప్రత్యేక విధమున లేదా పూర్తి score మొ. వానితో గెలుపొందు; (పందెమును) పూర్తిగావించు; (తుపాకీ మొ. వానిని) అనువుగా ముందుకు పెట్టు; (batsman పరుగిడుచుండగా) wicket ను క్రిందపెట్టు; పరుగెత్తి అలసటచెందు. **9.** ~ *over*, (పాత్ర లేదా వస్తువులు) పొంగి పొరలు; సింహావలోకనముచేయు. **10.** ~ *through*, కత్తి మొ. వానితో గ్రుచ్చు; వ్రాతను అడ్డముగ కొట్టివేయు. **11.** ~ *up*, వేగముగ పెరుగు, వెల అతిశయించు, మొత్తము ఎక్కువయగు; ద్వితీయస్థానము సాధించు; (సంఖ్య, మొత్తము, అప్పు మొ. వి) త్వరగా పెరిగిపోజేయు; వేలములో పోటీదారును తనకంటె ఎక్కువ పాటపాడునట్లు చేయు, అవిధముగా (వెలను లేదా సరకు విషయమై) పోటీదారుపై ఒత్తిడికలిగించు; (గోడ, యిల్లు) అస్థిరమగు రీతిలో లేదా మిక్కిలి

తొందరగా, మిక్కిలి యెత్తుగా నిర్మింప జేయు; అంకెల అడ్డ పంక్తిని ఒకటిగాకూడు.

run², n. 1. పరుగెత్తుట (*have a ~ for one's money*, శ్రమకుగాని వ్యయమునకు గాని తగిన ఫలితము పొందు; *had a good ~*, ముఖ్యముగా వేటలో లేదా ఓడ, రైలు మొ. వానిమీద; orig. w. ref. to, కొట్టిన పిదప గుర్రమును లాలనగా గిరుట, దువ్వుట; *on the ~*, పారిపోవుచు గడబిడలుచేయు; *at a ~*, పరుగెత్తుట; *a ~ on the Continent, to Paris*, etc., తాత్కాలిక వినోద యాత్ర; నిర్దిష్ట కాలములో (సాధారణముగా 24 గంటలలో) ఓడ ప్రయాణముచేయు దూరము. 2. (crick.). ఇద్దరు ఆటగాళ్ళలో ఏ ఒక్కరును out కాకుండ wickets మధ్య ఒక పరుగుచేయు, అట్లు చేసిగాని మరొక విధమునగాని సాధించిన పాయింటు. 3. గతి, గమకము, నడక ఆయా వస్తువుల చలనపద్ధతి, పోవుదశ, (*cannot get the ~ of the metre*, ఒకానొక పద్ధతిని లేదా నిర్వహణమును అది యెట్లు నడచుచున్నదో చూచుట; *the ~ of the market was against us*; *the ~ of the hills is NW.*). 4. వేగముగా క్రిందపడుట, (*come down with a ~*, శిథిల భవనము మొ. వి; వ్యక్తి, భారమితిలోని పాదరసము మొ. వాని వెలలు మొ. వి). 5. (mus.). వేగముగా స్వరముల మార్పు. 6. విస్తృతి, వ్యాప్తి, సుదీర్ఘమైన క్రమపరంపర, సామాన్యమైన గిరాకీ, (*a 500 ft ~ of pipe*; *a long ~ of power, office*: *a ~ of luck*; *in the* LONG¹ *~*; *a ~ on the bank*, చాలమంది ఒకేసారి తమ సొమ్ము తమకు తిరిగి యిమ్మని అడుగుట; *~ on rubber, book*, etc., వాటికై గొప్ప గిరాకీ, *book* etc. *has a considerable ~*; *~ on the red* in rouge-et-noir, ఎరుపునలుపు గళ్ళ ఆటలో ఎరుపురంగుపై అనేక పర్యాయములు అనుకూలించుట, అచ్చివచ్చుట; *play has a ~ of 50 nights, a long ~*, etc.). 7. సాధారణమైన, సగటైన రకము లేదా వర్గము, (*the common ~ of men*, మామూలు మనుష్యులు; *~ of the mill* or *mine*, సర్వసాధారణమైన ఉత్పత్తి లేదా మాదిరి, ప్రత్యేకముగా పరిగణింపబడనిది; ఆయా వస్తువుల తెగ లేదా వరుస; జంతువుల మంద లేదా పెంపబడు చోటు, కదలుచున్న చేపల వల్లులము. 8. జంతువులు తిరుగు బయలు దొడ్డి, కోళ్ళు మొ. వాని దొడ్డి, పచ్చికబీడు, (usu. *sheep* etc. -~). 9. నీటితొట్టి. 10. వెనుకవైపునకు పోయినకొలది సన్నగిలు ఓడ అడుగుభాగము. 11. యథేచ్ఛగా వాడుకొనుటకు అనుమతి (*allowed him the ~ of their books, house*; *the ~ of* one's *teeth*, ఉచితభోజనము). 12. (విమాన సంబంధమైన) విమానము బాంబులు వేయక ముందుకాని, వేయునపుడుగాని ఒకే విధమైన వేగములో నేరుగా లేదా ఎగుడుదిగుడుగా పోవుట (also *~-in* or *~-up*). 13. *~-down*, ముఖ్యముగా సైనికులు మొ. వారి సంఖ్య తగ్గుట; *~-in*, football ఆటలో పరుగెత్తుట, (see prec.) see also sense 12; *~-off*, చిట్టచివర విజయము నిర్ణయించుటకు ఆడించు పోటీ పందెము; *~-up*, కుందేటిని పట్టుకొనుటలో కోణంగి కుక్కలను ఉసికొల్పెడి పందెము, see also sense 12.

runagate, n. (arch.). తిరుగుబోతు, పలాయితుడు, దుర్మార్గుడు; పతితుడు, భ్రష్టుడు.

runcible spoon, n. త్రిశూలమువంటి గంటె, (అందులో కొంతభాగము చెంచావలె ఉండును).

runcinate, a. (bot.). రంపపు పండ్లవంటి పండ్లుగల, ఈనెలు మొ. వి వెనుకకు తిరిగిన, (ఆకు); తమ్మెలు లేదా పండ్లు వెనుకకు వంగిన.

|| **rundale**, n. (Esp. Irish) ఏకాండముగా నున్న పొలమునకు పలువురు స్వామ్యము వహించుట, ఒక్కొక్క భూస్వామికి చెందిన అనేక భాగములు ఒకేచోట చేరియుండక అక్కడక్కడ కలియుట, సహకార భూస్వామ్యము.

rune, n. 1. ముఖ్యముగా Scandinavians మరియు Anglo-Saxons చే వాడబడిన ప్రాచీన Tuetonic భాషా లిపిలోని వర్ణము (Roman లేదా Greek లిపుల సంస్కరణము వలన క్రీ.శ. రెండవ శతాబ్దినాటికే యేర్పడినది); యాంత్రిక ప్రాముఖ్యముగల అట్టి గుర్తు. 2. Fin భాషా కావ్యము, అందలి ఒక విభాగము. 3. *~-staff*, ~s అక్షరములు చెక్కబడిన మంత్రదండము, also runic calendar.

rung¹, n. కుర్చీలోని అడ్డకర్ర, ముఖ్యముగా నిచ్చెనమెట్టు, సోపానము (often fig., as *the lowest, topmost, ~ of Fortune's ladder*). ~ED², ~LESS, aa.

rung². See RING².

runic, a. & n. 1. rune వర్ణమాల సంబంధమైన; (కవిత్వము మొ. వానికి సంబంధించి) పురాతన Scandinavia దేశపు శైలిలోఉన్న; (ఆభరణ సంబంధమైన) rune కాలమునాటి చారిత్రక శిథిలములపై లోహనిర్మాణములపై కనిపించు నమూనాలవంటి నమూనాలుగల (ఆభరణము). 2. n. rune లిపిలో ఉన్న శాసనము; ఒకరకపు చిమ్మట; (print.) నగిషీగల చిక్కని దళసరి అచ్చు type.

runlet¹, n. (arch.). సారాయి మొ.వి పోయుటకు వేరువేరు కొలతలలో నుండెడి పీపా.

runlet², n. చిన్న ప్రవాహము, ఏరు, కాలువ.

runnel, n. చిన్న యేరు, కాలువ; మురికినీటి కాలువ.

runner, n. క్రియార్థములలో; also or esp.: 1. వార్తాహరుడు, బాలభటుడు, bank మొ. వాని సంచార ప్రతినిధి, వాడుకలు కుదిర్చెడు వాడు; (hist., esp. BOWSTREET ~), పోలీసు అధికారి. 2. ఒకజాతి పక్షి; water-rail. 3. = BLOCKADE¹-~. 4. తిరుగలి రాయి. 5. (naut.). ఒకవైపు గుండ్రని ముడిగల్గి రెండవవైపు ఉగ్గము, కొక్కెముగల పెద్ద త్రాడు. 6. మొదటి కాడనుండి ప్రక్కలకు ప్రాకి వేళ్ళూనెడి strawberry వంటి ఒక తీగె; (also *~ bean*) ఒకరకపు చిక్కుడు, esp. SCARLET ~. 7. కర్ర, చర్మపువారు మొ. వానిపై జారెడి వలయము మొ. వి; sledge బండి మొ. జారెడు ఒకరకపు పొడుగాటి జారుడుపలక, (blade of) FEN¹-~; వస్తువు జారుట కుపయోగపడు ఒర, గాడి, కడ్డీ; బరువు వస్తువులను కదల్చుటకు వాడు roller. 8. *~-up*, ద్వితీయస్థానము సాధించిన వాడు, golf ఆటలోని అట్టి వ్యక్తి.

running, n. క్రియార్థములలో; esp.: (w. ref. to racing) *make, take up, the ~*, ముందుండు, ముందువాడు అగు, వేగము హెచ్చించు, దారిచేయు, (lit., & fig. స్పర్ధచే వివాదము మొ. వానిలో), *in, out of, the ~*, (ప్రతిస్పర్ధి సంబంధమైన) గెలుచుటకు అవకాశములేని, గెలుచుట అసంభవమైన; *~-board*, మోటారుకారు మొ. వానికి రెండు ప్రక్కల కాలూని నిలుచుటకు వీలుగా అమర్చెడి పలక మొ. వి; *~ commentary*, గచ్ఛద్వ్యాఖ్య ప్రత్యక్షవ్యాఖ్య; *~ powers*, ఒక రైల్వే సంస్థ తమ రైలుమార్గములో మరొక రైల్వే సంస్థకు సంబంధించిన రైలు

బండ్లను పోనిచ్చుటకు ఇచ్చు అధికారము.

|| **runrig,** n. (Sc.). = RUNDALE.

runt, n. (స్కాట్లాండు పర్వత ప్రాంతముల లోని లేదా Welsh జాతికి చెందిన) కోడెదూడ లేదా పెయ్యదూడ; పెద్దరకపు పెంపుడు పావురము, పందిపిల్ల, నవర, మరుగుజ్జు, పొట్టివాడు.

runway, n. **1.** జంతువులు నీళ్ళు త్రాగు స్థలము నకు పోవు దారి. **2.** దుంగలు జారిన వాలు, (ఓడ మొ. వానిమీదికి) ఎక్కు, దిగు త్రోవ (ప్రత్యేకవిధమైనట్టిది). **3.** విమానాశ్రయ ములో విమానములు దిగుటకు, తిరిగి బయలు దేరుటకు ప్రత్యేకముగా ఏర్పరిచిన మార్గము.

rupee, n. నాణకప్రమాణము, రూపాయి; భారతదేశములో 100 నయాపైసలు, పాకి స్తానులో పూర్వపు 16 అణాలు, శ్రీలంకలో 100 సెంట్లు; pl. abbr. *Rs*; *Rx*, tens of ~s, in statistics etc. [Hind.]

rupture, n., & v.t. & i. **1.** సత్సంబంధముల నడుమ ఏర్పడిన చీలిక, విరోధము, కలహము, వైమనస్యము, ఎడబాటు; (path.) అవయవ ములోని భాగము ఉబికి దానిని ఆవరించి యుండు పొర పగులుట వలన (పొత్తికడుపు మొ. వానిలో) ఏర్పడు కణితి, రేయ, ఒరు బీజము, వాపు; (పగులుట), ఛిద్రము. **2.** vb. (జీవకణము, రక్తనాళము, పొర) పగులు, చీలిపోవు, తెగిపోవు, బద్దలగు; (అనుబంధము, వైవాహిక సంబంధము మొ.) విచ్ఛేదమగు; ఆంత్రవృద్ధి వలన ఒరుబీజమును పొందు; affect with hernia, suffer ~.

rural, a. పల్లెటూరికి సంబంధించిన, గ్రామీణ మైన, (opp. URBAN), జానపదమైన లేదా వ్యావసాయకమైన; (~DEAN[1]; *in ~ seclusion*; *~ policeman, constituency, sports* etc.). ruralITY n., ~IZE (2, 3), v.i. & t., ~iZATION,n., ~LY[2]. adv.

ruridecanal, a. గ్రామీణ క్రైస్తవ మత గురు వునకు, గురు స్థానము మొ. వానికి సంబం ధించిన.

Ruritan|ia, n. మధ్య యూరపులో ఉన్నట్లు నవలా రచయితలు, నాటక కర్తలు పేర్కొ నిన ఒక ఊహాకల్పిత రాజ్యము, (ఆధునిక అంతఃపుర ప్రణయకలాపముల రంగస్థలము). ~IAN a. & n.

rusa, n. తూర్పు ఇండియా దీవులందలి పెద్ద, దుప్పి (జింక). [Malay]

ruse, n. కుయుక్తి, కుతంత్రము,జిత్తు, ఉచ్చు, వాగుర.

ruse, a. (fem. *-ce*). (వ్యక్తి, పద్ధతి, చూపులు మొ.) కుతంత్రములు పన్నెడు, జిత్తులమారి యైన, కపటమైన, టక్కరియైన, వంచిం చెడి. [F]

rush[1], n , & v.t. **1.** తూపలు, బుట్టలు మొ. వానికి వాడెడు రెల్లుగడ్డి; ఒకపోచ, తుంగ; గడ్డిపోచవలె విలువలేనిది (*don't care, not worth, a ~*). **2.** || *~-bearing*, ఇంగ్లం డులో ఇండ్లను, చర్చిలను, నేలపై పరచి అలంకరించుటకు రెల్లు గడ్డిని తీసికొనిపోవు ఒక పండుగరోజు; *~ candle*, rush గడ్డి పోచను క్రొవ్వులో అద్ది చేసిన క్రొవ్వువత్తి; *~ light*, అట్టి క్రొవ్వువత్తి. (usu. fig. మిడి మిడి జ్ఞానము, అల్పజ్ఞానము మొ.); *~ ring*, తృణకంకణము, పూర్వము (ముఖ్య ముగా అబద్ధపు) పెండ్లిండ్లలో వాడెడిది. ~LIKE, ~Y[2], aa. **3.** v.t. రెల్లుగడ్డిని సర ఫరాచేయు; రెల్లుగడ్డిని నేలపై పరుచు.

rush[2], v.t. & i., & n. **1.** లాగు, త్రోయు, త్వరగా వెళ్ళు, త్వరగా తీసికొనిపోవు; బల వంతముగా, శీఘ్రముగా ఆక్రమించు, (*~ed them into danger, round the sights*; *ball is ~ed down the field*; *~ bill through*, బిల్లు త్వరగా పాసు అగునట్లు చేయు; *refuse to be ~ed*, పనిచేసెడి వ్యక్తియొక్క యిచ్ఛ ననుసరించి ఆ పనులు నిర్వహింపబడవలెనను విశ్వాసము కలిగియుండు). **2.** (mil.) ఒక్కు మ్మడిగా పైబడి ఆక్రమించు. **3.** (అడ్డంకు, ప్రవాహము, కంచె మొ. వానిని) త్వరితగతిని లంఘించు. **4.** (బంగారపు గనియుండు ప్రదే శము, నభావేదిక మొ. వానిని) గుంపుగా వచ్చి స్వాధీనపరుచుకొను. **5.** (sl.). (ఖాతా దారునకు) అమితమైన ధరను విధించు, (*they ~ you shockingly*, *~ed us £ 1 a head*). **6.** అతివేగముగా పరుగెత్తు, సరిగా ఆలోచింపకనే పోవు, నిర్దించు, (*~ into, out of, the room*; *~ at* పొడుచు, ఎదు ర్కొను, *dark horse ~ed past the favou- rite*; *~ into extremes*; *~ into print*, వార్తా పత్రికకు ప్రచురణార్థము పంపు; పుస్తకమును ప్రచురించు). **7.** ప్రవహించు, పడు, జారు, వ్యాపించు, (intr.), ఉరవడితో లేదా వేగముతో దొరలు, (intr.) (*river ~es past*; *a ~ing mighty wind, ava- lanches ~ down*; *~ed into his face*; *his past life ~ed into his memory*). **8.** n. ప్రచండమైన లేదా కల్లోలితమైన శీఘ్ర పురోగమనము, విరబిమ్మినట్లు పైబడుట, (*the ~ of the tide*; *carry the citadel with a ~*; *a ~ of blood to the head*; *a great ~ of business*): (cinemat.) సినిమా తీయబడిన film మొదటి ప్రతిని cut చేయకముందు చూచెడు ప్రాథమిక ప్రదర్శనము, (footb.) పెక్కు ఆటగాండ్రు ఒక్కుమ్మడిగా బంతితో డీకొనుట; జనులు ఒక్కుమ్మడిగా సంఖ్యలో ముఖ్యముగా బంగారపు గనియుండు ప్రాంత మునకు వలసపోవుట; ఒకానొక సరకుకొరకై అందరు ఒక్కుమ్మడిగా పరుగెత్తుట లేదా ఎగ బడుట; *~-hours* (జనము రాకపోకల ఒత్తిడి ఎక్కువగా ఉండెడి సమయము, రద్దీగా ఉండెడి వేళ).

rusk, n. పెద్దరొట్టెనుండి కోసి, రెండవసారి కాల్చిన చిన్న రొట్టెముక్క. [Sp. or port.]

Rusk|inian, a. & n. ఇంగ్లండులోని ప్రసిద్ధ మైన John Ruskin తత్త్వము సిద్ధాంతములు మొ. వానికి సంబంధించిన, John Ruskin అనుయాయి; ~inESE, ~inESQUE, aa. & nn., ~ISM (3) n., ~inIZE (2,3,4) v.i. & t.

Russ, n. & a. (arch.). **1.** రష్యాదేశస్థుడు; రష్యాదేశ భాష. **2.** adj. రష్యాకు సంబం ధించిన. ~IFY v.t., ~iFICATION n., ~o- comb. form, ~oPHIL n. & a., ~ophilISM (3) n., ~oPHOBE n. & a., ~oPHOBIA n.

Russel (cord), n. నూలు, ఉన్ని కలిపి నేసిన పట్టె, russel (పట్టె), విద్యాసంస్థలలో పండితులు gowns మొ. తమ దుస్తులపై ధరించెడిది.

russet, n. & a. **1.** (Hist.) రైతులు ధరించెడి ముతక చేనేత వస్త్రము (ఇది కావిరంగులో లేదా బూడిదరంగులో ఉండును); కపిల వర్ణము, కావిరంగు; పైన గొగ్గులుగొగ్గులుగా నుండు తోలుగల కావిరంగు apple పండు. **2.** adj. కపిలవర్ణపు, కావిరంగు గల (also ~Y[2] a.); (arch). పల్లెటూరి, గ్రామీణ మైన, సరళస్వభావము గల, నిరాడంబర మైన.

Russia (leather), n. రష్యాలో పుస్తకములు బైండు చేయుటకు ఉపయోగించెడి మన్నిక గల ఒక రకపు చర్మము (ఇది birch-bark నూనెలో నానబడి యుండును).

Russian, n. & a. **1.** రష్యా దేశస్థుడు,

రష్యా దేశ భాష. 2. adj. రష్యాకు సంబంధించిన, రష్యా దేశపు, (~ *boots*, చీలమండలను వదులుగా కప్పియుండెడివి); రష్యాలోని, రష్యా సంబంధమైన. ~IZE(3) v.t.

Russniak, n. & a. Little Russian కు, లేదా Galicia లోని Ruthenian లకు సంబంధించిన (వ్యక్తి, భాష).

rust, n., & v.i. & t. 1. త్రుప్పు, చిలుము, ఇనుము, ఉక్కు మొ. లోహములపై చెమ్మ తగులుటవలన ఏర్పడు పలుచని పొర; (fig.). వాడనందున వస్తువులో ఏర్పడిన నిరుపయోగ స్థితి, పలుకుబడి తరుగుటవలన ఏర్పడిన స్తబ్ధత. 2. కుక్కగొడుగులు మున్నగువాని వలన మొక్కలపై త్రుప్పు వలె చుక్కలుచుక్కలుగా నేర్పడు ఒక రోగము; ~LESS a. (~*less steel*, esp. కత్తులు మొ. వాని తయారీలో వాడు ferro-chromium అను మిశ్రమ లోహము). 3. vb. త్రుప్పుపట్టు, పాడగు; (అడవి మొక్కలు మొ.) త్రుప్పు రంగును పొందు; వాడుక, ఉపయోగము లేనందున నాణ్యమును కోల్పోవు; (*better wear out than ~ out*, ముసలితనము మొ. వానిలో మూల కూర్చొనరాదని చెప్పు ప్రోత్సాహ వాక్యము); affect with ~, త్రుప్పుచే తినివేయబడు.

rustic, a. & n. 1. (Now less usual for) పల్లెటూరి, గ్రామీణమైన. 2. వైఖరి లేదా పద్ధతులలో పల్లె ప్రజల వలె నున్న, అనాగరకమైన, మోటైన, జానపదుల రైతుల లక్షణములు గల, వాజాకుతనము లేని, అసభ్యమైన. 3. పల్లెటూరి మోటుపనితనమునకు సంబంధించిన, (~ *seat, bridge, work*, కత్తిరించి సాపు చేయని కొమ్మలకు లేదా నునుపు చేయక గొగ్గులుగొగ్గులుగా నున్న కొయ్యకు సంబంధించిన); (అక్షరములు) వంకరటింకరగా నున్న; (archit.) గరుకుగరుకుగా చెక్కబడిన లేదా ఎగుడుదిగుడుగా నుండు ఉపరితలము గల, లేదా మూలలయందు అతుకులు గల్గిన, (~*-work*, ఎగుడుదిగుడు గల శాపి పని). rustICALLY, ~LY[2] (rare), advv., rusticiTY n. 4. n. పల్లెటూరివాడు, గ్రామీణుడు, రైతు.

rustic|ate, v.i. & t. 1. పల్లెకు చేరుకొను, గ్రామ జీవనము గడపు; శిక్షించుటకై విశ్వవిద్యాలయమునుండి తాత్కాలికముగ పంపివేయు, పల్లె (పద్ధతి) గా మార్చు. 2. (రాతి కట్టడముపై) గరుకులుగరుకులుగా పూత పూయు, ఎగుడుదిగుడుగా అతుకులు పెట్టు. ~ATION n.

rust|le, v.i. & t., & n. 1. ఎండుటాకులు కదిలినట్లు శబ్దము చేయు, సరసరమను, వానచినుకుల వలె చిటపటమను, పట్టు వస్త్రముల కదలిక వలె గరగరమను; మర్మర ధ్వని చేయు; అట్టి ధ్వనితో నడచు, (*along* etc.; ~*e in silks*, పట్టుబట్టలు ధరించియున్న, పట్టుబట్టలతో కప్పబడియున్న; కదిపి మర్మర ధ్వని చేయు. ~ingLY[2] adv. 2. *(colloq.). కదలించు, బలముగా కదుపు, త్రోయు; (పశువులను లేదా గుర్రములను) దొంగిలించు, అపహరించు. ~ER[1] n.

rust|y[1], a. త్రుప్పుపట్టిన; (వైఖరి) ప్రాతబడిన; (కంఠస్వరము) జీరబోయిన, బొంగురుపోయిన; వయస్సు మీరిపోయి లేదా తగిన పరిశ్రమ లేక శరీరము మొద్దుబారిపోయిన, అస్వాధీనమైన, వెనుకబడిన, ప్రాచీనమైన, ప్రాతబడిపోయిన, పురాతనమైన, అశ్రద్ధ వలన క్షీణించిన, మెరుగుపెట్టవలసిన, మెరుగు దిద్దవలసిన, సరిచేయవలసిన, (*his Greek is a little ~y*); (నల్లని దుస్తులకు సంబంధించి) రంగు వెలసిపోయిన, రంగు తగ్గిన; త్రుప్పురంగు గల, కావిరంగు గల. ~iLY[2] adv., ~iNESS n.

rusty[2], a. కుళ్ళు కంపుకొట్టెడి, (ముఖ్యముగా నిలువ యుంచిన పందిమాంసపు వారులు).

rut[1], n., & v.t. 1. బండిచక్రముల గాడి, చాలు, జాడ, మార్గము, నిర్ణీత మార్గము, రూఢియైన పద్ధతి, ఏర్పరచిన త్రోవ, క్షుణ్ణపథము, గాడి, బాట. ~tY[2] a. 2. v.t. గాళ్ళు చేయు, గాడి ఏర్పరచు, గుర్తించు. (usu. in p.p.).

rut[2], n., & v.i. 1. మగ దుప్పి (మేకపోతు, పొట్టేలు మొ. జంతువులు కూడ) లైంగికముగా ఉద్రేకము పొందుట, మదనతాపము. 2. v.i. కామోద్రేకమునకు లోనగు. ~tISH[1](1) a.

ruth, n. (arch.). కనికరము, జాలి, దయ, కరుణ, అనుకంపము; (mod.). ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS n.

ruthenium, n. platinum వర్గములోని ఒక అపురూపమైన లోహధాతువు.

‖ **rux,** n. (school sl.). గుణము, ప్రకృతి, స్వభావము, మనోభావము (తీక్ష్ణమైనది).

-ry, suf., -ERY యొక్క సంగ్రహరూపము, (సామూహికార్థములలో), as in *chantry, jewry, bottomry, foundry, poultry, jewel(le)ry*; occas. also in direct formations, as *rivalry*.

rye, n. ఉత్తర యూరపులో పండెడి ఒకరకపు ధాన్యము, దీనిని ఉత్తర ఐరోపా దేశములలో పశుగ్రాసముగను వాడుదురు (రొట్టె చేయుటకును వాడుదురు).(also ~ *whisky*), rye ధాన్యమును బట్టీపట్టి తీసిన విస్కీ, సారాయి.

rye-grass, n. పశువుల మేతగా ఉపయోగించు గడ్డిజాతులు.

‖ **rye-peck,** n. (చిన్న పడవలు, తెప్పలు మొ. వానిని కట్టివేసెడి) కొనకు ఇనుప తొడుగు లేదా పొన్ను గల స్తంభము.

‖ **rymer,** n. ఆనకట్ట వద్ద గాని, లాకుల వద్ద గాని, పడవను కట్టిఉంచెడి స్తంభములలో నొకటి, one of the posts in weir or lock holding paddles.

ryot, n. భారతదేశపు రైతు, కృషికుడు. [Hind.]

S

S, ఆంగ్ల వర్ణమాలలోని 19 వ అక్షరము, (pl. *Ss*, S's). (Also) S- ఆకారపు వస్తువు. (COLLAR[1] *of S, Ss, SS* or *esses*) or curve, వంపు, (*river makes a great S*).

's, (1, arch.) *God's blood* & other oaths అను ప్రయోగములోని *god's*; (2, colloq.) *he's, she's, it's, Smith's*, మొ. వానిలో *is*; (3. colloq.) (2) లో, ముఖ్యముగా p.p. కి ముందు *he's done it* వంటి వాక్యములో *has*; (4. colloq.) *let's go* లోని *let us* లో *us*; (5. colloq.) *what's he say about it?* అనుదానిలో *does* అనువానికి బదులు ప్రయుక్తమగును.

Sab(a)ean, a. & n. ప్రాచీన Yemen (అరేబియాలో నైరృతిభాగమున ఉన్నట్టి) రాజ్యమునకు సంబంధించిన (వ్యక్తి); (erron.) = SABIAN. [L]

Sabaism, n. నక్షత్రపూజ, నక్షత్రారాధన. [Heb.]

Sabaoth, n. pl. *Lord of ~* in N.T. & *Te Deum*, Lord of Hosts, దేవసేనాపతి.

sabbatarian, n. & a. 1. సబ్బాత్ దినపు నియమములను పాటించెడు యూదుడు; ఆదివారమును సబ్బాత్ దినముగా తప్పక పాటించెడి క్రైస్తవుడు; శనివారమును సబ్బాత్ దినముగా పాటించు క్రైస్తవుల వర్గమునకు

చెందిన వ్యక్తి, seventhday baptist etc.; ~ISM(3) n. 2. adj. సబ్బాత్ దినమును పాటించెడువారికి సంబంధించిన, సబ్బాత్ దినపు నియమములకు సంబంధించిన.

sabbath, n. 1. (Also ~*day*) మతధర్మము ననుసరించి Israel దేశమునకు విశ్రాంతి దినముగా ఏర్పరచిన ఏడవదినము, శనివారము, వారములో ఏడవరోజు, (~*day's journey*, సబ్బాత్ దినమున యూదుడు ప్రయాణము చేయవలసిన దూరము, సుమారు 2/3 మైళ్ళు also transf., సులభప్రయాణము). 2. (Also ~*day*), ఏసుక్రీస్తు సమాధినుండి పునరుత్థానమైనందుకు స్మారక చిహ్నముగా క్రైస్తవులు తమతమ పనిపాటలను మానుకొని విశ్రాంతిదినముగా పాటించెడి ఆదివారము; ముఖ్యముగా Presbytarian, noncomformist & distinctively protestant క్రైస్తవుల ఉపయోగార్థము, or joc., *keep, break, the* ~; ~-*breaker*). ~LESS a. 3. విశ్రాంతికాలము. 4. (Usu. *witches* ~) సైతాను, మంత్రకత్తెలు చేయు సాధారణ సమావేశము.

sabbatic(al), aa. సబ్బాత్ దినమునకు సంబంధించిన, తగిన, (~*al river*, యూదుల పురాణములో సబ్బాత్ దినమునతప్ప మిగిలిన దినములలో ప్రవహించుచుండునని చెప్పబడిన నది; ~*al year*, యూదులు భూమిని సాగు చేయకుండ విడుచునట్టి, ఋణగ్రస్తులకు, బానిసలకు విముక్తి కలిగించునట్టి, (ప్రతి) ఏడవ సంవత్సరము, (also) పాశ్చాత్య విశ్వవిద్యాలయములలో ఆచార్యులు మొ. వారికి చదువుకొనుటకు, విదేశ ప్రయాణములకొరకు మంజూరుచేయబడు ఒక సంవత్సర కాలపు సెలవు మొ.). ~alLY[2] adv.

sabbatize, -ise, v.i. & t. సబ్బాత్ దినపు నియమములను పాటించు; (ఒకరోజును) సబ్బాత్ దినముగాచేయు, పాటించు.

Sabellian[1], a. & n. (Rom. hist.). ఇటలీలో ప్రాచీనకాలమున నివసించియుండిన Sabines, Samnites, Companians మొ.) జాతులతోసహా కొన్నిజాతుల వర్గమునకు చెందిన (వ్యక్తి).

Sabellian[2], a. & n. క్రైస్తవులు నమ్మెడి ముగ్గురుమూర్తులు ఒకే దివ్యమూర్తియొక్క ప్రతిరూపములనెడు Sabellius (3rd century) యొక్క సిద్ధాంతము ననుసరించు (వ్యక్తి).

Sabian, a. & n. 1. Koran లో మహమ్మదీయులు, యూదులు, క్రైస్తవులు మొ. వారితో పాటు వర్గీకరింపబడిన ఒక ఆస్తికుల వర్గమునకు చెందిన (వ్యక్తి) 2. (erron.). నక్షత్రారాధకుడు.

sabicu, n. Cuba లోని కలపనిచ్చు ఒక చెట్టు; ఆ చెట్టునుండి లభించు గట్టి కొయ్య.

Sabine, a. & n. పూర్వము మధ్య Apennines లో నివసించుచుండిన ఇటలీదేశ ప్రజలకు సంబంధించిన, (one) of the ~s.

sable[1], n. గోధుమరంగు రోమములు, ముంగిస వంటి ఆకృతి కలిగి మాంసాహారియైయుండు ఉత్తర ధ్రువప్రాంతపు చతుష్పాది జంతువు, ఆ జంతువు చర్మము లేదా బొచ్చు; ఆ జంతువు రోమములతో చేయబడిన కుంచె.

sable[2], n. & a. 1. నల్లని, నల్లనిరంగు; (poet., rhet.) శ్యామవర్ణము; (poet. & rhet.; pl.) దుఃఖసూచకములగు నల్లని దుస్తులు. sablED[2] a. 2. (Also ~ *antelope*) బలమైన కొమ్ములుగల పెద్ద జింక, (వీనిలో మగది నల్లగానుండును). 3. adj. (poet. & rhet.). నల్లని, మసకమైన, చీకటియైన, కాళరాత్రమైన, (ఆకాశము, సముద్రము, రాత్రి విధి మొ.; *his* ~ *Majesty*, సైతాను, దయ్యము). sabLY[2] adv.

sabot, n. 1. ఫ్రాన్సులోని నిమ్నతరగతి ప్రజలు వాడెడి కొయ్య పాదరక్ష, (ఒకే కొయ్యముక్కలో తొలిచినది). 2. (mil.). మొనదేలియున్న విసరుగుండు (projectile) కు తోలు వారుతో కట్టబడిన లోహపు గిన్నె వెనుక బిగింపబడియుండు గుండ్రని చెక్కబిళ్ళ; (mech.) డైనమోవంటి యంత్రములలో అయస్కాంతశక్తి పెంపొందుటకై దాని ధ్రువములతో సంబంధము కల్పింపబడియుండు ఇనుపముక్క తొలిచెడి యంత్రమందలి కడ్డీ. ~ED[2] a.

sabotage, n., & v.t. & i. 1. ఉద్దేశపూర్వకముగా ధ్వంసముచేయుట, హానిచేయుట; పనివాండ్రు విరోధభావమువల్ల యజమానుల యంత్రసామగ్రిని ధ్వంసముచేయుట, (*the derailing of the train is attributed to* ~; *acts of* ~). 2. vb. ఉద్దేశపూర్వకముగా నష్టముకలిగించు, హానిచేయు; (fig.) నాశముచేయు, ధ్వంసముచేయు, పనికిరాకుండ చేయు, పాడుచేయు, as ~ *a scheme*.

saboteur, n. యజమానులపై కోపముతో ఉద్దేశపూర్వకముగా వారి ఆస్తిని ధ్వంసము చేయువాడు. [F]

sabre, n., & v.t. 1. అశ్వికసైనికులు వాడు ఖడ్గము, చంద్రహాసము, (*the* ~, సైనిక బలము, సైనిక ప్రభుత్వము); (in pl., hist.) అశ్వికదళము (cf. *rifle*), అశ్వికసైనికుడు మరియు గుర్రము, (*had 3,000* ~*s*); కరగించిన గాజులో పైకితేలెడి పనికిరాని పదార్థమును పైపైన ఊడ్చివేయుటకు వాడు రాగి పనిముట్టు; ~-*bill*, -*wing*, ఒకరకపు పక్షి జాతులు; ~-*cut*, ఖడ్గపువ్రేటు, కత్తిదెబ్బ వలన ఏర్పడిన గాయము, మచ్చ, ~-*toothed lion* or *tiger*, ఖడ్గము ఆకారములో ఉన్న పెద్దపెద్ద పై కోరపండ్లుగల ఒక ప్రాచీనకాలపు సస్తనజంతువు. 2. v.t. ఖడ్గముతో కోయు, పొడుచు, గాయముచేయు.

sabretache, n. అశ్విక దళాధిపతి నడుముకు ధరించు పటకాకు ఎడమవైపున వ్రేలాడు చిన్న తోలుసంచి. [F]

sabreur, n. ఖడ్గముధరించిన అశ్వికసైనికుడు, esp. (often. *beau* ~) ధైర్యసాహసములు గల అశ్విక దళాధిపతి. [F]

sabulous, a. ఇసుకతోనిండిన, ఇసుకగానున్న, ఇసుకకు సంబంధించిన,సైకతమైన,(pedant.); (med., మూత్రాంగములనుండి వెలువడు స్రావములకు సంబంధించి) అణువులు అణువులుగానున్న, కణములుగానున్న.

saburra, n. (med.). కడుపులో చిన్నచిన్న కణములుగా చేరియుండు కల్మషము.

sac, n. జంతువుల లేదా మొక్కల శరీరములో సంచివంటిదియు, పొరతో చుట్టబడినదియు అగు ఖాళీస్థలము, కోశము; వంబీజము, కణితి మొ. వాని పైపొర, ఆవరణకోశము. (of dress)=SACK[1].

saccate, (Bot.) సంచివలె ఉబ్బిన, కోశమువలె పెద్దదైన; కోశీకృతమైన, కోశములో ఉన్న, సంచిలో ఉన్న.

sacchar(o)-, comb. form of med. L f. Gk *sakkharon* SUGAR of many words chiefly in scientific use; ~ATE[1] (3), శర్కరామ్లమునందు లభించు లవణము, dextrose పై nitric acid పరిణామము వలన ఉత్పన్నమయ్యెడి ఒక ద్విక్షారక ఆమ్లము; ~IDE (now more commonly used in chem. for) ~ose; ~IFEROUS చక్కెర గల, చక్కెర నిచ్చెడి; ~IFY, (గంజిని) చక్కెరగా మార్చు; ~IFICATION; ~i-METER, polarized light వలన చక్కెరల స్వరూపమును పరిశీలించెడి పరికరము; ~i-

METRY; ~IN(e) n., coal-tar నుండి లభించు తియ్యని పదార్థము, ఉబ్బువాతము, మధుమేహము మొ॥ వ్యాధులు గలవారికి తియ్యదనమునకై ఆహారములో కలిపి యిచ్చెడిది; ~INE a., చక్కెరవంటి చక్కెర గల; ~o-, చక్కెరయు, ~OID a., (geol). చక్కెరవంటి అణువులు గల (n.) చక్కెరవంటి పదార్థము; ~o-METER సారాయి బట్టీ పట్టునపుడు ద్రావణములోని శర్కరాంశమును విశిష్ట గురుత్వమాపన పద్ధతిలో కొలిచెడి ఒక ద్రవ విశిష్ట గురుత్వ మాపకము; ~OSE² చెరకు నుండి తయారగు చక్కెర.

sacciform, a. సంచి ఆకారము గల, కోశము వంటి, కోశాకారము గల.

saccul|e, n. చిన్న సంచి, తిత్తి, కోశము. ~AR¹, ~ATE², ~ated, aa., ~ATION n.

sacerdocy, n. (rare). పురోహిత పద్ధతి పౌరోహిత్యము. [L]

sacerdotage, n. (joc.). పురోహితపద్ధతి, ప్రాబల్యము; పురోహిత ప్రాబల్యముగల రాజ్యము.

sacerdotal, n. మతాచార్యులకు లేదా పౌరోహిత్యమునకు సంబంధించిన, మతాచార్య విషయకమైన, (సిద్ధాంతములు మొ. వాని) దీక్ష పొందిన పురోహితులకే యాజ్ఞిక కర్తవ్యములు, మానవాతీత శక్తులు ఉండునని చెప్పెడి; పౌరోహిత్య ప్రాబల్యమును బలపరిచెడి. ~LY² adv., ~ISM(3), ~IST(2), nn., ~IZE(3) v.t.

sachem, n. కొన్ని American-Indian ఆదిమ జాతులలోని ప్రధాన నాయకుడు; ప్రముఖ వ్యక్తి, ప్రసిద్ధ వ్యక్తి, మహాపురుషుడు.

sachet, n. పరిమళ ద్రవ్యములు గల చిన్న సంచి; దుస్తులు మొ. వానిలో ఉంచెడి సుగంధపు పొడి గల పొట్లము. [F]

sack¹, n., & v.t. 1. (గోనె)సంచి, గోతాము, (*give one, get, the* ~, ఉద్యోగమునుండి తీసివేయు, తొలగించు, బర్తరఫు చేయు, చేయబడు, ఉద్యోగము పోగొట్టుకొను, ఉద్యోగమునుండి బర్తరఫుఅగు; ~ING¹(3) n.; నరకుతో నింపిన సంచి, మూట, (usu. *of*; also ~FUL n.); కొలత లేదా తూనిక తెలియుటకు (ధాన్యము, బొగ్గులు, పిండి, ఉన్ని, బంగాళా దుంపలు మొ. వానితో నింపిన) గోనెబస్తా, మూట (*at 12/- the* ~). 2. స్త్రీలు ధరించెడు ఒకరకపు వదులు గౌను, (arch.); వెనుక, భుజములనుండి క్రిందికి నేలపై జీరాడునట్లు అలంకరించుకొను కుచ్చెళ్ళు గల పట్టు వస్త్రము, పురుషులు లేదా స్త్రీలు ధరించెడి వదులుగా వ్రేలాడు ఒకరకపు అంగీ. 3. ~*cloth*, గోనెపట్టా, కిత్తనారగుడ్డ, ~ing, (fig.), విషాదసూచకమగు లేదా పశ్చాత్తాపసూచకమగు వస్త్రము, ఉపుపు, (esp. *in* ~*cloth* & *ashes* bibl.); ~-*race*, గొంతుకవరకు గోనెసంచిలో నిలిచి గోనెసంచి మూతిని పట్టుకొని పరుగెత్తెడి; పందెము, గోనెసంచిపందెము. 4. v.t. గోనెసంచిలోవేయు, నింపు; (colloq.) ఉద్యోగము నుండి బర్తరఫుచేయు; (collq.) ఆటలో లేదా పోట్లాటలో ఓడించు.

sack², v.t., n. 1. (విజేతలైన సైనికులు పట్టుబడిన నగరము మొ. వానిని) కొల్లగొట్టు, దోచుకొను, దోపిడీచేయు; (కన్నపుదొంగలు మొ. వారు) దోచుకొనిపోవు, లూటీచేయు. 2. n. దోపిడీ, లూటీ, పట్టుబడిన స్థలమును కొల్లగొనుట.

sack³, n. (hist.). పూర్వము Spain నుండి Canary ద్వీపములనుండి దిగుమతియగుచుండిన ద్రాక్షసారాయి, (*sherry*, *Canary*, etc., ~; ~ *posset*, *whey*, etc., ఆ సారాయితో కూడిన పానీయము; *halfpennyworth of bread to intolerable deal of* ~, అవసరములేని పదార్థము అపరిమితముగా నుండుట, ref. to *1 Henry IV*, II. iv. 592).

sackbut, n. మంద్రస్వరములో మ్రోగెడి ఒక పెద్ద బాకా (old name for trombone).

|| **sackless,** a. (arch., Sc. & north.). అమాయకపు, పపాపమెరుగని, నిరపరాధియైన, నిర్దోషమైన; నిరపాయకరమైన, మానసిక దార్ఢ్యములేని.

sacque. See SACK¹.

sacral, a. (Anat.) త్రికాస్థి సంబంధమైన; (anthropol.) పవిత్ర కర్మలకు సంబంధించిన.

sacrament, n., & v.t. 1. అంతరంగిక, ఆత్మ నైర్మల్యమును సూచించు పవిత్ర కర్మ, మత ధర్మాచరణము, మతసంస్కారము, (క్రైస్తవులలో కొన్ని తెగలవారు జరిపెడి baptism యొక్క ఏడు సంస్కారములు; *the* ~, *the* ~ *of the altar, the Blessed* or *Holy S*~, (క్రైస్తవుల) ప్రభునివేదన సంస్కారము, ముఖ్యముగా అందు పవిత్రము చేయబడిన ప్రసాదము (రొట్టె): *take, receive the* ~ *to* do or *upon*, వాగ్దానమును లేదా శపథమును రూఢిచేయుటకు ప్రభుభోజన సంస్కారములో పాల్గొను). 2. రహస్యమైన లేదా అగోచరమైన పవిత్రవస్తువు, పవిత్ర భావము, పవిత్రచిహ్నము మొ. 3. ప్రయాణము, ఆన, శపథము, ప్రతిజ్ఞ. 4. v.t. (esp. in p.p.), ప్రమాణమునకు లేదా శపథమునకు కట్టుబడి యుండునట్లుచేయు.

sacramental, a. & n. 1. మత ధర్మాచరణకు సంబంధించిన, మతాచారమువంటి; ~ITY n.; (of doctrine etc.) మతధర్మమునకు అమిత ప్రాధాన్యమిచ్చెడి. ~ISM(3), ~IST(2), nn., ~LY² adv. 2. n. మతధర్మముల(తో/లో) చేరని ఆచరణ, ముఖ్యముగా తీర్థోదకమును, చిలువచిహ్నమును ఉపయోగించుట.

sacramentarian, a & n. 1. (hist.). (Also *sacramentary*) ప్రభుభోజన సంస్కారములో ఏసుక్రీస్తు దేహము, రక్తము, వాస్తవికములు కావని, సంకేత మాత్రములని నమ్మినట్టి (వ్యక్తి). 2. మతధర్మములకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చుట, అట్లు ప్రాధాన్యమునిచ్చు వ్యక్తి. ~ISM(3) n.

sacrarium, n. (pl. ~*ia*). (Rom. ant.). దేవాలయములోని గర్భగృహము, గృహములో కులదేవతలను ప్రతిష్ఠించునది; (also *sanctuary*), చర్చిలో దైవపీఠముండు పవిత్ర వేదిక; (R.-C.) తీర్థోదకపాత్రము).

sacred, a. (rarely ~*est*). 1. భగవదర్పితమైన, ఒక వ్యక్తికి లేదా ఒక ప్రయోజనమునకు అర్పణమైన; మతసంబంధముచే పరిశుద్ధమైన, పూజ్యమైన, పునీతమైన, (~ *book*, *writings*, నియమములు, ధర్మములు మొ. వానితోగూడిన మతగ్రంథములు; ~ *history*, Bible నందలి చరిత్ర; ~ *number*, మతధర్మ సంకేతముగల సంఖ్య, e.g. 7; ~ *poetry*, *music*, దైవవిషయకమైన కావ్యము, గానము; ~ *concert*, భక్తి భావముతో జరిపెడి సంగీత సమ్మేళనము; ఒకానొక దైవమునకు పవిత్రముగా భావింపబడు జంతువులు మొ. వాని ప్రత్యేక విశేషణము, as ~*ibis*, *monkey*, *beetle*). 2. పూజ్యమైన, గౌరవనీయమైన, పవిత్రమైన, శిరోధార్యమైన, అనుల్లంఘనీయమైన, (*His most S*~ *Majesty the King*; *the* ~ *right of insurrection*; *regards it as a* ~ *duty*;

their property, persons will be held ~; *no place was* ~ *from him, from outrage*). ~LY² adv., ~NESS n.

sacrifice, n., & v.t. & i. 1. పశుబలి లేదా నరబలి, యజ్ఞము, క్రతువు, సమర్పణ; (fig.) బలి, ఆహుతి, భగవత్ప్రీతికై ప్రసన్నతకై చేయు ప్రార్థన, నివేదన, శాంతిహోమము; బలిపశువు- భగవదర్పితమైనది, నైవేద్యము; (theol.) ఏసుక్రీస్తు శూలారోహణము, (దైవ ప్రీతికై) ఏసుక్రీస్తు దేహము, రక్తము, సమర్పింపబడినవను భావమునకు చిహ్నముగ జరిపెడి ప్రభుభోజన సంస్కారము లేదా కృతజ్ఞతాభినందనము. 2. అంతకంటె ఉత్కృష్టమైన లేదా ఆవశ్యకమైనదానికొరకు చేయబడిన త్యాగము, త్యాగముచేయబడినది, త్యాగమువలన కోల్పోయినది, నష్టము, (*will gain nothing by the* ~ *of your principles; at some* ~ *of regularity; surplus stock for sale at a large* ~; *his health was the* ~ *demanded of him; the great or last* ~, ముఖ్యముగా మాతృదేశమునకై పోరాడి యుద్ధములో ప్రాణత్యాగముచేయుట, గొప్ప త్యాగము, అంతిమత్యాగము, SELF ~). sacrificIAL a., sacrificialLY² adv. 3. vb. (నర, పశు) బలియిచ్చు, యజ్ఞముచేయు, త్యజించు, అప్రధానమైనదిగా పరిగణించు, సమర్పించు, (*has* ~*d herself, her whole life, her pleasures, to his interest;* ~ *accuracy to vividness*); త్యజించు ఉద్దేశముతో రాజీనామా యిచ్చు.

sacrilege, n. పవిత్ర స్థలమును దోచుట లేదా అపవిత్రము చేయుట, పూజ్యవ్యక్తిపై లేదా వస్తువుపై చేయు అత్యాచారము, దైవ ద్రోహము, అపచారము. sacrilegIOUS, a., sacrilegiousLY² adv., sacrilegIST(1) n. (rare).

sacring, n. (arch.). ప్రభువుకు నైవేద్యము జరుపు సమయమున వస్తువులను శుద్ధిచేయుట, పవిత్రము చేయుట; క్రైస్తవమతాచార్యుడు, మహారాజు, మొ. వారి ప్రతిష్ఠాపనము, పట్టాభిషేకము, పరిశుద్ధీకరణ: ~-*bell*, ప్రభువుకు నివేదన సమయమున రొట్టెను శుద్ధి చేయునపుడు మ్రోగించు ఘంట.

sacrist, n. పూజా గృహములో లేదా చర్చిలో పూజా పాత్రలు మొ.వి భద్రపరచు ఉద్యోగి.

sacristan, n. Parish చర్చిలో పనివాడు, (arch.); = prec. Sexton.

sacristy, n. చర్చికి సంబంధించిన పాత్రలు, వస్త్రములు, మొ. వానిని ఉంచెడి భాండాగారము, ఉగ్రాణము.

sacrosanct, a. (వ్యక్తి, స్థలము, న్యాయ సూత్రములు మొ.వి) మతదృష్టితో పరమ పవిత్రమైన, పూజ్యమైన, అపవిత్రము చేయకూడని, అతిక్రమింపకూడని. sacrosanctITY n.

sacr|um, n. వస్తికుహరపు వెనుకభాగమున వెన్నుపూసచక్రముతో సంబంధించిన త్రికోణాకారపు ఎముక, త్రికాస్థి. ~AL a., ~o- comb. form.

sad, a. దుఃఖితమైన, ఖిన్నమైన, విషణ్ణమైన, దుఃఖాక్రాంతమైన, విచారసూచకమైన, (*a* ~*der & a wiser man*, పడరాని కష్టములు పడుటవల్ల వివేకవంతుడైన వ్యక్తి); *in* ~ *earnest*, అమిత శ్రద్ధతో); (derog., usu. joc.) అసహ్యమైన, చెడ్డ, సరిదిద్దుటకసాధ్యమైన, (*is a* ~ *slut, coward*, etc.; ~ *dog*, వ్యభిచారిణి, తొందరపాటు (నడవడి) గల స్త్రీ; *writes* ~ *staff*); (భక్ష్యము, రొట్టె మొ.) బరువైన, గట్టిగా ఉన్న, బిరుసైన; (రంగు)వెలిసిన, మాసిన, కాంతిహీనమైన; ~-*iron*, చదునైన గట్టి యినుము. ~dEN³ v.t. & i., ~LY² adv., ~NESS n., ~dISH¹(2) a.

saddle, n., & v.t. 1. (గుర్రము మొ. వానిపై వేయు) జీను, సైకిలు మొ.వానికి ఆకృతి కల్పించు ముఖ్యభాగము, (PACK¹, SIDE, -~; *in the* ~, గుర్రముపై ఎక్కిన, fig. అధికారములో, పదవిలో; *put* ~ *on right, wrong, horse*, చెడ్డవానిపై లేదా మంచివానిపై నేరము మోపు). 2. బండికాడి బరువు అనెడి గుర్రపు జీను భాగము. 3. జీను ఆకారపు వస్తువు, e.g. రెండు శిఖరముల నడుమనుండు గట్టు, వ్రేలాడు వంతెనపై భాగమున telegraph తీగ మొ. వానిని చుట్టుటకు ఆధారమై యుండు స్తంభము, గొర్రె లేదా జింక యొక్క కటి ప్రదేశమున రెండు మాంసపు కండలు కలిసియుండు అఖండ భాగము. 4. ~*back*, (archit.) ఎదురు బదురుగా నుండు రెండు gable గోడలను కలుపు కోణముగానుండు పైకప్పు; పుటాకారపు కొండగుట్ట, ఒకరకపు పక్షిజాతులు, (ముఖ్యముగా బూడిదరంగు కాకి, సెముదు కాకి) మరియు చేప, (adj.) పుటాకారపు; ~*backed*, జీను ఆకారము వలె పల్లపు ఉపరితలము గల, (archit.) వెనుక భాగమున జీను ఆకృతి కలిగియున్న; ~-*bag*, గుర్రపు జీను వెనుక రెండు వైపులకు వ్రేలాడవేసిన జోడు సంచులలో ఒకటి, తూర్పు దేశములలో ఒంటెలపై వేయువానివంటిదియు, కుర్చీలపై కప్పెడిదియు అగు ఒకరకపు తివాచీ గుడ్డ; ~-*boiler*, తాపక ఉపకరణములలో వాడెడి పుటాకారపు boiler; ~-*bow*, జీను ముందు వైపు కమాను వలె వంపుగానుండు భాగము, [BOW¹]; ~-*cloth*, గుర్రము వీపుపై జీను క్రింద వేయు గుడ్డ; ~*fast*, జీనుపై కుదురుగా కూర్చున్న; ~-*horse*, స్వారికి వాడు గుర్రము; ~-*pin*, bicycle మొ. వానిలో సీటు సులభముగా అమర్చుట కనువైన సాధనము; ~-*tree*, జీను యొక్క చట్రము, also ఉత్తర అమెరికాలోని గంగరావి చెట్టు; (జీను ఆకారపు ఆకులు కలది). ~LESS a. 5. v.t. (గుర్రము మొ. వానికి) జీను వేయు; (ఒక వ్యక్తికి) కర్తవ్యభారమును, బాధ్యతను అప్పగించు; (వ్యక్తిపై) బాధ్యతలు వేయు, కర్తవ్యభారము ఉంచు.

saddl|er, n. గుర్రపు జీనులు మొ. తయారు చేసెడి లేదా అమ్మెడివాడు; (mil.) అశ్విక దళములో అశ్వములకు జీనులు మొ. సరంజామా సమకూర్చెడి ఉద్యోగి. ~ERY (1,2,3) n.

Sadducee, n. మరణించినవారి పునరుత్థానమును, దేవతలు, దయ్యములు మొ. వాని అస్తిత్వమును, సాంప్రదాయక నియమములను అంగీకరించక, ఏసుక్రీస్తు కాలమునందలి ఆయన విరోధులగు నైష్ఠిక యూదుల వర్గమునకు చెందినవాడు. (cf. PHARISEE, ESSENE). SadducEAN a., ~ISM(2) n.

sadhu, n. (India) పవిత్రమైన నడవడిగల వ్యక్తి. [Skr.]

sad|ism, n. హింసమూలముగ కామమును తృప్తిపరచుకొను మనోవికారము, క్రౌర్యకామ వికారము, క్రౌర్యరతి; ఒకరిని హింసించి లేదా ఒకరు హింసింపబడుట చూచి పొందెడి సంతోషము. ~IST(2) n., ~istIC a.

safari, n. ఆఫ్రికాలోని అడవులలో జంతువుల వేట, మృగయావినోదము, (esp. in phr. *on* ~); ఆటగాళ్ళ లేదా ప్రయాణికుల గుంపు, బిడారులు, సార్థవాహులు.

safe^1, n. (Also *meat-*~), ఆహారపదార్థములుంచెడి అలమారు, (గాలి, వెలుతురు వచ్చుటకు వీలుగా రంధ్రములున్నట్టిది); నిప్పంటుకొననిదియు, పగులగొట్ట వీలుకానిదియు అగు విలువైన వస్తువులుంచెడి ఇనుపపెట్టె.

safe^2, a. 1. (Pred., after *come*, *arrive*, *bring*, *keep*, etc.) సురక్షితముగా, భద్రముగా, జాగ్రతగా (*parcel came* ~; *saw them* ~ *home*; often ~ *& sound*); క్షేమముగా, నిరపాయముగా, (*now we are, can feel,* ~; *is* ~ *from his enemies*). 2. నిరపాయకరమైన, బందోబస్తుగా ఉన్న, భద్రమైన, క్షేమమైన (*put it in a* ~ *place*; *is it* ~ *to leave him?*; ~ *custody, convoy*, etc.; *err, error, on the* ~ *side*, అపాయములేని మేరకు నేరము చేయు; *dog is not* ~ *to tough*; *it is* ~ *to say*, అతిశయోక్తి లేదా అసత్యము అను భయములేకుండ చెప్పదగినది); తప్పించుకొని పోనీయకుండ లేదా ఏహానిజరుగనీయకుండ బందోబస్తుగా (*have got him* ~). 3. జాగరూకతగల, దుడుకుతనములేని, మితమైన, నిరపాయమైన, నిరాటంకమైన, నమ్మదగిన, నిశ్చితమైన, తప్పని, (*a* ~ *critic, statesman* ~ *methods*; *a* ~ CATCH^2, *winner*; *is a* ~ *first*, కచ్చితముగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యెడి; *is* ~ *to win, be there*). ~NESS n. 4. ~ *conduct*, ఒక ప్రత్యేక సందర్భమున లేదా ఒక ప్రాంతమున రాజు, సైన్యాధిపతి మొ. వారు ఒక వ్యక్తికి ఎట్టి నిర్బంధము, హానిజరుగకుండునట్లు లిఖితపూర్వకముగా ఇచ్చెడి రక్షణ (పత్రము). అభయ(పత్ర)ము; ~ *deposit*, అద్దెకిచ్చుటకు అనుకూలముగా బందోబస్తుగా ఉన్న గదులు, ఇనుపపెట్టెలుగల భవనము; ~ *guard*, = ~ *conduct*, (also & usu.) రాజ్యవ్యవస్థలో లేదా చట్టనిబంధనలో ఇమిడిఉన్న రక్షణపరతు; అపాయము జరుగకుండ ఏర్పరిచిన రక్షణ (v.t.); ముందు జాగ్రతతో (ముఖ్యముగా హాములు మొ. వానిని) కాపాడు (|| ~ *guarding duties*, అన్యాయముగా పైపోటీకి వచ్చెడివారిని నిరోధించుటకు విధించెడి దిగుమతి సుంకము, రక్షణసుంకము); ~ *keeping*, కావలి, సంరక్షణ, అధీనము. ~LY^2 adv.

safety, n. 1. క్షేమము, భద్రత, కుశలము, పదిలము, బందోబస్తు, (*there is* ~ *in numbers* prov.; *is in* ~; *can not do it with* ~; *play for* ~, ఆటలో అపాయము తప్పించుకొను, తన జాగ్రతలో తానుండు, fig.); ~ *first*, రోడ్డుమీద నడచి పోవువారికి కార్ఖానాలో పనిచేయువారికి 'ఆత్మరక్షణ ప్రథమకర్తవ్యము' అని సూచించు హెచ్చరిక; నిరపాయత, నిర్భయత్వము. 2. క్షేమము, నిరపాయత, (*is the* ~ *of the experiment certain?*; *factor*, or *coefficient of* ~, ఇంజనీరింగులో ఒక వస్తువుపై వేయు భారమునకు ఆ వస్తువు భరణశక్తికిగల నిష్పత్తి). 3. (Also ~*-catch*) తుపాకి దానంతటఅది ప్రేలకుండ trigger ను బిగించియుంచు సాధనము; అట్టి సాధనముగల తుపాకి. 4. (Also ~*-bicycle*), తక్కువ ఎత్తులో అమర్చబడిన సీటుగల ఆధునిక bicycle, మామూలుదానికన్న వేరైనది). 5. ~*-belt*, విమానము, మోటారుకారు మొ. వానిలో ప్రయాణికులను సీటుపై భద్రముగా పట్టిఉంచుటకు అమర్చియుండు తోలుపటకా; ~ *curtain*, నిప్పంటుకొనకుండు కాలని ఒక రకపు వస్త్రములో రంగస్థలమున అమర్చు తెర; ~ *film*, నిదానముగా అంటుకొనెడి, మంటమండనట్టి ఒకరకపు సినిమా film, (ముఖ్యముగా తక్కువరకము నమూనాలలో); ~ *fuse*, FUSE^2 నిదానముగ అంటుకొనెడి స్వభావముకల్గి detonator తో దూరమునుండి కాల్చుటకు వీలైన fuse; (electr.) protective FUSE^1; ~ *glass*, TRIPLEX glass; ~ *lamp*, గనులలో పని చేయువారు వాడెడి fire-damp, ఆవిరిని మండనీయకుండునట్టి దీపము; ~ *match*, నిరపాయకరముగ నుండునట్లు తయారుచేసిన అగ్గిపుల్ల; ~*-pin*, చొక్కాలకు పెట్టుకొనెడి గ్రుచ్చుకొనని పిన్ను; ~ *razor*, వాడుటలో చర్మము తెగకుండునట్లుగా తయారుచేయబడినట్టి; ~*-valve*, ఆవిరికాగులోని అధికపీడనము తొలగుటకై దానంతట అది ఆకస్మికముగ తెరచుకొననట్లు ఏర్పరుపబడిన రక్షక విధానము (మూత); (fig.) ఆవేశము మొ. వాని తీవ్రతను ఉపశమింపజేయుట కనువైన నదుపాయము, (*sit on the* ~*-valve*), అణచివేయు విధానము ననుసరించుట.

saffian, n. (sumach అను) ఆకు రసముతో పదను చేసి కొంత మందముగా రంగులు వేసిన మేక తోలు లేదా గొర్రె తోలు. [Russ.]

safflower, n. కుసుమ లేదా కుసుంభ అను ఒక రకపు ముండ్ల చెట్టు, (ఆ చెట్టునుండి లభించు ఎరుపు రంగును ముఖ్యముగా చెక్కిళ్ళకు పెదవులకు రాచుకొనుటకు ఉపయోగింతురు); ఆ చెట్టు పూవు యొక్క ఎండిన రేకులు; ఆ చెట్టునుండి లభించు రంగు. [Du.]

saffron, n., a., & v.t. 1. కుంకుమ పువ్వు, కేసరము, (తిను బండారములకు, పానీయములకు రంగు వేయుటకును వానిని సురభిళముగా నొనర్చుటకును వాడబడునది (*bastard* ~, కుసుంభచెట్టు); MEADOW ~. 2. adj. & n. కేసరవర్ణము(గల); ~Y^2 a.; ~ *cake*, కుంకుమపువ్వు వేసిన రొట్టె, బిళ్ళలుగా నొక్కి తయారు చేసిన కుంకుమపువ్వు. 3. v t. కేసరవర్ణము వేయు, colour with or like ~.

safranin, n. కేసరవర్ణ ద్రవ్యము, కుంకుమపువ్వు రంగు పదార్థము పసుపుపచ్చ, ఎరుపు కలిసిన coal-tar వర్ణద్రవ్యము.

sag, v i. & t., & n. 1. బరువుచేత వంగు, అణగిపోవు, క్రుంగిపోవు; ప్రక్కలకు వ్రేలాడు, వాలియుండు, (*gate, bridge,* ~*s*); మధ్యలో క్రిందకు వాలు లేదా వంపు కలిగియుండు, (*ceiling, beam, stretched rope, ladder,* ~*s*), (trans.) మధ్యలో వంగునట్లు లేదా వాలునట్లు చేయు; (commerc.) ధర(లు) పడిపోవు, తగ్గిపోవు; (ఓడ) మార్గము తప్పిపోవు, (esp. ~ *to leeward*). ~gY^2 a. 2. n. (ఇటునటు కట్టియున్న త్రాడు మొ.) మధ్య భాగమున ఎంతక్రిందకు జారినదో ఆ మొత్తము, ~s; క్రుంగుట, అణగుట, అడుగునకు దిగిపోవుట, ధర తగ్గుట, ధర పడిపోవుట; (naut.) ఓడ మార్గము విడిచి గాలి వీచుచున్న వైపు పోవుట.

saga, n. Iceland లేదా Norway దేశముల సాహిత్యములోని మధ్యయుగపు గద్యరచన, ముఖ్యముగా Iceland లోని ప్రజల కుటుంబ చరిత్ర లేదా Norway రాజుల చరిత్ర, (transf.) వీరగాథ, సాహసకథ; కుటుంబము మొ. వాని చరిత్రను గూర్చి ధారావాహికముగా వెలువడిన గ్రంథములు. [ON]

sagacious, a. తీక్ష్ణబుద్ధి గల, కుశాగ్రబుద్ధియైన, విచక్షణ గల, వివేకము గల, చురుకుదనము గల; (సూక్తులు, ఆలోచనలు మొ.) వివేకముతో కూడిన; (జంతువులు మొ.) అసాధారణమైన తెలివిగల, వివేచనాశక్తిగల. ~LY^2 adv., sagACITY n.

sagamore, n. = SACHEM (1st sense).

sage[1], n. బూడిద, ఆకుపచ్చ వర్ణములు కలిసిన రంగు కలిగి సువాసనగానుండు ఆకులు గల (సజ్జ)మొక్క; వంటలో వాడెడు ఆ మొక్క ఆకులు, (~ & *onions*, బాతు, పంది మొ. వాని మాంసమును వేయించునపుడు దానిలో కూరెడు మసాలా పూరణము); ~*-brush*, U.S. లోని కొన్ని ప్రాంతములలో పెరిగెడి ఫలించని కొన్ని జాతిసస్యజాతులు, (~*-cock*, *-grouse*, *-hare*, etc., found in this); ~*cheese*, సువాసనకై sage మొక్క ఆకుల కషాయము కలిపిన జున్ను; ~*-green*, sage మొక్క ఆకుల రంగు, పసరు; ~*tea*, ఔషధముగా వాడు sage మొక్క ఆకుల కషాయము. sagY[2] a.

sage[2], a. & n. **1.** వివేకము గల, విచక్షణ గల, నేర్పు గల, అనుభవజ్ఞానము గల, అపారమైన విజ్ఞానమును సూచించెడు, (often iron.) వివేకిగా కనిపించెడి, గంభీరమైన ముఖ కళవళిక గల. ~LY[2] adv., ~NESS n. **2.** n. మహాప్రాజ్ఞుడు, జ్ఞాని (often iron) ముఖ్యముగా, ప్రాచీన మేధావులుగా ప్రసిద్ధి గన్నవారిలో నొకడు,(*the seven ~s*, గ్రీసు లోని ఏడుగురు ప్రాజ్ఞులు). ~SHIP n.

saggar, n. మట్టి పాత్రలను నిప్పుపై కాల్చు కుండ నిప్పు సెగ మాత్రము తగిలి గట్టిపడునట్లు వానిని ఉంచుటకై ముందుగా తయారుచేసి కాల్చి సిద్ధము చేయు మట్టిసొరుగు.

Sagitta, n. ఉత్తర దిక్కున బాణము ఆకారములో నుండు ఒక నక్షత్ర పుంజము, the Arrow. [L]

Sagittarius, n. ధనుస్సు, ధనూరాశి. [L]

sagittate, -ated, aa. (bot., zool.). బాణము (అమ్ము) ములికివంటి ఆకారముగల.

sago, n. (pl. ~*s*). (తాటిచెట్టువంటి ఒక చెట్టు, దీని పిండినుండి సగ్గుబియ్యము తయారు చేయుదురు.) సగ్గుబియ్యము (చెట్టు). [Malay]

|| **sahaa**, int. వీడ్కోలు సందర్భమున చెప్పు మాట, goodbye. [Maltese]

Sahara, n. ఉత్తర ఆఫ్రికాలోని సహారా ఎడారి, (Great Libyan desert), మరుభూమి (lit. & fig.). ~AN, ~IAN, ~IC, aa. [Arab.]

Sahib, n. (fem. *memsahib*). **1.** (India). European ల నుద్దేశించి గౌరవసూచకముగా చేర్చి వాడుచుండిన పదము (*Colonel ~*, *Jones ~*, *Raja ~*, *Khan ~*). **2.** (colloq.; *s~*). గౌరవనీయుడు (*pukka s~*). [Hind.]

said[1]. See SAY[2].

Said[2]. Var. of SEID.

saiga, n. రష్యాలో steppe మైదానములలోని దుప్పి. [Russ.]

sail[1], n. **1.** కిత్తనార గుడ్డతో చేయబడిన తెరచాప; (collect.) ఓడ తెరచాపలు, (CARRY, CROWD[2], *hoist*, *lower*, MAKE[1], SET[1], SHORTEN, STRIKE, ~, *take in ~*, fig., ఆశలను పరిమితము చేయు, (అత్యాశ పనికిరాదు); *take* WIND[1] *out of ~s*; *full ~* adv., తెరచాపలన్ని విప్పి పూర్తివేగముతో lit. & fig.; *under ~*, తెరచాపలు విప్పి బయలుదేరిన). **2.** (collect.). ఓడలు, నౌకలు (దళముగా లేదా గుంపుగాతిరినట్టి; *a fleet of twenty ~*). **3.** ఓడ, నౌక, (esp. in ~*ho !*, దూరమున ఓడ కనిపించగనే అనెడి ఆశ్చర్యసూచకమగు మాట). **4.** pl. (naut. sl.; hist.). || ఓడ స్తంభములకుకట్టు సగ్గములు మొ.వాని అజమాయిషీచూచు చిన్న ఉద్యోగి; తెరచాపలను తయారుచేయువాడు, బాగుచేయువాడు. **5.** గాలిని ఆకట్టుకొనెడి ఉపకరణము, నేటికాలమున పలకలతో తయారుచేసి windmill లోని ఒక రెక్కకు అమర్చెడిది. **6.** ఒక రకపు చేపయొక్క వెన్నురెక్క లేదా వీపు రెక్క, nautilus అను జలచరముయొక్క తలపైనుండు రెక్కవంటి భాగము. **7.** (Also *wind-~*), ఓడ deck మీద, గనిపై భాగమున గాలి, వెలుతురు వచ్చుటకై ఏర్పరిచిన గరాటు ఆకారపు canvas సంచి. **8.** ~*-arm*, windmill యొక్క రెక్క; ~*-axle*, windmill యొక్క ఇరుసు, అక్షము; ~*-cloth*, తెరచాపలకు వాడు కిత్తనారగుడ్డ, also dress-material; ~*-fish*, పెద్దవీపు రెక్కగల ఒకరకపు చేపలజాతులు, esp. basking shark. (-)~ED[2], ~LESS, aa.

sail[2], v.i. & t., & n. **1.** (ఓడ లేదా ఓడపై నున్న వ్యక్తి) తెరచాప సహాయముతో నీటిపై పయనించు (ఓడ) లేదా (వ్యక్తి) (~*ing-ship*, *-vessel*, opp. *steamer*; ~ *close to* or *near the wind*, చాలవరకు గాలి కెదురుగా పోవు, also fig. చట్టమును లేదా నీతినియమములను అతిక్రమించు స్థితి వరకు వచ్చు); (ఓడ లేదా ఓడపైనున్న వ్యక్తి) తెరచాపల మూలమునగాని, యంత్ర సహాయమునగాని నీటిపై పయనించు, సముద్రయానముచేయు, (*we ~ next week*; *list of ~*ING[1]*s from London*; ~*ing orders*, ఓడ బయలుదేరవలసిన సమయము, చేరవలసిన ప్రదేశము మొ. వానిని గూర్చి ఓడ captain కు ఇచ్చు ఉత్తరువులు). **2.** (పక్షి, మేఘము, చంద్రుడు మొ.) గాలిలో తేలుచు పోవు; (ముఖ్యముగా స్త్రీలు) ఠీవిగా నడచు. **3.** (సముద్రము, ఆకాశము మొ. వాని యందు) పైన లేదా వెంబడి పయనించు, సంచరించు, విహరించు, ఓడను నడపు, ఒక దానిద్వారా జరిగిపోవు). **4.** నౌకగతిని అధీనములోనుంచుకొను, (*plain ~*ING[1], చిక్కు కలిగించని విషయము నుద్దేశించి చెప్పెడి నిశ్చయార్థకము; ~*ing master*, విహార నౌకను నడపు అధికారి); (పిల్లల బొమ్మపడవను) నీటిపై తేలవిడుచు. **5.** ~ *into* (sl.), తిట్టు, చీవాట్లుపెట్టు, కోపపడు, ఎదిరించు. **6.** n. సముద్రయానము, ఓడప్రయాణము, సముద్రయాత్ర, నౌకావిహారము, (*go for a ~*), నిర్దిష్టకాలములోపట్టు సముద్రయానము (*is ten days' ~ from Plymouth*); ~*-plane*, ఇంజనులేని ఒకరకపు విమానము, glider.

sailer, n. సముద్రయానమున నిర్దిష్ట శక్తిగల ఓడ, (*fast*, *good*, *bad*, ~).

sailor, n. నావికుడు, కలాసి (*good*, *bad*, ~, సముద్రయానమున కలిగెడి అస్వస్థతకు లోబడని, లోబడిన నావికుడు; ~ *hat*, ఎండు గడ్డితో చేయబడిన కలాసీల చదునుటోపీ, స్త్రీలు, పిల్లలు ధరించు అటువంటి ఒకరకపు టోపీ; ~*-man*, (vulg. & joc. for) sailor; ~*s' home*, సముద్ర తీరప్రాంతపు కలాసీల వసతిగృహము; ~*'s knot*, necktie కట్టుకొను పద్ధతి. ~ING[1](1) n., ~LESS, ~LY[1], aa.

|| **sain**, v t. (arch.). సిలువ ఆకారములో హస్తవిన్యాసము చేయు; దీవించు, ఆశీర్వదించు, దైవిక లేదా మాంత్రికశక్తితో కాపాడు.

sainfoin, n. పశువుల మేతకై పెంచెడి బఠాణీ జాతికి చెందిన మొక్క. [F]

saint, a. (*abbr.* St, S., *in pl.* Sts, SS.), n., & v.t. **1.** పూజ్యమైన, పవిత్రమైన, పూజ్యస్థానమును పొందిన, స్వర్గమర్త్య లోకములందు ఉచ్చస్థానమును పొందినట్లు క్రైస్తవ మతాచార్యులచే అంగీకరింపబడిన దివ్యపురుషుల నామములకు ముందు వాడు పదము (as *St Paul*, *St Michael*, ఆయా ఆచా

ర్యుల churches పేర, as *St Peter's*, ఆయా churches ఉన్న పట్టణములపేరు, as *St Andrews*, & *St Albans*, మరియు అనేక క్రైస్తవ కుటుంబ నామములలో, ఆయా మతాచార్యుల పేరిట పిలువబడని సందర్భములలోను, as *St Saviour's, Sepulchre's, Faith, Cross*); *St—'s day*, ఒక ప్రత్యేక దివ్యపురుషుని స్మారకార్థముగా చర్చిలో జరుగు ఉత్సవము. 2. *St Andrew*, స్కాట్లండు దేశప్రజల ఆరాధ్యదేవత, రక్షకుడు (*St A.'s day*, 30th Nov.); *St Anthony's, Elmo's*, FIRE[1]; *St Bartholomew*; *St B.'s.* లండనులోని St B.'s hospital కు పర్యాయముగా వాడబడునది, abbr. *Bart's massacre of St B.*, France దేశమందలి Huguenots లో 24 Aug., 1572 న St B's దినమునాడు జరిగినట్టి సామూహిక వధ; *St Bernard* (*the Great, Little, St B.*, Alps పర్వతములలోని కనుమలు); *St Bernard dog* or *St Bernard*, Europe లో Great St Bernard కనుమలో ప్రయాణికులను రక్షించుటకు Hospice నందలి సన్యాసులు పెంచెడి పేర్పుగల ఒక శునకజాతి; *St. Cecilia*, సంగీతదేవత; *St Charles*, మతము కొరకై తనువు త్యజించిన Charles I రాజు యొక్క దివ్యనామము; *St David*, Wales ప్రాంతపు ప్రధాన మహాత్ముడు, (*St D's day*, 1st Mar.); *St Denis*, French దేశపు ప్రధాన మహాత్ముడు; *St George*, ఇంగ్లాండు దేశ ప్రధాన మహాత్ముడు (*St G.'s day*, 23rd Ap.); *St G.'s*, London లోని St G's Hospital కు పర్యాయముగా వాడబడునది; *St G's Hanover square*, పెక్కు West-end వివాహములు జరుగు London లోని ఒక చర్చి); *St G.'s Cross*, the Greek CROSS[1]. *St Germain* (or *Faubourg St G.*), Paris నగరమందలి ప్రభువులు, దొరలుఉండు ప్రాంతము; *St Gothard* (*the St G.*, Alps పర్వతములందలి St Gothard యొక్క కనుమ లేదా దానికి బదులుగా వాడబడెడు సొరంగపు రైలుమార్గము). St Helena, నెపోలియన్ 1815-21 సంవత్సరములమధ్య దేశమునువీడి దూరముగా ఉండిన ప్రాంతము: *St James's* (or *the Court of St James's* or *St James*), (ముఖ్యముగా విదేశములందలి న్యాయస్థానములకు విభిన్నమైన బ్రిటిషు న్యాయస్థానము, London లోని St James యొక్క ప్రాసాదము); (also) లండను నగరములో St James's Palace ప్రాంతమునగల నవనగర ప్రదేశము; *St John's-wort*, అడవిలోను, తోటలోను పెరుగు పసుపుపచ్చని పూలుపూచెడి ఒకరకపు మొక్క; *St Leger*, Doncaster అనుచోట మూడేండ్ల వయస్సుగల గుర్రములతో జరిపెడి పందెము, దీని స్థాపకుడు St Leger; *St Lubbock's day*, Sir J. Lubbock's Act ప్రకారము 1871 లో ఏర్పరుపబడిన BANK[3] సెలవులలో నొకటి; *St Luke's* SUMMER. *St Mark's*, Venice నగరమందలి St M's church కి వాడబడునది; *St Martin's-le-Grand*, General Post Office కు పర్యాయపదముగా వాడబడునది; *St* MARTIN'*s summer*, *St Michael & St George*, శూరకులీనత్వము సందలి క్రమము, order of knighthood; *St Michael*, ఒకరకపు నారింజ, Azores లోని ఒకనిపేర అట్లు పిలువబడినది; St MONDAY. *St Patrick*, Ireland దేశపు ప్రధాన మహాత్ముడు (*St P.'s Day*, 17th March; *order of St P.*, Irish దేశీయుల knighthood); *St Paul's*, London ప్రాంతముపై మతాధికారముగల క్రైస్తవాలయము: *St Peter's*, రోమునగరమందలి Vatican లోగల *St Petere* Church కి వాడబడునది; *St Peters' chair*, Pope అధికారమును సూచించుమాట; *St Sophia*, Constantinople లో St Sophia అనుచోటనున్న mosque కు వాడబడునది; *St Stephen's*, Parliament కు వాడబడునది (పూర్వ మొకప్పుడు Westminister లోని *St S's* chapel ను House of Commons సమావేశమునకు వాడుచుండిన సంబంధమును పురస్కరించుకొని ఈయర్థమేర్పడినది); *St Swithin's*, ఆరోజు వర్షము కురియుట లేదా కురియకుండుటనుబట్టి తరువాతి నలువది రోజులలో వర్షము రాకను లేదా రాకుండుటను సూచించెడి రోజు (15th July); *St Thomas's*, London నందలి St Thomas's Hospital యొక్క వ్యవహారనామము; *St* VALENTINE[1]*s day*; *St Vitus's* DANCE[2]. 3. n. ఆశీర్వదింపబడిన స్వర్గస్థుడు, అమరజీవి (*departed* ~, phr. used by or attributed to mourners, = deceased person); మరణానంతరము దైవీకరింపబడిన వ్యక్తి; (see adj. sense; *patron* ~, వ్యక్తి లేదా స్థలమును రక్షించుటకై యెంచుకొన్న దేవత, heavenly protector of person or place, esp. church, often named after him); (bibl., arch., and with some mod. sects, దేవుడు ఎన్నుకొనిన ఒకానొక జనాంగము); క్రైస్తవచర్చి సభ్యుడు లేదా అందలి speaker కాళ్ళకుచెందిన వ్యక్తి; నిజమైన లేదా కపటమైన గొప్ప పవిత్రతతో నొప్పు వ్యక్తి (*would provoke, try the patience of, a* ~; *young* ~*s old devils* or *sinners*, అట్టి పవిత్రత యొక్క చే మంచి చిహ్నము కానేరదు; LATTER-*day* ~*s*), ~*'s-day*, ఒకానొక సాధుపుంగవుని స్మృత్యర్థము చర్చిలో జరుపు సంస్మరణ, సాధారణముగా నిది పాఠశాలలు మొ. వానికి సెలవుదినముగా పరిగణింపబడుచుండును. ~-DOM, ~HOOD, ~SHIP, ~LING[1], nn., ~LIKE, ~LY[1], aa., ~liNESS n. 4. v.t. దివ్యపురుషులుగా మార్చు, అట్టి మహాత్ముల పట్టికలోనికి స్వీకరించు, admit to the calender of ~s; మహాత్ముడని పిలుచు, గౌరవించు; (p.p.) అట్లు గౌరవింపబడుటకు తగియుండు, రాగద్వేషములులేని జీవనము (స్థలము మొ.) పవిత్రముగానుండు.

Saint-Simonian, a. & n. Comte-de-Saint-Simon (1760-1825) యొక్క (ప్రభుత్వమునకు ఆస్తిపై అదుపు, ఫలితము ప్రజలందరకు సమానముగ పంచుట అను సూత్రములపై ఆధారపడిన) సమాజ వాదమును ఆమోదించి అనుసరించెడి (వ్యక్తి). **Saint-SimonIST**(2), **Saint-SimonITE**[1](1), **Saint-SimonISM**(3), ~**ISM**(3), nn.

saith. See SAY[2].

saithe, n. (Sc). నల్లని coal చేప. [ON]

Saitic, a. దక్షిణ ఈజిప్టుకు, పురాతన రాజధాని యైన Sais కు సంబంధించిన (~*dynasties*, ఈజిప్టు దేశపు 26 వ - 30 వ రాజుల వంశము). [L]

sake, n. *For the* ~ *of* —, *for* —*'s* or *my* etc., ~, నిమిత్తము, కారణము, హేతువు, (common n. with sibilant ending does not take the extra syllable of the possessive before ~, but has usu. the apostrophe, as *for peace', conscience', goodness'*, ~, cf. *for God's, the children's, Phyllis's*, ~; *for my own* ~ *as well as yours*; *for both, all, our* ~*s* or rarely ~; *for his name's* ~,

అతని పేరువల్ల, అతని పేరు, (గౌరవము) కాపాడుటకై; *persecuted for opinion's* ~; *for any* ~ in entreaties, పరాంకణము చేతనైనను; *for old* ~*'s* ~, పూర్వపు రోజుల జ్ఞాపకార్థముగా).

sake, n. బియ్యమును పులియబెట్టి తయారు చేసిన మత్తు పానీయము [Jap.]

saker, n. **1.** పక్షుల వేటలో ఉపయోగించెడి ఆడు డేగ (ఈ జాతి డేగలలో మగ డేగకంటె ఆడు డేగ పెద్దది) or ~ET[1] n. **2.** (hist.). ఒక పురాతనకాలపు ఫిరంగి.

saki, n. దక్షిణ అమెరికాలోని ఒక జాతి కోతి, పొట్టి తోక, మెడచుట్టు నిక్కపొడుచుకొన్న జూలు కలది. [through F]

sakia, n. తూర్పు దేశములలో పొలములకు నీళ్ళుతోడుటకు ఉపయోగించు చక్రము. [Arab.]

sal, saul, n. విలువైన హిందూదేశపు కలప, సాల వృక్షము. [Hind.]

salaam, n., & v.i. & t. **1.** అభివందనము, మహమ్మదీయులు వినయతతో నమస్కరించు పద్ధతి, వినమ్రతతో నొసటికి కుడిచేయి తాకించి చేయు వందనము. **2.** vb. వినయతతో నమస్కరించు. [Arab.]

salable, -lea-, a. అమ్ముడుపోవునట్టి, విక్రయ యోగ్యమైన, అమ్ముడుపోయెడి, అమ్మకమయ్యెడి; ~ *price*, ఆ (వస్తువు) అమ్ముడు పోయెడు వెల. **salaBILITY** (*or* -lea-) n.

salacious, a. కామాతురము గల, విషయ నిరతుడైన, కామతృష్ణ గల, పోకిరియైన. ~LY[2] adv., ~NESS, **salACITY**, nn.

salad, n. వివిధ రకముల కూరగాయలు, ఆకు కూరలు, పచ్చిగా లేదా ఉడుకబెట్టి తయారుచేసెడి భక్ష్యము (సాధారణముగా నూనెతో పులియబెట్టిన ద్రాక్ష సారాయినుండి లభించిన పదార్థముతో తాలింపు వేసి, చేపలు, మాంసము, ఉడికించిన కోడిగ్రుడ్లు మొ.వానితో చేర్చి లేదా నంజుకొని తినెడిది); పచ్చిదిగా తినుటకు వీలైన కాయగూరలు, ఆకు కూరలు; ~*-days*, అనుభవము లేని లేత వయసు, ~*-dressing*, salad తో నంజుకొని తినెడి, నూనె, vinegar, మీగడ మొ. వాని మిశ్రమ పదార్థము; ~*-oil*, ఆ పదార్థములో వేయు నూనె.

salamander, n. **1.** నిప్పులో నివసించు జీవిగా ఊహింపబడు (బల్లి, ఊసరవెల్లి వంటి) ఒక ప్రాణి, అగ్నిమకరము; అత్యధికోష్ణమును సహించగల వ్యక్తి; అగ్నిని మ్రింగగల యోధుడు; నిప్పులో నివసించు భూతము; అగ్నిభూతము; (cf *sylph, gnome, nymph*); (zool.) తోక గల కొన్ని ఉభయచరముల జాతులు. **salamandrOID** a. & n. **2.** తుపాకి మందును ప్రేల్చెడి ఎర్రగా కాలిన యినుము; వేడెక్కిన అట్ల పెనము, దోసెల పెనము. **salamandrIAN, salamandrINE**[1], aa.

salame, n. ఉప్పు వెల్లుల్లి వేసి ఇటలీ దేశస్థులు తయారుచేయు, ఒక విధమైన మాంసపు కూర.

sal-ammoniac, n. నవాసారము, Ammonium chloride.

salangane, n. ఒకరకపు వానకోయిల నిర్మించు భక్ష్యయోగ్యమైన గూడు, (ఈ పక్షులు తమ లాలాజలమును గట్టిపరచి ఈ గూటిని నిర్మించును. దానిని కొందరు తిందురు). [F]

salariat, n. జీతము తీసుకొని పనిచేయువారు, ఉద్యోగులు, the salaried class. [F]

salar|y, n., & v.t. **1.** వేతనము, జీతము, (cf. *wages*). **2.** v.t. జీతమిచ్చు, వేతన మిచ్చు; (chiefly in p.p. ~*ied*).

sale, n. అమ్మకము, విక్రయము, అమ్మెట, (*on, for*, ~, అమ్మకమునకు సిద్ధముగా ఉన్నట్టిది; ~ &, or *or, return*, చిల్లర వర్తకుడు సరకు మొత్తముగా తీసికొనును అమ్మకపోక మిగిలిన సరకును, టోకు వర్తకుడే తిరిగి తీసికొనునట్లు ముందుగా చేసికొను ఏర్పాటు); అమ్మకపు మొత్తము, (*the* ~*s were enormous*); వేలం పాట, (*put up for* ~, వేలం వేయు); సరకు నిలువ ఉంచదగిన అదను, కాలము మీరిపోవు నపుడు అంగడిలోని నిలువ సరకును తక్కువ ధరకు త్వరగా విక్రయించుట; BILL[3] *of* ~; ~*-ring*, వేలం పాటలో సరకు కొనుటకు వర్తులాకారములో నిలుచుండు కొను గోలుదారుల గుంపు; ~*sman*, ~*swoman*, అంగడిలో సరకును విక్రయించెడి వ్యక్తి లేదా ఉత్పత్తిదారునకు, చిల్లర వర్తకునికి మధ్య వర్తిగ నుండి బేరము సాగించు వ్యక్తి; ~*s'* **manSHIP** n. అట్టి బేరసారములలో నేర్పు, వ్యాపార నైపుణ్యము; ~*s resistance*, కాతాదారు ప్రతికూలత, నిర్లక్ష్యము, మొ. వానిని వ్యాపార నైపుణ్యముచే తట్టుకొనగల శక్తి; ~*s tax*, అమ్మకపు పన్ను.

saleable. Var. of SALABLE.

‖ **Salem**, n. క్రైస్తవుల చర్చి, nonconformist chapel. [Heb.]

salep, n. సాలామిశ్ర జాతి దుంపలనుండి లభించు పుష్టికరమైన ఆహార పదార్థము (from dried tubers of some orchidaceous plants). [F]

***saleratus**, n. రొట్టెల పిండిలో కలిపెడి పొడులు తయారు చేయుటకు వాడు అపరిశుద్ధ potash లేదా sodium bicarbonate.

Salian[1], a. పురాతన Rome నగరములో Mars దేవతార్చకులైన Salii లకు సంబంధించిన. [L]

Salian[2], a. & n. ప్రాచీన Frank జాతికి సంబంధించిన (వ్యక్తి). (ఈ జాతినుండియే Merovingians ఏర్పడిరి); Merovingian ల నివాసస్థానమైన Zuyder Zee కి సమీపమున నివసించు Frank జాతికి సంబంధించిన.[LL]

Salic, Salique, aa. (Form *-ic*) = prec., adj. (~ *law*, Merovingian ల మరియు Caroginglan ల కాలమునాటి ప్రాచీన ఫ్రెంచి న్యాయశాస్త్రము); (*-ic, -ique*) ~ *law*, స్త్రీలకు రాజ్యపాలనాధికారమును, వారసత్వపు హక్కును అంగీకరించని చట్టము (పై న్యాయశాస్త్రములోని వాక్య మాధారముగగొని ఏర్పడిన ఫ్రెంచి రాచరికపు ఒక మూలసూత్రము). [F]

salicin, n. willow అను చెట్టు బెరడునుండి లభించు స్ఫటికాకృతిగల పదార్థము, (ఔషధములలో వాడెడిది), వెదురుప్పు; **salicYL** n., **salicylIC** a. (*salicylic acid*, సూక్ష్మక్రిమి నాశకముగను కీళ్ళ (సంధి) వాతరోగ పరిహారకముగను ఉపయోగించెడిది), **salicylATE**[1](3) n., **salicylIZE**(5) & in same sense **salicylATE**[3] vv.t., **salicylISM**(5) n., **salicylOUS** (chem.) a. [F]

salicional, salicet, nn. వెదురుగొట్టమునుండి ధ్వనించు మృదునాదము గల వాద్యము.[G]

salient, a. & n. **1.** (pedant., joc), ఎగురుచున్న, గెంతుచున్న, గంతులు వేయుచున్న, (నీళ్ళు మొ.వి, poet.) చిమ్మెడి, చిమ్ముచున్న, (~ *point*, arch, ప్రారంభ దశ, ప్రథమావస్థ, from old med. use = పిండము ప్రప్రథమముగా ఏర్పడు హృత్కోశము); (కోణమునకు సంబంధించి, esp. in fortif., opp. RE-ENTRANT), వెలుపలికి పొడుచుకొనివచ్చిన; స్పష్టముగా కనిపించుచున్న, (~ *points, features, characteristics*). **2.** n. (కోట కట్టడములో ముందుకు పొడుచుకొనివచ్చినట్లుండు కోణము లేదా అందలి భాగము, (*the S*~, that at

Ypres in the 1914-18 war). saliENCE, saliENCY, nn., ~LY[2] adv.

saliferous, a. (geol.). (భూమి యందలి పొరలకు సంబంధించి) ఎక్కువ ఉప్పుతో నిండిన.

saline, a. & n. 1. (సరస్సులు, ఊటలు, చెలమలు మొ.వి) లవణములతో నిండిన, ఉప్పు కలిసియున్న; salinoMETRE n.; (రుచి) ఉప్పగా ఉన్న; రాసాయనిక లవణములకు సంబంధించిన, లవణస్వభావము గల; (ఔషధములు) క్షారలోహముల లేదా magnesium లవణము(లు) చేరిన. salinITY n., salino- comb. form. 2. n. ఉప్పునీటి చెలమ, చెమ్మ నేల, చిత్తడి నేల, మొ.నవి; ఉప్పు మడి, salt-pan, ఉప్పుచేయు చోటు; ఉప్పుపదార్థము; భేదిఉప్పు, విరేచనకారియగు ఉప్పు; ~ *purge*, ఉప్పుకలిసిన నీరు, లవణద్రావణము.

Salique. See SALIC.

saliva, n. ఉమ్మి, లాలాజలము, చొంగ. salivARY[1] a. [L]

salivate, v.t. & i. పాదరస ప్రయోగము ద్వారా వ్యక్తి నోటిలో లాలాజలము ఊరునట్లుచేయు; ఎక్కువగా ఉమ్మిఊరు, లాలాజలము స్రవించు. ~ATION n.

salle, n. (Of foreign countries) కచేరి చావడి, హజారము; *~-a-manger*, భోజనపుగది, కాఫీఫలహారములు తీసికొను గది; *~-d'attente*, రైలుప్రయాణికులు విశ్రాంతితీసికొను గది. [F]

sallenders, n. pl. గుర్రము వెనుకకాలిలో తొడలో వచ్చు దద్దులు, బొబ్బలు, (cf. MALANDERS).

sallow[1], n. వెదురుచెట్టు, (willow-tree), ముఖ్యముగా, పొదలుగా పెరిగెడి జాతికి చెందినది; ~Y[2] a.; ఆచెట్టుకొమ్మ, కొయ్య.

sallow[2], a. (*~er*, *~est*), n., & v.t. & i. 1. (వ్యక్తి శరీరము, ముఖవర్చస్సు, చెట్ల ఆకులు), పాలిపోయిన, పాండుర వర్ణముకలిగిన, పచ్చబారిన, పాలిపోయిన గోధుమరంగు గల. ~ISH[1](2) a., ~NESS n. 2. n. పాలిపోయిన రంగు, పాండురవర్ణము. 3. vb. పాలిపోవు, పాలిపోవునట్లుచేయు, పాండురవర్ణమువచ్చు, వచ్చునట్లుచేయు.

sally[1], n., & v.i. 1. కోటలోని దండు కోటను ముట్టడించినవారిపై అకస్మాత్తుగా పడుట; ప్రస్థానము, ముందుకుసాగుట, విహారము. ఆకస్మికముగ కార్యోన్ముఖులగుట, ఆకస్మిక భావస్ఫురణ; ఉన్నట్లుండి చేసెడి కొంటెచేష్ట, escapade (rare); చతురోక్తి, నర్మోక్తి, ప్రత్యుక్తి; *~-port*, కోటలోని దండు కోటను ముట్టడించిన దండుపై హఠాత్తుగా దాడిచేయుటకు అనువుగా కోటకుండు రహస్య ద్వారము. 2 v.i. కోటను ముట్టడించిన సైన్యముపై కోటలోనుండు సైన్యము హఠాత్తుగా దాడిచేయు, (తరచుగా వెలుపలికి); ప్రయాణమై వెడలు, సంచారమునకు పోవు, విహారము మొ. వానికై పోవు; హఠాత్తుగా వెలువడు, పైకిచిమ్ము (rare).

sally[2], n. గంటమ్రోగించుటకై గంటకుకట్టిన త్రాటిని లాగగనే కలిగెడి మొదటి కదలిక, (also, *hand-stroke*, opp. *back-stroke*); అట్టి కదలికలో గంటస్థితి; ఉన్నికూడచేర్చి నేసిన గంటకు కట్టెడి త్రాటిపిడి; *~-hole*, గంటకు కట్టెడు త్రాటినిదూర్చు రంధ్రము.

Sally[3], fam. for *Sarah* (AUNT ~; || ~ *Lunn*, టీ త్రాగునపుడు తినెడి ఒక తీపిరొట్టె, (బహుశః ఇంగ్లండులో Bath పట్టణమున మొట్టమొదట 1800 సం.న ఈ రొట్టెలను తయారుచేసి అమ్మినట్లు చెప్పబడు;~ *Lunn*, ఆ పేరు ఆ రొట్టెలకు వ్యవహరింపబడు చున్నది).

salmagundi, n. మాంసపుముక్కలు, చేపలు, కోడిగ్రుడ్లు, నీరుల్లి మొ. మసాలాదినుసులతో కలిపి తయారుచేయు ఒక భక్ష్యము;మిశ్రమము, కలగూరగంప, వ్యాసములు, విషయములు, గుణములు మొ. వాని సంకలనము. [F]

salmi, n. కాయగూరల ముక్కలు, మసాలా దినుసులువేసి ద్రాక్షసారాయితో కొంచెము ఉడికించిన కోడి మొ. పక్షుల మాంసము. [F]

salmon, n. (collect. sing. usual for pl.), & a. 1. వెండిపలెనుండు తెల్లని పొలుసులు; నారింజ మెరుపురంగు కండగలిగియుండు పెద్ద చేప, (ఇది గ్రుడ్లుపెట్టు సమయములలో సముద్రమునుండి నదులకు చేరుకొనును. రుచికరమగు ఆహారముగా దీనిని మనుష్యులు భక్షింతురు); *~-colour(ed)*, salmon చేప కండరంగువంటి నారింజ మెరుపురంగుగల; *~--ladder, -leap, pass, -stair*, salmon చేప ఆనకట్టనుదాటి నదిలో ప్రవేశించుటకు వీలుగా గల మెట్లవరుస లేదా అట్టి ఏర్పాటు; ~ *peel* (or *peal*), (Ireland లో) salmon చేపపిల్ల grilse, (England లో) salmon చేపను పోలిన ఒక సముద్రపుచేప, sea-trout; *~-steak*, వేయించిన salmon చేప మాంసపు ముక్క; ~ *trout*, ఉత్తర యూరపులో salmon చేపనుపోలిన ఒక సముద్రపుచేప. salmonOID a. & n. 2. adj. Salmon చేప రంగుగల, నారింజ మెరుపువర్ణముగల.

Salomonic, Salomonian, aa. (మహామేధావి యగు) Israil ప్రభువు Soloman కు సంబంధించిన, Soloman వంటి. [LL]

salon, n. (esp. France లో శ్రీమంతుల భవనములలోని) స్వాగతశాల, reception-room; చారిత్రకముగా ప్రసిద్ధి గాంచిన వ్యక్తులు, (ముఖ్యముగా Paris నందలి) సొగసుకత్తె యింటిశాలలో తిరిగి సమావేశమగుట (hist.); *the S~*, జీవించియున్న చిత్రకారుల చిత్రములను సంవత్సరమునకొకసారి ప్రదర్శించు Paris నందలి చిత్రకళా ప్రదర్శనము; ~ *music*, విశ్రాంతి గదికి అనువైయుండు సామాన్య సంగీతము. [F]

saloon, n. 1. ముఖ్యముగా హోటళ్ళు మొ. వానిలో సమావేశమునకు, ప్రదర్శనలకు అనువైయుండు పెద్ద గది, చావడి. 2. ఓడలో మొదటితరగతి ప్రయాణికులకుగాని లేదా ఎల్లరు ప్రయాణికులకుగాని ఏర్పడిన పెద్దగది; పెద్ద విమానములో ప్రయాణికుల కేర్పడియుండు గది. 3. || (Also ~ *car, carriage*), రాష్ట్రపతి, గవర్నరులు మొ. వారి ప్రయాణమునకు తగిన అన్ని సౌకర్యములు గల పెద్ద రైలుపెట్టె (also *sleeping, dining*, -~). 4. || ప్రత్యేకప్రయోగమునకై ప్రత్యేకింపబడిన గదులు లేదా స్థలములు, public room(s) or gallery for specified purpose (*billiard, dancing, shaving, shooting*, etc., -~). 5. *పానశాల, మద్యశాల. 6. || ~ *bar*, ఇంగ్లీషు public-house లో మొదటితరగతికి చెందిన bar; || ~ *car*, (also) driver కు వెనుక అరలేని, అన్నివైపుల మూయబడినట్టి motor car; ~ *deck*, saloon ప్రయాణికులకు ప్రత్యేకించబడిన ఓడపైభాగము; **~-keeper*, మద్యశాల లేదా పానశాల యజమాని; || ~ *pistol, rifle*, దగ్గరలో గురిచూచికొట్టుటకు వాడెడుపిస్తోలు, తుపాకి, (వానిని అభ్యాసముకొరకు shooting saloon లో వాడుదురు).

saloop, n. = SALEP; సాలామిశ్రితో తయారుచేసిన వేడిపానీయము, sassafras

పానీయము (పూర్వము London నగరమున వీధి అంగళ్ళలో coffee కి బదులుగా దీనిని అమ్మెడివారు).

Salopian, a. & n. Shropshire వాసస్థలముగా నున్న (వ్యక్తి); Shrewsbury పాఠశాలలోని (వ్యక్తి).

salpiglossis, n. తోటలలో పెరిగెడి అందమైన పూలుగల ఒక ఓషధి, petunia అను మొక్కల జాతికి సంబంధించినది.

salsify, n. British దేశమునందు, తదితర ప్రాంతములందుగల ఊదారంగు పూలు పూసెడి ఒక మొక్క (దానివేర్లు పొడవుగా, స్థూపాకృతిగా, కండగలిగియుండును- వానిని వంటకములలో వాడెదరు),సువాసనగలఊదా రంగు పూలమొక్క, purple goat's-beard.

salt, n., a., & v t. 1. (Also *common* ~). ఉప్పు, లవణము, sodium chloride అను లవణము (BAY-SALT, SEA-~, ROCK[1]-~); *white* ~, గోధుమరంగు రాతియుప్పు నుండి శుద్ధిచేసి తయారుచేసిన, వంటకములలో వాడెడి తెల్లని ఉప్పు; *table* ~, భోజనసమయములలో వాడెడి తెల్లని ఉప్పు పొడి; నిలువయుంచుటకై ఉప్పుచల్లబడినది లేదా ఉప్పుద్రావణములో వేయబడినది; *eat ~ with*, అతిథిగాఉండు, ఆతిథ్యము స్వీకరించు; *eat* one's ~, ఒకరి అతిథిగానుండు లేదా ఒకరిపై ఆధారపడి జీవించు; *is not, any one, worth his* ~, సమర్థులైనవారెవరైన లేదా సామర్థ్యము గలవారెవరైన; *drop pinch of ~ on tail of*, పక్షిని పట్టుకొను; *take with a grain of* ~, కొంచెమైనదానిని గొప్పగాచెప్పిరని భావించు, పూర్తిగా నిజమని నమ్మకుండు; *am not made of* ~, వర్షములో తడిసినను (కరిగిపోవుదునను)భయములేదు; *the ~ of earth*, ఉత్తములు, ఋజుప్రవర్తన కలవారు, (ee *Matt*. v. 13). 2. మాటనేర్పు, చమత్కారము, స్వారస్యము, చవి, (*no ~ in such tears*; *talk full of* ~; ATTIC[1] ~). 3. (Old chem.) నిప్పంటుకొనని, నీటిలో కరిగెడు; రుచిగల పదార్థము, లవణము (obs. exc. in some compd. names, as ~ *of* LEMON[1], GLAUBER's SALT, SMELL-*ing ~s*, EPSOM ~); (chem.) ఆమ్లముల ప్రాథమిక వస్తువుల సమ్మేళనము, compound of basic & acid radicals, తన యందలి ఉదజనిస్థానమున ఒకానొక లోహముచే ఆక్రమింపబడిన ఒక ఆమ్లము, acid with whole or part of its hydrogen replaced by a metal. 4. = ~-*cellar* (chiefly now in trade use; & hist in *above, below*, etc., *the* ~, కుటుంబ సభ్యులతో వారికి సమానులతోపాటు భోజనపు బల్లకడ కూర్చొనుట, సేవకులు మొ. వారితో పాటు కలసి భోజనమునకు కూర్చొనుట). 5. (Also ~-*marsh*, ~ING[1] n.) సముద్ర ప్రవాహముచే ముంచివేయబడిన చిత్తడినేల, సాధారణముగా ఉప్పుతయారీకి అనువగు నీరు లభించు బురదనేల, ఉప్పుపర్ర. 6. అసాధారణముగా నదికెదురెక్కి వడిగా ప్రవహించు సముద్రజలము. 7. అనుభవజ్ఞుడైన నావికుడు (esp. *Old* ~). 8. ~-*cat*, పావురములు ఎగిరిపోకుండ ఇండ్లలోనే ఆకట్టుకొని ఉంచుటకు వాడెడి కంకరరాళ్ళు, మూత్రము మొ. వి కలిపిన ఉప్పుముద్ద; ~-*cellar*, భోజనసమయములో వాడెడి ఉప్పువేసిఉంచెడు భరిణ, (also colloq.) స్త్రీలకు మెడప్రక్క ఎముకభాగమున ఏర్పడు గుంత, ఇది వికార లక్షణము; ~-*glaze*, కొలిమిలో ఉప్పు వేయుటద్వారా రాతిపాత్రలు మొ. వానికి పెట్టిన మెరుగు; ~-*lick*, జంతువులు చప్పరించెడి ఉప్పుతోకూడిన మట్టిగల ప్రదేశము; ~-*mine*, క్షారిందఉప్పు లేదా సైంధవ లవణము లభించు గని; ~-*pan*, ఉప్పుమడి, ఉప్పుకయ్య, నీరు ఆవిరియగుటద్వారా ఉప్పు చేయుట కనువైన పాత్ర; ~-*pit*, ఉప్పు (లభించు) గుంత; ~-*pond*, సముద్ర తీర ప్రాంతమున సహజమైన లేదా కల్పితమైన ఉప్పు(నీటి) మడుగు; ~-*spoon*, ఉప్పువేసికొనుటకు వాడు చిన్న కాడగల గుండ్రని చెంచా; ~-*well*, కారు ఉప్పునీటిబావి; ~-*works*, ఉప్పుతయారుచేయు స్థలము, ఉప్పు కొటారులు; ~-*work*, సముద్రములో చిత్తడి ఉప్పునేలలో పెరుగు ఒకరకపు నాచు మొక్క. ~LESS, ~Y[2], aa, ~INESS n. 9. adj. ఉప్పుచేరిన, ఉప్పులేని, ఉప్పులో ఊరవేసిన, (cf. FRESH); (మొక్కలు) సముద్రములోగాని, చిత్తడినేలలోగాని పెరిగెడి, (కన్నీళ్ళు, దుఃఖము మొ.వి) తీవ్రమైన, బాధాకరమైన; (భలోక్తి మొ. కటువైన) తీక్ష్ణమైన; (కథలు, పరిహాసము మొ. వి) అనుచితమైన, అసభ్యమైన, (of bill, charge, etc.; sl.) అతిశయమైన; ~ *horse* (naut. sl.), ~ beef; ~ JUNK[1]; ~ *water*, సముద్రజలము. (sl) కన్నీళ్ళు, ~-*water*, సముద్రమునకు సంబంధించిన, సముద్రములో నివసించెడి. ~ISH[1](2) a., ~LY[2] adv., ~NESS n. 10. v.t. ఉప్పుతో శుభ్రము చేయు, ఉప్పులో ఊరవేసి నిల్వచేయు: ~ *down money* or ~ *stock*, sl., ప్రక్కన ఉంచు; (ముఖ్యముగా వీధిలోని మంచు కరుగుటకై) ఉప్పుచల్లు, తాలింపుచేయు, మసాలా పెట్టు, (lit. & fig.); (p.p.; గుర్రములకు లేదా వ్యక్తులకు సంబంధించి) వాతావరణపు మార్పులవలన కలిగెడు వ్యాధులను తట్టుకొను దార్ఢ్యముగల, గట్టిపడియున్న, photographic paper ను లవణద్రావణములో కడుగు; (commerc., sl.) ~ *an account*, etc. వస్తువుల ధర విపరీతముగాపెంచు; ~ *the books*, దొంగలెక్కలుచేసి ఆదాయమును అధికముగాచూపు; (mining sl.) ~ *a mine*, గనిని సమృద్ధముగా కన్పింపచేయుటకు ఖనిజము మొ. వానిని వేరొకచోటనుండి తెచ్చి ఉంచు.

salterello, n. Italy, Spain దేశస్థులు ఇంటలుఇంటలుగా దుముకుచు చేసెడి ఒక నృత్యము. [It. & Sp.]

saltation, n. ఎగురుట, గెంతుట, దుముకుట, నాట్యము చేయుట; దుముకు, గంతు, ఆకస్మిక పరివర్తనము, చలనము, ఆకస్మికమైనమార్పు. saltatORY, saltatorIAL, aa.

salter, n. ఉప్పు తయారు చేయువాడు, ఉప్పు వర్తకుడు; = DRY[1]-~; ఉప్పుకొటార్లలో పనివాడు; చేపలు మొ. వానిని ఉప్పులో ఊరవేయువాడు.

saltern, n. ఉప్పు తయారు చేయు స్థలము, ఉప్పు కొటారు; ఉప్పు మళ్ళు, ఉప్పుకయ్యలు.

saltigrade, a. & n. దుముకుటకు వీలుగా నుండు కాళ్ళు గల (సాలెపురుగు).

saltimbanco, n. కనుకట్టు విద్యలవాడు, బూటకపు వైద్యుడు, కువైద్యుడు. [It.]

saltire, n. (her.). St Andrew's cross గుర్తువంటి గుర్తు, (*in* ~, *per* ~, అట్టి గుర్తు వలె చేసిన). ~WISE adv.

saltpetre, n. పెట్లుప్పు, యవక్షారము, సురేకారము (దీనిని తుపాకి మందులోను, మాంసము నిల్వ యుంచుటకును, ఔషధములలోను, ఉపయోగింతురు), potassium nitrate లవణము (*Chili* or *cubic* ~, sodium nitrate); ~-*paper*, TOUCH-paper; ~ *rot*, క్రొత్తగా కట్టిన లేదా

తేమగా ఉన్న గోడలపై ఉప్పు ఊరుట, ఉప్పురిసిపోవుట.

saltus, n. (pl. *-us*). ఆకస్మికమైన మార్పు, సరణి విచ్ఛిత్తి, అవిచ్ఛిన్నతకు భంగము (కలుగుట). [L, = leap]

salubrious, a. (ముఖ్యముగా శీతోష్ణస్థితి, గాలి, మొ.వి- అరుదుగా ఆహారము, అభ్యాసము మొ.) ఆరోగ్యకరమైన, ఆరోగ్యప్రదమైన, ఉత్తేజకరమైన, హితమైన, శ్రేయస్కరమైన. ~LY² adv., salubrITY n.

Saluki, n. అరేబియా దేశపు వేటకుక్క జాతికి చెందిన కుక్క(జింకలను వేటాడునది).[Arab.]

salutary, a. ఆరోగ్యకరమైన. దేహమునకు అనుకూలమైన, (now rare); సత్ఫలితములను కలిగించెడి, ప్రయోజనకారి యైన, శ్రేయస్కరమైన.

salutation, n. కుశలప్రశ్న (వేయుట), వందనము, నమస్కారము, నమస్కరించుట, (rarely, now usu. *salute*), అభివందనము, (*the Angelic S~,* the Ave Maria). ~AL, salutatORY, aa.

salute, v.t. & i., & n. 1. నమస్కరించు, అభినందించు; (rare), (రాజు మొ.వారి వలె) నమస్కరించు, సంబోధించు; (arch.) ముద్దు పెట్టుకొను, (person, cheek, hand) esp. at meeting or parting; చిరునగవుతో పలుకరించు, లేదా ఆహ్వానించు, ప్రమాణము చేయు, బిగ్గరగా ప్రతిన పూను మొ. (కంటికి, చెవికి, వచ్చుచున్న వ్యక్తికి) గోచరించు. 2. n. పెద్దలను చూచినప్పుడు లేదా వీడ్కొనునప్పుడు గౌరవసూచకముగా చేయు వందనము; (mil., naut.) శరీరము లేదా ఆయుధముల యొక్క నియమితచలనము లేదా స్థితి, లేదా పతాకములను ఉపయోగించుట లేదా మర్యాదాసూచకముగ తుపాకులను ప్రేల్చుట, సైనిక వందనము, (*a ~ of 7 guns was fired*; *the ~,* సైనికుడు, నావికుడు, పోలీసు మొ. వారు వందనము చేయుటలో అవలంబించు రీతి; *take the ~,* esp. సైనికాధికారి సైనికుని వందనమును స్వీకరించు); (fenc.) కుస్తీలు పట్టువాండ్రు ప్రారంభమున ప్రదర్శించెడి మెలకువలు, పైచెరికలు మొ.; అభినందన సూచకముగా తగురీతిని ముద్దిడుట, (arch. or joc.; often *a chaste ~*).

salutiferous, a. (now rare), ఆరోగ్యకరమైన, క్షేమవర్ధకమైన.

salvage, n., & v.t. 1. ఓడను గాని, ఓడలోని సరకును గాని, నీటిలో మునిగి నాశనము కాకుండ లేదా శత్రువులకు చిక్కకుండ కాపాడుట, (అందుకు ఇచ్చెడు ప్రతిఫలము), (also, attrib., as ~ *money*); అగ్నిప్రమాదము మొ. వానికి గురికాకుండ ఆస్తిని కాపాడుట; అగ్ని జల ప్రమాదములకు గురియైన రాశినుండి పైకి తీసి కాపాడబడిన ఆస్తి; పనికిరాని కాగితములు, లోహపు ముక్కలు మొ.వానిని జాగ్రత చేసి ఉపయోగించుట; అట్లు జాగ్రత చేసిన వస్తువులు. 2. v.t. అగ్నిప్రమాదము, జలప్రమాదము మొ.వానికి గురికాకుండ కాపాడు, రక్షించు.

salvarsan, n. ముఖ్యముగా, కొరుకుడు, (సవాయి)వ్యాధికి వాడెడి ఔషధము. [P]

salvation, n. 1. ఆత్మసంరక్షణ; క్రీస్తు వలన కొనిరాబడిన (పాప)విమోచనపూర్వక స్వర్గప్రాప్తి, మోక్షము, విమోచనము, (*find ~,* క్రైస్తవ ధర్మమును స్వీకరించు, also joc. నియమములు మొ. వానిని త్యజించినను ఫరవాలేదను అభిప్రాయమిచ్చు సూత్రము నొకదానిని కనుగొనుట). 2. నష్టము, అపాయము, ఆపద మొ. వానినుండి పరిరక్షించుట, అట్లు రక్షించు వస్తువు, (esp. *be the ~ of*). 3. *S~ Army,* జనసామాన్యములో మతోద్ధరణకై సైన్య పద్ధతిలో ఏర్పరచిన సంస్థ, సంక్షేమ కార్యము మొ. వి. ~ISM(3), ~IST(2), nn.

salve¹, n., & v.t. 1. కురుపులకు, గాయములకు వాడు లేపము, అంజనము, తైలము, (now chiefly poet. & in *lip-~*). 2. గొర్రెలకు పూయు తారు, క్రొవ్వు కలిసిన మిశ్రణము. 3. మనఃక్లేశమును తగ్గించి ఉపశమనము కలిగించునది లేదా (arch.) అసంబద్ధతను బుజ్జగించుట లేదా తప్పిదమును కప్పిపుచ్చుట, (usu. *for*). 4. మందు పూయు, రుద్దు, (గాయము మొ. వానికి; arch. exc. in fig. use = *soothe* as below). 5. (గొర్రెలకు) పూయు, రుద్దు. 6. (లోపము, కళంకము మొ.వానిని arch.). సరిదిద్దు, సవరించు; (గర్వము, ఆత్మాభిమానము, అంతరాత్మ విశ్వాసము, మొ.వానికి) ఉపశమనము కలిగించు. 7. (ఇక్కట్టు, సందేహము, విరుద్ధము, వ్యక్తియొక్క గౌరవము మొ.వానికి) బాధ్యత వహించు; పూచీపడు, నివృత్తి చేయు, సామరస్యము కలిగించు, నిర్దోషిగా నిరూపించు. 8. (ఓడ, సరుకు) జలప్రమాదమునకు లోనుకాకుండ కాపాడు. salVABLE a.

salve², n. (*Also S~ regina*), Roman Catholic లు గానము చేయు కీర్తన, ఆ కీర్తనకు సమకూర్చెడి సంగీతము. [L]

salver, n. సేవకులు యజమానులకు భోజనము, పానీయములు, ఉత్తరములు మొ. వానిని ఉంచియిచ్చు (బంగారు, వెండి లేదా యిత్తడి) పళ్ళెము. [F]

salvia, n. సువాసన గల ఆకులు, సిందూర వర్ణపు పువ్వులు గల sage అను జాతికి చెందిన పూలమొక్క (రకములు). [L]

salvo¹, n. (pl. *~s*). మినాయతి షరతు, (often *of*; *with an express ~ of their rights*); దురుద్దేశము, కుంటిసాకు, నెపము; గౌరవము కాపాడుకొను ఉపాయము, మార్గము; ఆముకోపాయము. [L]

salvo², n. (pl. *~es, ~s*). గౌరవసూచనగా గాని లేదా నౌకా యుద్ధములో గాని ఒక్కసారిగ ఫిరంగులు ప్రేల్చుట; ఒకే విడతగా విమానమునుండి ప్రేలిన బాంబులు, cf. STICK; హర్ష ధ్వానములకు సూచనగా ఫిరంగులు మ్రోగుట. [It.]

sal volatile, n. స్మృతి తప్పినవారి చికిత్స మొ. వానికై వాడు ఘాటు వాసన గల ammonium carbonate ద్రావణము. [mod. L]

salvor, n. ఓడ, ఓడలోని సరకు, నీటిలో మునిగిపోకుండ లేదా అగ్నిప్రమాదమునకు గురికాకుండ కాపాడు లేదా కాపాడువానికి తోడ్పడు వ్యక్తి, ఓడ.

Sam, n. (sl.). *Stand ~,* (ముఖ్యముగా త్రాగుడు) ఖర్చు భరించు, ‖ *upon my ~.* ఒట్టు, ఆన, asseveration.

Samaritan, n. & a. 1. Samaria దేశమునకు సంబంధించిన వ్యక్తి, భాష, (*good ~,* నిజమైన ఉపకారి, దయాళువు, w. ref. to *Luke* x. 33 etc.); Samaritan మతధర్మములను అనుసరించువాడు. 2. adj. Samaria కు సంబంధించిన, Samaria ప్రజలకు సంబంధించిన (*the ~ pentateuch,* Samaritanus చే పరిష్కరింపబడి Samaria లిపిలో లేదా ప్రాచీన హిబ్రూ లిపిలో వ్రాతప్రతి గల బైబిలు ప్రాతనిబంధనలోని ప్రథమపంచకపు పాఠాంతరము, Samaria పాఠపంచకము. ~ISM(2,3,4) n. [LL]

samba, n. Brazil దేశపు నృత్యము, ఆ నృత్యమునకు అనుకరణ యగు ball-room నాట్యము. [Braz.]

sambo, n. (pl ~*s*, ~*es*). (వర్ణ)సంకర జాతివాడు, ముఖ్యముగా నీగ్రో, (Red-Indian), లేదా నీగ్రో-యూరోపియన్ రక్త సంబంధి, (*S*~; నీగ్రోకు మారు పేరు).

Sam Browne, n. సైన్యాధికారి నడుముచుట్టు కట్టుకొను పటకా, భుజములకు వేసికొను పట్టీలు.

sambur, n. ఆగ్నేయ ఆసియాలోని పెద్దదుప్పి. [Hind.]

same, a. **1.** ఏకరీతియైన, వైవిధ్యములేని, ఏకరూపతగల, మార్పులేని, (*the life is perhaps a little* ~; *the* ~ *old story*); ~NESS n.; (with *this, these, that, those*; తరచుగా చులకన భావముతో) పైన చెప్పిన, సదరు, (*what is the use of this* ~ *patience?*); (vulg. or commerc.) = *the* ~ (pron. & adv., as specified below). **2.** *The* ~, a., pron., & adv.; (adj.) అదేయైన, అవేయైన, వాడేయైన, అభిన్నమైన, భేదములేని, ఒకటేయైన, మార్పులేని (also, *the very* ~, *just the* ~, & in sing. *one* & *the* ~; *the* ~ *causes produce the* ~ *effects*; *the difference between a body in motion & the* ~ *body at rest*; *the* ~ *observations are true of the others also*; *all planets travel in the* ~ *direction*; *belong to one & the* ~ *class*; *say the* ~ *thing twice over*; *several of the very* ~ *birds*; *bigotry is the* ~ *in every age*; *she was always the* ~ *to me*; *it is all, just, the* ~ *to me*, భేదము గోచరింపలేదు; *much the* ~, చాలవరకు ఒకటేయైన, చెప్పదగిన భేదములేని; *at the* ~ *time*, పరస్పర విరుద్ధ సన్నివేశములలో యథార్థమును నిరూపించుటకై వాడబడును; *by the* ~ TOKEN); ఒకదానితో అభిన్నమైన, (*words of the* ~ *nature with those he had first heard*; *expectation of pleasure is the* ~ *thing with desire*); (emphatic substitute— before full or elliptical relative clause with *that, where*, etc., or esp. *as* which often replaces *that* under its influence—for) the, that, those, (*at the* ~ *time that I am endeavouring*; *to the* ~ *place where I had found it*; *on the* ~ *grounds that he would defend suicide*; *I have the* ~ *Bible my mother gave me*; *Rhenish wine at the* ~ *price as French is sold at*; *sailors received the* ~ *pay as soldiers*; *gave the* ~ *answer as before*); (pron.) the ~ person, (now rare exc. in *To, From*, ఒకేవ్యక్తి నుద్దేశించిన లేదా ఒకేవ్యక్తినుండి వచ్చిన శీర్షికలో మార్పులేని లేఖ, పద్యము), అదేవిషయము (*we must all say, do, the* ~; *would do the* ~ *again*); మీదచెప్పబడిన విషయము లేదా వ్యక్తి (arch., legal, commerc., & vulg.; occas. in commerc. & vulg. use with omission of *the*; *grace & power faithfully to fulfil the* ~, *he that shall endure unto the end, the* ~ *shall be saved*; & *never met, found, the* ~ *again*; *to repairing sleeve of* ~ *1/3*); (adv.) అదేవిధముగా, (*think the* ~ *of, feel the* ~ *to*, ఒకే విషయమును గూర్చిన ఆలోచనలోనుండు; *we take what pleasure we can get the* ~, or vulg. ~, *as you do*; *all the* ~, ఐనప్పటికిని, విభిన్న పరిస్థితులలో ఉన్నప్పటికిని; *just the* ~, నిబంధనలు, పరిస్థితులు మారినప్పటికిని).

samel, a. (ఇటుక, పెంకు మొ. వి) బాగుగా కాలని, కొంత పచ్చిగా ఉన్న, పై భాగమున ఉండుటచే సరిగా కాలని.

Samian, a. & n. Samos ద్వీపమునకు చెందిన (వ్యక్తి), (~ *ware*, రోము నగర ప్రాంతములలో లభించిన పురాతన కాలపు అందమైన మట్టి పాత్రలు).

samisen, n. మూడు తంత్రులు గల జపాను దేశపు పొడుగాటి సంగీత వాద్యము, (కమానుతో మీటెడిది). [Jap.]

samite, n. (arch.). మధ్యయుగములో దుస్తుల కుపయోగింపబడిన ఖరీదైన పట్టు వస్త్రము (సాధారణముగ బంగారు జరీతో కలిపి నేయబడినట్టిది).

samlet, n. Salmon చేపపిల్ల.

Samnite, n. & a. **1.** Rome ప్రజాప్రభుత్వ విరోధులైన ప్రాచీన ఇటలీ దేశ ప్రజలలో ఒకడు. **2.** adj. Samnite ప్రజలకు సంబంధించిన.

Samoan, a. & n. Samoa ద్వీపపు (వ్యక్తి, భాష).

samovar, n. తేనీరు తయారుచేయుటకై నీటిని ఎల్లప్పుడు వెర్ర చేయుటకు లోపల ఉష్ణ నాళిక గల ఉపకరణము. [Russ.]

Samoyed, n. Siberia లోని మంగోలుల జాతికి చెందినవాడు, (also attrib.); ఆ జాతి వారి భాష, Arctic ప్రాంతపు తెల్ల జాతి కుక్క.

Samoyedic, a. & n. Samoyeds కు సంబంధించిన; (n.) వారి భాష.

sampan, n. చైనా దేశస్థుల పడవల వలెనుండు చిన్న పడవ. [Chin.]

samphire, n. ఉప్పుగా, సువాసనగా ఉండు దళసరి ఆకులతో నిట్టనిలువుగా పెరుగు ఒక మొక్క (ఆ మొక్కల ఆకులు ఊరగాయలలో వాడెదరు).

sample, n., & v.t. **1.** నమూనా, మాదిరి, మచ్చు మొ. (ముఖ్యముగా వర్తకుడు సరకు నాణ్యమును చూపుటకు ఇచ్చునది, also of immaterial things, as *if that is a fair* ~ *of his proceedings*); ~*-card*, నమూనా వస్తువులు అతికించిన పట్టిక. **2.** v.t. నమూనాలు తీసికొను, ఇచ్చు, నాణ్యమును గుర్తించు, సరకుల ప్రతినిధిగా అనుభవము గడించు. **sampler**[1] n.

sampler[2], n. **1.** రంగు దారములతో నమూనాగా బాలికలు చేయు కుట్టుపని, (తరచుగా గోడ, మొ. వానిపై ఉంచి ప్రదర్శింపబడునది). **2.** చెట్లు అన్నియును కొట్టివేయగా మిగిలిన చిన్న చెట్టు.

Samson, -pson, n. బలశాలి, జగజెట్టి, Sampson ను కొంతవరకు పోలినవాడు, (*Judg.* xiii-xvi); (naut.) ~*'s-post*, ఓడ పై కప్పు నడుమునుండి పోవు బలమైన స్తంభము, తిమింగిలపు వేటలో పడవలోని యీటెగాలపు పగ్గమును కట్టు స్తంభము.

samurai, n. (Jap.; pl. same). Japan దేశములోని సామంతుల సైనిక సేవకుడు, సైనిక జాతికి చెందినవాడు, (hist.); సైన్యాధికారి. [Jap.]

sanative, -tory, aa. స్వస్థత కలిగించెడి, ఆరోగ్యప్రదమైన; శారీరక, మానసిక స్వాస్థ్యమును కలిగించెడి; వ్యాధినివారకమైన.

sanatorium, n. (pl. *-ia*). దీర్ఘరోగమునుండి తేరుకొనుచున్నవారి కేర్పరిచిన నిలయము, ముఖ్యముగా క్షయరోగ వైద్యశాల; విశాలమై, ఆరోగ్యప్రదమైన వాతావరణము మొదలైనవి గల ప్రదేశము, ఆరోగ్య నిలయము.

sanbenito, n. (pl.~*s*). పూర్వము Spain లో

పాషండులను (నాస్తికులను) శిక్షించు న్యాయస్థానములో తనతప్పు ఒప్పుకొన్న పాషండుడు ధరించెడి (ముందు వెనుకల ఎర్రని St Andrew's సిలువ గల) పసుపుపచ్చని పశ్చాత్తాపసూచక వస్త్రము; (ధర్మభ్రష్టులైన పాషండుల దహనములో), పశ్చాత్తాపము నొందక దహనమునకు గురియైన పాషండుడు ధరించెడి (అగ్నిజ్వాలలు, భూతముల చిత్రములు చిత్రింపబడిన) నల్లని వస్త్రము.

sancti|fy, v.t. పవిత్రము చేయు, పవిత్రమైనదని ప్రత్యేకముగ నుంచు, శుద్ధిచేయు, పవిత్రముగా పరిగణించు, సంస్కరించు, పాపవిమోచనమొనర్చు, (p.p. often iron. = *sanctimonious*; *such* ~*fied airs*); పవిత్రత కలుగజేయుట, ధర్మసమ్మతము చేయు, ధర్మబద్ధము చేయు, అమాయకతను ఆపాదించు, సమర్థించు, అనుమతించు, (*the end* ~*fies the means*); పావిత్ర్యమును కలిగించు, పవిత్రతకు హేతువగు. ~FICATION n.

sanctimonious, a. పవిత్రతను, ధార్మికతను నటించెడి, కపటభక్తి గల, ఆషాఢభూతి వంటి, సద్భక్తిగలవానివలె నటించెడి. ~LY[2] adv., ~NESS n.

sanctimony, n. కపటి ధార్మికత, ధర్మాడంబరము, దొంగభక్తి.

sanction, n., & v.t. 1. చట్టము, తీర్పు, అనుజ్ఞ, అనుమతి, అంగీకారము, (hist.; PRAGMATIC ~). 2. జరిమానా, శిక్షరూపముగా విధించిన అంశ, (also *vindicatory* or *punitive* ~), లేదా (also *remuneratory* ~), చట్టము నెడల చూపు (అ)విధేయతకు లభించు బహుమతి, ఇట్టి విషయమును తెల్పెడి ఉపవాక్యము), (eth.) ప్రవర్తన యొక్క నియమమును అమలు పరచుటలో బలప్రయోగము ద్వారానైన విధేయతను సాధింప నిశ్చయించుట. 3. పై అధికారిచే స్థిరపరుపబడిన లేదా ఆమోదింపబడిన చట్టము మొ, సాధికారముగా అనుమతిని ప్రకటించుట, ఒకానొక కార్యము విషయమై సంప్రదాయము మొ. వానిచే ఒసంగబడిన అంగీకారము, అనుగ్రహము, ప్రోత్సాహము. ~LESS a. 4. v.t. స్థిరపరచు, ఆమోదముద్ర వేయు; అధికారమిచ్చు ప్రామాణ్యత కలిగించు; (కార్యము మొ.వానిని) అనుగ్రహించు, అనుమతించు; (చట్టమునకు) జరిమానాను గాని, బహుమానమును గాని జతపరచు.

sanctitude, n.(now rare). పూజ్యత, పవిత్రత, saintliness.

sanctit|y, n. జీవనము యొక్క నిర్మలత్వము, సాధుశీలత, శుచిత్వము, గౌరవార్హత, విశుద్ధత, పూజ్యత, (*odour of* ~*y*); పావిత్ర్యము, పూజనీయమై యుండుట, పూజ్యార్హమై యుండుట, అనతిక్రమణీయత, inviolability; (pl.) పవిత్ర కర్తవ్యములు, భావనలు మొ.వి (*the* ~*ties of the home*).

sanctuary, n. 1. పవిత్రస్థలము, చర్చి, దేవళము, పటమంటపము, పవిత్రస్థలము, గర్భగుడి, గుడిలో మిక్కిలి లోపలిభాగము, (lit. or fig.); ఎత్తైన వేదికగల గర్భగృహములో వేదిక కటకటాలకు, తూర్పువైపు కిటికీకి లేదా తెరకు మధ్యనుండు భాగము. 2. చట్టము నుల్లంఘించి పారివచ్చినవానికి లేదా అప్పుపడి వచ్చినవానికి మధ్యయుగపు చర్చి చట్టముప్రకారము అభయమిచ్చు పవిత్రస్థలము, ఆచారము లేదా చట్టముప్రకారము అట్టి స్వాతంత్ర్యము కల్పించు చోటు, (*London, the* ~ *of political refugees*); అట్టి విశేషాధికారము నొసంగు హక్కు, (*violate or break* ~, అట్టి పవిత్రస్థలములో నున్న వ్యక్తిని బందీకృతునిచేయు లేదా హింసించు; *take, seek*, etc., ~, అట్టి పవిత్రస్థలమును చేరుకొను; *rights*, etc., *of* ~). 3. పక్షులు, వన్యమృగములు మొ. వాని సంరక్షణకై వానిని వేటాడరాదని నిషేధించిన ప్రాంతము.

sanctum| (**sanctorum**), n. 1. పవిత్రమైన స్థలము, గర్భాలయము (~ *sanctorum*), యూదుల దేవళములో ఏకాంతప్రదేశము, రహస్యస్థలము, నిగూఢనిర్ధాంతము మొ. (usu., transf.). 2. ఒకవ్యక్తి ఏకాంతముగా గడపెడి గది, చదువుకొను గది, రహస్యముగా దాగు స్థలము.

sanctus, n. ప్రభువునకు నైవేద్యాదిక పూజావిధానపు పూర్వభాగము ముగించు సమయమున 'పవిత్రము', 'పవిత్రము', 'పవిత్రము' అని ప్రారంభమగు క్రైస్తవస్తోత్రము, దానికి సమకూర్చెడి సంగీతము; ~ *bell*, గర్భగృహమునకు నడుమ శాలకును, మధ్యనుండు బురుజుగదిపై అమర్చబడియుండి పై పూజానమయమున మ్రోగించు గంట లేదా ఆలయములో మ్రోగించెడి చేతిగంట.

sand, n., & v.t. 1. ఇసుక, ఇసుకరేణువు, (also pl.) నీటిలోని సైకతస్థలములు, (usu. in pl.) grain of ~, (pl.) ఇసుకనేలలు, (*numberless as the* ~ or ~*s*; ROPE *of* ~: అస్థిరమైన; PLOUGH *the* ~ or ~*s*; *the* ~*s are running out*, నిర్ణీత కాలము దాటిపోవుచున్నది, w. ref. to hour-glass etc.; *children playing on the* ~*s*; *scour, saucepan, adulterate sugar, dry ink* or *writing, with* ~) 2.*(colloq.). ఉద్దేశములోని స్థైర్యము, దృఢనిశ్చయము, grit. 3. ~*-bag*, (a) సైనికస్థావరములందు తాత్కాలిక రక్షణకొరకు, (b) పడవ లేదా balloon లో అడుగు బరువుకొరకు, (c) గాయపుగుర్తు లేకుండ తీవ్రముగా దెబ్బతీయుటకు ఘాతుకునకు ఉపయోగపడు ఆయుధముగా, (d) చెక్కడపు పనిచేయు చోటునకు ఆధారముగా, (e) కిటికీ లేదా ద్వారమునుండి వాయుపీడనమును నిల్పుటకు, ఉపయోగించు ఇసుకమూట; ~ *bag*, v.t. ఇసుకసంచితో అడ్డువేయు, రక్షణకల్పించు, (కిటికీ, చిన్న సందు) ఇసుకసంచులు అడ్డుగా అమర్చు, ఇసుకసంచి యొక్క దెబ్బతో పడగొట్టు; ~*bank*, ఇసుకతిప్ప, ఏటిలోని లేదా సముద్ర తీరములోని ఇసుకదిబ్బ; ~*-bar*, రేవుపట్టణమున లేదా నది యొక్క ముఖద్వారమున గల ఇసుకదిబ్బ; ~*-bath*, రసాయనిక పద్ధతులలో వేడెక్కినదానికి సమానముగా వేడెక్కిన ఇసుకగల పాత్ర; ~*-bed*; ఇసుకపొర, సైకతస్థలము; ~*-blast*, తయారీలో గాజు మొ. వానికి గరుకగు ఉపరితలము కలిగించు నిమిత్తము గాలియొత్తిడిచే ముందుకు త్రోయబడిన యిసుక; ~*-box*, తడిసిరాపై ఇసుకచల్లుటకు వాడు ఇసుకగల బరిణె; (hist.) లోహములను కరిగించి పోతపోయుటలో వాడెడు ఇసుకఅచ్చు, చలియంత్రములలో జారెడు కమ్మీలపై చల్లుటకు వాడెడు ఇసుకడబ్బీ; ~*boy*, (prob.) ఇసుక అమ్మువాడు, (now only in *jolly as a* ~ *boy*); ~*-cloud*, గాలిదుమారము, ఇసుకతోకూడిన వడగాడ్పు; ~*-crack*, గుర్రముల కాలిగిట్టలకువచ్చు ఒక రోగము, ఎండకుకాలిన ఇసుకపై నడచుట వల్ల మనుష్యుల పాదములలో ఏర్పడు పగుళ్ళు, సరియైన పాళ్ళలో కలుపుట జరుగనందున ఇటుకలలో కనిపించు బీటలు; ~*-eel*, eel వంటి ఒక చేప; ~*-fly*; ఒకరకపు ఈగ, kind of midge, kind of fishing fly; ~*-glass*, పూర్వము కాలమును తెలిసికొనుటకు

ఇసుకవేసి ఉపయోగించెడి సన్నని నడుముగల ఒకరకపు గాజుపాత్ర (hour, minute, etc., -glass); ~-hill, ఇసుకదిబ్బ; ~-hopper, సముద్రతీరమునందుండు ఒకరకపు ఎండ్రకాయ; ~man, (also dustman) ప్రాచీన కథలలో నిద్రకుముందు పిల్లలకు తూగును కలిగించుటకు కండ్లలో ఇసుకజల్లునని నమ్మబడు వ్యక్తి; ~-martin, ఇసుకగుంటలో లేదా ఇసుకదిబ్బపై గూళ్ళుకట్టెడి ఒక పిచ్చుక; ~paper, కొయ్యనునునుపుచేయుటకు వాడెడు గరకు ఇసుకకాగితము; (v.t.) ఇసుక కాగితముతో నునుపుచేయు; ~piper, చిత్తడిగానుండు ఇసుకబయళ్ళలో నివసించు ఒక పక్షి; ~-pump, ఇసుకతీయుటకు వాడు గొట్టము; ~-shoes, ఇసుకలో నడచుటకు వాడునట్టి రబ్బరు మొ. బూట్లు; ~-spout, ఎడారులలో సుడిగాలికి నిలువుగా లేచి స్తంభాకారమున కనిపించు ఇసుక; ~-stone, ఇసుకరాయి (old, new, red, ~ stone, బొగ్గునిచ్చు పొరకు క్రింద, మీద, మధ్య వేర్వేరు ఇసుకరాతి పొరలుగల British rocks శ్రేణులు); ~-storm, ఇసుకతుపాను, గాలిదుమారము. 4. v.t. ఇసుకను చల్లు; ఇసుకతో ముంచెత్తు, ఇసుకలో పూడ్చు;(చక్కెర, ఉన్ని మొ. వానిని) ఇసుకతో కల్తీచేయు; ఇసుకతో నునుపుచేయు.

sandal¹, n., & v.t. 1. పైన పట్టీలులేని కాలిజోడు, పాదుక, పావుకోడు (వీనిని ప్రాచీన గ్రీకులు, రోమనులు కొందరు తూర్పుదేశీయులు, ఆధునిక కాలమున కొందరు పిల్లలు, స్త్రీలు ధరించుట కలదు); చీలమండచుట్టును బిగించి కట్టుటకు కాలిజోడుకు పైన అమర్చెడి తోలుపట్టీ. 2. v.t. పాదుకను, పావుకోడును (పాదములకు, వ్యక్తికి) తొడుగు, (esp. in p.p.); కాలిజోడుకు పైభాగమున తోలుపట్టీ అమర్చు, కుట్టు.

sandal² (wood), n. చందనము, గంధము, గంధపుచెక్క, చందనదారువు, (*white, yellow, red,* ~); *sandal-tree*, శ్రీగంధ వృక్షము.

sandarac, n. (arch.) తాళకము, హరితాళకము; (ఉత్తర ఆఫ్రికాలోని) సూచ్యాకారపు కాయలు కాచెడి conifer చెట్లనుండి లభించు జిగురు, బంక, (దీనిని varnish తయారుచేయుటకు వాడెదరు). [L]

sand-blind, a. (arch.). దృష్టిమాంద్యము గల, చూపులో మసకగల, dim-sighted, pur-blind.

sanderling, n. నీటిలోను, ఇసుకలోను చరించెడి ఒక చిన్న పక్షి.

sanders, saun-, n. ‖ =SANDALWOOD; RED ~.

Sandhurst, n. ఇంగ్లండులో Sandhurst నందలి సైనిక విద్యాలయము.

sandiver, n. గాజు తయారీలో గాజు గట్టిపడునప్పుడు ద్రవరూపములో పైన తేలెడి గాజు మడ్డి, గసి, glass-gall.

sandwich, n., & v.t. 1. మాంసము లేదా ఇతర రుచ్యపదార్థము మధ్య ఉంచి అతికించిన రెండు రొట్టెముక్కలు (*ham, egg, caviare, cucumber,* etc., ~; also fig., as *a ~ of good & bad*); (usu. *~-man, -boy,* etc.) ఒక విషయమును గూర్చిన ప్రచారమునకై ఆ విషయమునుగూర్చిన వివరములు గల పలకలు ముందువెనుకల తగిలించుకొని తిరుగు వ్యక్తి, బాలుడు; *~-board*, అట్టి పలకలలో నొకటి; ‖*~-boat*, పడవల పందెములో (ఎగువన ఉన్న పడవలలో చివర, దిగువగా ఉన్న పడవలలో మొదట, అనగా ఒకే రోజున ఆ రెంటికి) మధ్య ఉన్న పడవ; *~-course*, (ప్రయోగము, సిద్ధాంతము-అను అంశములను మార్చిమార్చి బోధించెడి) ఒకానొక శిక్షణ పద్ధతి. 2. v.t. (వస్తువు, సిద్ధాంతము మొ.వి) విభిన్న వస్తువుల, విషయముల మధ్య చేర్చు.

sand|y¹, a. నామవాచకార్థములలో, also of (కేశములు) పసుపు ఎరుపు వర్ణములు కలిసిన రంగుగల; అట్టి కేశములు గల (వ్యక్తి). ~iNESS n., ~yISH¹(2) a.

Sandy², n. Scotland దేశస్థుడు, (అతని పరిహాస నామము).

sane, a. బుద్ధిస్థిరత గల, స్వస్థచిత్తము గల, మతిభ్రమణము లేని, (అభిప్రాయము మొ.వి) ఉచితమైన, వివేకముతో కూడిన. ~LY² adv.

sang. See SING.

sanga(r), n. భారతదేశములో కొండజాతుల వారు రక్షణకై గుండెకు తొడుగుకొను రాతి కవచము.

sangaree, n. నీళ్ళు, సువాసన ద్రవ్యములు కలిపిన చల్లని ద్రాక్ష సారాయి.

sang-de-bœuf, n. & a. ప్రాచీన చైనా దేశపు పింగాణీ పాత్రలపై కనిపించు ముదురు ఎరుపు రంగు; (a.) ఆ రంగుకు సంబంధించిన [F]

sang-froid, n. కలత చెందకుండుట, ఆత్మస్థైర్యము, శాంతము, నెమ్మది.

sangrail, -real. See GRAIL².

sanguification, n. రక్తోత్పత్తి, రక్తము తయారగుట, ఆహారము రక్తముగా మారుట.

sanguinar|y, a. రక్తపాతమునందు, హత్యలయందు ప్రీతిగల, రక్తమయమైన, రక్తదాహము గల, పంహింసాభిలాష గల, (of laws) అతిసులభముగా మరణదండన విధించెడి; ‖ (కఠినపు పల్కులు అనుటకు బదులైన సభ్యోక్తిగా గాని, bloody అను విశేషణమునకు బదులైన మృదూక్తిగా గాని వాడబడుచుండును). ~ILY² adv., ~iNESS n.

sanguine, a., n., & v.t. 1. రక్తవర్ణముగల, (literary, & in nat. hist. = L *sanguineus*, as *~ ant, sponge, turtle*); రక్తసంబంధమైన, రక్తపు, (rare; *~ rain*), రక్తదాహముతో కూడిన, (rare; *~ slaughter*); (hist.) తక్కిన స్వభావము లన్నింటికన్న త్వరగా రక్తము ప్రవహించుట వలన ఎరుపెక్కు ప్రకృతి యైన, ధైర్యము, ఆశావాదము, కామము గలిగి ఎర్రని ముఖవర్చస్సుతో నొప్పెడి; (ముఖవర్చస్సు) కళ గల, ఎర్రని, శృంగారమైన; సహజముగా ఆశావాదియైన, నమ్మకము గల, సవ్యముగా జరుగునను తలంపు గల. ~LY² adv., ~NESS n. 2. n. ఇనుప త్రుప్పుతో చేయబడిన ఎరుపు రంగు చిత్రపు బలపము; ఎరుపురంగు సుద్ద కణికెలతో చిత్రించిన రేఖాచిత్రము. 3. v.t. (poet.). రక్తపు మరక వేయు, ఎర్రని మరక వేయు.

sanguineous, a. (med.). రక్తమునకు సంబంధించిన; (esp. bot.), రక్తవర్ణము గల; రక్తపూర్ణమైన, రక్తముతో నిండిన, శరీరములో రక్తాధిక్యము, రక్తపిత్తము- గల plethoric.

sanhedrim, -in, n. ప్రాచీన Jerusalem లోని (71 మంది సభ్యులు గల) సర్వోన్నత న్యాయస్థానము, లేదా శాసనసభ.

sanicle, n. కొత్తిమిరి జాతికి చెంది పూర్వము ఓషధిగా గుర్తింపబడిన ఛత్రాకారపు పూలగుత్తులుండు ఒక మొక్క.

sanify, v.t. (స్థలమును) ఆరోగ్యప్రదము చేయు, ఆరోగ్యాభివృద్ధికి అనుకూలముగా ఉండునట్లు చేయు, పరిశుభ్రము చేయు .

sanitary, a. (ముఖ్యముగా అంటువ్యాధులు, మాలిన్యము, అపరిశుభ్రత, పెరుగనీయని) ఆరోగ్య నియమములకు సంబంధించిన, ఆరోగ్య రక్షణ సంబంధమైన, పరిశుభ్రమైన; ~*y towel*, ఋతుస్రావ సమయమున వాడెడు గుడ్డ. sanitARIAN, n. & a., ~ILY[2] adv., ~INESS, ~IST(2), nn.

sanitation, n. పరిసర పారిశుద్ధ్యాభివృద్ధికి, ఆరోగ్య రక్షణకు అవలంబింపవలసిన విధానములు. ~IST(2) n., sanitate, v.t. & i.

sanity, n. బుద్ధి స్థిరత, మానసిక స్వాస్థ్యము, స్వస్థమనస్కత; మితిమీరిన పోకడలు పోకుండుట, వివేకము.

sanjak, n. (hist.). టర్కీ దేశములో జిల్లా వంటి పరిపాలన విభాగము. [Turk.]

sank. See SINK[1].

san(n)yasi, n. (Also *sunnyasee*) Indian religious mendicant, సన్యాసి. [Skr]

sans, prep. లేని, రహితమైన, విహీనమైన, (now chiefly w. ref. to Shaks. *A.Y.L.* II. vii. 166, ~ *teeth*, ~ *eyes*, ~ *taste*, ~ *everything*; ~ *ceremonie*, adv.

sanserif, n. & a. వ్రాతలో అందముకొరకు చివరి అక్షరములలో పొడిగించిన రేఖ.

Sanskrit, -scrit, n. & a. సంస్కృతము, సంస్కృత భాష. SanskritIC a., Sanskrit-IST(3) n.

Santa Claus, n. Christmas పండుగనాటి రాత్రి పిల్లలకు నిద్ర వేళలో బహుమతులు పెట్టి పోవునని విశ్వసింపబడు కాల్పనిక వ్యక్తి, క్రిస్మసు తాత.

santon, n. మహమ్మదీయ సన్యాసి, ఫకీరు. [F or Sp.]

santonica, n. Europe లోని ఒక పెద్ద వృక్షము, kind of wormwood.

santonin, n. santonica అను చెట్టునుండి తీసెడి సారము, (ప్రేగులలోని పురుగులను చంపు ఒక ఔషధము).

Saorstat Eireann, n. Irish గణతంత్ర రాజ్యము, Republic of Ireland.

sap[1], n., & v.t. (-pp-). **1.** మొక్కలకు సత్తువనిచ్చు రసము, పసరు, అంతస్సారము, సత్త్వము, (also fig., as *the ~ of youth*, *there is no ~ in a written constitution*); (also ~*wood*), బెరడుకు చేవకు మధ్యనుండు మెత్తని పొరలు, alburnum; ~*-green*, n. & a., buckthorn అను చెట్టు కాయలనుండి తయారుచేయబడు వర్ణద్రవ్యము, దానిరంగు, (ఆ రంగుకు సంబంధించిన); ~ *lath*, బెరడుకు, చేవకు మధ్య నుండు మెత్తటి కలపతోచేయు పెండెబద్ద. ~FUL, ~LESS, ~pY[2], aa., ~piNESS n. **2.** v.t. చెట్టుకొయ్యలో సారము తీసివేయు, రసము ఎండిపోవునట్లు చేయు; (fig.) నిస్సారముచేయు, నిర్వీర్యముచేయు, నిస్సత్వముచేయు, (*his energy, constitution, belief, had been ~ped by*; cf. foll.); బెరడుకు చేవకు మధ్య (దుంగలోపల) నుండు మెత్తని కలపను తీసివేయు.

sap[2], n., & v.i. & t. **1.** శత్రువులనుండి రక్షించుకొనుటకు త్రవ్విన కందకము; (fig.) వ్యక్తులలోని నమ్మకము, నిశ్చయము మొ. వానిని క్రమముగా తొలగించుట; మూసివేయబడిన అక్రమిత కందకము; ~*-head*, కందకపు ముందుభాగము; ~*-roller*, ఆ భాగముపై అమర్చు మూత. **2.** vb. కందకము త్రవ్వు, (i. & t.); పునాదులను తొలగించుటవలన భద్రతకు భంగము కలిగించు; (fig.) సమూలముగ నాశముచేయు, (cf. prec.); (*walls, cliffs, ~ped by the stream, tide; health, ~ped by the damp climate; science was ~ping old belief*).

sap[3], v.i., & n. (school sl.). **1.** || కష్టపడి చదువు, శ్రమపడి విద్యనభ్యసించు. **2.** n. || కష్టపడి చదివెడి, పనిచేసెడి వాడు; || శ్రమతో కూడిన పని, కష్టము, ఆపద, విపత్తు, పీడనము (*it is such a, too much, ~*);*(sl.) అవివేకి, తెలివితక్కువవాడు, వెర్రిబాగులవాడు.

sapajou, n. దక్షిణ అమెరికాలోని చిన్న పెంపుడుకోతి. [F]

sapan-wood. -pp-, n. ఎరుపురంగు ద్రవ్యము నిచ్చెడి తూర్పిండియాదేశపు ఒకచెట్టు కలప. [Du.]

sapid, a. రుచిగల, చవిగల (esp. agreeable); చప్పదనములేని, రసవత్తరమైన, స్వారస్యము గల, (మాట, రచన మొ.). sapidITY n.

sapient, a. వివేకియయిన, జ్ఞానముగల, (now rare); మహావివేకవంతుడ ననుకొనునట్టి, ప్రాజ్ఞుడనని భావించెడి, పండితమ్మన్యుడైన, వివేకియయినట్లు నటించెడి. sapiENCE n., ~LY[2] adv.

sapiential, a. వివేకమునకు సంబంధించిన, జ్ఞానబోధకు సంబంధించిన, (esp. *the ~ books*, Prov., Eccl., Ecclus., Cant., Wisd., etc., బైబిలులోని కొన్ని ప్రకరణములు).

sapling, n. మొలక, లేతమొక్క, అంటుమొక్క; (fig.) తరుణి, యువకుడు, a youth, ఒక సంవత్సరములోపు వయస్సుగల ఒకజాతి వేటకుక్క, (~ *stakes* in coursing).

sapodilla, n. అమెరికాలోని ఉష్ణప్రదేశములలో పెరిగెడి సతత హరిత వృక్షము, (దీనినుండి మన్నికగల కొయ్య, భక్ష్యయోగ్యమైన పండ్లులభించును), (~ *plum* or NASEBERRY), సపోటా. [Sp.]

saponaceous, a. సబ్బువంటి, సబ్బువలె నుండెడి, (lit. or in joc. use, fig.).

saponify, v.t. & i. (t. & i.) క్రొవ్వును లేదా నూనెను క్షారముచే విరుచుటద్వారా సబ్బుగా మార్చు, సబ్బుచేయు. ~fiABLE a., ~FICATION n. [F]

sapor, n. రుచిచూచి తెలిసికొను లక్షణము, ఉదా. తియ్యదనము, రుచి, చవితెలియుట, sensation of taste.

sapper, n. SAP[1,2,3] ల కృదర్థములలో; also, || Royal Engineers కు సంబంధించిన అధికారి లేదా వ్యక్తి, as official term, private (*Royal S~s & Miners*, Royal Engineers కు ఉండిన మునుపటి పేరు).

Sapphic, a & n. **1.** Greek కవయిత్రి Sappho (600 B.C.) కు సంబంధించిన; ~ *vice*, also SapphISM n., స్త్రీల మధ్యనుండు అసహజమైన లైంగిక సంబంధము; ~ *verse, stanza*, Greek భాషలో Sappho కనిపెట్టిన క్రొత్త ఛందస్సు ననుసరించి Horace కవి Latin భాషలో వ్రాసినవి- ఈ ఛందస్సులో 4 వ పాదము తక్కినవానికన్న కురుచదై యుండును. Elight verse లో ఇది తప్పుగా అనుకరింపబడినది, as *Needy knife-grinder, whither do you wander?*). **2.** n. pl. Sappho కనిపెట్టిన క్రొత్త ఛందస్సు ననుసరించి వ్రాసిన పద్యములు.

sapphire, n. & a. **1.** పారదర్శకమగు నీలము, నీలమణి, (mineral.) స్ఫటికాకృతి గల విలువైన Aluminium భస్మమేదైనను, —నీలము, కెంపు, మొ. వానితో సహా; నీలమణికి గల ముదురు నీలవర్ణము, azure; పాటపాడు పక్షి జాతులు. sapphirINE[2],

a. 2. adj. సీలవర్ణమునకు సంబంధించిన.

sappy. See SAP[1].

sapr|(o)-, comb. form of Gk *sapros* in scient. terms. క్రుళ్ళిన, చెడిన; *~aemia*, విషరక్తపు. చెడురక్తపు; *~aemic*, a., *~ogenic*, క్రుళ్ళుట వలన పుట్టిన; *~-ophile*, a & n. క్రుళ్ళిన పదార్థములలో ఉండు సూక్ష్మ క్రిమి: *~ophyte*, క్రుళ్ళిన సేంద్రియ పదార్థములలో పెరుగు సస్యజాతి, సస్యాణువు.

|| **sar,** n. ఒక తరహా చేప, పసుపుపచ్చని పెద్ద (సముద్రపు) చేప. [F]

saraband, n. స్పెయిను దేశపు ప్రాచీనకాలపు గొప్ప నృత్యము, ఆ నృత్యమునకు సమకూర్చెడి సంగీతము లేదా సంగీతము యొక్క ఛందోగతియందలి స్వరాలాప విశేషము. [F]

Saracen, n. & a. 1. Syria, Arabia ఎడారులలో సంచరించు దేశద్రిమ్మరి (గ్రీకులు, రోమనులు వ్యవహరించు పేరు); crusade యుద్ధకాలములోని అరేబియా దేశస్థుడు, మహమ్మదీయుడు, ||*~corn*, ఒకతరహా గోధుమలు, buckwheat; *~'s head*, (వంశలాంఛనపు లేదా ప్రయాణికులు విశ్రమించు సత్రము గుర్తుగు) మహమ్మదీయుని తల, heraldic charge or inn-sign; (esp. of Moslem archit.). SaracenIC a. 2. adj. = ~ic.

Saratoga (trunk), n. స్త్రీలు ప్రయాణములలో ఉపయోగించు పెద్ద పెట్టె.

sarcasm, n. వ్యంగ్యము, పరుషోక్తి, ఎత్తిపొడుపు, కటువైన మాట, అపహాస్యము; దెప్పిపొడుపు, వెక్కిరింత. **sarcastIC** a., **sarcastICALLY** adv.

sarcelle, n. చిన్న (అడవి) బాతు, లేదా బుడ్డకోడి జాతులు.

sarcenet. See SARSENET.

sarc|o-, comb. form of Gk *sarx sarkos*, మాంస; *~ology*, శరీరములో కండ గల అవయవముల నిర్మాణమును గూర్చి తెలుపు శాస్త్రము; *~oplasm*, స్నాయుతంతువుల మధ్యనుండు జీవసాధారా పదార్థము.

sarcode, n. జంతువుల జీవసాధారపదార్థము, animal protoplasm.

sarcoma, n. (pl. *~ta*). గర్భకోశమందు పిండోత్పత్తికి సంబంధించిన అంగాంశముపై ఏర్పడు కణితి. [Gk]

sarcophagus, n. (pl. *-gi*). శిల్పముగా చెక్కిన అక్షరములుగల శిలానిర్మిత శవపేటిక.

sarcous, a. మాంసము గల, కండపుష్టి గల.

sard, n. పసుపుపచ్చని లేదా నారింజరంగు గల యమునా రాయి, cornelian శిల.

Sardanapalian, a. భోగలాలసుడు, ఆడంగితనము కలవాడు అని ప్రతీతి గల Nineveh రాజు అయిన Sardanapalus కు సంబంధించిన, అతని వంటి.

sardelle, n. sardine[2] జాతికి చెందిన ఒక చేప. [It.]

sardine[1], n. ఒక ప్రశస్తమైన శిల, చంద్రకాంతము, in *Rev.* iv. 3.

sardine[2], n. Sardinia, Britanny ల లోను, Carnish తీరమునను లభించెడు herring జాతి చిరుచేప, దీనిని శుభ్రము చేసి డబ్బాల లోని నూనెలో ఊరవేయుదురు, (*packed like ~s*, గుంపులుగా క్రిక్కిరిసిన జనసమూహమును గూర్చి చెప్పు మాట).

Sardinian, a. & n. Sardinia ద్వీపమునకు, Sardinia రాజ్యమునకు చెందిన వాడు (1720-1861), Piedmont మొ. వానితో కూడిన.

sardon|ic, a. (హాస్యము, నవ్వు మొ. వానికి సంబంధించి) కటువైన, మోటైన, వికటముగానున్న, అసభ్యమైన, వికృతమైన. *~I-CALLY* adv. [F]

sardonyx, n. తెల్లని పొరగల గోమేధికము, Onyx with white layers alternating with sard.

sargasso, n. (pl. *~s, ~es*). (Also *gulf-weed*) అట్లాంటిక్ మహాసముద్రపు Gulf-stream అను ఉష్ణోదక ప్రవాహామునందును, Sargasso సముద్రము (*S~ Sea*) అను పేరు గల అట్లాంటిక్ సముద్రపు ఉత్తరభాగమునను ద్వీపాకృతిగ తేలుచుండెడి ఒకరకపు సముద్రపు నాచు. [Port.]

sari, n. (హిందూదేశపు స్త్రీలు ధరించు) చీర.

sarissa, n. (Gk ant.; pl. *-ae*). ప్రాచీన Macedonians వాడిన పొడుగాటి బల్లెము, ఈటె.

|| **sark,** n. (Sc.). జుబ్బా, చొక్కా, shirt or chemise. *~ING[1]* n., ఇంటి పై కప్పుకు, వాసములకు, మధ్యనుండు కొయ్య పలకలు.

Sarmatian, a. & n. (ఇప్పుడు Russia, Poland దేశములుగా మారిన) పురాతన Sarmatia కు చెందిన (వ్యక్తి); (poet.) Poland దేశపు వ్యక్తి).

sarmentose, -entous, aa. (bot.). పొదవుగా, పలుచగానుండి నేలపై వ్రేలాడు కొమ్మలు గల.

sarong, n. మలయాదేశములో స్త్రీ పురుషులు నడుముచుట్టు కట్టుకొను చారల లుంగీ; Malay national garment. [Malay]

sarsaparilla, n. సుగంధివేరు, సుగంధి పాలవేరు, సారము, కషాయము, దీని ఎండు వేళ్ళ సారమును బలవర్ధకముగాను, చలువ కొరకును వాడెదరు.

sarsen, n. ఇసుక ప్రోగుపడి సున్నము, బంకమన్ను మొ.వి చేరుటవలన గట్టిపడిన ఇసుక రాయి మొ. వి; మంచు ప్రవాహముతో కొట్టుకొనివచ్చి మంచుగడ్డ కరిగిపోగా మిగిలి పోయిన రాయి.

sarsenet, sarc-, n. lining వేయుటకు వాడు మృదువైన పట్టు వస్త్రము.

sartorial, a. దర్జీపనికి, దర్జీవానికి సంబంధించిన, పురుషుల దుస్తుల సంబంధమైన, of mens' cloths. [L]

Sarum, Salisburry నగరము యొక్క Catholic Christian సంప్రదాయనామము, (*~ use*, 11వ శతాబ్ది మొదలు మత సంస్కరణోద్యమ పర్యంతము ఆ నగరపు అధ్యక్షపీఠము (diocese) లో అమలు నందుండిన దేవపూజా విధానము). [med. L]

sash[1], n. uniform దుస్తులలో భాగముగా గాని, బిరుదు చిహ్నముగా గాని ధరించు అలంకారపు అంగవస్త్రము (పురుషులు దీనిని ఒక భుజముపైగాని, నడుముచుట్టు గాని ధరింతురు; స్త్రీలు, పిల్లలు నడుముచుట్టు ధరింతురు). *~ed[1]*, a. [Arab.]

sash[2], n. (పైకి, క్రిందికి కదలునట్లు గాజు పలకలు అమర్చిన కిటికీ, కొయ్య మొ.వానితో చేసిన) చట్రము, గాజు తయారీచేయు glass-house లో గాని, మొక్కలు త్వరగా ఫలించుట కేర్పరచియుండు garden-frame నందు గాని మిరుమిట్లు గొల్పుచు చరించెడు వెలుగు (opp. CASEMENT); (rare) = casement; *~-cord, -line*, చట్రము చలించుట కనువుగా ఇరువైపుల పర్చరించిన బరువులు చట్రమునకు అంటిపెట్టుకొని యుండుటకై కట్టబడిన బలమైన త్రాడు; *~-pocket*, కిటికీ చట్రములో ఇరువైపుల భారములు కదలుటకు వదలు జాగా; *~-pulley*, భారములకు బిగించిన త్రాడు కదలుటకు అమర్చినట్టిది; *~-tool*, అద్దాలు వేయువాని లేదా చిత్రకారుని కుంచె; kinds of glazier's or

painter's brush; ~*-weight*, చట్రమునకు సమతూకము కలిగించుటకై దాని యిరువైపుల తగిలించునట్టిది; ~*-window*, ఒకటిగాని రెండుగాని గాజుపలకలతో కూడి వానిని కదల్చి తెరచుటకు వీలగు కిటికీ. ~**ed²**, ~LESS, aa.

sasin, n. హిందూదేశపుజింక, లేడి, antelope, (దుప్పి). [Napalese]

sassaby, n. దక్షిణ ఆఫ్రికాలోని పెద్దలేడి (దుప్పి), antelope.

sassafras, n. ఔషధమునకు ఉపయోగించెడి ఒక చెట్టు బెరడు, (ఉత్తర అమెరికాలోని ఆ బెరడునిచ్చు చిన్న చెట్టు); ఆబెరడుతో తీయు కషాయము. [Sp.]

Sassanian, Sassanid, nn. & aa. 211-651 మధ్య పర్షియాను పలిన Sa(s)san అను రాజ కుటుంబపు (వ్యక్తి, రాజు).

Sassenach, n. & a. (Sc. & It.). ఆంగ్లేయ భాష, ఆంగ్లేయుడు, (English man).

***sastrugi*, n. pl.** గడ్డకట్టిన మంచుపై గాలుల వలన ఏర్పడు తరంగరూపము. [Russ.]

sat. See SIT.

Satan, (arch.), Satanas, n. సైతాను, పిశాచము, The Devil, Lucifer. [LL]

Satanic, a. సైతానువంటి, సైతానుతాలూకు, సైతానుతో సమానమైన, పైశాచికమైన, క్రూరమైన, దుష్టమైన, diabolical, hellish. (*his ~ majesty*, సైతాను ప్రభువు; Satan; ~ *school*, దైవభక్తి రహితమైన, orig. Byron, Shelly, మొ. కవుల సంప్రదాయము, also అపవిత్రతను లక్ష్యపెట్టనివారుగా, ఆరోపితులైన రచయితల బృందము. ~**alLY²** adv.

satan|ism, n. ఉద్దేశపూర్వకమైన దౌష్ట్యము, అత్యాచారము, క్రౌర్యప్రవృత్తి, diabolical disposition; ~IZE(3) vt.; SATANIC సంప్రదాయము తాలూకు లక్షణములు; (esp. French, 19 వ శతా.) సైతాను ఆరాధన. ~IST(2) n.

Satanology, n. సైతాను విషయమైన నమ్మకముల చరిత్ర, పైశాచికవిద్య.

satara, n. వెడల్పాటి ఒకరకపు నల్లని ముదుక గుడ్డ, సతారావస్త్రము, heavy broad cloth with horizontal rib. [*S~* in India]

satchel, n. భుజమునకు తగిలించుకొను చిన్న (తోలు) సంచీ, బడిసంచి, small bag usu. of leather. ~**leD²** a.

sate¹, v.t. (కోరికను, ఆ కోరికగల వ్యక్తిని) సంతృప్తిపరచు; వెగటు పుట్టించు, ముఖము మొత్తునట్లుచేయు, surfeit. (~*d with*). ~LESS a. (poet.).

sate², Arch. past or p.p. of SIT.

sateen, n. మెరిసెడి మృదువైన నూలు లేదా ఉన్నివస్త్రము. fabric with glossy surface.

satell|ite, n. (వ్యక్తి తాలూకు) సహచరుడు, కింకరుడు, అంగభటుడు, పరిచారకుడు, henchman, underling; ఉపగ్రహము, మరొక గ్రహముచుట్టును తిరుగునట్టిది, (often fig.); ~**itIC** a.; భూమిచుట్టు తిరుగు కృత్రిమ ఉపగ్రహము; (attrib.) అప్రధానమైన, చిన్న; ~ *state*, ఒక పెద్ద రాజ్యము చెప్పుచేతలలో ఉండు చిన్నరాజ్యము; ~ *town*, పెద్దనగరముపై ఆధారపడి దానినంటియుండు చిన్న పట్టణము.

sati. See SUTTEE.

satiate¹, a. తృప్తిపడిన, పరితృప్తమైన, మొగము మొత్తిన.

satiate², v.t. = SATE² సంతృప్తిపరచు. satiABLE a. (rare). satiATION n.

satiety, n. సంతుష్టి, వెగటు, glutted or satiated state, (*to ~*, మొగము మొత్తువరకు); (rare) తామరతంపర, సమృద్ధి, కోకొల్లలు, over-abundance.

satin, n. & a., & v.t. 1. పొడుగుపోగు అను ఎడనెడ catching చేయుటద్వారా ఒకవైపు నున్నగా మెరయుచు కనిపించెడి ఒకరకపు సిల్కుగుడ్డ (*Denmark ~*, స్త్రీల చెప్పులకు వాడు రకము); *white ~*, honesty అనబడు మొక్క, also ఒకజాతి పురుగు; ~ or *white ~*, sl., gin అను మద్యము. **2.** adj. satin వట్టువలె మెత్తనైన. **3.** ~ *beauty, carpet*, పురుగులలో రకములు; ~ *cloth*, satin వలె నేయబడిన ఒకరకపు ఉన్నిగుడ్డ; ~ *finish*, వెండిమీద లోహపుకుంచెతో పెట్టు ఒకరకపు మెరుగు; ~*-flower*, honesty అను మొక్కపువ్వు, also greater stitch wort; ~ *gypsum*, ముత్యముకంటె కాంతిగల ఒకరకపు సున్నపురాయి; ~ *paper*, మెరిసెడి మేలిరకపు కాగితము; ~*pug, pygmy*, పురుగులలో రకములు; ~ *sheeting*, waste silk, నూలు కలిసిన నేతగుడ్డ; ~*-spar*, సున్నపురాతియొక్క fibrous carbonate; ~*-stitch*, embroidery లో satin వలె కన్పింపజేయు ఒకరకపు కుట్టుపని, అట్లు wool తో అల్లెడి ఒకరకపు అల్లిక; ~*-stone*, satin gypsum; ~*-straw*, టోపీల తయారీలో వాడెడు మృదువైన గడ్డిరకము; ~ *white*, సున్నపురాతియొక్క కృత్రిమపు sulphate; ~ *wood*, ఉష్ణమండలముల లోని ఒకరకపు చెట్లనుండి లభించు ఎంపికైన కొయ్య. ~Y² a., ~ETTE(2) & in same sense ~ET¹, nn. **4.** v.t. (కాగితము నకు) మెరుగుపెట్టు.

satire, n. (Rom. ant.) వ్యంగ్య పరిహాస కావ్యము; (పద్య లేదా గద్యరూప ప్రహసనము); ప్రహసన సాహిత్యశాఖ; పరిహాసాస్పదము చేయునట్టిది (*our lives are a ~ upon our religion*); దుర్మార్గమును, అజ్ఞానమును బయల్పరుచుట ద్వారా అందుండి మరల్చు ప్రయోజనమును సాధించుటకై భాషణలో గాని రచనలో గాని పరిహాసము, వ్యంగ్యము మొ. వానిని ప్రయోగించుట. [F]

satiric, a. వ్యంగ్యపరిహాస రచనాసంబంధమైన, ప్రహసనాత్మకమైన, వ్యంగ్యపరిహాస రచనలు చేసెడి, (~ *verse, poem, poet, writer, intent, stroke*). [F]

satirical, a. = prec.; భాషణలో, రచనలో హాస్యము ధ్వనింపజేసెడి, ఇతరులను హేళన చేసెడి. ~LY² adv.

satirist, n. వ్యంగ్యపరిహాస కావ్య రచయిత; వ్యంగ్యముగా హేళన చేసెడి వ్యక్తి.

satirize, -ise, v.t. వ్యంగ్యముగా ఎత్తిపొడుచు (ఇతరులపై) వ్యంగ్యపరిహాసకావ్యములు వ్రాయు; వ్యంగ్యముగా వర్ణించు.

***satis*, Latin adv. & n.** = చాలినంత, used in phrr. *jam ~*, ఇప్పటికే చాలు, ~ *superque*, కోకొల్లలు, enough & too much.

satisfaction, n. 1. ఋణపరిహారము, బాధ్యతాపరిపూర్తి, నిష్కృతి, atonement (*for*), పరిహారముగా గ్రహించు వస్తువు, (eccl.) తపస్సు, performance of penance, (theol.) మానవజాతి పాపమునకు క్రీస్తు చెల్లించిన పరిహారము, (*make ~*; *in ~ of*; *enter ~*, ఆదేశానుసారము సొమ్ము చెల్లింపబడినట్లు కోర్టులో నమోదు చేయు; *Christ is the ~ for our sins*). **2.** గిట్టనివానితో ద్వంద్వయుద్ధము చేయు అవకాశము (*give, demand, ~*). **3.** సంతృప్తిపడుట, కోరిక, అవసరము, సందేహము, వినివిషయమై సంతృప్తి చేకూర్చుట, సంతృప్తి కలిగించు

వస్తువు, (*find ~ in; give ~; to the ~ of; heard it with great ~; their ~ at* or *with the results; if you can prove it to my ~; the ~ of not having to do it; it is a great ~ that it need not be done; would be a ~ to me; thinks only of present ~*).

satisfactor|y, a. **1.** (theol.). ప్రాయశ్చిత్త రూపమైన, పాపపరిహారాత్మకమైన. **2.** అవసరములను ఆశయములను తృప్తిపరుచునంతటి, అసంతుష్టికి అవకాశమీయని, తృప్తికరమైన; చాలినంత, (*~y proof, method, result, pupil, pair of boots, expedition, marriage, compromise*). ~iLY² adv., ~iNESS n.

satisf|y, v.t. & i. **1.** (అప్పునుగాని, అప్పులవానికిగాని) చెల్లించు, తీర్చు; (బాధ్యతను) నెరవేర్చు, (కోరికకు) సమ్మతించు, (ఏసుక్రీస్తు) మన పాపపరిహారము చెల్లించు; **2.** సరితూగు, సరిపడు, (notion, preconception, etc.), (వ్యక్తి, అతని అభిరుచి మొ. వానిచే) చాలినట్లు అంగీకరింపబడు, తృప్తిపరుచు, (*~y the examiners* at univv., సామాన్యమగు pass marks సంపాదించు). **3.** pass. సంతుష్టిచెందు, అంతకుమించి అడుగకుండు, ఉన్నది చాలునని నిశ్చయించు, (*rest ~ied*, అంతకుమించి కోరకుండు, అంతకుమించి చర్యలు గైకొనకుండు). **4.** intr. సంతుష్టి కలిగించు, ఇక కోరదగినది లేకుండ చేయు. **5.** (ఆకలి, కోరిక మొ.వానిని) తీర్చు, సమృద్ధిగా సరఫరా చేయుటవలన అభిరుచి, అవసరము అధిగమించిన వానినిగా (వ్యక్తిని) చేయు. **6.** (తగిన సాక్ష్యాధారములతో) నచ్చచెప్పు, ఒప్పించు, (*of* fact, *that it is so; ~y* oneself, ఆచరణీయమగు వాస్తవ స్థితిని పొందించు. **7.** (ఆక్షేపణ, సందేహము, విన్నపము, పరిస్థితులు) వీనిని తగినట్లుగా సంఘటించు. ~iABLE, ~yING², aa., ~yingLY² adv.

satrangi, n. (ఇండియాలోని) చౌకబారు నూలు తివాసీ. [Hindi]

satrap, n. రాష్ట్రాధికారి; ~Y¹ n., ప్రాచీన పర్షియా సామ్రాజ్యములోని మండలాధిపతి, రాజప్రతినిధి; దేశాధిపతికి లోబడవగనుండు ఆధునిక పాలకుడు, ఆధినివేశ పాలకుడు మొ. నవి (rhet. విలాసజీవనము,నిరంకుశత్వము గల పాలకుడు).

Satsuma, n. (Also *~ ware*) జపానుదేశపు మీగడరంగు మట్టి పాత్రలు.

satur|ate, v.t. పూర్తిగా నింపు, ముంచెత్తు, తడుపు, imbue *with*, (రక్షణ ప్రదేశములు, లక్ష్యస్థానములు) బాంబుల వర్షముచే నింపివేయు; (chem. etc.) (పదార్థము, వాయువు, ఆవిరి, లోహము) వీనిని వేరొక పదార్థము, చెమ్మ, అయస్కాంతత్వము, విద్యుత్తు మొ. వానితో నింపు లేదా కలుపు లేదా సంలీనము చేయు లేదా భరింపగలిగినంతదాక చేర్చు; (p.p., of colour), తెలుపుకలియని, నిండు, చిక్కని. ~ATE² a. (poet. etc. of colour), ~ABLE a., ~ATION n.

Saturday, n. వారములో ఏడవరోజు, శనివారము, స్థిరవారము (HOLY, HOSPITAL ~; *~-to-Monday*, వారాంత విరామకాలము).

Saturn, n. **1.** (Rom. ant.). ఇటలీదేశీయుల వ్యవసాయదేవత, ఈ దేవత తరువాతి కాలమున Cronos అను గ్రీకుదేవతతో అభేదము నొందినది (Zeus తండ్రియగు ఈ Cronos దేవత సర్వసమృద్ధిగల బంగారుయుగములో ప్రపంచాధిపతియై యుండెను). **2.** శని గ్రహము, ప్రాచీనకాలమునుండియు తెలియబడిన 7 గ్రహములలో ఇది పదిచంద్రులు, చదునైన విశాలపరివేషము గలిగి మిక్కిలి దూరమున నున్నట్టిది- ఈ గ్రహప్రభావమునకు లోబడి జన్మించినవారి స్వభావము విరసముగా, మందకొడిగా, వ్యాకులముగా నుండునని జ్యోతిశ్శాస్త్రము. [L]

saturnalia, n. pl. & (see below) sing. ప్రాచీనకాలపు రోమనులు December నెలలో జరుపుచుండిన Saturn సంబంధమైన పండుగ- ఇది బానిసలతోసహా అందరును వినోదములలో పాల్గొను పండుగ. ఇదే తరువాత Christmastide (*S~*) పండుగగా పరిణమించినది; ఒడలుతెలియని ఆవేశముతో వినోదించు దృశ్యము లేదా కాలము, (also *S~*; often as sing. as *a ~ of crime*). saturnaliAN a.

Saturnian, a. & n. **1.** శనిదేవతకు సంబంధించిన లేదా శనిగ్రహ సంబంధమైన; *~ age*, స్వర్ణయుగము; *~ metre, verse*, గ్రీకుఛందస్సులు వాడుకలోనికి రాకముందు Latin కవిత్వములో వాడుచుండిన ఒకరకపు ఛందస్సు. **2.** n. శనిగ్రహ నివాసి; (pl.) Saturnian ఛందస్సులో వ్రాసిన పద్యము.

saturnic, a. (path.). విషగుణకమైన సీసము లవణములచే పీడితమైన. saturnISM(5) n.

saturnine, a. శని ఆవహించినట్లుండెడి, మందకొడిగాఉండెడి; (చూపులు మొ.) అట్టి స్వభావమును సూచించెడి లేదా అట్టి స్వభావముచే ఉత్పన్నమైన; ~LY² adv.; సీసము సంబంధమైన (*a ~ poultice*, etc.); సీసపు లవణముల విషములకు సంబంధించిన, సీసపు లవణవిషముచే పీడితమైన, (*~ patients, symptoms*).

satyagraha, n. (Indian pol.). అహింసాత్మక ప్రతిరోధము. [Skr.]

satyr, n. గుర్రపుచెవులు, తోక కలిగి మానవాకృతిగల ఒక గ్రీకు వనదేవత (లేదా మేక చెవులు, తోక, కాళ్ళు, మొలుచుచున్న కొమ్ములుగల Roman వనదేవత); కాముకుడైన లేదా పశుప్రవృత్తిగల వ్యక్తి, విషయలంపటుడు; (rare) నరవానరము, orang-utan.

satyriasis, n. పురుషులకుండు అమితసంభోగేచ్ఛ. [LL]

satyric, a. Satyr దేవతాసంబంధమైన (esp. *~ drama*, ఆ వనదేవతల బృందగానముతో కూడిన గ్రీకుల హాస్యనాటకము, see TETRA*logy*). [L]

sauce, n., & v.t. **1.** చారు, పులుసు మొ. ద్రవరూపమగు ఆదరువు, (*bread, egg, mint, parsley, tomato*, etc., వీనిలో నొకటి ముఖ్య సంభారముగా చేర్పడినట్టిది; *white ~*, కరగించిన వెన్న, పిండి మొ. వానితో చేయునట్టిది; *hunger is the best ~; ~ for the* GANDER; *serve with the same ~*,ఒకేపనిచేయించు);(fig.)ఘాటు, చురుకుపాలు, (*is tame without the ~ of danger*). **2.** కొన్నిపదార్థముల తయారీలో వాడు ఉప్పు మున్నగు దినుసుల ద్రావకము. **3.** తలపొగరు ప్రసంగము, sauciness; (*none of your ~ !*). **4.** *~-alone*, కూరాకు మున్నగు ఆదరువులలో సువాసన కొరకు పూర్వము వాడుచుండిన ఒకరకపు కూరమొక్క,(కంచెపై అల్లుకొనియుండును); *~-boat*, భోజనములో sauce వడ్డించుట కుపయోగించు పాత్ర, (పులుసు వడ్డించెడి గోకర్ణము వంటిది); *~box*, అహంకారి, పెడసరపు మనిషి, impudent person; *~-pan*, పొడుగాటి ప్రక్కపిడి గలిగిన స్టూపాకారపు వంటపాత్ర. ~LESS a. **5.** v.t.

(rare); చారుతోగాని మరొక సాధకముతో గాని తిరుగబోత పెట్టబడిన; (fig.) ఘాటుగా చేయు, అస్వాద్యముగాచేయు; (vulg.) ఎదిరించిమాటాడు, పొగరుతోమాటాడు.

saucer, n. (టీ, కాఫీ మొ. వి త్రాగునపుడు) కప్పు అడుగునఉంచెడి గుండ్రని చిన్నప్లేటు, (~ *eye*, saucer వలె గుండ్రని పెద్ద కన్ను; ~-eyED² a.); నీళ్ళుఅన్నియు ఒకేసారి కారి పోకుండ పూలతొట్టె అడుగునఉంచు పాత్ర, tea-saucer ను పోలిన చిన్న పళ్ళెము. ~-FUL(2) n., ~LESS a.

sauc|y, a. పెద్దలను లక్ష్యముచేయని, ఎదిరించెడి, తలపొగరు గల; (sl.) చురుకైన, సొగసైన, నీటైన. ~iLY² adv., ~iNESS n.

sauerkraut, n. జర్మనీలోని cabbage ఊర గాయ. [G]

saul. See SAL.

saumur, n. ఫ్రాన్సులో Samur ప్రాంతమున తయారగు తెల్లని ద్రాక్షసారాయి.

saunders. See SANDERS.

saunter, v.i., & n. 1. గమ్యము లేకుండ తిరుగు,ఊరకతిరుగు, (also fig., as ~*through life*). ~ER¹ n., ~ingLY² adv. 2. n. స్వేచ్ఛగా తిరుగుట, సంచారము.

saur|ian, a. & n. మొసళ్ళు, అంతరించి పోయిన ichthyosaurus & plesiosaurus వంటి బల్లి జాతికి చెందిన (జంతువు). ~o- comb. form, ~OID a. & n.

saury, n. పొడుగైన ముక్కు గల ఒక సముద్రపు చేప.

sausage, n. పంది మాంసమును గాని, ఇతరమును గాని, చూర్ణముగా కొట్టి, వేయించి పశువుల ప్రేవులలో నింపి ముక్కలుగా కోసి అమ్మునట్టి ఒకరకపు మాంసాహారము, (*Bologna* ~, వివిధములైన మాంసములను పెద్ద సైజు ప్రేవులలో కూరి ముక్కలుగా కోసి అట్లే తినుటకు తయారుచేసిన మాంస భక్ష్యము); ~*-filler, -grinder, -machine*, ఈ భక్ష్యము చేయుటకు వాడు వివిధ పరికరములు; ~*-meat*, మాంసము, రొట్టె మొ. వానితో sausage కూరుటను తయారుచేయు పూర్ణము; ~ *roll*, sausage పూర్ణము లోపల ఉంచి వండిన మాంస భక్ష్యము.

saute, a. (in fem. *-ee*; pl. *-es*, fem. *-ees*) కాలిన పెనముపై కొంచెము చమురు వేసి త్వరత్వరగా వేయించిన. [F]

Sauterne(s), n. ఫ్రాన్సులోని తెల్లని తీపి ద్రాక్ష సారాయి రకములు.

sauve-qui-peut, n. చెల్లాచెదరుగ పరుగెత్తుట, అస్తవ్యస్త పలాయనము. [F]

savage, a., n., & v.t. 1. అసంస్కృత, ప్రాకృత, (arch.; *a* ~ *scene*); అనాగరక, బర్బర, (~ *tribes, life*); భయంకరమైన, క్రూరమైన, ఆగ్రహము గల (~ *persecution, persecutor, revenge, criticism, blow*); (colloq.) కోపపడెడి, చిరాకుపడెడి; (her.; మానవప్రతిమ యొక్క) నగ్నమైన. ~LY² adv., ~NESS, savagERY(2,4), nn. 2. n. ఆదివాసి, అనాగరక జాతి వ్యక్తి, ముఖ్యముగా వేటాడుచు, చేపలు పట్టుచు జీవించువాడు; ~DOM n.; అమితక్రూరుడు, బర్బరుడు, భయంకరుడు. 3. v.t. (గుర్రము) ఎదురు తిరిగి కరచు లేదా క్రిందపడవేయు (రౌతు; *was* ~*d by his horse*).

savanna(h), n. ఉష్ణ మండలములలోని దూర దూరముగా అచ్చటచ్చట చెట్లు గల పచ్చిక బయలు, మైదానము. [Sp.]

savant, n. విద్వాంసుడు, పండితుడు, ముఖ్యముగా ప్రసిద్ధ వైజ్ఞానికుడు.

savate, n. పిడికిళ్ళతో పాటు పాదములు, తలకూడ ఉపయోగించు ఫ్రాన్సు దేశపు ముష్టి యుద్ధము. [F]

save¹, v.t. & i., & n. 1. ఆపద, దురదృష్టము, కీడు, అప్రతిష్ఠ మొ.వానినుండి కాపాడు, రక్షించు, విడుదల గావించు; (~*d my life, me from drowning, the State*; ~ *me* or *God* ~ *me from my friends* etc., సందర్భశుద్ధి లేని అధికప్రసంగమును గూర్చి వ్యాఖ్యానించుట; ~ *us!*, ఆశ్చర్య సూచకము; ~ one's BACON, FACE¹; ~ *the situation*, చిక్కులోనుండి బయట పడు మార్గము కనుగొను లేదా చూపు; వినాశమును తొలగించు; ~ *appearances*, ఒక విషయమై సుముఖముగా ఉండు, (footb. etc.) ప్రతికక్షులు goal చేయకుండ నిరోధించు. 2. ముక్తినిచ్చు, నరకమునుండి రక్షించు, (*who then can be* ~*d?*; *the saving of souls*); (part.) మోక్షదాయకమైన, (పావనమోచకమైన) (*by the saving grace of God*; *has the saving grace of humour*). 3. భవిష్యత్తు కొరకు దాచు, నిలువ చేయు, పొదుపు చేయు, పొదుపుగా జీవించు, (~ one's *breath*, మౌనముగా ఉండు; *a saving housekeeper*; *is saving his strength*; *has never* ~*d*, డబ్బు ఆదా చేయలేదు; ~ *up*, పొదుపు చేసి నిలువధనము పెంచ ప్రయత్నించు; *you may* ~ *your pains or trouble*, శ్రమపడ నక్కరలేదు, పడినను ప్రయోజనములేదు), savER¹(1) n., savING¹(2) n. (usu. in pl.), savingLY¹ adv. 4. (వ్యక్తిని) ధనవ్యయము, శ్రమ, ఉపద్రవము మొ. వానినుండి తప్పించు, అవసరము లేకుండ చేయు, (*that will* ~ *me* £ *50*; *his secretary* ~*d him much time* or *labour, many interviews*; ~ *the follow-on* in cricket, దానిని తప్పించుటకు అవసరమగు పరుగులు సాధించు; *stitch in time* ~*s nine*; *soup* ~*s rubbing*). (-)savER²(2) n. (*time-*~*r*); (-)savING² a. (*labour-saving*). 5. తప్పిపోకుండ చూచు; వేగిరు అందుకొను, పట్టుకొనుటలో కృతకృత్యుడగు, (*write hurriedly to* ~ *the post*; *shall we* ~ *the tide?*, అలకు పోటు వచ్చులోగా లోపలకు గాని, వెలుపలికి గాని చేరుకొనుట). 6. సంబంధి విషయమున కవకాశము కల్పించు, అవకాశము కల్పించు, (esp. *saving clause*, అపవాదము మొ. వానిని సూచించునట్టి ఉపవాక్యము); *saving your reverence*, అనుచిత పదప్రయోగము మొ.వాని కొరకై క్షమార్పణ, (cf. ~ *the* MARK¹); (part. as prep.) తప్ప, కాక, అది మినహాయించి. 7. n. (Footb. etc.) ప్రతిపక్షులు goal చేయకుండ నిరోధించుట, (bridge) లో ఎక్కువ నష్టము కాకుండ తీసికొను చర్య. 8. ~*-all* (hist.) మైనపు వత్తులు చివరివరకు మండుటకు వీలుకల్పించు పరికరము; *savings-bank*, కొద్ది మొత్తములనే స్వీకరించి ముఖ్యముగా depositors మేలుకొరకు నడపునట్టిది, (*Post-office savings-bank*, with branches at local post offices). savABLE a.

save², prep. & conj. 1. తప్ప, కాక, వినా, విడిచి, (with n. in obj. case, or with *that* clause; arch., poet., or with formal or pretentious effect in ordinary writing, also pleonast. in ~ & *except*; *forty stripes* ~ *one*; *all* ~ *him*, & see conj.; (*I am well* ~ *that I have a cold*). 2. conj. (arch.), కాకున్న, కాకపోయినచో (*thou seest no beauty* ~ *thou make it*; *all the conspirators* ~ *only he*; *happy* ~ *for one want*).

saveloy, n. బాగుగా సువాసనద్రవ్యముల తాలింపుచేసి ఎండబెట్టి తయారుచేయు మాంస భక్ష్యము.

savin, n. నరుకు లేదా (చవుకు) చెట్టునుపోలిన ఒక చిన్న చెట్టు; ఔషధముగా ఉపయోగించు (ఆవిరియైపోవు గుణముగల) తైలమునిచ్చెడి ఆచెట్టుకొమ్మల కొనలు.

saviour, n. ఉద్ధారకుడు, విమోచకుడు, రక్షకుడు, (*the, our, S~*, Christ); రాష్ట్రము మొ. వానిని విపత్తు మొ. వానినుండి కాపాడు వ్యక్తి.

savoir faire, n. ప్రాప్తకాలజ్ఞత, సమయోచిత కార్యవిచక్షణ. [F]

savoir vivre, n. కలుపుగోలుతనము, సభ్యత. [F]

savory, n. (పుదీన ఆకువంటి) ఆకుకూర.

savour, n., & v.i. & t. 1. రుచి, చవి లేదా (now rare) వాసన, రుచి, చవిని కలిగించు శక్తి, (lit. or fig.); సూచన, ఛాయ, గుర్తింపవీలైన కల్తీ, సందేహము, (*a not unpleasing ~ of preciosity*). ~LESS a. 2. vb. (arch.). అభినందించు, ఆస్వాదించు; (lit. or fig.) సువాసననిచ్చు, రుచినిచ్చు, రుచినితెలుపు, సూచించు (*the offer ~s of impertinence*).

savour|y, a. & n. 1. నోరూరించెడి, రుచికల లేదా వాసనగల, రుచ్యమైన, ఘుమఘుమలాడెడి; దుర్గంధములేని (స్థలములు మొ. వి); ఉప్పని, కారపు, తీపికాని (భక్ష్యము మొ. వి) (*sweet* or *~y omelette*). ~ILY[2] adv., ~INESS n. 2. n. || ముఖ్యముగా భోజనాత్పూర్వముగాని, భోజనానంతరము గాని వడ్డించు, ఉప్పని లేదా కారపు జీర్ణకారియగు పదార్థము.

savoy, n. ముడుతలుపడిన ఆకులుగల ఒకరకపు cabbage.

Savoyard, n. & a. 1. ఫ్రాన్సులోని Savoy కి చెందిన వ్యక్తి. 2. (Gilbert, Sullivan సంగీత నాటకాలలోని) Savoy నాటక సంఘ సభ్యుడు. [F]

savvy, corrupt. of Sp. *sabe* తెలుసును, in sl. (use = అర్థమైనదా ?, తెలిసినదా? *no ~*, నాకును వానికిని తెలియదు), also as n. = అవగాహన, తెలివి.

saw[1], n., & v.t. & i. (p.p. *~n*, rarely *~ed*). 1. కర్ర, లోహము, రాయి, మొ. వానిని విభజించుటకు ఉపయోగించు రంపము; (*annular, crown, cylinder, ~*, గుండ్రని రంధ్రము చేయుటకు వాడు స్తంభాకారపు రంపము; BAND[1], BOW[1], FRAME[2], FRET[1], -~; CIRCULAR ~, *cross-cut, rip-, ~*, కొయ్యను అడ్డముగా, వాలుగా, నాణ్యముగా కోయు రంపములు; *hand-~*, ఒక్కచేతితో వాడుటకు వీలైనది, చేతిరంపము; HACK[2]-~; *jig ~*, కర్ర మొ.వాని నుంచుట కనువైన చట్రముతో కూడి యాంత్రికముగా పనిచేయు ఒకరకపు రంపము, (*jig~ puzzle*, jig~తో ఖండించిన ముక్కలను జత చేయవలసి ఉన్న చిక్కు ప్రశ్న; *musical* or *singing ~*, ఫిడేలు కమానుతో వాయించుటకు వీలగు మామూలు రంపమువంటి వాద్యము; *pit-~*, ఒకడు గోతిలోను మరొకడు గోతిమీదను నిలిచి కోసెడి రంపము; *reciprocating ~* యాంత్రికముగా ముందుకు వెనుకకు ఆడుచు పనిచేయునట్టి రంపము; *stone-~*, ఇసుకను నీటితో తడిపి ఒరపిడి పుట్టించుటద్వారా రాతినికోయు పళ్ళులేని చట్రపు రంపము). 2. (zool. etc.). రంపమువంటి అంచుగల అంగము లేదా భాగము. 3. *~-doctor*, రంపపు పండ్లను తయారుచేయు యంత్రము; *~ dust*, బంగీ కట్టుట, నేలను దుమ్ముచేయుట, చుట్టుకూరుట, తడిని ఆర్చుట మొ.వానికి వాడు రంపపుపొట్టు; (*let the ~ dust out of*, fig., అంతస్సారము లేని వ్యక్తి చేయు నడతను బట్టబయలుచేయు; w. ref. to doll's stuffing); *~ fish*, ముండ్లముక్కుగల పెద్దసైజు చేప, (దాని ముండ్లముక్కును ఆయుధముగా వాడుదురు); *~-fly*, రంపమువంటి పొడుగాటి అండ నాళముచే మొక్కలకు హానిగలిగించు ఒక రకపు కీటకము; *~-frame*, రంపపు రేకును బిగువుగా నుంచునది (చట్రము); *~-gate*, రంపపు చట్రము; *~-gin*, రంపపు పళ్ళతో కూడిన దూదేకుల మగ్గము. *~-horse*, రంపముతో కోయు కొయ్యను ఆనించు బల్ల; *~ mill*, జలశక్తి లేదా ఆవిరి శక్తితో నడుచు రంపపు మర; *~-pit*, ఇరువురు మనుష్యులు పనిచేయు రంపముగల చోటు; *~-set*, రంపము సులువుగా పనిచేయుటకు, గాడి వెడల్పుగా ఏర్పడుటకు వీలుగా, ఆ రంపము యొక్క పండ్లను ఇటుఅటు వంచు పరికరము; *~-wort*, పసుపురంగునిచ్చు రంపపు అంచువంటి ఆకులుగల ఒక మొక్క; *~-wrack*, రంపపు అంచువలె ఉండు ఒకరకపు సముద్రపు నాచు; *~-wrest*, రంపపు పండ్లు ఒకటివిడిచి ఒకటి వంగిపోయి ఉండుట. 4. vb. (కర్ర మొ. వానిని) రంపముతో కోయు, రంపముతో (పలకలు మొ వి) చేయు, రంపము నుపయోగించు; (t. & i.) రంపమువలె ముందువెనుక లకు కదలు, రంపముతో పనిచేయుచున్న వాని వలె (గాలి మొ. వానిని) చలించుటచే విభజించు (quasi-pass.) తేలికగా, కష్టముగా మొ. రీతిని రంపముతో కోయుటకు వీలుగా నుండు; (book-binding) గట్టిగా అతుకుకొనుటకు వీలుగా (జతపరచిన కాగితములపై, గంట్లు పెట్టు; *~ bones* (sl.), శస్త్రవైద్యుడు.

saw[2], n. సామెత, నానుడి, లోకోక్తి, (usu. *old* or *wise ~*).

saw[3]. See SEE[1].

sawder, n. *Soft ~*, పొగడ్త, ప్రశంస, మెప్పు.

Sawney, n. Scotland దేశస్థుని పరిహాస నామము, అవివేకి, వెర్రిబాగులవాడు.

sawyer, n. రంపపు పనివాడు, (TOP-~); *కూకటివేళ్ళతో పెకలింపబడి నదిలో కొట్టుకొని ప్రోయెకి లేదా ఒడ్డుపట్టిన చెట్టు, (named as sawing up & down); కొయ్యను తొలిచి రంధ్రములు చేయు పురుగుల రకములు.

sax, zax, n. రాతిపలకలలో మేకులు దూర్చు రంధ్రములు చేసెడి వాడిమొనగల కత్తి.

saxatile, a. (nat. hist.). రాళ్ళపైగాని, రాళ్ళలోగాని నివసించెడి, పెరిగెడి.

saxe, n. || ఒకరకపు ఫోటో కాగితము; ఒక విధమైన రంగు, = SAXON *blue*. [F]

saxhorn, n. ఏడు సైజులలో తయారుచేయు ఒక ఇత్తడి వాద్యము- వీనిలో చివరి చిన్న మూడు సైజులు tubas అనబడును. [కని పెట్టినవాడు A. *Sax*].

saxicoline, -lous, aa. (nat. hist.). = SAXATILE.

saxifrage, n. Alps పర్వతములలోను, రాతి నేలలలోను పెరుగు ఒక జాతిమొక్క (దీని ఆకులు గుబురుగానుండి శిఖదేలి యుండును. ఇది తెలుపు, పసుపుపచ్చ, ఎరుపు రంగులలో గుత్తి పూలు పూయును).

Saxon, n. & a. 1. ఐదవ, ఆరవ శతాబ్దాలలో Briton ను జయించిన Germanic జాతి వ్యక్తి లేదా ఆ జాతి భాష; (often *Old ~*), = ANGLO-SAXON, ~DOM n.; నేటి Saxony రాష్ట్రవాసి; ఆంగ్లభాషలోని Germanic లక్షణములు, (opp. Latin or

Romanee). **2.** adj. Saxon లకు సంబంధించిన, (~ *architecture* ఇంగ్లండులో Norman శిల్పకళకు ముందు వ్యాప్తిలో ఉన్నట్టి Roman సంబంధియగు మొరటువాస్తు పద్ధతి); Saxon భాషా సంబంధమైన (~ *words*, ఆంగ్లములో నున్న Germanic పదములు), ~ISM(2, 4), ~IST(2), nn.; ~ *blue*, నీలిమందును ఖాస్వరికామ్లములో కలిపి తయారుచేయు ఒక అద్దకపు రంగు. ~IZE(2,3) v.i. & t.

saxony, n. మెత్తని ఉన్ని, ఆ ఉన్నితో తయారగు వస్త్రము. [*S*~ in Germany]

saxophone, n. clarinet వంటి వేర్వేరు సైజులలో నుండు మీటలు గల ఇత్తడి వాద్యము.

saxtuba, n. పెద్ద సైజు SAXHORN.

say[1], n. (now rare). మేలురకపు ఉన్ని వస్త్రము.

say[2], v.t. & i. (*said*; 3rd sing. pres. *says*, arch. *saith*; arch. 2nd sing. pres. ~*st* or ~*est*, past *saidst*, rarely *saidest*). **1.** చెప్పు, పలుకు, ఉచ్చరించు (~*the word*, ఆజ్ఞ మొ. ఇచ్చు); ~WHEN; ~ *no more*, మాటాడకు, నోరు మూసుకో; ~ *a good word for*, ప్రశంసించు లేదా మన్నించు; *to be said* or *sung*; ~ *no*, *yes*, (క్రమముగా) ప్రార్థన మొ. వి నిరాకరించు, ఆమోదించు, మంజూరు చేయు, నిరాకరించు; ~ *out*, ఒక విషయము నిర్ధరించు లేదా అంగీకరించు, సమగ్రముగా లేదా ఖండితముగా ప్రకటించు; ~ one *nay*, అతనికి ఏదో ఒకటి నిరాకరించు; *has said his* ~, తాను చెప్పవలసినది చెప్పి ముగించెను; ~ *lesson*, గురువుగారికి పాఠము ఒప్పచెప్పు; ~ *grace*, *prayer*, ప్రార్థన చేయు; ~ *something*, సంగ్రహముగా ఉపన్యసించు; *that is to* ~, అనగా, as *the whole family,that is to* ~ *four persons*, also = or at least, as *he never went, that is to* ~ *it is not recorded that he did*, also ellipt. ~ in giving sum in words after figures, as *Rs. 500* ~ *five hundred rupees*; *he said 'You lie'*; ~*s* or *said he* etc , *said I*, ~*s I*, colloq., సామాన్య వ్యవహారములో సంభాషణను మరల చెప్పవలసివచ్చినపుడు, ~*ing* & *doing*, మాటలు, చేతలు; || *I* ~, (చూడుడి) శ్రోత యొక్క అవధానమును వాకర్షించుటకు, సంభాషణ నారంభించుటకు, ఆశ్చర్యమును వెల్లడించుటకు వాడు మాట, as *I* ~, *who was that?*, *I* ~, *what a beauty!*, or in same sense *I*~*!* alone). **2.** ప్రవచించు, వాగ్దానము చేయు, (*he* ~*s all men* or *that all men are liars*; *you said you would*; DARE~; *they* ~, *it is said*, వదంతులు ప్రకటించు విధములు; *it* ~*s in the Bible*, the Bible ~s; *goes without* ~*ing*, చెప్పనక్కరలేదు; *hear* ~, చెప్పిన దానిని గమనించి వినుము; *so he* ~*s*, *he* ~*s so*, *you may well* ~ *so*, మీ మాట పూర్తిగా యుక్తమైనది). **3.** మాటాడు, భాషించు (rare); ~ *away*, నీవు చెప్పదలచినది చెప్పుము; *he said & turned his back*, కథనాత్మకమగు కవిత్వము మొ. వానిలో). **4.** ప్రకటించు, మాటలలో వ్యక్తపరచు, (*that was well said*). **5.** ఉదాహరించు, వాదించు లేదా మన్నించు, (*there is much to be said on both sides*; *have you anything to* ~ *for yourself?*) **6.** అభిప్రాయమును లేదా నిర్ణయమును ప్రకటించు, (*there is no* ~*ing*, *it is hard to* ~, *who it was*; *I cannot* ~, అదా యిదా అని నాకు తెలియదు; *do* ~ *which you will have*; *what* ~ *you to a theatre ?*, అది నీకిష్టమైన విషయమేనా?; *& so* ~ *all of us*, మరియు అది మీ అందర అభిప్రాయము కూడ. **7.** ఉదాహరణగా గైకొను, ఊహించు, (నియమిత సంఖ్య మొ. వాని) ఇంచుమించు దగ్గరగా గైకొను; (*let us* ~, or usu. ellipt. ~, *any country*, *let us* ~ *Sweden*, *might do the same*; *well*, ~ *it were true*, *what then?*; *a few of them*, ~ *a dozen or so*). **8.** n. (చెప్పదలచిన అంశమును చెప్పు అవకాశము) ఆ చెప్పదలచిన అంశము, నిశ్చయములో భాగము వహించుట, (~ *your* ~; *let him have his* ~; *had no* ~ *in the matter*).

saying, n. కృదర్థములలో; ముఖ్యముగా సామెత, లోకోక్తి, (*as the* ~ *is* or *goes*, సామెత మొ.వానిని ఉట్టంకించు విధము).

Say(y)id, Said, nn.Varr.of SEID. [Arab.]

***sbirro*,** n. (pl. ~*ri*)· ఇటలీలోని రక్షక భటుడు. [It.]

scab, n., & v.i. **1.** కురుపుపై ఏర్పడిన పక్కు, గాయపుమచ్చ, కొన్ని జంతువులకు వచ్చు గజ్జి వంటి చర్మవ్యాధి, fungous మొక్కలకువచ్చు చీడ మొ. వి,అయోగ్యుడు, నీచుడు, మలినుడు, తుంటరి, నమ్మె మొ. వానిలో చేరుటకు నిరాకరించు పనివాడు; తోడిశ్రామికులకు ద్రోహముచేయువాడు; ~ *wort*, ఘాటైన సువాసనగల ఆకులు, వేళ్ళుగల ఒక మొక్క. ~bED[2], ~bY[2], aa , ~biLY[2] adv., ~biNESS n. **2.** v.i. (కురుపు మొ. వి) పక్కుకట్టు, మానిపోవు, మానుపట్టు.

scabbard, n. ఖడ్గము మొ. వాని ఒర, తుపాకి చివరిబాకు మొ. వాని ఒర, (*fling*, *throw*, *away the* ~, తుదివరకు నిలిచి పోరాడుటకు సంసిద్ధుడగు); ~-*fish*, కత్తి ఆకారపు తెల్లని సముద్రపుచేప, ఒరమీను.

scabies, n. గజ్జి, చీడ; చిడుము.

scabious, a. & n. **1.** పక్కుకట్టిన, చీడ పట్టిన. **2.** n. pincushion ఆకారములోఉండు నీలి, ఎరుపు, తెలుపు పూలుపూయు ఓషధి జాతులు.

scabrous, a. (Zool., bot. etc.). గరుకైన ఉపరిభాగముగల; (సాహిత్యము, విషయము, సన్నివేశము మొ. వి) నేర్పుతో, చాతుర్యముతో నిర్వహించవలసిన, సముచితముగా నిర్వహించుటకు కష్టమైన. ~NESS n.

scad, n. ఒక పెద్ద సముద్రపుచేప.

scaffold, n., & v.t., **scaffold|ing,** n. **1.** నేరస్థులను ఉరితీయు నిమిత్తము కలపతో నిర్మించిన ఎత్తైన వేదిక, (~; *the* ~, ఉరిశిక్ష) లేదా అరుదుగా (~, ~*ing*, వస్తువులను ప్రదర్శించుటకు, ప్రేక్షకులు కూర్చొనుటకు ఏర్పరిచిన పరంజామంచె; (usu. ~*ing*) ఇళ్ళు మొ.వి కట్టు తాపీపనివారు ఇంటిపై భాగమున తాపీపనిచేయుటకు తాత్కాలికముగా కట్టుకొను అంచెలమంచె, (~*ing*); ఆ మంచె కట్టు సామగ్రి; (anat., embryol.): ~, ~*ing*),ఒక నిర్మాణమున కాధారమైయుండు చట్టము (*the* ~ *of the skull*); ~*ing pole*, సారువకు ఆధారమగు పొడవైన స్తంభము. **2.** v.t. (ఇంటి ప్రక్క) సారువ కట్టు.

***scaglia*,** n. (ఇటలీలోని) ఎర్రని సున్నపు రాయి. [It.]

scagliola, n. గార (లేదా గచ్చు) వజ్రము అనుబంక మొ. వానితో వేర్వేరు రంగులలో తయారుచేసిన కృత్రిమశిల, గారశిల, గచ్చు రాయి.

scalable, a. SCALE¹, ², ³ యొక్క కృదర్థములలో.

scalariform, a. (bot., zool.). నిచ్చెన ఆకారములో ఉన్న నిచ్చెనవంటి, మెట్లుమెట్లుగా ఉన్న (పురుగుల రెక్కలలోని ఈనెలు ఒకటి విడిచి మరియొకటిగా, దఃసరి, వలుచని పొలుసులు గల నిర్మాణము మొ.వి).

scalawag, **scalla-**, **scally-**, ~ సరియైన పోషణ లేని జంతువు; అప్రయోజకుడు; పోకిరి, తుంటరి. [U.S. sl.]

scald¹, v.t. & n. **1.** సలసలకాగిన ద్రవపదార్థముతో, లేదా ఆవిరితో (మనిషిని, చర్మమును, జంతువును) కాల్చు, బొబ్బ లెక్కునట్లు చేయు, (*was ~ed to death by the steam*; *~ing tears*; మితిమీరిన దుఃఖముచే వచ్చు కన్నీళ్ళు, వేడి కన్నీళ్ళు), (పాలు) పొంగువరకు కాచు (*~ed cream*, మరగ గాచిన పాలమీగడ). ~ER¹ (2) n., ఉడుకునీళ్ళతో పాత్రను కడుగు, **2.** n. వేడినీళ్ళు మీదపడి ఏర్పడు బొబ్బ (*for ~s & burns*).

scald², **sk-**, n. (ప్రాచీన Scandinavia లో) మహాపురుషులపై కవిత్వము వ్రాసి గానము చేయు కవి. **scaldIC** a. [ON]

scald-head, n. పిల్లలకు తలపై కురుపులు లేచు 'మాద' అను వ్యాధి.

scale¹, n., & v.t. & i. **1.** (చేప మొ. వాని) పొలుసు. **2.** చేప పొలుసువంటి భాగము, ఉదా. గాయపై పొట్టు, ధాన్యపు పొల్లు, తొలుత మొలిచిన చిగురు లేదా డెక్క, మొగ్గ క్రింది చిన్న ఆకు, సీతాకోక చిలుక, చిమ్మట మున్నగువాని యందలి రూపు మారిన వెంట్రుక, ఎర్రగడ్డ మొ వాని యందలి పై పొర, చర్మపు పొర, పక్కు, త్రుప్పుపట్టిన యినుము పైపొర. **3.** (Without *a*) boiler మొ. వాని లోపలి భాగమున చేరు దళసరి పూత, incrustation, పళ్లమీద పట్టు గార. **4.** *~- armour*, (తోలు మొ. వానికి) లోహపు పొలుసుల నమర్చి చేసినట్టి armour; *~- board*, అద్దము, పటము, మొ. వానికి వెనుక వేయు పల్చని అట్ట; *~-borer*, boiler tube ల లోపలచేరు మకిలిని తొలగించు యంత్రము; *~-fern*, ఆకుల వెనుక పొలుసులు ఉండు ఒక రకపు ముళ్ళమొక్క; *~-insect*, చెట్లకు పట్టి ఆచ్ఛాదనగా మీద గట్టిబంకను వదలు పురుగు; *~-moss*, పొలుసులనిర్మాణము వంటిఆకులుగల నాచురకములు; *~-winged*, పొలుసుల రెక్కలుగల; *~-work*, పొలుసులవలె ఒకదానిమీద ఒకటి అమరియుండెడి. **scalED**, **~LESS**, **scalY²**, aa., **scaliNESS** n. **5.** vb. (*~ fish, almonds, teeth, iron*) నుండి పొలుసులను తొలగించు (of metal, skin etc) (మీద) పొలుసులు ఏర్పడు, రాలిపోవు; (పొలుసులు) రాలిపోవు.

scale², n., & v.t. **1.** తక్కెడ యొక్క పళ్ళెము (*throw sword into ~*, హక్కును కత్తితో సాధించు; *turn the ~*, లక్ష్యము, పరిస్థితి మొ. వాని విషయమై నిర్ణయముతో వ్యవహరించు); (astron.) *the S~s*, = LIBRA; pl. తక్కెడ (also *pair of ~s*), తూనిక వేయు ఉపకరణము; (*hold the ~s even*, నిష్పక్షపాతముగా వ్యవహరించు). **2.** v.t. (rare) తక్కెడతో తూచు, తూచబడిన వస్తువు, త్రాసులో బరువును చూపు, (*~s 10st.*, 100 lb.).

scale³, n., & v.t. & i. **1.** అధిరోహణ క్రమము, ఆ క్రమములో వర్గీకరణము, తరతమ వర్గ వ్యవస్థ, (*is high in the ~ of creation* or *social, intellectual*, etc, *~*; *sink in the ~*, క్రిందివర్గమునకు లేదా స్థాయికి దిగజారు; *at the top, bottom, of the ~*; *sliding ~*, see SLIDE¹). **2.** (mus.). స్వరనిశ్రేణి, (DIATONIC, CHROMATIC, MAJOR², MINOR, ~; *play, sing, run over* one's *~s*, స్వర సాధనచేయు). **3.** (Often *~ of notation*), సంఖ్యామానము (*the ordinary* or *denary* or *decimal ~*, ఒకస్థానముకంటె మరొక స్థానము పదిరెట్లు ఎక్కువగాఉండు దశాంశ మానము; *binary ~*, ఒకట్లు, రెండు, నాలుగులు మొ. రీతిగా తెల్పు ద్విగుణమానము, ఈ మానములో 14 ను ~ 1110 i.e. nought (o)+two+four+eight అని వ్రాయుదురు; *ternery ~*, ఒకట్లు, మూళ్ళు, తొమ్మిదులు మొ. రీతిగా తెల్పు త్రిగుణమానము, ఈ మానములో ~ 112 i.e. two+three+nine అని వ్రాయుదురు, ex 112 = 14; in septenary ~ 20 i.e. nought (o)+two sevens, & in denary ~ 14 i.e. four + ten). **4.** పరిమాణము, సైజు, సాపేక్షమగు కొలతలు, map లు మొ. వానిలో సంఖ్యలను తగ్గించు, మరియు హెచ్చించు, నిష్పత్తి (*philanthropy, armies, on a vast ~*; *a building of small ~ but fine proportions*; *large, small, -~ map*; *to ~*, ఒకే నిష్పత్తిలో తగ్గించుట లేదా పెంచుట; *the ~ to be one to fifty thousand, an inch to the mile, 1/1000*, etc.) **5.** కొలతబద్ద, దానిమీది గుర్తులు, ఆ గుర్తులుగల లోహపరికరము (GUNTER'*s ~*). **6.** vb. (గోడ మొ. ఎత్తైన వానిపైకి or abs.) నిచ్చెనసాయమున గాని, ప్రాకుచుగాని ఎక్కు. **7.** అసలు స్వరూపపు కొలతలకు అనుగుణమైన నిష్పత్తిలో ప్రతిరూపమును ప్రదర్శించు; ఒకే నిష్పత్తిలో కొలతలు తగ్గించు, (*~ up, down*, అసలుకు తగిన నిష్పత్తిలో అంతకన్న పెద్దదిగా లేదా చిన్నదిగా చేయు). **8.** (Of quantities etc.) తదనుగుణమైన కొలతలు కలిగియుండు, కొలతకు కచ్చితముగా సరిపోవు.

scalene, a. & n. **1.** విషమ భుజములుగల (*~ triangle*, విషమబాహుత్రిభుజము, ఏ రెండు భుజములు సమానముగా లేనిది; *~ cone, cylinder*, అక్షము, ఆధార పీఠముపైపు ఒరిగియున్న శంకు, స్తంభాకృతి లేదా త్రిభుజస్థూపము). **2.** n. విషమత్రిభుజి లేదా త్రిభుజస్థూపము, విషమిక.

scall, n. (arch.). పొరలకురుపు (*dry ~*, గజ్జి, చీడ, చిడుము; *moist ~*, కర్పాణి).

scallawag. See SCALAWAG.

scallion, n ఒకరకపు నీరుల్లి లేదా వెల్లుల్లి.

scallop, **sco-** n., & v.t. **1.** రెండు డిప్పలుండు ఒకజాతి నత్త, కాకిచిప్ప, (also *~-shell*) దీని రెండు డిప్పలలో ఒకటి (పూర్వము యాత్రికులు దీనిని badge గా ధరించెడి వారు). **1.** (నేడు) చేపలు మొ. వానిని వండి వడ్డించు పాత్రగా వాడుచున్నారు, ఆ ఆకారములో ఉండు చిన్న పాత్ర; (pl.) కాకిచిప్ప అంచువలె నగలలో నగిషీ చెక్కిన అంచులు. **2.** v.t. కాకిచిప్పలో వండు, (అంచు, వస్తువు మొ. వానిని) కాకిచిప్ప అంచులవలె నగిషీచెక్కు. ~ING¹ (6) n.

scallywag. See SCALAWAG.

scalp, n., & v.t. **1.** తలపై భాగము, ముఖముగాక తక్కిన తలయందలి వెంట్రుకలతోకూడిన భాగము, దీనిని Red Indian లు విజయ చిహ్నముగా శత్రువు తలనుండి కోసి గ్రహింతురు (*take ~*; *out for ~s*, యుద్ధమునకు సిద్ధముగు, often fig. = (ఆటవికముగా) కయ్యమునకు కాలుద్రువ్వుచు); గుండ్రని కొండశిఖరము; క్రిందిదవుడగాక తక్కిన తిమింగలపు తలపై భాగము; *~-lock*, Red Indian లు శత్రువునకు సవాలుగా తలపై

మిగుల్చుకొను చిన్న జుట్టుపాయ, పలక. ~LESS a. 2. v.t. తలపై చర్మమును, జుట్టును తీసివేయు; తీవ్రముగా, ఆటవికముగా విమర్శించు.

scalpel, n. శస్త్రవైద్యుని చిన్న తేలికకత్తి (కలమువలె పట్టుకొను పిడిగల ఆకృతిగలది).

scalper, scauper, n. చెక్కడపు పనివాళ్ళు తొలుచుటకువాడు చిన్న ఉలి.

scalpriform, a. ఉలిఆకారపు (కొరపళ్ళకు సంబంధించిన).

scammony, n. తీవ్ర విరేచనకారియగు నొక జిగురుపదార్థము(ను ఇచ్చు ఆసియాలోని కాశీరత్నము మొ. పూలమొక్కలజాతి తీగ).

scamp¹, n. పోకిరి తుంటరి, మోసగాడు (ఇది చనువుగల వ్యక్తులయెడల సరసోక్తిగా కూడ ఉపయోగింపబడుచుండును). ~ISH¹ a.

scamp², v.t. (పని మొ. వి) అరకొరగా చేయు, అసంపూర్ణముగా చేయు.

scamper, v.i., & n. 1. చెదరిపోయిన జంతువులు, ఆటలాడుకొను పిల్లలు హఠాత్తుగా పారిపోవు, చెల్లాచెదరగు, అట్లు పారిపోవు; take ~ *through*. 2. n. ఆతురతతో తీయు పరుగు, పలాయనము; వినోదముగా చేయు గుర్రపు స్వారి, హడావిడి పర్యటన లేదా గ్రంథపఠనము (*through Normandy, Dickens*, etc.).

scan, v.t. & i. (-nn-). 1. (పద్యపాదము మొ. వానిలోని) గురులఘువులను, గణములను పరిశీలించి ఛందోలక్షణమును పరిచూచు; గణవిభాగమును సూచించుచు చదువు; ఛందోలక్షణము సరిపోవు (*line does not* ~); గణములుగ విడదీసి చదువుటకు వీలుగానుండు (*line will not* ~, ~*s smoothly, badly*). 2. ముఖము, దిఙ్మండలము, మొ. వాని అన్ని భాగములను వరుసగా పరిశీలించు. 3. (television). (దృశ్యచిత్రమును) ప్రసారార్థమై వెలుగునీడలుగా పరివర్తించు. 4. (radar). (నిర్దిష్ట ప్రాంతములో) నియంత్రితకిరణమును ప్రసరింపజేయు.

scandal, n. సంఘమునకు కలుగు కోపము, అట్టి కోపము కలిగించు వస్తువు, ముఖ్యముగా అపవాదు, కళంకము, దుర్భాష, (*it is a* ~ *that such things should be possible*; *a grave* ~ *occurred*; *gave rise to* ~); పరరంధ్రాన్వేషణ ప్రసంగము, కొండెము; ~MONGER n.; (law) ప్రజాదూషణ, కోర్టులో చేయు అనుచిత దూషణ ప్రసంగము, (cf. LIBEL, SLANDER). ~OUS a., ~ousLY² adv., ~ousNESS n.

scandalize¹, -ise, v.t. అపనింద వేయు, అపవాదు వేయు, మర్యాదకు భంగము కలిగించు, అసహ్యము పుట్టించు.

scandalize², -ise, v.t. (naut.). (ఓడ తెరచాప) విస్తీర్ణము తగ్గించు, చిన్నదిగా చేయు.

scandalum magnatum, n. (hist.). గౌరవనీయులకు పరువునష్టము కలిగించుట. [med.L]

Scandinavian, a. & n. Scandinavia (Denmark, Norway, Sweden & Iceland) కు సంబంధించిన (వ్యక్తి, భాషా, కుటుంబము).

scansion, n. పద్యములోని గణవిభజన, పద్యములో ఛందో విన్యాసము.

scansorial, a. (చెట్లు మొ. వానిని) సహజముగా ఎక్కువాడుకగల, (పక్షులు మొ.వి) చెట్లు ఎక్కుటకు అనుకూలముగా నున్న (పక్షి పాదములు మొ.వి).

scant, a., & v.t. 1. చాలియుచాలని, తక్కువయైన, కొంతగా ఉన్న, (arch., poet., & in isolated phrr., as *with* ~ *courtesy*, ~ *of breath*). ~LY² adv. 2. v.t. (arch.). (సరఫరా, పదార్థము, వ్యక్తి) చాలియుచాలకుండ ఇచ్చు, మితము చేయు, తగ్గించు, అసూయతో అయిష్టముగా ఇచ్చు).

scanties, n. pl. (colloq.). పిల్లల షరాయి, ఇజారు, స్త్రీల బిగుతైన చిన్న చెడ్డి.

scantling, n. (arch.). నమూనా, మాదిరి; స్వల్పము, కొంచెము, మొత్తము; ఒకరి అవసరమునకు తగు సరఫరా; 5 అంగుళములకు తక్కువయైన వెడల్పు, ఘనముగల చిన్న దూలము; ఆ సైజుకు సమానముగా రాయి, కర్ర కోయుటకు నమూనాగా ఉపయోగపడు పది; (ముఖ్యముగా ఓడల భాగముల) ప్రామాణికమైన కొలతలు; పీపా ఉంచెడి పీఠము.

scantly, a. స్వల్పమైన, రవంత, చాలియుచాలని, తక్కువయైన, (opp. *ample*). ~ILY² adv., ~iNESS n.

scape¹, n., & v.t. (arch.). తప్పించుకొను(ట), పారిపోవు(ట) (still in *hair-breadth* ~*s*).

scape², n. (Bot.) primrose వలె ఆకులు లేకుండ పూలుపూయు మూలకాండము; (entom.) కీటకముల మీసాల అడుగుభాగము, ఈకలోని ప్రధానకాండము; వంపుదిరిగిన కొమ్మ; ఆధార స్తంభపు భాగము.

scapegoat, n. (O.T.) యూదుల ప్రధాన మతాచార్యుడు ప్రజల పాపములను ఆవహింపజేసి అడవిలో విడుచు మేక (*Lev. xvi*); ఇతరుల నేరములకు తాను దండన అనుభవించు వ్యక్తి (పాపాలభైరవుడు).

scapegrace, n. తొందరపాటుతనమువలన చిక్కులపాలగు వ్యక్తి. ముఖ్యముగా తరచుగా చిక్కులుతెచ్చుకొను బిడ్డ.

scapement. = ESCAPEMENT.

scaphoid, a. & n. (anat.). 1. పడవ ఆకారపు (~ *bone*, చీలమండలోను, మణికట్టులోను గల యెముక. 2. n. ద్రోణాస్థి, నౌకాభఅస్థి.

scapula, n. (pl. -*ulae*). SHOULDER-blade. [LL]

scapular, a. & n. 1. భుజము యొక్క లేదా భుజము ఎముక తాలుకు (~ *arch*, = *shoulder*-GIRDLE¹; ~ *feathers*, రెక్కకుదురులో పెరిగెడి ఈకలు). 2. n. సన్యాసులు భుజములపై అచ్ఛాదనముగా ధరించు చిన్న ఉడుపు; క్రైస్తవ మతోద్యోగములో చేర్చుకొనునప్పుడు ఇచ్చు badge (ఇందు రెండు గుడ్డముక్కలు రొమ్ముపై వెనుక వేలునట్లు భుజములదగ్గర కట్టబడియుండును) (also ~y); భుజపు ఎముకకు కట్టెడి కట్టు; పక్షి భుజప్రాంతపు ఈక.

scapulo-, comb form of SCAPULA, as ~-*humeral*, ~-*radial*, ~-*ulnar*, scapula & humerus, & radius, & ulna ఎముకలకు సంబంధించిన.

scar¹, n., & v.t. & i. 1. (కురుపు మొ. వి మానిపోయిన తరువాత మిగులు) బొడు, కనుము, (also fig. విషాదచిహ్నము, గుర్తు); ఆకు మొ. వి రాలిన తరువాత మొక్కపై మిగులు గుర్తు. ~LESS a. 2. vb. మచ్చ(లు) ఏర్పడు, మచ్చ(లు) ఏర్పరుచు (esp. in p.p.); మాను, మాన్చు.

scar², scaur, n. నిటారుగాఉండి ఎక్కుటకసాధ్యమగు పర్వతభాగము, ప్రాంతము; సముద్ర తీరస్థ పర్వతాగ్రము.

scarab, n. ప్రాచీన ఈజిప్టునందు పవిత్రమైనదిగా భావింపబడు పేడపురుగు; = foll.; పేడపురుగు ఆకారములోనుండి అడుగుభాగమున సంకేతములు చెక్కి తాయెత్తుగా వాడుచుండిన ప్రాచీన ఈజిప్టుదేశపు రత్నము. [L]

scarabaeid, n. పేడపురుగుల వర్గమునకు చేరిన

కీటకము (including prec., cock-chafer etc.).

scarabaeoid, a. & n. పేడపురుగువంటి, (n. పేడపురుగు ఆకారపు కృత్రిమరత్నము).

scaramouch, n. (arch.). (17 వ శతాబ్దపు ఇటాలియన్ హాస్యనాటకములలో విదూషకుని వంటి పాత్రనుండి వచ్చిన పేరు) దంభములు పలికెడి పిరికివాడు, బడాయికోరు.

scarce, a. & adv. 1. చాలని, సరిపోని, కొరతగా ఉన్న, (usu. pred., ఆహారము, డబ్బు లేదా ఇతర జీవితావసరములకు సంబంధించి); scarcITY n. (*of*, or abs. = ఆహారపు కొరత); దుర్లభమైన, అపురూప మైన, అరుదైన, చూడ వశక్యమైన, (*a ~ book, moth; make oneself ~*, colloq., తరచు కనబడకుండు, అపురూపముగు, keep out of the way). ~NESS n. 2. adv. (arch., poet., rhet.), అరుదుగా.

scarcely, adv. మాత్రమే, కేవలము, బొటా బొటిగా, అక్కడికక్కడికి, (*is ~ seventeen years old, had ~ arrived when he was told that—; I ~ know him*); కచ్చిత ముగా కాదు, జరుగ వీలుకానిది, జరిగినతప్పు, (*you will ~ maintain that; he can ~ have said so*), 'not' కు మృదువైన పర్యాయపదము, (*I ~ think so, know what to say*).

scarcement, n. గోడలోని విడుగు, అట్టి విడుగు వలన ఏర్పడిన చుంచు.

scare, v.t., & n. 1. (ముఖ్యముగా పసిబిడ్డ, మూఢుడు లేదా జంతువు) అకస్మాత్తుగా అదలగొట్టు, వట్టి బెదరింపుచే భయపెట్టు, (*~d face, expression*, etc., భీతిని ప్రకటించు నట్టివి; *~ away*, భయపెట్టి పారద్రోలు; విత్తనము వేసిన పొలము మొ. వానినుండి (పక్షులను) దూరముగా ఉంచు; *~ crow*, పొలములో పక్షులు రాకుండుటకై ఉంచెడి దిష్టిబొమ్మ, బూచి, వికృతమైన వస్త్రధారణ గల వికారముగా కనబడెడు లేదా బక్క చిక్కిన వ్యక్తి. 2. n. అకారణమైన భీతి, (ముఖ్యముగా యుద్ధము, దండయాత్ర మొ. వానిని నిరాధారముగా ఊహించి కల్పించు కొన్న భీతి); ~MONGER, n.; వాణిజ్య రంగములలో భయాందోళనలు; *~-head(ing)*, వార్తాపత్రికలలో అమితభీతిని కల్గించు పతాక శీర్షిక.

scarf[1], n. (pl. *-fs, -ves*). కంఠమును చుట్టు లేదా భుజములమీద లేదా జందెపువాటముగా అలంకారమునకై కాని, వెచ్చదనము కొరకు గాని ధరించు చిన్న రుమాలు; పురుషులు ధరించు necktie; (*||~-pin, -ring*, ఆ రుమాలు కొసలను కలిపి పట్టియుంచెడు రాళ్ళుతాపిన బంగారు ఉంగరము); *~-loom*, అట్టి చిన్న రుమాళ్ళు చేయు మగ్గము; *~-skin*, పొట్టుపొట్టుగా ఊడివచ్చు చర్మపు పై పొర; (ముఖ్యముగా గోళ్ళ క్రింది చర్మము); *~-wise*, ఒక భుజమునుండి ఇంకొకవైపు జందెపువాటముగా. ~ED[2] a.

scarf[2], v.t., & n. 1. (కలప, లోహము లేదా తోలు- వీని ముక్కల) కొసలను ఏట వాలుగా చెక్కి ఒకటిగా అతుకు; (whale చేపను) ముక్కలుగా కోయు. 2. n. రెండు కలప ముక్కల లేదా తోలుముక్కల అతుకు, (also *~-joint*); రెండు లోహపు ముక్కల అతుకు (also *~-weld*); గాడి.

scarificator, n. కృదర్థములలో; ముఖ్యముగా పలకాలములో పలుచోట్ల చర్మముపై గంట్లు పెట్టు శస్త్రచికిత్సా పరికరము. [mod. L]

scarifier, n. కృదర్థములలో; esp. : = prec.; మట్టిని గుల్లచేయు వ్యావసాయిక పరికరము; రోడ్లు పగులకొట్టు యంత్రము.

scari|fy, v.t. (Surg.) శస్త్రవైద్యములో కత్తితో పైపైన గంట్లు పెట్టు, చర్మమును పైపైన కోయు, (fig) తీవ్ర విమర్శ మొ. వానితో మనస్సు నొప్పించు; యంత్రముతో (మట్టిని) కదిలించు. ~FICATION n.

scarious, a. (bot.). పలుచని, ఎండిన, మరియు పొరలుపొరలుగా ఉన్న (ఆకులు మొ.వి).

scarlatina, n. ఎర్రని దద్దుర్లతో వచ్చు ఒక అంటు జ్వరము. [It.]

scarlet, n & a. సిందూరవర్ణము, (-పు), అరుణవర్ణము (-పు); ఎర్రని వస్త్రము లేదా దుస్తులు, (*dressed in ~*); *~ fever*, ఎర్రని దద్దుర్లతో వచ్చు ఒక అంటుజ్వరము; (joc.) సైనికులపై గలుగు మోహము; *~-grain*, రష్యా, టర్కీ దేశములలో కెంపువర్ణ ద్రవ్యము నిచ్చెడి ఒక పొరల పురుగు; *~-hat*, క్రైస్తవ మతాధికారి టోపీ, (allus.) cardinal పదవి; *~ rash*, ఎర్రని దద్దుర్లు; *~ runner*, ఎర్రని పూలు పూయు బటానీ జాతి తీగ మొక్క; *~ woman, whore*, (నిందా సూచక ప్రయోగము), Roman Catholic మతము.

scaroid, a. & n. Scarus జాతికి చెందిన (చేప), scarus ను పోలిన.

scarp, n., & v.t. 1. కందకపులోపలి ఏటవాలు గోడ (cf. COUNTERSCARP); ఏదైనను నిటారుగానుండు వాలు. 2. v.t. (వాలును) లంబముగా లేదా నిట్టముగాచేయు, (కంద కపు) లోపలిగోడను నిట్టముగాచేయు; (p.p., కొండపార్శ్వము మొ. వి) నిటారుగా ఉన్న, మిక్కిలి వాలుగాఉన్న.

scarus, n. Wrasse కుటుంబమునకు చెందిన ఉజ్జ్వలమైన వర్ణము, చిలుకముక్కువంటి ముక్కుగల ఒకరకపు చేప (also *parrotfish*).

scat, int., & v.i. & t. (colloq.). తొలగి పోవు; (vb.) కసరికొట్టు, తరిమివేయు.

scath|e, v.t., & n. 1. ముఖ్యముగా పిడుగు లేదా ఎండవెట్టి హానికలిగించు (now rare exc. in, తీవ్ర భాషణములను గూర్చిన అతి శయోక్తిగా; *~ing sarcasm, ridicule, remarks*; ~ingLY adv.); (in neg. context) చెక్కుచెదరజేయు (*shall not be ~ed*; esp. *unscathed*). 2. n (rare usu. in neg. context). హాని, క్షతి, (*without guard from ~e*). ~eLESS a. (usu. pred.).

scatology, n. పురీషవిజ్ఞానము, మూత్రపురీష పరీక్ష లేదా అశ్లీల సాహిత్యవిమర్శ.

scatophagus, a. పేడతినెడి.

scatter, v.t. & i., & n. 1. అటుఇటు వెద జల్లు, చెల్లాచెదరుగ విసరు, (*~ seed*); విర జిమ్ము (*~ gravel on road, road with gravel*), చల్లు, చిలుకు; (t. & i.), చెల్లా చెదరుచేయు, చెల్లాచెదరగు, (t. & i.) చెల్లా చెదరైన పలాయనమునందు మరలు మరలు, పారిపోవు, పారద్రోలబడిన, (మబ్బు, ఆశలు) చెదరిపోవు, (కాంతి) విరజిమ్ము; తుపాకి గుండ్లను విస్తృతరీతిలో పంపు, వదలు; (p.p.) ఒక్కచో లేనట్టి, దూరదూరముగానున్న, చెదురుమదురుగానున్న, (*~ed hamlets, garrisons, instances*). *~-brain*, లక్ష్యశుద్ధి లేని వ్యక్తి; *~-brained*, చిత్తవిక్షేపముతో కూడిన. 2. n. వెదజల్లుట, (ఒకసారి కాల్చి నప్పుడు తుపాకి) వదలెడి గుండ్లు. ~ingLY[2] adv.

scatty, a. (sl.). మనోదార్ఢ్యములేని, దుర్బల మనస్కుడైన.

scaup(-duck), n. నీటిలోమునిగి అడుగున జీవించగల బాతులజాతి.

scauper. Var. of SCALPER.

scaur. See SCAR².

scaveng|er, n., & v.i. 1. పాకీవాడు,వీధులు, పాకీదొడ్లు శుభ్రముచేయువాడు, క్రుళ్ళిన మాంసము తిను ఒక జంతువు, (esp. *~er beetle, -crab*), అపవాదులు మొ. నీచవిషయములతో వినోదించు రచయిత మొ. వారు; ~e (by back formation) v.t. & i., (also) అంతర్దహన యంత్రములోని సిలిండర్‌నుండి కాలిపోయిన gas మొ. వానిని వదలిపెట్టు. ~ERY(2,5) n **2.** v.i. పాకీవాడుగాఉండు, పనిచేయు.

scazon, n. గ్రీక్, లాటిన్ భాషలలోని ఒక ఛందస్సు, ⏑–⏑⏓ గణముతోకాకుండ ⏓– –⏓ గణముతో అంతమగు iambic ఛందస్సు (ఇది చిన్న పద్యములలో ఉపయోగింపబడును); కుంటుచు నడచెడి ఇతర చ్ఛందస్సులు.

***scena*, n.** (mus.). సంగీతరూపకములోని ఒక దృశ్యము, అందలి ఒక భాగము; విస్తృతమైన స్వగతగీతము. [It.]

***scenario*, n.** (pl. *~s*). నాటకములోని దృశ్యముల విభాగము, పాత్రల ప్రవేశము మొ. వానిని సూచించు పట్టీ, దృశ్యసంగీత నాటకపు పాఠ్యపుస్తకము; లిఖితరూపమున నున్న నాటకము, (చలనచిత్రపు) దృశ్యములు మొ. వాని వివరణ. [It.]

scend. See SEND².

scene, n. 1. రంగస్థలము, (arch.; still in fig. use. *quit the ~*, esp. = చనిపోవు); రంగస్థలమును పోలినట్టి ప్రదర్శనవేదిక, (*this world is a ~ of strife*). **2.** (నాటకము మొ. వానిలో) సంఘటనలు జరుగు చోటు, (*the ~ is laid in India; the ~ of the disaster was North Sea*). **3.** (నాటకములోని) అంకము లేదా (ముఖ్యముగా ఫ్రెంచి నాటకములలో) అంకములలోని ఉపవిభాగము, (*in the third ~ of Act II; Act II, ~ iii, l. 220; the famous duel ~*; CARPENTER-~); (transf.) వ్యక్తి జీవితము మొ. వానిలోని ఒక సంఘటన లేదా ఒక భాగముయొక్క వర్ణన, (*~s of clerical life, from a goldfield,* etc.), అట్టి వర్ణనకు అవకాశమిచ్చు, జరిగిన సన్నివేశము (*distressing ~s occurred*), అతిశయోక్తి ముఖ్యముగా ఆవేశముతో కూడిన ప్రసంగము (*now don't make a ~*). **4.** కాన్వాసు, కర్ర మొ. వానితో చేయబడిన రంగస్థలపు తెర, యవనిక, (*behind the ~s*, తెరవెనుక usu. fig. = లోపలి గుట్టు; CARPENTER-~; *~s painted by —; set ~*, పలుభాగముల కలయిక వలన ఏర్పడు యవనిక; DROP-SCENE); (transf.) తెరమీది దృశ్యమును బోలు అద్భుత ప్రకృతిదృశ్యము (*a silvan, desolate, ~; a ~ of destruction; change of ~*, స్థలము మార్పు, ముఖ్యముగా ప్రయాణము వలన ఏర్పడినది). **5.** *~-dock*, రంగస్థల సమీపమున తెరలు భద్రపరుచు తావు; *~-painter*, రంగస్థలపు తెరలపై దృశ్యములు చిత్రించు చిత్రకారుడు; *~-painting*, రంగస్థల దృశ్యము; *~-shifter*, నాటకశాలలో తెరలు మార్చు పనివాడు.

scenery, n. నాటకరంగము మీది యవనికలు మొ.వి; (ఒక ప్రాంతపు) ప్రకృతిదృశ్యము, రమ్య దృశ్యము (*the ~ is imposing, tame*).

scenic, a. రంగస్థలము తాలూకు, రంగస్థలము మీది, (*~ performances*); ప్రదర్శనాత్మకమైన, చిత్రమయమైన, (చిత్రము మొ.) కథానిరూపకమైన, సన్నివేశ నిరూపకమైన, (భావములు మొ.) నటనమైన, కృతకమైన, తెచ్చిపెట్టుకున్న: *~ railway*, పెద్ద సంతలు మొ. వానిలో ఆకర్షణగా కృతకప్రకృతిదృశ్యముల నడుమ పోవుటకు ఏర్పరచు చిన్న రైలు మార్గము. scenICALLY adv.

scen|ography, n. యథాదృష్టలేఖనము, దృశ్యచిత్రణము (ముఖ్యముగా కన్పించెడి రీతిలో చిత్రించిన భవనము తాలూకు రూపచిత్రము). ~oGRAPH(1), ~oGRAPHER nn., ~oGRAPHIC a., ~ographICALLY adv.

scent, v.t. & i., & n. 1. పసిగట్టు, వాసన వలన గ్రహించు, (*~ game* etc.), (fig.) మోజరగుటను లేదా ఉనికిని శంకించు (*~ treachery, a job*); *~ out*, వాసనను బట్టి వెదకి కనుగొను; సుగంధిలము చేయు (*rose, carrion, ~s the air*), (చేతి రుమాలు మొ. వానికి సువాసన కల్గించు (*~ed soap, tobacco*); వాసన చూచు, (*goes ~ing about; lifts its head & ~s the air*). **2.** n. సువాసన, పరిమళము, ముఖ్యముగా ఇంపైనది, ఒకదానినుండి వెలువడునది లేదా ఒక వస్తువునకు సంబంధించినది (*the ~ of hay*); ~LESS a.; (hunt.) అడవి జంతువు తాను పోయిన దారిలో వేటకుక్కలు గ్రహింపగల్గు రీతిని వదలిన వాసన, (often fig.; *follow up, lose, recover*, etc., *the ~*, lit., & of investigation; *on the ~*, కీలకము గ్రహించి: *put off the ~*, కృత్రిమ సూచనలతో మోసగించు; COLD¹, HOT¹, ~); paper-chase ఆటలో దారిలో గుర్తుగా చల్లు కాగితపు ముక్కలు, (*false ~*, సరియైన దారిని వెంబడింపకుండ ఏమార్చుటకై విడువబడు కాగితపు ముక్కలు, also fig.); పసిగట్టగలశక్తి, వాసనలలో భేదమును గుర్తింపగల, ఉన్నదానిని కనిపెట్టగల శక్తి (*some dogs have practically no ~; keen-~ed: has a wonderful ~ for snobbery, young talent*, etc.); అత్తరు. **3.** *~-bag*, కొన్ని జంతువుల దేహములలో పరిమళ పదార్థములుండు తిత్తి, వేటయందు నక్కకు ప్రతిగా వాడబడు సువాసన గల గింజల తిత్తి; *~-bottle*, అత్తరు సీసా; *~-gland*, కస్తూరి, పునుగు మొ.వి స్రవించు గ్రంథి; *~-organ*, సువాసన ద్రవ్యముండెడి తిత్తి లేదా గ్రంథి; (-)~ED² a. (*~ed caper*, ఒకరకపు టీ; *~ed fern*, నిమ్మవంటి సువాసననిచ్చు ఒక అడవిమొక్క).

scepsis, *sk-, n. తాత్త్విక సందేహము, తత్త్వశాస్త్రములోని సందేహవాదము. [Gk]

sceptic, *sk-, n. ప్రాచీన లేదా నవీనకాలపు సంశయవాది, నిశ్చయజ్ఞానము అసాధ్యమని వాదించువాడు; వివిధ మతసిద్ధాంతములందలి సత్యమును శంకించువాడు, నాస్తికుడు, మతమును గౌరవింపనివాడు; (pop.) శూన్యవాది; ఏ సత్యమునుగాని, సిద్ధాంతమునుగాని విశ్వసింపలేని నిత్యశంకితుడు. ~ISM(3) n. [F]

sceptical, *sk-, a. సందేహించెడి, విమర్శించు స్వభావముగల, విశ్వాసములేని; PYRRHONISM ను అంగీకరించెడి, నిశ్చయజ్ఞానము సాధ్యముకాదనెడి; నాస్తికుల భావములను అవలంబించెడి, బలపరచెడి, ఆ భావములచే ఉత్తేజితుడైన. ~LY² adv.

sceptr|e, n. రాజదండము, రాజాధికారము, సార్వభౌమత్వము. ~ED², ~eLESS, aa.

***schadenfreude*, n.** పరుల దురదృష్టము చూచి పొందు ఆనందము, ఈర్ష్యతో కూడిన ఆనందము. [G]

schappe, n. పనికిరాని పట్టు పోగులతో నేయబడిన వస్త్రము. [G, = silk waste]

schedule, n., & v.t. 1. (దస్తావేజు మొ. వానికి అనుబంధముగ చేర్చు ఆస్తి మొ. వాని) తఖ్తీలు, వివరముల పట్టీ, ప్రధాన పత్రమునకు అనుబంధముగా ఉండు పట్టీ మొ. వి; నియమితకాల వివరణ పట్టీ; ~*time*, (రైలు బండ్లు మొ వాని) నియమిత కాలము, (*on* ~, సకాలములో). 2. v t. పట్టీ తయారు చేయు, పట్టీలో చేర్చు.

scheelite, n. (min). పలువర్ణములు గలిగి మెరసెడి, స్ఫటికములలో లభించు calcium tungstate అను ధాతువు.

scheik. = SHEIKH.

schem|a, n. (pl. ~*ata*). ముఖ్యాంశసూచిక, విషయసంగ్రహ వివరణ రేఖామాత్రసూచన, రేఖాచిత్రము; (log.) ప్రతిపాదన రూపము; (gram., rhet) అలంకారము; (Kantian philos.) సామాన్య విధము, ప్రధాన ధర్మము, ఒక వర్గములోని వ్యక్తులలో సమానముగా కనిపించు లక్షణము. ~atIC a., ~atICALLY adv.

schem|e, n., & v.i. & t. 1. ఉద్దిష్టమైన లేదా ఆచరింపబడుచున్న పథకము, పన్నుగడ, యోజన, వ్యూహము, (~*e of colour*, చిత్రము మొ. వానిలో వివిధవర్ణ సంయోజన క్రమము, వర్ణవిన్యాసము); వర్గీకరణ పట్టీ, నియమితకాలసూచి, పట్టీ; సంక్షిప్త వివరణ, ముఖ్యవిషయముల పట్టీ; ఒకానొక కార్యము యొక్క ప్రణాళిక; కృత్రిమమైన లేదా రహస్యమైన పన్నాగము. 2. vb. ప్రణాళిక తయారుచేయు, వ్యూహము పన్ను, ముఖ్యముగా రహస్య విధానమున కుట్ర పన్ను (*to* do, *for*, or abs.). ~ER[1] n., ~ING[2] a. సాధించుటకై పథకము వేయు.

scherzando, (mus. direction.) అలవోకగా, ఉల్లాసముగా. [It]

scherzo, n. (pl. ~*s*). ఉత్సాహముతో కూడిన వినోద గీతము. [It.]

Schiedam, n. హాలెండు దేశపు సారాయి, gin.

schilling, n. ఆస్ట్రియాలోని ఒక నాణెము, 100 groschen లతో సమానము. [G]

schipperke, n. ఒకజాతి పెంపుడుకుక్క. [Du.]

schism, n. (సమాజములో) చీలిక లేర్పరుచుట, విచ్ఛేదనము, (rare in gen. sense), సిద్ధాంతము, క్రమశిక్షణ—అనువానిలో నేర్పడిన భేదాభిప్రాయములు కారణములుగా ఒక చర్చి రెండుగా చీలిపోవుట, అట్లు చీలిక లేర్పరుచు నేరము.

schismatic, a. & n., -ic|al, a. 1. మత విభేదములు కలిగించెడి లేదా అట్టి తలంపు గల, ~alLY[2] adv. 2. n. మతవిభేదములను పుట్టించు అభిప్రాయములు కలవాడు, విభేదములతో విడిపోయిన, చర్చికి చెందిన వ్యక్తి.

schist, n. భిన్నస్తర శిల, వేరువేరు ఖనిజముల పొరలు గల శిల. schistOSE[1] a.

schizanthus, n. చీలిన ఆకులతో గూడి తెలుపు, ఊదా, ఎరుపు పూలుపూయు ఒకమొక్క. [G]

schizoid, a. & n. schizophrenia వ్యాధికి, ఆ వ్యాధిగ్రస్తునకు సంబంధించిన; (n.) ఆ వ్యాధిగ్రస్తుడు.

schizomycete, n. ఏకకణ క్రిముల జాతిలో ఒకటి (కణవిభజనముచే పెంపొందెడు, algae కు fungi కి మధ్యస్థమైన క్రిమి; bacilli, bacteria, microbes మొ. నవి ఈ వర్గములో చేరినవే).

schizophr|enia, n. ఆలోచనలకు, పనులకు, భావములకు సంబంధము లేకుండ వ్యవహరించు ఒక మానసిక వ్యాధి, ఒకరకపు మతిభ్రమణము. ~enIC a. & n.

***schmaltz,** n. (sl.) మధురభక్తి వంటి రసవాదము. [G]

schnap(p)s, n. హాలెండు దేశపు gin వంటి ఒక మద్యము. [G]

schnauzer, n. (జర్మనీలోని) ఒకజాతి పెంపుడు కుక్క; జుంజురు బొచ్చు గలది [G]

Schneider Trophy, n. వివిధ జాతుల మధ్య జలవిమానాల పోటీలో గెలిచిన జాతికి ఇచ్చుటకు 1913 లో Jacques Schneider ఏర్పాటు చేసినట్టిది, (1931 లో Great Britain ఈ trophy ని గెలిచెను).

Schnorkel, n. SNORT[2](కు జర్మను పర్యాయపదము). [G]

schonorrer, n. యూదుభిక్షుకుడు. [Yiddish]

scholar, n. 1. విద్యార్థి, విద్యార్థిని. (arch. or vulg.). 2. (ఒక వ్యక్తికి) శిష్యుడు, శిష్యురాలు. (rhet.). 3. విద్యాభ్యాసము చేయుచున్న వ్యక్తి. (*proved an apt, dull,* ~; *at 90 he was still a* ~). 4 విద్వాంసుడు, పండితుడు, వ్యుత్పన్నుడు; (ముఖ్యముగా ప్రాచీనగ్రీసు, మరియు రోము దేశములలోని)నిష్ణాతుడు, (*a* ~ & *a gentleman*, విద్యావినయసంపన్నుడు). ~LY[1] a., ~SHIP(3) n. 5. (Univv., pub. schh.) పోటీ పరీక్షలలో నెగ్గి ఉచితముగా లేదా తక్కువ జీతముతో విద్యాభ్యాసము చేయువాడు (RHODES ~). ~SHIP(1) n.

scholastic, a & n 1. విశ్వవిద్యాలయములు పాఠశాలలు, విద్యాబోధన దొరలు లేదా ఉపాధ్యాయులు మొ. వానికి సంబంధించిన, విద్యావిషయకమైన, పాండిత్య ప్రాగల్భ్యముతో కూడిన. సాధారణమైన, (*a* ~ *education, post*; ~ *attire, manners, precision, life*; ~ *agent*, ఉపాధ్యాయులకు ఉద్యోగములు కుదుర్చువాడు). 2. Aristotle యొక్క తర్క సంప్రదాయమునకు సంబంధించిన, మధ్యయుగదర్శన సంబంధమైన, (~ *theology*, మూఢవిశ్వాసమును నిర్వచించి వాని ఆధారమున సాగునట్టిది). scholastICALLY adv , ~ISM (2, 3) n. 3. n మధ్యయుగ విశ్వవిద్యాలయ విద్వాంసుడు, SCHOOL[1]man; మధ్యయుగ దర్శన శాస్త్ర లక్షణములుగల ఆధునిక భగవచ్ఛాస్త్రవేత్త; ఒక స్థాయిలోని Jesuit క్రైస్తవ సంప్రదాయ పురోహితుడు.

scholi|ast, n. వ్యాఖ్యాత, టీకాకారుడు, ముఖ్యముగా మహాకావ్యములకు వ్యాఖ్యానమొనర్చిన ప్రాచీన వైయాకరణుడు ~astIC a.

scholium, n. (pl -*ia*). టీకా వివరణ, ముఖ్యముగా ప్రాచీన భాషావేత్త యొనర్చిన కావ్య వివరణము. [med. L]

school[1], n., & v t. 1. పాఠశాల, బడి, విద్యాలయము, ముఖ్యముగా ప్రాథమిక లేదా సాంకేతిక పాఠశాల, (APPROVED, BOARD[1], BOARDING, COMPREHENSIVE, DAY, GRAMMAR, MIXED, NIGHT, NORMAL, PRIMARY, PRIVATE, PUBLIC, SECONDARY, SUNDAY, ~; || *national* ~, బీదల విద్యాభివృద్ధికొరకు National Society చే 1811 లో స్థాపింపబడిన పాఠశాల; *continuation* ~, ప్రాథమిక విద్యతోచాలించి పనిలో చేరువారికి తీరికవేళలలో చదువుకొన వీలగునట్టిది;*evening*-~,*night*-~, రాత్రిపాఠశాల; *free* ~,ఉచిత పాఠశాల; *high* ~, ఉన్నత పాఠశాల; *technical* ~, సాంకేతిక విద్య నొసగు పాఠశాల; *keep a* ~, private గా పాఠశాల నడపు); పాఠశాల భవనము, అందు ఏదేనొక తరగతి ఉండు గది, (*the fifth-form, chemistry,* ~), అందలి విద్యార్థులు, (*the whole* ~ *knows*); పాఠశాల పనిచేయు

కాలము, (*there will be no ~ today; go to ~*, పాఠము వినుము). **2.** విద్యాభ్యాసము, (*go to, leave, ~*, విద్యాభ్యాసము ఆరంభించు, చాలించు; *go to ~ to*, transf., అనుకరించు లేదా నేర్చుకొను); (fig.) శిక్షణయిచ్చెడి లేదా బోధించెడి పరిస్థితులు లేదా వృత్తి, (*in the ~ of adversity; learnt his generalship in a severe ~; the duel is a good ~ of manners*). **3.** మధ్యయుగపు తరగతి గది, (*the ~s*, మధ్యయుగపు విశ్వవిద్యాలయము, అచటి ఆచార్యులు, వారి ఉపదేశములు; *the theology of the ~s; ~ doctors*, యూరపులోని మధ్యయుగ విశ్వవిద్యాలయ ఆచార్యులు, *~men*); || విశ్వవిద్యాలయములో ప్రత్యేకముగా పరీక్షలు జరుపు విజ్ఞానశాఖ (*the history, mathematical, Greats, ~*); విశ్వవిద్యాలయ పరీక్షలు జరుగు హాలు; (pl.) విశ్వవిద్యాలయ పరీక్ష (*in the ~s*, Oxford లో పరీక్షలకు హాజరగుచు లేదా పరీక్షలు నడపుచు; || *in for his ~s*, అభ్యర్థికి సంబంధించిన). **4.** శాస్త్రవేత్తుడు, కళాకారుడు మొ. వారి అనుయాయి వర్గము, సిద్ధాంతము లేదా లక్ష్యము మొ. వాని విషయమై ఒకరియనంతర మొకరుగా స్థానము నలంకరించు వ్యక్తుల పరంపర, (*left no ~ behind him: ~ of Epicurus, Raphael*, etc; *Bolognese, Venetian, Roman, British*, etc., *~*, ఆయా చిత్రకళా సంప్రదాయములు; *lake, romantic*, etc., *~*, ఆయా సాహిత్య సంప్రదాయములు; *peripatetic, Hegelian*, etc., *~*, తత్త్వవిద్యా సంప్రదాయములు; *laissez-faire, blue-water*, etc., *~*, ఆయా రాజనీతి సేవా తంత్రముల సంప్రదాయములు; *Tübingen ~*, వేదాంతమును తార్కికముగా విమర్శచేయు సంప్రదాయము; *a gentleman of the old ~*, ప్రాచీన సంప్రదాయానుసారి). **5.** (mus.). మార్గదర్శిని, (*—'s violin ~, ~ of counter-point*). **6.** || *Old ~ tie*, ఒకానొక సంప్రదాయానుసారులగు వ్యక్తులు పూర్వము necktie ని కట్టుకొనుచుండిన తీరు, (fig.) స్థానికముగాగాని, ఒక వర్గమునందుగాని మనోగతమై కన్పట్టు, అధికమైన స్వాభిమానము, ప్రాంతీయ లేదా వర్గాభిమానము; *~-board*, || 1870-1902 మధ్యకాలమున్న; BOARD[1]-*~s*, ఏర్పరిచిన స్థానిక విద్యాధికార సంఘము; *~-book*, పాఠశాలలో నుపయోగించు పుస్తకము; *~ boy*, బడిపిల్లవాడు, (often attrib., as *~boy slang. mischief, spirits*); || *~-dame*, ప్రాచీన DAME *~* పెంచువాడు; *~-days*, బడిరోజులు, ముఖ్యముగా కడచిపోయినట్టివి; *~ divine*, భగవచ్ఛాస్త్ర సంప్రదాయానుయాయి, *~ divinity; ~ fee(s)*, విద్యార్థుల తలిదండ్రులచే నియమిత కాలములలో చెల్లింపబడు fees; *~ fellow*, ఒకే పాఠశాలలో చదివిన లేదా చదువుచున్న విద్యార్థి; *~ girl* (as *~boy*); *~ house*, పాఠశాల భవనము ముఖ్యముగా గ్రామమందలిది; || *~ house*, పబ్లిక్ స్కూలునందలి ప్రధానోపాధ్యాయుని నివాసము లేదా మధ్యమున్న విద్యార్థుల భోజన మందిరము; *~-inspector*, పాఠశాలల ప్రావీణ్యమును తనిఖీచేయు అధికారి; **~-ma'am, -marm*, colloq., పంతులమ్మ; *~ man*, మధ్యయుగపు (యూరప్‌లోని) విశ్వవిద్యాలయోపాధ్యాయుడు, Aristotle యొక్క తార్కిక పద్ధతితో మత సిద్ధాంతములను పరిశీలించు వేదాంతి; *~ master* ఉపాధ్యాయుడు, ఆడంబరముగా మాటాడు వ్యక్తి; *~ mate*, సహాధ్యాయి; *~ miss*, అనుభవములేని లేదా సిగ్గరియైన పిల్ల; *~ mistress*, ఉపాధ్యాయిని, (*~master*); || *~ pence*, పూర్వము school fees గా ప్రతివారము ప్రాథమిక విద్యార్థి చెల్లించుచుండిన కొద్ది మొత్తము; *~ room*, పాఠశాలలోగాని ఇంటిలోగాని పాఠములు చెప్పుట కుపయోగించు గది; *~-ship*, శిక్షణనౌక; *~-teacher*, ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయిని; *~-teaching; ~-time*, ఇంటిలోగాని స్కూలులోగాని పాఠము బోధించు సమయము, also = *~*-days. **7.** v.t. బడికి పంపు, విద్యాభ్యాసమున కేర్పాట్లుచేయు, (rare), (in common use); ~ING[1] n.: శిక్షణ కరవు, వశంవదుని చేయు, రాగుగా శిక్షణఇచ్చు లేదా అలవడజేయు, ఉపదేశమును పాటింప ప్రేరేపించు, (*must ~ his temper; ~ oneself to patience, to take interest in; will not be ~ed*).

school[2], n., v.i. **1.** కలసి ఈదుచుపోయెడి పెద్ద చేపలగుంపు; *~ fish*, గుంపులుగాతిరుగు చేపల రకము, మందమీను, esp. the menhaden. **2.** v.i.గుంపుగా కూడు.

schoolable, a. వయస్సు మొ. వాని దృష్ట్యా నిర్బంధ విద్యాబోధనకు తగిన.

schooner, n **1.** రెండు, అంతకంటె ఎక్కువ స్తంభములుగల్గి ముందువెనుకల rigs గల ఒక రకపు ఓడ; PRAIRIE-~ **2.** *షెర్రీ(?)తాగుటకు వాడెడు పొడవైన పాత్ర; || Beer కొలమానము.

schorl, n. విలువైన ఒక నల్లని ఖనిజము.

schottische, n. నెమ్మదిగాచేయు polka రీతి నృత్యము(నకు కూర్చు సంగీతము). [G]

sciagraphy, ski-, n. రేఖాచిత్రము మొ. వానిలో ఉబ్బెత్తులను సూచించెడి shading ఇచ్చు కళ; X-rays తో ఫోటోలుతీయు విద్య; (archit. also usu. *-graph*), ఇల్లు మొ. వాని లోపలిభాగమును సూచించు నిలువుభాగము; (astron) ఛాయాయంత్రములోవలె, నీడలనుబట్టి కాలమును గణించు విద్య. sciagram n., sciagrammatic a., -ically adv., sciaGRAPH(1, 2, 3) n., & v.t., sciaGRAPHER n., sciaGRAPHIC a., sciagraphICALLY adv.

sciamachy, scio-, n. నీడతో పోరాటము, భావించుకొనిన లేదా తమాషాకొరకు చేసెడి యుద్ధము. [Gk]

sciatic, a. తుంటిసంబంధమైన (*~ nerve, artery*, etc.); తుంటినరమునకు చెందిన, తుంటిలోను, తొడలోను వచ్చు వాతరోగ సంబంధమైన, ఆ వ్యాధికి గురియైన. sciatICALLY adv.

sciatica, n. తుంటిలోను, తొడలోను వచ్చు వాతపునొప్పి, తుంటినరములో నొప్పి.

science, n. **1.** (arch.). జ్ఞానము, (in mod. use). scientIAL a., scientialLY[2] adv. **2.** వ్యవస్థిత విజ్ఞానము, (*moral, political, natural*, etc., *~*, నీతి, రాజనీతి, ప్రకృతి మొ. శాస్త్రవిషయములకు సంబంధించిన విజ్ఞానము), అట్టి అన్వేషణను క్రమపరచు నియమములు (*man of ~*). **3.** (Also *natural ~*), భౌతిక ప్రకృతి శాస్త్రసముదాయము, (*~ now shares the curriculum with literature, history, and mathematics*). **4.** (with *a* & pl.)విజ్ఞానశాఖ, ఒక విషయముపై సమగ్రముగా కేంద్రీకృతమైన విజ్ఞానము, (*the ~ of optics, ethics, philology; exact ~*, పదార్థమునుగాని, విషయమునుగాని సునిశితమైన వివరణము, ప్రమాణములతో కొలిచి చెప్పుటకు వీలైనట్టి శాస్త్రము; *pure ~*, స్వతస్సిద్ధ సత్యములనుండి నిగ

మనముద్వారా సిద్ధించునట్టిది, as mathematics, logic; *natural, physical,* ~, ప్రకృతికి సంబంధించిన పరిశీలన ప్రయోగ నిగమనములు ఆధారముగా ప్రవర్తించునట్టిది, as chemistry, biology; scientIST, scientISM, nn.; *the dismal ~s,* రాజకీయమైన పొదుపు). **5.** మల్లయుద్ధము మున్నగువానిలో అభ్యాసమువలనసాధించినకౌశలము, నైపుణ్యము, (opp. సహజశక్తి), esp. pugilism or other fighting. **6.** ~ *fiction,* అంతరిక్షయానము, గ్రహాంతర జీవులు మొ. అంశములతో ఊహ ఆధారముగా వెలయునట్టి కల్పన.

scienter, adv. (legal.). తెలిసితెలిసి, ఉద్దేశపూర్వకముగా. [L]

scientif|ic, a. శాస్త్రీయమైన, క్రమబద్ధమైన, కచ్చితమైన (పరిశోధనలు మొ. వి); ముఖ్యముగా ప్రకృతివిజ్ఞానము తెలుకు, వైజ్ఞానికమైన, (*~ic instruments, books, terminology, men*); ప్రావీణ్యముతో కూడిన, కుశలమైన (కార్యము, కార్యకర్త); (*a ~ic boxer, game*; *~ic cruelty*). ~ICALLY adv.

scilicet, adv. (abbr. *sc., scil*). అనగా. [L, = *scire licit*]

Scillonian, a. & n. Scilly ద్వీపమునకు చెందిన వ్యక్తి.

scimitar, n. వంపుదిరిగి కొనకు పోనుపోను వెడల్పు ఎక్కువగు ప్రాచ్యదేశముల ఖడ్గము, కృపాణము, పట్టాకత్తి.

scintilla, n. రవ్వ, కణము. లేశము, అణువు, (esp. *not a ~ of evidence,* etc.).

scintill|ate, v.i. మినుకుమినుకుమని ప్రకాశించు, తళతళ మెరయు, అగ్నికణములురాలు, నిప్పురవ్వలుచిమ్ము; also fig. ధళోక్తిగా మాటాడు మొ. వి. ~ANT a., ~ATION n.

sciol|ist, n. పండితమ్మన్యుడు. ~ISM(2) n., ~istIC a.

sciolto, mus. direction. నిరాటంకముగా, అభిరుచికి తగినట్లుగా; విడివిడిగా, ఒకదాని కొకటి సంబంధము లేకుండ. [It.]

sciomachy. See SCIAMACHY.

scion, n. (ముఖ్యముగా అంటు వేయుటకు లేదా నాటుటకు కత్తిరించిన) కొమ్మ, అంటు కొమ్మ, మొలక; వంశోద్ధారకుడు.

Sciot(e), a. & n. Scio కు చెందిన వ్యక్తి.

ప్రాచీనకాలపు Chios (ద్వీపము).

scire facias, n. (తీర్పు,హక్కు మొ.వానిని) ఖాయపరుచుచు గాని, రద్దు చేయుచు గాని, న్యాయస్థానము చేయు ఆజ్ఞ. [L, = let (party) know]

scirocco. See SIROCCO.

scirrh|us, n. cancer కు ఆరంభ దశ యైన గట్టి కణితి, దుర్మాంసము, మాంసగ్రంథి. ~OID, ~OUS, aa, ~osITY n.

scissel, n. నాణెముల తయారీలో లోహపు బిళ్ళలను కత్తిరించిన తరువాత మిగులు పనికి రాని లోహపు ముక్కలు.

scissile, a. కోయదగు, కత్తిరించుటకు వీలైన.

scission, n. కత్తిరించుట, కత్తిరింపబడుట, ఛేదము, విభాగము, ముక్క.

scissor, v.t. కత్తెరతో కత్తిరించు, (*off, up, into,* etc.); (పుస్తకము మొ.వానిలోనుండి) కత్తిరించు, వెలికి తీయు. ~ING[1](2) n.

scissors, n. pl. కత్తెర, (often *pair of ~; I want a pair of, some, ~; where are my ~?; buttonhole ~,* మధ్య చీల వద్ద, కత్తుల మధ్య, ఎడముండి గుడ్డను లోపలి అంచునుండి కత్తిరింప వీలగు ఒకరకపు కత్తెర, (*lamp, nail,* -~, దీపపు వత్తులను గోళ్ళను కత్తిరించుటకు వీలుగా ప్రత్యేకమైన ఆకృతిలో తయారుచేసినట్టి కత్తెరలు; ~ & *paste,* ఇతర గ్రంథములనుండి కత్తిరించి అంటించుట ద్వారా నూతన గ్రంథమును సంకలనము చేయుట); *scissor-bill,* SKIMMER అను పిట్ట; *scissor-bird* or *-tail,* కత్తెర ఆకారపు తోకలు గల పక్షుల రకములు, esp. fork-tailed fly-catcher; *scissor-tooth,* మాంసాహార జంతువులకు కత్తెర వలె పని చేయు పల్లు scissorWISE adv.

sciur|ine, a. ఉడుత జాతికి చెందిన; ఉడుత వలె నుండు, ఉడుత వంటి. ~OID a.

Sclav, Sclavonic, etc. See Slav etc.

scler|a, n. = SCLEROTIC n. (anat.). ~ITIS, ~oTOMY, nn.

scleriasis, n. (path.). శరీర ధాతువు గట్టి పడుట, జడ్డు రోగము. [mod. L]

scler|(o)-, comb. form of Gk *skleros,* గట్టి, కఠిన;-~*enchyma,* పగడము మొ.వానిలోని గట్టి ధాతువు, గింజపై పెంకు వంటి గట్టి ధాతువు; ~*oderm(at)ous,* పై చర్మము దళసరిగా ఉండెడి, (సరీసృపములు, చేపలు మొ. వి); ~*ogen,* వృక్షకణముల లోపలి

తలముపై పేరుకొను గట్టి పదార్థము, e.g. అక్రోటు కాయ పెంకులో వలె; ~*omeninx,* DURA MATER; ~*oskeleton,* ఒర్రి-కోడి కాలు మొ. వానిలో వలె అస్థి భవనము వలన ఏర్పడు గట్టి భాగములు; ~*osteous,* మిగుల కఠినమైన అస్థిపంజరమునకు సంబంధించిన.

scleroid, a. (bot., zool.). గట్టి, దళసరియైన.

scleroma, sclerosis, nn. (pl. *-mata, -ses*). శరీర ధాతువు గట్టిపడు వ్యాధి; (bot.; *-sis*) SCLEROgen వలన జీవకణముల గోడలు గట్టిపడుట. sclerosED[2] a. [Gk]

sclerotic, a. & n. **1.** clerosis అను వ్యాధి సంబంధమైన, ఆ వ్యాధి సోకిన. **2.** n. కంటి గ్రుడ్డుపైనుండు తెల్లని పొర, నల్లగ్రుడ్డు చుట్టు ఉండు తెల్లని పొర. sclerotITIS n.

sclerous, a. (path., anat., bot.). గట్టిపడిన, ఎముకలతో నిండిన.

scobs, n. రంపపు పొట్టు, (కొమ్ము, దంతము, లోహము మొ.వాని చెక్కడులో) రాలిపడెడు పొడి, బీడు, రజను. scobiFORM a.

scoff[1], n., & v.i. **1.** వెక్కిరింపు, అపహాస్యము, ఎత్తిపొడుపు, ఎగతాళి; హాస్యాస్పదమైనట్టిది. **2.** v.i. (ముఖ్యముగా మతము మొ. పవిత్ర విషయములను) తూలనాడు, ధిక్కరించి మాటాడు, వెటకారము చేయు, వెటకారము పాలుచేయు. ~ER[1] n., ~ingLY[2] adv.

scoff[2], n., & v t. & i. (sl.). **1.** ఆహారము, తిండి, మేత. **2.** vb. ఆబగాతిను, బొక్కు.

scold, v.i. & t., & n. **1.** గట్టిగా చీవాట్లు పెట్టు, తిట్టు, కసరు, (ముఖ్యముగా పిల్లలను, పనివాళ్ళను) కోపించు, మందలించు. scoldING[1](1) n. **2.** n. గయ్యాళియగు స్త్రీ.

scolex, n. (pl. *-eces*). గ్రుడ్డులోనుండి వెలువలికి వచ్చిన పురుగుటాలూకు తలభాగము.

scoli|osis, n. వెన్నెముకయొక్క వక్రవంపు. ~oTIC a.

scollop. See SCALLOP.

scolopaceous, scolopacine, aa. ఉల్లాముపిట్ట సంబంధమైన, ఆ పిట్టవంటి.

scolopendrine, a. జెర్రి, రోకలిబండ మొ. పురుగు సంబంధమైన, ఆ పురుగువంటి.

scolopendrium, n. ఒకజాతి ముళ్ళమొక్క, hort's-longue మొ. వి. [L]

scomb|er, n. Mackeral చేప, ఆజాతికి చేరిన

చేప. ~rID³ n., ~rOID a. & n.

scon. Var. of SCONE.

sconce¹, n. పిడికల వెడలైన్న క్రొవ్వువత్తి; గోడకు తగిలింపవీలగు క్రొవ్వువత్తి.

sconce², n. (Old joc. term for) తల, నడినెత్తి (*a crack on the* ~).

sconce³, n. (రేవుస్థలము, కనుమ మొ. వానికి) రక్షణయిచ్చునట్టి కోట; (arch.) ఆశ్రయము, తెర.

|| **sconce⁴**, v.t., & n. **1.** (Oxford లో) విందు భోజన సమయములో అమర్యాదగా ప్రవర్తించిన సభ్యునిమీదగాని లేదా అతని ప్రవర్తనపైగాని సారాయి మొ. వి త్రాగకూడదను దండన విధించు, (*Jones was, Latin quotations are, ~d*); (hist. విశ్వవిద్యాలయోద్యోగులు మొ. వారికి) క్రమశిక్షణకు భంగము కలిగించినందుకు జరిమానావేయు, (*Vice-Chancellor ~d all that were without their hoods*). **2.** n. హక్కుభంగము.

|| **scone**, n. యవధాన్యము; (barley) వంటకముతోగాని, గోధుమపిండితోగాని, పెనముపై చేయు మెత్తని దోసె, రొట్టె, దానిలో నాల్గవవంతు భాగము, చిన్నముక్క.

scoop, n., & v.t. **1.** వడ్లు, చక్కెర, బొగ్గు, నాణెములు ఒకచోటినుండి ఎత్తి మరొకచోట పోయుటకు వాడెడు చిన్న పిడిగల లోతైన పార; (ద్రవములలో వాడెడు) పొడుగు కాడగల పెద్ద గరిటె, త్రెడ్డు; శస్త్రచికిత్సలో వాడెడు వంకర ఉలి ఆకారపు చిన్న పనిముట్టు లేదా జున్నులో వాడెడు ఒక పరికరము; బొగ్గువేయు పార; పారతో ఒకచోటినుంచి ఎత్తి మరొకచోట పోయు కదలిక, ~ing (*with a, at one* ~); కొద్దికాలములోగాని, పోటీదారులను ముందే ఊహించిగాని సాధించు పెద్ద లాభము; వార్తాపత్రిక సంపాదించు ప్రత్యేకవార్త; *~-net*. నది అడుగుభాగమును ఊడ్చుటకు వాడునట్టిది, also ఎరను పట్టుటకు వాడు చేతివల; *~-wheel*, వ్యవసాయము మున్నగువాని యందు చుట్టును చేదలుండి నీరు ఎత్తిపోయు చక్రము. **2.** v.t. పైకెత్తు, (usu. ~ *up*), పారతోవలె తోలుచు, (usu. *out*); హఠాత్తుగా తీసికొనిన చర్యవల్ల లేదా అదృష్టరేఖ వల్ల, (పెద్ద లాభము మొ. వానిని) సాధించు, పొందు; (పోటీగాఉన్న వార్తాపత్రికకంటె, విశేషకరికంటె) ముందుగా వార్తను సేకరించి ప్రకటించు.

scooper, n. కృదర్థములలో; ముఖ్యముగా చిత్తరువులు చెక్కెడువాని ఉలి, ఒకజాతి పక్షి.

scoot, v.t. (sl.). పరుగెత్తు, తటాలున దుమికి రౌడుతీయు; ~ER¹(2) n. (also in full *motor ~er*, మామూలు మోటారుసైకిలు).

scopa, scopula, nn. (eutom.; pl. *-ae*). పరాగ సంగ్రహణకు వీలుగా తుమ్మెదల, ముఖ్యముగా తేనెటీగల కాళ్ళకుండు చిన్న వెంట్రుకలకుచ్చు. **scopATE², scopulATE², scopiFORM, scopuliFORM, scopiFEROUS**, aa.

scope, n. **1.** గురి, లక్ష్యము, ఉద్దేశము, ఆశయము (now rare). **2.** ఉత్తరాపేక్ష, వ్యాప్తి, దృగ్గోచరమగునది; కార్యము యొక్క పరిధి, ఒకరి జ్ఞానముయొక్క పరిమితి, లక్ష్యపరిమితి; దూరము, అవకాశము, వెలువడు దారి (*mind, undertaking, of wide ~; is beyond my ~; gives no, ample, ~ for expatiating, to ability; seeks ~ for his energies*). **3.** (naut.). లంగరువేసిన తరువాత ఓడకు, లంగరుకు మధ్యగల పగ్గము పొడవు.

-scope, suf. repr. observe, *Horoscope*, (దర్శకము) జాతకదర్శకము; *Telescope*, దూరదర్శిని, అపేక్షణ పరికరము, ఇటీవల కాలపు పదములలోనిది పరిశీలించు లేదా ప్రదర్శించు పరికరము అనునర్థమునిచ్చు ప్రత్యయముగా ఆయా పదముల చివర చేరుచున్నది, as *stetho~, gyro~, laryngo ~*, and the hybrid *muto~*; *-scopic* adj. suf. scope కు చెందిన occas. w. అర్థ వ్యాకోచమునకూడ, as TELESCOPIC, MICROSCOPIC; *-scopy*, n. suf. -scope ను ఉపయోగించుట లేదా దానితో పరిశీలించుట, as *laryngoscopy*.

scorbut|ic, a. & n. scurvy అను శీతాద వ్యాధికి సంబంధించిన, శీతాద వ్యాధిగ్రస్తమైన (వ్యక్తి). ~ICALLY adv.

scorch, v.t. & i., & n. **1.** (మండుట, వేడి కిరణములు మొ. వానితో) పైభాగమును కాల్చు, మాడ్చు, కమలునట్లు చేయు (*a wit that ~es*); ~ING² a., ~ingLY² adv.; *~ed earth policy*, భూదహన ప్రక్రియ, యుద్ధములో పురోగమించు శత్రువుకు పంటలు మొ. సర్వసామగ్రిని కాల్చివేసి వెనుకకు తిరోగమించు విధానము; (వేడికి) కమలు, వివర్ణమగు. **2.** (sl.). (కారునడపువాడు, సైకిలు త్రొక్కువాడు) విపరీతమైన వేగముగాపోవు; n. అట్లు అమిత వేగముగాపోవు ప్రయాణము.

scorcher, n. scorch అను ధాతువుయొక్క కృదర్థములలో; also (fig.) అత్యుత్తమమైన నమూనా, మోస్తరు, మాదిరి.

score, n., & v.t. & i. **1.** గంటు, గుర్తు, గీత, (*rock covered with ~s or ~striations; the ~s of the whip showed on his back; made a ~ in the tally; lighting had made ~s in the mountain side*); పందెములో మొదలిడు చోటునుగాని కాల్పుల పందెము నిలుచు చోటునుగాని సూచించు గుర్తు (now rare; hence perh. *go off at ~*, ఆవేశముతో ముఖ్యముగా అల్పవిషయముపై వాదనకు పూనుకొను; (naut.) వారు, పగ్గము మొ. వి దూర్చుటకు, బిగించుటకు కొయ్యలో మడచిన గాడి. **2.** కొనుగోలుదారు ముఖ్యముగా ప్రాచీన సారా దుకాణములలో ~s చే ఉంచబడిన పద్దు; వినోదముకొరకై చెల్లించు బిల్లు, (*pay one's ~*, బాకీచెల్లించు; *death pays all ~s; pay off old ~s*, fig., చేసిన తప్పులకు పరిహారము చెల్లించు; *quit ~s with*). **3.** ఆటలలో, ఆటగానియొక్క లేదా జట్టుయొక్క జయాంకములు, ఈ అంకముల నమోదు చేయు రిజిస్టరు, (*make a good ~; what is the ~ now?; ~-book, -card, -sheet*, క్రికెట్టు మొ. ఆటలలో ఆటగాని జయాంకములు వ్రాసియుంచు పుస్తకము, కట్ట, కాగితము; *keep ~*, ఎప్పటికప్పుడు నమోదుచేయు). **4.** (mus.). స్వరకల్పనలో ఒకానొక గురుతు; *full ~*, ప్రతివిభాగమునకు ప్రత్యేకస్థాయికి సంబంధించిన స్వరము ఏర్పరచియుండుట; *compressed, close, short, ~*, గాత్రసంగీతములో వేర్వేరు స్థాయిలకు సంబంధించిన గుర్తులు; *in ~*, ఒక దానిక్రింద నొకటిగా సంబంధించియుండునట్లు ఏర్పరుపబడ్డ ఆ భాగముల అమరిక. **5.** ఇరువది, ఇరువదేసి (for use of ~, *~s*, see DOZEN; *three ~ & ten*, phr., మానవుని ఆయుః పరిమితి; *~s of people*, అనేకులు); ముఖ్యముగా పందులు, ఎద్దులు మొ. వాని తూకములో 20 లేదా 21 పౌనుల బరువు. **6.** కారణము, నిమిత్తము, ఆధారము, విషయము (*rejected on the ~*

of absurdity, అసంబద్ధమగు కారణమున తిరస్కరింపబడిన; *you may be easy on that* ~, దాని విషయమై నీవు నెమ్మదిగా నుండవచ్చును). 7. || (sl.). ఒకవ్యక్తి యితరులపై ప్రయోగించు ఛలోక్తి లేదా ఛలచేష్ట (*given to making cheap* ~*s*); మంచిఅదృష్టము, (*what a* ~ *!*). 8. vb. కొట్టివేయు, గంటుపెట్టు, గీతగీయు, ఛేదించు, చాలు వేయు, గీతగీయు, (~ *out words*); వాటి ద్వారా గీతగీయు; ~ *under*, క్రిందగీత గీయు, *తీవ్రముగా విమర్శించు. 9. ఖాతాదారుని సత్రపుపద్దులో లాభమును కలుపు, ఒకనిపేర చిట్టాలో క్రొత్తఅప్పును నమోదు చేయు, చేసిన అప్పును వ్రాసిపెట్టు; (fig.) కీడును లేదా ఆ కీడునుచేసిన వ్యక్తిని మానసికముగా గుర్తుపెట్టుకొను, (cricket మొ. ఆటలోని జయాంకమునకు నమోదుచేయు, abs. *keep the* ~. scorER¹ n.). 10. గెలుచు, జయాంకములు సాధించు, (*has* ~*d a success, a century at cricket*), (*failed to* ~); ఒకానొక సౌకర్యమునుగాని, గొప్ప అదృష్టమునుగాని, పడయు, (*that is where he* ~*s, we shall* ~ *by it*); || ~ *off* (sl.) వాదములోను, ఎగతాళిలోను అనర్థముగా ప్రవర్తించు, అవమానము కల్గించు; || (mus.) orchestrate. scorING¹(6) n.

scor|ia, n. (pl. ~*iae*). అగ్నిపర్వతమునుండి ప్రవహించు శిలాద్రవము లేదా అట్టి శిలాద్రవపు తునుక, చిట్టెము; లోహపు చిట్టెము. ~IACEOUS a.

scor|ify, v.t. చిట్టెముగా లేదా మండూరముగా మార్చు, (విలువైన లోహపు) ఖనిజమును, సీసము, వెలిగారములతో కాచి దాని వన్నెను పరీక్షించు. ~FICATION, ~fiER¹(2), nn.

scorn, n., & v.t. 1. తిరస్కారము, ఉపేక్ష, తృణీకారము, అలక్ష్యము, (*think* ~ *of*, తృణీకరించు, అలక్ష్యము చేయు; LAUGH *to* ~); ~FUL a., ~fulLY² adv., ~fulNESS n.; తిరస్కారపాత్రమైనది (usu. *a* ~ *to, the* ~ *of*, persons etc.). 2. v.t. తిరస్కారముగా చూచు, అలక్ష్యము చేయు, తృణీకరించు, తగనిదను భావముచే చేయ నిరాకరించు, వదలుకొను, వర్జించు (~*s lying, a lie, to lie*). ~ER¹ n. (arch. exc. w. *of*).

Scorpio, n. వృశ్చిక రాశి, రాసులలో ఎనిమిదవది. [L]

scorpioid, n. & a. (bot.). (పుష్పవిన్యాసము), మొదట తేలుకొండి వలె చుట్టుకొని యుండి క్రమముగా పుష్పాకృతికి వచ్చు ఒక రకపు పువ్వులు.

scorpion, n. 1. తేలు, వృశ్చికము. 2. (bibl.). ఇనుపకట్ల కొరడా. 3. (*S*~)=SCORPIO. 4. బరువు రాళ్ళను విసరు ఒకరకపు ప్రాచీన యంత్రము. 5. ~*-broom*, పసుపుపచ్చని పూలు పూయు ఒకరకపు పొద; ~*-fish*, తల మీద, రెక్కలమీద ముండ్లుండు ఒకరకపు చేప; ~*-plant*, జావా ద్వీపములోని (మీగడ రంగు పూలుపూయు orchid జాతికి చెందిన) పూల మొక్క, also ~-broom; ~*-shell*, ముందరి అంచుపై పొడుగాటి ముండ్లు గల ఒకరకపు గుల్లచేప; ~*-thorn*, = ~-broom.

scorzonera, n. యూరప్‌లో లభించు దళసరి వేర్లు గల ఒకరకపు శాకము, parsnip దుంప వంటి (శాకముగా వాడబడు) దుంపలనిచ్చు ఒక మొక్క. [It.]

scot¹, n. (hist.). ఒకవిధమైన పన్ను లేదా చందా (*pay* ~ *& lot*, ఊరికగు ఖర్చుల భారము మొ. వానిని పంచుకొను; ~*-free*, (in mod. use), ఈయవలసియుండని, (rare), (usu.) ఏ నిర్బంధము లేకుండ, శిక్ష లేకుండ, సురక్షితముగా (esp. *go* ~*-free*).

Scot², n. (Pl.) ఆరవ శతాబ్దిలో ఐర్లండ్ నుండి స్కాట్లండ్‌కు వలసవచ్చి స్థిరపడిన Celt తెగ ప్రజలు, (often PICT*s &* ~*s*); స్కాట్లండు దేశస్థుడు.

Scotch¹, a. & n. 1. స్కాట్లండ్ దేశమునకు సంబంధించిన, స్కాట్లండ్ దేశస్థులకు సంబంధించిన, స్కాట్లండ్ దేశములోని దిగువ ప్రాంతపు మాండలికము(ల) సంబంధమైన; *the* ~, స్కాట్లండ్ ప్రజలు లేదా జాతి; ~ FIR, KALE, MIST; POUND¹ *Scots*; ~ *broth*, ఒకరకపు బార్లీ గింజలు, కాయగూర ముక్కలు వేసి కాచిన పులుసు లేదా జావ; ~ *cap*, Scotch Highlands లో ధరించు ఒకరకమైన టోపీ; ~ *catch* or *snap*, సంగీతములో ఒక లయ; ~ *collops*, మాంసము, ఉల్లిపాయలు కలిపి చేసిన వంటకము; ~ *pebble*, agate & jasper, cairngorm, మొ. వాని జాతికి చెందిన ఒక రకపు శిల; ~ *terrier*, బిరుసైన కురుచ రోమములు, పొట్టి కాళ్ళు గల కుక్కల జాతి; ~ *whisky*, esp. వానవేసిన బార్లీ గింజల నుండి తయారు చేయబడు స్కాట్లండ్ దేశపు మద్యము; ~ *woodcock*, కోడిగ్రుడ్లు, anchovy చేపలు చేర్చి వేడిచేసిన రొట్టె; ||~*-&-English*, ఖైదీల సీచభాష); ~*man*, *Scotsman*, ~*-woman*, *Scots woman*, స్కాట్లండ్ దేశస్థులు, (*Flying Scots'man*, London - Edinburgh నగరముల మధ్య నడచు ఎక్స్‌ప్రెస్ రైలు). 2. n. స్కాట్లండ్ ప్రాంతమునకు చెందిన ఆంగ్ల భాషా మాండలికము, (Sc. *Scots*; also *Lowland* ~; BROAD ~); ~ whisky(~& *soda*, సోడా నీటితో కలిసిన స్కాచ్ విస్కీ నింపిన లోటా.

scotch², v.t., & n. (arch.). 1. గంట్లువేయు, గీరు, చంపకుండ గాయముచేయు, కొద్దిగా దుర్బలపరుచు, శక్తిలేకుండచేయు, (esp. we have ~'d the snake, not killed it, see *Macbeth* III. ii. 13). 2. n. గంటు, కోత, తొక్కుడుబిళ్ళ ఆటకు నేలపై గీచెడి గీత.

scotch³, n., & v.t. 1. చక్రము మొ. వి ఏటవాలు ప్రదేశమున దిగువకు జారిపోకుండ నిరోధించు ఉలి కొనవంటి సాధనము. 2. v.t. (చక్రమును, పీపాను) అట్టి సాధనముతో పట్టి ఉంచు.

scoter, n. పెద్ద సముద్రపుబాతు.

scotia, n. ముఖ్యముగా, స్తంభపు అడుగు భాగమున పుటాకారముగా లేదా పల్లముగా నుండు పోతనిర్మాణము.

Scot|ism, n. (hist.). Duns Scotus (d. 1308) యొక్క తత్త్వవిచారణ సంబంధమైన సిద్ధాంతము. ~IST(2) n.

Scotland Yard, n. లండన్‌లోని C.I.D. పోలీసుదళము, అపరాధ పరిశోధకదళము, ఆ దళపు ప్రధాన కార్యాలయము.

scoto-, comb. form of Gk *skotos* చీకటి; ~*dinia*, కళ్లుతిరుగుట, మైకము; ~*-graph*, చీకటియందు వ్రాయుట కుపయోగించు యంత్రము.

scotoma, n. (path.; pl. ~*ta*). కంటి చూపులో ఒకభాగమున మసకఏర్పడుట.[LL]

Scots. See SCOTCH¹; (సైనిక బిరుదములలో) *Royal* ~, *Royal* ~ *Fusiliers*, ~ *Greys*, ~ *Guards*.

Scot(t)ice, adv. స్కాచ్ భాషలో. [mod. L]

Scotticism, -oti-, n. స్కాచ్ భాషలోని పద బంధము, పదము లేదా జాతీయము.

Scotticize, -ise, -oti-, v.i. & t. స్కాచ్

ఖాషలోని జాతీయములను, Scotch అలవాట్లను అనుకరించు; స్కాచ్ పద్ధతులు మనస్సులో హత్తుకొనునట్లు చేయు, స్కాచ్ ధోరణులను ఆదర్శముగా గైకొను.

Scottish, a. See SCOTCH¹; (సైనిక విరుదములలో) *King's Own ~ Borderers, ~ Rifles, London ~.*

scoundrel, n. అధర్మమునకు జంకని- వెనుదీయని వ్యక్తి, దగాకోరు, వంచకుడు, దుష్టుడు, పోకిరి. ~DOM, ~ISM(3), nn., ~LY¹ a.

scour¹, v.t., & n. **1.** రాచి శుభ్రపరుచు, మెరుగుపెట్టు, తోము, (*~ metal,* ఇసుక మొ. వానితో లోహమును మెరుగుపెట్టు; *~ clothes,* etc., గుడ్డలను సబ్బు మొ. వానితో శుభ్రముచేయు); (కాలువ, రేవు, గొట్టము మొ. వానిని) నీటితో కడుగు, (మందు, వైద్యుడు) భేదిచేయించు, (*~ worms,* నులిపురుగులను, చెమ్మగానుండు నాచు మొ. వానిలోనుంచి ఎరకు అర్హముగాచేయు); (త్రుప్పు, మరక మొ. వానిని రుద్దుట మొ. వానిద్వారా) తుడిచివేయు, (also fig.); *~ing-rush,* కొయ్య మొ. వానిని మెరుగుపెట్టుటకు వాడెడు ఒకరకపు మొక్క. (-)~-ER¹(1, 2) n. **2.** n. వడిగా పారుటలోని ప్రవాహపు శాఖన ప్రక్రియ, (*the ~ of the tide*); పశువుల పారుడురోగము. బట్టలను ఉతుకుటలో ఉపయోగించు ఒక పదార్థము.

scour², v.i. & t. శత్రువును త్వరగా వెంబడించిగాని లేదా వెదకుటకుగాని తిరుగు, సంచరించు, శోధించు, వేగముగావెదకు, (*~ the plain, coast, woods*).

scourge, n., & v.t. **1.** కొరడా-చెబుకు; (arch.) దైవికమైన లేదా యితరమైన శిక్షాసాధన, దేవుని ఆగ్రహస్వరూపమని పరిగణింపబడు వ్యక్తి, వస్తువు, దైవదండన, శిక్ష, (ఉదా. అతిక్రూరముగా ఆక్రమించువాడు, ఉపద్రవము, ఓడ, యుద్ధము మొ.వి); *the white ~,* ఒక దేశమునగాని, ఒక సంఘమునగాని సాధారణముగా కన్పించెడి అపాయకరమైన ఒక క్షయవ్యాధి. **2.** v.t. (arch.). కొరడాతో కొట్టు; శిక్షించు, దండించు, బాధించు, దుఃఖపెట్టు, హింసించు, పీడించు; ఉపకారము కలిగించు.

scout¹, n., & v.i. **1.** (Mil., etc.) శత్రువు యొక్క తత్స్థితిగతులను యొక్క సమాచార సేకరణకై పంపబడిన గస్తీదళ సభ్యుడు; (*boy ~,* శీలము, అవసరోచిత బుద్ధికుశలత, లోకోపకారిత్వము పెంపొందించుట కేర్పడిన సంస్థ యందలి సభ్యుడు); శత్రుచర్యలు కనిపెట్టు గస్తీ నౌక; వడిగా పోవు చిన్న విమానము; || A.A. or R.A.C. patrol-man; ||(Oxf) కళాశాల నౌకరు (cf. GYP¹, SKIP²); || (crick.; arch.) బంతిని ఆపు ఆటగాళ్ళలో ఒకడు; (esp. mil.) సమాచారము రాబట్టుట, (*on the ~*); ఒకరకపు పిట్ట; *~ master,* గూఢచారులను గాని, లేదా బాలభటులను గాని ఆదేశించు ఉద్యోగి; శిక్షకుడు. **2.** v.i. Scout గా పనిచేయు (esp. *out ~ing*).

scout², v.t. (సూచనను, అభిప్రాయమును) తృణీకరించి లేదా అపహాస్యము చేసి త్రోసివేయు, నిరాకరించు.

scow, n. చదునైన అడుగుల తెప్ప, దోనె, బల్లకట్టు.

scowl, v.i. & t., & n. **1.** కోపముతో చూచు, చిరచిరలాడుచు చూచు, ముఖము చిట్లించు, కోపముతో బొమముడి వేయు; *~ down,* (వ్యక్తిని, ఎదుటిపక్షము మొ. వానిని) కోపముతో అణచివేయు, లొంగదీయు. ~ingLY² adv. **2.** n. చిరచిరలాడు ముఖము, కోపముతో కూడిన కనుబొమముడి.

scarbble, v.i. (bibl.) చిత్తు వ్రాయు; చూచుటకు లేదా సంగ్రహించుటకు ఆతురతతో వెదకు (usu. *about*).

scrag, n., & v.t. (-gg-). **1.** బక్కపలుచని వ్యక్తి, జంతువు, సన్నగానుండు మొక్క మొ.వి; (ఆహారముగా ఉపయోగించు) చచ్చిన జంతువు మొండెము, డొల్ల, || ముఖ్యముగా గొర్రె మాంసములో మెడ దగ్గర నుండునది లేక ఇంకను తక్కువరకపుది; (sl.) వ్యక్తి మెడ. ~gY² a., ~giLY² adv., ~giNESS n. **2.** v.t. బొండలో పెట్టి కంఠము ఉత్తరించి, ఉరితీసి, పీక నులిమి చంపు, (sl.): (footb.) మెడ పట్టుకొని త్రోయు, (school sl.) కంఠమును చేతితో చుట్టివేసి గట్టిగా నొక్కి హింసించు.

***scram,** int. (sl.). పో! వెళ్ళిపో!

scramble, v.i. & t., & n. **1.** గరుకుగా, ఎగుడుదిగుడుగా ఉన్న నేలపై ప్రాకు, శారీరకమైన లేదా యితరమైన పోటీలో గెలుపు కొరకు శక్తికొలది ప్రాకులాడు, (usu. *~ for; ~ for pennies,* ఎగురవేసిన పైసల కొరకు (పిల్లలు) ఎగబడు; *~ for place, wealth, a living*); (విమానము) పై కెగురు; (పైసలు మొ. వి) ఎగురవేయు; (గ్రుడ్లు) మూకుడులో వెన్న, పాలు మొ.వానితో కలిపి వండు; (telephone సంభాషణ) మధ్యలో చాటుగా వినగోరువారికి బోధపడకుండ పౌనఃపున్యమును మార్చు. scramblingLY² adv. **2.** n. విషమస్థలముపై ప్రాకుట లేదా నడచుట, పొలాలు మొ. వాని మీదుగా మోటారుసైకిళ్ళ పందెములు; గెలుపుకొరకు పోటీదార్లతో పెనగులాట.

scran, n. (sl.). ఆహారము, భోజనము, తిండి, చిరుతిండ్లు, తిండిముక్కలు, *bad ~ to — !* (Anglo-Ir.), తిండికి దురదృష్టము.

|| **scrannel,** a. (arch.). (Of sound) సన్నని, దుర్బలమైన, కీచుగా ఉండెడి. (chiefly w. allus. to Milton, *Lycidas 124*).

scranny, *scrawny, a. (chiefly dial.). సన్నని, కృశించిన, దుర్బలమైన.

scrap¹, n., & v.t. (-pp-). **1.** ముక్క, పేడు, తునక, (pl.) పనికిరాని చెత్త, చెదారము, odds & ends; ~pY² a., ~piLY² adv., ~piNESS n.; (పుస్తకము, పత్రిక మొ.వానినుండి కత్తిరించిన) చిత్రము, వ్యాసము మొ. వి; (*~-book,* అట్టి కత్తిరింపులు అంటించు పుస్తకము); *~ of paper,* శుష్కవాగ్దానపత్రము మొ. వి, (1914 నాటి Belgian neutrality ని ఉల్లంఘించుటకు సంబంధించినది); (collect.) చెత్త, లోహము మొ.వాని అవశేషములు, (also *~-iron, -metal*), (*~-heap,* చెత్తకుప్ప, also fig.; *~-heap policy,* ప్రాతబడినవానిని పరిహరించు విధానము); (sing. or pl.) చేప మొ. వాని క్రొవ్వు కరిగిన తరువాత మిగులు మడ్డి, (*~-cake,* ఒత్తి గట్టిచేయబడిన చేప రొట్టె). **2.** v.t. పరిహరించు, చెత్తకుప్పలో పడవేయు, (ఓడలు, సరఫరాలు మొ. వి) ఉపయోగమున ప్రాతబడినందున పరిహరించు.

seed, n., & v.i. & t. 1. పువ్వులు గల చెట్టు నుండి గలుగు గింజ, దీనినుండి మరొక చెట్టు గలుగును, విత్తు, బీజము, గింజ. 2. *raise up* ~, బిడ్డలను కను; *the ~ of Abraham*, Hebrews. 3. మూలకారణము, హేతువు, ప్రారంభము. 4. ~-*cake*, రుచిగనుండుటకై, caraway గింజలు చేర్చి చేసిన భక్ష్యము; ~-*coral*, చిన్న విత్తు ఆకారము గల పగడము; ~-*corn*, మొక్కజొన్న విత్తనము; ~-*eater*, ఒక జాతి పక్షి; ~-*fish*, గ్రుడ్లు పెట్టుటకు సిద్ధముగానున్న చేప; ~-*leaf*, బీజపత్రము; ~-*plot*, మొక్కలను పెంచుటకై ఏర్పరచిన పాదు; ~*sman*, విత్తనములను అమ్మువాడు; ~-*time*, విత్తనములు చల్లు కాలము; ~-*vessel*, బీజకోశము; ~-*wool*, గింజలు తీయని ప్రత్తి, ముడిప్రత్తి. ~LESS a. 5. vb. విత్తనములతో నిండియుండు, విత్తనములు రాల్చు, విత్తనములు చల్లు. 6. (పండు మొ. వాని) గింజలు తీయు. 7. (ఆటపోటీలలో) అసమర్థులనుండి సమర్థులను వేరుగావించు. 8. ~*ing-machine*, విత్తనములు నాటు యంత్రము; ~*ing-plough* దున్నినపుడే భూమిలో విత్తనములను జల్లు నాగలి.

seeder, n. విత్తనములు నాటు యంత్రము; ఎండు ద్రాక్ష మొ. వాని నుండి విత్తనములు తీయు సాధనము. || గ్రుడ్లు పెట్టు చేప.

seedling, n. విత్తనమునుండి మొలచిన మొక్క, బీజాంకురము; చిన్న లేత మొక్క, నారు.

seed|y, a. విత్తనములతో నిండిన, విత్తనములు పెట్టుచున్న; కలుపుమొక్కల వాసనకు సంబంధించిన (బ్రాంది); (colloq.) చింపిరిగుడ్డలు ధరించినందున అసహ్యముగ గననగు; || స్వస్థత లేని, అనారోగ్యముగ నున్న. ~ILY² adv.; ~INESS n.

seek, v.t. & i. (*sought*) 1. వెదకు, ప్రయత్నించు, అన్వేషించు, అర్థించు; ~ *out*, ప్రత్యేకముగా ప్రయత్నించు; 2. *Is* etc. *to* ~ or *much to* ~, లోపము, తగ్గుదల, అసంపూర్ణము, ఇంకను లభ్యము కానిది. ~ER¹ n. 3. (నిర్దిష్టముగ సంకమునకై) వెదకుట; పరిశీలనము చేయుట. 4. (arch.) స్థలము, వ్యక్తుల సంఖ్య యను సంకముల పైకి దృష్టిని మరల్చుట. 5. *to* ~, న్యూనము, తక్కువ, కోరబడిన, ఇంకను లభింపని, అగపడని.

seel, v.t. (arch.) (కన్ను)మూయు, (డేగ మొ. వాని) కంటిరెప్పను కుట్టి వేసి కళ్ళు మూయు; (fig.) మోసము చేయు, మాయ చేయు, కళ్ళకు గంతలు కట్టు.

seem, v.i. 1. తోచు, కనబడు, అగపడు. 2. ఆడంబరముగ నుండు; ~*s to be a good fellow*, మంచి వ్యక్తిగ తోచుట, పటాటోపము గల, నిజముగాని, నిజమని తోచినట్లు నటించు. ~ingLY² adv.

seemly, a. & adv. 1. యుక్తమైన, యోగ్యమైన, తగిన, అర్హమైన, మర్యాద యైన. ~INESS n. 2. adv. (rare). ఒప్పిదమైన.

seen. See SEE¹.

seep, v.i. స్రవించు, కారు, నెమ్మదిగా కారు, రంధ్రముల ద్వారా కారు (నీరు మొ.) ఇంకిపోవు. ~AGE(3) n.

seer¹, n. ప్రవక్త, దివ్యదృష్టిగలవాడు, దివ్యజ్ఞాని, భవిష్యత్తు చెప్పువాడు.

seer², n. బరువులనుతూచు తూకము, ద్రవమును కొలుచు పరిమాణము (ఇది భారతదేశమునందు మాత్రమే వ్యవహారము నందున్న పరిమాణార్థకము); సేరు (సుమారు లీటర్). [Hind.]

seer-fish, seir-, n. భారతదేశమునందలి చేప (ఒక వర్గమునకుచెందిన చేప). [Port.]

seersucker, n. తెలుపు, నీలపు చారలుగల వస్త్రము.

seesaw, a., adv., n., & v i. 1. కంపమునలె ముందుకు వెనుకకు జరుగుచుండెడి; ~ *motion*, వెనుక ముందుకుకదలు, పైకి క్రిందికి కదలు. 2. n. రెండు కొనలందిద్దరు వ్యక్తులు కూర్చొనియుండి పైకి క్రిందికి చలించునట్లు అడునప్పటి బల్ల, ఏతాము ఆట, అట్టి ఆటబల్ల. 3. v.i. అట్టి బల్లపై కూర్చొనిఆడు ఆట; పైకి క్రిందికి ఊగులాడు; (కార్యాచరణమునందు) వెనుకముందులను ఆలోచించు, డోలాయమాన మనస్కుడగు.

seeth|e, v.t. & i. ఉడికించుట, సలసలకాగు, కుతకుత ఉడుకు, కలవరపడు.

segar. CIGAR అను పదమునకు అప్రామాణిక రూపము.

segment, n, & v.i. & t. 1. విభాగము, ఖండము, అంశము; (geom.) ~ *of circle*, వృత్తవిభాగము; ~ *saw*, అర్ధవృత్తాకారపు రంపము ~ *of line*, రెండు బిందువుల నడిమిభాగము ~AL ~ARY¹, a.. ~-ALLY² adv.; ~ *of circle*, వృత్తచాపమునకును జ్యాకును నడుమనుండు భాగము, ~ *of line*, రెండుబిందువుల నడిమి భాగము. 2. vb. విభజించు (i. & t.). ఖండములుగా చేయు. ~ATION n.

segregate¹, v.t. & i. వేరుచేయు, ప్రత్యేకించు. ~ATION n., ~ATIVE a.

segregate², a. వేరు చేయబడిన, ప్రత్యేకించబడిన (arch.); (zool.) అలీన, అసంయుక్త; (bot.) ~ *polygamy*, అనేకములగు పుష్పములతో కూడిన పువ్వుకోశము.

seiche, n. వాతావరణమునందలి వేడి మూలమున గాలిలోగలుగు కదలిక. [Swiss F]

Seid, n. ఫాతిమా, ఆలీ అనువారికి కలిగిన (మహమ్మదీయ మతప్రవక్తయొక్క) సంతతివాడు, (ఫాతిమా మహమ్మదుల కూతురు, ఆతని సోదరుని పుత్రుడు ఆలీ) సయ్యద్ (వంశస్థుడు). [Arab.]

Seidlitz powder, n. (రెండు చూర్ణములను వేర్వేరుగా నీటితోకలిపి యా ద్రవద్వయమును కలిపి త్రాగెడి) మందు, అజీర్ణిని తొలగించు మందు. [*S*~ in Bohemia]

seigneur, seignior, n. ప్రభువు, దొర, మాన్యభూమి కామందు; seignior|AL a.; శ్రీమంతుడు, గొప్పవాడు.

seign(i)orage, n. (hist.). ప్రభువు లేదా భూకామందు పొందుటకు హక్కు ప్రకారము అడిగెడి భాగము, టంకశాలలో నాణెములు ముద్రించునపుడు బంగారు లేదా వెండి కడ్డీలలో హక్కునుసరించి ప్రభుత్వమునకు చేరవలసిన భాగము.

seigniory, n. దొరతనము, ప్రభుత్వము, ప్రభుత్వాధికారము, యాజమాన్యము; శ్రీమంతుని జాగీరు; మధ్యయుగపు ఇటలీదేశపు ప్రజాప్రభుత్వమునకు చెందిన పురపాలక సంఘము.

seine, n., & v.t. & i. 1. పై భాగము తేలుటకు బెండ్లను, క్రింది భాగము మునుగుటకు బరువులు కట్టి నీటినుండి ఒడ్డునకు తెచ్చు చేపల వల; ~-*gang*, అట్టి వల వేయు జాలరుల సమూహము; ~-*needle*, అట్టి వలకు అల్లిక సూదులు; ~-*roller*, ఈ వలను లాగునపుడు చుట్టెడి (cylinder) స్థూపము. 2. vb. అట్టి వలతో చేపలను పట్టు. ~seinER¹ n.

seise, seisin. See seiz-.

seismic, seismal (rare), aa. భూకంపమునకు సంబంధించిన. [Gk]

seism|o-, comb. form. భూకంపమునకు సంబంధించిన అను నర్థమునిచ్చు preposition; **~oGRAPH,** భూకంపము మొత్తము తీవ్రతను, ప్రదేశమును తెలుపు నుపకరణము; *~ography, ~ographer, ~ographic(al), ~ometry, ~ometric(al), ~oscop*IC; *~ology, ~ologist, ~ological(ly).*

seize, v.t. & i. **1.** బలాత్కారముగ తీసికొను. **2.** హఠాత్తుగ పట్టుకొను, స్వాధీనము చేసికొను. **3.** (Of machinery) ఆగిపోవు, అత్యుష్ణత వలన లేదా ఒరపిడి వలన సలిగి నిలిచిపోవు. **4.** అశ్యాళతో స్వాధీనము చేసికొను. **5.** ఇరుకుకొనిపోవు. **seizOR** n., **seizABLE** a., **seizING**[1](4) n. (usu. pl.).

seizin, seisin, n. (legal). సంక్రమించిన భూమి; ఆక్రమణ; ఆక్రమించిన భూమి.

seizure, n. కృదర్థములలో; ముఖ్యముగా అకస్మాత్తుగ వచ్చిన అంగవైకల్యము, హఠాత్తుగ వచ్చు వాతరోగము.

sejant, a. (her.). (జంతువుకు సంబంధించి) ముందుకాళ్ళను పైకెత్తి కూర్చుండుట.

sekos, n. (archaeol.). పురాతనమగు గుడి లోపలి భాగము. [Gk]

selachian, n. & a. **1.** షార్కు-చేప వర్గమునకుచెందిన చేప. **2.** adj. అట్టి చేపలకు సంబంధించిన. [Gk]

seladang, n. మలయాదేశములోని పంది రూపముగల ఒక జంతువు.

selah, n. (బైబిలు స్తోత్రగీతములందు ప్రయుక్తమైన) అర్థముతెలియని 'హీబ్రూ' పదము.

selamlik, n. మహమ్మదీయుల గృహములలో పురుషులకు ప్రత్యేకించిన భాగము. [Turk.]

seldom, adv. (rarely *~er, ~est*). అరుదుగా, తరచుగా, అపురూపముగా.

select, a., & v.t. **1.** ప్రత్యేకమైన, విశిష్ట, ఏరుకొను, ఎన్నుకొను, కోరుకొను, మేలైనదిగా గ్రహించు; **~NESS** n.; ‖ *~ committee,* ప్రత్యేకమగు పరిశీలనకై నియతమగు శాసనసభ్యుల సంఘము; * *~ man,* ఇంగ్లాండు నగరమునందు సంవత్సరమునకొక పర్యాయము ఎన్నిక చేయబడినవారిలో నొకడు. **2.** v.t. అత్యుత్తముడుగా, మిక్కిలి గొప్పవాడుగ గుర్తించు. **selectIVE** a., **selectiveLY**[2] adv., **~selectOR** n.

selection, n. కోరి తీసికొనుట; ఎన్నుట, ఏరుట, వరణము; (biol.) వివిధరీతుల ఏరుట.

selectivity, n. (Of wireless receiving sets etc.). వరణక్షమత, తరంగ విస్తారమునకు అంతరాయకముగాని రీతిని ఎట్టి తరంగముల నైనను గ్రహించు శక్తిగల నిస్తంత్రి.

selenite, n. **1.** (chem.). సెలినియస్ ఆమ్లపు లవణము, పారదర్శకములగు స్ఫటికముల ఆకృతిలోను, పలుచని రేకులుగాను, కనిపించు కాల్షియం సల్ఫేటు. **2.** (*S~*), చంద్రలోకవాసి. **selenitIC** a. [L]

selenium, n. గంధకము, టెలూరియము వర్గమునకు చెందిన ఒక లోహముగాని మూలధాతువు. **selenIC** a., **selenATE**[1](3) n., **selenIOUS** (chem.) a. [Gk]

selen|(o)-, comb. form of Gk *selene* చంద్రుడు; *~ocentric,* as seen etc. from centre of moon, చంద్రకేంద్రక; *~odont,* పళ్ళచిగుళ్ళపై అర్ధచంద్రాకారపు సందులు గల ఒక క్షీరదమైన జంతువు; *seleno*GRAPHY, చంద్రమండలపు పైభాగమునుపరిశీలించుట, వివరణ; **~OGRAPH(1),** *selenographer, ~ographic; seleno*LOGY, *selenologist;* చంద్రమండలమునకు సంబంధించిన; *~tropic,* చంద్రునివైపు తిరుగు, ఒరుగు లేదా మొగ్గు.

Seleucid, n. (pl. *~s, ~ae*). క్రీస్తుకు పూర్వము 312-64 లలో సిరియాపాలకుడగు సెల్యూకస్ వంశమునకు సంబంధించిన రాజు.

self, n. (pl. *-ves*) & a. **1.** తాను, ఆత్మ, స్వయము; one's *second ~,* గాఢమిత్రుడు; వ్యక్తినిష్ఠమగు నభిమానము లేదా ఆనందము; *refers everything to ~,* ప్రతియంశమును తనకు సమన్వయించుకొనుట. **2.** adj. (Of colour) ఒకేవిధముగనున్న, సర్వత్ర తుల్యముగనున్న, (of flower) ~-coloured. **3.** ONE~; ~ is a bad guide to happiness, అహంభావ మశాంతిప్రదము.

self-, n. pref. (prec.) ఆత్మ, స్వ, స్వయం, స్వతః, తాను; *~-accusing, -accused,*aa., *-accuser, -accusation,* n.; *~.assumed,* ప్రదత్తము గాని బిరుదు, తనకుతాను (తగిన యోగ్యత లేకున్నను) ఒసంగుకొను బిరుదు; *~ binder,* పుస్తకములను బైండింగు చేయుటలో కాగితములను తనంతతానే కత్తిరించు యంత్రము; *~-centred(ness),* తనయొక్క వ్యక్తిత్వము, పనులలో నిమగ్నమైయుండుట; *~ closing; ~-cocking,* స్వయముగ నట్టు చలించునట్టి తుపాకి; *~-collected,* సమయోచితముగ (presence of mind) ప్రవర్తించు; *~colour(ed),* అంతట సమాన వర్ణము గల పుష్పము లేదా పదార్థము, పుష్పమునకు అప్రయత్నసిద్ధమగు వర్ణము; *~-command,* తన భావావేగమును తానే అదుపులో నుంచుకొను వ్యక్తి; *~.communion,* తన ప్రవర్తన, వ్యక్తిత్వము, గూర్చిన ధ్యానము, లేదా విచారము, పరిశీలనము; *~-complacent, -complacency,* తన వ్యక్తిత్వము వలన అతిసులభముగ తానే సంతుష్టి పొందుట. *~-conscious(ness),* సంఘమునందు తన వ్యక్తిత్వమును ప్రదర్శించుకొను లక్ష్యముగల వ్యక్తి; *~-consistent; -consistency; ~-consistuted,* యోగ్యత లేకున్నను (తనకు సాధ్యముకాని) పని చేయ బూనువాడు; *~-contained,* అన్ని వసతులు దానియందే గల; *~-denying ordinance,* సివిల్ మిలిటరీకి చెందిన పార్లమెంటు సభ్యులను తొలగించుచు 1645 లో Long Parliament చేసిన తీర్మానము; *~-determination;* స్వతంత్ర నిర్ణయము, స్వయం నిర్ణయము, జరుగనున్నది జరుగకమానదను నమ్మకమునకు భిన్నమైన స్వయంనిర్ణయము, (in pol.), తన రాజకీయ విధానమును రూపొందించుకొనుటలో జాతికి గల హక్కు; *~-devotion,* ఒక సిద్ధాంతమునకు లేదా నిర్దిష్టమగు వ్యక్తి తన సంకేతము చేసికొనుట; *~-evident(ly),* నిరూపణము లేకుండ, ప్రత్యక్ష ప్రమాణము లేకుండ; *~-examination,* సంఘము యొక్క అనుశాసనముతో నిమిత్తములేకుండ, తనకుతానే నిర్ణయమును తీసికొను; *~-feeding; ~-feeder,* తనకు వలయు ఇంధనము, సాధనసామగ్రి తానే పునరావృతము గావించుకొను; *~-forgetful(ness),* స్వార్థమును విస్మరించుట, స్వార్థరాహిత్యము; *~-help,* ఎదుటి సాయమునకై వేచియుండక తనకుతానే తోడ్పడుట; *~-induction,* ఒక సర్క్యూట్ విద్యుత్తులోని వైవిధ్యము వలన ఆ సర్క్యూట్‌లో ఎక్కువ విద్యుత్తు ఉత్పన్నమగుట, స్వప్రేరణము; *~-indulgent,* ఇంద్రియలోలుడగుట, సంతోషమునకు లేదా ఆకర్షణకు లొంగిపోవుట; *~-interest(ed),* వ్యక్తి తన అభివృద్ధికై పాటించు నియమములు, (తానే ఏర్పాటు గావించుకొన్న); *~-invited,* ఆహ్వానము లేకున్నను హాజరగువాడు, అనాహూతుడు; *~-love,* స్వార్థము;

~-*raker*, ధాన్యమును నిల్వచేయుటకు తీసినట్లు చేయు సాధనములలో గూడిన కోత యంత్రము; ~-*renunciation*, స్వార్థపర త్వము లేకుండుట; ~*repugnant*, అసం గతము, అసంబద్ధమైన; ~-*respect*, ఒక పరిధికి దిగిపోని సత్ప్రవర్తనకు సంబంధించిన; ~-*sacrificing* a., తన వ్యక్తిగతములగు అభిమానములను వాయిదా వేసి, ఇతరుల పనులను సాధించు; ~-*service*, హోటలులో సర్వరుకు బదులు కష్టమరు తానకుతానే సప్లై చేసికొనుట; ~-*sown*, మానవప్రయత్నము లేకయే భూమిపై విత్తనము పడి మొలచుట; ~-*starter*, స్వయంచాలకము, యంత్రము నందే అది పనిచేయుట ప్రారంభించుటకు వలయు సామగ్రి యుండుట, (చేతితో త్రిప్ప వలసిన అవసరము లేకుండుట); ~-*sterile*, -*sterility*, తగిన యోగ్యత లేకున్నను గొప్ప పేరును పెట్టుకొనుట; ~-*sufficing*, వెలుపలి నుండి ఏ వస్తువును అపేక్షింపని, సర్వస్వతం త్రము; ~-*winding*, 'కీ' యిచ్చు యంత్ర నిర్మాణముతో కూడుకొనిన గడియారము, (of clock with automatic winding apparatus).

selfhood, n. (rare). వ్యక్తిత్వము, ప్రత్యే కము, ఆంతరంగికమైన.

selfish, a. ఇతరులను పరిగణనము చేయుటకు వెనుదీయు స్వార్థపరుడైన, స్వప్రయోజ నాసక్తుడైన, తన మేలుమాత్రమే చూచు కొను, స్వార్థప్రేరితమైన, (~*theory of morals*, ఏదోఒక భోగాసక్తియే ప్రతిపనికి మూలకారణమను వాదము. ~LY[2] adv., ~NESS n.

selfless, a. స్వార్థరహిత. ~NESS n.

selfness, n. (rare). = SELFHOOD.

Seljuk, n. మధ్య-పశ్చిమ ఆసియాఖండమున 11-13 శతాబ్దములలోనున్న మహమ్మదీయ వంశీయుడు, ఈ వంశీయుల ప్రధానవ్యక్తి యగు సెల్జుక్ అనువాని వంశీయుడు. ~-IAN a. & n.

sell, v.t. & i. (*sold*), & n. 1. అమ్ము, (~ one's *life dearly*, fig., శత్రువును చంపి, లేదా గాయపరచి చచ్చు; ~*ing-race, handicap*, (గుర్రపు పందెములలో) గెలిచిన గుర్రమును అత్యధిక మొత్తమునకు కొనువానికి అమ్ముట యను నియమముతో కూడిన పందెము. 2. నిలువచేయు, వ్యాపారముచేయు. 3. ~ *down the river*. 4. దోషదూషితమగు వ్యాపారము. 5. నిర్ణీతమగు రీతిని (ఎదుటి) ఆగంతుకుని కలియక ఆతనికి అసంతృప్తిని గలి గించు. 6. (వస్తువుయొక్క) ప్రశస్తిని ప్రక టనవలన ప్రచారముగావించు, వస్తువుయొక్క విలువను తెలుపుట; (వ్యక్తికి) ఆ వస్తువును కొనవలయునని కోరికను గలిగించుట. 7. తక్కువధరకు అమ్మి సరకును ఖాళీయగునట్లు చేయుట. 8. n. (colloq.). నిరాశ, నిస్పృహ. ~ER[1] n.

sellanders See SALLENDERS.

seltzer, n. జర్మనీలో Selters అను ప్రదేశ మున లభించు మందు, మందుగా వాడు ఖనిజ జలము; అట్టిదానికి బదులుగ కల్పించిన మందునీరు, సోడానీరు.

seltzogene, n. = GAZOGENE. [F]

selvage, -edge, n. గుడ్డకు చివరిభాగము నందుండు అంచు, గుడ్డలను చింపి వేరుచేయు టకై నేయునపుడు కల్పించు గుర్తు, గడియ పడుటకు వీలగు తాళములోపల అమర్చు ఫల కము. selvagED[2] a.

selvagee, n. ఉండగ చుట్టిన త్రాడు లేదా నూలు, నూలును గుండ్రని ఉండగ చుట్టుట.

selves. See SELF.

semantic, a. & n. 1. అర్థసంబంధి. 2. n. pl. అర్థతత్త్వము, అర్థవిజ్ఞానము అను వానికి సంబంధించిన భాషాశాస్త్ర శాఖ. [F]

semaphore, n., & v.i. & t. 1. సంకేత చిహ్నములుగ కదలెడి పలకలు, రైలు మార్గ మునకు ప్రక్కనుండు signal స్తంభములు; హస్తద్వయమును లేదా రెండు జెండాలను ఊపి సైనికులు చేసెడి సంకేతము, చేసంజ్ఞ. 2. vb. సంకేతము ద్వారా తెలియజేయు, వర్తమానము పంపు. semaphorIC a., semaphoriCALLY adv. [F]

semasi|ology, n. Semantics. ~ological a. [G]

sematic, a. (nat. hist.). (జంతువుల శరీర చ్ఛాయకు సంబంధించి) శత్రుమృగములకు తప్పించుకొనను లేదా ఎదుర్కొనను సూచక ముగ నుండునట్టి. [Gk]

|| **semblable**, a. (arch.). మరియొకరి రూప మును, పోలికలను కనదగు, వెలికి తోచు.

semblance, n. పోలిక, బాహ్యమగు నాకా రము, స్వరూపము.

semee, seme, a. (her.). చిన్నచిన్న (పూవులు లేదా చుక్కల) గుర్తులతో నిండియున్న. [F]

semeiology, semeiotics. See semio-.

semen, n. రేతస్సు, వీర్యము, ఇంద్రియము, బీజము, పురుషజంతువుల ఉత్పాదక ద్రవము.

semester, n. జర్మనీ మొ. దేశములలోను, ఇతర విశ్వవిద్యాలయములలోను అర్ధసంవత్స రపు శిక్షణము లేదా కాలపరిమితి. [G]

semi-, pref. = (L) 1. సగము, అర, అర్ధ; ~ *circle*, అర్ధవృత్తము, రెండు sides లో ఒకటి. 2. ~ *vowel*, అంతస్థము. 3. కొంచెము నయము; ~ *barbarism*, అనాగ రకతలో కొంత నయము. 4. కొంచెము తక్కువ; ~ *official*, అధికారికన్న కొంచెము తక్కువ. 5. అపరిణత; ~-*bull*, వయఃపరి ణతిపొందని ఎద్దు. 6. సంభవించు, ప్రకటిత మగు; ~-*annual*, అర్ధసంవత్సరమున కొక మారు సంభవించు లేదా ప్రకటితమగు; ~-*bull*, ఎన్నికైన తరువాత క్రైస్తవ మతా చార్యుడు అభిషేకమునకు పూర్వమునిచ్చు పత్రము, ఒకప్రక్క సీలుండదు; ~-*centennial*, ఏబది సంవత్సరముల కొక పర్యా యమువచ్చు; ~ *circular* a., అర్ధవృత్తా కారమున అమర్చిన; ~*colon*, విరామ చిహ్నము, (;) కామాకు ఫుల్‌స్టాపుకు నడిమి చిహ్నము; ~ *cylinder*, స్థూపాకారమును నిలువున సమభాగములుగ కత్తిరించినపుడు ఏర్పడు భాగము; ~-*detached*, వేరొకరి యింటి గోడతో (ఒకప్రక్కమాత్రము) కలిసి యున్న ఇల్లు; ~-*documentary* a. & n., వాస్తవ సన్నివేశము, (actual back-ground) కల్పితకథ గల (fictitious) చలనచిత్రము; ~-*dome*, half-dome రూపముగల నిర్మా ణము; ~-*double* (bot.), వెలుపలి ఆకులు పుష్పమునకు పై ఆకులుగనుండుట; ~*final*, ఫైనలుకు ముందరిఆట, పోటీఆట; ~-*fluid*, a. & n., జిగురుగల ద్రవపదార్థము, ~-*infinite*, ఒకప్రక్క పరిమితము, మరొక ప్రక్క అపరిమితమయినందున వ్యాపింగాంచు చున్న పదార్థము; ~-*lunar*, అర్ధచంద్రా కారపు; ~-*plume*, గట్టి మూలము గలిగి యున్న ఈకె; ~-*rigid*, విమాన వాయు వాహనమునకు వెడల్పగు అడుగుభాగముగల పాత్రను జతచేయుట; ~*tone*, పాశ్చాత్యుల సంగీతమునందు నడుమనడుమ గలుగు కొంత విరామము; ~-*tropical*, ధ్రువప్రాంతము నకు సమీపమునందున్న దేశములు, ~*tubular* గొట్టమును నిలువుగ సమభాగములుగ ఖండించినపుడు ఏర్పడు ఒక భాగమునుపోలిన; ~*vowel*, హల్లునకు, అచ్చునకు నడిమిధ్వని.

seminal, a. బీజమునకుచెందిన, వీర్యసంబంధ

మైన, ఉత్పత్తికి చెందిన; *in the* ~ *state*, అపరిణతావస్థ. ~LY² adv.

seminar, n. పరిశోధనకు, చర్చకు సంబంధించి విశ్వవిద్యాలయమునందు జరుపు చిన్నతరగతి, (class); *నిపుణుల సమావేశము; స్వల్పకాలి కము పరిపూర్ణ మునకు, (విద్య) అభ్యాసము.

seminar|y, n. పాఠశాల, బడి; now rare exc. either fig. or of R.-C. & esp. Jesuit schools. ~IST n. [G]

semination, n. (bot.). చెట్లు గింజలను వ్యాపింపజేయు పద్ధతి.

seminiferous, a. వితన్నముగలిగిన: వీర్యమును పంపు.

semiology, semiotics,-meio-, nn. రోగవిజ్ఞాన శాస్త్రమునందలి చిహ్నములకు సంబంధించిన విభాగము. [Gk]

Sem|ite, n. & a. Shem అనువానినుండి సంభ వించిన జాతికి చెందినవాడు, హిబ్రూ, అర్మే నియన్, ఫొనీషియన్, అరబ్, అస్సీరియన్ అనువారు Shem నుండి జనించిన తెగలుగా తలంపబడుదురు. SemitIC a. (also n. = ~itic languages), ~itISM(2, 4), ~-itIST(3), nn., ~itIZE(3) v.t.

|| **semmit**, n. (Sc.). చొక్కాలోపలి బనియను.

semolina, semola, n. పిండి జల్లించినపుడు జల్లెడలో మిగులునది (మెరికెలు). [It.]

sempiternal, a. (Rhet.) శాశ్వతము; నశ్వ రములేనిది, అనిరంతము, (rare).

semplice, mus. direction. సాధారణమైన, సరళమైన, క్లిష్టముగాని,ఆడంబరములేని [It.]

sempre, mus. direction. సాంతము, పూర్తి యగువరకు, మొదటినుండి చివరివరకు, as ~ *forte*. [It.]

sempstress. See SEAMSTRESS.

sen, n. జపానుదేశీయమగు రాగినాణెము, yen అను పేరిటి నాణెములోని నూరవవంతు (1/100 of yen).

senarius, n. (pl. *-ii*). ఆరుపాదములు కలిగిన లాటిన్ పద్యము, usu. iambics. [L]

senary, a. ఆరను సంఖ్యపై నాధారపడిన; ఆర్లుగా. [L]

senate, n. 1. ప్రాచీనకాలమునాటి రోమన్ రాష్ట్రసభ. 2. తక్కువ సభ్యులు ఉన్నతాధి కారములుగలిగి పలుదేశములందుండు శాసన సభలయొక్క శాఖ, శాసనసభ; అట్టి సభా నిర్ణయము. 3. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ మును తదితర సంస్థలను పరిపాలించు సంస్థ.

senator, n. సెనేటు సభ్యుడు. senatorIAL a., senatorialLY² adv., ~SHIP n.

senatus, n. 1. రోమనులయొక్క ప్రాచీనసభ, రోమనుల ప్రాచీనరాష్ట్రమునకు నామము. 2. || కొన్ని విశ్వవిద్యాలయముల పరిపాలక సంస్థ. [L]

send¹, v.t. & i (*sent*). 1. పంపు, పంపించు; ~ *word*, పిలువనంపు, కబురుపంపు; ~ *up* or *in* one's name, పోటీలలో పాల్గొనుటకు పేరు మొ. తెలియజేయు, పంపించివేయు, తొలగించు. 2. ~ *down*, తీసివేయు; ~ *off*, గౌరవసూచకముగ వ్యక్తి ప్రయాణ మును చూచు. 3. ~ *for him*, రమ్మని కబురుపంపుట; ~ *for the book*, పుస్త కమును కొనదలంచి వ్రాయుట. ~ER¹ n.

send², se-, n., & v.i. (naut.). 1. లోనికి పోవు అలల త్రోపుడు, తిరోగమించు తరంగ ముల త్రోపుడు. 2. v.i. (Of vessel), అట్టి త్రోపుడుకు మునుగు. 3. n. మునిగిపోవుట.

sendal, n. విలువైన వస్త్రము, తెండాలకు ప్రాచీనకాలమునందు వాడిన పట్టువస్త్రము.

senega, -ka, n. అమెరికా దేశమునందున్న snake root అను మొక్క, (దీనిని దగ్గునకు మూలికగ వాడుదురు).

senesc|ent, a. ముసలివాడగుచున్న, వార్ధ కము పొందుచున్న. ~ENCE n.

seneschal, n. మధ్యయుగ కాలమునందలి ధన వంతుల ఇండ్లలోని కార్యనిర్వాహకుడు, గృహనిర్వహణ భారమును వహించువాడు.

sengreen, n. = HOUSE¹-*leek*.

senhor, senhora, senhorita, SIGNOR అను పదమునకు సమానముగా వాడు పోర్చు గీసు పదము.

senile, a. పెద్దతనమునకు చెందిన బలహీనత మొ వానిని సూచించెడి, వార్ధకమునకు సంబంధించిన. senilITY n. [L]

senior, a & n. 1. జ్యేష్ఠ(ఒకరికంటె) వయో ధికుడు, (ఇతరులకంటె) ముందు ఉద్యోగము నందు చేరినవాడు, || *the* ~ *service*, నౌకా దళము (పదాతిదళము దృష్ట్యా); *the* ~ *partner*, వ్యాపారసంస్థకు ప్రధానవ్యక్తి. seniorITY n. 2. వయోధికుడు, ఎక్కువ కాలము ఉద్యోగమును చేసినవాడు, తండ్రి కొడుకుల కొకేపేరున్నప్పుడు తండ్రిపేరు వెంటచేర్చు పదము.

seniores priores, పెద్దల కగ్రతాంబూల మనుటను చెప్పు లాటినుభాషకు చెందిన వాక్యము.

senna, n. నేలతంగేడు, దీనిని భేదికిచ్చు కషా యములో కలుపుదురు. [Arab.]

sennet, n. (hist.). (షేక్స్పియరు మొ. వారి నాటకముల ప్రదర్శన సమయమునందు నటీ నటుల రాకపోకను తెలుపు) వాద్యధ్వని, తూర్యధ్వనము. [var. of SIGNET]

sennight, n. (arch.). వారము, (ముఖ్యముగ మంగళవారముతో నారంభమగు వారము).

sennit, sinnet, n. (naut.). ~ కు సన్నని 9కి ఎక్కువగాని పురులతో గుండ్రముగా లేదా చదరముగ లేదా సమతలముగ నిర్మితమగు త్రాడు.

señor, señora, señorita, 'మిస్టర్' అను ఆంగ్ల పదమునకు సమానార్థకమగు స్పానిష్ భాషాపదము, గౌరవసూచకముగ పేరునకు ముందుచేర్చెడి పదము.

Senous(s)i, n. స్థాపకుల నామముతో ఉత్తర ఆఫ్రికాలో పిలువబడుచున్న మహమ్మదీయ మత రాజకీయసంఘము.

sensation, n 1. ఇంద్రియజన్యమగు జ్ఞానము, సంవేదన, అనుభూతి, ఉద్రేకములకు మూలము, ఆధారభూతమగు శరీర భాగము నందలి స్థితి. 2. భావోద్రేకమును వెలువ రించుట, వాఙ్మయ మననముపలన ఉద్రేక మును పొందుట; *made a great* ~, అతు రతతో వాదించు లేదా సంక్షోభించు; ~ *among the audience*, నిశ్శబ్దముగ నున్నం దున ప్రేక్షకులు తాదాత్మ్యమును పొందిరని తలంచుట. ~AL a., ~alLY² adv.

sensational|ism, n. (philos.). సంవేదన వాదము, సంవేదనముల వలననే భావము జనించునను వాదము, సంవేదన మొక్కటే జ్ఞానమునకు మూలమను వాదము:(సాహిత్య. రాజకీయాది సంచలనము మొ. వాని) భావో ద్రేక ప్రవృత్తి, ఉద్దీపక మార్గానుసరణాలు. ~IST(2) n.

sense, n. ఇంద్రియము, సంవేదన జ్ఞానజనక మగు శరీరావయవము, (*the five* ~*s*, పంచేంద్రియములు; *are you out of your* ~*s?*, నీకేమైన పిచ్చా?; *we must bring him, to his* ~*s*, పిచ్చితలంపులనుండి తప్పిం చుట; *frightened out of his* ~*s*, ఇంద్రియ జ్ఞానము లేకుండుట, వస్తువుల ఉనికిని గమనింప దగియుండుట. 2. అంతరాత్మ. 3. శీఘ్రము సమగ్రమునకు అభినందనము, ప్రత్యేకమగు వంశము లేదా అలవాటును సమగ్రముగునట్లు

గ్రహింపగలిగి యుండుట, సమగ్రమగు విజ్ఞానము,సమగ్రమగు తీర్మానము. 4. *Common* ~, సమగ్రమగు విజ్ఞానమున కనుగుణమైన. 5. పదములకు గల యర్థము, పదముల యర్థమును గ్రహింపవలసిన తీరు, అర్థమును గ్రహింప జాలియుండుట. 6. అసంఖ్యాకులగు జనులలోనున్న భావన. 7. స్పర్శజ్ఞాన సంజనకములగు మృగావయవములు. ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS n. 8. v t. ఇంద్రియములద్వారా గ్రహించు, తెలిసికొను.

sensibility, n. స్పర్శజ్ఞానముగల, ఇంద్రియ గ్రహణశక్తి; మనోవికారములకు సులువుగ లోనయ్యెడు, సంవేదన సూక్ష్మత, రసార్ద్రత, స్వల్పమగు వంశమునకుగూడ ఇంద్రియములు చలనముపొందు; (pl.) పెక్కు దృక్కోణముల మూలమున పొందదగిన.

sensible, a. ఇంద్రియ గమ్య, గ్రాహ్య, గోచర; పెద్దదైన, గమనార్హమైన, అతి సూక్ష్మమైన, సున్నితమైన; తెలివైన; కార్య దృష్టిగల. sensibLY[2] adv., ~NESS n.

sensit|ive, a. & n. 1. ఇంద్రియ జ్ఞానముగల; సులభముగా మనోవికారమునకు లోనయ్యెడు, అతిసున్నితమైన, సుతిమెత్తని; సులభముగా ప్రతిక్రియచూపెడి; ~IZE(3) v.t., ~izaTION, ~izER[1](2), -oMETRE, nn., ~iveLY[2] adv., ~iveNESS, ~-ivITY (chem., photog., physiol., psychol.), nn.; ~ *plant*, హస్తస్పర్శకు లేదా రాత్రి పూట ముడుచుకొను ఆకులుగల చెట్టు. 2. గాఢనిద్ర, మత్తులోనున్న వ్యక్తి.

sensorium, n. (pl. *-ia, -s*). సంవేదనకు మూలమగు శరీరభాగము, (the seat of sensation), ఇంద్రియ సమూహము, మెదడు మరియు వెన్నెముక లేదా వినియందలి బూడిదరంగు పదార్థము; (biol.) నరములు మొ. వానితో కూడిన జ్ఞానేంద్రియ వ్యూహము.

sensory, sensorial, aa. మెదడుకు సంబంధించిన ఇంద్రియ గ్రహణశక్తికిచెందిన, జ్ఞానేంద్రియ సంబంధి.

sensual, a. ఇంద్రియ సంబంధమైన, విషయాసక్తిగల; ~ *pleasures*, ఇంద్రియ భోగములు, ఇంద్రియసంబంధి, (ఆత్మకు వివేకమునకు సంబంధింపని); ~ *pleasure*, వికారమునకు లోబడు. ~IZE(3) v.t., ~izATION, ~ISM(2, 3), ~IST(1, 2), ~ITY, nn., ~LY[2] adv.

sensuous, a. ఇంద్రియసంబంధమైన, ఇంద్రియములపై ప్రాబల్యముగల, ఇంద్రియ గమ్యమయ్యెడి. ~LY[2] adv., ~NESS n.

sent. See SEND[1].

sentence, n., & v.t. 1. (arch.). నిర్దిష్టమగు వంశముపై ఒక వ్యక్తి అభిప్రాయము, (*my ~ is for war*, యుద్ధము జరుగవలయునని నా యభిప్రాయము; సూక్తి, సామెత. 2. న్యాయస్థానమిచ్చిన తీర్పు (rare); విచారణ గావించి, నిందితునకు శిక్ష విధించుట. 3. (gram.). సమగ్రమగు నర్థమునీయగల పదముల సముదాయము. sententiAL a. (rare). 4. రెండు full stops నడుమనున్న పదసముదాయము. 5. v.t. State ~ of, దోషిగ ప్రకటితమగు.

sententious, a. సూక్తులతోగూడిన, లోకోక్తులతో నిండిన, (సాహిత్యశైలి) కృత్రకమైన, ఆడంబరమైన, (వ్యక్తులు) ఆడంబరముగా నీతులు పలికెడి. ~LY[2] adv., ~-~NESS n.

sentient, a. చైతన్యముగల, జ్ఞానముగల, వివేకముగల. sentiENCE n., ~LY[2] adv.

sentiment, n. 1. మానసికమగు భావన, అభిప్రాయము, ఆవేశమయమగు అనురాగము, కరుణ మొ. భావబంధురమగు మానసిక స్థితి, రాగము, రసభావ రంజితదృష్టి, రసము. 2. (In art) చిత్రమునందలి భావములను గ్రహించినందున మనస్స్పర్శ్రమగుట. 3. హేతువాదమును లక్ష్యముచేయక, భావావేగమునకు గురియగుట, భావావేగమునకు అధీనమగు దౌర్బల్యము. sentimentAL a, sentimentalLY[2] adv., sentimentalITY, sentimentalISM, sentimentalIST, nn., sentimentalIZE(2,3) v.i. & t. 4. భావనా బల ప్రేరితమగు కోర్కెను వెలువరించుట.

sentinel, n., & v.t. 1. కావలాకై నియుక్తుడగు సిపాయి; (also ~ *crab*), హిందూ మహాసముద్రము నందుండు ఒకజాతి ఎండ్రకాయ. 2. v.t. కావలిఉంచు, (poet.); కావలా పెట్టు, (rare).

sentry, n. Sentinel అనుటకు మారుగ సైనికులు వాడు పదము; ~*-board*, ఓడద్వారమునకు బయట కావలావానికై అమర్చిన వేదిక; ~*-box*, పహారావాడు నిలచియుండుటకు కొయ్యతో చేసిన పెద్ద అర; ~*-go*, అట్టి బాధ్యత.

Senussi, n. SENOUS(S)I అను పదమునకు పర్యాయము లేదా రూపాంతరము.

senza, It. prep. = without, in mus. లేకుండ; ~ *tempo*, నిర్ధారితమైన విరామము పాటింపని.

sepal, n. బాహ్యాదళము, పుష్పకోశము చుట్టునుండు రక్షకపత్రము.

separate[1], a. & n. 1. ప్రత్యేకమైన, వేరైన; ~ *estate*, భర్త యధీనమునందు లేనట్టి (వివాహిత స్త్రీయొక్క) ఆస్తి; ~ *maintenance*, భర్త (తాను) విడిచిపెట్టిన భార్యకిచ్చు ధనము, భరణము. ~LY[2] adv., ~-NESS n., separatISM(3) n., separatIST (2) n. & a. 2. n. ప్రచురించిన వ్యాసమును సంస్థ చర్చల నివేదికనుండిగాని, పత్రికలనుండిగాని విడిగా పంపుటకు పునఃప్రచురించుట, (re-print); కేవల స్త్రీ వస్త్రములలో జాకెట్టు, skirt మొ. వి (వేరుగ ధరింప నను వగునవి).

separ|ate[2], v.t & i. వేరుచేయు, ప్రత్యేకించు, ప్రత్యేకమగు, విడదీయు, విడిపోవు, భిన్న మార్గములలో పోవు; (పాలు, లోహము మొ. వాని) నిరుపయోగమైనవానినుండి యుపయోగపడువానిని వేరుగావించు, పాలనుండి మీగడను తీయు. ~atOR n., ~ABLE, ~ATIVE, ~atORY (rare), aa., ~-abLY[2] adv., ~aBILITY, ~ableNESS, nn.

separation, n. క్రియార్థములలో; ముఖ్యముగా విడాకులతో సమమగు ఎడబాటు, వైవాహిక సంబంధమునకు భంగముతేకుండనే శయ్యా వాదులందు వధూవరులు సుదూరమునందుండుట, (*judicial ~*, న్యాయనిర్ణేతల తీర్పననుసరించి విడివడియుండుట); ~ *allowance*, సుదూరమునందు సిపాయి ఉండగా, అతడు ప్రభుత్వముద్వారా తన భార్యకు అందించు ధనసాహాయ్యము.

Sephardi, n. (pl. ~*im*). స్పెయిన్ లేదా పోర్చుగల్ దేశమునకు చెందిన యూదు మతస్థుడు. [Heb.]

sepia, n. CUTTLE చేపనుండి తీయు నల్లని ద్రవము; (ఏకవర్ణ, జలవర్ణ చిత్రములందు వాడు) ఈ ద్రవమునుండి తీసిన గోధుమ వర్ణముగల వర్ణద్రవ్యము, (*warm* ~, గోధుమ, ఎరుపు కలిసిన వర్ణము); ~*-drawing*, ఏతద్వర్ణ చిత్రిత చిత్రము. [L]

sepoy, n. పాశ్చాత్యుల యుద్ధపద్ధతులలో ఆరితేరిన భారతీయ సైనికుడు, భారతదేశమునందు బ్రిటిషు సైన్యమునకు చెందినవాడు,

seps, n. మరుగోధిక, పాముపాములగల బల్లి.

sepsis, n. (med.).(గాయము మొ.) క్రుళ్ళుట, ముదుగుట, చీముపట్టుట, రక్తము చెడిపోవుట.

sept, n. ఒక మానవ సమాజమునందలి ఒక వర్గము, ముఖ్యముగా ఐర్లాండు దేశసంబంధి; స్కాట్లాండు దేశమున ఒక మానవ వర్గమునందలి అవాంతర వర్గము.

sept, sept|em-, sept|i-, comb. forms of L *septem,* ఏడు; *septan,* ఏడురోజులకొకపర్యాయము వచ్చు జ్వరము; ~*empartite,* ఏడు భాగములుగ విభజింపబడిన; ~*isyllable,* ఏడు అక్షరముల పదము.

epta. See SEPTUM.

septal, a. వంశములకు లేదా తెగలకు సంబంధించిన.

sept|ate, a. (bot., zool., anat.). విభజించు, వేరుచేయబడిన. ~ATION n.

September, n. సంవత్సరమునందలి తొమ్మిదవనెల, ప్రాచీన రోమనుల సంవత్సరమునందలి ఏడవనెల.

septembrist, n. పారిస్‌లో 1792 వ సంవత్సరము సెప్టెంబరు 2,3 తేదీలలో జరిగిన మూక ఉమ్మడి హత్యలలో పాల్గొన్నవాడు.

septenarius, n. (pl. ~*rii*). ఏడు పాదములుగల పద్యము. [L]

septenary, a. & n. ఏడు సంఖ్యలతో సంబంధముగల, సప్తకమైన; (n.) ఏడింటి సమూహము లేదా వరుస. [L]

septenate, a. (bot.). ఏడు ఏడుగా పెరుగు, ఏడు విభాగములుగల.

septennate, n. ఏడు సంవత్సరములకు చాలిన ఏర్పాటు.

septet(te), n. ఏడుగురు గాయకులు లేదా వాద్యగాళ్ళు, ఏడుగురుగల వర్గము. [G]

septfoil, n. tormentil అను మొక్క (now rare); ఏడు నిబంధనలను సూచించు రోమన్ కేథలిక్ సంకేతాకృతి. [LL]

septic, a. & n. (med.). **1.** క్రుళ్ళెడి, క్రుళ్ళజేసెడి, రక్తమును చెడగొట్టెడి; ~ *tank,* మానవులు విసర్జించినవానిని సూక్ష్మజీవుల మూలమున రూపాంతరము పొందించునట్టిది. **septiCALLY** adv., **septicITY** n. **2.** n. ~ పదార్థము. [L]

septicaem|ia, n. (path.). సెప్టిసేమియా, రక్తమునందు విషముచేరుట. ~IC a.

septillion, n. || పదిలక్షలకు ఏడవ ఘాతము (1000000[7]) అనగా 1 తరువాత నలుబదిరెండు సున్నలుండుట; *వేయికి 8 వ ఘాతము (1000[8]) అనగా 1 తరువాత ఇరువదినాల్గు సున్నలుండు సంఖ్య. [F]

septimal, a. 7 అను అంకెకుచెందిన. [LL]

septime, n. కత్తిసాముమునందలి యొక విన్యాసము.

septimus. See PRIMUS[1].

septuagenarian, a. & n. 69-80 ఏళ్ళ మధ్య వయస్సుగల వ్యక్తి.

septuagenary, a. 70 కి సంబంధించిన. [L]

Septuagesima, n. (Also ~ *Sunday*) Sexagesima కు ముందువచ్చు ఆదివారము.

septuagint, n. క్రీ.పూ. 270 లో 72 అనువాదకులు గ్రీకుభాషలోనికి పరివర్తనము గావించిన బైబిలుగ్రంథము (ప్రాతనిబంధన).

septum, n. (anat., bot., zool.; pl. *-ta*). ముక్కురంధ్రముల నడిమిభాగము, విభాజకభిత్తి. [L]

septuple, a. & n., & v.i. & t. ఏడురెట్లు; (vb) 7 తో హెచ్చించు. [LL]

sepulchral, a. గోరీలకుచెందిన, సమాధులకు సంబంధించిన; సమాధిసూచకము, శవసంస్కారమునకుచెందిన, దుఃఖజనకమగు, భయావహమగు. ~LY[2] adv. [L]

sepulchre, n., & v.t. **1.** రాతితో లేదా ఇటుకలతోకట్టిన గోరీ, (*the Holy S*~, ఏసునుంచిన సమాధి); *whited* ~, వంచకుడు, మోసగాడు. **2.** v.t. గోరీలోఉంచు, గోరీగా ఉపయోగపడు.

sepulture, n. శవమును పూడ్చుట, సమాధిలో శవమునుంచుట.

sequacious, a. (pedant.). అనుకరణ శీలముగల; (తార్కికాంశములు) అసంబద్ధముగాని. ~LY[2] adv., **sequACITY** n. [L]

sequel, n. తరువాతి వృత్తాంతము, మిగిలిన కథ, పరిణామఫలము, వాదఫలితము, ముగింపు, పర్యవసానము, సారాంశము.

sequela, n. (path.; usu. in pl. *-ae*). ఒక వ్యాధిమూలమున గలుగు మరోవ్యాధి, జన్యరోగము. [L]

sequence, n. **1.** క్రమము, వరుస, పరంపర, నిరంతరత. **sequENT, sequentIAL,** aa., **sequentialLY[2]** adv., **sequentialITY** n. **2.** (cinemat.). చలనచిత్రమునందలి కథలో నొకయంశము. 3. (mus.). విభిన్న స్వరములలో శ్రావ్యమగు ధ్వనులు వినబడుట. **4.** (gram.). నియమిత స్థానమున క్రియాపదములను వాక్యమునందు వాడుట. **5.** (eccl.). దేవుని వాక్యమునకు ముందువినబడు సూక్తము.

sequentes, sequentia, (abbr. *seq.* or *seqq.*), L wds. = క్రింది పంక్తులు, వక్ష్యమాణములగు మాటలు, అధోజ్ఞాపికలలో (reference) నిచ్చు పుట లేదా పంక్తిసంఖ్య.

sequester, v.t. & i. **1.** దూరముగనుండుట. **2.** (law). ఋణగ్రస్తుని ఆస్తిపై తాత్కాలికమగు హక్కును పొందుట; (వివాదాస్పదమగు ఆస్తిని విచారణ ముగియునంతవరకు) కోర్టువారు స్వాధీనముచేసికొను; (విధవ) భర్త ఆస్తిపై హక్కును వదలుకొను, భర్తఆస్తితో సంబంధము త్యజించు **3.** జప్తుచేయు, స్వాధీనముచేసికొను **sequestrATION, sequestratOR,** nn., **sequestrABLE** a. [LL]

sequestr|um, n. (pl. ~*a*). చెడినందున మంచి భాగమునుండి వేరుగావింపబడిన ఎముక. ~AL a., **sequestroTOMY** n.

sequin, n. (Hist.) వెనీసు దేశమునకు చెందిన బంగారునాణెము, (దాని విలువ 9 షిల్లింగుల 4 పెన్నీలు); దుస్తులు మొ. వానిని కుట్టు నాణెము ఆకారముగల వస్తువు. [F]

sequoia, n. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రమునందలి ఎత్తైన ఎర్రని చెక్కగల వృక్షములు. [Cherokee]

serac, n. ఎత్తుగచేరిన మంచుగడ్డలు. [Swiss F]

seraglio, n. (pl. ~*s*). ఉన్నత ప్రాకారములుగల రాజభవనము, కాన్‌స్టాంటినోపిల్‌లోని సుల్తానుల భవనము. [It.]

serai, n. = CARAVANSERAI.

serang, n. (Anglo-Ind.). నావికుల నాయకుడు. [Pers]

serape, n. Spanish - Americans ధరించు శాలువ లేదా కంబళి. [Sp.]

seraph, n. (pl. ~*im,* ~*s*). దేవత, దేవదూత; స్వీడన్‌కుచెందిన యోధుడు. **seraphIC** a., **seraphICALLY** adv.

seraphine, n. ప్రాతకాలమునకు చెందిన హార్మోనియము.

seraskier, n. టర్కీదేశపు (ప్రధాన) సైన్యాధికారి, యుద్ధమంత్రి; ~*at,* యుద్ధకార్యాలయము. [Turk.]

Serb, a. & n., **Serbian,** a. & n. సెర్బియా దేశీయమగు భాష లేదా తద్దేశీయుడగు వ్యక్తి. **Serbo-** comb. form. [Serb.]

Serbonian bog, n. నైలునదీ ముఖద్వారమునకు సూయజ్ భూసంధికి నడుమ పూర్వకాల

మందున్న ఊబి; (fig.) తప్పించుకొనుటకు వీలులేని సంకట పరిస్థితి.

sere[1], **sear**[2], n. తుపాకి కీలును సగముగాని, పూర్తిగాగాని పట్టియుంచెడి కొక్కెము.

sere[2]. See SEAR[1].

serein, n. మేఘములులేకయే ధ్రువప్రాంతము లందు పడు వర్షము. [F]

serenad|e, n., & v.t. 1. తన ప్రియురాలి గదిదగ్గర సాయంకాలము నిలబడి ప్రియుడు ఆలపించు ప్రేమగీతము. 2. v.t. అట్లుపాడు. ~ER[1] n. [F]

serenata, n. (mus.). జానపద సంగీతనాటకము; సాధారణ వాద్యసమ్మేళనము [It.]

serendipity, n. ఆనందజనకముల నప్రయత్నముగ కనుగొను శక్తి.

serene, a. & n., & v.t. 1. (ఆకాశము, వాయువు మొ.) స్వచ్ఛమైన, నిర్మలమైన; సంక్షోభరహితమగు (సముద్రము), ప్రసన్న, నిరాకుల, నిరుద్వేగ. ~LY[2] adv., serenITY n. 2. n. ఆకాశము, సముద్రము మొ. వాని ప్రశాంతత. 3. v.t. (poet.). (ఆకాశము, భొమలు) ప్రశాంతముగా నుండునట్లు చేయు.

serf, n. భూమిదున్ను జీతగాడు, పనివాడు, బానిస, కూలివాడు. ~AGE, ~DOM, ~HOOD, nn. [OF]

serge, n. మన్నికగల ఒకరకపు ఉన్ని వస్త్రము, (*silk* ~, సైలరు లైనింగుకు వాడు గుడ్డ).

sergeant, n. 1. (hist.). *Serjeant-at-law*, ఉన్నత పదవిగల బారిష్టరు. 2. (mil.; abbr. *Sgt*). సైనికులకు శిక్షణనిచ్చు అధికారి. 3. పోలీసు శాఖలో ఒక ఉద్యోగి. 4. *Serjeant-at-arms*, న్యాయస్థానము లందు, శాసనసభలందు, రాజ లాంఛనకార్యములను నిర్వహించు ఉద్యోగి; *Common Serjeant*, లండను నగరమునందలి ఒక న్యాయాధిపతి; ~*-fish*, సముద్రమునందు లభించు ఒక జాతి చేప. ~SHIP n.

sergette, n. సన్నని serge వస్త్రము.

serial, a. & n. 1. వరుసకు సంబంధించిన, వరుసగా నున్న. ~ITY n.; ఖండఖండములుగా ప్రచురితమైన (కథ మొ.); ~ *rights*, అట్టి కథలపై కాపీరైటు హక్కులు. ~IST (1) n.; ~LY[2] adv. 2. ధారావాహికముగా ప్రచురితమగు కథ; అట్టి ప్రచురణ. ~IZE v.t.

seriate, **-ated**, aa., **seriate**, v.t. క్రమబద్ధముగ అమర్చిన, ఒక వరుసలో ఉంచు. seriATION n.

seriatim, adv. క్రమక్రమముగా, ఒక యంశము తరువాత మరియొక యంశము చొప్పున.

Seric, a. (rhet. etc.). చైనా దేశమునకు సంబంధించిన. [L]

sericeous, a. (bot., zool.). పట్టువలె మెత్తని ఉపరిభాగముగల, నిగనిగలాడు మెత్తని నూగుతో ఆవరింపబడిన.

seri(ci)culture, n. పట్టు పురుగుల పెంపకము, ముడిపట్టు ఉత్పత్తి. ~culturAL a., ~culturIST(3) n. [F]

seriema, n. పాము లాహారముగ గలిగి ఉండి నది వినదగిన కంఠస్వనము గలదియగు బ్రెజిల్ దేశపు పక్షి.

series, n. (pl. same). 1. వరుస, క్రమము. అనుక్రమము; *in* ~, క్రమబద్ధముగ; ~ *of stamps, coins* etc., వివిధములగు విలువలు కలిగి ఒకే కాలమునందు ఒకే రాజు పాలనమున ముద్రితములగు బిళ్లలు, నాణెములు మొ. 2. (bibliog.). ఒక పత్రిక యొక్క విభిన్న సంచికలు, ఒక యంశముపై ఒకే వ్యక్తి వ్రాసిన సముదాయము. 3. (geol.). తుల్యమగు లక్షణములు గల భూస్తరములు. 4. (chem.). తుల్యమగు గుణములు గల మూలకములు. 5. (math.). సమ సంబంధమువలన నిర్ణీతమయిన విలువగల అంశములు. 6. (electr.). ప్రతి బాటరీ పాజిటివ్ ఎలక్ట్రోడ్ రెండవదాని నెగిటివ్ ఎలక్ట్రోడ్‌లకు కలిపి ఉంచిన బ్యాటరీల సముదాయము. 7. (zool.). సంబంధి వంశముల సంఖ్య.

serif, (now rare) **ceriph**, n. ఆంగ్ల అక్షరములకు వ్రాతలో చేర్చు గీత.

serigraph|y, n. పట్టు వస్త్రముతో చిత్రములను అచ్చువేయు కళ, పట్టుతెరతో చేయు అచ్చు. serigraph, ~ER[1], nn.

serin, n. ఐరోపాలోని కానరి జాతికి చెందిన పక్షి. [F]

serinette, n. పంజరములోని పక్షులకు పాటలు నేర్పునపుడు ఉపయోగించు సాధనము; చిన్న barrel వంటి వాద్యము. [F]

seringa, n. = SYRINGA; బ్రెజిల్ దేశమునందలి రబ్బరు మొక్క. [F]

serio-comi|c, a. గాంభీర్యముతో హాస్యము కలిగియున్న, గాంభీర్యమున హాస్యము నిగూఢముగనున్న. ~ICALLY adv.

serioso, mus. direction. సంప్రదాయానుగుణమగు సంగీత నిర్దేశము. [It.]

serious, a. 1. ఆలోచనలతో నిండిన, గాంభీర్యముగల, చింతనాత్మక. 2. ముఖ్యమైన, ప్రధానమైన, ప్రమాదజనకమగు. 3. మత సంబంధమునగు ఆలోచనలుగల, విముక్తిని పొందగోరిన వాని మత నియమములు. 4. నిజమగు, వ్యంగ్యప్రధానముగాని. ~LY[2] adv., ~NESS n.

seriph, n. = SERIF.

serjeant. See SERGEANT.

sermon, n., & v.t. 1. మత మర్మములను వివరించుచు, మతము యొక్క ఘనతను ఉద్ఘాటించుచు చేయు ప్రసంగము, (*lay* ~), మతమునకు లేక నీతికి సంబంధించి యొక్కడో చేసిన ప్రసంగము లేక ఆ ప్రసంగము యొక్క ముద్రితప్రతి, *S~ on the Mount*, క్రీస్తు గావించిన యొక ప్రసంగము (*Matt.* v-vii); నీతి ప్రతిపాదకములగు అంశములు. 2. v.t. ఉపదేశించు, బోధించు. ~ETTE, ~ET[1], nn., ~IZE(1, 2) v.t. & i., ~izER[1] n.

sero-, comb. form of SERUM: ~*purulent*, రసిక, చీము మొ. వాని సంబంధమగు; ~*sanguinolent*, & blood. రసికకు, రక్తమునకు సంబంధించిన.

serotine, n. ఐరోపా ఖండమునకు చెందిన ఒక జాతి గబ్బిలము. [F]

serotinous, a. (bot.). ఋతువుయొక్క అంతమునకు చెందిన, ఋతువు దాటిపోయిన తరువాత కననగు, పుష్పము, చిగురు మొ.వి.

serous, a. రసిక సంబంధమైన, రసికవంటి, నీళ్ళవలె పలుచగానున్న. serOSITY n.

serpent, n. అవయవ రహితమగు సరీసృపము, పాము, సర్పము; *the old s~*, (Bible) దయ్యము, (fig.) మోసము చేయువాడు, కాకా వేయువాడు; *the s~*, ఉత్తరదిశ నక్షత్రరాశి; సంగీతసాధనము; *Pharaoh's* ~, కాల్చిన బూడిద పాము రూపము దాల్చు ఒక ఆటవస్తువు; ~*-charmer*, నాగస్వర మూది పాముల నాడించువాడు, పాముల వాడు; ~*-eater*, SECRETARY-bird; ~*'s-tongue*, ADDER'*s-tongue*. serpentiFORM, ~LIKE, aa.

serpentine, a. & n., & v.i. 1. పామునకు సంబంధించిన, పామువంటి, (fig.) ఋజు ప్రవర్తన లేని, (క్రూరమైన) దుష్టమైన, పాము వలె చుట్టుకొనెడి, మెలికలుగల, వంకరటింక

రగా నుండెడి, (~ *windings*, చుట్టలు చుట్టలుగా లేదా వంకరటింకరలుగా నున్న రోడ్డు, ప్రవాహము); ~ *dance*, పాము చుట్టలట్లు మెలికలు తిరుగుచు చేయు నృత్యము; ~ *verse*, ఆది యందున్న పదమే అంతమునందు గల పద్యము. 2. n. పాము శరీరమును పోలిన వర్ణముగల రాయి. 3. v.i. మెలికలు తిరుగు, వంకరటింకరగా తిరుగు, చుట్టుకొను.

serpiginous, a. (path.). తామరవంటి చర్మ వ్యాధిగల, శరీరమునందలి యొక భాగము నుండి మరియొక భాగమునకు వ్యాపించెడి.

serpula, n. (pl. -*ae*). సముద్రమునందుండు ఒకరకపు కీటకముల గుంపులు. [LL]

serra, n. (anat., bot., zool.; pl. -*ae*). రంపపు పళ్ళవంటి పళ్ళుగల అవయవము, అంచు, సేరా పర్వతశ్రేణి. [L]

serradilla, n. పశువుల మేతకై పెంచు ఒక రకపు గడ్డి. [Port.]

serrate, a., **serrate′**, v.t. (chiefly, anat., bot., zool.). 1. రంపపు పళ్ళ వంటి పళ్ళు లేదా అంచులుగల. 2. v.t. (usu. in p.p. as adj.) రంపము అంచువంటి అంచు చేయు. serrATION n. [L]

serrefile, n. (mil.; usu. in pl.). ఒక సైని కాధికారి. [F]

serri-, comb. form (-I-) of SERRA: ~*corn*, రంపపు పళ్ళవంటి చర్మముగల కుమ్మరి పురుగు; ~FEROUS; ~FORM; ~-*rostrate*, (of bird) రంపపుఅంచువలె నున్న ముక్కుగల పక్షి.

serried, a. సైనికులు లేదా వృక్షములు ఒక దానికొకటి తాకునట్లు దగ్గరగా వరుసలలో నిలబడి యుండుట, దట్టముగా, దగ్గరగా, అంతరము లేకుండునట్లు. [F]

serrul|ate, -ated, aa. చిన్నచిన్న రంపపు పళ్ళ వంటి పళ్ళుగల. ~ATION n.

serum, n. రసము, మజ్జిగ విరిగిపోయినపుడు కనబడు నీరు, రసిక; ~ *sickness*, చర్మము బొబ్బలెక్కుట, సూదిమందు వలన శరీరము నందు వాపు గనబడుట. [L]

serval, n. (ఆఫ్రికాలో) కపిలవర్ణము, నల్లని చుక్కలు గల ఒక జాతి అడవిపిల్లి. [F]

servant, n. 1. సేవకుడు, నౌకరు, భృత్యుడు, పనివాడు; *public* ~*s*, రాష్ట్రముచేత నియుక్తులగు అధికారులు; *civil* ~, ప్రభుత్వోద్యోగి; *outdoor* ~, తోటమాలి; *indoor* ~, వంటమనిషి; ~ *girl*, పనిపిల్ల, *maid*, దాసి, సేవకురాలు, పనిమనిషి, పరిచారిక; ~ *of* ~*s*, సేవకులకు సేవకుడు, దాసానుదాసుడు- Pope ధరించునట్టి బిరుదు. 2. భక్తిశ్రద్ధలతో ననుసరించి యుండువాడు, మరియొకనికి సపర్యచేయ నిచ్ఛగించువాడు; ‖*your humble* ~, arch. form, వ్యంగ్య మర్యాద; ‖*your obedient* ~, అధికారులకు వ్రాయు ఉత్తరమునందు సంతకమునకు ముందు చేర్చు మాట.

serve, v.t. & i., & n. 1. సేవించు, కొలుచు, ఉపకరించు, సహకరించు, తోడ్పడు, (~ *two masters*, పరస్పరము విభిన్నములగు రెండు సిద్ధాంతముల వలన విభజింపబడు; ~ *the Lord* or *God*, మతతత్పరత లేదా సద్గుణ సంయుక్తత; ~ *the devil*, క్రూరముగ ప్రవర్తించు; ~ *tables*, శారీరక సుఖము లను పొందగోరి ఆధ్యాత్మిక చింతనను దూరము గావించు; ~ *at table*, నిరీక్షకుడుగ నుండు, ప్రతీక్షకుడుగ వేచియుండు; ~ *in army, navy*, etc., సైన్యమునందు ఉద్యోగమును పొందు. 2. అవసరములకు తగిన, వాడుకొను, ఉపయోగించుకొను, సంతృప్తి పొందు, పనిచేయు, ప్రవర్తించు, తగినట్లుండు, సముచితముగకొనర్చు, కోరిన దానిని ఇచ్చు; ~ *the purpose of*, సంభవించు; ~*s the need*, తగిన, సముచిత; *it will* ~, అత్యంతము అవసరమైన పని చేయు, నిర్వహించు; *memory* ~*s*, ఎపుడు (వ్యక్తి) జ్ఞాపకము చేసికొనునో; *as occasion* ~*s*, అనుకూల పరిస్థితులలో; *the tide* ~*s*, హార్బరునుండి వెలికి పోవుటకు తగిన సమయము; ~ *an office*, కొంతకాలము ఆ పదవి బాధ్యత వహించుట; ~ one's *apprenticeship*, శిక్షణపొందు; ~ *a sentence*, పూర్తిగ ననుభవించు; ~one's *time*, సముచితకాలపర్యంతము అధికారిగ నుండు; ~*time*, శిక్షననుభవించు; ~ *gun, battery*, పనిచేయునట్లు తుపాకి మొ. వానిని ఉంచు. 3. *dinner is* ~*d*, వడ్డన పూర్తియైనదని సేవకుడు చేయు విన్నపము; ~ *warrant*, చట్ట బద్ధమగు రీతిని వ్యక్తికి అధికారపత్రము సందజేయుట. 4. చూచు, గౌరవించు, చెల్లించు; ~*d them a trick*, వారిని మోస గించెను. 5. ‖*serving-man*, పనివాడు, సేవకుడు. servER[1](1,2) n., servERY(3) n., భోజనాదులు ఏ గదినుండి చేయబడునో ఆ గది. 6. n. టెన్నిసులో మొదటి దెబ్బ, ఆట క్రమము.

Servian[1]. SERBIAN అను పదమునకు రూపాంతరము.

Servian[2], a. (Rom. ant.). రోము నగర పరిపాలకులలో ఆరవ వాడగు Servius Tullius కు సంబంధించిన, (~*wall*, ఆ రాజు కట్టించిన గోడ).

service[1], n., & v.t. 1. సేవ, పరిచర్య, ఊడిగము, వృత్తి, ఉద్యోగము; *take* ~ *with*, ఒక వ్యక్తికి సేవకుడుగ నుండుట; *take into* one's ~, ఉద్యోగములోనికి తీసికొను. 2. ఉద్యోగమునిచ్చు, రాజకీయ లేదా జనసామాన్య నియమశక్తి యగు ఔద్యోగిక శాఖ, ప్రజాబాహుళ్యమునకు గల అవసరము లను నెరవేరయ నుద్దిష్టము. అట్టి పనిలో నియుక్తుడగు వ్యక్తి, అట్టి కార్యాలయమునందు ఉద్యోగము; *in active* ~, అట్టి పనియందు నిమగ్నుడగు; *see* ~, సైనికుడుగ లేదా నావికుడుగ అనుభవమును గడించుట. 3. వ్యక్తి తరఫున; *at your* ~, ఆజ్ఞను పాటించుటకు లేదా వారి సేవలను పొందుటకు; ‖*on his, her, Majesty's* ~, అధికారపూర్వకముగు జాబుపై నుండు అక్షరములు. 4. అధికారి నియమానుసారముగ ఉద్యోగము చేయు, చేసిన లేదా చేయుచున్న పని, ఇతరునికి లాభము ప్రాప్తించునట్లు పనిని నిర్వహించుట; (*personal* ~, భూస్వామ్య వ్యవస్థ తాలూకు సేవకులు ప్రభువు ఆజ్ఞ ననుసరించియుండుట); *has seen* ~, అధికముగ నుపకరించిన, శిథిల చిహ్నములు కనబడుచిన; *my* ~ *to him*, గౌరవసూచకమగు సందేశము. 5. ఉపయోగము, సహాకారము; ~-*book*, చర్చి ఆఫీసు లోని పుస్తకము, సామాన్య ప్రార్థనగీతము లుండు గ్రంథము. 6. భోజనమును వడ్డించ ననువగు పళ్ళెములసముదాయము. 7. నిర్ణీత కాలమునందు నడచు, ఓడల, రైళ్ళ, బస్సుల సముదాయము. 8. ~-*line*, సర్వు చేసిన బంతి దాటరాని హద్దు. 9. వస్తువును అమ్మ లేదా ఉత్పత్తి చేయువానినుండి కొన్నవానికి అనుభవజ్ఞులిచ్చు సహాయ సహాకారములు. 10. ~ *area*, రేడియో ప్రసారము సంతృప్తికరముగ వినబడునని తలంపబడిన ప్రాంతము; ~ *dress*, (*full* dress కన్న వేరైనది) మామూలు దుస్తులు; ~ *flat*, అద్దెకున్న వారికి ఇంటిని శుభ్రపరచుట, ఇంటిలోనివారి ఆహారమును అందజేయుట అను నంశములను

ఇంటి యజమాని చేయు పద్ధతి గల యిల్లు; || ~ *hatch*, దీనినుండి పరిపక్వములగు భక్ష్యములు భోజనశాలకు పంపబడును; ~ *pipe*, నీరు లేదా గ్యాసును ప్రధాన మార్గమునుండి ఇంటికి అందజేయు గొట్టము. **11.** v.t. కారును అమ్మిన తరువాత సంరక్షించుట, లేదా బాగుచేయుట.

service², n. (usu. ~*-tree*), ఐరోపా ఖండమునందలి ఒకరకపు వృక్షము. ఇది ఇంగ్లాండునందు అరుదుగానుండును. బూడిద రంగు ఆకులు, మీగడ (cream) రంగు పుష్పములు, చిన్న పండ్లు దీనికుండును.

serviceable, a. ఉపయోగించెడి, ప్రయోజనముగల, సేవాసక్తిగల, ఉపయోగించుచున్న, మన్నికగల, గట్టిదగు. ~LY² adv., ~leNESS n.

serviette, n. భోజనసమయమున వాడు చిన్న తువాలు. [F]

servile, a. సేవకుని సంబంధమైన, సేవకుడుగా ఉండెడి, (~ *war*, తిరుగుబాటుచేసిన సేవకులకు వారి యజమానులకు నడుమసాగు యుద్ధము; ~*-letter*, fig., వ్రాతయందుండి యుచ్చారణమునందు లేని యక్షరము, ఉదా. *e* in manageable, saleable; దాస్యప్రవృత్తిగల సేవకునివంటి, దైన్యము కనబరిచెడి, నీచమైన మనస్తత్వముగల, అధమ దాస్యవృత్తికి సంబంధించిన, పరావలంబియైన, (~ *spirit*). servilITY n., ~LY² adv.

Servite, n. 'Servants of Blessed Mary' వర్గమునకుచెందిన వ్యక్తి. [med. L]

Servitor, n. సేవకుడు, పరిజనము; || ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయమున కళాశాల ధనముతో చదువుకొనుచు, చిన్నచిన్న పనులు చేయు స్నాతక పూర్వస్థాయి (under-graduate) విద్యార్థి. ~SHIP n.

servitude, n. దాస్యము, సేవ, దాసత్వము, పరాధీనత, ఒకవ్యక్తి ఆస్తి యధికారము వేరొకని యధీనమునందుండుట.

servo-motor, n. సహాయశక్తిగా నుపయోగపడు మోటారు, (సముద్రమునందు యంత్రము దేనినైనను వెనుకకు త్రిప్పుటకు దీనిని వాడుదురు).

sesame, n. నువ్వుమొక్క, నువ్వులు, తిలలు; *open* ~, (Arabian Nights కథలలో దుర్భేద్యమగు తావులోనికి పోవుటకు) గారడీవాని సంకేతమునుతెలుపు మాట. [L]

sesamoid, a. & n. **1.** నువ్వుగింజల ఆకారమును పోలిన ఆకారముగల, ముద్దుగనున్న, తిలాకృతిగల ఎముక, తిలాస్థి.

seseli, n. తెల్లనిపూవులు, పచ్చని వర్ణముగల మొక్కలు. [L]

sesqui-, L pref. 1½ అను నర్థమునిచ్చు లాటిన్ preposition; ప్రధానమగు ద్రవ్యము 3 ఉండగా మరొకటి 2 ఉండు (3:2); రసాయనిక సమస్తద్రవ్యము (compound); 150 సంవత్సరములకు జరుపు వర్ధంతి.

sess. See CESS.

sessile, a. (bot., zool.). అవృంతము, కాడ, తొడిమ, బోదె మొ.వి లేని, మూలమునకు అదికియుండెడి [L]

session, n. **1.** కూర్చుండుట, కూర్చున్నస్థితి. (rare). **2.** న్యాయసన్నిర్ణయమునకై ఏర్పడిన సమావేశము, అట్టి కార్యమునకై నిరంతరముగ సాగిన సమావేశము. ప్రతినిత్యము నిర్ణీతమగు కాలమునందట్టి సమావేశములు జరుగు కాలము, (ఇట్టి సమావేశము సాధారణముగ సంవత్సరమున కొకమారు జరుగును). (*in* ~, చర్చకై సమావేశమైన, సెలవులను గూడ పాటించక); *had a long* ~, చాల దినములు సమావేశము జరుగుట; *autumn* ~, చర్చింపవలసిన యంశము అధికముగ నున్నందున వేసవి సమావేశానంతరము మరల శరత్తులో సమావేశమగుట; || *petty* ~*s*, నేరములను పరిశీలించుటకు ఇద్దరు శాంతిరక్షకులగు న్యాయనిర్ణేతలు జరుపు సమావేశము; || *Court of S*~, స్కాట్లండులోని ఉన్నత న్యాయసభ. ~AL a.

sesterce, sestertius, (pl. ~*ii*), nn. ప్రాచీనకాలపు రోముదేశమునకు చెందిన వెండి లేదా కంచునాణెము. [L]

sestertium, n. (pl. ~*ia*). రోమనుకుచెందిన పురాతనకాలపు డబ్బులెక్క, = 1000 sesterces.

sestet, n. = SEXTET; sonnet అను పద్యములో తుది ఆరు పాదములు. [It.]

sestina, n. ఆరు పాదములుగల ఆరు పద్యములు దానికి చివర మూడు పాదములుగల పద్యము చేరియుండుట, ప్రతిపద్యమునందును పదములసంఖ్య తుల్యముగ నుండవలయును. [It.]

set¹, v.t. & i. I. General senses. **1.** ఉంచు, చేర్చు, అమర్చు; ~ *foot*, త్రొక్కు, కాలితో క్రిందికిత్రొక్కు; ~ *apart*, దూరముగ నుండు, రక్షించియుంచు; ~ *aside*, రక్షించు, తిరస్కరించు, వేరుచేయు; ~ *by*, దాచియుంచు, భవిష్యత్తునకై దాచియుంచు; ~ *stone out*, అంచు కనబడునట్లు రాతిని అమర్చుట. **2.** ~ *fire*, ముట్టించు, నిప్పును అంటించు, వెలిగించు; ~ *the axe to*, నరకుటకును ప్రారంభించు, వినాశనమును మొదలుపెట్టు; ~ SHOULDER *to wheel*. **3.** భారమును వహించు, ఉంచు, సిద్ధముగనుంచు, నిర్ణీతమగు స్థలమున లేదా నిర్దిష్టమగు దిక్కునకు మరల్చు, ప్రదర్శనమునకు తగినట్లు సిద్ధముగావించు, (~ *chairs*, అతిథుల కాసనములనువేయుట; ~ *clock* or *watch*, గడియారమునందలి ముల్లును సరియగు కాలమును జూపునట్లు అమర్చు లేదా త్రిప్పు; ~ *hen*, గ్రుడ్లపై కోడి కూర్చొని పొదుగునట్లు) యుండునట్లుచేయు; ~ *seed, plant*, భూమిలో విత్తనములను, మొక్కను నాటు; ~ *butterfly*, etc., నమూనాగ, (మాదిరిగ) అమర్చు; ~ *sail*, ఎగురవేయు, ఓడప్రయాణము ప్రారంభమగు; ~ *razor*, విసరినతర్వాత రాతిని గరుకుగచేయు (విసరురాతికి ముల్లుకొట్టు); ~ *saw*, వెలికగపడునట్లు రంపమునకు పండ్లనుగలిగించుట; ~ *table*, భోజనమునకు భోజనపుబల్లను అమర్చు, భుజించుటకై పదార్థములను బల్లమీద సిద్ధముగ అమర్చు; ~ or ~ *up type*, మాటలలో పొందుపరచు, భావమును మాటలమూలమున తెలుపు; ~ *up book*, etc., ఒకపద్ధతిలోనుండు; ~ *close, wide*, అక్షరములకు లేదా పదములకు నడుమ తక్కువ లేదా ఎక్కువ ఖాళీయుండునట్లు అచ్చువేయుట; ~ *out*, ~ wide. **4.** అతుకుట, కలుపుట, కట్టుట; నిర్ణయించు, తీర్మానించు, పరిష్కరించు, నిర్దేశించు, స్థాపించు, (~ *leg bone, joint*, జారిన లేదా విరిగిన ఎముకను తగిన సహజ స్థానమునందుండునట్లు చేయుట లేదా అమర్చుట; ~ *eyes on*, దృష్టిని ఆకట్టుకొనుట, చూపునిలుపుట; *close* ~, తక్కువ వ్యవధానముతో, రెండు వస్తువులకు నడుమ యంతరమును తగ్గించి; ~ person *against* another or a thing, వ్యక్తిపై లేదా వస్తువుపై నిర్దిష్టమగు ద్వేషభావము ప్రబలునట్లు చేయుట; ~ *price on* one's *life* or *head*, చంపనుద్దేశించిన వ్యక్తిని చంపినందుకు (చంపి తల తెచ్చినందుకు) ఇచ్చు ప్రత్యేక బహుమానము; ~ *time*, ముందుగ నిర్ణీతమగు; ~ *scene*, దృఢముగనుండు ఖనిజములతో నిర్మింపబడినది; ~ *piece*, అగ్గి

పుల్లను గీయుటకు వలయు మందుగల పార్శ్వభాగము; ~ *forms of prayers*, etc., అప్పటికప్పుడు చెప్పనిది; ~ *speech*, మునుపు సిద్ధముచేసి చెప్పు ఉపన్యాసము; ~ *on* or *upon*, పొందనిశ్చయముచేసికొను. 5. లోపలికి పీల్చుకొను; తడిసిన జుట్టును ఆరునట్లుంచు. 6. ఉంచుట, అమర్చుట, ముందరికి త్రోయుట మొ. వానిద్వారా ఒక నిర్దిష్టస్థితికి తీసికొని వచ్చు, (~ *things right*; *to rights*, *in order*, *in motion*; ~ one's *house in order*, often fig.; సంస్కరణలను ప్రవేశపెట్టు; ~ *free*, వదలిపెట్టు, నిర్బంధము నుండి తొలగించు; ~ *on fire*, వెలిగించు; ~ *at naught*, పరిహసించు, అగౌరవపరచు. 7. పనిచేయుటకై కూర్చుండజేయు, పని చేయించు. 8. వస్తువుగా ప్రదర్శించు లేదా నిర్మించు; ~ *paper*, ప్రశ్నపత్రమును తయారుచేయు. 9. ~ (*to music*), పాటను సంగీతబద్ధము గావించు. 10. మధ్యలోదూర్చు. 11. గట్టిపదార్థము మెత్తనగుట, ఘనపదార్థము ద్రవీభవించుట; *blossom* ~s, ఫలముగ పరిణమించుట; *fruit* ~s, పుష్పము నుండి ఫలము ఏర్పడుట; *tree* ~s, చెట్టు నుండి పండు ఏర్పడుట; *face* ~s, కఠినమగు భావము ముఖముపై వ్యక్తమగుట; *eyes* ~, మూర్ఛవలన లేదా మరణమువలన కన్నులు నిశ్చలముగ ఉండుట. 12. భూచక్రముకన్న క్రిందికి చంద్రసూర్యాదులు దిగజారిపోవుట; *his star*, *has* or *is* ~, కీర్తి లేదా ఘనత అంతరించుట. (కొన్ని ఆటలలో) ఆట గెలుచుటలో (points) అంకములను నిర్ణయించుట. 13. SHARP[1]~ II. special senses with advv. & prepp. 1. ~ *about*, ప్రారంభించు. 2. ~ *back*, అభివృద్ధిని వెనుకకు త్రిప్పు. 3. ~ *down*, వ్రాతలోనుంచుట, ఆరోపించుట. 4. ~ *forth*, తెలియజేయు, ప్రకటించు. 5. ~ *forward*, పురోగమనము ప్రారంభమగుట. 6. ~ *in*, ప్రశస్తిగాంచు, గణుతికెక్కు. 7. ~ *off*, అతిశయింపజేయు, బాగుగ కొట్టవచ్చినట్లుచేయు, ప్రయాణమును ప్రారంభించు. 8. ~ *on* adv., ముందుకు పోవు. 9. ~ *out*, ప్రదర్శించు, ప్రకటించు, ప్రయాణమును ప్రారంభించు. 10. ~ *to* adv., ధైర్యముతో పనినిచేయు, తీవ్రముగ వివాదముగావించు, చర్చచేయు. 11. ~ *up*, భౌతిక శిక్షణవలన ఆకృతిని అభివృద్ధిచేయు, వ్యాపారము, సంస్థ మొ. వానిని నెలకొల్పు నిర్దిష్టమగు పనిలో. 12. ~ *upon*, = ~ on prep. 13. చలించు, కదలు, శక్తిని సమీకరించుకొను మానసికముగ లేదా శారీరకముగ భావమును వ్యక్తముచేయు. 14. నృత్యవినోదమునందలి యొక భంగిమ, సరివారినెదిరించు (ఉన్నత) పదవిపొందు. 15. (ధరించినవారి రూపమునకు సరిపడునట్లు) వస్త్రములను సర్దుకొను, వ్యక్తిని ప్రవేశపెట్టు; *shall* ~ *up as a dentist*), అనారోగ్యము లేదా దుఃఖము నుండి తేరుకొను.

set², n. 1. వర్గము, సదృశములగు వస్తువుల లేదా వ్యక్తుల సంఖ్య (సముదాయము), (~ *of studs, chairs, lectures*; *a fine* ~ *of men, players*); ~ *of dancers* or ~, చతురస్రాకారపు నృత్యమును చేయుటకు వలయు మనుష్యులు; ~ *of teeth*, సహజము లేదా కృత్రిమము నగు పలువరస; *toilet set* (స్టాండుపై అమర్చియున్న) చేతులు కడిగికొను పాత్ర; ~ *of dancers*, చతురస్రాకారమున నృత్యము చేయదగు సంఖ్య గల మనుష్యులు. 2. చెట్లకు కాయలు కాచుట, అపుడే పుట్టిన పిండె. 3. సూర్యాస్తమయము, (poet.) నిరంతర పీడనము వలన గలుగు వంపు మొ. సైపులో వరుసలు మార్జిను, కోడి పొదుగుటకు ముందు పెట్టిన గ్రుడ్ల మొత్తము, గూటిలోనున్న గ్రుడ్ల సంఖ్య; ~ *back*, తిరోగమనము; ~ *out*, తొలిప్రయాణప్రారంభము; ~-*up*, నిలువుగ నుండుట. 4. నిర్దిష్టమగు కార్యమున కనువుగనున్న వాతావరణము. 5. మామూలు (కూర్చొను) పద్ధతి. 6. రంపపు పన్నులలో చిన్నవి. 7. గోడకు ప్లాస్టరు వేయుటలో చివరి పొర. 8. గాలిరీని నిలుపు కొయ్యలు. 9. సైపు అక్షరములను దగ్గరకు లేదా పెద్దవిగా ఉండునట్లు మార్చుట కుపయోగపడు మార్జిను.

setaceous, a. బిరుసైన వెంట్రుకలు గల, బిరుసైన పొట్టి వెంట్రుకలు గల, అట్టి వెంట్రుక ఆకృతి గల. ~LY² adv. [L]

setiferous, setigerous, setose, aa. బిరుసు వెంట్రుకలు గలిగిన. [L]

seton, n. (surg.). గాయములందుండు మందుతో కూడిన దూది; ~ *needle*, గాయములందు వత్తిని పెట్టుటకై వాడు సూది.

set square, n. 90°, 60°, 30° గల కోణమానిని, నమూనాలు గీయుటలో దీనిని వాడుదురు.

sett. కొన్ని పారిభాషికపదములందు SET² కు బదులుగ వాడు పదము.

settee¹, n. ఒకరికంటె ఎక్కువ మంది వెనుకకు ఆని కూర్చుండుట కనువుగ చేయబడిన బల్ల, ముఖ్యముగా చేతులున్న చిన్న సోఫా.

settee², n. ముందుభాగమునందు సన్నని కొన గలిగియుండెడి రెండు లేదా మూడు స్తంభములు గలిగి మధ్యధరా ప్రాంతమునందు తిరుగు ఓడ. [It.]

setter, n. కృదర్థములలో; పొడవైన వెంట్రుకలు గల ఒక వేటకుక్క, మృగములను పొంచి యుండి పసికట్టుటకై శిక్షణ పొందినది; ~-*on*, ప్రేరకము.

setterwort, n. ఒకరకపు మొక్క (కాయలు కాచును).

setting, n. కృదర్థములలో; అమర్చుట, ఉంచుట, పాట కనువుగ కూర్చిన సంగీతము, లోహమునందు రత్నమును పొదుగుట, స్థాపించుట, పరిసరములు, రంగస్థలముపై నాటకము ప్రదర్శించిన తెరగు; ~-*board*, క్రిమికీటకాల సమ్చులుంచబడిన బల్ల; ~-*box*, అట్టి బల్లలమర్చిన బీరువా; ~-*lotion*, దువ్వుటకు ముందు జుట్టును తడుపు రసాయనము; ~-*needle*, నమూనాలను అమర్చుట కుపయోగించు సూది.

settle¹, n. చేతులు మోపి ఆనుకొని కూర్చొనుటకు తగిన బల్ల.

settle², v.t. & i. 1. నిశ్చయించు, స్థిరము చేయు, స్థిరనివాస మేర్పరచుకొను, జీవన పద్ధతిలో స్థిరత్వమేర్పరుచుకొను, ఖరారు గావించు, పరిష్కరించు, (often *down*) స్థిరపడు, కొంతకాలముండియుండు, ఒక స్థితినుండి కదులుట గాని, మార్పుగాని పొందక అట్లే నిలుచు, నిర్ణయమునకు వచ్చు, స్పష్టతను పొందు, యథార్థమును గ్రహించు, వాస్తవము నవగతము చేసికొను, అంగీకరించు, నిర్దేశించు, నిర్ణయించు; *bird* ~s *on tree*, పక్షి చెట్టుపై వ్రాలును; *stand beer to* ~, స్పష్టమగు; *must get it* ~*d up*, తుది ఏర్పాటు, అంత్యనిర్ణయము; ~ *coffee, soup, with white of egg*, స్పష్టీకరించు; *a liquor to* ~ one's *dinner*, జీర్ణమగుటకు సహకరించు, తోడ్పడు; ~ *the day*, తేదీని నిర్ణయించు; *that* ~s *the matter* or *question*, ఇంక చెప్పదగినది లేదు; ~ one's *affairs*, మరణమునకు ముందు

వీలు వలన ఆస్తి పంపకము మొ. వాని నిర్ణయము గావించు. **2.** వలసలను స్థాపించు; *thickly ~d (built-up) area.* **3.** అణగి పోవు; *ship ~s,* ఓడ మునుగుట ప్రారంభించినది; *foundation, ~s,* క్రమముగ అడుగుమట్టమునకు వచ్చుచున్న లోతుకు పోవుచున్నది. **4.** దక్షతతో లేదా సమర్థతతో పరిష్కరించుట, పీడవిరుగడయగుట, జీతముల పట్టీ, (~ person, అడ్డంకుల వలన లేదా వాదము వలన లేదా చంపి వ్యక్తి పీడను విరుగడ గావించుట; *will you ~ for me,* నేనీయవలసిన బిల్లును నీవు చెల్లింతువా ?; *~ing day,* స్టాకు ఎక్స్చేంజిలో పక్షమున కొకమారు లెక్కలను చూచు దినము. **5.** నిర్దిష్టమగు వ్యక్తి లేదా వృత్తితో జీవించు, నియమితమగు, నియమానుసారముగ భూమిని గుత్తకు తీసికొను.

settlement, n. కృదర్థములలో; సంస్థానము లేదా జమీనును కల్పించుట లేదా సంక్రమింపజేయుట, వారసత్వ విషయమునందు భేదించు వారి కిరువురకు ఆస్తిని సంక్రమింపజేయుట; *marriage ~,* బిడ్డలను భార్యకు సంక్రమింపజేయుట; సంఘ సంస్కరణకై కూలీలతో కలిసి జీవించవలెనని తలంచు జనసముదాయము, మానవ నివాసము, క్రొత్తగా నేర్పడిన భూభాగము; *Act of S~,* Sophia of Hanover కు తద్వారసులకు సంబంధించి సార్వభౌముడు 1701 లో గావించిన చట్టము.

settler, n. కృదర్థములలో; వలసవచ్చి స్థిరనివాసము గావించుకొన్నవాడు, వలసవచ్చిన వారిలో మొదటివాడు, (sl.) తిరుగులేని దెబ్బ, అమోఘమైన ఆఘాతము, అమోఘమైన వాదము, ఘటన.

settlor, n. (law). వివాదమును పరిష్కరించువాడు, (ముఖ్యముగు) ఆస్తికి సంబంధించిన తగవును తీర్చువాడు.

setwall, n. పూర్వకాలములో మందులను తయారుచేయుటకు వాడు ఒకరకపు ఓషధి.

shrewd, a. (బాధ, జలుబు మొ.వాటికి సంబంధించి) తీక్ష్ణమైన; సునిశితమైన, సున్నితమగు, విచక్షణగల. ~LY[2] adv., ~NESS n.

shriek, v.i. & t., a. & n. భయము లేదా బాధవలన అరచు, ఆర్తనాదము, విపరీతముగ నవ్వు.

shrievalty, n. Sheriff పదవి లేదా అధికారము, ఆ యధికారి యధీనమునందలి మండలము.

shrift, n. (Arch.) పాపములను నివేదించి, పశ్చాత్తాపమును పొంది తద్విమోచనము గాంచుట, విధించిన శిక్ష నమలు పరచులోగా నిందితుని నేరమును ఒప్పింపజేయు యత్నము.

shrike, n. ముండ్లపై నుండు పురుగులను, చిన్న పక్షులను తిను పక్షి (దీనికి పండ్లు, గట్టి ముక్కు ఉండును).

shrill, a., & v.i. & t. 1. కీచుమను ధ్వని, చెవి గింగురుమనునట్లుండు; (fig.) పీడించు. shrilLY[2] adv., ~NESS n. 2. vb. (poet. or rhet.). (పద్యము మొ. సంబంధించి) కీచుగ వినిపించు, కీచు గొంతుతో పాడు, వినిపించు. ~y.

shrimp, n., & v.i. 1. రొయ్య, పొట్టివాడు. 2. v i. రొయ్యలను పట్టబోవు. ~ER[1] n.

shrine, n., & v.t. 1. పవిత్రములగు అవశేషములు (అస్థికలు)ఉన్న పాత్ర, విశేషాలంకారములతో సాధుల శవముపై గట్టిన సమాధి, పుణ్యక్షేత్రము లేదా తీర్థము, దేవాలయము, చైత్యము, ఆరాధనమందిరము. 2. v.t. (poet.). ప్రతిష్ఠచేయు.

shrink, v.i. & t. & n. 1. తగ్గు, కుదించుకొని పోవు, చిన్నదగు, సంకోచించు; ~AGE(3) n.; పరిశీలనము మాను, విరమించు, ~ingLY[2] adv.; చేయ నిరాకరించు, వ్యతిరేకించు, చిన్నదగు, తగ్గిపోవు; ~ *wheel-tire* etc. *on*, వేడిచే పెద్దదైనందున చక్రము మొ.వి జారిపోయిన దాని చల్లబరచి మరల తగిలించు. ~ABLE a. 2. n. సంకోచము తగ్గుదల.

shrive, v.t. (arch.; *shrove, shriven*). పాపి నేరములను నివేదింప గురువు వానిని విని యా పాపమునుండి నిందితుని విడిపించుట, తప్పు క్షమించు, దోషమునుండి విముక్తుని గావించు, ఆత్మకృతములగు పాపకార్యములను మత గురువునకు తెలియజేయుట.

shrivel, v.i. & t. ముడుతలుపడు, ముడుచుకొని పోవు, వాడినందున చుట్టుకొనిపోవు, సంకోచించు, ఉడుగు.

shroff, n. 1. షరాబు, నాణెములను మార్చుట, నాణెములను పరీక్షించుటలో నైపుణ్యము గలవాడు. 2.v.t. నాణెములను పరీక్షించు. [Pers.]

shroud, n., & v.t. 1. శవముపై కప్పు వస్త్రము మొ.; ~LESS a.; ముసుగు, ఆచ్ఛాదన; ఓడ స్తంభముల కాధారముగ నుండు పగ్గము. 2. v.t. ఖననమునకై శవముపై కప్పు వస్త్రము మూయు, దాచు, ముసుగువేయు, రహస్యముగ నుంచు.

Shrove Tuesday, n. Ash Wednesday కు ముందరిదినము, (క్రైస్తవులు) పశ్చాత్తప్తులై పాపములనుండి విమోచనమును పొందు మంగళవారము.

shrub[1], n. పొద, చిన్నచెట్టు, మొక్క. ~bY[2] a., ~bERY(3) n.

shrub[2], n. ఫలరసము మద్యము కలిపిచేసిన పానీయము. [Arab. *sharab*]

shrug, v.t. & i., & n. 1. భుజములను కదలించు; అసమ్మతి, నిస్సహాయత, విసుగు, అన

హ్యాము మొ.వి (భుజములను కదిలించుట మూలమున) వ్యక్తము గావించు. 2. n. ఆ విధమగు కదలిక.

shrunk(en). See SHRINK.

shuck, n., & v.t. 1. పొట్టు, ఊక; విసుగు, బాధ. 2. v.t. పొట్టును తొలగించు, ఊకను తీసివేయు.

shudder, v.i., & n. భయము మొ.వాని వలన హఠాత్తుగ వణకిపోవు, కంపించు, అసహ్యించుకొను. ~ingLY² adv.

shuffle, v.i. & t., & n. 1. కలుపు, కలగాపులగము చేయు, మిశ్రము గావించు; ~ *the cards,* వరుస మారునట్లు పేకముక్కలను (పేకాటలో) కలుపు, (fig.) నూతన మార్గము ననుసరించు, వ్యక్తి తన స్థానమును మార్చుకొనుచుండుట. shufflER¹ n., shufflingLY² adv. 2. n. మార్పు గావలయునను ఉద్యమము, కార్డులను మార్చుట, స్థానమును మార్చుట, నృత్యమునందు పదచాలనము నందలి మెలుక విధానము.

shun, v.t. తప్పించుకొను, దూరముగ పోవు, వర్జించు, విడచు, త్యజించు. ~ LESS a. (poet.).

'shun!, abbr. సావధానముగ నుండుమని ఆదేశించుట. [abbr. of *attention*]

shunt, v.t. & i., & n. 1. (విద్యుత్ప్రవాహము, రైలుబండి మొ.) ప్రక్కకు మరల్చు, (ముఖ్యమగు బండ్లకు మార్గము నొసంగుటకై); ~ER¹ n.; చర్చను వాయిదా వేయు. 2. n. ప్రక్కదారికి మరల్చుట, (విద్యుత్తు) రెండు సర్క్యూట్ పాయింట్లను కలుపు కండక్టరు, దీనినుండి అధికముగ/తక్కువగ విద్యుత్తు ప్రవహించును.

shut, v.t. & i. 1. (తలుపు, కిటికీ రెక్క, కనురెప్ప, పెదవి మొ.వాని) మూయు, (~ *the door upon,* ఆలోచించుటకు తిరస్కరించు, అసాధ్యము గావించు). 2. తలుపు మొ.వానికి సంబంధించి మూయు (గది, కిటికీ, పెట్టె, కన్ను, పెదవి మొ.); ~*your eyes*; (~one's *eyes/ears to,* చూచుటకు లేదా వినుటకు నిరాకరించు). 3. పరిసమాప్తమగుట లేదా పూర్తియైనదని యంగీకరించుట, పరిసమాప్తి స్థితిని పొందుట. 4. (వ్యక్తి, ధ్వని మొ.వాని మూసిపెట్టి) లోపలనుంచుట, నిరాశ కలిగించుట. 5. *Be ~ of* person (sl.), వ్యక్తి నుండి విముక్తి పొందుట. 6. వస్త్రము లేదా వ్రేలు తలుపుకీలులో ఇరుక్కొనుట, భాగములను దగ్గరకుచేర్చుట, కలుపుట. 8. ~ *down,* మూసికొనునట్లు నెట్టుట లేదా లాగుట; (of factory etc.) పనిచేయక నిలిచిపోవుట; ~ *in,* (కొండలు, ఇండ్లు మొ. వాని) చుట్టివేయు, యథేచ్ఛముగ వ్యాప్తిగాంచుటను ఆపు; ~ *off,* నీరు, వాయువు మొ.వాని ప్రవాహమును నిలుపు, సంఘమునకు దూరముగ నుంచు; ~ *out,* దృష్టినుండి భూభాగమును మరుగు చేయు; ~ *up,* అన్ని ద్వారములను మూయు; ~ *up shop,* అంగడిలో సరకుల నమ్ముటను తాత్కాలికముగ లేదా శాశ్వతముగ మాను.

shutter, n., & v.t. పైన ఇవ్వబడిన కృదర్థములలో, ముఖ్యముగా: తెరచుటకు, మూయుటకు వీలైన తలుపులు, (జార్చుటకు, ముడుచుటకు వీలైనవి); దొంగలను, వెలుతురును నివారించు; (*put up the ~s,* వ్యాపారము నొకదినమునందు లేదా శాశ్వతముగ నిలుపు చేయు); ఛాయాగ్రహణ యంత్రమున వెలుగును ప్రసరింపజేయు మార్గము. ~LESS a; (v.t.) ~s సమకూర్చు.

shuttle, n. గుడ్డలను నేయుటలో నూలుకండెను నటునిటు త్రిప్పు సాధనము; ~*cock,* ఈకలు గల; ~ *train,* (కొద్ది దూరమునందలి రెండు స్టేషనుల నడుమ తిరుగు రైలుబండి); ~ *service.*

shy¹, a. (~*er,* ~*est,* rarely *shi-*). (జంతువులు, చేపలు, పక్షులకు సంబంధించి) భయభ్రాంతములగు, జంకు, పరిశీలనను నిరాకరించు; పదిమందిలోనుండ నిచ్చగించని, గుంపును తప్పించుకొను, కష్టముతో కనుగొనదగిన, భయమును లేదా అరుచిని తెలుపు. ~LY² adv., ~NESS n.

shy², v.i., & n. (usu. గుర్రమునకు సంబంధించి) బెదరి ప్రక్కకు త్రొక్కు, (fig. వ్యక్తికి సంబంధించి) త్రుళ్ళిపడు. ~ER¹ n.

shy³, v.t. & i., & n. (colloq.). 1. (రాయి మొ.వాని) రువ్వు, విసరు. 2. n. రువ్వుట, విసరుట (*have a ~ at,* ఆయుధము (బాణము)తో కొట్టుటకు ప్రయత్నించు; ఎగతాళి చేయు, అవహాస్యము చేయు, పట్టుకొనుటకు ప్రయత్నించు).

Shylock, n. అప్పు తీసికొన్న వారియెడ కఠినముగ ప్రవర్తించువాడు ("*Merchant of Venice*" అను నాటకమునందలి యొక పాత్ర).

***shyster,** n. (sl.). తానవలంబించిన వృత్తికి తగిన హద్దులలో నుండని వ్యక్తి, యుక్తిపరుడగు న్యాయవాది.

si, n. సంగీతశాస్త్రమునందలి ఎనిమిది స్వరములలో ఏడవది. (See GAMUT).

siamang, n. Sumatra & Malay దీవులలో కనిపించు ఒక విధమగు కోతి. [Malay]

Siamese, a. & n. (pl. same). Siam (Thailand) దేశభాష; ~ *twins,* Siam దేశీయు బిడ్డలు (d.1874),(fig.) వేరుచేయ ననువుపడని స్నేహితులు; ~ *cat,* ఒకరకమగు పిల్లి, లేత పసుపువన్నె, పొట్టి రోమములు, గోధుమ లేదా నీలిరంగుల చుక్కలుగల పిల్లి.

sib, a. & n. 1. సంబంధి, రక్తసంబంధముగల. 2. n. సోదరి లేదా సోదరుడు; ~LING¹, ఒకే ఒకే తల్లిదండ్రులకుగాని, ఒకే తల్లికి (వేర్వేరు తండ్రులు), ఒకే తండ్రికి (వేర్వేరు తల్లులు) గాని కలిగిన సంతతి; ~SHIP, ఒకే తల్లిదండ్రులకు గలిగిన బిడ్డలు.

Siberian, a. & n. Siberia దేశమునకు సంబంధించిన, (~ *dog,* స్లెడ్జి బండ్లను లాగుట కుపయోగించు కుక్క జాతి).

sibil|ant, a. & n. 1. ఊష్మధ్వని (శ-ష-స-హ -అనునవి). ~ANCE, ~ANCY, nn. 2. n. ఊష్మవర్ణము(లు). [L]

sibil|ate, v.t. & i. ఊష్మధ్వని వలె పలుకు, ఊష్మోచ్చారణము చేయు. ~ATION n.

sibyl, n. దివ్యవాణిని చెప్పగల పలువురిలో నొక స్త్రీ, సోదెచెప్పు వనిత, వివిధప్రాంతములందు వర్తింపగల ప్రాతకాలపు స్త్రీ, దైవతనిర్ణయమునుచెప్పు వనిత (పలుదైవవాక్యములీమెతో సమన్వయమగును).

sibylline, a. ప్రాచీనకాలపు sibyl స్త్రీనుండి తెలియవచ్చిన, నిగూఢమగు, రహస్యమగు; *the ~ books,* ప్రాచీన రోమన్ రాజుల కాలమునందలి జోస్యమునకు సంబంధించిన పుస్తకము, (fig.) కొనుటకు అంగీకరింపని వస్తువును అనంతర కాలమున హెచ్చు వెలకు కొను. [L]

***sic,** adv. అటులనే, ఉన్నదియున్నట్లు అనునర్థముగల లాటిన్ భాషాపదము, ఒక రచనము నుండి quote చేయు వాక్యము; ~ *volo ~ jubeo,* ఇది నా యభిమతము, ఇది నా శాసనము. [L]

siccative, a. & n. త్వరగా ఇంకిపోవునట్లు గావించు గుణములు గల, ముఖ్యముగా తైలవర్ణ చిత్రము త్వరగా ఆరుటకు ఆ వర్ణము

నందు గలుపు ద్రవ్యము.

sice¹, n. పాచికల మీదనుండు ఆరను సంఖ్య.

sice², **syce**, n. (Anglo-Ind.). రౌతు, గుర్రమును నడుపువాడు. [Hind.]

Sicilian, a. & n. **1.** Sicily కి లేదా ఆ ప్రాంతమునందలి ప్రజలకు సంబంధించిన; (~ *Vespers*, 1281 లో గంట ధ్వనిని విని, ఫ్రెంచి జనసమూహమును Sicily ద్వీపవాసులు నిర్దాక్షిణ్యముగ వధించిన సన్నివేశము). **2.** n. Sicily ద్వీపవాసి.

sick¹, a. **1.** వ్యాధిగ్రస్త, వ్యాధిపీడిత, అస్వస్థతగానున్న, రోగగ్రస్తమైన; (*the S~ Man (of Europe)*, టర్కీ సామ్రాజ్యము, (hist.); *the* ~, రోగులు; || *be, feel, make*, ~, వాంతి చేసికొను; *turn* ~, వాంతిచేసికొనుచున్నట్లు ముఖమును త్రిప్పుట). **2.** క్రమబద్ధముగాని, అసంతృప్తి చెందిన, కలతచెందిన, బాధపడుచున్న. **3.** అమితముగ భుజించినందువలన అలసటపొందు. **4.** బాగు చేయవలసి యున్న. **5.** ~-BAY³; ~*-bed*, రోగి మంచము; ~*-benefit*, మంచముపట్టిన ఉద్యోగికి వచ్చు వేతనము; ~*-call*, వ్యాధిగ్రస్తులగు సైనికులను పిలువనంపుట; ~*-flag*, రోగము వ్యాపించిన ప్రాంతమును తెలుపుటకై నాటిన జెండా; ~ *headache*, పైత్యమువలన సంక్రమించు తలనొప్పి; ~ *leave*, అనారోగ్యముగ నున్నందున తీసికొను సెలవు; ~ *list*, రోగముతో బాధపడుచున్న నావికుల జాబితా; ~ *room*, రోగులుండు గది లేదా రోగులకుద్దేశింపబడిన గది. ~ISH¹ (2) a.

sick², v.t. పైబడు, దుముకు, ఎలుకపైకి కుక్కను ఉసికొలుపు.

sicken, v.i. & t. జబ్బు మొ. రోగలక్షణము లగపడు, విసుగుపడు లేదా అశాంతిపొందు, వాంతి చేసికొనవలయు ననిపించు. ~ER¹ (2) n., ~ingLY² adv.

sickle, n. కొడవలి; సింహరాశి; ~ *bill*, కొడవలి ఆకృతి గల ముక్కున్న పక్షి; ~*-feather*, కోడిపుంజు తోక ఈకలలో మిక్కిలి పొడవైన ఈక; ~*-wort*, heal-all అను పేరు గల ఒక మొక్క.

sickly, a., & v.t **1.** జబ్బుగనున్న, రోగలక్షణములు గల, దీర్ఘవ్యాధిగల, దుర్బలమైన, నిస్త్రాణగానుండెడి, పాలిపోయిన, (~*y look, smile, complexion*); అనారోగ్యకరమైన, రోగకారణమైన, వాంతి గలిగించు, అసహ్యకరమగు, హృదయదౌర్బల్యము గల, మానసిక దౌర్బల్యము గల. **2.** v.t. రోగముతో పరివృతమగు. ~iNESS n.

sickness, n. **1.** అస్వస్థత, రోగము, జబ్బు. **2.** (FALL¹*ing* ~; *sleeping-*~, *morbus dormitivus* అను నామములు బలహీనమునై నిద్రమత్తు కలిగించి రోగిని చంపు వ్యాధి- ఇది ఆఫ్రికా ఖండమునందు ప్రబలముగానున్న వ్యాధి, *sleepy* ~, *encephalitis lethargica* అను మెదడుకు వాపును గల్గించు నొక రోగము. **3.** వాంతి, వమనము, వాంతి చేసికొను లక్షణము.

side¹, n. **1.** ప్రక్క, పార్శ్వము, అంచువైపు. **2.** రెండంచులు గల వస్తువుయొక్క అంచు. **3.** ఊహాజనితములగు చిత్రములను గలుపు రేఖ. **4.** కుడి, ఎడమ; ~ *by* ~, ముఖ్యముగా పరస్పరము సహకారమునకై మిక్కిలి దగ్గరగ నిలిచియుండుట; *shake one's* ~*s*, నిండుగ నవ్వు, హృదయపూర్వకముగ నవ్వు; ~*-splitting*, అత్యధికమగు నవ్వు కలిగించు. **5.** నిర్దిష్టమగు దిక్కునకు మరలు; *right* ~, లెక్కపుస్తకమునందు debit వ్రాయు ప్రక్క; *left* ~, లెక్కల పుస్తకమునందు credit వ్రాయు ప్రక్క. **6.** అప్రధానమగు ప్రాంతము, సుదూర ప్రాంతము; ~ *line*, ప్రధానమగుమార్గము కన్న దూరశాఖలందలిది, as a ~ line, ప్రధానమగు పనితో పాటు చేయు ప్రధానమగు పని. **7.** నిర్దిష్టమగు దిక్కు. **8.** వస్తువు నసమగ్రముగ లేదా అసంపూర్తిగ పరిగ్రహించుట, పూర్తిగ పరిగ్రహింపకుండుట. **9.** యుద్ధరంగమునందు, రాజకీయములలోను, ఆటలలోను రెండవ పక్షము దగ్గరలో నుండు. **10.** దగ్గర లేదా దూరమునందలి స్థితి, విభాజక రేఖకు కుడి లేదా ఎడమవైపు. **11.** తల్లి దండ్రుల వలన సంక్రమించిన. **12.** || (bill.). బంతి నొకప్రక్క కొట్టి నపుడు తిరుగుచుండెడు కదలిక. **13.** || (sl.). గొప్పతనమును ఆరోపించుకొను. sidY² a. **14.** ~*-arms*, ఖడ్గములు లేదా తుపాకి చివరనుండు కత్తులు (బయొనెట్); ~*-bet*, శత్రువులు వేసికొన్న పందెము; ~ *board*, భోజన గృహమునందు పళ్ళెములనుంచుటకై నిర్మించిన బోర్డు; ~*-dish*, భోజన సమయమునందు నంజుకొనుట కుపయోగపడు వంటకము మొ.; ~*-drum*, మిలిటరీ వాద్యములందుండు నొక పెద్ద మద్దెల; ~ *light*, ప్రక్కవాటుగ నున్న దీపము; ~*-lines*, ఫుట్‌బాల్, టెన్నిస్ మొ. కోర్టులలో గీసిన గీతలకు వెలుపలి స్థలము; ~*-saddle*, గుర్రముపై సాధారణముగ స్త్రీలు రెండు కాళ్ళను ఒకేవైపుంచి కూర్చొనుట కుపయోగించు సీటు; ~*-seat*, వాహనము ప్రక్కలకు ఆనుకొనునట్లు కూర్చొను సీటు; ~*sman*, డిప్యూటీ చర్చి వార్డను; ~*-step*, (n) బండిని ఎక్కుటకు దిగుటకు అమర్చినమెట్టు మొ.; v t. ప్రక్కకు తప్పుకొను (ముఖ్యముగా, ఫుట్‌బాల్‌లో), తప్పించుకొను; ~*-stroke*, ఈదుటలో నొక విన్యాసము; ~*-track*, పెడదారి పట్టించు; ~*-view*, పార్శ్వ దృశ్యము; ~ *walk*, రోడ్డుప్రక్కన నడచువారికి వదలిన కాలిబాట; ~ *wind*, ప్రక్కనుంచి వీచు గాలి, పరోక్షపు పలుకుబడి. sidED² a., sidedLY² adv., (-)sidedNESS n., ~LESS a.

side², v.i. పాల్గొను, వర్గమునకుచెందు, విరోధి వర్గములలో నొకదానిని అంటిపెట్టుకొనియుండు.

sidelong, adv. & a. ఒకప్రక్కకు వాలి (యుండెడి), వాలుగా(ఉన్న), ఏటవాలుగా.

sidereal, a. రాసులకు లేదా నక్షత్రములకు సంబంధించిన; ~ *year*, సూర్యుని భూమి చుట్టుటకు పట్టు కాలము; ~ *time*, నక్షత్రముల గమనము ననుసరించి కాలమును పరిగణించుట. [L]

siderography, n. ఉక్కుపై చెక్కడమును చెక్కు పద్ధతి.

sideward(s), adv. & a. ప్రక్కగా, ప్రక్కకు; పార్శ్వికి, ప్రక్కనుండి.

sideways, adv. & a. = prec.

siding, n. ప్రధాన రైలుమార్గమునకు ప్రక్కనుండు రైలుమార్గము, షంటింగ్ కొరకు ప్రధాన రైలుమార్గమునకు కలిపిన మరొక రైలుమార్గము.

sidle, v.i. ప్రక్కకుజరుగు, ఓరగాపోవు; ముఖ్యముగా పిరికితనమువలన గాని, నక్క వినయములు చూపుచుగాని ప్రక్కకు తప్పుకొను.

siege, n., & v.t. **1.** ముట్టడి, ముట్టడిజరిగిన కాలము; (వ్యక్తులచే) ఏదేని పనిచేయించుటకై పదేపదే చేయు యత్నము; ~*-basket*, లోహమయమగు గాదెలందు మట్టిని నిలిపి కోటగోడలను ఫిరంగి కాల్పులనుండి రక్షించుటకు పెట్టబడినవి; ~*-gun* (hist.), ప్రాచీనులు వాడిన తుపాకి (ఇది చాల బరువుగ నుండెడిది); ~*-train* (hist.), ముట్టడించు నపుడుపయోగించు సాధన సామగ్రి; ~-

-*works*, కందకములు, గోతులు మొ. వి.

Siegfried line, n. 1939-45 యుద్ధమునకు మునుపు జర్మనులు నిర్మించిన సరిహద్దు గీత.

Sien(n)ese, a. Sienna కు చెందిన(వాడు), (~ *school*, 13, 14 శతాబ్దములందలి వర్ణ చిత్రకారుల శైలి).

sienna, n. వర్ణద్రవ్యముగ వాడు రంగుగల మన్ను, ఎరుపు గోధుమరంగుగల. [It.]

sierra, n. రంపము ఆకారముగల కొండల వరుస, స్పెయిను దేశమునకుచెందిన యొక జాతి చేప. [Sp.]

siesta, n. పగటినిద్ర, ఉష్ణదేశములలో మధ్యాహ్న సమయమున పోవు నిద్ర, విశ్రాంతి. [Sp.]

sieve, n., & v.t. 1. జల్లెడ, (కొలతకువాడు) ముతకబుట్ట, పల్లిక, గుట్టుదాచలేని వ్యక్తి. 2. v.t. జల్లెడలో పోయు, జల్లించు.

siffleur, n. (fem. *-euse*). ఈలవేయుటలో నేర్పుగలవాడు. [F]

sift, v.t. & i. జల్లించు, గాలించు, నేము, రంధ్రములుగల గరిడితో చక్కెరను జల్లు, సూక్ష్మపరిశీలనము గావించు, పరిశోధించు; పోల్చిచూచు, పరీక్షించిచూచు, జల్లెడనుండి పడునట్లు పడు. (-)~ER¹(1,2) n.

sigh, v.i. & t., & n. 1. నిట్టూర్చు, నిట్టూర్పువిడచు, నిట్టూర్చుచు చెప్పు, నిట్టూర్పు వలె ధ్వనించు. ~ingLY² adv. 2. n. నిట్టూర్పు.

sight¹, n. 1. చూపు, దృష్టి; *short* ~, (fig.) దూరదృష్టి, విచక్షణాజ్ఞానము లేకుండుట; *know by* ~, దర్శనమాత్రముచే పరిచయముగలుగు; *loss of* ~, దృష్టి లోపించుట, గ్రుడ్డివాడగుట; *second* ~, భవిష్యత్తును తెలిసికొనగల శక్తి, దివ్యదృష్టి. ~ED² a., ~edLY² adv., ~edNESS n. 2. చూచుట, చూడబడుట, వస్తుపరిశీలనము; *have lost* ~ *of Jones*, జోన్స్ ప్రవర్తన యొక్క యంతరార్థమును గ్రహింపజాలకుండుట మొ.; *get a* ~ *of*, చూడగలుగుట. 3. దేనినుండి చూచుట లేదా కనబడుట సాధ్యముగునో అట్టి నిర్నిరోధమగు నవకాశము; *is in* ~, కనిపించునది; *is out of* ~, కనిపించనిది; *put out of* ~, దాచు, కప్పిపుచ్చు; *out of* ~ *out of mind*, హాజరుగానివారిని మరచిపోయెదము. 4. చూడదగినది, చూడబడినది, ప్రదర్శనము, దృశ్యము, (*a* ~ *for sore eyes*, కనులకింపైన, చూచుటకు ఇష్టమైన) వ్యక్తి లేదా వస్తువు; *went to see the* ~*s*, నగరమునందలి చూడవలసిన స్థలములను చూచుటకు వెళ్ళెను; ~seeER¹, ~seeING¹, nn.; *his face is a perfect* ~, గాయముల వలన ముఖవైఖరి మారుట, రూపమును కోల్పోవుట, క్రొత్తరూపమును దాల్చుట; *make a* ~ *of oneself*, మితిమీరిన తీరున వస్త్రములను ధరించుట, మిక్కిలి అధునాతనమగు రీతిని వస్త్రధారణముచేయు. 5. (colloq.). అత్యధిక పరిమాణము (*will cost a* ~ *of money*; *is a long* ~ *better*) 6. అన్యూనతారిక్తమగు లక్ష్యము, లక్ష్యశుద్ధి. 7. ~ *worthy*, చూడదగినది.

sight², v.t. చూచు, సమీపించినందున చూచు, ఉపకరణము సాయమున (నక్షత్రములు మొ. వానిని) పరిశీలించు, ఇచ్చు చూపును సరిపెట్టుకొను, రైఫిలు ధరించినవానికి మార్గమునుచూపు, గురిచూచు.

sightless, a. గ్రుడ్డి; (poet.) కానరాని.

sightly, a. కనబడు, పరిదృశ్యము, దృశ్యమాన. ~INESS n.

sigillate, a. (మట్టి పాత్రలకు సంబంధించి) చిత్రములైన అలంకారమునకై బొమ్మలు వేసిన, ముద్రితములయిన; (bot.) ముద్రవంటి గుర్తులు గల, ముద్రాంకితము. [L]

sigma, n. ఆంగ్లమున "S" అను అక్షరమునకు మారుగ గ్రీకు వర్ణమాలలోని యక్షరము. (Gk Σ or C, σ or when final, ς). [Gk]

sigmate¹, a. సిగ్మా అను గ్రీకు అక్షరము యొక్క ఆకారమును పోలిన ఆకారముగల.

sigmate², v.t. సిగ్మా లేదా "S" ను చేర్చు. ~ATION n.

sigmatic, a. సిగ్మా లేదా 'S' చేర్చిన, సిగ్మా లేదా 'S' చేర్చగా ఏర్పడిన.

sigmoid, a. & n. 1. (Chiefly anat.) అర్ధచంద్రాకృతిగల లేదా 'S' ఆకృతిగల, అర్ధచంద్రాకారపు. 2. n. వెనుకకుగాని ముందుకుగాని వంపుగ తిరిగియున్న రేఖ.

sign¹, n. 1. చిహ్నము, సంజ్ఞ, గురుతు, సంకేతము, ఉపరితలముపై నుండు గుర్తు మొ.; (esp. *the* ~ *of the cross*, క్రైస్తవ మతాచార్యులు ఆశీర్వదించినపుడును సామాన్య జనులు గౌరవసూచకముగను నుదుటకాని రొమ్ముమీదకాని వ్రేలితో సూచించు గుర్తు; ~ *manual*, చేవ్రాలు). 2. పదము లేదా పదబంధము మొ.వానికి సాంప్రదాయకముగ వాడు లిఖిత చిహ్నము. 3. విలక్షణ చిహ్నము, సాక్షీభూతమగు దివ్యశక్తి; రోగ చిహ్నము, రోగ లక్షణము. 4. (Often ~ *board*), వ్యాపారమును తెలుపుచు వర్తకులు వ్రాసి యుంచు ఫలకము (board), వారివారి యంగళ్ళలో జరుగు వ్యాపారసూచక ఫలకము. 5. ఆంగికమగు చలనముచేత నభిప్రాయమును తెలియజేయుట, (*deaf-&-dumb* ~*s*, హస్తచాలనము వలన నభిప్రాయములను తెలుపుటకు అలవాటు పడినవారు; *make no* ~, స్పృహ తప్పినట్లగపడు, ఏ విధమగు అనుమతిని తెలుపని). 6. రాశిచక్రములోని పన్నెండు విభాగములలో ఏదేని ఒకటి. 7. ~-*painter*, ~-*writer*, అంగళ్ళ ముందుండు ఫలకములను వ్రాయువాడు లేదా చిత్రించువాడు; ~ *post*, మార్గముల కూడలి మొ. చోట్ల ప్రదేశ వివరములను వ్రాసియుంచు సూచిక.

sign², v.t. & i. 1. గుర్తించు, సంకేతించు, సూచించు. 2. అందినట్లు తెలుపు, ధ్రువము గావించు, ఖాయపరచు, ~ABLE a. 3. సంతకముచేయు, అందించు, అందినట్లు సంతకము తీసికొను. 4. సైగవలన తెలియజేయు, ఆజ్ఞ లేదా కోరికను సంజ్ఞ మూలమున తెలియజేయుట. 5. ~ *off*, (bridge) ఆచార ప్రకారమగు నొక పందెమును ఒడ్డి దాని ద్వారా పందెమును ముగించుచున్నట్లు తెలియజేయు; (radio) ప్రసారము నిలిపివేయు.

signal¹, a. మిక్కిలి మంచి లేదా చెడు, గమనింపదగిన, గుర్తింపదగిన. ~LY² adv. [F]

signal², n., v.t. & i. 1. దూరముగ నున్న వ్యక్తి పయనింపవలసిన దిక్కును సంజ్ఞ మూలమున తెలియజేయు, అట్టి సంజ్ఞల మూలమున తెలియనగు సందేశము; ~ *of distress*, సహాయము గావలయునని నివేదించుటకు, తుపాకి కాల్పులకు గురియైన ఓడలోని వారు సహాయమును కోరుచు చేయు సూచన; *storm*-~, వాతావరణ పరిశీలన స్థానముపైన సూచనకై పట్టిన జెండా మొ.వి; ~-*book*, నావికులు, సైనికులు క్లిష్టమగు సందేశములను పంపుటకు నుపయోగించు సంజ్ఞలు; సామాన్యముగు నొక యుద్ధమమున కవకాశము; ~-*box*, రైలు మార్గముపైన సూచనలిచ్చు యంత్రము నుంచిన పాక లేదా గుడిసె; ~ *strength*, రేడియో (ధ్వని) గ్రాహకశక్తి. 2. vb. Make ~s, సూచనద్వారా ప్రసారము చేయు.

signalize, -ise, v.t. గమనింపదగిన, గుర్తుంచుకొనదగిన, ప్రఖ్యాతము గావించు; ఘనత,

విశిష్టత కలిగించు.

signator|y, a. & n. సంధి పత్రముపై సంతకము చేయు; సంతకము చేసిన వ్యక్తి లేదా రాజ్యము.

signature, n. 1. (arch.). ముఖ్యమగు చిహ్నము, గుర్తు. 2. ఒక వ్యక్తి సంతకము, చేవ్రాలు లేదా సంతకమునందు వ్యక్తి వాడు పొడి యక్షరముల పేరు లేదా ఏదేని గుర్తు. 3. అచ్చగు పేజీల క్రమము, బైండింగులో చెదిరిపోకుండ ప్రతి పేజీకి క్రింద అచ్చువేయు వారుంచు గుర్తు. 4. (mus.). *Key* ~, clef with sharps or flats at beginning of each staff. 5. ~ *tune*, ప్రసారణమునందలి మార్పును తెలియజేయు ప్రకటనము. [med.L]

signet, n. అధికారమును నిరూపింప సంతకము దగ్గర వేయు సీలు; (*the* ~, ప్రాచీన కాలమునందు ప్రత్యేక ప్రయోజనముల కొరకు వాడుకలో నున్న అధికారిక ముద్ర); ~*-ring*, సీలు (seal) ఉన్న ఉంగరము.

significance, n. ప్రముఖత, ప్రాధాన్యము; అనుమానింపదగినది, ఊహావలన తెలియవలసినది, గమనార్హమయినది.

significant, a. అర్థముగల, వివరింపగల, నిగూఢమగు నర్థము, రహస్యముగ నున్న సూచన, దృష్టిని మరల్చజాలిన, గమనార్హమయిన, గుర్తింపదగిన మొత్తము, ప్రభావము లేదా ప్రాధాన్యముగల, అనుపేక్షణీయము, ఉపేక్షింపదగని. ~LY² adv.

signification, a. ప్రాధాన్యము గల, సమగ్రమగు నర్థము.

significative, a. లక్షణములను లేదా సాక్ష్యములను సూచించు, చిహ్నములను లేదా ఆధారములను తెలియజేయు.

signif|y, v.t. & i. చిహ్నము లేదా సూచనగ నగు, అర్థమునిచ్చు, అర్థము గలుగు, తెలియజేయు, అందించు, ప్రాధాన్యమును గలిగియుండు.

Signor, Signora, Signorina, n. (pl. *-ri, -re, -ne*), పేరునకు ముందు ఇటలీదేశములో గౌరవసూచకముగ వాడు పదము, గౌరవార్థకము. [It.]

Sikh, n. భగవంతుడొక్కడే యను నమ్మకముతో ప్రారంభమైన హైందవ మత విభాగము, సిక్కుల మతము, క్రీ.శ. 1500 ప్రాంతమునం దీమతము పంజాబు రాష్ట్రమందు తలయెత్తెను. అనంతర మిది స్వతంత్ర మతముగ రూపొంది 1849 లో భారతదేశ పాలకులగు ఆంగ్లేయులచేత గుర్తింపబడినది. ~ISM n. [Hind., = disciple]

silage, n., & v.t. గోతిలో గాని, వాయు ప్రవేశము లేని స్థలమునందు గాని నిలబెట్టి యుంచు.

silence, n., & v.t. 1. మాటలు లేదా ధ్వని లేకుండుట, నిశ్శబ్దముగనుండుట, ఎక్కువగ మాట్లాడకుండుట, రహస్యములను దాచియుంచుట, ఏవిషయమును సూచింపకుండుట; *put to* ~, ఎదుటి వాదము సత్యసమ్మతము గాదని నిరూపించుట, నిశ్శబ్దత; *in* ~, మాటలు తదితరముగ ధ్వని లేకుండుట, మరచిపోవుట, సూచింపకుండ ఉండుట, ధ్వని లేదా మాటలు మానవలసినదిగా ఆజ్ఞాపించుట. 2. v.t. మాట్లాడకుండునట్లు చేయుట, ప్రబలమగు వివాదముచేత ఎదుటివాని నోరును మూయించుట; **silencER¹** n., ఆయిల్ యంత్రమునుండి, తుపాకినుండి వెలికివచ్చు వాయువు యొక్క ధ్వనిని వీలైనంతవరకు తగ్గించు ప్రయత్నము.

silent, a. మాట్లాడని, చప్పుడులేని, నిశ్శబ్దమైన; ~ *letter*, వ్రాతయందుండి యుచ్చారణమునందు లేని వర్ణము, ఉదా. *doubt* అను పదమునందలి *b* అను వర్ణము; ~*film*, మూగ సినిమా, మూకీ, మాటలు, పాటలు లేదా కేవలము బొమ్మలు కనబడు సినిమా; ~ *partner*, వ్యాపారనిర్వహణమునందు కలుగజేసికొనని భాగస్థుడు; *the* ~ *system*, జైలులో ఖైదీలు మాట్లాడకుండునట్లుంచు విధానము. ~LY² adv.

Silenus, n. (గ్రీకు పురాణ కథలందు) విలాసముగ ఎగురుచు, అరచుచు తిరుగు త్రాగుబోతు ముసలివాడు, పెద్దపిట్ట, బట్టతల గల వృద్ధుడగు త్రాగుబోతు. [L]

silesia, n. (దుస్తులకు వేయు అంచునకు క్రిందటి తెరలకు వాడు) సన్నని వస్త్రము.

silhouette, n., & v.t. 1. వ్యక్తి యొక్క స్థూలరూపమును చూపు చిత్రము, వ్యక్తి యొక్క స్థూలరూపము గానవచ్చుట. 2. v.t. స్థూలముగ చూపు, స్థూలముగ ప్రదర్శించు.

silic|a, n. ఇసుకరాయి మొ. పెక్కు రకముల రాళ్ళయందుండు (silicon dioxide) ఖనిజము. **silicIC**, ~**IFEROUS**, **siliciOUS**, **siliceOUS**, aa., ~**ATE¹**(3) n., ~**I-**, ~**O-**, comb. forms. [L]

silicated, a. సిలికా అను ఖనిజమును పూసిన, ~ ఖనిజముతో కలిసియున్న, ~ ఖనిజముతో కలిసిన.

silici|fy, v.t. & i. సిలికా అను లోహముకలిసియున్న, (అన్యలోహమును) సిలికా అను లోహముగా మార్చు, (t. & i.), petrify. ~FICATION n.

silicon, n. SILICA అను లోహమిశ్రమునందు లభించు ఖనిజేతర పదార్థము.

siliqua, (pl. *-ae*), **silique**, n. ఆవాల మొక్క కుటుంబమునకు చెందిన మొక్కయొక్క కాయ. **siliquoSE¹**, **siliquOUS**, aa. [L]

silk, n. 1. పట్టుపురుగులనుండి వచ్చు మెత్తని సున్నితమైన దారము. 2. పట్టుదారముతో నేసిన వస్త్రము; (pl.) పట్టులోని రకములు లేదా పట్టుతో తయారుగావించిన వస్త్రములు. 3. || (colloq). K.C. or Q.C. 4. ఇంద్రనీలమణులనుండి వెలువడు వింతవెలుగు. 5. (attrib., now usu. preferred to *silken*). పట్టుతో తయారుచేసిన (~ *stocking* etc.; *make a* ~ *purse out of a sow's ear*, వ్యక్తి స్వభావమునకంటె మిన్నయగు ఫలితమును ఆ వ్యక్తినుండి పొందుట). 6. || ~*-fowl*, సున్నితమగు ఈకలుగల పక్షిజాతి; ~*-gland*, పట్టుగాతయారగు పదార్థమును ఒడ్డు గ్రంథి; ~*-reel*, ~*-winder*, పట్టుపోగులను దారముగచుట్టుట కుపకరించు సాధనము; ~*-screen printing*, పట్టుగుడ్డలపై అద్దకమువేయు విధానము.

silken, a. పట్టుతో తయారుచేసిన (arch. poet.); పట్టువస్త్రములను ధరించిన, పట్టువలె మృదువుగనున్న.

silk|y, a. మెత్తదనమునందుగాని మెరుపువిషయములోగాని పట్టుమాదిరిగాఉన్న, (~*y manner*, etc., suave). ~INESS n.

sill, n. గడప, మండిగము, తలుపునకు క్రింది భాగమునందుండు రాయి లేదా కొయ్య; ద్వారము క్రిందిభాగమునందు అడ్డముగ నుండు కొయ్య.

sillabub, n. మీగడ లేదా పాలు, సారాయితో కలిపి చేసిన మృదువగు పెరుగు.

|| **siller**, n. (Sc.). వెండి, ధనము. [= SILVER]

Sillery, n. ఫ్రాన్సు తూర్పుప్రాంతమునందు తయారగు మద్యము. ఇది తెల్లగ తళతళలాడుచుండును (అట్టి మద్యమును తయారు చేయు నగరమునకును ఈ పేరు వర్తించును).

sill|y, a. & n. 1. || (arch.). ఏమియుఎరుగని, అతిసామాన్యమగు, నిస్సహాయ స్థితిలోనున్న;

(arch.) తెలివిలేని, మానసిక దౌర్బల్యముగల, అవివేకియైన, మూర్ఖుడగు; *the ~y season,* వార్తలు లేనందువల్ల పత్రికలు అప్రధానములు క్షుద్రములునగు వంశములపై చర్చలను ప్రచురించు కాలము (ఆగష్టు-సెప్టెంబరు మాసములు). 2. A ~ person. ~ILY[2] adv., ~INESS n.

silo, n. (pl. ~*s*), & v.t. 1. వాయుప్రసారము లేని గోయి, దీనిలో పశువులకై పచ్చికను నిల్వగావింతురు. 2. v t. అట్టి ప్రదేశమునందు గ్రాసమును నిల్వయుంచు. [Sp.]

silt, n., & v.t. & i. 1. కాలువ, ఓడరేవు మొ. చోట్ల నీటితో కొట్టుకొనివచ్చి అడుగున పేరుకొనియుండు బురద, ఒండ్రుమట్టి. 2. vb. అట్టి మట్టితోనిండు లోతు పూడిక.

Silurian, a. & n. 1. ప్రాచీన బ్రిటనులో నివసించిన ఒక జాతి జనులు, Silures. 2. Devonian ఉపవిభాగమునకు సరిగా క్రింద ఉండెడి Palaeozoic ఉపవిభాగముగ ఏర్పడిన శిలాశ్రేణి, మొదట Silures మండలములో పరిశోధనలు జరిగినట్లు తెలియుటకు ఆ పేరు పెట్టుట జరిగినది. [L]

silvan, sy-, a. అడవులకు సంబంధించిన, అడవులుగల, వన్య, గ్రామీణ, గ్రామమునకు చెందిన, ఉద్యానవనమునకు చెందిన

silver[1], n. 1. తెల్లని రంగు, మృదుత్వము, విలువగల ఖనిజము, ఆభరణములు లేదా నాణెములను చేయుటకు, ఫోటోగ్రఫీకొరకు రసాయన మిశ్రమములో కలుపుటకు ఉపయోగించునట్టిది. గట్టిగనుండు మరియొక ఖనిజముతో కలిపి ఉపయోగించునది. వెండి, రజతము, (*German ~, nickle ~,* etc., గృహోపకరణములను చేయుటకు వెండికి బదులుగావాడు తెల్లని ఖనిజముల మిశ్రలోహములు; *fulminating ~,* ప్రేలుడుమందు; OXIDIZE*d* ~). 2. వెండినాణెములు. 3. వెండిపాత్రలు, పరికరములు మొ. వి. ఫోటోగ్రాఫు కాగితమును సునిశితమొనర్చు ఒక క్షారము. 5. attrib. or adj. వెండితోచేసిన, ద్వితీయశ్రేణిలో శ్రేష్ఠము; *the ~ age,* Augustan అనంతరము వెలసిన లాటిను వాఙ్మయయుగము; *speech is ~* or *~n, but silence is golden,* మాట్లాడక నిశ్శబ్దముగనుండుట మంచిది లేదా శ్రేయోదాయకము; (Y[2] a. కు ప్రత్యామ్నాయముగా, INESS n.); తెల్లదనము, మెరుపు, మోత మొ. వానిలో వెండినిబోలిన (~ *hair,* తెల్లగ ధగధగలాడుచున్న జుట్టు, *has a ~* or *~y tone; has a ~ tongue,* ధారాళముగు కంఠస్వరముగల; ~-tonguED[2] a ; *every cloud has a ~ lining,* దురదృష్టమున ఓదార్పుగూడ ఇమిడియుండును). 6. ~-*bath,* ఫోటోగ్రాఫు కాగితమును సునిశితము కావించుట కుపయోగించు సిల్వర్ నైట్రేట్ ద్రావణము (పోసిన పళ్లెము); *~fir,* ఆకునకు క్రింద రెండు తెల్లని గీతలుండు రకము; *~-fish,* వర్ణరహితమగు చేప; ~ *fox,* నల్లని మరియు బూడిదరంగు చారలుగల నక్క; *~-grey,* ధగధగలాడు ఆ వన్నె; ~LEAF; ~ *paper,* మృదువగు తెల్లని, పలుచని కాగితము; ~ *print,* ~ యొక్క లవణముచే సునిశితము కావింపబడిన కాగితము మీది photographic positive; ~ *sand,* ఉద్యాన వనములందుపయోగించునట్టి అతి మృదువైన ఇసుక; ~ *screen,* చలనచిత్రములు ప్రదర్శించు మంచిరకపు తెర, వెండి తెర, సినిమాబొమ్మలకు సామూహికముగ కూడ వాడు పేరు; ~ *side,* గుండ్రగనున్న గోమాంస ఖండమునందలి మంచి (కండగల) ప్రక్కభాగము; *~smith,* వెండిపని చేయువాడు, వెండితో వస్తువులను తయారుచేయువాడు; ~ *solder,* వెండిరేకులను అతుకు పొడి; ~ *standard,* రజతద్రవ్యమును మాత్రమే సంపూర్ణమైన legal tender గా వాడుట; || ~ *stick,* రాజభవన పరిరక్షణాధికారి; || ~ *streak,* ఇంగ్లీషు కాలువ (*the* English Channel); *~-top,* గడ్డికివచ్చు ఒకానొక తెగులు; ~ *wedding,* ఇరువదియైదవ వార్షికోత్సవము; *~-weed,* వెండి వన్నె పూలుపూయు ఒకరకపు కలుపుమొక్క.-దానిప్రక్కల కన్పడునది.

silver[2], v.t. & i. వెండి పూత పూయు, (అద్దమునకు) తగరపుపూత లేదా పాదరసపు పూత మొ.వాని పూతపూయు; (చంద్రునికిని తెల్లని కాంతికిని సంబంధించి) వెండి వలె కన్పడునట్లు చేయు.

silviculture, sy-, n. వృక్షములను పెంచుట, వనములను వృద్ధిగావించుట. [L]

simian, a. & n. 1. (zool). *Simiidae* లేదా anthropoid ape లలో ఒకటి (దానికి సంబంధించిన). 2. కోతి చేష్టలు గల, కోతి వంటి. ~OID a. [L]

similar, a. & n. 1. పోలిన, సారూప్యము గల, మరియొకదానితో సమానముగ గన్పడు; (geom.) ఒకే రూపమున పోలియున్న. ~ITY n., ~LY[2] adv 2. n. మరియొక వస్తువును పోలియున్న వస్తువు.

simile, n. ఉపమ, ఉపమాలంకారము, పద్య గ్రంథమునందలి పీఠిక, గ్రంథమునందలి విషయముల సూచిక, సారూప్యము.

similitude, n. పోలిక, వెలిగపడు రూపము, సామ్యము, పోలిక, ప్రతిరూపము, తుల్యముగ నున్న.

similize, -ise, v.i & t. ఉపమాలంకారమును ప్రయోగించు, సాదృశ్యము మూలమున వివరించు.

simmer, v.i. & t., & n. 1. కుతకుతమని ఉడుకు, తెర్లు, మరుగు; (fig.) కోపమును దిగమ్రింగు, ఆగ్రహమును, అపహాస్యమును లేదా నవ్వును లోలోపల అణచికొన్న స్థితిలో నుండు. 2. n. అట్టి స్థితి.

|| **simnel-cake,** n. ఈస్టర్, క్రిస్మస్ వంటి పండుగ సమయములందు క్రైస్తవులు చేయు ఒక విధమగు రొట్టె.

simoniac, n. క్రైస్తవ మతమునకు చెందిన ధర్మాదాయమును పంచినవాడు, ద్రోహి.

simoniacal, a. మతసంబంధి ధర్మాదాయముపై వ్యాపారము చేసిన లేదా హరించిన.

Simon Pure, n. నిష్కళంకమైన, నిజాయితీగల, అకృత్రిమమైన వ్యక్తి లేదా వస్తువు.

simony, n. క్రైస్తవమతాధిపత్యమును, మత సంబంధి ఆదాయమును క్రయవిక్రయములో నేరైన కావించుట యను అపరాధము.

simoom, n. సన్నని మార్గములందు కొద్ది సేపు తిన్నగ వీచు వేడిగాలి దుమారము, ముఖ్యముగా అరేబియా ఎడారులందిట్లు జరుగుచుండును. [Arab.]

***simp,** n. (colloq.). అవివేకి, వెర్రివాడు. [abbr. of simpleton]

simper, v.i. & t. & n. 1. అసహజముగ నవ్వు, వికారముగ నవ్వు. ~ingLY[2] adv., ~ER[1] n. 2. n. కృత్రిమపుగు నవ్వు.

simple, a. & n. 1. మిశ్రము గాని, ఒకే పదార్థము గలిగియున్న, అన్నియును తుల్యముల గనున్న, తుల్యమగు క్రమము లేదా శక్తిగలిగియున్న, విభజింప వీలుగాని, ఒకే సంఖ్యచేత తెలియ వీలగు; (*induction by ~ enumeration,* స్థూలములగు నుదాహరణములపై సాధారపడిన, పరిశీలనాత్మకము గాని; ~ *addition,* పదికన్న తక్కువ సంఖ్యల కూడిక; ~ *equation,* unknown quantity, ఒకే యుండుట, లేదా higher

power కలిగినది లేకుండుట, cf. QUADRATIC; ~ *machine*, సామాన్యమగు యంత్ర శక్తి; ~ *leaf*, ఒకే అంచు గల ఆకు; ~ *pistil*, ఒకే carpel గల పిస్టోలు; ~ *fracture*, ఎముక మాత్రము విరుగుట; ~ *idea*, విశ్లేషించుటకు వీలు లేని). 2. క్లిష్టముగాని, పెంపొందని, పెచ్చుపెరగని; (*the* ~ *life*, సేవకులను నియమించుకొని, విలాసములనుభవింపక గడపు జీవితము, ఆదిమ కాల స్థితులకు మరలవలెనను ప్రయత్నము; *in* ~ *beauty*, అలంకారములు లేనియపుడు గననగు (వ్యక్తి యొక్క) సౌందర్యము; ~ *forms of life*, జీవపరిమాణ శ్రేణిలో నిమ్నస్థాయినుండు జీవులు). 3. కేవలము, నిరపేక్షము, ఎక్కువతక్కువలు లేకుండ సరిపోవు, న్యాయమగు. 4. ఆడంబరముగగాని తీరుగానినిరాడంబరముగనుండు,సహజమగు, కృత్రిమము కాని. (~-heartED[2], ~-mindED[2], aa., ~-mindedNESS n.). 5. అవివేకి, అజ్ఞాని, అనుభవము లేని. 6. సులువుగ గ్రహింపగల, క్లిష్టము గాని, సుకరమైన. 7. నిమ్నస్థాయికి లేదా క్రింది పదవికి సంబంధించిన. ~NESS (rare), ~simpliCITY, nn., simpLY[2] adv. 8. n. మందుగ ఉపయోగపడు ఒక మూలిక, వనమూలికతో తయారైన మందు; *be cut for the* ~*s*, శరీరమునుండు నిరుపయోగమగు భాగమును తీసివేయుటకై చేయు శస్త్రచికిత్స.

simpleton, n. అవివేకి, మందమతి, బుద్ధిహీనుడు, పరిమితమగు తెలివితేటలు గలవాడు.

simpliciter, adv. పూర్తిగా, బొత్తిగా, కేవలము, పొద్దులేక, మినహాయింపు లేకుండ, సాపేక్షము లేదా కొన్ని యంశములందు మాత్రమే కాని. [L]

simpli|fy, v t. సుగమ్యముగ చేయు, సులభముగ అర్థమగునట్లుచేయు. ~FICATION n.

simplism, n. సహజముగాని సారళ్యము, కృతకమగు సరళత్వము.

simulacrum, n. (pl. *-ra*). ప్రతిబింబము; ఛాయారూపము, ఆకారము, కపటరూపము, వేషము. [L]

simulant, a. ఒకదానితో పోలికగల, సామ్యము గల.

simulate, v.t. నటించు, (అభిప్రాయము గల్గియున్నట్లు లేదా బాధ పడునట్లు) నటనము చేయు, ఉన్నట్లు ప్రవర్తించు, తద్విధముగ ప్రదర్శించు, పోలియుండు, తద్రూపమును తాల్చు, పోలు. simulATION n.

simultaneous, a. ఒకే కాలమునందు సంభవించు, జరుగు; ~ *equation*, (రెండు కాని అంతకన్న ఎక్కువకాని చరరాశులున్న).

simultaneITY, ~NESS, nn., ~LY[2] adv.

simurg, n. పర్షియాదేశీయుల పౌరాణిక కథలందు వర్ణితమగు భయంకరాకారముగల ఒక పక్షి. [Pers.]

sin, n., v.i. & t. 1. పాపము. భగవంతుని శాసనము లేదా నైతిక సూత్రములను మితిమీరుట; *deadly* or *mortal* ~, ఆత్మను నాశనము గావించునంతటి, విముక్తిని నశింపజేయునట్టి పాపము; *the seven deadly* ~*s*, గర్వము, పేరాశ, విషయలోలుపత, కోపము, అతిగ భుజించుట, ఈర్ష్య, సోమరితనము అను పాపములు; one's *besetting* ~, ఒక వ్యక్తి మిక్కుటముగ మొగ్గుచూపు పాపము, ~*-eater*, శవ వాహనముపై నుంచిన రొట్టెను తినుటకును మద్యమును త్రాగుటకు నియోగింపబడువాడు (అట్టి వానికి డబ్బిచ్చి ఏర్పాటు చేయుదురు, చచ్చిన వాని పాపములన్నియు నీ వ్యక్తికి సంక్రమించునని వారి నమ్మకము); ~*-offering*, పాపమునుండి విముక్తి పొందుటకై చేయు యజ్ఞము మొ. ~FUL, ~LESS, aa., ~fulLY[2], ~lessLY[2], advv., ~fulNESS, ~lessNESS, nn. 2. vb. పాపము చేయు; ~ one's *mercies*, అదృష్టముపట్ల కృతఘ్నుడగుట, మేలు గావించిన వారికి కృతఘ్నుడగుట. ~nER[1] n.

Sinaitic, a. సినై యను పేరుగల కొండ లేదా ద్వీపకల్పము.

Sinanthropus, n. పెకింగు ప్రాంతమునందు దొరికిన పురాతన అవశేషముల మూలమున ఊహింపబడిన (కోతివంటి) మానవరూపము.

sinapism, n. ఆవపిండితో వేసిన పట్టు, mustard plaster. [F]

since, adv., prep., & conj. 1. నిర్దిష్టమగు (భూత) కాలము తరువాత, అప్పటినుండి, అంతట, అన్నికాలములందు, వెనుక. 2. prep. (నిర్దిష్ట కాలము, సంఘటన) తరువాత. 3. conj. అప్పటినుండి, కాబట్టి, అందువలన.

sincere, a. మోసరహితమగు, నటనము లేని, ఊహ వలన గ్రహింపబడినది గాని, నిజమగు, నిష్కపటమగు, మోసములేని. sincerITY n., ~LY[2] adv. (ముఖ్యముగా జాబులో సంతకమునకు పైనుండు *yours* ~*ly* లో).

sinciput, n. నుదుటినుండి శిరస్సు యొక్క ఉపరితలము వరకు గల భాగము. కపాల భాగము (cf. OCCIPUT). [L]

sine[1], n. (trigon.). (~ *of arc*) చాపము యొక్క ఒక కొననుండి మరియొక కొనను కలియుచున్న వ్యాసార్ధము మీదికి లంబముగా గీచిన రేఖ; జ్యా (radius) కు (~ *of angle*) పై రేఖకును వ్యాసార్ధమునకును గల నిష్పత్తి.

sine[2], L prep. లేకుండ, (~ *die*, నిర్దిష్టమగు కాలపరిమితి లేకుండ వాయిదా వేసిన); (~ *qua non*, తప్పక యుండవలసిన షరతు లేదా అర్హత).

sinecur|e, n. బాధ్యతలు లేకుండునట్లుగా ధనలాభము గాని గౌరవము గాని లభించు పదవి. ~ISM(1), ~IST(2), nn.

sinew, n., & v.t. 1. స్నాయువు, కండలకు ఎముకలకు సంబంధమును గలిగించునది; కండలు, శారీరక బలము, తంత్రీమయముగ నుండుట, (fig.) ఆధారము ముఖ్యమగు నుపకరణము, వనరులు, (esp. *the* ~*s of war*, యుద్ధమునకు మూలాధారమగు ధనము, ఆయుధములు మొ.). ~LESS, ~Y[2], aa., ~INESS n. 2. v.t. (poet.). ఆధారముగ నుండు, బలమునిచ్చు, నిలుపు.

sinfonia, n. (ఇటలీలోని తొలికాలపు సంగీత నాటకములలో) ఆలాపనము. [It.]

sing, v.i. & t. (*sang* or,now rare *sung*).1. రాగయుక్తముగ (మాటలు) పలుకు; ముఖ్యముగాకట్టినస్వరమున కనుగుణముగాఉచ్చరించు,(~ one's *praises*, ఎల్లప్పుడును పొగడుచుండు). ~ABLE a. 2. నోటితో శ్రావ్యమగు ధ్వనిచేయు. 3. అస్పష్టముగ రాగముతీయు, గుయ్యిమను ధ్వనిచేయు; (చెవులకు సంబంధించి) గుయ్యిమను ధ్వనికి గురియగు. 4. పద్యరచన కావించు, (నాయకుని, సౌందర్యమును, మహత్తర ఘట్టమును)శ్రావ్యమగు పద్యరూపమున కొనియాడుట. 5. (పాత సంవత్సరమునకు) వీడ్కోలు తెలుపు, (క్రొత్త సంవత్సరమునకు) స్వాగతము పలుకు. 6. ~*ing-voice*, పాడుటలో క్రమస్థాయి నేర్పరుపబడిన స్వరము. ~ER[1] n.

singe, v.t. & i. (~*ing*), & n. 1. (t. & i.) పైపైన కాల్చు, కములునట్లు చేయు, (~ person's *hair*, కేశ సంస్కరణమునకై

వెంట్రుకల కొనలను కాల్చుట; ~ *pig, fowl*, పందిని లేదా కోడిని రోమములు మొ. కాలునట్లు చేయు, కాల్చు, సాహస కృత్యము వలన ప్రమాదమును పొందు. **2.** n. కమిలి పోవుట, కాలుట.

Singhalese, a. & n. SINHALESE అను పదమునకు రూపాంతరము.

single¹, a. & n. **1.** ఒకేఒక, రెండుకాని అంతకు ఎక్కువకాని కాబట్టి, సమైక్య, అవిభాజ్య, ఒకదానికొరకు నిర్ణీతమైన, (~ COMBAT, ENTRY, FILE³; ~ *flower*, కాండమునకు పూసిన ఒకే పూవు, ఒకే రంగుగల పుష్పము; ~ *game*, ఒక్కొక్కవైపు ఒకే ఒక ఆటగాడుండే యాడుఆట; ~ *bed, room*, ఒకే వ్యక్తి కుద్దిష్టమగు పాన్పు, గది; ~ *eye-glass*, ఒక కంటి కుద్దిష్టమగు నద్దము. **2.** ఏకాంత, నిర్జన, (~ *life, state, man, woman*, వివాహము కాని; ~ *blessedness*, joc., అవివాహిత స్థితి). **3.** (వ్యతిరేక సందర్భములలో) అధికముగ చెప్పనవసరము లేదనుట. **4.** మోసములేని, చిత్తశుద్ధితో కూడిన, నిశ్చిత, కృత్రిమముగాని, (*a* ~ *eye*, ఒకే కార్యసాధనమునందు తత్పరత, దీక్ష. ~**-eyED²** a.; ~ *heart* or *mind*, క్లేశరాహిత్యము, శీలసౌకర్యము, ~ **heart-ED²**, ~**-mindED²**, aa, ~**-minded-NESS** n.). **5.** ~*-acting*, (ఇంజను మొ. వానికి సంబంధించి) పిష్టన్‌కు ఒకవైపు మాత్రమే ఆవిరిని రానిచ్చునట్టి; ~*-breasted*, (కోటు మొ. వానికి సంబంధించి) ఒకే set గుండీలు, గుండీ బెజ్జములుగల; ~*-cut*, (ఆకురాతికి సంబంధించి) ఒకే వైపునకు గాడులుచేసిన; ~*-fire*, (తుపాకి గుండుకు సంబంధించి) ఒకసారి వాడిన తరువాత మరల recharge చేయుట కుద్దేశింపని; ~*-handed* a. & adv., ఇతరుల తోడ్పాటులేక నిర్వహించు పని. ~NESS n, singLY² adv. **6.** క్రికెట్టు ఆటలో ఒక పరుగుకొరకు కొట్టిన దెబ్బ.

single², v.t. ప్రత్యేకించి చూపు, వేరుచేసి చెప్పు, విడదీయు.

|| **singlet,** n. చొక్కాలోపల ధరించు యుస్తులు; బనీనులు, చేతులులేని చొక్కా.

singleton, n. (bridge అను చీట్లాటలో) ఒక ఆటగాని చేతియందలి ఒక రంగు పేకముక్క మొ.వి; ఒకే వస్తువు; ఒకే బిడ్డ మొ.వి.

singsong, a. & n, v.i. & t. **1.** వినుగు పుట్టించు లయలో (పాడిన). **2.** n. వినుగు గలుగజేయు లయ. **3.** vb. (పద్యములు మొ. అట్లు పాడు లేదా చదువు.

singular, a. & n. **1.** (Gram.) ఏకవచనమునకు సంబంధించిన; ఏకైక, ప్రత్యేకవ్యక్తి నిష్ఠమగు, సాటిలేని, పోలికలేని; అతీతమైన, అపూర్వము, ఆశ్చర్యజనకము; సమ్మోహజనకము, సంప్రదాయ విరుద్ధము, విడ్డూరముగ వర్తించు. **2.** n. (gram.). The ~ NUMBER¹; ఏకవచనమునందున్న పదము. ~LY² adv.

singularity, n. విశేషార్థములలో; ముఖ్యముగా, అసామాన్యత, విశిష్ట, విలక్షణ, ప్రత్యేక.

singulariz|e, -ise, v.t. పదాంతబహువచన భాగమును ప్రత్యయముగ పొరపడి ఏకవచ రూపమును సాధించుటకై దానిని తీసివేయు. ~ATION.

Sinhalese, a. & n. తొలుత ఉత్తర భారత దేశమునకుచెందిన ఆర్యులలో ప్రస్తుతము సింహళమున నివసించుచున్నవారిలో ఒకడు, అతని భాష.

sinister, a. (Her.) ఫలకము మొ. వాని ఎడమభాగము (అనగా, చూచువానికి కుడి ప్రక్కనుండునది); BATON, BEND¹, ~; cf. DEXTER); (joc.) అపసవ్యమైన, అమంగళమైన; (సాధారణముగా వ్యక్తి కనుపడు తీరుకుగాని, ముఖమునకుగాని సంబంధించి) దుర్లక్షణములుగల, దౌష్ట్యమును దుర్మార్గమును సూచించెడి; కుటిల, దుష్ట, దుర్మార్గ, (*a* ~ *design*). ~LY² adv.

sinistral, a. ఎడమవైపునకు సంబంధించిన (అరుదు); (సర్పిలాకారపు గుల్లలకు సంబంధించి) మామూలుగ కన్పట్టు రీతిగా కుడి వైపునకుకాక ఎడమవైపునకు వంపులు తిరిగి యున్న. ~LY² adv. [med. L]

sinistro-, comb. వామస్థ; ~*cerebral*, మెదడులో వామభాగము; ~*rse*, (మొక్కలు మొ.) ఎడమవైపుగా తిరుగుచు పెరుగుట.

sink¹, v.i. & t. **1.** నెమ్మదిగ క్రిందికిపడు, మునుగు, నిమజ్జనమగు, క్షితిజరేఖకు లేదా ద్రవమునకు క్రింద మరుగుపడు, క్రమముగ క్రిందికివచ్చుట, అంతరించు, పరిష్కృతమగు, క్రమముగ నశించు లేదా లోపించు, (*ship* ~*s*, ఓడ సముద్రములో అడుగునకుపోవును; *her eyes sank*, ఆమెచూపులు క్రిందికి మరలినవి, అవనతముఖయైనది; *his head sank on his shoulder*, అతని తల భుజమునకన్న క్రిందికి పోయినది; *life is* ~*ing*, దుర్బలుడగుట, మృత్యుముఖమును చేరుచుండుట; *prices* ~, ధరలుతగ్గును; *river* ~*s*, నదిలో వరద తగ్గును; *ground* ~*s*, భూమి పల్లమగుచున్నది; ~ *in* one's *estimation*, ఒకని వద్ద పరపతి పోగొట్టుకొను, అధఃపతితుడగు; *his eyes, cheeks, have sunk in* or *sunk*, అతని బుగ్గలు లేదా కన్నులు లోతునకు పోయినవి). **2.** చొచ్చుకొనిపోవు; (intr.), దారి ఇచ్చు). **3.** క్రిందికి పోవనిచ్చు లేదా పోవునట్లుచేయు, మరుగుపరచు; (~ *a fact*, నిశ్చలముగనుంచు; ~ *a die*, పాచికచెక్కు; ~ *money*, కావలసిన వెంటనే తిరిగి తీసికొనుటకు వీలులేకుండునట్లుగా (వ్యాపారసంస్థలో) ధనమును మదుపుచేయు. ~ABLE a.

sink², n. మురికినీరుచేరు గుంట, మురికిగుంట; కడుగు మొ. నీరు వెలికిపోవునట్లు గొట్టములతో అమరిచి, వంటయిండ్లలోనుండు పింగాణి తొట్టె; నదీజలము ఇగిరిపోయిన వెనుక ఏర్పడిన మడుగు లేదా బురద నేల; రంగస్థలమునందు దృశ్యబంధమును ఎత్తుటకుకాని, దించుటకుకాని అనువుగా చేసియుంచిన ఖాళీ.

sinker, n. కృదర్థములలో; ముఖ్యముగా, గాలమును లేదా నీటిమట్టమును కొలుచు సాధనమును మునుగునట్లు చేయుట కుపయోగించు బరువు, నిమజ్జకము, నీటిలో మునుగు గుండు.

sinking, n. కృదర్థములలో; ఆకలివలనగాని, నిర్బంధమువలనగాని శరీరములో కలుగు బాధ, కృశించుట, క్రుంగిపోవుట; *the* ~*-fund*, ప్రభుత్వ ఋణమునుగాని ఒక సంస్థ ఋణమునుగాని క్రమముగ తీర్చివేయుటకై నిలువ చేయు ధనము, (*raid the* ~*-fund*, వ్యయమునకు మించివచ్చిన ఆదాయమును ఏసంవత్సరమునందైనను ఇతర ప్రయోజనములకు వినియోగించుట).

sinner. See SIN.

sinnet. See SENNIT.

Sinn Fein, n. జాతీయ పునరుజ్జీవనము, రాజకీయ స్వాతంత్ర్యము మొ. వానిని సాధించుటకై 20 వ శతాబ్దములో ఐర్లాండునందు సాగిన ఒక ఉద్యమము, ఏర్పడిన రాజకీయ పక్షము.

Sino-, comb. చైనాకుచెందిన; ~PHOBE n. & a., చైనీయులను ద్వేషించువాడు, చైనీయులను ద్వేషించుట; ~PHOBIA; జాతీయతను

సూచించు ఇంకొం విశేషణార్థమునందు 'Chinese and' (~-Japanese).

Sinologue, n. చైనావారి భాష, చరిత్ర, ఆచారములు మొ. వానికి సంబంధించిన పరిజ్ఞానము కలవాడు, పండితుడు, కృతహస్తుడు.

Sinology; n. చైనీయుల భాష, చరిత్ర, ఆచారములు మొ. వానికి సంబంధించిన విజ్ఞానము. **sinoLOGIST** n.

sinter, n. ఊరిన నీటిలోని బండలపై ఏర్పడు సున్నపురాయి. [G]

sinuate, a. (esp. bot.). తరంగిత, అలవంటి అంచులుగల, అంచుపొడుగున వంపులుగల, తరంగ సదృశ, కుటిల. ~LY² adv, **sinuATION** n.

sinuosity, n. వంకటింకరగానున్న, వంపులు వంపులుగానున్న; నదిలోగాని, రోడ్డులోగాని ఉండు వంపు, వంకర.

sinuous, a. వంపుతిరిగిన, పాముమెలికలుగల, వంకరటింకరగానుండెడి, తరంగ సదృశ. ~LY² adv. [L]

sinus, n. (pl. *-uses,-us*),(Anat.,zool.) కోటరము, ఎముకలో లేదా కణజాలములో బోలుగానుండు భాగము, సంచిరూపమున నుండు తొర్ర; (path.) నాడీవ్రణము, భగందరమను వ్యాధి, fistula; (bot.) ఆకు భాగములలో మధ్యనుండు వ.పు.

-sion, suf. భావార్థక ప్రత్యయము.

Sioux, n. (pl. అదే), & a. 1. అమెరికాలోని రెడ్ ఇండియన్ జాతిలో నొక తెగకు చెందిన వాడు. 2. adj. ~కు సంబంధించిన. [F]

sip, v.t. & i , (-pp-), & n. 1. కొంచెము కొంచెముగ త్రాగు, పీల్చు, చప్పరించు; (t. & i.). 2. n. ఒక్కొక్క గుటక.

siphon, n., & v.i & t. 1. ఒక పాత్రయందలి ద్రవమును క్రింది మట్టములోనున్న మరియొక పాత్రములోనికి పోవునట్లు (వాతావరణ పీడనముచే జరుగునట్లు) చేయుటకు వాడు గొట్టము. దాని ఆకారము తలక్రిందులైన V అక్షరమువలె నుండునది, దాని పాదములలో నొకటి చిన్నగానుండును; (zool.; also *siphuncle*), ఆహారమును గ్రహించుటకు కొన్ని పురుగులకుండు నాళము; ~ *gauge*, రిజర్వాయర్‌లో పీడనమును కొలుచుటకు అమర్చు పాదరసముగల గాజుగొట్టముతో నేర్పడిన మాపకము. ~AL, **siphonIC,** aa. 2. vb. ~ ద్వారా ప్రవహించు లేదా ప్రవహింపజేయు. ~AGE(3) n.

siphonet, n. పూదేనెను స్రవింపజేయు రెండు నాళములలో నొకటి, స్రవనాళము

siphuncle, n. See SIPHON.

sippet, n. పాలు మొ. ద్రవములలో నానిన రొట్టె, నిప్పుమీద కాల్చి మాంసముతో కలిపి వడ్డించు రొట్టె.

siquis, n. (క్రైస్తవ) మతాచార్య దీక్ష కొరకు అభ్యర్థిగా వచ్చినవానినిగూర్చి అభ్యంతర మెవరికైన గలదేమో తెలిసికొనుటకు ఆయభ్యర్థి నివాసప్రాంతమునందు చేయు ప్రకటన. [L]

sir, n., & v.t. 1. పెద్దలు, అధికారులు, అపరిచితులగువారిని సంబోధించుట కుపయోగించు మాట. 2. Knight బిరుదమును పొందినవారి నామములకు ముందుంచు గౌరవసూచకము. 3. v.t. ~ అని సంబోధించు

sircar, n. (Anglo-Ind.). ప్రభుత్వము, ప్రభుత్వ ప్రధానోద్యోగి, గృహమునకు యజమాని, ఇంటిపెద్ద, ఇంటి వ్యవహారములను అజమాయిషీచేయువాడు, దేశీయ కరణికపు లెక్కలు వ్రాయువాడు. [Hind.]

sirdar, n. (In India etc.) అధిపతి, నాయకుడు, సర్వసైన్యాధిపతి. [Hind.]

sire, n., & v.t. 1. తండ్రి, వంశములో పూర్వుడు; (poet.) మగజంతువు, ఆబోతు, విత్తులుకొట్టని గుర్రము మొ. 2. v.t. సంతానోత్పత్తిచేయు (ముఖ్యముగా మగగుర్రము).

siren¹, n. 1. (Gk myth.; pl.) మానవాతీతశక్తి, స్త్రీరూపము పక్షిరూపముగలిగి మధురమగు సంగీతముతో నావికులను మోహితులనుజేసి తమ నివాసస్థానమగు శిలాద్వీపమునకు తీసికొనిపోవు వ్యక్తులు. 2. మధుర గాయని, కలకంఠి. 3. అపాయకరమగునంతగా మోహావేశమును గలిగించు స్త్రీ, మోహిని, మోహమును రేకెత్తించు విషయము మొ.; (attrib.) నిగ్రహింపజాలని మోహమును కలుగజేయు (~ మాదిరిగా). 4. = SIRENIAN. 5. విమానముల దాడిని తెలుపుటకై నగరములందు యంత్రములవలన గావించు ధ్వని.

sirenian, a. & n. తిమింగలములను పోలి క్షీరదముల వర్గమునకుచెందిన *Sirenia* అను జీవికి సంబంధించిన (అట్టి జీవి). [mod. L]

sirgang, n. ముదురు ఆకుపచ్చ రంగుగలిగి ఆసియాలో నుండు ఒక పక్షి. [E. -Ind.]

siriasis, n. తీవ్రమగు ఎండవేడిమి తాకుట, వడదెబ్బ, (చికిత్సకై) సూర్యకిరణములను శరీరముపై ప్రసరించునట్లు చేయుట. [L]

Sirius. See DOG¹. [L]

sirkar. = SIRCAR

sirloin, n. || గొడ్డు యొక్క కటిప్రదేశము నందలి మాంసము.

sirocco, sci-, n. (pl. ~*s*). సహారా ఎడారి నుండి వీచు గాలికి ఇటలీవారు వ్యవహరించు పదము, చలికాలమునందు వీచు వేడిగాలి [It.]

sirrah, (arch.), ***sir(r)ee** (U.S. & dial.), nn. voc. కోపము మొ. వానిని సూచించు సంబోధనము, దర్పముతో లేదా తిరస్కారముతోచేయు సంబోధన, అరే!

sirup. See SYRUP.

sirvente, n. ఒక ప్రత్యేకచ్ఛందస్సుతో మధ్యయుగమునందు రచితమగు వ్యంగ్యప్రధానమగు కావ్యము. [F]

sisal, n. త్రాళ్ళుపేనుటకై ఆకులనుండి తీసిన నార. [*S*~, port of Yucatan]

siskin, n. ఆకుపచ్చని రంగుగలిగి పాటపాడు FINCH జాతి పక్షి, దీనిని సాధారణముగ పంజరములలోనుంచి పెంచుదురు. [MDu.]

sissoo, n. ఇరుగుడుచెట్టు, ఆచెట్టు కలప. [Hind.]

sissy. See CISSY.

sister, n. 1. సోదరి, తోబుట్టువు; (prop. ~-*-in-law*) భర్త లేదా భార్య సోదరి, సోదరుని భార్య. 2. సన్నిహితురాలగు స్నేహితురాలు, అదే వర్గమునకు చెందిన వర్గమునకు లేదా తెగకు లేదా మానవజాతికి చెందిన స్త్రీ. 3. మహిళల మతవర్గములలో సభ్యురాలు. 4. చికిత్సాలయమునందలి నర్సు. 5. స్త్రీత్వమున్నట్లుగా పరిగణింపబడి మానవీకృతమయిన ఒకానొక గుణము లేదా విషయము; ~ *ships*, ఒకే నమూనాలో నిర్మితమయిన ఓడలు. 6. ~-*hook*, త్రాడు మొ. వి దూర్చుటకు వీలుగల జత కొంకి, 8 అంకె మాదిరిగా నుండునది. ~LESS, ~LY¹, aa., ~liNESS n.

sisterhood, n. సహోదరిత్వము, సోదరీ సంబంధము, మతసంబంధమగు కార్యకలాపములకుగాని కార్యములకుగాని జీవితమును అంకితము చేసిన స్త్రీల సంఘము.

Sistine, a. పోప్‌లలో నొకరైన *Sixtus* అను వానికి సంబంధించిన (~ *chapel*, రోమ్‌లోని Vatican మఠములో గోడలపై Michelangelo వ్రాసిన వర్ణచిత్రములుగల ఆరాధన మందిరము; ~ *Madonna*, Raphael అను కళాకారుడు చిత్రించిన మేరీకన్య చిత్రము. [It.]

sistrum, n. (pl. *-tra*). ప్రాచీనకాలమున ఈజిప్టులో Isis అను పేరుగల దేవిని ఆరాధించునపుడు ఘలుఘల్లుమను శబ్దమగునట్లుగా వాయించుచుండిన ఒకానొక వాద్యము. [L]

sisyphean, a. (రాతిని కొండపైకి త్రోసి, అది క్రిందికి జారినంతనే మరల పైకి త్రోయుచు అధోలోకమునందు నిర్విరామముగ శ్రమపడవలసిన శిక్షకు గురియైన) Sisyphus అను వానికి సంబంధించిన, విరామములేని శ్రమతో కూడిన. [L]

sit, v.i. & t. (*sat*). **1.** కూర్చుండు, ఆసీనుడగు; (~ *tight*, colloq., నిర్దిష్ట స్థలమునందు కదలాడక కూర్చుండు, దృష్టిని ఇటునటు మరలనీకుండ పనిలో నిమగ్నుడై యుండు); కూర్చొనియుండి పనిచేయు (~ *in judgement*, ఇతరులపై తీర్పులిచ్చు హక్కు గైకొను, రంధ్రాన్వేషణపరుడగు; ~ *for one's portrait*, చిత్రకారుడు చిత్రమును గీయుటకు వీలుగా కూర్చొను; ‖ ~ *for fellowship* etc., దానికొరకు పరీక్షకు కూర్చొను; ~ *for borough* etc., పార్లమెంటులో ప్రాతినిధ్యము వహించు; *Parliament, Courts, are* ~*ting*, సమావేశములు జరుగుచున్నవి; ~ *at home*, పని చేయకుండ కూర్చొను). **2.** (పక్షులకు, కొన్ని జంతువులకు సంబంధించి) శరీరము నేలకు తాకునట్లు కాళ్ళను ముడుచుకొని విశ్రాంతి తీసికొను; (*shoot bird, hare,* ~*ting*, రెక్కలతో ఎగురక లేదా పరుగెత్తక యుండునప్పుడు కొట్టు); గ్రుడ్లను పొదుగుటకు గూటిపై కూర్చొను, (~*ing hen*, గ్రుడ్లను పొదుగుచున్న కోడిపెట్ట; *wants to* ~, నిర్ణీతమగు స్థానమునందుండు). **3.** (ముఖ్యముగా నిర్జీవములకు సంబంధించి) దాదాపు శాశ్వతమగు స్థానముననుండు (*food* ~*s heavy on the stomach*; త్వరగ అరిగిపోలేదనుట; ~*ing tenant*, ప్రస్తుతము స్వాధీనములో నుంచుకొన్నవాడు; *his principles* ~ *loosely on him*, అతని నియమములు అతనిని కట్టుబాటులో అంతగాఉంచవు). **4.** (గుర్రము మొ. వానిపై) స్థానము నిలుపుకొను. **5.** (పరీక్ష మొ. వానికి) అభ్యర్థిగనుండు. **6.** ~ *down*, నిలిచియున్నవాడు కూర్చొను (refl. arch., as *sat him, pray* ~ *you, down*); (mil.) ముట్టడివేయు; ~*-down strike*, సమ్మెచేయువారు తాము పనిచేయు స్థలమును విడకుండుట; ~ *down under*, అణకువచే లొంగియుండు (అవమానము మొ. వానికి). **7.** ~*-in* (colloq.), BABY-~*ter* గా పనిచేయు **8.** ~ *on* or *upon*, (జ్యూరీ మొ. వారికి సంబంధించి) సమావేశము జరుపు; ~ *on his head*, (పడిపోయిన గుర్రమును నిశ్చలముగనుంచుటకు చేయు విధముగా) ఒత్తిడిచేయు. **9.** ~ *out*, నాట్యము మొ. వానిలో పాల్గొనకుండు. **10.** ~ *over* (player), బ్రిడ్జ్ అను ఆటలో ఆటగానికి ఎడమవైపుననుండు (అవిధముగా లాభకరమగు స్థానముననుండు). **11.** ~ *under*, మతబోధకుని సమావేశమునకు హాజరైన వారిలో ఒకరై యుండుట. **12.** ~ *up*, పరుండినవాడు లేచి కూర్చొనుట, (*make one* ~ *up*, colloq., ఒక వ్యక్తిని కష్టమునకు, బాధకు, ఆశ్చర్యము మొ.వానికి గురిచేయు); ~ *up & take notice* (colloq.), వ్యక్తి యొక్క ఆసక్తి (హఠాత్తుగా) పెరుగు. **13.** ~ *fast* n., గుర్రము వీపుపై (కొమ్ముపలె గట్టిగ)నుండు వ్రణము.

site, n. **1.** ఇల్లుకట్టుకొనుటకు తగిన స్థలము, నివేశనస్థలము, చోటు **2.** v.t. ఉంచు, పెట్టు, ఏర్పరచు.

‖ **sith,** conj. (arch., bibl.). SINCE.

sit|o-, sit|o-, comb. of Gk *sitos, sition*, ఆహారము; ~*ology*, ఆహార విజ్ఞానము, ~*ophobia*, తిండి రుచింపకుండుట, ఆహారముపై ఇష్టము తప్పుట.

sitter, n. కృదర్థములలో; ముఖ్యముగా: చిత్రకారుని ఎదుట అతడు బొమ్మ వేయుట కనువుగా కూర్చొన్నవాడు, చిత్రకారుని సమక్షమునందుండువాడు; *good, bad,* ~, సరిగా లేదా అశ్రద్ధగా కూర్చొను కోడిపెట్ట, సులువుగ కొట్టుట (కాల్చుట), సులభముగ నిర్వహింపబడిన పని.

sitting, n. కృదర్థములలో; ముఖ్యముగా: నడుమ లేవకుండ కూర్చొనియున్న సమయము; (కోడి) ఒకమారు పెట్టిన గ్రుడ్లు; చర్చిలో నిర్దిష్టమగు వ్యక్తి కుద్దిష్టమగు స్థలము.

situated, situate (arch.), aa. ఒక స్థానములో, ప్రదేశములో, స్థితిలో నున్న.

situation, n. ఒక స్థలము, దాని పరిసరములతో కూడి, పరిస్థితుల సముదాయము, అవస్థ, నాటకమునందలి కీలక స్థానము లేదా విషమస్థితి.

sitz-bath. See BATH[1].

Siva, n. సర్వేశ్వరుడని కొందరు, త్రిమూర్తులలోని లయకారకుడని మరికొందరు హిందువులు పరిగణించు దేవుడు, శివుడు. ~**istic** a., ~ITE[1](1) n. & a. [Skr]

six, a. & n. **1.** ఆరు, అయిదు కన్న ఒకటి ఎక్కువ; (*it is* ~ *of one & half-a-dozen of the other*, రెండును సమానములు, రెండింటికి భేదము లేదు); ~*-footer*, ఆరడుగుల ఎత్తుగల వ్యక్తి, ఆరడుగుల పొడవుగల వస్తువు; ‖ ~FOLD a. & adv. **2.** n. ఆరు అంకె; *at* ~*es & sevens*, గందరగోళము, అయోమయస్థితి.

sixain, n. ఆరు పంక్తులుగల పద్యము, షట్పది.

sixer, n. క్రికెట్ ఆటలో ఆరు పరుగులు నిచ్చునట్లుగా కొట్టిన దెబ్బ.

sixte, n. కత్తి యుద్ధములో తనను తాను రక్షించుకొను భంగిమ లేదా విన్యాసములలో నొకటి. [F]

sixteen, a. & n. **1.** పదునారు (16,xvi),పదునారుగురు. **2.** n. పదునారు, పదునారవ సంఖ్య.

sixth, a. & n. **1.** ఆరవ (*the* ~*th*, నెలలోని ఆరవ రోజు). **2.** (mus.) నిర్దిష్ట స్వరమునకు పైన లేదా దిగువ ఆరవ అంతరపు స్వరము.

sixthly, adv. ఆరవదిగా, ఆరవ స్థానములో.

sixty, a. & n. **1.**అరువది,60,lx ~*-four-mo*, ఒక కాగితమును ఆరు మడతలు వేయగా ఏర్పడు 64 కాగితములలో ఒకదాని లేదా అట్టి పుస్తకము (పొత్తము పరిమాణము); sixti**ETH** a. & n. **2.** n. *the sixties*, వయస్సులో కాని శతాబ్దములో కాని 59, 70 సంవత్సరములకు నడిమి కాలము.

sizable, a. స్థూలముగు, పెద్ద పరిమాణము గల, నిర్దిష్టమగు కొలతకంటె ఎక్కువ గల.

‖ **sizar,** n. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయమునందు గాని డబ్లిన్ ట్రినిటి కళాశాలయందుగాని తక్కువ రుసుము చెల్లించి చదువుకొను విద్యార్థి, పూర్వము ఇట్టి విద్యార్థి కొంత చాకిరి కూడ చేయవలసివచ్చెడిది. ~SHIP n.

size[1], n., & v.t. & i. **1.** (hist.) బరువులో గాని కొలతలో గాని ఒక ప్రమాణము, ముఖ్యముగా, ఆహారపానీయముల విషయములో. **2.** పరిమాణములు, (*what* ~, *is it?*, అది ఎంత పెద్దది ?, *that's about the* ~ *of it*, colloq., విషయము యొక్క యథార్థకథనము); దుస్తులు మొ. వాని వర్గీకరణమున కెన్నుకొన్న ప్రమాణము.

3. ముత్యములను సరియగు పరిమాణమునకు దిద్దుటకై వాడు పరికరము. 4. ~-*stick*, పాదము పొడుగు కొలుచుటకు చెప్పులు కుట్టువాడు ఉపయోగించు పరికరము; (-)**sizED**^{2} a. 5. v.t. పరిమాణము ననుసరించి వస్తువులను వర్గీకరించు, విభజించు; **sizER**^{1}(2) n.; ~*up*, పరిమాణమును లెక్కవేయు; ~ of, (colloq.), (వ్యక్తి మొ.వాని) గుణగణముల విషయమునందొక నిర్ణయమునకు వచ్చు. 6. v.i. ‖ (Camb. Univ.) order ~.

size^2, n., & v.t. 1. మెరియు కాగితము తయారు చేయుటకును, వస్త్రములకు బిగి వచ్చునట్లు చేయుటకును వాడు ఒక ద్రవ పదార్థము. **sizY**^{2} a. 2. v.t. మెరియు లేదా బిగియగు.

sizzle, v.i., & n. (colloq.). 1. వేగుచున్నట్లు, ఉడుకుచున్నట్లు శబ్దము చేయు, చిటపటమను. 2. n. అట్టి శబ్దము.

sjambok, n., & v.t. 1. ఖడ్గమృగపు చర్మముతో చేసిన కొరడా. 2. v.t. ఆ కొరడాతో కొట్టు. [Afrikaans]

skald. See SCALD^2.

skat, n. జర్మనీలో ముగ్గురు ఆడు ఒకరకము పేకాట. [G]

skate^1, n. డేకి చేప.

skat|e^2, n., & v.i. & t. 1. మంచుపై జారుచు అగుటకు పాదరక్షలకు బిగించియుండు పరికరముల జతలో నొకటి, తిరుగుళ్ళు గాని చక్రములు గాని అమర్చినది. 2. vb. అట్టి పరికరములతో జారు (~*e over thin ice*, నేర్పుగా వ్యవహరింపవలసిన విషయమును గూర్చి మాట్లాడు); ~*ing-rink*, అట్లు ఆడుట కనువుగా, కృత్రిమముగా తయారు చేసిన మంచు ప్రదేశము, ~ing కు ఉద్దిష్టమగు స్థలము. ~ER^1 n.

skean, skene, skain, n. ఐర్లాండు, స్కాట్లాండు దేశములందుపయోగించుచుండిన ఒకరకము చాకు, కఠారి; ~-*dhu*, స్కాట్లాండులోని పర్వత ప్రాంతీయులు, కాలిమేజోడులో అమర్చుకొను చాకు. [Gael.]

skedaddle, v.i., & n. (colloq.). 1. పారిపోవు, చెల్లాచెదరగు. 2. n. పలాయనము, తొందరగా పారిపోవుట.

skee. See SKI.

skein, n. (దారము, పట్టుపోగులు మొ.) కండె, దారపు కండె, ఉండ; పారిపోవుచున్న అడవి బాతులు మొ. వాని గుంపు; (fig.) చిక్కు పరిస్థితి, తత్తరపాటు, గందరగోళము.

skeleton, n. 1. అస్థిపంజరము, ఎముకల గూడు. **skeletAL** a., **skeleto-** comb. form, **skeletoGRAPHY** n. 2. వ్యక్తి లేదా జంతువు జీవించియున్నపుడుండు క్రమములో నమర్చియుంచిన ఎండిన ఎముకలు; (~ *at the feast*, సంతోషమున కంతరాయము గల్గించు వృత్తాంతము; ~ *in the cup-board, family* ~, అవమానకరమైనందున ఇతరులకు తెలియకుండ మరుగు నందుంచు రహస్యము, ఇంటిగుట్టు, వస్తువు యొక్క (జీవితము) ఉపయోగము నశించిన యనంతరము మిగులు భాగము. 3. (వస్తువు యొక్క) ప్రధానాంశము; (~ *key*, అనేకములగు తాళములను తెరచుట కుపయోగపడు తాళపుచెవి; ~ or ~-*face type*, (ముద్రణమునందు) సన్ననిఅచ్చు).4. సారాంశము, స్థూలస్వరూపము; రేఖామాత్రపు చిత్రణము. 5. (By exag.) సన్నని వ్యక్తి.

skeletonize, -ise, v.t. (మాంసాదుల తొలగించి) అస్థిపంజరముగా చేయు, సారాంశమును స్థూలముగ గ్రహించు, తీయు.

‖ **skelp**, v.t. & i., & n. (chiefly Sc.) 1. అరచేతితో దెబ్బ వేయు; (v.i.) తొందరపడు, వేగిరపడు. 2. n. చేతిచప్పుడు, కరతాళధ్వని.

skene. See SKEAN.

skep, skip, n. వెదురు బద్దలతో తయారు చేసిన బుట్టలు, తృణముతో నిర్మితమగు తేనెగూడు.

skepsis, skeptic, etc. See sce-.

skerry, n. నీటిలో మునిగియుండు రాతిగట్టు, శిలాద్వీపము. [ON]

sketch, n., & v.t. & i. 1. రేఖాచిత్రము, విషయము యొక్క స్థూలస్వరూప సంక్షేపము, స్థూలచిత్రము, బాహ్యరూపము; సంగీతమయమగు లఘుదృశ్య ప్రబంధము, లఘు వివరణాత్మకము; ఒకే movement గల సంగీత రచన; ~-*block*, ~-*book*, స్థూల లేదా బాహ్య స్వరూపములను చిత్రించుటకై డ్రాయింగు కాగితముల నమర్చిన పుస్తకము; ~-*map*, వివరము లేని బాహ్యరూపము; ~Y^2 a.; ~ILY^2 adv., ~INESS n. 2. vb. Make or give ~ of; భూమి యొక్క స్థూల రూపమును చిత్రించు; ~ER^1 n. [Du.]

skew, a. & n. 1. సౌష్ఠవము లేని, ఏటవాలు, ప్రక్కకు వాలిన, వక్ర; ~ *bridge*, వక్ర సేతువు; ~ *chisel*, ఏటవాలు అంచున్న ఉలి; ~ *wheel*, ప్రక్క పళ్ళు గల చక్రము; ~ *bald*, తెల్ల మచ్చలు గల గుర్రము; ~-*eyed*, ఓరకన్ను లేదా మెల్లకన్ను గల, గోడకు బలముండుటకై కట్టినదాని యొక్క ఏటవాలుగనున్న చివరి భాగము.

skewer, n., & v.t. 1. వండునపుడు మాంసమును దగ్గరగా పట్టియుంచుటకు వాడు (ఇనుప లేదా కొయ్య) సూది; (joc.) కత్తి మొ వి. 2. v.t. దగ్గరగా పట్టియుంచు, గ్రుచ్చు.

ski, n. (pl. ~, ~*s*), & v.i. 1. మంచు కురియునపుడు పాదములకు క్రింద కట్టుకొను 8′′ × 4′′ కొయ్య; ~-*joring*, అట్టి కొయ్యను గట్టుకొని మంచుపైన చేయు విహారము లేక వినోద క్రీడ. 2. v t. అట్టి కొయ్యలను కట్టికొని నడచు లేదా జారు. [Norw.]

skiagraphy etc. See scia-.

skid, n., & v.t. & i. 1. కాపుదలకై ఆసరాగా ఉపయోగించు కొయ్యదిమ్మ, పలక, చట్రము మొ.; చక్రము తిరుగకుండ నిరోధించు కొయ్య లేదా లోహపు లాటము; (also ~-*pan*), చక్రగమన నిరోధకము; బురద నేలపై చక్రము జరుగుట లేదా జారిపోవుట. 2. v.t. కొయ్యదిమ్మను, చక్రము మొ.వానికి ఆసరాగా పెట్టు, కాపుదలగా పెట్టు, అడ్డగించు, బురద నేలపై (బండి మొ.) జారిపోవు.

skier, n. SKI ఉపయోగించు వ్యక్తి.

skiff, n. త్రెడ్లతో నడపు చిన్న పడవ. [F]

skiffle, n. ఒకరకపు వాద్యసంగీత సమ్మేళనము.

skilful, a. సామర్థ్యము గల, నేర్పుగల, చాతుర్యము గల, కౌశలము గల. ~LY^2 adv.

skill, n. సామర్థ్యము, నైపుణ్యము, నేర్పు, కౌశలము, ప్రావీణ్యము.

skilled, a. సామర్థ్యము గల, నేర్పు గల, నైపుణ్యము గల; ~ *labour*, అనుభవము గలవాని పనితనము.

skillet, n. పిడిగలిగియున్న వంటపాత్ర.

skill-less, a. (rare). సామర్థ్యము లేని, నేర్పు లేని, ఏమియు తెలియని.

skills, v i. 3rd sing. impers. (arch.). *It* ~ *not*, దానివలన ప్రయోజన మేమియును లేదు, వ్యత్యాసము లేదు.

‖ **skilly**, n. రుచి కొరకు మాంసపు ముక్కలు వేసి oats పిండితో చేసిన గంజి.

skim, v.t. & i., & a. **1.** ద్రవము యొక్క ఉపరితలముపై నున్న పొరను తీసివేయు, పాలమీదనుండి మీగడను తీసివేయు, (~ *the cream off*, often fig., ఉత్తమమైనదానిని తీసికొను; ముందునకు పోవుచు పైపైన స్పృశించు); (intr.) అట్లు పైపైన పోవు; (t. & i.) చదువునప్పుడు పైపైన చూచు; ప్రధానాంశములను సంగ్రహించుట. **2.** adj. ~ *milk*, మీగడను తీసివేసిన పాలు.

skimmer, n. కృదర్థములలో; ముఖ్యముగా: (పాలు మొ.వానినుండి)మీగడనుతీయు గరిటె, యంత్ర సహాయమున వేగముగ పయనించు చిన్న పడవ; నీటి పక్షి జాతులలో నొక రకము.

skimp, v.t. & i. (ఆహారము, ధనము మొ. వానిని) కొద్దిగ ఇచ్చు, పిసినారితనము చూపు. ~Y[2] a., ~ingLY[2] adv.

skin[1], n. **1.** మానవుల యొక్క లేదా మిగిలిన జంతువుల యొక్క శరీరముపై అంతటను తొడుగు వలె నుండి సాగునట్టి గుణము కలిగినది, చర్మము, తోలు, (*with a whole* ~, గాయములు లేని; *save* one's ~, సురక్షితముగ తొలగిపోవు; *change* one's ~, ప్రవర్తనము మొ. వానిలో అసాధ్యమగు మొ.వానికి లోనగుట; *get under* one's ~, colloq., ఒకనిని గాఢమగు అధీనములో ఉంచుకొను, ఒకనికి గాఢమగు ఆసక్తి కల్పించు లేదా తీవ్రముగ చిరాకుపరచు; *would not be in his* ~, తానుగనుండ నిచ్ఛగింపని, ఒక వ్యక్తి తన ఉనికి కోల్పోవ నిచ్ఛగించు; *is only* ~ *& bone*, మిక్కిలి సన్నగనున్న; ~nY[2] a., ~niNESS n., *escape with the* ~ *of* one's *teeth*, కొద్దిలో తప్పిపోవు; *thick* ~, పట్టించుకొనని, మౌనము వహించు, వినని; *thin* ~, చాల చురుకుగనుండు, అన్నింటిని పట్టించుకొను; *fair, dark* ~, శరీరము యొక్క రంగు(కు సంబంధించిన); *near is my* SHIRT, *nearer my* ~); (anat.) చర్మములోని ఒక పొర; (*true* or *inner* ~, చర్మము యొక్క లోపలి పొర, అంతశ్చర్మము; *outer* ~, పై పొర, బహిశ్చర్మము). **2.** ఒలిచిన జంతు చర్మము; వెంద్రుకలున్నను లేకున్నను; చిన్న జంతువుల చర్మముతో చేసిన సామగ్రి (cf. *hide*). **3.** నీరు, సారాయి మొ. వి పోసిపెట్టుకొనుటకు జంతు చర్మముతో చేసిన సంచి, తోలుతిత్తి, పాత్ర. **4.** యొక్క, పండు మొ.వాని పై పొర, తొక్క. **5.** ఓడకు గాని పడవకు గాని ప్రక్కపట్టెల వెంబడి అతికిన చెక్కలు లేదా పూత. **6.** GOLD-*beaters'* ~; ~-*deep*, (గాయము, భావోద్రేకము మొ. వానికి సంబంధించి) పైపైనున్న, లోతులేని; ~-*diver*, గాలి పీల్చుకొను పరికరములు లేకుండ లోతునీటిలో (ముత్యము నేరుటకు) మునుగువాడు; ~-*friction*, ఓడ నడచునపుడు నీటిలోనగలుగు ఒరపిడి; ~ *ful* (*of wine*, etc., or abs.), ఒక వ్యక్తి పొట్టలో పట్టగలిగినంత మద్యము; ~-*grafting*, దెబ్బ తిన్న భాగమునందదుకుటకై శరీరమునందలి వేరు అవయవములనుండి లేదా వేరొక శరీరమునుండి కోసి తీసిన చర్మము. (-)skinnED[2], ~LESS, aa.

skin[2], v.t. & i. చర్మముతో కప్పునట్లు కప్పు, మూయు; (గాయము మొ. వానికి సంబంధించి) క్రొత్తగ వచ్చుచున్న చర్మముతో మూయబడు, (*keep your eyes* ~*ned*, sl., కనిపెట్టియుండు, జాగ్రత్తగనుండు).

skink, n. చిన్న అవయవములుగల బల్లి రకములు.

skinner, n. కృదర్థములలో; ముఖ్యముగా, తోళ్ళవ్యాపారము చేయువాడు, (నేడు ఈ పదము ముఖ్యముగా నగరములోని ఒక వ్యాపారసంస్థ పేరుగా వ్యవహృతమగుచున్నది).

skip[1], v.i. & t., & n. **1.** (గొర్రెపిల్లలకును చిన్నపిల్లలకును సంబంధించి) గంతులువేయు, ఎగురు, దుముకు; అట్లెగురుచు త్రాడాట ఆడు; ఒక విషయము లేదా వృత్తినుండి మరియొకదానికి మారు, తొలగిపోవు; మరుగుపడు, మినహాయించు; ~ *jack*, చేపలు, సీతాకోకచిలుకలు, కుమ్మరిపురుగులు మొ. వాని రకములకు చలనములనుబట్టి వచ్చిన పేరు; ~*ping-rope*, ఆడుపిల్లలు ఎగురుచు ఆడుటకు వీలుగా రెండు కొనలకును పిడులమర్చిన త్రాడు. pingLY[2] adv. **2.** త్వరత్వరగా నడచునప్పుడు ఒకకాలు తీసి మరియొక కాలువేయు, (HOP[3], ~, *& jump*).

‖**skip[2]**, n. కళాశాల సేవకుడు, బాలభటుడు, ముఖ్యముగా డబ్లిన్‌లోని Trinity College కి చెందినవాడు.

skip[3], n. (ఆటలలో) జట్టునాయకుడు. [abbr. of SKIPPER[2]]

skip[4], n. గనులందు, క్వారీలందు మనుష్యులను లేదా సామానులను క్రిందికి దించుటకుగాని పైకి పంపుటకుగాని వాడు పంజరము, బకెట్టు మొ.వి.

skip[5]. See SKEP.

skipper[1], n. SKIP[1] కృదర్థములలో; ముఖ్యముగా (zool.) చిన్నదిగానుండు గోధుమవన్నె సీతాకోకచిలుక.

skipper[2], n. వ్యాపారార్థమైన చిన్న నౌకకు అధిపతి; ~'*s daughters*, నురుగుతో పైకి లేచు అలలు; విమానమునకు కెప్టెన్; (transf.) ఆటలలో నొక టీమునకు లీడరు.

skippet, n. (hist.). పత్రములు లేదా దస్తావేజులకు చుట్టియున్న రిబ్బనుపై (సీలు) అధికారిక ముద్రను రక్షించుటకై వాడు వర్తులాకారపు కొయ్య పెట్టె.

‖ **skirl**, v.i. & n. కీచుమను శబ్దము(చేయు).

skirmish, n., & v.i. **1.** తలపని తలంపుగ సంభవించిన చిన్న వాగ్వాదము, స్వల్పమగు పోరాటము, పోట్లాట, తగవు, వివాదము మొ.వి. **2.** v.i. చిన్న గుంపులుగ కూడి పోరాడు, వాదులాడు, పోట్లాడు. ~ER[1] n.

skirret, n. కూర కుపయోగించు నొకరకమగు parsnip దుంప.

skirt, n., & v.t. & i. **1.** నడుము క్రింది భాగమున వ్రేలాడు షర్టు లేదా కోటు యొక్క భాగము; నడుము క్రింద స్త్రీలు తాల్చు petticoat వంటి దుస్తులు (*devided* ~, షర్టు వలె వదులుగానుండు పంట్లాము); ~ING[1](3) n., అంచు, కొన, తుద, (often pl.; *on the* ~*s of London*, లండను నగరము సరిహద్దులలో (సరిహద్దుకు లోపలగాని వెలుపలగాని); ~*of beef*, ఎద్దు మాంసములో మధ్యచ్ఛేదము మొ. పొరలతో కూడిన (చౌకబారు) మాంసము; ~ *dancer*, నడుము క్రింది భాగమునందలి వస్త్రముంతయు నెగురునట్లు నాజూకులు చూపుచు చేయు నృత్యము. ~ED[2], ~LESS, aa. **2.** vb. పరిసరము లందు తిరుగాడు, పరిసరములందుండు. ~*ing* or ~*ing-board*, గదిగోడ యొక్క క్రింది భాగముతో కలసియుండు.

skit[1], n. అవహేళనాత్మకమగు సంగ్రహరచన, దూషణ గర్భితమగు కావ్యము, ప్రహసనము, వికటకవిత్వము.

skit[2], n. (colloq.). జనసముదాయము, గుంపు (ముఖ్యముగా బహువచనములో, కుప్పలు, మోపులు).

skitter, v.i. (నీటికోడి) నీళ్ళను (చిమ్ముచు) చిందగొట్టుచు పోవు, నీటి పై భాగమునందే ఎరనుంచి చేపలను గాలముతో పట్టు.

skittish, a. (గుర్రములు మొ. వానికి సంబంధించి) బెదరెడి, జంకుగల, గాభరాపడెడి; (ముఖ్యముగా, స్త్రీలకు సంబంధించి) చాంచల్యముగల, చలచిత్తముగల; ఒయ్యారముగల, వలపించెడి, మరులుగొలుపు, ఉల్లాసము గలిగించు, చురుకుదనముగల, వినోదములందాసక్తిగల; తరుణివలె నటించు, విహరించెడి. ~LY^2 adv., ~NESS n.

skittle, n., & v.t. 1. || ~*s*, వేగముగ త్రోసిన బంతితోగాని బిళ్ళతోగాని చిన్న కొయ్య దిమ్మలను పడగొట్టుచు ఆడు ఆట; (*beer* & ~*s*, నిశ్చింత, వినోదము). 2. v.t. ~ *out*, (crick.) బంతిని కొట్టు జట్టును వరుసగా ఓడించు.

skive, v.t. (చర్మము మొ. వానిని) పొరలు పొరలుగా చీల్చు, ఒలుచు; (రత్నము) ఉపరి తలమును సానబెట్టు.

skiver, n, చర్మమును పొరలుపొరలుగ ఛేదించుటకు వాడు కత్తి, చాకుతో చీల్చి తీసిన పలుచని తోలు.

|| **skivvy,** n. (colloq.). పనిమనిషి, దాసి, సేవకురాలు.

skua, n. చేపలను పట్టుటకై వేచియున్న పక్షులను తరిమి ఆ చేపలను పట్టుకొను సముద్రపు (పెద్ద) పక్షి. [ON]

***skulduggery, sc-,** n. (joc.). మోసము, వంచన, అక్రమమైన లేదా దుర్మార్గమైన నడవడి.

skulk, v.i. దాగియుండు, పొంచియుండు, తప్పించుకొనిపోవు, కర్తవ్యము నుండి తప్పించుకొను. ~ER^1 & (అదేఅర్థములో) **skulk,** nn., ~ingLY^2 adv.

skull, n. మెదడుచుట్టునుండు ఎముకలగూడు, కపాలము; ~ *cap*, ఇంటిలోనున్నప్పుడు వృద్ధులుతాల్చు బిగువైన టోపీ, ఇనుపటోపీ ఆకారపు పూలుపూయు మొక్కలు. ~-ED^2 a.

skunk, n. నల్లని రంగుపై తెల్లని చారలు కుచ్చుతోక ఆకారమునందు పరిమాణమునందు పిల్లిని పోలియుండు, అమెరికాదేశపు జంతువు; ఇది యాత్మరక్షణముకై అతి దుర్గంధపూరితమగు అపానవాయువును వదలుచుండును.

Skup shtina, n. యుగోస్లావియా పార్లమెంటు. [Serb., = assembly]

sky, n., & v.t. 1. స్వర్గము, ఆకాశము (*blue, clear, cloudy, overcast*, etc., ~; *if the* ~ *fall we shall catch larks*, సంభావ్యముకాని సంక్షోభ విషయములో జాగ్రత పడనవసరములేదు; *under the open* ~, ఇంటివెలుపల. 2. వాతావరణము, పరిసరములు. 3. ~-*blue* a. & n., మేఘావృతముగాని ఆకాశపు నీలిమగల; ~-*born*, poet., దివ్యజన్మకు సంబంధించిన; ~-*clad*, joc., దిగంబర, వివస్త్ర; ~*high*. adv. & a., అందుకొనజాలని; ~ *lark*, n., పాటపాడుచు పైకెగయు పక్షి; ~ *light*, ఇంటి కప్పుకున్న కిటికీ, గవాక్షము; ~ *line*, కొండ యొక్క రేఖాచిత్రము; ~ *marker*, లక్ష్యముగా నేర్పరచుకొన్న ప్రాంతముపై గుర్తునుంచుటకు జారవిడచు parachute flare; ~-*rocket*, ఊర్ధ్వముఖముగా విడచిన రాకెట్టు; (v.i., fig., ధరలు మొ. వానికి సంబంధించి); ~ *scape*, ఆకాశమునుచూపు చిత్రము; ~ *scraper*, = ~*sail*, చాల ఎత్తగు భవనము, ఎత్తైన పొగగొట్టము; ~ *way*, వాయు మార్గము; ~-*writing*, వ్యాపార ప్రకటన పద్ధతిలో విమానమునుండి వదలు పొగ. ~-eY^2, ~LESS, aa., ~WARD(5) adv. & a. 4. v.t. క్రికెట్ ఆటలో బంతిని చాల ఎత్తెగురునట్లుకొట్టు; (పటమును) గోడమీద చాల ఎత్తులో వ్రేలాడదీయు.

Skye (terrier), పొడుగైన శరీరము, పొట్టి కాళ్ళు, నిడుపాటి రోమములు, పలకరాయి రంగు గల్గియుండు స్కాట్లాండు దేశమునకు చెందిన కుక్క.

skyer, n. క్రికెట్‌లో బంతిని చాల పైకెగురు నట్లు కొట్టు దెబ్బ(cf. SKIER).

slab^1, n.. & v.t. 1. రాతిపలక, కలపపలక, చెక్కబల్ల; ~-*sided*; ~-*stone*, పలకలుగ సులువుగ పగులు రాయి. 2. v.t. (రంపముతో పలకలుగ కోయుటకు వీలగునట్లు) చెట్టునుగాని, దూలమునుగాని చెక్కలుగ కోసివేయు; ~*bing-gang*, అట్టి చెక్కలను కోయు రంపము.

|| **slab^2,** a. (arch.). జిగట లేదా బంకగానుండు (ద్రవము).

slabber. = SLOBBER.

slack, a., adv., n., & v.t. & i. 1. వదులైన, సడలిన, మందమతిగల, నిరుత్సాహమైన, (~ *water*, ఆటు, ముందుకువచ్చిన నీరు సముద్రములోపలికి తిరిగి వెళ్ళుట; ~ *in stays*, naut., నిదానముగపోవు, మందమగు గమనము; *keep a* ~ *hand* or *rein*, గుర్రముపై అజాగ్రతగా స్వారిచేయు; (fig.) అశ్రద్ధగా పరిపాలనముచేయు; ~ *trade*, అమ్మకములు అతిస్వల్పముగా సాగు వ్యాపారము; ~ *weather*, మందమగుమన్న వాతావరణము. ~EN^6 v.t. & i., ~LY^2 adv., ~NESS n. 2. adv. (In comb. w. *dry, bake*, etc.), నిదానముగా, అసమగ్రముగా. 3. n పగ్గములో వదులైనభాగము, త్రాడులో నలిగిపోయిన భాగము; వ్యాపారము మొ. వానిలో పనితక్కువగా జరుగు కాలము; (colloq.) స్తబ్ధత, సోమరితనము; pl. ట్రౌజర్లు, బొగ్గుపొడి 4. vb. వదులగునట్లుచేయు; (colloq.) విశ్రాంతి తీసికొను, పాలుమాలియుండు; ~ER^1 n.; ~ *off*, ధైర్యమును కోల్పోవు; ~ *up*, రైలువేగము ఆగుటకు మునుపు తగ్గిపోవుట.

slag, n., & v.i. 1. కరిగించిన లోహమునుండి వచ్చు మురికి, మైల; BASIC ~, అగ్నిపర్వతమునుండి స్రవించు లావా ముద్ద; ~-*wool*, = *mineral* WOOL. ~gY^2 a. 2. v i. చిట్టెము కట్టు, చిట్టెము ముద్దయగు.

slain. See SLAY.

slake, v.t. (దాహము, తృష్ణ) తీర్చు, చల్లార్చు, తృప్తికలిగించు; (rhet.) పగతీర్చు; ~LESS a. (poet.); (also *slack*), కాల్చిన సున్నమును నీటితోకలుపు.

slalom, n. పాదములకు కొయ్యచెప్పులను కట్టికొని మంచుపై జారు ఆటకు నిర్దిష్టమైన మార్గము, అడ్డులతోగూర్చిన పడవలపోటీ; obstacle race in canoes. [Norw.]

slam, v.t. & i., & n. 1. (తలుపు మొ.) దభాలున మూయు, టపాలున మూసికొను, (వస్తువును) దభాలున క్రిందపెట్టు, నేలకు కొట్టు; (sl.)సులభముగా గెలుచు, దెబ్బతీయు, విజయముపొందు. 2. n. తలుపును విసురుగా మూసినపుడు వినబడు శబ్దము, bridge మొ. పేకాటలో అన్నిపట్లను గెలుచుట.

slander, n., & v.t. 1. ఒకరికి చెడ్డపేరు వచ్చునట్లుచెప్పు; అసత్యపుపలుకు, అపనింద, అపవాదు, దూరు, సత్యసమ్మతముగాని నింద. ~OUS a., ~ousLY^2 adv., ~ous-NESS n. 2. v.t. చాడీలుచెప్పు, అపవాదములువేసి అవమానించు. ~ER^1 n.

slang, n. సామాన్యముగా వాడుకలోనుండి వాని అర్థములు ప్రామాణికభాషకు విరుద్ధము అని భావింపబడునట్టి పదములు, పదబంధములు, నిర్దిష్టమగు ఒక వర్గమునకు లేదా వృత్తికి చెందినవారు ప్రయోగించు పద

ములు, పదబంధములు, గ్రామ్యభాష; పరిభాష (*racing, thieves', artistic, schoolboy*, etc. ~). 2. v.t. నిందాత్మక మగు భాషను వాడు.

slangy, a. గ్రామ్యభాషా లక్షణములు గల, గ్రామ్యభాషా ప్రయోగమున కలవాటు పడిన. ~iLY² adv., ~iNESS n.

slant, v.i. & t., a., & n. 1. వాలు, వంగు, వంచు. ~ingLY² adv., ~in(g)dicular or ~edicular a. 2. adj. (chiefly poet.). వాలుగ ఉన్న, వాలిన. 3. n. ఏటవాలు; ~WISE adv.; (naut.) *a ~ of wind*, అనుకూల వాతావరణము.

slap, v.t. (-pp-), 1. చేతితో చరచు, కొట్టు; (*~ down*), మందలించు. 2. n. అరచేతి దెబ్బ, (*~ in the face*), (fig.) అవమానము, తలవంపు. 3. adv. కఠినముగా, వేగముగా. 4. *~-bang*, తటాలున, రభసగా; *~ dash*, తొందరగా, నిర్లక్ష్యముగా; *~-happy* (sl.), చీకుచింత లేకుండ; *~-up*, అతినవీనముగ.

*__slapjack__, n. పెనముపై వేసి తయారుచేయు ఒకరకపు దోసె; = FLAPJACK.

slapstick, n. విదూషకుని చేతికర్ర; (fig.) మోటుసరసమున్న లేదా జుగుప్సాకరమగు హాస్యమున్న నాటిక.

slash, v.i. & t., & n. 1. (కత్తితో) నరుకు, (కొరడాతో) కొట్టు, చరచు, గాయపరచు, (*~ing criticism*, నిశిత విమర్శ); కత్తిరించు; తగ్గించు. 2. ~ing cut, (కత్తి, కొరడా దెబ్బల వలన ఏర్పడిన) గాయము.

slat¹, n. (కిటికీ కమ్ములకు వాడు) సన్నని కొయ్య, కొయ్యపలక.

slat², v.i. (తెరచాపలు మొ.వి) ఓడ స్తంభమునకు టెపటెపమని, పటపటమని కొట్టుకొను, ఫటిమని కొట్టుకొను, తగులు.

slate¹, n. 1. బూడిదరంగు, ఆకుపచ్చ లేదా నీలి ఊదా వర్ణము కలిగి, సులువుగ (సన్నని పలకలుగ) చీల్చుటకు వీలైన రాయి, ఇంటి పైకప్పుకు వాడెడు అట్టి పలక; బలపముతో వ్రాసికొనుటకు వీలుగా కొయ్యచట్రములో బిగించిన పలక; (*clean the ~*, నిర్బంధము లను, బాధ్యతలను వదలించుకొను); ||*~-club*, వారమునకొకపర్యాయము పనూలగు చందా లతో సభ్యుల పరస్పర సహకారమునకు తోడ్పడు సంస్థ; *~-colour(ed)*, ముదురు నీలి ఊదా లేదా ఆకుపచ్చ ఛాయతో కూడిన బూడిదరంగు(గల). slatY² a. 2. adj. పలకకు సంబంధించిన, పలకతో చేయబడిన. 3. v.t. (ఇంటిపైన) పలకలతో మూయు, లేదా కప్పివేయు. slatER¹ n.

slate², v.t. (colloq.). (గ్రంథసమీక్షలో రచయితను) నిశితముగ విమర్శించు, నిందించు; *పదవి నధిష్ఠింప ప్రతిపాదించు, సూచించు. slatING¹(1) n.

slattern, n. అపరిశుభ్రముగ నుండెడు స్త్రీ, అసహ్యముగనుండు స్త్రీ, అనాగరక స్త్రీ. ~LY¹ a., ~liNESS.

slaughter, n. (అసంఖ్యాకములగు ప్రాణులను ఒకే పర్యాయము) వధించుట, చంపుట, మానవహత్యాకాండ, చిత్రహింస; *~-house*, గొర్రెలు మొ.జంతువులను చంపెడుగృహము. ~OUS a. (rhet.), ~ousLY² adv. 2. v.t. పెక్కుమంది మనుష్యులను క్రూరముగ చంపు, ఆహారమునకై వధించు. ~ER¹ n.

Slav, n. రష్యా తూర్పు యూరపు దేశములలో ఒక జాతికి చెందినవాడు, Slav జాతివాడు. ~oPHIL, ~oPHOBE, nn. & aa., ~ISM(2,3) n.

slave, n. 1. ఒక వ్యక్తి క్రింద చట్ట సమ్మతముగ నుండి పూర్తి వినయ విధేయతలతో ప్రవర్తించు (మరొక) వ్యక్తి, తీవ్రమగు శక్తుల క్రింద నలిగిపోవు వ్యక్తి, నిస్సహాయుడు, తొత్తు, బానిస, విశ్రాంతి ఎరుగనివాడు, నిర్విరామముగ పనిచేయు వ్యక్తి. 2. *~-bangle*, మోచేతికి పై భాగమున స్త్రీలు ధరించు (బంగారు లేదా గాజుతో చేసిన) ఆభరణము; *~-born*, దాస్యములో, బానిసలగు తల్లిదండ్రులకు గల్గినబిడ్డ; *~-driver*, పనిచేయు బానిసలను పర్యవేక్షించువాడు, కష్టపెట్టి పని చేయించువాడు; *~-hunter*, నీగ్రో వారిని వెంటాడి పట్టుకొని బానిసలుగ అమ్మువాడు; *~-ship*, బానిసలనమ్ముట కుద్దిష్టమగు ఓడ; *~-States*, (hist.), అంతర్యుద్ధమునకు మునుపువరకు బానిస వ్యాపారము సాగిన, అమెరికాలోని దక్షిణ రాష్ట్రములు; *~-trade*, బానిసలను విదేశములకు తీసికొని పోయి అమ్ము వ్యాపారము, (ముఖ్యముగ నీగ్రో జాతి మనుష్యులను). 3. v.i. బానిస వలె పనిచేయు.

slaver¹, n. బానిసల వ్యాపారము నిర్వహించు ఓడ లేదా వ్యక్తి.

slaver², v.i. & t., & n. ఉమ్మి లేదా లాలాజలము కార్చుకొను, ఉమ్మిపడునట్లు చేయు, లాలాజలము కార్చు, కారు. 2. n. ఉమ్మి, లాలాజలము, (fig.)పొగడ్త, ముఖస్తుతి. ~Y¹ a.

slavery², n. బానిసతనము, దాస్యము, వెట్టిచాకిరి, హీనవృత్తి, నీచమగు సేవ.

|| **slavey**, n. (sl.:pl. *~s*). దాసి, పనిమనిషి, సేవకురాలు.

Slavic, a. & n. Slav జాతికి సంబంధించిన (భాష).

slavish, a. బానిసతత్త్వముగల, బానిసవంటి, బానిసకు సంబంధించిన, నీచమైన, అల్పమైన, తుచ్ఛ, హీనమైన, (*~ imitation*, స్వంత ఆలోచన లేకుండ అనుకరించుట). ~LY² adv., ~NESS n.

Slavonian, a. & n. Slav జాతికి సంబంధించిన (వ్యక్తి, భాష), Austria కు చెందిన (వ్యక్తి).

Slavonic, a. Slav జాతి ప్రజలకు సంబంధించిన (భాష). ~IZE(3) v.t.

*__slaw__, n. పచ్చి కాబేజీ ముక్కల salad.[Du.]

slay, v.t. (*slew, slain*) చంపు, వధించు. ~ER¹ n.

sleazy, a. (బట్టలనేత) పలుచగా లేదా సన్నగా ఉన్న, దుర్బలమైన, అపరిశుభ్రమైన.

sled, sledge¹, sleigh, nn. & vv. కుక్కలను, గుర్రములను లేదా దున్నలను కట్టి మంచుపై ఎస్కిమోలు నడుపు బండి, జగనులను మోసి కొనిపోవు బండి, మంచుపై నడపు బండి; *sleigh-bell*, బండినిలాగు గుర్రము జీనుకు కట్టిన గంట. 2. vv.i. & t. అట్టి బండిలో ప్రయాణముచేయు.

sledge², n. (*~-hammer*), కమ్మరి వాడుపయోగించు పెద్ద సుత్తి.

sleek, a., & v.t. మృదువుగా మెత్తగా నును పుగానుండెడి (చర్మము, జుట్టు మొ. వి).~LY² adv., ~NESS n. 2. v.t. మెత్తపడు నట్లు చేయు, నిగనిగలాడునట్లు చేయు.

sleep¹, n. నిద్ర, నిద్రావస్థ, గాఢసుషుప్తి; *the ~ of the just*, ధ్వని; *~ that knows not breaking*, దీర్ఘనిద్ర, మరణము; *broken ~*, కలతనిద్ర; *go to ~*, నిద్రపోవు, నిద్రించు; (fig.) మృతిచెందు; *~-walker*, నిద్రలో నడచుట మొ. పనులు. ~LESS a., ~lessLY² adv., ~less-NESS n.

sleep², v.i. & t. (*slept*), 1. నిద్రించు, నిద్రపోవు, పరుండు, శయనించు, (*let ~ing dogs lie*, ఇబ్బందులను కొనితెచ్చుకొనకుము; *~ like a log* or *top*, గాఢముగ నిద్రించు; *~ in*, అందే జీవించు; *~ late*, ఎక్కువగ

నిద్రపోవు: ~ *on, upon, over*, రేపటికి వాయిదా వేయు. 2. నిద్రతో కాలముగడుపు. 3. మందముగనుండు, బద్ధకముగనుండు; *top ~s*, నిశ్చలముగ నున్నట్లగపడునట్లు స్థిమితముగా తిరుగు; *~ing partner*, పరిపాలనా వ్యవహారములందు వ్యక్తిగతపాల్గొనని వాటాదారు. 4. సమాధిలో పరుండు. 5. సంభోగించు, సురతసుఖము ననుభవించు; ~ *around*, (సురత సుఖములు పొందినందున) వసరములు ఎగుడుదిగుడుగనుండుట; నిద్రింపదగిన స్థలమును ఇచ్చుట. 6. *~ing car(riage)*, పడకలు కలిగియున్న రైలుపెట్టె; *~ing-draught*, నల్లమందును సేవించు; *~ing suit*, పైజామా.

sleeper, n. ||రైలుపట్టాల క్రిందనుంచు కొయ్య లేదా ఇనుప కమ్మి.

sleep|y, a. మత్తుగనున్న, నిద్రపోవనున్న, అశ్రద్ధగా, బద్ధకముగానుండెడి, కోలాహలము సందడిలేని, (పండ్లు మొ. వి) ఒడిలిపోయినందున చప్పబడిన; ~ *head*, నిద్రమత్తుగా, అశ్రద్ధగానున్న వ్యక్తి. ~ILY² adv., ~INESS n.

sleet, n., & v.i. impers. 1. వడగండ్ల వాన. 2. vb. *It ~s* etc., వడగండ్ల వాన కురియు. ~Y² a., ~INESS n.

sleeve, n. చొక్కా-చేయి, రవికచేయి; *mandarin* ~, మోచేతి క్రిందిభాగమున వదులుగా ఉండు (చొక్కా) చేయి; *laugh in* one's ~, చాటుగా హేళనచేయు, నిగూఢముగ పరిహసించు; *up* one's ~, దాచియున్న తలంపు; *turn, roll, up* one's *~s*, పనికి లేదా పోట్లాడుటకు సిద్ధమగు, పూనుకొను, నడుముగట్టు, చిన్న గొట్టమును ఆవరించియున్న పెద్ద గొట్టము; ~ *coupling*, గొట్టములను లేదా కడ్డీలను ఒకదానితో నొకటి కలుపు నాళపు సంధానము; ~ *fish*, ఒకరకపు చేప, చేపలుపట్టుటకు ఎర; ~ *link*, మణికట్టుదగ్గర చొక్కా పట్టీలను కలుపు గుండీలజత, చేతిగుండీలు; *~-nut*, ఎదురెదురు చుట్లుగల గొట్టములను లేదా కడ్డీలను చేర్చుటకు ఉపయోగించునట్లు ఎడమకు (ఒక కొనను, కుడికి రెండవకొనకు) చుట్లు గలిగి యుండెడి సీలమర. (-)sleevED², ~-LESS, aa.

sleigh. See SLED.

sleight, n. చాతుర్యము, సామర్థ్యము, లాఘవము, యుక్తి తంత్రము, వంచన, కపటము, మోసము, గారడి, మాయ; *~-of-hand*, హస్తలాఘవము.

slender, a. సన్నని, లావుగాని, అల్ప, స్వల్ప, చాలని, తక్కువ, చిన్న. ~LY² adv., ~NESS n.

slept. See SLEEP².

sleuth-hound, n. మిక్కిలి చురుకైన వేట కుక్క, వాసనచూచుటలో నేర్పుగలిగిన పెద్ద జాగిలము (lit. & fig.), (also *sleuth*, esp. U.S.) అపరాధ పరిశోధకుడు.

slew¹, slue, v.t. & i., & n. బలాత్కారముగా ముందుకు త్రిప్పు లేదా తిరుగు. 2. n. ఆ విధమగు స్థానచలనము, తిరుగుడు, త్రిప్పుడు.

slew². See SLAY.

slice, n., & v.t. & i. 1. (మాంసము, రొట్టె, కేకు మొ. వానిలో పలుచగా చీల్చిన) ముక్క, బద్ద, పలుకు, భాగము, తునక; *~-bar*, పెనమునుండి వంటకములనుతీయుటకుపయోగించు సాధనము. 2. vb. తరుగు, చెక్కు, ముక్కవలె కోయు; ~ *the ball*, ప్రక్కవాటముగా బంతిని కొట్టు.

slick, a, & adv. (colloq.), & v.t. 1. నేర్పుగల, చమత్కారము గల, నైపుణ్యము గల, చాతుర్యము గల; మృదువైన, మార్దవమును నటించు, చాతుర్యమున్నట్లు నటించు, చాకచక్యము గల. 2. adv. సూటిగా, తిన్నగా, పూర్తిగా. 3. v t. చమత్కారము గావించు. ~ER n.

slid|e¹, v.i. & t. (*slid*). 1. జరుగు, జారు. 2 మంచుమీదనుండి జారు, పటవాలుగా ఉన్న మున్నని ప్రదేశముపై కూర్చొని క్రిందికి జారు; (*~e over delicate subject*, స్పృశించు). 3. దానంతట అది జరిగిపోవు. 4. తెలియకుండగనే జారిపోవు, జరిగిపోవు. 5. *~ing door*, (పిడచలపైన తిరుగాడునట్లు గాక) క్రిందికి జారునట్లు అమర్చిన తలుపు; (*~ing scale*, ఆదాయపు పన్ను మొ.వి నిర్ణయించుటలో ఒకరిని ఇంకొకరితో పోల్చు) కొలబద్ద.

slide², n. 1. మంచుపై జారెడువారిచే ఏర్పడిన గాడి; పొడవుగా, సన్నగా నుండు sledge బండి పోవుటకై మంచుపై ఏర్పరచిన వాలు, మనుష్యులు జారుట వలన మంచుపై ఏర్పడిన మార్గము, మంచుపై ఏర్పడిన పటవాలు ప్రదేశము. 2. జారుట, మంచుపై జారుట. 3. వస్తువులు మంచుపై నుండి క్రిందికి జారుట కుపయోగించుచుండియు, sliding మిషను పనిచేయుటకుపయోగించునది అగు యంత్రము, జరుగు గొట్టి యంత్రము, లేదా పరికరము. సామానులను క్రిందికి దొర్లించ నుపయోగపడు పటవాలు ప్రదేశము. 4. స్లైడింగు పనుల కుపయోగించు యంత్రము. 5. దొర్లు పట్టె యంత్రము. 6. క్రిందికి జారు, (సూక్ష్మదర్శిని, మాజిక్ లాంతరులలోని అద్దము).

slight¹, a. చిన్న, సూక్ష్మమైన, స్వల్పమైన, పెద్దదిగాని, సమగ్రము గాని, అసమగ్రమైన, మిక్కిలి చిన్నదైన, అత్యల్పమైన. ~ISH¹ (2) a.; ~LY² adv., ~NESS n.

slight², v t., & n 1. (వ్యక్తి, వ్యాసంగము, విషయము మొ. వి గమనార్హము కానివాని) నిర్లక్ష్యముగా వ్యవహరించు, అనాదరముగా అగౌరవముగా చూచు. ~ingLY² adv. 2. n. నిర్లక్ష్యము, అనాదరణ.

slily. SLY*ly* అను పదమునకు రూపాంతరము.

slim, a., & v.i. 1. సన్నని, బక్కపలుచని, చిన్న, సన్నని ఆకృతి గల, తంత్రము పన్నుటలో నిపుణుడైన, కపటమైన, జిత్తులమారియైన, వంచకుడైన, అధర్మమునకు జంకని. 2. v.i. ఆహార నియమములను పాటించి వ్యాయామముచేసి శారీరకముగా సన్నబడు. ~LY² adv., ~mISH¹(2) a., ~NESS n.

slime, n., & v.t. & i. 1. బంకమన్ను, జిగటమన్ను, రేగడిమన్ను, అట్టి పదార్థము, చేప మొ.వాని స్రావపు జిగట, (*~-gland*, నత్త మొ.వాని నుండి అట్టి స్రావము వెలువడు గ్రంథి, *~-pit*, మట్టి తైలము తీయు గొయ్యి. 2. vb. జిగట, బంక మొ.వానితో కప్పివేయు, (ముఖ్యముగా తన ఎరను మింగుటకు శరీరముతో చుట్టివేయు పాము), || (sl.) జారుకొనుము పోవు.

slim|y, a. బంకగానుండెడి, జిగటగనుండెడి; జిగట, లేదా బంకతో నిండిన, జారిపోయెడి, పట్టుకొనుటకు వీలుగాని, నక్కవినయముగల, కపటస్వభావముగల, తుచ్ఛమయిన; అసహ్యకరమైన, అతివినయము చూపెడు, ధూర్తలక్షణములుగల. ~ILY² adv., ~INESS n.

sling¹, v.t. & i. (*slung*), & n. 1. విసరు, రువ్వు, (rare); ~ *ink*, sl., రచయితగా లేదా విలేఖరిగ నుండు (జీవించు); ~ER n.; వ్రేలాడదీయు; *slung shot*, దోపిడి చేయువారు చేతిలో ధరించియుండు ఆయుధము; పైకెత్తు స్థానమునుండి వదిలివేయు; *~-cart*, ఇరుసు పై భాగము కేంద్రీకృత

మయిన బండి. 2. n. వేలదీసిన బరువున కాధారము; ~-*dog*, వస్తువులను పైకెత్తుట కుపయోగించు కొంకి.

sling^{2}, (chiefly U.S.) ఒకరకపు కల్లు.

slink^{1}, v.i. (*slunk* or rarely *slank, slunk*). (దొంగవలె) మెల్ల మెల్లగ తప్పుకొనిపోవు, నెమ్మదిగ నిర్గమనము గావించు, పిల్లివలె నిశ్శబ్దముగ తొలగిపోవు. ~Y^{2} a., కివిగ, సన్నముగ నుండి వరుగెత్తుచుండెడి, పాము వంపులుగల.

slink^{2}, v.t. & i., & n. 1. (జంతువులు) ఈసుకుపోవు, అకాలమున, నెలలు నిండక మునుపు ఈను. 2. n. నెలలు నిండని దూడ, నెలలు నిండకమునుపు పుట్టిన దూడ, అట్టి దూడ యొక్క మాంసము; ~-*butcher*, అట్టి మాంసమును అమ్మకము చేయు కసాయి వాడు.

slip^{1}, v.i. & t. (-pp-) 1. అనుకోకుండ కొద్ది దూరము జారు, బాలెన్సు తప్పు, అతి వేగముగ నడచు, తప్పించుకొను, అందకుండ పోవు; *let ~ the dogs of war*, యుద్ధమారంభమగు; తెలియకుండ, త్వరగ, నెమ్మదిగ మార్గమును ఏర్పరచుకొను, (~ *off* or *away*, అనుమతి పొందకుండనే బయలుదేరు, అశ్రద్ధ వలన తప్పుచేయు, నిర్బంధమునుండి వెలువడు; *cow ~s its calf*, నెలలు నిండక మునుపే ఈను; పైగుడ్డను వేగముగ లాగు, కదలుచుండగా లోనికి దూర్చు, (ప్రమాదము మొ॥ వాని నుండి) తప్పించుకొను.

slip^{2}, n. 1. జారుట, తప్పుకొనుట, పొరపాటు, (*a ~ on a piece of orange-peel may be fatal*, నారింజ తోలుపైన కాలు జారుట వలన మరణింపవచ్చును, స్వల్పమగు ప్రమాదమైనను ప్రాణాంతకము గావచ్చును); *there's many a ~ 'twixt the cup & the lip*; జరుగునంతవరకు దేనిని నియతసంభవమని చెప్పలేము, చేతిముద్ద నోట్లోకి చేరుతుందని నమ్మలేము; ~ *of the tongue*, నోరుజారి అనిన మాట; ~ *of the pen*, పొరపాటున వ్రాసిన వ్రాత. 2. వదులుగనున్న ఆచ్ఛాదనము, లేదా వస్త్రము (దుస్తులు). 3. కుక్కలు మొ. వాని బంధించు త్రాడు. 4. ఏటవాలుగ నున్న భాగము, అట్టి కాగితము. 5. కొయ్య, కాగితము మొ. వాని పొడుగైన సన్నని ముక్క; మొదటిపారి ముద్రించి తీసిన చిత్తుప్రతి (see GALLEY). 6. అంటు వేయుటకు ఉపయోగించు మొలక, నాటుటకు లేదా grafting కై చెట్టునుండి కోసి తీయబడిన భాగము. 7. కోర్టు దాటిపోయిన బంతులను అందించుటకై ఉద్దేశింపబడిన వ్యక్తి, అట్టి వ్యక్తి నిలిచియుండు ప్రదేశము. 8. మట్టి పాత్రలపై చిత్రములను వ్రాయుట కుద్దిష్టమగు బంకమన్ను. 9. (theatr.; pl.). దృశ్యములు ముందు జరిగిపోవు భాగము, రంగస్థలముపై ప్రవేశించుటకు పూర్వము నటులు నిలిచియుండెడి ప్రదేశము. 10. pl. స్నానము చేయునపుడు ధరించు మొలగుడ్డ. 11. ప్రొపెల్లరు భ్రమణము వలన విమానము ప్రయాణము చేసిన దూరమును తెలియవలసియుండగా దానిని తెలియకుండ చేయు.

slip-, in comb.; || ~-*carriage*, ఎక్స్‌ప్రెస్ బండి నిలుపుచేయని స్టేషనులో వదలవలసిన పెట్టె; ~-*cover*, of calico, నిరుపయోగమైన ఆసనాదులకు తొడుగు ఆచ్ఛాదనము; ~-*galley*, పొడవుపాటి కాగితముపైనున్న ప్రూఫు; ~ *shod*, మడమల దగ్గర క్రిందికి వంగియుండు పాదరక్షలు, (fig.) వ్రాతకు సంబంధించిన, వ్రాతల ధనము; ఉపేక్ష, అశ్రద్ధ, బింకము లేదా పాటవము లేని అనరిక, మత్తు గలిగించని పానీయము, వ్రాతయందలి ఆధ్యాత్మికతను చర్చ చేయుట; ~-*up*, n. (colloq.), తప్పు, దోషము; ~ *way*, ఓడలను నిర్మించుట.

slipper, n., & v.t. 1. వదులుగా, సుఖప్రదముగ నుండి ఇంటిలో వాడుక చేయదగిన కాలిజోడు; *bed-~*, కాలిజోడు ఆకారము గల పడక; శకటము చక్రము క్రిందనుంచు (పట్టెది) - గమనవేగమునకు తోడ్పడును. 2. v.t. (పిల్లలను) శిక్షించు, కొట్టు. ~ED^{2} a., ~ING^{1}(1) n.

slippery, a. (నేల) నున్నగ ఉన్నందున లేదా మురికిగ ఉన్నందువల్ల నిలబడుటకు కష్టమైన; చేయూత అవసరమైన; (fig.) నమ్మదగని, ఊహింప శక్యముగాని, కదలుచున్న. ~I-LY^{2} adv., ~INESS n.

slippy, a. తీవ్రముగనున్నట్లగపడెదు, తొందరచేసెడు.

slit, v.t. & i., & n. 1. నిలువుగా కత్తిరించు, పగులగొట్టు, కోయు, చించు, చిరుగు, చీల్చు. 2. n. నిలువుకోత, చీలిక, గంటు, బీట, చిన్న కందకము.

slither, v.i. (colloq.). (వక్రముగా) జారు, జరుగు, వక్రముగా జారుచు పోవు.

sliver, n., & v.t. & i. 1. చెట్టునుండి చీల్చి తీయబడిన కొయ్య, బద్ద, పగులు; (చేపలను పట్టుటకు) ఎరగా వాడు చిన్న చేపనుండి కత్తిరించిన భాగము. 2. v.t. కోయు, చీల్చు.

slobber, v.i. & t., & n. 1. లాలాజలము కార్చు, ఉమ్మితో తడుపు, వ్యత్యస్తమొనరించు, అక్రమముగనుంచు. 2. n. ఉమ్మి లాలాజలము; తీవ్రమగు భావావేశముతో, ఉద్రేకముతో మాట్లాడు మాట. ~Y^{2} a., ~INESS n.

slob-ice, n. (Newfoundland). మంచుప్రవాహమునందు తేలియాడు మంచుగడ్డ.

sloe, n. BLACK^{1}*thorn* అను చెట్టు పండు నల్లని అడవిరేగుపండు; ~-*gin*, gin అను పానీయమునందు ~ పండ్లను వేసి నానబెట్టి తయారుచేసిన సారాయి.

||**sloe-worm**. SLOW-WORM అను పదమునకు మరొక రూపము.

slog, v.i. & t. & n. 1. (ముష్టియుద్ధము, క్రికెట్ మొ. ఆటలో) గట్టిగ కొట్టు, క్రూరముగ కొట్టు, పట్టు విడువకుండ కష్టపడి నడచు, పనిచేయు. ~gER^{1} n. 2. n. ఆకస్మికముగా బలముగా కొట్టు, అడ్డదిడ్డముగ కొట్టిన బలమైన దెబ్బ.

slogan, n. పర్వతప్రదేశవాసుల యుద్ధ నినాదము; ఒక వర్గమునకు చెందిన నినాదము, కావలివానికి లోపలికి పోవ(నీయ) దగినవారిని సూచనాత్మకమగు పదము; ఆదర్శ వాక్యము, దీక్షావాక్యము, ధ్యేయసూత్రము; ప్రచార సాధనముగ, మనోరంజకముగ సుసంయుక్తమగు వాక్యము. [Gael.]

sloid, sloyd, n. కొయ్యబొమ్మలను చెక్కు చేతిపనిలో శిక్షణనిచ్చు పద్ధతి, హస్తకౌశల శిక్షణ. [Sw.]

sloop, n. ఒంటిస్తంభము గల ఓడ, యుద్ధము జరుగుచున్నపుడు గస్తీతిరుగుట కుద్దిష్టమగు చిన్న ఓడ; ||~ *of war* (hist.), ఫిరంగులు అమర్చిన ఓడ.

sloot. SLUIT అను పదమునకు పర్యాయపదము.

slop^{1}, n. (in pl. only), & v.i. & t. 1. (Pl.) మురికి నీళ్ళు, వంట గదిలోని చెత్త చెదారముతో నిండిన మురికి నీళ్ళు, పడకగదిలో ఉమ్మివేయుటకువాడు పాత్రలు మొ. వానిలోని నీరు; గంజి, జావ, చారు, మొ. (ద్రవరూపమునందుండు) ఆహారపదార్థములు, సారాయి కలియని పానీయములు; ~-*basin*, ఎంగిలి పదార్థములను వేయు తొట్టి; ~-*pail*,

పడక గదిలోని ముౕకి తొట్టి. 2. vb. చిందు, తొణకు, తొణికిపోవు, నిండినందున పొర్లిపోవు, దుస్తులపై, నేలపై మురికినీళ్ళు చిమ్ము, చింది మురికి చేయు; ~ *over* (fig.), అతివేగముగ ప్రవహించు.

slop², n. (in pl. only). నావికులకు ప్రభుత్వమువారిచ్చు దుస్తులు, పక్కబట్టలు; ~-*-room*, అట్టి వస్త్రములను నావికుల కిచ్చుటకై ఉద్దిష్టమగు (ఓడలోని) గది; ~-*-seller*, ~-*shop*, తయారైన గుడ్డలను అమ్మె అంగడి.

|| **slop³**, n. (sl.). పోలీసు.

slope, n., & v.i. & t. 1. ఏటవాలు, వాలు, వస్తువుయొక్క అంచులు రెండు విభిన్నమగు ఎత్తులలో నుండుట; ఏటవాలుగ తుపాకీలను ధరించియున్న సైనికుల స్థితి. 2. vb. భూమిపై ఏటవాలుగ పరుండుట. **sloping-LY²** adv.

sloppy, a. (రోడ్డు) తడిగాఉన్న, బురదగుంటలతో నిండియున్న; జాలిలేని; అసమగ్రమైన. ~**iLY²** adv., ~**iNESS** n.

slosh, n., & v.t.1. = SLUSH.2. v.t. (sl.). కొట్టు, (విసరి) పారవేయు.

slot¹, n., & v.t. 1. (యంత్రమునందలి భాగమును మరియొక భాగము పట్టుకొని యుంచుటకై ఉండు) గాడి, సందు, రంధ్రము, ద్వారము, penny మొ. నాణెములను దూర్చుటకు యంత్రమునకుండు సందు, రంగస్థలమునకు క్రిందనున్న తలుపు. 2. v.t. పెద్ద సందుచేయు, కంతలు, రంధ్రములు గావించు.

slot², n. (జింక మొ. వాని) అడుగుల జాడ.

sloth, n. సోమరితనము, అలసత, బద్ధకము. ~**FUL** a., ~**fulLY²** adv., ~**fulNESS** n. 2. ద. అమెరికాలో చెట్లపై నివసించెడి క్షీరదజాతి జంతువు; ~-*bear*, పెద్ద మూతి నల్లని రంగుగలిగి చెదపుట్టలను తినుచు తిరుగు (ఇండియా, సిలోను) ఎలుగుబంటి, ఎలుగుగొడ్డు; ~ *monkey*, ఒకజాతి అడవికోతి.

slouch, v.i & t., & n. 1. తల వ్రేలాడదీయు, వాలిపోవు, అలక్ష్యముగా తల వేలవేయుచుపోవు,నడచు, నిలుచుండు,(టోపీ ఒక ప్రక్క అంచును) క్రిందికివాల్చు. ~**ingLY²** adv. 2. n. తల వ్రేలవేసికొనుట, నడచుట, ముందుకు వంగుట,వంపు, టోపీ అంచు క్రిందికి వంగినవంపు,(sl.)అసమర్థుడైన, పరిశుభ్రముగ లేని,పనివాడు, క్రమపద్ధతిలేని ప్రదర్శన, సక్రమముగాలేని పని; ~-*hat*, క్రిందికి వంగియుండు అంచుగల టోపీ.

slough¹, n. బురదనేల, చిత్తడినేల, బాడవ; *the S~ of Despond*, నైరాశ్యస్థితి, నిరాశతో గిజగిజ కొట్టుకొనుస్థితి. ~**Y¹** a.

slough², n., & v.i. & t. 1. పాము కుబుసము, జంతువు విడిచిన పొర, (గాయములు, పుండు మొ. వానిపై ఏర్పడు) చచ్చుపొర; (fig.) పరిత్యజించిన అలవాటు, అభ్యాసము. ~**Y²** a. 2. vb. (పొర) విడచు, వదలు (t. & i. esp. in intr. sense) (చిప్పలు మొ. వి) విదలించు, విదల్చు.

Slovak, n. & a.హంగేరి దేశమునందలి ఉత్తర భాగమునందు నివసించు Slav జాతివాడు.

sloven, n. మురికిగ, అశ్రద్ధగ, మందముగ నుండువాడు. ~**LY¹** a., ~**liNESS** n., ~**LY²** adv. (arch.), ~**RY** n.

Slovene, n., **Slovenian**, a. & n. Slav జాతికి చెందిన వ్యక్తి లేదా భాష.

slow, a., adv., & v.i. & t. 1. మెల్లని, వేగములేని, జాప్యముచేసెడి, ప్రయాణమును లేదా పనిని పూర్తిచేయుటకు ఎక్కువకాలమును తీసికొను; ~ & *sure*, నిదానముగ ప్రయాణముచేయువాడు గమ్యమును నియతముగ చేరుకొనును; ~ *march*, శవమును తీసికొని పోవునపుడు జనసందోహము నిదానముగ నడచుట; క్రమమైన. ~**LY²** adv. 2. adv. (~*er*, ~*est*). ఆలస్యముగా, నిర్ణీతమగు కాలము గడచిన అనంతరము, నీరసమగు హాస్యముగల, అవివేకియగు, ఉత్సాహములేని, చైతన్యవంతముకాని, విసుగు కలుగజేయు; person ~ in action, మందమతి;కాలమతిక్రమించిన తరువాత అభిప్రాయమును తెలుపు; ~ *motion* (attrib., of a film) సెకండుకు ప్రదర్శించు బొమ్మల సంఖ్యను అత్యధికముగా పెంచుట. ~**NESS** n. 3. vb. (వ్యక్తి)వేగము తగ్గించు, (రైలు, ఓడ మొ. వాని) వేగము తగ్గించు.

slow-worm, n. హానికలిగించని ఒక సరీసృపము (పాముకన్న చిన్నది, బల్లికన్న పెద్దది) అగు ఒక సరీసృపము, గ్రుడ్డిపురుగు.

sloyd. See SLOID.

slub, n., & v.t. 1. కొంచెముగా మెలికలుతిరిగిన ఉన్ని. 2. v.t. అట్లు మెలితిప్పుట.

slubber, v.t. & i. అశ్రద్ధగాచేయు, అలక్ష్యముగా, అపరిశుభ్రముగాచేయు లాలాజలము కార్చు.

sludge, n. బంకమన్ను, బురద, అడుసు, రొంపి, మురికినీటి కాలువలోని బురద మొ. వి. **sludgY²** a.

slue. See SLEW¹.

slug¹, n., & v.i. I. (పై గుల్ల లేని) మొక్కలను నాశనముచేయు నత్త; (vb) తోటలందు నత్తలను ప్రోగుచేసి చంపు. 2. గుండ్రముగ లేని తుపాకి గుండు, (ఇంచుమించు గుండ్రముగనుండు) లోహపుముద్ద, లినోటైప్ ముద్రణమునందు ముద్రణపంక్తి.

***slug²**, v.t. & i., & n. = SLOG.

slug-abed, n. (arch.). పడకమీద దొర్లుచు, కాలమును వృథాచేయు సోమరి.

sluggard, n. చురుకుతనము లేనివాడు, సోమరి, బద్ధకస్తుడు.

sluggish, a. చురుకుదనములేని, సోమరియైన, బద్ధకస్తుడైన, మందుడైన, జడుడైన. ~-**LY²** adv., ~**NESS** n.

sluice, n., & v.t. & i 1. లాకులు, జలప్రవాహమును ఆపను, నిలుపను వీలుగ (కదలు తలుపులతో) ద్వారముగల తూము, జలమార్గము, అట్టి తూమునకు క్రింద లేదా పైన నిలిచియున్న నీరు లేదా తూముద్వారా ప్రవహించు నీరు; (also ~-*way*) కృత్రిమ జలద్వారము. 2. vb. తూములు నిర్మించు, తూమునుండి నీళ్ళువదలు.

sluit, sloot,n.(S.Africa).నీళ్ళుపోవుమార్గము, తూము, కాలువ [Du.]

slum¹, n., & v.i. 1. అధిక జనాభాగల భూభాగము (నగరమునందలి వీధి, రాష్ట్రమునందలి జిల్లా). 2. v.i.Go about the ~s,నివసించు వారి పరిస్థితులను పరిశీలించు. ~**mER¹** n.

slum², n. పచ్చి నూనెలో చేరిన మడ్డిపదార్థము, కందెన వేయు చమురులో అడుగున ఏర్పడు బంకగానుండు మడ్డి.

slumber, v.i. & t., & n. చిన్న కునుకు (తీయు), కలతనిద్ర(పోవు); ~ *away*, నిద్రతో (కాలమును) వృథా చేయు, వ్యర్థముగావించు; ~-*wear*, నిద్రించునపుడు వాడుదుస్తులు. **slumb(e)rOUS** a., **slumb(e)rousLY²** adv., ~**ER¹** n.

slummock, v.t. & i. (colloq.). ఆకలిగ ఉన్నందున త్వరితగతిని తిను, గబగబ తిను, రెండు చేతులతో తిను, వక్రముగా మాట్లాడు, వికారముగ నడచు.

slump, n., & v.i. 1. హఠాత్తుగ, అమితముగా ధరలు పడిపోవుట, వెల తగ్గిపోవుట, వస్తువులకు డిమాండు తగ్గుట; స్వీకరించిన అంశము

నందు అనక్తి తగ్గిపోవుట. 2. v.i. ధరల తగ్గుదలకు లోనగు, ధర పడిపోవు; పూర్తిగా అపజయము పొందు.

slung. See SLING¹.

slunk. See SLINK¹.

slur, v.t. & i., & n. 1. అస్పష్టముగ ఉచ్చరించు, కళంకము ఆపాదించు, అక్షరములు ఒకదానితో ఒకటి కలిసియుండునట్లుచ్చరించుట లేదా వ్రాయుట. 2. n. కళంకము, నింద, మచ్చ, దోషము.

slurry, n. Portland సిమెంటు తయారుచేయుటకు వలయు పదార్థము: ద్రవరూప మిశ్రమము, జిగురు, మడ్డిగా, జిగటగానుండు పదార్థము - దీనిని బొగ్గునుండి వేరుగావింతురు.

slush, n. బురద, అడుసు, కరుగుచుండెడి మంచు: (fig.) వెర్రి ఆలోచన. ~Y² a.

slut, n. రోతగనున్న స్త్రీ, పరిశుభ్రముగ లేని వనిత, ఎడ్డెలనము గల ఆడుది; (joc.) బాలిక, ~tERY(4) n., ~tISH¹ a, ~tishLY² adv., ~tishNESS n.

sly, a. (~*er*, ~*est*). కుయుక్తిగల, ఉపాయము గల, తంత్రము గల, జిత్తులమారియైన, చాపరికముగల, గుట్టుగల, (*on the* ~, రహస్యముగ, గుప్తముగ). ~LY² adv., ~NESS n.

slype, n. చర్చి ప్రక్కనుండి సభాభవనమునకు లేదా ముఖ్యాధికారి (Dean) గృహమునకు పోవుటకు ఎండ వాన తగలకుండ కప్పుగల మార్గము. [W Flem.]

smack¹. n. & v.i. 1. రుచి, వాసన, గుర్తు, లక్షణము, సూచన, ఘాటు, స్పర్శ, ఆహార పదార్థముల వాసన పట్టుట; వ్యక్తి గుణము లను పసిగట్టుట, కనుగొనుట, గుర్తించుట. 2. v.i. స్వల్పముగ వేరొకరుచి కలిగియుండు, అనుకొనని, ఊహించని రుచి కలిగియుండు, కొద్ది రుచి చూచు, (ఫలితములను) రుచి వలన సూచించు.

smack², n., v.t. & i., & adv. 1. అర చేతితో చరచినట్లు కొద్దిపాటి ధ్వని; అరచేతితోచరచు, అరచేతితోకొట్టుట; క్రికెట్‌లో గట్టిగ కొట్టు, ధ్వని వినిపించునట్లు ముద్దు పెట్టుకొను; *have a* ~ *at* (colloq.), ప్రయత్నించు, అటుపోవు. 2. vb. అరచేతితో (ముఖముపై) చరచు, అత్యంత ఉత్సాహముతో గాలి, ఆతోతము మొ. వాని కొరకు గాలి, పెదవులు విడివడు. 3. adv. (colloq.).

with a ~, తొందరగ, తిన్నగ, విసురుగా, సరిగా, ప్రస్ఫుటముగా.

smack³, n. చేపలు పట్టుట కుపయోగించు (ఏకస్తంభము గల) ఓడ; ~*sman*, ఓడను ఆపు చేయువాడు.

smacker, n. (sl.). ధ్వని వినబడునట్లు పెట్టుకొను ముద్దు; వినిపించునట్లు కొట్టు దెబ్బ; || వింత వస్తువు యొక్క నమూనా; *డాలరు.

small, a. n. & adv. 1. చిన్న, తక్కువ బలము, సంఖ్య, శక్తి లేదా రూపముగల, అతి స్వల్పమగు విభాగములుగల, పెద్ద ఎత్తున చేయని; *the still* ~ *voice*, అంతరాత్మ; *this beer is very* ~, దుర్బలము, నీరుగలిసినది.2. ~ *beer*, arch., దుర్బలమగువర్గమునకు చెందిన; ~*-sword*, గ్రుచ్చుటకు లేదా పొడుచుటకు వాడు కత్తి; *feel* ~, అడకువగనుండు; ~ *change*, రాగి లేదా వెండి నాణెములు; ~*-ARM*²*s*, మోసికొనిపోదగిన ఆయుధములు; ~ *letters*, capital కాని అక్షరము; ~ *capitals*, కాపిటల్స్ కన్న తక్కువసైజు కాపిటల్సు; ~ *hand*, మామూలు వ్రాత, *text-hand* కానిది; || ~ *debt*, వసూలుకై కోర్టుకు పోనవసరము లేనంత అప్పు; ~*-clothes*, మోకాళ్ళవరకు ఉండెడు గుడ్డలు;|| ~ *holding*,చిన్న రైతుకు సాగుకు అమ్మబడిన భూభాగము. 3. అధికము గాని, ప్రధానముగాని; ~ *blame*, వ్యక్తి ప్రవర్తనపై వ్యాఖ్య. 4. సంఘమునందున్నతిలేని, ప్రముఖముగాని, ముఖ్యముగాని, గమనార్హముగాని. 5. ప్రత్యేకతలేని, అడకువగల, సామాన్యమగు. బీద; *great &* ~, అన్ని వర్గములవారు. 6. స్వల్పమైన, గొప్పదనములేని. ~-mindED² a.7.~'*pox*, మశూచి, పెద్దమ్మవారు. ~ISH¹(2) a., ~-NESS n. 8. వస్తువుయొక్క అతిస్వల్పమగు భాగము, నడుము యొక్క వెనుకభాగము.

smallage, n. ఒకరకమగు అడవి తోటకూర.

smalt, n. Cobalt (మణిశిల) నీలిరంగు కలుపబడిన గాజు. [F]

|| **smarmy,** a. (colloq.). జిడ్డువలె వదలక దయ సంపాదించెడి, అసహ్యకరమైన.

smart¹, v.t., & n. 1. చురుక్కుమను. 2. n. నొప్పి, మంట; ~ *for*, దోషిని తగురీతిని బాధించు, ఫలితములను (దుష్టచేష్టల) అనుభవించు. 3. ~*-money*, తప్పునకు పరిహారము వసూలుచేసిన లేదా నష్టమునకు పరిహారము చెల్లించిన ధనము; ~ *weed*, (నీటిలోనుండు)

ఒక విధమగు కలుపుమొక్క.

smart², a. 1. తీవ్రమైన, తీక్ష్ణమైన, పదునుగల, చైతన్యవంతమైన, వేగముగల. 2. తెలివిగల, వ్యవహారదక్షతగల, అవకాశము నుపయోగించుకొను నేర్పుగల: ~ *dealing*, మంచితనమును మరచిపోయి స్వప్రయోజనమును సాధించు దక్షత; *~*alec(k)*. తెలివికల వాడుగా కానున్న. 3. బాహ్యరూపమునందు వికాసము, తేజము కనబడెడు; ముచ్చటయిన దుస్తులలో, క్రొత్తగంప్పు దుస్తులతో ఉత్సాహముగా కనబడెడు; ఉజ్వలమైన కాంతులు లేదా వర్ణములు ప్రదర్శించెడి. 4. సంఘమునందు ప్రత్యేకముగ గనబడెడు, నవనాగరకతకు అధినేతయైన, ఆధునిక పద్ధతిలో నాజూకుగానుండెడు. ~EN⁶ v.t. & i., ~LY² adv., ~NESS n.

smash, v.t. & i, & n., & adv. 1.ముక్కలు ముక్కలుగ పగులగొట్టు, బ్రద్దలుచేయు, (గట్టి దెబ్బతో) నలుగగొట్టు, పూర్తిగ తొలగించు; (lawn-tennis బంతిని) వడిపైగా అధికమగు బలముతో కొట్టు; (of business firm) దివాలాతీయు, దయనీయ స్థితికివచ్చు; (of vehicle etc.) మరియొక వాహనము లోనికి లేదా వస్తువులోనికి చొచ్చుకొనిపోవు; ~*-and-grab raid*, అంగడి కిటికీని పగులగొట్టి దొంగ లోపల ప్రవేశించి విలువైన వస్తువులను హరించుట. ~ING² a. 2. n. ముక్కలు ముక్కలుగా పగులుట, భయంకరమగు ప్రళయము, (*go to* ~, నాశనమగు, చెల్లాచెదరగు); పిడికిలితో గట్టిగాగ్రుద్దిన గ్రుద్దు; దివాలాతీయుట, వస్తువము అనేకసార్లు దెబ్బతినుట; చల్లని నీరు, సుగంధము కలిసిన (మత్తు) పానీయము; ~*-hit* (sl.), విజయము; ~*-up*, పరిపూర్తి, సంపూర్ణము.

smasher, n. క్రొధర్థములలో; ముఖ్యముగా: (sl.), ప్రశస్తమగు వస్తువు; దివ్యపురుషుడు, శ్రేష్ఠుడు; నమ్మకము కలుగజేయు వాదము, విధ్వంసకమగు దెబ్బ, తీవ్రమగు పతనము.

|| **smatch,** n. (now rare). = SMACK¹ n.

smatter|ing, n. (భాషయందు, విషయముపై) పరిమితమైన లేదా స్వల్పమైన పరిజ్ఞానము. ~ER¹ n.

smaze, n. smoke, haze అను పదముల కలయిక వలన నిష్పన్నమగు సమస్త పదము, లేదా పదబంధము, cf. SMOG.

smear, v.t. & i., & n. 1. (నూనె, గంధము మొ.వి) అలదు, పూయు, (జిడ్డు మొ.) మరక

కలు పడునట్లు చేయు, పులుము, రాయు; (వ్రాతను, చిత్రమును) చెరిపివేయు, తుడిచివేయు; అపకీర్తి గలిగించు, కళంకము గలిగించు, మలినము చేయు. 2. n. లేపనము వలన కలుగు మచ్చ, కళంకము. ~Y² a., ~iNESS n.

smectite, n. (బట్ట లంటిన మాలిన్యమును తొలగించుటకై వాడు) తెల్లని బంకమన్ను.

|| **smeech, smitch,** n. (dial.). కాలుచున్న పుడు వచ్చు వాసన, కాటు వాసన, మాడు వాసన.

smeg|ma, n. చర్మము ముడతలలో ఏర్పడు తెల్లని బంక, పురుషావయవము కొనలోని చర్మము క్రింద ఏర్పడు తెల్లని బంక, పాసు. ~matIC a. [Gk]

smell, n., & v.t. & i. (*smelt* or rarely *~ed*). 1. వాసన, గంధము, కంపు, ఘ్రాణేంద్రియగోచరమగు నీ ధర్మము, దుర్గంధము; ~Y² a. (colloq.); పసికట్టుటకై వాసన చూచు. ~LESS a. 2. vb. వాసన వలన గుర్తించు, వాసన వలన వస్తువు యొక్క ఉనికిని కనుగొను, మోసము లేదా కుట్రను ఊహ వలన తెలిసికొను; ~ABLE a.; (of dog) వాసన వలన జంతువులను వేటాడు, (fig. of person) (కుట్ర, రహస్యము మొ. వానిని) పరిశోధించి తెలిసికొను, కనుగొను; (of dog) పసిగట్టు, వాసన పట్టు, వెదకు; (పాలు మొ. వాని) మంచిని, లేదా చెడ్డను గ్రహించు; *~ing-bottle,* మూర్ఛిల్లినవారికి స్పృహ గల్గించుటకు వాడెడు smelling salts గల సీసా; *~ing-salts,* స్పృహ తప్పినవారికి వాసన చూపించుటకై వాడు అమోనియం కార్బొనేటు అను వాసన గల ద్రవ్యముతో కలిపి చేసిన మిశ్రమము.

smeller, n. హాస్యార్థములో; ముక్కు, ఘ్రాణేంద్రియము (sl.).

smelt¹, v.t. ఖనిజము (ore) నుండి లోహమును వేరుచేయు, లోహమును శుద్ధిచేయు.

smelt², n Salmon జాతికి చెందిన చిన్నచేప.

smelt³. See SMELL.

smew, n.ఒక జాతి బాతు.[also *smee,smeath*]

smilax, n. Sarasaparilla అను మూలిక నిచ్చు తీగ జాతి; అలంకారమునకై పెంచెడి ఒక తీగె. [L]

smil|e, v.i. & t., & n. 1. చిరునవ్వు నవ్వు, మందహాసముచేయు; ~ingLY² adv.; నవ్వు మూలమున సూచించు, వ్యక్తి విసుగును తొలగించు, మానసిక స్థితిని మార్పుచేయు; *come up ~ing,* క్రొత్త క్రొత్త చిక్కులను నవ్వుచు ఎదుర్కొను. 2. n. చిరునవ్వు నవ్వు(ట), నవ్వుతో కూడిన భావన, సూచన. ~e-LESS a.

smirch, v.t. & n. మచ్చ, మరక, కళంకము, మలినము(చేయు).

smirk, v i. వికారముగా నవ్వు, కృత్రిమముగా నవ్వు, బలవంతముగ తెచ్చిపెట్టుకొని నవ్వు.

smite, v.t. & i. (*smote* & arch. *smit, smitten* & arch. *smit*), & n. 1. కొట్టు, మొత్తు, తాకు, మోదు; *an idea smote him,* హఠాత్తుగా వచ్చిన ఆలోచన. ప్రత్యర్థి పరాభవమును పొందు; (*~ them hip & thigh,* పూర్తిగ ఓడించు; వాంఛ, అనురాగము లేదా వ్యాధి మొ.వానికి చిక్కుట, లోబడుట, ఆధారమగుట, ముక్క తెగిపడునట్లు వచ్చుట, అతివేగముగ వచ్చుట. smitER¹ n. 2. n. (colloq.). దెబ్బ, ఆఘాతము, ప్రయత్నము.

smith, n. కమ్మరిపనివాడు, ఇనుము మొ. లోహపు వస్తువులు తయారుచేయువాడు; *black-~,* కమ్మరి; *gold-~,* కంసాలి; *silver-~,* వెండిపనిచేయువాడు.

smithereens, smithers, nn. (pl.). తునుకలు, ముక్కలు, ఖండములు.

smithery, n. లోహపుపని, కమ్మరిపని, కమ్మరి పని చేయు స్థలము, కొలిమి.

Smithfield, n. లండను నగరమునందలి మాంసపు మార్కెట్టు.

smithy, n. కమ్మరి, కమ్మరిపనిచేయు స్థలము, కొలిమి.

smitten. See SMITE.

smock, n., & v.t. అంగీ, వదులుచొక్కా; (*~-frock*), పొలముపని చేయువారు ధరించు వదులు చొక్కా; అగ్రభాగమున విరుగు windmill. 2. v.t. వదులుగనుండు చొక్కాను ధరించు.

smocking, n. పొలముపని చేయువారు ధరించు అంగీ; (smock-frock వలె దిగువభాగము గుత్తముగనుండి పైభాగము తేనెతుట్టెవలె అల్లికపనితో చేసిన అలంకరణ).

smog, n. smoke, fog అను పదముల కలయిక వలన ఏర్పడిన సమస్తపదము లేదా పద బంధము.

smoke¹, n. వస్తువును కాల్చునపుడు పైకి ఎగసి కనబడు పొగ; *in ~,* దేనిని పొందలేని స్థితి; *from ~ into smother,* ఒక కష్టమునుండి మరియొక కష్టమునకు పోవు ఉన్న స్థితికన్న హీన దశను పొందు, *like ~,* sl.,పర్యవేక్షణ లేదా కష్టములేకుండ, త్వరగా, సుఖముగా; (*the big ~,* sl., లండను నగరము, లేదా పెద్ద నగరము). 2 ధూమపానము, పొగ త్రాగుట చుట్టలు కాల్చుట. 3. (sl.). చుట్ట, సిగరెట్టు. 4. *~-ball,* యుద్ధసమయము లందు శత్రువుల దృష్టిని మరల్చుటకై పొగను దట్టముగా వ్యాపింపజేయు పరికరము; *~-bell,* లాంతరు పొగను వెలికి పోకుండ చేయు భాగము, *~-dried; ~-plant, -tree,* అలంకారమునకై పెంచిన గుల్మము- ఈకలు గల్గిన, ధూమవర్ణముగల పండ్లు దీనికుండును; *~-rocket,* రంధ్రములను కనుగొనుటకై మురుగు తూములోనికి పొగను పంపు యంత్రము· *~-screen* (mil., nav.), యుద్ధ రంగమునందు శత్రువుల కగపడకుండుటకై వ్యాపింపజేసిన పొగ; *~-stack,* ఓడలోని పొగ గొట్టము, smoko n. (ఆస్ట్రేలియా న్యూజిలాండు దేశములలో ఉద్యోగులకు) ధూమపానమునకై ఇచ్చు విరామము. ~LESS a., ~lessLY² adv., ~less-NESS n.

smok|e², v.i. & t. 1. పొగలుగ్రమ్ము, వ్యాపించు; (*lamp is ~ing,* సరిగ వెలుగుట లేదు), పొగను గదిలోకివదలు.2. పొగచూరు, నల్లబడు, వంటకము రుచిచెడు; భద్రపరచు; సూక్ష్మజీవులను పోగొట్టు; *~ed glass,* పొగ జారిన అద్దము (దీనితో సూర్యుని చూతురు); **~e out,* సమగ్రమగు పరిశీలనముచే (సత్యమును) తెలిసికొను; *~e out wasps* or *wasps'-nest,*పొగనువదలి తేనెటీగలను తోలుట. 3. పొగపీల్చు (చుట్టలు మొ. వానిని కాల్చు); *put that in your pipe and ~e it,* చెప్పిన మాటలను పర్యాలోచనగావించు. ~ABLE a. 4. ఊహించు, అనుమానించు; || (arch.) చిక్కుప్రశ్నలువేయు, నవ్వించు; *~ jacket,* పొగత్రాగునపుడు తాల్చు అంగీ; *~ing-car,* పొగత్రాగ ననువుగల, అనుమతించిన రైలుపెట్టె; || *~ing- concert,* పొగ త్రాగ నవసరమగు సౌకర్యములు గల్గియుండుట; *~ing-mixture,* పొగాకు పొడి కలిపిన; *~ing-room,* హోటలులో లేదా ఇంటియందు పొగత్రాగుటకై యుద్దేశించిన గది.

smoker, n పొగత్రాగు అలవాటుగల వ్యక్తి,

(~'s *heart,* ఎక్కువ పొగ త్రాగినందున గలుగు గుండెజబ్బు).

smok|y, a. పొగ వ్యాపించిన ఆవరించిన, పొగ రంగులో నున్న. ~iLY adv., ~iNESS n.

smolt, n. సామ్మన్ చేపలు మంచినీటినుండి సముద్రపు జలమునకు క్రొత్తగ వచ్చుట.

smooth¹, a.1.ఉపరితలమున నున్నగ నున్న, పై భాగము సమముగనున్న, గరుకుగ లేని; *am now in ~ water,* కష్టములను దాటుట; కఠినముగనుండని, పరుషమగు ధ్వని లేని. 2. (~ *verse,* సుకరమగు అనుప్రాస గల). 3. స్తుతించెడి, అడకువ గల, విధేయత గల; (~ *face,* పయోముఖ విషకుంభము, మాటలందు తేనె ఒలికించు, మనసులో కుట్ర గలిగి పైకి స్నేహము నటించు; ~facED² a.; ~ *things,* ముఖస్తుతి; ~SPOKEN, ~-tonguED², aa.). 4. ~-*bore,* ఒక విధమగు తుపాకి. ~LY² adv ; ~NESS n.

smooth², v.t. & i., & n. 1. నునుపు చేయు, తగ్గించు, తొలగజేయు, బాధనుండి విముక్తి గావించు; మెత్తబడు. 2. n. మృదు స్పర్శ.

smörgasbord, **smorgasbord,** n. [Sw.]

smote. See SMITE.

smother, v.t. & i. ఊపిరాడకుండ చేయు, అట్లు చేసి చంపు, ఊదరపెట్టు; ~*ed mate,* చదరంగములో తట్టువడిన రాజుపై గుర్రము పగబెట్టు; అతిగా ప్రేమించు, అతిగా అభిమానమును ప్రదర్శించు; అణచిపెట్టు, బూడిదను ప్రోగుచేసి మంట చల్లార్చు; గుప్తముగనుంచు, నిగూఢముగ నుంచు, దాచు; పూర్తిగ మూసివేయు; నిశ్వాసము ఉచ్ఛ్వాసము బాధాకరములగు.

smothery, a. Stifling.

smoulder, v.i. & n. 1. మంటలు రాకుండ కాల్చు, లోలోపల దహించుకొను, వెలుపలికి వెడలిపోవు. 2. n. అగ్నిమూలమున దహించుకొనిపోవుట.

smudge¹, smutch, (arch.), v.t. & i., & n. (వ్రాతను, చిత్రమును) మరక చేయు, చెరిపివేయు, చెదరగొట్టు; (ముఖము-కాగితము మొ.వానిని) కళంకితము చేయు, మలినము చేయు; (కీర్తికి) కళంకముకలుగజేయు, కళంకము ఆపాదించు; (సిరా చిత్రము, మొ.వాని) మచ్చపడు, మరక అగు. 2. n. మరక, మచ్చ, (fig.) తుడిచివేయుట. **smudgY²** a., **smudgILY²** adv., **smudgINESS** n.

smudge², n. సూక్ష్మజీవులను పోగొట్టుటకై యింటి వెలుపల పెట్టు పొగ.

smug, a. & n. 1. ఆత్మసంతృప్తి గల, పొగసైన, సొంపైన. ~NESS n. 2. n (sl.) కలుపుగోలుతనము లేని, క్రీడాదుల యందు ఆసక్తి లేని విద్యార్థి, సత్సంగ హీన వ్యక్తి.

smuggl|e, v.t సుంకము చెల్లించకుండ ఎగుమతి దిగుమతులను చేయు, దొంగతనముగా వ్యాపారము చేయు; ~ER¹, ~ING¹, nn.; రహస్యముగా చేరవేయు, చట్టవిరుద్ధముగ రవాణా చేయు.

smut, n., & v.t. & i. 1. పొగమచ్చ, ధూమము చేత ఏర్పడిన మసి,మరక; వచ్చియు రాని మాటలు, చిన్నపిల్లల మాటలు; కాటుక తెగులు, ధాన్యపు కంకి నల్లని పొడిగ మారిపోవు తెగులు; ~-*ball,* ఒకరకపు బూజు, మసి; ~-*mill,* ధాన్యమునకు పట్టిన బూజును దులిపి శుభ్రము చేయు యంత్రము. ~tY² a., ~tiLY² adv., ~tiNESS n. 2. vb. (పొగ మసితో) మరక(లు) చేయు, పంటకు తెగులు వచ్చు.

smutch. See SMUDGE.

Smyrniot(e), a. & n. Smyrna కు చెందిన వ్యక్తి.

snack, n. అల్పాహారము, (~ *bar* or *counter,* అల్పాహారశాల); *go ~s,* పంచుకొను, భాగము తీసుకొను (~*s!* నా భాగము).

snaffl|e¹, n. దవడ పట్టీలేని సాధారణ కళ్ళెము; *ride one on the ~e* (fig.), నిదానముగ స్వాధీనములో ఉంచుకొను. ~ED² a.

|| **snaffl|e²,** v.t. (sl.). తానుపయోగించుకొను, ప్రత్యేకముగ ఉంచు, దొంగిలించు,అపహరించు, బాధించు.

***snafu,** a. & n. (Service sl.). 1.చిందరవందరగానుండెడి, గందరగోళముగా, గజిబిజిగా. 2. n. గందరగోళము, కలగుండు, కలవరము, అవ్యక్త స్థితి.

snag, n , & v.t. 1. గొగ్గులుగా లేదా కోసుగానుండు మొన; సక్రమముగలేని లేదా విరిగిన పన్ను; కొమ్మను కొట్టివేయగా (చెట్టున) మిగిలిన మొద్దు; నేలనుండి పైకి కొనతో పొడుచుకొని వచ్చిన వేరు; నది లేదా సముద్రమునందు దిగబడి నౌకాయానమునకు విఘ్నకారియగు కొయ్య, అట్టి బండరాయి; (fig.) ఆకస్మికముగ కలుగు ఆటంకము, అవరోధము. ~gED², ~gY¹ aa. 2. v.t ఓడను బండరాయికి తగులునట్లు చేయు, ఢీకొనునట్లు చేయు, (నేల, జలమార్గము, చెట్టు బోదె మొ. వానినుండి) కోసుగనున్న మొద్దులను తీసివేయు.

snail, n., & v.t.నత్త; ~ERY(3) n.; (~-*wheel,* గడియారములో గంటలు కొట్టుటకు ఏర్పరచిన చక్రము; ~-*clover,* ఒక జాతి మొక్క. ~LIKE a.2. vb. నత్తలను చంపు.

snake, n., & v.i. 1. పాము, సర్పము; ~ *in grass,* అగుపించని పాము, ప్రచ్ఛన్న శత్రువు; *a ~ in* one's *bosom,* కృతఘ్నతా లక్షణము; *raise* or *wake ~s,* అశాంతి కలిగించు, కల్లోలము కలుగజేయు, తీవ్రమగు వివాదము ప్రారంభించు; మోసగాడు, కుటిల ప్రవర్తన గలవాడు; ~-*bird,* పొడవైన ముక్కు కలిగి చేపలను తిను పక్షి; ~-*charmer,* పాములవాడు; ~ *fence,* కొయ్య దిమ్మలను అడ్డదిడ్డముగా అమర్చిన కంచె; ~ *lizard,* కాళ్ళులేని బల్లి; ~ *root,* పాముల విషమునకు విరుగుడుగ వాడెడు వనమూలిక; ~*shead,* ఒకజాతి మొక్క; ~-*wood,* దక్షిణ అమెరికాలో కలపకు ఉపయోగించు ఒకరకపు వృక్షము. 2. v.i. పామువలె చుట్టుకొను.

snak|y, a. పాములతో నిండిన; సర్పపీడిత; సర్పాకృతిగల; సర్ప స్వభావముగల, కుటిలమైన; ~*y hair,* (గ్రీకు పురాణములందు సర్పకేశినులయిన చండదేవతలు). ~iNESS n.

snap, v.t.& i ,& n. 1.హఠాత్తుగ కాటువేయు, (~ *at,* కాటువేయ ప్రయత్నించు, వ్యంగ్యముగ మాట్లాడు); (~ *out,* దుర్భాషలాడు); ~pISH¹ a., ~pishLY² adv., ~pishNESS n ; ~ *off,* ముక్కుపై కాటువేయు; (fig) వ్యక్తిని క్రూరముగ అడ్డగించు. 2. త్వరగా ఎత్తు, పను, పైకితీయు; ~pER¹-up n., ఎదుటివాని మాటలు పూర్తిగాక మునుపే బదులుచెప్ప ప్రయత్నించు. 3. (crick.). వికెట్టు దగ్గర సులువుగ (బంతిని) పట్టుకొను. 4. v.t. & i. ధ్వనియగునట్లు పగులగొట్టు.5.ధ్వనిచేయు, ధ్వనియగు,పగులు. 6. తటాలున ఫోటోతీయు. 7. **into it* (sl.), త్వరితగతిని కదలు; *~ *out of it* (sl.) (అలవాటు మొ.వానిని)వదలిపెట్టు. 8.~*ping turtle.* 9. n. ఒకదినుసు రొట్టె. 10. ఒకవిధమగు పేకాట. 11. ప్రవర్తనమునందువినూత్నమగుచైతన్యము. ~pY²a.12.కొలదికాలము నటుడుగ నటించుట. 13. సూచనలేక తీసికొని వచ్చిన. 14. ~ *dragon,* ఒకజాతి మొక్క; ~-*hook,* ~-*link,* త్రాడు, గొలుసు మొ.

వి లోనికిపోవ వీలుండి, వెలికి వచ్చుటకు వీలు లేనట్లు అమరియున్న గొళ్ళెము; ~ *shot* n., గురిచూచినంతనే కొట్టు దెబ్బ; ~ *shot* (n.), చేతికెమెరాతో హఠాత్తుగ తీసిన ఫోటో.

snare, n., & v.t. **1.** (పక్షులు మొ. వానిని పట్టుకొనుటకు పన్నెడు) వల, ఉచ్చు, బోను, శత్రువును పట్టుకొనుటకు లేదా ఓడించుటకు పన్నిన వ్యూహము; మద్దెలకు చుట్టిన నరము, వారు, త్రాడు. **2.** v.t. పక్షులను పట్టుకొనుటకు వలపన్ను. (-)snarER[1] n.

snark, n. చెడ్డలక్షణములు, శక్తులు గలిగి యుండు జీవిగా వర్ణింపబడిన ఒక ఊహాకల్పిత జంతువు.

snarl[1], v i. & t., & n. **1.** (కుక్క కోప ముతో) గుర్రుమను, మొరుగు; (వ్యక్తి) చిర చిరలాడు, నిందించు, విమర్శించు; ~ *out*, చిరాకుగా మాట్లాడు, అసంతృప్తిని వ్యక్తము చేయు. ~ER[1] n., ~ingLY[2] adv. **2.** n. కోపముతో చిరాకుపడుట, గుర్రుమనుట, గుర్రుమను శబ్దము. ~Y[2] a.

snarl[2], v.t. & i., & n. **1.** మెలికవేయు, చిక్కువేయు, చిక్కుపడు, (*a ~ed skein*, చిక్కుగా తికమకగాఉన్న వ్యవహారము, విష యము మొ. వి); సన్నని లోహపాత్ర లోపల సుత్తితోకొట్టి పై భాగమున ఉబ్బెత్తుగా అలం కారముచేయు. **2.** n. చిక్కు, ముడి, చిక్కు స్థితి, క్లిష్ట పరిస్థితి.

snatch, v.t & i., & n. **1.** వేగముగా లాగు, ఆత్రముతో లాగు, అనుకోకుండ లాగు, హఠా త్తుగ చేతులనుచాచి లాగు; ప్రమాదమునుండి కొద్దిలో తప్పించు; అతికష్టముమీద పొందు; వేగముగ కొనిపోవు, ఆత్రముతో తీసికొను; ~ *block* (naut.), గిలక,పిడచకు తగిలించిన, (కొయ్య) చక్రముగనుండు త్రాడును వేసి లాగు సాధనము. **2.** n. లాగుట, (హఠాత్తుగ పాడిన) పాటలో లేదా చెప్పిన ఉపన్యాస ములో కొద్దిభాగము, కొద్దికాలములో జరి గిన పని. ~Y[2] a , ~iLY[2] adv.

sneak, v.i. & t., & n. **1.** నక్కినక్కిపోవు, దాగుచుపోవు; ~ers n. pl ; (part.)రహస్య మైన, దొంగతనముగా చేసెడి, గుట్టైన, లోలో పల దాచుకొను; (*have a ~ing kindness for him*, నిర్హేతుకమైన అనురాగముగలిగిన); || (school sl.) కట్టుకథలు చెప్పు; (sl.) అప హరించు, దొంగిలించు. ~ingLY[2] adv. **2.** n. దొంగ, నీచుడు, పిరికిపంద; || (school sl.) చాడీల కోరు; (crick.) నేల బారుగ విసిరిన బంతి, ~*-thief*, కిటికీలు మొ. వాని ద్వారా(జాడతెలియకుండ) దొంగిలించువాడు.

|| **sneck,** n., & v.t. (chiefly Sc.). తలుపు గడియ.

sneer, v.i. & t., & n. **1.** తిరస్కారసూచక ముగ నవ్వు, అపహాస్యము చేయు, హేళనగా నవ్వు; వ్యంగ్యముగా, తిరస్కారముగ మాట్లాడు; హేళనచేసి (ఎదుటివాని ముఖము) ముడుచుకొనునట్లు చేయు, సంతోషమును పాడుచేయు. ~ER[1] n., ~ingLY[2] adv. **2.** n. ~ing look or remark, తిరస్కార ముతో, హేళనతో కూడిన చూపు, మాట.

sneeze, v.i., & n. **1.** తుమ్ము (*not to be ~d at*, తిరస్కరింప నవసరములేని, తగురీతి నున్న); ~ *into a basket*, శిరచ్ఛేదన యంత్రమునందు తల దూర్చు. **2.** n. తుమ్ము(ట).

snib, n., & v.t. **1.** తలుపు మొ.వాని అడ్డు గడియ, చిందు, మీట. **2.** v.t. గడియవేయు.

snick, v.t. & n. **1.** చిన్న గంటుపెట్టు, సన్నని కోత పెట్టు; (crick.) విసురుగా వచ్చు బంతిని bat తో మార్గమును తప్పించు. **2.** n. చిన్న కోత, గంటు; (crick.) బంతిని మార్గమును తప్పించుటకు bat తో కొట్టు చిన్న దెబ్బ.

snicker, v.i., & n. **1.** సకిలించు. **2.** n. సకిలింత.

snickersnee, n. (joc.). ఆయుధముగా ఉప యోగించుటకు వీలుగానుండు కాకు.

snide, a. & n. (sl.). **1.** కృత్రిమమైన, కపటో పాయముతో (ఎదుటివాని) దయ సంపా దించెడి; గౌరవమునకు భంగకరమైన. **2.** n. నకిలీ సరుకు, దొంగ నాణెము, గోల్డుకవరింగు నగలు; ~*sman*, నకిలీ నాణెములను తయారు చేయువాడు.

sniff, v.i. & t., & n. **1.** ముక్కుతో గాలి పీల్చు, తిరస్కార సూచకముగా ఊపిరి గట్టిగా పీల్చి బిగబట్టు; ~ *at*, ఆఘ్రాణించు, వాసన చూచు; అసంతృప్తిని లేదా తిరస్కార మును సూచించు; (గాలి, నీరు, సువాసన మొ.వానిని) పీల్చు;(పువ్వు,బ్రాంది,మాంసము మొ.వానిని) ముక్కుతో వాసన చూచు. **2.** n. అట్లు గట్టిగా పీల్చుట; పీల్చు ధ్వని; ఒక పర్యాయము పీల్చు గాలి.

sniffy, a. (colloq.). తిరస్కరించెడి, గర్వము గల, తృణీకరించెడి; దుర్వాసన గల, కంపు గొట్టెడి.

snifting-valve, n. ఆవిరి యంత్రములోని గాలి వెలుపలికి పోవు మార్గము యొక్క కవాటము.

snigger, v.i., & n. రహస్యముగా, వ్యంగ్య ముగా నవ్వు, కృత్రిమముగా నవ్వు.

sniggle, v.i. Eel అను పేరుగల చేపలను పట్టు.

snip, v.t. & i., & n. (కత్తెరతో) కత్తిరించు; ~ *at*, కత్తిరింపువేయు. ~pING[1](2) n.

snipe, n. (collect. sing. usu. for pl.), చిత్తడినేలలో తిరుగు ఒక వేటపక్షి, ఉల్లంగి పిట్ట, ఉల్లానము పిట్ట; సన్నని నిడుపాటి ముక్కుగల చేపలు. snipY[2], snipER[1] nn.

snippet, n. కత్తిరించి తీసిన చిన్న ముక్క, తునక, ఖండము; (pl) సాహిత్య రచనము నుండి వేరుచేసిన విభాగము. ~Y[2] a., ~i-NESS n.

snip-snap-snorum, n. ఒకరకపు పేకాట.[LG]

snivel, v.i., & n. **1.** ముక్కు చీదుకొను, కన్నీళ్ళు విడుచు, భావోద్వేగము చూపు. ~lER[1] n., ~lING[2] a. **2.** n. చీమిడి; రోదనము; కపటపుమాట.

snob, n. హీనజాతివాడు, అధమ మార్గమునకు చెందిన వ్యక్తి (arch.);|| పట్టణవాసి; ధనవంతు లకు అణగియుండి నిర్ధనుల విషయమునందు దర్పముతో ప్రవర్తించు వ్యక్తి; ఆశ్రితులను అకారణముగ దూషించువాడు; గుణముకన్న మిన్నగా ధనమును గణించు వ్యక్తి. ~b-ISH[1] a., ~bishLY[2] adv., ~bishNESS, ~bERY(4,5), ~LING[1](2), ~oCRACY, nn.

snoek, n. (ద. ఆఫ్రికాలో) ఆహారముగ ఉపయోగించు ఒక జాతి చేప. [Du.]

snood, n. **1.** (Sc. & literary) తల వెండ్రు కలు చెదరిపోకుండ స్కాట్లండు దేశపు స్త్రీలు కట్టుకొను పట్టీ, నాడా, పెద్ద గాలమునకు కట్టిన కొక్కెముతోగూడినత్రాడు. ~ED[2]a.

snook[1], n. ఒక రకపు చేపల జాతులు, సముద్ర ములో నుండు గండు మీలు. [Du.]

snook[2], n.(sl.).(ముక్కుకు బొటనవ్రేలు తగిలి నట్లు మిగిలిన వ్రేళ్ళను చాచి) చేయు తిర స్కార సూచనము, ఛీత్కారము.

snooker, n. billiards లో ఒక ఆట, (~*ed*, తను వేసిన బంతి ఎదుటివాని బంతి వలన మరుగుపడిన); (fig) దెబ్బతిన్న, ఓడిపోయిన.

snoop, v i. (U.S., colloq.). తనకు సంబం ధించని విషయములందాసక్తిచూపు, చాటుగా జోక్యమును కలిగించుకొను, శాసనోల్లంఘ నము చేయుట కిటునటు చూచు, దొంగిలించు. ~ER[1] n.

snooty. See SNOUT.

sphygm|o-, comb. form of Gk *sphugmos* SPHYGMUS, as: ~*ograph*, నాడీలక్షణ మును వక్రరేఖల మూలమున చూపు పరి కరము; ~*ogram*, అట్లు ఉత్పన్నమైన చిత్రము; ~*ographic* a., ~*ography* n.; ~*ology*, నాడీశాస్త్రము; ~*omanometer*, రక్తపుపోటును కొలుచు పరికరము; ~*ophone*, ~*oscope*, నాడి కొట్టుకొను ధ్వని చెవికి వినిపించునట్లును, కంటికి కనిపించు నట్లును చేయు పరికరము.

sphygmus, n. (physiol.). నాడి, నాడి కొట్టు కొనుట. [Gk]

spic|a, n. (Bot.) పూలగుత్తి, ఒకే కాడకుండు పూలగుచ్ఛము; ~ATE[2], ~*ated*, aa.; (surg.) గాయముపై ఎదురుబదురుగా చుట్టుచు మరచుట్ట వలె పైకి చుట్టి కట్టు. [L]

spice, n., & v.t. 1. వంటకమును పరిమళింప జేయు వాసన దినుసులు- మసాలా దినుసులు, ఉదా. లవంగములు, మిరియాలు, జాపత్రి; ~s collectively, as *dealer in* ~, *sugar &* ~ *& all that's nice*,; spicERY(1) n.; (fig.) (వ్యక్తి శీలము, రచనలు; మొ.వానిలో) దౌష్ట్యము మొ. వాటికి సంబంధించి చురుకు, తాకుడు, రుచి; ~ *bush*, అమెరికాలోని సువాసన గల ఒక మొక్క గుబురు. 2. v.t. పరిమళ వస్తువు లతో సువాసన కలుగజేయు.

spick, a. ~ *& span*, సొగసైన, క్రొత్త దగు, మిక్కిలి క్రొత్తదగు.

spicul|e, n. ఒక చిన్న పదునైన మొనగల పదార్థము; (zool.) స్పాంజి గల చట్రములో నుండు చిన్న కఠినపదార్థము; (bot.) చిన్న లేదా అప్రధానమైన పూలగుత్తి. ~AR[1], ~ATE[2](2), aa.

spic|y, a. సుగంధద్రవ్యములకు సంబంధించిన, పరిమళ ద్రవ్యములచే పరిమళింపచేయబడిన; (fig.) రుచికరమైన, ఘాటైన, అనుచితమైన (~*y story*), ఆడంబరమైన, చురుకైన. ~ILY[2] adv., ~INESS n.

spider, n. 1. ఎనిమిది కాళ్ళ పురుగు, సాలీడు, ఈ *Araneida* జాతి పురుగులు కీటకములను బంధించుటకు గూళ్ళను అల్లును, (~ *& fly*, fig., వలవేసి పట్టునది, వలలో పట్టుబడునది); సాలీడు వంటి పురుగు జాతి. 2. మూడుకాళ్ళ చట్రము వలె బాగుగా కనిపించు కాళ్ళుగల కీటకము. 3. ఒక్కరు కూర్చుండుటకు వీలగు పెద్ద తేలిక చక్రములు గల గుర్రపు బండి. 4. ~-*catcher*, ఒక జాతి పక్షివిశేషము; ~-*crab*, పొడుగైన సన్నని కాళ్ళుగల పీత లేదా ఎండ్రకాయ; ~-*line*, సూక్ష్మమైన పనికొరకు స్కేళ్ళు మొ. వానిలో తీగకు బదు లుగా ఉపయోగించు; ~-*monkey*, పట్టు కొనదగిన పొడుగుతోక గల ఒకజాతి కోతి; ~-*wasp*, తన పిల్లల కొరకు తన గూటిలో సాలెపురుగులను సేకరించు కందిరీగ. ~LIKE a., ~Y[2] a. (ముఖ్యముగా వ్రాత, కాళ్ళు, సన్నని కమ్ములు మొ.వానికి సంబం ధించి) మిక్కిలి సన్నని.

spiegeleisen, n. Bessemer విధానములో ఉక్కు తయారు చేయునపుడు ఎక్కువగా మాంగనీసు కలిసిఉండు ఒకరకము పోత ఇనుము. [G]

***spiel**, n., & v.i. & t. (sl.). 1. ప్రసంగము, కథ. 2. vb. కట్టిపెట్టు, ఉపన్యసించు; (దారము) చుట్టివేయు. (దురదృష్టమైన కథను కట్టిపెట్టు). [G, = play, game]

spif(f)lic|ate, v.t. (sl.). దండించు, నాశము చేయు. ~ATION n.

spigot, n. పీపా రంధ్రమునూడి బిరడా, ఒక గొట్టములోనికి చొప్పింప వీలుగనుండు మరొక గొట్టము సాదా కొనభాగము.

spike[1], n., & v.i. 1. కూచిమొన; కూచి మొనగల లోహపు ముక్క, మేకు, మొ. ఇనుప కంచెలో పై భాగమున ఏర్పడు వరుస మేకులలో ఒకటి లేదా బూట్లు, కాలిజోళ్ళు జారకుండుటకై అడుగున ధరించిన చీలల వరుస; ముఖ్యముగా రైలు మార్గములో వాడు లావు మేకు; || (colloq.) a 'spiky' Anglican ఆంగ్లేయుడు [back formation f. *spiky*]; ~ *plank*, ధ్రువప్రాంతములలో ఉపయోగించు పడవలలో mizzen-mast (ఓడ యొక్క కడపటి తెరచాప) ముందుండు వంతెన. 2. v.t. ~s తో బిగించు, ~ ను అమర్చు; ~s తో నియమించు లేదా గ్రుచ్చు; తుపాకి ద్వారమును ~ తో బిగించు, (fig.) పనికిమాలినదానినిగాచేయు, *(అభిప్రాయము మొ.) నశింపచేయు. ~WISE adv.; spiky[1] a. (also, colloq.) కఠినములును, లొంగ నివి యగు ఉన్నత చర్చి ఆశయములు.

spike[2], n. (bot.). పలురకముల పూలు ఒకే పొడుగు కాడకు ఒత్తుగా అమర్చబడిన పూల గుత్తి; పూలగుత్తులు ~ వలె ఏర్పడిఉన్న రెమ్మ; (lavender) తులసివంటి ఒక మొక్క; ~ *oil*, lavender నుండి తీసిన నూనె. ~LET n., spiky[2] a. [L]

spikenard, n. జటామాంసి అను ఓషధి జాతికి చెందిన ఒక ఓషధితో తయారుచేసిన విలువగల సుగంధి లేపము; *ploughman's* ~, ఊదా పసుపు రంగులు కలిసిన వర్ణముగల పూలు పూచు మిశ్రపరిమళము గల ఒక మొక్క; సుగంధి తైలము.

spile, n., & v.t. 1. కొయ్యచీల, బిరడా; నేలలో పాతివేయు కొయ్య స్తంభము, దొంతి. 2. v.t. పీపాకు బిరడా పెట్టుటకు రంధ్రముచేయు. [MDu.]

spiling, n. కొయ్య స్తంభముల దొంతులవరుస; (naut.) ఓడయొక్క స్థూలభాగపు పలక వంకర అంచు.

spill[1], v.t. & i. (*spilt* or ~*ed*), & n. 1. (ద్రవము, చిన్నచిన్న అణువులుగల పదా ర్థము) ఒలకపోయు, చిందించు, చిందిపోవు, as *spilt the salt*, *no use crying over spilt milk*, (ద్రవపదార్థము మొ. విష యము) ఒలుకు లేదా కారిపోవు; ~ *blood*, రక్తపాతము కలిగించిన నేరము చేసినట్లు భావించు: ~ *the blood of*, చంపు; ~ *money* (sl.), జూదము మొ. వానిలో పైకము పోగొట్టుకొను; (naut.) గాలికి తెర చాపను ఉబ్బనివ్వకుండు; *~ *the beans* (sl.), రహస్యము వెల్లడిచేయు, అనాలోచిత

ముగ సమాచారమును వెల్లడిచేయు; జీను నుండి లేదా బండినుండి పడద్రోయు, as *horse spilt him, was spilt from a cycle*; ~ *over* (పట్టణములలో హెచ్చుగనున్న జనాభా విషయము), cf. *overspill* n. 2. n. అట్టి ద్రోపుడు, as *had a nasty* ~; (సైకిలునుండి) పడుట; ~ *way*, ఆనకట్ట నుండి అదనపు నీరుపోవు తూము.

spill², n. సన్నని కొయ్యముక్క, క్రొవ్వు వత్తి వెలిగించుటకు వాడు గుండ్రని గొట్టము రూపమున నుండు కాగితపు చుట్ట.

spiller, n. పెద్దవలను ఒడ్డుకు లేవాలనప్పుడు దానిలోని కొన్ని చేపలను తీసివేయుటకు పెద్ద వలలో చొప్పించు చిన్నవల.

spillikin, n. కొన్ని ఆటలలో ఉపయోగించు కొయ్య లేదా ఎముకబద్ద మొ. (pl., also *spelicans*) ఆ బద్దలతో ఆడు ఆట.

spilt. See SPILL¹.

spilth, n. (arch.). ఒలికిన పదార్థము, అదనము, ఎక్కువైనది.

spin¹, v.t. & i. (*spun* or *span*, *spun*). **1.** ఉన్ని, ప్రత్తి పోగులుగా వడికి పురిపెట్టు, పేడు లేదా పేను; అట్లు నూలు తయారు చేయు. **2.** (సాలీడు, పట్టుపురుగు మొ.వానికి సంబంధించి) సన్నని జిగట పోగులతో గూడు కట్టు, పట్టుకాయకట్టు. **3.** తరిమెనపట్టెడి యంత్రము (lathe) లేదా అటువంటి యంత్రములలో (గిన్నె మొ.గా) తయారగు. **4.** (fig.). కవిత్వము లేదా వ్యాసము మొ. వ్రాయు: (అట్లు, often *out* i.e. సుదీర్ఘముగా); ముఖ్యముగా, ~ *a yarn* (orig. naut.), కథచెప్పు. **5.** ~ *out*, (కాలము, వ్యక్తి జీవితము మొ.) చర్యలు మొ. వాని ద్వారా వ్యయముచేయు, ఖర్చుపెట్టు; వృత్తి మొ. వానిలో చర్యలు మొ. సాగించు; (crick.) spin bowling తో బంతిని గిరగిర తిరుగునట్లు విసరి బంతిని కొట్టువానికి ఓటమి నాపాదించి వెడలిపోవునట్లు చేయు. **6.** గిరగిర తిరుగజేయు, గిరగిర త్రిప్పు, వ్యక్తి లేదా వస్తువును దెబ్బతో వడిగా గుండ్రముగా తిరుగజేయు, as *sent him* ~*ning*. **7.** ఒకరకము గాలముతో (ప్రవాహములో, మడుగులో) చేపలుపట్టు. **8.** ‖ (sl.). పరీక్షానంతరము (అభ్యర్థిని) వలదని త్రోసివేయు. **9.** p.p. (sl.). అలసిపోయిన, అయిపోయిన. **10.** *Spun glass*, తీగలుగా కరుగనిచ్చి చల్లారిన పిదప వంపబీలగు గాజు; *spun gold, silver*, నేతకు వీలగునట్లు బంగారు, వెండి, తీగెలుగా తయారు చేయబడిన జంతారు; *spun silk*, నూలుతో కలిసిన చౌకబారు పట్టుతో తయారు చేసినది; *spun yarn* (naut.), పగ్గముగా పేనిన నూలుత్రాడు.

spin², n. మెలివేసినట్లు తిరుగుట, గుండ్రముగా తిరుగుట;(విమానయానము) పల్టీలు కొట్టుచు క్రిందికి దిగుట, ముఖ్యముగా రైఫిలు గుండు వలె రెండవసారి గుండ్రముగా తిరుగుట లేదా బిలియర్డ్సు లేదా టెన్నిస్ ఆటలో బంతిని ఏటవాలుగా కొట్టినపుడు బంతి గుండ్రముగా తిరుగుట; (crick.) బంతిని విసరునపుడు బంతికి కలుగజేయు భ్రమణము, (~ *bowler*,బంతిని భ్రమించునట్లు విసరు నైపుణ్యమున్నవాడు); వేగముతో కూడిన చిన్న పరుగు లేదా డ్రైవింగు, పడవనడుపుట, సైకిలుత్రొక్కుట మొ. వానిలో మోహము, as *went for a* ~; ~ *drier*, వేగముగా త్రిప్పుటచే తడి బట్టలను ఆరచేయు గాలినిండిన గుండ్రముగా తిరుగు పీపాయివంటి యంత్రము.

spinach, -age, n. ఆహారముగా పనికివచ్చు బచ్చలి, చుక్కకూర మొ. ఇతరకూరలు; ~ *beet*, ఆకుకూరవలె వాడుకొను ఒక దుంప. ~spinACEOUS a.

spinal, a. వెన్నెముక సంబంధమైన, as ~ *curvature, complaint*; ~ *column*, వెన్నెముక; ~ *cord*, వెన్నుపాము, వెన్నుపాము లోని గుండ్రని గొట్టమువంటి నిర్మాణము, కేంద్రనాడీ మండలములో ఒక భాగము.

spindle, n., & v.i. **1.** నూలువడుకు కదురు, చేతితో నూలువడుకు తకిలీ; నూలువడుకు యంత్రములో బాబిన్‌ను వహించిన కదురు; ఏదేని వస్తువు గుండ్రముగా తిరుగుట కాధారమైన అక్షము లేదా కదురు; *live* (revolving) ~, *dead* (non - revolving) ~; సన్నని వస్తువు లేదా వ్యక్తి; మారుచుండెడి నూలు కొలత. **2.** ~*-shanked*, పొడుగైన సన్నని కాళ్ళుగల; ~*-shanks*, సన్నని పొడుగు కాళ్ళుగల వ్యక్తి, ఊచ కాళ్ళుగల వ్యక్తి; ~*-shaped*, నడుమ గుండ్రముగా ఎత్తుగా నుండి రానురాను గుండ్రము ఎత్తు తగ్గుచు రెండు కొనలవరకు ఉండు ఆకారముగల; ~*-tree*, లేత ఆకుపచ్చ పూలుపూచు ఒక పొద వంటి మొక్క; దీని కొయ్యను కదుళ్ళుచేయుటకు ఉపయోగింతురు; spindlY² a., సన్నని, తేలికైన. **3.** v.i. సన్నగా ఒడ్డుపొడుగుగా పెరుగు.

spindrift, n. సముద్రపు సమతలమున నీచు తుంపర: ~ *clouds*, పలుచని మబ్బుతెరలు.

spin|e, n. వెన్నుపాము; (bot.) నిస్సారమగుటవలనగాని, మార్పువలనగాని కొయ్యవలె బిరుసై మొనతేలిన అవయవ భాగము; మొనతేలిన గట్టు; పుస్తకము అరలో ఉంచినపుడు పైకి కనిపించు అట్టభాగము; ~ *back*, లోపల లేదా వెన్నుపైనుండు పొలుసులకు ముందు ముండ్లుండు ఒకరకపు చేప. ~ED², ~OSE¹,~OUS, aa.,~OSITY n.

spinel, n. నియత స్ఫటికాకృతులలో లభించు వివిధ వర్ణములుగల ఖనిజముల రకములు; ~ *ruby*, ఖరీదుగల ఎర్రని కెంపు మాణిక్యము. [F]

spineless, a. వెన్నెముకలేని; (fig.) కుంటి, బలహీనమైన, స్వతంత్ర శక్తిలేని, సత్తువలేని; (చేపల విషయము) పొలుసులవద్ద ముండ్లులేని.

spinet, n. (hist.). ఒక్కొక్క స్వరమునకు ఒక్కొక్క తీగెగల చిన్న రెక్కవంటి సంగీత వాద్యవిశేషము. [obs. F]

spin|i-, comb. form of L *spina*, ముల్లు, వెన్నెముక, as ~*icerebrate*, మెదడు, వెన్నుపాముగల; ~*iferous*, ముండ్లుగల లేదా ముండ్లను ఉత్పత్తిచేసెడి. ~iFORM.

spinnaker, n. పందెపుఓడ, గాలికి ఎదురుగా పోవునపుడు ముందుభాగమున ఓడ స్తంభమునకు కట్టిఉండు పెద్ద తెరచాప.

spinner, n. కృదర్థములలో, ముఖ్యముగా; నూలువడుకు యంత్రము; తరిమెనపట్టు యంత్రము (lathe) లో పాత్రలు మొ. వాని ఆకృతిని కల్పించువాడు, (also ~ET¹ n.) సాలెపురుగు, పట్టుపురుగు మొ. వానిలో పోగులను ఉత్పత్తిచేసెడి అంగము.

‖ **spinney,** n. (pl. ~*s*). చిన్న అడవి, పొద.

spinning, n. కృదర్థములలో; ~*-house*, (hist.), వేశ్యలను సరిదిద్దు శిక్షణగృహము; ~*-jenny*, ఒక్కసారిగా ఎక్కువ నూలు పోగులను వడికెడి యంత్రము; ~*-machine*, ముఖ్యముగా నారను ఏకాండముగా అవిచ్ఛిన్నముగా వడుకు యంత్రము; ~*-wheel* (hist.), రాట్నము, చరఖా, ఇంటిలో నూలు వడుకు పరికరము.

Spinoz|ism, n. Spain దేశపు యూదు తత్త్వవేత్తయగు B. de Spinoza (d. 1677) ప్రతిపాదించిన సిద్ధాంతము, ఏకము, అనంతము అగు పదార్థము ఆత్మ, స్థిరమైనదని, భౌతిక ప్రపంచము, మనస్సు ఆ ఆత్మయొక్క విశేష

గుణములని, వ్యక్తులందరు మార్పుచెందెడి రూపములని తెల్పెడి సిద్ధాంతము. ~IST n., ~istIC a.

spinster, n. పెండ్లికాని వయస్సుమీరిన పిల్ల. ~HOOD n.

spinthariscope, n. Fluorescent వెలుగుచే ALPHA కిరణ కాంతికణములను చూపు (zinc) తుత్తునాగపు లోహపటలము.

spinule, n. (bot., zool.). చిన్నముల్లు. ~IFEROUS, ~OSE[1], ~OUS, aa. [L]

spiny, a. ముండ్లతోనిండిన, ముండ్లుగల ముఖ్యముగా జంతునామములలో, as ~*y crab, lobster, rat*; (fig.) కలవరపెట్టెడి, కష్టముకలిగించెడి, ముండ్లుగల. ~INESS n.

spiracle, n. (zool.). పురుగుల శ్వాసనాళము యొక్క వెలుపలి రంధ్రము, శ్వాసరంధ్రము, తిమింగలము మొ. వాని ముక్కు రంధ్రము. **spiraculAR[1], spiraculATE[2](2),** aa.

spiraea, n. తెలుపు లేదా ఎరుపు రంగు పూలు పూచు గులాబీజాతి మొక్క.

spiral, a., n., & v.t. & i. **1.** చుట్టగాఉన్న; గడియారపు స్ప్రింగువలె ఒక కేంద్రమునుండి యెడతెగకుండ చుట్టగాఉండి మరల వెనుకకు మరలు లేదా శంకువలె పైకిలేచునది; స్తూపమువలె క్రమముగా చుట్టుకొని సాగిపోవు, మరమేకు గిరలవలె సాగిపోవు చుట్టుగల; ~ *balance,* (~ ఆకారమునందుండు స్ప్రింగుతో బరువునుతూచు త్రాసు); ~ *wheel,* (అక్షమునకు కోణముగా కోయబడిన పండ్లుగల చక్రము). **2.** n. చదునైన లేదా యితరమైన చుట్టవంటి వంకర, ~ spring, ఆలుచిప్ప మొ. వానిలో చుట్టు పర్చడు మొ.; (fig.) క్రమముగా అభివృద్ధికరమైన హెచ్చుదల లేదా తరుగుదల (*the vicious ~ of rising prices and wages*). **3.** vb. చుట్టగా చేయు, చుట్టుగా కదులు. ~ITY n., ~LY[2] adv.

spirant, a. & n. (phonet.). గుర్తింపదగినట్లు ఊపిరి విడుచుటగల్గి వాగంగములు పూర్తిగ మూయబడక చాల సన్నిహితములుగ నుచ్చరింపబడు హల్లు, సాగింపదగిన (హల్లు) (cf. EXPLOSIVE), e.g. *f,v,th,dh,* & occas. *-w,y,* & others, ఊష్మవర్ణము, మన సంప్రదాయమున ఊష్మములు శ,ష,స,హ వర్ణములు.

spire[1], n., & v.i. & t. **1.** గోపురముమీద శంకు ఆకారముగ పైనుండు నిర్మాణము; చెట్టున కొమ్మలుచీలు భాగమునకు పైభాగము; ఏదేని గోపురాకారముగల పదార్థము, ఉదా. గడ్డి కాడ. **2.** v.i. పైకిపోవు. **3.** v.t. అట్టి శిఖరములతో అమర్చు. **spirY[2]** a. [F]

spire[2], n. సుడివలె చుట్టుకొనియుండు చుట్ట, చుట్ట, దీని మలుపులలో ఒకటి. **spirY[2]** a.

spirillum, n. (pl. *-la*). చుట్టలుచుట్టలుగా చుట్టుకొని ఉండు సూక్ష్మక్రిమివర్గము, ఆ వర్గమునకు చెందిన క్రిమి. [mod. L]

spirit[1], n. **1.** మానవునిలోని భౌతికముకాక జ్ఞానరూపమైన భాగము, జీవాత్మ; *in (the)* ~, అంతరంగికముగ, as *groaned in* ~; *was vexed in* ~, *shall be with you in (the)* ~. **2.** ఈ ఆత్మశక్తిగల వ్యక్తి, ముఖ్యముగా మానసిక లేదా నైతిక గుణములుగల వ్యక్తి, as *one of the most ardent ~s of his time, a meeting of choice ~s; a master-~,* ప్రతిభాశాలి,అధికారికమైన మొ. తెలివిగల వ్యక్తి. **3.** శరీరమునకు సంబంధించని వివేక విశిష్టమైన ప్రాణము, పిశాచము, అదృశ్యశక్తి, యక్షుడు, as *God is a* ~; *the Holy S*~ (త్రిమూర్తులలో మూడవ వాడు), *has seen a* ~; ~*s must have been at work*; ASTRAL ~*s*; FAMILIAR~; *peace to his departed* ~. **4.** వ్యక్తియొక్క మానసిక లేదా నైతిక స్వభావము లేదా గుణములు, as *a man of an unbending* ~; *the poor in* ~, సాధుజనము. **5.** ధైర్యము, ఆత్మనిశ్చయము, ఉత్సాహము, శక్తి, శౌర్యము, as *if you had the ~ of a mouse; do show a little ~; went at it with ~; infused ~ into his men; people of* ~. **6.** ఈ ఆత్మశక్తిని సమకూర్చు వ్యక్తి, (= *soul,* but. usu. w. adj.), as *was the animating ~ of the rebellion.* **7.** మానసిక లేదా నైతికస్థితి లేదా తీరు, మానసికస్థితి, as *took it in a wrong ~; depends on the ~ in which it is done; did it in a ~ of mischief, objections made in a captions* ~. **8.** శబ్దార్థమున కంటె విరుద్ధమైన తాత్పర్యార్థము, as *must consider the ~ of the law, not the letter; have followed out the ~ of his instructions.* **9.** జీవలక్షణము లేదా ప్రభావము, మానసికమైన లేదా నైతికమైన స్వభావము, as *cannot resist the ~ of the age* or *times.* **10.** (Formerly) ప్రధాన ద్రవ్యజాలమునకు భౌతికముకాని మూలకారణము; ANIMAL ~*s*; *high* or *great ~s,* సంతోషము మరియు ఉల్లాసము; *poor* or *low ~s,* దుర్గస్థితి, నిరుత్సాహము. **11.** (Usu. pl.) ఘాటైన, వడపోసిన సారాయి ద్రావకము, ముఖ్యముగా alcohol, e.g. బ్రాంది, విస్కి, జిన్, రమ్, as *glass of ~s & water*; ARDENT ~*s*; *touches no ~ but gin.* **12.** సారాయిలోని హరించిపోవు లక్షణము, ద్రవరూపమైన యౌషధము, tincture; ~*s of salt,* హైడ్రోక్లోరిక్ ఆసిడ్; ~ or ~*s of wine,* alcohol; METHYLATED ~. **13.** ~ *blue,* ఆల్కహాలులో కరుగు నీలిరంగు; ~ *duck,* తుపాకి మెరసిన మాత్రాన నీటిలో మున్కలువేయు ఒకజాతి బాతు; ‖ ~*-lamp,* (నూనెకుబదులు Alcohol తో వెలుగు దీపము); ~*-level,* సమాంతరమును- మట్టమును పరీక్షించుటకు సగము alcohol తో నింపిన గాజునాళము; ~*-rapper,* చనిపోయినవారి ఆత్మలు బల్లపై ధ్వనించు లక్షణములతో వారితో సంభాషించుదను వ్యక్తి; ~*-rapping*; ~*-room* (naut.), జీతములు బట్వాడాచేయు అధికారి సామగ్రిగది, తొలుత ~s దాచుటకు ఉపయోగింపబడినది.

spirit[2], v.t. పిశాచముల శక్తిచే శీఘ్రముగా లేదా రహస్యముగా అందజేయు (usu. *away, off,* etc.); వ్యక్తికి ఉల్లాసము కలిగించు (usu. *up*).

spirited, a. ఉత్సాహము గల, జీవకళ గల, ఉల్లాసము గల, చురుకైన, ధైర్యముగల, as *a ~ translation, attack, reply*; నిర్దిష్టమైన ఉత్సాహము గల, as *high, mean, proud, jealous, -~*; నిర్దిష్టమైన ఉల్లాసముగల, as *low-~.* ~LY[2] adv., ~NESS n.

spiritless, a. ధైర్యము, ఉత్సాహము, ఉల్లాసము లేని. ~LY[2] adv.

spiritoso, adv. (mus.). ఉత్సాహముతో. [It.]

spiritual, a. & n. **1.** భౌతికమునకు విరుద్ధమైన ఆత్మకు సంబంధించిన, ఈశ్వరేచ్ఛా ప్రేరితమగు ఆత్మసంబంధమైన, ఆధ్యాత్మికమైన, as ~ *life*; ఆధ్యాత్మిక సంబంధము గల జీవితము; దేవునినుండి ప్రారంభమగు, పవిత్రమైన, దివ్యమైన, ప్రేరితమైన, as ~ *songs*; *the ~ law*; *the ~ man,*

మానవుని అంతరస్వభావము, (also esp. in N.T.) మానవుని మరల జన్మింపజేయు. (opp. to *natural, carnal*); పవిత్రమైన లేదా మత సంబంధ విషయములకు సంబంధించిన, as *our ~ interests*; *~* (ecclesiastical) *courts*; *~ corporations*; *lords ~*, బ్రిటిషు రాజ్యసభ (House of Lords) లో ప్రతినిధులుగా నుండు మానసికౌన్నత్యముగల మతగురువులు, bishops & archbishops, cf. TEMPORAL. **2.** n. అమెరికాలోని నీగ్రోజాతివారి విలక్షణమైన ప్రార్థనాగీతము, (also *Negro~*). ~LY[2] adv., ~NESS n.

spirituall|ism, n. చనిపోయినవారు తమంతట తాము మనుజులకు కనిపించి సంభాషింతురను నమ్మకము, esp. (*modern ~ism*), ఆధ్యాత్మిక సభలలో ప్రేతాత్మ బల్లతట్టుట, వ్రాయుటల మూలమున తెలియజేయుట; spiritISM, spiritIST, nn.; (philos) భౌతిక పదార్థముకంటె భిన్నమైన ఆత్మ పదార్థ మొకటి కలదనియు, అది ఒక్కటే సత్యమైనదనియు చెప్పు ఆధ్యాత్మికవాదము, (cf. MATERIALISM). ~IST n., ~istIC a.

spiritualit|y, n. ఆధ్యాత్మికము, పారమార్థికము, (usu. pl.) చర్చికి, క్రైస్తవమతాచార్యునకు చెందినది, చెందవలసినది, as *the ~ies of his office*: *~y of benefices*, భూమి మొ.వాని 10 వ భాగము పన్ను.

spiritualiz|e, -is|e, v.t. (శీలము, వ్యక్తి, భావములు) ఆధ్యాత్మికము చేయు, ఆధ్యాత్మికముగా ఉదాత్తము చేయు; (rare) ప్రాణము పోయు, చైతన్యము కలిగించు, ఆధ్యాత్మికతను ఆపాదించు. ~ATION n.

spirituel(le), a. (ముఖ్యముగా స్త్రీలసంబంధముగా) సంస్కారముచేత, అందచందములచేత, మానసిక సౌకుమార్యముచేత గుర్తింపబడిన.

spirituous, a. Alcohol ఎక్కువగా గల, బట్టీపట్టిన, పులియపెట్టని, as *~ liquors* (also used loosely of beer etc.). ~NESS n.

spiritus, n. (Gk gram.). *~ asper, lenis,* = *rough, smooth,* BREATHING[1], కష్టముగా, సులువుగా ఊపిరిపీల్చు. [L]

spirivalve, a. నుడివలె తిరిగెచుట్టవలె చుట్టుకొనిఉన్న గుల్ల లేదా చిప్పగల, గుల్లసంబంధమైన చుట్టగల. [F]

spirketing, n. (naut.). ఓడలో నీళ్ళుపోవు మార్గములకు, త్రోవ, క్రింది గడపలకు మధ్య లోపలిభాగమున కొయ్యపలకల అమరిక.

spiro-[1], comb. form of Gk *speira*, చుట్ట, as *~ chaete*, గోపురాకారమున చుట్టలుగా ఉన్న సూక్ష్మక్రిములు.

spir|o[2]-, in comb. (irreg) = L *spiro* ఊపిరి, as : *~ograph*, ఊపిరి ఆడుటను గుర్తించు ఒక పరికరము, *~ometer*, *~oscope*, ఊపిరితిత్తుల శక్తినికొలుచు పరికరము; *~ometric* a., *~ometry* n.; *~ophore*, ఊపిరాడకపోయినపుడు ఉచ్ఛ్వాసనిశ్వాసములను కలిగించు పరికరము.

spirt, spurt, v.i. & t., & n. **1.** ధారారూపమున వేగముగా స్రవించు, అట్లు ద్రవమును మొ. స్రవింపచేయు. **2.** n. హఠాత్తుగా వేగముగావచ్చు ధార, ప్రవాహము.

spit[1], n., & v.t. **1.** మాంసమును నిప్పుసెగలో త్రిప్పుచు కాల్చుటకు ఉపయోగించు సన్నని కడ్డీ; skewer; మాంసమును వండునపుడు పూర్తిగా పట్టుకొనుటకు గుచ్చి మొనగల కొయ్య లేదా ఇనుపకడ్డీ; సముద్రములోనికి చొచ్చుకొనిపోయిన సన్నని భూభాగము, సన్నని ఇరుకైన నీటి ఒడ్డు. **2.** v.t. ఇనుపకడ్డీని (మాంసము మొ.) గ్రుచ్చు; (fig.) కత్తి మొ. వానితో గ్రుచ్చు, పొడిచివేసి కదలకుండచేయు.

spit[2], v.i. & t. (*spat* or arch. *spit*), & n. **1.** ఉమియు; (‖ *~ & polish*, సైనికుని పని మొ. వానిని మెరుగుచేయుట); నోటినుండి (ఉమ్మి, రక్తము, ఆహారము మొ.) బయటికి వదలు; (fig.) (ప్రమాణములు, బెదరింపులు) తీవ్రముగా ఉచ్చరించు, (*~ it out*, sl., బిగ్గరగా మాటాడుటకు, పాడుటకు హెచ్చరించుట); పిల్లి మొ. సంబంధము, fig. వ్యక్తికి కోపము, శత్రుత్వమును సూచించుటకు ఉమ్మునట్లు శబ్దముచేయు; (వానకు సంబంధించి) కొద్దిగా కురియు, (నిప్పు, క్రొవ్వువత్తి, పెన్నుకు సంబంధించి) మిణుగురులు వెదలించు, సిరా వెదజల్లు మొ.; *~ at* or *upon*, (fig.) అవమానపరచు; *~ fire*, అగ్నివలె మండిపడు స్వభావముగల వ్యక్తి, (also *~ devil*), తడి తుపాకిమందు నిప్పుపెట్టినపుడు ఉమియునట్లుండు శంకువు. ~tER[1] n. **2.** n. ~ting, (పిల్లికి సంబంధించి) ఈనుట, కొన్ని కీటకముల గ్రుడ్డు, ఉమ్మి; *the* (*very*) *~ of*, (అచ్చుమైన పోలికలుగల, నీటిలో నుండి ఊడిపడినట్లున్న, ప్రతిరూపమైన, as *he is the very ~ of his father*).

spit[3], n. పారలోతు (*dig it two ~s* or *~ deep*). [MDu.]

spitchcock, n., & v.t. **1.** చీల్చి కాల్చిన పాము ఆకారపు eel చేప. **2.** v.t. (eel చేప, పక్షి పీనిని) అట్లు చీల్చి కాల్చు.

spite, n., & v.t. **1.** పగ, ద్వేషము, as *did it from pure ~* or *in* or *out of ~*; అసూయ, as *has a ~ against me*; (*in*) *~ of*, అయినప్పటికిని. **2.** v.t. విఘాతము కలుగచేయు, అవమానపరచు, నొవ్వచేయు, as *does it to ~ me*; *cut off* one's *nose to ~* one's *face*, పగ లేదా ద్వేషస్వభావముచే తనకుతానే హానికలిగించుకొను. ~FUL a., ~fulLY[2] adv., ~fulNESS n.

spittle, n. లాలాజలము, ముఖ్యముగా నోటితో ఉమ్మిన ఉమ్మి.

spittoon, n. కళాచిక, ఉమియుటకుపయోగించు పాత్ర, సాధారణముగా గుండ్రని గరాటు ఆకారము వంటి పై భాగము గల మట్టి లేదా లోహపాత్ర, తమ్మపడిగ.

spitz, n. (Also *~-dog*) సన్నని కూచిమూతి గల ఒకజాతి చిన్న కుక్క, Pomeranian. [G]

‖ **spiv,** n. (sl). న్యాయముగా బ్రతుకుట వదలి ముఖ్యముగా దొంగ వ్యాపారము జరుగు బజారులో యుక్తులతో టక్కరిగా బ్రతుకు దుశ్శీలుడు.

splanchn|ic, a. ప్రేగులకు సంబంధించిన, ప్రేగులలోని; ~o- comb. form. ~oLOGY, ~oTOMY, nn. [Gk]

splash, v.t. & i., & n. **1.** (వ్యక్తి మొ. నీరు, బురద మొ. వాటితో) చల్లు, కొట్టు, పైన బురద, నీళ్ళు చల్లు, (వ్యక్తి మొ. పైన *about, on* or *over*, ద్రవము చల్లు); (ద్రవము విషయము) పై కెగురునట్లు లేదా చెదరిపడినట్లు వెదచల్లు, (వ్యక్తిని) ద్రవమును వెదచల్లచేయు, పైవిధముగ చల్లుచుపోవు, దాటిపోవు, make one's *way*, move *across, along*, etc. thus; నీరు చిందునట్లు నీటిలో అడుగువేయు, పడు, దుముకు మొ.; వెదచల్లబడిన ఆభరణములతో అలంకరించు. **2.** n. ~ing; చిందిన నీటిమొత్తము; శబ్దించునట్లు చిందించుట, as *we heard a ~*; WATER[1]-*~*; ‖ (colloq.) విస్కీ మొ. వాటిని పలుచన చేయు కొద్దిపాటి సోడానీరు మొ. (whisky మొ. వాటికి నీరు మొ.వి కలిపి గాఢత తగ్గించుట); వస్తువుల మీద చిందినప్పుడు ఏర్పడిన మురికి మచ్చలు; జంతువుల

చర్మముపై రంగుమచ్చల పొడలు; *make a* ~, (fig.) ఎక్కువ ఆసక్తిని ఆకర్షించు, కోలాహలము గావించు; సాధారణముగా బియ్యపుపిండితోనైన ముఖచూర్ణము; ~-*board*, లోపలి వస్తువులపై బురదనీళ్ళు పడకుండ బస్సులు మొ.వాని బండ్ల చక్రముల పైన, ప్రక్కల అమర్చిన పలక; ~*headline*, ముఖ్యముగా గమనించుటకు ఆకర్షించు పత్రికలలోని పెద్ద అక్షరములతో ప్రకటించిన వార్తాశీర్షిక. ~Y² a.

splasher, n. కృదర్థములలో; also గమన శక్తిగల యంత్రముల (మోటారుబండ్ల) చక్రములపై బురద పడకుండ కాపుదలకు అమర్చు పలక మొ.వి.; చేతులు కడుగుకొను తొట్టి అమర్చిన చోట వెనుకగోడపై నీరు చిందకుండుటకై అడ్డముగా అమర్చిన తెర.

splatter, v.i. & t. ఎడతెగని నీరు చిందు చప్పుడుచేయు; (ఒక భాషను లేదా abs.) అర్థముకాకుండ మాటాడు; ‖ ~-*dash*, శబ్దము, గడబిడ; ‖ ~-*dashes*, = SPATTER *dashes*.

splay, v.t. & i., n., & a. 1. క్రమక్రమముగా దూరమగు ప్రక్కభాగములతో (రంధ్రము) నిర్మించు (~*ed loop-hole, window, doorway*, గోడ ఒకప్రక్క వెడల్పుగానుండు కిటికీ, ద్వారము, (రంధ్రము, దాని పార్శ్వములకు సంబంధించిన)అట్టి ఆకృతితో అమర్చబడిఉండు లేదా అమర్చు; (గుర్రపుమూపు) కీలు స్థానము తప్పించు, తప్పు. 2. n. మరొక సమతలముతో అక్రమకోణముగా సమతలము చేయు, ఉదా. రంధ్రము అమర్చబడిన కిటికీ భాగము, కోటలోనుండు ఫిరంగులనుకాల్చెడి రంధ్రము. 3. adj. వెడల్పుగా, చదునుగా వెలుపలికి మరల్చిన; ~-*foot* n. & a., వెలుపలికి మరల్చిన వెడల్పైన చదునైన మెట్టు; ~*mouth*, వెడల్పునోరు, ముఖాకారమున వెడల్పుగా తెరచిన నోరు.

spleen, n. 1. ప్లీహము, వెన్నెముకగల ప్రాణుల రక్తమున కొన్ని మార్పులు కలుగజేయు అవయవము, ఉదర ప్రాణుల కడుపులో ఎడమ పార్శ్వమునందుండు అవయవము. 2. తక్కువ ఉత్సాహము, చెడ్డస్వభావము, పగ, as *a fit of* ~; *vented his* ~; ~-FUL, ~ISH¹, ~Y², aa., ~fulLY², ~ishLY², advv. 3. ~ *wort*, పూర్వము ప్లీహవ్యాధులకు ఉపయోగించెడి వనస్పతి వర్గమునకు చెందిన ఆకువిముక్క. ~-LESS a.

spleen|(o)-, comb. form of Gk *splen* spleen, as : ~*algia*, ప్లీహకోశమున నొప్పి; ~*algic* a.; ~*ectomy*, పైత్యకోశ ఖండనము; ~*itis*, పైత్యకోశము వాపు; ~*itic* a.; ~*ology*, పైత్యకోశ విజ్ఞానము; ~*ological* a.; ~*otomy*, పైత్యకోశమున చేయు శస్త్రచికిత్స.

splendent, a. (mineral, entom.). ఉజ్జ్వలమైన లోహకాంతిగల.

splendid, a. వైభవముగల, దివ్యమైన,సమృద్ధమైన, ఘనమైన, ప్రకాశించెడి, as *a* ~ *palace, gift, achievement, victory*; (వ్యక్తి, పరిసరములకు మొ.) కాంతిని కలుగజేయు; (colloq.) అద్భుతమైన, శ్రేష్ఠమైన, as *here is a* ~ *chance of escape*). ~-LY² adv. [F]

splendiferous, a. (colloq). దివ్యమైన.

splendour, n. గొప్పదైన లేదా మిరుమిట్లు గొల్పు కాంతి; ఉజ్వలము, వైభవము; (her.) *sun in* ~, (కిరణములుగల మానవముఖముతో చిత్రింపబడిన సూర్యబింబ చిత్రము).

splenet|ic, a. & n. 1. చెడ్డస్వభావముగల, చిరచిరలాడెడి; ~ICALLY adv.; ప్లీహ సంబంధమైన. 2. n. ప్లీహరోగమునకు మందు, ప్లీహరోగముతో బాధపడు.

splenial, a. (anat.). పంగలుతీరినదానివలె నుండు; ప్లీహస్నాయు సంబంధమైన.

splenic, a. ప్లీహసంబంధమైన, ప్లీహమున, as ~ *fever*, ప్లీహజ్వరము. splenOID a.

splenius, n. (pl. -*ii*). తలను వెనుకకు త్రిప్పుటకు కంఠమున కిరుపార్శ్వములందును, వెనుకభాగమునందుండు స్నాయువు. [Gk]

splenization, -is-, n. ఊపిరితిత్తిని ప్లీహము వంటి పదార్థముగ మార్చుట.

splice, v.t., & n. 1. దారములను పేని కొనలను ఒకటిగాచేర్చు; కొయ్యచెక్కలు ఒకదాని మీద ఒకటి ఉంచి అతికించుట; (colloq.) వివాహమున కలిసికొను, as *when did he* or *they get* ~*d?*; ~ *the* MAIN² *brace*. 2. n. రెండు పగ్గములను పేనుటగాని రెండు చెక్కపలకలను అతుకుటవలనగాని అయిన కలయిక; EYE¹-~; *sit on the* ~ (crick., sl.), జాగ్రతగా రక్షించుకొనుచు ఆడు, రాతిగోడ.

spline, n., & v.t. 1. కడచీల, చిన్న కొయ్యముక్క, రైలుమార్గపు పనిలో పెద్ద వంపులు తీర్చుటకు ఉపయోగించు వంచుటకు వీలైన వెలుచని కొయ్యబద్ద లేదా రబ్బరుముక్క. 2. v.t. అట్టిదానితో అమర్చు.

splint, n., & v.t. 1. విరిగిన ఎముకను పూర్వ స్థానమున నిలుపుటకు కట్టు గట్టి లేదా నమ్యమైన వెదురుబద్ద లేదా బుట్టలల్లుటకు ఉపయోగించు వెదురుబద్ద మొ.; (anat., also ~-*bone*), గుర్రము ముంగాలి వెనుకభాగమునందుండు రెండు చిన్న ఎముకలలో ఒకటి; (మానవునిలోని) బహిర్జంఘాస్థితో ఎక్కువ సామ్యసంబంధముగల నాళాస్థి, దండాస్థి, fibula; వ్యాధిగలన గుర్రము కాలిపై ఏర్పడు గ్రంథి; ~*coal*, ఒకరకము రాతిని బొగ్గు, cannel coal. 2. v.t. విరిగిన అవయవములను మొ. ని ~లతో కట్టు.

splinter, v.t. & i., & n. 1. పొడగైన సన్నని బద్దలుగా చీల్చు; (t. & i.) చీలు, చిన్నముక్కలగు. 2. n. కొయ్య, రాయి మొ. వానినుండి చీల్చిన సన్నని బద్ద లేదా ముక్క; ‖ ~-*bar*, గమనమునకు తోడ్పడు బండికంటి కాడాంముగనుండు అడ్డకమ్మి-ఇరుసు; ~-*bone*, జంఘాస్థి; ~ *party* (pol.), పెద్ద పక్షమునుండి విడిపోయిన చిన్న పక్షము, ముఖ్యముగా సంఖ్య చాల కొద్దిగా నున్నప్పుడు; ~-*proof*, ఫిరంగిగుండ్లు లేదా బాంబులను నిరోధించునది.

splintery, a. బద్దలకు, ముక్కలకు, చెక్కలకు సంబంధించిన, వానివంటి; అట్లు ముక్కలయ్యెడు.

split¹, v.t. & i. (*split*). 1. పగులగొట్టు, ముక్కలుగా పగులగొట్టబడు. 2. మందము మొ. వానిని భాగములుగా విభజించు, as ~ *it into three layers*; *the job, sum*, etc., *was* ~ (usu. *up*) *among* 6 *of us*, ~ *one's vote*, ప్రత్యర్థికి ఓటునిచ్చు; ~ *the difference*, ఉద్దేశించినవానిలో తక్కువదానిని గ్రహించు; ~ *hairs*, అతిసూక్ష్మముగా విశ్లేషించు, సూక్ష్మముగా పరిశీలించు. HAIR-~*ing*. 3. అనుకూలింపని శత్రుపక్షము వారిని విభజించు; (t. & i.) (ఏదేనొక ప్రశ్న విషయమున). 4. (~ *one's sides* or intr.), ప్రక్కలు చెక్కలగునట్లు నవ్వు; *side*-~*ting* a. & n., *side*-~*ter*, హాస్యము, ఛలోక్తులు విసరువాడు; *head is* ~*ting*, తల బ్రద్దలయిపోవుచున్నది: బ్రద్దలగు తలనొప్పి. 5. ~ *on* (sl.), దుష్కృత్యములందు సహాయముచేయు మొ. వాని

రహస్యములను వెల్లడిచేయు. 6. ~ *cloth* (surg.), ముఖ్యముగా తల, ముఖము-వీని యందు కట్టకట్టుటకు పొడుగు గుడ్డను పెక్కు పీలికలుచేసి వానితోకట్టు కట్టు; ~ *gear, wheel,* ఇరుసు బ్రద్దనుండి విడతీయుటకు వీలుగా రెండు సగభాగములుగా చేయబడిన గేరు, చక్రము; ~ *infinitive,* (ఆంగ్ల భాషలో తుమున్నర్థమైన *to* అను పదము నకు, క్రియావాచకమునకును మధ్య క్రియా విశేషణమును (adverb) ప్రయోగించుట, e.g. *seems to partly correspond*); ~ *moss,* పక్వమైనపుడు విస్తరించు ఒకరకము ప్రాచి; ~ *peas(e),* వంటకు వీలుగా ఎండించి రెండుగా పగులగొట్టబడిన పప్పులు; ~ *personality,* ఒకరకము మానసికావస్థ, esp. schizophrenia and hysteria; ~-PIN[1]; ~*ring,* (సాధారణముగా తాళముల గుత్తికి వాడు ఉక్కు ఉంగరము); ~ *second,* చాల కొద్దికాలము, క్షణము; ~ *shot, stroke,* croquet ఆటలో ఒక బంతి మరొకబంతిని తగిలినపుడు అవి వేరువేరు వైపులకు పోవునట్లుకొట్టు దెబ్బ. (-)~tER[1] (1,2) n.

split², n. 1. చీలుట, పగులు,చీలికబీటువారుట. 2. పక్షములుగా వేరగుట, అంతఃకలహము, జగడము. 3. బుట్టలల్లు పనికి బుట్టభాగముగా వాడుటకు చీల్చిన నార; మగ్గమునందు ఒక్కొక్క పట్టె గాడున్న ఉక్కు లేదా ప్రేము బద్ద మొ. చీల్చిన తోలు పొరలలో ఒక్కొక్క దాని మందము. 4. (faro అను పేకాటలో) పణములు విభజింపబడుటకు సమానమైన విలువగల రెండు ముక్కలను త్రిప్పుట. 5. సగము సోడానీరు సగము సారాయి. 6. pl. కాళ్ళు చాచుకొని నేలమీద కూర్చుండు యుక్తి, as *do the ~s.*

splosh, n. (colloq.). కటాలున ఒలకబోసిన నీరు లేదా జారవిడిచిన నీరు; ‖ (sl.) ధనము.

splotch, splodge, nn. పూత, మరక, మచ్చ. **splotchY²** a.

***splurge,** n., & v.i. ఆర్భాటము, ఆర్భాటముచేయు.

splutter, v.i. & t., & n. = SPUTTER. ~ER¹ n.

Spode, n. అందమైన కుమ్మరిపని, కుండలు వగైరా. [J. ~, maker, d. 1827]

spoffish, a. (sl.). సందడిచేసెడి, ఆర్భాటము చేసెడి.

spoil, n. 1. (Usu. pl. or collect. sing.) యుద్ధములో శత్రువులనుండి గ్రహించిన దోపుడుసొత్తు; (fig.) లాభము, పోటీలో లాభకరముగా సంపాదించిన సొమ్ము మొ., (joc.) బహిరంగ కార్యాలయపు మొ. పదవుల ప్రతిఫలము లేదా ఆదాయము. 2. *~*s system,* ఎన్నికలలో విజయము పొందిన పక్షమునకు చెందిన వ్యక్తులకు కొన్ని పదవు లను ప్రత్యేకించి యిచ్చు అలవాటు, పద్ధతి; ~*sman,* పైవిధానమును బలపరచు వ్యక్తి లేదా దానివలన లాభముపొందు వ్యక్తి. 3. ~*-five,* పేకాటలో ఒక్కొక్కనికి ఐదేసి ముక్కలు పంచిపెట్టి ఆడు ఆట. 4. త్రవ్వకాలలో త్రవ్వి పైనపోసిన మట్టి.

spoil², v.t. & i. (~*t* or ~*ed*). 1. (arch., literary; never ~*t*). కొల్లగొట్టు, బలాత్కారముగనో, దొంగతనముచేతనో వ్యక్తిని దోచుకొను, as ~ *the Egyptians* (సహజ శత్రువులని భావింపబడిన వ్యక్తులను; *Exod.* xii. 36). 2. ఒక వ్యక్తి గుణములను లేదా సుఖమును చెడగొట్టు, as *was quite ~t by the rain, will ~ all the fun, always ~ a joke in the telling, the news ~t his dinner, ~* one's *beauty for him* (నల్లని కన్ను మొ. వానితో). 3. ఎక్కువగా ముద్దుచేయుటచే - ఇష్టప్రకారము వదులుటచే వ్యక్తి శీలమును చెరచు, as *spare the rod & ~ the child, are determined to ~ me, is the ~t child of fortune.* 4. (sl.). వ్యక్తిని వికలాంగుని చేయు లేదా చంపు లేదా నశింపజేయు. 5. పండు, చేపలు మొ. వాని విషయము,fig.(హాస్యము మొ.) క్రుళ్ళు లేదా చెడిపోవు, as *will not ~ with keeping,* (ఒక భాగమున మాత్రము) *dog is ~ing for a fight* (తయారగు, తొందరపడు). 6. ~*-sport,* వినోదమును చెడగొట్టువాడు. ~ER¹ n.

spoilage, n. ముద్రించుటలో పాడైన కాగితము.

spoke¹, n., & v.t. 1. బండిచక్రము అక్షము నుండి అంచువరకు వ్యాపించియుండు కమ్మి-బండిచక్రపు ఆకు; ~WISE adv.; నిచ్చెన మెట్టు, ఓడనడుపు చక్రములోని ఒక్కొక్క పిడి; ముఖ్యముగా కొండ దిగునపుడు శకటములకు చక్రము అటునిటు తిరుగకుండ నిరోధించు కమ్మి, as (fig.) *put a ~ in* person's *wheel,* వ్యక్తికి కార్యభంగము కలిగించు; ~*-bone,* ముంజేతియొక్క radius అను ఎముక; ~*shave,* రెండు పిడులకు మధ్య ~గా వాడబడు చిత్రిక పట్టిన కొయ్యముక్క, వంపుగల పనియందు వాడునది. 2. v.t. బండిచక్రమునకు ఆకులు అమర్చు, చక్రమును ఆకులతో పరిక్షించు; *spoking-machine,* బండిచక్రపు ఆకులకు ఒకేరకపు వంపును కలిగించు యంత్రము.

spoke², spoken, -spoken. See SPEAK.

spokesman, n. (pl. *-men*). ఇతరులకొరకు మాటాడువాడు, ప్రతినిధి.

spolia opima, n. (Rom. ant.) ద్వంద్వ యుద్ధములో రోమన్ సేనాధిపతి శత్రువునుండి లాగుకొనిన ఆయుధములు; (fig.) శ్రేష్ఠమైన పరాక్రమ కృత్యము లేదా విశిష్టత. [L]

spoliation, n. దోపిడి, కొల్లగొట్టుట, ముఖ్యముగా పోరుసల్పువారు ఏ పక్షమునకును చెందని తటస్థుల ఓడలను కొల్లగొట్టుట, (fig.) బలాత్కారముగా లాగికొనుట; (eccl.) హక్కు కలిగినట్లు నటించి మఠపు ఆస్తిని అపహరించుట, *writ of ~* (అట్లు అపహరించిన ఆస్తిని రాబట్టుకొనుటకు అధికారి పంపిన ఆదేశ పత్రము); (law) సాక్ష్యమునకు ఉపయోగ పడకుండుటకై పత్రమును నాశముచేయుట, ఛిన్నభిన్నములుగా చింపివేయుట లేదా మార్పుచేయుట. **spoliatOR** n., **spoliatORY** a.

spondaic, a. రెండు గురువులకు సంబంధించిన 6 గణముల పాదములలో 5 వది, రెండు గురువులు గణముగాగలది. [F]

spondee, n. రెండు గురువులుగల ఛందో గణము.

***spondulicks,** n. pl. (sl.). ధనము.

spondyl(e), n. వెన్నెముకలోని కీలు, వెన్నెముక. ~(o)- comb., form.

sponge¹, n. 1. శరీరమంతట రంధ్రములుగల ఒక తక్కువజాతి జలప్రాణి. **spongoLOGIST, spongoLOGY,** nn. 2. స్పాంజి లేదా స్పాంజి సమూహాము యొక్క అస్థిపంజరము; (**spongiFORM** a.), ముఖ్యముగా స్నానము చేయునపుడు నీటిని పీల్చునదిగను, సమతలము మొ. వానిని శుభ్రపరచుటకును ఉపయోగించు సాగెడు స్పాంజి; *throw up the ~,* (ముష్టియుద్ధ మల్లుడు, వాని సేవకుడు వీరికి సంబంధించిన) ముష్టియుద్ధమున ఓటమిని సూచించుటకు ~ని పైకెగురవేయుట; (fig.) పోటీ

నుండి విరమించుట, తానుగా చిత్తయినట్లు, ఓడింపబడినట్లు అంగీకరించు: *pass the ~ over*, హానికర కృత్యములను మొ. వానిని మరచిపోవుటకు అంగీకరించు. 3. ద్రవపదార్థమును పీల్చు స్పాంజివంటి పదార్థము, ఉదా. పులిసి ఉబ్బిన పిండి; ~-cake, శస్త్రచికిత్సలో ద్రవమును పీల్చు అట్ట పదార్థము, తుపాకి రంధ్రమును శుభ్రపరచుటకు ఉపయోగించు పదార్థము, ఇనుము లేదా ఇతర లోహమును పరిశుభ్రస్థితిలో శుభ్రపరచు పదార్థము. 4. (fig.) పరోపజీవి, ఇతరుల ఖర్చుతో జీవింప యత్నించు వ్యక్తి, పరాన్నభుక్కు. 5. ~-BATH; ~-*cake*, స్పాంజివంటి చిన్న రొట్టె; ~ *cloth*, మెత్తని పలుచగా నేసిన ముడుతల గుడ్డ; ~ *cucumber*, *-gourd*, *vegetable* ~, Turkish Bath లో రబ్బరు వలెను లేదా తుండుగుడ్డవలెను వాడు ఒక రకము మెత్తని కాయ, లూఫా బ్రష్ వంటిది; ~ *tent*, గాయము మొ. తెరచి ఉంచుటకై గట్టిగా ఒత్తబడిన స్పాంజి; ~-*tree*, గుండ్రని తలలు వాసనగల పచ్చని పూలుపూచు ఒకరకపు ముళ్ళుగల ఉష్ణమండలపు మొక్క.

sponge^2, v.t. & i., & n. 1. స్పాంజితో తుడుచు, శుభ్రముచేయు; స్పాంజితో తూము నీటిని శరీరభాగములు మొ.వానిపై (often *down*, *over*) పడచేయు; (వ్రాత, fig. వస్తు విషయమైన జ్ఞప్తి మొ. వానిని (usu. *out*) స్పాంజితో తుడిచివేయు; స్పాంజితో (నీరు మొ.) పీల్చుకొను, గ్రహించు; స్పాంజులను సంగ్రహించు; పరోపజీవనకళలచేసంపాదించు; ~ *on*, ఒకని నాశ్రయించి జీవించువానివలె బ్రతుకు, (ఒక వ్యక్తిపై) నీచముగా ఆధారపడి ఉండు. 2. n. స్పాంజితో స్నానము చేయుట, as *had a ~ down*. **spongER^1** (1,2) n.

sponging, n. కృదర్థములలో; ~-*house* (hist., in arch. sense *squeezing*), నిర్బంధింపబడిన ఋణగ్రస్తునకు తాత్కాలికపు బసయగు అమీనా యిల్లు.

spongiopiline, n. సముద్రపు పాచి యగు స్పాంజి, నార, రబ్బరు కలిపి పుండుకు కట్టుటకు ఉడకబెట్టు పిండికి బదులుగా వాడు పదార్థము.

spongy, a. స్పాంజివంటి; సూక్ష్మరంధ్రములు గల; అణచదగిన స్థితి, స్థాపకగుణము గల, స్పాంజివలె పీల్చుకొను గుణము గల; (లోహమునకు సంబంధించి) సూక్ష్మముగా విభజింపబడిన, విడిగా అంటుకొనునట్టి. ~iNESS n.

sponsion, n. వేరొక వ్యక్తికి జామీనుగా నిలుచుట; (internat. law) ప్రత్యేకముగా అధికారమును పొందకయే ప్రతినిధి తన రాష్ట్రము తరపున చేసికొను ఒడంబడిక.

sponson, n. యుద్ధనౌకలో ఫిరంగులు తుపాకులు ముందు, వెనుకల కాల్చుటకు అనువుగ పార్శ్వమున పొడుచుకొని వచ్చియుండు భాగము; ఓడను నడుపు చక్రముండు పెట్టె వంటి భాగమునకు (paddle-box) ముందు వెనుకనుండు త్రికోణాకారపు రంగస్థలము.

sponsor, n., & v.t. 1. ధర్మపిత, ధర్మమాత; వేరొకనికి పూచీపడు వ్యక్తి; డబ్బు చెల్లించి దూరశ్రవణ, దూరదర్శన యంత్రముల ప్రసారణము ద్వారా తన సరుకులను ప్రకటింపచేయువాడు. 2. v.t. జామీనుగానిలుచు. **sponsorIAL** a., ~SHIP n.

spontaneous, a. 1. బాహ్యప్రేరణకారణము లేకయే చేయు, చేయబడు, సంభవించు; తనకుతానే, ఇతర ప్రేరేపణ లేకుండ, as *made a ~ offer of his services*; (హఠాచ్చలనము మొ. వానికి సంబంధించి) మనఃపూర్వకముగా కాక; కృషి లేకయే సహజముగా పెరుగుట; (biol., మొక్కలతో నిర్మాణవిషయకమైన, ముఖ్యముగా చిన్న జంతువులలో స్నాయుసంచలనమునకునుసంబంధించిన) పుట్టుకతోపుట్టిన, తనంతటతానే, ఉద్దేశపూర్వకముగ ప్రేరేపబడని; (శారీరక సంచలనములు, సాహిత్యశైలి మొ.వాని విషయము) సహజసుందరము, ప్రయత్న లభ్యముకాని. 2. ~ *combustion*, ఖనిజమైన లేదా ఉద్భిజ్జమైన పదార్థము, ఉదా. తైలముతోతడిపిన గుడ్డపేలికల రాశి, రాతిని బొగ్గు తడిది, శీఘ్రముగా భస్మమగుటవలన కలిగిన వేడిచే భగ్గున మండుట; ~ *generation*, నిర్జీవపదార్థములనుండి సజీవపదార్థముల ఉత్పత్తి. (కొన్ని కలయికల యందు సూక్ష్మక్రిములుండుటచే, జీవమున్నట్లు కనబడుటచే); ~*suggestion*, (అనేకాభిప్రాయములలో ఆలోచింపకుండ తటాలున చెప్పు సలహా). **spontaneITY**, ~NESS, nn., ~LY^2 adv.

spontoon, n. (hist.). బ్రిటిషు పదాతిదళోద్యోగులు వాడుచుండిన ఒకరకపు బల్లెము.

spoof, v.t. & n. (sl.). మోసపుచ్చు(ట), దగాచేయు(ట), ఎగతాళికి మోసపుచ్చు(ట), (attrib.) కల్పితము. ~ER^1 n.

spook, n. (joc.). పిశాచము. ~ISH^1, ~Y^2, aa.

spool, n., & v.t. 1. నూలు, ఫొటోగ్రాఫు ఫిల్ము మొ.వి చుట్టెడు పంకెకోల. 2. v.t. పంకెకోలపై చుట్టు.

spoon^1, n., & v.t. & i. 1. చెంచా, ద్రవరూపమైన ఆహారమును నోటికి అందించుటకనుకూలమైన సాధనము, సాధారణముగా వెండి లేదా వెండిపూత గల లోహముతో చేయబడినది, (*tea*, *dessert*, *table*, -~, చిన్నది, నడిమిది, పెద్దది అను ప్రమాణములతో కొలతలకు వైద్యమున గుర్తింపబడినది; APOSTLE ~, EGG^1, *salt*, *mustard*, -~; *marrow*-~, ఎముకలోని మజ్జను తీయుటకు ఉపయోగించు చెంచా), వంట మొ. వానికి ఉపయోగించు కొయ్యతోను, ఇనుముతోను చేయబడిన గరిటెలు; BORN *with silver ~ in mouth*, *long ~ & the devil* (see SUP); *wooden ~*, Cambridge విశ్వవిద్యాలయములో చివరివాడుగా గణితశాస్త్రమున పట్టభద్రుడైన వానికిచ్చు బహుమానరూపమైన కొయ్యగరిటె, (hist.); (fig.) మూఢబహుమానము; EGG^1-&-~ *race*, ~ ఆకారము గల పడవ నడుపు తెడ్డు, golf ఆటలో ఉపయోగించు ~ వంటి గద. 2. ~ (*-bait*), చేపలు పట్టుటకు కాంతిమంతమై చుట్టును తిరిగెడి లోహపు ముక్క, ఎరగా వాడబడునది; ~ *beak*, *-bill*, చెంచా వంటి ముక్కులు గల పక్షి జాతులు; ~*-drift*, see SPINDRIFT; ~*-fed*, (fig.), (పరిశ్రమలు మొ. వానికి సంబంధించి) ధనసహాయమున గాని, దిగుమతి సుంకములను తగ్గించుటవలన గాని కృత్రిమముగా ప్రోత్సహింపబడిన పరిశ్రమ, (విద్యార్థివిషయము) విషయము వల్లె వేసిన విద్యార్థి; ~*-meat*, ద్రవరూపమైన ఆహారము, పసిపాపలకొరకైన ఆహారము. (also fig.); ~*-net*, చేపలు పట్టువారు ఉపయోగించు చిన్న వల. 3. vb. ద్రవము మొ. వానిని చెంచాతో (usu. *up*, *out*) తీసికొను; ~-bait తో చేపలు పట్టు; (croquet) త్రోపుడు దెబ్బ కొట్టు; (crick.) మెల్లగా (బంతిని) కొట్టు, bat తో బంతిని (పట్టుకొనుటకు వీలగునట్లు) కొట్టు. (-)~FUL n.

spoon^2, n., & v.i. & t. (sl.). 1. అవివేకి,

విపరీత ప్రేమికుడు; *be ~s on*, పిచ్చి ప్రేమలో పడు. 2. vb. రసికుడుగా మెలగు, పడుచుపిల్ల మొ.వాని విషయమున అట్లు ప్రవర్తించు.

spooner(ism), n. రెండు, అంతకంటె ఎక్కువ పదముల మొదటి అక్షరములు మొ. ఆకస్మికముగా తారుమారగుట, (e.g. *has just received a blushing crow, for real enjoyment give me a well-boiled icycle*).

spoon|y, a. & n. (sl.). 1. మృదువైన, అవివేకి అయిన; రసమయమైన, రసికుడైన, మధురమైన (*up*)*on*. 2. n. సాధు అవివేకి. ~iLY² adv., ~iNESS n.

spoor, n., & v.t. & i. 1. వేటలో జంతు మార్గము, జంతువును పసికట్టుట. 2. vb. అట్లు పసికట్టి జంతువును అనుసరించు. ~ER¹ n. [Du.]

sporadic, a. అక్కడక్కడ సంభవించెడి, వేరైన, చెదరుమదరుగా. ~AL a. (rare), ~alLY² adv., ~alNESS n.

sporangium, n. (bot.). బీజదళకోశము.

spore, n. (Bot., in cryptogamous plants, వనస్పతులందు, పుష్పించకయే ఫలించునవి). వేరే స్వతంత్రముగా వృద్ధిపొందగల ఒక జీవాణువు; (biol.) నూతనవ్యక్తిగ పరిణమింపదగిన అతి సూక్ష్మజీవాణువు; (fig.) బీజము, దేనినైనను అంకురము.

spor|o-, comb. form of Gk *spora* SPORE, as: *ogenesis*, బీజాణు జననము; ~*ogenous*, బీజాణువులను పుట్టించెడి.

sporran, n. Scotland లో పర్వత ప్రాంతము వారు మోకాళ్ళవరకు ధరించు అంగీ ముందరి భాగమున ధరించు సంచి. [Gael.]

sport, n., & v.i. & t. 1. వినోదము, ఆట, కేళి; *in ~*, హాస్యముగా; *make ~ of*, హాస్యముగామారు, హాస్యముచేయు; *be the ~*, (ఆటవస్తువు, గురి) *of Fortune*, etc., వినోదము, కేళి; బాహ్యవినోదము, ఉదా. వేట, చేపలుపట్టుట, పరుగెత్తుట మొ. పందెము వేయుట; *have good ~*, ముఖ్యముగా వేటలో కాల్చునపుడు మొ. సంచి, బుట్ట కాల్చబడినవాని మాంసముతోనింపు; *athletic ~s*, పరుగిడుట, దుముకుట, బరువును విసరుట మొ. ఈ క్రీడలలో వ్యాయామపరులు పందెమున పోటీలో పాల్గొనుటకు కలియుట, as *school ~s*, *inter-university ~s*, (~*s coat, jacket*, స్వేచ్ఛగా చలింపచేయునవి; ~*s field*; ~*s car*, పందెములకొరకు); జంతువు, మొక్క సాధారణ పద్ధతినుండి తటాలున మారుట; (sl.) మంచివాడు, వేటకాడు, వ్యాయామపరుడు; ~*sman*, ~*swoman*, వ్యాయామాదులు నేర్చిన వ్యక్తి, ముఖ్యముగా వేట, తుపాకికాల్చుట, చేపలు పట్టుటలయం దానక్తిగల వ్యక్తి; (fig.) జీవితమే ఒక క్రీడ అని భావించి, అందు శత్రువులకు న్యాయము జరుగనీయవలయునను వ్యక్తి, ధైర్యముగా ఆడసిద్ధముగా నున్నవాడు; ~*smanship* n.; ~*sman-like*, ఆటగాని యోగ్యత కల్గిఉండు. 2. vb. తనకుతానే ఆడుకొను, వినోదక్రీడలలో పాల్గొను; (part.) ~ నందు ఆసక్తమగు, as *a ~ing man*, ~smanlike, as ~*ing conduct*, ~*ing offer*; ~ingLY² adv.; (bot., zool.)వినోదమగు, వినోదమును కలిగించు; ధరించు, ప్రదర్శించు, కలిగించు ముఖ్యముగా ఆడంబరముగా, as ~*ed a gold tie-pin*; || ~ one's OAK.

sportine, a. క్రీడాసక్తమైన. ~LY² adv., ~NESS n.

sporul|e, n. జీవకణము, అతిసూక్ష్మ జీవకణము. ~AR¹ a. [F]

spot¹, n. నిర్దిష్టస్థలము, నిశ్చితమైన ప్రాంతము, as *dropped it on this precise ~, the ~ where William III landed; a tender ~*, (fig.)ఒకనికి కోపముకలిగించు విషయము. 2. రంగు, నేత మొ. వానిచే గుర్తింపదగిన ఒక సమతల భాగము, సాధారణముగా నిడుపుగీరలు చారలుగాక గుండ్రముగా చాల దూరము వ్యాపింపని మచ్చ. చిన్న గుర్తు లేదా మచ్చ, మొటిమ, as *a blue tie with pink ~s*, SUN-~; *can the* LEOPARD *change his ~s ?*; (fig.) నైతిక కళంకము, మచ్చ, as *without a ~ on his reputation*. 3. చేపలలో, పెంపుడు పావురములలో కొన్ని రకములు. 4. (sl.). విజయమొందిన మొ. వానిని గుర్తించు చేష్ట; అట్లు గుర్తింపబడిన గుర్రము మొ.; అట్లుపెట్టిన మచ్చలు గలది. 5. (colloq.). ఏదైనను స్వల్పప్రమాణము, (*a ~ of leave, lunch*); ఒక పానీయము. 6. (billiards). బిల్ల ప్రక్కలకు సమమైన దూరమున ఒక్కొక్క కొనయందుండు స్వల్పమైన నల్లని మచ్చ; || ~-*stroke*, Billiards ఆటబిల్లపై పవిత్ర స్థలమునకు చాల దూరమునుండు గుర్తునమంచబడినపుడు ఎర్రబంతిని కొట్టు దెబ్బ; || ~-*barred game*, వరుసగా ~ దెబ్బలు అనుమతింపని ఆట; ~ (*-ball*), నల్లమచ్చచే రెండవ బంతినుండి గుర్తింపదగిన తెల్లబంతి. 7. *On the ~*, ఆలస్యములేకుండ లేదా స్థలము మార్పులేకుండ, అప్పటికప్పుడే; (వ్యక్తి విషయము) బాగుగా మేల్కొనిఉన్న,సందర్భమునకు తగినట్లు, ఆట మొ. వానిలో మంచి స్థితిలోఉండు; *put on the ~* (sl.),రహస్యముగా పైబడి హత్యగావించు విషయమున నిర్ణయించు. 8. (commerc.). ~ *cash, cotton, wheat, prices*, (అమ్మకముకాగానే రొక్కము చెల్లించు లేదా వెంటనే విడుదలచేయు); ~*s*, అప్పటికప్పుడే రొక్కము పుచ్చుకొని అమ్మె సరుకు. 9. ~ *light*, (theatr.), నిర్దిష్ట నటునిపై ప్రసరింపబడిన కాంతిపుంజము లేదా ఈ కార్యమునకు ఉపయోగించు పరికరము (projecter), (also fig., as LIMELIGHT). ~LESS, ~tY², aa., ~lessLY² adv., ~lessNESS, ~tiNESS, nn.

spot², v.t. & i. 1. మచ్చలతో గుర్తించు, మరకచేయు, మురికిచేయు, (lit., & fig. శీల విషయము మొ.); (పదార్థము మొ. విషయము) మచ్చలచే గుర్తింప వీలగు. 2. (colloq.). పోటీలో గెలుపొందు వ్యక్తిని మొ. గుర్రమును మొ. పందెము సందర్భమున జయమొందగల(డు/దు) అని ముందుగా ప్రత్యేకించి ఉంచు; ఒకరి జాతీయత మొ. వానిని కనుగొను, గుర్తించు, as ~*ted him at once as an American, can always ~ a dun*. 3. (mil.). విమానమునుండి శత్రుస్థావరమును ఫలానాచోటు అని గుర్తించు; ~tER¹ n.,అటువంటిపనికి నియుక్తుడైనవైమానికుడు, విమానములను గుర్తించుటలో శిక్షణ పొందిన వ్యక్తి. 4. (p.p.). మచ్చలచే గుర్తింపబడిన ముఖ్యముగా జంతువుల పేళ్ళు; || ~*ted dog* (sl.),=PLUM *duff*; ~*ted fever*, మస్తిష్క మేరుతానికాశోధ, ఒకరకపు జ్వరము, cerebro-spinal meningitis. ~tedNESS n.

spouse, n. భర్త లేదా భార్య.

spout, v.t. & i., & n. 1. విసర్జించు, ధారగా చిమ్ము, as *blood ~s from wound, wounds ~ blood, whale ~s water*; (పదార్థములు మొ. or abs.) ఏకధాటిగా ఉచ్చరించు, ప్రసంగించు; (sl.) కుదువపెట్టు,

2. n. టీపాత్ర, నీళ్ళకాచు పాత్ర-kettle, పైకప్పు జలదారి మొ. నుండి నీరు స్రవించు పొడవైన గొట్టము; కుదువ వ్యాపారి అంగడిలో పాత్రలోనికి వస్తువులను వేయుటకు ఉంచిన పటవాలు నిడుపాటి తొట్టి, as *his watch is up the* ~ (కుదువలో); ద్రవము లేదా ధాన్యము మొ. ధార, వరుస; WATER[1]. ~; (also ~*-hole*) తిమింగలపు శ్వాసరంధ్రము. ~ER[1] n., ~LESS a.

sprag, n. బండిచక్రము కదలకుండ చేసెడి కొయ్య చీల.

sprain, v.t., & n. 1. (చీలమండ, మణికట్టు మొ.) తీవ్రముగా ఇరుకుపట్టి, వాపు, నొప్పి కలుగచేయు, కాని కీళ్ళు తొలగుట కాదు. 2. n. మంటతోకూడిన వాపుగల అట్టి బెణుకు.

||**spraints**, n. pl. నీటికుక్క మలము.

sprang. See SPRING[1].

sprat, n., v.i. 1. ఆహారమునకెక్కువగా ఉపయోగపడు యూరప్ దేశపు herring అను చేప; e.g. sand-eel, young herring అను చేప రకములు; *throw a ~ to catch a herring* or *mackerel* or *whale*, కొంచెము ఖర్చుపెట్టి ఎక్కువ లాభము పొందు; (joc.) బక్కచిక్కిన బిడ్డ; ||~*-day*, ఇంగ్లండులో ~ బుతువు/కాలము ప్రారంభించు దినము- నవంబరు 9 వ తేది. 2. v.i. ~s కొరకు చేపలు పట్టు. ~tER[1], ~tING[1], nn.

sprawl, v.i. & t., & n. 1. పరచుకొనిఉండు, కాళ్ళుచేతులు వికారముగా పారచాచుకొని పడిఉండు, (వ్రాత, మొక్కలు మొ. విషయము) వంకరటింకరగా ఉండు, అడ్డదిడ్డముగా అల్లుకొను; సైనికదళములను క్రమరహితముగా విస్తరింపచేయు. 2. n. అడ్డదిడ్డముగా ప్రసరించు, క్రమరహిత ప్రవృత్తి.

spray[1], n. రెమ్మలు పూలతో కూడిన చెట్టు కొమ్మ, ముఖ్యముగా సుకుమారమైన పూలు, ఆకులు గల రెమ్మ; అట్టి ఆకారముతోనున్న ఆభరణములు, as *a ~ of diamonds* etc.: ~*-drain*, పిల్లకాలువలతో కూడిన పంట కాలువ. ~ey[1] a.

spray[2], n., & v.t. 1. గాలి, నీటి అలలు, అణుకారిక యంత్రము మొ. వాని వేగము వలన ఏర్పడిన నీటి తుంపర. 2. v.t. అణురూపమున వెదజల్లు యంత్రముచే జల్లు రూపమున ప్రయోగింపబడు ద్రవము చల్లు, పదార్థముపై (object) జల్లు రూపమున చల్లు, ముఖ్యముగా క్రిమిసంహారక పదార్థమును ఫలవృక్షములపై చల్లు. 3. ~ *board*, (on boat's gunwale to keep off ~, తుంపరను వారించుటకు పడవ ప్రక్క అంచుకు అడ్డముగా అమర్చిన పలక). ~ER[1](1,2) n., ~ey[2] a.

spread[1], v.t. & i. (*spread*). 1. వ్యాపించు, చుట్ట విప్పుటచేత, మడతవిప్పుటచేత, అలముట చేత, పరచుటచేతను మొ., అధిక స్థలమును ఆవరించు, (fig.) కంటికి లేదా మనసుకు అట్లు కనబడజేయు, as *peacock ~s its tail*, ~*oneself* (sl., = ఎక్కువ దురభిమానముగా మాట్లాడు), ~ *a banner*, ~ *out a rug on the grass*, ~ *butter on bread*, *map lay ~ out on the table*, *the view ~ out before us*. ~ER[1](2) n. 2. వ్యాపించిన లేదా విశాలమైన సమతలమును చూపు, as *river here ~s out to a width of half a mile*, *on every side ~ a vast desert*, ~*ing yews*. 3. వ్యాపించు లేదా వ్యాప్తమగు, as *his name ~ fear in every quarter*, *rumour ~ from mouth to mouth*, *has ~ a malicious report*. 4. పై భాగమున పరచు, as *slices of bread ~ with jam*, *a table ~ with every luxury*, *meadow ~ with daisies*. 5. ~ *eagle*, నాణెములు మొ. మీద కాళ్ళు, రెక్కలు విప్పుకొన్న రాబందు చిత్రము, లోపలి అంచుల రెంటింటిలో ఒకేసారి ఒక దుముకు, ముందుకు మరొకటి వెనుకకు దుముకు, (colloq.) వీపు మీదుగా కోసి చీల్చి పక్వము గావింపబడిన కోడి, (naut.) కాళ్ళు చేతులు కట్టివడవేసి శిక్షగా కొరడాతో కొట్టబడిన వ్యక్తి; (v.t., ~*-eagle*), పై విధముగ (వ్యక్తిని) పడవేసి కొరడాతో కొట్టు, పరుగెత్తుటలో మించు (adj., ~*-eagle*), మాటల ఆర్భాటముతో కూడిన ఆడంబరపు దేశభక్తుడు; ~*-eagleism* n. 6. ~*-over (system)*, ముఖ్యావసరములకు నియమిత పనికాలమును పొడిగించుట.

spread[2], n. పరచుట; వ్యాపనసామర్థ్యము, as *inferior to the eagle in ~ of wings*; పెరిగిన శరీరము చుట్టుకొలత, as *middle-age(d) ~*; వెడల్పు, ఆవరణము, as *arches of equal ~*; (విద్య మొ.) వ్యాపనము; (colloq.) విందు, భోజనము, as *had no end of a ~*; *(commerc.) ఉత్పత్తిధరకు అమ్మకపు ధరకును గల వ్యత్యాసము.

spree, n., & v.i. ఆనందజనకమైన క్రీడ, త్రాగుడు మొ.లలోని ఉల్లాసము, as *is on the* (having a) ~; *buying ~*, దుబారాగా ఖర్చుపెట్టుటలో ఉల్లాసము లేదా వ్యసనము; (v.i.) ఆనందజనకమైన క్రీడను వహించు.

||**sprent**, a. (arch.). చిలుకరించిన, అంతట వ్యాపించిన, (చుక్కలు, అణువుల మొ. వానితో).

sprig, n., & v.t. 1. చిన్నకొమ్మ, రెమ్మ, అంకురము, ~ ఆకారముగల అలంకారము; చిన్నతలలేని కూచిచీల; (usu. derog.) యౌవనము, యువకుడు, as *who is this ~?*, *a ~ of (the) nobility*. 2. v.t. ~s తో చిత్రించు, as ~*ged muslin*. 3. ~ *tail*, కూచితోకగల బాతు. ~gY[2] a.

sprightly, a. ఉల్లాసముగల, చురుకైన, సంతోషకరమైన. ~iNESS n.

spring[1], v.i. & t. (*sprang*, *sprung*). 1. దుముకు, గంతువేయు, తటాలున లేదా శీఘ్రముగా చలించు, (often *up*, *down*, *out*, *over*, *through*, *away*, *back*, etc.), as *sprang (up) from his seat*, *sprang through the gap*, *at his throat*, *to their assistance*, *blood sprang to his cheeks*. 2. అణచబడియున్న స్థితినుండి శీఘ్రముగా లేచు లేదా ఒక (spring) వినచేష్టచేత పైకిలేచు, as *branch sprang back*, *door sprang to*. 3. పుట్టుకొనివచ్చు (usu. ~ *up*), లేచు, సంభవించు (often, ఉత్పత్తి స్థానమునుండి), అగపడు - కనబడు, as *a breeze sprang up*, *the piers from which the arches ~*, *is sprung from* or *of a royal stock*, *the buds are ~ing*, *the belief has sprung up*, *his actions ~ from a false conviction*, (తటాలున వచ్చిన, లేదా తలవని తలంపుగా ఏర్పడిన, లేదా అప్పుడే గుర్తింపబడిన వ్యక్తిని గురించి), *where do* or *did you ~ from ?* 4. (కర్రకు సంబంధించి) చేతలో వడుగు: (t. & i. of wood) చీల్చు, చీలు, పగులగొట్టు, పగులు, as *bat is* or *has sprung*, *have sprung my racket*. 5. p.p. (colloq.). త్రాగి మత్తెక్కిన. 6. నేలపైనుండి లేదా మరుగు స్థలమునుండి (వేట జంతువును) పైకి లేవదీయు. 7. విన (spring) సహాయముతో తటాలున పనిచేయ జేయు, తటాలున లేదా తలవనితలంపుగా

ఉత్పన్నమగు, లేదా పరిణమించు, as ~ *a trap, has sprung a new theory, loves to* ~ *surprises on us.* 8. (మోటారుబండి మొ. వాని·) ~s తో అమర్చు (usu. asp. p.). 9. (గనిని)పగులజేయు. 10. (naut.). (ఓడకు సంబంధించి) ~ *a butt,* సముద్రమున ప్రయాణము దుర్భరమైనపుడుక్లిష్టించి పలకను ఒక కొనయందు వదులుచేయు; ~ *a leak,* కొయ్యలలో మొదటినుండి చీలుట సాగుచుండు, ||~ *the* or *her luff,* చుక్కాని సహాయముతో గాలికి అనుకూలముగా ప్రయాణము చేయు.

spring², n. **1.** గంతు, దూకు. as *took a* ~, *rose with a* ~. **2.** చెట్లు చిగుర్చు కాలము, సంవత్సర ఋతువులలో మొదటిది- వసంతఋతువు, (astron., వసంతారంభము నుండి ఉత్తరాయణకాలము చివరవరకు). **3.** నీరు, నూనె భూమినుండి ఉబికి ఊటగా పైకి వచ్చునపుడు ఏర్పడు పళ్ళెము వంటి స్థలము, as *hot, mineral,* ~*s.* 4. నిర్బంధింపబడిన- అణచబడిన స్థలమునుండి వెనుకటి స్థితికి చలించుట, మరల చుట్టుకొను, e.g. of bow, ధనుస్సు యథాపూర్వపు స్థితికి వచ్చుట. **5.** విల్లువంటి గుణము, as *his muscles have no* ~ *in them.* **6.** సాధారణముగా వంగిన లేదా చుట్టగా ఉండు స్థితిస్థాపకలోహపు కల్పనము, ముఖ్యముగా గడియారములు మొ. వానిలో చలనశక్తి ప్రేరకముగ లేదా శకటమున ధ్వనిని నిరోధించుటకు ఉపయోగించు సాధనము, as *bow* ~, (విల్లు ఆకారమున నుండునది); CEE ~; *air* or *pneumatic* ~, (గాలి ఒత్తిడిచే పనిచేయు బిన (spring); HAIR-~; MAIN² ~. **7.** (fig.) వ్యక్తిని మొ. ప్రేరేచు తలంపు, మూలము, ఉత్పత్తిస్థానము, as *the* ~*s of human action, the custom had its* ~ *in another country.* **8.** నిలువు సమముగనున్న గోడనుండి పైకి వంగిన దూలము వంపు. **9.** పలకలు వేయ ప్రారంభించు. **10.** కారుట ఆరంభమగు. **11.** లంగరు వేసి నిలుపు పగ్గము. **12.** pl. Period of ~ tide, అమావాస్య-పౌర్ణమి కాలము. **13.** ~ *balance,* (బిన బిగువువలన భారమును తూచు) త్రాసు; ~*-beam,* మధ్య ఆధారము లేక అడ్డముగా వ్యాపించిన దూలము, వంపు సుత్తె మొ.వానిలో (tilt-hammer) ఉపయోగించు యథాపూర్వస్థితికి వచ్చు కమ్మి; ~ *bed, mattress,* కొయ్య చట్రములో చుట్టలుగాఉండు బిసలు అమర్చిన పడక లేదా తీగెల చక్కి; ~*-board,* దుముకుటకు, నీటిలో తలక్రిందుగా మునుగుటకు మొ.వానికి ఉత్సాహమునిచ్చు సాగుడుపలక; ~*-carriage, -cart,* బిసలపై అమర్చిన బండి; ~*-clean* v.t., (ఇల్లు, గది) ముఖ్యముగా వసంతమున పూర్తిగాశుభ్రముచేయు; ~*-cleaning,* n.; ~ *gun,* (పైన వ్యక్తి గాని జంతువు గాని త్రొక్కినపుడు ప్రేలెడి తుపాకి); ~*-halt,* నడచునపుడు ఈడ్చుకొనుచు లాగు గుర్రపు వెనుకకాలి నడక; ~ *tide,* ప్రతినెల అమావాస్య పౌర్ణములకు సంభవించు సముద్రపుపోటు; ~*tide* (poet.), ~ *time,* వసంతకాలము- వసంతఋతువు; ~ *water,* ఊటనీరు, బుగ్గనీరు, (నదీజలమునకు వర్షజలమునకును వ్యతిరేకము.) ~-LESS, ~LIKE, aa., ~LET n.

||**springal(d)**, n. (arch.). కుర్రవాడు.

springbok, n. ఆడునపుడును, భయపడినపుడును ఎగిరి దుముకు అలవాటు గల దక్షిణ ఆఫ్రికా జింక; *S~s,* దక్షిణఆఫ్రికావాసుల మారుపేరు లేదా ఎగతాళి పేరు, దక్షిణ ఆఫ్రికా foot-ball ఆటగాళ్ళ జట్టు మొ.

springe, n. చిన్నవేటలో ఉపయోగించు ఉచ్చు, వల.

springer, n. (కృదర్థములలో;also or esp.); (archit.) కమానులో వంపు ఆరంభమగు భాగము, ఈ భాగమునందలి అట్టడుగురాయి; గోపురాకారపు మరుగుకప్పు అడుగురాయి; కప్పు మధ్య ప్రదేశమునకు లేదా విలువంపుగా కట్టిన సరంబికి ప్రక్కయెముకవంటి పట్టు లేదా ఆధారము; వసంతకాలమున వేటకు ఉపయోగించు ఒకజాతి వేటకుక్క; పైకి ఎగజిమ్ము మొద్దు తలగల గండుమీనువంటి తిమింగిలము; బిగ్గరగా శ్వాసించు వ్యక్తి; దక్షిణాఫ్రికా జింక.

springly, a. (చలనము లేదా పదార్థవిషయము) సాగునట్టి, వంగునట్టి. ~iNESS n.

sprinkle, v.t. & i., & n. **1.** (ద్రవము, బూడిద, ముక్కలు మొ.) చిన్న బొట్లుగాను, అణువులుగాను వెదజల్లు; **sprinklER¹(2)** n.; ద్రవము మొ. వానితో చల్లుటకు (నేల, వస్తువు) విషయమగు; (ద్రవము మొ.) అట్లు పైనపడు. **2.** సన్నని వానజల్లు మొ. **sprinklING¹(2)** n. (esp. fig., అక్కడక్కడ కొద్దిగా జల్లుపడుట).

sprint, v.i. & t., n. **1.** కొద్ది దూరము పరుగిడు, (నిర్దిష్టదూరమును) నిండు వేగముతో పరుగెత్తు. **2.** n. అట్టి పరుగు. ~ER¹ n.

sprit, n. ఓడస్తంభమునుండి తెరచాప వెలుపలి మూలకుపోవునట్లు అమర్చిన చిన్న దూలము; ~ *sail,* అట్టి దూలముచే పొడుగింపబడిన తెరచాప; (formerly) ఓడ ముఖద్వారము క్రిందకు అమర్చిన పైవిధమైన ~ దూలము.

sprite, n. పిశాచము, మోహిని, యక్షుడు, దయ్యము.

sprocket, n. గొలుసుకొక్కెములలో దూరు పండ్లచక్రము పండ్లలో ఒక్కొక్కటి; ~-*wheel,* అటువంటి పండ్లుగల చక్రము, ఉదా. ప్రవర్తించు సైకిలు చైను.

sprout, v.i. & t., & n. **1.** పెరుగనారంభించు, మొలకెత్తు, మోసులువేయు; విపుగా పెరుగు, ఎత్తుగాపెరుగు, మొలచుటచే కలుగచేయు, as *has* ~*ed horns, a moustache.* **2. n.** మొలకయొక్క మోసు; BRUSSELS ~s.

spruce¹, a., & v.t. **1.** దుస్తులందు, ఆకారమునందును పొంకముగానున్న, నీటైన,చురుకైన. **2.** v.t. చురుకుతనముతో (ప్రవర్తించు మొ. usu. *up*). ~LY² adv., ~NESS n.

spruce², n. pine జాతికిచెందిన సూదులవంటి ఆకులుగల చెట్టు; (also ~ *fir*), దేవదారు లేదా fir జాతి రకములు; ~*-beer,* ఈ జాతి చెట్ల ఆకులు లేతరెమ్మలు కొమ్మలతోచేసిన బీరుపానీయము, scurry అను వ్యాధి నివారణకు ఉపయోగపడును.

sprue¹, n. కరిగిన లోహము అచ్చులలోపోయు నాళమార్గము; ఆ నాళమార్గమున నింపిన లోహము.

sprue², n. నోటిపూత, దీర్ఘ ఆంత్రజ్వర లక్షణములుగల ఒక ఉష్ణమండల వ్యాధి (also *psilosis*). [Du.]

spruit, n. (దక్షిణ ఆఫ్రికా) వర్షాకాలములో తప్ప ఎక్కువకాలము సాధారణముగా ఎండి ఉండు చిన్న కాలువ. [Du.]

sprung. See SPRING¹.

spry, a. (~*er,* ~*est*). చురుకైన, ఉత్సాహవంతమైన.

spud, n., & v.t. **1.** తొలికె; కలుపు, వేళ్ళు మొ. త్రవ్వుటకు ఉపయోగించు పారవంటి చిన్న పనిముట్టు; పొట్టి చిన్న పనిముట్టు; పొట్టి చిన్న దళసరి పరికరము; ~dY² a.;

(sl.) ఉర్లగడ్డ, బంగాళాదుంప. 2. v.t. తొలికెతో కలుపును. (often *up*, *out*) త్రవ్వి తీసి వేయు.

|| **spuddle**, v.i. (dial.) పైపైన త్రవ్వు, త్రవ్వు, (అనుభవములేని తోటమాలులు మొ. విషయము).

spue. See SPEW.

spum|e, n., & v.i. బురుగు, నురుగు; నురుగు కట్టు. ~escENCE, ~iNESS, nn., ~-ESCENT, ~OUS, ~Y², aa.

spun. See SPIN¹.

spunge, (Arch. for) SPONGE.

spunk, n. (colloq.). ధైర్యము, పౌరుషము, ఉత్సాహము; కోపము. ~Y² a.

spur, n., & v.t. & i. 1. గ్రుచ్చుటకు ఉపయోగించు మొనగల సాధనము; (also *rowel*-~), గుర్రపు రౌతు మడమలందు ధరించు లోహపు ముండ్లుగల సాధనము, (*put* or *set* ~*s to*, = ~ vb., ఆ సాధనమును ధరించు; *need the* ~, సోమరిగానుండు, also వ్యక్తికి సంబంధించి); *in* one's ~*s* (hist.), శూరుడు (knight) అను బిరుదమునొందు; (fig.) ప్రాముఖ్యమును సంపాదించు, పేరు ప్రతిష్ఠలనొందు; (fig.) ప్రేరకము, ప్రోత్సాహకరము; *on the* ~ *of the moment*, అప్రయత్నముగా, ఆ క్షణముననే, తక్షణ ప్రేరణమున; ~ వంటి వస్తువు, ఉదా. కోడి కాలివద్ద పొడుచుకొనివచ్చు ~ వంటి ఆరె- కోడి పోరాటములలో దీనికి (ఆరెకు) కత్తిని కట్టుదురు; పర్వతపంక్తినుండి ముందుకు పొడుచుకొనివచ్చిన భాగము, చెట్లు మొ. ఎక్కుటకు పాదరక్షలకు అమర్చబడిన ముళ్ళుగల సాధనము, కోటప్రాకార భాగమునుదాటి లోపలి భాగములలో కలుపు గోడ, పుష్పభాగము నుండి బోలుగా పైకి పొడుచుకొనివచ్చిన భాగము. 2. || ~ *royal*, James I కాలము నాటి ~ వంటి కిరణములుగల సూర్యచిత్రము గల నాణెము; ~-*wheel*, వర్తుల మధ్యము నుండి పోవు ముండ్లుగల చక్రము; ~ *wort*, చెట్టుకొమ్మ, చెట్టు లేదా కాడచుట్టు వలయాకారముగ ~ వంటి ఆకులుగల మొక్క. 3. vb. ~తో (గుర్రమును) పొడుచు, (~ *a willing horse*, fig., అనవసరముగా తొందర పెట్టు, పనిచేయుటకు (వ్యక్తిని) పురిగొలుపు మొ.); వ్యక్తికి, బూట్లకు, పందెపుకోడికి, (esp. in p.p.) ~s అమర్చు; (intr.) కష్టముగా స్వారిచేయు, (*on*, *forward*, etc.). ~-LESS a.

spurge, n. పగరు లేదా క్షారము అయిన పాలుగల (జెముడు, ఆకుజెముడు)చెట్లజాతికి చెందిన మొక్క.

spurious, a. చొక్కముకాని, శుద్ధముకాని, ఎట్లు బయటికి కనుపించుచున్నదో అట్లులేనిది, ఉత్పత్తిస్థానమని కనిపించు తావునుండి ఉత్పన్నముకాని, as ~ *coin*, (*reading in*) *MS.*, *affection*, కృత్రిమమైన, బూటకపు; (zool.) ఒక అవయవమువలె ఉండుటయేకాని దాని కార్యము లేకుండుట, కార్యముండి నిర్మాణము వేరుగానుండు అవయవము, as ~ *eyes*, *legs*. ~LY² adv., ~NESS n.

|| **spurling-line**, n. (naut.). ఓడ చుక్కాని ఏదిక్కున ఉన్నదని cabin లో సూచించుటకు ఓడనునడుపు చక్రమునకు సంబంధించిన త్రాడు.

spurn, v.t. & i., & n. 1. తిరుగగొట్టు, కాలితో వెనుకకుత్రోయు; (also arch. ~ *at*), అలక్ష్యముతో నిరాకరించు, ద్వేషముతో తిరస్కరించు; (offer, advances, person, etc., సంచకరువులు, వ్యక్తి మొ. ఇచ్చు). 2. n. ~ing, ద్వేషముతో తిరస్కారము.

spurrier, n. గుర్రపురౌతు కాలికితొడుగుకొను ~ ను తయారుచేయువాడు, spur-maker.

spurry, -rey, n. గులాబిజాతికి చెందిన ఒక మొక్క, esp. *corn*-~, పంట పొలములో ఒకజాతి కలుపుమొక్క. [Du.]

spurt¹, v.i., & n. ముఖ్యముగా పందెములో హఠాత్తుగా విజృంభించి తీవ్రముగా ప్రయత్నించు. [var. of SPIRT]

spurt². See SPIRT.

sputnik, n. రష్యన్ దేశపు భూగోళ రోదసీ నౌక. [Russ., ప్రయాణ స్నేహితుడు]

sputter, v.t. & i., & n. 1. కాండ్రించు శబ్దముతో ఉమియు; (మాటలు, బెదరింపులు, ఒక భాష మొ.వానిని) వేగముతో అసందర్భముగా పలుకు; (తరచు వ్యక్తిని గురించి) వేగముగా లేదా పరుషముగా మాట్లాడు. 2. n. అటువంటి భాష. ~ER¹ n., ~ing-LY² adv. [Du.]

sputum, n. (pl. -*ta*). లాలాజలము, ఉమ్మి; వ్యాధినిర్ణయమునకు, ముఖ్యముగా ఉమ్మి వేసిన కఫము, గళ్ళ. [L]

spy, n., & v.t. & i. 1. వేగులవాడు, చారుడు, గూఢచారి; ఇతరుల నడవడులను (ముఖ్యముగా రహస్యముగా) గుర్తించువాడు, as *refuse to be a* ~ *on his conduct*. 2. v.t. ముఖ్యముగా సూక్ష్మ పరిశీలనమున కనిపెట్టు, తెలిసికొను, as *spied a horse-man approaching*, *is quick at* ~*ing his neighbours' faults*, *I* ~ STRANGERs; ~*out*, రహస్యముగా వెదకు లేదా అన్వేషించు, ఈ విధముగ కనుగొను; (v.i.) గూఢచారి పాత్ర వహించు (*upon* person, movements etc. *into* secret etc.); (వ్యక్తిని, ప్రవర్తనలను రహస్యముగా పొంచియుండు, రహస్యమును గూఢముగా కనుగొను); ~ *glass*, చిన్న దూరదర్శిని; ~ *hole*, తొంగిచూచుటకైన రంధ్రము.

squab, a., adv., & n. 1. పొట్టిగా లావుగా నుండు గుజ్జురూపము గలవాడు. ~bY² a. 2. adv. దభాలున పడు, as *come down* ~ *on the floor*. 3. n. పొట్టిగా లావుగానుండు వ్యక్తి; రెక్కలు రాని పావురపు పిల్ల; కుక్కబడిన మెత్త; ఒకవిధమైన మెత్తని ఆసనములు గల సోఫా; ~-*chick*, పూర్తిగా పెరగని పక్షిపిల్ల; ~ *pie*, పావురాయి మాంసము వంటకము, ఉల్లిపాయలు, మాంసము, ఆపిల్ పండ్లు కలిపి చేసిన భక్ష్యవిశేషము.

squabbl|e, v.i. & t., & n. 1. (ఒక విషయమున వ్యక్తితో) అరచుచు జగడమాడు; (print.) (ముద్రణకు కూర్చిన అచ్చులను) మరల వాని స్థానమున సమముగ ఉంచు. 2. n. చిన్న లేదా కలకలముతో కూడిన జగడము. ~ER¹ n.

squacco, n. (pl. ~*s*). దక్షిణ యూరపు, ఆఫ్రికా, ఆసియాలలోని శిఖ గల బకజాతి పక్షి. [It.]

squad, n. కవాతు మొ. నేర్పుటకు ఒకచోట చేరిన మనుష్యుల గుంపు; (~ *drill*, ప్రాథమికమైన కవాతు శిక్షణ); *awkward* ~, (సరిగా తర్ఫీదునొందని క్రొత్త సిపాయిలు, సైనిక దళములలో చేర సమర్థులు కానివారు, also fig.); కొద్దిమంది మనుష్యుల సమూహము. FLYING ~.

squadron, n., & v.t. 1. అశ్వికదళ ప్రధాన విభాగము లేదా యంత్రములుగల సైనికుల రెండు దళములు. 2. క్రమపద్ధతిగల వ్యక్తుల సమూహము. 3. *flying* ~ వలె నిర్దిష్ట కార్యమునకై వేరుగా నియోగింపబడిన శీఘ్ర

గమనము గల యుద్ధనౌకల సమూహము. 4. (10 నుండి 18 యంత్రములుగల) Royal వైమానిక దళము; ~-*leader*, (see AIR¹ *Force*). 5. v.t. మనుష్యులను గుంపులుగా దళములుగా కూర్చు.

||**squail,** n. (Pl.) గుండ్రని మేజాపై గాని, బల్లపై గాని చిన్న కొయ్యపావులతో (~*s*) ఆడు ఆట (~-*board*).

||**squailer,** n. ఉడుతలు మొ.వానిని కొట్టుటకు, వానిపైన విసరుటకు ఉపయోగించు సీసపు గుబ్బగల కర్ర.

squalid, a. మురికిగా, నీచముగా, పేదగా ఆకారమున గోచరించు. ~ITY, ~NESS, squalOR¹, nn., ~LY² adv.

squall, v.i. & t., & n. 1. భయము లేదా బాధవలన బిగ్గరగా కేకవేయు, కీచు ధ్వనితో లేదా కర్కశ ధ్వనితో అరచు. ~ER¹ n. 2. n. తీవ్రముగా వెంటవెంట వచ్చు గాలి దుమారము, ముఖ్యముగా వాన, మంచు, వడగండ్లతోకూడినది (*arched*~, భూమధ్యరేఖ ప్రాంతమున హఠాత్తుగా నల్లని మబ్బులు కమానువలె ఏర్పడి సంభవించు తీవ్రమైన పిడుగుల తుపాను; *black* ~, నల్లని మబ్బులు క్రమ్మి ఏర్పడు గాలివాన; *white* ~, మబ్బులు ఏర్పడకుండ వాతావరణము బాగుండునపుడు లేచు గాలిదుమారము); ~Y² a.; *look out for* ~*s*, (fig.) అపాయము బాధ కలుగకుండ జాగ్రతగా గమనించుచుండు; విరుద్ధమైన కేక, పెద్ద కేక.

squaloid, a. Shark చేపవంటి, Shark చేప జాతి.

squam|a, n. (bot., zool.; pl. -*ae*). పొలుసు, పొలుసువంటి రెక్క లేదా అట్టి ఎముకభాగము. ~I-, ~o- comb. forms. ~OSE¹, ~OUS, aa.,~ULE n. [L]

squander, v.t. (ధనము, కాలము మొ.) దుర్వ్యయముచేయు, భాగ్యము మొ. అట్లు ఖర్చుపెట్టు; ~ER¹ n., ~ingLY² adv., ~MANIA n., (దుర్వ్యయముచేయు చలచిత్తతను కలిగిఉండుట).

square, n., a., adv., & v.t. & i. 1. సమచతుర్భుజము; కొంచెము ఇంచుమించుగా చతుర్భుజాకారముగు వస్తువు; (సాధారణముగా చెట్లు మొ. నాటిన చతుర్భుజాకారపు ఆవరణము లేదా స్థలము, చుట్టును అలంకారముగా భవనములచే ఆవరింపబడియుండు స్థలము, as *Trafalgar S*~, *Russel S*~, *lives in the next* ~; నాల్గు వీధులచే చుట్టబడియున్న భవనముల సమూహము; సమకోణములను పొందుటకు లేదా సమకోణములను పరీక్షించుటకు L ఆకారము లేదా (*T-*~) T- ఆకారపు పనిముట్టు; *out of* ~, సమకోణములుగాలేని; ప్రమాణము, మాదిరి, (usu. fig., & arch. exc. *on the* ~,నిజాయితీగా, నమ్మకముగా, as *can he trusted to act on the* ~, *by the* ~, సరిగా, కచ్చితముగా): ఒక సంఖ్యను అదేసంఖ్యతో గుణింపగా వచ్చు లబ్ధము, as *the* ~ *of 9 is 81, of* x^2 *is* x^4, *9 is a perfect* ~, (సంయుక్తకమైన మూలము గలదు); చతురస్రాకారముగా నిలువబెట్టబడిన పదాతి సైనిక దళము; *hollow* ~ (hist.), మధ్య ఖాళీ ఏర్పడునట్లు అమర్చబడిన దళము; (also *word-*~), అడ్డముగాను నిలువుగాను చదువుటకు చతురస్రాకారముగా అమర్చబడిన పదముల వర్ణనచే ఊహించుటకు అమర్చబడిన పదముల వరుస, గళ్ళనుడికట్టు, (e.g. *cab ace bed*); (sl.) ప్రాతకాలపు వైఖరివ్యక్తి, ఛాందసుడు; MAGIC ~; 100 చ.అ. నేల మొ. కొలుచు ప్రమాణముగా. 2. adj. సమచతురస్రాకారపు; ~ *foot, inch,* etc., చదరపు అడుగు, చదరపు అంగుళము మొ. ఒక్కొక్క ప్రక్క ఒక్కొక్క అడుగు, అంగుళము మొ.వి గల చదరముతో (సమానమైన వైశాల్యము); ~ *measure,* (చదరపు టడుగులు మొ. వానిలో తెల్పబడిన ప్రమాణము); *a table 4 ft* ~ *has an area of 16* ~ *ft*; దీర్ఘచతురస్రాకారమైన, as *table with* ~ *corners*; ఒకదానికొకటి సమకోణములుగా ఉన్న; ~ *number,* పూర్ణసంఖ్య వర్గము, ఉదా. 1,4,9,16 మొ.; ~ *root of a given number,* ఏసంఖ్యకు అది వర్గమో (~) ఆ సంఖ్య, as *the* ~ *root of 9 is 3, of* x^6 *is* x^3, *of 2 is irrational*; ~ *dance, game,* (నాలుగు జంటలుగా ఏర్పడిన ఆటగాండ్రు, నాల్గువైపులలో ఎదురెదురుగా నిలిచి చేయు చదరపు నాట్యము,క్రీడ); పొడవునకు, ఎత్తునకు మామూలుగా సమానముగాకాక, కొంచెమించుమించు సన్నిహితముగానుండు వెడల్పుగల, as *a man of* ~ *face,* కోణమువంటి, గుండ్రముకాని, as ~ *peg in round* HOLE¹; *has a* ~ *jaw,* చక్కగా అమర్చబడిన; చక్కని పద్ధతిలో, as *must tidy up & get things* ~; తెన్నగా, సమాధానపడనట్లు, as *was met with a* ~ *refusal*; *made a* ~ *meal*; మంచిదైన, నమ్మకమైన, as *his play is not always quite* ~; *a* ~ *deal,* న్యాయమైన బేరము, చక్కని ఆదరణము; (sl.) ప్రాతకాలపు వైఖరిగల,ఛాందసమైన; *be on the* ~, freemason అగుము, ఒకానొక రహస్యసంఘములో సభ్యుడవుటకమ్ము; సముచితమైన ఆధారముపై, సమమైన, బొత్తుగా, as *am now* ~ *with all the world, get* ~ *with* (pay compound with) *our creditors*; (golf) *they were* ~ or *all* ~ (had won the same number of holes) *at the turn,* పంతుప్రకారము సమాన సంఖ్యగల రంధ్రములలో గుండ్లు పడునట్లుచేసి జయించిరి). 3. ~-*built,* విశాలమైన ఆకారముగల్గునట్లు కట్టబడినది; || ~ *face,* (sl.) gin అను దక్షిణాఫ్రికాలోని ఒకవిధమైన సారాయి- ఆ సీసా చదరపుటాకారముగల దగుటచే ఆ పేరువచ్చినది; *~ *head,* U.S. లేదా కెనడాలోని స్కాండినేవియా దేశస్థుడు; ~ *leg* (crick.), బంతిని కొట్టువాని కాలి వైపు కొలది దూరములో wicket కు ఎదురుగా బంతిని కాచువాడు, అతడు నిలువవలసిన స్థలము, as *was put at* ~ *leg*; ~-*rigged,* ముఖ్యమైన తెరచాపలను పడవ పొడుగునను సమకోణముగా అడ్డదూలముల వరకు అమర్చిన, opp. to *fore-& aft rigged*; ~ *sail,* నాలుగు మూలలుగల్గి ఓడ మధ్య దూరమువరకు పొడిగింపబడిన తెరచాప; ~-*shouldered,* వాలుగాలేని విశాల భుజస్కంధములుగల, esp. opp. to *round-shouldered*; ~-*toed,* చదరపు కాలివ్రేళ్ళుగల బూట్లుగలిగిన; (fig.) పద్ధతిప్రకారమైన, సొగసైన; ~-*toes,* చదరపు కాలివ్రేళ్ళుగల వ్యక్తి. ~LY² adv., ~NESS n., squarISH¹ a. 4. adv. ~ly, as *sat* ~ *on his seat, hit him* ~ *on the face, do you think he plays* ~ (fair)?; FAIR² & ~. 5. vb. చదరము కల్పించు; (కలపను) సమకోణములు గలదిగాచేయు,సమకోణపుటంచులు కలిగించు; (సంఖ్యను) దానితోనే గుణించు, as *3* ~*d in 9, x* ~*d is written* x^2;సర్దుకొను;ఉచితరీతినుండు,పొందికగానుండెడు,అనుగుణముగునట్లుచేయు, as *decline to* ~ *my conduct to* or *with his interests, his practice does not* ~ or *he does not*

~ *his practice with his principles*; తేల్చుకొను. చెల్లించు, (bill etc.), esp. ~ *accounts with* (fig. పగ కలిగి ఉండు), (abs. in some senses) ~ *up*; (colloq.) చెల్లించు, ముఖ్యముగా లంచమును, as *can you ~ the porter?, has been ~d to hold his tongue*; ఆవిధముగా లంచమిచ్చి వ్యక్తులతో పరిచయము సంపాదించు, ముష్టియుద్ధము చేయువానివలె వ్యక్తిపై కిపోవు; ~ *up to difficulties* or *problems*, దృఢనిశ్చయముతో కష్టములను, సమస్యలను ఎదుర్కొను; ~ *the circle*, ఇచ్చిన వృత్తవైశాల్యమునకు సరియైన వైశాల్యముగల చతురస్రమును నిర్మించు, వృత్తవైశాల్యమును చదరపు కొలతలలో తెలియచేయు; (fig.) అసాధ్యతను అనుష్ఠించు; (golf) (పోటీఆటలో) ఫలితపులెక్కను ఇరుపక్షములవారిది సమానముచేయు; (naut.) తెరచాపలను ఓడ క్రిందిదూలముతో సమకోణముగ నుండునట్లుంచి, అవి పరస్పరము సమాంతరముగ నుండునట్లు చేయు, ఓడస్తంభమునకు కట్టు త్రాళ్ళను లాగుటకు మూడు రంధ్రములుగల బల్లపరుపు కొయ్యమొద్దులను సమాంతరముగ నుండునట్లుచేయు, ఓడస్తంభమునకు కట్టిన త్రాళ్ళకు నిచ్చెన మెట్లవలె కట్టినవి సమాంతరముగ నుండునట్లుచేయు; *~*away*, పోంకముగా సిద్ధమగు.

squarrose, -ous, aa. (bot., zool.). పొలుసువంటి విధానములతో గరుకైన, పక్కులు కట్టిన. [L]

‖ **squarson**, n. (joc.). ఒకే వ్యక్తి జమీందారుగాను, పురోహితుడుగాను ఉండు వ్యక్తి (ఫాదిరి).

squash¹, v.t. & i., & n. 1. నలగగొట్టు, చితుకగొట్టు, నొక్కు, పిండు, బిగువుగా సర్దు, గుంపుగా చేర్చు; (fig.) అణచివేయు, ప్రత్యుత్తరముతో వ్యక్తిని మాటాడకుండ చేయు; ఒకని మార్గమును అణచివేయు. 2. n. నలగగొట్టబడిన పదార్థము లేదా వస్తురాశి; ~i-NESS n., ~Y² a.; జనసమూహము, పెద్ద గుంపుగా చేరిన సమావేశము; మెత్తని పదార్థము క్రింద పడునపుడు కల్గు శబ్దము; (also ~ *rackets*), ఒక్కొక్కప్రక్కన అయిదుగు రాటగాండ్రుండి rackets తోను, మెత్తని బంతితోను ఆడు ఆట; LEMON¹~; ~*hat*, (మెత్తని ఉన్ని బొచ్చు మొ. కలది).

squash², n. తీగెలకు కాచు కాయ, గుమ్మడి వంటి కాయ దినుసులు. [Amer. -Ind.]

squat, v.i. & t., a., & n. 1. మోకాళ్ళు పైకుండునట్లు, మడమలు తొడల క్రింది భాగము పిరుదు తగులునట్లు నేలపై కూర్చుండు; పిరుదుభాగము మడమలపై నుండునట్లు నక్కి కూర్చుండు; వ్యక్తిని ఈ విధముగ కూర్చుండచేయు; తాను అట్లు కూర్చుండు; (జంతువులు మొ.) నేలకు నక్కియుండు; (colloq.) కూర్చుండు, (*down, on*, etc.). 2. adj. ~ing విధమున కూర్చున్న; (వ్యక్తి విషయము) పొట్టిగా, మందముగా, కురుచగానున్న. 3. ~ting, భంగిమ; *hot ~ (sl.), విద్యుత్ సంబంధమైన కుర్చీ; పొట్టి కురుచ వ్యక్తి.

squatter, n. కృదర్థములలో; also: (Austral.) మడమల మీద ~ రీతిని కూర్చున్నవాడు; సులభమైన షరతులతో ప్రభుత్వమునుండి పశువులు మేయు పొలములపై హక్కు గలవాడు; also ఏదేని మొత్తమును (గొర్రెల మందను) కలవాడు; హక్కు లేకుండ బహిరంగ భూమిని ఆక్రమించి స్థిరపడువాడు, ఎవ్వరును ఆక్రమింపని భూమిని హక్కు లేకుండ పుచ్చుకొనువాడు.

squaw, n. Amer.-Indian స్త్రీ లేదా భార్య; ~-*man*, ~ స్త్రీని పెండ్లాడిన శ్వేతజాతి పురుషుడు. [Amer. -Ind.]

squawk, v.i., & n. 1. (ముఖ్యముగా పక్షులు) బాధ వలన, భయము వలన అరచు కఠోర ధ్వని. 2. n. అటువంటి అరపు. [imit.]

squeak, v.i. & t., & n. 1. సన్నగా కీచుమని ఎలుక వలె లేదా నూనె వేయని కీలుమరవలె శబ్దము చేయు, కీచుగా (మాటలు) పలుకు; (sl.) నేరములు చెప్పువాడుగా, కొండెగాడుగా మారు. 2. n. కీచు ధ్వని; ~iLY² adv., ~Y² a.; (*narrow*) ~, కొద్దిలో తప్పించుకొనుట, బొటాబొటిగా పొందిన విజయము; BUBBLE¹-*and*-~.

squeaker, n. కృదర్థములలో; also, చిన్న పక్షి, ముఖ్యముగా పావురము.

squeal, v.i. & t., & n. 1. బాధ, భయము, కోపము, సంతోషము, మొ.వలన పిల్లవాడు అరచు కీచుకేక; అట్టి ధ్వనితో (మాటలు) ఉచ్చరించు; (sl.) ఉద్రేకముతో ప్రతిఘటించు, ఉదా. పన్ను విధించుటను; (sl.). కొండెగాడుగా మారు; *make* one ~ (sl.), బెదరించి ధనమును గుంజుకొను; 2. n. పసి పిల్లవాడు, పంది మొ.వాని కీచుకేక.

squealer, n. కృదర్థములలో; also, చిన్న పక్షి ముఖ్యముగా పావురము.

squeamish, a. సులభముగా అసహ్యము లేదా వెగటు పుట్టించెడి, సులభముగా మెచ్చని, అతిసున్నితమైన, ఔచిత్యము, నిజాయతి మొ. విషయమున అతిసున్నితమైన న్యాయబుద్ధి గల. ~LY² adv., ~NESS n.

squeegee, squilgee, nn., & vv.t. 1. పడవ పై భాగము లేదా రస్తా తుడుచుటకు రబ్బరు అంచుగల ఉపకరణము, రబ్బరుచీపురు; ఫోటోగ్రఫీలో ఉపయోగించు పై ఉపకరణమువంటి చిన్న ఉపకరణము లేదా చుట్ట. 2. v t. రబ్బరు చీపురుతో తుడుచు.

squeeze, v.t. & i., & n. 1. (స్పంజి, నిమ్మ పండు మొ.) లోపలి రసమును తీసివేయుటకు వానిపై పీడనశక్తి నుపయోగించు-పిండు, చేతితో లేదా రెండు వస్తువుల మధ్య నొక్కు, as ~ person's *hand* (సానుభూతి, ప్రేమ మొ. సూచకముగా); ~*d orange* (fig.), ఇంక నేమియు వారినుండి లభింపని వ్యక్తి లేదా వస్తువు; *was ~d to death in the crowd* (తనను, వ్యక్తిని, వస్తువును) బండిలోనికి, గదిలోనికి, (*out of*, మొ. వీనినుండి) వెలుపలికి బలవంతముగా త్రోయు; పీడించి తన పని నెరవేర్చుకొను; పీడించి ధనము గుంజుకొను, నిర్బంధించు, బలాత్కారముగా ఒత్తిడి తెచ్చు, as *could ~ the government to any extent*; బలాత్కారము, బతిమాలుట మొ.వానిచే వ్యక్తినుండి ధనము పొందు; ప్రయత్నముతో (కన్నీటిబొట్టు మొ. వానిని) కలుగజేయు; (నాణెము మొ.) ముద్రను ముఖ్యముగా తడికాగితపు తావులపై లేదా సిద్ధపరచిన లక్కపై తీయు. 2. n. ఒత్తిడి శక్తిని ఉపయోగించుట, as *gave him a ~ (of the hand)*; గుంపు, రాపిడి, as *we all got in, but it was a (tight) ~*; ఒక నిర్బంధము; నాణెము మొ. వాటి ముద్ర ముఖ్యముగా పైవిధముగ తీయబడినది; ఆసియా ఉద్యోగిచే బలాత్కారముగా గుంజుకొన్నది,జాతీయ సేవకుని చేకొన్ని వస్తువులపై బలాత్కారముగా లాగుకొన్న అన్యాయమైన రుసుము శాతము. 3. ~ *play*, (bridge) పేకాటలో గెలుపు ముక్కలనే ఆడుచు, ఎదుటివానినుండి లాభకరమైన ముక్కలను పారవేయునట్లు చేయుట; (baseball) బంతిని చిన్న దెబ్బకొట్టి, మూడవస్థానములోనున్న (third base) పరుగెత్తువానిని బంతి నేలమీద వాలగానే తన స్థానము చేరుటకు అనుకూల్యము

కల్పించుట. squeezaBILITY n., squeezABLE a.

squeezer, n. కృదర్థములలో; also or esp.: కరిగించిన ఇనుమునుండి గాలిబుడగలు మొ. వానిని బయటికి తొలగించు యంత్రము; (pl.) పేకముక్కలను తెరచి చూడనక్కర లేకుండ కుడివైపు మూల పై భాగమున విలువ వేసిఉండు పేకముక్కలు.

squelch, v.t. & i, & n. (colloq.). **1.** ఒత్తు, చదునుగా అణచు, నిర్మూలనముచేయు, భంగపరచు, నిశ్శబ్దము కల్పించు, బురదనుండి గిట్టను బయటికి లాగుకొనునపుడు కల్గు శబ్దమువలె ద్రవమును పీల్చు శబ్దముచేయు. **2. n.** అట్లు శబ్దముచేయుట లేదా అట్టి చప్పుడు.

squib, n., & v.t. & i. **1.** చేతితో విసరివేయగా రాకెట్టువలె బుస్‌మను శబ్దముతో మండుచు ప్రేలెడు టపాకాయ లేదా బాణసంచా; ఒకసారి కాల్చుటకు ఉపయోగించు తుపాకి మందు గొట్టము; ఒక చిన్న వ్యంగ్యరచన, ఎగతాళి, నింద, చేయుటకు వ్రాసిన గ్రంథము. **2.** vb. ఎగతాళి, నిందగల రచనలు వ్రాయు, అట్టి రచనలతో ఎదుర్కొను.

squid[1], n., & v.i. **1.** ఎరగా ఉపయోగపడు ఒకరకము చిన్న చేప; కృత్రిమమైన ఎర్రల రకము. **2.** v.i. అట్టి ఎర్రల రకములతో చేపలు పట్టు.

squid[2], n. ఓడ ముందుభాగమున జలాంతర్గాములను ఎదుర్కొనుటకు పెక్కు తుపాకులు లోతునకు కాల్చుట కమర్చబడిన రోలువంటి సాధనము.

|| **squiffer,** n. (sl.). సంగీతసాధన విశేషము.

squiffy, a. (sl.). కొద్దిగా మద్యపానము చేసిన.

squilgee. See SQUEEGEE.

squill, n. కలువజాతి మొక్క, మూత్రవర్ధకము, విరేచనకారి మొదలుగా వాడు ఆ మొక్క దుంప; (also ~-*fish*), ఒక గుల్లగల నత్త.

squinch, n. ఒక అష్టభుజాకార భాగమునకు ఆధారముగా చదరపు గోపురపు లోపలి కోణములకు అడ్డముగా నిర్మించిన సరళమైన లేదా కమాను వంటి నిర్మాణము.

squint, v.i. & t., n., & a. **1.** కన్నులు భిన్నమార్గములలోమరలియుండు, మెల్లకన్ను కలిగియుండు; ఓరగా(వంకరగా)చూచు (*at* etc.); కన్నులు శీఘ్రముగా మూయు, కన్నులు సగము మూసియుండు. ~ER[1] n. **2. n.** చూపులు భిన్నదిక్కులకు మారు కంటి వ్యాధి. as *has a fearful* ~; దొంగచూపు లేదా ఓరచూపు; (colloq.) వీక్షణము, చూపు, as *let's have a* ~ *at it*; వాలుట, ఒరగుట, (*to, towards,* policy etc.); చర్చిలో చావడిగోడనుండి దైవజ్ఞపీఠము కనిపించునట్టి ఒరగండి. **3.** adj. ~ing, అల్లార్చుచున్న, భిన్నదిక్కులలో చూచు; ~-*eyed,* మెల్లకన్నులుగల, (fig.) అపకార బుద్ధిగల.

squire, n., & v t. **1.** ఒక మండలములో గొప్ప భూస్వామియు గ్రామాధికారియునైన పెద్దమనిషి, జమీందారు; స్త్రీ అనుచరుడు లేదా విటకాడు; ~ *of dames,* స్త్రీల విషయము గౌరవముగ చూచువాడు, స్త్రీలతో తరచు కూడియుండువాడు, ఒక ధనికకూరుని అనుచరుడు, (hist.). **2.** v.t. పురుషుడు స్త్రీ విషయము గమనించు, ఆమె వెంట రక్షకుడై ఉండు. ~HOOD, ~LET, ~LING[1], ~SHIP, nn., ~LY[1] a.

squir(e)|archy, n. ముఖ్యముగా 1832 రిఫారము చట్టమునకు పూర్వము భూస్వాముల ప్రభావము వలన జరుగు ప్రభుత్వము, జమీందారు ప్రభుత్వము; భూస్వాములైన జమీందారీవర్గము. ~arch n., ~archAL, ~archICAL, aa.

|| **squireen,** n. ఐర్లండులో ఒక చిన్న భూస్వామి లేదా జమీందారు.

squirm, v.i., & n. **1.** కదలు, ఇటునటుఆడు, మెలికలు తిరుగు (fig.) తత్తరపాటును, కలవరమును ప్రదర్శించు లేదా ఓటమిని అనుభవించు. **2.** n. గింజుకొను కదలిక, (naut.) పగ్గములోని మెలిక.

squirrel, n. ఉడుత; *barking* ~, అమెరికాలో కుక్క వలె మొరుగు ఎలుక జాతి జంతువు; ~-*fish,* పదునైన పండ్లతో కప్పబడియుండు చేపరకము; ~-*hawk,* ఉడుతలను ఆహారముగాగొను ఒకరకము డేగ; ~-*monkey,* అమెరికా దేశపు ఉష్ణమండలపు కుచ్చుతోకగల చిన్న కోతి, ఇతరములైన చిన్న కోతులు; ~-*tail,* బార్లీ జాతి వంటి గడ్డి.

squirt, v.t. & i., & n. **1.** ద్రవమును గాని, పొడిని గాని పిచికారునుండి ధారారూపమున చిమ్ము; ద్రవము మొ. వాని పై విధమున వెలుపలికి చిమ్ము, వెలువరించు. **2.** n. పిచికారు; నీటి ధార మొ.; (also ~-*gun*), బొమ్మరూపమున ఉండు చిన్న పిచికారు; (colloq.) తన్నుతానుపొగడుకొను అప్రముఖ వ్యక్తి.

squish, n. (colloq.). మిఠాయిదినుసు.

squit, n. (sl.). అనామకుడు.

St. St Andrew etc. అనుదానికి ప్రతినిధి. See SAINT.

stab, v.t. & i., & n. **1.** సాధారణముగా కూచి మొనగల ఆయుధములగు చిన్న కత్తి, బాకు, వీనితో పొడుచు, గాయపరచు; అట్టి ఆయుధములతో గురిచూచికొట్టు (*at*); (fig.) (వ్యక్తికి, అతని భావములకు, మనస్సాక్షికి మొ. వానికి) చురుకైన బాధకలిగించు, (వ్యక్తి ప్రతిష్ఠ, వ్యక్తిపై) దెబ్బతీయు; ~ (vb & n.) *in the back,* అపనిందపాలు చేయు, అపనింద; (ఇటుకగోడను) గచ్చు పూయుటకు ముందు వాడియైన పరికరముతో గరుకుచేయు. **2.** n. కత్తి మొ. వానితో పొడిచిన పోటు, దెబ్బ, అట్టి కత్తిపోటుచే చేయబడిన గాయము; వ్యక్తి మానసిక భావముపై తీసిన దెబ్బ లేదా కలిగించిన బాధ; (sl.) ఒక ప్రయత్నము. ~bER[1] n.

Stabat Mater, n. ఏసుక్రీస్తును శిలువపై వేసినపుడు మేరీ కన్య పొందిన దుఃఖమును సూచించు Latin గీతము, ఆ గీతమునకు సమకూర్చిన రాగము. [L]

stable[1], a. స్థిరముగ నిల్చిన, ప్రతిష్ఠింపబడిన, సులభముగ చలింపబడక, మార్చబడక, నశింపచేయబడకయుండునది, as *doubt whether the structure is* ~; స్థిరమైన, నిశ్చయమైన, చలింపని, చపలము కాని, as *the only* ~ *politician of his day*; ~EQUILIBRIUM; staBILITY, stabilizATION (also, esp.) ఒక రాజ్యమందలి నాణెముల ఏర్పాటు (currency) ను బంగారు రూపమున విలువ నిర్ణయించుచు దాని కొనుగోలు శక్తినినిలువ చేయు; ~NESS, nn., stabilIZE (3) v.t., stabilIZER[1] n. (esp., నీటిమట్టమునకు దిగువగా గాలిని నిరోధించు ఓడయొక్క స్థూలభాగమున కిరువ్రక్కల, మరలించుటకు వీలగు రెండువ్రక్కలలో నొకటి, విమానములోని సమాంతరమైన తోకభాగము). stabLY[2] adv.

stable[2], n., & v.t. & i. **1.** అశ్వశాల, గోశాలయనియు అరుదుగ పశువులుండుటకు నిర్మించిన భవనము, నిర్దిష్టమైన అశ్వశాల

లోని పందెపు గుర్రములు; (pl., mil.) అశ్వశాలలలో చేయవలసిన విధి లేదా పని, (also) = ~-*call*; AUGEAN ~*s*; ~-*boy*, -*man*, ఈ శాలలలో పనికి నియమింపబడిన కుర్రవాడు, వ్యక్తి; ~-*call*, గుర్రములను తోమి మాలీసుచేసి నీళ్ళు త్రాగించుటకు అశ్వికదళమువారి హెచ్చరిక; ~-*companion*, ఒకే అశ్వశాలకు చెందిన తోడుగుర్రము; (colloq.) ఒకే పాఠశాలకు, సంఘమునకు మొ.వానికి చెందిన సభ్యుడు. 2. v.t. (గుర్రమును) అశ్వశాలలో ఉంచు, as *where can we* ~ *our horses?*; (v.i., గుర్రము మొ. (fig.) వ్యక్తి) శాలలో ఉండు as *must* ~ *where they can*

stabling, n. కృదర్థములలో; ముఖ్యముగా, గుర్రములు మొ వాని వసతికై ఏర్పరచిన స్థలము.

|| **stablish**, v.t. (arch.). దృఢముగా నిలుపు, స్థాపించు, నిర్మించు. [Var. of ESTABLISH]

staccato, a. & adv. తటాలున స్వరస్థాయిని మార్చుచు పాడవలసిన, cf. LEGATO; ~ *mark*, స్వరవిచ్ఛేదచిహ్నము, ~కు క్రిందగాని పైనగాని గుర్తించు చుక్క. [It.]

stack, n., & v.t. 1. గుండ్రని లేదా చతురస్రాకారమైన ధాన్యపు వెన్నుకట్టల కుప్ప లేదా గడ్డి మొ. వామి, సాధారణముగా ఏటవాలుగా కప్పబడిన పై భాగము గలది, ~-*funnel*, గాలి వచ్చుటకు మధ్య ఖాళీగా ఉంచిన pyramid ఆకారపు నిర్మాణము; ~-*stand*, జంతువులను కీటకములను వారించుటకు గడ్డివామి ఎదుటకు ~ కట్టబడిన మంచె; (కొయ్యల కొలత విషయముగా) 108 ఘ. అడుగుల కొయ్యల దొంతి, ఏదేని దొంతి, కుప్ప; (colloq.) ఎక్కువప్రమాణము, as *have* ~*s*, *a whole* ~, *of work to get through first*, pyramidal శంకు ఆకారమున అమర్చబడిన తుపాకుల దొంతి; ఒకటిగా నిలిచియున్న పొగగొట్టముల మొత్తము; ఒంటరిగా ఎత్తుగానున్న కర్మాగారపు పొగగొట్టము; (also *smoke*-~) chimney, మోటారు లేదా స్టీమరుల గరాటు; || Scotland & Orkneys రేవులకు దూరముగా వేరుపరుపబడియున్న పెద్ద ఎత్తైన బండ. 2. v.t. వామిగా పేర్చు; పేకాటలో మోసగించుటకు ముక్కలను పేర్చు; (విమానాశ్రయమున దిగుటకు వేచియున్న విమానములు) వివిధ స్థాయిలలో ఎగురుచుండుమని విమానమును హెచ్చరించు; ~ (=PILE[3]) ఆయుధములు పేర్చు.

stacte, n. ప్రాచీన యూదులు ధూపమునకు వాడు ఒక సుగంధపరిమళద్రవ్యము.

stactometer, n. బిందు రూపమున ద్రవమును కొలుచుటకు వాడు నాళిక (tube). [Gk]

stadium, n. (pl. -*ia*). 1. (Gk ant.) సుమారు 202 గజముల పొడవుగల కొలతప్రమాణము; పరుగిడిపందెములు, రథముల పోటీలు జరుగు చోటు. 2. ఆధునిక క్రీడారంగము. 3. (med.). రోగస్థితి, వ్యాధికాలము 4. కీటకముల జీవిత పరిణామదశల మధ్యకాలము.

stad(t)holder, n. (hist.). Netherlands దేశములో రాష్ట్రమునకు లేదా నగరమునకు పాలకుడు సంయుక్త రాష్ట్రములకు ప్రధాన న్యాయాధిపతి. ~SHIP n. [Du.]

staff[1], (pl. now ~*s* exc. mus. *staves*). 1. నడచునపుడు, ఎక్కునపుడు, ఉపయోగించు కర్ర, కొయ్య లేదా ఆయుధముగా ఉపయోగపడు కర్ర (now chiefly fig.), as *bread is the* ~ (support) *of life*; *you are the* ~ *of his old age*; QUARTER[1]-~. 2. అధికారచిహ్నమగు దండము, as *pastoral* ~, (క్రైస్తవ మతగురువుచేత లేదా ఎదుట ధరింపబడునది మొ.). 3. చేతికి ఊతగాను, పిడిగాను నుండునది, as FLAG[4] ~. 4. భూమి కొలతలు మొ వానిలో ఉపయోగించు కర్ర, ముఖ్యముగా, JACOB'*s*~. 5. సముద్రము దగ్గర ఎత్తును కొలుచుటకు వాడు పరికరము, as *back*, *cross*, *fore*, ~. 6. మూత్రాశయములో కత్తిని ప్రవేశపెట్టుటకు వాడు శస్త్రచికిత్సకుని ఉక్కుసాధనము. 7. నిర్దిష్టమార్గ భాగమున సాగిపోవుటకు ఒంటి బాటయున్న రైలుమార్గమున ఇంజను డ్రైవరునకిచ్చు గుర్తు; ~ *system*, ఇట్టి పనిచేయు పద్ధతి. 8. (mil.). సైనికాధిపతికి సహాయము చేయు సైనికోద్యోగి మండలి, మరియు నా సైన్యముతోడను, సైనికదళముతోడను సంబంధించిన వర్గము, as *regimental* ~; *general* ~, సైనికదళ ప్రధాన స్థావరమున ప్రధానోద్యోగికి సహాయముగనుండు సామాన్య సిబ్బంది వర్గము; ~ *captain*, *officer*, (ఉద్యోగిమండలిలో పనిచేయువాడు; ~ *college*, (పటాలమునకు సంబంధించిన విధుల కంటె భిన్నమైన కార్యములందు ఉద్యోగులను తయారుచేయు కళాశాల). 9. ఒక అధ్యక్షుని మొ. క్రింద పనిచేయు వ్యక్తుల వర్గము, as *editorial* ~ *of newspaper*, *diplomatic* ~; విద్యార్థులు మొ. కంటె భిన్నమైన అధికారవర్గములో నున్నవారు; ~ED[2] a. 10. (mus.). ఒకదానిపైనగాని రెండు స్వరముల మధ్యగాని ఉండు ఐదు సమాంతర రేఖలపై ఉచ్చస్వరమును సూచించు స్వరము; ~ *notation*, (పై విధమున ~ పై నిరూపించు స్వరసూచన ముఖ్యముగా, opp. to TONIC *sol-fa*). 11. v.t. సిబ్బందితో ఒక సంస్థను మొ. వానిని సమకూర్చు.

staff[2], n. కట్టడములకు ఉపయోగించు plaster of Paris, సిమెంటుల మిశ్రమము.

stag, n. 1. మగజింక; బాగా ఎదిగినపుడు విత్తులు కొట్టిన ఎద్దు. 2. || (St. Exch.) అప్పటికప్పుడే లాభమునకై అమ్ముటకు క్రొత్త సంస్థలలో వాటాలను అభ్యర్థించువాడు; || (sl.) stocks వ్యాపారములో అక్రమముగా వ్యాపారము చేయువాడు. 3. ~-*beetle* (దుప్పికొమ్ములవలె చీలికలుగానుండు మీసములుగల పేడపురుగు); ~-*evil*, గుర్రములకు దౌడలు బిగిసికొని పోవు ఒక వ్యాధి; ~-*horn*, ఒకరకము clubmoss అను ప్రాచి తీగె, పగడము తీగె; ~ *hound*, పసిపట్టి కాని కంటితో చూచికాని వేటాడు ఒకజాతి వేట కుక్క; ~-*party*, (పురుషులకు మాత్రము ఏర్పరచిన సమావేశము).

stage[1], n. 1. నేలమట్టముకంటె ఎత్తుగా కట్టబడినది, వేదిక, రంగస్థలము, ఉదా. కట్టడములు కట్టునపుడు పనివారు ఉపయోగించు సారువ, *hanging* ~, (రంగు పూయువారి ఉపయోగార్థము పగ్గములపై వ్రేలాడ కట్టబడినది); *landing*-~, (ఓడనుండి దిగుటకు త్రాళ్ళతోకట్టిన రేవునందలి రంగస్థలము); సూక్ష్మదర్శినిలో పరిశీలించుటకు పదార్థమును ఉంచు చదును ప్రదేశము. 2. నాటకములు మొ. ప్రదర్శించు స్థలము. 3. (fig.). నాటకము, నాటకకళ లేదా సాహిత్యము, నటుని వృత్తి, as *went on the* ~, నటుడైనాడు; *the French* ~. 4. (fig.). కార్యరంగము, as *quitted the* ~ *of politics*; *the* ~ *of his operations*; *a larger* ~ *opened to him* 5 పరిణామములో ఒక స్థితి లేదా దశ మొ., as *reached a critical* ~; *at this* ~ *an interruption occured*; *passed through a long* ~ *of inactivity*; *is in the hoyden* ~; *larval* ~. 6. మార్గమున (bus etc.) నియతముగ నిలుచు స్థలము, ఇట్టి

రెండు స్థలముల మధ్యమార్గము, as *travelled by easy* ~*s*, *got down at the next* ~. 7. ~*-coach*, రెండు స్థలములమధ్య క్రమముగా అంచెలుగా పోవుచుండు బండి; ~*-coachman*, ఆ ~ coach ని నోలువాడు; ~ *craft*, నాటకములు వ్రాయుటయందును, ప్రదర్శించుటయందును సామర్థ్యము లేదా అనుభవము; ~ *direction*, నాటకమున నటునకు నటించునప్పుడు వ్రాత మూలమున గాని, ముద్రణ రూపమునగాని అభినయము, స్థితి, స్థానము మొ. వాని విషయమున నిచ్చు శిక్షణము; ~ *door*, రంగస్థలము వెనుక ప్రక్కన నటులు, పనివారు ప్రవేశించు ద్వారము; ~ *effect*, నటన వలన ఫలము లేదా రంగస్థలముపైని ఫలితము, సత్యజీవితమున స్వాభిమానమునట్లయు లేదా రంగస్థల సంబంధమైన ప్రభావము; ~ *fever*, రంగస్థల మధిరోహించుటకు గల ఉత్కంఠాభిలాష; ~ *fright*, తొలిసారిగా సభ్యుల ఎదురుగా నిలుచుటకు కలుగు బలహీనత-భయకంపము; ~ *manager*, రంగస్థలమును దీపములతో అలంకరించుట, ఇతర యాంత్రిక కార్యములు, వేషధారణ మొదలగు కార్యముల నిర్వహించు బాధ్యత గలవాడు- సూత్రధారుడు; ~*-rights*, నాటకమును ప్రదర్శించుటకు ప్రత్యేకమైన హక్కులు; ~*-struck*, రంగస్థలము నధిరోహించవలెనను ఉత్సాహముతో గూడిన; ~ *whisper*, ప్రత్యేకముగా, సంబోధింపబడిన వ్యక్తికంటె ఇతరులు వినుటకు పలుకు రహస్య సంభాషణము.

stage[2], v.t & i. (నాటకమును) రంగమున ప్రదర్శించు, నాటకముగా సంభవించుటకు ఏర్పాటుచేయు, (~ *a* COME[1]*-back*, *recovery*); (నాటకమునకు సంబంధించి) ప్రదర్శన యోగ్యమగు, as *does not* ~ *well*.

stager, n. *Old* ~, దీర్ఘానుభవముగల వ్యక్తి, అనుభవశాలి.

staggard, -t, n. నాల్గుసంవత్సరముల వయస్సుగల దుప్పి.

stagger, v.i. & t., & n. 1. అస్థిరముగ నడచు లేదా నిలుచు, తొట్రుపాటుతో నడుచు; సందేహించు, కార్యవిషయమున తడబడు లేదా చంచలముగనుండు, తొట్రుపాటుతో నడచునట్లుచేయు, as *received a* ~*ing blow*; సందేహించునట్లు, తడబడునట్లుచేయు, as *the question* ~*ed him, his resolution*; అడ్డదిడ్డముగా అమర్చు, ముఖ్యముగా కుడి ఎడమలకొకటి మార్చి యొకటి కమ్ములను చక్రములకు వంకరటింకరగా అమర్చు; (సెలవులు, పనిచేయు గంటలు మొ.) ఇతరులకు సంబంధించినవానికంటె భిన్నముగా నుండునట్లు ఏర్పరచు. ~ingLY[2] adv. 2. n. తూలుచునడచు నడక; (mech.) ఒక నిర్మాణము మొ. వానిలో వంకరటింకరగా వ్రేలాడుచు అడ్డదిడ్డముగానుండు ఒకేవిధమైన భాగముల ఏర్పాటు; (pl , also *blind* ~*s*), ముఖ్యముగా గుర్రములు, పశువులు వీని మెదడు, వెన్నెముకలకు సంబంధించిన వ్యాధి విశేషము; (pl.) తలతిరుగుడు.

staggerer, n. కృదర్థములో; ముఖ్యముగా తత్తరపాటు కలిగించు వాదము, అటంకము, సంఘటనము.

staging, n. రంగస్థలముపై నాటకమును ప్రదర్శించుట, ప్రేక్షకుల వసతి కొరకు stage-coach బండ్లను నడపుట; ~ *post*, వ్యోమయాన మార్గమున నియతముగ నిలుపు స్థలము.

Stagirite, n. *The* ~, Aristotle. స్టాజీరా అను దేశ నివాసియగు Aristotle అను వ్యక్తి. [L]

stagn|ate, v.i. (ద్రవవిషయము) పారుదల లేక నిలిచియుండు, కదలకుండు, (జీవితము, పని, మనసు, వ్యాపారము, వ్యక్తి విషయము) నిరుత్సాహముగా మందగించు, స్తబ్ధముగా ఉండు. ~ANCY, ~ATION, nn., ~ANT, a., ~antLY[2] adv.

stagnicolous, a. బురద నేలలో లేదా పారుదల లేని మడుగు నీటిలో నివసించెడి. [L]

stag|y, a. అలవాటు, శైలి, ఆకారము మొ. వాటిలో నటన వలె నుండు. ~INESS n.

staid, a. స్థిరశాంతగంభీరస్వభావము గల; స్థిరమైన. ~LY[2] adv., ~NESS n.

stain, v.t. & i., & n. 1. రంగును మార్చివేయు, మలినము చేయు, మురికి చేయు, as *cigarettes* ~ *the fingers*, *wine will* ~ *the cloth*, *warranted not to* ~ *clothes*; (fig.) మాపు, కళంకపరచు, (కీర్తి, పేరు, వ్యక్తి వీనిని; p p. often in comb., as *guilt*, *sin*, *-*~*ed*); కొయ్య, గాజు, మొ. వాని సమతల భాగమును రంగుపూయుట లేదా రంగుచే కప్పుట కాక ఇతర విధానములచే రంగుగలదిగా చేయుట; సూక్ష్మదర్శినిచే పరీక్షింపబడు వస్తువును, ఇతర భాగములకంటె కొన్ని భాగముల యందు శక్తిమంతముగా పనిచేయు రంగుపదార్థముతో గర్భితము చేయు, గోడలకంటించు కాగితములపై రంగులు ముద్రించు. ~ABLE a., ~ER[1] n. 2. n. ఇతరపదార్థసంబంధముచే ఏర్పడిన మరక లేదా గుర్తు, as *cloth is covered with tea-*~*s*; మరకలు కలిగించు పదార్థము; (fig.) మచ్చ, కళంకము, as *without a* ~ *on his character*. ~LESS a. (సాధారణముగా కీర్తిసంబంధముగా, also తుప్పుపట్టని, తినివేయని మిశ్రలోహము-chromium-steel alloy). ~lessLY[2] adv.

stair, n. మెట్ల వరుసలోని ఒకొక్క మెట్టు, (now usu. indoor) as *the top* ~ *but one*; (now usu. pl.) ఈ మెట్లవరుస, as *passed him on the* ~*s*, *down a winding* ~; *flight*, *pair*, *of* ~*s*, ఒక చోటినుండి మరియొక చోటికి నేరుగా ఎడతెగక ఒకే సరళరేఖగా నున్న మెట్లవరుస లేదా ఒక దిగుడు స్థలమునుండి మరొకదాని వరకును గల మెట్లవరుస; *below* ~*s*, ఇంటి అడుగు మట్టమున, ముఖ్యముగా సేవకులుండు భాగము; as *was coolly discussed below* ~*s*, (సేవకులచే); *down*, *up*, ~*s*, on, to, ఇంటిలోని క్రింది అంతస్తు, పై అంతస్తు; BACK[1]~; ~ *case*, పైకిపోవు మెట్లవరుస గల ఇంటి భాగము, *cork-screw* ~*case*, ఒక స్తంభమునకు చుట్టియుండు మెట్లవరుస, (winding round NEWEL, బిరడాలు తీయు screw మరవలె); ~*-rod*, మెట్లమీద పరచిన తివాచిని చెదరనీయకుండుటకై రెండు మెట్ల నడుమ కోణములందు అమర్పబడిన కమ్మి; ~ *way*, పైకిపోవు మెట్లవరుస, ~case.

|| staith, staithe, n. ఓడలలో నింపుటకు రేవులలో ఏర్పాటుచేసిన బొగ్గు గిడ్డంగి.

stake, n., & v.t. 1. ఒక కొన సూటిగానుండి ప్రాతబడి ఊతగాను, సరిహద్దు గుర్తుగాను ఉండు గూటము; వ్యక్తిని సజీవముగా దహించుటకు కట్టబడిన గుంజ, (fig.) దహనముచే మరణము, as *was condemned to*, *suffered at*, *the* ~. 2. సూది మొనగల పరికరము యొక్క ఆధారముతో తగరపు పనివాడు బల్లపై బిగించిన దాగలి లేదా పట్టెడ. 3. పందెము కట్టిన ప్రతి ఒక్క వ్యక్తియు పందెములో ఒడ్డిన ధనము మొ. ముఖ్యముగా మూడవవానివద్ద ఉంచునది (~ *holder*), (pl.) ముఖ్యముగా గుర్రపు

పందెములో ఒడ్డిన ధనము, (pl.) అట్టి పందెము, as *maiden trial*, ~s; *have a ~ in the country*, దేశ క్షేమమునకై ముఖ్యముగా సంబంధించిన, e.g. భూస్వామివలె, (fig.) పోటీపడు విషయమున నిమిషము, as *consider the immensity of the ~*; *at ~*, వివాదములో ఉన్న, అనిశ్చిత స్థితిలో ఉన్న, గండముగా ఉన్న, as *life itself is at ~*. 4. *~-boat*, పడవ పందెము మొ. వానిలో మార్గసూచకముగా లంగరులో ఉన్న పడవ; *~-net*, గుంజలకు వ్రేలాడవేయబడిన చేపల వల. 5. v.t. గుంజ లేదా గుంజలతో కట్టు, బిగించు, గుంజలతో స్థలమును గుర్తించు, mark *off*, *out*, as *~ out a claim*. 6. పందెము ఒడ్డు, పోగొట్టుకొను (ప్రైజము మొ. పందెములలో ఒడ్డినది మొ.).

stakhanovite, n. ఉత్పత్తిలో అసాధారణమైన పెరుగుదల చూపగల రష్యాదేశపు కార్మికుడు; also attrib. [*Stakhanov*, a Russian miner]

stalactite, n. గుహ మొ.వాని కప్పు (roof) భాగమున నీరు బొట్టుబొట్టుగా పడుటవలన ఏర్పడిన మంచుకడ్డీల వంటి సున్నపుచారలు. stalactIC, stalactiFORM, stalactitIC, aa.

Stalag, n. సైన్యములో అధికారము లేని ఉద్యోగులకు, మనుష్యులకు జర్మనీదేశపు కారాగార శిబిరము. [G]

stalagmite, n. STALACTITE వలెనే గుహలో నేలపై ఏర్పడి తరచు పైకప్పునుండి వ్రేలాడు stalactite తో కలిసిపోవునది. stalagmitIC a., stalagmitICALLY adv.

stale[1], a., & v.t. & i. 1. చెడిపోయిన, మగ్గిపోయిన, రుచిలేని, ప్రాతపడిన, తాజా సరకు కాని, *~ bread*, (బూజుపట్టిన; also అనాడు కాల్చినదికాదు, as *~ bread is best for toast*); (fig.) నూతనత్వమును కోల్పోయిన, రసహీనమైన, as *~ joke, news, devices*; (మల్లుని విషయము, of athlete) అతిగా శిక్షణపొందిన, also transf., ఉదా. వల్లెవేసిన విద్యార్థి విషయము. ~LY[2] adv., ~NESS n. 2. vb. ప్రాతపడునట్లు చేయు, లేదా ప్రాతపడు లేదా సాధారణమగు.

|| **stale**[2], n. (arch.). ఇతర పక్షులను వంచించి పట్టుకొనుటకు శిక్షణ ఒసగబడిన పక్షి; మోసపోవువాడు, హాస్యాస్పదుడు.

stale[3], v.i. (arch. & dial.), & n. 1. (Esp. గుర్రములు, పశువులు వీని విషయము) మూత్రము విసర్జింపజేయు. 2. n. గుర్రములు, పశువులు వీని మూత్రము.

stalemate, n., & v.t. 1. (చదరంగములో) రాజు షహ్ అనిపించుకోకుండ ఎత్తువేయుట కవకాశము లేకుండ ఆటకట్టు అగుట; (fig.) ఎటువైపును పోజాలని స్థితి. 2. vb. ఆటకాని ఆట కట్టుబడునట్లు చేయు; (fig.) కదలలేని స్థితికి తెచ్చు.

Stalin|ism, n. రష్యా కమ్యూనిస్ట్ నిరంకుశుడు Josef V *Stalin* (d. 1953) యొక్క రాజకీయ సిద్ధాంతములు, వాని ఆచరణము లను. ~IST n. & a., ~ITE[1] n. & a.

stalk[1], v i & t., & n. 1. అంగలు వేయుచు నడచు, గంభీరముగా లేదా రాచఠీవిగా నడచు, (often *along* etc.); మాటున ఉన్న వేట జంతువును చాటుగా మెల్లగా సమీపించు; వేట జంతువును తాను కానరాకుండ వెన్నాడు; *~ing-horse*, వేటగాడు వెనుక దాగిఉన్న గుర్రము, (fig.) వ్యాజము, నెపము. 2. n. మరుగున ఉండి జంతువును వెన్నాడుట, కీని నడక. ~ER[1] n.

stalk[2], n. (Bot.) చెట్టు కాండము, తొడిమ, చిన్నకొమ్మ, మొక్కకు ప్రధానాధారమైనది, (loosely) ఒక అవయవమున కాధారమైనది; జంతువులలో ~ వంటి ఆధారమైన అవయవము; మద్యపాన పాత్ర మొ.వానిలో మధ్య కాడ వంటి సన్నని భాగము; (archit.) మొక్క కాడ వంటి ఆభరణము; కర్మాగారము మొ. వానిలో పొడవైన పొగగొట్టము; *~-eyed*, (ఎండ్రకాయ విషయము మొ.) ~s వంటి అవయవము లందు కండ్లుగల. ~ED[2], ~LESS, aa., ~LET n.

stall[1], n., & v.t. & i. 1. గోశాలలో ఒక్క జంతువుకు ఏర్పరచిన గది, గోశాల; FINGER-~; అంగడి వీధి, బజారు మొ. వానిలో చిన్న అర లేదా గది, ఒక భవనములో సరకులు విక్రయించు గది, ఇట్టి గదిలో సరకులు ప్రదర్శించుటకు సరకుల నుంచిన బల్ల, as *picked it up in* or *on a book-~*; వెనుకను, ప్రక్కలలోను కప్పబడి, తరచు మూసియుండు చర్చిలోని మతగురువు ఉపన్యాస వేదిక, as *canon's, dean's, ~*, (fig.) క్రైస్తవ మతగురువు మొ. కార్యాలయము, పదవి లేదా గౌరవము మొ., as *how long has he had his ~?*, || నాటకశాలలో రంగస్థలమునకు సమీపమున క్రింద ప్రేక్షకులు కూర్చుండు ఆసనముల ఒక్కొక్క వరుస; బొగ్గు గనిలో పని జరుగు భాగము; *~-feed*, కొట్టములో పశువులకు మేపువేసి బలియజేయు; *~-fed* a. 2. vb. పశువు (ను మొ. వానిని కొట్టములో, ముఖ్యముగా బలియచేయుటకు, as *a ~ed ox*; విడివిడి గదులతో గోశాల మొ. వానిని అమర్చు; (గుర్రము లేదా బండి విషయము) బురద లోనో మంచులోనో కదలక నిలిచిపోవు, (మోటారు ఇంజను విషయము) పనిచేయుట ఆగిపోవు, (విమానము వైమానికుల విషయము) గాలి వేగము నష్టమగుటచే నిలుకడ లేకుండునట్లగు.

stall[2], n., & v.i. & t. 1. జేబుదొంగ తప్పించుకొనిపోవుటలకు మొ. మనశ్శ్రద్ధను, ధ్యానమును మళ్లించి దొంగకు సహాయపడువాడు. 2. vb. సంభాషణములో ఏమార్చు; *అడ్డగించు, అబద్ధముచేయు, ఆటంకపరచు, (*~ off*, తప్పించుకొను ఎత్తులతో లేదా కపటోపాయములతో వదలించుకొను.)

|| **stallage**, n. విపణివీధి మొ.వానిలో అంగడి నిర్మించుకొనుటకు స్థలము, ఆ స్థలమునకు బాడుగ, అట్లు నిర్మించుకొనుటకు హక్కు.

stallion, n. విత్తులు కొట్టని గుర్రము, ముఖ్యముగా జాతి పెంపకమునకు ఉంచబడినది.

stalwart, a. & n. 1. దృఢమైన గాత్రనిర్మాణము గల, బలిష్ఠమైన, ధైర్యముగల, దృఢనిశ్చయము గల, స్థిరచిత్తము గల, as *~ supporters*. 2. n. (pol.). సమర్థుడైన రాజకీయ పక్షమువాడు. ~LY[2] adv., ~NESS n.

stamen, n. పూలమొక్కలలో పురుషాంగము, బీజకేసరములు గల కింజల్కము- పుప్పొడి ఉండు భాగము. ~ED[2], stamineAL, stamineOUS, staminiFEROUS, aa. [L]

stamina, n. నిలుకడ శక్తి, సహనశక్తి, దమ్ము. [L]

staminal, a. కింజల్కములకు సంబంధించిన లేదా సహనశక్తికి సంబంధించిన.

staminate, a. పురుషకేసరములు మాత్రము గలిగి గర్భకేసరములేని; కింజల్కములుగల.

stammer, v i. & t., & n. 1. అలవాటుగా, స్వభావముగా లేదా తడబడునపుడు నత్తి నత్తిగా మాట్లాడు; ~ER[1] n., ~ingLY[2] adv.; అట్లు (మాటలు) నత్తిగామాట్లాడు,

as ~*ed out an excuse*. 2. n. స్థలితభాషణము, వత్తిమాటాడు నుద్దేశము.

stamp, v.t. & i., & n. 1. (లోహము, వెన్న, కాగితము మొ.వానిపై) నమూనా, పేరు, గుర్తు లోహముతోనో, కొయ్యతోనో, రబ్బరు తోనో చేసిన పరికరముతో ముద్రించు; (కవరు, దస్తావేజులకు) తపాలాబిళ్ళలు లేదా ఇతరములను అంటించు; (ముడిలోహములను మొ.) నలుగగొట్టు, పిండిచేయు ఒకని పాద ముతో నేలను త్రొక్కిచేయు, పాదముతో నేలను త్రొక్కు; ~ *out*, (తిరుగుబాటును మొ.) అణచు, అంతమొందించు, నశింపచేయు; నాటకములో ఒక పాత్రను ధరింపనిచ్చు, పాత్రను చిత్రించు, as *this alone* ~*s the story* (*as*) *a slander*, బాగుగా జ్ఞాపక ముంచుకొను. ~ER[1](1.2) n. 2. n. నమూనా లేదా గుర్తును ముద్రించుటకు సాధనము; దీనిచే చేయబడిన గుర్తు ముద్ర; పన్నుచెల్లించిన సాక్ష్యమునకై, మారకపు హుండీలు, పత్రములు మొ. వానిపైన రెవిన్యూ ప్రయోజనమునకై ఆవశ్యకమైన ఆఫీసు ముద్రగుర్తు, పన్ను లేదా రుసుము చెల్లించిన సాక్ష్యమునకై జాబు, తపాలా కార్డు, రశీదులెక్క మొ. వానికి అంటించుట కేర్పడిన ఆఫీసుముద్ర గుర్తుగల కాగితము; POSTAGE ~, చొక్కమైన సరకు అని సాక్ష్యముగా తగిలించిన బిళ్ళపై గుర్తు ముద్ర; (fig) లక్షణముతెల్పు గుర్తు; నచ్చజేయు, as *bears the* ~ *of genius*; లక్షణము, రకము, as *avoid men of that* or *his* ~; ~-mill లో ముడిలోహమును నలుగగొట్టు మొద్దు; క్రిందుముఖమైన కాలి గట్టి త్రొక్కుడు. 3. *S*~ *Act*, స్టాంపు సుంకమునకు సంబంధించిన చట్టము, ముఖ్యముగా 1765 లో అమెరికావారు ఇతర దేశములలో క్రొత్తగా ఏర్పరచుకొనిన గ్రామము అందు అమలుపరచి 1766 లో రద్దుచేయబడినది; ~*-collector*, (తపాలాబిళ్ళలను సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తి); ~*-duty*, (న్యాయసాధనమగు దస్తావేజు మొదలైన కొన్నింటిపై చట్టముప్రకారము చెల్లించవలసిన సుంకము); ~*-machine*, (తపాలా బిళ్ళను జారీచేయుటకైన యంత్రము); ~*-mill*, (ముడిలోహము మొ. నలగగొట్టుటకైన యంత్రశాల); ~*-office*, గవర్నమెంటుస్టాంపులు జారీచేయుటకును, స్టాంపు సుంకములను పుచ్చుకొనుటకును ఉండు కార్యాలయము.

stampede, n., & v i. & t. 1. హఠాత్తుగా సంభవించు భయము మరియు గుర్రములు, పశువులు చెల్లాచెదరగుట; భయముచే జనులు హఠాత్తుగా తొందరపాటుతో చెదరిపోవుట; *(pol.) సామాన్య ప్రేరణమున ప్రజలయొక్క అవాలోచితమైన సంచలనము. 2. vb. అట్టి సంచలనమునందు పాల్గొనచేయు. [Sp.]

stance, n. (golf, crick.). ఆటగాడు బంతిని కొట్టుటకు నిలుచు స్థితి. [F]

stanch[1], staunch, v.t. (ముఖ్యముగా రక్త) ప్రసారమును అరికట్టు, (ముఖ్యముగా గాయమునుండి ప్రసారమును) అరికట్టు.

stanch[2]. See STAUNCH[1] etc.

stanchion, n., & v.t. 1. గుంజ, స్తంభము, నిలువుగనున్న ఆధారము, నిలువుతన్ను కర్ర; నిలువుకమ్మి, కొట్టములో పశువులను బంధించుటకుండు కమ్మలజంట. 2. v.t. స్తంభములతో సమకూర్చు, గుంజలకు పశువులను కట్టు.

stand[1], v.i. & t. (*stood*). 1. నిలుచుండు, నిలువుగ నిలిచిఉండు, as *tell him to* ~ *up*, ~ at EASE[1], ||~ EASY, ~ *in* person's LIGHT[1], *in the* BREACH[1], *stood there till I was tired, was too week to* ~, *chair will not* ~ *on two legs, hair* ~*s on end* (భయముతో). 2. నిర్ణీతమైన ఎత్తున ఉండు, as ~*s six foot three* 3. ఉంచబడిఉండు, ఉండు, as *on each side* ~ *two pillars, a stranger stood in the doorway, the cups* ~ *on the top shelf, here once stood a huge oak*. 4. స్థిరమైన స్థానమును వహించు, as ~ *still, was commanded to* ~; ~ (*& deliver*), దారి దోపిడిదొంగ చేయు హెచ్చరిక. 5. స్థితిని నిలబెట్టుకొను, పడకుండు లేదా చలింపకుండు లేదా చలింపబడకుండు, as *don't* ~ *there arguing, house will* ~ *another century, whether we* ~ or *fall, has stood through worse storms*, ~ *on* one's *own* BOTTOM[1], ~ *fast*, ~ *firm*; *all* ~*-ing*, (naut. & transf.), తెరచాపలు దించుటకు లేదా స్థిరముచేయుటకు వ్యవధిలేకుండ అకస్మాత్తుగా. 6. *It* ~*s to reason*, అది హేతుబద్ధమైనది; (pop.) నీవు దానిని కాదనినచో వాడు కోపమువచ్చును 7. బాగుగాఉండు, యుక్తమైఉండు లేదా మారకుండు, as *the former conditions may* ~, *the passage must* ~, *the same remark* ~*s good*. 8. ఉండు, నిర్దిష్ట స్థితిలో, తరగతి మొ. వానిలో ఉండు, as ~*s convicted of treachery, in need of help, in an awkward position, under heavy obligations; I* ~ *corrected*, (దిద్దుబాటును అంగీకరించు); *thermometer stood at 90°; corn* ~*s higher*, (చాల ఖరీదుగా ఉన్నది) *than ever; the matter* ~*s thus; he* ~*s first on the list, alone among his contemporaries, in the same relation to both parties*, ~*s well*, (మంచి పరతులలో ఉన్నది లేదా మంచి పరిమరముతో ఉన్నది) *with the authorities; how do we* ~ *in the matter of* (మనకు చాలినన్ని లేదా యోగ్యములైన) *horses ?; I* ~ *prepared to dispute it*, ~ *in awe of, have often stood his friend*, ~ *at* BAY[4]. 9. కదలిపోయి నిర్దిష్టస్థితిలోఉండు, as ~ *back, clear, aside, aloof, away*; (naut.) నిర్దిష్టమార్గమును, as ~ *in for the shore*; (కుక్కవిషయము) జాడ సూచించు, ఉసిగొల్పు. 10. నిట్టనిలువుస్థితిలో ఉంచు, అమర్చు, as ~ *the jug on the table*, ~ *it against the wall, shall* ~ *you in the corner* (శిక్షగా). 11. లొంగిపోకుండ, మొరపెట్టకుండ సహించు, as *nerves could not* ~ *the strain. how does he* ~ *pain ?, could never* ~ *the fellow, shall* ~ *no nonsense, can't* ~ *these French matches*; ~ *fire*, లొంగిపోకుండ శత్రువుల కాల్పులు గ్రహించు; *failed to* ~ *the test*; ~ *one's ground*, తన స్థితిని (lit., & fig. వాదమును మొ.) నిల్పుకొను. 12. (పరీక్షను) అనుభవించు, అదృష్టము (CHANCE[1]) ఎదుర్కొను 13. ఒకని ఖర్చుతో సమకూర్చు, as *stood him a drink, stood a bottle to the company, who is going to* ~ *treat ?*. 14. ~ *by* (prep.), ఉద్ధరించు, బలపరచు, మద్దతునిచ్చు, పక్షమువహించు (వ్యక్తిని), అంటుకొని ఉండు, అంగీకరించిఉండు (షరతులు, ప్రమాణము); (naut.) (లంగరు మొ.) పుచ్చుకొను లేదా పుచ్చుకొనుటకు సిద్ధముగా నిలిచిఉండు; ~ *by* (adv.), దగ్గర నిలువుము, ప్రక్కన

నిలుచుండువాడుక్ము; ~ & look on, as *will not ~ by & see him ill-treated,* (orig. naut.) ~ ready, సిద్ధముగానిలుపు, జాగ్రత్తగానుండు; ~*-by,* ఆధారముగా నుండదగిన, వస్తువు, వ్యక్తి అత్యవసరమునకు ఉంచిన యంత్రము మొ. **15.** ~ *down,* కోర్టులో సాక్షిబోను లేదా అటువంటి దాని నుండి దిగివచ్చు; (mil.) పనితర్వాత విశ్రాంతి పొందు. **16.** ~ *for,* ప్రతినిధియగు, సూచించు, ఇమిడియుండు, as *P.O.* ~*s for postal order, tariff reform* ~*s for a great deal more than that,* || (ఉద్యోగమునకు) అభ్యర్థియగు, పార్లమెంటు నియోజక వర్గమునకు అభ్యర్థియగు; (స్వేచ్ఛావ్యాపారమునకు) పూనుకొను; (colloq.) సహించు, ఓర్చుకొను, సమ్మతించు. **17.** (వ్యక్తి) (ధనమునకు) పూచీపడు, వెలయగు, as *coat stood me in £20, wife* ~*s him in £50 yearly for motor tires*; ఉపకారకముగా ప్రతినిధియగు; ~ *in,* ఒకనికొరకు ప్రతినిధిగా నిలుపు, (~*-in,* n. బదులుగా నిలుపబడినవాడు, ప్రతినిధి); ~ *in with,* కట్టుగా ఉండు. **18.** ~ *off,* తొలగిపోవు, దూరముగ ఉండు; (v.t.) తాత్కాలికముగ (పనివానిని) పనినుండి తొలగించు; ~*-off (half),* (rugby football) half-back స్థానమునందుండు ఆటగాడు; మూడు మూలలలోని ఆటగాండ్రకు కలయికముగూర్చి బంతి ముందుండువారి మధ్యకు త్రోయువాడు; ~ *off & on* (naut.), ఒక గుర్తును చూచుకొనుటకు ఓడను తీరముదగ్గర నిలుపుటకు ముందుకు వెనుకకు పర్యాయముగా మార్చిమార్చి నడుపు. **19.** ~ *on* (prep.), పంతముపట్టు, న్యాయబుద్ధితో గమనించు, esp. ~ *on ceremony*; ~ *on* (adv., naut.), అదేమార్గమున సాగనిచ్చు. **20.** ~ *out,* వ్యతిరేకించు, పంతముగా విరోధించు, ఓర్పులేకుండు, ప్రసిద్ధిగానుండు, ప్రముఖుడుగాఉండు. **21.** ~ *over,* వాయిదాపడు. **22.** ~ *to* (prep.), కట్టుబడియుండు, (ప్రమాణము మొ. వానికి) అంటపెట్టుకొనిఉండు, వదలివేయకుండు, (వ్యక్తియొక్క పదవి, తుపాకులు, esp. fig., విధి మొ. వానికి); ~ *to it,* దృఢముగా నిర్వహించు (*that*); ~ *to sea* (naut.), సముద్రమున ప్రయాణమగు; ~ *to* (adv.) (arch.), పూనుకొను, పనికి పూనుకొను; (mil.) ఎదుర్కొనుటకు పక్షాహ్ణమున పదవినిగ్రహించు; (ముఖ్యముగా వేకువకు పూర్వము, చీకటి పడిన తర్వాత); ~ *to win, lose,* జయాపజయములందు తాను తప్పక గెలుతునని, ఓడుదునని నిర్దిష్టధనమును కోల్పోదునని పుడుపుచ పందెము ఒడ్డు (*whoever loses, I* ~ *to win*); *how much do you* ~ *to lose?.* **23.** ~ *up,* పైకిలేచి నిలబడు; ~ *up for,* పక్షీభవించు, నిర్వహించు, బలపరచు (వ్యక్తిని, ప్రయోజనమును); ~ *upon,* = ~ *on*; ~ *up to,* కలిసికొను, ధైర్యముగా (విరోధి) నెదుర్కొను; (వస్తువులను) ఎక్కువ వాడుక మొ. వానిచే చెడగొట్టకుండు. **24.** ~*-offish* a., దూరమైన, ముభావముగా ఉండు, అంటీఅంటనట్లుండు, కలుపుకోలుతనములేని; ~ *offishly* adv., ~*-offishness* n., ~*-up* a.; (కాలర్ విషయము) పైకి ఎత్తుగా నిలువుగా క్రిందికి మరలకుండ; (యుద్ధవిషయము) సంపూర్ణమైన, కపటోపాయములులేని, న్యాయబద్ధమైన.

stand[2], n. **1.** చలింపకుండుట, లేదా వృద్ధి నొందకుండుట, నిలుకడ, తాటస్థ్యము, as *came, was brought, to a* ~; *be at a* ~ (arch.), ముందుకు సాగిపోజాలకుండు, దిగ్భ్రాంతినొందు. **2.** ఎదుర్కొనుటకు స్థిరముగా నిలుచు స్థితి, esp. *make a* ~ (*against* enemy, *for, against,* principle etc.). **3.** స్వీకరించిన స్థానము, as *took his* ~ *near the door, I take my* ~ (base argument etc., నీచమైన ఆధారము మొ.; rely, విశ్వసించు) *on the precise wording of the act.* **4.** బల్ల, అరలబీరువా, అలమర, కొయ్యచట్రము మొ. సంగీతవాద్యపరికరములు, టోపీ, గొడుగు మొ.వానిని ఉంచుటకు అనువగు స్థలము; INK~; (WASH-*hand-*)~. **5.** బజారు మొ. వానిలో వస్తువులుంచు అర, as *fruit-*~. **6.** బండ్లు (మోటారు) మొ.నిలుచు స్థలము, as CAR[1]-~. **7.** మనుష్యులు కూర్చుండుటకు, నిలుచుండుటకు ఎత్తుగా నిర్మించిన నిర్మాణము, as BAND[1]~; GRAND~; *సాక్షి పెట్టె, as *take the* ~. **8.** పాసన గడ్డి మొ.వాని నిలుకడయైన పెరుగుదల. **9.** (theatr.). సంచార యాత్రలో ప్రదర్శనమిచ్చుటకు చేయు ఒక్కొక్క మజిలీ, (*a one-night* ~). **10.** (Austral.). ఆస్ట్రేలియా దేశమందలి ఒక అడవి లేదా అచ్చటి వ్యాపారానుకూలమైన కలప. **11.** ~ *of arms,* ఒక వ్యక్తికి సరిపడు ఆయుధముల కట్ట లేదా వర్గము; ~ *of colours,* సైనికదళము జెండాలు. **12.** ~ *camera,* ముక్కాలిపీటమీద వాడు కెమరా; ~*-pipe,* వివిధప్రయోజనములకు ఉపయోగపడు నిట్టనిలువుగానుండు గొట్టము; ~ *point,* దృక్పథము; ~*-rest,* చిత్తరువు వ్రాయుటకైన పటవాలు బల్లదగ్గర నిలబడిన వ్యక్తికి ఊతగానుండు పటవాలు ఎత్తైన నాలుగుకాళ్ళ పీట మొ.; ~*still,* నిలుపుదల, తాటస్థ్యము, as *am brought to a* ~*still.*

standard, n. **1.** విలక్షణమైన జెండా, ముఖ్యముగా అశ్వికదళము జెండా, (opp. పదాతి దళము జెండాకంటె విరుద్ధమైనది); *the Royal* ~, చక్రవర్తి ఆయుధములు గల కవచము గల ధ్వజము; కూడదీయు నియమము, (*raise the* ~ *of revolt, free trade*). **2.** ఇతరుల తూనిక లేదా కొలత యొక్క ప్రమాణము, ఇతరుల ప్రమాణములతో సరిచూచుకొనునది (often attrib., as ~ *pound, yard,* etc.): పోల్చుటకు ఆధారమైన ప్రమాణము. **3.** నిర్దిష్టప్రయోజనమునకైన ఉత్తమ స్థాయి, (*does not come up to the* ~; *must set a low* ~; ~ *of living,* ఒక వ్యక్తి, వర్గము, లేదా ఒక సంఘము సాధారణముగా తృప్తిపడు కనిష్ఠ వస్తుసౌకర్యస్థాయి; అనుకరణమునకు మొ. నమూనాగా అనుమతింపబడిన వస్తువు, esp. attrib., as *the* ~ *work on the subject,* ~ *novels* (అనుమతింపబడిన యోగ్యత గలవి); ప్రాథమిక పాఠశాలలలో తరగతి విభజనలో అంతస్తు. **4.** సామాన్య లక్షణము, (average quality), as *work was of a low* ~. **5.** *Monetary* ~, బంగారు లేదా వెండి నాణెములలో చొక్కమైన బంగారము, మిశ్రమందు గల క్షారనిష్పత్తి, (*gold, silver,* ~) లేక రెంటి యందును, (*double* ~); *multiple, tabular,* ~, అనేక వస్తువుల సరాసరి వెలలపై పొందిన విలువ ప్రమాణము. **6.** కలప కొలత (165 cub. ft). **7.** నిలువుగానుండు ఊత (often attrib., as ~ *lamp,* దూరదర్శిని సంబంధమైన స్తంభముపైన అమర్చబడినది; నిట్టగా ఉన్న నీరు లేదా వాయువు గొట్టము; ఊత ఆధారము లేని చెట్టు లేదా పొద; చెట్టు ఆకారమునకు దిద్దబడిన నిడుపాటి కొమ్మలగల పొద. **8.** ~*-bearer,* ధ్వజమును ఎత్తిపట్టుకొను సైనికుడు, (fig.) ఒక కారణమున ప్రసిద్ధి

చెందిన నాయకుడు; ||~ *bread*, (గోధుమ రొట్టె, ఇతర పిండ్లు కలిపి చేసిన రొట్టె).

standardiz|e, -is|e, v.t. ప్రమాణమునకు సరిపడునట్లు చేయు; (chem.) తారతమ్యము కనుగొనుటకు ద్రావణము నిర్దిష్టప్రమాణమును విశ్లేషణ మూలకమున కనుగొను. ~ATION n.

standing[1], n. కృదర్థములలో, ముఖ్యముగా మదింపు, కీర్తి, స్థితి, as *men of high* ~, *is* one *of no* ~; కాలపరిమితి, as *a dispute of long* ~; ~*-room*, నిలుచుండుటకు స్థలము.

standing[2], a. కృదర్థములలో; ముఖ్యముగా, స్థాపితమైన, స్థిరమైన, as *a* ~ *rule*, *has become a* ~ (stock) *jest*; శాశ్వతమైన, చేయబడని, పెంచబడినది మొ., సమయమునకు, as ~ *army*, ~ *orders*, (ముఖ్యముగా పార్లమెంటు కార్యక్రమము నిర్వహించవలసిన పద్ధతికి సంబంధించిన ఉత్తరువులు); ~*rigging*, (నియతమైన ఆపుదలలు); ~ *corn*, (కోతకోయని పైరు); ~ *jump*, (పరుగు లేకుండ ఎగిరి దుమికెడు గంతు); ~ (stagnant) *water*, పారుదల లేని నీరు.

standish, n. (arch.). సిరాబుడ్డి పెట్టు పలక.

***standpatter,** n. ఎగుమతి దిగుమతుల విషయమున పార్టీ నియమములను తుచ తప్పకుండ అనుసరింపవలెననెడి రాజ్యతంత్రజ్ఞుడు.

stanhope, n. రెండు లేదా నాలుగుచక్రములు గల్గిన పైకప్పు లేని చిన్న బండి; (also *S~ press*), Lord *S~* నూతనముగ కనిపెట్టిన ఇనుప ముద్రణయంత్రము; *S~lens*, వివిధ వలయాకారములైన ఉబ్బెత్తులుగల కటకము.

staniel, n. ఒకజాతి చిన్న డేగ.

stank. See STINK v.

|| **stannary,** n. & a. తగరపు గని, తగరపు గనుల పనిచేయు మండలము; ~ *court*, (hist.; Cornwall & Devon) ప్రాంతముల తగరపు గనులను చట్టబద్ధము చేయుటకు సంబంధించిన న్యాయస్థానము. [med. L]

stann|ic, a. (chem.). తగరసంబంధమైన, అధిక అణుశక్తి కలయిక, as ~*ic acid*. ~ATE[1](3) n., ~IFEROUS, ~OUS, aa. [LL]

stanza, n. సాధారణముగా నాలుగు లేదా అంతకంటె ఎక్కువ అంత్యానుప్రాస గల పాదముల సమూహము, as SPENSERIAN ~; గ్రీకు లాటిన్ ఛందస్సులలో నాల్గు పాదముల సమూహము, esp. *Alcaic*, *Sapphic*, ~.(-)~'d, ~ED[2], stanzaIC, aa. [It.]

staphylococcus, n. (bacteriol.; pl *-cocci*). ద్రాక్ష గుత్తులవలె నుండి చీమును పుటించు ఒకరకము సూక్ష్మజీవులు. [mod. L]

staple[1], n., & v.t. 1. U-ఆకారము గల ఇనుప కొక్కి లేదా నాగవాసము; ఎలెక్ట్రిక్ తీగెను బిగించుటకుపయోగించునది. సన్నాయి మొ. వాయుపూరక వాద్యములలోని లోహనాళములు; తంతి కుట్టుకు ఉపయోగించు వంగిన తంతికమ్మి. 2. v.t. ~లతో సమకూర్చు, బిగించు; *stapling machine*, book-binder ఉపయోగించు కమ్మితో కుట్టు యంత్రము.

staple[2], n., a., & v.t. 1. వర్తకములో ముఖ్యమైన వస్తువు, as *the* ~*s of that country*, *of British industry*, ముడిసరుకు; (fig.) ప్రధానాంశము, ముఖ్యవిషయము, as *formed the* ~ *of conversation*; ప్రత్తి, ఉన్ని మొ.వానిలో మేలిమిగుణ తారతమ్యమును తెలుపు పీచు లేదా పీచులోని పోగు, as *cotton of fine*, *short*, ~. 2. adj. ముఖ్యమైన, as ~ *commodities*. 3. v.t. రకమువారీగా, తరగతివారీగా (ఊలు మొ.వానిని) పీచును పట్టి విభజించు. stapl-ER[1] n.

star[1], n. 1. ఆకాశమున ప్రకాశముతో వెలుగుచుక్క, నక్షత్రము; (also *fixed* ~) భూమికి దూరమునుండి అంతరిక్షము చుట్టుటలో తప్ప చలనము లేనట్లు గోచరించు నక్షత్రము; *double*, *multiple*, ~, రెండు లేదా మూడునుండి ఆరు నక్షత్రముల సమూహము- చర్మచక్షువునకు ఒక్క నక్షత్రమువలె గోచరించునది; *binary* ~, ఒకదానినొకటి చుట్టుచుండు రెండు నక్షత్రములు; EVENING, MORNING, ~; *day* ~ (poet.), morning ~, సూర్యుడు; LODE ~; *north*, *polar*, (= POLE[2]-) ~; *shooting* ~, శీఘ్రముగాచలించుచు కనపడకుండ పోవు చిన్న నక్షత్రము. 2. నక్షత్రాకారమును తలపించుచు నిజకాంతిని ప్రసరింపచేయు వస్తువు, ఉదా. ఒకరకము అలంకరణము; ~*s & stripes*, U.S. జాతీయపతాక; నక్షత్రాకారము గుర్తు; గుర్రము మొ.వాని ముఖమందు తెల్లని మచ్చ. 3. ఆటలో ఓటమి నందినవారిని ఆటకాడు బ్రతికించుట. 4. నాటక సంఘములో ముఖ్య నటుడు లేదా నటి. (*film* ~; *the* ~ *system*, ఒక బలహీనమైన నాటకసంఘమును బలపరచుటకు ఒకరు లేదా ఇద్దరు ~s పై ఆధారపడు పద్ధతి); ~ *turn*, ఒక వినోద ప్రదర్శనమున లేదా నాటక ప్రదర్శనమున ప్రధానాంశము; ప్రతిభావంతుడైన లేదా ప్రసిద్ధుడైన వ్యక్తి, as *literary* ~, *bright particular* ~, (వ్యక్తి అనురాగమునకు విషయము). 5. వ్యక్తుల అదృష్టములు మొ. వానిపై తమ ప్రభావమును చూపు గ్రహము, as *born under an unlucky* ~, *his* ~ *was in the ascendant*, *you may thank your* ~*s you were not there*, *the* ~*s were against it* (cf. ILL-~*red*). 6. ~*-apple*, భక్షణయోగ్యమైన ఆపిల్ వంటి, నక్షత్రాకార భాగముగల W. -Ind es దేశపు చెట్టు పండు; *S~ chamber* [perh. diff. wd], ఇంగ్లండులో ప్రభుత్వమునకు హాని కలిగించు నేరములకు సంబంధించినదై తీవ్రశిక్షలను విధించుటలో ప్రసిద్ధిచెంది 1640 సం॥లో రద్దు గావింపబడిన న్యాయస్థానము; ~*-drift*, ఒకే మండలమున అనేక స్థిరనక్షత్రముల సామాన్య చలనము; ~ *finch*, red-start అను పిట్ట, ~ *fish*, ఐదు లేదా అంతకంటె ఎక్కువ ప్రకాశవంతమైన రెక్కలు, ముండ్లతో కూడిన చర్మముగల సముద్రపు చేప; ~*-gazer* (joc.), ఖగోళశాస్త్రజ్ఞుడు; ~ *light* నక్షత్రముల కాంతి, as *walked home by* ~ *light*, (adj., also ~ *lit*), నక్షత్రములచే సమకూర్చబడిన వెలుగు గల, as *a* ~ *light night*; ~ *of Bethlehem*, బయట ఆకుపచ్చ చారలు గల లిల్లీ (lily) జాతి నక్షత్రమువంటి తెల్లని పూలమొక్క; *S~ of India* (hist.), 1861 సం॥లో భారతదేశ ప్రభుత్వమును సరిగా వహించు సందర్భముగా ఉత్సవము చేసికొను ఉత్తరువు; ~ *shell*, గాలిలో ప్రేలి ఆ కాంతిలో శత్రుస్థావరములను వ్యక్తముచేయుటకై తయారు చేయబడిన ప్రేలుడు బాంబు; ~*-spangled*, నక్షత్రములతో తళతళ మెరయు, (esp. of U.S. flag); ~*-stone*, ఒకరకము నీలమణి; ~*-stream*, క్రమప్రకారము వేగముగా పోవు రెండు నక్షత్రరాసులలో దగ్గరగా నుండునదియు, మృగశిరనక్షత్రము వైపు నడచునదియునగు నక్షత్రరాశి; ~LET n., చిన్న నక్షత్రము; మున్ముందు తారకాగల

ఉత్సాహముల గల ఆకర్షణీయగు సినిమా నటి. ~LESS, ~LIKE, ~rY², aa. (~ry-eyed, colloq., భావనాశక్తిగల, లోకదృష్టి లేని).

star², v.t. & i. **1.** అమర్చు, అలంకరించు, నక్షత్రములతోవలె (esp. in p.p.); (కర్తు మొ. వానిలో పేరునకు) నక్షత్రము గుర్తు ఉంచు. **2.** ప్రసిద్ధ నటుని వలె కనబడు సినిమా ప్రదర్శనము మొ.వాని వలె కనబడు, నక్షత్రము వలె ప్రకాశించు. **3.** || (pool). అదనపు శక్తి నాశ్చించు.

starboard, n., & v.t. **1.** ఓడ కుడిప్రక్క ముందుభాగము, (cf. PORT⁵, LARBOARD; often attrib.). **2.** v.t. (ఓడ చుక్కాని) ~కు త్రిప్పు, ఉంచు.

sty[2], (pl. *-ies*), **stye,** n. కంటిరెప్ప అంచుపై వాపు, (usu. *a ~ in* one's *eye*).

Stygian, a. నరకసంబంధమైన లేదా వైతరణీ నది సంబంధమైన, అంధకారమయమైన, శోకమయమైన. [L]

style[1], n., & v.t. ప్రాచీనకాలపు వ్రాతసాధ నము; ఘంటము, (styliFORM a.); (poet.) కలము లేదా పెన్సిలు; (transf.) ఘంటము వంటి ఆకారముగల్గి లోహములపై ద్రావక ములతో చిత్రములు వ్రాయు సూది లేదా anatomy లో కణత ఎముక అడుగునుండి పొడుచుకొనివచ్చెడిభాగమగు కపాలమూలాస్థి విధానము. **2.** వ్యక్తముచేయనున్నదానికి లేదా చేసినదానికి వ్యతిరేకముగా వ్రాయు, మాటాడు, చేయు రీతి, (*the ~ is better than the matter; written in a florid, cumbrous, lucid, delightful, ~; different ~s of rowing, slashed about him in fine ~; good, bad, ~, = good, bad,* FORM[1]). **3.** వ్రాత యొక్క సమష్టి లక్ష ణము, శైలి, అలంకార రచన, విషయ ప్రతి పాదనా విధానము లేదా ఒక వ్యక్తికి, ఒక మతమునకు, ఒక కాలమునకు, ఒక విషయము నకు ఉచితమైన అలంకరణపద్ధతి, ఈ లక్షణ ముల నన్నింటిని వ్యక్తము చేయు విధానము, (*in the ~ of Shakespeare, Raphael, Wagner; the epic, lyric, dramatic, ~; lapidary* or *monumental ~*, రాతి శాసన ములకు తగినట్లున్న శైలి లేదా అట్టిదానిని పోలిన శైలి. *pre-Raphaelite, impressionist, ~*, చిత్రకళలో; *baroque, Louis XIV, rococo, renaissance, ~*, వాస్తుశాస్త్రము, గృహోపకరణములు లేదా దుస్తులు; GOTHIC, *classical*, ROMANESQUE,

~, వాస్తుశాస్త్రములో: *Norman, early, English, decorated, perpendicular,* ~*s*, క్రైస్తవ పౌరోహిత్య సంబంధమైన స్థాపత్య వాస్తుకళ - ఇంగ్లాండులో 1066-1189, 1189-1272, 1272-1377, 1350-1600 కాలములో అమలులోనుండిన శైలి- గుండ్రని కమానులు, భారమైన స్తంభములు, కూచి కమానులు, lancet (శస్త్రక్రియకు వాడెడు వాడియైన రెండు అంచులుగల ఆయుధము) వంటి కిటికీలు - రాతిపై అలంకరణము, విస్తారమైన అలంకరణము- సన్నని స్తంభములు, నిలువుగ అడ్డముగ రేఖలచే విభజింపబడిన విశాలమైనకిటికీలు; (*Tudor, Jacobean, Queen Anne,* ~*s*, ముఖ్యముగా సాంసారికమైన వాస్తుకళ). 4. వర్ణనాత్మకమైన సూత్రము, ఒక వ్యక్తి యొక్క లేదా వస్తువు యొక్క హోదా, పూర్తి బిరుదము, (*is entitled to the* ~ *of* Right honourable, King, Esquire; *did not recognize him under his new* ~; *my* ~ *is plain* John Smith; *regret that I am not acquainted with your proper* ~; *old, new,* ~, abbr. *O.S., N.S.,* appended to dates, = Julian, GREGORIAN, CALENDAR^{1}). 5. గుర్తింపదగిన శ్రేష్ఠ గుణము లేదా రీతి, ముఖ్యముగా పెంపకము లేదా వైఖరి, ఘనత, (*there is no* ~ *about her,* సామాన్యముగానే కనబడుచున్నది; *let us do the thing in* ~ *if we do it at all*). stylISH^{1} a., stylishLY^{2} adv., stylishNESS n. 6. ఆకృతికి సంబంధించిన రకము, తెగ, (*what* ~ *of house, servant, do you require?; a gentleman of the old* ~). 7. చేత, ఆకృతి, నమూనా, (*this* ~ *2/6; in all sizes &* ~*s*) 8. v.t. (usu. pass.) నిర్దిష్టమైన హోదాను ఉపయోగించు, (*is* ~*d king, folly*).

style^{2}, n. ఛాయా యంత్రకీలకము; (bot.) అండాశయ సంకుచిత భాగము, పుష్పశలాక.

style^{3}, n. (Incorrect spelling for) STILE.

stylet, n. సన్నితమైన కూచిమొనగల ఉపకరణము, చిన్నచురిక; (surg.) catheter అను ఉపకరణమును గట్టిపరచు తంత్రి, మూత్రాకర్షక తంత్రి. [F]

stylist, n. సాహిత్య రచనలో మంచి శైలి కలవాడు, మంచి శైలిలో వ్రాయు లక్ష్యము గలవాడు.

stylistic, a. సాహిత్య శైలి సంబంధమైన. ~ICALLY adv.

stylite, n. స్తంభముపై నివసించు మధ్యయుగపు తాపసి. [late Gk]

stylize, -ise, v.t. (Usu. in p.p.) సాంప్రదాయిక శైలీ నిబంధనలను కళాప్రతిపాదనమును అనుసరింపజేయు.

stylo, n. (colloq; pl ~*s*). గంటమువంటి సాధనముతో వ్రాసిన వ్రాత. [abbr. of stylograph]

stylo-, comb. form of *styloid* కంఠరముల పేర్లలో = styloid విధానమునకు సంబంధించిన; ఇంకను ~*hyoid,* ~*maxillary.*

stylobate, n. స్తంభములవరుస లేదా వరుసలకు ఆధారమైన మూలపీఠము. [L]

stylo|graph, n. కంకులేఖని, చీలినపాళీతో కాక కూచిమొనతో వ్రాయు సిరాగల ఒక రకము కలము. ~graphIC a., ~graphICALLY adv.

styloid, a & n. ~ *(process)* కణతఎముక అడుగునుండి పొడుచుకొనివచ్చు కపాలమూలాస్థి.

stylus, stilus, n. 1. = STYLE^{1} (writing implement). 2. = STYLE^{2}. [see STYLE^{1}]

stymie, n., & v.t. (golf; ~ abolished in 1952). 1. golf ఆటలో ప్రతికక్షి బంతికి గోళికి 6 అంగుళముల దూరమున ఆటగాని బంతి putting-green అను సన్నని స్థలమున గుంటలో పడునట్లు చేయు స్థితి, as *I laid him a* ~. 2. v.t. ప్రతికక్షిని, అతని బంతిని ఆ స్థితిలో ఉంచు; also fig.

styptic, a. & n. (పదార్థము) రక్తస్రావమును నిరోధించునది. [L]

styrax, a. విలువగల జిగురునిచ్చు కొన్ని చెట్లు, పొదలు వీని రకములు. [LL]

Styrian, a. & n. Styria దేశవాసి.

Styx, n. (Gk myth). నరకలోకమును పరివేష్టించియున్న నది, వైతరణి (*cross the* ~, మరణించు; *black* etc. *as* ~).

Suabian. See SWABIAN.

suable, a. దావా వేయదగినది, అభియోగము తేదగినది. suaBILITY n.

suasion, n. బలవంతపెట్టుటకు వ్యతిరేకమైన నైతిక ప్రేరణము, esp. *moral*~). suasIVE a.

suave, a. శాంతమైన, అనునయించెడి, శాంతపరచెడి, సుశీలముగల (~ *person, speech, manners, wine, medicine*). ~LY^{2} adv., suaviTY n.

suaviter. ~ *in modo, fortiter in re,* మృదువుగాను దృఢముగాను, పైకి మృదువుగ లోపల కఠినముగ, (with iron hand in velvet glove). [L]

sub^{1}, n., & v.i. (colloq.). 1. క్రిందిఉద్యోగి; జలాంతర్గామి; చందా, ప్రతినిధి. 2. v.i. ఒకరికి ప్రతినిధిగా వ్యవహరించు. [abbr.]

sub^{2}, L.prep., = క్రింద, in some L phrr: ~*finem* (abbr. *s.f.*), చివరకు (అధ్యాయాంతమున); ~*judice,* న్యాయస్థాన పరిశీలనలోఉన్న, (*newspaper coment on cases* ~ *judice is prohibited*), ఇంకను నిర్ణయింపలేదు, ఇంకను వివాదగ్రస్తము, (*the matter is still* ~ *judice*; cf. RES *Judicata*); ~*rosa,* (రాకపోకలు, సంప్రదింపులు), నమ్మకమున వ్యక్తమైన లేదా గూఢమైన ప్రమాణముతో అతిరహస్యముగా (lit., రహస్యచిహ్నము రోజాపుష్పముగా); ~ *silentio,* గూఢముగా, రహస్యముగా; ~ *voce* abbr. *s v.,* (నిఘంటువులు మొ వి సూచనగా) సంబద్ధపదము క్రింద, పదముక్రింద.

sub-, pref. f. L *sub* prep. & *sub-* pref. = under.

1. Latin భాషాసమాసములలో పెక్కు పదములలో ~ (లేదా తరచు వర్ణసమీకరణము మొ. వానిచేనయిన; *suc-, suf-, sug-, sum-, sup-, sur-, sus-*) ప్రత్యయములు స్పష్టముగా క్రింది లేదా తక్కువస్థితిని వ్యక్తముచేయుచున్నవి (~*jacent,* ~*ordinate,* ~*scribe,* ~*sist,* ~*stance*), దీనికి చలనము (~*ject,* ~*jugate,* ~*junctive,* ~*merge,* ~*mit,* ~*side, succumb, suppose, suppress*) లేదా దీనినుండి (~*tract, succinct, suspect, suspend, suspire*), కాపట్యము, రహస్యపాలనము లేదా మితభావిత్వము (~*audition,* ~*orn, summon, surreptitious*), చేర్చుట (~*sume*), సాన్నిహిత్యము (~*join,* ~*junctive,* ~*lime,* ~*sequent,* ~*urb, succeed*), న్యూనత (~*altern,* ~*serve, succentor*), భరించు (~*sidy,* ~*vention, succour, suffer, suffice, sustain*), ఆధిక్యము (*suffix, supplement*) లేదా ప్రత్యామ్నాయముగా ఉంచుట (~*stitute, supplant, surrogate*).

2. ~, *suc-* మొ. వినా వైమార్పులులేక Latin తీవ్రప్రత్యయముగను, English తది

తర భాషలలో ఆదిప్రత్యయములుగా వాడ బడుచున్నది.

a. Adjj. Latin విశేష్యముల సప్తమ్యర్థమున వచ్చు *sub* విశేషణాంతములగు esp. anat. పదములకు చేరి 'క్రిందఉన్న' అను అర్థములలో విశేషణములుగా ఏర్పడుచున్నవి, *situated under the*— (~*sternal*, రొమ్ము ఎముకక్రింద); ఇతర ప్రయోగములందు ~ క్రిందిఅంతస్తు అను వేరుఅర్థమును కలిగి ఉండును, (~*normal*, స్వాభావికమైన స్థితి కంటె క్రింద). ఇంకను ఈ అర్థముననే కొన్నిటి యందు దిగువ ఉదహరించిన b క్రింద, ~, ఇంగ్లీషు విశేషణమునకు ముందు వాడబడు చున్నది, (~*human*, మానవునికంటె దిగువ స్థాయి).

b. Adjj. & rarely nn.; ~ ఆంగ్లవిశేషణములకు, విశేష్యములకు (rather, కొంచెము) అనుదాని సమానార్థకముగ ఆదిప్రత్యయములుగచేరి విశేషణములు, విశేష్యములు ఏర్పడుచున్నవి (~ *acid*), హెచ్చుతగ్గులుగా (~ *aquatic*), సుమారుగా (~ *cylindrical*), ఆరంభమందున్న (~*delirium*), శాంతము కాని (~*conscious*),నిర్దిష్ట లక్షణమును సమీపించు (~*erect*), సరిహద్దులపై (~*alpine*).

c. ~ 'క్రింద' అను అర్థమున విశేష్యములకు, క్రియలకు ఆదిప్రత్యయముగా వాడబడుచున్నది: *under-*, *subordinate(ly)*, *secondary -ily*, *further*, (~*prefect*, ~ *heading*, ~*species*, ~-*divide*, ~*let*).

d. ~ 'క్రిందఉన్న' అను అర్థమున ఆంగ్ల విశేష్యములకు ఆదిప్రత్యయముగా అరుదుగా వాడబడుచున్నది : *underlying* (~*soil*, ~*way*).

ఈ క్రింది పట్టిక సందర్భమును సూచించు అక్షర సంజ్ఞలతోడను, అవసరమైనపుడు వివరణముతోడను ఒప్పియున్నది. Latin లేదా English పదములలో ~తో సమసించినవి పై 2 సంఖ్యావిభాగము క్రిందవచ్చునవి, Latin పదము *a* అని గుర్తింపబడిన పదములకు అర్థమునీయవలసినపుడు కేవలము విశేషణమునకు మాత్రము అనగా ~తో చేరనపుడు ఉండు అర్థము వివరింపబడినది లేదా కుండలీకరణములో చేర్చిన పదములకు అర్థమీయబడినది:- ~*abdominal*, a.; ~*acid*, ~*acidity*, b, (lit. & fig. of words etc.); ~-*agent*, ~*agency*, c; ~*alpine*, b; ~-*anal*, a; ~*andean*, b; (Andes పర్వతములకు సంబంధించిన); ~*apennine*, b; ~-*apostolic*, b; apostles తర్వాతి కాలమునకు చెందిన; ~*aquatic*, b, కొంచెమించుమించు జలసంబంధమైన అలవాట్లుగల లేదా రకము, also, a., క్రిందినీరు; ~*aqueous*, a; ~-*arctic*, b; ~*astral*, ఐహికమైన; ~-*aural*, a; ~*axillary*, a; ~-*branch*, ~-*breed*, nn., c; ~*caudal*, a; ~*central*, a, b; ~*cerebral*, a., (ముఖ్యముగా వెన్నెముక తాలూకు ప్రతీకారచర్యకు సంబంధించినదే కాని మెదడుకాదు); ~*class*, c; ~-*clavate*, b; ~*clavian*, ~*clavicular*, a (CLAVICLE); ~*commission(er)*, ~ *committee*, c; ~*concave*, ~*conical*, ~ *conscious(ly, ness)*, b; ~*continent*, n., b, ఒకదానిలోని భాగము కానిచో ఖండము అను పేరునకు తగినట్టి పరిమితి, ప్రాధాన్యముగల మండలము, ఉదా. భారతఖండము, ద. ఆఫ్రికా; ~*contract* n., ~*contract* v.i., ~*contractor*, n., c; ~*contrary*, a. &n. pl., ~*contrariety*, n., b, ఒక స్థాయిలో మాత్రము భిన్నమైన, (esp. in logic, as '*some men are mortal*' & '*some men are not mortal*' are ~*contraries*, *whereas* '*all men are mortal*' & '*no man is mortal*' are *contraries*); ~*cordate*, b; ~*corneous*, b, కొమ్ములుగల, also a, కొమ్ము, గోరు మొ. పదములకును a ప్రయుక్తమైనది; ~*cortical*, ~*costal*, ~*cranial*, a; ~*crystalline*, b; ~-*cutaneous(ly)*, ~*cuticular*, a; ~*cylindrical*, b; ~*deacon*, ~*deaconship*, ~-*dean*, ~*deanery*, ~*decanal*, c; ~-*delirium*, b, ఆరంభమందున్న, శాంతమైన, విడిచివిడిచి వచ్చెడి; ~*dermal*, a (DERM); ~*diaconate*, c; ~*divide* v.t. & i. [f. L *subdividere*], -*division*, c; ~*dominant* n. (mus.) a, ఉచ్చస్థాయికి దిగువస్వరము, diatonic scale లో నాల్గవస్వరము; ~-*dorsal*, a; ||~*edit*, ~*editor*, c; ~-*epidermal*, a (EPIDERMIS); ~*equal*, b, (ముఖ్యముగా ఒక సముదాయములోని మొత్తములలో ఏ ఒక్కటియు, మిగిలిన అన్నింటికంటె పెద్దది కాకుండు); ~*equilateral*, b; ~*erect*, b; ~*family*, c (in zool. classif.); ~*febrile*, b; ~*flavour*, d; ~*form*, c; ~*fusc*, b, కొంచెము నల్లగా, మసకమసకగా [f. L *suffuscus* see FUSCOUS]; ~*gelatinous*, b; ~*genus*, ~*generic*, c; ~*glacial*, a; ~*globular*, ~*graliatorial*, b; ~*group*, ~*head* (in classif.), ~*heading*, c; ~*hepatic*, a,b; ~*himalayan*, b; ~*human*, a; ~ *humeral*, a, (HUMERUS); ~*infeudation*, ~*inspector*, c; ~*intestinal*, a, (INTESTINE[1]); ~*joint*, c, కీటకముల కాళ్ళు మొ.వాని కీళ్ళ విభాగములలో ఒక అవాంతర భాగము; ~*kingdom*. c, జాంతవ లేదా వృక్షరాజ్యములలో ఒక ప్రధానమైన విభాగము; ~*lanceolate*, b; ~*lease* n., ~*lease* v.t., ~*lessee*, ~*lessor*, ~*let* v.t., ~*librarian*, ||~*lieutenant*, c; ~*lingual*, a; ~*li'toral*, b; ~*lunar* (poet.), ~*lunary*, a, ఈ ప్రపంచమునకు సంబంధించిన, ఐహికమైన; ~*machine-gun*, తనంతటతాను ప్రేలు పెద్ద పిస్తోలు; ~ *mammary*, a, (MAMMA[2]); ||~*master*, c, కొన్ని పాఠశాలలలో రెండవ ఉపాధ్యాయుడు; ~*maxillary*, a, (MAXILLA); ~*mediant* n. (mus.), a, diatonic scale లో ఆరవ స్వరము; ~*membranous*, b; ~-*mental*, a, (MENTAL[2]); ~ *metallic*, b; ~*montane*, a; ~*mucous*, b; ~*narcotic*, b; ~*nasal*, ~*natural* (opp. *supernatural*), ~*normal*, ~*occipital* (OCCIPUT), ~*oceanic*, a; ~ *ocellate*, b (OCELLUS); ~*ocular*, ~*oesophageal* (OESOPHAGUS), ~ *orbital* (ORBIT), a; ~*order*, ~*ordinal*, c (bot. zool. classif.); ~*oval*, b; ~ *parietal*, ~*pharyngeal* (PHARYNX), ~*phrenic*, a; ~*pilose*, b; ~*pleural*, a; ~*polar*, b, కొంచెమించుమించు ధ్రువలక్షణముగల లేదా ధ్రువస్థితిగల, also a, అంతరిక్ష స్తంభమునకు సరిగా క్రింద (astron.); ~*prefect(ure)*, ~*prior*, c; ~*pyramidal*, ~*quadrangular*, ~*quadrate*, b; ~*ramose*, b; ||~*reader*, c (in Inns of Court); ~*rectangular*, b; ~*rector*, c, రెక్టరు పదవికి దిగువ పదవిలో ఉండెడి వాడు, రెక్టరు ప్రతినిధి; ~*region*, c, వనదేవతామండల విభాగము; ~*rent* v.t ,c; ~*retinal*, a (RETINA); ~*rhomboidal*, b; ~*sacral*, a (SACRUM);

~saturated, *~saturation*, b; *~scapular*, a; *~section*, c; *~sensible*, a, ఇంద్రియగ్రహణముకంటె దిగువ; *~serous*, *~sessile*, b; *~soil*, d; *~species*, *~specific* a., c; *~spherical*, *~spinous* (SPINE), b; *~station*, c; *~sternal*, a (STERNUM); *~stratum* (pl. *-ta* rare), d, ఒకదాని క్రింద ఉండునది, క్రింది పొర, పునాది, మూలాధారము, (often fig., as *it has a ~stratum of truth*); *~struction* or *~structure*, *~structural*, d; *~temperate*, b (శీతోష్ణస్థితికి సంబంధించినది); *~tenant*, *~tenancy*, c; *~terminal*, b, ఇంచుమించు చివరలో; *~terranean*, a, భూమిక్రింద, భూగర్భములో (lit. & fig.), *~-terraneously*; *~thoracic*, a (THORAX); *~title*, c, (also) సినిమా తెరమీది మాటలు; *~tonic* n. (mus.) a, స్వరసంబంధమైన దిగువ స్వరము; *~transparent*, *~triangular*, b; *~tribe*, a (zool. & bot. classif.); *~tropical*, b (శీతోష్ణస్థితి, జంతు, పుష్ప సంబంధమైనట్టిది); *~ungulate*, b, ఎక్కువ వ్రేళ్ళుండు గిట్టలు గలిగిన; *~ursine*, b; *~variety*, c, (in classif.); *~vertebral*, a; *~vertical*, *~vitreous*, b; *~way*, d, || కప్పబడిన, సాధారణముగా భూగర్భ మార్గము, *భూగర్భ రైలుమార్గము.

subahadar, n. (Anglo-Ind.). సిపాయీల సంఘమునకు ప్రధానోద్యోగి [Hind. (*subah* province- రాష్ట్రము, *dar* master)].

subaltern, a. & n. 1. తక్కువ అంతస్తులో లేదా పదవిలో ఉండెడి, (log., of prepositions) విశిష్టమైనది, సర్వసామాన్యమైనది కాదు. 2. n. (mil.). Captain కంటె క్రింది పదవిలో ఉండు ఉద్యోగి.

subaudi, v. imperat. సమకూర్చు, (నిర్దిష్ట పదము, లేదా పదములు) అధ్యాహారముచే. [L]

subaudition, n. లోపించిన పదము(ల)ను మానసికముగా సమకూర్చుకొనుట, చెప్పని విషయమును అర్థము చేసికొనుట; అంతరార్థమును గ్రహించుట. [LL]

|| **subduce, subduct,** vv.t. (rare) వెనుకకు తీసికొను, తగ్గించు, వ్యవకలనము చేయు. **subductION** n.

subdue, v.t. జయించు, లోబరచుకొను, గెలుచు, ఓడించు, వశము చేసికొను, మచ్చిక చేసికొను, స్వాధీనమునకు తెచ్చుకొను, క్రమశిక్షణలో పెట్టు, (*~ enemies, nature, rough land, one's passions; ~d by kindness*); శాంతపరచు, తీక్ష్ణత తగ్గించు, ఉపశమనము కలిగించు, (esp. in p p.) as *~d colour, light, tone, effect, mood, manners, satisfaction.* *~d*NESS n., **subduABLE** a., **subduAL(2)** n.

subereous, suberic, suberose, aa. బెండుమయమైన, బెండు సంబంధమైన, లేదా బెండువంటి. [L]

subjacent, a. క్రిందనుండెడి, అధఃస్థితమైన.

subject[1], a. & adv. 1. (arch. poet.) అధీనములోని (*survey the ~ plains*). 2. ప్రభుత్వము క్రింద, స్వతంత్రముకాని, వినయము చూపు, (*a ~ province, tribe; is held ~,* అధీనములో; *has long been ~ to France; states ~ to foreign rule; we are all ~ to the laws of nature, the law of the land*). 3. ఆస్పదమైన, ఎడమిచ్చు, ఇష్టపడు (వస్తువునకు; *persons ~ to gout; is very ~ to damage, envy*, etc.). 4. ~ (a. & adv.) *to*, షరతుపైన, ఊహామీద, ఆటంకము లేకుండ, (*treaty is ~ to ratification,* ఆమోదింపబడనిదే సాధికారము కాదు; *the arrangement is made, or is, ~ to your approval; ~ to your consent, I propose to try again; ~ to correction, these are the facts*).

subject[2], n. 1. రాజకీయపాలనకు లోబడిన వ్యక్తి, చక్రవర్తి తప్ప ప్రతి రాష్ట్రసభ్యుడు, అధీన రాష్ట్రమందలి యే వ్యక్తియైనను, (*rulers & ~s; the ~s of the Sultan; the liberty of the ~,* నిబంధనలకు లోబడిన పరిపాలనలో భద్రతనొసగబడిన స్వేచ్ఛలు; fig., as *the ~s of King Shakespeare,* షేక్స్పియర్ సృష్టించిన పాత్రలు). 2. (log., gram.). లింగవిభక్తి వచనములతో క్రియతో అన్వయించు కర్త, (*~ & predicate are the essential parts of a sentence; every verb has a ~ expressed or understood, not every verb has an object*). 3. (philos.). ఆలోచించు, స్పృశించు తత్త్వము, మనస్సు, అహంకారము, నేను అనుకొను తాను, మనసునకు బాహ్యమైనదంతయు, (*~ & object,* జీవాత్మ, అదికాని మనస్సు, తాను, తాను కానిది, చైతన్యము - ఎరుక, ఆ ఎరుక ఎద్దియో లేదా ఆ ఎరుక దేనినిగురించినదియో) ఏదేని పదార్థముయొక్క ఉనికి లేదా ఆధారము - గుణములకు వ్యతిరేకమైనది. 4. వాదమునకు లేదా వర్ణనమునకు లేదా ప్రతిపాదనకు విషయమైన వస్తువు, విచారింపవలసిన విషయము, (*never talks on serious ~s; proposed a ~ for the debate; on the ~ of,* విషయమునకు సంబంధించిన; *a tabooed, ticklish, interesting, dull, ~; what is the ~ of the poem, story, picture?; constantly wanders from the ~; pastoral, genre, marine, historical,* etc., ~ in painting; *~ of piece of music,* సంగీతమునకు కథావస్తువు లేదా పదమునకు కథావస్తువు, వాక్యభాగము, ప్రధానోద్దేశము; *~ for dissection,* or *~,* శవము; *was made the ~ of an experiment; could write if I could think of a ~; change the ~,* ఇతర విషయములను గురించి ప్రసంగించు, ముఖ్యముగా కలవరమునుండి తప్పించుకొనుటకు). 5. ఒక నిర్దిష్టభావమునకు లేదా చేష్టకు అవకాశమిచ్చు సందర్భము (*is a ~ for ridicule, pity, rejoicing, congratulation*). 6. అప్రియములైన శారీరక మానసిక వైఖరుల వ్యక్తి (*a sensitive, bilious, plethoric, hysterical, ill-conditioned,* etc., *~*). 7. *~-heading,* విషయ సందర్భమును సేకరించునపుడు విషయసూచికలో ప్రధాన విషయ శీర్షిక; *~-matter,* గ్రంథము మొ.వాని యందు ప్రతిపాదింపబడిన కథావస్తువు, ఇతివృత్తము; *~-object,* ఇంద్రియమునకు లేదా ఆలోచనకు విషయమైనది, విషయ విషయమునకు వ్యతిరేకము, యథార్థ విషయము. ~LESS a.

subject[3], v.t. అధీనము చేయు; అపాయము మొ.వానికి ఎడమిచ్చు, గురియగునట్లు చేయు, ఆచరించు, *to* (*rudeness ~s one to retorts in kind, must be ~ed to great heat; shall ~ it to criticism*). **subjectION** n.

subjective, a. & n. 1. (Philos.) జ్ఞానమునకు సంబంధించిన, ఆలోచనకు సంబంధించిన, ద్రష్టకు సంబంధించిన, జీవాత్మకు సంబంధించిన; వాస్తవికము లేదా బాహ్యవిషయములకు వ్యతిరేకము; (pop.) ఊహా విషయము. 2. (కళ, కళోపాసకులు, సాహిత్యము, చరిత్ర) వ్యక్తిపై అస్వభావముపై లేదా వైయక్తిక దృష్టిపై నాధారపడు

లేదా వానికే ప్రాధాన్యమిచ్చు, బాహ్యసత్యముల శబ్దార్థప్రకారమైన లేదా నిష్పాక్షిక ప్రతియైన ఫలమునొసంగని. ~NESS, subjectivITY, nn. 3. (gram.). కర్త సంబంధమైన, (~ *case*, or ~ as n. ప్రథమావిభక్తి; ~ *genetive*, as in 'by the act *of God*', cf. OBJECTIVE). ~LY^2 adv.

subjectiv|ism, n. జ్ఞానము తెలిసికొనునదియే యనియు మరియు సత్యమునకు బాహ్యము వైషయికమునైన పరీక్ష లేదనియు తెల్పు ఆత్మవాదము. ~IST(2) n. & a.

subjoin, v.t. (ఉదాహరణమును, కథాసన్నివేశమును) చివర చేర్చు, అనుబంధము చేయు.

subjug|ate, v.t. అణచు, ఓడించు, దాస్యము పాలు చేయు, స్వాధీనములో నుండజేయు. ~ABLE a., ~ATION, ~atOR, nn.

subjunctive, a. & n. ~ *mood* or ~, ఒక క్రియార్థకము ఆంగ్లమున వాడుకలో లేదు, కావ్యభాషలో అప్రధానములగు ఉపవాక్యములలో వాడబడుచుండెనందురు, (cf. CONJUNCTIVE; ఈ రెండు పేర్లును ఒక అర్థమునే బోధించునవై అభేదముగా వాడబడుచున్నవి. విరళముగా ~ అనునది అప్రధానములగు ఉపవాక్యము లందును, *conjunctive* అనునది అన్నిట, ప్రధాన వాక్యములందును, చేదర్థక వాక్యసమాప్తి యందును వాడబడుచున్నది). ~LY^2 adv.

sublapsarian, a. & n. = INFRALAPSARIAN.

sublim|ate^1, v.t. వేడిమిచే ఘనస్థితినుండి వాయుస్థితికి తెచ్చి దానిని మరల ఘనస్థితికి రానిచ్చు; (fig.) శుద్ధిచేయు, నిర్మలముచేయు, ఆదర్శముగా చేయు. ~ATION n.

sublimate^2, a. & n. శుద్ధి చేయబడిన (పదార్థము); *corrosive*~, mercuric chloride.

sublime^1, a. చాల ఉన్నతమైన రకము, ఎత్తుచేత గాని, పరిమాణముచేత గాని, గొప్పదనముచేత గాని, వైభవముచేత గాని, భయసంభ్రమములను కలిగించు వైలక్షణ్యము గల, సామాన్యస్థితికంటె చాల ఉన్నతముగా చేయబడిన, (~ *mountain, security, tempest, ambition, virtue, heroism, self-sacrifice, love, thought, beauty, genius, poet,* etc.; ~ *indifference, impudence,* etc., (అతిమాత్రౌన్నత్యమునకు భయపడునంత ఔద్ధత్యము; *the S*~ PORTE; *the* ~, మహనీయత, sublimity); ~LY^2 adv., sublimiTY n.; (anat.) ఉపరితలమునకు సమీపముననే ఉన్న, లోతుగా లేని.

sublim|e^2, v.t. & i. వేడిమిచే ఘనస్థితినుండి వాయుస్థితికి మార్చి మరల చల్లార్చి ఘనస్థితి రానిచ్చు, (lit.); ~ER^1(2) n.; sublimation విధానముకొందు; శుద్ధినొందు, ఉన్నతినందు, పరిశుభ్రమగు sublimation పద్ధతిలో; శుద్ధిచేయు.

subliminal, a. (psych.). ఉపప్రజ్ఞయందుండెడి, వ్యక్తి ఎరుగజాలనంత అస్పష్టముగా ఉండెడి; ~ *advertising*, క్షణకాలము మాత్రము తెరపై కన్నుల యెదుట మెరయునట్లు చేసి ఆ ప్రతిమ చూచువాని హృదయమున యెటువంటి ముద్రను వేయకపోయినను అతని అంతరాత్మలో చొచ్చుకొనిపోవునని చేయు వ్యాపారప్రకటనము; ~ *self*, ఆ అంతరాత్మ, వ్యక్తిత్వములో విలక్షణమైన భాగమగు తాను.

subman, n. గుర్తింపదగిన తక్కువ పరిణతి లేదా సామర్థ్యముగలవాడు (opp. SUPERMAN).

submarin|e, a. & n. 1. సముద్రపు నీటిమట్టమునకు క్రింద ఉన్న, పనిచేయుచున్న, ఉపయోగింపబడిన, నిర్మింపబడిన, as ~*e plant, volcano, cable*. 2. n. A ~e vessel, జలాంతర్గామి, ముఖ్యముగా సముద్ర నీటిమట్టమునకు పైనగాని, లోపలగాని torpedo గొట్టములు, తుపాకులు; periscope లతో సమకూర్చబడి డీసల్ ఇంజనులతో కాని, విద్యుద్యంత్రములతో కాని లేదా అణుశక్తితో కాని నడుపబడు యుద్ధనౌక. ~ER^1 n.

submerge, v.t. & i. నీటి క్రింద ఉంచు, నీటితో ప్రవాహమగునట్లు చేయు, వరదవచ్చి ముంచు, (also fig., *the* ~*d tenth*, దారిద్ర్యమునందు లేదా శాశ్వత దుఃఖమున మునిగియున్న జనాభా భాగము); (జలాంతర్గామి, దానిలోని జనము లేదా అధికారి) మునుగు, నీటిమట్టమునకు క్రిందుగా పోవు.

submergENCE, submersION, nn.

submers|e, v.t., & a. (rare). 1. నీటిలో మునుగు (rare exc. in p.p. used in bot., నీట క్రింద మొలచు మొక్కల భాగములు). 2. adj. (rare; bot.). ~ed (in common use) ~IBLE a.

submission, n. విధేయముగా ఉండుట లేదా విధేయము గావించబడుట (*shall be satisfied with nothing short of complete* ~; *demands the* ~ *of the signature to an expert*); (in legal use) వకీలు న్యాయాధిపతికి, లేదా న్యాయాధిపతుల సంఘమునకు అర్పించు నివేదన మొ.వి, (*my* ~ *is that*, I submit that- నా మనవి ఏమనగా); వినయము, సాధుత్వము, విరమణము, అధికారము నంగీకరించుట, వినయశీలము లేదా భావము. submissIVE a., submissiveLY^2 adv., submissiveNESS n.

submit, v.t. & i. ఒకరి అధీనములో నుండుటకు లొంగిపోవు, to (*wives* ~ *yourselves unto your own husbands*); విచారించుటకు గాని నిశ్చయించుటకు గాని సమర్పించు, (*should like to* ~ *it to your inspection*; ~ *a case to the court*); వినయముతో ఇతరుల అభిప్రాయమునకు లోబడునట్లుగా ప్రేరేపించు, ప్రతిపాదించు, as *that* (*I* ~ *that a material fact has been passed over*; also parenth., as *that, I* ~, *is a false inference*), లొంగు, వినతిని తెల్పుకొను, లోబడు, ఎదుర్కొనుట మాను లేదా విరమించు, (*will never* ~, ~ *to indignity*, ~ *to being parted from you*; *had to* ~ *to defeat, God's will*).

subordinate^1, a. & n. 1. తక్కువ ప్రాధాన్యము లేదా అంతస్తు గల, అప్రధానమైన క్రింది సేవకుడు; (*to*; ~ *clause*, సముచ్చయార్థకములతో మరొక వాక్యమునకు చేర్చిన ఉపవాక్యము లేదా మరొక వాక్యమున దాని స్థితిచే విశేష్యముగనో, విశేషణముగనో, క్రియావిశేషణముగనో ప్రయుక్తమైన ఉపవాక్యము). ~LY^2 adv. 2. n. ఒకరి క్రింద పనిచేయు ఉద్యోగి (*leaves everything to, never trusts*, ~*s* or *his* ~*s*).

subordin|ate^2, v.t. తక్కువ స్థితియందుంచు, అప్రధానముగ లేదా గౌణముగ ఎంచు, లేదా మన్నించు, ఉపకారకసంబంధమునకు తెచ్చు, (*to*). ~ATION n., ~ATIVE a.

subordinationism, n. (theol.). క్రైస్తవమత సంబంధమైన త్రిమూర్తులలో జగత్పితకంటె రెండవ, మూడవ వారు, (దేవపుత్రుడు, దివ్యాత్మ) తక్కువవారనెడి వాదము (ప్రామాణిక దృష్టిలో) లేదా Arian దృష్టిలో సారము.

suborn, v.t. కూటసాక్ష్యమిచ్చుటకు, లేదా ధర్మవిరుద్ధకార్యమాచరించుటకు లంచమిచ్చి ప్రేరేచు. subornATION, ~ER[1] nn.

subpoena, n., & v.t. (*~ed ~d*). **1.** వ్యక్తిని న్యాయస్థానమున హాజరుకమ్మని పంపు ఆజ్ఞాపత్రము. **2.** v.t. అట్టి ఆజ్ఞాపత్రమును వ్యక్తికి అందజేయు. [L]

subreption, n. తలవనితలంపుగా లేదా తప్పుగా ప్రతిపాదించుటచే దేనినైన పొందుట.

subrogation, n. (law). ఒకరికిబదులు వేరొకని ఋణదాతగా సమకూర్చు. [LL]

subscrib|e, v.t. & i. **1.** దస్తావేజు మొ.వాని అడుగున (వ్యక్తి పేరు, లేదా ఏదేని ఇతరమైన వ్రాత) వ్రాయు, (*the ~ed names carry weight, someone has ~ed a motto*; also refl.); (దస్తావేజు, చిత్రము మొ.వాని) అడుగున పేరు వ్రాయు, సంతకముచేయు. **2.** ఒక అభిప్రాయమునకు లేదా తీర్మానమునకు తనసమ్మతిని తెలుపు (*cannot ~e to that*). **3.** చందాదారుల పట్టిలో తన పేరు చేర్చు, చందా ఇచ్చు లేదా ఇత్తునని వాగ్దానముచేయు, సార్వజననిధికి (నిర్దిష్ట మొత్తమును) చందాగా ఇచ్చు, అట్లు చందాలిచ్చి నిధిని వృద్ధికి తెచ్చు లేదా తెత్తునని హామీ ఇచ్చు, (*~e to a charity, for a testimonial, Rs. 10*; *~e for a book*, ప్రచురింపకముందే గ్రంథము ప్రతి లేదా ప్రతులు కొందునని సొమ్మిచ్చి ఒప్పందము చేసికొను; *~e to a newspaper*, ఒక నిర్ణీత కాలమువరకు తీసికొందునని చందా చెల్లించు, *the sum needed was ~ed several times over*). ~ER[1] (*the ~er*, క్రింద సంతకము చేసినవాడు). **subscripTION** nn.

subscript, a. (Gk gram.). క్రింద వ్రాయబడినది (only in *iota ~*, లేశమాత్రము క్రింద వ్రాయబడినది (ā, ē, & ō)

subsellium, n. (pl. *-ia*) = MISERICORD (last sense) సన్యాసుల మఠములో ఇష్టానుసారమునడచుకొనుటకు అనుమతింపబడిన గది.

subsequ|ent, a. ఒక సన్నివేశము మొ.వానిని అనుసరించునది లేదా అనుసరించినది; ఒకదానికి తరువాతిది, ఒకదానిపిదప సంభవించునది. ~ENCE n., ~entLY[2] adv.

subserve, v.t. (ప్రయోజనము,లక్ష్యము మొ. వానిని) వృద్ధిపరచుటకు సాధనముగా సేవించు.

subservi|ent, a. సాధనరూపమున ఉపయోగపడెడు, నీచముగా ప్రవర్తించెడి. ~ENCE, ~ENCY nn., ~entLY[2] adv.

subside, v.t. (నీటి విషయము, ముఖ్యముగా ప్రవాహము) మట్టమునకు తగ్గిపోవు, పారిపోవు, కనబడకుండపోవు; (నేలవిషయము) అణగు, పల్లమగు, (భవనము, ఓడ మొ.వి) భూమిలోనికి లేదా నీటిలోనికి క్రుంగు; (నిలిపి ఉంచిన విషయము) అడుగునకు పతనమగు, తలక్రిందుగా అగు; (వ్యక్తి, usu. joc.) కూలబడు లేదా మోకరిలబడు లేదా నేలపై పరుండునట్లు పడు (*~d into an arm chair*); చేష్టలుడుగు, కలవరపెట్టుటమాను, శాంతించు, తగ్గు, (*storm, tumult, apprehension, excitement, ~s*). **subsidENCE** n.

subsidiar|y, a. & n. **1.** సహాయము చేయుటకు ఉపకరించు లేదా సమకూర్చు, అనుబంధమైన, సహాయకరమైన; ~iLY[2] adv;(వర్తక సంఘము) మూలధనములో సగమునకు పైగా పెట్టుబడిపెట్టిన వేరొక సంఘము అధీనమున నుండునట్టి(ది); (సైనికదళము) మరొక దేశమునుండి బాడుగకు సమకూర్చునట్టి(ది). **2.** n. (Usu. pl) ~y, సహకారియైన వస్తువు లేదా వ్యక్తి; ~y సంఘము.

subsidize, -ise, v.t. ఆర్థిక సహాయముచేయు.

subsidy, n. (Hist.). రాజ్యావశ్యకతలకు ప్రజాప్రతినిధి సభ రాజునకు మంజూరుచేయు ధనసహాయము.విశేషసమయములందు విధింపబడు పన్ను; సైనిక, నౌకా లేదా దానితో సమానమైన తదితర సహకారమునకై ఒక దేశము మరొక దేశమునకు చేయు ధనసహాయము; వ్యాపారపు సరకుల ధరలు పెరుగనీయకుండ అదుపులో నుంచుటకై ప్రభుత్వము చేయు ధనసహాయము, (*food, housing, ~*) లేదా జనోపయోగమునకై వాణిజ్యసంస్థలు, ధర్మసంస్థలు మొ.వానిని ప్రభుత్వము తీసికొనుటకు చేయు ధనసహాయము.

subsist, v i. & t. ఉండు, ఉండసాగు, జీవించు, జీవించిఉండు, జీవితమును సాగనిచ్చు, జీవించియుండచేయు, జీవనాధారము కనుగొను (*on vegetables, charity*, etc., *by begging* etc.); జీవనాధారము సమకూర్చు (*undertook to clothe, arm, & ~ 1000 men*).

subsistence, n. జీవించుట, బ్రతుకుతెరువు, జీవనాధారము లేదా గ్రాసము; *~ money*, జీవన నిర్వహణమునకు మంజూరుచేసిన బత్తెము; *~ wage*, జీవితావసరములకు మాత్రము చాలినంత వేతనము.

substance, n. **1.** (Metaphys.) దృగ్విషయాంతర్గమైన ప్రధాన ప్రకృతిలో గుర్తింపదగిన వస్తుధర్మములు, గుణములు, స్వభావములు, సంఘటనలును స్థిరమైనవిగను లేదా మార్పు చెందునవిగను తెలిసికొనదగిన మూలద్రవ్యము - మూలాధార పదార్థము, భిన్నభిన్నములుగా గోచరించు దృశ్యపదార్థములకు మూలాధారమైన ద్రవ్యము, (*~ & accidents in metaphysics correspond to subject & predicate in logic*; *a ~ is a being subsisting in itself & subject to accidents*; *being of one ~ with the Father*); ఏదేని వస్తువుయొక్క సారాంశము లేదా ముఖ్యాంశము, చేవ, బలము, సత్యార్థము, (*I agree with you in ~*, సాధారణముగా, వివరములకంటె వేరుగా; *can give you the ~ of his remarks*; *the ~ of religion*). **2.** ఆకృతికంటె భిన్నమైన పదార్థము (*the ~ is good, but the style repellent*). **3.** వాస్తవాంశము, సత్త్వము, ఆస్తి; సంపత్తు, (*sacrifice the ~ for the shadow*; *there is no ~ in him*; *an argument of little ~*; *a man of ~*, ఆస్తిగల వ్యక్తి; cf. *man of* STRAW; *waste* one's ~, దుబారాగా ఖర్చుచేయువాడగు. **4.** ఒక విశిష్ట విషయము (*a heavy, porous, yellow, transparent, ~*; *the small number of ~s that make up the world*).

substantial, a. సత్తాగల, యథార్థముగా ఉన్నటువంటి, భ్రాంతికానిది, (*the ghost proved ~ after all*); యథార్థముగ ప్రాధాన్యము లేదా విలువగల, చెప్పుకొనదగిన మొత్తముగల (opp. *nominal, verbal*; *a ~ argument, point*; *made a ~ contribution, ~ progress, ~ concession*); ఘనపదార్థముగల లేదా నిర్మాణముగల, సారహీనముకాని, స్థూలమైన, (*a ~ house*; *a man of a ~ build*); ఆస్తిగల, స్థితిమంతుడైన, వ్యాపార విషయముగా భద్రతగల, (*a ~yeoman*; *deal only with ~ firms*); ముఖ్యవిషయములలో పేరుకు తగినట్టి, వాస్తవమైన, అనుభవముగల, (*~ truth, agreement, success, performance of contract*). ~iTY n., ~LY[2] adv.

substantial|ism, n. (philos.). దృశ్యజాలమున కాధారముగా పదార్థ సత్యములున్నవను వాదము, ద్రవ్యాస్తిత్వవాదము. ~IST(2) n.

substantialize, -ise, v.t. & i. అస్తిత్వ మొనగు, అస్తిత్వము సంపాదించు.

substanti|ate, v.t. (నేరారోపణ, హక్కు, వాదము మొ.వానికొరకు) సత్యమును నిరూపించు, తగిన ఆధారములుచూపు. ~ATION n.

substantive, a. & n. **1.** అస్తిత్వమును వ్యక్త పరచు, (*the* ~ *verb*; *the* vb *be*), ప్రత్యేకము స్వతంత్రమునైన అస్తిత్వము, ఉనికి గల, ఊహింపదగినది, పరిపూర్ణమైనది, సహాయకరమైనది, మరొకదానిపై నాధారపడి యుండునదియుకాని, (~ *enactment*, *motion*, etc., చేయవలసిన తీరున చేయబడినది: *noun* ~, ప్రస్తుతము *noun adjective* అని పిలువబడు విశేషణమునుండి ఇప్పటి adjective ను వేరుగాతెల్పుటకువాడు ప్రాచీనమైన విశేషణము- *adjective* పేరు); ~ *rank* (mil.), శాశ్వతముగ సైన్యములో వారు వహించు అంతస్తు, హోదా (జీతము లేని, గౌరవనీయమైన, ఒకనికి బదులుగా చేయుచున్న, తాత్కాలికమైన, అనిత్యమైన అంతస్తుకు వ్యతిరేకమైనది). ~LY[2] adv. (esp. in gram.; = *substantinally*). **2.** n. *Noun* ~, విశేషణమును (adjective) ను వదలిపెట్టి ప్రకృతము కేవలము విశేష్యార్థమున వాడు నామవాచకము- విశేష్యము. **substantivAL** a., **substantivalLY**[2] adv.

substit|ute, n., & v.t. **1.** మరొకవ్యక్తికి లేదా వస్తువునకు బదులు పనిచేయు వ్యక్తి లేదా వస్తువు ప్రతినిధి, ప్రత్యామ్నాయము. **2.** v.t. (ఒక వ్యక్తిని, వస్తువును) మరొకనికి లేదా మరొక వస్తువునకు బదులుగా పని నిర్వహింపచేయు; (vulg.) ఒకనికి బదులు మరొకరిని ప్రత్యామ్నాయముగా ఉంచు, మార్పిడి చేయు, (*for*). ~utION n., ~utionAL, ~utionARY[1], ~utIVE, aa., ~utionalLY[2] adv.

subsume, v.t. (ఉదాహరణము మొ. వి) ఒక వర్గము క్రింద లేదా నిబంధనక్రింద చేర్చు, అంతర్గతముచేయు. **subsumptION** n.

subtend, v.t. (geom.). (వృత్తజ్యా, త్రిభుజము యొక్క భుజము) (చాపమునకు, కోణమునకు) ఎదురుగానుండు.

subtense, n. వృత్తచాపమునకు, కోణమునకు అభిముఖమైన రేఖ.

subter-, pref. = దిగువ, తక్కువైన అను నర్థమునిచ్చునది, ముఖ్యముగా SUPER అను పదముతోకూడిన సమాసపదములకు వ్యతిరేకములుగా ఏర్పడినవానిలో ఉపయోగింపబడును,as ~*position*;~*human*,~*natural*.

subterfuge, n. వాదములో ఆక్షేపణము, పరాజయము తప్పించుకొనుటకు అసలు విషయము నుండి చమత్కారముగా తప్పింపచేయు ప్రయత్నము, అట్టిపనికి పూనుకొను, అట్టి వాక్యములను మొ. వానిని ఉపయోగించు. [LL]

subtil(e), a. (Arch. for) SUBTLE. **subtilIZE** v.t. & i., **subtilizATION** n., **subtilTY** n. (arch.)

subtle, a. పలుచనైన, పలుచనగా చేయబడిన (arch.), పలుచనగుటచే వ్యాపించెడి, (*the* ~ *air*, *a* ~ *vapour*; *of* ~ *texture*, *a* ~ *perfume*); తప్పించుకొనెడి, రహస్యమైన, గ్రహించుటకు అందుకొనుటకు అసాధ్యమైన (~ *magic*, *charm*, *power*, *art*; *a* ~ *distinction*); సూక్ష్మ వ్యత్యాసములు చేసెడి, అతిసూక్ష్మగ్రహణశక్తిగల, తీక్ష్ణమైన, (~ *senses*, *perception*, *insight*; *a* ~ *observer*, *philosopher*, *intellect*, *mind*); సూక్ష్మబుద్ధిగల, విస్తారమైన తెలివిగల, (*a* ~ *device*, *fancy*, *workman*, *explanation*, *policy*; ~ *fingers*); కుయుక్తిగల, కపటోపాయముగల (*now the serpent was more* ~ *than any beast*; *a* ~ *enemy*). **subtLY**[2] adv.

subtlety, n. విశేషణార్థములందు; also అతి సూక్ష్మభేదము, వెంట్రుకవాసి భేదము.

subtopi|a, n. (derog.). తీరుతెన్ను లేకుండ అడ్డదిడ్డముగా కట్టబడిన భవనాభివృద్ధిచే వికృతముగా కనుపించు గ్రామీణ లేదా నగర ప్రాంతము; దురాక్రమణచే సహజప్రకృతి పాడైపోయిన ప్రాంతము; also fig. ~AN a.

subtract, v.t. వ్యవకలనము చేయు, పూర్ణమైనదానినుండి, ఎక్కువమొత్తమునుండి లేదా ఎక్కువ సంఖ్యనుండి ఒక భాగమును, కొంత మొత్తమును, ఒక సంఖ్యను తీసివేయు, ముఖ్యముగా అంకగణితమున లేదా బీజగణితమున. **subtractION,** n., **subtractIVE** a.

subtrahend, n. వ్యవకలన గణితములో తీసివేయవలసిన సంఖ్య. [L]

subulate, subuliform, aa. (bot., zool.). చెప్పులు కుట్టుటకు వాడు ఆరె లేదా కదురు ఆకారము గల. [L]

suburb, n. నగరపరిసర ప్రాంతము. పేట, (*the* ~*s*, అట్టి నగరప్రాంతములన్నియు లేదా ఒక్కటి, as *a house in the* ~*s*, ఆ పరిసరములు). **suburbAN** a.

Suburbia, n. (usu. derog.). నగర పరిసరములలో నుండు పేటలు, ముఖ్యముగా లండన్ చుట్టు ఉండు ఉపనగరములు- అక్కడ నివసించు ప్రజలు.

subvention, n. సహాయార్థమిచ్చిన ధనము, దానముగా ఇచ్చిన ధనము.

subvert, v.t. (మతము, ప్రభుత్వము, రాజ్యాంగము, నియమములు, నీతి మొ. వానిని) తలక్రిందు చేయు, కూలద్రోయు, నిర్మూలనము చేయు, నాశనముచేయు. **subverSION** n., **subversIVE** a.

suc-, = SUB- Latin భాషా సమాసపదములలో *sub* తోడి పదములలో c- ఉండును. వానినుండి ఉత్పన్నములైనవియు ఉండును.

succade, n. చక్కెర పాకములో వేసిన పండు, పండ్ల మురబ్బా. [AF]

succedane|um, n. (pl. ~*a*). ప్రత్యామ్నాయము, వేరొకని తప్పుచే వెనుకకు తొలగిన వ్యక్తికి బదులుగా నియమితుడైన వ్యక్తి. ~OUS a.

succeed, v.t. & i. **1.** పూర్వమొకడాక్రమించిన స్థలమును స్వీకరించు, వరుసప్రకారము అనుసరించు, క్రమప్రకారము తర్వాత వచ్చు (*to*), అనుసరించివచ్చు (*to*), తర్వాతిది అగు వారసత్వమున లేదా క్రమప్రకారము ఉద్యోగమునకు లేదా బిరుదమునకు లేదా ఆస్తికి వచ్చు, (*day* ~*s day* or *today*; *agitation* ~*ed calm*; ~*ing ages will reverence his memory*; *Elizebeth* ~*ed Mary*, ~*ed to the throne*, ~*ed*). **2.** జయించు, (*in doing* etc.), జయశీలుడగు, నెగ్గు, తన ప్రయత్నమును ఫలవంతముగా సాధించు, (పథకము మొ.వి) ఫలప్రదమగు నట్లు చేయు.

succentor, n. కొన్ని క్రైస్తవ దేవాలయము లలో గాయకబృంద నాయకునితో పాడెడి ఉపగాయకుడు. [LL]

succes d'estime, n. ఒక నాటకప్రదర్శనము, గ్రంథము లేదా కృతి మొ.వాని విషయమున ప్రశంసకంటె గౌరవమును నొసగిన హార్దమైన ఆతిథ్యము. [F]

succes fou, n. వీరావేశమువలన కలిగిన విజయము. [F]

success, n. కార్యఫలితము (rare; *with good* or *bad* ~); అనుకూలమైన ఫలితము, లక్ష్యసిద్ధి, ధనము, కీర్తి లేదా పదవిని పొందుట, (*have inquired for it without* ~; *military* ~*es*; *spoilt by* ~; *nothing succeeds like* ~, ఒక విజయము ఇతరములకు దారిచూపును); ~FUL a., ~fulLY² adv.; జయప్రదమైన వస్తువు లేదా మంచిగా పరిణమింపచేయు వ్యక్తి, (*the experiment is a* ~; *was a great* ~ *as a bishop*); పరీక్షలో ఉత్తీర్ణుడగు విద్యార్థి.

succession, n. 1. అనుక్రమము, ఆనుపూర్వి (esp. *in* ~; *three great victories in* ~, మధ్యలో ఓటమిలేకుండ). 2. ఒకటి తర్వాత ఒకటిగానున్న వస్తువులు, (*a* ~ *of disasters*, అనేకముగా సంభవించు విపత్తులు). 3. వారసత్వమునకు సింహాసనమునకు లేదా ఒక ఉద్యోగమునకు అనుక్రమముగావచ్చు హక్కు, అట్టి హక్కుగల వ్యక్తుల వరుస లేదా క్రమము, (*laws regulating the* ~; *claimed, was excluded from, the* ~; *in* ~ *to*, ఒకనికి తర్వాత రాదగిన వారసుడుగా; *the* ~ *must not be broken*; *is second in the* ~!, *was left to him & his* ~, వారసులు; *apostolic* ~, మధ్యలో విచ్ఛిత్తిలేని క్రైస్తవ ధర్మాధికారుల పరంపర; *law of* ~, వీలునామా ప్రాయక మరణించిన వారికి ఉత్తరాధికారమునకు సంబంధించిన చట్టము; *the S~ States*, ఆస్ట్రియా హంగరీ రాజ్యవిభజనలో ఏర్పడిన రాష్ట్రములు. 4. (biol.). జాతి వృద్ధిననుసరించిన వంశానుక్రమము. ~AL a.

successive, a. విచ్ఛేదములేకుండ ఒకటివెనుక ఒకటి పరంపరగా అనుసరించి క్రమానుసారముగా వచ్చెడి, వెంటవెంట వచ్చెడి. ~LY² adv.

successor, n. ఒకనితర్వాత వచ్చినవాడు. (*to, of*; cf. PREDECESSOR).

succinct, n. సంక్షిప్తమైన, సంగ్రహమైన, క్లుప్తముగా చెప్పబడిన. ~LY² adv., ~NESS n.

succory, n. = CHICORY.

***succotash**, n. పచ్చజొన్నలు, చిక్కుడు గింజలు; (& ఉప్పులో నూరిన పందిమాంసము) చేర్చిఉడికించివండినవంటకము. [Amer. Ind.]

succour, v.t. & n. 1. సహాయమునందుచు, (ఆపదలో లేదా కష్టములో ఉన్న వ్యక్తికి) ఉపకారముచేయు. 2. n. అవసరమైన సమయములో చేసిన సహాయము; (pl. arch.) సహాయదళములు, రక్షణకై వచ్చు సైనికదళములు. ~LESS a.

succuba, -bus, n. (pl. *-bae, -bi*). నిద్రించు మగవారితో సంభోగించు ఆడుదయ్యము. [LL]

succul|ent, a. రసవంతమైన (of lit. or fig. food); (bot.) మందముగా, కండగల, అట్టి ఆకులు లేదా కాడలుగల. ~ENCE n., ~entLY² adv.

succumb, v.i. లొంగు; ఎదుర్కొనుట, పోటీ పడుట లేదా ఇతర ప్రయత్నము చేయుట -వీనినుండి విరమించు; లొంగిపోవు, బలవంతపెట్టబడు, ఒకదానివలన చనిపోవు, మరణించు, (~ *to* one's *enemies, superior numbers, grief, temptation*).

succursal, a. (Of chapel of ease) అధీనమైన, శాఖయైన. [F]

such, a. (no comp. or sup.; విశేషణము, దాని విశేష్యముల మధ్య నుంచబడదు కాని వానికి, సర్వనామమునకు ముందు లేదా వెనుక ప్రయోగింపబడును). 1. ఒకేతరగతి లేదా అంతస్తుగల (~ *people, people* ~, *as these*; ~ *beauty as yours*; *experiences* ~ *as this are rare*; ~ *grapes as you never saw*; ~ *as* also = ఆ లేదా ఒక రకము యొక్క, as ~ *a scarlet as makes the eyes ache*). 2. అంతగొప్ప, ఒక విషయములో అట్టి స్వభావముగల, *as to* do or *that* (*is* ~ *as to make one despair*; *had* ~ *a fright that she hardly survived it*). 3. ఇదివరలో వర్ణింపబడిన లేదా పరిస్థితులను బట్టి, సందర్భమునుబట్టి తెలిసికొనదగిన లేదా ఊహింపదగిన రకము లేదా అంతస్తు (*never had* ~ *sport*; *there are no* ~ *doings now*; ~ *things make one despair*; ~ *are privileges of fatherhood*; *don't be in* ~ *a hurry*; *how could you leave him at* ~ *a time?*; *saw just* ~ *another yesterday*; *long may he continue* ~!; often colloq., అట్టి, అటువంటి అనునర్థముతో ముందుండివిశేషణముతోఅన్వయించును, as ~ *horrid language*, అట్టి దారుణమైన భాష; *was it* ~ *a long time ago?, don't want* ~ *a big one* or ~ *big ones*; relative & correlative adjectives గా రెండు పర్యాయములు వాడబడును, as ~ *master* ~ *servant*, ఆ సేవకుడు యజమానివంటివాడే). 4. (న్యాయానుసారమైన లేదా వ్యావహారికమైన శైలిలో) ముందు నుడివిన, ముందు నుడివిన తెగకు సంబంధించిన (*whoever shall make* ~ *return falsely*). 5. అంతగొప్ప! ఆశ్చర్యము గొలుపునంతటి వర్ణనము చేయజాలినంతటి గొప్ప, (*we have had* ~ *sport!*, ~ *an enjoyable evening!*). 6. పూర్వోత్తర వాక్యములను సమర్థించు రకము లేదా తరగతిగా (*he cannot come too often, he gives* ~ *pleasure*; *there was* ~ *draught, it is no wonder he caught cold*). 7. (Also ~-&-~), విశేషమైన, నిర్దేశింపదగినది కాదు కాని ప్రత్యేకమైన రకమునకు సంబంధించిన (~ *an one*, ~ *a one*, arch, ~-&-~ *a person*, ఎవరో, so-&-so; ~-&-~ *results will follow from* ~-&-~ *causes*). 8. ~ *like*, అటువంటిరకము (now chiefly vulg.; & see below). 9. pron. ~ *as*, those who (chiefly arch. or poet. or rhet.; ~ *as sit in darkness*). 10. అది, ముందు ఉదాహరించినపని, చేష్ట, (*I may have offended, but* ~ *was not my intention*). 11. *As* ~, అట్లు పేరుపెట్టబడుటచే (*in country places a stranger is welcome as* ~); *all* ~, అటువంటి శీలముగల వ్యక్తులు (*so perish all* ~!). 12. (Also ~*like*; chiefly vulg.) అటువంటి రకపు వస్తువులు (*do not hold with theatres & balls &* ~ or ~*like*). 13. (vulg. or commerc.). ముందు చెప్పబడినది(/వి), అది, వారు, వారిని, వానిని, (*those who leave parcels in the train cannot expect to recover* ~).

suck, v.t. & i., & n. (పాలు, ద్రవము మొ. వానిని) నోటిలోనికి పెదవులు మొ. వానితో పీల్చు; (fig.) జ్ఞానమును, లాభమును గ్రహించు, సంపాదించు; also ~ *in knowledge*, ~ *advantage out of*); పాలు, ద్రవము, జీవనము, లాభము- వీనినిపొందు, (~*dry*, లోపలిపదార్థమును ఖాళీచేయు; ~ *the breast of*; *the mother whom he* ~*ed*; ~*ed orange*, మంచి ఏమియుమిగులని వస్తువు; ~ one's *brains*, ఒకని ప్రయోజనములకు వ్యక్తి అభిప్రాయములను గుంజుకొను), చప్పరించు, చీకు, (~ *sweets, one's teeth*, etc.), (ద్రవమును పీల్చుకొను

పదార్థము; ~ *in or up,* పీల్చు; (సుడి గుండము మొ. వి); ~ *in,* లోనికి ఈడ్చు కొను;పాలు కుడువని స్తనమును లేదా పొదు గును పీల్చు, as ~*ing child,* ~*ing-pig*; also fig., అనుభవములేని, పసితనమునఉన్న, as ~*ing barrister,saint*); ~ *something,* పీల్చుచుండు, పీల్చు శబ్దముచేయు, (*sat ~ing at his pipe; pump,* etc., ~*s*; గర గర శబ్దము లేదా ఈడ్చుశబ్దముచేయు; ~*ing disc,* పీల్చునది); ~ *in* (sl.) వంచించు; ~*-in* n.; ఆశాభంగము; ‖ ~ *up,* బడిబాలుడు; (sl.) (*to*),ఇచ్చకములాడు; ~*-up,* n.; ఇచ్చకములాడువాడు. **2.** n. పాలుకుడుచు అవకాశము, (*give* ~, తల్లి, దాది లేదా జంతువు బిడ్డను పాలు కుడువ నిచ్చు); సుడిగుండము మొ. వానియొక్క లోనికి ఈడ్చుకొను చేష్ట; పెదవులతో లేదా నోటితో చప్పరించుట, (*take a ~ of it*); ఒక చిన్న గుక్క,(*of*) లేదా ఒక గుక్కెడు సారాయి; ‖ (school boy sl., pl.), మిఠా యిలు; (sl.; also ~*-in*), ఆశాభంగము,కేవ లము ఫలింపకపోవుట, (*what a ~ !, ~s !,* intt., expr.) నమ్మి భంగపడినవానిని చూచి వినోదించుట.

sucker, n., & v.t. & i. **1.** పాలుత్రాగు వ్యక్తి లేదా వస్తువు, ముఖ్యముగా పాలు త్రాగు పందిపిల్ల లేదా క్రొత్తగాపుట్టిన తిమింగిలపు పిల్ల; (sl.) అపరిణత మనస్కుడు, మూఢుడు, అవివేకి; ఆహారము పీల్చుటకు అనువైన అంగములుగల చేపజాతి. **2.** ద్రవ మును లోనికి ఈడ్చుకొను గొట్టము, చోష కము. **3.** (Also *sucking-disc*), చదునైన లేదా పల్లముగాఉన్న ఉపరితలముగల కొన్ని జంతువుల అవయవము, also *acetabulum* లేదా యంత్రములలో లేదా ఉపకరణములందు వాడు రబ్బరుతోచేసిన కృత్రిమమైన ఉపకర ణము, దీనిని జతపరచిన భాగమునకు గాలి ఒత్తిడిచేత ఈడ్చుకొనుటచేత కరుచుకొని యుండును. **4.** (bot.). మొక్కయొక్క నేల లోపలిభాగమగు కాండమునుండి లేదా ప్రధాన కాండమునుండి కొంచెము దూర ముగా ప్రాకిన వేరునుండి లేదా మొక్క అడుగుభాగమునుండి లేదా కొమ్మనుండి పైకి లేచిన చిగురుమొలక, మోసు. **5.** vb. (bot.). మొక్కప్రక్కన లేచిన చిగురుమొలకను తీసి వేయు; అట్టి మొలకలు కలుగజేయు.

suckle, v.t. పాలు కుడువనిచ్చు.

suckling, n. పాలుకుడుచు పసిబిడ్డ లేదా జంతువు పసికూన, (*babes & ~s,* పసి కూనలు, బొత్తిగా అనుభవములేనివారు.

sucrose, n. చెరకునుండి తీయబడిన పంచదార లేదా దీనితో సమానమైన పదార్థాంశములు గల ఏదేని పంచదార. [F]

suction, n. పీల్చుట, పైనుండి గాలి ఒత్తిడి వలన ద్రవమును లోనికి ఈడ్చుకొనునట్లు చేయుటకు లేదా ఉపరితల భాగములు అంటు కొనుటకు లోపలి గాలి మొ. వానిని తీసివేసి కొంతభాగము శూన్యముచేయుట; ~*-chamber, -pipe,* ~ పంపులోనివి, suction పంపులోని భాగములు; ~*-fan,* ~ చేత ధాన్యములోని ఊక మొ. వానిని తొలగించు టకు వాడునది; ~*-plate,* పీల్చుటచే అంగి టిని కరచుకొనునట్లుచేయు కృత్రిమ దంత పంక్తిపై వరుస; ~*-pump,* పిస్టన్‌చే ఖాళీ చేయబడిన ఆవరణములోనికి నీటినితోడు యంత్రము.

suctorial, a. (zool.). పీల్చెడి, పీల్చుటకు అల వాటుపడిన, పీల్చుగల, పీల్చుటకు లేదా అంటు కొనుటకు చూషకముగల. [mod. L]

Sudanese, a. & n. (pl. same). ఈజిప్టు దక్షిణ భాగమందలి Sudan మండలమునకు సంబంధించిన (వ్యక్తి, భాష).

sudarium, n. (pl. *-ia*). ఏసుక్రీస్తు ముఖము అద్భుతముగా ముద్రింపబడిన St Veronica చేతి రుమాలు; ఏసుక్రీస్తు యొక్క అద్భుత మైన చిత్రము, ఏసుక్రీస్తు తలపైనుండు చిన్న రుమాలు (*John* xx. 7). [L]

sudatorium, n.(pl. *-ia*). ఆవిరి స్నానము.[L]

sudatory, a. & n. **1.** చెమట ఎక్కువగా పట్టునట్లు చేయు. **2.** n. స్వేదకారియైన ఓషధి; = prec.

sudd, n. White Nile నదిలో నౌకాసంచార మునకు ఆటంకము కలిగించు నీటిపై తేలి యుండెడి మొక్కలు, చెట్లు, మొ.వి. [Arab.]

sudden, a. & n. **1.** ఊహింపకుండ, హెచ్చ రిక లేకుండ, తటాలున, ఉన్నట్టుండి, అతి శీఘ్రముగా, తొందరగా, సంభవించెడి, వచ్చెడి లేదా చేయబడిన, (~ *death, need, fear; a ~ resolve, departure, change, turn of the wrist, bend in the road, is very ~ in his movements*); ~ *death,* (also colloq.) మూడుసార్లు కాక ఒక్కసారియే నాణెమును ఎగురవేసి బొమ్మబొరుసు అని నిర్ణయించుట; lawn tennis లో పై ఆట విషయములో తీసికొను నిర్ణయము. ~LY[2] adv., ~NESS n.

sudoriferous, a. (గ్రంథులు) చెమట పుట్టిం చెడు. [LL]

sudorific, a. & n. చెమట పుట్టించెడి ఓషధి లేదా మందు, స్వేదకారి.

Sudra, n. హిందూ మతమందలి నాల్గు జాతు లలో కడపటిది. cf. BRAHMIN, KSHATRIYA, VAISYA. [Skr.]

suds, n. pl. సబ్బునీళ్ళు కలిసిన నురుగు (usu. *soap-~s*).

sue, v.t. & i. న్యాయస్థానమున వ్యక్తిపై ఫిర్యాదు చేయు, దావా చేయు; వ్యక్తిని బతిమాలుకొను, వ్యక్తిని గాని న్యాయస్థాన మును గాని వేడుకొను లేదా దరఖాస్తు పెట్టుకొను (పరిహారమునకు గాని లేదా, ముఖ్యముగా స్త్రీని పెండ్లాడుమని కోరుచు ఆమె అనుగ్రహమునకు గాని దరఖాస్తు పెట్టు కొను); ~*out,* (ఉత్తరువు, క్షమాపణ పొందు టకు) న్యాయస్థానమునకు అర్జీ దాఖలు చేసికొను.

suede, n. పదునుచేయబడని మేకపిల్లచర్మము, (usu. attrib.). [F]

suet, n. ఎద్దులు, గొర్రెలు మొ.వాని మూత్ర పిండములలోను తొంటిలోను గల గట్టి క్రొవ్వు. ~Y[2] a.

suf-, = SUB- Latin భాషా సమానపదము లలో *sub* కొన్ని పదములలో f- తో వాడ బడును.

suffer, v.t. & i. **1.** (బాధ, నష్టము, అప జయము, దుఃఖము, శిక్ష, దోషము మొ. వానిని (-కి) పొందు, అనుభవించు, గురియగు; బాధను, దుఃఖమును, నష్టమును, అశక్తతను ఓర్చుకొను, అనుభవించు, (~*s acutely; ~ing mortals; was ~ing from neuralgia; your reputation will ~; the engine ~ed severely; trade is ~ing from the war*). ~ER[1], ~ING[1](1), nn. (often pl.) **2.** దోషి యని నిర్ణయించబడిన వ్యక్తి ఉరి శిక్షను పొందు (*was to ~ the next morning*). **3.** చేయుటకు అనుమతించు, సాగిపో నిచ్చు, సహించిఉండు, ఓర్చుకొను, (~ *them to come; should not ~ it for a moment; how can you ~ him* or *his insolvence?*). ~ABLE a.

sufferance, n. ‖ (Arch.) అడకువ, మౌన ముగా అంగీకరించుట; ఆక్షేపించకుండుట

వలన తెలియనగు అనుమతి లేదా సహిష్ణుత, (esp. *on* ~, అట్టి సహనశీలము గలిగి యుండుటవలన).

suffete, n. పురాతన Carthage నగరములోని ఇద్దరు దండనాధికారులలో ఒకడు. [L]

suffice, v.i., & t. చేయుటకు (ఒక వ్యక్తికి లేదా ప్రయోజనమునకు, or abs.) చాలి యుండు, తగియుండు, (*your word will* ~; *that* ~*s to prove it*; ~ *it to say that,* అది చెప్పుటయే నాకు చాలును, నాకు తృప్తి); తృప్తిపడు, అవసరములకు ఆదుకొను (*half a dozen* ~*d him*). **sufficingLY²** adv.

sufficiency, n. ‖ (Arch.) చాలియుండుట, శక్తి, సామర్థ్యము, తగినన్ని ద్రవ్యసాధనములు, అర్హత, తగినంతమొత్తము.

sufficient, a. & n. 1. చాలిన, తగిన, ముఖ్యముగా అవసరమునకు తగినంతమొత్తము లేదా సంఖ్య, తగినంత, (*is* ~ *to feed a hundred men*; *had not* ~ *courage for it*; *has impudence* ~ *for anything*; *have you* ~ *provisions?*); ~LY² adv.; ‖ (arch.) అర్హమైన, తగినంత సామర్థ్యము లేదా సాధనసంపత్తి; SELF-~. 2. n. కావలసినంత, సరిపడునంత మొత్తము, (chiefly vulg. for *enough*; *have you had* ~*?*).

suffix¹, v.t. పదనిర్మాణ విషయమున (అక్షరము లేదా అక్షరసముదాయమును) అనుబంధము చేయు.

suffix², n. అంత్యప్రత్యయము లేదా పదసర్గ వర్ణకము (cf. *prefix, affix*).

suffoc|ate, v.t. & i. (వ్యక్తి, పెద్దగుంపు మొ. వానిని) ఊపిరాడనీయకుండచేసి చంపు; ఊపిరాడనీయని బాధను జ్ఞానమును కలుగచేయు, శ్వాస లేదా ఉచ్చారణను అడ్డగించు, (~*ated by* or *with grief, excitement,* etc.); ఊపిరాడక బాధపడు, ఊపిరిపీల్చుటకు ఆయాసపడు. ~atingLY² adv., ~ATION n.

suffragan, a. & n. ~*bishop* or *bishop* ~ or ~, (ప్రధాన క్రైస్తవ మతాచార్యుడైన archbishopకు సహాయపడెడి రెండవ bishop), (~ *see* etc., ~bishop సంబంధమైన). ~SHIP n.

suffrage, n. వోటు, వోటుద్వారా తెలిపిన అంగీకారము లేదా సమ్మతి, (*the electors gave their* ~*s for free trade*; also transf., as *the horse has my* ~, అనిమేలైనదనినాఅభిప్రాయము); రాజకీయమైన ఎన్నికలలో ఓటుహక్కు, (*the* ~, *or manhood, woman, universal,* etc., ~; *manhood* ~, ఆస్తి పరిమితులు మొ.వి లేకుండ యుక్తవయసు వచ్చిన పురుషులందరికి ప్రభుత్వము ఇచ్చిన వోటుహక్కు; *woman* ~, పురుషులకువలె స్త్రీలకును ఇచ్చిన వోటుహక్కు; *universal* ~, వయోజనులందరికి ఇచ్చిన వోటుహక్కు; (eccl.) ప్రార్థనలో మతగురువు చెప్పిన చరణము, ప్రత్యుత్తర స్తోత్రగీతము; (arch.) వేరొకరికొరకు ముఖ్యముగా మరణించినవారి ఆత్మశాంతికై చేయు ప్రార్థన.

suffragette, n. స్త్రీల వోటుహక్కుకై పోరాటము సల్పిన స్త్రీ.

suffragist, n. వోటుహక్కు (ముఖ్యముగా కొంత పొడుగింపు)నకు ప్రాధాన్యమిచ్చువాడు. (*woman* ~, etc.).

suffuse, v.t. (రంగును లేదా చెమ్మ) లోపలినుండి వ్యాపింపచేయు, రంగువేయు లేదా చెమ్మగిలచేయు (*a blush, tears,* ~*d her cheeks, eyes* often in p.p. as *skies* ~*d with amethyst*). **suffusION.**

suf|i, sof|i, n. విశ్వమేదైవమనెడిమహమ్మదీయ గూఢమతవాది. ~IC a., ~ISM(3)n.[arab]

sug-, = SUB- Latin భాషా సమాసములలో కొన్నింటియందు *sub, g*-తో ఉండును.

sugar, n, & v t. & i. 1. చక్కెర, పంచదార; చెరకు, బీట్‌రూట్ మొ.వానినుండి తయారుచేయబడిన వంటకములు, మిఠాయి, సారాయము మొ.వానిలో ఉపయోగించు మధుర పదార్థము, (*cane, beet, maple,* etc., ~, చక్కెర తయారుచేయు మొక్కలను బట్టి ఏర్పడిన పేర్లు); *brown, white, granulated, powdered,* LUMP¹, CASTOR², LOAF¹, ~). 2. తియ్యని మాటలు, పొగడ్త, ముఖస్తుతి, అహితమగుదానిని హితమగునట్లుచేయు ఉపాయము. 3. (chem.). సులభముగా కరిగిపోయెడి స్వభావము, తీపిరుచికలిగి పులియబెట్టుటకు అనువుగా ఉండి దాని సంయోజనమునకు అనుగుణముగా glucoses గాను, saccharoses గాను విడిపోయెడి కార్బోహైడ్రేట్ రకములు. 4. ‖ ~-*basin,* భోజనసమయమునందు ఉపయోగమునకై మేజాపైనుంచిన చక్కెర పాత్ర; ~-*bean,* ఒకరకము చిక్కుడు; ~-*beet,* చక్కెర తయారుచేయుటకు వాడెడి బీటుదుంప; ~-*bird,* పూవులలోని మకరందమును గ్రోలెడి ఒకజాతి పక్షి; ~-CANDY; ~-*cane,* చెరకు; *~-*daddy* (sl.), ధనాశ గల స్త్రీకి ధనమునిచ్చి పోషించు రక్షకుడు, పెద్దదిక్కు; ~-*gum,* (ఆస్ట్రేలియాలోని) తియ్యని ఆకులు కలిగి జిగురునిచ్చెడి ఒకజాతి చెట్టు; ~-*house,* నాటుచక్కెర తయారుచేయు స్థలము; ~-LOAF¹: ~-*maple,* చక్కెర తయారుచేయుటకు ఉపయోగించెడి ఒకరకము పసరునిచ్చెడి చెట్టు; ~-*mill,* చెరకుగానుగ, చెరకును ఆడి రసముతీసి చక్కెర తయారుచేయు స్థలము; ~-*mite,* నాటు చక్కెరకు పట్టెడి ఒకరకము పురుగు; ~-*orchard,* ~-maples చెట్లు పెంచిన తోట; ~*plum,* మిఠాయి, పాకముపట్టి చేసిన చక్కెరఉండ, గోలీ; ~-*refiner(y),* నాటు చక్కెరను శుద్ధిచేసెడి వ్యక్తి (స్థలము); ~-*tongs,* భోజన సమయమునందు చక్కెర పాత్రనుండి చక్కెరగడ్డలను ఎత్తి వడ్డించు కొనుటకు వాడెడి శ్రావణము. ~Y², ~LESS, aa., ~INESS n. 5. vb. చక్కెర వేయు, చక్కెర కలుపు, తీపిగా ఉండునట్లు చేయు (lit. or fig.). 6. (sl.). used in pass. as euphem. imprecation. 7. ‖ (sl.). సోమరితనముతో, అశ్రద్ధతో పనిచేయు, పని పూర్తిగ చేయక ఎగవేయు, తన శక్తినంతను ఉపయోగించి పనిచేయకపోవు. ~ER¹ n.

suggest, v t. (భావమును)సూచించు, సలహా నిచ్చు, స్ఫురింపజేయు, తెలుపు, (*thing* ~*s itself,* విషయము తానుగా మనస్సునస్ఫురించు చున్నది); ఒక విషయమునుగాని, పథకమును గాని అంగీకారమునకో, తిరస్కారమునకో తాత్కాలికముగా ప్రతిపాదించు- తరచుగా *that* పదముతో (~*ed a retreat, that they should retreat*; వెనుదిరుగవలెనని సూచించెను, సలహా యిచ్చెను; *I* ~ *that,* కేసువిచారణ సందర్భములో ఉద్దేశము మొ.వి ఆరోపించుటకై న్యాయవాది ప్రయోగించు వాక్సరణి,-అని సూచించుచున్నాను, భావించు చున్నాను, as *I* ~ *that you had a secret understanding with them*), వారితో నీకు రహస్య ఒప్పందము ఉండినదని అభిప్రాయ పడుచున్నాను.

suggest|ible, a. సూచింపదగిన, సలహా ఈయ తగిన, (యోగనిద్రలో) భావప్రేరణ సాధ్యమైన. ~IBILITY n.

suggestio falsi, n. విషయములను తప్పుగా

తెలియజేయుట, ప్రత్యక్షముగా అసత్య మాడుట కాకున్నను, సత్యమును మరుగు పరచుటకంటె ఎక్కువ దోషముగా పరిగణింప బడెడి అపప్రతిపాదనము. (cf. SUPRESSIO VERI). [L]

suggestion, n. సూచన, సూచించుట, భావ స్ఫురణ, (*full of* ~, భావగర్భితమైన, మనస్సుకు అనేక భావములు స్ఫురింపజేసెడి), సూచింపబడిన ఆలోచన, సలహా; వ్యంగ్య ధ్వని, అశ్లీల భావసూచన; (యోగనిద్రలో) భావప్రేరణ (కలిగించుట). suggestIVE a. (*of*), suggestiveLY[2], adv., suggestive-NESS n.

sui, genit. of L *suus*- ఆమె, వాని, దాని, వారి, వాని, స్వంతము, స్వీయ; ~ *generis* (pred. a.), మిగిలినవానితో వర్గీకరించుటకు వీలుకాని, ఏకైకమైన, అద్వితీయమైన; ~ *juris* (pred. a.) యుక్తవయస్కుడు, సమర్థుడు అయిన, చట్టరీత్యా వ్యవహారము లను తానే నిర్వహించుకొనగల, స్వతంత్రుడైన. [L]

suicide, n. 1. ఆత్మహత్య చేసికొనినవాడు; (law) వివేచన, స్థిమితమైన బుద్ధి కలిగి యుండియు కావలయునని ఆత్మహత్య చేసి కొనినవాడు. 2. బుద్ధిపూర్వకముగా చేసి కొనిన ఆత్మహత్య, (*commit* ~, ఆత్మహత్య చేసికొను); తన శ్రేయస్సునకు, తన స్థానము నకు భంగము కలిగింపగల కృత్యము, ఆత్మ ఘాతము, (*commit political* ~, రాజకీయ ములలో తన భవిష్యత్తును, అభివృద్ధిని నాశముచేసికొను; *race*-~, ఒకజాతి (ప్రజ) తన సంఖ్యాబలమును నిలుపుకొనక నాశనము చేసికొను). suicidAL a., suicidalLY[2] adv.

suilline, a. పంది జాతికి సంబంధించిన. [LL]

suit, n., & v.t. & i. 1. అభ్యర్థన, అర్జీ, వేడికోలు, ప్రార్థన, మనవి, విన్నపము, (తనను వివాహమాడుమని) స్త్రీని కోరుట; ఉపసర్పణము (*make* ~, చిన్న విన్నపము (వేడికోలు) చేయు; *with lowly* ~; *has a* ~ *to the king*; *press, push*, etc., one's ~; *prosper in* one's ~). 2. దావా, వ్యాజ్యము, వ్యవహారము, (also *law* ~, ~ *at law*; *criminal, civil*, etc., ~). 3. పేకముక్కలలోని నాలుగు రకముల (ఆటీను, డైమండ్, ఇస్పేటు, కళావరు) లో ఒకరకము, రంగు (*follow* ~; రంగుకు సరియైన రంగు వేయు); (fig.) మరియొకరి అడుగుజాడలలో నడచు; ఆటగాని చేతియం దుండు ఒకే రంగుముక్కలు (*long, short*, ~ in whist (విస్ట్ ఆటలో), మూడుకంటె ఎక్కువ, నాలుగుకంటె తక్కువ ముక్కలు). 4. పురుషుల ఉడుపులు- ముఖ్యముగా ఒకే రకము గుడ్డతో తయారుచేసినవి (కోటు, పంట్లాము మొ.), (~ *of clothes dress* ~, సాయంకాలపు ఉడుపు; ~ *of* DITTOS; ~ *case*, ఉడుపులు ఉంచుకొను చిన్నపెట్టె); ~ING[1](3) n.; (usu. *2, 3, 4 -piece* ~) స్త్రీల ఉడుపు. 5. (ఒకేసారి ఉపయోగించెడి) తెరచాపల మొత్తము, (యుద్ధ)కవచముల మొత్తము. 6. vb. సరిపడునట్లు చేయు, తగునట్లు, ఉచితమగునట్లు చేయు. (~ *the action to the word*, కార్యమును మాటకు అనుగుణమగునట్లు చేయు, ఆడిన మాటను వెంటనే ఆచరణలో పెట్టు; ~ one's *style to* one's *audience*), (p p.) శైలిని శ్రోతలకు తగినట్లుగా చేయు. 7. అనుకూలముగా ఉండు, తగియుండు (*does not* ~ *all tastes*, అన్ని యభిరుచులకు తగిలేదు; *it* ~*s me* (or బహుశః పందెములుకాయు సందర్భమునందు) *my book to put up with him*, అతనితో సహించిపోవుట నాకు- నా ఉద్దేశమునకు అనుకూలము; ~ *yourself*, ఇష్టమువచ్చి నట్లు చేయుము, నీకు తృప్తి కలిగించుదానిని చూచుకో- ముఖ్యముగా పని మానివేయుదు నను సేవకుని హెచ్చరించుచు పలుకు మాట; (ఆహారము, శీతోష్ణస్థితి మొ.) సరిపడు, (*cold asparagus, does not suit me*). 8. *red does not* ~ (with) *her complexion*, ఆమె రంగుకు ఎరుపు తగియుండదు, *the part* ~*s him admirably*, ఆ పాత్ర అతనికి చాల తగియున్నది; *mercy* ~*s a king*, రాజుకు దయాస్వభావము తగియున్నది). 9. అనుకూలముగా ఉండు, (*that date will* ~, ఆ తేదీ నాకు అనుకూలము).

suit|able, a. అనుగుణమైన, యుక్తమైన, అనురూపమైన, తగిన, పొందికయైన, ఉచిత మైన, పొసగెడు, ఇమిడెడు, ఒప్పియుండెడు. ~aBILITY, ~ableNESS, nn., ~ab-LY[2] adv.

suite, n. పరివారము, పరస్పరము పొందిక గలిగి ఒకచోటనే కూడియున్న వ్యక్తుల సమూ హము, వస్తుసముదాయము, esp. ~ *of rooms* or *furniture*; (mus.) వాద్యసంగీత సమ్మేళనము, (orig.) నృత్యరీతిలోని వివిధ విన్యాసముల క్రమము. [F]

suitor, n. దావాచేయు వ్యక్తి, వ్యాజ్యము వేసిన వ్యక్తి, వాది; అర్థి, అర్జీదారుడు, ప్రార్థించువాడు, తన్ను పెండ్లాడుమని ఒక స్త్రీని అర్థించువాడు.

suivez, mus. ప్రధాన గాయకుని పాటకు అను కూలముగా శ్రుతితాళములను మేళవించుకొన వలసినదని ప్రక్క వాద్యగానికి చేయు సూచన. [F]

sulcate, a. (bot., anat.). గాళ్ళు, పల్లములు, కాలువలు గల. [L]

sulk, n., & v.i. 1. ముఖము మాడ్చుకొని యుండుట, చిరచిరలాడుట, అంతఃక్రోధము (usu. pl., esp. *in the* ~*s*). 2. v.i. ముఖము ముడుచుకొనియుండు, చిరచిరలాడు.

sulk|y, a. & n. 1. చిరచిరలాడెడి; ముఖము ముడుచుకొనియుండెడి, విషణ్ణమైన, మౌన ముగానుండెడి, అయిష్టముచేత లేదా ఆగ్రహముచేత కలిసిమెలసి ఉండని. ~iLY[2] adv., ~iNESS n 2. n. ఒక వ్యక్తి ప్రయాణము చేయుటకు వీలైన తేలికయైన రెండు చక్రముల గుర్రపుబండి.

sullage, n. మురికి, చెత్త, రొచ్చు.

Sullan, a.(Rom. hist.). L. Cornelius Sulla కు సంబంధించిన, ఆవ్యక్తి నటించిన.

sullen, a. & n. 1. అకారణముగా కోపించెడి, చిరచిరలాడెడి, ముఖము ముడుచుకొని యుండెడి, విషణ్ణమైన, వ్యాకులముగా నుండెడి, కలుపుగోలుతనములేని, స్నేహశీలి కాని, కోపముగానుండెడి. ~LY[2] adv., ~NESS n. 2. n. (pl.). *the* ~*s*, చిరాకు, కోపము, గ్లాని, వ్యాకులము, విష ణ్ణత, ఖిన్నత.

sully, v.t. మురికిచేయు, మలినముచేయు, మాపు, (chiefly poet.); (కీర్తి, శీలము, విజ యము మొ. వాని) పరిశుద్ధతను, కాంతివైభ వమును పోగొట్టు; కళంకముతెచ్చు, అపకీర్తి తెచ్చు.

sulph|(o)-, comb. form of SULPHUR, గంధక; ~*amic*, అమోనియా సంబంధ మైన, గంధకామ్లమునుండి వ్యుత్పన్నమైన; ~*am*ATE[1](3); ~*ate*; గంధకామ్ల లవ ణము; సల్ఫేటు, (~*ate of copper*, మైల తుత్తము; ~*ate of iron*, అన్నభేది; ~*ate of magnesium*, మెగ్నీషియమ్ సల్ఫేట్ లవ ణము, భేదిఉప్పు; ~*ate of sodium*, సోడి

యమ్ సల్ఫేట్ లవణము, Glauber's salts; *~ate of zinc*, పాలుత్తము); *~ide*, ఒక మూలధాతువుతో గంధకము చేరిన మిశ్రణము; *~ite*, సల్ఫ్యూరస్ ఆమ్ల లవణము; *~ocyanic*, గంధకము, సియానొజెన్ (cyanogen) గల; *~onal*, నిద్రాజనకము, బాధా ప్రతిబంధకము అగు ఔషధము, మొద్దుబారునట్లుచేయు ఔషధము; *~ovinic*, సల్ఫ్యూరిక్ ఆమ్లమునకు, ఆల్కహాల్‌కు సంబంధించిన.

sulphur, n., a., & v.t. **1.** గంధకము, స్ఫటిక నిర్మలముగాను, గడ్డకట్టని రీతిలోను లభించెడి, నీలిమంటతో మండుచు ఊపిరి ఆడకుండ చేయునట్టి, తుపాకిమందు, అగ్గిపుల్లలు, ప్రేలుడుమందు, సల్ఫ్యూరిక్ ఆమ్లము తయారు చేయుటలో ఉపయోగించెడి, చర్మరోగముల చికిత్సలో వాడెడి, లోహసంబంధముకాని లేత పసుపురంగు ద్రవ్యము, (*flowers, milk, of ~*, గంధకమును శుద్ధిచేసిన తరువాత లభించెడి పసుపు, తెలుపు వర్ణములుగల చూర్ణము); *roll, stick, -~*, శుద్ధిచేసి అచ్చులుగా పోసిన గంధకము. **2.** పసుపురంగుగల సీతాకోకచిలుక భేదములు. **3.** నరకలోకపు అగ్నిలోను, మెరుములోను ఉన్నట్లు భావింపబడు పదార్థము. **4.** *~-bottom* (*whale*), పొట్ట క్రింద పసుపురంగుగానుండు ఒకజాతి చేప; *~-spring*, గంధకము లేదా గంధక సంయోగములు మిశ్రితమయిన నీటిబుగ్గ; *~-wort*, పూర్వము ఔషధములలో ఉపయోగింపబడుచుండిన పసుపురంగు పూలుపూయు ఒక మొక్క. ~Y[2] a. **5.** adj. లేత పసుపు రంగుకల. **6.** v.t. గంధకముపూయు, గంధకము పొగవేయు.

sulphur|ate, v.t. గంధకముతోనింపు, గంధకపు పొగవేయు, గంధకము ప్రయోగించు, (ముఖ్యముగా రంగు పోగొట్టుటకు). ~ATION, ~atOR, nn.

sulphureous, a. గంధకమునకు సంబంధించిన, గంధకమువంటి, గంధకమువలెనున్న; (bot.) గంధక వర్ణముగల.

sulphuretted, a. గంధకముకలిసిన (ముఖ్యముగా *~hydrogen*, H_2S, హైడ్రోజన్ సల్ఫేటు అనబడు పారదర్శకమయిన, నిర్వర్ణమయిన వాయువు).

sulphuric, a. (chem.). గంధకమును హెచ్చు ప్రమాణములో కలిగియున్న, (cf. SULPHUROUS; *~acid*, గంధకామ్లము, సల్ఫ్యూరిక్ ఆమ్లము; *~ether* = ETHER-రసాయన విషయకమయిన అర్థములో).

sulphuriz|e, -is|e, v.t. = SULPHURATE. ~ATION n. [F]

sulphurous, a. = SULPHUROUS; (chem.) గంధకము దాని కనిష్ఠ సంయోగ ప్రమాణములోనుండెడి, (cf. SULPHURIC; *~-acid*).

sultan, n. **1.** మహమ్మదీయ ప్రభువు, (*the S~*, hist., టర్కీరాజు). ~ATE[1] n. **2.** ఉజ్జ్వల వర్ణముగల ఒక పక్షి; టర్కీదేశమందు తెల్లవన్నెగల పెంపుడుకోడి; *sweet, yellow, ~* పుష్పజాతులు. [F]

sultana, n. **1.** సుల్తానుతల్లి; భార్య; కూతురు. **2.** రాజు మొ. ఉపపత్ని. **3.** సుల్తాన్‌పక్షి. **4.** రొట్టె మొ. వానిలో వాడు గింజలులేని ఎండు ద్రాక్షరకము. [It.]

sultaness, n. సుల్తాను పట్టపుదేవి.

sultr|y, a. (Of atmosphere or weather) ఉక్కగానుండెడి, ఉమ్మరముగానుండెడి; (of temper etc.), ముక్కోపియైన, ఉద్రేకముగల, సులభముగా కోపమువచ్చెడి. ~ILY[2] adv., ~INESS n.

sum, n., & v.t. & i. **1.** మొత్తము, వెరసి (*~total*; *the ~ of all my wishes is happiness*; *the ~ of two & three is five ~*; *~, remainder, product, quotient*, కూడిక, తీసివేత, గుణకారము, భాగహారములు చేయగా లభించు ఫలితము; *the ~ or ~ & substance of his objections is this*; *in ~*, సంగ్రహముగా ఫలితార్థము; సొమ్ము, లెక్క (*what ~-would you give for it? for the ~ of 15l-*; *a good, round, considerable, ~*; పెద్దమొత్తము, గణనీయమయినంత సొమ్ము, LUMP[1]~. **2.** vb. మొత్తముచేయు, (ఒకటిగా)కూడు, కలిపిచెప్పు; మొత్తముగాచెప్పు; *~ up* (intr.), మొత్తమంతటికి కలిపి సారాంశముచెప్పుట, పునరావర్తన (ముఖ్యముగా న్యాయమూర్తి ఉభయపక్షముల వాదములను వినిన తరువాత చేయునది); (*~ming -up* n.); (trans.) (ఒక వ్యక్తి యొక్క) గుణశీలములనుగూర్చి అభిప్రాయమేర్పరచుకొను, అభిప్రాయము వ్యక్తపరచు.

sumac(h), n. గుల్మజాతులు (వీని ఆకులను ఎండబెట్టి పొడిచేసి తోళ్లు పదును చేయుటకు, రంగు వేయుటకు వాడెదరు).

Sumerian, a. & n. (archaeol.) **1.** బాబిలోనియా నాగరకతలో సెమిటిక్‌కంటె భిన్న వర్గమునకుచెందిన అంశమునకు చెందిన, అంశమునకు సంబంధించిన. **2.** n ~ భాష; ~ జాతీయుడు. [F]

summar|ize, -|ise, v.t. సంగ్రహించు, సంక్షేపించు, సారాంశముచెప్పు, క్లుప్తముగా అనువదించు; ఉపసంహరించు. ~IST(1) n.

summar|y, a. & n. **1.** సంగ్రహమయిన, సంక్షిప్తమయిన, అనవసర వివరములు వదలిపెట్టిన, తొందరగాచేసిన (*a ~y account*; *~y methods, jurisdiction*, etc.). ~ILY[2] adv. **2.** n. సంగ్రహము. సంక్షేపము, సారాంశము.

summation, n కూడిక, సంకలనము, మొత్తము కనిపెట్టుట.

summer[1], n., & v i & t. **1.** గ్రీష్మఋతువు; వేసవి, ఎండకాలము, జూన్-ఆగస్ట్ నెలలలోని ఋతువు; INDIAN, ‖ *St MARTIN's, ~*; ‖ *St Luke's ~*, అక్టోబరు 18 వ తేది ప్రాంతమున సాధారణముగా ఎదురుచూడబడెడి ఆహ్లాదకరమయిన శీతోష్ణస్థితి. **2.** (poet). (Usu. in pl. with number etc.) సంవత్సరములు, వయస్సు, (*a child of ten ~s*). **3.** attrib. వేసవికి సంబంధించిన, వేసవికి తగిన, (*~-house*, వేసవిలో చల్లగాలికై కూర్చుండుటకు చుట్టును తోట మొ. గల చిన్న యిల్లు; *~ lightning*, దూరముగా చెదరి వ్యాపించినట్లు కనిపించు మెరుము; *~ school*, (ముఖ్యముగా విశ్వవిద్యాలయములలో నిర్వహింపబడు)వేసవిపాఠశాల; *~-time* or *~ time*, వేసవికాలపు వాతావరణము, గ్రీష్మఋతువు; ‖ *~time*, వేసవిలో పగలుఎక్కువ సేపు పని చేయుటకు అనుకూలముగా సమయమును సూచించునట్లు మార్చిన గడియారములు చూపు ప్రొద్దు, గంటలు; ‖ (*British*) *double ~ time*, Greenwich mean time కంటె రెండు గంటలు ముందుగానుండు కాలము. ~LY[1], ~Y[2], ~LESS, aa. **4.** vb. వేసవికాలము గడిపివేయు, వేసవిలో బస చేయు, మకాము చేయు; వేసవిలో పశువులను మేపు.

summer[2], n. (Also *~-tree*), (వాసములు మొ.వానికి ఆధారమయిన) అడ్డదూలము.

summersault, -set, = SOMERSAULT.

summit, n. అత్యున్నతాగ్రము, శిఖరము, పరాకాష్ఠ, (*the icy ~s of the Alps*; *at*

the ~ *of power*; *the* ~ *of my ambition is*); రెండురాజ్యముల అధిపతుల నడుమ జరిగిన సమావేశము, శిఖరాగ్రసమావేశము; అట్టి సమావేశము, చర్చలు మొ.వానికి సంబంధించిన విశేషణము. ~LESS a.

summon, v.t. ప్రతివాదిని లేదా సాక్షిని న్యాయస్థానమునకు హాజరుకమ్మని ఆజ్ఞాపించు, సభకూర్చు, ఆహ్వానించు; (నగరము మొ.) వశముకావలెనని కబురుపంపు; ~ *up*, ధైర్యము, ఉత్సాహము మొ. వాని కూడదీసికొను.

summons, n. (pl. ~*es*), & v.t. **1.** ఒక పని చేయుటకు లేదా ఒక సందర్భమున హాజరగుటకు చేసెడి అధికారపూర్వకమయిన పిలుపు లేదా అత్యవసర ఆహ్వానము. **2.** న్యాయస్థానమున హాజరుకమ్మని పంపు ఆదేశపత్రము లేదా తాకీదు. **3.** v.t. ~ జారిచేయు.

summum bonum, n. పరమార్థము, నైతిక పద్ధతియందు సర్వ నిర్ధారక తత్త్వముగా పరిగణింపబడు ఉత్తమార్థము. [L]

sump, n. గనులు, యంత్రములు మొ. వాని అడుగున అధికమైన నీరు మొ. నిలుచుటకై నిర్మించిన పల్లము, మురికినీటి గుంట.

sumpter, n. (Arch.) బరువులు మోయు గుర్రము లేదా దాని చోదకుడు; ~*-horse*, ~*-mule*, ~*-pony*, బరువులు మోయు జంతువులు.

sumption, n. ఆధారవాక్యము. [L]

sumptuary, a. వ్యయమును నియమబద్ధము చేసెడి (~ *law*, *edict*, etc.; రాజ్యక్షేమార్థము వ్యక్తి వెచ్చమునకు హద్దు ఏర్పరచు చట్టము, వ్యయనియంత్రక శాసనము). [L]

sumptuous, a. అధిక వ్యయమును స్ఫురింపజేయునంతగా, విలువైన, ఘనమైన, దివ్యమైన, శ్రేష్ఠమైన, సమృద్ధియైన. ~LY[2] adv., ~NESS n.

sun, n., & v.t. & i. **1.** సూర్యుడు, ప్రొద్దు, ఎండ, సూర్యునికాంతి, వెలుగు (~*rises*, *sets*, సూర్యుడు ఉదయించును, అస్తమించును; *his*, *its*, etc., ~ *is set*, అతని, దాని ప్రాబల్యము అంతరించినది, కాలము తీరిపోయినది; *rise with the* ~, పెందలకడనే లేదా ప్రొద్దుపొడుచుటతోనే నిద్రలేచు; *Order of the Rising S*~, జపాన్ రాజ్యములో ఒక బిరుదు; *hail* or *adore the rising* ~, క్రొత్తగావచ్చిన లేదా రాబోవు అధికారిని ఆశ్రయించు; *empire*, etc., *on which the* ~ *never sets*, సూర్యుడు అస్తమించని (ప్రపంచ వ్యాప్తమయిన) సామ్రాజ్యము; *let not the* ~ *go down upon your wrath*, దానిని ఒక దినమునకు పరిమితము చేసికొనుము,(పూర్వము స్పానిష్ సామ్రాజ్యము, నేడు బ్రిటిష్ సామ్రాజ్యము); *the midnight* ~, (ఉత్తర లేదా దక్షిణ) ధ్రువప్రదేశమున అర్ధరాత్రివేళ కనిపించు సూర్యుడు; *nothing new under the* ~, ప్రపంచములో ఏదియు క్రొత్తకాదు (ఏదియు వింతకాదు); *mock* ~, సూర్యపరివేషమునందలి ఉజ్జ్వలకాంతి ప్రదేశము, అనుకరణ సూర్యబింబము; ~ *of righteousness*, ఏసుక్రీస్తు (ధర్మసూర్యుడు); *see the* ~, బ్రతుకు జీవించు; *make* HAY *while the* ~ *shiness*,దొరకిన అవకాశమును వినియోగించుకొనుము (దీపము ఉండగానే ఇల్లు చక్కబెట్టుకొనుము); *hold a candle to the* ~, సూర్యుని చూచుటకు క్రొవ్వువత్తి దీపము పట్టుకొను, అనవసర ప్రయత్నమునకు సంబంధించిన సామెత; *take*, or sl. *shoot*, *the* ~ (naut.), అక్షాంశమును ధ్రువపరచుకొనుటకై సూర్యుని కోణోన్నతిని కనుగొను; *with*, *against*, *the* ~, ప్రదక్షిణముగా, అప్రదక్షిణముగా; ~WISE adv.; ~*'s eyelashes*, ~*'s backstays* (naut.), ~ *drawing water*, సూర్యకిరణములు మబ్బు కంతలనుండి దూసికొనిపోయి వాయుమండలమునందు తేలియాడుచున్న ధూళికణములను సమాంతర రేఖలలో ప్రకాశింపజేయుటచే ఏర్పడు ఒక దృశ్యము, మృగతృష్ణ, ఎండమావులు; ~ *& planet*, గ్రహచక్రములు సూర్యగ్రహము చుట్టును, తన అక్షముమీదను తిరుగుచుండునట్లు అమర్చియున్న చక్రవ్యూహము, సూర్యుడు- గ్రహచక్రములు; *exclude*, *let in*, *the* ~, *in the* ~, సూర్యునిని వెలుతురును లోనికి రానీయకుండు, లోనికిరానిచ్చు; *in the* ~, ఎండలో, *a place in the* ~, fig., అనుకూలమైన స్థితి లేదా పరిస్థితులు, (ప్రపంచములో తనకును ఒక స్థానము); *take the* ~, ఎండలో కూర్చుండు. **2.** చుట్టును ఉపగ్రహములుగల స్థిరనక్షత్రము. **3.** (poet.). దినము, రోజు; సంవత్సరము, వర్షము. **4.** (~ *burner*), అమితమైన కాంతినిచ్చు పెద్ద దీపమువలె పైకప్పుకు చక్రాకారముగ అమర్చిన గ్యాస్ లైట్, విద్యుద్దీపములు మొ. వాని సమూహము **5.** ~*-bath*, సూర్యకిరణములు శరీరమంతటను సోకునట్లుచేయు పద్ధతి; ~*beam*, సూర్యకిరణములు, సూర్యరశ్మి; ~*-bird*, ఉజ్జ్వలవర్ణపు రెక్కలుకలిగిన కొన్ని పక్షిజాతులు; || ~*-blind*, నీడకై కిటికీమీద అమర్చినది; ~*-bonnet*, ముఖమునకు, మెడకు ఎండ తగులకుండనట్లు ముందువెనుకల సాగియున్న కుళ్ళాయి, ఎండటోపి; ~*-bow*, నీటితుంపరలు మొ. మూలమున సూర్యకిరణములు ఏడు రంగులతో కానవచ్చు దృశ్యము, ఇంద్రధనుస్సు, హరివిల్లు; ~ *burn*, తోలును ఎండలో ఉంచి పదునుచేయుట; ~*burnt* or *-burned* a; ~*burst*, సూర్యుని, సూర్యకిరణములను అనుకరించు బాణసంచా లేదా ఆభరణములు; ~*-dance*, ఉ. అమెరికాలోని ఇండియనులు సూర్యోపాసనలో భాగముగాచేయు నృత్యము, సూర్యనృత్యము ~*dew*, హిమబిందువులను స్రవించెడి, బురదనేలలో పెరిగెడి కొన్ని జాతుల మొక్కలు; ~DIAL; ~*-*DOG[1]; ~ *down*, సూర్యాస్తమయము; ~ *downer*, ఆస్ట్రేలియాలో సాయంకాలమునకు సరిగా ఒకచోటికి భోజనమునకు వచ్చెడి బాటసారి, సంధ్యాకాలపు ఆగంతకుడు; (colloq.) సంధ్యాపానము; ~*-dried*, కృత్రిమోష్ణమున కాక ఎండలోఎండిన; ~*fish*, దాదాపు గుండువలెనుండు పెద్ద చేపజాతి; ~ *flower*, ప్రొద్దుతిరుగుడు పూలమొక్క, సూర్యకాంతపు మొక్క; ~*-glasses*, ఎండలో వాడెడి కంటిఅద్దములు; ~*-glow*, కొన్ని సమయములందు సూర్యునిచుట్టును కనిపించెడి ధవళవర్ణము లేదా లేతరంగుతోడి కాంతిమండలము, సూర్యమండల పరివేషము; ~*-god*, సూర్యదేవుడు (దేవత); ~*-hat*, *-helmet*, ఎండలోవాడెడి టోపీ, శిరస్త్రాణము; ~*light*, సూర్యునికాంతి, వెలుగు; ~*lit*, సూర్యునినుండి ప్రసరించెడి; ~*-myth*,SOLAR *myth*; ~*-rays*, చికిత్సలో సూర్యకాంతికి మారుగా వాడెడి ultra-violet కిరణములు; ~*rise*, సూర్యోదయ (కాల)ము, ప్రొద్దుపొడుపు (కాలము); ~*set*, సూర్యాస్తమయ (కాల)ము, ప్రొద్దుక్రుంకు (కాలము), సాయంకాలమగుట, సంధ్యారాగము; (attrib.) సంధ్యారాగమును పోలిన; (fig.) జీవితావసానదశ, చరమదశ; ~*shade*, ఎండ సోకకుండ ఏర్పరచిన ఆచ్ఛాదన; (అంగడి కిటికీకి వేసిన) ఆచ్ఛాదన; ~*shine*, సూర్యుని

కాంతి. వెలుగు, (~ *shine recorder*, సూర్యకాంతి ఉండెడ కాలావధిని గుర్తించు ఉపకరణము, సూర్యకాంతి మాపకము; ~ *shine roof*, గొప్పవారికొరకు ఏర్పరచిన మోటారుకారులోని జారుడు పైకప్పు), సూర్యకాంతిచే ప్రకాశవంతము చేయబడిన ప్రదేశము, అనుకూలమయిన (చక్కని) వాతావరణము; (fig.) ప్రసన్నత, వర్చస్సు, కళ, నవ్వుముఖము; ~*-shiny* a.; ~*-snake*, ఉ. యూరప్‌లోని పురాతనకాలపు ఆభరణము, సూర్యనాగాలంకారము; ~*-spot*, సూర్యునిలో అప్పుడప్పుడు కనిపించు నల్లని మచ్చ; ~*-star*, నక్షత్రమువలెనుండు ఎర్రని చేప; ~*-stone*, సూర్యకాంత శిల; ~ *stroke*, వడదెబ్బ, అమితమైన ఎండ వేడిమికి తాళలేక సొమ్మసిల్లి పడిపోవుట; ~*-up* (dial.) సూర్యోదయము; ~*-worship(per)*, సూర్యోపాసనము, సూర్యోపాసకుడు. ~-LESS a., ~lessNESS n., ~LIKE, ~-PROOF², aa., ~WARD a. & adv., ~-WARDS adv. 6. vb. ఎండలోఉండు, ఉంచు, (~ one*self*, ఎండలో కూర్చుండు, also fig.).

***sundae**, n. వలగగొట్టిన పండ్లు, పప్పులు మొ.వానితో మిశ్రితమైన ఐస్‌క్రీమ్.

Sunday, n. వారములో మొదటి దినము, ఆదివారము, భానువారము, క్రైస్తవుల ప్రార్థన దినము- విశ్రాంతి దినముగా, పూజా దినముగా భావింపబడునట్టిది; HOSPITAL ~, క్రైస్తవ దేవాలయములలో ఆస్పత్రుల కొరకై విరాళములను వసూలుచేయు ఆదివారము; LOW¹ ~, ఈస్టరు దినమునకు తరువాత ఆదివారము; PALM¹ ~, జెరూసలము లోనికి ఏసుక్రీస్తు ప్రవేశమునకు జ్ఞాపకార్థముగా చేయు ఉత్సవములో తాటి మట్టలను పట్టుకొనిపోవునట్టి ఈస్టరు పండుగ దినమునకు మునుపటి భానువారము; ROGATION ~, ఏసుక్రీస్తు స్వర్గారోహణ దినమునకు మునుపటి (ఈస్టరు దినమునకు తరువాత ఐదవ) ఆదివారము; (SHOW² ~, ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయమునందు స్థాపకుల స్మారకోత్సవమునకు మునుపటి ఆదివారము); *month of ~s*, దీర్ఘకాలము, బహుకాలము; ~ *letter*, DOMINICAL letter; ~*best*, ~ *go-to-meeting clothes* (usu. joc.), ఆదివారము రోజున ధరించుటకై భద్రపరచి యున్న మంచి ఉడుపులు; (~*-school*, మత ధర్మములను గూర్చిన శిక్షణనిచ్చుటకై ప్రతి ఆదివారము నిర్వహింపబడు పాఠశాల, ఆదివారపు పాఠశాల).

sunder, v.t. & i. (arch., rhet., poet.). వేరుచేయు, వేరగు, విడదీయు, విడిపోవు, వేర్వేరుగా ఉంచు. ~ANCE n. (rare).

sundry, a. & n. 1. వివిధమయిన, పలు, (ముఖ్యముగా arch. & joc.; *all* & ~, అందరు, ప్రతిఒక్కరు, సామూహికముగాను, వైయక్తికముగాను ప్రతిఒక్కరు). 2. n. (Austral.) ఒక క్రికెట్ ఆట; (pl.) చిల్లర మల్లర, ప్రత్యేక కథనము అవసరములేని చిల్లర అంశములు, పదార్థములు.

sung. See SING.

sunk(en). See SINK¹.

sunn, n. (Also ~*hemp*), తూర్పు ఇండియా జనపనార వంటి నార. [Hind.]

Sunn|a(h), n. మహమ్మదు ప్రవక్తచే రచితమయినది కాక అతని ప్రవచనములు, కృత్యములు మాత్రమే ఆధారముగాగొని సంప్రదాయపరులయిన 'సుని' మతస్థులు ప్రమాణముగా అంగీకరించిన మహమ్మదీయ ధర్మశాస్త్రములోని సంప్రదాయ స్థిరభాగము (దీనిని 'షియా' తెగవారు నిరాకరించిరి). (~ITE¹ or ~I, nn.). [Arab.]

sunnud. Var. of SANAD.

sunn|y, a. సూర్యకాంతిచే ప్రకాశవంతమైన, సూర్యకాంతివలె ప్రకాశమానమైన; సూర్య సంబంధమైన (rare); సూర్యకాంతి ప్రసరించునట్టి, సూర్యకాంతిచే వేడియైయుండు (*the ~y side*, సూర్యకాంతిపడు గృహము మొ.వాని భాగము, (also fig.) పరిస్థితి మొ. వానిలో మిక్కిలిఉత్సాహప్రదమైన భాగము); ఉత్సాహకరమైన, ఉత్సాహమును వెదజల్లెడి. ~ILY² adv., ~INESS n.

sunnyasee. Var. of SAN(N)YASI.

sup, v.t. & i., & n. 1. (చారు, టీ మొ.వాని) పెదవులతో పీల్చు లేదా చెంచాతో త్రాగు (*he must have a long spoon that ~s with devil*, దుష్టులతో వ్యవహరించువాడు అతిజాగ్రతతో మెలగవలెను. దుష్టులతో వ్యవహరించుట మిక్కిలి అపాయకరము); (నిర్దిష్టమైన ఆహారపదార్థమును) రాత్రి భుజించు; (of food or host) రాత్రి భోజనము సమకూర్చు. 2. n. గుక్కెడు ద్రవపదార్థము (ముఖ్యముగా, *neither bit or bite nor* ~, కూడును లేదు నీళ్లను లేవు).

sup-, = SUB- in L compounds w. wds in p- & their derivatives.

super, n., & a. (colloq., shop). 1. (నాటకమండలికి చెందిన శాశ్వతనటుడుకాక దొమ్మి దృశ్యములు, ప్రదర్శన నృత్యములు మొ. వానిలో రంగస్థలముమీద నిలుచుటకై నియమించుకొనిన) అధికనటుడు, (fig.) అధిక లేదా అవాంఛిత లేదా అప్రముఖ వ్యక్తి మొ., పర్యవేక్షణాధికారి, కార్యదర్శి; చలనచిత్ర కార్యక్రమములలో ముఖ్య ప్రదర్శనకై అధిక వ్యయముతో తయారుచేయబడిన చిత్రము (in full ~*-film*). (commerc.) అత్యుత్కృష్టమయిన వస్త్రము లేదా తయారీ. 2. adj. అత్యుత్కృష్టమయిన; (కొలతకు సంబంధించి) ఉపరివిస్తీర్ణపు, చదరపు కొలతలో (*120 ~ ft*, or *120 ft ~*); (sl.) దివ్యమయిన.

super-, pref. f. L *super* prep., *super-* pref., అమిత, అతీత, అధిక, అతి. 1. In adjj. & their derivv., ~*natural*, ~*sensible*. 2. In vbs & adjj. & their derivv. పైనుండి (చేసిన); ~*impose*, ~*intend*. 3. In nn. & their derivv. **~abound** v.i., **~abundance** n., **~abundant** a., **~abundantly** adv., **~add** v.t., **~addition** n., **~altar** n., సంప్రోక్షణ చేయని బలిపీఠముపై అమర్చిన అభిషిక్త శిలాఫలకము; **~anal** a., **~angelic** a., **~annuate** v.t., ఉద్యోగము చేయుటకు, (ఇతరులకు) పనికివచ్చుటకు, పనితో కొనసాగుటకు వయస్సు మీరినదని, వృద్ధత్వము వచ్చినదని ప్రకటించు; ఉపకారవేతనము (pension) ఇచ్చి ఉద్యోగమునుండి విరమింపచేయు; వృద్ధుని సేవనుండి బర్తరపుచేయు; నిర్దిష్టమయిన విద్యాప్రమాణమును అందుకొనజాలని విద్యార్థిని పాఠశాలనుండి పంపివేయు; **~annuation** n.; **~aqueous** a.; **~calendered** a.; **~canopy** n., పైమేల్కట్టు, ఉపరి వితానము; **~cargo** n. (pl. *-oes*), వ్యాపార నౌకలో సరకుల విక్రయము మొ.వి నిర్వహించు అధికారి; **~celestial** a., = ~*angelic*; **~charger** n., మోటారు బండ్లలోను, విమానములలోను ఇంజను సామర్థ్యమును హెచ్చించుటకు అధికమైన స్ఫోటక మిశ్రణమును పంపుగొట్టము; **~ciliary** a., కనుబొమలకు సంబంధించిన, కంటికిపైన; **~cilious** a., **~ciliously** adv., **~cilious-**

ness n.; ~civilized a.; ~class n., ఉపరి వర్గము, కొన్ని వర్గములకంటె మేలైనది, ఉత్తమోత్తమజాతి; ~columnar a., ~-columniation n., స్తంభోపరిస్తంభ నిర్మాణము, ఒకరకపు శిల్పనిర్మాణముపై వేరొకటి నిర్మించుట; ~cool v.t., మిక్కిలి చల్లగా చేయు, (ద్రవపదార్థము) ఘనస్థితికిరాకుండ, ఘనీభవించు బిందువుకంటె క్రింది బిందువునకు చల్లార్చు; ~dreadnought n., Dreadnought నమూనా నావకంటె బలిష్ఠమైన యుద్ధనావ (hist.); ~elevation n., (రైలు మార్గము) తిరుగుడులో లోపలివైపు కమ్మికంటె వెలుపలివైపు కమ్మీఉండు ఎత్తు, వెలుపలి కమ్మీయొక్క ఎక్కువ ఎత్తు; ~eminent a.; ~erogation n., చేయవలసినదానికంటె, కర్తవ్యముకంటె అధికముగా చేయుట (ముఖ్యముగా *works of ~ erogation* in theol., పాపుల ఉద్ధరణకు తోడ్పడు అధిక పుణ్యాచరణము); ~erogatory a.; ~ethical a.; ~excellence, ~excitation, nn.; ~family n. (biol.); ~fatted a , (నబ్బుకు సంబంధించి); ~fecundation, ~fetation, nn., గర్భము ధరించిఉన్న సమయమున జరుగు మరియొక గర్భధారణము; ~ficial a., ~ficiality n., ~ficially adv., బాహ్యమయిన, బహిర్భాగస్థమయిన, బహిర్లగ్నమయిన, పైపైనఉన్న, లోతుగాచొరని, గంభీరముకాని (*~ficial colour, resemblance, knowledge, wound, accomplishments; a ~ficial person,* 'పైనపటారం లోనలొటారం' అన్నట్లుండు వ్యక్తి, అల్ప జ్ఞానము కలిగియుండి అపారమైన జ్ఞానము కలవానివలె నటించు వ్యక్తి); a. (కొలతకు సంబంధించి) చదరపు (see SUPER a.); ~-ficies n. (pl. the same), ఉపరితలము, వెలుపలిభాగము, పైభాగము; ~fine a., (commerc.)అత్యుత్తమమయిన,అత్యుత్కృష్ట మయిన, అతిసూక్ష్మమయిన, మిక్కిలి నాజూకైన, మిక్కిలి సొగసైన, గణోత్తరమయిన; ~fluity n., అతిరిక్తత, ఆధిక్యము, ప్రయోజనాతిరిక్తత,అవసరమైనదానికంటె హెచ్చుగ నుండు మొత్తము (*give of* one's *~fluity*), అనావశ్యక వస్తువు; ~fluous a., అతిరిక్త మయిన, అత్యధికమయిన, ప్రయోజనాతిరిక్తమయిన, ఆవశ్యకాతిరిక్తమయిన, అక్కర లేనంత అధికమయిన; ~fluously adv., అక్కర లేనంత అధికముగా, అవసరమయినదానికంటె ఎక్కువగా; ~fluousness n., అవసరమయిన దానికంటె ఎక్కువ, ఆవశ్యకతలేనిది; ~-heat v.t., నీటిని సలసల మనుటకంటె ఎక్కువగ కాచు, తెర్లుటకంటె ఎక్కువగ కాచు; ~heatER[1](2) n.; ~hive n., తేనెపెరలో విడదీయదగిన పై భాగము, పైపెర; ~-human a., అతిమానుషమయిన,మానవశక్తికి మించిన,దివ్యమయిన;~humanly adv.; ~-humeral n.,(L HUMERUS),యూదు పురోహితులు ధరించు ఉత్తరీయము, ఆర్చిబిషప్ ధరించు చతురస్రాకారపు అంగవస్త్రము;~-impose v.t., అధ్యారోపణముచేయు, అధ్యారోపితముచేయు; ~impregnation n., ~-fecundation; ~incumbent a., ఉపరిస్థితమయిన, ఉపరివర్తిఅయిన, వేరొక దానిపైన ఉన్న; ~induce v.t., అధికముగా చేర్చు, జోడించు;~institution n., ఒకడుఅనుభవించు చున్న మతవృత్తికి వేరొకని నియమించుట;~-intend v.t. & i., (L INTEND*ere* attend to), పై విచారముచేయు, పర్యవేక్షణచేయు; ~intendence n., ~intendent n., పర్యవేక్షణాధికారి,ఇన్స్పెక్టరుకు పై ఉద్యోగములో ఉన్న పోలీసు అధికారి; ~jacent a., ~-incumbent;~lative a.&n., పరమమయిన, అత్యంతమయిన, అతిశయమయిన, (*~lative wisdom, beauty*, etc.); (in gram.), అతిశయార్థవాచక లేదా పరమావధివాచక, తమ భావార్థక (విశేషణ, క్రియావిశేషణములు-, as *bravest,most absurdly*); ~latively adv., ~lativeness n., తమ భావార్థక రూపము (*not used in the ~lative; what is the ~lative of shy?*), అతిశయోక్తి (*his talk is all ~latives,* అతనివన్ని అతిశయోక్తులు); ~lunar(y) a., చంద్రునికంటె పైన ఉండు, భూలోక సంబంధముకాని; ~man n., OVERMAN, లోకాతీతపురుషుడు, లోకోత్తరపురుషుడు, మానవాతీతుడు; ~-market n., ఆహారపదార్థములు, గృహోపకరణములు మొ. వివిధ రకముల వస్తువులను విక్రయించెడి కొనుగోలుచేయువారే స్వయముగా వానిని గ్రహించు సౌకర్యముగల పెద్ద అంగడి; ~medial a., మధ్యభాగము నకు పైనుండెడి; ~molecule n., ఏకీభవించి వర్తించు సంయుక్తాణువు; ~mundane a., లౌకిక విషయములకంటె అతీతమైన, లోకోత్తరమైన; ~naculum adv. & n., || *drink ~naculum,* ఒక చుక్కకూడ మిగల్చకుండ త్రాగు; (n) అట్లు త్రాగుటకు అనువగు శ్రేష్ఠమైన మద్యము; ~natant a., పైన తేలెడు, ఉపరితలమున తేలెడు; ~-natural a., అతిమానుషమయిన, అమానుషమయిన, అద్భుతమయిన, అపౌరుషేయమయిన, అప్రాకృతమయిన, దివ్యమయిన, కార్యకారణ సంబంధాతీతమయిన; ~naturally adv.; ~naturalness n., అతిప్రాకృతికత; ~naturalism n., అతి ప్రకృతి వాదము; ~naturalist, అట్టి వాదమునందు విశ్వాసముకలవాడు; ~naturalize, -ise v.t., అతిప్రకృత రూపమునొసగు, అతిప్రకృత మండలమునకు లేపు; ~normal a., సాధారణ స్థితికంటె ఎక్కువయిన, అసాధారణ మయిన, అసామాన్యమయిన; ~numerary a. & n., సామాన్యముగా ఉండవలసిన సంఖ్యకంటె ఎక్కువగాఉన్న (వ్యక్తి లేదా వస్తువు); అవసరమైనదానికంటె హెచ్చుగ లేదా అదనముగనున్న (వ్యక్తి లేదా వస్తువు ముఖ్యముగా చిల్లరమల్లర పనులు చేయుటకు నియుక్తుడైనవాడు); ~nutrition n., కావలసిన దానికంటె ఎక్కువ ఆహారము భుజించుట, అతిపుష్టి, అధికపోషణము; ~-octave n., (mus.) (organ వాద్యములో) ప్రధాన స్వరాష్టకమునకు రెండు స్వరాష్టకములు పైగానుండు స్వరకంపన ప్రమాణము; ~order n., వర్గీకరణమున కొన్ని తెగలకంటె మేలైనతెగ; ~ordinal a., వర్గీకరణమున కొన్ని తెగలకంటె మేలైనతెగకు సంబంధించిన; ~ordinary a., అసాధారణ మయిన, సామాన్యముకంటె అధికమైన, అతీతమైన; ~organic a., అవయవాతీత మయిన, భౌతికాతీతమయిన, అతీంద్రియ మయిన, సుసంఘటితమయిన, రచనాతిశయముగల, సర్వోత్తమమైన వ్యవస్థకు సంబంధించిన; ~oxygenation n., అత్యామ్లజనక మిశ్రణము; ~parasite n., పరోపజీవికి పరోపజీవి, పరనికపై జీవించు బదనిక; ~parasitic a.; ~phosphate n , పరమాధిక ప్రమాణములో భాస్వర ఆమ్లముగల భాస్వరము; ~physical a., భౌతికాతీతమయిన, మనస్సంబంధమైన, ఆత్మ సంబంధమైన, అతీంద్రియమయిన; ~pose v.t., (ఒక వస్తువును) వేరొకదానిపైఉంచు, ఆచ్ఛాదితముచేయు; ~-position n.; ~-sacral a., వస్తిదేహ పృష్ఠభాగమున పర్వడు,

(వెన్నుపూసలోని) త్రికోణాస్థిపై నున్న, (SACRUM); ~saturate v.t., అతి పూరణముచేయు, అతి సంతృప్తికలిగించు; ~saturation n., అతిపూరణస్థితి, అతిసంతృప్తి; ~scribe v.t., ఒక వస్తువుపైన (పేరు మొ॰ వాని) చెక్కించు లేదా వ్రాయు, పైవిలాసము వ్రాయు; ~script a., పంక్తికి పైన వ్రాసిన, అధిలిఖితమైన; ~scription n., పంక్తికి పైన వ్రాసిన పదము(లు); ~sede v.t., రద్దుచేయు, త్రోసివేయు, ఒకరిస్థానమున వేరొకరిని నియమించు లేదా స్వీకరించు, పదభ్రష్టునిచేయు, (నియమించబడిన ఒకరి స్థానమును) ఆక్రమించు, వెళ్ళగొట్టు, వెళ్ళగొట్టి ఆ స్థానమున తాను ప్రవేశించు; ~sensible a., ఇంద్రియాతీతమయిన, అతీంద్రియ మయిన; ~sensitive a., అతిసూక్ష్మగ్రాహి అయిన, అతి శీఘ్రగ్రాహిఅయిన, వేగముగా బాధ, నొప్పి మొ. వానికి లోనయ్యెడి; ~sensual, ~nous, aa., అతీంద్రియమయిన, ఇంద్రియాతీతమయిన; ~session n., రద్దుచేయుట, రద్దుచేయబడుట, త్రోసివేయుట, ఒకరిస్థానమున వేరొకని నియమించుట లేదా స్వీకరించుట, పదభ్రష్టునిచేయుట, (నియమించబడిన స్వీకరించబడిన ఒకరి స్థానమును) ఆక్రమించుట, వెళ్ళగొట్టుట, వెళ్ళగొట్టి ఆ స్థానమున తాను ప్రవేశించుట; ~solar a., సూర్యునికి పైనఉండెడి, సూర్యమండలమునకు పైనఉండెడి; ~solid n., మూడిటికంటె ఎక్కువ పరిమాణముగల ఘనాకృతి, అతి ఘనము; ~sonic a. & n., శ్రవణ గోచరము కానంతగా అధికావృత్తికల శబ్దతరంగములకు సంబంధించిన, కర్ణాతీత మయిన, పరాధ్వానిక మయిన, శబ్ద వేగమునకంటె హెచ్చయిన (వేగము), పరాధ్వానిక (చలనము), పరాధ్వానిక చలనముకంటె ఎక్కువ వేగముతో పయనించెడి (విమానము మొ.), (n. pl.) అధికావృత్తికల శబ్ద తరంగములు, వానికి సంబంధించిన విజ్ఞానము, అధిస్వన విజ్ఞానము; ~sound n., వేగాతిశయముచే శ్రవణగోచరము గాని ధ్వనితుల్యము అయిన కంపనములు; ~spiritual a., అత్యంతాధ్యాత్మికమయిన, అతి పారమార్థకమయిన; ~spirituality n., అతిపారమార్థికత; ~stratum n., ఉపరి స్తరము, ఊర్ధ్వ స్తరము; ~struction, ~structure n., పైకట్టడము, ఉపరితల నిర్మాణమునకు సంబంధించిన; ~substantial a., అతిభౌతికమయిన, ఆధ్యాత్మికమయిన; ~subtle a., అతిసూక్ష్మమయిన; ~subtletY n., అతిసూక్ష్మత; ~tax n., అధికాదాయముపై విధించు ఎక్కువ పన్ను; ~telluric a., భూమిపైనుండెడి; ~temporal a., కణతల పై భాగమున నుండెడి, (also) కాలాతీతమయిన; ~terrene, ~terrestrial, aa., భూమిపై సంచరించెడి; ~tonic n., ఆధారస్వరమునకు మీదనున్న రెండవస్వరము; ~tuberation n., కణుతులపై లేచుట; ~vacaneous a., కావలసిన దానికంటె హెచ్చుగానుండెడు, అనావశ్యకమైన; ~vene v.i., అకస్మాత్తుగా సంభవించు, ఆటంకముగా ఏర్పడు, ఒక స్థితి లేదా పద్ధతి నుండి మారు; ~vention n., హఠాత్సంభవము, ఒక స్థితి లేదా పద్ధతినుండి మారుపాటు; ~vise v.t., పైవిచారణ చేయు, పర్యవేక్షణ చేయు, తనిఖీచేయు; ~vision n., పైవిచారణ, పర్యవేక్షణ; ~visor n., పైవిచారణచేయు అధికారి, తనిఖీచేయు వ్యక్తి, పర్యవేక్షకుడు; ~visory a., పర్యవేక్షణకు సంబంధించిన.

superable, a. దాటసాధ్యమైన, నివార్యమయిన, పరిహార్యమయిన, అతిక్రమణీయమయిన, శక్తిగమ్యమయిన, దుస్తరముకాని.

superb, a. వైభవోపేతమయిన, ఉత్కృష్టమయిన, భవ్యమయిన, ఐశ్వర్యయుక్తమయిన; చమత్కారపూర్ణమయిన, ఉత్తమ స్థాయికిచెందిన, మనోహరమయిన, (~*beauty, courage, impudence; a ~ view, display, collection, specimen, voice, binding*). ~LY[2] adv.

superheterodyne, n. & a. నిస్తంత్రీగ్రాహక పరికరములో నిర్ణీతతరంగావృత్తితో శబ్దమును గ్రహించునట్లు అమర్చిన విధానము, (abbr. *superhet.*) అట్టి విధానమును ఉపయోగించునట్టి.

superior, a. & n. 1. పై స్థాయిలోని, పైనున్న, ఉన్నత స్థితిలో ఉన్న, ఉన్నత పదవిలో ఉన్న, (~ *officer, rank, court*; ~LIMIT[1]; ~*genus*, ఉన్నతజాతి, మేలైన జాతి; ~*wings*, తక్కిన రెక్కలపై ముడుచుకొను పై రెక్కలు; ~ *figures* or *letters*, పంక్తికి మీద వ్రాయబడిన, ముద్రింపబడిన అంకెలు లేదా అక్షరములు; ~ *limb* of sun etc., పై అంచు; (bot., of calyx or ovary) పుష్పకోశమునకు లేదా అండాశయమునకు పైన ఉన్న. 2. మేలైన, ఉత్తమమైన, ఉత్కృష్టమైన, శ్రేష్ఠమైన, (*by ~ wisdom, cunning*, etc.; *is ~ in speed to any other machine; ~ numbers*, అధికసంఖ్య (లోనున్న మనుష్యులు), as *was overcome by ~ numbers*). 3. సగటుకంటె మించిన గుణమునకు లేదా గుణములకు సంబంధించిన, అట్టి గుణముల స్ఫూర్తినికల లేదా ప్రదర్శించెడి, (*made of ~ leather; my cook is a very ~ woman; ~ persons*, ఉత్తములు, శ్రేష్ఠులు, అధికవిద్య, సంస్కారము మొ. కలవారు; also & usu. iron., అహంభావము, గర్వము కల వ్యక్తులు; *he remarked with a ~ air*). 4. అతీతమైన, లోనుగాని, వశముకాని, లొంగని, (~ *to bribery, temptation, revenge, fortune; rise ~ to*, చలించకుండు, లోబడకుండు); superioriTY n., ~LY[2] adv. (chiefly in describing position in bot., anat., etc.). 5. n. పై అధికారి. అధికుడు, ఉత్తముడు, శ్రేష్ఠుడు (*is diferential to his ~s; you are my ~ in ability & I yours in application; has no ~ in courage*, ధైర్యములో అతనికంటె శ్రేష్ఠుడు, మించినవాడు లేడు) 6. మఠము, మతసంస్థ మొ.వాని అధికారి, (often *Father, Mother, Lady, S~*). ~ESS[1] n. (rare).

supernal, a. (poet., rhet.). స్వర్గీయమయిన, దివ్యమయిన, ఆకాశ సంబంధమైన, ఉన్నతమయిన.

supersedeas, n. అభియోగ సంబంధమైన భావికార్యాచరణమును నిలుపవలసినదని జారీచేయబడు ఆజ్ఞాపత్రిక. [L]

superstit|ion, n. శకునములు, పిశాచములు మొ. వానియందు విశ్వాసము, అజ్ఞాత లేదా దురవగాహ విషయములను గూర్చిన భీతి; మూఢభక్తి, మూఢవిశ్వాసము. ~IOUS a., ~iousLY[2] adv., ~iousNESS n.

supin|ate, v.t. అరచేతిని మీదికి త్రిప్పు, (cf. PRONATE) ~ATION n.; ~atOR n.; (అరచేతిని మీదికి త్రిప్పు స్నాయువుల పేరు).

supine[1], a. వెల్లకిల పడిఉండెడి, (cf. PRONE); శ్రమించుటకు ఇచ్ఛలేని, సోమరియైన, అలసతగల, మత్తుగానున్న. supineLY[2] adv., supineNESS n.

supine[2], n. లాటిన్ వ్యాకరణములో ద్వితీయా విభక్తిలో *-um* ప్రత్యయము, పంచమీ విభక్తిలో *-u* ప్రత్యయముచేర్చి కొన్ని ప్రత్యేక నిర్మాణములలో వాడబడెడి కృదంత రూపము.

supper, n. రాత్రిభోజనము, సాయంసమయ భోజనము, దినములో చివరి భోజనము. ~LESS a.

supplant, v.t. వంచనచే ఒకరిని పదభ్రష్టుని చేసి ఆస్థానమున తానుచేరు. ~ER[1] n.

supple, a., & v.t. & i. 1. సులువుగా వంగెడి, మెత్తని, మృదువయిన, కోమలమయిన, ఇతరులు కోరినట్లుచేయు స్వభావముగల, బహిరంగ ప్రతిఘటన లేకుండునట్లుచేయు, దృఢ స్వభావములేని, నక్కవినయము చూపెడి, ఇచ్చకములాడెడి, దయ సంపాదించుటకై నీచముగా వర్తించెడి; ~*-jack,* చేతిబెత్తము. ~NESS n., suppLY[2] adv. 2. vb. సులువుగా వంగునట్లుచేయు, వశ్యముచేసికొను, సులువుగా వంగు, వశ్యమగు (~ *horse,* లగామును మెల్లగా ముట్టినంతనే తనకు వశమగునట్లు గుర్రమును తర్ఫీదుచేయు).

supplement[1], n. లోపములను పూర్తిచేయుటకు చేర్పబడినది, శేషపూరణము, అనుబంధము, నియతసంచికతోబాటు అదనముగా ప్రకటింపబడెడి, ఒక ప్రత్యేక విషయమును గురించి సంపూర్ణముగా వివరించెడి వార్తాపత్రిక మొ. వాని అనుబంధము; (math.) మరియొక కోణముతో చేర్చినపుడు మొత్తము రెండు సమకోణములు అగునట్టి కోణము, సంపూరకకోణము. ~AL, ~ARY[1], aa.

supplement[2], v.t. హెచ్చుగ చేర్చు, అనుబంధముగ చేర్చు, చాలనిదానికి భర్తీచేయు. ~ATION n.

suppliant, a. & n. 1. వేడుకొనెడి, ప్రార్థించెడి, బతిమాలుకొనెడి, దీనముగా యాచించెడి. ~LY[2] adv. 2. n. అర్థించువాడు, యాచకుడు.

supplic|ate, v.t. & i. దీనముగా వేడు, యాచించు, బతిమాలుకొను, ప్రార్థించు, (*to* person, *for* thing). ~atingLY[2] adv., ~ATION n., ~atORY a.

supply, v.t., & n. 1. సరఫరాచేయు, కావలసినది ఇచ్చు; suppliER[1] n.; (లోపమును, ఆవశ్యకమును, నష్టమును)పూరించు, భర్తీచేయు, నివారింప సాయపడు, పరిహరింప తోడ్పడు; (స్థలమును, ఖాళీని, బోధకుడు నిలుచుండు ఉన్నత స్థానమును) బదిలీగా ఆక్రమించు. 2. n. కావలసినదాని సరఫరా (Committee of S~, ప్రజాసేవకై తలపెట్టిన కార్యములకగు ఖర్చుల వివరములను గూర్చి చర్చించు పార్లమెంటుసభ); నిలువయుంచినది, సమకూర్చి పెట్టినది, సులభముగా లభ్యమగునట్లు, అందుబాటులో నుండునట్లు సమకూర్చిన ఏవేని వస్తువులు మొ. వాని యొక్క మొత్తము, (~ & *demand* in pol. econ., వస్తువుల మూల్యమును క్రమపరచుటకు ప్రధానాంశములైన సరఫరా, గిరాకి; *an inexhaustible ~ of fish, coal,* etc.; *goods are in short ~,* వస్తువులు తక్కువగాఉన్నవి; *water,* etc.-~, నీటిసరఫరా మొ.); (pl.) సైన్యము మొ. వానికి సమకూర్చిన అవసరమైన సామగ్రి; (pl.) ప్రభుత్వ వ్యయమునకు ప్రజాప్రతినిధి సభ మంజూరుచేయు ధనము; ఖర్చులకొంకు వ్యక్తికిచ్చుడబ్బు (*his father cut off the supplies*).

support, v t., & n. 1. బరువు మోయు, (M.) భారము వహించు, పడిపోకుండ నిలుపు, పట్టి ఉంచు; మునిగిపోకుండ ఆపు; ఆధారమగు, ఆసరా అగు, (*foundation, buttress, ~s house, wall: ~ed by a lifebelt; had to be ~ed home*). 2. బలమునిచ్చు, ప్రోత్సహించు, కాపుదల అగు, నిలుపు, (*what ~ed him* or *his strength was a glass of brandy, a good conscience, hope, your approval; too little food to ~ life*). 3. తాళు, భరించు, సహించు, (*~s fatigue well; I can ~ life, such insolvence, no longer*). ~ABLE a., ~abLY[2] adv. 4. కూడును గుడ్డయు ఇచ్చి ఆదుకొను, సంరక్షించు, కాపాడు, (~ *a family*). 5. ఉత్తేజము కల్గించు, పుష్టి కలిగించు, సహకరించు, సహాయముచేయు, సమర్థించు, (~ *a cause, policy, team, leader, candidate;* ~ *actor* or other performer, నటునికి సహాయకుడుగ లేదా సహాయ నటుడుగ ఉండు; *~ing film, picture,* ప్రధానమైన కార్యక్రమమునకు తోడ్పడెడి చిత్రము మొ.; కార్యక్రమములో తక్కువ ప్రాధాన్యము కలది; ~ *resolution,* etc., తీర్మానము మొ.వాని సమర్థించు; ~ *lecturer* etc., ఉపన్యాసకుని సమర్థించుచు మాటలాడు, ఉపన్యాసకుని బలపరచు; *~institution,* సంస్థకు (ధన)సహాయము చేయు, సంస్థను పోషించు). 6. నిరూపించుటకు తోడ్పడు, (ఉద్ఘాటనము, అపనింద, సిద్ధాంతము మొ.) నిర్ధరించుటకు సాక్ష్యాధారములను సమకూర్చు. 7. (భాగమును, పాత్రను) వహించు, నిర్వహించు, అభినయించు. 8. n. ఆధారము, ఆసరా, ఆశ్రయము, సహాయము, సమర్థించుట, ఆదుకొనుట, బలము కలిగించుట, పుష్టిచేకూర్చుట, ఉత్తేజము కలిగించుట, ప్రోత్సాహము, (*give ~ to; requires ~ to; gets no ~; troops stationed in ~,* అదనముగా ఉంచిన సైన్యము; ~ *trench,* ఫిరంగి ప్రేల్చెడి కందకమునకు, కాపుదలకై సిద్ధముగా ఉంచిన సైన్యముగల కందకమునకు, నడుమనుండు కందకము; *speak in ~ of,* సమర్థించు, బలపరచు); ఆసరా, దన్ను, ఆధారము, బలము, (*shelf must have another ~; he is the chief ~ of the cause*). ~LESS a.

supporter, n. కృదర్థములలో; ముఖ్యముగా (her.) వంశముద్ర చిహ్నాంకితమైన డాలుకు ఇరువైపుల పట్టుకొనిఉన్న లేదా నిలచిఉన్న ప్రాణుల ఆకృతులలో ఒకటి.

suppose, v.t. 1. ఊహించు, కల్పించు, అనుకొను, ఎంచు, భావించు, భావించుకొను, (*let us ~ a second flood; well, ~ it was so;* (in part. or imperat. with conjunctional force = *if,* as *supposing white were black you would be right;* తెలుపునలుపయినచో నీవు చెప్పినది సరియగును; ~ *your father saw you what would he say?,* మీ నాన్న నిన్ను చూచినచో అతడు ఏమి చెప్పగలడు?; (also in imperat. as formula of proposal, as ~ *we went for a walk,*మనము వాహ్యాళికి వెళ్ళినామనుకొమ్ము; ~ *we try another,* మరొక విధానమును ప్రయత్నించిచితిమనుకో). 2. (దారము, ఫలితాంశము మొ.) (నియమముగా) ఆపేక్షించు, (ఉండవలెనని) సూచించు, భావించుటకు అవకాశమిచ్చు, (*that ~s mechanism without flaws,* ఎట్టి దొసగులును లేక పనిచేయు యంత్రవిధానము ఉండవలెనని అది సూచించుచున్నది; *design in creation ~s a creator,* సృష్టిలోని తీరు లేదా విధానము దానికి కర్త ఒకడు ఉండియుండవలెనని భావించుటకు అవకాశమిచ్చుచున్నది). 3. (-అని) అనుకొను, తలచు, రూహించు, ఊహించు, (*I ~ we shall be back in an hour; you cannot ~, it is not to be ~d, that; I ~ he won't* or *I don't ~ he will come; what do you ~ he meant?, I ~ so,* (-అలా అయిఉంటుంది అని) నేను అనుకుంటున్నాను

(నాకు తోచుచున్నది);also abs. in parenth. *you will not be there, I~*). 4. *Be ~d*, కర్తవ్యముగా కలిగిఉండు; (*he is not ~ed to clean the boots*, పాదరక్షలను శుభ్రము చేయుట అతని కర్తవ్యము కాదు). 5. p.p. భావించిన, ఊహింపబడిన, నమ్మియున్న, (తప్పుగా) ఊహించుచుండిన, (*the ~d music of the spheres*, జనము నమ్ముచుండిన ఖగోళసంగీతము; *his ~d brother, generosity*, జనులు భావించుచుండిన అతని సోదరుడు, ఔదార్యము); **supposedLY²** adv.-అను నమ్మకముతో,-అను గ్రహింపుతో; **supposABLE**, a.; **suppositION** n. -అని భావించుట, ఊహించుట; (ఆధారము లేని నమ్మకము, కల్పనము). **suppositionAL** a., **suppositionalLY²** adv., **suppositIOUS(2)** a., భావించిన, కల్పితమయిన, ఊహాత్మకమయిన.

supposititious, a. వంచనతో నిజమయినదాని స్థానము నందుంచబడిన, కృత్రిమమయిన, కల్పితమయిన (~ *child, writings*). ~LY² adv., ~NESS n.

suppository, n. (med.). గుదమునందు,యోని యందు లేదా గర్భకోశమునందు దూర్చిన అచ్చటనే కరగి వ్యాధిని నివారించునట్టి శంక్వాకారపు లేదా స్తూపాకారపు ఔషధ పదార్థము.

suppress, v.t. (తిరుగుబాటు, ప్రజాసంక్షోభము మొ.) అణచు, రూపుమాపు; (మూలుగు, ఆపులింత, చిత్తవృత్తి, పేరు, గ్రంథము, సాక్ష్యము, యథార్థవిషయములు) ఆపు, దమించు, వెలిబుచ్చకుండు, ప్రకటించకుండ ఆపివేయు, గుప్తముగానుంచు, బహిర్గతము కానీయకుండు, వెలికి రానీయకుండు; (p.p., of a disease), సాధారణముగ నున్నపుడే ఆపినట్టి, (~*ed measles*, etc.); ~IBLE a., **suppressION** n., ~OR n.; (ముఖ్యముగా) విద్యుత్ప్రవాహమునకు కలుగు ఆటంకమును నివారించునట్టిది.

suppressio veri, n. సత్యమును మరుగుపరచుట, బహిర్గతము చేయవలసిన యథార్థవిషయములను కప్పిపుచ్చి తప్పువాదముచేయుట, సత్యగోపనము. [L]

suppurate, v.i. చీముపట్టు, చీముపోయు. ~ATION n., ~ATIVE a. [L]

supra, adv. మీద, పైగా, హెచ్చుగా; (పుస్తకము, లేఖనము మొ. వానిలో) పూర్వ, (ప్రాక్, ముందుగా). [L, = *above*]

supra-, pref. f. L *supra* (adv. & prep.) పైన, మీద, (freely used in forming anat. terms indifferently with SUPER-, as ~*clavicular*, మెడ ఎముకపైన; ~-*orbital*, కంటి గుంటలపైన; ~*renal*, మూత్రపిండముపైన; ~*maxillary* a. & n., పైదవడ (సంబంధమైన); (also in other wds w. sense *over, beyond, before, after*, often in contrast with compounds of INFRA-, SUB-, as ~*mundane*, లోకాతీతమయిన, లోకోత్తరమయిన; ~ *lapsarian(ism)* a. & nn., ~ *protest*, హుండీపై డబ్బు ఇవ్వవలసిన వ్యక్తి తిరస్కరించుటచే మర్యాదకై మరియొకవ్యక్తి ఆ హుండీని తీసికొని డబ్బుఇచ్చుట.

supremacy, n. ఆధిపత్యము, ప్రభుత్వము; ప్రాధాన్యము, ప్రధానాధికారము, ప్రభవిష్ణుత, ఐశ్వర్యము, ముఖ్యాధికారము, శ్రేష్ఠత్వము, (*Act, oath, of ~*, పోప్ అధికారమును తొలగించి మతాధికారమును కూడ రాజునకు కట్టపెట్టు పార్లమెంటు శాసనము, ప్రమాణము).

supreme, a. & n. అత్యుచ్చమయిన, పరమ శ్రేష్ఠమయిన, మహత్తమమయిన (*the S~ Being* or *the S~* as n., పరమపురుషుడు, దేవుడు, ఈశ్వరుడు; *S~ Council of the Allies = the Big Four, Five*, మొదటి ప్రపంచయుద్ధానంతరము 1919-21లో మిత్రమండలికి చెందిన ప్రధాన అగ్రరాజ్య ప్రతినిధులు చేరిన సమితి, మిత్రరాజ్య సమితి; *S~ Court of* JUDICATURE; ~*end* or *good*, పరమార్థము, SUMMUM BONUM; ~ *Pontiff*, the Pope); పరమమయిన, అత్యంతమయిన, అతి, అమితమయిన, అత్యంతప్రధానమయిన, (~*wisdom*, అమితమైనవివేకము; ~ *courage*, అమితధైర్యము మొ.; *the ~ test of fidelity*, భక్తివిశ్వాసములకు పరమప్రమాణము; *a* or *the ~ hour, moment*, etc., అత్యంత శుభసమయము). ~LY² adv.

sur-, = SUPER- చాలపదములలో ముందు వచ్చుపదము, as *surcharge, surface, surloin, surprise, surrender*, also sometimes for *super-, supra-* (in anat. words as) *surrenal* SUPRArenal.

sura(h¹), n. కొరానులో ఒక అధ్యాయము. [Arab.]

surah², n. ఒకరకపు నేతగల మెత్తని పట్టు వస్త్రము (సాధారణముగా ఒకే రంగు కలది). [F]

sural, a. కాలిపిక్కకు సంబంధించిన (~*artery* etc.). [L]

surat, n. బొంబాయి రాష్ట్రములో పండించెడి ఒకరకపు ప్రత్తి, ఆ రాష్ట్రములో తయారు చేయు ఒకరకపు నూలువస్త్రము. [స్థల నామము].

surcease, n., & v.i. (arch.). 1. విరామము, ఆపుదల. 2. v.i. మాను, విరమించు.

surcharge, n., & v.t. 1. అమితభారము పైబరువు, మూల్యముకంటె ఎక్కువగా పుచ్చుకొను క్రయధనము; కావలసినదాని కంటె ఎక్కువగా చేయు శక్తి, విద్యుత్తు మొ.వాని సరఫరా,ఆస్తిపన్నుకు సంబంధించిన లెక్కలు తప్పుగా దాఖలు చేసినందుకుగాను పన్ను నిర్ణయించు అధికారులు అపరాధరూపముగ విధించు ఎక్కువ పన్ను; మూల్యమును మార్చుటకై తపాలాబిళ్ళపై ముద్రించు గుర్తు; లెక్కలు తనిఖీచేయువాడు ప్రభుత్వపు లెక్కలలో ఒప్పుకొననిదియు, ఆ తప్పు లెక్కలకు బాధ్యుడైన వ్యక్తి భర్తీ చేయవలసినట్టిదియు అగుమొత్తము; లెక్కలో జమకట్టవలసిన పద్దు విడిచినపుడు దానిని సూచించుట. 2. v.t. అమితభారము వేయు; (పన్ను నిర్ణయించు వ్యక్తి, లెక్కలు తనిఖీ చేయువాడు) ~ను వసూలుచేయు, ~గా వసూలుచేయు, (వ్యక్తికి, మొత్తమును) ~గా జరిమానా విధించు; లెక్కలో జమకట్టవలసిన పద్దు విడిచిపోయినపుడు దానిని సూచించు.

surcingle, n., & v.t. గుర్రపు వీపుమీది కంబళి మొ. జారకుండునట్లు కట్టుటకు వాడు తోలు పట్టి; పాదిరీలు నల్లని పట్టు నిలువుటంగీపై ధరించు నడికట్టు; (vb) గుర్రము పొట్టచుట్టు పట్టీ బిగించు (కంబళి మొ.వాని) ~ తో బిగించు.

surcoat, n. (hist.). కవచము మీద ధరించు వదులైన ఉడుపు; 15, 16 వ శతాబ్దులలోని స్త్రీల రవికె.

surculose, -lous, aa. (bot.). వేళ్ళనుండి మోసులు వచ్చెడి. [L]

surd, a. & n. 1. (math.). కరణి, (a. & n.). 2. (phonet.) పరుషాక్షరములు, శ్వాస స్పర్శ హల్లులు. [L]

sure, a. & adv. 1. నిశ్చయమైన, నిశ్చిత మయిన, దృఢమైన, నిస్సందేహమైన,

అసందిగ్ధమైన, సంశయము లేని, ఖండితమయిన, సురక్షితమయిన, నమ్మకమైన, గట్టిదైన, తప్పని (*are you ~?, you may be ~ of his honesty, he feels* or *is ~ of success; I am ~ I did not mean to hurt you*). 2. సురక్షితముగా ఉండెడి, నమ్మదగిన, విఫలముకాని, అమోఘమైన, (*sent it by a ~ hand; put it in a ~ place; a ~ shot*). 3. నమ్మకొనిఉండు, నిశ్చయముగా, as *is ~ to turn out well; would be ~ to dislike him*. 4. సంశయరహిత సత్యము లేదా సత్యముగల, (*one thing is ~; to be ~*, as *to be ~ she is not perfect, is pretty; make ~ of* or *that*, దృఢపరచుకో. ~NESS n. 5. adv. (Arch.) నేను ఒప్పుకొందును, నీవు ఒప్పుకొందువు, (*'t is pleasant, ~, to see one's name in print*); *(colloq.) తప్పకుండ (*it ~ was cold*); *as ~ as a gun; ~ thing*, నిశ్చితము, (as int.) నిశ్చయముగా.

surely, adv. నిశ్చయముగా, దృఢముగా, ఖండితముగా, భద్రముగా, సురక్షితముగా, (*he knows full ~ that*, అతనికి ఆ విషయము నిశ్చయముగా తెలియును; *will diminish slowly but ~*, నిదానముగానే అయినను నిశ్చయముగాతగ్గును; *mule plants its feet ~*, కంచరగాడిద దృఢముగా అడుగు లిడును); నిస్సందేహముగా ఆ పని చేసినది అతడు కాదు, (*it ~ cannot have been he; ~ I have met you before*, నిన్ను మునుపు కలిసికొంటిని, సందేహము లేదు; *there is no truth in it, ~*, నిజముగా అందులో సత్యములేదు; *~ you will not desert me*, తప్పకుండ నీవు నన్ను వదలిపెట్టవు); నిస్సందేహముగా, తప్పకుండ, (in answers, arch.), నిశ్చయముగా, నిస్సందేహముగా, (*'Should you be willing to try?' 'S~'*, 'నీవు ప్రయత్నింపదలతువా?' 'నిస్సందేహముగా'.

surety, n. (Arch.). నిశ్చయత్వము (esp. *of a ~*, నిశ్చయముగా); కుదువపెట్టిన వస్తువు (ప్రస్తుతము విరళముగా); జామీనుదారు, పూచీదారు, ఉత్తరవాది (*stand ~*, జామీనుఉండు, ఇతరునికై పూచీపడు; *find ~* or *surities*, ప్రధానముగా బాధ్యుడగు వానిని గూర్చి చెప్పు మాట- జామీను తీసికొనిరా). ~SHIP n.

surf, n., & v.i. 1. సముద్రపు నురుగు,తరంగ సంక్షోభము; *~-bird*, సముద్ర తీరమున నుండు ఒకజాతి పక్షి; *~-boat*, సముద్ర తీరముననే సంచరించుటకు వాడెడి పడవ; *~-man*, పై పడవను నడుపుటలో నేర్పుకలవాడు; *~-riding*, పలకలపై ఎక్కి సముద్ర తరంగములపై ఆడెడి ఒక ఆట. 2. v.i. ఆ ఆటఆడు. ~Y^2 a.

surface, n., & v.t. & i. 1. ఉపరితలము, పైభాగము, పైరూపము, పైకి కనిపించునట్టిది, (*has a smooth, uneven, ~; presents a large ~ to view; its upper ~ is as cold as ice; looks only at the ~ of men & things; his politeness is only of* or *on the ~; one never gets below the ~ with him*), (attrib.) పైభాగపు, పైభాగమునకు సంబంధించిన, పైకి కనిపించెడి విషయమునకు సంబంధించిన (*~ plausibility, impression*, etc.); సముద్రోపరిభాగము (*~ mail* opp. *airmail; ~craft, raider, ship*, opp. submarine). 2. (geom.). పొడవు వెడల్పు కలిగి మందము లేనట్టిది, క్షేత్రము (*plane ~*, సమతల క్షేత్రము; *curved ~*, వక్రక్షేత్రము; *developable ~*, సాధ్య సమతలక్షేత్రము (e.g. ~ of cone or cylinder. 3. *~-colour*, ఉపరిభాగపు ముద్రణకు వాడెడి వర్ణము; *~-printing*, కూర్చిన పంక్తులతో కాక సాధారణమైన అచ్చుదిమ్మలతో లేదా ఉబ్బెత్తు అచ్చుదిమ్మలతో చేయు ముద్రణ; *~-man*, రైలుమార్గము సరిగా నుండునట్లు జాగ్రతతీసికొను వ్యక్తి; *~-tension*, చినుకువలె లేదా బుడగవలె కనిపించుచు, స్థితిస్థాపక శక్తిగలిగి ఆవరించిన పొరవలె ద్రవముండుటకు కారణమగు ఆ ద్రవములోని ఒక శక్తి, ఒక గుణము, తలతన్యత; *~-water*, భూమి మొ. వాని పైభాగమున కూడుకొని భూమి ఉపరిభాగమున ప్రవహించెడి నీరు. (-)surfacED^2 a. 4. vb. (కాగితము మొ. వాని) ఉపరిభాగము ప్రత్యేకముగా నుండునట్లు తయారుచేయు; జలాంతర్గామిని (submarine) ఉపరిభాగమునకు తెచ్చు, జలాంతర్గామి (submarine) ఉపరిభాగమునకు వచ్చు.

surfeit, n., & v.t. & i. 1. (ముఖ్యముగా ఆహారపానీయముల విషయమున) మిక్కుటముగ తినుట, త్రాగుట; తెగతినుట, తెగత్రాగుట. 2. vb. అమితముగ తిండిపెట్టు, తిను; వెగటు కలుగునంత తినిపించు, త్రాగించు.

surge, v.i. & n. 1. (సముద్రము, జనసమూహము, పైరు, భావోద్రేకము మొ.) పైకి క్రిందికి, ముందుకు వెనుకకు అలలవలె కదలు, ఉప్పొంగు, ఆందోళనపొందు, (naut., బరువు లెత్తు యంత్రముమీది పగ్గము, గొలుసు) చివుక్కున వెనుకకు జారు; (బండిచక్రము విషయములో) కమ్ములపైన లేదా కాటపైన ముందుకు సాగకయే చక్రము మాత్రము గిరగిర చుట్టుచుండు. 2. అల(లు), ఉధ్రుత, కల్లోలము, సంక్షోభము.

surgeon, n. గాయములను, వికలాంగములను, రోగములను శస్త్రచికిత్సద్వారా గుణము చేయు వైద్యుడు; శస్త్రవైద్యుడు (*house-~*, వైద్యాలయమునందే నివసించు వైద్యుడు), శస్త్రచికిత్సయందు సమర్థుడు; శస్త్రవైద్యమే వృత్తిగా నవలంబించుటకై సన్నదును పొందిన వైద్యుడు (*~ dentist*, అట్టి యోగ్యతాపత్రమును పొందిన దంతవైద్యుడు); (formerly opp. *physician*); సలహాలు ఇచ్చుటవరకు మాత్రమే తన వృత్తిని పరిమితము చేసికొనక తానే మందులు ఇచ్చి రోగులకు చికిత్సచేయు వైద్యుడు; నావిక లేదా సైనిక వైద్యశాలయందలి వైద్యాధికారి; *~-fish*, తోకకు రెండువైపుల ఈటె ఆకారపు ముళ్లుగల చేప.

surgery, n. 1. శస్త్రవైద్యము, శస్త్రచికిత్స, వ్రణచికిత్స (*antiseptic, clinical, plastic*, etc., ~); *conservative ~*, అవయవ విచ్ఛేదనము మొ. లేకుండ సంప్రదాయ పద్ధతిని చేయు శస్త్రచికిత్స. 2. సంప్రతింపులకై ప్రత్యేకించిన వైద్యుని గది, వైద్యుని శస్త్రప్రయోగశాల.

surgical, a. శస్త్రవైద్యులకు లేదా శస్త్రవైద్యమునకు సంబంధించిన (*~ skill, operations, instruments; ~ fever*, శస్త్రచికిత్స అయిన తరువాత కొన్ని సందర్భములలో పరిస్థితి విషమించునపుడు వచ్చు జ్వరము). ~LY^2 adv.

suricate, n. ద. ఆఫ్రికాలోని ముంగిసజాతికి చెందిన ఒక జంతువు. [F]

surloin, obs. form of SIRLOIN.

surly, a. అమర్యాదమైన, అసభ్యమైన, మోటుగా సమాధానమిచ్చెడి, చిరచిరలాడెడి, మోటైన, ముకోపిమైన. ~ILY^2

adv., ~INESS n.

|| **surmaster,** n. St Paul's పాఠశాలలోని రెండవ లేదా ఉపఅధ్యాపకుడు.

surmise, n., & v.t. & i. 1. ఊహ, ఉజ్జాయింపు, తలచుట, అనుకొనుట, అనుమానము, సందేహము, సంశయము, శంక. 2. vb. ఊహించు, ఉజ్జాయించు, సందేహించు, అనుమానించు, శంకించు.

surmount, v.t. (తల, శిఖరము) పైన, పైభాగముననుండు, (usu. in pass.; *peaks ~ed with snow,* మంచు కప్పిన శిఖరములు); (కష్టము, ఆటంకము మొ.ని) గెలుచు, జయించు, దాటు, కడచు, మించు, అతిక్రమించు. ~ABLE a.

surmullet, n. ఒకజాతి చేప. [F]

surname, n., & v.t. 1. ఇంటిపేరు, వంశనామము, విశేషనామము; వంశపారంపర్యముగా వచ్చెడి ఇంటిపేరు, పుట్టిన ఊరు, వృత్తి సాధించిన కార్యము మొ.వానిని తెలియజేయు విశేషనామము (cf. CHRISTIAN *name*). 2. v.t. ఇంటిపేరు, వంశనామము-ఉంచు, పెట్టు; (వ్యక్తికి) ఇంటిపేరు పెట్టు, (p.p.) వంశనామముగా ఉన్న విశేషనామముతో లేదా ఉపనామముతో పిలువబడు.

surpass, v.t. మించు, అతిశయించు. ~ING² a.; ~ingLY² adv.

surplic|e, n. క్రైస్తవమత గురువులు, గాయకబృందమునకు చెందినవారు చర్చిలో ఆరాధన సమయములో నల్లని తమ నిలువు అంగీపై ధరించు వదులయిన, పూర్తిచేతులుగల తెల్లని ఉడుపు. ఆ ఉడుపు పిరుదులవరకు లేదా మడమలవరకు ఉండును; *~e choir,* అట్టి తెల్లని ఉడుపు ధరించిన గాయకబృందము; || *~e-fee,* వివాహములు, శవసంస్కారములు మొ.వానికి క్రైస్తవమతగురువులకుచెల్లించెడి సంభావన మొ. ~ED² a.

surplus, n. మిగత, శేషము, (అవసరములకు సరిపోగా) మిగిలెడిది, మిగులు, (ప్రభుత్వపు వార్షిక ఆయవ్యయములో) వ్యయమునకు పోగా మిగిలెడి ఆయాంశము. (opp. *deficit*); often attrib. as *~ population.* ~AGE (1) n.

surprise, n., & v.t. 1. హఠాత్తుగా వ్యక్తిని (వ్యక్తులను) పట్టుకొనుట, హఠాత్తుగా జరుగు సంఘటన, హఠాత్సంభవము, (*the fort was taken, the truth must be elicited, by ~; determined to attempt a ~; a ~ visit,* అనిరీక్షితమగు రాక, అనిరీక్షిత దర్శనము; వెరగు, ఆశ్చర్యము, సంభ్రమము, విస్మయము, (*full of ~; his ~ was visible; to my great ~,* నాకు చాలా ఆశ్చర్యముకలుగునట్లుగా (తలవనితలంపుగా, అనుకోకుండ); ||*~packet,* ఎదురుచూడని విధముగా వస్తువులుంచిన పొట్లము, (ఉదా. నాణెమున్న మిఠాయిల పొట్లము, also often fig.); ఆశ్చర్యకరమైన సంఘటన మొ. (*was a great ~ to me; I have a ~ for you,* ఆశ్చర్యముకలిగించు వార్త, వస్తువు మొ.; *what a ~!*). 2. v.t. (స్థలమును, వ్యక్తిని) హఠాత్తుగా వశము చేసికొను; పట్టుకొను, (వ్యక్తిని) ఏమరుపాటుగా ఉండగా ఆచూకీ కనిపెట్టి అకస్మాత్తుగా పట్టుకొను, (*~d him in the act*); ఆశ్చర్యముకలిగించు, ఎదురుచూడని విధముగా జరుగు; (ఆశ్చర్య) చకితులను చేయు; ఆశ్చర్యకరముగా ఉండు, (*should you be ~d to learn —?; I am ~ed at you;* నిన్ను చూడ నాకు ఆశ్చర్యముగా ఉన్నది, నిన్ను చూచి ఆశ్చర్యపోతిని; *more ~d than frightened*); surprisING² a., surprisingLY², surprisedLY², adv., దిగ్భ్రమ కలిగించి (ఒక పనిని) (ఒక వ్యక్తిచే) హఠాత్తుగా జరిపించు, (*~d me into rudeness, consent, dropping the reins*); surprisAL(2) n.

surra, n. ఉష్ణదేశములలో గుఱ్ఱములకు పశువులకు వచ్చెడి హానికరమైన పాండురోగము, రక్తశూన్యత. [Marathi]

surreal|ism, n.20వ శతాబ్దిలో సాహిత్యకళారంగములలో ప్రచారమునకు వచ్చిన ఒక వాదము, అతియథార్థవాదము, అతివాస్తవికత. ~IST, a. & n.

surrebut, surrejoin, vv.i. ప్రతివాది ఆక్షేపణలకు బదులుచెప్పు. surrebuttER⁴, surrejoinedER⁴, nn.

surrender, v.t. & i., & n. 1. అప్పగించు, వదులుకొను, వశముచేయు, స్వాధీనముచేయు (ముఖ్యముగా బలవంతముమీద ఒకదాని మీది స్వామ్యము వదలుకొను), (*~ fortress, army, ship, freedom, hopes, chastity, privilege, office,* etc.; *~ insurance policy,* గడువు పూర్తికాకముందే కట్టిన పైకములో కొంతభాగమును పొంది భీమాపత్రముపై హక్కువదలుకొను, విడిచిపెట్టు); (అలవాటు, మనోభావము, ప్రభావము, ప్రాబల్యము మొ.వానికి) లొంగిపోవు, అధీనమగు, వశమగు; స్వాధీనమగు. (*~ to* one's *bail,* జామీను ప్రకారము న్యాయస్థానములో హాజరగు); (సైన్యము, కోట, ఓడ, మొ.) (శత్రువులకు) వశమగు, లోబడిపోవు. 2. n. వశమగుట, లోబడుట, లొంగిపోవుట, స్వాధీనమగుట, (*~ value,* గడువు పూర్తికాకముందే హక్కు వదులుకొన్న జీవితభీమా పత్రముపై ఇచ్చు మొత్తము).

surreptitious, a. అక్రమమైన, రహస్యమైన, దొంగతనముగా చేసిన, గుప్తమైన, కృత్రిమమైన, మోసపుచ్చి చేసిన. ~LY² adv.

***surrey,** n. (pl. ~s). ఇద్దరు కూర్చుండుటకు వీలైన నాలుగు చక్రముల బండి.

surrogate, n. ||వివాహములకు ఆమోదపత్రమునిచ్చు (ముఖ్యముగా) బిషప్పు లేదా అతని అధికారియొక్క ప్రతినిధి. ~SHIP n.

surround, v.t., & n. 1. చుట్టుకొను, పరివేష్టించు, ఆవరించు, నాలుగువైపుల కమ్ముకొను (*the ~ing country,* చుట్టు ప్రక్క ప్రదేశము; *~ed with* or *by*). 2. n. గోడల క్రింది అంచులకు,పరచిన జంఖానాకు నడుమ చుట్టును వేసిఉంచెడు ఒకవిధమైనగుడ్డ.

surroundings, n. (pl.). చుట్టునున్నవి, పరిసరములు, పరిసరప్రాంతములు (*picturesque, healthy, degraded, cultured, ~*).

sursum corda, L phr. చర్చిలో లాటిను భాషలో జరుపు సామూహిక ప్రార్థన ప్రారంభమున మతాచార్యుడు చెప్పు ప్రబోధవాక్యము ('మీ హృదయములను పైకెత్తుడి', *Lift up your hearts*).

surtax, n., & v.t. అదనపు పన్ను (విధించు), ఎక్కువ పన్ను(వేయు).

surtout, n. (now rare).చొక్కాపై ధరించు అంగీ, పెద్దకోటు. [F]

surveillance, n. పైవిచారణ, కాపుదల, కాపలా, పరిశీలన, నిఘా, కావలి, (esp. *under ~,* కావలిలోఉన్న, నిఘాలోఉన్న).

survey¹, v.t. అవలోకించు, చూచు, పరీక్షించు, పరిశీలించు, సమీక్షించు, (ఒకదాని) నిర్మాణమును ఆకృతినిగూర్చి అభిప్రాయమేర్పరచుకొను, (భవనము మొ. వాని స్థితిని) పరీక్షించు; భూమి మొ. వాని కొలత, సరిహద్దులు మొ. కనిపెట్టు; (దేశము, కోస్తా, జిల్లా, జమీ మొ. వాని పరిహద్దులు, ఆకారము, స్థితి, విలువ, స్వామ్యము మొ. వాని

నిర్ధారణ చేయుటకు కావలసిన సంగతులను) కొలతలు మొ. వాని వలన సేకరించు ~ING¹(1) n.

survey², n. సర్వేక్షణ, సర్వే, పర్యవేక్షణ, అవలోకనము, పరిశీలన, పరీక్ష, సమీక్ష, (ఒక దాని స్థితి, మొత్తము మొ. వాని) పరీక్ష; దాని ఫలితమును గూర్చిన అభిప్రాయము), భూమి, పొలము మొ. వాని సర్వేక్షణచేయు ప్రభుత్వశాఖ, (see prec.); భూమి మొ.వాని సర్వేక్షణ ఫలితములను సూచించు పటము (ORDNANCE ~).

surveyor, n. అధికారిక పర్యవేక్షకుడు, తనిఖీదారు, భూములు మొ. వాని కొలతను పరీక్షించు అధికారి,(~ *of weights & measures* etc.); ~SHIP n.; సర్వేక్షణ చేయుటలో వృత్తిరీత్యా నియుక్తుడైన ఉద్యోగి.

survival, n. బ్రతికియుండుట, మరియొకడు చనిపోయిన తరువాత చావక మిగిలినవాడు (~ *of the fittest,* యోగ్యతకలది మిగులుట, బ్రతుకుట అను స్వాభావిక పరిణామము, యోగ్యజీవి అతిజీవనము); ప్రాచీన కాలపు చిహ్నముగా మిగిలిన వస్తువు, వ్యక్తి, అవశేషము.

survive, v.t. & i. ఒకడు మరణించిన తరువాత బ్రతికియుండు, మరియొకడు చనిపోగా ఒకడు జీవించియుండు, మిగిలియుండు, నిలిచియుండు, బ్రతుకు (~ one's *children, contemporaries,* etc.; ~ one's *usefulness;* ~ *all perils*); జీవించియేయుండు; మించి కడచి బ్రతుకు; **survivor** n., **survivorship** n.; (ఇద్దరు ఉమ్మడిగా ఆస్తిని అనుభవించుచుండగా వారిలో ఒకడు చనిపోగానే మొత్తము ఆస్తికి మిగిలిన రెండవవాడే హక్కుదారగుట).

sus-, =SUB- రూపాంతరము.

susceptib|le, a. (Pred.) ఎడమిచ్చెడు, అవకాశమిచ్చెడు, (*passage is ~ of another interpretation, facts not ~le of proof*); సులభముగా ప్రేరణకు లోనయ్యెడు, వశమయ్యెడు (*very ~le to pain, injury, kindness, female charms*); మనస్సున నాటనిచ్చెడు, సులభముగా మనోవికారమును పొందెడు;సున్నితమైన మనస్సుగల; **suscepti**BILITY n. (often in pl. = వ్యక్తి స్వభావములోని సున్నితమైన విషయములు,సూక్ష్మతలు). ~LY² adv.

susceptive, a. భావగ్రహణసంబంధమైన, భావగ్రాహకమగు (cf. prec. & *receptive*: *the ~ faculties, nature*).

susi, n. రంగు పట్టుపోగులతో చారలు కలుగునట్లు నేసిన నూలువస్త్రము. [Hind.]

suspect¹, v.t. 1.(కలదని, ఉన్నదని),శంకించు, భావించు (*danger, a plot, foul play, collusion, a casual relation*); తలచు, అనుమానపడు (*I ~ him to be my brother, a liar, dying*); సందేహించు, సంశయించు, (*I ~ you once thought otherwise*); (also parenth., as *you, I ~, don't care*). 2. నేరస్థుడని అనుమానించు, సందేహించు, అపనమ్మకము కలిగియుండు (*I ~ him of lying, of deep designs; a ~ed criminal, ~ed persons; the ignorant ~ everybody*). 3. శంకించు, సంశయించు (~ *the authenticity of the evidence*). ~ABLE a (rare).

suspect², pred. a. & n. 1. సంశయాస్పదమైన (శీలముగల),అనుమానింపబడిన, సందేహాస్పదమైన (*the statement of an interested party is naturally ~*). 2. n. అనుమానితుడు, సందేహాస్పదుడైన వ్యక్తి (*political ~s are kept under surveillance*).

suspend, v.t, 1. వ్రేలాడదీయు, వ్రేలాడగట్టు, (*a ballon ~ed in mid-air; ~ed particles of dust*). **suspensi**BLE a., **suspensi**BILITY n. 2. కొంతకాలము వరకు అనిశ్చితముగా నిలిపిఉంచు, తాత్కాలికముగా ఆపివేయు, వాయిదా వేయు; (వ్యక్తిని) తాత్కాలికముగా ఉద్యోగము మొ.వాని నుండి తొలగించు, (~ *judgement,* one's *indignation, the rules, the Habeas-Corpus Act, proceedings, a clergyman;* ~ *payment,* డబ్బు చెల్లించలేకుండు, దివాలా తీసినట్లు ఒప్పుకొను; ~*ed animation,* మరణింపకుండ నిశ్చేష్ట స్థితిలో పడి ఉండుట, స్తబ్ధత.

suspender, n. కృదర్థములలో; ముఖ్యముగా (pl.) *షరాయి, ‖ కాలి మేజోళ్ళు మొ.వాని పైకెత్తి పట్టి ఉంచెడి పట్టీలు.

suspense, n. సందేహము, అనిశ్చయము, అనుమానము, ఆతురతతో కూడిన నిరీక్షణ (*keep* one *in ~,* సందిగ్ధ స్థితిలో ఉంచు); (law)హక్కు మొ.వాని తాత్కాలికముగ రద్దు చేయుట; ~ *account,* in book-keeping, ఉచితమయిన స్థానము నిర్ణయింపబడునంత వరకు తాత్కాలికముగా పద్దులను నమోదు చేసియుంచిన నమోదు పట్టీ.

suspen|sion, n. కృదర్థములలో (SUSPEND); ~*sion bridge.* నదీప్రవాహమును దాటుటకు త్రాళ్ళతో లేదా గొలుసులతో క్రింద ఏ ఆధారముగాని లేకుండ అమర్చిన వంతెన; ~siVE. a. (~*sive veto,* తాత్కాలిక నిషేధాధికారము, నిశ్చయాత్మకము కానిది); ~sORY a., ~siveLY² adv.

sus per coll, n. ఒక వ్యక్తిని ఉరితీయవలసినదని చేసిన నమోదు,(often joc.) = ఉరితీయబడిన,ఉరి(తీయుట) [abbr.of L *suspendatur*]

suspicion, n., & v.t. 1. అనుమానము, సందేహము, అపనమ్మకము, శంక, సంశయము (*above ~,* అనుమానించుటకు అవకాశము లేని, సందేహమునకు తావులేని, నిశ్శంకితమయిన), సందేహపడుట, సంపూర్ణమైన నమ్మకము లేకపోవుట; (ఒక విషయమును గూర్చిన) సూచన, ఛాయ. ~LESS a. 2. v.t. (dial.). సందేహపడు, సంశయించు.

system, n. **1.** పరస్పరము సంబంధముకల వస్తువుల లేదా భాగములకూర్పు; అమరిక; మూర్త అమూర్త వస్తువుల వ్యవస్థిత సముదాయము; ఏర్పాటు, పద్ధతి, వ్యూహము, వ్యవస్థ, (~ *of pulleys*, ఒకటిగా కలిసి పని చేయునట్లు అమర్చిన కప్పీలు, కప్పీలతండము; ~ *of philosophy*, పరస్పరము సంబంధముగల సిద్ధాంతముల సముదాయము, దర్శన పద్ధతి; *mountain* ~, పర్వతవ్యూహము, శ్రేణి; *river* ~, (ఉపనదులతో కూడిన) నదియొక్క వ్యూహము; (ఒక దేశములోని) నదులు, నదీప్రవాహము, నదీ వ్యూహము; *railway* ~, శాఖలతోకూడిన రైలు మార్గముల ఏర్పాటు, దేశములోని రైలుమార్గములు, రైలుమార్గముల వ్యవస్థ; *solar* ~, సూర్యుడు, గ్రహములు, సౌరవ్యూహము; *nervous, muscular*, etc., ~, నరముల, కండరముల అమరిక, నిర్మాణము; *digestive* etc., ~, జీర్ణముచేయుట మొ.వానికితోడ్పడు శరీరావయవముల నిర్మాణము; *the* ~, దేహము, శరీర నిర్మాణము, as *the poison has passed into the* or *his* ~; *Ptolemaic* etc. ~, టాలమీ పద్ధతి, సిద్ధాంతము). **2.** మార్గము, రీతి, విధానము, పద్ధతి, క్రమము, సరణి, వర్గీకరణ (విధానము), (~ *of Government*, ప్రభుత్వ వ్యవస్థ, విధానము; *what* ~ *do you go on?*; *lacks, works with*, ~, ఒక క్రమము లేకుండ, ఒక క్రమపద్ధతిలో పనిచేయును; *Linnaean, natural*, etc., ~, (సస్యముల వివిధరీతుల వర్గీకరణ). ~LESS a. [F]

systemat|ic, a. క్రమబద్ధమైన, పద్ధతి ననుసరించెడి, నియతమైన, ఆలోచనతో కూడిన, వర్గీకరణతోకూడిన (~*ic worker, liar, insolence, nomenclature*). ~ICALLY, adv., systematIZE (3) v.t., systematISM (1), systematIST (1), systematizER¹, systematizATION, nn. [LL]

system|ic, a. (Physiol.). ఒక ప్రత్యేక భాగమునకు మాత్రమే పరిమితముకాక పూర్తి శరీర నిర్మాణమునకు సంబంధించిన; వేళ్ల ద్వారాగాని మొసులద్వారాగాని యొక్క

లోనికి ప్రవేశించెడి (క్రమినాశకములు మొ.). ~ICALLY, adv.

systole, n. (Physiol.). హృదయసంకోచము మొ. systolIC a., diastole నకు వ్యతిరేకమయినది. [Gk]

systyle, a. ఒకదానికొకటి దగ్గరగా నిర్మించిన దిన స్తంభములుగల. [L]

systylous, a. (bot.). సంయుక్త శలాకలుగల.

syzygy, n. (astron.). గ్రహసంయోగము లేదా ప్రతియోగము. [LL]

T

T,t, ఇంగ్లీషు వర్ణమాలలో ఇరువదవ యక్షరము; (pl. *Ts*, T's) T ఆకారముకల వస్తువు esp. attrib., as *T-bandage, -bar, -bolt, -joint, -pipe*, -SQUARE; *suits me, hit it off*, etc., *to a T*, సరిగా, ఖచ్చితముగా; *cross the T's*, (fig.) ఏమాత్రము లోపములేకయుండు, ఒక అంశమును నొక్కి చెప్పు.

‖ **ta**, int. (nursery, vulg.) పిల్లలుచెప్పు ధన్యవాదము, as *ta muchly, must say ta.*

taal, n. *The* ~ (hist.), AFRICANS భాషకు పూర్వ వ్యవహారనామము, ఆభాష పూర్వరూపము యొక్క పేరు. [Du]

tab, n., & v.t. (colloq.). 1. ఉడుపు మొ. వాని నుండి వ్రేలాడు పట్టీ, ఉదా. బూటు దారపు కొనలనుండు లోహపుకట్టు, (also *ear-*~), చెవులకు రక్షణగా టోపీ ప్రక్కల యందు వ్రేలాడుపట్టీ; (mil.) సాధారణ సైనికులను సైన్యాధికారలను గుర్తించుటకు వీలుగా మెడపట్టీపై ధరించు చిహ్నము; (colloq.) లెక్క, లెక్క సరిచూచు, లెక్క తనిఖీచేయు, (esp. in phr. *keep* ~ (or ~*s*) *on*, పద్దు వ్రాసియుంచు, గమనిక యందుఉంచు, కనిపెట్టియుండు; *baggage-*~, ప్రయాణికుని సామానుకు అతికించు లేదా వ్రేలాడదీయు చీటి. 2. v.t. పట్టీ రూపముగా వ్రాయు, లెక్కలలోనికి ఎక్కించు, నమోదుచేయు.

tabard, n. (Hist.) రైతులు ధరించు ముతక పై ఉడుపు; యోధుడు కవచముమీద ధరించు పై ఉడుపు; చక్రవర్తి వంశలాంఛనములు చిత్రించిన దూత యొక్క ఉడుపు. [OF]

tabaret, n. కుర్చీ మొ. వానికి వేయు ఒక రకపు గుడ్డతోచేసిన ఒర.

tabasheer, -shir, n. వెదురు గణుపులలో లభించు, తూర్పుదేశములలో వైద్యమునకు ఉపయోగించు ఒకరకము క్షీరస్ఫటికము తవాక్షీరి, వెదురుప్పు. [Pg. or F]

tabby, n., & v.t. 1. చారలబట్ట, ము.ఖ్యముగా పట్టువస్త్రము (often attrib.). 2. (Also ~*cat*), చారలపిల్లి, మచ్చలపిల్లి, ముఖ్యముగా నల్లచారలు గలిగిన బూడిద రంగు పిల్లి; ఆడుపిల్లి. 3. వాచాలస్త్రీ, ముఖ్యముగా ముసలి పనిమనిషి. 4. (Also ~-*moth*), చిమ్మటపురుగులలో ఒకరకము. 5. ఒకరకము కాంక్రీటు (గచ్చు). 6. v.t. వస్త్రమునకు చారల అద్దకము వేయు.

tabefaction, n. వ్యాధివలన దేహము ఒక్కి చిక్కిపోవుట; దేహక్షయము. [LL]

‖ **taberdar**, n. ఆక్స్‌ఫర్డులోని క్వీన్స్‌కాలేజి విద్యార్థి.

tabernacl|e, n., & v.t. & i. 1. (Bibl.) గుడారము, డేరా, గుడిసె; (fig.) మనుష్యదేహము; *Feast of T*~*es*, యూదులు దేశభ్రష్టులై అరణ్యములలో గుడారములందు వసించిన సంఘటనకు జ్ఞాపకముగా శరత్కాలమునందు జరుపుకొను ఒక పండుగ; (Jewish hist.) యూదులు పాలస్తీనాలో తుదిస్థావరము ఏర్పరచుకొనుటకు ముందు పూజామందిరముగా ఉపయోగించిన గుడారము. 2. (freq. derog.). సార్వజనిక పూజామందిరము, పూజాస్థలము. 3. భగవత్ప్రసాదమును లేదా పవిత్ర వస్తువులనుఉంచు పాత్రము లేదా సంపుటి. 4. (archit.). వితాన యుక్తమయిన కోష్ఠము, మేలుకట్టుగల కొట్టము, గూడు, గోపురశిఖరము; ~*e-work*, అట్టి వాని పంక్తి. ~ED[2] a. 5. పంతెనలక్రిందుగా పోవునపుడు ఓడలోని కీలు స్తంభమును తగ్గించుటకు వీలుగా అమర్చియున్న రంధ్రము లేదా జంటకొయ్య. 6. vb. (fig.). ఆశ్రయము కల్పించు, ఆశ్రయమిచ్చు; తాత్కాలికముగా వసించు. tabernaculAR[2] a.

tabes, n. (med.). శరీరశోషణము, క్షయ (రోగము); *dorsal* ~, వెన్నెముకను క్షీణింపచేయు వ్యాధి = locomotor ataxia. [L]

tabetic, a. & n. 1. (ముఖ్యముగా వెన్నెముకను క్షీణింపచేసెడి) క్షయరోగమునకు సంబంధించిన, ఆ వ్యాధిగ్రస్తమయిన. 2. n. క్షయరోగి. tabescENCE, tabiTUDE, nn., tabESCENT, tabIC, tabID[1], aa., tabidLY[2] adv.

tabinet, n. చారలుచారలుగా అద్దకముచేసిన పట్టు, ఉన్ని కలనేతవస్త్రము. [as TABARET]

tableture, n. (arch.). మానసిక చిత్రము, దిన్నెలకు కట్టినట్లుండు వర్ణన, వికటవర్ణన.

table, n., & v.t. 1. మేజా, బల్ల, (*breakfast, luncheon, dinner, tea, supper*, -~, అట్టి భోజనాదులు చేయుటకు ఉపయోగించు, ఆ భోజనాదులు అమర్చిన మేజా, బల్ల); *at* ~, భోజనము చేయునపుడు, భోజన సమయము నందు, as *refused to talk politics at* ~; *under the* ~, భోజనానంతరము తప్పత్రాగి, backgammon ఆటకు వాడెడి మడత మేజాలో ప్రతి అర్ధభాగము; *billiard-*~, బిలియర్డ్సు ఆటకు ఉపయోగించు మేజా- ఆకుపచ్చరంగుగల గుడ్డ కప్పిన స్ఫటికపు పై భాగముకలది. LORD's, ROUND[1], KNEE[1]- -*hole*, DRESSING-, TOILET-, ~. 2. చేయవలసిన పనికి సంబంధించిన వస్తువులను మీద అమర్చియున్న యంత్రపరికరములోని మేజావంటి భాగము. 3. కొయ్యపలక, రాతి పలక మొ. 4. దానిపై వ్రాసిన విషయము, ముఖ్యముగా, *the two* ~*s* or *the* ~*s of the law* or *covenant* or *testimony*, భగవంతుడు మోసెస్‌కు ఇచ్చిన పది ఆదేశములు, *the twelve* ~*s*, రోమను న్యాయశాస్త్రమునకు మూలాధారమయిన క్రీ.పూ. 451-450లో రోము నగరమునందు జారీచేయబడిన పన్నెండు నిబంధనలు. 5. చదునుగా ఉండు ఎత్తు ప్రదేశము, పీఠభూమి, ప్రస్థభూమి. 6. (archit.). చదునుగా, దీర్ఘచతురస్రాకారముగా ఉండు ఉపరితలము, సమతలముగా ఉండు అలంకారభాగము. 7. రత్నము యొక్క చదునైన ఉపరిభాగము, కోయుటచే అట్టి రెండు ఉపరితలములు గల రత్నము. 8. అరచేయి, ముఖ్యముగా భాగ్యరేఖలుగల భాగము. 9. కపాలములోని రెండు ఎముక పొరలలో ఒకటి. 10. భోజనగోష్ఠి, as *kept the* ~ *amused*. 11. భోజనము, ఆహారము, దాని పరిమాణము, గుణము, as *keeps a good* ~, అతని యింట మంచి భోజనము లభించును; *expenses of his* ~, అతని భోజనపు ఖర్చు. 12. అంశములు, అంకెలు మొ. వాని పట్టీ, అట్టి పట్టీయందు ఉండు విషయము, as *mathematical* ~*s* (of logarithms, trigonometrical ratios, etc.), ~*s of weights & measures, knows his multiplication* ~ *up to 12 times 12*, ~ *of* (i.e. *prohibi-*

ted) DEGREEs, ~ *of* CONTENT[1]s. 13. *Lay, lie, on the* ~, శాసనసభ మొ. వానిలో నివేదిక మొ.వాని అనిర్దిష్టముగా వాయిదావేయు; *turn the* ~*s* (*on* person or abs.), స్థితి విపర్యయముచేయు, సందర్భమును ఎదుటి వ్యక్తి మీదికి త్రిప్పు (ముఖ్యముగా చేయు క్రిందగు స్థితి తొలగి మీదగుట). 14. ~*-beer,* భోజన సమయమునందు పుచ్చుకొను మామూలు బీరు; ~*-book,* అతిథులు కూర్చుండు ముందుగదిలో అలంకారార్థము పెట్టియుండు సచిత్ర గ్రంథము; ~*-clamp,* వస్తువులను మేజాకు బిగించుటకు ఉపయోగించు మర; ~*-cloth,* మేజాపై పరచు వస్త్రము (భోజన సమయములందు తెల్లని, ఇతర సమయములందు ఇతర రంగులతోడి వస్త్రము పరుతురు); ~*-cut,* రత్నము పైభాగము చదునుగా ఉండునట్లు కోయుట; ~*-flap,* మేజాకు ఇరువైపులను క్రిందికి మడుచుటకు అనువుగా ఏర్పరచిన భాగము; ~*-knife,* భోజనసమయమునందు వాడు ఉక్కు కత్తి, భుజించుటకు వాడునది; ~*land,* పీఠభూమి; ~*-leaf,* మేజాకు బిగించి పొడిగించుటకు అనువయిన పలక, ~-flap; ~*-lifting, -moving, -rapping, -tipping, -turning,* శరీరబలమును ఉపయోగింపక మంత్రతంత్రశక్తులచే మేజాను ఎత్తుట, కదలించుట మొ.; ~*-linen,* భోజనసమయమునందు వాడు napkins మొ. బట్టలు; ~*-money,* విందులు ఏర్పాటుచేయుటకై సైన్యము మొ.వానిలోని ఉన్నతోద్యోగులకు ప్రత్యేకించి కేటాయించిన పైకము, భోజనశాలలను ఉపయోగించుకొనుటకై క్లబ్బు సభ్యులకు విధించు సుంకము; ~-SPOON; ~*-talk,* భోజనసమయమునందలి ఇష్టాగోష్ఠి (తరచు గ్రంథనామముగా ప్రయోగము); ~ *tennis,* PING-PONG; ~*-tomb,* రోము నగరములో సమాధి గృహములో బల్లవరపుగా నిర్మించిన సమాధి; ~*-ware,* భోజనసమయమునందు వాడు చెంచాలు, కత్తులు మొ.; ~*-water,* భోజన సమయమునందు త్రాగు సోడానీళ్లు, ఖనిజ జలము. ~FUL n. 15. v.t. శాసనసభలో చట్టము, తీర్మానము మొ. ప్రతిపాదించు. 16. కలపను కదలకుండ అమర్చు. 17. తెర చాపను బిగించు. tablING[1](1, 2) n.

tableau, n. (pl. *-eaux*). కన్నులకు కట్టినట్లున్న, చిత్రసదృశమయిన ప్రదర్శనము, దృశ్యము, (also ~*vivant,* pl. ~*x vivants*; lit. సజీవచిత్రము), ఒక దృశ్యమును ప్రదర్శించుటకై రంగస్థలముమీద చలన రహితముగా, మౌనముగా నిలిచియుండు నట వర్గము మొ. నిశ్చల మౌనదృశ్యము; ఉన్నట్లుండి కల్పింపబడిన ఒక నాటకీయ లేదా ఫలవంతమయిన సన్నివేశము (ఒక సంఘటనను వర్ణించిన తరువాత చేయు ప్రయోగము) దృశ్యమును చిత్రించుకో; ~*curtains* (theatr.), పై నుండి క్రిందికి జారునట్లు కల్పింపబడిన మామూలు యవనికకాక లాగినపుడు రెండువైపులను మధ్యకువచ్చి చేరు యవనిక. [F]

table d'hote, n. హోటళ్ళలో పెక్కుమంది భుజించుటకు అనువుగా ఏర్పరిచిన మేజా; ~ *dinner* etc., నిర్ణయించిన వేళలలో, నిర్ణయించిన ధరకు వడ్డించు భోజనము. cf. A LA CARTE. [F]

tablet, n. 1. వ్రాయునపుడు ఒత్తుగావాడు దంతము, కొయ్య మొ. వానితో చేసిన పలక (ముఖ్యముగా ఒకటిగాచేర్చిన కట్టులోఒకటి); (usu. pl., సాధారణముగా బహు.వ.) అట్టి పలకల కట్టు. 2. శాసనముతోకూడిన లేదా శాసనము చెప్పుటకు ఉద్దేశించిన చిన్న శిలాఫలకము, as *votive* ~. 3. మందుబిళ్ళ, మాత్ర, గుళిక, ఒకేతూకము, ఒకేకొలత కలుగునట్లుగా ఒత్తిడిచేతనో, జిగురు పూయుట చేతనో ఒక నిర్దిష్ట ఆకారమునకు తెచ్చిన ఒక వస్తువునకు సంబంధించిన బిళ్ళ. 4. (also tablette) కుడురుగోడ.

tablier, n. ఉడుపులు మురికికాకుండుటకై స్త్రీలు ధరించెడు వస్త్రము, ఉడుపులో apron వంటి భాగము. [F]

tabloid, n 1=TABLET (sense 3; P). 2. మామూలుసైజులోకాక, దాని సగము సైజులో, జనప్రియమయిన శైలిలో ప్రచురింపబడు పత్రిక;also attrib., as ~ *journalism.*

taboo, n., a., & v.t. 1. Polynesians మొ. వానిలో ఒక వ్యక్తి లేదా వస్తువును పవిత్ర భ్రష్టభేదములతో ప్రత్యేకించుట, ఆ పద్ధతి; బహిష్కారము, నిషేధము. 2. adj. బహిష్కరింపబడిన, నిషేధింపబడిన; పవిత్రీకరింపబడిన. 3. v.t. (వస్తువు, ఆచారము మొ. వాని) ~కు లోనుచేయు, అధికారముచేతకాని సాంఘిక ప్రభావముచేతకాని వెలివేయు, నిషేధించు, (*the subject was* ~*ed,* ఆ విషయము నిషేధింపబడినది). [Tongan]

tabor, n. (hist.). చిన్నపటహము, కంజీరా వంటి చిన్న వాద్యము, ముఖ్యముగా ఒక్కడే తాను వాయించిన పిల్లనగ్రోవికి జతగా వాయించునట్టి చిన్న వాద్యము.

tabouret, n. వీపు, చేతులులేని చిన్న ఆసనము; మూడు లేదా నాలుగు కాళ్ళుగల పీట, స్టూలు; బుటేదారి పనిచట్టము. [F]

tabu. Var. of TABOO.

tabula, n. (pl. *-ae*). (Anat.) ఎముక మొ. వాని కఠినము, చదునుఅయిన ఉపరితలము; ~*rasa,* తుడిచి శుభ్రముచేసిన పలక; (fig.) ఎట్టి భావప్రవృత్తియులేనట్లు ఊహింపబడెడి పురిటి బిడ్డమనస్సు:నిర్మలమయిన మనస్సు.[L]

tabular, a. (లెక్కల) పట్టీలకు సంబంధించిన, వరుసలు వరుసలుగా ఏర్పరచి వ్రాయబడిన, పట్టీలుగా ఏర్పరచి వ్రాయబడిన, పట్టీలుగా అమర్చబడిన,(*a* ~ *statement,* ~ *values, results,* ~ *difference,* (గణితపు పట్టీలలో అనుక్రమ లాగరితముల సంఖ్య మొ. వాని పరస్పర వ్యత్యాసము); మేజావలె వెడల్పును, చదును అయిన, as ~*surface*; పలుచని రేకులుగా ఏర్పడిన,as ~*structure.* ~LY[2] adv. [L]

tabul|ate, v.t., & a. 1. (అంకెలను, అంశములను)పట్టీ రూపముగ(వ్రాయు;~ATION, ~atOR, nn.; చదునైన ఉపరితలము ఏర్పరచు. 2. adj. చదునైన ఉపరితలముకల, పలుచని రేకులతో తయారుచేసిన.

tacamahac, n. ద. అమెరికాలోని కొన్ని చెట్లనుండియు, ఇతర వృక్షములనుండియు లభించు బంక, సర్జరసము, గుగ్గిలము; బూరుగు వంటి ఒక అడవిచెట్టునుండి లభించు తైలము. [Sp., f. Aztec]

tac-au-tac, n. కత్తియుద్ధములో ఎదురుదెబ్బ కొట్టి తప్పించుకొనుట, టకటకమని తప్పించుకొనుట, ప్రతియోధునిదెబ్బను తప్పించుకొనుచు అతనిని కొట్టజూచుట; వెంటవెంటనే పర్యాయముగ జరుపు వారణ ప్రతిఘాతములు. [F]

tace, v.i. imperat. ఊరకుండుము, నోరెత్తకుము, నిశ్శబ్దముగాఉండుము (~ *is Latin for a candle,* ఏవిషయమై అయినను మౌనముగా ఉండవలెనని చెప్పునప్పటి గుప్త సూచన = MUM[1]). [L]

tacet, (mus.). గాత్రము లేదా వాద్యము ఆపుమని సూచించు నిర్దేశము. [L]

tach(e), n.(bibl). కొలికి,కొక్కి, కొక్కెము.

tachometer, n. వేగమునుకొలుచు పరికరము, వేగమాపకము. tacheMETRY n. [Gk]

tachycardia, n. (path.). రోగమును సూచించు గుండె విపరీతముగ కొట్టుకొనుట, ఒక రోగము. [Gk]

tachygraphy, n. (ముఖ్యముగా పురాతన కాలపు గ్రీకుల, రోమనుల) సంక్షిప్తలేఖనము, సంక్షిప్తలిపి. ~ER^1 n., tachygraphIC(AL) aa. [Gk]

tachylyte, n. basalt అగ్నిశిలయొక్క గాజు రూపము. ~lytIC a.

tachymeter, n. శీఘ్రముగా స్థలమును గుర్తించుటకు భూమాపకుడు ఉపయోగించు ఒక ఉపకరణము.

tacit, a. ధ్వనితమయిన, సూచితమయిన, అధ్యాహృతమయిన, అంతర్నిహితమయిన, ప్రకటముగా చెప్పబడకయే గ్రహించదగిన, as ~ *consent agreement, understanding*; మౌనము ధరించిన, క్రియారహితమయిన (~ *spectator*). ~LY^2 adv [L]

taciturn, a. మితభాషి అయిన, హెచ్చుగా మాటలాడని. taciturnITY n. [F]

tack, n., v.t., & i. 1. రత్నకంబళిని కదలకుండ చేయుటకై గ్రుచ్చునట్టి ఇనుము, రాగి మొ. వానితో తయారు చేయబడిన చిన్న మేకు, (*tin* ~, తగరపు పూతకల ఇనుపమేకు; BRASS ~*s*). 2. pl. కుట్టుపనిలో దూర దూరముగా వేయుకుట్లు, టాకాలు. 3. (naut.) తెరచాపనుబిగించి కట్టు పగ్గము, దానిని బిగించి కట్టియుంచు స్థలము; తెరచాప కదలికనుబట్టి ఓడపోవుదిక్కు (*port, starboard,* ~, గాలి కుడియెడమ ప్రక్కల వీచునట్లు పడవపోవుదిక్కు); గాలి కనుకూలముగ ఇటు నటు ఓడను నడుపుట, (~ & ~, ఇటు అటు మాటిమాటికి త్రిప్పుచు). 4. (fig.). కార్యక్రమము లేదా కార్యవిధానము, as *must change our* ~, *am on the right* or *wrong* ~, *try another* ~. 5. = foll. (Parl. sense). 6. వార్నిషు మొ. వాని జిగురుతనము. ~INESS n., ~Y^2 a. 7. [prob. diff. wd] ఆహారము, బత్తెము, ముఖ్యముగా HARD ~; *soft* ~, రొట్టె, మంచి బత్తెము. 8. ~*-driver,* మేకులను తనకు తానుగానే దింపి బిగించెడి యంత్రము; ~*-hammer,* మేకులుకొట్టుటకు బిగించిన, మేకులనులాగుటకు ఉపయోగించు ~. 9. vb. కంబళి మొ. వాని మేకులు గ్రుచ్చి బిగించు; గుడ్డ పేలికలను, వస్త్రభాగములను టాకాలు వేసి తేలికగాకుట్టు; (fig.) కూర్చు, చేర్చు, అనుబంధించు. 10. (తరచుగా తెరచాపలు మొ. వాని మార్పుట మూలముగా) ఓడపోవు మార్గమునుమార్చు (cf. WEAR^3); (fig.) వ్యక్తి యొక్క నడవడి, విధానము మొ. వాని మార్చు. ~ER n.

tacking, n. క్రియార్థములో, ముఖ్యముగా; (law) రెండవ తనఖానుగూర్చి తెలుపకయే మూడవ తనఖాను ఉంచినపుడు మూడవ తనఖాదారునికి గల హక్కుయొక్క ప్రాధాన్యము, ప్రాగధికారము. || (Parl.) ఆర్థిక మసోదాలను సవరించు అధికారములేని ప్రభువుల (Lord's) సభలో ఒక ఆర్థికమసోదా అనుమతింపబడుటకై దానితో సంబంధింపని వేరొక ప్రకరణమును దానికి అనుబంధించుట.

tackle, n., & v.t. & i. 1. (Also *block* & ~), బరువులుఎత్తుటకు, తెరచాపలు, దూలములు మొ. వాని జోడించుటకు వాడు పగ్గములు, కప్పీలు, కొక్కీలు మొ. సాధన సామగ్రికల యంత్రోపకరణము (*naut.*); పగ్గములు, కొక్కీలతో కూడిన బరువులెత్తు యంత్రము; ఒకపనికి లేదా క్రీడకు కావలసిన సాధనసామగ్రి, as *fishing-*~; కాలి బంతి ఆటలో ఎదుటి ఆటగానిని కవ్వించుట, పట్టుకొనుట, అటకాయించుట మొ.; ~*-block,* కప్పీ, రాట్నము; ~*-fall,* కప్పీలను ఒకటిగా కలుపు పగ్గము. 2. vb. (ప్రత్యర్థి, క్లిష్టసమస్య మొ. వాని) ప్రయత్నపూర్వకముగా ఎదిరించు, తీర్చు, పరిష్కరించు; (footb.) బంతితో పరుగిడు ఆటగానిని అడ్డగించు, పట్టుకొను, నిలుపు; ~ మూలమున పొందు; ~ *to* (colloq.), కార్యమునకు తీవ్రముగా ఉపక్రమించు. tackING^1(1,3,6) n.

tact, n. ఔచిత్యము, జ్ఞానము, నేర్పు, యుక్తి, వ్యక్తులతోను, పరిస్థితులతోను వ్యవహరించు సందర్భమునందలి చతురత. ~FUL, ~LESS, aa., ~fulLY^2 adv., ~lessNESS n. [F]

tactical, a. చతురతతోకూడిన, యుక్తితో కూడిన; (of bombing) సైనికదళముయొక్క, నావికాదళముయొక్క సహాయముతో నిర్వహింపబడెడి, చాతుర్యముతో పన్నెడి లేదా పన్నిన. ~LY^2 adv.

tactics, n. (as sing. or pl.) శత్రువులతో యుద్ధము చేయునపుడు సైనికదళము, నావికాదళము, వైమానికదళమునకు సంబంధించిన వ్యూహరచన, యుద్ధతంత్రము (cf. STRATEGY, LOGISTICS); (pl.). స్వప్రయోజన పరతతో పన్ను వ్యూహములు, నేర్పులు, as *cannot approve these* ~; occas. in sing. form tactic n., tactICIAN n. [Gk]

tactile, a. స్పర్శేంద్రియమునకు సంబంధించిన, దానిచే తెలిసికొనదగిన, as ~ *impression, organ*; tactuAL a., tactualLY^2 adv.; స్పర్శయోగ్యమయిన, స్పర్శవేద్యమయిన; (paint.) సజీవమయిన, వాస్తవికతకు సంబంధించిన, వాస్తవికతతో కూడిన (~ *values* etc). tactilITY n. [L]

tadpole, n అప్పుడే గ్రుడ్డు పిగిలి వెలుపలికి వచ్చిన కప్పపిల్ల, చిరుకప్ప, తోకకప్ప; ~*-fish,* చదునైన పెద్దతలగల ఐరోపాఖండపు చేప.

taedium vitae, n. (path.). ఆత్మహత్యా భావముతోకూడిన జీవితవైరాగ్యము. [L]

tael, n. చైనాదేశపు తౌన్సు (మామూలు తౌన్సుకు 1⅓ ఇంతలు) ముఖ్యముగా పూర్వపు వెండినాణెము. [Port., Malay]

taenia, n. (pl. ~*ae*). (Archit) స్తంభము యొక్క బోదె; (anat.) మెదడులో నాడా వంటి భాగము; గాయమునకు గుండ్రముగా కట్టు పట్టి; ఒకవిధమైన ఏలికపాము; (Gk & Rom. ant.) తల వెంట్రుకలను ఎత్తి కట్టెడు నాడా, తలనాడా. ~OID a. [L]

taffeta, n. సన్నని పట్టు లేదా నూలువస్త్రము.

taffrail, tafferel, n. ఓడ వెనుకభాగము చుట్టు ఉండు కమ్మి; (*-erel*), ఓడ వెనుకవైపు మీది భాగము. [Du.]

Taffy^1, n. (colloq.). Welshman.

taffy^2. See TOFFEE.

tafia, n. (W. Ind.). చెరకుపాలు, మడ్డి మొ. వానితో తయారుచేసిన సారాయి.

tag, n., & v.t. & i. 1. దారము కొనకు పెట్టిన కూచిలోహపు ముక్క. 2. boot ను బిగించు దారము. 3. విలాసము వ్రాసిన చీటి ముక్క. 4. వదులుగాఉన్న అంచు, చివర; గొర్రె దేహముపై ఉన్న ఉన్నికుచ్చు. 5. అనుబంధము; (theatr.) భరతవాక్యము; చర్వితచర్వణమగు ఉదాహరణము, ఎక్కువ వాడకములో ఉన్న పదబంధము, పల్లవి. 6. జంతువు తోక (కొన). 7. [perh. diff. wd]. ఒకడు తక్కినవారిని తరిమి పట్టుకొను బాల క్రీడ (*cross-, long,* etc., ~, ఆ క్రీడా భేదములు). 8. *~ *day,* = FLAG^4*-day*;

~*rag*, = RAG[1]~; ~*-sore*, గొర్రెలకు వచ్చు బొబ్బలవ్యాధి; ~*tail*, ఒకరకపు క్రిమి, ముఖస్తుతి చేయువాడు. **9.** vb. దారము మొ. వానికి లోహపు మొనను కూర్చు, సాహిత్యకృతికి అనుబంధముగచేర్చు. **10.** ఏదైన వస్తువును, ముఖ్యముగా లిఖిత గ్రంథమును మరొకదానితో చేర్చు, పద్యములను ప్రాస సమన్వితముచేయు, ప్రాసలను ఒకటిగా కూర్చు. **11.** (గొర్రెల) ఉన్నిని కత్తిరించు **12.** (colloq.). సమీపమున లేదా పట్టు విడువకుండ అనుసరించు. **13.** బాలక్రీడలో (తరుము బడువానిని) తాకు.

tagetes, n. పసుపు లేదా నారింజరంగు పూలు పూచు చేమంతిజాతి పూలమొక్క. [L]

tagger, n. కృదర్థములలో; also or esp.: tag అను బాలక్రీడలో తరిమిపట్టువాడు; (pl.) తగరపు పూతపూసిన లేదా పూయని (*black* ~*s*) పలుచని ఇనుపరేకు.

tahsil, n. తాలూకా; ~dar n., తాలూకాలో పన్ను వసూలుచేయు ఉద్యోగి, తహసీల్దారు. [Hind. & Arab.]

taiga, n. ఉత్తర సైబీరియాలోని సూదిఆకుల చెట్ల అడవి. [Russ.]

tail[1], n., & v.t. & i. **1.** తోక, వాలము, పుచ్ఛము, as *dog* WAG[1]'*s his* ~, *tail* WAG[1]'*s dog*,(*dog has his* ~ *between his legs*, భయపడినకుక్కతోకముడుచుకొన్నది); (fig) తోకముడుచుకొన్న వ్యక్తి; ~*s up*, (వ్యక్తులగురించి, fig.) మంచి ఉత్సాహముతో, హుషారుగా; *turn* ~, వెన్నిచ్చు, పరుగెత్తిపోవు; *twist the* LION'*s* ~, *drop pinch of* SALT *on* ~ *of*, PASHA *of three* etc., ~*s*. **2.** ఆకృతియందు లేదా స్థానమునందు తోకనుపోలిన వస్తువు, చివర, వెనుకగా, క్రిందుగా, అప్రధానముగా, తక్కువగాఉన్న భాగము, సన్ననిభాగము లేదా పొడుచుకొని వచ్చిన భాగము; ~ *of comet*, తోకచుక్కయొక్క చివరిభాగము, ~ *of the eye*, కంటికొన; ~ *(end) of procession* etc., ఊరేగింపు మొ. వాని చివరిభాగము; ~ *of the cricket XI*, క్రికెట్టు ఆటగాళ్ల జట్టులో చేర్పు తక్కువయినవారు; ~ *margin*, పుట అడుగుభాగము; *followed by a* ~ *of attendants*, సేవక పరివారముచే అనుసరింపబడిన; *at the* ~ (back) *of a cart*, బండి వెనుక; ~ *of a kite*, గాలిపటమునకు కట్టిన తోక; *cow's*-~, పగ్గము మొ. వాని ముడి వేసి వదలిన భాగము, ~ (= STEM[1]) *of musical note*, సంగీతస్వరమును సూచించెడి చిహ్నమునకు సంబంధించిన లంబరేఖ; ~ *of a* g etc., g మొ. అక్షరములయందలి పంక్తికి దిగువనున్న భాగము; ~ *of slate* or *tile* in roof, ఇంటి పైకప్పులో స్లేటు పలకయొక్క, పెంకుయొక్క వెలుపలికి కనిపించు తుది, ~ *of brick* or *stone* in wall, గోడలో వెలుపలికి కనిపించని ఇటుకయొక్క, రాతియొక్క తుది; ~ *of butterfly's wing*, సీతాకోకచిలుక రెక్కయొక్క వెనుకభాగమున పొడుచుకొని వచ్చిన సన్నని భాగము; ~ *of a gale*, హోరుమని గాలి వీచి ఆగిన సమయము; ~ *of a stream*, వేగముతోకూడిన ప్రవాహమును అనుసరించి ప్రశాంతముగా నుండు భాగము; ~ *of the trenches*(fortif.), ముందు పోవుచుండిన సైనికదళము త్రవ్విన గోతులు; *make* HEAD[1] *or* ~ *of*; PIG-TAIL. **3.** pl. = ~*-coat*, as *boys go into* ~*s at sixteen*. **4.** (నాణెమును ఎగుర వేసినపుడు) ~ or usu. ~*s*, బొరుసు. **5.** ~*-bay*, పంటకాలువకు కట్టిన మదుము; ~*-board*, కావలసినపుడు వేరుచేయుటకు, తగిలించుటకు వీలయిన బండి వెనుక భాగము; ~*-braid*, పావడ అంచుకు కుట్టినట్టిది; ~*--coat*, వెనుకవైపు క్రింది భాగమున కత్తిరించినట్లు కుట్టిన కోటు- ఉదయ సాయంకాలములందు ఉపయోగించునట్టిది; ~*-gate*, పంటకాలువలో క్రిందితూము; ~*-light*, రైలు, మోటారు మొ.వాని వెనుక అమర్చిన దీపము; ~ *piece*, అధ్యాయము మొ. చివర ఖాళీయున్నచోట అందమునకై ముద్రించిన బొమ్మ; కొన్ని తంత్రీవాద్యములలో తంతుల చివరలను చేర్చి బంధించిన ముక్కోణాకారపు కొయ్యముక్క; ~ *pipe*, కొళాయిలో లోనికి పీల్చుకొనుటకు అమర్చిన నాళము, చోషకనాళము; (v.t.) (కుక్కకు, fig. వ్యక్తికి) దేనినైనను అంటగట్టు; ~*--race*, నీళ్లలోని చక్రమును కదిలించు నీటి ప్రవాహము; ~*-spin*, (విమానము) వేగముగా క్రిందికి దిగు ఒక విధానము. ~ED[2], ~LESS, aa. **6.** vb. తోక అమర్చు, కట్టు. **7.** (పండ్ల) కాడలను తీసివేయు; మేక మొ. వాని తోక కత్తిరించు. **8.** (colloq.). నీడవలె అనుసరించు, తోకవలె అంటిపెట్టుకొని వెళ్లు. **9.** రెండు వస్తువులను కూర్చు, కలుపు. **10.** ~ *after*, వెన్నంటివెళ్ళు; ~ *away* or *off*, (of persons, dogs, etc.) వెనుకబడు, వెనుక నిలచి వేరయిపోవు ~ *in*, గోడ మొ.వాని లోనికి (కలప) ఒకచివరకు దూర్చి నిలుపు; ~ *to the tide*, ~ *up and down stream*, లంగరు వేసిన ఓడ అలలపోటుకు పైకి క్రిందికి కదలు.

tail[2], n. & a. (Law.) **1.** పరిమితస్వామ్యము (*in* ~,పరిమితస్వామ్యపు పరిషత్తుపైన); ఒక వ్యక్తికి, అతని వారసంతతికి మాత్రము పరిమిత స్వామ్యముగల ఆస్తి. **2.** adj. అట్టి పరిమితస్వామ్యముకల, esp. *estate* ~, FEE -~.

tailing, n. TAIL[1] క్రియార్థములలో; గోడలో మరుగుపడియున్న ఇటుక, రాయి, దూలముయొక్క అంచు; (pl.) ధాన్యము, ముడిలోహము మొ. వానిలో పనికిరాని భాగము· కాలికో ముద్రణలో మరక, లేదా ఇతరదోషము.

tailor, n. & v.i. & t. **1.** కుట్టుపనివాడు, దర్జీ (*the* ~ *makes the man*; *nine* ~*s go to a man*; *ride like a* ~, అడ్డదిడ్డముగ స్వారీచేయు); ~*-bird*, గూడు కట్టుటకై ఆకులను ఒకటితోనొకటిచేర్చి కుట్టినట్టి ఒకజాతి చిన్నపక్షి; ~*-made*, (esp. of woman's dress) తక్కువ అలంకారముతో, సరిగా అతికినట్లు కుట్టిన; ~*'s chair*, దర్జీవాడునట్లు నిర్మింపబడిన కాళ్ళులేనికుర్చీ; ~*'s cramp*, చేతివ్రేళ్ల తిమిరివాయువు; ~*'s twist*, దర్జీవాడు ఉపయోగించు పట్టుదారము. ~ESS[1], n. **2.** vb. దర్జీవాడగు, దర్జీవృత్తి అవలంబించు; ~ING[1] n.: ఉదుపులుకుట్టు (chiefly *in* p.p. as well -~*ed*).

tain, n. పలుచని తగరపురేకు, అద్దము వెనుకవైపు అమర్చిన మిక్కిలి పలుచని తగరపు రేకు. [F]

taint, n., & v.t. & i. **1.** మచ్చ, మరక, కళంకము, మాలిన్యము (lit. & fig.); చెడినస్థితి,సోకు(డు),as *there was a* ~ *of insanity in the family, the moral* ~ *had spread among all classes, without* ~ *of commercialism*. **2.** vb. (అంటుగొంది తనము మొ. దుర్నీతులను లేదా రోగమును ప్రవేశపెట్టు) వ్యాధిని సోకించు, వ్యాధిగ్రస్తమయిన, as ~*ed meat*, ~*s all it touches, meat will* ~ *readily in hot weather, his mind was* ~*ed*; ~*ed goods*, (పనివారల సంఘతత్వము) పని

పారశి సంఘమున సభ్యులు కానివారిని ... యాకికి నియమించుటచేత, అట్టి ఇతర కారణములచేత సంఘసభ్యులు ఏ పరిస్థితుల లోను ఎత్తుట మొ. కార్యములను చేయగూడని వస్తువులు. ~LESS, a., ~ lessLY² adv.

Taip-ing, Tae-, n. చైనాలో జరిగిన తిరుగుబాటు (1850-64)లో పాల్గొన్నవారిలో ఒకడు. [Chin.]

taj, n. మహమ్మదీయ ఫకీరు ధరించు పొడుగు టోపి. [Pers.]

take¹, v.t. & i. (*took*, ~*n*). I. సామాన్యార్థములు. 1. చేయి (చేతులు), ఇతర శరీరభాగము, పనిముట్టు మొ. వానితో తీసుకొను, పుచ్చుకొను, గ్రహించు, (lit. & fig.), పట్టుకొను, లాగుకొను, వశపరచుకొను, వెన్నంటియో హఠాత్తుగానో పట్టుకొను, ఆకర్షించు, జయించు, పొందు, as ~ *it between your finger & thumb, took him by the throat,* ~ *it up with the tongs,* ~ *the* BULL¹ *by the horns, deuce* ~ *it!,* ~BIT¹ *between teeth,* ~ *a fortress,* ~ *by* STORM, *took* 113 *prisoners, was* ~*n prisoner* or *captive, took his bishop* (at chess), ~ *the odd trick* (at cards), ~*s* (gains, recieves in payment) £ 40 *a week, took* (gained) *little by this move, took first prize,* ~ *the* CAKE or *biscuit* (sl.), *rabbit* ~*n in trap, took* (surprised, caught) *him in the act* or *at a disadvantage, was* ~*n ill* or colloq. *bad,* ~*n aback, what* ~*s* (captivates) *my fancy, was much* ~*n* (charmed) *with* or *by her manners, novel did not* ~ (become popular), *vaccine did not* ~ (operate). 2. (See also 9 below). స్వామ్యముపొందు, కొనుట మూలమున పడయు, ఉపయోగించు, వినియోగించు; ఉపకరణము, వస్తువు మొ.వాని రూపమున ఆవశ్యకమగు, as ~*s whatever he can lay his hand on, wish you would not* ~ *my bicycle,* ~ (assume or enjoy as one's right) *precedence, took his degree,* ~ORDER's, || ~ SILK, *shall* ~ *a holiday,* (cooking direction) ~*1 oz of curry-powder, do you* ~ (buy regularly, subscribe to) *Punch?, am not taking any* (sl.), decline offer, *took* (engaged) *seats in advance, must* ~ *lessons, lodgings, a taxi,* ~ *advice,* consult lawyer, etc., ~ (as instance) *the French Revolution, has* ~*n a partner, a wife,* (arch.) *took to* (as) *wife Jane smith,* ~ *a* BACK¹ *seat, took his seat on the* WOOL*sack, must* ~ *the liberty of differing from you, must* ~ *leave to differ, took a mean advantage, do not* ~ *advantage,* (avail yourself unfairly) *of his youth,* ~ *the opportunity, will* ~ (drink) *a cup of tea,* ~*s too much alcohol, theese things* ~ *time,* ~ *your time,* తొందరపడనక్కరలేదు; *it* ~*s a lot of doing,* (ఆపని చాల కష్టము); ~*s a poet to translate Virgil, transitive verbs* ~ *an object.* 3. తీసికొనిపోవు, కొనిపోవు, అందజేయు, వ్యక్తి మొ. నుండి తొలగించు, as ~ *the letters to the post, the dog for a walk, the children to the paintomime, the corckscrew from the shelf,* ~ *for a* RIDE, ~*s his readers with him,* పాఠకులను మైమరపింపజేయగలడు; ~ *him through* (make him read) *a book of Livy,* పుస్తకమును పఠింపజేయు; *took him into partnership,* ~*s all the fun out of it,* ~ *to* TASK, ~ *in hand,* చేయుటకు పూనుకొను, తొడగు, వ్యవహరించు, సంస్కరణాధికారములను నెత్తిమీద వేసికొను, (*the boy wants taking in hand,* పిల్లవానిని సరిదిద్దవలసియున్నది). 4. జబ్బు, జ్వరము మొ.వాని పొందు. 5. భావించు, అనుభవించు, వ్యవహరించు, అవకాశమిచ్చు, as ~ *offence, umbrage,* ~*a fancy to,* ~*s a pride in his work, a pleasure in contradicting,* ~ *a pity on him,* ~ *no notice,* ~ *heed, pains, trouble.* 6. విచారణ, కొలత మొ.వాని మూలమున వ్యక్తి యొక్క ఎత్తు, తూకము, ఉష్ణోగ్రత, విలాసము మొ. వాని నిర్ధారణచేయు. 7. ఊహించు, మనస్సునందు గ్రహించు, నిర్ధరించు, అర్థముచేసికొను, వివరించు, as *I* ~ *your meaning* or (arch.) *you, I* ~ *this to be ironical, I* ~ *it that we are to wait here,* ~ *person at his* WORD¹, *how would you* ~ (translate, interpret) *this passage?,* ఎట్లు అనువదింతువు, వివరింతువు; ~ *it for granted,* ఊహింపుము; *do you* ~ *me for a fool?* నన్నొక మూర్ఖునిగా తలంతువా? భావింతువా?. 8. ఒక ప్రత్యేకపద్ధతిలో గ్రహించు, భావించు, ఒక విషయమునుగూర్చి ఒక ప్రత్యేక దృక్పథమును పూను, as ~ *things coolly,* ~ *it easy, should* ~ *it kindly of you* (be obliged) *if you would answer my letter, must not* ~ *it ill of him,* (అతనిని నడవడిని అసహ్యించుకొనరాదని); ~ *to* HEART, ~ *as read,* పూర్వసమావేశ నివేదికను చదివినట్లుగానే భావించు. 9. అంగీకరించు, సమాధానపడు, అనుసరించు, గ్రహించు, ఎన్నుకొను, పొందు, as ~ *the offer,* ~ *what you can get. the bet was* ~*n,* ~*n & offered,* (abbr. *t.&o.*) *I took him* (his bet), *must take us as you find us, will* ~ *no nonsense, will not* ~ *this treatment, took it like a lamb, will not* ~ *a hint,* ~ *advice, you may* ~ *of from me* or ~ *my word for it,* నాకు బాగుగా తెలియును, నామాట నమ్ముము; ~*sides,* ఒక పక్షమును అవలంబించు, రెండు పక్షములలో ఒకపక్షమునందు చేరు; ~ *a different view,* ~*s its name from the inventor.* 10. చేయు, నడపు, నిర్వహించు, నిర్వర్తించు, బాధ్యతపూను, రాయబారముచేయు, వ్యవహరించు (*took a sudden leap, horse will not* ~ *the fence,* ~ *a walk,* || ~ *the mathematical tripos* ...లో పరీక్ష వ్రాయుము; ~ *the evening service,* నడపు; ~ *a glance round you, took a deep breath,* ~ *an oath.* 11. ఫోటో తీయు, ఫోటో తీసినపుడు బాగుగావచ్చు, as ~ *him in cap and gown, does not* ~ *well.* 12. గుర్తించు, నిర్లక్ష్యముచేయకుండు; ~-*aim,* గురిపెట్టు, గురిచూచు; ~*care,* జాగ్రత, నిర్లక్ష్యముచేయవలదు, తప్పవలదు; అమరికలో, తీర్మానించుటలో మెలకువతో ఉండు, (~*care!,* ~*care to leave plenty of room,* ~ *care not to wake the baby,* ~ *care how you speak* or *what you say to him;* ~ *care of,* బాధ్యతవహించు, పూను, చాలినంత అవకాశముఉండు, *వ్యవహరింపవలదు ఉండు; ~ *one's chance,* కార్యవైఫల్యమునకు సిద్ధపడియుండు; ~ *earth,* (of fox, etc., fig., of person, దాగికొను); ~EFFECT¹, EXCEPTION, HEART

(*of grace*), HOLD[2]; ~ *it* (colloq.), శిక్ష మొ. అనుభవించు; ~LEAVE[1] (*of*); ~ one's *life in* one's *hand*, ప్రాణమునకు తెగించు; ~ person's esp. God's *name in vain*, వ్యర్థముగా, అగౌరవముగా భగవన్నామమును చులకనగా వాడు; ~PART[1]; ~ *place*, సంభవించు; ~STOCK (*of, in*); ~ *the* WALL, ~ *the* WIND[1]. II. Spec. uses w. prepp., advv., & adv phrr., ఉపసర్గలు, క్రియావిశేషణములు, క్రియావిశేషణ పదలాభములతో ప్రత్యేక ప్రయోగములు. **1.** ~ *after*, వ్యక్తి యొక్క, ముఖ్యముగా తలిదండ్రులలో ఒకరి యొక్క పోలిక గలిగియుండు. **2.** ~ *back* (colloq.), మాటలను ఉపసంహరించుకొను, వెనుకకు తీసికొను. **3.** ~*down*, వ్రాసికొను, as ~ *down his name & address, took down the sermon in shorthand*, న్యూనపరచు, esp. person *down a* PEG[1] *or two*; ఆహారము మొ. వి అయిష్టముగా లేదా అతికష్టముమీద మ్రింగు; భవనము మొ.వాని పడగొట్టు, నిర్మూలించు. **4.** ~ *from*, సంకుచితముచేయు, తగ్గించు, బలహీనపరచు, as *such faults do not ~ from his credit as a historian*. **5.** ~ *in*, అంగీకరించు,స్వీకరించు, అతిథులు మొ. వాని సత్కరించి లోనికి తీసికొనిపోవు; ~ (lady) *in* (often *to dinner*), అతిథులు కూర్చుండు గదినుండి భోజనశాలకు పిలుచుకొనిపోయి ప్రక్కనకూర్చుండు; చాకిపని, కుట్టుపని, టైప్‌రైటింగు మొ. వి ఇంటిలోనే నిర్వహించుటకు స్వీకరించు; కలుపుకొనియుండు; ఉడుపు మొ. వి చిన్నవైనట్లు తగ్గించు, తెరచాపను ముడుచు; అర్థముచేసికొను; అసత్య వచనములనమ్ము; మోసముచేయు, వంచించు; ||చందాకట్టి (పత్రిక మొ. వి) పొందు; ~-*in* n., మోసము,దగా. **6.** ~ *into*: ~ *into* one's *confidence*, విశ్వాసపాత్రముగా ఒక విషయమును తీవ్రముగా నమ్ము; ~ *into* one's *head*, తీర్మానించు. **7.** ~ *off*, శరీరమునుండి (ఉడుపులు, టోపి మొ. వి) తీసివేయు, (~ *off* one's *hat, to* fig., మెచ్చుకొను, ప్రశంసాభావమును ప్రకటించు); తొలగించు, దూరమునకు కొనిపోవు, as *took him off to the station, took himself off*, వాడు తనంతట తానే వెళ్లిపోయెను; బాల్యములో కొంతభాగమును తీసివేయు; తప్పత్రాగు; అనుకరించి ఎగతాళి చేయు, వేషభాషలను అనుకరించు; దుముకు, పైకి ఎగురు, విమానము మొ. పైకి ఎగురు; ~-*off* n., పందెము మొ. వానిలో బయలుదేరుచోటు, (విమానము) ఆకాశమునందు ఎగురుట; (croquet) ఎదుటి ఆటగాని బంతిని తాకినను దానిని అంతగా కదలనీయక తన బంతిని ముందునకు పోవునట్లు కొట్టిన దెబ్బ. **8.** ~ *on*, బాధ్యతవహించు (పని మొ. వి); ~ *person on at golf, etc.*, అతనితో ఆ ఆట ఆడు; (colloq.) తీవ్రావేశమును ప్రదర్శించు, గగ్గోలుచేయు. **9.** ~ *out*, బయటికి తీసికొని పోవు, as ~ *him out for a walk; books must not be taken out of the library*; మరకలు మొ. వాని తొలగించు; (బ్రిడ్జి ఆట) క్రొత్త పందెము కాచి లేదా no trumps చెప్పి తన భాగస్థుని పందెమునుండి తొలగించు; ~ *the nonsense*, etc., *out of* person, దానినుండి గుణపడుచు, అప్పు మొ.వాని చెల్లించు; తీసిన గాయములు మొ.వానికి పరిహారము అంగీకరించు, as *took it out in cigars & drinks took it out of*, మీద పగ కలిగియుండు; - నుండి సంతృప్తి పడయు; బలమును పూర్తిగా ఉపయోగించుకొను, సేకరించు, సమ్మనులు మొ. జారీ చేయబడు. **10.** ~ *over*, పదవి, బాధ్యత మొ.వాని ఒకరితరువాత స్వీకరించు, వ్యాపారము మొ.వాని యాజమాన్యమును, స్వామ్యమును ఒకరితరువాత గ్రహించు; ~-*over bid*, కంపెనీమీద అజమాయిషీకిగాను అందలి వాటాలను కొనుగోలుచేయ సిద్ధపడుట. **11.** ~ *to*, ప్రారంభించు, అలవాటుపడు, as *took to humming a tune*, ~ *to bad habits*. **12.** ~ *up*, పైకెత్తు, ఇముడ్చుకొను, as *sponges ~ up water*, ~*s up all my time, my attention; train stops to ~ up passengers*; స్వాధీనములోనికి తీసికొను, (ఉపన్యాసకుని) అడ్డుతగులు, సరిదిద్దు, వృత్తి మొ.వాని కొనసాగించు, (విషయము, విచారణ) కొనసాగించు; వదలిపోయిన కుట్టు మొ.వాని సరిచేయు, బిగించు, అప్పు మొ.వాని మొత్తము సమకూర్చు; ~*up with*,—తో వ్యవహరించు; ~ *up the* CUDGELs, GAUNTLET[1], GLOVE; ~-*up*, n. (mech.) యంత్రములో దారము, పట్టీ, మొ.వాని బిగించుటకుసడలిన దారమును ఎత్తుటకు, (మగ్గముపై) పని ముగిసినపిదప బట్టి మొ.వాని చుట్టుటకు ఉపయోగించు ఒక పరికరము. **13.** ~ (*it*) *upon* or *on one to*, సాహసించు, ఊహించు, భావించు.

take[2], n. పట్టినది (వేట మొ.): (print.) ఒకసారి తీసిన కాపీ మొ. GIVE[2] & ~.

taker, n. కృదర్థములలో: ముఖ్యముగా పందెము ఒడ్డువాడు, as *no ~s, a few ~s at 5 to 4*.

takin, n. టిబెట్‌లో కొమ్ములుకలిగి నెమరు వేయునట్టి ఒక జంతువు.

taking[1], n. కృదర్థములలో; esp.: (pl.) వ్యాపారములో, లభించినపైకము, జమ అయిన పద్దులు; (arch.) చిత్తక్షోభము, వ్యాకులము, as *was in a great ~*.

taking[2], a. ఆకర్షణీయమయిన, మనోహరమయిన, మనస్సును ఆకట్టునట్టి, అంటుటవలన వ్యాపించెడి. ~LY[2]adv., ~NESS n.

talapoin, n. 1. సింహళము,సయాము మొ.దేశములలోని బౌద్ధసన్యాసి. 2. ఒకజాతికోతి. [Port.]

talaria, n. Pl. Mercury, Iris మొ. దేవతలకు చిహ్నమయిన రెక్కల పాదరక్షలు. [L]

talbotype, n. 1840 లో W.H. Fox Talbot అనునతడు కనిపెట్టిన, నేటికిని వాడుకలో ఉండు ఛాయాచిత్రగ్రహణ విధానము.

talc, n. & v.t. **1.** చదునైన, నున్నని, తరచు పారదర్శకమయిన,ఫలకములుగా లభించునట్టి, మృదుచాలకముగా ఉపయోగించునట్టి ఒక రకము మెగ్నీషియం సిలికేటు;(pop., commerc.) అభ్రకము, కాకి బంగారము, (esp.) మెరుగుపెట్టు ద్రవ్యముగా ఉపయోగము. **tal(c)KY[2]**, ~ OID; ~ OSE[1], ~ OUS, aa. **2.** v.t. ~ తో సంస్కరించు, మెరుగుపెట్టు [F, or med. L]

talcite, n. స్థూలముగను బరువుగను ఉండు talc భేదము.

talcum, n. = TALC; ~ *powder*, అలంకారార్థమువాడునట్టి సువాసనగలtalc.[med.L]

tale, n. **1.** యథార్థమయిన లేదా సాధారణముగా కల్పితమయిన - ముఖ్యముగా కల్పనాశక్తితో కల్పింపబడిన- కథ, కట్టుకథ (*tell him a ~, a true ~ of the Crusades, old wives' ~s, marvellous legendary ~s*; ~ *of a tub*, కాలక్షేపార్థమయిన కల్పితకథ, వేదరాశి పెద్దమ్మకథ; TELL *the* ~; *prefer to tell my own* ~, నాకు తెలిసినసంగతి చెప్పెదను; *thing tells its own* ~, దానికి వ్యాఖ్యానమేమియు అవసరములేదు, విషయము స్పష్టముగానే యున్నది. **2.** నిజమో, అబద్ధమో దురుద్దేశ

ముతో చేయు ప్రచారము, చాడీ, as *all sorts of ~s will get about, if all ~s be true* (esp. as preface to scandal); *tell ~s (out of school)*, రహస్యముగా ఉంచదగిన విషయమును దురుద్దేశముతో వెల్లడిచేయు; *~-bearer*, చాడీకోరు, చాడీలు చెప్పువాడు; *~ bearing* a. & n.; *~teller*, కథలు లేదా చాడీలు చెప్పువాడు. 3. || (arch., rhet., poet.). సంఖ్య మొత్తము లెక్క, as *the ~ is complete, shepherd tells his ~* (of sheep).

talent, n. 1. సహజశక్తి, ప్రతిభ, ప్రతిజ్ఞ, భగవత్ప్రసాదముగా లభించిన సామర్థ్యము, (సంగీతము మొ.వానియందు పనియయినను చేయుటకును) మహాధీశక్తి. ~Ed², ~LESS, aa. 2. మేధావులు, ప్రజ్ఞావంతులు, as *all the ~ of the country, looking out for local ~, ministry of all the ~s*; (sport sl.) *the ~*, స్వయంనిర్ణయము చేయగలవారు. 3. ప్రాచీన గ్రీకులు, రోమనులు, అస్సీరియనులు మొ.వారి భిన్నభిన్నములగు మూల్యములుకలిగిన క్రికెట్ ఆటను ఆడువారికి చక్కగా ఆడినందులకు బహుమతిగా ఇచ్చునట్టి అదనపు ధనము.

tales, n. (law). న్యాయస్థానమున నియమితులయిన పంచాయతీదారులను పిలువనంపు ఆజ్ఞాపత్రము; అట్లు పిలువనంపబడు జూరి సభ్యుల పట్టీ; *pray a ~*, పంచాయతీదారుల సంఖ్య తక్కువయినపుడు ఆ లోటును భర్తీ చేయుమని అర్థించు; *~ man*, అట్లు పిలిపింపబడిన వ్యక్తి. [L]

Taliacotian, a. *~ operation*, భుజము లేదా నుదురునుండి కోసిన చర్మపు ముక్కచే క్రొత్త ముక్కును ఏర్పరచునట్టి శస్త్రచికిత్స, నాసాచికిత్స.

talion, n. దెబ్బకుదెబ్బ, ప్రతిక్రియా సిద్ధాంతము (see *Lev.* xxiv. 20). talionIC a.

taliped, a. & n. 1. (పుట్టుకనుండియు) పొట్టపాదముకల (ప్రాణి, వ్యక్తి); (zool., దేవాంగపిల్లి మొ.వాని) ఎక్కువగా వంకలు తిరిగిన పాదము (కల). 2. n. ఆ లక్షణము గల వ్యక్తి లేదా జంతువు.

talipes, n. వక్రపాద(త్వ)ము, వక్రపాద నిర్మాణము. [mod. L]

talisman, n. రక్ష, తాయెత్తు, అద్భుతశక్తి కలది; (astrol.) మంత్రశక్తికల ఆకారమును లేదా అక్షరములను చెక్కియున్న- ధరించు వానికి మేలు కలిగించునట్టి యంత్రము. talismanIC a. [F, = Sp., Port.]

talk, v.i. & t., & n. 1. మాటలాడు, సంభాషించు, చెప్పు, as *was ~ing with* or *to a friend, what are you ~ing about ?*, ~ BIG, TALL, *people will ~*, లోకము చెడ్డగా మాటలాడవచ్చును, *now you're ~ing* (sl. = దానిని నేను మనసార ఆహ్వానింతును), *you can't ~* (colloq. = నీవు చాల చెడ్డవాడవు); నిస్తంత్రీ పద్ధతిలో వార్తలను ప్రసారముచేయు. 2. మాటలాడు శక్తిని కలిగియుండు, as *child is learning to ~, parrots can ~*; అతిగా దానిని (మాటలాడు శక్తిని) ఉపయోగించు, *always ~ing*. 3. వ్యక్తముచేయు, పలుకు, చర్చించు, as *you are ~ing nonsense, ~ treason, philosophy*, SHOP, *~*(cold) turkey* (colloq.), నిజముచెప్పు. 4. ఒక భాషను వ్యవహరించు, as *they were ~ing French*. 5. మాటలాడుట మూలమున ఒక ప్రత్యేకస్థితి మొ.వానికి తెచ్చు, as *~ed himself hoarse; ~* person *round*, (వ్యక్తికి) నచ్చచెప్పు, మాటాడి ఒప్పించు; *~ed him out of his resolution*, మాటలాడి అతడు తన నిశ్చయమును మార్చుకొనునట్లు చేయు; *~ed him into his grave*, మాటాడిమాటాడి అతనిని చంపెను; *would ~ the hind leg off the donkey*, అతడు వదరుబోతువలె అతిగా మాటలాడును. 6. *~ about*, చర్చించు, as *do not want to be ~ed about*, ఊహాగానము నకు గురియగుటకు ఇష్టములేదు; *~ at*, గోష్ఠిలో ఒకనితో మరొకరిని గూర్చి అతని చెవిన బడునట్లుగా చెడ్డగా మాటలాడు, ఒకని పరోక్షమున అతనిని గూర్చి చెడ్డగా మాటలాడు; *~ away*, మాటలతో కాలము వెళ్లబుచ్చు; *~ back*, ఎదురుతిరిగి బదులుచెప్పు; *~ down*, ఎక్కువ గట్టిగా మాటలాడి ఎదుటివానిని మాటలాడకుండజేయు, నోరుమూయు, నేలమీదినుండి నిస్తంత్రీ మూలముగా ఉత్తరువులను పంపి విమానమును క్రిందికి దింపు; *~ of*, చర్చించు, తెలుపు, as *~ing* (while we are on the subject) *of muffins, what time do you have tea ?*, కార్యముచేయు అభిలాషను తెలుపు;|| *~ out*, శాసనసభలోసభ లేచువరకు ఉపన్యసించి బిల్లు, తీర్మానము మొ. వాని (ఆమోదము పొందనీయకుండచేయు); *~ over*, సుదీర్ఘముగా, వివరముగా చర్చించు, తన మాటలచేత ఎదుటివానిని అనుకూలునిగ చేసికొను; *~ round*, ఒక నిర్ణయమునకు రాకుండ సుదీర్ఘముగా చర్చించు, also *~* over (person); *~ through* one's *hat* (sl.), అతిశయోక్తులుచెప్పు, కోతలు కోయు; *~ to*, (ఒకనితో) మాటలాడు, (colloq.) ఆక్షేపించు, మందలించు; *gave him a ~ing-to*; *~ up*, ఆసక్తిదాయకముగా చర్చించు. ~ER² n. 7. n. సంభాషణ, as *let us have a ~*, SMALL, TABLE-, TALL, *~, it will end in ~*, వట్టిమాటలే కాని పని జరుగదు; సంభాషణశైలిలోఉన్న (రేడియో మొ.) ప్రసంగము, సంభాషణ విషయము, as *they, their quarrels, are the ~ of the town*.

talkative, a. ఎక్కువగా మాటలాడునట్టి, వాచాలుడయిన, వదరుబోతయిన.

talkee talkee, n. ఎడతెగని సంభాషణము, నీగ్రోలు మొ.వారు మాటలాడు వచ్చియు రాని ఇంగ్లీషు.

talkie, n. (sl.). = SOUND²-*film*, మాటలాడు చలనచిత్రము.

talking, a. కృదర్థములలో; ముఖ్యముగా : మాటలాడు శక్తికల, as *~ parrot*; భావగర్భితమయిన, అర్థపూర్ణమయిన, as *~ eyes*.

tall, a. & adv. 1. (Of person) సామాన్యస్థితికంటె ఎత్తయిన; (of tree, steeple, mast, etc.) మామూలుకంటె లేదా పరిసరము అందున్న వస్తువులకంటె ఎత్తయిన; నిర్దిష్టమయిన ఎత్తుగల, as *he is six feet ~*, (now usu. *high*), *how ~ is it ?*; *~ boy*, || పడుకగదిలో ఉండు 5 అ. లేదా అంతకంటె ఎత్తయిన మేజా; ఒకరకపు పొగగొట్టము; (sl.) అపరిమితమయిన, డంబముతోకూడిన, అధికమయిన, as *a ~ story, ~ talk, a ~ order*; అపరిమితముగా, అన్యాయముగా అడుగుట. 2. adv. (sl.). డంబముగా, as *talk ~*, డంబములు పలుకు. ~NESS n.

tall(l)age, n. (hist.). 14వ శతాబ్దములో తొలగింపబడిన పన్ను విధానము.

tallith, n. ముఖ్యముగా ప్రార్థన సమయమున యూదులు ధరించురుమాలు. [Heb.]

tallow, n. & v.t. 1. మిక్కిలి గట్టియైన, మిశ్రణశక్తి తక్కువగాకల (ముఖ్యముగా జంతువుల) క్రొవ్వును కరగించుటచేత ఏర్ప

డిన పదార్థము, క్రొవ్వువస్తువులు, సబ్బు మొ. తయారుచేయుటకు వాడునది; *vegetable* ~, అట్లువాడు వృక్షసంబంధమయిన క్రొవ్వు; ~*-chandler,* క్రొవ్వువస్తువులను తయారుచేయువాడు, విక్రయించువాడు; ~ER[1], n.; ~*-drop,* ఒకవైపు లేదా రెండువైపుల ఉబ్బుగా ఉండునట్లు రత్నములను సానబెట్టు ఒక పద్ధతి; ~*-face,* కాంతిహీనుడయిన వ్యక్తి, పాలిపోయినవ్యక్తి; ~*-tree,* వృక్షసంబంధమయిన క్రొవ్వుపదార్థము నిచ్చెడు చెట్లజాతులు. ~ISH[1], ~Y[2], aa. 2.v.t. చమురురాచు; (గొర్రెలను) క్రొవ్వెక్కునట్లు చేయు.

tally, n. & v.t. & i. **1.** తగాదా లేకుండ లెక్కలు సరిచూచుకొనుటకు వీలుగా పలక మీద V ఆకారముతో గుర్తులుంచి ఆ పలకను మధ్యభాగములో చీల్చి ఇరుపక్షముల వారును ఆ రెండు చెక్కలను తీసికొనునట్టి చెక్కపలక, లెక్కపెట్టుటకై గణితుడు గీతలు గీసిన కొయ్యపలక; అట్లుఉంచిన పలకలెక్క, ఎన్నిక, గణన; నిర్దిష్టసంఖ్యలో వస్తువులను ఇచ్చినట్లు, పుచ్చుకొనినట్లు నమోదు చేయునపుడు వేసిన గురుతు, ఒక ప్రమాణముగా ఉపయోగించు అట్టి సంఖ్య as *buy goods by the* ~ (dozen, hundred etc.); (సరకుల సంఖ్యను గట్టిగా లెక్కించునపుడు సంఖ్యాసరణిలో చివరి సంఖ్య వచ్చునపుడు) చెప్పు మాట 16, 18, ~ (20), 96, 98 ~ (100); టిక్కెట్టు, చీటి, గురుతు పట్టుటకు వీలుగా ఒక వస్తువునకు తగిలించిన-పేరు మొ. వివరములతోకూడిన కొయ్య లేదా లోహము లేదా కాగితముతో తయారుచేసిన చీటి బిళ్ల, as *horticultural tallies,*తోటలోని మొక్కలకు కట్టిన చీటీలు; సంప్రదించునది, బదులయినది, రెండవప్రతి. **2.** ‖ ~ *man,* అట్టి చీటిలను పెట్టుకొన్నవాడు; ~*-sheet,* లెక్కల గుర్తు వ్రాసిపెట్టిన కాగితము; ‖ ~*-shop,* వస్తువులను మాదిరిచూపి అమ్మెడి కొట్టు; ‖ ~*-system, trade,* తక్కువకాలపు అప్పుమీద ఖాతాపెట్టి వస్తువులను విక్రయించి చేయు వ్యాపారము. **3.** vb. లెక్కలు సరిచూచు; (naut.) పగ్గము బిగించు, లెక్కలు సరిబడు, as *goods do not* ~ *with invoice.* tallIER[1] n.

tally-ho, int., & n., v.t. & i. **1.** వేటగాడు వేటకుక్కలను నక్కలమీదికి ఉసిగొల్పుచు వేసెడి కూత, కేక. **2.** vb. అట్టి కూతలతో (వేటకుక్కలను) ఉసిగొలుపు, అట్టి కేకవేయు.

talma, n. 19 వ శతాబ్ది పూర్వార్థములో స్త్రీ లేదా పురుషుడు పైన కప్పుకొను వస్త్రము.

talmi-gold, n. బంగారు పూతపూసిన ఇత్తడి, గిల్ట్ (చేసిన) ఇత్తడి. [F]

Talmud, n. యూదుల ధర్మశాస్త్రము. TalmudIC(AL), aa. [late Heb.]

Talmud|ist, n. యూదుల ధర్మశాస్త్రపు సంకలనకర్త, అనుయాయి లేదా (now usu.) యూదుల ధర్మశాస్త్ర కోవిదుడు. ~ist-IC a.

talon, n. **1.** (ముఖ్యముగా హింస్ర పక్షి యొక్క) గోరు, పంజా. **2.** పంచిన తరువాత మిగిలిన పేకముక్కలు. **3.** బీగము (తాళము) లో బీగపుచెవి ఉంచి నొక్కిబీసెడి చిన్న గడియ భాగము; ఒకరకమయిన నిర్మాణము; కత్తి అంచుయొక్క మూలము. ~ED[2] a.

taluk, -ook,n. పన్నువసూలు విషయమైన ఒక ప్రాదేశిక విభాగము;~*dar,*ఆ పన్ను వసూలు చేయుఉద్యోగి, తాలూకా యజమాని.[Hind.]

talus, n. (pl. *-li*). **1.** (Anat.) కాలి చీలిమండ (-ఎముక); స్థూలపాదము. **2.** గట్టునకు లేదా ఒడ్డుకు కట్టిన వాలుగోడ; (geol.) కొండ అంచులలోని ఏటవాలుభాగము. [L]

tamandua, tamanoir, nn. చీమలను తినెడి మృగముల జాతులు, ఎలుగుబంటి జాతులు.

tamarack, n. అమెరికాలోని ఒకరకపు చెట్ల జాతులు, esp. = HACKMATACK.

tamarin, n. ద. అమెరికాలోని కుచ్చుతోకగల కోతుల జాతులు. [F]

tamarind, n. చింతచెట్టు, చింతపండు; ~-*-fish,* చింతపండువేసి చేసెడి చేపలకూర.

tamarisk, n. ఒకరకపు మొక్క; *common* or *French* ~, ఈకలవంటి కొమ్మలు, తెల్లని లేదా ఎర్రని పువ్వులుగలిగి సముద్ర తీరమున పెంచదగిన ఒక సతత హరిత గుల్మము.

tamasha, n. (Anglo. -Ind.). తమాషా, వినోదము, వేడుక, ప్రదర్శనము [Arab.]

tambour, n., & v.t. **1.** మద్దెల, మృదంగము, రంగుదారములతో పువ్వులు కుట్టుటకు పట్టుగుడ్డ పరచి బిగించెడి గుండ్రని చట్రము, అట్లు పువ్వులుకుట్టిన పట్టుగుడ్డలు; (archit.) స్తంభములలో అమర్చు వలయాకారపు శిల; వలయాకారపు నిర్మాణభాగము; క్రైస్తవ దేవాలయపు వసారా మొ. వానిలో గాలి రాకుండ చేయు మడత తలుపులుగల భాగము; మృదంగ ధ్వనిచేయు మత్స్యజాతులు; మద్దెల ఆకారములోనున్న చేపల రకములు; (fortif.) కమ్ములు, గూటములు నాటి ప్రత్యేకించిన రోడ్డు, గేటు మొ. **2.** అలంకరించు, గుడ్డలపై పూవులుకుట్టు. [F]

tambourin, n. Provence లో వాడుకలో నున్న ఒక సన్నని, పొడవయిన మృదంగము, మద్దెల; ఈ మృదంగ వాద్యముతో కూడిన నృత్యము, దానికి సమకూర్చు సంగీతము.[F]

tambourine, n. **1.** గిలకల తప్పెట, కొయ్య లేదా లోహపు గుండ్రని చట్రమునకు ఒక వైపున చర్మమును బిగించి, శబ్దించెడి లోహపు బిళ్ళలను చుట్టు అమర్చిన ఒక చిన్న వాద్యము, ఖంజీరా. **2.** ఆఫ్రికాలోని ఒక రకము పావురము.

tame, v.t. & a. **1.** (జంతువులు మొ.) మచ్చిక చేయు, (వ్యక్తులు మొ.) లోబరుచుకొను, వశపరచుకొను. tam(e)aBILITY, tam(e)-ableNESS, (-)tamER[1], nn., tam(e)-ABLE, ~LESS (poet.), aa. **2.** adj. మచ్చికయైన, సాధువయిన (~*cat,* fig., అంటిపెట్టుకొని తిరుగు వ్యక్తి); (colloq. భూమి, చెట్లు మొ.) సాగు చేయబడిన, సాగుబడి చేసి ఉత్పత్తిచేసిన; వశవర్తియైన, నిరుత్సాహియైన, నిస్సత్త్వమయిన, నిస్సారమయిన, సామాన్యమైన, as *the* ~*st o slaves,* ~ *acquiescence, scenery, description.* ~LY[2] adv., ~NESS n.

Tamil, n. దక్షిణ ఇండియాలో, సింహళ దేశములో నివసించు ఒకజాతి ప్రజలకు చెందిన వ్యక్తి, వారి భాష, తమిళభాష, అరవము. TamilIAN a.

Tammany, n. న్యూయార్కులో ~ *Hall,* అను భవనము కార్యాలయముగా గల ప్రజాస్వామ్య పక్షము(తరచు రాజకీయమయిన అవినీతినిర్వహింపచేయుప్రయోగము).~ISM n.

tam-o'-shanter, tammy, n. కనుబొమలవరకు వచ్చెడి గుండ్రని నూలు లేదా ఉన్నిటోపి.

tamp, v.t. రాళ్ళు మొ.వానికి ప్రేలుడు మందు పెట్టినపుడు అత్యధికమైన ఒత్తిడి కలుగుటకు ప్రేలుడు రంధ్రమునకు బంకమట్టి దట్టించి మూయు; ~ING[1](3) n.; (రోడ్డుమీద కంకర మొ.వి) దిమ్మిసవేయు; ~ER[1] (1,2) n.; (also) ఇటుకలు పేర్చువాని ఉపకరణము.

tampan, n. దక్షిణ ఆఫ్రికాలోని ఒక విషకీటకము.

tamper, v.i. ~ *with*: అనావశ్యకముగా జోక్యము కలిగించుకొను, అక్రమముగా ఇతరుల వ్యవహారములలో ప్రవేశించు, అధికప్రసంగముచేయు; (వీలునామా, వ్రాతప్రతి మొ. వానిలో) అక్రమముగా, అధికారము లేకుండదిద్దు; రహస్యమైన లేదా అక్రమమైన పలుకుబడిని ఉపయోగించు, లంచమిచ్చు, లంచము తినిపించు. ~ER[1] n.

tampion, n. తుపాకి గొట్టమునకు బిగించెడి కొయ్య బిరడా; ఊదెడు వాద్యమునకుండు బిరడా.

tampon, n., & v.t. 1. రక్తస్రావమును నిలుపుటకు ఉపయోగించెడి మూత; కేశములను బిగించి సిగచుట్టుటకు వాడెడి చిన్న మెత్త. 2. v.t. (గాయము మొ.వి) ~తో మూయు.

tamponade, n. గాయము మొ.వానికి tampon ఉపయోగించుట. tamponAGE, tamponMENT, nn.

tamtam. See TOMTOM.

tan[1], v.t. & i., & n. & a. 1. పచ్చితోలు రసాయనిక ప్రక్రియకు లోనుచేసి ఉపయోగకరమైన చర్మముగా తయారుచేయు; ~nABLE a., ~nAGE(3), ~ner[1], ~nERY(2,3), nn.; ఎండ తగులునట్లు చేయుటచే గోధుమరంగు కలుగునట్లుచేయు, గోధుమరంగు ఏర్పడు; ఇమిడేపను పాలరాయి, వలలు మొ. వి గట్టిపడునట్లుచేయు; (sl.) కొట్టు, చితుకగొట్టు. ~nING[1](1) n. 2. n. పచ్చితోళ్ళను పదునుపెట్టుటకై వాడు చెట్ల బెరడు, ఆ బెరడు రంగు, ఎండకు కమలిన చర్మపురంగు; *the* ~ (sl.), సర్కస్సు, గుర్రపుస్వారి నేర్పెడు పాఠశాలా ప్రదేశము; (also *spent* ~), రోడ్డు మొ.వానికి ఉపయోగించెడి tannic acid ను తయారుచేసెడి బెరడు; ~*-balls* (of spent ~), ద్రవముతీయగా మిగిలిన బెరడు, వంటచెరకుగా ఉపయోగము; ~*-liquor, -ooze, -pickle,* పచ్చితోళ్ళను నానబెట్టెడి ద్రవము; ~*-yard,* ~-nery. 3. adj. బెరడురంగుగల, BLACK[1] & ~.

tan[2]. See TANGENT.

tana, tanna, n. ఇండియాలో సైనిక నిలయము, ఠాణా, రక్షకభట స్థావరము (పోలీసు స్టేషను): *tan(n)adar,* అందులో ప్రధానోద్యోగి. [Hind.]

tanagier, n. అమెరికాదేశమునకు చెందిన ఉజ్జ్వల పక్షములుగల పక్షిజాతులు. ~rINE[1], ~rOID, aa. [Braz.]

Tanagra, n. పురాతన గ్రీకుదేశములోని Boeotia పట్టణము;(~*statuette, figurine*), ~ వద్ద లభించిన terracotta ప్రతిమ (చిన్న విగ్రహము), అట్టి ఇతర ప్రతిమలు.

tandem, adv., n., & a. 1. (బండికికట్టిన గుర్రములు) ఒకదానివెనుక నొకటిగానున్న; *drive* ~, (అట్లు బండికికట్టిన గుర్రములతో). 2. n. అట్లు కట్టిన గుర్రముల బండి; ఒకరి వెనుక మరియొకరుగా ఇద్దరు లేదా అంతకంటె యెక్కువమంది కూర్చుండుటకు సీట్లుగల సైకిలు లేదా మూడుచక్రముల బండి. 3. adj. (సైకిలుకు సంబంధించి) అట్టి యేర్పాటు చేసియున్న. [L]

tang[1], n., & v.t. 1. పిడిలోనికి పోయెడి, ఉలి మొ.వాని మూలము, కొనదేలిన భాగము. 2. ఘాటైన వాసన, రుచి, విశిష్టలక్షణము, గుణము. ~Y[2] a. 3. v.t. ఘాటుకలిగించు, ఘాటు వచ్చునట్లుచేయు.

tang[2]. n. కొన్ని రకముల సముద్రపు పాచి, నీటిమొక్కలు. [Scand.]

tang[3], v.t. & i., & n. 1. ఠంగుమని, ఠంగుమని పెద్ద ధ్వనియగు, చేయు, (తీగెను మీటినట్లు) టంకారముచేయు, వినిపించు, (t.& i.); లోహపు ముక్కలను తాటించుటచే శబ్దము కలుగునట్లుచేసి తేనెటీగలను గూటికి చేరునట్లు చేయు. 2. (తీగెను మీటినపుడు కలుగు) టంకార ధ్వని.

tangent, a. & n. 1. ఒక (వక్ర) రేఖనయినను, ఉపరితలమునయినను ఒక బిందువునందు స్పృశించునట్టి, దానిని కత్తిరించనట్టి. 2. n. అట్టి రేఖ, స్పర్శరేఖ; *fly, go, off at a* ~, ప్రవక్తవిషయము, ఆలోచనాధోరణి మొ.వి వదలి తటాలున వేరుదారిలోపోవు, పూర్వాపర సంబంధము లేకుండపోవు; (trig., abbr. *tan*) ~ *of an angle,* లంబకోణ త్రిభుజమునందు లంబరేఖకు భూమికి నడుమనున్న నిష్పత్తి. 3. ~*-balance,* స్పర్శకతక్కెడ, తక్కెడ బద్ద యొక్క స్థితినిబట్టి తూకమును చూపునట్టి ఒకరకము తక్కెడ. tangENCY n., tangentIAL a., tangentialLY[2] adv.

Tangerine, a. & n. Tangier కు సంబంధించిన (వ్యక్తి, Tangier నివాసి); ~ *(orange),* చదునుగానుండు చిన్న నారింజరకము.

tanghin, n. Madagascar లో విషపూరితమయిన పప్పుగల పండ్లనిచ్చెడి ఒక చెట్టు. పూర్వము ఈ పండ్లను కఠినశిక్షలయందు వాడెడివారు. [F]

tang|ible, a. స్పర్శవలన తెలిసెడు, స్పర్శవేద్యమయిన, నిష్కృష్టమయిన, స్పష్టముగా స్ఫుటముగా తెలిసెడి, వాస్తవమయిన,as ~*-ible advantages, scheme, distinction;* (law) దైహికమయిన, శారీరకమయిన.~iBILITY, ~ibleNESS, nn., ~ibLY[2] adv. [F, or LL]

tangle[1], v.t. & i., & n. 1. (దారములు, తలవెండ్రుకలు మొ.) చిక్కుపడు, చిక్కుపడజేయు, పేనుకొను, జడలుకట్టు, ముడిపడు, చిక్కులోపెట్టు, చిక్కులోతగిలించు, చిక్కులోపడు, చిక్కుపెట్టు, చిక్కుజేయు, as *a ~d affair;* *~ *foot* (sl.), విస్కీలేదా ఘాటైన మత్తుపదార్థములు. 2. n. చిక్కుపడిన దారములు మొ.వాని ఉండ, చిక్కుపరిస్థితి, అవ్యవస్థ, as *skein, business, is in a* ~; సముద్రములోని సూక్ష్మప్రాణులను పట్టుకొనుటకు ఉపయోగించెడి వలవంటి సాధనము. ~SOME, tanglY[2], aa.

tangle[2], n = TANG[2].

tango, n. (pl. ~*s*), & v.i. దక్షిణ అమెరికాకు చెందిన ఒకరకపు నృత్యము; (v.i.) అట్టి నృత్యముచేయు. [Sp.]

tangram, n. కలిపినపుడు వివిధములయిన రూపములు వచ్చునట్లుగా ఒక చదరమును ఏడు ముక్కలుగా కోసియున్నట్టి చైనాదేశపు ఆట వస్తువు.

tanist, n. (hist.). Celtic నాయక వంశమున వారసుడు,ఆ జాతికి చెందిన వృద్ధగాత్రుడు.[Ir.]

tanistry, n. Celtic ప్రభువు వారసుని అతని కుటుంబమునుండియే ప్రజలు ఎన్నుకొనుపద్ధతి. ఈ ఆచారము James I కాలమున ఐర్లండ్‌లో రద్దు చేయబడినది.

tank, n. 1. ద్రవము, వాయువు మొ.వాని నిలువచేయు పెద్ద తొట్టి; రైలు ఇంజనుకు సంబంధించిన నీళ్ళ బాగు; చెరువు, తటాకము, కొలను. 2. (mil.). తుపాకులు అమర్చిన యుద్ధవాహనము, (~*-buster,* sl., తుపాకులున్న యుద్ధవాహనమును ఎదుర్కొను విమానము). 3. ~ *drama* (theatr. sl.),నీటిలో మునిగిపోవుచున్నవారిని రక్షించుట మొ. దృశ్యములను చూపుటకై రంగస్థలమును జలమును ఉపయోగించెడి అద్భుతావహ నాటకము; ~ *engine,* నీళ్ళకు, బొగ్గుకు వేర్వేరు భాగములున్న రైలు ఇంజను.

tankage, n. తొట్టెలలో జలము నింపియుంచుట (దానికిచెల్లింపవలసినరుసుము). తొట్టె(ల)లో నింపినదాని ఘనపరిమాణము; పనికిరాని క్రొవ్వు మొ.వాని నుండి లభించెడి ఒకరకము ఎరువు.

tankard, n. (సాధారణముగా వెండి మొ.వానితో చేసిన) పిడియు, మూతయు కల జాడీ ఆకారము నుండు పానపాత్ర; అట్టి పాత్రలో ఉండు పానీయము మొత్తము, as *a ~ of ale*; COOL[1] ~; ~ *turnip*, నేలమీద ఎత్తుగా పెరుగు నిడుపైన ఒక దుంపజాతి.

tanker, n. నూనెలు మొ.వాని టోకు రవాణాకు ఉపయోగించెడి పెద్ద తొట్టె అమర్చిన ఓడ, మోటారు లేదా రైలు:పాలు మొ.వాని రవాణాకు ఉపయోగించెడి పెద్ద తొట్టె కల వాహనము; ఆకాశమున పయనించెడి విమానములకు ఇంధనమును అందించు విమానము.

tanner[1]. See TAN[1].

|| **tanner**[2], n. (sl.). ఆరు పెన్నీల నాణెము.

tann|ic, a. oak మొదలయిన వృక్షములనుండి తీసి తోళ్ళు పదునుచేయుటకు ఉపయోగించెడి బెరడుకు సంబంధించిన; ~*ic acid* (also ~IN n.), పై బెరడునుండి తీసి తోళ్ళు పదును చేయుటకు, సిరా, ఔషధములు మొ. తయారుచేయుటకు ఉపయోగించెడి జిగట పదార్థము. ~ATE[1](3) n. (chem.), ~i-FEROUS a.

tanrec. See TENREC.

tansy, n. ఘాటయిన వాసనతో సన్నని వళ్ళవలె చీలిన ఆకులు, పసుపుపచ్చని పూవులు కలిగి ఔషధములకు, వంటకు ఉపయోగపడెడి ఒక గుల్మము.

tantaliz|e, -is|e, v.t. (వ్యక్తిని) ఆశలతో వేధించు, నిరంతరము దాదాపు నెరవేరినట్లే కనిపించు ఆశలతోను, చేజిక్కినట్లే అనిపించు వస్తువుతోను, అసంపూర్ణమయిన వర్తమానము మొ.తోను (వ్యక్తి మొ.వాని) వేధించు, పీడించు. ~ATION n., ~ingLY[2] adv.

tantalum, n. వేడిని, ఆమ్లముల చర్యను తీవ్రముగా ప్రతిఘటించెడి అరుదైన తెల్లని ఒక లోహపదార్థము, విద్యుద్దీపములలో కాంతి నిచ్చు తీగలకు ఉపయోగించెడి ఒక లోహము.

Tantalus, n. 1. (Gk myth.). త్రాగ దలచినపుడెల్ల క్రిందికి తగ్గుచు, తక్కిన వేళల చుబుకముదాక ఉండెడి నీళ్ళలో నిలబడునట్లు Tartarus లో శిక్షింపబడిన Zeus కుమారుడు. 2. (*t* ~). నీళ్ళతోడి జాతులు; గ్రహింపదగినట్లుగా కన్నులకు అగపడుచుండియు, గ్రహించుటకు వీలులేకుండ తాళము వేసి లోన భద్రముచేసిన మద్యపాత్రములకు స్టాండు. 3. ~-*cup*, జలప్రవాహమునకు సంబంధించిన siphon సిద్ధాంతమును తెలుపుటకు ఉపయోగించెడి వ్యక్తి బొమ్మతోనున్న పాత్రము.[L]

tantamount, a. సమానమైన, తుల్యమైన, ప్రాయమైన, as *his message was ~ to a flat refusal*.

tantara, n. కొమ్ముబూర లేదా బాకా పలుమారులు ఊదినపుడు కలుగు ఘోష, ధ్వని పరంపర.

tantivy, n., a., adv., & v.i. (arch.). 1. వేటగాండ్ర కేక, అరుపు; శీఘ్రచలనము; దౌడు, దూకు. 2. adj. శీఘ్రమయిన, వేగముతోకూడిన. 3. adv. వేగముగా, శీఘ్రముగా. 4. v.i. వేగముగాపోవు, పరుగెత్తు, దౌడుతీయు.

tantra, n. తంత్రగ్రంథము, సంస్కృత మత గ్రంథములలో ముఖ్యముగా తాంత్రిక విద్యకు సంబంధించినది. tantrISM(3), tantrIST(2), nn. [Skr.]

tantrum, n. చిరాకు, విసుగు, కోపోద్రేకము, as *is in, went into, her ~s*.

Taoiseach, n. Eire ప్రధానమంత్రియొక్క అధికారికమైన బిరుదు. [Ir.]

Taoism, n. క్రీ. పూ. 500 శ. లోని చైనా దేశపు తత్త్వవేత్త Lao-tsze అనువాని మత సిద్ధాంతము. [Chin.]

tenacious, a. గట్టిగా పట్టుకొనెడి, పట్టినపట్టు వదలని (ఆస్తి, హక్కు, నైతికసూత్రములు మొ.); దృఢమైన, స్థిరమైన (జ్ఞాపకశక్తి); అంటుకొనెడి మిక్కిలి జిగటగానున్న. ~LY² adv., ~NESS, tenacITY, nn.

tenaculum, n. (pl. -*la*). ధమనులు మొ.వాని ఎత్తిపట్టుటకు శస్త్రవైద్యుడు ఉపయోగించు పదునైన కొక్కి. [L]

tenant, n., & v.t. 1. బాడుగఇంటిలో కాపురము ఉండువాడు, భూమి కౌలుదారుడు; (law) స్థిరాస్తిదారుడు; వ్యాజ్యములో ప్రతివాది; ఒకచోట నివసించువాడు; ~ *farmer*, రైతు భూమిని గుత్తకుతీసుకొని సేద్యము చేయువాడు; ||~ *right*, యోగ్యముగా వర్తించు గుత్త చెల్లించునంతవరకు కౌలుదారుడు భూమిని అనుభవింపగల హక్కు (భూస్వామి అన్యాయముగ గుత్తపెంచి కౌలుదారుని వెడలగొట్టిన అతనికి భూస్వామి నష్టపరిహారము చెల్లింపవలసియుండును). 2. v.t. ~గా స్వాధీనములో నుంచుకొను, అనుభవించు (esp. p.p.). tenANCY n., ~LESS a.

tenantable, a. గుత్తదారునికి అనుభవయోగ్యమయిన.

tenantry, n. గుత్తదారులు, కౌలుదారులు.

tench, n. ఐరోపాకు చెందిన ఒకరకపు మంచినీటి చేప.

tend¹, v.t చరించుచుండు, పోవుచుండు, వచ్చుచుండు, దారిపట్టు, lit. & fig., as ~*s in our direction, downwards, this way, towards the coast, to the same conclusion*; ఆగియుండు, మొగ్గియుండు, ఇష్టమగు, ఉన్ముఖమగు; పరిచర్య చేయు, శుశ్రూష చేయు, కారణమగు, (*to* action, quality etc., *to* do).

tend², v.t. & i. (మందను, అశక్తుని, యంత్రమును) రక్షించు, జాగ్రతగా చూచుకొను, దగ్గర కనిపెట్టియుండు; (naut.) లంగరు వేసిన ఓడను కాపాడు, కాచియుండు. tendANCE n.

tendency, n. మొగ్గు, ఉన్ముఖత్వము, ప్రవణత, ఉద్దేశము, (*towards, to* thing, *to* do).

tendentious, a. (derog.). నిగూఢమయిన

ప్రయోజనముకల, ఒక ప్రయోజనమును సమర్థించుటకు ఉద్దేశించిన (వ్రాత మొ.)

tender¹, n. TEND² కృదర్థములలో; also: సంబారములు సరఫరా చేయుట, ఆజ్ఞలను తీసికొనిపోవుట మొ.వానికై పెద్ద ఓడనుఅనుసరించిపోవు చిన్న ఓడ, అనుచర నౌక; ఇంధనము, నీరు మొ.వానితో కూడి (రైలుబండికి తగిలించిన) రైలుపెట్టె, ఇంధనపు బండి; (కడిగి శుభ్రము చేయుట మొ.వానికై అమర్చిన) నీటితో నింపిన చిన్న తొట్టె.

tender², v.t. & i., & n. 1. (సేవ, రాజీనామా మొ.వాని) సమర్పించు, ఇచ్చు; (డబ్బు మొ. వాని) ధనముగా ఇచ్చు; ఒక వస్తువును సరఫరాచేయుట కొప్పుకొని దరఖాస్తు ఇచ్చు. 2. n. ఇచ్చుట, ఒప్పుదల, ముఖ్యముగా నిర్ణయించుకొనిన ఒక మొత్తమునకు ఒక కార్యము పూర్తిచేసి ఇచ్చుటకు, వస్తువుల సరఫరాచేయుటకు వ్రాతమూలకముగా ఇచ్చు ఒప్పుదల, as *are open to recieve ~s for*; *plea of ~*, వాదియొక్క హక్కును నెరవేర్చుటకు ఎల్లప్పుడును సిద్ధముగానుండునట్లు అతనికి ఒడబడిన మొత్తమును న్యాయస్థానమునకు తెచ్చునట్లును ప్రతివాదిచేయు ఒడంబడిక వాదము; *legal ~*, అప్పుచెల్లించుట మొ. సందర్భములందు న్యాయరీత్యా నిరాకరించుటకు వీలులేని చెలామణిద్రవ్యము, as *silver is not legal ~ above 40s.*

tender³, a. (*~est*). 1. మృదువయిన, కోమలమయిన, క్లిష్టము లేదా కఠినముకాని, *~ steak*; సులభముగా మనస్సు కరగెడు, సులభముగా నొప్పిపొందెడి, బాధకు, దుఃఖమునకు వేగముగా లోనగు, as *a ~ heart, conscience, place* (in body), కోమల హృదయము, కోమలాంతఃకరణము, కోమలమయిన శరీరభాగము; సుకుమారమయిన, నాజూకయిన, (lit. & fig., కీర్తి మొ. సంబంధించి; *of ~ age*, అపరిణతమయిన, లేతవయస్సులో నున్న); ప్రేమించెడి, వాత్సల్యముతోకూడిన, ప్రియముకల, ఇష్టముకల, as *~ parents, wrote ~ verses*; (గౌరవము, మంచిపేరుమొ.వాని విషయమై) అక్కరగల, చింతగల, ఆలోచనాపూర్వకమైన, చెడునని చేయుటకు భయపడెడు; జాగ్రత్తగా నిర్వహింపవలసిన, సున్నితమయిన, as *~ subject*. 2. *~-eyed*, సౌమ్యదృష్టి కల, మందదృష్టి కల, బాగుగా కనబడని కన్నులు గల; *~ foot*, (chiefly U.S. sl.), నూతనాగంతకుడు, క్రొత్తగా వచ్చినవాడు; అనుభవము లేనివాడు; *~-hearted*, దయార్ద్ర హృదయము కల, కోమల హృదయము కల; *~-heartedly*, adv., *~-heartedness* n.; *~loin*, లేత పడీ మాంసము, (*T~loin*) న్యూయార్కు మరియు ఇతర నగరముల రాత్రి విహారప్రాంతము. ~LY² adv., ~NESS n.

tendon, n. స్నాయువును ఎముకతో కలిపెడి నరము, స్నాయుబంధము; *~ of Achilles*, పిక్కతో కాలిమడమను కలుపునట్టి స్నాయుబంధనము, (Achilles అను గ్రీకు వజ్రదేహికి అది ఆయువుపట్టని ప్రతీతి). tendinOUS a.

tendril, n. ఆశ్రయమును అంటి చుట్టుకొనునట్టి ఆకులులేని, సన్నని, మొక్కభాగము, నులితీగ, లతాతంతువు. ~IED² a.

tenebrae, n. pl. (R.-C.Ch.). క్రైస్తవులు Holy week లో కడపటి మూడుదినములు చేయు జపములు, స్తోత్రములు (అప్పుడు వెలుగుచున్న మైనపువత్తులను వరుసగా ఆర్పుదురు). [L, = darkness]

tenebrific, a. చీకటిని కలిగించెడి, అంధకారజనకమయిన, as *~stars*, రాత్రి కారకములు అని ఊహింపబడిన నక్షత్రములు.

tenebrous, a. (arch.). చీకటితోనిండిన, అంధకారమయమయిన, మసకగాఉన్న.

tenement, n. భూస్వామి స్వాధీనానుభవములో ఉన్న భూమి; (law) స్థిరాస్తి (భూములు, శిస్తులు, జమీను); ~ARY¹ a.; వాసగృహము, ఒక కుటుంబమువారు వసించుచున్న గదుల వరుస (*~-house*, ~s గల ఇల్లు). ~AL a.

tenesmus, n. (path.). అతికష్టముతోకూడిన మలమూత్ర విసర్జనాభిలాష; మూత్రకృచ్ఛ్ర మలబద్ధక వ్యాధులు. [L]

tenet, n. ఒక వ్యక్తి లేదా ఒక పంథయొక్క తత్త్వము, సూత్రము, సిద్ధాంతము. [L]

tenner, n. (colloq.). ‖ పదిపౌనులు నోటు, *పదిడాలర్ల నోటు.

tennis, n. చుట్టును ఆవరణచేసి గట్టిపరచిన నేలఉన్న క్రీడారంగములో మధ్య అడ్డముగా కట్టిన వలమీదుగా రాకెట్టులతో బంతిని కొట్టుచు ఇద్దరు, ముగ్గురు లేదా నలుగురు ఆడు ఒకరకపు బంతులాట, టెన్నిసుఆట; LAWN~; *~arm, elbow*, టెన్నిసుఆటలో బెణికిన భుజము, మోచేయి; *~-ball*, టెన్నిసుబంతి; *~-court*, టెన్నిసుకోర్టు.

tenon, n., & v.t. 1. రెండుకొయ్యలను జోడించుటలో ఒకదాని చివరనున్న రంధ్రము (esp. MORTISE)లో ఇముడునట్లు మరియొకదాని కొనను చెక్కిన కుసి; *~-saw*, సున్నితమైన పనిచేయుటకు ఉపయోగించు ఇత్తడి లేదా ఉక్కు పృష్ఠభాగముకల చిన్నరంపము. 2. కుసినిచెక్కు, కుసిచెక్కి రెండుకొయ్యలను జోడించు. ~ER¹(1,2) n.

tenor, n. 1. (esp. fig. ఒకని జీవితము, నడవడి మొ. వాని) స్థిరపడిన లేదా సామాన్యమైన రీతి, సరళి, మార్గము; (సంభాషణ, వ్రాత మొ. వాని) ధోరణి, సరళి, తాత్పర్యము; (law) నిజమయిన ఆశయము, (also) యథామూలమయిన ప్రతి, సిసలయిన ప్రతి. 2. (mus.). వయోజనునికి సాధారణమయిన మహోచ్చ కంఠస్వరము, తారస్వరపు ఫిడేలు; *~bell*, తారస్వరపు ఘంటానాదము. ~IST(3) n. (mus.).

tenotomy, n. జన్మతః కలిగిన వక్రపాదమునకు శస్త్రచికిత్సగాచేయు స్నాయుచ్ఛేదనము.

tenrec, tan-, n. Madagascar ప్రాంతమందు వసించెడి, క్రిమిభక్షకమైన స్తన్యజీవి (దీనికి తోకయుండదు, ముండ్ల పందివలె ఉండును).

tense¹, n. (gram.). క్రియ మొ. వాని కాలమును (దాని కొనసాగింపును, ముగింపును కూడ) సూచించుటకై ధాతువు గ్రహించు రూపము (*present, future, past, (im)-perfect, pluperfect, aorist, ~, primary, historic, ~s*; పురుషవచన భేదములనుబట్టి వచ్చెడి రూపముల మొత్తము. ~LESS a.

tense², a., & v.t. & i. 1. (దారము, పొర, నరము) బిగువుగా ఉన్న, దృఢమయిన, మిక్కిలి సాగదీసి బిగించిన (fig. మనస్సు భావము) ఉద్విగ్నమయిన, క్షుభితమయిన, కలతచెందిన. 2. vb. బిగించు, బిగువగు. ~LY² adv., ~NESS, tensITY, nn.

tensile, a. బిగువుగాఉన్న, as *~force*; వెలుపలికి ఈడ్వబడదగిన, సాగదీయదగిన. tensiBILITY, tensilITY, nn., tensiBLE a.

tension, n., & v.t. 1. సాగుట, సాగదీయబడుట, బిగి, బిగువు, మనస్సుయొక్క ఉద్వేగము, ఉద్రేకము; ఉద్రిక్తమయిన రాజకీయ సాంఘికస్థితి; (mech.) సమస్థితియందు, చలనస్థితియందు ఉన్న వ్యూహమునకు అంగభూతమయిన కమ్మి, దారము మొ. వాని మీద ఉపయోగించెడి ఒత్తిడి లేదా కర్షణశక్తి; (వాయువు, ఆవిరియొక్క) వ్యాపకశక్తి,

ప్రసారశక్తి. 2. v.t. ~కు లోనగు, పొందు మగు. ~AL a.

tenson, -zon, n. గేయకవులమధ్య పద్యరూపమున జరుగు పోటీ, స్పర్ధ; దీనికై రచింపబడిన కావ్యభేదము లేదా పద్యభాగము, వాగ్వాద కృతి. [F]

tensor, n. (anat.). శరీరాంగమును బిగించు లేదా సాగదీయు స్నాయువు, కర్షక స్నాయువు.

tent¹, n., & v i. & t. 1. గుడారము, గుంజ లేదా గుంజల ఆధారముతో నేలలోకి దించిన మేకులకు లాగికట్టిన పగ్గములతో బిగించిన కాన్వాసు, గుడ్డ మొ. వానితో తయారుచేయబడి ఎక్కడికైనను వెంటతీసికొని పోదగిన ఆశ్రయసాధనము; *bell* ~, circular ~, మధ్యలో ఒక కంబముకలది, గంటగుడారము, గుండ్రని గుడారము; (photog., also *dark* ~, చీకటిగుడారము, బయలుప్రదేశములలో ఉపయోగించుటకై ఒకచోటినుండి మరొక చోటికి ఎత్తుకొని పోదగిన ఫోటోలు తీయుటకు అవసరమగు చీకటిగది. 2. ~-*bed*, డేరానుపోలిన పైభాగముగల శయ్య; ~-*fly*, డేరాయొక్క అడ్డదూలముమీదుగా గాలి, వెలుతురు వచ్చునట్లు అదేసమయమున ఎండ, వానలు తగలకుండునట్లు అమర్చిన కన్వాసుగుడ్డముక్క, డేరా గవాక్షము; ~-*pegging*, గుర్రముమీద సవారిచేయుచు రౌతునేలలో దింపియున్న గూటమును తన యీటెమొనతో ఊడదీసికొనిపోవు ఒక అశ్విక క్రీడ; డేరాగూటపు క్రీడ; ~-*stitch*, డేరాను స్ఫురింపజేయుచు, కర్ణములపై సమాంతరముగా వేసెడి కుట్లు, డేరాకుట్టు. 3. vb. డేరావేయు, డేరావలెకప్పు, డేరాతో కప్పు; డేరాలో విడియు, బసచేయు.

tent², n., & v.t. 1. పుండు మొ. వాని తెరచియుండుటకై వానిలోనికి దూర్చెడి గుడ్డముక్క, వత్తి మొ.వి. 2. v t. అట్లు తెరచిఉంచు.

tent³, n. ముఖ్యముగా క్రైస్తవ మతపరమైన పవిత్రీకరణకు వాడునట్టి విశేషముగా స్పెయినుదేశమునుండి వచ్చెడు ఒక అరుణాసవము, టెంటుమద్యము. [Sp.]

tentacl|e, n. గ్రాహకము, వెదకుట, పట్టుకొనుట, కదలుట మొ. వానికై ప్రాణులకుండునట్టి స్థితిస్థాపక శీలమయిన, సన్ననైన, పొడవైన అంగము, గ్రహణాంగము, స్పర్శాంగము; (bot.) సూక్ష్మ (వేదియయిన) రోమము, తంతువు. ~ED², tentaculAR¹. tentaculATE². -ated. tentaculiFORM, tentaculiGEROUS, aa.

tentative, a. & n. 1. ప్రయోగాత్మకమయిన, పరీక్షాత్మకమయిన, తాత్కాలికమయిన. 2. ప్రయోగాత్మకమయిన, పరీక్షాత్మకమయిన ప్రతిపాదనము లేదా వాదము. ~LY² adv

tenter¹, n. కర్మాగారములోని యంత్రములు మొ.వాని రక్షణకు నియుక్తుడయిన వ్యక్తి, అజమాయిషీకై నియుక్తుడు

tenter², n. చట్రముపై వస్త్రమును అమర్చుటకుగాని, దానిని ఆరబెట్టుటకుగాని వాడు యంత్రసాధనము; ~ (*hook*), వస్త్రమును అట్లు పట్టుకొనియుండు కొక్కి; *be on* ~, *hooks* or (arch.) *on the* ~*s*, (సందిగ్ధావస్థలో ఉండు లేదా ఘోరమయిన మానసిక హింసను అనుభవించెడి).

tenuis, n. (pl. *-es*). పరుషహల్లు, శ్వాసవ్యంజనము (k, p, t), cf. MEDIA. [L]

tenuity, n. సన్ననితనము, తనుత్వము, సూక్ష్మత్వము; (వాయువు, ద్రవము) విరళత్వము, పలుచదనము (శైలి); సరళత్వము, నిరాడంబరత.

tenuous, a. (rare). పలుచని, సన్నని, చిన్న; (of distinctions etc.) అతిసూక్ష్మమైన, మిక్కిలి నాజూకయిన.

tenure, n. ముఖ్యముగా స్థిరాస్తి అనుభవ హక్కు (ALLODIAL, FEUDAL, ~; *military* ~, సైనిక సేవచేయు ఖరారుమీద ఆస్తిపై హక్కు); నిర్ణీతమయిన ఉద్యోగ కాలపరిమితి, ఉద్యోగావధి, స్వాధీనానుభవము యొక్క అవధి, as *during his* ~ *of office*, *holds life on a precarious* ~; (hist.) ~-*horn*, -*sword*, ఆస్తిపై తమకు గల హక్కునకు గుర్తుగా కొన్ని ప్రత్యేక సందర్భములందు చూపవలసినవి -కొమ్ము, కత్తి.

tenuto, a. (mus). అవిచ్ఛిన్నమయిన, సంపూర్ణకాలప్రవర్తనమగు, పూర్తికాలము ప్రవర్తించెడి (cf. STACCATO). [It.]

teocalli, n. సాధారణముగా శిఖరము లేని దిబ్బపై నిర్మింపబడిన అమెరికా ఆదిమ వాసుల దేవాలయము. [Mex.]

tepee, teepee, n. American Indian ల శంక్వాకారపు గుడారము లేదా నివాసము (ఇది పూర్వము చర్మముతో చేయబడెడిది, ప్రస్తుతము గుడ్డతో గాని కిత్తనార గుడ్డతో గాని నిర్మింపబడుచున్నది).

tepe|fy, v t. & i. నులివెచ్చచేయు, అగు. ~FACTION n.

tephigram, n (meteorol.). వివిధ దశలలోని ఉష్ణోగ్రత మొ.వానికి సంబంధించి వాతావరణ స్థితిని ప్రదర్శించెడి చిత్రము, వాతావరణ ప్రదర్శక చిత్రము.

tephrite, n. ఆధునికమయిన అగ్నిపర్వత శిలా భేదము. [Gk]

tepid, a. నులివెచ్చని, గోరువెచ్చని, (fig.) అరమనస్సుతో కూడిన, ఉత్సాహహీనమయిన. tepidITY, ~NESS, nn., ~LY² adv.

tepidarium, n. (Rom. ant.; pl. *-aria*). రోము నగరపు స్నానగృహములలో సుమారైన ఉష్ణోగ్రత గల మధ్యగది, వేన్నీళ్ళ కాగు. [L]

ter, adv. మూడుసారులు, మూడు ఆవృత్తులు (esp. mus. & med.). [L]

-ter. See -THER.

terai, n. వెడల్పయిన అంచుకలిగి తరచు రెండు శిఖరములతో కూడిన సమోష్ణ ప్రదేశములందలి శ్వేతజాతీయులు ధరించునట్టి ఒకరకము బొచ్చుటోపి. [*T*~, హిమాలయ ప్రత్యంత పర్వతములకును, మైదానములకును, మధ్యనుండెడి సాంద్రారణ్యప్రాంతము].

teraph, n. (bibl.; only in pl. ~*im*, used as sing. or collective sing.) పురాతన కాలపు యూదుల గృహారాధన విగ్రహము(లు). [Heb]

terat|o-, comb. form of Gk *teras -atos*, monster, as అద్భుత, వికార, విరూప; ~*geny*, n. విరూపోత్పత్తి, వికారజననము; ~*genic*, a. అట్టి జననము; ~*ology*, అద్భుతవిషయములకు సంబంధించినశాస్త్రము; (biol) జంతువృక్ష విరూపములను తెలుపు శాస్త్రము. ~*ological*, a., ~*ologist* n.

terce. See TIERCE.

tercel, tiercel, n. మగ డేగ.

tercentenary, -tennial, aa. & nn. మూడు వందల సంవత్సరముల; మూడు శతాబ్దముల; (n.) త్రిశతవార్షికోత్సవము.

tercet, n. (Mus.; pros., also *tiercet*) = TRIPLET. [It.]

terebene, n. గంధక ద్రావకములో కర్పూర తైలము కలిపి తయారుచేసిన క్రిమినాశకమగు ఒక హైడ్రోకార్బను.

terebinth, n. కర్పూర తైలవృక్షము; *oil of* ~, కర్పూరతైలము.

terebinthine, a. కర్పూర తైలవృక్షమునకు సంబంధించిన; కర్పూర తైలమునకు సంబంధించిన. terebIC a.

terebr|a, n. (pl. ~ae). కొన్ని కీటకములలో ఆడు, పండు మొ. వానిలో తూట్లు పొడుచు నాళము, రంధ్రకనాళము. ~ATE²(2) a. [L]

teredo, n. (pl. ~s). నావను తొలుచునట్టి పురుగు, నావ మొ. వాని తొలుచునట్టి నత్త మొ.

tergal, a. వీపుకు సంబంధించిన, పృష్ఠీయమయిన. [L]

tergeminate, a. (bot.). (Of leaf) అడుగున రెండు పత్రకములు, పైన ఏర్పడిన రెండు పాయలలో ఒక్కొక్కదానియందు ఒక జత పత్రకములుకల.

tergivers|ate, v.i. వెన్నుదిరుగు, స్వపక్షమును త్యజించు, స్వధర్మమును వీడు, తనపక్షమును లేదా నియమములను మార్చుకొను, పరస్పర విరుద్ధముగా మాటలాడు. ~ATION, ~atOR, nn.

term¹, n. 1. (arch.). ముఖ్యముగా కాలమునకు సంబంధించిన మేర, మితి, అవధి (*set a ~ to his encroachments, awaited the ~ of his existence*, ~LESS a. (poet., rhet.). 2. కాలావధి, పరిమితకాలము, as *for a ~ of 5 years, his ~ of office expired*. 3. (విశ్వవిద్యాలయము, పాఠశాల, న్యాయశాస్త్రము) అధ్యయన లేదా శిక్షణకాలము, (న్యాయస్థానమునందు) అధివేశన కాలము, as *Michaelmas, Hilary, Easter, Trinity*, ~, నేడు sittings అని వ్యవహారము); *will end it next ~, during ~ (-time)*, ||*Eat* one's ~s. 4. నిర్దిష్టదినము, వాయిదాదినము, గడువురోజు, ముఖ్యముగా కంతులపద్ధతి మొ. వానిలోని త్రైమాసిక దినము. 5. (న్యాయశాస్త్రము). పొలము యొక్క నిర్దిష్టకాలపు అనుభోగము, అనుభవము (~ *of* or *for years*). 6. (గణిత శాస్త్రము). నిష్పత్తిలో పూర్వాంశము లేదా ఫలాంశము, కూడిక, తీసివేతలు చేయుటకై + (ప్లస్) లేదా — (మైనస్) చిహ్నముల మూలమున ఇతరాంశములతో చేర్చబడిన ఒక ప్రమాణములోని భాగము, (ఉదా. $3ax^2—b+cz$ *has three ~s*, పై దానియందు మూడు అంశములున్నవి. అవి 'term' అని పేర్కొనబడును). 7. (తర్కశాస్త్రము). ఒక వాక్యములో కర్తగాని, క్రియగాని ఉండు పదము లేదా పదములు (MAJOR, MINOR, MIDDLE¹, ~). 8. ముఖ్యముగా విద్య మొ. వానికి సంబంధించిన శాఖలలో ఒక ఖచ్చితమయిన భావమును తెలుపుటకు ఉపయోగించు పదము, as *technical, scientific, law*, ~, *in ~s of* -ని పరిభాషలో, విశేష భాషలో; CONTRADICTION *in ~s*, *set* (definite) *~s*, నిర్దిష్టపదములు లేదా భాష. 9. pl. ఉపయుక్తమైన భాష, వ్యక్తీకరణపద్ధతి, as *in the most flattering ~s*. 10. pl. షరతులు, నియమములు, as *cannot accept his ~s, do it on your own ~s*; ముఖ్యముగా జీతము, బత్తెము, రుసుము, ధర, as *his ~s are 2 guineas a lesson*; INCLUSIVE *~s*; *come to ~s*, ఒప్పందమునకు వచ్చు, రాజీచేసికొను, లొంగిపోవు, (also *make ~s*); ఒప్పందము చేసికొను; *bring* person *to ~s*, షరతులను ఒప్పుకొనునట్లుచేయు, ఒప్పించు; *~s of reference*, నిర్ణయముచేయుటకో నివేదించుటకో ఒక వ్యక్తినిగాని సంస్థనుగాని విచారణ చేయవలసినదిగా కోరిన అంశములు; విచారణాంశముల పరిధి; *~s of trade*, దిగుమతుల కొరకు చెల్లించిన మొత్తములకు, ఎగుమతుల వలన వచ్చిన మొత్తములకు నడుమనున్న నిష్పత్తి. 11. pl. ఇతరునితో గల సంబంధము, స్థానమానము, as *am on good, bad, familiar, ~s with him, are not on speaking ~s*.

term², v.t. పేరుపెట్టు, పిలుచు, as *the music ~ed plain-song, I forget how* or *what he ~s it, this he ~ed sheer robbery*.

termagant, n. & a. 1. (hist.; *T~*). నీతినాటకములందు తరచుగా కానవచ్చెడి ఒక కల్పిత క్షుద్రదేవత. 2. గయ్యాళి, జగడగొండి, అడుగడుగునకు తప్పులు కనిపెట్టెడి స్త్రీ, చండి. 3. adj. కలహకారిణియైన, కలహశీలియైన, వక్రబుద్ధికల, చండితనము కల. termagANCY n., ~LY² adv.

terminable, a. ముగింపదగిన, నిర్దిష్టకాలమునకు పిదప ముగియునట్టి, సావధికమయిన, as ~ *annuity*. ~NESS n.

terminal, a. & n. 1. తుదనున్న, అంతిమమయిన, as ~ *station*; (math.) ~ *value*, ఒక రాశి యొక్క అత్యంత సంక్షిప్తమయిన రూపము; (bot.) చెట్టు బోదె మొ.వాని అగ్రమునున్న; (zool. etc.) కొన యొక్క చివరనున్న, as ~ *joints*. (ప్రతి) కాలావధికి సంబంధించిన. (ప్రతి) కాలావధిలో చేయునట్టి, తీర్చునట్టి, as ~ *accounts, subscription*; ~(TERMINUS) *figure*, పొలిమేరలో నాటియున్న విగ్రహము, గడిప్రతిమ. 2. n. అంతము, తుది, ముగియజేయునట్టిది, ముఖ్యముగా విద్యుచ్చాలనముతో సంబంధపరచు స్థానము; రైలుమార్గము లేదా విమానమార్గములో కట్టకడపటి స్థానము. ~LY² adv.

termin|ate¹, v.t. & i. హద్దు లేదా మితి ఏర్పరచు, అనధికల్పించు, అంతమునకు తెచ్చు, వచ్చు; పదము యొక్క తుది యక్షరము అగు. ~ativeLY² adv.

terminate², a. అంతమగుచున్న, ముగియుచున్న, హద్దుగా ఏర్పడిన, as *a ~ decimal*, సాంత లేదా సావధిక దశాంశము.

termination, n. (వ్యాకరణములలో, see TERMINATE¹, & esp.) పదాంతాక్షరము, ముఖ్యముగా ప్రత్యయాంతర్గతము; *put a ~ to, bring to a ~*, ముగించు, సమాప్తము చేయు. ~AL a. (gram.).

terminator, n. ముగింపునకు తెచ్చు వ్యక్తి లేదా వస్తువు; చంద్రుడు, గ్రహములు, మొ. వాని ప్రకాశ భాగమునకు, అప్రకాశ భాగమునకు నడుమనున్న రేఖ, ప్రకాశాంత రేఖ.

terminer. See OYER.

termin|ism, n. పశ్చాత్తప్తుడై దైవానుగ్రహమును పడయుటకు ప్రతి యొక్కనికి ఒక నిర్దిష్టమయిన కాలావధి ఉన్నది. ఆ అవధి ముగిసిన పిమ్మట మోక్షమునకు అవకాశము ఉండదు, అనెడి సిద్ధాంతము, అవధి సిద్ధాంతము; = NOMINALISM, ~IST n.

termin|ology, n. ఉచితమయిన పదప్రయోగమునకు సంబంధించిన శాస్త్రము, పరిభాషాశాస్త్రము; కళ మొ వానిలో ఉపయోగించెడి పారిభాషిక పదములు, పరిభాష. ~ologICAL a. (*~ological inexactitude*, joc., అసత్యము). ~ologicalLY² adv.

terminus, n. (pl. *-uses, -i*). 1. (Now rare) అంతిమ స్థానము, లక్ష్యము, గురి. 2. ||రైలు మొ.వి చేరవలసిన చివరి గమ్యస్థానము. 3. (Rom. ant., *T~*) పొలిమేర దేవత, గడిదేవత. 4. చతురస్రముగానుండు స్తంభము చివరనుండు మానవుని ఊర్ధ్వశరీరాకృతి. 5. *~ad quem*, (వాదము, విధానము, కాలావధి మొ.వాని) అంతిమస్థానము, అంతము

~ *a quo*, ప్రారంభ స్థానము. [L]

termitarium, termitary, nn. చెదలుపుట్ట, వల్మీకము.

termite, n. కలపకు మిక్కిలి హానిచేసెడి ఉష్ణ ప్రాంతపు సామూహిక కీటకము, చెదపురుగు, చెదలు.

termly, a. & adv. (rare). కాలపరిమితి ప్రకారము, వాయిదాల ప్రకారము (చెల్లించెడి, జరిగెడి ఇత్యాది) = terminal(ly).

termor, n. (law). ఒక నిర్దిష్టకాలావధిపర్యంతము లేదా జీవితపర్యంతము భూములు మొ.వానికి సంబంధించిన హక్కు కలవాడు, పట్టాదారు.

tern[1], **tarn,** n. ఒకరకపు సముద్రపక్షిజాతులు, gull అను సముద్రపక్షికంటె చిన్నదై నిడుపైన ముండ్లతోక కల సముద్రపక్షి.

tern[2], n. & a. 1. మూటిమొత్తము, త్రితయము, వేటిని ఒకటిగా కలిపి మొత్తినచో పెద్ద బహుమతి వచ్చునో ఆ మూడు లాటరీ సంఖ్యలు; అట్టి బహుమతి. 2. adj. = TERNATE. [F]

tern|ary, a. మూటికి (మొత్తమునకు) సంబంధించిన, మూడు(మొత్తములు) కల, త్రయాత్మకమయిన. ~AL a.; (math.) మూడు చలపరిమాణములు కల. [L]

ternate, a. మూడేసి అమర్చిన, మూడు మూడుగా అమర్చిన, ముఖ్యముగా, (bot., of leaves) మూడు దళములు గల (ఆకు), మూడు మూడుగా చుట్టుకొనిన. ~LY[2] adv.

terne, n. (usu. ~*-plate*), ఎక్కువ భాగము సీసము మిశ్రము, చౌకబారు తగరపు రేకు.

Terpsichore, n. నృత్యాధిదేవత. **Terpsichore-AN** a. [Gk]

terra, n. భూమి, మన్ను, నేల, (in various L & It. phrr.); ~ *cariosa*, పొడై పోయిన పనికిరాని రాయి; *terrae filius*, కులగోత్రములు తెలియనివాడు, నీచజన్ముడు; ~ *firma*, క్షేమమైన గట్టి నేల; ~ *incognita*, అపరిచితమయిన, అజ్ఞాతమయిన స్థలము; ~ *Japonica*, పసుపుపచ్చని కాచు, (జపాను దేశములోని మన్ను అను భావమునుండి వచ్చినది); ~ *nera*, ప్రాచీన కళాకారులు ఉపయోగించిన నల్లటి వర్ణద్రవ్యము [It.]. [L]

terrace, n., v.t. 1. సహజమైన లేదా కృత్రిమమైన ఎత్తు ప్రదేశము, ఉన్నత ప్రదేశము, ఎత్తైన నేల;(geol.) నది, సముద్రము మొ.వాని ఎత్తైన తీరప్రదేశము. 2. ‖ కొండచరియ పింపనో లేదా ముఖభాగమునకో కట్టిన తార్స పరుస, సర్వసగృహశ్రేణి. ఒకదానినొకటి అంటియున్న యిండ్ల వరుస, ~*-house*, పొత్తులు గోడలతో కలుపబడిన యిండ్లవరుసలో ఒకటి. 3. v.t. ~గా అగు. ~తో సిద్ధముచేయు, అలంకరించు; ~*d roof*, ఇండియాలోని లేదా ప్రాగ్దేశములలోని చప్పటైన ఇంటికప్పు. [F]

terracotta, n. కట్టడముల అలంకరణలోను, ప్రతిమలను తయారుచేయుటలోను ఉపయోగించెడి ఒకరకపు గట్టి బంకమన్ను. (often attrib.); అట్టి మన్నుతో చేసిన బొమ్మ, ప్రతిమ; (a. & n.) గోధుమ కెంపువర్ణములు కలిసినట్లుండు ఆ మన్ను రంగు(కు సంబంధించిన). [It.]

terrain, n. భౌగోళిక లక్షణములను వివరించుటలో ఉదాహరణముగా తీసికొనిన భూప్రాంతము; యుద్ధతంత్రములకు అనువుగా నుండునని పరిగణింపబడిన స్థలము. [F]

terramare, n. ఎరువుగా ఉపయోగించెడి ఎముకలు, ఫాస్ఫేట్లు, మొ.వి చేరియున్న భూనిక్షేపము, దక్షిణ యూరపులోని చరిత్రపూర్వయుగము నాటి చెత్తచెదారము చేరిన ప్రోగు(ఎముకలు గుల్లలు మొ.వి కలిసినది) [F]

terraneous, a. (bot.). నేలపై పెరిగెడి. [L]

terrapin, n. మంచినీటి తాబేలు జాతులు, ముఖ్యముగా *salt-marsh* ~ (also *diamond-back*), ఆహారముతో సమానముగా భావింపబడినది.[Algonquin]

terraqueous, a. (భూమి) నేల, నీరు రెండును కల, జలస్థలాత్మకమయిన.

terrene, a. నేలకు, భూమికి, మన్నుకు సంబంధించిన, భూగోళ సంబంధమయిన; ఇహలోక సంబంధమయిన.

terreplein, a. & n. (fortif.). కోటప్రాకారముపై పిట్టగోడవెనుక ఫిరంగులను అమర్చియుండు స్థలము. [F]

terrestrial, a. & n. 1. భూమికి సంబంధించిన, భూగోళ సంబంధమయిన, ఇహలోక సంబంధమయిన, ముఖ్యముగా *celestial* కు వ్యతిరేకమయిన అర్థములో, as *the* ~ *seasons*, *the* ~ *globe*, భూగోళము, భూమండలము; *a* ~ *globe*, (భూమండలము చిత్రించిన గోళము); ~MAGNETISM; ప్రాపంచికమయిన, లౌకికమయిన, ఐహికమయిన, as ~ *aims, interests*; (జలమునకు వ్యతిరేకముగా కేవలము) నేలకు, భూమికి సంబంధించిన; (zool.) నేలపైని నివసించు భూచరములైన; *aquatic, arboreal, aerial* అను పదములకు వ్యతిరేకముగా. 2. n. భూలోకవాసి, మర్త్యుడు. ~LY[2] adv.

terret, -it, n. గుర్రపుజీను మెత్తకు (కళ్లెపు త్రాళ్ళను దూర్చుటకు) అమర్చియుండు ఉంగరము లేదా చుట్టు.

terrible, a. భయంకరమైన, ఘోరమైన, భీకరమైన, ఉగ్రమైన; (colloq.) అసాధ్యమైన, విపరీతమైన,as *a* ~*bore*, (colloq.) అసమర్థమైన, తగని, నిర్వహించెడి శక్తిచాలని; ENFANT TERRIBLE. ~NESS n. terribLY[2] adv. (esp., sl., చాల, విపరీతముగా, అధికముగా, ఎక్కువగా).

terricolous, a. నేలపై లేదా నేలలోపల నివసించెడి, esp. of *Terricolae*, ఎర్రలు లేదా మన్నుపురుగుల వర్గమునకు చెందిన. [L]

terrier[1], n. 1. చురుకుతనము, ధైర్యముకలిగి, నేలనుత్రవ్వెడి ప్రవృత్తికల ఒక జాతి యొక్క; *black-&-tan*, BULL[1], FOX[1], ~, శరీరముపై పొట్టి బొచ్చుకలజాతులు; *Cairn, Irish, Scotch, Skye, Yorkshire,* ~, బిరుసు బొచ్చుగల జాతులు; *Maltese, toy,* ~, ముద్దుకై పెంచెడు చిన్న కుక్కల జాతులు. 2. (colloq.). ‖ ప్రాదేశిక సైనిక దళమునకుచెందిన సభ్యుడు.

terrier[2], n. సంస్థలకు లేదా వ్యక్తులకు చెందిన నివేశనములలో సరిహద్దులు మొ. వానిగూర్చి నమోదుచేసియుంచెడి పుస్తకము; (hist.) పాలెగాండ్రు లేదా కౌలుదార్లు భూకామందుకు వ్రాసియిచ్చెడి దాఖలాపుస్తకము.

terrif|ic, a. భయంకరమైన, భీకరమైన, ఉగ్రమైన. ~ICALLY adv.

terrify, v.i. భయముకలిగించు, బెదరించు, భయపెట్టు.

terrigenous, a. భూమిలోపుట్టిన, భూమిలో దొరికెడి,as ~ *deposits*, భూనిక్షేపములు; ~ *metals*, కొన్నినేలలలో క్షారసంయుక్తరూపము నందుండు లోహములు, మృల్లోహములు, ఉదా. అల్యూమినియము.

terrine, n. రుచ్యమైన భక్ష్యము లేదా ఆహారపదార్థము నింపి అమ్మెడి మట్టిపిడత.

territ. See TERRET.

territorial, a. & n. 1. దేశమునకు, ప్రదేశమునకు, భూమికి సంబంధించిన, as ~ *possessions, acquisitions*); మండలమునకు లేదా ప్రదేశమునకు పరిమితము చేయబడిన,

ప్రాదేశికమయిన, as *the right was strictly* ~; (*T*~), అమెరికా సంయుక్త రాష్ట్రము లలో పరిపూర్ణ ప్రాంతమునకు సంబంధించిన, (అధీన) ప్రాంతపు, ప్రాంతీయమయిన; (eccl.) ~ *system*, పౌరపాలనకు పరమాధికారము నిచ్చు మతసంస్థల పాలనాపద్ధతి, పౌరపాలన పారమ్యపద్ధతి, ISM~, n.); || *T*~ *Army*, దేశ రక్షణకై ప్రాంతములవారీగా వ్యవస్థ చేయబడిన సుశిక్షితమయిన, క్రమశిక్షణతో కూడిన స్వచ్ఛంద సైన్యము, ప్రాదేశిక సైన్యము; ~ *waters*, ఒక రాజ్యాధికార మునకు లోబడిన సముద్రజలములు, ముఖ్య ముగా తీరభూమినుండి మూడుమైళ్ళ లోపున ఉండు సముద్రప్రాంతము. 2. || ప్రాదేశిక సైనికుడు, ప్రాదేశిక సైన్యములో సభ్యుడు. ~LY[2] adv.

territorialize, -ise, v.t. ప్రదేశముగా, ప్రాంతముగా చేయు, చేర్చు, ప్రాదేశికము చేయు, కొంతప్రాంతమును కలుపుకొనుటచే ప్రదేశపరిధిని పెంచు, ప్రాదేశిక స్థితికి క్షీణింప జేయు.

territory, n. రాజు, రాజ్యము, నగరము మొ.వాని అధికారమునకు లోబడిన ప్రదేశము లేదా భూప్రాంతము; (commerc.) వాణి జ్యముకొరకై ప్రయాణించు వర్తకుడు పర్యటించు వ్యాపారప్రాంతము; విస్తారమైన ప్రదేశము; *(*T*~), ఇంకను రాజ్యాధికార ములను పూర్ణముగా పడయని- అయినను వ్యవస్థ చేయబడిన దేశవిభాగము, అధీన ప్రాంతము.

terror, n. విపరీతమైన భయము, మహాభీతి; ~-*stricken*, -*struck*, (విపరీతముగా భయ పడిన, మహాభీతి చెందిన); విపరీతమైన భయ మును కలిగించు వ్యక్తి, వస్తువు, as *a* ~ *to evildoers*: కీడు చేయువారికి మహాభయం కరుడు; (colloq.) *here comes this* (*holy*) ~, (తుంటరి పిల్లవాడు, పిల్ల) *again*; *king of* ~*s*, మృత్యువు, (*Job* xviii. 14); *Regin of T*~, *the T*~, (ఫ్రెంచి విప్లవ కాలము, 1793-4, విప్లవకారుల అత్యాచార ములకు, దుండగములకు పేరుపొందిన అట్టి యితర కాలములు; *Red T*~, అభివృద్ధి నిరోధకులు; *White T*~).

terror|ist, n. పరిపాలనలో గాని, ప్రభుత్వము నకు, సమాజమును బలవంతము చేయుటలో గాని భయోత్పాదక పద్ధతులను అభిమానించు నట్టి, లేదా అనుసరించునట్టి వాడు, దౌర్జన్య వాది, హింసావాది. ~ISM(2,3), ~iz-ATION, nn. ~istIC a., ~IZE(1) v.t.

terry, n. పై చుంగుల అంచులు కత్తిరించని వస్త్రముల దొంతి. (also attrib.).

terse, a. (సంభాషణ, రచనాశైలి, రచయిత లకు సంబంధించి) పొంకము, బిగికల, సరళ మైన, సంక్షిప్తమైన, క్లుప్తమైన. [L]

tertian, a. & n. దినముమార్చి దినమువచ్చెడి (వరుస జ్వరము,వ్యాధి),as ~ *ague*,దినము మార్చి దినము వచ్చెడి చలిజ్వరము.

tertiary, a. & n. 1. మూడవ వరసకు చెందిన, తృతీయ వర్గములోని, శ్రేణిలోని, నిర్మాణములోని, మొ. 2. n. (Ornith.) పక్షుల రెక్కలలో మూడవ వరుసలోని ఈక. tertiAL a. & n., (*T*~), పరివ్రాజక సంఘ ములో మూడవ శ్రేణికి చెందినవాడు; *the T*~, మూడవ భూయుగము.

tertio. See PRIMO[2].

tertium quid, n. మూడవది ఏదయినను, మనస్సు, పదార్థము -వీనిమధ్య మూడవది, విరుద్ధ విషయముల వస్తువులమధ్య మూడవది; (joc.) third party in *the* ETERNAL *triangle*. [L]

tertius, a. || (పాఠశాలలలో) *Jones* etc. ~ పేరు గల ముగ్గురిలో మూడవవాడైన, మూడవ Jones అయిన; ~ *gaudens*, ఇద్దరు వ్యక్తుల జగడమువలన లాభము పొంద జూచెడు మూడవ వ్యక్తి. [L]

terza rima, n. (pl. -*ze*, -*me*). (ఏకా)దశా క్షరములతో అల్లెడి, త్రిపదల సంవిధానము, డాంటే కవి రచితమగు *Commedia*లో వలె, అది యిట్లుండును: bat pig cat fig box wig ox etc.; అట్టి త్రిపదలు. [It]

terzetto, n. (mus.). ముగ్గురు గాయకుల కొరకు రచితమయిన గీతము, కృతి. [It.]

Tesla, n. ~ *coil*, ద్విప్రసారక విద్యుత్తు (diathermy) లో ఉపయోగించునట్లు అత్యధిక ప్రమాణములో తరుచుగా మార్చెడి జరుగు విద్యుత్ప్రసారములకు ఉపయోగించెడి ప్రతి ష్టాపక విద్యుత్తు కల తీగలచుట్ట యొక్క స్వరూపము. [Nikola ~, ఒక శాస్త్రజ్ఞుడు (d. 1943 సం.)]

tessell|ated, n. చతురస్రాకారపు రంగుపల కలను తాపడముచేసిన, as ~*ated pavement*; (bot., zool.) గదులు, గదులుగాఉన్న, క్రమ బద్ధముగా తీర్చియున్న. ~AR[1] a., ~-ATION n. [LL]

tesser|a, n. (pl. ~*ae*). వివిధ వర్ణములుగల గాజుముక్కలను, పాలరాతిముక్కలను తాప డముచేయు mosaic అను చిత్రకళలో ఉపయో గించెడి రంగురంగుల చతురస్రాకారపు గాజు లేదా పాలరాతి దిమ్మ; ~AL a.; (Rom. ant.) గురుతుగా, ప్రవేశపు చీటిగా ఉపయో గించెడి చదరపు ఎముకముక్క మొ. వి. [L]

tessitura, n. (mus.).రాగవ్యాప్తి,విస్తారము, ప్రస్తారము. [It., = TEXTURE]

test[1], n. 1. ఒక వ్యక్తి యొక్క లేదా వస్తువు యొక్క గుణగణముల సూక్ష్మపరీక్ష, శోధన, as *has stood* (undergone) *the successive* ~*s of poverty and riches*, దారిద్ర్యైశ్వర్య ముల పరీక్షలో కృతార్థుడయ్యెను; *must put it to the* ~, పరీక్షకు పెట్టవలయును; (*a* ~ *case*, ఒక విషయమునకు సంబంధించిన సిద్ధాంతమును ప్రదర్శించుటకు ఉపయోగించు నది, ప్రాథమిక పరీక్షకు గురిచేయబడినట్టిది). 2. పరీక్షాసాధనము, ఒరగల్లు, పరీక్షాప్రమా ణము, తులనాత్మక పరిశీలనకు, మాదిరి పరి శీలనకు ప్రమాణభూతమయినది, దీనికి అను అనువయిన పరిస్థితులు, (*success is not a fair* ~, విజయము సరియయిన పరీక్షా ప్రమాణముకాదు).3. అంగీకారమునకు లేదా అనంగీకారమునకు ఆధారభూతమయినది, as *is excluded by our* ~. 4. (chem.). ఒక సంయోగమునందు చేరియున్న వస్తువును ప్రతి క్రియద్వారా గుర్తుపట్టుటకై ఉపయోగించెడి పదార్థము (*galls are a* ~*s of* or *iron*). 5. ప్రతిఫలనశీలమైన కొలిమిలో సీసమునుండి వెండిని వేరుచేయుటకు ఉపయోగించెడి చలన శీలమయిన మూస. 6. (colloq.). ~-match, పరీక్షార్థము ఆడునట్టి పందెము. 7. *T*~ *Act*, (ఇంగ్లండులో పదవీస్వీకారము చేయువారెల్లరును రాజు యొక్క సార్వ భౌమాధికారమును ఒప్పుకొని, రాజశక్తిని ప్రదర్శించుటకు శపథము చేయవలయునని లేదా తత్సమానమయిన పరీక్ష ఈయవలయు నని విధించెడి 1672 సం.పు శాసనము, అది 1828 లో రద్దుచేయబడినది); ~-*match*, క్రికెట్ మొ. ఆటలలో ఫలితాంశమును గణ నలో తీసుకొనుటకు తోడ్పడెడి పెక్కు ఆట లలో ఒకటి; ~-*glass*, -*mixer*, -*paper*, -*tube*, (పరీక్షలుచేయుటకు లేదా ఇతర రసాయనిక ప్రయోజనములు సాధించుట కుపయోగించునవి; ~-*tube baby*, colloq , కృత్రిమ పిండోత్పత్తిచే పుట్టిన బిడ్డ).

test², v.t. (వ్యక్తిని, వస్తువును, గుణమును) పరీక్షించు, శోధించు; (ఒకరి సహనశక్తి మొ.వాని) కఠినపరీక్షకు గురిచేయు, కఠినపరీక్ష చేయు, శ్రమపెట్టు, కష్టపెట్టు; (లోహమును) శుద్ధిచేయు; (chem.) శోధన ద్రవ్యముతో పరీక్షించు, శోధించు. ~ABLE a., **tester¹** n.

test³, n. కొన్ని జంతువుల శరీరముపైనుండు గట్టి పెంకు, గుల్ల, పెంకు వంటి పైకప్పు. [L]

testaceous, a. గుల్లలకు లేదా గుల్లచేపకు సంబంధించిన; testACEAN, a. & n., testaceoLOGY n.; అతుకులేకుండ ఏకాండముగానుండు పెద్ద గట్టిగుల్ల గల; (bot., zool.) ఎరుపు ఇటుకరంగుకు సంబంధించిన.

testacy, n. వీలునామా లేదా మరణశాసనము వ్రాసి సిద్ధముచేసి చనిపోవుట.

testament, n. 1. = WILL² (తుది అర్థము), as MILITARY ~. ~ariLY² adv., ~ARY¹ a. 2. (Bibl.) నిబంధనము, ఒప్పందము, ఒడంబడిక, విధాయక వాక్యము, *Old, New, T~*. బైబిలులోని ప్రాత, క్రొత్త నిబంధనలు; (*T~*), క్రొత్త నిబంధన ప్రతి.

‖ **testamur**, n. (univv.). పరీక్షలో ఉత్తీర్ణుడయినట్లు తెలుపు నిదర్శన పత్రము, యోగ్యతాపత్రము [L]

testate, a. & n. మరణశాసనము లేదా వీలునామా వ్రాసి చనిపోయిన(వాడు), మరణశాసనము వ్రాసియుంచిన(వాడు). testatOR, testaTRIX; nn.

tester¹. See TEST².

tester², n. మంచముపైన కట్టెడి వితానము, మేలుకట్టు, పందిరి, చాందినీ.

‖ **tester³**, n. ఎనిమిదవ హెన్రీ కాలము నాటి షిల్లింగు నాణెము; (arch., joc.) ఆరు పెన్నీలు.

testicle, n. వృషణము, రేతస్సు మొ.వాని స్రవింపజేయు పురుషునిఅండములలో ఒకటి. **testiculAR¹** a.

testiculate, a. వృషణములుగల; వృషణాకారము గల; (bot.) ఆట్టి ఆకృతిగల రెండు అంగములున్న. [LL]

testify, v.i. & t. (వ్యక్తి లేదా వస్తువు విషయములో) సాక్షిగా ఉండు, ప్రమాణభూతమగు, (*to* fact, state, assertion, *against* person etc., arch. *of* or *concerning* matter); (law) సాక్ష్యమిచ్చు, సాక్ష్యము చెప్పు, రూఢిపరుచు, స్థిరీకరించు, ప్రకటించు, (one's *regret* etc., *that, how*, etc.); (వస్తువుల విషయములో) సాక్ష్యమగు, రుజువుచేయు; నిరూపణ చేయు.

testimonial, n. (ఒకని శీలము, నడవడి, యోగ్యత, ఉద్యోగార్హతలు, మొ.వానిని గూర్చిన) ప్రమాణపత్రము, యోగ్యతాపత్రము; ఒకని గౌరవార్థముగా, ప్రజాసేవకు కృతజ్ఞతా సూచకముగా బహిరంగముగా ఇచ్చెడి పారితోషికము, బహుమానము.

testimonialize, -ise, v.t. యోగ్యతాపత్రమును ఇచ్చు, బహూకరించు.

testimony, n. సాక్ష్యము, ప్రమాణము, దృష్టాంతము, as *called him in ~ produce ~ (to, of), we have his ~ for that*; (law) ప్రమాణముగా తీసికొన్న వాఙ్మూలము, కైఫీయత్తు, వ్రాతమూలముగా నున్న ప్రమాణము; ప్రకటనలు, ఉద్ఘాటనలు, as *must rely on the ~ of history, of historians*; (arch.) గంభీరమైన అసమ్మతి, as *for a ~ against them*; (bibl.) దశవిధులు, శాసనములు, esp. *the tables of the ~*, (sing. or pl.) బైబిలు.

testudinarious, a. తాబేటి చిప్పవలె ఎరుపు, పసుపు, నలుపు మచ్చలుగల, తాబేటి చిప్ప వంటి.

testudinate, a. తాబేటి చిప్పవలె వంగిన, వంపుగాఉన్న. [L]

testudineous, a. తాబేటి చిప్పనుపోలిన, చిప్ప వంటి. [L]

testud|o, n. (pl. *~os, ~ines*). 1. (Rom. ant.) రోమను సైనికులు తమ డాలులు ఒకదానితో ఒకటి తాకునట్లు దగ్గరదగ్గరగా నిలువగా ఏర్పడిన ఇనుపగోడవంటి తెర (మరుగు); గనులలో నేల క్రుంగిపోవు దశలో నున్నపుడు గనికార్మికులు ఏర్పరచుకొను అట్టి తెర (కప్పు). 2. తాబేళ్ళ జాతులు. ~inAL a. [L]

test|y, a. ముక్కోపియైన, శీఘ్రకోపియైన, చిరచిరలాడెడు, మండిపడెడు. ~ILY² adv., ~iNESS n.

tetanic, a. & n. 1. ధనుర్వాతరోగములో వచ్చెడి, ధనుర్వాతమునకు సంబంధించిన, as *~spasm*. 2. నరములద్వారా కండరములపై పనిచేసెడి ఔషధము, ఉదా. మునిడి సత్తు. [L]

tetan|us, n. ధనుర్వాతము అను వ్యాధి, ఈడుపువాయువు; *artificial ~us*, మునిడి సత్తును ఉపయోగించి వచ్చునట్లుచేసిన కృతక ధనుర్వాతము. ~izATION n., ~IZE(3) v.t., ~OID a. [L]

te(t)ch|y, a. చిరచిరలాడెడి, ముక్కోపియైన. ~iLY² adv., ~iNESS n.

tete-a-tete, adv., a., & n. 1. ఏకాంతములో, ఏకాంతముగా (కలసి). 2. adj. ఏకాంతమైన, రహస్యమైన, గుప్తమైన, మర్మమైన, ఆంతరంగికమైన. 3. n. సాధారణముగా ఇద్దరువ్యక్తుల ఏకాంత సంభాషణ లేదా ఇష్టాగోష్ఠి; ఇద్దరు కూర్చుండుటకు వీలయిన సుఖాసనము (సోఫా). [F]

tether, n., & v.t. 1. (మేత మేయుచున్న పశువు మెడకు కట్టియుంచెడి) పలుపు, పగ్గము త్రాడు; (fig.) ఒకని జ్ఞానము, అధికారము మొ. వాని వ్యాప్తి, అవకాశము (*was beyond, at the end of, his ~*). 2. v.t. (మేసెడు పశువును) పగ్గముతో, పలుపుతో కట్టు, కట్టివేయు.

tetra-, comb. form of Gk *tettares* నాలుగు, నలు, చతుః, as: *~chord*, ముఖ్యముగా ప్రాచీన సంగీతమున అర్థాష్టక స్వరావళి; *~chordal* a., *~cyclic* (bot.), నాలుగుచుట్లుగల, నాలుగు వలయములకు సంబంధించిన; *~dactyl* a. & n., నాలుగు కాలివ్రేళ్ళుగల (ప్రాణి),చతురంగుళి(ప్రాణి); *~dactylous* a.; నాలుగు కాలివ్రేళ్ళుగల (జంతువు); *~gon*, చతుష్కోణము, చతుర్భుజి; *tetragonal* a.; *~gram*, నాలుగక్షరముకల పదము, చతురక్షరి, చతురస్రము, చతుర్భుజి; *~grammaton*, Jehovah లేదా నాలుగక్షరములలో వ్రాసిన ఏదేని పవిత్ర పదము; *tetragynous*, చతుశ్శలాకి లేదా చతురండకోశము; *~hedron*, నాలుగు ముఖములుగల ఘనాకృతి, ముఖ్యముగా నాలుగు త్రికోణాకారము ముఖములుగల గోపురము; *~hedral* a.; *tetralogy*, నాలుగు (సంగీత) నాటకముల సమూహము, ముఖ్యముగా; (Gk ant.) గ్రీకుల మూడు విషాదాంత నాటకములు, ఒక వ్యంగ్యనాటకము చేరిన నాటకచక్రము; *tetrameral, tetramerous*, నాలుగు భాగములుకల, చతుర్భాగియైన; *tetrameter*, నాలుగు ప్రమాణములుగల పద్యము (cf. DIMETER); *~morph*, (క్రైస్తవకళ), నలుగురు మతప్రవక్తల చిహ్నములను రెక్కలతోకూడిన ఒకేయాకారమునందు చేర్చి

యున్న చిత్రము, చతుర్లాంఛన చిత్రము; ~*petalous*, నాలుగు దళములుగల, చతుర్దళయమయిన; ~*phyllous*, నాలుగురేకులు, ఆకులుగల, చతుష్పర్ణమయిన; ~*pod* a. & n.; *tetrapodous* a., నాలుగు పాదములు మాత్రమేకల (సీతాకోకచిలుక); *tetrapody*, నాలుగు గణములుగల పద్యము లేదా పద్య భాగము; ~*stich*, చౌపది, చతుష్పది, నాలుగు పాదముల పద్యము; ~*style* a. & n., నాలుగు స్తంభములుకల (కట్టడము), ముఖ్యముగా భవనము ముందుభాగమున కట్టబడు ముఖమండపము లేదా పైకప్పుకు ఆధారముగా నిర్మింపబడినది; ~*syllable*, నాలుగు ఉచ్చారాంశములుగల పదము, చతురక్షరి; ~*syllabic* a.

tetrad, n. నాలుగు, నాలుగవ సంఖ్య, చతుష్కము; నలుగురి జట్టు, గుంపు; ఉదజని యొక్క నాలుగు అణువులను సంయోగము చేయు శక్తికల అణువు, మూలద్రవ్యము, ఘటకము. [Gk]

tetrandrous, a. (bot.). నాలుగు కేసరములు గల.

tetrarch, n. (రోమక సామ్రాజ్యములో) దేశములో లేదా ఒక రాష్ట్రములో నాల్గవ భాగమునకు అధిపతి, చతుర్థాంశాధిపతి, సామంత ప్రభువు, సామంతరాజు. ~ATE (1), ~Y[1], nn., tetrarchICAL a.; పురాతన గ్రీకు సేనావాహినిలోని ఒక భాగమునకు నాయకుడు. [LL]

tetter, n. చర్మవ్యాధి రకములు; ~ *wort*; అట్టి చర్మవ్యాధులకు ఔషధముగా ఉపయోగించునని భావింపబడిన ఒక మొక్క.

Teucrian, a. & n. పురాతన Troy దేశపు నివాసి(కి సంబంధించిన). [L]

Teuto- comb. form (irreg.) of foll., as ~MANIA(C), ~PHIL(E), ~PHOBE, ~PHOBIA.

Teuton, n. స్కాండినేవియనులు, ఆంగ్లోశాక్సనులు, జర్మనులు మొ.వారిలో చేరిన Teuton జాతివాడు, (hist.) క్రీ.పూ. 4 వ శతాబ్దమునకు ముందు బహుశః Elbe నదీ ముఖద్వారమునందు నివసించుచుండిన Teuton ల వర్గమునకు చెందినవాడు.

Teutonic, a. & n. 1. Teuton లకు సంబంధించిన; విశాలార్థములో స్కాండినేవియనులు, ఆంగ్లోశాక్సనులు, జర్మను జాతులను కలుపుకొనిన; జర్మానిక్ ప్రజలకు సంబంధించిన, ~ *languages*, High & Low GERMAN[2] & Scandinavian భాషలు. 2. n. ట్యూటనిక్ భాషా కుటుంబము. ~ISM (4), TeutonISM(2,4), TeutonizATION, nn., TeutonIZE(3) v.t.

text, n. గ్రంథకర్త రచించిన మూలపాఠము, మూలము, గ్రంథపాఠము, తాత్పర్యము కంటెను, వ్యాఖ్యానముకంటెను భిన్నమయినది, as *there is nothing about this in the* ~, మూలపాఠములో దీని విషయమై యేమియు లేదు; *the* ~ *is hopelessly corrupt*, (లేఖకులు మార్పుటచేత) మూలపాఠము మిక్కిలి దుష్టముగానున్నది; ప్రమాణముగా ఉదాహరించిన,ధర్మప్రవచనము మొ. వానికివిషయముగాగ్రహించినశ్రుతివాక్యము, విషయము, వస్తువు; *stick to* one's ~, విషయాతిక్రమణము చేయకుండు, విషయావకాశములోనే మాటలాడు; టిప్పణి, చిత్రములు మొ.వానికి భిన్నమయినప్రధానగ్రంథ భాగము, మూల(గ్రంథము); *~book; (pl.) పాఠ్యగ్రంథములు, పాఠ్యపుస్తకములు, అధ్యయనమునకై నిర్దేశింపబడినవి; (also~-*hand*), పెద్ద అక్షరములతోడి చేతివ్రాత; CHURCH[1], GERMAN[2], ~; ~ *book*; బోధనార్థమయిన చిన్న గ్రంథము; ఒక అధ్యయన శాఖకు సంబంధించిన ప్రమాణ గ్రంథము.

textile, a. & n. 1. నేతకు సంబంధించిన, as *the* ~*art*; నేసిన,నేయతగిన,as ~ *fabrics, materials*. 2. n. నేసిన సరకు.

textual, a. మూలగ్రంథమునకు సంబంధించిన, మూలగ్రంథములోని,as ~ *criticism*,మూలపాఠ నిర్ణయ సంబంధమయిన విమర్శ; ~ *errors*, మూలపాఠములోని దోషములు. ~LY[2] adv.

textual|ist, n. మూలగ్రంథములో నున్న దానిని తు.చ. తప్పకుండ అనుసరించువాడు, మూలపాఠావలంబకుడు; ~ISM n.; శ్రుతిపాఠములను తడుముకొనకుండ ఉల్లేఖించువాడు.

textur|e, n. నేత, నేత చిక్కదనము, నేతపని, as *loose* ~*e*, వదులునేత; (చర్మము, శిల, సాహిత్యగ్రంథము మొ. వాని) వివిధ భాగముల అమరిక, కూర్పు, నిర్మాణము; కళాఖండముల ఉపరిభాగపు రచనావిన్యాసము; (biol.) అంగాంశము; దాని నిర్మాణము.

textureless, a. స్పష్టమైన రూపములేని, నిర్దిష్ట రచన, నిర్మాణము లేని.

-th[1], suf. కృత్ప్రత్యయము; (i) క్రియలనుండి, *bath, birth* మొ. వానిలోవలె; (ii) విశేషణములనుండి, *filth, length* మొ.వానిలోవలె.

-th[2], **-eth**, (*-ty* తరువాత). సార్వనామిక విశేషణములను నిష్పాదించు ప్రత్యయము, ఉదా. *fourth, fortieth* మొ.

thalamus, n. (pl. *-mi*). (Gk ant.) లోపలి గది, అంతఃపురము; (anat.) మెదడునుండి నరము పుట్టుకొనివచ్చు ప్రదేశము; *optic* ~, మెదడులో దృష్టినరము పుట్టుచోటు; (bot.) పుష్పమునకు ఆధారముగానుండు పాత్రము, పుష్పపాత్రము. [L]

thaler, n. (hist.). జర్మనీదేశములోని ఒక వెండినాణెము.[G, see DOLLAR]

Thali|a, n. హాస్యనాటకములకు, జానపద కవిత్వమునకు అధిదేవత, గ్రీకుదేవతలు ముగ్గురిలో ఒకతె. ~AN a. [L]

thall|ium, n. కంటిఅద్దముల తయారీలో ఉపయోగించెడి, అరుదుగామాత్రమే లభించెడి మృదువైన, తెల్లని, లోహము. ~IC, ~OUS, aa.

thall|us, n. వేరు, కాండము, ఆకులు అను భేదములులేక ఒకేరీతిగానుండు మొక్క, ఏకాంగసస్యము. ~OID a. [L]

than, conj. (& quasi-prep.). కంటె, కన్న, as *you are taller* ~ *he* (*is*), (colloq.) *taller* ~ *him, I know you better* ~ *he* (*does*), *better* ~ (I know) *him, It is better to use hot water* ~ *cold, do anything rather* ~ *let him get off, would do anything rather* ~ *that he should get off, a man* ~ *whom no one is better able to judge*.

thanage, n. (సామాన్య ప్రజలకును, వంశపారంపర్యముగా శ్రీమంతులయినవారికిని నడుమ మధ్యతరగతికి చెందినవాడగు) thane కు గల అంతస్తు, హోదా, అతనికి మంజూరుచేయబడిన భూమి.

thanat|(o)-, comb. form (Gk *thanatos*, మృత్యువు)మరణ,మృత్యు,as ~ *ophidia* n.; pl., మృత్యుకారకములయిన సర్పములు,విషసర్పములు.

thanatoid, a. మృత్యువువంటి, మరణించినట్లున్న, మృతప్రాయమైన; ప్రాణాంతకమైన, ప్రాణహానికరమైన.

thane, n. (In early Eng. hist.). సామాన్య

ప్రజలకు శ్రీమంతుల వర్గమునకు నడుమగల మధ్యతరగతికి చెందినవాడు. ~DOM, ~HOOD, ~SHIP, nn.

thank[1], v t. ఒకనికి, అతడు చేసిన ఉపకారము నకై కృతజ్ఞతను తెలియజేయు; ~ *you*, I ~ you, (ఇచ్చిన బహుమానమునకు, చేసిన సహాయమునకు ధన్యవాదములు తెలుపు, ఇతరుల ఆహ్వానమునకు అంగీకారమునో, నిరాకరణమునో తెలుపుచు వాడు మాట); (అపహాస్యమును, నిరాకరణమును సూచించుచు) ~ *you for nothing*; (చేయబోవు ఉపకారమునకు ముందుగాచెప్పు మాట) ~ *you (for that ball)!*, దయచేసి ఆ బంతిని ఇటు పడవేయుము; (వ్యంగ్యప్రయోగము) *I will* ~ *you to shut the door, wipe your boots, leave my affairs alone*; *he may* ~ *himself, has only himself to* ~, *for that*, అది అతనితప్పే.

thank[2], n. (now only in pl.). కృతజ్ఞతను ప్రకటించునపుడు వాడుమాట, ధన్యవాదములు, as *give* ~*s to Heaven, expressed his heartfelt* ~*s, she bowed her* ~*s, small* (iron. *much*) ~*s I got for it*; ~*-offering* (bibl.), యూదులు దేవునికి కృతజ్ఞతా సూచకముగాచేయు సమర్పణము, కృతజ్ఞతా నివేదనము, వందనార్పణము; (as formula) ~*s*, కృతజ్ఞతాపూర్వక వందనములు, ధన్యవాదములు; ~*s to* (as the result of) *my foresight, your obstinacy*, నా దూరదృష్టి ఫలితముగా). ~WORTHY a. (arch.).

thankful, a. కృతజ్ఞతగల, మేలునుమరువని; కృతజ్ఞతానూచకమయిన (మాట లేదా కార్యము). ~LY[2] adv., ~NESS n.

thankless, a. కృతజ్ఞతలేని; కృతజ్ఞత వెల్లడించని; *a* ~ *task*, (కృతజ్ఞత పొందజాలని, నిష్ప్రయోజనమైన, మెప్పుపొందజాలని, కార్యము). ~LY[2] adv., ~NESS n.

thanksgiving, n. ముఖ్యముగా దేవునికి చేయు కృతజ్ఞతా నివేదనము, వందనసమర్పణము, ధన్యవాద సమర్పణము, దాని తాలూకు మాటలు, as *General T*~ (Common Prayer అను గ్రంథములోనిది); *T*~ *day*, అమెరికాలో భగవంతునికి కృతజ్ఞతా నివేదనకై ప్రత్యేకించబడిన పండుగదినము, సాధారణముగా నవంబరు మాసములో కడపటి గురువారము; (bibl.) కృతజ్ఞతాసూచకముగా భగవంతునికి అర్పించినది.

thar, n. నేపాలు దేశములోని జింక (మేకవంటి నెమరువు).

that[1], a., pron., & adv. (pl. *those*). **1.** demonstr. adj. & pron. ఆ, అది, as *observe* ~ *dog in the next field, who is* ~ (woman) *in the garden?, what was* ~ *noise?, what noise is* ~*?, don't roll your eyes like* ~ (as you are doing) or *in* ~ *imbecile fashion, I knew all* ~ *before; talked about responsibilities & all* ~, బాధ్యతలు మొ. వాని గురించి మాట్లాడినాడు; ~ (your action, the action you tell me of) *is not fair*, అది (నీవు చేసినది నీవు చెప్పుచున్నది) న్యాయము కాదు; ~*'s right!*, (సమ్మతిని, అంగీకారమును సూచించును) సరే! అదిసరే! (also vulg. = yes), (colloq., also *there's*) ~*'s* (you, in view of present or future compliance etc., are) *a dear!, I use* ~ (or *the*) *in a special sense, much to the disgust of* (or *the*) *monarch, was cured from* ~ *hour, things were easier in those days, so* ~*'s* ~ (formula closing narrative or discussion, అదీ సంగతి, అదీవిషయము); *come out of* ~ (sl. form ordering person etc., బయటికిరా, బయటికిపో); *wouldn't give* ~, (చిటికెడంతకూడ, a fingersnap) *for it*; AT ~, అందుకని, అందువల్లను; (ఆవేళ ముతో మాటలాడునపుడు) *I will not see* ~ *boy put upon, why will you bring* ~ *woman here? when you have done thumping* ~ *piano, shall not easily forget* ~ *day*; (రెండు వస్తువులు లేదా వ్యక్తులలోని వ్యత్యాసమును సూచించునపుడు లేదా సమీపమున నున్నదానికి వ్యతిరేకముగా ప్రయోగము) *this poker is much heavier than* ~ *(one), went to this doctor &* ~ or *to this &* ~ *doctor* (అనేక వైద్యులు); *this,* ~, & *the other* (పెక్కు వస్తువులు); *put this &* ~ (పెక్కుసంగతులు మొ.) *together*; (*the* అను పదమునకు బదులు సర్వనామముగా ప్రయోగము, సంబంధార్థక సర్వనామముగా వచ్చుచున్నకూడదు) *those who drink water think water, those may try it who choose, had* ~ *in his eye which forbade further trifling, all those* (~) *I saw, all those* (usu. *the*) *specimens* ~ *I saw, those* (usu. *the*) *few* (*books*) ~ *I had, a different pattern to* ~ (*which*) *I was used to*; (or by adj. or equivalent) *those unfit for use, those below the standard, a tunic like* ~ *described above, those* (usu. *the*) *persons most injured by the tax, like most of those issuing from German workshop, cost of oil is less than* ~ *of gas*; (foll. by *that* conj.) అట్టి, అటువంటి; as *has* ~ *confidence in his theory that he would put it into practice tommorrow, was wounded to* ~ *degree that he resigned*. **2.** adv అంత దూరము, అంతవరకు, అంత, as (colloq.) *will go* ~ *far, have done* ~ *much*, (vulg.) *I was* ~ *angry I could have struck him*. **3.** rel. pron. (pl. same). (నేడు WHO, WHICH పదముల ప్రయోగముకలదు, ఉదా. *the book* (~ or *which*) *I sent you, the box* (~ or *which*) *you put them in, the man* (~ or usu. *whom*) *you stopped, the people* (~) *you got it from* or *from whom you got it, the meanest flower* ~ (rarely *which*) *blows, the best* ~ (not *which*) *you can do, no one* (~, not *whom*) *I ever heard of could see any difference*; (colloq.) *Mrs. Smith, Mary Jones* ~ (not *who*) *was* (= whose maiden name was Mary Jones).

that[2], conj. introducing subordinate clauses; (విషయము, ప్రతిపాదనమునకు సంబంధించి) *they say* (~) *he is better, there is no doubt* (~) *he meant it, it is suggested,* ~ *the mistake was intentional, it is monstrous* ~ *he should expect further help, to think* (~) *he should use me so!*; (ప్రయోజనమునకు సంబంధించి) *he lives* ~ *he may eat, he withdrew* (*in order*) ~ *the dispute might cease*; (ఫలితమునకు సంబంధించి) *am so sleepy* (~) *I cannot keep my eyes open, his language was such* ~ *we declined further dealings with him, what have I done* ~ *he should cut me?*,

where is he, ~ you come without him?. (కారణమునకు సంబంధించి) *it is rather ~ he has not the time, not ~* (*I* donot say this because) *I have any objections*; (కోరిక లేదా అభిలాషకు సంబంధించి) *(O)~ that were all!,(O)~ I knew the truth!*; (arch. or literary) *in ~*, కారణముచే, అందుచేత; *now ~*, కాబట్టి, అందువల్ల, as *you ought to write now ~ you know the address.*

thatch, n., & v t. 1. గడ్డి, పూరి, రెల్లు, (ఉష్ణ దేశములలో) కొబ్బరిమట్టలు, ఇతర వృక్షముల ఆకులు మొ. వానితో వేయు ఇంటి కప్పు; (colloq.) తలవెంట్రుకలు, శిరోజములు. 2. గడ్డి, పూరి, రెల్లు, కొబ్బరిమట్టలు మొ.వానితో ఇంటిని కప్పు.

thaumatrope, n. చిత్రములు చిత్రించియున్న ఫలకము లేదా గుండ్రని బిళ్ళ (దీనిని వేగముగా పరిభ్రమింపచేసినప్పుడు ఆ చిత్రముల కదలికలు, చేష్టలు కనబడును).

thaumaturge, n. ఇంద్రజాలికుడు, గారడివాడు, అద్భుత కార్యములను చేయువాడు. **thaumaturgIC(AL)**, aa., ~IST, ~Y[1], nn. [med. L]

thaw, v.i. & t., & n. 1.(మంచుగడ్డ, హిమము, ఘనీభవించిన వస్తువుకు సంబంధించి) కరుగు, కరగించు; (శీతోష్ణ స్థితి, మొ. వాయుస్థితికి సంబంధించి) మంచుగడ్డ మొ.వాని కరగింప గలిగినంత వేడిఅగు, 32°F లకంటె హెచ్చగు; (fig.) కాఠిన్యము, అనాదరము, నిరుత్సాహము, హాతము మొ.వాని వీడి ప్రఫుల్ల చిత్తుడగు, ప్రసన్నుడగు, సల్లాపప్రియుడగు; కరగునట్లు చేయు, కరగించునట్లు చేయు (lit. & fig.). 2. n. కరగించునంత వెచ్చదనము, as *a ~ has set in.* ~LESS, ~Y[2], aa.

the, a. & adv. 1. adj. ఇంతకుముందే పేర్కొనియున్న లేదా చర్చలోనున్న లేదా యథార్థముగానో సంభావ్యముగానో ప్రదర్శితమయిన లేదా వర్గపరముగానో వైయక్తికముగానో విలక్షణమయిన లేదా అతి పరిచితమయిన లేదా ఇతర విధముల చాలినంతగా గుర్తింపబడిన వ్యక్తికి (కులకు) లేదా వస్తువున(ల)కు ముందు విశేషణముగా చేర్చునట్టిది. as *tried to soothe ~ child*, ఆ బిడ్డను ఓదార్చుటకు ప్రయత్నించెను; *gave ~ fellow a shilling*, వానికి ఒక షిల్లింగు ఇచ్చెను; *shall let ~ matter drop*, ఆ విషయమును వదలిపెట్టుదము; *how is ~ game* or *score*, ఆట లేదా స్కోరు ఎట్లున్నది?, *what is ~ time*, ఇపుడు పైమెంత?; *depends on ~ weather*, వాతావరణముపై ఆధారపడి యుండును; *~ Devil, sun, moon, stars, Thames*, ఆ యా వస్తువుల ప్రత్యేక నిర్దేశములో, *inflammation of ~ lungs*, ఊపిరితిత్తులు కమలిపోవుట; *pulled ~ trigger*, ట్రిగ్గరు (తుపాకి బిస) ను లాగెను; *what was ~ result?*, దానిఫలిత మేమయినది?; *you will be ~ loser*, నష్టపడువాడవు నీవే; *revised by ~ author*, గ్రంథకర్తచే పునఃపరిశీలన చేయబడినది; *find their way to ~ sea*, సముద్రముదిక్కుగా పోయిరి; *went to ~ baths, theatre, rink*, స్నానగృహములకు, ప్రదర్శనశాలలకు, హిమక్రీడాస్థలమునకు పోయెను; *~ King*, రాజు; *~ Home Secretary*, దేశీయాంగ శాఖ కార్యదర్శి; *~ Mc'Gregor* etc., (ఆ జాతిలో ముఖ్యుడు); *story does not loose in ~ telling*, కథనములో కథ ఏమాత్రము కుంటువడదు; జాతివాచకముగా ఏకవచనమునందున్న నామవాచకములకు ముందుప్రయోగము, as *~ lion, domestic cat, philosopher, cucumber, gavotte, general reader, man in the street, new woman*,(rhet., esp., bibl.) *~ oppressor, locust*, సింహము(జాతి), పెంపుడు పిల్లి, వేదాంతి ఇత్యాది ఆయా జాతుల నిర్దేశములో పరిమితార్థములో కొన్ని నామవాచకములకు ముందు; esp. fig. వృత్తివిద్యాదుల నిర్దేశములో, as *~ gloves, ribbons, table, stage, theatre, platform, hustings, bottle, pulpit, fancy*, వైద్యవృత్తి, నటవృత్తి, నాటకకళ, ఉపన్యాసకళ, మద్యపాన గోష్ఠి, ఉపదేశ(ఫాదరి)వృత్తి మొ. వ్యాధుల మొ.వాని పేర్లకు ముందు ప్రయోగము; (ప్రస్తుతము పాతీకముగా ప్రాచీనము), as *~ smallpox, measles, toothache, gout, fidgets, blues*(depression), *hump*, (vulg.)~ (habit of) *drink*, త్రాగుడు (అలవాటు), -ఒకటికి అను అర్థములో నామవాచకములకు ముందు, as *10d. ~* (or *a* or *per*) *pound, yard*, etc., పౌండు ఒకటికి, గజము ఒకటికి, పది పెన్నీలు; *£15 ~ coat & skirt*, కోటు, స్కర్టు కలిసి 15 పౌండ్లు; *allow 8 minutes (to) ~ mile*, మైలు ఒకటికి ఎనిమిది నిమిషములు లెక్కకట్టుము; *16 oz to ~ pound*, పౌండుకు 16 ఔన్సులు; సంబంధార్థక ఉపవాక్యము, గుణవాచకము లేదా దానికి సమానమయిన పదముతో అర్థము పూర్ణమగు సందర్భమునందు, as *~ book (that) you borrowed*, నీవు ఎరవు తీసికొన్న పుస్తకము; *~ best (that) I can do for you*, నేను నీకు చేయగలిగిన గొప్ప ఉపకారము; *has not ~ nerve for motoring*, మోటారు నడుపుటకు కావలసిన ధైర్యము లేదు; *wonder you have ~ impudence (to ask it)*, దానిని గూర్చి అడుగుటకు సిగ్గు లేకపోయినదికదా అని నాకు ఆశ్చర్యముగా ఉన్నది; (exclam.) *~ impudence of ~ fellow!*, ఏమి అతని సిగ్గుమాలినతనము!; *~ cup on ~ top shelf*, షెల్ఫులో పై భాగమునఉన్న కప్పు; *~ one with a broken handle*, విరిగిపోయిన పిడి గల వస్తువు; *~ bottom of a well*, బావి అడుగు భాగము; *~ best way*, ఉత్తమ మార్గము; *~ upper classes*, ఉన్నత తరగతులు; *~ better man of the two*, ఇరువురిలో మేలయినవాడు; విశేషణములకు ముందు as *~ brave* (brave men), ధైర్యశాలులు; *deserve ~ fair*, స్త్రీలకు అర్హమయినది; *~ beautiful* (beauty), సుందరులు; *~ sublime*, ఉన్నతులు; నిర్వచన భాగముగా భావింపబడిన విశేషణములకు ముందు,as *~ virtuous & talented Duchess of X*; *details of ~ shocking disaster*, దిగ్భ్రమగొలిపెడి విపత్తు యొక్క వివరములు; *~ enraged animal*, కుపితమయిన జంతువు; (italics) మిక్కిలి ప్రసిద్ధిగాంచిన లేదా పేరుకు తగిన అర్హతలు గల వ్యక్తికి, వస్తువునకు ముందు ప్రయోగము as *no relation to* the *Browning*, బ్రౌనింగు అను ప్రసిద్ధ వ్యక్తికి బంధువు కాదు; the *tobacco is* (advertiser's), ప్రకటన కర్తకు చెందిన పొగాకు. 2. adv. (a) ఎంత, ఎంతెంత, అంత, అంతంత, ఉదా.: *~ more he gets, ~ more he wants*, ఎక్కువ సంపద వచ్చుకొలది అతడు మరింత ఎక్కువ కోరుచుండును; *I play ~ worse, ~ more I practise*, ఎంత ఎక్కువ అభ్యాసము చేయుదునో అంత అధ్వాన్నముగా ఆట ఆడెదను; *am not* (or *none*) *~ more inclined to help him because he is poor*, అతడు పేదవాడన్న

కారణముగా అతనికి సహాయము చేయవలయునని నాకంతగా అనిపించుటలేదు; ఆ కారణముగా, అందువలన, దానిమూలముగా, దానినిబట్టి, as *none ~ better for seeing you*, నిన్ను చూచుటవలన ఏమియు ప్రయోజనము లేదు; *that makes it all ~ worse* (in full degree to be expected for what you say etc.), దాని మూలమున ఎంత నష్టము కలుగవలయునో అంత నష్టము కలుగును; (tautologically) *so much ~ worse for him,* దాని మూలమున అతనికి ఎంతో కీడు లేక హాని.

theandric, a. సమ్మేళనమునకు సంబంధించిన, సంయుక్త ప్రాతినిధ్యము కల, ఏసుక్రీస్తులోని దైవత్వ, మానవత్వముల సమ్మేళనమునకు సంబంధించిన.

theanthropic(al), aa. దైవత్వ మానవత్వములు రెండును కల, మానవాకారమునందు దైవత్వమునునిరూపించునట్టి లేదా మూర్తీభవింపజేయునట్టి.

thearchy, n. దేవుని ప్రభుత్వము, దేవతల ప్రభుత్వము; దేవవర్గము, *the Olympian ~.*

theatre, n. నాటకప్రదర్శనశాల; ‖*patent ~*, రాజాజ్ఞచే స్థాపితమైన నాటకశాల; సోపానపంక్తుల వలె అమర్చిన ఆసనములు గల ఉపన్యాస మందిరము లేదా శాల; *operating-~*, శస్త్రచికిత్స శాల; నాటకసాహిత్యము, కళ; రంగస్థలము, కార్యరంగము, as *the ~ of war*; *good ~* (pred.), రంగస్థలమున ఉపయుక్తమైనది; *~-goer*, తరచు నాటకములు చూచువాడు; *~ going*, తరచు నాటకములను చూడబోవుట.

theatrical, a. & n. 1. (పద్ధతి, సంభాషణ, చేష్ట, వ్యక్తి) ప్రభావోత్పాదకమయిన, ఆడంబరపూర్వక మయిన, కృత్రిమమయిన, తెచ్చిపెట్టుకొనిన, నాటకసంబంధ మయిన, నాటకోచితమయిన, అభినయసంబంధమయిన, నటులకు సంబంధించిన. theatrIC a. (rare). 2. n. pl. నాటకప్రదర్శనములు, ముఖ్యముగా (ఔత్సాహిక నటులిచ్చు) ప్రత్యేక ప్రదర్శనలు. ~ISM(2,4), ~ITY, nn., ~IZE(3) v.t., ~LY² adv.

Thebaid, n. ఈజిప్టులో Thebes నగర ప్రాంతము, Thebes నగరవు ముట్టడిని అభివర్ణించు గ్రీకు పద్యకావ్యము (ముఖ్యముగా Statius రచించినది).

Theban, a. & n. Thebes నగరపు (నివాసి).

the dansant, n. నాట్యప్రదర్శనతో కూడిన సాయంకాలపు తేనీటి విందు. [F]

thee. See THOU.

theft, n. దొంగతనము, చౌర్యము.

thegn, n. (hist.). THANE యొక్క ప్రాచీన రూపము.

theine, n. = CAFFEINE. [mod. L]

their, THEY యొక్క సంబంధ షష్ఠీరూపము, వారి(టి)యొక్క; *theirs* వారిది, వాటిది.

the|ism, n. దేవుడు కలడను విశ్వాసము, ఆస్తికత్వము (cf. DEISM). ~IST n., ~ist-IC(AL), aa. [Gk]

them. See THEY.

thematic, a. (Mus.) ప్రధాన స్వరమునకు సంబంధించిన, స్వరమాధుర్యమునకు సంబంధించిన, as *~ treatment, ~ catalogue* (ప్రారంభస్వరములు, పేర్లు మొ. వాని తెలియజేయునది); (gram.) మూలధాతువునకు సంబంధించిన, as *~ vowel, form.* thematICALLY² adv. [Gk]

theme, n. ఉపన్యాస విషయము, రచనా వస్తువు, ఆలోచనావిషయము; దత్తవిషయముపై విద్యార్థులు వ్రాయు వ్యాసము; (gram.) నామపదమునందు, క్రియాపదమునందు ప్రత్యయములు చేర్చుటకు ముందటి రూపము, ధాతువు; (mus.) సాధారణముగా వైవిధ్యముతో ప్రస్తరించుటకు వీలయిన ప్రధాన స్వరసంగతి; (hist.) Byzantine సామ్రాజ్యములోని 29 రాష్ట్రములలో ఒకటి; *~song*, సంగీతరూపమునందు, చలనచిత్రమునందు ఆవృత్తిచేయబడు శ్రావ్యసంగీతము.

Themis, n. (Gk myth.) ధర్మదేవత, న్యాయాధిదేవత, మూర్తీకరింపబడిన న్యాయధర్మము, మానవత్వ మారోపింపబడిన న్యాయ ధర్మము.

themselves, pron. THEY కి అవధారణార్థక, ఆత్మార్థక రూపము.

then, adv., conj., a., & n. 1. adv. అప్పుడు, ఆసమయములో, ఆకాలములో, as *was ~ too much occupied,* అప్పుడు నేను చాలా కాలవ్యగ్రుడనై ఉంటిని; *~ comes the trouble, ordinances,* అప్పుడు అమలులోనుండిన శాసనములు; పిదప, తర్వాత, ఆతర్వాత, as *it must ~ soak for two hours, & ~ the operation is complete,* పిదప రెండుగంటల కాలము అది నీటిలో నానవలయును, ఆతరువాత ఆచర్య పూర్తియగును; *now & then,* అప్పుడప్పుడు. 2. conj. ఆపక్షమున, అట్లయిన, కాబట్టి, కనుక, అందువలన (తరచుగా *well, ~*), as *~ you should have said so, ~ it is no use your going,* ఆ పక్షమున నీవుపోయి ప్రయోజనములేదు, (*but*) *~ why did you take it?*, అట్లయినచో నీవు దానినేల గ్రహించితివి?; (అయిష్టమును, అసహనమును తెలుపునప్పుడు), as *take it ~*, నీకంత అనవసరమయినచో తీసికొనిపోనీ; *between you and I...'me', ~,* అప్రకారము, అట్లే, ఆవిధముగానే, తదనుసారముగానే; *the new Governor, ~, came prepared;* NOW ~. 3. adj. ఆకాలమునకుచెందిన, అప్పటి, నాటి, as *the ~ Duke, secretary.* 4. n. ఆకాలము, ఆసమయము, (*before, till, by, from ~*, అప్పటికి ముందు, అంతవరకు, అప్పటివరకు, అప్పటికి, అప్పటినుండి; *every now & ~*, అప్పుడప్పుడు, మాటిమాటికి.

thenar, n. (anat.). అరచేయి, అరికాలు; (also attrib. *~ prominence, eminence*); బొటనవ్రేలి కొనసున్న గుండ్రని భాగము.

thence, adv. (Arch.) ఆ ప్రదేశమునుండి, అప్పటినుండి; (some what arch.) అందువలన, ఆకారణముచే, as *a discrepancy ~ results, it ~ appears, ~ forth, ~ forward,* advv. & nn; ఆసమయము (నుండి); అప్పటినుండి.

thunder, n., & v i. & t. 1. ఉరుము, మేఘగర్జనము; పిడుగు, as *Jove's* ~*s*, గ్రీకుల జోవ్ దేవత వజ్రాయుధము; (fig.) పెద్ద శబ్దము, మహాధ్వని, as ~*s of applause*, ప్రశంసాఘోషము; *blood-&-*~, (నవల మొ. వానికి సంబంధించి) రక్తమును ఉడికించునది, కోలాహలము కలిగించునది అగు సన్నివేశము కలది; (pl.) అభిశంసనము, (*the* ~*s of* The Times, *the Church*, 'ది టైమ్స్' అను పత్రికయొక్క, క్రైస్తవమతముయొక్క ఆర్భాటము, గర్జనము, అభిశంసనము). 2. v.i. ఉరుము, usu. *it* ~*s*, ఉరుము వినవచ్చుచున్నది; పెద్ద శబ్దముచేయు, గర్జించు, as *voice* ~*ed in my ears*, ఆ ధ్వని నా చెవులలో గింగురుమనినది; తీవ్రముగా బెదరించు. 3. v.t. గర్జించి బెదరించు. 4. *Steal* person's ~, (fig.) నిలిపివేయు = (ఒకరు చెప్పదలచిన విషయమును తానే చెప్పు) ఒకరు కనుగొనిన నూతనవిషయము నాతడు ఉపయోగించుటకు ముందే తాను లాభసాటిగా ఉపయోగించుకొను; (John Dennis చేసిన వ్యాఖ్యను బట్టి యేర్పడినది; అతడు తన నాటకమున ప్రవేశమున ప్రవేశపెట్టదలచిన 'ఉరుము'ను మరొకరు తమ నాటకమున ప్రవేశపెట్టుట చూచి అతడీ వ్యాఖ్యచేసెను); ~ *bolt*, పిడుగు, తటిద్ద్రవ్యముగా భావింపబడిన పిడుగు లేదా కమ్మి. అట్టి పిడుగుగా భావింపబడిన శిల లేదా శిలాజము, అట్లు ఊహించుకొన్నది; ~*clap*, పిడుగుపాటు, (esp. fig., అకస్మాత్తుగా కలుగు సంఘటన లేదా వార్త; *the* ~ *clap of Nepoleon's escape*, నెపోలియను తప్పించుకొనుట అను పిడుగుపాటువంటి

వార్త; *the news came on me like a ~-clap*, ఆ వార్త పిడుగుపాటువలె వినవచ్చి నది); *~cloud* (ఉరుమునట్టి మేఘము); *~storm* (ఉరుములు, మెరుపులతో కూడిన వర్షము); *~struck*, పిడుగుపాటుకు లోనైన, విభ్రాంతిచెందిన. ~LESS, ~-OUS, ~Y^2, aa., ~ousLY^2 adv.

thunderer, n. కృదర్థములలో; ముఖ్యముగా *the T~*, Jupiter (Tonans) దేవత, ‖ (joc) *The Times* అను వార్తాపత్రిక.

thundering, a. & adv. కృదర్థములలో; (colloq.) అసాధారణమయిన, అసాధారణ ముగా, ఆశ్చర్యకరమైన, ఆశ్చర్యకరముగా, నిశ్చయాత్మకమయిన, నిశ్చయాత్మకముగా, ఖచ్చితమైన, ఖచ్చితముగా, as *a ~ nuisance*, పెద్ద ఉపద్రవము, తొందర, సంకటము; *was ~ glad to get back*, తిరిగి వచ్చుటకు లేదా పొందుటకు మహానందము నందెను; *a ~ great fish*, మిక్కిలి పెద్ద చేప; *the T~ Legion*, ఇందులోని క్రైస్తవ సైనికుల ప్రార్థనఫలితముగా శత్రువులను దద్దరిల్ల జేసెడి భయంకరమయిన తుఫాను వచ్చెనను ప్రతీతి గల రోమను సైనికుల దళము. ~LY^2 adv.

thur|i-, comb. form, ధూపము అను అర్థములో కొన్ని పదములకు చేరు లాటిన్ ఉపసర్గ, as: *~ifer*, క్రైస్తవ ఆలయములో ధూపపాత్ర మోయు పరిచారకుడు; *~iferous*, ధూపమునుపుట్టించెడి; *~ification*, ఆరాధన భాగముగా ధూపము వేయుట.

thurible, n. ధూపపాత్రము, ధూపార్థమయిన పరికరము.

Thursday, n. వారములో అయిదవ దినము, గురువారము; HOLY, MAUNDY, ~.

thus, adv. ఇట్లు, ఈ విధముగా, అట్లు, ఆ విధముగా, ముందుతెలుపబడిన లేదా తెలుపబోవు విధముగా; ~NESS n. (joc.); అందువలన, దానిననుసరించి, తత్ఫలితముగా, ఇంతవరకు, ఇంతమాత్రము, as *~ far*, ఇంతవరకు; *~ much*, ఇంతమాత్రము.

thwack, v.t., & n. = WHACK.

‖ **thwaite,** n. సాగుచేయుటకు వీలుగా బాగు చేయబడిన బంజరు భూమి.

thwart, adv., prep., & a., (arch.) v.t., & n. 1. అడ్డముగా, అడ్డదిడ్డముగా, (naut.) *~-hawse*, ఓడ ముందుభాగమునకు అడ్డముగా ఉన్న; *~-ship*, a., *-ships*, adv., ఓడకు అడ్డముగా(నున్న); adj. అడ్డముగా నుండు. 2. v.t. (ఇష్టము, ఉద్దేశము మొ. వానిని) అడ్డగించు, విఘాతము చేయు, భంగముచేయు. ~ingLY^2 adv. 3. n. పడవ నడుపువాడు కూర్చుండుటకై పడవలో అడ్డముగా అమర్చబడియున్న పీఠము, పలక.

thy, thine, pron. & a. THOU అను పదము యొక్క షష్ఠీవిభక్తిరూపము, దాని విశేషణ రూపము, నీ, నీ యొక్క; *it was thy fault*, అది నీ తప్పే; *lift thine eyes*, నీ కన్నులను పైకెత్తుము; *the fault is thine*, తప్పు నీది; *do what thou wilt with thine own*, నీవు చేయదలచినదానిని నీ శక్తిసామర్థ్యముల తోనే చేయుము.

thylacine, n. జీబ్రా వలె చారలు గల ఒక జాతి తోడేలు, చారల తోడేలు; టాస్మానియాలో నుండునది.

thyme, n. వాము జాతికి చెందిన మొక్కల రకములు, esp. *common garden ~*, వంటకములలో వాడెడి, కారము, సువాసన గల ఆకులు గల ఒక మొక్క, *shepherd's* or *wild ~*, స్వల్పముగా మాత్రమే సువాసన గల ఆకులుండు మొక్కల రకము. thymOL n. (ఘాటైన క్రిమినాశక ఔషధము), thymY^2 a.

thymus, n. (anato; pl. *-mi*). (Usu. *~ gland*) గొంతు అడుగుభాగమునందుండు ఒక నిర్నాళగ్రంథి (మగవారికి యౌవనము రాగానే అది కరగిపోవును). [Gk]

thyroid, a., & n. (anat., zool.). డాలు వంటి, డాలు ఆకారము కల, as *~ cartilage*, స్వరపేటికలోని పెద్ద మృదులాస్థి, మనుష్యునిలో ఇది ముందునకు చొచ్చుకొని వచ్చి కంఠమణి అగుచున్నది; ~ cartilege కి సంబంధించిన, as *~artery*; *~ gland*.

thyro- comb. form (anat.).

thyroxin(e), n. thyroid గ్రంథి యొక్క క్రియాశీలమయిన తెల్లని మూలము.

thyrsus, n. (Gk ant.; pl. *~si*). చివరి పైన్ (pine) పండును పోలిన అలంకారము కల దండము, Bacchus అను దేవత యొక్క ధ్వజము లేదా దండము. [L]

thyself, pron. *Thou* మరియు *thee* అను పదముల ఆత్మార్థక (reflexive) నిర్ధారణార్థక (emphatic) రూపములు.

ti[1], n. భక్ష్యయోగ్యములయిన దుంపలు గల వృక్ష జాతులు. [Polynesian]

ti[2]. See SI.

tiara, n. ప్రాచీన కాలములో పర్షియా దేశస్థుల శిరోవేష్టనము లేదా తలపాగా (రాజులు తలపై నిలువుగాను, ఇతరులు క్రిందికి మడిచియు ధరించెడిది); క్రైస్తవమత గురువగు పోపు ధరించెడి ఒకరకపు కిరీటము- చివర కూచిగా ఉండి చుట్టును మూడు వలయములు కలది; పోపు కిరీటము, (fig.) పోపు యొక్క అధికారము, పదవి, అలంకారముగా ధరించెడి చిన్న కిరీటము. ~'d a. [L]

tibia, n. (anat; pl. *~ae*) కాలిపిక్క యొక్క ముందు భాగమున నుండు ఎముక; కీటకముల కాలిలోని నాల్గవ కీలు లేదా భాగము; కోడి కాలి యొక్క క్రింది భాగము; ~AL a., ~-o- comb. form. [L]

tic, n. వ్యాధివలన ముఖములో అలవాటుగా మారిన నరముల ఈడ్పు; (in full *~ douloureux*, lit. *painful ~*), ముఖము లోని నరముల ఈడ్పుతోవచ్చెడి ప్రమాదకరమైన వ్యాధి.

tical, n. సయాము (*Siam*) దేశములోని ప్రాచీనకాలపు వెండినాణెము (ఇంచుమించుగా ఒకరూపాయి విలువగలది) లేదా దాని తూకము; బర్మాదేశీయులు, చైనావారు వాడిన అట్టి తూనిక. [Port.]

ticca, a. (Anglo-Ind.). ఒప్పందముమీద లేదా అద్దెకు ఏర్పాటుచేసికొనిన (esp. *~-gharry*, అద్దెబండి). [Hind.]

tice, n. = YORKER.

tick[1], v.i. & t., & n. 1. (ముఖ్యముగా గడియారము లేదా చేతిగడియారములోని) టిక్కుటిక్కుమను శబ్దము(చేయు), టిక్కుటిక్కు(మను), (*to* or *on the ~*, చెప్పిన లేదా సూచించిన సమయమునకు ఏమాత్రము హెచ్చుతగ్గులులేకుండ); (colloq.) క్షణము, నిమిషము; *~-tack*, గుండె కొట్టుకొనునట్టి శబ్దము,నాడి (see also TRICK--TRACK), గుర్రపు పందెముల సందర్భములలో సంకేతములను తెలుపుటకు వాడునట్టి ఒకరకము పరికరము, సరిగురుతు, తనిఖీ గురుతు; ~-~, (పిల్ల లభాషలో) గడియారము. 2. జాబితా, పట్టీ మొ. సరిచూచునపుడు, తనిఖీచేయునపుడు పద్దుల ఎదురుగా పెట్టెడి గుర్తు; (v.t.) తనిఖీచేసినందుకు అట్టి గుర్తుపెట్టు (usu. *~ off*). 3. *~ away* (the time etc.), గడియారము మొ. టిక్కు, టిక్కుమని కాలము గడచిపోవుటను

సూచించు; ~ *off* (sl.), ఛేపుచేయు యంత్రము టిక్కుటిక్కుమని వార్తలను గుర్తించు; ~ *out*, వార్తలు మొ. తెలుపు; ~ *over*, (*of* int. -comb. engine), గిర్లు మొ. విడిపోవుటచేత యంత్రవాహనములు మెల్లగా నడచు.

tick², n. పరోపజీవియగు ఒకరకము పురుగు, as *dog*, *sheep*, *cattle*, -~.

tick³, n. పరుపుగలీబు, (also ~ING¹ n.); దానికి ఉపయోగించెడి పట్టెలుగల ముతుక గుడ్డ. [MDu]

tick⁴, n., & v.i. & t. (colloq.). **1.** అరువు, as *buy goods on* ~. **2.** vb. అరువుఇచ్చు; (వస్తువును) అరువుమీద కొను లేదా అమ్ము.

ticker, n. TICK¹ యొక్క కృదర్థములలో; esp.: (colloq.) గడియారము, తంతి వార్తను గుర్తించిన ఛేపు; (joc.) హృదయము, గుండె.

ticket, n., & v.t. **1.** రైలు, బస్సు మొ.వాని మీద ప్రయాణములకు, సినిమా మొ. వానిలో ప్రవేశమునకు లేదా ఇతర విధమయిన అధికారమునకు చెల్లుబడికల ముద్రితమయిన లేదా లిఖితమయిన చీటి, ప్రవేశపత్రము, as *concert*, *theatre*, *bath*, *lottery*, *railway*, *excursion*, SEASON, THROUGH, RETURN, ~; || (mil. sl.) ఉద్యోగవిరమణము (చీటి); *get* one's ~, ధర మొ. వాని వివరములను తెలుపుచు వస్తువునకు తగిలించిన చీటి లేదా ప్రకటనపత్రము; *the* ~ (colloq.) తగినది, యుక్తమయినది, as *not quite the* ~, అంత యుక్తమయినదికాదు; *(pol.) ఒక రాజకీయపక్షము తరపున ఎన్నికలలో నిలబెట్టిన అభ్యర్థుల జాబితా; (fig.) ఒక రాజకీయపక్షము యొక్క సిద్ధాంతములు, as *the democratic* ~, డెమొక్రాటిక్ పక్షపు సిద్ధాంతములు **2.**|| ~ *of leave*,(శిక్షాకాలములో కొంతభాగమును సత్ప్రవర్తనతో గడపిన నేరస్తునికి లేదా ఖైదీకి కొన్ని షరతులకులోబడిస్వేచ్ఛఅనుమతించుట)|| ~-*of-leave man*, అట్టి అనుమతిపత్రముకల ఖైదీ; ~-*day* (St. Exch.) పరిష్కారదినమునకు ముందురోజు, స్టాక్ఎక్స్ఛేంజిలో బ్రోకరులకు కొనుగోలుదారుల పట్టీ యిచ్చెడి రోజు; ~-*night*, రంగస్థలమున జరుగు ప్రదర్శనము, ఆ ప్రదర్శనమునకు టిక్కెట్లు అమ్మినట్టు వారు వసూలయిన డబ్బును ఒక నిష్పత్తిప్రకారము పంచుకొందురు; || ~-*porter*, బాడ్జి ధరించియున్న లైసెన్సుకూలీ; ~-*punch*, (టిక్కెట్లను కోయుటకును రంధ్రముచేయుటకును వాడు పరికరము). **3.** v.t. (అమ్మకమునకు పెట్టిన వస్తువులకు వెలలుతెలుపు) చీటీలుకట్టు.

tickey, -ky, tikkie, -ky, n. (S -Afr. colloq). మూడు పెన్నీల నాణెము.

tickle, v.t. & i. & n. **1.** చక్కిలిగింతలు పెట్టు, గిలిగింతలు పెట్టు, as ~ *him with a feather*, ఈకతో అతనికి చక్కిలిగింతలు పెట్టుము; ~ *the soles of her feet*, ఆమె అరికాళ్లకు చక్కిలిగింతలు పెట్టుము; (*don't* ~, చక్కిలిగింతలు పెట్టవద్దు); చక్కిలిగింతలు పెట్టినట్లు అగు, as *my foot* ~*s*, నా కాలు చక్కిలిగింతలు పెట్టినట్లున్నది; నవ్వు, సంతోషము మొ.వి కలిగించు, as *I was highly* ~*d at the idea*, ఆ అభిప్రాయము నాకు చాల సంతోషము కలిగించినది; *this will* ~ *his palate*, ఇది అతనికి నోరూరునట్లు చేయును; (trout చేప మొ. వానిని) చేతితో పట్టుకొను. **2.** n. గిలిగింతలు పెట్టుట, కితకితలుగా ఉండుట.

tickler, n. కృదర్థములలో కూడ; క్లిష్టమయిన ప్రశ్న లేదా విషయము, అతి సున్నితమయిన ప్రశ్న లేదా విషయము; జటిల సమస్య; విలాసపురుషులు ఇతరుల ముఖములందు గిలిగింతలు పెట్టుటకు వాడు ఈక, చక్కిలిగిలియీక.

ticklish, a. సులభముగా గిలిగింతలు పెట్టదగిన, ముట్టినంతనే నవ్వునట్టి, కితకితలు పెట్టినట్లగు; (ప్రశ్న, విషయము, వస్తువు, మొ. వానికి సంబంధించి) జటిలమయిన, క్లిష్టమయిన; అతి సున్నితమయిన, జాగ్రతగా నిర్వహింపవలసిన. ~LY² adv., ~NESS n.

ticpolonga, n. ఇండియాలోను, సింహళములోను ఉండు ఒక విషసర్పము, కట్లపాము.

tidal, a. (అల(ల)కు సంబంధించిన, తరంగసంబంధమైన; ~ *air*, ప్రతి శ్వాసక్రియలోను ఊపిరితిత్తులలోనికి బయటకినిపోవు వాయువు), ~ *basin*, *dock*, *harbour* (అలల ఆటుపోటులకు అప్పదమయిన ఓడరేవు, నౌకాశ్రయము); ~ *friction* (భూమియొక్క దైనందిన భ్రమణవేగమును తగ్గించి పగటికాలమును కొంతవరకు పెంచునట్టి తరంగ సంఘర్షణము; ~ *river* (ముఖద్వారమునుండి కొంతదూరమువరకు సముద్రములోని అలల పోటునకు గురి అయినది); ~ *wave*, సూర్యచంద్రగతులను అనుసరించి వచ్చెడి, ఆటుపోటులను కలిగించెడి అల లేదా తరంగము, పర్వకాలములయందలి అల, (improp.) అసాధారణమయిన మహాసముద్ర తరంగము, ఉదా. భూకంపమువలన కలుగునట్లు ఊహింపబడిన పెద్ద తరంగము, (fig.) భావములు మొ. వాని అభివ్యక్తి. ~LY² adv.

tidbit. See TITBIT.

|| **tiddler**, n. వీపుపై వాడి ముండ్లుగల ఒక రకము చిన్న చేపకు పిల్లలువాడు పేరు.

tiddly-winks, n. ఒక సమతలముమీద ఉంచిన చిన్న ప్లాస్టిక్ బిళ్లలను ఆటగాండ్రు పెద్ద బిళ్లతో అంచులదగ్గర నొక్కి చిన్న cupలో పడునట్లుగా చేయుచు ఆడునట్టి ఒక రకము ఆట.

tide¹, n. **1.** కాలము, సమయము (నేడు ముఖ్యముగా *Whitsun*~, *Christmas*~, *yule*-~, etc., ప్రయోగములందుమాత్రము, otherwise arch); కాలవిభాగము, ప్రొద్దు, పూట, as *work double* ~*s* (night & day); రెండుపూటలు, రాత్రింబవళ్లు పనిచేయుము. **2.** సూర్యచంద్రుల ఆకర్షణచే సముద్రమునందు ఆయా కాలములందు కలుగు అలల ఆటుపోట్లు (*flood*-~, *ebb*-~), tido-LOGY n.; *high*, *low*, ~, తరంగము పొంగుట, తరంగములేచుట; *spring*, *neap*, -~, సముద్రపు పొంగులో గరిష్ఠ స్థితి, కనిష్ఠ స్థితి; LAG¹*ging*, PRIMING², *of the* ~*s*; *meteorological* ~ (వాయువు మొ.వాని) గతిలో క్రమబద్ధముగ జరుగు మార్పుచే ఏర్పడు సముద్రపు పోటు; (fig) అభిప్రాయము లేదా అదృష్టము లేదా సంఘటనల ధోరణి (*go with the* ~, ప్రజల అభిప్రాయమునకు అనుగుణముగా నడుచుకొనుము, పొమ్ము; *the* ~ *turns*, పరిస్థితి మారుచున్నది). **3.** ~-*gate* (కెరటము లేచునప్పుడు నీటిని రానిచ్చుటకు లేదా ఓడలను పోనిచ్చుటకు ఏర్పరచినది); ~-*guage*, అలల పోటు పరిమాణమును గుర్తించెడి పరికరము; ~-*lock* రేవులలో అలల పోటునకు లోనైన నీరు; ~-*waiter*, ఓడ రేవు చేరినంతనే అందులో ప్రవేశించు సుంకపు ఉద్యోగి; ~ *way*, పోటు జలము పారెడి కాలువ, ఆ కాలువలో పారెడి ప్రవాహము. ~LESS a.

tide², v.i. & t. ప్రవాహముతో కొట్టుకొని పోవు, ప్రవాహము వెంట పోవు, అలలపోటు సహాయముతో నౌకాశ్రయములోనికి ప్రవే

శించు, అందుండి బయటపడు; (కష్టము మొ. వానిని) అధిగమించు, as ~ *over this business*, ఈ వ్యవహారమునుండి బయట పడుము; ~ *it over*, దానిని అధిగమించుము.

tidings, n. pl. (now, chiefly literary; treated as sing. or pl.) సమాచారము, వార్తలు, as *the* ~ *come(s) too late*, వార్తలు చాల ఆలస్యముగా వచ్చుచున్నవి.

tidy, a., n., & v.t. **1.** (ఉడుపులు, గది, వ్యక్తి, అలవాట్లకు సంబంధించి) సొంపుగా అమర్చిన, సొగసైన, సుపరిష్కృతమయిన, సువ్యవస్థితమయిన; (colloq) మిక్కిలి పెద్దదయిన, గణనీయమయిన, as *left a* ~ *sum behind him*, తన యనంతరము చాల పెద్ద ఆస్తినే అతడు ఉంచివెళ్ళెను; *a* ~ *day's work*, పూర్తి దినము పని; (dial.) ఆరోగ్యముగా ఉండెడి, కులాసాగా ఉండెడి, as *am feeling pretty* ~, చాల ఆరోగ్యముగా ఉన్నట్లు నాకు అనిపించుచున్నది. **2.** n. కుర్చీ వెనుకభాగము మొ.వానికి అలంకారార్థము వేసెడి తొడుగు, చెత్తచెదారములు పడవేయు బుట్ట, పాత్ర, (*street* ~, చెత్త తొట్టి, డబ్బా). **3.** v.t. (గది, మేజా మొ.) శుభ్రపరచు, క్రమరీతిని అమర్చు. **tidiLY**[2] adv., **tidiNESS** n.

tie[1], v.t. & i. (*tying*). **1.** తగిలించు, కట్టు, బంధించు, ముడివేయు, బిగించు, as ~ *the dog to the railings*, కుక్కను కంచెకు కట్టుము: RIDE & ~; ~ *his legs together*, అతని కాళ్ళను కలిపి కట్టుము; ~ *up a parcel*, పార్సెలు కట్టుము; జోడు దారమును, టోపీ దారమును బిగించి ముడివేయు; (దారము, రిబ్బను, టై మొ.) ముడి వచ్చునట్లు అమర్చు, *as* ~ *your tie*, నీ టై కట్టుకొనుము; ~ *it in a bow*, బో మాదిరిగా కట్టుకొనుము, అట్లుకట్టుకొను; గాలము నందు ఎర ఆకారములో ముడి అమర్చు; ఇంటి వాసములు మొ.వానిని అడ్డపట్టెలతో బిగించు; బంధించు (వ్యక్తి మొ. వానిని, ~ *to, down to*, వృత్తి, ఉద్యోగము, పరిస్థితులు మొ.వానికి). **2.** ~*d to* woman's APRON-*strings*; ~ person's *tongue*, నోరు మూయించు; ~ *up*, షరతులుపెట్టు, షరతులు విధించు, ముఖ్యముగా ఆస్తి మొ. వానిని అమ్ముట గాని ఇతర విధములుగా వినియోగించుటకు గాని వీలు లేకుండునట్లు షరతులు విధించు; ||~*d garage, house*, నిర్దిష్టమయిన ఒక వ్యాపారసంస్థలో మాత్రమే లావాదేవీలు ఉండునట్లుగా షరతు కల్పింపబడినవి. **3.** (mus). ఒకటిగా పలుకవలసిన రెండు స్వరములను మేళవించు. **4.** ఆటల పోటీలో ఇద్దరును సమాన స్థితిలో నుండు, ఎన్నికలలో ఇద్దరు అభ్యర్థులకు సమసంఖ్యలో ఓట్లు వచ్చు.

tie[2], n. **1.** (కట్టుటకు, బిగించుటకు ఉపయోగించు) దారము, పగ్గము, బంధము, గొలుసు; = NECK[1]-~; *old* SCHOOL[1] ~: (fig.) వ్యక్తులకు పరస్పర సంబంధమును కల్పించునట్టిది, బంధము, సంబంధము, as ~*s of blood, friendship*, రక్తసంబంధము, స్నేహబంధము, భవన నిర్మాణములో వివిధ భాగములను పట్టియుంచు దూలము, కమ్మి, రైలుపట్టాలకు మధ్య అమర్చెడి కర్ర దిమ్మ; ~-*beam*, ఇంటివాసములకు కలుపు అడ్డ దూలము; బొమ్మతో తయారుచేసిన చిన్న కంఠాలంకారము. **2.** (mus.). ఒకటిగాచేర్చి పలుకవలసి సమాన స్థాయిలోని రెండు స్వరములమీదనున్న వంకరగీత, స్వరకల్పన చిహ్నము. **3.** ఎన్నికలలోగాని, పోటీలలోగాని పోటీదారులు ఇరువురును పొందిన సమానస్థితి; *play, shoot*, etc., *off a* ~, అట్టి పోటీదారుల గెలుపోటముల నిర్ణయించుటకు తిరిగి ఆట మొ. ఆడు, పోటీలో పాల్గొను ఇద్దరు ఆటగాండ్రు లేదా రెండు జట్టుల నడుమ జరుగు పందెము, as *cup*-~*s* (బహుమతి గెలుచుకొనుటకై ఆడు ఆటల పోటీలు). **4.** ~ *up*, అడ్డు, ఆటంకము, వెనుకకుగాని ముందుకుగాని పోనిస్థితి, ప్రతిష్ఠంభనము; ముఖ్యముగా *రైల్వే ఉద్యోగుల సమ్మె మొ.; ~-*wig*, వెనుక రిబ్బనుతో కట్టినట్టిది.

tier, n., & v.t. **1.** నాటకశాలలోవలె ఒకదానిపై ఒకటిగా అమర్చిన పంక్తులలో లేదా శ్రేణులలో ఒకటి; ~*s of cable*, తంతి చుట్టుట. **2.** v.t. దొంతులుగాపేర్చు.

tierce, n. ద్రాక్షాసవమును కొలుచుట కుపయోగించిన పూర్వకాలపు కొలతపాత్ర, పైప్ (pipe) కొలతలో మూడవభాగము ఒక నిర్దిష్ట ప్రమాణములో (పదార్థముల స్వభావమును అనుసరించి) సంభారములుకల పీపా; (mus) = THIRD; అనుక్రమముగాఉండెడు ఒకేరంగు మూడు పేకముక్కల వరుస; (fencing) కత్తియుద్ధములో ఒకస్థితి, పట్టు, వరుస (~ & *quart*), కత్తియుద్ధము); (eccl. also *terce*), మూడవగంట (ఉదయము 8,9 గంటలప్పుడు జరిగెడి) ఆరాధన.

tiercel. See TERCEL.

tiercet. See TERCET.

***tiers etat*,** n. *third* ESTATE. [F]

tiff[1], n., & v.t. గుక్కెడు మద్యము; (v.t.) (మద్యమును) త్రాగు, పీల్చు, చప్పరించు.

tiff[2], n., & v.i. చిరచిరలాడుట, చిన్నజగడము, చిలిపితగవు; (v.i.) చిరచిరలాడు, కొద్దిగా కోపపడు.

tiff[3], v.i. (Anglo-Ind.). = TIFFIN. [abbr.]

tiffany, n. ఒకరకము సన్నని వస్త్రము.

tiffin, n., & v.i. (Anglo. Ind.). అల్పాహారము (చేయు); లఘుభోజనము (ముఖ్యముగా కూరలు పండ్లు కలది) చేయు.

***tige*,** n. (Archit.) కంబపుదిండు; (bot.) చెట్టు బోదె, కాండము. [F]

tiger, n. **1.** పులి, esp. *Bengal* ~, చారల పులి; *American* ~, ఒక తెగ చిరుతపులి; *red* ~, ఒక తెగ ఎర్రపులి; *work* etc. *like a* ~ (ప్రబలశక్తితో); (colloq.) ఆటలో ప్రబలుడైన ప్రత్యర్థి, opp. RABBIT; దుష్టవర్తనుడు, నిర్దయుడు, హింసకుడు; ~-ISM(2) n.; యజమానితోకూడ బండిలో వెళ్ళు సేవకుడు, యజమాని తోలు గుర్రపు బండిలో వెనుకవైపున నిలుచుకొని యుండు సేవకుడు; *(sl.) మూడుసారులు జయధ్వానము చేసిన వెనుక చివరగావేయు కూత, చివరి కూత. **2.** ~-*beetle*, మచ్చలు లేదా చారలుగల రెక్కల కప్పులున్న బొద్దింక జాతులు; ~-*cat*, చిరుతపులిని పోలిన మార్జాల జాతులు, ఉదా. ocelot, serval, margay; ~('*s*)-*eye*, ఒకరకము పచ్చరాయి, వ్యాఘ్రమణి; ~-*lily*, నల్లని లేదా ఊదారంగు మచ్చలుగల పసుపుపచ్చని పూలుపూయు ఒక రకము మొక్క; ~-*moth*, పులిచారలవంటి చారలు ఉన్న కీటకము; ~-*wood*, బ్రిటిష్ గయనానుండి దిగుమతియగు ఒక రకము శ్రేష్ఠమైన కలప. **tigrESS**[1] **n.**

tigerish, a. పులి వంటి, పులి వలె క్రూరమైన.

tight, a., n., & adv. **1.** బిగుతుగా, దగ్గరగా చేరియున్న, బిగువైన, గట్టి, as ~ *ship*, చక్కగా బందోబస్తు చేయబడిన పడవ; ప్రవేశించుటకు వీలులేని, దూరుటకు వీలులేని, ముఖ్యముగా (in comb.) ఒక నిర్దిష్టపదార్థ

మునకు, as *air, gas, water, wind*, -~; బిగుతైన, గట్టి, వదులుకాని, వదులుగా లేని, as ~ *knots*, గట్టి ముడులు; *cork is too* ~, బిరడా చాల బిగుతుగా ఉన్నది; *corn caused by a* (too) ~ *shoe*, జోడు చాల బిగుతుగానుండుటచే కాలిమీద ఏర్పడిన కాయ; చక్కని, మట్టసమైన, as *a* ~ *lass* (arch.), చక్కని అమ్మాయి; ~ *little island*, మట్టసమయిన చిన్న దీవి; బిర్రుగాఉన్న, ఏమాత్రము వదులుకాకుండ లాగబిగించిన, as ~ *rope*, (~ *rope*, సర్కసులోను, దొమ్మరాటల లోను నాట్యకత్తెలు నడచుటకై కట్టిన గట్టి పగ్గము); (colloq.) తప్పత్రాగిన; *money is* ~, (డబ్బు సులభముగా దొరకని పరిస్థితి); గట్టిగా నొక్కిబిగిసిన, గట్టిగా నొక్కవలసిన, as *a* ~ *squeeze*, గట్టిగా నొక్కి పిండినది, *am in a* ~ *place*, (usu. fig.) నేను కష్ట పరిస్థితిలో ఉన్నాను; ~ *fisted*, లోభియైన, పిసినిగొట్టుతనము కల; *~ *wad*, (sl.), లోభి, పిసినిగొట్టు. 2. n. pl. సర్కస్ ఆట గాండ్రు మొ.వారు ధరించు బిగుతైన ఉడుపులు. 3. adv. గట్టిగా, బిగువుగా, as *squeeze it, hold it*, ~*ly*; ~, గట్టిగా పిండుము, గట్టిగా పట్టుకొనుము. ~EN^{2}, v.t. & i. (~*en one's belt*, ఆహారము లేకుండు, ఉపవాసముండు; also fig.), ~enER^{1}(1,2), ~NESS, nn.,~LY^{2}adv.

tigon, n. మగ పులికి, ఆడు సింహమునకు పుట్టిన జంతువు.

tike. See TYKE.

tiki, n. (న్యూజీలాండు). దేవుని యొక్క లేదా వంశకర్త యొక్క దారుప్రతిమ లేదా పచ్చరాతితో చేసిన ప్రతిమ. [Maori]

tikkie, -ky. see TICKEY.

til, n. పోర్చుగీసులిపిలో అచ్చులమీదవ్రాయు అనునాసిక చిహ్నము.

tilbury, n. (hist.) ఒకరకము రెండు చక్రముల గుర్రపు బండి.

tilde, n. స్పానిష్ భాషలో 'ny' (న్య) అని పలుకవలసినపుడు ఆ భాషలో నకారముపై ఉంచు '~' చిహ్నము, (so *señor*).

tile, n., & v.t. 1. ఇంటికప్పు, నెలకట్టు మొ. వానికి వాడు పెంకు; గోడ మొ.వానిలో తాపుటకు చిత్రవిచిత్రముగా అలంకృతమైన పెంకు; *have a* ~ *loose* (sl.), మెదడు చెడిన, పిచ్చిపట్టిన; *on the* ~*s* (sl.) వ్యభిచారమునందు ఆసక్తి గల; *Dutch* ~, (మత సంబంధమయిన చిత్రములు కల సిలింగు పెంకు): PANTILE; *plain* ~, 10½ × 6¼ అం. పొడవు వెడల్పు గలిగి ఇంటి కప్పునకు ఉపయోగించు చదరపు పెంకు; (colloq.) పట్టు టోపీ; ~TEA; ~ *stone*, చీల్చదగిన పలకరాళ్ళు (వీనిని చీల్చి ఇంటి కప్పులకు పెంకుల వలె వాడుదురు). 2. v.t. పెంకులతో ఇంటి పైభాగము మొ. కప్పు, వాకిట కావలివానిని నియమించి సమావేశము మొ. వానిలోనికి ఇతరులు ప్రవేశించకుండునట్లు జాగ్రత వహించు, రహస్యము కాపాడునట్లు ప్రమాణము చేయించు; ~ *in*, పెంకులతో కప్పు. tilING^{1}(1,2,6) n.

tiler, n. పెంకులు వేయువాడు, పెంకులు కప్పువాడు; tilERY(3) n.; (freemasonry, also arch. *tyler*), వాకిలి కావలివాడు, నివాస మందిర ద్వారపాలకుడు.

till^{1}, v.t.దున్ను, పైరుపెట్టుటకు భూమిని సిద్ధపరచు, సాగుచేయు. ~ABLE a., ~-AGE(3) n.

till^{2}, prep. & conj. 1. (నిర్దిష్టదినము, గంటకాలము)వరకు, as *wait* ~ *evening, four o'clock, then, Monday, next week*; అప్పటిదనుక (ఎదురుచూచిన భావి సంఘటన జరుగునంతవరకు), as *was true* ~ *death, waited* ~ *the end*, ~ *his return, arrival, departure*. 2. conj. దనుక, దాక, as *ring* ~ *you get an answer, walk on* ~ *you come to the gate*.

till^{3}, n. అంగడివాని గల్లాపెట్టె, అతడు పైకము వేసికొను మేజా సొరుగు.

till^{4}, n. రాళ్ళు, ఇసుక మొ.వి కలసిన బంకమన్ను. ~Y^{2} a.

tiller^{1}, n. పొలము దున్నువాడు, కర్షకుడు, వ్యవసాయదారుడు; నేల సాగుబడి చేయువాడు.

tiller^{2}, n. పడవ నడుపుటకు చుక్కానిపై అమర్చిన మీట; ~-*chain, -rope*, ~ను చక్రముతో అనుసంధించు గొలుసు, పగ్గము.

tiller^{3}, n., & v.i. 1. చెట్టుబోదె మొదటి నుండి అంకురించెడి మోసు; వేరునుండి అంకురించుమొలక,అంటు. 2. v.i.మోసులు వేయు.

tilt^{1}, v.i. & t., & n. 1. ఒరుగు(నట్లు చేయు), వ్రాలు(నట్లు చేయు), as *table is apt to* ~ *over*, మేజా ప్రక్కకు వ్రాలునట్లు ఉన్నది; *don't* ~ *the table*, మేజాను వ్రాలనీయవద్దు; *cask wants* ~*ing*, (లోని ద్రవమును వారబోయుటకు) పీపాను వంచవలయును; (geol., t. & i. of strata) నిలువుగా పైకి లేపు. 2. ఈటెతో (ప్రత్యర్థి) పైపడు (esp. fig. పోరాడు, మార్కొను, ఎదుర్కొను); ~ *at the ring* (యోధుడు గుర్రపుస్వారి చేయుచు ఈటెమొన చూపి ప్రక్కకు తప్పించుకొని పోవు). 3. (ఉక్కు మొ.వానిని) సుత్తితో కొట్టు. 4. n. ఒరగుట, వ్రాలుట, ఏటవాలుగా ఉన్న స్థితి. 5. ప్రత్యర్థిని లేదా గురిని ఈటెతో మార్కొను (~-*yard*, ఈటె యుద్ధమును అభ్యసించెడి లేదా చేసెడిస్థలము). 6. గాలపు కొక్కెలో చేప తగులుకొన్న విషయమును తెలుపుటకై గాలపు త్రాడునకు కట్టిన అడ్డుపుల్ల మొ. 7. *Full* ~, పూర్తి వేగముతో, పూర్తి బలముతో, ముఖ్యముగా, *come, run, full* ~ *against*. 8. ~ (-*hammer*), బరువైన కీలు సమ్మెట. ~-ER^{1} (1, 2) n.

tilt^{2}, n., & v.t. 1. పైనకప్పునట్టి కిత్తనార గుడ్డ మొ. వి, ముఖ్యముగా బండిమీద. 2. v.t. కిత్తనారగుడ్డ మొ. వానిని కప్పు.

tilth, n. దున్నుట, కృషి, వ్యవసాయము; బాగుగా దున్నిన భూమి అడుగుభాగము.

timbal, -ul, ty-, n. తబలా. [F]

timbale, n. మద్దెల లేదా తబల ఆకారములో ఉబ్బినబూరె, పిండివంట. [F]

timber, n. 1. భవననిర్మాణము, వడ్రంగము మొ.వానికి ఉపయోగించునట్లు చేసిన కొయ్య, కలప; అట్టి కలపనిచ్చెడి వృక్షములు; అడవి; అరణ్యధారు ఖండము, దూలము, ముఖ్యముగా (naut.) ఓడనిర్మాణములో ప్రక్కన అమర్చిన వంపుపలకలు లేదా పక్కెలలో ఒకటి; *shiver my* ~*s*, (నాశమును కోరుచు అనుమాట). ‖(వేట) కంచెలు, గేట్లు. 2. ‖~-*cart*, (కలప రవాణాకు వాడు పెద్ద చక్రముల బండి); ~-*head*, ఓడలో పగ్గములు మొ.వానిని కట్టి ముడివేయునట్టి కలప దూలపు కొన; ~-*hitch*, చుక్కాని కర్రకు పగ్గమును చేర్చి వేసిన ముడి; ~-*toe(s)*, colloq., కొయ్యకాలు తగిలించుకొన్నవ్యక్తి; ~-*wolf*, అమెరికా ఖండములోని బూడిద రంగు గల పెద్ద తోడేలు; ‖ ~-*yard*, (lit. &, in cricket sl., కలప అమ్ము చోటు, క్రికెట్టు ఆటలో బంతిని కొట్టువాని వెనుక నుండు వికెట్లు, గురికోల). (-)~ED^{2}; a., ~ING^{1}(2,3) n.

timbre, n. ఆయా కంఠస్వరములకు లేదా వాద్యములకు విశిష్టమైన కంపనస్వరూపమును అవలంబించిన నాద గుణము. [F]

timbrel, n. TAMBOURINE.

time[1], n. **1.** కాలము, వేళ, సమయము, అవకాశము, వ్యవధి, as ~ *will show who is right, has stood the test of* ~, (personified) *assaults of* (*old, Father*) *T*~, కాలపురుషుని అత్యాచారములు. **2.** చరిత్రలో యుగము, కాలము, as *the* ~*s of the Stuarts, the* ~ *of the Black Death, for the* ~ BEing; *prehistoric* ~*s*, చరిత్రపూర్వకాలము; *those godless* ~*s*, దేవుడు లేని ఆ రోజులు; *the good old* ~*s*, వెనుకటి మంచి కాలము; *things have changed since those* ~*s*, అప్పటినుండి పరిస్థితులు మారినవి; *the scientists of the* ~, ఈ కాలపు వైజ్ఞానికులు. **3.** నిర్ణీత కాలము, లభ్యమయినకాలము, వెచ్చింపదగిన కాలము, కాలపరిమితి, as *it will last our* ~, మన జీవితకాలము వరకు ఉండును; *have no* ~ *for such frivolities*, అట్టి వ్యర్థప్రసంగములకు కాలము లేదు; *had no* ~ *to discuss it*, దానిని గూర్చి చర్చించుటకు వ్యవధి లేదు; *spend, waste,* ~, కాలమును గడుపు, పోగొట్టుకొను, వ్యర్థము చేయు; *will take you all your* ~, నీ కాలమంతయు దానికే సరిపోవును, (colloq. = tax your powers, నీ శక్తినంతయు ఉపయోగించవలయును); *give me* ~ & *I will pay*; నాకు కొంత గడువు ఇమ్ము, చెల్లించెదను; (colloq.) *got there* ~ (soon) *enough to see him*, అతనిని చూడగలిగినంత త్వరగా పోయితిని; *gain* ~, ముఖ్యముగా తాత్కాలిక చర్యలు మొ.వాని మూలమున మరికొంత వ్యవధిని గడించు. **4.** ఒకానొక కార్యము మొ. వానికి తగిన, ఉద్దిష్టమైన సమయము, వేళ, as *there is a* ~ *for everything*, ప్రతిదానికిని ఒక నిర్దిష్టసమయమున్నది; *will fix a* ~ *far seeing him*, అతనిని దర్శించుటకు ఒక ప్రత్యేక సమయమును నిర్దేశించును; *now is the* ~ *to press your point*, నీ అభిప్రాయమును చెప్పి ఒత్తిడి చేయుటకు ఇదియే మంచి సమయము, *now is your* ~ (opportunity), ఇదే నీకు మంచి అవకాశము, సందర్భము; *I must bide my* ~, నేను మంచి కాలము కొరకు వేచియుండవలయును; *it is* (HIGH) ~ *to go*, ఇక్కడినుండి పోవలసిన సమయ మాసన్నమయినది; ~ *for lunch*, మధ్యాహ్నపు లఘుభోజనమునకు సమయము; *lunch*-~, మధ్యాహ్న లఘుభోజన వేళ; *it is* ~ *I was going* (for me to go), నేను ఇక్కడినుండి పోవలసిన సమయమాసన్నమయినది; *in the* NICK[1] *of* ~; ~ *is up*, ఆటలలో, మల్లయుద్ధములలో నిర్ణీతకాలము పూర్తి అయినది అని చెప్పుట; ~! (ఆటలలో మధ్యవర్తి చేయు హెచ్చరిక): *is serving his* ~, ఒకనిదగ్గర తరిఫీదుపొందుచున్నాడు; *is doing* ~, జైలులో ఉన్నాడు; *is faron in her* ~, ఆమెకు నవమాసములు నిండినవి; *is near her* ~, ఆమెకు ప్రసవ కాలము సమీపించినది, దగ్గరలో ప్రసవించగలదు; *my* ~ (death) *is drawing near*, మృత్యుదేవత నన్ను సమీపించుచున్నది. **5.** (Often pl.) (ఒక కాలములోని) జీవిత పరిస్థితులు, కాలపరిస్థితులు, as *hard, bad, good,* ~*s*, (esp. hard etc. to get a living in) దుర్భరమైన, దారుణమైన పరిస్థితులు, మంచి పరిస్థితులు; *had a good* ~, సరదాగా గడిపితిని; *those were* (fine) ~*s!*, అవి చాల హుషారయినరోజులు!; *what a* ~ (trouble) *you will have getting home!*, అతనిని ఇంటికి పిలుచుకొనిపోయినప్పటినుండి నీకు ఎట్టి పాట్లు కలుగుచున్నవో కదా! **6.** సందర్భము, సారి, పర్యాయము, as *the first* ~ *I saw him*, నేనతనిని మొదటిసారి చూచినప్పుడు; *wait till next* ~, మరొకసారి వరకు వేచియుండుము; *dit it seven* ~*s running*, ఏడుసారులు వరుసగా చేసెను; *have told you a dozen* ~*s*, డజనుసార్లు చెప్పితిని; ~*s out of number*, లెక్కలేనన్నిసార్లు; ~ & *again*, పలుమారులు, *many a* ~, పెక్కుసారులు; ~ *after* ~, మాటిమాటికి; *for the last* ~ *of asking*, చివరిసారిగా అడుగుచున్నాను; *three, four*, etc. ~*s* మూడునాలుగు సారులు (కాని రెండు సారులు అనుటకు *twice* అనవలయునేకాని, *two* ~*s* అనరాదు) *9 is 27* etc.; *is three* ~*s the size of mine*, నా సైజుకు మూడింతలు ఉన్నది; *ten* ~*s easier* or *as easy*, పదింతలు (మిక్కిలి)సులభము. **7.** *past, present, future.* ~, భూత,వర్తమాన, భవిష్యత్ కాలములు, (esp. gram.). **8.** అవధి, as *the* ~ *allowed was four years, months, minutes, did a mile in record* ~, *astronomical* (mean solar) ~, *apparant* (SOLAR) ~, SIDEREAL ~; రోజులలో గంటకు నిమిషములకు సంబంధించిన కాలమానము, as *the* ~ *fixed was 4.30*, నిర్ణీతమయిన సమయము నాలుగు గంటల ముప్పది నిమిషములు; *what is the* ~?, గంట యెంత?; *is that the correct* (GREENWICH) ~?, అది సరియైన టైమేనా?, *at this* ~ *of day* (fig. ఇంత ఆలస్యముగా, ఇంత తడవయిన స్థితిలో). **9.** (mus.) సంగీతములో తాళము, లయ; ద్రుతము, విలంబము మొ. కాలము, as *binary, ternary,* ~; COMMON[1] ~; పనిచేయుటకు వలసిన కాలప్రమాణము, = *tempo*. **10.** *Against* ~, మిక్కిలి వేగముగా, శీఘ్రముగా, as *working, riding against* ~; *ahead of,* (*born*) *before*, one's ~ or ~*s*, తన కాలముకంటె ముందయిన ఉదారాశయములు కల; *all the* ~, అంతసేపు, పేర్కొనబడిన కాలమంతయు (*they were laughing all the* ~); *ఎప్పుడును, ఎల్లవేళల, (*is a business man all the* ~); *at the same* ~, అప్పుడే, ఆ సమయమందే; *at* ~*s*, అప్పుడప్పుడు; *at one* ~, ఒకానొకప్పుడు, (*at one* ~ *we met frequently*); *beat* ~, తాళము వేయు; *civil* ~, వ్యావహారిక కాలము, సౌకర్యార్థము ఏర్పరచుకొన్న వ్యావహారిక కాలమానము (CIVIL year etc.); CLOSE[1] ~; *from* ~ *to* ~, అప్పుడప్పుడు; *in* ~, ఆలస్యము లేకుండ, సరియైన సమయమునకు, సకాలములో; *in no* ~, వెంటనే, త్వరగా, క్షణములో; *keep* ~, నాట్యము, సంగీతము మొ.వానిలో లయను అనుసరించు; *keep, good, bad* ~, గడియారము మొ.వాని గంటలను సరిగా(తప్పుగా) చూపు; *mean* ~, (సరిగా లెక్కపెట్టిన కాలము, సగటుకాలము); *one, two,* etc. *at a* ~, ఒక్కొక్కసారి ఒకరు, ఇద్దరు మొ.వాని చొప్పున; *out of* ~, అకాలపు, అకాలికముగా, సంగీతములో తాళము తప్పిన; *immemorial* or ~ *out of mind*, బహుప్రాచీనకాలము(నుండి), అనాది కాలము(నుండి); *the* ~ *of the day*, గడియారము చూపెడి గంట, (colloq.) *pass the* ~ *of the day*, ఎదురుపడినపుడు కుశల

ప్రశ్నలడుగు, క్షేమసమాచారములు విచారించు, (sl.) & *that's the* ~ *of day*, (అది పరిస్థితి, సమాచారము, అది నీ తంత్రము, క్రీడ మొ.); *the* ~ *of* one's *life*, దశాకాలము, గ్రహచార కాలము (*have the* ~ *of* one's, *give* one *the* ~ *of* his, *life*); *what* ~ (poet.), ఎప్పుడు, *the T*~*s*, ఒక ఆంగ్ల వార్తాపత్రిక పేరు. 11. ~*-ball*, (ఖగోళ పరిశీలనా మందిరమున నగటు కాలమును ఖచ్చితముగా తెలుపుటకై ఒక దండము తుదిని కట్టిన గుండు, (పొద్దు గుండు); ~*-bargain*, వ్యాపారములో ముందుముందు విక్రయమునకు చేసికొను ఒప్పందము (తరచు ఒక జూదము రీతిలో), చట్టా వ్యాపారము; (~ *bomb*, ఒక స్థితిలో ఉంచిన తరువాత నిర్ణీతకాలమునకు ప్రేలునట్టి బాంబు); ~ *book*, *-card*, *-sheet*, (కార్మికులు, ఉద్యోగులు మొ.వారు పనిచేసిన గంటలను నమోదు చేయు పట్టిక); ~*-fuse*, (నిర్దిష్టకాలమునకు కాలిపోవుటకును, ప్రేలుటకును అమర్చినట్టిది); ~*-honoured*, ప్రాచీనమై ఆదరణీయమయినట్టి; ~*-keeper*, కర్మాగారములు మొ.వాని యందు కార్మికుల రాకపోకల కాలమును గుర్తించు వాడు; *watch* etc. *is good*, *bad*, ~ *keeper*, గడియారము సరిగా, తప్పుగా, కాలమును తెలుపుచున్నది; ~ *lag*, కార్యక్రమములమధ్యనున్న వ్యవధి; ~*-limit*, (ఏదైన పని చేయవలసిన కాలపరిమితి); ~ *piece*, చిన్న గడియారము; ~*-server*, అవకాశవాది, స్వార్థపరుడు, స్వార్థమునకై తన కాలపు పరిస్థితులకు, అధికారులకు అనుకూలముగా నడుచుకొనువాడు, ~*-serving*, a. & n.; ~*-table*, పాఠశాలలో పని జరుగవలసిన కాలమును తెలుపు పట్టిక, రైలు బండ్ల రాకపోకల సమయములను తెలుపు పట్టిక; *-work* (చేసిన పనిని కాక -పనిచేసిన కాలమును లెక్కకు తీసికొను పద్ధతిపై చేయు పని).

time[2], v.t. & i. కాలమును గుర్తించు, కాలము నిశ్చయించు; సకాలమున చేయు, సమయోచితముగా చేయు, as *must* ~ *your blows*, సమయముచూచి దెబ్బతీయవలెను; *remark was ill*, *well*, ~*d*, వ్యాఖ్య సమయోచితము కాదు, సమయోచితము; (రైలు మొ.) చేరవలసిన సమయమును నిర్ణయించు, గుర్తించు, పరుగుపందెమునకు పందెములో పరుగెత్తువానికి పట్టిన కాలమును తెలిసికొను, గుర్తించు; **timER**[1] (1, 2), **timING**[1], nn.; నియమితకాలములో చేయు, నియతకాలమునకు పొందికపరచు, (*with*).

timeless, n. (rare). అంతులేని, అనంతమయిన, అకాలపు.

timel|y, a. సకాలమున జరుగు, యుక్తకాలపు, సమయోచితమయిన. ~**iNESS** n.

timeo Danaos et dona ferentes, phr. స్నేహముకోరివచ్చిన శత్రువును అనుమానించి చెప్పు లాటిన్ పదబంధము, గ్రీకులు బహుమతులు తెచ్చినను నాకు వారనిన భయము అని దీనికి అర్థము. [L]

|| **timeous, timous**, a. (chiefly Sc.). సకాలమునందు జరుగు, సమయోచితమయిన, కాలానుగుణమయిన. ~**LY**[2] adv.

timid, a. సులువుగా భయపడెడి, పిరికియైన, లజ్జాళువయిన. **timidITY**, ~**NESS**, nn., ~**LY**[2] adv.

timocracy, n. ఒక పదవి వహించుటకు ఆస్తి కలిగియుండుటను ఒక అర్హతగా గణించునట్టి ఒక రకము ప్రభుత్వము. **timocratIC** a.

timorous, a. పిరికియైన, సులువుగా భయపడెడి; ~**LY**[2] adv., ~**NESS** n.

timothy, n. (Also ~ *grass*), పశువుల మేతగా ఉపయోగపడెడు కసువు, పశుగ్రాసము.

|| **timous**. See TIMEOUS.

timpan|o, n. (pl. ~*i*). మద్దెల, తబల; ~-**IST** n., మద్దెల లేదా తబలను వాయించువాడు. [It.]

tin, n., & v.t. 1. తగరపు లోహము, తగరము; ~ *plate*, డబ్బాలు, వంటపాత్రలు, బొమ్మలు మొ. తయారుచేయుటకు వాడు తగరపు రేకు; ముఖ్యముగా మాంసము, పండ్లు మొ. వి నిలువయుంచు తగరపు పాత్ర మొ., as *sardine-*~, చేపలు నిలువయుంచిన డబ్బా: (attrib.) తగరపు పూతపూసిన ఇనుప రేకు; (sl.) డబ్బు; *cry of* ~, తగరపు రేకును మడచినపుడు కలుగు పెళపెళమను ధ్వని; *salt of* ~, ~*-liquor*, అద్దకపు పనిలో వాడు ద్రావకములు. 2. ~ *fish* (naut. sl.), టార్పెడో అను పేరుగల విద్యున్మత్స్యము; ~ *foil*, పలుచని తగరపు రేకు, కాకిబంగారు; ~ *god*, పూజనీయమని భ్రమించి ఆరాధించెడి వస్తువు, ఆరాధనకు పాత్రముకాని వస్తువు; ~ *hat* (army sl.), ఆధునికకాలపు సిపాయి ధరించు ఉక్కు శిరస్త్రాణము, ఉక్కుటోపి; || ~*-opener*, డబ్బా మూతలుతీయు పరికరము; ~*-pan alley*, (fig.) జనాదరణపాత్రమయిన సంగీతమును కూర్చెడి, ప్రకటించెడి వారి లోకము; ~*-plate* v.t., పూతపూయు, కళాయిపూయు; ~ *man*, ~*-smith*, తగరపుపని చేయు కమ్మరి, కళాయి పూయువాడు; ~**nER**[1] n.; ~ *pot* a. (derog.), చౌకబారు, తక్కువరకపు; ~*-stone*, తగరపు ముడిపదార్థమున్న ఖనిజము; ~ *ware*, తగరముతో చేసినట్టి డబ్బాలు, పెట్టెలు మొ., ~ *whistle*, = *penny* WHISTLE. ~**nY**[2] a. 3. v.t. తగరము పూయు, కళాయి పూయు; మాంసము, పండ్లు మొ. వి డబ్బాలలో నిలువచేయు.

tinamou, n. ద. అమెరికాలో పూరేడు పిట్ట వంటి వేటపక్షి. [F]

tincal, -kal, n. శుద్ధిచేయని వెలిగారము. [Malay]

tinctorial, a. రంగుకు లేదా అద్దకమునకు సంబంధించిన, రంగును ఉత్పాదించెడి.

tincture, n., & v.t. 1. ఒక వస్తువుయొక్క (సాధారణముగా సస్యపదార్థపు) సారమును మద్యసారముతో కలిపి ఔషధముగా ఉపయోగించు ద్రావణము, as ~ *of quinine*, క్వైనా టించరు; కొద్దిపాటి పరిమళము, వంటలలోచేర్చు సుగంధద్రవ్యము, రంగులు, బొచ్చులు మొ. 2. v.t. కొద్దిగా రంగు వేయు, కొద్దిగా వేరు రుచిచేర్చు, పరిమళింపచేయు; (fig.) కొద్దిగా గుణము తగ్గించు.

tindal, n. (India). చిన్న సైనికోద్యోగి. [Malayalam]

tinder, n. వేగముగా నిప్పంటుకొనెడి పొడి వస్తువు, ముఖ్యముగా ~*-box*, (నిప్పంటించుటకై దూది, చెకుముకి, ఉక్కునింపిన పెట్టెలో నింపిన దూది మొ.); *German* ~, = AMADOU. ~**Y**[2] a.

tine, n. దుప్పికొమ్ము, పాపటము, శూలము, ముండ్లగరిసె-వీని యొక్క కొన. (-)**tin-ED**[2]a.

ting, n., & v.i. గంటశబ్దమును పోలిన టంగ్ అను ధ్వని, అట్టి ధ్వనిచేయు.

tinge, v.t., & n. 1. (ఎరుపురంగు మొ. వానితో) లేత ఛాయవేయు; (fig.) (మాత్సర్యము మొ. వానితో) మిశ్రితముచేయు, వాసితముచేయు. 2. n. లేతఛాయ, కొద్దిపాటి వాసన, రుచి (lit. & fig.).

tingle, v.i. & t., & n. చిమచిమ, జిలజిల (అగు), చిమచిమ, జిలజిల అగునట్లుచేయు.

రోమాంచము(కలుగు), రోమాంచము (కలిగించు), as *the reply ~d in his ears,* ఆ జవాబు అతని చెవిలో గుమ్మనిపించినది, శ్రవణవిదారకముగా ఉండినది (అగుట); (rare) చెవులు మొ. వాని గుమ్మనిపించు.

tinker, n., & v.t. & i. 1. (ముఖ్యముగా వీధులవెంట తిరుగుచు) లోహపాత్రలను బాగు చేయువాడు, (*don't care a ~'s damn* or *cuss,* కొంత్తిగా లక్ష్యపెట్టుటలేదు); మోటుపని చేయుటకు సంసిద్ధుడయిన పనివాడు, అతుకులు వేయువాడు; అతుకులువేయుట, as *had an hour's ~ at it,* దానికి అతుకులు వేయుటకు ఒక గంటకాలము పట్టెను. 2. చేప, పక్షి, సముద్రజంతువువంటి వానిలో రకములు. 3. vb. లోహపాత్రలను బాగుచేయు, అతుకులువేయు, (lit. & fig. often *up*), ఒక వస్తువును బాగుచేయుటలో లేదా దాని ఆకారము మొ. మార్చుటలో మొరటుగా అడ్డదిడ్డముగా పనిచేయు. ~LY[1] adv.

tinkle, v.i. & t., & n. ఎడతెగని ఝుణఝుణాత్కారము(చేయు); (గంట మొ. వి) గణగణ మ్రోగించు; (obs.) tingle.

tinkler, n. కృదర్థములలో, ముఖ్యముగా: (sl.) చిరుగంట.

tinnitus, n. (med.). చెవులలో వినిపించు రింగుమను మ్రోత, గుంయ్‌మను ధ్వని. [L]

tinny. See TIN.

tinsel, n., a., & v.t. 1. కాకిబంగారము, చెమ్కీ; చెమ్కీపనిచేసిన ఉడుపు, వస్త్రము మొ.; (fig.) బాహ్యాడంబరము, బాహ్యశోభ, పైపై మెరుగులు. 2. adj. ఆడంబరముతోకూడిన, పటాటోపముగల, చౌకబారు శోభకల. 3. కాకిబంగారు (చెమ్కీ)తో అలంకరించు, తళతళమని అలంకరించు, తళుకు చేయు (lit. & fig.).

tint, n., & v.t. 1. ఒక వర్ణప్రభేదము,ముఖ్యముగా తెలుపురంగుచేర్చి తేలికపరచినది, మరొకరంగులో తెలుపు కలుపుటవలన పర్పడిన లేతరంగు; (rare) వేరొక వర్ణము యొక్క ఛాయ, మిశ్రమము, as *red of* or *with a blue ~,* నీలిఛాయగల ఎరుపు, నీలముకలిసిన ఎరుపు; *autumn ~s,* (పండుటాకుల రంగులు); (engrav.) పైకి ఒకేఛాయ కనబడునట్లు *~-tool* అను పరికరముతో గీసిన సమాంతర రేఖల మొత్తము, ఛాయారేఖల పంక్తి; *~-block,* పూర్వరంగముగా లేత రంగులో ముద్రింపవలసిన చిత్రమును కలిగిన అచ్చుదిమ్మ; *ruled, crossed, ~,* సమాంతర రేఖలు, పరస్పరము ఖండించుకొను నిలువుగీతలు, అడ్డగీతలుకల అట్టదిమ్మ యొక్క సమతలము. 2. v.t. రంగునకు ఛాయకలిగించు, లేతరంగు వచ్చునట్లుచేయు. ~LESS a.

tinter, n. రంగులుఅద్దువాడు, ఛాయవేయువాడు; ఛాయవేయుటకు ఉపయోగించు పరికరము; చిత్రప్రదర్శిని,(magic-lantern) లో వాడు రంగుఅద్దకపు బిళ్ళ.

tintinnabulation, n. గంటల గణగణ ధ్వని.

tintinnabul|um, n. (pl. ~*a*). గంట, ముఖ్యముగా గణగణమని శబ్దముచేయు చిరుగంట; ~AR(Y)[1], ~OUS, aa.: చిరుగంటల గణగణ ధ్వని, లోహపురేకుల పళపళ ధ్వని.

tintometer, n. వర్ణచ్ఛాయామాపకము.

tinty, a. అతిగా, అసంగతముగా రంగులు అద్దిన.

tiny, teeny (nursery), a. మిక్కిలి చిన్న, as *a ~ little boy, little ~ boy,* మిక్కిలి చిన్నపిల్లవాడు.

-tion, suf. పనిని లేదా స్థితిని తెలుపు నామవాచకముల చివరనుండు అంత్యానుబంధము. See -ATION, -ITION, -SION.

tip[1], n. & v t. 1. కొన, కొస, చివరిభాగము, మొన, as *the ~s of the fingers,* వ్రేళ్ల చివరలు; *walk on the ~s of your toys,* నీ కాలివ్రేళ్ళ చివరలమీద నడువుము; *~ of a cigar,* చుట్ట కొన; *bird measures 15 in. from ~* (of the wing) *to ~* (of other), ఆ పక్షియొక్క ఒక రెక్క చివరకు మరొక రెక్క చివరకు మధ్య 15 అం. దూరము ఉన్నది; *had it on the ~ of my tongue,* ఆ మాట నా నాలుక కొనన ఉన్నది, ఇప్పుడే ఆ మాట చెప్పదలచుచుంటిని, జ్ఞాపకమునకు తెచ్చుకొనుటకు ప్రయత్నించుచుంటిని అను అర్థములో; మలాము పనిలో వాడు సన్నని కుంచె, ఒక వస్తువుయొక్క చివర తగిలించిన భాగము లేదా చిన్నిముక్క. 2. ~ *staff* (hist.; pl. ~*staves*), పరిపుదండమును ధరించు ఉద్యోగి, దండధారి; ఈ అధికార చిహ్నమయిన చివర లోహపు తొడుగు బిగించిన దండము; *~-tilted,* కొన పైకితేలిన (ముక్కు); *~ toe,* (adv. also *on ~toe*), మునివ్రేళ్ళమీదుగా, v.i. మునివ్రేళ్ళమీద నడచు; *~top,* (n.) అతిశ్రేష్ఠమయినది, అత్యుత్తమమయినది, (a. & adv.) అతిశ్రేష్ఠమయిన, అతిశ్రేష్ఠముగా. 3. v.t. మొన కల్పించు, కొస ఏర్పరచు.

tip[2], v.t. & i. & n. 1. (అల్పమాత్ర ప్రయత్నముతో) ఒరగు, ఒరగునట్లుచేయు, వ్రాలు, వ్రాలునట్లు చేయు, ఆయముతప్పి పడిపోవు, అట్లు పడిపోయినట్లు చేయు (*over, up,* etc.). 2. తేలికగా తాకు లేదా కొట్టు (~ & *run,* బ్యాటుకు బంతి తగిలిన తోడనే బంతి కొట్టువాడు పరుగెత్తవలసిన విధముగా ఆడెడు క్రికెట్టు ఆట; *~-&-run raid,* దోపిడిగాడు తటాలున పైనబడి పరుగెత్తిపోవునట్టి దాడి). 3. తల్రకిందుచేయు, బోర్లపడునట్లుచేయు, (person *into* pond etc.), జాడి మొ.వానిలో నుండి జాడి మొ. వాని లోనికి వస్తువును క్రుమ్మరించు (*out, into,* etc.). 4. (sl.). తేలికగా పడవేయు, అందించు, ఇచ్చు, మాటల సందర్భములో తెలియజేయు, as ~ (throw) *~ us a copper,* ఒక పైసను పడవేయుము, ఇమ్ము; *~ us your fin,* కరచాలనమునకై నీ చేతిని అందిమ్ము; *~ us a song, a yarn,* మాకు ఒకపాట వినిపించు, మాకు ఒక కథ చెప్పు, *might have ~ped me the wink,* (నన్ను హెచ్చరించు కనుసైగ చేసియుండవచ్చును); *~ off,* హెచ్చరించు, జాగ్రత అని తెలుపు, సూచన చేయు, సూచించు, గుట్టును లేదా రహస్యమును తెలుపు; *~-off* n., సూచన, హెచ్చరిక; (sport.) పందెములలో గుర్రము మొ. వానికి సంబంధించిన రహస్యమును, కిటుకును తెలుపు. 5. చిన్న బహుమతి యిచ్చు, బక్షీలు ఇచ్చు, as *must ~ the porter,* మూటలు మోయు కూలికి బక్షీ ఇవ్వవలయును; *~-ped me* (now rarely *with*) *half a-crown,* అర్ధక్రౌను నాణెమును బహుమతిగా ఇచ్చెను. 6. n. రొక్కము రూపములో ఇచ్చిన చిన్న బహుమానము. 7. గుర్రపుపందెములు, వాణిజ్యము మొ. వానికి సంబంధించిన రహస్య వర్తమానము, as *will give you the straight* (correct) ~, అసలు రహస్యమును (సరియైన సుళువును) తెలిపెదను, ఏదైన పని చేయుటకు మంచి ఉపాయము, యుక్తి; *miss one's ~,* తన 'ఉద్దేశమున' కృతార్థుడు కాకపోవు. 8. మెల్లగా త్రోసిన త్రోపు, ముఖ్యముగా బేస్ బాల్ ఆటలో బంతిని మెల్లగా కొట్టుట. 9. చెత్త ప్రోగుచేసిన స్థలము. 10. *~-car, -cart,* ఒరగుటకై గిరు అమర్చిన కారు, బండి, ఒరగు (కారు)

బండి, మడత (కారు) బండి, ~ *cat,* చిన్న కొయ్యముక్కను కఱ్ఱతో కొట్టి ఆడు ఒక రకము ఆట; బిళ్లకోలు ఆట, ఆ ఆటలోని చిన్న కొయ్యముక్క; *~-up seat,* నాటకశాల మొ. వానిలో జనులకు సులభముగా దారియిచ్చుటకై పైకి మడచుటకు వీలుగా కీలు అమర్చిన ఆసనము. ~pER[1](1, 2) n.

Tipperary, n. 1914 లో బ్రిటిషు దండయాత్రాదళము (British Expeditionary Force) చే పాడబడుచుండిన పాటలోని పల్లవి. [*It is a long way to* ~, బృందగానము లోని తొలిమాటలు]

tippet, n. స్త్రీలు భుజములపై ధరించుటకు బొచ్చు మొ.వానితో చేసిన వస్త్రము, న్యాయమూర్తులు, మతగురువులు మొ.వారు ఉద్యోగ ధర్మముగా ధరించెడి అట్టి ఉత్తరీయము లేదా భుజవస్త్రము.

tipple, v.i. & t., & n. 1. నాటు సారాయి అలవాటుగా త్రాగు; (సారాయిని) మెల్లగా కొద్దికొద్దిగా త్రాగు. 2. నాటు సారాయి. tipplER[1] n.

tippy, a. golden tips (జమిలి ఆకులు) ఎక్కువగా కలసిన (తేయాకు).

tipster, n. గుర్రపు పందెములు మొ. వానిలోని మర్మములను, కిటుకులను తెలుపువాడు.

tipsy, a. కొద్దిగా మత్తెక్కిన, మత్తువలన కలిగిన, మత్తును తెలిపెడి, as *a ~y lurch,* మత్తెక్కి ఒరగుట; *~y-cake,* custard తో పాటు వడ్డించెడి, ద్రాక్షాసవములో నానబెట్టిన రొట్టెముక్క. ~iFY v.t., ~iLY[2] adv. ~iNESS n.

tirade, n. సుదీర్ఘమయిన తీవ్రభాషణము, ముఖ్యముగా నిందారూపమైనది, దీర్ఘోపన్యాసము మొ. వి.

tirailleur, n. గురితప్పకుండునట్లు కొట్టగలవాడు, లక్ష్యమును భేదించెడివాడు, చిన్న యుద్ధముచేయువాడు. [F]

tire[1], v.t. & i. అలసిపోవు, అలసిపోవునట్లు చేయు, విసుగుచెందు, విసుగుచెందునట్లుచేయు; *am ~d,* చాలయిపోయినది, విసుగుచెందితిని, పూర్తిగా అలసిపోయితిని. ~dNESS n., also (rhet., poet.), ~LESS[1] a., ~lessLY[2] adv.

tire[2], || **tyre,** n., & v.t. 1. బలిష్ఠముచేయుటకును, కర్కశ ధ్వనిలేకుండ చేయుటకును చక్రముయొక్క అంచుచుట్టును అమర్చిన ఇనుము, రబ్బరు మొ. వాని కట్టు, PNEUMATIC ~. 2 v.t. (చక్రపు అంచునకు) కట్టుఅమర్చు.(-)tirED[2], ~less[2], aa.

|| **tire[3],** n., & v.t. (arch.). 1. తలపాగ, ఉష్ణీషము, ఉడుపు. 2. v.t. అలంకరించు, అలంకారముచేయు, ఉడుపుధరించు, as *she ~d her head,* ఆమె తన శిరస్సు నలంకరించుకొనెను; *~ woman,* (arch.) మరొకరిని అలంకరించుటకై నియమింపబడిన స్త్రీ; ప్రసాధనము చేయునది, సింగారించునది.

tiresome, a. అలసట కలుగజేసెడు, బడలిక పుట్టించెడు, ఆయాసకరమైన, విసుగుపుట్టించెడు, చీకాకు కలిగించెడు, as *how ~! —I have left my watch behind,* ఎంతచీకాకు! నా చేతిగడియారమును మరచివచ్చితిని. ~LY[2] adv., ~NESS n.

tiro, tyro, n. (pl. ~s). ప్రారంభకుడు, క్రొత్తవాడు, క్రొత్తశిష్యుడు, అనుభవము లేనివాడు. [L]

tirocinium, n. (pedant.). అభ్యాసదశ, తరిఫీదుపొందు దశ, ఒక కళకు సంబంధించిన ప్రాథమిక విషయములు, సూత్రములు. [L]

'tis, arch. or poet. *it is* అనుటకు సంక్షిప్త రూపము.

tisane, n. = PTISAN. [F]

tissue, n. అందముగా నేయబడిన బట్ట, మంచి నేతవస్త్రము; (biol.) అంగాంశము, అంగ సత్వము, ధాతువు, జీవాణువులతోను,జీవాణు ద్రవ్యముతోను ఏర్పడిన ధాతువు,as *adipose, connective, muscular, nervous,* ~; (fig.) (అసత్యములు, అపరాధములు మొ. వాని) అల్లిక, పరంపర, వరుస మొత్తము; *~(-paper),* నాజూకయిన వస్తువులను చుట్టి భద్రముగా నుండుటకును పుస్తకములోని చిత్రముల రక్షణ మొ. వానికిని ఉపయోగించెడి పలుచని ఉల్లిపొరలవలె నుండు కాగితము. (-)tissuED[2] a.

tit[1], n. 1. చిన్న పక్షిజాతులు; *~lark* & *~mouse* (both also called *~ling*), వాని ప్రభేదములు; *bearded, blue, coal* or *cole, crested, great, long-tailed, marsh,* ~. 2. (arch.). చిన్నగుర్రము లేదా ఒక్క గుర్రము; శిశువు, బాలిక.

tit[2], n. ~ *for tat,* దెబ్బకుదెబ్బ; బదులుకు బదులు, ప్రతీకారము.

tit[3], n. (colloq.). = TEAT.

Titan, n. (Gk myth.) భూదేవికిని, ఆకాశ దేవునికిని పుట్టిన పిల్లలలో ఒకరు (మనలో దైత్యులు, దానవులు, రాక్షసులు ఉన్నట్లు); (also) సూర్యదేవత, Helios సోదరుడు; అతి మానుషమైన ఆకృతి, శక్తి, బుద్ధి మొ.వికల వ్యక్తి. ~ESS[1] n., ~ESQUE, titanIC, aa. [L f. Gk]

titanium, n. నలుపు, బూడిద వర్ణములు కలిసినట్టి రంగుగల ఒక లోహధాతువు. titanATE[1](3) n.

titbit, n. రుచ్యమైన ముక్క, రసఖండము, స్వారస్యముగల చెరకు.

tithe, n., & v.t. 1. ముఖ్యముగా వస్తురూపములో ఇచ్చెడి పదింట ఒకభాగము పన్ను, పంటలో పదవభాగము పన్ను; || (often pl.) క్రైస్తవాలయముల, మతాచార్యుల పోషణకై భూమినుండి వచ్చు వార్షికాదాయము లోను స్వార్జితమైన ఆదాయములోను ఇచ్చెడి దశాంశభాగము, (*predial ~s, personal ~s*); || *mixed ~s,* పందులు, గొర్రెలు మొ. వాని మేపుటలన వచ్చు ఆదాయములో పదింట ఒకభాగము; మిశ్రమ దశాంశము; || *~ redemption, commissioners,* పైరకపు పన్నులు సరిచూచుట మొ. వానికై నియుక్తులయిన అధికారులు; || *~-pig,* పన్నుగా ఇవ్వవలసిన పదవపంది; (rhet.) పదవభాగము, దశాంశము, esp. *not a ~ of,* పదింట ఒకభాగము లేదు. 2. v.t. పదింట ఒక భాగము పన్నుగావేయు, విధించు. tithABLE a.

tithing, n. దశాంశభాగము పన్ను గ్రహించుట; (hist.) దగ్గరదగ్గరగా కలసి ఒకచోట నివసించెడి పదిమంది గృహస్థులు తమ సత్ప్రవర్తనకు పరస్పరము పూచీ వహించుట, హామీగా ఉండుట.

Titian, n. Venice నగరపు చిత్రకారుడు (d. 1576); అతని చిత్రావళిలో ఒకటి; (attrib. ముఖ్యముగా కేశములకు సంబంధించి) బంగారు, గోధుమ, ఎరుపురంగులు కలిసిన వర్ణముకలిగి మెరయుచున్న. ~ESQUE a., ~ శైలిలో.

titill|ate, v.t. చక్కిలిగింతపెట్టు, చక్కిలిగింత పెట్టి నవ్వించు, ఉద్దీపన కలిగించు, ఉద్దీపింపచేయు. ~ATION n. [L]

titivate, titti-, v.t. & i. (colloq.). అలంకరించు, సింగారించు; అలంకరించుకొను, సింగారించుకొను.

titlark. See TIT[1].

title, n. 1. కావ్యము, ప్రకరణము మొ.

హానికి ఇచ్చు శీర్షిక, విశిష్ట నామము; పుస్తకము యొక్క ముఖపత్రమునందలి విషయము, సాధారణముగా పేర్కొనబడు -ఆ విషయములోని ముఖ్య సంగ్రహభాగము, గ్రంథ నామము, (e.g. *Adam Smith's Wealth of Nations*); గ్రంథము లేదా ప్రచురణము. **2.** దస్తావేజు, చట్టము మొ. వానిలో పై భాగమున ఇచ్చియుండు శీర్షిక; చట్టము మొ.వాని విభాగము. **3.** వంశపరంపరగాను, ఇతర విధముగాను వచ్చెడి అధికారసూచకము (e.g. *king, queen, judge, mayor, rector, captain*) లేదా ప్రభుసూచకము (e.g. *duke, marquis, earl, viscount, baron*, వీనిలో ఒక్క *duke* తప్ప తక్కినవి duke మొ.వారి పుత్రులు మొ. వారికి మర్యాదా నామములు) లేదా గౌరవసూచకము (e.g. *baronet, knight*) లేదా యోగ్యతా సూచకము (e.g. *D.D., M.A.*) లేదా సంబోధనమునందు, వ్యక్తికి సంబంధించి పేర్కొనునపుడు వారి పేర్లకు ముందు (e.g. *Lord, Lady, Sir, Mrs, Miss, Doctor, Professor* అనునవి; *your* or *her* or *his Majesty, Grace* etc.). **4.** (Law) అనుభవసహితముగా గాని అనుభవరహితముగా గాని ఆస్తి మీదగల హక్కు, ఆ హక్కునకు సంబంధించిన అంశములు, (also ~-*deed*) ఆ హక్కును తెలుపు పత్రము; ఉద్యోగము, యోగ్యత మొ.వానికి గల న్యాయముగా గుర్తింపుపొందిన హక్కు (*to*), ఆ హక్కునకు సంబంధించినది. **5.** కారట్ల (carats) లెక్కలో తెలుపు బంగారము. **6.** క్రైస్తవ ఫాదరీదీక్ష వహించుటకు నియమముగా కల్పింపబడిన నిర్దిష్ట కార్యక్రమము, నిశరమయిన ఆదాయము. **7.** రోములో parish church యాజమాన్యములో గల ప్రాంతము. **8.** ~-*page*, గ్రంథములో మొదట గ్రంథనామము, గ్రంథకర్త పేరు, ప్రచురణము మొ. వివరములను తెలిపెడి ముఖపత్రము; ~-*role*, నాటకము యొక్క పేరునకు హేతువగు పాత్ర, నాటకమునందలి ప్రధానపాత్ర (e.g. *Othello*). ~LESS a.

titled, a. ప్రభుత్వహోదాకల, ప్రశస్తిగల, బిరుదుకల.

titling[1], n. See TIT[1].

titling[2], n. పుస్తకము వెనుక దాని పేరును బంగారుపూత అక్షరములతో ముద్రించుట.

titmouse, n. (pl. -*mice*). = TIT[1].

Tito|ism, n. రష్యాలోను, దాని ఉపగ్రహరాజ్యములలోను ఉన్న దానికంటె భిన్నముగా యూగోస్లావియాలో అధ్యక్షుడు టిటో అనుసరించిన కమ్యూనిజము లేదా కమ్యూనిస్టు సిద్ధాంతము. ~IST(2) n. & a.

titr|ate, v t. ద్రావణమును విశ్లేషముచేసి రసాయనిక శక్తిని నిర్ధారణచేయు. ~ATI-ON n. [F]

titter, v.i. & n. **1.** ఉబికివచ్చు నవ్వును ఆపుకొనుచు నవ్వు, నిగ్రహముతో నవ్వు. **2.** n. అట్లు నవ్వెడి నవ్వు, ముసిముసినవ్వు. ~-ER n.

tittle, n. అణువు, కణము, లేశము, పిసరు, రవంత, కొంచెము, ముఖ్యముగా *not one jot or* ~.

‖ **tittlebat**, n. = Stickleback (అనుదాని అపభ్రంశము.)

tittle-tattle, n., & v.i. ఉబుసుపోక కబుర్లు, కాలక్షేపమునకై చెప్పుకొను కబుర్లు; వ్యర్థప్రసంగము, అట్టి కబుర్లు చెప్పు, అట్టి ప్రసంగము చేయు.

tittup, v.i. & n. **1.** ఉల్లాసముతో నడచు, కులుకుచు నడచు; ‖ (naut. etc. sl.) నాణెమును ఎగురవేసి త్రాగవలసినవారిని నిర్ధారణచేయు. **2.** ఎగురుట, దుముకుట. ~(p)Y[2] a.

titubation, n. (med.). నిలిచినచోట నిలువక చపలముగా కదలుచుండుట, చంచలత, అస్థిరత్వము, అశాంతవర్తనము, ముఖ్యముగా నరముల ఉద్రేకమువలన కలిగెడిది. [L]

titular, a. & n. **1.** హక్కుగల, హక్కులతో కూడిన, as ~ *possessions*, హక్కులతో కూడిన ఆస్తులు; పేరుకు మాత్రమున్న, నామమాత్రమైన, as ~ *sovereign(ty)*, నామమాత్రపు చక్రవర్తి, చక్రవర్తిత్వము; ~ *bishop*, R. -C. Ch.) ముఖ్యముగా మహమ్మదీయ దేశములయందు పూర్వమెప్పుడో ఉండిన క్రైస్తవ మఠాధిపతి అయిన బిషప్పు పేరు వహించినవాడు, నామమాత్రపు బిషప్పు; ~ (*saint*), చర్చి పోషకుడయిన saint. **2.** n. బాధ్యతలు కాని విధులు కాని లేని అధికారి. ~LY[2] adv.

tmesis, n. (gram.). ఒక సమాసమునందలి పదముల నడుమ వేరు పదము(లు) వచ్చి ఆ సమాసమును భేదించుట; సమాస విశ్లేషణము (ఉదా. *to* us *ward*, *what* things *soever*. ఇందు *toward* అనునది us తోను, *whatsoever* అనునది things తోను వేరు చేయబడినది).

to[1], prep. **1.** (స్థలము, వ్యక్తి, వస్తువు, స్థితి, గుణము మొ. వాని) దిక్కునకు, దగ్గరకు, అభిముఖముగా; కి, కు అను అర్థములలో, as *was walking over to Bath*, Bath కు నడచి పోవుచుండెను; *on his way to the station*, స్టేషనుకు పోవుచుండగా (దారిలో); *fled to Rome*, రోము నగరమునకు పారిపోయెను; *throw it to me*, దానిని నాకు పడవేయుము; *got to the house by four*, నాలుగు గంటలకు ఇల్లు చేరుకొనెను; *to bed with you!*, నీతో పరుండుటయా!; *fluttered to the pavement*, బాటపై రెక్కలతో కొట్టుకొనెను; *was committed to the flames*, మంటలకు ఆహుతి యయ్యెను; *house looks to the south*, ఇల్లు దక్షిణాభిముఖముగా నున్నది; *held it to the light*, వెలుగు దిక్కుగా పట్టుకొనెను; *to arms!*, ధరించు ఆయుధమును!, ఎత్తు ఆయుధమును!; *hand to hand*, ఒక చేతినుండి మరొక చేతికి; *told him to his face*, అతని ముఖముమీదనే, యెదుటనే, చెప్పివైచితిని; *was carried to destruction*, నాశోన్ముఖమయినది; *letter has come to hand* ఉత్తరము (చేతికి) అందినది; *fell to work*, పనిచేయుటకు ఆరంభించెను; *fell to musing*, ఆలోచించుటకు ఆరంభించెను; *tends* or *has a tendency to indolence* సోమరితనముగా ఉండు అభిప్రాయము కలదు; *slow to anger*, శీఘ్రకోపి కాదు; *appointed to a post*, ఒక పదవియందు నియమింపబడెను; *born to a great fortune*, గొప్ప సంపదకు వారసుడుగా పుట్టెను, లక్ష్మీపుత్రుడుగా జన్మించెను; *all to no purpose*, అన్నియు వ్యర్థము; *to his shame be it said*, అతనికి అవమానము కలుగుటకై ఈ మాట చెప్పవలయును. **2.** వరకు, దాక, as *true to the end*, చివరిదాక నిష్ఠతో, *cut him to the heart*, హృదయము వరకు ఛేదింపుము; *a Home-ruler to the core*, సర్వాత్మనా స్వరాజ్యవాది; *fought to the last gasp*, చివరి యూపిరిదాక పోరాడెను; *hit it to the boundary*, చివరిహద్దు (బౌండరి) దాక కొట్టెను; *correct to a hair's breadth*, వెంట్రుకవాసి లేదా అయినను లేకుండ, ఖచ్చితముగా; *suits him to a T*, అతనికి చక్కగా సరిపోవును; *acted his part to perfection*, తన పాత్రను మిక్కిలి సమర్థముగా నిర్వహించెను; *might*

run to £5, అయిదు పౌండ్లవరకు పోవచ్చును; *drank himself to death*, త్రాగి త్రాగి చనిపోయెను; *might argue to all eternity*, శాశ్వతముగా వాదించుచునే యుండును; & *so on to the end of the chapter*, ప్రకరణము చివరిదాక. 3 (పోల్చి చూచుట, నిష్పత్తి, అన్వయము, ఉదాహరించుట మొ.) *this is nothing to what it might be*, జరుగనున్న దానితో పోల్చినచో ఇది ఒక్క లెక్కలోనిది కాదు; *3 is to 4 as 6 is to 8*, 6:8 అనునది 3:4 తో సమానము; *ten to one he will find it out*, పదింట ఒకపాలు అతడు దానిని కనిపెట్టగలడు; *two to one is not a fair play*, ఒకనితో ఇద్దరు ఆడుట న్యాయముకాదు; *not up to the mark*, అంతప్రశస్తము కాదు; *equal to the occasion*, సందర్భమునకు తగిన విధమున, సందర్భమున ఉండదగిన రీతిగా; *made to order*, కోరిక ప్రకారము తయారుచేయబడిన; *drawn to scale*, కొలతకు అనుగుణముగా, కొలత ప్రకారము గీసిన; *not to the point*, పుస్తక విషయమునకు సంబంధము లేకుండ, పొందికలేకుండ, అప్రస్తుతముగా; *true to life*, అచ్చము జీవితమువలె; *will speak to that question later*, ఆ ప్రశ్నకు సంబంధించి తరువాత మాటలాడెదను; *sang to his guitar*, గిటారు వాయించుచు పాడెను; *cannot do it to his liking*, అతని అభీష్టానుసారము చేయుట కష్టము; *corresponding to*, అనుసారముగా, తగినట్లు; *compared to*, -కు, -తో, పోల్చినపుడు, పోల్చిచూచినచో; *inferior to*, కంటె తక్కువగా, మట్టముగా. 4. (arch.). బదులుగా, ప్రత్యామ్నాయముగా, as *took her to wife*, ఆమెను భార్యగా స్వీకరించెను; *has a duke to his father-in-law*, పిల్లనిచ్చిన మామవలె ఒక ప్రభువు ఉన్నాడు. 5. (క్రియ యొక్క అముఖ్యకర్మము, స్వీకర్త, స్వామ్యము కలవాడు మొ. వారిని కార్యాదులచే ప్రభావితమైన వ్యక్తి, వస్తువు మొ. వానిని ప్రతిపాదించినపుడు) *lend it*, or *them*, or *this* etc., or *your knife*, etc., *to John* or *to him* (also *lend John*, or *him this* etc. or *your knife* or *rarely it* or *them*, *lend it* or rarely *them him* or rarely *John*) అతనికి, జాన్‌కు, దానిని, వానిని, దీనిని, ఆ చాకును అరువిమ్ము; అయినను *lend your knife him*, *lend to him it*, ఇత్యాదిగా ప్రయోగింపరాదు; *write to me*, నాకు వ్రాయుము; *explain it to me*, దానిని నాకు వివరింపుము; *apply to the secretary*, కార్యదర్శిపేర దరఖాస్తు పెట్టుము; *seems to be absurd*, అసంగతముగా, అసత్యముగా నాకు తోచుచున్నది; *to my mind* or *thinking*, నా మనస్సునకు, నా అభిప్రాయమునకు; *revolting to sane minds*, ఆరోగ్యవంతమయిన మనస్సులకు విరుద్ధముగా; *pleasant to the taste*, జిహ్వకు రుచిగా, హితవుగా; *impervious to weather*, వాయుస్థితికి అభేద్యముగా; *obedient to command*, ఆజ్ఞకు లోబడి, బద్ధుడై; *unkind to him*, అతనిపట్ల నిర్దయముగా; *has been a good father to them*, వారికి వారి విషయములో మంచి తండ్రిగా ప్రవర్తించెను; *what's that to you?*, దానివలన నీకేమి లాభము? దానికిని నీకును ఏమి సంబంధము?; *drink to me only with thine eyes*, నా ఆరోగ్యము కొరకై నీ కన్నులతో త్రాగుము; *here's to you*, నీ ఆరోగ్యము కొరకై మద్యపానము చేయుచుంటిని; *broken into the saddle*, జీనుపైకి చొరబడెను; *accustomed to it*, దానికి అలవాటుపడెను; *next door to us*, మాకు పొరుగుననున్న యిల్లు; *ready to his hand*, అందుబాటులో, అతని చేతికి సిద్ధముగా; *has not a shilling to his name*, అతనికి తన పేరిట ఒక పైసకూడ ఆస్తిలేదు; *takes no wine to his dinner* (arch.), అతడు తన భోజనమునందు మద్యము పుచ్చుకొనడు; *there is a moral to it*, దానివలన ఒక నీతి తెలియుచున్నది, *there is no end to it*, ఒక అంతములేదు; *would to God* (I wish it were or had been God's will) *that*, అతడు దైవనిర్ణయము అని, కావలయునని కోరుదును. 6. (ధాత్వర్థ సూచకముగా, ప్రయోజనము, ఫలితము మొ. వాని తెలుపుచు. విశేషణార్థమును పరిమితము చేయుచు లేదా క్రియానామవాచకరూపమును కల్పించుచు; *can, do, may, must, shall, will* మరియు చూపబడిన మరికొన్ని స్థలములలో లోపించును; cf. also DARE, NEED, GO) *he proposes to stay*, అతడు ఉండదలచుచున్నాడు; *declines to go*, పో నిరాకరించుచున్నాడు; *wants to know*, తెలియగోరుచున్నాడు; *began to sing* (or *began singing*), పాడ నారంభించెను; *fail to understand*, నాకు అర్థము కాకున్నది; *does it to annoy*, నాకు తొందర యిచ్చుటకై చేయుచున్నాడు; *the matter is difficult to explain*, ఆ విషయమును వివరించుట చాల కష్టము; *it is useless to rebel*, తిరుగుబాటు వలన ప్రయోజనములేదు, తిరుగుబాటు చేయుట వ్యర్థము; *allow me to remind you* (but *let me remind*) *you*, మీకు జ్ఞాపకము చేయనిమ్ము; *was seen to fall* (but *I saw him fall*), అతడు పడుట చూచితిని; *was heard to complain* (but *I heard him complain*), అతడు ఫిర్యాదుచేయుట వింటిని; *floor was felt to tremble* (but *felt the floor tremble*), నేల కంపించుచున్నట్లు కనిపించెను; *was never known* or *found to fail*, తప్పినట్లు తెలియదు, కనబడలేదు; *have sometimes known* or *found it* (*to*) *fail*, అది తప్పుట నేను కొన్నిమారులు చూచియున్నాను, అది తప్పుట నాకు కొన్ని మారులు తెలియును; *make him repeat it*, అతడు దానిని పునరావృత్తిచేయునట్లు చేయుము; *he was made* (usu. *to*) *repeat it*, అతడు దానిని పునరావృత్తి చేయవలసి వచ్చెను, అట్లు నిర్బంధింపబడెను; *help me* (*to*) *lift this*, దీని నెత్తుటకు తోడ్పడుము; *please* (*to* usu. omitted) *shut the door*, దయచేసి తలుపు మూయుము; *was pleased* (thought fit) *to be angry*, కోపము పూనెంచెను, కోపింపదలచెను; *I prefer to go* (but *had rather go*, *had as lief go*, పోవుటయే మేలని నా అభిప్రాయము); *had my work to do*, నా పని తప్పక చేయవలసి వచ్చెను (but *will not have you talk such nonsense*, అట్టి అసందర్భపుమాటలు నిన్ను మాటలాడనీయను); *was about to protest*, ఎదిరింపవలయునని ఉండెను; *he is much to seek* (deficient) *in that respect*, (arch.) ఆ విషయములో అతనికి పరిజ్ఞానము చాలదు, ఆ విషయములో అతడు ఇంకను చాల నేర్వవలసియున్నది; (arch.) *what went ye out for to see?*, ఏమి చూచుటకై బయటికి పోయితిరి?. 7. (ధాత్వర్థరూపమునకు మారుగా) *meant to call but forgot to*, పిలువదలచితిని, కాని (పిలుచుటకు) మరచిపోయితిని; *had no time to*, తీరిక లేకపోయినది; *you promised to*, నీవు వాగ్దానము చేసితివి. 8. (ఒక వస్తువు మొ. వానిలో) చేరిన,

ఉండెడి, సంబంధించిన (*that's all there is to it*, అది అదియే, మరేదియు లేదు, దాని విషయమంతే, అంతకంటె ఏమియు అధికము లేదు).

to², adv. మామూలు స్థితికి, కోరిన లేదా అభిలషితమయిన స్థితికి, ముఖ్యముగా నిశ్చలస్థితికి, as BRING, COME, FALL, GO, HEAVE, LIE³, *to*; *the door is to*(just not shut), తలుపు మూయని స్థితిలో ఉన్నది; *to* & FRO, ముందు వెనుకలకు.

toad, n. 1. సంతానాభివృద్ధికాలమున తప్ప తక్కిన కాలమునందు స్థలవాసిఅయిన, బొడుపులతో వికారమయిన శరీరముకల కప్ప(వంటి ప్రాణి); గోదురు కప్ప; అసహ్యించుకొనదగిన వ్యక్తి. 2. ~ *in a* (or *the*) *hole*, మసాలా మొ. వేసి వండినట్టి గోమాంసము. 3. ~-*eater*, ముఖస్తుతి చేయువాడు, భట్రాజు, పరోపజీవి, ఆశ్రితుడు; ~-*eating* a. & n., ముఖస్తుతి (చేయునట్టి); ~ *flax*, ఆరంజి రంగు చుక్కలుగల పసుపు పూవులుపూయు ఒకరకము మొక్క (*ivy-leaved* ~ *flax*, లిలాక్ పూలమొక్క పూలతోను, 'ఐవీ' ఆకుల వంటి ఆకులతోను కూడినది); ~ *spit*, = CUCCOO-*spit*; ~ *stone*, ఒక రకము విలువయిన రత్నము, గోదురుకప్ప శరీరమును పోలినట్లు, దాని శరీరమునుండి ఏర్పడినట్లు భావింపబడునది, పూర్వము తాయెత్తు మొ. వానిగా వాడుచుండినది; మండూకశిల; ఒక రకము అగ్నిపర్వతశిల; ~ *stool*, పుట్టగొడుగులో ఒక రకము.

toady, n., & v.t. 1. = TOAD-*eater*. 2. v.t. మిక్కిలి దీనముగా ముఖస్తుతిచేయు, పొగడు, భట్రాజు పనిచేయు. ~ISH¹ a., ~ISM n.

toast, n., & v.t. & i. 1. ముఖ్యముగా నిప్పుపై - రెండువైపులను కాల్చిన రొట్టెముక్క, వెచ్చచేసిన రొట్టెముక్క, (*anchovies etc., on* ~, భోజనసమయమున వడ్డింపబడినది; MELBA ~; *have one on* ~, sl., దయకు పాత్రునిచేయు; *as warm as a* ~, హితమైన వెచ్చదనముతో, ప్రీత్యాదరములతో); (arch.) *a* ~, ద్రాక్షాసవములో నానవేసిన రొట్టెముక్క. 2. మద్యపానము చేయుటకు ముందు ఫలానావారి ఆరోగ్యము కొరకు అనుటలో పేర్కొనబడు వ్యక్తి, ముఖ్యముగా స్త్రీ, అట్లు పేర్కొనబడు వస్తువు, భావము, as *was a great* ~ *in her day*, ఆమె తన మంచిరోజులలో గోష్ఠిపానమున పేర్కొనబడు వ్యక్తిగా ఉండెను, పానగోష్ఠిలో ప్రముఖురాలుగా ఉండెను. 3. ~-*list*, ~-*master*, విందుసందర్భములో ~లను ప్రకటించు వ్యక్తి; || ~-*rack*, పలుచగా కోసిన రొట్టెముక్కలను పెట్టుకొను నిలువు చట్రము; ~-*water*, (శీతల పానీయముగా ఉపయోగించెడి రొట్టెముక్కలను నానవేసిన మద్యజలము; also ~ & *water*). 4. vb. రొట్టె, చీసు, మాంసము మొ. వాని నిప్పులమీద వేడిచేయు, కాల్చు, వండు; చలికి కాళ్ళు చేతులు వెచ్చచేసికొను. 5. ఒకరి ఆరోగ్యముకొరకు గౌరవార్థము అని పేర్కొని మద్యపానముచేయు. ~ER¹(1,2) n.

toasting, n. క్రియార్థములలో; ~-*fork*, రొట్టెకాల్చుటకు ఉపయోగించు పొడవయిన ముళ్ళగరిటె, (joc. also ~-*iron*) కత్తి.

tobacco, n. (pl. ~*s*). 1. (Also ~-*plant*). పొగాకు, తంబాకు, (abbr. *baccy*). 2. ~-*cutter*, పొగాకు కత్తిరించుట కుపయోగించెడి కత్తెర; ~ *heart*, పొగాకు ఎక్కువగా ఉపయోగించుటవలన వచ్చెడి గుండెజబ్బు; ~-PIPE¹; ~-*pouch*, చిన్న పొగాకుసంచి, పొగాకుతిత్తి; ~-*stopper*, పొగాకు గొట్టములో పొగాకు దట్టించెడి సాధనము. [Sp.]

tobacconist, n. పొగాకు వర్తకుడు.

toboggan, n., & v.t. 1. కొండవాలులో ముఖ్యముగా మంచుపై లేదా మంచుగడ్డపై పోవునపుడు ఉపయోగించెడి నిడుపాటి సన్నని జారుడుబండి; ~-*shoot*, -*slide*, జారుడుబండిలోని జారెడు పలక ఒకదానితో నొకటి కొట్టుకొనకుండునట్లు వేరువేరు అంతరువులుగా విభజింపబడినది. 2. v.i. జారుడుబండిలో పోవు. ~ER¹, ~ING¹, nn.

toby, n. మూడుమూలలు గల టోపీధరించిన వృద్ధుని ఆకృతిలోనున్న కూజా లేదా చెంబు, (also *T*~ *Fillpot*); || ~ *collar*, క్రిందికి మడచిన, వెడల్పైన, వంగియున్న మెడపట్టీ.

toccata, n. (mus.). పియానో, ఆర్గన్ మొ.వి సంగీతవాద్యములపై వాయించుటకు సమకూర్చిన ఒక అద్భుత సంగీతకృతి. [It.]

Toc H, n. క్రైస్తవుల సేవకు అంకితమై పెక్కుశాఖలు కలిగిన క్రైస్తవమతస్థుల సంఘము.

Tocharian, a. & n. ఇండో యూరోపియను భాషాకుటుంబమునకు చెందియుండి ప్రస్తుతము నశించిన భాష(కు సంబంధించిన, లోని).

||**tocher**, n.(Sc.). వరకట్నము, వరదక్షిణ. [Gael.]

|| **toco**, -**ko**, n. (sl.). శిక్ష, దండన, తన్ను, దెబ్బ. [Hind.]

tocsin, n. అపాయ సూచకము(గా మ్రోగించు గంట) (now chiefly fig.). [F]

|| **tod¹**, n. (arch.). పొద, గుబురు; ఆకులకుప్ప, ప్రోగు; ఉన్నితూనిక, సాధారణముగా 28 పౌ.

|| **tod²**, n. (dial.). నక్క.

today, **to-day**, adv. & n. నేడు, ఈవేళ, ఈ దినము, as *saw* or *shall see him* ~, ఈదినము అతనిని చూచితిని, చూచెదను; ~ *is his birthday*, నేడు అతని పుట్టినరోజు. *tonight, tomorrow*.

toddl|e, v t. & i., & n. 1. నడక నేర్చుకొను పసిబిడ్డవలె చిన్నచిన్న తప్పటడుగులు వేయుచు నడచు, అట్లు తప్పటడుగులు వేయుచుపోవు; నింపాదిగా లేదా లాంఛనముగా నడచు (*round, to*, etc.). 2. n. (పసిబిడ్డవలె) తప్పటడుగులువేయుచు నడచెడి నడక; (colloq.) అట్లు నడచు శిశువు. toddlER¹ n.

toddy, n. ఈత, కొబ్బరి, తాటి మొ. చెట్ల సారము, దీనిని పులియబెట్టినచో సారాయము అగును; మద్యసారము, వేడినీళ్ళు కలిపిన మిశ్రణమున తీపుచేర్చిన ఒక పానీయము, మద్యపానీయము. [Hind.]

to-do, n. గందరగోళము, గడబిడ, గొడవ, అల్లరి, రచ్చ.

tody, n. W. Ind. లో కనిపించెడు (చేపలను తిను పక్షిజాతికి చెందిన) ఒకరకము పక్షి. [F]

toe, n., & v t. & i. (part. ~*ing*). 1. కాలి బొటనవ్రేలు, కాలివ్రేలు, కాలివ్రేళ్ళను కప్పెడి పాదరక్ష, మేజోడు, బూటు మొ. వాని ముందుభాగము. 2. గిట్టలో ముందు భాగము; జారకుండ చేయుటకై గుర్రపు నాడా అడుగున అమర్చిన ఇనుపముక్క. 3. అండగోడ మొ. వాని అడుగున భద్రతకై అమర్చియున్న ఆధారభాగము; గోల్ఫ్ ఆటలోని కర్ర తలయొక్క చివరిభాగము; (mech.) ఒకమెట్టుపై నిలచియున్న నిలువు దండముయొక్క భుజము లేదా చివరి భాగము. 4. *Ball of* ~, కాలివ్రేలి అడుగుభాగమునందు మాంసపుదిండు; *great, little*, ~, మనుష్య పాదమునందలి పెద్దవ్రేలు, చిన్నవ్రేలు; *tread on* person's ~*s*, ఒకని మనస్సు నొప్పించు, ఒకని ప్రతికూలాభిప్రాయమును మన్నింపకుండు; *the light fantastic* ~, (joc.) నాట్యము, *on*

one's ~s, హెచ్చరికగా, కుతూహలముతో; (sl.) *turn up* one's ~s, చచ్చు; *from top to* ~, నఖశిఖ పర్యంతము, పాదాది శిరః పర్యంతము. పూర్తిగా; *heel-&-~* WALK¹*ing*; ~-*cap*, పాదరక్షలో, పాదము యొక్క ముందుభాగమును మూసెడి వెలి మూత, అడుగు ముందుభాగపు మూత; ~-*drop*, మాంసకండరములు పార్శ్వవాయు గ్రస్తములగుటచే కాలివ్రేళ్ళను ఎత్తలేక పోవుట; ~-*nail*, మనుష్యుల కాలిగోరు, పలక మొ. వాని చివరదింపిన ఇనుపచీల. 5. vb. (మేజోడు, పాదరక్ష మొ.వాని) పూర్వ భాగమును సమకూర్చు, మరమ్మతుచేయు; పందెములో పరుగెత్తుటకు ముందుగా గీత, గురుతు, పట్టె మొ. వాని స్పృశించుచు నిలబడు, (~ *the line*, fig., ఒక పక్షము యొక్క నీతినియమములను నిర్బంధముమీద విడువక అనుసరించు); గోల్ఫ్ ఆటలో బంతిని దండము యొక్క చివరిభాగముతో కొట్టు; ~ *in, out*, నడకలో కాలివ్రేళ్ళను లోపలికి మడచు, వెలుపలికి మడచు. (-)toED, ~-LESS, aa.

to-fall, n. (arch., poet.). (దినము మొ. వాని) అవసానము, చివరిప్రొద్దు.

||toff, n. (sl.). ప్రముఖ, గణనీయవ్యక్తి; దర్శనీయమయిన నాజూకు ఆకారము గల వాడు.

||toffee, -fy, n. చక్కెర, వెన్న మొ.వి కలిపి చేసిన మిఠాయి, as *almond* ~, బాదంమిఠాయి; *can't shoot* etc., *for* ~ (sl.), (cf. NUT).

||toft, n. (law). ఇల్లు, దాని ఆవరణము, ఇల్లు కట్టియుండు నివేశనస్థలము; ~ *man* (hist.), అట్టి స్థలమును ఆక్రమించియున్న వాడు.

tog, n., & v.t. 1. (usu. pl.). ఉడుపు(లు); (naut.) *long* ~*s*, తీరవాసుల ఉడుపులు. 2. v.t. ఉడుపులుధరించు, దుస్తులువేసికొను, ఉడుపులు, దుస్తులు వేయు (often *out*). ~gERY(5) n.

toga, n. ప్రాచీనకాలమున రోమనులలో పురుషులు పౌరత్వ, అధికార చిహ్నముగా ధరించుచుండిన ఉత్తరీయము, వదులుగా వ్రేలాడుచుండెడి బహిర్వస్త్రము, (also ~ *virilis*, బాలురు ప్రాయమువచ్చిన తరువాత (14 ఏండ్ల వయసులో) ధరించెడు ఉత్తరీయము, పురుషత్వ చిహ్నమగు ఉత్తరీయము; ~'d, ~ED² a. [L]

together, adv. -తో కలసి, -తో కూడి, సహితముగా; సమేతముగా, ఒకటిగా (చేరి, కూడి), as *walking* ~, కలసి నడచుచు, *lived* ~, కలసి జీవితము గడపిరి; ఒకేమారు, as *both* ~ *exclaimed*, ఇరువురును ఒకేమారు ఆశ్చర్యము ప్రకటించిరి; *compared* ~, పరస్పరము పోల్చి చూచుకొనిరి; *sew them* ~, ఇరువురిని కలిపి వ్యాజ్యము వేసెను; *tied* ~, కలిపి బంధించెను; GET, HANG¹, ~, ఒకటిగా చేరు, కలసి ఒకటిగా చచ్చు; *put* TWO & *two* ~, ఆ రెండు సంఖ్యలను ఒకచోట చేర్చు; ఎడతెగకుండ, వరుసగా, తరబడి (*he would keep sober for weeks* ~, వారముల తరబడి అతడు స్థిరచిత్తముతో ఉండగలడు); ~ *with*, తోబాటు, కూడ, as *sent a host of foot-soldiers* ~ *with some cavalry*, కొంత అశ్వదళముతోబాటు పదాతిసైన్యమును కూడ పంపెను.

||togger, n. (Oxf. sl. for) TORPID n.

toggle, n. (Naut.) ముడివీడి పోకుండుటకై పగ్గము కొనల (పలుపు) సందులలో దూర్చియుంచెడు కడ్డీ, గూటము; సమకోణములో ఒత్తిడిని బదలాయించునట్లు గూటపు కీలుతో దగ్గరకు చేర్చి కట్టియుంచిన ఇనుపకడ్డీల, ఫలముల జత; ~-*joint*, రెండింటిని సంధించిన కట్టె కీలు; ~-*iron*, స్థిరమయిన గాలపు ముల్లునకు బదులుగా సన్నని రేకు కదలునట్లు అమర్చిన గాలము; ~-*press*, కీలువలన పని చేసెడి ఒత్తుడు యంత్రము; ~-*rope*, ఒక వైపు కర్రపిడి, మరొకవైపు పలుపు కలిగిన పగ్గము.

toil¹, v.i., & n. 1. కష్టపడి, శ్రమించి, పని చేయు, పాటుపడు (*at, on, through*, task); (కొండమీదికి) కష్టపడుచు, శ్రమ పడుచు, పోవు, ఎక్కు (*up* hill etc., *along*). 2. n. శ్రమ, కష్టము, వెనుగులాట; ~-*worn*, శ్రమతో, కష్టముతో కూడిన. ~ER¹, ~-someNESS, nn., ~FUL, ~LESS, ~SOME, aa., ~fulLY², ~someLY², advv.

toil², n. (now only pl.). వల, జాలము (lit. & fig.) as *taken in the* ~*s*, వలలో పడెను, వలలో చిక్కుకొనెను. [OF]

toile, n. ~ *ciree*, మేలుకరపు మైనపుగుడ్డ; ~ *colbert*, ఎంబ్రాయిడరీ పనికి ఉపయోగించు కాన్వాసుగుడ్డ; ~ *d' Alsace, de Vichy*, స్త్రీల వేసవిదుస్తులు తయారు చేయుటకు వాడు నారవస్త్రము. [F]

toilet, n.1.తల మొ.వాని అలంకరించుకొనుట, శిరోజములు మొ.వాని అలంకరణము, ప్రసాధనము, as *make* one's ~, అలంకారము చేసికొనుము; ఉడుపు (ధరించు రీతి), వేషభూషణములు (ధరించు రీతి), as *an elaborate* ~, మిక్కిలి శ్రమతో కూడిన వస్త్రాలంకరణ రీతి; *a* ~ *of white satin*, తెల్లని సాటిన్ వస్త్రముతో చేసిన ఉడుపు, వేషాలంకరణము; (also ~-*table*) నిలువుటద్దము అమర్చియున్న ప్రసాధనపు బల్ల; స్నాన స్థలము, మలమూత్రముల విసర్జనకై నిర్దేశించిన స్థలము; ~-*cover*, ప్రసాధనపు బల్ల మీద కప్పిన వస్త్రము, గవుసెన; ~-*paper*, మలమూత్రముల విసర్జనశాలలో ఉపయోగార్థము తయారుచేసిన కాగితము; ~ *powder*, అలంకరణములో వాడు పిండి; ~-*roll*, ~ కాగితపు చుట్ట; ~-*set*, అలంకరణ సామగ్రి, అలంకరణమునకు అవసరమయిన వస్తువులు; ~ *soap*, శరీరాలంకరణమునకు స్నానసమయమున ఉపయోగించు సబ్బు; ~ *vinegar*, ముఖప్రక్షాళనమునకు ఉపయోగించు నీటిలో కలుపు పరిమళము కల వినిగర్ ఆమ్లము. 2. (med.). శస్త్రచికిత్స ముగిసిన పిదప ఆ భాగమును శుభ్రపరచుట, సమ్మార్జనము. [F]

toisond'or, n. = *Golden* FLEECE. [F]

Tokay, n. Hungary లోని Tokaj పట్టణములో తయారగు సువాసనగల ద్రాక్ష సారాయము; ఒకరకపు ద్రాక్ష.

||toke, n. (sl.). తిండి, ఆహారము (ముఖ్యముగా ఎండినరొట్టె).

token, n. 1. (ప్రీతి మొ. వాని) గురుతు, జ్ఞాపకము; ప్రతీక, సాక్ష్యము; (often *in* ~ *of*) కి గురుతుగా, సాక్ష్యముగా; మైత్రీ జ్ఞాపిక, స్నేహజ్ఞాపకార్థమయిన, భద్రపరచు కొనదగిన వస్తువు; ప్రమాణ నిదర్శనముగా ఉపయోగించెడి ఉంగరము, నాణెము మొ. వి, అభిజ్ఞానము; BOOK¹ ~. 2. (bibl.). దైవసంకేతము, భవిష్యత్సూచన, శకునము (Mark. xiv. 44). 3. (hist.). నాణెమువలె, నాణెమునకు బదులుగా వ్యాపారులు, బ్యాంకు మొ. వారు సర్కారు అనుమతిలేకయే యిచ్చు వట్టి లోహపు బిళ్ళ (నమోదు మూల్యము కంటె చాల తక్కువ మూల్యముకలది), అనధికారముగా చెలామణియగు నాణెము.

4. (arch. or joc.). *By (this, the same)* ~, దీనివలన, అదేకారణముగా; నిర్దిష్టముగా, ఉపలక్షకముగా; *more by* ~, నేను చెప్పుదానిని సమర్థించుటకు, దృఢీకరించుటకు. 5. ~ *money*, అసలు మూల్యముకంటె ఎక్కువగాఉండి, ఆ నమోదు మూల్యము ప్రకారమే ప్రమాణ నాణెములక్రింద మార్చుకొనదగిన నాణెము; గురుతునాణెము; ~ *payment*, (pol.) ఒకదేశము మరొకదేశమునకు చెల్లవలసిన అప్పును ఒప్పుకొని దానికి గురుతుగా ఆ అప్పులో ఒక స్వల్పభాగమును మాత్రము చెల్లించుట; (loosely) నామకార్థపు చెల్లింపు; ~ *vote*, అందు తెలిపియున్న మొత్తమునకు కట్టుబడి యుండవలెననను నిర్బంధములేక, ఔపచారికముగా తెలిపిన, ఒక మొత్తమును మంజూరుచేసెడి పార్లమెంటు సమ్మతి. ~LESS a.

|| toko. See TOCO.

tola, n. తులము, ఒకరూపాయ యెత్తు = 180 గురిగింజల తూకము. [Hind.]

told. See TELL.

Toledo, n. (pl. ~*s*). స్పెయిను దేశములోని ~ లో తయారుచేయు ఒక పదునైన కత్తి (వాదర, అంచు).

tolerab|le, a. సహించదగిన, సహ్యమయిన; చాలవరకు చక్కగాఉన్న, సుమారుగాఉన్న, అంత చెడ్డగాలేని, అంత మోసముగాలేని, తగినంత, ఉదా *am in* ~*le health*, నేను తగినంత ఆరోగ్యముతోనే ఉన్నాను; *had a* ~*le passage*, చాల ప్రయాణము సుఖముగానే గడచినది. ~leNESS n., ~LY[2] adv.

toler|ate, v.t. (అలవాటు, పని, ఒకని యొక్క చేత) సహించు, ఓర్చు, సైరించు; (వ్యక్తిని, మతసంస్థను, ఒకరి అభిప్రాయమును విచారణచేయుటలో) సహిష్ణుతను చూపు, ఒకరి సహవాసమును, ఒకరితోడి సాంగత్యమును సహించు; (బాధ మొ.వాని) సహించు, ఓర్చుకొను, తట్టుకొను; ముఖ్యముగా (med.) ఔషధము మొ. వాని ఉపయోగమువలన ఎట్టిహానియు లేకుండ తట్టుకొను, సహించియుండు; ~ANCE n., (also) కొలత, బరువు, మొ. వానిలో అనుమతింపదగిన వ్యత్యాసము, భేదము. ~at-OR n., ~ANT a., ~antLY[2] adv.

toleration, n. సహనము, సహించుట, ఓర్పు, సహిష్ణుత; మతవిషయములందు వైయక్తిక విశ్వాసములకుగల హక్కును గుర్తించుట, పరమత సహనము, ఎవరి మతాభిప్రాయములను వారు కలిగియుండుటకు, ఎవరి పూజాపద్ధతులను వారు అనుసరించుటకుగల స్వాతంత్ర్యమును గుర్తించుట, అనుసరించెడి మతములతో ఎట్టి నిమిత్తమునులేక సాంఘిక ప్రయోజనములు మొ. వాని అనుభవించెడి స్వాతంత్ర్యము యొక్క గుర్తింపు; అన్యమతములపై ద్వేషములేకుండుట; ~IST(2) n.; *Act of T*~, ఇతర మతస్థులు వారి పూజాపద్ధతులను అనుసరించుటలో విధించిన నిషేధములు కొన్ని షరతులమీద సడలించుచు 1689 లో చేసిన శాసనము.

toll[1], n., & v.i. 1. వ్యాపార స్థలము, రహదారి మొ.వాని ఉపయోగించుకొనుటకు,నిర్వహించిన సేవకు చెల్లించెడి పన్ను, సుంకము; *road* ~ (fig.), రోడ్డు ప్రమాదములు; (law) || ~ *thorough*, రహదారి,వంతెన మొ.వాని మీదుగా వాహనాదికములు నడుపుకొనుటకై పట్టణము వసూలుచేయు రహదారి సుంకము; || ~ *traverse*, ఒకానొక ప్రత్యేక వ్యక్తికి చెందిన స్థలములో ప్రయాణము చేయుటకు వసూలు చేసెడిది; || మిల్లు యజమాని మరపట్టినందులకు పరిహారముగా పట్టుకొనెడు ధాన్యము, సుంకపు ధాన్యము, కుల్కధాన్యము (fig. in *take* ~ = ఒక భాగమును లేదా ఒక అంశమును గ్రహించుము.) 2. ~-*bar*, -*gate*, సుంకము చెల్లింపకుండ వ్యక్తి, వాహనము మొ.వి దాటిపోకుండునట్లు బాటకు అడ్డముగా నిలిపిన అడ్డమ్రాను లేదా ద్వారము, || *tol(l)booth* (arch., Sc.), గ్రామ చావడి (తొలుత సుంకము వసూలు చేయుటకు, సుంకము చెల్లింపక తప్పించుకొనినవారిని, ఇతరులను బంధించి యుంచుటకు ఉద్దేశించిన తాత్కాలికమయిన కట్టడము); ~ *house*, సుంకపు చావడి, టోలుగేటు వద్ద సుంకము వసూలుచేయు అధికారి నివసించెడి గృహము. 3. v.i. సుంకము వసూలు చేయు, గ్రహించు, సుంకము చెల్లించు, కట్టు.

toll[2], v.t. & i. & n. 1. (గంటను) ఒకే రీతిని నిదానముగా మ్రోగునట్లు చేయు, వాయించు; (గంట, గడియారము) కాలమును సూచించుచు మ్రోగు; (చావు)గంట కొట్టు, ఒకే ప్రమాణములో మ్రోగు, (వ్యక్తి, అతనిమరణము మొ.వానికై) మ్రోగు. 2. n. ~*ing*, ఘంటానాదము, గంట కొట్టుట; చావుగంట వాయించుట.

tollable, a. (వ్యక్తి లేదా సరకుకుసంబంధించి) సుంకము చెల్లింపవలసిన.

|| tol(l)booth. See TOLL[1].

tol-lol, a. (sl.). మధ్యస్థముగానున్న, ఫరవాలేని, సుమారు అయిన, దాదాపు సరిఅయిన.

|| tolly, n. (school. sl.) మైనపు వత్తి, క్రొవ్వు వత్తి.

Toltec, n. Aztecsఅనువారి ముందు Mexicoను పాలించినట్లు ప్రతీతిగల ఒకజాతి ప్రజలు. ~AN a. [Mex.]

tolu, n. సుగంధ ద్రవ్యములలోను, ఔషధములలోను వాడెడి ఒక దినుసు (సాంబ్రాణి) తైలము— దక్షిణ అమెరికాలోని ఒక చెట్టు నుండి లభించెడిది. ~IC a., toluENE & toluOL, nn., అద్దకపు రంగులు తయారు చేయుటలో వాడునట్టి benzene వాసన గలదియు, రంగు లేనిదియు, మండునట్టి స్వభావము గలదియు అగు ఒక hydro-carbon ద్రవము.

tom, n. 1. (*Tom*) *Thomas* అనుదాని సంక్షిప్త రూపము; *Tom, Dick, & Hary*, ఒక పద్ధతి లేక గ్రహించిన వ్యక్తులు, ఎట్టి ప్రాధాన్యము లేని సామాన్య ప్రజలు. 2. మగప్రాణి, ముఖ్యముగా ~ (-*cat*, గండుపిల్లి). 3. *Long* ~ (naut.), ముఖ్యముగా ఓడ ప్రయాణములో తిరుగుడుచీల అమర్చిన బండిపై కొంపోయెడి పెద్ద ఫిరంగి; *Old Tom*, ఘాటయిన 'జిన్' మద్యము; PEEP[2]*ing Tom*; **Tom & Jerry*, 'రం' అను మద్యములో నీరు కలిపి కోడిగ్రుడ్డు మొ.వాని గిలకొట్టి తయారుచేసిన పానీయము, రం, గ్రుడ్డు కలిపిన మిశ్రమము; ~ *boy*, అల్లరి పిల్ల, గడుసుపిల్ల, గయ్యాళిపిల్ల; ~ *fool*, మూర్ఖుడు, అలక్ష్యముగా ప్రవర్తించువాడు, (v.i.) మూర్ఖముగా, పిచ్చిగా ప్రవర్తించు, (~ *foolery*, తెలివితక్కువ పనులు, పనికిమాలిన తళుకు బెళుకులు మొ. వి); *there's more knows Tom Fool than Tom Fool knows*, = అపకీర్తి కీర్తికాదు అను సామెతలో కానవచ్చు తెలివితక్కువతనమును పోలినది; ~ *noddy*, తెలివితక్కువ దద్దమ్మ, మొద్దు; *Tom Thumb*, కథలలో వచ్చు మరుగుజ్జు, మరుగుజ్జు, పొట్టివాడు, మొక్కలలో మరుగుజ్జు జాతి; *Tom Tiddler's ground*, పిల్లల ఆట, చిక్కినవారికి చిక్కినట్లుగా గ్రహింపగల ధనము దొరకెడి చోటు, ఎవరికి వారు యథేచ్ఛగా ధనము గ్రహింపదగిన

స్థలము, ||~ *tit*, చిన్న పక్షిజాతులు, ముఖ్యముగా tit mouse.

tomahawk, n., & v.t. **1.** ఉత్తరఅమెరికాలోని ఇండియనులు ఉపయోగించుచుండిన కొమ్ము, రాయి, ఉక్కు మొ. వానితో చేసిన అగ్రభాగము గల గండ్రగొడ్డలి; *bury the* ~ or HATCHET. **2.** గండ్రగొడ్డలితో కొట్టు, చంపు; సమీక్షలో తీవ్రముగా విమర్శించు, కటువుగా విమర్శించు.

tomalley, -ly, n. ఎండ్రకాయవంటి lobster అను జంతువుయొక్క శరీరములో (కాలేయము అని పిలువబడు) ఆకుపచ్చని వన్నెలో ఉండు మెత్తని పదార్థము. [Carib.]

toman, n. పర్షియాదేశపు బంగారు నాణెము.

tomato, n. (pl. ~*es*). రామములగపండు, తక్కాళిపండు (ఆ పండ్ల చెట్లు); *currant* ~, ద్వీప ద్రాక్షపండు సైజులోనున్న తక్కాళి పండు; *tree-*~, ఏ ఆధారమును లేకుండ నిటారుగా పెరిగి పండ్లతోకూడియుండు ఒక తక్కాళి జాతి. [Mex.]

tomb, n., & v.t. **1.** (ముఖ్యముగా మానవ) శవమును పూడ్చుటకై నిర్మించిన గొయ్యి, రాతి కట్టడము, సమాధి, గోరి, స్మారక చిహ్నము, చైత్యము; (fig.) *the* ~, మరణము; ~ *stone*, సమాధిపై స్మారక చిహ్నముగా నిలిపిన శిలాఫలకము. **2.** v.t. సమాధి చేయు, సమాధిలోఉంచు, సమాధిలో నుంచినట్లు చుట్టును ఆవరించు, సమాధివలె కప్పు. ~LESS a.

tomback, -k, n. చౌకరకపు నగలు తయారు చేయుటకు వాడెడి రాగి, తుత్తునాగము కలసిన మిశ్రలోహము. [F, Malay]

tombola, n. ఒక విధమైన లాటరీ. [F or It.]

tome, n. బరువైన పెద్ద గ్రంథము, సంపుటము.

-tome, suf. (1) Gk *tome*, కోత or (2) *-tomos*, కోత, (1) విభాగమును, ఖండమును తెలుపునది & (2) శస్త్రచికిత్సా పరికరముల పేర్లలో వాడునది (-TOMY లో ఆయా శస్త్రచికిత్సలకు సంబంధించి).

tomentum, n. (Bot.) దట్టముగా ఉన్నివలె వెండ్రుకలతో ఏర్పడిన యౌవనదశ; (anat.) మెదడు లోపలి నరమునకు మూగుగానుండు లోపలి సమతలము. **tomentOSE**[1], ~**OUS**, aa.

tommy, n. **1.** (*T*~) TOMకు బదులుగా వాడు ముద్దుపేరు; || *T~ Atkins*, బ్రిటిషు సైనికుడు; *T*~ or ~ (sl.), సామాన్య సైనికుడు, సైన్యమునకు చెందిన సిపాయి. **2.** (mech.) మరచీల, మరమేకు (also ~-*bar*), పెట్టెలను విరిగించుటకు ఉపయోగించు చిన్న అడ్డకమ్మి. **3.** కూలీలకు డబ్బుకు బదులుగా ఇచ్చెడి తిండి, ఆహార సామగ్రి, అట్లు కూలీలు ఇచ్చు పద్ధతి, (ఇది యిప్పుడు చట్టసమ్మతము కాదు); ~*-shop*, (పూర్వము) తిండిగింజలు కూలీగా ఇచ్చెడి కొట్టు, (ప్రస్తుతము) కర్మాగారములలో సరుకులు కొనదగిన కొట్టు, రొట్టె, బిస్కతుల అంగడి; || పనికి వెళ్ళునపుడు కూలీలు తీసుకొనివెళ్ళెడి తిండి. **4.** *~*-gun*, చిన్న మరతుపాకి (కనుగొనినవాడు J. T. *Thompson*); ~ ROT[1], *soft* ~ (naut.), మెత్తని లేక తాజా రొట్టె.

tomorrow, to-morrow, adv. & n. రేపు, రేపటిదినము, as *will write* ~, రేపు వ్రాసెదను, (prov.) ~ *never comes*, రేపు అనునది ఎప్పుడును రాదు; (attrib.) ~ *morning, afternoon*, etc. (used as nn. & advv.; రేపు ఉదయము, మధ్యాహ్నము మొ; ~ *week*, రేపటినుండి ఒక వారమునకు, ఎనిమిది దినములకు, ముందువారములో ఈదినమునకు).

tompion, Var. of TAMPION.

tomtom, n., & v.i. **1.** డుడుము, తప్పెట; డేగంట. **2.** v.i. డుడుముకొట్టు, తప్పెట, డేగంట వాయించు, అట్లు చేసి చాటించు, ప్రకటించు. [Hind.]

-tomy, suf. = Gk *-tomia*, కోయు, ఛేదించు, ముఖ్యముగా శస్త్రచికిత్సకు సంబంధించిన పదముల అంత్యానుబంధము (*ana*~, *phlebo*~, *tracheo*~).

ton[1], n. **1.** తూకములో ఒక ప్రమాణము, 2240 లేదా (*also *short* ~), 2000 పౌండ్ల తూకము, టన్ను లేదా చిన్నటన్ను; *metric* ~, 1000 కిలోగ్రాములు (2204.6 పౌండ్లు) టన్ను. **2.** ఒక ఘనపు కొలత (వస్తువునుబట్టి భేదించునది), కలప (40 ఘ. అ.), రాయి (16 ఘ.అ.), ఉప్పు (42బుషలులు), సున్నపురాయి (40 బుషలులు), నేలబొగ్గు (28 బుషలులు), గోధుమలు (20 బుషలులు), మద్యము (see TUN). etc. **3.** ఓడయొక్క లోపలి విస్తీర్ణమునకు సంబంధించిన ఒక ప్రమాణము (100 ఘ. అ), ఓడ కొనిపోగల సరకునకు సంబంధించిన ఒక ప్రమాణము (40 ఘ.అ). **4.** (colloq.). పెద్దసంఖ్య, పెద్దమొత్తము, as *bag weighs (half) a* ~, (పెక్కుపౌండ్లు, టన్నులు మొ.); ~*s of people*, అధిక సంఖ్యాకులు యిన ప్రజలు; *have asked him* ~*s of times*, పెక్కుమారులు అడిగితిని. **5.** (sl.). గంటకు 100 మైళ్ల వేగము; ~*-up boys*, మోటారుసైకిలుపై ఆ వేగముతో పోవువారు.

ton[2], n. వాడుకలోనున్న పద్ధతి, రూఢి, నాణ్యత, as *in the* ~, వాడుకలో, BON TON. [F]

tonal, a. స్వరము(ల)కు సంబంధించిన; స్వర విన్యాసమునకు సంబంధించిన. ~LY[2] adv.

tonality, n. (Mus.) నాద, స్వర స్వరూపము, పద్ధతి: చిత్రములోని వర్ణ నావిన్యాసము.

|| **to-name,** n. (chiefly Sc.). ఒకే పేరు గాని ఇంటిపేరు గాని కల వ్యక్తులను విశేషించుటకై చేర్చు విశేష నామము, అదనపు పేరు.

tondo, n. (pl. *-di*). వలయాకారమున నున్న వర్ణ చిత్రము, ఉబ్బుచెక్కడపు చిత్రము. [It.]

tone[1], n **1.** నాదము, స్వరము, ధ్వని (ముఖ్యముగా స్థాయి, గుణము మరియు బలము-వీనికి సంబంధించినట్టి); *heart* ~*s*, గుండె కొట్టుకొను శబ్దము, హృదయస్పందనము. **2.** భావోద్రేకము, కరుణ, ప్రేమ, మొ. భావములను వ్యక్తీకరించునట్టి కంఠస్వర భేదము, as *impatient, lively, imploring, despondent, bantering, suspicious*, ~, అసహన సూచకమగు, సజీవమయిన, ప్రార్థనాపూర్వకమయిన, నిరాశాపూరితమయిన, పరిహాసగర్భితమయిన, సంశయాత్మకమయిన కంఠధ్వని, స్వరము. **3.** (phon.). ఉదాత్తానుదాత్తాది స్వరభేదము, ఊనిక. **4.** (mus.). స్వరస్థాయి, (FUNDAMENTAL ~); సెకనులో అధిక భాగము వ్యవధానము, ఉదా. C-D, E-F sharp; *whole-*~*scale*, (స్వరాష్టకములో ఏవేని) ప్రధానస్వరములు లేదా పూర్ణ స్వరములు కలది అర్ధస్వరములు (semitones) లేనిది; *Gregorian* ~*s*, క్రైస్తవ గీతాలాపములో సాంప్రదాయిక మయిన గానపద్ధతి. **5.** (med.). శరీరావయవముల సుస్థితి, స్వాస్థ్యము; ప్రాణి ధర్మములు చక్కగా నిర్వర్తించునట్టి ఆరోగ్య స్థితి, as *has lost, recovered*, ~, ఆరోగ్యము, స్వాస్థ్యము కోల్పోయెను, ఆరోగ్యము చక్కబడినది. **6.** నైతిక, మనోభావములు మొ. వాని స్థితి, as *the* ~ *of the nation must be raised*, దేశముయొక్క

నైతిక ప్రమాణమును అధికముచేయవలయును; *gave a flippant* ~ *to the debate*, చర్చకు వాచాలత్వ ధర్మమును ప్రసాదించెను. 7. చిత్రలేఖనములో వివిధ వర్ణముల యొక్క వెలుగునీడల యొక్క చక్కని మేళవింపువలన కలుగునట్టి అందము; వర్ణచ్ఛాయ; వర్ణము యొక్క ఉజ్జ్వలత్వ ప్రమాణము; (photog.) ఛాయాచిత్రములోని వర్ణస్థితి, పాజిటివ్ ఫోటోచిత్రములోని కాంతి లక్షణము. 8. ~*-arm*, గ్రామఫోను పెట్టెలో ధ్వనిపేటిక (sound-box) ను కొమ్ము లేదా హారను (horn) కు సంబంధపరచు గొట్టము; ~*-poem*, భావగీతమునకు కల్పించిన వాద్య సంగీతము, కవితాత్మకముగా చక్కని వర్ణ సమ్మేళనము సాధింపబడిన వర్ణచిత్రము. ~LESS a., ~lessNESS n.

tone², v.t. & i. 1. స్వరకల్పనచేయు, వర్ణచ్ఛాయను కల్పించు, (~*d paper*, మబ్బు అంబరు వర్ణపుకాగితము). 2. (mus.). పియానో మొ. వాద్యములను శ్రుతిచేయు, శ్రుతిపెట్టు. 3. (photog.). ఛాయాచిత్రములకు రసాయనిక ద్రావకమును ఉపయోగించి కాంతిసంస్కారమును కల్పించు, ఛాయాచిత్రము అట్టి సంస్కారమును పొందు. 4. సరిపడు, పొందియుండు, పొందిక కలిగియుండు, సామరస్యము పొందియుండు, అనుగుణమైయుండు, as *does not* ~ *with the wall-paper*, గోడకాగితమునకు పొంది యుండ లేదు, అనుగుణముగాలేదు. 5. ~ *down*, (చిత్రములో) వర్ణముల కాంతిని తగ్గించు, మాట, ఉద్ఘాటన మొ. వాని తీవ్రతను తగ్గించు, పూర్తివిశ్వాసముతోను, అంతగట్టిగాను కాక చెప్పెడిమాటకు సరళత్వమును కల్పించు; ~ *up*, స్థాయిని హెచ్చించు, అధిక స్థాయినిపొందు, ఉత్తేజపరచు, అధికపరచు.

tong, n. చైనీయుల సంఘము లేదా రహస్య సమాజము. [Chin.]

tonga, n. ఇండియాలో వాడు రెండు చక్రాల గుర్రపు బండి. [Hind.]

tongs, n. pl. (Also *pair of* ~) పటకారు; as *fire*-~, బొగ్గు మొ. వాని పట్టి యెత్తుటకు వాడునది; *asparagus, sugar, blacksmith's wire*, LAZY, -~; HAMMER¹ & ~; *would not touch* (repulsive person or thing) *with a pair of* ~, (అప్రియమైన వ్యక్తిని, వస్తువును) పటకారుతో కూడ ముట్టుకొనను.

tongue¹, n. 1. నాలుక, జిహ్వ, (*put out* one's ~, వెక్కిరింతగా లేదా వైద్యుడు పరీక్షించుటకై నాలుకను వెళ్ళబెట్టు, చాచు; *on the* ~*s of men*, లోకుల నోళ్ళలో నున్న, అందరు చెప్పుకొనెడి, జనులలో ప్రచారమునందుండు; *furred* or *dirty* ~, రోగలక్షణముగా రుచిచెడిన నాలుక, ప్రాచి కట్టిన నాలుక. 2. భక్ష్యయోగ్యముగా వండిన (జంతువుల)నాలుక, as *ox-, sheep's, reindeer's*, ~; *smoked, rolled*, ~. 3. వాక్సామర్థ్యము, వాగ్వైఖరి, మాట, as *has a ready* or *fluent* ~, అతనికి వెంటనే మాటకుమాట చెప్పెడి శక్తి ఉన్నది; *sharp, caustic, dangerous, long* (talkative), ~, తీక్ష్ణముగా, కటువుగా, ప్రమాదకరముగా, వదరుబోతుగా మాటలాడును; *have, speak with*, one's ~ *in* one's *cheek*, వ్యంగ్యముగా, వెటకారముగా మాటలాడు, శ్రోతకు ఇష్టమగునట్లు ఇచ్చకములు పలుకు, కపట వచనములు పలుకు, మనసులో ఒకటి బయట ఒకటిగా మాటలాడు; *keep a civil* ~ *in* one's *head*, నయముగా, మర్యాదగా మాటలాడు; దురుసుతనములేక మాటలాడు. 4. (ఒకజాతి మొ.వారి)భాష, as *the German* ~, జర్మనీ భాష; one's *mother* ~, ఒకని మాతృభాష; *gift of* ~*s*, అపరిచిత భాషలలో సంభాషించు సామర్థ్యము, (ముఖ్యముగా ప్రాచీనకాలపు క్రైస్తవులకు ప్రసాదింపబడినట్లు చెప్పబడు బహుభాషావ్యవహారశక్తి); *Confusion of* ~*s* (*Gen.* xi. 1-9), బేబెల్ గోపురము కట్టునపుడు ఒకరి మాట ఇంకొకరికి తెలియకుండునట్లు దైవము అనుగ్రహించిన మాటల గందరగోళము, భాషల అవ్యవస్థ. 5. పనిచేయుట యందు, ఆకారమునందు నాలుకనుపోలిన వస్తువు, ఉదా. సముద్రములోనికి చొచ్చియుండు పొడవైన భూమ్యగ్రము, బూట్ల లోని పైచర్మపు ముక్క, గంటలోని నాలుక, బకుల్ (buckle) యొక్క కొక్కి; MATCH¹- board లో వెలుపలివైపునకున్న అంచు, పల్లము చేయబడిన రెండు పలకలు మొ.వాని కలుపు అడ్డపట్టె, తక్కెడసూచి ముల్లు, కొన్ని సంగీతవాద్యములలో కంపించెడి పట్టీ, అగ్నిజ్వాల, రైల్వే స్విచ్ యొక్క మొనదేలియున్న కమ్మి. 6. *Have lost, find*, one's ~, సంకోచపడు, సిగ్గుపడు, మాటలు ఉడిగిపోవు, నాలుక కట్టుబడిపోవు; మరల మాటలాడు శక్తిని పొందు; *give* or *throw* ~, (వేటకుక్కలు, ముఖ్యముగా పసికట్టి) మొరుగు; *hold* one's ~, మాటలాడకయుండు, మౌనము వహించు; *on the* TIP¹ *of* one's ~, జిహ్వాగ్రములో, సిద్ధముగా; *wag* one's ~, అతిగా, ముందువెనుకలు చూడక మాటలాడు, వదరు; ~*-bit*, గుర్రపు కళ్ళెములో ఒక భాగము, కళ్ళెము యొక్క ముఖభాగము మీదికి గుర్రపునాలుక రాకుండునట్లు బిళ్ళ అమర్చినది; ~*-bone*, = HYOID; ~*-tie*, నాలుక యొక్క లోపము వలన మాటలాడకపోవు లక్షణము; ~*-tied*, అట్టి లక్షణములు కల, (fig.) వాగ్బంధము చేసియున్న, మాటలాడకూడదని నిషేధింపబడిన. (-)tonguED², ~LESS, aa., ~LET n.

tongue², v.t. & i. (పిల్లనగ్రోవి మొ. వాని) నాలుకసాయముతో విడివిడిచి ఊదు, అట్లు నాలుకను ఉపయోగించు; ~ & *groove*, జోడించుటకై పలకలలో పల్లముగాచెక్కు.

tonic, a. & n. 1. (ఔషధము, వైద్యచికిత్స మొ. fig., విజయము, దురదృష్టము, శిక్ష) ఉత్తేజకమయిన, ఉద్దీపనము కలిగించెడి, బలవర్ధకమైన, శక్తిదాయకమైన; (mus.) స్వర సంబంధమైన, ముఖ్యముగా ప్రధాన స్వర సంబంధమైన; ~*accent*, ఉచ్చారాంశము మీది ఊనిక; ~*sol-fa*, చూచిపాడుటకు పాటలో గీతలు, చుక్కలుపెట్టి గుర్తించినట్టి స్వరకల్పన చిహ్నపద్ధతి; ~ *spasm*, కండరములు ముడుచుకొని అట్లేయుండిపోవుట (cf. CLONIC). 2. n. బలవర్ధకమయిన ఔషధము (lit. & fig.); (mus.) ప్రధానస్వరము. tonICALLY adv.

tonicity, n. నాదత్వము, స్వరత్వము; బలవర్ధకత్వము; కండరములు మొ.వాని దార్ఢ్యము, ఆరోగ్యవంతమయిన స్థితి స్థాపకత్వము.

tonight, to-night, adv. & n. ఈరేయి, నేటి రాత్రి.

tonish, tonn-, a. (now rare). ప్రచలితరీతి లేదా శైలిలోనున్న, ఆచారమునకు అనుగుణమయిన, నాజూకైన. ~NESS n.

tonite, n. ఒక ప్రబలమైన ఫిరంగివత్తి, ప్రేలుడు వత్తి. [L]

‖ **tonk**, v.t. (బంతిని, వ్యక్తిని) బలముగా కొట్టు, పోటీలో సులభముగా ఓడించు.

Tonka bean, t., n. Guina మొ. దేశముల లోని ఒక చెట్టుయొక్క సువాసన విత్తులు,

(పరిమళ ద్రవ్యములు మొ. తయారుచేయుటలో వాడుదురు).

tonnage, n. ఓడలో పట్టగల లేదా ఓడ భరించగల సరుకు తూకము (టన్నులలో); ఒక దేశపు వాణిజ్యనౌకలు మొత్తముగా రవాణాచేయగల సరకు బరువు, పూర్వము ఓడలు మోయగల టన్నుల బరువునుబట్టి విధింపబడుచుండిన సుంకము, నేడు నమోదు చేసిన ప్రమాణము (సైజు) ప్రకారము విధించు సుంకము; ఒక టన్ను బరువుకు చెల్లింపవలసిన రవాణాసుంకము; ~ & *poundage* (hist.), టన్ను మద్యమునకు ఇంత అని, పౌండు విలువగల సరకును ఇంత అని ఎగుమతి దిగుమతులమీద విధించిన పన్ను· అసలు 14, 18 శతాబ్దులలో అప్పుడప్పుడు దేశరక్షణకై విధింపబడినది. మొదటి ఛార్లెసు పార్లమెంటు అనుమతి పొందకుండగనే రాజ్యాంగ విరుద్ధముగా విధించినది; ~-*deck*, ఓడలో రెండవ అంతస్తు.

tonneau, n. కొన్నిరకముల మోటారుకార్లలో కూర్చుండుటకు వెనుకవైపు ఆసనములుకల భాగము. [F]

tonometer, n. స్వరకంపనమును కొలిచెడి సాధనము, స్వరకంపన మాపకము, స్థాయి మాపకము.

tonsil, n. గొంతుకు ఇరువైపులనుండు గ్రంథులలో ఒకటి, గళగ్రంథి, గవదకాయ. **tonsillAR**[1] a., **tonsillITIS** n. [L]

tonsorial, a. (joc.). క్షురకునకు లేదా క్షౌరమునకు సంబంధించిన. [L]

tonsure, n., & v.t. 1. చూడాకర్మము, చౌళము, ధర్మదీక్ష, సన్యాసము మొ. స్వీకరించు వారికి చేయు శిరోముండనము, వపనము; సన్యాసి, మతగురువు మొ.వారి క్షౌరము చేసికొనిన శిరోభాగము; (fig.) దీక్షాస్వీకారము;మతదీక్షాగ్రహణము. 2. v.t. క్షౌరము చేయు, మతదీక్ష ఒసగు.

tontine, n. పెక్కుమంది చందాదారులు వాటాలు వేసికొని డబ్బు ప్రోగుచేసి, ఆ నిధి వలన వచ్చెడి వార్షిక రాబడిని ఎల్లరు సమానముగా పంచుకొనునట్లును, వారిలో ఎవరైన చనిపోయినచో వారి భాగము బ్రతికియున్న వారికే చేరునట్లును, చివరికి బ్రతికియున్న అతనికి మొత్తము చేరునట్లును ఏర్పాటు కల ఒక వర్షాశనపద్ధతి; ~ *policy of insurance*, ఒక నిర్దిష్టకాలము ముగియు వరకు లాభములు కాని, తిరుగువాయిదా మొత్తములు కాని పుచ్చుకొనకుండుటకు సమ్మతించి పాలసీదారులు తీసికొనిన భీమా పథకము. [F]

too, adv. & a. 1. అధికము(గా), అతి(గా), ఎక్కువ(గా), మిక్కిలి(గా), మితిమీరిన (విధముగా), as ~ *ripe for cooking*, వంటకు ఉపయోగపడని విధమున ముగ్గపండిపోయిన; ~ *good to be true*; *allows* ~ *long an interval*, సుదీర్ఘమైన వ్యవధిని ఇచ్చుచున్నాడు; ~ *long intervals*, సుదీర్ఘములయిన వ్యవధానములు; ~ *large for me, my taste, my purpose*, నాకు చాల పెద్దది, నా అభిరుచికి చాల వ్యతిరేకము, నా ప్రయోజనమునకు చాల విరుద్ధము; *is* ~ *fond of comfort*, అతిసౌఖ్యాభిలాషిగా ఉన్నాడు; ~MANY *for*; ~ *much* (*of a good thing*), అధికము, భరించలేనట్టి (*this is really* ~ *much* or ~ *much of a good thing*, నిజమునకు ఇది చాల అధికము, భరింపరానిది, ఇది సహించలేనంత మంచి వస్తువు); (colloq.) చాల, మిక్కిలి, (*you are* ~ *kind*, నీవు చాల దయగా ఉన్నావు; *he is not* ~ *well today*, అతడు ఈదినము బొత్తిగా ఆరోగ్యముగా లేడు). 2. (కృతకమయిన, అత్యుత్సాహముతో కూడిన ప్రయోగము) *is quite* ~, *is* ~ ~, (*delightful*, మొదలయినవి తరచు లుప్తము చేయబడుచుండును). 3. కూడ, -ను, సహా, *take the others* ~, ఇతరులను కూడ తీసికొని పొమ్ము; *mean to do it* ~, (బెదరించుటతో పాటు) చేయుటలో కూడ అభిప్రాయ మిదియే. 4. పైపెచ్చు, as *achieved*,~, *at small cost*, పైపెచ్చు తక్కువ ధరకే పొందెను 5. adj. ~-~, మిక్కిలి అందమయిన, చాలచాల విపరీతమయిన.

took. See TAKE.

tool[1], n. 1. పనిముట్టు, పరికరము, సాధనము, ఉపకరణము, as *carpenter's, joiner's, gardener's, engraver's, mason's*, ~s; (pl.) యుద్ధపరికరములు, యుద్ధసామగ్రి; యంత్రములను, యంత్రసామగ్రిని తయారుచేయు యంత్రము, ఉదా. lathe: 2. (fig.), వృత్తిసాధనము, సాధనోపకరణము, సాధకము, as *literary* ~s, సాహిత్యోపకరణములు; *the* ~s *of* one's *trade*, తన వృత్తికి సంబంధించిన సాధనోపకరణములు; ఒకనిచేత తన స్వార్థమునకు ఉపయోగించుకోబడిన వ్యక్తి. 3. పుస్తకముపై అట్టపై చిత్రమును ఒత్తెడి ముద్ర. 4. *Broad* ~, = TOOLER; EDGE[1]-, *edged*, ~; ~-*holder*, lathe లో పని ముట్లతో పనిచేయుటకు ఉపయోగించు పిడి; ~-*post*, -*rest*, లేత్ (lathe) పనిలో కోత పనిముట్టును పట్టుకొనెడి, దానికి ఆధారముగా ఉండెడి భాగము.

tool[2], v.t. & i. (రాతిని) ఉలితోచెక్కు; పుస్తకము అట్టయొక్క ప్రక్క వెనుకవైపుల చిత్రాలంకరణముచేయు; ఉపకరణములు సమకూర్చుకొను, ఉపకరణములతో పనిచేయు, వానిని ఉపయోగించు; (sl.)(బండి మొ.వాని) తోలు, (intr.) అనుద్దిష్టముగాను, నిదానముగాను తోలుకొనుచుపోవు, సవారిచేయుచు పోవు.

tooler, n. కృదర్థములలో, ముఖ్యముగా: రాతిచెక్కడపు పనిలో వాడు వెడల్పయిన ఉలి.

tooling, n. రాతిచెక్కడపుపని, సమాంతర రేఖలలో రాతినిచెక్కుట; పుస్తకముల అట్టపై వేడిచేసిన ఉపకరణములచే నొక్కిచేయు చిత్రాలంకరణము, (*blind* ~, గిల్టులేకుండచేయు సాదా చిత్రాలంకరణము).

toon, n. గృహోపకరణములు మొ. వాని చేయుటకు ఉపయోగపడెడి గట్టి ఎర్రకలప నిచ్చు ఒక చెట్టు, (తూర్పు ఇండియాలో కనబడును). [Hind.]

toot, v.t. & i., & n. 1. బాకా, కొమ్ము, ఈల మొ. వానితో కర్కశ ధ్వనిచేయు; అట్టి శబ్దము వచ్చునట్లు బాకా, కొమ్ము మొ. వాని ఊదు; కొమ్ము మొ.వి అట్టి శబ్దమును కలుగజేయు. (అడవికోడి) కూయు. 2. n. కొమ్ము, బాకా, తప్పెట మొ.వాని ధ్వని.

tooth, n. (pl. *teeth*), & v.t. & i. 1. పల్లు, దంతము; CANINE, EYE[1]-, INCISOR, MILK[1]-, MOLAR[1], WISDOM, ~; *false, artificial*, ~, దంతవైద్యుడు తయారుచేసిన కట్టుడుపండ్లు 2. పల్లు ఆకారములోనున్న వస్తువు, ముందుకు పొడుచుకొని వచ్చినది, ఉదా. గేర్ (gear) చక్రము, రంపము, దువ్వెన, పండ్లకోల (rake) మొ. వాని పల్లు, మొన. 3. SWEET ~; *cast thing in* person's *teeth*, ఆక్షేపించు, దూషించు; *in the teeth of*, ప్రతిఘటనము మొ. ఉన్నను, మొ. వాని లక్ష్యముచేయక, (సూచనలు, ఆదేశములు మొ. వానికి) విరుద్ధముగా, ప్రతిగా, (గాలి మొ. వానికి) ఎదు

సుగా, *armed to the teeth*. పూర్తిగా, నిండుగా, ఆపాదమస్తకము సన్నద్ధమయి; *cut* one's *eye-teeth*, పెద్దవాడవుట, అతికొద్దిలో తప్పించుకొను; *fight, struggle,* ~ *& nail*, శక్తి నంతను ఉపయోగించి పోరాడు, పెనగులాడు: *from the teeth outwards* (arch.), త్రికరణశుద్ధిగాకాక, హృదయపూర్వకముకాక, నాలుక పైపై మాటగా; LIE[2] *in* one's *teeth*; *long in the* ~, (గుర్రము మొ. వి) వయసయిన, ముసలి; *put teeth into* (law, regulation, etc.). పూర్తిగా, గట్టిగా, అమలుపరుచు; *set* one's *teeth on* EDGE[1]; *show* one's *teeth*, భయపెట్టు, బెదిరించు, అదలించు; *take the* BIT[1] *between* one's *teeth*. 4. ~*ache*, పంటినొప్పి; ~*-billed*, పండ్లను బోలిన మొనలున్నట్టి ముక్కుగల (పక్షి); ~*-brush*, పండ్లుతోముకొనుటకు వాడునది; || ~*-comb*, సన్నని పండ్లున్న, దగ్గరదగ్గరగా పండ్లున్న దువ్వెన; ~ *ornament*, = DOG[1]-~; ~*-paste, -powder*, పండ్లు తోముటకు, పండ్లను రక్షించుకొనుటకు వాడు ముద్ద, పొడి; ~*pick*, పండ్లసందులలో ఇరుకుకొనిన వస్తువును తొలగించుటకై వాడు ఈక, కర్ర, బంగారు మొ. వాని పుల్ల, పల్లు గ్రుచ్చుకొను పుల్ల. 5. vb. పండ్లుఅమర్చు; (పండ్ల చక్రముల) పండ్లు కూడునట్లుచేయు, పండ్లు పొందించు. (-)~ED[2], ~LESS, aa., ~LET n.

toothful, n. సారాయి మొ.వాని చిన్న గుటక, గుటికెడు సారాయి మొ.వి.

toothing, n. కృదర్థములలో; ముఖ్యముగా: గోడను పొడిగించి కట్టుటకు వీలగునట్లు దాని చివర పండ్ల వలె ముందునకు పొడుచుకొని వచ్చునట్లు అమర్చిన ఇటుకలు లేదా రాళ్ళు; ~*-plane*, ఉపరితలమును గరుకు చేయుటకు ఉపయోగించెడి రంపపు పండ్ల వంటి అంచుగల తోపడము, గరుకు తోపడము.

toothsome, a. రుచికరమైన, రుచియైన, ~LY[2] adv., ~NESS n.

tootle, v.i. (ముఖ్యముగా పిల్లనగ్రోవిని) మృదువుగా ఆవృత్తి చేయుచు ఊదు.

tootsy (-wootsy), n. (nursery). అడుగు, పాదము.

top[1], n. & a. 1. శిఖరము, అత్యున్నత భాగము, అగ్రభాగము, as ~ *of a hill, hill* ~, *at the* ~ *of the tree*, (fig., వృత్తి మొదలగువానిలో ఉన్నత స్థానము మొ.); *come to the* ~, శ్రేష్ఠతను గడించు, ఉన్నత శ్రేణిని పొందు: *on* ~, పైని: *on the* ~ *of*, అదనముగా. 2. దుంపమొక్క ఆకులు, as *turnip-*~*s*. 3. (నేల) పై భాగము, (మేజా మొ.వాని) ఉపరితలము. 4. బూటు పై భాగము; బండి పైకప్పు, మూకుడు మొ.వాని మూత; (పుస్తకములో పుటకు సంబంధించిన) పై భాగము; గ్రంథ పుటల పై అంచులు, as *gilt* ~. 5. ఉన్నత స్థితి, అగ్రస్థానము (ఆక్రమించిన వ్యక్తి), as *came out* (*at the*) ~ *of the school, the* ~ (upper end, head) *of the table*. 6. అత్యున్నత పదవి, ఉన్నతము, as *realized the* ~ *of my ambition, called at the* ~ *of his voice, ran at the* ~ *of his speed*; తల పై భాగము, as *from* ~ *to toe*, నఖశిఖపర్యంతము, ఆపాదమస్తకము; *the* ~ *of the morning* (*to you*), ఐర్లండు ప్రజల ప్రభాతాభివందనము. 7. (naut.). పై తెరచాప కొయ్యక్రాడులున్న క్రింది తెరచాప కొయ్య పై భాగమున గల మంచె, as *main* ~, *fore* ~, *mizzen* ~. 8. pl. బ్రిడ్జ్ మొ.వాని లోని రెండు (విలువగల) పెద్ద ముక్కలు. 9. (In motoring) కారు మొ.వానిని నడుపుటలో అత్యంత వేగగమన స్థితి, టాప్ గేర్ (usu. *on* or *in* ~). 10. pl. పై భాగమున మాత్రము మలామా చేసిన లోహపు గుండీలు. 11. 1½ పౌనులు బరువుగల జుత్తు, నార మొ.వి. 12. adj. అత్యున్నతస్థానమునందిన, as *the* ~ *rail, at* ~ *speed*, ~ *dog* (sl., = విజేత, యజమానుడు, opp. *under dog*); ~ MOST a. 13. ~*-boot*, (also ~), క్రిందిభాగము కంటె విభిన్నమయిన చర్మము లేదా రంగు గల పై భాగము గల, క్రిందకు వంగినట్లుగా తయారుచేసిన బూటు; ~ *coat*, దుస్తు పై భాగమున ధరించెడి కోటు, ఓవర్ కోటు; ~*-dress*, దున్నుటకుమారుగా నేలపై ఎరువులను వేయుట; ~*-dressing*, ఈ విధానము, వేసిన ఎరువు; ~ *gallant*, ఓడ స్తంభము, తెరచాప, ఓడ చాపకు కట్టెడి అడ్డుదూలము, ఉన్నత నౌకాస్తంభమునకు ఉన్నతమైన తెరచాపకు పై భాగమున గల ఓడ స్తంభపు తెరచాప, త్రాళ్ళు మొ.వి; ~ *hamper*, తేలికయిన పై తెరచాపలు మరియు త్రాళ్ళు; ~ *hat*, పొడుగైన సిల్కు టోపి; ~*-heavy*, పడిపోవునట్లుగా ఉపరితలమున బరువుగల, (often fig. స్త్రీ.ము మొ. వానికి సంబంధించిన); || ~*-hole*, (sl.), అత్యంత శ్రేష్ఠమయిన; ~ *knot*, ముడి, తురాయి, సిగపై ధరింపబడెడి దండ; ~*-lantern, -light*, సేనాధిపతియును ధ్వజమునుగల యుద్ధనావనుండి వెలువడెడి కాంతి; ~ *man*, ~-sawyer (lit.), (naut., also ~*s man*), ఓడముందుపై నున్న మనుష్యుడు; ~ *mast*, (క్రింది తెరచాప పై భాగము తర్వాతనున్న ఓడ స్తంభము); ~ *sail* (sl.), ఓడ స్తంభమున కట్టు చతురస్రమయిన రెండవ తెరచాప; ~*-sawyer*, పై భాగముననున్న రంపకాడు, (fig.) ఉన్నత పదవిలో నున్న వ్యక్తి; ~ *sides*, జలతలమునకు పైనున్న ఓడ పార్శ్వభాగములు.

top[2], v.t. 1. పైభాగమునమర్చు; (naut.) (తెరచాప అడ్డుదూలము మొ. వాని) ఒక కొన ఇంకొక కొనకంటె ఎత్తుగా పైకిలేపు. 2. పెరుగుదల మొ. వాని కొరకు మొక్క పై భాగమును తొలగించు. 3. (కొండ మొ. వాని) శిఖరమునధిరోహించి చేరు. 4. ఉన్నతినందు; అతిశయించు; ఇతరులకంటె శ్రేష్ఠముగు, ఇతరుల నధిగమించు, as ~*s all I ever saw*; || ~pING[2] a., ~pingLY[2] adv.; ~ one's *part*, ఒకని పనిని చక్కగా నిర్వహించు లేదా చేయు. 5. (golf). బంతి పై భాగమున కొట్టు. 6. ~ *off* or *up*, (పనిని) పూర్తి చేయు లేదా తుదిరూపమునకు మెరుగులుదిద్దు; ~ *up*, (ఖాళీడబ్బాను) నింపు. 7. (నిర్ణీతమయిన ఎత్తు) ఉండు, as *he* ~*s 6 ft*. 8. ~*ping-lift*, తెరచాప అడ్డుదూలమును పైకి లేవనెత్తుట కుపయోగించెడి సాధన విశేషము.

top[3], n. (కొయ్య లేదా లోహవికారమయిన) బొంగరము; HUMMING, PEG, WHIP[1]-*ping* or *whip*, -~; SLEEP[2] *like a* ~, (గాఢనిద్ర); *old* ~ (sl.), ముదుసలివాడు; ~*-shell*, బొంగరపు రూపు పెంకుగల గుల్ల చేప.

topaz, n. 1. గోమేధికము; *false* ~, పీతాశ్మము. 2. ఝుంకారముచేయు పక్షివిశేషము.

topazolite, n. పసుపు లేదా ఆకుపచ్చ వన్నెగల మణివిశేషము.

tope[1], v.i. అధికముగా (ఎక్కువగా) ముఖ్యముగా అలవాటుగా సారాత్రాగు topER[1] n.

tope[2], n. (Anglo-Ind.). మామిడి లేదా ఇతర వృక్షముల తోపు. [Tamil]

***tope*[3]**, n. బౌద్ధస్తూపము, సాధారణముగా బౌద్ధస్తూప శిఖరము లేదా దాని అగ్ర భాగము. [Hind.]

tope[4], n. చిన్న షార్కుజాతి చేప, dogfish.

toph, tophus, nn. పండ్ల చుట్టును కీళ్ళపైనను చేరు, సున్నము సంబంధమైన మడ్డి. **toph-ACEOUS** a. [L]

Tophet, n. Jerusalem దగ్గరగల Hinnom లోయలోని ఒక స్థలము. ఇచట పూర్వము విగ్రహారాధన జరుగుచుండెడిది. తరువాత చెత్త చెదారమును కాల్చుటకు ఆరని మంటలు మండుచుండెడివి, నరకము. [Heb.]

topi, topee, టోపి, టోపీ. [Hind.]

topia, n. నానావిధ దృగ్గోచర దృశ్యము లతోనున్న ప్రాచీన రోమన్ కుడ్య చిత్ర శైలి. [L]

topiar|y, a. *The ~y art* (పొదలు మొ. వానిని అలంకారిక రూపములుగ చేసెడి కళ). **topiariAN** a., **~IST** n. [L]

topic, n. చర్చనీయ విషయము. సంభాషణ విషయము; (log., rhet.) ప్రసంగము, వాద ములకు ఆధారమయిన విచారణాంశము.

topical, a. చర్చనీయ విషయసంబంధమయిన, సంభాషణ విషయసంబంధమైన; ప్రకృత మయిన లేదా స్థానికమయిన విషయములను గూర్చి చర్చించెడి, as *~ allusion, song*; స్థానికమయిన ముఖ్యముగా; (med.) దేహ మున ఒక భాగమును మాత్రమే వికార మొనర్చిన. **~LY[2]** adv.

topograph|y, n. దేశపటాదులపై చూపెడి ఒక పట్టణము, జిల్లా మొ. వాని స్వాభావిక కృత్రిమ స్వరూపలక్షణముల సవిస్తర వర్ణన; (anat.) అధశ్శరీర భాగములను చూపు శరీ రోపరితల వర్ణన. **~ER[1]** n., **topograph-IC(AL)**, aa., **topographicalLY[2]** adv.

toponymy, n. ఒక ప్రాంతమునందలి స్థలముల పేరులను అధ్యయనము చేయుట. [Gk]

topper, n. శ్రృద్ధములలో; (colloq.) = TOP[1] *hat*; (colloq.) ఉత్తముడు; (commerc.) ప్రదర్శనార్థము నిల్వపై నుంచెడి మంచి పండ్లు మొ.వి.

topple, v.i. & t. ఒరగిపడు, దొర్లిపడు; పడ గొట్టు, (often *over, down*).

topsyturv|y, adv., a., n., & v.t. **1.** తల క్రిందుగా, గందరగోళముగా; తలక్రిందగు, గందరగోళమగు; తలక్రిందు, గందరగోళము. **2.** v.t. తలక్రిందుగచేయు; (joc.) **~yDOM**, **~iFICATION**, nn., **~iFY** v.t.

toque, n. **1.** పురుషుడు లేదా స్త్రీ ధరించెడి చిన్న టోపి (hist.); స్త్రీ ధరించెడి అంచు మడవని చిన్న టోపి. **2.** టోపి ఆకారములో గల రోమములు గల ఒకజాతి కోతి. [F]

tor, n. గుట్ట, పర్వతశిఖరము. [Gael.]

torah, n. ప్రకటీకృత దైవసంకల్పము, ముఖ్య ముగా Moses ధర్మశాస్త్రము; Moses వ్రాసిన ప్రాతనిబంధనలోని ఐదు ప్రకరణ ములు. [Heb.]

torc, n. See TORQUE.

torch, n. దివిటీ, కాగడా (*~ of Hymen*, ప్రేమవికారము); ఈ ప్రయోజనముకొరకయిన ఇతర సాధనము, e.g. స్తంభముపై నున్న నూనెదీపము. *electric ~*, సులువుగా ఎత్తుకొనిపోదగిన విద్యుద్దీపము, కరదీపిక; *~-fishing*, (also **~ING[1]** n.) దివిటీ వెలు గులో చేపలు పట్టుట; *~-race*, వెలిగెడి దివిటీలను ఒకరినుండి మరొకరందిపుచ్చు కొనుచు పరుగిడెడి ప్రాచీన గ్రీకు పండుగ; **~-singer*, ప్రేమగీతముల నాలపించెడి స్త్రీ (ప్రతీకారమెరుగని భావపూరిత గీత ములు); *hand on the ~*, జ్ఞానము మొ.వాని నవిచ్ఛిన్నముగా ఉంచుకొను, (w. ref. *to* **~-race**).

torchon, n. attrib. *~ paper*, (చిత్రలేఖన మందలి) జలవర్ణములకు ఉపయోగింపబడెడి ముతుక కాగితము; *~ board*, (ముతుక కాగిత మంటించిన అట్ట); *~ mat*, MAT[3] *of ~ paper*; *~ lace*, ఒక రకమయిన బాబిన్ లేసు. [F]

tore[1]. See TEAR[1].

tore[2], = TORUS (first sense).

toreador, n. (hist.). స్పెయిన్ దేశపు ఎద్దుతో (సాధారణముగా వాహనారూఢుడై) పోరా డెడి యోధుడు. [Sp.]

toreutic, a. & n. **1.** ముఖ్యముగా లోహము పై ఉబ్బెత్తుగా చెక్కు. **2.** n. pl. ఇట్లు చెక్కు. [Gk]

torgoch, n. లోహెర్రగానుండు బొగ్గు.

torii, n. Shinto దేవాలయ సింహద్వారము. [Jap.]

torment[1], n. శారీరకమయిన లేదా మానసిక మయిన తీవ్ర పీడనము లేదా క్లేశము, as *was in ~, suffered ~s*; దీనికి మూల మయినది, as (colloq.) *the child is a positive ~*.

torment[2], v.t. పీడించు, యమయాతన కలిగించు, as *~ed with neuralgia, suspense, inquiries*. **~ingLY[2]** adv.

tormentil, n. నక్షత్రాకారమయిన పచ్చని పూలు మరియు మందులలో ఉపయోగించెడి ఒగరయిన వేరులుగల పొట్టి పొద.

torment|or, n. పీడించెడి వ్యక్తి, వస్తువు: **~rESS[1]** n.; ఓడలలో పెద్ద పాత్రలనుండి మాంసమునెత్తుటకు వాడు పెద్ద ముండ్లగరిటె: చక్రములమర్చిన పాపటము.

tormina, n. కడుపునొప్పి. [L]

torn. See TEAR[1].

tornado, n. (pl. *~es*). వర్షర్తు ఆరంభము నను అంతమునను పశ్చిమ ఆఫ్రికాలోను ఏప్రిల్ నుండి జూలై వరకు అమెరికాలో వర్తులాకార గమనము కలిగి పొగగొట్టపు ట్యాకృతిగల మబ్బుగల చిన్న పరిమాణముగల తీవ్రమయిన తుఫాను; (fig.) హర్షధ్వని పరం పర, బుసబుస ధ్వనులు, అస్త్రాది పరంపర. **tornadIC** a. [Sp.]

torous, torose, aa. (Bot.) నడుమనడుమ కణుపులు లేదా ఉబ్బులుగల స్తంభాకార మయిన; (zool.) గుబ్బ (ఆకృతి) గల. [L]

torpedo, n. (pl. *~es*), & v.t. **1.** విద్యు త్కిరణ మత్స్యము, ఎర మొ. వానిని చంపు టకు లేదా తిమ్మిరికలిగించుటకు కావలసిన విద్యుత్ప్రసారసాధనముగల మత్స్యవిశే షము. **2.** ప్రేలెడి మందుగుని లేదా ప్రేలెడి సాధనవిశేషము; చుట్ట ఆకారముగలిగి ఓడ లను ధ్వంసమొనర్చెడి స్వయంచోదిత జలాం తర్గామి విశేషము (*aerial ~*, విమానముల నుంచి విడువబడెడి ప్రేలెడి పదార్థవిశేషము); *~-boat*, ఓడలు మొ. వానిని ధ్వంసము చేయుటకు వేగముగాపోవు చిన్న యుద్ధనౌక; *~ gunboat*, **~-boat** ను ధ్వంసమొనర్చుట కుద్దిష్టమయిన పెద్ద నౌక, (*~-boat*) DESTROYER; *~-net*, (టార్పిడోలను టార్పిడో నౌకలను అడ్డుటకు ఉపయోగించెడి టార్పిడోవల); *~-tube*, టార్పిడోనాళము. **3.** v.t. టార్పిడోతో నాశముచేయు,ధ్వంసము చేయు, ఎదుర్కొను. (fig.) స్తంభింపజేయు; (సిద్ధాంతము, సంస్థ మొ వానిని) నిర్వీర్య మొనర్చు. [L]

torp|id, a. & n. **1.** (శీతాకాలమున జీవ చ్ఛవమువలె నుండెడి జంతుసంబంధమయిన) నిద్రాణమయిన, మందమయిన; తిమ్మి రెక్కిన. **2.** n. pl. ‖ ఆక్స్‌ఫర్డ్ కళాశాలా విద్యార్థులు జరిపెడి పడవపందెముల సందర్భ

మున వ్యవహరించెడి ఉల్లాసపువలుకు; (sing.) ఈ పందెములలో నడపబడెడి పడవ. ~idITY, ~idNESS, ~OR, nn., ~idLY[2] adv., ~iFY v.t., ~oriFIC a. [L]

Torps, n. (nav. sl.). ఓడలోని టార్పిడో అధికారి. [abbr.]

torquate, -ated, aa. (zool.). మెడ (కంఠము) చుట్టు వెంట్రుకలకు సంబంధించిన లేదా ఈకలకు సంబంధించిన విలక్షణమయిన రంగువలయమునకు సంబంధించిన. [L]

torque, torc, n. ముఖ్యముగా Gauls చే ధరింపబడెడి మెలితిరిగిన లోహకంఠాభరణ విశేషము; (mech.; *-que*) twisting-MOMENT. [L]

torre|fy, v.t. (ముడిలోహములను, మందుదినుసులను) కాల్చు, బాగుగా వేడిచేయు. ~-FACTION n.

torrent, n. మిక్కిలి వడిగల జలాదిప్రవాహము; (pl.) కుంభవృష్టి, పెద్ద వాన, (*of rain*) (*rain falls in ~s*); (fig.) (నిందా దుఃఖ ప్రశ్నములకు సంబంధించిన) ప్రచండ ప్రవాహము (పరంపర). torrentIAL a., torretnialLY[2] adv. [F]

Torricellian, a. ~ *experiment,* వాయు భారమితి సాధనమును కనుగొను సూత్రమునకు దారి చూపిన నాళములో నున్న పాదరసముతో చేసిన ప్రయోగము; ~ *tube,* దీనికై వాడిన నాళము(గొట్టము).

torrid, a. (నేల మొ.వానికి సంబంధించిన) సూర్యునిచే మాడ్చబడిన, మిక్కిలి వేడియైన, అత్యుష్ణమయిన; ~ *zone,* అయనరేఖల మధ్యనుండు ఉష్ణమండలము. ~ITY, ~NESS nn. [F]

torsel, n. మెలితిరిగిన ఆభరణ విశేషము, e.g. అలంకరణకారకమయిన నమూనా; దూలము మొ.వానికి ఆధారముగా ఇటుక గోడలో అమర్చిన కొయ్యమొద్దు. [Var. of TASSEL]

torsion, n. పురిపెట్టుట; (bot.) మరచుట్ట వలె తిరుగుడుపడిన స్థితి. torsIVE a.; (med.) శస్త్రచికిత్స మొ.వానితరువాత రక్తస్రావము నాపుటకు నరుకబడిన ధమని కొనను మెలిత్రిప్పుట; ~ *balance,* సన్నని మెలితిగచే మాత్మశక్తులను కొలుచు సాధన విశేషము. ~AL, ~LESS, aa., ~alLY[2] adv.

torsk, n. cod జాతికి చెందిన చేప. [Norw.]

torso, n. (pl. ~s). తల తదితర శరీరావయవములు లేని ప్రతిమ యొక్క మొండెము; మనుష్యుని మొండెము; (fig.) పూర్తి కాని పని లేదా ఛిన్నభిన్నమయిన పని. [It.]

tort, n. (law). వ్యక్తికి కలుగు కీడు; దుష్కృతి, హాని.

torticollis, n. (path.). కంఠవాతము, బిర్రబిగిసిన మెడ.

tortile, a. మెలిపడిన, వంకరతిరిగిన; (bot.) చుట్టచుట్టుకొన్న. tortilITY n.

tortilla, n. మొక్కజొన్న రొట్టె. [Sp.]

tortious, a. (law). వ్యక్తి హానికరమయిన, తప్పిదముగల, నేరముగల. ~LY[2] adv.

tortoise, n. 1. తాబేలు, కూర్మము; ALLIGATOR ~; (Rom. ant) = TESTUDO. 2. *Hare & ~,* కుందేలు మరియు తాబేలు (కథ); *~-shell,* దువ్వెన మొ.వానిని తయారుచేయుటకు ఉపయోగింపబడెడి కొన్ని తాబేళ్ళ పై పెంకు; *~-shell cat, butterfly,* (తాబేటి పై పెంకును స్ఫురింపజేయు నల్లని మరియు పసుపుపచ్చని గుర్తులు గల).

tortuous, a. మెలికలతో వంకరలతో నిండిన; tortuOSE[1] a. (bot.); (fig., of policy etc.) కుటిలమయిన, వక్రమయిన, అమార్గమయిన. tortuosITY, ~NESS, nn., ~LY[2] adv.

tortur|e, n., & v.t. 1. తీవ్రమయిన శారీరక బాధను కలుగజేయుట, అతివ్యథ, e.g. శిక్షించుటకు లేదా ఒప్పించుటకు, as *was put to the ~e, instruments of ~e,* (సాగదీయుట, గుండుసూదులతో వ్రేళ్ళలో పొడుచుట మొదలగు ద్వారమున చిత్రహింసలకు గురిచేసి తీవ్ర శారీరక మానసిక వ్యథను గలిగించుటనే torture అని అందురు); తీవ్ర శారీరక మానసిక వ్యథ. 2. v.t. తీవ్ర వ్యథకు గురిచేయు, as *~ed with neuralgia, tight boots, anxiety*; (fig.) (పదముల గ్రంథభాగముల) అర్థమును సహజస్థానమునుండి త్రిప్పివేయు. ~ABLE, ~OUS, aa., ~ER[1] n., ~ingLY[2] adv.

torul|a, n. (pl. *~ae*). నురుగువలెనుండు బూజు; గోళాకృతినుండు సూక్ష్మక్రిముల వరుస; ~iFORM a.; (bot.) పుష్పము అడుగున ఆధారముగానుండు చిన్నదొన్నె. [mod. L]

torus, n. (pl. *-ri*). ముఖ్యముగా స్తంభము అడుగుభాగమున నుండు అర్ధవృత్తాకారపు దిమ్మ; (bot.) పుష్పము అడుగున ఆధారముగానుండు దొన్నె; (anat.) త్రికోణ తరుణాస్థి, లేత ముక్కోణపు ఎముక. [L]

Tory, n. & a. టోరి, Duke of York (James II) తొలగింపును వ్యతిరేకించిన, 1832 లోని సంస్కరణపత్రమును వ్యతిరేకించిన Conservative అను రాజకీయ పక్షముగా ఇంగ్లండున ప్రసిద్ధముగా తెలియబడిన రాజకీయ పక్షమునకు చెందిన(వాడు) (cf. WHIG). ~ISM n.

-tory, suf. లాటిను క్రియలనుండి నిష్పన్నమయిన పదములందలి -ORY రూపము. (*amatory, factory*).

tosh, n. (sl.). చెత్త, పనికిరానిది, పనికిమాలినది; అసందర్భ ప్రలాపములు; (crick., lawn tennis, etc.), బంతివేయుటలోగాని, సర్వీసు చేయుటలో గాని సులువుతో కూడిన విసురు.

‖ **tosher,** n. (sl.). ఏ విద్యాశాలకు చెందని విద్యార్థి (see UNATTACHED).

toss, v.t. & i. (*~ed* or poet. *tost*), & n. 1. చేతితో ముఖ్యముగా అరచేతిని పైకుంచి (బంతి మొ. వానిని) పైకివిసరు లేదా ఎగురవేయు; (ఎద్దు మొ. వానికి సంబంధించిన) కొమ్ములతో (వ్యక్తి మొ.వారిని) పైకి విసరివేయు. 2. (వస్తువును వ్యక్తివైపు) నిర్లక్ష్యముగా విసరివేయు, (thing *to* person, *away, aside,* etc.). 3. నాణెమును గాలిలోనికి విసరివేసి, అదిపడు విధానమునుబట్టి ఎన్నిక మొ. వానిని నిశ్చయించు, వ్యక్తితో వస్తువుకొరకయిన వివాదమును ఈ పద్ధతినిబట్టి పరిష్కరించుకొను (person *for* thing), as *will ~ you for* (or *who has*) *the armchair.* 4. *Toss* (person) *in blanket,* దుప్పటిలాగి (వ్యక్తిని) ఎగురగొట్టు; ఆకస్మికముగా అన్నివైపులనుండి దుప్పటిని లాగి (వ్యక్తిని) పైకి విసరివేయు; ~ *one's head,* తిరస్కారపూర్వకముగా లేదా అశాంతిపూర్వకముగా తలను వెనుకకు విసురు; ~ *a pancake,* పెనముపై రొట్టెను త్రిప్పివేయు. 5. (వస్తువు, తనంతతాను) ఒకప్రక్కనుండి వేరొకప్రక్కకు చిందరవందరగ పడవేయు, పరుపు మొ. వానిపై దొర్లు, విశ్రాంతిలేకుండ దొర్లు; (సముద్రము, ఓడ, కొమ్మ మొ. వానికి సంబంధించి) ముందుకు వెనుకకు తిరుగు లేదా ఊగు. 6. పాత్రలో త్రిప్పుటద్వారా (తగరపు మిశ్రలోహము యొక్క) బరువు భాగములను తేలిక భాగములనుండి వేరుచేయు. 7. ~ *oars,* వందనసూచకముగా త్రెడ్డు

క(్రలను పై కెత్తు) నావికులకు సంబంధించి; ~ *off*, ఒక గ్రుక్కలో త్రాగివేయు, అతి వేగముగా లేదా అప్రయత్నముగా (పని) చేయు; ~ *up*, పై రీతిని నాణెము నెగుర వేయు, (ఆహారమును) త్వరగా తయారు చేయు; ~ *pot* (arch.), త్రాగుబోతు. **8.** n. నాణెము తల మొ.వాని నెగుర వేయుట, as *win the* ~, తన కనుకూలమైన నిశ్చ యము గలిగియుండు; *a contemptuous ~ of the head*; *full* ~, క్రికెట్టునందలి పూర్తి వేగము; ~*-up*, నాణెమును పైకెగుర వేయుట, సంశయాస్పద విషయము, as *is quite a ~-up whether he comes or not*; PITCH[2]-&-~. **9.** గుర్రపు వీపు మొ.వాని నుండి గెంటుట లేదా ఎగిరిపడుట, *take a* ~, (త్రోయబడు).

tot[1], n. పసిబిడ్డ, esp. *a tiny* ~; (colloq.) ఒక డ్రమ్ము సారాయి.

tot[2], n., & v.t. & i. (colloq.) **1.** కూడవలసిన అంకెల వరుస. **2.** vb. కూడు (usu. *up*); (పద్దులకు సంబంధించి) మొత్తము కలిసి యధికమగు, (~ *up to*, మొత్తమవు).

total, a., n., & v.t. & i. **1.** మొత్తము, వెరసి, as *the ~ number of persons*, ~ *population*, *sum* ~, ~ *tonnage*; పరిపూర్ణమయిన, నిండయిన, as *was in ~ ignorance of it*; *resulted in ~ loss of his fortune*, ~ABSTINENCE, *abstainer*; ~ *eclipse*, సంపూర్ణ గ్రహణము; ~ *war*, సర్వతోముఖయుద్ధము (ఇందు అందుబాటులో ఉన్న అన్ని ఆయుధములు వనరులు ఉపయోగింపబడును). **2.** n. మొత్తము సంఖ్య. **3.** vb. కూడు, సంకలనము చేయు, సంఖ్యలో మొత్తమగు, as *the visitors ~led 131*; మొత్తమగు (*to, upto*);. totalITY n. (గ్రహణకాలము), ~LY[2] adv.

totalitarian, a. ప్రతిపక్షములకు ప్రతిపరాజ శక్తియుక్తులకు అనుమతినీయని రాజ్యపరిపాలన పద్ధతికి సంబంధించిన; ~ *State*, ఏకైకపక్ష ప్రభుత్వము.

totalizator, n. పందెములో వేర్వేరుగా గుర్రము మొ. వానిపై ఒడ్డిన డబ్బును చూపించెడి సాధన విశేషము, సంకలన సాధనము.

totaliz|e, -is|e, v.t. & i. మొత్తముగా కూడు, మొత్తమును కనుగొను; పందెములో సంకలన సాధనము నుపయోగించు. ~ATION n.

tote[1], n. (sl.). = TOTALIZATOR.[abbr.]

***tote[2]**, v.t. (తుపాకి, సరఫరాలు, కలప మొ. వానిని) మోసికొనిపోవు.

totem, n. వంశలాంఛనముగా లేదా వైయక్తికసంబంధ చిహ్నముగ ఉత్తర అమెరికాలోని రెడ్ ఇండియన్లు పరిగణించెడి ప్రకృతి సిద్ధమయిన, ముఖ్యముగా జంతుసంబంధమయిన ద్రవ్యము, దీని బొమ్మ; ~*-pole*, ~*-post*, (చెక్కబడిన అట్టిబొమ్మలు లేదా వ్రేలాడదీయబడెడి అట్టి బొమ్మలు గల స్తంభము); ~ *stage*, అట్టి ద్రవ్యములను వంశ నామములుగను ఆరాధ్య వస్తువులుగను స్వీకరించెడి మానసికాభివృద్ధి స్థితి. totemIC, ~istIC, aa., ~ISM(3), ~IST(2), nn. [Algonquian]

t'other, tother, a. & pron. మరియొకటి, వేరొకటి; *tell ~ from which* (joc. variant of *tell one from the other*).

totidem verbis, adv. పలుమాటలలో, ఇవే మాటలలో, as *he said, ~, that he would write in either case*. [L]

toties quoties, adv. ప్రతి సమయమున, తడవతడవకు, మాటిమాటికి, as *offer was refused* ~. [L]

toto caelo, adv. *Differ* ~, (అత్యంతదూరమున, మిక్కిలి దూరమున). [L]

totter, v.i. నిలుకడ లేకుండగ నిల్చుండు లేదా నడచు, (ముఖ్యముగా నడక నేర్చెడి పసిపిల్లలకు సంబంధించి); (అడుగులకు సంబంధించి) నిలుకడలేని రీతిని అడుగులు వేయు; (శిఖరాదులకు సంబంధించి, fig. స్థితి, పద్ధతి మొ.వానికి సంబంధించి) ఒరగు, పడిపోవుటకు సిద్ధముగానుండు. ~ER[1] n., ~ingLY[2] adv., ~Y[2] a.

toucan, n. అమెరికాలోని ఉష్ణదేశమందలి పెద్ద ముక్కు గల పక్షిజాతి విశేషము.

touch[1], v.t. & i. **1.** (వస్తువు మొ.వానినుండి) మధ్య ఖాళీకాని వస్తువు కాని లేకుండ ఒక బిందువునొద్ద గాని యనేక బిందువుల యొద్ద గాని వేరుచేయబడియుండు, వేరొకదానితోడి సంపర్కము కలిగియుండు, శరీరావయవముతో ముఖ్యముగా హస్తముతో స్పృశించు, (వస్తువుమ కర్ర మొ.వానితో) తాకు, (రెండు వస్తువులను) కూర్చు లేదా చేర్చు, (రెండు వస్తువులు) కూడు, అంటుకొను, as *two rocks ~ (each other) at the bases*, *you are ~ing wet paint*, ~ *pitch*, దొంగచాటు వ్యవహారమొనర్చు, నిజాయతీ లేని వ్యక్తితో వ్యవహరించు, *he ~ed me on the shoulder*, ~ *the table with your stick*, *wouldn't ~ him* (సంతోషదాయకము కాని వ్యక్తి) *with a barge-pole*, *just ~ed them together & they cracked*, *I never ~ed him* (శత్రుభావముగా), *can just ~ bottom* (of water with toes), ~BOTTOM[1], ~*ed his hat* (వందనసూచకముగా), *was ~ed by the king* (to cure KING[1]'*s* evil), ~ *wood* (ఆత్మశ్లాఘాదుల తర్వాత Nemesis దేవతను శాంతపరచుటకయిన), ~ *the spot*, (అవసరమయినదానిని సరిగా కనుగొనుట లేదా చేయుట) **2.**(geom.). (వర్తులము మొ.వానికి) స్పర్శరేఖ యగు. **3.** కొలది శక్తి నుపయోగించు, as *he ~ed* (rang) *the bell*; (వీణాదుల తంతువులను) మీటు, తీగలను మీటు. **4.** చిత్రము వ్రాయు, పైపై గీయు, బ్రష్షు పెన్సిలు మొ.వానితో (ఆకారాదులను) తీర్చిదిద్దు. **5.** చేరు, as *can just ~ the ceiling*; (fig.) మీరుట మొ.వాని యందు సమీపించు, as *no one can ~ him in light comedy, for purity of style*. **6.** మృదువైన అనుభూతిని కలిగించు, మెత్తదనకలిగించు, మార్దవముకలిగించు, as *it ~ed me to the heart, was visibly ~ed by her appeal*; బాధాయుతమయిన లేదా కోపముతో కూడిన యనుభూతిని కలిగించు, as ~*ed him home*, ~*ed him to the quick*, = ~*ed him on a raw* or *tender place* (also lit.). **7.** (విషయమును) తేలికగా ప్రస్తావించు. **8.** సంబంధించు, as *the question ~es you nearly*. **9.** (Chiefly neg.) సంబంధము కలిగియుండు, as *refuses to* ~ (risk capital in) *breweries*, *dare not* ~ (drink) *beer*. **10.** కొలదిగా నష్టమగు, as *flowers are a little ~ed with the east wind*. **11.** p.p. కొలదిగా వెర్రియగు. **12.** కొలదిగా వికారమొనర్చు, as *morality ~ed with emotion*; (neg.) కొలదిగా ప్రభావముకలిగించు, విజయవంతముగా పెనగులాడు, as *brass polish won't ~ these candle-sticks*, *couldn't ~ the algebra paper*. **13.** (sl.). (మొత్తమును) ఒకనినుండి పొందు, ఒకని కొరకు తాకు, (~*ed me for* £5; cf.

TAP[1]). **14.** ~ *at* (naut.), (ఓడరేవు) చేరుటకై అజ్ఞలకై సిద్ధపడు; ~ *down*, (rugby footb.) తనకు సంబంధించిన లేక ప్రతిద్వంద్వికి సంబంధించిన గోలు నేలపై బంతిని తాకించుట, విమానమునకు సంబంధించిన) దిగుట; ~ *off*, తొందరగా స్కెచ్ వేయు, (obs.) ఫిరంగి ప్రేల్చు; ~ *on* or *upon*, (విషయమును) సంగ్రహముగా ప్రస్తావించు, ప్రాసంగికముగా ప్రస్తావించు లేదా ఉదాహరించు; ~ *up*, (చిత్రము, వ్రాత మొ.వానిని) సరిదిద్దు, కడసారి చక్కచేయు, (గుర్రమును) కొరడాతో కొట్టు, (జ్ఞాపకమును) కదలించు. **15.** ~*wood*[1] (see also foll.) బాలల క్రీడావిశేషము (ఇందు పిల్లలకు మందు కొరవి వెంబడింపకుండ స్వేచ్ఛనిచ్చును). ~ABLE a.

touch[2], n. **1.** స్పర్శ, సంసర్గము, as *gave him a ~, felt a ~ on my arm, royal ~* (for KING[1]'s evil), *at a ~* (మెల్లగా తాకినయెడల). **2.** స్పర్శజ్ఞానము. ~LESS a. **3.** చిత్రలేఖనాదులందు పెన్సిలు బ్రష్షు మొ. వానితో తేలికగా గీయు, as *added a few ~es, finishing ~es*, (often fig. వ్రాతకు వాణిజ్య నిర్వహణము మొ.వానికి సంబంధించి). **4.** చిన్న మొత్తము, చాల తక్కువ ఛాయ లేదా జాడ, as *wants a ~ of salt, an occasional ~ of irony, felt a ~ of rheumatism.* **5.** సంగీత వాద్య తంతువు మొ వానిని తాకెడి వ్యక్తియొక్క పద్ధతి, దీనికి బదులు పలికెడి సంగీతపు తీగల రీతి, శిల్పపు చెక్కడపుపని మొ.వాని లేదా రచనాదుల విధానము లేదా శైలి, as *has a light* or *firm ~ on piano, piano is wanting in ~, writer has light ~*, (శ్రమపూర్వావధారణాదులు లేకుండ కావలసిన ఫలమును నిష్పన్నమొనర్చెడి); *the Nelson ~*, Nelson వలె పరిస్థితిని అత్యంత నైపుణ్యముతో సంబాళించుట. **6.** సహానుభూతి, సహానుభవము, సానుభూతి, సంబంధము, ముఖ్యముగా, *keep in ~*, సానుభూతి కలిగియుండు లేదా పత్ర వినిమయము లేదా వైయక్తిక సంబంధము నుండి విరమింపకుండు (*with*), *get in(to) ~ with*. **7.** అయస్కాంతపు పునః పునః స్పర్శచే ఉక్కు కడ్డీని అయస్కాంతీకరణ మొనర్చుట. **8.** (arch.). పరీక్ష, as *put it to the ~*. **9.** *Near ~*, కొంచెములో తప్పిపోవుట. **10.** (med.). స్పర్శజ్ఞానముచే అవయవాదుల పరిశోధన. **11.** (footb.). బంతి యాటకు నిర్ణయించిన ప్రక్క గీతలకు వెలుపల అను గోలుగీతలకు మధ్యనున్న ప్రదేశము; ~*-in-goal*, స్పర్శ రేఖలచే గోలుగీతలచే పరివేష్టితమయిన వెలుపలి నాలుగు మూలలందలి యొక్కొక్క మూల; ~*-down*, దిగు. **12.** ~*-&-go*, (adj.) అపాయకరమయిన, అనిర్ణీత సంఘటనకు సంబంధించిన, అపాయకర పరిస్థితులందుంచబడిన, as *it was ~-&--go whether we got past, a ~-&-go business, we were ~-&-go all the time*,(n.) ఇట్టి పరిస్థితి; ~*-body, -corpuscle* (స్పర్శేంద్రియ సంబంధమయిన); ~ *hole*, ఫిరంగిలో గుండు విడుదలయగు రంధ్రము; ~ *last*, పిల్లలయాట; ~*-needle*, గీటురాతిమీద ఇతర మిశ్రలోహములను పరీక్షించుటకై ప్రమాణభూతమయిన బంగారు కడ్డీ; ~ *of nature*, సహజ లక్షణము, (pop) ఇతరులు సానుభూతి చూపించెడి అనుభూతి ప్రదర్శన; ~ *paper*, (మందుగుండు సామగ్రిని కాల్చుటకు ఉపయోగించెడి నత్రజనిలో నానిన కాగితము); ~ *stone*, గీటురాయి, నికషోపలము, (fig.) ప్రామాణికము, గుర్తు; ~ *wood*[2], వేగము నిప్పంటుకొనెడి పుచ్చిన మాను.

toucher, n. కృదర్థములలో, (sl.) *near ~*, అత్యంత సన్నిహితోపగమనము, సన్నిహిత స్పర్శ, as *near as a ~*, మిక్కిలి దగ్గరగా, దాదాపు సరిగా.

touching, a. & prep. **1.** వికారమొనర్చెడి, హృదయ విదారకమయిన, జాలికలిగించెడి, as *a ~ incident, shows the most ~ confidence in us.* ~LY[2] adv., ~NESS n. **2.** prep. (arch. or literary). (Also *as~*) సంబంధించిన, కూర్చి.

touchy, a. ముంగోపముగల, అపరాధముగా నెన్నెడి, అతిసున్నిత హృదయముగల. ~iLY[2] adv., ~iNESS n.

tough, a. & n. **1.** పెళుసుకాని మరియు వంగెడి నరుకుటకు కష్టమైన, విరువరాని, as *a beef-steak as ~ as leather, requires the ~est steel*; (మట్టి మొ.వానికి సంబంధించిన) గట్టి, జిగటయయిన; కష్టమును సహించెడి శక్తిగల, కష్ట సహిష్ణువయిన, లొంగని, చలించని, హఠముచేసెడి; కష్టమయిన, as *found it a ~ job*; (colloq., అదృష్టము మొ. వానికి సంబంధించిన) క్రూరమయిన, కఠోరమయిన, సంతోషదాయకము కాని,*ఘాతుకమయిన,అల్లరియయినమరియు నేరముగల. **2.** n. *వీధులలో తిరిగెడి దుండగీడు. ~EN[6] v.t. & i., ~ISH[1] a., ~-LY[2] adv., ~NESS n.

toupee, n. తలపై వెంట్రుకలులేని చోటును కప్పియుంచుటకు ధరించెడి విగ్గు లేదా కృతకమైన కేశరాశి.

toupet, n.కృతక కేశరాశి అగ్రభాగము. [F]

tour, n., & v i. & t. **1.** పర్యటనము, సంచారయాత్ర, ఒక ప్రదేశమునుండి వేరొక ప్రదేశమునకు ఒక దేశముద్వారా చేసెడి ప్రయాణము; *the grand ~* (hist.), అభ్యసించిన విద్యకు వన్నె పెట్టుటకు ఫ్రాన్సు ఇటలీ మొ. దేశములగుండ ఒనర్చెడి ప్రయాణము; విహారయాత్ర, ప్రయాణము, విహారము, as *a ~ of observation through the town*; ‖ (mil.) సైనికోద్యోగులు నిర్ణీత కేంద్రమున విధిగా నుండవలసిన కాలము; ~*de force*, బలమునకు లేదా నైపుణ్యమునకు సంబంధించిన అద్భుతకార్యము **2.** vb. దేశాటన మొనరించు, పయనించు (*through, about*, etc.). ~ER[1] n., ~ing-car.

touraco, n ఎరుపు ఆకుపచ్చ వన్నెగల రెక్కలును తలపై ప్రముఖ శిఖగల ఆఫ్రికాదేశపు పెద్ద పక్షివిశేషము. [F]

tourbillion, n. పైకెగురుచు అగ్గిచుట్టవలె లేదా అనలావర్త స్తంభమువలె కనిపించెడి ఆకాశమందు గుండ్రముగాతిరిగెడి బాణసంచా విశేషము. [F]

tourist, n. పర్యటకుడు లేదా పర్యాటిక, యాత్రికుడు లేదా యాత్రిక, as *place is overrun with ~s*; ~ *ticket*, ఎక్కువ కాలమువరకు ఉపయోగించుటకు వీలగునట్లును తిరుగు ప్రయాణములోకూడ ఉపయోగించుటకు వీలగునట్లును రైల్వేశాఖాములు యాత్రికులకు ప్రత్యేక సౌకర్యాదులు కలిగించుచు ఇచ్చెడి టిక్కెట్టు; **tourISM** n., క్రమపద్ధతి నేర్పాటుచేయబడెడి సంచారయాత్ర లేదా పర్యటనము.

tourmalin(e), n. **1.** (hist.). శక్తిమంతమయిన విద్యుల్లక్షణములుగల పలురంగులుగల మణిగా ఉపయోగింపబడెడి ఖనిజము, తోరమల్లియను మణివిశేషము; ~*granite*, (తోరమల్లి గలది). [F]

tournament, n. 1. (చరి.). వాహనారూఢులయి యాయుధ ధారులయిన రెండుపక్షాలకు చెందిన మనుష్యులు మొండియాయుధము లతో సలిపెడి (యుద్ధ) క్రీడ లేదా వేడుక. 2. ఆటలపోటి, అనేకులయిన పోటీదారుల మధ్య జరిగెడి పోటి, as *chess, lawn-tennis,* ~.

tourney, n. అర్ధమాసము చేసిన ఒక దినుసు రోమపు నూలుగల గృహోపకరణములకు మెత్తలు జాలరులు మొ. వానిని తయారు చేయుటకు ఉపయోగించెడి పదార్థము.

tournedos, n గొడ్డుకు సంబంధించిన క్రొవ్వు మొ.వి గల చట్టముక్క. [F]

tourney, n. (pl. ~s), v.i. పందెపుపోటీలో పాల్గొను(ట).

tourniquet, n. స్ప్రింగు ఒత్తిడితో ధమని ద్వారా వచ్చు రక్తప్రవాహమును అరి కట్టెడి సాధనము. [F]

tournure, n. వక్రరేఖ, రేఖాకృతి; తుంటి గుండ్రముగా కనిపించుటకై ధరింపబడెడి మెత్త మొ.వి, వస్త్రం వెనుకభాగపు జాల రులు. [F]

tousle, v.t. ఒకప్రక్కనుండి వేరొకప్రక్కకు లాగు, మోటుగా వ్యవహరించు, (ముఖ్య ముగా జుత్తును) చెదరగొట్టు లేదా చిక్కు చేయు, వికారముచేయు.

tous-les-mois, n. canna జాతి చెట్ల దుంపల నుండి తీసిన, ఆహారముగా నుపయోగించెడు గంజి. [F]

tousy, a. వికృతమయిన, రోమావృతమయిన, వెంట్రుకలతో నిండిన, పర్యాకులమయిన, యుక్తమయిన (కేశపాశము).

tout, v.i., & n. 1. ఖాతాను పేడుకొను, దర ఖాస్తులద్వారా (అమ్మకముకొరకు) కాబోవు ఖాతాదారులను పీడించుకొను (*for* orders); ‖ తర్ఫీదుపొందెడి గుర్రముల కదలికలను స్థితిని పొంచి రహస్యముగా చూచుకొను. 2. n. ఖాతాకై కోరుట, (also ~ER[1] n. rare) ఖాతానర్థించుటకై నియమింపబడిన వాడు.

tout court, adv. (పేరు మొ. వానికి సంబం ధించి) సంక్షేపముగా, వివరణలేకుండగ. [F]

tout ensemble, n. See ENSEMBLE. [F]

tow[1], v.t., & n. 1. (పడవ మొ. వానిని) త్రాటిచేగాని, గొలుసుచేగాని నీటిలో ఈడ్చు; (వస్తువును, వ్యక్తిని) వెనకనుండి లాగు; మచ్చులను ప్రోగుచేయుటకు (వలను) నీటి పై భాగమునకు లాగు, (నీటి) పైకి వలను లాగు. 2. n. (పడవ మొ. వానిని) త్రాటిచే గాని, గొలుసుచేగాని నీటిలో ఈడ్చుట. త్రాటిచేగాని గొలుసుచేగాని నీటిలో ఈడ్వ బడినది, (పడవ మొ. వి), esp. *take, have, in* or *on* ~, (fig.) (వ్యక్తి) దిక్కు వహించు, (వ్యక్తిని) వశపరచుకొను; ~-*ing-line, -rope,* (పడవ మొ. వానిని లాగు టలో ఉపయోగింపబడెడి త్రాడు); ~(*ing*)-*net,* (నీటిని లాగుటకొరకు); ~(*ing*)-*path,* (పడవ మొ. వానిని నీటిలో లాగుటకొరకు నది లేదా కాలువ వెంబడిని). ~AGE (3,4) n.

tow[2], n. అవిసె లేదా జనపనారు యొక్క ముతకయయిన మరియు విరిగినభాగము (దార ములు). ~Y[2] a.

toward[1], a. (arch.). సులభముగా లొంగెడి, విధేయమయిన, తగిన, యుక్తమయిన. ~-LY[1] a., ~NESS n., (arch.).

towards, toward[2], prep. (-*s* now more usu. in prose & colloq.). దిక్కునకు, వైపునకు, as *looks* ~ *the sea, set out* ~ *town, I look* ~ *you* (in drinking health); సంబంధించి, గురించి, as *felt some animosity* ~ *him, his attitude* ~ *Home Rule*; (arch. esp. bibl.) *to usward,* మన వైపున, మనవిషయముగా; కొరకు, ప్రయో జనముకొరకు, నిమిత్తము, as *saved something* ~ *his education*; దగ్గర, as ~ *noon,* ~ *the end of our journey*; (arch., as adv.) *feast is toward* (సమీపించు చున్నది).

towel, n., & v.t. & i. 1. తువాలు, తుండు గుడ్డ; *throw in the* ~ (boxing, & fig.), అపజయము నంగీకరించు (cf. SPONGE[1]); *roller* ~, గిరగిర తిరుగు కడ్డీపైనున్న కొన లేని తుండుగుడ్డ; ~-*horse,* తువాళ్ళు వ్రేలాడవేసెడి చట్రము; (old sl.) *lead* ~, తుపాకిగుండు; *oaken* ~, దుడ్డుకర్ర. 2. vb. తువాలుతో తుడిచి(కొను); ‖ (sl.) గట్టిగా దెబ్బలుకొట్టు; తువాలుతో తుడిచికొను. ~ING[1](1,3) n.

tower, n., & v.i. 1. చర్చి, దేవాలయము, భవనము మొ.వాని చతురస్రమయిన లేదా గుండ్రని కట్టడము (గోపురము లేదా శిఖ రము); (fig.) రక్షణస్థానము, రక్షకుడు; (~ *of strength,* కూడుడు, సుఖప్రదాయ కుడు మొ.వారు); *ivory* ~, జీవిత కఠిన సత్యములనుండి ఆశ్రయము: MARTELLO ~; *water*-~, నిప్పంటుకొన్నప్పుడు (అగ్ని మాపకదళముపారు) ఉపయోగించెడి నీటి గొట్టము, నీటి సరఫరా కొరకు నీటి ఒత్తిడిని కలిగించుటకుగాను ఉన్నతమయిన నీటితొట్టెకు ఆధారముగానుండు కట్టడము; *the T*~ (*of London*), మొదట కోటగాను రాజభవనము గాను తర్వాత ఖైదుగాను ఉపయోగింపబడి ఇప్పుడు ప్రదర్శనశాలగా ఉపయోగింపబడు చున్న భవనసముదాయము. 2. v.i. ఎత్తుగా నుండు (*above* surroundings, often fig. (ప్రముఖ వ్యక్తికి సంబంధించి) ఉన్నత ముగా నుండు, as ~*s above his contemporaries*); (గ్రద్ద మొ.వానికి సంబం ధించిన) ఆకాశమందెత్తుగా ఎగురు, (దెబ్బతిన్న పక్షికి సంబంధించి) తిన్నగా వేగముగా పైకి పోవు; (part.) ఎత్తైన, ఉన్నతమయిన, (fig.) *a* ~*ing* (తీవ్రమైన) *rage, passion.* ~ED[2], ~Y[2], aa.

town, n. 1. (hist.). గోడచే గాని కంచెచే గాని ఆవృతమయిన ఇండ్ల సమూహము. 2. గృహసముదాయము (గ్రామముకంటె పెద్దది; often opp. to *country*) నగరము కానిది, పట్టణము. 3. పట్టణప్రజ, as *the whole* ~ *knows of it, is the talk of the* ~, (పట్టణములోని ప్రతి వ్యక్తిచే మాట్లాడబడెడిది). 4. (Without *the*) లండను లేదా వ్యవహర్తకు సమీపమునన్నున్న ఏ ఇతర ముఖ్య నగరము లేదా పట్టణము, as *went up to* ~ (London) *from York, is not in* ~, *is out of* ~. 5. *Man about* ~, ముఖ్యముగా లండనులోని విలాసవంతు డయిన సోమరిపోతు; PAINT[2] *the* ~ *red*; COUNTY ~; ~ & GOWN. 6. ~ *clerk,* పట్టణమునకు సంబంధించిన రికార్డులను తయారుచేసెడి మరియు భద్రపరిచెడి అధికారి; ~ *council(lor),* పట్టణపరిపాలన సంస్థ (సభ్యుడు); ~CRIER; ~ *hall,* పట్టణాధి కారిక కార్యకలాపములను జరిపెడి భవనము, తరచుగా నిది ప్రజోత్సవములను సమావేశా దులను జరుపుకొనుట కుపయోగింతురు; ~ *house,* పట్టణ గృహము (as opp. *to country*); ~ *major* (hist.), రక్షణార్థము దండునుంచబడిన పట్టణపు ముఖ్యకార్యనిర్వహా ణాధికారి, కోట కార్యనిర్వహణాధికారి; ~*s-folk,* పట్టణవాసులు, నిర్దిష్ట పట్టణ

వాసులు; ~sman, పట్టణవాసి, పౌరుడు; ~speople, ప్రట్టణ ప్రజ; ~ talk, పట్టణమందందరినోళులలో నానెడి సంభాషణ. ~LESS, ~WARD, aa., ~LET n., ~WARD(S) adv.

|| **townee**, n. (univ. sl.). విశ్వవిద్యాలయములో సభ్యుడు కాకుండ విశ్వవిద్యాలయమున్న పట్టణములో నివసించెడివాడు.

township, n. (hist.) ప్రభువు ఫాదిరి మొ. వారి యాధిపత్యము క్రిందనుండు భూమిలో నివసించెడి ప్రజ; రాష్ట్ర భాగముగానున్న ప్రభువు ఫాదిరీల యాధిపత్యము క్రిందనున్న ప్రజలు నివసించెడిభూమి; ఫాదిరి ఆధిపత్యము క్రిందనున్న భూభాగముగా నున్న చిన్న పట్టణము లేదా గ్రామము; ఫాదిరి అధిపత్యము క్రిందనున్న పెద్ద భూభాగమునుండి ఏర్పడిన, ఫాదిరి ఆధిపత్యము క్రిందనుండెడి చిన్న భూభాగములు; (U.S. & Can.) సాంఘికమయిన కొన్ని పరిపాలనాధికారములు గల జిల్లా విభాగము, ఆరు మైళ్ళ చతురస్రముగానుండు జిల్లా; (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్) చిన్న పట్టణము, పట్టణ నివేశము.

towy. See TOW².

toxaemia, n. రక్తదోషము, రక్తములో విషపదార్థము లుండుట.

toxic, a. విషసంబంధమయిన, as ~ *symptoms*; విషముగల, విషమయిన; ~ *anaemia, epilepsy*, etc. (విషమువలన కలిగిన). toxICALLY, ~ologicalLY², advv., ~ANT a. & n., ~ologICAL a., toxicITY, ~ologIST, ~oLOGY, ~oMANIA, ~OSIS, toxiPHOBIA, nn.

toxin, n. సూక్ష్మక్రిములనుండి స్రవించు వ్యాధిని కలిగించెడి విషము.

toxophil|ite, n. & a. ధనుర్విద్యాభ్యాసము చేయువాడు, ధనుర్విద్యాసక్తుడు. ~itIC a., ~y n.

toy, n., & v.i. 1. ఆటవస్తువు, ముఖ్యముగా పిల్లలకొరకైనది; గంభీరోపయోగార్థము కాని వేడుకకొరకయిన వస్తువు. as *the spinthariscope is a pretty* ~; వేడుకకొరకు చేయు వృత్తి, హాబీ, as *she makes a* ~ (అనవసర పరిశ్రమచే తనంతతాను సంతోషించుచున్నది) *of housekeeping*. 2. ~*-box*, (ఆటవస్తువుల (బొమ్మల) పెట్టె); ~ *dog, spaniel, terrier*, ముద్దుకు లేదా వేడుకకు పెంచుకొనెడి ఒక విధమయిన జాతికి చెందిన కుక్క; ~ *shop*; ~ *soldier* (సీసము మొ. వానితో చేయబడిన సైనికుడు లేదా యుద్ధము చేయనవసరము లేకుండ సైన్యములోనున్న సైనికుడు). 3. v.i. ఉల్లాసపడు; ~ *with*, నిర్లక్ష్యముగా నిర్వహించు, సంభాళించు, వాడు, as ~*ed with a plate of strawberries*. ~ingLY² adv.

Toynbee Hall, n. A. Toynbee (d. 1884) అను సంఘ సంస్కర్త జ్ఞాపకార్థము ఆక్స్‌ఫర్డ్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ సభ్యులచే 1884లో Whitechapel లో అధివాసముగా స్థాపింపబడిన సంస్థ.

trabeation, n. కట్టడములో (కమానులను విలువంపయిన నరంబీ లేకుండ) దూలముల వాడుక (ఉపయోగము). **trabeate, -ated**, aa. [L]

trabecul|a, n. (pl. ~*ae*). (Anat.) సంబంధకణాత్వరుల ఆధారమయిన పట్టీ లేదా కమ్మి; (bot.) దూలము ఆకారములో నుండు ఉబ్బు లేదా ఉబుకు. ~AR¹, ~ate, ~ated, aa.

tracasseries, n. pl. చిన్న చిన్న మనఃక్లేశములు మరియు చిక్కులు మరియు జగడములు. [F]

trace¹, v.t., & n. 1. ఆలిఖించు, గుర్తించు, రేఖాకృతినిగీయు, వ్రాయు (ముఖ్యముగా శ్రమతో), as ~*d (out) a plan of the district*, ~*d the words with a shaking hand*, (fig.) *the policy* ~*d (out) by him was never followed*. 2. (Also ~ *over*), (డ్రాయింగ్ మొ. వానిని) కాగితముపై నకలుతీయు (టర్పంటైన్ చమురు మొ. వానిచే పారదర్శక గుణముగల నకలుకాగితము సాయమునకాని కార్బన్ కాగితపు సాయమునగాని నకలు తీయుదురు). 3. (వ్యక్తి యొక్క గాని, జంతువుల యొక్క గాని అడుగుజాడలు మొ. వానిని బట్టి కాని) జాడననుసరించు లేదా దారిననుసరించు (*along, through, to*, etc.). 4. (పురాతనములయిన రాజబాట, గోడ మొ. వాని) స్థితిని పరిమాణమును వాని అవశేషములనుబట్టి నిర్ధరించు. 5. అడుగుజాడనుబట్టి బాగుగాచూచు, as *his resentment can be clearly* ~*d in many passages, cannot* ~ (తరచుగా నేను గ్రహించినట్లుగా తలపను) *any letter of that date*. 6. ~ *back*, పుట్టుపూర్వోత్తరములను (వెనుకకుతీసి) నిరూపించు, as *have* ~*d his genealogy back to (the time of) William* I, *the report has been* ~*d back to you*. 7. (మార్గాదులను) అనుసరించు; ~aBILITY, ~ableNESS, nn., ~ABLE a., ~abLY² adv., tracING¹ n., మూలప్రతికి తీసిన నకలుకాగితము లేదా నకలుగుడ్డ. 8. n. నడచునపుడు లేదా పరుగిడునపుడు వ్యక్తిచేగాని జంతువుచేగాని విడువబడిన జాడ లేదా త్రోవ, అడుగుజాడలు లేదా నవ్వించెడి ఇతర చిహ్నములు (usu pl.). 9. ఉన్న లేదా జరిగినవాని దృశ్యమయిన లేదా తదితరమయిన చిహ్నము, అవశేష దృశ్యచిహ్నము. as *of these buildings no* ~ *remains, sorrow has left its* ~*s on her face*, ~*s of Italian influence abound in his earlier works*; (loosely) కొద్దిపరిమాణము, as *contains* ~*s of soda*; ~ *elements*, (మట్టిలో జాడగాఉన్న లేదా ఉండవలసిన మూలపదార్థములు). ~LESS a., ~lessLY² adv.

trace², n. గుర్రము బండిని లాగుటకు వీలుగా బండి రెండు పట్టెలలో లేదా బండి రెండు గొలుసులలో ఒకటి; *in the* ~*s*, బండి గుర్రపు ముస్తీబులో (lit. & fig.); *kick over the* ~*s*, (fig., వ్యక్తికి సంబంధించిన) అవశమగు, ~*-horse*, (ముస్తీబులోనున్న గుర్రము).

tracer, n. (Mil.). జ్వాల మొ. వానిని వెలువరించుచు తాను పోవుదారిని కనబరచెడి తుపాకిగుండు (మొ. వి); ~*bullet, shell*; మానవశరీరములోనికి ఆహారము ద్వారా లేదా ఇతర విధాలుగా ప్రవేశపెట్టుటకు వీలయిన, అనుసరింపబడెడి మార్గముగల కృత్రిమముగా ఉత్పత్తిచేయబడిన రేడియోధార్మిక isotope.

tracer|y, n. ముఖ్యముగా Gothic కిటికీ పైభాగమున శిల్పచిత్రాలంకరణపు పని; దీనిని సూచించెడి (e.g. in insect's wing) అలంకారముగానుండెడి సహజ రేఖాకృతి. ~iED² a.

trachea, n. (pl. -*ae*). వాయునాళము, ఊపిరిగొట్టము, అడుగునుండి ఊపిరితిత్తులలోనికి శ్వాసవాయువును చేర్చుటకు ఏర్పడియున్న నాళము, (గాలిలోనికి పోయి బయటికి వచ్చివేయు గొట్టము); కీటకములు మొ.వానిలో పైనుండిగాలి లోపలికి పోవుటకుగల మార్గము

(రంధ్రము)లలో ఒకటి; (bot.) నాళము, గొట్టము. **tracheAL, tracheAN, tracheATE²(2),** aa., **tracheo-** comb. form, **tracheoCELE, tracheoTOMY, tracheITIS,** nn. [med. L]

trachelo-, comb. form of Gk *trakhelos* మెడ, కంఠము.

trachloma, n. కనురెప్పలోపలి ఉపరితలమున చిన్న చిన్న కణములుగా కాయలుగా ఏర్పడెడి కంటిజబ్బు. **~omatOUS** a. [LL]

trachy-, comb. form of Gk *trakhus* కరకయిన, వినసొంపుకాని, as *~phonia*, గొంతు రాపు, డగ్గుత్తిక.

trachyte, n. తెలతవన్నెగల, స్పర్శకు గరుకుగా నుండెడి అగ్నిపర్వత శిల. **trachytIC** a.

track¹, n., & v.t. & i. **1.** నడచునపుడు వ్యక్తిచే జంతువుచే వస్తువుచే విడువబడిన అవిచ్ఛిన్న రేఖ, గుర్తుల వరుస, (pl.) ఇట్టి గుర్తులు, ముఖ్యముగా అడుగుజాడలు, as *watched the broad ~ of departing ship, followed his ~ through the snow, am on his ~* (అతనిని వెంబడించుచున్నాను, fig. అతని నడవడి ఎత్తులు మొ. వాని కిటుకులను కలిగియున్నాను); *presently came on some more of his ~s; keep ~ of* (మార్గముననుసరించు లేదా (పరిస్థితుల) వికాసమును తెలిసికొను). **2.** గ్రహించిన దారి, as *followed in his ~, indicated the ~ in which we were to go, ~ of a comet.* **3.** దారి, మార్గము, ముఖ్యముగా నలిగిన దారి, (fig.) జీవితమార్గము, as *a rough ~ runs round the hillside, covered with sheep-~s, afraid to leave the beaten ~* (మామూలు జీవితమునకు సంబంధించి). **4.** పందెములలో పరుగెత్తుట కేర్పరిచిన దారి, ముఖ్యముగా *cinder-~* (పరుగెత్తువారికొరకయిన కాలి దారి). **5.** ఇనుప కమ్ముల బాట, as *single, double, ~,* ఇనుప కమ్ముల జత, ఇనుప కమ్ముల రెండు జతలు. **6.** టాంక్, ట్రేక్టర్ మొ.వాని చక్రపు పట్టి. **~ED²** a. **7.** వాహన చక్రముల మధ్యదూరము. **8.** *In one's ~s* (sl.), ఉన్నచోటనుండు, తక్షణమే; *make ~s* (sl.), పారిపోవు, తొందరగా వెళ్లిపోవు; *make ~s for* (sl.), వెంబడించు, తరుము; *off the ~,* పని(క/వ)ట్టకుండు, (fig.) అసలువిషయమునకు దూరముగానుండు; *~-clearer,* ముందుగాని వెనుకగాని దారిలో నున్నవానిని తొలగించుటకు రైలుబండి మొ. వానికి అమర్చబడి యుండెడి పరికరవిశేషము. **~LESS** a., **~lessLY²** adv., **~lessNESS** n. **9.** vb. (జంతువు, వ్యక్తి, గుహ మొ.వాని యొక్క) జాడ ననుసరించు; *~ down,* జాడను అనుసరించి సమీపించు, పట్టుకొను; గుర్తులను బట్టి (దారి, వికాసము మొ.వానిని) గుర్తించు. **10.** (చక్రములకు సంబంధించి) ముందుచక్రపు జాడలో నడుచునట్లుగా వెనుక చక్రమును నడపు.

track², v.t. & i. ఒడ్డునుండి (పడవను) త్రాడు మొ.వానిచే నీటిలో ఈడ్చు; (v.i.) ఇట్లు నీటిలో ఈడ్చుటచే పయనించు. [Du.]

trackage, n. (పడవకు) త్రాడు, గొలుసు మొ.వి కట్టి నీటిలో ఈడ్చికొనిపోవుట; మొత్తముగా రైలు దారులు, వీనిమొత్తము.

tracker, n. TRACK¹,² యొక్క కృదర్థములలో; organ యంత్రములో కలిపెడి కొయ్యపట్టె.

tract¹, n. విశాలప్రదేశము, విశాలప్రాంతము, as *a ~ of sand, pathless ~s;* (anat.) అవయవనాళము లేదా ప్రదేశము, as *olfactory, optic, respiratory, ~;* || (arch.) (కాలాదుల) అవధి. [L]

tract², n. ముఖ్యముగా మతవిషయకమయిన చిన్న గ్రంథము లేదా ప్రసంగము లేదా కొలది పుటలుగల చిన్నపుస్తకము; (రోమను కేథలిక్ చర్చి మొ.వి) సంకీర్తనము; *T~s for the Times, Oxford T~s,* See TRACTARIANISM.

tract|able, a. (వ్యక్తులకు సంబంధించి, అరుదుగా పదార్థాదులకు సంబంధించి) సులభముగా నిర్వహింపదగిన, వశ్యమయిన, విధేయమయిన. **~aBILITY, ~ableNESS,** nn., **~abLY²** adv.

Tractarian, a. & n. రోమను కేథలిక్ మత పునరుద్ధరణ కంటి పెట్టుకొనియుండెడి(వాడు), ఈ సిద్ధాంతమును వ్యాప్తి చేయు(వాడు).

Tractarianism, n. (Also *Oxford movement*) రోమన్ కేథలిక్ మతసిద్ధాంతాదులకు వ్యతిరేకముగా Newman, Pusey, Keble, Froude మొదలగువారిచే *Tracts for the Times* (1833-41) అను గ్రంథరూపమున ఆక్స్ఫర్డ్ వారిచే ప్రచురితమయి నినాదితమయిన High-Church ప్రతిక్రియ.

tractate, n. గ్రంథము, ప్రబంధము, వ్యాసము. [L]

traction, n. ఒక వస్తువు నుపరితలముల పై లాగుట, as *electric, steam, ~; line of ~,* కర్షణశక్తి పనిచేసెడి రేఖ; *angle of ~,* కర్షణకోణము (కర్షణరేఖకును లాగబడు వస్తువుగల ధరాతలమునకును మధ్య గల కోణము); సంకోచము, e.g. కండరములు మొ.వానికి సంబంధించిన, as *~ aneurysm,* (సంకోచించుట వలన సంభవించినది); *~-engine,* మామూలు రోడ్డుపై పెద్ద బరువులను లాగుటకు లేదా నాగళ్ల సమూహము మొ.వానిని లాగుటకు ఉపయోగించెడి కదిలెడి ఆవిరి యంత్రము; *~-wheel,* స్వయంచాలక యంత్రము మొ.వాని చాలక చక్రము. **~AL, ~tractIVE,** aa. [F]

tractor, n. **1.** కర్షక (లాగెడి) యంత్రము, ట్రాక్టరు; బలముతో లాగుటకొరకు అయిన కదలని లేదా స్వయంచోదిత మయిన మోటారు ఇంజను; ఇతర వాహనములు మొ.వానిని బలముతో లాగుటకు ఉపయోగించెడి స్వయంచోదిత వాహనము. **2.** ముందు ఇంజనుగల విమానము (opp. *pusher*).

trade, n., & v.i. & t. **1.** వర్తకము, ముఖ్యముగా జీవిక లేదా లాభముకొరకు నిర్వహించెడి యాంత్రికమయిన లేదా వ్యాపార సంబంధమయిన ఉద్యోగము (opp. to *profession*); *be in ~,* చిల్లర వర్తకుడగు, దుకాణము పెట్టుకొను; JACK¹ *of all ~s; two of a ~ never agree; trick of the ~,* ఖాతాదారాకర్షించెడి యుక్తి, ప్రత్యర్థి మొ.వారిపై ఆధిక్యమును సంపాదించుకొనెడి యుక్తి; || *the ~,* (colloq.) లైసెన్సు పొందిన భోజనమద్యాది విక్రేతలు; (naut. sl.) నౌకాదళ సంబంధి జలాంతర్గామి విభాగము. **2.** వస్తువినిమయము, వాణిజ్యము, as *foreign ~,* విదేశవర్తకము, స్వదేశము నుండి విదేశమునకు విదేశమునుండి స్వదేశమునకు భిన్నభిన్న దేశములమధ్య జరిగెడి ఎగుమతి దిగుమతులు; *domestic* or *home ~,* స్వదేశ వ్యాపారము (దేశమందు నిర్వహించెడి వర్తకము); *is good, bad, for ~,* ప్రేరేపించెడి, నిరుత్సాహపరిచెడి, కొనెడి (వర్తకము); *carrying ~,* జలమార్గము ద్వారా లేదా వాయుమార్గముద్వారా ఒక దేశమునుండి యింకొక దేశమునకు జరిపెడి వస్తువుల రవాణా. **3.** వర్తకులు, వర్తకమందు నిమగ్నులయిన వ్యక్తులు, as *the ~*

will never submit to it, is unpopular with the book ~. 4. *Board of T~*, ‖వాణిజ్యమును పరిశ్రమను పర్యవేక్షించెడి ప్రభుత్వశాఖ; BALANCE[1] *of* ~; FAIR[2] ~. 5. = ~ *wind* (chiefly pl.). 6. *T~ Board*, కొన్ని పరిశ్రమలలో జీతాలు జీతములు మొ. వాని పరిష్కారముకొరకు ఏర్పడిన శాసనాత్మక సంస్థ; ~*cycle*, వ్యాపార చక్రము,సౌభాగ్య మాంద్యములమధ్యపునరావృత్తమయ్యెడి వ్యాపార పరిస్థితులు; ~ *hall*, (వర్తకులు మొ వారి సమావేశముల కొరకు); ~*mark*, వ్యాపారచిహ్నము, ఉత్పత్తిదారు లేదా వర్తకుని సరుకులను వేర్పరిచెడి, న్యాయసమ్మతముగా రిజిష్టరు చేయబడిన (లేదా వాడుకచే పూర్వమే సంస్థాపితమయిన) చిహ్నము లేదా మాట లేదా మాటలు; ~*name*, వ్యాపారనామము, వ్యాపారమునందలి వస్తు వ్యవహారనామము, ఉత్పత్తిదారుచే యాజమాన్యపు సరుకునకు ఈయబడిన పేరు; ~ *price*, వర్తకపుధర (ఉత్పత్తిదారుడు మొ. వారిచే తిరిగి అమ్మబడుటకు విలుగా చిల్లర వ్యాపారికిమ్మెడి ధర); ~*show*, క్రొత్త ఫిల్ముయొక్క ఏకాంత ప్రదర్శన; ~*sman*, వ్యాపారి, వర్తకమునందు నిమగ్నుడయిన వ్యక్తి, ముఖ్యముగా దుకాణదారు; ~*speople*, వ్యాపారస్థులు మరియు వారి కుటుంబములు; ~*union*, కార్మికసంఘము, ఉమ్మడిహక్కుల రక్షణకొరకు ఉమ్మడిహక్కుల అభివృద్ధికొరకు ఏర్పడెడి వర్తకసంబంధి కార్మికసంఘము; ~*-unionism*, ఇట్టి సంఘపద్ధతి; ~*-unionist*, దీనిపక్ష సమర్థకుడు, కార్మికసంఘ ప్రతినిధి; ~*wind*, భూమి గుండ్రముగా తిరుగుటననుసరించి 30° ఉత్తరాక్షాంశము 30° దక్షిణాక్షాంశముల నడుమ భూమధ్యరేఖ వైపుగా పశ్చిమాభిముఖముగా అట్లాంటిక్ పసిఫిక్ మహాసముద్రములనుండి వీచెడి గాలి, (pl.) వ్యాపార పవనము మరియు (30°-60°) ANTI-TRADE. 7. vb. కొను మరియు అమ్ము, వర్తకముచేయు (*in* commodity, *with* person); (వ్యక్తితో వస్తువుకొరకు) వ్యవహరించు (*with* person *for* thing); వర్తకపు సరుకును (ప్రదేశమునకు) తీసికొని పోవు (*to* place); వస్తువినిమయ మొనర్చు; రాజకీయ ప్రభావముతో వర్తకముచేయు, రాజకీయములందు అక్రమములయిన నేరము లనుచేయు. 8. ~ *on* (వ్యక్తి స్వత్వవర్తన రహస్యము మొ. వానిని తెలిసికొనుటద్వారా ముఖ్యముగా అధర్మమునకు వెనుదీయ కుండగ) లాభమునొందు.

trader, n. వర్తకుడు, వ్యాపారి, వర్తకము నందు నియమితమైన నౌక.

tradition, n. 1. సంప్రదాయము, పూర్వుల నుండి తరువాతి తరములవారికి సంక్రమించిన అభిప్రాయము, నమ్మకము లేదా ఆచారము. 2. (theol.). వ్రాతపూర్వకముగా లేకుండ దైవాధికారము కలిగిగా భావింపబడెడి సిద్ధాంతము మొ.వి (ముఖ్యముగా దేవుడు Moses కు చెప్పినవి, క్రీస్తు శిష్యుల కుపదేశించినవి, ఖురానులో లేని మహమ్మదు మాటలు చేతలు). 3. సంచిత చిరానుభవము లేదా అవిచ్ఛిన్న వ్యవహారము ఆధారముగా ఏర్పడిన కళ సంబంధమైన లేదా సారస్వత సంబంధమయిన సూత్రము(లు), as *stage ~, the ~s of the Dutch school*. 4. (law). విధ్యనురూపవిజ్ఞప్తి. ~AL, ~ARY[1], aa., ~alLY[2] adv.

traditional|ism, n. సంప్రదాయమునందు, ముఖ్యముగా మతమునందు (అధికమయిన) గౌరవము; దైవికావిష్కారము మరియు సంప్రదాయము సర్వమత జ్ఞానమునకు కారణ భూతములుగా భావించెడి తాత్త్వికపద్ధతి. ~(al)IST, nn., ~alistIC a.

traditor, n. (pl. ~*s*, ~*es*). తన జీవితమును రక్షించుకొనుటకు తన యొద్ద నున్న పవిత్ర గ్రంథ ప్రతులను లేదా చర్చి ఆస్తిని విద్రోహకారులకు అప్పగించిన పూర్వ క్రైస్తవుడు.

traduce, v.t. నిందించు, అవమానించు, తప్పుగా తెలియబరుచు, తప్పుగా నిరూపించు. traducER[1], ~MENT, nn., traducIBLE a. [L]

traducian|(ist), nn. శరీరము వలెనే ఆత్మ కూడ జనించినదని విశ్వసించెడి (నమ్మెడి) వాడు, (cf. CREATIONISM, 1st sense). ~ISM n. [LL]

traffic, v.i. & t., & n. 1. వర్తకముచేయు, (*in* commodity lit. & fig.), వాణిజ్యము నిర్వహించు; వినిమయమొనర్చు, (esp. fig.). ~kER[1] n. 2. n. వర్తకము (*in* commodity lit. & fig.), as *the ~ in raw hides, unscrupulous ~ in lucrative appointments*; సరుకుల రవాణా, రోడ్డు, రైలు, జలమార్గము మొ.వాని ద్వారా వ్యక్తుల లేదా సరుకుల రాకపోకలు, పయనించిన (రవాణా అయిన) వ్యక్తుల లేదా సరుకుల సంఖ్య లేదా మొత్తము, as *there is little ~ on these roads, the ~-returns*, (రైల్వేశాఖవారు అప్పుడప్పుడు ప్రచురించెడి ప్రకటనలు), *on all railways show marked decrease, apply to the superintendent of* ~, (రైల్వేపై); *~ *circle*, రెండు గాని అంతకంటె ఎక్కువ గాని రోడ్లు కలిసెడి చోట రాకపోకల సౌకర్యార్థమై మధ్య ఏర్పడెడి వలయాకారపు నిర్మాణము; ~ *lights*, తరచుగా రోడ్ల కూడలి యందు (వాహనముల) రాకపోకలను నియంత్రణ చేయుటకు ఏర్పరుపబడిన స్వచ్ఛందముగ వెలిగెడు రంగురంగులదీపములు. ~**ator** n., మోటారు వాహనమున ముందు తిరిగెడు దిక్సూచి. ~LESS a. [F]

tragacanth, n. కొన్ని మొక్కలనుండి లభించెడి తెల్లని లేదా ఎర్రని జిగురు (బంక) -దీనిని ఔషధముల తయారీ యందును calico-printing మొ.వానియందు నుపయోగింతురు. [F]

tragedi|an, n. విషాదాంత నాటక రచయిత; (w. fem. ~*enne*) విషాదాంత నాటకమందలి నటుడు లేదా నటి.

tragedy, n. 1. విషాదాంతనాటకము, ఉదాత్త కథ శైలి కలిగి విషాదాంతమై వచనమందు గాని పద్యమందు గాని చంపువునందు గాని యున్న నాటకము (~ *queen*, విషాదాంత నాటక నటి); (*T~*), చేతనత్వారోపిత విషాదాంత నాటకము. 2. విషాద ఘటన, దుర్ఘటన, తీవ్ర సంఘటన, తీవ్రమయిన నేరము.

tragic|(al), aa. 1. విషాదాంతనాటక సంబంధమయిన, విషాదాంత నాటకశైలిలో, as *~drama, the ~ stage, in a ~ voice, ~actor*; ~*irony*, పాత్రచే నుద్దేశింపబడక శ్రోతలకు మాత్రము స్ఫురించెడి భవిష్యదర్థ ద్యోతకమయి అంతరార్థము కలిగి గ్రీకు విషాదాంత నాటకములందు ఉపయోగింపబడెడి మాటలు. 2. విషాదమయిన, దుఃఖమయిన, ఆపద యయిన, దుఃఖకరమయిన, as *a ~(al) tale, event, scene*. ~alLY[2] adv., ~alNESS n. [F]

tragicom|edy, n. సుఖదుఃఖాత్మకమైన మిశ్రిత నాటకము. ~IC a., ~ICALLY adv. [F]

tragopan, n. కొమ్ములుగల నేలనెమలివంటి పక్షి, కొమ్ములుగల జీవంజీవపక్షి. [L]

trail, n., & v.t. & i. **1.** వస్తువు వెనుక లేదా వెంట ఆకర్షితభాగము, as *engine left a ~ of smoke behind it, the ~ of a meteor*, ఫిరంగి వాహనము యొక్క క్రింది కొన; కదలిన లేదా లాగబడిన వస్తువుచే ఉపరితలమందు విడువబడిన జాడ, as *slimy ~ of a slug*; వేటయందు అనుసరింపబడిన జాడ, వాసన, as *got on, off, the ~*; నలిగిన దారి ముఖ్యముగా క్రూరమృగ ప్రదేశము ద్వారా, *at the ~* (mil.), నేలమీద ఈడ్వబడిన తుపాకులు మొ. వానితో; *~-net*, (విసరి) ఈడ్వబడు వల. **2.** vb. ఒకనివెనుక వెంట ముఖ్యముగా నేలమీద ఈడ్చు, as *was ~ing a toy cart, ~ed her dress through the mud, ~ing clouds of glory*; వెంటాడు, వెంబడించు; (mil.) *~ arms*, భూమికి సమాంతరముగా ఒకచేతిలో తుపాకులను వ్రేలాడ పట్టుకొనుట (*right, left, ~*); దారిచేయునట్లుగా (గడ్డి మొ. వానిని) త్రొక్కివేయు; వెంట వెనుక లాగబడు, as *skirt ~s on the ground*; (అవయవములను) వెంటఈడ్చు, అలసటగానడచు, వెనకబడు, ఊరకతిరుగు; వదులుగా వ్రేలాడు; (మొక్కకు సంబంధించిన) నేల, గోడ మొ. వానిపై కొంత పొడుగు పెరుగు; *~ing edge*, విమానములో రెక్క వెనుకభాగము; *~ing wheel*, బండి వెనుకచక్రములలో ఏదేనొకటి.

trailer, n. కృదర్థములలో;గోడ మొ.వానిపై ప్రాకెడి మొక్క; ప్రచారము కొరకు ముందుగా ప్రదర్శితములగు ఫిల్ము భాగముల వరుస; మరియొకదానిచే ఈడ్వబడు చక్రములు గల వాహనము.

train, v.t. & i., & n. **1.** (వ్యక్తిని, పనిబిడ్డను, జంతువును) శిక్షణాభ్యాసములచే కోరిన స్థితికి లేదా సామర్థ్యప్రమాణమునకు తీసికొనివచ్చు, as *~ up a child in the way he should go, was ~ed for the ministry, a ~ed nurse, soldier, ~ed faculties, did not escape his ~ed eye.* **2.** (వ్యక్తి,జంతువుకు, పనిచేయుటను) నేర్పు, బోధించు మరియు అలవాటుచేయు, (person, animal, *to* do, *to* action), as *dog is ~ed to jump through hoop, ~ed to all outdoor exercises, to obey* or *obedience*. **3.** వ్యాయామ ఆహారములచే (గుర్రమునకు; మల్లునికి), శరీరసామర్థ్యమును కలిగించు(కొను), as *~ing for the boat-race, ~s horses, is only half ~ed, is over, under, ~ed, ~ down* (బరువు తగ్గించుటకు), *~ fine.* (కావలసిన సరియయిన స్థితికి; t. & i.), (*always ~s on vegetarian diet*); (మొక్కను) కావలసిన ఆకారములో పెంచు, (often *up, over*, wall etc.). **4.** (తుపాకి, మొ. వానిని విషయాదులపై) గురిపెట్టు, (gun etc. *upon* object etc.). **5.** (arch.). ఎరలో వేసికొను, ఆశ చూపించి వంచించు, (*away, from*, post etc.). **6.** (now rare). ||(ముఖ్యముగా బరువైన వస్తువును) వెంటలాగు. **7.** (colloq.). రైలులో వెళ్ళు, ఇట్లు పయనించు as *shall ~ from York to Leeds, ~ the rest of the way, we ~ed it all the way.* **8.** *~ off*, (తుపాకిగుండు దెబ్బ) గురితప్పి పక్కగా పోవు. **~ABLE** a., **~EE** n. **9.** n. వెనుక లేదా వెనుకభాగముగా లాగబడు పదార్థము, ముఖ్యముగా స్త్రీల వెనుక జీరాడు వస్త్రవిశేషము, వెనుక జీరాడు అధికారిక వస్త్రవిశేషము, పిట్ట పొడుగుతోక. **10.** పరివారము, as *formed part of his ~, a ~ of admirers.* **11.** వ్యక్తుల లేదా వస్తువుల వరుస, గుంపు, as *long ~ of sight-seers, of camels, by an unlucky ~ of events, suggested a whole ~ of ideas, painful ~ of thought, in the ~ of* (పరిణామముగా; *war with pestilence in its ~*). **12.** పొగబండి, రైలుబండి, అదే ఇంజనుచే (అవే ఇంజన్లచే) లాగబడు రైలు పెట్టెల వరుస, as *missed my ~, put on a special ~*, EXPRESS[1], *fast, slow*, UP, DOWN[3], THROUGH, CORRIDOR, PARLIAMENTARY, ~. **13.** గని మొ. వానిలో నిప్పు కలిగించుటకుగాను పెట్టిన వ్రేలుడు పదార్థముల వరుస. **14.** (arch.). విహితక్రమము, as *matters were in a fine ~.* **15.** యంత్రసామగ్రి యందలి నిబద్ధచక్రముల వరుస లేదా భాగసమూహము. **16.** *~band*, (hist.), ముఖ్యముగా Stuart కాలములోని లండన్‌లోని పౌరసైన్య విభాగము; *~-bearer*, ఇతరుల వెనుక వ్రేలాడు దుస్తులను పట్టుకొను వ్యక్తి; *~-ferry*, రైలుబండిని జలమార్గమునుండి దాటించు నౌక; *~-mile*, రైలుబండి పయనించెడి మైలుదూరము, రైల్వే లెక్కలలోని పని క్రమాంకము. **~LESS** a.

trainer, n. కృదర్థములలో, ముఖ్యముగా, గుర్రపు పందెములు మొ. వానికొరకు గుర్రములు మల్లురు మొ వారి(ని/కి) శిక్షణనిచ్చువాడు.

training, n. కృదర్థములలో; *be in* (process of) *~, go into ~*, (for race etc); *~-bit*, లొంగని గుర్రముల (నోటికివేయు) కట్టు; *~-college, -school*, (ఉపాధ్యాయుల శిక్షణకొరకు);(*~-ship*, బాలురకు నావికాశిక్ష మొ. వానిని బోధించుట కుపయోగించెడి నౌక, శిక్షణానౌక).

train-oil, n. తిమింగలపు నూనె.

traipse. Var. of TRAPES.

trait, n. నడవడిలోని విశిష్టలక్షణము, ముఖాకృతి, అలవాటు, చిత్రలేఖనము అందలి విశిష్టలక్షణము; విశిష్టగుణము; (హాస్యము మొ. వాని) స్పర్శ (of humour etc.). [F]

traitor, n. దేశద్రోహి, రాజద్రోహి, (దేశ, రాజ, మతధర్మాదులందలి) భక్తినతిక్రమించినవాడు (*to* country, king, cause, religion, principles, him*self* etc.). **~OUS** a., **~ousLY[2]** adv., **~ousNESS, traitrESS[1]**, nn.

trajectory, n. నిర్దిష్టశక్తుల ప్రభావమున విక్షిప్త చలనముచే నిర్దిష్టమయిన మార్గము; (geom.) సంఛేదము, వక్రములను ఉపరితలములను స్థిరకోణమునొద్ద ఛేదించు వక్రము లేదా ఉపరితలము. [med. L]

tram[1], n., & v.i. & t.1. || (Also *~-car*), రోడ్లపై రైలుపట్టాలపై వెళ్ళు ప్రయాణికుల కారు, ట్రాము; ఇట్టి రైలుపట్టా; || (also *~way, ~-line*), రైలుపట్టా దారి; బొగ్గుగనులందుపయోగింపబడెడి నాలుగు చక్రముల కారు; || *~-lines* (colloq.), లాన్ టెన్నిస్ ఆటస్థలములో సమాంతర రేఖల రెండు జతలలో ఒకజత (ప్రతిద్వంద్వ రేఖ అందలి లోగీత single-court పరిహద్దగును); *~-road* (hist.), కొయ్య,రాతి,ఇనుప,చట్టములు వెడలుటకు వీలయిన (రైలుపట్టాలు గల) రోడ్డు. **2.** vb. ట్రాములో పంపు, ట్రాములో పయనించు; ట్రాములో వెళ్ళు. [LG]

tram[2], n. కొన్నిరకముల ముఖ్మల్లులు మరియు పట్టువస్త్రములు నేయుటకు ఉపయోగించెడి రెండుపోగుల పట్టుదారము. [F]

trammel, n., & v t. 1. చేపలుపట్టెడి ఒక రకపు వల, ముఖ్యముగా (also *~-net*), స్తంభాకారముగా నుండెడి గోడల మధ్య నుండి తమద్వారాపోవు చేపలను చిక్కించు కొనెడి పెద్దవల; బంధము, ముఖ్యముగా గుర్రమునకు నడకనేర్పుట కుపయోగించెడి బంధము; పొయ్యిదగ్గర kettle మొ. వానిని తగిలించుటకు వాడెడి కొక్కెము; దీర్ఘ వృత్తము మొ. వానిని గీసెడి సాధనము; కీమ్‌కంపాసు; (usu. pl.) స్వేచ్ఛాగమనము నకు లేదా స్వేచ్ఛా వ్యాపారమునకు అయిన ఆటంకము(లు) (chiefly fig.), as *~s of etiquette, official routine.* 2. v.t. బంధము, వల మొ. వానిచే (usu. fig.) ఆటంకపరుచు, అడ్డుపెట్టు; (p.p. of horse) కాళ్ళమీద తెల్ల గుర్తులున్న లేదా (*cross –~led*) విభిన్న పార్శ్వములందు తెల్లగుర్తులున్న.

tramontana, n. (మధ్యధరా సముద్రము లోని) ఉత్తరపుగాలి; Archipelago లో వీచెడి పాడుచేసెడి చల్లనిగాలి. [It.]

tramontane, a. & n. 1. ఆల్ప్స్ పర్వతముల అవతలివైపున (ఉన్న, నివసించెడి); (fig., (ఇటలీవానుల దృష్టిలో) విదేశీయమైన, అనాగరకమయిన, క్రూరమయిన. 2. n. ఆల్ప్స్ పర్వతముల అవతలివైపున (ఉన్న, నివసించెడి) వ్యక్తి. [It.]

tramp, v.i. & t., & n. 1. అడుగులను గట్టిగా ఎత్తివేయుచు నడచు, as *heard him ~ing about overhead*; నడచు, సంచరించు, పాద యాత్రచేయు, పయనించు, పాదయాత్రతో దేశాటనమొనర్చు (సాధారణముగా వ్యతి రేకత అలసట మొ. వాని అర్థగర్భితమయిన పదము), as *have ~ed up & down all day looking for you, decline to ~ ten miles in this heat, have ~ed the whole country in my time, missed the train & had to ~ it.* 2. నడకయగు. 3. n. నడచు మనుష్యు(ల) ధ్వని, గుర్రపు అడు గుల చప్పుడు. 4. కాలినడక, పాదయాత్ర. 5. నాటా (బూటు మడమకు వేయబడునది). 6. పనికొరకు రోడ్లవెంట తిరుగు వ్యక్తి, తిరుగుబోతు, ఇట్టి జీవితవిధానము (esp. on *the ~*). 7. అనిర్దిష్టముగా వెళ్ళెడి సరు కుల ఓడ. 8. *~-pick,* గట్టి మట్టిని పైకి తీసెడి సాధనము.

trampl|e, v.t. & i., & n. 1. కాలిక్రింద త్రొక్కు, అట్లణగద్రొక్కు, as *~ed to death by elephants; ~e on,* గట్టిగా అణగద్రొక్కివేయు, (fig.) కఠినముగా వ్యవహరించు, తిరస్కారముతో వ్యవహ రించు, (వ్యక్తి, అనుభూతి మొ.వాని గూర్చి) ఆదరము చూపకుండు. 2. n. కాలిక్రింద త్రొక్కు చప్పుడు, కాలిక్రింద త్రొక్కు పని. ~ER[1] n.

trampolin(e), n. దొమ్మరులు మొ.వారిచే మంచపు టూగెడి తీగను పోలిన స్థితిస్థాపక గుణము గల సాధన విశేషము. [It.]

trance, n., & v.t. 1. దేహమును విడిచి ఆత్మ వెడలిపోవుటను సూచించెడి స్థితి; మైమరపు, పారవశ్యము, పరమానందము, మిక్కిలి గొప్పదనము; (path.) మూర్ఛ, అప స్మారము, సమ్మోహ నిద్రావస్థ. 2. v.t. (poet.). = ENTRANCE[2].

tranquil, a. ప్రశాంతమయిన, కలతనొందని, ఆలజడిపొందని, as *preserved a ~ mind, ~scene, ~ surface of pond.* ~lITY, ~lizATION, nn., ~lIZE(3) v.t., ~lizER[1] n., మత్తునిచ్చు పదార్థము, శమన కౌషధము ~lizingLY[2], ~LY[2], advv.

trans-, pref., అడ్డముగా, అవతల, అటు ప్రక్క, మీద, పై, వేరు రాష్ట్రము లేదా చోటుద్వారా (లోనికి). *trans-* నకారణ మునకు ముందు *tran-* గా మారిపోవును, నకారేతరములగు హల్లులకు ముందు *tra-* గా ఒక్కొక్కప్పుడు మారును. లాటిను పదము లలో నిది కన్పించెడి; *~fer, ~late (lation), ~-marine, ~ocular, transcribe, transcript(ion), ~uterine; ~border, ~ fashion, ~ship*; భూగోళశాస్త్రమునందలి అనేక శాస్త్రీయ విశేషణ పదజాలమునందు పూర్వప్రత్యయము కన్పించును, as *~-African, ~ atlantic, ~-Siberian,* ముఖ్యముగా అవతలి, దాటిన, మించిపోయిన, అతీతమయిన అను అర్థములలో, as *~ human, ~-material.*

trans|act, v.t. & i. (వ్యాపారమును) నిర్వ హించు; వ్యాపారము సాగించు, (*with* person). ~actOR n. [L]

transaction, n. వ్యవహారము, వ్యాపారనిర్వ హణము, as *left the ~ of the matter to him*; వాణిజ్యసంబంధి కృతవ్యాపారము, as *the ~s of a firm, the ~ will not bear looking into, mixed up in shady ~s*; (pl.) ప్రసిద్ధ సంస్థల సమావేశములందలి చర్చలు పఠితవ్యాసములు మొ.వాని కథ నము, as *Philosophical T~s,* (esp. of Royal Society); (law) (వాదిప్రతివాదులు) ఆదానప్రదానములచే పరస్పరము కుదుర్చు కొనిన రాజీ ఒప్పందము, చట్టసమ్మతమైన హక్కులను బాధించెడి పని. [LL]

transalpine, a. & n. (సాధారణముగా ఇటలీవారి దృష్టిలో) ఆల్ప్స్ పర్వతములకు అవతలివైపున(నివసించెడి వ్యక్తి).

***transatlantic,** a. & n. అట్లాంటిక్ మహా సముద్రమునకు అవతలివైపుననుండెడి(వాడు, ముఖ్యముగా యూరోపియనుల దృష్టిలో అమెరికావాసి); అట్లాంటిక్ మహాసముద్ర మునుదాటెడి, as *~flight, line, steamer*

***transceiver,** n. శబ్దప్రేరణ గ్రహణశక్తులు కలిసియున్న ఆకాశవాణి యంత్రవిశేషము. [*trans(mitter)~(re)ceiver*]

transcend, v.t. & i. (మానవానుభవ తర్క వర్ణన విశ్వాసాదులకు) అతీతముగానుండు, దుర్గ్రాహ్యముగనుండు; (t. & i.) మించు, అతి శయించు.

transcendent, a. & n. 1. సర్వాతిశాయి యయిన, అతిశయమైన, as *~ent merit, genius.* 2. (scholastic philos.). పదివర్గ ములలో దేనియందును చేర్పబడని, తదతి రిక్తమై (దానికంటె వేరైనదై) ఉన్నత మయిన. 3. (Kantian philos.). అనుభవ గ్రాహ్యముకాని. 4. (Esp. of God) భౌతిక విశ్వపరిధులకంటె భిన్నముగానున్న, భౌతిక విశ్వపరిధులకు లోనుగాని, cf. IMMANENT. 5. n. (philos.). అనుభవా గ్రాహ్య వస్తువు. ~ENCE, ~ENCY, nn., ~entLY[2] adv.

transcendental, a. & n. 1.=prec. (second sense). 2. (Kantian philos.). అతీతక మయిన, అనుభవగ్రాహ్యముకాని, as *~ cognition,* అతీతకజ్ఞానము; *~ object,* (అనుభవాతీత) యథార్థవస్తువు; *~unity,* (జ్ఞానసాధితమయిన). 3. ఆత్మాశ్రయమునో జనితములుగా పదార్థమును విషయములను వివరించెడి. 4. (pop.). అస్పష్టమైన, తెలిసికొనరాని, అవాస్తవమయిన, మనః కల్పితమయిన. 5. (math.). (ప్రమేయములకు సంబంధించి) బీజాతీతమయిన, బీజగణిత సంకలనాది పరిక్రియలచే సాధితముకాని; *~-curve,* బీజాతీత వక్రము (బీజాతీత ప్రమే యముచే ప్రతిపాదితమయిన). 6. n. అతీత కావధి, అతీతక భావన మొ.వి. ~LY[2] adv.

transcendental|ism, n. అతీతక తత్త్వ శాస్త్రము. ముఖ్యముగా Schelling మరియు అతని అనుయాయులకు సంబంధించిన. ~IST n., ~IZE(3) v.t.

transcontinental, a. ఖండాంతర వ్యాప్తి యయిన, ఖండాంతర్గామియైన, as ~*railway*.

transcr|ibe, v.t. ఎత్తివ్రాయు, మరియొక ప్రతివ్రాయు; (రేడియో) ప్రసారముకొరకు రికార్డుచేయు. ~ibER[1], ~iptION, nn., ~iptionAL, ~iptIVE, aa.

transcript, n. వ్రాతప్రతి లేదా (కోర్టు మొ. వానిలోనున్న ప్రతికి) నకలు.

transcurrent, a. (nat. hist.). అడ్డముగా ఉంచబడిన లేదా అడ్డముగా పరుగిడెడి.

transection, n. అడ్డుకోత.

transept, n. సిలువఆకారమున నిర్మితమయిన చర్చి అడ్డుభాగము; *north* ~, దాని ఉత్తర బాహువు; *south* ~, దాని దక్షిణబాహువు. **transeptAL** a.

transfer[1], v.t. (వస్తువు మొ. వానిని వ్యక్తి నుండి లేదా ప్రదేశమునుండి వేరొక వ్యక్తికి లేదా ప్రదేశమునకు) మార్చు, తప్పించు, అందిచ్చు (thing etc. *from* person or place *to* another); (ఆస్తి మొ. వాని హక్కులను వేరొకవ్యక్తికి చెందునట్లు) అప్ప గించు (property, ticket etc., conferring rights, *to* person); (డ్రాయింగు మొ. వానిని) ఒక ఉపరితలమునుండి మరియొక ఉపరితలమునకు మార్పిడిచేయు, ముఖ్యముగా కొయ్య లేదా గోడనుండి canvas కు మార్చు; **transferaBILITY, tranferEE, transferENCE, transferOR,** ~rER[1], nn., **transferABLE** a., (*the* ~*able vote*, ఎన్నికలో నిలిచిన వ్యక్తులలో ఏవ్యక్తి కిని ప్రథమ పరిగణనమున తగినన్ని ఓట్లు రానపుడు తర్వాతి లెక్కింపులో తన ఓటు ఏ అభ్యర్థికి మార్పిడై చెందవలెనో తెలుపు నట్లు గుర్తించి వేయబడిన ఓటు. **transferent-IAL** a.

transfer[2], n. 1. బదిలీ, ఆస్తిపాస్తులకు సంబం ధించిన లేదా హక్కుకు లేదా హక్కుపత్రము నకు సంబంధించిన మార్పిడి; నకలుతీసిన నమూనా మొ. వి; వేరొకదానినుండి తీసిన లేదా వేరొకదానిపై పడునట్లు చేయబడిన చిత్రము లేదా నమూనా, ‖ ఒక సేనా విభా గమునుండి వేరొక సేనా విభాగమునకు మార్పిడిపొందిన సైనికుడు. 2. ~-*book*, ఆస్తిపాస్తులు, వాటాలు మొ. వాని మార్పిడు లకు సంబంధించిన పుస్తకము; ‖ ~-*days*, ఇంగ్లండు బాంకునొద్ద చార్జి లేకుండ (శని ఆదివారములు తప్ప) ఏకీకృత యాన్యుటీల రోజులు; ~-*ink*, (శిలాసంబంధి అచ్చుమీద లేదా నకలు కాగితముమీద నమూనాచేయు టకు ఉపయోగపడెడి సిరా; ~-*paper*, బదిలీకాగితము బదిలీ సిరాముద్ర గ్రహించు టకు దానిని రాతిమీదికి మార్చుటకు ప్రత్యే కముగా పూయబడిన కాగితము).

transfiguration, n. రూపాంతరపరివర్తనము, ఆకార పరివర్తనము, ముఖ్యముగా క్రీస్తు ఆకార పరివర్తనము; క్రీస్తు ఆకారపు మార్పుకు సంబంధించిన పండుగ (ఆగస్టు 6).

transfigure, v.t. ఔన్నత్యమునొందునట్లుగా రూపము మార్చు, రూపాంతరమునొందు.

transfix, v.t. ఈటె మొ.వానితో గ్రుచ్చు; (భయాదులచే) స్తంభితుని చేయు, నిశ్చలితుని చేయు, జడీకరించు.

transfixion, n. (లోనికి) గ్రుచ్చుట; (surg.) అడ్డముగా గ్రుచ్చి పైకి కోయుట ద్వారా చేయు అవయవచ్ఛేదము.

transform, v.t. (ముఖ్యముగా తగినంత) రూపము, బహిరాకృతి, నడవడి, అభిరుచి మొ.వాని యందు మార్పుచేయు (మార్పు కలిగించు), as *caterpillar is* ~*ed into butterfly, 10 years in India have* ~*ed him*, (నడవడిలో లేదా శరీరాకృతిలో), *a beard may* ~ *a man beyond recognition*. ~ABLE, ~atIVE, aa.

transformation, n. రూపాంతరపరిణామము, మార్పు కలిగించుట, రూపాంతర పరిణామము పొందిన (ది,వాడు), as *has undergone a great* ~; ముఖ్యముగా క్రిముల రూప విక్రియ; పదార్థరూప పరివర్తన (ఘనద్రవ వాయుస్థితులలో గల పదార్థమొకదానినుండి మరియొకదానికి మార్పునొందుట); (math.) విశ్లేషికత, ఒక రాశినుండి సమపరిణామము గల మరియొక రాశికి జరుగు మార్పు; వాపీ పద్ధతి కేశనాళికలద్వారా ప్రవహించునపుడు కలిగెడి రక్తమందలి మార్పు; వేరుభాగమునకు తగినట్లుగా మారెడి ధాతురోగసంబంధి పరివర్త నము; (shop) స్త్రీల కృతక కేశపాశము, విగ్గు; ~-*scene*, ముఖ్యముగ పాత్రాభినయ పాత్రలు తదుపరి ముఖ్య హాస్యపాత్రలుగా మారునట్లు భావింపబడెడి విస్మయాద్భుత దృశ్యము.

transformer, n. కృదర్థములో; ముఖ్యముగా ప్రత్యావర్తి ప్రవాహము యొక్క విద్యు త్ప్రవాహకశక్తిని తగ్గించుటకు లేదా హెచ్చిం చుటకు ఉపయోగించెడి సాధన విశేషము, పరివర్తకము, ట్రాన్స్‌ఫార్మర్.

transform|ism, n. ఒక జాతినుండి వేరొక జాతికి మారునని వాదము లేదా వాదము; ప్రాణి పరివర్తన సిద్ధాంతము, భిన్నస్వతంత్ర ప్రాణులుకలిసి కాలక్రమమున సంకీర్ణప్రాణు లుగా మారునని పరివర్తన సిద్ధాంతము. ~IST n. [F]

trans|fuse, v.t. (ద్రవము, fig. గుణము మొ. వానిని) పాత్ర మొ.వానినుండి వేరొక పాత్ర మొ. వానిలోనికి ప్రసరింపజేయు; (med.) ఒక వ్యక్తి లేదా జంతువు శరీరమునుండి రక్తమును సిరలనుండి వేరొక వ్యక్తి లేదా జంతువు శరీరములోనికి మార్పిడిచేయు, నష్ట ద్రవమును పూరించుటకు (ద్రవమును) రక్త వాహికలోని కెక్కించు. ~fusION n., ~fusIVE a.

transgress, v.t. (ఆజ్ఞను, చట్టమును; often abs.). అతిక్రమించు, ఉల్లంఘించు, మీరు. **transgressION,** ~OR, nn. [F]

tranship. See TRANS-SHIP.

transhumance, n. వేరొక ప్రదేశమునకు (గ్రాసముకొరకు) పశువులు జరిపెడి ఋతు క్రమగమనము. [F]

transient, a. శాశ్వతముకాని, as *the* ~ *affairs of this life*; అల్పకాలికమయిన, క్షణికమయిన, త్వరితమయిన, as *a* ~ *gleam of hope*, *snatched a* ~ *glance*; (mus.) ~ *chord, note*, (అముఖ్యమయి సంబంధకల్పనకు మాత్ర ముపయోగపడు స్వరాలాపము). **transiENCE, -ENCY,** nn., ~LY[2] adv.

transilient, a. ఒక ఆధారప్రదేశమునుండి వేరొకదానికి వ్యాపించు.

transillumination, n. (med.). రోగనిర్ధారణ కొరకు అవయవాదులద్వారా ప్రబలప్రకాశ మును ప్రసరింపజేయుట.

‖ *transire*, n. సరుకుల తొలగింపుకై సుంకపు గృహమువారిచ్చు అనుమతిపత్రము. [L]

transistor, n. ట్రాన్సిస్టర్; ~ *radio*. [*tran(sfer, re)sistor*]

transit, n., & v.t. 1. పోవుట, తీసికొని పోవుట, తీసికొనిపోబడినది (across or over or through), as *allowed 2 days for*

the ~ of the lake, improved methods of ~ by rail, goods delayed in ~, loses quality in (the) ~; మార్గము. దారి, as *the overland ~*; = *~-circle, -compass, -instrument*; మధ్యాహ్నరేఖా ప్రదేశమునందొకవైపునుండి మరియొకవైపునకుపోయెడి గ్రహమార్గము. 2. *~-circle, -instrument*, మధ్యాహ్నరేఖను దాటెడి గ్రహమార్గమును పరిశీలించెడి పరికరములు; *~-compass*, క్షితిజకోణమును కొలుచుటకు సర్వేయరు ఉపయోగించెడి పరికరవిశేషము; *~-duty*,(ఒక దేశముద్వారా పోవు సరుకుల పై విధించెడి సుంకము). 3. v.t. (సూర్యాదుల) మండలమును దాటు.

transition, n. ఒక ప్రదేశమునుండి లేదా కార్యమునుండి లేదా పరిస్థితుల వరుసనుండి వేరొకదానికి మారుట, as ***came by an abrupt ~ into hilly country, made a hurried ~ to indifferent topics, is subject to frequent ~s from high spirits to depression***; (mus.) ఒక స్వర పద్ధతినుండి మరియొకదానికి క్రమముగా మారుట; (art) ఒక శైలినుండి మరియొక శైలికి మారుట, ముఖ్యముగా (archit.) ***~ stage***, పరివర్తన కాలము; ***~ tumour***, కోసి తీసివేసిన తరువాత మరల తిరిగి కనిపించెడి కణితి. ~AL, ~ARY[1], aa., ~alLY[2] adv. [F]

transitive, a. & n. (gram.). సకర్మకమయిన (క్రియ), అభివ్యక్తమయిన లేదా అవగతమయిన ప్రత్యక్షకర్మను గ్రహించెడి (క్రియ). (e.g. ***pick in***; ***pick peas, pick till you are tired***; opp. to ***intransitive*** as in ***picked at the hole to make it bigger***). ~LY[2] adv., ~NESS n. [L]

transitor|y, a. శాశ్వతముకాని, అల్పకాలమే ఉండెడి; ***~y action*** (law), వ్యవహారము మొ.వి యెక్కడ జరిగినవో వానితో సంబంధము లేకుండ ఏదేశమునందైనను విచారింపదగినది. ~iLY[2] adv., ~iNESS n.

translat|e, v.t. 1. (పదవాక్య గ్రంథముల) అర్థమును వేరొక భాషలోనికి అనువదించు (***into***), as ***has ~ed Homer (into English, from the Greek), his own novels into French***; (fig.) ***kindly ~e***, (నీవనుకొన్నదానిని స్పష్టముగా చెప్పుము); (quasi-pass.; of language, style, etc.) అనువాదమునకు బాగుగా వీలగు. 2. (భావమును సూత్రమును) ఒక కళ మొ. వాని నుండి మరియొకదానిలోనికి ప్రవేశపెట్టు (***from*** one art etc., ***into*** another). 3. భావములను ప్రకటించు,(చిహ్నములు, గమనములు, నడవడి, సూచన మొ. వానిని) వివరించు, అనువదించు, as ***this I ~ed as a protest, ~ed his gestures to the bystanders***. 4. (బిషప్పును) మరియొక స్థానమునకు తొలగించు; (bibl.) మరణములేకుండ స్వర్గమునకు పంపు; (arch.) రూపాంతరీకరించు; (teleg.) (సందేశమును) పునరనువదించు; (mech.) వస్తువునందలి భాగము లన్నియు ఒకేదిక్కుగా కదలునట్లుచేయు, భ్రమణములేకుండ చలనము కలిగించు. ~ABLE, translationAL (mech.), aa., translatION, ~OR, nn.

transliter|ate, v.t. ప్రతిలిఖించు, లిప్యంతరీకరించు, ఒక భాషయందలి పదమును యథాతథోచ్చారణతో వేరొక భాషావర్ణములతో వ్రాయుట. ~ATION, ~atOR, nn.

transluc|ent, a. పారదర్శకముకాని కొంత వరకు కాంతిని పోనిచ్చెడి, అసంపూర్ణ కిరణభేద్యమైన; (loosely) పారదర్శకమయిన. ~ENCE, ~ENCY, nn., ~ID[1] (rare) a.

transmarine, a. సముద్రమునకు అవతల నున్న.

transmigr|ate, v.i. (ఆత్మకు సంబంధించి) భిన్నశరీరమునందు ప్రవేశమొనర్చు, మానవ శరీరమెత్తు, దేశాంతరమునకు పోవు; ~ANT a. & n., (ముఖ్యముగా విదేశీయుడు ఒక దేశముద్వారా ఇంకొక దేశమునకు వెడలు మార్గముద్వారా పోవుట). ~atOR n., transmigratORY a.

transmigration, n. = METEMPSYCHOSIS; ~ISM(3) n.; దేశాంతరగమనము, వేరొక దేశమునకు పోవుట.

trans|mit, v.t. పంపు, పోనిచ్చు, తరువాతి తరమువారికి సంక్రమించునట్లుచేయు, (వ్యాధి మొ. వానిని) సంక్రమింపజేయు, అంటించు, as ***will ~mit the parcel, shall ~mit daily dispatches, will ~mit the title, the disease, the faculty, to his descendants, his writings have ~mitted the principle to posterity***;(ఉష్ణమును,కాంతిని, ధ్వనిని, విద్యుచ్ఛక్తిని, ఉత్సేగమును, వార్తను) ప్రసరింపజేయు,ప్రసరింపనిచ్చు, వీనికి (ఉష్ణాదులకు) వాహకమగు. ~missiBILITY, ~missION, ~mittAL ~mittER[1](1,2), nn., ~missIBLE, ~missIVE, ~mittABLE, aa.

transmogri|fy, v.t. (joc.). ఇంద్రజాలకముగా లేదా ఆశ్చర్యమయిన విధముగా మార్చు. ~FICATION n.

transmutation, n. రూపము మార్చుట, మరియొక రూపములోనికి ప్రకృతిలోనికి లేదా పదార్థములోనికి మార్చుట; (arch.) తక్కువ రకపు లోహమును బంగారము మొ.వానిలోనికి మార్చుట; (geom.) ఒక ఆకృతి అదే విస్తీర్ణము గల మరియొక ఆకృతిగా మారుట, ఆకృతి పరివర్తనము; (biol.) ఒకజాతి మరియొక జాతిగా మారుట, జాతి పరివర్తనము, ~IST(2) n.; ~ ***glaze***, వివిధ వర్ణములను చూపెడి పింగాణి మెరుగు. [L]

transmut|e, v.t. రూపమును ప్రకృతిని లేదా పదార్థమును మరియొకదానిగా మార్చు. ~aBILITY, ~ER[1], nn., ~ABLE, ~atIVE, aa., ~abLY[2] adv.

transnormal, a. సాధారణాతీతమయిన, సహజాతీతమయిన, సాధారణస్థితికి మించిన.

transoceanic, a. మహాసముద్రమున కవతల నున్న; మహాసముద్రమును దాటెడి, మహాసముద్రమును దాటుటకు సంబంధించిన, as ~ ***flight***, (పిట్టలకు సంబంధించిన).

transom, n. || కిటికీకడ్డముగా లేదా తలుపు పై భాగమునందున్న కొయ్య లేదా రాతి అడ్డుకమ్మి; ~ ***window***, (కొయ్య లేదా రాతి అడ్డుకమ్మిచే విభజింపబడ్డ తలుపుకొయ్య లేదా రాతి అడ్డుకమ్మి పై భాగమునందున్న); ఓడ వెనుక కంబమునకు అడ్డముగా అమర్చబడిన పలుదూలములలో ఒకటి; రంపపుకోత గోతికడ్డముగానున్న దూలము; బలముకొరకున్న అడ్డుదూలము.

transpadane, a. Po నదికి (సాధారణముగా ఉత్తరమున) అవతలనున్న. [L]

transparency, n. పారదర్శకత, ఒకప్రక్కనుండి మరియొకప్రక్కకు వెలుతురు ప్రసరించు గుణము; transparENCE n.; నారగుడ్డ లేదా సన్నని బట్టపై చిత్రింపబడి వెనుక కాంతిచే చూపబడెడి చిత్రాదులు, ఇట్టి చిత్రమునకు ఆధారముగానున్న కొయ్యచట్రము; (photog.) అలంకారముగా లేదా లాంతరుపైదుగా ఉపయోగింపబడెడి కిటికిలో ప్రేలా

చెడి ఉగ్గముపైగల వాస్తవచిత్రము; దగ్గరి యందు పారదర్శకతయందు మారెడి భాగములుగల ఓవికియున్నట్లు చెక్కిన చిత్రమువని; *his* etc. *T*~. [med. L]

transparent, a. వివరణములేకుండ వెనుకనున్న ఆకారములు స్పష్టముగా కన్పించునట్లుగా కాంతికిరణములను తనద్వారా పోనిచ్చెడి (cf. TRANSLUCENT); (fig.) ప్రచ్ఛన్నవేషము వేషము మొ. వానికి సంబంధించి) సులభముగా తెలిసికొనదగిన, (హేతువు గుణము మొ.వానికి సంబంధించి) సయలిత ప్రచ్ఛన్నవేషమును సులభముగా గ్రహింపదగిన, స్పష్టమయిన; (fig.) ఛద్మరహితమయిన, కపటవేషములేని, నిష్కపటమయిన; ~ *colours,* (చిత్రలేఖనమునందు) లేతరంగులు వేసినపుడు వాని క్రిందనున్న రంగులను మరియు ఆకారములను కప్పని రంగులు, (మచ్చగల యద్దమునందు) కాంతివిసరణముచే మాత్రమే కన్పించెడి. ~LY[2] adv., ~NESS n.

transpierce, v.t. భేదించుకొని (లోనికి) చొచ్చు.

transpir|e, v.t. & i. 1. ఉత్సర్గావయవము అయిన చర్మము లేదా ఊపిరితిత్తులనుండి ఆవిరిరూపముగా బయటికి పంపు; ఇట్లు బయటికి విడువబడు, చెమటవిడుచు. 2. (వాయువు లేదా ద్రవమునకు సంబంధించి) పీడనవలన కేశనాళికలద్వారా ప్రసరించు; (bot., మొక్క లేదా ఆకుకు సంబంధించి) నీటి ఆవిరిని బయటికి విడుచు. 3. (fig.). (రహస్యము మొ.వానికి సంబంధించి) బయల్పడు, ప్రకటితమగు; (vulg.) సంభవించు. ~ABLE, ~atORY, aa., transpirATION n.

transplant, v.t. మరియొక చోట నాటు; తొలగించి స్థాపించు, ముఖ్యముగా మరియొక చోట బ్రతికించుటకు ఊడ్చు; (surg.) ఒకని శరీర జీవధాతువు నాతని శరీరమందే ఇతర భాగమునందుగాని మరియొక వ్యక్తి దేహమునందు గాని యుండుటకై మార్చు. ~ABLE a., transplantATION n.

transplanter, n. క్రియార్థములలో; ముఖ్యముగా, మొక్కలను పైకి తీసెడి చేతి పనిముట్టు, వేళ్ళ మొదళ్ళలో మట్టి యుండునట్లుగా చెట్లను తొలగించెడి యంత్రము.

‖ **transpontine,** a. Thames నదితీరమందలి Surrey ప్రాంతమున నున్న లండను నగర భాగమునకు సంబంధించిన; తొలగా అతిసాటకీయమయిన.

transport[1], v.t. 1. (వ్యక్తి, సరుకులు, సైనిక దళములు, ప్రయాణపు సామాగ్రులు మొ. వానిని) ఒక చోటినుండి మరియొక చోటికి పంపు; ~ER[1] n. 2. (hist.). (అపరాధిని) నిర్వాసితుని జేయు, శిక్షకై దేశాంతరమునకు పంపు. 3. తీవ్రోద్వేగముచే తీసికొనిపోబడు, (chiefly in pass., as ~*ed with joy, anger, fear*). ~ingLY[2] adv.

transport[2], n. 1. పరివహణము, యానము, ఒక చోటనుండి మరియొక చోటికి తీసికొనిపోవుట; పరివహణసాధనము, as *motor* ~. 2. సైనికదళాదులను నిర్దిష్ట స్థానమునకు తీసికొనిపోవుట కుద్దిష్టమయిన ఓడ. 3. (hist.). నిర్వాసితుడయిన అపరాధి. 4. తీవ్రోద్వేగము, as *in a* ~ *of rage, was in* ~*s,* (usu. of joy).

transport|able, a. ఒక చోటనుండి మరియొక చోటికి పంపదగిన; ~aBILITY n.; (hist.) (అపరాధికి సంబంధించి లేదా అపరాధమునకు సంబంధించి) దేశాంతరవాస (నిర్వాస, ప్రవాస) శిక్ష విధింపదగిన.

transportation, n. ఒక చోటినుండి మరియొక చోటికి పంపుట, ఒక చోటినుండి మరియొక చోటికి పంపబడుట; (hist.) దేశాంతర శిక్షకుగాను (అపరాధిని) తొలగించుట.

transpos|e, v.t. (రెండు లేదా అంతకంటె ఎక్కువ వస్తువుల) స్థానమును మార్పించు; (alg.) వ్యత్యయము గావించు; వాక్యములోని (పదముల, పదము యొక్క) సహజక్రమమును లేదా స్థానమును మార్చు, (స్థాన) విపర్యయమొనర్చు; (mus.) భిన్నశ్రుతిలో వాయించు. as ~*ed from* G *to* B; ~*ing instrument,* ~*ing piano.* ~AL, ~ER[1], nn.

transposition, n. పరస్పర స్థానపరివర్తనము, స్థాన(క్రమ) పరివర్తనము చేయబడుచున్నది. ~AL, transpositIVE, aa. [F or LL]

trans-ship, v.t. ఒక ఓడ లేదా ఒక వాహనము నుండి మరియొకదానిలోనికి మార్చు. ~-MENT n.

transubstantiate, v.t. ఒక పదార్థమును మరియొక పదార్థములోనికి మార్చు. [med. L]

transubstantiation, n. ఒక పదార్థమును మరియొక పదార్థములోనికి మార్చుట; (theol.) ప్రభుభోజన సంస్కార సమయమునందలి రొట్టెయును ద్రాక్షాసవమును క్రీస్తు మాంస రక్తములుగా మారుట.

transud|e, v.i. (ద్రవమునకు సంబంధించినది) సూక్ష్మరంధ్రములద్వారా లేదా పొరలు మొ. వాని శరీరధాతువులసూక్ష్మగల విడచోట్లద్వారా ప్రసరించు. ~ATION n., ~atORY a. [F]

transuranic, a. (chem.). (మూలకములకు సంబంధించి) యురేనియమ్‌కంటె అధిక పరమాణు సంఖ్యగల.

transversal, a. & n. 1. (రేఖకు సంబంధించి) రేఖాసమూహమును ఖండించెడి. 2. n. తిర్యక్‌రేఖ. ~ITY n., ~LY[2] adv.

transverse, a. & n. 1. అడ్డముగానున్న, అడ్డముగా అమర్చిన, అడ్డముగా వ్యవహరించుచున్న, as ~ *artery, ligament, magnet* (ధ్రువములు చివరనుండక ప్రక్కలనున్న), *section, strain.* 2. n. తిర్యక్‌పేశి. ~LY[2] adv., transverso- comb. form.

transvest, v.t. (psychol.). ఇతర వస్త్రములను ధరించు, ముఖ్యముగా పురుషుడు స్త్రీ దుస్తులను స్త్రీ పురుషుని దుస్తులనుధరించు. ~ISM n.

‖ **tranter,** n. (dial.). బరువులను మోయువాడు; వీధులవెంట తిరిగి సరుకులనమ్మువాడు.

trap[1], n., & v.t. & i. 1. జంతువులను పట్టుకొనుటకు ఉపయోగించెడి బోను లేదా గొయ్యి లేదా వల; FLY[1], RAT[1], ~; (fig.) వ్యక్తిని వంచించుటకొరకయిన పన్నుగడ, యుక్తి, as *is always setting* ~*s for me, walked straight into the* ~*, is this* (ప్రశ్నార్థకాదులు) *a* ~? 2. గురిచూచి కొట్టుటకై ఆకస్మికముగా పక్షిపై వదిలెడి బంతి మొ. వానిని విసరెడి యంత్రవిశేషము; shoe ఆకారముతోనుండి వెనుకనున్న కమ్మితో బంతిని గాలిలోనికి పంపెడి కొయ్య పరికరము (ఇట్లు గాలిలోనికి పంపబడిన బంతి మరియొక కొననుండి బంతికొట్టు కర్రతో కొట్టబడును); ~*ball,* దీనితో ఆడబడెడి ఆట. 3. trap ఉపయోగింపబడినపుడు పునఃస్థాపిత ద్రవముచే వాయుప్రత్యాగమన ప్రవాహము నడ్డుపెట్టునట్లమర్చబడిన U- ఆకృతి లేదా ఇతర విభాగపు గొట్టము. 4. ‖ చక్రవాహన విశేషములు, e.g. *dog-cart.* 5. = ~*door.* 6. ‖ ~*-cellar,* నాటక రంగస్థల భూగర్భపుగది; ~*door,* నేలతలుపు లేదా కప్పుతలుపు లేదా గోడతలుపు, తప్పుడు తలుపు, (~*door spider,* తప్పుడు తలుపునొద్ద

సున్న గూడు పై భాగమునసున్న సాలె పురుగు); (fig.) దుస్తు మొ. వాని L ఆకారపు చిరుగు. 7. vb. జంతువును, (fig., వ్యక్తిని) బోనులోపెట్టు, కపటోపాయమున వలలోవేసి కొను; రూపకమునకు రూపకోపకరణములతో (రంగస్థలమును) సిద్ధపరచు; (అడవులలో పొదలలో) ఉచ్చులను పన్ను; trap లో (గాలిని) బంధించు; ప్రవాహాదులందు బోను మొ. వానిని ఉంచు; (ఆవిరికి సంబంధించి) గొట్టము మొ. వానిలో అడ్డుపడు.

trap[2], n. (min.). స్తంభాకృతి గల పగులుటకు సిద్ధముగానున్న (అగ్నిపర్వతపు) శిల. [Sw.]

trap[3], v.t. గుర్రపుటలంకరణ సామగ్రితో అలంకరించు.

|| **trap**[4], n. (Sc.). పై కెక్కుటకుపయోగించెడి నిచ్చెన.

trapan. See TREPAN[2].

trapes, traipse, n., & v.i. (colloq. & dial.). 1. శుభ్రము లేని స్త్రీ; అలసటతో కూడిన నడక. 2. v.i. (ముఖ్యముగా ఆడువారికి సంబంధించి) అలసటగా అడుగులను ఎత్తివేయుచు నడచు లేదా అతిప్రయాసతో నడచు, స్కర్టు మొ.వానిని నేలమీద జీరాడునట్లు (ఆడువారు) నడచు; ఆజ్ఞలపై తిరుగు.

trapez|e, n. వ్యాయామపు కసరత్తులకొరకు త్రాళ్ళచే అడ్డుగా వ్రేలాడకట్టబడెడి దండము(లు). ~IFORM a. [F]

trapezium, n. 1. సమలంబ చతుర్భుజము, రెండు భుజములు మాత్రము సమానాంతరములుగానున్న చతుర్భుజము. 2. (U.S.) విషమసమానాంతర చతుర్భుజము. [mod. L]

trapezoid, n. & a. 1. విషమసమానాంతర చతుర్భుజము. 2. (U.S.) సమలంబ చతుర్భుజము. 3. adj. విషమసమానాంతరచతుర్భుజ సంబంధమయిన, విషమసమానాంతర చతుర్భుజములోనున్న. ~AL a. [late Gk]

trapp|ean, a. స్తంభాకృతి గల పగులుటకు సిద్ధముగానున్న (అగ్నిపర్వతపు) శిలాస్వభావ సంబంధమయిన. ~OID, ~OSE[1], aa.

trapper, n. బొచ్చు (రోమముల) కొరకు జంతువులను బోను, వల మొ.వానిని పన్ని పట్టి వ్యాపారము చేయువాడు; గనులలో వాయుకవాటములను పరిరక్షించువాడు.

trappings, n. pl. ముఖ్యముగా అలంకరణకొరకయిన గుర్రపుజీను; (fig.) (పదవి మొ.వానికి సంబంధించి) భూషా సహాకారులు.

Trappist, n. Soligny-la-Trappe లో స్థాపింపబడిన మౌనవ్రతాదులను అవలంబించెడి Cistercian order సభ్యుడు.

trappistine, n. 1. Trappist మఠములో తయారయిన మద్యము. 2. (*T*~). Trappist మఠసంబంధి సన్న్యాసిని.

trapp|y, a. (colloq.). (ప్రధానముగా వస్తువులకు సంబంధించి) వంచించెడి, కపటమయిన. ~iNESS n.

traps, n. pl. (colloq.). స్వీయసామగ్రి, సామాను.

trash, n., & v.t. 1. విలువలేని లేదా పనికిరాని పదార్థము, చెత్త, ఉచ్ఛిష్టము; చెట్లు మొ.వాని తునుకలు, (W. Ind.) వంటకుపయోగించెడి చెరకు తుక్కు; చెత్త సాహిత్యము, తుక్కుసాహిత్యము; అసందర్భసంభాషణము; *cane-~*, చెరకు పిప్పి (ఇది ఇంధనముగా నుపయోగపడును); *~-house*, చెరకుపిప్పి మొ. వానిని నిల్వయుంచెడి ఇల్లు; *~-ice*, నీటితో కలిసిన మంచుముక్కలు; **white ~*, దక్షిణ రాష్ట్రములోని పేదవారయిన తెల్ల జనాభా. 2. v.t. చెరకు పై ఆకులను ఒలిచివేయు. ~ERY(1), ~i-NESS, nn., ~iLY[2] adv., ~Y[2]a.

trass, tarras, n. సిమెంటు పదార్థముగా లోగడ దిగుమతిచేసికొనబడెడి అగ్నిపర్వతపు మట్టి. [Du]

trattoria, n. ఇటలీలోని భోజనగృహము. [It.]

trauma, n. (pl. *~ta, ~s*). గాయముచే గాని లేదా బహిఃప్రాబల్యముచేగాని కలిగెడి దేహరోగస్థితి; (psych.) ఉద్వేగాఘాతము. ~tISM n. [Gk]

traumatic, a. & n. గాయములకు సంబంధించిన, గాయములకొరకయిన (మందు).

travail, n., & v.i. ప్రసవవేదన(పడు); బాధతోకూడిన లేదా శ్రమతోకూడిన యత్నము(చేయు).

travel, v.i. & t., & n. 1. ముఖ్యముగా దూరదేశములకు పయనించు, as *ordered to ~ for his health, spent his life in ~-ling*; వాణిజ్యపు పథికుడుగా వర్తిల్లు (*for* firm, *in* commodity); (యంత్రము లేదా భాగమునకు సంబంధించి) కదలు (*along* bar etc., *in* groove etc.); చింతితమయిన లేదా క్రమములోనున్న రీతిగా ఒక అంశము నుండి మరియొక యంశమునకు సంచరించు లేదా ప్రసరించు, as *his eye ~led over the scene, mind ~s over the events of the day*; (లేడి మొ. వానికి సంబంధించి) మేపుచు ముందుకుసాగు; నిర్దిష్టరీతిని లేదా నిర్దిష్ట వేగమున వెడలు, సాగు, కదలు, as *horse ~s slowly, light ~s faster than sound, ~s thousands of miles per second, train ~led 1,000 miles a day*; పయనించు, as *~led France from end to end*; (పశువుల మందలు మొ. వానిని) పయనింపజేయు; (p.p.) పయనించుటలో అనుభవముగల, as *is a ~led man*; *~ out of the record*, విషయమును విడిచి ప్రసంగించు; *~ling-cap, -dress*, etc., (పయనించుటకు వీలయిన రూపములోనున్న). 2. n. ముఖ్యముగా విదేశములలో పయనించుట, as *is much improved by ~, has returned from his ~s, is going to publish* (accounts of) *his ~s, cannot read books of ~* or *~s*; యంత్రభాగపు చలనము, వేగము, విధము, as *has extended, improved, the ~ of the valves*; (వ్యక్తి, దుస్తు మొ. వానికి సంబంధించి) *~-soiled, -stained, -worn*, etc. (ప్రయాణఫలితముగా).

traveller, n. కృదర్థములలో; ముఖ్యముగా చలనయంత్రముల విధములు (కమ్మీలపై పై భాగమున కదలుచు తిరిగెడి క్రేను); = COMMERCIAL ~; FELLOW-~; *tip* person *the ~*, వంచించు, అసత్యములు చెప్పు; *~'s tale*, కట్టుకథ, కల్పితానృతము; *~'s joy*, ఆకుపచ్చ తెల్లని పువ్వులుగల ప్రాకెడి గుల్మము.

travelogue, n. సాహస యాత్రాదుల సోదాహరణ లేదా సచిత్ర ఉపన్యాసకథ, ఇట్టి కథ(లు) గల రచన.

traverse, a., n., & v.t. & i. 1. (arch. in gen. use)=TRANSVERSE; (her.) ఒక ప్రక్కనుండి ఇంకొకప్రక్కకు డాలును వక్రముగా త్రిప్పు; *~sailing*, (వంకరటింకర మార్గముపై). 2. n. వస్తువు, ముఖ్యముగా మరియొకదానిని దాటి అడ్డముగానుండెడి నిర్మాణభాగము; (fortif.) సురక్షితాచ్ఛాదిత మార్గముగల పిట్టగోడ రూపములోనున్న మట్టిపని, తుపాకి మందుగుండు సామగ్రి నడ్డుకొనుటకు వీలుగానున్న ┐, ┌─┘ ఆకారము గల ట్రెంచి; చర్చి మొ. వానిలో నొకప్రక్కనుండి మరియొకప్రక్కకు ఉన్న గాలరీ; (geom.) తిర్యక్ రేఖ; సర్వే పక రేఖ: (naut.)

విరుద్ధవాయువులు కారణముగా లేదా విరుద్ధ ప్రవాహములు కారణముగా ఓడచే తీసికొనబడిన వంకరటింకర దారి (*work, solve, a* ~, ఇట్లు పయనించిన దూరమును సరి మార్గములో ఎంతదూరమగునో లెక్కకట్టు); యంత్రభాగపు ప్రక్కచలనము; ఎత్తైన చోటున కడ్డముగా ఒక అధిరోహణ లేదా అవరోహణ కరణీయ రేఖనుండి మరియొక రేఖకు ప్రక్కగా పోయెడి గమనము, ఇట్టి యవసరముగలచోటు; (law) అస్వీకారము, ముఖ్యముగా యథార్థవిషయపు ఫిర్యాదునకు సంబంధించి; ‖ (arch.) స్థితిని భంగపరచుట; కావలసిన దిశకు తుపాకిని త్రిప్పుట; ~-*table*, నావికులు ఓడప్రయాణపు వక్ర దూరమును ఋజుదూరముగా మార్చుట కుపయోగించెడి పట్టిక, యంత్రము మొ. వానిని ఒకవైపు పట్టాల వరుసనుండి మరియొక వైపునకు మార్చుటకు అనువుగా కట్టిన వేదిక. **3.** vb. పయనించు లేదా అడ్డుగా పరుండు, as *must* ~ *a vast extent of country, district* ~*d by canals, wall* ~*d by beam*; పైకెక్కుటలో అడ్డుదిడ్డముగా తిరుగు; (fig.) (విషయమును) సమగ్రముగా పరిశీలించు, విచారించు; (తుపాకి) త్రిప్పు; ప్రమానును (అడ్డముగా) సమము చేయు; తిరస్కరించు, ముఖ్యముగా వాదములో; (పన్నుగడను, ఉద్దేశమును) భంగపరచు, వ్యతిరేకించు; (దిక్సూచి మొ. వానికి సంబంధించి) అడ్డముగానడచు; *traversing pulley*, (దానికాధారమయిన త్రాడు మొ. వానిపై తిరిగెడి).

traverser, n. కృదర్థములలో; ముఖ్యముగా రైల్వే పారావాహక వేదిక (ఇంజను మొ. వానిని ఒక రైల్వేమార్గమునుండి సమానాంతరముగానుండు మరియొక రైలుమార్గము లోనికి మార్చునపు డుపయోగించెడి పారావాహక వేదిక).

travertin(e), n. సచ్ఛిద్రమయిన తెలపసుపు వన్నెగల సున్నపురాయి.

travesty, v.t., & n. **1.** (విషయము మొ. వానిని ఉద్దేశపూర్వకముగాగాని ఉద్దేశ రహితముగగాని) ప్రసంగించి హాస్యాస్పదము చేయు; (వ్యక్తికి లేదా వస్తువునకు సంబంధించి, ఉదా. సాహిత్యగ్రంథము) మరియొకదాని హాస్యాస్పదానుకరణము చేయు. **2.** n. అట్టి వ్యవహారము, అనుకరణము (*of*). [F]

trawl, v.t. & i., & n. **1.** (నీటిలో ఈడ్చుచు చేపలనుపట్టు వలను) ఈడ్చు, ఒకరకపు వలలో చేపలనుపట్టు. ~ING[1] n. **2.** n. (Also ~-*net*), పడవలో నీటిఅడుగున లాగబడుచు కొయ్యదూలముచే లేదా వేరువిధముగా తెరవబడిన నోరుగల పెద్దవల; *(also ~-*line*), ఎరతగిలించిన గాలములకు ఆధారముగానున్న చేపలను పట్టెడి పెద్ద పగ్గము; ~-*anchor*, (అట్టి పగ్గపులంగరు); ~-*boat*, (అట్టి పగ్గమునుంచెడి లేదా పెద్దవలను లాగెడి పడవ).

trawler, n. ఒకరకమగు పెద్ద వలచే చేపలు పట్టువాడు; ఒకరకమగు పెద్ద వలను లాగెడి పడవ.

tray, n. ముఖ్యముగా, చిన్న వస్తువుల నుంచుటకు లేదా తీసికొనిపోవుటకు ఉపయోగించెడి కొయ్యతో గాని, లోహముతో గాని చేయబడిన బల్లపరుపుగాను ఎక్కువ లోతులేని పాత్ర, as *tea-*~, *pen-*~, *developing-*~ (ఛాయాంకనమునందు); మేజాపై ఉత్తర ప్రత్యుత్తరములకొరకున్న లోహ సంబంధమయిన లేదా ఇతర సంబంధమయిన పాత్ర, as *in, out,* -~; పెద్ద పెట్టెలో మూత లేకుండ ఎక్కువ లోతులేని సొరుగు. ~FUL n.

treacherous, a. విశ్వాసఘాతుకమయిన, నమ్మకమును వమ్ముచేసెడి, వంచన చేసెడి; నమ్మదగని, మోసముచేసెడి, మాయమైన, as ~ *memory*, ~ *ice*. ~LY[2] adv., ~NESS, treacherY[1], nn.

‖ **treacle**, n. పంచదార తయారీలో ఏర్పడిన అస్ఫటికీకృత పాకము; (loosely) = MOLASSES; పంచదారకు బదులుగా ఉపయోగించెడి ద్రవవిశేషములు, e.g. ఖర్జూరసము. treaclY[2] a.

tread, v.i. & t. (*trod*, arch., *trode*; *trodden*), & n. **1.** నడచు, అడుగుపెట్టు, as *do not* ~ *on the grass, trod on a snake*; ~ *lightly*, (fig.) సున్నితవిషయము గూర్చి జాగ్రతగా వ్యవహరించు; *where no foot may* ~, *where angels fear to* ~; ~ *in* person's (*foot*) *steps*, (fig.) ఒకని నాదర్శముగా అనుసరించు; ~ *on* person's *corns* or *toes*, (fig.) ఆగ్రహముపుట్టించు; ~ *on the heels of*, (lit., & fig. సంఘటన మొ. వానికి సంబంధించి) సన్నిహితముగా వచ్చు లేదా వెంటవచ్చు; ~ or *seem to* ~ *on air*, (ఆనందముచే మైమరచిన వ్యక్తికి సంబంధించి), ~ *on* or *as on eggs* (యుక్తి కావలసిన పరిస్థితిలోనున్న వ్యక్తికి సంబంధించి), (అడుగుపెట్టు, fig. అధికారములో అడుగుపెట్టు); ~ *on the neck of* person, ~AWRY. **2.** కాళ్ళతో త్రొక్కు లేదా అదుము, as ~*s a perilous path, trod the room from end to end*, ~ *grapes* (ద్రాక్షాసవము చేయుటలో), *wine*. **3.** నడచుట మొ.వాని నొనర్చు, as *trod a dozen hurried paces*, ~ *a measure* (నాట్యములో). **4.** (కోడిపుంజుకు సంబంధించి) కోడిపెట్టతో సంభోగించు, పుంజు పెట్టను త్రొక్కు. **5.** ~ *down*, కాళ్ళతో నణగద్రొక్కు, నాశము చేయు, as ~ *down the earth round the roots*, ~ *down Satan under our feet*; ~ *in*, కాళ్ళతో మట్టి మొ.వాని లోనికి త్రొక్కు; ~ *out*, (నిప్పును, fig. తిరుగుబాటు మొ.వానిని) ఆర్పివేయు, fig. అణచివేయు; (ద్రాక్షాసవమును) కాళ్ళతో త్రొక్కి పిండు, (ధాన్యమును) కాళ్ళతో త్రొక్కి పొట్టుతీయు; ~ *the stage* or *boards*, నటుడగు, నాటకరంగమున కనబడు; ~ *under foot*, (fig.) నాశనము చేయు, అనాదరము చూపు; ~ *water*, లోతు నీటిలో నిలువు స్థితిని నిలుపుకొను. **6.** n. నడకతీరు, నడక ధ్వని, as *recognized his heavy* ~, *approached with cautious* ~. **7.** (మగపిట్ట) సంభోగము. **8.** (Also ~-*board*), మెట్టు లేదా మెట్లపై భాగము, త్రొక్కుడు యంత్రపు ప్రతిపోషనము. **9.** అరుగుదలనుండి కాపాడుటకు లేదా శబ్దము కాకుండ నుంచుటకు మెట్టుపై నుంచబడెడి లోహపుముక్క లేదా రబ్బరు. **10.** నేలను లేదా ఇనుపపట్టలను ఆనెడి చక్ర భాగము, చక్రము లానెడి ఇనుపకమ్మి భాగము. **11.** పాదమానెడి ఊతకోలభాగము. **12.** నేలనానెడి బూటు అడుగుభాగము. **13.** సైకిలుపెడళ్ళ మధ్యదూరము. **14.** కోడిపిల్ల బీజము (పూర్వము పొదుగబడిన కోడిగ్రుడ్లయందు మాత్రమే యుండినట్లుగా తలపబడెడిది). **15.** ~*mill*, ముఖ్యముగా పూర్వకాలమున ఖైదులలో శిక్షగా ఉపయోగించెడి మనుష్యునిచే లేదా గుఱ్ఱము మొ. వానిచే త్రొక్కబడెడి గతియంత్రసాధనము, (fig.) ఏకప్రకారదినక్రమము; ~-*wheel*, త్రొక్కుడు పరికరము లేదా దీనిని పోలిన పరికరము.

treadle, n., & v.i. 1. కాలితో త్రొక్కి యెడుచు యంత్రమునకు గతి కల్పించెడి మీట, e.g. కుట్టు మిషను, సైకిలు మొ.వి. ~-machine, -press, కాలిచే త్రొక్కబడెడి మీటచే పనిచేసెడి అచ్చు యంత్రము. 2. v.i. కాలిచే త్రొక్కబడెడి మీట పనిచేయు. treadlER[1] n.

treason, n. 1. (Also *high* ~). రాజద్రోహము (e.g.) రాజమరణమును కోరుట, రాజవ్యతిరేకముగా యుద్ధముచేయుట, రాజశత్రువుల నంటిపెట్టుకొని యుండుట, రాజపత్నిని లేదా రాజు వారసుని చంపుట, రాజపత్నిని రాజకుమారిని లేదా రాజవారసుని భార్యను చెరచుట, అధ్యక్షుని, న్యాయాధికారిని చంపుట, రాజప్రతినిధి రాజసభల అంగీకారములేకుండ 18 సంవత్సరముల లోపుగా నున్న సంపూర్ణాధికారములతో అభిషిక్తుడు కాని రాజును వివాహముకై ప్రోత్సహించుట. 2. (కారణమునకు, మిత్రుడు మొ. వారికి) విశ్వాసభంగము, అనురాగము (*to* cause, friend, etc.). 3. *Constructive* ~, (ఇట్టిదిగా ఉద్దేశింపబడనప్పటికి తలపబడ నప్పటికి రాజద్రోహముతో సమానముగా చట్టములో పేర్కొనబడినది); MISPRISION[1] *of* ~; ‖ ~*-felony*, రాజును పదభ్రష్టుని చేయు యత్నము, ప్రమాణముల మార్పుకై యుద్ధముచేయు యత్నము, పార్లమెంటును బెదరించు యత్నము, విదేశీ దండయాత్రను పురికొలుపు యత్నము. ~OUS a.

treasonab|le, a. రాజద్రోహపు నేరమయిన, రాజద్రోహ దోషమయిన. ~leNESS n., ~LY[2] adv.

treasure, n., & v.t. 1. మణులు రత్నములు మొ. వానితో నున్న కోశము, ధనరాశి, సంచితద్రవ్యము, as *buried* ~, *had amassed great* ~ or ~*s*, *a voyage in quest of* ~, (ఇప్పటి వ్యవహారమునలేదు); అరుదుగా లభించెడి వస్తువు, కర్మకౌశలా మూల్యవస్తువు, సంసర్గాదులచే అమూల్యమయిన వస్తువు, as *art* ~*s*, *absorbed in his latest* ~, (పుస్తకము, చిత్రము మొ.వి); (colloq.) ప్రియవ్యక్తి, ముఖ్యముగా పసిబిడ్డ, as (voc.) *my* ~; (colloq.) మిక్కిలి సమర్థుడైన వ్యక్తి లేదా సంతృప్తికరవ్యక్తి, ఉదా. నౌకరు, సేవకుడు, as *the girl is a perfect* ~. 2. v.t. విలువైనదిగా విలువయుంచు (usu. *up*); విలువైనదిగా గ్రహించు, తలచు, (వ్యక్తి మాటలు, చూపులు మొ.వానిని) జ్ఞప్తియందు నిక్షిప్తమొనర్చు (usu. *up*). 3. ~*-city* (bibl.), ఆహారసామగ్రి, మందుగుండు సామానుగల నగరము; ~*-house*, నిధులున్న చోటు, (fig.) విలువయిన వస్తువులున్నచోటు; ~*trove* [see TROVER], యజమానుడెవరో తెలియకుండ కప్పిపెట్టబడి కనుగొనబడిన బంగారము మొ.వి.

treasurer, n. సమాజము, కంపెనీ, క్లబ్బు మొ. వాని నిధుల యధీనముగల వ్యక్తి; కోశాధికారి; *Lord High T*~ (hist.), రాజ్య ప్రముఖ కోశాధికారి; ‖*T*~ *of the Household*, Lord Steward కు తరువాతి అధికారి. ~SHIP n.

treasury, n. 1. కోశాగారము, బొక్కసము, ఖజానా, (fig.) విజ్ఞానాగారముగా తలపబడు గ్రంథము, వ్యక్తి మొ. 2. ప్రభుత్వ, ప్రజల రాబడులుంచబడెడి చోటు; దేశపు ప్రజల రాబడులను నిర్వహించెడి శాఖ, దీని అధికారులు; ‖*T*~ *Board, Lords* (*Commissioners*) *of the T*~, బ్రిటిషుప్రజల రాబడుల నధీనమున నుంచుకొనెడి సభ, viz. ప్రధానమంత్రి; *T*~ *bench*, ప్రజాప్రతినిధుల సభలో (House of Commons) ప్రధానమంత్రి తదితర మంత్రివర్గ సభ్యులు కూర్చుండెడి స్పీకరు కుడివైపున అగ్రభాగమున నుండెడి బెంచి. 3. ‖ ~*bill*, ఎక్కువ పాటదారునకు అమ్మిన ప్రభుత్వ తాత్కాలిక అవసరములకుగాను ధనసముపార్జన మొనర్చుటకు ప్రభుత్వముచే హామీఈయబడిన బిల్లు; ~*note*, = CURRENCY*note*,* ప్రభుత్వము వారి కాకితలు బదులుగా ట్రెజరీచే విడుదల చేయబడిన నోటు; *T*~ *warrant* (Exchequer చే బట్వాడా చేయబడిన మొత్తముల కొరకు ట్రెజరీచే విడుదలచేయబడినది).

treat, v.t. & i., & n. 1. ప్రవర్తించు, as *how did they* ~ *you?*, ~*ed me abominably*; *kindly*, *as if I were a child*, *better* ~ *it as a joke*. 2. (వ్యక్తిని, వస్తువును) చికిత్స చేయు, అభిచరించు మొ., as ~*ed him for smallpox*, *how would you* ~ *a sprained ankle?*, *must next be* ~*ed with sulphuric acid*. 3. సాహితీ విషయమును లేదా కళా విషయమును అభివ్యక్తీకరించు. 4. (వ్యక్తికి) ఆహారపానీయములు లేదా విందువినోదములు తన ఖర్చుతో నిచ్చు, as *I will* ~ *you all*, *think you might* ~ *me to an ice*, *a theatre*, (ఎన్నిక ప్రతినిధికి సంబంధించి) ఆహారాదులను ఎన్నుకొనువారికి ప్రభావితుల చేయుటకు ఇచ్చు లేదా ఇప్పించు. ~ING[1] n. 5. (వ్యక్తితో)సమాధానపడు (*with* person); ~ *of*, (విషయమును) చర్చించు. 6. n. అధికసంతోషము నొసగు వస్తువు, as *pantomime is a great* ~ *to him*, *what a* ~ *it is not to have to get up early*; ఆనందదాయక వినోదము, as *school*-~, (ముఖ్యముగా ఆదివారమునాడు) బడిపిల్లలు జరుపుకొను వినోదయాత్ర మొ.వి; *stand* ~, వేడుక ఖర్చు భరించు. ~ABLE a., ~ER[1] n.

treatise, n. నిర్దిష్టవిషయమును క్రమపద్ధతిలో నిర్వహించెడి సాహిత్యగ్రంథము, పుస్తకము.

treatment, n. ఒక వ్యక్తి యెడల లేదా వస్తువునెడల వ్యవహరించు (నడచుకొను విధానము), as *received strange* ~ *from him*, *must vary the* ~, *is now ready for* ~ *with an acid*.

treaty, n. దేశముల మధ్య జరిగెడి ఒప్పందము; (చేయుట మొ.వానికి) వ్యక్తుల మధ్య జరిగెడి ఒప్పందము, (*to* do etc.); *be in* ~ *with*, (కొనుగోలు మొ.వాని కొరకు వ్యక్తితో బేరమాడుట), (person *for* purchase etc); ~ *port*, విదేశీ వర్తకమునకు (ఆటంకము లేకుండగ) తెరవబడి యుండుటకుగాను ఒడంబడిక ద్వారా కట్టుబడి యుండెడి దేశమునందు గల రేవు.

treble, a. & n., & v.t. & i. 1. త్రివిధమయిన; trebLY[2] adv.; మూడురెట్లు (మొత్తము మొ.వి, as *the enemy had* ~ *our numbers*); (ముఖ్యముగా బాలుని స్వరమునకు లేదా బాలునకు సంబంధించి) = SOPRANO; ~ *chance*, కాలి బంతి యాటకు సంబంధించిన గెలుపును లెక్కగట్టుటకు అవలంబించు విధానము. 2. n. 5 to 0 అనురీతి లెక్కింపబడి గెలుపును ప్రకటింపబడిన ఆట; = SOPRANO. 3. vb. మూడురెట్లగు, మూడురెట్లు చేయు, as *has* ~*d its value*, *its value has* ~*d*.

trebuchet, trebucket, n. (Hist.) రాలు మొ. వానిని విసరుటకు ఉపయోగించెడి సైనికుల ఇంజను; తేలికవస్తువుల తూచుటకు ఉపయోగించెడి ఒరగెడి త్రాసు; చిన్నపిట్టలు మొ. వానిని పట్టుటకు ఉపయోగించెడి ఒక రకమయిన బోను.

trecent|o, n. ఇటలీ కళాసాహిత్యములలో పదునాల్గవ శతాబ్దము. ~IST(2,3) n [It].

tree, n., & v.t. 1. చెట్టు, వృక్షము, కలప, e.g. AXLE, BOOT[1], ROOF, SADDLE, SWINGLE,-~, CROSS-TREES; (arch.) ఉరిమ్రాను, ఉరికంబము, సిలువమ్రాను (ముఖ్యముగా క్రీస్తునిగూర్చి వేసిన సిలువ); CHRISTMAS~; (math.) శాఖారేఖా చిత్రము; *family* or GENEALOGICAL ~; *up a* ~, (fig.) చిక్కుకొనిన, ఏమియు తోచని స్థితిగల, కలవరపడిన; *at the top of the* ~, ఒకని వృత్తిలో అత్యున్నత స్థానము నందిన. 2. ~*agate*, (చెట్టుపోలిన గుర్తు లున్న); ~*calf*, పుస్తకమునకు చెట్టుబొమ్మ లున్న బైండింగు; (~*-creeper*, చిన్నపిట్టల రకములు); ~*-fern*, చెట్టంతఉన్న ఫెర్న్ మొక్క; ~*-frog*, (pop. name for) ~*-toad*; ~*-goose*, = BARNACLE[2](1); ~*-milk*, పాలకు బదులుగా సింహళములో ఉపయోగించెడి చెట్టుద్రవము; ~*nail*, కర్ర మేకు; ~ *of heaven*, ఆసియాలోని దుర్గంధ పుష్పభరితవృక్షము; ~ *of knowledge of good & evil* (*Gen.* iii); ~ *of liberty*, (స్వేచ్ఛకొరకు కంకితము చేయబడిన మరియు బహిరంగ ప్రదేశమున నుంచబడిన); ~ *of life* (*Gen.* ii. 9); ~*-toad*, చెట్లు మొ. వానిని ఎక్కుటకు వీలయిన జిగురుతోకూడిన కాలివ్రేళ్ళుగల పెద్దకప్ప. ~LESS a., ~lessNESS n. 3. v.t. (జంతువును, fig. వ్యక్తిని) చెట్టుపై ఆశ్రయము తీసికొనునట్లు బలవంతముచేయు; బూటువలె చెట్టుపై నాకృతిచేయు.

trefoil, n. & a. వివిధ వర్ణములు మూడాకుల దళములుగల వృక్షవిశేషము; అట్టి ఆకులుగల మొక్కలజాతులు; రేఖాచిత్రము మొ. వానిలో త్రిపత్రాలంకారము; త్రిపత్రకమువలె అమర్చబడిన (వస్తువు). ~ED[2] a.

trehala, n. టర్కీ పర్షియాలలో పిసినికాయ ఆకృతిలో పురుగువలన విసర్జింపబడిన గంజి పంచదార బంకకలిసినట్లున్న పదార్థము.

trek, v.i., & n. 1. (ఎద్దులకు సంబంధించి) వాహనమును (బండి మొ. వానిని) లాగు, బరువులాగు; ఎద్దుబండిపై పయనించు; వలస పోవు; మెల్లగా ముందుకుసాగు. 2. n. అట్టి ప్రయాణము, ప్రయాణములో ఒక్కొక్క మజిలీ, కలిసికట్టుగా వలసపోవుట. ~kER[1] n. [Du.]

trellis, n., & v.t. 1. (Also ~*-work*), కొయ్యబద్దలతో ఐమూలగా మేకులతోకొట్టబడి అల్లిన తడిక, శీగలచే లోహముచే నిర్మిత మయిన అట్టి అల్లికపడిక; అల్లికతడికతో నిర్మితమయిన వేసవిగృహము వడి మొ.వి. 2. v.t. (ద్రాక్షతీగలు మొ. వానిని) అల్లిక తడికచే ఆదుకొను.

trembl|e, v.i., & n. 1. భయము కలత శారీరక బలహీనత మొ. వానిచే అసంకల్పితముగా వణకు, as *he* ~*ed with anger, voice* ~*ed with excitement, hands* ~*e from oversmoking* etc.; (fig.) తీవ్రాందోళన భయము అనిశ్చిత పరిస్థితి మొ. వాని స్థితినందు, as *I* ~*e to think what has become of him,* ~*e at the thought, no cause to* ~*e before his judge, hear &* ~*e, I* ~*e* (భయపడితిని) *for his safety, in* ~*ing uncertainty*; వణకు రీతిలో కదులు, as *leaves* ~*e in the breeze,* ~*ing* POPLAR; (fig.) *his fate, life,* etc., ~*es in the balance* (క్లిష్ట పరిస్థితికి చేరు, అత్యంతాపాయములోనుండు). ~eMENT n. (poet., rare), ~ingLY[2] adv., ~Y[2] a. 2. n. వణకుట, వణకు, as *there was a* ~*e in her voice,* (colloq.) *was all of a* ~*e,* (నఖశిఖపర్యంతము వణకుట); (pl.) వణికెడి (ముఖ్యముగా పశుసంబంధమైన) రోగవిధములు.

trembler, n. కృదర్థములలో; విద్యుత్ప్రవాహమును విడచుటకు గాని, నిరోధించుటకు గాని ఉపయుక్తమగు స్వయంప్రవర్తక కంపకము; విద్యుద్ఘంట.

tremellose, a. (bot.). సాంద్రద్రవ్యము వంటి సాంద్రద్రవ్యము వలె కదిలెడి. [mod. L]

tremendous, a. భయంకరమయిన; గెలిచెడి, అణచెడి, (colloq.) ఆలోచింపదగినంత, as *a* ~ *explosion, revolution, makes a* ~ *difference, a* ~ (పెద్ద) *bluebottle.* ~LY[2] adv., ~NESS n. [L]

tremolando, adv. (mus.). వణకుచు, కంపించుచు. [It.]

tremolant, -ulant, n. కంపన పుట్టించుటకు ఉపయోగించెడి ఆర్గాన్ వాద్యసాధనము. [It.]

tremolo, n. (mus.). కొన్ని వాద్యములు మొ. వానిలో ఉత్పన్నమగు కంపన శార్యము; పాడునపుడు కలిగెడి కంపన గుణము. [It.]

tremor, n. (ఆకునకు, శరీరావయవమునకు, కంఠస్వరమునకు, వ్యక్తికి సంబంధించి) వణకుట, కంపనము; (భయ సంతోషాదులకు సంబంధించి) పులకరింత, జలదరించుట; *earth* ~, చిన్న భూకంపనము; *intention* ~, (ఏదో చేయ సంకల్పించినపుడు శరీర భాగమందు కలిగెడి ప్రకంపము); *metallic* ~, లోహపు కార్మికులకు కంపముతో వచ్చెడి పక్షవాతము. ~LESS a.

tremulous, a. వణకెడి, కంపించెడి, as ~ *leaves, voice, hand;* ~ *line,* (వణకెడి చేతితో గీయబడిన); పిరికియయిన, భయపడెడి, చంచలమయిన, అటునిటు (ఆలోచనతో)ఊగెడి. ~LY[2] adv., ~ NESS n.

trenail. Var. of TREE*nail.*

trench, v.t. & i., n. 1. (నేలలో) కందకము త్రవ్వు; (పొలము మొ. వానిలో) గోతులు త్రవ్వి మట్టిని పైకి తీయు; (కొయ్య మొ. వానిలో) చారలు పడునట్లు గాడి చేయు: త్రవ్వి దారి చేసికొను, (*down, along* etc.); (వ్యక్తి హక్కులు, ఏకాంతము మొ.వాని విషయమై) జోక్యము చేసికొను (*up*) *on*; (భిన్నముతావలంబనము, అశ్లీలత మొ.వానికి) ఉన్ముఖమగు, (*up*) *on.* ~er n. 2. n. లోతయిన అగడ్త, కందకము; (mil.) 7 అడుగుల లోతును పిట్టగోడయు గల కందకము, as *open* (త్రవ్వ మొదలిడు) *the* ~*es, mount the* ~*es.* 3. ~*-cart,* కందకాలలో ఉపయోగింపబడెడి పొట్టి చక్రములు గల చేతిబండి; ~ *coat,* కందకములలో ధరింపబడెడి దళసరియైన కోటు; ~ *fever,* కందకములలో నున్న సైనికులకు పేలవల్ల సంక్రమించెడి జ్వరవిశేషము; ~ *foot,* నీటిలో ఎక్కువ సమయ ముండుటవలన పొక్కు మొ.వానితో కూడిన పాదముల తేదా కాళ్ళ జబ్బు (తెగులు); ~ *mortar,* కందకములలో ఉపయోగించుటకై తక్కువదూరము నుండి వినరివేయబడు మిక్కిలి ప్రేలెడి ఫిరంగి.

trenchant, a. వాడియైన, పదునైన, as ~ *sword, blade* (now rare in lit. sense); (fig., శైలి, భాష, సిద్ధాంతము మొ.వానికి సంబంధించి) లోనికి చొచ్చుకొనిపోయెడి, తీక్ష్ణమైన, నిశ్చయమయిన, బలముగల. trenchANCY n., ~LY[2] adv.

trencher[1]. See TRENCH.

trencher[2], n. మేజాపై రొట్టెను కోయుటకు ఇప్పుడు ముఖ్యముగా నుపయోగించెడి కొయ్యపళ్ళెము; (arch.) భోజనసౌఖ్యములు

(ముఖ్యముగా విశేషణముగా లేదా సమాసముగా, as ~ *companions*, ~-*valiant*; *good*, *poor*, etc., ~ *man*, అధికముగా, అల్పముగా మొ. తినువాడు); ~ *cap*, కళాశాలలో వాడెడి చతురస్రపు టోపి; ~-*fed*, (వేట కుక్కలకు సంబంధించి) వేటగాండ్రెవరికివారు పెంచెడి (వేటకుక్క).

trend, v.i., & n. **1.** నిర్దిష్టమయిన సాధారణ మార్గములో పోవు, నిర్దిష్ట మార్గమునుండి తొలగు లేదా నిర్దిష్ట సరణిలోపోవు, as *coast* ~*s* (*towards the*) *south*; (fig.) ముఖ్యముగా నిర్దేశింపబడిన, సాధారణ ప్రవృత్తిగల (towards etc.). **2.** n. (fig. సంఘటనలు అభిప్రాయము మొ. వానికి సంబంధించి) సాధారణ నిర్దేశము మరియు ప్రవృత్తి.

trental, n. చనిపోయినవారి (ఆత్మశాంతి)కి వరుసగా 30 రోజులు జరిపెడి ప్రార్థనలు.

trente-et-quarante, n. = ROUGE[1]-*et*-*noir*. [F,=30&40]

trepan[1], n., & v t. **1.** మెదడుబాధను తగ్గించుటకు పుర్రెలోని ఎముకముక్కను తీసివేయుటకు ఉపయోగించెడి శస్త్రవైద్యుని స్థూపాకారపు రంపము. **2.** v.t. శస్త్రవైద్యుని క్రకచ విశేషముతో (పుర్రెను) దొలుచు, రంధ్రముచేయు. **trepanATION,** ~**nING[1],** nn.

trepan[2], v.t. వలలోవేయు, వంచించు, మోసగించు (*into*, *from*, place etc., *into doing*).

trepang, n. చీనాలో సూపులోవేసెడి తినదగిన సముద్రపు పురుగు. [Malay]

trephine, n., & v.t. **1.** మధ్యలో మార్గదర్శక సూచిగల, నిపుణముగా కపాలపు ఎముకముక్కలను కోయుటకు అభివృద్ధి పరుపబడిన స్థూపాకారపు రంపము. **2.** v.t. దీనితో (పుర్రెను, కనుగ్రుడ్డును, వ్యక్తిని) శస్త్రముతోకోయు. **trephinATION** n.

trepidation, n. భయము, తడబాటు; అవయవముల వణకు, ఉదా. పక్షవాతములో; (hist.) క్రాంతివృత్తపు టాందోళనము. [L]

trespass, v.i., & n. **1.** అతిక్రమించు, మేర మీరు (*on*, *upon*, భూమిహక్కులు మొ.వాని నతిక్రమించు; ~ *on* one's *preserves*, fig., స్వవిషయమున జోక్యము కలిగించుకొను); (ముఖ్యముగా నుశీల సూత్రముల) స్వీయమైన హక్కులను ఉల్లంఘించు, as *shall* ~ *on your hospitality*; (వ్యక్తిని, చట్టమును, సూత్రమును, హక్కులను) అతిక్రమించు, మీరు (*against*), as *forgive them that* ~ *against us*. ~ER[1] n. **2.** n. చట్టోల్లంఘన లేదా హక్కు ఉల్లంఘన; (law) సాధారణ దోషము, దేశద్రోహము కాని చిన్ననేరము; ఉల్లంఘించుట, అతిక్రమించుట, మేరమీరుట; ఇతరుల భూమికి నష్టము కలుగునట్లుగా అతిక్రమించుట; (also *action of* ~), అక్రమ ప్రవేశ నష్టపరిహారమునకై యొనర్చెడి దావా; ~.*offering*, మోజస్ కట్టడిని మీరినందులకు ప్రాయశ్చిత్తముకొరకు జరుపు బలి.

tress, n., & v.t. **1.** ఉంగరమువలె చుట్టుకొనిన మానవ కేశపాశము, ముఖ్యముగా స్త్రీయొక్క లేదా బాలికయొక్క తలకు సంబంధించిన యిట్టిది; (pl.) ముఖ్యముగా స్త్రీయొక్క లేదా బాలికయొక్క తలజుత్తు. ~ED[2], ~Y[2], aa. **2.** v.t. (కేశములను) ఉంగరములుగా అమర్చు (chiefly in p.p.).

trestle (sl), n. మేజా లేదా కొయ్యపలక మొ. వాని క్రింద వాని కాధారముగా నుండెడి అడ్డుకర్ర కోళ్ల చట్రము; (also ~-*work*) వంతెన మొ. వానికి ఆధారముగా నుండెడి కొయ్య లేదా లోహపుచట్రము; (naut., also ~-*tree*), పై తెరచాప కొయ్య మొ. వాని కాధారముగా క్రింద జంట స్తంభములపై అమర్చబడెడి రెండు కొయ్యలలో నొక క్రింది తెరచాప కొయ్య.

|| **tret,** n. (hist.) రవాణాలో నష్టమయ్యెడు కొలది సరుకుకై కొనుగోలుదార్లకు పూర్వమీయబడెడి అధిక భారపు అలవెన్సు.

trevet. See TRIVET.

|| **trews,** n. pl. ముఖ్యముగా స్కాట్లండులోని పటాలపు కొందరు సిపాయిలు ధరించెడు ఉన్ని పరాయి. [Ir.]

trey, n. మూడు చుక్కలుగల పేక, పాచిక.

tri-, pref. comb. form మూడు, మూడు సార్లు, మూడవ, as ~*adelphous*, త్రిసంఘి; ~*androus*, త్రిపుంకేసరి; ~*apsidal*, త్రిసద్భిక; ~*basic*, త్రిక్షారకి, క్షారముచే స్థానభ్రంశము నొందింపబడిన మూడు పరమాణువులు గల; ~*brachial* మూడు మొనలుగల పరికర విశేషము, ముఖ్యముగా చెకుముకి రాయి పనిముట్టు; ~*capsular* (bot., zool.), (ప్రతి పుష్పమునకుమున్న) త్రిగుళికాకారపు; ~*carpous*, మూడు పండ్లుగల లేదా మూడు అండకోశములు గల; ~*centenary*, = TER-CENTENARY; ~*chloride*, మూడు క్లోరిన్ పరమాణువులతో కూడిన మూలక సంయోగ పదార్థము; ~*chord* a. & n., మూడు తంత్రులుగల (వాద్యము. త్రితంత్రి), (పియానోకు సంబంధించి) ప్రతి స్వరమునకు మూడు తంత్రులు గల; ~*chromatic*, మూడు వర్ణములుగల (~ *chromatic photography*, THREE-*colour process*), (కంటికి సంబంధించి) ఎరుపు, ఆకుపచ్చ, ధూమ్రవర్ణము అను మూడు రంగులను గ్రహించెడి శక్తిగల, త్రివర్ణగ్రాహి, ~*chromatism* n; ~-*corn*, మూడు కొమ్ములుగల (n., also ~*corne*), పైకి మడచియున్న మూడు మూలలుగల టోపి; ~*corporal*, ~*corporate*, (her.) మూడు శరీరములు ఒక తలగల; ~*cotyledonous*, మూడు బీజదళములుగల; ~*crotic*, (నాడికి సంబంధించి) మూడు స్పందనలుగల; ~*cuspid*, త్ర్యగ్రమయిన, ముమ్మొనలుగల. as ~*cuspid valve* of heart, ~*cuspid murmur* (హృదయత్ర్యగ్రకవాటపు అస్తవ్యస్త స్థితివలన కలుగు మర్మర ధ్వని); ~*dactyl*(*ous*), త్ర్యంగుళి, మూడు చేతి లేదా కాలివ్రేళ్లుగల; ~*dentate*, మూడు పండ్లు (దంతములు) గల లేదా మూడు వాడియైన కొనలుగల; ~*digitate*, = ~*dactyl*; ~*dimensional*, మూడు పరిమాణములుగల, త్రిపరిమాణకమయిన; ~*facial* a. & n., మూడు పనులుచేయు నరము (సంబంధమయిన); ~*floral*, ~*florous*, మూడు పువ్వులుగల; ~*foliate*, ~*foliolate*, మూడు దళములుగల (సంయుక్త పర్ణసంబంధమయిన), మూడు దళములతో కూడిన ఆకులుగల (మొక్కలకు సంబంధించిన); ~*foliated*, (bot.) = prec., (archit.) త్రిపర్ణకమయిన, త్రిపర్ణాలంకృతమయిన; ~-*form*(*ed*), మూడు భాగములతో కూడిన, మూడు రూపములు లేదా ఆకృతులుగల; ~*furcate* a., త్రిశాఖతమయిన, మూడు మొనలుగా విభజింపబడిన, (v.t. & i.) ఇట్లు విభజించు; ~*geminal* a. & n., మూడురెట్లు మూడు పనులుచేయు నరము(నకు సంబంధించిన) త్రిధార, త్రిముఖ; ~*geminus*, త్రిధారానాడి, త్రిముఖతంత్రి, గతిరుచి సంగ్రహణములను మూడు పనుల నొనర్చెడి కపాల తంత్రిక (తల నరము); ~*glot*, మూడు భాషలలో వ్రాయబడినది; ~*goneutic* (entom.), సాలుకు మూడుసార్లు పొదిగిన

పిల్లులుగల; ~*gram*, ~*graph*, ఏకధ్వనిని సూచించెడి త్ర్యక్షర సముదాయము; ~*gynous*, మూడు స్త్రీ కేసరములుగల; ~*hedral*, మూడు ఉపరితలములుగల, త్రిఫలకమైన; ~*jugate*, ~*jugous*, (bot.), మూడు జతలుగల, మూడు జతలుగా అమర్చిన; ~*labiate*, మూడు పెదవులుగల; ~*laminar*, మూడు పొరలకు సంబంధించిన; ~-*lateral* a. & n. (adv. *-lly*), మూడు ప్రక్కలకు సంబంధించిన - (వ్యవహారమున) మూడు పక్షములుగల, (n.) త్రిభుజము; ~*lemma*, మూడు వస్తువులలో నొకదాని వరణము; ~*linear*, మూడు రేఖలకు సంబంధించిన; ~*lingual*, మూడు భాషలకు సంబంధించిన, మూడు భాషలయందు ప్రకటిత మయిన; ~*literal*, మూడు అక్షరములకు సంబంధించిన, (సెమిటిక్ భాషలకు సంబంధించి) ఎక్కువగా మూడు వ్యంజనములుగల ధాతువులు గల: ~*literalism*, ~*literality*, nn.; ~*lith*, త్రిశిలా స్మారకచిహ్నము, ముఖ్యముగా రెండు నిట్టనిలువుగాను ఒకటి వాని కడ్డముగాను పైని ఉండునట్లమర్చబడిన (స్మారక చిహ్నము), ~*lithic* a.; ~*lobate*, మూడు తమ్మెలుగల; ~*locular*, మూడు అరలుగల, త్రికోష్ఠకమైన; ~*mensual*, ~*mestr(i)al*, ప్రతి మూడు మాసములకును కన్పించెడి; *trimerous*, మూడు ఖండములు గల లేదా మూడు కీళ్ళుగల (also *3-merous*); ~*morphism*, ~*morphous*, (biol., bot., crystallog.), త్రిరూపమయిన, త్రిరూపము, మూడు విభిన్నరూపములలో నునికి, మూడు విభిన్నరూపములలోనున్న; ~*nervate*, మూడు నరములుగల; ~*nodal* (anat., bot.), మూడు కీళ్ళుగల; ~*nomial* a. & n., (సాంకేతిక నామము, బీజగణిత సమానము) మూడు పదములుగల; ~*nomialism*, ప్రకృతి చరిత్రలో వస్తువుల పేర్ల నిడుటలో మూడు పదములుగల వాని వ్యవహారము; ~*oecious*, త్ర్యేకని, వేర్వేరు మొక్కలమీద మగపుష్పము ఆడు పుష్పము ఉభయలింగపుష్పము కలిగియుండెడి; ~*oxide*, మూడు ఆక్సిజన్ పరమాణువులు గల ఆక్సైడ్; ~*pennate*, = ~*pinnate*; ~*petalous*, మూడు రేకులుగల; *triphthong*, త్రిస్వరకము, ఒక ధ్వని నేర్పరిచెడు మూడు స్వరములు; *triphthongal*, ఇట్లు రూపొందిన; ~*phyllous*, మూడాకులుగల; ~-*pinnate*, త్రిపిచ్ఛాకారమయిన, త్రిశ్రేణి పర్ణకమయిన; ~*radial*, ~*radiate(d)*, మూడు దిక్కులను ప్రసరించెడి; ~*serial*, ~*seriate*, (anat., bot.) త్రిపంక్తికమైన, మువ్వరుసలలోనున్న; ~*spermous*, మూడు బీజములుగల, త్రిబీజకమయిన; ~*sporous*, ~*sporic*, మూడు బీజాణువులుగల, త్రిబీజాణుకమయిన; *tristichous*, త్రిపంక్తికమయిన, మూడు నిలువు వరుసలలో ఏర్పరుపబడిన; ~*stigmatic*, ~*stylous*, (bot.), మూడు వర్తికాగ్రములుగల; ~*sulcate*, (bot.) ముచ్చాలుగల, (zool.) మూడు వ్రేళ్ళుగా విభజింపబడిన లేదా మూడు గిట్టలుగా విభజింపబడిన; ~*ternate*, (bot.) 27 పర్ణకములు గల, త్రికత్రయి; ~*tone*, (mus.) మూడు స్వరముల విరామము; *trivalent* (chem.), త్రిసంయోజక శక్తికమయిన, త్రిసంయోజకమయిన.

triable, a. ప్రయత్నింపదగిన, విచారణ చేయదగిన.

triacontahedral, a. 30 పార్శ్వములుగల లేదా 30 ఉపరితలములుగల. [Gk]

triad, n. మూడిటి గుంపు, త్రిసమూహము; (chem.) త్రికము, మూడిటి సంయోగశక్తిగల మూల పదార్థము; (mus.) త్రిస్వర సంఘాతము, త్రిస్వరశ్రుతి; మూటి సముదాయపు అమరికపై ఆధారపడిన Welsh సాహిత్య రచన. triad**IC** a. [F]

|| **triage,** n. కాఫీగింజలలో పనికిరానిది. [F]

trial, n. **1.** ఒక వస్తువు గుణములను పరీక్షించు విధానము, as *made ~ of his strength, was found on ~ to be incompetent, shall subject* or *put it to further ~, will make the ~* (ప్రయోగము చేయ యత్నించు), *has been making ~s* or (attrib.) *~ ascents with an aeroplane*; *~ of the* PYX; *bicycle is hired, clerk employed on ~*, (సమర్థుడైననే యుంచుకొనబడుటకు), *will give you a ~*, (పరీక్షపై నిన్ను నియోగించును); = ~HEAT[1]; = ~ *match*. **2.** వస్తువును లేదా అనుభవమును లేదా వ్యక్తిని ఉపయోగించి చూచుట, ముఖ్యముగా కష్టమును శోధించుట, as *old age has many ~s, fear you will find the boy, the piano next door, a great ~*. **3.** జూరీ లేదా మధ్యవర్తి మొ.వారితో గాని లేకుండ గాని ప్రతిపక్షుల మధ్య గల వివాదాంశములను న్యాయాధిపతి పరీక్ష చేయుట, నిర్ధారణ చేయుట, as *was on his ~* or *stood* or *underwent ~ for murder, granted a new ~* (తప్పు వలన గాని పూర్వ విచారణ యందలి అన్యాయము వలన గాని లేదా జూరి ఏకాభిప్రాయమును వ్యక్త పరుపకుండుటవలన గాని). **4.** ~ *balance*, అంకణా (బుక్ కీపింగ్ జంట పద్దులలో ఆవర్జాకు సంబంధించి), ఖాకీదారు ఋణదాతల మొత్తముల పోలిక, వీటిలోని అసమానత నమోదు చేయుటలో వచ్చిన దొసగులను వెల్లడించును; ~ *eights*, పడవల పోటీకి సంబంధించిన గుంపు ఎన్నికను దృష్టిలో నిడుకొని ఒకదానితో ఒకటి పోటీపడెడి రెండు పరీక్షకసమూహములు; ~ *match*, ఆటలలో ఎన్నికైన ఆటగాండ్రు పాల్గొనిన టీమ్ గల క్రికెట్, కాలి బంతియాట మొ.వి; ~ *trip*, ఒక నౌక ప్రయాణగుణాదులను పరీక్షించుట కేర్పాటుచేయబడిన నూతన నౌకాయానము, (fig.) ప్రయోగము.

triangle, n. **1.** త్రిభుజము, త్రికోణము, as *equilateral, isosceles, scalene, right-angled*, ~; *spherical* ~, గోళీయత్రిభుజము కల్పితరేఖలు కలిసెడి పరశరేఖలో లేని మూడు బిందువులు. **2.** ఇట్టి యాకృతి గల పనిముట్టు, ఉదా. చిత్రసాధనముగా నుపయోగింపబడెడి లంబకోణ త్రిభుజము, (naut.) బరువుల నెత్తెడి మూడుదూలాల సాధనము, (mus.) ఉక్కుకడ్డీతో కొట్టినచో ధ్వని యగువికృతముగునొకకోణముగల త్రిభుజాకృతి గల వంగిన ఉక్కు కడ్డీ, (hist.) కొరడాలతో కొట్టుచు శిక్షించుటకై సైనికుని కట్టివేయుటకు పైభాగమున మొనలు కలియునట్లుగా అమర్చిన మూడు బల్లెముల చట్టము; the ETERNAL ~; ~*s of the neck*, (శస్త్రచికిత్స కొరకు విభజింపుకొన్న (శరీర)భాగములు); (*T*~), ఉత్తరదిక్సంబంధి నక్షత్ర సముదాయము. **3.** *Solution of a* ~, కొన్ని కోణములను గాని భుజములను గాని ఇచ్చినప్పుడు మిగిలినవానిని కనుగొనుట; ~ *of forces*, పరిమాణ దిశలలో బలాల సమతాస్థితి దేని పార్శ్వములు నిరూపించునో అట్టి త్రిభుజము, ఇట్టి శక్తులు ఎల్లప్పుడు త్రిభుజముచే నిరూపింపబడునను వాస్తవము.

triangular, a. త్రిభుజాకృతిగల, ముమ్మూలలుగల; triangul**OID** a.; ~*treaty, duel*, etc., (మూడుపక్షముల మధ్య); ~

compasses (మూడుకాళ్ళతో); ~*numbers*, త్రికోణీయ సంఖ్యలు, 1,3,6, మొ. సంఖ్యలలో ఎన్నిపదములవరకు తీసికొన్నను వచ్చు శ్రేణుల మొత్తములు, ఉదా. 1,6,28 55 (సమకోణ త్రిభుజ నిర్మాణమునకు పనికివచ్చు వట్టి బిందుసంఖ్యలు); ~*pyramid* (with ~base). ~ITY n., ~LY[2] adv.

triangul|ate[1], v.t. త్రికోణీకరించు, త్రిభుజాకారముచేయు, సర్వేచేయుటకై (ప్రదేశము మొ. వానిని) త్రికోణములుగా విభజించు; ఇట్లు (ఎత్తు, దూరము మొ. వానిని) నిశ్చయించు. ~ATION n.

triangulate[2], a. (zool.). త్రిభుజపు గుర్తులు గల. ~LY[2] adv.

Trias, n. (geol.). జూరాపర్వతశ్రేణుల ఉత్తర భాగమునందుండు శిలాభాగము. TriassIC a.

triatic stay, n. (naut.). ఓడలో ముందుండు స్తంభమునకును ప్రధాన స్తంభమునకును పై భాగములందు బిగించికట్టిన పగ్గము.

tribadism, n. స్త్రీలమధ్యనుండు పరస్పర లైంగిక సంబంధము. [L]

tribal|ism, n. వర్గవ్యవస్థ, తెగలుగానుండు వ్యవస్థ. ~IZE v.t.

tribe, n. **1.** అంగీకృతనాయకుల అధీనమున నున్న ప్రాక్తనజాతి సమూహము, మునుపటి తెగ; (Rom. hist.) రోమనుల రాజకీయ విభాగములందలి ఏదొక్క విభాగమైనను ట్రైబ్ అని వ్యవహరింపబడును (ఈ విభాగములు మొదట మూడేఉన్నను తుట్టతుదకు ౩౫గా నయ్యెను. మొదట ఇవి తెగలకు ప్రాతినిధ్యము వహించెడివై యుండవోవును); ప్రకృతి సహజమైన లేదా రాజకీయమైన ఏదేనిట్టి విభాగము, e.g. *the twelve* ~*s* of the Israelites (*the ten* ~*s*, ఇవి Judah & Benjamin లేనివి); (*the lost* ~*s*, Shalmaneser చే దేశబహిష్కృతమయిన 10 తెగలు, ఈ పదితెగలు కాలగర్భమున కలిసి పోయినవి). **2.** (zool., bot.). సాధారణముగా ప్రజాతికిని క్రమమునకును మధ్య శ్రేణిలోనున్న చెట్ల లేదా జంతువుల సముదాయము, సంవర్గము. **3.** (usu. derog.). వ్యక్తులవరుస, వ్యక్తులసంఖ్య, ముఖ్యముగా ఒకేవృత్తి మొ. వానికి సంబంధించిన, as *the whole* ~ *of parasites, actors, the scribbling* ~. **4.** ~*sman*, తెగలోని సభ్యుడు, స్వజాతీయుడు. tribAL a., tribalLY[2] adv.

triblet, triblet, n. గొట్టములు వలయములు మొ. వానిని తయారుచేయుటలో నుపయోగింపబడెడి దండము. [F]

tribometer, n. ఘర్షణమాపకము. [F]

tribrach, n. మూడు లఘువులుగల గణము, నగణము. tribrachIC a. [L]

tribulation, n. ఘోరవ్యథ, కఠినపరీక్ష, మిక్కిలి విచారము.

tribunal, n. ధర్మాసనము, న్యాయాధికుని(ల) లేదా ధర్మాధ్యక్షుని(ల) ఆసనము లేదా ఫలకము (బెంచి); న్యాయస్థానము (rhet., & often fig., as *before the* ~ *of public opinion*); || (1914-18 యుద్ధములో) సైనిక వృత్తినుండి విరమించుకొందుమని వ్రాసికొనిన అర్జీలను విచారించుట కేర్పడిన స్థానికమండలి.

tribun|e[1], n. **1.** (Rom hist.). (Also ~*e of the people*); సెనేట్ మరియు కాన్సల్ లకు విరుద్ధముగా తమ స్వేచ్ఛా పరిరక్షణకై ప్రజచే ఎన్నుకొనబడిన అధికారులలో (మొదట ఇద్దరు, తుట్టతుదకు పదిమంది) ఒకడు; ఒక రకపు సైనికమయిన, కోశసంబంధమయిన మరియు తదితరమైన అధికారులు. **2.** (transf.). సామాన్య ప్రజానాయకుడు, (*the T*~*e*, తరచుగా ఒక వార్తాపత్రిక పేరు). ~ATE[1](1), ~eSHIP, nn., ~ARY[1], ~iciAL, ~itial, ~ICIAN, aa. [L]

tribune[2], n. రోమక దీర్ఘచతురస్రపు భవనమందలి అర్ధవృత్తైకాంత ప్రదేశమునందలి న్యాయాధిపత్యాసనముకొరకు ఏర్పరుపబడిన ఎత్తైన ప్రదేశము; బిషప్ ధర్మాసనము, ఇది గల దీర్ఘచతురస్రపు భవనమందలి అర్ధవృత్తైకాంత ప్రదేశము; ఫ్రెంచి ప్రజాసభలో వక్తలచే ఉపయోగింపబడు వేదిక. [F]

tributar|y, a. & n. **1.** కప్పముచెల్లించెడి, పన్నుకట్టెడి, as ~*y States*, తోడ్పడెడి, సహాయకమయిన; (నదీసంబంధమయి) బృహత్తర నదులనుపొంగించెడి. **2.** n. సామంత రాజ్యము, సహాయకవ్యక్తి, ఉపనది. ~iLY[2] adv., ~INESS n.

tribute, n. ఒక రాకుమారునిచే గాని సామంత రాజ్యముచే గాని వేరొకనికి లేదా వేరొక రాజ్యమునకు వశవర్తిగానున్న అంగీకారమును తెలుపుటకు లేదా శాంతిమూలముగా లేదా రక్షణకు లేదా సంధిఫలితముగా నియత కాలయమున చెల్లించెడి ధనము లేదా తత్తుల్యమైనది, కప్పము; కప్పము కట్టవలసిన స్థితి, as *was laid under* ~; (fig.) గౌరవసూచకముగా ఇచ్చిన వస్తువు మొదలైనవి; as *the* ~ *of a tear, will not withhold my* ~ *of praise, the* ~*s* (కానుకలు, అభినందనలు, ప్రశంసలు) *of her admirers, floral* ~*s*, (నటికి అంత్యక్రియ మొ.వాని సందర్భముగా సమర్పించు పువ్వులు); || (mining) గని కార్మికునకు పనికి ప్రతిఫలముగానిచ్చు ముడిఖనిజము లేదా తత్తుల్యము, ~*-work*, (ఇట్లు చెల్లింపబడినది).

tricar, n. మూడు చక్రముల మోటారు వాహనము.

trice[1], v.t. (naut.). సిందికి త్రాటితో లాగు (usu. *up*); పైకిలాగి ఒకచోట సురక్షితముగా నుంచు (usu. *up*); గట్టిగా కట్టు; బంధించు (usu *up*).

trice[2], n. *In a* ~, ఒక క్షణములో.

triceps, a. & n. **1.** (కండరమునకు సంబంధించి) మూడు శీర్షములు (గల). **2.** n. త్రిశిరస్క, ముఖ్యముగా బాహువు వెనుక భాగపు పెద్ద కండరము.

trichi. See TRICHINOPOLI.

trichiasis, n. మూత్రములో వెంట్రుకలవంటి సూక్ష్మ తంతువులు కన్పించెడి మూత్ర రోగము; గర్భవతుల స్తనరోగము; కనురెప్ప వెంట్రుకల విపర్యాసము; వెంట్రుకలు జడలు కట్టెడి రోగము.

trichin|a, n. (pl. ~*ae*). మనుష్యుడు, పంది, ఎలుక మొ.వాని శరీరములో వెంట్రుకవలె నుండెడి పరోపజీవి యగు క్రిమి (సాధారణముగా సరిగా ఉడుకని పందిమాంసము తినుట వలన మానవ శరీరములోనికి ప్రవేశించి తరచుగా ప్రాణాంతకమగు రోగమునకు కారణభూతమగునట్టిది). ~IASIS, ~IZATION, ~OSIS, nn., ~IZE(3) v.t., ~osED[2], ~OTIC, ~OUS, aa. [mod. L]

trichinopoli, trichi, n. హిందూదేశమందలి ఒకరకమైన పొగచుట్ట. [*T*~ in India]

trich|(o)-, comb. form of Gk *thrix trikhos* వెంట్రుకలు, as: ~*ogen* n., ~*ogenous* a., రోమసంవర్ధక ఔషధము; ~ *ology*, రోమ శాస్త్రము; ~*opathic* a., ~*opathy* n., రోమరోగ (చికిత్స).

trichome, n. బాహ్యచర్మ కేశము, వృక్షముల బాహ్యచర్మముపై ఏర్పడు నూగు మొ.వి.

trichosis, n. రోమరోగము, జుట్టు తెగులు. [Gk]

trichotom|y, n. త్రివిధవిభాగము, ముఖ్యముగా మానవ ప్రకృతికి సంబంధించిన శరీరాత్మచైతన్యములను మూడుభాగములు. ~OUS a.

trick, n., & v.t. & i. 1. కపటోపాయము, తంత్రము, యుక్తి, as *I suspect some ~, ~ of the* TRADE, *shall not serve me that ~ twice.* 2. చాతుర్యము, కౌశలము, ఒకపనిని చేయుటకు లేదా ఒక వస్తువును నిర్వహించుటకు తగిన నిర్దిష్టక్రమము, as *conjurer's ~s, do the ~* (sl., ఒకని ఉద్దేశమును సాధించుకొను), *my dog knows no ~s, I know a ~ worth two of that* (యుక్తతరమయిన), *shall soon get* or *learn the ~ of it* (దానిని యుక్తతమమయిన మార్గమున చేయుట లేదా నిర్వహించుట), (attrib.) *~cyclist* etc. 3. విలక్షణమయిన లేదా స్వాభావికమయిన అభ్యాసము, అలవాటు; శిష్టాచారత, as *has a ~ of repeating himself, these are private-school ~s, style is disfigured by ~s, must cure himself of the ~ of archaism.* 4. కుచేష్ట, తెలివితక్కువపని, నింద్యకార్యము, దుశ్చేష్ట, ఎగతాళి, as *is always playing mad ~s, a dirty* or *shabby* or *dog's ~ to play on anyone.* 5. (cards). ఒక రౌండులో ఆడిన పేకముక్కలు, as *take up the ~*; దీనిఫలితముగా లభించిన పాయింటు, as *won, lost, saved, the ~*; *the* ODD *~.* 6. (naut.). మనుష్యుడు చుక్కాని యొద్ద పనిచేయవలసిన వంతుకాలము, సాధారణముగా రెండుగంటలు. 7. *~cyclist* (sl.), మనోవ్యాధి చికిత్సకుడు; *~-line,* మాటలులేని అభినయము మాత్రముగల యాటయందు మార్పులుచేయుటకు ఉపయోగించెడి త్రాడు; *~scene,* (తెరవేయకుండ ఏర్పరచినది); *~wig,* వెంట్రుకలను నిలబడునట్లు చేయుట కనువగు విగ్గు. 8. vb. వ్యక్తిని కపటోపాయముచే మోసగించు, ద్రోహముచేయు (often *out of* thing, *into* doing etc.); (వస్తువునకు సంబంధించి) భంగపరచు, అంచనాలను చెడగొట్టు, ఆశ్చర్యపరచు, యుక్తిచేయు; (usu. *~out* or *up*), ముస్తీబుచేయు, అలంకరించు. ~ER¹, ~ERY(4,5), ~STER, nn., ~ISH (now rare, = TRICKY) a.

trickl|e, v.i. & t., & n. 1. (ద్రవ సంబంధమై) బొట్లుబొట్లుగాపడు, సన్నధారగా ప్రవహించు, as *tears ~ed down her cheeks, water ~es through crevice,* (fig.) *the information ~ed* (క్రమముగా వచ్చెను) *out*; ద్రవమును బొట్లుబొట్లుగా పడవేయు, బొట్లుబొట్లుగాపోయు; *~e charger,* తక్కువరేటుకు పనిచేయు సంచాయక భోజనము, అల్పమాత్రీయ సంచాయక భోజనము. 2. n. సన్నధారగా ప్రవహించు ప్రవాహము. ~ET¹ n., ~Y² a.

tricksy, a. ఆటలాడెడి, ఆడెడి; వింతయయిన.

trick-track, tick-tack, n. పాచికల యాటలో చిక్కయిన పద్ధతి. [F]

trick|y, a. కృత్రిమమయిన, వంచకమయిన; తప్పించుకొనుటలో నేర్పరియైన, నిపుణమయిన, ప్రత్యుత్పన్నమతియైన; (కార్యాదులకు సంబంధించి) నైపుణ్యమునకు సంబంధించిన, ఊహింపని ఆపదలతో నిండిన, క్లిష్టమయిన. ~ILY² adv., ~INESS n.

triclinium, n. (Rom. ant.; pl. *-ia*). మూడు వైపుల సోఫాలు గల భోజనపు మేజా, ఇది గల గది. [L]

tricoline, n. సిల్కును పోలిన మేలు ప్రత్తిబట్ట [P]

tricolour, -or, a. & n. 1. (Also ~ED² a.). మూడు రంగులు గల. 2. n. ముఖ్యముగా ఫ్రెంచి విప్లవ సందర్భమున ఏర్పరుపబడిన నీలము, తెలుపు మరియు ఎరుపురంగులు గలజండా, సమభాగములుగానున్న మువ్వన్నె జండా.

tricot, n. చేతితో అల్లిన ఉన్నిబట్ట, దీని వంటిది; డోరియా వస్త్ర విశేషము; *~-stitch,* కొక్కెము సూదితో అల్లిన అల్లిక రకము. [F]

tricycl|e, n., & v.i. మూడుచక్రాల సైకిలు (పై పోవు). ~IST(1) n. [F]

trident, n. ముమ్మొనలు గల ఆయుధము, త్రిశూలము, ఉదా. చేపలను పట్టెడి ఈటె వంటి సాధనము; Neptune దేవత ధరించునట్టి ఈటె లేదా రాజదండము.

Tridentine, a. & n. 1. ముఖ్యముగా రోమన్ కాథలిక్ తత్త్వమునకు అభ్యాసమునకు ఆధారమయిన Council of Trent (1545-63) కు సంబంధించిన, as *~ theology.* 2. n. రోమను కాథలిక్. [med. L]

triduo, triduum, n. (R.-C. Ch.). సాధుజనుని దివసముకొరకు లేదా సాధుజన మధ్యవర్తిత్వ సముపార్జనకు సాధనముగా ఒనర్పు దినత్రయ ప్రార్థన.

triennial, a. & n. 1. మూడేండ్లపాటు జరిగెడి, మూడేండ్ల కొకసారి వచ్చెడి, మూడేండ్ల కొకసారి జరిపెడి, as *~ plants, parliaments*; *T ~ Act* (మూడేండ్ల పార్లమెంటును నియమించు శాసనము, ఇది 1716 లో రద్దైనది) 2. n. మూడు సంవత్సరములపాటు ప్రతిదినము జరిపెడి పూజ; మూడేండ్ల కొకసారి ఏదేనొక సంఘటనను సంస్మరించుకొని జరుపునట్టిది, త్రైవార్షికము. ~LY² adv.

trier, n. TRY అర్థములలో, ముఖ్యముగా (also *trior*) జ్యూరీ సభ్యునిపై నాక్షేపణ సహేతుకమయినదో కాదో నిర్ణయించుటకు నియమితుడయిన వ్యక్తి.

trierarch, n. (Gk. ant.). మూడు చుక్కాని వరుసలుగల గ్రీకుయుద్ధ నావాధ్యక్షుడు; తన ఖర్చులతో బలవంతముపై మూడు చుక్కాని వరుసలుగల యుద్ధ నావను నిర్మించి ఉపకరణయుక్తముగాచేయు ధనిక వ్యక్తి. ~AL a. [L]

trierarchy, n. మూడు చుక్కాని వరుసలుగల గ్రీకు యుద్ధనావాధ్యక్షు పదవి, విధి; మూడు చుక్కాని వరుసలుగల గ్రీకు యుద్ధనావను నిర్మించి సాధనయుక్తముగా చేయు ధనికులు, ధనికుల ఖర్చుతో సిద్ధపరుపబడిన Athenian నౌకా బలము. [Gk]

trifid, a. (bot., zool.). కొంత లేదా పూర్తిగా మూడు భాగములుగా విభజింపబడిన, మూడుగా చీలిన. [L]

trifle, n., & v.i. & t. 1. తక్కువ విలువ లేదా ప్రాముఖ్యముగల వస్తువు, వాస్తవము, పరిస్థితి, as *wastes time on ~s, the merest ~ puts him out,* (iron.) *shall probably break our necks, but that is a ~*; తక్కువ మొత్తము ముఖ్యముగా ధనమునకు సంబంధించిన, as *spare a ~ for the porter,* (adv.) *seems a ~* (rather) *angry*; చిలికిన మీగడతో లేదా కోడిగ్రుడ్డులోని తెల్లసొనతో పండ్లు బాదమువప్పులు ద్రాక్షాసవము మొ. వానిలో నానవేసి మిఠాయితో కలిపి చేసిన భక్ష్యవిశేషము; సత్తు లోహము; *~-ring,* చిక్కువలయ విశేషము. 2. vb. తేలికగా మాటలాడు లేదా ప్రవర్తించు; *~ with,* (వస్తువును, వ్యక్తిని, ద్రవ్యమును గూర్చి) అధికముగా మాటలాడి లేదా అపహాస్యము చేసి ప్రసంగించు, గంభీరముగానుండ నిరాకరించు, నిర్లక్ష్యముగా వర్తిల్లు, (నవల,

సిగరెట్టు మొ. వానితో) నిష్ప్రయోజనముగా వర్తించు; (కాలము, వస్తువులు, ధనము మొ. వానిని ద్రవ్యాదులను) వ్యర్థముచేయు, దుర్వ్యయము చేయు, పాడుచేయు, (part.) *a trifling error, correction, circumstance,* etc. (అముఖ్యమయిన). triflER^1 n. trif-lingLY^1 adv.

triforium, n. (pl. *-ia*). చర్చిలో ధనురాకృతిని బోలు భాగము, గాలరి. [Anglo-L]

trig^1, a., & v.t. **1.** నీటయిన, సొగసయిన. **2.** v.t. అలంకరించు (often *up, out*).

trig^2, v.t., & n. **1.** (చక్రమును) రాయి కర్ర మొ. వానిని పెట్టి ఆపు; దన్నుపెట్టి ఆపు. **2.** n, ఉపయుక్తాటంకాదులు.

trig^3, school abbr. of *trigonometry.*

trigam|ous, a. ముమ్మారు పెండ్లాడిన లేదా ఏకకాలమున ముగ్గురు భార్యలు లేదా భర్తలుగల; ~IST, ~Y^1, nn.; (bot.) శీర్షముపై స్త్రీపురుషోభయలింగ పుష్పములు గల (cf. TRI*oecious*). [Gk]

trigger, n., & v.t. **1.** ట్రిగ్గరు, తుపాకి గుర్రము క్రింది బిస (దీనిని నొక్కగానే తుపాకి ప్రేలును); శృంఖలాభిక్రియాసాధనము; HAIR~; *~-happy,* స్వల్పోద్రేకమునకే తుపాకి మొ. వానిని ప్రేల్చునట్టి. **2.** v.t. (Also ~ *off*) ప్రారంభింపజేయు, క్రియారంభమొనర్చు, క్రియాఫలసిద్ధిగాంచు. ~ED^2 a.

triglyph, n. గ్రీకుశిల్పమునందు రేఖాకారముగానున్న ఫలకములు. ~AL, triglyph-IC(AL), aa. [L]

trigon, n. (Astrol.) రాశిచక్ర త్రికోణములు (*watery, earthly, airy, fiery,* ~) నాల్గింటిలో ఒకటి; సూచీఫలక సాహాయ్యమున కాలపరిమాణమును తెలిసికొనుటకు వాడబడెడి త్రికోణసాధనము; = TRINE; (Gk ant., also *trigonon*) త్రికోణ వాద్యవిశేషము; (math.) త్రికోణము, త్రిభుజము. trigonIC a. [L]

trigon|al, a. (Math.) త్రిభుజాకారమయిన, త్రికోణాకారమయిన; (bot., zool.) అడ్డుకోతలో త్రికోణాకారమయిన, as *~al stem, antennae.* ~alLY^2 adv., ~-OUS a.

trigonometer, n. సమకోణ త్రికోణమితి; త్రికోణమితియందారితేరినవాడు.

trigonometry, n. త్రికోణమితి, ఖగోళ భూమాపన నావికాశాస్త్రములందు అధికముగా ఉపయోగింపబడెడి త్రికోణపు భుజముల కోణముల సంబంధమును వివరించెడి గణితశాస్త్రశాఖ. ~ometrIC(AL), aa., ~ometricalLY^2 adv.

trike, n., & v.i. (colloq.). = TRICYCLE. [abbr.]

trilby, n. ‖ ~ (*hat*), మెత్తగానుండు ఒక రకమయిన కంబళిటోపి (colloq.). [G]

trill, v.i. & t., & n. **1.** (వ్యక్తికి లేదా వస్తువునకు సంబంధించి) వణకు, కంపనతోడి ధ్వనినిచేయు, as *~ing laughter*; (t. & i.) కంపిత స్వరముతోపాడు. **2.** n. కంపిత స్వర (గాన)ము; రెండు స్వరముల త్వరితమయిన మార్పిడి; కంపిత వ్యంజనము, e.g *r.* [It.]

trilling, n. త్రికస్ఫటికము, మూడు వేర్వేరు పదార్థములుగల మిశ్రస్ఫటికము; ఒక కాన్పులో పుట్టిన ముగ్గురు బిడ్డలలో ఒకడు లేదా ఒకతె.

trillion, n. & a. ‖ ఒకటియు పదునెనిమిది సున్నలుగల సంఖ్య; *(after F) ఒకటియు పన్నెండు సున్నలుగల సంఖ్య. ~TH^2 a. & n. [F]

trilobite, n. మూడు భాగములుగానున్న శరీరము కలిగి పూర్వ మొకానొకప్పుడుండి యిప్పుడు నశించిన ఒక రకపు పురుగు. [Med. L]

trilogy, n. (Gk ant.) వెన్వెంటనే ప్రదర్శింపబడు విషాదాంత నాటకత్రయము; ప్రత్యేకము సమగ్రమై సాధారణ వృత్తాంతముగల సాహిత్యగ్రంథత్రయము మొ.వి. [Gk]

trim, a., v.t. & i., & n. **1.** మంచి క్రమములోనున్న, చక్కగా ఏర్పరుపబడిన లేదా సజ్జీకరింపబడిన, నీటయిన, సొగసయిన. ~. ~LY^2 adv., ~NESS n **2.** vb. మంచి క్రమములో పెట్టు, నీటుచేయు, సొగసుగా చేయు, (దీపపువత్తి, కంచె, గడ్డము మొ. వానినుండి) క్రమముగాలేని లేదా అధికముగా నున్న లేదా చూడముచ్చటగాని భాగములను తొలగించు; (ఇట్టి భాగములను, తరచుగా *off, away*) నరుకుట, కత్తిరించుట, చదును చేయుట మొ. వానిద్వారా తొలగించు; (వ్యక్తిని, తనంతతాను,తరచుగా *up*) దుస్తులో మరియు ఆకారములో నీటుచేయు, నీటు చేసికొను; (దుస్తు మొ. వానిని *with* రిబ్బను లేసు మొ.వానితో) అలంకరించు; (మత్స్యవిషయాధ్యయనమునకు సంబంధించి) తీరప్రాంతము వెంబడి కదలాడు; (naut.) సరుకు లేదా ప్రయాణికులు మొ. వారి(ని) పంపిణీద్వారా (ఓడ, పడవ) సరితూనికను సరిపుచ్చు, (ఓడ చాపకట్టెడి అడ్డుదూలములను, తెరచాపలను) గాలి వాలునకు అనుకూలముగా నుండునట్లు ఏర్పరుచు, as ~BY^1 *the head, stern;* రాజకీయములలో లేదా అభిప్రాయములలో మధ్యేమార్గము ననుసరించు, పోటీపడు పక్షములలో దేనికి చెందకుండు, సమయానుకూలముగా నడచుకొను; (colloq.) తీవ్రముగా నిందించు, ధనవిషయమై మోసగించు, బేరము మొ. వానిలో భంగపడు; (colloq.) కొరడాతో (వ్యక్తిని) కొట్టు. **3.** n. సరిపుచ్చుట, సరిపుచ్చు క్రమము, సంసిద్ధత, సిద్ధతాక్రమము, యుక్తత, పొందిక, యుక్తతాక్రమము, as *found everything in perfect* ~, *am in no* ~ (దుస్తు, ఆరోగ్యము మొ. వాని స్థితి) *for rough work, in fighting* ~, (ఓడకు సంబంధించి & fig.) యుద్ధమునకు సిద్ధముగా నున్న; సుక్రమము (esp. naut.), as *in, out of,* ~; (naut.) ~ *of the masts,* ఓడ స్తంభముల కొకదాని కొకటి అనుకూలముగా నుండునట్లు అమర్చుట.

trimeter, n. & a. మూడు గణములుగల పద్యము (see DIMETER), esp. *iambic* ~, ప్రాచీన నాటక సంభాషణలో సాధారణముగా నుండెడి ఒక లఘువును ఒక గురువును గల ఆరుపాదముల పంక్తి. trimetrIC(AL), aa [L]

trimmer, n. కృదర్థములలో; ముఖ్యముగా, దుస్తులకు సంబంధించిన వస్తువులను చక్కపరచువాడు (స్త్రీ), as *coat, hat,* -~; తటస్థముగా నుండు వ్యక్తి, అవకాశవాది, సమయానుకూలవర్తి; కత్తిరింపు మొ. వానికి వాడు సాధన విశేషములు; కోయబడిన వాసముల చివరలను మోయుటకు సందునందు అడ్డముగా అమర్చబడెడి కలపముక్క.

trimming, n. కృదర్థములలో; ముఖ్యముగా, దుస్తులు మొ. వానిపై లేసు మొ. వాని అలంకరణ; (pl. colloq.) *leg of mutton* etc. & *~s* (సహకారులు).

trine, a. & n. **1.** ముప్పిధములయిన, మూడు భాగములతో కూడిన; trinAL, trinARY^1; aa.; ~ *aspersion* or *immersion,* జ్ఞానస్నానమున ముమ్మారు మునుగుట, త్రిమజ్జనము, త్రిప్రోక్షణము; (astrol.) త్రికోణ సంబంధమయిన, త్రికోణమునందుండెడి. **2.** n. (astrol.). ఒకదానినుండి వేరొకటి 120° దూరముగానున్న రెండు గ్రహముల స్థితి; *in* ~, అట్లు సంబంధించిన (*to*).

tringle, n. వాలుతెర (పరదా) కమ్మి; పాన్పు వితానమునకు ఆధారమైన కమ్మి; (archit.) చిన్న చదరపుటచ్చు లేదా ఆభరణము; వెనకకు తన్నకుండుటకై అడ్డుటరుగుపై నుండు కమ్మి (gunnery).

trinitrotoluene, -uol, n. (abbr. T.N.T or TNT). పెద్దగా ప్రేలెడి పదార్థము.

trinity, n. **1.** త్రిత్వము, మూడుగానుండుట; మూటిగుంపు; *the T~*, ఒకేదైవత్వమునందు ముగ్గురు వ్యక్తుల (పితృ పుత్ర పవిత్రాత్మల) సమ్మేళనము (కలయిక), దీని సిద్ధాంతము; TrinitARIAN(ISM), nn.; కళలో మూర్తిత్రయ సాంకేతిక చిత్రణము. **2.** *~ring*, ఐర్లండులో కనపడిన మూడు గుబ్బలు మొ. వానితోనున్న ప్రాచీన కాంస్యాంగుళీయ విశేషము; *T~ Sunday*, Whit-sundayకు తరువాతి ఆదివారము; || *T~ Brethren*, పైలట్లకు లైసెన్సులనిచ్చుటయు దీపస్తంభముల నిర్మాణ నిర్వహణలు మొ. వానికి సంబంధించిన సంఘ (*T~ House*) సభ్యులు; || T~ TERM.

trinket, n. వ్యక్తి ధరించెడి చిన్న నగ, రత్నము మొ.వి; కొలది వెలగల చిత్రవస్తువు. ~RY(1,5) n.

trio, n. (pl. *~s*). **1.** (mus.). మూడు కంఠధ్వనులు లేదా మూడు వాద్యధ్వనులకు అనుకూలించునట్లు కూర్చబడిన కృతి; గాయకత్రయము; ఆరంభమున మూడు వాద్యములచే నిర్వహింపబడెడి minuet, march మొ. నాట్యములందలి రెండవభాగము; *piano ~*, ఫిడేలు, పెద్దఫిడేలు, పియానో అనెడి వాద్యత్రయము. **2.** ముగ్గురు వ్యక్తులు మొ. వారి శ్రేణి; ఒకవిధమైన పేకాటలో మూడు ఆసులు, మూడు రాజులు, మూడు రాణులు, మూడు జాకీలు. [F]

triode, a. (రేడియో కవాటములకు సంబంధించి) మూడు విద్యుద్వాహక ధ్రువములు గల.

triolle, n. (mus.). = TRIPLET.

triolet, n. (సాధారణముగా 8 అక్షరములు గల)1,4,7 అక్షరములు 2,8 అక్షరములు ఒకేవిధముగానున్న 8 పంక్తుల పద్యము (cat dog bat cat fat hog cat dog). [F]

Triones, n. pl. =CHARLES'S WAIN.[L]

trior. See TRIER.

trip, v.i. & t., & n. **1.** వేగముగాను తేలికగాను అడుగులువేయుచు నడచు లేదా నృత్యముచేయు; (fig., లయతాళాదులకు సంబంధించి) తేలికగా పరుగిడు. ~pingLY[2] adv. **2.** (arch.). ప్రయాణముచేయు లేదా విలాసయాత్రచేయు (in mod. use) || ~pER[1] n., సముద్రతీరమునకు లేదా వేరే ఆశ్రయమునకు ముఖ్యముగా ఒకరోజు గడుపుటకు వెడలు వ్యక్తి. **3.** తప్పటడుగువేయు, తొట్రుపడు, నడచుటలో తడబడు (often *over* obstacle); తప్పుచేయు, పరస్పర వైరుద్ధ్యమును లేదా సరిగామిని లేదా నీతి దోషమును చేయు, as *caught him ~ping in his dates, all apt to ~*; (వ్యక్తికి లేదా అడ్డుకు సంబంధించి) చిక్కుపెట్టుటచే గాని కాళ్ళ నకస్మాత్తుగా అడ్డుటచేగాని (వ్యక్తిని) తొట్రుపడచేయు (often *up*); (వ్యక్తిని) తప్పుచేయుచుండగా కనిపెట్టు (often *up*). **4.** (Naut.) మోకుద్వారా అడుగుభాగమునుండి (లంగరును) విప్పు, (ఓడచాపకట్టెడి అడ్డుదూలము మొ. వానిని) క్షితిజస్థితినుండి ఊర్ధ్వస్థితికి మార్చు; అకస్మాత్తుగా ప్రగ్రాహి మొ. వానిని ఉపసంహరించుటద్వారా (యంత్రభాగమును)విడుచు. **5.** n. ప్రయాణము, సముద్రయానము విలాసయాత్ర, as *round ~* (ఒకచోటికి వెడలి మరలివచ్చు పయనము); *cheap ~s to the Riviera*. **6.** చురుకుటడుగు. **7.** తొట్రుపాటు (lit. & fig.); తడబడుట లేదా తడబడినది. **8.** సముద్రయాన సమయమున పట్టుపడిన చేపలు. **9.** *~-hammer*, వంపు గల పెద్ద సమ్మెట విశేషము.

tripartite, a. మూడుభాగములుగా విభజింపబడిన, త్రిధావిభక్తమయిన; (bot. ఆకుకు సంబంధించి) ఇంచుమించు అడుగువరకు మూడు ఖండములుగా చీలియున్న; *~ indenture* (3 అనురూపభాగములతోనున్న లేదా 3 అనురూపప్రతులుగల); 3 పక్షముల మధ్య తయారుచేయబడిన, ఉన్న, as *~ treaty*. ~LY[2] adv., **tiptartitION** n.

tripe, n. ఆహారముగా ఎద్దు మొ. వాని కడుపులోని ముఖ్యభాగము, as *will stand anything but ~* (arch. *a ~*); (now vulg., usu. pl.) ప్రేవులు, కడుపు; || (sl.) నాసిరకపు సరకు, వ్యర్థభాషణము; సులువుగా బంతి విసరుట మొ.వి; *~-de-roche*, వేటగాండ్రు మొ. వారిచే ఆహారముగా సంకట సమయములందు ఉపయోగింపబడెడి పరిపోషకపు విలువగల కొన్ని పూతలేని మొలకల నుండి లభించెడి శాకాహార పదార్థము; *~-man*, ఎద్దు మొ. వాని కడుపులోని ముఖ్య భాగములను తీసి ఆహారముగా వీధులవెంబడి తిరిగి అమ్మెడి పురుషుడు. **tripERY(3)** n.

triplane, n. మూడు తలములు గల విమానము, త్రితల విమానము.

triple, a., & v.t. & i. **1.** ముప్విధములయిన, మూడు భాగములకు సంబంధించిన, మూడుగానున్న (often in comb., as *~-headed, -nerved*); *T~ Alliance*, (1) Louis XIV కు వ్యతిరేకముగా క్రీ.శ. 1668 లో ఇంగ్లండు స్వీడను నెదర్లాండ్స్‌ల మధ్య జరిగిన మైత్రిసంధి, (2) స్పెయినుకు వ్యతిరేకముగా క్రీ.శ. 1717 లో ఫ్రాన్సు, ఇంగ్లండు, నెదర్లాండ్స్‌ల మధ్య జరిగిన మైత్రిసంధి, (3) రష్యా ఫ్రాన్సులకు వ్యతిరేకముగా క్రీ.శ. 1882-3 లలో జర్మనీ ఆస్ట్రియా ఇటలీల మధ్య జరిగిన మైత్రిసంధి; *~crown*, పోపు త్రివలయ కిరీటము; *T~* ENTENTE; (mus.) *~ time* (బార్‌లో 3 లేదా 9 ఘాతలు గల). **2.** vb. (t.i.) మూడురెట్లు పెంచు, మూడంతలు పెరుగు; మూడురెట్లు పెద్దగు, మూడురెట్లు అధికమగు; (ఇంజనును) మూడంతలుగా విస్తరిల్లునట్లు మార్చు. [F]

triplet, n. త్రితయము, మూడిటిసమూహము; అంత్యప్రాసము గల మూడు పద్యములు; (mus.) రెండు స్వరముల నుచ్చరింపదగిన కాలములో నుచ్చరింపబడు మూడు స్వరములు; ఒక కాన్పులో పుట్టిన ముగ్గురు బిడ్డలలో ఒకడు(తె); (naut.) మోకునకు లంగరు ఉంగరమునకు మధ్యనున్న గొలుసులోని 3 లింకులు.

triplex, a. & n. **1.** ముప్విధములయిన, మూడుగానున్న; *~ glass* (P; also ~) రెండు గాజుపలకల నడుమ పారదర్శక ప్లాస్టిక్ పదార్థ నిర్మితమయిన రేకు (మోటారు బండ్లు మొ. వానిలో ఉపయోగించెడి) అమర్చగా తయారయిన అభేద్యమయిన అద్దము. **2.** n. (mus.). త్రిస్వరసమయము, త్రిపుటతాళము; మూడు భాగముల రచన.

triplicate[1], a. & n. **1.** మూడుగానున్న, ముఖ్యముగా మూడు ప్రతులు గల, as *~ certificate, ~ ratio*, of two numbers, రెండు త్రిఘాత సంఖ్యల అనుపాతము, మూటి ఘనపరిమాణముల అనుపాతము. **2.** n. మూడు ప్రతుల సమూహము లేదా అనురూప భాగములు, మూడు ప్రతులుగా ఉండు స్థితి, as *document drawn up in ~*.

tripliclate², v.t. మూడు రెట్లు చేయు, మూడంతలు చేయు, మూడుప్రతు లొనర్చు. ~ATION, ~atURE, nn.

triplice, n. = TRIPLE*alliance*(3). [It.]

triplicity, n. త్రైవిధ్యము, మూడురెట్ల స్థితి.

tripod, n. ముక్కాలిపీట, ముక్కాలి మేజా, ముక్కాలి పాత్ర. ~AL a.; ఛాయాచిత్ర గ్రాహక యంత్రము మొ.వానిని పడిపోకుండ నిలుపుటకు ఉపయోగింపబడు మూడుకాళ్ళ చట్రము; త్రిపాదోపస్తంభము; (Gk ant.) Delphi లో కూర్చుండి అర్చకురాలు భవిష్యత్సంఘటనల గూర్చి చెప్పుటకు ఉపయుక్తమగు కంచు (త్రిపాద)పీఠము, ముఖ్యముగా Pythian ఆటలు మొ. వానిలో బహుమతిగా ఈబడు దీని నకలు. [L]

tripoli, n. = ROTTEN- *stone.*

‖ **tripos,** n. (Comb. univ.). B.A. డిగ్రీ కొరకయిన ప్రావీణ్యపరీక్ష.

tripper. See TRIP.

triptych, n. ప్రక్కప్రక్కగా మూడు చట్టములపై ఉన్న చిత్రము లేదా బొమ్మలు చెక్కు పని, అట్లుంచబడిన సహవాసి చిత్ర త్రయము; కీళ్ళు జోడించిన లేదా కలిసి కట్టబడిన మూడు వ్రాతబల్లల సముదాయము; అంతర్జాతీయముగా ప్రయాణము చేయవచ్చునని సుంకపుటధికారులు జారీచేసిన ఉత్తరువు వ్రాసియున్న మోటారుకారుపై ఉండెడి ముకోణాకారపు రేకు.

‖ **tripudiate,** v.i. (pedant.). ఆనందము కొరకు వర్తించు; జయోత్సాహముచే లేదా తిరస్కారముచే వర్తించు, (*upon*).

triquetra, n. (pl. *-ae*). పరస్పరము కూర్చిన త్రిభుజాకృతులతో కూడిన అనురూప భాగములు గల ఆభరణము.

triquetrous, a. మూడుమూలలు గల, ముఖ్యముగా (bot., చెట్టు మొదలుకు సంబంధించి) మూడు లఘుకోణములు గల. ~LY² adv.

trireme, n. మూడు తెడ్ల వరుసలు గల, ముఖ్యముగా, గ్రీకు ప్రాచీన యుద్ధనౌక.

Trisagion, n. ముఖ్యముగా ప్రాచ్యదేశ చర్చిలందు పవిత్రునిగా భగవంతుని గూర్చి ముమ్మారు చేసెడి ప్రార్థనకీర్తన. [Gk]

trisect, v.t. మూడు (సాధారణముగా సమములుగా నుండెడి) భాగములుగా విభజించు. trisectION n.

trismus, n. (path.). హనుస్తంభరోగము, దవడలు కదలించ వీలుకాని వ్యాధి.

tristful, a. (arch.). దుఃఖముతోనున్న, విషణ్ణమయిన, విచారమైన.

trisyllable, n. త్ర్యక్షరపదము, మూడక్షరముల పదము. **trisyllabIC** a., **trisyllab-ICALLY** adv.

tritagonist, n. గ్రీకు నాటకములోని మూడవ నటుడు (cf. DEUTERAGONIST). [Gk]

trite, a. (అభివ్యక్తి భావవ్యక్తి అనుకరణము మొ. వానికి సంబంధించి) పునరుక్తమగుటచేత సర్వసాధారణమయిన, వాడుకచేత చెడిపోయిన. ~LY² adv., ~NESS n. [L]

trithelism, n. (ముఖ్యముగా పితృపుత్ర పవిత్రాత్మలున్నవనెడి) త్రిమూర్తిత్వ సిద్ధాంతము. ~IST n., ~istIC(AL), aa.

tritium, n. (chem.). ట్రిటియమ్, ట్రైటియమ్, సాధారణ హైడ్రొజన్ ద్రవ్యరాశి కంటె సుమారు మూడంతలు అధిక ద్రవ్యరాశిగల భారీ హైడ్రొజన్ ఐసోటోప్, cf. DEUTERIUM. [Gk]

Triton, n. (Gk myth.) Poseidon Amphitrite ల కుమారుడు, సాధారణముగా చేపతోకలను, క్వాచిత్కముగా గుర్రపు ముంగాళ్ళను గలిగి శంఖవాద్యమును వహించుచు మనుష్యదేహమును గలిగియుండు సముద్రోప దేవతా జాతి; ~ *among the* MINNOWS, తనకంటె తక్కువవారి మధ్యనుండు గొప్ప మనుష్యుడు; (t~) భూజలచర ప్రాణివిశేషములు. [L]

triturlate, v.t. మిక్కిలి సన్నగా పొడిచేయు; దవుడపండ్లతో కొరుకు, బాగుగా నమలు. ~ABLE a., ~ATION, ~atOR, nn. [LL]

triumph, n., & v.t. 1. (Rom. ant.) విజయము యొక్క మరియు విజయియైన సైనికాధికారి యొక్క గౌరవార్థము జరిపెడి ఊరేగింపు మరియు ఉత్సవము, గెలుపు, విజయము, మహాసాధన, ఇదిగలది, as *returned home in* ~, *has achieved great* ~*s*, *the* ~*s of science, hat is a* ~ *of ugliness,* విజయోత్సాహము, విజయానందము, పతదభివ్యక్తి (దీని కనపరచుట), as *great was his* ~ *on hearing* etc., *could detect no* ~ *in his eye.* 2. v.i. (Rom. ant.) విజయసుఖముతో నుండు; విజయమునొందు, విజయియగు, (శత్రువు, ఆటంకము, అడ్డు మొ. వానిపై) గెలుచు (*over*); (ఓడిన శత్రువు మొ. వారిపై) జయమునొంది ఆనందించు (*over*). ~ing-LY² adv.

triumphal, a. విజయోత్సవము జరుపుకొనుటకు సంబంధించిన, విజయోత్సవమునందుపయోగింపబడెడి, as ~ *car, progress, hymn;* ~ *crown,* (జయించిన రోమన్ సేనాపతి తలపై ఉంచెడి ఆకుల దండ); ~ *arch,* (విజయాదుల జ్ఞాపకార్థమై నిర్మితమైన).

triumphant, a. విజయవంతమయిన, గెల్చెడి; (వ్యక్తి, భాషణము, కంఠధ్వని మొ.వానికి సంబంధించి) విజయమువలని సంతోషముతో ఉప్పొంగెడి. ~LY² adv.

triumvir, n. (pl. ~*s*). (Rom. ant.) పదవిలో కలిసి పనిచేయు ముగ్గురిలో ఒకడు; (Rom. hist) పదవిలో కలిసి పనిచేయు మొదటి అధికారి త్రయములోగాని రెండవ అధికారి త్రయములోగాని సభ్యుడు. ~AL a.

triumvirate, n. పదవిలో కలిసి పనిచేయు ముగ్గురి అధికారము; (Rom. hist.) *first* ~, (క్రీ.పూ. 60 లో ముగ్గురి సంఘటన) పాంపే, జూలియస్ సీజర్, క్రేసస్ లు; *second* ~, (క్రీ.పూ. 43 లో ముగ్గురిమధ్య అమలులో ఉన్న) మార్క్ ఏంటొనీ, ఆక్టేవియన్, లెపిడస్ లు; ముగ్గురిపక్షము, త్రితయము. [L]

triune, a. త్రికమొకటిగానున్న, మూడుకలిసి యొకటైన, as ~ *Godhead.* **triun-ITY** n.

trivet, n. నిప్పుపై వంటపాత్రలను పట్టియుంచెడి ఇనుప ముక్కాలిపీట; ఇట్టి ప్రయోజనములకొరకు ఉపయోగించెడి అడ్డకమ్మీలపై ఆధారపడి గోడకుండెడి ఇనుప చట్రము; *right* (orig. = steady) as *a* ~, (colloq.) (adj. & adv.), మంచి ఆరోగ్యముగా (ఉన్న), మంచిస్థితిలో(ఉన్న), మంచి పరిస్థితులలో(ఉన్న); ~*table*, మూడు కాళ్ళ మేజా.

trivia, n. pl. అల్పవిషయములు, తుచ్ఛమైనవి. [mod. L]

trivial, a. స్వల్పమైన విలువగల, అల్పప్రాధాన్యముగల, as ~*matters, a* ~*loss* (అల్పవస్తు సంబంధమయిన); *raised* ~ *objections;* (వ్యక్తికి సంబంధించి) అల్పమైన, తుచ్ఛమైన, సామర్థ్యరహితమయిన, నీతిబాహ్యమయిన, సర్వసాధారణమయిన, జడమయిన, as *the* ~ *round,* (ప్రతిదిన జీవితాదులకు సంబంధించి); (bot., zool., జాతి

సంబంధించి) వ్యావహారికమయిన, రూఢియైన, శాస్త్రీయముకాని, నిర్దిష్టమైన, opp. to *generic*. ~ISM(2,4), trivialITY, ~NESS, nn., ~IZE(3) v.t., ~LY[2] adv. [L]

trivium, n. (hist.). (మధ్యయుగ పాఠశాలలలో) మొదటి మూడు శాస్త్రసాంకేతికములు కాని పాఠ్యవిషయములు — తర్కాలంకార వ్యాకరణములు.

-trix, suf. పుంలింగనామవాచక పరప్రత్యయమైన *-tor* కు అనురూపమయిన స్త్రీలింగ నామవాచకముల నేర్పరుచుటకు చేర్చబడు పరప్రత్యయము. ముఖ్యముగా న్యాయశాస్త్ర పదములందిది యుపయుక్తమగును (*executrix, administratrix*). [L]

troat, v.i., & n. ఎదపట్టి మగజింక అరచు, ఎదపట్టిన మగజింక అరపు. [OF]

trocar, n. (med.). శరీరమునుండి ద్రవమును తీసివేయుటకు జలోదరాది వ్యాధులందు వాడెడి పనిముట్టు.

trochaic, a. & n. 1. ఒక గురువు ఒక లఘువు గల, హగణముగల, as ~DIMETER, TETRA *meter*. 2. n. pl. హగణయుక్త పద్యము. [F]

trochal, a. (zool.). చక్రాకారము గల. [Gk]

trochanter, n. (anat., zool.). కందకము, బంతి వలె లేదా గుబ్బగా తేలియుండు చట్ట ఎముక భాగము, తొంటిఎముక గుబ్బ; కీటకము కాలిలోని రెండవ కీలు. [F]

troche, n. వృత్తాకృతినుండు చిన్న మందుబిళ్ల.

trochee, n. హగణము, ఒక గురువు ఒక లఘువు గల గణము. [L]

trochil(us), n. చిన్న పక్షి విశేషము, ముఖ్యముగా (1) అవ్యక్తముగ పాడెడి పిట్ట, (2) మొసలిపండ్లను పీకునట్లుగా ప్రాచీన రచయితలచే ఉదాహృతమయిన పిట్ట. [L]

trochle|a, n. (anat.; pl. *~ae*). కప్పీవంటి భాగము లేదా ఏర్పాటు. ~AR[1] (anat., bot.), ~ATE[2] (bot.), aa. [L]

trochoid, a. & n. 1. (Anat.) తన అక్షముపై తిరిగెడి; (వక్రరేఖకు సంబంధించి) మరియొక వక్రరేఖపై తిరిగెడి ఒక వక్రరేఖా సమతలములోని ఒక బిందువునుండి ఉత్పన్నమగుచువ; (conch.) బొంగరపుటాకృతిగల. 2. n. తన అక్షముపై తిరిగెడి కీలు, మరియొక వక్రరేఖపై తిరిగెడి ఒక వక్రరేఖా సమతలబిందువునుండి ఉత్పన్నమగుచువ వక్రరేఖ; ఉదరపాది జీవులు. trochoidAL a. [Gk]

trochometer, n. = HODOMETER.

trod(den). See TREAD.

troglodyt|e, n. గుహావాసి, ముఖ్యముగా చరిత్రకందని పూర్వకాలపు పశ్చిమ యూరపునకు సంబంధించిన; (fig.) ఆశ్రమవాసి, ముని; పక్షి విశేషము, వృవానరవిశేషము. troglo-dytIC(AL) aa., ~ISM(2) n. [L]

troika, n. మిక్కిలి సన్నిహితముగానున్న మూడు గుర్రములను కట్టిన వాహనము. [Russ.]

trois-temps, a. & n. ~ (*waltz*), సాధారణ సమయములలో చేసెడి waltz అను నృత్య విశేషము (cf. DEUX-TEMPS). [F]

Trojan, a. & n. ట్రాయివాసి, ట్రాయికి సంబంధించిన; *~war*, (Agamemnon నాయకత్వమున గ్రీకులు, Priam నాయకత్వమున ట్రోజనులు నెరపిన యుద్ధము); (fig.) ముఖ్యముగా ట్రోజను వలె ధైర్యముగా పనిచేసెడి లేదా యుద్ధము చేసెడి లేదా సహించెడి వ్యక్తి. [L]

troll[1], v.t. & i., & n. 1. నిర్లక్ష్యభావముతో పాడు; వెదకు, (నీటిలో) చేపలుపట్టు, ఎర ఉన్న గాలమును లేదా చెంచా గాలమును పడవ వెనుక కట్టి పడవను నడుపుచు చేపలను పట్టు; (arch.) మేజా మొ.వాని యొద్ద (సీసాను) చుట్టును త్రిప్పు. 2. n. చేపలను పట్టుటకు ఉపయోగించెడి కడ్డీ చుట్ట.

troll[2], n. స్కాండినేవియనుల పురాణములోని అమానుష వ్యక్తి, భూతము, (తర్వాతి కాలమున) కొంటె చేష్టలు చేసెడి స్నేహపాత్రుడైన మరుగుజ్జువాడు. [ON & Sw.]

trolley (pl. *~s*), **trolly,** n. పంచ పీలయిన ట్రక్కు; || చేతిచే గాని గాడిదచే గాని లాగబడెడి వీధిలో ఫలములు మొ.వానిని అమ్మెడివాని బండి; || పనికి రైల్వేవారిని చేరవేయుటకుగాను చేతిమీట సాయమున ఇనుపపట్టాలపై నడుపబడెడి చిన్న ట్రక్కు; (also ~-*table*), ఆహారమును సరఫరా చేయుటకు వీలుగా చిన్న గట్టి చక్రములపై అటునిటు జరుపుటకు వీలుగానుండెడి చిన్న బల్ల; విద్యుద్వీధి రైల్వేలో విద్యుత్తును సమీకరించుటకుపయోగించెడి చక్రము, స్తంభము మొ. వానితో కూడిన సాధనసామగ్రి, (|| ~ *bus*, పైనున్న ట్రోలీ తీగల సాయమున విద్యుత్తును గ్రహించుచు నిర్దిష్టమార్గము లేని రోడ్లపై పోయెడి విద్యుచ్ఛకటము; ~-*car*, విద్యుద్వీధి కారు); (also *~-lace*) గట్టి దారముచే పైని గీయబడిన నమూనా గల అల్లిక.

trollop, n. అపరిశుభ్రముగానుండు స్త్రీ; వేశ్య, కులట. ~ISH[1], ~Y[2] aa.

tromba, n. (mus.). బాకా. [It.]

trombon|e, n. బాకావంటి పెద్ద వాద్య విశేషము. ~IST(3) n. [It.]

trommel, n. (mining). ధాతువు (ముడి ఖనిజము)లను శుభ్రపరచుట కుపయోగించెడి స్తూపాకారపు తిరుగుడు జల్లెడ. [G]

tromometer, n. చాల చిన్న భూకంపాఘాతములను కొలుచు సాధనము.

trompe, n. కొలిమిలో వడిగాలి పుట్టించెడి సాధనము.

troop, n., & v.i. & t. 1. గుంపు, సమూహము, వ్యక్తి సముదాయము, జంతు సమూహము, as *a ~ of school-children, of antelopes, surrounded by ~s of friends*; (pl.) సైనికులు, as *lost a ~ third of his ~s*, HOUSEHOLD *~s*; ఇద్దరు లెఫ్టినెంట్లు, ఒక కప్తానుతోడి 60 మంది అశ్వికులు గల గుర్రపుదండు (cf. COMPANY), దీనిపయి అధికారము (*get* one's *~*, కప్తానుగా ఉన్నతోద్యోగమునందు); ఫిరంగి మరియు ఆయుధములతో నేర్పడిన దళము; సైనిక గమనసూచక వాద్యపు విశిష్టధ్వని; నటుల జట్టు; *~-horse*, అశ్వికదళాశ్వము; *~ ship*, రవాణా. 2. vb. గుమికూడు (often *up, together*, etc.); గుంపుగా కదలిపోవు (*along, in, out*, etc.); (w. pl. sub-ject) త్వరగా బయల్దేరు; (పతాకమును) గుంపులుగా ఏర్పరుచు; || *~ing the colour*, ప్రజ చూచుచుండగా రక్షకదళమొనర్చు విన్యాసోత్సవము. [F]

trooper, n. అశ్విక సైనికుడు, అశ్వికదళములోను మరియు ఆయుధపు దండులోను ఉన్న ప్రత్యేక సైనికుడు; *swear like a ~*, (అధికముగా); అశ్వికదళాశ్వము; సైనిక నౌక.

tropaeolum, n. హిందూదేశములోని అడియాలు చెట్టు, చుట్టును ముండ్లుండి పసుపుపచ్చ సిందూరవర్ణముల పూలుపూయుచు తీగతీగలుగా వేలబడు ప్రేలాడెడి పూలమొక్కల జాతులు. [mod. L]

trope, n. పదము యొక్క ఆలంకారిక (రూపకముతో కూడిన, వక్రోక్తియుక్తమైన)

ప్రయోగము; (eccl.) దైవప్రార్థనమునందు ఏదేనొకచోట అలంకారార్థము చేర్చిన పద బంధము లేదా పద్యము.

trophic, a. పోషణమునకు సంబంధించిన, పుష్టి సంబంధమయిన, as ~ *nerves.* [Gk]

tropho-, comb. form, ఆహార, as ~ *neurosis,* నరముల వ్యత్యస్తత వలన కలిగెడి లోటుపోషణ. [Gk]

troph|y, n. జయోత్సవమును జరుపుకొనుటకై యుద్ధభూమి యందు గాని వేరొకచోట గాని ఉంచిన ఓడిన శత్రువు యొక్క ఆయుధములు మొ. వి; దీని ననుకరించుచు రోమనులుసాధారణముగా శాశ్వతముగా ఏర్పరిచెడి విజయ జ్ఞాపకచిహ్నము; విజయజ్ఞాపకచిహ్నముగా పట్టుకొన్న ధ్వజము మొ. ఏదేని వస్తువు (lit. & fig.), బహుమతి; స్మారకచిహ్నము, గోడ మొ.వానిపై ఏర్పరిచిన సాంకేతిక మయిన లేదా మాదిరిని తెలిపెడి అలంకార ముగానుండెడి వస్తుసముదాయము. ~iED² a.

tropic, n. & a. 1. భూమధ్యరేఖ 23° 27′ ఉత్తర శర సమాంతరము (~ *of Cancer*) లేదా దక్షిణ శర సమాంతరము (~ *of Capricorn*); *the* ~*s,* ఉష్ణమండలము, వీని మధ్య ప్రదేశము; మిక్కిలి క్షీణతనందిన తర్వాత ఖగోళములో సూర్యుడు తిరుగునట్లు కన్పించెడి రెండు అనురూప వృత్తములలో ఏదేనొకటి; ~*-bird,* సాధారణముగా ఉష్ణ మండలములలో కనపడు రివపిట్టవంటి పక్షి విశేషము. 2. adj. = foll. చివరనున్న వాక్యము తక్క.

tropical, a. ఉష్ణమండలమునకు సంబంధించిన, ఉష్ణమండల విశిష్టమైన, ఉష్ణమండలమును సూచించెడి, as ~ *plants, diseases, heat, abscess* (ఉష్ణమండలములో నివసించుటవలన కాలేయములో వచ్చెడి వ్రణము); ~ *year,* (సౌరమాన సంవత్సరము); (fig.) ఉగ్ర మయిన, తీక్ష్ణమైన, ఛాపోద్రేకముగల; అలం కారికమయిన. ~LY² adv.

tropicopolitan, a. & n. ఉష్ణమండలమునకు సంబంధించిన (జంతువు, మొక్క).

tropology, n. పదముల ఆలంకారిక ప్రయోగము; ముఖ్యముగా పవిత్రగ్రంథముల ఆలం కారికాన్వయము. tropIST(2) n. tropologICAL a., tropologicalLY² adv.

tropopause, n. ట్రోపో ఆవరణము, స్ట్రాటో ఆవరణముల మధ్యగల సన్నని పొర.

troposphere, n. ఎత్తుంబట్టి ఉష్ణోగ్రత తగ్గు చుండెడి మరియు భూమి ఉపరితలమునుండి 7 మైళ్ళ ఎత్తు వరకు ఉండెడి వాతావరణపు పొర, (cf. STRATOSPHERE). [Gk]

troppo, adv. (mus.). మిక్కిలిగా, అతిశయ ముగా, as *andante* etc. *ma non* ~, (కాని అట్లు మిక్కిలి అధికముగాని). [It.]

trot, v.i. & t., & n. 1. (గుర్రములు మొ.వానికి సంబంధించి) శరీర మాధారరహిత ముగానున్న కొలది విరామసమయములందు పర్యాయముగా వికర్ణపు కాళ్ళ జంటను ఎత్తుచు నడకకంటె వేగమయిన నిశ్చలగతితో ముందునకు వెడలు; (గుర్రము మొ.వానిచే) దీనిని చేయించు; (మనుష్యులకు సంబంధించి) మితగతితో పరుగిడు, ముఖ్యముగా చిన్న అంగలతో (often *along* etc); పరుగిడుటచే (దూరమును) గమించు; పరుగెత్తించుటచే (వ్యక్తి గుర్రము మొ. వానిని) నిర్దిష్టస్థితికి తెచ్చు, as ~*ted him off his legs, to death;* ~ *out,* (గుర్రమును) దాని గతు లను చూపించుటకు పరుగెత్తించు, (fig.) పొగడ్తను ప్రేరేపించుటకు (వ్యక్తిని, వస్తు వును, శ్రేష్ఠతర సమాచారమును, విషయ మును) పుట్టించు, ప్రవేశపెట్టు. 2. n. (గుర్రపు) పరుగు (సాధన), as *proceeded at a* ~, *went for a* ~; (fig.) త్వరతో కూడిన నిశ్చలగమనము లేదా వృత్తి, as *kept him on the* ~, (పనిలోనున్న); ‖ తొట్రుపడుచు నడుచు పసిబిడ్డ.

troth, n. (arch.) సత్యము, esp. (*in*) ~, నిజముగా నాపై ఒట్టు; *plight* one's ~, ముఖ్యముగా నిశ్చితార్థసమయమున వాగ్దాన పూర్వకముగా ప్రతిజ్ఞ చేయు.

trotter, n. కృదర్థములలో; ధోరితగతినిపోవు ప్రత్యేక జాతికి చెందిన గుర్రము; (pl.) ఆహా రముగా ఉపయోగపడు జంతుపాదములు, as *pigs, sheep's,* ~*s;* (joc.) మానవ పాదము.

trottoir, n. రోడ్డుకు ప్రక్కన పాదచారులకై గట్టువలె ఎత్తుగా కట్టబడినకాలిబాట, ప్రక్క పేవ్‌మెంటు. [F]

trotyl, n. (chem.).Trinitrotoluence(TNT).

troubadour, n. Provence లో 11 వ శతాబ్ద మున ఏర్పడిన ఒక వర్గమునకు చెందిన భావ కవి (cf. TROUVERE). [F]

trouble, v.t. & i., & n. 1. కలతపెట్టు, కలవరపెట్టు, కలతపడు, కలవరపడు, వ్యాకుల పడు, విచారపడు, తొందరపడు, as ~*d waters, don't let it* ~ *you, don't* ~ *about it, has been* ~*d about* or *with money matters, a* ~*d countenance*; బాధించు, దుఃఖపెట్టు, నొప్పించు, as *I am* ~*d with neuralgia, how long has it been troubling you?*; ఇబ్బందిపడు, ఇబ్బంది పెట్టు, శ్రమపడు, శ్రమపెట్టు (ముఖ్యముగా మర్యాదా నియమముగా),as *may I* ~ *you to shut the door?, to mind your own business?, will* ~ *you for* (to pass) *the mustard, sorry to* ~ *you, don't* ~ (*to explain* etc., or abs.), *why should I* ~ (*myself*) *to explain?*. 2. n. చీదర, కలత, దుఃఖము, బాధ, as *has been through much* ~, *till this great* ~ *came upon them, life is full of small* ~*s*; రోగము, తెగులు, as *liver, digestive,* ~*s*; ఇబ్బంది, సంకటము, బాధాకరశ్రమము, ఏతన్మూలము, as *did it to spare you* ~, *shall not put you to any* ~ *in the matter, fear the child is a great* ~ *to you, will never take the* ~ *to write, is incapable of taking* ~, *an omelette is no* ~ (*to make*), *French beans are a great* ~ *to prepare,* (మర్యాదా నియమముగా) *no* ~ (*at all*); *ask* or *look for* ~ (colloq.), జోక్యము చేసికొను, త్వరపడు మొ.; *be in, get into,* ~, నిందా శిక్షాదులను పొందు; (mining) చిన్న తప్పు; *~-shooter, (colloq.), (ముఖ్యముగా యాంత్రికమైన) దోషములను కనిపెట్టి సరిదిద్దుటకు నియుక్తుడైన మనుష్యుడు.

troublesome, a. (వ్యక్తికి సంబంధించి లేదా వస్తువునకు సంబంధించి) కష్టపెట్టెడి, బాధ పెట్టెడి, విసుగుపుట్టించెడి, శ్రమకలిగించెడి, కలవరపెట్టెడి, ఇబ్బంది కలిగించెడి, త్వర పుట్టించెడి. ~LY² adv., ~NESS n.

troublous, a. (arch.). కలతలతో నిండిన, బాధలతో నిండిన, ఇబ్బందులతో నిండి యున్న, కలవరపడిన, కలతనందిన, as ~ *times.*

trough, n. గొర్రెలు మొ.వానికి నీళ్ళు ఆహా రము ఉంచుటకు పొడుగయిన సన్నని మూతి గలిగి కొయ్యచే గాని తదితర పదార్థములచే గాని తయారుచేయబడిన తొట్టి, పిండిని పిసికి మర్దించుటకు ముడి ఖనిజము మొ.వానిని శుభ్రపరుచుటకు ఉపయోగించెడి పాత్ర;

ద్రవప్రసారము కొరకు ఉపయోగించెడి కొయ్యచే చేయబడిన లేదా తదితర పదార్థములచే చేయబడిన గొట్టము; ~ *of the sea*, రెండు కెరటముల మధ్యనున్న పల్లము, ~ *of barometric depression*, చలద్భారమితి పీడన ప్రదేశమందలి కనిష్ఠపీడన రేఖ.

trounce, v.t. ఉగ్రముగా, కఠినముగా దెబ్బలు కొట్టు, శిక్షించు, దండించు, (lit. & fig.). trouncING[1] n.

troup|e, n. నటవర్గము, దొమ్మరివారలు, సర్కసువాండ్రు మొ.వారు. ~ER[1] n., రంగస్థల నటవర్గ సభ్యుడు. [F]

trouser, n. (Pl., also *pair of* ~*s*) పైజమా; (vulg.) పైజమా జత, as *here, again, is a smart & dressy* ~; ~*-button*, (నిర్దిష్ట పరిమాణములకు పదార్థములకు సంబంధించి); ~ or ~*s pocket* (ముఖ్యముగా ధనము పెట్టుకొనునట్లుగానున్న, పనిలేనపుడు చేతులు పెట్టుకొనుటకుగానున్న); ~*-stretcher*, పైజమాల ఆకార రక్షణకై పరచియుంచెడి సాధనము; 19 వ శతాబ్ద ప్రారంభకాలమున స్త్రీలు ధరించెడి కాలి చీలమండలవరకు వచ్చెడి చెడ్డి, షరాయి, ఇజారు. ~ED[2] a., ~-ING[1](3) n.

trousseau, n. (pl. ~*s*, or ~*x*). పెండ్లికుమార్తె దుస్తుల సరంజామ మొదలగునవి. [F]

trout, n. (pl. usu. same), & v.i. 1. ఆహారముగాను ఆటగాను ఎంచబడెడి మంచినీటి చేపజాతులు; ~*-coloured*, (తెల్లగుర్రమునకు సంబంధించి) నల్లనయిన మరియు పింగళ వర్ణముగల లేదా ఎర్రగోంగూరవర్ణముగల చిన్న మచ్చలతో కూడిన. 2. v.i. ఆటకు లేదా ఆహారమునకు ఎంచబడెడి మత్స్యవిశేషములను పట్టు. ~LET, ~LING[1], nn., ~Y[2] a.

trouvaille, n. అనపేక్షితమయిన అదృష్టము, అదృష్టమును వెదకి పట్టుట. [F]

trouvere, n. ఉత్తర ఫ్రాన్స్‌లోని 11 వ శతాబ్దములో నుద్భవిల్లిన ఒకరకపు మహాకావ్య కవులలో ఒకడు (cf. TROUBADOUR). [F]

trove. See TREASURE.

trover, n. (law). వ్యక్తిగతమయిన ఆస్తిని సంపాదించుట; అక్రమముగా తీసికొనిన లేదా నిలిపివేసిన వ్యక్తిగతమైన ఆస్తి విలువను తిరిగి తీసికొనుట కేర్పడిన సాధారణ న్యాయచర్య.

|| **trow**, v.t. (arch.). తలచు, విశ్వసించు, నమ్ము; (ప్రశ్నకు అనుబంధముగా చేర్చబడును) *what ails him*, (*I*) ~ (నేనాశ్చర్యపడుచున్నాను)?.

trowel, n., & v.t. 1. తాపీపనివాడు సిమెంటు మొ. వానిని పూయుటకు వాడెడి తాపీ, *lay it on with a* ~, (fig.) మిక్కిలి పొగడు; మొక్కలు మొ. వానిని పెల్లగించుటకు ఉపయోగించెడి తోటమాలి పిడిగల పనిముట్టు. 2. v.t. (గోడ మొ. వానికి) తాపీతో (సిమెంటు మొ. వానిని) పూయు, మెత్తు, నునుపుచేయు.

troy, n. (Also ~ *weight*) బంగారము వెండి కొరకు ఉపయోగించెడి తూనిక పద్ధతి (cf. AVOIRDUPOIS), as *weighs 3 lb. 5 oz* ~, ~ *pound contains 12 oz, 5760 grains*.

truant, n., a., & v.i. 1. పనిచోటునుండి స్థలాంతరమునకు వెడలినవాడు, ముఖ్యముగా సెలవుపెట్టకుండ బడికి పోకుండనున్న పిల్లవాడు; *play* ~, ఇట్లు స్థలాంతరమున ఉండు; ~*-school* (hist.), బడికిపోకుండ తప్పించుకొని తిరిగెడి పిల్లలకు చేతిపనులు మొ. వానిని నేర్పెడి పారిశ్రామిక విద్యాలయము. 2. adj. (వ్యక్తి, నడవడి, శీలము, ఆలోచనలు మొ.వానికి సంబంధించి) తప్పించుకొనెడి, సోమరియైన, పనిపాటలేకుండ ఊరక తిరిగెడి. 3. v.i. పనిచేయకుండ తప్పికొని తిరుగు, బడికిపోకుండ తప్పించుకొని యుండు. truANCY n., ~LY[2] adv.

truce, n. తాత్కాలికమయిన (స్వల్పకాలము కొరకయిన) యుద్ధవిరమణ (ఒప్పందము, ఒడంబడిక) (FLAG[4] *of* ~); నొప్పి (బాధ) మొ. వానినుండి తెరపి, విరామము, పని మొ. వానినుండి విశ్రాంతి (*a* ~ *to*—, arch., యుద్ధవిరమణ ముగియునని అధికారముతో కోరు లేదా అడుగు); ~*of God* (hist.), మత సంబంధమయిన ఉత్సవాదులయందు ఆత్మీయ కలహముల నిలుపుదల; ~LESS a., trucIAL a., యుద్ధవిరమణ ఒడంబడికకు సంబంధించిన, యుద్ధవిరమణ ఒడంబడికకు కట్టుపడిన (1835 లో బ్రిటన్‌కును ఓమన్ పెనిన్సులా షేకులకును మధ్య కుదిరినదాని సూచకముగా మాత్రమే, as in *trucial chiefs*).

truck[1], v.i. & t., & n. 1. సరుకులు మార్చుకొను, వినిమయము చేసికొను, (వ్యక్తితో వస్తువుగూర్చి) బేరమాడు, (*with* person *for* thing); (సామాన్లను) వీధుల వెంబడి అరచుచు అమ్ము. 2. n. వస్తువినిమయము, వర్తకులు సరుకులు మార్చుకొనుట, సాటాబేరము, వ్యాపారము (*have no* ~ *with*, జోక్యము కలిగించుకొనకుండు); చిన్నసామాన్లు,*అంగడివీథిలో అమ్ముటకు పెంచబడు తోటలో ఉత్పన్నమైనది; (colloq.) చెత్త; (fig.) తెలివి తక్కువ నడవడి, as *shall stand no* ~; (hist.; also ~ *system tommy*), పనివారికి ధనమునకు మారుగా సరకులనిచ్చెడి పద్ధతి (అభ్యాసము) లేదా యజమానుల సరకులను కొనెడి ఒప్పుకోలుపై ధనమునిచ్చెడి పద్ధతి (అభ్యాసము); *T*~ *Acts*, (1831 & 1870 సం.లలో వస్తువినిమయపద్ధతి నియంత్రణ లేదా విచారణకు అవకాశము కల్పించెడి); ~*shop*, (వస్తువినిమయ పద్ధతిపై ఏర్పాటు చేయబడిన).

truck[2], n., & v.t. 1. సాధారణముగా 4 లేదా 6 చక్రములుగల బరువు సామాన్లను తీసికొనిపోయెడి దిట్టమైన వాహనము, ట్రక్కు; || తెరచియున్న రైల్వే వేగను; సామాన్లు సైనికదళములు మొ. వానిని రవాణాచేసెడి మోటారు వాహనము; రైల్వే స్టేషను మొ. వానియొద్ద సామాన్లను చేరవేయుటకు పోర్టర్లు ఉపయోగించెడి 2,3 లేదా 4 చక్రములు గల చేతిబండి; రైల్వేబండి మొ. వాని పూర్తి లేదా పాక్షికభారమును వహించుటకుగాను ఉన్నచట్రములోని చక్రపంక్తి; (naut.) అంజాత్రాళ్ళకొరకేర్పరుపబడిన రంధ్రములతో కూడియున్న ఓడస్తంభపు పై భాగముననున్న కొయ్యచక్రము (ఇప్పుడు అరుదుగా) టైరులేని చక్రము; ~*-bolster*, ఒక చివరి ఆసరా యిచ్చెడి కారుట్రక్కుపైనుండెడి అడ్డుదూలము. 2. v.t. ట్రక్కుపై రవాణాచేయు. ~AGE(3,4) n. [L]

truckle, v.i., & n. 1. అతివినయముగా లేదా నీచప్రవర్తనతో లోబడు, వశమగు (*to*). trucklER[1] n. 2. n. (Usu. ~*-bed*), మరియొకదాని క్రిందికి త్రోయుటకు వీలుగా చక్రములు గలిగి ఎత్తు తక్కువగానుండెడి (సాధారణముగా పూర్వము సేవకులు మొ. వారిచే ఉపయోగింపబడెడి) మంచము.

trucul|ent, a. జగడమాడెడి నిర్దాక్షిణ్యమైన చిత్తవృత్తి గల, ఇట్టి చిత్తవృత్తిని చూపెడి. ~ENCE, ~ENCY, nn., ~entLY[2] adv.

trudge, v.i. & t., & n. 1. నడచు, ముఖ్యముగా శ్రమతో నడచు, ఇట్లు (దూరమును) గడచు. 2. n. ఇట్టి నడక.

trudgen, n. ~ (*stroke*), పర్యాయముగా నైన కుడి-ఎడమ ముంజేతి తట్టులచే, సాధారణ పాదతాడన చర్యచే ఈదుట.

true, a., adv., & v.t. **1.** వాస్తవము ననుసరించెడి, యథార్థానుసారియైన, వాస్తవమైన, నిజమయిన, యథార్థమైన, as *his story is* ~, *that is only too* ~, *is it* ~ *that he refused?; a dream came* ~, (నిజము చేయబడినది, యథార్థపరుపబడినది); (అంగీకారసూత్రముగా), ~, *it would cost more.* **2.** వివేచనానుసారియైన, శుద్ధసూత్రానుసారియైన, అకృత్రిమమయిన, అభివ్యక్తమయిన, as *could not form a* ~ *judgement, frog is not a* ~ *reptile, is a* ~ *benefactor, the* ~ *heir,* ~ *ribs,* (సంపూర్ణమయిన, రొమ్మెముకతో కీలుపెట్టి చేర్చబడిన,కదలని), ~HORIZON. **3.** (నమూనా మొ.వానికి) సరిగా అనువర్తించెడి. **4.** (కంఠధ్వనికి సంబంధించి) సుస్వరములోనున్న. **5.** విధేయమయిన, స్థిరమయిన, నమ్మకముగా అంటిపెట్టుకొని యున్న (మాటకు, స్నిగ్ధునకు, తనకుతాను మొ.; often ~*as steel*). **6.** (చక్రము, దూలము మొ. వానికి సంబంధించి) ఒప్పుచోటనున్న, సుస్థానమున గల, సరితూగిన, నీతిగల, సమమయిన. **7.** (arch.). అనృతమాడని, సత్యసంధుడైన, నిజాయితీగల, as ~ *men.* **8.** ~ *bill,* సాక్ష్యముచే నిలబడిన, గ్రాండ్ జ్యూరిచే బలపరిచి ప్రమాణీకరింపబడిన ఫిర్యాదు బిల్లు; ~*-blue* a. & n., సంధికి సమ్మతింపని సూత్రములు లేదా విధేయతగల (వ్యక్తి); ~*-born,* సక్రమజన్మగల, మంచి పుట్టుకగల, కులీనమయిన, as *a* ~ *born, Englishman;* ~*-bred,* కులీనమయిన, సక్రమజన్మగల; ~ *hearted(ness);* ~*-love,* వాస్తవముగా ప్రేమింపబడిన వ్యక్తి, నిజముగా ప్రేమించెడి వ్యక్తి, ప్రియుడు, ప్రేయసి, వాస్తవప్రేమగ్రంథి, (~*-love(r's) knot,* ఒకదానితో ఒకటి అల్లుకొనెడి దూముళ్ళు, ప్రతిపార్శ్వమున గల ఇమ్మడి ముడివిశేషము) వలె నాలుగు ఆకులతో ఏర్పడిన మొక్క; ~ *penny,* (arch.), నిజాయితీ గల వ్యక్తి. **9.** adv. నిజముగా, వాస్తవముగా, యథార్థముగా (అరుదుగాను కొన్ని క్రియలతోడనే, as *tell me, aim, breed,* ~). **10.** v.t. (పనిముట్టు, చక్రము; చట్రము మొ. వానిని) సరియైన స్థానము లోనికి లేదా కావలసిన ఆకారములోనికి తీసికొనివచ్చు. ~NESS n. (rare).

truffle, n. వంటకములకు రుచి పుట్టించుటకు ఉపయోగింపబడెడి భూమిలో పెరిగెడి పుట్టగొడుగు (కుక్కగొడుగు). ~ED[2] a.

|| **trug,** n. కొయ్యతో చేసిన పాలపాత్ర; కొయ్యబద్దలతో చేసిన బుట్ట.

truism, n. స్వతస్సిద్ధమయిన లేదా నిర్వివాదమయిన సత్యము; చెప్పినదానిని తిరిగి చెప్పెడి పదములుగల ఉపదేశవాక్యము (e.g. *I don't like my tea too hot* = *I don't like it hotter than I like it*); సర్వసాధారణ సత్యము.

trull, n. (arch.). వేశ్య, కులట. [G]

truly, adv. నిష్కపటముగ, అకృత్రిమముగ, as *am* ~ *grateful, a* ~ *alarming state of affairs, a* ~ *courageous act;* (ఉత్తరము పూర్తియైనపుడు సూత్రప్రాయముగా) *yours (very)* ~ *W. Jones,* (hence, joc.) *won't do for yours* ~ (me); (usu. parenthet., & now chiefly literary or arch.) వాస్తవముగా, నిజముగా, as ~, *I should be puzzled to say;* విశ్వాసముగా, నమ్మికగా, భక్తియుక్తముగా, as *has served him* ~; సరిగా, కచ్చితముగా, నిజముగా, as *it has been* ~ *stated, is not* ~ *represented.*

trumeau, n. (archit.; pl. ~*x*). రెండు ఖాళీప్రదేశముల మధ్యనుండు చిన్న గోడ, స్తంభము, ఉదా. పెద్ద ద్వారమును విభజించు స్తంభము. [F]

trump[1], n. (arch., poet.). బాకా, దాని ధ్వని, as *last* ~, ~ *of doom.*

trump[2], n., & v.t. & i. **1.** పేకముక్కలలో తురుపు ముక్క (ఇది ఇతరముల కంటె అధికమైనది), as *a call for* ~*s* (తురుపును వాడవలసినదిగా భాగస్వామికి తెలిపెడి సాంకేతిక సంజ్ఞ); ~ *card,* ఏది తురఫో సూచించుటకు గాను పేకనుండి వేర్పరుపబడి త్రిప్పబడి చూపబడు పేకముక్క, ఈ శ్రేణికి చెందిన (పేక) ముక్క, (fig.) విలువయిన యాధారము; (colloq.) ప్రశంసనీయ ధైర్యము ఆధారము ఈవి మొదలగునవి గల వ్యక్తి, ఉత్కృష్టవ్యక్తి; *put* person *to his* ~*s,* (fig.) చిట్టచివర ఆధారమువరకు ఆతనిని తగ్గించు; *turn up* ~*s* (colloq.), అనుకొన్న దానికంటె అధికముగా (మంచిగా) బయటపడు, అదృష్టపు దెబ్బతీను. **2.** vb. తురుపుతో ఓడించు, తురఫాడు (also fig.); ~ *up,* (కథ, ఉమార్పణ మొ. వానిని) కల్పించు.

trumpery, n. & a. **1.** పనికిరాని సొగసు, అలంకారము, మండనము; (పనికిరాని) చెత్త, నిరర్థక భాషణము. **2.** adj. డాంబికము ప్రదర్శించెడి కాని విలువలేని, భ్రాంతి కలుగజేసెడి, లోతులేని, as ~ *furniture, arguments.*

trumpet, n., v.t. & i. **1.** ఇత్తడిబాకా, గొట్టములోని ధ్వనినిపెంచు అడ్డములుకలిగి ఏకస్వనములను అధికముగా కలిగించుచు ఏకకాలమున అన్నిస్వరములను చేసెడి బృంద సంగీత వాద్యవిశేషము; దీనిననుకరించెడి ఆర్గాన్ వాద్యములోని reed-stop; బాకావాడు,ముఖ్యముగా దూతగా పంపబడువాడు; EAR, SPEAKING, -~; బాకా ఆకారములోనున్న వస్తువు, ఉదా. ఒకరకమైన గొట్టము; బాకా(వంటి) ధ్వని; *feast of* ~*s,* సంవత్సరాదిని యూదులు జరుపుకొనెడి యుత్సవము; FLOURISH[2] *of* ~*s;* BLOW[1] one's *own* ~. **2.** ~*-call,* బాకాధ్వనిద్వారా పిలుపు;(fig.)చర్యకై శీఘ్రాజ్ఞ; ~*-couch, -shell, sea-*~, ఎత్తయిన శిఖరమువంటి పెంకుగల నత్త మొ. ఉదరచర జీవిజాతికి చెందినది; ~*-flower, -leaf,* బాకా ఆకారములోనున్న పూలు ఆకులుగల మొక్కలజాతులు; ~*major,* అశ్వికదళ తూర్యాధిపతి. **3.** vb. బాకాధ్వని ద్వారా ప్రకటించు (usu. fig., = ఉత్సవముచేయు), బాకాఊదు, (ఏనుగు మొ. వానికి సంబంధించి), బాకాధ్వనివలె పెద్ద ధ్వనిచేయు.

trumpeter, n. **1.** బాకాయూదువాడు,ముఖ్యముగా బాకాతో సంకేతములనిచ్చెడి అశ్వికదళ సైనికుడు (*be* one's *own* ~, = BLOW[1] one's *own trumpet*). **2.** విశిష్టముగా కూసెడి పెంపుడుపావురము, బాకా శబ్దమువంటి శబ్దముచేసెడి ఇతరపక్షులు, esp. (also ~*swan*), ఉత్తర అమెరికాలోని పెద్ద హంస.

truncal, a. మొండెమునకు సంబంధించిన, కాండమునకు సంబంధించిన. [L]

truncate, v.t., & a. **1.** (చెట్టు, శరీరము, శంకువు, పిరమిడ్డు, ఉదాహృతగ్రంథభాగము మొ. వానినుండి) పైభాగమునుగాని చివరిభాగమునుగాని కత్తిరించివేయు; (cryst.) అంచును సమతలముచే నివేశముచేయు. **2.** adj. ~ated, (bot., zool., ఆకు, ఈక మొ. వానికి సంబంధించి) ఆకస్మికముగా కొనకత్తిరించినట్లున్న చివరగల. ~ateLY[2] adv., ~ATION, ~atURE (zool.), nn. [L]

truncheon, n. || చిన్న దుడ్డుకర్ర, లాటీ, పోలీసుల చేతులలో ఉండెడి లాటీ; అధికార దండము, ముఖ్యముగా ఎర్ల్‌మార్షల్ (Earl Marshal) అధికారదండము.

trundle, n., & v.t. & i. 1. వెడల్పయిన చిన్న చక్రము, స్థూపాకారపు పండ్లుగల చిన్న చక్రము; ఎత్తు తక్కువగానున్న చక్రములు గల త్రోపుడుబండి; (also ~-*bed*) = TRUCKLE-*bed*; త్రాళ్ళు మొ. వానిని చుట్టెడి స్థూపాకార యంత్రపు పై భాగము. 2. vb. గుండ్రముగా తిరుగు లేదా త్రిప్పు, దొర్లించు (t. & i., of hoop, truck etc., often *along, down,* etc.); (sl.) క్రికెట్టులో బౌల్‌చేయు. trundlER[1] n. (esp., sl., బౌలర్).

trunk, n., & v.t. 1. చెట్టుబోదె లేదా చెట్టు మొదలు, కాండము; మొండెము, తల తోక చేతులు కాళ్ళుకాక మిగిలిన మానవుని లేదా జంతువుయొక్క శరీరము; కట్టడము (నిర్మాణము)నందలి ప్రధానభాగము. 2. (Also ~-*line*) రైల్వే లేదా కాలువయొక్క ప్రధానమార్గము, టెలిఫోను ప్రధానమార్గము (ముఖ్యముగా ఒక పట్టణమునుండి మరొక పట్టణమునకున్న తంత్రీమార్గములు). 3. ట్రంకుపెట్టె, ప్రయాణములలో బట్టలు మొ. వానిని తీసికొనిపోవుటకు ఉపయోగించెడి పెద్ద పెట్టె. 4. గాలి పరిశుభ్రతకు, ముడిలోహముల వేర్పాటుకు ఉపయోగింపబడెడి సాధారణముగా దీర్ఘ చతురస్రాకారముగానున్న కొయ్యతో చేసిన దూలము లేదా తొట్టి. 5. కొన్ని యంత్రములలో మునలకము (piston-rod) నకు మారుగా ఉపయోగింపబడెడి విస్తృత వర్తుల స్తంభము (~-*engines*). 6. (ఏనుగు) తొండము. 7. pl. (Also ~*hose*) 16-17 శతాబ్దములలో నడుమునుండి తొడల మధ్యవరకు ధరించుచుండిన చల్లడము. 8. || ~-*call,* దూరముబట్టి ఛార్జి వసూలు చేసెడి ట్రంకులైనుపైని టెలిఫోను పిలుపు; ~*drawers,* మోకాళ్ల వరకు మాత్రమేవచ్చు డ్రాయర్లు; ~-*nail,* ట్రంకు, శవపేటిక మొ. వానికి ఉన్న అలంకారపు శీర్షముగల మేకు; ~-*road,* ప్రధాన రాజమార్గము. ~FUL n., ~LESS a. 9. v.t. ట్రంకు ద్వారా ముడిలోహమును వేరుచేయు.

trunnion, n. ఫిరంగి లేదా బొంబను ఫిరంగికి ఇరుప్రక్కలను ఆనరాగాఉండెడి స్థూపాకారపు ఉబ్బెత్తుభాగము; ఆవిరియంత్రములో స్థూపమునకు ఆనరాగాను ఆవిరికి మార్గమునిచ్చెడిదిగాను ఉండెడి బోలయిన నడిమికమ్మి. ~-ED[2] a.

truss, v.t., & n. 1. ఆసరాగానుండు కట్టడముచే (ఇంటికప్పు, వంతెన మొ. వానిని) పడిపోకుండ మోయు, వహించు. 2. (కోడి మొ. వాని రెక్కలను) కట్టు, వండుటకు ముందు (కోడి మొ. వాని) రెక్కలను కట్టు, (వ్యక్తి) చేతులను ప్రక్కకు విరిచి కట్టు; (arch.) (వస్త్రమును) బిగించి కట్టివేయు (usu. *up*), (అపరాధిని) ఉరిదీయు (usu. *up*), (డేగ మొ. వానికి సంబంధించి) (పిట్టను) పైబడి పట్టుకొను. 3. n. ఇంటికప్పు వంతెన మొ. వానికి ఆసరాగా ఉండు నిర్మాణము లేదా చట్రము, ఉదా. అడ్డుదూలములతో కూడిన రెండు ఇంటివాసములు, ఇంటి పెద్ద స్తంభము మరియు దమ్మకర్రలు, (~-*bridge* etc, ఇట్లు బలపరుపబడినది). 4. గడ్డిమోపు. 5. పుష్పగుచ్ఛము. 6. జ్ఞాపక చిహ్నముగా కట్టిన కట్టడము మొ. వానిని పడిపోకుండ పట్టియుంచెడి స్తంభభాగము. 7. (naut.). ఓడ చాపకు కట్టెడి క్రింది అడ్డుదూలములను ఓడ తెరచాప కొయ్యకు చేర్చెడి బరువయిన ఇనుప సాధన విశేషము. 8. (surg.). పగులులో ఉపయోగింపబడెడి చిన్న మెత్త పటకా లేదా స్థితిస్థాపకత్వ విశిష్ట వలయిత తంత్రి.

trust, n., & v.t. & i. 1. వ్యక్తియొక్క లేదా వస్తువుయొక్కనిజాయితీ,సత్యము,న్యాయము బలము మొ. వాని యందలి ప్రగాఢ విశ్వాసము (నమ్మకము), as *our ~ is in God, I repose considerable ~ in him, put no ~ in him*; నమ్మికతోడి ప్రతీక్షణము (*that*). 2. విశ్వసింపబడిన వ్యక్తి, వస్తువు, as *he is our sole ~.* 3. పరీక్ష లేకుండ కథనాదుల సత్యముపై ఆధారపడుట, as *takes every thing on ~.* 4. వాణిజ్యపు అరువు, as *supplied with goods on ~.* 5. ఒకనిపై విశ్వాసముంచుటవలన ఉద్భవించిన బాధ్యత; as *am in a position of ~.* 6. (law). ఆస్తిని ఇతరుని లాభముకొరకు ఉపయోగింపవలసినదిగా నిర్దేశించి ఆ ఆస్తికి నామమాత్రపు యజమానిగా చేయుచు ఆ వ్యక్తియందుంచిన నమ్మకము; ఇట్టి ఆస్తిచే లాభించిన రెండవ వాని హక్కు; ఇట్లున్న ఆస్తి, ట్రస్ట్, ఇట్లున్న ఆస్తికిని ఆస్తిదారునకును మధ్యగల చట్ట సమ్మత సంబంధము, as *have accepted a ~, the property is merely a ~, is held in ~,* (attrib.) ~-*money.* 7. ఒకని సంరక్షణ క్రిందనున్న వస్తువు, వ్యక్తి, ఫలితముగా ఏర్పడిన విధి, as *would not desert his ~, have fulfilled my ~.* 8. (commerc.). పోటీ మొ. వానిని తట్టుకొనుటకుగాను ఏర్పడిన అనేకములయిన కంపెనీల క్రమబద్ధమైన అసోసియేషను, కేంద్ర కమిటీకిని తనకును గల మొత్తము నిల్వను లేదా నిల్వలో ఎక్కువ భాగమును బదిలీచేసి వోటింగు హక్కును కోల్పోయినను లాభములను పొంద నర్హతగల వాటాదారులలో ఒక్కొక్కడు. 9. BRAINs T~; ~-*deed,* ట్రస్ట్ దస్తావేజు, తన అప్పులను తీర్చుటకై ట్రస్టీకి ఆస్తిని అప్పగించెడి దస్తావేజు, అమ్మి జమకట్టుకొని మిగిలిన దానిని తనకు స్వాధీనము చేయుటకు అప్పిచ్చు వానికి ఆస్తిని అప్పగించెడి దస్తావేజు, ట్రస్ట్ నేర్పరిచెడి యాన సాధనము. 10. vb. నమ్ము, విశ్వసించు, నడవడిని (శీలము) లేదా ఆచరణను విశ్వసించు, as *have never ~ed him, if we may ~ this account, do not ~ him with* (let him use) *your typewriter, cat cannot be ~ed with* (will steal) *milk, would ~ him with untold gold.* ~ingLY[2] adv. || (వస్తువును వ్యక్తి మొ. వానికి) అప్పగించు, స్వాధీనముచేయు, అనుమానము లేకుండ (చోటు మొ. వానియందు వ్యక్తి మొ. వారి యొద్ద వస్తువును) ఉంచు లేదా విడుచు. 12. (ఖాతాదారుకు వస్తువులను) అరువుగా ఇచ్చు. 13. తీవ్రమయిన ఆశను మనమున కలిగియుండు, as *I ~ he is not hurt(?), I ~ to hear better news.* 14. విశ్వాసముంచు; ~ *to,* (ముఖ్యముగా తగని) విశ్వాసముంచు, as *we must ~ to meeting someone who knows, does not do to ~ to memory for these things.*

trustee, n. ధర్మకర్త, మరియొకని పక్షమున విశ్వాసపూర్వకముగా ఆస్తిని అధీనములో నుంచుకొన్న వ్యక్తి, (|| *the Public T~,* ప్రభుత్వన్యాసాధికారి); కళాశాల మొ. వాని కార్యనిర్వాహకవర్గ సభ్యుడు. ~SHIP n.

trustful, a. సంపూర్ణ విశ్వాసముగల, పూర్తి నమ్మకముగల. ~LY[2] adv., ~NESS n.

trustworth|y, a. నమ్మదగిన, విశ్వసనీయమయిన. ~INESS n.

trust|y, a. & n. 1. (Chiefly arch.) నమ్మదగిన, విశ్వసనీయమయిన, as ~*y steed, sword, servant.* ~ILY[2] adv., ~INESS

n.; *సంపూర్ణ విశ్వాసము గల, పూర్తి నమ్మకము గల. 2. n. మంచి నడవడి మరియు ఇతరులకంటె విశేషాధికారముగల అపరాధి.

truth, n. వాస్తవము, నిజము, సత్యము; ఋతము, యథార్థము, సరిచేయబడినది, as *the ~ of the rumour is doubted, there is ~ in what he says, may depend on his ~, wheel is out of ~*; నిజమైనది, వాస్తవమయినది, as *have told you the* (*whole*) *~*; *the ~ is that I forgot, am a lover of ~* (or *T~* personified), *fundamental ~s, home ~s,* (ఒకనికి సంబంధించిన రుచికరముగానియథార్థములు), GOD[1]'*s ~*, GOSPEL *~*, HALF-*~*; *in ~* (literary), *of a ~* (arch.), వాస్తవముగా, యథార్థముగా, నిజముగా; *to tell the ~, ~ to tell,* ఒప్పుదలను తెలిపెడి సూత్రములు.

truthful, a. సత్యము నలవాటుగా పలికెడి, సత్యశీలమయిన, సత్యసంధమైన; (కథలు మొ.వానికి సంబంధించి) సత్యమయిన, నిజమయిన. ~LY[2] adv., ~NESS n.

truthless, a. (వివరణమునకు సంబంధించి) అసత్యమయిన, అనృతమయిన, అబద్ధమయిన, నిజముగాని; (వ్యక్తికి సంబంధించి) విశ్వాసహీనమయిన, వాగ్దానము మొ.వానికి కట్టుబడెడి. ~NESS n.

try, v.t. & i., & n. 1. (గుణమును) పరీక్షించు, (వ్యక్తి, వస్తువు) గుణములను ప్రయోగముద్వారా పరీక్షించు, (వ్యక్తి మొ.వారిని) కష్టపెట్టు, అనాదరించు, (~ING[2] a., ~ingLY[2] adv.), as *~* (*the effect of*) *soap & water, ~* (buy) *our ginger ale, did you ever ~ quinine* (as cure) *for it?,* (*strength of*) *rope must be tried before it is used, each machine is tried before it leaves the shops, ~ your hand* (skill) *at, this will ~ his courage, patience has been sorely tried, should not ~ your eyes with that small print.* 2. కనుగొన ప్రయోగముచేయు, as *~ how far you can throw, let us ~ which takes longest, whether it will break*; *~* CONCLUSION*s, a* FALL[2]. 3. (దావాను, వివాదాంశమును) నివృత్తపాత్ముగ విచారించు, (వ్యక్తిని హత్యాదులకై, ... మరణదండన విధించుటకుగాను) విచారించు, (*for* murder etc., also *for* his *life*). 4. పరీక్షించుట ద్వారా లేదా ప్రయోగము ద్వారా (ప్రశ్నను, వివాదగ్రస్త విషయమును) పరిష్కరించు. 5. సాధింప యత్నించు లేదా నిర్వహింప యత్నించు, as *tried a jump & fell, better ~ something easier*; ప్రయత్నించు, (*to* do or abs.; colloq. often & do, seldom after neg. or quasi-neg., & never after past tense), as *do ~ to* (or &) *attend, must ~ to* (or &) *get it finished to-night, if at first you don't succeed ~; ~, ~ again, no use ~ing to persuade him, don't ~ to* (rarely &) *palliate it, have often tried to mend it.* 6. (Also *~ up*) (గరుకుబల్ల) ఉపరితల భాగమును నున్నగా చేయుటకై చిత్రీపట్టి చక్కచేయు. 7. (Also *~ out*) (లోహము, క్రొవ్వు, నూనెలను) కరగుట ద్వారా లేదా మరగబెట్టుట ద్వారా శుద్ధిచేయు. 8. *~ back,* = HARK (intr.) *back,* lit. & fig.; *~ for,* (నియామకము మొ.వాని కొరకు) దరఖాస్తు పెట్టు లేదా పోటీపడు; *~ on,* (బట్టలు మొ. వానిని) సరిపడినవో లేవో చూచుటకు ధరించు, ఎంతవరకు సహించగలడో చూచుటకు (వ్యక్తి మొ. వారిపై ఎత్తులు జిత్తులు మొ. వానిని) ప్రయోగాత్మకముగా జరుపు, as *no use ~ing it on with me*; *~-on* n. (colloq.) మోసగించ యత్నము; *~ out,* పరీక్షపెట్టు, పూర్తిగా పరీక్షించు; *~-out* n., ప్రయోగాత్మక శోధన, జనప్రసిద్ధి మొ.వాని పరీక్ష, (*he gave the play a ~-out at Brighton*). 9. *~ sail,* ప్రధానమయిన తెరచాపపై లేదా ముందుండు తెరచాపపై కాక ప్రచండ వాతావరణములో ప్రధానమయిన ఓడ కొయ్యపై లేదా ముందరి ఓడ కొయ్యపై లేదా అనుబంధపు ఓడకొయ్యపై చాప కట్టుటకై ఉండు పై కర్రచే అమర్చబడిన ముందరనున్న చిన్న తెరచాప; *~*(*ing*) *-square,* వడ్రంగి యుపయోగించెడి మూల మట్టము; *~-works,* క్రొవ్వు పనిముట్టు. 10. n. ప్రయత్నము (colloq.), as *have* (*make*) *a ~ at it, for it, to catch it*; (rugby footb.) శత్రుపక్షపు గోలుకైన వెనుక ఆటగానిచే బంతి క్రింద పడుట.

trypanosome, n. అతినిద్ర మరియు తదితర వ్యాధులను కలిగించెడి రక్తపరోపకారి విశేషములు.

trypsin, n. ఆగ్నేయరసములోని ముఖ్యజీర్ణకారి కిణ్వము. [Gk]

tryst, n., & v.t. & i. (arch.). 1. నిర్ణీత సమావేశము, as *keep, break, ~*. 2. vb. (వ్యక్తిని) కలియుటకు ఖరారుచేసికొను, (కాలమును, ప్రదేశమును) సమావేశమునకు ఏర్పరుచు; సమావేశ నిర్ణయముచేయు.

tsamba, n. వేయించినబార్లీ ఆహారము. [Tibetan]

tsar, etc. రష్యాచక్రవర్తి, CZAR etc.

tsetse, n. గుర్రములు, పశువులు, కుక్కలు మొ. వానినికాటువేసెడినాశకరమయినఆఫ్రికాఈగ.

tsunami, n. సముద్రభూప్రకంప సంక్షోభముచే కలిగెడి సముద్ర తరంగము, కడలిఅల. [Jap.]

tuan, n. (మలయా దేశవాసులచే గౌరవపు సంబుద్ధిగా వ్యవహరింపబడెడి) sir, master వంటి పదము. [Malay]

tuatara, n. న్యూజిలాండ్‌కు విలక్షణమయిన మరియు వృష్ఠీయమైన పసుపువన్నె ముండ్లుగల (పెద్దఉడుమువంటి) ప్రాకెడిజంతువు. [Maori]

tub, n., & v.t. & i. 1. తొట్టి (*let every ~ stand on its own bottom,* ప్రతివ్యక్తి తన్నుతాను చూచుకొనవలయును); వెన్న, టీ మొ. వాని తూనిక విశేషము. 2. స్పాంజ్ స్నానము; (colloq.) స్నానపుగది, ఇందు చేసెడి స్నానము, as *jumped into his ~, seldom has a ~, a cold ~ would do him good.* 3. (mining). ముడిఖనిజము, బొగ్గు మొ. వానిని ఒకచోటనుండి ఇంకొక చోటికి తీసికొనిపోయెడి బొక్కెన లేదా పెట్టె. 4. అడ్డదిడ్డముగా మెల్లగాపోవు పడవ (derog.); త్రెడ్ల తోనడపు అభ్యాసముకొరకు ఉపయోగింపబడెడి పడవ, as *~-pair, -eight,* etc. (పలువురు త్రెడ్లతో పడవనడపు వారికొరకు). 5. *~-thumper,* వదరుబోతు బోధకుడు లేదా ఉపన్యాసకుడు; *~-thumping* a. & n.; *~-wheel,* గిన్నెఆకారములోనుండు నీటిచక్రము, చర్మము మొ. వానిని కడుగుట కుపయోగించెడి తిరుగుడు డ్రమ్. ~FUL n. 6. vb. (t. & i.) తొట్టి స్నానముచేయు; తొట్టిలోనాటు; తొట్టిలో త్రెడ్లతోగడపు, (త్రెడ్లతో పడవ నడపదలచు కొనినవాని(రి)ని తొట్టిలోనుంచి అభ్యసింపచేయు; (mining) గని గోతిని కొయ్యతో గాని ఇనుపమూతతోగాని కప్పివేయు. ~BING[1](1,2) n.

tuba, n. ఊదబడెడి ఒకరకమైన బూర; వాద్య విశేషపు భాగము. [L]

tubb|y, a. తొట్టిఆకారముగల, స్థూలమయిన మరియు గుండ్రని, ఉబకయైన, స్థూలమయిన; ~ISH[1] a.; (వాద్యమునకు సంబంధించి) మందధ్వనిగల, ధ్వనిలేని.

tube, n, & v.t. **1.** గొట్టము, ట్యూబు; రంగు మొ. వానిని పట్టియుంచెడి స్క్రూతో కూడియుండి వంగు గుణముగల సన్నని గొట్టము, (~ *colours*, గొట్టములలో పెట్టబడిన రంగులు). **2.** పిల్లనగ్రోవి వంటి వాద్య విశేషములోని ప్రధాన భాగము. **3.** (anat.). నాళము, శ్వసననాళము, as *bronchial* ~, సన్నని గాలిగొట్టము, సూక్ష్మశ్వాసనాళము. tubAL, tubAR[1], aa. **4.** *ఉష్ణగ్రాహక కవాటము. **5.** || లండనులో నాళాకృతినుండు పలు రైల్వేలలో ఒకటి. **6.** *Crookes's* ~, వాయుసంబంధ విషయములను కనబరిచెడి శూన్యనాళము; *pneumatic* ~, వాయు సంబంధి నాళము; TEST[1]-~, ప్రయోగ నాళిక; ~*-flower*, పుష్పగుల్మ విశేషము; ~*-shell*, ఒక విధమయిన ఆలిచిప్ప; ~*-well*, భూమిలోపలనుండి నీటిని తీసికొని వచ్చుటకై యుపయోగించెడి వాడి మొనగల ఇనుప గొట్టము. **7.** v.t. గొట్టము పెట్టు, గొట్టములో బిగాయించు; ~*d horse* (వాయుమార్గమున నుంచబడిన లోహపు గొట్టముగల). tubING[1](2) n.

tuber, n. గడ్డ, దుంప, ఉదా. బంగాళదుంప, ఉర్లగడ్డ; ~iFEROUS, ~iFORM, aa.; భూమిలో పెరుగు పుట్టగొడుగు; (anat.) ఉబ్బిన భాగము, పొంగిన భాగము, గడ్డ కట్టిన శరీరభాగము.

tubercl|e, n. ముఖ్యముగా ఎముకకు సంబంధించిన గుండ్రని చిన్న ఉబుకు; చిన్న అణు గ్రంథి లేదా (ఊపిరితిత్తులు మొ. వానిలో) శ్వాసకోశరోగము మొ. వానిని కలిగించెడి అవయవక్షీణత కలిగించు పదార్థముతో నిర్మితమయిన చిన్న బుడిపి; (bot.) మొటిమవంటి చిన్న బుడిపి; చిన్న బుడిపి; ~ED[2], tuberculAR[1], tuberculATE[2], aa., tuberculIN n., క్షయరోగ నిర్ధారణకు ఉపయోగించెడి మరియు క్షయక్రిములనుండి తయారుచేయబడిన ద్రవము. tuberculOID, tuberculOSE[1], tuberculOUS, aa.

tuberculation, n. క్షయగ్రంథులేర్పడుట, క్షయగ్రంథి సముదాయము.

tubercul(ar)iz|e, is|e, vv.t. క్షయవ్యాధిని సోకించు. ~ATION n.

tuberculosis, n. క్షయరోగము, శరీరావయవములను క్షీణింపజేసెడి రోగవిశేషము; *pulmonary* ~, ఫుప్ఫుసక్షయ, శ్వాసకోశ క్షయ. tuberculosED[2] a.

tuber|ose, a. & n. **1.** గ్రంథిమయమయిన; గ్రంథిరూపములో నున్న; బుడిపెలు గల, గ్రంథులు గల. ~osITY, ~ousNESS, nn., ~OUS a. **2.** n. పరిమళము గల తెల్లని పూలుపూచెడి మొక్క.

tubi-, comb. form of L *tubus* tube, as: ~ *corn* a. & n., బోలుకొమ్ములు గల నెమరువేసెడి (జంతువు). గొట్టము వంటి కొమ్ములు గల (జంతువు); ~FORM; ~*lingual*, గొట్టము వంటి నాలుకగల.

tubul|ar, a. నాళాకృతి గల, గొట్టపుటాకారము గల; గొట్టము(లు) గల, గొట్టము(ల) లోనున్న, as ~*ar boiler* (అనేకములైన గొట్టముల ద్వారా నీటిని వేడెక్కించెడి); ~*ar bridge*, రైల్లు మొ.వి పోవు దీర్ఘ చతురస్రపు నాళము; (ఊపిరి పీల్చునపుడగు ధ్వనికి సంబంధించి) గొట్టమునుండి వెడలు గాలి ధ్వనివంటి. ~OSE[1], ~OUS, aa.

tubule, n. చిన్నగొట్టము. **tubuli** - comb. form. [L]

tuck[1], v.t. & i., & n. **1.** కుట్టుటకొరకు సమమయిన మడతలుగా (పదార్థమును) మడచు; (వస్త్రాదుల) భాగములను దగ్గరగా లాగు లేదా త్రోయు లేదా మడచు, (cloth etc. *up, in*), as ~ *in the loose ends*, ~*ed up his shirt-sleeves* (so as to leave arms bare); అల్పావరణలోనికి జతగా లాగు, as ~*ed his legs under him like a tailor, bird* ~*s his head under his wing*; (వ్యక్తి) హాయిగా ముడుచుకొని కప్పుకొను, as ~*ed himself up in bed*; (మూల మొ.వానిలో వస్తువును) దాచు, ఆచ్ఛాదించియుంచు, (thing *in* corner etc., *away*, etc.); (మితపదార్థము మొ.వానికి సంబంధించి) దాచియుంచుట ద్వారా క్రమపరుచు, అమర్చు; చిన్నదానిచే (పెద్ద వలను) ఖాళీ చేయు; (sl.) (అపరాధిని) ఉరితీయు; ~ *in* (sl.), కడుపార తిను (*at* food, or abs.). **2.** n. చదునైన మడత, అందమునకు గాని అదనపు గుడ్డను ఉపయోగించుటకు గాని కుట్టునొద్ద వేసిన మడత, as *make a* ~ *in sleeves*, (ఎక్కువ పొడుగయినప్పుడు); (naut.) ఓడ వెనుకవైపు పలకలు కలిసెడి ఓడ యొక్క స్థూలభాగము; || (sl.) భక్ష్యములు, ముఖ్యముగా మిఠాయిలు, ~*-in, -out*, పూర్తిభోజనము, ||~*-shop*, భక్ష్యము లమ్మబడెడి అంగడి; ~*-net, -seine*, పెద్ద వలనుండి చేపలను తీసికొనుట కుపయోగించెడి చిన్న వల; ~*-pointing*, రంగుసున్నపు గచ్చుతో కేంద్రీకృతమయిన ఇటిక నిర్మాణ విధానము, కొంచెము ఉబుకుగా గల తెల్ల సున్నపు జిగురుతో అంటింపబడెడి మధ్య చాలు.

tuck[2], n. (arch.). ఢాకాధ్వని, పెనుమ్రోత; (Sc) ~ (beat) *of drum*.

tucker[1], n. కృతదర్థములలో; 17,18 శతాబ్దములలో స్త్రీలు కంఠమును భుజములను ఆచ్ఛాదించునట్లు ధరించెడి లేసు మొ. వస్త్రపు ముక్క,(*best* BIB[2] & ~);టక్కులు వేయుట కుపయోగించెడి కుట్టుయంత్రభాగము; || (sl.) ఆహారము.

***tucker[2]**, v.t. (colloq.). బడలిక కలుగజేయు, కలసిపోవునట్లుచేయు,(usu. ~ *out*).

tucket, n. (arch.). తూర్యారావము, ఢాకాధ్వని.

tucum, n. త్రాళ్ళు మొ.వానిని చేనుటకుపయోగింపబడెడి బ్రజిల్ దేశపు తాడిచెట్టు. [Braz.]

-tude, suf. భావనామవాచకముల నేర్పరిచెడి పరప్రత్యయము; లాటిన్‌నుండి నేరుగా ఆంగ్లములోనికి (*alti*~), ఫ్రెంచినుండి ఆంగ్లములోనికి (*soli*~) లేదా లాటిన్ సామ్యమువలన ఆంగ్లములోనికి (*exacti*~) వచ్చిన శబ్దరూపము.

Tudor, a. ట్యూడర్ల (కాలమున)కు సంబంధించిన, హెన్రీ-7 నుండి ఎలిజిబెత్-1 వరకు గల ఆంగ్లచక్రవర్తులకు సంబంధించిన, as ~ (late perpendicular) *style*, ట్యూడర్ శిల్ప పద్ధతి; ~*rose*, అలంకారార్థము ధరింపబడెడి పంచదళ నిర్మితమయిన గులాబి; ~ *flower*, ట్యూడర్ శిల్పపద్ధతియందు వాడుకగల్గిన త్రిదళపుష్పాలంకారము.

Tuesday, n. మంగళవారము; SHROVE~.

tufa, n. గట్టిగాగాని అరలు అరలుగాగాని ఉండెడి అగ్నిపర్వత సంబంధమయిన లేదా ప్రాకృతికమయిన శిల. tufACEOUS a.[It.]

tuff, n. అగ్నిపర్వతపు శిలాఖండ విశేషములు; ~*-cone*, అగ్నిపర్వత ముఖద్వారము చుట్టు నుండెడి శంక్వాకారపు శిలాదులు.

tuft, n., & v.t. & i. 1. మూలమున కలిసి యున్న లేదా కలిసి పెరిగెడి దారములు, పచ్చిక, ఈకలు మొ. వాని కుచ్చు; tuftY[2] a.; (anat.) సన్నని రక్తనాళముల గుత్తి; క్రిందిపెదవి క్రిందనుండెడి చిన్న గడ్డము; ‖ పూర్వస్నాతకుడు; ~*-hunter, -hunting,* బిరుదాంకిత వ్యక్తుల స్నేహమునొందగోరు వాడు, బిరుదాంకిత వ్యక్తుల సఖ్యమునొందుటకు చేసెడి అభ్యాసము. 2. vb. కుచ్చు లేదా కుచ్చులనమర్చు; (పరుపు మొ. వానిలో) దారము దూర్చుటద్వారా నిర్ణీత అంతరము అందు నొక్కులు వచ్చునట్లుచేయు; కుచ్చులుగా పెరుగు.

tug, v.t. & i., & n. 1. గట్టి ప్రయత్నముతో లాగు, ఈడ్చు, తీవ్రముగా లాగు, ఈడ్చు, తీవ్రాకర్షణమొనర్చు; బాష్పకర్షణ ద్వారా (పడవను) లాగు, బాష్పకర్షణకు సంబంధించి) (పడవను)పట్టి ఈడ్చు; (fig.) బలవంతముగా (ప్రజ మొ. వారిని) పట్టి ఈడ్చు. 2. n. తీవ్రముగా లాగుట లేదా ఈడ్చుట, గట్టి యత్నముతో లాగుట లేదా ఈడ్చుట, తీవ్రకర్షణ, as *gave a ~ at the bell*; తీవ్రమైన లేదా బాధాకరమయిన ప్రయత్నము, esp. fig., as *felt a great ~ at parting, parting was a ~, had a great ~ to persuade him.* 3. ‖ (Eton sl.). పండితుడు. 4. (Also ~*boat*) ఇతర నావలను ఈడ్చెడి శక్తిమంతమైన చిన్న ఆవిరి పడవ. 5. బండిగుర్రమున కిరుప్రక్కల గట్టు పరుకాలు అను కర్రకు లేదా బండికి గుర్రమునకట్టు తోలువారు పగ్గమునకు ఆనరాగా నుండు పల్లమునుండి యున్న ఉంగరమువలె నుండెడి ముడి; ~*-spring,* బయల్దేరుట మొ. వానిలో కుదుపును తగ్గించుటకు కట్టెడి స్థితిస్థాపకత్వ విశిష్ట పట్టము. 6. (mining). పుల్లీ కట్టబడిన ఇనుపకట్టు. 7. ~ *of war,* ఇరు వైపులనుండి పోటీదారుల గుంపులు ఒకే త్రాటిని పట్టుకొని మధ్య సూచితరేఖనుండి ఎదుటివారిని లాగుటకు ప్రయత్నించెడి పోటీ, అత్యున్నతపు పోటీ.

tuism, n. పదార్థవాదము, మధ్యమపురుష ప్రయోగ సిద్ధాంతము. [L]

tuition, n. జీతము పుచ్చుకొని చదువు చెప్పుట; ఇందుకిచ్చెడి జీతము. ~AL, ~ARY[1], aa.

tula, n. (Also ~*-work*) = NIELLO.

‖ **tulchan, -in,** n. (Sc.). చేత పెయ్య, అను పాలిచ్చుటకై చనిపోయిన దూడ చర్మము లోనికి గడ్డికూరి తయారుచేసిన బొమ్మ లేదా ఒక గుట్టమీద పరచిన దూడ చర్మము; ~ *bishops* (hist.), Reformation అనంతర కాలములోని నామమాత్రపుబిషప్పులు.[Gael.]

tulip, n. పలువన్నెలు గలిగి ప్రకాశవంతమయిన ఘంటాకారపు పుష్పములుగల ఒక రకపు మొక్క; తుపాకి ఘంటాకారపు ముఖము; ~*-root,* ఓటు మొదలు ఉబికెడి రోగ విశేషము; ~*-tree,* లోపలిభాగమున నారింజవర్ణ చిహ్నములుకలిగి ఆకుపచ్చపచ్చ పెద్ద tulip వంటి పూలుపూచెడి ఉత్తర అమెరికా వృక్షము.

tulipo|mania, n. హాలండులో క్రీ.శ. 1634 ప్రాంతములో tulip ల కొరకు చూపిన మోజు. ~MANIAC n.

tulle, n. (మోము) ముసుగులకును దుస్తులకును ఉపయోగింపబడెడి సన్నని పట్టువస్త్రము.

tulwar, n. ఉత్తరహిందూదేశమునకొన్నితెగల వారు వాడెడి పట్టాకత్తి, కరవాలము.[Hind.]

tum, tumtum, n. వాద్యవిశేషపు ధ్వని, టంటం ధ్వని.

tumble, v.i. & t., & n. 1. అకస్మాత్తుగా లేదా తీవ్రముగా పడు (*down, over, off, from,* etc.); (కెరటములు, రోగముగల వ్యక్తి మొ. వారి(ని)కి సంబంధించి) దొర్లు, అటునిటు దొర్లు; తొట్రుపడుచు కదలు, నడచు, పరుగిడు(*came tumbling along,* ~*d up the stairs,* ~*d into* or *out of bed*); దొమ్మరి విద్దెలు చేయు; (బట్టలు, జుట్టు మొ. వానిని) లాగివేయు, క్రమరహిత మొనర్చు; గట్టిగా లేదా నిర్లక్ష్యముగా తలక్రిందొనర్చు: విసిరివేయు, త్రోసివేయు (*down, out, in,* etc.); తుపాకి ప్రేల్చుటద్వారా (పిట్ట, కుందేలు మొ. వానిని) క్రిందికి కూల్చు; (castings మొ. వానిని) శుభ్రపరచు. 2. ~ *in,* ఇంకొకదానిలో (చెక్కముక్కను) అమర్చు, (naut., also ~ *home,* ఓడప్రక్క భాగములకు సంబంధించి) అధికవైశాల్యము గలవైపు ప్రాలియుండు, (sl.) ప్రక్కమీద పండుకొను; ~ *to* (sl.), (భావాదులను) గ్రహించు. 3. n. పతనము, పాటు, as *had a slight, nasty,* etc., ~; పిల్లిమొగ్గ లేదా ఇతరమయిన దొమ్మరివిద్దె; అడ్డదిడ్డమైన లేదా కలవరమయిన పరిస్థితి, as *things were all in a* ~.4. ~*-bug,* పేడపురుగు; ~ *down,* శిథిలమైన.

tumbler, n. కృదర్థములలో; మొగ్గలు మొ. వానిని వేయువాడు, దొమ్మరి; గిరికీలు కొట్టుచు ఎగిరెడి ఒకరకపు పావురము; తాళ గనే కదలాడెడి ఆటబొమ్మ; మూలములేని సమమయిన అడుగుగల పానపాత్ర; ~-FUL n.; తాళములో నొక భాగము, తుపాకిమందు పారించెడి విసయందలి యొక భాగము.

tumbling, n. కృదర్థములలో; ~*-barrel, -box, -wheel,* పోతవస్తువులను రాతిపొడి మొ. వానిని వేసి వాని రాపిళ్ళచే శుభ్ర పరిచెడి తిరుగుడుపెట్టె లేదా పీపా; ~*-bob,* ఉత్తోలన దండము, ఉత్తోలకము, కొంత ఎత్తునకు ఎత్తగా చలించెడి తులాయంత్రభాగము.

‖ **tumbrel, -il,** n. (hist.). యుద్ధసామగ్రి, మందుగుండు సామాను మొ. వానిని తీసికొని పోవు రెండు చక్రముల గూడుబండి; పేడ బండి, ఫ్రెంచి విప్లవసమయమున మరణశిక్షకు గురియైనవారిని బలిపీఠమునకు తీసికొనిపోవుట కుపయోగించెడి బోడిబండి; అపరాధులను దండించుటకు ఉపయోగించెడి CUCKING-STOOL వంటి పనిముట్టు.

tume|fy, v.t. & i. ఉబ్బు, ఉబ్బించు, వాచు, వాచునట్లు చేయు; ఉబ్బవేయబడుట, (lit. & fig.). ~FACIENT a., ~FACTION n. (path.). [F]

tumid, a. (శరీరావయవాదులకు సంబంధించి) ఉబ్బిన, వాచిన; tumescENCE n., tumESCENT a., (fig., శైలి మొ. వానికి సంబంధించి) నిరర్థక శబ్దాడంబరముతో కూడిన. tumidITY, ~NESS, nn., ~LY[2] adv.

tummy, n. (nursery). = STOMACH.

tumour, n. దుర్మాంసము పెరిగి ఏర్పడెడి కంతి; *malignant* ~, (తొలగింపబడిన తర్వాత తిరిగి ఏర్పడి మృత్యువును కలిగించెడి, opp. *to benign* ~). [L]

tumtum[1], n. ఉడికించిన అరటికాయలను కల్వములో మెత్తగా దంచిన పశ్చిమ హిందూ దేశపు భోజనపదార్థము; (Anglo-Ind.) తేలిక వాహనము, రెండు చక్రముల బండి.

tumtum[2]. See TUM.

tumult, n. ముఖ్యముగా గడబిడ, అరపులు మొ.వానితో కూడిన జనసమూహపు కలవరము, సంక్షోభము; జనుల గుంపు మొ.వాని అల్లకల్లోలము; అల్లరి, కలకలము; మానసిక సంక్షోభము, as *the* ~ *within him had*

subsided. **tumultuARY**^{1} (ముఖ్యముగా క్రమశిక్షణలేని, అల్లరిచేసెడి), **tumultuOUS** (ముఖ్యముగా తీవ్రమయిన, కలకలమయిన), aa., **tumultuousLY**^{2} adv., **tumultuousNESS** n.

tumul|us, n. (pl. ~*i*). గోరీదిబ్బ, సమాధి దిబ్బ. ~AR(Y)^1, aa.

tun, n., & v.t. 1. ద్రాక్షాసవము బీరు మొ. వాని కొరకయిన పెద్ద పీపా, పూర్వము ముఖ్యముగా 252 సారా గాలన్లు పట్టుట కుపయోగించెడి కొలతపాత్ర; సారా వండు వాడు పులియుటకు ఉపయోగించెడి పెద్ద తొట్టి; || ~ *dish*, ముఖ్యముగా సారా కాచునపు డుపయోగించెడి గొట్టము, గరగ. 2. v.t. పెద్ద పీపాలో (సారా) నిల్వచేయు.

tuna, n. The Californian TUNNY.

tundra, n. మంచుతో కూడియుండి నిష్ఫలముగా నుండు ఆర్కిటిక్ ప్రాంతములు. [Lappish]

tune, n., & v.t. & i. 1. తాళైక్యముగల లేదా తాళైక్యములేని స్వరము, as *psalm, hymn,-*~; పాడుటలోని లేదా ఆడుటలోని సరియైన తానకల్పన. దీనికై పనిముట్టునకు చేయు సరియైన దిద్దుబాటు, as *piano is out of* ~, *sings out of* ~, *must learn to sing in* ~. 2. సమ్మతి, ఐక్యము, ఐక్య సంబంధము, as *in, out of,* ~ *with* one's *surroundings* or *company*; (ప్రయోజనము మొ. వాని కొరకు)తగిన మనస్థితి (*for* purpose etc.). 3. *Change* one's ~, *sing another* ~, వేరు భాషాశైలిని లేదా ప్రవర్తన పద్ధతి నవలంబించు, e.g. అమర్యాదగా నడచుకొను రీతినుండి గౌరవముగా నడచుకొను ధోరణికి మారుట; *to the* ~ *of*, 5 పౌండ్లు మొ.వాని అమితమయిన మొత్తము. 4. vb. (పియానో ఫిడేలు మొ. వానిని) శ్రుతి చేయు; **tunER**^{1}(1, 2) n.; (fig.) వస్తువును (ప్రమాణము,ప్రయోజనము, పరిస్థితులు మొ. వానికి అనుకూలముగా) సరిచేయు, సరిపరుచు; ఐక్యముతో నుండు, (*with*, lit., & fig.); (poet.) (సంగీతమును) పుట్టించు, కలుగ జేయు; ఉత్పాదించు, as *lark* ~*s his song*; సంగీతములో ప్రకటించు, పండుగచేయు. 5. ~ *in*, సరియైన తరంగదైర్ఘ్యములో నుండు నట్లు నిస్తంత్రి సాధనమును సవరించియుంచు; ~ *up*, (వాద్యబృందమునకు సంబంధించి) వాద్యసాధనములను సమస్థాయికి తీసికొని వచ్చు, ఆడనారంభించు, పాడనారంభించు, (joc., పసిబిడ్డకు సంబంధించి) ఏడ్వనారంభించు. **tunABLE** a., **tunableNESS** n., **tunabLY**^{2} adv.

tuneful, a. చెవుల కింపయిన, శ్రావ్యమయిన, సుస్వరమయిన, మధురమయిన. ~LY^2 adv., ~NESS n.

tuneless, a. శ్రుతికలియని, అపస్వరమయిన, మధురముకాని; (సంగీత వాద్యమునకు సంబంధించిన) వాయింపని, నిశ్శబ్దమయిన.

tung-oil, n. చైనాదేశపు *tung*, వృక్షమునుండి లభించెడి కొయ్యసామానుకు మెరుగుపెట్టుట కుపయోగించెడి నూనె. [Chin.]

tungst|en, n. బూడిదవన్నె గల్గి విద్యుద్దీపపు సంచులు చేయుటకును ఉక్కు మొ. మిశ్రమ లోహములను తయారు చేయుటకు ఉపయోగింపబడెడి సులభముగా కరుగని లోహపు మూలధాతువు. ~ATE^1(3) n., ~IC, ~OUS, aa. (chem.). [Sw.]

tunic, n. 1. ప్రాచీన గ్రీకుల లేదా రోమనుల మోకాళ్ళ వరకు వచ్చెడి పొట్టి చేతుల జుబ్బా; ఆడువారి నడుమ పట్టీతో కూడిన వదులు బ్లౌజు; సైనికుడు, రక్షకభటుడు మొ.వాని బిగువయిన దుస్తు. 2. (Zool.) కొన్నిరకము లయిన జలచరములు మొ. వాని చర్మ కవచము; (anat.) అంగమును కప్పియుంచెడి సన్నని తోలుపొర; (bot.) దుంప పొరలలో ఒకటి. ~ATE^2 a., (Zool., anat., bot.), & n. (zool.); (eccl.) = foll.

tunicle, n. సన్నని లేదా మృదువయిన పొర, (esp. bot., zool.); (eccl., esp. R-C.Ch), ప్రభు భోజన సంస్కారము మొ. సమయము లందు క్రైస్తవుల ఉపగురువు ధరించెడి పొట్టి దుస్తు, (pl.) బిషప్ ధరించెడి ఇట్టి దుస్తు.

tuning, n. కృదర్థములలో; ~*-fork*, కొట్టబడినపుడొక విధమయిన నాదమును గలుగ జేసెడి రెండు పాయల ఉక్కు ముండ్లగరిటె; ~*-hammer*, చీలలను త్రిప్పుట ద్వారా పియానో మొ.వానిలోని బిగువును మార్చుటకు ఉపయోగించెడి సుత్తి ఆకృతి గల సాధన విశేషము; ~*-pegs, -pins*, పియానో మొ. వానికి బిగింపబడినవి.

tunnage. See TONNAGE.

tunnel, n., & v.t. & i. 1. కొండ మొ.వాని ద్వారా నది మొ.వాని ద్వారా పోవుటకు కృత్రిమముగా కల్పితమయిన సురంగ మార్గము, సొరంగము; బొరియలు త్రవ్వెడి ప్రాణిచే త్రవ్వబడిన భూగర్భమార్గము; (mining) గనికి ఒక కొననుండెడి సమతల మార్గము; పొగ గొట్టములోని ప్రధాన మార్గము; ~*-borer*, సొరంగమును త్రవ్వుటకు ఉపయోగింపబడెడి యంత్రవిశేషము; ~*-net*, ముఖప్రాంతమున వెడల్పుగాఉండి చివర సన్నగానుండెడి చేపల వల. 2. vb. (కొండ మొ.వానిద్వారా) సొరంగముచేయు; సొరంగమేర్పరుచు; సొరంగము చేసికొనుచు దారి చేసికొని పోవు, దారి చేసికొని పోవు, (*through, into*, etc.).

tunny, n. ఆహారముగా ఉపయోగింపబడెడి మహాసముద్రపు పెద్దదైన మత్స్య విశేషము. [F]

tun|y, a. (సంగీతమునకు సంబంధించి) గుర్తింపబడ్డ లేదా ఇంపయిన స్వరములతో కూడిన. ~iNESS n.

tup, n., & v.t. 1. పొట్టేలు, గొర్రెపోతు; ఆవిరిశక్తి చోదితమయిన సుత్తి మొ.వాని (దెబ్బ తగిలెడి) ముఖము. 2. v.t. గొర్రె పోతు (ఆడు గొర్రెతో) సంగమించు.

tuque, n. కెనడాలోని టోపి విశేషము.

tuquoque, n. ప్రత్యవక్షేపము, మాటకుమాట, *So are* (or *did* etc.) *you*. [L]

turacou, turako. Varr. of TOURACO.

Turanian, a. సెమిటిక్ భాషాకుటుంబమునకు గాని, ఇండో యూరోపియన్‌కుగాని చెందక తురేనియన్ భాషాకుటుంబమునకు చెందిన, అనగా యూరల్ ఆల్టాయిక్ భాషాకుటుంబమునకు చెందిన. [Pers. *Turan* region beyond Oxus]

turban, n. తలపాగ; 19 వ శతాబ్దమున పాశ్చాత్య స్త్రీలచే ధరింపబడెడి తలపాగకు కొన్ని మార్పులుచేయగా నేర్పడినది; తరువాత అంచులేని లేదా కొంచెమంచుగల స్త్రీ లేదా బిడ్డ యొక్క టోపి; ఏకకవాటశంఖపు చుట్టు; ~*-shell*, ముత్తెపు చిప్పలోని రకములు; ~*-stone*, చివర తలపాగ చెక్కబడిన మహమ్మదీయుల గోరీస్తంభము; ~*-top*, ఒకరకపు పుట్టగొడుగు. ~ED^2 a. [Turk.]

|| **turbary**, n. ఇతరుల నేలపైని శాద్వలమును (పచ్చికబయలు) త్రవ్వెడి హక్కు; పచ్చిక నేలను లేదా కుళ్ళిన మొక్కలు చెట్ల వేళ్ళను త్రవ్విన చోటు.

turbid, a. (ద్రవము లేదా రంగుకు సంబం

ధించిన) బురదగానున్న, మురికయిన, సాంద్రముగానున్న, స్వచ్ఛముగాలేని; (fig.) గందరగోళమయిన, క్రమరహితమైన. ~ITY, ~NESS, nn., ~LY² adv. [L]

turbin|ate, a. బొంగరపుటాకృతిగల, తలక్రిందయిన శంకు ఆకారముగల; ~IFORM, ~OID, aa.; (anat., ముఖ్యముగా కొన్ని నాసికాస్థులకు సంబంధించిన) ముత్యపుచిప్ప యెముకలకు సంబంధించిన, కాగితపు చుట్టవంటి నిర్మాణముగల; బొంగరమువలె తిరిగెడి. ~AL a., ~ATION n. [L]

turbine, n. జలప్రవాహపు తాకుడు లేదా ప్రతిఘాతము లేదా ఉభయమువలన చోదితమగు నీటిచక్ర విశేషము; *air* ~, గాలిచే లేదా నాళవాయువుచే ఇట్లు చోదితమగు చక్రము; *gas* ~, (వాయుచోదితమయిన); *steam* ~, (ఆవిరి ధారలచే చోదితమైన); ~ *boat* etc. (ఆవిరి మొ. వానిచే నడచు చక్రములుగల పడవ మొ.వి). [F]

turbit, n. చదును తలకలిగి, పొట్టి ముక్కుగల ఒకరకపు పెంపుడు పావురము.

turbo-, comb. form of TURBINE; ~-*jet engine,* (దహనకక్షకు సంపీడిత వాయువును సరఫరాచేయుటకు టర్బయిన్ చోదిత సంపీడనగల); ~-*prop(eller)-engine,* (టర్బయిన్ చోదిత నోదకముగల).

turbot, n. ఆహారముగా ఉపయోగింపబడు ఒకరకపు పెద్ద సమమయిన చేప.

turbul|ent, a. సంక్షోభితమయిన, కలతనందిన; అల్లకల్లోలమైన; అవిధేయమయిన; అల్లరి చేసెడి. ~ENCE n., ~entLY² adv.

Turco, n. (hist.; pl. ~*s*). ఫ్రెంచి సేనలో నున్న అల్జీరియా యోధుడు.

Turco-, Turko-, in comb. తురికీలకు సంబంధించిన. **TurcOPHIL, TurcophilISM, TurcoPHOBE,** nn. [Med. L]

turd, n. (అసభ్యభాషలో) లద్దె, పురీష పిండము.

turd|ine, a. థ్రష్ పిట్టవంటి. ~IFORM, ~OID, aa. [L]

tureen, n. భోజనపు బల్ల యొద్ద చారు మొ. వానిని వహించెడి లోతుగిన్నె. [F]

turf, n., & v.t. 1. పెనవేసికొనియున్న పచ్చిక మొ. వాని వేళ్ళతోడి భూమి ఉపరితలము; పచ్చికతో కూడుకొన్న భూమి పైపొర; (ఐర్లండులో) చిత్తడినేలలో లభ్యమయిన [illegible] ఎండబెట్టి వంటచెరకుగా వాడుట కుపయోగింపబడెడిది; *the* ~, గుర్రపుపందెపు మార్గము, గుర్రపుపందెపు వృత్తి, ముఖ్యముగా *on the* ~, అట్లువలంబించెడి, ~-*bound,* దట్టమయిన పచ్చిక నేలతో కూడిన; ~ *drain* (పచ్చిక నేలతో కప్పబడిన); ~ *man,* గుర్రపు పందెములం దభిరుచిగల మనుష్యుడు. ~ITE¹ n. 2. v.t. (నేలయందు) పచ్చిక బెడ్డలను నాటు; (sl.) (వ్యక్తిని లేదా వస్తువును) బయటికి త్రోసివేయు, విసిరివేయు (*out*). ~INESS n., ~Y² a.

turg|id, a. రోగసంబంధమయిన వాపుగల లేదా ఉబ్బుగల; ~escIBLE a.; (fig., భాషకు సంబంధించి) శబ్దాడంబరముగల, నిరర్థకశబ్దములుగల. ~escENCE, ~id-ITY, nn., ~ESCENT a., ~idLY² adv. [L]

turion, n. (bot.). భూమిలోపలనుండి పైకి వచ్చెడి మొగ్గనుండి వచ్చెడి మొలక. ~i-FEROUS a. [L]

Turk, n. 1. ఒటమన్; ఒటమన్ మూల పురుషుడుగా గల వంశమునకు చెందినవాడు; (trans.) క్రూరమయిన వ్యక్తి, లొంగదీయ శక్యముగాని వ్యక్తి (now chiefly joc. of children). 2. ~'*s cap,* తలపాగవంటి పూలుపూచెడి ఒక రకమయిన కలువ మరియు ఇతరములైన మొక్కలు; ~'*s head,* కత్తియుద్ధము నభ్యసించుటకు స్తంభముపై నుంచబడెడి బొమ్మ తల, తలపాగ ఆకృతినుండెడి అలంకారపు ముడి, గుండ్రని కుంచె లేదా చీపురు, రొట్టెలను కాల్చుట కుపయోగించెడి ఒక రకమైన పెనము. ~ISM n.

turkey, n. (pl. ~*s*). 1. క్రైస్తవుల పండుగతో సంబంధముగల మరియు మంచి ఆహారముగా భావింపబడెడి పెంపుడుదైన అమెరికా దేశపు పెద్దకోడి, టర్కీకోడి. 2. (*T*~). తురుష్కదేశము. 3. ~ *buzzard, vulture,* అమెరికాదేశపు గ్రద్ద; *T*~ *carpet* (పూర్తి ఉన్నితో చేయబడిన, మఖ్మల్ ఆకృతిగల); ~-*cock,* టర్కీ కోడిపుంజు (*red as a* ~-*cock,* కోపాదులచే ఎర్రబడిన వ్యక్తికి సంబంధించి), (fig.) ఆడంబరమయిన లేదా స్వయం ప్రాధాన్యముగల వ్యక్తి; *T*~ *corn,* జొన్న, మొక్కజొన్న; ||*T*~ *leather,* వెండ్రుకలు తొలగించుటకు ముందు నూనెతో రాయబడిన ఒక రకపు తోలు; ~-*poult*; టర్కీకోడి పిల్ల; *T*~ *red,* రంగు, దీనిచే రంజితమయిన నూలుబట్ట; *T*~ *stone,* కత్తులు మొ. వానిని వాడి చేయుటకు ఉపయోగించెడి నూరెడి రాయి; ~ *trot,* ఒకరకపు నాట్యము.

Turkish, a. & n. 1. తురుష్కభాషకు సంబంధించిన, తురుష్క భాష. 2. ~ *bath,* సబ్బు పెట్టుట, కడుగుట, తోముట, మర్దించుట మొ. వానిచే చేయబడెడి వేడి ఆవిరిస్నానము, టర్కీ స్నానము (also pl.) దీనికై ఉపయోగింపబడెడి భవనము; ~ (= TURKEY) *carpet*; ~ *delight,* చక్కెరపొడిచే పూయబడిన జిగట పలకలుగల ఒకరకపు మిఠాయి; ~ *music* (బలముతో తాకబడు వాద్య సాధనములచే జనితమయిన); ~ *pound,* 18 sh. 2 d. విలువగల పూర్వకాలపు టర్కీ నాణెము; ~ *towel,* టర్కీ తువాలు; కత్తిరింపబడని దారపు మడతలు గలిగి ముతకగానుండెడి పెద్ద తువాలు.

Turkoman, Turkman, Turco-, n. (pl. ~*s*). తుర్కిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, పర్షియా, రష్యా దేశములలోని తురుష్క జాతి సభ్యుడు; ~ *carpet,* మృదువయిన నానాచిత్రవర్ణములు గల తివాసి.

turmalin(e). See TOURMALIN.

turmeric, n. తూర్పు హిందూదేశమున అల్లపు జాతికి చెందిన మొక్క, పసుపు, అద్దకపు రంగులలో వాడబడెడి దీని వేరు (కొమ్ము) పొడి, ముఖ్యముగా కూరల పొడిగా వాడబడెడి ఉత్తేజజనకమయిన రుచికరమయిన పొడి; ~-*paper,* (క్షార పరిశోధనలో ఉపయోగింపబడెడి ~ పొడిలో అద్దినది).

turmoil, n., & v.t. 1. సంక్షోభము, కలవరము, కలత, అల్లకల్లోలము, కష్టము, శ్రమము. 2. v.t. (arch , chiefly in p.p.). సంక్షోభము కలిగించు, కలవరపరుచు, కష్టపెట్టు, శ్రమపెట్టు.

||**turmut,** var. of *turnip,* పల్లెటూరి సంభాషణకు గుర్తుగా రచయితలచే ఈ పదము వ్యవహరింపబడుచున్నది.

turn¹, v.t. & i. I. సాధారణార్థములు. 1. ఇరుసు (అక్షము) పైనవలె తిరుగు, త్రిప్పు (t. & i.), తిరిగెడి గతిని కల్పించు, ఇట్టి గమనమునందు, as *crank* ~*s wheel, wheel* ~*s,* ~ *the key in the lock,* ~ *the tap, tap will not* ~, *he* ~*ed on his heel(s),* ~ person *round* one's FINGER, *everything* ~*s* (depends) *on his answer.* 2. చక్రాకృతిని తిరిగెడి గమనముతో (పిల్లి

మొగ్గలు మొ.వానిని) సాధన చేయు. **3.** ఒక ప్రక్కనుండి వేరొక ప్రక్కకు మార్చు, తల క్రిందు చేయు, ముందువెనుక చేయు. (fig.) మానసికముగా త్రిప్పు, as *~s everything upside down* or *inside out* (సంక్షోభస్థితి లోనికి), *whole world has ~ed topsy-turvy, umbrella ~s inside out, ~ed the body with its face upwards, ~ed* (inverted *comma, ~ed period* ('), ~TURTLE, *~ the* TABLE*s on, ~ over pages of book* (వేరొకప్రక్క చదువుటకు), *~ over new* LEAF, *not ~ a* HAIR, *dress must be ~ed* (మురికయిన దుస్తు పైభాగములో భాగముగా అగుట), ~ one's COAT *~ an honest* PENNY; *have ~ed the matter over & over in my mind.* **4.** నూతన పథమునకు మరలు, క్రొత్త మార్గమును గ్రహించు, పొందుపరుచు; పొందుపరుపబడు, as *~ your face this way, river ~s to the right, ~ed his flight northwards, scarcely know where* or *which way to ~* (fig. ఏ మార్గము ననుసరింపవలయునో, ఎక్కడ సాయము నొందవలయునో), *~ed to God in her trouble, ~* one's BACK[1] *on, ~ a* DEAF *ear to; ~ the edge of* (కత్తి మొ. వాని, fig., రిమార్కు మొ. వాని), మొక్కపోయిన; *~ your attention to this; have often ~ed my thoughts, thoughts have often ~ed, to the subject; can ~ his hand to* (చేయనేర్చుకొను) *anything; ~s even his errors to account* (వానివలన లాభములుపొందును); *all ~s* (tends) *to his profit; tide ~s* (ఆటుగాని పోటుగాని). **5.** వేరొకప్రక్కకు కదులు, గుండ్రముగా తిరుగు, పార్శ్వముపైబడు, as *~ the* CORNER; *~ the scale,* ముంచు, (fig.) సందేహాస్పదమైనదానిని నిశ్చయించు; *~* (*the flank* or *position of*) *an army,* ప్రక్కనుండి లేదా వెనుకనుండి ఎదుర్కొనుటకుగాను వలయముగా వెడలు; ~ person's *flank,* వాదము మొ. వానియందు ఓడించు. **6.** *Be ~ed* (నలువది సంవత్సరములు మొ.విగా దాటిన). **7.** వెళ్ళగొట్టు, పంపు, ఉంచు, as *was ~ed adrift in the world, ~ it out into a basin, never ~ed* (*away*) *a beggar from his door, will ~* (ఆవు లేదా మగలు) *a bullet.* **8.** (ప్రకృతి రూపము స్థితి మొ. వానిని) మార్చు; (t.&i.) చెడ్డగామార్చు, గర్హితరముగామార్చు, అగునట్లుచేయు, అగు, as *~ed water into wine, has been ~ed into a joint stock company, fear he will ~ crusty, has ~ed traitor, mohammedan, botanist, joy is* or *has ~ed to bitterness, ~* (అనువదించు) *it into French, how would you ~ this passage?, milk will ~* (*sour*), *thunder will ~ milk* (*sour*), *~ed pale at the thought, very thought ~s me pale, sight of raw meat ~s,* (వాంతిపుట్టించు) *my stomach, stomach ~s at the sight, success has ~ed his head* (అతనిని మత్తెక్కించెను), *head has ~ed with success, head ~s* (తల త్రిప్పుచే), *overwork has ~ed his brain.* **9.** తరిమెన యంత్రములో (వస్తువులు) మలచు, (పదార్థమునకు సంబంధించి) తరిమెన యంత్రములో తనంతతాను సులభముగా బాగుగా (*easily, well* etc.) మలచుకొను. **10.** (ముఖ్యముగా సుందరమయిన, సొగసయిన) రూపమునిచ్చు, as *can ~ a compliment, could ~ a Latin verse in my day, well-~ed phrase, exquisitely-~ed wrist.* **II.** క్రియావిశేషణములతో పూర్వసర్గలతో ప్రత్యేక ప్రయోగములు. **1.** *~ about,* లేదా సైనికాజ్ఞగా, *about ~!,* క్రొత్తదిక్కుగా ముఖముత్రిప్పు. **2.** *~ against,* ప్రతికూలమగు. **3.** *~ down,* మడచి క్రిందపెట్టు; (పేకముక్క) ముఖమును క్రిందనుంచు; (గాస్, దీపము మొ. వానిని) టాప్ మొ. వానిని త్రిప్పుటద్వారా మంటనార్పు; (ప్రస్తావన, కర్త మొ. వారి(ని)ని తిరస్కరించు. **4.** *~ in,* లోనికి మడచు; త్యజించు, విడుచు; లోనిష్టపడు, as *his toes ~ in;* (colloq.) పరుండు, ప్రక్కమీదికి పోవు. **5.** *~ off,* టాప్ (tap) మొ. వానిద్వారా (నీరు, గాస్ మొ. వాని) మార్గమును అడ్డు; (లఘుకావ్యమును) ఉత్పాదన మొనర్చు; ఉద్యోగము నుండి (నౌకరు మొ.వారిని) తొలగించు; (sl.) (అపరాధిని) ఉరిదీయు, (జంట) వివాహ మాడు. **6.** *~ on* (adv.), టాప్ (tap) త్రిప్పుటద్వారా (నీరు మొ. వానికి) స్వేచ్ఛా మార్గము నొసగు; (colloq.) స్వేచ్ఛాభిప్రాయమునకు అవకాశమునిచ్చు, as *~ on the waterworks,* ఏడ్వనారంభించు. **7.** *~ on* (prep.), ఆధారపడియుండు, విరుద్ధముగా ఎదుర్కొను, ప్రతికూలమగు. **8.** *~ out,* బహిష్కరించు; కనబరుచు లేదా బయటికి ప్రవాలియుండు, as *~ out your toes;* (చేతి సామానులు మొ. వానిని) ఉత్పత్తిచేయు; లోనున్న దానిని పైకితీయించు, కనబడునట్లు చేయు, as *made him ~ out his pockets;* మేల్కొను, ప్రక్కనుండి లేచు; (mil.) *~ out the guard,* రక్షకకక్షనుండి వారిని పిలుచు; కనబడు, స్థితిని నిరూపించు, as *this ~s out to be true, he ~ed out a humbug, it ~s out that he was never there, we shall see how things ~ out.* **9.** *~ over,* తలక్రిందుచేయు, వరుస చెడగొట్టు; (వస్తువును వ్యక్తికి) బదిలీచేయు; టర్నోవరు; మొత్తమునకు వ్యాపారముచేయు, as *~s over £500 a week.* **10.** *~ round,* సమీపమునకు తిరుగు; నూతనాభిప్రాయములను లేదా సిద్ధాంతము నవలంబించు. **11.** *~ to* (prep.), (పనిని) ప్రారంభించు, మొదలిడు. **12.** *~ to* (adv.), పని నారంభించు. **13.** *~ up,* త్రవ్వియెత్తు, as *plough ~s up skulls;* కనబడు, as *~ed up an hour late, unexpectedly;* (సంఘటన, అవకాశము మొ. వానికి సంబంధించిన) సంభవించు, కలుగు, తనంత తాను కనబరచు; (colloq.) కక్కించు, as *the sight ~ed me up.* **14.** *~ upon,* = *~ on.* **III.** Comb. *~-bench,* గడియారములను బాగుచేయువాడు తనతో సులభముగా ఎత్తుకొనిపోదగిన యంత్ర విశేషము; *~-buckle,* లోహదండ భాగములను సంబంధ పరిచెడి సాధనము; *~-cap,* తిరిగెడి పొగగొట్టపు టగ్రభాగము; *~ coat,* one who ~s his COAT; *~ cock,* నీటిని ప్రధాన భాగాదులకు పంపుటకై నియుక్తుడైన వ్యక్తి; *~-down,* (మెడగుడ్డకు సంబంధించిన) ద్విగుణీకరించు; *~ key,* ఖైదు తాళములు స్వాధీనమునగల వ్యక్తి; *~-out,* ముఖ్యముగా విధ్యుక్తధర్మమునకై హాజరగుట, ఉద్యోగులు పనినుండి విరమించుట, వింత మొ. వానిని చూచుటకు గుమికూడుట, సామగ్రి; నిర్ణీతకాలమున ఉత్పన్నములయిన సామానులు మొ. వాని పరిమాణము; *~ over,* బండి మొ. వాని బోల్తాపడుట, అర్ధ వృత్తాకృతినుండెడి మృపవిశేషము, వర్తక

మున టర్నోవర్ అయిన ధనపు మొత్తము, కర్మాగారములు మొ. వానిలో కార్మికులు మారుట, ||తర్వాతి పుటలోనుండెడి వార్తా పత్రిక వ్యాసము; ~ *pike*, వాడి మొనగల లోహపు ఈటెలను పాతి రక్షణ కొరకయిన ఏర్పాటు (hist.), బండ్లు మొ. వాని పన్నిచ్చు వరకు ఆపియుంచుటకై నిర్మితమయిన రోడ్డున కడ్డము నుంచెడి గేటు,అటువంటి రోడ్డు; *~-round*, (ఓడకు సంబంధించి) ఓడరేవును ప్రవేశించువిధానము, ఓడసరుకును తీసివేయుట,సరుకునుఓడలో నింపుకొని ఓడరేవున వీడుట;*~--screw*, స్క్రూడ్రైవరు: ~ *side*, కుక్కల తలత్రిప్పువ్యాధి, మగత; *~sole*, ప్రొద్దు తిరుగుడు మొక్క; *~spit*, పూర్వము మాంసము నుడికించెడి దండమును త్రిప్పుటకు ఉపయోగింపబడెడి పొడుగు శరీరము పొట్టి కాళ్లుగల కుక్క; *~stile*, ప్రవేశపు రుసుము వసూలుచేయబడెడి వ్యక్తి దాటుచుండగా గుండ్రముగా తిరిగెడి నాలుగు క్షితిజ బాహువులుగల గేటు; *~stone*, ఉల్లంకి పిట్టజాతికి చెందిన పక్షి; *~-table*, గమనశక్తి యంత్రములు మొ. వానిని తలక్రిందు చేయుటకు ఉపయోగించెడి వర్తులాకార చలద్వేదిక; *~--up*, దృష్టవస్తువు; (colloq.) సంక్షోభము, గడబిడ.

turn^2, n. **1.** చక్రగతి గమనము, దిక్కుయొక్క లేదా స్థితియొక్క లేదా ఉద్దేశముయొక్క మార్పు, మార్గమునుండి తప్పుట, దారితప్పిన భాగము, వంగుట, as *a single ~ of the handle, a ~ of Fortune's wheel* (అదృష్టపుమార్పు); *with a neat ~ of the wrist, took a sudden ~ to the left, complaint took a favourable ~, milk is on the ~* (అప్పుడే పులియుటకు సిద్ధముగానున్నది), *tide is on the ~* (తిరుగుట); *gave a new ~ to the argument, path is full of ~s & twists, walked along a ~ of the river*; (mil. ఆజ్ఞాపదములుగా) *right, left, about, ~!*; any of the THREES (~ A,B,C,D) in figure--scating. **2.** నడవడి, ప్రవర్తన, తలపు, ఉద్దేశము, అభిప్రాయము, అభిరుచి, ఏర్పాటు, as *was of a humorous ~, do not like the ~ of the sentence, the ~ of an ankle; have a fine, pretty,* etc., *~ of speed* etc., విషయమునందు అతివేగాదులచే నేర్పుగలుగుట. **3.** తక్కువ దూరపు నడక, అల్పపరిక్రమణము, తక్కువదూరపు విహారము, అల్ప విహారము, (నాటకాదుల) ప్రయోగము, as *take a ~ in the garden, on a bicycle, took a ~ of work; short ~s* (సంగీత శాల మొ. వానిలో పాటలు మొ.వి). **4.** అవకాశము, సమయము, విశేషాధికారము, మొగమోటమి, ప్రతిజ్ఞాపూర్వక బంధము, అనేక వ్యక్తులు మొ. వారినుండి ఒకని తరువాత ఒకడు వరుసక్రమములో వచ్చుట, as *it is your ~ to watch, it was now my ~ to be angry, must not speak out of* (ముందు లేదా తర్వాత) *your ~, will hear you all in ~* (వరుసక్రమము); *we dug by ~s* (వ్యక్తుల లేదా సముదాయముల ఆవృత్తిలో); *take ~s*, పని మొ.వి, పర్యాయముగా; *work ~ & ~ about* (పర్యాయముగా), *went hot & cold by ~s; did not serve my ~* (ఆశయము); *did me a good, an ill,~* (ఉపచారము,అపచారము);ప్రయోజనము, నిష్ప్రయోజనము, *one good ~ deserves another*). **5.** (mus). ప్రధానమయిన నోటు (note) నకు క్రింది పై భాగములందుండెడి అలంకరణము. **6.** pl. ముట్టు, ఋతువు. **7.** త్రాడు మొ.వాని చుట్టలోని ఒక్కొక్క వలయము. **8.** (print.). లేని అక్షరస్థానమున తాత్కాలికముగ ఉంచబడిన తలక్రిందయిన టైపు, తప్పు టైపునకు త్రిప్పబడిన అక్షరము. **9.** (colloq.). నరముల దెబ్బ, తంత్ర్యాఘాతము, as *gave me quite a ~*. **10.** *To a ~*, సరిగా, సంపూర్ణముగా, as *meat is done to a ~* (సరిపోయిన మరియు అత్యధికము కాని).

turn|er, n. కృదర్థములలో; తరిమెన యంత్రముతో తరిమెన పట్టువాడు. ~ERY(1,2,3) n.; ||మొగ్గలు వేసెడి ఒకరకము పావురము.

turning, n. కృదర్థములలో; ముఖ్యముగా తరిమెన యంత్రము నుపయోగించుట; ఒక రోడ్డు ఇంకొక రోడ్డును కలియు చోటు, ఇట్టి రోడ్డు, as *stop at the next ~, take the second ~ to the left*; *~-point*, నిర్ణయాత్మకమయిన మార్పు కలిగిన అభివృద్ధి కాలప్రదేశాదుల సమయము, as *has reached the ~-point, this may be the ~-point of his life.*

turnip, n. ఆవాలు చెట్టు జాతికి చెందిన ద్వివార్షిక వృక్షకము; శాకాహారపు దినుసుగాను పశువుల మేతగాను ఉపయోగింపబడెడి దాని దుంప; *~-top*, శాకాహారముగా ఉపయోగింపబడెడి ఒక దినుసు దుంప పై భాగము. ~Y^2 a. (ముఖ్యముగా ఒక దినుసు దుంపరుచి గల).

turpentine, n., & v.t. **1.** రంగులు కలుపుటకు వార్నిషులో కలుపుటకు ఔషధములో కలుపుటకు ఉపయోగింపబడెడి దేవదారు మొ. కొన్ని సూచ్యాకార వృక్షములనుండి స్రవించెడి బంక, టర్పంటైన్; (also pop. *turps*) టర్పంటైన్ నూనె; *~-tree*, దేవదారు వృక్షము. **2.** v.t. టర్పంటైన్ పూయు.

turpeth, n. తూర్పు హిందూదేశములోని విరోచనకారి యగు మొక్కవేరు.

turpitude, n. నైచ్యము, నీచత్వము దుర్మార్గము, దుష్టత. [F]

turps. See TURPENTINE.

turquoise, n. వెలుగు చొరనీని ఆకాశనీలపు లేదా ఆకుపచ్చనీలపు మణి; ~ *green*, ఆకుపచ్చనీలము మధ్యనుండు పాలిపోయిన రంగు [OF]

turret, n. భూమినుండి కట్టబడిన లేదా గోడనుండి కట్టబడిన ప్రధాన భవన సంబంధియైన చిన్న గోపురము; (mil.) ఓడలో లేదా కోటలో ఫిరంగి మరియు ఫిరంగిదారులకొరకు నిర్మితమయిన సాధారణముగా తిరిగెడి క్రింది సమతల గోపురము; (hist.) కోట దుర్గము మొ వాని రక్షణకొరకయిన కట్టడమును ఎదుర్కొనుటకు ఉపయోగింపబడెడి పలు అంతస్తులు గల చతురస్రచక్రయుత భవనము; *~ gun*, (తిరిగెడి గోపురములో ఉపయోగార్థ ముంచబడిన); *~-ship*, (తిరిగెడి గోపురములలో ఫిరంగులు గల). ~ED^2 a.

turriculate, -ated, aa. (conch). (శంఖము నకు సంబంధించి) పొడుగయిన మరమట్టు వలెనున్న. [L]

turtle^1, n. (Now usu. *~-dove*) ముఖ్యముగా మృదుస్వరముతో కూసెడి తన జత పక్షిపైని తన పిల్లలపైని అధిక ప్రేమాదరము గల ఒకరకపు పావురము.

turtle^2, n., & v.i. **1.** సముద్రపు తాబేలు, esp. (also *green ~*), సూప్‌గా ఉపయోగింపబడెడి తాబేలు; MOCK^2 ~; *turn ~* (naut. sl.), తలక్రిందుగా పడు; *~-shell*, తాబేటి చిప్ప, ముఖ్యముగా రత్నాదుల తాపడములో ఉపయోగింపబడెడి నల్లతాబేటి చిప్ప, (also *~-crowry*), ఒకరకపు రమ్య

మైన పెద్ద గవ్వ. 2. v.i. సముద్రపు తాబేళ్లను వేటాడు. turtlER^1, turtlING^1, nn.

Tuscan, a. & n. టస్కనీ (భాష, నివాసి); ~ORDER^1; ~*straw*, టోపీలు మొ. వానిని చేయుటకు ఉపయోగింపబడెడి పచ్చ వన్నెగల సన్నని గోధుమగడ్డి. [L]

tush^1, int., n., & v.i. (arch.). ఛీ!; ఇట్టి ఆశ్చర్యార్థకము; వస్తువు మొ. వానినిగూర్చి తిరస్కారముతో ఛీ అను.

tush^2, n. మొనగల పెద్ద కోరపన్ను, ముఖ్యముగా గుర్రపు కోరపల్లు.

tushery, n. (literary). పేచఊష వంటి ప్రాత పదముల వాడుక.

tusk, n., & v t. 1. ఏనుగు మొ. వానిలో మూసికొనియున్నప్పటికి బయటికి పొడుచుకొని యుండెడి పొడుగయిన కోరపన్ను; బిగము (తాళము) మొ. వానిలో కోరవంటి భాగము. ~ED^2, Y^2, aa. 2. v.t. కోర పంటితో లేదా కోరపండ్లతో క్రుమ్ము. పొడుచు, చీల్చు.

tusker, n. పెరిగిన దంతములుగల ఏనుగు, దంతావళము, దంతి.

tusser, -ur, -ore, n. ఓకుచెట్లవలన పెరుగుచు గట్టియయిన ముతకపట్టు నిచ్చెడి పట్టుపురుగు; (also ~-*silk*) దీని మరియు తదితరములయిన వాని పట్టు. [Hind.]

tussive, a. (med.). దగ్గుకు సంబంధించిన.

tussle, n., & v.i. (వ్యక్తితో వస్తువుకొరకు) పోట్లాట, పెనుగులాట, పోట్లాడు, పెనుగులాడు (*with* person, *for* thing).

tussok, n. గడ్డి మొ. వాని కుప్ప, గడ్డిమేటు మొ. వి, కేశపాశము, కేశాదుల కుచ్చు; (also ~-*moth*) రోమపుకుచ్చులతో పుట్టెడి పిల్లలుగల ఒకరకపు చిమ్మట; ~-*grass*, Patagonia మొ. చోట్ల బురదనేలలో పెరిగెడి పొడుగుగానుండు సొగసయిన గడ్డి. ~Y^2 a.

tussore. See TUSSER.

tut^1, tut-tut, int., n., & v.i. 1. చిరాకును తిరస్కారమును లేదా నిందను చూపెడి తిరస్కారార్థక శబ్దము. 2. n. ఈ అరపు, ఈ కేక. 3. v.i. ఛీత్కరించు, టట్-టట్ అను.

|| **tut^2**, n. (mining). చిన్న ఉద్యోగము; చిన్న పని; ~-*work*, చిల్లరపని (cf. TRIBUTE).

tutelage, n. సంరక్షకత్వము, సంరక్షణము, పోషణము; దీనిలో నుండెడి (కాలము). [L]

tutelar(y), aa. సంరక్షకుడుగా సాయముచేసెడి, కాపాడెడి; సంరక్షక సంబంధమయిన, as ~ *authority*. [LL]

tutenag, n. చైనా తూర్పు హిందూదేశముల నుండి దిగుమతి చేసికొనబడెడి తుత్తనాగము (జింకు); జర్మను సిల్వరువంటి తెల్లని మిశ్రమ లోహము. [Marathi]

tutor, n., & v.t. & i. 1. ముఖ్యముగా వ్యక్తి విద్యాభ్యాసమునకై బహుశ్రద్ధ తీసికొనెడి ప్రత్యేకోపాధ్యాయుడు; || (Eng. Univv.) విశ్వవిద్యాలయములలో పట్టపరీక్ష కంటె తక్కువ పరీక్ష చదివెడివారికి సూచన లిచ్చుచు వారి విద్యావ్యాసంగమును పరిశీలించుటకై నియుక్తుడయిన కళాశాలాధికారి; (law) మైనరుకు సంరక్షకుడు. ~AGE(2), ~ESS^1, ~SHIP, nn., tutorIAL a. (also n., కళాశాలయందలి ట్యూటరుచే ఈబడు శిక్షాకాలము), tutorialLY^2 adv. 2. vb. ట్యూటరుగా ప్రవర్తించు, విద్యను నేర్పు, చదువు చెప్పు; (తనమీద, తన వికారముల మీద, ఇతరుల మీద) నిగ్రహముతో వ్యవహరించు; ట్యూటరుగా జీవనము గడుపు.

tutsan, n. గాయము మొ. వానిని మాన్పుటకు ఒకప్పు డుపయోగించిన సైంట్‌జాన్ పేరికి సంబంధించిన ఓషధి.

tutti, mus. direction, & n. అన్ని కంఠ స్వరములు అన్ని వాద్యములు కూడియుండుట; (n.) వీరందరి (కలిసి పాడుట కొరకయిన) గీతము. [It.]

tutti-frutti, n. మిశ్రఫలముల మిఠాయి, మిశ్రఫలముల ఐస్‌క్రీమ్. [It.]

tutty, n. మెరుగుపొడిగా ఉపయోగింపబడెడి శుద్ధిచేయని తుత్తునాగము.

tutu, n. Ballet నాట్యకారుల ఉబ్బెత్తుగా నుండెడి పొట్టి స్కర్టు. [F]

tuum. see MEUM.

tu-whit, n., **tu-whoo**, n , & v.i. గుడ్లగూబ కూత, గుడ్లగూబ కూతకూయు.

***tuxedo**, n. (pl. ~*s*, ~*es*). సాయంకాలమున ధరింపబడెడి నల్లని పొట్టి కోటు.

tuyere, twyer, n. కొలిమి మొ. వాని లోనికి ఒత్తిడితో గాలిని పంపుటకు గల గొట్టము.

twaddle, v.i., & n. అర్థరహితమయిన సారహీనమయిన సంభాషణము. ~ER^1 n., ~Y^2 a.

twain, a & n. (arch.). రెండు రెండు వస్తువులు, ఇద్దరు వ్యక్తులు; *cut* etc *in* ~, (రెండుగా).

twang, v.i. & t., & n. 1. వీణాతంత్రిని లేదా జ్యాను మీటినపుడు పుట్టు ధ్వనివంటి లోహధ్వనిని చేయు (చేయించు), (derog.) (ఫిడేలు మొ. వానిని) ఇట్లు వాయించు, as *the fiddles ~ed, ~ed (on) his fiddle, ~ed his bow*; ~LE(3) v.i. & t.; అనునాసిక ధ్వనితో మాట్లాడు, ఉచ్చరించు. 2. n. కఠిన తంతువును మీటినపుడగు ధ్వని, అనునాసిక్య ధ్వని.

twankay, n. ఒకరకపు ఆకుపచ్చని తేయాకు.

'twas, arch. or poet. contr. of *it was*, it was అను పదముల సంక్షిప్తరూపము.

twayblade, n. ఆకుపచ్చని లేదా ఊదారంగు పూలు ఒక జత ఆకులు ఉండెడి ఒకరకపు పూలమొక్క, ద్విపత్రకము.

tweak, v.t., & n. 1. చురుకుగా నులిమి మెలిపెట్టు; తటాలున లాగు, గుంజు. 2. n. తటాలున లాగుట, నులుముట, గుంజుట. ||~ER^1 n. (sl.), బాలుని ఒడిసెల.

tweed, n. దక్షిణ స్కాట్లండ్‌లో ఎక్కువగా తయారయ్యెడి పురుషులచే ముఖ్యముగా ఉపయోగింపబడెడి సాధారణముగా రెండు రంగులు కలిసిన దారముగల ఉన్ని లేదా ఉన్నియు నూలుగల వస్త్రవిశేషము, ట్వీడ్; (pl.) ట్వీడ్‌తో చేసిన సూటు.

tweedle, n. ఫిడేలువంటి ధ్వని; ~*dum* & ~*dee*, పేరిలో మాత్రము లేదా పేరిలో ముఖ్యముగా భిన్నమైన వస్తువులు.

'tween, adv. & prep. మధ్య, ముఖ్యముగా ~-*decks*, ఓడపై భాగములమధ్య(స్థలము).

|| **tweeny**, n. (colloq.). ఇతరులిద్దరికి సాయము చేసెడి నౌకరు, e g. వంటమానిని మరియు గృహపరిచారిక.

tweet, n , & v.i (పక్షి) కిచకిచధ్వని(చేయు).

tweezer, n , & v.t. 1. (Pl., also *pair of* ~*s*) చిన్నచిన్న వస్తువులు పట్టుకొనుటకు కేశములు మొ.వానిని పీకివేయుటకు ఉపయోగించెడి చిన్న పట్టుకారు. 2. v.t. చిన్న పట్టుకారుతో (కేశములు ముల్లు మొ. వానిని) పీకివేయు.

twelfth, a. & n. 1. పండ్రెండవ(ది), (*the* ~, of August, ఒక జాతికి చెందిన కోళ్ల వేట మొదటిరోజు); *T~-day*, (క్రిస్మస్ పండుగ తర్వాతి పండ్రెండవరోజు, Epiphany పండుగరోజు); *T~-night*, ఈ పండుగరోజు రాత్రి; *T~-cake*, ఇట్టి పండ్రెండవ రాత్రి

కొరకు చేసెన రొట్టె. 2. n. పంౘ్రెండు భాగములలో ఒక్కొక్కటి. ~LY^{2} adv.

twelve, a. & n. పంౘ్రెండు, 12,xii; *the T~* (క్రీస్తుశిష్యులు); *T~* TABLEs; *in ~s* (పెద్ద తావును పంౘ్రెండు పత్రములుగా మడచి చేసిన పుస్తకము); *long, square, ~s,* వివిధ విధములుగా మడచిన ద్వాదశపత్ర పుస్తకపు పుటలు; ~FOLD a. & adv.; *~mo,12mo,* = DUODECIMO; ‖ *~-month,* సంవత్సరము, as *has been there a ~ month,* (adv.) *this day ~ month,* ఇప్పటినుండి సంవత్సరము లేదా సంవత్సరము పూర్వము; ‖ *~ pence* (arch. exc. shop), ఒక షిల్లింగు; ‖ *~ penny,* షిల్లింగు (adj.).

twenty, a.& n.ఇరువది, 20,xx; *have told him ~* (పలుమారులు)*times;~-one, -two* etc., or *one, two* etc., & ~; *~-five,* 25 (rugby footb., hockey), గోలునుండి 25 గజముల దూరమున గీయబడు గీత, దీనికి గోలు గీతకు మధ్యనున్న స్థలము; *~mo, ~fourmo, (20mo, 24mo),* 20, 24 సమ భాగములుగా మడచిన కాగితపు పత్రము, ఇట్టి పత్రములతో తయారయిన పుస్తకము. twentiETH a. & n., ~FOLD a. & adv.

'twere, arch. or poet. contr. of *it were,* it were అనుదాని సంక్షిప్తరూపము.

‖ **twerp,** n. (sl.). నీచుడు.

twi-, twy-, = రెండు, ఇద్దరు, జత, రెండు లేక రెట్టింపు అను అర్థమున ప్రాచీనాంగ్లమున సంయోగరూపము, in TWILIGHT & in some arch. or pseudo-arch. forms, as : *~ bill,* ఇరుప్రక్కల వాదరగల యుద్ధమందుపయోగింపబడెడి గండ్రగొడ్డలి, ఒకరకపు గొడ్డలి; *~ blade,* = TWAY-BLADE; *~ fold* a. & adv., రెట్టింపు; *~ folded; ~ forked; ~ formed.*

twice, adv. (ముఖ్యముగా గుణకారమునకు సంబంధించి) రెట్టింపు, రెండుసారులు, as *~3 is 6,told him ~;* రెట్టింపుగా,రెండింతలుగా, ద్విగుణీకృతముగా, as *~ as strong, has ~ the strength, is ~ the man he was* (రెండింతలు బలముగల మొ.); (colloq.) *did it in ~,* (రెండు ప్రయత్నములు లేదా రెండుసార్లు).

‖ **twicer,** n. అచ్చుదిమ్మలను కూర్చుట,ముద్రణయంత్రమును నడపుటయను ఈ రెండు పనులను చేయువాడు; (sl.) ఆదివారమునాడు రెండుసార్లు చర్చికి పోవువాడు.

twiddle, v.t. & i., & n. 1. (ఏ పనియు లేకుండ నుండుటవలన) ఊరక కూర్చుండి బొటనవ్రేళ్ళను గిరగిర త్రిప్పు, ఆడించు; పరధ్యానముగా ఉండి ఏదో పనిచేయు (*with*); *twiddling-line,* దిక్సూచి సరిగా పనిచేయుటకు దిక్సూచి gimbal కు కట్టి లాగెడి దారము. 2. n. చిన్న సుడి, చిన్న చుట్టు.

twig^{1}, n. చిన్న కొమ్మ, రెమ్మ; (anat) ధమని మొ. వానిలో చిన్నశాఖ; (electr.) చిన్న శాఖావిద్యుద్వాహకము; దివ్యదండము, esp. *work the ~; hope the ~* (colloq.); చనిపోవు. ~gED^{2}, ~LESS, ~gY^{2}, aa.

twig^{2}, v.t. (colloq.) అవగాహన చేసికొను, అర్థము చేసికొను, (వ్యక్తి యొక్క, మాటల యొక్క యోజన యొక్క,*that* etc., or abs.) గ్రహించు, పరిశీలించు.

twilight, n., & v.t. (*~ed*). 1. సంధ్య వెలుగు; మందప్రభ, ఈషత్కాంతి; (fig.) అసంపూర్ణ జ్ఞానావగాహనాది స్థితి; *~ arc(h)* or *curve,* సూర్యకిరణములు తిన్నగా పడునపుడు గ్రహించెడి వాతావరణముగల మిక్కిలి కాంతిమంత ప్రదేశమునందలి పాటల వర్ణవక్రరేఖ; *~ of the gods* (Norse myth.), పరస్పర నాశమొనర్చుకొన్న దేవ దానవుల యుద్ధము; *~ sleep,* బాధలేకుండ ప్రసవమగునట్లు చేసెడి ఒక విధానము. 2. v.t. (rare). మందముగా ప్రకాశించు.

twill, n., & v.t. 1. ఒక రకమయిన బట్ట. 2. v.t. ఇట్టి బట్టను నేయు.

'twill, arch. or poet. contr. of *it will,* it will యొక్క సంక్షిప్తరూపము.

twin, a., & v.t. & i. 1. కవలపిల్లలలో ఒకడు లేదా ఒకతె అయిన, as *~ children, brother(s), sister(s), the T~ Brothers* or *Brethern,* Castor & Pollux, *~ bed(s)*; (bot.) జంటగా పెరిగెడి; సన్నిహితముగా సమాన భాగములుగల రెంటితో కూడిన; *~ boat, steamer* (పై భాగమును పట్టియుంచెడి రెండు (పడవ) స్థూలభాగములుగల, ఈ రెండు చక్రములమధ్య paddle చక్రముగల); *~-screw,* ఒక రకమయిన స్టీమరు; *~ set,* ఆడువారి జాకెట్టు. 2. n. కవల పిల్లలలో ఒకడు లేదా ఒకతె; ప్రతిబింబమయిన వ్యక్తి లేదా వస్తువు; ప్రతిబింబిత మిశ్రస్ఫటికము; *The T~s,* మిథునము; SIAMESE *~s.* ~LING^{1}, ~SHIP, nn. 3. vb. మిక్కిలి సన్నిహితముగా కలియు, కలుపు, జతచేయు, జతయగు (*with*: t. & i.); *~ning-machine, -saw,* (దుర్వైన పండ్లను కత్తిరించెడి). ~nING^{1} n., జంటస్ఫటికముల నిర్మాణము.

twin|(e), n., & v.t. & i. 1. జనపనార మొ. వానిని రెండు లేదా మూడు పోగులు కలిపి పేనిన త్రాడు, దారము; చుట్ట, as *snaky ~es*: చిక్కు. 2. vb. పోగులుకలిపి పురిచేసి (త్రాడుగా) పేను; ~ER^{1}(2) n.; అల్లికతో (దండు మొ. వానిని) నిర్మించు, (కనుబొమ మొ. వానిని) ముడివేయు; అల్లు, పేను; (ఒక దానితో ఇంకొకటి) చుట్టచుట్టు (thing *about, round,* another); (మొక్కకు పాముకు సంబంధించిన) తనకుతాను చుట్టచుట్టుకొను (*round*). ~ingLY^{2} adv.

twinge, v.t. (rare), & n. విపరీతముగా పోటుపెట్టు, as *conscience ~d him, a ~ of toothache,rheumatism, conscience, remorse.*

twinkl|e, v.i. & t., & n. 1. (కాంతి, నక్షత్రము మొ. వానికి సంబంధించి) తళతళ మెరయు; (కనురెప్పలు నాట్యమందలి పాదములు మొ. వానికి సంబంధించి) వేగముగా పైకి క్రిందికి కదలు లేదా అటునిటు వేగముగా కదలు; కన్నులు సగము మూసికొని చూచు; వేగముగా కనురెప్పలు మూసితెరచు; (కన్నులకు సంబంధించి) (హాస్యాదులవైపు) తళతళ మెరయు (*at* jest etc.); మినుకు మినుకుమను, కాంతిపుంజములను వెలిగ్రక్కు. ~ER^{1} n. 2. n. కనురెప్పలను మూసి తెరచుట, కనుసైగ; కన్నుల తళతళ, కన్నుల మెరుపు, as *a humorous, mischievous, ~e*; చిన్నదయిన వేగమయిన కదలిక, ఉదా. నాట్యములో పాదముల కదలిక; వేగమయిన ప్రకంపనకాంతి, మిణుకు, రవంత కాంతి.

twinkling, n. కృదర్థములలో; ముఖ్యముగా, *in a ~, in the ~ of an eye, in the ~ of a* BED^{1}*post,* రెప్పపాటులో, క్షణములో, అతివేగముగా.

twirl, v.t. & i., & n. 1. వేగముగాత్రిప్పు, వేగముగాతిరుగు, (గుండ్రముగా) తిరుగు, త్రిప్పు (often *round*);(ఏపనిలేకుండ నుండుటవలన) ఊరక కూర్చుండి బొటనవ్రేళ్ళను గిరగిరత్రిప్పు. 2. n. వేగమయిన లేదా ఊరకయే వృత్తాకారపు గతి, కీలము మొ.వానితో తయారుచేయబడిన వ్రాతలోని సొగసు లేదా సుడిరేఖ.

twirp. Var. of TWERP.

twist, n., & v.t. & i. **1.** రెండుగాని అంత కంటె ఎక్కువగాని పోగులు మొ.వి పెనవేసి కొనిన దారము, త్రాడు మొదలైనవి; ఒకరకమైన గట్టి పట్టుదారము మరియు నూలు దారము; మెలిపెట్టబడిన పొగాకు, పొరలు పొరలుగానున్న రొట్టె, బిగించిన చివరలుగల కాగితపుకట్ట. **2.** మెలిపెట్టుట, మెలివెట్టిన స్థితి, as *give it a ~, has a curious ~, full of turns & ~s*; అతితీవ్రమయిన శరీర వక్రతల తోడి jazz వంటి నాట్యము. **3.** ఆకుంచిత వస్తురీతి లేదా స్థితి. **4.** విలక్షణమయిన మానసిక ప్రవృత్తి, విశిష్ట మనః ప్రవృత్తి, విశిష్టమైన నడత, విశిష్టశీలము (freq. derog.). **5.** కడ్డీ మొ. వాని బలపు మొత్తమును చూపెడి కోణము. **6.** || మిశ్ర పానీయ విశేషములు, as *gin ~*. **7.** || (colloq.). ఆకలి, as *had a tremendous ~*. **8.** *Damascus ~*, డమాస్కస్ ఇనుము తుపాకి గొట్టముగాచేయు విధానము. **9.** vb. (పోగులు మొ. వానిని) పేను; ఇట్లు (త్రాడు మొ. వానిని) నిర్మించు: (వస్తువును ఇంకొక దానితో) పేను (thing *with* or *in with* another). **10.** (కడ్డీ, దూలము మొ.వానికి) ప్రతిముఖముగా కొనలు తిరుగుటచే సుడి రేఖాకృతినిచ్చు; సుడిరేఖాకృతియగు, ఆవర్త రేఖాకృతిగా ఏర్పడు. **11.** వక్రమార్గ గామి యగుచుండగా (బంతిని esp. in billiards) త్రిప్పు. **12.** (పువ్వులు మొ. వానిని దండ మొ. వానిగా) కూర్చు, గ్రుచ్చు, ఇట్లు(దండ మొ. వానిని) చేయు. **13.** స్వీయమార్గము నేర్పరుచుకొను, (గుంపు మొ. వానిలో) దారి చేసికొను (*through* crowd, etc., *along*, etc.), ట్విస్టునృత్యముచేయు. **14.** సహజాకృతినుండి మారు, కొలదిగామారు, as *limbs ~ed on the rack, features ~ed with pain*, (fig.) *wants to ~ my words into an admission of error*; *~ one's arm*, అతని చేతిని లేదా మణిబంధమును కఠినహింసకుగాను గుండ్రముగా బలవంతముగా మెలిత్రిప్పు. **15.** *~ off*, మెలి త్రిప్పుటద్వారా విరుగగొట్టు; *~ up*, (కాగితము మొ. వానిని) సుడిరేఖాకృతిలోనికి త్రిప్పు. ~ABLE a.

twister, n. కృదర్థములలో; నమ్మకగనివ్యక్తి, మోసగాడు, వంచకుడు; క్రికెట్టు లేదా బిలియర్డ్స్ ఆటలో వక్రముగా వేయబడిన బంతి; జారుదూలము; గుర్రపు వీపుపై విశ్రమించు చోటుగానయిన తొడ లోపలి భాగము, ఊర్వంతర్భాగము.

twit, v.t. (వ్యక్తిని తప్పు మొ. వానిని చూపి) నిందించు, దూషించు, గద్దించు, దెప్పు, తిట్టు, (person *with* fault etc.); పీడించు. **~tingLY[2]** adv.

twitch[1], v.t. & i., & n. **1.** చిన్న కుదుపుతో (వస్తువు మొ. వానిని) తటాలున లాగు, ఈడ్చు (thing *off* etc.); జ్ఞాపకము చేయుటకై (వ్యక్తి చొక్కా చేయి మొ. వానిని పట్టుకొని) గుంజు, లాగు; (ముఖాకారములు, కండరములు, అవయవములు దీనికి సంబంధించి) ఈడ్పుగా కదలు, సంకుచించు. **2.** n. ఆకస్మికమయిన అప్రయత్నపూర్వకమయిన సంకోచము లేదా కదలిక, ఆకస్మికమయిన ఈడ్పు లేదా కుదుపు; శస్త్రచికిత్స చేయునపుడు గుర్రమును కదలకుండ ఆపి ఉంచుటకు ఉపయోగించెడి ఉపకరణవిశేషము.

twitch[2], n. = QUITCH.

twite, n. జీనువాయి పిట్టవంటి పిట్ట.

twitter, v.i. & t., & n. **1.** (పక్షికి సంబంధించి) కిచకిచమను, కిలకిలమను; ఇట్లు పలుకు, ఇట్లు అభివ్యక్తీకరించు. **2.** n. ఇట్టి ధ్వనుల వరుసలు; (colloq., also ~ATION n.) ఉద్రిక్తస్థితి.

'twixt, prep. = BETWIXT. [abbr.]

two, a.& n.**1.**రెండు, 2,ii; ఇద్దరు;*one or ~*, కొలదిమంది (also lit.); *cut, divide*, etc., *in ~* (రెండు భాగములుగా); *~ can play at the game*, ప్రతీకార సంబంధియైన బెదరింపు; *put ~ & ~ together*, దత్తాంశములనుండి అనుమితిచేయు (ఊహ చేయు); *in ~ ~s*, మిక్కిలి తక్కువ కాలమునందే. **2.** *~-cleft* (bot.), మధ్య రెండు భాగములుగా విభజింపబడిన; *~-edged*, (కత్తి మొ. వానికి సంబంధించి) ఒక్కొక్కవైపు ఒక్కొక్క అంచుగల, (fig., సంవాదము, ప్రశంస మొ. వానికి సంబంధించి) సంశయాస్పదమయిన; *~-faced*, (fig.) నిజాయితీ లేని; *~ fold* a. & adv., జంట అయిన, జంటగా; *~-handed*, రెండు చేతులుగల, (కత్తి సంబంధించి) రెండుచేతులతో ఉపయోగింపవలసిన, (రంపము ఆట మొ.వానికి సంబంధించి) ఇద్దరు వ్యక్తులచే పనిచేయవలసిన, ఇద్దరు వ్యక్తులచే ఆడవలసిన మొ.; *~-handled, -legged, -tipped, -masted, -petalled, -toothed*, etc., రెండు చేతిపిడులు మొదలైనవిగల; *~-line* a. (print.), నిర్దిష్టమైన దానికంటె రెట్టింపు లోతుగల, as *~-line pica*; || *~ pence*, వెండి నాణెము; || *~ penny*, (adj.) ఒకరకమయిన నాణెము, చవుకయిన, విలువలేని, (n.) రెండు పెన్స్‌కు ఒక పావు అమ్మబడెడి (పూర్వము) ఒక రకమైన బీరు (hist.), (sl.) *tuck in your ~ penny* (head, at leap-frog); || *~ penny-half-penny*, నికృష్టమయిన, స్వల్పమయిన, అసారమయిన, తుచ్ఛమయిన; *~-ply*, రెండు పోగులు పొరలు లేదా దళసరులు వీనికి సంబంధించిన, as *~-ply rope, carpet*; *~-sided*, రెండు ప్రక్కలు దర్శనములు మొ. వి గల; *~-speed*, ద్విగుణీకృత వేగముకొరకు సంధానము చేయబడిన, as *~-speed gear, bicycle*; *~-step*, బాల్‌రూము నృత్యము, ఒక విధమయిన వృత్తాకారపు నృత్యము; *~-tongued*, రెండు నాలుకలుగల, వంచనాయుతమయిన; *~-way*, (electr., of switch), రెండు కేంద్రములనుండి దేనినుండియైనను ఆపుటకు, వేయుటకు వీలు కల్పించెడి సాధనము, రెండు దిక్కులలో దేనినుండియైనను ద్రవము ప్రవహింప వీలుకల్పించెడి మార్గము, (math.) ద్వివిధముగా మారెడి గుణముగల. **~NESS** n.

twosome, a. & n. ఇద్దరు వ్యక్తులకొరకు ఉద్దేశింపబడిన (ఆట, నృత్యము మొ. వి).

'twould, contr. of *it would*, it would అను దాని సంక్షిప్తరూపము.

twy- pref. var. of TWI-

twyer, See TUYERE.

-ty[1], suf. గుణము లేదా స్థితిని తెల్పెడి పరప్రత్యయము, ఉదా. bounty, plenty, poverty; purity. See -ITY.

-ty[2], suf. = పదులు, as *twenty, thirty, ninety*, (two, three, etc. tens).

Tyburn, n. (hist.). లండనులోని Marble Arch స్థలముననున్న వధ్యస్థానము; *~ ticket* (hist.), ఫాదిరీక్రిందనుండు పేటలోని ఉద్యోగాదులలో పనిచేయువాడు అపరాధ నిర్ణయ దోషముపై అభియోగము మోపబడినపుడు పొందెడి వినాయింపు; || *~ tippet*, ఉరిత్రాడు. || *~ tree*, ఉరిమ్రాను. **Tyburnia** n., హైడ్‌పార్కునకు ఉత్తరమునగల నవనాగరకమయిన లండను జిల్లా.

Tychonic, a. డెన్మార్కులోని ఖగోళశాస్త్రజ్ఞ

ైన Tycho Brahe (d. 1601) వు లేదా అతని విధానమునకు సంబంధించిన.

tycoon, n. వంశపారంపర్యముగానైన వాస్తవముగా పరిపాలకుడైన సర్వసైన్యాధ్యక్షు (1854-68) నుద్దేశించి విదేశీయులు వ్యవహరించెడి బిరుదు; *(colloq.) వాణిజ్య ధురంధరుడు, వాణిజ్య ధురీణుడు.[Jap.]

tying. See TIE[1].

tyke, ti-, n. చెడ్డకుక్క, ఊరకుక్క, తక్కువ జాతికి చెందిన కుక్క; || నీచుడు, క్షుద్రుడు; *Yorkshire ~*, యార్క్‌షిర్ మనుష్యుడు.

tyler. See TILER.

tylopod, a. & n. పాదములకు డెక్కలకు బదులుగా మెత్తలుగల (జంతువు), ఉదా. ఒంటె. **tylopodOUS** a.

tylosis, n. (Path.) కనురెప్పల అంచులు గట్టిపడి కనురెప్పలు వాచెడి కంటిజబ్బు; (bot.) మొక్కనాళ కుహరములో పెరిగెడి ఒకరకమయిన పెంపు. **tylOTIC** a.[mod. L]

tylote, n. (zool.). కొనలు ఉబ్బెత్తుగానుండెడి గొట్టపు స్పంజిక కంటకము.

tymp, n. గాలిబట్టీలోని నిప్పుగూడు ముందుండెడి తెరచియుండెడి దాని యగ్రభాగము; గనిలో ఊతిజముపైనున్న చిన్న కప్పు కలప ముక్క. [abbr. of foll.]

tympan, n. విస్తరించిన పల్చని పొర లేదా పల్చని పదార్థము; కొన్ని ముద్రణ యంత్రములలో ఒత్తిడిని సమానము చేయుటకుండెడి చట్రము; (anat., archit.) = TYMPANUM. [F]

tympanic, a. భేరీశీర్షమువంటి, భేరీశీర్షమువలె పనిచేసెడి; (anat.) కర్ణభేరికి సంబంధించిన; *~membrane*, కర్ణభేరి; *~(bone)*, చెవి నడిమిఎముక, పటహాస్థి.

tympanist. Var. of TIMPANIST.

tympanites, n. ప్రేగు మొ. వానిలో గాలి చేరుటవలన కడుపు ఉబ్బుట. ~itIC a.

tympanitis, n. కర్ణభేరి పొరవాపు.

tympanum, n. (pl. *-na*). (Anat.) చెవి మధ్యభాగము (also *tympanic membrane*) కర్ణభేరి; బాతులు మొ. వానిలో శ్వాసనాళపు మారిన చివర; (archit.) ఇంటికప్పు ముందు భాగమున త్రికోణాకృతి నిర్మితికొరకు ఏర్పరుపబడిన త్రికోణస్థలము, తలుపు పైభాగమున నుండెడి ఇట్టి స్థలము, తలుపు చట్రములో పెట్టిన బల్ల; ప్రవాహమునుండి నీటిని తోడుట కుపయోగించెడి భేరిచక్రము; ఒక విధమైన త్రొక్కుడుయంత్రము. [L]

Tynwald, n. Isle of Man శాసనసభ. [ON]

type[1], n. **1.** ఇంకొక వస్తువునకు లేదా వర్గమునకు దృష్టాంతముగా చిహ్నముగా ప్రవక్తృ సామ్యముగా లేదా విలక్షణ ప్రతికూలముగా ఉండెడి వ్యక్తి, వస్తువు, సంఘటన, as *water may serve as a ~ of instability, paschal lamb is a ~ of Christ, these things are a ~*, (ప్రవక్తృ మహత్త్వము గల), *the treatment he received is but a ~ of what patriots must expect, he is an admirable ~ of modern athleticism* or *of the modern athlete.* **2.** సామాన్య లక్షణములుగల వస్తువులు మొ. వాని తరగతి, as *her beauty was of* or *belonged to another ~, dislike men of that ~.* **3.** (biol. etc.) నిర్మాణపుయోజన, as *deviates from the ~*; దీనిచే విలక్షణమైన జంతువృక్ష ప్రధానభాగము, as *the vertebrate ~*; తన తెగకుచెందిన అత్యంత ప్రధాన లక్షణములు గల జీవము (*~genus*, ప్రవంశము). **typAL** a. **4.** (chem.). అనేకేతరములను చూపెడి నిర్మాణముగల సంయోగపదార్థము, ముఖ్యముగా హైడ్రోక్లోరిక్ ఆమ్లము, నీరు, అమ్మోనియా, (చిత్తడి) గాలి. **5.** తరువాతి కళాకారులకు నమూనాగా ఉపయోగింపబడెడి వస్తువు, భావము, కళాఖండము. **6.** పతకము లేదా నాణెముపై ఇరుప్రక్కల దేని మీదనైనను గల చిహ్నము. **7.** (print.). అచ్చు, ముద్ర, అచ్చువేయుటలో ఉపయోగింపబడెడి పైభాగమున అక్షరము లేదా చిహ్నముగల లోహఖండము లేదా దారు ఖండము, (collect. sing.) వీని వరుస లేదా సరఫరా; (pl.) దీని రకము, as *wooden ~s are* or *~ is now used only for posters, ran short of ~, short of certain ~s, was printed in various ~s* (అచ్చులోని రకములు లేదా పరిమాణములు), *printed in large ~, a large-~ Bible*; *brilliant, diamond, pearl, ruby, nonpareil, emerald, minion, brevier, bourgeois, long primer, small pica, pica, English, great primer, canon, ~* (ఆరోహణక్రమములో ప్రధానములయిన పరిమాణములు సైజులు); BLACK[1]-*letter*, CHURCH[1]-*text*, CLARENDON, GERMAN[2]-*text*, GOTHIC, ITALIC, ROMAN[2], RUNIC, SCRIPT, ~; FOUNT[2] *of ~*. **8.** *~-bar*, అచ్చుయంత్రములందేర్పరుపబడియున్న ఘనమయిన కడ్డీలోని అచ్చుల వరుస; *~-high*, (అచ్చు వేయుటకు ప్రమాణిపై చెక్కుట మొ. వానికి సంబంధించి) ముద్రతో అచ్చువేయుటకు సరియగు ఎత్తుగల; *~-metal*, అచ్చునకు ఉపయోగించెడి మిశ్రమలోహము; *~-script*, అచ్చులిపి; *~-setter*, అచ్చు అక్షరములను కూర్చువాడు; అచ్చుయంత్రము; *~ setting*, సరియగు క్రమములో అచ్చు వేయుటకొరకు అచ్చుల ఏర్పాటు; *~setting machine* (ఈ క్రమమును సంక్షిప్తీకరించుట కొరకు, తరచుగా కావలసినట్లుగా అచ్చులను తయారుచేయునది); *~-wheel*, టైపు చక్రము; *~write*, అక్షరయోజన యంత్రముచేనైన ముద్రణము (ప్రతి మొదలైనవి, or abs.); *~ writer*, అక్షరయోజన యంత్రము, (ఇప్పుడు అరుదుగా) టైపిస్టు.

type[2], v.t. ఆదర్శమగు, నమూనా అగు, మాదిరియగు; టైపుచేయు.

typhlitis, n. పక్వాశయము మరియు ఉపాంత్రముల వాపు. ~itIC a. [mod. L]

typhoid, a. & n. సన్నిపాత విషజ్వరము (typhus) వంటిది; *~ (fever)*, రొమ్ము మీద కడుపు మీద ఎర్ర చుక్కలు లేచి తీవ్రమయిన ప్రేవుల నొప్పి కల్గించెడి అంటువ్యాధియైన విషజ్వరము; ఆంత్రికమయిన, ప్రేవుల సంబంధమయిన; *~ bacillus*, సన్నిపాతవిషజ్వరము వంటిదానిని కల్గించెడి సూక్ష్మక్రిమి; *~ condition*, (అనేక తీవ్రవ్యాధుల వలన కల్గెడి నిస్సత్వ స్థితి); *~ pneumonia*, (టైఫాయిడ్ తో కలిసిన). **typhoidAL** a.

typhomania, n. సన్నిపాతజ్వరవిశిష్టమయిన గొణుగుడుతో కూడిన సంధి (చిత్తభ్రమ).

typhoon, n. ముఖ్యముగా జూలైనుండి అక్టోబరు వరకు సంభవించెడి చైనా సముద్రము లోని పెనుతుఫాను. **typhonIC** a.

typhus, n. సన్నిపాత విషజ్వరము, సాధారణముగా సంధి (చిత్తభ్రాంతి)తో కూడిన మరియు ధూమ్రవర్ణపు మచ్చలు లేచుట, మనోవైకల్యము గల్గిన జ్వరము; *malignant, simple, ~*, తీవ్రమయిన, స్వల్పమయిన సన్నిపాత జ్వరము. **typhOUS** a.[mod. L]

typic, a. = foll. (మొదటి యర్థము).[F]

typical, a. మాదిరియైన, నమూనాయైన లేదా విలక్షణమయిన యుదాహరణమయిన, ప్రతినిధియైన, సంకేతచిహ్నమైన, లాంఛనమైన (*of*),

as *a ~ genus, plant, Scotsman, is ~ of the genus, was ~ of* (ముందుసూచింపబడిన) *Christ's second coming*; విలక్షణమయిన; విభేదకమయిన, as *~ markings, structure, phraseology*. ~LY² adv., ~NESS n. [LL]

typi|fy, v.t. ఒక మాదిరి (నమూనా)చే తెలియజేయు, ముందుగా సూచించు; నమూనా అగు, మాదిరియగు, ఆదర్శలక్షణములను కలిగియుండు. ~FICATION, ~fiER¹, nn.

typist, n. టైపుచేయువాడు.

typo, n. (sl.; pl. *~s*). = TYPOGRAPHER. [abbr.]

typ|o-, comb. form of Gk *tupos* TYPE¹, as: *~ograph*, టైపుచేసెడి మరియు పర్సరిచెడి యంత్రము; *~olite*, జంతువు మొ.వాని ఆకృతి ముద్రింపబడిన రాయి, శిలాజము; *~ology*, (ముఖ్యముగా బైబిలు) ఆదర్శముల సిద్ధాంతము, అన్వయము; *~ological* a.; *~onym* (biol.), రకముమీద ఆధారపడిన పేరు; *~onymal*, *~onymic*, aa.

typograph|y, n. ముద్రణకళ. ~ER¹ n.; అచ్చయినదాని గుర్తు, ఆకృతి, as *faults of ~y, the ~y was admirable*. **typographIC(AL)**, aa., **typographicalLY** adv.

tyrann|ic(al), a. (*~ic* rare). ప్రజలను పీడించెడి, క్రూరమయిన, ప్రజాపీడకుడుగా ప్రవర్తిల్లు, క్రూరలక్షణములుగల; దృప్తమయిన, గర్వించిన, దురహంకారమయిన, నిరంకుశమయిన, అనియతమయిన. ~icalLY², tyrannousLY² advv., ~icalNESS n., tyrannOUS a.

tyranni|cide, n. ప్రజాపీడకుని చంపువాడు, ప్రజాపీడకుని హత్య, నిరంకుశప్రభు హంతకుడు, నిరంకుశప్రభు హత్య. ~cidAL a.

tyrannize, -ise, v.i. & t. నిరంకుశుడగు, నిరంకుశముగ పరిపాలించు, క్రూరముగా పరిపాలించు (*over* person etc.); (now rare, నిరంకుశముగా వ్యక్తి మొ. వానిని) ఏలు. [F]

tyranny, n. నిరంకుశ పాలన, క్రూర పరిపాలన; దీని దృష్టాంతము, క్రూరకృత్యము, క్రూర ప్రవర్తన; (గ్రీకు) నిరంకుశప్రభు పరిపాలనము, వీని పరిపాలనకాలము.

tyrant, n. ప్రజాపీడక పరిపాలకుడు, క్రూర పరిపాలకుడు; (Gk hist.) సాధారణముగా దురాక్రమణచేసి (రాజ్య) పదవికి వచ్చిన నిరంకుశ పరిపాలకుడు, *Thirty T~s*, క్రీ. పూ. 404-10లో ఏథెన్సు పట్టణమును పరిపాలించిన రాజ్యాధిపతులు. *~-bird*, *~fly-catcher*, అమెరికాలోని passerine పక్షి విశేషము.

tyre¹, n. (Anglo-Ind.). పెరుగు మరియు మీగడ. [Tamil]

tyre². See TIRE².

tyro. See TIRO.

Tyrolese, a. & n. (pl. same). Tyrol కు చెందిన (దేశీయుడు).

Tyrolienne, n. Tyrol రైతుల నృత్యము, దీనికి తగిన పాట. [F]

tyrotoxicon, n. పాలలో లేదా జుంటిలో ఉత్పన్నమయ్యెడి విషద్రవ్యపదార్థ విశేషము.

Tyrrhene, Tyrrhenian, aa. & nn. Etruria దేశమునకు చెందిన (వాడు, భాష).

tzetze, See TSETSE.

Tzigane, a. & n. 1. హంగరీకి సంబంధించిన జిప్సీలకు సంబంధించిన లేదా వారి సంగీతమునకు సంబంధించిన. 2. n. హంగరీ దేశమునకు చెందిన జిప్సీ. [F]

U

U, u, (pl. *Us*, U's). ఆంగ్ల వర్ణమాలలోని ఇరువదియొకటవ (21) అక్షరము. *U-boat*, జర్మను జలాంతర్గామి; *U-bolt, -tube*, etc. (U ఆకృతిలో గల).

ubiety, n. నిర్దిష్ట స్థలములోని ఉనికి, స్థానిక సంబంధము. [L]

ubi infra, adv. (పుస్తకము మొ.వానిలో) క్రింద ఉదహరింపబడిన చోట. [L]

ubiquitarian, a. & n. (theol.). క్రీస్తు శరీరపు సర్వవ్యాపకత్వమునందు విశ్వాసము గలవాడు, క్రీస్తు శరీరపు సర్వవ్యాపకత్వమునకు సంబంధించిన. ~ISM n.

ubiquit|y, n. సర్వవ్యాపకత్వము; ప్రతిస్థలమునందు ఉండుట లేదా ఏకకాలమున అనేక ప్రదేశములందుండుట; || *~y of the king* (law), తన న్యాయాధిపతుల రూపములో న్యాయస్థానములలో రాజుగారి ఆధికారికమయిన ఉనికి. ~OUS a., ~ousLY² adv., ~ousNESS n. [mod. L]

ubi supra, adv. (పుస్తకము మొ.వానిలో) పై నుదాహరింపబడిన చోట. [L]

udal, n. జమీందారీ వ్యవస్థకు పూర్వము ఉత్తర యూరప్‌లో వ్యాప్తిలోనున్న, ఇంకను Orkney, Shetland లలో వ్యాప్తిలోనున్న (often attrib., as *~ tenure*), అవిచ్ఛిన్న స్వాధీనముపై ఆధారపడి అనుభవించెడి ఒకరకమయిన సర్వదుంబాకీహక్కు; *~ man*, ఇట్టి హక్కుచే లభించెడి ఆస్తి గలవాడు. ~LER¹ n. [ON]

udder, n. పశువులు మొ. వాని పొదుగు. ~ED², ~LESS, aa.

udometer, n. వర్షమాపకము, వానను కొలిచెడి సాధనము. **udometrIC** a. [F]

ugh, int. expr. disgust or horror, అసహ్యము, విసుగు లేదా భీతిని వ్యక్తీకరించెడి మాట.

ugly, a. & n. 1. అసంతోషకరమైన, అరమ్యమైన, చూపునకు అసహ్యమైన, కురూపమయిన, as *an ~ beast of a bulldog, must not make ~ faces, the ugliest house I have seen, has an ~ scar on the forehead*; అవినీతికరమైన, నీచమైన, క్షుద్రమైన, అమర్యాదకరమైన, ఇంపుకాని, ఇంపుకాకుండగ సూచించెడి, బెదిరించెడి, ముందుకు వచ్చునట్లుగనుండని, as *~ vices, his conduct has an ~ look, ~ rumours are about, an ~* (awkward) *job, an ~ customer*, formidable person, *cloud has an ~ look, have had ~ weather, an ~ gash*; *~ duckling*, కుటుంబములో మొదట పనికిమాలినవాడుగా భావింపబడి పిమ్మట కుటుంబమంతటిలో ప్రతిభావంతుడుగా పరిణమించిన వ్యక్తి. **ugliFY** v.t., **ugliLY²** adv., **ugliNESS** n. 2. n. || 19 వ శతాబ్దపు నడిమిభాగమున ఎండపొడ తగులకుండ టోపి ముందు చేర్చుచుండెడి అనుబంధము.

Ugrian, Ugric, aa. ఫిన్ జాతివారి భాషకు సంబంధించిన, ఫిన్ జాతివారికి సంబంధించిన.

uhlan, n. (hist.). కొన్ని యూరోపియను సైన్యములలో ఈటె ధరించిన అశ్విక యోధుడు. [F,G, Pol.]

Uitlander, n. (దక్షిణ ఆఫ్రికా) విదేశీయుడు. [Du.]

ukase, n. జారిస్టు రష్యా ప్రభుత్వపు శాసనము; నిరంకుశాజ్ఞ. [Russ.]

ukulele, n. హవాయి దీవిలోనున్న నాల్గు తీగల వీణవంటి వాద్యవిశేషము.

-ular, suf. ఆంగ్లమునందలి విశేషణములయిన (-ular) పదములు ప్రాయికముగా లాటిను రూపములనుండి ఉద్భవించినవి.

ulcer, n. చీము మొదలగునవి కారెడి శరీరపు పై భాగమున లేదా శరీరాంతర్భాగమున గల పుండు; (fig.) నైతిక కళంకము, దుష్ప్రభావము మొదలైనవి. ~ED², ~OUS, aa., ~ousLY² adv., ~ousNESS n.

ulcer|ate, v.i. & t. పుండగు, పుండుగామారు; పుండుగా మార్చు, పుండుచేయు. ~ABLE, ~ATIVE, aa.. ~ATION n.

-ule, suf. అల్పార్థక పరప్రత్యయము, as *globule, granule, pustule*.

ulema, n. పూర్వ టర్కీసామ్రాజ్యములోని మహమ్మదీయ మతగురువులు, ధర్మశాస్త్ర వేత్తలు, ఉలేమా. [Arab.]

-ulent, suf. నిండియుండుటను (సంభరితత్వమును) తెలిపెడి పరప్రయత్నము, as in *fraud~, turb~, truc~*; n. suf. *-ulence*.

uliginose, a. (bot.). బురదప్రదేశములలో పెరిగెడి. [L]

ullage, n. (commerc.). ఆవిరియగుటవలన లేదా కారిపోవుటవలన పీపా మొ. వానిలో ఏర్పడు తరుగు; (sl.) మష్టు, మడ్డి, గసి.

ulm|in, n. (chem.). ఎల్మ్ మొదలగు చెట్ల పైని శాకపుబూజుపైని కనబడెడి నల్లని బంకపదార్థము. ~IC, ~OUS, aa. (chem.). [L]

uln|a, n. (pl. ~*ae*). అంతఃప్రకోష్ఠిక, ముంజేతి ఎముకల రెంటిలో లోపల నున్నది (cf. RADIUS). ~AR¹ a., ~o-comb. form.

-ulose, suf. నామముల తుదిని చేర్చుటవలన విశేషణములుగా మార్చు అంత్యానుబంధము, as *calc~, glob~*.

ulotrich|an, a. & n., **~ous**, a., ఉన్ని వెంట్రుకలుగల; మానవజాతిలో ఉన్నివంటి వెంట్రుకలుగలవారి తెగకు చెందిన (వ్యక్తి).

-ulous, suf. (see -ULOSE), as in *fab~, pop~*, & L *-ulus*, as in *garr~, trem~*.

ulster, n. తరచుగా బెల్టుతోడి పొడుగుపాటి వదులు కోటు. ~ED² a., *U~ custom*, ఐర్లండులోని రైతుహక్కు పద్ధతి.

ulterior, a. అవతలివైపునున్న; మిక్కిలి దూరముగా నున్న, చెంతలేని, భవిష్యత్తులో, పరోక్షమున నున్న, గుప్తమైన (~ *views, motive, plans*). ~LY² adv. [L]

ultima, a. కడపటి, అంతిమమయిన, సుదూరమయిన, (in phrr : ~ *ratio*, తుదివాదము, ముఖ్యముగా శక్తి; ~ *ratio regum*, రాజుల అంతిమవాదము, ఆయుధోపాయము; ~ THULE). [L]

ultimate, a. తుట్టతుది, చిట్టచివరి, అంతిమమైన, పరమమయిన, as ~*result, analysis*; ప్రాథమికమయిన, as ~ *basis*, ~ *principles, truths*, ~ *cause* (ఇంతకు మించి ఇంక దేనిని కనుగొనరాని), *the ~ facts of nature* (విశ్లేషణకు అతీతమయిన). ~LY² adv., ~NESS n. [LL]

ultimatum, n. (pl. *-tums, -ta*). అల్టిమేటమ్, తుది హెచ్చరిక, చరమాభిసంధి, అంతిమ ప్రతిజ్ఞ (దీనిని తిరస్కరించినచో కలహము కలిగి యుద్ధాదులు గలుగును); అంతిమ నిర్ణయము, మూలసూత్రము.

ultimo, adj. (usu. abbr. *ult.*). గతమాససంబంధమయిన, కడచిన నెలలోని (cf. PROXIMO, INSTANT¹), as *your letters of the 28th ult. & 3rd inst.* [L]

ultimogeniture, n. కనిష్ఠపుత్రుడు వారసత్వమును పొందు పద్ధతి (cf. PRIMOGENITURE), = BOROUGH-ENGLISH. [L]

ultra, a. & n. అతివాద భావములను లేదా అతివాద కార్యములను ఆదరించెడి, వాదించెడి (వ్యక్తి).

ultra-, pref. ఇంకొకప్రక్కగానున్న, ఆవలి, అవతలి, as ~ *montane*, ~ *terrestrial*, ~*-violet*; ~ *microscope*, మామూలు సూక్ష్మదర్శినికి గోచరింపనంత సూక్ష్మమయిన; ~*-short wave* (రేడియో), 10 మీటర్ల లోపు తరంగదైర్ఘ్యము గల; ~ *sonic* a., మానవుని శ్రవణశక్తికి అతీతమైన ధ్వనితరంగ సంబంధమైన; ~ *sonics* n. pl.; అమితముగా, అధికముగా, మిక్కిలి, అసాధారణముగా, అస్వాభావికముగా, అహేతుకముగా, as ~ *classical*, ~ *conservatism*, ~ *conservative*, ~ *cosmopolitan*, ~ *critical*, ~ *fashionable*, ~ *partisan*, ~ *Protestant(ism)*, ~ *religious*.

ultra|ist, n. రాజకీయములు, మతము మొ. వానిలో తీవ్ర భావములు గలవాడు. (అతివాది). ~ISM n.

ultramarine, a. & n. 1. సముద్రమునకు ఆవలివైపునున్న. 2. n. వైడూర్యములనుండి పొందబడిన నీలిరంగు; ~ *ashes*, ఇట్టి నీలిరంగు తయారుచేసిన తర్వాత మిగిలిన వైడూర్యము శాలూకు బూడిద.

ultramont|ane, a. & n. 1. ఆల్ప్స్ పర్వతములకు దక్షిణముగనున్న, ఇటలీ సంబంధమయిన: (మత)విశ్వాస క్రమశిక్షణములందు పోపు సర్వాధికారమునకు అనుకూలించెడి. ~anISM, ~anIST, nn. 2. n. ఆల్ప్స్ దక్షిణముగ నున్నవాడు, (మత)విశ్వాస క్రమశిక్షణములందు పోపు సర్వాధికారమునకు అనుకూలించెడి అభిప్రాయములను గలవాడు.

ultramundane, a. ప్రపంచాతీతమయిన, సూర్యకుటుంబమునకు ఆవలనున్న; పారలౌకిక జీవనమునకు సంబంధించిన.

ultra-violet, a. (వర్ణపటములో అదృశ్య కిరణములకు సంబంధించి) అతినీలలోహిత కిరణముల కావలనున్న.

ultra vires, adv. or pred. a. శక్తికి మించి(న), అధికారమునకు మించి(న), ఇట్టి రీతిగ. [L]

ulul|ate, v.i. కూయు, అరచు; తెవిడికొట్టు. ~ANT a., ~ATION n. [L]

-um. See -IUM.

umbel, n. (bot.). ఒకే కేంద్రమునుండి వెల్వడి సమానమయిన పొడవు గలిగి సమతలముగా లేదా కుంభాకారముగా లేదా పుటాకారముగా ఉపరితలము కలదిగా ఏర్పడెడి పుష్పగుచ్ఛము,పుష్పగుచ్ఛము. ~IAL, ~IAR¹, ~IATE²(2), ~liFEROUS, **umbelli**FORM, aa., ~lET¹, **umbel**lULE, nn.

umber, n., a., & v.t. 1. జేగురు మంటివంటి ప్రకృతిసిద్ధ వర్ణద్రవ్యము, (*raw* ~, ఇది ప్రకృతిసిద్ధ దశలో ముదురు పసుపురంగుగా ఉండును; *burnt* ~, ముదురు ఎరుపురంగు కలది); ~Y² a.; ఒకరకమైన మంచినీటిచేప; ~*-bird* (also *umbrette*), ఆఫ్రికాకు చెందిన కొంగజాతికి చెందిన ఒకరకపు పక్షి. 2. adj. జేగురు మంటివంటి వర్ణముగల, నల్లని, ధూసరమయిన. 3. v.t. జేగురు మంటివంటి వర్ణద్రవ్యము పూయు. [F or It.]

umbilical, a. బొడ్డుకు (నాభికి) సంబంధించిన, బొడ్డుకు సమీపమునకున్న, as ~*cord*, బొడ్డుత్రాడు, గర్భపిండపు బొడ్డునుండి మావి వరకు వ్యాపించియుండు త్రాడువంటినరము; కేంద్రీయమైన, నడుమనున్న; మాతృవంశము ద్వారా సంబంధముగల, as *an ~ ancestor*.

umbilic|ate, a. బొడ్డు ఆకృతినున్న, ~ATION n.; బొడ్డుగల. [L]

umbilicus, n. బొడ్డు, నాభి, **umbili**FEROUS, **umbili**FORM, aa.; (bot.; zool., conch.) బొడ్డువంటి నిర్మాణము; (geom.) వక్రరేఖలన్నియు ఏబిందువుద్వారాపోవునో ఆబిందువు;

(Rom. ant.) వ్రాతపుస్తకమును చుట్టెడి కర్రకు ఇరువైపుల నుండెడి గుబ్బ. [L]

umbles, n. pl. (obs.). తినదగిన లేడి కాలేయము మొ.వి; attrib. in *umble-pie* (cf. HUMBLE*pie*).

umbo, n. (pl. *~s*, *~nes*). డాలు (ముఖ్యముగా మధ్యనుండు) గుబ్బ; (bot., zool., etc.) గుబ్బ, బుడిపె, ఉబుకు. **umbonAL**, **umbonATE**[2], **umbonIC**, aa. [L]

umbr|a, n. (pl. *~ae*). (Astron.) సంపూర్ణ గ్రహణము (cf. PENUMBRA); సూర్య బింబములో కనబడు మచ్చలోని నల్లని నడిమి భాగము (cf. PENUMBRA); (Rom. ant.) ఆహూతుడైన అతిథి తనకూడ తీసికొనివచ్చెడి మరియొక అనాహూతాతిథి. ~AL a. [L]

umbrage, n. అవమానానుభూతి, అగౌరవ జ్ఞానము, కోపానుభవము, as *give*, *take*, ~; (ముఖ్యముగా ఆలంకారికముగా) ఛాయ, నీడ, నీడనిచ్చునది. **umbrageOUS** a.

దితము (నిర్మితము)గాని, (zool.) మృదు వయిన, *unscaled, unsearchable*, అన్వేష ణకు అందుబాటులో లేని; *unsearched, unseasonable* (*-bly, -ness*); *unseasoned*; *unseated*[2], స్థానము(ల)ను కల్పించని; *unseaworthy* (*-iness*); *unseconded*; *unsectarian* (*-ism*), మత(ధర్మ) సంబంధియయిన ఎల్లలు (పరిహద్దులు) లేకుండెడి; *unsecured, unseduced, unseductive*; *unseeing*, గుడ్డి యయిన, పరిశీలింపని; *unseemly* (*-iness*) a. & (arch) adv.; *unseen* a. & n., చూడ బడని, కనబడని (*the ~*, అశరీరి ప్రపం చము), *~* (*translation*), పాఠశాలయందు పరిక్రమకొరకు ఈబడెడి సంసిద్ధముగాని పాఠ్యాంశముల అనువాదము; *unseizable*; *unselect*, మిశ్రితమయిన, కలిసిన *unselected, unselfish* (*-ly, -ness*), స్వార్థములేని, తన ప్రయోజనములకంటె ఇతరుల ప్రయోజనము లను లక్ష్యపెట్టెడి, *unsensational* (*-ly*); *unsent, unsentenced, unsentimental*; *unseparated*; *unserviceable* (*-aly, -ness*); *unset*, అస్తమించని, పొదుగబడని, ఖచితము గాని (*sun, gem*), ఉంచబడని, సరిగాని (*trap, broken leg, is ~*); *unsettled*[2], స్థిరపడని, మారెడి స్వభావముగల, ముందు సంభాషణకు వీలుగా ఇంకను ఆవిష్కృతమై యున్న, చెల్లించని, స్థిరవాసములేని, (భూము లకు సంబంధించి) శాశ్వతవాసులచే ఆక్ర మింపబడని, (*his mind is still ~, ~ weather*; *the point, the bill, is ~*); *unsevered, unshackled, unshaded*; *unshadowed*; *unshaken*, ముఖ్యముగా నిశ్చయమున చలిం చని; *unshapely*; *unshared*; *unshaven*; *unshed*; *unsheltered*; *unshipped*[2]; *unshocked*; *unshod*; *unshorn*, కత్తిరింపబడని, క్షౌరము చేయబడని; *unshown*; *unshrinkable*, ముడుచుకొనిపోని, సంకోచింపని (*~ flannel*); *unshrinking* (*-ly*), సందేహింపని, వెనుదీయని, నిర్భయమయిన, దృఢమైన; *unshrunk*; *unshut*; *unshuttered*; *unsifted*; *unsighted*, కనబడని, దృగ్గోచరముగాని (*ship is still ~*), దృగ్యుతముగాని (*~ gun*), దృష్టినుండి ఆటంకపరుపబడిన, చూపు నుండి అడ్డగింపబడినా, దృష్టిరోధమైన (*the umpire was ~ when Jones was caught*); *unsightly* (*-iness*), దృష్టికి సహ్యముకాని, వికారమయిన; **unsight, unseen*, పరీక్ష

లేకుండెడి, పరిశీలన లేకుండెడి; *unsigned*; *unsinged*; *unsisterly* (*-iness*); *unsized*, పరిమాణముచే కఠినముచేయబడని; *unskilful* (*-ly, -ness*); *unskilled*, నైపుణ్యములేని, నైపుణ్యమవసరములేని, ప్రత్యేక శిక్షణలేని, ప్రత్యేకశిక్షణ అవసరములేని (*~labour*, ప్రయాసకరములైన పనుల రకములు); *unslaked, unsleeping*; *unslumbering*, (fig.) కనిపెట్టియుండెడి జాగరూకతతోనుండెడి; *unsmoked*; *unsociable* (*-bility, -bleness, -bly*); *unsocial*; *unsoiled, unsolaced, unsold*; *unsoldierly, unsolicited* (esp. *~ testimonial*); *unsolicitous*; *unsolid* (*-ity*); *unsolvable*; *unsolved*; *unsoothed*; *unsophistical*; *unsophisticated* (*-ness*), నైపుణ్యములేని, అమాయకమైన, సామాన్య మైన, కల్తీకాని, కృతకముకాని; *unsorted*; *unsought*; *unsound* (*-ness*), దృఢముకాని, జబ్బుపడిన) రోగసంబంధముగాని, క్రుళ్లిన, నిరాధారమయిన, తప్పయిన, నమ్మరాని, భ్రాంతిజనకమయిన, (*~ lungs, fruit, doctrine, policy, argument*; *of ~ mind*, అవివేకమయిన, వెర్రియైన); *unsounded*, అగాధమయిన; *unsoured, unsown*; *unsparing* (*-ly, -ness*), అధికమైన, విస్తారమయిన, అమితమయిన (*~ praise, ~ of or in praise, ~ in his efforts*), దయాహీనమైన; *unspeakable* (*-bly, ness*), మాటలు వెల్లడి చేయలేని; వాగతీతమయిన, మంచి, చెడ్డ, మొదలైనవి, వర్ణనాతీతమైన (*~ joys, an ~ bore*); *unspecified, unspeculative*; *unspent*; *unspilt*; *unspiritual* (*-ity, -ly*); *unspliced*; *unspoiled, -lt*; *unspoken*; *unspontaneous*, బలవంతమైన, కృత్రిమమైన; *unsportsmanlike* (colloq. also *unsporting*); *unspotted*, మచ్చలేని, (fig) అంటు లేని; *unsprung*, (వాహనములు, సామగ్రి మొ. వానికి సంబంధించి) జోరుశీగలులేని; *unsquared*; *unstable*; *unstaid*; *unstained*, మచ్చలేని, కళంకితముకాని (esp. fig.); *unstamped*, ముద్రలేకుండెడి (*~ deed, letter*); *unstarched, unstartled, unstated*; *unstatesmanlike*; *unstatutable* (*-bly*), చట్ట ముచే ప్రమాణీకరింపబడని; *unsteadfast* (*-ly, -ness*); *unsteady* (*-ily, -iness*); స్థిరముగాని, దృఢముగాని; చలించెడి, భ్రమిం చెడి, మారెడి, చంచలమయ్యెడి, క్రమబద్ధము

గాని నడవడికి సంబంధించిన (*an* ~ *hand, walked with* ~ *steps, ladder is* ~, *was* ~ *in his adherence,* ~ *winds, is notoriously* ~, చెదరిపోయిన, వ్యసనాసక్త మయిన); *unstigmatized*; *unstimulated*; *unstinted*; *unstirred*; *unstocked*, నిల్వలేని (*with* or abs.); *unstopped*; *unstored*; *unstrained*, బలాత్కరింపబడని, గ్లానికి గురి కాని, వడియకట్టు సాధనముచే నుంచబడని; *unstratified*; *unstressed*, ఊనికతో ఉచ్చరితము కాని; *unstudied*, సులభమైన, సహజమయిన, తనంతతాను ఒరిగెడి, (~ *ease, eloquence*); *unstuffed*; *unstung*; *unsubdued*, *unsubjugated*, *unsubmissive* (*-ly, -ness*); *unsubscribed*; *unsubstantial* (*-ity, -ly*), కొంచెము గట్టిదనముగల, ఏమియు గట్టిదనములేని, కొంచెము నిజముగల, యథార్థము కాని, (~ *air, visions, forms, an* ~ *building*); *unsubstantiated*, నిశ్చితము గాని, సంస్థాపితముగాని (~ *rumours*); *unsuccessful* (*-ly*); *unsugared*; *unsuggestive*; *unsuitable* (*-bility, -bly*); *unsuited*, అనర్హమయిన, తగని (*for* purpose), పొందుపరుప బడని (*to*); *unsullied*; *unsummed*; *unsummoned*, *unsung*, పాడబడని, పాడని; *unsunned*, సూర్యునిచే ప్రకాశితముగాని; *unsupple*; *unsupplied*; *unsupportable* (*-bly, -ness*); *unsupported*); *unsuppressed*; *unsure*; *unsurgical*; *unsurmised* *unsurmounted*; *unsurpassable* (*-bly*); *unsurpassed*; *unsurrendered*; *unsurveyed*; *unsusceptible*, *unsuspected* (*-ly*); *unsuspicious* (*-ly, -ness*); *unsustainable*; *unsustained*; *unswallowed*; *unswayed*, అదుపులో లేని, ప్రభావితముగాని; *unsweetened*; *unswept*; *unswerving* (*-ly*); *unsworn*, ప్రతిజ్ఞ చేయని (~ *oath, witness*); *unsymbolical*; *unsymmetrical* (*-ly*), (అంగ) సౌష్ఠవము (అవయవానురూపత)లేని, అనురూప్యములేని, సౌష్ఠవలక్షితముగాని; *unsympathetic* (*-ally*); *unsympathizing* (*-ly*); *unsystematic* (*-ally*);

untainted; *untalented*; *untamable* (*-ness*); *untamed*; *untanned*, *untarnishable*; *untarnished*; *untasked*; *untasted*; *untaught*, (వ్యక్తి మొ. వారికి లేదా విషయము మొ. వానికి సంబంధించి)నేర్వని, నేర్పబడని, ఎరుగని; *untaxed*; *unteachable* (*-ness*); *untearable*; *untechnical*; *untempered*, పదనులేని (~*mortar, steel, severity*); *untempted*; *untenable* (*-bility, -bleness*); *untenantable*, నివాసయోగ్యము కాని; *untenanted*; *untended*; *untendered*, ఈజూపబడని; *unterrified*; *untested*; *untethered*; *unthanked*; *unthankful* (*-ly, -ness*); *unthatched*; *unthinkable*, ఆలోచింపరాని, (colloq.) అసంభావ్యమయిన, ఊహాతీతమయిన; *unthinking* (*-ly*), ఆలోచన లేని; *unthought*, ఆలోచింపని (esp. ~*-of*); *unthoughtful* (*-ness*); *unthrashed*; *unthreadable*; *unthreaded*; *unthreshed*; *unthrifty*; *unthwarted*; *untidy* (*-ily, -ness*); *untied*[2]; *untiled*; *untillable*; *untilled*; *untimbered*; *untimely* (*-iness*) a. & adv.; ‖ *untim(e)ous* (Sc.); అకాలమయిన, సమయము తప్పిన; *untinctured*; *untinged*; *untired*; *untiring* (*-ly*); *untithed*, పదియవ భాగపు పన్నుకు గురికాని; *untitled*; *untold*, చెప్పబడని, లెక్కింపబడని, అగణితమయిన, గణనాతీతమయిన (~*gold*); *untormented*; *untorn*; *untortured*; *untouchable*, స్పృశింప బడని, అస్పృశ్యమైన, (n.) అస్పృశ్యుడు; *untouched*; *untoward* (arch.), వక్రమయిన, కుటిలమయిన, వికారమయిన, దురదృష్టమయిన, (*an* ~ *generation, accident*); *untraceable*; *untraced*; *untracked*, జాడ ద్వారా లేదా జాడ గుర్తులద్వారా వెంబడింపరాని; *untragic*, విషాదాంతముగాని, విషాదాంతమునకు తగని; *untrained*, శిక్షితముగాని, అశిక్షితమైన, అభ్యసింపబడని, సూచింపబడని, పందెము మొ. వానికొరకు అభ్యాసము, ఆహారము మొ. వానిచే సంసిద్ధముకాని; *untramelled*; *untransferable*, బదిలీచేయరాని, బదిలీచేయగూడని; *untranslatable* (*-bility, -bleness, -bly*); *untransmutable*; *untransportable*; *untravelled*; పయనింపని; *untraversable*; *untried*, (ముఖ్యముగా) అనుభవములేని; *untrimmed*; *untrodden*; *untroubled*, కష్టపడని, ప్రశాంతమయిన, నిశ్చలమయిన; *untrue* (*-uly*), నిజముగాని, అసత్యమయిన, యథార్థ విరుద్ధమైన, అబద్ధమైన, (వ్యక్తి మూల్యము మొ. వానికి) కట్టుబడియుండని, ఒప్పయిన ప్రమాణమునుండి మరలెడి; *untrussed* (~ *fowl* etc.); *untrustworthy* (*-iness*); *untruthful* (*-ly, -ness*); *untuned*; *untuneful* (*-ly*); *unturned*, పెల్లగింపబడని (*leave no* STONE ~); *untutored*, నేర్పబడని, నేర్వని, పాఠశాలలో చదువుకొనని;

unused; *unusual* (*-ity* rare, *-ness, -ly*), అసాధారణమయిన, విశేషమయిన; *unutilized*; *unutterable* (*-bly*), వర్ణనాతీతమయిన (~*torment, joy*, etc, *an* ~ *fool*); *unuttered*; *unvaccinated*; *unvalued*, గొప్పగా ఎంచబడని, వెలకట్టబడని, మథింపబడని, అంచనాకట్టబడని; *unvanquished*; *unvaried*; *unvarnished*, మెరుగునూనె పూయబడని, అలంకరింపబడని (~*surface, the* ~ *truth*); *unvarying* (*-ly*); *unvenerable*; *unvenerated*; *unvenomous*; *unventilated*; *unveracious*; *unverifiable*; *unverified*, *unversed*, నిపుణతలేని, సమర్థతలేని (*in*); *unvexed*; *unvictualled*; *unvindicated*; *unviolated*; *unvisited*; *unvitiated*, *unvoiced*, పలుకబడని, చెప్పబడని, (ధ్వనిశాస్త్రము) నాదము కాని, శ్వాసమయిన; *unvouched*, స్థిరపరుపబడని, సాక్ష్యమీబడని (usu. *-for*);

unwak(en)ed; *unwanted*, *unwarlike*; *unwarmed*; *unwarned*; *unwarped*; *unwarrantable* (*bly, -ness*), సమర్థింపరాని, తగని; *unwarranted*, అధికారికముగాని, హామీపడని; *unwary* (*-ily, -iness*); *unwashed*, కడుగబడని, ప్రక్షాళితముగాని (*the great* ~, అల్లరిమూక); *unwatched*; *unwatchful* (*-ness*); *unwatered*, నీరుకలుపని, నీటితోపల్చన కాని, నీటితో సరఫరాకాని (~ *milk, horse, capital*); *unwavering* (*-ly*); *unweaned*; *unwearable*; *unwearied*; *unweary*; *unwearying* (*-ly*), అలసిపోని, పట్టువిడవని, హఠముచేసెడి (~ *efforts* etc.); *unweeded*; *unweighed*, *unwelcome*; *unwelcomed*; *unwell*, మంచి ఆరోగ్యములోలేని, రోగగ్రస్తమైన, జబ్బుపడిన, బుతుమతియయ్యెడి, ముట్టయ్యెడి; *unwept* (rhet., poet.), ఏడ్వని, దుఃఖింపని, విచారింపని; *unwetted*, *unwhipped*; *unwhitened*; *unwhitewashed*; *unwholesome* (*-ly, -ness*); *unwifely*; *unwilling* (*-ly, -ness*), (చేయుటకు, వస్తువుకొరకు, వస్తువు చేయబడుటకు) ఇష్టపడని, ఇచ్చగింపని (*to do, for* thing, *for* thing *to* be-done, *that* or abs.); *unwinged*; *unwinking*,

సంకోచింపని, అప్రమత్తమయిన; *unwise (-ly)*, తెలివిలేని, వివేకరహితమైన; *unwished*, కోరబడని, వాంఛితముగాని (usu. *-for*); *unwithdrawn*; *unwithered*, *unwithering*; *unwitnessed*, *unwitting (-ly)*, ఎరుగని, తెలియని, ఉద్దేశపూర్వకముగాకాని [see WIT[1]]; *unwomanly*, *unwon*; *unwonted*; *unwooded*; *unwooed*, *unworkable*; *unworkmanlike*; *unworldly (-iness)*, ప్రాపంచికముగాని, ఆధ్యాత్మికమయిన, పారమార్థికమయిన, (*~-minded* etc); *unworn*, ధరింపబడని, ధరించుటచే చెడగొట్టబడని; *unworshipped*; *unworthy (-ily, -iness)*, నడవడికి తగని, శీలమునకు సరిపడని (*of*), అపకీర్తికరమయిన, పరువు తక్కువయిన, అనుచితమయిన, మర్యాదలేని); *unwound[2]*, *unwounded*; *unwoven*, *unwreaked*, *unwrinkled*; *unwritable*; *unwritten*, వ్రాయబడని (*~law*, ప్రాథమికముగా సంప్రదాయముపై ఆధారపడిన, లిఖితచట్టము మొ. వానిపై నాధారపడకుండగ న్యాయనిర్ణయముపై నాధారపడిన, వ్యక్తిగత మాన మర్యాదాదుల రక్షణకై చేసెడి హత్య సమర్థనీయమనెడి కల్పన); *unwrought*, *unwrung*, నలుకబడని, బాధింపబడని (WITHERS ~); *unyielding (-ly, -ness)*, దృఢమైన, హఠము చేసెడి, పట్టువచ్చెడి; *unyoked*; *unyouthful*; *unzealous*.

2. అప్పుడప్పుడు నామవాచకములు నేరుగా సామాన్య నామవాచకముపై గాని (*unbelief*, *unfriend*, *unrepair*) లేదా పశ్చాన్నిర్మాణముచే గాని లేదా మరియొక విధముగా సంబంధవిశేషణముపై గాని ఏర్పడును.

వీనిలో ఏకన్నిర్మాణము నిశ్చయింపబడక పోవచ్చును, ఉదా. *unchastity* అనునది *un- + chastity* లేదా *unchaste + ity* నుండి గాని ఏర్పడియుండవచ్చును.

Exx: *unbelief*, అవిశ్వాసము, దివ్యసందర్శనము పైని అవిశ్వాసము, ఒక ప్రత్యేకమతముపై అవిశ్వాసము; *unbeliever*; *unchastity*; *uncircumcision*, సున్నతి చేయబడకుండుట, (N.T.) *the ~*, యూదులు కానివారు; *unconcern*, చింతావిముక్తి, పేక్ష, ఉదాసీనత; *unconstraint*, నిర్నిబంధము; *undress[2]*, మామూలు దుస్తు (often g. & attrib.); *unease* (arch.), అసౌఖ్యము, దుఃఖము; *unemployment*; నిరుద్యోగము. చాలామంది కార్మికులకు పని జీతములు లేని స్థితి (*~ benefit*, జీవితపు భీమా చట్టమువలన గాని కార్మికసంఘమువలనగాని నిరుద్యోగ కార్మికునకిబడెడి నిరుద్యోగభృతి); *unfaith* (rare), విశ్వాసరాహిత్యము; *unfriend* (arch.), శత్రువు; *unprejudice*, పక్షపాతమునుండి మోక్షము (విముదల), దురభిమాన మోక్షణము; *unreason*, హేతురాహిత్యము, అర్థరాహిత్యము, తప్పిదము (ABBOT *of U~*); *unrepair*, శిథిలము, మరమ్మత్తులేమి; *unreserve*, అనియంత్రణము, సరళత; *unrest*, విశ్రాంతిలేమి, వ్యక్తి లేదా రాజ్యపుఅలజడిస్థితి; *unrestraint*, *unright* (arch.), అన్యాయము, తప్పిదము; *unsuccess*, అపజయము, ఓటమి; *unsuspicion* (rare); *unsymmetry*, (అంగ) సౌష్ఠవములేని, అననురూపత; *unthrift* (arch.), అతివ్యయము; *untruth*, అబద్ధము, అసత్యము, అనృతము (*the manifest ~ of this statement, told me an ~*); *unwisdom*, వివేక విహీనత, బుద్ధిహీనత, తెలివి తక్కువతనము, వివేచనలేని, తొందరపాటుతనముగల.

unadopted, see UN-[2] (1); **unanchor**, UN[1] -(1).

unanimous, a. ఐకమత్యముగల, ఏకాభిప్రాయముగల, as *we were, meeting was, ~ (for reform,* as *to the policy to be pursued, in protesting,* etc.); (అభిప్రాయము, వోటు మొ. వానికి సంబంధించి) ఐకమత్యముతో ఏర్పడిన, తలపబడిన, ఈబడిన. **unanimity**, ~NESS, nn., ~LY[2] adv. [L]

unapparel, unarm, unarmed, see UN-[1] (2); **unattire**, UN-[1] (1).

unau, n. బ్రజిల్ దేశపు రెండు వ్రేళ్ళుగల దేవాంగి పిల్లివంటి జంతువిశేషము. [Braz.]

unbag, see UN-[1](3), **unbalance**, UN-[1](1); **unballast**, UN-[1](2); **unbank, unbar, unbear**, UN-[1](1); **unbed**, UN-[1](3); **unbeknown(st)**, UN-[2](1); **unbelief, unbeliever**, UN-[2](2); **unbelt**, UN-[1](2); **unbend, unbending[1]**, UN-[1](1).

unberufen, a. పిలువబడని (ఆంగ్లవ్యవహారములో శ్లాఘావచనాదుల తర్వాత Nemesis ను వ్యతిరేకముగా ప్రార్థించు). [G]

unbeseem, unbias, unbind, see UN-[1](1); **unbirthday**, UN-[2](1); **unbishop**, UN-[1](4); **unbitt**, UN-[1](3), **unblindfold, unblock, unbolt**, UN-[1](1); **unbone**, UN-[1](2); **unbonnet**, UN-[1](1); **unboot**, UN-[1](2); **unbosom**, UN-[1](1); **unbowel**, UN-[1](2); **unbox**, UN-[1](3); **unbrace, unbraid, unbreech, unbridle, unbuckle, unburden, unbutton**, UN-[1](1); **uncage**, UN-[1](3); **uncanny**, UN-[2](1); **uncap**, UN-[1](2); **uncart, uncase**, UN-[1](3).

uncate. See UNCINATE.

unchain, see UN-[1](1); **unchastity**, UN-[2](2); **unchristianize**, UN-[1](1), **unchurch**, UN-[1](3)

uncia, n. (Rom. ant.; pl. *-ae*). ద్వాదశాంశము, పన్ద్రెండవ భాగము, (నాణెములో లేదా మొత్తములో పన్ద్రెండవ భాగము); ఔన్సు; అంగుళము. [L]

uncial, a. & n. **1.** నేటి పెద్ద అక్షరములకు కారణభూతములైన 4-8 శతాబ్దులకు సంబంధించిన వ్రాతప్రతులలో వ్రాయబడిన పెద్ద అక్షరములకు సంబంధించిన లేదా పెద్ద అక్షరములతో వ్రాయబడిన. **2.** n. అట్టి పెద్ద అక్షరము లేదా అట్టి పెద్ద అక్షరములతోడి వ్రాతప్రతి. [L]

uncin|ate, n. (Also **uncate**) కొక్కెమునకు తగిలించిన, కొక్కెమువలె వంకరగానున్న. **unciFEROUS, unciFORM**, ~AL, aa.

uncircumcision, see UN-[2] (2); **unclasp**, UN-[1] (1).

uncle, n. తండ్రిసోదరుడు, తల్లి సోదరుడు; పెద్దతల్లి భర్త, పినతల్లిభర్త, మేనత్తభర్త; *(చనువుగా సంబోధించుట కుపయుక్తమగు పదము) *U~ Tom's Cabin* etc., *U~ Sam* (colloq.), అమెరికాప్రభుత్వము, అమెరికా పౌరుడు; (sl.) తాకట్టుపై అప్పిచ్చువాడు; (colloq., often w. name added, as voc. or not) పెద్దవాడయిన స్నేహితుడయిన వ్యక్తి ఉదా. B.B.C. ప్రకటనకర్త; *talk to* (person) *like a Dutch ~*, (దయతో కాఠిన్యయుక్తమైన). ~SHIP n.

-uncle, suf. *-ulus* -ULEల ప్రత్యేకరూపము, ప్రాచీన ఫ్రెంచినుండి (*carb~*) లేదా వాటి నుండి (*fur~*) ఆంగ్లములో ఈ పరప్రత్యయము గలదు. *ranunculus* లో లాటిను రూపముగలదు.

unclench, -inch, see UN-[1] (1); **uncloak-**, UN-[1] (2); **unclog**, UN-[1] (1); **uncloister**,

UN-[1] (3), **unclose, unclothe,** UN-[1] (1).

|| **unco,** a., n., (pl. ~*s*), & adv. (Sc.). **1.** వింతయయిన, అపూర్వమయిన, అసాధారణమయిన; గణనీయమయిన. **2.** n. క్రొత్తవాడు, అపూర్వవ్యక్తి; (pl.) వార్త. **3.** adv. అద్భుతముగా, ఆశ్చర్యకరముగా, మిక్కిలి, అధికముగా; *the ~ guid,* కఠోర మతవిశ్వాసముగల ప్రజ (సాధారణముగా నిందాత్మకముగా).

uncock, uncoil, see UN-[1] (1); **unconcern,** UN-[2] (2); **unconditioned, unconscionable,** UN-[2] (1), **unconstraint,** UN-[2] (2); **uncoop,** UN-[1] (3); **uncord, uncork, uncouple,** UN-[1] (1).

uncouth, a. (Obs. or arch.) అపరిచితమయిన, అసాధారణమయిన; (స్థలములకు సంబంధించి; now literary) నిర్జనమయిన, జనసంచారములేని; అనాగరికమయిన, సౌకర్యములేని (జీవితము); (వ్యక్తులు, చూపులు, నడవడి మొ. వానికి సంబంధించి) వింతయయిన, వికారమయిన, సంస్కారహీనమయిన, (భాషకు సంబంధించి) పరుషమయిన, కటువైన, పాండిత్యస్ఫోరకమయిన. ~LY[2] adv., ~NESS n.

uncover, see UN-[1] (1); **uncowl,** UN-[1] (2); **uncreate, uncross,** UN-[1] (1); **uncrown,** UN-[1] (2).

unction, n. వైద్యముకొరకు లేదా ధర్మవిధ్యర్థము లేదా కర్మకాండకొరకు చేసెడి తైలమర్దనము లేదా అభ్యంగనము (EXTREME ~); అభ్యంగము నందుపయోగించెడి పదార్థము, తైలము; (fig.) ఊరడింపు మాటలు, ప్రశంసాపదములు, ఊరడించెడి ఆలోచన లేదా పరిస్థితి, ప్రశంసాపూర్వ కాలోచన లేదా పరిస్థితి (see FLATTER); గాఢమత మనోవికారముచే లేదా తదితర భావావేశముచేగాని కలిగెడి తీవ్రమయిన లేదా సానుభూతి పూర్వకమయిన పదలక్షణము లేదా స్వరలక్షణము, గాఢమనోవికారమును లేదా తదితర భావావేశమును కలిగించెడి తీవ్రమైన లేదా సానుభూతి పూర్వకమైన పదలక్షణము లేదా స్వరలక్షణము; దీని నటన, కృత్రిమోత్సాహము, వేగప్రవృత్తి; అధికమార్దవము; కథాకథనములోని ఒడుపు, ఊపు, రుచి, (*told the story with much ~*).

unctuous, a. కృత్రిమోత్సాహ పూరితమయిన; ఆత్మసంతృప్తిగల; జిడ్డుగల, తైలగుణముగల, (ఖనిజములకు సంబంధించి) ముట్టుకొన్నప్పుడు సబ్బువలె అంటుకొనెడి. ~LY[2] adv., ~NESS n.

uncurb, uncurl, See UN-[1] (1)

unde, undee, a. (her.). అలలవలె కనబడెడి, అలలవలె ఉండెడి. [F]

undeceive, undeceived, undeify, see UN-[1] (1).

under, prep., adv., & a. **1.** క్రింద, అడుగున, as *it lay, fell,~ the table, assembled ~* (దిగువ భాగమున) *the castle wall, struck him ~ the left eye, nothing new ~ the sun* (ఎక్కడనైనను), ~ FOOT[1], ~ HATCH[1]*es,* ~ one's NOSE, ~ *water,* (లోనుండి నీటిచే కప్పబడిన), ~ one's WING. **2.** లోపల, (ఉపరితలాడుగు) లోపలకు, as *inserted a knife-blade - the bark, was seen to blush ~ his dusky skin, with a good meal ~ his belt* (కడుపులోపల), ~ *the* LEE *of.* **3.** తక్కువగా, as *no one ~ a bishop, incomes ~ £400, cannot be done ~ £5* (ఖరీదుకంటె తక్కువగా), *total falls ~ what was expected, speak~* one's *breath* (గుసగుసలాడుటలో). **4.** గురియయి; అనుభవించుచు; ఆస్పదమౌచు, నియమితమయి, కట్టుబడి, అనుగుణముగా, రూపములో, కాలములో, as *sank ~ the load* (lit. & fig.), ~ *a* CLOUD, *groaning ~ tyranny, is now ~ repair, ~ examination, a few acres ~* (విత్తబడి) *corn,* ~ FIRE[1], ~ (ముందుకుపోవుచు) *sail,* ~ WAY, ~ ARM[2]*s, forbidden ~ pain of death, a criminal ~ sentence of death* (ఉరిశిక్ష వేయబడిన), *have sat ~* (ఉపదేశములు వినుటకు హాజరయిన) *famous preachers, country prospered ~ him* or *his rule, might succeed ~ other conditions, is ~ a delusion,was ~ the impression, ~ the circumstances, ~ the rose,* = SUB[2] *rosa,* ~ FAVOUR[1], ~ (ప్రమాణీకరింపబడిన, సాక్ష్యముగా నొసగబడిన) one's *hand & seal, was ~ a vow, known ~ an assumed name, appears ~ various forms, ~ pretence of ignorance, lived ~ the Stuarts.* **5.** క్రిందిస్థానములో, క్రింది స్థానమునకు, క్రిందిస్థితిలో, క్రిందిస్థితికి, as BRING, KEEP[1], KNOCK[1], KNUCKLE, GO[1], ~, *a cloth should be spread ~* (usu. ~ *neath, beneath*). **6.** adv. క్రింది. దిగువనున్న (ఇప్పుడే దిగువ నీయబడిన శబ్దములలో ఎక్కువగా కలిసిపోయి కనబడుచున్నది), as *the ~ jaw, layers, ~ servants, ~ dog* (sl.), కుక్క, నీచవ్యక్తి, అట్టడుగుననున్న వ్యక్తి, అణగారిన వ్యక్తి. ~-MOST a.

under-, pref. = prec. prep. or adv. or adj. **1.** 'క్రింది'యను నర్థమున నామవాచకమును నియమనముచేసెడి పూర్వసర్గ. under రూపములు కొన్ని క్రియావిశేషణములు మరికొన్ని విశేషణములు, as. *underarm,* a., (crick.) = UNDERHAND, (లాన్ టెన్నిస్, సర్వీసుకు సంబంధించి లేదా దెబ్బకు సంబంధించి) భుజప్రమాణమునకు క్రింద ఊగెడి రాకెట్టుచే చేయబడిన; ~ *cover* a., దొంగతనముగా చేసిన, మోసముతో కూడిన (~ *cover agent,* దోషస్థులని తెలిసికొని వారితో కలిసిమెలిసియుండి వారి యక్కృత్యములకు సాక్ష్యాధారములను సేకరించెడి వ్యక్తి); ~*foot* adv., కాళ్ల క్రింద; UNDERGROUND, UNDERHAND; *underproof,* a. ప్రామాణిక మద్యముకంటె తక్కువ మద్యసారముగల. **2.** *Under—* అనుదానిని క్రియలకు ఉపసర్గగా చేర్తురు. తన్నిష్పన్న శబ్దములు 'క్రింద', 'అడుగున', 'నీచతరమైన' అను అర్థములందు క్రియా విశేషణములుగా పూర్వసర్గములుగా నుపయుక్తములగును, as: ~*bid* v.t., (మరి యొకనికంటె) తక్కువవెలకు అడుగు, తక్కువకు బేరమాడు, (బ్రిడ్జ్ అను పేకాటలో) చేతిలో ఉన్న ముక్కల విలువకంటె తక్కువ పాటపాడు; ~*cut*[1] v.t., (చెక్కడపు పనిలో డిజైన్ మొ. వానిని) పదార్థమును ఉబ్బెత్తుగా కన్పించుటకై చెక్కివేయు, (గోల్ఫ్) బంతిని పైకెగురునట్లుగా కొట్టి తిరిగి నేలమీద పడిన తర్వాత ఎక్కువ దూరము దొర్లకుండునట్లు కొట్టు, (commerc.) తక్కువ పాట, పోటీదారుకంటె తక్కువగా పాడు; ~*drain*[1] v.t., భూమిక్రింద ఏర్పరచిన తూములద్వారా నీటిని ఖాళీచేయు; ~*lay* v.t. & i., ఒక వస్తువుక్రిందనుంచు, (ముఖ్యముగా అచ్చులో) అచ్చుదిమ్మల ఎత్తు పెంచుటకై వానిక్రింద కాగితముంచు, (గనులలో intr.) నిలువుగా నుండక ప్రక్కకు వాలు, ఒరుగు; *underlay*

n., అచ్చువేయ్యబడిన క్రింది మంచబడిన కాగితము, తివాచీ పీచు మొ. వానిక్రింద వేసెడి నీటికి తడియని కాగితము, (mining) = వాలుగా ఉన్న లోహపు పొర; *~let* v.t., తక్కువ బాడుగకు (అద్దెకు) తీసికొని అందు కొంత భాగము నితరులకు అద్దెకిచ్చు; *~line*[1] v.t., (మాటకు) క్రిందుగా ప్రాధాన్య సూచనకై గీతగీయు, (మాటకు) క్రింద *italics* ను సూచించుటకు గీతగీయు, అధోరేఖాంకితమొనర్చు, ఒత్తిచెప్పు; *~mentioned* a.; *~pin* v.t., కాపీవని మొ.వానికి (గోడ మొ.వాని క్రింద) ఆధారము నిర్మించు; *~play* v.i. (పేకాట) ఆ రంగులో పెద్ద ముక్కను చేతిలో ఉంచుకొని చిన్నముక్కను ఆడు; *underplay* n., *~playing*; *~prop* v.t., క్రింద దన్నుపెట్టు, క్రింద ఆసరానుంచు, క్రింద ఆధారము నమర్చు; *~quote* v.t., (ఒకనికంటె) తక్కువ వెల చెప్పు, (సరకులు మొ.వాని కొరకు)ఇతరులకు తక్కువ ధరలను చెప్పు; *~run* v.t. & i., క్రిందపోవు, (naut.) (మోకు మొ. వానిని) పడవడట్టుపైకి చేతులతో తడవి పరిశీలించు; *~score* v.t., = *~line*[1]; *~sell* v.t., (ఇతర వ్యక్తికంటె) తక్కువకు అమ్ము; *underseller* n.; *~set*[1] v.t., (కాపీవని మొ. వానిని) దన్నుతో ఆసరాయిచ్చు, దన్నుతో ఆధారమొసగు; *undershot* a., (చక్రమునకు సంబంధించి) కింద ప్రవహించెడి నీటిచే పని చేసెడి, = UNDERHUNG; *~signed* a., *I, we, the ~ signed* (ఎవరి సంతకములు క్రింద కన్పించునో, క్రింద సంతకముచేసిన).

3. *Under-* అనునది 'తగినంతగాలేని' 'అసంపూర్ణముగా' అను అర్థములలో భూతకాలిక క్రియలకు కొన్ని విశేషణములకు పూర్వసర్గగా చేర్చబడును. విశేషణములు భూతకాలిక కర్మణి కృదంత విశేషణములును విశేషణ వ్యవహారమున వ్యవహృతములు. (cf. UN-[1], -ED[2]),వీని ఊనిక ప్రథమాక్షరముపై ఉండును (*beef was ~ done*[1], *hate underdone beef*; *an under - exposed* or *under - exposed*[1] *negative*).

Exx. *~act* v.t., (పాత్రను) అసంపూర్ణముగా (తగినట్లుగా కాకుండ) నటించు; *~bred*[1] a., సరియయిన పెంపకములేని, గ్రామ్యమయిన; *~charge*[1] v.t., (వస్తువునకు లేదా వ్యక్తికి) చాల తక్కువ వెలను ఈయవడుగు, (తుపాకి మొ. వానిలో) చాలనంత మందు గుండు సామగ్రిని నింపు; *undercharge* n., తక్కువవెల; *~develop* v.t. (photog.); *~do*[1] v.t., సరిగా (చాలినంతగా) ఉడుకపెట్టకుండు, esp. in p.p. *~done*; *~dose* v.t ; *~draw* v.t., అసమగ్రముగా వర్ణించు; *~dress* v.t. & i., సాదా అయిన లేదా తేలిక అయిన దుస్తులను ధరించు లేదా ధరింపజేయు; *~employment* n., పనులు (ఉద్యోగములు) తక్కువగా ఉండుట; *~estimate* v.t., తక్కువ వెలకట్టు, తక్కువగా మదింపు వేయు; *~estimate, -ation*, nn.; *~-expose* v.t., *~exposure* n., (photog.); *~feed* v.t., & i.; *~fired* a., (కుండలు తయారుచేయుటకు సంబంధించి) సరిగా (చాలినంతగా) కాల్చబడని; *~grown* a.; *~man* v.t., (ఓడ మొ. వానిలో) అవసరమైన దానికంటె తక్కువమంది సిబ్బందిని నియమించు; *~masted* a.; *~pay* v.t., (కార్మికులు మొ. వారికి) చాలినంతగా జీతమీని; *~privileged* a., ఇతరులకంటె తక్కువ హక్కులుగల; సంఘములో నిమ్నజాతులకు చెందెడి; *~-production* n., మామూలుగా (సాధారణముగా) జరిగెడి లేదా కావలసిన దాని కంటె తక్కువయిన ఉత్పత్తి; *~rate* v.t., తక్కువగా అంచనాకట్టు, తక్కువ వెల కట్టు; *~-reckon* v.t.; *~-ripe* a.; *~sized* a., సాధారణ పరిమాణముకంటె తక్కువయిన, పొట్టియయిన, మరుగుజ్జయిన; *~state* v.t.; *~statement* n.; *~stock* v.t., (దుకాణము మొ. వానికి) చాలినంతగా నిల్వ సరఫరాచేయని; *~valuation* n.; *~value* v.t.

4. *Under-* అనునది నామవాచకము తోడి విశేషణతా సంబంధముగలిగి లేదా విశేషణమయిన *under* తో పరస్పర పరివర్తన కలిగి 'క్రిందనున్న', అధికారము ఆవశ్యకత మొ. వానియందు 'తక్కువయిన' అను అర్థములలో వ్యవహరింపబడును. అల్పవ్యవహృత సమాసములందు '—' అను గుర్తు సమాన మధ్యస్థమై సాధారణముగా కానంబడియెడి.

Exx. : *~-agent* n.; *underbrush* n , = *~growth*; *undercarriage*, విమానపు దిగువ భాగము; *underclay* n., బొగ్గు (పొర)కు అడుగున నుండెడి బంకమట్టి సంస్తరము; *~clerk(ship)*, nn.; *undercliff* n., భూపాతమువలన ఏర్పడెడి చిన్నమిట్ట; *underclothes*; *underclothing*, nn., ఇతర వస్త్రముల లోపల ధరింపబడెడి, ముఖ్యముగా చర్మము నంటిపెట్టుకొని యుండెడి బట్టలు (దుస్తులు); *~drain*[2] n., భూమిలోపల ఏర్పరుపబడిన మురికినీటి కాలువ; *underflow* n., అంతర్వాహిని, అంతఃప్రవాహము; *undergarment* n., పైదుస్తుల లోపల ధరింపబడెడి దుస్తులు; *undergrowth* n., తమకంటె పెద్దవయిన చెట్లక్రిందను పొదలక్రిందను పెరిగెడి చిన్నచిన్న చెట్లపొదలు; *~-king* n., సామంతరాజు; *~-lease* n., తాను కౌలుకు తీసికొన్న కాలముకంటె తక్కువ గడువుకు మరియొకనికిచ్చు కౌలు; *underline*[2] n., నాటక కరపత్రపు అడుగుభాగమున తర్వాతి నాటకప్రదర్శనలను గూర్చి ముందుగా ఒనర్చెడి ప్రకటన, చిత్రము క్రిందనున్న వివరణ; *underlinen* n., దుస్తుల లోపల ధరించెడి వస్త్రవిశేషములు; **underpass*, భూగర్భమార్గము; *underplot* n., నాటకము లేదా నవలలో ప్రాసంగికేతివృత్తము (అప్రధానేతివృత్తము); *under-secretary(ship)*, nn.; సివిల్ సర్వీసు సభ్యుడు మరియు శాఖాధిపతి; *~-servant* n.; *underset*[2] n. (naut.), గాలికి లేదా ఉపరితల ప్రవాహమునకు ఎదురు ముఖముగా ప్రవహించెడి అంతర్వాహిని; *~-sheriff* n., ఉపగ్రామాధికారి, చిన్న నాజరు, షరీఫుక్రింద పనిచేయువాడు; *~-shirt* n.; *undershrub* n., చిన్న పొదవంటి మొక్క; *underskirt* n.; *undersleeve* n.; *understrapper* n., తాబేదారు, క్రిందివాడు; *~-stratum* n.; *~-tenant* n., బాడుగకు తీసికొన్న వానినుండి బాడుగకు తీసికొన్నవాడు, కౌలుదారునొద్ద కౌలు తీసికొన్నవాడు; *~-tenancy* n.; *undertint* n., మిక్కిలి లేతఛాయ; *undertone* n , ముఖ్యముగా మాట్లాడునపుడు అణగిన కంఠస్వరము, లేతరంగు, అంతర్గుణము,అంతర్గూఢద్రవ్యము, అంతఃప్రవాహము; *undertow* n., ఒడ్డుకు తగిలి అలవెనుకకు ప్రవహించుట, = *~set*; *underwear* n., లోపల ధరించెడి దుస్తులు; *underwing* n., రెక్కలక్రింద స్పష్టముగా కన్పించెడి గుర్తులు మొ.విగల ఒకరకమయిన పురుగు; *underwood* n., = *~growth*; *underworld* n., భూమికి ప్రతిముఖముగా నున్న ప్రదేశము, నరక ప్రదేశములు; సంఘములోని తక్కువ జాతివారు, అపరాధ ప్రపంచము.

underact, see UNDER-3; **under-agent**, UNDER-4; **underarm**, UNDER-1;

underbid, UNDER-2; **underbred** UNDER-3; **underbrush, undercarriage,** UNDER-4; **undercharge,** UNDER-3; **underclay, undercliff, underclothes, underclothing,** UNDER-4; **undercover,** UNDER-1.

undercroft, n. గోరీ, శవములను పాతిపెట్టెడి గొయ్యి.

undercurrent, n. అంతఃప్రవాహము, అంతర్వాహిని; (fig.) గ్రహింపబడని ప్రభావము, గ్రహింపబడని విభిన్న విలక్షణానుభూతి, గ్రహింపబడని విరుద్ధానుభూతి; (mining) బంగారమును రక్షించుటకు సాయముగా నుపయోగపడెడి (బంగారమును కడుగుటకు గానుపయోగపడెడి) నీటి గేటునొద్దనుండెడి లోతులేని పెద్దపెట్టె.

undercut[1]**.** See UNDER-2.

undercut[2], n. || గొడ్డుకటిపై భాగపు క్రింది మాంసము; ముష్టియుద్ధమునందలి పైకి విసరెడి దెబ్బ.

under-develop, underdo, underdose, see UNDER-3; **underdrain**[1] v.t., UNDER-2; **underdrain**[2] n., UNDER-4; **underdraw, underdress, underemployment, underestimate, underestimation, underexpose; under-exposure, underfeed, underfired;** UNDER-3; **underflow,** UNDER-4; **underfoot,** UNDER-1; **undergarment,** UNDER-4.

undergo, v.t. గురియగు, ముఖ్యముగా స్థైర్యముతో అనుభవించు, సహించు, as *has undergone many trials, underwent a rapid change, an operation.*

undergradu|ate, n. విశ్వవిద్యాలయములలో ఇంకను పట్టభద్రుడుగాని విద్యార్థి (often attrib.), ~ateSHIP n., ~ETTE n. (joc.), విశ్వవిద్యాలయములో పట్టభద్రపరీక్షకంటె తక్కువ తరగతులందుండెడి విద్యార్థిని.

underground, adv., a., & n. 1. భూమ్యుపరితలాంతర్భాగమున, నేలక్రింద. 2. adj. (*in attrib. use*) భూగర్భములోనున్న, as ~ *railway*; (fig.) గుప్తమైన, దాగియున్న; రహస్యమైన, గుట్టయిన, as ~ *movement*, (రహస్య ప్రతిఘటనోద్యమము). 3. n. || భూగర్భములోనున్న రైలుమార్గము; రహస్యోద్యమము.

undergrown, see UNDER-3; **undergrowth,** UNDER-4.

underhand, adv. & a. రహస్యముగా, రహస్యమైన, దొంగచాటుగా, దొంగచాటయిన; (క్రికెట్టులో బౌలింగుకు సంబంధించిన) చేతిని భుజమునకు క్రిందుగానుంచి బంతిని విసరెడి, as *bowls* ~, ~ *bowling.*

underhung, (in atrib. use), a. (క్రిందిదౌడకు సంబంధించి) పై దౌడకంటె ముందుకు పొడుచుకొనివచ్చెడి; పై దౌడకంటె ముందుకు పొడుచుకొనివచ్చెడి క్రింది దౌడగల.

under-king, see UNDER-4; **underlay,** v.t. & i., & n., UNDER-2; **under-lease,** UNDER-4; **underlet,** UNDER-2.

underlie, v.t. ఒకదానిక్రింద (పొర మొ.వాని క్రింద) నుండు; (fig., సూత్రము మొ. వానికి సంబంధించి) (సిద్ధాంతము, చట్టము, నడవడి మొ. వానికి) ఆధారమగు.

underline[1], v.t., see UNDER-2; **underline**[2], **underlinen,** UNDER-4.

underling, n. (సాధారణముగా నిందాత్మకముగా) తాబేదారు, క్రిందివాడు.

underman, undermasted, see UNDER-3; **undermentioned,** UNDER-2.

undermin|e, v.t. క్రిందత్రవ్వు, పునాదిని (అడుగుభాగమును) హరించు, as *rivers* ~*e their banks,* ~*e the walls*; (వ్యక్తి, కీర్తి, ప్రభావము మొ. వానిని) రహస్య విధానములద్వారా చెడగొట్టు; తెలియకుండగ (ఆరోగ్యము మొ. వానిని) చెడగొట్టు, పాడుచేయు, క్షీణింపజేయు. ~ER[1] n.

underneath, adv., prep., a., & n. 1. నిమ్నస్థలమువైపు, నిమ్నస్థలమునకు, క్రింద, అడుగున. 2. adj. & n. నిమ్నతరమయిన ఉపరితలము భాగము.

***underpass,** see UNDER-4; **underpay,** UNDER-3; **underpin, underplay** v.i., & n., UNDER-2; **underplot,** UNDER-4; **underprivileged, under-production,** UNDER-3; **underproof,** UNDER-1; **underprop, underquote,** UNDER-2; **underrate, under-reckon, under-ripe,** UNDER-3; **underrun, underscore,** UNDER-2; **under-secretary(ship),** UNDER-4; **undersell(er),** UNDER-2; **under-servant,** UNDER-4; **underset**[1], v.t., UNDER-2; **underset**[2] n., **under-sheriff, undershirt,** UNDER-4; **undershot,** UNDER-2; **undershrub,** UNDER-4; **undersigned,** UNDER-2; **undersized,** UNDER-3; **underskirt, undersleeve, undersoil,** UNDER-4.

understand, v.t. & i. (*-stood*; arch. p.p. *-standed*). 1. (మాటలు వ్యక్తి లేదా భాష మొ.వాని) అర్థమును తెలిసికొను, గ్రహించు, as *does not* ~ *what you say, do you* ~ *me?, French?; tongue not* ~*ed of the people,* విదేశీయభాష. 2. మనసుతో గ్రహించు, భావమును లేదా వివరణమును లేదా కారణమును లేదా స్వభావమును గ్రహించు, ఎట్లు నిర్వహింపవలెనో తెలిసికొను, as *do not* ~ *why he came, what the noise is about, the point of his remark; quite* ~ *your difficulty; cannot* ~ *him, his conduct, his wanting to go; thoroughly* ~*s children, could never* ~ *mathematics;* (abs.) *you don't* ~ (పరిస్థితి మొ. వానిని). 3. ముఖ్యముగా లభించిన సమాచారముబట్టి అనుమానించు(ఊహించు), ఊహింపవలసినదిగా తీసికొను, సమ్మతించినట్లుగా తీసికొను, as *I* ~ *that doors open at 7-30, that they are almost destitute, him to be* or *that he is a distant relation, I quite understood that expenses were to be paid, no one could* ~ *that from my words, what did you* ~ *him to say* (దాని మాటలనుండి అనుమానించు)?; (అనిశ్చిత పరిస్థితిని లేదా ఆశ్చర్యమును లేదా కోపమును వ్యక్తీకరించెడి) *do I* ~ (*you to say*) *that* or *am I to* ~ *that you refuse?*; (హెచ్చరికను లేదా బెదరింపును చూపించెడి) *now* ~ *me, he gave me* or *I was given to* ~ (అతడు చెప్పినట్లుగా లేదా తలచినట్లుగా నేను తలచితిని) *that it was done.* 4. మనసుతో (మాటను) అందించుకొనునట్లుగా, అనుకొనునట్లుగా, as *the verb may be either expressed* or *understood.*

understanding[1], a. అంతర్దృష్టిగల, తెలివిగల.

understanding[2], n. కృదర్థములలో; ముఖ్యముగా, తెలివి, బుద్ధి, as *has an excellent* ~, *men without* ~; గ్రహణశక్తి, అవ్యక్తాలోచనశక్తి (often opp. to *reason*); సమ్మతి, ఐకమత్యము, భావైక్యము, ఒడంబడిక, as *must come to an* ~ *with him,*

disturbed the (good) ~ between them, had a secret ~ with other firms, consented only on this ~, on the distinct ~ that; (pl. sl.) పాదములు, కాళ్లు, పాదరక్షలు మొదలైనవి.

understate(ment), understock, see UNDER-3; **understrapper, understratum,** UNDER-4.

understudy, n., & v.t. **1.** అసలునటుడు గైరుహాజరు అయినపుడు అతనిస్థానమున తక్కువ వ్యవధిలో నటించుటకుగాను నాటకీయ భాగమును పఠించియుండెడివాడు. **2.** v.t. ఇట్లు (భాగమును) చదువు, (నటుని స్థానమున) నకిలీనటుడు నటించు.

undertake, v.t. & i. (పనిని, ఉద్యమమును, బాధ్యతను) నిర్వహింప పూనుకొను, నిర్వహింప పూచీపడు; (చేయ) బాధ్యతను వహించు, మాటనిచ్చు (వాగ్దానముచేయు) (*to* do); (arch.) పోరు, వాగ్వివాదము మొ. వానిలో (వ్యక్తితో) తలపడు; కచ్చితముగా (రూఢిగా) చెప్పు, పూచియిచ్చు, as *I will ~ that he has not heard a word, that you shall* or *will he no loser by it*; (arch.) (వ్యక్తికి వాస్తవమునకు) పూచియగు; (colloq.) శవసంస్కారములను నిర్వహించు.

undertaker, n. కృదర్థములలో; ముఖ్యముగా: శవసంస్కారములను నిర్వహించువాడు, ప్రేతకర్మలను చేయువాడు, ఉత్తర క్రియలొనర్చువాడు; (hist.) రాజు ఏదో కొంత ప్రత్యేకసౌకర్యమును కలిగింప నిచ్చగించినయెడల ప్రజాప్రతినిధి సభలో ప్రత్యేక శాసనమును చేయుంచునని పూచియిచ్చెడి పలుకుబడిగల వ్యక్తి.

undertaking, n. కృదర్థములలో; ముఖ్యముగా, పూనికొనిన పని మొ.వి; యత్నము, పూనిక, as *a serious ~*; ఉత్తరక్రియల నిర్వహణము.

under-tenant, under-tenancy, see UNDER-4; **undertint, undertone, undertow,** UNDER-4; **undervaluation, undervalue,** UNDER-3; **underwear, underwing, underwood, underworld,** UNDER-4.

underwrite, v.t. & i. (ముఖ్యముగా సముద్రపుటాస్తిమీద అయిన ఇన్సూరెన్స్ పాలసీని) అమలుజరిపి యిచ్చు, సముద్రపు భీమా వ్యాపారముచేయు, (కంపెనీ మొ. వానిలో) ప్రజలు కొనని అన్నివిల్వలను కొనుటకు సిద్ధపడు; **underwritER**[1] n.: డబ్బు పెట్టుబడి పెట్టుటకు సమ్మతించు: క్రిందవ్రాయు, as *the underwritten names.*

undies, n. pl. (colloq.). (ముఖ్యముగా స్త్రీల) లోపలి దుస్తులు.

undine, n. మానవుని వివాహమాడి బిడ్డను పొందుటచేత ఆత్మను పొందగల జలదేవత (తత్పూర్వ మాదేవతకు ఆత్మలేదని గ్రహింపనగును). [mod. L]

undo, see UN-[1](1); **undock,** UN-[1](3); **undoer, undoing, undomesticate, undone**[1], UN-[1](1).

undrape, undress[1] v.t. & i., see UN-[1](1); **undress**[2] n., UN-[2](2); **undressed**[1], UN-[1](1); **unduke,** UN-[1](4).

undul|ate[1], v.i. అలల గమనమును కలిగియుండు, అలలవలె కనిపించు; ~ANT a. (esp. *~ant fever*, Malta జ్వరము). ~-atingLY[2] adv. [L]

undulate[2], a. అలలవలె అటునిటు కదలెడి, పైకి క్రిందికి లేదా లోపలికి బయటికి పర్యాయముగా వెడలెడి, as *leaves with ~ margins*: ~LY[2] adv.

undulation, n. అలలవంటి కదలిక లేదా రూపము, కొంచెము పైకిలేచుట మరియు పడిపోవుట, ఇట్టి కెరటము; అలలవంటి రేఖల వరుస; (path.) గుండెలో కదలికవంటి అనుభూతి.

undulatory, a. అలలవలె కదలెడి; తరంగితమైన, అలలవంటి కదలికకు లేదా రూపమునకు సంబంధించిన, అలలవంటి కదలిక లేదా రూపము కారణముగానయిన; *~ theory of light* (కాంతి అలల గమనమున విస్తరించునని సిద్ధాంతము; కాంతి తరంగ సిద్ధాంతము). **undulationIST**(2) n.

unearth, see UN-[1](3); **unease,** UN-[2](2); **unedge,** UN-[1](2); **unegoize,** UN-[1](1); **unemployment,** UN-[2](2); **unentangle, unequalize,** UN-[1](1); **unethical,** UN-[2](1); **unface,** UN-[1](2); **unfaith,** UN-[2](2); **unfasten, unfastened**[1], UN-[1](1); **unfeather, unfence,** UN-[1](2); **unfetter, unfettered**[1], **unfeudalize, unfile, unfit, unfix, unfixed**[1], UN-[1](1); **unflesh, unflower,** UN-[1](2); **unfold**[1], UN-[1](1); **unfold**[2], UN-[1](3); **unform,** UN-[1](1); **unframe,** UN-[1](2); **unfriend,** UN-[2](2); **unfrock,** UN-[1](2); **unfurl,** UN-[1](1).

ungainl|y, a. & adv. (వ్యక్తులకు లేదా జంతువులకు లేదా వారి(ని) గమనములకు సంబంధించి) వికారముగా కన్పించెడి, వికారమయిన; (adv.) వికారమయిన విధముగా. ~INESS n.

ungear, see UN-[1](1); **unget-at-able,** UN-[2](1); **ungild, ungird,** see UN-[1](1); **ungirdle,** UN-[1](2); **unglaze,** UN-[1](1); **unglove, ungown,** UN-[1](2).

ungual, a. గోరు లేదా గిట్ట లేదా పిట్టపంకరగోరుకు సంబంధించిన, వలెనున్న, కల. **unguicul AR**[1], **unguiculATE**[2], **unguiFEROUS, unguiFORM,** aa. [L]

unguent, n. లేపనముగా లేదా కందెనగా ఉపయోగింపబడెడి మెత్తని పదార్థము. ~-ARY[1] a. [L]

ungul|a, n. (pl. *~ae*). గిట్ట, డెక్క, పక్షిగోరు. ~ATE[2](2) a. & n. (zool.); గర్భము నుండి చనిపోయిన పిండమును బయటికితీయు కొక్కెముగల ఉపకరణము; వంకరగా (పిట్టగోరువలె) నున్న శంకువు, స్తంభాకారము. ~AR[1] a. [L]

ungum, unhair, see UN-[1](2); **unhallow, unhand, unhang, unharness, unhasp,** UN-[1](1); **unhat, unhelm,** UN-[1](2); **unhinge(d); unhitch,** UN-(1); **unhive,** UN-[1](3); **unhook, unhoop,** UN-[1](1); **unhorse,** UN-[1](3); **unhouse, unhumanize,** UN-[1](1); **unhusk,** UN-[1](2.)

uni-, comb. form ఒక as: *~articulate,* ఏకసంధానితమయిన, ఒక కీలుగల; *~ax(i)al,* ఒక అక్షముగల; *~axially* adv.; *~cameral,* (పార్లమెంటు మొ. వాని) ఒకే గదిగల; *~capsular,* ఏకకోశముగల; *~ cellular,* ఏకాణువుగల, ఒక కణముగల; *~ colour(ed),* ఒక రంగుగల; *~cornous,* ఏక శృంగముగల, ఒంటికొమ్ముగల; *~costate,* ఏకపార్శ్వకాస్థిగల; *~cuspid* a. & n., (పల్లు) ఒక కోరవంటి, ఒకకోరపల్లు; *unicycle,* ఏకచక్ర వాహనము; *~florous,* ఏక పుష్పముగల, ఒంటిపూవును వహించెడి; *~-foliate,* ఏకపత్రముగల, ఒంటియాకుగల; *~lateral,* ఏకపక్షమయిన(*~lateral leaves,* వృంతపార్శ్వమునకు వ్రాలెడి యాకులు; *~-lateral contract,* ఏకపక్షమాత్రపు ఒప్పం

దము), (కాలుజారెడి స్థలమునకు సంబంధించి) వీధిలో ఒకప్రక్కకు పరిమితమయిన; *~laterally* adv.; *~literal*, ఏకాక్షర సహితమయిన; *~-locular*, *~loculate*, (bot., zool.), ఒంటియరగల; *~parous*, ఒక కాన్పునందు ఒకదానినే ప్రసవించెడి; (bot.) ఏకాక్షము లేదా ఏకశాఖగల; *~-partite*, అవిభక్తమయిన; *~ped*, ఏకపాదముగల; *~personal*, (దేవునికి సంబంధించి) ఒకే వ్యక్తియందుండెడి, (క్రియకు సంబంధించి) ఒకేపురుషములో ప్రయోగింపబడెడి; *~planar*, ఏకతలములోనున్న; *~polar*, (biol., అణువు మొ. వానికి సంబంధించి) ఏకప్రరోహముగల, ఏకోద్గమముగల, స్తంభమువలె నుండెడి యవయవ విశేషము ఒకటిగల, (electr.) ఏకమాత్ర ధ్రువతగల; *~polarity* n.; *~-radiate(d)*, ఒక కొమ్మమాత్రముగల, ఒకేపద్ధతిగల; *~serial*, ఒక వరుసలో అమర్చియున్న; *~sexual*, ఏకలింగ లక్షణముగల, స్త్రీపురుష లక్షణాన్వితముగాని, పురుషపత్రము లేదా గర్భకేసరముగల, కాని ఈ రెండును కలిసిలేని; *~sexuality* n.; *~-sexually* adv.; *~sulcate* (bot., zool.), ఏకార్థనాళము (ఏకకుల్య)గల, ఒక గాడిగల; *~valent* (chem.), ఏకసంయోజక శక్తిగల; *~valence*, *~valency*, nn.; *~value* a. & n., (mollusc) ఏకకవాటముగల; *univocal* a. & n., ఒకే సరియయిన యర్థముగల (మాట); *univocally* adv.

Uniat, -ate, n. పోపు అధికారము నంగీకరించుచు స్వీయప్రార్థనా విధానాదులను అనుసరించుచు నుండెడి ప్రాచ్యక్రైస్తవ సంఘసభ్యుడు. [Russ.]

unicorn, n. **1.** గుర్రపు శరీరమును ఒక సూటి కొమ్మునుగల కల్పితజంతువు; వంశావళి వఠించెడివారు ధరించెడి లాంఛనములందు చిత్రితమైన మేకగడ్డము సింహపు తోకగల దీని రూపము. **2.** (Also *~-fish*, *-whale*, *sea-~*), ఒకజాతి తిమింగలము. **3.** ఒంటికొమ్ముగల ఒకరకపు పురుగు; వీపుపై నిక్కబొడిచెడి కొమ్ములవంటి రోమములుగల గొంగళిపురుగు (*~moth*, దీనికి సంబంధించిన). **4.** మూడవ గుర్రము ముందుగల అశ్వద్వయము. **5.** (Also *~shell*) చిప్పనుండి కొమ్మువంటి పెదవిముందుకు వచ్చిన ఒకజాతి సముద్రపు నత్త.

uniform, a., n., & v.t. **1.** రూపమున లేదా నడవడి (నడత)లో మార్పులేని, సమానమయిన, అవిస్పష్టమయిన, మార్పులేని, as *present a ~ appearance, of ~ size & shape, keeps a ~ temparature, behaved with ~ moderation, ~ acceleration*, (కాలముబట్టి మారని); (పన్ను చట్టము మొ. వానికి సంబంధించి) దేశకాలాదులబట్టి మారని, సమాన ప్రమాణము లేదా నియమమును అనుసరించెడి. **2.** n. ఒకేశాఖ సభ్యులు ధరించెడి ఒకేరీతినుండెడి దుస్తులు (సైనికులు నావికులు రక్షకభటులు ఒకేరీతినున్న దుస్తులను ఆయా శాఖల నియమములనుబట్టి ధరింతురు). **3.** v.t. ఏకరీతి నుండునట్లు (రూపాదులను)చేయు, ఒకేరీతి దుస్తులను ధరింపజేయు. ~LY² adv.

uniformity, n. ఏకరూపత, సమానరూపత, సమానత, ఆనురూప్యము, పొందిక; *Act of U~*, (ముఖ్యముగా క్రీ.శ. 1662 లో ఏకరూప ప్రజారాధనను విధించుచు చేసిన శాసనము); *doctrine of ~*, (అన్నికాలములలోను భౌతిక కార్యకారణ విధానము ఒకేరీతిగా నుండునను సిద్ధాంతము, opp. to CATASTROPHISM). **uniformitARIAN-(ISM),** nn.

uni|fy, v.t. (వస్తువులను లేదా abs.) ఏకీకరించు, ఒకటిగాచేయు, ఏకరూపత కన్పించు, సమరూపత కల్పించు. ~FICATION, ~-fiER¹, nn.

Unigenitus, n. (hist.). (క్రీ. శ. 1713 లో Janseniam కు విరుద్ధముగా Clement XI చే జారీచేయబడిన శాసనపత్రము. [LL]

unintelligible. See UN-²(1).

union, n. **1.** కలియుట, సంయోగము, ఏకీభావము, సంధి, సంఘము. కూడలి, as *effected a ~, the ~ of the parts was imperfect, by first or second* INTENTION; *the U~* (1706 లో ఇంగ్లండు స్కాట్లండుల, 1801 లో బ్రిటను, ఐర్లండుల ఏకీకరణము). **2.** వివాహబంధము. **3.** ఐకమత్యము, సమ్మతి, as *lived together in perfect ~*. **4.** విడిభాగముల కలయికచే ఏర్పడునట్టి మొత్తము, ముఖ్యముగా (1) *the* U. S., (2) *the* United Kingdom, (3) South Africa; TRADE~; POSTAL~. **5.** ‖ (పూర్వమున పేదవారి రక్షణార్థమైన నిబంధనలను అమలుపరచుటకు పాదరీల క్రిందనుండెడి) రెండు మూడు ప్రదేశములను ఏకీకరించుట, (in full *~ workhouse*) ఇట్టి ఏకీకరణచే సంస్థాపితమయిన పారిశ్రామికశాల. **6.** ‖ సహకార ప్రయోజనములకొరకు స్వతంత్రములయిన చర్చిల సంఘము. **7.** (*U~*) విశ్వవిద్యాలయముల యొద్ద నుండెడి విద్యార్థి (గోష్ఠి) సమాజము, ఇట్టి సమాజపు భవనము. **8.** సాధారణముగా దండము ప్రక్కన నుండెడి ఏకీకరణ సూచక చిహ్నిత కేతుభాగము (*ensign hoisted ~ down*, దుఃఖసూచకముగా ఏకీకరణ సూచక చిహ్నిత కేతుభాగమును క్రిందికి దించెడి); *U~ Jack* or *flag*, ఇంగ్లండు జాతీయపతాకము. **9.** గొట్టములు మొ. వాని అతుకులో ఒకరకము; బీరు తేరుకొనుటకై ఉపయోగించెడి పెద్దగా లోతులేని తొట్టి; మిశ్రమవస్త్రము. **10.** **~* *suit*, రెంటిని (డ్రాయర్లు చొక్కాను) కలిపి కుట్టునట్టి వస్త్రము(ది).

union|ist, n. **1.** కార్మికసంఘ సభ్యుడు, కార్మికసంఘ సమర్థక వ్యక్తి. **2.** బ్రిటను ఐర్లండులమధ్య జరిగిన శాసనైక్యమును భజించుటను వ్యతిరేకించెడి వ్యక్తి, ఐర్లండులో స్వయం పరిపాలనను వ్యతిరేకించువాడు, as LIBERAL *~ist*, (attrib) *~ist party, principles*; *(hist.) అంతర్యుద్ధ సమయమున వేర్పాటును వ్యతిరేకించినవాడు. ~ISM n., ~istIC a.

unique, a. & n. **1.** సాటిలేని, అసమానమయిన, నిరుపమానమయిన, అసదృశమైన, as *his position was ~, this vase is so far as is known ~*, (vulg.) *the most ~* (ప్రఖ్యాతమైన)*man I ever met, rather ~*, (అసాధారణమయిన). **2.** n. అసదృశ పదార్థము, (వస్తువు). ~LY² adv., ~NESS n.

unison, a. & n. **1.** (mus.). సమశ్రుతిగల; **unisonAL, unisonANT, unisonOUS,** aa., **unisonANCE** n.; *~ string*, (ఇంకొక తంత్రితోకలిసి ఒకేవిధముగా ధ్వనించునట్లు బిగింపబడిన). **2.** n. సమశ్రుతి, సమస్థాయి; (mus.) ఇది విరామముగా తలపబడును; సమస్థాయిలో ధ్వనించుట, esp. *in ~*; = *~-string*, పొందిక, ఆనుగుణ్యము, సమ్మతి, as *acted in perfect ~*. [OF]

unit, n. గణనాదులకొరకు ఏకముగా సంపూర్ణముగా తలపబడిన ప్రత్యేక వస్తువు లేదా ప్రత్యేక వ్యక్తి లేదా ప్రత్యేక సముదాయము, సంశ్లిష్టమయిన మొత్తమునుండి విశ్లేషింపబడిన ప్రత్యేకవ్యక్తి లేదా వ్యక్తి

సముదాయము, as *take the family as the ~ of society*; ప్రమాపకాంశము, as *abstract ~*, ఒకటి (1) అను అంకె, *C.G.S. system of ~s*, (ఈ పద్ధతిలో పొడుగునకు బరువునకు కాలమునకు క్రమముగా సెంటిమీటరు గ్రాము సెకండు ప్రమాణములు), *electrical, magnetic, thermal, ~*.

unitarian, n. & a. 1. (*U~*) త్రిమూర్తి తత్వమునకు విరుద్ధముగా వర్తించుచు దేవుడొక్కడే యనెడివాడు, ఏకేశ్వరవాది, ~ U~ISM n., U~IZE v.t.; (రాజకీయములలో) ఏకీకరణకు లేదా కేంద్రీకరణకు వాదించు. 2. adj. ఏకేశ్వరవాది సంబంధమయిన, as *U~ Church*; = foll.

unitary, a. 1. ఏకీయమయిన, ఏకసంఖ్యా సంబంధమయిన, ప్రత్యేకాంశములకు సంబంధించిన, as *~ method*, అంకగణితములో త్రైరాశిక పద్ధతి స్థానమున ఉపయోగించెడి సూత్రము; ఐక్యచిహ్నితమయిన, సమరూపతచే గుర్తింపబడిన.

unite, v.t. & i. 1. కలుపు, కలియు, ఒకటిగా చేయు, ఏకీకరించు, మిశ్రమగు, as *~ the parts with cement, give the parts time to ~, the two nations gradually (became) ~d, oil will not ~ with water*; *U~d Brethern*, the MORAVIAN sect; *U~d Irishmen*, పార్లమెంటరీ సంస్కరణము మొ. వానికొరకు 1791 లో ఏర్పడిన ఐరిషుసంఘము; *U~d* KINGDOM; *U~d Nations*, (1942 లో ఏర్పడెను) 1939-45 యుద్ధములో అక్షరాజ్యములకు వ్యతిరేకముగా ఏర్పడి (తర్వాత) శాంతికాముక రాజ్యముల సంస్థగా అవతరించిన ఐక్యరాజ్య సమితి; *U~ d Provinces*, Holland, Zealand, మరి 5 రాష్ట్రములుకలిసి నెదర్లండ్స్ ఏర్పడుటకు 1579 లో మూలమయ్యెను; (hist.) ఆగ్రా ఔధ్ లు కలిసిన హిందూదేశపు పరిపాలన విభాగములలో ప్రముఖమయినది; *U~d* STATE[1]s. 2. (భావవృత్తిలో, నడవడిలో, చేతలో) ఏకీభవించు, ఏకమగు, కలియు, సహకరించు. unitedLY[2] adv., unitIVE a.

unity, n. ఏకత, ఐక్యము, విడిభాగములుగల ఏకవస్తువు, భిన్నభాగముల పరస్పర సంబంధము మరియు పొందిక, as *disturbs the ~ of the idea, pictures lack ~, national ~*; ఇట్టి ఏకత్వమును జూపెడి పదార్థము, మొత్తమును కల్పించెడి పదార్థము లేదా వ్యక్తి, as *a person regarded as a ~*; (math) ఒకటి, ఏకకము; *the dramatic unities, unities of time, place, & action*, నాటక కాలపరిమితి, స్థలము, సంఘటనలలో అసందర్భము లేకుండుట; వ్యక్తులు మొ. వారి(ని) మధ్యనయిన ఐకమత్యము, సమ్మతి, as *dwell together in ~, at ~ with*; (చట్టము) ఒక వ్యక్తి పలుహక్కులను కలిగియుండుట, పలుకౌలుదార్ల ఉమ్మడికౌలు.

universal, a. & n. 1. ప్రపంచములోని అందరు వ్యక్తులకు లేదా అన్నివస్తువులకు లేదా ఆయా వర్గమునకు సంబంధించిన లేదా చెందిన, ప్రపంచములోని అందరి వ్యక్తులచేత లేదా అన్ని వస్తువులచేత లేదా ఆయావర్గముచేత చేయబడిన మొ., సార్వత్రికమయిన, సర్వ(జనాది) సాధారణమయిన, as *the terror was ~, met with ~ applause, has the ~ sanction of philosophers, the rule doesnot pretend to be ~, ~ agent* (అప్పగింపబడిన పనులన్నిటినిచేయు నధికారమునొందిన); ~ PROVIDER; *~ compass* (పెద్దవృత్తములను చేయుటకు ఎడముచేయ వీలయిన కాళ్ళుగల); *~ coupling* or *joint*, సార్వత్రిక సంధి (కావలసిన కోణమునైపు జరిగెడి), *~ legatee* (మరణశాసన పూర్వకముగా ఈబడిన మొత్తము ఆస్తిగల); *~ proposition*, సార్వత్రిక ప్రతిజ్ఞ (వాక్యము) (కర్త విధేయమంతటితోడను వర్తించెడి). universalITY, ~izATION, nn., ~IZE(3) v.t., ~LY[2] adv. 2. n. (Log.) సార్వత్రిక ప్రతిజ్ఞా వాక్యము, సాధారణ వాక్యము; (philos) సాధారణాభిప్రాయము, సాధారణ భావన, స్వాభావికముగా పలు విషయములకు వర్తించెడి వస్తువు.

universalist, U~, n. మానవజాతియంతయు తుదకురక్షింపబడునసెడి క్రైస్తవసంఘసభ్యుడు. ~ISM n., ~istIC a.

universe, n. ఉన్న అన్నిపదార్థములు; సమస్త సృష్టి (మరియు స్రష్ట), విశ్వము; సమస్త మానవజాతి; (log.) అవగాహనకు గురియగు విషయములు (usu. *~ of discourse*).

university, n. విశ్వవిద్యాలయము, విశ్వకళా పరిషత్తు, అన్ని విద్యాశాఖలయందు లేదా అతిముఖ్యములయిన పలు విద్యాశాఖలయందు బోధనకు లేదా పరీక్షలకు లేదా బోధన పరీక్షలు రెంటికి ఉద్దేశింపబడినట్టి, వివిధ శాఖలందు పట్టప్రదానమొనర్చునట్టి, తరచుగా కళాశాలలను సదృశసంస్థలను (తన యధికారముక్రింద) కలిగినట్టి విద్యాసంస్థ; ఒక్కటిగా దీని సభ్యులు; విశ్వవిద్యాలయమునకు ప్రాతినిధ్యము వహించెడి ఆటగాండ్ర జట్టు మొదలైనవి, as *the ~ had four wickets to fall*; *U~* EXTENSION; *U~ Test Act*, (1871 లో పట్టము తీసికొనుటకు 39 నిబంధనలు మొ. వానిని సమ్మతింపవలెనను దానిని రద్దుచేసెడి).

univers|ology, n. సృష్టిశాస్త్రము, సృజింపబడిన సమస్త పదార్థములనుగూర్చి తెలిపెడి శాస్త్రము; మానవాభిరుచి కనుగుణమయిన సమస్తశాస్త్రము. ~ologICAL a., ~ologIST n.

unjoin, unjoint, see UN-[1] (1).

unkempt, a. దువ్వని, (జుట్టును) విరియబోసికొన్న, చింపిరిగానున్న; వికారముగానున్న, చక్కగాలేని, అశ్రద్ధవలన వికారముగానున్న రూపముగల; (భాషకు సంబంధించి) నిర్లక్ష్యమయిన, కఠినమయిన, మోటయిన, అనాగరికమయిన.

unking, see UN-[1] (4); **unkink, unknit, unknot, unlace, unlade, unlash, unlatch, unlay**, UN-[1] (1); **unlead**, UN-[1] (2); **unlearn**, UN-[1] (1); **unleash**, UN-[1] (3).

unless, conj. లేకున్న, కాకున్న, తప్ప, తక్క, as *shall (not) go ~ I hear from him, ~ absolutely compelled, always walked ~ I had a bicycle*; *~ & until*, (సోపాధిక వ్యవహారమున వాగ్బాహుళ్యము, cf. *if & when*).

unlimber, see UN-[1](2); **unline, unlink, unload, unlock, unlodge, unloose**, UN-[1](1); **unlord**, UN-[1](4); **unmake**, UN-[1](1); **unman**, UN-[1](2, 4); **unmantle**, UN-[1](2); **unmask, unmew**, UN-[1](1); **unmonk**, UN-[1](4); **unmoor, unmortise, unmould, unmuffle, unmuzzle**, UN-[1](1); **unnail**, UN-[1](2); **unnaturalize, unnerve(d)**, UN-[1](1); **unnest**, UN-[1](3); **unpack, unpeg**, UN-[1](1); **unpen**, UN-[1](3); **unpeople**, UN-[1](1); **unperch**, UN-[1](3); **unpick, unpin, unplait, unplug**, UN-[1](1); **unplume**, UN-[1](2); **unpope**, UN-[1](4); **unpreach**, UN-[1](1); **unprejudice**, UN-[2] (2); **unprelate, unpriest, unprince**, UN-[1] (4); **unprop**, UN-[1](2); **unqueen**, UN-[1](4);

unravel, UN-[1](1); **unreason**, UN-[2](2); **unreel, unreeve, unrein**, UN-[1](1); **unrepair, unreserve, unrest, unrestraint**, UN-[2](2); **unriddle, unrig**, UN-[1](1); **unright**, UN-[2](2); **unring**, UN-[1](2); **unrip, unrivet**, UN-[1](1); **unrobe**, UN-[1] (2); **unroll, unromanize**, UN-[1] (1); **unroof**, UN-[1] (2); **unroost**, UN-[1] (3); **unroot**, UN-[1] (1); **unrumple**, UN-[1] (2); **unsaddle, unsaid, unsay**, UN-[1] (1);**unscale**, UN-[1] (2); **unscrew, unseal, unseam, unseat, unseated[1]**, UN-[1] (1); **unself**, UN-[1] (2); **unset, unsettle, unsettled[1]**, UN-[1] (1); **unsex**, UN-[1] (2); **unshackle, unsheathe**, UN-[1] (1); **unshell**, UN-[1] (2); **unship, unshipped[1]**, UN-[1] (1); **unshoe, unshot, unshutter**, UN-[1] (2); **unsight, unseen**, UN-[2] (1); **unsinew, unsister**, UN-[1] (2); **unsling**, UN-[1] (1); **unsnare**, UN-[1] (3); **unsolder, unspar**, UN-[1] (2); **unspeak**, UN-[1] (1); **unspell, unsphere**, UN-[1] (3); **unsprung**, UN-[2] (1);**unsquire**, UN-[1] (4); **unstarch**, UN-[1] (2); **unsteel**, UN-[1] (1); **unstep**, UN-[1] (3); **unstick, unstitch, unstock, unstop**, UN-[1] (1); **unstopper**, UN-[1] (2); **unstrap, unstring, unstrung**, UN-[1] (1); **unsuccess, unsuspicion**, UN-[2] (2); **unswaddle, unswathe, unswear**, UN-[1] (1); **unsymmetry**, UN-[2] (2); **untack, untangle, unteach, untemper**, UN-[1] (1); **untent**, UN-[1] (3); **untether, unthink, unthread**, UN-[1] (1); **unthrift**, UN-[2] (2); **unthrone**, UN-[1] (3); **untie, untied[1]**, UN-[1] (1).

until, prep. & conj. = TILL[2] అందాక, వరకు, పర్యంతము (ఉపవాక్యము లేదా పదబంధము మొదట వాడినప్పుడు దీనిని మేలుగా ఎంచుకొందురు, as *~ you told me I had no idea of it*, & occas. అప్పుడప్పుడు పావకాళముగా లేదా మర్యాదాశైలిలో, as *unless & ~*).

untile, untin, see UN-[1](2).

unto, prep. (arch.) = To[1] (తుమర్థ సూచనగా తప్ప తక్కిన వ్యవహారములందన్నిటనిది యుపయోగింపబడును).

untomb, see UN-[1](3); **untooth**, UN-[1](2); **untouchable**, UN-[2](1); **untruss**, UN-[1](1); **untruth**, UN-[2](2); **untuck, untune**, UN-[1] (1); **unturf**, UN-[1](2); **untwine, untwist, unveil**, UN-[1](1); **unvicar**, UN-[1](4); **unvote, unwarp, unweave**, UN-[1](1).

unwield|y, a. మందమయిన లేదా వికారమయిన గమనముగల, పరిమాణమునుబట్టి లేదా బరువును బట్టి లేదా ఆకృతిని బట్టి ఉపయోగింప లేదా నిర్వహింప కష్టమయిన. ~iLY[2] adv., ~iNESS n.

unwill, unwind, see UN-[1](1); **unwisdom**, UN-[2](2); **unwitting(ly)**, UN-[2](1); **unwork, unwound[1], unwrap, unwrinkle, unyoke**, UN-[1](1).

up, adv., prep., a., n., & v.i. **1.** పైకి, పైన, ఎత్తుప్రదేశమునకు, ఎత్తుప్రదేశమునందు; ఉన్నతస్థానమునకు, ఉన్నతస్థానమునందు; ఉన్నత పదమునకు, ఉన్నతపదమునందు; అధికమయిన మొత్తము విలువ మొ. వానికి లేదా మొ. వానియందు; రాజధానికి, రాజధానియందు లేదా విశ్వవిద్యాలయమునకు, విశ్వవిద్యాలయమునందు లేదా దూరముగా ఉత్తరప్రదేశమునకు (నందు) లేదా సంప్రదాయప్రకారముగా ఉన్నత (తర)ముగా తలపబడిన దానికి (దానియందు), as *bird flew up to the eaves, high up in the air, what is he doing up there ?, horse might have won with a better jockey up* (జీనుమీద), *lives four floors up, a few feet farther up, flames mount up, total mounts up, tide is coming up, water came up to his chin, a hundred up* (ఆట గెలుపును తెలిపెడి బిల్లమీద, ఆటలో సంపాదించినవి), *it is up to* (భరించవలసియున్న) *us to foot the bill, sums up to £5, lives up to* (అంతయు ఖర్చుపెట్టును) *his income, up to the* MARK[1], *up against* (ఎదుర్కొను) *a hard job, am not up to* (తగిన) *travelling, custom is traced up* (వెనుకకు) *to the Stuarts, up to* DATE[2],*lift up your head, as far up* (ఉత్తరమునకు) *as Aberdeen, || Oxford men just going up, || stayed up* (ఆక్స్ఫర్డ్ మొ. వానియొద్ద) *for the vacation, ran up to town* (అందనుకు) *for the day, was had up* (న్యాయాధిపతి ముందు) *on a charge of drunkenness, sailed up* (నదియొక్క ఉత్పత్తిస్థానము వైపునకు) *as far as the river was navigable, corn is up* (ఎక్కువ ధరలో), *is high up in the school, went up three places in class, run up a hill, have looked for it up & down* (అన్నివైపుల, అన్ని దిక్కులకు). **2.** ఆలోచనలో ఉన్న చోటికి లేదా వక్త మొ. వారున్న చోటికి, as *child came up & asked me the time, went straight up to the door, sure to* TURN[1] *up late*. **3.** నిటారుగా లేదా నిలువుగా (lit. & fig.) ముఖ్యముగా చురుకును సూచించునదిగా, పక్కనుండి లేపు; పరుండెడి లేదా కూర్చుండెడి, మోకాళ్ళపై కూర్చుండెడి స్థితినుండి లేపు, సామర్థ్యస్థితిలో, చురుకుదనములో, as *sprang up from his seat, stand up*, (with *get, stand*, etc. understood) *up !, up with you, get up, up with it, put it up, up* (opp. *down with*) *the Bolsheviks !, was* (already) *up early this morning, was* (still) *up late last night, must be up & doing, Home Secretary is up* (మాట్లాడుటకు లేచెను, మాట్లాడుచున్నాడు), *|| Parliament is up* (పార్లమెంటు జరుగుటలేదు; వాయిదా వేయబడెను), *stir up sedition*, GET *up, screw up your courage, wind up watch, put the helm up* (గాలినుండి దూరముగా ఓడను బలవంతముగా ఉంచు), *beer is not up* (చప్పగా నున్నది), *nation is up in arms* (సాయుధ సన్నద్ధమై యుద్ధమునకు సిద్ధముగా నున్నది, lit. & fig., often *against*), *whole of the west was up* (తిరుగుబాటు మొ. వానిలో), *his blood is up* (కోపము లేదా ఉద్వేగము ప్రేరేపింపబడినది), *is well up* (బోధింపబడిన) *in mathematics, what is up* (జరుగుచున్నది)?, *what tricks have you been up to* (playing)?, *upto* SNUFF[1], *do not feel up* (సమానమయిన) *to work, this cigar is not up to much* (బాగులేనిది, నాసిరైనది); || (at Eton Coll.) *he is up to* (in the form of) *Mr A*. **4.** (పూర్తి లేదా అమోఘమయిన ఫలమును ప్రదర్శించెడి) *eat, drink, burn, dry, tear, up*; *speak up* (బిగ్గరగా); *hunt up*, వేటద్వారా కనుగొను; *follow up*; *praise up*; *save up*, పొదుపుద్వారా ప్రోగుచేయు; *pack*, PUT[1], *bind, store, up*; *lock, chain, tie, fasten, fix, nail, seal, up* (భద్రముగా); *time is up* (ఐపోయినది);

GIVE[1] *up, hurry up,* MAKE[1] *up, cheer up, clear up; it is all up* (cf. U. P.) *with him,* అతని కేసు అసాధ్యము: HARD-*up*. 5. prep. పైకి, మీదికి, ఉన్నత తరస్థానమునకు, ఎక్కువైపునకు, ఎక్కేడి దిక్కువెంబడి, as *climbed up the ladder, up the hill, smoke goes up chimney, sailed up* (నది యొక్క ఉత్పత్తిస్థానము వైపునకు) *the river, walked up* (మధ్యకు లేదా వెంబడి) *the street, up hill & down dale,* ప్రతిదిక్కున ఎత్తుపల్లములుగా: ఉన్నత భాగమునొద్ద, ఉన్నతభాగములో, as *lives farther up the road, somewhere up the river, saw him sitting half-a-mile up the hill, up a* TREE, *up the* POLE[1], *up the* SPOUT. 6. adj. ఉన్నత ముఖముగా కదలెడి, ఏటవాలుగా నుండెడి, పోయెడి లేదా ముఖ్యపట్టణమునకు పోయెడి, as *up stroke, line* (రైల్వేకి సంబంధించిన) *train, up-and coming,* సాహసముగల, అప్రమత్తతతో మున్న. 7. n. **On the up-&-up* (colloq.), అభివృద్ధి నొందెడి, సమముగా, నిజాయతీయైన, *ups & downs,* అభివృద్ధి పతనములు, మిట్టపల్లములుగల నేల, పర్యాయముగా అదృష్ట దురదృష్టములు. 8. v.i. (colloq. & dial.); హఠాత్తుగా ఏదేనొకటి చెప్పుటకు లేదా చేయుటకు మొదలిడు (ప్రారంభించు) (*he ups & says*); (*with*తో) పైకిలేచు, గ్రహించు, తీసికొను, as *he upped* (or *up*) *with his fist, with his stick.*

up-, pref. 1. = prec. Adv. క్రియలకు కృదంతములకు పూర్వమున నిబంధింపబడును (ముఖ్యముగా, arch. poet., or rhet.), as: *upbear* v.t. ఆపిఉంచు, వహించు, పైగా esp. in p.p. *upborne*; *upbind* v t.; *upblaze* v.i.; *upbringing* n. పెంపకము, చదువు, విద్యాభ్యాసము; *upcast* v.t.: *upcast* n., పైకి విసరుట, (mining) గనినుండి గాలి వెడలెడి నిలువుగా లేదా వాలుగానుండెడి బిలము; *upgrowth* n., పెరుగుదల, అభివృద్ధి; *upheap* v.t.; *upheaval* n., పైకిలేచుట, ముఖ్యముగా భూగర్భశాస్త్రమున భూపటల భాగమని యర్థము, (fig.) సాంఘికమయిన లేదా తదితరమైన పెద్ద మార్పు: *upheave* v.t. & i.; *upkeep* n. (mod.), భృతి, జీవిక (వ్యయము, మార్గము, సంబంధించినది); *uplift* v.t.; *uplift* n., పెరిగెడి పలుకుబడి, ఉద్ధరణము, నైతికావేశము; *upraise* v.t.; *uprear* v.t.; *uprise* v.i.; *uprising* n., (పక్కనుండి) లేచుట, తిరుగుబాటు, అల్లరి, దొమ్మిలాట; *uproot* v.t. (mod.), వేళ్ళతో పాటు పెళ్ళగించు (lit. & fig.); *upstanding,* బాగుగా నిలబెట్టబడిన, మారని, నిలకడఅయిన (వేతనములు); *uptake* n., పైకెత్తుట, (orig. Sc) గ్రహించుట, గ్రహింపు, as *quick in the uptake*; *upthrow* n., పైకి త్రోయుట, ముఖ్యముగా (geol. mining) ఊర్ధ్వస్థానకము; *upthrust* n. (geol.), = *upheaval*; *upturn* v.t., (దున్నుట మొ. వానిలో నేలను) తిరగవేయు. 2. pref. with prep. force forming advv. & adjj. nn., as: *up-country* a., దేశములోని నడిమిభాగమువైపున్న, as *up-country districts* (cf. *up country* adv.); *uphill* adv., కొండవెంబడి ఏటవాలుగా పైకి, పైకి ఏటవాలుగా, as *road runs uphill, riding uphill, uphill* a., పైకి ఏటవాలుగానున్న, (fig.) దుస్సాధ్యమైన, కష్టమయిన, as *uphill work*; *upstage* a. (colloq.); ఒంటరిగానుండు, అందరికి దూరముగానుండు; *upstairs* adv.: *upstair(s)* a., పైఅంతస్తు మీద, పైఅంతస్తుకు; *up-stream*[1] adv.; *up*[1]*-stream* a., ప్రవాహమునకు ఎదురుగా (తిరిగెడి, చేయబడిన); *up-town* adv., నగర (నివాస) ఉపరిభాగమునకు, నగర (నివాస) ఉపరిభాగములో) also as adj. 3. With adj. force, as: *upland* a. & n. (sing. or pl.), దేశపు ఉన్నతములయిన లేదా లోపలి భాగములకు సంబంధించిన, దేశపు ఉన్నతములయిన లేదా లోపలి భాగములు: *upstroke,* వ్రాతలోని ఊర్ధ్వరేఖ.

upanishad, n. ఉపనిషత్తు, సంస్కృతభాషయందు మొట్టమొదట రచింపబడిన వేదాంత భాగము. [Skr.]

upas, n. (Also ~*-tree, antiar*). బాణవిషముగా నుపయోగింపబడు పాలవంటి పసరు నిచ్చెడి మరియు తన శాఖలక్రిందికి వచ్చెడి వానికి మరణాంతకముగా తలపబడెడి జావా లోని వృక్షము; (fig.) వినాశకరమయిన పలుకుబడి అభ్యాసము మొ.వి; దీని మరియు ఇతరములయిన చెట్ల విషపు పసరు. [Malay]

upbraid, v.t. (వ్యక్తి మొ. వారిని తప్పు మొ. వానికొరకు) చీవాట్లుపెట్టు, గద్దించు, నిందించు. (person etc., *with, for,* fault etc., or abs.). ~ING[1] n., ~ingLY[2] adv.

up-end, v.t. & i. (dial.). కొనపై అమర్చు, కొనపై ఏర్పరుచు; కూర్చుండు, నిల్చుండు లేదా పైకిలేచు.

uphold, v.t. పైకెత్తి పట్టుకొను, నిటారుగా ఉంచు, సమర్థించు; (వ్యక్తి, అభ్యాసము మొ. వానికి) ఆసరాఇచ్చు, ప్రాపునొసగు; (నిర్ణయమును, తీర్పును) నిలుపు, స్థిరపరుచు. ~ER[1] n.

upholster, v.t. (గది మొ. వానిలో) తెరలు తివాచీలు మొ. వానిని అమర్చు; (కుర్చీ మొ. వానిని) మెత్తలు స్ప్రింగులు మొ. వానితో సిద్ధపరుచు, (కుర్చీ మొ. వానిని జలతారు మొ. వానితో) ఆచ్ఛాదించు, కప్పు (chair etc., *with, in,* tapestry etc.).

upholsterer, n. కుర్చీలు, తివాచీలు మొ. వానిని అమర్చువాడు; ~*-bee,* కత్తిరించిన ఆకులు మొ. వానితో తన అరను అమర్చుకొనెడి తేనెటీగ. upholstERY(1,2) n.

uphroe, n. (naut.). ఓడ పైభాగపు చాందినీని సరిచేయుటకు వీలుగానున్న త్రాళ్ళతోడి రంధ్రములుగల పెద్ద కొయ్యపలక. [Du.]

upon, prep. = on (*on* & ~ అనునవి రెండును భాషా సంప్రదాయానుసారముగా ఎల్లప్పుడును పరస్పరము మార్చదగినవి; *on* అనునది ముఖ్యముగా వ్యవహారమున ప్రచురముగానున్నది; పూర్వపర్గ తన కర్మను అనుసరించునపుడు *upon* అనునది *on* కంటె మేలుగా తలపబడును, as *had no evidence to go* ~, nothing to *depend* ~, *not enough to live* ~, but cf. *which table did you leave it on*?; ఇతర భాషాసంప్రదాయ వైచిత్రులు; ~ *my word, on the whole, tier* ~ *tier of seats, fell* ~ *him unawares, had him on toast, came at once on receiving your message, take it on trust, will go on the chance, went on the spree, thrown* ~ *his own resources, stretched* ~ *the rack*).

upper, a. & n. 1. స్థానములో ఉన్నత తరముగానున్న, హోదాలో పైనున్న, పైనున్న, as ~*lip,* ~ *storey,* (ఇంటికి సంబంధించిన, also fig. = మెదడు, as *something wrong in his* ~ *storey*),~ (కుడిచేతివైపునకు) *keyboard,* ~CASE[2], *have or get the* ~ *hand* (ప్రావీణ్యము); ~ *works*

(naut.), ఓడ ముఖ్యముగా యానమునకు సుసిద్ధముగా నున్నప్పుడు నీటి పై భాగమునవున్న ఓడ భాగములు; ~*-cut*, (ముష్టియుద్ధము) రక్షణార్థమైయున్న ప్రతిద్వంది ఉపరిభాగ మున కొట్టెడి చేతిదెబ్బ, (v.t.) ఉపరితన ఘాతముతో కొట్టు;~PARTIALs. **2.** పదవి ప్రతిష్ఠ గౌరవము మొ. వానియందు ఉన్నతి గల, as *the* ~ *servants*, *the U*~ *House*, House of Lords, *the* ~*ten* (*thousand*), కులీనవర్గము; *the U*~ *Bench* (hist.), ఇమ్మడిఛార్లెసు ప్రవాసకాలమున King's Bench నిర్వహించిన న్యాయ స్థానము; ~*crust* (colloq.), కులీనవర్గము. **3.** n. బూటు లేదా పాదరక్షయొక్క పై భాగము, as *be on* one's ~*s*, (పేదయయిన, కష్టములలో): (pl) చీలమండలు మొదలు కొని మోకాళ్ళవరకు కట్టుకొను గుడ్డ.

uppermost, a. & adv. **1.** స్థానములో లేదా హోదాలో అత్యున్నతమయిన. **upMOST** a. **2.** adv. అన్నిటిపైగా, శిఖరాగ్రముగా, as *said whatever came* ~, (మొదట తనంత తాను తట్టినది).

uppish, a. తనంతతాను (హక్కులను) నొక్కి చెప్పెడి, మొండియయిన. ~LY² adv , ~NESS n.

upright, a., adv., & n. **1.** నిటారుగానున్న, నిలువుగానున్న, as *on* ~*post*, *posture*, PIANO², (pred. a. or adv.) *stood* ~, *set it* ~, ధర్మమైన, న్యాయమైన, గౌరవ మయిన, నిజాయితీయయిన. ~LY² adv., ~NESS n. **2.** n. (కట్టడము మొ. వానికి ఆసరాగా నిలువుగా పాతిన స్తంభము లేదా ఇనుపకమ్మి.

uproar, n. అల్లకల్లోలము, అల్లరి, అలజడి, పెద్ద ఘోష, గగ్గోలు. **uproarIOUS** a. (తరచుగా నవ్వు ఉద్రేకము మొ.వానితో కూడిన), **uproariousLY²** adv., **uproarious-NESS** n. [Du.]

uprush, n. పైకి త్రోసికొనివచ్చుట; అచైతన్య మునుండి చైతన్యములోనికి హఠాత్తుగా వచ్చుట.

upset¹, v.t. & i , & n. **1.** తలక్రిందుచేయు, తలక్రిందగు, as *carriage* (*was*) ~; స్థైర్యము (స్థిమితము)ను లేదా చిత్తస్వాస్థ్యి మును లేదా జీర్ణమును చెడగొట్టు, as *the news quite* ~ *him*, *ate something that* ~ *him*; సుత్తితో కొట్టుటవలన లేదా ఒత్తిడి వలన (లోహమును ముఖ్యముగా పైరును) పొట్టిగాను మందముగాను చేయు. **2.** n. తలక్రిందు చేయుట, తలక్రిందగుట.

upset², a. ~ *price*, వేలము మొ. వానిలో ఆస్తి కనీసపు అమ్మకపు వెల, నియంత్రిత మయిన వెల.

upshot, n. పర్యవసానము, తుదిఫలము; (ఒక విషయము యొక్క) దీర్ఘమయిన మరియు స్వల్పమయిన సాధారణ ఫలము (*of a* matter).

upside-down, adv. & a. తలక్రిందు చేయ బడిన, బోర్లించబడిన, తలక్రిందుగా, చిందర వందరగా (అయిన), as *everything was* (*turned*) ~, *on* ~ *arrangement*.

‖**upsides,** adv. (colloq.). *Get* ~ *with*, ఉన్న స్థితిని తారుమారు చేయు, ప్రతీకారము తీర్చుకొను,

upsilon, n. గ్రీకు అక్షరము (Υ, υ) = *u*.[Gk]

upstart, n. నడిమంత్రపుసిరి వచ్చిన వ్యక్తి (తరచుగా విశేషణాత్మకముగా); దర్ప పూరిత వ్యక్తి.

upward, a., **upward|(s),** adv. **1.** పై వైపు నకు పోయెడి, మీదికి పోయెడి (lit. & fig.), as *an* ~ *glance*, *prices show an* ~ *tendency*. ~LY² adv.**2.** adv.పై వైపునకు, మీదికి, as *look*, *move*, ~*(s)*, *followed the stream* ~*(s)*, (ఉత్పత్తిస్థానము వైపు నకు); *children of 6 years old &* ~*(s)*, ఆరు సంవత్సరములు అంతకు పైబడినపిల్లలు; *found* ~*(s) of 40 specimens*, 40 కు మించిన మాదిరులను కనుగొనెను.

ur-, pref. repr. G (MLG, MHG) *ur-*; 'ఆదిమమయిన, మూలమైన, ప్రాచీనతమ మయిన' అను అర్థములను తెల్పెడి పూర్వ సర్గము.

uraem|ia, n. (path.). మూత్రపిండములు విసర్జించెడి మూత్రసంగపదార్థకారణముగా రక్తముచెడిపోయివచ్చెడివ్యాధి.~IC a.[Gk]

uraeus, n. ఈజిప్టు దేవతలు రాజులు తల పాగగా ధరించెడి సర్పము. [mod. L]

Ural-Altaic, a. యూరల్-ఆల్టాయిక్ పర్వత పంక్తుల (ప్రజల)కు సంబంధించిన; (philol.) ఉత్తర యూరప్ ఆసియాలలో గల ఫిన్నిష్, మంగోలియన్, తదితర భాషావ్యవహర్తల సంయోగాత్మక భాషాకుటుంబ సంబంధ మయిన.

Urania, n. ఖగోళశాస్త్రాధిదేవత. [L]

uranian. see VENUS.

uranism, n. అణ్వాయుధములలో అణుశక్తికి మూలముగా ఉపయోగింపబడెడి, అన్నింటి కంటె మిక్కిలి బరువయిన, రేడియోధార్మిక శక్తిగల తెల్లని లోహ మూలపదార్థము. **uranIC, uranOUS.** aa.

uran|o-, comb. form. (గ్రీకు *ouranos* స్వర్గము), as: ~*ography*, వర్ణనాత్మక ఖగోళశాస్త్రము; ~*ographic(al)*, aa., ~*ographist* n.; ~*ology*, ఖగోళశాస్త్రము; ~*ometry*, నక్షత్రాంతర దూరగణనము, నక్షత్ర స్థానములను పరిమాణములను చూపెడి పటము.

Uranus, n. (Gk myth.) భూదేవి కుమారుడు, శని తండ్రి; 1781 లో Herschel చే కనుగొన బడిన గ్రహము. [L]

urban, a. నగరసంబంధమయిన, పట్టణసంబంధ మయిన, నగరమందు లేదా పట్టణమందు నివ సించెడి లేదా ఉన్న; ~IZE(3) v.t., నగర ముగా లేదా పట్టణముగా రూపొందించు, గ్రామీణ లక్షణములను రూపుమాపు. ~*iz*-ATION n. [L]

urbane, a. మర్యాదగల, సభ్యమయిన, సరస మయిన, సంస్కారయుతరీతిగల, చారుపద్ధతి గల. [F]

urbanity, n. సభ్యత; ‖(arch.) శిష్టహాస్యము, శిష్టచలోక్తి.

urceolate, a. (bot). కుంభాకృతియైన, కూజా ఆకారముగల. [L]

urchin, n. **1.** తుంటరిబాలుడు, అల్లరి పిల్ల వాడు; బాలుడు, కుర్రవాడు. **2.** (usu. *sea*-~) = ECHINUS; ‖(arch.) ముండ్ల పంది, దయ్యము.

Urdu, n. హిందూస్తానీ. [Hind., lit. = camp (language)]

-ure, suf. ప్రాచీన ఫ్రెంచి *-ure*, లాటిను *-ura* లను మూలముగామూచించెడి పరప్రత్య యము. చాల పదములు ప్రాచీన ఫ్రెంచినుండి (*figure*), కొన్ని లాటినునుండి (*aperture*), మరికొన్ని లాటిను మూలముగా గల ఆంగ్ల ప్రాతిపదికలనుండి (*composure*) ఉద్భవించెను. ఆంగ్లములో అర్థములు: (1) కార్యము లేదా క్రమము, తత్ఫలము (*enclosure, scripture*), (2) అధికారము, స్థితి, హోదా, పదవి

(*judicature, prefecture*), (3) ప్రతినిధుల సమష్టిసంఘము (*legislature*), (4) పనిని కలిగించునది, కార్యకారకము (*closure, ligature*). ఈ రూపమునందు ఆంగ్లములో విభిన్న ప్రాచీన పరప్రత్యయములు సమీకృతమైనవి, as in *failure, leisure, pleasure, seizure, treasure, velure.*

urea, n. (chem.). ముఖ్యముగా సస్తనజంతు జాతి మూత్రమునందుండెడి రంగులేని కరగెడి స్ఫాటిక సంయోగపదార్థము.

-uret, suf. (chem.) సంయోగములను సూచించెడి నామవాచకములకు తన్నిష్పన్నరూపములకు సంబంధించిన, ఇప్పుడు చాలభాగము -IDE చే ప్రత్యామ్నాయముగా ఉంచబడినవి. [mod. L]

ureter, n. మూత్రపిండములనుండి మూత్రమును ఉచ్చతిత్తి మొ. వానికి కొనిపోవు నాళము, గవిని, మూత్రనాళము. [Gk]

urethr|a, n. ఉచ్చతిత్తినుండి మూత్రమును బయటికి కొనిపోవు నాళము (గొట్టము), మూత్రస్రోతస్సు, ప్రసేకము. ~AL a.; ~ITIS, ~oCELE, ~oTOMY, nn. [LL]

uretic, a. & n. = DIURETIC.

urge, v.t., & n. 1. ప్రేరేపించు, తొందరపెట్టు, త్వరపరచు, ముందులకు త్రోయు, ప్రయత్నపూర్వకముగా ముందుకు నడపించు, as *~d his horse forward, ~d him on, we ~d our flight northwards*; మనః పూర్తిగా లేదా పట్టువిడువకుండగ ప్రార్థించు (కోరు) లేదా ప్రేరణచేయు, as *~ him to action, to take steps*; (పని మొ.వాని గూర్చి) నొక్కి వాదించు; (వ్యక్తి మొ. వారిని) వాదముతో లేదా ప్రార్థనతో విడువక తొందరచేసి అడుగు; పట్టువిడువకుండగ లేదా నొక్కి (మనసుకు నాటునట్లుగా) చెప్పు లేదా వాదించు, as *in vain you ~ his youth, ~d the difficulty of getting supplies, argument was ~d in vain.* 2. n. సంప్రేరణము, తీవ్రవాంఛ, గాఢమగు కోరిక.

urgent, a. అత్యవసరమయిన, జరూరయిన, తత్క్షణచర్యకు లేదా తత్క్షణ ధ్యానమునకు పిలిచెడి, as *am in ~ need, the matter is ~, an ~ demand*; ఇబ్బందిపెట్టి యడిగెడి, నొక్కి యడిగెడి, as *was ~ with me for* (or *to disclose*) *further particulars.* urgENCY n., ~LY² adv.

uric, a. మూత్రసంబంధమయిన; *~acid,* మూత్రామ్లము (మానవుల జంతువుల ఆరోగ్య మూత్రమునందు తక్కువ పరిమాణములో కనుగొనబడెడి, పక్షులయందు సరీసృపములందు ఇది ముఖ్యఘటకము). [F]

-urient, suf. విశేషణములను వినిర్మించెడి 'చేయనిచ్చగించెడి' అను అర్థమునిచ్చెడి ఇచ్ఛార్థక ప్రాతిపదిక జనక పరప్రత్యయము, as ESURIENT.

urim, n. ~ & *thummim,* క్రైస్తవ ప్రధాన మతాచార్యుని వక్షస్థ్సల ఫలకసంబంధ్య జ్ఞాతవస్తువులు. [Heb.]

urinal, n. మూత్రవిసర్జనపాత్ర, మూత్రమును విసర్జించుటకు వ్యక్తులుపయోగించెడి పాత్ర; మూత్రవిసర్జన ప్రదేశము; పరుండి మూత్రవిసర్జన చేయుటకై వికలాంగులుపయోగించెడి పాత్ర; పరీక్షించుటకై ఉపయోగింపబడెడి మూత్రపు గాజుపాత్ర.

urinary, a. & n. 1. మూత్రమునకు చెందిన, మూత్రసంబంధమయిన, as *~ organs, diseases.* 2. n. మూత్రనిధానము, ఎరువుగా వాడుటకు మూత్రమును నిలువచేయు స్థలము; (mil.) పలు ఉచ్చదొడ్లుగల సైన్యవాసభవనము. [med. L]

urin|ate, v.i. ఉచ్చపోయు, మూత్రవిసర్జన చేయు. ~ATION n.

urin|e, n. మూత్రము, ఉచ్చ, మూత్రపిండములచే రక్తమునుండి ప్రత్యేకముగా స్రవింపబడి ఉచ్చతిత్తులలో నిలువయుండి మూత్రస్రోతస్సుద్వారా బయటికివచ్చెడి లేతపసుపు పచ్చ ద్రవము. ~OUS a.

urin|o-, comb. form of prec., as: *~-ology,* మూత్రాధ్యయనశాస్త్రము; *~-ometer,* మూత్ర తారతమ్య సాంద్రతా సాధనము; *~ometric* a., *~ometry* n.; *~oscopy,* మూత్రపరీక్ష, *~oscopic* a.

urn, n., & v.t. 1. చనిపోయినవారి భస్మము నిలువయుంచుటకు లేదా పాత్రగా ఉపయోగించుటకు లేదా కొలపాత్రగా వాడుటకు అయిన మట్టుగళ సాధారణముగా గుండ్రముగాఉండెడి పాత్ర; (fig.) శవమును లేదా దాని అవశేష భాగములను భద్రపరిచెడిది యేదయినను, ఉదా. సమాధి (గోరీ); కాఫీ, టీ మొ. వానిని వేడిగాఉంచుటకు ఉపయోగించెడి కొళాయి అమర్చియున్న కూజా ఆకారముగానున్న పాత్ర; *~-flower,* పాత్ర ఆకారపు పూలుపూసెడి ఒకరకపు దుంప మొక్క. ~FUL n. 2. v.t. పాత్రలో విడాయించు.

uro-¹, comb. form of URINO-, as *urology* etc.

uro-², comb. form of Gk *oura,* తోక, in anat. terms.

Ursa, n. ~ *Major, Minor,* బృహత్సప్తర్షి మండలము, లఘుసప్తర్షిమండలము (బృహదృక్షము, లఘుఋక్షము), *~Major,* డాక్టర్ జాన్సన్. [L]

ursine, a. ఎలుగుబంటి సంబంధమయిన, ఎలుగుబంటివంటి. [L]

Ursuline, a.& n. 1537లో అనారోగ్యవంతుల పరిచర్యకొరకు బాలికల విద్యాబోధనకు సంస్థాపితమైన క్రైస్తవసంఘమునకు చెందిన (సన్న్యాసిని).

urticaria, n. (path.). కుక్కముండ్లు అను ఎక్కువ దురదతోకూడిన చర్మరోగము. [L]

urtic|ate, v.t. దురదగొండివలె మిక్కిలి నొప్పించు; (పక్షపాతము వచ్చిన అవయవము మొ. వానిని) స్పర్శజ్ఞానము తిరిగి కలిగించుటకు దురదగొండితో కొట్టు. ~ATION n.

urubu, n. అమెరికాలోని నల్లని రాబందు, ఒకజాతి గ్రద్ద. [Brazilian]

urus, n. సీజరుచే వర్ణితమయిన అడవిదున్న, = AUROCHS. [L]

us, pl. obj. of I² (abbr. *'s,* as *let's go*; occas. poet. & arch., = మనంతమనము, as *let's get us from the walls*).

usage, n. వ్యవహరించు రీతి, వ్యవహారము, ఆదరించుట, ఉపచారము, as *met with harsh ~, damaged by rough ~,* ముఖ్యముగా ఒక హక్కునేర్పరిచెడి లేదా మొగమాటము నందుంచెడి లేదా ప్రమాణము నేర్పరిచెడి వ్యవహారము లేదా సంప్రదాయము, ఆచారము, as *sanctified by ~, an ancient ~, contrary to the ~ of the best writers, modern English ~*; (చట్టము) తప్పక అతిప్రాచీనము కానవసరములేని ఆచారము.

usance, n. (commerc.). అవధి, గడువు, విదేశీయములయిన బిల్లుల మారకపు చెల్లింపుల కిచ్చెడి కాలావధి (గడువు), as *the ~ on Indian bills is 4 months, bill drawn at half* or *double ~.*

use¹, n. 1. ఉపయోగము, వాడుక, వినియోగము, ప్రయోజనమునకయిన ఉపయోగము,

as *should recommend the ~ of a file, taught him the ~ of the globes, put it to a good ~, is meant for ~ not ornament, is in daily ~, becomes easier with ~, worn & polished with ~, made ~ of a quibble, pray make ~ of my telephone.* 2. ఉపయోగపు హక్కు, ఉపయోగశక్తి, as *stipulated for the ~ of the piano, lost the ~ of his left arm.* 3. ఉపయోగము, ప్రయోజనము, as *a blunt knife is of ~ for this work, a foot-rule will be found of (great) ~, it is (of) no ~ talking* or *to talk, what is the ~ of talking?, talking is no ~, find a ~ for banana skins, I have no ~ for it.* 4. ఆచారము, సంప్రదాయము, అలవాటు, అభ్యాసము, పరిచయము, as *long ~ has reconciled me to it, in such matters ~ is everything, according to his ~ in emergencies, ~ & wont.* 5. చర్చి మొ. వి జరిపెడి కర్మకాండ మరియు ప్రార్థన ప్రకరణము, as *Sarum, Anglican, Roman, ~.* 6. (చట్టము) భూములు మొ. వానిని కౌలుకిచ్చి పొందెడి ప్రతిఫలము లేదా లాభము.

use^2, v.t. & i. 1 ప్రయోజనమునకై వినియోగించు, అభ్యసించు, అమలులోపెట్టు, ఉపయోగపడు, as *seldom ~ a knife, should ~ oil for frying, we seem to ~ a great deal of butter, never ~ a dictionary, learn to ~ your hands, ~ your wits, must ~ the services of an agent, shall ~ every means, must ~ your opportunities, ~ your discretion, should at least ~ some moderation, may I ~ your name* (నిన్ను ప్రమాణము, సంబంధము మొ. వానిగా ఉదాహరించు)?, *do not fail to ~* (వాదము మొ. వానిలో) *this damaging fact, has ~d my absence to poison everyone against me.* 2. నిర్దిష్ట రీతిలో ఉపయోగించు(వాడెడు), as *has ~d me like a dog, how did he ~ you?, ~d me ill, ill ~d me.* 3. (*to* పరముగాకలిగి భూతకాలమందు మాత్రమిప్పుడు వ్యవహరింపబడుచున్నది) అలవాటగు, అభ్యాసమగు, నిత్యమయిన లేదా తరుచయిన అభ్యాసముగా కలిగియుండు, as *I ~d to take the bus, does not come as often as he ~d (to), bell ~d always to ring at one, what ~d he* (colloq. *did he ~*) *to say?, ~d not* (colloq. *didn't ~*) *to answer.* 4. (ఇప్పుడు కేవలము కర్మార్థక క్రియా జన్య విశేషణముగా ప్రయోగింపబడుచున్నది). అభ్యాసమగు, అలవాటగు, as *am not ~d to this sort of thing, to being called a liar, have become ~d to a vegetarian diet.* 5. *~ up,* (పదార్థము మొ. వానిని) పూర్తిగా ఉపయోగించు, (మిగిలెడి పదార్థాదుల కొరకు) ఉపయోగమును కనుగొను, (అధిక కార్యభారముచే) అలిసిపోజేయు. **us**ABLE a., **user^1** n.

useful, a. ఉపయోగమునకు సంబంధించిన, ప్రయోజకరమయిన, ఉపయోగమయిన, as *~ arts. ratchet-brace will be found ~, gave me some ~ hints, must make himself generally ~* (నానావిధోపకారము లనుచేయు); (sl.) మిక్కిలి మేలయిన లేదా సమర్థమయిన, as *pretty ~ performance, is pretty ~ at Greek iambics.* ~LY^2 adv., ~NESS n.

useless, a. నిరుపయోగమయిన, ఉపయోగము లేని, పనికిరాని, నిష్ప్రయోజనమయిన, as *a mass of ~ erudition, contents were rendered ~ by damp, protest is ~*; (sl.) సుస్తీగానున్న, ఆరోగ్యములేని, నిరుత్సాహముయిన, వ్యర్థమయిన, as *am feeling ~.* ~LY^2 adv., ~NESS n.

user^1. See USE^2.

user^2, n. (చట్టము). హక్కు మొ. వాని నిరంతరాయోపయోగము లేదా అనుభవము; *right of ~,* (1) ఉపయోగించుటకైన హక్కు, (2) హక్కు మొ. వాని నిరంతరాయోపయోగమువలన సంక్రమించెడి హక్కు.

usher, n., & v.t. 1. సభామందిరాదులలో వ్యక్తులకు ఆసనములను చూపెడి, న్యాయస్థానము మొ. వానిలో ద్వారపాలకుడుగా పనిచేసెడి ఉద్యోగి లేదా నౌకరు; || ఉన్నతాధికారిముందు గౌరవార్థము నడచెడి ఉద్యోగి లేదా నౌకరు, as (*gentleman ~ of the*) BLACK^2 *rod*; || (ఇప్పుడు సాధారణముగా నింద్యార్థకముగా) సహాయాధ్యాపకుడు. ~ETTE, SHIP, nn. 2. v.t. దౌవారికునిగా పనిచేయు, చోపుదారు పనిచేయు, ఉన్నతాధికారిముందు నడచు, ప్రవేటించు, ప్రవేశపెట్టు (*in*), as *was at length ~ed (in)to his presence, star ~s in the dawn.*

usquebaugh, n. విస్కీ (మద్యవిశేషము); ఐర్లండులో బ్రాందీ మొ. వానిచే తయారయిన పానీయ విశేషము. [Ir. & Sc.]

ustulation, n. పొడిచేయుటకు సిద్ధముచేయుటకై తడిపదార్థమును ఆరబెట్టుట; ద్రాక్షాసవమును కాచుట. [LL]

usual, a. సాధారణమయిన, మామూలయిన, వాడుకైన, అలవాటయిన, as *asked the ~ questions, with his ~ disregard of convention, the courtesy ~ with him, it is ~ to tip the waiter, came earlier than* (was) *~, have forgotten something as* (is) *~* or (vulg. joc.) *as per ~*; also abs., as *may I have my ~,* (పానీయాదులు). ~LY^2 adv., ~NESS n.

usucaption, -capion, n. (civil law). నిర్దిష్ట కాలపర్యంతము నిరంతరాయముగా నిర్వివాదముగా ఆస్తి స్వత్వమును లేదా ఆస్తి హక్కును పొందుట. [OF]

usufruct, n., & v.t. ఇతరుని ఆస్తిని నాశము చేయకుండగ లేదా వ్యర్థము చేయకుండగ దాని ఫలసాయము ననుభవించెడి హక్కు, భోగ్యము; (vb) భోగ్యముగా అనుభవించు.

usufructuary, a. & n. భోగ్యసంబంధమయిన ఆస్తిని భోగ్యముగా అనుభవించువాడు.

usurer, n. ఎక్కువైన వడ్డీకి ధనమును అప్పు ఇచ్చువాడు.

usurp, v.t. & i. (సింహాసనము, పదవి, అధికారము ఆస్తి మొ వానిని) తప్పుగా ఆక్రమించు (కొను), వహించు(కొను); (rare) (ఇతరుల స్థలాదుల పైకి) అక్రమముగా పోయి ఆక్రమించు, (*up*)*on*. **usurp**ATION, ~ER^1, nn., ~**ing**LY^2 adv.

usury, n. చట్టసమ్మతమయినదానికంటె ఎక్కువ వడ్డీకి ధనమును అప్పిచ్చెడి వ్యాపారము; **usuri**OUS a.; **usurious**LY^2 adv., **usurious**NESS n.; ఇట్టి వడ్డీ; (now usu. fig.) వడ్డీ, as *the service was repaid with ~.*

ut^1, n. స్వరపరంపరలో మొదటిది. [see GAMUT]

ut^2, adv. *Ut supra, infra,* పైచూపినట్లుగా, ఉదాహరించినట్లుగా, క్రింద చూపినట్లుగా, ఉదాహరించినట్లుగా. [L]

utensil, n. ముఖ్యముగా గృహోపకరణమయిన పనిముట్టు, పాత్ర, సాధనము, as *kitchen, cooking-, ~s.* [OF]

uterine, a. గర్భాశయ సంబంధమయిన, ఒకే తండ్రికి కాక ఒకే తల్లికి పుట్టిన.

uter|us, n. (pl. *~i*). గర్భాశయము. ~ITIS n. [L]

utilitarian, a. & n. ఉపయోగకరమయిన, ఉపయోగ సంబంధమయిన; ఉపయోగితావాది.

utilitarianism, n. పనులు ఉపయోగమయినవి కనుక ఒప్పనువాదము; అత్యధికసంఖ్యాకుల అత్యధిక సంతోషమే జనకార్యైకావధియను వాదము, ఉపయోగితావాదము.

utility, n. ఉపయోగము, లాభము, ప్రయోజనము, ఉపయోగ వస్తువు, ప్రయోజనకర వస్తువు; = *public ~*; = prec.; (theatr., also *~-man*), నాటకములలో మిక్కిలి చిన్న పాత్రలు ధరించెడి నటుడు; (attrib.) ఉపయోగము కొరకు నిర్మితమయిన, ఉపయోగపడెడి, మిక్కిలి వాడుకలో పెట్టదగిన, (*~ clothes, furniture*).

utiliz|e, -is|e, ఉపయోగించు, ఉపయోగపరుచు, వినియోగపరుచు. ~ABLE a., ~ATION n. [F]

uti possidetis, n. యుద్ధము చేయుచున్నవారు తాము సంపాదించికొనినదానిని తామే అనుభవింప వీలు కల్పించెడి (రాజనీతి) సూత్రము. [L]

utmost, a. & n. 1. దూరతమమయిన, పరమమయిన, as *the ~ limits*, పరాకాష్ఠకు చెందిన, అత్యధికమయిన, as *showed the ~ reluctance*. 2. n. యావచ్ఛక్తి, సమస్తము.

Utopia, n. (1516 లో T. More అనునతడు వ్రాసిన గ్రంథము). ఉత్కృష్ట (సంపూర్ణ) సాంఘిక రాజకీయ విధానము గల ఊహాకల్పిత ద్వీపము; సంపూర్ణాదర్శదేశము లేదా పరిస్థితి.

Utopian, n~, a. & n. ఉత్కృష్ట (సంపూర్ణ) సాంఘికరాజకీయ విధానము గల ఊహాకల్పిత ద్వీపమునకు సంబంధించిన (వాడు, అది); ఉత్తమమయిన అభ్యసనీయముగాని సంస్కర్త మొ.వాని (లక్షణము). utopianISM n.

utricle, n. జంతువు లేదా మొక్క యొక్క కణము; యోనిక, దేహములోని చిన్న కోశము లేదా రంధ్రము, ముఖ్యముగా అభ్యంతరకర్ణమునందలిది. utriculAR[1] a.

utter[1], a. సంపూర్ణమయిన, పూర్తియయిన, మొత్తమయిన, అవిశిష్టమయిన, as *~ misery, saw the ~ absurdity of it, an ~ denial*; || *~ barrister* (బార్ కు బయటి నుండి వాదించు జూనియర్ న్యాయవాది). ~LY[2] adv, ~MOST a., ~NESS n.

utter[2], v.t. (ధ్వని. మూలుగు, నిట్టూర్పు మొ. వానిని) పైకి వినబడునట్లుగా ప్రసరింపచేయు; (భావవృత్తి, అసత్యము, సత్యము మొ. వానిని) మాటలద్వారాగాని వ్రాతల ద్వారా గాని ప్రకటించు; (నోట్లు నాణెములు మొ. వానిని) చలామణి చేయు.

utterance[1], n. మాటలద్వారా ప్రకటించు, as *gave ~ to his rage*, ప్రసంగ సామర్థ్యము, as *defective ~*; బోధ, as *his pulpit ~s*.

utterance[2], n. (literary). *Fight* etc. *to the ~*, (కట్టకడ వరకు).

uvul|a, n. (pl. *~ae*). కొండనాలుక, ఉపజిహ్వ, కాకలము; వస్తి (తిత్తి) లోను చిన్న మెదడులోను ఉండెడి ఇట్టి అవయవ భాగములు. ~AR[1] a. [LL]

uxorious, a. భార్యయందత్యంత ప్రీతిగల. ~LY[2] adv, ~NESS n. [L]

Uzbek, Uzbeg, n మధ్యఆసియాలోని తుర్కీ జాతి సభ్యుడు.

V

V, v అను అక్షరము(pl. *Vs*, *V's*, *Vees*). ఆంగ్ల వర్ణమాలలో 22వ అక్షరము. V ఆకృతిలో నుండు వస్తువు,ఉదా:కీలు; (రోమను అంకెలలో) 5, as IV 4, VI 6, viii 8, viiii (ఇప్పుడు సాధారణముగా ix) 9, xv 15, lv 55, *V sign*, (జయసూచకముగా) V ఆకృతి ఏర్పడునట్లు చేతివ్రేళ్ళతో చూపెడి గుర్తు.

vacancy, n. ఖాళీగా ఉండుట, శూన్యముగా ఉండుట, భర్తీకాకుండ ఉండుట; మనశ్శూన్యత, మందత, సోమరితనము, అశ్రద్ధ, అజాగ్రత; ఖాళీగానున్న ఉద్యోగము లేదా పదవి, as *has a ~ on his staff, in his warehouse, must fill the ~.*

vacant, a. ఖాళీగానున్న, భర్తీకాని, కాపురముండని, as *house is still ~, a ~ smoking-compartment, have no ~ space, will amuse your ~ hours, applied for a ~ post in the Treasury*; మానసికముగా క్రియాశీలముకాని, వివేకయుక్తము గాని, ఖాళీ బుర్ర (తల) గల. ఆలోచనలేని, తెలివిలేని, మందబుద్ధియైన, as *his mind seems completely ~, received the news with a ~ stare, given up to ~ frivolities*. ~LY[2] adv.

vacate, v.t. ఖాళీ చేయు, (సైనికస్థానమును, ప్రదేశమును, ఇంటిని, సింహాసనమును, పదవిని) విడిచిపెట్టు, త్యజించు; (చట్టము, ఒడంబడిక మొ. వానిని) రద్దుచేయు.

vacation, n. (ఇల్లు, పదవి మొ. వానిని) ఖాళీచేయుట (*of* house, post, etc.); సెలవు రోజు, విరామకాలము, సెలవుకాలము, ముఖ్యముగా న్యాయస్థానములలో విశ్వవిద్యాలయములలో, as *Christmas, Easter, Whitsun, long or summer, ~.*

vaccin|ate, v.t. టీకాలువేయు, స్ఫోటకము మొ. వ్యాధులనుండి నిరోధము కలిగించుటకు గాను స్వల్పముగా తద్వ్యాధిని కలిగించుటకై టీకాలువేయు (ఇట్లు చేయుటవలన తీవ్రమయిన స్ఫోటకము మొ. రోగములు రావు). ~ATION, ~ationIST(2), ~atOR, nn

vaccine, a. & n. 1. ఆవులకు సంబంధమయిన, ఆవుల స్ఫోటక సంబంధమైన, టీకాలువేయుటకు సంబంధించిన. 2. n టీకాలువేయుటలో ఉపయోగింపబడెడి (మసూచిని కొద్దిగా కలుగజేసెడి) రసి (*bovine, humanized ~*, ఆవునుండి, మనుష్యునినుండి తీసినవి), ఇట్లుపయోగింపబడెడి రోగసంబంధి యయినది. vaccinAL, vaccinIC, aa. [L]

vaccinia, n (med). ముఖ్యముగా టీకాలు వేసి రప్పించునట్టి ఆవులకువచ్చెడి అమ్మవారు వంటి వ్యాధి.

vacill|ate, v.i. ఒకప్రక్కనుండి మరియొక ప్రక్కకు ఊగు, కదలు, ఆడు, అటునిటు ఊగు; అభిప్రాయమున లేదా నిశ్చయమున తటపటాయించు, సందేహించు. ~atingLY[2] adv., ~ATION n.

vacu|ole, n. (biol.). చిన్న ఖాళీస్థలము,గాలి ద్రవములతో నిండియుండు అణుగర్భము, కణాంతరావకాశము, గాలిద్రవములతో నిండియుండెడి అవయవము మొ. వానిలోని చిన్న కుహరము. ~olAR[1], ~olATE[2](2), aa. [F]

vacuous, a. ఖాళీగానున్న, ఏమియులేని, ఉత్త; వివేకరహితమయిన, (భావ) ప్రకటన శూన్యమయిన, as *a ~ stare, remark*. vacuITY, ~NESS, nn.

vacuum, n. (pl. *-ums*, *-ua*) 1. పదార్థము లేని శూన్యస్థలము, as *nature abhors a* ~; గాలిపంపు మొ. వానిద్వారా గాలిని తీసివేయగా ఏర్పడిన స్థలము (*Guerickian*, *Torricellian*. ~, పాదరస భారమితిలోవలె గాలిపంపుచేత పాదరసపు పంపుచేత కలిగింపబడిన); సామాన్య వాతావరణ పీడనముకంటె తక్కువయిన పాక్షిక పీడనావచయము; (colloq.) శూన్యస్థల శుద్ధికారి. 2. ~ *brake*, ఆపుకడ్డీని లాగుచు గాలి అరలనుండి గాలిని తీసివేయుటద్వారా ఒత్తిడిని కలిగించెడి నిరంతర ధూమశకట ఖలీనము; ~*cleaner*, చూషణముద్వారా దుమ్ము మొ. వానిని తొలగించెడి సాధనము; ~*flask*, పాత్రలో నున్న ద్రవోష్ణోగ్రత ఘాతతమముగా నుండునట్లుగా శూన్యస్థానముచుట్టు రెండు గోడలు గల పాత్ర; ~*-gauge*, (గాలిని తొలగించిన తర్వాత శూన్యప్రదేశమునందలి ఒత్తిడిని కొలుచునట్టిది, శూన్యపీడన మాపకము);~*-tube*, పూర్తిగా నిర్వాతముగాచేసి మూసివేసిన మరియు విద్యుదావేశ ప్రసారమును పరిశీలించుటకు ఉపయోగించెడి గాజుగొట్టము (see also THERMION). [L]

vade-mecum, n. వ్యక్తి గూర్చియున్న నిరంతరము కూడ తీసికొనిపోబడెడి చేతిపుస్తకము లేదా ఇతర వస్తువు. [L]

vae victis, int. ఓడిపోయినవారి నుద్దేశించి యనెడి ఆశ్చర్యార్థక (దుఃఖసూచక) శబ్దము. [L]

vagabond, a., n., & v.i. 1. స్థిరావాసము లేని, తిరిగెడి, భ్రిమ్మరియయిన; అటునిటు త్రోసికొనిపోయెడి; (సాలెపురుగుకు సంబంధించి) ఒకచోట స్థిరముగానుండక (ఆహారార్థము) నలువైపుల తిరుగుచుండెడి. 2. n. తిరుగుబోతు, సోమరిపోతు, ఎందుకు పనికిరానివాడు; (colloq.) పోకిరి, తుంటరి దుష్టుడు. 3. v.i. (now colloq.). నిరర్థకముగాతిరుగు, భ్రిమ్మరియై తిరుగు. ~AGE(2,3), ~ISM (2), nn., ~ISH[1] a., ~IZE(2) v.i.

vagary, n. విపరీతమయిన తలపు, చంచలాలోచన, విపరీతాలోచన; చలచిత్తత, చాపల్యము, విపరీత చేష్ట. [L]

vagina, n. ఒర, ఒరవంటి మూత,ముఖ్యముగా (anat.) అంతర్భాగము, అంతర్యోని, గర్భకోశమునుండి బహిర్మార్గము వరకు గల యోని మార్గము; vaginITIS, vagino-TOMY, nn.; (bot.) ఆకు కాలూకు కాడ చుట్టును ఏర్పడెడి ఒర. vaginAL, vagin-ATE[2], vaginated, aa. [L]

vagrant, a. & n. 1. భ్రిమ్మరియైన, తిరిగెడి, సంచరించెడి, ఊరూరు తిరిగెడి, చలమైన, as *a ~ musician, indulging in ~ speculations*. 2. n. భ్రిమ్మరి, దేశసంచారి, ఊరకయే తిరిగెడివాడు, తిరుగుబోతు; (చట్టము) మూడు రకములయిన నిర్బంధములలో ఏదేనొక దానిక్రింద శిక్షార్హుడై వివిధ కాల పరిమితులుగల శిక్షపొందదగిన సోమరియైన క్రమబద్ధముగాలేని వ్యక్తి. vagrANCY n., ~LY[2] a.

vague, a. అస్పష్టమయిన, స్పష్టముగా ప్రకటింపబడని, స్పష్టముగా నిర్దేశింపబడని, అనిశ్చితార్థ సంబంధమైన, దుర్వ్యాఖ్యకు సంబంధించిన, అనిశ్చిత ప్రవర్తనకు లేదా దుర్వ్యాఖ్యా ప్రవర్తనకు సంబంధించిన, as *returned only a ~ answer, has some ~ idea of going to Canada, have not the ~st notion of his reasons, yield to ~ terrors, heard a ~ rumour to that effect*. ~LY[2] adv., ~NESS n.

vail[1], v.t. & i. (arch., poet.). || (తన తురాయి కిరీటము మొ.వానిని) ముఖ్యముగా లొంగుటకు సూచనగా క్రిందికి దించు లేదా తీసివేయు; లొంగిపోవు, వశవర్తియగు, గౌరవము మొ. వానికి గుర్తుగా టోపీ తీయు.

|| **vail**[2], n. (arch.; usu. pl.). పారితోషికము, ఇనాము; లంచము.

vain, a. 1. నిస్సారమయిన, బింకములేని, పొల్లయిన, రిక్తమైన, శూన్యమైన, స్వల్పమయిన, as ~ *boasts*, ~ *triumphs, distinctions*; నిరర్థకమయిన, నిష్ప్రయోజనమయిన, as *in the ~ hope of dissuading him, all resistance was ~, to resist is ~, it is ~ to resist*; గర్వము గల, దురహంకారముగల, తన అందము శక్తి మొ. వానిమీద ఉండవలసిన దానికంటె అధికమయిన అభిప్రాయముగల. 2. *In* ~, నిరర్థకముగా, నిష్ప్రయోజనముగా, as *we protested in ~, it was in ~ that we protested*; TAKE[1] person's *name in* ~. 3. ~ *glory*, డాబులు పలుకుట, డంబాలు పలుకుట, ఆత్మస్తుతి చేసికొనుట, అత్యంతాహంభావము; ~*glorious* a., ~*gloriously* adv., *gloriousness* n. ~LY[2] adv., ~NESS n. (rare).

vair, n. (her.). పర్యాయముగా నీలము తెల్లని చిన్న డాలు ఆకారములతో కూడిన (జంతువు) బొచ్చు.

Vaisya, n. చతుర్వర్ణములలోను మూడవ వర్ణమునకు చెందినవాడు (ఈ మూడవ వర్ణమున వర్తకులు, కర్షకులు సభ్యులుగా నుందురు), cf. BRAHMIN, KSHATRIYA, SUDRA [Skr.]

valance, valence[1], n. సామానుపై వేసెడి నేత వస్త్రము; కిటికీ మంచము మొ.వాని చుట్టు వేసెడి చిన్న తెర. valancED[2] a.

vale[1], n. లోయ (ఇప్పుడు కవిత్వమునందు ముఖ్యముగా వ్యవహరింపబడుచున్నది; *V ~ of the White Horse* వంటి పేర్లలో వ్యవహరింపబడుచున్నది).

vale[2], int. & n. వీడ్కోలు తెలిపెడి పదము, సుఖముగుగాక ! [L]

valedict|ion, n. స్వాంతకోపన్యాసము, వీడ్కోలు చెప్పునప్పుడు ఉపయోగింపబడెడి పదములు. ~ORY a.

valence[1]. See VALANCE.

valence[2], n. (chem.). సంయోజకత, ప్రమాణోదజనిపరమాణువుతో పోల్చగానైన పరమాణుసంయోజకశక్తి లేదా ప్రతిక్షేపణ శక్తి, as *hydrogen, carbon, has a ~ of one, four*. [LL]

Valencia, n. స్పైన్ దేశములోని ఒక రాష్ట్రము; (usu. pl.) ఉన్ని పేకగాను సిల్కు (పట్టు) నూలు లైనేన్లు పడుగుగాను వేసి నేసిన సాధారణముగా చారలుండెడి కలనేత వస్త్రము; (pl.) వలెన్షియా బాదముకాయలు లేదా ఎండు ద్రాక్షపండ్లు.

Valenciennes, n. ఖరీదైన (మేలిరకపు) జలతారు.

valenc|y, n. (chem.) సంయోజకత, సంయోజనీయత, సంయోజకశక్తిప్రమాణము, as *carbon has 4 ~ies*; = VALENCE[2].

valentine, n. *St V~'s day*, సైంట్ వైలన్టయిన్ ను శిరచ్ఛేదము చేసిన రోజు మరియు ఈ రోజున (ఫిబ్రవరి 14) పక్షులు జతకూడునని విశ్వసింపబడుచున్నది; ఈ రోజున ప్రేయసి లేదా ప్రియుడు ఎన్నుకొనబడును; సైంట్వైలన్టయిన్ దినమున తన ప్రియునకు లేదా ప్రేయసికి పంపుకొనెడి శృంగారవిషయకమయిన లేదా అపహాస్యాత్మకమయిన లేఖ లేదా చిత్రము.

valerian, n. ఒకరకపు మొక్క, జనని యనెడి ఓషధి, esp. *common* ~, పాటల వర్ణము లేదా శ్వేతవర్ణము గల పువ్వులను గలిగి చెడు వాసన గల ఓషధి; దీని వేరు కొలది ఉత్తేజముకలిగించుట మొ.వానికిగాను ఉపయోగింపబడును. valerATE[1](3) n., valerIC a., (chem.).

valet, n., & v.t. 1. (Also ~*de chambre*), అంగరక్షకుడు; ~*de place,* ముఖ్యముగా ఫ్రాన్సులో వార్తావహుడు. 2. v.t. అంగరక్షకుడుగా పనిచేయు. [F]

valetudinarian, a. & n. 1. దుర్బలారోగ్యమునకు సంబంధించిన; ఆరోగ్యమును తిరిగి పొందగోరెడి; ఆరోగ్యము గూర్చి అమితముగా ప్రార్థించెడి. 2. n. దుర్బలారోగ్యము గలవాడు. ~ISM n., valetudinARY[1] a. & n.[L]

valgus, n. అవయవభాగము బయటికి వంగుట వలన కలిగిన అంగవైకల్యము; ముట్టుకాళ్ళు గల వ్యక్తి, మోకాళ్ళు కొట్టుకొనుచు నడచెడి వ్యక్తి. [L]

Valhalla, n. (Norse myth.) (యుద్ధ) నిహత వీరుల ఆత్మలు విందుచేసికొనెడి (రాజ) ప్రాసాదము; మహాత్ముల మరణానంతర స్థానముగా ఉపయోగించెడి భవనము, మహాత్ముల మరణానంతరము వారి విగ్రహాదులనుంచెడి భవనము. [ON]

valiant, a. (వ్యక్తికి లేదా నడవడికి సంబంధించి) శౌర్యముగల, పరాక్రమముగల. ~LY[2] adv.

valid, a. (యుక్తి, అభ్యంతరము, వాదము మొ. వానికి సంబంధించి) గట్టియయిన,దృఢమైన,రక్షణముగల,సుస్థాపితమయిన,(చట్టము) దృఢమయినమరియుతగినంత,సరియయినఆచారములతో అమలు జరిపెడి, as ~ *contract, the marriage was held to be* ~. validITY n., ~LY[2] adv. [F]

valid|ate, v.t. స్థిరపరుచు, చట్టసమ్మతము చేయు, ప్రమాణీకరించు, స్థిరీకరించు, ధ్రువీకరించు. ~ATION n. [LL]

valise, n. ప్రయాణమునందు సామానులు మొ. వానివి పెట్టుకొని తీసికొనిపోయెడి ఒకరకపు చిన్న సంచి, ప్రయాణపు చిన్నసంచి; ప్రయాణికులు లేదా సైనికుల ప్రయాణపు చిన్న సంచి. [F]

valkyr, valkyria, -ie, n. (Norse myth.; pl. *-kyrs, -kyries*). రణరంగమున హతులు కావలసినవారి నెన్నెడి విజయదేవతా పరిచారికలలో నొకతె. valkyrIAN a. [ON]

vallecul|a, n. (anat., bot.; pl. ~*ae*). సన్నని గాడి, పల్లముపడిన గీత, చాలు. ~AR[1], ~ATE[2], aa. [LL]

valley, n. (pl. ~*s*). లోయ, సాధారణముగా సెలయేరు ప్రవహించెడి కొండలమధ్య పరివేష్టింపబడియుండెడి పల్లపుప్రాంతము; దీనితో పోల్చదగిన విషాదము; ~ *of the shadow of death,* అత్యంత పీడ (బాధ), అత్యంత పీడా (బాధా) సమయము; (archit.) కప్పు తలముల సంధానమువలన కలిగెడి అంతః కోణము.

val(l)onia, n. తోళ్ళను పదనుచేయుటయందు అద్దకమునందు సిరా తయారీచేయుటలో ఉపయోగింపబడెడి ఒక జాతి సింధూరవృక్షపు పండ్లు. [It.]

vallum, n. (Rom. ant.). ప్రాకారము, వప్రము. [L]

valoriz|e, -is|e. v.t. ప్రభుత్వచర్యద్వారా (వర్తకపు సరకు మొ. వాని) విలువను హెచ్చించు లేదా స్థిరీకరించు. ~ATION n.

valour, (now chiefly poet., rhet., or joc.). శౌర్యము, పరాక్రమము, ముఖ్యముగా యుద్ధాదులయందు చూపెంచెడి శౌర్యము. valorOUS a., valarousLY[2] adv.

valse, n. గుండ్రముగా తిరుగుచు ముందుకు నడచుచు దంపతులు సంగీతము ననుసరించి యొనర్చెడి నాట్యము; ~ *a* DEUX-TEMPS, (త్రిఘాతలకు మారుగా) ద్విఘాతలతో (ఒక్కొక్క ఘాతయందు మూడు లఘుతర ఘాతలుండును) వాల్ట్జ్‌లో చేసెడి నాట్యము. [F]

valuable, a. & n. 1. విలువగల,మిక్కిలి విలువగల, as ~ *property, land, furniture, information, assistance;* వెలకట్టుటకు వీలయిన, as *a service not* ~ *in money.* 2. n. (usu. in pl.). విలువయిన వస్తువులు, ముఖ్యముగా వ్యక్తిగతమయిన ఆస్తికి సంబంధించిన చిన్నచిన్న వస్తువులు, as *sent all her* ~*s to the bank.*

valuation, n. ఒక వస్తువు విలువకట్టుట (ముఖ్యముగా వృత్తిబట్టి విలువచూచువానిచే), మదింపుచేసిన వెల (మూల్యము), ఒకవస్తువు వెల, as ~ *of land, disposed of at a low* ~, *sets too high a* ~ *on his abilities.*

value, n., & v.t. 1. మూల్యము, విలువ, అభిలషణీయత, ఔపయోగిత, వీనిపై ఆధారపడిన లక్షణములు, as *now learnt the* ~ *of fresh water, a friend, quinine, accuracy, regular exercise;* మదింపు విలువ, అంచనా, as *sets a high* ~ *on his time; commercial, economic, exchange(able)* ~, ~ *in exchange,* కొనుగోలుశక్తి, ఇతరులు కొనెడి వర్తకపు సరుకు శక్తి, స్వేచ్ఛావిపణిలో వస్తు వినిమయ మొనర్చుటకు ఉపయోగించెడి ధనపు మొత్తము లేదా ఇతర వాణిజ్యపు సరుకులు; FACE[1], SURRENDER, ~; *surplus* ~, కార్మికుడు తన కుటుంబపోషణకు అవసరమయినదానికంటె అదనముగాచేయు కార్మికోత్పత్తి; ఒక వస్తువుతో తుల్యమైనది, as ~ *received* (see BILL[4] of *exchange*), *got good* ~ *for,* (బాగుగా విలువయిన ఏదేని వస్తువు); *his money, paid him the* ~ *of his lost property, the precise* ~ (అర్థము) *of a word, acute accent has not always the same* ~, *give the note* (సంగీతములో) *its full time* ~, (దానిచే సూచింపబడిన పూర్తిసమయము); (paint.) చిత్రములో ఒక భాగమునకు ఇతర భాగముతో కాంతి మరియు ఛాయలకు సంబంధించియుండెడి సంబంధము, as *out of* ~, బాగుగా తేలిపోయిన లేదా ఒత్తుగానున్న; విలువ, మూల్యము బీజగణితములోని అక్షరము సూచించు మొత్తము; (biol.) వర్గీకరణములోని స్థానము. 2. v.t. విలువకట్టు, అంచనావేయు (వృత్తిరీతిగా, valuER[1] n.), as *should* ~ *the whole at* £2000; ఉన్నతమయిన లేదా నిర్దిష్టమయిన అభిప్రాయమును గలిగియుండు, ప్రాధాన్యమిచ్చు, విలువయిచ్చు, ప్రశంసించు, గర్వించు (*oneself on*), as ~*sincerity* (*beyond all things*), *a* ~*d friend,* ~*s himself on his conversational powers, do not* ~ *that a brass farthing.*

valuless, a.పనికిరాని, విలువలేని.~NESS n.

valve, n. గొట్టము మొ. వానిద్వారా పోయెడి ద్రవము లేదా వాయువు లేదా అట్టివాని మార్గమును అదుపులోనుంచుటకు ఉపయోగించెడి తనంతతాను తిరిగెడి సాధనము, as *clack, rotary, screw, sliding, throttle,* ~, *key* ~, (వేణువు మొ వానికి సంబంధించిన), SAFETY-~, THERMIONIC ~; (anat., zool.) రక్తము మొ. వానిని ఒక

దిశలో ప్రవహింపనిచ్చెడి అవయవము మొ. వాని పల్చని పొర, కవాటము, మడతతలుపు, as *~s of the heart, veins, pulmonary ~s*; **valvulITIS** n.; (conch.) ఆలిచిప్పలోని రెండుగాని అంతకంటె ఎక్కువగాని యున్న భాగములలో ఒకటి, ఒకే తునుకగానున్న మొత్తము ఆలిచిప్ప; (bot.) గుళిక స్ఫోటనము నందున్నపుడు ఏర్పడు భాగములలో ఒకటి. వివృతమయినపుడు ఏర్పడుదానిలో సగ భాగము; (ఇప్పుడు అరుదుగా) మడత తలుపు రెక్క. **valVAL** (bot.), **valVAR**[1], **valvATE**[2] (anat., bot.), (-)**valvED**[2], **~LESS**, **valviFEROUS**, **valviFORM**, **valvulAR**[1], aa., **~LET**, **valvoTOMY** (med.), **valvULE** (anat., bot.), nn.

vambrace, n. (hist.). ముంజేతికి ఉంచుకొనెడి కవచము.

***vamose**, **-oos(e)**, v.i. & t. (sl.). పారిపోవు, పలాయనమగు; (స్థలమును విడిచి రహస్యముగా) పారిపోవు. [Sp.]

vamp[1], n., & v.i. & t. 1. చెప్పు యొక్క లేదా బూటు యొక్క ముందు భాగపు పై భాగము; ప్రాత వస్తువు క్రొత్తగా కనిపించుటకు వేసెడి అతుకు. 2. vb. (బూటునకు చెప్పునకు) ముందుభాగపు పై భాగమును తీసి క్రొత్త అతుకు వేయు; బాగుచేయు, శుభ్రపరుచు (usu. *up*); (సాహిత్యవ్యాసము మొ. వానిని) పూర్వగ్రంథవస్తుగ్రథనము ద్వారా కల్పించు; శ్రుతికల్పించు. **~ER**[1] n.

vamp[2], n., & v.t. & i. (colloq.). 1. సాహసికురాలు; పురుషులను వలలో వేసికొను స్త్రీ; అధర్మమునకు వెనుదీయని వగలాడి. 2. vb. మరులుగొలుపు, వలలో వేసికొను, ఆకర్షించు, స్వభావము కొరకు ఇతరుల నుపయోగించుకొను; వగలాడిగా నటించు. [abbr. of foll.]

vampire, n. రాత్రి సమయమున (గోరీ) సమాధినుండి బయల్వెడలి నిద్రించుచున్న వ్యక్తుల రక్తమును త్రాగెడి (సాధారణముగా మంత్రగాడు, విధర్మవాది నేరగాడు మొ.వానికి సంబంధించి) పునరుజ్జీవిత శరీరము లేదా భూతము, ఇతరులను చంపి తినువ్యక్తి; = prec. n.: (in full *~ bat*), ఒకరకపు గబ్బిలము, గుర్రముల పశువుల నిద్రించెడి వ్యక్తుల రక్తమును పీల్చెడివి; (theatr.) ఒక వ్యక్తి హఠాత్తుగా అదృశ్యమగుటకు ప్రత్యక్షమగుటకు ఉపయోగింపబడెడి రెండు స్ప్రింగు తలుపులు గల నేలమాళిగ. **vampirIC** a. [F]

vampirism, n. రక్తపాయి భూతములున్నవనెడి నమ్మకము; రక్తమును పీల్చుట (lit. & fig.).

vamplate, n. (hist.). ఈటెను పట్టుకొన్నప్పుడు చేతిని రక్షించెడి ఇనుప రేకు (బిళ్ళ).

|| **van**[1], n., v.t. 1. (Arch.) (ఊక మొ. వానిని) చెరిగెడి యంత్రము; (arch., poet.) రెక్క. 2. v.t. పెద్ద గరిటె వంటి సాధనముతో లేదా యంత్రముతో శుభ్రపరుచుట ద్వారా (ధాతువు యొక్క) గుణమును పరీక్షించు; **~nER**[1](1,2) n.; n. అట్టి పరీక్ష.

van[2], n. గమనమునందున్న సైన్యము యొక్క లేదా పయనించెడి నౌకాదళము యొక్క అగ్రదళము; యుద్ధపు సేనాముఖము; (fig.) ఉద్యమము మొ.వాని నాయకులు, as *in the ~ of civilization*.[abbr.of VANGUARD]

van[3], n., & v.t. గృహోపకరణములను లేదా ఇతర సామగ్రిని చేరవేయుటకు ఉపయోగించెడి సాధారణముగా ఆచ్ఛాదితమయిన పెద్ద వాహనము; || ప్రయాణికుల సామాన్లు వేయుటకు ఉపయోగించెడి రైలు పెట్టె (*luggage ~*), రైలుబండి రక్షకుడు (గార్డు) కూర్చుండెడి పెట్టె (*guard's ~*); (vb) సామాను బండిలో (సామాను) చేరవేయు. [abbr. of CARAVAN, cf. *bus*, *wig*].

vanadium, n. కొన్నిరకములయిన ఉక్కులను బలపరుచుటకు ఉపయోగింపబడెడి గట్టిదైన ధూసరవర్ణపు లోహమూలకము. **vanadATE**[1](3) n., **vandIC**, **vanadOUS**, aa., (chem.). [ON]

Vandal, a. & n. గాల్, స్పైన్, ఉత్తర ఆఫ్రికా, రోములను కొల్లగొట్టి అనేక గ్రంథములను కళాఖండములను నాశముచేసిన జర్మనీజాతి (వ్యక్తి); (fig., also *v~*), కళాఖండములు మొ. వానిని ఉద్దేశపూర్వకముగానో లేదా తెలియకయో నాశముచేసెడి వాడు. **~ISM**(2), **v-**, n., **VandalIC**, **v-**, a. [LL]

vandyke, n., a., & v.t. 1. (*V~*; prop. *Van Dyck*) ఫ్లెమిషు చిత్రకారుడు d. 1641, అతడు గీసిన చిత్రము; లేసు, వస్త్రము మొ. వానికి అంచును ఏర్పరిచెడి పెద్దకోను పరంపరలో ఒకొక్కటి, (*V~ cape, collar*), అట్టి అంచులుగల టోపీ, కాలరు. 2. adj. (usu. *V~*). ముఖ్యముగా వాండైక్ చిత్రికుల ననుసరించి కోసుటంచులుగల వస్త్రు శైలిలోనున్న; *V~ beard*, (కోసు తేలిన) గడ్డము; *V~ brown*, మిక్కిలి ఒత్తయిన గోధుమవర్ణము. 3. v.t. (బట్ట మొ. వానిని) కోసుటంచులుగా కత్తిరించు.

vane, n. గాలివీచెడి దిక్కునుచూపెడి సాధనము; నీటిప్రవాహాదులను తెలిపెడి దీనిబోలిన సాధనము; (also *dog-~*), గాలివీచెడి దిక్కును చూపునదిగా ఓడపై ఉపయోగింపబడెడి శంకువు లేదా ఇతర సాధనము; వాయుదిక్సూచిరెక్క, స్క్రూ, ప్రొపెల్లరు మొ.వి; సర్వేసాధనములలో కంటితో సరిగాచూచుటకుపయోగించెడిది. **vanED**[2], **~LESS**, aa.

vang, n. (naut.). ఓడ యొక్క మూడవ స్తంభములో తెరచాప కట్టుటకై యుండెడి పైకర్రనుండి ఓడ పై భాగమువరకు ఉండెడి రెండు పెద్ద పగ్గములలో ఒక్కొక్కటి. [Du.]

vanguard, n. సైన్యము మొ. వాని అగ్రదళము; (fig.) బుద్ధిమంతులు మొ. వారి ఉద్యమనాయకులు. [OF]

vanill|a, n. సువాసనగల ఒకరకపు పూలచెట్టు; (*~ a-bean*), దీనిపండు; చాకలెట్ ఐస్ క్రీమ్ మొ. వానిలో సువాసనకొరకు కలిపెడి సువాసనసారము. **~ATE**[1](3) n., **~IC** a. (chem.). [Sp.]

vanillism, n. వనిల తోటలలోని కార్మికులకు సామాన్యమయిన దురదకలిగించెడి చర్మవ్యాధి.

vanish, v.i., & n. 1. హఠాత్తుగా అదృశ్యమగు; క్రమముగా అదృశ్యమగు, మాసిపోవు; అంతరించిపోవు; (math.) సున్నయగు (*~ing fraction*; భిన్నములోని ఒక చలరాశికి ఒకానొక విలువఇచ్చినచో భిన్నమువిలువ సున్న యగునట్టి ది); (perspect.) *~ing-point*, ఒకే తలములోని సమాంతర రేఖలన్నియు కలియవీలయ్యెడి బిందువు; *~ing-line*, దత్తతలము అన్ని సమాంతర తలములను ఖండించుచు అనంతత్వము ఒద్దనుండెడి రేఖను తెలియజేసెడిది; *~ing cream*, చర్మముపై వేసి రుద్దినపుడు జాడలేకుండ పోయెడి ఆలేపనము. 2. n. (phonet.). ప్రధానధ్వని చివర అనుబంధముగా విన్పించెడి స్వల్పధ్వని (e.g. ŏŏ, ĭ, at end of ō, ā).

vanity, n. వ్యర్థత, నిస్సారత, అయథార్థత, శూన్యత, నిస్సార వస్తువు లేదా అయథార్థ వస్తువు, as *the ~ of worldly wealth, of political distinction, of human achieve-*

ments, these things are ~ or *vanities, all is* ~, *pomps* & ~ *of this wicked world, V~ Fair*, మాయాప్రపంచము (*Piligrims Progress* గ్రంథములోని అయథార్థదృశ్యవిశేషము); స్వయంసాధనాకర్షణ గుణములపై ఆధారపడిన కారణముగా కలిగిన అహంభావము, స్వాతిశయము (~ *bag, case*, అద్దము పొదరు మొ.వానిని గలిగియుండి వ్యక్తి తనకూడ తీసికొనిపోయెడిది); ఆడంబర ప్రదర్శనము; (O.T.) క్రైస్తవేతర దేవుడు, as *the vanities of the Gentiles*.

vanquish, v.t. జయించు, గెలుచు (lit. & fig.; now chiefly rhet.). ~ABLE a., ~ER[1] n.

vantage, n. = ADVANTAGE (ఇప్పుడు ముఖ్యముగా టెన్నిసులో మరియు ~-*ground* లో ఉపయోగింప బడుచున్నది COIGN *of* ~).

vapid, a. రుచిలేని, చప్పని, నిస్సారమయిన, as ~ *beer, conversation, moralizings*. vapidITY, ~NESS, nn., ~LY[2]adv. [L]

vapor|ize, -ise, v.t. & i. ఆవిరిగా మార్చు, ఆవిరిగా మార్చబడు. ~aBILITY, ~iz-ATION, ~izER[1](2), nn., ~(iz)-ABLE, aa.

vapour, n., & v.i. 1. గాలిలోని చెమ్మ(తడి), ఉదా. పొగమంచు, తేలికయిన మేఘాకృతి పదార్థము, ఉదా. పొగ, (phys.) మామూలుగా ద్రవరూపములో గాని ఘనరూపములో గాని ఉండెడి పదార్థపు వాయురూపము (cf. GAS); vaporiFEROUS, vaporiFIC, vaporiFORM, aa., vapori-METER n.; (med.) లోనికి పీల్చ ఉద్దేశింపబడిన ఆవిరి రూపమున నున్న మందు, as ~ *of iodine*; అయథార్థమైన సంగతి, అయథార్థభావన; (arch.) ఉత్ప్రగల్భము, వట్టి డంబము; || (pl., arch.) మనసు క్రుంగియుండుట, మనసు అస్థైర్యము, రోగభ్రమ; ~ISH[1] a., ~ishNESS n.; ~*bath* (also vapor-ARIUM n.), ఆవిరిస్నానము, ఆవిరిస్నానపు గది, ఆవిరిస్నానపుటుపకరణము; ~-*burner*, హైడ్రోకార్బన్ను కాంతికొరకు లేదా వేడి చేయుటకు ఆవిరిగా మార్చెడి సాధనము; ~-*engine*, ఆవిరి యంత్రము. vaporOSE[1], vaporOUS, ~Y[2], aa., vaporosITY, vaporousNESS, nn., vaporousLY[2] adv. 2. v.i. ఆవిరి వెలువడు; డంబములాడు, వ్యర్థాలాపములాడు. ~ER[1] n.

vapulation, n. (rare). కొరడాతో (దెబ్బలు) కొట్టుట. vapulatORY a. [L]

vaquero, n. (pl. ~*s*). మెక్సికోలోని లేదా అమెరికాలోని పశువుల కాపరి. [Sp.]

Varangian, n. స్కాండినేవియా సముద్రపు దొంగ, ముఖ్యముగా తొమ్మిదవ శతాబ్దపు ప్రాంతమున బాల్టిక్ సముద్రతీరప్రదేశములను కొల్లగొట్టెడివారికి సంబంధించినవాడు; ~ *guard*, కొందరు సముద్రపు దొంగలతో కూడిన Byzantine చక్రవర్తుల అంగరక్షకదళము. [med. L]

varec, n. సముద్రపు నాచు, సముద్రపు శైవలము; సముద్రపు నాచు బూడిద. [F]

variable, a. & n. 1. మార్చవీలయిన, సరిచేయవీలయిన, మలచవీలయిన, as *rod of* ~ *length, the pressure is* ~, *a word of construction*, ~ *gear* (మారెడి వేగములు కల్గునట్లుగా, ఉదా: మెల్లగా ముందుకు మరియు వేగముగా వెనుకకు వచ్చునట్లుగా అమర్చినది); మారెడి స్వభావముగల, అస్థిరమయిన, చంచలమయిన, స్థిమితములేని, as ~ *wind, mood, temper, fortune*; (astron., నక్షత్రములకు సంబంధించి) కాంతిలో లేదా పరిమాణములో నియమిత కాలములలో మారెడి, (math., పరిమాణమునకు సంబంధించి) అనిర్ధారకమయిన, చలరాశికి సంబంధించిన, భిన్న భిన్న సంఖ్యాత్మక విలువలను వహించగల; (bot., zool., జాతికి సంబంధించి) తమ జాతినుండి విడివడిన ప్రత్యేకమయినవానితో లేదా తెగతో కూడిన; (biol., జీవికి సంబంధించి) నిర్మాణములో లేదా ప్రవృత్తిలో పరిణామోన్ముఖమయిన. variaBILITY, ~NESS, nn., variabLY[2] adv. 2. n. చలరాశి, ముఖ్యముగా పరిమాణము; (naut.) (దిశ) మారెడి గాలి, (pl.) ఈశాన్య ఆగ్నేయ వ్యాపార పవనముల నడిమి ప్రాంతము.

varia lectio, n. పాఠాంతరము. [L]

variance, n. అభిప్రాయభేదము, వివాదము, తగాదా, సామరస్యము లేకుండుట, as *on that point we are at* ~ *(among ourselves), at* ~ *with the authorities, have had a slight* ~ *with him, this theory is at* ~ *with all that is known on the subject*; (law) వాదమునకు సాక్ష్యమునకు లేదా లిఖితవాఙ్మూల సాక్ష్యములకు మధ్యగల విభేదము.

variant, a. & n. 1. పేర్కొనబడిన దానినుండి లేదా తలపబడిన దానినుండి రూపము భేదము గలిగియున్న లేదా వివరముల భేదము గలిగియున్న, తమలో తామిట్లు భేదముగలిగియున్న, as *a* ~ *reading in some MSS., 40* ~ *types of pigeon*; మారెడి. 2. n. రూపాంతరము, భిన్నరూపము, వర్ణక్రమాదులు, as valet *is a* ~ *of* varlet, *difficult to choose between these* ~*s*.

variation, n. మారుట, భేదించుట, మార్పు, ముందున్నదానినుండి లేదా సాధారణ స్థితి నుండి లేదా కార్యమునుండి లేదా మొత్తము నుండి లేదా ప్రమాణమునుండి లేదా మాదిరి నుండి వేరగుట, దీని బాహుళ్యము, as *is not liable to* ~, *repeated* ~*s of temperature, is subject to a* ~ *of several degrees, estimates the* ~ *in value at 20 per cent*; (astron.) మధ్యస్థ కక్ష్యనుండి లేదా గతినుండి గ్రహాదులు మార్గమునుండి తప్పుట (*periodic, secular*, ~, కొలది కాలములో, సుదీర్ఘ కాలములో చక్కబడెడి గతిభేదము); (సూదంటురాతి ముల్లుకు సంబంధించి) = DECLINATION (~-*chart*, సమాన విభేదముగల ప్రాంతములద్వారాపోవునట్లు గీయబడిన రేఖలుగల); (biol.) స్వజాతి నుండి నిర్మాణాత్మక విభేదము లేదా ప్రవృత్త్యాత్మక విభేదము; (alg.) విచరణము, విచరణ సిద్ధాంతము, పరస్పరము మారెడి పరిమాణముల మధ్యగల సంబంధము (ఏతత్సంబంధి సిద్ధాంతము); మాదిరినుండి భేదించెడి వస్తువు, as *the scazon is a* ~ *of* or *on the ordinary iambic trimeter*, esp. (mus.) మారిన లేదా విస్తృతమయిన రూపములో పునరుక్తమయిన రాగము లేదా శ్రవణానందకర కథావిషయము. ~AL a.

varicated, a. (conch.). శంఖరంధ్రపు పై భాగమున చిహ్నము లేదా మచ్చగల. varic-ATION n.

varicell|a, n. = CHICKEN-*pox*, ఆటలమ్మ వ్యాధి. ~AR[1], ~OID, aa). [mod. L]

varicocele, n. వీర్యవాహిని సిరలు ఉబ్బుట వలన కలిగెడి కణితి (గడ్డ).

varicoloured, a. నానావర్ణములతో కూడిన; అనేకరకములయిన లేదా భిన్నములయిన రంగులకు సంబంధించి.

varicos|e, a. ఉబ్బిన రక్తనాళ సంబంధమయిన,

ఉబ్బిన రక్తనాళవ్యాధిగల, ఉబ్బిన రక్తనాళ చికిత్సకై తయారుచేయబడిన, as ~*e ulcer, vein, bandage*. ~ED^{1} a, varicosITY n.: = VARICATED. [L]

varieg|ate, v.t. రంగులలో నానావిధముచేయు, చిత్రవిచిత్రవర్ణము (రంగు) లతో క్రమ రహితపు టతుకులతో గుర్తించు; పత్రహరితము లోపించిన కారణముగా పాలిపోయిన ఆకులకు సంబంధించిన లేదా ఇట్టి ఆకులుగల చెట్లకు సంబంధించిన, as ~*ated geranium*. ~ATION n.

variety, n. 1. వైవిధ్యము, భిన్నత్వము; అసమరూపత, బహుముఖత్వము, as *was struck by the ~ of his attainments, of his conversation, of the scene, London has for me the charm of ~, cannot live without ~*. 2. భిన్నపదార్థసముదాయము, as *turned over a ~ of silks, for a ~ of reasons*; ~ *entertainment* or *show*, నాట్యములు పాటలు సాము గరిడీలు మొ. వానితో కూడిన వేడుకప్రదర్శనము; ~ *theatre*, అట్టి ప్రదర్శనాదులిచ్చెడి శాల. 3. స్వజాతినుండి కొన్ని సామ్యగుణము లందు భేదించిన వస్తువర్గపు మాదిరి, భాగము. 4. (biol.). శాశ్వతత్వ సామర్థ్యము గల కొన్ని సామాన్యగుణములు గల విధమునుండి వేరగుచు సాధారణముగా తాను చెందిన జాతి దానితో ఫలవంతమునొందెడి ప్రత్యేకమయినది లేదా సమూహము, ఉపజాతి, as *climatic* ~ (వాతావరణప్రభావము వలన ఉత్పన్నమయిన), *geographical* ~ (నిర్దిష్ట స్థలపు హద్దులలో నున్న). varietAL a., varietalLY^{2} adv.

variform, a. వివిధ రూపములు గల.

varioll|a, n మసూరి, స్ఫోటకము, పెద్దమ్మవారు ~AR^{1}, varioliC, ~OUS, aa. [med. L]

variolation, n. స్ఫోటకపు రసితో టీకాలు వేయుట, మసూరి కావరణము.

vari|ole, n. (zool., bot.). స్ఫోటకపు గుర్తు వంటి గుంట. ~olATE^{2}, ~olated, aa.

variol|ite, n. స్ఫోటకపు పొక్కు (గుల్ల)వంటి ఆకృతిని కల్గించెడి సంగ్రథిత నిర్మాణముగల రాయి. ~itIC a.

varioloid, a. & n. 1. స్ఫోటకమువంటి. 2. n. తేలికగాపోసిన స్ఫోటకము.

variometer, n. (electr.). విద్యుదావృత్తిలో ప్రేరకత్వమును పలువిధములుగా మార్చెడి సాధనము.

variorum, a. & n. 1. వివిధ వ్యాఖ్యాతల వివరణములతోనున్న, as *a ~ (edition of) Horace*. 2. n. వివిధ వ్యాఖ్యాతల వివరణములతోనున్న గ్రంథప్రతి.

various, a. విభిన్నమయిన, వేరయిన, as *the modes of procedure were ~, types so ~ as to defy classification*; పలు, పెక్కు, అనేకమయిన, as *came across ~ people, for ~ reasons*. ~LY^{2} adv., ~NESS n. (rare). [L]

varix, n. (pl. *varices*). (Path.) సిరల లేదా ఇతర రక్తనాళములు మొ. వాని ఉబ్బువ్యాధి, ఇట్లుబ్బిన సిర లేదా రక్తనాళము; (conch.) ఏకకవాటశంఖపు వలయములకు అడ్డముగాఉన్న పై అంచులలో ఒకొక్కటి. [L]

varlet, n. (Hist.). యోధునియొద్దనుండెడి మధ్యయుగపు పరిచారకుడు; (arch., esp. joc.) నౌకరు, దుష్టుడు, పోకిరి.

varmint, n. (vulg., joc.). దుర్మార్గమయిన (తుంటరియయి) లేదా అపకీర్తికరమయిన వ్యక్తి లేదా జంతువు; (hunt. sl.) నక్క.

varnish, n., v.t. 1. వార్నిషు, కొయ్య, లోహము మొ. వానికి వాని ఉపరితలము ప్రకాశవంతపారదర్శకముగా చేయుటకు గాను పూసెడి బంక (జిగురు) పదార్థము; కుండలు మొ. వానిమీద మెరుపు; కృత్రిమమయిన లేదా సహజమయిన నునుపు తోడి మెరుపు; ప్రవర్తనలోని పై మెరుపు; చెడు ప్రవర్తన మొ. వానిని కనబడనీయకుండ పైకి కనిపించెడి అనుకూలాకృతి, గోడలు మొ. వానికి (తెల్లగానుండుటకై) వేయు సున్నపు నీళ్ళు మొ.వి; ~-*tree*, వార్నిషునిచ్చునట్టి చెట్లరకములు. 2. v.t. కొయ్య, చిత్రము మొ. వానికి (fig. నడత, వ్యక్తి, కార్యము మొ. వానికి) వార్నిషుపూయు, మెరుపుకలుగ జేయు; ~*ing-day*, చిత్రప్రదర్శకులు ప్రేలాడదీయబడిన చిత్రములకు తుదిమెరుగులు దిద్దెడి లేదా వార్నిషు పట్టించెడి ప్రదర్శన ప్రారంభదివసమునకు పూర్వపు రోజు.

‖**varsal**, a. (colloq., now rare). = UNIVERSAL.

varsity, n. (colloq.). విశ్వవిద్యాలయములు, విశ్వకళాపరిషత్తు (often attrib., as *the ~ boat*).

varsovienne, n. పోలండుదేశ నృత్యమును పోలిన నాట్యము(నకు అనుగుణమయిన సంగీతము).

varus^{1}, n. కాళ్ళయందు లేదా చేతులయందు వంపుతోకూడిన అంగవైకల్యము; దొడ్డికాళ్ళవాడు. [L]

varus^{2}, n. = ACNE. [L]

var|y, v.t. & i. మార్చు, వేరుచేయు, మార్పుచేయు, వేర్పరుచు, as *can ~y the* (దిక్కు, వైపు మొ. వానిని సంబంధించి) *pressure at will, seldom ~ies the routine, ~ies the treatment according to circumstance, never ~ies his style, style is not sufficiently ~ied, a ~ied scene*; (mus.) (చరణమును) మార్చిమార్చిపాడు; make VARIATIONS *of* (theme); మారు, వేరగు, భిన్నరీతులలోనుండు, as *he, his mood, ~ies from day today, climate ~ies, tried with ~ying success, ~ies from the type, opinions ~y on this point*; ~*y (directly) as, ~y inversely as*, నిష్పత్తిలో పెరుగు, తరుగు లేదా పెరుగుదల కనురూపముగా పెరుగు, తరుగు, as *attraction of bodies ~ies (directly) as their masses & inversely as the square of their distances, A ~ies as* (symbol ∝) *B, A ~ies as B & C jointly* (as their product).

vas, n. (anat.; pl. *vasa*). గొట్టము, నాళము, as ~ *deferens*, వీర్యవాహిని (వృషణములనుండి రేతస్ఖలనము గావించెడి నాళము). vasAL a., ~ECTOMY n. [L]

vascular, a. రక్తము మొ.వానిని తీసికొని పోయెడి నాళములకు సంబంధించిన, రక్తనాళికామయమయిన, as ~ *functions, tissue*, ~ *system*, రక్తప్రసార పద్ధతి, నాళీపద్ధతి, ~ *plants*. ~ITY, ~IZATION, nn., ~IZE(3) v.t., ~LY^{2} adv. [mod. L]

vasculose, n. & a. వృక్షకతంతువుల ముఖ్యపదార్థము; (adj.) = prec.

vasculum, n. (pl. *-la*). నమూనాలను సేకరించుట కుపయోగించెడి వృక్షశాస్త్రవేత్తయొక్క (సాధారణముగా తగరపు) డబ్బి; (anat.) సన్ననాళము, శిశ్నము. [L]

vase, n. అనేక ప్రయోజనముల కొరకు ఉపయోగింపబడెడి ప్రధానముగా అలంకారార్థము ఉపయోగింపబడెడి కాల్చిన మట్టి

పాత్ర లేదా ఇతర పదార్థములతో చేసిన పాత్ర, as *flower-~*, పూలకుండీ; సాధారణముగా ద్వార స్తంభాదులను అలంకరించుటకు ఉపయోగించెడి చలువరాయి మొ. వానితో చేయబడిన, సాధారణముగా శిల్పములు చెక్కిన పాత్ర; *~-painting*, ముఖ్యముగా ప్రాచీన గ్రీకుల యందు గల రంగుల తోడి పాత్రాలంకరణము, దీని దృష్టాంతము. ~FUL n. [F]

vaseline, n. వేసలిన్, పెట్రోలియమ్‌నుండి తయారైన లేపనాదులకై ఉపయోగించబడెడి జిడ్డుపదార్థము. [P]

vasi-, vaso-, comb forms of VAS, as: *vasi-form*, నాళాకారమయిన; *vaso-constrictor, -dilator, -motor*, aa. & nn., రక్తనాళములను అదుమునట్టి, ఉబ్బించునట్టి (నరము, మందు); *vasosensory*, రక్తనాళములకు సంవేదనకలిగించునట్టి, వాహికాసంవేదకమయిన.

vassal, n. (Hist.) భూస్వామ్యము ద్వారా భూమినందిన పాళెగాడు, (*great, rear, ~*, రాజునకు ప్రత్యక్షముగా పాళెగాడై నవాడు, పాళెగానికి పాళెగాడు; (rhet.) బానిస, వినయముతో కూడిన ఆశ్రితుడు.

vassal|age, n. (Hist.) పాళెగానితనము, పాళెగాని ధర్మములు, పాళెగాని సేవ; దాస్యము, పరాధీనత; పాళెగాని క్రింది భూమి; (rare; also ~Ry n.), గుమిగా పాళెగాండ్రు.

vast, a. & n. **1.** అపరిమేయమయిన, అత్యంతమయిన, విస్తారమయిన, మిక్కిలి పెద్దదయిన, మిక్కిలి గొప్పదయిన, as *a ~ expanse of water, ~ plains, shook his ~ frame, a ~ multitude, scheme*; (colloq.) *gave him ~ satisfaction, makes a ~ difference*. ~LY² adv. (esp. colloq.), ~NESS n. **2.** n. (poet., rhet.). విస్తృత ప్రదేశము, as *the ~ of ocean, of heaven*.

vat, n. & v t. **1.** ముఖ్యముగా ద్రవములను వహించెడి లేదా ఉత్పత్తిలోనున్న ద్రవములను వహించెడి పెద్ద తొట్టి, as *fermenting, tan, - ~*. ~FUL n. **2.** v.t. తొట్టిలో ఉంచు, తొట్టిలో సంస్కరించు.

vatican, n. రోములో వాటికన్ కొండ (గుట్ట) పైనున్న పోపు ప్రాసాదము మరియు అధికార నివాసము; (fig.) పోపు ప్రభుత్వము; *~ Council*, అధికారికముగా మాటలాడునప్పుడు పోపు అమోఘత్వమును ప్రకటించెడి 1869-70 లో జరుపబడిన అఖిల క్రైస్తవ మహాసభ. ~ISM(3), ~IST(2), nn. [L]

vaticin|ate, v t. జోస్యముచెప్పు. ~ATION, ~atOR, nn.

vaudeville, n. || నృత్యగానములతో కూడిన నాటిక; నానావిషయములతో కూడిన వినోదము; బహుళప్రచారము నందిన ఫ్రెంచి గీతము; (hist.) ఉల్లాసపు పాట. ముఖ్యముగా నార్మండీలోని Vau de Vire లో 1418 లో జన్మించిన O. Basselin కవి విరచితములయిన పాటలలో ఒకటి. ~IST(3) n. [F]

Vaudois¹, a. & n. (pl same). స్విడ్జర్లండులోని Vaud ప్రాంత వాసులు స్విడ్జర్లండులోని Vaud మాండలికము. [F]

Vaudois², a. & n. (pl. same). Waldences సభ్యుడు. [F]

vaudoo. See VOODOO.

vault¹, n., & v.t. **1.** (Archit.) విలువంపైన సరంబి, ధనురాకారము, ధనురాకృతి పరంపరలు; ధనురాకృతివంటి ఆచ్ఛాదనము, as *the ~ of heaven*; విలువంపు కప్పుగల గది; నేలమాళిగ; భూగర్భగృహము (*wine-~* etc.), చర్చిక్రింద లేదా శ్మశానము మొ. వానిలో పాతిపెట్టుటకు ఉపయోగించెడి గది (*family ~*); (anat.) వలభి, విలువంపుగా నుండు కప్పు. **2.** v.t. విలువంపు కప్పు(ల)ను అమర్చు, అట్టి ఆకృతి కల్పించు. ~-ING¹(6) n.

vault², v.i. & t.; & n. **1.** ముఖ్యముగా హస్తము(ల)పై ఆనుకొని లేదా గడ సాయముతో గెంతు, దుముకు, ఎగిరిగెంతు, as *~ over the gate, from the saddle, upon a horse*, ఇట్లు (గేటు మొ. వానిపై నుండి) ఎగిరి దుముకు; *~ing-horse*, లంఘనాభ్యాసము కొరకుగా వాడబడు కొయ్యగుర్రము. ~ER¹ n **2.** n. ఇట్లు నిర్వహింపబడ్డ గంతు, వాలుమొగ్గ.

vaunt, v.i. & t., & n. **1.** గప్పాలుకొట్టు(కొను), ఆత్మస్తుతి చేసికొను, డాబులుపలుకు. **2.** n. బడాయి, డాబు, డంబము, ఆత్మస్తుతి. ~ER¹ n., ~ingLY² adv.

vaunt-courier, n. = AVANT COURIER.

vavasory, n. (hist.). పాళెగాని స్వామ్యము, పాళెగాని భూములు. [OF]

vavasour, n. (hist.). తనక్రింద పాళెగాండ్రను కలిగి ప్రభువునొద్ద పాళెగాడుగా నున్నవాడు.

've, colloq. abbr. *have* సంక్షిప్తరూపము. *I, we, you, they, & who* లకు అనుబంధింపబడును (*I've* etc.).

veal, n. ఆహారముగా దూడమాంసము. as *~cutlet*; ~Y² a., దూడమాంసమువంటి; *(colloq.) అపరిపక్వమయిన.

vector, n., & v.t. **1.** సదిశ, నిర్ణీతస్థానము లేకుండ నిర్ణీత దైర్ఘ్యదిశనున్నట్లు ఊహింపబడ్డ రేఖ, చోటులో ఒక బిందువునుండి మరియొక బిందువునకు సాపేక్షముగా నిశ్చయించెడి స్థానముగల పరిమాణము (*~ quantity*, సదిశచే రూపితమయినది); రోగవాహకము, అంటువ్యాధి వాహకము; RADIUS ~. vectorIAL a. **2.** v.t. (ఎగిరెడి విమానమును) కావలసినచోటికినడుపు. [L]

Veda, n. (Also in pl.). ప్రాచీన సంస్కృతమున వ్రాయబడ్డ పురాతనార్ష పవిత్రగ్రంథములు (ఋక్, సామ, యజుర్, అధర్వణ వేదములు), వేదము. VedIC a. [Skr.]

Vedant|a, n. వేదములపై ఆధారపడ్డ హిందూ వేదాంతము, వేదాంతము. ~IC a., ~IST(3) n. [Skr.]

Vedda, n. సింహళారణ్యములలో నివసించెడి ఆదిమజాతి సభ్యుడు. [Sinhalese.]

vedette, vi-, n. ముఖ్యసేనకు స్వల్పదూరమునందు కొద్దిమంది సిపాయిలనుంచు తావునకు ముందుగా నుంచబడ్డ గుర్రమెక్కిన కావలివాడు. [F]

veer¹, v.t. (naut.). (త్రాడు మొ. వానిని) వదులుచేయు, సడలించు; *~ & haul*, (త్రాడు మొ. వానిని) పర్యాయముగా సడలించు.

veer², v.i. & t., & n. **1.** (గాలివీచు) దిక్కుమారు, మార్చు (cf. BACK²); (naut.) = WEAR³; (fig.) మనసు మార్చుకొను, అభిప్రాయమును లేదా నడవడిని లేదా భాషను మార్చు(కొను). ~ingLY² adv. **2.** n. దిక్కుమార్పు, గుండ్రముగ తిరుగుట. [F]

vega¹, n. స్పైన్ లేదా క్యూబాలోని పల్లపు చిత్తడినేల; క్యూబా పొగాకు పొలము. [Sp.]

Vega², n. లైరతారామండలములోని ప్రకాశవత్తమ నక్షత్రము. [Sp. or med. L]

vegetable, a. & n. **1.** మొక్కల (స్వభావమున) కు సంబంధించిన, మొక్కలనుండి నిష్పన్నమయిన, మొక్కలతో కూడిన, శాక సంబంధమయిన, as *~ colic* (పచ్చికాయలు

ఉపయోగించుటవలన కలిగినది), IVORY, *jelly* (=PECTIN), KINGDOM, MARROW, *naphtha, oyster* (=SALSIFY), *physiology*, SPONGE[1]. vegetaBILITY n. 2. n. కూరమొక్క e.g. cabage, potato, turnip, bean (freq. attrib., as ~ *diet, soup*).

veget|al, a. & n. 1. మొక్కల (స్వభావమునకు) సంబంధించిన. 2. n. మొక్క, శాకము. ~alITY n. [med. L]

vegetarian, n. శాకాహారి, మాంసమును తినక (కోడిగ్రుడ్లను తిన్నను తినకపోయినను) కందమూల ఫలాదులను తినువాడు; attrib., as ~*diet, principles*. ~ISM n.

vegetat|e, v.i. మొక్కవలె పెరుగు, మొక్కల వలె వర్తిల్లు; (fig.) సోమరిగా జీవించు, మార్పు లేని జీవితమును గడపు. ~IVE a., ~iveLY[2] adv., ~iveNESS n. [L]

vegetation, n. మొక్కలవలె పెరుగుట (lit., & fig.); మొక్కల సమూహము, వృక్షక జీవితము, as *luxuriant* ~, *no sign of* ~ *for miles round*; (path.) దేహముపై గల గ్రంథి. [med.L]

vehement, a. తీవ్రానుభూతిని కన్పరిచెడి, తీవ్రానుభూతిజన్యమైన, ఉద్రేకమయిన, తీవ్రమయిన, as *a* ~ *desire, protest, man of* ~ *character*; గొప్ప శక్తితో వర్తిల్లెడి, ప్రచండమయిన, తీవ్రమయిన, as *a* ~ *wind, onset*. vehemENCE n., ~LY[2] adv. [F]

vehicle, n. నేలపై పోయెడి వాహనము; రంగులు మందులు మొ. వానికి మధ్యవర్తిగా ఉపయోగింపబడెడి ద్రవము మొ.వి; ఆలోచనకు (తలపు) లేదా అనుభూతికి లేదా పనికి మధ్యవర్తిగా ఉపయోగింపబడెడి వస్తువు, వ్యక్తి, as *used the pulpit, the press, as a* ~ *for his political opinions, will not be used as the* ~ *of your resentment*. vehiculAR[1] a. [F]

vehmgericht, n. ముఖ్యముగా Westphaliaలో 14, 15 శతాబ్దాలలో రహస్యరాత్రి సమావేశాలలో ఘోరాపరాధములను విచారించెడి అక్రమ ప్రత్యేక న్యాయస్థానములుగల జర్మను విధానము; ఇట్టి ప్రత్యేక న్యాయస్థానము. vehmIC a.

veil, n., & v.t. 1. స్త్రీల మేల్ముసుగు, స్త్రీల ముసుగు, ధూళి ఎండ మొ. వానినుండి రక్షించుకొనుటకై ముఖాచ్ఛాదనముగా ఉపయోగించెడి పారదర్శకమయిన పల్చని గుడ్డ మొ. వాని ముక్క, as *raised, dropped, her* ~ (ముఖమును అనాచ్ఛాదనమొనర్చెడి, ఆచ్ఛాదన మొనర్చెడి); *took the* ~, క్రైస్తవ సన్యాసిని అయ్యెను; తెర (*the* ~ *of the temple*; *beyond the* ~, మరణానంతరపు అజ్ఞాత స్థితిలో); (fig.) మారు రూపము, నెపము, సాకు, as *under the* ~ *of religion*; *draw a* ~ *over*, ప్రస్తావింపమాను లేదా ఆహ్వానింపమాను; పశువుల కాపర్ల రుమాలు; (bot. zool.) = VELUM; రొంప మొ. వానివలన కల్గిన లేదా సహజముగా కల్గిన బొంగురు గొంతు (స్వరము). ~ING[1](3) n., ~LESS a. 2. v.t. మేల్ముసుగుతో (తన ముఖమును) ఆచ్ఛాదించుకొను, కప్పుకొను; (fig.) కొలదిగా మరుగుపరుచు, దాచు, ముసుగువేయు, as ~*ed resentment*.

vein, n., & v.t. 1. సిర, జీర్ణ భాగరూపమున నున్న ఆహారరసమునుండియు ధాతుపోషణ కాలమున రసధాతువునుండియు స్వాభావికముగనే మలినము చెందినట్టి రక్తమును గుండెకు కొనిపోయెడి నీలము నలుపురంగుగల అశుద్ధరక్తనాళము (cf. ARTERY; *pulmonary* ~*s*, పుప్పుసనిరలు, ప్రాణవాయుమయ రక్తమును ఊపిరితిత్తులనుండి గుండె ఎడమభాగమునకు కొనివచ్చెడి సిరలు; *systemic* ~*s*, వ్యాపక సిరలు, శరీర వివిధ భాగములనుండి సిరారక్తమును గుండె కుడి భాగమునకు చేర్చెడివి); (pop) రక్తనాళము; (entom., bot.) పురుగు రెక్క మొక్క లేదా ఆకుయొక్క పర్చువు, ఈనె; (geol., mining) సిర, నిక్షిప్త పదార్థముతో నింపబడిన శిలావివరము (~ *stone*, =GANGUE); కొయ్య చలువరాయి మొ. వానిలోని భిన్నవర్ణపు చార, గీర; విలక్షణశీలము లేదా ధోరణి, మనోవైఖరి, as *was of an imaginative* ~, *said in a humorous* ~, *other remarks in the same* ~, *on in the* ~ *for high play, am not in (the)* ~ *just now*. ~LESS, ~LIKE, ~Y[2], aa., ~LET n. 2. v.t. సిర(ల)చే (వలె) (esp. in p.p.) నింపు లేదా అచ్ఛాదించు. ~AGE(1), ~ING[1](6), nn.

velamen (pl. *-mina*), ***velamentum*** (pl. *-ta*), nn. ముఖ్యముగా మెదడుకు సంబంధించిన ఆచ్ఛాదించెడి (ఉపస్తరి) పల్చని పొర. [L]

velar, a. కంఠ్యమైన, మృదుతాలు సంబంధమయిన, as ~ *gutturals*; మృదుతాలు సాహాయ్యముచే ఉత్పన్నములయిన ధ్వనులు, v(e.g. gw, kw). [L]

veld, n. దక్షిణ ఆఫ్రికాలోని సాగుచేయబడని అడవిగాని మైదానము, బయలు. [Du.]

velitation, n. (arch.). చిన్ని జగడము, స్వల్ప సంఘర్షణ, వివాదము. [L]

velite, n. (Rom. ant.). తేలిక ఆయుధములతో కూడిన సైనికుడు.

velleity, n. కార్యరూపము ధరించని నీచేచ్ఛాశక్తి (నీచమయిన ఇచ్ఛాశక్తి). [med. L]

vellic|ate, v.t. & i. (rare). తటాలునలాగు, తటాలున ఈడ్చు. ~ATION n., ~at; IVE a.

vellum, n. మొట్టమొదట దూడ చర్మముతో తయారు చేయబడిన పల్చని తోలుకాగితము, దీనిపై వ్రాయబడిన వ్రాతప్రతి; ~ *paper*, (తోలుకాగితము ననుకరించెడి). ~Y[2] a.

veloce, adv. (mus.). మిక్కిలి వేగముతో, అత్యంత శీఘ్రతతో. [It.]

velociped|e, n. త్రొక్కుడు బండి (ఇప్పుడు ముఖ్యముగా ప్రాత వాహనములకు, e.g. hobby ఈ శబ్ద ముపయుక్తము). ~IST(3) n. [F]

velocity, n. వేగము, సాధారణముగా జడ వస్తువుల చలనవేగము, as *uniform* ~; (mech.) నిర్దిష్ట దిశలోని వేగము; *initial* ~, ఆదిమ వేగము, తొలి వేగము; *muzzle* ~, తుపాకినుండి వెలువడు గుండు ప్రారంభ వేగము. velociMETER n.

velours, n. టోపి మొ.వానికి వాడబడు ఒక రకపు రోమపు ముఖమలు.

veloutine, n. ఒకరకపు దారపుబట్ట, ఒకరకమయిన ముస్తాబు పొడరు. [F]

velum, n. (anat., bot., zool.; pl. *-la*). మృదుతాలువు, పలుచని పొర, పలుచని పొర గల ఆచ్ఛాదనము, ముసుగు. [L]

velure, n., & v.t. ముఖమలు బట్ట లేదా అట్టి వస్త్రము; పట్టుటోపీని తుడుచుటకు ఉపయోగించెడి ముఖమలు దిండు లేదా తదితరమయిన దిండు; (vb.) ముఖమలు గుడ్డతో లేదా అట్టి గుడ్డతో తుడుచు. [OF]

velutinous, a. (bot., entom.). ముఖమలుతో చేసిన, ముఖమలువంటి, మెత్తని. [med. L]

velveret, n. నాసిరకపు ముఖ్మలు వస్త్రము.

velvet, n. & a. 1. ముఖ్మలుగుడ్డ, పూర్తిగా పట్టుతో (*silk* ~), పట్టునూలు కల నేతతో (*cotton* ~) తయారగు ఒకవైపు బొంత లేగియుండు వస్త్రము (*terry* ~, బొంత లేగియుండు వైపు కత్తిరింపబడనిది); దుప్పి కొమ్మును కప్పియుంచెడి రోమములు గల చర్మము; (transf.) లాభము; *on* ~, అనుకూలమగు లేదా అభ్యుదయమగు స్థితిలో (నున్న); ~ *pile,* ముఖ్మలు వంటి బొంత నేతవస్త్రము. 2. adj. ముఖ్మల్ సంబంధమయిన, ముఖ్మలు వలె మెత్తనయిన (తరుచుగా జంతువృక్షముల పేర్లలో, as ~ *ant, osier*); ~ *glove,* కాఠిన్యమును కప్పియుంచెడి బహిర్మార్దవము (*with an iron hand in a* ~ *glove*); ~ *paw,* పిల్లికి సంబంధించిన, (fig.) క్రూరత్వాదులకు సంబంధించి (వానిని) మృదురీతితో కప్పియుంచెడి; ~ *tread,* మృదువయిన. ~ED², ~Y², aa.

velveteen, n. బొంత ముఖ్మలును పోలునట్లు నేసిన నూలువస్త్రము; పట్టు మరియు నూలు కలిపి నేసిన ఒకరకపు ముఖ్మలు; || (pl. trans.) వేటజంతు పోషకుడు.

velveting, n. ముఖ్మలు వస్త్రములు; ముఖ్మలు మీది నూగు (రోమము).

venal, a. (వ్యక్తికి సంబంధించి) కొనవీలయిన, పలుకుబడిని లేదా సేవలను అమ్ముటకు నీచాభిప్రాయములకై నియమములను విసర్జించుటకు సిద్ధపడెడి; (ప్రవర్తన మొ. వానికి సంబంధించి) పుణ్యపురుష స్వభావముగల. venalITY n., ~LY² adv. [L]

venation, n. ఆకుపురుగు రెక్క మొ. వానిపై గల ఈనెల అమరిక. ~AL a. [L]

vend, v.t. అమ్ము, విక్రయించు (now chiefly legal, ~EE, vendOR, nn.); (చిల్లర సామాన్లను) అమ్మజూపు. (-) vendER¹ n.; *~*ing machine,* SLOT¹- యంత్రము. ~IBILITY n., ~IBLE a., ~ibLY² adv. [F]

vendace, n. బ్రిటను మరియు యూరపు ఖండపు సరసులలో కన్పించెడి నాజూకైన చిన్నచేప.

Vendean, a. & n. పశ్చిమ ఫ్రాన్సుకు చెందిన Vendee కి చెందిన (నివాసి); 1793-5 లోని ~ royalist party కి చెందిన (సభ్యుడు).

vendetta, n. కీడుచేయబడిన లేదా హత్యచేయబడిన కుటుంబమునకు చెందిన మనుష్యుడు అపరాధిపై లేదా అతని కుటుంబముపై ప్రతీకారము తీర్చుకొనగోరి యొనర్చెడి వంశకలహము, Corsica మొ. వానిలో వ్యాప్తిలోనున్న ఇట్టి అభ్యాసము. [It.]

veneer, v.t., & n. 1. (కలపసామాను మొ. వానిని) నాణ్యమైన పల్చని కొయ్య (పలక మొ. వాని)తో ఆచ్ఛాదించు,కప్పు; (కుండలు మొ. వానికి) మెరుగు పూతపూయు; (fig.) (ప్రవర్తన మొ. వానికి) బాహ్యాశిష్టాచార సభ్యతక్రింద కప్పివేయు. 2. n. పల్చని పైపూత, మెరుగు పూతపూయుట (lit. & fig.); ~-*moth,* పైపూత పూసినట్లుండెడి చిమ్మటపురుగు.

venepuncture, n. (med.). రక్తముతీయుటకు లేదా రక్తనాళములోనికి మందెక్కించుటకు చర్మము క్రింది అవయవములకు మందెక్కించుటకు ఉపయోగించెడి సూదితోచేసెడి సిరారంధ్రము, సిరావేధ.

vener|able, a. శీలము, వయస్సు, సాంగత్యము మొ. వానిచే గౌరవింపదగిన, పూజింపదగిన, as ~*able priest, relics, beard, ruins, Bede.* ~aBILITY, ~able-NESS, nn., ~abLY² adv.

venerat|e, v.t. గౌరవించు; భక్తియుంచు, పూజించు, ~OR n.

veneration, n. అధికార గౌరవము, ప్రగాఢ భక్తి; (phren., often joc.) భక్త్యను భూతిని చూపెడి శక్తి, as *organ, bump, of* ~.

venere|al, a. సంభోగ సంబంధమయిన, as ~*al desire*; ~*al disease,* సుఖవ్యాధి, సంభోగముద్వారా సంక్రమించిన వ్యాధి; ~*al remedies* (సుఖవ్యాధికొరకు). ~o-LOGIST, ~oLOGY, nn. [L]

venery¹, n. (arch.). వేట.

venery², n. (arch.). రతిలోలత.

venesect, v.t. & i., **venesection,** n. = PHLEBOTOMIZE, PHLEBOTOMY.

Venetian, a. & n. 1. వెనిసు నగర సంబంధమయిన; ~ *blind,* కాంతిప్రవేశ నిష్క్రమణములకు వీలుగా కదల్పవీలయిన కిటికీ కొయ్య తెర; ~ *carpet,* చారల తివాచీ; ~ (= FRENCH) *chalk*; ~ *glass,* వెనిసులో లేదా వెనిసు దగ్గర తయారైన గాజు సామాను, (also *Venice glass*) విషసంసర్గముచే ఇది పగులునందురు; ~ *lace,* వెనిసు లేసు; ~ *mast,* వీధుల అలంకరణముల కొరకు ఉపయోగింపబడెడి మరచుట్టు వలె చిత్రితమయిన స్తంభము; ~ (కృత్రకమైన గట్టి) *pearl*; ~ *window,* (మూడు విడివిడి తలుపులుండెడి). 2. n. వెనిసువాసి; (usu. *v*~), ఒకరకమయిన కిటికీ తెర; venetian-ED² a., (pl.) దీని కిటికీ రెక్కలను పట్టి యుంచెడి ఒకరకపు టేపు.

vengeance, n. ప్రతిహింస, ప్రత్యపకారము, పగ తీర్చుకొనుట, as *will exact ample* ~, *took a bloody* ~ *on the murderer* or *for the murder of his children, you lay yourself open to his* ~; *with a* ~, అనుకొన్నదానికంటె లేదా కోరుకొన్నదాని కంటె అధికతరమయిన, పదము(ల) సంపూర్ణార్థములో మరియు తప్పులేకుండగ, as *this is punctuality with a* ~.

vengeful, a. ప్రతీకారము తీర్చుకొనుట కిష్టపడెడి, పగ తీర్చుకొనెడి. ~LY² adv., ~NESS n.

venial, a. (పాపము లేదా దోషమునకు సంబంధించి) క్షమింపదగిన, క్షంతవ్యమయిన, క్షమార్హమయిన, మిక్కిలితప్పుగాని, ఘోరాపరాధము గాని, (theol.) అమర్త్యమయిన. venialITY, ~NESS, nn., ~LY² adv.

Venice, n. (attrib.). వెనిసు నగరము, వెనిసు నగర సంబంధమయిన, ~ (= VENETIAN) *glass*; ~ *treacle,* = THERIAC.

venire (facias), n. (law). జూరీని పిలువ షరీఫ్ నకిచ్చెడి ఆజ్ఞాపత్రము. [L]

venison, n. ఆహారముగా లేడి మాంసము.

Venite, n. ప్రాతనిబంధన గ్రంథమున 95 వ కీర్తన(కు ఒనర్చిన సంగీతపు కూర్పు). [L]

venom, n. విషము, పాము తేలు మొ.వాని విషద్రవము మరియు ఇది కరచుట ద్వారా లేదా కుట్టుట ద్వారా బాధితుని యందు ప్రవేశపెట్టబడును; (fig.) ద్వేషానుభూతి, వాక్పారుష్యము, దుష్ప్రవర్తన. ~ED², ~OUS, aa., ~ousLY² adv., ~ous-NESS n.

venosity, n. అవయవము మొ.వానిలోని సిరారక్తాధికత; శ్వాసకోశములో రక్తమునకు తగినంత ప్రాణవాయువు లభ్యముకాక ధమనులలోనికి కూడ చెడు రక్తము చేరుట.

venous, -ose, aa. (anat., zool., bot.). సిరాసంబంధమైన, సిరాపూర్ణమయిన, సిరలతోగల, as ~ (opp. to arterial) *blood,*

~ *congestion*, అవయవాదులలో చెడు రక్తము అధికముగా చేరుట. venousLY² adv.

vent¹, n., & v.t. & i. **1.** నిర్బద్ధప్రదేశము నుండి బయటికి లేదా లోనికి మార్గ మునిచ్చెడి రంధ్రము లేదా బీట, ఉదా. తుపాకి సం. రంధ్రము, సంగీతవాద్యములో వేళ్ళనుబెట్టి వాయించెడి బెజ్జము, (also ventAGE n.), పొగ గూడులో పొగ పోయెడి రంధ్రము = ~-*faucet*; జంతువుల ముడ్డి; (fig.) బహిర్మార్గము, స్వేచ్ఛామార్గము, as *gave* ~ *to his indignation, inpatience found a* ~; ‖ ఉద్రాదుల బయటికి వచ్చుట (see vb); ~ *faucet*, పీపా మొ.వానికి రంధ్రము చేసెడి బిరడా: ~-*hole*, ~; ~-*peg*; పీపా రంధ్రము మూయు కొయ్య చీల, = ~-*faucet*; ~-*plug*, తుపాకి రంధ్రము మూయుటకు పెట్టెడి బిరడా, also = ~-*peg*, (1st sense), ~LESS a. **2.** vb. (తుపాకి పీపా మొ.వానికి) రంధ్రము చేయు; బహిర్గతము చేయు, స్వేచ్ఛగా ప్రకటించు, as ~*ed his disgust in an epigram, with a snort, on the office -boy*; ‖ (ఉద్రము లేదా నీటను నేలను ఉండెడి ఒకరకపు ప్రాణి) ఊపిరికై ఉపరితలమునకు వచ్చు.

vent², n. దుస్తులో ముఖ్యముగా కోటు వెనుక భాగమున ఉండు చీలిక; (obs.) = CRENEL.

venter, n. (Anat.) ఉదరము, కడుపు, కంఠము యొక్క లేదా ఎముక యొక్క ఉబ్బిన లేదా నడుముకు వంగిన భాగము; (law) గర్భాశయము, తల్లి, అమ్మ, as *a son by, the son of, another* ~. [AF]

ventiduct, n. (archit.). వాయుమార్గము, ముఖ్యముగా భూమిలోపలి వాయుమార్గము.

ventil, n. సంగీతోపకరణములోని కవాటము; ఆర్గాను వాద్యములో గాలిని నియంత్రించెడి మూత. [G]

ventil|ate, v.t. (గది మొ.వానిలో) స్వేచ్ఛగా గాలిని ప్రసరింపజేయు; (రక్తమును) ప్రాణ వాయువుతో శుద్ధిచేయు; ప్రజాభిప్రాయము నకు మరియు ప్రజాచర్చకు (ప్రశ్న, విషయము, బాధ మొ., వానిని) నివేదించు. ~-ATION, ~atOR, (వాయు ప్రసార సాధనము), nn., ~atIVE a.

ventral, a. & n. (zool., bot.). ఉదరసంబంధమైన, ఔదర్యమైన, కడుపునకు చెందిన; కడుపుపై నున్న (opp. DORSAL); ~ (*fin*), కడుపుక్రింది రెండు రెక్కలలో ఒకటి. ~LY² adv.

ventre a terre, adv. సంపూర్ణ వేగముతో (lit. కడుపు నేలను తాకునట్లుగా). [F]

ventricle, n. (anat.). కోష్ఠము, చిన్న అర, శరీరములోని గుంట, బోలు భాగము లేదా బోలు అవయవము, as ~*s of the brain, right, left,* ~ (*of the heart*). ventriculAR¹, ventriculOUS, aa.

ventricose, -ous, aa. ఉబికెడి కడుపుగల; (bot.) ఉబ్బిన.

ventriloqu|ism, n. మాటలాడెడి వ్యక్తినుండి కాక వేరొక చోటునుండి కంఠస్వరము విన బడు రీతిలో మాటలాడెడి పని, కళ. ~-IST(1), ~Y¹, nn., ventriloquiAL, ~-istIC, ~OUS, aa., ~IZE(2) v.i. [LL]

ventro-, comb. form of VENTER, as ~ *dorsal*, కడుపునుండి వీపువరకు వ్యాప్తి నందియున్న.

venture, n., & v.t. & i. **1.** సాహసకార్యము, ఆపదుద్యమము, తెగువ, as *declined the* ~, *ready far any* ~; వాణిజ్య చింతన, as *one lucky* ~ *made his fortune, failed in all his* ~*s*; (arch.) పణమొడ్డిన వస్తువు, ఆపదలో పడ్డ ఆస్తి; *at a* ~, అనాలోచితముగ, అనుద్దేశ పూర్వకముగ. **2.** vb. సాహసించు, తెగించు, భయపడకుండు, ధైర్యము వహించు, as *did not* ~ *to stop him, I* ~ *to differ from you*; ముందుకు పోసాహసించు, తెగించు, as *would not* ~ *an opinion, a guess, a step*; పణముగా ఒడ్డు, as *men who* ~ *their lives for the cause, will* ~ *five shillings on it*; (abs.) సాహసమునకు పూనుకొను; ~ (*up*)*on*, సాహస కృత్యములో పాల్గొను, పెనుగులాడు, తెగించు, as *shall* ~ *on a mild protest, will you* ~ *on a slice of cucumber ?*. venturER¹ n., (esp. hist.) వాణిజ్య సాహస కృత్యములలో పాల్గొనువాడు లేదా భాగస్థుడైనవాడు. ~SOME a., ~someLY² adv., ~someNESS n.

venue, n. (law). విచారణస్థలము, దోష విచారణ జరిగెడి జూరి సమావేశమయ్యెడి ప్రదేశము (orig. దోషాదుల పరిసరప్రాంతము), as *change the* ~ (దొమ్మి,పక్షపాతముగల జూరి మొ. వానిని తప్పించుటకు); దీనిని సూచించుచు ఫిర్యాదు మొ. వానిలో చేసెడి వివరణము; (pop.) సంకేతిక సమావేశస్థలము. [F]

Venus, n. (Rom. myth.) ప్రేమదేవత, శుక్ర గ్రహము, (*uranian, pandemian*, ~, ఆధ్యాత్మిక ప్రేమ, ఐంద్రియప్రేమ); సౌందర్యవతి; *Mount of* ~ (హస్తసాముద్రికము), బొటనవ్రేలి అధోభాగము; ~'*s basin, bath*, వృక్షవిశేషము; ~'*s comb*, దువ్వెన వంటి పండ్లతో కూడిన parsley జాతి మొక్క; ~'*s fly-trap*, పురుగులు మొ. వానిని మూసివేసెడి ఆకులతో కూడిన మొక్క; ~'*s slipper*, = LADY'*s-slipper*. [L]

veracious, a. సత్యమును మాట్లాడెడి, నిజమును పలుక ఇచ్ఛగించెడి, సత్యసంధుడైన; (వివరణము మొ. వానికి సంబంధించి) నిజమయిన, అసత్యముగాని. ~LY² adv., verACITY n.

veranda(h), n. వరండా, వసారా, స్తంభములతోకూడినపైకప్పుగల వంచపాళి. [Port.]

veratr|ine, n. ముఖ్యముగా నాడీ వ్యాధిలోను సంధివాతము (కీళ్ళవాతము) వందును స్థానికో ద్రేకకారిగా ఉపయోగింపబడెడి కటుకరోహిణి నుండి తయారైన విషమిశ్రమము. ~-ATE¹(3) n., veratrIC a., ~IZE(5) v.t. [F]

verb, n. (gram.). క్రియాపదము, విధేయముగా నిర్వహించెడి పదము (e.g. italicized words in Time *flies*, salt *is* good, you *surprise* me); *copulative* or *substantive* ~, be అనెడి క్రియాపదము; AUXILIARY, DEPONENT, IMPERSONAL, (IN)TRANSITIVE, NEUTER, REFLEXIVE, ~.

verbal, a. & n. **1.** మాటలకు సంబంధించిన, శాబ్దికమయిన, as ~*distinctions, subtleties, critic(ism), accuracy*, INSPIRATION; (loosely) మౌఖికమైన, అలిఖితమైన, as *a* ~ *communication, contract,* ~ *evidence*; (అనువాదమునకు సంబంధించి) మక్కికిమక్కి అనువాదము, యథామాతృకానువాదము; ~*note*, జరూరు కాకపోయినను అలక్ష్యముచేయరాని విషయమును గూర్చిన సంతకముచేయని జ్ఞాపకపత్రము; (gram.) క్రియాసంబంధమయిన, as ~ *inflexions, used in all the* ~ *senses* (క్రియకు సంబంధించి); ~*noun*, కృత్తు, క్రియాజన్యమైన నామవాచకము మరియు కొంతలో దాని నిర్మాణములలో పాలుపంచు

కొమును (ఉదా. nouns in-ING¹) 2. n. కృత్తు. ~LY² adv. [F]

verbalism, n. శబ్దసూక్ష్మదృష్టి, మాటల గూర్చి సూక్ష్మదృష్టి, శాబ్దిక విమర్శ.

verbalist, n. శబ్దవిమర్శకుడు, శబ్దములకధిక ప్రాధాన్యమిచ్చెడి వ్యక్తి.

verbaliz|e, -is|e, v.t. & i. (నామవాచకము మొ. వానిని) క్రియాపదముగాచేయు, క్రియాపదమగు; verbiFY v.t.; శబ్దాడంబరమగు. ~ATION n. [F]

verbatim, adv. & a. మాటకు మాటగా, మాటకు మాటయగు, యథాతథముగా, as *copied it ~, a ~ reprint.* [med. L]

verbena, n. vervain కుటుంబమునకు చెందిన ఒకరకపు మొక్క,as *lemon(-scented)~.*[L]

verbiage, n. శబ్దాడంబరము, అనావశ్యక శబ్దప్రయోగము. [F]

verbicide, n. (joc.). శబ్దహత్య, శబ్దహంతకుడు, మాటలను ఖూనీచేయువాడు.

verbose, a. అనావశ్యక శబ్దములను ప్రయోగించెడి, అనావశ్యక శబ్దములుగల, శబ్దాడంబరముతో కూడిన. ~LY² adv., ~NESS, verbosITY, nn. [L]

verbum (sat) sapienti, sent. (abbr. *verb. sap.*). బుద్ధిమంతుల కొకమాటచాలు. [L]

verdant, a. పచ్చని, నవనవలాడెడి (గడ్డి మొ.); లేబచ్చికతోనిండిన (పొలము మొ.); అకృత్రిమమైన, అపరిణతమైన, అనుభవము లేని (వ్యక్తి). verdANCY n., ~LY² adv.

verd-antique, n. కట్టడములలో అలంకారము కొరకు వాడెడి ఆకుపచ్చని సర్పెంటిన్ పాలరాయి; పాతకంచుమీది ఆకుపచ్చని చిలుము. [older F]

verderer, -or, n. (hist.). రాజారణ్యముల మీద న్యాయాధికారి. [AF]

verdict, n. సివిల్ క్రిమినల్ వివాదములలో వాస్తవమునుగూర్చిన పంచాయతీ సభ్యుల (జ్యూరీ) నిర్ణయము, as *brought in a ~ of not guilty, a ~ for the plaintiff, open ~* (నేరస్థుని పేర్కొనక నేరము జరిగినట్లుచెప్పు నిర్ణయము, హఠాత్సంభవమైన మరణమో ఆత్మహత్యయో తేల్చని నిర్ణయము); *partial ~* (ఆరోపింపబడిన నేరములలో నేరస్థుడు కొంతమాత్రమే చేసినట్లు చెప్పు నిర్ణయము); *privy* or *sealed ~*, (పంచాయతీసభ్యుల చర్చ ముగియకమునుపే కోర్టు లేచినప్పుడు పంచాయతీసభ్యులు లిఖిత రూపమున కోర్టు గుమాస్తాకు అందజేయు నిర్ణయపత్రము); *special ~*,(వాస్తవములు నిరూపితములయినట్లు చెప్పుచు తుదినిర్ణయము కోర్టువారికి వదలెడు జ్యూరీ నిర్ణయము); నిర్ణయము, తీర్పు, as *the ~ of the public was in its favour, does not dispute your ~.*

verdigris, n. రాగిపై ఎసెటిక్ ఆమ్లము ప్రభావముచే ఏర్పడు ఆకుపచ్చని స్ఫటిక పదార్థము, మందులలోను రంగులలోను ఉపయోగపడునది; రాగిమీది ఆకుపచ్చని కిలుము.

verditer, n. *Blue, green, ~,* కాపర్ నైట్రేట్నుండి లభించు రంగుపదార్థములు.

verdur|e, n. పైర్ల పచ్చదనము, పచ్చని పైరు; ~ED², ~eLESS, verdurOUS, aa.; (fig.) క్రొత్తదనము, నవనవలాడుట, తాజాతనము.

verein, n. వ్యక్తుల లేదా పార్టీల సమష్టి, వ్యవస్థిత సంఘము. [G]

Verey. Var. of VERY².

verge¹, n. చిట్టచివరి అంచు, ఒడ్డు, హద్దు (usu. fig.), as *drew near to the very ~ of the stream, on the ~ of 70, destruction, betraying his secret*; పూలతోట మొ.వాని చుట్టు గోటు వలె నున్న పచ్చిక; బిషప్ డీన్ మొ.వారికి ముందు పట్టుకొనిపోవు అధికార దండము; అనేక యంత్రపరికరములలోని రకరకముల చువ్వ లేదా కదురు; (archit.) స్తంభము యొక్క తిన్నని నిడుపాటి భాగము, ఇంటి మూల పెంకుటికప్పు అంచు, *~-board,* = BARGE-*board*; (hist.) నైట్ మార్షల్ న్యాయస్థానము (మార్షల్సీ) యొక్క అధికారపరిధిలోని ప్రాంతము.

verge², v.i. క్రిందకు గాని ఒక ప్రక్కకు గాని ఒరగు, వ్రాలు (*the now verging sun; ~ towards old age, to a close*); *~ on,* దరిదాపుగానుండు, మిక్కిలి సమీపించు, as *path ~s on the edge of a precipice, a solemnity verging on the tragic.* [L]

verger, n. చర్చిలో ఎవరి చోట్లు వారికి చూపు ఉద్యోగి; || బిషప్ ముందు, యూనివర్సిటీ (వైస్)ఛాన్సలర్ మొ.వారి ముందు అధికారదండము ధరించి నడుచు ఉద్యోగి. ~SHIP n.

veridic|al, a. యథార్థమైన, (usu. iron.); (psych., spirit.; of visions etc.) వాస్తవ విషయములతో సంవదించునట్టి. ~alLY² adv., ~OUS a. [L]

veri|fy, v.t. నిజమునిరూపించు, అందుకొరకై పరిశీలించు, as *must ~fy the statement, his figures, am now ~fying the items, ~fy your references*; (of event, action, etc.) ధ్రువపరచు, సఫలముచేయు, నెరవేర్చు, (prediction, promise); (law) వ్యాజ్యము నకు సాక్ష్యముగా ప్రమాణపత్రము జతపరచు, సాక్ష్యాధారములతో రుజువు చేయు. ~fiaBILITY, ~FICATION, ~fiER¹, nn., ~fiABLE a.

verily, adv. (arch.). నిజముగా, యథార్థముగా, వాస్తవమునకు (freq. ~ ~).

verisimilitude, n. సంభావ్యత, సత్యాభాసము, (*the ~ of the tale; ~ is not proof*); వాస్తవమువలె కన్పించునది. verisimilAR¹ a. [obs. F, or L]

veritab|le, a. నిజమైన, యథార్థమైన, as *a ~le boon.* ~LY² adv. [OF]

Veritas, n. (Also *bureau veritas*) లండన్ లోని లాయడ్స్ నౌకాపట్టికవంటి ఫ్రెంచి నౌకాపట్టిక. [F]

verit|y, n. వాఙ్మూలము మొ. వాని యాథార్థ్యము; యథార్థవాఙ్మూలము; వాస్తవవిషయము, as *these things, alas! are ~ies; of a ~y* (arch.), నిజమునకు, వాస్తవముగా.

verjuic|e, n. అడవియాపిల్స్, పుల్లద్రాక్ష పండ్లు మొ. వానినుండి తీసి వంటకములలో వాడెడి పుల్లని సారాయి. ~ED² a.

vermeil, n. వెండిపూత, వెండిమలామ; మెరుగుపెట్టుట కుపయోగించు (వార్నిసు) మెరుగుమాను; నారింజ వన్నెగల కెంపువంటి వజ్రము; (poet.) కుంకుమము, సిందూరము.

vermi-, comb. form of L *vermis* కీటకము, క్రిమి, as: *~icide,* క్రిములనుచంపు మందు *~icidal* a.; *~iform,* క్రిమి ఆకారముగల (*~iform* APPENDIX), సృష్టిలో క్రిములనుపోలిన; *~ifuge,* ప్రేవులలోని క్రిములను బైటికి తెచ్చు మందు, *~ifugal* a.; *~igrade,* క్రిమివలె కదలు, ప్రాకికొనిపోవు: *~ivorous,* క్రిములను తినెడి.

vermian, a. పురుగులకు సంబంధించిన, పురుగుల వంటి. [L]

vermicelli, n. సేమియా పుల్లలుచేయు పిండి ముద్ద. [It.]

vermicular, a. ఆకృతిలో లేదా కదలికలలో పురుగునుపోలిన, as ~ (= VERMI*form*) *appendix*; పురుగుకొట్టినట్లు కన్పించెడి, అలలవంటి గీతలుగల. [med.L]

vermiculate, a. = prec. (rare, usu. fig.).

vermiculation, n. పురుగు తినివేయుట, పురుగు పట్టుట, పురుగులుగా మారుట; అలలవంటి గీతలచే గుర్తించుట; పురుగుకొట్టిన స్థితి.

vermiculite, n. (min.). అభ్రక వికారము లైన హైడ్రోసిలికేట్లలో నొకటి, కృమ్యభ్రకము.

vermilion, n., a, & v.t. 1. సిందూరము, ఇంగిలీకము; చూర్ణపారదము, రక్తవర్ణద్రవ్యము; కెంపురంగుగల. 2. v.t. సిందూరము (వంటి) రంగువేయు.

vermin, n. (usu. treated as pl.). వేట పంటలు మొ. వానికి హానికరములైన జంతువులు పక్షులు, ఉదా. నక్కలు, ముంగిసలు, వెంట్రుకలు, ఎలుకలు, ఖంచులు, గుడ్లగూబలు మొ.; హానికరమైన పురుగులు,ఉదా. ఈగలు, నల్లులు, పేలు; పరోపజీవులైన క్రిమికీటకములు; (fig.) నీచులు, as *the ~ that infest race-courses.* ~OUS a., ousLY[2] adv.

vermin|ate, v.i. హానికరములైన క్రిమికీటకాదులను పెంచు, పరోపజీవులైన క్రిమికీటకాదులచే పీడించబడు. ~ATION n.

verm(o)uth, n. సువాసన మూలికలతో గుబాళింపజేసిన తెల్లని ద్రాక్షసారాయము; *French, Italian,* ~, ఎండబెట్టిన, తియ్యని, రకము. [F]

vernacular, a. & n. 1. (Of language, idiom, word) స్వదేశసంబంధి, దేశీయము, దేశ్యము, పరదేశమునకు చెందినది కానిది, గ్రాంథికరూపముకానిది. 2. n. దేశభాష లేదా మాండలికము, as *Latin gave place to the* ~. ~ISM(4), ~ITY, ~IZATION, nn., ~IZE(3) v.t., ~LY[2] adv. [L]

vernal, a. వసంత ఋతుసంబంధియైన, వసంత ఋతువులో కన్పించెడు, జరిగెడు, చేయబడిన, as ~ *breezes, flowers,* EQUINOX, *migration,* ~ (malarial) *fever*; ~ *grass,* ఒకరకము సువాసనగడ్డి. ~LY[2] adv. [L]

vernation, n. (bot.). మొగ్గలోని ఆకుల అమరిక (cf. AESTIVATION).

Verner's Law. See LAW[1].

vernier, n. భాగమితి, సెక్స్టాంట్ మొ. వాని స్కేలుపై అమర్చిన చరిష్ణు భిన్నాంశ మాపకము. [F]

veronal, n. మత్తుమందు, బార్బిటోన్. [P]

Veronese, a., & n. (pl. the same). ఇటలీలోని వెరోనా పట్టణముయొక్క (పౌరుడు).

veronica, n. 1. నీలి, ఊదా, ఎర్రని లేదా తెల్లని పూలుపూయు ఒకజాతి మొక్క. 2. క్రీస్తు ముఖచ్ఛాయా ముద్రితమైన వస్త్రము, ముఖ్యముగా క్రీస్తు ముఖమందలి చెమట తుడుచుటకై సెయింట్ వెరోనికా ఉపయోగించగా అద్భుతముగా అట్లు ముద్రితమైన వస్త్రము.

verruc|a, n. (path., zool., bot.; pl. ~*ae*). పులిపిరికాయ, మొటిమ,అట్టి ఉబ్బెత్తు భాగము. ~iFORM, verrucOSE[1], verrucOUS, ~ulOSE[1], aa. [L]

versant, n. ఒకవైపుకు వంగిఉన్న ప్రదేశము, ఏటవాలు. [F]

versatile, a. ఒక విషయమునుండి లేదా ఒక వృత్తినుండి మరొకదానికి తక్షణము మారునట్టి, అనేక విషయములందు వ్యవహరించుటకు సమర్థమైన, బహుముఖ ప్రజ్ఞగల, as ~*author, genius, disposition, mind*; ఒక కీలుపై కదలగల లేదా తిరుగగల, as ~ *spindle*; (bot., zool.) ఒక ఆధారముమీద అటునిటు పైకి క్రిందికి స్వేచ్ఛగా కదలునట్టి, as ~ *anther, head, antennae*; చలనశీలమైన, అస్థిరమైన. ~LY[2] adv., versatilITY n. [F]

vers de societe, n. చాటుపద్యము, హాస్య చమత్కార ప్రధానమైన కావ్యము. SOCIETY verse. [F]

verse, n., & v.t. & i. 1. ఛందోబద్ధమైన నిర్దిష్ట గణసంఖ్యగల పద్యపాదము, as *quoted some* ~*s of the Iliad, had a good* ~ *here & there,* CAP[2] ~*s*; నిర్దిష్ట పాదసంఖ్యగల పద్యము; ఛందోబద్ధమైన రచన, ఒక ప్రత్యేక ఛందములో వ్రాయబడినది, as *wrote pages of* ~, *expressed in indifferent* ~, *what is not prose is* ~, *a prize for Latin* ~, BLANK[1], SOCIETY, *elegiac, iambic, trochaic,* etc., ~; బైబిల్ అధ్యాయమునందలి ఉపవిభాగము (CHAPTER & ~); క్రైస్తవ ప్రార్థన గ్రంథములోని చిన్నవాక్యము; కీర్తన మొ. వానిలో ఒక్కడు లేదా ఒకే వాద్యములో పాడెడుభాగము; ~*-monger-(ing),* చెత్తపద్యముల కూర్పరి, కూర్పు. ~LET n. 2. vb. పద్యములోచెప్పు, పద్యములువ్రాయు.

versed, a. (విషయము, వృత్తి మొ. వానిలో) అనుభవముగల, నేర్పుగల, ఆరితేరిన;వ్యత్యస్తమైన (now only in ~SINE).

verset, n. (mus.) వాద్యముకొరకైన ఉపక్రమ స్వరము లేదా అంతరస్వరము. [F]

versicle, n. చిన్నపద్యము; మతగురువు భక్తులు పర్యాయ క్రమమునచెప్పు లేదా పాడెడు ప్రార్థన సంపుటిలో నొకటి.

versicolour(ed), aa. పెక్కు రంగులుగల; వివిధ కాంతులలో వివిధ వర్ణములుగా మారునట్టి. [L]

versicular, a. ~*division* (into verses), చిన్నచిన్న పద్యములుగా విభజన.

versi|fy, v.t. & i. (గద్యమును) పద్యముగా మార్చు; పద్యములో చెప్పు; పద్యములు కూర్చు. ~FICATION, ~fiER[1], nn.

version, n. 1. భాషాంతరీకృతమైన గ్రంథము మొ., as *Authorized, Revised, V*~ (of the Bible, made 1604-11, 1870-84; abbr. *A. V., R. V.*). 2. (పాఠశాలలందు విద్యార్థుల) భాషాంతరీకరణము. 3. తన దృష్టిలో ఒక విషయమును గూర్చి ఒక వ్యక్తి చేసిన వివరణము, as *now let me have your own* ~ *of the affair.* 4. అడ్డము తిరిగిన గర్భస్థ శిశువును సుఖప్రసవమునకు వీలుగా తలగాని కాళ్ళుగాని బయటకు వచ్చునట్లు త్రిప్పుట. ~AL a. [F]

vers libre, n. రకరకములైన ఛందస్సులు కలిసిన పద్యరచన లేదా ఛందోవిరహితమైన పద్యరచన లేదా ఛందస్సుకు బదులు రసానుగుణమైన రీతిగల పద్యరచన, వృత్తగంధి గద్యము. verslibrist n., ~ రచయిత. [F]

verso, n. (pl. ~*s*). పుస్తకమునందలి ఎడమవైపు పుట (cf. RECTO); నాణెముయొక్క బొరుసువైపు. [L]

verst, n. రష్యన్ దైర్ఘ్యిక ప్రమాణము, 3,500 అడుగులు. [Russ.]

versus, prep. (abbr. *v.*). ఎదురుగా, ప్రతికూలముగా, as (law) *Jones* v. *Smith,* (crick. etc.) *Surrey* v. *Kent.* [L]

vert[1], n. (Law, hist.) అడవిలో పచ్చని ఆకులుగల సమస్తము, దీనిని కొట్టివేయు

పాక్కు; (her.) లేత ఆకుపచ్చరంగు.

|| vert², n., & v.i. (colloq.). ఒక మతము నుండి మరియొక మతములోనికి మారినవాడు, లేదా మతభ్రష్టుడు; (vb.) ఒక మతమునుండి మరియొక మతమునకు మారు. [short for CONVERT n., PERVERT n.]

vertebr|a, n. (pl. ~*ae*). వెన్నుపూస (*false* ~*a*, స్థిరకశేరుకాస్థి; *true* ~*a*, చరకశేరుకాస్థి, neither expression now used in human anat.). ~AL a., ~alLY² adv., ~o- comb. form. [L]

vertebr|ate, a. & n. వెన్నెముకగాని పృష్ఠరజ్జువుగాని గల (జంతువు), ముఖ్యముగా సకశేరుక జాతికి చెందిన (సస్తనజంతువు, పక్షి, సరీసృపము, ఉభయచరము, చేప). ~ated a. [L]

vertebration, n. కశేరుకాయనము, వెన్నుపూసలుగా లేదా విభాగములుగా ఏర్పడుట, అట్టి విభజన.

vertex, n. (pl. usu. *-ices*). శిఖరము, అగ్రము, కొన; (anat.) శీర్షము, తలపై భాగము; (geom.) త్రిభుజము బహుభుజి మొ. వాని కోణాగ్రము; ~ *of an angle*, కోణమును చేయు రేఖలు కలియు బిందువు.

vertical, a. & n. 1. శిఖర సంబంధమైన; అత్యుచ్చస్థానమందున్న; క్షితిజరేఖకు లంబముగానున్న; (anat.) తల పైభాగమునకు సంబంధించిన; ~ *angles*, రెండు రేఖలు పరస్పరము ఖండించుకొనుటచే ఏర్పడు ఎదురెదురు కోణములు, శీర్షకోణములు; ~ (= AZIMUTH-) *circle*; ~ *fins* (పృష్ఠ, పాయు, పుచ్ఛీయమత్స్యవాజములు); ~ *plane*, ఊర్ధ్వాధర సమతలము. ~ITY n., ~LY² adv. 2. n. లంబరేఖ, తలము లేదా వృత్తము; *out of the* ~, లంబముగాని.

verticil, n. (bot., zool.). ఒక అక్షముచుట్టు నున్న ఆకులు, కేంద్రుకలు మొ. వాని వలయము, భ్రమి. verticillATE² a., verticillateLY² adv. [L]

vertigo, n. (pl. ~*s*). తలదిమ్ము, తల తిరుగుట, తిప్పుట, కళ్ళు తిరుగుట, as *subjective, objective*, ~ (రోగి తానుగాని తనచుట్టు నున్న వస్తువులుగాని గుండ్రముగా తిరుగుచున్నట్లు తోచుట); *essential*, ~ (కారణము కనిపించని తల త్రిప్పుడు). vertiginOUS a., vertiginousLY² adv., vertiginousNESS n.

vertu. See VIRTU.

vervain, n. నీలము, తెలుపు లేదా ఊదా రంగు గల చిన్న పూలుపూయు కలుపుమొక్క (ఇది అనేక ప్రభావములు కలదని నమ్మి పూర్వము జనులు తాయెత్తులు మొ. వానిలో నుపయోగించువారు); బొక్కెనాకు.

verve, n. చిత్రలేఖనములో లేదా సాహిత్యరచనలో ఉత్సాహము, శక్తి, ప్రౌఢిమ. [F]

vervet, n. తరచు వాద్యగాండ్రు వెంటగొనిపోవునట్టి ఒక చిన్నజాతి దక్షిణాఫ్రికా కోతి. [F]

very¹, a. & adv. 1. నిజమైన, వాస్తవమైన, యథార్థమైన, అత్యంత సత్యమైన సంపూర్ణమైన దృష్టిలో అట్టి, as ~ *God of* ~ *God, has shown himself a* ~ *knave, the veriest simpleton knows that, must consent from* ~ *shame*, (somewhat arch. exc. in foll. uses); (with *the, this, that* or possessive adj., emphasizing identity, coincidence, significance, or extreme degree) *this is the* ~ *spot I found it on, speaking in this* ~ *room, the* ~ *fact of his presence is enough, you are the* ~ *man I am looking for, a needle is the* ~ *thing (for our purpose), come here this* ~ *minute* [illegible] *rieves me to the* ~ *heart, the* ~ *stones cry out, his* ~ *servants bully him, drank it to the* ~ *dregs*; (with *a*) *a* ~ *little more will do, give me only a* ~ *little*. 2. adv. (Perh. orig. adj., with superl. adj. often abs., or with *my* etc. *own*) పూర్తిగా, as *drank it to the* ~ *last drop, the* ~ *last thing I expected, did the* ~ *best I could, did my* ~ *utmost, may keep it for your* ~ *own*; (used with advv. & the positive of nonverbal adjj.; with partt. established as independent adjj., as *a* ~ *dazzling effect, effect was* ~ *dazzling, a* ~ *trying time*; with p. pp. in attrib. use applied to what is not the real object of the vbl action, as *wore a* ~ *pained, pleased, puzzled, troubled, vexed, annoyed, surprised* etc., *expression*, but not *his expression was* ~ *pained* etc.; & colloq. with the same p. pp. in pred. use applied to the true object & fulfilling purely vbl function, as *I was* ~ *pleased, surprised, annoyed*, etc.; not otherwise used with vbs) చాల, మిక్కిలి, as *that is* ~ *easily done*, ~ *often fails*, ~ *easy, not* ~ *much use, find* ~ *few instances, gives* ~ *little trouble*, but not ~ *better* etc. 3. ~ *well* (or, చాల గౌరవముగా, ~ *good*), ఆమోద సూచక రీతి.

Very², n. (attrib.). ~ *light* (సంకేత సూచకముగానో, యుద్ధరంగము మొ. వానియందొక భాగమున తాత్కాలికముగా వెలుతురు కల్పించుటకో ~ *pistol* నుండి వెలువరింపబడిన కాంతి). [S.W. ~, inventor (1877)]

vesica, n. (anat., bot.). 1. ఆశయము, తిత్తి సంచి, esp. (vesicoCELE, vesicoTOMY, nn.) మూత్రాశయము. 2. ~ (*piscis* or *piscium* = మీనసంబంధి), మధ్యయుగపు శిల్పములోను వర్ణచిత్రములలోను దివ్య పురుషత్వ సూచకముగా శిరస్సుచుట్టునుగల అండాకార ప్రభామండలము (()). vesicAL a., vesico- comb. form. [L]

vesic|ate, v.t. పొక్కునట్లుచేయు, బొబ్బలు లేలునట్లు చేయు. ~ANT(2), ~atORY, aa. & nn., ~ATION n. [mod. L]

vesicle, n. (anat., bot., geol.). బొబ్బ, పొక్కు, బుడగ, గుల్ల. vesiculAR¹, vesiculATE², vesiculiFEROUS, vesiculiFORM, vesiculOSE¹, vesiculOUS, aa., vesiculATIONn., vesiculo-comb.form. [F]

vesper, n. (*V*~) మలిసంజ చుక్క, శుక్రుడు, (poet.) సాయంత్రము; (pl.). ఉదయము 8 నుండి సాయంత్రము 8 వరకు గల ఏడు ప్రార్థన గంటలలో ఆరవది, 1 నుండి 2 వరకు, సాయంప్రార్థన గీతము; ~(*-bell*), సాయంప్రార్థనకు పిలుచు గంట; *Sicilian V*~*s*, 1282 లో సిసిలీలో సాయంప్రార్థన ఘంటాధ్వనితో ప్రారంభమైన ఫ్రెంచి జాతీయుల చిత్రవధ.

vespertine, n. సాయంకాలపు, సాయంకాలమున చేసెడి; (bot., of flowers) సాయంత్రము వికసించునట్టి, (zool.) ఎగురునట్టి; (astron.) సూర్యాస్తమయ సమయమున అస్తమించునట్టి. [L]

vespiary, n. కందిరీగ గూడు. [L]

vespine, a. కందిరీగల యొక్క. vespiFORM a.

vessel, n. 1. ద్రవము పోయు ఖాళీపాత్ర, ఉదా. పీపా, గిన్నె, కుండ, సీసా, చట్టి. 2. ఓడ, పెద్ద పడవ. 3. (Anat.) రక్తము మొ. ప్రవహించు నాళము, ముఖ్యముగా *blood*-~;

(bot.) అంతరిత విభాజకములు కోల్పోయిన కణశ్రేణి, రస(జల)వాహిక. **4.** (bibl. or allus. esp. joc.). ఆధారతగాగాని ప్రవక్తగాగాని తలంపబడిన వ్యక్తి, as *chosen* ~ (*Acts* ix. 15), *weaker* ~, స్త్రీ (1 *Pet.* iii. 7), ~*s of wrath* (Rom. ix. 22). ~-FUL n.

vest¹, n. (Shop) చేతులులేని కోటు; (also *under* ~), || అల్లిక లేదా నేతబనీను; స్త్రీల గౌను ముందువైపు మామూలుగా V ఆకారములోనుండు భాగము; (arch.) దుస్తులు, ఉడుపులు; ~*-pocket*, (attrib. of small articles, esp. hand-cameras), జేబులో పెట్టుకొనుటకనువైన పరిమాణముగల (as a size of plate or film, 6×4.5 cm.). ~-ING¹(3) n. [F]

vest², v.t. & i. ఒకవ్యక్తికి అధికారము హక్కు ఆస్తి మొ. ఇచ్చు, ఆస్తి అధికారము ఒకవ్యక్తి అధీనముననుంచు, ఇప్పుడు లేదా ఇకముందు ఆ ఆస్తి తన వశమందుంచుకొనుటకు ఒకనికి నిరంతరిత నియమితాధికారమొసగు (~*ed rights, interests, estate,* etc., ఏ అంతరాయములేకుండ నిరాతంకముగా నిశ్చితముగా ఒకనియందు నిష్ఠితమైన ధారణాధికారము కలది(వి); (of property, right, etc.), ~ *in* (person), సంక్రమించు; (poet.) ఉడుపులు తొడుగు.

vesta, n. (Rom. myth., V~) గృహాధిష్ఠాన దేవత; (astron., V~) ఒక క్షుద్రగ్రహము; అగ్గిపుల్ల (*wax* ~). [L]

vestal, a. & n. గృహాధిష్ఠాన దేవతకు లేదా తత్సంబంధి కన్యలకు సంబంధించిన; ~ (*virgin*), ఆ దేవతకు బలివిగా విడువబడి, పావిత్ర్యమునకు కట్టుబడి, ఆ దేవతావేదికపై నిరంతర పవిత్రాగ్నిహోత్ర పరిరక్షణకై నియుక్త అయిన కన్య, అకలంక చరిత్ర గల స్త్రీ, ముఖ్యముగా మతముకొరకు తన జీవితము సంకితముచేసిన స్త్రీ, సన్యాసిని.

vestiary, n. (rare or obs.), & a. ఉడుపుల గది, ఉడుపులుధరించు గది; (adj.) దుస్తులకు సంబంధించిన.

vestibul|e, n. దేహళి, నడవ, చావడి; చర్చి మొ. వాని ముఖమండపము; *~*e* (= CORRIDOR) *train*; (anat.) తక్కిన కక్ష్యలతో లేదా నాళములతో సంబంధముగల కక్ష్య లేదా నాళము, esp. ~*e of the ear*, శ్రవణకుహరము. **vestibulAR¹**, **vestibulATE²** (anat.), ~ED², aa. [F]

vestige, n. అడుగుజాడ, పాదచిహ్నము (now only fig.), జాడ, గుర్తు, సంజ్ఞ, as ~*s of an earlier civilization, found no* ~*s of his presence*; (loosely w. neg.) అణుమాత్రము, లవలేశము, as *without a* ~ *of clothing, has not a* ~ *of evidence for this assertion*; (biol) తరతరాలనాడు బాగుగా పెరిగి వినియోగములోనుండి ఇప్పటికి క్షయించి నిరుపయోగమై అవశిష్టమైన శరీర భాగము, అవయవము. **vestigiAL** (esp. biol.), **vestigiARY¹**, aa. [F]

vestiture, n. (zool.). శరీరోపరిభాగమును కప్పు వెంట్రుకలు, పొలుసులు మొ. [med. L]

vestment, n. అధికారచిహ్నమైన ఉడుపు; ప్రార్థనాదిక వేళలలో మతాధికారులు తదనుయాయులు ధరించు దుస్తులు, ముఖ్యముగా చేతులులేని ఉడుపులు; మతసమావేశములలో వేదికపై వేయు వస్త్రము.

vestry, n. ఉడుపులు ఉంచుటకు ధరించుటకు వీలుగా చర్చికి అనుసంధించియుండు గది లేదా భవనము; చర్చినానుకొనియున్న ప్రార్థన మందిరము; || (also *common, general, ordinary,* ~), ఊరి(పేట)లో పన్నుచెల్లించువారు, (also *select* ~) ఆ ఊరి (పేట) వ్యవహారములు పరిష్కరించుటకు సమావేశమైనవారి ప్రతినిధులు; ||పన్ను చెల్లించువారి యొక్క లేదా వారి ప్రతినిధుల యొక్క సమావేశము (గది); || ~*-clerk*, ఆ ఊరితాలూకు లెక్కలు మొ. వ్రాయుటకు నియుక్తుడైన ఉద్యోగి; ~*man*, పన్నుచెల్లించువారి సంఘములో సభ్యుడు.

||**vestrydom**, n. అవినీతికరమైన అసమర్థమైన వెస్ట్రీ (గ్రామసభ) పరిపాలన.

vesture, n., & v.t. (poet., rhet.). **1.** ఉడుపులు, దుస్తులు, బట్టలు; ఆచ్ఛాదన. **2.** v.t. (దుస్తులు) ధరించు.

||**vesturer**, n. ఉడుపుల కాపుదలకై నియమితుడైన చర్చి అధికారి; చర్చితాలూకు ఉపకోశాధికారి.

vesuvian, a. & n. **1.** (*V*~). వెసూవియస్ అగ్నిపర్వతము యొక్క; అగ్నిపర్వత సంబంధి. **2.** n. (Also ~ITE¹ n.) మొదట వెసూవియస్ పై కనుగొనబడిన గోధుమ లేదా ఆకుపచ్చరంగు ఖనిజము. [L]

vet, n., & v.t. (colloq.). **1.** = VETERINARY. **2.** v.t. ఒక జంతువును పరీక్షించి ఆరోగ్యముగానున్నదని నిశ్చయించు, లేనిచో చికిత్సచేయు; (fig.) సరిచూచి సరిచేయు.

vetch, n. పశుగ్రాసముగా ఉపయోగపడు, బఠాణీజాతి మొక్క, ముఖ్యముగా *common* ~, పైజాతి కలుపుమొక్క; *kidney-*~, ఎరుపు లేదా పసుపు పూలుపూయు బహువర్షజీవియగు పై జాతి మొక్క. ~Y² a.

vetchling, n. పై జాతివంటి ఒకజాతి మొక్క.

veteran, n. & a. సైన్యాది వృత్తులలో పండిపోయిన లేదా ఆరితేరిన వ్యక్తి, as *Wellington's* ~*s, a* ~ *golfer*; *మాజీసైనికుడు; (adj.) అట్టి వ్యక్తితాలూకు, అట్టివారితో కూడిన, as ~ *service, troops.* ~IZE (3) v.t. [F]

veterinary, a. & n. **1.** పెంపుడుజంతువుల రోగముల గాయముల (చికిత్స)కు సంబంధించిన, ఆ చికిత్సకొరకు, as ~ *surgeon, science, college.* **2.** n, (abbr. *vet*). జంతువైద్యుడు. **veterinarIAN** n. [L]

veto, n. (pl. ~*es*), & v.t. **1.** శాసనసభ చేసిన చట్టమును నిరాకరించుటకు రాజుకు, అధ్యక్షునకు, రాష్ట్రపాలునకు లేదా ఎగువ సభకు గల రాజ్యాంగబద్ధమైన హక్కు (*suspensory* ~, పూర్తిగా నిరాకరించక తాత్కాలికముగా ఆపుచేయు హక్కు), ~IST(2) n.; అట్టి నిరాకరణము (తెలుపు అధికారిక సందేశము); నిషేధము, as *interposed his* ~, *put a* or *his* ~ *on the proposal.* **2.** v.t. (చట్టము మొ.వాని పై) నిరాకరణ హక్కు నుపయోగించు, అధికారికముగా నిషేధించు. [L]

vex, v.t. విసిగించు, వేధించు, కోపముతెప్పించు, as *this would* ~ *a saint, how* ~*ing !*. ~edLY², ~ingLY², advv.; (arch.) దుఃఖపెట్టు, నొప్పించు; (poet., rhet.) (సముద్రము మొ.వానిని) క్షోభింపజేయు, కలచివేయు; *a* ~*ed* (తర్కవితర్కములకులోనైన) *question*,

vexation, n. విసిగించుట, విసుగు; చిల్లరమల్లర వ్యవహారములతో వేధించు; చిరాకు, క్లేశము: as *conceive my* ~, *in* ~ *of spirit*; బాధాకరమైన లేదా దుఃఖకరమైన విషయము, as *subjected to many* ~*s*. **vexatIOUS** a., **vexatiousLY²** adv., **vexatiousNESS** n.

vexillum, n. (pl. *-illa*). (Rom. ant.) 120 లేదా 60 మంది సైనికులు గల దళము, అట్టి దళము యొక్క పతాక; (bot., also

vexill n.) [illegible] గల పూసిన [illegible] పక్షి [illegible] కుంచె భాగము vexillATE² a.: (eccl.) మతాధికారి [illegible] ధ్వజపటము. ఊరే గింపు జెండా లేదా శిలువ. vexillAR(Y)¹, aa.

via, n. & prep. 1. *Via Lactea*, పాలపుంత, ఆకాశగంగ; ~ *media*, మధ్యేమార్గము, అతికాని తెరు (ముఖ్యముగా రోమనిజముకు అతివాద ప్రొటెస్టాంటిజముకు మధ్యనున్న ఆంగ్లికన్ చర్చి పద్ధతి). 2. prep. (Also *via*) ద్వారా, as *from Exeter to York* ~ *London* (also joc. of connected subjects etc.). [L]

viable, a. (Of foetus or new-born child) జీవనక్షమమైన; (of plant, animal, etc.) విశిష్ట శీతోష్ణస్థితి మొ.వానిలో బ్రదుకగల, (of seed) మొలకెత్తగల. viaBILITY n.

viaduct, n. కనుమ లేదా పల్లము మీదుగా రోడ్డు గాని రైలు మార్గము గాని వేయుట కేర్పరచిన వంతెన వంటి నిర్మాణము, ముఖ్యముగా కమానుల వరుస; అట్టి రోడ్డు లేదా రైలుమార్గము.

vial, n. ద్రవపదార్థములోనుండు మందులు పోయుట కుపయోగించు (సాధారణముగా గాజుతో చేయబడిన స్తంభాకారపు) గొట్టము; LEYDEN ~ (= *jar*): *pour out* ~*s of wrath*, పగ తీర్చుకొను, (*Rev.* xv. 7), (colloq.) కోపము వెడల గ్రక్కు. ~FUL n.

viameter, n. = HODOMETER.

viand, n (usu. in pl.) భోజనపదార్థము(లు).

viaticum, n. (Rom. ant.) రాజకార్యముపై ప్రయాణించు ఉద్యోగికిచ్చు దిన వెచ్చములు లేదా బత్తెము; ప్రయాణసంభారములు; మరణోన్ముఖులకు చేయు 'ప్రభు భోజన సంస్కారము; ఒక చోటినుంచి యొక చోటికి మోసికొనిపోదగిన 'బలిపీఠము'. [L]

vibracul|um, n. (pl. ~*a*). బహుజీవక (పోలిజోవా) జంతువులలో కొన్ని జాతులకు తన కదలికల ద్వారా ఆహారమునకు దగ్గరకు తెచ్చుకొనుట కుపయోగించు తంతువులతో కూడిన అవయవవిశేషము. ~AR¹ a.

vibrant, a. కంపమానమైన, స్పందమానమైన; పులకరించునట్టి; ప్రతిస్పందమానమైన(ధ్వని).

vibrate, v.i. & t. ముందు వెనుకలకు లోలకము వలె కదలు, ఊగులాడు; (of sound) శ్రవణము స్మరణము మొ. వానిపై ప్రతిస్పందించు; (phys.) ముఖ్యముగా వేగముగా, అటునిటు నిరంతరము ఊగులాడు; ఆవేశాదుల వలన పులకరించు, కంపించు; ఊపు: (of pendulum) డోలనముల మూలమున (సెకనులు మొ. వి) గణించు. vibratIVE, vibratORY, aa. [L]

vibratile, a. కంపనశీలమైన, డోలనశీలమైన. vibratilITY n.

vibration, n. కంపనము, డోలనము: (phys.) ద్రవపదార్థముల యొక్క గాని స్థితిస్థాపక ఘన పదార్థముల యొక్క గాని వాని సమతాస్థితి సంక్షుభితమైనప్పుడు కలుగు కంపనము (*amplitude of* ~, డోలన పరిమితి, ఆందోళిత మైన వస్తువు విరామస్థానమునుండి కదలు నత్యంత దూరము; *forced*, *free*, ~, అన్య నియంత్రిత కంపనము, ప్రాకృతికకంపనము). ~AL a., vibratiUNCLE n. dim. [L]

vibrato, n. గాత్రమునందును తంత్రీవాద్యము నందును కలుగు స్వరకంపనము; TREMOLO. [It.]

vibrator, n. కంపమానమైన వ్యక్తి లేదా వస్తువు, ముఖ్యముగా (electr., teleg.) కంపకము, (mus.) వేణునాళములోని మీట, (print.) కంపించుచు గుండ్రముగా తిరుగుచు సిరా అందజేయు రోలరు, (med.) మాలీసు చేయుట కుపయోగించు విద్యుత్ తదితర పరికరము.

vibrissae, n. pl. అనేక స్తనజంతువుల మూతి మీదను, మనుష్యుల నాసాపుటములలోను గల బిరుసు వెండ్రుకలు; కొన్ని పక్షుల మూతి చుట్టునుగల బిరుసైన ఈకలు.

vibroscope, n. కంపనములను పరిశీలించు పరికరము; కంపనదర్శి.

viburnum, n. సువాసనగల ఒకజాతి పూల మొక్క, honey suckle కుటుంబమునకు చెందినది. [L]

vicar, n. ‖ ఆయమునందు పదవవంతు ఒక మత వర్గమునకు గాని మతసంస్థకు గాని లౌకికునకు గాని చెందు మండలము యొక్క క్రైస్తవ మతాధికారి (cf. RECTOR); ~ *of Bray*, 17వ శతాబ్దినాటి పాటనుబట్టి నిరంతర అవకాశవాది, రంగులు మార్చువాడు; *lay* ~, ప్రార్థనలో కొన్ని భాగములు పాడు చర్చి ఉద్యోగి; ‖ ~ *choral*, చర్చి ప్రార్థనలో (సంగీత ప్రధానమైన) కొన్ని భాగములను పాడుటలో తోడ్పడు ఫాదిరి సంబంధి యైన లేదా లౌకికుడైన సహాయకుడు; ‖ ~ *general*, (Ch. of Eng.) మతవివాద పరిష్కారములలో (ప్రధాన మతాధికారికి తోడ్పడు ఉద్యోగి (usu. his chancellor), (R.-C. Ch.) అధికార విషయములలో మతాధికారికి సహాయకుడు; (R.-C. Ch.) *cardinal* ~, రోమక మండలములో పోపు ప్రతినిధిగా వ్యవహరించు మతాధికారి, ~ *apostolic*, మతబోధకుడు లేదా నామ మాత్రపు మతాధికారి, (vicariATE¹(1) n.), ~ *forane*, స్థానికముగా పరిమితాధికారము లీయబడి, మతాధికారిచేత నియమితుడైన ఉద్యోగి, *V*~ *of* (*Jesus*) *Christ*, పోపు. ~SHIP n.

vicarage, n. క్రైస్తవ మతాధికారి మాన్యము లేదా నివాసము.

vicarial, a. క్రైస్తవ మతాధికారి యొక్క, క్రైస్తవ మతాధికారిగా పనిచేయునట్టి.

vicarious, a. మతసంబంధమైన అధికారములో నొకని బదులు నియమింపబడిన; మరొకనికి బదులు పనిచేయు లేదా చేసిన, as ~ *work*, *suffering*, ~ *sacrifice* (of Christ in place of sinner). ~LY² adv., ~NESS n. [L]

vice¹, n. చెడుగు, అవినీతికరమైన అలవాటు లేదా నడవడి, (ప్రత్యేక విధమైన) భ్రష్టత, ఘోరమైన అపరాధము, as *has the* ~ *of gluttony*, *drunkenness is not among his* ~*s*, ~ *is duly punished & virtue rewarded in fifth act*, *has no redeeming* ~ (to relieve overpowering rectitude); (*of* character, literary style, etc.) లోపము, కళంకము; గుర్రము మొ. వానిలో దోషము, దొంగ ఎత్తు, as *has no* ~*s*, *is free from* ~, *has one* ~; (now rare) శారీరకమైన అస్వస్థత, as *inherited* ~*s of constitution*; (*V*~) buffoon in a MORALITY, నీతిబోధక నాటకములోని విదూషకుడు.

vice², *vise, n., & v.t. 1. రెండు దౌడలు కలిగి వానిమధ్య వస్తువును స్క్రూ సహాయమున బిగించిపట్టి, చేతితో పట్టుకోనవసరము లేకుండ దానిపై చెక్కుడు మొ. చేయుటకు వీలుకల్గించు సాధనము, సందంశకము, as *bench* ~ (వడ్రంగియొక్క లేదా యంత్రకారుని యొక్క బల్లకు బిగించు సందంశకము), *instantaneous-grip* ~, *grips like a* ~. 2. v.t. (చెక్కుడు మొ. చేయబడవలసిన వస్తువును or fig.) సందంశకములో పట్టియుంచు.

vice³, n. (colloq.). = VICE-*president* etc.

vice[4], prep. ఒకని స్థానములో, as *gazetted as captain* ~ *Captain Jones promoted.*

vice-, pref. (= prec.) ఒకని స్థానములో లేదా ఒకని తరువాతి స్థానములో పనిచేయుచున్న లేదా పనిచేయదగిన వ్యక్తియను నర్థమిచ్చు నామవాచక పూర్వప్రత్యయము, as : ~*-admiral*, మూడవ తరగతి ADMIRAL (నౌకాదళాధిపతి); ~*-admiralty*, ఉప నౌకాదళాధిపత్యము||~*-admiralty courts*, బ్రిటిష్ వలసరాజ్యములలో నౌకాదళాధికారమునకు లోబడిన న్యాయస్థానములు); ~*-agent*; ~*-chairman(ship)*; ||~*-chamberlain*, (ముఖ్యముగా ఛాంబర్లేన్ పక్షపు ప్రతినిధి); ~*-chancellor*, (univv.) అధిక భాగము పరిపాలన విధులు నిర్వర్తించు ఉపాధ్యక్షుడు, (law, formerly) హైకోర్టు ప్రత్యేక విభాగములోని న్యాయమూర్తి, (R. -C. Ch.) న్యాయస్థానము తాలూకు శాసనాదులను పరిరక్షించు విభాగమునకు అధికారి; ~*-chancellorship*; ~*-consul-(ship)*; ~*-dean*, ఉపడీనయాధికారి; ~*-governor*; ~*-king*, = VICEROY; ~*-president(ship)*, ~*-presidency*; ~*-principal*; ~*-queen* (rare), రాజప్రతినిధిగా పనిచేయు స్త్రీ, రాజప్రతినిధి భార్య; ~ *regent*; ~ *reine*, రాజప్రతినిధి భార్య; ~ *sheriff*; ~ *treasurer(ship)*; ~ *warden*.

vicegeren|t, a. & n. తనకీయబడిన అధికారము చలాయించునట్టి, ప్రతినిధియైన(వ్యక్తి), as *regard the Pope as God's V~t*. ~**CY** n. [med. L]

vicennial, a. ఇరవై సంవత్సరములుండునట్టి, ఇరవై యేండ్ల కొకసారి జరుగునట్టి. [LL]

viceroy, n. వలసదేశము, రాష్ట్రము, మొ. చోట్ల రాజాధికారము గల పరిపాలకుడు, as (hist.) *V~ of India*. **viceregAL**, **viceroyAL**, aa., **viceroyalTY**, ~**SHIP**, nn.

vice versa, adv. or ellipt. sent. (The same is true, on the corresponding supposition, etc.) అటుతిప్పిచూచినచో, అవతలి పక్షమున, as *the man blames his wife &* ~ (she him), *cat stole the dog's dinner &* ~ (he hers), *calls black white &* ~ (white black). [L]

Vichy (water), n. ఖనిజ జలము.

vicinage, n. పొరుగు, పొరుగు జిల్లా; ఇరుగు పొరుగు సంబంధము.

vicinity, n. పరిసర మండలము; స్థలసామీప్యము; సాన్నిహిత్యము. [L]

vicious, a. వ్యసనస్వభావము గల, అవినీతికరమైన, హానికరమైన, as ~ *tendencies, courses, life*; వ్యసనలాలసమైన, as ~ *companions*: (of horse etc.) అవలక్షణములు గల; (of language, reasoning, etc.) అపరిశుద్ధమైన, దుష్టమైన, అసాధువైన, భ్రష్టమైన, as *a* ~ *style, a notoriously* ~ *manuscript*, ~ CIRCLE[1]; ~ *union* (surg.), విరిగిన ఎముకల చివరలను పొంకపాటుగా అంగవైకల్యము కలుగునట్లు అతుకుట; దుస్స్వభావము గల, ద్రోహబుద్ధిగల, as ~ *dog, mood, remarks*. ~**LY**[2] adv., ~**NESS** n.

vicissitude, n. పరిస్థితులలో ముఖ్యముగా అదృష్టములో మార్పు, as *a life marked by* ~*s*; (arch. poet.) క్రమపరిణామము, పర్యాయక్రమము. **vicissitudinOUS** a. [L]

victim, n. బలిపశువు, యజ్ఞపశువు; ఒక ఆశయసాధనకై, కామాదికసంతృప్తికై లేదా ఒక సంఘటనకు లేదా ఒక పరిస్థితికి ఫలితముగా బలిఅయిన వ్యక్తి లేదా వస్తువు, as *the* ~*s of his relentless ambition, fell a* ~ *to his own avarice, the* ~*s of disease, of a railway accident*; ఎర, వంచితుడు, as *held the* ~ *in his talons, the numerous* ~*s of the confidence trick*. [L]

victimiz|e, -is|e, v.t. మోసము, దురాశ, వాచాలత మొ. వానికి (ఒక వ్యక్తి మొ. వానిని) ఎరచేయు; (సమ్మెదారు మొ.వారిని) బర్తరఫుకు లేదా అసాధారణమైన దండనమునకు గురిచేయు. ~**ATION** n.

victor, n. (rhet.). (పోరాటములో లేదా పోటీలో) విజేత, (also attrib., as ~ *troops, sword*). **victrESS**[1] n.

victoria, n. 1. ఇద్దరు కూర్చొనుటకు ఒక సీటు, ముందు ఎత్తుగా డ్రైవరు సీటు ముడువ వీలైన పైకప్పు కలిగిన నాలుగు చక్రాల నేలబారు తేలిక బండి. 2. పెద్ద రకపు అల్లి పూవు. 3. ఒకజాతి పెంపుడు పావురము. 4. *V~ Cross* (abbr. V.C.), సైనికుల విశిష్ట వీరకృత్యముల గుర్తింపుగా 1856 విక్టోరియారాణి ఏర్పరచిన పతకము. [L]

Victorian, a. & n. విక్టోరియారాణి పాలన కాలము (1837-1901)లోని (వ్యక్తి, ముఖ్యముగా గ్రంథకర్త); ~ *Order*. (ఉత్కృష్టమైన రాజ సేవకు గుర్తుగా విక్టోరియారాణి 1896 లో ఏర్పరచి, ఆట్టి రాజభక్తుల కిచ్చిన గౌరవ పట్టము).

victorious, a. విజయవంతమైన, జయదర్పితమైన, జయాంకితమైన (~ *day* etc.). ~**LY**[2] adv., ~**NESS** n.

victory, n. యుద్ధములో శత్రువు యొక్క లేదా పోటీలో ప్రతిపక్షి యొక్క పరాజయము, as *battle ended in a decisive* ~, *fought hard for* ~, *hero of many victories*. (fig.) *gained a* or *the* ~ *over his passions*; *Cadmean* or PYRRHIC[2] ~, MORAL ~; (*V~*) విజయలక్ష్మి విగ్రహము (*winged* etc. *V~*).

victual, n., & v.t. & i. 1. (Usu. pl.) ఆహారము, భోజనసామగ్రి. 2. vb. భోజన పదార్థము సమకూర్చు, సమకూర్చుకొను, ఆహారించు. ~**LESS** a.

victualler, n. భోజనపదార్థములు సమకూర్చువాడు, ||esp. *licensed* ~, సారాయి మొ. విక్రయించుటకు అనుమతి పొందిన పూటకూటింటి యజమాని; తక్కిన నౌకలకు భోజనపదార్థములు సమకూర్చు నౌక.

victualling, n. కృదర్థములలో; ||~*-bill*, తాకట్టులోనున్న భోజనసామగ్రిని నౌకలో ఎక్కించుటకు కస్టమ్స్ అధికారి ఇచ్చు అనుమతి పత్రము; ||~*-note*, (nav.), ఒక నావికునకు భోజనపదార్థములిమ్మని ఓడ అధికారి ఇచ్చు ఆజ్ఞాపత్రము; ||~*-office*, (నౌకాబలమునకు భోజనపదార్థములు సమకూర్చు కార్యాలయము); ||*-yard*, (నౌకాబలము వారి భోజనసామగ్రి యుండు ప్రదేశము).

vicugna, -uña, n. మాంసము కొరకు ఉన్ని కొరకు వేటాడబడు ఒంటె జాతికి చెందిన దక్షిణ అమెరికా సస్తన జంతువు; ~ *wool* (commerc.), ఉన్ని దూది కలగలుపు, వికూన్య (పై జంతువు) యొక్క ఉన్ని.

vide, vb. imperat. (abbr. *v.*). (In formal or joc. reference to passage in book etc.) చూడు, as ~ *supra, infra*, పైచెప్పినది చూడు, క్రింద చెప్పినది చూడు, QUOD[2] ~, ~ *the press passim*. [L]

videlicet, adv. (abbr. *viz*, usu. spoken as *namely*). అంటే, అర్థాత్, (usu. following words that promise or more

or less clearly require explanation etc. as : *under the following conditions, viz that* etc.; *a permanent board of three, viz*, etc.; opp. to *i e.*, which explains or elaborates a statement). [L]

*video, a. & n. టెలివిజన్ ప్రసార స్వీకార ములకు సంబంధించిన లేదా వానిలో నుపయోగించు; (n.) టెలివిజన్. [L]

|| vidette. See VEDETTE.

vidimus, n. (pl. ~*es*). జమాఖర్చులు మొ. వాని తనిఖీ; దస్తావేజు మొ. వాని సంగ్రహము.

vie, v.i. (*vying*). ఆధిక్యమునకై యత్నించు, స్పర్ధకొనసాగించు,(*with* another *in* quality, *in* doing).

Viennese, a. & n. (pl. same). వియన్నాకు చెందిన (పౌరుడు).

vi et armis, adv. (law). ఆయుధాలతో బలాత్కారముగా, దౌర్జన్యముగా. [L]

view, n. & v.t. 1. కంటితో పరిశీలించుట, అవలోకనము, (*of* surroundings etc.); (law) వ్యాజ్యములోని స్థలము ఆస్తి మొ. వానిని లేదా శవమును కోర్టుచే నియమితులైన పంచాయతీవారు పరిశీలించుట. 2. దృష్టి శక్తి, దృగావరణము, as *stood in full ~ of* (visible to) *the crowd, came in ~ of* (where one could be seen from or see) *the castle, passed from our ~* (sight); చూడబడినది, దృశ్యము, దృగ్గోచర విషయము, as *a superb ~*; దీనిని వర్ణించు చిత్రము. 3. మానసిక దర్శనము, as *take a general ~ of the subject*; విషయవిచారణ విధానము, అభిప్రాయము, మనోవైఖరి, as *takes a different ~, his ~ is that we are the aggressors, takes a favourable ~ of her conduct, holds extreme ~s* (in politics etc.). 4. ఉద్దేశ్యము, పథకము, as *will this meet your ~s?, cannot fall in with your ~s, cat has ~s upon the lander.* 5. *In ~ of*, ఒక విషయము దృష్ట్యా, దానినిబట్టి, as *in ~ of recent developments we do not think this step advisable*, (vulg.) = *with a ~ to* (1); *on ~*, పరిశీలనమునకు వీలుగా; *with a ~ to*, (1; also *with the ~ of*; vulg. *with a ~ of*) అందుకొరకు, ఆవైపుగా, as *with a ~ to extending* (vulg. *extend*) *our trade, with a ~ to further hostilities*, (2) పొందగలమను ఆశతో లేదా అభిలాషతో, ఆ దృష్టితో, as *said this with a ~ to the vacant secretaryship*, (3, vulg.) = *in ~ of*; బహిరంగముగా. 6. BIRD'*s-eye ~*; *dissolving ~s* (see DISSOLVE); *have in ~*, లక్ష్యముగానుంచుకొను, నిర్ణయమునకు వచ్చుటకై పరిస్థితిని దృష్టిలోపెట్టుకొను; POINT[1] *of ~*; *private ~*, (మిత్రులు విమర్శకులు మొ. వారికే పరిమితమైన కళాప్రదర్శనాది); *~-finder*, బొమ్మపడు అవధులను తెలుపు కెమేరాయందలి ఒక భాగము; *~ halloo*, బయటికివచ్చిన నక్కనుచూచి వేటగాని అరపు; *~point*, దృక్పథము. 7. v.t. కంటితోచూచు,మనసుతోచూచు, ఒకభావము గాని నిశ్చయముగాని ఏర్పరచుకొను, as *subject may be ~ed in different ways, does not ~ the matter in the right light, he* or *the proposal is ~ed unfavourably*. ~ABLE a., ~ER[1] n., (esp.) టెలివిజన్ ప్రేక్షకుడు.

viewless, a. (poet., rhet.). అగోచరమైన, కానరాని.

view|y, a. (colloq.). విచిత్రమైన లేదా భ్రాంతిమూలకమైన భావములుగల,భ్రాంతితో కూడిన. ~iNESS n.

vigil, n. మామూలుగా నిద్రించువేళ మెలకువగానుండుట, కన్నుగలిగియుండుట, as *keep ~*; (usu. pl.) జాగరణము, ఉపవాసముండి జాగరముచేయు పండుగవేళ.

vigil|ance, n. జాగరూకత, జాగ్రత, మెలకువ; ~ANT a., ~antLY[2] adv.; (med.) నిద్రపట్టని వ్యాధి; *~ance committee*, పూర్తిరక్షణ ఏర్పాట్లులేని సమాజములో శాంతి భద్రతల రక్షణకై ఏర్పడిన స్వయంసేవక సంఘము.

*vigilante, n. శాంతిభద్రతల రక్షణ సంఘ సభ్యుడు.

vignett|e, n., & v.t. 1. (Archit.). ఆకులతో తీగలతో చెక్కిన శిల్పాలంకృతి; హాతప్రతిలో మొదటి అక్షరమునకు చుట్టును చేసిన నగిషీ; ఒక అంచులోపలకాక, పుస్తకము ముఖపత్రముపై వేసిన చెక్కుడుపని బొమ్మ; తల భుజములు మాత్రమే కన్పించునట్లు తక్కిన భాగము నేపథ్యములో కలిసిపోవునట్లున్న ఛాయాచిత్రము లేదా రూపచిత్రము; (fig.) పాత్రచిత్రణము, పదచిత్రము. 2. v.t. పై రీతిలో (వ్యక్తి) రూపచిత్రణముచేయు, (రూపచిత్రము) నేపథ్యములో కలిసిపోవునట్లుచేయు. ~ER[2](2), ~IST, nn. [F]

vigoroso, adv. (mus.). బలముగా, శక్తిమంతముగా. [It.]

vigour, n. శరీరబలము లేదా శక్తి; శారీరక స్వస్థత; ఆరోగ్యముతోగూడిన పెంపు, వీర్యము, జీవశక్తి, మనోబలము లేదా భావనలోని వాక్కులోని రచనారీతిలోని క్రియాశీలత, ఉద్ధతి, పదును, తీక్ష్ణత, ఉత్సాహము. vigorOUS, ~LESS, aa., vigorousLY[2] adv., vigorousNESS n.

viking, n. 8,10 శతాబ్దుల మధ్యకాలము నందలి ఉత్తర సముద్రపుదొంగ. ~ISM(2)n. [ON]

vilayet, n. టర్కీలోని ఒకరాష్ట్రము. [Turk]

vile, a. పనికిమాలిన, అయోగ్యమైన; నైతికముగా నికృష్టమైన, నీతిలేని, అవమానకరమైన, నీచమైన, as *the ~ trade of an informer, sycophant's ~ practices, the ~st of mankind*; (colloq.) మిక్కిలి అసహ్యకరమైన, as *a ~ pen, ~ pastry*. ~LY[2] adv., ~NESS n.

vili|fy, v.t. అపఖ్యాతిపాలుచేయు, నిందవేయు, నిందించు; (rare) కించపరచు, అవమానించు, నీచపరచు. ~FICATION, ~fiER[1], nn.

vilipend, v.t. (literary). అసహ్యముగా చూచు, తృణీకరించు.

villa, n. పట్నవాసులైన ధనవంతుల పల్లెపట్టు నివాస భవనము; పట్టణప్రాంతములోని ప్రత్యేక భవనము. ~DOM n., గ్రామీణ సమాజము. [L & It]

village, n. గ్రామము, పల్లెకంటె పెద్దది పట్టణముకంటె చిన్నది.

villager, n. గ్రామీణుడు,గ్రామ్యుట్టిన (usu implying rusticity).

villain, n. & a. 1. క్రూరుడు, దుష్టుడు, as *has played the ~, plays the ~s in melodramas*, (colloq., playful) *you little* etc. *~* (rascal); || (arch.) పల్లెటూరివాడు, మోటువాడు; (hist., also *villein* a. & n.) కట్టుబడిగా మాన్యము చేయు కమతగాడు, చాకలి మంగలి మొ.వృత్తులకుగానుమాన్యము తీసికొన్నవాడు. villa(i)nAGE, -e(i)nage, n. 2. adj. అట్టివాని యొక్క, లేదా అట్టి వానిచే చేయబడిన, as *~ services*.

villainous, a. నీచమైన, క్రూరమైన, **villain-Y²** n.: (colloq.) మిక్కిలి దుష్టమైన; as *a ~ scrawl, style, hotel.* ~LY² adv., ~NESS n.

villanelle, n. రెండు అంత్యప్రాసలుగల 19 పాదముల ఫ్రెంచి పద్యము. [F, f. It.]

villeggiatura, n. విశ్రాంతిగా పల్లెటి నివాసము. [It.]

villein, a. & n. See VILLAIN.

vill|us, n. (pl. ~*i*). (Anat.) ప్రేవులలోని శ్లేష్మపటలము మొ. వాని మీది నూగువంటి కేశనాళికలలో నొకటి; (bot., pl.) పండ్లు పూలు మొ. వాని మీది పొడవైన సన్నని నూగు. ~iFORM, ~OID, ~OSE¹, ~OUS, aa., ~osITY n. [L]

vim, n. (colloq.).బలము,వీర్యము, శక్తి. [L]

viminal, a. (bot.). చిరురెమ్మల యొక్క, రెమ్మవేయునట్టి. **viminEOUS** a. [L]

vina, n. వీణ. [Hind.]

vinaceous, a. ద్రాక్షకు లేదా ద్రాక్ష సారాయమునకు సంబంధించిన; ద్రాక్షాసవమువలె ఎర్రని. [L]

vinaigrette, n. సిర్కా మొ. సువాసన ద్రవ్యము లుంచుకొను వాసన బుడ్డి.

vincible, a. (rare). అజేయముకాని. [L]

vinculum, n. (pl. ~*la*). (Alg.) కొన్ని పదములకు ముందు వెనుకల రాసులతోగల సమాన సంబంధమును దెలుపు పైగీత, రేఖాబంధని, రేఖాకోష్టకము (e.g. $\overline{a+b}\times c = ac+bc$, but $a+b\times c=a+bc$; $a-\overline{b+c} = a-b-c$); (print.)=BRACE¹; (anat.) = FRAENUM. [L]

vindic|ate, v.t. (వ్యక్తిని మతమును మొ. వానిని) విజయవంతముగా సమర్థించు; (తన సత్యము, ధైర్యము, నడవడి, శీలము, లేదా సిద్ధాంతముయొక్క) అస్తిత్వమునుగాని గుణగణములనుగాని న్యాయమునుగాని నిరూపించుకొను. ~aBILITY, ~ATION, ~atOR, ~atrESS¹,nn.. ~ABLE, ~ATI-VE,aa.

vindicatory, a. న్యాయనిరూపణ చేయునట్టి; (of laws) దండనమునకు సంబంధించిన.

vindictive, a. ప్రతీకారపై ఖరిగల, పగతీర్చుకొనునట్టి, ప్రతీకారపరమైన; ~ (or *exemplary*) *damages* (ప్రతివాదికి శిక్షగా విధించిన). ~LY² adv., ~NESS n.

vine, n. ద్రాక్షతీగ (*under* one's ~ & FIG¹*-tree*); నేలపైగాని పైకిగాని ప్రాకు తీగ, as *hop, melon, -~*; *~-borer,* ద్రాక్షను చెరచు క్రిమిజాతులు; *~-disease,* due to PHYLLOXERA etc. ~vinY² a.

vinegar, n., & v.t. **1.** ద్రాక్షనుండిగాని సీమరేగు పండ్ల నుండిగాని కాచి తీసిన ఆమ్లరసము, సిర్కా; వ్యంజనముగాను ఊరుగాయగాను ఉపయోగించునది (fig., often attrib., చిరాకు, as *a ~ countenance*); *aromatic ~*, (కర్పూరము మొ. వాని మిశ్రణము); *toilet ~*, స్నానోదకాదులలో కలుపు సువాసన సిర్కా, మిశ్రణము); MOTHER³ *of ~*; *V~ Bible,* ద్రాక్షతోట కథతో గూడిన 1717 నాటి బైబిల్ ప్రతి, *Luke* xx; ~-EEL; *~-plant,* కిణ్వన స్వభావముగల పుట్టగొడుగు జాతికి చెందిన సూక్ష్మాతి సూక్ష్మమైన మొక్క. ~ISH¹, ~Y², aa. **2.** v.t. సిర్కా ఉపయోగించు, సిర్కావలె పుల్లన చేయు (lit. & fig.).

vinery, n. ద్రాక్షతోట; ద్రాక్షను పెంచుట కుపయోగించు వెచ్చని ఆవరణము.

vineyard, n. ద్రాక్షతోట.

vingt-et-un, n. ఖచ్చితముగా 21 ఓకులు మాత్రమే తెచ్చుకోవలసిన ఒకరకపు పేకాట. [F]

vini-, comb. form of L *vinum* ద్రాక్ష, as: *~culture,* ద్రాక్ష సాగు; *~culturist*; *viniferous,* (of district) ద్రాక్ష పండించునట్టి; *~ficator,* ద్రాక్షాసవము తయారీలో ఆసవబాష్పములను సేకరించు పరికరము.

vinometer, n. ద్రాక్షాసవములోని ఆసవ పరిమాణమును దెలుపు సాధనము, సురాంశమాపకము.

vin ordinaire, n. ఫ్రాన్సులో మంచినీళ్లు కలిసిన (usu. ఎర్రని) చౌకబారు ద్రాక్షసారాయము. [F]

vinous, a. ద్రాక్షాసవముయొక్క, ద్రాక్షాసవమువంటి, ద్రాక్షాసవమువలని, as *~ flavour, fermentation, eloquence.* **vin-OSITY** n.

‖**vint¹,** v.t. ద్రాక్షాసవము తయారుచేయు.

vint², n. రష్యాదేశమందలి ఒకరకపు పేకాట.

vintage, n. ద్రాక్షపంట కాలము; ఆ ఋతువులోని ద్రాక్షపంట (నుండి తీసిన సారాయము); *~ wines* (పేరుపొందిన ద్రాక్షాసవాలు); (poet., rhet.) ద్రాక్షాసవము; (attrib.) గతకాల సంబంధి; as *a ~ motor-car.*

vintager, n. ద్రాక్షపండ్లు కోయువాడు.

vintner, n. ద్రాక్షాసవవ్యాపారి.

viol, n. మధ్యయుగమునాటి (usu. 6) తీగలుగల తంత్రీవాద్యము, వయొలిన్ మొ. వాని పూర్వరూపము (*treble, tenor, bass, ~*); *bass ~* (mod.), = VIOLONCELLO.

viola¹, n. **1.** పెద్దరకము వయొలిన్, alto or tenor violin. **2.** (hist.). = prec.; *~da braccio, ~,* (alto) వయొలిన్; *~da gamba,* bass viol. [It. & Sp.]

viola², n. ఒకేరంగు, ఊదా పూలుపూయు పురుషరత్న మొ. జాతి మొక్క. [L]

violaceous, a. ఊదారంగుగల; వయొలెట్ జాతికి చెందిన.

viol|ate, v.t. అతిక్రమించు, ఉల్లంఘించు, (ప్రమాణము, సంధి, న్యాయము, షరతుల, అంతరాత్మయొక్క) ప్రబోధమునకు లేదా అవసరములకు వ్యతిరేకముగా ప్రవర్తించు; (పుణ్యతీర్థాదులను) అపవిత్రముచేయు, అగౌరవించు) (ఇతరుల ఏకాంతమును) భంగపరచు; బలాత్కరించు, చెరచు. ~ABLE a., ~-ATION, ~atOR, nn.

violence, n. తీవ్రత, ఉగ్రత; దౌర్జన్యము; బలాత్కారము, హాని, as *was compelled to use ~, did ~ to* (outraged, acted contrary to) *his feelings, our principles*; (law) అక్రమ బలప్రయోగము, బలప్రదర్శనముచే భయపెట్టుట.

violent, a. ప్రబలమైన, ప్రచండమైన, as *a ~ storm, came into ~ collision, ~ blows*; *~ death* (బలమువలన గాని విషము వలన గాని అగు మరణము, cf. NATURAL); అక్రమ బలప్రయోగముతో కూడిన, as *laid ~ hands on him*; ప్రబలమైన, తీవ్రమైన, ఆవేశపూరితమైన, కుపితమైన, ఉగ్రమైన, as *~ pain, sickness, abuse, controversy, discrepancy, revulsion, contrast, dislike, shock, apt to form ~ attachments, is of* or *was in a ~ temper*; *~ presumption* (law), చాల భాగము నిర్ధారకమైన సాక్ష్యముమీద ఆధారపడినది. ~LY² adv.

violet, n. & a. **1.** నీలము ఊదా లేదా తెలుపు రంగు పూలుపూయు వయోలాజాతి మొక్క, as *common blue ~, sweet ~, dog-~.* **2.** వర్ణపటాంచలమున ఎరుపుకు ఎదురుగా లేత ఎరుపు నీలము కలిసిన రంగు. **violES-CENT** a. **3.** ఒక జాతి సీతాకోకచిలుక. **4.** *~-powder,* వస లేదా ఇతర సువాసన

ద్రవ్యముతో కూడిన ప్రసాధన చూర్ణము; ~-*wood*. సుగంధి వృక్షములు.

violin[1], a. కమానుతో ప్రయోగించబడు నాల్గు తీగలుగల వాద్యవిశేషము, వాయులీనము; (also ~ IST n.) వాయులీన వాద్యగాడు, as *first, second*, ~ (వాద్యబృందము మొ. వానిలో వివిధపాత్రలు నిర్వహించునవి). [It.]

violin[2], **-ine**, n. పురుషరత్న మొ. పూల లోని వమనకారక పదార్థము. [F]

violist, n. వయోలా వాద్యగాడు.

violoncello, n. (usu. abbr. *'cello*: pl. ~*os*). మోకాళ్ళ మధ్యపెట్టుకొని వాయించు నాల్గు తీగలుగల పెద్దరకపు వాయులీనము. ~IST(3) n. [It.]

viper, n. ఒకజాతి విషసర్పము, esp. *common* ~, బ్రిటన్‌లోని ఒకేఒక విషసర్పము, కట్ల పాము; (fig.) దుష్టుడు, ద్రోహి; ~*'s bugloss*, బిరుసైన నూగుగలిగి నీలిపూలు పూయు ఒకజాతి మొక్క; ~*'s grass*, ఒక జాతి దుంపమొక్క. ~IFORM, ~INE[1], ~ISH[1] (fig.), OID, ~ ~ OUS (fig.), aa. [F]

virago, n. (pl. ~*s*). కలహకంఠి, గయ్యాళి గంప; || (arch.) పురుష స్వభావముగల స్త్రీ.

virelay, n. ద్విప్రాస ఘటితములైన చరణములుగల ప్రాచీన ఫ్రెంచి గేయప్రక్రియ.

virement, n. ఒక పద్దులోని అంశములను మరొక పద్దులోనికి బదిలీచేయుఅధికారము. [F]

vireo, n. అమెరికాలో పాటలుపాడునట్టి ఒక జాతి ఆకుపచ్చని పక్షి (also *greenlet*). [L]

virescence, n. హరితత్వము, ఆకుపచ్చన; (bot.) మామూలుగా తెతరంగులోనుండు రేకులు మొ. వానిలోని అసాధారణమైన ఆకుపచ్చరంగు. ~ENT a. [L]

virgate[1], a. (nat. hist.). సన్నని, తిన్నని, నిడుపాటి.

virgate[2], n. (hist.). వివిధముగా భూమితి.

Virgilian, a. రోమకకవి వర్జిల్‌కు(d. 19 BC.), అతని రీతికి సంబంధించిన.

virgin, n. & a. **1.** పురుష సంపర్కములేని స్త్రీ, కన్య; ~HOOD, virginITY, nn.; కన్యాత్వ నియమబద్ధమైన మతసంప్రదాయమునకు చెందిన స్త్రీ; *the (Blessed) V~ (Mary)* (abbr. *B.V.M.*), ఏసుక్రీస్తు తల్లి; ఆమెచిత్రము, విగ్రహము; గర్భధారణము లేకయే గ్రుడ్లుపెట్టు ఆడుపురుగు; (astron., *V~*) = VIRGO; ~*'s bower*, = TRAVELLER'*s joy*. **2.** adj. కన్యయైన. కన్యాయోగ్యమైన, కన్యయొక్క, as ~ *modesty*; నిష్కళంకమైన, అనిందితమైన, అనుపభుక్తమైన, as ~*soil*, ~*clay* (అగ్నితప్తముకానిది); (of insect) గర్భధారణములేకయే గ్రుడ్లుపెట్టునట్టి; ~*comb*, (గ్రుడ్లు పొదుగుటకుకాక, ఒక్కసారిమాత్రమే తేనెనిలియుట కుపయోగించబడు తెట్టె); ~ *honey* (తెట్టెతేనె, వేడిచేయుటవలన పిండుట వలనకాక తనంతటతానే కారు తేనె); ~ *queen*, గర్భధారణముచేయని రాణిఈగ; *the V~ Queen*, ఒకటవ ఎలిజబెత్ రాణి.

virginal, a. & n. **1.** కన్యయైన; కన్యాయోగ్యమైన, కన్యకుచెందిన. ~LY[2] adv. **2.** n. (hist.). (Also ~*s*, *pair of* ~*s*), 16,17 శతాబ్దులనాటి కాళ్ళులేని చతురస్రాకారపు పెద్ద సంగీతపుపెట్టె.

Virginia, n. అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఒకరాష్ట్రము; ఆరాష్ట్రమందుత్పత్తియైన పొగాకు; ~ *a creeper*, అలంకారార్థముపెంచు ఒక తీగ. ~AN a & n.

virginibus puerisque, L phr. బాలబాలికలకు(ఉద్దిష్టమైన, ఉచితమైన),(i.e. అమాయకత్వమును గౌరవించునట్టి).

Virgo, n. **1.** ఆరవరాశి, కన్యారాశి; ఒక నక్షత్రరాశి. **2.** *V~ intacta* (law), కన్నెపొర తెగని కన్య. [L]

viridescent, a. ఆకుపచ్చని, ఆకుపచ్చవన్నెకు తిరుగు స్వభావముగల. ~ENCE n. [L]

viridity, n. ఆకుపచ్చన, పచ్చని ఆకులు తిన్న తర్వాత సీపి అను గుల్లచేప మొ. వానిలో కన్పించు ఆకుపచ్చరంగు.

virile, a. పౌరుషమైన; పుంస్త్వముగల, జనన శక్తిగల; (of mind, character, literary style, etc) మగతనపు దార్ఢ్యము, శక్తిగల. virilITY n. [F]

virilescent, a. (Of female animal) వయస్సు ముదిరిన తరవాత కొన్ని పురుష లక్షణములు పొందునట్టి. ~ENCE n.

virology, n. విషాణుశాస్త్రము, విషాణు పరిశోధన. ~IST n.

virose, a. విషపూరితమైన, విషాణుమయమైన. ~OUS a.; (bot.) దుర్గంధముగల.

virtu, n. లలితకళాభిరుచి; *articles of* ~, పనితనము, ప్రాచీనత, దుర్లభత మొ.వానిని బట్టి ఆసక్తిజనకములైన వస్తువులు. [It.]

virtual, a. పేరునకు గాని సరియైన నిర్వచనమునకుగాని కాక వాస్తవమునకైన, as *is the* ~ *manager of the business, take this as a* ~ *promise, constitutes a* ~ *exculpation*; ~ *focus* (opt.), కాంతికిరణములను దెలుపు రేఖలు పొడిగించినచో కలియు కేంద్రము, మిథ్యానాభి; ~ *velocity* or *displacement*, బలప్రయోగ బిందువులో ఆ బలము యొక్క దిశ దృష్ట్యా గణించినచో కన్పించు అనంత సూక్ష్మ స్థానభ్రంశము; కల్పితవేగము, కల్పిత స్థానభ్రంశము. ~ITY n, ~LY[2] adv.

virtue, n. నీతిశిష్టత్వము, ఆర్జవము, సౌజన్యము. as ~ *is its own reward*; *make a* ~ *of necessity*, తప్పనిసరియై చేయుచు ఉత్సాహము నటించు. విశేష నీతిశిష్టత్వము, as *patience is a* ~. *she has every* ~, *the (seven) cardinal* ~*s* (*natural* ~*s*, న్యాయము, వివేకము, సంయమము, స్థైర్యము; *theological* ~*s*, ఆస్తికత, విశ్వాసము, దయాళుత్వము); పాతివ్రత్యము, as *a woman of* ~; మంచిగుణము, as *has the* ~ *of being adjustable, of resisting temperature*; స్వశక్తి, సామర్థ్యము, as *no* ~ *in such drugs*; (pl.) సప్తమగణములోని దేవదూతలు, seventh ORDER[1] of angles; *by* or *in* ~ *of*, అది ఆధారముగా, as *claims it in* ~ *of his long service, is entitled to it by* ~ *of his prerogative*. ~LESS a.

virtuoso, n. (pl. *-si*). లలితకళాభిజ్ఞుడు, లలితకళాపిపాసి; యంత్రవాద్యములందు నిపుణుడు. virtuoSITY, ~SHIP, nn. [It.]

virtuous, a. నీతిమంతమైన, శీలవంతమైన; పతివ్రతయైన. ~LY[2] adv., ~NESS n.

virulent, a. విషమయమైన; విషాణువుల వలన కలిగిన, as ~*ent ulcer*; (irreg.) ~IFEROUS a. (med.); హానికరమైన, క్రూరమైన, as ~*ent animosity, tone, abuse*. ~ENCE n., entLY[2] adv.

virus, n. రోగకారణమైన విషము, అంటువ్యాధిసంబంధి విషము, as *smallpox* ~; (fig.) అవినీతి అను విషము; (fig.) ద్వేషము, క్రౌర్యము. [L]

vis, n. (mech.). ~INERTIAe; ~ *mortua*, నిర్ధాణశక్తి, నిర్జీవశక్తి; ~ *viva*, కదలుచున్న వస్తువునందలి సజీవశక్తి, గతిజ ఊర్జము (= mass $\times$ square of velocity,

కదలుచున్న వస్తురాశి × వేగము యొక్క వర్గము).

visa, (obs) **vise,** n., & v.t. **1.** సరిగా ఉన్నట్లు ధ్రువపరచుచు ప్యాస్‌పోర్ట్ మున్నగు వాని వెనుకవైపు వ్రాసిన వ్రాత. **2.** v.t. ధ్రువపరచుచు పాస్‌పోర్టు మొ.వాని వెనుకవైపున వ్రాయు. [L]

visag|e, n. (now chiefly literary). ముఖము, ముఖవైఖరి. (-)~ED² a.

visard. See VISOR.

vis-a-vis, adv. & n. **1.** ముఖాముఖి, ఎదురెదురుగా. **2.** n. (కొన్ని నృత్యవిశేషము లందు) అభిముఖవ్యక్తి; ప్రయాణికులు ఎదురెదురుగా కూర్చుండు బండి. [F]

viscacha, viz-, n. (దక్షిణ అమెరికాలో) నేల బొరియలలో నివసించు (విలువైన ఉన్నిగల) ఎలుకజాతి జంతువు.

viscer|a, n. pl. శరీరమునందలి మహాకుహరములందలి అంతరవయవములు (ఉదా. మెదడు, హృదయము, కాలేయము), ముఖ్యముగా కడుపులోని అవయవములు (ఉదా. ప్రేవులు). ~AL a., ~I-, ~O-, comb. forms. [L]

viscerate, v.t. ప్రేగులు బయటకుతీయు.

viscid, a. జిగటగల, అంటుకొనునట్టి; శ్యానము, అనుకనుకుగానుండునట్టి. ~ITY n. [LL]

viscin, n. తరురోహిణి అను చెట్టునుండి లభించునట్టి, పక్షులను పట్టుకొనుట కుపయోగించు జిగురుపదార్థము. [F]

viscose, n. (రేయాన్ తయారీలో) దారము తీయుటకు వీలుగా సెల్యులోజ్‌ను సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణముతోను కార్బన్‌డైసల్ఫైడ్‌తోను పదనుచేసి చేసిన అవలేహ్యస్థితి. [L]

viscosity, n. శ్యానత, విస్కానిత, అవలేహ్యత, స్నిగ్ధత, జిగట; (phys., of fluids, semifluids, & gases), అంతరిక ఘర్షణ, అణువ్యవస్థయందలి పరివర్తనను ప్రతిఘటించు శక్తి. viscoMETER, viscoMETRY, viscosiMETER, nn.

viscount, n. ఎరల్ బారన్లకు మధ్యతరగతి ప్రభువు. ~CY, ~ESS¹, ~SHIP or ~Y⁴, nn.

viscous, a. అంటుకొనునట్టి, స్నిగ్ధమైన; (phys.) శ్యానతగల, జిగురుగల. ~NESS n.

vise. See VISA.

***vise.** See VICE².

visible, a. దృశ్యమానమైన; గ్రహింపదగిన, నిర్ధరించదగిన, స్పష్టమైన, బహిరంగమైన, as *has no ~ means of support, spoke with ~ impatience*; దర్శనమీయ సిద్ధపడిన (*is she ~?*); *the ~ church*, సమస్త ఆస్తికసంఘము; *~ horizon*, దృశ్యక్షితిజము, దృగ్గోచరమగు క్షితిజరేఖ; *~ speech*, ఉచ్చారణ విధేయమగు లిపి, వర్ణమాల. visiBILITY (in adj. senses & esp., meteorol., naut., conditions of light & atmosphere as regards distinguishing of objects by sight). ~NESS, nn., visibLY² adv.

vision, n., & v.t. **1.** దృష్టి, చూచుట లేదా చూచు శక్తి, చూపు, as *beyond our ~ has impaired his ~, the field of ~*, దృశ్యమాన ప్రదేశము; *reflected, refracted, ~*, (ప్రతిఫలిత, వక్రీభూత కాంతికిరణముల వలన బాధితమైనది); స్వప్నములోగాని సమాధి స్థితిలోగాని గోచరించు దృశ్యము; లోకాతీతమైన లేదా భావిసూచకమైన దృశ్యము, మాయ; భావనామయమైన దృశ్యము, as *romantic ~s of youth, had ~s of roast beef & plum pudding*; (without article) భావనాపూర్ణమైన అంతర్దృష్టి, రాజకార్య ధురంధరుని భవిష్యద్దర్శనము, రాజనీతిజ్ఞమైన తీక్ష్ణబుద్ధి. **2.** v.t. (భ్రాంతిలోవలె) చూచు, కనుపించు.

vision|ary, a. & n. **1.** పగటికలలు కనునట్టి, భావనా ప్రపంచములో విహరించునట్టి; భ్రాంతిలో లేదా భావనలో మాత్రమే కల, ఊహామాత్రమైన, మనఃకల్పితమైన, అవాస్తవమైన. **2.** n. (Also ~IST n.) పగటికలలు కనువాడు. ~AL a., ~alLY² adv., ~ariNESS n.

visit, v.t. & n. **1.** ఒక వ్యక్తి, స్థలము మొ. వానిని స్నేహముగా గాని మర్యాదగా గాని పనిమీద గాని ఆసక్తిచే గాని చూచుటకు వెళ్ళు లేదా వచ్చు, as *have never ~ed us, had no time to ~ the Tower, hope to ~ Rome*; అధికారికముగా పరిశీలనకు గానివర్యవేక్షణకుగాని సరిదిద్దుటకుగాని చూడబోవు, చూడవచ్చు; (జబ్బు, ఆపద మొ.) వచ్చు, పైబడు; (bibl.) (వ్యక్తిని, పాపమును) దండించు, (పాపము మొ. వానికై) శాస్తిచేయు, మోజాదులచే (వ్యక్తిని) ఆదరించు, ఆశీర్వదించు. **2.** n. ఒక వ్యక్తిని గాని స్థలమును గాని చూడవచ్చుట, ఒక వ్యక్తితో గాని స్థలమునందు గాని తాత్కాలిక నివాసము, as *was on a ~ to some friends, paid him a long ~, during his second ~ to the East*; పరిశీలన మొ.వానికై వ్యావహారికమైన లేదా అధికారికమైన రాక, as DOMICILIARY ~, *right of ~* (see VISITATION). ~ABLE a.

visitant, a. & n. **1.** (poet.). సందర్శించునట్టి. **2.** n. వలసపోవు పక్షి; (poet., rhet.) చూడవచ్చినవాడు, అభ్యాగతుడు; (*V~*) బాలికలకు విద్యగరపు క్రైస్తవసన్యాసినీ సంఘ సభ్యురాలు. [F]

visitation, n. పరిశీలనార్థమైన అధికారికాగమనము, ముఖ్యముగా తన మండలము నందలి చర్చిల పరిశీలనకై మఠాధిపతి రాక; (colloq.) చూడవచ్చి అనుచితముగా బహుకాలముండుట; దాని స్వభావసంకల్పములను తెలిసికొనుటకై మరొక దేశపు నౌకలోనికి పోవుట (*right of ~* or *visit*, అన్వేషణకు గాక, దాని స్వభావసంకల్పములను తెలిసికొనుటకై పోవు హక్కు); దైవకృతమైన దండనము లేదా బహూకృతి, దీనిని పోలిన విశేషానుభూతి; (eccl.) ఎలిజబెత్‌కు మేరీకన్య దర్శనమిచ్చినదానికి గుర్తుగా చేయు ఉత్సవము; (zool.) అసాధారణముగా అధిక సంఖ్యలో జంతువుల వలస; *Nuns of the V~*, = VISITANTs; *V~ of the Sick*, ఆంగ్లికన్ చర్చి కార్యాలయము.

visiting, n. చూడవచ్చుట, చూడబోవుట, అభ్యాగమనము; *have a ~ acquaintance with, be on ~ terms with*, చూడబోవుటకు తగినంత పరిచయము కలిగియుండు; *~-book*, (చూడవలసినవారి పేర్లు గల పుస్తకము); ‖*~-card*, ఒకరిని చూడబోయినప్పుడు ఇచ్చివచ్చు తన పేరు చిరునామా గల చిన్న చీటీ.

visitor, n. ఒక వ్యక్తిని గాని స్థలమును గాని చూడవచ్చినవాడు, అభ్యాగతుడు; ‖(in colleges etc.) అప్పుడప్పుడు పరిశీలించి పరిస్థితి నివేదించు నధికారము లేదా బాధ్యత కల అధికారి; visit(at)orIAL, aa.; ‖~s' *book*, వసతిగృహములలో గాని భోజనశాలలలో గాని వచ్చినవారు తమ పేర్లు చిరునామాలు, అప్పుడప్పుడు తమ అభిప్రాయములు వ్రాయు పుస్తకము.

visor, -zor, visard, -zard, n. (Hist.) శిరస్త్రాణములో వేయుటకు తీయుటకు వీలైన ముఖోపరిభాగము; టోపీలో చూరువంటి ముందరి భాగము; (hist.) కృత్రిమముఖము, ముసుగు. visorED[2], visorLESS, aa.[L]

vista, n. తరుశ్రేణి నడిమి పొడవైన సన్నని దారి; జ్ఞప్తికి తెచ్చుకొన్న లేదా ఆకాంక్షించిన సంఘటనల చిరపరంపర మొ., భూత భవిష్యద్ఘటనములను గురించిన మనోదర్శనము, as *opened up new ~s* or *a new ~ to his ambition, searched the dim ~ of his childhood.* ~'d a. [It.]

visual, a. దృష్టికి సంబంధించిన, as ~ *nerve; organ.* ~ *angle* (దృశ్యమునుండి వచ్చు కిరణములు కంటిని తాకుచో నగు కోణము, దృక్కోణము): ~ *field,* (చూపుమేర, దృష్టిపాతక్షేత్రము); ~ *rays,* దృశ్యము నుండి కంటిమీదకు ప్రసరించునట్లు తలంపబడు కాంతిరేఖలు; ~ *point,* దృష్టిబిందువు, దృశ్యకాంతిరేఖలు కలియు బిందువు. ~ITY n., ~LY[2] adv.

visualiz|e, -is|e, v.t. (మనోరూపమును లేదా భావమును) దృగ్గోచరము చేయు, (మనో రూపము, భావము మొ. వానికి) ఆకృతి కల్పించు; (ఊహించిన లేదా పూర్వము చూచిన లేదా ఊహామాత్రమైన వస్తువు యొక్క) స్పష్టమైన మానసిక దృశ్యమును ప్రత్యక్షీకరించుకొను. ~ATION n.

vita glass, n. మామూలు అద్దమువంటిదికాక సూర్యరశ్మియందలి పరానీలలోహిత ఓజఃకిరణ గ్రాహి అగు అద్దము.[P]

vital, a. & n. 1. ప్రాణసంబంధమైన, ప్రాణాధారమైన, as ~ *energies, functions,* ~ *power* (జీవశక్తి). *wounded in a ~ part;* ఉనికికి లేదా ప్రస్తుత విషయమునకు ప్రధానమైన, as *a ~ question, question of ~ importance, secrecy is ~ to the success of the scheme;* ప్రాణహానికరమైన, ప్రాణాంతకమైన, as *a ~ wound, error;* ~ *centre* (med.), ఆయువుపట్టు, ముఖ్యముగా medulla oblongata లోని శ్వాసనాడీకేంద్రము; ~ *force* or *principle* (ప్రాణాధారభూతమైనది); ~ *statistics* (పుట్టుక, పెండ్లి, చావు మొ.; also, colloq., స్త్రీల రొమ్ము, నడుము, పిరుదుల కొలతలు). ~LY[2] adv. 2. n. pl. ప్రధానాంగములు, ఉదా. ఊపిరితిత్తులు, గుండె, మెదడు.

vital|ism, n. (biol.). జీవవాదము, రాసాయనిక భౌతిక శక్తులకంటె విశిష్టమైన ఒకానొక జీవతత్త్వమునుండి జీవము ఆవిర్భవించు నను సిద్ధాంతము. ~IST n., ~istIC a.[F]

vitality, n. జీవశక్తి, ప్రాణధారణశక్తి; (fig. of institution, language, etc.) నిలద్రొక్కుకొని తన కార్యకలాపములు సాగించగల సమర్థత.

vitalize, -ise, v.t. జీవశక్తి నిచ్చు.

vitamin, n. అనేక ఆహారపదార్థములలో అపక్వ స్థితిలో కన్పించునట్టి, ముఖ్యముగా అతిశ్లిష్ట రసాయనిక సమ్మిశ్రకములైనట్టి, మానవుని యొక్క, ఇతర జంతువుల యొక్క ఆరోగ్యమునకు ప్రధానములైనట్టి అనేక పోషకాంశములలో నొకటి; ఆహారమునందు ఈ పోషకాంశములు లేనిచో వివిధ శరీరావయవములు దుర్బలములగుట, పోషణ లోపమువలని వ్యాధులు వచ్చుట సంభవించును. [G]

vitellin, n. (chem.). కోడిగ్రుడ్డులో చందమామలోని ముఖ్యమైన protein భాగము.

vitell|us, n. (pl. ~*i*). గ్రుడ్డులోని పసుపు పచ్చని పదార్థము, చందమామ, సొన; సస్తన జంతువుల అండమునందలి జీవపదార్థము. vitellARY[1], ~INE[1], aa., ~I-, ~O-, comb. forms.[L]

viti-, comb. form of L *vitis* ద్రాక్షతీగ, as: ~ *cide,* ద్రాక్షతీగలను నాశముచేయు పురుగు మొ; ~ *culture,* ద్రాక్షసాగు, ~ *cultural* a., ~*cultur(al)ist,* nn.

vitiat|e, v.t. గుణముచెరచు, చెడగొట్టు, కించపరచు, మలినపరచు, as *constitution ~ed by excess, ~ed air, blood, mind, judgement;* పనికిరాకుండచేయు, నిరర్థకముచేయు, as *a word may ~e a contract.* vitiATION, ~OR, nn.

vitreous, a. గాజు యొక్క, గాజువంటి స్వభావముగల; గట్టితనము మెరుపు పారదర్శకత నిర్మాణము మొ. వానిలో గాజువంటి; ~ *body* or *humour,* కనుగ్రుడ్డునందలి పారదర్శక స్నిగ్ధపదార్థము; ~ELECTRICITY. vitreOSITY, ~NESS, vitrescENCE, nn., vitrESCENT, vitriFORM(1), aa.

vitri|fy, v.t. & i. గాజుగాగాని గాజువంటి పదార్థముగాగాని మార్చు లేదా మారు. ~FACTION, ~fiaBILITY, ~FICATION, nn., ~fiABLE a.[F]

vitriol, n. గంధకికామ్లము లేదా అందలి లవణములలో నొకటి; (fig.) ఎత్తిపొడుపుమాట, తీవ్రవిమర్శ మొ.; *blue* or *copper* ~, మైలతుత్తము; *white* ~, జింక్ సల్ఫేట్; *oil of* ~, గాఢగంధకికామ్లము; ~*-throwing,* వైరము మొ. వానివలన ఒకని మొగముపై గంధకికామ్లముపోయు vitriolIC, ~INE[1], aa.

vitriol|ize, -ise, v.t. గంధకికామ్ల లవణముగా మార్చు; ~ATE[3] v.t., ~ATION n.; గంధకికామ్లముతో విషముపెట్టు, కాల్చు. ~izABLE a., ~izATION n.

Vitruvian, a. Augustan పాలన కాలమునాటి రోమకశిల్పి Vitrivius కు చెందిన; ~*scroll,* ముతక ఉన్నిగుడ్డ మొ. వానితోచేయు చుట్ట వంటి అలంకారపద్ధతి.

vitt|a, n. (pl. ~*ae*). (Rom. ant.) పురోహితుడు, బలిపశువు, విగ్రహము మొ. వానిని అలంకరించుటకైన పూలమాల; మఠాధిపతి మకుట వసనాంచలము; (bot.) కొన్నిచెట్ల పండ్లలోని తైలనాళము; (zool.) రంగు పట్టెలు. ~ATE[2] a. [L]

vituper|ate, v.t. తిట్టు,నిందించు. ~ATION, ~atOR, nn., ~atIVE a., ativeLY[2] adv.

viva[1], int. & n. చిరకాలము జీవించుగాక అను ధ్వానము (ఆశీర్వాదము). [It.]

viva[2]. See VIVA VOCE.

vivace, adv. (mus.). ఉల్లాసముగా. [It.]

vivaceous, a. ఉల్లాసముగల, ఉత్సాహముగల, చైతన్యవంతమైన; ~LY[2] adv., vivacITY n.; (bot.) మొండిప్రాణముగల, శిశిరము దాటి బ్రదుకగల, చాలకాలము జీవించెడు.

vivandiere, n. (hist.). ఐరోపీయ (ముఖ్యముగా ఫ్రెంచి) సేన వెంటనుండి భోజన సామగ్రి సారాయము అమ్ము స్త్రీ.[F]

vivarium, n. (pl. *-ia*). సహజ వాతావరణములో జంతువుల నుంచుటకై కృత్రిమముగా తయారుచేసిన ప్రదేశము, జంతు ప్రదర్శన వనము లేదా అటువంటిది.

vivat, int. & n. చిరకాలము జీవించుగాక (ఆశీర్వాదము), as ~*rex, regina,* రాజు, రాణి చిరకాలము జీవించుగాక. [L]

viva voce, adv., a., & n.1 మౌఖికము(గా). 2. n. (abbr. *viva*). మౌఖికపరీక్ష, viva-(-voce) v.t. ముఖతః పరీక్షించు. [L]

vive, int. చిరకాలము జీవించుగాక, as ~*le*

roi (రాజు), QUI VIVE. [F]

‖ **vivers,** n. pl. (Sc.). ఆహారము, భోజన పదార్థములు. [F]

vives, n. గుర్రపు చెవుల క్రింది గ్రంథుల వాపు రోగము

vivid, a. (Of light or colour) ప్రకాశవంతమైన, ప్రగాఢమైన, తీక్ష్ణమైన, మిరుమిట్లు గొలిపెడి, as ~ *flash of lightning, of a ~ green*; (of person) ఉత్సాహపూర్ణమైన; (of mental faculty or impression) స్పష్టమైన, తీక్ష్ణమైన, గాఢముగా ముద్రితమైన, as *has a ~ imagination, gave a ~ description, have a ~ recollection of the scene.* ~LY[2] adv, ~NESS n.

vivify, v t. ప్రాణముపోయు, ఉత్సాహపరచు, ఉజ్జీవింపజేయు, (chiefly fig.).

viviparous, a. (Zool.) గ్రుడ్లుపెట్టి పిల్లలను చేయుటకాక పిల్లలనే కనునట్టి, శిశూత్పాదకమైన, (cf. OVI*parous*); (bot.) తల్లి మొక్కకు అంటుకొని యుండగనే అంకురించు దుంపలను లేదా విత్తులను ఉత్పాదించునట్టి (మొక్క). viviparITY, ~NESS, nn., ~LY[2] adv. [L]

vivisect, v.t. జీవముతోనుండగనే (animal or abs) జంతువులను పరిశోధనార్థము కోయు.

vivisection, n. పరిశోధనార్థము సజీవజంతువులను కోయుట లేదా వానికి టీకాలు మొ.వి వేయుట. ~AL a., ~IST(2,3), vivisect-OR, nn.

vivo, adv. (mus.). = VIVACE. [It.]

vixen, n. ఆడు నక్క.; జగడగొండి ఆడుది, గయ్యాళిది. ~ISH[1], ~LY[1], aa.

viz. See VIDELICET.

vizard. See VISOR.

vizcacha. See VISCACHA.

vizi(e)r, n. మహమ్మదీయ దేశములలోని ప్రధానోద్యోగి, (esp.) మంత్రి; *grand ~,* టర్కీ సామ్రాజ్యమునందు ఇతర దేశములందు ప్రధాన మంత్రి. ~ATE[1](1), ~-SHIP, nn., ~IAL a. [Turk.]

Vlach, a. & n. లాటిన్ భాష మాట్లాడు ఆగ్నేయ యూరోపియన్ జాతికి చెందిన (వ్యక్తి), Walachain లేదా Romanian, వలాకియాకు లేదా రుమేనియాకు చెందిన (వ్యక్తి). [Slav.]

vlei, n. (S. Afr.). వర్షాకాలములో నీరు చేరు పల్లము [Du.]

vocable, n. శబ్దము, అర్థమునకంటె రూపమునకు ప్రాధాన్యముగలది. [F]

vocabulary, n. ఒక భాషలో లేదా మామూలుగా ఒక ప్రత్యేక గ్రంథములో లేదా ఒక వైజ్ఞానిక శాస్త్రము మొ వానిలో లేదా ఒక గ్రంథకర్త రచనలలో ఉపయుక్తములైన (ముఖ్య) పదముల అకారాది నిర్వచనసహిత పట్టిక, నిఘంటువు, as *a Livy with notes & ~, a word not found in the Chaucerian ~, the ever-increasing scientific ~, his ~* (పదజాలము) *is limited.*

vocal, a. & n. 1. వాక్సంబంధమైన, వాగ్విషయకమైన, వాక్కుచే ఉచ్చరింపబడిన, as *a ~ communication, ~auscultation,* (ఉరఃకుడ్యములనుండి వినవచ్చు ధ్వనిరూపమైనది); ~ *cords,* కంఠద్వార సమీపమునందలి స్వరపేటిక యందలి నాదతంత్రులు; ~ *music,* (ప్రక్క వాద్యములతో కూడిన లేదా ప్రక్క వాద్యములు లేని గాత్ర సంగీతము, అందుకొరకు కుద్దిష్టమై రచింపబడిన గీతము); ~ *thrill,* మాట్లాడునప్పుడు వక్త యొక్క ఉరఃకుడ్య ప్రకంపనము; (poet., of trees, water, etc.) మాట్లాడు శక్తి కలిగి(నట్లు) ఉన్న; (phonet.) నాదవంతమైన, సరళమైన, (also) అజాతమైన. vocalITY n., ~LY[2] adv. 2. n. అచ్చు, స్వరము; vocalIC a.; రోమన్ కాథలిక్ చర్చిలో కొన్ని ఎన్నికలలో వోటు చేయు హక్కు గల వ్యక్తి.

vocalism, n. సంభాషణలోగాని సంగీతములో గాని నాదము పూరించుట; అచ్చులధ్వని.

vocalist, n. గాయకుడు (opp. to *instrumentalist*).

vocaliz|e, -is|e, v.t. & i. నాదవంతముగా పలుకు, as *f is ~ed into v;* (Hebrew etc.) అచ్ సంజ్ఞలతో వ్రాయు; (joc.) మాట్లాడు, పాడు, కూనిరాగము తీయు, అరచు, మొ.; (mus.) చక్కని చరణమును అజంతముగా రాగాలాపన చేయు. ~ATION n.

vocation, n. ఒక వృత్తికిగాని ఉద్యోగమునకుగాని దైవప్రేరణ లేదా అంతఃకరణప్రేరణ, as *felt no ~ (for the ministry), has never had the sense of ~, little or no ~ to literature;* ఉద్యోగము, వ్యాపారము, వృత్తి, as *mechanical ~s, all ~s are overcrowded, mistook his ~* (తగని పని ఎన్నుకొన్నాడు) ~AL a., ~alLY[2] adv.

vocative, a. & n. (gram.). (Case) సంబోధనార్థక (ప్రథమ).

vocifer|ate, v.t. (మాటలు మొ.) బిగ్గరగా ఉచ్చరించు, అరచు, కేకలుపెట్టు. ~ANCE (rare), ~ATION, atOR, nn., ~ANT(1) a. & n.

vociferous, a. (Of person, speech, etc.) అరచునట్టి, బొబ్బలు పెట్టునట్టి. ~LY[2] adv., ~NESS n.

vodka, n. Russiaలో రై మొ. ధాన్యముల నుండి బట్టీపెట్టి తీసిన ఘాటయిన సారాయము. [Russ.]

‖ **voe,** n. (Shetland). చిన్న అఖాతము; సింధుశాఖ. [Norw.]

vogue, n., & v.i. 1. (now chiefly literary) ప్రస్తుతము ప్రబలముగానున్న రీతి, as *the ~ of large hats, large hats are the ~;* జనవ్యవహారము లేదా జనాదరణ, as *has had a great ~; in ~,* ఆచరణలోనున్న, సాధారణముగా వర్తమానకాలికమైన, 2. v.i. ~*la galere;* పడవ పోవుచున్నది (lit. పడవ సాగనీ). [F]

voice, n., & v.t. 1. నోటితో ఉచ్చరింపబడిన ధ్వని, ముఖ్యముగా మాట్లాడునప్పుడు, అరచునప్పుడు, పాడునప్పుడు మానవోచ్చారణ, మానవ కంఠస్వరము, as *heard a ~, did not recognize his ~, cried out in a loud ~, has lost her* (esp. singing-) *~; is not in ~* (మాట్లాడుటకు గాని పాడుటకు గాని తగిన కంఠము), CHEST, HEAD[1], -~, *the ~ of the cuckoo, veiled ~,* (అపనిర్మాణాదులవలన), (fig.) *sea, storm, lifts up its ~.* -voicED[2] a. 2. ఉచ్చారణ, ముఖ్యముగా పలికిన లేదా (fig.) వ్రాసిన పదముల ఉచ్చారణ, అట్లు వెలువరించిన అభిప్రాయము, అభిప్రాయ ప్రకటన హక్కు, as *gave ~ to his indignation in a pamphlet, dog gave ~ to his joy, took it* (natural phenomenon, calamity, popular outcry, etc.) *for the ~* (expression of the will, resentment, etc.) *of God, I count on your ~* (spoken or written support), *I have no ~ in the matter, refused with one ~* (unanimously); (arch., rhet.) *my ~ is*

for peace. 3. (phonet.) కేవల శ్వాసచే గాక స్వరతంతుకంపనము వలన ఉచ్చరించు నాదధ్వని. 4. (gram.). కర్తకు క్రియకు గల సంబంధమును తెలుపు క్రియారూపముల సమూహము, as ACTIVE, PASSIVE, MIDDLE[1], ~. 5. v.t. వాగ్రూపమున వ్యక్తీకరించు, వాకొను, ప్రకటించు, as *was chosen to ~ their grievance, believe I am voicing the general sentiment when I say*; (mus.) వాద్యములు శ్రుతి చేసికొను; (phonet.) నాదముగా నుచ్చరించు, నాదము చేయు, (esp. in p.p.).

voiceful, a. (poet.). శబ్దాడంబరముగల.

voiceless, a. మాటలేని, మూగయైన; (phonet.) నాదరహితమైన. ~NESS n.

void, a., n., & v.t. 1. వట్టి, శూన్యమైన, as *a ~ space, interval*; (of office) ఖాళీగా ఉన్న, as *bishopric fell ~*; (esp. law; of deed, promise, contract, etc.) చెల్లని, రద్దయిన, as *null & ~*; (poet., rhet.) నిరర్థకమైన, నిష్ప్రయోజకమైన; *~ of*, విరహితమైన, లేని, as *a proposal wholly ~ of sense, his style is ~ of affectation.* ~LY[2] adv., ~NESS n. 2. n. శూన్యప్రదేశము, as *vanished into the ~*, (fig.) *the aching ~ of his heart, cannot fill the ~ made by death.* 3. v.t. రద్దుచేయు, చెల్లకుండజేయు; (మలాదులను) విసర్జించు; (arch.) విడిచిపెట్టు, ఖాళీచేయు. ~ABLE a.

voidance, n. పాదిరీ మాన్యమునుండి తొలగించుట, తొలగి లేదా విడిచిపోవుట.

voided, a. శూన్యర్థములలో; also (her., of bearing) చుట్టు వలయమును చూపుటకై నడిమిభాగము కోసివేసిన (వీరపతకము).

voile, n. పల్చని అర్ధపారదర్శకమైన నూలు; ఉన్ని లేదా పట్టుగుడ్డ; వాయిలు గుడ్డ. [F]

volant, a. (Zool.) ఎగురుచున్న, ఎగురగల; (her.) ఎగురుచున్నట్లు చిత్రింపబడిన; (poet.) ఆశువైన, సత్వరమైన. [F]

Volapük, Volapuk, n. J. M. Schleyerచే 1879 ప్రాంతమున కనిపెట్టబడిన కృతకమైన అంతర్జాతీయభాష. ~IST(2,3) n.

volar, a. (anat.) అరచేతికి లేదా అరకాలికి సంబంధించిన. [L]

volatile, a. బాష్పశీలమైన, త్వరగా ఆవిరియగునట్టి, as *~ salts, ~* (= ESSENTIAL) *oil*; (fig.) ఉత్సాహవంతమైన, ఉల్లాసవంతమైన, పరిణామశీలమైన, చంచలమైన, as *~ wit, writer, disposition.* ~NESS, volatilITY, nn. [F]

volatiliz|e, -is|e, v.t. & i. ఆవిరి యగునట్లు చేయు, ఆవిరి యగు. ~ABLE a., ~ATION n.

vol-au-vent, n. ఒకరకము బూరె, భక్ష్యవిశేషము. [F]

volcan|ic, a. అగ్నిపర్వతమునకు సంబంధించిన, అగ్నిపర్వతము వంటి, అగ్నిపర్వతమునుండి పుట్టిన; *~ic bomb,* తరచు గుండ్రముగా అప్పుడప్పుడు బోలుగానుండు లావా ముద్ద; *~ic glass,* లావానుండి ఏర్పడిన గాజురాయి. ~ICALLY adv., volcanicITY n.

volcano, n. (pl. *~es*). భూగర్భమునుండి శిఖరాగ్రములకు గల ద్వారముల ద్వారా నిరంతరము లేదా అప్పుడప్పుడు లావా, చిట్టెములు, నీరు, వాయువులు మొ.వానిని వెళ్ళగక్కు అగ్నిపర్వతము (*active, dormant, extinct, ~*; *submarine ~*, నీటి అడుగున పుట్టి క్రమముగా నీటిమట్టము దాటి పైకి లేచు అగ్నిపర్వతము). volcanISM(2), volcanIST(3), volcanoLOGY, nn., volcanologICAL a. [It.]

vole[1], n., & v.i. (In some card games) ఆటలో పట్లు అన్నియు గెలుచుట; (vb) అన్ని పట్లు గెలుచు. [F]

vole[2], n. చిట్టెలుక వంటి జంతువు; *water-~*, పెద్దనైజుది.

volet, n. త్రిఫలక లేదా త్రిపట్టక చిత్రము యొక్క ముఖపట్టకము లేదా పార్శ్వము. [F]

volitant, a. (zool.). = VOLANT.

volition, n. సంకల్పము సాధించుకొనుట; సంకల్పశక్తి. ~AL, ~ARY[1], ~LESS, volitIVE, aa., ~alLY[2] adv. [F]

volkslied, n. జానపద గీతము. [G]

volksraad, n. (hist.). Transvaal & Orange Free Stateల శాసనసభ. [Afrikaans]

volley, n. (pl. *~s*), & v.t. & i. 1. బాణము తుపాకిగుండు మొ. ఆయుధములను ఏకకాలమున ప్రయోగించుట, అట్లు ప్రయోగింపబడిన ఆయుధములు; (fig.) శరపరంపరగా తిట్టుట; (tennis, lawn tennis) నేలకు తగులకముందే ఆటలో బంతిని త్రిప్పికొట్టుట; (crick.) నేలకు తగులకయే బంతి సూటిగా ఆటగాని పైకి లేదా వికెట్ పైకి వచ్చుట, అట్లు వచ్చిన బంతి; *half-~*, (lawn tennis) నేలకు తగిలితగులకుండగనే బంతిని త్రిప్పికొట్టుట, (crick.) నేలకు తగిలి పైకి లేవగనే batsman కొట్టుటకు వీలైన బంతి, అట్లు కొట్టిన దెబ్బ, (v.t.) (ball, or abs.) అట్లు త్రిప్పికొట్టు, పంపు; *~-gun,* శరపరంపరగా గుండ్లు కురిపించు మరతుపాకి. 2. vb. (missiles, abuse, etc. or abs.) శరపరంపరగా ప్రయోగించు; (tennis, crick.) (ball, or abs.) నేలకుతగులకుండగనే బంతిని త్రిప్పికొట్టు, పంపు; (of missiles) శరపరంపరగా లేచు; (of guns etc.) ఒక్కుమ్మడిగా మ్రోగు.

volplane, n., & v.i. (Of aeroplane or its pilot) ఇంజను ఉపయోగించకుండనే గాలిలో మెల్లగా దింపుటచే క్రిందకు దిగుట; దిగు [F]

volt[1], v.i., & n. కత్తి మొ.వాని దెబ్బ తప్పుకొనుటకై తటాలున ప్రక్కకు తిరుగు, గుర్రము వలయాకారముగా తిరుగు; (n., var. of) VOLTE.

volt[2], n. విద్యుచ్చాలక శక్తిలో ఏకాంకము, ఒక ohm నిరోధము నెదిర్చి ఒక ampere విద్యుత్ప్రవాహమును గొనిపోవు శక్తి. ~METER n., విద్యుత్ప్రవాహమును volt లలో కొలుచు సాధనము.

volta, n. (mus.; pl. *-te*). *Una ~, due* etc. *volte,* ఒకసారి, రెండుసార్లు, మొ.; *prima* etc. *~*, మొదటి మొ. సారి. [It.]

voltage, n. volt లలో చెప్పబడిన విద్యుచ్చాలకశక్తి.

voltaic, a. (chiefly hist.). రసాయన క్రియ లచే నుత్పన్నమైన విద్యుత్సంబంధి, విద్యుత్సంబంధి, as *~ battery, cell,* PILE[2].

Voltair(ian)ism, nn. Voltaire (d. 1778) సిద్ధాంతము, సంశయవాదము.

voltameter, n. విద్యుదపఘటనీప్రభావములచే విద్యుత్ప్రవాహమును కొలుచు సాధనము, విశ్లేషణధారామాపి.

volte, n. (Fenc.) కత్తి యుద్ధములో దెబ్బ తప్పుకొనుటకై తటాలున ప్రక్కకు దాటుట, గుర్రము యొక్క మండలచారము. [F]

volte-face, n. తిరిగిపోవుట, పరావర్తనము, esp. (fig.) వాదము రాజకీయములు మొ. వానిలో పూర్తిగా ప్లేటు ఫిరాయించుట. [F]

volub|le, a. (Of speech or speaker) వాగ్ధోరణి గల, వాగ్ధాటిగల. voluBILITY, ~le-

NESS, nn , ~LY^2 adv.; (arch.) గుం్రడ ముగా తిరుగునట్టి, పరి్భమించునట్టి; (bot.) ఆధారము చుట్టును పెనవైచికొనునట్టి, చుట్టును అల్లుకొనునట్టి. [F]

volume, n. 1. సంపుటము; ఒక ఉద్గ్రంథము నందలి ఒక భాగము తాలూకు లేదా అనేక రచనలు కలిపి (సాధారణముగా అచ్చువేయ బడిన) కాగితములు కూర్చి కుట్టిన పుస్తకము (abbr. *vol.*), as *is now issued in 3 ~s, an odd ~ of* Punch, *library of 12,000 ~s*, SPEAK *~s (for)*; (hist.) కాగితము మొ.వాని చుట్ట, పురాతన పుస్తకరూపము [cf. CODEX). 2. (usu. pl.). ధూమమాల, ధూమమండలము, వర్తులిత ధూమపటలము మొ. 3. దృఢసారము, పరిమాణము; **voluminAL** a.; (mus.) స్వరపరిపూర్ణత. **(-)volumED^2** a.

volumen|ometer, n. విస్థాపిత ద్రవపరిమాణ మును బట్టి ఒక వస్తువు ఘనపరిమాణమును కొలుచు సాధనము, అయతనమాపి. ~O-METRY n.

volumeter, n. ద్రవ- లేదా వాయు పదార్థ ముల ఘనపరిమాణమును కనుగొను సాధ నము, ఆయతనమాపి. **volumetrIC(AL),** aa., **volumetricalLY^2** adv.

voluminous, a. (Of snakes, the brain, etc.; now rare) చుట్టలుచుట్టుకొనియుండెడి, మెలికలు తిరిగియుండెడి); బహుసంపుటములు గల, as *a ~ work*; (of writer) బహు గ్రంథములు రచించిన, గొప్పపరిమాణములో రచించిన; (of drapery etc.) వ్రేలాడుచున్న, విస్తారమైన. **voluminOSITY,** ~NESS, nn., ~LY^2 adv. [LL]

voluntary, a. & n. 1. స్వతంత్రబుద్ధితో చేసిన, చేయుచున్న, చేయగల, నిర్నిరోధమైన, ఉద్దేశపూర్వకమైన, బుద్ధిపూర్వకమైన, as *a ~ gift, there was no ~ mis-statement, was a ~ agent in the matter,* ~ (opp. to *compulsory*) *service, army,* ~ *confession* (of criminal, ఆశ వలన గాని భయము వలన గాని కాక తనంత తానుగా ఒప్పుకోలు); స్వచ్ఛందకృత్యము వలన కలిగిన, ఉత్పన్నమైన, as ||~*school,* (స్వచ్ఛందముగా నీయబడిన విరాళములచే నిర్వహింపబడునట్టి), ~ *waste,* (రైతు యొక్క లేదా వాడుగకుండువాని యొక్క ఉద్దేశపూర్వకమైన పనిచేత గాని అజ్ఞచేత గాని అయిన ఆస్తినష్టము); (of limb, muscle, movement) ఇచ్ఛానియంత్రిత మైన; (law) ~ *conveyance,* (ప్రతిఫలము లేకుండ ఇచ్చినది), ~ *grantee,* (~ conve-yance, స్వీకర్త), ~ *partition,* (కోర్టు తీర్పుచే గాక పరస్పరాంగీకారముచే చేయ బడినది). **voluntariLY^2** adv., **voluntari-NESS** n. 2. n. చర్చిలో ఆరాధన సమయ మున, దానికి ముందు, వెనుక వాయించు వాద్యసంగీతము; చర్చి, బడులు ప్రభుత్వ ప్రమేయములేకుండ స్వచ్ఛందవిరాళములపై నడువవలెనని వాదించు వ్యక్తి; ~ISM(3) n., విద్య ప్రభుత్వ సహాయముపై గాక స్వచ్ఛంద విరాళములపై ఆధారపడుట; సేన మొ.వానిలో బలవంతముగా కాక ఇచ్ఛానుసారముగా చేర్చుటకై ఆధారపడుట; ~IST(2) n.; (in competitions) పోటీ దారు ఇష్టమునకు వదలివేయబడిన విశిష్టమైన అంశము.

volunteer, n., & v.t. & i. 1. స్వచ్ఛంద సేవకుడు; స్వచ్ఛంద సైనికుడు, esp. U.K. లో పూర్వము స్వచ్ఛందముగా చేరిన వారితో నిర్మితములై ప్రభుత్వముచే శిక్షణ గరపబడిన సైనికదళము సభ్యుడు (often attrib., as ~ *carps, manoeuvres*); (attrib., of vegetation) సాగులేక తమంత తాముగా పెరుగునట్టి. 2. vb. బుద్ధిపూర్వక ముగా (సేవ, వ్యాఖ్యానము, వివరణ మొ. చేయుటకు) పూనికొను; (దాడికి లేదా ఒక ప్రయోజనమునకు) స్వచ్ఛందముగా సేవ చేయుటకు సిద్ధపడు, స్వచ్ఛంద సైనికుడుగా నగు. [F]

voluptuary, a. & n. ఇంద్రియలోలుడైన, విషయలాలసుడైన (వ్యక్తి).

voluptuous, a. ఇంద్రియభోగములకు సంబం ధించిన,ఇంద్రియభోగములకు పురికొల్పునట్టి, భోగలాలసమైన, as ~ *life, liver, music, beauty*. ~LY^2 adv., ~NESS n.

volut|e, n. & a. 1. Ionic, Corinthian, మిశ్ర, శిల్పములలో స్తంభ శీర్షములపై చెక్కబడిన వలయాకార అలంకారము; ~ED^2 a.; శంఖము వలె ఆవర్తములతోడి గుల్లగల (ముఖ్యముగా ఉష్ణప్రదేశమందలి) నత్తజాతి. **volutOID** a. & n. 2. adj. (bot.). వలయితమైన, చుట్టచుట్టుకొనిన.

volution, n. ఆవర్తము, శంఖావర్తము(లు); (anat.) సంవలనము, మెలికలు తిరుగుట.

vomer, n. (anat.). మానవులలో అనేక సకేరుక జంతువులలో నాసాపుటమును విభ జించు సన్నని చిన్న ఎముక, సీరిక. [L]

vomit, v t. & i., & n. 1. కడుపులోనుండి నోటి ద్వారా వెలిగ్రక్కు; వమనముచేయు; (fig. of volcano, chimney, etc) వెళ్ళ గ్రక్కు, వెడలించు. 2. n. గ్రక్కినపదార్థము, వాంతి, డోకు; వమనకారి ఔషధము, వాంతి మందు; *black* ~, పీతజ్వరములో కక్కిన నల్లని పదార్థము; ~*-nut*, = NUX VOMICA.

vomitory, a. & n. 1. వమనకారి (a. & n.) **vomitIVE** a. 2. n. (Rom. ant.). రంగ శాలాప్రవేశ నిష్క్రమణ ద్వారతోరణము లలో నొకటి. [L]

vomiturition, n. ఓకరింత, వాంతిఅగునట్లుతోచి కాకుండుట; తిరిగితిరిగి వాంతియగుట. [F]

voodoo, n., & v.t. 1. W. -Ind. & U.S. నీగ్రో శ్వేతజాతీయులలో ప్రచురముగానున్న మాంత్రికవిద్య యందలి నమ్మకము, ప్రయో గము; (also ~*doctor*, ~ *priest*), మాంత్రికుడు, అభిచార విద్యాప్రవీణుడు. ~ISM, ~IST(2,3), nn. 2. v.t. ప్రయోగము చేయు, వశీకరించు.

-vora. See -VOROUS.

voracious, a. తిండిపోతు, తిండికక్కుర్తిగల, ఆబగల, (lit. & fig.), as *party of ~ trippers, a ~ appetite for scandal, a ~ whirlpool*. ~LY^2 adv., ~NESS, **voracITY,** nn.

-vore. See foll.

-vorus, suf. f. L- *vorus* (*vorare* మ్రింగు, తిను) + -OUS, forming adjj. w. sense 'feeding on' ఆహారించునట్టి, as *carni~*, *gramini~*; also *-vora*, in L neut. pl. names of animals classified by their food, as *herbivora*, శాఖాహారి జంతువు; also F & E *-vore* forming name or individual of such class, as *carnivore*, మాంసాహారి.

vort|ex, n. (pl. ~*ices*, ~*exes*). సుడి తిరుగుచున్న ద్రవపదార్థము, ముఖ్యముగా సుడిగుండము; (phys.) సుడితిరుగునట్టి కణములు గల ద్రవభాగము, భ్రమిలము; భ్రమణము, భ్రమమాణ పదార్థము, esp. (fig.) దగ్గరకు వచ్చినవారిని కబళించివేయు నట్లు తోచు వ్యవస్థ, ఉద్యమము, as *the*

~ex of society, ~ex (గుండె పై భాగమున సుడులుసుడులుగా అల్లుకొనిన తంతు నిర్మాణము) of the heart; ~ex-ring, లోవంపు ఆకృతము గల ఆవర్తము, e.g. సిగరెట్టు పొగ మొ.వాని రింగు. ~icAL. ~icOSE[1], ~iculAR[1], aa., ~icalLY[2] adv. [L]

vorticel, n. నిలువనీరు మొ.వానిలో కన్పించు గంట ఆకారములో నుండు సూక్ష్మజీవి.

vortic|ist, n. (Metaphys.) Descartes అను దార్శనికుని వలె వలయములు వలయములుగా చలనశక్తి పరివర్తితమగు ద్రవ్య సహితమైన ఆకాశమే విశ్వమని పరిగణించు వ్యక్తి; (art) ఘనచిత్రకారుడు (CUBIST) ఘనములు (cubes) మొ.వానిని వలె, చిత్ర రచన యందు వలయముల నుపయోగించు శైలికి చెందిన చిత్రకారుడు. ~ISM n.

vortiginous, a. సుడితిరుగునట్టి, సుడి వంటి.

votar|y, n. (దైవాది) సేవాపరతంత్రుడు; (ఒక వ్యవస్థ, ఉద్యమము మొ.వానిని) గట్టిగా అనుసరించువాడు, బలపరచువాడు. ~ESS[1] n.

vote, n., v.i. & t. **1.** ఒక ఉద్యోగి మొ.వాని ఎన్నిక, శాసనమునకు ఆమోదము, తీర్మానము నంగీకరించుట మొ.వాని విషయములో వోట్లు వేయుట ద్వారా గాని, చేతులెత్తుట ద్వారా గాని, నోటితో గాని మరేవిధముగా గాని ఆచారము ప్రకారము అభీష్టమును ప్రకటించుట, as *shall give my ~ to* or *for the Labour candidate, passed without a dissentient ~,* CAST[1] ~, SPLIT[1] one's ~, CASTING-VOTE, TRANSFERABLE ~; అధికసంఖ్యాకుల అభీష్టము పై వెల్లడింపబడిన అభిప్రాయము, మంజూరు చేయబడిన డబ్బు, as *Government received a ~ of confidence, the army ~;* ఒక రాజకీయ పక్షము మొ.వి ఇచ్చిన లేదా ఇవ్వగల వోట్ల మొత్తము, as *will lose the Labour, Conservative, ~, the floating ~,* (ఒక పక్షమునకు చెందనివారి వోటు); వోటు హక్కు, as *women now have the ~;* అభీష్టమును గుర్తించుటకైన చీటి, పత్రము. ~LESS a. **2.** vb. వోటుఇచ్చు (*for, against,* person or measure); అధిక సంఖ్యాకుల అభీష్టముతో శాసించు, తీర్మానించు, (డబ్బు) మంజూరుచేయు; (colloq.) బహుజనామోదముతో నిశ్చయముగా చెప్పు, ప్రకటించు, as *was ~d a failure;* (colloq.) ప్రతిపాదించు (that); *~ down,* ఒక చర్య మొ. వానిని వోట్లతో ఓడించు; *~ in,* వోట్లతో ఎన్నుకొను. votABLE a., votER[1] n.

voting, n. కృదర్థములలో; *~-paper,* (పార్లమెంటు ఎన్నిక మొ. వానిలో నుపయోగించు వోటు కాగితము); CUMULATIVE ~.

votive, a. మొక్కుబడిగా సమర్పించిన, as *~ offering, tablet, picture.* [L]

vouch, v.t. & i. (ఒక విషయమును) సాక్ష్యాధారముతోగాని స్థిరీకరించిగాని ధ్రువపరచు, సమర్థించు; జవాబుచెప్పు, పూచీపడు, as *will ~ for the truth of this, for him* or *his honesty, can ~ for it that no step was taken.*

voucher, n. కృదర్థములలో; ముఖ్యముగా, డబ్బు ముట్టినట్లు లేదా జమాఖర్చులు వాస్తవముగానున్నట్లు స్థిరపరచు పత్రము, రసీదు మొ.; ముట్టిన సరకును లేదా చేయించుకొన్న సేవకు ప్రతిఫలముగా ఇచ్చిన లేదా వాగ్దానము చేసిన ధనమునకు గుర్తు పత్రము. [AF]

vouchsafe, v.t. అనుగ్రహించి ఇచ్చు, దయచేయు, as *~d me no answer, ~ me a visit;* చేయనంగీకరించు.

voussoir, n. విలువంపు కట్టడమునందలి గసిక ఆకృతిగల రాయి. [OF]

vow, n., & v.t. **1.** భగవంతునిపై ప్రమాణము రూపములోనున్న వాగ్దానము లేదా ఒప్పందము, as *baptismal ~s,* (క్రైస్తవ మత స్వీకార సమయమున స్వీకర్తగాని శిశువైనచో ఆ శిశువు పక్షమున తండ్రిగాని చేయు శపథములు); *monastic ~s,* (దారిద్ర్యమునకు పవిత్రతకు విధేయతకు కట్టుబడి యుండునట్లు సన్యాసిచేయు ప్రతిజ్ఞలు), *Lovers' ~,* ('నాతిచరామి' అనునట్టివి); *am under a ~ to drink no wine,* (త్రాగనని ప్రతిజ్ఞ చేసితిని); ప్రతిజ్ఞ ననుసరించిన చర్య, ప్రవర్తన మొ., as *is this your ~?* **2.** v.t. ప్రమాణపూర్వకముగా వాగ్దానముచేయు, as *~ed a temple to Apollo, ~obedience, vengeance against the oppressor;* (arch.) శపథముచేయు, ప్రతిజ్ఞచేయు; ప్రమాణపూర్వకముగా ప్రకటించు; (arch.) ప్రకటించు, as *I ~ you are most obliging.*

vowel, n. అచ్చు, స్వరము, స్వతంత్రోచ్చారణగల భాషాధ్వని, (opp. to, but not sharply divided from, *consonant*); అచ్చుకు సంకేతమైన వర్ణము, as a, e, i, o, u; *neutral ~* (*cousin, reason, haddock* ల రెండవ 'సిలబుల్' లో వినవచ్చునది); *~ gradation,* = ABLAUT; *~mutation,* = UMLAUT; *~ point,* హీబ్రూ మొ. ప్రాచ్యభాషలలో అచ్చుసంకేతము, గుణింతము. (-)~lED[2], ~LESS, ~lY[2], aa.

vowelize, -ise, v.t. (Hebrew మొ. భాషలలో, సంక్షిప్తలిపిలో) అచ్చులుచేర్చు.

vox, n. *~ barbara* (anat., bot., etc.), సంకరపదము లేదా అపశబ్దము; *~et praeterea nihil,* శబ్దమాత్రము (i.e., esp. నిరర్థక); *~ humana,* జంత్రవాద్యములో మానవ కంఠస్వర సదృశముగా పలికించు మెట్టు; *~populi,* ప్రజావాణి, జనవాక్యము (i.e. ప్రజాభిప్రాయము, జనసామాన్యము యొక్క నిర్ణయము, జనసామాన్యము యొక్క నమ్మకము లేదా పుకారు).

voyag|e, n., & v.i. & t. **1.** సముద్రముపై గాని నీటిపై గాని చేయు (ముఖ్యముగా దూర) ప్రయాణము; *broken ~e,* తిమింగిలముల వేట మొ.వానికైన విఫల యానము. **2.** vb. నీటిపై ప్రయాణము చేయు. ~eABLE a., ~ER[1] n.

voyageur, n. Hudson అఖాతప్రాంతములో ఒక వ్యాపార కేంద్రమునుండి మరియొక కేంద్రమునకు సరకులను ప్రయాణికులను చేరవేయువాడు; Canada దేశమునందలి సరంగు, పడవవాడు. [F]

‖ **vraic,** n. Channel Islands లో వంట చెరకుగా ఎరువుగా పనికివచ్చు ఒకరకపు సముద్రపు నాచు. [F dial.]

vraisemblance, n. సత్యాభాసము, వాస్తవము వలె కన్పించునది. [F]

Vulcan, n. (Rom. myth.) అగ్నిదేవుడు; *~ powder,* ప్రేలుడు మందు, విస్ఫోటకము.

vulcanic etc. See **vol-**.

Vulcanist, n. (geol.). PLUTONIC సిద్ధాంతము ననుసరించువాడు. [F]

vulcanite, n. గంధకముతో పుటము పెట్టిన గట్టి రబ్బరు, ఎబొనైట్.

vulcaniz|e, -is|e, v.t. దృఢమైన లేదా మృదువైన నమ్యమైన రబ్బరుతయారుకై దాని స్థితిస్థాపకతను, దార్ఢ్యమును పెంచుటకొరకు అధిక ఉష్ణోగ్రతలో గంధకముతో (రబ్బరును) పుటముపెట్టు, సంస్కరించు. ~ABLE a., ~ATION, ~ER[1](1,2), nn.

vulgar, a. అలగాజాతిసహజమైన, పామర సహజమైన, అసభ్యమైన, మొరటు, నీచమైన, as ~ *expressions, mind, tastes, finery, an air of ~ prosperity, the ~* HERD[1], (abs.) *the ~*, జనసామాన్యము, పామర జనము; సర్వసామాన్యముగా వాడుకలో నున్న, వ్యాప్తిలోనున్న. as ~ *errors, superstitions, the ~ tongue,* (ముఖ్యముగా పూర్వము Latin కంటె భిన్నమైన జాతీయ భాష), ~FRACTION, *the ~* (క్రైస్తవ) *era.* ~ISM(4,2), vulgarITY, nn., ~LY[2] adv.

vulgarian, n. అసభ్యుడైన (ముఖ్యముగా ధనిక) వ్యక్తి.

vulgariz|e, -is|e, v.t. (వ్యక్తిని నడవడికలను, మొ.) అసభ్యముగాచేయు, అసభ్యత నాపాదించు; దృశ్యభావాదులను అతి సామాన్యములు అతిపరిచితములు అతిజ్ఞాతములు చేయుటచేత చెడగొట్టు. ~ATION n.

Vulgate, n. 4 వ శతాబ్దిచివర Jerome చేసిన బైబిల్ లాటిన్ అనువాదము; (*v~*) సాంప్రదాయకముగా మూలముగా అంగీకృతమైన ఏ గ్రంథకర్తయొక్కగాని గ్రంథము. [L]

||**vulgus**, n. (school sl.). కొన్ని పాఠశాలలలో గ్రీకు లేదా లాటిన్ పద్యములలో ఇచ్చు అభ్యాసము.

vulner|able, a. భేద్యమైన, గాయపరచవీలైన (lit. & fig.), హానికి అగ్గమగునట్టి, ఆయుధమునకు విమర్శకు మొ. వానికి అతీతము కాని; (contract bridge) రబ్బరు సాధించుటకు ఒక ఆట గెలిచి, రెండవఆటలో ఓడినచో ఎక్కువ నష్టము పొందునట్టి స్థితిలోనున్న. ~aBILITY, ~ableNESS, n. [LL]

vulnerary, a. & n. గాయములు మాన్పుటకుపయోగకరమైన, ఉపయోగించునట్టి (drug, unguent, etc. మందు, తైలము, మొ.). [L]

vulp|ine, a. నక్క (స్వభావమున) కు సంబంధించిన. ~iCIDE(1,2) n.; జిత్తులమారియైన, టక్కరియైన. [L]

vultur|e, n. రాబందు, ఒక జాతి పెద్దగద్ద; (fig.) దోపిడిగాడు, స్వార్థపరుడు, ఆశపోతు. ~INE[1], ~ISH[1], ~OUS, aa.

vulv|a, n. (anat.). స్త్రీ జననేంద్రియ ద్వారము, యోని. ~AR[1], ~ATE[2], ~iFORM, aa., ~ITIS n., ~o- comb. form. [L]

vying. See VIE.

W

W, ఒక అక్షరము (pl. *Ws*, W's).

||**Waac**, n. (colloq.). 1917 లో నిర్మితమైన *Women's Army Auxiliary Corps* సభ్యురాలు.

||**Waaf**, n. (colloq.). 1939 లో నిర్మితమైన *Women's Auxiliary Air Force* సభ్యురాలు.

wabble. See WOBBLE.

wacke, n. అగ్నిపర్వత శిలావిచ్ఛిత్తివలన పర్చడిన మసక ఆకుపచ్చ లేదా గోధుమరంగు బంకమన్ను. [G]

wad, n., & v.t. 1. వస్తువులను విడివిడిగా ఉంచుటకు, దేనిచోట దాని నుంచుటకు, లేదా మూతవైపు దట్టించుటకు ఉపయోగించు దూది కాగితపు పేలికలు మొ. మెత్తని పదార్థపు చిన్నదిండు లేదా మెత్త, ముఖ్యముగా తుపాకిలో మందు లేదా గుండ్లు దట్టించుటకై ఉన్నితో చేయబడిన మెత్తవంటి గుండ్రని బిళ్ల; నోట్లకట్ట, డబ్బు. 2. v t. (దూది మొ. వానిని) మెత్తవలె కొక్కు, కూరు, దట్టించు, దుస్తులు గలీబు మొ.వానికి అస్తరు వేయు, (వ్యక్తి, గోడలు మొ.వానిని) బందోబస్తు చేయు (also fig., as *well ~ded with conceit*); (రంధ్రము, తుపాకిగొట్టము) మూయు, (తుపాకిమందు మొ.) దట్టించు, దిండుగా కూరు.

wadding, n. దుస్తులు దిండ్లు నింపుటకు, సుతిమెత్తని వస్తువులను బంగీచేయుటకు ఉపయోగించు దూది ఉన్నివంటి మెత్తని పదార్థము; తుపాకి మెత్తలు చేయుట కుపయోగించు పదార్థము.

waddl|e, v.i., & n. 1. లావుపాటి పొట్టి కాళ్ళవానివలె లేదా ఎడమెడముగా పొట్టి కాళ్ళుగల బాతువంటి పక్షివలె ఊగులాడుచు నడుచు. ~ingLY[2] adv. 2. n. ఊగులాట నడక.

waddy, n. Australian లు యుద్ధమునందుపయోగించెడి గద.

wade, v.i. & t., & n. 1. నీటిద్వారా లేదా గతి ప్రతిరోధకమైన మంచు, బురద, ఇసుకవంటి మరి ఇతర యానకముద్వారా నడచు (also fig., as ~ *through slaughter* or *blood*, జనసంహారము మొ. వానిద్వారా ముందుకు పోవు; ~ *through book*, విసుగెత్తించుచున్నను, పుస్తకమంతయు చదువు; ~ *in*, (colloq.). కలిగించుకొను, కల్పించుకొను, మధ్యలో వచ్చు, ప్రతిపక్షిపై తీవ్రముగా దాడిచేయు, ~ *into*, colloq., (ప్రబలముగా ఎదుర్కొను); (ప్రవాహమును) కాలి (నడక)తో దాటు; wadABLE a.; *wading-bird*, పొడుగాటి కాళ్ళుగలిగి నీళ్ళలోనుండి పోవు నీటిపక్షి (opp. పొట్టికాళ్ళు అంగుళ్యాంతర జాలము కలిగి ఈదునట్టి పక్షి). 2. n. నీరు మొ. వానిద్వారా నడక.

wader, n. కృదర్థములలో; ముఖ్యముగా జలాంతర్గామి పక్షి (see prec.); చేపలవేటలో కాళ్ళకు వేసికొను జలసహజమైన (నీరు చొరని) బూట్లు (కవచము).

wadi, -y, n. వర్షాకాలములో తప్ప తక్కిన కాలములలో ఎండియుండు కొండవాగు (ప్రధానముగాప్రాగ్దేశములందలిది).[Arab.]

Wafd. n. Egypt నందలి అతివాద జాతీయ పక్షము. ~IST a. & n. [Arab.]

wafer, n., & v.t. 1. తేనెపెర ఆకారములో చేయపడిన అతి పల్చని తీపి బిస్కట్టు (ఇప్పుడు ముఖ్యముగా మంచుముక్కలతో కలిపి తినబడునది) (*thin as a ~*; ~Y[2] a); Eucharist విందులో ఉపయోగించు పులియబెట్టని పల్చని గుండ్రని రొట్టెముక్క; ఉత్తరములు కాగితములు అంటించుటకు మొ. వానికి పూర్వము ఉపయోగింపబడిన చిన్న ఎండు జిగురు బిళ్ళ; ముద్రకు బదులుగా కోర్టు కాగితములపై అంటించు గుండ్రని ఎర్రకాగితపు బిళ్ళ. 2. v.t. ఎర్రకాగితపు బిళ్ళ అతికించు లేదా దానితో సీళువేయు.

waffle[1], n. పాలు గ్రుడ్లు పిండి కలిపి గట్టిగా మర్దించి *~-iron* అను ఇనుపపెనముపై కాల్చిన చిన్న రొట్టె. [Du.]

waffle[2], v.i., & n. వాగు, వదరు, ప్రేలు.

waft, v.t., & n. 1. గాలిలో లేదా నీటిపై (వలె) చేరవేయు, నెమ్మదిగా తేలికగా తీసి (త్రోసి)కొనిపోవు. 2. n. పక్షి రెక్కయొక్క ఒక్క విసరు; ఒక్కసారిగా వచ్చిపోవు వాసన, గుప్పున వచ్చు వాసన; కాంతి, సంతోషము, మొ.వాని క్షణికానుభూతి; (naut., also *weft*) దుస్థితి సంకేతము, సంజ్ఞ, ఉదా. చుట్టచుట్టి ముళ్లువేసి ఓడ స్తంభపు పెద్ద మోకులపై ఎగురవేసిన పతాక లేదా వస్త్రము.

wag[1], v.t. & i., & n. 1. (తోక వంటి అంతావయవము) అటునిటుకదలించు, కదలు, ఊగులాడు, (*dog ~s his tail*, సంతోష చిహ్నముగా; *tail was ~ging*; *tail ~s*

dog, సంఘములో అతి అప్రధానుడు లేదా ఒక పక్షములో అతి అప్రధానపక్షము పెత్తనము చేయు'; మంచలించు మొ.వానిని సూచించుచు తర్జని ఆడించు; పరిహాసముగా గాని పరమానందముగా గాని తల ఆడించు; *beards, chins, jaws, tongues, are* ~*ging*, సంభాషణ సాగుచున్నది); (arch., ప్రపంచము, కాలము మొ.) అదృష్ట దురదృష్టములతో సదసల్లక్షణములతో సాగిపోవు (*how* ~*s the world?*); ~ *tail*, నిరంతర చలనశీలమైన పొడుగాటి తోక గల చిన్నపిట్ట (*grey, pied, yellow*, etc., ~ *tail*). 2. n. ఒక ఊపు (*with a* ~ *of his tail, head*, etc.).

wag², n. విలాస పురుషుడు, పరిహాసశీలుడు; || (sl.) పనిదొంగ, బడిదొంగ (esp. *play* ~ or *the* ~). ~gERY(4) n., ~gISH¹ a., ~gishLY² adv., ~gishNESS n.

wage¹, n. యజమాని వద్ద పనిచేసిన కాలమునకు పనివానికి దినసరిగా గాని వారసరిగా గాని నెలసరిగా గాని చెల్లించబడు మొత్తము; కూలి, జీతము (usu. pl. exc. in certain phrr.; *gets good* ~*s*; *brings his* ~*s home*; *at a* ~ or ~*s of £10 a week*; *living* ~, వస్తులుండనక్కరలేకుండ జీవించుటకు సరిపడు వేతనము; *a fair day's work for a fair day's* ~); ప్రతిఫలము (usu. pl.; *the* ~*s of sin is death*); ~ FREEZE; ~*(s)-fund* in pol. econ., జీతనాతములు చెల్లించుటకై ప్రత్యేకించబడిన ప్రభుత్వ మూలధనములోని భాగము.

wage², v.t. (యుద్ధము, సంఘర్షణ) నడపు, సాగించు.

wager, n., & v.t. 1. = BET n. & v.t. 2. (hist.). ~ *of battle*, ఇరుపక్షముల మధ్య వీరుల మధ్య ద్వంద్వయుద్ధముల ద్వారా వివాదములను పరిష్కరించు ప్రాత పద్ధతి; ~ *of law*, COMPURGATION.

waggle, v.i. & t., & n. = WAG¹ (but in more familiar use); esp. (golf) బంతి కొట్టుటకు ముందు దానిపై కర్రశీర్షమును అటునిటు ఊపుట; ~wagglY² a. చంచలమైన.

wag(g)on, n. తోలగించుటకు వీలైన అర్ధచంద్రాకారపు కప్పు (సాధారణముగా) కలిగి పెద్ద బరువులు మోయుట కుపయోగించు నాలుగు చక్రాల బండి, సాధారణముగా రెండు లేదా ఎక్కువ గుర్రములచే లాగబడునది (*hitch* one's ~ *to a star*, తనకు మించిన అధికారము చెలాయించు); || పై కప్పు లేని రైల్వే గూడ్సు పెట్టె; ~*-boiler, -ceiling, -roof, -vault*, గూడు (అర్ధచంద్ర) ఆకారము కలది.

wag(g)oner, n. సరకుల బండి తోలువాడు; *the W*~, ఉత్తర దిక్కున కన్పించు ఒక నక్షత్రరాశి, ప్రజాపతి.

wag(g)onette, n. నాలుగు చక్రములు, (తోలగింప వీలైన పైకప్పు), ఎదురెదురుగాఉన్న ప్రక్కసీట్లు కలిగి ఒకటి లేదా ఎక్కువ గుర్రములు లాగుట కనువైన విహారశకటము.

wagon-lit, n. యూరపు ఖండమునందలి రైళ్ళలో నిద్రాసౌకర్యముగల పెట్టె. [F]

Wahabi, -ee, n. కొరానును అక్షరశః అనుసరించినట్టి మహమ్మదీయులలోని (Abd-el-*Wahhab*, c. 1700 స్థాపించిన) ఒక పరిశుద్ధ వర్గమునకు చెందినవాడు.

waif, n. యజమానిలేని వస్తువు లేదా జంతువు, సముద్రమునుండి వెలికి త్రోయబడిన లేదా కొట్టుకొనివచ్చిన లేదా ఏదో అజ్ఞాతమార్గమున వచ్చిన వస్తువు; కొంపాగోడు దిక్కూమొక్కూలేని వ్యక్తి, ముఖ్యముగా నా అనువారులేని లేదా వదలివేయబడిన బిడ్డ; ~ & *strays*, చిల్లరమల్లర వస్తువులు, నిరాకృతులైన పరిత్యక్తులైన బిడ్డలు.

wail, v.i. & t., & n. విలపించు, ఉచ్చైస్స్వరముతో ఏడ్చు; (fig.) తలచుకొని తలచుకొని మాటలతో ఏడ్చు; (గాలి మొ.) ఏడ్చుచున్న వ్యక్తివలె ధ్వనిచేయు: ~*ing wall, place*, ఆలయ విధ్వంసమునకై విలపించుటకు యూదులు సమావేశమగు జెరూసలంనందలి Solomon గోడభాగము. ~FUL a. (poet.), ~ingLY² adv.

wain, n. నాలుగుచక్రాల పెద్దబండి (chiefly poet. or agricultural); *Charles's, Arthur's*, or *the W*~, CHARLES'S WAIN.

wainscot, n., & v.t. 1. గదిగోడలకు క్రింది నుండి కొంత ఎత్తువరకు అమర్చిన చెక్కకూర్పు. 2. v.t. చెక్కపలకలుకూర్చు. ~-ING(3) n.

waist, n. 1. ప్రక్కటెముకలకు పిరుదులకు నడిమిభాగము, నడుము (*large, small*, ~, కైవారమునుబట్టి; *long, short*, ~, నిలువు కొలతనుబట్టి). 2. మామూలు ఆకృతిలో దీనిని తెలుపు ఆకుంచనము (*has no* ~, నడుముకానరాని స్థూలకాయుడు); పొడుగుపాటి వస్తువు నడిమి అనురూపసంకోచము, ఉదా. ఫిడేలు లేదా ఇసుక గడియారము. 3. ఓడతట్టుపైన ఎత్తుగాకట్టిన ముందరిభాగము (forecastle) కు ఓడ తట్టు వెనుకభాగము (quarter deck) కు నడిమిభాగము. 4. నడుముచుట్టునుండు వస్త్రభాగము, అంగాలు మొ. కట్టుకొనుటకు వీలుగా నడుముచుట్టు నున్న నాడా, పట్కా; *రవిక. 5. ~*-band, -belt*, నడుముచుట్టు ధరించునది; ~*-cloth*, = LOIN-*cloth*; || ~*coat*, తెరచినప్పుడు రొమ్ముకనిపించుచు, సాధారణముగా చేతులులేకుండ నడుమువరకు వచ్చు కోటు (*sleeved* ~*coat*, వెచ్చదనము కోసము లేదా కోటుకు బదులుగా కార్మికుల ఉపయోగముకోసము చేతులుపెట్టి కుట్టినది); ~*-deep* or *-high*, aa. & advv., నడుము దాక. (-)~ED² a.

wait¹, v.i. & t. 1. అనుకొన్నపని జరుగువరకు పని లేదా ప్రయాణము మానుకొను, ఆగు, జాగుచేయు, నిలుచు, వేచియుండు, ఎదురు చూచుచుండు, (often *for, till*; ~ *a minute*; *shall not* ~ *here any longer*; *kept me* ~*ing* or *made me* ~; *have a month to* ~ *yet*; ~ *till I come, for high water* or *a fine day*; *everything comes to those who* ~; *always has to be* ~*ed for*, అనుకొన్న వేళకురాడు). 2. కనిపెట్టుకొనియుండు, ఓరిమితో నిరీక్షించు, (*is* ~*ing his opportunity*; *you must* ~ *my convenience*; *am only* ~*ing the signal*). 3. భోజనాలదగ్గర కంచములెత్తుట మొ.వి చేయుచు సేవకుడుగా ఉపచరించు, (*are you accustomed to* ~*ing?*; often *at table*), లేదా పరిచారకుడుగా పనిచేయు (LORD¹, GROOM, *in* ~*ing*). 4. మరొకరి రాకకొరకు భోజనముచేయక వేచియుండు (*don't* ~ *dinner for me*). 5. ~*-a-bit*, కొంకిముళ్ళుగల S. Afr. గుల్మజాతి; ~ *(up)on*, కాచియుండు (arch.), (తన అధికారి) ఆనుకూల్యమున కెదురుచూచు, భోజనములవద్ద పరిచారకుడుగా పనిచేయు, దర్శనముచేసికొను, తోడుగాపోవు (arch.), (పరుగుపందెములో పోటీదారుని) వెనువెంటనే పరుగెత్తు, మడమలు త్రొక్కునట్లుపోవు, అనుసరించు; ~*ing-room*, రైలుస్టేషను, ఆను

పత్రి మొ. చోట్ల కనిపెట్టుకొనియుండుగది, విశ్రాంతిశాల.

wait^2, n. 1. Pl. నగర పట్టణపాలక సంఘములచే పోషించబడు వాద్యగాంధ్ర బృందములు (hist.); క్రిస్మస్ గీతములుపాడు వీధిగాయకులు. 2. వేచియుండుట, వేచియున్న కాలము (*had a long ~ for the train*); శత్రువుకొరకు పొంచియుండుట, (*lie in* or *lay ~* usu. *for*).

waiter, n. కృదర్థములలో; also or esp.: భోజనశాలలలో ఫలాహారశాలలలో పళ్లెములు మొ.వి తీయు సేవకుడు. waitrESS^1 n.; తబుకు, తాంబాళము; DUMB^1-~; TIDE-~.

waive, v.t. (అధికారము, హక్కు, అవకాశము, న్యాయమైన వాదము మొ.వి) పట్టుపట్టక విడిచిపెట్టు, ఉపయోగించుకొనక విడిచిపెట్టు. waivER^3 n. (legal).

wake^1, v.i. & t. (past *woke*, *~d*; p.p. *~d*, *woken*, *woke*). 1. నిద్రలేచు, మేల్కొను; నిద్రలేపు, మేల్కొలుపు, (often *up*; also fig., as *spring ~s all nature*, *nature ~s*); మేల్కొనియుండు, మెలకువతో నుండు (arch. exc. in part. or gerund, as *in his walking hours*, *waking or sleeping*; (*waking dream*, పగటికల, భ్రాంతి); ప్రొలుమాలిక, జడత్వము, సోమరితనము, అశ్రద్ధనుండి ఉజ్జీవించు లేదా ఉజ్జీవింపజేయు (usu. *up*; *~ up there!*; *wants something to ~ him up*; *the insult ~d his dull spirit*); పునర్జీవితుడగు; పునర్జీవితుని చేయు. 2. (chiefly Ir.). కావలా కాయు. 3. (నిశ్శబ్దతను, ప్రదేశమును) గోల చేసి కలతపెట్టు, పునఃప్రతిధ్వనిచేయు. 4. *~-robin*, శివకరణిక.

wake^2, n. 1. చర్చికి అంకితమైనదానికి జ్ఞాపకార్థము చేయు జాగరము, ఆసందర్భము నందలి సరదా లేదా సంత; (hist.); || (usu. pl.) N. England లోని వార్షిక పర్వదినము. 2. (Ir.). || శవజాగరము, ఆ సందర్భము నందలి ఏడ్పులు, వేడుకలు.

wake^3, n. పోవుచున్న ఓడ వెనుక వదలు నురు నీటి జాలు (*in the ~ of*, వెనుక, అనుసరించి, ఆదర్శము పాటించి).

wakeful, a. నిద్రపట్టని, నిద్రలేక గడచిన (రాత్రి మొ.); మెలకువతోనున్న. ~LY^2 adv.

waken, v.t. & i. నిద్రలేపు, లేచు (usu. = *wake up*, కాని అంత ఆకస్మికముగా కాకుండుటను తెలుపును).

Walach, **Wall-**, n. = VLACH., **Wal(l)-achian** a. (ప్రస్తుత Romania లో అంతర్భూతముగానున్న Walachia కు, ఆ దేశవాసులకు చెందిన) & n. (= ~, also Walachian ల భాష).

Waldenses, n. pl. Piedmont, Dauphine, & Provence లోయలలో 1170 (శతాబ్దము) లో స్థాపితమై 16, 17 శతాబ్దులలో దారుణ హింసలకు గురిచేయబడిన ఒక Puritan (సనాతన) మతవర్గము. ~IAN a. & n.

wale, **weal**, n., & v.t. 1. కర్ర లేదా కొరడా దెబ్బతో కండపై తేలిన వాత; || *wale knot* or *wall-knot*, రెండు పేటల త్రాడు పేనునపుడు పురి జారకుండ చివర వేయు ముడి. 2. v.t. వాత తేల్చు; (mil., *wale*) (చుట్టును కంచె వేయుటకై ఇనుప తడికలు) అల్లు. walING^1 n. కోడగోడ గట్టికొరకు ప్రతిధారకముగా అమర్చు (అల్లిక పని) తంతు వేష్టనము.

Waler, n. (hist.). New South Wales నుండి భారత సైన్యముకొరకు దిగుమతి అయిన గుర్రము.

Wales, n. Welsh ప్రజలు నివసించు దేశము, (*Prince of ~*, Great Briton యువరాజుకు (usu.) ఇచ్చు బిరుదము).

Walhalla. See VALHALLA.

walk^1, v.i. & t. 1. (Of men) ఒకేసారి రెండు పాదములు ఎప్పుడును పైకెత్తకుండ పర్యాయపాద విన్యాసముచే ముందుకు సాగు, నడచు (*heel-&-toe ~ing*, నడకపందెములలోవలె మడమ్మ వేళ్లు నేలను అన్చి నడచుట; *~ backwards, sideways*, ఆయా దిక్కులలో సమగతితో నడచు; *~ over course* or *~ over*, పరుగు పందెములో తక్కిన పోటీదారులు హాజరు కానందున గాని తాము గెలువలేమని నీరసపడినందున గానీ వీలైత నెమ్మదిగా నడచు, have WALK^2-over; *~ away from*, తేలికగా ఒకరికంటె చాల ముందుకుపోవు); వేగిరము పోవలసివచ్చినపుడు కాక మామూలు నడకతో పోవు (*~ing* DICTIONARY); (of animals) మానవులతో పోల్చినప్పుడు అతి నెమ్మదిగా నడచు. 2. కాలినడకన పోవు, ప్రయాణము చేయు (*~ into shop, upto person, down hill*, etc.: *please ~ in*, లోపలికి రమ్మని పిలుచుట; *~ up*, సర్కస్ మొ. వానికి రమ్మని వాని యజమాని ఆహ్వానము; *~ out with*, ప్రేమించు, ప్రేమించబడు; *~ about*, అటునిటు తిరుగు, పచారు చేయు; *~s two hours, ten miles, a day*; *ghost ~s*, దయ్యము తనంతతానే కన్పించును (see also GHOST); *~ into*, sl. కొట్టు, తిట్టు, తృప్తిగా తిను; *~ off*, ముఖ్యముగా తటాలున వెడలిపోవు; *~ off* or *away with*, ఎత్తుకొనిపోవు, దొంగిలించు; **~ out on* person, వదలిపెట్టు). 3. (arch.) ఒక ఆశయముతో ఒక పద్ధతితో జీవించు, అట్లు నడచుకొను, (*~ in love, humbly, honestly, after the flesh, by faith, with God*, etc.). 4. సంచరించు, తిరుగు, (*~ streets*, మామూలుగా తిరుగు, వ్యభిచారిణిగా తిరుగు, *~ the hospitals*, వైద్యవిద్యార్థిగానుండు; *~ the boards*, నటుడుగా నుండు; *~ the* PLANK^1; *~ chalk*, సుద్దగీతల నడుమ సూటిగా నడిచి పోలీసులు మొ. వారికి తాను త్రాగలేదని రుజువుచేయు). ~ABLE a. 5. కూడ నడిపించు, ఒకరితో నడక పందెములో పాల్గొను, (*~ horse*, స్వారిచేయునప్పుడు, లేదా తోలునప్పుడు, లేదా నడిపించునప్పుడు; *policeman ~ed the man off*, *Smith will ~ Jones for £100 a side*; *you have ~ed me off my legs*, అలసించితివి). 6. (Of farmer etc.) (జాగిలపు పిల్లను) అధీనము చేసికొను. 7. *~ie-talkie* n., వార్తాప్రసారములు చేయుటకు వినుటకు వీలుగా వ్యక్తి వెంట తీసికొనిపోవు రేడియో సెట్టు; *~ING^1 chair*, = GO^1-*cart*; *~ING^2 delegate*, జబ్బుపడిన సంఘసభ్యులను చూచుట, యజమానులతో చర్చించుట మొ. పనులుచేయు కార్మిక సంఘోద్యోగి; *~ING^1-dress*, బయటికి పోవునప్పుడు ధరించునది; *~ING^2-fern*, సన్నని కొనలుగల ప్రపర్ణములు నేలకు వంగి వేరూనునట్టి (N. Amer. లోని) పర్ణాగము, వృక్షజాతి; *~ING^2 gentleman, lady*, విగ్రహపుష్టి మాత్రమే అవసరమైన పాత్ర ధరించిన నటుడు, నటి; *~ING^2-leaf*, ఆకు ననుకరించు పురుగు; *~ING^1-papers* or *-ticket*, sl., ఉత్తరవు; || ING^1-*stick*, వాహ్యాళికి తీసికొనిపోవు చేతికర్ర; *~ING^1-tour*, కాలినడకన చేయు విహారయాత్ర.

walk^2, n. నడకతీరు, గమనశైలి, (see prec.,

go at, never gets beyond, a ~; *know him a mile off by his* ~); కాలినడకన పోవు వినోదయాత్ర, విహారము, ఆరోగ్యము కొరకు నడచుట, (*go for, take, a* ~; *across the hills from X to Z is a good* ~; ~*-over*, తక్కిన పోటీదారులు హాజరు కానందున గానీ, వారు తాము గెలువలేమని నిరసపడినందున గానీ విజేత తన ఇష్టాను సారము పెళ్లినడక నడచు పరుగుపందెము, సులభ విజయము); ఇష్టమైన విహారభూమి, వీధులవెంట తిరిగి అమ్మువాని యొక్క ఒక్క చుట్టు మొ., పచార్లుచేయువారికి పాదచారు లకు ఉద్దిష్టమైన లేదా అనువైన స్థలము, విహారస్థలము, మండలరూపమున విన్యస్త మైన స్తంభశ్రేణి, చెట్లవరుస, కాలిబాట, (ROPE-~; SHEEP-~; ~ *of life*, జీవ నము, వృత్తి, పని); *~*-out*, పనివారి సమ్మె; *~*way* : నడచిపోవు త్రోవ, ముఖ్య ముగా ఒక భవనమునందలి వివిధ భాగము లను కలుపు త్రోవ; తోటయందలి విశాల మార్గము మొ.

walker, n. కృదర్థములలో; esp. : ‖ SHOP-~; STREET-~; ఎగురుటగాని ఈదుట గాని చేతగాని కోడివంటి పక్షి; దుముకుట చేతగాక కాలుమార్చి కాలితో నడుచు పక్షి.

Walkyrie. See VALKYR.

wall, n., & v.t. 1. పట్టణము, ఇల్లు, గది, పొలము మొ.వాని యొక్కయు గదిలో ప్రక్కతలము యొక్కయు (కొంత) పరివేష్ట నకు లేదా రక్షణకు లేదా విభజనకు రాళ్ళు ఇటుకలు కంకర కొయ్య మొ. వానితో అవిచ్ఛిన్నముగా (usu.) నిలువుగా గట్టిగా, ఎత్తుపొడవులకంటె వెడల్పు తక్కువగా, కట్టిన కట్టడము; గోడ, (*party* or *partition* ~, రెండు గదులు, ఇళ్ళు, పొలములు మొ. వానిని వేరుచేయునది, అడ్డగోడ; ~ *of partition*, fig., విభజన రేఖ, అగాధము; *blank* ~, తలుపు ద్వారము లేదా గవా క్షము లేనిది, also నిరలంకృతము; *run* one's *head against a* ~, అసాధ్యమైన పనులకు పూనుకొను; *see through brick* ~, అద్భుతమైన అంతర్దృష్టితో చూచు, ఆలోచించు; ~*s have ears*, గోడలకు చెవు లుండును, పొంచుండి వినువారుందురు; *with* one's *back to the* ~, ప్రాణమునకు తెగించి ప్రతికూల పరిస్థితులలో ఒంటరిగా పోరాడుచు; RETAIN*ing* ~). 2. ఆకృతిలో గాని ప్రయోజనములో గాని గోడను పోలినది (*mountain* ~, ఉన్నత పర్వతశ్రేణి; ~ *of armed men, fire, bayonets*, వీనితో కూడిన రక్షణశ్రేణి లేదా నిరోధకశ్రేణి; *cell*-~, ~*s of the chest* etc., bot. లేదా anat. లోని ఆవరణ కణజాలము లేదా నిర్మాణము; *hanging, foot-*, ~, గనులలో శిలానిక్షే పము నావరించిన పైచట్టు, క్రింది చట్టు. 3. వీధి కాలిబాటకు మురుగుకాల్వకు అడ్డుగా నున్న గోడ (*give* one *the* ~, పోవుటకు శుభ్రమైన భద్రమైన దారి ఇచ్చు; *take the* ~ *of*, ఈ సౌకర్యమును నిరాకరించు). 4. వీధిమధ్య కాక ప్రక్క (*the weakest goes to the* ~, దూరముగా త్రోసివేయ బడును, పోటీలో పరాజితుడగును). 5. ~*-creeper*, పక్షివిశేషము; ~*-cress*, రాతి ప్రదేశములలో పెరుగు ఒకజాతి మొక్క; ~*-fern*, బహుపాది పర్ణాగము, రాళ్ళనందున పెరుగు గడ్డిమొక్క; ~*-flower*, ప్రాత గోడలపై పెరుగునట్టి పసుపుపచ్చ పూల మొక్క, సువాసన గల నారింజ లేదా గోధుమరంగు పూగుత్తులు గలిగిన వసంత కాలపు వనలత, (colloq.) మగతోడు లేక నృత్యమునకు వెలిగా కూర్చున్న స్త్రీ; ~*-fruit*, రక్షణకొరకు వెచ్చదనము కొరకు గోడలకు ఆన్చి పెంచిన చెట్ల ఫలములు; ‖ ~*game*, ఇంగ్లాండులో Eton కాలేజీలో ఆడు రకము foot ball ఆట; ~*-painting*, కుడ్యచిత్రము; ~ *paper*, గది గోడలకు అలంకారము కొరకు అతికించుటకై రంగు రంగుల డిజైన్లు అచ్చువేసిన కాగితము; ~*-pepper*, గోడపిప్పళి; ~*-plate*, దూలములు మొ.వాని బరువు నాపుటకై వాకిళ్ళపై కిటికీలపై పరచిన చెక్కపలక; ~*-rue*, గోడల మీద గుట్టల మీద పెరుగు చిన్న గడ్డిమొక్క; ~*-washer*, అననాటుగోడలకు అండగా నిలబెట్టిన పలక; ~-LESS a. 6. v.t. గోడకట్టు, గోడకట్టి కాపాడు (esp. in p.p., as ~*ed towns*); కన్నము గండి మొ.వి గోడకట్టి పూడ్చు.

walla(h), n. (Anglo-Ind.). ఒకపనియందు నియమితుడైన లేదా సంబంధముగలవాడు, (BOX[2]-~; *competition*-~, పోటీపరీక్ష యందు ఉత్తీర్ణుడై ఉద్యోగములో నియమితు డైన భారతపౌరుడు; *punkah*-~, పంకా లాగువాడు. [Hind.]

wallaby, n. చిన్నజాతి కంగారూ జంతువు; on *the* ~ (*track*), ఊరక తిరుగుచున్న, నిరుద్యోగియైన; (pl., colloq.) Australians.

Wallach. See WALACH.

wallaroo, n. పెద్ద జాతి కంగారూ జంతువు.

wallet, n. (Arch.) ప్రయాణములో అవసర మైన వస్తువులు ఆహారము మొ. మోసికొని పోవు సంచి, ముఖ్యముగా యాత్రికుని యొక్క లేదా బిచ్చగాని జోలె; సైకిలు మొ. బాగుచేయు పరికరములు, చేపలు పట్టు సామగ్రి, కాగితములు లేదా చిన్న చిన్న వస్తువులు పెట్టుకొను చిన్న తోలు సంచి, బ్యాంకు నోట్లు మొ. పెట్టుకొను చిన్న పెట్టె.

wall-eye, n. దెబ్బ లేదా జబ్బు వలన కలిగిన కంటిమీది పువ్వు, కాయ; (loosely) మెల్ల మొ. వానిచే విపరీతమైన తెలుపు కన్పించు కన్ను, లేదా అతివిశాలమైన మెరసిపోవు (కొన్ని) చేప(ల) కన్ను.

wall-eyed, a. కాయ కన్నుగల, పూవువేసిన కన్నుగల; తెల్లని కన్నుగల.

‖ **wall-knot**. See WALE.

Walloon, n. & a. 1. Belgium నందును ఆ చుట్టుపట్ల France ప్రదేశములందును చెదురు మదురుగా నివసించుచు ఒక ఫ్రెంచి మాండ లికము మాట్లాడు జాతి వ్యక్తి, ఆ ఫ్రెంచి మాండలిక భాష. 2. adj. Walloon లకు ఆ భాషకు సంబంధించిన.

wallop, v. t., & n. (sl.) 1. బాదు, కొట్టు, చితుక గొట్టు; (part.) బారు పెట్టి గట్టిగా కొట్టుట, గ్రుద్దుట. 2. n. గట్టి దెబ్బ; (sl.) బీరు, యవ సారాయము. ~ ING[1](1) n.

wallow, v.i. & n. 1. బురద, నీరు, ఇసుక, మొ. వానిలో పొర్లాడు, దొర్లు (~*in money*, ఐశ్వర్యముతో తులతూగు); ఇంద్రియ సుఖా దులయందు లాలసుడగు. 2. n. గేదెలు మొ. పొర్లాడు బురద గుంట.

Wallsend, n. Tyne నది తీరమునున్న Wallsend నుంచి వచ్చునట్టి శ్రేష్ఠమైన వంట బొగ్గు.

Wall Street, a. Newyork నగరమందలి షరాఫ్ వీధి, ద్రవ్య విపణి.

walnut, n. అక్రోటు చెట్టు, ఈ చెట్టునుండి లభించు భక్ష్యయోగ్యమై, సురభిళమైన జంట ప్రప్పు బద్దలుగల కాయ (*over the* ~*s & the wine*, మాంస భోజనము తర్వాత పండ్లు పానీయములు అందించునప్పుడు); బీరువాలు, తుపాకుల కొయ్య భాగములు చేయుట కుపయోగించు అక్రోటు కలప.

Walpurgis - night, n. Walpurgis స్మృతి ఉత్సవము; (ఆ సందర్భముగా) మే 1 క్రిందటి రాత్రి మాంత్రికులు మంత్రగత్తెలు జర్మనీలోని Brocken శిఖరముపై గాని మరొకచోట గాని సైతానుతో కలిసి త్రాగి తందనాలాడుదురని జర్మన్ ప్రజల నమ్మకము.

walrus, n. ఉత్తర ధ్రువ ప్రాంతమందలి సీల్ జాతికి చెందిన పొడుగాటి దంతములుగల ఉభయచరమై క్షీరదమైన జంతువు, ఏనుగు వంటి జల జంతువు. [Du]

waltz, n., & v.i. **1.** స్త్రీ పురుషులు జంటలు జంటలుగా చేయు ఉద్ధృతమైన (Germany దేశపు) మండల నృత్యము, దాని కనువైన సంగీతము. **2.** v.i. మండల నృత్యముచేయు, ఉత్సాహోద్రేకములతో లోపల వెలుపల చుట్టును తాండవించు. ~ER[1] n. [G]

wampee, n. China, E. Indiesలలో పెరుగునట్టి ద్రాక్షవంటి మూడు కాపులు కాయుచెట్టు.

wampum, n. N.-Amer. Indianలు అమ్మకమునకు గాని అలంకారమునకు గాని దండలు గ్రుచ్చు గవ్వపూసలు.

wan, a. పాలిపోయిన, వివర్ణమైన, రక్తహీనమైన, నీరసముగా కన్పించునట్టి, (వ్యక్తి, ముఖచ్ఛాయ, ఆకృతి, ఆకాశము లేదా కాంతి); (arch.) చీకటియైన, నల్లని (రాత్రి నీరు మొ.). ~LY[2] adv., ~NESS n.

wand, n. గారడీవాని (మాంత్రికుని) బెత్తము, సంగీత దర్శకుని బెత్తము, ఒక ఉద్యోగి అధికారమును దెలుపు దండము.

wander, v.i. & t. **1.** తిరుగు, ఊరక తిరుగు, నిశ్చితమైన మార్గముగాని గమ్యముగాని లేక ఒక దేశమునుండి మరియొక దేశమునకు ఒక చోటినుండి మరియొక చోటికి పోవు, (*~ing Jew,* 'నేను తిరిగి వచ్చువరకు దేశద్రిమ్మరివై తిరుగుచుండు'మని తన్నవమానించినందుకు ఏసుక్రీస్తుచే శపించబడిన, ఇంకను సజీవుడై యున్నట్లు తలంచబడుచున్న యూదు మతస్థుడు, ఎన్నడును స్థిరపడని వ్యక్తి; తీగజాతి మొక్క; *~ing cell, abscess, kidney,* etc. సహజముగా లేదా అసహజముగా శరీరమునందలి యొక భాగమునుండి అటునిటు సంచరించునది; *~ing sailor,* తీగజాతి మొక్క). ~ER[1] n. **2.** దారితప్పు, సన్మార్గమునుండి దూరమగు lit. or fig., తప్పిపోవు, ఇల్లువిడిచిపోవు. **3.** అప్రస్తుతముగా లేదా అసంగతముగా లేదా అసందర్భముగా మాట్లాడు లేదా ఆలోచించు, శాఖా చంక్రమణము చేయు, పరాకుగానుండు, మతితప్పినట్లుండు, (*his wits are ~ing; ~s in his talk*). **4.** అంతటను తిరుగు (*you may ~ the world,* or usu. *the world through & not find such another*). ~ING[1](1) n. (usu. pl.), ~ingLY[2] adv.

wanderlust, n. సంచారయాత్రల పట్ల గాఢమైన వాంఛ. [G]

wanderoo, n. Ceylon లోని ఒకజాతి కోతి.

wane, v.i., & n. **1.** కృష్ణపక్ష చంద్రునివలె కృశించు లేదా తేజోహీనమగు, అధికారము, శక్తి, ప్రాముఖ్యము లేదా ప్రశస్తి కోల్పోవు, క్షీణించు. **2.** n. తగ్గుదల, క్షీణగతి (esp. *is on the ~*, క్షీణదశలోనున్నది).

‖**wangle,** v.t , & n. (sl.). **1.** (అనుగ్రహము, అపేక్షిత ఫలము) వంచన వలన లేదా నిర్వాహకత్వము వలన లేదా సందేహాస్పద పద్ధతుల వలన సంపాదించు; (నివేదిక మొ.వి) తన కనుకూలముగా చూపు, కల్పించు, తిమ్మిని బమ్మిని చేయు. **2.** n. వంచన, మాయ.

‖**wanion,** n. *With a ~ (to),* శాపము, అనిష్టాశంసనము, కీడుతలపు (arch.).

want[1], n. అభావము, అనుపస్థితి, న్యూనత, of (*ship rotting for ~ of paint; shows great ~ of thought, care, sense, judgement*); అవసరము, జీవనావసరము, పేదరికము, (*is in ~ of money, a servant,* etc.; *living in the direst ~; ~ is a severe but efficient teacher*); జీవితమునకు లేదా సుఖమునకు లేదా విజయమునకు లేదా పరిపూర్ణతకు అవసరమైన వస్తువునకై వాంఛ (~LESS a.), వాంఛితవస్తువు, (*a man of few ~s; superfluities soon become ~s; is, supplies, a felt ~; can supply your ~s*).

want[2], v.i. & t. **1.** నిర్దిష్టమైన పరిమితిలో నిర్దిష్టమైన మొత్తము లేకుండు, అంతకు తక్కువ లభించియుండు, కొరవడియుండు, అంతమొత్తము లోటుపడియుండు, (part.) గుణహీనమైన లేదా అవసరములకు చాలని లేదా అనుపస్థితమైన లేదా కొరవడిన లేదా (orig. dial.) తెలివితేటలు లేని, (*~s, is ~ing in, judgement; fortunately ~s the power to do it; what was ~ing, what we unfortunately ~ed, was the will; ~s something of perfection; be found ~ing,* or *~ing to the occasion,* one's *duty,* etc; *head of statue is ~ing; statue ~s the head; infinitive ~ing,* verb has none; *~s half a minute of the hour, an inch of the regulation measurement*). **2.** అక్కరలో నుండు, అవసరములోనుండు (*for; let him ~ for nothing; must not be allowed to ~*). **3.** అక్కరపడు, అవసరపడు, (*thing, -ing, to be -ed, to* do; *boy ~s the whip, whipping, to be whipped, to feel the whip; it ~s careful handling*). **4.** (ఒక పని చేయ) గోరు, (ఒక వస్తువు) కావలెనని కోరు, (ఒక వ్యక్తి) సాన్నిధ్యమును కోరు, (*don't ~ to go; I ~ some sugar, it done, you to try; call me if I am ~ed; is ~ed by the police,* అనుమానితుడైన నేరస్థుడు మొ.వాడు; *tell James I ~ him,* అతని నా వద్దకు పంపుము).

wanting, quasi-prep. లేకుండ, తగ్గినచో, తక్కువగా, (*~ common honesty, nothing can be done; made a century ~ one run*).

wanton, a., n., & v.i. **1.** సరదా అయిన, సరదాగా గంతులు వేయునట్టి, సరసమైన, బాధ్యతలేని, చపలమైన, (*~ child, kid, wind, mood*); విస్తారమైన, నిరాటంకమైన, విపరీతమైన, (*~ growth, ringlets, profusion*); స్వేచ్ఛాచారము గల, వ్యభిచరించునట్టి, కామాతురమైన, (*a ~ woman; ~ thoughts*); అనుద్దిష్టమైన, అప్రయోజకమైన, యాదృచ్ఛికమైన, అకారణమైన, (*~ mischief, destruction*). ~LY[2] adv. ~NESS n. **2.** n. వ్యభిచారిణి లేదా (rarely) వ్యభిచారి; (rare) ఆటలు మరగిన బిడ్డ. **3.** v.i. సరదాపడు, సరదాగా గంతులు వేయు, చలచిత్తముతో తిరుగు; (rare) కామాతురతతో ప్రవర్తించు.

wap. See WHOP.

wapentake, n. (Yorkshire లో మరికొన్ని shire లలో ప్రత్యేక న్యాయస్థానము గల కొన్ని గ్రామముల సముదాయమునకు ప్రాత పేరు) మండలమునందలి విభాగము.

wapiti, n. జింకకంటె పెద్దదైన, జింక వంటి, N.-Amer. లోని కణితి.

|| **Wappens(c)haw,** n. (Sc.). (Hist.) ఒక ప్రత్యేక మండలములో నియమితకాలము లలో సైనికులను సమావేశపరచి పరిశీలించుట; (mod.) తుపాకి దళాల సమావేశము.

war¹, n. **1.** (Usu.) దేశముల మధ్య బల ప్రయోగముతో జరుగుపోరాటము, యుద్ధము, బహిరంగ శత్రుత్వ స్థితి, సాధారణ అంతర్జాతీయ న్యాయ విచ్ఛేదము, సైనిక నావిక ఆక్రమణ, ఆక్రమణ పరంపర, (fig.) వ్యక్తుల మధ్య వైరము, వివాదము, (*Civil ~*, ఒక దేశమునందలి వివిధ వర్గముల మధ్య ఆధిపత్యమునకై పోరాటము, అంతర్యుద్ధము; *cold ~*, ప్రతికూల ప్రచారము ద్వారా ఆర్థిక దిగ్బంధన ప్రయత్నముల ద్వారా వివిధ దేశముల మధ్య అమిత్ర సంబంధములు, ప్రచ్ఛన్న యుద్ధము; *~ of nerves*, క్రమముగా శత్రువుయొక్క ధైర్య స్థైర్యములను నాశముచేసి క్రుంగదీయు ప్రయత్నము, opp. SHOOT*ing ~*; *private ~*, హత్యనేరముగా పరిగణించు న్యాయ సూత్రములను ఉల్లంఘించి వ్యక్తుల మధ్య కుటుంబముల మధ్య జరుగు కలహము, లేదా ప్రభుత్వానుమతి లేకయే ఒక రాష్ట్రము వారు మరొక రాష్ట్రము వారిపై చేయుసాయుధమైన దాడి; *holy ~*, మతము కొరకు చేయు యుద్ధము; TOTAL ~; *make* or *wage ~*, శత్రు చర్యలు సాగించు; *declare ~*, మరొక దేశముపై శత్రు చర్యలు జరుగనున్నట్లు ప్రకటించు, యుద్ధము ప్రకటించు, also fig. ఒక సంస్థపై గాని పక్షముపై గాని ఆచారముపై గాని యుద్ధము ప్రకటించు; *declaration of ~*; *drift into ~*; *be at ~*, శత్రువుతో యుద్ధ స్థితిలో నుండు or abs., also fig.; *roll back tide of ~*, దాడి త్రిప్పికొట్టు, శత్రువాహినిని తరిమి వేయు; *go to the ~s*, arch. సైనికుడుగా పనిచేయు, *carry the ~ into the enemy's country*, (fig.) ఆత్మరక్షణతో తృప్తిపడక ఎదురు దాడి చేయు; *has been in the ~s*, usu. fig. శారీరకముగాను ఇతరత్ర నలిగిపోయిన వానిని గూర్చి; *on a ~ footing*, సైన్యము, నౌకాదళము, మొ. వాని యుద్ధ సన్నద్ధత; *~ to the knife*, usu. వ్యక్తుల మధ్య కడవరకు జరుగు పోరాటము; *Secretary of State for War*, also *Secretary for War*, *War Secretary*, || పార్లమెంటుచే ఎన్నుకోబడిన యుద్ధ కార్యాలయాధిపతి; *art of ~*, వ్యూహరచన, యుద్ధ తంత్రము; *trade of ~* సైనిక వృత్తి; *sinews of ~*, యుద్ధావసరములైన డబ్బు మొ. సాధన సామగ్రి; TUG, CONTRABAND, COUNCIL, HONOUR'*s*, *of ~*; MAN¹ *of-~*; *laws of ~*, యుద్ధము చేయుచున్న దేశములు చేయదగిన చర్యలను పరిమితము చేయుచు నాగరక దేశములచే ఆమోదించబడిన సూత్రములు; *rights of ~*, అట్లే శాంతి సమయములో అక్రమములైనను యుద్ధ సమయములో అనుమతింపబడిన చర్యలు; *the dogs of ~*, poet., యుద్ధ బీభత్సము; *~s & rumours, of ~*, దేశముల మధ్య యుద్ధ ప్రచారము యొక్క ప్రాబల్యము; *~ of the elements* తుపానులు మొ. ప్రకృతి శక్తుల విలయతాండవము; *all's* FAIR² *in love & ~*). **2.** *~ baby*, యుద్ధ పరిస్థితులలో కలిగిన అక్రమ సంతానము; *~-cloud*, యుద్ధ భయము కలిగించు అంతర్జాతీయ వ్యవహారముల స్థితి; *~-cry*, పూర్వము దాడికి సన్నద్ధమగునపుడు శత్రువుల నెదుర్కొనునప్పుడు చేయు యుద్ధ నినాదము, ఆటవికుల యుద్ధపు కేక, పెడబొబ్బ; *~-dance*, యుద్ధమునకు ముందు ఆటవికులు చేయు నృత్యము; *~-game*, =KRIEGSPIEL; *~-god*, యుద్ధవిజయమునకై ఆరాధించబడు దేవత, esp. గ్రీకుల Ares లేదా రోమన్ల Mars; *~-head*, టార్పెడో లేదా అటువంటి ఆయుధముల విస్ఫోట శీర్షము, ప్రేలుడు పదార్థములుగల శిరోభాగము; *~-horse*, దాడి గుర్రము (arch. & poet. exc. in phr. *like on old ~-horse*, ఎన్నడో వదలుకొన్న వ్యవహారము యొక్క లేదా వివాదము యొక్క స్మృతులచే ఉద్రేకపడువాడు); *~-lord* (derog.), సేనానాయకుడు (esp. Germany కి చెందిన William II, చైనా అంతర్యుద్ధ సేనానులు); *~ monger*, యుద్ధప్రియుడు, యుద్ధము కోరువాడు; || *War office*, సైన్యమునకు బాధ్యతవహించు ప్రభుత్వశాఖ; *~-paint*, యుద్ధమునకు ముందు ఆటవికులు ఒంటికి పూసుకొను రంగు, (fig.) సాంప్రదాయకమైన వేషము, పూర్తి వేషము; *~-path*, Amer.-Indian ల యుద్ధమును పోలిన దండయాత్ర దారి (*be, go, on the ~-path*, fig., యుద్ధములోనుండు, యుద్ధమునకు దిగు, ప్రతిఘటించు, ప్రతిఘటించ బోవు); *~ ship*, యుద్ధనౌక; *~-song*, యుద్ధమునకు ముందు ఆటవికులు పాడు పాట, యుద్ధగీతము, యుద్ధసంబంధమైన వస్తువుగల పాట; *~-whoop*, రణగర్జన, esp. Amer-Indian లు దెబ్బతీయునప్పుడు చేయు హుంకారము; *~-worn*, యుద్ధమునందు అనుభవము గల లేదా యుద్ధముచే నష్టపోయిన లేదా యుద్ధముచే శిథిలమైన.

war², v.i. & t. యుద్ధముచేయు (arch.); యుద్ధమునందు ఓడించు; (part.) ప్రతిస్పర్థియైన, విజిగీషులైన, విరుద్ధమైన, (*~ring creeds, ~ principles*).

warbl|e¹, v.i. & t., & n. **1.** మృదువైన నిరంతర స్వరకంపముతో పాడు (esp. of birds, also of person or sound); పక్షుల కలకూజితమును తోపింపజేయునట్లు మాటాడు, ఉచ్చరించు; పద్యములో చెప్పు. **2.** n. మృదుమధురమైన గీతము మొ.; మృదుమధురమైన స్వరము (*spoke in a ~e*).

warble², n. జీను ఒరపిడివలన గుర్రము వీపుపై ఏర్పడిన కాయ; జోరీగ ఈపి (వలన ఏర్పడిన గ్రంథి).

warbler, n. కృదర్థములలో; మృదుమధురముగా పాడు కోయిలవంటి చిన్న పిట్ట, nightingale, whitethroat, chiff-chaff మొ.

ward¹, n. **1.** ఒకచోటు మొ. వాని కావలి లేదా రక్షణ (now only in *keep watch & ~*). **2.** కత్తియుద్ధములో తన్నుదాను రక్షించుకొనుట, దెబ్బతప్పుకొనుట (arch.). **3.** ఖైదు, వశము, సంరక్షకుని అధికారము, (arch.; *is under ~*; *put him in ~*; *to whom the child is in ~*). **4.** సంరక్షకుని యొక్క లేదా కోర్టుయొక్క రక్షణక్రిందనున్న మైనరు (అల్పవయస్కుడు). **5.** నగరమునందలి పరిపాలనా సంబంధి విభాగము. **6.** జైలులో (*condemned* etc. ~) లేదా ఆస్పత్రిలో (*isolation* etc. ~) || లేదా కర్మాగారములో (*casual* etc. ~) ప్రత్యేకమైన గది లేదా విభాగము. **7.** pl. మారుతాళపు చెవితో తీయుటకు వీలులేకుండ తాళపు చెవిలోను తాళములోను గంట్లు పళ్ళు. **8.** *~-mote* (hist.), నగరపాలకుల సమావేశము; *~ room*, యుద్ధనౌకలో నౌకాధిపతి క్రింది అధికారుల గది.

ward², v.t. రక్షించు, కాపాడు (chiefly now

of God): (దెబ్బ) తప్పించుకొను, (అపాయము, దారిద్ర్యము మొ. వానిని) దూరముగా నుంచు, తొలగించు,

-ward(s), suf. repr. OE *-weard*, primarily forming adjj. w. sense 'having a specified direction': e.g. *to Lundene weard*, to London-ward(s), లండన్ వైపు; (arch.) '*to us-ward*', మనవైపు. అటువంటి సమస్తపదాల సామ్యమున, *to* పోగా, (*heavenward, Godward, earthward*) *-ward* & *-wards* నుడికారమునకు నుడిపొందుకు తప్ప, పర్యాయపదములుగా ప్రయుక్తములు, పోవు దిక్కునే కాక తీరును కూడ తెలుపునప్పుడు *-wards*, as *to walk backwards*; *a forward* (adj.) *movement*, *to come forward* (adv.) అనవచ్చును. అయినను *it is moving forwards, not backwards* అనవలెను (joc.) *bankwards, bedward, Perthwards.*

warden¹, n. కావలివాడు, పహరావాడు, (arch.); విమానదాడులు జరుగునప్పుడు పౌరజనులకు తోడ్పడుటకై ఏర్పడిన ప్రజా సంఘసభ్యుడు; సంరక్షకుడు, అధ్యక్షుడు, పరిపాలకుడు (in obs. or existent titles, as *W~ of the Marches, Merton College* etc., *the Cinque Ports*). ~SHIP n.

warden², n. బేరికాయ అను ఒకరకము కూరగాయ.

warder, n. || కావలివాడు (arch.); || జైలు అధికారి; **wardrESS¹** n.; (hist.) రాజు లేదా సేనాని అధికారచిహ్నముగా ధరించుచు అప్పుడప్పుడు ఆజ్ఞాసంకేతములు తెలుపుట కుపయోగించు దండము.

Wardour Street, n. లండనులో పురాతన గృహోపకరణముల క్రయవిక్రయములకు పేరుపొందిన ఒక వీధి, ప్రస్తుతము సినిమా వ్యాపారమునకు కేంద్రము; (~ *English*, కృతకపురాతన భాష).

wardrobe, n. దుస్తులు దాచుకొను గది, బీరువా, అలమారు మొ.; మొత్తము దుస్తులు; ~ *dealer*, ప్రాతదుస్తులమ్మి వర్తకుడు; ~ *mistress*, నటీనటుల లేదా నాటకసమాజము యొక్క వేషపు దుస్తుల బాధ్యత వహించు స్త్రీ; ~ *trunk*, చొక్కాలు మొ. తగిలించుకొనుటకు వంకెలు గల నిలువు చట్టము.

wardship, n. రక్షణము, పోషణము, (*under ~, has the ~ of*).

ware¹, n. 1. అమ్మకమునకై తయారుచేసిన వస్తువులు, ముఖ్యముగా కుండలు, మట్టిపాత్రలు (otherwise usu. in comb., as HARD ~, TIN ~); (pl.) అమ్మకమునకు గల వస్తువులు (usu. *his* etc. *~s*); (with distinctive epithet) తయారైన వస్తువులు, ముఖ్యముగా చేసినవానిని బట్టి చోటునుబట్టి లేదా ఏదో ఒక లక్షణమును బట్టి పేరుపెట్టబడిన మట్టిపాత్రలు (*Wedgwood, Delft* or *Delf, black*, etc., ~, కుండల రకాలు; *Tunbridge ~*). 2. ~ *house* n. సరకులు నిలువచేయుటకు, తనఖాగా ఉంచుటకు, అమ్మకమునకై ప్రదర్శించుటకు నిర్మింపబడిన భవనము, సరకులు భద్రముగానుంచు చోటు, గిడ్డంగి, టోకు లేదా పెద్ద చిల్లరదుకాణము; ~ *house* v.t., (ముఖ్యముగా సామాన్లను లేదా తనఖా ఉంచిన వస్తువులను) గిడ్డంగిలో తాత్కాలికముగా నిలవచేయు; ~ *houseman*, గిడ్డంగి యజమాని.

ware², pred. a. (poet.). ఎరిగిన, తెలిసిన.

ware³, v.t. (Imperat.) కనిపెట్టియుండు, జాగ్రతగా నుండు, (~ *hounds, wire, traps!*; ముఖ్యముగా వేటాడు ప్రదేశములో); (colloq., usu. imperat.) సంబంధము పెట్టుకొన నిరాకరించు, అడ్డుపెట్టు, తప్పించుకొను, పట్టించుకొనకుండు.

warfare, n. యుద్ధస్థితి, యుద్ధము చేయుట, యుద్ధములో పాల్గొనియుండుట, (*after long ~; his ~ is over*).

warlike, a. యుద్ధస్వభావముగల, యుద్ధాసక్తి గల, యుద్ధనైపుణ్యము గల; సైనికసంబంధమైన, యుద్ధసంబంధమైన; (~ *preparations*); యుద్ధమునకు సిద్ధముగానున్న, యుద్ధభీతి కలిగించునట్టి.

warlock, n. (arch.). మంత్రగాడు, చిల్లంగివాడు, ఇంద్రజాలికుడు.

warm¹, a. & n. 1. వెచ్చని, ఎక్కువ ఉష్ణోగ్రత గల (*hot, ~, tepid, cool, cold; ~ water, weather, countries; ~ blood.* 98° నుండి 112° ఫారెన్ హీట్ ఉష్ణోగ్రత గల క్షీరదజంతువుల, పక్షుల రక్తము, also fig. శృంగారోద్రేకప్రవృత్తి, ~bloodED² a.; పరిశ్రమ వలన గాని ఉద్రేకము వలన గాని బయటి వేడివలనగాని అధికమైన త్వగుష్ణోగ్రత గల (మనుష్యులు మొ.). 2. వెచ్చదనము చేకూర్చెడి (దుస్తులు మొ.). 3. ఉత్సుకమైన, హృదయపూర్వకమైన, ఆత్మీయసక్తమైన (స్నేహసంబంధాలు, స్నేహపూర్వక చర్యలు లేదా ప్రతినిధులు), (*a ~ partisan, friend, welcome*, RECEPTION; *~ thanks*). 4. ఉత్సాహపూర్ణమైన, ఆవేశభరితమైన, ఉద్రిక్తమైన, (*when ~ with wine; the dispute* or *disputants grew ~; ~ work*, తీవ్రమైన లేదా భయంకరమైన ఘర్షణ). 5. క్లిష్టమైన లేదా భయంకరమైన (స్థితి); (*a ~ corner*, యుద్ధము మొ. వానిలో గడ్డుభాగము; ~ RECEPTION; *make it* or *things ~ for* one, గట్టిగా వ్యతిరేకాభిప్రాయములు కలిగించు). 6. సానుభూతితో కూడిన, ఉద్రేకపూరితమైన, అనురక్తమైన, అతిప్రభావ్యమైన (భావములు మొ. వానికి సంబంధించి), (*has a ~ heart*; **~-heartED²** a., **~-heartedLY²** adv., **~-heartedNESS** n.; *a ~ temperament*, (esp.) శృంగారవిలాసములకు వశమగు ప్రకృతి; ~ *descriptions* etc., శృంగార ప్రేరకములైన వర్ణనలు, సిగ్గుగ్గులు లేని వర్ణనలు. 7. ఔత్సుక్యసూచకములైన (ముఖ్యముగా) నిండు ఎరుపు పసుపు కలిసిన (రంగు). 8. (వేటలో) మృగము అప్పుడే పోయినట్లు సూచించు, సరిక్రొత్త బలమైన (వాసన); (పిల్లల దాగుడుమూత ఆట మొ. వానిలో) దాగికొన్నవానికి దగ్గరలోనున్న, సరిగాకనుగొను స్థితిలోనున్న (వెదకువాడు). 9. (colloq.). బాగా కలిగిన, ధనముగల (వ్యక్తి). 10. ఉద్యోగములో క్రొత్తకాని, బాగా స్థిరపడిన (ఉద్యోగి). 11. n. వెచ్చని వస్తువు, esp. BRITISH ~. ~LY² adv., ~TH¹ n.

warm², v.t. & i., & n. 1. వెచ్చనగునట్లు చేయు, ఉత్సాహపరచు, (*fire ~s room*, person, etc.; *wine to ~ the heart*; ~ *oneself at fire* etc.; ~ person or his *jacket*, వానిని కొట్టు; ~ING¹ n. sl.); నిప్పువద్ద చలికాచుకొను; ప్రేమ ఆదరము లేదా సానుభూతి కలవాడగు (often *up*; *room is ~ing up; he ~ed up* or *~ed as he got into his subject; my heart ~s to him*); *~ing-pan*, పండుకొనుటకు ముందు ప్రక్కలో భాగము వేడిచేయుట కొరకు పూర్వము మండుచున్న బొగ్గులుపోసి ఉపయోగించెడి పొడుగాటి కాడగల చదునైన ఇత్తడిపాత్ర, (fig.) ఇంకను యుక్తవయస్కుడు కానివాని పక్షమున అతడు యుక్త

వయస్కుడగువరకు తాత్కాలికముగా అధికారము వహించు వ్యక్తి. ~ER[1](2) n 2. n. వెచ్చజేసికొనుట, చేయుట (*must have, give it, another ~ first*).

warn, v.t. (అపాయము లేదా ఫలితములు లేదా భవిష్యత్తు లేదా అజ్ఞాత వర్తమాన పరిస్థితి గురించి, ఒకవ్యక్తి లేదా విషయము లేదా పనిగురించి, ఏదో ఆపద రానున్నదని లక్ష్యపెట్టక తప్పదని చేయవలసినది చేయక ఉపేక్షించుచున్నాడని లేదా ఉపేక్షించినాడని ఒక వ్యక్తిని) తెలియజేయు, హెచ్చరించు, ముందు జాగ్రతచెప్పు, మందలించు. ~ing-LY[2] adv.

warning, n. కృదర్థములలో (*take ~*, అతి జాగ్రతగానుండు, అపాయము మొ. వానిని గుర్తించు, హెచ్చరికతో ప్రవర్తించు); also or esp. : హెచ్చరించుట కుపయోగించునది, హెచ్చరికగా నుపయోగించునది (*palpitation is a ~ of heart trouble*; *let this be a ~ to you*); (యజమాని సేవకునకుగాని సేవకుడు యజమానికిగాని) *give ~*, ఉద్యోగము ఒకనిర్ణీతమైన(ఉదా. ఒకమాసము)కాలములో ముగియునని ముందుగా వెల్లడించుట.

warp[1], v.t. & i. 1. వక్రీకరించు, వక్రీభవించు, విపరీతముచేయు, విపరీతముగానగు; సూటియైన లేదా న్యాయమైన లేదా సహజమైన స్థితినుండి మార్చు, మారు; పక్షపాతము కలిగించు, కలిగియుండు (*sun had ~ed the boards*; *seasoned timber does not ~*; *hardship ~ed his disposition*; *judgement ~ed by self-interest*). 2. (naut.). ఒక నిర్దిష్ట స్థానములో అమర్చిన మ్రోకుతో (ఓడను) ఒకవైపు లాగు, (ఓడ) అవైపుగా సాగు. 3. వరదవలని ఒండ్రుతో భూమిని సారవంతముచేయు.

warp[2], n. 1. నేతలలో నిలువుపోగులు, పడుగు. 2. ఓడలాగు పగ్గము. 3. కొయ్య మొ. వానిలో అసమ సంకోచ వ్యాకోచములవలన వచ్చిన వక్రత; (fig.) మానసిక వైపరీత్యము, విపరీతాసక్తి. 4. వరదతీసిన తర్వాత మిగిలిన ఒండ్రుమన్ను చెత్తచెదారము.

warrant[1], n. 1. ఒక పనిచేయుటకు ఆధారము, అధికారము (*have no ~ for what you do*; *his promise* or *order, our strength, is our ~*; *I will be your ~*; *with the ~ of a good conscience*). 2. రసీదు, డబ్బు తీసికొనుటకు అధికారమిచ్చుచు వ్రాసిన పత్రము (*dividend*, TREASURY, ~); నిర్బంధించుటకు ఆజ్ఞాపత్రము (*a ~ is out against him*); కోర్టు వ్యాజ్యెము మొ. వానిలో ఒకనికి మరొకరు ప్రాతినిధ్యము వహించుట కిచ్చిన అనుజ్ఞాపత్రము(*~ of attorney*) etc. 3. సైనిక, నౌకా, వైమానికదళ కార్యాలయము నుండి warrant officer (between commissioned officers & N.C.O s, as gunner, boatswain, sergeant-major) పొందు ధ్రువపత్రము.

warrant[2], v.t. ఆధారముగా నుపయోగించు, సమర్థించు, (*nothing can ~ such insolence*); ~ABLE a., also (5, 6 సం. వయస్సు కలిగి) వేటాడబడదగిన ఈడులోనున్న (దుప్పి); = GUARANTEE v., esp. in sense, వస్తువుల అకృత్రిమతకు హామీ ఇచ్చు (*~ed pure* etc, స్వచ్ఛముగా ఉన్నట్లు పూచీ ఇచ్చు), & in *I* or *I'll ~* (*you*) usu. parenthet. = నిస్సందేహముగా. ~ER[1], ~OR, ~EE, (అధికారమీయబడినవాడు), nn.

warranty, n. (Usu. ఒకపని చేయుటకు, ఒక మాట చెప్పుటకు, ఒకటి ఊహించుటకు) అధికారము లేదా ఆధారము; (law) సరకు కొన్నవారికి సరకు నాణ్యమును గూర్చి వర్తకుడిచ్చిన పూచీపత్రము. [AF]

warren, n. కుందేళ్ళనుంచు చోటు, కుందేళ్ళతో నిండిన చోటు (*like rabbits in a ~*, అధిక జనసాంద్రతను గురించి).

warrior, n. ప్రసిద్ధ యోధుడు, ప్రవృద్ధ యోధుడు (rhet., poet.); ఏదో ఒక సేనా విభాగమునందలి సభ్యుడు, సైనికుడు (*the Unknown W~*, or *Soldier*, 1914-18 యుద్ధములో చంపబడి, గుర్తు తెలియక, అతని త్యాగమునకు గుర్తుగా ఉచితరీతిని సమాధి చేయుటకై ప్రభుత్వముచే ఎంచుకొనబడిన అజ్ఞాత వీరుని శరీరము); (attrib.) యోధ లక్షణములు గల (జాతి మొ.); యోధుడు; *~ ant*, తక్కిన జాతి చీమలను బానిసలుగా చేసికొనెడి పెద్ద జాతి చీమ.

wart, n. పులిపిరికాయ, మొటిమ (*paint* one *with his ~s*, లోటుపాట్లను దాచకుండ బహిరంగపరచు), చెట్టు బోదె మొ. వానిపై ఏర్పడునట్టి అటువంటి బుడిపి, ముడి, కిణకము; *~-grass*, *~-weed*, *-wort*, పులిపిరి కాయలకు మందుగా వాడదగిన రసముగల ఆకుజెముడు, బొంతజెముడు, బ్రహ్మజెముడు; *~-hog*, పెద్దతల ముఖమునిండుగ కాయలు గల Africa లోని పంది. ~Y[2] a.

war|y, a. జాగ్రతగల, అలవాటుగా కనిపెట్టియుండునట్టి, అప్రమత్తమైన; ఒక పని చేయుట యందు జాగ్రతగల; జాగ్రతగా చేసిన. ~iLY[2] adv., ~iNESS n.

was. See BE.

wash[1], v.t. & i. 1 కడుగు, ద్రవపదార్థముతో శుభ్రపరచు (~ one's *face* etc., one*self*, or any object; *~ thing out*, లోపలి భాగము శుభ్రపరచు; ~ one's *dirty* LINEN; ~ one's *hands*, fig., బాధ్యతను త్రోసిపుచ్చు), (fig.) పరిశుభ్రము చేయు, పవిత్రీకరించు (*~ me throughly from mine iniquity*); మరక, మురికి, మొ. వానిని కడుగుటవలన తీసివేయు; *~ up* (plates etc., or usu. abs.), తిన్నతర్వాత భోజనపాత్రలు కడుగు; (abs.) స్నానము చేయు, ముఖము చేతులు కడిగికొను (*must ~ before dinner*); గుడ్డలుదుకు (*~es for a living*). 2. (రంగు దుస్తులు లేదా అద్దకమునకు సంబంధించి) ఉదుకుటచే రంగు పోకుండ నిలుచు (*won't ~*, fig. వాదము మొ.వి పరీక్షకు నిలుచు); ~ING[2] a.; *~ed out*, (fig.) దుర్వర్తనచేత దుర్బలపరచబడిన, మెతక అయిన, భ్రష్టమైన. 3. తడుపు (*roses ~ed with dew*); (నది, సముద్రము మొ.వి) అలలచే (తీరమును, గట్టును, దేశమును) తాకు. 4. ప్రవాహము లాగుకొనిపోవు (chiefly in pass.; *a wave ~ed him overboard*; *was ~ed up by the sea*; *beef ~ed down with ale*); నగ్నీకరించు (*sea -~ed cliffs*); తొలుచుకొనిపోవు (*water had ~ed a channel*); పొంగెత్తి ప్రవహించు (*over, along, out, in,* or *into*). 5. ముడిఖనిజమును నీటితో శుభ్రపరచు. 6. కాగితము మొ.వానిపై పల్చని రంగుపూత పూయు, చౌక లోహము మీద బంగారు మొ. వాని పూత పూయు. ~ABLE a.

wash[2], n. 1. ఉదుకు, ఉదుకబడుట (*give it a good ~*; *must get a ~*; *the ~*, ఉదుకు, as *send the linen to the ~*); ఒక ఉదుకు, రేవు (ఉదికిన, ఉదుకనున్న, లేదా ఉదుకుచున్న గుడ్డల మొత్తము). 2. కన్పించునట్టి లేదా విన్పించునట్టి కలగిన నీటికదలిక, ముఖ్యముగా పడవపోవుటవలన ఏర్పడిన అలలు. 3. నీటిచేకోసి

వేయబడిన మట్టి. 4. పందులకు పోయు కడుగు నీరు మొ. 5. పల్చని తేలికైన ద్రవాహారము, పట్టి నీళ్ళు (*this soup, tea, claret, is mere ~*); (fig.) ప్రలాపము. 6. శుభ్రపరచుటకు లేదా నయముచేయుటకు లేదా రంగువేయుటకు పైన పూయు ద్రవము, మందు నీళ్ళు, అంగరాగద్రవ్యము, కలపము; నీటిరంగు మొక్క లోహము యొక్క పల్చని పూత.

wash-, comb. form of WASH^{1,2}, often = & used as substitute for *wash*ING^{1}: ||*~-basin*; *~-board*, ఉతుకునప్పుడు గుడ్డలు రుద్దు పలకల చెక్క, ఓడపై భాగము మొ. వాని నీరు చొరకుండ అమర్చిన చెక్క, గది గోడ అడుగుభాగమున చుట్టును అమర్చిన చెక్క; *~-boiler*, గుడ్డలు ఉడకబెట్టు బాన; *~-bottle*, ద్రవపదార్థములద్వారా పంపుటచే gases మొ. వానిని నిర్మలముగా చేయు పరికరము; *~-bowl*; *~-cloth*, గిన్నెలు మొ. వి కడుగుటలో నుపయోగించు గుడ్డ ముక్క; *~-day*, రేవురోజు, ఉదుకురోజు; ||*~-hand-basin*; ||*~-hand-stand*, ప్రసాధన సామగ్రిగల పాత్రలతో గూడిన స్టాండు; *~-house*, చాకలి కొట్టు; *~-leather*, కొండమేకతోలు, లేదా అటువంటిది; *~-out*, వరద లేదా కుండపోత మొ. వానివలన రైలు దారికి గాని రోడ్డుకు గాని పడిన గండి, (sl.) ఘోర పరాజయము, భంగము, (sl.) నిష్ప్రయోజకుడైన లేదా అసమర్థుడైన వ్యక్తి; *~-pot* (arch. exc. తగరపుపూత పూయుటకై కరగిన తగరముతోనున్న పాత్ర); **~-rag*, ఉదుకు గుడ్డ; **~-room*, మరుగు దొడ్డి; *~-stand* = *~-hand-stand*; *~-tub*, ముఖ్యముగా గుడ్డలుదుకు తొట్టి.

washer, n. కృదర్థములలో; also కలిపి కూర్చుటలో గట్టితనముకొరకుపయోగించు చదునైన వలయము లేదా రంధ్రముగలతోలురబ్బరులోహము మొ. వాని ముక్క; BOTTLE^{1}-~; ||*~-woman*, చాకిత.

washing, n. కృదర్థములలో (& see WASH-); ముఖ్యముగా ఉతుకుకు పంపిన గుడ్డలు మొ.; BRAIN-~; *~ machine*, గుడ్డలు మొ. ఉదుకు యంత్రము; *~ soda*, చాకలిసోడా, సోడియం కార్బొనేట్; *~-stand* = WASH-*stand*; *~-up*, తిన్న తర్వాత భోజన పాత్రలు కడుగుట.

Washington, n. అమెరికా ప్రభుత్వము (రూఢి).

Washingtonia, n. కాలిఫోర్నియాలో George Washington పేరిటి తాళవృక్షము.

washly, a. మరియు నీళ్ళుగానున్న, బలహీనమైన, పల్చని, నిస్సారమైన (ద్రవాహారము మొ. వానికి సంబంధించి) వెలవెల బోవుచున్న, తేలికయైన (రంగు); దుర్బలమైన, ఉత్తేజ రహితమైన (శైలి, భావము మొ.). ~iLY^{2} adv., ~iNESS n.

wasn't. See BE.

wasp, n. కందురీగ (*has a waist like a ~'s*; ~waistED^{2} a.); *~-bee, -beetle, -fly*, కందురీగను పోలినవి.

waspish, a. చిరచిరలాడెడు, మండిపడెడు, ముంగోపముగల, ఎదురుదెబ్బ తీయుటలో చురుకైన. ~LY^{2} adv., ~NESS n.

wassail, n., & v.i. (arch.). 1. ఉత్సవ సమయము, త్రాగి తందనాలాడుట; అట్టి సందర్భములో త్రాగు మద్యవిశేషము; *~-bowl, -cup, -horn*, etc. 2. v.i. సరదాగాఉండు, పండుగచేసికొను.

wast. See BE.

wastage, n. వృథాఅయిన మొత్తము, వృథా అగునది, వృథాఅగుటవలన నష్టము.

waste^{1}, a. నైసర్గిక కారణముచేగాని ప్రకృతి వైపరీత్యములచేగాని రాజకీయ కల్లోలములచే గాని జనవర్జితమైన, ఎడారిగానున్న, నిర్జనమైన, బీడుపడియున్న (*lay ~*, ధ్వంసము చేయు, కొల్లగొట్టు; *lie~*, బీడుపడియుండు; *~ land*, పోరంబోకు, ఎందుకొరకుగాని ఎవరిచేతగాని ఆక్రమింపబడని భూమి); (fig.) రసవద్ఘట్టములులేక విసుగెత్తించునట్టి, నీరసమైన (*the ~ periods of history*); అనావశ్యకమైన, చెత్తయైన, ఉపయోగపడని, ఉపయోగించి విడిచిపెట్టిన, (*~ products*, వస్తూత్పత్తి చేయునపుడు ఉత్పత్తియగు నిరర్థకములైన ఉపోత్పత్తులు; *~ energy, steam*, etc.; *~ paper*, ముఖ్యముగా పనికిరాని విలువలేని పుస్తకములు, కాగితములు; చిత్తుకాగితములు).

wast|e^{2}, v.t. & i. Lay WASTE^{1}, ధ్వంసము చేయు, కొల్లగొట్టు; (law) బుద్ధిపూర్వకముగాగాని అశ్రద్ధవలనగాని ఆస్తిని దుస్థితికి తెచ్చు; నిరర్థకముగా లేదా నిష్ఫలముగా ఖర్చుపెట్టు, దుబారాచేయు, దుర్వ్యయము చేయు, (*~e money, time, food*, etc. or abs. as *~e not, want not*; *~e breath* or *words*, నిరుపయోగముగా మాట్లాడు. వాగు; క్రమముగా శిథిలముచేయు, శిథిలమగు (t. & i.), క్షీణించు, (arch., of time) గడపు, గడచిపోవు t. & i., (*his resources were ~ed, were rapidly ~ing; day ~es*, ప్రొద్దు క్రుంకబోవుచున్నది; *sorcerer ~ed his arm; a ~ing disease; is ~ing away for lack of food*); వ్యర్థముగా పోవు (*that water is ~ing*).

waste^{3}, n. 1. ఎడారి, నిర్జనప్రాంతము, భయంకర దృశ్యము, (*a ~ of waters*, అనంతమైన విశాల సముద్రము, వరదనీటి వెల్లువ). 2. వ్యయపడుట, అరుగుతరుగుల వలన కృశించిపోవుట, (*the ~ of tissue is continous; ~ & repair balance each other*). 3. పనికిరాని సామగ్రి, వ్యర్థమైన ఆహారపదార్థము, చెత్తచెదారము, చీలికలు పీలికలు; = COTTON ~. 4. కాలము, ధనము, ఆహారము, మొ.వి వ్యర్థము చేయుట, పారవేయుట దుబారాగా లేదా నిష్ఫలముగా వ్యయపరచుట, (*wilful ~ makes woeful want; it is ~ of time to argue further; run to ~*, ద్రవము కారిపోవు, fig. ప్రేమ మొ.వి వ్యర్థమగు). 5. (law). జీవితాంతము పాలికాపుగానుండువాని చర్యవల్లగాని అశ్రద్ధవల్లగాని ఆస్తికి జరిగిన హాని.

waste-, comb. form of WASTE^{1,2,3}: *~-basket*, చెత్త (కాగితాల) బుట్ట; ||*~-book* in book-keeping, చిత్తు పుస్తకము; **wasteFUL** a., దుబారాచేయునట్టి, దుబారాకు అలవాటుపడిన, నిర్లక్ష్యముగా ఖర్చుపెట్టుచున్నట్లు కన్పించునట్టి; **wastefulLY^{2}** adv., **wastefulNESS** n., **wasteLESS** a.; ||*~-paper-basket*, చిత్తుకాగితాల బుట్ట; *~-pipe*, వాడిన నీటిని లేదా అదనపు నీటిని కొనిపోవు గొట్టము.

waster, n. కృదర్థములలో; also ఉత్పత్తి చేయునపుడు చెడిపోయిన లేదా పగిలిపోయిన వస్తువు; (sl.) ఎందుకు పనికిరాని వ్యక్తి.

wastrel, n. తయారీలో చెడిపోయిన వస్తువు; తప్పిపోయిన శిశువు, ఇల్లువాకిలి లేనివాడు, దిక్కుమొక్కు లేనివాడు; ఎందుకు పనికిరాని వ్యక్తి; దుబారా వ్యక్తి.

watch^{1}, n. 1. రాత్రులు మెలకువగా నుండుట (now rare; *in the ~es of the night*, మెలకువతో పండుకొనునప్పుడు; *pass as a ~ in the night*, త్వరగా మరపునకు

వచ్చును). 2. జాగరూకత, మెలకువ, కనిపెట్టి యుండుట, జాగరము, నిరంతర పరిశీలనము, ఏమి జరుగనున్నదో యను అప్రమత్తత, (*keep* ~, *a* ~, *good* or *a good* ~; ~ & *ward*, orig. పగలు రాత్రి కావలా, ఇప్పుడు ~ యొక్క పునరుక్తి; *on the* ~, ఆశించిన లేదా కోరిన లేదా శంకించిన సంఘటన కొరకు నిరీక్షించుచు). ~FUL a., fulLY[2] adv., fulNESS n. 3. (hist.). రాత్రులు గస్తీకై నియమింపబడిన భటుడు లేదా దళము, కావలివాడు (BLACK[1] ~, orig. సాయుధ దళము). 4. (hist.). పూర్వము మూడు లేదా నాలుగు భాగములుగా విభజించబడిన రాత్రిలో ఒక భాగము (*first* etc. or *evening* etc. ~). 5. ఓడమీద నాలుగు గంటల కావలా (DOG-~, 2 గం.); పర్యాయ క్రమమున కావలి కాయుటకై రెండు సగములుగా (*starboard* & *port* ~) విభజింపబడిన నావికులలో నొక సగము. 6. స్ప్రింగ్ చుట్ట వలన పనిచేయు చేతి గడియారము (STOP-~). 7. ~*-case*, గడియారము పైడిప్ప; ~*-chain*, గడియారము గొలుసు; ||*W*~ *Committee*, నగర రక్షణము వీధి దీపములు మొ. వి చూచు పురపాలక సంఘము యొక్క ఉపసంఘము; ~*-fire*, శిబిరములు మొ. చోట్ల రాత్రులు వేయు వెగళ్ళు; || ~*-glass*, గడియారపు అద్దము; ~*-guard*, గడియారము గొలుసు; ~*-key*, గడియారమునకు 'కీ' ఇచ్చు పరికరము; ~*-maker*, ~ *man*, formerly, & still poet.) వీధి కావలివాడు, (now) ఖాళీగానున్న భవనములు మొ.వానికి రాత్రులు కావలియుంచబడినవాడు; ~*-night*, మతసంబంధమైన కర్మకాండచే పర్వదినముగా పరిగణింపబడు వత్సరాంత రాత్రి; ~ *oil*, గడియారములకు కందెనగా వాడు పల్చని నూనె; ~*-pocket*, గడియారము పెట్టుకొను జేబు, లేదా సంచి; ~*-spring*, గడియారమునందలి స్ప్రింగు, also గడియారమునందలి mainspring (cf. HAIR*spring*); ~*-stand*, గడియారము తగిలించు నిలువు కొయ్య; ~*-tower*, కావలి బురుజు; ~ *word*, (formerly) సైనిక సంకేతపదము, (now) ఒక పక్షమువారి ఆశయాదులను సంగ్రహముగా తెలుపు రాజకీయ నినాదము (e.g. *Equal pay for equal work*).

watch[2], v.i. & t. ఒక ప్రయోజనము కొరకు మెలకువతోనుండు (now rare; ~*ed all night by his side*; ~ & *pray*); జాగ్రతతోనుండు, కనిపెట్టియుండు, మెలకువగానుండు, అవకాశము మొ.వాని కొరకు చూచు, రక్షణబాధ్యత వహించు, కన్నుపెట్టియుండు, పరిశీలనలోనుంచు, పరిశీలనగా కనిపెట్టు, (*had him* ~*ed by detectives*; *if you don't* ~ *it*, colloq., ముందుజాగ్రతలపట్ల శ్రద్ధ వహింపుము; ~*ed pot never boils*, ఆదుర్దాగా ఎదురుచూచినకొలది కాలము దీర్ఘముగాకన్పించును); అవకాశము కొరకు వెదకు, కాచియుండు, వేచియుండు; (~ one's *time*, సరియైన సమయముకొరకు వేచియుండు). ~ER[1] n.

water[1], n. 1. రంగులేని పారదర్శకమైన రుచిలేని వాసనలేని, వేడివలన ఆవిరిరూపమున చలివలన మంచుగడ్డ రూపమున మార్పుచెందగిన, ద్రవరూపమైన ప్రాణవాయు ఉదజనుల సంయోగపదార్థము; ముఖ్యముగా దీనితో కూడి సముద్రములో, సరస్సులో, బుగ్గలో, వానలో, అశ్రువులలో, చెమటలో, లాలలో, మూత్రములో రసి మొ.వానిలోని ద్రవపదార్థము; సముద్రము, సరస్సు, నది మొ. జలసమూహము; (*hot* & *cold*, *salt* & *fresh* or *sweet*, *smooth* or *still* & *rough* or *troubled*, HARD or SOFT, aerated, saline, chalybeate, thermal, BLUE[1], HEAVY, HOLY, MINERAL, etc., ~; *the upper* ~*s of the Thames*; *strong* ~*s*, arch., కాపుసారాయి; *table* ~*s*, ముఖ్యముగా భోజనములవద్ద ఉపయోగించుటకై సీసాలలో పట్టి ఉంచిన ఖనిజ జలాలు; *red* ~, రక్తమూత్రము (అను పశువ్యాధి); *in smooth* ~, కష్టాలు గడచి సుఖముగా గడుపుచు; *on the* ~, పడవలో లేదా ఓడలో; *by* ~, ప్రయాణమునకు లేదా సరఫరాకు పడవలు మొ.వాని ద్వారా; *in deep* ~ or ~*s*, చిక్కులలో, కష్టాలలో, దుఃఖములో; *still* ~*s run deep*, నిండుకుండ తొణకదు, శాంతప్రవృత్తిలో భావము విజ్ఞానము వైదగ్ధ్యము గంభీరముగా నుండవచ్చును; FISH[2] *in troubled* ~*s*; *cup of cold* ~, ఉదారభావచిహ్నము; *get into*, *be in*, *hot* ~, అవివేకము మొ. వాని వలన చిక్కులు లేదా అపనింద తెచ్చుకొను, తెచ్చుకొనియుండు; *throw cold* ~ *on* scheme etc., నిరుత్సాహపరచు, నిరసించు; *written in* ~, క్షణికమైన శాశ్వతికమైన పేరు, విజయములు; *keep* one's *head above* ~, chiefly fig., ఆర్థికసంక్షోభము కలుగకుండ జాగ్రతపడు; *the* ~*s*, rhet., సముద్రము, as *cross the* ~*s*; *cast* one's *bread upon the* ~*s*, కృతజ్ఞత కొరకు గాని తక్షణమైన లేదా నిశ్చితమైన ప్రతిఫలము కొరకు గాని ఆశించకుండ మేలు చేయు; *drink the* ~*s*, ఆరోగ్యము కొరకు బుగ్గ నీరు త్రాగు; *brings the* ~ *to* one's *mouth*, నోరూరునట్లు చేయు; FISH[1] *out of* ~; BETWEEN *wind* & ~; *pour* OIL[1] *on the* ~*s*; *spend money*, *shed blood*, *like*, వ్యర్థముగా, విచ్చలవిడిగా; *go through* FIRE[1] & ~; *fire* & ~, arch., వెలివేయబడినవారికి అందజేయగూడని జీవితావసర వస్తువులకు గుర్తు; HOLD[1] ~; *make*, *pass*, ~, మూత్రవిసర్జనచేయు; *tread* ~, ఈదు; ~ *on the brain*, *knee* etc., రోగసంబంధమైన నీరు చేరుట; ~ *bewitched*, చాల పల్చని టీ మొ., లేదా సారాయము నీరు; ~ *of life*, ఆధ్యాత్మిక వికాసము; ~*s of forgetfulness*, గతమంతయు విస్మృతము చేయునది, విరజానది; మరపు; మృత్యువు. 2. ఆటుపోట్ల స్థితి (*high* ~, పోటు; *low* ~, ఆటు; *in low* ~, fig., క్రుంగిపోయిన స్థితిలో, ముఖ్యముగా డబ్బు ఇబ్బందిలో; *high*, *low*, -~ *mark*, పోటు సమయమునను ఆటు (పాటు) సమయమునను నీరు ఎంత ఎత్తుకు వచ్చినది ఎంత లోతుకు పోయినది చూపు గుర్తు, also fig. అస్థిర పరిస్థితులలో అత్యుత్తమ, అత్యధమ ఫలితముల గుర్తు). 3. నీటిలో కలిసిన ఒకానొక పదార్థ ద్రావణము (*lavender*, *rose*, etc., -~, సువాసనద్రవ్యములు; *soda*, *lithia*, *dill*, etc., -~, పానీయములు లేదా మందులు). 4. రత్నము (ముఖ్యముగా కెంపు) యొక్క పారదర్శకత ప్రకాశము (*of the first*~, మిక్కిలి మేలిరకము, often also transf. as *a genius*, *blunder*, *of the first* ~). 5. (finance). నిధులలో పెంపు లేకుండగనే, షేర్లు జారిచేయుటద్వారా పెంచబడిన నామమాత్రపు పెట్టుబడిమొత్తము, see WATER[2]. 6. ~- (చెట్ల రకములను జంతువుల రకములను గూర్చిన సమస్తపదము లనేకములు, వేర్వేరుగా చూపుటకు సాధ్యము కాదు), నీటిని ఆశ్రయించెడి, నీటియందు పెరిగెడి, నీటిపై అలవాటుపడిన, నీటిపై జీవించెడి, మొ. (చెట్లు, జంతువులు); నీటికి సంబం

well-. 1. కొన్ని పదములలో *well-* లేదా *well* అవిభాజ్య పూర్వప్రత్యయము : *~-being*, క్షేమము; *~-doer*. *-doing*, ఉపకారి, సుకృతి; ఉపకారము, సుకృతము; *~-nigh*, rhet , దాదాపు, *~-wisher*, హితైషి, మేలుకోరువాడు. 2. ఏకృదంతమునకు గాని -ED² కల పదమునకు గాని ముందుగా *well* రావచ్చును; అట్టి పదబంధము విశేషణముగా విశేష్యమునకు ముందు ప్రయుక్తమగుచో యోజకచిహ్నము (-) నుపయోగించవలెను (*he is a ~-known person*); విధేయవిశేషణముగా వాడినప్పుడు కూడ ఆ పదబంధము -ING² లేదా -ED² తో అంతమగుచో నిట్లే జరుగును, కాని -ED¹ తో అంతమగుచో సాధారణముగా నిట్లు జరుగదు (*the stroke was ~ timed*, cf. *a ~-timed stroke*) అయినను ఆ పదబంధమునందలి పదములకంటె భిన్నమైన లేదా విరళమైన అర్థమును గాని ప్రయోగమును గాని కలిగియున్నచో జరుగును (*my watch is ~ regulated*, *I don't think his action was ~-advised*, cf. *he is not well advised by his friends*); విశిష్టములైన అర్థసందర్భములతో అతిసామాన్య సంయుక్త పదములు కొన్ని ఈ క్రింద ఈయబడినవి; *~-advised*, వివేకవంతమైన, తెలివైన(పని); *~ aimed*; *~-appointed*, సర్వసన్నద్ధమైన (నౌకాదళము మొ.); *~ armed*; *~ attested*; *~ authenticated*; *~-balanced*, సమబుద్ధి గల, స్థిరబుద్ధి గల, సూక్ష్మబుద్ధి గల; *~-behaved*; *~ beloved*; *~-born*, గొప్ప వంశమునందు పుట్టిన; *~-bred*, చక్కని సంప్రదాయము సంస్కారము గల (వ్యక్తి), స్వచ్ఛమైన జాతికి చెందిన (గుర్రము మొ.); *~ chosen*, పదములు పదబంధములు; *~-conditioned*, మంచిస్థితిలోనున్న; *~-conducted*, చక్కగా నిర్వహించబడిన; *~-connected*, గొప్ప కుటుంబములతో సంబంధ బాంధవ్యములు గల; *~contented*, *~ contested*, *~ defined*, *~ directed*, సరిగా గురిపెట్టబడిన, లక్ష్యశుద్ధి గల; *~-disposed*, సుముఖముగానున్న, అనుకూలముగా నున్న; ‖ *~ done*, చక్కగా వండిన (మాంసము); *~ dressed*; *~ drilled*; *~ earned*; *~educated*; *~-favoured*, అందమైన, చక్కని; *~fed*, *~fought*; *~-found*, = *~-appointed*, *~founded*, వాస్తవముపై ఆధారపడిన (సందేహము, విశ్వాసము లేదా భావవృత్తి); *~-furnished*; *~-graced*, ఆకర్షణీయములైన లక్షణములుగల; *~ grounded*, = *~founded*, also ప్రాథమిక విషయములలో మంచి శిక్షణ పొందిన; *~-informed*, బహువిషయ పరిజ్ఞానముగల; *~-intentioned*, (జయప్రదము కానున్నను) సదుద్దేశముగల; *~-judged*, చక్కగా నిర్ణయించబడిన; *~-knit*, సుసంఘటితమైన; *~known*; ‖ *~-liking*, తిండి పుష్టికలిగి నిండుగా కన్పించునట్టి (usu. *fat & ~-liking*); *~-looking*, చక్కని ఆకృతిగల; *~loved*; *~made*, (esp.) సమవిభక్తావయవములుగల; *~-mannered*, మంచి మర్యాదగల; *~marked*, ప్రత్యేకమైన, స్పష్టమైన, తేలికగా కనిపెట్టదగిన; *~-meaning*, = *~-intentioned*, *~meant*, = *~-intentioned*; *~oiled*, (fig.) పొగడ్తతోకూడిన (మాట); *~ordered*, క్రమపద్ధతిలో అమర్చిన; *~paid*; *~painted*; *~pleased*, *~-pleasing*; *~-proportioned*; *~-read* అనేక గ్రంథములు చదివిన, బహుగ్రంథ పరిజ్ఞానముతో నిండిన మనస్సుగల; *~regulated*, సుశిక్షితమైన, తగిన అదుపాజ్ఞలలోనున్న; *~ remembered*; *~-reputed*, గొప్ప కీర్తిగల; *~-rounded*, పరిపూర్ణమైన, అంగసౌష్ఠవముగల; *~-seeming*, పైకి తృప్తికరమైన, మంచి; ‖ *~-seen* (arch.), ఒకదానిలో సమస్తము తెలిసిన; *~set*, సుసంఘటితమైన, చక్కగా అమర్చబడిన, (esp. also *~ set up*, సుసంఘటితమైన శరీరాకారము);

~sifted, (ముఖ్యముగా వాస్తవములు లేదా సాక్ష్యము); *~spent*, (ముఖ్యముగా కాలము లేదా పరిశ్రమ); *~-spoken*, నాజూకుగా మాట్లాడెడి; *~-timbered*, *~timed*, మంచి అదనున చేయబడిన, సమయోచితమైన; *~ trained*; *~-tried*, సుపరీక్షితమైన; *~--trod(den)*, నలిగిన; *~tuned*, *~turned*, చక్కగా కూర్చిన (పదము, పదబంధము మొ.); *~-worn*, (ముఖ్యముగా) నిస్సారమైన, నీరసమైన. **3.** *~ off*, బాగుగా కలిగియున్న, సంపన్నుడైన (*does not know when he is ~ off*), కావలసినంత సంపద గల, (*well, off*, విధేయ విశేషణముగా వాడబడినప్పుడు ఇవి రెండు మాటలు, విశేషణముగా వాడినప్పుడు యోజకచిహ్నము (-) ఉపయోగింపబడినది (*~-off people*); *~-to-do*, = కావలసినంత కలిగిన. ఇటువిశేషణముగా విధేయ విశేషణముగా వాడినప్పుడుకూడ యోజక చిహ్నము (-) గ్రాహ్యము.

welladay, -away, int. దుఃఖసూచకము (arch. or joc.).

Wellingtonia, n. దేవదారు వృక్షజాతి.

Wellingtons, n. pl. మోకాళ్ళవరకు వచ్చు బూట్లు.

Welsh¹, (& see WELCH¹), a. & n. Wales దేశముయొక్క (భాష, ప్రజలు), (*~ mutton*, వేల్సుదేశపు చిన్నసైజు కొండ గొర్రెల మాంసము; *~rabbit* or by pop. etym. *rarebit*, నిప్పుపైకాచి జున్నుతోచేసిన భక్ష్యము); *~man*, *~woman*, వేల్సుజాతీయుడు.

welsh², welch, v.t. & i. (గుర్రపుపందెము మొ. వానిలో or abs. గెలిచినవానికి పందెపు డబ్బు) చెల్లించకుండ పారిపోవు. ~ER¹ n.

welt¹, n., & v.t. **1.** బూటు లేదా చెప్పు పైభాగమునకు కింది అట్టతో కలిపి కుట్టిన తోలుపీలిక పైకితేలిన వాత; దుస్తులు మొ. వాని అంచుకూర్పు; సరిగపట్టె, గోటు. **2.** v.t. అంచుకుట్టు, అంచువేయు; వాతలుతేల్చు, కొట్టు కొరడాతోకొట్టు.

Welt², n. (German భాషలో) ప్రపంచము; *~anschauung*, ప్రపంచమును ఏకరూపముగా పరిగణించు తాత్త్విక దర్శనము; *~politik*, విశ్వవ్యాప్తమైన దైశిక నీతి; *~schmerz*, విశ్వవ్యవస్థను గూర్చిన ఆవేదన, అసంతృప్తి, విశ్వమునందలి దుఃఖముతోడి సానుభూతి, పూర్తి నిరాశావాదము.

welter¹, v.i., & n. **1.** రక్తము మొ. వానిలో దొర్లాడు, ఓలలాడు, మునిగితేలు, తడిసిపోవు, నానిపోవు. **2.** n. అల్లకల్లోలము, మతవిశ్వాసములు రాజకీయ ధోరణులు వ్యసనములు మొ. వాని కలగలుపు, నిరర్థక వైరుధ్యము.

welter², n. **1.** బరువైన రౌతు (now rare); (attrib.) *~race, cup, stakes, handicap*, etc., ఎక్కువ బరువుగల రౌతులకొరకైన గుర్రపు పందెములు (also ellipt. ~, = ~-race); *~-weight*, ఎక్కువ బరువుగల రౌతు, వయస్సుకు మించిన బరువు, (boxing) see BOX⁵*ing-weights*. **2.** (colloq.). గట్టి దెబ్బ, భారివ్యక్తి లేదా వస్తువు.

wen¹, n. తలమీదగాని శరీరములో మరెక్కడగాని దాదాపు స్థిరమైన, అపాయకరముకాని కణితి; అవటుగ్రంథియొక్క అక్రమవృద్ధి, గొంతుక్రింది కాయవంటి కణితి; (fig.) మిక్కిలి పెద్దదైన లేదా జనసమ్మర్దముగల నగరము (*the great* ~, London).

wen², n. Old English లోను early Middle English లోను ఉన్న ƿ (w) అను అక్షరము.

wench, n., & v.i. & t. **1.** బాలిక, యువతి, పిల్ల, (esp. of rustics or servants, or joc. & colloq.; *a strapping, buxom*, etc., ~); || (arch.) వేశ్య, జారిణి). **2.** v.t. తనను పెండ్లాడుమని కోరు (dial.); వ్యభిచరించు. ~ER¹ n. (arch.).

wend¹, v t. & i. దారిచూపు; (arch.) వెళ్లు.

Wend², n. పూర్వము N. Germany లో నివసించుచుండి, ప్రస్తుతము E. Saxony లో నివసించుచున్న ఒకానొక Slavic జాతి. ~IC, ~ISH, aa. [G]

Wensleydale, n. ఒకరకము జున్ను.

went. See GO¹, WEND¹ etym.

wentletrap, n. అనేకావృత్తములుగల శంఖాకారపు గుల్లగల చేప. [Du.]

wept. See WEEP.

were, weren't. See BE.

werewolf, werwolf, n. (myth.; pl. *-ves*). తోడేలుగా మారిన వ్యక్తి.

wert. See BE.

Wertherism, n. Goethe వ్రాసిన *Sorrows of Werther* (1774) లోని Werther యొక్క భావోద్రేకమును పోలిన భావోద్రేకము.

Wesleyan, a. & n. (hist). John Wesley (d. 1791) స్థాపించిన క్రైస్తవమతవర్గమునకు చెందిన (వ్యక్తి).

west, adv., n., & a. (abbr. W.). **1.** విషువత్కాలమున భూమధ్యరేఖపై నిలచి సూర్యాస్తమయమును చూచువానికి ఎదుటిదిక్కున, లేదా ప్రాంతమున (~BY¹ *north* or *south*; *~ of*, అంతకంటె ఎక్కువ పడమరగా; DUE¹ ~; *lies* etc. *east* & ~, తూర్పుపడమరలుగా; *go, gone*, ~, sl. చనిపోవు, చచ్చిన); *~-north-~*, *~-south-~*, advv., nn., & aa , పడమరకు వాయవ్యమూలకు మధ్య, పడమరకు నైరృతిమూలకు మధ్య ప్రాంతములు), (with uses & derivatives corresponding to those of ~, as *~-north--~erly*, *~-north-~ern*, *~-north--~ wardly*; see WESTERLY etc.). ~WARD adv., n., & a., ~ WARDS adv. & n. **2.** n. పశ్చిమ దిగ్బిందువు; ఇంగ్లాండుకు, స్కాట్లాండుకు, ఐర్లాండుకు, లేదా యూరోపునకు పడమటిప్రాంతము, అమెరికాసంయుక్త రాష్ట్రములలోని తొలివలసలకు ఆవలి ప్రాంతము లేదా మిసిసిపీ నదికి పడమటిప్రాంతము, = OCCIDENT (*Empire of the W~*, WESTERN *Empire*); ఏదేశమునందైనను పడమటి భాగము; పడమటి గాలి. **3.** adj. పడమటి దిక్కున లేదా ఇంచుమించుగా పడమట ఉన్న; *~ longitude*; || *~ central*, abbr. W.C., London లోని తపాలా మండలము; || *~ country*, Southampton నుండి Severn నదీముఖమునకు ఒక రేఖ గీసినచో దానికి పడమటి ప్రాంతము; *W~* INDIES, *W~-Indian* a., *W~ End*, లండనులో ఎక్కువ సంపన్నమై విలాసవంతమైన పడమటి మండలము; పడమరనుండి వీచెడి (గాలి); || *~-country*; పడమటి దేశమునకు చెందిన, పడమటిదేశమునుండి వచ్చిన, పడమటిదేశపు లక్షణములుగల; || *~-countryman* (or *-woman*), పడమటిదేశపు వ్యక్తి; *W~-end*, W~ End లోని, ఆ లక్షణములుగల.

westering, a. & part. పడమటికి వ్రాలిన (usu. సూర్యుడు).

westerly, a. & adv. = foll. (rare); పడమటి (దిక్కు); పడమటివైపునుండి వీచెడి (గాలి).

western, a. & n. **1.** పడమట నివసించుచున్న, పడమటనున్న, పడమటినుండి వచ్చిన (*W~ Empire*, Theodosius చక్రవర్తి 395 లో రెండుగా విభజించిన రోమక సామ్రాజ్యము నందు రోము రాజధానిగాగల పడమటి భాగము, cf. *Eastern Empire*, Constanti-

nople రాజధానిగాగల తూర్పుభాగము; *W*~ or *Latin Church*, పోపు అధికారము నంగీకరించు క్రైస్తవ మతశాఖ, see GREEK), = OCCIDENT*al*; (rare) పడమటి (గాలి): ~ER[1](4) n., ~IZE(3) v.t., (ప్రాచ్య దేశీయుల భావములు సంస్థలు మొ. వానిని) పాశ్చాత్యీకరించు; ~MOST a. 2. n. పాశ్చాత్యుడు; America దేశపు గొల్లలు, పశువుల దొంగలు, న్యాయాధికారులు మొ. వారిని గూర్చిన చలనచిత్రము లేదా నవల.

westing, n. నౌకాయాత్రలో పడమటిదిక్కున ముందుకుపోవుట లేదా పడమటవైపునకు తిరుగుట (cf. NORTHING).

Westminster, n. లండన్‌లో భాగమైన నగరము (~ *Abbey*, fig., అక్కడ సమాధి చేయబడిన మహాపురుషులతోపాటు సమాధి చేయబడుటకు యోగ్యత కలిగించునట్టి గొప్ప చావు); పార్లమెంటు (ఉభయసభలు), రాజకీయ రంగము; ~ School సభ్యుడు; STA-TUTE *of* ~.

wet, a., v.t., & n. 1. నీటితోగాని మరే ద్రవముతోగాని తడిసిన, క్రమ్మివేయబడిన, చెమ్మగిల్లిన (~ *sponge, land, road, table, eyes, cheeks, clothes, feet*; *am* ~ *to the skin*, పూర్తిగా తడిసిన గుడ్డలతో); *మద్యనిషేధము గాని మద్యపాన వ్యతిరేకత గాని లేని; (sl.) మతిలేని, నిరర్థకమైన; ~ BLANKET[1]; ~ *bargain*, మద్యపానముతో ముగియునది; ~ BOB[5]; ~ *bulb*, see DRY[1]-*bulb thermometer*; ~ *dock*, ఓడ తేలుటకు వీలైనది; ~ *pack*, మంట జ్వర తీవ్రత మొ వి తగ్గుటకై శరీరముపై కప్పు తడిగుడ్డ; ~ *plate* in photog., తడిమీదనే ఫోటో తీయునట్టి సుగ్రాహితమైన కొలోడియన్ ఫలకము; వానతో కూడిన (~ *day, weather*); ~-*nurse*, (n.) పాలదాది, కూలికి పరాయిపిల్లలకు పాలిచ్చి పెంచు దాది, (v.t.) పాలదాదిగా నుండు. ~NESS n., ~t-ISH[1](2) a. 2. v.t. తడిచేయు, తడుపు (~ *bargain*, త్రాగుడుతో ముగించు; ~ one's *whistle*, త్రాగు). ~tING[1](1) n. 3. n. చెమ్మ, దేనినైనను తడిచేయు ద్రవపదార్థము, వానగాలి; (sl.) పానీయము; *మద్య నిషేధమునకు వ్యతిరేకి.

wether, n. విత్తులు కొట్టిన పొట్టేలు.

wey, n. వేర్వేరు సరకుల విషయములో 2మండి 3 - హం(డ్రెడ్) వెయిట్లవరకు ఉండెడి తులామాన ప్రమాణము.

wh-. ఇట్లు ప్రారంభించు కొన్ని మాటలలో w పలుకదు: ఆధునిక ప్రయోగము తక్కిన అన్నిటిలో h పలుకదు; కాని మొట్టమొదటి ఉచ్చారణ, = hw, ఇంకను Scots, Irish, Welsh దేశీయులలోను northern English లోను ఉచ్చారణ శిష్టత్వమును పాటించు కొందరు సనాతనులలోను ఉన్నది; -h- లేని ప్రచురములుగా నున్న పదములతో తికమక రాకుండుటకై అర్థబోధకై అతివిరళ ప్రయోగముగల పదములును (*whet, whey*) అట్లే ఉచ్చరింపబడుచున్నది.

whack, v.t., & n. 1. కర్ర మొ వానితో గట్టిగా కొట్టు, బాదు; ~ING[1](1) n.; (sl.) పాలుపంచు, పంచిపెట్టు. 2. n. గట్టి కర్రదెబ్బ; (sl.) భాగము (*have had my* ~ *of pleasure*).

whacker, n. (sl.) భారీ వ్యక్తి, భారీ వస్తువు.

whacking, n. (sl.) తన జాతిలో పెద్దది.

whale, n. & v.i. 1. అనేక వస్తువుల తయారీలో ఉపయోగించు నూనె, క్రొవ్వు, ఎముక, సుగంధద్రవ్యము మొ.వాని కొరకు వేటాడబడునట్టి చేప వంటి పెద్ద సస్తన జలజంతువు, తిమి, తిమింగిలము (*right, arctic, Greenland*, or *bowhead* ~, మంచి ఎముక దొరకు జాతులు; SPERM[2], *humpback, bottle-nosed*, etc., ~; *bull, cow*, ~, వయసులోనున్న మగ, ఆడు తిమింగిలము; *very like a* ~, అర్థరహితమైన మాటకు వ్యంగ్యసహితమైన సమ్మతి, see *Hamlet* III. ii 399). 2. *A*~ *of* (colloq.), అంతులేని; *a* ~ *on, at, for*, సమర్థమైన, శ్రద్ధగల; ~-*boat*, తిమింగిలముల వేట పడవ; ~ *bone*, కొన్ని తిమింగిలముల పైదౌడలో సన్నని సమాంతరఫలకములుగా పెరుగునట్టి స్థితిస్థాపకత్వము గల శృంగిపదార్థము, ఎముక; ~-*calf*, పిల్ల తిమింగిలము; ~-*fin*, ~ bone కు వ్యాపారపు పేరు; ~-*head*, కొంగ వంటి African పక్షి; ~-*line*, తిమింగిలముల వేటలో నుపయోగించు 2 అంగుళముల వలయముగల గట్టి త్రాడు; ~ *man*, తిమింగిలముల వేటకాడు; ~-*oil*, తిమింగిలమునుండి తీసిన నూనె. 3. v.i. తిమింగిలముల వేటలో పాల్గొను; *whaling-gun*, వెనుక త్రాడుకట్టిన బల్లెములు మొ. వానిని తిమింగిలములపై ప్రయోగించు సాధనము; *whaling-master*, తిమింగిలాల వేట పడవ కెప్టెను, ఓడంగి.

whaler, n. తిమింగిలములను వేటాడు పడవ, వేటకాడు; కొన్ని యుద్ధనౌకలు తమతో తీసికొనిపోవు ఒకరకము పటలనావ.

whang, v.t. & i., & n. (colloq).1. గట్టిగా ధ్వనివచ్చునట్లు కొట్టు; (డోలు మొ.వి) దెబ్బ కొట్టుటచే(వలె) మ్రోగు. 2. n. దెబ్బకొట్టిన ధ్వని లేదా దెబ్బ.

whangee, n. చైనాయందలి ఒకరకము వెదురు నుండి తీసిన బెత్తము. [Chin.]

wharf, n. (pl. *-fs, -ves*), & v.t. 1. ఓడలో సరకులు దింపుటకు నింపుటకు వీలుగా ఒడ్డు నుండి నీటిలో కొంతమట్టుకు చెక్కతోగాని రాతితోగాని కట్టిన రేవు, ~AGE(1,4) n. 2. v.t. ఓడను రేవువద్ద లంగరువేసి నిలుపు, రేవులో సరకులు నిలువఉంచు.

wharfinger, n. రేవు యజమాని.

what, a. & pron. interrog., excl., & rel. 1. adj. (*a*) interrog., ఒక అనిశ్చితమైన మొత్తమునుండి ఎంపిక అడుగు: ఏ, ఏయే, (cf. నిశ్చితమైన మొత్తమునుండి *which*; ~ *books have you read*?; *don't know* ~ *plan he will try*), మొత్తమును లేదా సంఖ్యను లేదా రకమునుగూర్చి నిర్దేశమును అడుగు; ఎంత, ఎన్ని, ఏరకమైన (~ *money, men, abilities, has he* ?; ~ *news* ?; ~ *matter*?, ఫరవాలేదు; ~ *good, use, is it*?, దానివలన ప్రయోజనమేమి?; ~ *manner of man is he* ?; *I know* ~ *difficulties there are*, cf. *c*); (*b*) excl = (మంచికిగాని చెడుకుగాని) ఎంతగొప్ప! ఎంతవింత! మొ. (~ *a fool you are* !; ~ *impudence* !; ~ *an idea* !; ~ *genius he has* !); or, before adj. & n. = ఎటువంటి (~ *partial judges we are* !); (*c*) rel., = ఏదోఅది, ఏవోఅవి; ఎవడోవాడు, ఎవరోవారు; ఎంతోఅంత, ఎన్నోఅన్ని, ఎందరో అందరు as, (*dispose of* ~ *difficulties there are*, cf. *a*; *lend me* ~ *money* or *men you can*; *will give you* ~ *help is possible*; ~ *time*, arch. ఎప్పుడు, ఆ సమయమున). 2. pron. : (*a*) interrog., = ఏవస్తువు(లు)?, సందర్భోచితమైన అర్థభేదములతోను, తరచు అధ్యాహార్యముగాను ప్రయుక్తము, కొన్ని ఉదా. (*so* ~?, colloq., ఏమిచేయుటకు ఏమి ఆలోచించుటకు తోచని పరిస్థితిలో; ~ *will people say*?, (లోకమేమి అనును) అది

చేయుట మర్యాదయా?; *W~?*, i.e. నీవు ఏమి చెప్పితివి?; *~ ho!*, excl. అభినందనము ప్రశంస; *~ is he?*, i.e. వృత్తిని గురించి ప్రశ్న; *~, do you really mean it?*, i.e. నేను పొరపాటుగా వినియుండవచ్చు; *~ if we were to try?*, i.e. ఏమి జరుగును?; *~ for?*, ఏ కారణము వలన; ఏ ప్రయోజనము కోసము?; *~-for*, n. (sl.), తీవ్ర దండన, మందలింపు, మొ., as *he gave him ~-for*; *~ though we are poor?*, i.e. అయిన మాత్రమేమి?; *~ next?*, ఏదియు ఇంతకంటె అసంగతము కాదు; *~ of* or *about—?* సంగతి యేమి? లేదా ఈ అంశము నెట్లు తీర్మానింతువు?; *well, ~ of it?*, ఔను,అయిన ఏమి? వాస్తవమును అంగీకరించుచు దానిని గురించి ఆలోచించని ధోరణి; *~ is he the better for it?*, ఏ విధముగా?, ఎంతవరకు?, *~ is your name?*; *~ not* usu. without interrog. mark, అట్టివే అనేకము, ఏదికాదు, ఏదైనను: *~-not*, చిన్నచిన్న వస్తువులు పెట్టుకొనుటకు వీలుగా అరలు గల నిలువు చట్రము; *~ like is he?*, provincial for *~ is he like?* or *what sort of man is he?*, *~-d'ye-call -him, -her, -it, -'em*, *~'s-his* (or *-her, -its*) *-name*, మరచిపోయిన పేరుకు మారుగా అను మాట; *I wonder ~ you are*; *don't know ~ he said*; *~ followed is doubtful*, cf. *c*; *cannot guess ~ he was attempting*, cf. *c*; **~ have you* (sl.), అటువంటిది మరి ఏదైనను; *I know ~*, క్రొత్త ఆలోచన వచ్చినది; *I'll tell you ~*, i.e. ఏది నిజమో ఏది ఋజుమార్గమో అది; *know ~'s ~*, మంచి మొ. వానిని చెడు మొ. వాని నుండి వివేచనచేయు); (*b*) excl., = ఏమి వస్తువు(లు)!, ఎంత ఎక్కువ!, మొ. (*~ he has suffered!*); (*c*) rel., = ఏదో(వో) అది(వి), ఏదైనను, అది, అదే, (*~ followed was unpleasant*, cf. *a*; *did ~ he was attempting*, cf. *a*; *~ I have written I have written*; *~ I know not is not knowledge*; *give me ~ you can*; *~ is called* the general reader; *come ~ will* or *may*, ఏమైనను సరే, ఆరు నూరైనను; *tell me ~ you remember of it*; *but, ~ even you must condemn, he was lying*; *will do ~ I can for you*; *use no arguments but ~ you believe in yourself*; *but*కు బదులు *but ~* యొక్క కొద్దో గొప్పో అసాధువులైన రకరకాల గ్రామ్యప్రయోగములు, as *not a day comes but ~ makes a change*, *not a man but ~ likes her*, *not a day but ~ it rains*, *I never see him but ~ I think*, *I don't know but ~ I will*, NOT *but ~*; *~ with—~ with—*, వేర్వేరు కారణములు మొ. వానిలో దీనితో అయిననేమి దానితో అయిననేమి, as *~ with drink & ~ with fright, he did not know much about the facts*).

whatever, whate'er (poet.), a. & pron indef. rel. used (1) = prec. in rel. uses with addition of or emphasis on indefinite sense, ఏదో అది అంతయు ఏవో అవి అన్నియు(*~ I have is yours*, *~ measures are considered best*; *do ~ you like*); (2) in indef. concessive clauses where *what* is not possible, = ఏది (ఏమి) అయినప్పటికి, as *~ results follow*, *~ happens*, *~ friends we may offend, we shall have done our duty*; (3) ellipt. for *~ it, he*, etc., *may be*, = ఎంతమాత్రమైనను, (ఎవరు) మాత్రము (వ్యతిరేక సందర్భములో noun తరువాత ప్రయోగము, never *whate'er*), as *there is no doubt ~*, *is there any chance ~*, *no one ~ would accept*, *cannot see any one ~*; (4) colloq. for *what*EVER.

Whatman, n. (attrib.). *~ (paper)*, చిత్రలేఖనమునకు, నీటిరంగులకు, చెక్కడపు పనికి, ఛాయాచిత్రములకు ఉపయోగించు ఒకరకము కాగితము.

whatso (arch.), **whatsoever** (emphatic), **whatsoe'er** (poet.), aa. & pronn. = WHATEVER(1, 2), & *whatsoever* = also WHATEVER (3).

||**whaup**, n. ఒకజాతి పెద్ద ఉల్లంకి పిట్ట, క్రౌంచము (chiefly Sc.).

wheal[1], mis-spelling of WALE, WEAL.

||**wheal**[2], n. (Cornwall). గని (ముఖ్యముగా తగరపు గని). [Cornish]

wheat, n. దట్టమైన నాలుగంచుల కంకిగల (ధాన్యపు) మొక్క. మొక్క మిక్కిలి పుష్టికరమైన ధాన్యము, గోధుమ(లు) (esp. *winter* or *unbearded ~*, *summer* or *bearded ~*, & *German ~* or *spelt*); *~-grass*, ఒకజాతి కలుపుగడ్డి. ~EN[5] a.

wheatear, n. తెల్లని పొట్ట వెన్నుగల గోరింకవంటి చిన్నపిట్ట.

Wheatstone bridge, n. విద్యున్నిరోధకము లను కొలుచు పరికరము. [C. *Wheatstone*, English physicist (d. 1875)]

wheedle, v.t. తన స్వార్థము కొరకు మరొకరిని ఏదైన పని చేయుటకు లేదా సుముఖముగానుండుటకు మంచి మాటలతో పురికొల్పు, కొనియాడి ఇచ్చకములాడి ఒప్పించు, బుజ్జగించు, ముఖప్రీతిగా మాట్లాడు; లాలించి పని సాధించు, ఇచ్చకములాడి వంచించు. ~ER[1] n., ~ING[2] a., ~ingLY[2] adv.

wheel[1], n. **1.** తిరుగుటకు వీలుగా ఒక ఇరుసుపై అమర్చి బండి నడచుటకు గాని యంత్రములు తిరుగుటకు గాని ఉపయోగించు గుండ్రని చట్రము, చక్రము, చక్రము ముఖ్యభాగముగా గల యంత్రము మొ., చక్రమును పోలిన వస్తువు, (BALANCE, CATHERINE, COG[1], FLY[3], MILL[1], OVERSHOT, PADDLE, POTTER[1]*s*, RATCHET, SPIN*ning*, STEER*ing*, SUN-&-*planet*, UNDERSHOT, -~; *eccentric ~*, తన కేంద్రమున కాక వేరొకచోటనున్న ఇరుసుపై తిరుగు చక్రము; *fifth ~*, బండి ముందరి ఇరుసుపై భూమికి సమాంతరముగా నుండి ఇరుసు తిరుగుటకు అడ్డురాక, బండి ముందరి భాగమునకు ఆధారముగానుండు చక్ర(భాగ)ము, also see FIFTH ~; *~s within ~s*, సంకీర్ణమైన యంత్రము, పరోక్ష లేదా రహస్య కారకములు; *the ~s of life*, జీవాధార ప్రక్రియలు మొ.; *~ of life* (obs.), అనుక్రమిక భంగిమల చిత్రపరంపరను వేగముగా నడిపి నిరంతర సజీవ భంగిమలుగా చూపు ఆటవస్తువు; *Fortune's ~*, నిమ్నోన్నతముల చిహ్నముగా అదృష్టము చెప్పు చక్రము, also fig. సుఖదుఃఖములు; *break on the ~*, పూర్వమున నేరస్థులను హింసించుటకై ఉపయోగించబడెడి చక్రము వంటి ఒక సాధనమునకు కట్టి త్రిప్పి ఎముకలు విరిచి చంపు; BREAK[1] *butterfly on ~*; *a* FLY[1] *on the ~*; *put* SPOKE[1] *in one's ~*, one's SHOULDER *to the ~*; *~ & axle*, ఇరుసుకు చక్రము తగిలించి, చక్రము కుండకు, ఒకవైపు

లాగిన రెండవవైపు చుట్టుకొనుచు చక్రమును త్రిప్పుటకు ఉపయోగించునట్లు త్రాడుకట్టి ఆ త్రాడు సహాయముతో ఆ చక్రమును త్రిప్పుచు తరిమెన మొ. పట్టు యంత్రము, నీరు మొ.వాని పైకి తోడు యంత్రము; కుండ చుట్టుకొలతకు చక్రము చుట్టుకొలతకు నడుమ గల భేదము వలన కలిగెడు యంత్రలాభము యొక్క వినియోగము, MECHANICAL *powers* లో నొకటి; *go on ~s*, మృదువుగా, సాఫీగా); అదృష్టచక్రము (*we may be rich at the next turn of the ~*); చోదకచక్రము (*don't speak to the man at the ~*). 2. చక్రభ్రమణము, వలయాకార చలనము, కీలకాగ్రముపై తిరుగునట్లు ముఖ్యముగా (సేనలు) మండలవ్యూహము నందు వలె శ్రేణీపరివర్తనము, (*street arab turning ~s in the gutter, the ~s & somersaults of the gulls; right, left,* etc. ~, కీలకాగ్రముపై తిరుగునట్లు ఆ యా దిక్కులకు గుండ్రముగా తిరుగుడని సైనికులకు ఆజ్ఞాపించుమాటలు). 3. ~BARROW²; *~ base*, ఒక బండి యొక్క ముందు వెనుక ఇరుసుల మధ్యదూరము; *~ chair*, కదల లేని రోగులు వాడు త్రోపుడు బండి; *~-horse*, (బండికి) కట్టిన నాలుగు గుర్రములలో బండికి దగ్గరి గుర్రము; *~-house*, చోదక చక్రము, సరంగు ఉండు గది; *~-lock*, పూర్వకాలపు తుపాకీలలో చెకుముకి రాయి మొ.వానితో ఒరయునట్టి ఉక్కు-చక్రము గల చూర్ణజ్వలన యంత్రము; *~-seat*, చక్రము కుండ తగిలించు ఇరుసు భాగము; *~-tread*, నేలకు తగులు బండి మొ.వాని భాగము; *~ window*, చువ్వల అల్లికతోడి గుండ్రని కిటికీ; *~ wright*, చక్రములు తయారు చేయువాడు. ~ED², ~LESS, aa.

wheel², v.t. & i. ఒక కీలకాగ్రముపై తిరుగునట్లు మనుష్యులను ఒకసారుగా ఒకవైపునకు గుండ్రముగా త్రిప్పు, అట్లుతిరుగు, (loosely) ప్రయాణపుదిక్కు మార్చు, lit. or fig., మరొకవైపు తిరుగు, (తరచు గుండ్రముగా); చక్రములుగల బండిని త్రోయు, లాగు; సైకిలుపై పోవు.

wheeler, n. కృదర్థములలో; also: బండికి గల నాలుగు గుర్రాలలో బండికి దగ్గరిగుర్రము (వెనుకగుర్రము), ఒకదానివెనుక నొకటిగా బండికి కట్టిన గుర్రములు మొ. (cf. LEADER); FOUR-~; ||చక్రములు తయారుచేయువాడు.

wheez|e, v.i. & t., & n. 1. పిల్లికూతలతో లేదా గుర్రుగుర్రుమనుచు గాలిపీల్చు; *~e out*, అట్టి ధ్వనితో ఉచ్చరించు. 2. n. పిల్లి కూతలు, గురక; ~Y² a., ~ILY² adv., ~INESS n.; (theatr. sl.) నాటకప్రదర్శనము మధ్య విదూషకుడు కల్పించి చెప్పిన హాస్యము, పిట్టకథ మొ.; (sl.) ఎత్తు, పన్నుగడ. [ON]

whelk¹, n. సర్పిలమైన మృదుకవచముగల సముద్రపు నత్తలు మొ., కొన్ని ఆహారమునకు ఉపయుక్తములు.

whelk², n. మొటిమ. ~ED² a.

whelm, v.t. (poet., rhet.). ముంచివేయు, ముంచు, ఆక్రమించు.

whelp, n., & v.i. & t. 1. కుక్కపిల్ల, సింహపుపిల్ల, పులి; ఎలుగుబంటి, తోడేలు మొ. వాని పిల్ల; అప్రియుడైన లేదా పెంపకము సరిగాలేని, సంస్కారహీనుడైన బాలుడు లేదా యువకుడు. 2. vb. (పిల్లలను) ఈను లేదా (derog.) బిడ్డను ఈను, ఈను (esp. derog. of human mother); (దుస్తంత్రము మొ.) పన్ను.

when, adv. interrog. & rel., pron. & n. 1. adv. interrog. ఏసమయమున?, ఏ సందర్భమున?, ఎంతత్వరగా?, ఎంతకాలము క్రిందట?, (*~ did, shall, you see him?; don't know ~ it was; say ~*, ellipt., i.e. ఎప్పుడు ప్రారంభమగునది, ఎప్పుడు అంతమగునది; in rhet. questions equivalent to neg. statement, వ్యతిరేకార్థమును బోధించు ప్రశ్నలలో, as *~ shall we see his like again?, ~ did I suggest such a thing?*). 2. adv. rel. (With *time* etc., as antecedent, *time* మొ. పూర్వపదముగా నున్నప్పుడు) ఎప్పుడయిన (*the time ~ such things could happen is gone; there are occasions, conjunctures,* etc. *~*); ఆకాలమున, ఏకాలముననైనను, ఆ సందర్భమున, ఏసందర్భముననైనను, ఏ సమయమున నైనప్పటికి, ఎంత త్వరలోనో అంతత్వరలో, వెంటనే (*he exclaimed ~ he saw me; ~ Greek meets Greek; ~ it rains he stays at home; shall have it ~ you ask politely*; also ellipt. like WHILE²; *as he looked in ~ passing, ~ found make a note of*; చేదర్థకమైన ఉపవాక్యము యొక్క అనువృత్తి లుప్తమైన ఆశ్చర్యార్థక వాక్యమునకు మొదట, as *~ I think what I have done for that man!*); అయినప్పటికి, అని అనుకొనికూడ, (*walks ~ he might ride; how could you, ~ you knew it might kill him?; how convince him ~ he will not listen?*); ఒక దాని తరువాత అప్పుడే, & అప్పుడు, (*the conflict began, ~ it soon appeared which was stronger, we were just coming to the point ~ the bell interrupted us*). 3. pron. ఏకాలము (interrog.), ఏదో ఆ కాలము (rel.), (*till ~ can you stay?, from ~ does it date?; since ~ things have been better*). 4. n. కాలము, తేది, సందర్భము, (*told me the ~ & the how of it*).

whence, adv. interrog. & rel., pron., & n. (now poet., literary, etc.). 1. ఎక్కడ నుండి?, ఏ ఆధారమునుండి? (being ousted by *where-from* in lit. sense & *how, why,* etc. in fig.; *~ comes it that*, అది ఎట్లు? *no one knows ~ she comes*); (with *place* etc. as antecedent) దేనినుండి (*the source ~ these evils spring*; now usu. *from which*); ఏచోటునుండియో అక్కడికి, (rarely) అక్కడ, అక్కడినుండి (*return ~ you came; abides ~ he sent me; comes ~ he came*); *~ soever*, ఎక్కడినుండియైనను, ఏ ఆధారమునుండియైనను. 2. pron. ఏ ఉపక్రమస్థానము (interrog.), ఏదో ఆ స్థానము (rel.), (*from ~ is he?; the source from ~ it springs*). 3.n. మూలము, ఆధారము (*we know neither our ~ nor our whither*).

whenever, whene'er (poet.), **whensoever** (emphatic.), adv. rel. indef. (cf. *when* EVER). ఏ సమయముననైనను, ఏ సందర్భముననైనను, వెంటనే, ప్రతిసారి.

where, adv. interrog. & rel., pron. & n. 1. adv. interrog. ఎక్కడ, ఎక్కడికి, ఏస్థితిలో, ఏస్థితికి, lit. or fig., ఏదిక్కున, ఏ భాగమున, ఏవిషయమున, (*~ is Heaven?; ~ did you read that?*, ఏపుస్తకములో; *~ are you going?*, now usu. preferred to *whither; showed me ~ they were; ~ does it touch our interetss?; ~ are*

you looking?, ~ *shall we be if prices fall now?*, ఏస్థితిలో; *don't know* ~ *to have him*, తప్పించుకొని తిరుగువానిని గూర్చిన మాట; often in rhet. questions = neg. statements, అడిగినదానికి జవాబుతో అవసరములేకయే తద్వ్యతిరేకమును స్ఫురింపజేయు ప్రశ్నలలో, as ~ *is the sense of it?*, ~ *is the use of trying?*). **2.** adv. rel. (see also WHERE-). (With *place* etc. as antecedent, *place* మొ. పూర్వపదముగా నున్నప్పుడు) ఎక్కడనయితే (*places* ~ *they sing*; also విశేష్యము అధ్యాహార్యముగా, as ~ *he is weakest is in his facts*); ఏదో ఆచోట, ఆచోటికి, ఏచోటికైన, ఆదిక్కున, ఆభాగమున, ఆవిషయమున (~ *your treasure is*; *go* ~ *you like*; *is*, *send him*, ~ *he will be taken care of*; ~ *the ancients know nothing we know a little*; *that's* ~ *it is*, colloq., అదే నిజమైన కారణము, అదే సంగతి). **3.** pron. ఏచోటు (interrog.), ఏదో ఆచోటు (rel.), (~ *do you come from*, *are you going to?*; vulg. in rel. use, as *the place* ~ *he comes from*). **4.** n. చోటు, ఒకపని జరిగినచోటు, (*the* ~*s & whens are important*; cf. *any*~, *no*~, *every*~).

where-. 1. prep. కు బదులుగా prep. కలిపి interrog. pron. *what* కు లేదా rel pron. *which* కి ముందుగాని తరువాత గాని ఒకే మాటగా వాడబడునది. (~*by shall we know him?*; *the signs* ~*by he shall be known*; ~*by I saw that he was angry*), cf. corresponding compounds of *there*; the use is becoming rare exc. either in formal or poet. or in joc. or uneducated writing or in special uses as noted: ~ **about** (& see 2); ~**at**; ~**by**; ~**fore** (ఏకారణమువల్ల?, ఎందుకు?, ఏనిమిత్తము, ఎందునిమిత్తము; also as n. pl. = *the whys &* ~ *fores*, కారణములు); ~ **from**; ~ **in** (also ~ **insoever**); ~ **into**; ~ **of**; ~ **on**; ~ **out**; ~ **through**; ~ **to**; ~ **under**; ~ **unto**; ~ **upon** (కథనములో క్రొత్త వాక్యమును మొదలుపెట్టుచు ఇంకను సర్వసాధారణముగా ప్రయుక్తము); ~ **with** (or ~ **withal**; the longer form common as n. = ఒక పనికి అవసరమైన డబ్బు మొ.; *has not the* ~*withal to do it*, or *the* ~*withal*). **2.** కలిసిన పదము వలన కలిగిన అర్థభేదముతో: ~**abouts** adv. interrog., కొన్ని హద్దులలో ఎక్కడ, ఎక్కడ (~ *abouts is he?*, *don't know even* ~*abouts to look*), (n. ~*abouts*), చూచాయగా ఒక వ్యక్తి లేదా వస్తువు ఉండు చోటు; ~**as** conj., ఒక విషయమును ఆలోచనలోనికి లేదా ఆధారముగా తీసికొనుచు (esp. in legal preambles), ఒక విషయమునకు వ్యత్యస్తముగా లేదా తారతమ్యముగా, చెప్పబడిన దానికి మాత్రము వ్యత్యస్తముగా; **wherever, where'er** (poet.), ~**soever** (emphat.), advv. rel. indef., ఎచ్చటనైన, ఎచ్చటికైన, మొ.

wherry, n. సాధారణముగా ప్రయాణికులను తీసికొనిపోవుటకు తెడ్లతో నడపబడు చిన్న పడవ.

whet, v.t., & n. **1.** రాయి మొ.వానితో గాని వానిపై గాని రాచి సానపెట్టు, పదును పెట్టు; (ఆకలిని కడుపును, కోరికను) ఉద్దీపింపజేయు; ~ *stone*, పదునుపెట్టుట కుపయోగించు సానరాయి, మనస్సుకు ఉత్తేజము కలిగించునది. **2.** n. పదునుపెట్టుట; ఆకలి పుట్టించునది, దీపనకారి, ఒక డ్రాము సారాయము.

whether[1], a. & pron. interrog. & rel. (arch.). రెంటిలో ఏది?

whether[2], conj. **1.** *yes* లేదా *no* అని జవాబు చెప్పవలసిన ప్రత్యక్ష ప్రశ్నను పరోక్షముగా ప్రారంభించుచు (*don't know* ~ *he will be here*). అట్టి ప్రశ్నలకు రెండవ పక్షము (వికల్పము కూడ) నుండును. పై దానిలోవలె నది వెల్లడింపబడకపోవచ్చును, కచ్చితముగా వెల్లడింపబడునువచ్చును (~ *he is here or* ~ *he is in London*, or more usu. ellipt. *or in London*), లేదా వ్యతిరేకార్థముచే విపులముగా (~ *he is here* or ~ *he is not here*, or more usu. ellipt. or *not*); i.e. వికల్పము చెప్పబడినచో సర్వదా *or* వచ్చును. దాని తరువాత subj. & vb. చెప్పబడినచో సాధారణముగా *whether* పునరుక్తమగును; *whether* తో ప్రారంభింపబడు ఉపవాక్యములు, మధ్య నిరర్థకముగా *as to* చొనిపినప్పటికి, చాల adjj. & nn. లలో vbs తో కూడ అనుసంధించవచ్చును (*doubtful*, *uncertain*, *anxious*, etc., ~; *the question* etc. ~); DOUBT[2] ~; ~ *or* NO[2]; పూర్వము ప్రత్యక్ష ప్రశ్నలలో కూడ (~ *shall we live or die?*). **2.** ఒకే ఉపాధి గల అనువృత్తి వాక్యమునకు సంబంధించి అనేక వికల్పములు గల హేతుమద్వాక్యమును ప్రారంభించుటకై అనుసార్యములగు *or* లేదా *or* ~ తో ప్రయుక్తము (according as second alternative has its subj. & vb expressed, as in 1) (~ *we stay or* ~ *we go*, ~ *we go to him or he comes to us*, ~ *we go or not*, *the result will be bad*); ~ *or* NO[2]; పూర్వము అనువృత్తి గల ప్రతివికల్పమునకు (~ *we live*, *we live unto the Lord*, & ~ *we die*, *we die* etc).

whew, int. (usu. joc.) భయసంభ్రమములను తెలుపుమాట.

whey, n. పాలు తోడుకొన్న తరువాత పైన తేరుకొను నీరు; ~ *faced* (arch.), ముఖ్యముగా భయముతో వివర్ణమైన.

which, a. & pron. interrog. & rel. **1.** adj. interrog. పరిమిత సంఖ్యగల లేదా తెలిసిన వికల్పములనుండి ఎంపికనుకోరుచు, ఏ? (cf. WHAT; ~ *way shall we go?*; *say* ~ *chapter you prefer*). **2.** adj. rel. మరి, ఇప్పుడు, అయినప్పటికి, కాబట్టి, ముఖ్యముగా ఇది లేదా ఇవి (now rare exc. with n. serving to sum up details of a compound or vague antecedent; *a smile & a shilling*, ~ *equipment is within most people's reach, will suffice*; ~ *things are an allegory*); *the* ~, arch. దేని కొరకు. **3.** pron. interrog. ఏ వ్యక్తి (వ్యక్తులు), ఏ వస్తువు(లు), (~ *of you am I to thank for this?*; *say* ~ *you would like best*; ~ *is* ~?, చెప్పబడినవానిలో ఏది చెప్పబడి వివరముతో సరిపడును, & ఏది మరొకదానితో సరిపడును?). **4.** pron. rel. (cf. THAT). ప్రత్యేక వాక్యమును ఉపవాక్యముగా మార్చుటకై అందులోనున్న విశేష్యమునకు బదులుగా ఉపయుక్తము, =ఏ వ్యక్తి అయినచో, ఏమనుష్యులుఅయిన(arch.), (సందర్భమునుబట్టి) ఏ వస్తువులు అయినచో, (*Our Father*, ~ *art in heaven*; *the river* ~, or better *that*, *flows through London*; *the meeting*, ~ *was held in the Park*, *was a failure*; *he said he saw me there*,

~ was a lie; occas. ఇట్టి నామ శబ్దముచే పరామృష్టమైన శబ్దమునకు ముందరి ఉప వాక్యములో, as moreover, ~ you will hardly credit, he was not there himself: the ~, arch. దేనికొరకు: in the possessive case whose is occas. for convenience preferred to the usual of ~, సంబంధషష్ఠిలో సౌకర్యముకొరకు అప్పుడప్పుడు of ~ కి బదులు whose ప్రయుక్తము. as the only place whose supply of baths is adequate).

whichever, whichsoever (emphat.), aa. & pronn. rel. indef WHICH ని WHAT నుండి వేరుచేయు ఎంపికకు పరిమితమై, WHATEVER, WHATSOEVER కు ప్రతిగా ప్రయుక్తము (cf. which EVER).

whidah-bird, n. చిన్న W.-Afr. పిట్ట. మగ పిట్ట తోక ఈకలు చాల పొడవుగానుండును.

whiff, n., & v.i. & t. 1. గాలితెర, ఒక్కసారి గుప్పున ఊదిన గాలి పొగ, వాసన, మొ. (~ of grape-shot. ఫిరంగినుండి ఒక్కసారిగా ప్రేల్చబడిన గుండ్లు; want a ~ of fresh air); (commerc.) చిన్న పొగచుట్ట; || జంటతెడ్లతో ఒకేవ్యక్తి నడుపు పైకప్పులేని చిన్న పడవ. 2. vb. కొద్దిగా ఊదు(t. & i.).

whiff², n. ఒకరకము చేప.

whiff³, v.i. నీటిపై తేలునట్లు ఎరవేసి చేపలు పట్టు.

whiffle, v.i. & t., & n. 1. (గాలి) మెల్లగా తెరలుతెరలుగా వీచు, అటునిటు వీచు, (పడవను) వేర్వేరు దిక్కులకు నడపు; (మంట, ఆకులు) గాలికి అల్లలాడు, అటునిటు కొట్టుకొను, fig. భావము మొ.వి సంచలించు; శ్వాసక్రియ మొ.వానిలో గాలి వీచిన ధ్వని వంటి ధ్వనిచేయు. 2. n. నెమ్మదిగా గాలి వీచుట, మెల్లని గాలి కదలిక.

whig, n. & a. 1688 విప్లవము తరువాత చక్రవర్తి అధికారమును పార్లమెంటుకు పైవర్గమువారికి లోబడియుండునట్లు చేయ సంకల్పించి Reform Bill ఆమోదించి 19 వ శతాబ్దిలో Liberals చేత ఓడింపబడిన రాజకీయ పక్షము యొక్క (సభ్యుడు).(opp. TORY; DISH² the ~s). ~gERY(4), ~gISM(3), nn., ~gISH¹ a., ~gishLY² adv., ~gishNESS n.

while¹, n., & v.t. 1. కాలవ్యవధి, ఒక పని మొ.వానికి పట్టు కాలము (have been waiting all this ~; go away for a ~; in a little ~, కొంచెముసేపటిలో, వెంటనే; MEAN² ~; once in a ~, అప్పుడప్పుడు, ఎప్పుడో ఒకప్పుడు; have not seen him for a long ~, this long ~ past; happened a long ~ ago; that is enough for one ~, కొంతసేపటి వరకు; worth ~ or my etc. ~, ఒక పనిలో వ్యయించిన కాలము సార్థకమైనది, looked in her eyes the ~ or whilst, మరొకపని మధ్యలో; the ~ or whilst, poet., ఆ సమయములో). 2. v.t. ప్రొద్దుపుచ్చు, హాయిగా కాలము గడుపు.

while², conj. 1. ఆ కాలములో, అంతసేపటి వరకు, అదేసమయములో, (please write ~ I dictate; Jones got 98 ~ his partner was making 15; ~ there is life there is hope; also with ellipse of pronominal subject & am, is, was, etc., as ~ reading I fell asleep, we are safe ~ in his care, he retained the consciousness of it ~ asleep). 2. దాదాపు ఏకకాలములో, అయినప్పటికి, కాబట్టి, అట్లు కాక, (chiefly journalistic) మరియు, (Nero fiddling ~ Rome burns; ~ I have no money to spend, you have nothing to spend money on; ~ I admit his good points I can see his bad; also erron. ~ admitting etc., cf. the correct ellipses above; Jones lost an arm, Brown a leg, ~ Robinson had both amputated).

whiles. See WHILST.

whilom, adv. & a. 1. (arch.). ఒకానొకప్పుడు, పూర్వము. 2. adj. ఒకానొకప్పటి, పూర్వపు (his ~ friend).

whilst, whiles, (arch.), conj. & n. = WHILE²; (n.) the ~, = the WHILE.

whim, n. మోజు, చాపల్యము, పిచ్చి ఊహ; గనినుండి ముడి ఖనిజమును పైకి తీయు యంత్రము; ~ wham, arch. [redupl. of ~], పై యంత్రము నమూనా, ఆటవస్తువు, బొమ్మ.

whimbrel, n. పెద్ద ఉల్లంకిజాతి పిట్ట, సముద్రపు పక్షి.

whimper, v.i. & t., & n. 1. గొణుగుడు లేదా భయముతో గొంతులో, గొంతులో ధ్వనిచేయు, మూలుగు, రాగాలు తీసి ఏడ్చు; ఏడ్చుచు చెప్పు. ~ER¹ n., ~ingLY² adv. 2. అట్టి రోదన ధ్వని.

whimsical, a. చపలమైన, వింతగా కన్పించెడి, విపరీతమైన. ~ITY n., ~LY² adv.

whimsy, n. పిచ్చి ఊహ, మోజు.

whin¹, n. ఒకజాతి ముండ్లపొద, ముండ్లచెట్టు, (used in pl. also); ~ chat, ఒక జాతి చిన్న పిట్ట.

whin², whinsill, whinstone, nn. లోహ సదృశమై దృఢమైన ఒసాల్ట్ రాయి, గట్టి ఇసుకరాయి.

whine, v.i. & t., & n. దీర్ఘాలుతీయుచు మొరపెట్టుకొనుచున్నట్లున్న కుక్కమొరుగుడు (వలె ఏడ్చు); గొణుగుడు (మాటలాడు), పోరు(పెట్టు); ఏడ్చుచు మూలుగుచు (often out) చెప్పు. ~ER¹ n., ~ingLY² adv.

|| **whinger,** n. పొట్టి కత్తి, బాకు, పొడుగాటి బాకు.

whinny, v.i., & n. 1. నెమ్మదిగా లేదా సంతోషముతో సకిలించు. 2. n. సకిలింపు ధ్వని.

whip¹, v.t. & i. 1. తటాలున కదలిపోవు, కదల్చు, హఠాత్తుగా లాగివేయు, ఒడియు, హఠాత్తుగా పైకి తీయు, (always with adv. or prep; ~ behind the cupboard, ~ped away to France; ~ped up her toy terrier; ~ out sword, knife; ~ off one's coat). 2. (తీగ, కర్ర) దారముతో చుట్టివేయు, రెండంచులు కలిపి కుట్టు. 3. (గుర్రము మొ.వానిని) కొరడాతో కొట్టు (~ in, off, together, కొరడాతో వేటకుక్కలను శిక్షించుటలో, & transf. పార్లమెంటులో అనుయాయులను అదుపు చేయుటలో; ~ stream, విసురుగా గాలము వేసి చేపలుపట్టు; ~ horses on, కొరడాతో తోలు; ~ fault out of person; ~ eggs, cream, నురుగులు తేలునట్లు కొట్టు); (sl.) అతిశయించు, జయించు, (~ creation, అందరిని జయించు). 4. (బొగ్గు మొ.వానిని) గిలక ద్వారా త్రాటితో పైకి తీయు. 5. ~ping-boy, (hist.) రాకుమారునికి బదులు, కొరడా దెబ్బలు తిను సహాధ్యాయి, (fig.) బలిపశువు; ~ping-post, కొరడాదెబ్బలు కొట్టుటకు ముందు వ్యక్తిని కట్టివేయు స్తంభము; ~ing-top, కొరడా దెబ్బలతో తిరుగు బొంగరము. ~pING¹(1,4) n.

whip², n. 1. కొరడా, కమిచీ; good, poor,

etc., బండితోలువాడు (ముఖ్యముగా నాల్గు గుర్రాల బగ్గీ, ముందువెనుకగా కట్టిన రెండు గుర్రాలబండి తోలువాడు). 2. (Also *whipper-in*) వేటకుక్కల బాధ్యత వహించిన వేట గాని క్రిందిఉద్యోగి; || (transf.) పార్లమెంటునందలి తన పార్టీసభ్యులలో క్రమశిక్షణ కాపాడుటకు, వారిని హాజరుపరచుటకు, వారికి అవసరమైన సమాచారమునందించుటకు నియమితుడైన ఉద్యోగి, also ఒక ప్రత్యేక సందర్భములో హాజరుకావలసినదిగా కోరుచు వారికి పంపునట్టి ఆదేశము (ఆవశ్యకతనుబట్టి వాక్యసంఖ్యానియతమైనది, as *three-line* ~). 3. (Also ~-&-*derry*), త్రాడు గిలకల సాయమున వస్తువులను పైకెత్తు పరికరము. 4. ~*cord*, గట్టిగా పురిపెట్టిన కొరడా త్రాడు (*his veins stood out like* ~*cord*). ~-*crane*, పైకెత్తు సాధనముగల చిన్న క్రేను; ~-*fish*, వెనుకరెక్క కొరడా త్రాడువలెనుండు ఒకరకపు చేప; ~-*gin*, అన్నియు ఒకేసారిగా పైకి లాగవలసిన పెక్కు చివరలుగల పైకెత్తు త్రాడుగల కప్పీ ఏర్పాటు; ~ *hand*, కొరడా పట్టుకొన్న చేయి (esp. in *have the* ~ *hand of*, అదుపులో పెట్టగల స్థితిలోనుండు); ~-*ray*, సన్నని పొడవైన తోకగల ఒకజాతి చేప; ~-*round*, ఏదో ఒక ధర్మకార్యార్థము చందాలకొరకు స్నేహితులకు లేదా సంఘసభ్యులకు పంపిన విజ్ఞప్తి; ~-*saw*, చివరలు చట్రములో బిగించబడిన సన్నని రంపము; ~-*snake*, ఒకజాతి సన్నని పాము. ~pY[2] a.; నమ్యమైన, వంగెడి, స్థితిస్థాపకతగల. ~piNESS n.

whipper, n. కృదర్థములలో; esp.: ~-*in*, (now usu. shortened to) WHIP[2]; ~-*snapper*, చిన్నబిడ్డ, అహంకారి, అనవసరమైన జోక్యముపెట్టుకొనువాడు.

whippet, n. పందెములకు పనికివచ్చు సంకరజాతి వేటకుక్క; (mil.) వేగముగా పోవు తేలిక టాంకు.

whippoorwill, n. అపరప్పెరగాడు అను పక్షిజాతికి చెందిన ఒక అమెరికన్ పక్షి.

Whipsnade, n. Chilterns లోని వన్యజంతు పోషణ ప్రదర్శనశాలగాఉన్న ~ పార్కు.

whipster, n. చిన్నబిడ్డ; || ఇంకను కొరడా దెబ్బలు తినవలసిన అల్పుడు, తుంటరి.

whir(r), v.i. (part. *whirring*), & n. జుమ్మని ఎడతెగని ధ్వని(చేయు) లేదా వేగముగా కొట్టుకొను పక్షి రెక్కలవలె వేగముగా తిరుగు పళ్ళచక్రమువలె టక్కుటక్కుమను ధ్వని (చేయు).

whirl, v.t. & i., & n. 1. గుండ్రముగా త్రిప్పు, తిరుగు. వేగముగా చుట్టుత్రిప్పు, తిరుగు (~*ing* DERVISH); (నూరు బాణ్రము మొ. వానిని) ఒక కక్ష్యలో లేదా విలువంపులో పంపు, (కదిలెడి గోళము) ఒక కక్ష్యలో లేదా విలువంపులో వేగముగా ప్రయాణించు; చక్రములుగల బండిలో వేగముగా పంపు, పోవు; తలతిరుగు; (ఆలోచనలు మొ.వి) ఒకదానివెంట ఒకటి పిచ్చిగా వచ్చు. 2. n. పరిభ్రమణము, గిరగిర తిరిగిపోవుట (*my thoughts are in a* ~). 3. ~*pool*, సుడిగుండము; ~ *wind*, స్తూపాకారములో లేదా గరాటా ఆకృతిలో అతివేగముతో గిరగిర తిరుగు గాలి, సుడిగాలి (*sow wind & reap* ~ *wind*, గాలి వెదవెట్టు, సుడిగాలి కొట్టు, చిన్న కీడుచేసినచో పెద్దకీడు ప్రతిఫలము కలుగునసుట).

whirligig, n. గిరగిరతిరుగు ఆటవస్తువు; (fig.) పరిభ్రమణము, చుట్టు తిరుగుట (~ *of time*, అదృష్టమునందలి మార్పులు); రంగుల రాట్నము; నీటిపై చెక్కర్లుకొట్టునట్టి ఒకరకము జలకీటకము.

whisht. See WHIST[1].

whisk, n., & v.t. & i. 1. దుమ్ముదులుపుట ఈగలనుతోలుట మొ. వానికొరకు గడ్డి బొచ్చు మొ. వానితో చేయబడిన కుంచె; కోడిగ్రుడ్డు సొన మీగడ మొ. వానిని చిలుకు పరికరము; కుంచెయొక్క లేదా ఏదైన జంతువు తోకయొక్క విసురువంటి సత్వరచలనము. 2. vb. దుమ్ము, ఈగలు మొ. వానిని దులిపివేయు, తోలివేయు, గ్రుడ్డు సొన మొ. వానిని చిలుకు; హఠాత్తుగా అవలకు నెట్టివేయు (*waiter* ~*ed my plate off*); తేలికగా తొందరగా (ముఖ్యముగా కంటికి కనబడకుండ) తీసికొనిపోవు లేదా పోవు (*was* ~*ed across channel in aeroplane*; *mouse* ~*s into its hole*); జరిపించు, విసరు, వీచు (*went* ~*ing a cane, her tail*).

whisker, n. బుగ్గమీది వెండ్రుకలు (cf. మీసము, గడ్డము; usu. in pl.); పిల్లి మొ. వాని పై పెదవిమీది వెండ్రుక, ఒకపైపునసున్న అట్టి వెండ్రుకలు, మీసము. ~ED[2] a.

whisky[1], -**key**, n. ఉప్పుపుబార్లీ, ఇతర ధాన్యములు, పంచదార మొ. వానినుండి ఏయముచేసిన సారాయము; *whiskified* (joc.) విస్కీత్రాగి కైపెక్కిన; ~-*liver*, సారాయిసేవనముచే కలిగిన కాలేయవ్యాధి.

whisky[2], n. చిన్న ఒంటిగుర్రపు బండి.

whisper, v.i & t., & n. 1. స్వరతంత్రుల కంపనములేకుండ మాట్లాడు; దగ్గరనున్న వారికి లేదా నమ్మకమైనవానికి మాత్రమే వినిపించునట్లు మాట్లాడు, అట్లు ఒక విషయము చెప్పు, ఒక పనిచేయుమని ఆజ్ఞాపించు; రహస్యముగా సంభాషించు, నిందలువేయు, ఎత్తులు వేయు; రహస్యముగా నిందాప్రచారము చేయు (esp. *it is* ~*ed that*); (ఆకులు, పరు మొ. వి) గలగల జలజల ధ్వనిచేయు; ~*ing gallery*, ఒక నిర్దిష్ట ప్రదేశమున చేయబడిన కొద్ది ధ్వని, చిట్టచివరి వరకు స్పష్టముగా వినవచ్చు మందిరము, గుహ మొ. ~ER[1], ~ING[1](1), nn., ~ingLY[2] adv. 2. n. గుసగుసలు (*always talks in a* ~ or ~*s*); రహస్యవ్యాఖ్యానము; STAGE[1] ~; ఎట్లు పుట్టినదో తెలియని పుకారు, రహస్యమైన సూచన, గలగల జలజల ధ్వని.

|| **whist**[1], **whisht**, int. ఇస్సుఇస్సు, నిశ్శబ్దముగా నుండుమని సూచించునది (now rare exc. in representations of Irish talk).

|| **whist**[2], a. (arch.) నిశ్శబ్దమైన.

whist[3], n. నలుగురు లేదా కొన్ని సందర్భములలో ముగ్గురు లేదా ఇద్దరు ఆడునట్టి నేర్పుతో అదృష్టముతో కూడిన ఒకరకము పేకాట (*long, short*, ~, 10 పాయింట్లు లేదా 5 పాయింట్ల ఆట; DUMMY, *double*DUMMY, ~; RUBBER[2] *of* ~, ~ *drive*, PROGRESSIVE ~ *party*, వేరువేరు బల్లలవద్ద అనేకులు ఆడుచు, అందులో కొందరు ఒక్కొక్క వరుసకు ఒక్కొక్క బల్లకు మారు ఆట.

whistle, v.i. & t., & n. 1. పెదవులతో లేదా ఒక సాధనముతో, (పక్షులు మొ.వి) గొంతుతో, (కత్తి, గాలి మొ.వి) తీవ్ర చలనముతో, పెదవుల మధ్య చిన్న సందునుండి బలముగా గాలి ఊదుటచే ఏర్పడు కీచు వంటి ధ్వని చేయు, ఈలవేయు (*boy, bird, steam-engine, driver, wind, bullet*, ~*es*; ~ *for a wind*, గాలివాటము లేక ఆగిపోయిన నావికులు గాలికొరకు ఈల వేయు, ఆశపడు; *may* ~*e for it*, వృథాగా ఆశపడు; *let one go* ~*e*, వాని కోర్కెలను

నిర్లక్ష్యము చేయు; ~*ing*, కొన్ని పక్షుల జంతువుల పేర్లలో, as ~*ing eagle*, *marmot*); (obs.) నేరములు చెప్పు, కొండె ములు చెప్పు; (కుక్కను, సేవకుని) ఈల వేసి పిలుచు, ఒక పని చేయుమని సూచించు; ~*e down the wind* metaph. f. hawking, వదలిపెట్టు, విసర్జించు. ఈలపాట పాడు. **2.** n. ఈల యొక్క ధ్వని, ఈల యొక్క స్వరము; ఈలవేయు పరికరము (*penny* ~*e*, ఆరు రంధ్రములు కలిగి వివిధ స్వరములు పలుకు రేకు గొట్టము; *steam* ~*e*, ఆవిరి చిన్న రంధ్రమునుండి తీవ్రముగా పోవుటచే నేర్పడు ఈల; *pay for* one's ~*e* (of anecdotic -orig.), చిత్తచాంచల్యమునకు తగిన శాస్తి పొందు; గొంతు (WET one's ~*e*); *~*e-stop*, రైలు మార్గమున ఉన్న చిన్న స్టేషను (~*e-stop speech*, ఎన్నికల పర్యటనములో రైలు స్టేషన్ల వద్ద చేయు చిన్న ఉపన్యాసము).

whistler, n. కృదర్థములలో; esp.: N. America కొండలలోని పెద్దజాతి పంది కొక్కు వంటి జంతువు; ఒకజాతి పక్షి.

whit[1], n. అణుమాత్రము, కొంచెము, లేశము, అల్పిష్ఠము (usu. in *no* ~, *not* or *never a* ~, అణుమాత్రమైనను లేదు).

Whit[2], a., **Whit|sun,** a. & n. ~ *Sunday*, Easter తర్వాతి ఏడవ ఆదివారము, Pentecost పండుగ రోజు; ~ *Monday*, *Tuesday*, ఆ ఆదివారము తరువాతివి; ~ *week*, ఆ ఆదివారముతో కూడిన వారము; ~ *suntide* (also ~*sun* as n.), ఆ ఆది వారము దాని తరువాతి రోజులు; ~*sun week*, ఆ ఆదివారముతో కూడిన వారము.

white[1], a., & v.t. **1.** దృశ్యమానములైన కిరణములను వేనిని తనలో లయించుకొనకుండ సూర్యకాంతిని ప్రతిఫలింపజేయు ఉపరితలమును పోలిన; అప్పటికప్పుడు కురిసిన మంచు వంటి, మామూలు ఉప్పు వంటి, హంస ఈకలవంటి రంగు గల; తెల్లని; ఇంచుమించు ఆ రంగుతో కలియునట్టి; వెలవెలపోవునట్టి (~ *as a sheet*), ఒకేరకము వస్తువులలో లేతరంగు కలది (*bleed* ~, fig., కలిమి పోకడ మొ., w. ref. to, నెత్తుటి జీర లేకుండుటకై మాంసమును వ్రేలగట్టుట), ఏదో కొంత తెలుపు ఉండుట లక్షణముగా గల, (~ in many -ED[2] compounds used esp. in naming animals etc., జంతువుల పేర్లలో -ED[2] తో కూడిన పదబంధములలో ప్రయుక్తము, as ~*-backed*, *-beaked*, *-bearded*, *-bellied*, *-breasted*, *-crested*, *-crowned*, *-eyed*, *-faced*, *-footed*, *-fronted*, *-headed*, *-necked*, *-rumped*, *-tailed*, *-throated*, *-winged*). **2.** పారదర్శకమైన, స్వచ్ఛమైన (నీరు, గాలి, కాంతి). **3.** (fig.). అమాయకమైన, అకలంకమైన, నిరపాయమైన. **4.** శ్వేతజాతీయులకు సంబంధించిన (see ~ *man* below; ~ *culture*, *civilization*, etc.) **5.** (pol). రాజభక్తి గల, విప్లవప్రతిఘాతకమైన, అభివృద్ధినిరోధకమైన (opp. RED, & cf. TERROR). **6.** ~ *alloy*, సీమ వెండి మొ.; ~ANT; ~ *bait*, 2 అం. పొడవు ఉన్నప్పుడు వేపుకొని తినుటకు పనికివచ్చు ఒక చిన్నజాతి చేప; ఆ చేప ఇగురు; ~ *beam*, వెండి రంగు ఆకులుగల ఒకజాతి చెట్టు; ~*bear*, ధ్రువప్రాంతపు తెల్ల ఎలుగుబంటి; *W*~ *boy*, 18 వ శతాబ్ది నాటి ఐర్లాండులోని నిషిద్ధమైన రైతుసంఘమునకు చెంది, రాత్రి సమావేశములలో దాడులలో తెల్లని దుస్తులు ధరించెడి విప్లవకారుడు; ~*-caps*, నురుగులు గ్రక్కు సముద్రపు కెరటములు; ~ *coal*, జలశక్తి; ~ (మంచుతో కూడిన) *Christmas*; ~ *coffee*, (పాలతో కలిపిన); (~*-collar worker*, కాయకష్టము లేని పనివాడు; ~ *corpuscle*, రక్తములోని తెల్ల కణము = LEUCO*cyte*; ~CROW[1], CURRANT; *W*~ *Czar* (hist.), (Asian phr. for) రష్యా జారు చక్రవర్తి; ~ELEPHANT; ‖~ENSIGN, బ్రిటిష్ నౌకాదళము యొక్క జెండా, cf. RED *ensign*; ~ FEATHER[1]; ~*fish*, herring, salmon, sea-trout కాక తక్కిన సముద్రపు చేప; ~FLAG[4], FRIAR, FROST; ‖~*gloves*, విచారించుటకు నేరములు (క్రిమినల్ కేసులు) లేని న్యాయమూర్తికి ఇచ్చునవి); ~ GROUSE[1]; ~*-gum*, పిల్లల మెడమీద చేతుల మీద లేచు పొక్కులు; ~ *hands*, (lit.) పనినుండి మినహాయింపునకు గుర్తుగా, (fig.) అమాయకత్వము లేదా నిజాయితీ, సత్యశీలత; ~*-handed*, ~ *heart-cherry*, తెల్లవాగుగా, గుండె ఆకృతి గల దొండవంటి పండు; ~HEAT[1] (lit., & fig. భావోద్రేకము మొ., ~*-hot*); ~ *horses*, తెల్లని శిరస్సులు గల సముద్రపు కెరటాలు; *W*~ *House*, అమెరికా అధ్యక్షుని అధికార నివాస భవనము; ~LEAD[1], LIE[1]; ~ *light*, వర్ణరహితమైనది, ఉదా. మామూలు పగటి వెలుతురు, also fig. నిష్పక్షపాతమైన తీర్పు; ~*-lipped*, ముఖ్యముగా భయముతో వివర్ణమైన; ~*-livered*, పిరికియైన; ~MAGIC; ~ *man*, ప్రధానముగా యూరప్ ఖండవాసియును, ఒక ప్రత్యేక నాగరకత కలవాడును అయిన తెల్ల జాతివాడు (cf. *black*, *brown*, *red*, *yellow*, *man*; *the* ~ *man's burden*, ప్రపంచమును ముందుకు నడుపు కర్తవ్యము), (colloq.) గౌరవనీయమైన ప్రవర్తన మంచి సంప్రదాయము మొ.వి కల వ్యక్తి; ~ *meat*, కోడి, దూడ, కుందేలు, పంది మాంసము; ~ *metal*, = ~*alloy*; ~ (నిద్రలేని) *night*; ~*-out* n., ముఖ్యముగా ధ్రువప్రాంతములలో మంచు మబ్బు దట్టముగా క్రమ్మి భౌతికస్వరూపము గోచరముకాని వాతావరణము [after BLACK[3]*-out*], ‖~ *paper*, సమాచారము తెలుపుటకై ప్రభుత్వము ప్రచురించిన నివేదిక; *W*~ (పాశ్చాత్య) *Russia(n)*; ~ *sale* (దుప్పట్లు దిండ్లు దుస్తులు మొ. తెల్లని వస్త్రముల అమ్మకము); ~SCOURGE; ~ *sheet*, పశ్చాత్తప్తుని ఉడుపు (usu. *stand in a* ~ *sheet*, పాపము మొ.వి ఒప్పుకొను); ~ *slave*, మోసగించబడి (పై దేశములకు) వ్యభిచారము కొరకు ఎగుమతి చేయబడిన యువతి, (*the* ~*-slave traffic*, ~ *slavery*); ~ *smith*, చీనారేకు పనివాడు, ఇనుముకు మెరుగుపెట్టువాడు, తగరపు పూత పూయువాడు; ~ *squall*, ఉష్ణమండలములలో తెల్లని సముద్రతరంగ శ్రేణి ఒడ్డునకు వచ్చుటను బట్టి మాత్రమే తెలియదగిన ఆకస్మికమైన తుపాను; ~ *thorn*, సువాసన పూలు గల ఒకరకము ముళ్ళచెట్టు (cf. BLACK[1]*-thorn*); ~ (విప్లవప్రతిఘాతక) *trerror*; ~*-throat*, చక్కగా పాడునట్టి ఒకజాతి చిన్న పిట్ట; ~ *war*, రక్తపాతము లేని యుద్ధము, ఆర్థికదిగ్బంధము మొ. యుద్ధము; ~ *wash* (n.) గోడలు మొ.వానికి వేయు వెల్ల, also fig. మనోమాలిన్యమును కడిగి వేయుటకై ఉపయోగించు సాధనము, (v.t.) వెల్ల వేయు, అపనిందలనుమాపి పేరు నిలబెట్టుటకు ప్రయత్నించు, (pass., దివాలా తీసిన వాడు) కోర్టు ద్వారా బాకీలు రద్దు చేయించుకొని క్రొత్త జీవితము పొందు; ~ *wine*,

పసుపుపచ్చని లేదా బంగారురంగు గలది (opp. *red*); ~ *witch*, (ప్రకోపయోగ కార్యమునందు మాత్రమే తన మంత్రశక్తుల నుపయోగించునది); ~LY² adv. (rare), whitEN⁶ v.t. & i., ~NESS n., whitISH¹(2) a. 7. v.t. (arch.). తెలుపు చేయు.

white², n. తెల్లరంగు, తెల్లవాగు రంగు; తెల్లరంగు పదార్థము (*Chinese* etc. ~), తెల్లని దుస్తులు లేదా వస్తువులు (*dressed in* ~); కోడిగ్రుడ్డులోని తెల్ల సొన; కంటి తెల్ల గ్రుడ్డు; = *whiteman* (MEAN³~); ఒక రకము సీతాకోక చిలుక; (med ; pl.) LEUCO*rrhoea*.

|| **Whitechapel,** n., & v.i. 1. ~ *cart*, వర్తకులు సరకులను అమ్మకమునకు వీధుల వెంట పంపు రెండు చక్రాల చిన్న స్ప్రింగు బండి 2. (whist). తరువాత తురుపుముక్కతో కోయుటకై ఒంటిముక్కతో ఆడు.

|| **White hall,** n. London లోని బ్రిటిష్ ప్రభుత్వ కార్యాలయము.

whiteoing, n. = WHITING¹.

whither, adv. interrog. & rel. (chiefly arch.), & n. 1. ఏ చోటికి? ఏ దిక్కుకు? (now usu. *where?*, *where -- to?*, *how far?*, etc., but cf. *I see* ~ *your question tends*), ఎక్కడనుండి ~WARD adv.; (rel., with antecedent *place* etc.)· ఏ ప్రదేశమునకో అక్కడికి (now usu. *to which*, *where*), (without antecedent) ఆ లేదా (also ~*soever*) ఏదైనా ఒక చోటికి (now usu. *where*); = & thither. 2. n. గమ్యస్థానము (*our whence & our* ~; *no* ~, arch., ఎక్కడికును లేదు).

whiting¹, n. తెల్లవేయుట, కంచములు కడుగుట మొ. వానికై ఎ డబెట్టి పొడి చేసిన సుద్ద.

whiting², n. ఆహారముగా ఉపయోగించు ఒకరకపు సముద్రపు చేప, సొరంగి చేప; ~-*pout*, సొరంగి చేపను పోలిన చేప, తల కొంత భాగమున గాలితో నింపబడిన పొర గలది.

whitleather, n. సిందూరపు చెట్టు పట్టతో కాక పటికతో పదను చేసిన తెల్లని తోలు.

|| **Whitley Council,** n. పారిశ్రామిక సంబంధములు పరిస్థితులు చర్చించి పరిష్కరించుకొనుటకై యజమానుల కార్మికుల ప్రతినిధులతో ఏర్పడిన సంఘము. WhitleyISM n., పారిశ్రామిక సమస్యల పరిష్కారమునకై అట్టి పద్ధతుల వినియోగము.

whitlow, n. గోరుచుట్టు.

Whitsun. See WHIT².

whittle¹, n. (arch.). పొడుగుపాటి కత్తి, ముఖ్యముగా కసాయి కత్తి వంటిది.

whittle², v.t. & i. (కొయ్యను) చాకుతో చెక్కి అందముగా తీర్చు, బొమ్మగా చెక్కు, ముక్కలుగా కోయు; కత్తితో కొయ్య ముక్కను రూపుతీర్చు, పల్చన చేయు, మాటి మాటికి కోయు; మాటిమాటికి తీసివేయుటచే పరిమాణమును గాని ప్రభావమును గాని తగ్గించు (usu. *down, away*).

Whitworth thread, n లోహమునకు ప్రామాణికమైన మరగాడి. [Sir Joseph *Whitworth*, ఆంగ్ల ఇంజనీరు (d. 1887)]

whity, a. తెలుపునకు తిరిగిన, తెల్లవాగు గల (usu. in comb. with other colour-name, esp. ~-*brown*).

whiz, whizz, v.i., & n. గాలిలో ఒక వస్తువు మిక్కిలి వేగముతో పోవుటచే ఆ ఒరపిడి వలన వచ్చు ధ్వని (చేయు); ~-*bang* (army sl.), అల్పవ్యాసము అత్యంత వేగము గల తుపాకి నుండి వచ్చిన గుండు.

who, pron. pers. interrog. & rel. (obj. *whom*; pass. WHOSE). 1. interrog. ఎవడు, ఎవతె, ఎవరు?, ఏ వ్యక్తి, ఏ మనుష్యులు?, స్థానమును అధికారమును బట్టి ఏ రకము వ్యక్తి, వ్యక్తులు?, (~ *said so?*; ~*m* or colloq. ~ *do you mean?*, *told him* ~ *they were*, ~*m* or colloq. ~ *to look out for*; ~*se son is he?*; ~ *would have thought it?*, ఎవ్వడును అనుకొనియుండడు; ~ *are the Joneses*, *I should like to know?*; ~ *am I that I should object?*; *know* ~*'s*, ~, ఒక్కొక్కరు ఎవరో ఏమిటో తెలిసికో; *a* ~*'s* ~, ప్రసిద్ధ పురుషుల వివరణ పట్టిక; ~-*does-what dispute* or *strike*; కార్మిక సంఘము ఒకానొక పని చేయవలసిన విషయము). 2. rel. ఎవరో ఆ (వ్యక్తి లేదా వ్యక్తులు) (*the man* ~*m you saw*; *those for* ~*se benefit it was done*; *anyone* ~ *chooses can apply*; *there is no one* ~ *we can believe is competent*, often incorrectly ~*m*); (arch.) ఎవరైన వారు (~ *breaks pays*; ~*m the gods love die young*; *as* ~ *should say*, ఎవడో చెప్పినట్లుగా, చెప్పినవానివలె); and మరి, but కాని, though అయినను, since కనుక, if అయినచో, etc., he వాడు, him వానిని, they వారు, etc. (*sent it to Jones*, ~ *passed it on to Smith*; *is flirting with Dick*, ~*m she detests*).

whoa. See WO.

whodu(n)nit, n. (sl.) అద్భుత అపరాధ పరిశోధక కథ. [=*who done* (for *did*) *it*?]

whoever, whoso (arch.), **whosoever** (emphat.), **whoe'er & whosoe'er** (poet.), pronn. pers. indef. rel. (cases as with WHO; *whomsoever* or the incorrect *whoever* is usu. substituted without special emphasis for *whomever* & *whosesoever* occas. for *whose-ever*), (1) indef. rel. అర్థములో arch. *who* కు ఆధునిక పర్యాయముగా ప్రయుక్తము (*whoever comes will be wellcome*; *stopped whomsoever* or *whoever* or *whomever he saw*; *return it to whose-ever* or *whosesoever address is on it*); in indef. concessive clauses = ఎవరైనను, ఎవరిదైనను, ఎవరినైనను (*whoever else objects, I do not*; *whose-ever it is, I mean to have it*; *whomsoever* or *whoever* or *whomever I quote, you retain your opinion*); (3) vulg. for *who*EVER.

whole, a. & n. 1. (arch.). ఆరోగ్యవంతమైన, స్వస్థముగానున్న (*they that be* ~ *need not a physician*). 2. దృఢమైన, చెక్కుచెదరని, పగిలిపోని, ఉన్నదిఉన్నట్టుగానున్న, (*hope you will come back* ~; *got off with a* ~ *skin*; *there is not a plate left* ~; *has swallowed a raisin* ~). 3. సంపూర్ణమైన, ఒకటి రెండు ఏకాంకములతో కూడిన, భిన్నములు లేని, (~ *numbers*, పూర్ణాంకములు). 4. తక్కువ కాని, తీసివేత లేని, (*bread made of* ~ *meal*, కొన్ని అంశములు తీసివేయబడనిది). 5. (With *a* in sing.) అంతకంటె తక్కువ కాని (*spent* ~ *years of misery*; *went up a* ~ *tone*; *lasted three* ~ *days*; ~ *regiments were cut down*; *talked a* ~ *lot of nonsense*); (with *the*, *his*, etc.) సమస్తము, ఉన్నది అంతయు (*the* ~

truth, world, duty of man; *do thing with* one's ~ *heart,* హృదయపూర్వకముగా, శాయశక్తులా, నిస్సంకోచముగా; ~-heartED² a., ~-heartedLY² adv., ~-heartedNESS n.; *the* ~ *priesthood, city,* etc., అందులోని అందరు సభ్యులు లేదా వాస్తవ్యులు; COMMITTEE *of the* ~ *House*; *go the* ~HOG¹: ~-hoggER¹ (n.). 6. ~*-coloured,* అంతటా ఒకే రంగు గల; ~*-hoofed,* చీలిక లేని గిట్టలు గల; ~*-length,* (portrait) ఒక వ్యక్తిని ఆపాదమస్తకము చూపునది; *~ *note,* పాశ్చాత్య సంగీతములో పూర్తి స్వరము; ~*sale,* (n., chiefly attrib.) చిల్లర వర్తకులు మరల అమ్ముకొనుటకై సరకులను టోకుగా పెద్ద మొత్తములో అమ్మట (*a* ~*sale dealer*; *sells by* ~*sale*; ~*sale prices*), (adj. & adv.) పెద్ద ఎత్తున, (transf.) పెద్ద మొత్తముగా, (*our business is* ~*sale only*; *sells* ~*sale*, *a* ~*sale slaughter took place*; *sends out begging letters* ~*sale*); ~ *saler,* టోకువ్యాపారి. ~NESS n. 7. n. స్వయంసంపూర్ణమైన వస్తువు; ఒకదాని తాలూకు సమస్తము (often *of*; *the golden rule contains the* ~ *of morality*; *on* or *upon the* ~, మొత్తముమీద, అందుకు సంబంధించిన అన్ని విషయములు విచారించి మంచిచెడ్డలు పరిశీలించినపిమ్మట); అంగికసమైక్యము, అవయవ ఏకత, పూర్తి వ్యవస్థ, అంగములతో కూర్పబడిన అంగి, (*nature is a* ~; *the* ~ & *the parts*).

wholesome, a. శారీరకమైన లేదా మానసికమైన ఆరోగ్యమును పెంపొందించునట్టి ఆరోగ్యకరమైన (వాతావరణము మొ.),అను, కూలమైన, అపరిశుభ్రముకాని, (~ *food, air, exercise, advice, neglect, excitement*). ~LY² adv., ~NESS n.

wholly, adv. పూర్తిగా, ఎట్టి మినహాయింపు లేకుండ, (*I am* ~ *yours*); కేవలముగా, కలగలుపులేకుండ, (*a* ~ *bad example*).

whom. See WHO.

whoop, Var. of HOOP²; ~*ing cough,* కోరింతదగ్గు, కక్కువాయిదగ్గు, తీవ్రమైన పొడిదగ్గుతో ఎగశ్వాసతో పిల్లలకువచ్చు అంటు వ్యాధి; ~ER¹ n., కృదర్థములలో; esp. (also ~*er* or ~*ing swan,* అడవిహంస).

*__whoopee,__ n. (colloq.). *Make* ~, కేరింతలుకొట్టు, కోలాహలముగా ప్రొద్దుపుచ్చు.

whop, v.t. (sl.) గట్టిగాకొట్టు, (fig.) ఓడించు, జయించు; ~pING¹(1) n. (part.) చాల పెద్దది (esp. *a* ~*ping lie*). ~pER¹ n.

whore, n., & v.i. 1. వ్యభిచారిణి, వెలయాలు, (*the* SCARLET *W*~); ~*-master, -monger,* వ్యభిచారి. ~DOM n. 2. v.i. వ్యభిచరించు; (fig., arch., esp. *go a-whoring after strange gods,* etc.) విగ్రహారాధనచేయు; అన్యాయముచేయు.

whorl, n. మొక్కకాడ మొ. వాని చుట్టును గల ఆకులు మొ. వాని వలయము; మరచుట్టు (నర్పిలము)లోని ఒకచుట్టు, కదురు కదలికను క్రమపరచుటకై వేయు బిళ్ళ. ~ED² a.

whortleberry, n. = BILBERRY.

whose. Possessive case of WHO, used also as case of WHICH 4; ~*.ever,* ~*soever,* see WHOEVER.

whoso, whosoever. See WHOEVER.

why¹, adv. interrog. & rel., & n. (pl. ~*s*). 1. ఏ కారణమువలన?, ఎందుచేత?, ఎందుకొరకు?, (~ *did you do it?*; *cannot think* ~ *you came*; often ellipt., as *you are late*; ~?, esp. in ~ *so?*, ఒక అభిప్రాయమునకు దృక్పథమునకు హేతువు లేమని ప్రశ్నించుట); (rel.) ఎందుచేతనయిన (*the reasons* ~ *he did it are obscure*). 2. n. కారణము, సంజాయిషీ, (*cannot go into the* ~*s* & *wherefores now*).

why², int. హఠాత్తుగా కన్గొనుటను లేదా గుర్తించుటను తెలుపునది (~, *it is surely Jones!*; ~, *what a bruise you have got!*; ~, *of course, that was it*), తేలిక ప్రశ్న మొ. వానిపట్ల తేలిక భావమును తెలుపునది (*'What is twice two?'* '~, *four'*. ~, *a child could answer that* ఆలోచించుకొను వ్యవధిని తెలుపునది (*'Is it true?'* '~, *yes, I think so'*), అభ్యంతరమును తెలుపునది (~, *what is the harm?*), చేదర్థక ఉపవాక్యము యొక్క అనువృత్తిక ఉపక్రమణము (*if silver will not do,* ~, *we must try gold*), etc.

wick¹, n. దీపపు వత్తి; (surg.) పుండునందలి తడి పీల్చుటకై పుండులో దోపు గాజుగుడ్డ ముక్క.

wick², n. ఊరు, పల్లె, జిల్లా, (rare exc. in place-names as *Hampton W*~ or other compounds as *baili*~).

wicked, a. పాపముతో కూడిన, అక్రమమైన, దుష్టమైన, అవినీతికరమైన, అనీతితోకూడిన, (~ *Bible,* 'thou shall not commit adultery' అను 7 వ విధిలోని not ను విడిచిపెట్టి ఇంగ్లాండులో 1631లో ముద్రితమైనబైబిలు), బుద్ధిపూర్వకముగా న్యాయము భంగపరచునట్టి; పగపట్టిన, ముక్కోపి అయిన, బాధ కలిగించగోరెడి లేదా కోపగిన, తుంటరి అయిన, మోసపుచ్చెడి. ~LY² adv., ~NESS n.

wicker, n. బుట్టలు కుర్చీలు చాపలు మూతలు మొ. అల్లుట కుపయోగించు తీగలు చువ్వలు (usu. attrib., as ~ *chair*), ~ED² a.; ~*-work,* తీగలతో చువ్వలతో చేయబడినది.

wicket, n. 1. పెద్దగేటు తీయనవసరము లేకుండ ఉపయోగించుటకై దాని ప్రక్కన లేదా దానిలో అమర్చిన చిన్నగేటు లేదా తలుపు (also ~*.door, -gate*); నిలువురాటపై అమర్చిన నాలుగుబద్దల చట్రము తిప్పుకొని లోనికిపోవు మార్గము, తలుపు గోడ మొ వానిలో జారుడు పలకతో మూసెడి రంధ్రము; ద్వారములో క్రింది సగము మూయు తలుపు. 2. (crick.). మూడు నిలువు రాటల రెండు అడ్డకర్రల మొత్తము (*keep* ~, ~*-keeper* గా నుండు, batsman (బంతి కొట్టువాని) ~ కు వెనుక దగ్గరలోనున్న fieldsman; *keep* one's ~ *up,* ఔటు కాకుండ ఉండు); ఒక batsman చే రక్షింపబడిన వికెట్లు (*5* ~*s down,* ఐదుగురు ఆటగాళ్ళు ఔటు; *match won by 2* ~*s,* గెలిచిన పక్షమున ఇంకను ఔటుకాని ముగ్గురితో); వికెట్ల నడిమి నేల యొక్క స్థితి (*play began on a perfect* ~); *be on a good, sticky,* ~, (fig.) అనుకూలమైన, ప్రతికూలమైన, స్థితిలోనుండు.

widdershines. Var. of WITHERSHINS.

wide, a., adv., & n. 1. అడ్డముగా లేదా అంచునుండి అంచుకు (అదేరకము తక్కిన వస్తువుల కంటె) ఎక్కువ ప్రమాణముగల, వెడల్పైన, ఇరుకు కాని, (~ *door, road, river, brim, margin, cloth, interval*; ~ *margin,* fig., అవసరమైన దానికంటె ఎక్కువ అవకాశము). 2. (దైర్ఘ్యప్రమాణమునకు అనుబంధముగా) వెడల్పుగలది (*a strip 3 ft.* ~). 3. దూరమునకు విస్తృతమైన, ఎక్కువ స్థలము నాక్రమించెడి, అతి విస్తారమైన, (*has a* ~ *range*; ~ *fame,* చాలమందికి తెలిసి

నది; *the ~ world,* విశాలమైన ప్రపంచ మంతయు; *a ~ domain,* పెద్ద; *is of ~ distribution,* పెక్కుచోట్ల జరుగునది; *a ~ generalization,* అనేక వివరములతో కూడి నది; *there is a ~ difference between*; also adv., as *the principle ranges ~,* & esp. in *far & ~.* ~LY[2] adv. **4.** బిగుతుకాని, దట్టముకాని, నియమితముకాని, అనిబద్ధమైన, విశాలమైన, నిష్పక్షపాతమైన, సాధారణమైన, (*~ knickerbockers; ~ culture,* విశిష్టము కానిది; *takes ~ views; hazard a ~ guess,* వివరములలో లోటు పాట్లకు ఎడమిచ్చునది; *give ~ berth to,* అతి సమీపమునకు పోకుండు, దూరముగా నుండు, తప్పుకొను). **5.** పూర్తిగా తెరచిన (*staring with ~ eyes*; also adv. or pred. a., as *yawned ~, open your mouth ~, window is ~ open, person is ~ awake*). **6.** ఒకచోటినుండి గణనీయమైన దూరములో నున్న, తగుపాటి దూరములోలేని, (*~ ball,* cricket లో batsman కు అందుబాటులో లేకుండ wicket దాటిపోవు బంతి; *gave an answer quite ~ of the mark* or *purpose*; also adv. or pred. a., as *is bowling, shooting, ~; arrow fell ~ of target*). **7.** (sl.). జిత్తులమారి, టక్కరి (*a ~ boy*). **8.** n. batsman కు దూరముగా వికెట్ దాటి పోవు బంతి, *the ~,* విశాల ప్రపంచము (*broke to the ~,* sl., పూర్తిగా విచ్చిన్న మైనది). **9.** *~ awake* a. (colloq.), జాగరూకతగల, తెలిసియున్న; *~-awake* n., మెత్తని వెడల్పు అంచుగల బొచ్చుటోపీ; *~ spread,* బహుళవ్యాప్తిగల (esp. of beliefs or impressions). **widEN**[6] v.t. & i. **wid-ISH**[1](2) a.

wi(d)geon, n. ఒకజాతి అడవిబాతు.

widow, n., & v.t. **1.** భర్త చనిపోయి తాను మరల వివాహమాడని స్త్రీ, విధవ (GRASS ~; ~'s WEEDS; *~'s cruse,* అల్పముగా కన్పించుచు అక్షయమైన వస్తు సంచయము, see *Kings* xvii. 10-16; *~'s mite,* see *Mark* xii. 42; *~'s peak,* నుదుటి నడుమ V ఆకారముగా వెంట్రుకల పెరుగుదల; also attrib., as *~ lady, woman*); BLACK[1] ~; *the ~* (sl.), షాంపెయిన్, ఒక రకము సారాయము; *~-bird,* నలుపుమీద తెలుపు లేదా తెల్లవాగు మచ్చలుగల *Vidua* జాతి ఆఫ్రికాదేశపు పక్షి; ~HOOD n. **2.** v.t. భర్తను లేదా భార్యను చంపు, భర్త లేదా భార్యలేకుండ జేయు, విధవను లేదా విధురుని జేయు, (usu. in p.p.; *the ~ed father, mother,* etc); (poet.) మిత్రుడు మొ. వారి వియోగము కల్గించు.

widower, n. భార్య చనిపోయి మరల పెండ్లాడని పురుషుడు, విధురుడు.

width, n. ఒక ప్రక్కనుండి మరొక ప్రక్కకు గల దూరము లేదా కొలత, వెడల్పు, మనో వైశాల్యము, భావవైశాల్యము మొ.; ఒక నిర్దిష్టమైన వెడల్పుగల వస్తువు (*shall want three ~s of it*).

wield, v.t. అదుపుచేయు, పెత్తనము వహించు, చేతపట్టు, ఉపయోగించు, చేతులతో గాని మరొక విధముగా గాని నడుపు, (*~ power, the sceptre, a kingdom* etc. chiefly poet., *weapon* lit. or fig.).

wife, n. (pl. *-ves*). **1.** స్త్రీ, esp. చదువు సంస్కారములేని వృద్ధురాలు (now rare exc. in *old wives' tale,* బుద్ధిహీనమైన మూఢ విశ్వాసములతోడి సంప్రదాయము, & in comb. as FISH[1]~, HOUSEWIFE, MIDWIFE). **2.** భార్య (usu. *my* etc. *~, the ~ of,* or with epithet as *will make a good ~; the ~,* joc or vulg., = నా భార్య, *wedded, lawful ~,* కట్టుకొన్న భార్య, ఉంపుడుకత్తె కాదని నొక్కి చెప్పుట; *all the* WORLD *& his ~; have, take, to ~,* = భార్యగా కలిగియుండు, స్వీకరించు). ~HOOD, **wifie,** nn., ~LESS, ~LIKE, ~LY[1], aa.

wig[1], n. పూర్వము అలంకారముగాను, ఇప్పుడు బట్టతలను కప్పి పెట్టుటకు లేదా మారురూపు కొరకు || లేదా న్యాయమూర్తి న్యాయవాది మొ.వారి అధికార చిహ్నముగాను ధరింపబడు మాయజుట్టుగల టోపా (*there will be ~s on the green,* తుముల యుద్ధము). (-)~gED[2], ~LESS, aa.

wig[2], v.t. చీవాట్లుపెట్టు, కోపముతో తిట్టు, (chiefly in the vbl n.). ~gING[1](1) n.

wigan, n. గట్టికొరకు అస్తరిగావేయు కిత్తనారగుడ్డ మొ. [*Wigan* in Lancashire]

wigeon. See WI(D)GEON.

wiggle, v.t. (colloq. or dial). ఒక వస్తువును అటునిటు ఊపు; || పడవ వెనుకభాగమునుండి ఒంటితెడ్డుతో పడవ నడుపు.

wight, n. (arch. or joc.). వ్యక్తి, ఉనికి, (esp *luckless, wretched,* etc., ~).

wigwam, n. N.-Amer. ఇండియన్ల గుడారము లేదా చర్మముతోగాని చాపలతోగాని చెట్టుపట్టతోగాని వేసిన గుడిసె; **the W~,* Tammany Hall.

wild, a., adv., & n. **1.** మచ్చిక చేయబడని, ఆటవికమైన (chiefly of animals & plants, & esp. of species allied to other that are not ~: in the commoner combinations ~ & the n. are hyphened, or treated as one wd with accent on ~: *~ beast, plant; ~ man,* అడవి మనిషి; *~ ass; ~-boar; ~-duck; ~ fowl; ~ vine; ~ cat* lit., also fig. as a. or attrib. of finance or commercial speculation or strikes etc., లక్ష్యములేని, పనికాని; *~-goose* lit., also in *~-goose chase,* పూర్తిగా అసాధ్యమైన ప్రయత్నము; *~ horse,* also in *be drawn by ~ horses,* చిత్రహింసచేసి చంపు పద్ధతి; *~ hyacinth,* అడవిగంటెనపువ్వు; ~ OATs; *~ scenery* etc., స్పష్టముగా నిర్మానుష్యమైన దృశ్యము; *woodnotes ~,* రసహీనమైన అశుకవిత్వము). **2.** బెదరిపోవునట్టి, తేలికగా ఉలికిపడునట్టి, దగ్గరకు చేరరాని (గుర్రములు, పందెపు పక్షులు మొ.). **3.** అనియమితమైన, విచ్చలవిడి, క్రమములేని, నియమవిరుద్ధమైన, వశముతప్పిన, ఆచార విరుద్ధమైన, (*a ~ fellow; settled down after a ~ youth; ~ work,* అద్దు అపులేని పనులు, అక్రమకార్యములు; *hair hanging in ~ locks; living in ~ times; room is in ~ disorder; run ~,* విచ్చలవిడిగా లేదా క్రమశిక్షణలేకుండ లేదా శిక్షణలేకుండ తయారగు). **4.** తీవ్రమైన, ప్రచండమైన, (*a ~ wind, night,* etc.). **5.** అత్యాసక్తిగల, ఉద్రిక్తమైన, ఉగ్రమైన, ఆవేశపూరితమైన, వ్యాకులమైన, ఉన్మత్తమైన, (*is ~ with excitement, to try it; the ~ men,* ఒక పార్టీ మొ. వానిలోని అతివాదులు; *~ about* person or subject, ఉత్సాహముతో ఒక (దా)నికి అంకితమైన; *~ delight, excitement, enthusiasm, grief, rage; ~ looks, appearance,* etc., పరధ్యానమును సూచించునట్టి; *drive ~,* పిచ్చి ఎత్తించు). **6.** ఆకస్మికమైన, దుడుకు, అనా

లోచితమైన, ఊహింపైన, ఉద్రేకముతో కలతచెందిన, (*a ~ guess, shot, blow, venture, ~ opinions, bowling*; also as adv., as *shoot, talk, ~*). 7. *~ fire*, = Greek FIRE[1], శత్రువుల నావలు మొ. వానిని ధ్వంసము చేయునట్టి ప్రేలుడుపదార్థము (*report spreads like ~ fire*, అతివేగముగా). ~ISH[1](2) a., ~LY[2] adv., ~NESS n. 8. n. ఎడారి, అడవిబాట.

wildebeest, n. ఎద్దు రూపులోనుండు ఒకజాతి ఆఫ్రికన్ జింక.

‖**wilder**, v.t. (poet.) దిగ్భ్రమపరచు, చీకాకుపెట్టు, కలవరపెట్టు.

wilderness, n. ఎడారి, సాగుచేయని లేదా జనావాసము కాని ప్రదేశము, (*voice in the ~*, అరణ్యరోదనము, జనాదరము పొందని సంస్కారవాది, w.ref. to *Matt.* iii.3 etc.; *wandering* etc. *in the ~*, అధికారములో లేని రాజకీయ పక్షము, w. ref. to *Num.* xiv. 33 etc.); తోటలో అడవిగా వదలివేసిన భాగము; అనియతసంఖ్య లేదా రాశి.

wilding, n. సహజముగా మొలుచు మొక్క, అడవి చెట్టు; ముఖ్యముగా అడవి సీమరేగు చెట్టు, దాని పండు (also attrib.).

wile, n., & v.t. 1. మాయ, కపటోపాయము, కుయుక్తి, (usu. in pl.). 2. v.t. ఆశపెట్టు, మోహపెట్టు, *away, into*, etc. (also incorrectly for WHILE[1] vb).

wilful, a. బలవంతము గాని అజ్ఞానము గాని పొరపాటుగా సాకుగా చెప్పుటకు వీలులేని, బుద్ధిపూర్వకమైన, ఉద్దేశపూర్వకమైన, విపరీత బుద్ధితో గాని స్వసంకల్పముతో గాని చేసిన, (*~ murder, waste, ignorance, disobedience*); మూర్ఖమైన, మొండిపట్టుదలతో కూడిన, తలబిరుసు, పెడసరమైన. ~LY[2] adv., ~NESS n.

Wilhelmstrasse, n. జర్మన్ విదేశాంగశాఖ కార్యాలయము.

will[1], v.t. & aux. (pres. *I, he, we, you, they, ~* or *'ll, thou wilt* or *'lt*; past & condit. *I, he, we, you, they, would* or *'d, thou wouldst* or *wouldest* or *'dst*; neg. forms *~ not* or *won't, would not* or *wouldn't* or *'d not*; no other forms or parts used). 1. (పురుషతో నిమిత్తము లేకుండ ఇచ్ఛ అనెడి స్వార్థమునందు ప్రయుక్తము) కోరు (arch.; *what wilt thou?*; *what would they?*); అవసరపడు, కోరుకొను, ఎంచుకొను (*the heaven where I would be; come when you ~*); అభిలషించు, rarely that (usu.in condit. with optative effect; *I* often omitted; *it shall be as you~; said it should be as we would, would or I would I were a bird!; would it were otherwise!; would God I had died!*, i.e. భగవంతుడే తలచుకొని ఉన్నచో, or perh. ellipt. for *I would to God; I would to heaven I was dead*; ఒక వ్యక్తి తనకుతాను ఆరోపించుకొను లక్షణమునుగాని ఒక వస్తువునందు ఉండియుండినట్లూహింపబడిన లక్షణమునుగాని తెలుపు మాటముందు adj.గా లేదా adv. గా ప్రయుక్తము, as *a would-be gentleman, smart saying*); అంగీకరించు, లోబడు (*~ or would not go any farther; wound would not heal; would you pass the salt!* ; *would not do it for* £ 100); దేనికైన లోబడుటకు (మారుటకు) నిరాకరించు, ఉన్నట్లే ఉండు (*boys ~ be boys*); *accidents ~ happen; you ~ have your way, he ~, would, get in my light*); అలవాటు పడియుండు, తరచుగా కన్పించు (*~ sit there for hours; now and then a blackbird would call; ~ succeed once in ten times*); అయిఉండు, కావలసియుండు (*this ~ be Waterloo, I suppose; I don't know who it would be*). 2. కాలమును అర్థమును సూచించు సహాయక్రియగా (a) సాధారణ భవిష్యత్తును లేదా చేదర్థమును లేదా ప్రశ్నార్థమును తెలుపుటకై ప్రథమ మధ్యమ పురుషలలో *~ & would*, (ఉత్తమ పురుషలో *shall, should*) వాడబడును (*you ~ hear soon enough; they would have been killed if they had let go; ~* or *would you, they, be able to hear at such a distance?*, but cf. SHALL 5); (b) వక్త యొక్క అభీష్ట సంకల్పములను తెలుపు భవిష్యదర్థచేదర్థములలో ఉత్తమ పురుషలో *~ & would* (ప్రథమమధ్యమ పురుషలలో *shall, should*) వాడబడును (*I ~ not be caught again; we would have come if you had given us longer notice*); (c) *a* మాదిరి వాక్యములలో ఎదుటివాడు చెప్పినట్లు చెప్పు పట్ల వైకల్పికముగా (*you say I ~, said I would, never manage it*, reporting '*You ~ never*'; now more usu. *shall, should*) లేదా తాను ఎదుటివానికి చెప్పునప్పుడు (*he said he would never manage it*, reporting '*I shall never*') ప్రయుక్తము; (d) *b* మాదిరి వాక్యములలో ఉత్తమ పురుషవాక్యములను త్రిప్పిచెప్పునట్ల (*you promised you would not be caught again*).

will[2], n. 1. ఇచ్ఛాశక్తి, సంకల్పశక్తి (*mind consists of the understanding & the ~ ; freedom of the ~, free ~*, ఒకరి ప్రేరణలేకుండ స్వతంత్రముగా నిర్ణయించుకొను శక్తి). 2. (Also *~-power*), బుద్ధిపూర్వకముగా ఆవేగమును అదుపులో నుంచుకొనుశక్తి, ఆత్మనిగ్రహము, (*has a strong, weak*, etc., *~*). 3. దృఢ సంకల్పము, స్థిర సంకల్పము (*the ~ to live in a patient is the surgeon's best ally; the ~ to power* etc., అధికారతృష్ణ; *did it aganist my ~, of my own free ~; where there's a ~ there's a way; m, poverty but not my ~ consents*). 4. మనోబలము. తన అభిమతమును సాధించు శక్తి లేదా ఇతరులపై అధికారము నెరపు శక్తి,(*do thing with a ~*, ఉత్సాహముతో *has a ~that over-bears all opposition*). 5. అభీష్టము, అభిలషితార్థము, (*they ~ be done; what is your ~?*, ఏమి చేయవలెనని నీ కోరిక?; *have one's ~*, కోరిక నెరవేర్చుకొను; *worked his wicked ~ upon them*). 6. నిరంకుశమైన విచక్షణ, ఇష్టానిష్టాలు (esp. *at ~*, ఇష్టానుసారము, *tenant at ~*, ముందుగా చెప్పకుండ తోచినప్పుడు తొలగించదగినవాడు; *~-worship*, arch., తనకు అనువుగా అమర్చుకొన్న మతము). 7. ఇతరులపట్ల ప్రవృత్తి, శుభకామన లేదా అశుభకామన, (*good, ill, ~*, usu. as compd. wds, & see GOOD-WILL). 8. తన అనంతరము తన ఆస్తి వినిమయమును గురించి మైనరు పిల్లలను గూర్చి చట్టబద్ధముగా వ్రాసిన మరణశాసనము, వీలునామా (often *last ~ & testament* ; *nuncupative ~*, see NUNCUPATE; *make* one's *~*). (-) ~ED[2], ~ LESS, aa.

will³, v.t. 1. అభిలషించు, నిర్నిబంధముగా సంకల్పించు, (*God ~s, ~eth, ~ed, that man should be happy; can we ~ what we are told to ~?; he who ~s success is half way to it*); (abs.) ఆత్మశక్తి నుపయోగించు (*has no power to ~; ~ing & wishing are not the same*). 2. ఆత్మశక్తి నుపయోగించి పురికొల్పు, ప్రేరేపించు, నియమించు (*you can ~ yourself into contentment; mesmerist ~s patient to think himself well; ~ed the genie into his presence*). 3. మరణ శాసనపూర్వకముగానిచ్చు (*shall ~ my money to a hospital*).

willet, n. ఉత్తర అమెరికాకు చెందిన ఒకానొక పక్షి, ఉల్లాము పిట్ట.

willing, a. అనిష్టముగా లేని, సంతోషముగా సిద్ధపడియున్న, (*to do*, or abs.; *do not spur a ~ horse*); ఇష్టపడినవాని యొక్క, వానిచే ఈయబడిన, మొ. (*~ hands, help*, etc.). ~LY² adv., ~NESS n.

will-o'-the-wisp, n. = IGNIS FATUUS, JACK¹-*o'-lantern*; also, ఎక్కడ ఉండునది ఎట్లు ఉండునది నిశ్చయముగా తెలియరాని వ్యక్తి.

willow¹, n. 1. సమశీతోష్ణ మండలములలో నీటిపట్టున పెరుగునట్టి మెత్తని కొమ్మలు గల వృక్షజాతి, గుల్మజాతి; క్రికెట్ బాట్లు మొ. చేయుటకు దీని చువ్వలు, కలప ఉపయోగపడును (*wear the ~*, ఇష్టజనవియోగమునకు శోకించు, (పూర్వము శోకసూచకముగా విలో ఆకుల దండను ధరించెడివారు); *~-pattern*, తెల్లని పింగాణి వస్తువులపై నీలి డిజైన్లు చిత్రించు చైనా సాంప్రదాయక పద్ధతి, 1780 లో England లో ప్రవేశపెట్టబడినది). 2. క్రికెట్ బాటు (*handle the ~*, బాట్). 3. *~-herb*, విలో ఆకుల వంటి ఆకులు గలిగి లేత ఊదా పూలు గల ఒకజాతి మొక్క.

willow², v.t. & n., **willy**, n. 1. నార వస్తువులను యంత్రముతో పడి పీచు తీసి శుభ్రము చేయు. 2. n. (Also *~ow, ~owing, -machine*), నార మొ.వానిని శుభ్రపరచు యంత్రము.

willowy, a. విలో చెట్లతో పొదలతో నిండిన; మెత్తని, సన్నని.

willy-nilly. See NILL.

wilt¹. See WILL¹.

wilt², v.t. & i. మొక్క ఆకు పూవు మొ.వి వాడిపోవు(నట్లు చేయు).

Wilton, n. (Also *~carpet*), ఇంగ్లాండులో Wiltshire లోని Wilton పట్టణములో తయారు చేయబడిన తివాసి.

wily, a. జిత్తులమారి, మాయలమారి, టక్కులమారి. ~ILY² adv., ~INESS n.

Wimbledon, n. వింబుల్డన్ పట్టణములో జరుగు lawn-tennis ఆటలపోటీలు.

wimple, n., & v.t. & i. 1. పూర్వము స్త్రీలందరును ప్రస్తుతము క్రైస్తవ సన్యాసినులు తల చెక్కిళ్ళు గడ్డము మెడ కప్పి వేయునట్లు ధరించెడి కుచ్చిలుకుచ్చిలుగా నుండు ఉడుపు, అట్టి ఉడుపు ధరించు, కప్పు, కుచ్చిలుగా అమర్చు. 2. తిరుగుడు, మెలిక, మలుపు, అల; (vb) ముడుతలుపడు, (ప్రవాహము) మెలికలు తిరుగు, వంకరటింకరగా తిరుగు, అలలలలుగా కదలు.

win, v.t. & i. (*won*), & n. 1. పోరాటములో పోటీలో పందెములో కృషిలో సాధించు,సంపాదించు (*~ victory, fortress, prize, honour, fame, fortune*, one's BLUE², *wife*; ~one's *spurs*, వీరపట్టము పొందు, (fig.)ఒకదానిలో నిపుణుడని గుర్తింపు పొందు; (*won £ 5 of him at cards*; ~nings n. p., see -ING¹ (2); ~ one's *way*, పురోగమించు; ~ one's *bread*, జీవనోపాధి సంపాదించు, chiefly now in BREAD-~ner; *~ore* etc., గనినుండి తీయు). 2. గెలుచు, జయించు (*~battle, game, bet, race, ~ the field*, arch. యుద్ధములో జయించు or fig., *~ the*, TOSS); (abs.) పరుగుపందెము, పోటీ, ధనము మొ.వి గెలుచు (*~by a* HEAD¹, *in a* CANTER, HAND¹*s down, by two* etc. *lengths, easily*, etc.; *~n*ING¹*-post*, గుర్రపు పందెపు తుదిఎల్ల, హద్దు; *the ~ing horse, side*, etc.; *~ at cards; let those laugh who ~*); (part.) విజయమును నిర్ధరించునట్టి (*the ~ning hit, goal, card*, etc.) 3. ఒకచోటికిచేరు (*~ the shore, summit* etc.) 4. సార్థకమైన ప్రయత్నముచే సాధించు, జయించు, (*~ home; ~ through the day; through all difficulties; ~ free, clear*, etc.). 5. ఒప్పించు, పురికొల్పు, వశపరచుకొను, (*you have won me; won him to consent; soon won his audience over*) 6. ఆకర్షించు (*a theory that ~s upon one by degrees*); (part. as adj.) మనోజ్ఞమైన, ఆకర్షణీయమైన, (*a ~ning smile, ~ning manners, personality*, etc). ~ningLY² adv. 7. *~ning* HAZARD¹. (-) ~nER¹ n. 8. n. ఆటలో గెలుపు, విజయము (*has had three ~s & no defeats*).

wince, v.i. & n. 1. శారీరక మానసికము లైన బాధను నిస్పృహను తప్పిబ్బుచే గాని నిబ్బరము లేమిచే గాని వెల్లడించు, జంకు, (often *under pain, the knife, at allusion*, etc). 2. n. బెదరుట, జంకు, సంకోచము.

wincey, n. (pl. ~s). చొక్కాలు మొ.వానికి ఉపయోగించు నూలు ఉన్ని కలిసిన లేదా ఉన్నితో చేసిన గట్టి బట్ట. ~ETTE(2) n.

winch, n. చక్రమును గాని ఇరుసును గాని త్రిప్పు బద్దె; బరువులు పైకెత్తు యంత్రము, పైకి చేదు యంత్రము.

Winchester¹, n. ~ (*rifle*), (ముఖ్యముగా పెద్ద వేటగాండ్రు వాడునట్టి) వరుసగా గుండ్లు ప్రేల్చెడి గాడి తుపాకి.

Winchester², n. ~ (*quart*), అరగాలను (పట్టెడి సీసా).

wind¹ (poet.), n. సహజమైన వేగముతో వీచెడి గాలి, పిల్లగాలి లేదా పెనుగాలి లేదా గాలి దెబ్బ, (*north* etc. ~, ఉత్తరపు గాలి మొ.; *fair, contrary, ~*, ఒడకు వాలు గాలి, ఎదురుగాలి; *hot, cold, whistling, variable*, etc., *~s; constant ~*, ఎల్లప్పుడు ఒకే చోట ఒకే దిక్కున వీచెడి గాలి; *periodical ~*, తెలిసిన కాలములలో మరలమరల వచ్చు గాలి; *~ rises*, వీచుట ప్రారంభించును లేదా తీవ్రమగును; *sound, scent, is carried by, comes on, the ~*; CAPFUL, SLANT, *of ~*; ILL *~*; *before, down, the ~*, గాలిబలము యొక్క తోడ్పాటుతో; WHISTLE *down the ~*; BETWEEN *~ & water; sail, be, close, to* or *near the ~*, గాలిబలమును ఉపయోగించుకొనుటకు సాధ్యమైనంత మాత్రమే ఎదురుపోవు, (fig.) అసత్యత అసత్యముల దరిదాపులకు పోవ సాహసించు; *in the ~'s eye, in the teeth of the ~*, సూటిగా ఎదురు; *on a ~*, naut., గాలికి 45° ఎదురున(పోవు); *off the ~*, గాలి

వాలున(పోవు); *fling* or *cast prudence etc. to the ~s*, విడిచిపెట్టు, ఉపేక్షించు, తలపేకుడు; గాలికి విడిచిపెట్టు; PUT[1] *the ~ up* one; *have* or *get the ~ up*, sl., భయపడియుండు, భయపడు; *go like the ~*, వేగముగా పోవు; *there is something in the ~*, రహస్యము ఏదో జరుగుచున్న జాడలు కలవు; *find out how the ~ blows* or *lies*, ఏయే పరిణామములు సంభవములో లేదా ప్రజాభిప్రాయమెట్లున్నదో కన్గొను; *take the ~ out of* one's *sails*, అతని వాదములనే అతని సాధనములనే ఉపయోగించి శత్రువు ఆట కట్టించు; *sow ~ & reap* WHIRL ~; *raise the ~*, fig., కావలసిన డబ్బు సమకూర్చు). **2.** గాలివాలు, గాలివాటము or *weather* -GAUGE[1] (*take* or *get the ~ of*). **3.** pl. నాలుగుదిక్కులు (*came from the four ~s*, అన్ని దిక్కుల నుండి; *scatter to the four ~s of heaven*). **4.** వట్టిమాటలు, అర్థములేని ఆడంబరము. **5.** మానవ కల్పితమైన వాయుప్రసారము, ఉపయోగమునకై నిల్వయుంచినగాలి లేదా ప్రవాహముగా నుపయోగింపబడు గాలి, (collect.) పిల్లనగ్రోవి మొ. వాయుపూరక వాద్యములు, సుషిర వాద్యములు, (*organ stops when the ~ is exhausted*; *was knocked down by the ~ of the blow, the strings were drowned by the ~, the wood-~*, i.e. పిల్లనగ్రోవి మొ., *by the brass*). **6.** వాసన; ఒక వస్తువు యొక్క ఉన్న చోటునకు ఉనికికి గుర్తు, తెలియవచ్చుట, (*get ~ of*, వాసన పట్టు, అనుమానించ నారంభించు, ఆనోట ఆనోటవిను; *take* or *get ~*, పుకారుపడు, వదంతిగా వ్యాపించు). **7.** అజీర్తివలన ప్రేగులు మొ.వానిలో పుట్టు గాలి, వాతము; *break ~*, ఆసనము ద్వారా గాలి విడుచు, పిత్తు; *baby* etc. *is troubled with ~*). **8.** శ్వాసము, పరుగెత్తునప్పుడు లేదా నిరంతరమైన అట్టిపని ఏదైనా చేయునపుడు సునాయాసముగా ఊపిరి పీల్చు శక్తి, ఆయువు పట్టు అయిన పక్కటెముకకు క్రింది గుంట, ఇక్కడ దెబ్బ తగిలినచో తాత్కాలికముగా శ్వాస ఆడదు), (*have lost, let me recover* or *get my ~*; *has a good, bad, ~*; *broken ~*, see BROKEN *-winded.*; *second ~*, మొదట ఊపిరాడక కొంత పరిశ్రమ సాగాక తిరిగి తేలుకొను; *have* one's *~ taken*, రొమ్ముగుంటలో దెబ్బ తగులుటచే ఊపిరి ఆడకుండు; *hit him in the ~*). **9.** *~bag*, మాటలపోగు, వదరుబోతు: *~-bound*, ఎదురుగాలిచే నిరోధించబడిన, ఎదురుగాలికి పోలేని (ఓడ); *~-break*, గాలి వేగమును అడ్డగించు కంచె, పొదలు మొ.; *~-cheater*, గాలిదెబ్బనుండి కాపాడు ఉడుపు; *~-chest*, సంగీతపు పెట్టెలోని సంకోచిత వాయుపేటిక; *~-colic*, వాతపు నొప్పి; *~-cutter*, సంగీతపు పెట్టెలోని గాలిగొట్టము పైమూతి; *~-egg*, తోలుగుడ్డు; *~ fall*, గాలికి రాలిన పండ్లు, (fig) అనుకోకుండ వచ్చిన అదృష్టము, ముఖ్యముగా వారసత్వము; ||*~-fanner*, = *~ hover*; *~-flower* (poet.), రంగు రంగుల పూలుపూచు అడవి చెట్టు; *~-gall*, గుర్రము యొక్క వెనుకకాలి గిట్ట పై కీలు వద్ద లేచిన మెత్తని గ్రంథి; *~-gauge*, గాలి వేగమును (ఒక్కొక్కప్పుడు దిక్కును) కొలుచు సాధనము, సంగీతపు పెట్టెలో ఎంత గాలి ఉన్నదో తెలుపు సాధనము, గురిపెట్టునప్పుడు గాలి వేగమును పరిగణించి గురి పెట్టుటకై తుపాకితో జతపరచిన వాయుమాపకము; ||*~hover*, చిన్న డేగ; *~-instrument*, పిల్లనగ్రోవి మొ. వాయుపూరక వాద్యము; *~-jammer*, వర్తక నౌక; *~ mill*, గాలిబలముచే తిరుగు యంత్రము, వాయు చక్రము, (*fight ~ mills*, ఊహామాత్ర శత్రువుపై లేదా సంకటముపై ఈటె విసరు, w. ref. to Don Quixote); *~ pipe*, శరీరములోని శ్వాసనాళము; *~-row*, గాలికి ఎండబెట్టిన గడ్డి, ఓదెలు మొ.వి; *~-sail*, ఓడ క్రింది భాగమునకు గాలి పోవుట కేర్పరచిన కిత్తనార గొట్టము (వాతాయనము); ||*~-screen*, *~*-shield*, (మోటారుకారు డ్రైవరు ముందుండు గాజుపలక); *~-sock*, గాలి దిక్కును చూపుటకై ఓడ స్తంభముపై ఎగురు కిత్తనార గొట్టము లేదా శంకువు; *~-spout*, వానకాళ్ళు లేదా తీవ్రమైన గాలివాన లేదా సుడిగాలి; *~-sucker*, *sucking*, ధ్వని చేయుచు గాలి పీల్చు దుర శ్వాసము(గల గుర్రము); *~-swept*, గాలికి ఆరుబయట ఉన్న; *~*-TIGHT; *~-tunnel*, విమానము మొ. వాని కట్టుబడిపై గాలి ఒత్తిడి యొక్క ప్రభావమును కన్గొనుటకై ఒక నిర్ణీత వేగముతో నమూనా విమానము పై వాయు ప్రవాహము చేయు గొట్టమువంటి పరికరము; *~ ward* a. & n., గాలి వాలున గల (ప్రాంతము), గాలికి వదలి వేయబడిన (ప్రాంతము), (*look to ~ward*; *the ~-ward side*: *get to ~ward of*, వాసననుండి తొలగు, also గాలి వాలున పడు, లేదా fig. లాభము పొందు). *~*LESS a.

wind[2], v.t. **1.** బూర, ఈల మొ. వి ఊది ధ్వని చేయు (*winded* or by confusion w. foll. *wound*). **2.** వాసననుబట్టి ఉనికి కనిపెట్టు (*winded, hounds, deer, ~ the fox, stalkers*; *~ed his tabacco half a mile off*). **3.** శ్వాసించు, వ్యాయామమువలన వేగముగా గాఢముగా శ్వాసించునట్లు చేయు, ఉచ్ఛ్వాస నిశ్వాసములు చేయు, (*winded*; *give horse a gallop to ~ him, am quite ~ed by the climb*; *rested to ~ the horses*).

wind[3], v.i. & t. (*wound*), & n. **1.** గుండ్రముగా వంకరగా వంకరటింకరగా పోవు, మెలికలు తిరుగు, (*path, river, ~s*; *herd ~s o'er the lea*; *creeper ~s round pole*; *~ing staircase*, వలయాకారపు మెట్ల వరుస; *in ~ing*, సత్యదూరముగా, తిరుగుడుగా, తికమకగా); చుట్టుతిరిగిపోవు, నెమ్మది నెమ్మదిగా ప్రవేశించు, (*broow ~s its way*; *wound himself* or *his way into my affections*). **2.** చుట్టచుట్టు, చుట్టగా చుట్టుకొను, కప్పివేయు, కప్పుగానుండు, చుట్టును చుట్టుకొను, కౌగలించు,(*~ cotton or reel, wool into ball*, etc., also with *off* adv. or prep. = విప్పివేయు; *~* person *round* one's *fingers*, ఒకనిపై పూర్తి అధికారమును చెలాయించు; *wound the blanket round him, her arms round the child, the child in her arms*; *~*ING[1]*-sheet*, శవమును కప్పు గుడ్డ; *~ pegtop*, దారము చుట్టును చుట్టు; *serpent ~s itself* or *~s round victim*); గిలక మొ. వాని రూపమున పైకెత్తు, చేదు, లాగు. (*~ ship out of harbour, ore up from mine*), **3.** = *~ up* (గడియారము మొ. వానికి కీ ఇచ్చు). **4.** *~ ship*, ఓడ ముందు వెనుకలు తారుమారు చేయు. **5.** *~ up*, పూర్తిగా చుట్టివేయు (*~ up piece of string*), చుట్టు బిగించు or fig. ఉద్రేకమును, తీవ్రతను, సామర్థ్యమును గట్టిపరచు (*~ up strings on fiddle*; *~*

up clock etc; is ~ing himself up for an effort or *to do it; the administration needs ~ing up,* మందకొడిగా నున్నది; *person is wound up to fury; expectation was wound up to a high pitch*); ముగించు, ముగియు, (*wound up his speech,* or *wound up, by declaring; shot his wife & child & wound up by stabbing himself; ~ up company,* వ్యవహారములు సరిచేసి మూసివేయు; *company ~s up,* వ్యాపారము మానుకొను,దివాలాతీయు. ~ING[1]-up n.); ~ER[1](1, 2) n., ~ingLY[2] adv. 6. n. మార్గమునందు వంపు లేదా మలుపు; గడియారమునకు ఒక చుట్టు కీ, మొ.; *~-up,* ముగింపు, సమాప్తి.

windage, n. వాయుపదార్థము బయటికి పోవుటకు వీలుగా తుపాకి గొట్టముయొక్క గుండుయొక్క వ్యాసముల మధ్యగల వ్యత్యాసము; గుండు మార్గమును మార్చుటలోగల వాయు ప్రభావము(ను గమనించి గురి సరిచేసికొనుట).

windlass, n., & v.t. చక్రము-ఇరుసు సూత్రముపై బరువులను పైకితోడు లేదా పైకెత్తు యంత్రము, see WHEEL-&-AXLE. 2. v.t. ~ తో పైకెత్తు, తోడు.

|| **windlestraw, n.** (నేతలో ఉపయోగించు) ఎండుగడ్డి కాడ.

window, n. 1. గాలి వెలుతురులోనికి వచ్చుటకు వీలుగా, usu. గాజుపలకలకూర్పుతో, గోడలో లేదా ఇంటికప్పులో, ఓడలో, బండి మొ. వానిలో అమర్చిన రంధ్రము, గవాక్షము, కిటికి (*look out of ~* or *the ~; have all* one's *goods in the ~,* పైపైనఉండు; *blank, blind, false, ~,* రంధ్రములేని కిటికీవంటి నిర్మాణము; BOW, WINDOW; BAY[3], CASEMENT, DORMER, FRENCH, LATTICE, ORIEL, SASH[2], ~). 2. ఉత్తరముపై చిరునామా కన్పించుటకై కవరుమీది రంధ్రము. 3. *~-box;* కిటికీ తలుపు చట్రముల జారుడు అర, కిటికీలో పూలమొక్కలు పెంచుటకై పెట్టినపెట్టె; *~-dressing;* దుకాణము కిటికీలలో వ్యాపార వస్తువులను ఆకర్షణీయముగా అమర్చువేర్పు, often fig. గణాంక వివరములు మొ. వానిని చక్కగా నివేదించుట; *~ envelope,* (లోపలి చిరునామా పైకి కన్పించునట్లు రంధ్రము లేదా పారదర్శకమైన భాగముగల కవరు); *~-shopping,* దుకాణములో ప్రదర్శించిన వస్తువులను చూచి సంతృప్తిపడుట(కొనకుండా). (-) ED[2], LESS, aa.

Windsor, n Berks లో ఒక పట్టణము. (*House of ~,* 1917 లో బ్రిటిష్ రాజకుటుంబము పెట్టుకొన్న పేరు; *~ chair,* పిలువంపు వీపు (చేతులు)గల కొయ్యకుర్చీ); *brown ~ soap,* గోధుమరంగు సువాసనసబ్బు; || *~uniform,* ఎర్రని మెడపట్టి ముంజేతి మడతగలిగి, విండ్సర్‌లో రాజకుటుంబమువారు రాజాదరము పొందినవారు, ధరించు నీలిరంగుకోటు.

windly, a. గాలి దెబ్బకు గురి అయ్యెడి (*~y hill-top, plain, situation;* గాలి తీవ్రముగా నున్న (*~y night, weather, crossing*); మాటలు ఎక్కువగాగల, అతిశయోక్తితో కూడిన,వట్టి, (*~y eloquence, logic, speaker*); వాతజన్యమైన, వాతలక్షణములుగల; (arch.) గాలివాటముగల (*on the ~y side of the law,* చట్టమునకు పట్టుపడకుండ); (sl.) భయపడిన. ~iLY adv., ~iNESS n.

wine, n., & v.i. & t. 1. ద్రాక్ష సారాయము (*is a sound ~;* DRY[1] or *sweet,* STILL[1] or *sparkling;* WHITE[1] or *red, ~; green ~,* మొదటి సంవత్సరము లోనిది; *port ~,* పోర్చుగల్ దేశమునందలి ఘాటైన ముదురు ఎరుపురంగు సారాయము; COMET ~; *Adam's ~,* మంచినీళ్ళు; *good ~ needs no* BUSH[1]; *new ~ in old bottles,* ప్రాతపద్ధతులకు లోబడిన బలవత్తరమైన సిద్ధాంతము; *take ~ with,* ప్రమాణముచేయు, చేయించుకొను; SPIRIT *of ~;* TEAR[2]*s of strong ~; over the* WALNUT*s & the ~; ~ whey,* ద్రాక్ష సారాయము తోడుకొన్న పాలు కలిపి చేసిన పానీయము; *in ~,*సారా త్రాగి కైపెక్కిన, మైకములోనున్న), 2. || (విశ్వవిద్యాలయములలో) భోజనాంతరము చేసికొను సారాయి విందు (*~s have gone out of fashion*). 3. కొన్ని పండ్లు మొ. వానినుండి తయారుచేసిన ద్రాక్షసారాయమువంటి పానీయము (*cowslip, currant, gooseberry, orange, palm, ~*). 4. మందు కలిపిన సారాయము (*quinine ~; ~ of opium*). 5. ముదురుఎరుపు రంగు. 6. *~ bag,* సారా పోసికొను తోలు తిత్తి, త్రాగుబోతు; *~ bibber,* అలవాటుగా ఘాటైన సారా త్రాగువాడు, నెమ్మది నెమ్మదిగా పదేపదే త్రాగువాడు, త్రాగుబోతు; *~ bibbing* a. & n.; *~ bottle,* సారా పోసికొను గాజుబుడ్డి, తోలుతిత్తి; *~ bowl,* lit., సారా త్రాగుడు అలవాట్లు మొ.; *~-carriage,* త్రాగుటకు బల్లపైన్నసలువైపులకు జరుపుటకు వీలుగా చక్రములు అమర్చిన సారా పాత్ర; *~-cooler,* మంచుగడ్డలువేసి సారా చల్లబరచుట కుపయోగించు పాత్ర; *~ cup,* as *~ bowl,* || *~ fat,* arch., సారాయము చేయుటకై ద్రాక్షపండ్లనుండి రసము పిండెడి మర; *~ glass,* చషకము, కల్లుముంత, esp. sherry త్రాగుట కుపయోగించు నాలుగు పెద్దచమ్చాల ప్రమాణముగలది, తరచు కొలపాత్రగా (also *~ glassful*),చషకమునిండుగ తీసికొనవలసిన ఔషధము, = నాలుగు పెద్ద చెమ్చాలు; ~-MARC; *~ of Scotland,* విస్కీ; *~-palm,* కల్లుతీయుటకు పనికివచ్చు తాటి ఈత మొ. చెట్టు; *~ press,* ద్రాక్ష పండ్లు పిండి రసముతీసెడి మర; *~ sap,* అమెరికాలో చలికాలపు పంట అయిన ఎర్రని పెద్ద సీమరేగుపండు; *~ skin,* సారాయము పోసికొను మేకతోలు తిత్తి; *~ stone,* సారా పీపాలలో అడుగున పేరుకొన్న మడ్డి, మష్టు; *~-vault,* ద్రాక్షసారాయము నిలువచేయు నేలమాళిగ, చిల్లరగా సారా అమ్మ దుకాణము మొ కూడ. ~LESS, winY[2], aa. 7. vb. సారా త్రాగు; త్రాగించు; often *dine & ~.*

wing, n., & v.t. & i. 1. పక్షి, గబ్బిలము, పురుగు, దేవత, మొ. ఎగురుటకుపయోగించు అవయవ విశేషము, రెక్క; ఎగురజాలని పిట్టలలో పురుగులలో రెక్కవంటి భాగము; విమానము యొక్క రెక్క, (*clip* one's *~s,* రెక్కలు కట్టివేయు, చేష్టలను లేదా ఆశలను లేదా ఖర్చులను అదుపులో పెట్టు; *come on the ~s of the wind,* రెక్కలు కట్టుకొని వచ్చు, వేగముగా వచ్చు; *lend, add, ~s to,* వేగిరము అగునట్లు చేయు, శీఘ్రపరచు; *take under* one's *~,* తన సంరక్షణలోనికి తీసికొను; *his ~s are sprouting* etc., వాని సుగుణములు దివ్యత్వమునకు తక్కువ కాజాలని ఉత్తమ గుణములు; *money takes to itself ~s,* ఎగిరిపోవును, మటుమాయమగును); *high-, low-, mid-~,* aa., చట్రమునకు, ఎగువ, దిగువ, నడమ రెక్కలు అమర్చిన (ఒంటి జంటరెక్కలు గల విమానము). 2. (joc.). చేయి, బాహువు, (గాయపరచుట). 3. భవనము లేదా సేనా వ్యూహము మొ.వానిలో ముందుకు పొడుచు

కొనివచ్చు ప్రత్యేక విభాగము (*the north ~ was added in the 17th century; cavalry were massed on left ~*; నాటక శాల పార్శ్వములు, రంగస్థల పార్శ్వములు, పార్శ్వ యవనికలు); మోటారు బండి మడ్గార్డు. 4. (footb., hockey, etc.). మధ్యభాగమునకు ఒకప్రక్కన ముందున్న ఆటగాడు (also attrib., as *~ three-quarter*). 5. రెండు లేదా అనేక R.A.F. విమానదళముల వ్యూహరచన. 6. pl. R.A.F. మొ. వానిలో విమానచోదకుని పదవిని తెలుపు చిహ్నము. 7. శీఘ్రయానము, రెక్కలు (*on the ~*, ఎగురుచున్న, ప్రయాణించుచున్న, కదలికలోనున్న; *take ~*, ఎగురుట మొదలుపెట్టు). 8. *~-beat*, ఎగురునప్పటి రెక్క ఊపు; *~-case*, కొన్ని పురుగుల రెక్కల మీది రక్షక ఆచ్ఛాదనము; ||*~ commander*, విమానదళాధికారి; *~-covert*, పక్షిరెక్కల మొదటనున్న చిన్నచిన్న ఈకలలో నొకటి; *~-footed*, poet., శీఘ్రగమనముగల; *~-sheath*, = *~-case*; *~-spread*, విప్పినప్పటి రెక్కల అడ్డుకొలత, పక్షివిస్తృతి, విమానము రెక్కల తలము లేదా విస్తీర్ణము; *~-stroke*, = *~-beat*. ~ED², ~LESS, aa., ~LET n. 9. vb. రెక్కలు పెట్టు, ఎగురునట్లు లేదా ఎక్కునట్లు చేయు, పరుగున పంపు, వడిగొలుపు, (*~ arrow with eagle's feathers* or *at the mark; vengeance ~ed the shaft; ~ed words*, బాణముల వలె లక్ష్యము తాకునవి, భావగర్భితములైనవి; *ambition ~s his spirit, fear ~ed his steps; ~ed horse*, పెగాసస్ అను పేరు గల రెక్కల గుర్రము; కవిత్వము; *~ed god*, బుధుడు; *~ed Victory*, రెక్కలు గల విజయలక్ష్మి విగ్రహము). 10. ప్రయాణించు, రెక్కలతో ఎగిరిపోవు (*bird ~s its way, ~s to its mate, ~s the air*). 11. (పక్షిని) రెక్కయందు, (వ్యక్తిని) చేతియందు గాయపరచు.

wink, v.i. & t., & n. 1. కన్నులు మూయుచు తెరచుచుండు, అరగంటితో చూచు, (కన్నులు లేదా కన్ను) మూయు తెరచు, ఆర్పు, కన్ను గొట్టు, (*like ~ing*, sl., అతిత్వరగా లేదా బలముగా); ఒక వ్యక్తికి తన అభిప్రాయమును రహస్యముగా తెలుపుటకై కనుసైగ చేయు, కన్నుగీటు; (కాంతి, నక్షత్రము మొ.) మినుకుమినుకుమను, ఆగిఆగివెలుగు; *~ at* దుర్వినియోగము, అపరాధము మొ. వాని పట్ల కన్నులు మూసికొనియుండు, ఉద్దేశ పూర్వకముగా చూడకుండు, చూసిచూడ నట్లుండు, లాలూచీపడు. 2. n. కళ్లు ఆర్పుట కన్నుగీటుట, కనుసన్న చేయుట, ముఖ్యముగా ఒకదానికి సంకేతముగా (*nod is as good as ~ to blind horse; tip* one *the ~*, sl. సైగచేయు, విషయము తెలుపు; *could not get a ~ of sleep; did not sleep a ~ all night; forty ~s*, కునుకు, కూరుకు).

winkle, n., & v.t. 1. ఆహారముగా పనికి వచ్చు సముద్రపునత్త. 2. v.t. *~out*, (గుల్ల నుండి నత్తను మూదితో తీసినట్టు) బయటకు తీయు, వెలువరించు.

winnow, v.t. (చాలుతప్పు మొ. పోవునట్లు ధాన్యమును) తూర్పారబట్టు, చెరుగు, ఊక మొ. వానిని చెరగివేయు, fan *away*, or *out*, or *from* (chaff etc.), జల్లించు, గాలించు నేము, రాళ్లు గడ్డలు మెరికలు మొ.వి ఏరి వేయు, పరీక్షించు, దేనికది వేరుచేయు, తుక్కు తీసి బాగుచేయు; (poet.) రెక్కలతో విసరు, రెక్కలు టపటపలాడించు. (రోమములు మొ.) నిక్కపొడుచు. ~ER¹, (1, 2) n.

winsome, a. మనోజ్ఞమైన, మనోహరమైన, ఆకర్షకమైన, సరసమైన, దీప్తిమంతమైన (వ్యక్తి, రూపు, నడవడి, నవ్వు మొ. వానికి సంబంధించి). ~ LY² adv., ~ NESS n.

winter, n., & v.i. & t. 1. చలికాలము, డిసెంబరు – ఫిబ్రవరి (astron. సంక్రాంతినుండి వసంత విషువత్తు వరకు); *hard, mild, ~*, ఎక్కువ మంచుపడునట్టి, పడని, (atitrib.) లభించెడి, అలవాటుపడిన, ఆనవాయితీ అయిన చలికాలమునందలి, చలికాలమునకు తట్టుకొని బ్రతుకునట్టి (*~ apple, cough, solstice*, etc.; *~ sleep*, చలికాలపు నిష్క్రియత, యోగసమాధి; *~ quarters*, esp. సైనికుల చలికాలపు విడిది; *~ garden*, గాజు పలకలచే కప్పబడి, లోపల మొక్కలు మొ.వి కలిగి విహారమున కుపయోగించెడి ప్రదేశము). 2. (rhet, poet.). జీవితములో ఒక ఏడు (*a man of 50 ~s*, ఏబది ఏండ్లవాడు). 3. *~-cress*, కూరాకు కొరకు చలికాలములో పెంచబడు ఒక జాతిమొక్క; *~-green*, చలికాలములో సైతము పచ్చగానుండు జాతి మొక్క; *~-lodge* (bot.), చలికాలములో మొక్కయొక్క బీజమును కాపాడు మొగ్గ లేదా దుంప; *~-tide*, (poet.) చలికాలము. ~ LESS, ~LY², aa. 4. vb. (ఒకచో) చలికాలము గడుపు, చలికాలములో మొక్కలను పశువులను పెంచు.

wintr|y, a. శీతకాలోచితమైన ఉష్ణోగ్రత, చలిగాలి మొ. వి కలిగియున్న, చల్లని, చలి గాలితో కూడిన, నిరుత్సాహకరమైన, (*~y weather, day, sun, scene*); ప్రేమ, ఆసక్తి, ఉల్లాసములేని (చిరునవ్వు, అభినందనము మొ.). ~iNESS n.

wipe, v.t. & i., & n. 1. గుడ్డ, కాగితము, చేయి మొ. వానితో రుద్ది ఉపరితలమును శుభ్రముచేయు లేదా తడియార్చు (*~ table, dish, face, hands*, etc., కళ్ళు తుడుచుకొను, కన్నీళ్ళు ఇంకించు, ఏడుపు మాను; ~ one's *eyes*, sl. ఏమరుచు, కన్నుగప్పి లాభము పొందు; *~ out bath* or other hollow utensil); వదలించుకొను, తుడిచివేయు, కడిగివేయు (*~ away* or *~ your tears; ~ up slops; ~ out stain*, or fig. *disgrace, insult*, etc., esp. ప్రతీకారబుద్ధితో); *~ out*, పూర్తిగా ధ్వంసముచేయు, నిర్మూలించు, (*their very name, the whole army, was ~d out*); *~ the floor with* (sl.), (ఒకనికి) అవమానకరమైన ఓటమి కలిగించు లేదా శిక్ష విధించు; (sl.) గురిచూచి తీవ్రమైన దెబ్బ కొట్టు (*~d at me with his stick*). 2. n. తుడుచుట, కడుగుట (*give this plate a ~*); (sl.) తీవ్రమైన దెబ్బ (*fetched* or *took a ~ at him; fetched him a ~*); (sl.) చేరుమాలు.

wire, n., & v.t. & i. 1. గుండ్రని లేదా నలుపలకల లేదా రేకువంటి సన్నని తీగ, కమ్మి, బద్దె లేదా దారము ఆకారములో సాగగొట్టబడిన లోహము (*platinum, silver, copper*, etc., ~; BARB¹*ed*, LIVE¹, ~; *telegraph* etc. *~s; private ~*, ఒక వ్యక్తి సొంత వినియోగమునకై ప్రత్యేకించబడిన తంతి (telegraph) తీగ; *was sent for, sent congratulations, by ~*, తంతిద్వారా; *pull the ~s*, దారములతో తోలుబొమ్మలనాడించు or usu., fig., పరోక్షప్రభావముచే ఒక రాజకీయపక్షమును గాని ఉద్యమమును గాని ఇచ్ఛవచ్చినట్లు ఆడించు). 2. తంతివార్త (*sent me a ~*). 3. *~-cloth, ~ gauze, netting*, సన్నని తీగలతో నేసిన బట్ట; *~-cutter*, తీగలను కత్తిరించు పని

ముట్టు; ~*-dancer*, తీగపై ఆడు నర్తకి; ~ *draw*, లోహమును తీగగా తీయు, (fig.) ఒక వాదము, అంశము, మొ. వానిని) పనిలేనిపనిగా లేదా అతి చాకచక్యముతో సాగదీయు లేదా వానికి వన్నెపెట్టు (esp. in p.p.); ~*-edge*, మొక్కపోయిన వాదర; ~ *entanglement*, శత్రువులు వేగముగా దాడిచేయకుండ నిరోధించుటకై ఏర్పరచిన ముళ్ళతీగ మొ. అవరోధము; ~*-gun*, గొట్టము చుట్టును తీగ చుట్టుట ద్వారా నిర్మించబడినది; ~*-haired*, బిరుసు వెంట్రుకలు గల, మేకుల వంటి వెంట్రుకలు గల (ముఖ్యముగా కుక్కలకు సంబంధించి); ~*-heel*, గుర్రపు కాలి జబ్బు; ~ *puller*, రాజకీయ సూత్రధారుడు, వెనుకనుండి నాటక మాడించువాడు; ~ *rope*, తీగలు పెనవేసి చేసిన త్రాడు; ~*-tapping*, ఇతరుల టెలిఫోను సంభాషణలను రహస్యముగా పొంచి మధ్యలో వినుట; ~*-worm*, వినాశకరమైన క్రిమిజాతి; ~*-wove*, (of paper) = wove (WEAVE). 4. vb. తీగ(ల)తో అమర్చు, బిగించు, మొ.; పూసలుగ్రుచ్చు; తీగతో ఉచ్చువేయు; (electr.) ఇల్లు మొ. వానిలో దీపములకై విద్యుత్పరిపథములను (circuits.) ఏర్పరచు; (croquet) బంతిని దెబ్బను ఆట గానిని లోహవలయముతో అడ్డగించు (chiefly pass.); తంతిచేయు (~ *me the result*; ~*d to him*; *was* ~*ed for*); || (sl.) ~ *in*, తీవ్రముగా పనిచేయు, నిరంతరమైన ప్రయత్నములో తన శక్తినంతయు ఉపయోగించు.

wireless, a., n., & v.i. & t. 1. తీగ(లు)లేని, esp. in ~TELEGRAPHY. 2. నిస్తంత్రీ వార్త; || నిస్తంత్రీవార్తల సేకరించు యంత్రము లేదా ప్రసారము లేదా కార్యక్రమము, రేడియో, (also attrib.). 3. vb. నిస్తంత్రీ వార్తపంపు, నిస్తంత్రీ వార్తా ప్రసార యంత్రముద్వారా సందేశముపంపు, సమాచారము తెలుపు.

wiry, a. తీగతో చేయబడిన (poet.); తీగవలె గట్టిగాను వంగునదిగాను ఉన్న, ధాతుపుష్టి గల, అలుపులేని (వ్యక్తి). ~ILY² adv., ~INESS n.

|| **wis**, v.i. pres. 1st sing. (pseudo-arch.). నాకు బాగాతెలియును (parenth.).

wisdom, n. తెలివి, వివేచనతోకూడి వ్యవహార యోగ్యమైన సమన్వయ శక్తితోకూడిన అనుభవము, జ్ఞానము, (మొక్కై. కలిమి), సూక్ష్మ బుద్ధి, నేర్పు, ప్రపంచజ్ఞానము; నీతి వచనములు (*pour forth* ~; *W*~ *of Solomon*, abbr. *Wisd.*, *W*~ *of Jesus the Son of Sirach or Ecclesiasticus*, బైబిల్‌లోని ప్రక్షిప్త భాగములు); ~*-tooth*, 20 ఏండ్లు దాటిన తరువాత దౌడలోపల ఇరువైపుల మొలుచు చివరి దంతము, జ్ఞానదంతము (*cut* one's ~*-teeth*, వివేకముపొందు, స్వయముగా వివేచన చేయగల వయసువచ్చిన వాడగు).

wise¹, a., & v.t. & i. 1. న్యాయసమన్వితమైన అనుభవముతో జ్ఞానముతోకూడిన (వ్యక్తి; పని, పద్ధతి, మాట, అభిప్రాయము మొ.), సూక్ష్మబుద్ధిగల, నేర్పుగల, ఇంగితజ్ఞత గల, వివేచనగల; జ్ఞానముగల (~ *after the event*, ముందుగా తెలిసికొనలేని, ఒక సంఘటన అనంతరము తెలివి తెచ్చుకొనిన, పశ్చిమ బుద్ధిగల; *came away none the* ~*r* or *as* ~ *as he went*, క్రొత్తగాఏమియుతెలిసికొని; *where ignorance is bliss 'tis folly to be* ~); || (arch.) మహిమలుగల, దివ్యజ్ఞానము గల (~*man*, మంత్రగాడు; || ~*woman*, మంత్రగత్తె; ఎరుకసాని, మంత్రసాని); తెలివి తేటలను సూచించునట్టి, దైవవాక్కువలె నుండెడి, (*with a* ~ *shake of the head*; ~ *saw*, సామెత); *(sl.) *be* or *get* ~ *to*, తెలిసియుండు, తెలిసికొను; *(sl.) *put* one ~ (*to*), ఒకనికి విషయముచెప్పు, విశదపరచు; *(sl.) ~*crack*, ఛలోక్తి (~*-crack* v.i.). 2. vb. *~ *up*, (sl.), తెలిసికొను, తెలియజెప్పు. ~LY² adv.

wise², n. మార్గము,పద్ధతి,వైఖరి (*in solemn* etc., ~, arch.; esp. *in some, no, any,* ~, *on this* ~).

-wise, suf. = prec. forming advv. of manner as in *clock* ~, గడియారపు ముల్లు తిరుగు పద్ధతిలో, ఎడమనుండి కుడికి; *cross* ~, అడ్డముగా; *length* ~, పొడవుగా, పొడవునుబట్టి; *no* ~, ఏవిధముగా కాని.

wiseacre, n. పండితమ్మన్యుడు, అల్పబుద్ధి. [MDu.]

wish, v.t. & i., & n. 1. కోరుకొను, ఆశించు, (*that*-clause with *that* usu. omitted, or obj. & compl.; ~ *I had never been born, were* or *was a bird, may live to see it*; ~ *you would be quiet*; *it is to be* ~*ed that*, వాంఛనీయము; *I* ~ *it may not prove*, అవునేమో అని భయము; *could not* ~ *it better*; ~ *oneself dead, home, at home*, etc.; ~ person *happy, away*; ~ one *at the devil* or *further*, అతడు దూరముగా ఉండవలెనని కోరుకొను). 2. ఉద్దేశించు, జరుగవలెనని కోరు (*to* do, person or thing *to* do, person or thing *-ed*, or rarely with simple obj. esp. pronoun; *I* ~ *to go, you to do it, it finished* or *to be finished*; *what do you* ~?; *they say they* ~ *peace, an interview*). 3. (శుభాశుభములు) ఆకాంక్షించు (~*es me well, well to all men,* ~*es nobody ill*). (-)~ER¹ n. 4. ఎదుటివానికి అనుకూలముగా లేదా ప్రతికూలముగా (సంతోషము, అదృష్టము, హాయిగా ప్రయాణము, దుఃఖము మొ. కలుగవలెనని) ఆశించునట్లు చెప్పు (ind. obj. or *to*; *I* ~ *you joy,* ~ *success to each & all*); ~ person *joy of*, (iron.) వాడు ఆనందించునని ఆశించు; కోరిక వెల్లడించు (*has nothing left to* ~ *for*; *would not* ~ *for anything better*); (colloq.) ఒకనిపైన వేయు, ఆరోపించు. 5. ~*(ing)-bone*, కోడి యొక్క జత్రుదేశమందలి పంగలెముక (రెండువైపుల ఇద్దరుపట్టి లాగినప్పుడు అది విరిగి పెద్దముక్క ఎవనిచేతిలోనికి వచ్చునో వానికి అద్భుతముగా అభీష్టసిద్ధి కల్గించునది); ~*ing-cap*, ధరించిన వానికిఅభీష్టసిద్ధికల్గించునట్టిఅద్భుతమైనటోపీ. 6. n. కోరిక, ఆశ, ప్రార్థన, అభిలాష (తెలుపుట), (*the* ~ *is father to the thought*, అది నిజముగానే యుండవలెనన్న కోరికచే మనము దానిని నిజముగానున్నట్లే విశ్వసింతుము; *if* ~*es were horses beggars might ride*; *has a great* ~ *to go to sea*; ~FUL a., చేయు కోరికగల (~*ful thinking*, వాస్తవములపై గాక ఆశలపై ఆధారపడిన నమ్మకము); *good* ~*es*, మరొకరి సుఖసంతోషాదులను గూర్చిన ఆకాంక్షలు, శుభాకాంక్షలు; *cannot grant your* ~; *he disregarded* or *disobeyed my* ~*es*); వాంఛితార్థము (*have got my* ~).

wish-wash, n. నిస్సారమైన పానీయము లేదా ప్రసంగము.

wishy-washy, a. పల్చని, నీళ్ళ (చారు, టీ, మొ.), నిస్సారమైన (ప్రసంగము).

wisp, n. 1. గడ్డి మొ. వాని చిన్న కట్ట లేదా చుట్ట. 2. ఉల్లంపిట్టల గుంపు.

wist. See WIT[1].

Wistaria, -ter-, n. లేత ఊదారంగు పూలు పూయు ఒకజాతి తీగ.

wistful, a. తీరని అస్పష్టమైన కోరికగల, అట్టి కోరికను ప్రకటించు (వ్యక్తి లేదా సాధారణముగా కన్నులు, చూపు, గొంతు, వైఖరి మొ.). ~LY[2] adv.. ~NESS n.

wit[1], v.t. & i. (arch.; pres. *I, he, wot, thou wottest*; past *wist*; inf. *wit*: part. *~ting*; other parts not used). తెలియు, ఎరుగు (*God wot,* దేవుడెరుగును: *I wot,* నాకు బాగాతెలియును);*to,~*అనగా,చెప్పవలెనన్న; *~ting,* తెలిసి చేసిన లేదా బుద్ధిపూర్వకమైన. ~tingLY[2] adv.

wit[2], n. 1. (Sing or pl.) తెలివి, అవగాహన, (*has not the ~, the ~s, ~ enough, to see, remedy is past the ~ of man to devise*; *out of* one's *~s,* మతిచెడిన, మతిభ్రమ చెందిన, ఉన్మత్తమైన; *has his ~s about him,* పరిశీలన దృష్టితో నున్న, చురుకైన బుద్ధి గల; *has quick, slow,* etc., *~s, a nimble ~*; (-)~tED[2] a.; *at* one's *~'s end,* ఏమియు తోచక; *live by* one's *~s,* తెలివితేటలతో బ్రతుకుతెరువు చూచుకొను; *the five ~s,* arch., జ్ఞానేంద్రియములు లేదా మనస్సు). ~LESS a., ~lessLY[2] adv., ~lessNESS n. 2. అంతకు పూర్వము అతకని భావములను లేదా మాటలను అనుకోనిరీతిగా అతుకుట లేదా అన్వయాకరించుట(చే హఠాత్తుగా మనో వికాసము కలిగించు శక్తి), చమత్కారము, చమత్కరించు శక్తి (*possessed of both ~s* & HUMOUR; *pages sparkling with ~*). ~tY[2] a., ~tILY[2] adv., ~tINESS n.

wit[3], n. వివేకి, తెలివిగలవాడు (arch.); చతురుడు (see prec.), చమత్కారముగా మాట్లాడువాడు. ~LING[1](2) n.

witch, n., & v.t. 1. మంత్రగత్తె, మాంత్రికురాలు, (now rarely) మంత్రగాడు, మాంత్రికుడు (*white ~,* ఇతరులకు మేలుగూర్చెడి పనులకు మాత్రమే మంత్రశక్తుల నుపయోగించునట్టి; *~es'* SABBATH), (fig.) మోహిని, మరులుకొల్పెడి స్త్రీ; వికారా కారముగల వృద్ధురాలు; (local) [illegible] బిల్ల పరవ్వు చేప. 2. *~ craft,* మంత్రవిద్య, దాని ప్రయోగము; *~-doctor,* = MEDICINE[1]-*man*; *~-hunt,* (fig.) సంశయించబడిన కమ్యూనిస్టులు, గూఢచారులు, మొ. వారి కొరకు గాలింపు; *~-meal,* CLUB[1]-*moss* యొక్క పుప్పొడి. 2. v.t. మోహపరచు, వశీకరించుకొను (*the ~ing time of night,* Ham. III. ii. 406, మంత్రగత్తెలు సంచరించు వేళ, అర్ధరాత్రి), esp. fig., ఆకర్షించు, మంత్రముగ్ధులను చేయు. ~ERY (4,5) n., ~ING[2] a., ~ingLY[2] adv.

witch-. See WYCH-.

witenagemot, n. (hist.). ఆంగ్లో సాక్సన్ జాతీయ సభ లేదా పార్లమెంటు.

with, prep. 1. ఎదురుగా, వ్యతిరేకముగా, (*fight, quarrel, struggle, dispute, argue, compete, vie, ~*). 2. తోడ, కలిసి, తోకూడ, (*come, go, walk, eat; live, spend the day, mix* t. & i., *meet, ~; king is expected ~* or *together ~ queen & court; numbered ~ the transgressors; compare ~; have nothing to do ~; deal ~; ~ God,* చచ్చి స్వర్గములో నున్న; *have ~ you,* arch., నీ సవాలుకు నేను సిద్ధము; *done ~ you*). 3. అనుకూలముగా (*I feel, think, sympathize, ~ you*; also with neg. wds in opp. sense, as *I disagree ~ you; he that is not ~ me is against me; vote ~ the Liberals; blue does not go ~ green; one ~,* అందరితోపాటు). 4. కలిగియున్న, వహించియున్న, పొందబడియున్న, ఉపలక్షితమైన, (*vase ~ handles, man ~ sinister expression; walking ~ a gun; went out ~ no hat on; ~ child* or *young,* కడుపుతోనున్న). 5. రక్షణలో లేదా అధీనములో లేదా అధికారములో కలిగియున్న (*have no money ~ me; leave child, parcel, ~ nurse, porter; it rests ~ you to decide; the deal, decanter, next move, is ~ you*). 6. ఒక పనిముట్టు లేదా సాధనము యొక్క సహాయముతో (*cut it ~ a knife; have no pen to write ~; walks ~ a crutch; damn ~ faint praise*). 7. ఒక వస్తువు యొక్క సంకలనముతో, సంభారముతో, సంపాదనతో, అనుభవముతో (*fill it, overflowing, ~ water; laden ~ baggage; blessed ~ beauty; adorn ~ frescoes*). 8. అదే విధముగా, అదేదిక్కున, అదేస్థాయిలో, అదే సమయమున (*changes ~ the seasons; varies directly or inversely, increases ~; rise ~ the sun; ~ that,* దానిమీద, యాగపద్యముగా, అదేసమయమున; *begin ~,* దానితో ప్రారంభించు). 9. ఒకదాని వలన, (*trembles ~ fear; is down ~ fever; stiff, silent, ~ cold, shame*). 10. అనుకూలములైన అననుకూలములైన పరిస్థితులలో ఒకానొక లక్షణమును వెల్లడించుచు, వెల్లడించునట్లు, (*heard it ~ calmness; fought ~ courage, won ~ ease, difficulty, a good deal to spare; shot well ~ a good, wretched, light*). 11. ఒకదానిని గురించి, ఒకదానికి సంబంధించి, ఒక రంగములో, ఒకరి మనస్సులో లేదా దృష్టిలో, (*be patient ~ him; bear, do,* or *put up, ~,* సహించు, చనవిచ్చు; *my dealings ~ the natives; what do you want ~ me?, away, down, up, to the devil,* etc., *~ him,* వానిని దూరముగా తీసికొనిపో లేదా పంపు లేదా ఉంచు, వాడు వెళ్ళిపోవచ్చు మొ.; *can do anything, nothing, ~ him,* వానిని ఏ విధముగానైనను నడపవచ్చును, ఉపయోగించుకోవచ్చును; ఏవిధముగాను నడపలేము, వినియోగించుకోలేము; *~ God all things are possible; is it well ~ thee?; it is holiday time ~ us; the first object ~ him is; has great influence ~ the House*). 12. ఒకదానినుండి వేరుపడునట్లు (*part, break, dispense, ~*). 13. ఉన్నప్పటికి (*~ all his learning, he is the simplest of men; ~ many admirable qualities, the best of intentions, he failed completely*).

withal, adv. & prep. (arch.). 1. దానితో, దానితోపాటు, ఇంక, మరి, అప్పుడే. 2. prep. (always after its expressed or omitted obj.). తో (*what shall he fill his belly ~?*).

withdraw, v.t. & i. ప్రక్కకు లేదా వెనుకకు లాగు (*~ curtain,* one's *hand*); (పిల్లవానిని బడిలోనుండి, సాహెబులను వాడుకలోనుండి, గుర్రమును పందెమునుండి, సైన్యమును ఒక స్థానమునుండి, అభిమానము మొ. వానిని

ఒక వ్యక్తినుండి) తీసివేయు, తొలగించు; (వాగ్దానము, ప్రకటన) ఉపసంహరించు; (*cries of* '~', సభామర్యాద తప్పి వక్త మాట్లాడిన మాటను ఉపసంహరించవలసినదిగా సాధికారముగా అడుగు); సమక్షమునుండి స్థలమునుండి నిష్క్రమించు. ఆవలకు పోవు; ||~*ing-room* (arch.), DRAWING-ROOM. ~AL(2) n.

withe, withy, n. (pl. *-thes* or *-ths*). గట్టిగానుండి వంగుచు కట్టలుకట్టుట మొ. వానికి ఉపయోగించు ప్రేము వంటి (esp. willow) చెట్టు చువ్వ.

wither, v.t. & i. వాడిపోవునట్లు చేయు, వాడిపోవు, (often *up*); శక్తి, చేవ, లావణ్యము, ప్రాధాన్యము కోల్పోవు, కోల్పోవు (often *away*); కృశించు, క్షీణించు, నశించు, (*has a ~ed arm; flowers & beauty ~; age cannot ~ her; the individual ~s*, ప్రాధాన్యము కోల్పోవును); తిరస్కారము మొ. వానిచే చిన్నబుచ్చు, పాడుచేయు, చెరచు, నాశనముచేయు (~ one *with a look*, usu. joc.), ~ING[2] a., ~ingLY[2] adv.

withers, n. pl. గుర్రము భుజాస్థుల నడిమి ఎత్తైన భాగము (*my ~ are unwrung*, అపవాదులు మొ.వి నాకు అంటవు).

|| **withershins, widder-,** adv. (Sc.). వామావర్తముగా, అపసవ్యముగా, పశ్చిమాభిముఖముగా (దురదృష్టమని తలంపు), గడియారపు ముల్లు తిరుగు దిక్కునకు ఎదురుగా. [MLG]

withhold, v.t. (*-held*). ఆచరణలో పెట్టకుండ ఆపు, బిగబట్టు, ఉపసంహరించు, (~ one's *hand*, arch for *hold*, చర్య తీసికొనకుండు; ~ one's *consent, support, the light of* one's *countenance*, etc.).

within, adv., n., & prep. 1. లోపల, లోపలికి, ఇంటిలో, లోగా, (chiefly arch.: *clean ~ & without; go ~*, గది లేదా ఇంటిలోనికి; *stay ~*, ఇల్లువిడిచి పోకుండు; *is Mr. Jones ~?*, ఇంటిలో నున్నాడా?; *beauty without & foulness ~; make me pure ~*, ఆత్మలో; *Bishopsgate ~*, గోడల మధ్య). 2. n. లోపలిభాగము (*as seen from ~*). 3. prep. లోపలికి, లోపల, లో భాగములో, ఆవృతమై, (*~ doors*, ఇంటిలో, ఇంటిలోనికి; *safe ~ the walls*; WHEEL[1]*s ~ wheels*); ఇవతల, అతిదూరముకాని, అతిక్రమించని, దాటిపోకుండునట్లు, లోబడి, (*live, keep, ~* one's *income; ~ the meaning of the Act* etc., అది వర్తించినంతలో; *immortality ~ the law*, చట్టవిరుద్ధముకాని; *keep it ~ bounds; a task well ~ his powers; running ~ himself*, పూర్తి శక్తి వినియోగించకుండ; *is true ~ limits*); అతిదూరముకాని, అందుబాటులో నున్న,మరియు ఎక్కువదూరముకాని (*of* with sense *from*, or abs.), (*is ~ reach, sight, call*, అందుబాటులో, చూపు మేరలో, పిలుపుఅందు దూరములో; often *of*, as *~ sight of port; is ~ three miles of a station; was ~ an ace of destruction*); అంతకు మించని కాలములో, మొదలుపెట్టినప్పటినుండి అంతకాలము కాకముందు, (*of* with sense *from*, or abs.; *shall have it ~ an hour; ~ a year of his death, ~ a year, all was changed; have seen him ~ these three days*).

without, adv., n., prep., & conj. 1. బయట, బయటికి, ఇంటివెలుపల, పైన, (chiefly arch.; *white within & ~; stands disconsolate ~*, ఇంటి బయట మొ.; *listening to the wind ~*). 2. n. బయటి భాగము, బయటి ఆధారములు, (*as seen from ~; the suggestion came from ~*). 3. prep. బయట (arch.; *met us ~ the gates; negotiations within & ~ the House; is ~ the pale of civilization; things ~ us*, మనకంటె భిన్నమైన సర్వము); కలిగియుండని, కలిసియుండని, ఎవ్వరితో లేని, లేకున్న, కొరవడియున్న, లేని, ఒకదానినుండి విడిగానున్న, ఒకదానినుండి స్వాతంత్ర్యముతోనున్న, తలచని, చూపని, ఒకని పరోక్షమును ఒకని పరోక్షతతో, తక్కువ,(*came ~ a hat; a rose ~ a thorn; am ~ friends* or *money; did it ~ difficulty* or *being discovered; act ~ hesitation; cannot live ~ her, go away ~ thanking you; is absolutely ~ fear, anxiety? cannot make an* OMELETTE *~ breaking eggs; ~ health happiness is impossible; do, go, ~*, వదలివేయు, పరిహరించు; COLD ~; *~ doubt* నిస్సందేహముగా, నిశ్చయముగా; ~ FAIL[1], PREJUDICE, RESERVE[2]; *~ end*, అనంతము, శాశ్వతము; *goes ~ saying*, చెప్పకయే తెలియు, అందరికు తెలిసినది, స్పష్టము). 4. conj. (arch., vulg.). అయినగాని, కానిచో.

withstand, v.t. & i. (*-stood*). ఒక వ్యక్తిని శక్తిని కష్టమును మొ. వానిని ప్రతిఘటించు, ఎదుర్కొను; వ్యతిరేకించు (poet.).

withy. See WITHE.

witness, n., & v.t. & i. 1. సాక్ష్యము, నిదర్శనము (*bear ~ to* or *of*, ఒక విషయమున తాను నమ్మినది చెప్పు, నిరూపితములు కాగల వాస్తవములు చెప్పు (*my ~ is not true*; arch.), ధ్రువపరచుట (*stands there in ~ of the event: call to ~*, ధ్రువీకరింపగోరు); రుజువుకు పనికివచ్చు వస్తువు లేదా వ్యక్తి (*is a living ~ to my clemency*); (also EYE-~), కంటితో చూచినవాడు, ప్రక్కనున్నవాడు, సంఘటన జరిగినప్పుడు అక్కడనున్నవాడు, న్యాయస్థానములో గాని న్యాయసంబంధమైన అవసరమునకుగాని ప్రమాణపూర్వకముగాసాక్ష్యము చెప్పువాడు (~ often used for *the* ~); ఏదైనా పత్రము మీది ఒకరి సంతకము సరియైనదే అని ధ్రువపరచుచు తన సంతకము చేయువాడు; ||*~-box*, **~stand*, కోర్టులో సాక్షులు నిలబడు బోను. 2. vb. సాక్ష్యముగా చెప్పు (noun, *that*, etc.; arch.); సాక్ష్యమిచ్చు (usu. *against, for, to*; ~ or *as ~ my poverty*, నా పేదరికమే సాక్షి); సాక్షిగానుండు (arch.; *~ Heaven!*, స్వర్గమునే సాక్షిగా ఆహ్వానించుట); సూచించు, నిదర్శనముగా నుపయోగించు, (*a deathly pallor ~ed his agitation*); చూచు, సాక్షిమాత్రుడుగానుండు, (ఒక పత్రము, సంతకము మొ.వానిని) ధ్రువపరచువాడుగానుండు.

witticism, n. ఛలోక్తి, వేళాకోళపుమాట, ఎత్తిపొడుపు, (usu. in disparaging sense).

wittingly. See WIT[1].

|| **wittol,** n. (arch.). భార్య వ్యభిచరించుట తెలిసియు తెలియనట్లుండువాడు, భార్య వ్యభిచరించుటకు సమ్మతించినవాడు.

wive, v.t. & i. (now rare). పిల్లనిచ్చి పెళ్లిచేయు, పిల్లను చేసికొను.

wivern, wyv-, n. (her.). గండభేరుండము.

wives. See WIFE.

wizard, n. & a. 1. మాంత్రికుడు, ఇంద్రజాలి

కుడు, భూతమైద్యుడు; మహిమలు చూపువాడు; గాండీవాడు. 2. adj. (sl.). అద్భుతమైన. ~RY(4,5) n.

wizened, wizen, weazen, a. కుష్కించిన, వడలిన (వ్యక్తి లేదా ముఖము లేదా ఆకారము).

wizier. See VIZIR.

wo, whoa, int. ఆగుఆగు! (అని గుర్రము నుద్దేశించి అను మాట). GEE-*wo,wo-back.* int.

woad, n., & v.t. 1. నీలిరంగునిచ్చు నీలిచెట్టు వంటి ఒక చెట్టు. 2. v.t. నీలిరంగు వేయు.

wobble, wabble, v.i., & n. 1. (బొంగరము మొ.వి) అటునిటు ఊగుచు తిరుగు, ఊగు; (వ్యక్తి, బాణము, మొ వి) నిలుకడలేకుండ పోవు; అటునిటు ఊగులాడు, ప్రక్కకుతిరుగు, దారితప్పు, తూలు; (fig.) ఒక నిశ్చయము లేక ఊగులాడు, నిలుకడ లేకుండు, అసంగతముగా ప్రవర్తించు, ఒకే పద్ధతి లేకుండు; wobblER[1] n.; (గొంతు లేదా ధ్వని) వణకు, కంపించు. 2. n. ఊగులాట, ఊసులాట; కంపనము, దిక్కునందలి లేదా విధానము నందలి మార్పు, తూలుడు. [LG]

‖ **wodge,** n. (colloq.). (చెక్క, రొట్టె, జున్ను, మొ.వాని) దళసరి ముక్క. [alt.f. WEDGE]

woe, n. (chiefly poet or joc.). ఆపద, బాధ, తీవ్రమైన దుఃఖము, వ్యథ, (*weal &* ~, అదృష్ట దురదృష్టములు; ~ *is me,* అయ్యో!; ~ *be to,* శపించుట; ~WORTH[2] *the day*); (pl.) ఆపదలు, ఇబ్బందులు; ~*begone,* దుఃఖములో మునిగిన, శోకగ్రస్తమైన. ~FUL a., ~*ful*LY[2] adv., (often joc., as ~*ful ignorance,* ~*fully disappointed*).

wog, n. (sl.). మధ్యప్రాచ్య (ముఖ్యముగా ఈజిప్టు) దేశీయుడు.

woke. See WAKE[1].

wold, n. సాగుచేయని బయలుప్రదేశము, బీడు, కొండ.

wolf, n. (pl. -*ves*), & v.t. తోడేలు (*cry* ~ *too often,* నిజమైన ఆపదనుకూడ గుర్తించకుండునట్లుగా లేనిపోని ఆపదలు వచ్చినట్లు ఆందోళనపెట్టు; *have, hold,* ~ *by the ears,* సంశయాస్పద స్థితిలోనుండు; *keep* ~ *from door,* నిరాహార పరిస్థితిని తొలగించు; ~ *in sheep's clothing,* మేకవన్నె పులి, మోసగాడు). 2. తిండిపోతు, ఆశపోతు. ~ISH[1] a., ~ishLY[2] adv., ~ishNESS n. 3. (mus.). శ్రుతికటువైన స్వరము, అపశ్రుతి. 4. ~-*cub,* తోడేలు పిల్ల, ‖ జూనియర్ బాయ్‌స్కౌట్; ~-*dog,* తోడేళ్ళనుండి గొర్రెలను కాపాడుటకై ఉంచబడిన ఒక జాతి కుక్క, also కుక్క-తోడేళ్ళ సంకరజాతి; ~-*fish,* మిక్కిలి తిండిపోతైన ఒక జాతి పెద్దచేప; ~-*hound,* రష్యన్‌జాతి కుక్క, ఆల్సేషియన్ కుక్క; ~'*s bane,* వసనాభి, ఒక విషమూలిక; ~'*s-claws,* -*foot,* ఒక జాతిచెట్టు; ‖ ~'*s -fist,* ఒక జాతిచెట్టు; మొ.; ~ *skin,* తోడేలు తోలు(తో చేసిన ఆస్తరణము, దుప్పటి, మొ.); ~'*s -milk,* ఆకుజెముడు జాతిచెట్టు; ~ *spider,* పెద్దజాతి సాలీడు, వలపన్ని పురుగులను పట్టుటయేకాక వెంటపడి వేటాడుజాతి సాలెపురుగు; ~-*tooth,* గుర్రముయొక్క అదనపు అగ్రచర్వణక దంతము; ~-*whistle* స్త్రీ యందలి ఆసక్తితో ఆమె నాకర్షించుటకై పురుషుడు వేయు ఈల. 5. v.t. కక్కుర్తిగా తిను, మ్రింగు (freq. *down*).

wolfram, n. (Also ~*ite*) టంగ్‌స్టన్ (tungsten) ముడి ఖనిజము, రాయి; ఇనుప, మాంగనీసు ముడి ఖనిజము, రాయి; (now usu. for) tungsten. [G]

wolverene, -ine, n. అమెరికాలోని మాంసాహారియైన ఒకరకపు క్షీరదజంతువు; దీనినే GLUTTON అనియు *carcajou* అనియు అందురు.

wolves. See WOLF.

woman, n. (pl. *women*), & v.t.1. స్త్రీ (*every* ~ *is to him a lady*; ~'*s* or *women's rights,* స్త్రీకి కూడ పురుషునితో సమానముగా కావలెనని చట్టబద్ధమైన హక్కు లేదా స్థానము; *there's a* ~ *in it,* క్లిష్టమైన పురుషుని ప్రవర్తనముగూర్చి చెప్పునప్పుడు; ~ *with a past,* గత జీవితములో అపనింద పొందిన; ~ *of the world,* లోకజ్ఞానము గలది, మోటుది, అమాయకురాలు కానిది; *play the* ~, ఏడ్చు లేదా భయమునటించు; *make an honest* ~ *of,* వలలో వేసుకున్న తరువాత పెండ్లాడు; *tied to* ~'*s apron-strings,* కొంగుపట్టుకొని తిరుగు, పసిపిల్లవాని వలె స్త్రీ అధీనములోనుండు; *single* ~, అవివాహిత; the SCARLET ~; WISE[1] ~). 2. (Without article) మామూలుస్త్రీ, స్త్రీజాతి, ఏస్త్రీ అయినను, (*how does* ~ *differ from man*?; *man born of* ~, మర్త్యుడు; *is an excellent thing in* ~; ~'*s wit,* సహజమైన బుద్ధివిశేషము, ఉపాయము; ~'*s* REASON[1]; *O W*~, సంబోధనలో). 3. రాణి మొ.వారి దాసి, చెలికత్తె, (arch.; *sent one of her women to ask*). 4. ఆడంగి లక్షణములు గల పురుషుడు (*is a* ~ *in tenderness; the old women in the Cabinet, all the old women of both sexes*). 5. స్త్రీ స్వాభావికములైన ఆవేశములు (*all the* ~ *in her rose in rebellion; stirred the* ~ *in him; has much of the* ~ *in his composition*). 6. attrib. ఆడు (~ *doctor, friend, counsellor, councillor;* ~ *suffrage,* స్త్రీల వోటు హక్కు). 7. (As suf.; chiefly in terms correl. to compounds in -*man*) ఒక ప్రాంతమునకు చెందిన, ఒక పని చేయు, ఒక పనియందు నేర్పు గల స్త్రీ (*country* ~, *shop* ~, *horse* ~, *church* ~, *chair* ~, *ferry* ~, *apple* ~ *needle* ~, etc., also by close comb. with adj. as *gentle* ~). 8. ~-*hater,* స్త్రీ ద్వేషి; ~ *kind,* స్త్రీజనము (one's ~ *kind, womenkind,* ఒకని కుటుంబము లోని స్త్రీజనము); *womenfolk,* స్త్రీజనము, ఒకని కుటుంబమునందలి స్త్రీజనము. ~HOOD n. (= యౌవనవతి అగుట, స్త్రీ సంబంధి సహజాతములు, స్త్రీజనము), ~LESS, ~LIKE, aa. 9. v.t. స్త్రీ వలె ప్రవర్తించునట్లు చేయు, ఏడ్పించు మొ.; 'woman', 'my good woman' etc. అని పిలుచు, (ఉత్తమ స్త్రీని గురించినట్లుగా కాక) మామూలు స్త్రీని గురించినట్లుగా మాట్లాడు.

womanish, a. స్త్రీలవలె లేదా స్త్రీసహజము లైన రీతులు మొ. వానివలె నుండెడి (పురుషుడు, అతని చిత్తవృత్తులు, నడవడి, చూపులు మొ. usu. derog.), ఆడంగి లక్షణములుగల. ~LY[2] adv., ~NESS n.

womanize, -ise, v.t. & i. ఆడంగిగాచేయు; (పురుషులు) వ్యభిచరించు.

womanly, a. స్త్రీ యోగ్యములైన లక్షణములుగల (స్త్రీ, ఆమె చిత్తవృత్తులు, నడవడి మొ. వానికి సంబంధించి), మగలక్షణములు గాని పిల్ల లక్షణములుగాని లేని, (*a truly* ~*y woman;* ~*y modesty, compassion, tact,* etc.). ~INESS n.

womb, n. గర్భకోశము, గర్భాశయము, జన్మ

స్థానము, (*falling of the* ~, PROLAPSUS; *fruit of the* ~, బిడ్డలు; also fig., as *in the ~ of time*, భావికాలగర్భమున, ముందు జరుగనున్న సంఘటనలు మొ.).

wombat, n. పిల్లలను తన శరీరమందలి తిత్తిలో పెట్టుకొని తిరుగు (ఆస్ట్రేలియాలోని చిన్న ఎలుగుబంటివంటి) ఒక జంతువు, వాంబట్.

women. See WOMAN.

won. See WIN.

wonder[1], n. అద్భుతము, ఆశ్చర్యము, వింతయైన లేదా అసాధారణమైన వస్తువు లేదా నమూనా లేదా పని లేదా సంఘటన, (*signs & ~s*, అద్భుతములు; *work ~s*, అద్భుతములు చేయు, అద్భుతముగా విజయము సాధించు; ~-workER[1] n.; *the child is a* ~, వయస్సుకు మించిన గొప్ప తెలివితేటలు గల మొ.; *did ~s*, అసాధారణమైన విజయము సాధించెను; *seven ~s of the world*, ప్రపంచమునందలి ఏడు అద్భుతములని పూర్వము పేర్కొనబడిన దృశ్యములు; *a ninedays'* ~, తాత్కాలికముగా ఆసక్తి గొలుపు సంఘటన; *for a* ~, esp. అద్భుతముగా, అరుదుగా, as *you are punctual for a* ~; *what ~, it is no ~, no ~*, ఆశ్చర్యపడవలసినది కాదు, ఆశ్చర్యమేమీ లేదు, అనుకొన్న విషయమే; *he refused, & no* ~; *is a ~ of delicate workmanship*). 2. అనుకొన్నదానిని గాని అనుభవమునుగాని మించిన లేదా ఇట్టిదని చెప్పుటకు సాధ్యము కాని సంఘటనవలన కలుగు భావోద్రేకము, అభిమానముతో లేదా ఆసక్తితో లేదా దిగ్భ్రమతో కూడిన ఆశ్చర్యము, (*were filled with* ~; *looked at him in silent* or *open-mouthed* ~). 3. ~ *land*, విచిత్ర ప్రపంచము, గంధర్వలోకము, అత్యంత సారవంతమైన దేశము మొ.; ~-*struck*, -*stricken*, ఆశ్చర్యభరితమైన, ఆశ్చర్యచకితమైన, నివ్వెరపడిన.

wonder[2], v.i. & t. ఆశ్చర్యమునొందు; ఆశ్చర్యపడు, (usu. *at*, rarely *to* see etc., or abs.; *shall never cease to ~ at it*; *can you ~ at it?*; *I ~ at you* to child etc., నీ నడవడికి నివ్వెరపడినాను; ~*ed to hear your voice, the kind of person that never ~s*; ~ingLY adv., ~MENT n.; తెలిసికొనుటకు వింతచెందు *that* (*that* usu. omitted: *I ~ he didn't kill you*); తెలిసికొనవలెనని ఆత్రపడు, కోరు (~ *why pain exists, who invented gas-lamps, what the time is, how to proceed*, etc.).

wonderful, a. అద్భుతమైన, ఆశ్చర్యకరమైన, ఊహాతీతమైన, వింతయైన, అభినందనీయమైన. ~LY[2] adv.

wondrous, a. & adv. (poet., rhet.). 1. ఆశ్చర్యకరమైన. ~LY[2] adv., ~NESS n. 2. adv. (qualifying adjj. only). ఆశ్చర్యకరముగా (~*kind* etc.).

|| **wonky**, a. (sl.). కంపించెడి, నీళ్లుకారిపోయెడి, నమ్మదగని.

wont[1], pred. a. అలవాటుపడిన (usu. after *is, was, are*, etc.; *as he was ~ to say*).

wont[2], v. aux. (poet.; pres. ind., ~, ~*est*, ~*s* or ~, pl. ~; past ind., ~, ~*est*, ~, pl. ~, or ~*ed* for ~). అలవాటు పడియుండు (usu. *to* do).

wont[3], n. ఒక వ్యక్తికి ఆచారమైనది, అలవాటైనది (*use & ~*, స్థిరమైన ఆచారము; *according to his ~: it is my ~ to*).

won't. See WILL[1].

wonted, attrib. a. ఒక వ్యక్తికి అలవాటైనది, (rarely) మామూలైన, (*heard me with his ~ courtesy; met with the ~ obstacles*).

woo, v.t. (rhet.). పెండ్లాడగోరు, ప్రేమ చూపు, ప్రేమ అర్థించు; ~ER[1] n.; (కీర్తి, అదృష్టము, మొ. వానిని) వెన్నాడు, సాధించ ప్రయత్నించు; (abs.) వలపించ యత్నించు, ప్రేమికుడుగా వర్తించు; అచ్చికబుచ్చికలాడు, పీడించు, నచ్చచెప్పుటకు ప్రయత్నించు, (person usu. *to* do or *to* compliance etc.). ~ingLY[2] adv.

woobut, oubit, n. WOOLLY- *bear*.

wood, n. 1. అడవి, అరణ్యము, (also pl. in same sense, as *came upon a clearing in the ~s*; *cannot see the ~ for trees*, వివరములు స్థూలదృష్టికి ఆటంకములు: *out of the* ~, అపాయమునుండి మొ.; *don't hallow till you are out of the* ~, కష్టాలు గట్టెక్కినవని చాల ముందుగానే ఊహించుట. (-) ~ED[2] a. 2. చెట్టుచేవకు పట్టకు నడిమి నారతోకూడిన భాగము, కలప, వంటచెరకు. 3. సారాపీపా మొ. (*in, from, the* ~). 4. (mus.). (Also ~-*wind*), వాద్యబృందములోని కాష్ఠనిర్మిత సంగీత వాద్యములు. 5. (Bowls) a BOWL[2] (first sense); (gol) చెక్కతోచేసిన బ్యాటు. 6. ~-*agate*, దారు ఛాయగల; ~ *anemone*, అడవి పూల చెట్టు, ANEMONE; ~ *bine*, or -*bind*, ఒక జాతి పూలచెట్టు; ~-*block*, కొయ్య అచ్చు; ~ *cock*, ఉల్లంకి జాతిపిట్ట; ~*craft*, వేట మొ. వానికి సంబంధించిన అరణ్యపరిస్థితులను గూర్చిన జ్ఞానము; ~ *cut*, బొమ్మలు మొ.వి చెక్కి అచ్చొత్తుట కుపయోగించు చెక్కదిమ్మ; ~ *cutter*, కట్టెలుకొట్టువాడు, చెక్కపై బొమ్మలు చెక్కువాడు; ~-*engraver*, దారుశిల్పి, కొయ్యతొలుచు పురుగు, నుసి పురుగు; ~-*fibre*, కొయ్య నుండి (ముఖ్యముగా కాగితములు చేయుటకు) తీసిననార, కాష్ఠతంతువు; ~-*gas*, చెక్కనుండి తీయబడిన కార్బురిత ఉదజని; ~-*ibis*, ఉ. అమెరికాలోని ఒకజాతి కొంగ; ~*land*, అడవులతో నిండిన ప్రదేశము, అడవులు, (often attrib., as ~*land scenery*; *the ~ land choir*, పక్షులు); ~*leopard*, ఒక జాతి చిమ్మట; ~-*louse*, రోకలిబండ పురుగు; || ~ *man*, ఆటవికుడు, కట్టెలు కొట్టువాడు; ~-*notes*, ఆకు కవిత్వము; ~-*nymph*, వనదేవత, కలధ్వని చేయు పక్షి జాతి మొ.; ~-*opal*, చిద్రుపలైన చెక్క; ~ *paper*, చెక్క గుజ్జునుండి తయారైన కాగితము; ~ *pavement*, కొయ్యపలకలు పరచిన బాట; ~ *pecker*, వడ్రంగిపిట్ట; ~-*pie*, పెద్ద మచ్చలుగల ఒక జాతి వడ్రంగి పిట్ట; ~-*pigeon*, అడవి పావురము; ~-*pulp*, కాగితము చేయుటకై చెక్కనారనుండి తయారుచేసిన గుజ్జుపదార్థము; ~ *ruff*, ఒకజాతి తెల్ల పూలమొక్క, *sweet ~ruff*, ఆకులు ఎండినప్పుడు లేదా నలిపినప్పుడు వచ్చు సువాసన కొరకు పెంచబడు మొక్క; ~*sman*, వనవాసి, తరచు అడవులలో తిరుగువాడు; ~ *sorrel*, పుల్లని రసముగల ఒక జాతి మొక్క; ~ *spirit*, చెక్కనుండి తీసిన మద్యము; ~-*tar*, చెక్కనుండి తీయబడినది; ~-*warbler*, ఒకజాతి పక్షి; ~-*wasp*, చెట్లపై గూళ్ళు కట్టుకొని గాని చెక్కలో రంధ్రములు తొలిచి గాని అందు నివసించునట్టి ఒకజాతి కందిరీగ; ~-*wool*, చెక్కనార; ~-*work*, చెక్కతో చేయబడిన వస్తువులు, ముఖ్యముగా ఇంటిలో చెక్కపని కల భాగము. ~LESS a.

woodchuck, n. ఉత్తర అమెరికాలోని ఒక రకము పందికొక్కు. [Cree]

wooden, a. కొయ్యతో చేయబడిన (~ *head*, మూర్ఖత్వము; ~-*head*ED² a., ~-*head*edNESS n.; ~ *horse*, Troy విజయమునకు వినియోగించిన కొయ్య గుఱ్ఱము; ~SPOON; ~ *walls*, యుద్ధ నౌకలు); బిర్రబిగిసిన, పెడసరమైన, అసహ్యమైన, నిశ్చేతనమైన, కొయ్యబారిన, కళావిహీనమైన, (~ *motions, manners, stare, face*, etc.), ~LY² adv., ~NESS n.

woody, a. అడవులతో నిండియున్న, కొయ్య స్వభావము గల లేదా కొయ్యతో కూడిన (*the ~y parts of a plant; ~y stem, tissue*); (rare) అడవులలో లభించెడి (~y NIGHTSHADE). ~INESS n.

woof, n. = WEFT¹.

wool, n. 1. సన్నదనము వంకులువంకులుగా నుండుట చిర్రదేరియుండుట అను లక్షణములు గలిగి తక్కిన జంతువుల బొచ్చుతో కలుపుటకు వీలైన గొర్రె, మేక, అల్పాకా (alpaca) మొ.వాని బొచ్చు (*carding* or *short, combing* or *long*, ~, 4 అంగుళములకంటె తక్కువ, ఎక్కువ నిడివి కలిగి వేర్వేరు తీరులలో వడుకుట ద్వారా దారము తీయుటకుపయోగపడునది, ఉన్ని; *dyed in the ~*, వడుకుటకు లేదా నేయుటకు ముందుగా రంగు వేయబడినది, (fig.) పరిపూర్ణమైన, పూర్తియైన; *much cry & little ~*, ఆర్భాటము ఎక్కువ ఆదాయము తక్కువ, వైఫల్యము, భంగపాటు; *go for ~ & come home shorn*, లాభము కొరకు పోయి నష్టము తెచ్చుకొను, గొరుగబోయి గొరిగించుకొనివచ్చు). -~ED² a. 2. ఉన్ని దారము, పూలు దారము, (*spent an hour matching ~s; Berlin ~*, అల్లికకు పనికి వచ్చు సన్నని రంగు పూలుదారము); ఉన్ని దుస్తులు లేదా గుడ్డ (*safest to wear ~*). 3. పొడుగు వెంట్రుకల మధ్యనుండు మెత్తని పొట్టి బొచ్చు. 4. నీగ్రో వెంట్రుకలు, (joc.) ఏ వ్యక్తియొక్కయైన వెంట్రుకలు (*lose one's ~*, sl., కోపము చూపు, నిగ్రహము కోల్పోవు). 5. పూలు వంటి పదార్థము (COTTON¹ ~; LEAD¹ ~; *mineral ~*, శబ్దమును ఉష్ణమును నిరోధించుటకై గోడ [illegible] కప్పుటకుగాను లోహపు చిట్టెమును [illegible] బలముగా ఊదుట ద్వారా తయారు చేయబడిన ఖనిజ ఊర్ణము). 6. ~-*ball*, [illegible] కడుపులో అప్పుడప్పుడు ఏర్పడునట్టి ఉన్ని కణితి; ~-*carding, -combing*, వడుకుటకు పొట్టి, పొడుగు పూలు తయారుచేయు పద్ధతులు; ~-*dyed*, ఉన్ని దశలో (దారము తీయకముందు) రంగువేసిన, see above; ~-*fat, -oil*, పూలునుంచి తీసిన క్రొవ్వు, లెనోలిన్, lanolin; ~-*fell*, బొచ్చు కత్తిరించని గొర్రె మొ.వాని తోలు; ~-*gathering*, పరధ్యానము, అశ్రద్ధ; ||~-*hall* ఉన్ని అంగడి; ~-*pack*, (పూర్వము) 240 పౌన్ల ఉన్ని మెండెము, ఉన్ని బేలు, also పల్చని తెల్ల మబ్బు; ||~ *sack*, ప్రభువుల సభలో Lord Chancellor కూర్చొను ఉన్ని మెత్త (*reach* etc. *the ~ sack*, లార్డ్ ఛాన్సలర్ అగు; *take seat on the ~ sack*, ప్రభువుల సభలో కార్యక్రమము ప్రారంభించు); ~-*sorters' disease*, జంతువులనుండి మనుష్యులకు సంక్రమించెడి బొబ్బల రోగము; ~-*stapler*, ఉత్పత్తిదారు తెచ్చిన ఉన్నిని తరములవారీగా ఏర్పెట్టి పారిశ్రామికునకు అమ్మువాడు; ~-*work*, అల్లిక పని.

woollen, a. & n. 1. ఉన్నితో చేయబడిన. 2. n. ఉన్నివస్త్రము, దుప్పటి, కంబళి మొ.; ~-*draper*, ఉన్నిబట్టల చిల్లర వర్తకుడు. ~ETTE(2) n.

woolly, a. & n. 1. ఉన్నిగల, ఉన్నివంటి బొచ్చుగల (*the ~ flock; ~-bear*, గొంగళి పురుగు; *a ~ puppy, head*); ఉన్నినిపోలిన, ఉన్నిని తలపించునట్టి (~ *hair, clouds*; ~ *voice*, ఎలుగు రాసిన గొంతు, రూక్ష స్వరము); (paint.) రూపురేఖలులేని, కళావిహీనమైన, హృదయంగమముకాని (~ *texture, style*, etc.); fig., కలవరపడిన, అయోమయముగానున్న (మనస్సు); (bot.) నూగుగల. 2. n. ఉన్ని ఉడుపు, ముఖ్యముగా స్వెటర్. woolliNESS n.

Woolwich, n. వూల్‌విచ్ ఆయుధశాల; (పూర్వము) రాయల్ మిలిటరి అకాడమీ, సైనిక శిక్షణ కేంద్రము.

woorali, woorara. = CURARE.

wop¹. See WHOP.

***Wop**², n. (sl.). మధ్య లేదా దక్షిణ ఐరోపా నుండి (ముఖ్యముగా ఇటలీనుండి) అమెరికాకు వలస వచ్చినవాడు (cf. DAGO, SQUARE*head*).

word¹, n. 1. ఒక భాషా భాగముగా గుర్తింపబడి ఒక అర్థమును లేదా అనేకార్థములను తెలుపుచు వాక్యములో భాగముగా లేదా పూర్తి వాక్యముగా లేదా ఒక వాక్యమునకు ప్రత్యామ్నాయముగా పనిచేయ సమర్థమైన ధ్వని లేదా ధ్వని సముదాయము (లేదా దాని లిఖిత లేదా ముద్రిత సంకేతము), పదము (*coin, play upon, torture, ~s*; *is not the ~ for it*, తగువిధముగా చెప్పుట కాదు; *have no ~s to express my gratitude* etc.; *takes ~s for things*, *~s are the wise man's counters & the fool's money*; *in a* or *one ~*, సంగ్రహముగా, ఒక్కమాటలో చెప్పవలెనన్న; *translate* or *repeat ~ for ~*, ముక్కకి ముక్క ముక్కకు ముక్క). 2. మాట (*honest in ~ & deed, bold in ~ only*; *by ~ of mouth*, నోటిమాటగా, వాచా). 3. చెప్పిన విషయము, చెప్పుట, వ్యాఖ్య, సంభాషణ, (usu. in pl.; *take one at his ~*, అతడు మాటతప్పడను నమ్మకముతో వ్యవహరించు; *fair* or *good ~s*, ప్రశంసా పూర్వకమైన, స్నేహపూర్వకమైన, ముఖస్తుతి పూర్వకమైన మాటలు; *high, hard, warm, hot, sharp*, etc., *~s*, కోపపు మాటలు; *big ~s*, బడాయిమాటలు, బూకరింపు మాటలు; *burning ~s*, ఉత్సాహపూరితమైన, ఉత్తేజకరములైన, ఉద్రిక్తములైన మాటలు; *wild & whirling ~s*, ఆచితూచి మాట్లాడనిమాటలు; *hard ~s break no bones, fine ~s butter no parsnips, ~s are but wind*, క్రియాశూన్యమైన వాగాడంబరమును చులకన చేయుట; *~s or things*, *~ & deeds*; HOUSEHOLD ~; *in so many ~s*, స్పష్టముగా, విపులముగా; *have ~s with*, కలహించు; *they had ~s*, పోట్లాడుకొన్నారు; *have a ~ with*, ఒక్కమాటమాట్లాడు, టూకీగా మాట్లాడు; *a ~ with you*, మీతో ఒకమాట; *suit the action to the ~*, చెప్పినది వెంటనే చేసిచూపు; *on* or *with the ~*, ఆ మాటమీద ఆ మాటచెప్పిన వెంటనే; *a ~ & a blow*, ఒక తిట్టు, ఒక దెబ్బ, కోపిష్ఠివాని పద్ధతి; *proceed from ~s to blows*; *waste ~s*, నిరర్థకముగా మాట్లాడు; *a ~ in, out of, season*, సమయోచితమైన మంచి సలహా, సందర్భ విరుద్ధమైన చెడ్డ సలహా లేదా జోక్యము; *have the last ~*, తనదే తుదిమాటగా చేసికొను, ఎదుటి వానిని

చివరకు మాటాడనీయకుండు; *the last* ~ on subject, అత్యాధునిక దృక్పథముల అవగాహనతో కూడిన సిద్ధాంతము; *a truer* ~ *was never spoken*; *have a* ~ *to say*, వినదగినమాట; *man of few* ~*s*, మితభాషి; *hasn't a* ~ *to throw at a dog*, అత్యంతము మితభాషి; *say a good* ~ *for*, సిఫారసుచేయు, సమర్థించు; *give* person one's *good* ~, ఉద్యోగము మొ. వానికి సిఫారసుచేయు; *eat* one's ~*s*, మాట ఉపసంహరించుకొను, బలవంతముపై క్షమార్పణ చెప్పుకొను, ~ *of command*, శిక్షణ సమయమున సైనికుల విధులను తెలుపు ఆజ్ఞావాక్యము; *a* ~ *to the wise*, transl. of VERBUM SAPIENTI; *God's W*~, వేదములు; *the W*~ *of God*, & see below). 4. వార్త, సమాచారము, వర్తమానము, (*send* ~ *of*; *send* ~; ~ *came that* or *of*). 5. వాగ్దానము, హామీ, బాధ్యతతో కూడినమాట (*give* person, *give*, *pledge pass*, one's ~, వాగ్దానముచేయు, (rarely) ప్రకటనచేయు; *keep*, *break*, one's ~; *I give you my* ~ *for it*, అది అట్లే కావలెనని మాటఇత్తును లేదా అట్లే ఉన్నదని చెప్పెదను; so ellipt. *my* ~ *upon it*; *upon my* ~, నా మాటమీద, also as excl., విస్మయజనకమైన ఒక అంశముపై; ~ *of honour*, ఆత్మగౌరవముతో చేసిన వాగ్దానము లేదా ప్రకటన, promise or statement, made upon one's HONOUR[1]; *a man of his* ~, మాట నిలబెట్టుకొనువాడు; *be as good as* one's ~, మాట దక్కించుకొను, అన్నదానికి మించిచేయు; *his* ~ *is as good as his bond*, నమ్మదగినది). 6. ఆజ్ఞ, ఉత్తరువు, సైనికశిబిరము మొ.వానిలో ప్రవేశించుటకు తాను మిత్రకోటిలోని వాడనని తెలుపుట కుపయోగించు సంకేతపదము, ఆశయమును తెలుపు వాక్యము, (*his* ~ *is law*; *give the* ~ *to* do or *for*; *act promptly at the* ~, *must give the* ~ *before you can pass*, *sharp's the* ~, తొందరపడుమని ప్రోత్సహించుట). 7. *The W*~ (*of God*), దేవదూత లేదా ప్రత్యక్షదైవము అయిన క్రీస్తు. 8. ~*-blind*, *-deaf*, ఒకానొక మానసిక వ్యాధిచే కన్న లేదా విన్న మాటలకు అర్థము బోధించజాలని; ~*-book*, నిఘంటువు; ~*-painter*, *-painting*, శబ్దశిల్పి, కన్నులకు కట్టినట్లు వర్ణించు రచయిత, అట్టి వర్ణన, శబ్దశిల్పము; ~*-perfect*, కంఠస్థమైనది; ~*-picture*, పదచిత్రము, శబ్దచిత్రము; ~*-play*, శబ్ద చమత్కారము, శ్లేష మొ.; ~*-splitter*, ~*-splitting*, పదములయందలి సూక్ష్మాతిసూక్ష్మములైన వ్యత్యాసములను గమనించువాడు; ~*-square*, మాటలు ఒకదానిక్రింద ఒకటిగా వ్రాసి క్రిందికి చదివినపుడు మరల అవే మాటలు వచ్చునట్లు ఏర్చి చేసిన కూర్పు, నుడికట్టు, e.g. *rat, ado, too*. ~LESS a.

word[2], v t. మాటలలో చెప్పు, చెప్పుటకు మాటలను ఏరుకొను. ~ING[1] n.

wordly, a. శబ్దాడంబరము గల, పెక్కు మాటలలో చెప్పబడిన, విపులీకరించు; మాటలలో నున్న, మాటలతో కూడిన (~*y warfare*). ~ILY[2] adv , ~INESS n.

wore. See WEAR[1],[3].

work[1], n. 1. ఒక ప్రయోజనముకొరకు శక్తి వెచ్చించుట, కృషిచేయుట, ప్రయత్నించుట, పని (*set to* ~, పని మొదలుపెట్టు, మొదలుపెట్టించు; *has got to*, *is at*, ~ *at last*; *all* ~ & *no play*; *never does a stroke of* ~; *never liked*, *will do no*, ~); (phys) నిరోధమును అధిగమించుటకై శక్తి వినియోగము, అణ్వాక పరివర్తనము కల్పించుట (*convert heat into* ~; *unit of* ~, ఒక పౌను బరువు ఒక అడుగు ఎత్తుట; *internal* ~, ఒక పదార్థమునందలి అణువులపై ప్రయోగింపబడినది). 2. చేయవలసిన పని, కర్తవ్యము, దాని కుపయోగించు సాధనములు, *the* ~ *of converting the heathen*; *have* one's ~ *cut out for* one, తేలికపని కాదు, ఒక్కడు చేయగలిగినంత పని; *all in the day's* ~, సాధారణమైనది; *bring your* ~ *downstairs*, i.e. కుట్టు పనిముట్లు, పాఠ్యపుస్తకములు మొ.). 3. చేసిన పని, సాధించిన విజయము, చేసిన వస్తువు, గ్రంథము, సాహిత్య-లేదా సంగీత రచన, సాహితీకృతి, నమూనా, (theol., usu. in pl.), ఆస్తికత్వము అనుగ్రహము కాక యోగ్యమైన క్రియ, (*mighty* ~*s*, అద్భుతములు; *a good day's* ~, ఎక్కువ నిర్వహించబడినది; *the* ~*s of God*, ప్రకృతి; *honest man the noblest* ~ *of God*; *the* ~*s of Cicero*, అతని రచనలు; *a learned*, *historical*, ~, గ్రంథము; *a* ~ *of art*, చక్కని చిత్రము, భవనము, కవిత మొ.; *is the* ~ *of the devil*; ~*s of mercy*, దానధర్మములు; *covenant of* ~*s*, ప్రాత నిబంధనయందలి దైవ శాసనము; ~*s of* SUPER*erogation*, 4. విశిష్ట కార్యములు, అనుభూతులు (*sharp*, *bloody*, *wild*, ~; *thirsty*, *dry*, ~; *make short* ~ *of*, త్వరగా నెరవేర్చు, వదలించుకొను, అధిగమించు). 5. ఉద్యోగము, ముఖ్యముగా శ్రమచేసి డబ్బు సంపాదించుకొను అవకాశము, శ్రమతో కూడినవృత్తి, (*is out of*; *is in regular*, *wants*, *is looking for*, ~; *many hands make light* ~; *do you want the* ~ *or the wages ?* ; *rich men's luxury makes* ~ *for the poor*). 6. (usu. in pl. & in comb. or with adj.) దుర్గము, ఆత్మరక్షణ నిర్మాణము, (*the* ~*s are impregnable*; *advanced*, *detached*, *defensive*, ~*s* or ~; *out* ~*s*, *earth* ~). 7. pl. భవననిర్మాణాది కార్యములు (*public* ~*s*, ప్రభుత్వముచేత లేదా ప్రభుత్వముకొరకు చేయబడు పనులు; RELIEF[1] ~*s*; || *Ministry of W*~*s*; CLERK *of the* ~*s*). 8. pl. యంత్రములో పనిచేయు భాగము (usu. *of*; *the* ~*s of a watch* etc.; *something must be wrong with the* ~*s*). 9. pl. (often with sing constr., usu. in comb. with attrib. n.) యంత్రాగారము; కార్ఖానా (*the owner of an iron*, *a glass*, -~*s*; *the* -~*s will be closed from 1st Oct.*). 10. విశేషణముచే చెప్పబడిన విశేష లక్షణముగల, పూర్వపదముచే చెప్పబడిన పదార్థముతో చేయబడిన అలంకరణము (గల వస్తువులు), అట్లు చెప్పబడినపదార్థముతో లేదా పనిముట్లు మొ.వానితో చేయబడిన వస్తువు లేదా అందలి భాగములు, (*covered with elaborate*, ~; *rustic*, *embossed*, *beaten*, *frosted* etc., ~; *wood* ~, *iron* ~, *stone* ~; *fancy*, *needle*, *stucco*, *relief*, *poker*, -~); (naut.) UPPER ~*s*. 11. ~*aday*, పనిరోజులకు తగిన, పనిరోజులలో ఉపయోగించునట్టి, కనిపించునట్టి, సాధారణమైన, నిత్యకృత్యమైన, (*now chiefly in this* ~ *aday world*); ~*-bag*, *-basket*, *-box*, (esp. కుట్టు) పనిముట్లు వస్తువులు పెట్టుకొనునది; ~*day*, ఆదివారము లేదా పండుగ కానిరోజు; *work-house*, || నిరుపేదలకొరకు ఏర్పరచిన ప్రభుత్వ వసతి

గృహము (hist.)., * చిన్నచిన్న నేరములు చేసిన వారిని సరిదిద్దుటకై ఏర్పరచిన కారాగారము; ~ *man*, పనిచేయువాడు, శరీర శ్రమ చేయు కూలివాడు, తనపనిలో (*good, bad, skilled* etc.) సమర్థుడు, అసమర్థుడు, నేర్పరి మొ. (*an ill ~man quarrels with his tools*), *~manlike*, మంచిపనివానికి యోగ్యమైన; *~manship*, పనివానితనము నేర్పు, ఒకని సృష్టి (*we are God's ~manship*); ~ *people*, పనివాండ్రు, పనికత్తెలు; *~piece*, ఒక పనిముట్టుచేత లేదా యంత్రము చేత తయారు చేయబడిన వస్తువు, *~-room*, పనిచేయుగది. *~shop*, కర్మాగారము, కార్ఖానా; *~-shy*, (adj.) పనియందు అభిరుచిలేనివాడు, పనిదొంగ, సోమరిపోతు; ~ *study*, పనివారికి యజమానులకు లాభదాయకముగా ఆయా పనుల పరిమాణమును పరిశీలించు పద్ధతి; *~-table*, కుట్టుపనిముట్లు మొ. పెట్టుకొనుటకు సొరుగులుగల బల్ల; ~ *woman*, పనికత్తె. ~LESS a.

work², v.t. & i. (*~ed*; also *wrought*, arch. etc. as specified below). **1.** శారీరకమైన లేదా మానసికమైన పనిలో పాల్గొను, నియమించబడు, వ్యవహారములు సాగించు; ప్రయత్నించు, ఎందులోనో ఒకదానిలో నేర్పరియగు, (*men must ~*; ~ *away* or *on*, పనిసాగించు; ~ *double* TIDE*s*; ~ *to rule*, అనవసరముగా ప్రభుత్వపు ఉత్తరువులుచూపి సమ్మె చేయుటకు మారుగా పని స్తంభింపజేయుట; *is ~ing at Greek, history, social reform*; *~s, ~ed* or *wrought, in brass, leather, oils, distemper*; person is *hard to ~ with*, అసాధ్యమైన; *is ~ing for, against, the cause*). **2.** (యంత్రము, ప్రణాళిక, మొ. వానికి సంబంధించి) నడుచు, పని చేయు, నియమితమైన పనిచేయు, (వ్యక్తి)యంత్రము మొ.వానిచే పని చేయించు, గుర్రము మొ. వానిని నడిపించు, పనిగొను (*charm, drug, pump, scheme, ~s* or *will not ~*; ~ *ship, typewriter*; *~s his men* etc. *too hard, to death*); (చక్రము మొ.) నడుచు; తిరుగు, క్రమగతిలో చలించు, (*strap, handle, wheel, ~s on a wheel, pivot, axle*; ~ *freely, stiffly*, etc.). **3.** [illegible]గించు, నిర్వహించు, పరిపాలించు, ([illegible] *scheme*; *~s the coach from London to Brighton*, దాని బాధ్యత వహించు; *my partner ~s the Liverpool district, is ~ed by wires, electricity*, etc). **4.** ప్రభావము లేదా ఫలితము కలిగి యుండు, ఒకదానిపై పనిచేయు, ప్రభావితము చేయు (often *wrought*; *now let it ~*, దాని పని అది చేయనీ. ~ *upon* person or his *mind* etc.: *all these things have ~ed together for good; the appeal wrought powerfully upon him*; ~ *the* ORACLE). **5.** సాధించు, నెరవేర్చు, చేయు, (often *wrought*; ~ *wonders, cures, mischief, a change*; ~ one's *will*, తన ప్రయోజనము సాధించు, నెరవేర్చుకొను; *will ~ it if I can*, sl. చేతనయిన దారికి తెత్తును). **6.** చలించు, ఆందోళితమగు, చలింపజేయు, ఆందోళితము చేయు, కుతకుత ఉడికించు lit. & fig., (*face, features, ~ed violently; waves ~ to & fro; thoughts, conscience, ~ing within him; yeas, began to ~; to be wroth with one we love doth ~ like madness in the brain*). **7.** చోటిచ్చు, ముందుకు సాగు, నెమ్మదిగా లేదా కష్టముమీద లేదా అంచెలంచెలుగా చోటిచ్చునట్లు చేయు, దారిచేసికొను, కదలిక వలన క్రమముగా (*loose, free, tight*, etc.) వదులగు, విడిపోవు. బిగియు మొ., (*stockings, shirt, ~ down, up; needle ~ed out eventually from her arm; ferrule has ~ed off, loose; ~ your knife through the card, your point in; grub ~s its way into* or *out of; wind has ~ed round; ship is ~ing eastwards; some influences ~ upwards, some downwards, in society; angler ~s up stream*). **8.** పిసికి సాగగొట్టి ముద్దగా, ఒక ఆకారముగా చేయు (~ *dough, clay*, etc.; *butter should be thoroughly ~ed; wrought iron*, కొలిమిలో కాల్చి, ఒక ఆకృతిగా సాగగొట్టినది లేదా రేకుగా తీసినది, పోత పోసినది కాదు). **9.** ~ *into*, కృత్రిమముగా క్రమక్రమముగా ఉద్రేకపరచు (*~ed his audience, himself into enthusiasm, a rage*). **10.** కుట్టుపని మొ. వి చేయు (*reads to them while they ~*; ~ *pattern, initials*, etc., నారబట్ట మొ. వాని మీద; *is ~ing a shawl*). **11.** గణితపద్ధతిలో (లెక్క) చేయు. **12.** డబ్బు ఇచ్చి కాక శ్రమ చేసి స్వాతంత్ర్యమును (సంపాదించు)కొను, also transf. **13.** ~ *in*, (చిత్రము మొ. వానికి) చోటు చూచు, ప్రవేశపెట్టు. **14.** ~ *off*, వదిలించుకొను, అధిగమించు, ఖాతాదార్లను సంపాదించు, (*~s off his bad temper on his servants, has ~ed off his debauch; ~ off 3000 copies; ~ off old jokes on us*). **15.** ~ *out*, (మొత్తము మొ. వి) కనుగొను లేదా లెక్కవేసి (ఒక గణిత సమస్యను) సాధించు, (మొత్తము) లెక్కకట్టు (*~s out at £6 10 s.*), లెక్కకు స్పష్టమైన ఫలితముచెప్పు (*will not ~ out*), పనిచేయుటచే శోషింపజేయు, ఖాళీచేయు, (*person, mine* etc. *is quite ~ed out*), కష్టముమీద సాధించు (~ *out* one's *salvation*), అన్ని అంశములు సమకూర్చు, మంత్రాలోచనచేయు (*has ~ed out a scheme of invasion*); *~-out* n. (esp. boxing, sports, etc), అభ్యాసము లేదా పరీక్ష. **16.** ~ *up*, క్రమక్రమముగా సమర్థమైన స్థితికి తెచ్చు, విపులముగా వర్ణించు (often *wrought*), క్రమక్రమముగా (రసోత్కర్ష) కలిగించు, (వ్యక్తులను, అపేక్షలను) క్రమముగా రెచ్చగొట్టు (often *wrought*; *his wrought-up nerves; is in a highly wrought-up state*, ఉద్రిక్తస్థితి, మూర్ఛస్థితి), (పదార్థములను) ఒకే మొత్తముగా కలుపు, అధ్యయనముద్వారా (ఒక విషయమునందు) పరిచయము సంపాదించు.

work|able, n. చేయుటకు సాధ్యమైన, పనిచేయునట్టి, పనిచేయుటచే, చేయించుటచే తగు ఫలితముగల, ఆచరణసాధ్యమైన, శక్యమైన. **~aBILITY, ~ableNESS**, nn., **~abLY²** adv.

worker, n. కృదర్థములలో; esp.: (also ~ *bee, ant*, etc.) కూలి ఈగ, కూలి చీమ, మొ.

working¹, n. కృదర్థములలో; also or esp: ఒక వస్తువు పనిచేయు విధము, ఆ పని ఫలితము (*the ~s of his face, conscience, fancy*); గని, రాళ్ళగని (quarry), మొ., లేదా అందులో పని జరుగుచున్న లేదా జరిగిన భాగము (*was found in a disused ~*); *~day* = WORK¹*-day*, ఇరువది నాలుగు గంటలలో పనిచేయు గంటలు; ~ *capital, expenses*, కేవలము పనిజరుగుటకు అవసర

మైన లేదా వెచ్చింపబడిన మొత్తము; ~ *drawing, plan* (ఒక భవనమునుగాని కట్టడమును గాని నిర్మించుటకు మార్గదర్శకముగా నుపయోగించు నమూనా, రేఖాచిత్రము); ~ *lunch* etc., పని పద్ధతి మొ.వి చర్చించు భోజన (సమయ)ము; ~*-out,* ఫలితములు లెక్కకట్టుట, వివరముల మదింపు; ~ *party,* (esp.) ఒక పరిశ్రమలో సామర్థ్యమును సాధించుటకు లేదా ఒకానొక సమస్యపై విచారించి నివేదించుటకు నియమింపబడిన సంఘము మొ.

working², a. కృదర్థములలో; ముఖ్యముగా, కాయకష్టము చేసెడి (~ *man, the* ~ *class*).

world, n. **1.** జీవితకాలము, స్థితి, రంగము (*the* or *this* ~, మర్త్య జీవితము; *the other* or *next* ~, *the* ~ *to come,* మరణానంతర జీవితము; *the lower* ~, నరకము, భూలోకము; *Prince of this* ~, దయ్యము; *we bring nothing into the* ~, పుట్టినప్పుడు; *bring child into the* ~, కను లేదా గర్భము ధరించు; *make the best of both* ~*s,* ఐహికాముష్మికములను సమన్వయించు; *the end of the* ~, ప్రళయముచేగాని మరెందుచేగాని మరణశీలమైన జీవితమంతయు అంతరించుట; ~ *without end,* అనంత జీవితము, శాశ్వత జీవితము). **2.** ఐహిక వాంఛలు, వ్యాపకములు (*the* ~, *the flesh, & the devil,* ఆకర్షణలు, వ్యామోహములు; *forsake the* ~). **3.** విశ్వము, సమస్తమైన సృష్టి, ప్రతివస్తువు, (*the creation of the* ~; *the best of all possible* ~*s; in the* ~, అంతటను,ఉన్న, మొ., as *who, how, what, in the* ~ *was it ? nothing in the* ~; *for all the* ~ *like,* కచ్చితముగా అటువంటి; *carry the* ~ *before* one, సత్వరమైన సంపూర్ణ విజయము పొందు). **4.** తనకంటె బయటనున్న సమస్తము (*the external* ~, ఇంద్రియ గోచరమైన బాహ్యప్రపంచము; *the* ~ *of dreams,* స్వాప్నిక ప్రపంచము; *would not do it for the, to gain the whole,* ~; *she is all the* ~ *to me; would give the* ~ *to know*). **5.** భూమి, భూమిని పోలియున్నట్లు తలంపబడిన గ్రహము, భూమియందలి దేశములు, వానియందు నివసించువారు, ప్రజలందరు, మనకు తెలిసిన భూమి లేదా కొంత పరిమిత ప్రాంతము, (*go round the* ~; *to the* ~*'s end,* సాధ్యమైనంత ఎక్కువ దూరము; *a universe of* ~*s; are there other* ~*s than ours ?* ; *citizen of the* ~, విశ్వమానవతావాది, జాతి మత దేశ విభేదములను పాటించనివాడు; *all the* ~*'s a stage; make a noise in the* ~, ప్రఖ్యాతుడగు; *all the* ~ *knows,* లోక విదితము; *makes the whole* ~ *kin; the wise old* ~, లోకానుభవము,ఆచారము; ~ *politics, movement, tendency,* బహుదేశ ప్రజలలోనున్న, వారిని సంచలింపజేయుచున్న రాజకీయములు మొ.; *the Old W*~, ఐరోపా, ఆసియా, ఆఫ్రికా, పూర్వులకు తెలిసిన భూభాగములు; *the New W*~, అమెరికా; *the Roman* etc. ~, రోము మొ. వానికి సంబంధించినది; *the Anglo-Saxon, English-speaking,* etc., ~). **6.** లోక వ్యవహారములు, స్థితిగతులు, వ్యవహార ప్రపంచము, (*so wags the* ~; *how goes the* ~ *with you?* ; *know, see, the* ~, ప్రపంచానుభవము సంపాదించు; *man of the* ~, అనుభవము గలిగి కార్యవాదియైన సహిష్ణువు, లోకజ్ఞుడు, లౌక్యుడు; *begin the* ~, తన జీవితము ప్రారంభించు, ఒక వృత్తిలో ప్రవేశించు; *all's right with the* ~, ఆశావాది ధోరణి; *take the* ~ *as it is, as* one *finds it,* అనుగుణముగానుండు, లోకమును అనుసరించి నడుచుకొను; *let the* ~ *slide,* పరిస్థితులను మార్చుటకు ప్రయత్నించకుండు, ఉపేక్షించు, సంప్రదాయమును ప్రజాభిప్రాయమును తృణీకరించు). **7.** సాధారణమైన లేదా గౌరవనీయమైన లేదా నాగరకమైన సమాజము లేదా జనము లేదా వారి ఆచారములు లేదా అభిప్రాయములు (*the great* ~, నాగరక సమాజము; *all the* ~ *& his wife,* నాగరకతా వ్యాజముతో కూడిన సమస్తము; *what will the* ~ *say ?,* లోకులేమందురు? ప్రజాభిప్రాయమును ప్రతిఘటించుటకు సాహసించగలమా?; *live out of the* ~, సంఘమును విడిచి బ్రతుకు). **8.** ఒక నిర్దిష్ట శాఖకు లేదా వర్గమునకు సంబంధించిన సమస్తము, ప్రపంచము, (*the literary, scientific, sporting, animal, ancient,* ~; *the* ~ *of letters, art, sport*). **9.** విస్తారమైన లేదా అనంతమైన సంఖ్య లేదా మొత్తము లేదా పరిధి (*a* ~ *of meaning, trouble, faults; a* ~ *of waters,* సువిశాల సముద్రము; *a* ~ *too wide* etc., అతి విస్తారమైనది). **10.** *To the* ~ (sl.), పూర్తిగా (*tired, drunk,* etc., *to the* ~, perh. by misapplication of *dead to the* ~); ~ *language,* విశ్వజనీనమైనదిగా నున్న, కాగల, ఉద్దిష్టమైన, భాష, అనేక దేశములలో మాట్లాడబడు భాష; ~*-old,* (usu. by exag.) సృష్టి ఎంత పురాతనమో అంత పురాతనమైనది; ~*-power,* విశాల ప్రపంచమును ప్రభావితము చేయగల రాజనీతి మొ వి కలిగిన బలవత్తరమైన రాజ్యము; ~*-weary,* ఐహికప్రపంచము పట్ల వైరాగ్యముగల, జీవితముపట్ల విసుగెత్తిన; ~*-wide,* విశ్వవ్యాప్తమైన; విశ్వవిజ్ఞాతమైన విశ్వమంతట నున్న.

worldling, n. ఇహలోకపరాయణుడు, విషయాసక్తుడు.

worldly, a. ఐహికమైన, అనిత్యమైన, (~ *goods,* ఆస్తి); పూర్తిగా ఈ జీవితమునకు, ముఖ్యముగా ఈషణత్రయమునకు సంబంధించిన లేదా వానికే అంకితమైన (~ *wisdom,* esp. తన స్వార్థప్రయోజనములను సాధించుకొనుట యందలి నేర్పు; ~ *people, life,* etc.); OTHER-~; ~*-minded,* ఐహికప్రవృత్తి గల, *ప్రాపంచిక విషయములపట్ల ఆసక్తిగల; **~-minded**NESS n.; ~*-wise,* స్వార్థప్రయోజనములను సాధించుకొను నేర్పుగల. **worldli**NESS n.

worm¹, n. **1.** అకశేరుకము అంగవిహీనము లేదా అంగవిహీనముగా కన్పించునట్టి ప్రాకునట్టి (రొమ్ముపై అని నడుచునట్టి) జీవి, ముఖ్యముగా చుట్టలుచుట్టుకొనునది లేదా ప్రేగులలోను కణజాలములలోను ఉపజీవనము చేయునది అయిన పురుగు, క్రిమి (క్రిములతో కొంత పోలికగల డింభకములు కీటకములు బల్లులు మొ.వాని పేర్లను తెలుపు సమస్త పదములలోను, as *silk, glow, slow,* -~; *dog, child, has* ~*s,* ప్రేగులలో నులిపురుగులు, ఏలిక పాములు మొ. ఉపజీవులు; *food for* ~*s,* శవము, పురుగులకు ఆహారము; *a* ~ *will turn,* మితిమీరి హింసించినచో అతిదుర్బలుడు సైతము ఎదురుతిరుగును; *the* ~ *of conscience,* పశ్చాత్తాపము; so *where their* ~ *dieth not; am a* ~ *today,* నిరాశానిస్పృహలకు లోనైనవాడు,

పురుగు వలె అల్పుడు, w. ref. to *Ps* xxii. 6). 2. అనామకుడు, సీమడు. 3. మర చుట్టు, మర మేకు మెలికల భాగము, తుపాకి లోని గుండు దూసుకొనిపోవు లో మెలికల చుట్టుగల గొట్టము, వడపోత బట్టీ (పరికర ము)లో ఆవిరిని చల్లబరచి ద్రవీభవింపజేయు లో మెలికల గొట్టము. 4. కుక్క నాలుక క్రింద (పురుగువలె నుండు) స్నాయువు. 5. ~*-cast*, వానపాములు విసర్జించిన మట్టి; ~ *eaten*, పురుగులు తిన్న, ప్రుచ్చి చిల్లులు పడ్డ, (fig.) వాడుకలో లేని, చెల్లుబాటు కాని, అతిపురాతనమైన; ~*-fishing*, ఎర వేసి చేపలను పట్టుట; ~*-gear*, గుండ్ర ముగా తిరుగు మరచుట్టు మూలమున నడుచు పళ్ళచక్రపు ఏర్పాటు; ~*-hole*, చెక్క, పండు మొ.వానిలో పురుగు తొలిచిన చిల్లి; ~*-holed*, ~*-eaten* (lit.); ~*-seed*, ప్రేగులలోని నులిపురుగులు ఏలికపాములు మొ.వానిని బయటికి త్రోసివేయుట కుపయో గించు (మందు)గింజ; ~*'s-eye view* (joc.), క్రిందినుంచి పై చూపు (opp. *bird's-eye view*); ~*-wheel*, మెలికలుగల గియర్ చక్రము. ~Y[2] a., ~iNESS n.

worm[2], v.t. & i. 1. క్రమక్రమముగా (ఒకని అనుగ్రహమును విశ్వాసమును) చూరగొను; నెమ్మది నెమ్మదిగా ముందుకుసాగు, (~*ed himself* or *his way* or ~*ed through the bushes*). 2. పట్టుపట్టి యుక్తిగా రహస్య మును బైటికి లాగు. 3. కుక్క నాలుకక్రింది స్నాయువును కోయు. 4. తోట మొ. వాని లోని పురుగులను చంపివేయు.

wormwood, n. సువాసన, చేదు కలిగి బలవర్ధ కమై ఉత్తేజకరమై మందులలోను సారా యములోను వాడబడు ఒక ఓషధి (వసనాభి వంటిది); తీవ్రమైన మనోవ్యథ, దాని హేతువు.

worn. See WEAR[1].

worrit, v.t. & i.; & n. = foll. (vulg).

worr|y, v.t. & i., & n. 1. (కుక్కలు ఎలు కను గొర్రెను మరొక కుక్కను) మరలమరల కరచు, కోరలతో అటునిటు ఊపి చీల్చు (~*y problem* etc. *out*, సమస్య పరిష్కరించబడు పర్యంతము మరలమరల వాదించు; ~*y the sword in fencing*, (కత్తిసాములో) సత్వ రముతైన అభ్యాదాలనములచే ప్రత్యర్థిని కలవరపెట్టజూచు), వేధించు, పీడించు, ఇబ్బందిపెట్టు, నిరంతరము లేదా మాటి మాటికి బాధపెట్టు, విశ్రాంతిగాని మనశ్శాంతి గాని లేకుండచేయు (~*y oneself*. అనవసర ముగా వ్యథచెందు; *is much* ~*ied*, మనో వ్యథతో నిండిన; *wears a* ~*ied look*, కలత చెందినట్లు మనశ్శాంతి కోల్పోయినట్లు కన్పించు); ఆందోళనపడు, దిగులుపడు, దుఃఖ పడు, వ్యాకులపడు; *I *should* ~*y* (colloq.), అది నన్ను బాధించనే బాధించదు; ~*y along*, ఎన్ని ఆటంకములున్నను ముందుకు సాగు. ~iMENT n., ~yingLY[2] adv. 2. n. వేటకుక్క మృగమును చీల్చివేయుట; (usu. in pl) విచారము(లు), వ్యథాకరములైన విషయము(లు); చీకా కులు, చీకాకుపడిన, అమితమైన వ్యాకులత. ~iLESS a.

worse, a. & adv. comp., & n. 1. (ఒకదాని కంటె) ఎక్కువ చెడ్డ, ఎక్కువ చెడ్డగా, (పూర్వముకంటె) తక్కువ ఆరోగ్యముతో, అరోగ్యస్థితిలో (*is* ~ *today, is getting* ~), తక్కువ మంచిస్థితిలో లేదా పరిస్థితులలో (*is none the* ~ *for it*). 2. n. మరింత చెడ్డ విషయము(లు) (*have* ~ *to tell; but* ~ *followed, remains*); *the* ~, పోటీలో పోరాటములో ఓటమి (*have, put to, the* ~, ఓడించబడు, ఓడించు); మరింత చెడ్డ పరిస్థితి (*a change for the* ~). worsEN[6] v.t. & i.

worship, n., & v.t. & i. 1. (arch.). యోగ్యత, గుణము, పేరుగుర్తింపు, గౌర వము, ఆదరము, (*men of* ~, యోగ్యులు; *win, have* ~, కీర్తిప్రతిష్ఠలు పొందు, ‖ so still in *your, his, W*~, న్యాయస్థానము లందు, కొందరు న్యాయమూర్తులను గురించి, ఉన్నత స్థితిలోని వ్యక్తులపట్ల గౌరవము చూపుటకు, లేదా వ్యంగ్యముగా ఎత్తి పొడు చుటకు). ~ FUL a., ~fulLY[2] adv, ~fulNESS n. 2. భక్తితో చేసెడి దైవ పూజ లేదా కైంకర్యము (*public* ~, *the hours of* ~, *forms of* ~, etc., దేవా లయమందుచేయు అర్చనాదికము; *place of* ~, దేవాలయము); ఒక వ్యక్తి పట్లగాని ఆశయము పట్ల చూపెడి పూజ్యభావము, భక్తి, ఆసక్తి, (*an object of* ~; *regarding her with* ~ *in his eyes*; *the* ~ *of rank, wealth, intellect, athletics*). 3. vb. దైవముగా పూజించు, మతాచారము ప్రకా రము అర్చించు;ఆరాధించు,పూజ్యభావముతో ఆదరించు, (~*s the ground she treads on*); దేవాలయమునకు పోజరుగు (*where does he* ~?); ~pER[1] n.; పూర్తిభక్తితో నుండు.

worst, a. & adv., sup., n., & v.t. 1. అన్నిటికంటె చెడ్డచెడ్డగా. 2. n. అన్నిటి కంటె చెడ్డభాగము, లక్షణము, స్థితి, ఊహ, సంఘటన, విషయము, చర్య (*the* ~ *of the storm is over*; *the* ~ *of it is that* —; *saw him at his* ~; *when things are at the* or *their* ~; *at* ~, *at the* ~, *our lives are safe*; *get the* ~ *of it*, అప జయము పొందు; *have, put to, the* ~, ఓడించబడు, ఓడించు; (*the* ~ *has happened, be prepared for the* ~; *if the* ~ *comes to the* ~, అత్యంతమైన కీడు సంభవించినచో; *do your, let him* etc. *do his*, etc. ~, తిరస్కార సూచకము). 3. జయించు, ఓడించు, మించు, గెలుచు.

worsted, n. ఉన్నిదారము (often attrib, as ~ *sock*).

wort, n. మొక్క, మూలిక, (rare exc. in comb. as *spleen, stitch*, -~). 2. బీరు సారాయి తయారీలో పులియబెట్టుటకు పూర్వము యవపిష్టమునుండి తీసిన కషా యము.

worth[1], pred. a. (governing noun like trans part.), & n. 1. విలువగల (*is* ~ *much, little, nothing, about 2/6; is little* ~, poet., తక్కువ విలువ; BIRD *in the hand is* ~ *two in bush*; *what is the house* ~ ?; *the rarer it is the more it is* ~). 2. తగిన, అర్హమైన, ప్రతిఫలకారి అయిన, (~ one's *salt*, చక్కగా సేవచేసి జీవిక సంపాదించుకొనుట; ~ *doing, hearing, notice, the trouble*, WHILE[1], *an effort, troubling* oneself *about*, etc.; ~ *it*, colloq., తగినది; *to reign is* ~ *ambition*; *game not* ~ *the* CANDLE; *I give you, you must take, this for what it is* ~, దాని నిజానిజములను మంచి చెడ్డ లను మొ. వానిని ధ్రువపరచలేను). 3. తన అధీనమందున్న, ఇంత మొత్తము ఆస్తి కలిగి కలిగియున్న, (*is, died*, ~ *a million*; *spent all he was* ~ *on it*; *for all one is* ~, colloq., పూర్తికృషితో, శక్తివంచన లేకుండ). 4. ~*-while*, చేయదగినది (*a* ~*-while experiment*). 5. n. ఒక వ్యక్తి

యొక్క లేదా వస్తువు యొక్క విలువ, విలువ, గుణము, గొప్ప ప్రతిభ లేదా శ్రేష్ఠత, (*of great, little, no,* ~; *persons of* ~; *true* ~ *often goes unrecognised*). ~-LESS a., ~lessLY[2] adv., ~lessNESS n. 6. నాణెము (డబ్బు)నకు సమానమైన సరకు (*give me a shilling's, half a crown's,* ~ *of stamps*; also in comb. as *penny*~, *two-penny*~ or *-pennorth, three ha'porth* etc.).

worth[2], v.t. 3rd sing. subjunct. (arch.). జరుగు, సంభవించు, కలుగు (only in *woe* ~ *the day* = నశించుగాక).

worthy, a. & n. **1.** పూజనీయమైన, నైతికమైన విలువగల, గుణాతిశయముగల, గౌరవింపదగిన, (*a* ~ *man; has lived a* ~ *life*; often with patronizing effect, cf. HONEST, as *I asked the* ~ *rustic whether*); యోగ్యమైన, అర్హమైన (*is* ~ *of* or rarely ~ *remembrance* or *being remembered; is* ~ *to be remembered, take the lead*; also in comb. as *praise*-~, *blame*~); యోగ్యతకు తగిన, ఉచితమైన, తగినంత యోగ్యత లేదా గుణముగల, (*in words* ~ *of* or ~ *the occasion; is not* ~ *of* or ~ *my sword, steel; has found a* ~ *adversary, received a* ~ *reward*). worthiLY[2] adv., worthiNESS n. **2.** n. పూజ్యుడు, తన దేశము కాలము మొ. వానిలో విశిష్టవ్యక్తి, (esp. in pl. as *the Worthies of England; an Elizabethan* etc. ~).

wot. See WIT[1].

would. See WILL[1].

would-be, a. & adv. అపేక్షించిన లేదా ఉద్దేశించిన గుణమును దెలుపు విశేష్యమునకు లేదా విశేషణమునకు పూర్వపదముగా ప్రయుక్తము, కాబోవు, కాగల (~ *gentleman, facetious*).

wound[1], n., & v.t. **1.** కోయుటచే గాని పొడుచుటచే గాని దెబ్బచే గాని రక్కుటచే గాని జంతువుకు లేదా చెట్టుకు చర్మమునకు చర్మమును దాటి మరింత లోపలికి పడిన కోత, రంధ్రము, పగులు, చీరిక; గాయము, (fig.) మానహాని, మనోవ్యథ, (poet.) విరహబాధ; (*receive, inflict, make, heal, a* ~; *incised, punctured, contused, lacerated,* ~; *open, incurable, festering, mortal,* ~). ~-*wort*, గాయమును మాన్పుటకుపయోగించు మూలిక, ఓషధి. ~LESS a. **2.** v t. గాయపరచు (often fig., esp. ~*ed vanity, feelings; willing to* ~, హాని చేయగోరెడి).

wound[2]. See WIND[2,3].

wourali. See CURARE.

wove(n). See WEAVE.

***wow.** int. అద్భుతాశ్చర్యములను దెలుపునది; (n., sl.) అద్భుత విజయము. [Sc]

wowser, n. (Austral.). మతోన్మాది.

wr-, wr-తో ప్రారంభించు పదములలో w పలుకదు (అనుచ్చరితము).

wrack, n. వినాశము, భంగము; ఎరువుగా ఉపయోగించు సముద్రపు నాచు.

wraith, n. మరణమునకు కొంచెము ముందుగా గాని తరువాతగాని కనిపించు వ్యక్తి యొక్క ప్రతిరూపము, దయ్యము, పిశాచము.

wrangle, v.i., & n. పెద్దగా అరచుచు జగడమాడు, బిగ్గరగా లేదా అసభ్యముగా లేదా అయోమయముగా అరచుచు వాదించుట లేదా కలహించుట.

wrangler, n. కృదర్థములలో; ‖ also, కేంబ్రిడ్జి యూనివర్సిటీలో గణితశాస్త్ర పరీక్ష యందు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడు (ద్వితీయ శ్రేణిలో తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారిని *senior, junior, optime* అని అందురు; *senior* ~, ప్రథమ శ్రేణిలో ప్రథముడు). ~SHIP n.

wrap, v t. & i., & n. **1.** చుట్టు, కప్పు, కప్పివేయు, కాగితము మొ.వానితో చుట్టును (బంగీగా) కట్టు, (often *up*; ~ *it in paper, cotton wool;* ~ *up parcel; mountain, affair, is* ~*ped in mist, mystery;* ~*s up his meaning in tortuous sentences, allegory*); (p.p. with *up*) అభినివిష్టము, లీనము (*mother, country's prosperity, is* ~*ped up in her child, its shipping*); ~ *up*, దుస్తులు వేసికొను (*mind you* ~ *up well if you go out*); దుప్పటి మొ.వి చుట్టును కప్పు, కప్పుకొను (~*ped her shawl closer about her*); ~pING[1](3) n.; ఒకదానినొకటి కప్పివేసి అంచులు దాటివచ్చు (intr.; *the edges should, do not,* ~). **2.** n. (Usu. in pl.) శాలువ(లు), కంబళు(లు), ఉత్తరీయము(లు), మామూలు దుస్తులు కాక అదనముగా వాడునవి(వి).

wrappage, n. పైన కప్పునది(వి), కప్పుకొనునది(వి).

wrapper, n. కృదర్థములలో; ముఖ్యముగా అలంకరించుకొనునప్పుడు పైన వేసికొను అంగరఖా; బంగీలకు చుట్టును కట్టు ముతక కాగితము, పుస్తకమునకు పైన వేయు (మరల తీయవీలైన) అట్ట, పొగచుట్టకు పై పొరగా చుట్టు మేలిరకము పొగాకు.

wrapt. = RAPT.

wrasse, n. దళసరి పెదవులు, గట్టి పళ్ళు, మెరిసెడి రంగు కలిగి సముద్రమునందలి గుట్టలలో నివసించు చేప. [Corn.]

wrath, n. కోపము, ఆగ్రహము, (poet., rhet., or joc.; *vessels, children, of* ~, భగవంతుని ఆగ్రహమునకు పాత్రులైనవారు; *slow to* ~, త్వరగా కోపమురాని, నెమ్మదియైన). ~FUL a., ~fulLY[2] adv.

wreak, v.t. ప్రతీకారము చేయు, పగ తీర్చుకొను (arch.); శత్రువు మొ.వానిపై గల క్రోధమును ప్రదర్శించు, తీర్చుకొను; (rarely వాంఛించు మొ., as ~ one's *thoughts upon expression*, తన భావములకు ఉచితమైన భాషను కనుగొను).

wreath, n. (pl.). తలపై ధరించుటకు లేదా విగ్రహము భవనము శవపేటిక మొ.వానిని అలంకరించుటకు ఆకులతో గాని పూలతో గాని గుండ్రముగా అల్లిన లేదా కలిపికట్టిన దండ, హారము, అట్టి ఆకృతి గల శిల్పము; పట్టు మొ. మెత్తని పదార్థములతో చేసిన దండ, ఉంగరములుగా తిరిగిన పొగ, వలయములుగా వంకరలుగా నున్న మేఘమాల, (poet.) నర్తకుల లేదా ప్రేక్షకుల వలయము.

wreathe, v.t. & i. పూలమాలతో వలె చుట్టివేయు, చుట్టుకొను (*face* ~*d in smiles*); (పూలు, పట్టు మొ.వి) దండగా కూర్చు; చేతులతో చుట్టివేయు, కౌగిలించు; (పాము మొ.వి) వ్యక్తిని చుట్టుకొను; (మాల)కట్టు; (పొగ మొ.వి) వలయములుగా తిరుగు.

wreck, n., & v.t. & i. **1.** ముఖ్యముగా, ఓడ మొ.వి శిథిలమైపోవుట, నాశమైపోవుట, భగ్నమగుట (*save ship,* one's *fortunes, from* ~; *gale caused many* ~*s; the* ~ *of Hesperus, of his life*); భగ్నమైన నౌక, మిక్కిలి దెబ్బతిన్న ధ్వంసమైన భవనము లేదా వ్యక్తి, శిథిలములు కాగా మిగిలినవి, (*shores*

are strewn with ~s; *person, building, is a* ~; *is but a* or *the* ~ *of the former self*); (ఓడ పగిలిపోయినప్పుడు) సముద్రముపై తేలు సామగ్రి మొ. (~ *of the sea belongs to the Crown*); ~*-master*, భగ్న నౌకలనుండి సముద్రముపై తేలివచ్చు వస్తువులను స్వాధీనపరచుటకై నియమించ బడిన అధికారి. 2. vb. (ఓడను, రైలును, ఆశలను, ఒప్పందమును, వ్యక్తిని లేదా వాని అదృష్టమును) ధ్వంసముచేయు, (p.p.) నౌకా భంగములో చిక్కుకున్న (~*ed sailors, goods*); || ~*ing amendment* (pol.), ఒక శాసనము యొక్క ప్రయోజనమంతటిని నాశముచేయుటకు ఉద్దేశింపబడిన సవరణ; భంగమగు, భగ్నమగు (rare; *this is the obstacle your hope will* ~ *on*).

wreckage, n. ధ్వంసమైన వస్తువులు, ధ్వంసము కాగా మిగిలినవి, ముక్కలు.

wrecker, n. కృదర్థములలో; also, ఒడ్డున నుండి స్వలాభముకొరకై ఓడను ధ్వంసము చేయయత్నించువాడు. భగ్న నౌకనుండి తేలిన సామగ్రిని దొంగిలించువాడు; భగ్నమైన నౌకను పైకితీయుటకు లేదా అందలి వస్తువు లను పైకితెచ్చుటకు నియమించబడినవాడు; భవనములు మొ. వానిని పడగొట్టువాడు.

wren[1], n. కోడితోక పొట్టిరెక్కలు కలిగి (కోయిలవలె పాటపాడునట్టి) ఐరోపాదేశపు చిన్నపిట్ట (often *Jenny W*~).

|| **Wren**[2], n. 1917లో స్థాపితమైన Women's Royal Navy Service (నౌకాదళ మహిళా విభాగము) లోని సభ్యురాలు.

wrench, n., & v.t. 1. బలవంతముగా మెలి త్రిప్పుట, ఐమూలగా లాగుట, చీల్చి(చింపి) వేయుట, (fig.) ఎడబాటువలని బాధ, (*gave a* ~ *to his ankle, at the door-handle; leaving home was a great* ~). 2. పట్టులు బోల్టులు మొ.వి పట్టుకొని త్రిప్పు సాధనము. 3. v.t. బలవంతముగాత్రిప్పు లేదా ప్రక్కకు లాగు, మెలిత్రిప్పు లేదా లాగివేసి హానిచేయు (~*ed the door open, his horse's head round, his ankle, fowl's head off, opponent's sword from him*); (విషయములు మొ.వి) విపరీతముగా చెప్పు, వక్రీకరించు.

wrest, v.t., & n. 1. మెలికపెట్టు, వక్రీకరించు, అపార్థముతీయు, తారుమారుచేయు, (~ *the law to suit himself*; ~ *the sense or words of a passage*, etc.); ఒకనిచేతిలోనుండి లాగివేయు, గుంజి వేయు (~*ed his sword from him*). 2. n. తంత్రీ వాద్యములను శ్రుతిచేయు మీట; ~*-block*, పియానోలో తీగలుచుట్టిన మేట్లు (~*pins*) అమర్చినపలక.

wrestl|e, v.i. & t., & n. 1. కొన్ని నియ మములకు లోబడి, ముఖ్యముగా కుస్తీలో, ఎదుటివానిని పట్టుకొని పడద్రోయుటకు ప్రయత్నించు, కుస్తీపట్టు (*with*, or abs.); ఒకనితో కుస్తీపోటీలో పాల్గొను; అధర్మము, వ్యామోహము, విధి, కర్తవ్యము, సమస్య మొ. వానితో పోరాడు, పెనగులాడు, చేతనైనంత ఎదుర్కొను; ~*e with God* or *in prayer*, హృదయ పూర్వకముగా ప్రార్థించు. ~ER[1], ~ING[1], nn. 2. n. కుస్తీపోటీ, కఠోరమైన పోరాటము.

wretch, n. అతి దురదృష్టవంతుడు, అతి దుఃఖితుడు; అవమాన్యుడు, దుష్టుడు, హృదయము లేనివాడు, సిగ్గులేనివాడు (తరచు సరదాగా వాడు తిట్టు).

wretched, a. అతి దుఃఖముతోకూడిన, సుఖము లేని, శోకగ్రస్తమైన; అల్పమైన, దుర్గుణము గల, గుణహీనమైన, హేయమైన, అసంతృప్తి కరమైన, అసంతృప్తిని అసౌకర్యమును అసహ్యమును కలిగించెడి, అస్తవ్యస్తమైన, (~ *weather, health, horse, inn, accommodation, poetry, poet*, etc.); (with nn. of condemnation) అతి దారుణమైన, అత్యంతమైన, (~ *insufficiency, stupidity*, etc.). ~LY[2] adv., ~NESS n.

wrick, rick, v.t. & n. 1. (మెడ, వీపు, కీలు) బెణుకు, నొప్పిపెట్టు. 2. n. బెణుకు, నొప్పి (*have a* ~ *in my neck; gave my back a* ~).

wriggl|e, v.i. & t. & n. 1. (పురుగు మొ.వి) చిరుమెలికలు తిరుగుచు శరీరమును ముందుకు జరుపు, (జంతువులు మనుష్యులు) పురుగులవలె వంకరనడకనడుచు, (fig.) జారు డుగానుండు, తప్పించుకొను; నెమ్మదిగా దారితీయు, *along, through, out, in*, etc. (often fig., as ~*e out of a difficulty*); *oneself*, one's *body, tail, hand*, etc. మెలికలు తిప్పుచు కదలించు; వంకరలు తిరుగుచు పోవు. 2. n. వంకరటింకర నడక.

wright, n. పనివాడు, రచయిత, నిర్మాత, (now rare exc. in comb. as *ship, wheel, play*, -~, or with help of context as *the wheel must go to the* ~ *for repair*).

wring, v.t. (*wrung*), & n. 1. నొక్కు, నొక్కి మెలిపెట్టు, బలముగా మెలిపెట్టు, మెలిపెట్టి విరుచు, అపార్థము కల్పించు, హింసించు, (~ person's *hand*, ఉద్రేకముతో నొక్కు; ~ one's *hands*, నిస్పృహతో చేతులు నలుపుకొను; ~ *out* or ~ *clothes*, గుడ్డలు పిడుచు; ~*ing wet*, or colloq. ~*ing*, నీరు పిండివేయవలసినంత తడి; ~ *neck of*, కోడి మొ.వానిని గొంతు మెలిపెట్టి చంపు; *has wrung the words from their true meaning; soul was wrung with agony*); పిండి బైటికి తీయు, బలవంతపెట్టి బైటికి లాగు, రాబట్టు, (~ *water, groan, consent, money, from* or *out of* or *out*). (-)~ER[1](2) n. 2. n. పీడనము, పిండుట (*gave my hand, give those clothes, a* ~).

wrinkle, n., & v.t. & i. 1. నాగటిచాళ్ళ వంటి చర్మపు ముడత (ముఖ్యముగా వృద్ధాప్యము వలన కలుగునవి), ఏ మెత్తటి పదార్థ తలముపైనైనను ఏర్పడు ఎగుడుదిగుడు చాలు, ముడుత; wrinklY[2] a.; (colloq.) అందరికి తెలియని ఉపయోగకరమైన సమాచారము, రహస్య వార్త; ఉపాయము, కిటుకు, (*is full of* ~*s; gave me, put me up to, a* ~ *or two*). 2. vb. ముడుచు, ముడుతలు పడునట్లు చేయు (often *up*; *he* ~*d his forehead;* ~*d with age*); ముడుతలు తెచ్చుకొను, ముడుతలు పడినట్లు చూపు.

wrist, n. ముంజేతితో హస్తమును కలుపు కీలు, మణికట్టు; మణికట్టునుండి మాత్రమే చేయి చేయు పని(వలన సాముగరిడీలలోను, బంతి ఆటలలోను, గారడీ మొ.వానిలోను కలిగిన ఫలితము) (*his wonderful* ~; *that was all* ~); (mech., also ~*-pin*) క్రాంకు మొ.వానిని అనుసంధాన దండము నకు కలుపునట్టి క్రాంకు మొ.వాని గుబ్బ; ~ *band*, ముంజేతి పట్టీ, చొక్కా చేతి మణికట్టుపట్టీ; ~*-drop*, నీసపు విషముచేనైన ముంజేతి కండరముల పక్షవాతము; ~ *watch*, ముంజేతికి పెట్టుకొను గడియారము.

wristlet, n. మణికట్టు బలమునకై లేదా రక్షణకై లేదా అలంకారమునకై ధరించు పట్టీ, కంకణము, మురుగు, కడియము, సంకెల మొ.

writ¹, n *Holy, sacred*, ~, బైబిలు; సార్వభౌముడు, ప్రభుత్వము, న్యాయస్థానము మొ.వారి పేరిట ఒక అధికారికి లేదా మరొకరికి విధినిషేధములను విధించుచు వ్రాతపూర్వకముగా నీయబడిన ఉత్తరువు, శాసనము(~ *of attachment, habeas corpus, subpoena*, etc.; *serve* ~ *on* one, అతనికి ఉత్తరువు అందజేయు, జారీచేయు; ~ *runs* in district etc., శాస్త్రరీత్యా చెల్లును లేదా నిజముగా చెల్లుచున్నది).

writ². See foll.

write, v.i. & t. (*wrote*, arch. *writ*; *written*, arch. *writ*). **1.** కలముతోగాని పెన్సిల్‌తో గాని టైప్‌రైటర్‌తో గాని కాగితముపై లేదా చర్మపత్రముపై ముఖ్యముగా మాట (లే)ను ఆయా లిపులలో లిఖించు, వ్రాయు, అట్టి అక్షరసంకేతములను వ్రాయు; (మాట, ప్రత్యేక లిపి, మొ. వానిని) తెలుపు చిహ్నములను వ్రాయు, (fig. నాణ్యమును లేదా పరిస్థితులను) సూచించు గుర్తులను (*on* or *in* or *over* person's face etc.) ముద్రించు, (~ *well, legibly, disgracefully*, etc.; ~ *in ink, in pencil*; ~*s a good, niggling*, etc., *hand*, మంచి, చెడ్డ, మొ. దస్తూరి వ్రాయు; *cannot read or* ~; *can* ~ *his alphabet, the Greek letters, Greek*; ~ *your letters separate*; ~ one's *name*; *has honesty written in his face*; *a paper written all over*, అంతటను వ్రాయబడినది; *a notice is written up on the wall*; *what I have written I have written*, దిద్దుకొనక నిరాకరించుటకు సంబంధించి, see *John* xix. 22; ~ *thing down*, గుర్తుగా వ్రాసిపెట్టుకొను; ~ *off*, ఉత్తరము వ్రాసి పంపు; ~ *out*, పూర్తిగా వ్రాయు; ~ *out fair*, శుద్ధప్రతి వ్రాయు; *name is written in book of life*, బ్రతికి బయటపడినవారి పట్టికలో పేరు చేర్చబడినది; *written in* or *on water*, అస్థిరము, చంచలము, నీటిపై వ్రాత; *writ large*, పెద్దఎత్తున, గొప్పరీతిలో). **2.** వ్రాతతో నింపు (*has written three sheets*; ~ *cheque, certificate, application*, etc.; ~ *up the books, reports*, etc., బకాయి లేకుండ ఇప్పటివరకు అన్నిపద్దులు వ్రాయు). **3.** లిఖిత ముద్రిత రూపములలో ప్రచురించుటకై రచించు,సాహిత్యరూపమున రచించు, శాస్త్రీయముగా గాని కాల్పనికముగా గాని రచనా వ్యాసంగముచేయు, గ్రంథములు మొ. విరచించు, (*is writing a book, article, his life, poetry, a novel, report, letter*, etc.; ~ *off*, నేర్పుగా వ్రాయు; ~*s cleverly, like an angel*; ~*s a little, in* or *for the papers, for a living*, etc.). **4.** ఉత్తరము వ్రాసి పంపు (*to* person or abs., also commerc. or colloq. without *to*; ~*s home once a week*; *have written to him*; *we wrote you last week*; *will* ~ *off*, or ~, *for a fresh supply*). **5.** లేఖ ద్వారా వార్త పంపు, అందించు (person or *to* person, *that, how*, etc.) (~ *me all the news, the result, how you got home*; *wrote to his mother that he was bullied*). **6.** లిఖితపూర్వకముగా గాని అచ్చొత్తించుట ద్వారా గాని వ్యక్తపరచు (*Herodotus* ~*s, it is written, that*). **7.** వ్రాతపూర్వకముగా వర్ణించు, వ్రాసిపెట్టు (~*s himself esquire*; ~ *me down an ass*). **8.** ~ *down*, కొంచెపరచు వ్రాయు, (also) వాటాల ధర తగ్గించు; ~ *off*, రద్దుచేయు, (మొండి బాకీ, తరుగుల క్రింద పోయిన మొత్తము, మొ.వి) లేనట్లుగా గాని, రద్దుచేసినట్లుగా గాని వ్రాసికొను; ~ *out*, refl, తెలిసిన దంతయు వ్రాసి వట్టిపోవు (*has written himself out*, భావములు మొ వి మరి లేవు); ~ *up*, పొగడుచు వ్రాయు వ్రాత, also (ఒక సంఘటన మొ. వానిని గూర్చిన) పూర్తి వివరము, దినచర్య పుస్తకమును బకాయి లేకుండ ఇప్పటి వరకు పూర్తిచేయు.

writer, n. కృదర్థములలో; esp.: || కొన్ని కార్యాలయములలోని గుమాస్తా; ~SHIP n; గ్రంథకర్త; లేఖన బోధిని (*French* etc. ~); || ~ *to the signet*, abbr. *W. S.*, స్కాట్లాండులో SESSION కోర్టులో వ్యాజ్యములు నడుపు వకీలు; ~*'s cramp* or *palsy*, వ్రాయుటకు వీలులేకుండ వ్రాతగాని చేతికి వచ్చు వాతరోగము.

writhe, v.i. & t, & n. **1.** తీవ్రమైన నొప్పితో మెలికలు తిరుగు, దొరలాడు, చుట్టగా చుట్టుకొనిపోవు; (శరీరమును) మెలిత్రిప్పు; మానసికముగా కుంగిపోవు, మిక్కిలి వ్యథచెందు, (*under, at*, insult etc.; *with* shame etc.). **2. n.** మెలితిరిగిపోవుట.

